SRI RAGHAVENDRA

మొట్టమొదటి సారిగా
1700
పేజీల విశిష్ట కూర్పు

# శంకరనారాయణ

ఇంగ్లీషు - ఇంగ్లీషు - తెలుగు నిఘంటువు

ENGLISH - ENGLISH - TELUGU

# DICTIONARY

(With Telugu Pronunciation)



P. SANKARANARAYANA
M.A., M.R.A.S.

తెలుగు ఉచ్చారణతో

శ్రీ రాఘవేంద్ర

# శంకరనారాయణ

## ఇంగ్లీషు - ఇంగ్లీషు - తెలుగు నిఘంటువు

(తెలుగు ఉచ్చారణతో)

English - *English* - Telugu

# DICTIONARY

(With Telugu Pronunciation)



*P. Sankaranarayana*, M.A., M.R.A.S.

Author of English - Tamil, English - Telugu and Telugu - English Dictionaries,
Ex - Tutor to their Highness the Princess of Cochin,
the Minor Raja of Pitapuram and the Minor Zamindars of Nuzvid,
Late Ag. Professor of Mathematatis, Presidency College, Madras.

SRI RAGHAVENDRA S.R. BOOK LINKS
Ph : 0866-2436959, 9491962759
D.No. 31-13-18, Danaiah St., Machavaram,
VIJAYAWADA-520 004.
e-mail : srbooklinks@gmail.com, srbooklinks@yahoo.com

*Sankaranarayana's*

*English* - English - Telugu Dictionary

**by P. Sankaranarayana**

2013

Copy rights reserved by Publishers

కాపీలు లభించుచోటు :

**యస్.ఆర్. బుక్‌లింక్స్**

దానయ్య వీధి, మాచవరం, విజయవాడ-4.

ఫోన్ : 0866-2436959, 94919 62759

మరియు

**ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని బుక్‌షాపుల్లో లభించును.**

---

**మనవి :** ఈ పుస్తకం ఎటువంటి తప్పులు లేకుండా ప్రచురించటానికి అన్ని జాగ్రత్తలు తీసుకున్నాము. అయినా అక్కడక్కడ తప్పులు దొర్లి ఉండవచ్చు. అలాంటి దోషాలు మా దృష్టికి తెస్తే, మలి ముద్రణలో సరిచేయగలము. అంతేకాని, ఈ దోషాలకు చట్టపరమైన బాధ్యత వహించజాలము.





**Prof. P. SANKARANARAYANA, M.A., M.R.A.S.**

(The Father of Bilingual Dictionaries, Pioneer Lexicographer)

# ఆచార్య పాలూరి శంకరనారాయణ

**1927 నుంచి 1972 వరకు శ్రీ పి. శంకరనారాయణ నిఘంటువును ప్రచురించిన వావిళ్ళ రామస్వామి శాస్త్రి & సన్స్ అధినేతలు శ్రీ వావిళ్ళ రామస్వామి శాస్త్రి మరియు శ్రీ వావిళ్ళ వేంకటేశ్వర శాస్త్రిగార్లు నిత్యస్మరణీయులు.**



**శ్రీ వావిళ్ళ రామస్వామి శాస్త్రులు**

(1826 - 1891)

1854 సం॥లో వావిళ్ళ రామస్వామి శాస్త్రులు & సన్స్ అనే సంస్థను స్థాపించి తెలుగు మరియు సంస్కృత భాషలలో అమూల్యమైన గ్రంథాలను ప్రచురించి తెలుగు సాహిత్యానికి ఎనలేని కృషి చేశారు.



(1884 - 1956)

తండ్రిగారైన శ్రీ వావిళ్ళ రామస్వామి శాస్త్రులు గారిని మించిన తనయునిగా, తెలుగు సరస్వతికి ఎనలేని సేవచేశారు. సంస్కృతభాషా గ్రంథాలను తెలుగు లిపిలో ప్రచురించి, తెలుగు వారికి సంస్కృత కావ్యాలను చదివే అవకాశాన్ని కల్పించారు. తెలుగులోనే కాక సంస్కృతం, తమిళం మరియు ఇంగ్లిష్ భాషలలో అనేక గ్రంథాలు పచురించారు.

# మున్నుడి !

విశ్వవ్యాప్త భాష ఇంగ్లిష్. ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని ప్రసిద్ధి పొందిన భాష తెలుగు.

ఈ రెండు భాషల్లోను విశేష పరిశోధన, చేసి, శంకరనారాయణ గారు రూపొందించిన ఇంగ్లిష్ – ఇంగ్లిష్ – తెలుగు నిఘంటువు తెలుగువారికి ఒక వరంగా చెప్పొచ్చు.

అయితే శంకరనారాయణ గారు ఈ పదకోశాన్ని రూపొందించి సుమారు వందేళ్ళయింది. ఈ వందేళ్ళ కాలంలో ఆంగ్ల భాషలో అనేక కొత్తపదాలు వచ్చి చేరి పదసంపద 10 లక్షలకు చేరింది. అలాగే శంకరనారాయణ గారు ఉపయోగించిన తెలుగు గ్రాంథిక శబ్దాలను అర్థం చేసుకోవడం నేటి తరం వారికి కొంత కష్టసాధ్యం, పరిశ్రమ అవసరం. ఆచంద్రతారార్కం అనే పదాన్ని సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు ఉన్నంతవరకు అని అర్థమయ్యేలా వివరించి చెప్పాల్సిన అవసరం ఉంది.

ఈ నేపథ్యంలో శంకరనారాయణ గారు రూపొందించిన నిఘంటువులోని ఏ పదాన్నీ వదలకుండా, నేటి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేలా తెలుగు ఉచ్చారణ, పర్యాయపదాలు (Synomyms), వ్యతిరేకపదాలు (Antonyms), పదప్రయోగాలు – వీటితో పాటు మరిన్ని అదనపు అంశాలు జోడించి ఈ నిఘంటువును రూపొందించాము.

శంకరనారాయణ గారి నిఘంటువులో (Original dictionary) ఇంగ్లిష్ మాట, దానికి తెలుగు అర్థం, ఆ తర్వాత ఇంగ్లిష్ అర్థం (*English* - తెలుగు - English వరుసలో) ఇచ్చారు.

ప్రస్తుతం వివిధ పోటీ పరీక్షలలో ఆంగ్లానికున్న ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ పుస్తకంలో ఇంగ్లిష్ పదం, దానికి ఇంగ్లిష్ అర్థం ఇచ్చాక, తెలుగు అర్థం వచ్చేలా *English* - English -తెలుగు గా వరుస మార్చాం.

ఆంగ్లభాషలో విస్తృతంగా వాడుకలో ఉన్న పదాలను వరుసగా మూడు నక్షత్రాలు **(★★★)**, రెండు నక్షత్రాలు **(★★)**, ఒక నక్షత్రం **(★)** తో సూచించాం.

ఇవేకాక, అనుబంధంలో నిత్యజీవితంలో ఉపయోగపడే వర్గీకృత పదపట్టికలు (Classified Vocabulary) చేర్చాం.

జీవద్భాష నిరంతరం మారుతూ ఉంటుంది. ఈ జీవలక్షణానికి కరదీపిక నిఘంటువే.

ఈ రివైజ్డు శంకరనారాయణ ఇంగ్లిష్ – ఇంగ్లిష్ – తెలుగు నిఘంటువుపై మీ అభిప్రాయాలు తెలియచేయకోర్తాం.

**మీ**

***S.R. Academic Unit***

# SCAN OF ENTRY

## BRUSH

**brush,** ★★ *n.* 1) a tool with bristles attached to handle, కుంచె. –*vt.* 2) rub or clean with a brush, కుంచెతో తుడుచు. 3) pass lightly over, తాకుకొనిపోవు.




Using frequency of the word

Entry word

తెలుగు ఉచ్చారణ

Part of speech

Definitions in English and Telugu

**brush,** ★★ (బ్రష్) *n.* 1) a tool with bristles attached to handle, కుంచె. –*vt.* 2) rub or clean with a brush, కుంచెతో తుడుచు. 3) pass lightly over, తాకుకొనిపోవు.




**Pictures**

## AVOID

**a-void',** ★★★ *vi.* 1) to keep away from somebody or something, తప్పించుకొను; 2) to manage not do something or to stop something happening, shun, మానుకొను.

*synonyms* : abstain from, escape, shun.
*antonyms* : attack, face.

✦ **"తప్పించుకోవడం, దూరంగా ఉంచడం" అనే భావంతో ఉన్న పదాలు :**

*1. avoid* : to keep away from something or somebody, వ్యక్తికి లేదా వస్తువుకి దూరంగా ఉంచటం.
*2. shun* : to avoid somebody or something, ఒక వ్యక్తికి లేదా వస్తువుకిదూరంగా ఉండటం.

Using frequency of the word

Entry word

తెలుగు ఉచ్చారణ

Part of speech

Definitions in English and Telugu

**a-void',** ★★★ *vi.* 1) to keep away from somebody or something, తప్పించుకొను; 2) to manage not do something or to stop something happening, shun, మానుకొను.

abstain from, escape, shun. ______________ **Synonyms**

attack, face. ______________ **Antonyms**

✦ **"తప్పించుకోవడం, దూరంగా ఉంచడం" అనే భావంతో ఉన్న పదాలు :**

*1. avoid* : to keep away from something or somebody, వ్యక్తికి లేదా వస్తువుకి దూరంగా ఉంచటం.
*2. shun* : to avoid somebody or something, ఒక వ్యక్తికి లేదా వస్తువుకిదూరంగా ఉండటం.

} **Other useful information (Improve your English**

# Abbreviations used in this Dictionary

| | | |
|---|---|---|
| a. | = | adjective |
| abbr. | = | abbreviation |
| adv. | = | adverb |
| aff. | = | affrimative |
| anat. | = | anatomy |
| art. | = | article |
| astron. | = | astronomy |
| aux. | = | auxiliary verb |
| bet. | = | between |
| bot. | = | botanical |
| c. | = | common gender |
| coll. | = | colloquial |
| comp. | = | compound, composition |
| compar. | = | comparative |
| conj. | = | conjuction |
| contr. | = | contraction |
| def. | = | definite |
| dimi. | = | diminutive |
| dist. | = | distinugished |
| e.g. | = | example |
| esp. | = | especially |
| f. or fem. | = | feminine |
| foll. | = | followed |
| fr. | = | from |
| geom. | = | geometry |
| gram. | = | grammar |
| imp.imper | = | imperative |
| impers. | = | impersonal |
| ind. | = | indefinite |
| indi. | = | indicative |
| int. | = | interrogative |
| interj. | = | interjection |
| m. | = | masculine |
| math. | = | Mathematics |
| n. | = | noun |
| neg. | = | negative |
| obj. | = | objective |
| opp. | = | opposite |
| p. | = | past |
| pa. | = | participate adjective |
| per. | = | person |
| pert. | = | pertaining |
| pl. | = | plural |
| poss. | = | possessive |
| p.p. | = | past participle |
| prep. | = | preposition |
| pr.p. | = | present participle |
| prin. | = | principle verb |
| pron. | = | pronoun |
| pt. | = | past tense |
| psy. | = | psychology |
| refl. | = | reflexive |
| re. | = | relative |
| sb | = | somebody |
| sb's | = | somebody's |
| sec. | = | second |
| sing. | = | singular |
| sth | = | something |
| superl. | = | superlative |
| t-s. | = | transitive |
| tri. | = | trigonometry |
| vi. | = | verb intransitive |
| vt. | = | verb transitive |
| wh. | = | which |
| & | = | and |
| & c | = | et cetera |
| (అ) | = | అన్యదేశ్యం |
| అ. | = | అనగా |
| మొ. | = | మొదలయిన |
| సం. | = | సంబంధమైన |

# PHONETIC NOTATION

The following phonetic symbols are given in most dictionaries to distinguish the various sounds.

| | |
|---|---|
| a | as in *hat, cap* |
| ā | as in *care, air, age, face* |
| 'a' | as in *father, far* |
| e | as in *let, best* |
| ē | as in *equal, see* |
| er | as in *term, learn* |
| g | as in *go, bag* |
| i | as in *hit, pin* |
| ī | as in *ice, fine* |
| j | as in *jam, enjoy* |
| ng | as in *bring, long* |
| o | as in *hot, rock* |
| ō | as in *open, go* |
| 'o' | as in *order, all* |
| oi | as in *oil, voice* |
| ou | as in *house, out* |
| th | as in *thin, both* |
| Th | as in *then, bother* |
| u | as in *bug, cutter* |
| u̇ | as in *full, put* |
| ü | as in *move, rule* |
| y | as in *young, yet* |
| ə | as in *about* |

With the help of these symbols we can read the correct pronunciation of words in almost any standard dictionary. Some dictionaries however give their own scheme of notation. Using the above the word architect is written as ā r k ə te kt (అర్ కటెక్ట్)

**A,** (ఎ) *n.* 1) the first letter and first vowel of the alphabet in Modern English, ఆంగ్లభాషలోని మొదటి అక్షరము; 2) the first vertical row of the Chess Board, చదరంగం ఆటలో మొదటి నిలువు గడి; 3) From A to B, from one place to another, ఒకచోటి నుండి ఇంకొక చోటుకు; 4) From A to Z, extremely thoroughly, సంపూర్తిగా; 5) all the way from the beginning to the end, ప్రారంభం నుంచి చివరి వరకు.

**a,** (ఎ) ★★★ *ind. art.* 1) one, any, ఒక, ఏదైనానొక; 2) He gave me a rupee, అతడు నాకొక రూపాయి ఇచ్చాడు. కొన్ని చోట్ల 'ఒక' అనే అర్థం ఉండదు; 3) That is a dog; అది ఒక కుక్క; 4) He is a good man, వాడు మంచివాడు.

> **Note :** *a* is used before consonant sounds and *an* is used before vowel sounds.
> *(eg : a bed, an ant etc.)*
> కాని కొంతమంది European, historian వంటి పదాలలో vowel sound ను ఉపయోగిస్తున్నారు. అప్పుడు an European అనీ an historian అనీ అంటారు. ఇక్కడ Eu ని, h నీ సైలెంట్‌గా చేస్తారు. కాని ప్రస్తుతం h ని consonant గానే వాడుతున్నారు.

**a,** (ఎ) *prefix* 1) in a particular place, condition or manner e.g. adrift, aloud, ప్రత్యేక స్థలము, స్థితి, పద్ధతిలో; 2) without అనే అర్థంలో. (eg : *amoral* = not moral or without morals, నీతినియమాలు లేని; *atheistic* = not theistic, దేవునిపై నమ్మకంలేని etc.,) 3) to denote intensity to verbs of motion, చలనాన్ని సూచించే క్రియల తీవ్రతను సూచించుటకు. (eg : *rise – arise* పైకిలేచు, wake – *awake* నిద్రనుంచి లేచు, bound – *abound* సమృద్ధిగా ఉండు etc.,) 4) at or into a state of, ఒకే స్థితిలోనికి అని అర్థం వచ్చుటకు. (eg : *amass* – కూడబెట్టుట, *avenge* – పగతీర్చుకొనుట)

**a** (ఎ)*(mus.)* 1) A *(flat mus.)* , (సంగీతములో) చతుశ్రుతిదైవతము; తీవ్రదైవత్వము శుద్ధ దైవతము, కోమల దైవతము; 2) A preposition in logic, అన్వయవ్యాప్తి, ప్రతిజ్ఞ.

**al or A - one** (ఎఒన్) *adj.* in excellent or first rate, అత్యుత్తమ స్థితిలో; *Ah inter,* 1) used to express surprise, pleasure, satisfaction or sympathy ఉద్రేకమును సంతోషమును తెలుపుటకు వాడబడును; 2) an exclamation of ooh, *-n.,* aah expressing surprise pressure, satisfaction or sympathy, ఊహ్, అహ్‌ను వ్యక్తీకరించును, సంతోషము, సంతృప్తి, ఉద్రేకములను తెలుపు పదము.

**a** *(ఎ) abbr* : stands for 1) ace, 2) A–level, 3) answer, 4) atom bomb. (eg : *ace player = A–player, A–class, A–bomb etc.,*)

**aardvark,** (ఆర్డ్‌వాక్) *n.* a burrowing mammal of southern and eastern Africa with a piglike snout, very strong claws and a long tail, తూర్పు ఆఫ్రికాలో ఉండే పందికొక్కు వంటి నాలుగు కాళ్ల జంతువు.

**aardwolf,** (ఆర్డ్ ఉల్ఫ్) *n, pl.* -wolves. a mammal of southern and eastern Africa, resembling the hyena somewhat, to which it is related, but with small, weak teeth, దక్షిణ తూర్పు ఆఫ్రికాలలో నివసించే దుమ్ములగొండివంటి చారలుండే జంతువు.

**aargh,** (ఆరహ్) *(inter.)* used to express annoyance or disgust at something or somebody (informal) *(often used humorously)*, విసుగును, చికాకును ప్రదర్శించటానికి ఉపయోగించే పదం. ఎవరి మీదనైనా లేక దేనిమీదనైనా చిరాకును, విసుగును తెలియజేసే ఆశ్చర్యార్థక పదం. తరచుగా ఇది హాస్యస్ఫోరితంగా ఉపయోగించబడుతుంది.

**aaron,** (ఆరాన్) *n.*1) (in the Bible) the older brother of Moses and the first high priest of the Israelites. బైబిల్ ప్రకారము మోజెస్‌కు అన్న, ఇజ్రాలీయుల మతాధిపతి; Aaronic *a.,* 2) of or descended from Aaron, ఆరాన్ వంశానికి చెందిన.

**ab,** (ఎబ్) *prefix.* 1) away from, off, దూరముగా, అనియు కాని అదే వ్యతిరేకార్థమును తెలిపే ఉపసర్గ. **Eg :** abnormal, abaxial etc.

**aba,** (అబా) *n.* a cloth made in Syria using hair from goats or camels, ఒంటెలు, గొఱ్ఱెల వెంట్రుకలతో తయారయ్యే సిరియా దేశపు ఒక రకపు వస్త్రం.

**abaca,** (అబాకా) *n.* a strong fiber made from the leaves of a Philippine plant, used for making rope fabrics and matting, ఫిలిప్పీన్ దేశపు మొక్కల నుంచి తీసే బలమైన నార.

**abacist,** (ఎబాసిస్ట్) *n.* a person skilled in using an abacus, గణన పోటీని ఉపయోగించి గణించుటలో నేర్పరి.

**a-back,** (ఎబ్యాక్) *adv.*1) backwards or towards the back, వెనుకకు; 2) with the wind blowing against the forward part of a sail or sails, taken aback, ఓడతెరచాపలకు విరుద్ధ దిశలో వీచుచున్న గాలిగల; 3) surprised and unsure how to react, ఆశ్చర్యపడిన.

**a-ba'cus',** (ఎబకస్) *n.* a mechanical device consisting of a frame movement with rods along which beads or balls are moved, గణితమును నేర్పుటకై ఉపయోగించు పూసల చట్రము, గణన ఫలకము, పాటీ.


abacus

**abaft,** (ఎబాఫ్ట్) *adv.* 1) towards the rear of ship or boat, వెనుకకు; (prep.) 2) to the rear of an area, వెనుకగా.

**ab-al'ienate,** (ఎబాలినేట్) *vt.* handing over of something taking away from somebody or another person, ఒకని స్వామ్యము లేక అధీనము నుండి తప్పించి మఱిఒకని కిచ్చు, పరాధీనము చేయు.

**abalone,** (యబలోని) *n.* fish with pearly shell that can be eaten, ముత్యపు చిప్పతో కూడిన పెంకు ఉండే తినదగిన చేప.

**abal'ien-a'tion,** (ఎబాలినేషన్) *n.* the situation or state of handing over of something taking away from somebody or another person, ఒకని స్వామ్యము లేక అధీనములో నుండి తప్పించి మరి ఒకనికిచ్చుట, పరాధీనము చేయుట.

**abampere,** (ఎబ్యామ్పియర్) *n.* the centimeter-gram second unit of electromagnetic current equal to ten amperes, పది యాంపియర్‌లకు సమానమైన ఎలక్ట్రో విద్యుత్ప్రవాహ ప్రమాణరాశి.

**aban'don,** (ఎబ్యాండన్) *vt.* give up, desert, forsake, విడిచిపెట్టు, పరిత్యజించు, మానుకొను, విసర్జించు.

*synonyms* : desert, evacuate, forsake.
*antonyms :* persist, support, restrain.

**a-ban'doned,** (ఎబ్యాండన్డ్) *pa.* 1) given up, విడిచిపెట్టబడిన; 2) left empty because of not being used, వదలి వేయబడిన; 3) forsaken, wicked, vicious without restraint or self control, పరిత్యజింపబడిన; 4) helpless, దిక్కుమాలిన; 5) an abandoned woman, భ్రష్టురాలు, జారిణి; 6) He is abandoned to his lusts, అతడు మోహ పరవశుడైనాడు.

**a-ban'donment,** (ఎబాండన్‌మెంట్) *n.* 1) leaving away because of not being used, విడిచిపెట్టుట, 2) giving up, పరిత్యజించుట.

**ab-a'pical,** (ఎబ్యాపికల్) *a.* అధోధ్రువస్థమైన.

**a-base',** (అబేస్) *vt.* degrade, insult to behave in a way that makes others people respect of someone less, నీచపఱచు, హీనపరచు, తక్కువ చేయు, నికృష్టము చేయు.

*synonyms* : belittle, degrade, humiliate.
*antonyms* : elevate, honour.

**ab-ased',** (అబేస్డ్) *a.* 1) made less respectable or feel belittled, హీనపరచబడిన; 2) degraded, తక్కువ చేయబడిన.

**a-base'ment,** (అబేస్‌మెంట్) *n.* 1) insulting or degrading someone, insult, నీచపఱచుట; 2) humiliation, అవమానము;

**a-bash',** (అబ్యాష్) *vt.* 1) to make somebody feel ashamed, embarrassed or uncomfortable, make ashamed, సిగ్గుపుట్టించు; 2) confound, తడబాటు కలుగజేయు.

*synonyms* : ashamed, embarrassed, humbled.
*antonyms* : audacious, composed.

**a-bashed',** (అబేష్డ్) *a.* 1) ashamed, సిగ్గుపడిన; 2) embarrassed, confounded, సంభ్రమము పొందిన.

**a-bash'ment,** (అబ్యాష్‌మెంట్) *n.* 1) embarrassment from the feeling of shame, సిగ్గువలన సంభ్రమము; 2) confusion from the shame, తబ్బిబ్బు.

**abask,** (ఎబ్యాస్క్) *a.* in pleasant warmth, హాయిగొలిపే, చిరు సూర్యరశ్మిలో.

**abatable,** (ఎబేటబుల్) *a.* that can be abated, తగ్గింపదగిన.

**a-bate',** (ఎబేట్) *vt.* 1) to lessen or make something lessen gradually, తగ్గించు; 2) to suppress or end an act or wit, అణచు; 3) reduce, lessen –*vi.*, తక్కువచేయు; 4) diminish or become less, తగ్గు, కొంత మట్టుకు అణగు.

*synonyms* : appease, diminish, weaken.
*antonyms* : increase, strengthen.

**a-ba'ted,** (ఎబేటెడ్) *a.* 1) became less, తగ్గిన; 2) suppressed, మట్టుపడిన; 3) beaten down; అణగిన.

**abate'ment,** (ఎబేట్‌మెంట్) *n.* 1) the action of reducing, ending or suppressing something, తక్కువగుట; 2) a decrease in something, కొంతమట్టుకు అణగుట; 3) making less, decrease, diminish, mitigation, తక్కువ చేయుట.

**a battery,** (ఎబేటరీ) a low-voltage battery connected to both ends of the filament in an electron tube, for heating the filament, తక్కువ విద్యుచ్ఛాలక బలముగల విద్యుత్ బ్యాటరీ.

**abate,** (ఎబేట్) (*past and past participle* abated, *present participle* abating, *3rd person present singular* abates) 1) *v. tran. & intran. v.* to lessen or make something lessen gradually (formal or literary), తగ్గించులేక దేనినైనను క్రమంగా తగ్గింప జేయు; 2) *tran. & intrans. v.* to suppress or end a nuisance, act, or writ, or be suppressed or ended, పీడను లేక ఇబ్బందిని అణచివేయటానికి లేక ఆపివేయటానికి చేసే పని లేక ప్రతిక్రియ, అణచివేయబడు లేక నిలిపి వేయు; 3) *trans. v.* to lower the amount or rate of something such as a tax (formal), పన్నువంటి వానిని మొత్తమును తగ్గించు లేక కట్టవలసిన సొమ్ము రేటును తగ్గించు.

**abatis,** (ఎబ్యాటిస్) *n.* a rampart made of felled trees placed so that their bent or sharpened branches face out towards the enemy, చెట్లుపడగొట్టి దారికి అడ్డముగా వేసిన అడ్డు.

**a-battoir',** (యాబటాయ(ర్) *n.* 1) a place where animals are slaughtered for their meat and by-products, జంతువధ్యశాల; 2) slaughter house, కబేళా.

**ab-a'xial,** (ఎబ్యాక్షియల్) (*Astro.)* *a.* used to describe the underside of a leaf other surface that faces away from the stem; అక్ష విదూరమైనది, అపాక్షమైనది, అపబీజాక్షమైనది.

**abaya,** **(అబ్యా)** (*pl.* abayas) *n.* a full-length piece of clothing worn over other clothes by Arab men or women, అరబ్ పురుషులు, స్త్రీలు దుస్తులపై ధరించే పొడవైన అంగరఖా.

**abba,** **(అబ్బా)** *n.* God, a name used to address God in the New Testament, భగవంతుడు.

**ab'bacy,** **(అబాసీ)** *n.* the rank, jurisdiction or term of office of an abbot or abbers, క్రైస్తవులలో ఒక మఠాధిపత్యము.

**abbatial,** **(ఎబాషియల్)** *a.* relating abbess to an abbey, abbot or abbess. క్రైస్తవ సన్యాసులకు, వారి మఠమునకు లేక సన్యాసినులకు సంబంధించిన.

**ab'bess,** **(యాబిస్)** *n.* a woman head priest of an abbey, the nun incharge of a convert. క్రైస్తవులలో సన్యాసినుల మఠాధ్యక్షురాలు.

**ab'bey,** **(యాబి)** *n.* 1) monastery, a building or buildings occupied by monks under an abbot or nuns under an abbeys; సన్యాసుల మఠము; 2) a church that is or was used by a community of monks or nuns, సన్యాసులు, సన్యాసినులు ఉపయోగించే క్రైస్తవ ప్రార్థనా మందిరము.

**ab'bot,** **(యాబట్)** *n.* the superior in charge of an abbey, క్రైస్తవ సన్యాసుల మఠాధ్యక్షుడు, మహంతు.

**ab-bre'viate,** **(ఎబ్రీవియేట్)** *vt.* 1) to shorten a piece of text by cutting sections or paraphrasing, సంక్షేపముచేయు, క్లుప్తపఱచు; 2) to shorten a word by leaving out some of its letters or sounds, abridge, shorten, సంకేతాక్షరముగా వ్రాయు.

*synonyms* : condense, epitomise, reduce.
*antonyms* : amplify, expand.

**ab-bre'vi-a'ted',** **(ఎబ్రీవియేటెడ్)** ⋆ *a.* that which is shortened or paraphrased, సంక్షిప్తమైన.

**ab-bre'vi-a'tion,** **(ఎబ్రీవియేషన్)** ⋆ *n.* 1) a shortened form of a word or phrase, సంకేతాక్షరము లేక అక్షరములు; 2) the shorting of a word or phrase, contraction, shortening, పొడి అక్షరము లేక అక్షరములు; 3) the shortening of a word or phrase to be used represent the full form, సంక్షిప్తపరచుట.

**ab-bre'viatory,** **(ఎబ్రీవియేటరీ)** *a.* serving to abbreviate, సంక్షేపముగా ఉన్న.

**ab-bre'viatus,** **(ఎబ్రీవియేటస్)** *(bot.)*, *a.* shortened or contracted, హ్రస్వీకరింపబడిన.

**abc,** **(ఎబిసి)** *n.* 1) the alphabet, అక్షరమాల; 2) the most basic aspects of reading and writing, చదువు వ్రాతలో ప్రాథమిక పరిజ్ఞానము; 3) the most basic facts or essential elements of a particular subject; ముఖ్య విషయములు, 4) As easy as ABC extremely easy; అతి తేలికైన.

**ab'dicant,** **(యాబ్డికెంట్)** *n.* 1) somebody who had given up something, విసర్జించుకొనినవాడు; 2) one who abdicates, పరిత్యాగి.

**ab'dicate,** **(యాబ్డికేట్)** *vt.* 1) to give up a high office formally or officially, especially the throne, give up, (తన రాజ్యము, అధికారము మొ. వానిని) విడిచిపెట్టు; 2) leave away, విసర్జించు; 3) to fail, బాధ్యతలను విస్మరించు; 4) renounce, త్యజించు.

**ab'di-ca'tion,** **(యాబ్డికేషన్)** *n.* 1) giving up a high office formally or officially, (తన రాజ్యము, అధికారము మొ. వానిని) విడుచుకొనుట; 2) renounciation, relinquishnent, పరిత్యాగము, విసర్జనము.

**abdo'men,** **(యాబ్డమన్)** *n.* 1) the part of the body of a vertebrate that contains the stomach, intestines and other organs, కడుపు; 2) the surface of the body of a vertebrate around the stomach, ఉదరము ఉదరకుహరము, కుక్షి.

**abdo'minal,** **(యాబ్డోమినల్)** *a.* 1) in or of the abdomen; ఉదర సంబంధమైన, 2) relating to located in or occurring in the abdomen, ఉదరమునకు చెందిన.

**ab-do'min'ous,** **(యాబ్డోమినస్)** *a.* having a large belly, pot bellied, abdominal, లంబోదరముగల పెద్దపొట్టగల.

**ab-duce',** **(యాబ్డూస్)** *vt.* 1) to lead, take somebody away by force or deception, వేఱుస్థలమునకు తీసికొనిపోవుట; 2) to pull something; లాగు,

**ab-duct',** **(యాబ్డక్ట్)** *vt.* carry off or lead away unlawfully, దొంగతనముగాగాని, బలాత్కారముగాగాని తీసికొని పోవు లేవదీసుకొనిపోవు.

**ab-duct',** **(యాబ్డక్ట్)** *(Math).* *vt.* అపబీజాక్షము చేయు.

**ab-ductee,** **(యాబ్డక్టీ)** *n.* a person who has been abducted, బలాత్కారంగా అపహరించబడువాడు.

**ab-duc'tion,** **(యాబ్డక్షన్)** *n.* unlawful carrying away especially of a young woman or baby by fraud, persuation or violence, బలాత్కారముగానైన, దొంగతనముగానైన స్త్రీనిగాని, బిడ్డనుగాని తీసికొని పోవుట.

**abductor,** **(యాబ్డక్టర్)** *n.* 1) a person who abducts someone, kidnaper, బలాత్కారముగా ఎత్తుకొనిపోవు వాడు; 2) a muscle that pulls a part of the body away from its, కండరములలాగుడు.

**abeam,** **(ఎబీమ్)** *adv.* & *a.* directly opposite the middle of a ship's side, ఓడమధ్య భాగమునకు ఎదురుగా; 2) straight across a ship, at right angles to the keel of a ship, ఓడపై అడ్డముగా.

**abecedarian,** **(ఎబిసిడేరియన్)** *n.* 1) a person who is learning the alphabet, అక్షరములు నేర్చుకొంటున్న వ్యక్తి; 2) a beginner, tyro, మొదటిస్థాయిలో ఉన్నవాడు; 3) a teacher of beginners, ప్రాథమిక స్థాయిలోని వారి ఉపాధ్యాయుడు; 3) -*a.* of the alphabet, అక్షరమాలకు చెందిన; 4) an arranged in alphabetical order, అకారాదిగా ఏర్పరచిన; 5) primary, rudimentary, ప్రాథమిక, మూలమైన.

**abecedarium, (ఎబిసిడేరియమ్)** *n, pl.* -daria. a first book in reading, primer, విద్యలో మొదటి పుస్తకము.

**a'bed, (ఎబెడ్)** *adv.* 1) on the bed, పడకలో; 2) in the bed or confined to the bed, పడకమీద, మంచముపైన.

**abegging, (ఎబెగింగ్)** *a, & adv.* in an unwanted or overlooked condition, అవసరములేని లేక పట్టించుకొనని స్థితిలో ఉన్న.

**abel, (ఎబీల్)** *n.* the second son of Adam and Eve. ప్రథమదంపతులైన ఆదాము, ఈవ్‌ల రెండవ కుమారుడు.

**a'berrant', (యాబెరెంట్)** *a.* 1) showing aberration, చ్యుతమైన; 2) deviating from what is normal or desirable, చ్యుతిచెందిన, స్థానము తప్పిన; 3) wandering, మార్గము తప్పిన; 4) abnormal, అసాధారణమైన.

**ab'er-ra'tion, (యాబెరేషన్)** *n.* 1) sudden change from what is normal or correct, మార్గము తప్పిపోవుట; 2) a temporary departure from somebody's normal mental state, వెఱ్ఱి, చిత్తభ్రమ; 3) a defect in a lens or mirror, causing a distorted image position of a star or other astronomical object, కటక విక్షేపము; 4) deviation from the path or the natural state, a periodical change of position in heavenly bodies, గ్రహాదులు మార్గము తప్పిపోవుట, స్థానభ్రంశము, స్ఖలనము.

*synonyms* : deviation, lapse, oddity.
*antonyms* : conformity, normality.

**a-bet,' (ఎబెట్)** *vt.* to help assist or encourage in wrong doing or something illegal; to incite, set on, దుష్కృత్యమందు సహాయము చేయు ప్రోత్సాహంచేయు, పురికొలుపు.

*synonyms* : connive, incite, urge.
*antonyms* : discourage, prevent.

**a'bet'ment, (ఎబెట్‌మెంట్)** *n.* the act of abetting or the act of helping, assisting or encouraging somebody in doing illegal things, instigation, నేరమునకు ప్రోత్సాహము.

**a-bet-ter, a-bet'tor, (ఎబెటర్)** *n.* somebody who has helped, assist or encouraged in doing illegal things. నేరస్థునికి సహాయము చేసినవాడు, దుష్కృత్యమునకు ప్రోత్సాహకుడు, పురికొలుపువాడు.

**a-bey'ance, (ఎబెయన్స్)** *n.* 1) not in use, కొంతకాలము వఱకు నిలిపి ఉంచుట; 2) a state of temporary suspension as of a rule or law, తాత్కాలిక నిలుపుదల; 3) a condition in which legal ownership of property has not been established, చట్టబద్ధ స్వంతదారు నియామకముకాని స్థితి.

*synonyms* : break, respite, inaction.
*antonyms* : activity, continuation.

**ab-hom'inable, (ఎభోమినబుల్)** Abominable, hateful, అసహ్యమైన.

**ab-hor', (ఎభోర్)** *vt.* 1) hate, detest utterly, అసహ్యించుకొను, అసహ్యపడు; 2) to dislike or reject something very strongly, గర్హించు; 3) to shrink from with horror, ద్వేషముతోజూచు.

*synonyms* : disgusting, horrible, repugnant.
*antonyms* : attractive, pleasing.

**ab-hor'rence, (ఎభోరెన్స్)** *n.* 1) a feeling of loathing for or intense disapproval of something, అసహ్యము; 2) extreme hatred, detestation, great aversion, జుగుప్స, విద్వేషము.

**ab-hor'rent, (ఎభోరెంట్)** *a.* 1) hating, detesting, arousing strong feelings of repugnance or disapproved; అహస్యపడునట్టి, 2) incompatible or conflicting with something; కలియుటకు ఇష్టములేని.

**ab-hor'rible, (ఎభోరిబుల్)** *a.* 1) hateful, అతిదుష్టమైన; 2) loathsome, మిక్కిలి చెడ్డ; 3) detestable, అసహనీయమైన, అతి జుగుప్సను పుట్టించు.

**a-bide', (ఎబైడ్)** *vi.* 1) do line or reside in a place, dwell, నివసించు; 2) to endure or withstand something, remain, నిలుచు, సహించు; 3) be fixed, *vt.* స్థిరముగానుండు; 4) to somebody or som0ething await, ఎదురుచూచుచుండు; 5) to find s0omebody or something acceptable or bearable, కట్టుపడి ఉండు.

*synonyms* : accept, follow, submit to.
*antonyms* : dispute, quit, reject.

**a-bid'ing, (ఎబైడింగ్)** *a.* permanent or long lasting eternal. శాశ్వతమైన, స్థిరమైన, నిలకడయైన.

**a-bid'ingly', (ఎబైడింగ్లీ)** *adv.* 1) in a permanent or long lasting way, స్థిరముగా; 2) eternally, శాశ్వతముగా.

**abigail, (ఎబిగైల్)** *n.* a lady's maid, స్త్రీల పరిచారిక.

**a-bil'ity, ★★★ (ఎబిలిటీ)** *n.* 1) a particular latent or acquired skill, శక్తి; 2) the capacity to do something or perform successfully, strength, power, సామర్థ్యము, బలము; 3) a high degree of general skill or competence, నైపుణ్యము.

**ab in 'cognito, (అబ్ ఇన్ కాగ్నిటో)** *Latin Phrase adv.* : authorship unknown, పేరు తెలియని రచయిత చేసిన (రచన), రచయిత అజ్ఞాతంగా ఉన్న.
(eg : *Some writers prefer to do their work abincognito at the beginning.*)

**ab'intra,** (ఎబిన్ట్రా) *adv.* from inside; లోపలినుండి.

**abiogenesis,** (ఎబియాజెనిసిస్) *n.* the hypothesis that life came into being from non living materials; జీవము అజీవముల నుండి ఉద్భవించునను సిద్ధాంతము.

**abiosis,** *n.* (ఎబియాసిస్) the state of not containing or supporting life, జీవము లేని స్థితి.

**abiotic,** (ఎబియాటిక్) *a.* used to describe the physical and chemical aspects of an organism's environment, జీవి యొక్క పరిసరాలలోని భౌతిక, రసాయనిక విషయములను వివరించు.

**ab'ject,** (యాబ్‌జెక్ట్) *a.* 1) mean, utterly miserable, నీచమైన, అధమమైన; 2) allowing no hope of improvement or relief, నికృష్టమైన; 3) extremely or excessively humble e.g. in making apology or request, చాలా హీనస్థితికి దిగజారిన.

*synonyms* : deplorable, humiliating, pitiable.

*antonyms* : abundant, exaulted, well-off.

**ab-jec'tion,** (యాబ్‌జెక్షన్) *n.* state of not having any self respect, meanness of spirit; నీచపఊపబడిన స్థితి, నీచస్థితి.

**ab'ject'ly,** (యాబ్‌జెక్ట్లీ) *adv.* in an utterly despicable manner or meanly, servility, నీచముగా గర్హ్యముగా.

**ab'jectness,** (యాబ్‌జెక్ట్‌నెస్) *n.* 1) meanness, నీచత్వము, నైచ్యము. 2) servility, అధమత్వము.

**abju-ra'tion,** (ఎబ్జురేషన్) *n.* deny or renounce an oath, a total abandonment, ప్రమాణ పూర్వకముగా విడిచిపెట్టుట లేక పరిత్యజించుట.

**ab-jure',** (ఎబ్జూర్) *vt.* 1) to renounce up on oath, ప్రమాణపూర్వకముగా విడిచిపెట్టుట; 2) to give up a previously held theory being formally or solemnly, పాతసిద్ధాంతమును, భావమును వదిలివేయుట; 3) to abstain from, reject or avoid, విడుచు, తప్పించు లేక నిరాకరించు, *vt.* ఒట్టు పెట్టుకొని స్వదేశమును విడిచిపోవు

**ab-ka'ri,** (అబ్‌కారీ) *n.* the sale of Tadi like liquor, సారాయి కలాలి. మొ. వాని అమ్మకము,

**ab'lac-ta'tion,** (ఎబ్లాక్టేషన్) *n.* the act or process of the weaning of a child from the breast, బిడ్డకు చంటిపాలు మాన్పించుట.

**ablastin,** (ఎబ్లాస్టిన్) *n.* a substance in the blood that impairs the ability of germs to reproduce; రక్తములోని క్రిములను పునరుత్పత్తి చేయుటకు శక్తి లేని వానిగా చేసెడి రక్తములోని పదార్థము.

**ablate,** (ఎబ్లేట్) -lated, -lating. to remove by ablation, ఒక విధానము ద్వారా తొలగించు; 2) to remove by burning away, wearing down, or cutting away, కాల్చి, తీసివేసి, ఖండించి తొలగించు; 3) to undergo ablation, తొలగింపుకు గురియైన.

**ab'la'tion,** (ఎబ్లేషన్) *n.* 1) the act of taking away, ఎత్తుకొని తీసికొనిపోవుట; 2) the removal of diseased or unwanted tissue from the body by surgical or other means, శరీరావయవమును ఖండించుట.

**ablation shield,** (ఎబ్లేషన్ షీల్డ్) a type of heat shield that uses up heat by melting and vapourizing, విమానముల పై పడు ఉష్ణమును కరిగించుట, బాష్పీభవమును చెందించుట ద్వారా ఉపయోగించు ఉష్ణతాకవచము.

**ablatival,** (ఎబ్లేటివల్) *a.* in or having to do with the ablative case, కరిగించుట, బాష్పీభవనము చెందు కవచమునకు సంబంధించిన.

**ablative,** (ఎబ్లెటివ్) *n.* case of noun indicating source, agent or instrument of action, ఒక విభక్తి.

**ablator,** (ఎబ్లేటర్) *n.* 1) the heat shield on a space craft (Aerospace.), విమానములకు ఉష్ణ కవచము ఏర్పరచు పదార్థము; 2) an ablating substance, విమాన ఉష్ణకవచము.

**a-blaze',** (ఎబ్లెజ్) *adv.* 1) burning fiercely in a blaze, మండుచు; 2) burning very brightly, వెలుగుచు; 3) displaying great emotion or excitement especially on the face, తీవ్రమైన భావావేశమును ప్రదర్శించు.

*synonyms*: afire, excited, illuminated.
*antonyms* : subdued, dark.

**a'ble,** ★★★ (ఏబుల్) *a.* physically or mentally equipped to do something, శక్తిగల అసామర్థ్యముగల, capable, competent, skilful, fit, clever. A. to read = చదువగల, having the capacity to read.

*synonyms* : capable, competent, talented.
*antonyms* : incapable, incompetent.

**able,** (అబుల్) *(suffix.)* 1) capable of or fit for **e.g.** readable, changeable, సమర్థుడు అగు; 2) tending to, జరిగెడి.

**a'ble-bod'ied,** (ఏబుల్ బాడీడ్) *a.* physically strong and healthy, దృఢగాత్రుడైన.

**able seaman,** (ఏబుల్ సీమ్యాన్) *n.* a member of a ship's crew, especially the crew of a merchant ship, who possesses basic skills and qualifications, మౌలికమైన అర్హతలు, నైపుణ్యాలు కలిగి ఉన్న నావికుడు, ముఖ్యంగా వ్యాపార ఓడపై పని చేసే నావికులలో ఒకడు.

**abled,** **(ఏబుల్డ్)** *a.* having unrestricted physical or mental functions. ఎక్కువ భౌతిక, మానసిక శక్తిగల.
*synonyms* : fit, stalwart, vigorous.
*antonyms* : delicate, infirm.

**ableism,** **(ఎబ్లేసిజమ్)** *n.* discrimination in favour of those who are not considered to be physically or mentally challenged, సమర్థత్వము, మానసికంగా, శారీరకంగా సమర్థత లేని వారికి అనుకూలంగా విభజించుట.

**abloom,** **(ఎబ్లూమ్)** *adj.* blooming or flowering, పుష్పాలు వికసించెడి.

**ab'lepsy,** **(ఎబ్లేప్సీ)** *n.* blindness, గుడ్డితనము, అంధత్వము.

**a'ble-minded,** **(ఏబుల్‌మైండెడ్)** *a.* having strong will and determination; మానసిక బలపూర్ణుడైన.

**a'blush,** **(అబ్లష్)** *adj* : in a feeling of shyness, సిగ్గుపడిన. (eg : *She was almost ablush when she came face to face of with the young man she loved.*)

**ab-lu'tion,** **(ఎబ్లూషన్)** *n.* 1) bath, act of washing, స్నానము, ప్రక్షాళనము, కడుగుట; 2) a washing of the body as a part of religious rites, అభిషేకము; 3) the ritual cleansing of a priest's hands or body, or of sacred vessels during a religious ceremony, పురోహితుని చేతులను శరీరమును లేక వాడు పాత్రలను మత విధి ప్రకారము కడుగుట; 4) washing facilities in a military camper base, మిలిటరీ తాత్కాలిక వసతిలోగల స్నాన సౌకర్యాలు.

**a'bly,** **(ఎబ్లీ)** *adv.* capably, in a skilful or capable and competent way, సామర్థ్యముతో, నిపుణత.

**ab-ne'gate,** **(ఎబ్నెగేట్)** *vt.* 1) to give up or renounce something, నిరాకరించి; 2) to refuse, to leave, to renounce, to relinquish, to deny, విడచు.
*synonyms* : abstain, eschew, refrain from.
*antonyms* : appropriate, unyielding.

**ab'ne-gation,** **(ఎబ్నెగేషన్)** *n.* renunciation of something, పరిత్యాగము, విసర్జనము ప్రత్యాఖ్యానము, నిరాకరణము, నిగ్రహము.

**ab-nor'mal,** ★ **(యాబ్‌నార్మల్)** *a.* 1) unnatural, not normal, అస్వాభావికమైన; unusual or unexpected, specially in a way that causes alaram or anxiety, అసాధారణమైన; -*adv.* abnormally; unusually, అసాధారణంగా.
*synonyms* : different, eccentric, peculiar.
*antonyms* : same as, normal, usual.

**ab-nor'mality,** **(యాబ్నార్మాలిటీ)** *n.* 1) being abnormal, అస్వాభావికత; 2) and unusual variation from a normal structure or function of the mind or body, అసాధారణత, విపరీతత్వము.

**a-board',** ★ **(అబోర్డ్)** *adv. & prep.* 1) on board, on, onto, in or into a ship, aeroplane, train another, ఓడ, పడవ, విమానము మొ. వాని మీద, 2) in or into an organisation or group, ఒక సంస్థ లేక సమూహములోనికి.

**a-bode,** **(అబోడ్)** *p.t.* of Abide. – *n.* 1) the house or other place where a particular person lives, గృహము; 2) house, living place, ఇల్లు; 3) dwelling, residence or place of residence, నివాస స్థలము; 4) a period of living somewhere, ఉండు కాలము.

**✦ 'ఇల్లు' అనే భావంతో ఉన్న ఇంగ్లీష్ పదాలు :**

| | | |
|---|---|---|
| 1. *abode* | : | the place where a person lives, నివాసం, ఇల్లు. |
| 2. *dwelling* | : | a house, flat or apartment where a person lives, నివాస ప్రదేశమైన ఇల్లు, ఫ్లాట్ లేదా అపార్ట్‌మెంట్. |
| 3. *residence* | : | a house especially a large or impressive one, విశాలమైన నివాసగృహం. |
| 4. *home* | : | a house, flat or apartment that a peson lives especially with his family, కుటుంబంతో కలిసి నివసించే ఇల్లు, ఫ్లాట్ లేదా అపార్ట్‌మెంట్. |
| 5. *house* | : | a building for people to live in usually for one family, కుటుంబం నివసించేందుకు నిర్మించిన కట్టడం. |
| 6. *mansion* | : | a large impressive house, విశాలమైన, ఆకర్షణీయమైన భవనం. |
| 7. *palace* | : | the official home of a king, queen, president etc., రాజభవనం. |
| 8. *castle* | : | a large strong building with thick walls, built in the past to protect the people inside from being attacked, రాజకోట. |
| 9. *villa* | : | a house where people stay on holidays or vacation, చుట్టూ తోట ఉన్న ఇల్లు. |
| 10. *bungalow* | : | a house built all on one level without stairs, ఒకే అంతస్తుగా కట్టిన కట్టడం. (బంగళా) |
| 11. *flat* | : | a set of rooms for living including a kitchen usually on one floor of a building, గదులతో కూడిన ఒకే అంతస్తులో ఉన్న నివాసం. దీన్ని అపార్టుమెంట్ అని కూడా అంటారు. |

**aboil,** **(ఎబాయిల్)** *adv., & a.* in a boiling state, మరుగుచున్న స్థితిలో.

**aboiteau,** **(ఎబాయిట్యూ)** a sluice gate in a dike that prevents sea water from flowing in but allows flood water to flow out, నీటి కట్టలోని వరదనీటి రంధ్రము.

**a-bol'ish,** ★★ **(ఎబాలిష్)** *vt.* 1) to put an end to something eg.,a law, ఎత్తివేయు; 2) do away with, to stop altogether, తీసివేయు; 3) annul, రద్దుపఱచు, త్రోసివేయు, కొట్టివేయు.

*synonyms* : eliminate, invalidate, obliterate.
*antonyms* : retain, validate.

**ab'oli'tion,** **(ఎబాలిషన్)** *n.* 1) act of abolishing or the state of being abolished, ఎత్తివేయుట, తీసివేయుట, రద్దు చేయుట. 2) annulment, extinction, త్రోసివేయు.

**abolitionism,** **(ఎబాలిషనిజ్మ్)** *n.* the principle or policy of abolition, especially of Negro slavery; రద్దు విధానము.

**abolitionist,** **(ఎబాలిషనిస్ట్)** *n.* a person who wishes to abolish something, such as an institution or custom, రద్దుకు అనుకూలుడు, - *a.* 2) of or having to do with abolitionism or abolitionists, రద్దు విధానాలకు, రద్దు అనుకూలతకు చెందిన.

**abomasal,** **(ఎబోమసల్)** *a.* of or having to do with the abomasum, జంతువులు నెమరువేయు గుణము.

**abomasum,** **(ఎబోమసమ్)** *n,* the fourth and true stomach of cows, sheep, deer, and other ruminants, in which the food is digested, జంతువులలోని కడుపులో ఆహారము జీర్ణమగు నాల్గవ పొట్ట. *pt.* abomasa.

**a-bom'inable,** **(ఎబోమినబుల్)** *a.* 1) causing horror and disgust, hateful, అసహ్యమైన, గర్హ్యమైన; 2) wicked, extremely repugnent or offensive, అతిదుష్ట; 3) very bad, మిక్కిలి చెడ్డ.

*synonyms* : appalling, hateful, repugnant.
*antonyms* : delightful, fair, happy.

**a'bom'in'a'bleness,** **(ఎబోమినేబుల్‌నెస్)** *n.* the quality of hatred and disgust on somebody, అసహ్యత.

**a'bom'in'ably,** **(ఎబోమినేబ్లి)** *adv.* in a disgusting way, అసహ్యముగా.

**a-bom'inate,** **(ఎబోమినేట్)** *vt.* 1) to dislike and disapprove of somebody or something intensify, abhor, detest, అసహ్యపడు; 2) hate, feel hatred or disgust for, to depricate as an ill omen, గర్హించు, అతిహేయముతో చూచు.

**a-bomi-na'tion,** **(ఎబోమినేషన్)** *n.* 1) hating, detestation, అసహ్యపడుట; 2) something that is immoral, disgusting or shameful, అసహ్యపరచునది; 3) a feeling of intense dislike or disapproved towards something or somebody, అసహ్యత; 4) wickedness, దుష్టతనము, అతిదుర్మార్గము.

**ab-o'ral,** **(ఎబోరల్)** *(bio.) vt.* in a direction away from the mouth; అపముఖమైన.

**ab-o'rate,** **(యాబోరేట్)** *(bio.), n.* the lengthwise form of something; నిడివిచౌకపు రూపము.

**ab'orig'inal,** **(ఎబోరిజినల్)** *a.* 1) existing in a place or country from the earliest times, original, ఆదిమమైన, ఆదియందలి; 2) existing from the earliest known time, ఆదిమ జాతికి చెందిన; 3) a member of a people that has lived in an area from the earliest known times, ఒక స్థలములో పురాతనకాలం నుండి నివసించిన జాతికి సంబంధించిన అసలైనవాసి.

*synonyms* : ancient, indigenous, primitive.
*antonyms* : immigrating.

**ab'o-rig'ines,** **(యాబొరిజినెస్)** *n.pl.* earliest known, inhabitants of a country or place, ఒక దేశముయొక్క ఆదిమ నివాసులు.

**aborning,** **(ఎబోర్నింగ్)** *adv.* while being born created or realized, పుట్టుచున్నప్పుడు.

**abort,** **(అబోర్ట్)** *vi.* 1) to fail to develop or come to completion, పూర్తిచేయుటలో విఫలమగు; 2) end a mission, test or experiment prematurely, ఒక పనిని, పరీక్షను లేక ప్రయోగమును ముందుగానే ఆపివేయు; 3) to give birth before the embryo can live outside the mother's body because it is still dependent upon her body system to support its own, miscarry, గర్భస్రావము జరుగు, కడుపు పోవు; -*vt.* 4) to end or abandon (a mission, test, or experiment) before completion, పూర్తికాకముందే పని, పరీక్ష లేక ప్రయోగమును ఆపివేయు; -*n.* 5) an aborting or being aborted, నిలుపుదల, వైఫల్యము, గర్భస్రావము.

*synonyms* : call off, terminate, thwart
*antonyms* : continue, persue, succeed

**aborticide,** **(ఎబోర్టిసైడ్)** *n.* 1) the destroying of a human embryo within the womb, especially by drugs or surgery; గర్భము పోగొట్టుట, 2) an abortifacient; గర్భము పోవునట్లు చేయు పదార్థము.

**abortifacient,** **(ఎబోర్టిఫ్యాషియంట్)** *n.* 1) a drug or agent used to cause abortion, గర్భము పోవునట్లు చేయు మందు; 2) *a.* causing abortion, గర్భము పోగొట్టు.

**abor'tion,** ★★ **(అబార్షన్)** *n.* 1) delivery of a baby before it can live, bringing this about, గర్భస్రావము, అకాల ప్రసవము; 2) miscarriage, కడుపు దిగుట.

**abortional,** **(అబార్షనల్)** *a.* characterized by failure, వైఫల్యము గల.

**abortionist,** **(అబార్షనిస్ట్)** *n.* a person who induces or seeks to induce an abortion, especially an illegal abortion, చట్ట వ్యతిరేకముగా గర్భస్రావము చేయువాడు.

**abortion pill,** **(అబార్షన్ పిల్)** a tablet of synthetic steroid taken to abort a pregnancy by blocking progesterone so that the fertilized egg does not become implanted in the uterus, గర్భ నిరోధక మాత్ర.

**a-bortive,** **(అబార్టివ్)** *a.* unsuccessful, coming too soon and therefore imperfect; అకాలముగా పుట్టిన, నిష్ఫలమైన, యుక్తకాలం కంటె ముందు జననమైన.

**aboul'ia,** **(అబౌలియా)** *n.* loss of ability to exercise will power and make decision, కృతిశక్తి నాశము.

**abound',** **(అబౌండ్)** *vi.* 1) be in plenty; విస్తారముగా నుండు, యథేష్టముగా నుండు; 2) be full of ; foll. by *in* or *with*, ఎక్కువగా ఉండు; 3) have in large numbers or amounts, ఎక్కువ సంఖ్యలో లేక పరిమాణములో ఉండు; 4) be very prevalent, తఱచుగా ఉండు,

*synonyms* : swell, thrine.
*antonyms* : be meagre, be in short supply.

**about,** ★★★ **(ఎబౌట్)** *prep.* 1) a grammatical word that refers to different sides or aspects of something from some point of orientation, having something to do with, of, ఒక వస్తువు యొక్క అనేక వైపులు, విధములను గురించి తెలుపు వ్యాకరణపదము; 2) in connection with, సంబంధించి; 3) somewhere near, in or close to (a place), దగ్గర, సమీపమున; 4) not far from, close to (in time), దూరము లేని; 5) approximating, near, దాదాపు చేరువలో; 6) on every side of, around, ఒక వ్యక్తి దగ్గరగా; 7) on or near (one's person), at hand, with, ఒక వ్యక్తి దగ్గరగా; 8) here and there in or on, in many parts of, అక్కడ కూడా, లోపల బైట; 9) everywhere in, ప్రతిచోట; 10) doing, working at, చేయుటలో; -*adv.* 11) nearly, almost, దాదాపుగా; 12) somewhere near, దగ్గరలో ఎక్కడో; 13) toward or on every side, అన్ని వైపులా సమీపము; 14) all around, చుట్టూ; 15) in many places, here and there, అనేక చోట్ల; 16) to and fro, ముందూ వెనుకా; 17) moving around, active, చుట్టూ తిరుగుచున్న; 18) stirring, కలియ తిరుగు; 19) in the opposite direction, వ్యతిరేక దిశలో; 20) one after another, ఒకరి తరువాత ఒకరు; 21) by turns, వంతుల వారీగా; 22) in succession, వరుసగా; 23) about to, జరుగబోవు; 24) on the point of, అప్పుడే; 25) ready to, going to, సిద్ధముగా; 26) bring a., సంభవింపజేయు.

**about-face,** **(ఎబౌట్‌ఫేస్)** *n.* (*pl.* about-faces) 1) a sudden and complete reversal of a previous opinion or policy, అంతకు ముందుగల అభిప్రాయము లేక విధానానికి పూర్తి వ్యతిరేకంగా తీసుకున్న వైఖరి; 2) *v.* turn the face away to the other side, రెండవ ప్రక్కకు తలను త్రిప్పుకొను.

**a-bove',** ★★★ **(అబౌ)** *prep.* 1) a grammatical word indicating a position directly, పైన అని తెలుపు వ్యాకరణ పదము; 2) on, మీద; 3) overhead, over, పైని; 4) greater than an amount or level, superior to, మించి; above all = అన్నింటికంటె ముఖ్యముగా; higher in status or power. – *adv.* (in printed text) 1) mentioned earlier; ఇంతకు ముందు పేర్కొనిన; 2) in or to a higher place, మీద, పైగా, హెచ్చుగా.

**above all,** **(అబౌ ఆల్)** 1) used to indicate the most important thing or the main point of a statement get above yourself, అన్నింటికంటె ఎక్కువగా, అన్నింటినీ మించి; 2) to become conceited, తప్పించుకొను,

**above board**, **(అబై బోర్డ్)** *a.* lawful and honest, నిజాయితీయును చట్టప్రకారము నడుచుకొను ప్రవర్తనగల, బహిరంగముగ, మర్మము లేకుండా, రహస్యము కాకుండ.

**a-bove-men'tioned, a-bove-named, a-bove-said,** **(అబౌమెన్షన్డ్, అబౌనేమ్డ్, అబౌసెడ్)** *a.*1) in a previous place or further towards the top of the page in a piece of writing, mentioned earlier, పైన చెప్పిన, పైన ఉదహరించిన, సదరు; 2) to or in heaven, స్వర్గములో.

**ab ovo,** **(యాబోవో)** *adv.* from the very beginning, మొదటి నుంచి.

**ab-ra-ca-dab'ra,** **(అబ్రకదబ్రా)** *n.*1) a magical charm or spell, a word of Eastern origin used in incantations, తాంత్రికమంత్ర-యంత్ర విశేషము; 2) deliberately nonsensical language, అర్థంపర్థం లేని మాట.

**ab'rade',** **(అబ్రేడ్)** *vt.* 1) to smooth a rough surface, అరగతీయు; 2) to rub, to wear something away or be worn a way by friction, తోము.

**abra'sion,** **(అబ్రేషన్)** *n.* 1) rubbing, the action of scraping or wearing away, అరగదీయుట, అరుగుదల; 2) an area on the scraped skin, అరిగిన లేక రేగిన చర్మము, ఒరిసిపోవుట; 3) the erosion of bad rock by continuous friction caused by rock fragments in water, wind or ice, శిలా విశోషీకరణము.

**abrasive,** **(అబ్రెసివ్)** *adj.* 1) using friction and roughness of texture to smooth or clean a surface, అరగతీసిన; -*n.* 2) a substance used to smooth or polish a surface by grinding or scraping; సానరాయి.

**abra'sus,** **(అబ్రసెస్)** *(bot.)* scraped or grated, రాచిన, గీచుకొనిన.

**abreact,** **(అబ్రెక్ట్)** *vt.* to release unconscious tension by talking about on retrieving the events that caused it, మానసిక ఒత్తిడిని తొలగించు.

**a-breast',** (**అబ్రెస్ట్**) *adv.* 1) in a line, ఒక పంక్తిగా; 2) side by side and facing the same way, ఒకరి ప్రక్కనొకరు.

**abreast of,** (**అబ్రెస్ట్ ఆఫ్**) up to date with, కాలమునకు తగినట్లుగా.

**abri,** (**అబ్రి**) *n.* a place of refuge or shelter; పునరావాస స్థలము, ఆశ్రయస్థలము.

**a-bridge,** (**అబ్రిడ్జ్**) *vt.* 1) make shorter by using fewer words, cut short something in scope or extent, సంక్షేపము చేయు; 2) to deprive somebody of rights or privileges, హక్కులను నియంత్రించు.

*synonyms* : condense, precis, summarise.
*antonyms* : amplify, elaborate.

**a-bridged,** (**అబ్రిడ్జ్డ్**) *p.a.* 1) something short, సంక్షిప్తమైన; 2)something that is shortened, సంగ్రహమైన.

**abridg'ment,** (**అబ్రిడ్జ్‌మెంట్**) *n.* 1) a shortened version of some text, సంక్షేపము; 2) summary, something made shorter, సంగ్రహము; 3) the process of abridging a work, సంక్షేపించుట; 4) a curtailment or reduction of something, హ్రస్వీకరించుట లేక చిన్నది చేయుట.

**abrim,** (**అబ్రిమ్**) *adv. a.* in a briming state, సంపూర్తిగా, నిండా.

**abroach,** (**అబ్రోచ్**) *a.* opened or tapped so that liquid can be drawn off, ద్రవమును వెలువడు నట్లుగా తెరచు,

**abroach,** (**అబ్రోచ్**) *adv. a.* 1) to cause to flow or let out liquid; give rise to, ద్రవమును పొర్లిపోవునట్లు చేయు; 2) spread far and wide, విస్తృతంగా వ్యాపించు; 3) put in circulation, ప్రజలకు అందుబాటులో ప్రచారమునకు తెచ్చు.

**a-broad',** ★★★ (**అబ్రాడ్**) *adv.* 1) over a wide area, అంతట; 2) in all directions, widely, నలుదిక్కుల; 3) outside, everywhere, బయట; 4) in foreign countries, to or in other countries, పరదేశము నందు; 5) in public or into general circulation, ప్రచారములోగల; 6) out of one's home or house, స్వంత ఇంటిలో లేని; *-n.* foreign countries; విదేశములు.

**ab'ro-gate,** (**యాబ్రగేట్**) *vt.* 1) to repeal or abolish something formally and publicly, కొట్టివేయు; 2) put an end to (a law or custom), to annul by an authoritative act, రద్దుచేయు.

*synonyms* : abolish, cancel, invalidate.
*antonyms* : establish, institute, validate.

**abro-ga'tion,** (**యాబ్రగేషన్**) *n.* 1) making void by authority, కొట్టివేయుట, రద్దుపఱచుట; 2) annulment, త్రోసివేయుట.

**ab-rupt,** (**అబ్రప్ట్**) *a.* 1) sudden and unexpected, ఉన్నట్లుండి చేసిన; 2) unexpected, sudden, లేక చెప్పిన, తటాలునవైన; 3) with a sudden steep slope, నిట్రమైన; 4) unconnected, అసంబంధమైన; 5) brief and making no effort to be finally, స్నేహ పూర్వకముగా లేకుండా సంగ్రహంగా; 6) not passing smoothly from topic to topic, ఒక విషయం నుంచి ఇంకొక దానికి సరిగా వివరించని; 7) used to describe a rock layer that is steeply inclined and stands out from surrounding rocks, పైకిపొడుచుకొని వచ్చిన.

*synonyms* : blunt, hasty, sudden, uneven.
*antonyms* : anticipated, expansive, leisurely.

**ab-rupt'ion,** (**అబ్రప్షన్**) *n.* 1) suddenness, ఆకస్మికత్వము; 2) the sudden breaking off of a part from larger mass, ఆకస్మికముగా ఇంకొక దాని నుంచి విడిపోవుట,

**ab-rupt'ly,** (**అబ్రప్ట్లీ**) *adv.* 1) suddenly, అకస్మాత్తుగా, ఉన్నట్టుండి;, 2) unconnectedly, అసంబంధముగా.

**ab'rupt'ness,** (**అబ్రప్ట్‌నెస్**) *n.* suddenness, ఆకస్మికత, ఉన్నట్టుండి జరుగుట.

**ab'ruptus,** (**అబ్‌రప్టస్**) *(bot.) a.* like broken or torn leaves, హ్రస్వపత్రములుగలది, విరిగిన ఆకులను పోలినది.

**ab-rus'** (**అబ్రస్**) *(bot.), n.* a tropical genus akin to the bean to which crab's eyes belong, గురివింద చెట్టు.

**abscind,** (**అబసిన్డ్**) *vt.* to cut off, ఖండించు.

**ab'scess,** (**యాబ్‌సెస్**) *n.*1) a collection of pus in a cavity causing an inflammed swelling, పుండు, 2) boil, a painful swollen area on the body, abscessed, కురుపు; 3) *-a.* to go or retract, వెనుకకుతగ్గు; 4) a puss filled cavity resulting from inflammation and usually caused by bacterial infection, చీము నిండిన పుండు; 5) *-n.* the horizontal coordinate or x - coordinate of a point in a two dimensional system of cartesian coordinates, x - అక్షము లేక నిరూపక జ్యామితిలోని ఒక బిందువు యొక్క నిరూపకములు, ప్రథమ నిరూపకములు.

**abscissa,** (**యాబ్‌సిసా**) (*pl.* abscissas *or* abscissae) *n.* the coordinate that gives the distance along the horizontal axis, x లేక క్షితిజ సమాంతర అక్షము యొక్క నిరూపకము.

**ab-scis'sion,** (**యాబ్‌సిషన్**) *n.*1) the act of cutting off something, కోత, కోయుట; 2) the natural processing by which beaks or other parts are shed from a plant, సహజ విదళనము; 3) surgical operation, శస్త్ర చికిత్స.

**ab'scissus** (యాబ్సిసస్) *(med.)*, *a.* something which is cut irregularly, కొతికినట్లు కోయబడినది.

**ab-scond',** (అబ్‌స్కాండ్) *vi.* 1) to run away secretly especially in order to avoid arrest or prosecution, to stow away, తెలియకుండ పారిపోవు; 2) to recondite, to escape, పరారై పోవు; 3) disappear, కనబడకుండ పోవు, దాగిపోవు.

**abseil,** (యాబ్‌సీల్) *v.* 1) to descend a step slope or vertical face using a rope that is secured at the top and passed around the body, త్రాడుతో ఎత్తైన చోటు నుండి దిగు; 2) -*n.* the method of descending a very steep cliff by means of a rope secured at the summit, త్రాడుతో దిగుట; 3) -*v.i.* to descend by this means, త్రాడుతో దిగు,

**ab'sence,** ★★★ (యాబ్‌సెన్స్) *n.*1)being absent, లేకపోవుట; 2) non existence, లేకుండుట; 3) lack, లేమి, a. of mind = పరాకు, పరధ్యానము.

**ab'sent,** ★★ (యాబ్‌సెంట్) *a.* 1) not present, showing lack of attention, లేని, హాజరులేని, పరధ్యానముగా నున్న. – *vt.* with the *ref. pron.* 2) to keep oneself away, హాజరు కాకుండపోవు; 3) gone to another place, స్థలాంతరమునకు పోయిన

*synonyms* : blank, missing, unavailable.
*antonyms* : aware, present, existing.

**absentee'ism,** (యాబ్‌సెంటీయిజమ్) *n.* the high rate of absence where regular attendance is expected or persistent absence from work or some other place without good reason, హాజరులేనితనము, ఉండవలసిన చోట ఉండకుండుట, ప్రవాసముండుట.

**absent mind,** (యాబ్‌సెంట్ మైండ్) too much concern to notice what is happening, పరాకు, పరధ్యానము.

**absently,** (యాబ్‌సెంట్లీ) *adv.* in an inattentive or absent minded way, పరాకుగా, పరధ్యానముగా.

**ab'sent-mind'ed,** (యాబ్‌సెంట్ మైండెడ్) *a.* too concerned to notice what is happening, pre occupied, పరధ్యానముగా నుండెడు.

**ab'sent-mind'edness',** (యాబ్‌సెంట్‌మైండెడ్‌నెస్) *n.* the nature of pre occupying or forgetful without concern to what is happening in the surroundings, పరధ్యానము, పరాకు.

**ab-sen-tee',** (యాబ్‌సెంటీ) *n.* 1) one who is absent from his place, person who stayed away, తన స్థలమునందు (హాజరు) లేనివాడు; 2) one not present, పరోక్షముగా ఉన్నవాడు.

**ab'sinter,** (యాబ్‌సింటర్) *n.* an aromatic plant the leaves of which are used for producing scent, దవనము, మాచిపత్రి.

**ab'solute,** ★★ (అబ్‌సల్యూట్) *a.* 1) having total power and authority, అడ్డములేని; 2) despotic, సంపూర్ణా ధికారముగల; 3) to the very greatest degree possible, సంపూర్తి; 4) complete, perfect, పూర్ణమైన; 5) not allowing any doubt, సందేహము లేని; 6) unmixed, మిశ్రమం లేని, 7) unconditional, మినహాయింపులేని, absolute alcohol = శుద్ధమద్య సారము. absolute density = నిరపేక్ష ఘనత్వము. absolute temperature = పరమతాప క్రమము absolute zero = పరమ శూన్యం.

*synonyms* : autocratic, entire, independent.
*antonyms* : conditional, partial

**ab-solutely,** ★★★(యాబ్‌సల్యూట్‌లీ) *adv.* 1) with no conditions or restrictions especially constitutional or legal ones, నిరంకుశముగా; 2) in away that is independent of circumstances and never variable or modified, despotically, అడ్డములేకుండ; 3) used in speech or dialogue as an emphatic way of agreeing with the other speaker, బొత్తిగా; 4) used to give strong emphasis to what is being said, కేవలముగా; 5) completely, perfectly, పూర్తిగా.

**ab'so-lu'tion,** (యాబ్‌సల్యూషన్) *n.* 1) forgiveness for somebody's sins especially in a christian church, విమోచనము; 2) blessing used in a christian church to grant absolution to some body, పాపవిముక్తి ప్రార్థన.

**ab'so'lutism,** (యాబ్‌సల్యూటిజమ్) *n.*1) a political system or principle in which unlimited power is held by one ruler, సంపూర్ణాధికారత్వము; 2) a standard, principle or theory that is absolute, పరమ ప్రమాణ సిద్ధాంతము.

**ab-solve',** (అబ్‌సాల్వ్) *vt.* 1) set free from guilt, విమోచనముచేయు; 2) to forgive a person for wrong doing, పాపపరిహారమును పొందించు; 3) to state publicity of officially that somebody is not guilty and not to be held responsible, నేర విమోచన ప్రకటన చేయు; 4) to forgive somebody from sins or from the punishment of crimes be performed, క్షమించి విడుచు.

*synonyms* : acquit, exonerate, pardon.
*antonyms* : accuse, blame, charge.

**ab-sorb,** ★★(అబ్‌జార్బ్) *vt.* 1) to take or, suck up inside gradually, పీల్చు, తనలోపలికి తీసుకొను; 2) to completely fix the attention of, engross, మనస్సునంతయు నాకర్షించు, ఆక్రమించు.

**ab-sorb'able, (అబ్‌జార్బబుల్)** *a.* one which can be absorbed, పీల్చదగిన.

**ab-sorb'ent, (అబ్‌జార్బెంట్)** *a.* capable of absorb, other substances (liquids), పీల్చెడు,ఆకర్షించెడు.

**ab-sorb'ing, (అబ్‌జార్బింగ్)** *a.* 1) engrossing or occupying the attention completely, మనస్సునంతయు నాకర్షించునట్టి; 2) absorbingly, -*adv.* ఆకర్షించగల.

**ab-sorp'tion, (అబ్‌జార్ప్షన్)** *n.* 1) the up take of a liquid into the fibres of a substance, పీల్చుట; 2) to suck up substances (liquids) into, ఐక్యమగుట; 3) a state in which the whole attention is occupied, లోపలికి గ్రహించుకొనుట; 4) to completely engross, దేనియందుగాని బుద్ధి యంతయు లీనమగుట.
absorption co-efficient, శోషణ గుణమాపకం;
absorption meter (phy.), శోషణ మాపకము;
absorption of gas, వాయు శోషణము;
absorption of light, ప్రకాశాపశోషణము;
absorption spectrum, ఆకర్షణ వర్ణ విన్యాసము.

**ab-stain, (అబ్‌స్టెయిన్)** *vi.* 1) to choose deliberately not to do something, మానుకొనియుండు; 2) refrain, to intentionally not use something or not doing something, వదలుకొను; 3) not vote for or against a proposal when a vote is held, ఎన్నికలో పాల్గొనకుండు.
*synonyms* : avoid, give up, shun.
*antonyms* : indulge, absorb.

**ab-ste-mious, (అబ్‌స్టీమియస్)** *a.* allowing (one self) only a little food, మితభోజియైన.

**ab-sten'tion, (అబ్‌స్టెన్‌షన్)** *n.* మానియుండుట, the act or an example of abstaining.

**ab-sterge, (అబ్‌స్టెర్జ్)** *vt.* to wipe or make clean by wiping, తోము, తుడుచు, ద్రావకాదులతో పరిశుభ్రము చేయు.

**ab-ster'gent, (అబ్‌స్టెర్‌జంట్)** *a.* having cleaning or purgative properties, నిర్మలము చేసెడు.

**ab-stinence, (యాబ్‌స్టినెన్స్)** *a.* 1) refraining, మానుకొనుట; 2) restraint from indulging a desire for something pleasurable, పరిత్యజించుట; 3) the act of keeping away from pleasant things especially alcohol, విడుచుకొనుట.

**ab'stinent, (యాబ్స్టినెట్)** *a.* 1) restrained from taking excessive food etc., మూసికొనిన, లఘు భోజనము చేసెడు, ఉపవాసముండెడు; 2) practicing abstinence of wordly pleasures and desires, జితేంద్రియమును అభ్యసించెడు.

**ab-stract, (అబ్‌స్ట్రాక్ట్)** *a.* 1) not relating to concrete objects but expressing something that can only be appreciated intellectually, స్థిర రూపము లేని; 2) based on general principles or theories rather than on specific instances, సైద్ధాంతికమైన; 3) existing as a quality or concept rather than as something real or solid, కేవలము భావనలో మాత్రము ఉండు; 4) general and not particular, సాధారణమైన, ప్రత్యేకముకాని; *n.* 5) shortened form of something, ఒకదాని సంక్షిప్త రూపము; 6) separated, వేరైన; 7) a drawing or painting of a special type of act, నైరూప్య చిత్రము; A. noun = గుణ విశేష్యము, – *n.* 8) summary, సంగ్రహము; *vt.* 9) separate, ప్రత్యేకించు, వేఱుచేయు; 10) to epitomize or reduce, దొంగిలించు, సంక్షేపముచేయు.
*synonyms* : conceptual, hypothetical, theoritical.
*antonyms* : concrete, objective, practical.

**abstract', ★★ (అబ్‌స్ట్రాక్ట్)** *vt.* 1) seperate, ప్రత్యేకించు; 2) extract, separate, వేఱు చేయు; 3) steal, దొంగిలించు, అపహరించు; 4) abridge, సంక్షేపము చేయు.
*synonyms* : abridge, epitomise, precis.
*antonyms* : expand, insert.

**ab-stract'ed, (అబ్‌స్ట్రాక్టిడ్)** *a.* 1) not noticing what is happening, deep in thought, పరధ్యానముగానున్న; 2) in deep thought and not concentrating on surroundings, పరాకులో ఉన్న; 3) extracted or separated from something, ఒక దాని నుంచి సంగ్రహించిన.

**ab-stract'edly, (అబ్‌స్ట్రాక్టిడ్లీ)** *adv.* deep in thought, బేపరాకుగా, పరధ్యానముగా.

**ab-strac'tion, (అబ్‌స్ట్రాక్షన్)** *n.* 1) considering separately from any particular object or case, వేఱుచేయుట, ప్రత్యేకించుట; 2) removed or theft of something usually with some difficulty, దొంగిలించుట; 3) a state in which somebody is deep in thought and not concentrating on the surrounding, పరాకుగా ఉండుట; 4) a generalised idea or theory developed from specific concrete examples, సామాన్య భావన; 5) an abstract painting or sculpture, నైరూప్య చిత్రకళ.

**abs-tract'ly, (అబ్‌స్ట్రాక్ట్‌లీ)** *adv.* separately from anything, ప్రత్యేకముగా.

**abs'triction, (యాబ్‌స్ట్రిక్షన్)** *n.* stoppage of bowels movement, మలావరోధము, మలబద్ధకము.

**ab-struse, (అబ్‌స్ట్రూజ్)** *a.* 1) obscure and not easy to understand, గూఢమైన; 2) hard to understand, difficult to understand, obscure, తెలిసికొనుటకు కష్టమైన, దుర్గ్రాహ్యమైన.
*synonyms* : complex, incomprehensible, obscure.
*antonyms* : concrete, obvious.

**ab's-truse'ly, (అబ్‌స్ట్రూజ్లీ)** *adv.* in an abstruse manner, గూఢముగా.

**ab-struse'ness, (అబ్‌స్ట్రూజ్‌నెస్)** *n.* the quality of being abstruse or difficult to understand, గూఢత, కాఠిన్యము.

**ab-surd',★★ (అబ్‌సర్డ్)** *a.* 1) unreasonable, అసంగతమైన; 2) against reason or common sense, విపరీతమైన; 3) clearly false or foolish, కేవలము అబద్ధమైన; 4) lacking any meaning that would give purpose, అర్థంలేని; *-n.* 5) the condition of living in a meaningless universe where life has no purpose especially as a concept incertain 20th century philosophical movements; అహేతుక జీవన విధానములు.
*synonyms* : anamolous, farcical, idiotic.
*antonyms* : logical, rational, sensible.

**ab-surdity, (అబ్‌సర్డిటి)** *n.* 1) ridiculousness or silliness, అసంగతి; 2) foolish, విపరీతము; 3) false, something that is irrational, incongruous or illogical, కేవలము అబద్ధమైనది, న్యాయవిరుద్ధత.

**ab-surd'ly, (అబ్‌సర్డ్లీ)** *adv.* without any reason, విరుద్ధముగా, అసంగతముగా.

**ab'terminal, (అబ్‌టెర్మినల్)** *(bot) a.* అపాగ్రమైన.

**a-bun'dance, (అబన్డన్స్)** *n.* 1) a more than plentiful quantity of something, విస్తారము; 2) plenty, యథేష్టము; 3) a lifestyle with more than adequate material, సర్వసమృద్ధము, కావలసినంత.

**a-bun'dant, (అబన్డన్ట్)** *a.* 1) present in grant quantities plentiful, విస్తారమైన; 2) more than enough, rich supply, ample, యథేష్టమైన, కావలసినంత, సమృద్ధిగానున్న.
*synonyms* : ample, lavish, plentiful.
*antonyms* : rare, scarce.

**a-bun'dantly, (అబన్డన్ట్లీ)** *adv.* 1) amply, విస్తారముగా; 2) more than required in a plentiful degree, sufficiently, యథేష్టముగా, సమృద్ధిగానున్న.

**a-buse', ★ (అబ్యూజ్)** *vt.* 1) to put to wrong use, make a bad use of, దుర్వినియోగముచేయు; 2) revile, తిట్టు, దూషించు; *-n.* (అబ్యూజ్) *n.* 3) misuse, దుర్వినియోగము; 4) reviling, దూషణ, తిట్లు; 5) corrupt practice, దురాచారము, చెడువాడుక; 6) impropriety, అక్రమము.
*synonyms* : curse, insult, slander.
*antonyms* : appreciate, respect, utilise.

**abuser, (అబ్యూజర్)** *n.* 1) somebody who physically, sexually or psychologically maltreats a person or an animal, దుర్వినియోగము చేయువాడు; 2) somebody who uses drugs or alcohol in a way that may be addictive harmful or illegal, మాదక ద్రవ్యములు ఉపయోగించువాడు.

**a-bu-sive, (అబ్యూజివ్)** *a.* 1) calculated to insult or offend somebody scurrilous, తిట్టెడు; 2) reviling, using or containing unkind cruel or rude language, దూషించెడు.

**a'but, (అబట్)** *vi.* 1) nearing to completion, సమాప్తమగు; 2) to border on, to touch or be adjacent to something along one side, ఆనుకొనియుండు, తగిలియుండు.

**a-butilon, (అబటిలన్)** *(bot.) n.* a tropical plant or shrub of the mallow family with bell shaped, yellow or white flowers, అతిబల (చెట్టు), కంకటిక (చెట్టు), తుత్తిరిబెండ (చెట్టు), అడవిబెండ (చెట్టు).

**a-butment, (అబట్‌మెంట్)** *n.* 1) a supporting wall; దన్ను, అండ, గోడ, ఒకదానికి ఆధారముగా నుండునది; 2) the immediate adjacency of two objects or pieces of land, రెండు భాగాలుగా ఉన్న నేల లేక వస్తువుల ప్రక్కప్రక్క కలయిక.

**abuttals, (అబటాల్స్)** *n.* the boundaries of a piece of land in relation to an adjoin piece of land, భూమి, సరిహద్దులు.

**a-bysm, (అబిస్మ్)** *n.* 1) similar to the great depth an abyss, అగాధము; 2) deep bottomless hole, anything profound and unfathomable, లోతుతెలియని అగాధము.

**a-bys-mal, (అబిస్మల్)** *a.* 1) very deep, అడుగందని, అగాధమైన; 2) very bad or extremely severe, చాలా ఘోరమైన.

**abyss', (అబిస్)** *n.* 1) a chasm or gorge so deep or vast that its extent is not visible, అగాధము; 2) deep bottomless hole, పాతాళము; 3) something that is immeasurably deep or infinite, అంతులేని లోతుగల ప్రాంతం.

**abyssal plain, (అబిసల్ ప్లైన్)** a deep, extremely level undersea plain, such as the plain lying about 750 miles to 1,000 miles, జలగర్భ మైదాన ప్రదేశము.

**abyssinian, (అబిసీనియన్)** *n.* 1) a person born or living in Abyssinia (Ethiopia), అబిసీనియా లేక ఇథియోపియా నివాసి; - *a.* 2) of or having to do with Abyssinia, అబిసీనియాకు చెందిన.

**aca'cia, (అకేషియా)** *n.* a tropical tree from which gum is obtained, కసిందచెట్టు.

**acacia arabica, (అకేషియా అరబికా)** *(bot.) n.* a tropical tree from which gum is obtained, నల్లతుమ్మ చెట్టు.

**academe,** **(అకాడమి)** *n.* a place of learning, especially a college or university, విద్వత్సభ.

**academia,** **(అకాడమియ)** *n.* scholastic life, విద్యార్థి జీవితము.

**ac'a-demic, ac'a-dem'ical,** ★★★**(యాకాడమిక్, యాకాడ మికల్)** *a.* 1) concerning to education especially in a college or university, విద్యాశాలకు గాని, విద్వత్సభకుగాని సంబంధమైన, 2) theoretical, ప్రయోగానుభవములేని; 3) dry and intellectual in approach, concentrating on structure, form or historical conventions, ఉత్సాహవంతము కాని.

**ac'ade-mi'cian,** **(అకాడమిషియన్)** *n.* 1) some body with scholarly back ground or attitudes, విద్వత్సభలో చేరిన వాడు; 2) a member of an academy, విద్వత్సభా సభ్యుడు.

**academicism,** **(అకాడమిసిమ్)** *n.* 1) a conformity to convention or tradition in art, literature, or music, కళలు, సాహిత్యం, సంగీతంలో సంప్రదాయ కత్వము; 2) formalism, pedantry, సంప్రదాయ కత్వము.

**academic year,** **(యాకాడమిక్ ఇయర్)** the official annual period of sessions of a college or university, విద్యా సంవత్సరము.

**a-cad'emy,** ★ **(అకాడమి)** *n.* 1) college, university a society of people interested in the advancement of art, science or literature, విద్యాశాల, విద్వత్సభ; 2) a school for training in a special art or skill, కొన్ని కళలలో ప్రత్యేక శిక్షణనిచ్చు విద్వత్ సంస్థ.

**acalycalis,** **(అకలికలిస్)** *(bot.)*, *a.* a flower which has no leaves or petals, ఆకులు రేకులులేని (పువ్వు), ఆకురేకులకు అంటని (పువ్వు).

**acalculia,** **(అకల్‌కలియా)** *n.* an inability, or the loss of the ability to carry out basic arithmetic calculations, గణితంలో ప్రాథమిక ప్రక్రియలు కూడా చేయలేని అశక్తత.

**a-cal'ycin, a-cal'ycinous,** **(అకలిసిన్,అకలిసినస్)** *a.* without a calyx or flower cup, (పూలలో) గర్భకోశములేని.

**aca'naceous,** **(అకనాసియస్)** *a.* having full of thorns, కంటకావృతమైన, ముండ్లతో నిండిన.

**acantha',** **(అకాంతా)** *(bot.)* *n.* ముల్లు, కంటకము.

**a-can'thus,** **(అకాంతస్)** *n.* పల్లేరు మొక్క.

**acarophobia,** **(అకారోఫోబియా)** *n.* abnormal fear of mites, ticks, నల్లులు చిన్న పురుగులంటే భీతి.

**acarus,** **(అకారస్)** *n.* a mite or tick, నల్లి లేక చిన్న పురుగు.

**a-cat-a-lep'sy,** **(అకాటలెప్సీ)** *(Phli.)* *n.* సంశయవాదము, అనిర్ణయవాదము, అజ్ఞానవాదము, ఆజ్ఞేయతావాదము.

**a-cau-les'cent,** **(అకాలిసెంట్)** *(bot.)*, *a.* 1) having no stem or only a very short stem, హ్రస్వకాండము గల; 2) stemless, కాండము లేని; 3) without visible stem, అదృష్టకాండమైన.

**acaudal,** **(అకాడల్)** *a.* without a tail, తోకలేని.

**a-cauli's',** **(అకాలిస్)** *(bot.)* 1) having no stem or only a very short stem, కాడలులేనిది; 2) stemless, something which appears as if its flowers and fruits have no stems, కాడలు లేనట్టు కనబడునది.

**ac-cede',** **(అక్సీడ్)** *vt.* to agree to a plan, suggestion or demand, సమ్మతించు, ఒప్పు.
*synonyms* : assume, comply with, inherit.
*antonyms* : disagree, object.

**ac'cedens,** **(అక్సాడెన్స్)** *(bot.)*,*a.* something which is fastened with some other, కలుపబడినది, కలిసి యున్నది.

**accelerant,** **(అక్సీలరెంట్)** *n.* a substance that is used to intensify, నిప్పును బాగా ఎక్కువ చేయటానికి ఉపయోగపడే పదార్థం.

**ac-celerate,** ★ **(అక్సిలరేట్)** *vt.* 1) quicken, to move faster, to move increasingly quickly, or cause something to move faster, వేగము అధికముచేయు, త్వరపెట్టు; 2) to happen or develop faster or cause something to happen or develop faster, అభివృద్ధిచెందు; 3) to cause an increase in the velocity of something or experience an increase in velocity, వేగమును పెంచు.
*synonyms* : expedite, hasten, step up.
*antonyms* : delay, decelerate.

**ac-cel'era'tion,** **(అక్సిలరేషన్)** *n.* 1) to make haste, quickly, త్వరపెట్టుట, త్వర; 2) the rate at which something increases in velocity, వేగవృద్ధి క్రమము, త్వరణము; 3) an increase in the rate at which something or develop, అభివృద్ధి వేగము పెరుగు.

**ac-celer'ative,** **(అక్సిలరేటివ్)** *a.* to increase the speed of a moving body, గమనవేగమును వృద్ధిచేసెడు.

**acceleratory,** **(అక్సిలరేటరీ)** *a.* accelerative; quickening, గమన వేగమును పెంచు.

**ac-cent,** ★★ **(యాక్సెంట్)** *n.* a particular way of pronouncing words that indicates the place of origin or social back ground of the speaker, ఒకమాటలో ఒక అక్షరమును ఒత్తి లేక గట్టిగా పలుకుట, మాట్లాడు వైఖరి లేక విధానము; 2) a symbol used in print or writing to indicate stress or the pronunciation of a vowel, ( ' ) ఇట్టి గుఱుతు, 3) - ac'cent', *vt.* to mark a letter, word or something else with a written or printed accent, ఒత్తి పలుకు, ఒత్తి ఊది పలుకు, ఒత్తిపలుకుటకు గుర్తు పెట్టు,

**accentual,** **(అక్సెంచుఅల్)** *a.* involving or associated with accent or stress, ఉచ్చారణ విధానము లేక ఊది పలుకుటకు సంబంధించిన.

**ac-cen'tuate,** **(ఎక్సెంచుయేట్)** *vt.* to emphasize something so that people notice it, ఒత్తిపలుకు, నొక్కి చెప్పు.

**ac-cen'tu-ation,** **(ఎక్సెంచుయేషన్)** *n.* to make a feature of something more noticeable, to direct, attention to, దృష్టి కేంద్రీకరించునట్లు చేయు.

**ac'centus,** **(ఎక్సెంటస్)** *n.* a mistake of pronounciation of a vowel, స్వరదోషము.

**ac-cept,** **(ఎక్సెప్ట్)** *vt.* 1) to indicate formal agreement to the terms and conditions in an agreement, సమ్మతించు; 2) say yes to invitation, అంగీకరించు; 3) take something offered, పుచ్చుకొను; 4) to acknowledge that something is true, యదార్థమైనదని నమ్ము; 5) to recognize as being true or right, గుర్తించు; 6) to admit the flame or responsibility for something, నేరము ఒప్పుకొను.

*synonyms*: admit, consent, recognise.
*antonyms* : deny, reject.

**ac-cept,** *agree.* ★★★ **(ఎక్సెప్ట్)** ఈ రెండూ సమానార్థక పదాలే. కానీ ఉపయోగంలో వ్యత్యాసం ఉంది.

We *accept* something, but we *agree* to do something.

Eg : We *accepted* his offer of help.

They *accepted* the court's decision.

We *agreed* to help them.

He *agreed* to work at the weekend.

**acceptability,** **(అక్సెప్టబిలిటి)** *n.* the process or act of accepting something, అంగీకరింప దగియుండుట.

**ac'cept'able,** ★★**(అక్సెప్టెబుల్)** *a.* 1) likely to gain somethings approval; that can be allowed, అంగీకరింపదగిన; 2) pleasing, good enough, ప్రియమైన; 3) considered to be, a satisfactory, సంతృప్తికరముగా భావించిన.

*synonyms* : desirable, satisfactory, welcome.
*antonyms* : unacceptable, undesirable.

**ac-cept'ableness,** **(అక్సెప్టబుల్‌నెస్)** *n.* accept'ably, the nature of accepting something. *adv., fr.* acceptable.

**ac-cept'ance,** ★★ **(అక్సెప్టన్స్)** *n.* a written or verbal indication that somebody agrees to an invitation, willingness to agree that something said or done is correct receiving, assent, అంగీకారము; 2) the willing receipt of a gift or payment believe that something is true, బహుమతి పుచ్చు కొనుట; 3) the realisation of a fact or truth resulting in somebody's coming to terms, ఒప్పందమునకు వచ్చుట.

**acceptant,** **(అక్సెప్టన్ట్)** *a.* receiving something willingly, అంగీకరించిన.

**ac-cep-ta'tion,** **(అక్సెప్టేషన్)** *n.* the sense in which a word or phrase in generally understood, meaning, అర్థము; 2) assent, అంగీకారము; 3) a generally favourable reception of something, పుచ్చుకొనుట.

**ac-cept'ed,** ★ **(అక్సెప్టెడ్)** *p.a.* widely used and recognised, అంగీకృతమైన, సమ్మతమైన, ఒప్పుకొనబడిన, రూఢియైన

**ac-cept'er, ac-cept'or,** **(అక్సెప్టర్)** *ns.* one who has received something, పరిగ్రహీత, పుచ్చు కొనినవాడు; 2) somebody who has accepted or agreed to receive from some other person, హుండీ పరిగ్రహించువాడు; 3) an impurity added to a semiconductor to increase its conductivity, ఉపవాహకములో ప్రవాహక గుణమును పెంచుటకు కలుపు అన్యపదార్థము; 4) an atom or ground of atoms that accepts electrons to form a coordinate bond during the formation of chemical bond, ఎలక్ట్రానులను స్వీకరించు పరమాణువు.

**ac'-ceptila'tion,** **(అక్సెప్టిలేషన్)** *n.* the action of cancelling or waiving off an amount which was loaned, ఋణక్షమ, అప్పును మాఫీచేయుట.

**ac-cess',** ★★★ **(యాక్సెస్)** *n.* 1) the possibility or means of entering or approaching a place, admittance, ప్రవేశము, దగ్గరకు పోవుట; 2) familiarity, చనువు; 3) means of entering, ప్రవేశమార్గము; 4) the opportunity or right to experience or make use of something, ఉపయోగించు అవకాశము; 5) -*vt.* to final a way or means of entering or approaching a place, ప్రవేశించు; 6) to retrieve data or a computer file, కంప్యూటర్ సమాచారమును పొందు.

*synonyms* : admission, entrance path.
*antonyms* : exit, outlet.

**ac-ces-sary,** **(యాక్సెసరీ)** *a.* 1) part of something larger, which makes it more useful and effective, సహకారియైన; 2) -*n.* an item or clothing that is used or worn for fashionable effect with an outfit, ఫ్యాషన్ వస్తువు; 3) an optional part that may be fitted to something to perform and additional function or enhance performance, అదనపు పని నిర్వహించుటకు కలుపు వస్తువు; 4) somebody who aids somebody else to commit a crime or avoid arrest but who does not participation the crime itself, నేర సహాయకుడు.

**ac-cessi-bil'ity, (యాక్సెసిబిలిటి)** *n.* the nature or quality of obtaining, used or experienced without difficulty, దగ్గరకు రానిచ్చెడు - చేరనిచ్చు గుణము, చనువిచ్చెడు గుణము, సౌలభ్యము,

**ac-ce'ss'ible, (యాక్సెసిబల్)** *a.* 1) approachable, చేరనిచ్చెడు; 2) affable, easy to reach, enter or obtain, చనువిచ్చెడు; 3) easy to enter or reach physically, ప్రవేశింపదగిన తేలికగా ప్రవేశించగల.

*synonyms* : attainable, friendly, sociable.
*antonyms* : inaccessible.

**ac-ces'sion, (యాక్సెషన్)** *n.* 1) joining, చేరుట; 2) addition, పైగా చేర్పబడినది; 3) coming to a throne, సింహాసనము మొ. స్థానమునకు వచ్చుట; 4) the assumption of an important position usually a position of power, ప్రముఖ స్థితికి చేరిక. 5) increasing, కలుపుకొను, హెచ్చుచేయుట.

**ac-ces'sory, ★★(యాక్సెసరీ)** *a.* 1) supplement or subsidiary to the main thing, సహకారియైన; 2) aiding a criminal act although not participating in the crime itself, నేరములో సహకరించిన; *3) n.* an optional part that may be fitted to something to perform and additional function or enhance performance, ఒకదానితో జేరిన ఉపకరణము.

**access time, (యాక్సెస్‌టైమ్)** *n.* the time taken by a computer to locate and retrieve data words, కంప్యూటర్‌లో సమాచారమును వెదకి పట్టుటకు అగు కాలము.

**ac-cidence, (యాక్సిడెన్స్)** *n.* the rules of grammar which are concerned with changes in the form of words, లఘు వ్యాకరణము, వాక్యములో పదము పొందు మార్పులను తెలుపు వ్యాకరణ సూత్రములు.

**ac'cident, ★★★ (యాక్సిడెన్ట్)** *n.* 1) the way things happen without any planning, apparent cause, or deliberate intent, unexpected event, అకస్మాత్తుగా సంభవించినది; 2) a collision or similar incident involving a moving vehicle, often resulting in injury or death, casualty, by chance, అపాయము, ఆకస్మికము, ప్రమాదము; 3) an event that happens completely by chance with no planning or deliberate intent, దైవికము.

**ac'ci-den'tal, ★(యాక్సిడెంటల్)** *a.* 1) unexpected, not specifically intended and arising as a side effect, ఆకస్మికమైన; 2) happening by chance and not planned fortuitous, ఆకస్మాత్తుగా జరిగిన, దైవికముగా జరిగెడు.

**ac-cident'alism, (యాక్సిడెంటలిజ్మ్)** *n.* a philosophical theory insisting on a non essential attribute or characteristic of something, అకారణ జగడ ఉత్పత్తివాదము.

**ac'ci-den'tally, ★ (యాక్సిడెంటలీ)** *adv.* 1) unexpectedly, అకస్మాత్తుగా అనిరీక్షితముగా; 2) by chance, దైవికమైన.

**accident prone, (యాక్సిడెంట్ ప్రోన్)** *a.* having chances of more accidents than average, ప్రమాదములు జరుగవీలగు.

**ac'claim, (అక్లెయిమ్)** *vt.* 1) to greet with approval or to demonstrate enthusiastic approved by shouting and cheering, సంతోషముతో బిగ్గరగా కేకలు వేయు; 2) publicly recognize, బహిరంగముగా గుర్తింపునిచ్చు; 3) to praise somebody or something publicity with great enthusiasm, అవసరము లేక ప్రశంసించు. 4) applaud, declare by acclamation, శ్లాఘించు, జయధ్వని చేయు

*synonyms* : cheer, clap, honour, welcome.
*antonyms* : criticise, vituperate, reject.

**ac'cla-ma'tion, (యాక్లమేషన్)** *n.* loud applause, a public and enthusiastic display of approval, సంతోషముచేత వేయు కేకలు, జయధ్వని, శ్లాఘువచనము.

**ac'cla-ma'to'ry, (యాక్లమేటరీ)** *a.* having public and enthusiastic display of approval, సంతోషముచేత కేకలు వేయునట్టి.

**ac'cli-mate, (యాక్లిమేట్)** *vt.* to adjust in response to a change in environment, ఒక దేశపు శీతోష్ణస్థితికి అలవాటు పడు.

**ac-cli'matize, (అక్లిమెటైజ్)** *vt.* to become used to the conditions of weather in a new part of the world or help somebody become accustomed to it; ఒక దేశపు శీతోష్ణస్థితికి అలవాటు కలుగు జేసుకొను లేక కలుగుజేయు.

*synonyms* : accustom, habituate, naturalise.
*antonyms* : reject, repulse.

**ac-cli'mati-za'tion, (అక్లిమెటైజేషన్)** *n.* becoming used to the conditions of weather in a new part of the world, అన్యదేశపు శీతోష్ణస్థితికి అలవాటుపడుట.

**ac-cliv'ity, (అక్లివిటీ)** *n.* 1) an upward slope on a hill, ఎక్కుడుగానున్న స్థలము, ఎగుడుగా ఉన్న వాలు; 2) ascent, ఉత్సంగము, నితంబము.

**ac-cli'vous, (అక్లివియస్)** *a.* something is an upward slope or sloping upwards, ఎక్కుడుగా నున్న.

**ac-cli'vitous, (అక్లివిటస్)** *a.* sloping upwards, ఎక్కుడుగానున్న.

**accolade, (యాకలేడ్)** *n.* 1) a sign or expression of high praise and esteem for somebody, ప్రశంస చిహ్నము; 2)praise and public recognition of somebody's achievements, ప్రజా గుర్తింపు; 3) the ceremonial bestowal of a knighthood by touching somebody's shoulders with a sword, ఇంగ్లండులో సర్ బిరుదముతో గౌరవించుట.

**ac-com'modate,** ★ **(అకామడేట్)** *vt.* 1) furnish with lodging, etc, వసతి ఇచ్చు; 2) assist, కావలసినది ఇచ్చు; 3) to have enough space for, సరి పోయినంత స్థలమును సమకూర్చు; 4) to change to fit to new conditions, కొత్త పరిస్థితులకు అనుగుణ్యముగా మార్చు; 5) to give somebody money in response to a request for a loan, డబ్బును అప్పుగా ఇచ్చు.

*synonyms* : adjust, cater for, entertain.
*antonyms* : disoblige, reject.

**ac-com'mo'dating, (అకామడేటింగ్)** *a.* 1) furnishing with lodging etc., వసతి నిచ్చుచున్న; 2) willing to help or make changes to new conditions; చేయుటకు అంగీకరించు లేక క్రొత్త పరిస్థితులకు అనుగుణముగా మార్చు.

**ac-com'moda'tion, (అకామడేషన్)** *n.* 1) lodging, a place to live or work in, వసతి; 2) seating in a vehicle or pubic facility, సహాయము; 3) willingness to adjust actions in response to the needs of other, కూర్చొనుచోటు.

**ac-com'modative, (అకామడేటివ్)** *a.* adaptive, adjustable, వసతి యిచ్చెడు.

**ac-com'panied, (అకంపనీడ్)** *pa.* వెంబడింపబడిన accompanied by సహితము, సమేతము.

**ac-com-paniment, (అకాంపానిమెంట్)** *n.* 1) music played at the same time as singing or another instrument, something occurs at the same time and in the same place as something else, కూడ జరుగునది, ఉపకరణము, శ్రుతి, మేళము; 2) an item that is added or served because it goes well with something, కలిసి ఉండునది.

**accompanist, (అకాంపనిస్ట్)** (*pl.* accompanists) *n.* a musician, playing the accompaniment for a soloist, ఒక గాయకునికి ప్రక్క వాయిద్యకారుడు.

**ac-com'pany,** ★★ **(అకంపనీ)** *vt.* 1) to go with somebody, follow, వెంటబోవు; 2) to be enclosed, attached or present with somebody, be with, కూడనుండు; 3) to go with, కూడబోవు; 4) to exist or appear at the same time or same place as, ఒక దానితో కలసి ఉండు; 5) to happen at the same time as something else, వేరొక దానితో కలసి జరుగు, 6) to be present or served with something as a supplement, అదనముగా ఉండు, కలియు, 7) to pray or sing a part that supports a more important part, కలసి వాయిద్యములు వాయించు.

**ac-com'panying, (అకంపనీయింగ్)** *a.* sent or come with somebody, కూడవచ్చునట్టి, కూడపంపబడిన.

**ac-com'plice, (అకంప్లిస్)** *n.* 1) a person who helps or assists another person to do wrong or a crime, దుష్కృత్యమునందు సహాయము చేసినవాడు, సహకారి; 2) somebody who knowingly helps somebody to commit a crime or misdeed, తెలిసియు దుష్కృత్యముతో సహాయము చేసినవాడు.

**ac-com'plicity, (అకంప్లిసిటీ)** *n.* take in part or assisting in a wrong thing. దుష్కృత్యమునందు చేరి ఉండుట.

**ac-com'plish,** ★ **(అకంప్లిష్)** *vt.* 1) to succeed in doing or achieving something, సాధించు; 2) carry out, చేయు; 3) to succeed in doing finish successfully, నెరవేర్చు; 4) to bring something to a successful conclusion, జయప్రదముగా నిర్వర్తించు; 5) to arrive at the end of a period of time, ఒకచోటికి సహాయములో చేరు.

**ac-com'plished, (అకంప్లిష్డ్)** *a.* 1) fully established, perfected, నెఱవేర్చబడిన; 2) finished, సమాప్తి పొందిన; 3) good at something artistic, సకల విద్యలునేర్చిన; 4) having considered talent and skill, నేర్పరియైన, నైపుణ్యముగల.

**ac-com'plishment, (అకంప్లిష్‌మెంట్)** *n.* 1) effecting, నెఱవేర్చుట; 2) the completion or fulfiment of something, నేరవేరుట; 3) attainment a skill or talent that has been developed;ప్రవీణత, 4) refinement; తేట,నాగరికత, 5) a remarkable or successful achievement; ప్రత్యేక నైపుణ్యము సాధించుట.

**ac-cord',** ★ **(అకార్డ్)** *n.* 1) assent; సమ్మతి, అంగీకారము, 2) agreement; ఐకమత్యము; 3) of one's own a, ఏకతాళము, తనంతట తానే; 4) – *vt.* to give, ఇచ్చు; 5) - *vi.* agree, సరిపడు.

*synonyms* : agree, grant, harmony.
*antonyms* : discord, divide.

**ac-cord'ance,** ★ **(అకార్డెన్స్)** *n.* 1) consensus as to the right course of action; an accordance with అనుగుణ్యత; 2) in a way that fulfils or agrees with, ప్రకారముగా, అనుగుణ్యముగా; 3) conformity with specified procedure or actions, ప్రకారముగా, అనుగుణ్యముగా.

**ac-cord'ant, (అకార్డెంట్)** *a.* in general harmony or agreement, అనుగుణ్యమై.

**ac-cord'ing,** ★★★ **(అకార్డింగ్)** *pa.* అనుసరించిన. according to చొప్పున, ప్రకారముగా, 1) depending on, whether or corresponding to the extent to which; ప్రకారముగా, అట్లైన.

**ac-cord'ingly,** ★**(అకార్డింగ్లీ)** *adv.*1) in a way that is appropriate, ఆ ప్రకారముగా; 2) in a way suitable to what has been said or happened, ఆవిధముగా.

**ac-cord'ion,** **(అకార్డియన్)** *n.* a musical instrument that can be pressed to open and close to produce different sounds, వివిధ ధ్వనులు చేసే వాయిద్య పరికరం.

**accordionist,** **(అకార్డియనిస్ట్)** *n.* a person who plays an accordion, ఎకార్డియాన్ అను వాయిద్యమును వాయించువాడు.

**ac-cost',** **(అకాస్ట్)** *vt.* 1) to approach and stop somebody in order to speak especially in an aggressive, insistent or suggestive way, పలుకరించు; 2) to go up to and speak to someone especially a stranger, దగ్గఱకుపోయి మాటలాడు.

**ac-cou'chement,** **(అకౌచ్‌మెంట్)** *n.* delivery of a child, ప్రసవము.

**ac-cou'cheur,** **(అకౌచర్)** *n.* a male attendant or obstetrician at the delivery time, ప్రసవ సమయమున స్త్రీలకు సహాయము చేయువాడు,

**ac-cou'cheuse,** **(అకౌచౌసి)** *n.* a nurse, మంత్రసాని.

**ac-count',** ★★★ **(అకౌంట్)** *n.* 1) a regular statement of financial transactions conducted through an account, calculation, లెక్క; 2) statement of receipts and expenses, జమాఖర్చు పట్టి; 3) narration, వివరము, వృత్తాంతము; 4) consequence, ఘనత; 5) importance, ఆవశ్యకత; regard, లక్ష్యము; On a. of కారణమువలన, నుండి. On this ఇందునిమిత్తము. A man of గొప్పవాడు. –*vt.* regard; తలచు, ఎంచు, –*vi.* give explanation; సమాధానము లేక కారణము చెప్పు, with *for*.

**ac-count'a-bil'ity,** **(అకౌంటబిలిటి)** *n.* 1) capability of being explained, answerability, పూచీ; 2) the condition or quality of being accountable, బాధ్యతాయుత స్థితి.

**ac-count'able,** **(అకౌంటబుల్)** *a.* 1) capable of being explained, responsible to be somebody or to others or responsible for something, పూచీగల; 2) answerable, జవాబుదారి యైన; 3) explicable, బాధ్యతగల.

**ac-countant,** ★★★ **(అకౌంటెంట్)** *n.* 1) one who keeps accounts, లెక్కవ్రాయువాడు; 2) a person incharge of accounts, లెక్కల అధికారి.

**ac-count'book,** **(అకౌంట్ బుక్)** *n.* book in which accounts are written and maintained, జమాఖర్చు పుస్తకము.

**ac-cou'tre,** **(అక్యూట్రి)** *vt.* accouter, to equip and clothe somebody especially for purposes, దుస్తులు మొ.వేయు.

**ac-cou'trement,** **(అక్యూట్రిమెంట్)** *n.* an accessory or piece of equipment associated with a particular object, task or role; సజ్జు వేయుట, సజ్జు, ఒక పనికై ఉపయోగించు వేయు, దుస్తులు మొదలగునవి. 2) equipment, especially everything that a soldier carries except clothes and weapons, దుస్తులు, ఆయుధములు తప్ప, సైనికుడు మోయు ఉపకరణములన్నీ.

**ac-cred'it,** **(అక్రెడిట్)** *vt.* 1) to trust; నమ్ము, 2) officially to recognize a person or organization as having met a standard or criterion, అధికారిక గుర్తింపు కలిగించు; 3) to give somebody the authority to perform a function, అధికారము ఇచ్చు; 4) to appoint somebody as an envoy or ambassador representing his or her government or country, రాయబారిగా నియమించు.

*synonyms* : authorise, depute, endorse.
*antonyms* : discredit, disown

**ac-credited,** **(అక్రిడిటెడ్)** *a.* officially representing one's government in a foreign country, యథావిధిగా అధికారమివ్వబడిన.

**ac-cres'cence',** **(అక్రిసెన్స్)** *n.* an increase in size or become big in size as a result of adding something, వృద్ధి అగుట, చేరి వృద్ధియగుట.

**ac-cres'cent,** **(అక్రిసెంట్)** *(bot.) a.* 1) having increase in the size of a plant by fertilization, అనుగర్భాశయ వృద్ధి గల; 2) having additional by accrued thing, అదనముగా చేరిన.

**ac-cre'tion,** **(అక్రిషన్)** *n.* 1) increase by natural growth or by the gradual addition of matter, పెంపు, వృద్ధి; 2) a gradual increase in the size or amount of something through the addition of new things or parts, సహజముగా పెరుగుట, వృద్ధిపొందుట.

**ac-crue',** **(అక్రూ)** *vi.* 1) come as an increase, పెరుగు; 2) to become bigger or more by addition, అధికమగు; 3) to gather an amount, especially over a period of time, కూడుకొను.

*synonyms* : arise, gather, increase.
*antonyms* : diffuse, disseminate.

**a'cculturate,** **(అక్కల్చరేట్)** *vi, vt* : adopt or cause to adopt a different culture, తనకంటే భిన్నమైన వేరొక దాని సంస్కృతికి అలవాటుపడు, అలవాటు పరచు.

**ac-cumb'ens,** **(అకుంబెన్స్)** *(bot.), a.* lying against anything, అంటుకొనియున్న మఱియొక దానితో కలిసియున్న.

**ac-cumb'ent',** **(అకుంబెంట్)** *(bot.) a.* lying opposite to; సమ్ముఖమైన.

**ac-cumulate,** ★ **(అక్యుమలేట్)** *vt.* 1) to gather something together or collect something; చేర్చిపెట్టు, కూడబెట్టు, collect – *vi.* grow, to make or become greater in quantity over a long period; కూడు.

*synonyms* : accrue, gather, pile up.
*antonyms* : diffuse, disseminate.

**ac-cu'mu-la-tion,** (అక్యుమలేషన్) *n.* 1) the process of gathering together and increasing in amount over a period, ప్రోగుచేయుట; 2) collection, ప్రోగగుట; 3) heap, something became greater or big in quantity or size over a period of time, ప్రోగు, రాశి.

**ac-cu-mula'tive,** (అక్యుమలేటివ్) *a.* 1) tending to gather or collect things, heaping up, ప్రోగుఅయ్యెడు; 2) growing by gradual additions, క్రమంగా చేరెడు.

**ac-cumu-lator,** (అక్యుమలేటర్) *n.* 1) one who or that which accumulates, ప్రోగుచేసెడివాడు; 2) a part of a computer where numbers are stored, అంకెలు నిల్వ చేయబడిన కంప్యూటర్‌లోని భాగం; 3) a type of battery which can take in new supplies of electricity and keep on working, సంచయిక విద్యుద్ఘటము.

**ac-curacy,★★** (యాక్యురసీ) *n.* 1) exactness, ఖచ్చితము; 2) the correctness or truthfulness of something, సరి; 3) the quality of being accurate, కొంచెమైనను హెచ్చుతక్కువ లేమి; 4) the ability to be precise and avoid excess, తప్పు లేకుండు విధము.

**ac-cur'ate,** ★★ (యాక్యురేట్) *a.* 1) precise and free from excess, ఖచ్చితమైన; 2) giving a correct or truthful representation of something, కొంచెమైనను హెచ్చు తక్కువ లేని; 3) exactly correct, సరియైన; 4) correct in all details, అన్ని విధముల సరియైన.

*synonyms* : authentic, factual, precise.
*antonyms* : inaccurate, false, imperfect.

**ac-cur'ately,** (యాక్యురేట్‌లీ) *adv.* 1) exactly, ఖచ్చితముగా; 2) precisely and not having any excess, సరిగా; 3) correctly, కొంచెమైనను హెచ్చు తక్కువ లేకుండ.

**ac-curate'ness,** (యాక్యురేట్‌నెస్) *n.* exactness, the quality of being most correct, కచ్చితత్వము.

**ac-curse',** (అకార్స్) *vt.* 1) to cause, to hate because of causing bad fate, శపించు.

**ac-cursed', ac-curst',** (అకార్స్‌డ్, అకార్స్ట్) *p.p.* & *a.* 1) under a curse, enduring the effects of a curse, శాపగ్రస్తమైన; 2) miserable, horrible and hateful, దౌర్భాగ్యమైన.

*synonyms*: damned, hateful, horrible.
*antonyms* : blessed, pleasing.

**ac-cu-sation,** ★ (యాక్యుజేషన్) *n.* 1) blaming someone of doing wrong, నిందించుట; 2) charge, నింద; 3) blaming someone of a claim that somebody has done something illegal, wrong or undesirable, నిందమోపుట; 4) the accusing of somebody or the state of having been accused of something, నేరము.

**ac-cu'sative,** (అక్యుజేటివ్) *n.* a particular form of a noun which shows that the noun is the direct object of verb, ద్వితీయవిభక్తి.

**ac-cuse',** ★★★ (అక్యూజ్) *vt.* 1) to confront somebody with a charge of having done something illegal, wrong or undesirable, నిందమోపు; 2) blame: with *of*, to charge some, one with doing wrong or breaking the law, నేరమువేయు. .

**ac'cused',** (అక్యూజ్డ్) *a.* 1) charged with doing something wrong, a crime etc., నేరము మోపబడినట్టి; 2) -*n.* the person or people being charged in criminal case, నేరారోపణ చేయబడిన వ్యక్తి.

**ac-cus'er,** (అక్యూజర్) *n.* one who charges others with doing wrong or breaking the law, నేరము మోపినవాడు, ఫిర్యాది.

**ac-cus'tom,** (అకస్టమ్) *vt.* habituate, to make used to something through frequent or prolonged contact use, అలవాటు కలుగజేయు.

*synonyms* : acclimate, familiarise, habituate.
*antonyms* : estrange, unfamiliar.

**ac-cus'tomed,** (అకస్టమ్డ్) *a.* 1) in the habit of, అలవాటుగల; 2) habituated or usual, వాడుకబడిన; 3) used to or familiar with something, అలవాటు అయిన.

**ace** (ఏస్) *n.* 1) a card that has a single mark or spot usually has the highest or the lowest value, పేకాటలో ఆసు అనునది; 2) a serve that an opponent can not reach, టెన్నిస్ ఆటలో ప్రత్యర్థి చేరరాని స్థితి; 3) the hitting of a golf ball into a hole in one stroke or a hole at which only one stroke was taken, గోల్ఫ్ ఆటలో ఒకే దెబ్బతో బంతి కన్నములో పడునట్లు కొట్టుట.

**a-cen'trous,** (అసెంట్రస్) *a.* not towards centre, అపకేంద్రమైన.

**a-ce'phalus,** (ఎసెఫాలస్) *a.* 1) headless, నిశ్శీర్షకమైన; 2) with out a head, తలలేని.

**a'cer,** (ఏసర్) *a.* 1) sharp, వాడియైన; 2) sharpened, మొనపొలిచిన; 3) pointed, మొనగల.

**a-cer'ate,** (ఎసరేట్) *(bot.)n.* needle shaped, ఏకాగ్రమైన.

**acerb',** (ఎసర్బ్) *a.* bitter, sour, harsh, చేదైన, పుల్లనైన.

**acer-bity,** (ఎసర్బిటీ) *n.* 1) bitterness, చేదు; 2) sourness, కఠోరత్వము; 3) astringency of taste, ఒగరు కలిపిన పుల్లతనము.

**a-cer-f'olius,** (ఎసర్ఫోలియస్) *(bot.), a.* having sharp and long leaves, వాడిమొనలుగల ఆకులుగల.

**a-cerose,** **(ఎసెరొస్)** *(bot.) a.* 1) thin in breadth, సన్నమైన; 2) not having good breadth, వెడల్పులేని; 3) long and sharp, పొడుగు సన్నములు గల.

**a-cerosus,** **(ఎసెరొసస్)** *(bot.) a.* having sharp point ends, సూది మొనలుగల.

**a-cerv'atus,** **(ఎసర్వేటస్)** *(bot.),a.* having sharp point ends, సూదిమొనలుగల.

**a-cervulus',** **(ఎసర్వులస్)** *(bot.) a.* wrongly heaped or accumulated, రాశిగా తేలిన; 2) formed into a heap, అక్రమ రాశీభూతమైన.

**acesent,** **(ఎససెంట్)** *a.* to become sour, పుల్లనగు.

**a'c-etab'ulum,** **(ఎసెటబులమ్)** *(anat.). n.* the cavity which receives the thigh bone, ఊర్వస్థి, సాత్రిక, కట్యుదూఖలము, తొడయెముక.

**acetal',** **(ఎసిటాల్)** *n.* belonging to acetic acid, అసితాలము.

**ac'etate,** **(ఎసిటేట్)** *n.* 1) a chemical substance that is used to make various things like plastic or fibres for cloth, అసితము, అను రసాయన పదార్థము; 2) a small transparent plastic sheet that one writes on and place on an overhead projector, ఓవర్ హెడ్ ప్రొజక్టర్ పై కప్పి చిత్రాలు ప్రదర్శించుటకు వీలైన పారదర్శక కాగితము.

**acet'ic,** **(ఎసిటిక్)** *a.* of concerning or producing vinegar or acetic acid, పుల్లనైన.

**acet'ify,** **(ఎసిటిఫై)** *vt.* to make sour, పులుపెక్కించు.

**ace'tous,** **(ఎసిటస్)** *a.* turned sour, పులుపు ఎక్కిన.

**acet'ylene,** **(అసిటలీన్)** *n.* a gas which burns with a very bright flame used to cut and join pieces of metal or to grow certain lamps, మంచిమంటతో వెలిగెడు ఛాయారహితమగు వాయువు.

**ache** ★ **(ఏక్),** *n.* pain is continuous and unpleasant but usually not very strong, నొప్పి, పోటు; 2) an extremely strong desire, బలమైన కోరిక; 3) a long lasting feeling of sadness; చిరకాలపు చింత; Ear a. = కర్ణశూల. Head a. = తలనొప్పి, Stomach a. = కడుపునొప్పి,– *vi.* be in pain, to suffer from an ache or pain, నొచ్చు, సలుపు.

**acheulian or acheulean,** **(అచూలియన్)** *a.* of or having to do with a culture of the middle and lower paleolithic age in Europe and North Africa; ఐరోపా, ఉత్తర, ఆఫ్రికా ఖండాలలోని మధ్యరాతి యుగ సంస్కృతికి చెందిన.

**a-chieve',** ★★★ **(అఛీవ్)** *vt.* to succeed in doing or gaining something usually with effort, సాధించు; 2) gain, to succeed in doing, to get as the result of an action or effort, సంపాదించు.

*synonyms* : accomplish, gain, perform.
*antonyms* : fail, lose.

✦ **'లక్ష్యాన్ని సాధించడం' అనే అర్థంలో ఉన్న పదాలు :**

1. *achieve* : to succeed in reaching a particular goal, ఒక లక్ష్యాన్ని సాధించడం.
2. *attain* : to succeed in getting something, ఒక లక్ష్యాన్ని అందుకోవడం.
3. *contend* : to complete in order to achieve something, ఒకదాన్ని పొందడానికి పోటీపడటం.
4. *determine* : to decide definitely to do something, స్థిరంగా నిర్ణయించుకోవడం.
5. *endeavour* : to try hard to achieve something, తీవ్రంగా ప్రయత్నించు.
6. *pursue* : to do something or try to achieve over a period of time, లక్ష్యసాధనకు కొంతకాలం ప్రయత్నించడం.
7. *persevere* : to continue trying to do or achieve something despite difficulties, కష్టమైన ప్రయత్నాన్ని కొనసాగించడం.
8. *persist* : to continue trying to do something despite difficulties, పట్టుదలతో ప్రయత్నించడం.
9. *strive* : to try very hard to achieve something, ఒకదాన్ని సాధించడం కోసం ప్రయత్నించడం.

**a-chieve'ment,** ★★★ **(అఛీవ్‌మెంట్)** *n.* 1) the act or process of finishing something successfully, attainment, సాధించుట; 2) something that somebody has succeeded is in doing usually with effort, సాధించిన కార్యము; 3) creditable deed, a thing that is achieved, పరాక్రమ కృత్యము.

**a-chlamyd'eous,** **(అక్లమైడియస్)** *(bot.) a.* 1) a botanical term denoting a plant not having the ovary, పుష్పకోశములేని,పరిపత్రములు లేని, మొక్కను సూచించు వృక్షశాస్త్రపదం. 2) not having a cover or roof, కప్పులేని.

**a-chras',** **(అక్రాస్)** *n.* a kind of fruit, అడవి బేరిపండు.

**achra'sap'ota,** **(అక్రాసపోటా)** *n.* a kind of tree, సపోటా చెట్టు.

**ach'ro-mat'ic,** **(అక్రోమాటిక్)** *a.* 1) free from colour, వేర్వేఱు రంగులులేని; 2) without colour and therefore white grey or black in appearance, రంగులేని; 3) transmitting light without separating it into colours, కాంతిని వెలువరచు.

**achromatic lens, (అక్రోమాటిక్ లెన్స్)** *n.* a compound lens corrected for chromatic aberration; achromat, ఎట్టి వర్ణ విపథనము లేకుండా ఏర్పాటు చేసిన సంయుక్త కటకము.

**achromatism, (అక్రోమాటిజమ్)** *n.* 1) freedom from chromatic aberration, వర్ణవిపథనము లేని; 2) lack of colour, రంగులేని.

**achromatize, (అక్రొమాటైజ్)** *vt.*, -tized, -tizing, 1) to make achromatic, వర్ణ విపథనము లేకుండా చేయు; 2) remove colour from, రంగు తొలగించు; 3) *-n.* achromatization, వర్ణ విపథనము.

**achromatopsia, (అక్రొమాటాప్సియా)** *n.* total colour blindness, సంపూర్ణ వర్ణాంధకారము, రంగులను, అసలు గుర్తుపట్టలేక పోవుట.

**achromatous, (అక్రోమ్యాటస్)** *a.* 1) lacking colour, రంగులేని; 2) having less colour than normal, సాధారణము కంటే తక్కువ రంగులుగల.

**achromic, (అక్రోమిక్)** *a.* lacking colour, రంగులేని.

**achromotrichia, (అక్రోమెట్రిషియా)** *n.* a greying of the hair in humans, or of the fur in animals, caused by a deficiency in the diet, మనుష్యులలో వెంట్రుకలు, జంతువులలో చర్మముపై బొచ్చు ఆహార లోపము వలన తెల్లగా అగుట.

**acicula, (అసికులా)** *n, pl.* -lae. a needlelike part, సూదివంటి సూటి అయిన భాగము.

**acicular, (అసికులర్)** *a.* 1) needle-shaped, సూది ఆకారము గల; 2) *adv.* acicularly, సూదిగా.

**aciculate, (అసిక్యులేట్)** *a.* 1) having aciculae, సూదివంటి పదును కలిగిన; 2) acicular, సూది ఆకారము గల; 3) needle-shaped, సూది ఆకారము గల.

**aciculum, (అసికులమ్)** *n, pl.* -lums, -la. a slender needle-like part or bristly structure, మెత్తని సూదివంటి కుచ్చు నిర్మాణము.

**ac'id, ★★ (యాసిడ్)** *a.* 1) sour; పుల్లన; 2) *-n.* a substance that forms a chemical salt when combined with an alkali, పుల్లనిది, పులుసు, కాడి ఆమ్లము; Sulphuric a. = గంధక ద్రావకము; Nitric a.=పెట్లుప్పు ద్రావకము, నత్రికామ్లము.

**acid deposition, (యాసిడ్ డిపొసిషన్)** *n.* a deposit of water vapour formed in the atmosphere, e.g. dew, rain, snow, hail or fog, that is high in acid content because of atmospheric pollution, ఆమ్ల నిక్షేపము. వాతావరణంలో ఏర్పడిన నీటి ఆవిరి యొక్క నిక్షేపము. ఉదా: మంచు బిందువులు, వర్షము, హిమము, వడగళ్ళు లేక పొగ మంచు. వాతావరణ కాలుష్యము వలన వీనిలో ఆమ్ల పరిమాణము ఎక్కువ అగును.

**acid drop, (యాసిడ్ డ్రాప్)** (British.) a candy made of sugar strongly flavoured with tartaric acid, పంచదారతో చేసిన పుల్లని రుచిగల మిఠాయి వంటి ఘన పదార్థము.

**acid fog, (యాసిడ్ ఫాగ్)** fog containing a high concentration of acidity, resulting from pollutants emitted into the atmosphere, ఆమ్లపు పొగలు.

**acid-forming, (యాసిడ్ ఫార్మింగ్)** *a.* 1) producing a high proportion of acid residue during metabolism, ఆమ్లముగా ఏర్పడు; 2) acidiferous, ఆమ్లము తయారగు.

**acidhead, (యాసిడ్ హెడ్)** *n.* (Slang.) a person addicted to LSD, మాదకద్రవ్యమునకు అలవాటు పడిన వ్యక్తి.

**acidic, (అసిడిక్)** *a.* 1) forming acid, ఆమ్ల గుణముగల; 2) of an acid or acids, ఆమ్లమునకు చెందిన; 3) having the properties of an acid, ఆమ్ల ధర్మము గల.

**acidiferous, (అసిడిఫెరస్)** *a.* yielding an acid, ఆమ్లము తయారగు.

**acidific, (అసిడిఫిక్)** *a.* 1) producing acidity or an acid, పుల్లని తనమును లేక ఆమ్లమును ఉత్పత్తిచేయు; 2) acidifying, ఆమ్ల గుణము కలుగునట్లు చేయు.

**acidification, (అసిడిఫికేషన్)** *n.* the process of acidifying, ఆమ్ల గుణము కలిగించుట.

**acidify, (అసిడిఫై)** *vt., vi.*, -fied, -fying 1)to make or become sour, పుల్లగాచేయు, పుల్లగా అగు; 2) make caustic or turn sour, ఘాటుగా తయారుఅగు లేక పులుపెక్కు ; 3) to change into an acid, ఆమ్లముగా మారదగు; 4) acidifiable, ఆమ్లముగా మారు.

**acidimeter, (అసిడిమీటర్)** *n.* an instrument for determining the strength of acids or acid solutions, ఆమ్లగాఢతామాపకము, ఆమ్లములు, ఆమ్ల ద్రావణముల గాఢతను కొలుచు మాపకము.

**acidimetry, (అసిడిమెట్రీ)** *n.* measurement of the strength of acids, ఆమ్లగాఢతను కొలుచు.

**a-cid'ity, (అసిడిటీ)** *n.* 1) sourness, పులుపు; 2) the level of acid in something, ఒక పదార్థములోని ఆమ్లగుణము; A. of the stomach = ఆమ్లపిత్తము.

**a-cidly, (యాసిడ్లీ)** *adv.* in an unpleasant or critical way, అసహ్యమైన, క్లిష్టమైన పద్ధతిలో.

**acidophil, (అసిడోఫిల్)** *n.* a cell that stains readily with acid dyes, ఆమ్ల రంజకములతో మచ్చలు ఏర్పరచు కణము.

**acidophilus milk, (అసిడోఫిలస్ మిల్క్)** skim milk fermented by a bacterial culture, taken as part of a diet intended to change the bacterial content of the intestine, ప్రేగులలోని సూక్ష్మ జీవుల పరిమాణమును, మార్చుటకు ఉపయోగించు మీగడతీసిన పాలు.

**acidosis, (అసిడోసిస్)** *n.* a harmful condition in which the blood and tissues are less alkaline than as normal, రక్తకణములు సాధారణ స్థితికంటే తక్కువ క్షారగుణము కలిగి ఉండు ప్రమాదకర స్థితి.

**acidotic,** (అసిడోటిక్) *a.* suffering from acidosis, రక్తకణముల క్షార స్థితి తగ్గిన జబ్బుతో బాధపడుచున్న.

**acid radical,** (యాసిడ్ రాడికల్) *n.* a radical formed from an organic acid by the removal from the acid of the univalent radical--OH, ఆమ్ల రాడికల్.

**acid rain,** (యాసిడ్ రెయిన్) *n.* rain that has a high concentration of sulphuric and nitric acids due to air pollution, ఆమ్ల వర్షము.

**acid salt,** (యాసిడ్ సాల్ట్) *n.* a salt formed from an acid of which only part of the hydrogen has been replaced by a metal or radical, ఆమ్లజని లవణము.

**acid test,** (యాసిడ్ టెస్ట్) *n.* a thorough test to find out the real quality of some person or thing, decisive test, ఆమ్ల పరీక్ష లేక నిర్ణయ పరీక్ష.

**acid-tongued,** (యాసిడ్ టంగ్డ్) *a.* 1) sharp-tongued, ఘాటైన లేక కఠినమైన మాటలు మాట్లాడు; 2) caustic, పరుషము.

**acid trip,** (యాసిడ్ ట్రిప్) *n.* a hallucinatory experience that results from using LSD, యల్.యస్.డి. ని వాడినందున కలుగు చిత్తవిభ్రమ లేక చిత్తశూన్యత.

**acid'ulate,** (ఎసిడ్యులేట్) *vt.* to make sour, పులుపు కలిగించు.

**acid'ulous,** (ఎసిడ్యులస్) *vt.* slightly sour, కొద్దిగ పులుపెక్కిన.

**acierage,** (ఎసీరేజ్) *n.* the process of depositing a layer of iron on another metal by electric action, విద్యుత్ చర్యచే ఒక లోహము మీద ఇనుపపొర ఏర్పడునట్లు చేయు విధానము.

**acierate,** (ఎసిరేట్) *vt.*, -ated, -ating, to convert (iron) into steel, ఇనుమును ఉక్కుగా మార్చు.

**acieration,** (ఎసిరేషన్) *n.* conversion into steel, ఉక్కు తయారగుట.

**aciform,** (ఎసిఫామ్) *a.* 1) needle-shaped, సూది ఆకారముగల; 2) acicular, సూది వంటి.

**acinaciform,** (ఎసినాసిఫామ్) *a.* scimitar-shaped, గుత్తుల ఆకారముగల.

**aciniform,** (ఎసినిఫామ్) *a.* clustered like grapes, acinous; ద్రాక్ష గుత్తుల వలె ఏర్పడిన,

**acinose,** (ఎసినాస్) adjective. = acinous, గుత్తులుగల.

**acinous,** (ఎసినస్) *a.* 1) composed of or like a cluster of small berries, గుత్తులవలె ఏర్పడిన; 2) consisting of acini, గుత్తులుగల.

**ac'knowl'edge,** ★★ (అక్నాలెడ్జ్) *vt.* 1) to accept or admit, ఒప్పుకొను; 2) to show that one is greatful for, కృతజ్ఞతతో ఒప్పుకొను; 3) to state that something is received, అందినదని తెలియజేయు.

*synonyms* : accept, answer, respond to.
*antonyms* : deny, refuse.

**ac-know'ledgment,** (అక్నాలెడ్జ్‌మెంట్) *n.* 1) admission, ఒప్పుకొనుట; 2) the act of acknowledging something given, done or said as a way of thanking, పొందిన మేలును కృతజ్ఞతతో ఒప్పుకొనుట; 3) a paper given in token of receiving something, చెల్లుచీటి, రసీదు.

**aclastic,** (యాక్లాస్టిక్) *a.* (Physics.) not refracting, వక్రీభవనము చెందని.

**ac'me,** (యాక్మి) *n.* 1) the highest point of anything, శిఖరము; 2) the peak of perfection, ఉత్కృష్టస్థితి; 3) the highest point of development, success etc., ముమ్మరము.

**acne,** (యాక్ని) *n.* a skin disorder in which many small raised spots appear on the face and neck, మొటిమ.

**acoelomate,** (ఎకొలొమేట్) *a.* without either a true or false body cavity (coelom), as the flatworms, చదును క్రిములవలె యథార్థ లేక దృశ్య శరీరనాళము లేని.

**acoelous,** (ఎకొలస్) *a.* having no digestive tract or body cavity, జీర్ణావయవములుగాని, శరీరములో నాళముగానీ లేని.

**acold,** (ఎకోల్డ్) *a.* 1) cold, శీతలమైన; 2) chilled, చల్లని.

**acolyte,** (ఎకొలైట్) *n.* 1) a person who helps a priest, deacon or other person incharge of a church service by performing certain subordinate duties; altar boy, మత సహాయ బోధకుడు; 2) an assistant, attendant; సహాయకుడు, వెంట ఉండువాడు; 3) follower, అనుయాయి; 4) an attendant star, సహాయక నక్షత్రము; 5) satellite, ఉపగ్రహము.

**acompte,** (ఎకామ్టె) 1) as part payment, భాగ చెల్లింపు; 2) on account, ఖాతాపై.

**ac'onite,** (ఎకొనైట్) *n.* a herb, నాభి లేక వసనాభియను ఒక మూలిక.

**acop'ic,** (ఎకొపిక్) *a.* 1) nutritious, పౌష్టికము; 2) giving strength, పుష్టినిచ్చునది.

**a'corn,** (ఎకార్న్) *n.* the hard fruit of an oak tree consisting of a smooth single seeded nut that is set in a cup shaped base, సింధూరవృక్షము (oak) యొక్క కాయ.

**acosmism,** (ఎకాస్మిజమ్) *n.* disbelief in the existence of a physical universe, శూన్యవాదము, జగన్మిథ్యాత్వవాదము.

**acos'mist,** (ఎకాస్‌మిస్ట్) *n.* one who denies the existence of a physical universe; జగన్మిథ్యాత్మవాది, జగన్నాస్తిత్వవాది, అద్వైతవాది, శూన్యవాది.

**acoum'etry,** (అకూమెట్రి) *n.* 1) a meter that counts the audibility acoustic, శ్రవణమితి; 2) -*a.* relating to, involving or typical of sound, hearing or the study of sound, ధ్వని సంబంధమైన.

**acoust'ics, (అకూస్టిక్స్)** *n.* the scientific study of sound, శబ్దసంబంధమైన విద్య.

**ac-quaint, (అక్వైంట్)** *vt.* 1) inform to make somebody or oneself aware of or familiar with something, తెలియజేయు; 2) to introduce somebody or make somebody known to somebody else, foll, by *with*, make known to, పరిచయము చేయు, తెలుపు.

*synonyms* : apprise, enlighten, familiarise.
*antonyms* : keep away from.

**ac-quaint'ance,** ★ **(అక్వైంటెన్స్)** *n.* 1) knowledge, ఎఱుక; 2) a person whom one knows but who is not a close friend, పరిచయము; 3) people who are known slightly but not well, ఎరిగినవారు; 4) a person with whom one is acquainted, పరిచయస్థుడు.

**ac-quainted, (అక్వైంటెడ్)** *a.* 1) having some, often not very much; knowledge of something, పరిచయముగల; 2) known to somebody or to each other from a previous introduction; familiar : foll. by *with*, ఇంతకు ముందు తెలిసిన.

**ac'qui-esce' (అక్వియెస్),** *vi.* 1) to accept something without protest, సమ్మతించు; 2) to agree or to comply with something passively rather than expressing approved or support, consent : foll. by *in*, మౌనాంగీకారము.

*synonyms* : agree, consent, yield.
*antonyms* : disagree, object.

**ac'qui-es'cence, (అక్విసెన్స్)** *n.* 1) consent, సమ్మతి; 2) assent, acceptance, ఒప్పుదల.

**acqui-es'cent, (అక్విసెంట్)** *a.* 1) to be in control with, వశముననుండు, అధీనమున నుండు; 2) ready to accept or do something without protest, ఆక్షేపణ లేక అంగీకరించు.

**acquire',** ★★ **(ఎక్వైర్)** *vt.* 1) gain by and for ourself, సంపాదించు; 2) obtain, పొందు; 3) came to have, పడయు; 4) learn or develop a skill or quality, attain, నైపుణ్యమును లేక గుణమును గ్రహించు.

*synonyms* : amass, collect, obtain.
*antonyms* : forfeit, relinquish.

**ac-quire'ment, (ఎక్వైర్‌మెంట్)** *n.* 1) the act or existence of acquiring, సంపాదించుట; 2) acquisition, సంపాదనము; 3) skill, నేర్చుకొనినది, విద్య; 4) something acquired especially a mental attainment, సంపాదించినది.

**ac-qui-si'tion,** ★ **(యాక్విజిషన్)** *n.* 1) the action of acquiring, సంపాదించుట; 2) acquirement, something that has recently been acquired, సంపాదించినది; 3) skill, నేర్చుకొనినది.

**ac-qui'sitive, (యాక్విజిటివ్)** *a.* 1) keen to acquire thing; avaricious, materialistic, సంపాదన శీలముగల; 2) having desire and ability for acquiring, సంపాదించెడు.

**ac-quit', (అక్విట్)** *vt.* 1) formally state that someone's not guilty of a criminal charge, విడుదలచేయు, నిర్దోషియని తీర్పు చేయు; (foll. by *of*);(with the *refl. pron*). 2)behave or perform in a particular way, నడచుకొను, ప్రవర్తించు.

*synonyms* : absolve, discharge, exonerate.
*antonyms* : convict.

**ac-quit'tal, (అక్విటాల్)** *n.* 1) the process freeing or being freed from a charged, discharge, విడుదల; 2) especially by a judgement of not guilty, a judgement that a person is not guilty of the crime with which they have been charged, నిర్దోషియని తీర్పు; 3) performance of a duty, విధి నిర్వహణ.

**ac-quit'tance, (అక్విటెన్స్)** *n.* payment of or release from a debt a written receipt attesting settlement of a debt, ఋణ విమోచనము, చెల్లుచీటి.

**a'cre,** ★ **(ఏకర్)** *n.* a unit of land area equal to 4840 square yards, 4840 చదరపు గజములు గల ఎకరా అనుకొలత.

**a'creage, (ఏకరేజ్)** *n.* 1) a number of acres, ఎకరములలో కొలత; 2) an extent of land or an area of land measured in acres, కొంత విస్తీర్ణం గల భూమి.

**ac'rid, (యాక్రిడ్)** *a.* unpleasantly bitter or sharp, వగరైన, కారమైన.

*synonyms* : biting, malicious, nasty.
*antonyms* : easy, pleasing.

**a-crid'ity, (యాక్రిడిటి)** *n.* the quality of bitterness or sharpness, వగరు, కారము.

**a'crid'ness, (యాక్రిడ్‌నెస్)** *n.* the taste of unpleasant sharpness, వగరుతనము.

**ac-rimo'nious, (యాక్రిమోనియస్)** *a.* 1) fault of or displaying a taste of unpleasant sharpness and bitterness, కొరికే గుణముగల; 2) angry and bitter, క్రూరమైన; 3) full of displaying anger and resentment, కోపము, నిరాకరణ గుణముగల.

**ac'rimony, (యాక్రిమొనీ)** *n.* bitterness or ill feeling, క్రూరత.

*synonyms* : abuse, bitterness, ill- temper, animosity.
*antonyms* : kindness, peace, friendliness.

**acro, (యాక్రో)** *(Prefix.)* 1) top, పై భాగము; 2) tip, కొద్ది భాగము; 3) height eg. acrocentric, acrophobia, ఎత్తు.

**ac'robat, (యాక్రోబ్యాట్)** *n.* 1) a performer of gymnastic feats as entertainment, ఈటెవాడు; 2) an entertainer who performs spectacular gymnastic feats, అద్భుతమైన క్రీడా విన్యాసములు చూపువాడు.

**ac'robatic, (యాక్రోబ్యాటిక్)** *a.* involving or skilled at showing spectacular gymnastic feats, త్రాటిపై నృత్యముచేయగల, అద్భుత క్రీడా విన్యాసములు ప్రదర్శించగల; గొప్ప శక్తిని కోరు క్రీడా విన్యాసములు.

**acrocarpous, (యాక్రోకార్పస్)** *a.* producing fruit at the end or top of the main stem, as certain mosses do, కొన్ని నాచులలో ఉన్నట్లుగా ముఖ్యశాఖకు పైన కాయను ఉత్పత్తిచేయు.

**acrocephalic, (యాక్రోసెఫాలిక్)** *a.* of or characterized by acrocephaly, శిరస్సుపై శిఖరమువలె ఏటవాలుగా ఏర్పడిన.

**acrocephaly, (యాక్రోసెఫాలి)** *n.* a deformity of the head characterized by a skull that tapers upward to a point, పైకి వాలుగా పెరిగి శిఖరము వలె ఉండు ఒక అవయవ లోపము.

**acrodont, (యాక్రోడోన్ట్)** *a.* 1) attached by the base to the edge of the jawbone, without sockets, చిగుళ్ళకు కాక దవడలకు అతికిన పండ్లు గల; 2) having teeth so attached, దవడలకు అతికిన పండ్లుగల.

**acrodrome, (యాక్రోడ్రోమ్)** *a.* having the main veins coming together and uniting at the tip of the leaf, ప్రధాన ఈనెలు కలసివచ్చి ఆకుచివర కలుసుకొను.

**acrodynia, (యాక్రోడైనియా)** *n.* a disease, especially of very young children, characterized by abnormal redness of the skin and lesions on the hands and feet, చిన్నపిల్లలలో అతి ఎఱ్ఱగా ఉండు చర్మము, గాయాలుకల కాళ్లు చేతులు కల జబ్బు.

**acrogen, (యాక్రోజన్)** *n.* a plant growing only at the apex, such as the ferns and mosses, ఉన్నత స్థానంలోనే పెరిగే ఫెరన్, నాచు వంటి మొక్క, పులుపు వాని ఒక జాతి మొండిమొక్క

**acrogenous, (యాక్రోజనస్)** *a.* 1) growing from the top or by terminal buds only, as the ferns and mosses do, ఫెరన్ నాచులలోవలె ఉన్నత స్థానంలో లేక అంత్యమొగ్గలలో పెరిగే; 2) of or having to do with the acrogens, ఉన్నత స్థానంలో మొలిచే మొక్కలకు చెందిన.

**acrolein, (యాక్రోలియన్)** *n.* a colourless liquid with an irritating odour, used in chemical warfare as tear gas; acraldehyde, బాష్ప వాయువుగా యుద్ధాలలో వాడే ఇబ్బంది కలిగించే వాసనగల రంగులేని రసాయన ద్రావణం.

**acrolith, (యాక్రొలిత్)** *n.* an ancient Greek statue with a stone or marble head, legs and arms, but a wooden body, రాయి లేక చలువ రాయితో చేసిన తల కాళ్ళు చేతులు, కొయ్యతో చేసిన మొండెంగల ప్రాచీన గ్రీకు శిల్పం.

**acrolithic, (యాక్రోలిథిక్)** *a.* 1) of the nature of an acrolith, రాయి, కొయ్యల శిల్పగుణం గల; 2) formed like an acrolith, రాయి లేక కొయ్యలు కలిగిన శిల్పంవలె ఏర్పడిన.

**acromegalic, (యాక్రొమెగాలిక్)** *a.* 1) having to do with acromegaly, అతికాయతకు సంబంధించిన; 2) affected with acromegaly, అతికాయతకు గురిఅయిన; 3) -*n.* a person affected with acromegaly, అతికాయతకు గురి అయిన వ్యక్తి.

**acromegaly, (యాక్రోమెగాలె)** *n.* a chronic condition in which the bones of the face, hands and feet become progressively and permanently enlarged, caused by abnormal activity of the pituitary gland, పిట్యుటరీ గ్రంథి అసాధారణ అధిక చర్యవలన ముఖము, చేతులు, పాదాలు క్రమంగా శాశ్వతంగా పెద్దవి అయ్యే ఒక దీర్ఘకాలిక స్థితి అతికాయత.

**acromial, (యాక్రోమియల్)** *a.* of or having to do with the acromion, భుజపు ఎముక యొక్క బాహ్య కొనకు సంబంధించిన.

**acromion, (యాక్రోమియన్)** *n.* the outer, triangular end of the scapula; భుజపు ఎముక యొక్క బాహ్యకొన.

**acronym, (యాక్రోనిమ్)** *n.* 1) a word formed from the first letters or syllables of other words, such as UNO (United Nations Organization), కొన్ని పద సముదాయములలో అన్ని పదముల మొదటి అక్షరములతో ఏర్పడిన పదము, ఉదా: ఐ.రా.స. ఐక్య రాజ్య సమితి వంటివి.

**acronymic, (యాక్రోనిమిక్)** *a.* 1) of an acronym or acronyms, పద సముదాయముల మొదటి అక్షరములతో ఏర్పడిన పదానికి చెందిన; 2) formed as an acronym. *adv.* acronymically, పద సముదాయంలో మొదటి అక్షరాలలో ఏర్పడిన.

**a'cropetal, (యాక్రోపెటల్)** *(bot.) a.* relating to or of leaves or flowers that grow in order from the base of a plant or stem towards the apex, అక్షాగ్రజాత పత్రములుగల.

**'acro'phobia, (యాక్రఫోబియా)** *n.* abnormal fear of heights, ఎత్తులను చూసి భయపడే స్వభావము. ***acrophobic*** *– adj;*

**a'cropolis, (అక్రాపలిస్)** *n.* the upper fortified area of city especially in ancient Greece, ప్రాచీన గ్రీకు నగరంలో నిర్మించబడిన దుర్గ భాగము – (కోట).

**acros'copic, (ఎక్రాస్కోపిక్)** *(bot.), a.* towards the apex, అగ్రాభిముఖమైన.

**acros'ome,** **(ఎక్రాజోమ్)** *(bot.) n.* a structure at the end of a sperm cell that releases enzymes to digest the cell membrane of an egg enabling the egg to penetrate the egg, వీర్యకణాగ్ర శరీరము.

**acrosp'ire,** **(ఎక్రాస్పైర్)** *(bot.) n.* a leaf which comes on the apex of a seed, బీజాగ్ర పత్రము,

**a-cross',** ★★★ **(ఎక్రాస్)** *prep. & adv.* 1) a grammatical word indicating that somebody or something is on the opposite side of something or moves or reaches from one side to the other, వ్యతిరేకముగా, అడ్డముగా; 2) in such a way as to intersect or form across with something, అడ్డముగా; 3) from one side to the other side of something, ఒక ప్రక్క నుండి మఱి యొక ప్రక్కకు; 4) a. the board : applying to all, అందరికీ వర్తించు.

**a-cros'tic,** **(ఎక్రాస్టిక్)** *n.* a kind of poetry, a number of lines of writing especially a poem or word puzzle in which particular letters e.g. the first in each line spell a word or phrase, ఒక విధమైన బంధకావ్యము.

**acroterium,** **(ఎక్రాటేరియమ్)** *n, pl.* -teria. 1) one of the angles of a pediment, గృహ ముఖ మంటపానికి పై భాగంలో ఉండే త్రిభుజాకార నిర్మాణపు ఒక కోణం; 2) an ornament erected on it, దానిపై ఏర్పరచిన అలంకారము; 3) a statue or ornament erected on a gable of a building, ఇంటి కప్పు క్రింద త్రిభుజాకారంగా ఉండే గోడ భాగంపైన నిలిపిన శిల్పము లేక అలంకారము; 4) the ornamented tip of the prow on a galley, చిన్న ఓడ యొక్క ముఖ భాగపు చివర ఏర్పరచిన అలంకారము.

**acrotism,** **(ఎక్రాటిసమ్)** *n.* absence or weakness of the pulse, నాడీ బలహీనత లేక నాడి లేకపోవుట,

**acrylic,** **(ఎక్రిలిక్)** *a.* 1) having to do with or containing acrylic acid, యాక్రిలిక్ ఆమ్ల సంబంధ; 2) derived from acrylonitrile, యాక్రోల్ నైట్రైట్ నుంచి పుట్టిన; 3) *-n.* an acrylic resin, యాక్రిలిక్ రెసిన్; 4) a painting done with acrylics, యాక్రిలిక్ పదార్థాలతో వేసిన రంగుల చిత్రం.

**acrylic acid,** **(ఎక్రిలిక్ యాసిడ్)** a colourless, pungent liquid, soluble in water and alcohol, used in the manufacture of various plastics, అనేక ప్లాస్టిక్‌ల తయారీలో వాడే యాక్రిలిక్ ఆమ్లము.

**acrylic resin,** **(యాక్రిలిక్ రెసిన్)** anyone of a group of tough, crystal-clear plastics, highly resistant to sunlight and weather, now widely used in automobile accessories, instrument panels, dental plates and in emulsion form, as a varnish, paint or adhesive, ధృఢత్వం కోసం ప్లాస్టిక్ పదార్థములలో ఉపయోగించు వార్నిష్ లేదా జిగురు వంటిది.

**act',** ★★★**(యాక్ట్)** *n.* 1) something that somebody does, క్రియ; 2) a thing done, deed, పని; 3) a record or statement of the decision made by a law-making or judicial body such as parliament, న్యాయనిబంధన, చట్టము; 4) one of the main sections or a part or division of a play or drama, నాటకములోని అంకము; *5) – vt.* behave in a particular way, behave, ప్రవర్తించు, నడచుకొను; 6) to do something, produce effect, పని చేయు; 7) work in place of, బదులుగా పనిచేయు; 8) *–vi.* play, వేషముకట్టి ఆడు, ప్రదర్శించు.

**act'ing,** **(యాక్టింగ్)** *a.* 1) person working instead of or in place of somebody officially, ఒకనికి బదులుగా పనిచేయుచున్న; 2) *-n.* the art profession or performance of an actor, నాటకముల వంటి ప్రదర్శనలలో పని చేయు వృత్తి.

**ac'tinism,** **(యాక్టినిజ్మ్)** *n. (chem.)* the property of short wave radiation that produces chemical changes, as in photography, వికారకత, ఫొటోగ్రఫీలో రసాయన మార్పులు తెచ్చు హ్రస్వవివరణ వికిరణ ధర్మము.

**actino'graph,** **(యాక్టినోగ్రాఫ్)** *n.* an instrument that records the intensity of radiation especially that from the sun, తేజోవైషమ్య స్వయంలేఖక యంత్రము.

**act'in'ic-rays,** **(యాక్టినిక్ రేస్)** *n.* rays relating to radiation such as ultraviolet radiation that produces a chemical effect, క్రియాశీలకిరణములు.

**actin'oid,** **(యాక్టినాయిడ్)** *a.* star-shaped, నక్షత్రాకారముగల.

**actinolite,** **(యాక్టినోలైట్)** *n.* a green variety of amphibole containing iron, usually occurring in needle-shaped crystals, సాధారణముగా సూది ఆకార స్ఫటికములలో ఉండు ఆకుపచ్చరంగుగల యాంఫీబోల్ పదార్థము.

**actinol'ogy,** **(యాక్టినాలజి)** *n.* the study of radiation of light or heat, కిరణ వికృతి విద్య.

**actinom'etre,** **(యాక్టినోమీటర్)** *n.* a device for meaning the intensity of radiation especially that from the sun, సూర్యాంశుతీవ్రతామితి.

**ac'tion,** ★★★ **(యాక్షన్)** *n.* 1) the process of doing something in order to active a purpose, కార్యము; 2) something that somebody or something does, deed, పని; 3) the way somebody or something moves or works or the movement itself, చలనము; 4) energetic activity, movement, శక్తివంతమైన చర్య; 5) battle, యుద్ధము; 6) law - suit, వ్యాజ్యము; 7) gesture or gesticulation, అభినయము.

**action and reaction,** **(యాక్షన్ అండ్ రియాక్షన్)** *n.* a similar and opposite action for a work, చర్య, ప్రతిచర్యలు.

**ac'tionable,** **(యాక్షనబుల్)** *a.* giving basis for somebody to take legal action, వ్యాజ్యము వేయుటకు అవకాశమిచ్చెడు.

**activ'ator,** **(యాక్టివేటర్)** *n.* 1) something which encourages an action or drives to start an action, చైతన్య కారకము; 2) something which makes other or some other thing to move, చలన కారకము; 3) something which makes something or somebody to perform an action, కార్య కారకము.

**ac'tive,** ★★★ **(యాక్టివ్)** *a.* brisk, lively, చురుకైన, కర్తకు ప్రాధాన్యము గల

*synonyms* : alert, lively, moving.
*antonyms* : dormant, inert, passive.

**active duty,** **(యాక్టివ్‌డ్యూటీ)** *n.* 1) military service with full pay and regular duties, పూర్తి జీవితముతో చేయు సైనిక విధులు; 2) active service, సైనిక సేవలు.

**active euthanasia,** **(యాక్టివ్ యుథనాజియా)** *n.* the killing of a person who is incurably ill or injured, especially by the administration of a drug or other treatment that causes or hastens death, కారుణ్య హత్య.

**active immunity,** **(యాక్టివ్ ఇమ్యూనిటీ)** immunity from a disease due to the production of antibodies by the organism, వ్యాధి నిరోధక క్రియాశీలత.

**active list,** **(యాక్టివ్ లిస్ట్)** *n.* a list of officers performing or immediately available for, military or naval service, సైన్యములోగల ఉద్యోగుల జాబితా.

**active satellite,** **(యాక్టివ్ శాటిలైట్)** *n.* a communications satellite designed to receive, amplify and retransmit microwave signals of television, radio or telephone, sent to a distant part of the world, వ్యాపార ఉపగ్రహము.

**active service,** **(యాక్టివ్ సర్వీస్)** *n.* 1) military service in face of the enemy in time of war, సైనిక సేవలు; 2) active duty, సైనిక విధులు.

**active voice,** **(యాక్టివ్ వాయిస్)** *n.* (Grammar.) 1) the form of the verb that shows that its subject is performing the action which the verb expresses, కర్తకు ప్రాధాన్యమిచ్చు వాక్యం; 2) In "John wrote a letter," wrote is in the active voice. In "A letter was written by me," John written is in the passive voice; కర్త్రర్థక ప్రయోగము.

**activism,** **(యాక్టివిజ్మ్)** *n.* the policy or practice of doing things with decision and energy and emphasizing activity, కార్యశీలత.

**ac'tiv'ity,** ★★★ **(యాక్టివిటీ)** *n.* 1) briskness, చురుకుదనము; 2) liveliness, ఉత్సాహకార్యములు.

**ac'tion, haq'ueton,** **(యాక్షన్, హాక్యుటన్)** *n.* jacket of quilted cotton worn under mail; mailplated jacket of bather, కవచము లోపలి తొడుగు.

**ac'tor,** ★★★ **(యాక్టర్)** *n.* 1) agent, doer, చేయువాడు, కర్త; 2) stage-player, person whose profession is acting, నటుడు, వేషకాడు, వృత్తి నటుడు.

**actory,** **(యాక్టరీ)** *a.* characterized by theotrical ability, style or manner, నటనా విధాన ప్రత్యేకతగల.

**ac'tress,** ★ **(యాక్ట్రెస్)** *n.* female actor, నటి, వేషకత్తె, వృత్తి నటి.

**ac'tual,** ★★★ **(ఎక్స్చువల్)** *a.* real, existing in factor reality, వాస్తవమైన, నిజమైన.

*synonyms* : bonafide, prevailing, realistic.
*antonyms* : apparent, imaginary, theoritical.

**actual grace,** **(ఎక్స్చువల్ గ్రేస్)** (Theology.) divine grace establishing in man the ability to perform good acts and avoid evil, భగవత్కృప.

**actualist,** **(యాక్చువలిస్ట్)** *n.* a realist, somebody who is practical and not concerned with abstract theories or idealistic views of life, యథార్థవాది.

**actualite,** **(యాక్చ్యులైట్)** *n.* topical or current interest, ప్రస్తుతముపై ఆసక్తి.

**ac'tu-al'ity,** **(యాక్చ్యువాలిటీ)** *n.* 1) actual, నిజము; 2) everything that does or could exist or happen in real life, వాస్తవము; 3) actual, reality or fact as opposed to what was intended or expected, ఆశించిన లేక ఊహించిన దానికంటే జరిగిన యదార్థము.

**ac'tualize,** **(యాక్చ్యువలైజ్)** *vt.* 1) realise in action, ప్రత్యక్షీకరించు; 2) describe realistically, స్పష్టముగా వర్ణించు; 3) to make something real or actual or make something come about, యథార్థము చేయు.

**ac'tually,** ★★★ **(యాక్చ్యుఅలి)** *adv.* 1) something, really, నిజముగ; 2) in truth, ప్రత్యక్షముగా, సాక్షాత్తుగా, 3) in reality, యథార్థముగా.

**ac'tuary,** **(యాక్చ్యువరీ)** *n.* a person who compiles and analyses statistics to calculate insurance risks and premiums, కార్యదర్శి బీమా సొమ్మువంటి వానిని గణించువాడు.

**ac'tuate,** **(యాక్చ్యువేట్)** *vt.* 1) to make somebody act or behave in a certain way, ప్రేరేపించు; 2) cause a machine to function; ఒక యంత్రమును పనిచేయించు, 3) motivate someone to act in a particular way, ప్రోత్సాహము చేయు.

**actuated, (యాక్చ్యుయేటెడ్)** *pa.* 1) somebody who is moved to act or behave, ప్రేరితుడైన; 2) moved, impelled, ప్రేరితమైన.

**actumic, (యాక్ట్యూమిక్)** *a.* 1) actumic balance, విసర్జిత తేజో మాపకము; 2) - actumic line, శూన్య క్రాంతిరేఖ; 3) actumic rays, సూక్ష్మతేజః కిరణములు.

**acu'ity, (ఎక్యూటి)** *n.* 1) sharpness, వాడిమి; 2) acuteness, తీవ్రత, తీక్షణత.

**acul'eate, (ఎక్యూలియేట్)** (bot.) *a.* 1) used to describe a plant part that has thorns, కంటకాగ్రములుగల, ముండ్లు మొనలు గల; 2) used to describe an insect that has a sting, వాడి కొండిగల కీటకమును సూచించునది.

**a-cu'men, (యాక్యుమన్)** *n.* 1) quick in sight or the ability to make quick accurate judgements of people or situation, సూక్ష్మబుద్ధి; 2) keenness, shrewdness, కుశాగ్రబుద్ధి.

**acu'minate, (ఎక్యూమినేట్)** *vt.* 1) to make leaves shapen to a sharp point, కంటకాకృతిగాచేయు, వాడిమొనగల; 2) – Acuminate leaves, గోపుచ్ఛ వర్ణములు.

**acupressure, (యాక్యుప్రెషర్)** *n.* a method of relieving pain, diagnosing illness, etc., by applying pressure where major nerves are close to the skin, సూచీ సంపీడ్యతా వైద్య విధానము.

**acupunctural, (యాక్యూపంక్చరల్)** *a.* of or having to do with acupuncture, సూదుల వైద్యమునకు సంబంధించిన.

**acupuncture, (యాక్యూపంక్చర్)** *n.* the puncture of the skin or body tissue with needles, especially as a method of producing local anesthesia, సూదుల వైద్య విధానము.

**acupuncturist, (యాక్యూపంక్చరిస్ట్)** *n.* a person who practices acupuncture, సూదుల వైద్యుడు.

**acushla, (ఎక్యూష్ల)** *n.* (Anglo-Irish.) darling; ప్రియురాలు, ప్రేయసి, ప్రియుడు.

**acutance, (ఎక్యూటన్స్)** *n.* (Photography.) the relative sharpness of an image, especially as determined by physical measurements; భౌతిక కొలతలను బట్టి నిర్ణయించు ఫొటో ప్రతిబింబ తీక్షణత.

**acute accent, (ఎక్యూట్‌యాక్సెంట్)** 1) a mark placed over a vowel letter of some languages to show the quality of its sound, to show stress, to show vowel length, or to show raised pitch, ఉచ్చారణనొక్కు; 2) a mark used to indicate emphasis in pronunciation, ఉచ్చారణ ప్రత్యేక చిహ్నము.

**acutan'gular, (ఎక్యూట్యాన్గ్యులర్)** *a.* having shape edges, వాడియంచులుగల.

**a-cute', (యాక్యూట్)** *a.* 1) sharp; వాడియైన, 2) (leaves) that end in a short narrow point, సూచ్యాగ్రముగల (ఆకు); 3) keenly perceptive and intelligent, clever, సూక్ష్మబుద్ధిగల; 4) extremely serious or painful, తీక్షణమైన; 5) severe, కఠినమైన; 6) very powerful and sucitive detail, శక్తివంతమైన; 7) Acute angle: an angle that is less than 90°, లఘుకోణము.

*synonyms* : critical, intense, penetrating.
*antonyms* : chronic, mild, obtuse.

**acute'ness, (ఎక్యూట్‌నెస్)** *n.* 1) sharpness; వాడిమి, 2) keenness of mind; సూక్ష్మబుద్ధి, 3) severity, violence; తీక్షణత, ఉగ్రత.

**a'cyclic, (ఎసైక్లిక్)** *a.* 1) having molecular structure in which atoms are arranged in a string whose ends do not meet, వలయారోహకమైన, వలయాకారమైన (అణువులు గల); 2) used to describe flowers that have their parts arranged in a spiral rather than a whorl, వలయాకారముగా పైకి లేచునట్టి,

**A.D; AD, (ఎ.డి.)** *adv.* Anno Domini, క్రీ.శ. లేక క్రీ. వెనుక, indicating a date that is special number of years after the birth of Jesus Christ.

> **NOTE :** Strictly speaking A.D. is written before a date.
> (eg : AD 400, AD 1912 etc.,) But it is used after a period like first century A.D., twentieth century A.D. etc.,)

**ad'age, (యాడేజ్)** *n.* proverb or a traditional saying expressing a general truth, సామెత, లోకోక్తి.

**ad'am, (యాడమ్)** *n.* 1) the name of the first person created by God in the Bible and the Koran; not knowing somebody from Adam, ఆదిపురుషుడైన ఆదాము; 2) to have never met or seen somebody before, ఎప్పుడూ చూడని, కలియని; The old Adam : 3) a natural tendency in people to do wrong; మనుష్యులలో తప్పు చేసే సహజ గుణము.

**ada'gis, (యడాజిస్)** *n.* 1) a slow movement in music, విలంబితము; 2) a movement or piece of music played or marked adagio, సంగీతములో మంద్ర గమనము.

**adamant, (యడామన్ట్)** *n.* 1) an extremely hard legendry stone, sometimes identified as a diamond or lodestone, వజ్రము, అతికఠిన పదార్థము; 2) -*a.* refusing to be persuaded or to change one's mind, లొంగని స్వభావముగల; 3) very determined and not influenced by appeals to reconsider, మారని అభిప్రాయముగల.

*synonyms* : inflexible, rigid, uncompromising.
*antonyms* : flexible, yielding.

**ad'a-man-tine, (యడామన్టైన్)** *a.* 1) like a diamond in hardness and brilliance, వజ్రమువంటి; 2) extremely hard or unyielding, అతికఠినమైన.

**ad'amantob'last, (యడామన్‌టోబ్లాస్ట్)** *(bot.) n.*a cell like a diamond or in the shape of a diamond, వజ్రకణము.

**adam's apple, (యాడమ్స్ యాపుల్)** *n.* 1) a kind of the hard lump at the front of the throat, కంఠమణి, గొంతుక ముడి; 2) *(bot.), n.* a kind of tree, పొగడచెట్టు.

**adangle, (యడ్యాన్గిల్)** *adv.,* & *a.* 1) hanging loosely, వ్రేలాడు; 2) dangling, పైకి క్రిందకు ఊగుచుండు.

**a-dapt', ★★ (అడ్యాప్ట్)** *vt.* 1) to make something fit for alternate use, పొందుపఱచు; 2) to rewrite a book or a play so as to make it a play or TV programme, fit, suit, సరిపఱచు; 3) make suitable for a new use or purpose, సరిపోవునట్లు చేయు; 4) become adjusted to new conditions, అనుగుణముగా మారు.

*synonyms* : accommodate, familiarise, remodel.
*antonyms* : disturb, disengage.

**a-dapt'ability, (అడ్యాప్టబిలిటి)** *n.* 1) the process of changing to fit to new conditions, సరిపెట్టుట; 2) the quality of becoming adjusted to new conditions, అనుకూల్యత.

**a-dapt'able, (అడాప్టబుల్)** *a.* 1) able to adjust easily to changes and new conditions, సరిపెట్టదగిన; 2) capable of being modified to suit different conditions or purposes, పొందు పఱచుటకు అనుకూలమైన.

**a-dapt'abl'eness, (అడ్యాప్టబుల్‌నెస్)** *n.* 1) the process of or state of changing to fit new circumstances or conditions, సరిపెట్టుకొనుట; 2) quality of adjusting to or be altered for new conditions or uses, అనుగుణ్యత.

**ad-ap'ta'tion, ★ (యాడ్యాప్టేషన్)** *a.* 1) the action of adapting something, పొందుపఱచుట, సరిపుచ్చుట; 2) a film or play adapted from a written work, అనుసరణము.

**a-dapt'ed, (అడ్యాప్టెడ్)** *n.* 1) suitable, తగిన; 2) fit, useful, యుక్తమైన.

**adapt'er, (అడ్యాప్టర్)** *n.* 1) somebody who or something that changes something or is able to adjust to suit different conditions, సరిపరుచునది; 2) a device for connecting two non matching parts, సంయుక్త.

**a-dap'tive, (అడ్యాప్టివ్)** *a.* able to be adjusted for use in different conditions, పొందుపరచుటకు అనుకూలమైన.

**ad'axial, (అడ్యాక్షియల్)** *a.* used to describe the upper side of a leaf or other surface that faces towards the stem, అక్షాభిముఖమైన.

**add, ★★★ (యాడ్)** *vt.* 1) join, చేర్చు; 2) to put something into or join something onto something else, కూర్చు; 3) unite, sum up, కలుపు; 4) – *vi,* increase in number or amount or degree, హెచ్చుచేయు; 5) say as a further remark, అదనపు విషయముగా చెప్పు.

*synonyms* : annex, augment, combine.
*antonyms* : subtract.

**ad-den'dum, (అడెన్డమ్)** *n. pl. Addenda,* an appendix to a book or a literary work or a supplement to a book or magazine, మఱల చేర్పబడినది, అనుబంధము.

**add'er, (యాడర్)** *n.* 1) a poisonous snake with a dark zig zag pattern on its back, విష సర్పము; 2) a small venomous snake, కట్లపాము; 3) somebody or something that adds, especially an electronic device, కూడిక యంత్రము.

**ad-dict', ★ (యాడిక్ట్)** *vt.* 1) habituate, (చెడు విషయములందు) అలవాటు కలుగజేయు; 2) accustom (with to) make somebody physically and mentally dependent on a drug or other substance liable to have a damaging physiological or psychological effect, వ్యసనపరుడు.

*synonyms* : (n) adherent, enthusiast, tripper.
*antonyms* : moderate, unattached.

**addicted, (యాడిక్టెడ్)** *a.* 1) slavishly following or unable to give up a habit, వ్యసనపరుడైన, అలవాట్లను వదల లేక దానికి బానిస అయిన; 2) strongly inclined, బలమైన కోరిక పొందిన.

**addiction, (యాడిక్షన్)** *n.* 1) the condition of being a slave to a habit, వ్యసనశీలత, అలవాటుకు బానిస అయి వదలలేకపోవుట; 2) strong inclination, బలమైన కోరిక పొందిన.

**addictive, (ఎడిక్టివ్)** *a.* causing or tending to cause addiction, అలవాటుకు బానిసయైన.

**adding machine, (యాడింగ్ మెషిన్)** anyone of several machines for calculating or computing by mechanical or electrical means, కూడిక యంత్రము.

**addio, (యాడియో)** *interje.* , farewell! వీడ్కోలు, సెలవు.

**'addison's dis'ease, (యాడిసన్స్ డిజీజ్)** *n* : a disease caused by adrinal deficiency resulting

in weakness, low blood pressure and discoloration of the skin, అడ్రినల్ గ్రంథి లోపంవలన బలహీనత, అతి తక్కువ రక్తపోటు, చర్మం మందంగా మారుట మొదలగు లక్షణములు గల వ్యాధి.

> **NOTE :** ఇంగ్లండులో T. Addison అనే వైద్యుడు ఈ వ్యాధిని మొదటిసారిగా గుర్తించి వివరించినందువలన దీనికి *Addison's disease* అని పేరు వచ్చింది.

**additament,** ★★ **(యడిటామెంట్)** *n.* 1) anything added, కలిపినది, చేర్చినది; 2) an addition., కూడిక, సంకలనము.

**ad-di'tion, (ఎడిషన్)** *n.* 1) joining, చేర్చుట; 2) adding, కూర్చుట; 3) summing up, సంకలనము; 4) additionally added or increased, పైగా జేర్పబడినది లేక చేరినది.

*synonyms* : accretion, appendix, increase.
*antonyms* : deletion, subtraction, decrease.

**ad-di'tional,** ★★ **(ఎడిషనల్)** *a.* 1) added, పైగాజేర్పబడిన; 2) extra, అధికముగా జేరిన; 3) made to add, అదనపు.

**additive compound, (యాడిటివ్ కాంపౌండ్)** *n.* (Chemistry.) a compound formed by addition, involving conversion of a double bond into a single bond, సంకలిత పదార్థాలు.

**additive inverse, (యాడిటివ్ ఇన్‌వర్స్)** *n.* either of two numbers whose sum is zero. The additive inverse of +5 is -5; the additive inverse of -5 is +5, సంకలన విలోమము.

**additivity, (యాడిటివిటి)** *n.* the condition of being additive, సంకలన ధర్మము.

**ad'dle, (యాడిల్)** *a.* 1) spoiled, చెడిపోయిన; 2) rotten or spoiled, క్రుళ్ళిపోయిన; 3) *-vt.* to confuse or muddle somebody or become composed or muddled, తికమకచేయు; 4) to make something rotten or spoiled, కుళ్ళి పోవునట్లు చేయు, చెడగొట్టు.

**addled, (యాడిల్డ్)** *a.* 1) muddled, తికమకపడిన; 2) confused, చికాకు పడిన; 3) rotten, చెడిన, కుళ్లిన.

**addlepated, (యాడిల్‌పాటిడ్)** *a.* 1) muddled, తికమక పడిన; 2) confused, or stupid, చికాకు పడిన లేక మూర్ఖమైన.

**add-on, (యాడ్ఆన్)** *n.* 1) an added sum, quantity, or item, కూడిన మొత్తము; 2) *-a.* a piece of equipment that can be added to another, accessory, అదనముగా చేరినట్టిది.

**ad-dress',** ★★★ **(అడ్రెస్)** *vt.* 1) to say something to somebody or make a speech to an audience, పిలుచు; 2) speak to, పిలిచి చెప్పు; 3) to write some one's name and address on a letter or an item of mail, పై విలాసము వ్రాయు; 4) address one's self to =5) speak formally to, ఒకరితో చెప్పుకొను; 6) thing about and begin to deal with, ప్రయత్నపడు; 7) *–n.* calling, పిలుపు, సంబోధనము; 8) petition, విన్నపము; 9) the number, street name and other information that describes where a building is or where somebody lives, విలాసము; 10) speech, ప్రసంగము; 11) cleverness, నిపుణత; 12) manners a -es, *pl.*, సరసత్వము; 13) attention paid to somebody that is intended as courtship, తన్ను పెండ్లాడుమని చేయు ఉపసర్పణ; 14) a number indicating where to find a piece of information in a date storage system or computer memory, కంప్యూటర్‌లో ఒక సమాచారమును తెలుపు వివరములు; 15) a statement of opinions or desires sent to the government by either or both Houses of Parliament, శాసనసభలో చేయు ప్రసంగము.

*synonyms* : location, residence, whereabout.

**ad-dress'ee, (అడ్రెసీ)** *n.* a person or organization to whom an item of mails is to be delivered, చిరునామాదారుడు.

**ad-dress'er, (అడ్రెసెర్)** *n.* one who addresses, జాబులు మొదలైనవి వ్రాసిన లేక పంపినవాడు.

**ad-duce', (అడ్యూస్)** *vt.* 1) cite, allege, ఉదాహరణము గాచెప్పు; 2) to offer somebody as evidence, reason or proof, సాక్ష్యముగా తెలుపు.

**adduc'tion, (అడక్షన్)** *(bot.) n.* the action of pulling a leg or arm towards the central line of the body or toe or finger towards the axis of a leg or arm, అక్షమధ్యాభిముఖ్యము, అక్షమధ్యమున కెదురుగానుండుట.

**adduct'or, (అడక్టర్)** *(anat.) n.* 1) brevis, అభిముఖకారక కండరము; 2) a muscle that pulls a leg or arm towards the central line of the body or a toe or finger towards the axis of a leg or arm, తొడలోని కండరం.

**ad'enoid, (యడనాయిడ్)** (anat), *a.* 1) relating to or similar to a gland, గ్రంథిని పోలిన, గ్రంథి వంటి; 2) relating to lymphoid tissue, శోషరస కణుపునకు చెందిన.

**adep'hagia, (అడెఫాగియా)** *n.* a kind of severe inflammation, కడుపులో మంటగా అనిపించు రోగము.

**a-dept', (అడెప్ట్)** *n.* 1) very skilled or able, ఏ విద్యయందుగాని తుదజూచినవాడు; 2) somebody who is highly proficient, and expert, పారంగతుడు; 3) *-a.* highly proficient or expert, విద్యయందు తుద చూచిన.

*synonyms* : accomplished, expert, well-versed.
*antonyms* : bungling, incompetant, inapt.

**ad'equacy, (యాడిక్వసి)** *n.* 1) suitableness, తగి ఉండుట, యుక్తత; 2) sufficiency in quality or quantity to meet a need, చాలి ఉండుట; 3) something which is just barely sufficient in quality or quantity to meet a need or qualified for something, సరిపోయినది.

**ad'equate, ★★★ (యాడిక్వేట్)** *a.* 1) suitable, తగిన, యుక్తమైన; 2) sufficient, చాలినంత; 3) made equal, సమానము చేసిన.

*synonyms* : commensurate, enough, sufficient.
*antonyms* : inadequate, insufficient.

**adequate'ness, (యాడిక్వేట్‌నెస్)** *n.* 1) the quality of sufficiency, సరిపడియుండుట; 2) the degree of suitability, తగి ఉండుట.

**a'desmy, (అడెస్మీ)** *n.* going away leaving everything, సర్వవిభాగము, అంతయును విడిచి పోవుట.

**adeux, (అడ్యూ)** (Fr.) *adv. & a.* 1) involving only two people and therefore private, ఇద్దరి కోసము; 2) for two, between two, ఇద్దరి మధ్యను.

**ad-here', (అధ(ర్))** *vi.* 1) to stick firmly to a surface or an object, అంటుకొను; 2) to hold firmly to a belief, idea or opinion, be attached, తగిలియుండు; 3) to follow a rule or instruction exactly or keep to an agreement, (నియమమునకు) కట్టుబడియుండు.

**ad-her'ence, (అధరన్స్)** *n.* 1) be attached, sticking, అంటుకొనియుండుట; 2) devotion to a cause, అనుసరణము, అవలంబించుట.

**ad-her'ent, (అదరంట్)** *a.* 1) able to stick firmly to a surface or an object, అంటుకొని ఉన్న; 2) clinging, అనుసరించి ఉన్న; 3) *-n.* follower, partisan, ఒక పక్షము అవలంబించి ఉండువాడు.

**ad-he'sion, (అధీష్న్)** *n.* 1) sticking, the ability to stick firmly to something, అంటుకొనుట; 2) the ability to make firm contact with a surface without slipping, అనుసరించి యుండుట.

**ad-he'sive, (అధీసివ్)** *a.* 1) sticky, able to stick to something or to stick things together, అంటుకొనెడు; 2) *-n.* a substance used to stick things together, బంధన పదార్థము.

**ad-hes'ively, (అధీసివ్‌లీ)** *adv.* in a way that clings or sticks, అంటుకొనునట్లుగా.

**ad'hes'iveness, (అధీసివ్‌నెస్)** *n.* the nature of sticking together or clinging together, అంటుకొనుట.

**adhesive tape, (అధీసివ్ టేప్)** a strip of cloth coated on one surface with a sticky substance, బంధన పట్టీ.

**ad-hib'it, (అధిబిట్)** *vt.* 1) affix, అంటించు; 2) apply or administer (a remedy), పూయు.

**ad'hib'ition, (యాడ్‌హిబిషన్)** *n.* affixing, applying or administering something as a remedy, అంటించుట.

**adhoc, (అడ్‌హాక్)** (L) *a.* done or set up solely in response to a particular situation or problem and without considering wider issues, ఎటువంటి ముందస్తు ఆలోచనలేకుండా తాత్కాలికముగా ఏర్పాటుచేయు,

**adiabatic,** *a.* తాపావరోధియైన, వేడిని అడ్డగించే

**adiactinic, (phy.)** *a.* వికార కిరణ భేద్యము.

**a-dieu', (అడ్యూ)** *n. interj. & adv.* 1) farewell, దండము, సలాము; 2) goodbye, వీడ్కోలు; bid a. to సెలవు పుచ్చుకొను.

**ad-infinit-um, (యాడ్‌ఇన్‌ఫినాటమ్)** *a.* 1) endlessly, అనంతము; 2) always, ఎల్లప్పుడు; 3) without ceasing for so long as to seem endless, అవధి లేకుండా.

**ad-inter'im, (యాడ్‌ఇన్టెరిమ్)** *adv.* 1) for the mean time;అంతలో, మధ్యకాలములో; 2) temporarily, తాత్కాలికంగా; 3) *-a.* done or created for the mean time only, తాత్కాలికముగా చేసిన.

**adipic, (అడిపిక్)** *a.* of or derived from fatty or oily substances, కొవ్వు లేక నూనె పదార్థముల నుండి ఉత్పత్తి అయిన.

**adipocere, (అడిపోసరి)** *n.* a soft, waxy substance produced by the decomposition of dead animal bodies buried in moist places or submerged in water, చెమ్మ నేలలోను లేక నీటిలో నానిన, చచ్చిన జంతువుల శరీరములలో తయారగు మెత్తని మైనము వంటి పదార్థము.

**adiponitrile, (అడిపోనిట్రైల్)** *n.* a chemical used as an intermediate in the manufacture of nylon, నైలాన్ ఉత్పత్తిలో మాధ్యమముగా వాడబడు ఒక రసాయన పదార్థము.

**a'di-pose', (అడిపోజ్)** *a.* 1) relating to fat, క్రొవ్వు సంబంధించిన; 2) fatty. containing fat, క్రొవ్వుగల; 3) *n.* fat found in the tissue just below the skin and surrounding major organs, చర్మము క్రింద ఉండు కొవ్వు.

**ad'ja'cence, (అడ్జసెన్స్)** *n.* 1) the state being near or adjoining, చేరి లేక అంటియుండుట; 2) lying near or adjoining, ప్రక్కనుండుట.

**ad-ja'cency, (అడ్జసెన్సీ)** *n.* 1) something that is near or adjoining, సమీపము; 2) the state of being near or adjoining, చేరిక; 3) lying contiguous, ప్రక్క

**ad-ja-cent, ★ (అడ్జసెంట్)** *a.* 1) near or next to something else, చేరి లేక అంటియున్న; 2) adjoining, ప్రక్కనున్న.

**adjacent angles, (అడ్జసెంట్ ఏంగిల్స్)** two angles that have the same vertex and one side in common, ఆసన్న కోణము.

**ad'jec-tival,** **(యాడ్జెక్టవల్)** *a.* relating to an adjective, విశేషణ సంబంధమైన.

**ad'jec-ti'vally,** **(యాడ్జెక్టవలీ)** *adv.* in a situation like adjective, విశేషణముగా.

**ad-jective,** ★ **(యాడ్జెక్టివ్)** *n.* 1) a word used to describe a noun or a pronoun to make its meaning clearer, విశేషణము, గుణవాచకము; *2) -a.* relating to, forming or functioning as an adjective, విశేషణమువలె, పనిచేయు.

**ad'jectively,** **(యాడ్జెక్టివ్లీ)** *adv.* in a situation like adjective, విశేషణముగా.

**ad-join',** **(ఎడ్జాయిన్)** *vi.* 1) to be next to or slave a common border with something especially an are of land, చేరియుండు; 2) be next to and joined with, తగిలియుండు; 3) - *vt.* to attach or add on something, అంటియుండు.

**ad-join'ing,** **(ఎడ్జాయినింగ్)** *a.* situated next to or touching something or each other, చేరియున్న, తగిలియున్న, ప్రక్కనున్న.

**ad'joint,** **(ఎడ్జాయింట్)** *a.* situational closely to something or existing near, చేరికగానున్న, దగ్గరనున్న.

**ad-journ',** **(అడ్జర్న్)** *vt.* 1) break off (a meeting) until later, మఱియొక వేళకు నిలిపిపెట్టు; 2) to postpone a meeting (a decision), వాయిదావేయు.

*synonyms* : defer, interrupt, postpone.
*antonyms* : call for, convene.

**ad-journ'ment,** **(అడ్జర్నమెంట్)** *n.* 1) a temporary or indefinite cessation of the business of a court, judge, legislature or committee, నిలుపుదల; 2) postponement, త్రోసిపెట్టుట.

**ad-judge, adju'dicate,** **(అడ్జెడ్జి,అడ్జూడికేట్)** *vt.* 1) to judge somebody or something in a particular way, తీర్పు చేయు; 2) judge, determine, విధించు; 3) judge a competition, పోటీలలో తీర్పుచేయు; 4) to pronounce something by law, న్యాయ తీర్పుచెప్పు.

**ad-ju'dication,** **(అడ్జూడికేషన్)** *n.* 1) make a formal decision on an undecided matter, తీర్పుచెప్పు; 2) a judicial decision, sentence or decree, న్యాయతీర్పు.

**ad-ju'dicator',** **(అడ్జూడికేటర్)** *n.* somebody who judges, a person who makes a formal judgment on an undecided matter, తీర్పు విధించెడువాడు,

**ad-junct',** **(యాడ్జంక్ట్)** *n.* 1) an addition, an additional part, చేరి ఉన్నది, చేర్చబడినది; 2) something in essential added, అదనపు భాగము, చేర్చబడిన భాగము; 3) somebody who assists and in subordinate to somebody else, సహాయకుడు; 4) a part of sentence that is not the subject or predicate, వాక్యములోని అనవసర భాగము.

*synonyms* : accessory, auxiliary, supplement.

**ad-ju-ra'tion,** **(అడ్జురేషన్)** *n.* 1) a binding under oath, ఒట్టుపెట్టు; 2) an earnest appeal, విజ్ఞాపనము.

**adjure',** **(అడ్జూర్)** *vt.* 1) solemnly urge to do something, ఒట్టుపెట్టు; 2) to order somebody to do something especially under oath, ఆజ్ఞాపించు; 3) to make an earnest appeal to somebody, విజ్ఞాపనము చేయు.

**ad-just',** ★★ **(అడ్జస్ట్)** *vt.* 1) regulate, సరిపుచ్చు, అమర్చు; 2) to put something back in order especially clothing so that it is tidy, fit, చక్కబెట్టు; 3) to adapt to a new environment or condition, put in order, సవరించు; 4) settle, పరిష్కరించు.

**ad-just'ment,** ★★ **(అడ్జెస్టమెంట్)** *n.* 1) fitting, దిద్దుబాటు; 2) putting in order, సరిపుచ్చుట; 3) settlement, పరిష్కరించుట; 4) the act of being or becoming adjusted, అనుకూల పరచుట; 5) a slight change intended to make something fit or function better, కొద్దిపాటి మార్పు.

**ad'jutancy,** **(యాడ్జుటన్సీ)** *n.* employment in the army in which one an acts as an administrative assistant to a commanding officer, సైన్యంలో ఒక ఉద్యోగము.

**ad'jutant,** **(యాడ్జుటన్ట్)** *n.* 1) a military officer who assists a senior officer with administrative work, సైన్యంలోని ఒక ఉద్యోగి; 2) a carrion eating stork of South Asia with a pink neck and soft white feathers on its underside, బెగ్గురుకొంగ, పినికాళ్ళకొంగ; 4) adjutant hedge plant, సీమచిత్ర మూలము.

**ad'juvant,** **(యాడ్జువెంట్)** *n.* & *a.* 1) something that helps or assists, తోడు, సహాయము; 2) *(med). n.* a drug or agent added to another drug or agent to enhancity medical effectiveness, అనుపానము, తోడు, సహాయకము.

**ad-lib'itum,** **(యాడ్లిబిటమ్)** *adv.* speak or perform in public without preparing before hand, ఇచ్ఛానుసారముగా.

**ad-litem,** **(యాడ్లిటెమ్) (L),** *a.* appointed by a court to represent a minor, యుక్తవయస్సు రానివాని తరఫున వ్యవహరించుటకు న్యాయస్థానముచే నియమింప బడిన.

**adman, (యాడ్మ్యాన్)** *n, pl.* -men. 1) a man who prepares advertisements and places them in suitable media, వ్యాపార ప్రకటనల ఉద్యోగము చేయు వ్యక్తి; 2) advertising man, ప్రకటనదారుడు.

**admass, (యాడ్మాస్)** *n.* the part of the society that can be influenced by advertising or publicity, ప్రచారము, ప్రకటనచేత ప్రభావితమగు ప్రజా సమాజము,

**ad-meas'ure, (యాడ్మెజర్)** *vt.* to decide on measurements, and volume to be shared out, కొలతలు, పరిమాణము, విస్తీర్ణము, మొదలగువానిని నిర్ణయించు.

**admin, (యాడ్మిన్)** *n.* the administrative work involved in running a business or organisation, ఒక సంస్థను లేక వ్యాపారాన్ని నడపటంలోని పరిపాలనా కృత్యాలు.

**ad-min'ister, (యాడ్మినిస్టర్)** *vt.* 1) give, ఇచ్చు; 2) to manage the affairs of business organisation or institution, నడుపు, ; 3) to give somebody a measured amount of a medication, often also physically introducing it into the body, మందును నిర్ణయించు; 4) conduct, manage, జరిపించు; rule, govern, పాలనము చేయు; [L. *ad.* to + *minstro,* to serve.]

**ad-min'is'tra'-tion, ★ (అడ్మినిస్ట్రేషన్)** *n.* 1) a government especially the executive branch, పరిపాలనము; 2) management, జరిపించుట, నడిపించుట; 3) giving, ఇచ్చుట; 4) the duration of a particular office usually a political one, పదవీ కాలము.

**ad-min'is'tra'tive, ★★ (అడ్మినిస్ట్రేటివ్)** *a.* relating to rule or laws or to the administrative of a business or organization, పరిపాలన నియమ ప్రవర్తక సంబంధమైన.

**admin'stra'tor, ★ (అడ్మినిస్ట్రేటర్)** *n.* 1) manager, పరిపాలించువాడు; 2) executor, చనిపోయినవాని ఆస్తిపై అధికారము పొందినవాడు.

**ad-min'is-tra'trix, (అడ్మినిస్ట్రాట్రిక్స్)** *n.* female administrator, పరిపాలకురాలగు స్త్రీ, అధిపాలకురాలు.

**ad-mirable, (యాడ్మిరబిల్)** *a.* 1) praise-worthy, మెచ్చదగిన; 2) wonderful, అద్భుతమైన; 3) respect, to have a high opinion of somebody or something, గౌరవముతో కూడిన మెచ్చుకోలు.

**ad-mirably, (యాడ్మిరబ్లి)** *adv.* wonderfully in a way that is deserving respect and approval, మెచ్చదగినట్లుగా, ఆశ్చర్యకరముగా.

**ad'miral, (యాడ్మిరల్)** *n.* 1) commander-in-chief of a navy or fleet, ఓడల సంఘము యొక్క పై అధికారి; 2) a naval officer of the second most senior rank, నౌకాసైన్య అధికారి.

**ad'miralty, (యాడ్మిరాల్టీ)** *n.* 1) the office or jurisdiction of an admiral, ఓడల సంబంధమైన సర్వ కార్యములను నిర్వహించెడు అధికారులు; 2) the government department formerly incharge of the royal Navy, సైన్య విభాగము.

**ad'mi-ra'tion, ★ (యాడ్మిరేషన్)** *n.* 1) a feeling of pleasure, approval and often surprise or somebody regarded with a feeling of pleasure approval and often surprise, మెచ్చుకొనుట, శ్లాఘన; 2) wonder and delight, అద్భుతపడుట, ఆశ్చర్యము.

**ad-mire', ★★ (అడ్మయి(ర్))** *vt.* 1) greatly approve of or respect, look at with pleasure, మెచ్చుకొను, మెచ్చు; 2) regard with wonder and delight, అద్భుతపడు; [L. *ad,* at + *miror,* to wonder.]

*synonyms* : appreciate, esteem, venerate.
*antonyms* : despise, hate.

✦ **'అభినందించడం' అనే భావంతో ఉన్న ఇంగ్లీష్ పదాలు :**

1. *admire* : to express respect to somebody for what they are or for what they have done, అభినందించు – ఈ పదాన్ని ఒకరి పట్ల మనకున్న ఆరాధనా భావాన్ని తెలియజేయడానికి ఉపయోగిస్తాం.
2. *praise* : to express your admiration for somebody or something, చేసే పనిని అభినందించు.
3. *appreciate* : to recognise the good qualities of someone or something, ఒకరి మంచి గుణాలను మెచ్చుకొను.
4. *compliment* : to express praise or admiration, ఒకరు చేసిన పనిని మెచ్చుకొని పొగడు.
5. *acclaim* : to praise someone or somebody publicly, బహిరంగంగా మెచ్చుకొను.
6. *commend*: to praise someone or something publicly, ఒకరు చేసిన పనిని బహిరంగంగా మెచ్చుకొను.
7. *eulogize* : to praise someone or something very highly, చాలా గొప్పగా మెచ్చుకొను.
8. *applaud* : to praise something or someone by clapping hands, చప్పట్లు కొట్టి మెచ్చుకొను.
9. *extol* : to praise somebody or something very much, చాలా గొప్పగా మెచ్చుకొను.

| | | |
|---|---|---|
| *10. laud* | : | to praise something or somebody, పొగడు. |
| *11. flatter* | : | to say nice things about someone that is not sincere, అతిగా పొగడు |
| *12. exaggerate* | : | to make something seem better than it really is, ఉన్నదానికంటే ఎక్కువ చేసి చెప్పు. |
| *13. glorify* | : | to make something seem better or more important than it really is, ఎక్కువగా మెచ్చుకొను. దేవుణ్ణి స్తుతించడం అనే అర్థంలో కూడా ఈ పదాన్ని ఉపయోగిస్తారు. |

**ad-mir'er, (అడ్మయిర(ర్))** *n.* one who greatly approves of or respects someone's achievements, మెచ్చుకొనువాడు.

**ad-mis'sibil'ity, (అడ్మిసబిలిటీ)** *n.* acceptability in court, usually during a trial, ప్రవేశార్హత.

**ad-mis'sible, (అడ్మిసబుల్)** *a.* 1) acceptable or valid, అంగీకారయోగ్యమైన; 2) allowed to be done, చేయుటకు అంగీకరించబడిన; 3) able or deserving to enter, ప్రవేశించదగిన; 4) accepted as evidence in court, న్యాయస్థానములో సాక్ష్యముగా అంగీకరింపబడిన.

**ad-mis'sion, ★★ (అడ్మిషన్)** *n.* 1) the fact of being allowed to enter a place, admittance, entrance, ప్రవేశము, లోపలికి తీసుకొనుట, చేర్చుకొనుట; 2) a confession, acknowledgement, ఒప్పుకొనుట.

**ad-mit, ★★★ (అడ్మిట్)** *vt.* 1) take in, ప్రవేశపెట్టు; 2) receive into officially, చేర్చుకొను, తీసికొను; 3) accept as valid, confess, to be true or to be the case, ఒప్పుకొను.

*synonyms* : agree, concede, receive.

*antonyms* : deny, eject.

**ad-mit'table, (అడ్మిటబుల్)** *a.* a thing which can be accepted, చేర్చుకొనదగిన.

**ad-mit'tance, (అడ్మిటన్స్)** *n.* entrance, the process of entering or the fact of being allowed to enter, ప్రవేశము.

**admit-tedly, ★ (అడ్మిటెడ్లీ)** *adv.* 1) as must be acknowledged, చేర్చుకొనదగినట్లుగా; 2) by admission, acknowledgement or concession, అంగీకరింపదగినట్లుగా.

**ad-mix', (అడ్మిక్స్)** *vt.* to add, to mix something into something else, కలుపు.

**ad-mixture, (అడ్మిక్స్చర్)** *n.* 1) a mixture, మిశ్రమము; 2) something added to something else by mixing, మిశ్రమ పదార్థము; 3) the mixing of something into something else, మిశ్రమము చేయుట.

**ad-mon'ish, (అడ్మానిష్)** *vt.* 1) to rebuke somebody mildly but earnestly, advise, బుద్ధిచెప్పు; 2) to advice for against doing something, caution, ముందు జాగ్రత్త చెప్పు; 3) reprimand firmly urge or warn seriously, హెచ్చరించు.

**ad-mon'isher, (అడ్మానిషర్)** *n.* a person who urges or warns seriously, బుద్ధిచెప్పువాడు.

**ad-monishment, (అడ్మానిష్మెంట్)** *n.* a severe reprimand to an employee for misconduct, బుద్ధిచెప్పుట.

**ad-mo-ni'tion, (అడ్మానిషన్)** *n.* 1) a mild but earnest rebuke, advice, బుద్ధిచెప్పుట; 2) gentle, reproof, గద్దింపు; 3) counselling, advice for or against doing something, హితబోధ చేయు.

**ad'mon'itor, (అడ్మానిటర్)** *n.* 1) somebody who mildly reproves or rebukes, చీవాట్లుపెట్టి బుద్ధి చెప్పువాడు; 2) somebody who advises to do or not to do something, సలహా చెప్పువాడు.

**ad-mon'itorial, (అడ్మానిటోరియల్)** *a.* 1) mildly reproving, బుద్ధిచెప్పుటతో కూడిన; 2) advising somebody to do or not to do something, సలహాఇచ్చుట గల.

**ad-mon'itory, (అడ్మానిటరీ)** *a.* mildly reproving or rebuking, బుద్ధిచెప్పునట్టి, చీవాట్లు పెట్టునది.

**ad-'nasal, (ఎడ్నాసల్)** *a.* 1) having a long nose, అధినాసికమైన; 2) attached to nose, ముక్కుకు చేరి ఉన్న.

**adnate', (ఎడ్నేట్)** *a.* attached by the whole length to another organ, పొడవును అంటిపెట్టుకొని యున్న, అధిజనితమైన.

**ad-naus'eam, (యాడ్నాజియామ్)** *adv.* 1) sickeningly, అరుచికరముగా; 2) to an annoying excessive extent, అతియై చిరాకు పుట్టించునట్లుగా; 3) to the point of disgust, విసుగు పుట్టించునట్లుగా.

**ad'nexa, (ఎడ్నెక్సా)** *a.* accessory parts or appending of an organ, అధిజనితావయవములు,

**ad'nexed, (ఎడ్నెక్స్డ్)** *a.* having accessory parts or appends of an organ attached, అధికాండమాత్రమైన, అధికాండమునంటిపెట్టుకొనియున్న,

**adnexal, (ఎడ్నక్సల్)** *a.* appended or adjunct to another or to other parts, ఇంకొక అవయవమునకు లేక వేరు ఇతర భాగములకు అధికాండముగా ఉండిన.

**adnominal, (ఎడ్నోమినాల్)** *a.* 1) of or having to do with adnouns, విశేషణములకు సంబంధించిన; 2) adjectival, విశేషణ.

**adnoun,** (ఎడ్‌నౌన్) *n.* an adjective used as a noun, నామవాచకముగా ఉపయోగించిన నామవాచకము. (E.g.) weary in "no rest for the weary" is an adnoun.

**a-do'** (అడూ) *n.* 1) existed activity or bother, fuss, అల్లరి; 2) bustle, సద్దు.

**ad'oles'cence, ad'oles-cency,** (యాడల్‌సెన్స్) *n.* 1) the period from puberty to adulthood in human beings, youth, యౌవనము; 2) the process of developing from a child into an adult, కౌమార వయస్సు.

**ad'oles'cent,** ★ (యాడల్‌సెంట్) *a.* 1) youthful (n), యౌవనదశలోనున్న; 2) typical of somebody who is immature, మానసిక పరిణతి చెందని(వాడు); 3) youth, కౌమార వయస్సులో ఉన్నవాడు, యువకుడు.

**adopt',** ★★★ (అడాప్ట్) *vt.* 1) legally taken one's own, దత్తు తీసుకొను; 2) choose another's child and bring it up as, పెంచుకొను; 3) to take up or follow, అంగీకరించు, అనుసరించు, అవలంబించు; 4) to take an attitude or position, పాటించు.

*synonyms* : accept, maintain, support.
*antonyms* : disown, repudiate.

**a-dopt'ed,** (అడాప్టెడ్) *a.* taken by adoption, దత్తు చేసుకొనబడిన.

**a-dop'tion,** ★ (అడాప్షన్) *n.* a formal legal process to adopt child, దత్తు, పెంపకము, అవలంబించుట.

**a-dop'tive,** (అడాప్టివ్) *a.* (of a child or parent) in that relationship by adoption, దత్తుచేసుకొనిన, దత్తు చేసుకొనబడిన.

**a-dor'able,** (అడోరబుల్) *a.* 1) worthy of worship, పూజనీయమైన; 2) very lovable or charming, ఆకర్షణీయంగా, ప్రేమించునట్లు.

**a-dora'bleness,** (అడోరబుల్‌నెస్) *n.* the quality or nature of charming, lovable an very attractive, పూజ్యత.

**a-dora-bly,** (అడోరబ్‌లీ) *adj.* in a way that can be worshipped, పూజనీయముగా.

**ado'ra-tion,** (అడోరేషన్) *n.* 1) great love and esteem, పూజ; 2) worship to God, a god or a spirit, అర్చన.

**a-dore',** (అడోర్) *vt.* 1) to worship, పూజించు; 2) to love and respect deeply, ఆరాధించు.

**a-dore'r,** (అడోరర్) *n.* one who loves and respects deeply, పూజారి, భక్తుడు.

**a-dorn',** (అడోర్న్) *vt* to ornament, to decorate, to make more attractive or beautiful, అలంకరించు.

**adorning,** (అడోర్నింగ్) *a.* showing love or admiration for somebody, ప్రేమ అభిమానమును అధికముగా చూపు.

**a-dorn'ed,** (అడోర్న్‌డ్) *p.a.* decorated, అలంకృతమైన.

**a-dorn'ment,** (అడోర్నమెంట్) *n.* 1) the act of decorating something, అలంకారము చేయుట; 2) a decorative item or material added to something to make more attractive, అలంకారము.

**a-down',** (అడౌన్) *adv.* in the downward part, దిగువను.

**adpressed',** (అడ్ప్రెస్‌డ్) *a.* 1) compressed, అదుమబడిన; 2) pressed to come very close, దగ్గరగా ఒత్తబడిన; 3) pressed and made flat, చప్పటముగా అదుమబడిన.

**ad-ra'dius,** (ఎడ్‌రేడియస్) *a.* having additional radium or having more radius, అధ్యర్థవ్యాసము గల.

**ad-rec'tal,** (ఎడ్‌రెక్టల్) *a.* having additional rectum or anus, అధిగుదమైన.

**ad-referendum,** (ఎడ్‌రిఫరెండమ్) *adv.* to be further considered, అధిక విచారణ నిమిత్తము,

**ad-rem,** (ఎడ్‌రెమ్) *adv.* & *a.* to the point, to the purpose, నిశ్చయముగా, ప్రస్తుత విషయమునకు సంబంధించి.

**adren'al,** (అడ్రినల్) *a.* 1) relating to or on the kidneys, అధిమూత్రకృత్యమైన; 2) relating to adrenal glands or effects of the adrenal glands, ఎడ్రినలీన్ గ్రంథులకు సంబంధించిన.

**adrift',** (అడ్రిఫ్ట్) *adv.* 1) moving at the mercy of winds and currents, floating at random, నీళ్ళపై కొట్టుకొనిపోవుచు; 2) lacking guidence, దిక్కులేక; 3) living life without a goal, లక్ష్యములేని.

**a-droit',** (అడ్రాయిట్) *a.* 1) displaying physical or mental skill, చమత్కారముగల; 2) clever and skilful in using the hands or mind, తన శక్తియుక్తులను సత్వరము వినియోగించెడి.

*synonyms* : adept, genius, proticient
*antonyms* : clumsy, maladroit.

**adroite,** (అడ్రాయిటీ) *adj.* to the right, కుడివైపుగా.

**a-droit'ly,** (అడ్రాయిట్లీ) *adv.* skilfully and cleverly, నేర్పుతో.

**a-droit'ness,** (అడ్రాయిట్‌నెస్) *n.* the quality of using the hands or mind in a clever and skilful way, చతురత, నేర్పు.

**ad'rostral,** (అడ్రోస్ట్రల్) *a.* having big beak-shaped, అధినాసాకుద్యమైన.

**a-dry,** (ఎడ్రై) *a.* 1) in a state of thirst or dryness, dried, ఎండిపోయిన; 2) thirsty, దాహముగల.

**ad-scit-i'tious, (అడ్‌సిటిషన్)** *a.* added to something rather than being inherent or essential, కలిపిన, అధికమైన.

**ad'sorb, (అడ్జా(ర్)బ్)** *vt* : form a thin film on the surface of liquids, ద్రవాలపై తెట్టె కట్టు, మీగడ కట్టు.

**adsorp'tion, (అడ్‌సార్ప్షన్)** *n.* the process by which a layer of atoms or molecules of a substance usually a gas is formed on the surface of a solid or liquid, అధికసర్పణము, అధిశోషము, ఉపరితల అసంజకము.

**ad-sum, (ఎడ్‌సమ్)** *vt.* ఇక్కడ ఉండి ఉన్నాను.

**ad-ula'te, (ఎడ్యులేట్)** *vt.* 1) fawn upon, ముఖస్తుతి చేయు; 2) flatter basely, ఇచ్చకములాడు.

**ad'u-la-tion, (ఎడ్యులేషన్)** *n.* excessive flattery or admiration, ముఖస్తుతి.

**ad'u-la'tor, (ఎడ్యులేటర్)** *n.* flatterer, somebody who excessively admires and flatters somebody, ముఖస్తుతి చేయువాడు.

**ad'u-la'tory, (ఎడ్యులేటరీ)** *a.* excessively admiring and flattering, అబద్ధపుస్తోత్రమైన.

**a-dult', ★★★ (యాడల్ట్)** *a.* 1) involving typical of, or meant for mature people, బాల్యదశ దాటిన; 2) grown up, వయస్సు వచ్చిన; 3) –*n.* grown up person, youth, బాల్యదశ మించి వయసు వచ్చిన పురుషుడు లేక స్త్రీ, కౌమార దశలో ఉన్నవాడు; 3) somebody who has reached the age of legal majority, చట్టము ప్రకారము యుక్తవయస్సు వచ్చినవాడు.

**adult child, (యాడల్ట్ చైల్డ్)** 1) an adult son or daughter, యుక్తవయస్సు వచ్చిన కుమారుడు లేక కుమార్తె; 2) childish or dysfunctional adult, మానసిక పరిణితి లేని వ్యక్తి.

**adult education, (యాడల్ట్ ఎడ్యుకేషన్)** education for adults in academic, vocational, or recreational subjects, offered (usually at night) in schools and colleges or by correspondence, వయోజన విద్య.

**adult'erant, (యాడల్ట్‌రెంట్)** *n.* something that makes something less pure, మిశ్రమించు పదార్థము, కల్తీ పదార్థము.

**a-dul'terate, (అడల్టరేట్)** *vt.* 1) corrupt by admixture, మిశ్రముచేసి చెఱచు; 2) make less pure, స్వచ్ఛముకాని (కల్తీగల).

**a-dul'ter-a-tion, (అడల్టరేషన్)** *n.1)* making poorer in quality by adding another substance, వేఱొకటి చేర్చి చెఱచుట; 2) illegal sexual relationship, వ్యభిచారము.

**adul'terer, (ఎడల్టరర్)** *n.* a person who has committed adultery, జారుడు, వ్యభిచరించువాడు.

**a-dul'teress, (అడల్టరెస్)** *n.* a woman who has illegal sexual contacts with persons other than her legal husband, వ్యభిచారిణి.

**a-dul'terine, (అడల్టరైన్)** *a.* characterized by adulteration, వ్యభిచారపూరితమైన; 2) born from an adulterous relationshp, వ్యభిచారమువలన పుట్టిన.

**a-dul'terous, (అడల్టరస్)** *a.* a person who has illegal sexual contacts, వ్యభిచరించునట్టి.

**a-dul'tery, (అడల్టరీ)** *n.* illegal sexual contacts, అక్రమ సంబంధాలు

**adulthood, (అడల్ట్‌హుడ్)** *n.* the age or state of legal majority, చట్టబద్ధమైన యుక్తవయస్సు.

**a-dum'bral, (అడంబ్రల్)** *a.* having a faint or general idea of, వేగుచూచెడి.

**a-dum'brate, (అడంబ్రేట్)** *vt.* to give a faint or general idea of, సంగ్రహసారము చెప్పు; 2) to give a warning, హెచ్చరిక కలది అగు; 3) overshadow and obscure something, కప్పిపెట్టు.

**a-dum'bration, (అడంబ్రేషన్)** *n.* giving a faint or general idea of, సంగ్రహసారము చెప్పుట.

**a-dunumomnes, (అడన్‌మామ్‌నెస్)** *adv.* 1) all people, యావన్మంది; 2) one and all, అందరు.

**a-dust', (అడస్ట్)** *a.* dried up, scorched, ఎండిపోయిన.

**ad-valorem', (అడ్‌వాలరెమ్)** *adv.* 1) as per the estimate, అంచనా ప్రకారము; 2) in proportion to the value of something, మదింపు ప్రకారము.

**ad-vance', ★★ (అడ్‌వాన్స్)** *vt.* 1) to bring forward in position, ముందుకు తీయు లేక తెచ్చు; 2) promote to rise in rank or position, అభివృద్ధిచేయు; 3) pay beforehand, (కొంతసొమ్ము) ముందుగా ఇచ్చు, సంచకరువిచ్చు; 4) - *vi.* go forward, ముందుకు పోవు లేక వచ్చు; 5) improve, వృద్ధిపొందు; 6) -*n.* moving forward, ముందుకుపోవుట; 7) improvement, అభివృద్ధి; 8) money paid beforehand, సంచకరువు లేక సంచకరము.

*synonyms* : accelerate, increase, promote.
*antonyms* : impede, retard.

**ad-vanced', ★★★ (అడ్‌వాన్స్‌డ్)** *a.* 1) in the van or front, ఎదుటనున్న; 2) at a higher stage of development or progress than other similar people or things, ఇతరులకంటె మించిన; 3) surpassing others, అధికారము చెల్లిన.

**ad-vance'ment, (అడ్‌వాన్స్‌మెంట్)** *n.* 1) a promotion in rank or position, పైస్థాయికి చేరుట; 2) an act or instance of moving ahead, going forward, ముందుకు పోవుట; 3) progress, improvement, అభివృద్ధి.

**ad-van'tage,** ★★★ **(అడ్వాంటేజ్)** *n.* 1) gain, profit, లాభము, ప్రయోజనము; 2) a circumstance or factor that places somebody in a favourable position in relation to other, benefit, అనుకూలము; 3) favourable condition, సులువు.

**ad'van-ta'geous, (యాడ్వాంటేజియస్)** *a.* 1) giving an advantage, అనుకూలము గల; 2) favourable, convenient, సులువైన; 3) profitable, లాభకరమైన.

**ad'van-ta'geously, (యాడ్వాంటేజియస్లీ)** *adv.* 1) profitably, లాభకరముగా; 2) favourably, అనుకూలముగా; 3) conveniently, సౌకర్యముగా.

**ad'vent, (యాడ్వెంట్)** *n.* 1) coming the arrival of something important or awaited, రాక; 2) coming, వచ్చుట.

*synonyms* : appearance, occurrence, visitation.
*antonyms* : disappearance.

**ad'ventist, (యాడ్వెంటిస్ట్)** *n.* 1) one who is dependent on the belief of second coming of Christ, క్రీస్తు తిరిగి పుట్టునని నమ్మువాడు; 2) a member of a Christian sect who believes that the second coming of Christ is about to happen, ఆగమనామనముల మీద ఆధారపడువాడు.

**ad'ven-ti-tious, (యాడ్వెంటిషస్)** *a.* happening by chance, విశేషముగా ఉన్న లేక సంభవించెడు.

**adventi'tiously, (అడ్వెంటిషస్లీ)** *adv.* accidentally, ఆకస్మికముగా.

**ad-ven'ture,**★★ **(అడ్వెన్చర్)** *n.* enterprise, an unusual, exciting and daring experience, సాహసకృత్యము, అసాధారణ కృత్యము.

*synonyms* : enterprise, risk, speculation.
*antonyms* : caution, prudence.

**ad-ven'turer, (అడ్వెన్చర(ర్))** *n.* a person willing to take risks or use dishonest methods of personal gain, సాహసికుడు, తెగించి ఒక పనిలో ప్రవేశించువాడు.

**ad-ven'turous, (అడ్వెన్చరస్)** *a.* 1) willing or eager to participate in risky or exciting activities, తెగువగల; 2) daring, enterprising, సాహసమైన.

**ad-ven'turess, (అడ్వెన్చరెస్)** *n.* a woman willing to take risks or uses unscrupulous in order to gain wealth or position, సాహసపరురాలు.

**ad-ven'ture-some, (అడ్వెంచర్సమ్)** *a.* having full of adventures or risks, సాహసమైన.

**ad-ver'b,** ★ **(యాడ్వెర్బ్)** *n.* a word or phrase that adds more information about a place, time manner or degree to an adjective, verb or another adverb of a sentence, క్రియావిశేషణము, అవ్యయము.

**ad-ver'bial, (యాడ్వెర్బియల్)** *a.* relating to or functioning as an adverb, క్రియావిశేషణమునకు చెందిన.

**ad-ver'bially, (యాడ్వెర్బియల్లీ)** *adv.* functioning as an adverb, క్రియావిశేషణముగా.

**ad-ver'bum, (యాడ్వెర్బమ్)** *adv.* word for word, మాటకుమాట ఒప్పగింతగా.

**ad-ver'sary, (యాడ్వర్సరీ)** *n.* 1) somebody who opposes somebody else in a conflict, contest or debate, ఎదిరి; 2) enemy, foe, an opponent, విరోధి.

**adver'sative, (యాడ్వర్సటివ్)** *a.* విరుద్ధమైన, ప్రతికూలమైన, ఎదిరించు స్వభావముగల.

**ad-ver'se, (యాడ్వర్స్)** *a.* 1) harmful, విరుద్ధమైన, ప్రతికూలమైన; 2) unfavourable, opposing, ఎదురు.

*synonyms* : contrary, unfavourable, unwilling.
*antonyms* : advantageous, propitious.

**ad-ver'sely, (యాడ్వర్స్లీ)** *adv.* in a harmful way, in an unfavourable way, ప్రతికూలముగా.

**ad-ver'seness, (యాడ్వర్స్నెస్)** *n.* an oppressing and unfavourable way, ప్రతికూలత.

**ad-ver'sity, (యాడ్వర్శిటి)** *n.* 1) distress, దుర్దశ; 2) hardship and suffering, ఆపద; 3) misfortune, calamity, difficulty, విపత్తు.

**ad-vert', (యాడ్వర్ట్)** *vi.* (with *to*) 1) to call attention or make reference to something, ఉదహరించు; 2) refer, ఎత్తిచూపు; 3) an advertisement, వ్యాపార ప్రకటన.

**ad-ver'tence, ad-ver'tency, (యాడ్వర్టెన్స్, యాడ్వర్టెన్సీ)** *n.* 1) the act of paying attention to or being mindful of something, ఎత్తిచూపుట; 2) a public announcement in a newspaper or on the radio, television or internet advertising something, పత్రికా ప్రకటన.

**ad-ver'tise', (యాడ్వర్టైజ్)** *vt.* 1) to publicize the qualities of a product, service, business or event in order to encourage people to buy or use it, ప్రకటనచేయు; 2) to announce, to make something known to others, ప్రకటించు.

**ad-ver'tisement,** ★★ **(యాడ్వర్టైజ్మెంట్)** *n.* the act of advertising something, announcement, ప్రకటన; 2) a public notice, a notice or display advertising something, ప్రకటన పత్రిక; 3) a public announcement in a newspaper or on the radio, television or internet advertising something, పత్రికా ప్రకటన.

**ad-ver'tiser, (యాడ్వర్టైజర్)** *n.* one who advertises, ప్రకటించెడువాడు.

**ad-vice' ★★★ (అడ్వాయిస్)**, *n.*1) somebody's opinion about what another person should do, బుద్ధి; 2) counsel, సమాచారము; 3) information, బోధన, సలహా.

**ad-vis'able, (అడ్వాయిజబుల్)** *a.* proper, expedient, హితమైన, యుక్తమైన, మంచి.

**ad-vis'abil'ity, (అడ్వాయిబిలిటి)** *n.* giving an advice, సలహాచెప్పుట.

**ad-vis'ableness, (అడ్వాయిజబుల్నెస్)** *n.* the ability or quality of suitability for advising, సలహాచెప్పుట.

**ad-vise, ★★★ (అడ్వాయిజ్)**, *vt.* 1) counsel, బుద్ధిచెప్పు, ఆలోచనచెప్పు, సలహాచెప్పు; 2) inform, తెలియజేయు.

**ad-vised, (అడ్వాయిజ్డ్)** *a.* sensible, behaving as someone would recommend, ఆలోచనపూర్వకమైన.

**ad-vis'edly, (అడ్వాయిజ్డ్లీ)** *adv.* 1) purposely, by design, ఆలోచనపూర్వకముగా; 2) after careful consideration, దీర్ఘముగా ఆలోచించు.

**ad-vis'er, ★★★ (అడ్వాయిజ(ర్))** *n.* 1) one who gives advice or counsel, ఆలోచన చెప్పువాడు, ఆలోచన అనగా సలహా చెప్పువాడు; 2) a teacher who is a specialist in a particular subject, విషయ నిపుణుడు.

**advitam aut culpam, (అద్వితమ్ అట్ కల్పామ్)** *adv.* through the life or till a misdeed takes place, యావజ్జన్మము లేక అపరాధము జరుగు పర్యంతము.

**ad'vocacy, (అడ్వొకసి)** *n.* defence, publicly supporting or recommending a particular cause or policy, అనుకూల పక్షమున వాదించుట.

**ad'vocate, ★ (యాడ్వొకేట్)** *vt.* 1) defend, అనుకూల పక్షమున వాదించు; 2) -*n.* pleader, a person who pleads a case on someone's else behalf, అనుకూలపక్షమున వాదించువాడు, వకీలు.

**advo'cate-ship, (యాడ్వొకేట్షిప్)** *n.* the work entrusted by somebody to an advocate or pleader to plead on his behalf in a court of law, వకాలత్తు.

**a-dynam'ic, (ఎడినామిక్)** *a.* lack of vital force as a result of illness, బలహీనమైన, చలనశక్తిలేని.

**ad-yt'um, (యాడిటమ్, యాడిటా)** 1) *n.* the innermost room or shrine in certain old temples to be entered only by priests, ఆలయము యొక్క మహా పవిత్ర భాగము; 2) a sanctum, గర్భాలయము. *pl.* adyta.

**adze, (యాడ్జ్)** *n.* a tool similar to an axe with arched blade for trimming and smoothing wood etc, బాడిస లేక బాడిత.

**aegler, (ఈగ్లర్)** *n.* a letter or information given to a student that he fell sick, విద్యార్థికి జబ్బు చేసినదని ఇచ్చు చీటీ.

**aegis, (ఈజిస్)** *n.* 1) the protection, backing or support of someone, డాలు; 2) in Greek mythology, the shield of Zeus or Athena, గ్రీకు పురాణాలలో జియస్ లేక ఏథీనాడాలు.

**aeo'tropy, (ఈట్రోపి)** *n.* చలనధర్మత, బహురూపత.

**aeolian, (ఇయోలియన్)** *a.* 1) relating to air, వాయు సంబంధమైన; 2) carried or produced by the wind, గాలివలన ఉత్పత్తి అయిన.

**ae'on = eon, (ఈయన్)** *n.* 1) the largest or a very large division of geological time, కల్పము; 2) a vast age, యుగము, 3) eternity, శాశ్వతత్వము.

**aerate, (ఎయిరేట్)** *vt.* 1) to fill with air, introduce air into, గాలితోనింపు; 2) to excite, ఉత్తేజ పరచు.

**a'erated-waters, (ఎయిరేటెడ్ వాటర్స్)** *n.* water charged with air or with carbon dioxide or other gas, వాయువు కలిపిన నీళ్లు.

**aeration, (ఎయిరేషన్)** *n.* 1) exposure to the action of air, గాలినింపుట; 2) mixing or saturating with air or other gas, గాలితో కలుపుట; 3) exaggerating of the blood by respiration, రక్తమునకు ఆక్సిజన్ను ఎక్కించుట.

**aerator, (ఎయిరేటర్)** *n.* a machine that fills air into something other, గాలినింపు యంత్రము.

**a-e'rial, (ఏరియల్)** *a.* 1) relating to air, గాలి సంబంధించిన; 2) a structure that sends out or receives radio or television signals, రేడియో తరంగములను స్వీకరించు పరికరము; 3) involving the use of aircraft, విమాన సంబంధించిన.

**aerie, aery, eyrie, eyry, (ఎయిరీ, ఎవెరీ)** *n.* the nest of a bird of prey in a high and inaccessible place, మాంసాహారులైన గ్రద్దలు మొ.పక్షుల గూడు.

**aeri-form', (ఎయిరీఫామ్)** *a.* 1) gaseous, వాయుతుల్యమైన; 2) existing as air or gas, వాయువు లేక గాలివలె ఉండు; 3) unreal, యథార్థము కాని.

**aeri-forous', (ఎయిరీ ఫోరస్)** *a.* using air or a gas, వాయువును ప్రయోగించెడు.

**ae'rify, (ఎయిరిఫై)** *vt.* to fill with air or a gas, గాలితో నింపు.

**a'erobe, (ఎయిరోబ్)** *n.* a microorganism that requires oxygen for metabolism aerobic, ప్రాణవాయువులో వృద్ధియగు సూక్ష్మ జీవి.

**aerobics, (ఏరోబిక్స్)** *n.* a form of physical exercise consisting of energetic movements that is performed with music, సంగీతం వింటూ చేసే భౌతిక వ్యాయామం.

**a'erocyst,** **(ఎయిరోసిస్ట్)** *a.* a cyst or a bulb like thing filled with air, వాయు పూరితము.

**ae'ro-dr'ome,** **(ఎరోడ్రోమ్)** *n.* a small airport or airfield with limited facilities, వాయు విమానములు దిగుటకును, తిరిగి ప్రయాణమగుటకును ఉపయోగపడెడి తక్కువ సౌకర్యములుగల విమానాశ్రయము.

**aerog'nosoi,** **(ఎయిరోగ్నొసోయ్)** *n.* the study of air and its properties, వాయువిద్య.

**ae'rolite',** **(ఎయిరోలైట్)** *n.* a meteorite with a high silicate content, ఆకాశము నుండి భూమిపైపడు శిల.

**ae'rology,** **(ఎయిరాలజీ)** *n.* the branch of meteorology in which the study of the lower layers of the earth's atmosphere are explained, వాయు శాస్త్రము.

**aeromagnetic,** **(ఎయిరోమ్యాగ్నటిక్)** *a.* having to do with magnetism in, or the action of magnetic force on, elements of the atmosphere, especially in the upper layers, వాయ్వయస్కాంతిక.

**aeromancy,** **(ఎయిరోమాన్సీ)** *n.* 1) divination by the air or atmospheric phenomena, వాయు, వాతావరణ విధానములను ముందుగా ఊహించుట; 2) the forecasting of the weather, వాతావరణ విశేషములను ముందుగా తెలుపుట.

**aeromechanic,** **(ఎయిరోమెకానిక్)** *n.* 1) a mechanic who works on aircraft, విమానముల మెకానిక్; 2) an expert in aeromechanics, వాయు యంత్ర శాస్త్ర నిపుణుడు.

**aeromechanical,** **(ఎయిరోమెకానికల్)** *a.* of or having to do with aeromechanics, వాయుయంత్ర శాస్త్ర సంబంధ.

**aeromechanics,** **(ఎయిరోమెకానిక్స్)** *n.* the branch of physics that deals with the motion (aerodynamics) and equilibrium (aerostatics) of air and other gases, వాయుయంత్ర శాస్త్రము.

**aeromedical,** **(ఎయిరోమెడికల్)** *a.* of or having to do with aeromedicine, వాయు వైద్య సంబంధ.

**aeromedicine,** **(ఎయిరోమెడిసిన్)** *n.* aviation medicine, a branch of medicine concerned with the diseases and disorders that are incident to flight in earth's atmosphere, విమానయాన వైద్యము.

**ae'rom'eter,** **(ఎయిరోమీటర్)** *n.* an instrument for measuring the mass or density of the air or another gas, వాయుమాపక యంత్రము.

**ae'ronaut,** **(ఎయిరోనాట్)** *n.* somebody who pilots, navigates or is a passenger in an airship or balloon, వైమానికుడు.

**aeronautic,** **(ఎయిరోనాటిక్)** *a.* of or relating to the aviation or aromatics, వాయుప్రయాణ సంబంధమైన.

**ae'rophyte,** **(ఎయిరోఫైట్)** *n.* a plant that grows on top of or is supported by another plant but does not depend on it for nutrition, వేరొక మొక్కపై పెరుగు మొక్క.

**ae'roplane,** ★ **(ఎయిరోప్లేన్)** *n.* a powered flying vehicle with fixed wings and weight greater than that of the air it passes through, విమానము.

**ae-rosta'tion,** **(ఎయిరోస్టేషన్)** *n.* the science or art of ballooning, వాయుబుడగను గాలితో నడిపించు విద్య.

**aesoph'agus,** **(ఎయిసోఫాగస్)** *n.* alimentary canal, అన్నవాహిక.

**aes-thet'ic, aes-thet'ical,** **(ఈస్థటిక్, ఈస్థటికల్)** *a.* concerned with the beauty or the appreciation of beauty, రసజ్ఞాన సంబంధ రసమును గ్రహించెడు.

**aes-thet'ics,** **(ఈస్థటిక్స్)** *n.* sing, the branch of philosophy that deals with questions of beauty and artistic taste, రస సౌందర్య జ్ఞాన విద్య.

**aestiol'ogy,** **(ఈస్టియాలజీ)** *n.* study of causes and the philosophical investigation of causes and origins, రోగ కారణ సంబంధమైన విద్య.

**aestivation,** **(ఈస్టివేషన్)** *(bot.)*, *n.* the arrangement of the sepals and petals in a bud, కాండస్థపుష్ప రచన.

**a-far',** **(అఫార్)** *adv.* at or to a distance, దూరముగా, దూరమున.

**af'fa-bil'ity,** **(యాఫాబిలిటీ)** *n.* 1) the pleasant nature and easy approachability, సౌలభ్యము, చేరరానిచ్చెడు గుణము; 2) the quality of good nature and friendly behaviour, ధారాళముగా దయతో మాటలాడు గుణము.

**af'fable,** **(యాఫబుల్)** *a.* 1) accessible, సులభముగా చేరరానిచ్చెడు; 2) mild, సులభుడైన; 3) good natured and friendly and easy to talk to, దయగల.

**af'fable-ness,** **(యాఫబుల్‌నెస్)** *n.* easily approachability, సులభ సౌలభ్యత.

**af'fably,** **(ఎఫబ్లీ)** *adv.* in an easy approachable and friendly nature, సులభ సౌలభ్యముగా.

**af-fair',** ★★★ **(అఫెయి(ర్))** *n.* 1) matter, business, an event of a particular kind or that has previously been referred to, పని, కార్యము, వ్యవహారము; 2) a love affair, ప్రేమ వ్యవహారము.

**a-ffect',** **(అఫెక్ట్)** *vt.* 1) produce a change upon, మార్పు కలుగజేయు; 2) concern, బాధించు; 3) melt, మనసు కరగించు; 4) pretend to have, నటించు, లేనిది కలిగియున్నట్లు చూపు.

**Note : affect'**= to have an influence on somebody or something, ప్రభావం కలిగించు. ఇది verb గా మాత్రమే ఉపయోగించబడుతుంది.
*Eg : Does television affect children's behaviour ?*
effect అనేది noun గాను, verb గాను ఉపయోగించ బడుతుంది.
**effect (n) -** result, influence, ఫలితము, ప్రభావము.
*Eg : Does children have an effect on children's behaviour ?*
**effect (v)** = to achieve ; bring about, సాధించు.
*Eg : They hope to effect a reconciliation.*

**af'fecta'tion,** **(అఫెక్టేషన్)** *n.* 1) pretence, నటించుట; 2) behaviour speech or writing that is false and designed to impress, టక్కు, లేనిది ఉన్నట్లు చూపుట.

**af-fect'ed,** **(అఫెక్టెడ్)** *a.* 1) acted upon and influenced by something or somebody, నిజముకాని; 2) assumed, వ్యాజ్యమైన; 3) false and designed to express, కృత్రిమమైన.

**af-fect'ing,** **(అఫెక్టింగ్)** *a.* 1) able to stir the emotions, మనోభావములను రెచ్చగొట్టెడు; 2) touching, మనస్సును కరగించెడు.

**af-fection,** ⋆ **(అఫెక్షన్)** *n.* a feeling of fondness and liking; love, దయ, ప్రేమ.

**af-fec'tionate,** **(అఫెక్షనేట్)** *a.* 1) loving, ప్రేమించెడు; 2) readily showing affection, ప్రేమగల; 3) kind and compassionate, దయగల.

**af-fec'tionately,** **(అఫెక్షనేట్లీ)** *adv.* having or showing affection, ప్రేమతో, దయతో.

**af'ferent,** **(అఫెరెంట్)** *a.* having nerves that carrying impulses from the outer body towards brain or spinal card or blood vessels that carry blood to organs, అంతర్వాహకమైన.

**af-fi'ance,** **(అఫియన్స్)** *n.* - 1) to promise your self,or somebody else in marriage to somebody, వివాహమునకు ముందుచేయు ప్రధానము, 2) *vt.* betroth, ప్రధానము చేయు.

**affi-da'vit,** **(యాఫడవిట్)** *n.* a written statement for use as evidence in court, sworn on oath to be true, ప్రమాణపూర్వకముగా న్యాయాధిపతి యెదుట వ్రాసి సంతకము చేసి ఇచ్చిన పత్రిక.

**af-fil'iate,** **(అఫిలియట్)** *vt.* 1) to come or bring a person or group into a close relation with another usually larger group, చేర్చుకొను; 2) to closely connect with a larger group or an undivided who combines with others to form a group, అనుబంధము చేసికొను.

**affili-a'tion,** **(అఫిలియేషన్)** *n.* a person or group linked to a larger organisation, తమలో చేర్చుకొనుట.

**affinal,** **(అఫినల్)** *a.* 1) having a common origin or source, ఒకే మూలము లేక పుట్టు కలిగి ఉండు; 2) related by marriage, వివాహము వలన సంబంధము కలుగు; 3) -*n.* a relative by marriage; kinsman, వివాహము వలన ఏర్పడిన బంధుత్వము.

**affined,** **(అఫినెడ్)** *a.* 1) related, సంబంధముగల; 2) connected, కలసిన; 3) bound, కలియు; 4) obligated, కూర్చబడిన.

**affinitative,** **(అఫినిటేటివ్)** *a.* 1) of the nature of affinity, ఆకర్షణ స్వభావముగల; 2) - *adv.* affinitatively, ఆకర్షణతో.

**affinitive,** **(అఫినిటివ్)** *a.* closely connected, దగ్గర బంధముగల.

**af-fin'ity,** **(అఫినిటీ)** *n.* 1) relationship, a natural liking or sympathy, సంబంధము; 2) the tendency of a substance to combine with another, కలయిక శక్తి.

**af-firm',** **(అఫిమ్)** *vt.* & *vi.* 1) assert *(Opp.* to Deny), రూఢిగా చెప్పు; 2) state firmly or publicly, అవునను.

*synonyms* : assert, certify, ratify.
*antonyms* : deny, negate.

**af-firm'ant,** **(అఫర్మెంట్)** *n.* one who asserts, స్థిరముగా చెప్పువాడు.

**af'fir-mation,** **(అఫర్మేషన్)** *n.* 1) asserting, స్థిరముగా చెప్పుట; 2) assertion (*Opp.* to Negation or Denial), రూఢిగా చెప్పబడిన సంగతి; 3) assertion of truth, అవుననుట; 3) something asserted as being true, నిజము చెప్పుట.

**af-firm'ative,** **(అఫర్మేటివ్)** *a.* (Opp. to Negative), అవుననెడి, భావార్థకమైన; –*n.* agreeing with or to a statement or request, భావార్థక శబ్దము.

**af-fix',** **(అఫిక్స్)** *vt.* 1) attach or fasten to something else, అంటించు, చేర్చు; 2) - *n.* suffix, a letter or letters added to a word in order to attain its meaning or create a new word, అంత్య, ప్రత్యయము.

**affixal,** **(అఫిక్సల్)** *a.* of having to do with, or of the nature of an affix, చేరెడి గుణముగల.

**affixation,** **(అఫిక్సేషన్)** *n.* 1) the forming of an affix or affixes, అంత్య ప్రత్యయముగా ఏర్పడుట; 2) the act of affixing; affixture; కలుపుట.

**affixture,** **(అఫిక్స్చర్)** *n.* 1) the act or process of affixing, కలుపుట; 2) something affixed, కలిపినది.

**afflatus,** **(అఫ్లాటస్)** *n.* 1) an overmastering impulse or compelling force, బలమైన బాహికారక శక్తి; 2) inspiration, ప్రోత్సాహకము; 3) divine inspiration, దివ్య ప్రోత్సాహము.

**af-flict',** **(అఫ్లిక్ట్)** *vt.* 1) to cause severe mental or physical distress to somebody, బాధించు; 2) cause pain or suffering to, దుఃఖపెట్టు, నొప్పించు.
*synonyms* : hurt, oppress, strike.
*antonyms* : comfort, solace.

**af-fliction,** **(అఫ్లిక్షన్)** *n.* 1) distress, బాధ; 2) sorrow, దుఃఖము; 3) calamity, ఆపద; 4) a condition of great physical or mental distress, కష్టము.

**af-flic'tive,** **(అఫ్లిక్టివ్)** *a.* 1) giving sorrow, దుఃఖ కరమైన; 2) sorrowful, వసనకరమైన; 3) painful, బాధాకరమైన.

**af'fluence,** **(యాఫ్లూయన్స్)** *n.* 1) wealth, సంపద; 2) riches, ఐశ్వర్యము; 3) an abundance of material wealth, సంపద సౌభాగ్యము.

**af'fl'uent,** **(యాఫ్లూయెంట్)** *a.* 1) wealthy, rich, సంపదగల; 2) having an abundance of material wealth, ఐశ్వర్యముగల; 3) -*n.* a tributroy, ఉపనది.

**af'flux,** **(అఫ్లక్స్)** *n.* 1) an inward flow towards a point, ప్రవాహము; 2) stream flowing into another, శాఖా ప్రవాహము.

**afford',** ★★★ **(అఫార్డ్)** *vt.* 1) give, ఇచ్చు; 2) provide to have enough money or time for; కలుగజేయు.

**afforesta'tion,** **(అఫారెస్టేషన్)** *n.* to raise forest, అడవులను పెంచుట.

**af-fray',** **(అఫ్రే)** *n.* 1) quarrel, జగడము; 2) fight, కలహము; 3) a breach of the peace by fighting at a public place, బహిరంగ స్థలములో పోట్లాడి శాంతికి భంగము కలిగించుట.

**af-fright',** **(అఫ్రైట్)** *vt.* frighten, alarm; అకస్మాత్తుగా భయపెట్టు, -*n.* 2) sudden over powering fear openly; అకస్మాత్తుగా కలుగు భయము.

**af-front',** **(అఫ్రంట్)** *vt.* 1) insult, అవమానపఱచు; 2) -*n.* disrespect, అవమానము; 3) insult, అమర్యాద.

**affron'ted,** **(అఫ్రంటెడ్)** *p.a.* openly insulted offend somebody opens, అవమానము పొందిన, రేగిన.

**affron'ting,** **(అఫ్రంటింగ్)** *a.* insulting, అవమాన కరమైన.

**af-fu'sion,** **(అఫ్యూజన్)** *n.* 1) pouring upon, పైనిపోయుట; 2) sprinkling on, చల్లుట.

**affa'gellar,** **(అఫజెల్లర్)** *a.* not spread, అభివ్యాపకము కాని.

**a-field',** **(అఫీల్డ్)** *adv.* 1) in the field or form, పొలములో; 2) in the battle field, యుద్ధరంగమందు; 3) far away from home or house, ఇంటి నుండి దూరముగా.

**a-float',** **(అఫ్లోట్)** *adv.* 1) or *a.* floating on water, తేలుచు, తేలుచున్న; 2) adrift, drifting easily, తేలికొట్టుకొనిపోవుచున్న.

**a-foot',** **(అఫూట్)** *adv.* 1) on foot or by walking, నడచుచు; 2) in the process of happening, జరుగుచు.

**a-fore',** **(అఫోర్)** *adv.* before, ముందఱ.

**a-fore'hand',** **(అఫోర్‌హ్యాండ్)** *adv.* beforehand, ముందుగానే.

**a-fore'said',** **(అఫోర్‌సెడ్)** *a.* 1) previously named, ముందు చెప్పబడిన, 2) said before, పైన ఉదహరింప బడిన.

**a-foul,** **(అఫౌల్)** *a.* 1) entangled or in collision with something, చిక్కుకొనిన; 2) in or into trouble or conflict with somebody or something, సంఘటిల్లిన, ఎదుర్కొనిన.

**a-forti'ori,** **(అఫోర్షియరి)** *adv.* 1) more specifically and strongly, మరింత నిష్కర్షగా; 2) for an even stronger reason, బలమైన కారణముతో.

**a-fraid',** ★★★**(అఫ్రైడ్)** *a.* 1) in fear, భయపడిన; 2) frightened or apprehensive about something, బెదిరిన.

**a-fresh',** **(అఫ్రెష్)** *adv.* 1) once again, తిరిగి; 2) a new especially from the beginning, మఱల, క్రొత్తగా, మొదటి నుంచి తిరిగి.

**aft,** **(ఆఫ్ట్)** *a. & adv.* towards or at the rear of a ship, submarine or aircraft, ఓడకు వెనుకతట్టున.

**af'ter,** ★★★ **(ఆఫ్టర్)** *prep. & adv.* 1) later in time than, తరువాత; 2) subsequent to and considering, పిమ్మట; 3) subsequently, వెనుక; 4) - *a.* subseq. uent, తరువాతి; 5) afterwards, వెనుకటి.

**af'ter all,** **(ఆఫ్టర్‌ఆల్)** *adv.* (used to show that) something happened in the end, తుట్టతుదకు.

**af'ter-birth',** **(ఆఫ్టర్‌బర్త్)** *n.* the placenta and foetal membranes expelled from the womb after a birth, ప్రసవమైన వెనుకబడెడు జరాయువు లేక మావి.

**af'tercare,** **(యాఫ్టర్‌కేర్)** *n* : 1) care of a patient after a stay in hospital, ఆస్పత్రి నుండి వచ్చిన తర్వాత రోగికి చేయు సేవ; 2) advice, service etc., offered after making the purchase, అమ్మకం తర్వాత కూడా అందించే సలహాలు, సేవలు.

**aft'er-crop',** **(ఆఫ్టర్‌క్రాప్)** *n.* the second crop in the same year, సంవత్సరమందలి రెండవ పంట.

**afterdamp,** **(ఆఫ్టర్‌డ్యామ్ప్)** *n.* a suffocating mixture of gases, chiefly carbon dioxide, nitrogen, and carbon monoxide, found in coal mines after an explosion of firedamp, గనులలో ఏర్పడు గాఢవాయువుల మిశ్రమము.

**after-dark,** **(ఆఫ్టర్ డార్క్)** *a.* of or for the evening or night, రాత్రికి.

**after-dinner,** **(ఆఫ్టర్ డిన్నర్)** *a.* following a dinner or banquet, భోజనానంతరం, విందు అనంతరం.

**after effect,** **(ఆఫ్టర్ ఇఫెక్ట్)** *n.* 1) a result that follows later, or that begins rather long after the cause has disappeared, a delayed effect, అంతిమ ఫలితం; 2) a secondary effect of a drug, disease or the like, ఔషధము, వ్యాధి వంటి వాని వలన ఆశించినది కాక ఇంకొక దుష్ఫలితము; 3) side effect, ఆశించినదికాక వేరొక ఫలితము.

**after glow,** **(ఆఫ్టర్ గ్లో)** *n.* 1) the glow remaining after something bright has gone, వెలుగు పోయిన తరువాత మంటపై నిలుచు కాంతి; 2) the glow in the sky after sunset, సూర్యాస్తమయం తరువాత ఉండు వెలుగు; 3) a pleasurable feeling following something greatly enjoyed, బాగా సంతోషం కలిగే విషయం జరిగిన తరువాత ఉండే తెలియని అనుభూతి.

**aft'er-im'age,** **(ఆఫ్టర్ ఇమేజ్)** *n.* a visual or other sensation that persists or recurs after the stimulus causing it has ceased to act, ఆగంతుక ప్రతిబింబము, అనుగత ప్రతిబింబము.

**aft'er life,** **(యాఫ్ట(ర్) లైఫ్)** *n* : 1) life after death, మరణానంతర జీవితం; 2) later life, జీవిత మలిదశ.

**aft'er-measu'res,** **(ఆఫ్టర్‌మెజర్స్)** *n.* rites or works that are done after something had happened, పశ్చాత్కర్మలు.

**aft'er-noon',** ★★★ **(ఆఫ్టర్‌నూన్)** *n.* 1) day time between midday and evening, మధ్యాహ్నానంతరము, పగటి యొక్క రెండవ భాగము; 2) a latter part of something, especially of somebody's life, ఒక సంఘటన తరువాత లేక మరణము తరువాత భాగము.

**aft'er-pains,** **(ఆఫ్టర్‌పెయిన్స్)** *n.* pains experienced by some women just after giving birth to child similar to labour pains, ప్రసవమైన తరువాత మఱల కలుగు నొప్పులు.

**aft'er-piece,** **(ఆఫ్టర్‌పీస్)** *n.* a short entertainment, usually comic performance after a play; నాటకాంతమందలి ప్రహసనము.

**after-sensa'tion,** **(ఆఫ్టర్‌సెన్సేషన్)** *n.* any sense impression that remains after the immediate stimulus has been removed, అనువేదన.

**after-shaft',** **(ఆఫ్టర్‌షాఫ్ట్)** *n.* the brush like hairs that come out on the stem of a plant, అనురోమగుచ్ఛము.

**aft'er-thought,** **(ఆఫ్టర్ థాట్)** *n.* 1) later or subsequent thought, పిమ్మటి ఆలోచన; 2) something not thought of said or done originally but added afterwards, తరువాత చేర్చిన విషయము.

**aft'erward, aft'erwards,** ★★★ **(ఆఫ్టర్‌వర్డ్)** *adv.* 1) subsequently, తరువాత; 2) at a later time or after an event that has been mentioned previously, పిమ్మట.

**afterworld,** **(ఆఫ్టర్‌వరల్డ్)** *n.* a world after death, ఊర్ధ్వలోకము, మరణానంతరము చేరులోకము.

**a-gain',** ★★★ **(అగెన్)** *adv.* 1) once more, తిరిగి, మళ్ళీ, మఱల; 2) in return, back, at another time or on another occasion repeating what has happened or been done before, ప్రతిగా, బదులుగా.

**a-gainst'** ★★★ **(అగెన్స్టు)** *prep.* opposite to, or conflict with somebody or something either physically or intellectually, విరుద్ధముగా, ప్రతికూలముగా, ఎదురుగా.

**ag'alloch,** **(ఎగాలాచ్)** *n.* 1) a kind of aromatic sandal wood, అగరుగంధపు చెక్క; 2) agamic, ag'mous, *a.* అలింగమైన, అవివాహితమైన; మైథునహీనము.

**a-gape',** **(అగేప్)** *a.* or *adv.* 1) in surprise, విస్మయముగా; 2) with or as with the mouth wide open, నోరు తెరచుకొని; 3) opened quite widely in wonder, విస్మయుడై.

**a-g'aric,** **(అగారిక్)** *n.s.* a fungus with a large cap resembling an umbrella with numerous radiating grills on the underside, కుక్కగొడుగు.

**a-g'ate,** **(యాగట్)** *n.* a hard fine grained form of chalcedony used as a gem stone, ఆభరణాదులలో ఉపయోగించు నొక అమూల్యరత్నము.

**agavose,** **(అగావోస్)** *n.* a sugar found in the sap of the century plant; శతాబ్ది మొక్క రసములో లభించు చక్కెర.

**a'ge,** **(ఏజ్)** ★★★ *n.* 1) the time that a person or thing has existed since a birth or belonging, వయస్సు, ఈడు; 2) the condition of being old, ముసలికాలము; 3) majority, యుక్త వయస్సు, వ్యవహార యోగ్యమైన వయస్సు; 4) the length of time that somebody or something has existed usually expressed in years, lifetime, ఆయుష్షు, జీవితకాలము; 5) epoch, యుగము; 6) time, కాలము; 7) a generation, పురుషాంతరము, తరము.

మీ వయసు 13-19 మధ్యలో ఉంటే in your teens అని అంటాం. 20-29 మధ్యలో ఉంటే in your twenties అనీ, 30-39 మధ్యలో ఉంటే in your thirties అనీ అంటాం. అలాగే in your forties, in your fifties మొదలైన ప్రయోగాలూ ఉన్నాయి.

*Eg : Children become quite difficult in their teens.*

*Police are looking for a man in his early thirties.*

twenty - something, thirty - something మొదలైన ప్రయోగాలను 20 - 29, 30 - 39 వయస్సు కలిగిన వ్యక్తుల గురించి చెప్పేటప్పుడు adjective గా లేదా noun గా ఉపయోగిస్తారు.

*Eg : They are all thirty - something lawyers.*

*The programme is designed to appeal to forty - somethings.*

**a'ged,** ★★ **(ఏజ్‌డ్),** *a.* 1) very advanced in years, old, ముసలి, వయస్సు చెల్లిన; 2) of the age of.

**age group, (ఏజ్ గ్రూప్)** a group of people of about the same age, సమాన వయసుగల జన వర్గము.

**ageism, (ఏజీయిజ్మ్)** *n.* discrimination against old or elderly people, especially in employment and housing, వయో భేదము.

**ageless, (ఏజ్‌లెస్)** *a.* 1) never growing old or out of date, ఎప్పటికి ముసలితనము లేక పనికిరాని తనమురాని; 2) never coming to an end, అంతములేని.

**agelong, (ఏజ్‌లాంగ్)** *a.* 1) lasting a long time, చాలా కాలమువరకు; 2) everlasting, ఎప్పుడూ నిలిచి ఉండు.

**age mate, (ఏజ్‌మేట్)** a member of the same age group, సమాన వయస్కుడు.

**a'gency,** ★★★ **(ఏజెన్సీ)** *n.* 1) instrumentality, కర్తృత్వము, కారణము; 2) an organization especially a company acting as the representative, agent or sub contractor of a person or another company, మరియొకనికి ప్రతినిధిగా వ్యవహరించుటకు అధికారము, ముక్త్యారి.

**a'gend'a,** ★★ **(అజెండా)** *n.* a formal list of things to be done in a particular order, a list of things to be discussed at a meeting, కార్యక్రమ వివరము.

**a'genesis, (ఏజెనిసిస్)** *n.* the incomplete development or total absence of a body part, శరీరములో ఒక అవయవము అసంపూర్తిగా పెరుగుట లేక అసలులేకపోవుట.

**a'gent,** ★★★ **(ఏజెంట్)** *n.* 1) one who or that which is instrumental, cause, కర్త, కారకుడు, కారణము; 2) somebody representing somebody else in business, ఒకనికి మారుగా వ్యవహరించుటకు అధికారము పొందినవాడు.

**agent provo'cateur, (ఏజెంట్ ప్రవుకటా(ర్)** *n* : a provocative agent, నేరస్థుడిని వలపన్ని పట్టుబడినట్లు చేయు వ్యక్తి.

**ag'glom'erate, (అగ్లొమరేట్)** *vt.* to collect together into a mass, ఉండచేయు, ముద్దగా మార్చు.

**ag'glom'eration, (అగ్లొమరేషన్)** *n.* 1) together or accumulate something in a roughly ball shaped mass, ఉండచేయుట; 2) the process of gathering things together to form a mass, ముద్దగా మార్చుట.

**ag'glom-erative, (అగ్లొమరేటివ్)** *a.* gathered into or forming a roundedness, ఉండచేయునట్టి లేక ఉండగా అయినట్టి.

**ag'glut'inant, (అగ్లూటెనంట్)** *n.* something which glues together or unites separate elements or objects, అతికించెడిది, కలిపెడిది.

**ag'glut'inate, (అగ్లుటినేట్)** *vt.* to be joined or glued together or cause things to stick to each other, జిగురుతో అంటించు, కలుపు.

**ag-glu'ti-na'tion, (అగ్లుటినేషన్)** *n.* the gluing together or unity of separate elements or objects, కూడుకొనుట, కలిసి కొనుట.

**ag'glut'inative, (అగ్లుటినేటివ్)** *a.* 1) –*n.* joining or glueing, అతికించునట్టి, కలుపునట్టి; 2) the process of glueing together or uniting of separate elements or objects, అతికించు, కలుపు.

**ag'grandize, (అగ్రాండైజ్)** *vt.* 1) increase, అధికముచేయు; 2) raise to increase or improve the power, wealth of somebody by deliberate plan, పెంచు.

**ag-gra'dizement, (అగ్రాండైజ్‌మెంట్)** *n.* the process of improving one's power, wealth or anything by a plan, హెచ్చుచేయుట, అధికము చేయుట,

**ag'gravate, (యాగ్రవేట్)** *vt.* 1) make worse, మఱికొంత చెఱచు; 2) to irritate or anger some body with a continuous or trivial annoyance. aggravated, సతాయించటం చేత కోపముతో మండునట్లు చేయు; 3) -*a.* having features that make it worse, మఱికొంత చెఱచిన.

*synonyms* : exaggerate, intensify, provoke.

*antonyms* : alleviate, appease.

**ag'gra-va'tion, (యాగ్రవేషన్)** *n.* 1) becoming worse, మరికొంత చెడుట; 2) worsening of an already bad situation or something that or somebody who makes a bad situation worse, మఱికొంత చెఱచుట.

**ag'gregate, (యాగ్రగేట్)** *vt.* 1) collected together from different sources and considered as a whole, చేర్చు, మొత్తముచేయు;

2) - *a.* added together, మొత్తముగా కూడిన; 3) -*n.* a total or whole made of different parts; మొత్తము, రాశి.
*synonyms* : combination, heap, mixture.
*antonyms* : individual, particular.

**ag'gregately, (యాగ్రిగేట్లీ)** *adv.* as a whole, మొత్తముగా.

**ag-gre-ga'tion, (యాగ్రిగేషన్)** *n.* 1) the process of adding different things together, కూడదీయుట, ఒకటి యగుట; 2) a total or collection of different things added together, మొత్తము, రాశి.

**ag-gress', (అగ్రెస్)** *vi.* to attack first or begin a fight, argument or war, పైబడు.

**ag-gress'sion, ★★ (అగ్రషన్)** *n.* 1) hostile action especially a physical or military attack directed against another person or country without provocation, పైబడుట, కలహమారంభించుట; 2) threatening behaviour or action, బెదిరించుట.
*synonyms* : assault, encroachment, invasion.
*antonyms* : amicability, accord, submission.

**ag-gres'sive, ★★ (అగ్రెసివ్)** *a.* 1) showing a readiness or having a tendency to attack or do harm to others, కలహమునకు మొదలు పెట్టిన; 2) attacking or taking action without provocation, పైన పడెడి, ఎదుర్కొనెడి.

**ag-gres'siveness, (అగ్రెసివ్‌నెస్)** *n.* the nature of being aggressive, కలహత్వము.

**ag-gres'sor, (అగ్రెసర్)** *n.* a person or country that attacks or starts a war, fight or argument without being provoked, కలహమారంభము చేసినవాడు.

**ag-grieva'nce, (అగ్రివన్స్)** *n.* 1) sorrow, దుఃఖము; 2) pain, trouble or distress, శోకము, అత్యాచారము, సంకటము.

**ag-grieve, (అగ్రీవ్)** *vt.* 1) to cause somebody pain, trouble or distress, దుఃఖపెట్టు; 2) to inflict an actionable injury on somebody, గాయపరచు, బాధపెట్టు.

**ag-grieved, (అగ్రీవ్డ్)** *p.a.* 1) suffering from injustice, దుఃఖపెట్టబడిన; 2) distressed or angry, నష్టపడిన.

**a-ghast, (అఘాస్ట్)** *adv.* or *a.* 1) wondered at knowing something, ఆశ్చర్యపడిన; 2) overcome with shock and dismay, నిశ్చేష్టుడైన.

**ag'ile, (యాజెయిల్)** *a.* active, ability to move quickly and with suppleness, skill and control, చురుకైన, చులకనైన.
*synonyms* : alert, lively, prompt, active
*antonyms* : clumsy, stiff, passive

**ag'ileness, (యాజెయిల్‌నెస్)** *n.* able to think quickly and intelligently, చురుకుదనము.

**a-gil'ity, (అజెలిటి)** *n.* 1) activity, చురుకుదనము, లాఘవము; 2) a combination of physical speed, suppleness and skill and mental distress, చులకన.

**aging, (ఎజీయింగ్)** *n.* 1) a becoming old or older, వయస్సు పెరుగుట; 2) the process of maturing, పరిణతి చెందుట. Also, ageing.

**a'gio, (ఎజియో)** *n.* an amount charged as premium or percentage for changing one country's currency into another, వట్టము, తఱుగు.

**ag'itate, (యాజిటేట్)** *vt.* 1) move, కదలించు, కలియబెట్టు; 2) to make somebody feel anxious and nervous, కలతపెట్టు; 3) disturb, కలవరపెట్టు; 4) to attempt to arouse public feeling, interest or support for or against something such as a cause, అన్ని తెలుగుల విచారించు, ఆందోళన చేయు.
*synonyms* : arouse, confuse, rouse.
*antonyms* : calm, tranquilise.

**ag'itated, (యాజిటేటెడ్)** *a.* anxious, nervous or upset and unable to relax, వ్యాకులతచెందిన.

**agi-ta'tion, (యాజిటేషన్)** *n.* 1) moving, కదలుట; 2) excitement, disturbance, nervous anxiety, కలత, కలవరము; 3) actions intended to arouse public feeling, interest or support for against something such as a cause, ఆందోళన, కల్లోలము.

**ag'itator, (యాజిటేటర్)** *n.* 1) somebody who attempts to arouse feeling or interest for against something especially a political cause, రాజకీయ కారణములచే ప్రజలలో అశాంతి కలిగించెడువాడు; 2) a device or machine for shaking, stirring or mixing, చిలుకు యంత్రము.

**agitprop, (ఎజిట్‌ప్రాప్)** *a.* 1) serving the combined purposes of agitation and propaganda, రాజకీయ ప్రచారము, ఆందోళన చేసెడి; 2) -*n.* a person who is both agitator and propagandist, ప్రచారము, ఆందోళన చేయు వ్యక్తి.

**agleam, (ఎగ్లీమ్)** *a, & adv.* gleaming, వెలుగు మందుచు కాంతి వెదజల్లెడు.

**aglet, (ఎగ్లెట్)** *n.* the metal tag at the end of a shoelace or other lace or cord, పాదరక్షల లేస్ దారమునకు చివర ఉండు లోహపు రక్షణము.

**agley** or **agly, (ఎగ్లే)** *a.* (Scottish.) out of the right way; wrong; awry, తప్పుదు మార్గములో, చెడు, దుష్ట. also, aglee.

**a-glow',** (ఎగ్లో) *a.* 1) radiating light, warmth, కాంతిగల, వెలుగుకలిగిన; 2) excitement or happy emotion, ఉత్సుకత, సంతోషకరమైన భావాలుగల.

**ag'nail,** (ఎగ్నాల్) *n.* hang nail, వ్రేలిచివరి పుండు.

**a-gnate,** (యాగ్నేట్) *n.* a relative who is descended from a common male ancestor, సగోత్రుడు.

**agna'tion,** (యాగ్నేషన్) *n.* a relationship through father's side, జ్ఞాతిత్వము.

**agnoio'logy,** (యాగ్నోయాలజీ) *n.* a test for innocence, అజ్ఞానపరీక్ష.

**a-gnos'tic,** (యాగ్నోస్టిక్) *n.* somebody who believes that it is impossible to know whether God exists or does not, అజ్ఞాని, భగవంతుడు లేడనువాడు, నాస్తికుడు.

**a-gnos'ticism,** (యాగ్నోస్టిసిజ్మ్) *n.* the belief that it is impossible to know whether God exists or does not, నాస్తిక మత సిద్ధాంతము.

**a-go,** ★★★ (యగో) *adv. ora.* since; as, before the present time, క్రిందటి, మునుపు, పూర్వము,

ఒక సంఘటన ప్రస్తుతం నుండి ఎంతకాలం క్రితం జరిగిందో చెప్పే సందర్భంలో 'ago' ను ఉపయోగిస్తారు.

ఒక సంఘటన గతంలో ఫలానా సమయానికి ఎంతకాలం క్రితం జరిగిందో చెప్పే సందర్భంలో 'before' ను ఉపయోగిస్తారు.

*Eg : He died two years ago.*
*I remembered that I had met him five years before.*

**a-gog',** (యగాగ్) *adv.* intensely interested, excited or eager; ఆత్రుతతో.

**agon'ic'line,** (యగోనిక్‌లైన్) (*geom*) *n.* అకోణిక రేఖ.

**a-go'ing,** (అగోయింగ్) *adv.* going on, to think about something intensely and anxious, పోవుచు.

**ag'onize,** (యగోనైజ్) *vi.* 1) to struggle or contend, మిక్కిలి బాధపడు; 2) -*vt.* to suffer or cause somebody to suffer extreme pain or mental anguish, అతిబాధపెట్టు.

**agonizedly,** (ఎగోనైజిడ్లీ) *a.* in an agonized manner, మిక్కిలి బాధతో.

**agonizing,** (యగోనైజింగ్) *a.* 1) causing very great pain, suffering, anguish, or anxiety, చాలా బాధను కలిగించు; 2) tormenting, ఇబ్బంది కలిగించుచు; 3) *adv.* agonizingly, మిక్కిలి బాధతో.

**ag'ony,** ★ (ఎగొనీ) *n. 1)* tormentation, వేదన; 2) intense physical pain or mental anguish, అత్యంతమైన బాధ.

**agood,** (ఎగుడ్) *adv.* in good earnest, heartily, చక్కని హృదయ పూర్వక విధానంలో.

**agra'rian,** (అగ్రేరియన్) *a.* relating to land especially its ownership and cultivation, వ్యవసాయ భూమి సంబంధమైన.

**a-gree',** (అగ్రీ) ★★★ *vi.* 1) to be or come to be of one mind, అంగీకరించు; 2) do well or be compatible, సమ్మతించు; 3) consent, ఒప్పుకొను; 4) concur, ఏకీభవించు; 5) suit, be fit or suitable, సరిపడు, ఇముడు, పొసగు.

*synonyms* : admit, comply with, tally.
*antonyms* : conflict, disagree.

**a-gree'able,** (అగ్రియబిల్) *a.* 1) affable, అనుకూలమైన; 2) pleasant, ఇష్టమైన; 3) suitable, fit, తగిన.

**a-gree'ableness,** (అగ్రియబుల్‌నెస్) *n.* comformity, a compact contract, అనుకూల్యత.

**a-gree'ably,** (అగ్రియబెలీ) *adv.* 1) suitably, అనుగుణముగా; 2) a formed contract or arrangement either written or verbal and sometimes enforceably law, ఇంపుగా, ఇష్ట ప్రకారము.

**a-greement,** ★★★ (అగ్రిమెంట్) *n.* 1) contract, ఒడంబడిక, ఒప్పందము; 2) acceptance, సమ్మతము; 3) consent, సమాధానము; 4) coincidence of opinion, ఏకీభావము; 5) harmony, ఐకమత్యము, పొందిక; 6) correspondence of the number, case, gender or person of one word with that of another word in the same sentence, శబ్దములకు లింగవచనాదులయందలి అన్వయము,

*synonyms* : accord, contract, similarity.
*antonyms* : disagreement, discord.

**ag'ri-cul'tural,** ★★ (యాగ్రికల్చరల్) *a.* involving or relating to agriculture, వ్యవసాయ సం.

**ag'ricul'ture,** ★★ (యాగ్రికల్చర్) *n.* 1) tillage, వ్యవసాయము,కృషి; 2) the occupation or business of cultivating the land, producing crops, and raising the stock, సాగు.

**ag'ricul'turist,** (యాగ్రికల్చరిస్ట్) *n.* 1) husbandman, సేద్యగాడు; 2) husbandman, one whose occupation is agriculture, వ్యవసాయము చేయువాడు.

**ag'rifoli'us,** (యాగ్రిఫోలియస్) *(bot.), a.* having the blades of grass, గడ్డి ఆకులుగల.

**agros'tology,** (ఆగ్రోస్టాలజీ) *(bot.), n.* the study of grasses, దుర్వాశాస్త్రము.

**a'ground,** (అగ్రౌండ్) *adv.* on to or on ground especially a shore, a reef, rocks, or the bottom of shallow water, దరితట్టి, గట్టెక్కి (ఇది ఓడలను గురించిన మాట).

**a'gue** (ఏగ్యు) *n.* feverish condition involving alternating hot, cold and sweating stages as a symptoms of malaria of or relating to malaria fever, చలిజ్వరము.

**a'guish, (ఎగ్విష్)** *a.* of or relating to the malarial fever, చలిజ్వర సంబంధమైన.

**a'guishly, (ఎగ్విష్లీ)** *adv.* in a fit of Malaria, చలిజ్వరముగా.

**ah, (హా)** *interj.* used to expressing surprise or recognition and understanding, అయ్యో! హా! ఆహా!

**aha, (ఆహా)** *interj.* used when discovering something especially to express triumphant satisfaction or excitement, ఆహా!

**a'head, ★★★ (ఎహెడ్)** *adv.* infront of somebody or something, ముందుమించి, ముందరగా.

**ahelio'tropism, (హెలోట్రాపిజ్మ్)** *n.* 1) in the opposite direction to the sun, సూర్యునకు విముఖ మగుట; 2) turning over for fear of hot Sun, ఎండకు పెడమొగము పెట్టుట.

**ahuis'clos, (హూయిజ్క్లాజ్)** *adv.* with closed doors, మూసిన ద్వారములతో.

**aid', ★★ (ఎయిడ్)** *vt.* 1) help, assist, సహాయముచేయు; 2) *-n.* succour assistance, సహాయము, తోడ్పాటు.

**aid-de-camp, (ఎడికాం),** *n.* a military officer, acting as confidential assistant to a general or senior officer, సేనానాయకునికి సహాయోద్యోగి.

**aids, ★★ (ఎయిడ్స్)** *n.* a condition brought about by a virus which causes the body's immense system to become deficient, ఎయిడ్స్ అను వ్యాధి; (Acquired Immuno Deficiency Syndrome కు acronym)

**ai'grette, (ఎయిగ్రెటి)** *n.* ornamental feather plume, తలపాగాపై పెట్టుకొను తురాయి అను శిరోభూషణము.

**ail', (ఎయిల్)** *vt.* 1) pain, cause somebody to feel ill, నొప్పించు; 2) *-vi.* be ill, నొచ్చు; 3) to cause something to be wrong with somebody or something, నొగులు, బాధపడు.

*synonyms* : annoy, distress, languish.
*antonyms* : comfort, flourish.

**ail'ing, (ఎయిలింగ్)** *a.* 1) sick, suffering from or weakened by an illness, రోగముచేత బాధపడుచున్న; 2) *-n.* illness, రోగము, వ్యాధి; 3) below an expected standard, హీనస్థితిలో ఉన్న.

**ail'ment, (ఎయిల్మెంట్)** *n.* 1) indispositon, రోగము; 2) illness, mild illness or injury especially a persistant one, వ్యాధి.

**aim', ★★★ (ఎయిమ్)** *vi. & vt.* 1) to intend or plan to do something, direct, గురిచూచు, గురిపెట్టు; 2) intend, ఉద్దేశము కలిగియుండు; 3) *-n.* the point to be hit, గురి, లక్ష్యము; 4) intention, a plan to do or achieve something, ఉద్దేశము, అభిప్రాయము.

**aim'less, (ఎయిమ్లెస్)** *a.* without purpose or direction, ఏ ఉద్దేశములేని.

**ain't, (ఎయిన్ట్)** 'are not' కు హ్రస్వరూపము, contracted form of are not.

**air, ★★★ (ఎయి(ర్))** *n.* 1) the mixture of gases that forms the earths' atmosphere, atmosphere, గాలి, వాయువు; 2) a melody or tune especially a light or cheerful one, tune, రాగము; 3) appearance, look, ఆకారము, కనబడుతీరు; a-s. *pl.* 4) naughtiness; గర్వ ప్రవర్తన, అహంకారము, టెక్కు; 5) - *vt.* to warm something in air and make it dry; గాలిలో ఆరబెట్టు, 6) to expose to the air; గాలి తగలనిచ్చు.

**air, (ఎయిర్)** (complementary-), సంపూరక వాయువు-(fixed-) స్థిరవాయువు, -(liquid) ద్రవవాయువు, -(residual) అవశిష్టవాయువు, - (supplemental) పరిశిష్టవాయువు.

**air age, (ఎయిర్ ఎయిజ్)** the era of human history marked by the use of aircraft in war and as a means of public transport, వాయుయాన యాగము.

**air alert, (ఎయిర్ అలర్ట్)** *n.* a state of readiness for defense against enemy aircraft, when aircraft get into the air ready for immediate response to orders, విమానదాడి హెచ్చరిక.

**air attack, (ఎయిర్ అట్యాక్)** *n.* an attack by aircraft, విమానదాడి.

**air base, (ఎయిర్బేస్)** *n.* a headquarters and airfield for military aircraft, సైనిక విమాన కేంద్రము.

**air'-blad'der, (ఎయిర్ బ్లాడర్)** *a.* a sea containing gas, గాలితిత్తి, వాయుభస్త్రిక.

**airbus, (ఎయిర్బస్)** *n.* a very large jet aircraft for carrying passengers on short flights, పెద్ద జెట్ విమానము.

**air cargo, (ఎయిర్కార్గో)** cargo transported by aircraft; air freight, విమాన రవాణా సరంజామ.

**air carrier, (ఎయిర్క్యారియర్)** *n.* an aircraft that carries freight, సరుకులు తీసుకొని వెళ్ళు విమానము.

**air castle, (ఎయిర్ క్యాజియల్)** *n.* 1) a daydream, పగటికల; 2) castle in the air, గాలిమేడ.

**air'-cell, (ఎయిర్ సెల్)** *n.* an intercellular space containing air, గాలిగల కణమధ్య ప్రదేశము.

**air'-chamber, (ఎయిర్ చాంబర్)** *n.* a special room or cavity to contain air, వాయు కోష్ఠము, గాలిగది.

**air'-compres'sor, (ఎయిర్ కంప్రెసర్)** *n.* a machine which draws in air at atmospheric pressure, వాయుసంపీడన యంత్రము.

**air-craft,** ★★ (ఎయిర్‌క్రాఫ్ట్) *n.* any vehicle capable of flight, వాయు విమానము,

**air'creeper,** (ఎయిర్‌క్రీపర్) *n.* a kind of creeper that grows on water, ఆకాశవల్లి; అంతరవల్లి, పాచితీగ, అంతరతామర, నూలుతీగ, సీతమ్మపోగు, నూలు.

**air'-gas,** (ఎయిర్ గ్యాస్) *n.* 1) producer gas, గాలివాయువు(మంటగాలి); 2) a fuel consisting of carbon monoxide, nitrogen and hydrogen made by passing air and seen over hot coke in a furnace, ఇంధన వాయువు.

**air'-gun,** (ఎయిర్‌గన్) *n.* a pistol or rifle that fires a projective by releasing compressed air, గాలి బలమువలన గుండుపారెడు తుపాకి.

**air head,** (ఎయిర్ హెడ్) *n.* an idiot, మూర్ఖుడు.

**air'-hole,** (ఎయిర్ హోల్) *n.* a hole for the passage of air, వాయురంధ్రము, గాలిగది; గాలికన్నము.

**airiness,** (ఎయిరినెస్) *n.* the quality of being spacious or having plenty of fresh air, గాలి ధారాళముగా నుండుట.

**air'-ing,** (ఎయిరింగ్) *n.* 1) a walk or ride in the open air, గాలిసవారి, విహారము; 2) exposure to air or heat especially for drying removal of dampness or ventilation, ఆరబెట్టుట.

**air'-lock,** (ఎయిర్‌లాక్) *n.* a small chamber in which the pressure of air can be raised or lowered, వాయు నిరోధము.

**air'-plant,** (ఎయిర్ ప్లాంట్) *n.* a non parasitic plant growing on another, an epiphyte, అంతర తామర.

**air'pump,** (ఎయిర్ పంప్) *n.* a device for compressing air or forcing it into or out of something, గాలిని పీల్చి వేసి ఉత్తదిగా చేయుటకుగాని హెచ్చు గాలిని నింపుటకు గాని ఉపయోగించు యంత్రము.

**airs,** (ఎయిర్స్) *n.* (*pl.*) artificial or produced qualities, కృత్రిమపు గుణములు.

**air'-sac,** (ఎయిర్ శాక్) *n.* an alveolus or the cluster of alveolus, at the termination of a bronchial in the lungs, ఊపిరితిత్తులలోని వాయుభస్త్రిక, గాలితిత్తి.

**air'ship,** (ఎయిర్ షిప్) *n.* an air craft that is lighter than air, powered and navigable, గాలి ఓడ.

**air'tight',** (ఎయిర్ టైట్) *a.* not allowing air in or out, గాలి యిటుఅటు పోనంత బిగువైన.

**air'valve,** (ఎయిర్ వాల్వ్) *n.* a valve in a machine or device that stops the flow of air through it, వాయు కవాటము.

**air vent,** (ఎయిర్‌వెంట్) an opening or passage to allow the entrance or escape of air, వాయు ద్వారము.

**air vesicle,** (ఎయిర్‌వెసికిల్) an air sac in a water plant, నీటి మొక్కలలో ఉండు వాయుభస్త్రిక.

**air vessel,** (ఎయిర్ వెసల్) 1) a vessel containing or conducting air, గాలిని పంపు భాగము; 2) an air chamber, వాయుగది; 3) a respiratory tract, శ్వాసమార్గము,

**airward,** (ఎయిర్‌వార్డ్) *a.* upward, పైకి.

**air'ways,** (ఎయిర్‌వేస్) *n.* 1) an organized route for air travel, ఆకాశ పథము; 2) passages for air, వాయుమార్గము.

**air'y,** (ఎయిరీ) *a.* 1) breezy, గాలి ధారాళముగా రాదగిన; 2) having plenty of space, having plenty of fresh air, resembling air, గాలి వంటి; 3) empty, unreal, వట్టి, శూన్యమైన.

**a-isle,** (ఐల్) *n.* a passage way between areas of seating especially in a church, theatre or passenger vehicle, చావడిలో ప్రక్కభాగము, బస్సు లేక రైలు, విమానములో కిటికీ ప్రక్కగాని మధ్యదారి వైపునగల.

**ait, eyot,** (అయిట్ అయిట్) *n.* a small island, తిప్ప, లంక.

**a-jar',** (అజా(ర్)) *adv.,* & *a.* 1) slightly opened, సగము తెఱచియున్న; 2) neither shut nor wide open, ఓర వాకిలిగా తెఱచి ఉన్న.

**ajog,** (అజాగ్) *adv.,* & *a.* at a jog; jogging, వణుకుతో.

**ajut,** (అజుట్) *a.* that juts out; projecting, పొడుచుకొని వచ్చుచున్న.

**akamai,** (ఎకామయి) *a.* 1) clever, తెలివిగల; 2) smart, చురుకైన.

**akela,** (అకేలా) *n.* a title given by cub scouts to a cubmaster or den mother, స్కౌట్ పిల్లలు స్కౌట్ మాస్టరుకు ఇచ్చు బిరుదు.

**akim'bo,** (అకింబో) *adv.* with hand on hip and elbow out, నడుముపై రెండు చేతులను ఆనుకొని.

**a-kin',** (అకిన్) *a.* 1) related by blood; రక్త సంబంధముగల, 2) of similar nature, పోలిన; 3) similar or closely related to something, సజాతీయమైన, రక్తసంబంధమైన.

**ala,** (ఆలా) *n.* 1) a side petal in the prefamily, బఠానీ జాతి మొక్కలో పెరుగు పక్క రేకులు; 2) a membranous out growth on a fruit, పండుపై పెరుగు కండ.

**al'a-baster,** (యాలబాస్టర్) *n.* a type of gypsum usually white or translucent used for sculptures and decorative work, చలువరాయి.

**al'a-basterine, (యాలబాస్టెరైన్)** *a.* of or relating to alabaster, చలువరాతి సంబంధమైన.

**alac, (ఎలాక్)** *(bot.)* *n.* the parts of wings of something, పక్షదళములు.

**a-lack, (ఎలాక్)** *interj.* used to express regret, అయ్యో! అకటా!

**alack-the-day, (ఎలాక్-ది-డే)** *interj.* woe to the day, అయ్యో ! అయ్యో! పాడుదినం.

**a-lac'rify, (ఎలాక్రిఫై)** *vt.* to make more active, చురుకు పట్టించు.

**a-lac'rity, (ఎలాక్రిటీ)** *n.* 1) briskness, ఉల్లాసము; 2) cheerful readiness, ఉత్సాహము, 3) cheerfulness, promptness or eager and speedy readiness, చుఱుకు.

**ala'mode, (అలామోడ్)** *adv. & a.* 1) fashionable, సొగసుగా; 2) according to fashion, షోకుగా; 3) light weight, glossy silk, used especially for scarfs, తేలికగా మెత్తగా జారిపోయే పట్టువస్త్రము.

**a'lar, (అలార్)** *a.* 1) like wings of a bird, రెక్కలవలెనున్న; 2) cooperative and helpful, సహకారియైన.

**a-larm', ★ (అలా(ర్)మ్)** *n.* 1) fear caused by perception of imminent danger, fright, భయము, దిగులు; 2) device for giving a warning of danger, మేలుకొలుపుటకు చేయబడిన ధ్వని; 3) - *vt.* frighten, భయపఱచు; 4) to make somebody frightened or apprehensive, భయపెట్టు,

*synonyms* : distress, scare, uneasiness.

*antonyms* : composure, reassurance.

**alarm clock, ★★ (అలా(ర్)మ్‌క్లాక్)** a clock that can be set to ring or sound at any desired time, హెచ్చరిక ధ్వనిచేయు గడియారము.

**a-larm'ing, (అలా(ర్)మింగ్)** *a.* frightening or disturbing, భయము పుట్టించెడు.

**a-larmingly, (అలా(ర్)మింగ్లీ)** *adv.* frighteningly, భయంకరముగా.

**alarm'ist, (అలా(ర్)మిస్ట్)** *n.* somebody who spreads unnecessary fear or warning of danger, ఊరకయే భయము పుట్టించువాడు.

**alarm', alarm, (అలా(ర్)మ్ అలా(ర్)మ్)** *n.* 1) an alarm which raises from bed, నిద్రలేపెడు లేక హెచ్చరించెడు యంత్రము; 2) fear caused by perception of imminent danger, భయము; 3) a security device fitted to property especially a house or car to make a warning something, భద్రతకోసం చేసే హెచ్చరిక; 4) -*vt.* to make somebody frightened or apprehensive, భయపెట్టు; 5) to give somebody warning of danger, హెచ్చరించు.

**a-las', (అల్యాస్)** *interj.* used to express sorrow or pity, అయ్యో ! అకటా !

**al'ate, (యాలేట్)** *(bio.)*, *a.* used to describe insects with wings or seeds with parts resembling wings, రెక్కలతో ఉన్న క్రిములను, రెక్కల వలె వ్యాపించిన విత్తనాలను వర్ణించుటకు ఉపయోగించేపదం.

**alba, (అల్బా)** *n.* a white colour without any lustre, pale white colour, కాంతి లేని తెలుపు, పాలినరంగు.

**albanen'sis, (అల్బానెన్సిస్)** *(bot.)*, *a.* came from Albania of Southern Europe, దక్షిణ ఐరోపాలోని ఆల్బనీ నుండి వచ్చిన.

**al'batross, (యాల్‌బట్రాస్)** *n.* 1) a large long winged sea bird that spends most of its life in flight, హంసవంటి పాదములుగల జలచరమయిన పక్షి; 2) an oppressive burden or hindrance, వ్యతిరేక భావము లేక అడ్డంకి.

**al-be-it, ★ (ఆల్‌బీయిట్)** *adv.* even though, used to add information that is different from what is already said, అయినప్పటికిని.

**albens, (ఆల్‌బెన్స్)** *a.* whitish, pale, తెల్లని.

**albes'cent, (ఆల్‌బిసెంట్)** *a.* becoming white or whitish, ధవళ క్రియమాణమైన.

**al'bicant, (ఆల్‌బికాంట్)** *a.* 1) like white, ధవళ క్రియామాణమైన; 2) made white, తెల్లగా చేయబడుచున్న.

**al'binism, (ఆల్‌బినిజ్మ్)** *n.* the condition of being an albing, పాలిపోయిన స్థితి.

**albi'no, (ఆల్‌బినో)** *n.* a person or animal whose skin and hair lack pigmentation and whose iris are pink because of a congenital condition, శరీరము వివర్ణమై విపరీత స్వభావమును జెందియుండి, నేత్రములు సూర్యకాంతిని చూడ సహింపజాలనివాడు.

**al'bion, (ఆల్‌బియాన్)** *n.* ancient name for England or the island of Britain, శ్వేతద్వీపము, ఇంగ్లండు దేశము (ఇది కావ్యములందు వచ్చేపేరు.)

**al'bugo, (ఆల్‌బుగొ)** *n.* కంటి మీద కలిగే పువ్వు.

**al'bum, ★★ (యాల్‌బమ్)** *n.* a book or binder with blank pages or pockets in which valuable or fragile items like postage stamps and photographs etc. are kept, చిత్రములను పెట్టుకొను పుస్తకము.

**al-bu'men, (యాల్‌బుమెన్)** *n.* white of egg that surrounds the yolk of an egg, ధవళము, కోడిగ్రుడ్డులోని తెల్లని భాగము.

**albunin, (ఆల్‌బునిన్)** *n.* a water soluble protein coagulated by heat, నీటిలో కరుగు మాంసకృత్తు పదార్థము.

**albumin'aria,** **(ఆల్‌బుమినేరియా)** *(med.) n.* the presence of albumin in urine, usually indication of kidney disease, వసామేహ రోగము; శ్వేత ధాతు నష్టము.

**alchem'ic,** **(యాల్‌కెమిక్)** *a.* of or relating to alchemy, రసవాద సంబంధమైన.

**al'chemist,** *n.* somebody who practises alchemy, రసవాదము తెలిసినవాడు.

**al'chemy, alchymy,** **(యాల్‌కెమీ)** *n.* an earlier and unscientific form of chemistry seeking to transform base metals into gold, రసవాదము, వెండి బంగారం చేయు విద్య.

**al'cohol,** ★★ **(యాల్కహాల్)** *n.* 1) a colourless liquid produced by fermentation of sugar or starch, మద్యసారము, ఆల్కహాల్; 2) absolute alcohol, శుద్ధ మద్యసారము.

**alcoholic,** ★★ **(యాల్కహాలిక్)** *a.* 1) of alcohol, ఆల్కహాల్‌కు చెందిన; 2) containing alcohol, ఆల్కహాల్ కలిసి ఉన్న; 3) caused by alcohol, ఆల్కహాల్ వలన ఏర్పడిన; 4) suffering from the excessive use of intoxicating liquors; having alcoholism, మద్యపాన అలవాటు వలన బాధపడెడి; 5) –*n.* a person who has the habit of drinking too much intoxicating liquor, ఎక్కువగా త్రాగు త్రాగుబోతు.

**alcoholicity,** **(యాల్కహాలిసిటి)** *n.* alcoholic quality, ఆల్కహాల్ గుణము.

**alcoholism,** **(యాల్కహాలిజ్మ్)** *n.* a disease which has as its chief symptom the inability to stop drinking alcoholic liquors to excess, నిత్యమద్యపాన రోగత.

**alcoholize,** **(యాల్కహాలైజ్)** *vt.*, -ized, -izing. 1) to change into alcohol, ఆల్కహాల్‌గా మార్చు; 2) to add alcohol to, ఆల్కహాల్‌తో కలుపు; 3) to make drunk, ఆల్కహాల్ త్రాగించు; 3) intoxicate, మత్తు, కలుగునట్లు చేయు; 4) *n.* alcoholization, మద్యపానత.

**alcoholometer,** **(యాల్కహాలోమీటర్)** *n.* an instrument for finding the percentage of alcohol in a liquid, ఆల్కహాల్ పరిమాణ మాపకము.

**alcometer,** **(యాల్కోమీటర్)** *n.* a drunkometer, మద్యము త్రాగినది లేనిది తెలుసుకొను పరికరము.

**al'cor,** **(యాల్కార్)** *(astro.) n.* a star, visible to the naked eye, in Ursa Major, అరుంధతీ నక్షత్రము.

**al'coran,** **(యాల్కోరాన్)** *n.* the holy book of Islam, కొరాను, (కురాను).

**al'cove,** **(ఆల్కోవ్)** *n.* 1) a shady or secluded place in garden, తోటలో మూలగానుండు భాగము; 2) a recess in the wall of a room, శృంగార మంటపము.

**alcyone,** **(ఆల్‌సయోన్)** *n.* a star, visible to the naked eye, కృత్తికా నక్షత్రము.

**al dente,** **(ఆల్‌డెంటె)** 1) firm to the tooth, పండ్లకు గట్టిగా తగులు; 2) cooked so as not to be too soft, మెత్తగా లేకుండా ఉడికించు.

**al'derman** **(ఆల్‌డర్ మేన్)** *n.* నగరపాలకుడు, పురాధ్యక్షుడు.

**aldosteronism,** **(ఆల్‌డొస్టరనిజ్మ్)** *n.* (Medicine.) a harmonal imbalance, with the symptoms of hypertension and muscular weakness, హార్మోనుల సమతుల్యతాలోప రోగము.

**aldrin,** **(ఆల్‌డ్రిన్)** *n.* a very powerful insecticide derived from naphthalene, effective against insects that infest the soil, such as locusts and grasshoppers, నాప్థలీన్ నుంచి తయారగు కీటక నాశని.

**ale',** ★ **(ఏల్)** *n.* a type of beer brewed from a cereal and distinguished from beer, ఒక దినుసు సారాయి.

**aleatory,** **(ఎలియేటరీ)** *a.* 1) dependent on an uncertain event; contingent, అనిశ్చిత సంఘటనపై ఆధారపడిన; 2) having to do with good or bad luck, అదృష్టవంతులకు సంబంధించిన.

**alee,** **(ఎలీ)** *adv*, & *a.* on or toward the side of a ship that is away from the wind, ఒక దినుసు సారాయి.

**ale-house',** **(ఏల్‌హౌస్)** *n.* a place where ale is sold and served, సారా అంగడి.

**ale-m'bic,** **(ఎలెమ్బిక్)** *n.* an apparatus formerly used in distillation, నీరుబట్టీపట్టు సాధనమునందు ఉపయోగించు పాత్ర.

**aleph,** **(ఎలెఫ్)** *n.* the first letter of the Hebrew alphabet, representing a glottal stop. Also, alef, హీబ్రూ భాషలోని మొదటి అక్షరము.

**a-lert',** ★ **(ఎలార్ట్)** *a.* 1) clearheaded and responsive, చురుకుగానున్న; 2) watchful and ready to deal with whatever happens; on red alert, మెలకువగానున్న, ఏమరుపాటులేని; 3) prepared for any trouble or danger that may on the alert, దేనినైనా ఎదుర్కొనుటకు సిద్ధముగా ఉన్న; 4) watchful and ready to deal with whatever happens, జాగ్రత్తగా ఉండి సిద్ధపడి ఉన్న.

*synonyms* : attentive, careful, vigilant.

*antonyms* : inelert, slow.

**alert'ly,** **(ఎలార్ట్‌లీ)** *adv.* aware of possible dangers, చురుకుగా.

**alert'ness,** **(ఎలార్ట్‌నెస్)** *n.* quality of being alert and active, చురుకుతనము.

**ale'wife,** **(ఏల్‌వైఫ్)** *n.* a woman who sells ale (a type of beer), కల్లు అమ్మే మనిషి, ఒక రకమైన హెర్రింగ్ చేప.

**a'lexia,** (అలెక్సియా) *n* : inability to see words or read them on account of a brain defect, మెదడులోని లోపం కారణంగా అక్షరాలు చూచి చదవలేక పోవుట.

**al'falfa,** (యాల్‌ఫాల్ఫ) *n* : a leguminous plant grown for fodder, పశుగ్రాసం కొరకు పెంచే అల్ఫాల్ఫా అనబడే గడ్డి జాతి.

**alga, al'gae,** (ఆల్గా, యాల్జీ) *n.* causes a disorder of the central nervous system, a mainly equatic, photosynthetic organism that differs from plants and not having true leaves, roots or stems including the sea weeds, (ఆల్జీ) నీటిపాచి.

**al'gebra,** (యాల్జీబ్రా) *n.* a branch of mathematics using letters as symbols, బీజగణితము.

**al'ge-bra'ic, al-ge-bra'ical,** (యాల్జీబ్రెయిక్, యాల్జీ బ్రెయికల్) *a.* involving or relating to algebra, బీజగణిత సంబంధమైన.

**al'ge-bra'ist,** (యాల్జీబ్రెయిస్ట్) *n.* one who has studied algebra or versed in algebra, బీజగణితజ్ఞుడు.

**al'gin,** (యల్జిన్) *n.* a viscous liquid, especially alginicacid or alginate obtained from seaweed and is used as thickness of or emulsifiers in plastic or food, పాచిజిగురు.

**alginate,** (యల్జినేట్) (*pl.* alginates) *n.* a salt or ester of alginic acid. Use: thickener or emulsifier in plastics or food, ఆర్జినిక్ ఆమ్లము యొక్క లవణము లేక ఎస్టరు, ఉపయోగము : ప్లాస్టిక్కులను లేక ఆహార పదార్థములను గట్టిపడునట్లు గానీ, చిక్కని ద్రావణము చేయుటకుగానీ ఉపయోగపడును.

**al'gol,** (యాల్గల్) *(astro.) n.* 1) a variable star in the constellation, పులోమతార; 2) a type of computer programming language used for scientific and mathematical application, ఒక విధమైన కంప్యూటరు ప్రోగ్రాము.

**algu'lose,** (ఆల్యులోస్) *n.* gelatinous material extracted from seaweed, పాచిపిప్పి.

**al-ias,** (ఎలియాస్) *n.* 1) another name, మఱియొకపేరు; 2) an assumed name, నామాంతరపు; 3) otherwise or also known as, ఉరఫ్, ప్రతి నామము.

**al'ibi,** (ఎలిబి) *n.* a form of defence against an accusation in which the accused person claims to have been somewhere other than at the scene of the crime where the crime was committed, నేరము జేసెననినవాడు నేరము జరిగిన చోట గాక మఱియొక చోట నుండుట.

**alice band,** (అలైస్‌బాండ్) a wide, coloured headband, రంగురంగుల, వెడల్పైన తలకు కట్టుకొను పట్టీ.

**alice blue,** (అలైస్ బ్లూ) a pale blue colour, లేత నీలపురంగు.

**alice-in-wonderland,** (అలైస్-ఇన్-వండర్‌లాండ్) *a.* 1) dreamlike, కలలో ఉన్నట్లు; 2) fantastic, ఊహా లోకంలోని; 3) unreal, యథార్థం కాని.

**alidade,** (ఎలిడేడ్) *n.* a measuring instrument consisting of a sighting device, such as a telescope, attached to a straightedge, used especially in surveying, to make a map or a scale drawing of a given area, సర్వేక్షణలో ఉపయోగించు దూరదర్శిని గల కొలత పరికరము.

**al'ien,** ★ (ఎలియన్) *a.* 1) foreign, అన్యమైన, ఇతరమైన; 2) -*n.* foreigner, అన్యుడు, పరుడు; 3) somebody who is citizen of a country other than the one in which he or she lives or happens, విదేశీయుడు.

**al'ienable,** (ఎలియనబుల్) *a.* to be capable of being transferred by a legal process to another owner, ఇతరులకు సంక్రమింప జేయబడదగిన.

**al'ienability,** (ఎలియనబిలిటి) *n.* make somebody unfriendly, అన్య సంక్రమణత్వము.

**al'ienate,** (ఎలియనేట్) *vt.* 1) to cause somebody to change his or her previously friendly or supportive attitude to become unfriendly, మరి ఒకరికి ఇచ్చివేయు; 2) unsympathetic or hostile, మనసు విరిచివేయు.

**al'ien-a'tion,** (ఎలియనేషన్) *n.* the process of causing somebody to become unfriendly, మరియొకరికిచ్చివేయుట, ప్రేమతప్పుట, మనస్సు విరిగిపోవుట.

**al'ienee,** (ఎలియనీ) *n.* somebody to whom property or a right is transferred by a legal process, ఆస్తి సంక్రమించినవాడు.

**alien enemy,** (ఎలియన్ ఎనిమీ) (Law.) an alien in a country at war with the country to which he owes allegiance, రెండు దేశములు యుద్ధములో ఉండగా రెండవ దేశములో నివసించు మొదటి దేశీయుడు.

**alienism,** (ఎలియనిజ్మ్) *n.* 1) the quality or condition of being alien, విదేశీయత, పరాయితనము; 2) the study or treatment of mental diseases, మానసిక వ్యాధుల అధ్యయనము, చికిత్స.

**alienist,** (ఎలియనిస్ట్) *n.* a psychiatrist, especially one who testifies in a law court, మానసిక వైద్యుడు.

**alif,** (ఎలిఫ్) *n.* the first letter of the Arabic alphabet, అరబిక్ భాషలోని మొదటి అక్షరము.

**aliform,** (ఎలిఫామ్) *a.* 1) having the shape of a wing, పక్షి రెక్క వంటి ఆకారముగల; 2) winglike, పక్షి రెక్క వంటి.

**a-light',** **(ఎలైట్)** *vi.* 1) descend to step down from a vehicle on to the ground, క్రిందికిదిగు, లేక వాలు; 2) –*a.* on fire or burning, వెలుగుచున్న, రగులుచున్న.

**a-lign,** **(ఎలైన్)** *vt.* to place something in a line or in an orderly spatial relationship, పంక్తి ఏర్పఱచు,

**a-lign'ment,** **(ఎలైన్‌మెంట్)** *n.* the arrangement of something in a straight line or in an orderly position, పంక్తి ఏర్పరచుట.

**a-like',** ★ **(ఎలైక్)** *a.* 1) similar in appearance or character, పోలియున్న, ఒక్కరీతిగానున్న; 2) – *adv.* similarly, పోలి; 3) in a similar or the same way, ఒక్కరీతిగా.

**al-iment,** **(యాలిమెంట్)** *n.* food, something that feeds, sustains or supports somethingelse, ఆహారము.

**al-imental,** **(యాలివెంటల్)** *a.* of food or nutrition, ఆహార సంబంధమైన.

**al'imenta'tion,** **(యాలిమెంటేషన్)** *n.* 1) the providing of food or nourishment, పోషకశక్తి; 2) the providing of maintenance or support, సమకూర్పు.

**al'i-men'tary,** **(యాలిమెంటరీ)** *a.* pertaining to food or nutrition, ఆహార సంబంధమైన.

**alimentary canal,** **(యాలిమెంటరీ కెనాల్)** *n.* the part of the body through which food passes while it is being digested and from which wastes are eliminated, ఆహార నాళము, అన్నవాహిక.

**al'imony,** **(యాలిమని)** *n.* maintenance paid to a former spouse, మనోవర్తి.

**al'iphatic compound,** **(యాలిఫాటిక్ కాంపౌండ్)** *n.* organic compound that has carbon atoms linked in a string, వశీయయోగికము.

**al'iphatic series,** **(యాలిఫాటిక్ సిరీజ్)** *n.* group of organic compounds that have carbon atoms linked in a string; వశీయశ్రేణి.

**aliquant,** **(అలిక్వాంట్)** *a.* *opp.* to aliquot, used to describe a number or quantity that cannot divide another number or quantity without leaving a remainder, మిగులులేకుండ భాగించనట్టి.

**al'iquot,** **(యాలికోట్)** *a.* opposite of aliquant, dividing into something exactly, మిగులులేకుండ భాగించునట్టి.

**aliteracy,** **(యాలిటరసి)** *n.* lack of interest in reading or literature, అక్షర శూన్యము, విద్యా శూన్యత.

**aliterate,** **(ఎలిటరేట్)** *n.* 1) a person who shows no interest in reading or literature, చదువు యందు ఆసక్తి లేనివాడు; 2) *a.* showing no interest in reading or literature, చదువుపై ఆసక్తి శూన్యుడైన.

**aliunde,** **(ఎలియుండే)** *adv.*, & *a.* (Law.) from another source, వేరొక మూలము నుండి, వేరొక ఆధారము నుండి.

**a-live',** ★★★ **(అలాయివ్)** *a.* living, and especially still living not dead, జీవముతోనున్న.

**al'kale'scent,** **(యాల్కెలెసెంట్)** *a.* & *n.* slightly alkaline or becoming alkaline, క్షార సంబంధమైన (ది).

**al-kali,** **(యాల్కలి)** *n.* a chemical substance which neutralises acids forming salts, కారము, క్షారము.

**al'kaline,** **(యాల్కలయిన్)** *a.* having the properties of an alkali, క్షార సంబంధమైన.

**alkaline earth metals,** **(యాల్కలయిన్-అర్త్ మెటల్స్)** a group of chemical elements, calcium, strontium, barium, radium, beryllium, and magnesium, క్షారాధార భౌమ లోహములు.

**alkaline earths,** **(యాల్కలైన్ అర్త్స్)** the oxides of the alkaline earth metals, క్షారాధార భౌమ ఆక్సైడులు.

**alkalinity,** **(యాల్కలినిటి)** *n.* alkaline quality or condition, క్షార గుణము.

**alky,** **(ఆల్కీ)** *n.* an offensive term for somebody who is an alcoholic or who drinks to excess, త్రాగుబోతు.

**all,** **(ఆల్)** ★★★ *a.* & *n.* 1) a grammatical word used to indicate that the whole of a particular thing, amount, group, or area is involved and affected; అందరు, అన్ని, అంతయు, 2) the whole number, quantity or amount, whole, యావత్తు, సర్వము, సమస్తము, at a. = ఎంతమాత్రమును. in a. = అన్నియును జేరి లేక కలిసి, మొత్తముపైని. not at a. = ఎంతమాత్రము. at a. times = అన్నివేళల. a. but one = ఒకటి తప్ప మిగిలినవి. a. of a sudden = ఆకస్మికముగా, This is not a. = అంతాయిదేకాదు. a. I can do = నేను చేయదగినంతయు. a. in a. = సర్వాధి పతియైన. a. at once = తక్షణమే. a. conquering = సర్వ విజయుడైన. a. destroying = సర్వంకషుడైన. a. pervading = సర్వవ్యాపకుడైన. a. powerful = సర్వశక్తివంతుడైన, 3) -*adv.* wholly, altogether.

**allah,** **(అలాఫ్)** *n.* the name of God in Islam, మహమ్మదీయుల దేవుడు.

**al-lay',** **(అలె)** *vt.* 1) to calm a strong emotion, ఉపశమనము చేయు; 2) diminish and set at rest somebody's fears or suspicious తగ్గించు, శాంతపఱచు; 3) calm, ఆర్చు, మాన్పు; 4) – *vi.* an emotion or worry to relieve or reduce the severity of a pain or painful emotion, శాంతపడు, తగ్గు, ఉపశమనమగు.

**al-lay'ment, (అలెమెంట్)** *n.* relieving from pain or worry, ఉపశమనముచేయుట.

**all clear, (ఆల్ క్లియర్)** a signal indicating the end of an air raid or other danger, విమానదాడి లేక ఇతర ప్రమాదము తొలగినదని తెల్పుచు చేయు గుర్తు.

**allcomers, (ఆల్‌కమర్స్)** *n. pl.* (British.) anyone who comes, especially to participate in a contest, పోటీలో పాల్గొనుటకు వచ్చువాడు.

**all-court press, (ఆల్‌కోర్ట్‌ప్రెస్)** an all-out effort, అన్నివిధాలా, శాయశక్తులా.

**all-day, (ఆల్‌డే)** *a.* 1) for or through the whole day, రోజంతా; 2) lasting all day, రోజంతా జరుగు.

**allee, (యాలీ)** *n.* a walk or path, as between shrubs or trees in a garden, తోటలో రెండు మొక్కల వరుసల మధ్యగల కాలిబాట.

**al'le-ga'tion, ★★ (యాలిగేషన్)** *n.* 1) statement, రూఢిగా చెప్పబడిన సంగతి; 2) excuse, మిష, సాకు; 3) an assertion relating to wrong doing or misconduct on somebody's part, నేరారోపణ.

**al-lege', ★★ (అలెజ్)** *vt.* 1) state, చెప్పు, అను; 2) state as an excuse, మిషగా జెప్పు; 3) to state or assert something to accuse somebody of wrong doing without offering proof to it, నేరారోపణచేయు.

**al-le'giance, (అలీజెన్స్)** *n.* 1) devotion, భక్తి; 2) loyalty to the king, రాజభక్తి; 3) loyalty to or support for a particular person, cause or group, స్వామిభక్తి.

**al-legor'ic, (యాలిగారిక్)** *a.* expressing something through allegory or intended to be understood as an allegory, రూపకాలంకారమైన.

**al-legor'ical, (యాలిగారికల్)** *a.* figurative, used in or relating to allegory, రూపకాలంకారమైన.

**al-legor'ically, (యాలిగారికల్లీ)** *adv.* in an expression of something through allegory, రూపకాలంకారముగా.

**al-legor'ise, (యాలిగరైజ్)** *vt.* to express something in the form of an allegory, రూపకాలంకారము చేయు, దృష్టాంతము చేయు.

**al'legory, (యాలిగరీ)** *n.* a work in which the characters and events are to be understood as representing other things and symbolically expressing a deeper often spiritual moral or political meaning, రూపకాలంకారము, దృష్టాంతము.

**alle'gro, (అలిగ్రో)** *n.* 1) a piece of music or a section of a piece, ఒక విధమైన దరువు; 2) *a.* in a quick and lively tempo, ఉల్లాసముగా ఉన్న; 3) *adv.* in a quick and lively temp, ఉల్లాసముగా.

**al'lelulia, (యాలిలూయా)** *n.* helllluiah, used to express faith to God, ధన్యభగవానుడు.

**al-le'ivate, (యాలివేట్)** *vt.* 1) mitigate, ఉపశమనముచేయు; 2) relieve pain or emotion, తీవ్రతను తగ్గించు.

*synonyms* : lighten, palliate, reduce.
*antonyms* : aggravate, intensify.

**al-le'vi-a'tion, (యాలివేషన్)** *n.* 1) mitigation, ఉపశమనము; 2) making something like pain or hardship more bearable or less severe, తీవ్రత తగ్గుట.

**al-le'via'tor, (యాలివేటర్)** *n.* one who relieves or tries to remove pain, emotion etc, ఉపశమనముగ నుండెడు.

**al-le'via'tive, (యాలివేటివ్)** *a.* that which can relieve pain or hardship, ఉపశమనముగ నుండెడు.

**al'ley, ★ (యాలీ)** *n.* 1) lane, సందు; 2) a short or narrow street, often in a poor neighbourhood, చిన్న ఇరుకువీధి; 3) a large playing marble, ఆడుకొనే పెద్దగోలీ.

**all-fours, (ఆల్‌ఫోర్స్)** *n.* 1) the four legs of animals, (జంతువుల) నాల్గుకాళ్లు; 2) the two hands and two legs of a human, (మనుషుల) కాళ్లు చేతులు; 3) a type of card game, ఒకానొక పేకాట.

**al-li'ance, ★★ (అలియన్స్)** *n.* 1) relationship, చుట్టరికము, బంధుత్వము; 2) league, an association of two or more groups, individuals or nations who agree to cooperate with one another to achieve a common goal, సఖ్యము సంధి.

**al-lied', ★ (ఎలైడ్)** *a.* related, joined in all alliance with other nations, groups or individuals by agreement or treaty, సంబంధముగల.

*synonyms* : affiliated, related, united.
*antonyms* : estranged, diffused.

**al-ligate, (యాలిగేట్)** *vt.* 1) to add and make a mixture, మిశ్రమముచేయు; 2) to conjoin, కలుపు.

**alliga'tion, (యాలిగేషన్)** *(math.)* *n.* 1) binding together, కలుపుట; 2) arithmetical calculation of values or properties of mixtures, మిశ్రమనియమము, మిశ్రమగణితము, సువర్ణ గణితము.

**al'li-ga'tor, (యాలిగేటర్)** *n.* crocodile, a large reptile that lives near water, has thick scaly skin, powerful jaws and a shorter and broad mouth, మొసలి.

**al-lit'er-a'tion, (ఎలిటరేషన్)** *n.* a poetic or literary effect achieved by using several words that begin with the same or similar consonants, యమకము, అనుప్రాసము.

**allium, capa,** (ఎలియమ్ సెపా) *(bot.),n.* a plant of the allium genus to which onions, leeks, garlic etc. belong, ఎఱ్ఱగడ్డ, ఉల్లిపాయ, నీరుల్లి, పలాండువు.

**all-knowing,** (ఆల్‌నోయింగ్) *a.* omniscient, సర్వజ్ఞుడైన.

**al'locate,** ★ (యాలకేట్) *vt.* 1) to locate, నిర్ణయించు; 2) to apportion or assign, పంపకము చేయు; 3) to place, ఏర్పరచు.

**al'location,** ★ (యాలకేషన్) *n.* 1) decision of assigning something to somebody, నిర్ణయించు; 2) the act of allocating a share or something, వ్యవస్థ, విభాగము.

**allocentric,** (యాలసెంట్రిక్) *a.* 1) having or viewing others as the center of things, ఇతరులను కొన్నింటికి కేంద్రముగా భావించు, ఇతరుల ప్రాముఖ్యత, అధికృతవంటి వానిని అంగీకరించు; 2) accepting or recognizing the importance, superiority or other attribute of another person or group, ఇతరుల ప్రాముఖ్యత, ఆధిక్యతవంటి వానిని అంగీకరించు.

**allochthonous,** (యాలక్తానస్) *a.* 1) formed or coming from somewhere else, వేరొక స్థలము నుండి వచ్చిన; 2) not native, అదే స్వస్థలమునకు చెందని.

**allocortex,** (యాలకార్టెక్స్) *n.* the oldest part of the cerebral cortex; archipallium, మెదడు పైపొర.

**allo'cution,** (యాలక్యూషన్) *n* : formal manner of addressing or speech, మర్యాదపూర్వకమైన సంబోధన లేక భాషణ.

**allod,** (యాలాడ్) *n.* an allodium; freehold, జమిందారుకు సంబంధంలేని సంస్థానము.

**allodial,** (యాలాడయల్) *a.* 1) held in absolute ownership, పూర్తి హక్కు భుక్తమైన; 2) of or having to do with the holding of land in absolute ownership, సంపూర్తి హక్కుభుక్తమైన భూమికి చెందిన. Also, alodial.

**al-lo'dium,** (యాలాడియమ్) *n.* land held in absolute ownership without rent, service, or other restriction; freehold (contrasted with feud), మిరాసి, మాన్యపునేల.

**a'llogamy,** (అల్లాగమీ) *n* : cross-fertilisation in plants, పరపరాగ సంపర్కము వల్ల జరిగే ఫలదీకరణ.

**'allograft,** (యాలగ్రాఫ్ట్) *n* : a tissue graft from a donor of the same species, సజాతి వర్గానికి చెందిన దాత నుండి కండరాలను అంటుగట్టుట.

**allomerism,** (యాలోమెరిజ్మ్) *n.* variability in chemical constitution with similarity in crystalline form, స్ఫటిక నిర్మాణము ఒకే విధముగా ఉండి రసాయన నిర్మాణత వేరు విధముగా ఉండు ధర్మము.

**allomerous,** (యాలోమెరస్) *a.* alike in crystalline form, but different in chemical constitution, ఒకే విధ స్ఫటిక నిర్మాణము వేరు రసాయన నిర్మాణత గల.

**allons,** (యాలాన్స్) *vi.* (French.) let's go! hurry up! తొందరగా పోదాం.

**allonym,** (యాలోనిమ్) *n.* the name of another person, especially of a better-known person, used by an author as his in the publishing of a work, మారు పేరు రచయిత.

**allonymous,** (యాలోనిమస్) *a.* published under the name of someone, especially of a better-known person, other than the real author, వేరువారి పేరుపై రచన చేసిన.

**allopath,** (అలోపత్) *n.* 1) a doctor who uses allopathy, అల్లోపతి వైద్యుడు; 2) a person who favours allopathy, అల్లోపతి అభిమాని.

**al'lo-path'ic,** (అలోపతిక్) *a.* fr. *allopathy,* అల్లోపతి సంబంధ.

**al-lop'athy,** (అలోపతి) *n.* orthodox medical practice, treatment etc. of diseases by drugs etc. whose effect on the body is the opposite of that of the disease, రోగియందు కనిపించుచున్న గుణములకు విరుద్ధములయిన గుణములను కలుగజేయు ఔషధములను ప్రయోగించు వైద్య సిద్ధాంతము.

**allop'last,** (అలోప్లాస్ట్) (bio.) *n.* the cell that forms the various organs of a life, వివిధావయవ కారక కణము.

**al-lot',** (అలాట్) *vt.* 1) distribute, వంతులువేయు, విభాగించి ఇచ్చు; 2) give as a share, వంతులు విధించు లేక నిర్ణయించు.

*synonyms* : allocate, distribute, earmark.
*antonyms* : discharge, divest.

**al-lot'ment,** (అలాట్‌మెంట్) *n.* 1) share; విభాగము, వంతు; 2) the assignment or ear marking of something, భాగము, వంతులు వేసి యిచ్చుట.

**allo'tropism, allo'tropy,** (అలాట్రాపిజ్మ్, అలాట్రొపి) *ns.* the property that certain chemical elements and compounds have of existing two or more different forms whose chemical properties remain the same but physical properties differ from one another, బహురూపత.

**all-out,** (ఆల్‌అవుట్) *a.* 1) greatest possible, complete, వీలైనంత ఎక్కువ, శక్తిమేర, పూర్తి; *2) - adv.* to the utmost extent or degree, పూర్తిగా.

**all-outer,** (ఆల్-అవుటర్) *n.* (Informal.) an all-out devotee, supporter, follower or the like, సంపూర్తియైన అభిమాని, భక్తుడు, అనుచరుడు.

**allover,** **(ఆల్ ఓవర్)** *a.* covering the whole surface, పై మొత్తం అంతా.

**al-low',** ★★★ **(అలవ్)** *vt.* 1) accept, సమ్మతించు; 2) admit, ఒప్పుకొను; 3) permit, అనుమతి ఇచ్చు, చేయనిచ్చు; 4) give, ఇచ్చు; 5) –*vi.* admit, to permit for something to happen or somebody to do something or take no action or make no rule to prevent, ఒప్పుదల ఇచ్చు.

*synonyms* : accord, allot, tolerate.
*antonyms* : disallow, deny, forbid.

✦ **'అనుమతినివ్వడం' అనే అర్థంతో ఉన్న పదాలు :**

| | | |
|---|---|---|
| *1. allow* | : | to let something happen or to be done, ఒకరికి ఒక పని చేయడానికి అనుమతినివ్వడం. |
| *2. admit* | : | to allow somebody or something to enter a place, ఒక ప్రదేశంలోకి ప్రవేశించడానికి అనుమతినివ్వడం. |
| *3. accord* | : | to give permission, authority or special status, అనుమతి నివ్వడం, అధికారం ఇవ్వడం లేదా ఒక స్థాయి ఇవ్వడం. |
| *4. authorize* | : | to give official permission for something or for somebody to do something, ఒక పని చేయడానికి అధికారికంగా అనుమతినివ్వడం. |
| *5. concede* | : | to allow somebody to have something, ఇచ్చు, సమ్మతించు, అంగీకరించు. |
| *6. entitle* | : | to give permission to somebody to do something, ఒక పని చేయడానికి అనుమతినివ్వడం. |
| *7. enfranchise* | : | to give somebody the right to vote in an election, ఎన్నికల్లో ఓటు వేయడానికి హక్కు ఇవ్వడం. |
| *8. franchise* | : | formal permission given by a company to somebody who wants to sell its goods or services in a particular area, తన వస్తువులను, సేవలను ఒక ప్రత్యేక ప్రాంతంలో అమ్ముకోవడానికి అనుమతినివ్వడం. |
| *9. grant* | : | to give somebody what they ask for especially formal or legal permission, ఒకరికి చట్టపరంగా అనుమతి నివ్వడం. |
| *10. let* | : | to allow somebody to do something to happen without trying to stop it, ఒక పని చేయనివ్వడం. |
| *11. licence* | : | to give somebody official permission to do, own or use something, ఒక పనిని చేయడానికి, ఒక వస్తువును వాడుకోవడానికి లేదా ఒక వస్తువును సొంతం చేసుకోవడానికి అనుమతి నివ్వడం. |
| *12. permit* | : | to allow somebody to do something, ఒక పనిని చేయడానికి అనుమతినివ్వడం. |
| *13. sanction* | : | to give permission for something to take place, ఒక పని జరగడానికి అనుమతినివ్వడం. |

**al-low'ance,** **(అలవెన్స్)** *n.*1) permitting, అంగీకారము; 2) a sum of money granted at regular intervals or for a specific purpose, త్రోసిఇచ్చుట, బత్తెము, ఖర్చులకు ఇచ్చిన సొమ్ము.

**al-loy',** **(యాలాయి)** *n.* 1) a baser metal mixed with a finer, వెండి బంగారంలలో కలుపబడు రాగి మొదలగు తక్కువ రకపు లోహము; 2) a mixture of metals, మిశ్రమలోహము.

**alloy steel,** **(యాలాయి స్టీల్)** carbon steel to which additional alloying elements such as chromium, nickel and manganese have been added, మిశ్రమ ఉక్కు.

**all-pervading,** **(ఆల్‌పర్వేడింగ్)** *a.* 1) thoroughly or extremely pervasive, అన్నింటిని మించి చొచ్చుకొనిపోవు; 2) permeating all, అన్నింటి నుంచి చొచ్చుకొనిపోయెడి.

**all-powerful,** **(ఆల్ పవర్‌ఫుల్)** *a.* 1) omnipotent, సర్వశక్తివంతమైన; 2) almighty, సర్వశక్తివంతుడైన.

**all-purpose,** **(ఆల్ పర్పస్)** *a.* that can be used for any purpose, అన్ని రకాల పనులకు ఉపయోగింపదగిన.

**all-ready,** **(ఆల్‌రెడీ)** quite ready; completely ready, పూర్తి సంసిద్ధతగల.

**all-right,** ★★★ **(ఆల్‌రైట్)** *a.* (U.S. slang) 1) very good or excellent of its kind, మంచిదైన; 2) very dependable, ఆధారపడదగిన; 3) without error, తప్పులేని; 4) correct, సరియైన.

**all-risk,** **(ఆల్‌రిస్క్)** *a.* covering against all kinds of losses, అన్ని సంకటములను దాటగల.

**all-round,** **(ఆల్‌రౌండ్)** *a.* all-around, చుట్టూ, అన్నింటా, అన్ని రంగాలలో.

**all-rounder,** **(ఆల్‌రౌండర్)** *n.* all-arounder, అన్నింటిలో నిష్ణాతుడు.

**all saints' day, (ఆల్‌సెయింట్స్ డే)** November 1, a church festival honouring all the saints, దివ్యాశీస్సులు గల వారి దినము. Allhallows.

**all-sky camera, (ఆల్‌స్కైక్యామెరా)** an astronomical instrument for photographing the sky from horizon to horizon, consisting of a convex mirror facing the sky and a camera pointed down at its centre, ఒక దిక్చక్రము నుంచి ఎదుటి దిక్చక్రము వరకు చిత్రములు తీయదగిన ఖగోళ ఛాయాదర్శిని (కెమేరా).

**all'-spice', (ఆల్‌స్పైస్)** *n.* an evergreen spice tree from Jamaica that related to myrtle and has clusters of white flowers and aromatic berries, జమైకాదేశపు మిరియాలు (దీని యందు లవంగములు జాజి కాయల వాసన కూడ నుండును).

**all-star, (ఆల్‌స్టార్)** *a.* 1) made up of the best players or performers, అత్యుత్తమ క్రీడాకారులు లేక ప్రదర్శకులుగల; 2) *-n.* a member of an all-star team, cast, or other group, అత్యుత్తమ క్రీడాకారులు లేక ప్రదర్శకులలో ఒకరు.

**all-time, (ఆల్‌టైమ్)** *a.* 1) of or for time within memory, అన్నికాలాలకు, ఇప్పటి వరకు ఇక ముందుకూడా; 2) of or for all time up to the present, ఇప్పటి వరకూ; 3) outstripping all others of all time, అన్ని కాలాలకు అందరినీమించిన.

**all-together, (ఆల్ టుగెదర్)** *adv.* everyone in a group, వర్గంలోని ప్రతివారు.

**al-lude', (అల్యూడ్)** *vt.* 1) refer, ఆకర్షించు; 2) to mention something or somebody usually briefly without giving a precise name, ఉదహరించు.

**al-lure', (అల్యూర్)** *vt.* 1) attract, ఆకర్షించు; 2) gait, మోహింపజేయు; 3) tempt to event a very powerful and often dangerous attraction on, మరులుకొలుపు.

*synonyms* : fascinate, tempt, persuade.
*antonyms* : repel, reject.

**al-lure'ment, (అల్యూర్‌మెంట్)** *n.* 1) something which fascinates, ఆశపుట్టించు సాధనము; 2) bait, ఎర; 3) temptation, మరులు కొలుపుట.

**al-lu'sion, (అల్యూజన్)** *n.* 1) indirect, reference, a reference that is made indirectly and shortly suggested or implied, ఉదహరింపబడిన సంగతి; 2) the act of alluding, మోహపరచుట.

**al-lu'sive, (అల్యూసివ్)** *a.* 1) containing allusion, సూచకమైన; 2) referring, సూచించెడి.

**al-lu'vial, (అలూవియల్)** *a.* 1) found in or made up of alluvium, ప్రవాహమువలన కొట్టుకొని వచ్చు ఒండ్రు లేక బురద సం., 2) used to describe the environment action, and sedimentary deposits of rivers or streams, ఒండ్రుమట్టి సంబంధమైన.

**al-lu'vium, (అలూవియమ్)** *n.* deposits of earth like sand, silt, clay gradually deposited by moving water as along a river bed on the shore of a lake, ఒండ్రు, ఏటిలో కొట్టుకొని వచ్చి నిలుచు బురద.

**all-wise, (ఆల్‌వైజ్)** *a.* omniscient, used to refer to God, సర్వజ్ఞుడైన.

**al-ly', (యాలయి)** *n.* 1) confederate, సహాయుడు; 2) relative, సంబంధి; 3) *-vi.* unite, league, స్నేహముచేయు, కూర్చు, చేర్చు.

*synonyms* : accomplice, colleague, partner.
*antonyms* : antagonist, enemy.

**a'lma ma'ter, (ఆల్మామాటర్)** *(L). n.* benign mother is literal meaning but applied almni to their university school or college, పోషించిన తల్లి అని శబ్దార్థము, జనులు తాము చదువుకొన్న సర్వకళా విద్యాలయముల గూర్చి ఈ మాటను ఉపయోగింతురు.

**al-manac, (ఆల్మనాక్)** *n.* calendar, an annual publication that includes a calendar for the year as well as astronomical information and details of events, పంచాంగము.

**al'migh'ty, (ఆల్మైటీ)** *a.* 1) omnipotent, సర్వశక్తిగల; 2) *n.* God, సర్వశక్తుడు.

**almirah, (అల్మర)** *n.* 1) a cupboard, బీరువ; 2) wardrobe or chest of drawers, బట్టల అలమర.

**alm'ond, (ఆల్మండ్)** *n.* 1) an edible oval shaped brown skinned nut that is widely used in cooking, బాదముకాయ, బాదముచెట్టు; 2) a tonsil, గొంతుకలోని గవదకాయ.

**al-moner, (ఆల్మనర్)** *n.* in former times, somebody who distributed alms to the needy on behalf of a church or a wealthy family, గొప్పవారి దానములను జరిపించెడు ఉద్యోగస్థుడు,

**al'monry, (ఆల్‌మన్రీ)** *n.* a choultry, ధర్మశాల.

**al'most,★★★ (ఆల్‌మోస్ట్)** *adv.* 1) very nearly, సుమారుగా; 2) not exactly, not yet, or not in fact, but very close to being or happening as described, రమారమి, కొంచెము ఇంచుమించుగా, దాదాపుగా.

**al'ms, (ఆమ్జ్)** *n.* 1) relief given out of charity to the poor, భిక్షము; 2) charity, ధర్మము; 3) money or other assistance given to the poor as charity, దానము.

**al'mug, algum, (ఆల్‌మగ్, ఆల్‌గమ్)** *n.* రక్తచందన వృక్షమువంటి వృక్షము.

**al'oe, (ఆలో)** *n.* a plant native to Southern Africa having fleshy toothed leaves and a red or yellow flowers and shrubs of the lily family, కలబంద.

**al'oes-wood', (యాలోజ్‌ఉడ్)** *n.* the heart wood of eaglewood, ముసాంబరము.

**a-loft', (అలాఫ్ట్)** *adv.* 1) on high, పైన; 2) high up or in a higher position, పైగా.

**alogical, (అలాజికల్)** *a.* 1) not involving logic, తర్కమునకు ఆవలగా; 2) not based upon reason or formed by an act of judgement, హేతువునకు, హేతుబద్ధనిర్ణయము మీద ఆధారపడిలేని; 3) *-a.* alogically, తర్క విరుద్ధముగా.

**aloha, (హలో)** *interj.* 1) greetings, ఓహో; 2) hello, హలో; 3) good-bye, శుభం, సెలవ్; 4) farewell; వీడ్కోలు.

**aloha party, (అలోహపార్టీ)** (*pl.* aloha parties) *n.* a party held to welcome somebody to a place or into a community, ఒకరిని ఒక ప్రదేశమునకు లేక ఒక వర్గములోనికి ఆహ్వానించుటకు ఏర్పాటుచేయు విందు.

**aloha shirt, (అలోహషర్ట్)** a brightly coloured, variously patterned, light weight sports shirt, usually worn without a jacket, ముదురురంగు, గళ్లుగళ్లుగల తేలికైన చొక్కా

**aloha State, (అలోహ స్టేట్)** a nickname for Hawai, హవాయిదీవులకు ఉపనామము లేక మారుపేరు.

**aloin, (అలోయిన్)** *n.* the bitter, purgative medicine, చేదుగా ఉండి కలబంద నుంచి తయారైన భేదిమందు.

**a-lone, ★★★ (అలోన్)** *a.* 1) without any other person or thing near by, single, ఒంటరి, ఏకాకియైన; 2) *–adv.* solitarily, ఒంటరిగా, ఏకాంతముగా; 3) solely, మాత్రమే, ప్రత్యేకముగా.

**a-long', ★★★ (ఎలాంగ్)** *adv.* 1) in company, together, వెంట, కూడ,వెంబడిన; 2) *-prep.* by the length of, following a course or line parallel with or beside, పొడుగున.

**a-long'side', ★★ (ఎలాంగ్‌సైడ్)** *adv. & prep.* side by side with, close up against, near, or parallel to the side of, ప్రక్కన.

**a-loof', (ఎలూఫ్)** *adv.* 1) away, తొలగి, దూరముగా; 2) apart, వేఱుగా; 3) uninvolved or unwilling, become involved with other people or events, ప్రత్యేకముగా.
*synonyms* : detached, indifferent, reserved.
*antonyms* : sociable, friendly.

**alope'cy, (అలోపెసీ)** *n.* loss or absence of hair especially from the human head, ఇంద్రలుప్త, బట్టతల, జుట్టురాలిపోవుట.

**a-loud', (అలవుడ్)** *adv.* 1) loudly, గట్టిగా; 2) using an audible speaking voice, in a long voice, బిగ్గఱగా.

**al-pac'a, (యాల్‌ప్యాకా)** *n.* a tool or cloth made from the long hair of the animal alpaca, రోమముతో నేసిన గుడ్డ.

**alpargata, (యల్‌ప్యాగెట)** *n.* a sandal of cloth, especially canvas, with braided rope sole, అల్లిన తాడు అడుగుగాగల గుడ్డతో చేసిన పాదరక్ష.

**alpeen, (ఆల్పీన్)** *n.* a stout-headed stick; cudgel, లావుతల గల దుడ్డుకర్ర.

**alpenglow, (ఆల్పెన్గ్లో)** *n.* a rosy glow from the setting or rising sun often seen on or near the peaks of mountains, పర్వతాల దగ్గర సూర్యోదయ సూర్యాస్తమయ సమయాలలో కనబడే సింధూర వర్ణపు కాంతిపుంజం.

**al-pen'stock', (ఆల్‌పెన్‌స్టాక్)** *n.* a long staff with an iron spike at one end used by mountain climbers, పట్టుకొని కొండలు ఎక్కు ఇనుపకడ్డీ.

**al-p'ha, (యాల్ఫా)** *n.* first letter of the Greek alphabet, గ్రీకుభాషలోని వర్ణమాలయొక్క మొదటి అక్షరము.

**alpha and omega, (యాల్ఫా అండ్ ఒమేగా)** 1) the first and the last, మొదటిది చివరిది; 2) the beginning and the end, మొదలు, తుది.

**al'phabet, (యాల్ఫాబెట్)** *n.* letters used to represent a language, ఓనమాలు, అక్షరమాల.

**al'pha-betical, (యాల్ఫాబెటికల్)** *a.* arranged or listed in the order of the letters of the alphabet, అక్షరక్రమానుసారమైన, అకారాదిగా ఏర్పరచబడిన.

**al'pha-bet'ically, (యాల్ఫాబెటికలీ)** *adv.* in the order of the letters of the alphabet, అక్షరక్రమానుసారముగా.

**alpha brass, (యాల్ఫాబ్రాస్)** brass consisting of a solid solution containing upto 38 per cent zinc, ఒక రకమైన ఇత్తడి, ఇందులో 38 శాతం యశదము ఉండును.

**al'pine, (యాల్పాయిన్)** *a.* highest, మిక్కిలి ఎత్తయిన.

**al-read'y, ★★★ (ఆల్‌రెడీ)** *adv.* 1) previously, ఇదివరకే, ఇంతకుముందే; 2) by or at an earlier time than expected, అప్పుడే, మునుపే.

**al-satia, (ఆల్‌సటియా)** *n.* a place where criminals take refuge, నేరస్థులకు శరణ్యమైన స్థానము.

**al sirat, (ఆల్ సిరత్)** 1) (in Moslem literature) the bridge over hell to paradise, narrow and sharp as the edge of a sword blade, కత్తి వాదరంత పదునుగా ఇరుకుగా ఉండే నరకం నుండి స్వర్గానికి వేయబడిన నిచ్చెన; 2) (in the Koran) the "right way" ఖుర్-ఆన్ ప్రకారం 'సత్య మార్గము'; 3) the difficult path of true religion, యథార్థ ధర్మానికి కష్టసాధ్యమైన మార్గము.

**al'so,** ★★★ **(ఆల్సో)** *adv. & conj.* 1) in addition to, కూడ, సహితము; 2) moreover, like or in the same way as something or somebodyelse, ఇదిగాక, మఱియును.

**al'tar,** ★★ **(ఆల్టార్)** *n.* raised ceremonial religious structure, దైవపీఠము.

**al'ter, (ఆల్టర్)** *vt.* 1) change, మార్చు, భేదము చేయు; 2) *vi.* change, మాఱు, మార్పుచెందు; 3) to castrate or spay an animal, జంతువు యొక్క విత్తులు తీసివేయు.

*synonyms* : adjust, recast, revise.
*antonyms* : steady.

**al-terability, (ఆల్టెరబిలిటి)** *n.* 1) otherness, మార్పు; 2) change alteration, మార్పుట.

**al'terable, (ఆల్టరబుల్)** *a.* that which can be changed, మార్పు చెందదగిన.

**al'ter-angle, (ఆల్టర్‌యాంగిల్)** *n.* one of a pair of angles on opposite sides and at opposite ends of a line that cuts two other lines, ఏకాంతరకోణము, పర్యాయ కోణము.

**al'ter-arc, (ఆల్టర్ ఆర్క్)** *n.* the arc drawn on the opposite side of the circumscribed circle, ఏకాంతరచాపము, పర్యాయచాపము.

**al'ter-a-tion, (ఆల్టరేషన్)** *n.* modification or adjustment made to something, భేదముచేయుట, మార్పు.

**al'tera'tive, (ఆల్టరేటివ్)** *a.* fit for a change, మార్చదగిన.

**al'tercate, (ఆల్టర్‌కేట్)** *vi.* 1) dispute, జగడమాడు; 2) to engage in a heated argument or confrontation, కలహించు.

*synonyms* : disagree, quarrel.

**alter'ca'tion, (ఆల్టర్‌కేషన్)** *n.* 1) dispute, జగడము; 2) a heated argument quarrel or confrontation, కలహము.

**alter'cative, (ఆల్టర్‌కేటివ్)** *a.* engaged in an angry argument, dispute, కలహించెడు.

**al'ter-ego, (యాల్టర్‌యిగో) (L)** *n.* 1) one's other self, intimate friend, తన బహిఃప్రాణమిత్రుడు; 2) a second side to an individual's personality, different from the one that most people know, వ్యక్తి యొక్క అంతర్గత వ్యక్తిత్వము.

**alter-leaves, (యాల్టర్‌లీవ్స్)** *n.* leaves arranged or grown one each, alternant, ఒంటరి చేరికగల ఆకులు, ఒకటి విడిచి ఒకటిగొట్టు ఆకులు; 2) *a.* alternating, ఒకటి విడిచి ఒకటి గల.

**al-ternate, (ఆల్టర్‌నేట్)** *a.* 1) existing or succeeding by turns, ఒకటి విడిచి ఒకటిగానున్న; 2) *-vt.* do by turns, ఒకటి విడిచి ఒకటిచేయు; 3) *-vi.* happen by turns, ఒకటి విడిచి ఒకటి జరుగు; 4) *-n.* somebody who acts as a substitute for somebody else, వికల్పము.

**al-ter'nately, (ఆల్టర్నేట్లీ)** *adv.* by turns, by following one immediately after the other in a regular, repeated pattern, ఒకటి విడిచి యొకటి.

**al-ter-na'tion, (ఆల్టర్నేషన్)** *n.* existence or ocurrence by turns, ఒకటి విడిచి ఒకటిగా నుండుట, విడిచి విడిచి జరుగుట.

**al-ter'native,** ★★★ **(ఆల్టర్నేటివ్)** *n.* something different from and able to serve as a substitute for somethingelse, choice among two or more things or courses, ఇష్టప్రకారము అంగీకరించుటకుగాని విసర్జించుటకు గాని వల్లనైనది, రెంటిలో నొకటి ఎంచుకొనుట; 2) another course, వేరు విధము.

> **NOTE :** *alternate, alternative* పదాలను ఒకదానికొకటి ఉపయోగించుట సరికాదు.
> *alternative* పదాన్ని one of the many అన్నింటిలో ఒకటి అనే అర్థంలో ఒకటి అనే అర్థంలోను, *alternate* అనే పదాన్ని ఒకదాని తర్వాత ఒకటిగా వచ్చే సందర్భంలోను ఉపయోగించాలి. eg : *alternative days, alternate* sundays.

**al-ternatively,** ★★ **(ఆల్టర్నేటివ్‌లీ)** *adv.* or instead of that, with an alternative, ఇష్టప్రకారము అంగీకరించుటకుగాని విసర్జించుటకుగాని వీలుగా.

**alter-segment, (ఆల్టర్‌సెగ్మెంట్)** *n.* the field in an alternative segment, ఏకాంతరచాపక్షేత్రము.

**al-though'** ★★★ **(ఆల్దో)** *conj.* 1) notwithstanding that, ఐనను; 2) inspite of the fact that, ఐనప్పటికిని, రెండు clauses లేదా రెండు sentences మధ్య వ్యత్యాసం చూపడానికి మనం though, although, even though – ఈ మూడింటినీ ఉపయోగించవచ్చు.

Verb కలిగిన clause లేదా sentence ప్రారంభంలో ఈ మూడింటిలో దేనినైనా ఉపయోగించవచ్చు.

Eg : though / although / even though everyone played well, they lost the game. దీనినే క్రింది విధంగానూ వ్రాయవచ్చు.

They lost the game though / although / even though everyone played well.

**al'titude,** ★ **(ఆల్టిట్యూడ్)** *n.* 1) height, ఎత్తు; 2) the height of something above a particular specific level especially above sea level or the earth's surface, పొడవు.

**altitude sickness, (ఆల్టిట్యూడ్ సిక్‌నెస్)** a condition of the body that results from too little oxygen in the blood, which may be characterized by shortness of breath, fatigue, dizziness, headache, faulty judgment, and nausea, ఉన్నత ప్రదేశ రుగ్మత.

**altitudinal, (ఆల్టిట్యూడినల్)** *a.* of or having to do with altitude, ఎత్తునకు సంబంధించిన ఉన్నత ప్రదేశములకు చెందిన.

**altitudinous, (ఆల్టిడ్యూడినస్)** *a.* 1) having much altitude, చాలా ఎత్తైన; 2) high, ఉన్నతమైన; 3) lofty (used affectedly or humorously), ఘనమైన.

**alto flute, (ఆల్టోఫ్లూట్)** a type of large flute that has wider holes than the regular flute, ఘనఛిద్ర పిల్లనగ్రోవి.

**al'to-geth'er, ★★★ (ఆల్‌టుగెదర్)** *adv.* 1) in all, అన్నియు కలిసి మొత్తముగా; 2) quite, where everything is included or taken into account, బొత్తిగా, కేవలము.

> **NOTE :** altogether అనే పదానికి మొత్తం మీద అని అర్థం వస్తుంది. all together అను పదం అన్నీ ఒకే చోట గుంపుగా అనే సందర్భంలో వస్తుంది.
>
> **eg :** 1. *It is altogether ten rooms given for lodging,* మొత్తం మీద 10 గదులు వసతికి ఇవ్వబడ్డాయి. (కాని ఇవి తలకొకచోట ఉన్నాయి.)
>
> 2. *It is all together ten rooms given for lodging,* వసతి కోసం ఇచ్చిన పది గదులు ఒకే చోట ఉన్నాయి.

**al'truism, (అల్‌ట్రూయిజ్మ్) *n.*** an attitude or way of life marked by unselfish concern for the welfare of others, పరోపకారము, పరత్వార్థము జీవనము చేయుట.

*synonyms* : generosity, social abnegation.
*antonyms* : selfishness.

**al-truistic, (అల్‌ట్రూయిస్టిక్)** *n.* of or motivated by altruism or motivated by an altruism or way of life marked by unselfish concern for the welfare of others, పరత్వార్థము జీవనము చేయునట్టి.

**alula, (అలూల)** *(bio.), n.* 1) bastard wing, (పక్షుల) మాయరెక్క; 2) the terminal part of a bird's wing corresponding to the thumb consisting of two or more quills, దొంగరెక్క.

**al'um, (యాలమ్)** *n.* an inorganic colourless crystalline solid that turns white in air, పటిక, పటికారము.

**al'umin'ium, al'uminum, ★ (యాల్యూమినియమ్)** *n.* a light metallic element that is silvery white and resistant to counsil, ఒక తెల్లని లోహము.

**aluminum brass, (యాల్యూమినం బ్రాస్)** a tough, hard kind of aluminum bronze, అల్యూమినియం మిశ్రమముగాగల కంచు లోహము.

**aluminum paint, (యాల్యూమినం పెయింట్)** a paint with insulating qualities produced by mixing flakes of aluminum with varnish and lac, అల్యూమినియం రంగు.

**al-um-nus, (అలమ్‌నస్)** *(pl. Alumni), n.* a male graduate or former student of a school, college or university, విశ్వ విద్యాలయమున చదివినవాడు.

**al-uta'tion, (అల్యుటేషన్)** *n.* tanning of hides, చర్మమును పదునుచేయుట.

**al-vea'ry, (అల్‌వియరీ)** *n.* 1) the empty cavity of the outer eye, తేనెపట్టు; 2) the outside space of a beehive, వెలుపలి చెవిలోని ఖాళీస్థలము.

**alve'olar, (యాల్వీలర్)** *a.* 1) designating the ridge of the gums behind the upper front teeth, దంతపుకుదురు సంబంధమైన, దంత్యమైన; 2) – process, దంతోదూఖలిక; 3) relating to the part of the jaws containing the sockets of the teeth, ప్రదోహము.

**alve'olate, (యాల్వీలేట్)** *a.*1) having many holes, బహురంధ్రకమైన; 2) having filled with many holes like that of a beehive, తేనెతుట్టెవలె రంధ్రములతో నిండిన.

**alve'ole, (యాల్వియోల్)** *n.* the sockets of the roots of the teeth, పంటికుదురు.

**al'vine, (అల్‌వైన్)** *a.* of the abdomen or intestine, కడుపులోని పేగులకు సంబంధించిన.

**al'ways, ★★★ (ఆల్‌వేస్)** *adv.*1) ever, ఎల్లప్పుడు; 2) every time or continuously, సర్వదా, సదా.

**am, (యామ్)** *(the first person singular of the verb be, in the indicative mood present tense)* ఉన్నాను, అయి ఉన్నాను.

**a-main', (ఎమెయిన్)** *adv.* at or with great energy, ప్రబలబలముతో,

**amal'gam, a-mal'game, (అమ్యాల్గమ్)** *n.* an alloy of mercury and other metal, రసమిశ్ర లోహము.

*synonyms* : blend, integrate.
*antonyms* : diffuse, separate.

**a-mal-gamate, (అమ్యాల్గమేట్)** *vt.* 1) mix, మిశ్రముచేయు, రసమిశ్రము చేయు; 2) –*vi.* mix, to alloy a metal with mercury the merging of two or more business concerns, కలిసిపోవు.

**a-mal'ga-mation, (అమ్యాల్గమేషన్)** *n.* the process of amalgamating things into a unified whole, కలిసిపోవుట.

**a-man'u-en'sis, a-man'uen-ses, (అమ్యాన్యుయన్సిస్)** *(pl.) n.* somebody employed by an individual to write from his / her direction or to copy a manuscript, లేఖకుడు, గుమాస్తా.

**a'maranth, am-aranthus, (అమరాంథ్, అమరాంథస్)** *n.* a plant with long drooping heads of small green, red or purple flowers, చెంగల్వ పువ్వు.

**amarthrit'is, (అమర్థ్రైటిస్)** *(med.) n.* a kind of joint inflammation, సర్వసంధి వాతము.

**a-mass', (అమాస్)** *vt.* collect or gather things together or collect them over time until they form a large pile, కూడబెట్టు, చేర్చు.

*synonyms* : accumulate, compile, heap up.
*antonyms* : dissipate, distribute.

**a-mass'ment, (అమాస్‌మెంట్)** *n.* the process of collecting or gathering, కూడబెట్టుట, చేర్చుట.

**am'a-teur', (ఎమెచ్యూర్)** *n.* somebody who does or takes part in something for pleasure rather than for pay, అభిరుచికలవాడు, జీవనార్థము కాక ఆసక్తి వలననే ఒక విద్యయందు పరిశ్రమ చేయువాడు.

*synonyms* : ham, lay man.
*antonyms* : professional, skilled.

**am'ative, am'atory, (యామటివ్, యామటరీ)** *a.* relatory to involving, expressing or typical of physical love, మోహసంబంధమైన.

**amatory, (యామటరీ)** *a.* 1) of love, ప్రేమకు సంబంధించిన; 2) expressing love, ప్రేమను తెలుపు; 3) having to do with making love or with lovers, ప్రేమించుట లేక ప్రియులకు సంబంధించిన; (SYN) amorous, erotic.

**amaurosis, (యామారోసిస్)** *n.* partial or complete loss of vision through loss of power of the optic nerve, without noticeable external change in the eye, అంధత్వము, పాక్షిక అంధత్వము.

**amaurotic, (యామరోటిక్)** *a.* of or characterized by amaurosis, అంధత్వముగ.

**amaximis and minima, (యమాక్సిమిస్ అండ్ మినిమా)** from the greatest to the worst, అతిగొప్పతనం నుంచి అతిహీన స్థితిలోకి.

**a-m'aze', (అమేజ్)** *vt.* astonish, to fill somebody with wonder, ఆశ్చర్యము కలుగజేయు.

**am'azed, (అమేజ్డ్)** *n.* bewildered, విస్మయము పొందిన.

**a-m'azedly, (అమెజిడ్లీ)** *adv.* in a bewildered manner, విస్మయముగా.

**a-m'azement, (అమేజ్‌మెంట్)** *n.* a strong feeling of wonder or surprise at the extraordinariness of something, విస్మయత, వికలత, ఆశ్చర్యము.

**a-'m'azing, (అమేజింగ్)** *a.* outstandingly surprised, విస్మయముతోడి.

**am'azon, (అమెజాన్)** *n.* female warrior in Greek mythology, గ్రీకు పురాణాలలోని యుద్ధము చేసెడు శూరురాలైన స్త్రీ.

**am'azon'ian, (అమెజానియన్)** *a.* of a person of warrior qualities though a woman, స్త్రీ అయినను శూరత్వము గల్గిన.

**amba'ges, (యామ్బేజిస్)** *n. pl.* 1) round about ways of talk, వక్రోక్తులు; 2) intentional ambiguity in words or talk, వక్రగతులు.

**am-bag'ious, (యామ్బేజియస్)** *a.* tortuous, full of twistings and windings, డొంకతిరుగుడుగా నున్న, వక్రమార్గములుగల.

**am-bass'ador, ★★ (యామ్బ్యాసిడర్)** *n.* 1) a diplomatic official of the highest rank sent by one country to another, రాయబారి, దూత; 2) somebody who serves as an official representation of something, అధికార ప్రతినిధి.

**am-bass'adress, (యామ్బ్యాసిడ్రెస్)** *n.* a woman who is an ambassador, దూతిక, రాయబారముచేయు స్త్రీ.

**am-ber', (యాంబర్)** *n.* a yellow fossil resin varying in colour from yellow to light brown, తృణగ్రాహియను రాయి.

**am'bergris, (యాంబర్‌గ్రిస్)** *n.* a grey waxy substance consisting mainly of cholesterol secreted from the whale, మంచి సువాసన గలిగిన ఒక విధమైన ఘన పదార్థము.

**am'bidex'ter, (యామ్బిడెక్స్టర్)** *n.* one who is able to use either of the hands with equal skill, రెండు చేతులను సమానమైన నేర్పుతో ఉపయోగించ గలవాడు.

**am'bi-dex-ter'ity, (యాబ్బిడెక్స్టరిటి)** *n.* the skill to use either the left or the right hand to do a certain work, రెండు చేతులతో పనిచేయగల నేర్పు.

**am'bi-dex'trous, (యాబ్బిడెక్ట్రస్)** *a.* 1) able to use either the right or the left hand with equal skill, రెండుచేతులతో పని చేయు నేర్పుగల; 2) very skilfull and versatile, అనేక విధముల నైపుణ్యముగల.

**am'bient, (యామ్బియంట్)** *a.* in the immediately surrounding area, నాలుగు వైపుల ఉండెడి.

**am-big'u'ity,** ★ **(యామ్బిగుటి)** *n.* uncertainty of meaning, an expression or statement that has more than one meaning, సందేహార్థము.

**am-big'uous,** ★ **(యామ్బిగ్యుయస్)** *a.* 1) of doubtful meaning, సందేహార్థముగల; 2) having more than one meaning, రెండర్థములుగల.

**am-big'uously, (యామ్బిగుస్లీ)** *adv.* in a way to get more than one meaning, రెండర్థములుగా.

**ambilateral, (యామ్బిలేటరల్)** *a.* on both sides, రెండు వైపుల.

**ambisexual, (యామ్బిసెక్సుయల్)** *a.* 1) of or characteristic of both sexes, రెండు లింగముల లక్షణములుగల; 2) attracted to both sexes, రెండు జాతుల (లింగము) వాని ఆకర్షించెడి; 3) bisexual, రెండు లింగములకు చెందిన.

**ambisonics, (యామ్బిసానిక్స్)** *n. pl.* a recording and reproduction system that uses separate channels and speakers to create the effect of being surrounded by the soul, ప్రత్యేక విధానములో ధ్వనిని రికార్డుచేయు విధానము.

**ambit, (యామ్బిట్)** *n.* 1) extent, పరిమితి; 2) circuit, పరివలయము; 3) limits of something, హద్దులు.

**ambition,** ★★ **(యామ్బిషన్)** *n.* 1) a strong feeling of wanting, ఆశ; 2) desire of power etc., ఉన్నతస్థితిని కోరుట; 3) excessive desire of power, etc., అత్యాశ.

**am-bi-tious,** ★★ **(యామ్బిషస్)** *a.* 1) with a strong desire to have or to do something, ఆశగల; 2) desirous of power etc., ఉన్నతస్థితిని కోరెడు; 3) excessively desirous of power etc., అత్యాశగల.

**ambivalence, (యామ్బివలెన్స్)** *n.* the state or condition of having conflicting attitudes or feelings, as love and hate, about the same person at the same time, ద్వైదీభావ గుణములు గల వ్యక్తి.

**ambivalent, (యామ్బివలెంట్)** *a.* acting in opposite ways; having or showing conflicting attitudes or feelings, వ్యతిరేక పద్ధతులలో ప్రవర్తించు లేక సంఘర్షణాత్మక దృక్పథములు గల భావములు.

**ambiversion, (యామ్బివర్షన్)** *n.* the state or condition of being an ambivert, ద్వైదీభావ దృక్పథములు గల స్థితి.

**am'ble, (యాబ్బుల్)** *n.* 1) a slow and relaxed way or style of walk of a horse, ఒక విధమైన గుఱ్ఱపు నడక, నెమ్మదిగా; 2) *vt.* to walk slowly in a relaxed way, విశ్రాంతిగా నడచు.

**am'bler, (యాంబ్లర్)** *n.* a horse which has a slow and relaxed walk or style of walking, కదమునడకగల గుఱ్ఱము.

**am'bling, (యాంబ్లింగ్)** *n.* slow walk, కదము నడక.

**am-bro'sia, (అంబ్రోసియా)** *n.* food of the Gods, nectar, అమృతము.

**am-bro'sial, (అంబ్రోసియల్)** *a.* 1) of or typical of ambrosia, అమృత సంబంధమైన; 2) delightful to taste or smell, చాలా రుచికరమైన.

**am-bu'lance,** ★★ **(యామ్బులన్స్)** *n.* a place or vehicle designed and equipped for carrying people to and from hospital for the wounded people in a battle, యుద్ధములో గాయపడిన వారికి, జబ్బుపడినవారికి చికిత్సచేయు ప్రథమ స్థలము లేక వాహనము.

**am'bulation, (యామ్బులేషన్)** *n.* తిరుగుట, నడచుట.

**am'bus-cade, ambush, (యామ్బుస్కేడ్, యామ్బుష్)** *n.* 1) lying concealed to attack by surprise, మాటువేయుట; 2) an unexpected attack from a concealed position, అకస్మాత్తుగా పైబడుటకు పొంచి యుండుట.

**ambush, (యామ్బుష్)** *n.* 1) the place where soldiers or other persons are hidden so that they can make a surprise attack on an approaching enemy, అకస్మాత్తుగా దాడిచేయుటకు సైనికులు పొంచి ఉండు స్థలము, 2) -*vt.* to attack; unexpectedly and from a hidden position, అకస్మాత్తుగా దాడిచేయుటకు వేచిఉండు; 3) -*vi.* to wait in hiding to make a surprise attack, అకస్మాత్తుగా దాగిఉన్న స్థలమునుండి చేయుదాడి.

**ambushment, (యామ్బుష్మెంట్)** *n.* the act or position of ambushing, అకస్మాత్తుగా; an ambush.

**amebicide, (అమీబిసైడ్)** *n.* a substance for killing amebas, అమీబా నాశని. Also amoebicide.

**ameboid, (అమీబాయిడ్)** *a.* 1) of or like an amoeba, అమీబావంటి; 2) like that of an amoeba, అమీబావలె; 3) related to amoebas, అమీబాలకు సంబంధించిన, also amoeboid.

**amebula, (అమీబులా)** *n, pl.* -las, -lae. a microscopically small amoeba or amoeba like organism, సూక్ష్మదర్శినిలోనే చూడగల అమీబా లేక అమీబా వంటి జీవకము.

**a-meen', (అమీన్)** *n.* employee appointed by court of law to deliver certain things, అమీను.

**a-meer, (అమీర్)** *n.* amir, a rich lord of the Islamic countries, అమీరు అను మహమ్మదీయ ప్రభువు.

**amelifi'cation, (అమెలిఫికేషన్)** *(anat.) n.* the process of forming the enamel on the teeth, దంతముల యొక్క ఉపరితల భాగమున ఎనామిలు ఏర్పడుట.

**a-mel'iorate, (అమెలియోరేట్)** *vt.* 1) to make better, బాగుచేయు; 2) to relieve from pain, బాధ నివారణచేయు; 3) to make good of, గుణ పరచు; 4) to improve, చక్కగా చేయు.
*synonyms* : alleviate, improve, relieve.
*antonyms* : aggravate, worsen.

**a-mel'io-ra'tion, (అమెలియోరేషన్)** *n.* 1) making better, బాగుచేయుట; 2) improvement, the process of making something better, బాగుపడుట.

**a-mel'io-rative, (అమెలియెరేటివ్)** *a.* able to improve better, బాగుచేయదగిన.

**a-men', (అమెన్)** *interj., adv & n.* so be it! said at the end of a prayer or hymn, తథాస్తు, అట్లగుగాక!

**a-me'na-bil'ity, (అమెనబిలిటి)** *n.* willing to cooperate and responsive to suggestion, లొంగుట.

**a-me'nable, (అమెనబుల్)** *a.* 1) ready to be lead or won over, లోబడెడు; 2) willing to be persuaded, ఉత్తరవాదియైన; 3) liable or subject, సంజాయిషీ ఇవ్వవలసినవాడైన.
*synonyms* : agreeable, flexible, submissive
*antonyms* : intractable, unresponsive.

**a-me'nably, (అమెనబ్లీ)** *adv.* to lead or drive from, లోబడునట్టుగా.

**a-me'nance, (అమెనెన్స్)** *n.* behaviour and character, నడవడి.

**a-mend', ★★ (అమెండ్)** *vt.* 1) correct, దిద్దు; 2) make minor improvements to, సవరించు.

> **NOTE :** The words *amend* (మెరుగుపరచు) and *emend* (తప్పులు సరిచేయు) should not be confused. When errors are corrected, *emend* should be used. When improvement is made *amend* should be used.

**a-mend'able, (అమెండబల్)** *a.* that which can be improved or altered, సవరింపదగిన.

**a-mende'honorable', (అమెండానరబుల్)** (F.), *n.* an ignominious public confession; బహిరంగముగా తప్పును ఒప్పుకొను; 2) a frank admission of wrong satisfying the honours of the injured, బహిరంగముగా కోరుకొను క్షమాపణము.

**a-mend'ment', ★★ (అమెండ్‌మెంట్)** *n.* correction, a minor improvement, దిద్దుపాటు, సవరణ.

**a-mends', (అమెండ్జ్)** *n. sing. & pl.* compensation, make up for a wrong doing, చెల్లు, బదులు.

**a-men'ity, (అమీనిటి)** *n.* civility, a useful or desirable feature of a place, సరసత.

**a-merce', (అమెర్స్)** *vt.* to fine in cash, జరిమానా విధించు.

**a-merce'able, (అమెర్సిబుల్)** *a.* liable for a fine, జరిమానా విధింపదగిన.

**a-mercement, (అమెర్సిమెంట్)** *n.* a fine in cash, ద్రవ్యరూపమైన జరిమానా.

**american, (అమెరికన్)** *n.* 1) native of America, అమెరికాఖండ వాసి; 2) *a.* pertaining to America, అమెరికా సంబంధమైన.

**am'ethyst, (యామెథిస్ట్)** *n.* a precious stone consisting of a violet or purple variety of quartz, ఒకజాతి రత్నము.

**a'mi-a-bil'ity, (ఎమీయబిలిటి)** *n.* friendliness and pleasantness in manners, మంచితనము, సద్గుణము.

**a'miable, (ఎమీయబుల్)** *a.* 1) lovable, ప్రేమింపదగిన, సద్గుణముగల; 2) friendly and pleasant in manner, మంచి సఖ్యముగల.
*synonyms* : affable, genial, loveable.
*antonyms* : hostile, unfriendly.

**a'miableness, (ఎమీయబుల్‌నెస్)** *n.* of sweet and friendly disposition, ప్రేమ, సఖ్యత, మంచితనము.

**am'ic, (యామిక్)** *a.* relating to ammonium chloride, నవాసార సంబంధమైన.

**am'icable, (యామికబుల్)** *a.* friendly, peaceable, సమాధానముతోనైన; 2) characterised by or done in friendliness without anger or bad feelings, జగడములేని.
*synonyms* : courteous, harmonious, peaceful.
*antonyms* : hostile, reserved.

> **NOTE :** The words *amiable* and *amicable* are not to be used in the same sense.
> *amiable* refers to character and
> *amicable* refers to action or behaviour.

**am'icabil'ity, (యామికబిలిటీ)** *n.* friendliness without disagreement, మిత్రత, దయాళుత.

**am'icableness, (యామికబుల్‌నెస్)** *n.* friendship or acceptableness, మిత్రత్వము,

**amicably, (యామికబ్లీ)** *adv.* as friends, సఖ్యముగా; 2) peaceably, జగడములేకుండ.

**amice, (అమిస్)** (*pl.* amices) *n.* a length of white fabric worn by a Christian priest around the neck, క్రైస్తవమత గురువు మెడ చుట్టూ ధరించు తెల్లని పొడవైన వస్త్రము.

**a-mid, a-midst', ★ (అమిడ్, అమిడ్స్ట్)** *prep.* 1) in the midst of, among, మధ్య, నడుమ; 2) in the middle of, మధ్యలో.

**a-miss', (అమిస్)** *adv.* inappropriately, wrongly (adj.) not quite right, తప్పుగా.

**amitosis, (అమిటాసిస్)** *n.* a method of cell division in which the cell separates into new cells without an exact division of the chromosomes, క్రోమోజోముల విభజన జరగ కుండా జీవకణము కొత్త కణములుగా విభజన చెందు పద్ధతి.

**amitotic,(అమిటాటిక్)** *a.* reproducing without mitosis. *adv.* amitotically, మైటాసిస్ కణవిభజన లేకుండా పునరుత్పత్తి జరుగు.

**am'ity, (యామిటి)** *n.* 1) friendship, స్నేహము; 2) friendly relations, స్నేహ సంబంధములు.

**am-modyte, (యామ్‌మొడైట్)** *n.* 1) a kind of snake, ఒక జాతిపాము; 2) the strong gas that is liberated from smelling salt, స్మెల్లింగుసాల్టునుండి వచ్చు వాయువు; 3) the gas that is liberated when feathers are burnt, ఈకలు కాల్చునపుడు వెలువడు వాయువు; 4) ammonium chloride, నవాసారపు ఉప్పు.

**am-mo'nia, (అమోనియా)** *n.* 1) a pungent compound of nitrogen and hydrogen, నవాసారము; 2) a colourless strong smelling gas that forms a very alkaline solution (ammonium chloride), ఘాటైన వాసనగల ఒక వాయువు.

**ammonium, (అమోనియమ్)** *n.* నవాసారము.

**am'mu-ni'tion, (యామ్యూనిషన్)** *n.* 1) a supply of bullets and shells, మందుగుండు మొదలగు యుద్ధ సామగ్రి; 2) points used to support one's case in an argument, వాదనలో తనను బలపరచుకొను అంశములు.

**amne'sia, (యామ్నీజియా)** *n.* loss of memory, స్మృతిలోపము.

**am'nesty, (యామ్నెస్టీ)** *n.* 1) a general pardon, క్షమించుట; 2) an official pardon for people convicted of political affairs, క్షమాపణము.

**am'nion, (యామ్నియన్)** *n.* 1) amniotic cavity, అపరాయువు; 2) the inner most membrane enveloping the embryo of reptiles, birds and mammals, పక్షులు, క్షీరదాలు, మొ॥ వాటిలో కప్పిఉంచు సన్నని పొర.

**amoeb'a, (అమీబా)** *n.* a protozoan of ever changing shape, ఏకకణజీవి, వికారిణి.

**a-mong', a-mong'st, ★★★ (అమన్గ్, అమన్గ్‌స్ట్)** *prep.* 1) mean while, లో, మధ్య; 2) amidst, surrounded by, included or occurring in, between, నడుమ.

ఇద్దరు వ్యక్తులు గానీ, రెండు వస్తువులు గానీ ఉన్నప్పుడు 'between'ను, రెండింటికంటే ఎక్కువ ఉన్నప్పుడు 'among' ను ఉపయోగించాలి.

*Eg : It was an agreement between Chandu and me.*

*The money was divided among the four children.*

**am'oret, (అమోరట్)** *n.* a lover, sweet heart; ప్రియుడు.

**am'orous, (అమారస్)** *a.* 1) in clinal especially sexual love, మోహముగల; 2) showing or feeling sexual desires, in love, కామ విషయికమైన.

*synonyms* : enamoured, lustful.

*antonyms* : cold, indifferent.

**amorphism, (అమార్ఫస్)** *n.* amorphous condition or quality, పొడిరూపము, నిశ్చిత రూప రహితము.

**amor'phous, (అమార్ఫిజమ్)** *a.* 1) without definite shape or structure, నియత రూపములేని; 2) shapeless, అసంగతమైన; 3) without crystalline structure, స్ఫటికముగా ఏర్పడని, .

**amort, (అమార్ట్)** *a.* 1) lifeless; inanimate, జీవము లేని; 2) spiritless, dejected, భావములేని.

**amortise, (అమార్టాయిజ్)** *vt.*, -tised, -tising. amortize, జీవము లేకుండా చేయు.

**amortize, (అమార్టాయిజ్)** *vt.*, -tized, -tizing. 1) to set money aside regularly in a special fund to accumulate at interest, for future paying or settling of (a debt or other liability), అప్పులను తీర్చివేయుటకు నిధిని సంచితము చేయు; 2) (Law.) to convey (property) to a body, especially an ecclesiastical body, which does not have the right to sell or give it away, as in mortmain, ఆస్తిని దానిపై అమ్ముటకు హక్కులేని సంస్థకు అప్పగించు.

**amotion, (అమోషన్)** *n.* (archaic.) removal or ejection, as from a position or office, తొలగించుట, తప్పించుట.

**a-mount, ★★★ (అమౌంట్)** *n.* 1) the total number, size or value of something, total; quantity, మొత్తము, వెరసి, ఒక మొత్తమగు; 2) - *vi.* added upto (a total), be equivalent, మొత్తమగు.

**a-mour',** **(అమోర్)** *n.* a love affair especially one that is clandestine, వ్యభిచారము.

**amourette,** **(అమోరెటి)** *n.* a passing love affair, జరుగుచున్న, చిన్న ప్రేమ వ్యవహారము.

**amour-pro'pre,** **(అమోర్‌ప్రొప్రె)** *(Fr.) a.* 1) excessive self esteem as shown by readiness to take offence at slights, మితిమీరిన, ఆత్మాభిమానము; 2) self esteem, ఆత్మసమ్మానము.

**am-phi'bian,** **(యామ్ఫీబియన్)** *n.* a cold blooded animal such as a frog or toad which lives in the water when young and on the land as an adult, నీళ్ళలోను, నేలమీదను సంచరించు జంతువులు.

**am-phib'ious,** **(యామ్ఫీబియస్)** *a.* 1) living both in or suited for land and water, నీళ్ళలోను నేలమీద కూడ జీవించెడు; 2) involving forces landed from the sea, సముద్రము ద్వారా సేనలను భూమిపైకి పంపుట.

**amphibol'ogy,** **(యామ్ఫిబొలజి)** *n.* a phrase or sentence ambiguous not in its individual words but in its constitution, రెండు అర్థముల నిచ్చు పదనిర్మాణం సందిగ్ధత.

**amphisbae'na,** **(యామ్ఫిస్‌బేనా)** *n.* a fabulous two headed snake, రెండు తలల పాము.

**amphib'oly,** **(యామ్ఫిబోలి)** amphibology, phrase or sentence ambiguous not in its individual words but in its construction, సందిగ్ధార్థత.

**am'phibrach,** **(యామ్ఫ్రిబ్రాక్)** *n.* a foot of three syllables, a long syllable between two short or stressed between two unstressed, జగణము.

**am'phi-the'atre,** **(యామ్ఫిథియేటర్)** *n.* a round building consisting of tiers of seat, surrounding a central space for dramatic or sporting events, సాముచేయు స్థలము, రంగభూమి.

**am'-phi the'atrical,** **(యామ్ఫిథియట్రికల్)** *a.* relating to a round building consisting of tiers of seats surrounding a central space for dramatic or sporting events, రంగభూమి సంబంధమైన.

**amphit'oky,** **(యామ్ఫిటాకి)** *(bio.) a.* giving birth of male and female without the contact of a male, పురుష స్పర్శలేకయే పురుష–స్త్రీ జన్మముగుట.

**am'ple,** ★ **(యాంపుల్)** *a.* 1) abundant, విస్తారమైన. 2) enough or more than enough, plentiful, యథేష్టమైన.

*synonyms* : extensive, substantial.
*antonyms* : insufficient, meagre.

**am'plectant,** **(యాంప్లెక్టెంట్)** *a.* having a deep clasping of the female, గాఢాశ్లేషముగల.

**am'plifica'te,** **(యామ్ప్లిఫికేట్)** *vt.* 1) add details to, విస్తరించి చెప్పు. 2) to make more copious in expression, వివరించి చెప్పు.

**am'plifica'tion,** **(యామ్ప్లిఫికేషన్)** *n.* 1) telling or adding more details to, విస్తరించి చెప్పుట; 2) enlargement, పెద్దదిచేయుట.

**am'plify,** **(యామ్ప్లిఫై)** *vt.* 1) to make more copious in expression, విస్తరించి చెప్పు; 2) increase the strength of (sound or electrical signals), ధ్వని, విద్యుత్ తరంగములను పెంచు.

*synonyms* : augment, boost, strengthen.
*antonyms* : reduce, shorten.

**am'pliness,** **(యామ్ప్లినెస్)** *n.* something which is narrated in a detailed manner, విస్తరించి చెప్పినది.

**am'plitude,** **(యామ్ప్లిట్యూడ్)** *n.* 1) great size or extent, విస్తీర్ణము, విశాలము; Physics, 2) the maximum amount by which an alternating current or electromagnetic wave can vary from its average level, దాని సరాసరి స్థితి నుంచి ఒక విద్యుదయస్కాంత తరంగము లేక ఆల్టర్‌నేటింగ్ కరెంట్ పొందు మార్పు యొక్క గరిష్ట పరిమాణము.

**amply,** **(యామ్‌ప్లి)** *adv.* 1) abundantly, విస్తారముగా; 2) to more than adequate degree, యథేష్టముగా.

**amp'utate,** **(యామ్ప్యుటేట్)** *vt.* cut off a limb in a surgical operation, అవయవచ్ఛేదముచేయు.

**am'pu-ta-tion,** **(యామ్ప్యుటేషన్)** *n.* cutting off a limb in a surgical operation, అవయవచ్ఛేదము.

**a-muck',** **(అమక్)** *adv.* 1) in a frenzy, తొందరగా; 2) in an uncontrolled and disorderly way, పిచ్చివాని వలె.

**a-m'ulet,** **(అమ్యులెట్)** *n.* a charm against evils and witchcraft, రక్ష, తాయెతు.

**a-muse',** ★★ **(అమ్యూజ్)** *vt.* 1) to entertain or divert, వినోదము కలుగజేయు; 2) somebody give something enjoyable, ఉల్లాసపరచు; 3) please, divert or interesting to do, నవ్వుపుట్టించు; 4) make someone laugh or smile, నవ్వించు, ఆనందింపజేయు.

*synonyms* : absorb, delight, recreate.
*antonyms* : bore, repel.

**a-muse'ment,** ★ **(అమ్యూజ్‌మెంట్)** *n.* 1) pleasure, వినోదము; 2) mirth, ఉల్లాసము; 3) passtime, క్రీడ; 4) sport, ఆట; 5) the state of being amused, సంతోషము.

**a-musing,** ★ **(అమ్యూజింగ్)** *a.* 1) exciting laughter, వినోదకరమైన; 2) causing somebody to smile or laugh or be amused often in a subdued way, నవ్వు పుట్టించెడు.

**a-mu'sive,** **(అమ్యూజివ్)** *a.* recreational, వినోదకరమైన.

**an,** ★★★ **(యాన్)** *ind. art.* 1) one, ఒక; 2) any, ఏదైనా.

**anab'olism,** **(యానబాలిజ్మ్)** *(bio), n.* chemical building up of complex substances in living matter (opposite to catabolism), జీవధాతు నిర్మాణ రసాయనిక పరిమాణము.

**an-ach'ronism,** **(అన్యాక్రోనిజ్మ్)** *n.* a thing belonging to a period other than the one in which it exists.ఒక కాలమందు జరిగిన సంగతికి పొరపాటున మఱియొక కాలమును ఆరోపించి చెప్పుట, కాలవిరోధము

**anaclast'ics,** **(యంనాక్లాస్టిక్స్)** *(phy.) n.* the systemic study of refractive properties of light and some substances, రశ్మిశాస్త్రము.

**anaem'ia,** **(అనీమియా)** *n.* a shortage of red blood cells or haemoglobin in the blood causing tiredness, రక్తహీనత.

**an-ae'mic,** **(అనీమిక్)** *a.* suffering from anaemia or shortage of blood, రక్తశూన్యమైన, పాండురోగము గల.

**anaesthe'sia,** **(యానస్థీజియా)** *(med.) n.* 1) loosing feeling of pain, బాధ తెలియన స్థితి; 2) loss of feeling, నిర్వేదము, చైతన్యరాహిత్యము; 3) insensibility, స్పర్శలేకపోవడం.

**an'aes-thet'ic,** **(యానస్థటిక్)** *a. & n.* 1) loosing feeling of pain, నొప్పితెలియకుండ జేసెడు; 2) a drug used to make loss of consciousness, స్మృతి తప్పించెడు మందు.

**anagram,** **(యానగ్రామ్)** *n.* a word or phrase formed from another by transposing or rearranging the letters. (Eg.:) lived--devil, etc, తడపేరు, శబ్దవ్యతిక్రమము, "ఒక శబ్దములో ఉండే అక్షరములను, వెనకముందులుగా ఉంచడంచేత పుట్టే మఱియొక శబ్దము" ఉదా॥ వికటకవి.

**analep'tic,** **(యానాలెప్టిక్)** *a.* 1) resorting vigour, బలవర్ధకమయిన; 2) resorting to consciousness, స్మృతి తెచ్చు.

**analges'ic,** **(యానాలజిసిక్)** *n.* a drug used to relieve pain, బాధానాశక ఔషధము.

**a-na'logical,** **(ఎనలాజికల్)** *a.* relating to or working by names of analogy, సాదృశ్యముగల.

**an'a'logize,** **(అనాలగైజ్)** *vt.* to compare two things that are similar in some respects in order to explain something or to support an argument, సాదృశ్యముచూపు.

**an-a'logous,** **(అన్యాలగస్)** *a.* similar in some respects allowing an analogy to be grown, సాదృశ్యమైన.

**a'nalogue,** **(యానలాగ్)** *n.* a person or thing that is like or comparable to another, సాదృశ్యము.

**a-na'logy,** ⋆ **(అన్యాలజీ)** *n.* 1) similarity, a way of explaining something by comparing it to something else, సాదృశ్యము, పోలిక; 2) a partial similarity, కొంతపోలిక.

**a-na'lysable,** **(అన్యాలిసబుల్)** *a.* that which can be divided, విభజింపదగిన.

**a-nal'yse,** ⋆⋆⋆ **(అన్యాలైజ్)** *vt.* 1) examine something in detail so as to explain it or to find out its structure or composition, విభజించు; 2) to resolve to or separate a thing into its element or component parts, విశ్లేషీకరించు.

*synonyms* : break down, interpret, investigate.
*antonyms* : synthesis.

**a-nal'ysis,** **(అన్యాలిసిస్)** *n.*1) a detailed examinaiton of the elements or structure of something, విశ్లేషణ; 2) the action or process of analysing, విశ్లేషణ, analysis of sentences = వాక్య విభజనము. organic analysis కారిక విభజనము. physical analysis = భౌతిక విభజనము. qualitative a. = గుణాత్మక విశ్లేషణ. quantitative analysis = పరిమాణాత్మక విశ్లేషణ.

**an'alyst,** ⋆⋆ **(యానలిస్ట్)** *n.* person who carries out analysis, విశ్లేషకుడు

**an'alytic,** ⋆ **(యానలిటిక్)** *a.* having to do with analysis, విశ్లేషించెడు.

**an'a-lyt'ical,** ⋆ **(యానలిటికల్)** *a.* having to do with analysis, విశ్లేషణాత్మక.

**analyse, an'alyze,** **(యనలైజ్)** *vi.* breakdown into components to find out what something is made up of by identifying its constituent parts, విభజించు.

**an'amnes'is,** **(యనామ్నెసిస్)** *n.* the medical or psychiatric history of a patient especially in the patient's own words, స్మరణశక్తి.

**an'amnes'tic,** **(యనామ్నెస్టిక్)** *a.* showing a secondary immunological response to an antigen at sometime after initial immunization, స్మరణశక్తిగల.

**a-na'nas,** **(అనానస్)** *n.* pine apple, అనాసపండు.

**a-na'rc'hic,** **(అనార్కెయిక్)** *a.* showing no respect for established laws, rules, institution or authority, lack of organization or control, అరాచకమైన.

**an'apaest,** **(యనాపేయిస్ట్)** *n.* 1) a foot of two short or unstressed syllables followed by a long or stressed syllable, సగణము; 2) a dactyl reversed, భగణమునకు వ్యతిరేకము.

**an'a-paes'tic,** **(యానాపీస్టిక్)** *a.* having a anapeaests, సగణములుగల.

**anaphrodisiac,** **(అనాఫ్రొడిజాయిక్)** *a.* & n. tending to diminish sexual desire, వీర్య క్షయకరము, ధాతుక్షయకరము, కామవాంఛ తగ్గిపోవు.

**anaphylax'is,** **(అనాఫిలాక్సెస్)** *n.* an increased susceptibility to injected foreign material protein or non protein brought about by a previous introduction of it, సద్యఃక్రియాకారకావస్థ.

**anap'oid,** **(అనపాయిడ్)** *a.* having a hole in the celebral bone, మస్తిష్కంయొక్క ఎముకలో ఉండే రంధ్రము.

**a-na'rchism,** **(యానార్కిజ్మ్)** *n.* a doctrine rejecting the need for a system of governance in society and proposes its abolition, అరాచకవాదము.

**a-na'rchist,** **(యానార్కిస్ట్)** *n.* somebody who tries to overthrow a society's formal system of government or behaving in a generally lawless manner and encourages others to do the same, రాజును ధిక్కరించువాడు.

**an'archy,** **(యానార్కీ)** *n.* the absence of any formed system of government in a society, రాజులేని పాలనము, అరాజకము.

**an'astates,** **(యానాస్టేట్స్)** *n.* the various enzymes and other substances that mix in the digestion of food, జీర్ణప్రక్రియలో కలిసే వివిధ ఉప ద్రవ్యములు.

**anasth'etic, Internal,** **(అనాస్తటిక్, ఇంటర్నల్)** *n.* an anaesthetic substance which produces insensibility in the whole body, మత్తుమందుతో శరీరాన్ని అచేతనము చేయుట.

**anasth'etic, local,** **(అనాస్థటిక్,లోకల్)** *n.* an anaesthetic substance which produces insensibility in only the relative part of the body, స్థానీయ చేతనా నాశనము.

**a-nath'ema,** **(అన్యాథమా)** *n.* curse, something that one hates, శపించు.

**a-nath'ematise,** **(అన్యాథమటైజ్)** *vt.* curse, condemn, శపించు.

**a-na'tom'ical,** **(అన్యాటమికల్)** *a.* fr. Anatomy, having to do with bodily structure or the study of it, శరీర నిర్మాణ శాస్త్రమునకు సంబంధించిన.

**a-nato'mist,** **(అన్యాటమిస్ట్)** *n.* a person who studied anatomy or skilled in anatomy, శరీరశాస్త్రజ్ఞుడు.

**a-nat'omize,** **(అన్యాటమైజ్)** *vt.* to dissect, to say open minutely of the body of a human being, animal or plant, శరీరమును ఛేదించి అందులోని భాగములను విశ్లేషించు.

**a-nat'omy,** **(అన్యాటమీ)** *n.* the scientific study of the bodily structure of a person, plant or animal learned by dissection, శరీర శాస్త్రము.

**ana'tropal,** **(యనాట్రోపల్)** *(bot.) a.* turned back, బోర్లపడిన.

**an-cestor,** ★★ **(యాన్‌సెస్టర్)** *n.* forefather, person from whom one is descended, పూర్వీకుడు.

**ancestor worship,** **(యాన్‌సెస్టర్ వర్షిప్)** great veneration for or worship of one's ancestors, as a characteristic of certain religions, పూర్వీకుల ఆరాధన, పితృదేవతారాధన.

**an'cestral,** **(యాన్‌సెస్టరల్)** *a.* 1) pert. to ancestors, పూర్వీకపు, పూర్వుల లేక పెద్దల సంబంధమైన; 2) having to do with or inherited from an ancestor or ancestors, పూర్వీకుల నుంచి వారసత్వముగా వచ్చిన వానికి సంబంధించిన.

**an'cestress,** **(యాన్‌సెస్ట్రస్)** *n.* a female ancestor, పూర్వీకురాలు.

**an'cestry',** **(యాన్‌సెస్ట్రీ)** *n.* 1) ancestors, పూర్వులు; 2) lineage, a person's ancestor or ethnic origins, వంశము.

**an-chor,** ★ **(యాన్కర్)** *n.* 1) heavy metal object used to moor a ship to the sea bottom, లంగరు; 2) –*vt.* moor with an anchor, లంగరు వేయు.

**an'chorage,** **(యాన్కరేజ్)** *n.* a place where ships may anchor safely, లంగరువేయు స్థలము.

**anchor arm,** **(యాన్కరామ్)** the part of a cantilever bridge between the shore and the pier, ఓడకు, తరమునకు మధ్యన ఉండు వంతెన.

**anchoret, an'chorite,** **(యాన్కరెట్,యాన్కరైట్)** *n.* hermit, a person who lives apart from others for religious reasons, సన్యాసి, వానప్రస్థుడు.

**anchorite,** **(యాన్కరైట్)** *n.* a person who lives alone in a solitary place for religious meditation, నిర్జనమైన స్థలములో తపస్సు చేయువాడు; 2) a hermit, ముని.

**anchoritic,** **(యాన్కరిటిక్)** *a.* 1) of an anchorite, మునికి సంబంధించిన; 2) like that of an anchorite, మునివలె.

**anchorless,** **(యాన్కర్‌లెస్)** *a.* drifting, తోలివేసెడి.

**anchorman,** **(యాన్కర్‌మన్)** *n, pl.* -men. 1) the last man to run or swim on a relay team, క్రీడలలో రిలే జట్టులో పరుగెత్తు చివరి వ్యక్తి; 2) (Radio and Television.) a person who coordinates a broadcast usually by commenting and introducing reports from correspondents, రేడియో, టెలివిజన్‌లలో కార్యక్రమ సంధానకర్త.

**anchorwoman,** **(యాన్కర్‌ఉమన్)** *n, pl.* -women. a female anchorman, క్రీడలలో రిలే జట్టులో పరుగెత్తు చివరి క్రీడాకారిణి, రేడియో, టెలివిజన్‌లలో కార్యక్రమసంధాన కర్త్రిణి.

**an'cient,** ★★★ **(యాన్షియంట్)** *a.* old, belonging to the very distant past, పురాతనపు, పూర్వకాలపు.

*synonyms* : antiquated, outmoded.
*antonyms* : modern, present.

**an'ciently, (యాన్షియంట్లీ)** *adv.* in very distant past, పూర్వకాలమందు.

**an'cients, (ఏన్షియంట్స్)** *n. pl.* ancestors or people belonging to very old times, పూర్వీకులు, పూర్వులు.

**anc'ile, (యాన్సిలి)** *(bot.), n.* 1) the shield, డాలు; 2) the armour, కవచము.

**an'cillary, (యాన్సిలరీ)** *n.* 1) servant maid, దాసి; 2) *-a.* providing support to the main activities of an organization, ఉపభాగ, సహాయక; 3) additional, అదనముగా చేరిన.

**anc'onical, (యాన్కానికల్)** *a.* relating or of the elbow, మోచేతికి సంబంధించిన.

**anc'ylum, (యాన్సిలమ్)** *n.* a kind or genus of hookworms, అటకలి, కొంకి పురుగులో ఒక రకము.

**and, ★★★ (అండ్)** *conj.* next, also, also of used to connect words, clauses or sentences, మఱియును, మఱియు.

**an'diron, (యాన్డిరాన్)** *n.* an iron bar to support the end of a log in a fire, a fire dog, ఇనుపపొయ్యి, (కుంపటి) క్రింద నుండే ఇనుపకమ్ములు.

**androc'yte, (యాండ్రొసైట్)** *n.* a cell that produces sperm in the males, వీర్యకణకారక రేణువు.

**androg'enesis, (యాండ్రొజెనిసిస్)** *(bot), n.* the fertilization that takes place in a flower which has only male sex cells, కేవలం పురుష కణములుగల పుష్పమందలి గర్భోత్పత్తి

**andro'gynous, (యాండ్రొజినస్)** *a.* having the characteristics of male and female in one individual, అర్ధనారీశ్వరాకృతి నున్న స్త్రీ పురుష ధర్మములు రెండునుగల.

**an'drom'eda, (యాన్డ్రొమెడా)** *(astro.), n.* a spiral galaxy in andromeda, visible to the naked eye, దేవయాని.

**an'ecdote, (యానక్డోట్)** *n.* a short entertaining story about a real incident or person, ముచ్చట, కథ.

**anelect'ric, (యనలక్ట్రిక్)** *a.* not having electricity or electrons, అవైద్యుతమైన.

**anemo'meter, (ఎనిమోమీటర్)** *n.* a wind gauge, వాయుశక్తిని కొలిచే యంత్రము.

**anemom'etry, (ఎనిమోమెట్రీ)** *n.* the scientific study of the process of measuring to force and direction of wind and its pressure. వాతవేగమితి.

**ane'mone, (అనేమని, అనెమోనీ)** *n.* a perennial flowing plant of the butter cup family, గాలిపువ్వు, రత్నభోగీ.

**anemoph'ily, (అనేమోఫిలి)** *n.* a plant species that is pollinated by the wind, వాయువాహిత రజోకణము.

**anemotrop'ism, (అనేమోట్రాఫిజ్మ్)** *n.* the decrease of pressure as the increase in pressure takes place images or in wind, అనువాయుకుంచనము.

**a-nent', (యానెన్ట్)** *prep.* 1) regard to concerning about, గురించి; 2) in a line with, సమానముగా; 3) against, వ్యతిరేకముగా; 4) towards, వైపు.

**anent'erous, (యానెంటరాస్)** *a.* not having the alimentary canal or duct, అన్నవాహికలేని.

**an'eurism, (ఎన్యూరిజ్మ్)** *n. & a.* a disease caused by formation of a fluid filled sac when the wall of an artery abnormally dilates. శుద్ధరక్తనాళము ఉబ్బి నెత్తురు గూడు కట్టుటచే కలిగే రోగము.

**a'new', (ఎన్యూ)** *adv.* afresh, in a new or different way, క్రొత్తగా, మరల, తిరిగి.

**an'gel, ★★ (ఏన్జెల్)** *n.* a celestial being, a spiritual being acting as an attendant or messenger of God pictured as being of human form with wings, దేవదూత.

**an'gel'ic, an'gel-ical, (ఏన్జలిక్, ఏన్జలికల్)** *a.* pertaining to angels, having to do with angels, దేవతా సంబంధమైన

*synonyms* : celestial, divine, heavenly.
*antonyms* : devilish, fiendish.

**angelology, (ఏన్జలాలజీ)** *n.* the branch of theology that deals with angels, దేవదూతల శాస్త్రము.

**an'ger, (యాన్గర్)** *n.* a strong feeling of extreme displeasure, కోపము.

*synonyms* : bitterness, fury, rage.
*antonyms* : appeasement, pleasure.

**an'gerly, (యాన్గర్లీ)** *adv.* in an angry mood, కోపముగా.

**angina, (యాన్గినా)** *n.* severe pain in the chest caused by an inadequate supply of blood to the heart, గొంతుకలోని పుండు, ఛాతీనొప్పి.

**angio'blast, (యాన్జియోబ్లాస్ట్)** *(bio.), n.* a cell of blood vessel constitution, రక్తవాహికా నిర్మాణ కణము.

**angiol'ogy, (యాన్జియాలజీ)** *n.* the dealing with the study of flow of blood in the body, రక్త ప్రసారశాస్త్రము.

**an'g'iosperm, (యాన్జియోస్పెర్మ్)** *n.* one of the main divisions of flowering plants in which the seeds are in a closed ovary, సకోశ బీజము; అవేష్టిత బీజము.

**angius'pectoris, (యాన్జ్విస్పొక్టొరిస్)** *n.* a severe heartache, గుండె నొప్పి, గుండె మండుట.

**angle,** ★★★ **(యాన్గిల్)** *n.* 1) the space between two lines or surfaces that meet, corner, మూల, కోణము; 2) fish - hook, fish with a rod and like, చేపలు పట్టు గాలము; 3) -*vt.* fish with an angle, గాలముతో చేపలు పట్టు.

**angled, (యాన్గిల్డ్)** *a.* 1) having an angle or angles, కోణములు గల; 2) placed at angles with each other, ఒకదానికొకటి కోణము చేయు.

**an'gler, (యాన్గ్లర్)** *n.* fisherman, చేపలు పట్టువాడు.

**an'glican, (యాన్గ్లికన్)** *n.* relating to the church of England or any church associated with it, అంగ్రేజి, ఇంగ్లిషువారి చర్చికి చెందిన.

**an'glicicm, (యాన్గ్లిసిస్మ్)** *n.* 1) English principles, ఆంగ్లభాషీయము; 2) an English idiom or peculiarity, జాతీయము.

**an-glicize, (యాన్గ్లిసైజ్)** *vt.* make English in form or character, అంగ్రేజిచేయు.

**an'gling, (యాన్గ్లింగ్)** *n.* to catch fish by a hook, గాలముతో చేపలు పట్టుట.

**anglo, (యాన్గ్లో)** *a.* English or British, అంగ్రేజీ సంబంధమైన.

**anglo-Indian, (యాన్గ్లో-ఇండియన్)** 1) *n.* of British descent or birth but having lived long in India, భారతదేశంలో చాలాకాలంగా నివసిస్తున్న ఇంగ్లీషు సంతతివాడు 2) (adj) having to do with both Britain and India. ఇంగ్లీషు భారతదేశమునకు సంబంధించినది.

**anglo-saxon, (యాన్గ్లోశాక్షన్)** *n.* a Germanic inhabitant of England between the 5th century and Norman conquest, ఇంగ్లాండ్‌లో నివాసం ఏర్పరచుకున్న జర్మనీ దేశస్తుడు.

**an'grily, (యాన్గ్రిలీ)** *adv.* with feeling of angry, కోపముతో.

**an'gry,** ★★★ **(యాన్గ్రీ)** *a.* displeased, feeling or showing anger, కోపముగల, కోపముగానున్న.

**an'guish, (యాన్గ్విష్)** *n.* agony, severe physical or mental pain or suffering, అతివేదన, బాధ.

**an'gular, (యాన్గ్యులర్)** *a.* 1) having angles or sharp corners, కోణమువంటి; 2) lean and bony, సన్నగా ఎముకలు బయటపడి ఉండు.

**an-hela-tion, (యాన్హిలేషన్)** *n.* shortness of breath or difficult breathing, శ్వాస కఠినముగా వచ్చుట.

**an-hy'dride, (యాన్హైడ్రైడ్)** *n.* a compound representing in its composition and acid minus water, నిర్జలీకరణము చెందిన.

**an hy'drite, (యాన్హైడ్రైట్)** *n.* a mineral, without water, నీరులేని ఖనిజం

**anhy'drous, (యాన్హౌడ్రాన్)** *a.* free from water, అనార్ద్రము/ నీరు లేకపోవుట.

**an'icut, (యానికట్)** *n.* dam, a bund constructed across a river, ఆనకట్ట.

**an'il, (యానిల్)** *n.* indigo, plant or dye, నీలిమందు చెట్టు. లేదా అద్దకం

**anile, (యనైల్)** *a.* 1) old-womanish, ముసలిదాని; 2) suitable for a weak or doting old woman, నీరసంగా ఉండే ముసలి స్త్రీకి సరిపోవు.

**anima, (యంనీమా)** *n, pl.* -mae. (Latin.) 1) life, జీవము; 2) soul, ఆత్మ.

**an'imadver'sion, (యానిమాడ్వర్షన్)** *n.* 1) not having confidence, విశ్వాసరాహిత్యము; 2) finding faults, ఛిద్రాన్వేషణ; 3) speak out against, criticise, దోషారోపణ.

**an'-i-mad-vert', (యానిమాడ్వర్ట్)** *vt.* 1) to comment critically, ఆక్షేపించు; 2) to scold, నిందించు. 3) to take note, తప్పుపట్టు; 4) to condemn, ఖండించు; 5) express censure, చీవాట్లుపెట్టు.

**ani'mal,** ★★★ **(యానిమల్)** *n.* 1) living being, జంతువు; 2) beast, మృగము, పశువు; 3) -*a.* having to do with animals, a living organism that can move about of its own accord, జంతు సంబంధమైన.

| Animal | Male | Female | Young |
|---|---|---|---|
| Bear | Boar | Sow | Cub |
| Cat | Tom | Queen | Kitten |
| Cattle | Bull | Cow | Calf |
| Chicken | Rooster | Hen | Chick |
| Deer | Buck | Doe | Fawn |
| Dog | Dog | Bitch | Pup |
| Duck | Drake | Duck | Duck-ling |
| Elephant | Bull | Cow | Calf |
| Fox | Dog | Vixen | Cub |
| Goose | Gander | Goose | Gosling |
| Horse | Stallion | Mare | Foal |
| Lion | Lion | Lioness | Cub |
| Pig | Boar | Sow | Piglet |
| Sheep | Ram | Ewe | Lamb |
| Swan | Cob | Pen | Cygnet |

**an'i-mal'cule, (యానిమల్క్యూల్)** *n.* a living thing which cannot be seen with naked eye, కంటికి కనపడని చిన్నప్రాణి.

**an'imalism, (యానిమలిజ్మ్)** *n.* 1) behaviour that is typical of animals, మృగప్రాయత్వము; 2) the theory that human beings are driven by appetites, rather than spiritual needs, మనుష్యులు, జంతువుల వంటి లక్షణము కలవారు అనే సిద్ధాంతము.

**an'imate,** (యానిమేట్) *vt.* 1) to make somebody, ప్రాణమిచ్చు; 2) *-a.* full of liveliness or activity, చేతనమైన; 3) living, having life or something lively, ప్రాణముగల.

**an'i-ma-tion,** (యానిమేషన్) *n.* 1) liveliness or vigour life, సజీవత్వము; 2) liveliness, ఉత్సాహము.

**an'imism,** (యానిమిజ్మ్) *n.* the belief that things in nature of trees, mountains and the sky have souls or consciousness, ప్రతి జీవములోను ఆత్మ ఉన్నదను మతము.

**an'i-mos'ity,** (యానిమాసిటి) *n.*1) enmity, పగ; 2) hatred or strong dislike, శత్రుత్వము.

**an'ise,** (యానిస్) *n.* an aromatic mediterranean plant with liquorice flavoured seeds, సోపుచెట్టు, సోపు గింజలు.

**an'iseed,** (యానిసీడ్) *n.* the seeds of the plant arise, used as a flavouring, సోపు గింజలు.

**anisole,** (యానిసోల్) *n.* a compound used in perfumery and as a solvent, సుగంధ తైలాల పరిశ్రమలో వాడు సంయోగ పదార్థము.

**ankh,** (యాన్క్) (*pl.* ankhs) *n.* a symbol consisting of a cross with a loop for the top extension and a short cross bar, used in ancient Egypt to signify life, ప్రాచీన ఈజిప్టు దేశములో పైన ఉచ్చుతో పాటు పెంచుటకుగాను చిన్న పుల్ల ఉండి జీవమును సూచించు చిహ్నము.

**ankle,** ★★ (యాన్కిల్) *n.* the joint connecting the foot with leg, కాలియొక్క చీలమండ.

**an'klet,** (యాన్క్లెట్) *n.* a chain or band worn round the ankle. అందె మొదలగు పాదభూషణము.

**ankylose,** (యాన్కిలోజ్) -losed, -losing. *vi.* (of joints) to become stiff, కీళ్లు బిగపట్టుకొనిపోవు, 2) undergo ankylosis, ఎముకలు కలిసిపోవు.

**ankylosis,** (యాన్కిలోసిస్) *n.* 1) a joining together of bones as a result of disease, injury or corrective surgery, జబ్బు, దెబ్బ, శస్త్ర చికిత్సలచే ఎముకలు కలసిపోయి పెరుగు; 2) stiffness of a joint caused by this, కీళ్లు బిగపట్టుకొనిపోవు.

**anlace,** (యానలైజ్) *n.* a kind of medieval dagger resembling a heavy knife, broad at the hilt and tapering to a point, మధ్యయుగాలనాటి ఒకరకమైన పిడిబాకు.

**an-na,** (యానా) *n.* a coin used formerly in the Indian sub continent, worth one sixteenth of a rupee, అణా.

**an'nalise,** (యాన్లైజ్) *vt.* to write a chronicle of, ఇతిహాస వృత్తాంతములు వ్రాయుట.

**an'nalist,** (యానలిస్ట్) *n.* a chronicler, చరిత్రకారుడు.

**annals,** (యనాల్స్) *n.pl.* history, record of events arranged chronologically by year, చరిత్రము.

**an'neal,** (యనీల్) *vt.* to subject an alloy, metal or glass to a process of heating and slow cooling to make it tougher and less brittle, గాజునుగాని, లోహమునుగాని కాల్చి నెమ్మదిగా చల్లార్చి పదును ఇచ్చు,

**an-nex',** (యనెక్స్) *vt.* 1) to attach, చేర్చు, జంటచేయు; 2) to take over territory and incorporate it into another political entity, లోబఱచుకొను; eg. a country or state, 3) add something to something, కలుపుకొను.

**an'nex-a'tion,** (యనక్జేషన్) *n.* 1) something that has been added to a larger whole, చేర్చుకొనుట; 2) the addition of something to a larger whole, కలుపుకొనుట.

**an-ni'hi-late,** (యానిహిలేట్) *vt.* destroy something, completely so that it ceases to exist, నాశనముచేయు.

*synonyms* : abolish, eliminate, wipe out.
*antonyms* : create, enliven.

**an-ni'hila'tion,** (యనిహిలేషన్) *n.* complete destruction. of something, పూర్తి నాశనము, నిర్మూలనము.

**annihilationism,** (యానిహిలేషనిజ్మ్) *n.* the doctrine that the wicked are totally destroyed in both body and soul after death, మరణించిన తరువాత దుష్టులు భౌతికముగాను, ఆత్మయుతంగాను నశించెదరు అను సిద్ధాంతము.

**annihilative,** (యానిహిలేటివ్) *a.* such as to annihilate, నాశనము కాదగిన.

**annihilator,** (యానిహిలేటర్) *n.* a person or thing that annihilates, నాశనము చేయువాడు.

**an'ni-ver'sary,** ★★ (యానివర్సరీ) *a.* 1) annual, సాంవత్సరికమైన; 2) *-n.* annual observation of a past event, వార్షిక ఉత్సవము; 3) return of any notable day, annual observation of a past event, సాంవత్సరికము.

**An'no Domini,** (యానోడొమిని) *(A.D.)* –in the year of Lord, ప్రభువగు ఏసుక్రీస్తు యొక్క సంవత్సరములో, క్రీస్తు శకము.

**An'no Mundi,** (యానోముండి) in the year of the creation, సృష్టి యొక్క సంవత్సరములో,

**an'notate,** (యానోటేట్) *vt.* comment on, to add critical or explanatory notes to a text, వ్యాఖ్యానముచేయు.

**an'no-tation,** (యానోటేషన్) *n.* commentary, the adding of explanatory or critical notes to a text, వ్యాఖ్యానము, టీక.

**an'no-ta'tor,** **(యానోటేటర్)** *n.* commentator, one who adds a critical explanatory notes to a text, వ్యాఖ్యానకర్త.

**an-nounce',** ★★★ **(అనౌన్స్)** *vt.* 1) proclaim, చాటించు, ప్రకటించు; 2) communicate, to tell or declare or report something publicly, తెలియజేయు.

*synonyms* : disclose, notify, reveal.
*antonyms* : conceal, suppress.

**an-nounce'ment,** ★★★ **(అనౌన్స్‌మెంట్)** *n.* 1) proclamation, చాటింపు, ప్రకటన; 2) communication, a public statement giving people information or news or the making of a statement, తెలియజేయుట.

**an-noy',** ★★ **(అనాయ్)** *vt.* 1) vex, trouble, తొందర చేయు; 2) to make somebody feel impatient or angry, చిరాకు కలిగించు.

*synonyms* : bother, displease, irritate.
*antonyms* : gratify, please.

**an-noy'ance,** ★ **(అనాయన్స్)** *n.* 1) vexation, trouble, తొందర; 2) feelings of mild anger and impatience, చిరాకు.

**an-nual,** **(యాన్యుఅల్)** *n.* yearly. [L. *annus*, year.] happening once a year, ప్రతి సంవత్సరము వచ్చెడు, ఏటేటా జరిగెడు.

**an'nually,** **(యాన్యుఅలీ)** *adv.* 1) every year or once a year, ప్రతి సంవత్సరము; 2) yearly, ఏటేటా.

**an-nu'itant,** **(యాన్యుటెంట్)** *n.* somebody who is entitled to receive an annuity or some money from a rich man for his maintenance, ప్రతి సంవత్సరము ఇంత అని భత్యము తీసుకొనువాడు.

**an-nu'ity,** **(అన్యూటి)** *n.* 1) annual allowance, వార్షిక పారితోషికం; 2) an amount of money paid to somebody yearly or at some other regular interval, ఏటేటా దొరికే ద్రవ్యము.

**an-nul',** ★★★ **(అన్యుల్)** *vt.* 1) cancel, కొట్టివేయు; 2) to rander a legal document or agreement invalid, రద్దుచేయు.

*synonyms* : invalidate, nullify.
*antonyms* : enect, restore.

**an'nular,** **(అన్యులర్)** *n.* shaped like or forming a ring, వలయాకారమైన.

**annular eclipse,** **(అన్యులర్ ఇక్లిప్స్)** 1) an eclipse of the sun in which the moon covers the sun incompletely, పాక్షిక గ్రహణము; 2) leaving a narrow uneclipsed ring (annulus) which surrounds the dark moon, ఉంగరాకార గ్రహణము.

**an'nulate,** **(యాన్యులేట్)** *a.* with ring shaped parts or consisting of rings, చక్రాకారముగా ఏర్పడిన.

**an'nulation,** **(యాన్యులేషన్)** *n.* the formation of rings or ring shaped parts, చక్రాకారము.

**an'nulet,** **(యాన్యులెట్)** *n.* a ring shaped moulding round a column, చిన్న చక్రము.

**an-nul'ment,** **(యాన్యుల్‌మెంట్)** *n.* cancellation, the process of or result of making a legal document or agreement void or invalid, కొట్టివేయుట, రద్దుచేయుట.

**annulus,** **(యాన్యులస్)** *n, pl.* -li , -luses. 1) a ring like part, band, or space, such as that on the stem of certain mushrooms,ఉంగరము వంటి పట్టీ; 2) (Geometry.) the region between two concentric circles, రెండు ఏకకేంద్ర వృత్తముల మధ్య గల స్థలము.

**an-nuncia'te,** **(యానన్షియేట్)** *vt.* to announce or proclaim something, ప్రకటించు.

**an-nuncia'tion,** **(యనన్షియేషన్)** *n.* announcement, the announcing of something or an announcement, ప్రకటన, చాటింపు.

**annusmirabilis,** **(యానస్మిరబిలిస్)** *pl.* anni mirabiles, year of marvels, wonderful year, అద్భుతములు జరుగు సంవత్సరము.

**an'ode,** **(యానోడ్)** *n.* 1) the negative terminal of a battery, ధనధ్రువము; 2) the position of electrode in an electrolytic cell, ఉద్గామి మార్గము.

**an'odyne,** **(యనాడయిన్)** *n.* a medicine that brings relief from pain or discomfort, నొప్పిని ఉపశమనముచేసెడు ఔషధము.

**a-noint',** **(అనయన్ట్)** *vt.* 1) rub over with oil, నూనె చమురు లేక అంటు, అభ్యంజనము చేయించు; 2) to rub oil or ointment on a part of somebody's body as part of a religious ceremony, నూనె పూసి ఆశీర్వదించు. (క్రైస్తవ మతములో ఒక క్రియ)

**an-oint'ment,** **(యాన్ఆయింట్‌మెంట్)** *n.* the act of rubbing oil on a part of somebody as part of a religious ceremony, అభ్యంగనము, తలంటు, అభిషేకము.

**a-nom'alous,** **(అనామలస్)** *a.* 1) strange and difficult to identify or classify, విపరీతమైన; 2) deviating from the norm or from what people expect, సూత్రబద్ధముగా ఉండని.

**a-nom'aly,** **(అనామలి)** *n.* something that deviates from the norm or from expectation, విపరీతము.

**a-non',** **(అనన్)** *adv.* 1) in a short while, at once,తక్షణము; 2) again, తిరిగి; 3) Ever & anon = అప్పుడప్పుడు, మళ్ళీ మళ్ళీ; 4) often, తఱుచుగా; 5) at an unspecified future time, ఎప్పుడో.

**a-n'onym, a-n'onymity, (యానానిమ్, యానానిమిటి)** *n.* 1) unnamed, నామరహితము; 2) an author whose name is not known or not given, గుప్తనామము.

**an-on'ymous, (యానానిమస్)** *a.* 1) nameless, (వ్రాసినవాని) పేరులేని; 2) whose name is not known or not given, అనామధేయమైన.

**an'orexy, (యానారెక్సీ)** *n.* not having any appetite. ఆకలిలేకుండుట.

**anorganic bone, (యనార్గానిక్‌బోన్)** animal bone treated with an organic solvent, for use in bone repair, ఎముకలను బాగు చేయుటలో ఉపయోగించు సేంద్రియ ద్రావణితో శుద్ధిచేసిన జంతు ఎముక.

**an-oth'er, ★★★ (అనదర్)** *a.* 1) one more, మరియొక, ఇంకొక; 2) different, వేరొక; 3) *-n.* someoneelse, an additional, మరియొకడు, వేరొకడు.

**an'serine, (యాన్‌సరైన్)** *a.* 1) silly, బుద్ధిలేని; 2) of or like a goose, బాతువంటి.

**an'swer, ★★★ (ఆన్సర్)** *n.* 1) response to a question, reply, ఉత్తరము, జవాబు; 2) *-vt. & vi.* to reply to, something written or spoken ,ప్రత్యుత్తరము చెప్పు, జవాబు చెప్పు; 3) suit, పలుకు, సరిపడు, తగియుండు.

**answerability, (ఆన్సరబిలిటి)** *n.* 1) responsibility, జవాబు చెప్పవలసిన బాధ్యత; 2) the state or quality of being answerable, జవాబు చెప్పవలసిన స్థితి.

**an'swerable, (ఆన్సరబుల్)** *a.* responsible for something or obliged to explain somebody's action to somebody, పూచీగల, జవాబు చెప్పవలసిన.

**an'swerably, (ఆన్సర్‌బ్లీ)** *adv.* in a state of giving answer, పూచీగా.

**answerless, (ఆన్సర్‌లెస్)** *a.* 1) without an answer, సమాధానము రాని, లేని; 2) unanswerable, సమాధానము ఇవ్వలేని.

**ant, (యాన్ట్)** *n.* 1) an insect that lives in complex well organized colonies, చీమ;2) White ant = చెదపురుగు.

**ant, ★ (అన్ట్)** *suffix.* performing a particular action. ఒక ప్రత్యేక పనిచేయు, Eg. disiccant etc;

**antac'id, (యాన్టాసిడ్)** *a, n.* preventing, counter acting or neutralizing acidity especially in the stomach, పులుపును విఱుచు మందు, విఱుగుడు.

**an-tag'onism,(యాన్టాగనిజ్మ్)** *n.*1) opposition, వైరము; 2) hostility or hatred causing opposition and ill will, విరోధము.

**an-tag'o-nist, (యాన్టాగనిస్ట్)** *n.* opponent, వైరి, విరోధి, ఎదిరి.

**an-tag'o-nis'tic, (యాన్టాగనిస్టిక్)** *a.* 1) opposite, వైరముగల; 2) showing or expressing hostility, విరోధమైన.

**an'tag'o-nis'tically, (యాన్టా గనిస్టికలీ)** *adv.* in a manner showing or expressing hostility, విరోధముగా.

**antalkali, (యాన్టాల్కలి)** *n, pl.* -lis or -lies. anything that counteracts the action of an alkali, especially within the body, శరీరంలో క్షారధర్మాలకు విరుద్ధ పదార్థము.

**antarctic, (అంటార్క్‌టిక్)** *a.* at, around, or near the south pole, of the south polar region, అంటార్క్టికా లేక దక్షిణ ధృవ ప్రాంతానికి సంబంధించిన.

**ant-arctica, (అంటార్క్టికా)** *a. n.* the region lying south of the Antarctic circle, అంటార్క్టికా లేక దక్షిణ ధృవ ప్రాంతం.

**an'te, (యాంటి)** *prefix.* 1) before, ముందరి; 2) in front, ముందు భాగమున.

**ant-eater, (యాంట్-యీటర్)** *n.* a long snouted mammal that has no teeth and eats ants and white ants, చీమలను తినే ఒక జంతువు, పిపీలికా భక్షిణి.

**antecede, (యాంటిసీడె)** *vt.* to precede something in time or order, మరియొక దానికి ముందుగా వచ్చు.

**an'te-ced'ence, (యాంటిసిడెన్స్)** *n.* an earlier position in time, order, or importance, మరియొక దానికి పూర్వమై యుండుట.

**an'te-ced'ent, (యాన్టిసిడెంట్)** *a.* 1) preceeding, మరియొకదానికి ముందున్న, *-n.* మరి యొక దానికి ముందున్నది; 2) a–s, *pl.* somebody's history of the events or circumstances in somebody's past, ఒకని యొక్క నడవడి మొదలైన పూర్వచరిత్రము లేక చర్య,

*synonyms* : previous, preceeding.
*antonyms* : following, succeeding.

**an'te-cham'ber, an'te-room, (యాంటిఛాంబర్, యాన్టిరూమ్)** *n.* outer chamber, a small room leading into a larger main room often used as a waiting area, ముందరి గది.

**antecourt, (యాన్టికోర్టు)** *n.* a front or outer court, forecourt, ఇంటి ముందరి దొడ్డి.

**antecubital, (యాన్టిక్యూబిటల్)** *a.* situated at the front of the elbow, మోచేతి ముందరగా ఉన్న.

**an'te-date', (యాన్టిడేట్)** *vt.* put earlier date on something than its true or original date, ముందటితేది వేయు.

**an-te-di-lu-vial, (యాంటిడిల్యూవియల్)** *a.* in or from the time before the biblical flood, జలప్రళయమునకు మునుపటి.

**antehall, (యాంటిహాల్)** *n.* a smaller hall opening into a larger one, పెద్ద చావడికి ప్రక్కన ఉండు చిన్న చావడి.

**an'telope,** (యాంటిలోప్) *n.* a ruminant mammal with smooth brown or grey hair and unbranched horns native to Africa and South Western Asia, జింక, లేడి.

**an-te-lu'can,** (యాంటిలుకాన్) *a.* before the day break or sunrise, ఉదయమగుటకు ముందరి.

**an'te-me-rid'ian,** (యాంటిమెరిడియన్) *a.* relating to or taking place in the morning, మధ్యాహ్నమునకు పూర్వమైన.

**an'te-met'ic,** (యాంటిమెటిక్) *a.* that which stops vomiting, వమనమును కట్టించునదియైన.

**ante-mun'dane',** (యాంటముండేన్) *a.* of or before creation, సృష్టికి ముందరి.

**antenn'ae,** (యాంటినే) *n.* a thin movable sensory organ found in pairs on the heads of some organisms, including insects and crustaceans , broadcast aerial, కీటకముల నెత్తిపై జోడుగా కనిపించు, జ్ఞానేంద్రియములు అనబడు అవయవములు.

**antennif'erous,** (యాంటినీఫెరస్) *a.* (insects) having sense organs, జ్ఞానేంద్రియములు గల (కీటకములు)

**an'te-pe-nult'imate,** (యాంటిపెనల్టిమేట్) *a.* the third from last syllable in a word, తుద నుండి మూడవ, *-n* ఉపోత్తమాక్షరము.

**an-te'rior,** (యాంటిరియర్) *a.* in the front, or near the front of something, ముందరి, ఎదుటి.

**anterior'ity,** (యాంటిరియరిటి) *n.* of or before a certain time and place, సమయము లేక స్థానము, ముందర.

**anteroom,** (యాంటిరూమ్) *n.* a small room leading to a larger one,పెద్ద గదికి వెనక ఉండు చిన్న గది. a waiting room. సాధారణంగా కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవడానికి ఉపయోగిస్తారు.

*Synonyms : Artechamber, vistibule, folyer*

**anteroposterior,** (యాంటెరోపోస్టెరియర్) *a.* front and back, forward and backward, ముందు వెనుక, ముందుకు వెనుకకు.

**an-thel-mint'ic,** (యాంటిహెల్మింటిక్) *a.* able to reduce or eliminate parasitic worm population, కీటకములను నాశనముచేసెడు, లేక వెడలగొట్టెడు.

**an'them,** (యాన్థమ్) *n.* hymn, a song praising and declaring loyalty to something, కీర్తన, ధ్యానశ్లోకము.

**an'ther,** (యాన్థర్) *n.* a male flower part, the top part of the stamen that bears the pollen in pollen sacs, పువ్వు నడుమ నుండు జుంజుఋ లేక కింజల్కము.

**an'thesis,** (యాన్థిసిస్) *n.* 1) the opening of flower bud, పుష్ప వికసనము; 2) the period of time between the opening of a flower and the formation of the fruit, పుష్పము వికసించడానికి, కాయగా మారడానికి మధ్యగల కాలము.

**an'therif-erous,** (యాన్థెరిఫెరస్) *a.* born out of the pollen grains of a flower, పుష్పకింజల్కము యొక్క రజస్సు వలన ఉద్భవించిన.

**ant'hill,** (యాంట్‌హిల్) *n.* a mound of earth formed by ants or white ants during the construction of their nest, చీమలపుట్ట, చెదలపుట్ట.

**anthography,** (యాన్థోగ్రఫి) *n.* the botanical description of flowers, పుష్పముల వృక్షశాస్త్ర వర్ణన.

**an-thol'ogist,** (యాన్థాలజిస్ట్) *n.* one who collects books on poetry, నీతి పద్యముల పుస్తకములు ప్రోగుచేయువాడు.

**an-thology,** (యాన్థాలజీ) *n.* a collection of beautiful poems etc., a book that consists of essays, stories or poems by different writers, నీతి పద్యముల పుస్తకము.

**anthrax,** (యాన్థ్రాక్స్) *n, pl.* -thraces. an infectious, often fatal, disease of cattle, sheep, and other quadrupeds, దొమ్మ అను పశు రోగము.

**anthrop,** (యాన్థ్రాప్) 1) anthropological, ప్రాచీన మానవ సంబంధ; 2) anthropology, ప్రాచీన మానవ అధ్యయన శాస్త్రము.

**anthropic,** (యాన్థ్రోపిక్) *a.* having to do with man, human, ప్రాచీన మానవశాస్త్ర సంబంధ.

**anthropo-,** (యాన్థ్రపో) 1) man, మనుష్యుడు; 2) human being, మానవుడు, human.

**anthropocentrism,** (యాన్థ్రోపోసెంట్రిజమ్) *n.* a belief, doctrine or attitude in which the universe is regarded as centered about man, or in terms of man, మానవుడే విశ్వమునకంతటికిని కేంద్రస్థానమని భావించు సిద్ధాంతము.

**anthropogenesis,** (యాంథ్రోపొజెనిసిస్) *n.* the study of the origin and evolution of the human race, మానవజాతి పుట్టుక పరిణామము తెలుపు శాస్త్రము.

**an'thropoid,** (యాన్థ్రోపాయిడ్) *a. & n.* apes, physically resembling human beings or human parts, మనిషి ఆకారమున ఉన్న, జంతువు (కోతి).

**an'thro-pol'ogy,** (యాన్థ్రోపాలజీ) *n.* the study of human kind in all its aspects especially human culture and human development, మనుష్య వర్ణనశాస్త్రము.

**an'thropom'etry,** (యాన్థ్రోపోమెట్రి) *n.* the study of human body measurement, మానవశరీర మాన శాస్త్రము.

**an'thropomor'phism,**(యాన్థ్రోప్రోమార్ఫిజం) *n.* the attitude of human form, human characteristics or human behaviour to non human things such as gods in mythology and animals, భగవంతునికి మనుష్య రూపము ఆరోపించుట.

**an'thro-poph'agi', (యాన్థ్రోపోఫాగి)** *n.pl.* somebody who eats the flesh of other human beings, మనుష్య భక్షణ చేయువారు.

**anthropot'omy, (యాన్థ్రోపోటమీ)** *n.* study of human body and its structure, మానవ దేహశాస్త్రము.

**anti, (యాన్టి)** (*prefix*) opposed to something, విరుద్ధమైన.

**anti-administration, (యాన్టిఅడ్మినిస్ట్రేషన్)** *a.* opposed to the administrative branch of a government or its policies, ప్రభుత్వము, దాని శాఖల పరిపాలనకు విరుద్ధమైన.

**antiaircraft, (యాన్టిఎయిర్‌క్రాఫ్ట్)** *a.* 1) used in defence against enemy aircraft, విమాన నాశన; 2) *-n.* an antiaircraft gun, విమాన నాశక శతఘ్ని.

**anti-alcoholic, (యాన్టిఆల్కహోలిక్)** *a.* opposed to the manufacture, sale, or drinking of alcoholic beverages, మద్యం తయారీ, అమ్మకం, పానం నిషేధితమైన.

**anti-art, (యాన్టిఆర్ట్)** *n.* any form of art that rejects standard artistic or aesthetic concepts or values, కళా వైరుధ్యత.

**antibacterial, (యాన్టిబాక్టీరియల్)** *a.* 1) that destroys or inhibits the growth or action of bacteria, సూక్ష్మాంగ జీవి నిరోధక; 2) *-n.* an antibacterial substance or agent, సూక్ష్మాంగజీవి నాశక పదార్థము.

**antiballistic missile, (యాన్టిబాలిస్టిక్ మిసైల్)** *n.* a missile which is designed to intercept and destroy a ballistic missile, స్వయంచాలిత క్షిపణి నాశనకారి.

**an'tibilious, (యాంటిబిలియస్)** *a.* పైత్యహరమైన.

**antibody,★ (యాంటిబడి)** *n, pl.* -bodies. a protein substance produced in the blood or tissues of animals or man that destroys or weakens bacteria or neutralizes the poisons they produce, ప్రతి రక్షకము.

**an'tic, (యాంటిక్)** *a.* odd, ludicrously or amusingly strange and eccentric, వికారమైన.

**anticapitalism, (యాంటిక్యాపిటలిజ్మ్)** *n.* opposition to the principles of capitalism and to the institutions or practices based on them, పెట్టుబడిదారుని విధాన వ్యతిరేక, *n. & adj.* anticapitalist.

**an'ti-Christ, (యాంటిక్రైస్ట్)** *n.* any person opposing Christ or Christianity, క్రైస్తవునకు విరోధి.

**an'ti-Chris'tian, (యాంటిక్రిస్టియన్)** *a* any person or power opposed to Jesus Christ, క్రీస్తుమతమునకు విరోధమైన.

**an-tic'ipate, ★★ (యాంటిసిపేట్)** *vi.* 1) foresee, to imagine or consider something before it happens and make any necessary preparations or changes, ముందుగా తెలిసికొను; 2) expect, ఎదురుచూచు; 3) forestall, మరియొకనికంటె ముందుగా చేసివేయు.

**an-tic'i-pation, ★ (యాంటిసిపేషన్)** *n.* 1) expectation, ఎదురుచూచుట; 2) foresight, ముందుగా తెలిసికొనుట; 3) the feeling of looking forward usually excitedly or eagerly to something that is going to happen, మరియొకనికంటె ముందు చేసివేయుట.

**an-tic'ipative, (యాంటిసిపేటివ్)** *a.* expecting or looking forward to something, ఎదురుచూచెడు.

**an'tic'ipatory, (యాంటిసిపేటరీ)** *a.* experienced or done in the expectation of a future event, ఎదురుచూచెడు. **Eg :** aniticipatory bail.

**anticlastic, (యాంటిక్లాస్టిక్)** *a.* 1) having two opposite curvatures transverse to each other, అదృశ్యత, ముక్కలుకాని, రెండు వక్రతలు ఒకదానికి ఒకటి ఖండించుకొనే; 2) convex in length and concave in breadth, or vice versa, as a saddle, పొడవు వైపు కుంభాకారం, వెడల్పు వైపు పుటాకారంగా ఉండే.

**anti-clim'ax, (యాంటి క్లైమాక్స్)** *n.* an expected change in tone or subject matter from the highest minded serious or compelling to the trivial comic or dull, ప్రతిసారాలంకారము.

**anticorrosive, (యాంటికరాసివ్)** *n.* a substance or agent that prevents or counteracts corrosion, తినివేయుటకు నిరోధక పదార్థము.

**an'tidote, (యాంటిడోట్)** *n.* a substance that counteracts poison, విషమునకు విరుగుడు.

**antiestablishment, (యాంటిఎస్టాబ్లిష్‌మెంట్)** *a.* opposed to a country's political, social, and economic establishment, ప్రభుత్వ విరోధ, విధాన విరోధ.

**an-tifebrile, (యాంటిఫెబ్రైల్)** *a.* acting to reduce fever, antipyretic, జ్వరనాశకమైన.

**an'timon'ial, (యాంటిమోనియల్)** *a.* containing antimony, సౌవీర సంబంధమైన ఉప్పు.

**antimon'ic,** *n.* a salt containing antimony, మిశ్రమధాతువును కలిగిఉన్న లవణం.

**an-timony, (యాంటిమొని)** *n.* antimony is a silver white metal that breaks easily used especially in making alloys. వెండిలా తెల్లగా ఉండి మిశ్రమలోహాలను విడగొట్టడానికి ఉపయోగిస్తారు.

**antin'omy, (యాన్టినమి)** *n.* a contradiction between two laws, principles or authorities, తత్వవిరోధము.

**an-tip'athy,** **(యాన్టిపతి)** *n.* 1) dislike, విరోధము; 2) strongly negative feeling, వైరము.

*synonyms* : animosity, hate, repulsion.
*antonyms* : rapport, sympathy.

**antiperid'ric,** **(యాన్టిపెరిడ్రిక్)** *n & a.* preventing the periodic recurrence of symptoms or of a disease such as malaria, నియమితకాలంలో మరల తిరగబెట్టు వ్యాధి లక్షణం. **ఉదా :** మలేరియా.

**anti-period'ic,** **(యాంటిపీరియాడిక్)** *n.* something that prevents periodic recurrence of symptoms or of a disease such as malaria, మలేరియా వంటి వ్యాధులను నివారించునది.

**anti-petalous,** **(యాన్టిపెటలస్)** *a.* opposite a petal, పుష్పపత్రములకు ముందు భాగమున వీర్యకోశములుగల.

**anti-pharm'ic,** **(యాంటిఫార్మిక్)** *n.* something that removes the toxic substance or poison from some other thing, విషహరము.

**antiphlogistic,** **(యాంటిఫ్లొజిస్టిక్)** *a. & n.* 1) acting against heat or inflammation, శరీరములోని వేడిని అణచే; 2) a medicine to ally inflammation - శరీరములోని వేడిని అణచే మందు.

**antiphrasis,** **(యాంటిఫ్రాసిస్)** *n.* the conscious use of words in a sense opposite to their meaning, వాటి అసలు అర్థానికి విరుద్ధముగా మాటలను జాగ్రత్తగా ఉపయోగించు.

**an-tipode,** **(యాన్టిపోడ్)** *n.* one living on the opposite side of the globe, an exact or diametrically opposite to place or person living there, భూగోళముపైని ఎదురుగా ఉండు క్రింది ప్రదేశమునందు ఉండేవాడు.

**an'tipodal,** **(యాన్టిపోడల్)** *a.* used to describe a point at the opposite end of the diameter of a sphere to another point, భూగోళముపైన ఎదురుగా ఉండు క్రింది ప్రదేశమునకు సంబంధించిన.

**an-tip'odes,** **(యాన్టిపొడిజ్)** *n. pl.* of antipode, on opposite sides పొద విరుద్ధ, వ్యతిరేక వర్గములతో.

**anti-prurit'ic,** **(యాన్టిప్రూరిటిక్)** *n.* a substance that reduces itchiness , దురదను పోగొట్టునది.

**antipu'trefactive,** **(యాన్టిప్యూటెరిఫాక్టివ్)** *n.* a substance that stops something from petrification - కుళ్లకుండా జేసెదు వస్తువు, పూతి నాశకము.

**anti-pyret'ic,** **(యాన్టిపైరెటిక్)** *a.* counteracting fever, జ్వరనాశకము.

**an'ti-qua'rian,** **(యాంటిక్వేరియన్)** *a.* dealing with or relating to antiques or antiquities, specially rare and old books పూర్వకాల సంబంధమైన -*n.* పురాతన చరిత్ర విచారకుడు.

**an-tiquary,** **(యాంటిక్వేరీ)** = *n.* antiquarian పురావస్తు శాస్త్రజ్ఞుడు, a collector, scholar, or seller of antiques or antiquities, వస్తుసేకర్త లేక వస్తువులు అమ్మువాడు.

**an'tiquate,** **(యాన్టిక్వేట్)** *vt.* make old or obsolete , ప్రాతదిగాచేయు.

**an'ti-qua'ted,** **(యాన్టిక్వేటెడ్)** *a.* old, extremely out of date, ఇప్పుడు వాడుకలో లేని.

**an'ti-qua'tion,** **(యాంటిక్వేషన్)** *n.* to make something not in use, త్రోసివేయుట, రద్దు చేయుట, వాడుకలో లేకుండ చేయుట.

**an-tique',** ★ **(యాంటిక్)** *a.* 1) odd, made long ago, వికారమైన; 2) ancient, చాలా కాలము క్రిందట తయారైన, ప్రాచీన.

*synonyms* : ancient, obsolete.
*antonyms* : modern, novel.

**an-tique'ly,** **(యాంటిక్లీ)** *adv,* in an old fashion, వికారముగా, పాత పద్ధతిలో.

**an-tique'ness,** **(యాంటిక్‌నెస్)** *n.* 1) removal, త్రోసివేత; 2) dismiss, రద్దు; 3) something which is not in use or practice, వాడుకలో లేనిది.

**an-tiq'uity,** **(యాంటిక్విటి)** *n.* ancient times, పూర్వకాలము.

**an-tisco-rbut-ic,** **(యాంటిస్కర్బుటిక్)** *n.* a medicine used for scurvy disease, స్కర్వీ వ్యాధికి మందు.

**an-ti-sep'tic,** **(యాంటిసెప్టిక్)** *a.* reducing or preventing infection especially by the elimination of growth of microorganisms, క్రుళ్ళిపోకుండా చేసెదు.

**an-ti-sep'tically,** **(యాంటిసెప్టికలీ)** *adv.* controlling infection, క్రుళ్ళకుండా చేసెడిదిగా.

**an'ti-so'cial,** **(యాంటిసోషల్)** *a.* opposed to the good of society or the principle of society, సంఘ నాశనకరమైన, సంఘ విద్రోహకర.

**antistate,** **(యాంటిస్టేట్)** *a.* antigovernment, ప్రభుత్వ వ్యతిరేకత.

**antisubmarine,** **(యాంటిసబ్‌మెరైన్)** *a.* for use against submarines, జలాంతర్గామి నిరోధక.

**antisymmetric,** **(యాంటిసిమెట్రిక్)** *a.* (Mathematics.) denoting a function which is transformed into its negative when its variables are interchanged in pairs, అసౌష్టవ.

**an'tith'eism,** **(యాంటిథీయిజ్మ్)** *n.* not having any belief in the existence of God, నాస్తికమతము.

**an'tith'eist,** **(యాంటిథీయిస్ట్)** *n.* person who does not believe in the existence of God or creator, నాస్తికమతస్థుడు.

**an'tith'esis,** **(యాంటిథీసిస్)** *n.* *(Pl.* antitheses) 1) contrast, direct opposite, విరుద్ధము; 2) use of words or phrases that contrast with each other to create a balanced effect, ఒక అలంకారము.

**an'tithetic,** **(యాంటిథెటిక్)** *a.* diametrically, opposed , విరుద్ధమైన.

**an'ti-thet'ical,** **(యాంటిథెటికల్)** *a.* constrasting, విరుద్ధమైన.

**an-titype,** **(యాన్టిటైప్)** *n.* an opposite or contrasting type, somebody or something seen as being foreshadowed by or by having similarities to an earlier person in the Bible - దృష్టాంతము.

**antiviral,** **(యాంటివైరల్)** *a.* counteracting or destroying a virus or viruses - వైరస్ నిరోధక.

**ant'ler,** **(యాంట్లర్)** *n.* one of a pain of bony out growths from the front of a deer, దుప్పికొమ్ము.

**An'tonym,** **(యాంటానిమ్)** *n.* a word of opposite meaning, ఒక పదమునకు విరుద్ధార్థము గల పదము.

**anuria,** **(అనూరియా)** *n.* 1) the absence of urine, మూత్ర నిరోధక, 2) inability to urinate, మూత్రముపోయుటలో అశక్తత.

**a'nus,** **(ఎనస్)** *n.* the opening of the lower end of the alimentary canal through which faeces are released, గుదము.

**an'vil,** **(యాన్విల్)** *n.* metal worker's hammering block on to which heated metal is placed to be beaten - కంసలి దాగలి లేక పట్టెడ.

**anx-i'ety,** ★★ **(యాన్గజయిటీ)** *n.* 1) solicitude, చింత; 2) uneasiness, వ్యాకులత; 3) feeling of worry or nervousness, విచారము.

**anx'ious,** ★★ **(యాన్క్షస్)** *a.* solicitous, uneasy feeling nervous - చింతించుచున్న, వ్యాకులముగా నున్న, విచారముగానున్న.

*synonyms* : apprehensive, distressed, tense.
*antonyms* : composed, easy, relaxed.

**anx'iously,** **(యాన్గ్షస్‌లీ)** *adv.* nervously, ఆతురతతో, చింతతో.

**a'ny,** ★★★ **(ఎనీ)** *a.* & *pron.* a grammatical word used to indicate one, some, or several when the quality, type or number is not important - ఎవరైనను, ఏదైనను, ఏమైనను.

> **note :** 1. In questions and negatives, *'any'* is generally used. eg : 'Is there any milk ?' 'There is not any.' But in statements, only *'some'* is used. 'Yes. There is some milk.' 2. The pronoun 'any' can be used either in singular (any boy) or plural (any books) according to the context.

**a'nybody,** ★★★ **(ఎనీబడీ)** *n.* anyone, any person, ఎవడైనను.

**a'nyhow',** ★ **(ఎనీహౌ)** *adv.* 1) in any way, ఏలాగుననైనను; 2) at any rate, ఎట్లైనను.

**a'nyone,** ★★★ **(ఎనీవన్)** *n.* any person, an indefinite pronoun used to mean one or more people, ఎవడేని, ఎవడైన.

**a'nything,** ★★★ **(ఎనీథింగ్)** *n.* something unspecified or unknown, ఏదైన, ఎవడైన.

**a'nywhere,** ★★★ **(ఎనీవేర్)** *adv.* at or in any place with the stated description, ఎక్కడైన.

**a'orist,** **(ఎరోయిస్ట్)** *n.* a verb tense used to express a past action in an unqualified way, గ్రీకుభాషలోని కాల నిశ్చయము కాని ఒక క్రియ (వ్యా).

**a-or'ta,** **(ఎఓటా)** *n.* హృదయమునకు ఎడమ పార్శ్వము నందు ఉండు పెద్ద నెత్తుటి నాళము, బృహద్ధమని.

**a-pace',** **(ఎపేస్)** *adv.* quickly. త్వరగా, at a good or fast pace,

**apag'oge,** **(ఎపగాజ్)** *(log.)* *n.* indirect proof by showing the falsehood of the opposite, విపక్ష బాధక వచనము.

**ap'anage,** **(ఎపనేజ్)** *n.* a source of revenue *eg.* land given by a sovereign for the maintenance of a member of the royal family, especially a younger son, రాజుయొక్క పిల్లలకు చేయబడు ఆస్తి ఏర్పాట్లు, భరణం.

**a-part',** **(ఎపార్ట్)** *adv.* separately, not together, separated in space or time, ప్రత్యేకముగా, దూరముగా.

**a-part'ment,** **(ఎపార్ట్‌మెంట్)** *n.* room, a single room in a residential building, a suit of adjoining rooms used for a particular purpose or place to live, గది.

**apa-thet'ic,** **(యాపథటిక్)** *a.* not taking any interest in anything or not bothering to do anything, అక్కరచేయని, ఉదాసీనతగల, కఠిన హృదయముగల.

**ap'athy,** **(యాపథి)** *n.* lack of enthusiasm in anything or the absence of any with to do anything, ఉదాసీనత, అక్కరలేమి.

*synonyms* : coldness, passiveness.
*antonyms* : concern, warmth.

**ape,** (ఏప్) *n.* 1) any tailless primote such as a chimpanzee, gorilla, or orangutan, తోకలేని ఒక కోతి వంటి జంతువు, వాలిడి; 2) *-vt.* imitate, అనుకరించు; 3) to copy somebody or something in an absurd or mindless way, వెక్కిరించినట్లు, మరియొకని వలె నడుచుకొను.

**apep'sy,** (అపెప్సీ) *n.* అజీర్ణము.

**ape'rient,** (ఎపీరియంట్) *a.* having a laxative effect, విరేచనకారియైన.

**ape'rture,** (యాపర్చర్) *n.* 1) a hole, కంత; 2) a small narrow opening, దారి, సూక్ష్మమైన రంధ్రము. a. slit = సన్న బెజ్జము.

**ap'ery,** (ఏపరి) *n.* to copy somebody like an ape, కోతివలె చేష్టలు చేయుట.

**apet'alous,** (ఏపెటలస్) *a.* without petals, దళములేని.

**apet'etic,** (ఏపెటెటిక్) *n.* 1) a colour that is not true, మృషావర్ణము; 2) a colour that deceives, మోసపుచ్చే రంగు.

**ap'ex,** (ఎపెక్స్) *n.* top, the highest point of something, శిఖరము.

**aphae'resis,** (ఎఫారెసిస్) *n.* omission of a phoneme, particularly an unaccented vowel, from the beginning of a word, or the resulting omission of a letter from the spelling, such as in state for estate, పదములో మొదటి అక్షరము లోపించుట.

**a-phel'ion,** (అఫీలియన్) *n. (astro),* a planet's farthest point in its orbit, ఒక గ్రహం యొక్క అతి దూర బిందువు.

**apho'nia,** (ఎఫోనియా) *n.* the loss of the voice as a result of injury or disease of the larynx or mouth, గొంతుక బొంగురుపోవుట.

**apho'nic,** (ఎఫోనిక్) *a.* non vocal, having no sound, గొంతుక బొంగురుపోయిన.

**aphonous,** (ఎఫోనస్) *a.* voiceless, గొంతుక బొంగురుపోయిన.

**apho'ny,** (ఎఫోని) *n.* losing the voice as a result of injury or disease of the larynx or mouth, గొంతుక బొంగురుపోవుట.

**apho'ria,** (ఎఫోరియా) *n.* dumbness, loosing the ability to talk, మూగతనము.

**aph'orism,** (ఎఫొరిజ్మ్) *n.* 1) maxim, నీతి సూత్రము; 2) a short sentence expressing a general truth, piece of practical wisdom, or the like, maxim, proverb. సామెత, జాతీయము వంటి పదము. (Eg.) "A living dog is better than a dead lion.".

**aphrodis'iac,** (యాఫ్రొడిజియాక్) *(med.) n* excite sexually, లైంగికముగా ఉత్తేజితముచేయు, వాజీకరణము, ధాతు వృద్ధి కారకము; వీర్యవృద్ధికరము.

**aphyl'by,** (ఎఫిల్బై) *n.* 1) leaflessness, ఆకులు లేకుండుట; 2) the nature to remain without foliage or leaves, పర్ణ రాహిత్యము.

**ap'iarist,** (ఎపియరిస్ట్) *n.* somebody who keeps bees often for commercial purposes, తేనెటీగలను పెంచువాడు.

**ap'iary,** (ఎపియరి) *n.* a place where beehives are kept and bees are raised for their honey, తేనెటీగలను పెంచెడు స్థలము.

**ap'ical,** (ఎపికల్) *a.* 1) of or at the apex, అగ్రస్థితమైన, 2) denotes a sound articulate with the tip of the tongue, శిఖరస్థితమైన.

**a-piece,** (ఎపీస్) *adv.* 1) for each piece or person, తలా, 2) to or for each one, ఒకరొకరి వంతునకు.

**a'pish,** (ఎపిష్) *a.* silly, ridiculous or boorish, కోతిచేష్టలుగల.

**apoc'alypse,** (ఎపోకలిప్స్) *n.* 1) a part of Bible in which revelation is made concerning the future, నూతన నిబంధనము యొక్క కడపటి పుస్తకము; 2) total destruction or devastation of something, సంపూర్ణ జల ప్రళయము.

**apoc'opate,** (ఎపోకోపేట్) *vt.* leaving one or more syllables from the end of a word, పదం యొక్క చివరి ఒకటి లేదా కొన్ని అక్షరాలను వదులు.

**apoc'ope,** (ఎపకోప్) *n.* the loss or omission of one or more syllables from the end of a word, శబ్దము యొక్క అంతిమ వర్ణమును విడచు.

**apoc'rypha,** (ఎపక్రిఫ) *n.* a group of Christian writings dating from an early century A.D. that are not included in the new testament, బైబిలు గ్రంథములోని ప్రక్షిప్త భాగములు.

**ap'ocyte,** (ఎపోసైట్) *n.* a cell having many cells in it, చాలా పలుకులుగల కణము.

**ap'odal,** (ఎపోడల్) *a.* not possessing the feet, పాదములులేని.

**ap'ogamy,** (ఎపోగమి) *a.* omission of the sexual process in the life history whereby the sorophyti develops either from an unfertilized egg cell or some other cell, అనింద్రియ సంతానము, పృథక్కరణము.

**ap'oge,** (అపోజ్) *(astro.), n.* the point in the orbit of a heavy body or an artificial satellite when it is farthest from the earth, భూమిచుట్టూ తిరిగే ఉపగ్రహాల కక్ష్యలో భూమికి అతిదూరంగాఉండే బిందువు.

**apol'lyon,** (అపోలియాన్) *n.* the destroyer or devil, ధ్వంసకుడు, నాశకుడు, సైతాను పేరు.

**a-pol'o-get'ic, (అపోలజెటిక్)** *a.* expressing apology for something, క్షమాపణ చెప్పుకొనెదు.

*synonyms* : penitent, repentant, sorry.
*antonyms* : defiant, unregretful.

**apol'ogist, (అపాలజిస్ట్)** *n.* somebody who argues to defend or justify a doctrine, క్షమాపణ చెప్పువాడు, తన వాదమును సమర్థించువాడు.

**a-pol'ogize, ★★ (అపాలగాయిజ్)** *vi.* express remorse for something, క్షమాపణ అడుగుకొను.

**a-pol'ogue, (అపలాగ్)** *n.* a fable that is intended to teach a moral lesson, especially one that has animals as characters, నీతికథ.

**a-pol'ogy, ★ (అపాలజి)** *n.* statement expressing remorse, begging pardon of another, క్షమాపణ అడుగుకొనుట.

**ap'ophthegm, (యాపొపెథెమ్)** *n.* maxim, a tense saying that embodies an important truth, నీతి వచనము.

**ap'o-plec'tic, (యాపొప్లెక్‌టిక్)** *a.* 1) of or connected with apoplexy, infuriated, అంగవికృతిరోగ సంబంధమైన; 2) -*n.* somebody who has sudden loss of sensation and motion generally the result of hemorrhage or thrombosis in the brain, అంగవికృతి రోగముకలవాడు.

**a'poplex'y, (యాపొప్లెక్సి)** *n.* a fit of anger, a cerebral stroke usually caused by hemorrhage in the brain, అంగవికృతి అను రోగము.

**aporia, (ఎపొరియా)** *n.* 1) a paradox or enigma that is used symbolically, ఏదైనా ఒక వస్తువును పదంతో వర్తించని పేరుగాని, వర్ణనాత్మక పదాన్ని గానీ చర్చింపచేయటం; 2) a metaphor, రూపకాలం.

**aposiopesis, (ఎపోసియోపెసిస్)** *n.* a sudden halt in the midst of a sentence, as if the speaker were unable or unwilling to proceed. మాట్లాడుతూ మధ్యలో అకస్మాత్తుగా ఆపివేయటం. (Eg.) "His courage.....but surely that speaks for itself."

**a-post'asy, (ఎపోస్టసి)** *n.*the renunciation of a religious or political belief or allegiance, స్వధర్మ త్యాగము.

**a-pos'tate, (ఎపోస్టేట్)** *n.* somebody who had renounced a religion or political belief or allegiance, స్వమత త్యాగి.

**a-post'ati'se, (ఎపోస్టాటైజ్)** *vi.* to renounce a religion faith or a set of principles, స్వధర్మత్యాగము చేయు.

**a-post'eriori, (ఎపోస్టెరియరి)** *adv.* applied to reasoning from experience, from effect to cause, కార్యమును బట్టి కారణమును ఊహించుట.

**a'pos'tle, (అపోసల్)** *n.* a disciple of Christ, one of 12 followers of Jesus Christ, క్రీస్తుయొక్క శిష్యుడు.

**a-pos'trophe, (అపోస్ట్రోఫి)** *n.* the punctuation mark ( ' ) used to show where letters are omitted from a word, ఒకటిగాని హెచ్చుగాని అక్షరములు లోపించునట్లు తెలుపుటకు వేయు (') ఇట్టి గుర్తు.

**a-poth'ecary, (అపోథకరి)** *n.* 1) one who sells medicines, మందుల అంగడివాడు; 2) physician, a pharmacist, వైద్యుడు; 3) a pharmacy, మందుల అంగడి.

**apotheo'sis, (అపోథియోసిస్)** *n.* 1) a deification, దేవునిగా భావించుట; 2) glorification, దైవత్వమును ఆపాదించుట

**ap-pal', (అపాల్)** *vt.* to make somebody feel shock, horror, or disgust, భయపెట్టు.

**ap'panage, (ఆపనేజ్)** *n.* Apanage, a source of revenue eg. land given by a sovereign for the maintenance of a member of the royal family, especially a younger son, రాజుయొక్క ఇతర బిడ్డలకు ఏర్పరచిన ఆస్తి.

**ap'pa-ra'tus, (యాపరేటస్)** *n.* a piece of tool, ma chinery or a device used for a particular purpose, ఉపకరణములు.

**ap-par'el, (అపెరల్)** *n.* దుస్తు, ఉడుపు, బట్టలు.- *vt.* dress, clothing or garments especially outer or decorative clothing, తొడుగు, బట్టలు మొ. వేయు.

**ap-par'ent, ★★★ (అపెరెంట్)** *a.* 1) visible, కనబడు దుస్తులు; 2) evident, plain, స్పష్టమైన, heir apparent to throne = యువరాజు.

*synonyms* : distinct, manifest, visible.
*antonyms* : obscure, real.

**ap-par'ently, ★★★ (అపెరెంట్లీ)** *adv.* 1) seemingly, బయటికి, చూపునకు; 2) evidently, according to what seems to be the case but may not actually be so, స్పష్టముగా.

**ap'pa-ri'tion, (యాపారిషన్)** *n.* ghost or something ghostly, పిశాచము, దెయ్యము.

**ap-peach', (అపీచ్)** *vt.* to prove that somebody is guilty, దోషము నిరూపించు.

**ap-peal', ★★★ (అపీల్)** *vi.* 1) refer or complain to a superior court, పై న్యాయాధికారితో మనవి చేసుకొను; 2) make earnest request, చెప్పుకొను; 3) *n.* petition మొర; 4) petition to a superior court for review, పై న్యాయస్థానములో చేసుకొను ఫిర్యాదు.

**ap-pear', ★★★ (అపియర్)** *vi.* be visible, seem, look, అగుపడు, కనపడు.

*synonyms* : attend, emerge, look.
*antonyms* : disappear, vanish.

**ap-pear'ance,** ★★★ **(అపియరెన్స్)** *n.* 1) coming into sight, అగపడుట, కనబడుట; 2) look, mien, రూపము, ఆకారము.

**ap-peas'able, (అపీజబుల్)** *a.* one which is fit to pacify by acceding to demands, శాంతి చేయదగిన.

**ap-pease', (అపీజ్)** *vt.* pacify, quiet, to pacify somebody by acceding to demands, శాంతిచేయు, అణచు.

*synonyms* : assuage, mitigate, pacify.
*antonyms* : aggravate, excite, incite.

**ap-pease'ment, (అపీజ్‌మెంట్)** *n.* an attempt to stop complaints or reduce difficulties by making concessions, శాంతి.

**ap-peas'ingly, (అపీజింగ్లీ)** *adv.* in a way of pacifying by making concessions, శాంతియుతముగా.

**ap-pel'lant, (అపెలెంట్)** *n*, the person or group of people in a legal action who brings an appeal, ఫిర్యాదిదారుడు

**ap-pel'lante, (అపెలెంటీ)** *a* having powers of appelate authority, పై అధికారముగల.

**ap-pel'lation, (అపెలేషన్)** *n.* name, the name or little by which something or somebody is known, పేరు.

**ap-pel'lative, (అపెలేటివ్)** *a.* relating to or connected to name or title, పేరుగల.

**appellee, (అపెలీ)** *n.* the defendant or respondent in a case carried by appeal to a higher court, పై న్యాయస్థానమునకు అప్పీలు చేసుకున్న ప్రతివాది.

**appellor, (అపెలెర్)** *n.* a person who carries a case by appeal to a higher court, పై న్యాయస్థానమునకు అప్పీలు చేసుకున్న ప్రతివాది.

**ap-pend', (అపెన్డ్)** *vt.* add, enter information to something especially a document, చేర్చు, అనుబంధముచేయు.

**ap-pend'age, ap-pen'dix,** ★★ **(అపెన్డేజ్, అపెండిక్స్)** *n.* addition, something fastened to something else as a small or secondary attachment, చేర్చబడినది, అనుబంధము.

**appercep'tion, (అపర్సెప్షన్)** *n.* అంతర్బోధనము నిజబోధనము, అనువ్యవసాయము, అనూపరిబోధము.

**ap'per-tain', (అపర్టెయిన్)** *vi.* to belong, or to relate to something, సంబంధించు, చెందు.

*synonyms* : be applicable, belong, pertinent.
*antonyms* : inapplicable, unrelated.

**ap'petible, (యాపెటిబుల్)** *a.* having appetite, ఆకలిగా ఉన్న.

**ap'petise', (యాపెటైజ్)** *vi.* creating appetite, ఆకలి కలిగించు.

**appetiser, (యాపిటైజర్)** *n.* a substance which gives appetite, ఆకలిని పుట్టించునది.

**ap-petite,** ★★ **(యాపెటాయిట్)** *n.* hunger, ఆకలి.

*synonyms* : inclination, propensity, taste.
*antonyms* : aversion, distaste.

**ap'petitive, (యాపెటైటివ్)** *a.* to or relating appetite, ఆకలి సంబంధమైన.

**a-pplaud', (ఎప్లాడ్)** *vi.* praise, to clap hands as a sign of welcome, appreciation or approval, మెచ్చుకొను, శ్లాఘించు.

*synonyms* : cheer, encourage, praise.
*antonyms* : censure, discourage.

**ap-plause', (ఎప్లాజ్)** *n.* praise, the clapping of hands to express welcome, enjoyment, appreciation or approval, శ్లాఘన, మెప్పు,

**ap'ple,** ★★ **(యాపుల్)** *n.* సీమరేగిపండు, wood a. = వెలగ పండు. Custard a. = సీతాఫలము. red custard a. = రామఫలము. Rose a. = జంబు నేరేడు పండు. thorn a. = ఉమ్మెత్తకాయ.

**apple butter, (యాపుల్ బటర్)** a smooth, dark-brown, somewhat heavy jam made by stewing apples with sugar, spices, and sometimes cider, యాపిలు పండ్లతో చేసిన పచ్చడి.

**apple-cheeked, (యాపుల్ చీక్డ్)** *a.* having red, blushing, or glowing cheeks, చక్కని ఏపిల్ పండ్లవంటి ఎర్రని బుగ్గలు.

**apple green, (యాపుల్ గ్రీన్)** a clear light-green colour, లేత ఆకుపచ్చ రంగు.

**apple of the eye, (యాపుల్ ఆఫ్ ద ఐ)** 1) a person or thing that is valued or cherished, విలువగలిగిన చక్కని వ్యక్తి, కంటికిఇంపైన వ్యక్తి; 2) the pupil of the eye, కంటిగ్రుడ్డు.

**ap-pli'ance,** ★ **(అప్లయన్స్)** *n.* means, a way of using, an electrical machine or device that issued for a particular purpose in the home, ఉపయోగించు సాధనము, ఉపకరణము.

**ap-plic'abil'ity, (అప్లికబిలిటి)** *n.* suitability, ఉపయుక్తత, తగియుండుట.

**ap'plicable,** ★ **(అప్లికబుల్)** *a.* suitable, appropriate, ప్రస్తుతాంశమునకు తగిన, పొందికైన.

**ap'plicant, (అప్లికెంట్)** *n.* petitioner, candidate, a person who applied, అడుగువాడు, కోరెడువాడు, దరఖాస్తుదారుడు.

**ap'plica'tion,** ★★★ **(యాప్లికేషన్)** *n.* 1) petition, అడుగుట, కోరుట, ప్రార్థన, దరఖాస్తు; 2) attention, మనస్సు పెట్టుట, ఆసక్తి; 3) use, ఉపయోగము; 4) usage, ప్రయోగము; 5) bearing, సంబంధము; 6) coating, కుఱుపు మొ. వానికి వేయు పట్టు, పూత. A. of caustics = క్షారకర్మ.

**ap-ply',** ★★★ **(అప్లై)** *vt.* 1) put, వేయు; 2) smear, పూయు; 3) use, ఉపయోగించు; 4) engage, మనస్సు పెట్టు; 5) -*vi.* make request, అడుగుకొను, కోరు, దరఖాస్తుచేయు; 6) relate, సంబంధము కలిగియుండు, చెందు; 7) be suitable, ఉపయోగమగు.

**ap'plique,** **(అప్లిక్, అప్లీకే)** *n* : embroidery work sewing bits of a fabric on another fabric for design, అలంకారం కొరకు ఒక రకం వస్త్రపు ముక్కలను వేరొక వస్త్రంపై కుట్టుపని చేయుట.
•*vt* : decorate with applique, అప్లీక్‌తో కుట్టు, అలంకరించు.

**ap-point',** ★★★ **(అపాయింట్)** *vt.* 1) to select a person or group of people for an official position or to do a particular job, నియమించు; 2) to fix or agree upon a particular time or place for something to happen, settle, నిర్ణయించు.

**ap-point'ment,** **(అపాయింట్‌మెంట్)** ★★★ *n.* 1) settlement, placing in an office, నియమించుట, నియామకము; 2) office, post, పని, ఉద్యోగము; 3) order, ఆజ్ఞ; 4) engagement, ఏర్పాటు.

**ap-por'tion,** **(అపోర్షన్)** *vt.* distribute, to divide and allocate something among different people or groups, పంచియిచ్చు.

**ap-portionment,** **(అపోర్షన్‌మెంట్)** *n.* the division and allocation of something among people or groups, పంచి యిచ్చుట.

**appose,** **(అపోజ్)** *vt.*, -posed, -posing. 1) to put next, తరువాత స్థలములో ఉంచు; 2) place side by side, ఒకదాని ప్రక్కన ఇంకొకటి పెట్టు; 3) to put (one thing to another), ఒకదానికి బదులు ఇంకొకటి పెట్టు. apply,

**ap-posite,** **(అపోజిట్)** *a.* appropriate, especially well suited to the circumstances, యుక్తమైన, పొందికైన.

**ap-posi'tion,** **(యాపొజిషన్)** *n.* the relative position of two things that are next to each other, పొందిక అన్వయము.

**ap-posi'tional,** **(యాపొజిషనల్)** *a.* పొందికైన, విలువ మదింపుచేయు.

**ap-praisal,** ★ **(అప్రైజల్)** *n.* a judgement or opinion on something by somebody especially one that assess how effective or useful something or somebody is, వెల నిశ్చయించుట.

**ap-praise',** **(అప్రెయిజ్)** *vt.* 1) estimate, వెల నిశ్చయించు; 2) to give an estimate of how much value something is worth, వెల మదింపు చేయు.

*synonyms* : appreciate, review, survey.
*antonyms* : deride, discord.

**ap-praise'ment,** **(అప్రెయిజ్‌మెంట్)** *n.* valuation, మదింపు.

**ap-prais'er,** **(అప్రెయిజర్)** *n.* somebody whose job is to make appraisals of valuables వెల నిశ్చయించువాడు. e.g. antiques, jewels and silver.

**ap-pre'ciable,** **(అప్రీసియబల్)** *a.* large or important enough to be noticed, తెలిసికొనదగిన.

**ap-pre'ciate,** **(అప్రిసియేట్)** *vt.* understand the worth of, to feel greatful for something, గుణము గ్రహించు, తెలిసికొను.

*synonyms* : esteem, like, relish.
*antonyms* : despise, depreciate, criticise.

**app-re'ci-a'tion,** **(అప్రిసియేషన్)** *n.* 1) to understand fully the meaning or importance of a particular situation, తెలిసికొనుట; 2) recognizing and liking the qualities in somebody or something, గుణగ్రహణము.

**ap-pre'ci-a'tive,** **(అప్రిసియేటివ్)** *a.* expressing or feeling gratitude or approval, గుణమును గ్రహించెడు.

**ap'pre-hend',** **(యాప్రిహెండ్)** *vt.* 1) seize, పట్టుకొను; 2) understand, తెలిసికొను; 3) fear, కలుగునని భయపడు; 4) -*vi.* think, అనుకొను.

*synonyms* : appreciate, grasp, realise.
*antonyms* : misunderstand, reject.

**apprehen-sible,** **(యాప్రిహెన్సిబుల్)** *a.* capable of being understood, భయపడెడు, తెలిసికొనగల.

**ap'pre'hen-sion,** **(యాప్రిహెన్షన్)** *n.* 1) a feeling of anxiety or fear that something bad or unpleasant will happen, రాబోవు కీడు తెలిసి కలుగు భయము; 2) arrest, the taking of a criminal, suspect into custody, పట్టుకొనుట.

**appre-hens'ive,** **(యాప్రిహెన్సివ్)** *a.* worried that something bad will happen, భయపడుచున్న.

**ap'pre'hens'iveness,** **(యాప్రిహెన్సివ్‌నెస్)** *n.* anxiety or feel that something bad will happen, భయము.

**ap-pren'tice,** **(అప్రెంటిస్)** *n.* learner, somebody who works under a skilled professional in order to learn an art, craft, trade and become qualified in it, పని నేర్చుకొనువాడు, -*vt.* పని నేర్చుకొనుటకు ఒకని వద్ద ఉంచు.

**ap-pren'ticeship,** **(అప్రెంటీస్‌షిప్)** *n.* status of an apprentice or conditions of employment, ఒకని వద్ద పని నేర్చుకొనుట.

**ap-prise,** (అప్రైస్) *vt.* inform, తెలియజేయు. foll, by *of,* to inform or give notice to somebody about something,

**ap-prize',** (అప్రైజ్) *vt.* to value something very highly because of its monetary worth, వెలకట్టు.

**ap-proach',★★★** (అప్రోచ్) *vt.* & *vi.* 1) come or go near, సమీపించు, దగ్గరయగు; 2) -*n.* coming near, దగ్గరకు వచ్చుట.

**app-roach'able,** (అప్రోచబుల్) *a.* friendly and easy to talk to, దగ్గఱకు పోదగిన.

**ap-proach'abil'ity,** (అప్రోచబిలిటి) *n.* the quality of coming near, సమీపమునకు పోదగిన లక్షణము.

**ap'pro-bation,** (యాప్రొబేషన్) *n.* 1) approval, అంగీకారము; 2) consent, సమ్మతము; 3) appreciation, మెప్పు.

**ap-proba-tive, ap-proba'tory,** (యాప్రొబేటివ్, యాప్రొబేటరి) *a.* అంగీకరించెడు.

**ap-propriate,** ★★ (అప్రొప్రియేట్) *vt.* 1) use for one's self, to take or use something forcefully or without permission, తాను ఉపయోగించుకొను; 2) set apart, ప్రత్యేకము చేయు; 3) -*a.* suitable for the occasion or circumstances, తగిన, ఉచితమైన.

*synonyms* : suitable, befitting, opportune.
*antonyms* : inappropriate (adj), misappropriate

**ap-pro'pri'ation,** (అప్రొప్రియేషన్) *n.* the taking or using of something forcibly or without permission, బలవంతముగా ఉపయోగించుకొనుట.

**approva'ble,** (అప్రువబుల్) *a.* that which is acceptable, ఒప్పుకొనదగిన.

**ap-prov'al,★★★** (అప్రువల్) *n.* sanction, favourable opinion or feeling about something, అంగీకారము, అనుమతి.

**ap-prove',★★★** (అప్రువ్) *vt.* & *vi.* sanction, అంగీకరించు, అనుమతి ఇచ్చు. foll. by *of,* giving the official agreement or acceptance,

*synonyms* : agree to, commend, sanction.
*antonyms* : disapprove, criticise.

**approv'er,** (అప్రువర్) *n.* one who officially agrees with the crime committer, సర్కారువారి సాక్షి, నిజమును ఒప్పుకొని సాక్షిగా మారిన నేరస్థుడు.

**ap-prox'imate,** (అప్రాక్సిమేట్) *a.* 1) nearly correct, రమారమి; 2) not quite exact, but only slightly more or less in number or quantity, సుమారు.

*synonyms* : estimated, verging on.
*antonyms* : exact, precise.

**ap-prox'imately,** ★★ (అప్రాక్సిమేట్లీ) *adv.* not exactly but, nearly, or roughly, రమారమి, సుమారు.

**ap-prox'imation,** (అప్రాక్సిమేషన్) *n.* a figure that is not exact but is only slightly higher or lower than the given thing or amount, రమారమిగా ఉన్నది, సుమారు.

**ap-prox'imative,** (అప్రాక్సిమేటివ్) *a.* nearly correct, not quite exact, సుమారైన.

**ap-pur'tenance,** (అపర్టనెన్స్) *n.* 1) accessory, ఉపకరణము; 2) an accompanying part or a feature of something, ఒకదానితో చేరినది.

**ap-pur'tenant,** (అపర్టనెన్ట్) *a.* part or a feature that accompanies ఒకదానితో చేరినట్టి.

**a'pricot,** (అప్రికాట్) *n.* a small round fruit with a soft furry yellowish-orange skin and a single stone, జల్దరుపండు.

**a'pril,** ★★★ (ఏప్రిల్) *n.* the fourth month of the Gregorian calendar, ఇంగ్లీషు నెలలలో నాలుగవది.

**april fool,** (ఏప్రిల్‌ఫూల్) *n.* a person who gets fooled on april fools' day, ఏప్రిల్ ఒకటవ తేదీన మూర్ఖునిగా చేయబడినవాడు.

**apriorism,** (ఏప్రియారిజ్మ్) *n.* something assumed as if known a priori, తెలిసినదానిగా భావించునట్టిది.

**a'-prio'ri,** (ఏప్రియారి) *adv.* & *a.* based on something known or self evident to arrive at a conclusion, కారణము నుండి కార్యమును విచారించునట్లు.

**ap'ron,** (ఏప్రాన్) *n.* a garment worn over the front of clothes to keep them clean during working, బట్టలు మురికి కాకుండా ముందర కట్టుకొను గుడ్డ.

**a-propo's,** (ఏప్రపొస్) *adv.* 1) on the subject of, అభిప్రాయానుసారముగా; 2) in request to, విషయానుసారముగా.

**aproter'odent,** (యాప్రొటెరాడెంట్) *a.* having the same teeth which have sprouted at the birth, పాలపండ్లుగల.

**apse,** (యాప్స్) *(astr.), n.* in an orbit point of greatest or least distance from the central body, ఉచ్చనీచస్థానము.

**ap'sides,** (యాప్‌సైడ్స్) *(astr.) n.* the line of greatest or least distance from the central body, ఉచ్చరేఖ.

**ap'sis,** (యాప్సిస్) *(astr.) n.* in an orbit the point of greatest or least distance from the central body, ఉచ్చనీచ బిందువు.

**ap'sis,** **(యాప్సిస్)** *n.* either of the two points in an orbit that are nearest to and farthest from the centre of the gravitational attraction, ఉచ్ఛనీచ బిందువు.

**apt,** ⋆ **(యాప్ట్)** *a.* 1) fit, తగిన; 2) suited, యుక్తమైన.

*synonyms* : befitting, inclined, talented.
*antonyms* : inapt, irrelevent.

**apteryx,** **(యాప్టెరిక్స్)** *n.* a member of the flighless genus of birds belonging to New zealand, న్యూజిలాండులోని రెక్కలులేని పక్షి.

**ap'titude,** **(యాప్టిట్యూడ్)** *n.* 1) bent, అభిరుచి, బుద్ధి, చురుకు; 2) fitness, suited to the circumstances, తగియుండు స్థితి.

*synonyms* : capability, disposition, propensity,
*antonyms* : inaptitude.

**apt'ly,** **(యాప్ట్లీ)** *adv.* appropriately, తగినట్టుగా, యుక్తముగా.

**apt'ness,** **(యాప్ట్‌నెస్)** *n.* fitness, తగియుండుట, యుక్తత.

**a'qua,** **(యాక్వా)** *n.* water, especially when used as a solvent, జలము.

**aqua marine',** **(యాక్వా మరైన్)** *n.* a greenish blue gem stone, పచ్చరాయి.

**a'qua-regia,** **(యాక్వారెజియా)** *n.* a fuming highly corrosive mixture of nitric and hydrochloric acid that is used to dissolve metals including gold, బంగారము కరిగెడు ద్రావకము, మహాద్రావకము.

**a-qua-rium,** **(అక్వేరియమ్)** *n.* a water filled transparent container in which fish and other aquatic animals and plants are kept, జలచరములను ఉంచు స్థలము.

**a'qua-rius,** **(అక్వేరియస్)** *n.* a constellation in the sky of the southern hemisphere between pisces and capricorns, కుంభరాశి.

**a'quat'ic,** **(అక్వాటిక్)** *a.* relating to creatures living in water, జల సం., జలచర సం.

**aq'ue-duct,** **(యాక్విడక్ట్)** *n.* a structure in the form of a bridge that carries a canal across a valley or river, కాలువ, పొర్లు, మదుము.

**aqueous,** **(ఎక్వియస్)** *a.* watery, నీటి సంబంధమైన.

**aquilae,** **(యాక్విలే)** *(astr), n.* watery, నీటి సం.

**aq'uiline,** **(యాక్విలైన్)** *a.* thin, curved and pointed like an eagle's beak, గరుడపక్షి సం., వంగిన.

**ar'ab,** ⋆ **(యారబ్)** *n.* a member of a Sematic Arabic speaking people who live throughout North Africa and the Middle East, అరేబియా దేశస్థుడు.

**ar'abesque',** **(యారబెస్క్)** *a.* an intricate and often symmetrical design, చిత్రవిచిత్రమైన.

**arab'ian,** **(అరేబియన్)** *a.* relating to or typical of Arabia or its people or culture, అరేబియా దేశమునకు సంబంధించిన.

**ar'abic,** **(అరబిక్)** *n.* a semintic language of Middle East, అరేబియా దేశమునకు సంబంధించిన భాష.

**ar'able,** **(యారబల్)** *a.* suitable for growing crops, దున్నదగిన.

**ar'biter,** **(ఆర్బిటర్)** *n.* umpire, somebody who has the power and authority to settle-dispute or decide an issue, మధ్యవర్తి.

**ar'-bit'rament',** **(ఆర్బిట్రామెంట్)** *n.* acting as an umpire, మధ్యస్థము.

**ar'bitrarily,** **(ఆర్బిట్రరిలి)** *adv.* without any reason or cause, అకారణముగా, సబబు లేకుండా.

**ar'bitrary,** **(ఆర్బిట్రరీ)** *a.* 1) despotic, నిరంకుశమైన, స్వచ్ఛందమైన; 2) based solely on personal wishes feelings or perceptions rather than on objective fact or principles, అకారణమైన.

*synonyms* : dictatorial, personal, unreasonable.
*antonyms* : circumspect, rational, reasoned.

**ar'bitrate,** **(ఆర్బిట్రేట్)** *vt. & vi.* settle dispute between others, మధ్యస్థము చేయు.

**ar'bitra'tion,** **(ఆర్బిట్రేషన్)** *n.* determination by an umpire, the process of resolving disputes between people or groups by referring them to a third party, మధ్యస్థము, పంచాయితి.

**arbi-tra'tor,** **(ఆర్బిట్రేటర్)** *n.* umpire, somebody designated to hear both sides of a dispute and make a judgment, మధ్యవర్తి, పంచాయితిదారుడు.

**ar'bi-tra'trix,** **(ఆర్బిట్రాట్రిక్స్)** *n.* a female arbitrator, మధ్యవర్తిని.

**arbitress,** **(ఆర్బిట్రెస్)** *n.* a female arbitrator, మధ్యవర్తిని.

**ar'bor,** **(ఆర్బర్)** *n.* bower, a shaded place formed by the leaves and branches of trees and plants that inter weave naturally, పొదరిల్లు.

**ar'boreal,** **(ఆర్బొరియల్)** *a.* of trees, relating to, resembling or consists of trees, living in trees, వృక్ష సంబంధమైన.

**ar'boriculture,** **(ఆర్బొరికల్చర్)** *n.* the cultivation of trees and shrubs for study ornamentation or profit, వృక్షశాస్త్రము, వనవిద్య.

**arc,** ⋆ **(ఆర్క్)** *n.* curved semicircular line, directing movement or arrangement of items, వర్తులములో ఒక భాగము.

**arcade',** ★ **(ఆర్కేడ్)** *n.* a series of arches and the columns supporting them, పంచపాళి.

**arc'ana, (ఆర్కనా)** *n. pl. of arcanum,* secrets known to few, రహస్యములు.

**ar'cane, (అ(ర్)కేన్)** *adj* : mysterious secret, intelligible only to a few, విచిత్రమైన, రహస్యమైన, కొద్దిమందికి మాత్రమే తెలిసిన.

**arcan'um, (ఆర్కానమ్)** *n.* secret known to few, a secret of nature, రహస్యము.

**arcella, (ఆర్సెలా)** *n.* an amoeba like protozoan enclosed in a hemispherical shell, అర్ధగోళాకార పెంకులో ఉండే అమీబా వంటి ప్రొటోజోవా.

**arc furnace, (ఆర్క్ ఫర్నేస్)** an electric furnace in which heat is produced by means of an electric arc between carbon electrodes or between a carbon electrode and the furnace charge, విద్యుత్ కొలిమి, విద్యుత్చ్ఛాప కొలిమి.

**arch',** ★★ **(ఆర్చ్)** *n.* 1) curve, ధనురాకారము, కమాను; 2) curved coiling or roof, విలువంపైన సరంబి; 3)–*a.* chief, ప్రధానుడైన, 4)–*vt.* cunning, కపటియైన, విలువంపుగా చేయు.

**archaeol'ogist,** ★ **(ఆర్కియోలాజిస్ట్)** *n.* 1) somebody who is versed with ancient cultures and places, పురాశిల్పవస్తు శాస్త్రజ్ఞుడు; *2) -n.* ar'chaeology, పురాతన వస్తు శాస్త్రము.

**a'rchae-ol'ogy,** ★ **(ఆర్కియాలజి)** *n.* the scientific study of ancient cultures through the examination of their material remains, పురాతత్త్వశాస్త్రము, archeo = ancient, ప్రాచీన.

**archaeometry** or **archeometry, (ఆర్కియోమెట్రి)** *n.* the systematic dating of archaeological objects, పురావస్తులను పద్ధతి ప్రకారము కాల నిర్ణయము చేయుట.

**archae'opteryx, (అ(ర్)కి ఆప్టరిక్స్)** *n* : huge winged bird of the late Jurassic Period with teeth and areptilian tail, పక్షి వలె రెక్కలు, ఈకలు కలిగి జంతువు వలె దంతములు, తోక కలిగి మలి జురాసిక్ కాలానికి చెందిన పెద్ద పక్షి జాతి.

**ar-cha'ic, (ఆర్కెయిక్)** *a.* 1) old, ancient, ప్రాచీనమైన; 2) no longer belonging to ordinary language, వాడుక తప్పిన.

*synonyms :* ancient, obsolute, outdated

*antonyms :* modern, prevalent

**archaism, (ఆర్కాయిజ్మ్)** *n.* a word, expression or method from an earlier time that is no longer used, ప్రాచీన ప్రయోగము.

**arch'an'gel', (ఆర్కేంజిల్)** *n.* a chief or principal angel, ప్రధాన దేవదూత.

**arch'bis'hop, (ఆర్చిబిషప్)** *n.* chief bishop, Bishop of the highest rank who heads an archi diocese or an ecclesiastical province, క్రీస్తు మతస్థుల ప్రధాన గురువు.

**arch'dea'con, (ఆర్చ్‌డీకాన్)** *n.* a member of the clergy who ranks just below a bishop and assists the Bishop with ceremonial and administrative duties, క్రీస్తుమతములో ప్రధాన గురువునకు రెండవవాడు.

**arch'duke, (ఆర్చ్‌డ్యూక్)** *n.* a senior duke in some countries like Austria, ఆస్ట్రియా దేశములోని రాజకుమారుల బిరుదము.

**arched, (ఆర్చ్‌డ్)** *a.* 1) curved, కమానుగా కట్టిన; 2) covered with an arch, having or including an arch as a support, విలువంపైన సరంబి గల.

**ar'che-ol'ogy, (ఆర్కియాలజీ)** *n.* the scientific study of the ancient cultures through the examination of their material remains, పురాతనవస్తు శాస్త్రము, పురాతత్త్వశాస్త్రము.

**arch'er, (ఆర్చెర్)** *n.* bowman, a person who is trained to use bow and arrow, విలుకాడు.

**arch'eress, (ఆర్చెరస్)** *n.* a woman who is trained to use bow, ధనుస్సు ప్రయోగించు స్త్రీ.

**arch'ery, (ఆర్చరీ)** *n.* the activity of shooting with a bow and arrow, విలువిద్య.

**archetypal, (ఆర్కిటైపల్)** *a.* of or of the nature of, or constituting an archetype, original, ప్రాచీన నమూనాకు చెందిన స్వభావముగల లేక ప్రాచీన నమూనాగల.

**arch'e-type, (ఆర్కిటాయిప్)** *n.* something that served as the model or pattern for other things of the same type, అసలు నమూనా, అసలు స్వరూపము.

**ar'chi-epis'copal, (ఆర్చిపిస్కోపల్)** *n.* of an arch Bishop, క్రైస్తవుల ప్రధానగురు సం.

**archig'ony, (ఆర్కిగోని)** *(bio.)* the first birth of life on the earth, జీవారంభము.

**ar'chi-pel'ago, (ఆర్కిపెలాగొ)** *n.* group or chain of islands, చిన్న చిన్న దీవులుగల సముద్రము.

**architect,** ★★ **(ఆర్కిటెక్ట్)** *n.* somebody whose job is to design buildings and advise on their construction, శిల్పి.

**arc'hi-tecto'nics, (ఆర్కిటెక్టానిక్స్)** *n.* the science of architecture, శిల్పవిద్య.

**arc'hi-tecture,** ★★ **(ఆర్కిటెక్చర్)** *n.* the art and science of designing and constructing buildings, శిల్ప శాస్త్రము, వాస్తు శాస్త్రము.

**arch'itrave, (ఆర్కిట్రేవ్)** *n.* in classical architecture the lowest section of an entablature which comes into contact with the columns, స్తంభపు కొననుండు చిత్రపుపని.

**arch'ive,** ★ **(ఆ(ర్)కైవ్)** *n.* place where old documents are preserved, పాత దస్తావేజులు పెట్టి ఉందు ఇల్లు.

**arch'ives, (ఆ(ర్)కైవ్జ్)** *n. (pl.)* the building or room that houses archives, ప్రాచీనపు దస్తావేజులు, పాత దస్తావేజులు పెట్టియుండు ఇల్లు.

**archivist, (ఆర్కివిస్ట్)** *n.* somebody employed to collect catalogue and look after other items in the items of an archive, పత్రముల రక్షించువాడు.

**archway, (ఆర్చ్‌వే)** *n.* 1) an entrance or passage-way with an arch over it, రహదారి ద్వారము, ప్రవేశ ద్వారము; 2) an arch covering a passageway, కాలిత్రోవపైగల ఆర్చీ.

**arciform, (ఆర్సిఫామ్స్)** *a.* 1) bent like a bow, ధనురాకారములో వంచిన; 2) bow-shaped, వంపుగల, curved.

**arc lamp, (ఆర్క్ లాంప్)** a lamp that produces a brilliant light as a strong electric current jumps from one conductor to another, each usually a carbon electrode, విద్యుచ్ఛాప తేజము.

**arc light, (ఆర్క్‌లైట్)** the brilliant light given by an arc lamp, విద్యుచ్ఛాప దీపము.

**arcology, (ఆర్కాలజి)** *n, pl.* -gies. a planned city housed entirely within a single structure of enormous size, మొత్తం పట్టణ జనాభా ఒకే భవనంలో నివసించగల మహాభవనం.

**arctic, (ఆర్కిటిక్)** *a.* northern, ఉత్తరపు.

**arc-tu'rus, (ఆర్క్‌టరస్)** *n.* the brightest star in the constellation Boater and the fourth brightest star in the sky, స్వాతీనక్షత్రము.

**ar'dency, (ఆర్డెన్సీ)** *n.* 1) burning with emotion, ఉద్రేకము; 2) warmth of feeling or passion, ఉగ్రము; 3) ardor, తీవ్రత.

**ard'ent, (ఆర్డెన్ట్)** *a.* 1) feeling passion or felt passionately, పట్టుదలగల; 2) fervent, zealous, ఉగ్రమైన.

*synonyms* : enthusiastic, intense.
*antonyms* : dispassionate, frigid.

**ard'ently, (ఆర్డెన్ట్‌లీ)** *adv.* 1) whole heartedly, మనఃపూర్తిగా; 2) severely, తీవ్రముగా.

**ard'our, (ఆర్డర్)** *n.* 1) fervor, zeal, తీవ్రత; 2) fierce intensity of feeling, ఉగ్రత, పట్టుదల.

**ard'uous, (ఆర్డ్యూయస్)** *a.* difficult, కఠినమైన; 2) trying, కష్టమైన; 3) requiring hard work and continuous streunous effort, ప్రయాసమైన.

**are, (ఆర్)** *v., pres, indi. pl.* of be, the plural and second person singular present tense of the verb 'be', ఉన్నాము, ఉన్నారు, ఉన్నవి.

**are, (ఏర్)** *n.* a unit of area in the metric system, మెట్రిక్‌మానములో ఒక వైశాల్యపు కొలత. (119.6 చ.గజ.)

**a-rea,** ★★★ **(ఏరియా)** *n.* 1) extent of surface, విస్తీర్ణము, చదరపు కొలత; 2) inclosure, ఆవరణము; 3) space, స్థలము.

**a-re'ca, (ఆరెకా)** *n.* south east Asian palm tree with white flowers, పోకచెట్టు.

**a-re'na, (అరీనా)** *a.* an indoor or outdoor area surrounded by seating for spectators where shows and sports events take place, రంగపు బయలు, సాముచేయు బయలు.

**a-rena'ceous, (అరెనాసియస్)** *a.* sandy, ఇసుక సంబంధమైన.

**a-rena'tion, (అరెనేషన్)** *n.* foamenting with sand, వేడి ఇసుక కాపడము.

**are'olar, (అరెయోలార్)** *(bio, physic.) a.* అంతరములు (ఎడములు) గల.

**are'olar tissue, (అరెయోలార్ టిష్యూ)** *(bio.), n.* విరళకల, విరళధాతువు.

**a-reom'eter, (అరెయోమీటర్)** *n.* an instrument used to measure specific gravity, a hydrometer, తరళమితి.

**arg'ent, (ఆర్జెంట్)** *n.* the metal or the colour of silver, వెండి, వెండివంటిది.

**arg'ent'ation, (ఆర్జెంటేషన్)** *n.* to coat something with silver colour or with silver, వెండి నీరు తీయుట.

**ar'gentif'erous, (ఆర్జెంటిఫెరస్)** *a.* used to describe rocks or deposits containing silver, వెండివంటి.

**ar'gent'ine, (ఆర్జెంటైన్)** *n.* silvery in colour, వెండివలె నుండెడు.

**ar'gil, (ఆర్జిల్)** *n.* clay especially potter's clay, కుమ్మరవాని మన్ను.

**arigilla'ceous, (అరిజిల్లాసియస్)** *a.* used to describe sedimentary rock that is made up of fine silt or clay particles, కుమ్మరవాని మన్ను వంటి.

**ar'gosy, (ఆర్గోసీ)** *n.* a great merchant ship of venice, వర్తకనావ (కావ్యమందలి పదము).

**ar'guable, (ఆర్గ్యూయబుల్)** *a.* having offer to convince, వాదముగల.

**ar'gue,** ★★★ **(ఆర్గ్యూ)** *vi. & vt.* reason, వాదించు, persuade by reason, తర్కించు, కారణములు చూపి ఒప్పించు.

**ar'guer, (ఆర్గ్యూయర్)** *n.* one who try to convince by words, వాదించెడువాడు.

**argufy,** **(ఆర్గ్యూఫై)** *vt.* to argue about something that is unimportant, వాదించు, అనవసరమైనదాని గురించి వాదించు.

**ar'gument,** ★★★ **(ఆర్గ్యుమెంట్)** *n.* 1) discussion, వాదము; 2) disputation, తర్కము; 3) reason, కారణము; 4) cause, హేతువు; 5) summary, సంగ్రహము.

**ar'gu-men-ta'tion,** **(ఆర్గ్యుమెంటేషన్)** *n.* 1) controversy, వాదము; 2) process of debating or discussing something, తర్కము.

**ar'gu-men'tative,** **(ఆర్గ్యుమెంటేటివ్)** *a.* disputative, tending to disagree and argue, తర్కించునట్టి.

**ar'gus,** **(ఆర్గస్)** *n.* a being in Greek mythology having a hundred watchful eyes, నూరుకండ్లుకలవాడు.

**ar-gu'te,** **(ఆర్గ్యూట్)** *a.* keen, తీక్షణమైన, కీచు.

**ar'id,** **(యారిడ్)** *a.* dry, used to describe a region in which the annual rainfall is less than 25 cm / 10 sq. inches, ఎండిపోయిన.

*synonyms* : barren, colourless, unproductive.
*antonyms* : fertile, lively.

**a-rid'ity,** **(ఆరిడిటి)** *n.* the state of complete drying, ఎండిపోయిన స్థితి.

**a'ries,** **(యారిస్)** *n.* the first sign of the zodiac represented by a ram, మేషరాశి.

**arietis,** **(ఆరిటిస్)** *(astr.), n.* అశ్వనీ నక్షత్రం

**a-right,** **(ఎరైట్)** *adv.* correctly, in the correct or proper way, సరిగా, తిన్నగా.

**a-rise',** ★★★ **(ఎరైజ్)** *vi.* 1) rise, come or get up, లేచు; 2) rise, ఉదయించు; 3) happen, occur, కలుగు, సంభవించు; 4) to rise from a quiet inactive or subjugated state to become active, ఉత్సాహము పొందు; 5) to move upwards, పైకిపోవు.

**ar-is'en,** **(ఎరైజెన్)** *p.p.* of arise.

**ar'is-toc'racy,** **(యారిస్టాక్రసి)** *n.* ruling body of nobles, ప్రభువులు.

*synonyms* : elite, nobility, patricious.
*antonyms* : commoners, plebians.

**a-ris'tocrat,** **(యారిస్టోక్ర్యాట్)** *n.* a member of the highest social class, గర్విష్ఠుడు.

**a-ris-to-cratic, ari's-to-cratical,** **(యారిస్టోక్ర్యాటికల్)** *a.* 1) pert to the aristocracy, ప్రభువుల సం., 2) noble, గొప్పవంశపు; 3) haughty, అతి గర్వముగల.

**arith'metic,** ★ **(అరిత్‌మెటిక్)** *n.* the branch of mathematics that deals with addition, subtraction, multiplication and division, అంకగణితము.

**ar'ith'met'ical,** **(అరిత్‌మెటికల్)** *a.* of or relating to arithmetic - అంకగణిత సం.

**ar'ithme-ti'cian,** **(అరిత్‌మెటిషియన్)** *n.* a person who studied arithmetic in a specialised manner, అంకగణితజ్ఞుడు.

**arithmetic unit,** **(అరిత్‌మెటిక్ యూనిట్)** the part of a digital computer in which arithmetical operations are performed, కంప్యూటర్ గణిత ప్రక్రియలు నిర్వర్తించు భాగము.

**arithmometer,** **(అరిత్‌మోమీటర్)** *n.* an early form of adding machine, కూడిక యంత్రపు ప్రాథమిక రూపం.

**ark,** **(ఆర్క్)** *n.* the ship that according to biblical accounts noah was instructed to build by God to save his family and the animals from the flood, పెద్ద ఓడ.

**arles,** **(ఆర్లెస్)** *n.* money given in confirmation of a bargain or engagement, earnest money, బయానా, వస్తువు బేరముచేసి ఖరారు చేయుటకు గుర్తుగా ఇచ్చు ధనము.

**arm,** ★★ **(ఆమ్)** *n.* 1) hand, చేయి; 2) weapon, ఆయుధము; 3) branch, కొమ్మ; 3) be in arms = దండెత్తు; 4) –*vi.* furnish with weapons, ఆయుధములను ధరింపజేయు; 5) –*vi.* to take up arms, ఆయుధములను ధరించు; 6) fore arm = ముంజేయి; 7) arm pit = చంక.

**ar'mada,** **(ఆర్మడా)** *n.* a fleet of armed ships, యుద్ధపు ఓడలదళము.

**ar-ma-dil'lo',** **(ఆర్మడిలో)** *n.* a burrowing mammal with a hard plated body found in temperate and tropical regions of America and related to ant eaters and sloths, నఖమృగము, ఘుణము.

**ar-mament,** **(ఆర్మమెంట్)** *n.* 1) army, సైన్యము; 2) the trials for a war or battle, యుద్ధ సన్నాహము; 3) the guns and other weapons on a military ship or aircraft, యుద్ధ సామగ్రి.

**ar-mature,** **(ఆర్మేచర్)** *n.* the moving part in an electromagnetic device wound with coils that carry a current, కవచము, విద్యుదయస్కాంతములో చలించు భాగము.

**armband,** **(ఆమ్‌బ్యాండ్)** *n.* a band of cloth worn around the upper arm as a symbol or badge, గుర్తుగా భుజమునకు కట్టుకొను వస్త్రపు పట్టీ.

**arm'chair,** ★★ **(ఆమ్‌ఛెయిర్)** *n.* a chair with hands, చేతుల కుర్చీ.

**arm'ed,** **(ఆర్మ్‌డ్)** *a.* 1) having arms or hands, చేతులుగల; 2) furnished with weapons, ఆయుధములు ధరించిన.

**armed forces,** **(ఆర్మ్‌డ్ ఫోర్సెస్)** all of the military, naval, and air forces of a country, సాయుధ సైన్యము.

**armed neutrality, (ఆర్మ్‌డ్ న్యూట్రాలిటి)** the status of a nation or nations refraining from war but in readiness for it, సాయుధ తటస్థత.

**arme'nian, (ఆర్మేనియన్)** *n.* somebody who was born or brought up in Armenia or who is a citizen of Armenia, ఆర్మేనియా దేశస్థుడు.

**armful, (ఆమ్‌ఫుల్)** *n, pl.* -fuls. as much as one arm or both arms can hold, చేతులు పట్టినంత.

**armguard, (ఆమ్‌గార్డ్)** *n.* 1) a protective covering for the arm, హస్త కవచము; 2) (boxing.) defense with the arm, చేతితో రక్షణ చేసుకొను.

**arm'-hole, (ఆమ్‌హోల్)** *n.* 1) arm pit, చంక; 2) either of the holes at the top of a garment for the wearers arms to go through, ఒక వస్త్రము యొక్క చేతులు దూర్చుటకు వీలైన ఖాళీ భాగము.

**armil or armill, (ఆర్మిల్)** *n.* a bracelet or armlet, especially one awarded by an official of a government or church in recognition of exemplary action, ఆదర్శమైన పనికి ప్రభుత్వము లేక చర్చివారిచ్చిన హస్త భూషణము.

**ar'millary, (ఆర్మిలరీ)** *a.* of bracelets or hoops, వలయమువంటిది, కడియము వంటి.

**arm'istice, (ఆర్మిస్టిసి)** *n.* a truce in a war to discuss terms for peace, a stop in fighting, temporary peace, truce, యుద్ధము నిలుపుచేయుట, కొంచెము కాలమువరకు సంధి.

**arm'less, (ఆమ్‌లెస్)** *a.* 1) not having hands, చేతులులేని; 2) not having arms or weapons, ఆయుధములు లేని.

**arm'let, (ఆమ్‌లెట్)** *n.* 1) a band worn on the upper arm, చిన్నశాఖ, చేతిపై ధరించిన చిన్న పట్టీ; 2) a short narrow arm of a lake or the sea, నీటి శాఖ.

**armor, (ఆర్మర్)** *n.* a coat of mail, protective clothing or metal or leather worn in battle by soldiers in former times, కవచము.

**arm'orer, (ఆర్మొరర్)** *n.* maker of weapons and armour, ఆయుధములు చేయువాడు.

**arm'orial, (ఆర్మోరియల్)** *a.* relating to coats of arms or decorated with a coat of arms, కులబిరుదు సంబంధమైన, కవచము సంబంధమైన.

**arm-ory, (ఆర్మొరీ)** *n.* a building in which weapons are stored, ఆయుధశాల.



**armour = armor, (ఆర్మర్)** a coat of arms, కవచము.

**arm'pit, (ఆమ్‌పిట్)** *n.* the hollow area under the arm where it joins the body, చంక.

**arms, (ఆమ్స్)** *n. (pl.)* the ensigns of a family, కులబిరుదులు, నిశానులు.

**arms race, (ఆమ్స్‌రేస్)** a competition between countries for supremacy in armaments, ఆయుధపోటీ.

**arm wrestling, (ఆమ్‌రెజిలింగ్)** a contest of strength between two people, in which the contenders grasp usually right hands, resting their right elbows on a table, ద్వంద్వ యుద్ధము.

**arm'y, ★★★ (ఆర్మి)** *n.* 1) troops, సేన; 2) troops, the branch of country's armed forces trained to fight on land, దండు.

**ar'oma, (అరోమా)** *n.* fragrance, a smell especially a fragrant smell, సువాసన.

**aromatic, (యారోమ్యాటిక్)** *a.* with a distinctive and pleasant smell, సువాసన ఇచ్చెడు.

**aromaticity, (యారోమ్యాటిసిటి)** *n.* the chemical property characteristic of aromatic compounds, సువాసన.

**aromatic vinegar, (యారోమ్యాటిక్ వినిగర్)** a solution of volatile oils in acetic acid, alcohol and water used as a stimulant in fainting fatigue and similar ailments, ఆకలి పుట్టించు ద్రావణం

**a-rose' (ఎరోజ్)** *p.t.* of arise.

**a-round, (ఎరౌండ్)** *prep., & adv.* on all sides of, looking or moving to the other side of, చుట్టును, అన్ని ప్రక్కలను.

✦ British English లో round మరియు around లను ఒకే అర్థంలో ఉపయోగిస్తారు. around / round = చుట్టు, అన్ని ప్రక్కల.

*Eg : The earth goes round / around the sun.*

*They live round / around the corner.*

*Karthik travelled round / around India.*

American English లో అయితే పై అర్థంలో around ను మాత్రమే ఉపయోగిస్తారు.

British English మరియు American English లో about లేదా around లను 'approximately (సుమారుగా)' అనే అర్థంలో ఉపయోగిస్తారు.

*Eg : They left about / around 10 o' clock.*

**around-the-clock, (ఎరౌండ్ ద క్లాక్)** *a.* 1) never stopping, నిరంతరము జరుగు; 2) constant, స్థిరమైనది.

**a-rouse, ★★ (అరౌజ్)** *vt.* 1) rouse, లేపు, నిద్రలేపు; 2) excite, to evoke a feeling response or desire, ప్రేరేపించు.

**ar'rack, (యారక్)** *n.* spirituous liquor, సారాయి.

**ar-raign', (అరాయిన్)** *vt.* accuse, to call somebody to account for a fault or mistake, తప్పుమోపు.

**ar-raign'er' (అరాయినర్)** *n.* one who calls somebody to account for a fault or mistake, తప్పుమోపువాడు.

**ar-raign'ment, (అరాయిన్‌మెంట్)** *n.* accusation, the legal process involved in bringing somebody before a court of law to answer a charge, నేరము వేయుట.

**ar-range, ★★★(అరేంజ్)** *vt.* 1) put in proper order,ఒక వరుసను లేక పద్ధతిగా పెట్టు; 2) adjust, సవరించు, చక్కబరచు; 3) prepare, సిద్ధము చేయు; 4) -*vi.* make preparations for what is necessary to make something happen in the future, సిద్ధమవు.

**arr-ang'ement, ★★★ (అరేంజ్‌మెంట్)** *n.* 1) placing in proper order, 2) settlement, పరిష్కారము; 3)preparation, సిద్ధము.

**ar'rant, (యారెంట్)** *a.* used to emphasize that somebody or something is an extreme example of something disapproved, దుష్టమైన, చెడ్డ.

*synonyms* : absolute, extreme, outright.
*antonyms* : disguised, mitigated.

**ar'ras, (యారాస్)** *n.* a hanging screen or tapesty for a wall, చిత్రవిచిత్రమైన తెర.

**ar-ray, (అరే)** *n.* 1) order of battle, వ్యూహము; 2) dress, దుస్తు; 3) -*vt.* marshal, వ్యూహముగా ఏర్పరచు; 4) dress, దుస్తులువేయు; 5) a large number of wide range of people, చాలా మంది అనేక రకాలైన ప్రజలు.

*synonyms* : apparel, disposition, formation.
*antonyms* : disorder, disperse.

**ar-rear', (అరియర్)** *n.* 1) balance still due, మిగత, నిలువ, బాకీ; 2) unpaid debts, చెల్లించని బాకీలు.

**arrearage, (అరియరేజ్)** *n.* debts, arrears, బకాయి ధనము.

**ar-rest', ★★ (అరెస్ట్)** *vt.* 1) to bring to a stand still, నిలుపు; 2) stop, అడ్డగించు; 3) to apprehend and take into custody, seize, పట్టుకొను; 4) -*n.* seizure, పట్టుకొనుట, నిర్బంధము; 5) a. of bleeding = నెత్తురుకారుటను ఆపుట.

*synonyms* : capture, detain, stop.
*antonyms* : release, set free.

**arrest'able, (అరెస్టబుల్)** *a.* that which can be stopped, ఆపదగిన.

**arresta'tion, (అరెస్టేషన్)** *n.* the act of being stopping, ఆపుట.

**arrestm'ent, (అరెస్ట్‌మెంట్)** *n.* to stop, to stay, ఆపుట.

**arride', (అరైడ్)** *vt.* to make happy, సంతోషపెట్టు.

**arriere-ban, (అరియరిబాన్)** *n.* 1) the summons of a feudal lord, calling his vassals to military duty, జమిందారు తన అధీనములోని వారిని యుద్ధమునకు రావలసినదిగా ఇచ్చిన పిలుపు;2) the group of vassals so summoned, తాబేదారులు,

**av-erage,**★★★ **(యావరేజి)** *a. & n.* 1) the level, amount or degree of something that is typical of a group or class of people or things, సరాసరి, సగటు; 2) -*vt.* to calculate numerical average, సరాసరిచేయు.

*synonyms* : medium, norm, standard.
*antonyms* : exceptional, extreme.

**a-verse, (అవర్స్)** *a.* 1) disinclined, ఇష్టములేని; 2) unwilling, సమ్మతిలేని.

*synonyms* : antipathetic, hostile, reluctant.
*antonyms* : sympathetic, willing.

**aver'sion, (అవర్షన్)** *n.* 1) dislike, hated, అయిష్టము; 2) dislike, అసహ్యము.

**aversive, (అవర్సివ్)** *a.* 1) that shows aversion; averse, అయిష్టత చూపు; 2) (Psychology.) tending to avoid, తప్పించుకొను ప్రయత్నించిన.

**a-vert', (అవర్ట్)** *vt.* 1) to turn aside, నివారించు; 2) to prevent something from occurrence, తప్పించు.

*synonyms* : evade, obviate, ward off
*antonyms* : fix, face

**a'viary, (ఎవియరీ)** *n.* an enclosure or a large cage where birds are kept, పక్షులను పెంచుటకు ఇల్లు లేక గూడు.

**avicult-ure,** (ఏవికల్చర్) *n.* the care and rearing of birds in cages, aviaries or enclosures, పక్షులను పెంచుట.

**a-vid',** (ఎవిడ్) *a.* 1) greedy, eagerly desirous, అత్యాశగల; 2) eager for, dedicated to or enthusiastic about something, ఆత్రుతగల.

**a-vid'ity,** (ఎవిడిటి) *n.* eagerness or greed, అత్యాశ, ఆతురత్వము.

**av'o-ca'tion,** (యావొకేషన్) *n.* employment, a calling or occupation, వ్యాపారము, వృత్తి.

**a-void',** ★★★ (ఎవాయిడ్) *vi.* 1) to keep away from somebody or something, తప్పించుకొను; 2) to manage not do something or to stop something happening, shun, మానుకొను.

*synonyms* : abstain from, escape, shun.
*antonyms* : attack, face.

✦ **"తప్పించుకోవడం, దూరంగా ఉంచడం" అనే భావంతో ఉన్న పదాలు :**

| | | |
|---|---|---|
| *1. avoid* | : | to keep away from something or somebody, వ్యక్తికి లేదా వస్తువుకి దూరంగా ఉంచటం. |
| *2. shun* | : | to avoid somebody or something, ఒక వ్యక్తికి లేదా వస్తువుకి దూరంగా ఉండటం. |
| *3. shrik* | : | to avoid something which one should do as one is lazy, సోమరితనం కారణంగా పని చేయకుండా తప్పించుకోవడం. |
| *4. circumrent* | : | to find a way of avoding a difficulty or a rule |
| *5. eschew* | : | to deliberately avoid some thing, ఉద్దేశపూర్వకంగా కావాలనే తప్పించుకోవడం. |
| *6. renounce* | : | to avoid something voluntarily, స్వచ్ఛందంగా మానేయడం లేదా వదిలేయడం. |
| *7. refrain* | : | to avoid or stop oneself from doing something, పని చేయకుండా నిరోధించడం. |
| *8. abstain* | : | to avoid something bad, చెడుకు దూరంగా ఉండటం. |
| *9. evade* | : | to avoid meeting somebody or to avoid dealing with something which is legally and morally right, ఒకర్ని కలవకుండా తప్పించుకోవడం లేదా మంచి పనులు చేయకుండా తప్పించుకోవడం. |
| *10. elude* | : | to avoid somebody or something , ఒక వ్యక్తికి లేదా వస్తువుకి దూరంగా ఉండటం, తప్పించుకోవడం. |
| *11. dodge* | : | to avoid doing something especially in a dishonest way, చేయాల్సిన పని చేయకుండా తప్పుకోవడం. |
| *12. fudge* | : | to avoid giving a clear answer , స్పష్టంగా జవాబివ్వకుండా తప్పించుకోవడం. |
| *13. skip* | : | to avoid doing something which one should do, చేయాల్సిన పనిని చేయకుండా తప్పించుకోవడం. |
| *14. skirt* | : | to avoid talking about something because it is difficult or embarrasing, ఇబ్బందికరమైన పరిస్థితి నుండి తప్పించుకోవడానికి మాట్లాడకుండా ఉండటం. |

**a-voidable,** (అవాయిడబుల్) *a.* that which can be avoided, తప్పించుకొనదగిన.

**a-void'ance,** (అవాయిడన్స్) *n.* the act of keeping away from somebody or something, తప్పించుకొనుట, మానుకొనుట.

**av-oirdu-pois',** (యావడిపోయిజ్) *n.* the amount that somebody weighs, a system for measuring weights based on the pound, బరువైన సరుకులు తూచుటకు ఒక తూనిక లెక్క.

**avouch', avow',** (అవచ్, అవో) *v.* 1) assert, affirm, నిశ్చయముగ చెప్పు, రూఢిగా చెప్పు; 2) admit, confess, ఒప్పుకొను; 3) a-vow'al, *n.* assertion, నిశ్చయముగా చెప్పుట; 4) confession, ఒప్పుకొనుట; 5) Av-ow'edly, *adv.* admittedly, బాహాటముగా, స్పష్టముగా, ఒప్పుకొని.

**a-vow,** (అవో) *vt.* 1) affirm, రూఢిగా చెప్పు; 2) confess, ఒప్పుకొను.

**a-vow'al,** **(అవోవల్)** *n.* 1) assertion, నిశ్చయముగా చెప్పుట; 2) confession, a frank statement or admission, ఒప్పుకొనుట.

**a-vow'edly,** **(అవోవిడ్లీ)** *adv.* admittedly, బాహాటముగా, ఒప్పుకొని.

**a-vul'sion,** **(అవల్యూషన్)** *n.*చీల్చివేయుట, పెఱికివేయుట.

**a-wait,** ★ **(అవెయిట్)** *vt.* wait for something or somebody, ఎదురుచూచు, కనిపెట్టుకొనుయుండు.

**a-wake',** ★ **(అవేక్)** *vt.* 1) to rouse somebody, from sleep, నిద్రలేపు; 2) -*vi.* cease to sleep, మేలుకొను; 3) -*a.* not sleeping and fully conscious, మేలుకొని ఉన్న; 4) to rouse from inaction, సోమరితనము నుంచి మేలుకొల్పు.

**a-ward',** ★★★ **(అవార్డ్)** *vt.* 1) give by a judicial sentence, ఇవ్వవలసినదని తీర్పు ఇచ్చు; 2) *n.* judgement, తీర్పు విధి.

**aware',** ★★★ **(అవేర్)** *a.* 1) knowing, ఎరిగిన, తెలిసిన; 2) He is not a. of my arrival = నేను వచ్చిన సంగతి అతడు ఎరుగడు.

*synonyms* : alive to, conscious, sensitive.
*antonyms* : ignorant, insensitive.

**a-way',** **(అవే)** *adv.* an adverb used to indicate that something or somebody moves so as to leave a particular place, అవతలికి, దూరముగా, దూరపు ప్రక్కకు, లేకుండవేయు, పోవు, మొ. పదములకు తుల్యముగా వాడుక చేయబడును. as to give a = ఇచ్చివేయుట; to run a = పారిపోవుట.

**aw'e,** ★ **(ఆ)** *n.* reverential fear, భక్తిపూర్వకమైన భయము.

**aw'ful,** **(అఫుల్)** *a.* very bad or unpleasant, భయంకరమైన.

*synonyms* : fearful, ghastly, terrible.
*antonyms* : bold, pleasing.

**a-while',** **(అవయిల్)** *adv.* for a short time, కొంచెము సేపు.

**awk'ward,** ★★ **(అక్వర్డ్)** *a.* 1) clumsy, వికారమైన, మోటు; 2) unskillful, embarrassing and requiring a great tact or skill to resolve, నేర్పు లేని.

*synonyms* : embarrassed, inconvenient.
*antonyms* : amenable, graceful.

**awkward-age,** **(అక్వర్డేజ్)** the time of life when one is no longer a child and yet not fully grown up; the beginning of adolescence, కౌమారప్రాయం.

**awl,** **(ఆల్)** *n.* a tool consisting of a handle and a slim metal shaft with a sharp point used for boring holes in leather or wood, అరె లేక కదురు అను మాదిగవాని పనిముట్టు.

**awn,** **(ఆన్)** *n.* a stiff bristle projecting from the tip of a plant organ, కొన్ని ధాన్యపు గింజల కొననుండు ముల్లు.

**awn'ing,** **(ఆనింగ్)** *n.* covering, a plastic, canvass or metal roof supported by a frame and often foldable that is placed over a shop front or side of a caravan, మేలుకట్టు, వితానము.

**a-woke',** **(అవోక్)** *p.t.* of Awake.

**a-wry',** **(అ్రై)** *a.* or *adv.* not in the proper position but turned or twisted to one side, వంకరయైన, లేక వంకరగా.

**ax, axe,**★ **(యాక్స్)** *n.* 1) a tool with a heavy blade, used for chopping wood, గొడ్డలి; 2) have an ax to grind, కత్తులు నూరు; 3) to be discharged, విడుదల చేయ వలసిన; 4) give the ax, గొడ్డలిని ఇచ్చు; 5) to discharge, dismiss, or spurn. తొలగించు, వెళ్ళగొట్టు; 6) to have a special purpose, usually from a selfish reason, for taking action or being interested.

**axi'lla,** **(యాక్సిలా)** *n.* 1) arm pit, చంక, కక్ష; 2) hollow under birds wing, పక్షిరెక్కక్రింది ఖాళీ.

**axi'om,** **(యాక్షియమ్)** self evident truth, generally accepted truth without demanding for any proof, ప్రత్యక్షముగా నిజమని తెలియు సిద్ధాంతము.

**axiom,** **(యాక్షియమ్)** *n.* 1) a statement taken to be true without proof, ప్రత్యక్ష సూత్రము; 2) self-evident truth, కనిపించే సత్యము; 3) a well-established principle, rule or law, స్థిరపడిన నియమము, సిద్ధాంతము లేక చట్టము.

**axis,** **(యాక్సిస్)** *n, pl.* axes. 1) a straight line about which an object turns or seems to turn, అక్షము; 2) the axis of the earth is an imaginary line through the North pole and the South pole, a central or principal line around which parts are arranged regularly, ఇరుసు; 3) any line used for reference ప్రమాణమునకు తీసుకొను రేఖ ఏదైనా; 4) (optics.) a straight line drawn through the optical centre of a lens, and perpendicular to both its surfaces, ఒక కటకము యొక్క దృక్ కేంద్రము గుండా దాని రెండు ఉపరితలములకు లంబముగా గీయురేఖ.

> **note :** Before the Second World War, Germany, Italy and Japan came together by informal agreement. These were called the Axis Powers.

**axisymmetric,** **(యాక్సిసిమెట్రిక్)** *a.* symmetric about the axis, అక్షసౌష్టవముగల.

**ax'le, ax'le-tree', (యాక్సిల్, యాక్సిల్‌ట్రి)** *n.* pin on which a wheel revolves, ఇరుసు.

**ay', (ఎ)** *adv.* 1) yes, అవును, 2) oh, ఓయి.

**ay'ah, (ఆయా)** *n.* a maid whose duties include the care of children, దాది.

**aya'tolla, (ఐయతులా)** *n*: a Shiate religious leader in Iran, ఇరాను దేశంలో షియా మతస్థుల నాయకుడు.

**aye[1] (ఐ)** • *adv* : 1. yes. అవును.
• *n* : (in voting) I give consent, అనుకూలంగా ఓటు.

**aye[2] (ఐ)** *adv* : always, for ever, ఎల్లప్పుడు, అన్ని వేళల; eg : *He has gone for aye;* అతడు శాశ్వతంగా వెళ్ళిపోయాడు.

**'aye - aye, (ఐ ఐ)** *n* : a nocturnal lemur living on trees, చెట్లపై నివసించే కోతి వంటి రాత్రి చర జంతువు.

**'ayamara, (ఐమారా)** *n* : people of the South American Indian origin in Peru and Bolivia, దక్షిణ అమెరికాలోని పెరూ – బొలీవియా ప్రాంతంలో ఇండియన్‌లకు చెందిన ప్రజలు.

**ayur'veda, (ఆయుర్వేద)** *n* : traditional Indian system of medicine, సాంప్రదాయక హిందూ వైద్యవిధానం – ఆయుర్వేదం

**a'zalea, (అజేలియా)** *n* : a kind of flowering shrub with purple, white or yellow flowers, రంగు రంగుల పూలు పూచే ఒక రకం పూల మొక్క.

**a'zilian, (అజీలియన్)** *n* : an early mesolithic culture of Western Europe believed to be of the age 10,000 to 8,000 B.C., పశ్చిమయూరప్‌లో క్రీ.పూ. 10,000 – 8,000 సంవత్సరాల కాలంలో వర్థిల్లిన తొలి మధ్యశిలాయుగ నాగరికత.

**a'zoic, (ఎజోయిక్)** *adj* : having no trace of life, having no trace of organic remains, జీవరాశి చిహ్నాలు లేని, జీవ శిథిలాలు లభించని.

**az'-ure, (అజూర్)** *a.* & *n.* deep blue, like the colour of a clear sky on a warm day, నీలవర్ణము.

**azurite, (అజూరైట్)** *n.* a blue copper ore, నీలంగా ఉండే రాగి ముడి ఖనిజము.

**azygous, (అజిగస్)** *a.* (Anatomy.) 1) not being one of a pair; single, ఒక జతగాలేని; 2) such as a muscle or vein, ఒక కండరము లేక నాళము వలె ఒకటిగానే ఉన్న.

**B** (బి) *n.* 1) second letter of the alphabet in higher case (capital letter), ఆంగ్ల వర్ణమాలలో రెండవ అక్షరం (పెద్ద అక్షరం) 2) second hypothetical person or thing, కల్పిత వ్యక్తులు లేక వస్తువులలో రెండవది. (eg : *A is good but B is better than A.*) 3) second highest category, ఉన్నత స్థాయిలో ద్వితీయశ్రేణి. (eg : *B class student, B class city etc.*) 4) the second unknown quantity in algebra, బీజ గణితంలో రెండవ అజ్ఞాతరాశి (eg : $A \times B = AB$) 5) a category of human blood system i.e., ABO system.

**BAA or B.A.A.** (బిఎఎ) (*abbr.*) Bachelor of Applied Arts, కళలలో బ్యాచిలర్ డిగ్రీ.

**baa,** (బా) *n.*1) the long wavering cry characteristic of a sheep or lamb or goat, మేక అరుపు. *vt.* 2) to make the long wavering cry characteristic of a sheep or lamb, మేక, గొఱ్ఱె వంటి అరుపు అరుచు.

**baal,** (బాల్) *n.* 1) any of the fertility or nature gods, ఫోనీషియా (ప్రాచీన సిరియా తీరంలోని కొంతభాగం) దేశస్థుల పురుష దేవత, సంతాన దేవత లేక ప్రకృతి దేవత. 2) worshipped by the Phoenicians, ఫోనీషియా యందు ప్రజలచే పూజింపబడు దేవత.

**baalish,** (బాలిష్) *adj.* 1) of or belonging to Baal, బాల్ దేవునికి చెందిన. 2) idolatrous, విగ్రహారాధన చేయు.

**baalism,** (బాలిజ్మ్) *n.* the worship of Baal, బాల్ అనే దేవతల ఆరాధన.

**baas,** (బాస్) *n.* used nowadays for a master, a form of address, యజమాని, పై అధికారి (ప్రస్తుతం సంబోధనకు వాడు పదము).

**baaskap or baasskap,** (బాస్కాప్) *n.* aparthied, జాతి వెలివేత విధానము.

**baba,** (బాబా) *n.* a small, spongy, light cake, made with yeast, ఈస్టుతో తయారగు తేలికైన రొట్టె.

**baba,** (బాబా) (2), *n.* a child or baby, in India, (భారతదేశంలో) బిడ్డ.

**baba,** (బాబా) (3), *n.* a title of respect in Turkey, especially for a noble, టర్కీలోని కులీనులకు ఉండు బిరుదు.

**babbitt,** (బాబిట్) *n. & v.* 1) an alloy of tin, antimony, copper, and sometimes lead. Babbitt metal, రాగి, యాంటిమోని, సీసము, తగరపు మిశ్ర లోహము, -*vt.* 2) to line or furnish (a bearing) with babbitt, బేరింగులకు బాబిట్ లోహపు పూతపూయు.

**babbitt,** (బాబిట్) *n.* 1) a smug, ఆత్మ సంతృప్తిగలవాడు. 2) self-satisfied businessman, especially one who conforms to business success, చిన్న విజయాలకు తృప్తిపడు వ్యాపారి.

**babbittry,** (బాబిట్రీ) *n.* conformity to middle-class ideas of respectability and business success, మధ్య తరగతి భావాలు, వ్యాపార విజయాలు.

**bab'ble,** (బాబుల్) *vi & vt.* 1) blab, వచ్చీరాని మాటలాడు, వదరు. -*n.* 2) prattle, speak coherently, వదరు, ప్రేలు. 3) *n.* an idle talk, వ్యర్థప్రసంగము.

**babbler,** (బాబ్లర్) *n.* 1) a person or thing that babbles, వదరుబోతు, వాగుడుకాయ. 2) any of a family of passerine birds with a loud, chattering cry, పెద్ద అరుపుగల పిచ్చుక జాతికి చెందిన ఒక పక్షి.

**babcock test,** (బాబ్‌కాక్ టెస్ట్) *n.* a test for measuring the amount of butter fat in milk, పాలలో వెన్న ఎంత పరిమాణములో కలదో తెలుపు పరీక్ష.

**ba'be,** (బేబ్) *n.* 1) infant, చిన్నబిడ్డ, పొత్తులబిడ్డ, చంటిబిడ్డ. 2) lover, used as an affectionate term of address to a lover or somebody who is dearly loved, బిడ్డలాడుకొను బొమ్మ, ప్రేమించిన వ్యక్తిని ప్రేమతో పిలుచు పిలుపు.

**babe in the wood or woods,** (బేబ్ ఇన్ ద వుడ్ ఆర్ వుడ్స్) 1) a very innocent or inexperienced person, అనుభవ శూన్యుడు. 2) one who has a child's blind trust, చిన్న పిల్లవానివలె గుడ్డి నమ్మకము ఉంచువాడు.

**ba'bel,** (బేబెల్) *n.* 1) confusion, కలవరము. 2) a confused noise, గందరగోళము. 3) many people talking at one time, చాలామంది ఒకేసారి మాట్లాడుట.

**babel,** (బేబెల్) *n.* 1) a tall structure, ఎత్తైన కట్టడం. 2) the noise which comes at a time when many speak or talk, గందరగోళపు గొడవ.

**babelic,** (బేబెలిక్) *adj.* 1) of or having to do with babel, ఎత్తైన గోపురానికి చెందిన, గందరగోళమునకు సంబంధించిన. 2) of the nature of a babel, గందరగోళమైన. 3) noisily confused, ఎక్కువ శబ్దముగల.

**babelize,** (బేబెలైజ్) *vt.*, -ized, -izing. 1) to throw into confusion, గందరగోళ పరచు, చీకాకుచేయు. 2) make unintelligible, అర్థము కాకుండాజేయు. 3) confound. -*n.* 4) babelization. గందరగోళపరచు.

**babi,** (బాబి) *n.* 1) Babism, పర్షియాలోని బాబీ తెగవారి పవిత్ర దివ్య జీవన సిద్ధాంతం. 2) Babist, *adj.* పర్షియా బాబీ తెగవారి దివ్య జీవన సిద్ధాంతమును పాటించు వ్యక్తి. 3) of or having to do with Babism, బాబీ తెగవారి దివ్య జీవన సిద్ధాంతమునకు సంబంధించిన.

**babiana,** (బాబియనా) *n.* a plant of the Iris family, having spikes, ఐరిస్ జాతికి చెందిన ఒక ముళ్ళ మొక్క

**babies'-breath, (బేబీస్ బ్రెత్)** *n.* a tall plant bearing numerous clusters of small, fragrant, white or pink flowers, సువాసనగల చిన్న తెలుపు లేక గులాబి రంగు పూలు పూయు పొడవైన మొక్క.

**babies'-slippers, (బేబీస్ స్లిప్పర్స్)** *n.* bird's-foot trefoil, మూడేసి పత్రాల ఆకులు, రంగు రంగుల పూవులు పూసే కాయ ధాన్యపు మొక్కల్లో ఒక రకము.

**babinski's reflex, (బాబిన్స్కీస్ రిఫ్లెక్స్)** a reflex in which the big toe turns up, instead of curling under, when the sole of the foot is stroked. The abnormal reaction usually indicates a brain lesion, మెదడుకు వచ్చు ఒక రకమైన వ్యాధి.

**bab'ish, (బేబిష్)** *a.* of or typical of a baby, పిల్లతనపు, బాల్యపు.

**babooism, (బాబూయిజ్మ్)** *n.* 1) the superficial English culture, ఇంగ్లీషు సంస్కృతిని అనుసరించే నడమంత్రపు ప్రవర్తన. 2) imperfect English of baboos, కొందరు వచ్చిరానట్లుగా మాట్లాడే ఇంగ్లీషు భాష.

**ba-boon', (బబూన్)** *n.* a large ground-dwelling monkey, native of Asia and Africa, ఆసియా, ఆఫ్రికాలలో ఉండే ఒకజాతి కోతి.

**baboonery, (బాబూనరీ)** *n, pl.*-eries. 1) baboonish behaviour, వచ్చీరాని ఇంగ్లీషును, వారి భాషను, ఆచారాలను అనుకరించే ప్రవర్తన. 2) loutishness, మోటుతనము.

**baboonish, (బాబూనిష్)** *adj.* like a baboon, బబూన్ కోతి గుణాలు గల.

**babouche or baboosh, (బాబూష్)** *n.* a soft, slipperlike leather shoe with a curling toe and no heel, worn in Iran, North Africa, and surrounding areas, ఇరాన్, నార్త్ ఆఫ్రికా మొదలగు దేశాలలో ఉపయోగించే ముందు భాగం, గుండ్రంగా ఉండి, ఎత్తు లేకుండా ఉండే ఒక రకమైన మెత్తని చెప్పులు.

**babul, (బాబుల్)** *n.* 1) any tree of various acacias that yield gum and tannin, తుమ్మచెట్టు. 2) the gum, pods, or bark of a babul tree, తుమ్మ చెట్టు యొక్క జిగురు, కాయ లేక బెరడు.

**babushka** or **baboushka, (బాబుష్కా)** *n.* a woman's scarf or kerchief worn on the head and tied under the chin, త్రిభుజాకారముగా ఉండి, నెత్తిపై నుండి చెవులు మూయునట్లు గడ్డం క్రింద ముడివేసి కట్టుకొనెడు స్త్రీలు ధరించు ఒక వస్త్రము.

**baby,** *pl.* **-bies, -bied, -bying, (బేబీ)** *n.* 1) a very young child, especially one too young to walk or speak; infant. (SYN) nursling, నడవడం, మాట్లాడటడం రాని చిన్న బిడ్డ. 2) the young of an animal, జంతువుయొక్క పిల్ల. 3) the youngest of a family or group, కుటుంబం లేక సమూహాములో అందరికంటె చిన్నదైన వాడు / అది. 4) a person who acts like a baby, childish person; చిన్న పిల్లవలె ప్రవర్తించు వ్యక్తి. *-adj.* 5) young, చిన్నదైన. 6) small for its kind, small, ఒక సమూహాములో చిన్నదైన. 7) of or for a baby, చిన్నదైన. 8) like that of a baby, childish, (SYN) babyish, infantile, చిన్న పిల్లవలె. *-vt.* 9) to treat as a baby, pamper: (SYN) coddle. *-adj.* babylike. బిడ్డవలెచూచు.

**baby act, (బేబీ యాక్ట్)** 1) a babyish or childish act, పిల్లల పని. 2) an excusing or defending of oneself on the ground of legal infancy, inexperience, or the like, చట్టము తెలియదను సాకుతో తనను తాను సమర్థించుకొను.

**baby beef, (బేబీ బీఫ్)** the beef of a calf one year to 20 months old, లేత దూడ మాంసము.

**baby blue, (బేబీ బ్లూ)** a soft, light-blue colour. *adj.* baby-blue; లేత నీలిరంగు, ఆకాశ నీలం రంగు.

**baby book, (బేబీ బుక్)** 1) a manual or book of advice on the care of infants, చిన్న పిల్లల సంరక్షణను తెలుపు పుస్తకము. 2) a notebook to record a baby's birth, weight, growth, and other interesting facts about its development, చిన్న బిడ్డల పుట్టుక, బరువు, పెరుగుదల మొదలగు ఆసక్తికర విషయములను నమోదు చేసుకొను పుస్తకము.

**baby boom, (బేబీ బ్లూమ్)** a sudden increase in the birth rate of a population, జనన సంఖ్యలో అకస్మాత్తుగా ఏర్పడు పెరుగుదల.

**baby buggy** or **carriage, (బేబీ బగ్గీ)** a small carriage with a handle for pushing, designed for a baby to lie in; pram, చిన్న పిల్లలను తొట్టిలో కూర్చున బెట్టి తోసుకొనిపోవు బండి.

**baby-faced, (బేబీ ఫేస్డ్)** *adj.* 1) having a rather round, chubby, youthful-looking face, గుండ్రని, లావు బుగ్గలుగల లేత వయసులో ఉన్నట్లు కనుపించు ముఖ కవళికలుగల. 2) suggesting or appearing to have extreme youth and innocence, చాలా అమాయకత్వము, చిన్నతనముతో కన్పించెడి.

**baby farm, (బేబీ ఫామ్)** a place where babies are boarded for pay, చిన్న పిల్లల సంరక్షక కేంద్రము.

**baby farming, (బేబీ ఫా(ర్)మింగ్)** the business carried on by a baby farmer, చిన్న పిల్లల పెంపకము.

**baby food, (బేబీ ఫుడ్)** any of various foods specially prepared for infants, usually by chopping, straining, or blending of ingredients, చిన్న పిల్లల పోషక ఆహారము.

**baby grand,** **(బేబీ గ్రాండ్)** a small grand piano, చిన్న పియానో వాద్యం.

**babyhood,** **(బేబీహుడ్)** *n.* 1) the condition or time of being a baby, చిన్నతనము. బాల్యము (SYN) infancy 2) babies as a group, చిన్న పిల్లల సమూహము.

**babyish,** **(బేబిష్)** *a.*1) like a baby, చిన్న పిల్లల వంటి. 2) childish, బిడ్డవంటి. 3) silly, చిలిపియైన. *-adv.* 4) babyishly, చిలిపితనము. *n.* 6) babyishness, అవివేకము.

**babyism,** **(బేబిజ్మ్)** *n.* 1) silliness, మూర్ఖత్వము. 2) a babyish act or phrase, అవివేకమైన పని లేదా మాట.

**babylon,** **(బాబిలన్)** *n.* 1) any great, rich, or wicked city, గొప్ప సంపన్నమైన లేదా క్రూరత్వానికి ప్రసిద్ధి చెందిన నగరము. 2) any place of exile or bondage, బానిసత్వము లేక బహిష్కరణకు గురియైన స్థలం. 3) capital of Baldia empire, బల్దియా సామ్రాజ్య రాజధాని.

**babylonian,** **(బాబిలోనియన్)** *a.* 1) of or having to do with ancient Babylon or Babylonia, ప్రాచీన బాబిలోనియన్ లేక బాబిలోనియాకు చెందిన. 2) magnificent; luxurious, అద్భుతమైన, సుసంపన్నమైన. 3) wicked; immoral, దుష్టమైన, అనైతికమైన. *-n.* 4) an inhabitant of Babylon or Babylonia, బాబిలన్ లేదా బాబిలోనియాలో నివసించువాడు. 5) the Semitic language of Babylonia, బాబిలోనియాకు చెందిన సెమెటిక్ భాష.

**babylonish,** **(బాబిలోనిష్)** *a.* 1) of Babylon, బాబిలన్‌కు చెందిన. 2) confused in language, భాషలో స్పష్టతలేని.

**baby-mind,** **(బేబిమైండ్)** *vi.*1) to baby-sit, బిడ్డను సంరక్షణలో ఉంచుకొను. *-n.* 2) baby-minder, బిడ్డను సంరక్షించు వ్యక్తి.

**baby-minding,** **(బేబిమైండింగ్)** *n.* baby-sitting, బిడ్డల సంరక్షణ చూచుట.

**baby-sit,** **(బేబి సిట్)** *vi.*, -sat, -sitting. to take care of a child or children while the parents are away for a while, తల్లిదండ్రులు లేనప్పుడు కొంత కాలం బిడ్డ లేక బిడ్డల సంరక్షణ వహించు.

**baby sitter,** **(బేబి సిటర్)** *n.* a person who takes care of a child or children while the parents are away for a while, తల్లిదండ్రులు లేనప్పుడు కొద్ది కాలం బిడ్డల సంరక్షణ చూచు వ్యక్తి.

**baby snatcher** **(బేబి స్నాచర్)** *n* : a person who kidnaps babies, చంటి పిల్లలను అపహరించే వ్యక్తి.

**baby talk,** **(బేబి టాక్)** *n.* 1) the imperfect speech of infants and very young children, చిన్న పిల్లల ముద్దుమాటలు. 2) the speech of adults imitating this, చిన్న పిల్లల ముద్దుమాటలను అనుకరించు పెద్దల మాట.

**baby teeth,** **(బేబి టీత్)** *n.* 1) the first set of teeth; milk teeth, పాలపండ్లు. 2) primary teeth, ప్రాథమిక దంతాలు.

**baby wear,** **(బేబీ వేర్)** *n.* babies' clothes, చిన్న బిడ్డల దుస్తులు.

**bacca,** **(బాక)** *n., pl.* baccae. a berry, బేరీ పండు.

**baccalaureat,** **(బాకలారియట్)** *n.* the annual examination for graduation from secondary school in France, ఫ్రాన్సులో డిగ్రీ కొరకు సెకండరీ పాఠశాల నిర్వహించే సాంవత్సరిక పరీక్ష.

**baccalaureate,** **(బాకలారియట్)** *n.* 1) the degree of bachelor given by a college or university, విశ్వవిద్యాలయం ఇచ్చే బ్యాచిలర్ పట్టా. *-a.* 2) having to do with the degree of bachelor, బ్యాచిలర్ డిగ్రీకి సంబంధించిన.

**baccarat,** **(బాకరా)** *n.* a gambling card game in which the winning hand is the one that totals nine points or is closest to nine points without exceeding it, పేక ముక్కలతో ఆడే ఆట. ఇందులో గెలిచినవాడు మొత్తం తొమ్మిది పాయింట్లు లేక దానికి దగ్గరగా ఉండి తొమ్మిదికి మించని పాయింట్లు పొందగల ఆట.

**baccate,** **(బాకేట్)** *a.* 1) berrylike, బేరీ పండువంటి. 2) pulpy, గుజ్జుగల. 3) bearing berries, bacciferous, బేరీ పండ్లుగల.

**bacchae,** **(బేఖా)** *n. pl.* 1) the women companions of Bacchus, బేఖస్ యొక్క స్త్రీ సహచారిణులు. 2) priestesses or women worshipers of Bacchus, bacchantes, బేఖస్‌ను కొలిచే పూజారి, పూజారిణి. 3) the women participants in the Bacchanalia, బేఖస్ పూజయందు పాల్గొనే స్త్రీ సహచారిణులు.

**bacchanal,** **(బేఖానల్)** *a.* 1) having to do with Bacchus or his worship, బేఖస్, అతని ఆరాధనకు సంబంధించిన. *-n.* 2) a wild, noisy party, రణగొణ ధ్వనులతో జరిగే విందు. 3) drunken revelry, orgy, తాగి తందనాలాడే విందు. 4) a drunken reveler, తాగి తందనాలాడే వ్యక్తి. 5) a worshiper of Bacchus, బేఖస్‌ను ఆరాధించే వాడు.

**bacchanale,** **(బేఖానేల్)** *n.* a ballet or modern dance characterized by portrayal of wild or orgiastic merriment and drunken revelry, తాగి తందనాలు తొక్కుతూ, ఒళ్ళు తెలియకుండా చేసే ఆధునిక బాలే నృత్యము.

**ba'cchana'lian,** **(బేఖనెలిన్)** *n.* 1) having to do with the Bacchanalia, మద్యపానాసక్తుడు, మద్య ప్రియుడు. *-a.* బేఖస్‌కు సంబంధించిన. 2) drunken and wildly merry, తాగి తందనాలాడు. 3) bacchantic; bacchic, తాగి ఒళ్ళు తెలియని. *- n.* 4) a drunken reveler, bacchant, తాగి తందనాలాడే వ్యక్తి.

**bacchant, (బేఖాంట్)** *pl.* bacchants, bacchantes. *-n.* 1) a priest or man worshiper of Bacchus, bacchanal, బేఖస్ పూజారి, పూజారిణి, భక్తుడు. 2) a drunken reveler, తాగి తందనాలాడే వ్యక్తి. *-a.* 3) worshiping Bacchus, బేఖస్ పూజించే. 4) given to drunken carousing, మద్యపానాలాభిలాషగల. 5) wine - loving, త్రాగుడుపై ఆసక్తిగల.

**bacchus, (బాకస్)** *n.* 1) (Roman and Greek Mythology.) the god of wine. The Greeks also called him Dionysus, మద్యపాన దేవత. 2) wine or liquor, ద్రాక్షా సారాయి లేక మద్యపానము.

**bacciferous, (బాక్సిఫెరస్)** *a.* bearing or producing berries, బెర్రీ కాయలు కాయు.

**bacciform, (బకిఫామ్)** *a.* shaped like a berry, బెర్రీకాయవంటి ఆకారముగల.

**baccivorous, (బకివోరస్)** *a.* feeding chiefly on berries, as some birds do, కొన్ని పక్షులవలె, ముఖ్యముగా బెర్రీ భక్షకమైన.

**bach, (బాచ్)** *vi.* 1) also, bach it. to live as a bachelor, alone and doing one's own cooking and housekeeping, especially of a man, బ్రహ్మచారి జీవితము గడుపు. *-n.* 2) a bachelor, especially an unmarried man, Also, batch. బ్రహ్మచారి, అవివాహితుడు.

**bach, (బాచ్)** *n.* a small country or seaside house, సముద్రము పక్కగల లేక గ్రామములోగల చిన్న ఇల్లు.

**bach'elor, (బాచలర్)** *n.* 1) unmarried man, బ్రహ్మచారి, పెండ్లికానివాడు. 2) a person who obtained the first degree from a university, ప్రథమ పట్టపరీక్షలో ఉత్తీర్ణుడైనవాడు. 3) the male of any animal unmated during breeding season, ఋతుకాలములో ఆడదానిని కూడని జంతువు యొక్క మగ జాతికి చెందినది. 4) bachelor apartment or bachelor flat, అవివాహితుల వసతి. 5) an apartment suitable for one person, ఒక వ్యక్తికి మాత్రము సరిపోవు గృహ వసతి. 6) bachelordom, గృహవసతి. - *n.* 7) bachelorhood, బ్రహ్మచర్యము. 8) the condition of being a bachelor, బ్రహ్మచర్య స్థితి. 9) Bachelor of Arts, a degree given by three or a four-year college or by a university to a person who has completed a course of study meeting the requirements, generally with emphasis on the liberal arts. B.A, కళాశాల లేక విశ్వ విద్యాలయము ఇచ్చే మొదటి డిగ్రీ పట్టా, 10) a person who has this degree, ప్రథమ పట్టము పొందిన వ్యక్తి.

**bachelor girl, (బాచలర్‌గళ్)** *n* : unmarried young woman who lives independently, స్వతంత్ర జీవనం చేసే పెళ్ళికాని యువతి.

**bach-elor-hood', (బాచిలర్‌హుడ్)** *n.* period of unmarried life, అవివాహజీవితము, బ్రహ్మచర్యము.

**bach'elor-ship', (బాచిలర్‌షిప్)** the state of being unmarried, అవివాహితత్వము.

**bacillar, (బాసిలర్)** *a.* 1) bacillary, of or caused by a bacillus, సూక్ష్మజీవుల వలన ఏర్పడిన. 2) like a bacillus, సూక్ష్మజీవులవంటి. 3) characterized by bacilli, 4) rod-shaped, bacilliform, స్థంభాకారముగల.

**bacillary dysentery, (బాసిలరీ డిసెంటరీ)** a disease caused by a bacillus; shigellosis. It is a form of dysentery, రక్త విరేచనములు, సూక్ష్మజీవుల వలన కలిగిన జబ్బు.

**bacilli, (బాసిలి)** *n. pl.* 1) of bacillus, bacilliform, సూక్ష్మజీవులకు చెందిన. - *a.* 2) rod-shaped, స్తంభాకారము.

**bacillus, (బాసిలస్)** *n,* 1) any bacterium, ఏమైనా సూక్ష్మజీవులు. 2) any one of the rod-shaped aerobic bacteria, especially one that forms spores, స్పోరులను ఏర్పరిచే స్తంభాకారముగల సూక్ష్మజీవులు.

**back, ★★★ (బాక్)** *n.* 1) the part of a person's body opposite to his face or to the front part of his body, వీపు, వెనుకభాగము. 2) the upper part of any animal's body from the neck to the end of the backbone, జంతువు యొక్క వెన్నెముక చివరి వరకు గల పైభాగము, 3) the backbone, spine, వెన్నెముక, వెన్నుపూస. 4) the power to act or continue to act, చేయు సామర్థ్యము, కొనసాగించు శక్తి. 5) the side of anything away from one; the rear, upper, or farther part, ప్రక్క వెనుక, పైన లేక దూరముగా ఉన్న భాగము, 6) the part of a chair, couch, bench, or the like, which supports the back of a person sitting down, కుర్చీ, బల్ల, సోఫాల వెనుక ఆనుకొను భాగము, 7) a player whose position is behind those players on the line of scrimmage, the position of such a player, ఆటగాళ్ళు నిలబడిన వరుసకు వెనుక ఉన్న వరుస. *-vt.* 8) to support or help, బలపరచు, సహాయముచేయు. (SYN) aid, uphold, second, 9) to cause to move away from the front, ముందు నుంచి కదలి పోవునట్లు చేయు.

**back'bite, (బాక్‌బైట్)** *vt. & vi.* to make spiteful or slanderous comments about somebody who is not present, పరోక్షమందు దూషించు, చాడీచెప్పు.

**back'bit'er, (బాక్ బైటర్)** *n.* a person who makes spiteful or slanderous comments about somebody, చాడీలు చెప్పువాడు.

**back'bone, ★ (బాక్ బోన్)** *n.* 1) spine, వెన్నెముక. 2) a person who supports for strength of character and determination, ఆధారమైన వ్యక్తి.

**back'door, ★ (బాక్‌డోర్)** *n.* 1) a door in the back part of a building, పెరటి ద్వారము. 2) rear door, దొడ్డి గుమ్మము. 3) a secret or illicit method, చట్టవ్యతిరేక విధానాలు. *-adj.* 4) secretive, రహస్యమైన. 5) illicit, అనైతికమైన.

**backdown,** **(బాక్ డౌన్)** *n.* 1) a backing down, వెనుకకు తగ్గు, మరలు. 2) retreat from a claim, position, or point of view after a challenge, అభిప్రాయం, స్థితి, హక్కు నుంచి విరమించుకొను.

**backdraft,** **(బాక్‌డ్రాఫ్ట్)** *n.* a draft of air or current of gas going in a direction contrary to normal, as in a furnace, కొలిమిలోవలె, సాధారణ విధానం కంటె వేరుగా ఒకదిశలో ప్రయాణం చేయు గాలి లేక ప్రవాహం.

**backdrop,** ★**(బాక్‌డ్రాప్)** -dropped or -dropt, -dropping. - *n.* a curtain at the back of a stage, often painted and used as part of the scenery, దృశ్యమును సూచించు చిత్రముగల, వేదికపై కట్టబడిన తెర. -*vt.* 2) to provide with a backdrop, వేదికపై దృశ్యము చిత్రించిన తెరను వ్రేలాడదీయు.

**backed,** **(బాక్‌ట్)** *a.* 1) provided with a back, వెనుక భాగము కూర్చిన. 2) having a back, వెనుక భాగము గల. 3) background, or backing, (used especially in compounds) నేపథ్యము.

**back end,** **(బాక్ ఎండ్)** autumn, ఆకులు రాలు కాలము, శిశిరము.

**backer,** **(బాకర్)** *n.* a person who backs or supports another person, a plan, or an idea; వేరొక వ్యక్తి, పథకము, భావములను బలపరచువాడు.

**backfall,** **(బాక్‌ఫాల్)** *n.* 1) a falling back, వెనుకకు పడుట. 2) that which falls back, వెనుకకు పడునది. 3) a fall or throw on the back in wrestling, కుస్తీలో వెనుకకు అనగా వెల్లకిల పడునట్లు త్రోయు.

**backfat,** **(బాక్‌ఫాట్)** *n.* a layer of fat between the skin and the muscles of an animal, జంతువు యొక్క చర్మము కండరముల మధ్య ఏర్పడు కొవ్వు పదార్థము.

**back-fence,** **(బాక్‌ఫెన్స్)** *a.* between neighbours, ఇరుగుపొరుగువారి మధ్య. neighbourly,ఇరుగు పొరుగైన.

**backfield,** **(బాక్‌ఫీల్డ్)** *n.* 1) the players whose usual position is behind those on the line of scrimmage, క్రీడలలో వెనుకవరుసలో క్రీడాకారులు ఉండు స్థలము. 2) the area occupied by these players, క్రీడాకారులు ఆక్రమించిన వెనుక వరుస.

**backfielder,** **(బాక్‌ఫీల్డర్)** *n.* a person who plays in the backfield, క్రీడా స్థలములో వెనుకభాగమున ఆడు క్రీడాకారుడు.

**backfill,** **(బాక్‌ఫిల్)** *vt.* 1) to refill (an excavation), త్రవ్వినదానిని పూడ్చు. - *n.* 2) soil or other material used to backfill, పూడ్చుటానికి ఉపయోగించు మట్టి లేక ఇతర పదార్థము.

**backfire,** **(బాక్‌ఫైర్)** -fired, -firing. *n.* 1) an explosion of gas occurring at the wrong time or in the wrong place in an internal combustion engine, అంతర్దహన యంత్రంలో సరియైన సమయము కానప్పుడు జరుగు వాయు ప్రేలుడు. 2) an explosion of gas occurring too soon in a cylinder, సిలెండర్‌లో ముందుగానే జరుగు వాయు విస్ఫోటనము. - *vi.* (of gas) to explode at the wrong time or in the wrong place, సరైన సమయం లేదా సరైన ప్రదేశంలో జరుగని విస్ఫోటనము. 3) to have a result opposite to the expected result, ఆశించిన దానికన్నా వేరు ఫలితాన్నిచ్చు.

**backfisch,** **(బాక్‌ఫిష్)** *n.* 1) a young girl, యువతి, 2) a half-grown schoolgirl, అంతగా ఎదగని పాఠశాలకు పోవు బాలిక.

**backflow,** **(బాక్‌ఫ్లో)** *n.* a moving back or returning to the source, వెనుకకు చలించు లేక బయలుదేరిన స్థలమునకు తిరిగి వచ్చు.

**back formation,** **(బాక్‌ఫార్మేషన్)** a word formed by dropping an ending or beginning from a longer word that itself appears to be derived from the new, shorter word. typewrite from typewriter, ఒక పదములో ముందు లేక వెనుక కొన్ని పదములను తొలగించగా ఏర్పడినా కొత్త పదము. Eg : burgle from burglar, enthuse from enthusiasm, pea from peas taken as plural,

**back'gammon,** **(బాక్‌గ్యామన్)** *n.* 1) a board game for two players involving dice, పాచికలతో ఆడెడు ఒక విధమైన ఆట. *vt.* 2) to defeat at backgammon, especially by means of a gammon; జూదపు లేక పాచిక ఆటలో ఓడిపోవు.

**back'ground,** ★★★ **(బాక్‌గ్రౌండ్)** *n.* 1) the personal circumstances and experiences that shape somebody's life, పెరడు, చిత్తరువు వెనుక నుండు చోటు, పూర్వరంగము. - *vt.* 2) to provide documentation, color, or subordinate plot material for (a story, play, or other production), కథ లేక ఇతర సాహిత్య రూపమునకు తగిన నేపథ్యము కల్పించు. -*a.* 3) of or having to do with the background or setting of a play, motion picture, or other production; in the background, నేపథ్యమునకు చెందిన లేక నేపథ్యము గల. 4) out of sight, దృష్టికి అందకుండా. 5) not in clear view, obscure, స్పష్టంగా లేని.

**back-hand'ed,** **(బాక్ హేండిడ్)** *a.* written with letters sloping left wards, ఎడమప్రక్కకు వాలిన (వ్రాత.)

**backhaul,** **(బాక్‌హాల్)** *n.* the return trip of a vehicle carrying freight, సరుకులతో వెళ్ళిన వాహనము తిరిగి వచ్చు.

**backheel, (బాక్‌హీల్)** *n.* (*pl.*back·heels) in soccer, a reverse kick using the heel of the foot to tap the ball backward, usually to another player, సాకర్ క్రీడలో ఇంకొక ఆటగాని బంతి అందించటానికి వీలుగా మడమతో బంతిని వెనుక వైపుకు తన్ని బంతి వెనుక వైపుకు వెళ్ళేటట్లు చేయటం.

**backhoe, (బాక్‌హో)** *n.* a bucket like shovel at the end of a jointed mechanical arm, mounted on the rear of a tractor,బొక్కెన వంటి త్రవ్వేడి ఏర్పాటుగల ట్రాక్టరు.

**backhouse, (బాక్‌హౌస్)** *n.* an outhouse behind a main building, privy, ముఖ్యభవనమునకు వెనుక ఉండు చిన్న గృహము.

**backlash, (బాక్‌లాష్)** *n.* 1) a jarring reaction, striking back, or backward movement in a machine or mechanical device,యంత్రము లేక యాంత్రిక సాధనము నందు కలుగు వెనుక చలనము. 2) the movement or play between worn or badly fitting parts, అరిగిపోయిన లేక సరిగా బిగించని భాగములలో కలుగు చలనము. 3) a tangle in the portion of a fishing line still on the reel, చేపలు పట్టేగాలం కఱ్ఱలో కలుగు ఆకస్మిక చలనము. 4) a sudden, adverse reaction usually caused by fear or anger, కోపము లేక భయము వలన హఠాత్తుగా కలుగు మార్పు. - *vt.* 5) to produce a backlash, backfire, ఇట్టి మార్పును కలుగజేయు.

**backlog, (బాక్‌లాగ్)** -logged, -logging. *n.* 1) a reserve of orders, duties, or commitments that have not yet been filled or carried out, అప్పటివరకు నెరవేరని ఆదేశము, కర్తవ్యము. 2) something reserved for use at a later time, తరువాత కాలములో చేయుటకు ఉంచినవి. 3) something serving as a basis or support, వెన్నుదన్నుగా నిలిచినట్టివి. - *vt.* 4) to hold or accumulate as a backlog, తరువాతి కాలములో చేయుటకు ఉంచు.

**backplate, (బాక్‌ప్లేట్)** *n.* 1) a plate fastened at or forming the back, వెనుకభాగముగా ఏర్పడు రేకు లేక తలము. 2) a piece of armor covering the back and fastened to the breastplate with straps, కవచముతో వక్షస్థలపు రేకుకు బిగించబడు వెనుక ఆచ్ఛాదనము.

**back play, (బాక్ ప్లే)** (Cricket) a batting stroke made with the bat pulled back toward the wicket, క్రికెట్ ఆటలో వెనుక వైపునకు బంతిని కొట్టి ఆడుట.

**back pressure, (బాక్ ప్రెజర్)** pressure in a direction opposite to normal, such as pressure, సాధారణ దిశకు వ్యతిరేక దిశలో ఏర్పడు పీడనము.

**backrest, (బాక్‌రెస్ట్)** *n.* 1) anything that supports the back, వీపు ఆనించుటకు ఆధారముగా ఉండు కుర్చీ వెనుక భాగపు పలక వంటిది ఏదైనా. 2) a support at the back, as on a lathe, లేథ్ యంత్రమునకువలె వెనుక వైపునకు ఆధారము కల్పించునట్టి వస్తువు.

**back road, (బాక్‌రోడ్)** *n.* 1) any little-used road, especially one in the country, పల్లెటూరి దారి వంటి కొద్దిగా ఉపయోగించెడి దారి. 2) side road, ప్రక్క మార్గము.

**backroom, (బాక్‌రూమ్)** *n.* 1) a room in the back of a house, store, etc, సామాన్లు ఉంచెడి ఇంటి వెనుక భాగపు గది. 2) a place of secret or behind-the-scenes influence, planning, or machination, పథకములు వేయుటకు, కుతంత్రములు చేయుటకు, సిఫార సులు చేయుటకు రహస్యముగా ఏర్పాటు చేసిన స్థలము, -*a.* 3) done or decided without public knowledge; ప్రజలకు తెలియకుండా చేసిన లేక నిర్ణయించిన, 4) secret or clandestine, రహస్య లేక దొంగచాటు.

**back'side, (బాక్‌సైడ్)** *n.* a person's buttocks, పిరుదు భాగము.

**backside, (బాక్‌సైడ్)** *n.* 1) the back, rear, వీపు, వెనుక. 2) backsides, వెనుక వైపు. 3) the rump, buttocks, పిరుదులు. 4) the dark side of the moon, చంద్రునిపై చీకటిగా ఉండు భాగము.

**back slang, (బాక్ శ్లాంగ్)** slang in which words are pronounced or written backwards or in some other organization of the letters that is different from their normal form, as in pig Latin. కొన్ని సంస్థలలో సాధారణ విధానానికి వ్యతిరేకంగా వెనుక నుంచి అక్షరములను పలుకు లేక వ్రాయుటకు వాడు విధానము లేక మాండలికము. Eg : ynnep or ennypay for penny,

**backup, ★ (బాకప్)** *n.* 1) something or someone kept in reserve as a substitute or for assistance, సహాయము కొరకు సిద్ధముగా ఉంచిన వేరొక వస్తువు లేక వ్యక్తి. 2) an accumulation, ప్రోగు, నిధి, -*a.* 3) kept in readiness or reserve, సిద్ధముగా లేక అవసరమునకు ఉంచినట్టి. 4) complementary, supporting, బలపరచెడి, పూరకమైన. 5) a country area in South Africa distant from urban life, దక్షిణ ఆఫ్రికాలో పట్టణ జీవితమునకు దూరముగా ఉన్నట్టి.

**back-ward, ★(బాక్‌వర్డ్)** *a.* 1) directed toward the back or the past,గడచిన కాలమునకు లేక వెనుకకు తిరిగిన. 2) toward the back, వెనుకవైపుననున్న. 3) dull, మందమైన. 4) unwilling, అనిష్టమైన. - *adv.* 5) towards the back, వెనుకకు. 6) with the back first, వెనుకే ముందు గల. 7) directed to or towards the starting point, మొదటి బయలుదేరిన స్థానము వద్దకు ఉద్దేశించిన. 8) return-

ing. (SYN) regressive, తిరిగి వెనుకకు వచ్చుచున్న. 9) done in the reverse way or order, (SYN) retrograde, వ్యతిరేకముగా చేసిన. 10) reaching back into the past, తిరిగి గడచిన కాలములోనికి చేరుకొను. 11) slow in development, అభివృద్ధిలో మందకొండితనము. 12) behind time, late, ఆలస్యము అయిన, సరియైన సమయమునకురాక. 13) shy, bashful, సిగ్గు పడెడి స్వభావముకల.

**back'wards,** ★★(**బాక్‌వర్డ్స్**) *adv.* 1) to the rear, వెనుకకు. 2) backward, వెనుకవైపు.

**back'wardness,** (**బాక్‌వర్డ్‌నెస్**) *n.* 1) low mental development or retardation, వెనుకబాటుతనము, మాంద్యము. 2) not accepted, అసమ్మతము,

**back water,** (**బాక్ వాటర్**) *n.* a still body of water connected to a river or sea but not affected by its currents, సముద్రపుకాలువ, ఉప్పు కయ్య.

**backwood,** (**బాక్‌వుడ్**) *a.* backwoods.

**backwoods,** (**బాక్‌వుడ్స్**) *n. pl.* 1) uncleared or wild regions far away from towns, పట్టణములకు దూరముగా ఉన్న అడవి. 2) a remote area, నిర్జన ప్రదేశము. 3) backward place, వెనుకబడిన ప్రాంతము. -*a.* 4) of or in the backwoods, నిర్జనప్రదేశపు, పట్టణమునకు దూరమైన. 5) crude, rough, మోటైన.

**backwoodsman,** (**బాక్‌వుడ్స్‌మన్**) *n, pl.* -men. 1) a person who lives in the backwoods, వెనుకబడిన ప్రాంతములో ఉండు వ్యక్తి. 2) a person whose origin is in the backwoods, వెనుకబడిన ప్రాంతములో పుట్టినవాడు.

**backyard,** (**బాక్‌యార్డ్**) *n.* yard behind a house, పెరడు.

**ba'con,** ★ (**బేకన్**) *n.* meat from the back and sides of a pig that has been salted dried and smoked, ఉప్పువేసి చెడకుండ కాల్చి లేక వేడిచేసి ఉంచిన పందిమాంసము.

**bacteria,** ★★ (**బాక్టీరియా**) *n, pl.* of bacterium, 1) very tiny and simple organisms, so small that they can usually be seen only through a microscope, సూక్ష్మజీవి. 2) Bactrian camel, a camel with two humps, found in Central Asia, మధ్య ఆసియా ప్రాంతములో కనిపించే రెండు మూపురములుగల ఒంటె.

**bactericidal,** (**బాక్టీరిసిడాల్**) *a.* destructive to bacteria, సూక్ష్మజీవులను నశింపచేయు.

**bactericide,** (**బాక్టీరిసైడ్**) *n.* any substance that destroys bacteria, సూక్ష్మ జీవి నిరోధము.

**bactericidin,** (**బాక్టీరిసిడిన్**) *n.* an antibody that attacks bacteria, సూక్ష్మజీవులను ఎదుర్కొను ప్రతిరక్షకము.

**bacteriform,** (**బాక్టీరిఫామ్**) *a.* having the form of bacteria, సూక్ష్మ జీవియొక్క శరీర నిర్మాణము.

**bacterin,** (**బాక్టీరిన్**) *n.* a vaccine that is prepared from dead bacteria, మృత సూక్ష్మ జీవుల నుంచి తయారుచేసిన టీకా మందు.

**bacteriol'ogy,** (**బాక్టీరియాలజి**) *n.* the study of bacteria and the part they play in medicine, agriculture and industry, సూక్ష్మక్రిమి శాస్త్రము.

**bad,** ★★★ (**బాడ్**) *a.* 1) not good, పనికిమాలిన, మంచిదికాని. 2) ill,చెడ్డ. 3) injurious, హానికరమైన. 4) wicked, దుష్ట, 5) not friendly, unpleasant. (SYN) offensive, troublesome, స్నేహ భావములేని. 5) unfavourable. (SYN) unfortunate, అనుకూలతలేని. 6) severe, తీవ్రమైన. 7) rotten, spoiled. (SYN) defective, చెడిన, కుళ్ళిన. 8) sorry. (SYN) distressed, regretful, disturbed, దుఃఖపూరితమైన. 9) sick, ill, రోగముగల. 10) incorrect, సరికాని. 11) worthless, ఉపయోగములేని. -*n.* 12) something that is bad, చెడ్డది. 13) bad condition or quality, చెడిన స్థితి లేక గుణము. -*adv.* (Informal.) 14) badly, చెడుగా. 15) bad debt, తిరిగిరాని అప్పు.

***synonyms*** **:** defective, evil, wrong.
***antonyms*** **:** good, pleasant, right.

**baddie or baddy,** (**బాడీ**) *n, pl.* -dies. (Slang.) a villain or one of his accomplices in a movie or television show; badman, దూరదర్శన్ లేక సినిమాలలో క్రూరుడైన ప్రతినాయకుడు లేక అతని సహాయకుడు.

**baddish,** (**బాడిష్**) *a.* rather bad, చెడుదైన.

**bade,** (**బేడ్**) *pt.* of Bid.

**bad egg,** (**బాడ్ ఎగ్**) (Slang.) a bad or worthless person, చెడ్డవాడు లేక ప్రయోజన హీనుడు.

**bad faith,**(**బాడ్ ఫెయిత్**) treachery, దుర్మార్గము.

**badge,** ★ (**బాడ్జి**) *n.* 1) mark, sign, గుర్తు, బిరుదు. 2) emblem, చిహ్నము. 3) something worn to show achievement or proficiency, బిరుదు, ఆభరణం, గొప్పతనము లేక ప్రజ్ఞకు చిహ్నముగా ధరించునది. 4) a symbol or sign. (SYN) token, emblem,' గుర్తులేక చిహ్నము. *vt.* 5) to mark with, or distinguish by, a badge, ఒక చిహ్నముతో గుర్తించు లేక ప్రత్యేకించు.




**badg'er,** (**బాడ్జర్**) *n.* a medium sized burrowing animal related to the weasal, నీటి కుక్క.

**bad-in-age,** (**బాడ్-ఇన్-ఏజ్**) *n.* the exchange of playful or joking remarks between people in conversation, పరిహసించుట.

**bad'ly,** ★★★ (**బాడ్లీ**) *adv.* 1) not well, బాగుగాగాక. 2) poorly, ఓగుగా. 3) seriously, తీవ్రముగా. 4) much, మిక్కిలి.

**bad'minton,** **(బాడ్మింటన్)** *n.* 1) a game similar to Tennis played usually on an indoor court using rackets to strike a shuttle cock, ఒక విధమైన బంతి ఆట. 2) a drink made of dry wine, ఒక పానీయము.

**bad'ness,** **(బాడ్‌నెస్)** *n.* somebody or something that is likely to cause trouble, చెడ్డతనము, దుష్టత్వము.

**baedeker,** **(బాడెకర్)** *n.* a guidebook for travelers, especially one of a series of guidebooks first issued by Karl Baedeker, a German publisher, యాత్రాదర్శిని.

**baf'fle,** **(బాఫిల్)** *vt.* 1) frustrate, భంగపుచ్చు. 2) defeat, ఓడగొట్టు. 3) to keep or hold back, నిలిపివేయు. 4) hinder, నిలిపిపెట్టు. 5) thwart. (SYN) foil, balk, బెదిరించు. 5) to check, hold back, ఆపివేయు, అడ్డుకొను. *-vi.* 6) to struggle without success, విజయం లేకుండా శ్రమించు. - *n.* a device for hindering or changing flow, especially of air or other gases, water, sound waves, or electrons, వాయువులు, నీరు, శబ్దము మొదలగు ప్రవాహమును ఆపుటకు వాడు ప్రత్యేక పరికరము.

*synonyms* **:** amaze, confound, hinder.
*antonyms* : enlighten, solve.

**baf'flement,** **(బాఫిల్‌మెంట్)** *n.* 1) spoiling, భంగముచేయుట, 2) defeat, ఓడిపోవుట.

**baffler,** **(బాఫ్లర్)** *n.* somebody who spoils or bewilders something, భంగపుచ్చువాడు.

**bag,** ★★★ **(బాగ్)** bagged, bagging. *n.* 1) a container made of paper, cloth, plastic, or leather, that can be pulled together to close at the top; సంచి, తిత్తి. 2) the amount that a bag holds; bagful; సంచీడు, సంచి నిండు. 3) something like a bag in its use or shape, సంచీ వంటిది. 4) a pouch or sack for game, వేట సంచి. 5) the game or fish killed or caught at one time by a hunter or fisherman, వేటగాడు లేక చేపలు పట్టువాడు ఒకసారి పట్టిన వేట. *-vt.* 6) to cause to swell or bulge, ఉబ్బునట్లు చేయు. 7) to put into a bag or bag, సంచీలో ఉంచు. 8) to kill, trap, or catch in hunting, వేటలో చంపు, ఉచ్చులో పట్టుకొను. 9) to gain, win, పొందు, గెలుచు. 10) to catch, take, or steal, పట్టుకొను, తీసుకొను, దొంగిలించు.

**bag'a-telle',** **(బాగటెల్)** *n.* 1) a game played on board, ఒక విధమైన దంతపు గుండ్లఆట. 2) something unimportant, ప్రాముఖ్యత అంతగాలేనిది.

**bag'gage,** ★ **(బాగేజ్)** *n.* 1) luggage things required for a journey, సామాను. 2) luggage, packed suitcase and bags, ప్రయాణీకుని బరువులు. 3) extraneous and unnecessary items, అనవసరమైన వస్తువులు.

**baggage car,** **(బాగేజ్‌కార్)** a railroad car for carrying baggage, mailbags, and light freight, సామానుల రైలుపెట్టె.

**baggageman,** **(బాగేజ్‌మన్)** *n, pl.*-men. a man whose business is handling baggage, సామానులు మోయుట వృత్తిగా గల వ్యక్తి.

**bag'gy,** **(బాగీ)** *a.* 1) hanging loosely, సంచివలె వదులైన. 2) puffed out or bulging, ఉబ్బించి పెద్దదిగా కనిపించునట్లు చేసిన.

**baggys,** **(బాగిస్)** *n.pl.* loose-fitting swim trunks worn by surfers, అలలపై తేలు క్రీడాకారులు ధరించు వదులైన ఈత దుస్తులు.

**bag job,** **(బాగ్‌జాబ్)** an illegal search by government agents of a suspect's residence to obtain incriminating evidence, నేర సమాచారం కోసం చట్టబద్ధం కాకుండా అనుమానితుని గృహాన్ని సోదాచేయు.

**bagman,** **(బాగ్‌మాన్)** *n, pl.* -men. 1) a postal employee who handles and checks bags of mail, ఉత్తరాల బట్వాడా సంచులను పరీక్షించు పోస్టల్‌శాఖ ఉద్యోగి. 2) (British.) a travelling salesman, గ్రామాలలో తిరిగి వస్తువులను అమ్ము వ్యాపారి.

**bagnio,** **(బాన్యో)** *n, pl.* -ios. (formerly) a prison for slaves in North Africa, ఉత్తర ఆఫ్రికాలో బానిసల జైలు.

**bag'nio,** **(బాన్యో)** *n.* a house of prostitution, brothel, వేశ్యా గృహము.

**bag of bones,** **(బాగ్ ఆఫ్ బోన్స్)** a very thin person or animal, అతి బలహీనవ్యక్తి లేక జంతువు.

**bagpipe,** **(బాగ్‌పైప్)** -piped, -piping. *n.* often, bagpipes, *pl.* 1) a musical instrument made of a pipe to blow through, a leather bag for air, and four sounding pipes, పెద్ద తిత్తితో ఉండి పనిచేయు వాయులీన సంగీత వాద్యము, సుతి తిత్తి. *-vi.* to play the bagpipe, pipe, సుతితిత్తిని వాయించు, *-n.* bagpiper, సుతితిత్తి వాద్యకాడు.

**bag'piper',** **(బాగ్‌పైపర్)** *n.* person who produces music from a bag pipe, సుతితిత్తి ఊదువాడు.

**bail,** ★ **(బెయిల్)** *n.* 1) security, పూచి, జామీను. 2) surety, జామీను ఉన్న వాడు. 3) the money or property guaranteed, జామీను కోసం ఉంచిన ఆస్తి లేక కథనం. 4) the person or persons who stand ready to pay the money guaranteed. (SYN) bailsman, bondsman, పూచీదారుడు, జామీనుదారుడు. *-vt.* 5) to release under security, bail out, జామీను పైన విడుచు. 6) to supply bail for, పూచీ ఇచ్చు, జామీను ఇచ్చు. 7) to help or assist, సహాయముచేయు.

**bail'iff,** (బెయిలిఫ్) *n.* a legal officer who serves under a judge or court and is empowered to take possession of a debtor's property, న్యాయస్థానమునందలి ఉద్యోగి.

**bailment,** (బెయిల్‌మెంట్) *n.* the temporary entrustment of goods to somebody for a particular purpose, జామీనుగా వస్తువులనిచ్చుట.

**bairn,** (బెర్న్) *n.* 1) infant, శిశువు. 2) a young child, పిల్లవాడు.

**bait,** (బెయిట్) *n.* 1) any substance used as a lure to catch fish or animals, ఎర. 2) food for attracting animals, ఆకర్షించుటకు పెట్టిన వస్తువు. 3) an allurement, ఆకర్షణ. –*vt.* 4) to bail a hook, ఆకర్షించు, ప్రలోభపెట్టు, లోబరచుకొను. 5) to put food on hook, furnish with bait, ఎర తగిలించు. 6) to persecute, తొందర చేయు. 7) to provoke and hoarsely dogs, కుక్కలను ఉసికొలుపు. 8) to give food drink to an animal when travelling, త్రోవలో గుఱ్ఱములకు మేతపెట్టు.

**baiter,** (బెయిటర్) *n.* 1) a person who baits or worries something, especially animals, బాధ కలిగించు వ్యక్తి, ముఖ్యముగా జంతువులను బాధించువాడు. 2) tormentor, తీవ్రముగా బాధ కలిగించువాడు.

**baize,** (బెయిజ్) *n.* a green woolen cloth with a nap, గొంగళి, ముతుక ఉన్ని వస్త్రము.

**bake,** ★ (బేక్) *vt.* to cook food by dry heat in oven; (రొట్టె) కాల్చు, వేయించు. -*vi.* 2) to become hardened or harder something by heat, కాలు, వేగు.

**bakelite,** (బేకలైట్) *n.* a hard non inflammable synthetic material, గట్టి, మండని కృత్రిమ పదార్థము.

**bak'er,** (బేకర్) *n.* 1) somebody who makes bread and cakes, రొట్టెలు కాల్చువాడు. 2) a small portable oven, చిన్నబాణలి.

**bak'ery,** (బేకరి) *n.* place where bread and cakes are baked and sold, రొట్టెలు కాల్చెడు ఇల్లు.

**bal'ance,** ★★★ (బాలెన్స్) *n.* 1) an instrument for weighing having two scales, త్రాసు. 2) authoritative control,సరితూనిక, అధికార నియంత్రణ. 3) excess, నిలువబాకీ, మిగత. -*vt.* 4) to weigh in or as in a balance, సరితూగునట్లు చేయు. -*vi.* 5) to be in equilibrium, be even, సరితూగు. 6) the Zodiacal constellation of sing Libra, తులారాశి. 7) either one of the scales of balance; త్రాసియొక్క ఒక సిబ్బె.

***synonyms*** **:** difference, equilibrium
***antonyms*** **:** imbalance, instability.

**balance beam,** (బాలెన్స్ బీమ్) a narrow wooden beam used to perform balancing feats in gymnastics, గారడీసాములలో వాడు సన్నని కొయ్య దండము.

**balanced,** ★ (బాలెన్స్‌ట్) *a.* 1) stable, స్థిరమైన. 2) harmonious, అనుస్వరతగల. 3) orderly, క్రమ విధానంతో ఉండు.

**balanced diet,** (బాలెన్స్‌ట్ డయిట్) a diet having the correct amounts of all kinds of foods necessary for health, సమతులిత ఆహారము.

**balanced fund,** (బాలెన్స్‌ట్ ఫండ్) a type of mutual fund that invests in bonds and preferred stocks as well as common stocks, సంతులిత నిధి.

**bal'cony,** ★ (బాల్కని) *n.* a platform projecting from the interior or exterior wall of a building, మేడముందరి వసార.

**bald,** ★ (బాల్డ్) *a.* 1) destitute of hair especially on the top and back of the head, బట్ట, బోడి. 2) hairless, baldness, వెంట్రుకలు ఊడిపోయిన. 3) the state or quality of being bald, బట్టతనము.

**bald'head',** (బాల్డ్‌హెడ్) *n.* somebody with a hairless head, బట్టతలవాడు.

**bale,** (బేల్) *n.* 1) a round package,గుండ్రని మూట. 2) a bundle or of goods package, బస్తా, మూట. -*vt.* 3) to make up into a bale or bundle, బస్తాకట్టు. 4) to empty water out of a boat using a bucket or similar container, పడవలోని నీళ్ళను పైకి తోడివేయు.

**baleen whale,** (బెలీన్ వెయిల్) any whale of a group that have an elastic horny substance called baleen or whalebone growing in place of teeth in the upper jaw, such as the right whale, పై దవడపై పళ్ళకు బదులుగా మెత్తటి ఎముకవంటి నిర్మాణములు పెరుగు ఒక జాతి తిమింగలము.

**balefire,** (బేల్‌ఫైర్) *n.* (Archaic.) 1) a great fire in the open air, bonfire, శిబిరాగ్ని. 2) a signal fire, గుర్తుగావేయు చితిమంట. 3) the flame of a funeral pyre, శవపు చితిమంట.

**bale'ful,** (బేల్‌ఫుల్) *a.* 1) sorrowful, దుఃఖముతో నిండియున్న. 2) destructive, వినాశకరమైన. 3) calamitous, ఆందోళన కలిగించు. 4) deadly, ఘోరమైన. -*adv.* 5) balefully, వినాశకరముగు. -*n.* 6) balefullness, వినాశకరగుణము.

**bali,** (బాలి) *n.* balibuntal or a material similar to it, used in making hats, టోపీల తయారీలో ఉపయోగించు 'బలిబుంటల్' అను పదార్థము.

**balinese,** (బలిన్స్) *pl.* -nese, *n.* 1) a native or inhabitant of Bali, బలి ద్వీపవాసి. 2) the language of Bali, బలీ ద్వీపవాసులు మాట్లాడుభాష, - *a.* 2) of Bali, its people, or their language, బలీ ద్వీపమునకు చెందిన, ఆ ద్వీప ప్రజలకు వారి భాషలకు చెందిన.

**baling hook,** **(బాలింగ్‌హుక్)** a steel hook used by stevedores to lift or hold cargo in bales, crates, or boxes, బేళ్ళ కొక్కెము, బేళ్ళు, పెట్టెలు పైకి లేపుటకు వాడు ఉక్కు కొక్కెము.

**balintawak,** **(బాలింటావ్యాక్)** *n.*the national costume of women in the Philippines, ఫిలిప్పైన్సు స్త్రీలు ధరించే సంప్రదాయ వస్త్రం.

**balk,** **(బాల్క్)** *n.* 1) disappointment of hope, ఆశాభంగము. *-vt.* 2) to stop suddenly and refuse to go on, భంగముచేయు.

**balkan,** **(బాల్కన్)** *a.* 1) of the people living in the countries of the Balkan Peninsula, బాల్కన్ ద్వీపకల్పమునందు ఉండు ప్రజలకు సంబంధించిన. 2) of the Balkan Peninsula, బాల్కన్ ద్వీపకల్పమునకు సంబంధించిన. 3) of the Balkan Mountains, బాల్కన్ పర్వతములకు చెందిన.

**ball,** ★★★ **(బాల్)** *n.* 1) a spherical body, గుండు. 2) a globe, గోళము. 3) sphere, ఉండ, బంతి. 4) large pill, పెద్ద మాత్ర. 5) a social assembly for the purpose of dancing, నాట్యము కొరకు చేరు సామాజిక కలయిక. *–vt.* 6) to make into a ball, గుండ్రముగా చేయు. *–vi.* 7) to form or gather into a ball, ఉండవలె అగు, మారు. 8) to dance. నాట్యము చేయు.

**bal'lad,** **(బాలడ్)** *n.* 1) song, పాట, పదము. 2) a narrative song, వివరణ పూర్వక గీతము. 3) a simple, often crude narrative poem of popular origin, జానపద గీతము.

**ballad,** **(బాలడ్)** *n.* a poem typically having three stanzas of eight or ten lines each, ఒక లఘు పద్యకావ్యము.

**balladeer,** **(బాలడీర్)** *n.* a singer of ballads. Also. Balladier, జానపద గీతములు, వీరగాథలు పాడు గాయకుడు.

**balladist,** **(బాలడిస్ట్)** *n.* a writer or composer of ballads, జానపద గీతాలు, వీరగాథలు కూర్చువాడు.

**bal'last,** **(బాలస్ట్)** *n.* 1) gravel, heavy material carried in the hold of a ship to give the craft increased safety, ఓడ పొర్లకుండ అడుగునవేయు బరువు, కంకర. *-vt.* 2) to place ballast in or on as a ship or a rail road, track, పొర్లకుండునట్లు బరువువేయు.

**ballast tank,** **(బాలస్ట్ టాంక్)** *n.* a compartment in a ship or submarine which may be filled with water or emptied, ఓడలు, జలాంతర్గాములలో నిశ్చలత చెడకుండా ఉంచుటకు నీరు నిల్వచేయు తొట్టె.

**ball bearing,** **(బాల్ బెయిరింగ్)** *n.* 1) a bearing in which the shaft turns upon a number of freely moving, very smooth metal balls which are contained in a channel around the shaft, బాలు బేరింగు. 2) one of the metal balls so used, బేరింగులో వాడు గుండు.

**ball carrier,** **(బాల్‌క్యారియర్)** *n.* any player who carries the ball in football, ఫుట్‌బాల్ క్రీడలో బంతిని తన్నుకుంటూ పోవు క్రీడాకారుడు.

**bal'let,** ★ **(బాలెట్)** *n.* a form of dance characterized by conventional steps and graceful movements, వేషములు కట్టి ఆడు ఒక విధమైన నృత్యము.

**balletomania,** **(బాలటోమానియా)** *n.* devotion to the ballet, బాలే నృత్యము నందుగల అత్యాసక్తి.

**bal-loon',** ★ **(బెలూన్)** *n.* 1) a large bag or hollow body made of a light fabric filled with heated air or gas lighter than air causing it, ఆకాశయాన సాధనము. 2) gasfilled bag used as a toy or decoration, పొగగుమ్మటము.

**ball'ot,** ★ **(బాలట్)** *n.* a system in which eligible people note to determine the outcome of an election or make some other collective decision, చీట్లువేసి అభిప్రాయములను తెలుపుట, చీట్లువేసి నిశ్చయించు, ఎన్నుకొనుట.

**ballot box,** **(బాలట్‌బాక్స్)** the box into which voters put their ballots after they have voted, ఎన్నికలలో వాడు పెట్టె.

**ball'room',** **(బాల్‌రూమ్)** *n.* a very large room with a smooth floor and a high ceiling, used for formal dances, నాట్యశాల.

**ball-up,** **(బాల్‌అప్)** *n.* (Slang.), a badly tangled situation; mess; గందరగోళ స్థితి.

**balm,** **(బామ్)** *n.* 1) any fragrant ointment, సువాసనతైలము. 2) any soothing cause, ఉపశమన కారి.

**balm'y,** **(బామీ)** *a.* pleasantly mild, పరిమళముగల.

**balneal,** **(బాల్‌నీల్)** *a.* of or having to do with a bath, or with bathing, స్నాన సంబంధమైన.

**balneology,** **(బాల్నియోలజి)** *n.* the science of bathing, especially in mineral waters, as therapeutic treatment, తొట్టె స్నాన శాస్త్రము.

**baloney,** **(బలోనీ)** *n.* 1) nonsense, especially pretentious nonsense, అర్థం పర్థం లేని. 2) buncombe, పరమ వ్యర్థమైన. 3) bologna, చెత్త. *-interj.* 4) nonsense, వ్యర్థత.

**bal'sam,** **(బాల్‌సమ్)** *n.* oily resinous plant substance used in making perfumes and medicines, ఒక రకపు తైలము, సాంబ్రాణివంటి పదార్థము.

**bal'uster,** **(బాలస్టర్)** *n.*an up right post supporting a hand rail in the banister of a stair case, మేడమెట్ల తాలూకు పిట్టగోడ, గ్రాదిగోడ, స్తంభముల వరుస.

**bal'ustered,** **(బాలస్టర్డ్)** *a.* of the balusters in the banister of a stair case, మేడమెట్లకు పిట్టగోడలు కట్టిన.

**bal'us-trade,** **(బాలస్ట్రేడ్)** *n.* 1) a row of small columns or balusters jointed by a rail, గ్రాదిగోడ, పిట్టగోడల వరుస. 2) a decorative railing together with its supporting balusters, స్తంభముల వరుస.

**bam,** **(బామ్)** *interj.* 1) (with) a dull thump, కొద్దిపాటి త్రోసివేత, దెబ్బ. 2) bump, కుదుపు. 3) slam, తటాలున మూయు.

**bambino,** **(బాంబినో)** *n. pl.* -ni or -nos. 1) a baby, చిన్నబిడ్డ. 2) a little child, శిశువు. 3) an image or picture of the infant Jesus, బాలక్రీస్తు యొక్క చిత్రము.

**bam-boo',** **(బాంబూ)** *n. a.* 1) of bamboo, వెదురు, బొంగు. వెదురుకు చెందిన. 2) made of the stems of this plant, వెదురు చిగుళ్ళతో తయారైన. Eg : bamboo curtain,

**bamboo-splitter,** **(బాంబూ స్ప్లిటర్)** *n.* a knife used to split bamboos into their blades, వెదురును పేడులుగా చీల్చు కత్తి.

**bam-boo-sugar,** **(బాంబూ షుగర్)** *n.* the eye like formation on a bamboo notch, వెదురుయొక్క కన్ను.

**bam-boo'work,** **(బాంబూ వర్క్)** *n.* the handiwork by which baskets and other house hold articles are made by bamboo, వెదురు బుట్టలపని, మేదరపని.

**bamboo'zle,** **(బాంబూజల్)** *vt.* 1) to hoax; వంచనచేయు, 2) to humbug, మాయచేయు. 3) to cheat or deceive somebody through misleading statements or false hoods, మోసముచేయు.

**bamboozlem'ent,** **(బాంబూజల్‌మెంట్)** *n.* deceipt, humbug, వంచన.

**bamboula,** **(బాంబోలా)** *n.* 1) a primitive drum of Africa and the West Indies, ఆఫ్రికా ఖండంలో వాడే ఒక రకమైన డోలు. 2) a dance performed to the beat of this drum, ఒక రకమైన నాట్యము.

**ban,** ★★ **(బాన్)** *n.* 1) proclamation, ప్రకటన. 2) curse, శాపము. 3) interdiction, బహిష్కారాజ్ఞ. 4) notice of a proposed marriage, encommunication, పెండ్లిని గుఱించిన ప్రకటన.

**banal,** **(బానల్)** *a.* 1) not new or interesting, క్రొత్తకాని లేక ఆసక్తికరముకాని. 2) commonplace, అందరూ చేరు స్థలము. 3) trite. (SYN), రసహీనమైన. 4) hackneyed, నీచమైన. -*adv.* 5) banally, రసహీనమైన.

**banality,** **(బానాలిటి)** *n. pl.* ties. 1) commonplaceness; సర్వసాధారణత్వము. 2) triteness, వాడుటవల్ల చెడుట. 3) a banal statement, idea, or remark, ప్రకటన.

**ba-nana,** ★ **(బనాన)** *n.* long curved yellow fruit or its tree, ఒక జాతి అరటి చెట్టు లేక పండు.

**banana family,** **(బనాన ఫ్యామిలి)** *n.* a group of monocotyledonous, tropical herbs, అరటిజాతి.

**banana oil,** **(బనాన ఆయిల్)** *n.* 1) a colorless, inflammable liquid which smells somewhat like bananas, used in making fingernail polish and flavoring extracts and as a solvent, అరటితైలము. 2) talk that is meant to impress but is obviously foolish or insincere, మూర్ఖ ప్రసంగము, చిత్తశుద్ధి లేని మాట.

**banana republic,** **(బనాన రిపబ్లిక్)** *n.* any small country, especially in Latin America, that depends for its economy on the export of a single crop or product, such as bananas, coffee, or sugar, ల్యాటిన్ అమెరికా దేశాలలో ఒకేపంట ఎగుమతిపై ఆధారపడిన ఆర్థిక వనరులుగల చిన్న దేశము.

**band,** ★★★ **(బాండ్)** *n.* 1) strap or loop of material, నాడా, పట్టి. 2) tie, బంధము, కట్టు, 3) means of union, సంబంధము. 4) musicians playing together, company, party, troupe, మనుష్యుల కూటము, పాటకులు మొ. వారి మేళము లేక జట్టు -*vt.* 5) unite, కలియగట్టు.

**band'age,** ★ **(బాండేజ్)** *n.* 1) strip of cloth or the like used in dressingwounds etc, కట్టు, గాయమునకు గాని పుంటికి గాని కట్టెడు కట్టు. -*vt.* 2) cover with a bandage, కట్టుకట్టు, మూసకట్టు.

**band-aid,** **(బాండ్ ఎయిడ్)** *n.* 1) a bandage for slight wounds, consisting of a piece of cotton gauze attached to a strip of adhesive tape, adhesive compress, చిన్న గాయములకుపైన అతికించు మందు పూతగల పట్టీ. -*adj.* 2) put together hastily, తొందరపాటుతో కలుపు. 3) serving as a stopgap, temporary, తాత్కాలిక సర్దుబాటు.

**bandbox,** **(బాండ్‌బాక్స్)** *n.* a light, usually cardboard, box to put hats or collars in, టోపీలు, కాలర్లు, ఉంచుకొనుటకు వాడు అట్ట పెట్టె, కేశబంధని.

**band'eau,** **(బాండ్యో)** *n.* a ribbon or band of material worn around the head to keep the hair in place, బంధనము లేక పట్టీగల.

**banded,** **(బాండిడ్)** *a.* 1) having a band or bands, పట్టీవలె ఉన్న. 2) marked with bands, striped, పట్టీవంటి చారలుగల.

**ban'dicoot,** **(బాండికూట్)** *n.* a very large East India rat, పందికొక్కు. (ఈ పదము తెలుగునుండి ఇంగ్లీషు భాషలోనికి ప్రవేశించినది.)

**ban'dit, (బాండిట్)** *n. (pl.* banditti) 1) brigand, బందిపోటు దొంగ. 2) an armed robber who steals from travellers and other people usually at gun point, దారికాచి కొట్టువాడు.

**banditry, (బాండిట్రీ)** *n.* 1) the work of bandits, robbery, బందిపోటుతనము, దోపిడీ. 2) bandits. బందిపోట్ల దొంగలు. Banditti, *n.* a *pl.* of bandit.

**bandleader, (బాండ్ లీడర్)** *n.* the leader of a dance band, నృత్యగాన బృందనాయకుడు.

**bandmaster, (బాండ్ మాస్టర్)** *n.* the leader of a band of musicians, గాయకుల బృందనాయకుడు.

**ban'dog, (బాన్ డాగ్)** *n.* an aggressive dog produced by cross breeding, a pit bull terrier with a mastiff, పెద్ద జేచుకుక్క.

**ban'do'leer, (బాన్‌డొలియ(ర్))** *n.* a soldier's belt with hoops or small pockets for storing cartridges worn over the shoulder and across the chest, కాట్రిడ్జిలు పెట్టెడు సంచులుగల బెల్టు.

**ban'dy, (బాన్‌డీ)** *n.* -*vt.* 1) to beat to and fro as a ball in play, బంతి, (బంతి మొ. వానిని) ముందుకు వెనుకకు కొట్టు. 2) to give and receive reciprocally; ఇచ్చి పుచ్చుకొను. -*a.* 3) crooked, bent, bowed outwards, వంకరయైన.

**ban'dy-leg'ged, (బాన్‌డీలెగ్డ్)** *n.* having legs that curve outward so that the knees do not touch, దొడ్డికాళ్ళుగల.

**bane, (బేన్)** *n.* 1) death, విషము, చేటు. 2) destruction, విధ్వంసము. 3) ruin, చెఱుపు. 4) something that continually causes problems or misery, తీవ్రముగా సమస్యలను దుఃఖమును కలిగించునది. -*vt.* 5) (Archaic.) to harm, హానికలిగించు. 6) hurt, బాధించు. 7) poison, విషము.

**bane'ful, (బేన్‌ఫుల్)** *a.* 1) injurious, హానికరమైన. 2) destructive, విధ్వంసకరమైన. *adv.* banefully.

**bang, ★ (బాన్గ్)** *vt.* 1) to hit something hard, కొట్టు, బాదు.-*n.* 2) heavy blow, దెబ్బ. 3) a sudden loud noise, దబ్బుమను ధ్వని. 4) bhang, a leafy drug, గంజాయి. *vi.* 5) to make a sudden, loud noise, హఠాత్తుగా పెద్ద ధ్వనిచేయు. 6) to close with a loud noise, ధఢాలున మూయు. - *adv.* 7) violently and noisily, శబ్దముతో, తీవ్రముగా. 8) suddenly and loudly, అకస్మాత్తుగా, ధ్వనితో. 9) suddenly and abruptly, all at once, అనుకోకుండా, అసంగతంగా. 10) directly, squarely, straight, నేరుగా, సూటిగా. -*interj.* 11) imitation of gunfire, తుపాకి పేలుట నందు ధ్వన్యనుకరణము, ధామ్మను. 12) imitation of any sudden, loud noise, ధాం అనునట్లుగా.

**bang-bang, (బాన్‌బాన్గ్)** *n.* 1) noisy and violent shooting or other fighting, శబ్దంతో తీవ్రమైన తుపాకి ధ్వనులతోగల. 2) a type of control system for guided missiles, చోదక క్షిపణి వ్యవస్థకుగల నియంత్రణ విధానము.

**banger, (బాన్గర్)** *n.* 1) a person or thing that bangs, శబ్దంచేసే వస్తువు లేక వ్యక్తి. 2) a sausage, పచ్చడివంటి ఖాద్యం. 3) a firecracker, రకమైన మందుగుండు సామాను. 4) a noisy old car, డగ్‌డగ్ అవి శబ్దం చేసే పాత కారు.

**Bangladeshi, (బంగ్లాదేషి)** *pl.* -deshis or -deshi, *n.* 1) a native or inhabitant of Bangladesh (the former province of East Pakistan), బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తి. -*a.* 2) of or having to do with Bangladesh or its people, బంగ్లాదేశము, ఆ దేశ ప్రజలకు సంబంధించిన.

**ban'gle, (బాన్గిల్)** *n.* 1) bracelet, a stiff metal, plastic or wooden bracelet that is worn around the arm, wrist or ankle, మురుగు, కంకణము. 2) an ornamental ring worn around the twist made by metal or glass, చేతికి తొడుగుకునేగాజు.

**bang-on, (బాన్గ్ ఆన్)** *a.* strikingly accurate or effective, కచ్చితంగా, ఫలితంగా ఉండే.

**bangtail, (బాంగ్‌టెయిల్)** *n.* a race horse, పందెపు గుఱ్ఱం.

**bang-up, (బాన్గప్)** *a.*strikingly good or effective, first-rate, ప్రథమశ్రేణికి చెందిన.

**ban'ian, (బానియన్)** *n.* 1) a fig tree of India; మఱ్ఱిచెట్టు, 2) a loose gown, jacket, or shirt of flannel, worn in India, Also, banya or Bania, ఒక మోస్తరు చొక్కా, 3) a Hindu merchant of a caste that eats no meat, హిందూ దేశములోని మాంసము తినని కోమటి లేక వైశ్య కులమునకు చెందిన.

**banish, ★ (బానిష్)** *vt.* 1) to condemn (a person) to leave a country, exile, దేశ బహిష్కారముచేయు. 2) to force to go away, drive away, వెళ్ళిపోవునట్లు బలప్రయోగము చేయు. 3) expel. (SYN), వెళ్ళగొట్టు. 4) dismiss, తొలగించు. - *n.* 5) banisher, దేశ బహిష్కారము పొందిన వ్యక్తి.

***synonyms* :** ban, exclude, outlaw.
***antonyms* :** recall, welcome.

**bani'shment, (బానిష్‌మెంట్)** *n.* 1) exile, దేశ బహిష్కారం. 2) the forcible expulsion or exile of somebody or something, దేశము నుండి వెళ్ళగొట్టుట.

**banjo, (బెన్జో)** *pl.* -jos or -joes; -joed, -joing. *n.* 1) a musical instrument having four or five strings, played by plucking the strings, ఒక రకమైన తంత్రీ వాద్యము. - *a.* 2) shaped like a banjo, బాంజో ఆకారముగల. - *vi.* 3) to play the banjo, బాంజో వాద్యము వాయించు.

**bank,** ★★★ **(బాన్క్)** (1), *n.* 1) a long pile or heap, (SYN) ridge, mound, embankment, ఎత్తైన గట్టు, దిబ్బ. 2) the rising ground bordering a river or lake, shore, ఒడ్డు, తీరము. 3) a shallow place in a body of water, shoal. (SYN) bar, reef, నీటి ప్రవాహంలో లోతులేని నేల గట్టు. 4) any steep slope, especially one forming a ravine or hill, ఉన్న తలము. 5) the sloping of an airplane to one side, especially when making a turn, క్రిందకు దిగేటప్పుడు విమానం ఒక ప్రక్కకు వంగటం. -*vt.* 6) to form into a bank, pile up, heap up, కట్టెవలె అగు. 7) to cause to slope, especially to slope (a roadbed) toward the inside of a curve, వాలు కట్టగా కట్టు. 8) to make (an airplane) slope to one side, especially when making a turn. విమానం దిగేటప్పుడు ఒక ప్రక్కకు వరుగునట్టు చేయు. 9) to cover (a fire) with ashes, or to add fresh fuel and lessen the draft so it will burn slowly, నిప్పును బూడిదతో కప్పు లేక నూనెపోసి, కట్టె వేసి నెమ్మదిగా కాలునట్లు చేయు. 10) to raise a ridge or mound about, border with a bank or ridge. (SYN) embank, ఎత్తు కట్టను పెంచి నిర్మించు. -*vi.* 11) to form banks, కట్టలను కట్టు. 12) to slope, bank up, (British.) వాలుగా అగునట్లు కట్టపోయు, 14) to accumulate, collect, దాచు, ప్రోగుచేయు.

**bank, (బాంక్)** (2), *n.* 1) a place of business for keeping, lending, exchanging, and issuing money, బ్యాంకు, ధన సంబంధ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించు సంస్థ. 2) a small container with a slot through which coins can be dropped to save money, హుండీ. 3) any place where reserve supplies are kept, దేనినైనా నిలవ ఉంచిన స్థలము. 3) the place where blood is kept for transfusions is called a bank, రక్త బ్యాంకు. 4) the fund of money in some gambling games out of which the dealer or manager pays his losses, జూద క్రీడలో ధనమును సరఫరా చేయు స్థలము. -*vt.* 5) to put (money) in a bank, బ్యాంకులో జమచేయు. - *vi.* 6) to put money in a bank, keep an account with a bank, బ్యాంకులో వేయు, బ్యాంకు ఖాతా నిర్వహించు. 7) to be in charge of the bank in some gambling games, bank on, కొన్ని జూద క్రీడలలో బ్యాంకరుగా వ్యవహరించు. 8) to depend on, ఆధారపడు. 9) be sure of, in the bank, ఖచ్చితమని నిర్ణయించు. (British Informal.) in deficit; in the red, లోటులో.

**bankability, (బాంకబిలిటి)** *n.* the quality or condition of being bankable, నిలువచేయగలిగిన సామర్థ్యము.

**bankable, (బాంకబుల్)** *a.* 1) that can be converted into cash at or by a bank, ధనముగా మార్చుకొనగలిగిన. 2) certain to produce box-office success and profits, చిత్రములపై లాభమును ఆర్జించగలమను నమ్మకముగల.

**bank'er,** ★ **(బాంకర్)** *n.* somebody who works at a senior level in a bank, కోఠీదారుడు, వడ్డీకి ధనమిచ్చి పుచ్చుకొనువాడు.

**bank'ing,** ★★ **(బాంకింగ్)** *n.* business offering financial services, వడ్డీ వ్యాపారము.

**bank'note, (బాంక్‌నోట్)** *n.* a piece of paper money issued by bank that may be freely exchanged for goods or services, సొమ్మునకు బదులుగా వాడుకొనబడు దొరతనమువారి ముద్రకాగితము.

**bankrupt,** ★ **(బాంక్రప్ట్)** *a.* 1) insolvent, దివాల ఎత్తిన, –*n.* 2) insolvent, దివాలా ఎత్తినవాడు.

**bank'ruptcy,** ★**(బాన్రప్టసి)** *n.* insolvency, దివాలా.

**ban'ner, (బాన(ర్))** *n.* 1) flag, ధ్వజము, జెండా. 2) a long piece of cloth bearing a symbol or slogan and attached at each end to a pole, రెండు కర్రలకు నినాదమో, గుర్తునో చిత్రించి ప్రదర్శించు పొడవైన వస్త్రము ముక్క.

**ban'neret, (బానెరెట్)** *n.* 1) a small flag or a banner, చిన్న ధ్వజము. 2) a knight who was entitled to lead his own army into battle, తన సైన్యముపై తానే అధికారము నెరపు అర్హత ఉన్న యోధుడు.

**banns, (బాన్జ్)** *n. pl.* an announcement of forthcoming marriage, proclaimed in the parish churches forthree consecutive Sundays. పెండ్లిని గుతించి చర్చిలో చేయు ప్రకటన. bans, *n. pl.* = banns.

**banqued' affaires, (బాన్క్డ్ అఫైర్స్)** *pl.* banquesd' affaires. (French.) 1) a bank that engages in industrial and commercial investment and management of securities, వ్యాపార పెట్టుబడులు, సెక్యూరిటీల నిర్వహణ అధికారముగల బ్యాంకు. 2) merchant bank, వ్యాపార బ్యాంకు.

**ban'quet, (బాన్క్విట్)** *n.* 1) feast, విందు.–*vt.* 2) to arrange a feast in a grand manner, విందుపెట్టు, –*vi.* 3) feast, to eat or drink as a guest at a banquet, ఆరగించు.

**ban'ter, (బాన్టర్)** *vt.* 1) joke, పరిహాసముచేయు. –*n.* 2) joking, పరిహాసము. 3) light hearted teasing or amusing remarks that are exchanged between people, పరిహాస ప్రసంగము.

**ban'terer, (బాన్టరర్)** *n.* one who makes banters, పరిహాసకుడు.

**ban'ter'ing, (బాన్టరింగ్)** *n.* exchange of teasing or amusing remarks, పరిహాసముచేయుట.

**ban'terly, (బాన్టర్లీ)** *adv.* in a way of bantering, పరిహాసముగా.

**ban'tling,** **(బాన్ట్లింగ్)** *n.* a small child, చిన్నబిడ్డ.

**bantu,** **(బాన్టూ)** *pl.* -tu or -tus, *n.* 1) a member of a large group of Negro tribes living in central and southern Africa, including the Zulus, Xosas, Basutos, Swazis, and Bechuanas, ఆఫ్రికా ఖండంలో నివసించు ఒక నీగ్రోజాతి ప్రజలు. *-a.* 2) of these tribes or their languages, బంటూ జాతి లేక భాషకు చెందిన.

**banxring,** **(బాన్క్స్రింగ్)** *n.* a squirrellike, East Indian animal that feeds on insects, చిన్న పురుగులను తిని జీవించు ఉడుతవంటి ఒక జంతువు.

**ban'yan,** **(బాన్యన్)** = banian, the Indian tree with aerial roots, మఱ్ఱిచెట్టు.

**banzai,** **(బెన్జాయి)** *interj.* a Japanese greeting or patriotic cheer. It means "May you live ten thousand years!" , పదివేల సంవత్సరములు వర్ధిల్లు గాక అని అర్థం వచ్చే జపాన్ దేశీయుల అభినందన పదము.

**bap'tism,** **(బాప్టిజమ్)** *n.* a religious ceremony in which somebody is sprinkled with or immersed in water to symbolize purification, క్రీస్తుమతమందు జ్ఞానస్నానమను ఒక క్రియ.

**bap'tist,** **(బాప్టిస్ట్)** *n.* a member of a protestant denomination that baptizes people, క్రైస్తవులలో జ్ఞానస్నానము చేయించువాడు, క్రైస్తవులలో ఒక తెగవాడు.

**bap'tize',** **(బాప్టైజ్)** *vt.* 1) perform ceremony of Baptism, name somebody in Baptism, క్రీస్తు మతమునందు జ్ఞానస్నానము అను క్రియను చేయించు. 2) to give a first name to (a person) at baptism; క్రైస్తవ మతానుయాయుల నామకరణము. 3) christen; నామకరణముచేయు. 4) to give a name to, name, పేరుపెట్టు. 5) to purify, cleanse, స్వచ్ఛపరచు, పరిశుద్ధముచేయు. 6) to introduce or initiate, ప్రవేశపెట్టు. *-vi.* 7) to administer baptism, బాప్తిస్మముచేయు. *n.* baptizer.

**bar,** ★★★ **(బా(ర్))** *n.* 1) barred, barring, కమ్మి. 2) a long piece, అడ్డుకఱ్ఱ. 3) bolt, గడియ, అడ్డము. 4) granary, ధాన్యపుకొట్టు. 5) legal profession, వకీలువృత్తి. 6) the lawyers, వకీళ్ళు. 7) a place in the court where the accuser is made to stand, న్యాయస్థానములో నేరము మోపబడిన వానిని నిలుపు చోటు. 8) a shop where intoxicated liquors are sold and served, మద్యపానశాల. 9) a counter at which certain goods are sold, కొన్ని రకములైన వస్తువులను విక్రయించు ప్రదేశము. 10) the profession of a lawyer, ప్లీడరు వృత్తి, న్యాయవాద వృత్తి. 11) the whole group of practising lawyers, న్యాయవాదుల సంఘం. a court of Law, (SYN) 12) tribunal, త్రిసభ్య న్యాయ సంఘము. 13) the railing around the placewhere lawyers sit in a law court, న్యాయస్థానములో న్యాయవాదులందరు కూర్చొను ప్రత్యేక స్థలము.

**barb,** **(బాబ్)** *n.* 1) reverse point of arrow, బాణము మొ. వాని కొనయందు వెనుకకు దిరిగి యుండు మొన. - *vt.* 2) to furnish with barbs, గుచ్చుకొనెడి ముళ్ళవంటి సాధనములు కూర్చు.

**bar-ba'rian,** **(బాబేరియన్)** *n.* 1) a hunter, కిరాతకుడు. 2) a savage, నాగరికతలేనివాడు. 3) a person who rejects or lacks interest in literature or the arts, కళలు, శాస్త్ర విషయములలో ఆసక్తిలేని వ్యక్తి. *-a.* 4) not civilized, నాగరికతలేని. 5) cruel and coarse; క్రూరమైన, మోటైన. 6) rude, అనాగరకుడైన.

***synonyms*** **:** brutish, crude, vulgar.
***antonyms*** **:** civilised, humane.

**bar-barism,** **(బాబేరిజమ్)** *n.* a cruel or brutal act, అనాగరికత, మోటుతనము.

**bar-bar'ity,** **(బాబారిటి)** *n.*1) rudeness, అనాగరికత, 2) cruelty, క్రూరత్వము.

***synonyms :*** ferocity, ruthlessness.
***antonyms*** : civilization, humaneness.

**bar'barous,** **(బాబేరస్)** *a.* 1) rude, మోటు. 2) uncivilized, savage, అనాగరికమైన. 3) cruel, savage, క్రూరమైన.

**bar-bar'ousness,** **(బాబేరస్‌నెస్)** *n.* extreme cruelty, అనాగరికత.

**barbary ape,** **(బార్బెరి ఏప్)** *n.* a tailless monkey that lives in North Africa and on the rock of Gibraltar, ఉత్తర ఆఫ్రికాలో రాక్ ఆఫ్ జిబ్రాల్టర్‌పై ఉండే తోకలేని కోతి.

**barbate,** **(బార్బేట్)** *a.* 1) furnished with small, hairy tufts, వెంట్రుకలవంటి చిన్ననూగు శరీరము పైగల, 2) bearded, గడ్డముగల.

**bar'becue,** ★ **(బార్‌బెక్యూ)** *n.* -cued, -cuing. 1) an outdoor meal in which meat or fish is roasted over an open fire, పంది మొ. వానిని నిప్పు సెగను కాల్చునపుడు ఉపయోగించు చట్రము. 2) the food at such a meal, కాల్చిచేసిన మాంసపు వంటకము. 3) meat roasted over an open fire, పొయ్యిపై కాల్చిన మాంసము. 4) (originally U.S.) an outdoor feast at which animals are roasted whole, జంతువులను అదే ప్రకారంగా కాల్చి వానినే వడ్డించే బహిరంగ విందు. *-vt.* 5) to roast (meat) before or over an open fire, పొయ్యిపై మాంసమును కాల్చు. 6) to cook (meat or fish) in a highly flavored sauce. Also, barbeque, మాంసాహారమును మంచి సువాసనగల పదార్థముతో వండు.

**ba'rbel,** **(బార్బెల్)** *n.* 1) a long, thin, fleshy growth projecting from the mouths or nostrils of some fishes, barb, గండుచేప. 2) a large, European, freshwater fish of the carp family, ఐరోపాలో లభించు ఒకజాతి చేప.

**barbell,** **(బార్బెల్)** *n*, or bar bell, a gymnastic device resembling a dumbbell but with a much longer bar, to which weights may be added, used for lifting exercises, బరువులు ఎత్తుటను సాధన చేయుటకు బరువులు తగిలించే క్రీడా సాధనము.

**bar-ber',** **(బార్బర్)** *n.* somebody who cuts hair, మంగలివాడు.

**bar'bican,** **(బార్‌బికన్)** *n.* a strong defensive tower at the entrance of town or fortress, కోట బురుజు.

**bar chart,** **(బార్‌చార్ట్)** 1) a chart or graph of a comparison of quantities, కమ్మీగ్రాఫులుగల పటము, 2) bar graph, కమ్మీపటము.

**bar-code,** **(బార్‌కోడ్)** *v*, -coded, -coding. = bar code. 1) a code of lines and numbers for identifying a product in a computerized system of checkout and inventory, కంప్యూటర్ ద్వారా గుర్తించగలిగిన ఒక కొత్త ఉత్పత్తికీయబడు ప్రత్యేక చారల చిహ్నము. 2) to furnish with such a code; బార్‌కోడ్‌ను గుర్తించు.

**bard,** **(బార్డ్)** *n.* 1) poet, a person composed and recited epic poems, కవి, బట్టు. 2) any poet or singer, కవి లేక గాయకుడు.

**bardic',** **(బాడిక్)** *a.* of or relating to poets or bards, పాటల సంబంధమైన, కవుల సంబంధమైన.

**bare,** ★★ **(బేర్)** *a.* 1) naked, దిగంబరమైన. 2) empty, వట్టి. 3) mere, కేవలమైన. 4) with the head uncovered, bareheaded, తలకు అచ్ఛాదన లేకుండా. 5) not furnished, ఎట్టికూర్పులులేని. 6) empty, ఖాళీ అయిన. 7) plain, unadorned, సాదాగా, అలంకారములు లేకుండా. 8) just enough and no more, mere, సరిగ్గా చాలినంత, ఎక్కువలేని, ఆ మాత్రమే. 9) not concealed, దాపరికములేని. 10) not disguised, రహస్యములేని. 11) open, బహిరంగపరిచిన. 12) much worn, threadbare, బాగా అరిగిపోయిన. *-vt.* 13) uncover, go bare, దిగంబరముచేయు, తెఱచివేయు. 14) to practice a profession without carrying liability insurance for malpractice, lay bare, తప్పుడు విధానాలకు ఎటువంటి భీమా లేకుండా ఒక వృత్తిని అవలంబించుట. 15) to uncover, ఆచ్ఛాదన తొలగించు. 16) expose, తెరచివేయు. 17) reveal, బహిరంగపరచు.

**bare'faced,** **(బేర్‌ఫేస్ట్)** *a.* shamelessly undisguised, సిగ్గుమాలిన, నిర్లజ్జితుడైన.

**bare'foot,** **(బేర్‌ఫుట్)** *a. -adv.* without any shoes; వట్టికాళ్ళతోనున్న, చెప్పులు లేకుండ.

**bare'ground,** **(బేర్‌గ్రౌండ్)** *n.* a barren land శూన్యభూమి, కాళీనేల.

**bare'head'ed,** **(బేర్‌హెడెడ్)** *a. & adv.* without covering on the head. or wearing nothing on the head, పాగా మొ. లేని.

**bare'ly,** ★★ **(బేర్‌లీ)** *adv.* 1) nakedly; దిగంబరముగా. 2) plainly, స్పష్టముగా. 3) scarcely, చాలీచాలక, బొటాబొటిగా.

**bare'ness,** **(బేర్‌నెస్)** *n.* 1) not having anything, లేమి, లేకుండుట. 2) nudity, దిగంబరత్వము.

**bar-gain,** ★★★ **(బార్గెన్)** *n.*1) something offered or bought at lessthan normal price, బేరము. 2) contract, ఒడంబడిక. *-vt. & vi.* to offer a less price, బేరముచేయు.

**bargain-basement,** **(బాగిన్ బేస్‌మెంట్)** *n.* a part of a large shop or store usually in the floor below street level, where goods are sold at reduced prices, బాగా చౌకధరలకు సరుకులను అమ్మే వీధి దుకాణంలోని భాగం.

**bargain counter,** **(బాగిన్ కౌంటర్)** 1) any table, stall, counter, or section where goods are sold at reduced prices, తగ్గించి ధరలకు అమ్మే దుకాణం, దుకాణ విభాగం లేక దుకాణంలోని ఒక ప్రాంతము. 2) any place where things or ideas are freely exchanged, ఉచిత అభిప్రాయాలు, వస్తువులు మార్పిడి చేసుకొను స్థలము.

**bargainee,** **(బాగెయినీ)** *n.* (Law.) the recipient in a bargain, తగ్గించి అమ్మువాడు.

**bar'gainer,** **(బాగెయినర్)** *n.* a person who bargains, బేరగాడు.

**barge,** **(బార్జ్)** *n.* a long narrow, flat bottomed, large boat, used for transporting freight on the rivers or canals, పెద్ద పడవ.

**barge course,** **(బార్జ్‌కోర్స్)** 1) the part of a gable roof projecting beyond the end wall, చివరి గోడకు వెలుపల పొడుచుకొని వచ్చే ఏటవాలు కప్పు భాగం. 2) the range of shingles or tiles along the sloping edges of a gable roof, ఏటవాలు కప్పులో వాలు అంచుల వెంట వరుసగా ఏర్పరచిన పెంకులు.

**barium carbonate,** **(బేరియమ్ కార్బొనేట్)** *n.* a poisonous compound occurring as a mineral, witherite, or prepared synthetically, బేరియం కార్బొనేట్, సహజముగా లభించు విషపదార్థమైన ఖనిజము.

**bark,** ★ **(బాక్)** **(1),** *n.* 1) the tough, outside covering of the trunk, branches, and roots of trees and shrubs, చెట్టు బెరడు. 2) cinchona, సింకోనా అను మలేరియా మందుగా వాడబడు పట్టా. *-vt.* 3) to strip the bark from (a tree or other plant), చెట్టునుంచి బెరడు చీల్చు. 4) to scrape the

skin from (shins or knuckles), వేళ్ల కణుపుల నుంచి తోలుతీయు. 5) to cut out a ring of bark from around (a tree) in order to kill it, girdle, చెట్టును చంపుటకు దాని ప్రూనిచుట్టు వలయము వలె బెరడు తీసివేయు. 6) to cover with or as if with bark, చెట్టు బెరడుతో నింపు. 7) to tan (hides or skins) with tanbark, తంగేడుతో తోళ్లను పదునుచేయు.

**bark,** ★ **(బాక్) (2),** *n.* 1) a ship with three masts, square - rigged on the first two masts and fore - and - aft - rigged on the other, మూడు తెరచాపలుగల ఓడ. 2) a boat, ship. పడవ, ఓడ. Also, barque;

**bark beetle, (బాక్ బీటల్)** *n.* anyone of a family of beetles which damage trees, especially pines, firs, and other conifers, engraver beetle, బిళ్ళ పురుగుజాతికి చెందిన చెట్లకు హాని కలిగించు కీటకము.

**bark cloth, (బాక్‌క్లాత్)** *n.* any of various cloths made from tree bark, such as the tapa, నారచీర.

**bar'ley, (బాలీ)** *n.* a widely distributed cereal plant, యవలు అను ధాన్యము.

**bar'ley corn', (బాలీకార్న్)** *n.* grain of barley, బార్లీ ధాన్యపు కంకులు.

**barley water, (బాలీవాటర్)** a soothing drink made by boiling pearl barley in water, formerly often given to invalids, బార్లీ నీళ్ళు.

**barm, (బామ్)** *n.* the foam that rises to the surface during fermentation of malt liquor, yeast, సారాయిమీద పొంగు.

**barmagnet, (బార్‌మాగ్నెట్)** *n.* a permanent magnet in the shape of a bar or rod, దండాయస్కాంతము.

**barmaid, (బామెయిడ్)** *n.* a woman who serves alcoholic drinks to customers at a bar, పానశాలలో మద్యము పంచు స్త్రీ.

**barman, (బామన్)** *n, pl.* -men. = barkeeper, మద్యపాన గృహములో ఉండు వ్యక్తి.

**barmecidal, (బామెసిడల్)** *a.* illusory, యథార్థముకాని, భ్రాంతికరమైన.

**barmecide, (బార్మసీడ్)** *n.* 1) a Persian prince at Baghdad, in the Arabian Nights, who asked a beggar to join him in a feast, but served no food, although pretending to partake of a delicious repast, అరేబియా కథలలోని ఒక పాత్ర. 2) one who offers illusory benefits, భ్రాంతికర బహుమతులను ఇస్తానని చెప్పేవాడు.

**barmecide feast, (బార్మసీడ్ ఫీస్ట్)** *n.* 1) a pretended feast with empty dishes, ఖాళీపాత్రలతో విందు ఇచ్చినట్లుగా నటించు. 2) an empty pretense of hospitality or other kindnesses or benefits, ఆతిథ్యం ఇచ్చినట్లు నటించు.

**barn ,** ★★ **(బా(ర్)న్)** *n* : 1) a farm building for storing grain or keeping cattle, పంట పొలాల ప్రక్కన ధాన్యం నిల్వచేయుటకు, పశువులను కట్టుటకు ఉపయోగపడునట్లు ఉండే ఇల్లు, ధాన్యపు కొట్టము, పశువుల పాక. 2) any unattractive house, చూడడానికి చక్కగా లేని ఇల్లు.

**bar'nacle, (బానాకిల్)** *n.* a small marine organism with shell that clings to rocks and ships and draws food by slender hairs, కొండలకు, ఓడల అడుగు భాగమున చేరియుండు ఒక విధమైన నత్తగుల్ల.

**barnard's star, (బెర్నార్డ్స్ స్టార్)** *n.* a star of the tenth magnitude that has the largest known proper motion and is the second closest star to the sun after Alpha Centauri. It is in the constellation Ophiuchus, ఓఫికస్ నక్షత్రరాశిలో ఉండు ఒక నక్షత్రము.

**barn burner ,** or **barnburner, (బార్న్‌బర్నర్)** *n.* a noteworthy condition, situation, or event, గుర్తుంచుకొనవలసిన స్థితి, సంఘటన.

**barn dance, (బార్న్ డ్యాన్స్)** 1) an informal party for square dancing, formerly often held in a barn; ఒక విధమైన సాంప్రదాయ నృత్యము. 2) a lively square dance resembling a polka, పోల్కావంటి నృత్యము.

**barney, (బార్నీ)** *n.* (British Slang.) a quarrel, disturbance, row, తగవులాట, కలహము.

**barn owl, (బార్న్ఔల్)** *n.* a common owl of North America and most other parts of the world, having long legs, a heart-shaped face, and small eyes, ఒకజాతి గుడ్లగూబ.

**barograph, (బారగ్రాఫ్)** *n* : a graph of the recordings of a barometer, బారోమీటరు ద్వారా నమోదు చేయబడిన గ్రాఫు.

**ba-rom'eter, (బరామిటర్)** *n.* instrument measuring atmospherical pressure, గాలిపీడనము యొక్క హెచ్చు తగ్గులను కొలుచు సాధనము, భారమితి.

**barometry, (బరామిట్రి)** *n.* the art or science of barometric measurement or observation, భారమితి విజ్ఞానము.

**bar'on, (బారన్)** *n.* a nobleman of the lowest hereditary rank. In Great Britain, a baron ranks next below a viscount and has "Lord" before his name instead of "Baron.", జమీందారు. 2) an English nobleman during the middle

ages who held his lands directly from the king, baron by tenure, ఒకానొక బిరుదు గలవాడు. 3) the title indicating a baron's rank, జమిందారు స్థాయిని తెలుపు బిరుదు. 4) a powerful industrialist, financier, or merchant, శక్తిమంతుడైన పారిశ్రామికవేత్త, ధనికుడు, వ్యాపారి.

**ba'ronet,** **(బారనిట్)** *n.* one who possesses a hereditary rank or degree of honour, ఒకానొక బిరుదుగలవాడు.

**bar'onetcy,** **(బారనెట్సీ)** *n.* the area of power of a Baron, ఒక చిన్న సంస్థానము.

**bar'ony,** **(బారనీ)** *n.* a baron's rank or the land held by him, ఒకానొక బిరుదు, ఆ బిరుదముగలవాని రాజ్యమును.

**bar'ouche,** **(బరౌచి)** *n.* a four-wheeled carriage with a driver's seat, two double passenger seats facing each other, and a folding top, పైకప్పు దించుటకు వీలుగలిగిన ఇద్దరు కూర్చొను నాలుగు చక్రముల బండి.

**bar pin,** **(బార్‌పిన్)** *n.* a breastpin or brooch having a long, barlike ornament often set with jewels, గుండెలపై అలంకారముగా ఉంచుకొను ఆభరణము.

**bar'rack,** **(బారక్)** *n.* a building for soldiers, సిపాయిలుండు శాల. (commonly in the *pl.)* Barracks.

**barred,** **(బారిడ్)** *a.* 1) having bars, దండములుగల. 2) marked with stripes, పట్టీలతో గుర్తులుగల. 3) not permitted, prohibited, అనుమతించని, నిషేధించిన.

**barrel,** **(బారల్)** -reled, -reling or -relled, -relling. *n.* 1) cask, a container with a round, flat top and bottom and sides that curve out slightly, పీపా. 2) the amount that a barrel can hold, పీపాడు. 3) a unit of measure for liquids and dry things, ద్రవములు, పొడి వస్తువుల కొలత. 4) metal tube of a gun, తుపాకి యొక్క నిడుపు లోహ గొట్టము.


barrel

5) the chamber of a pump in which the piston works, ముషలకము పనిచేయు పంపుయొక్క గది. 6) the central portion of the body of a horse, mule, cow, or other four-legged domestic animals, ఆవు, గుఱ్ఱం, గాడిద, వంటి నాలుగు కాళ్ళ జంతువుల శరీరపు మధ్యభాగం. -*vt.* 7) to put in barrels, పీపాలలోపోయు. - *vi.* 8) to move with great speed. Over a barrel, చాలా వేగముగా చలించు. 8) in a defenseless position, రక్షణలేని స్థితిలో. 9) in distress. scrape the (or bottom of the) barrel, ఆపదలో. 10) to use up one's last resources, వనరులను చివరివరకూ ఉపయోగించు.

**bar'ren,** **(బారన్)** *a.* 1) (a woman), incapable of producing child, గొడ్రాలు (స్త్రీ). 2) unproductive, ఫలింపని(నేల).

***synonyms*** **:** arid, infertile, uninteresting.
***antonyms*** **:** fertile, productive, interesting.

**bar'renness,** **(బారనెస్)** *n.* 1) sterile, గొడ్డుతనము. 2) not prolific, ఫలింపక పోవుట. 3) unproductiveness, నిష్ఫలత్వము.

**barret,** **(బారెట్)** *n.* a small cap, especially a beretta, ఒక రకమైన చిన్న తలటోపీ.

**barrette,** **(బారెటీ)** *n.* a pin with a clasp, used by women and girls for holding the hair in place, స్త్రీల జుట్టును సరియైన స్థానములో ఉంచుటకు వాడు పిన్ను.

**bar'ri-cade,** **(బారికెయిడ్)** *n.* 1) any barrier or obstruction, రోడ్లపైనెలకొల్పబడు అడ్డంకులు. 2) a temporary fortification made of trees, earth, stones or anything, తాత్కాల రక్షణార్థము కట్టుకొను (అడ్డు) కోట వంటిది. -*vt.* 3) to stop up, నిరోధించు. 4) to block off by a barricade, అడ్డగించు.
5) to erect a barricade across, అడ్డముగా నిరోధమును నిర్మించు.

**bar'rier,** ★★ **(బారియర్)** *n.* 1) obstruction, (అడ్డు) అడ్డము. 2) limit, హద్దు. 3) a fence, కంచె.

**bar'ring,** **(బారింగ్)** *prep.* 1) excluding from, మినహాయించి. 2) excepting, కాక. 3) except, తప్ప. –*vt.* 4) stopping, నిరోధించుచు.

**bar'rister,** ★ **(బారిస్టర్)** *n.* lawyer, వకీలు, న్యాయవాది.

**barroom,** **(బార్‌రూమ్)** *n.* a room with a bar for the sale of alcoholic drinks, taproom, మద్యము అమ్ము దుకాణము, పానశాల.

**bar-row,** **(బారో)** *n.* a cart having flat rectangular form with projecting shafts at the end for handles used by two or more persons for carrying a load, బరువులువేసి త్రోసికొనిపోవు ఒంటి చక్రపు చేతిబండి.

**barstool,** **(బార్‌స్టూల్)** *n.* any of various, usually high and often cushioned, stools used at a bar, ఎత్తుగా ఉండే కూర్చునే స్టూలుపీట.

**bartender,** **(బార్టెండర్)** *n.* a man who serves alcoholic drinks to customers at a bar, barkeeper, మద్యశాలలో మద్యమును సరఫరా చేయు వ్యక్తి.

**bar'ter,** **(బార్టర్)** *vt. vi.* & *n.* to trade by exchanging commodities, సరకునకు సరకును బదులుగా మార్చుకొనుట, వస్తు మార్పిడి పద్ధతి.

**bar'ytes,** **(బెరైటీస్)** *n.* a kind of compound of barium, ముగ్గురాయి.

**ba-salt',** (బాసాల్ట్) *n.* any of various heavy, dark coloured, basic rocks of volcanic origin, పలు ధాతువులు కలిసిన అగ్నిశిల.

**basan,** (బాసన్) *n.* sheep skin tanned in bark, such as oak bark or larch bark, used especially for bookbinding, basil, పుస్తకాల బైండింగు పనులకు వాడే గొఱ్ఱె చర్మం.

**base,** ★★★ (బేస్) *a.* 1) low, mean, నీచమైన. –*n.* 2) bottom, అడుగు, పీఠము. 3) a compound which reacts with an acid to form a salt, భస్మము, క్షారము. 4) support, ఆధారము. –*vt.* 5) found, support, ఆధారము పైని నిలుపు.

**baseball,** ★ (బేస్‌బాల్) *n.* 1) a game played with bat and ball by two teams of nine players each on a field with four bases arranged as a diamond. A player making a complete circuit of the bases, under the rules, scores a run, బేస్‌బాల్. 2) the ball used in this game, ఈ ఆటలోవాడు బంతి.

**baseborn,** (బేస్‌బార్న్) *a.* 1) born of slaves, peasants, or other humble parents. (SYN) plebeian, నీచ జాతికి చెందిన. 2) born of parents not married to each other, illegitimate, జారా పుత్రుడు. 3) of base origin or nature. తక్కువ జన్మమునకు లేక స్వభావముగల.

**base bullion,** (బేస్‌బులియన్) *n.* a base metal with appreciable amounts of a precious metal or metals, మేలు రకపు లోహముతో కలుపు తక్కువ రకపు లోహము.

**based,** (బేస్ట్) *a.* having a base, ఆధారముగల, మూలముగల.

**base hospital,** (బేస్ హాస్పిటల్) a military hospital at some place distant from the area of active operations, ప్రథమ వైద్యశాల, యుద్ధ ప్రాంతమునకు దూరంగా ఒక స్థలంలో ఏర్పాటు చేసిన వైద్యశాల.

**base'less,** (బేస్‌లెస్) *a.* not having any base or support or proof, నిరాధారమైన.

**base'ment,** ★ (బేస్‌మెంట్) *n.* the foundation , substructure or lowest part of a wall or building, underground storey of a building, అడుగు మట్టము, పీఠము, మూలము.

**basement rock,** (బేస్‌మెంట్‌రాక్) *n.* (Geology.) the dense underlying rock of a basement complex, ఆధారశిల.

**base metal,** (బేస్‌మెటల్) *n.* 1) any metal inferior to or less costly than a precious metal, such as tin, lead, copper, and zinc, నీచలోహము. 2) the chief metallic element in an alloy, మిశ్రమలోహములోని ముఖ్య అనుఘటన లోహము. 3) any metal that is cut, welded, or plated; ఖండించి, అతికి, రేకులుగా కొట్టుటకు వీలైన లోహము.

**base'ness,** (బేస్‌నెస్) *n.* meanness, నీచత్వము.

**bash'ful,** (బాష్‌ఫుల్) *a.* 1) modest to excess, బిడియముగల. 2) shy, diffident, సిగ్గుగల.

**basic,** ★★★ (బేసిక్) *a.* 1) containing, relating to or being a chemical base, భస్మ సంబంధమైన. 2) most important, చాలా ముఖ్యమైన.

**basic English,** (బేసిక్ ఇంగ్లీష్) a system to simplify English devised by Charles K. Ogden, utilizing a vocabulary of 850 words and a confined grammatical system, intended for use as an international auxiliary language and in teaching English to foreigners, మూల ఆంగ్లభాష.

**bas'il,** (బాజిల్) (-Z-) *n.* a plant of the genus ocinum, a native of India, cultivated in Europe as an aromatic pot herb and used for flavouring foods, తులసి చెట్టు.

**basilica,** (బాజిలిక) *n.* 1) a type of ancient Roman building that had a central nave with an aisle on each side formed by two rows of columns. It was used as a court of justice, న్యాయాలయము. 2) a Roman catholic church or cathedral given ceremonial privileges by the Pope, గొప్ప క్రైస్తవాలయము.

**bas'ilisk,** (బజిలిస్క్) *n.* a legendary reptile whose look or breath was supposed to be fatal, ఒక విధమైన సర్పము లేక బల్లి.

**bas'in,** ★★ (బేసిన్) *n.* 1) dish, పళ్లెము, 2) pond, చిన్నగుంట.

**basinet,** (బేసినెట్) *n.* a kind of steel helmet common in the 1200's and 1300's that covered the back and sides of the neck. Also, basnet, ఒక రకమైన శిరస్త్రాణము.

**bas'is,** ★★★(బేసిస్) *n.* foundation, పునాది.

**bask,** (బాస్క్) *vi. & vt.* lie in warmth, చలికాచుకొను.

**bas'ket,** ★ (బాస్కెట్) *n.* a container made of woven strips of material such as Cane, wire, wood often with a handle or handles, గంప, బుట్ట.

**basketball,** (బాస్కెట్‌బాల్) *n.* 1) a game played with a large, round ball between two teams of five players each, ఒక క్రీడ. 2) the ball used in this game, ఈ క్రీడలో వాడు బంతి.

**basket case,** (బాస్కెట్‌కేస్) 1) a person who has lost both arms and both legs, రెండు చేతులు, కాళ్ళులేని వ్యక్తి. 2) a person who has a mental breakdown, మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి. 3) nervous wreck, నరాల బలహీనత.

**basket chair,** (బాస్కెట్‌ఛైర్) *n.* a type of wicker chair, ఒక రకమైన కుర్చీ.

**basket cloth,** (బాస్కెట్‌క్లాత్) *n.* any fabric woven in imitation of the plaiting of a basket, బుట్టను అల్లు పద్ధతిలో నేసిన వస్త్రం.

**bas'ketful,** (బాస్కెట్‌ఫుల్) *a.* full of a basket, గంపెడు, బుట్టెడు.

**bas'ket-maker,** (బాస్కెట్‌మేకర్) *n.* person who makes baskets, బుట్టలుచేయువాడు.

**b'as-reli'ef,** (బాస్రిలీఫ్) *n.* a sculpture that projects from a flat back ground, ఉబ్బెత్తు చిత్రము.

**bas'ketwork,** (బాస్కెట్‌వర్క్) *n.* the art or craft of making baskets, బుట్టలు అల్లు పని.

**bass,** ★ (బెయిస్) (1), *pl.* basses, (Music.) *n.* 1) the lowest male voice, అతి తక్కువ స్థాయిలోని పురుష స్వరము. 2) a singer with such a voice, basso, మంద్రస్థాయిగల గాయకుడు. 3) a part in music for such a voice, or for a corresponding instrument, సంగీతములో మంద్రస్థాయిలోగల స్వరము లేక వాయిద్యము యొక్క సంగీత భాగము. 4) (Abbr:) *a.* having a deep, low sound, మంద్రస్థాయిగల.

**bass'vi'ol,** (బాస్వియోల్) *n.* a double bass, ఒక విధమైన వీణ.

**bast,** (బాస్ట్) *n.* a fibrous material from plants, నారమీద పొర.

**bas'tard,** (బాస్టాడ్) *n.* 1) illegitimate child చట్టపరంగా వివాహం కానివారికి పుట్టినవాడు, –*a.* born to unmarried parents, చట్టబద్ధంగా వివాహం కానివారి వలన పుట్టిన.

**bastard file,** (బాస్టాడ్‌ఫైల్) a file of a grade between smooth and rough, మెత్తని, గరుకు స్థాయిల మధ్య స్థాయిగల ఆకురాయి.

**bastardize,** (బాస్టార్డైజ్) -ized, -izing. *vt.* 1) to make degenerate, హీనస్థాయికి చేర్చు. 2) debase, నైతికముగా దిగజారునట్లు చేయు. 3) to declare or pronounce to be a bastard, జారాపుత్రునిగా ప్రకటించు. -*vi.* 4) to become degenerate, నైతిక పతనముచెందు. 5) deteriorate, తగ్గిపోవు.

**bastille or bastile,** (బాస్టిలీ) *n.* 1) a prison, especially an oppressive one, అణచివేయదగిన ఖైదీలను ఉంచే జైలు, కారాగారము. 2) any prison, jail, or other place of detention, బంధించటానికి ఉపయోగించే జైలు, కారాగారము లేక ఇతర స్థానము.

**bas'tinade, Bas'tinado,** (బాస్టినేడ్, బాస్టినాడొ) *n.*a punishment or torture in which the soles of the victim's feet are beaten with a stick, బెత్తముతో పాదముల మీద కొట్టుట, కఱ్ఱతో కొట్టుట.

**bas'tion,** (బాస్టియన్) *n.* a projecting part of a wall, rampart or other fortification, కోట బురుజు.

**bat,** ★★(బాట్) **(1),** batted, batting. *n.* 1) a stout wooden stick or club, used to hit the ball in baseball, cricket, and similar games, బేస్‌బాల్. క్రికెట్ వంటి ఆటలలో బంతిని కొట్టెడి కఱ్ఱ. 2) a racket used in certain games, such as tennis. టెన్నిస్ వంటి క్రీడలలో ఉపయోగించు రాకెట్. 3) a jockey's whip, కొరడా. 4) a felted mass of fur, or of hair and wool, used in making hats, ఉన్ని టోపీలను తయారుచేయుటకు వాడు ఒక రకపు ఉన్ని. -*vi.* (Baseball.) 5) to strike, or strike at, the ball with a bat, బ్యాట్‌తో తట్టు, కొట్టు. 6) to be at bat, take one's turn as a batter. బ్యాట్ చేయువానిగా తన వంతు నిర్వహించు. - *vt.* 7) to hit with a bat, hit at bat, బ్యాట్‌తో కొట్టు. 8) to go from place to place without any definite purpose, move according to the whim of the moment, ప్రత్యేక పని లేకుండా ఒక చోట నుండి వేరొక చోటకు పోవు. 9) to discuss (something) freely and more or less at random bat in right off the bat, ఒక విషయమును గూర్చి చర్చించు. 10) without hesitation or deliberation; immediately, quickly. take out one's bat, సంశయము లేకుండా వెనువెంటనే 11) (Cricket.) to be not out at the end of the innings, ఇన్నింగు చివర వరకు ఔటు కాకుండా ఉండుట.

**bat,** (బాట్) **(2)**, *n.* 1) a flying mammal with a body like that of a mouse and wings made of thin skin that are supported by the long, slim bones of the forelimbs, chiropter, గబ్బిలము. 2) a type of bomb with wings, which may be released from an aircraft to glide to its target, guided by radar. blind as a bat; ఒక రకమైన బాంబు పేలుడు. (Informal.) 3) completely blind, totally unable to see, పూర్తిగా చూడలేని. 4) with great speed, వేగంతో. 5) recklessly, జాగ్రత్త లేకుండా. *a.* 6) batlike,గబ్బిలము వంటి.

**bat,** (బాట్) (3), *vt.* (Informal.) to move (the eyelids) quickly, wink (the eyes), especially from surprise or emotion, కనుగుడ్లను వేగముగా కదిలించు.

**batch,** ★ (బాచ్) *n.* 1) the quantity of anything made as one lot or set. (SYN) lot, installment, సమూహము, గుంపు. 2) a number of persons or things put together or treated together, set, ఒక వర్గంగా గుర్తించుటకు తగిన వ్యక్తులు. -*vt.* to collect or assemble in a batch or batches గుంపు లేక గుంపులుగా ప్రోగు పడుట.

**bath,** ★★★ (బాత్) *pl.* baths, *n.* 1) the act of washing, dipping, or soaking the body, especially for cleansing, శుభ్రపరచుటకై శరీరమును ముంచుట, కడుగుట లేక నానబెట్టుట. 2) water in a

tub for a bath, తొట్టెలోని నీరు. 3) a tub for bathing, bathtub, స్నానపు తొట్టె. 4) a room for bathing,bathroom, స్నానాలగది. 5) a building containing facilities for bathing, స్నానమునకు వసతి గల భవనము. 6) liquid in which something is washed or dipped, కదుగుటకు వాడు ద్రవము.

**bath brick,** **(బాత్‌బ్రిక్)** a preparation of fine sand containing much silica, molded in the form of a brick, for cleaning and polishing metal, లోహమును శుభ్రపరచుటకు వాడు ఇటుక ముక్క.

**bathe,** ★ **(బేద్)** *vt.* 1) wash, స్నానము చేయించు. 2) wet, తడుపు. -*vi.* 3) take a bath, స్నానము చేయు.

**ba'thos,** **(బెయిథస్)** *n.* abrupt change of writing style, రసాభాసము, శైలి మార్పు.

**batik,** **(బాటిక్)** *n.* 1) the art and method of making designs on cloth by dyeing only part at a time, the rest being protected by a removable coating of wax, ఒక విధమైన కళారూపము. 2) a cloth dyed in this way, బాతిక్ పెయింటింగ్ చేసిన వస్త్రము. *adj.* 3) made by batik, made of batik. బాతిక్‌తో తయారైన. 4) like batik, brightly or gaily coloured, రంగురంగులుగల. -*vt.* 5) to dye by batik. Also, battik, బాతిక్ కళారూపములను చిత్రించు.

**bat'ing,** **(బాటింగ్)** *pep.* 1) (Archaic.) leaving out of account; excepting, (ఇది) తప్ప. 2) except, తప్ప.

**bat'on, batoon',** **(బాట్న్, బెటూన్)** *n.* a short thick stick used as a weapon by police or army man, సేనాధిపతులు లేదా పోలీసులు పట్టుకొను బెత్తము.

**batonist,** **(బాటనిస్ట్)** *n.* the conductor of an orchestra or band, వాయిద్యదళ దర్శకుడు.

**bat'ta,** **(బేటా)** *n.* extra pay, బత్తెము.

**bat-tal'ia,** **(బెటాలియా)** *n.* a strategy of warfare, వ్యూహము.

**bat-tal'ian,** **(బెటాలియన్)** *n.* a body of soldiers, పటాలము.

**bat'ten,** **(బాట్న్)** *n.* a long piece of wood from 1 inch to 7 inches broad,దేనినైనను బిగించుకొనుటకు పెట్టు బల్ల.

**batten,** **(బాటెన్)** *vi.* 1) to grow fat; thrive. (SYN) prosper. లావుగా అగు, 2) to feed greedily, glut oneself, ఆబగా తిను. -*vt.* 3) to feed to advantage, అవకాశము ఉన్నంతవరకు తిను, 4) fatten up, లావు అగు. 5) fatten, బలిసిన. *n.* battener.

**bat'ter,** **(బాటర్)** *vt.* beat repeatedly,కొట్టు, పడగొట్టు.

**bat'tering ram,** **(బాటరింగ్ ర్యామ్)** *n.* a large heavy beam used in ancient times to breakdown the walls and doors of a fortification undersiege, సమ్మెట, కోటగోడలు పడగొట్టుటకు వాడే సాధనము.

**bat'tery,** ★★ **(బాటరి)** *n.* 1) a fortification, బురుజు, 2) a grouping of similar artillery pieces that function as a single technical unit, ఫిరంగులు పెట్టెడు స్థలము. 3) a number of connected electric cells that produce a direct current through the conversion of chemical energy into electrical energy, విద్యుద్యంత్రము. 4) a dry cell, విద్యుద్ఘటము. 5) a devise for generating and storing electricity, విద్యుత్తును ఉత్పత్తిచేయు సాధనము.

**batting order,** **(బాటింగ్ ఆర్డర్)** the order in which the members of a baseball or cricket team take their turns at bat, బేస్‌బాల్, క్రికెట్ క్రీడలలో బ్యాటింగుకు వచ్చు క్రీడాకారుల వరుస.

**battle,** ★★★ **(బాటిల్) (1)**, -tled, -tling. *n.* 1) a fight between opposing armies, navies, air forces, or any combination of these, combat, వైరి పక్షముల మధ్య యుద్ధము. 2) hostilities between nations, దేశాలమధ్యగల విరోధము. 3) fighting or warfare,యుద్ధము.(SYN) 4) combat, జగడము. 5) a fight between two persons or animals. రెండు జంతువులు లేక ఇద్దరి మధ్య ఏర్పడే జగడము. 6) single combat; duel, ద్వంద్వ యుద్ధము. 7) any fight or contest, ఏదైనా యుద్ధము లేదా పోటీ. -*vi.* 8) to take part in a battle, fight, యుద్ధములో బాధ్యత వహించు. 9) struggle, పోరు, 10) contend, జగడము. -*vt.* 11) to give battle to, యుద్ధము కల్పించు. 12) fight against, వ్యతిరేకముగా పోట్లాడు. 13) give battle to or do battle (with or over), యుద్ధము కల్పించు లేక చేయు. 14) to engage in a conflict, fight. join battle; కలహములో చిక్కుకొను. 15) to begin to fight. పోట్లాట మొదలుపెట్టు. *n.* battler.

**battle,** ★★★ **(బాటిల్) (2)**, -tled, -tling. -*vt.* (Poetic.) to furnish with battlements, కోటను నిర్మించు.

**bat'tle-array',** **(బాటిల్‌యారే)** *n.* order of battle, the strategy of war, సేనలు యుద్ధమునకు సిద్ధముగా నిలుచు క్రమము.

**bat'tle-axe,** **(బాటిల్ యాక్స్)** *n.* 1) a large heavy broad-headed axe used as a weapon, గండ్రగొడ్డలి. 2) a woman with a bad temper or domineering nature especially a wife, గయ్యాళిభార్య.

**bat'tle-dore, bat'tle-door,** **(బాటిల్‌డోర్)** *vt.* 1) to discuss, చర్చించు. 2) to cause to fly back and forth, వెనుకకు ముందుగా చలించునట్లు చేయు. 3) to bat about, బ్యాటింగుచేయు.

**bat'tle-field,** (బాటిల్ ఫీల్డ్) *n.* the place where a battle is fought, యుద్ధభూమి.

**battle ground,** (బాటిల్ గ్రౌండ్) *n.* military, same as battlefield, యుద్ధభూమి, యుద్ధక్షేత్రముతో సమానార్థకపదము.

**bat'tlement,** (బాటిల్‌మెంట్) *n.* a defensive or decorative parapet with indentations, బురుజుపైగోడ.

**batty,** (బాటీ) -tier, -tiest. 1) crazy, వెర్రెత్తిన. 2) queer, విపరీతమైన. 3) of or resembling a bat or bats, గబ్బిలం లేక గబ్బిలాలవంటి ఆకారముగల.

**batwing,** (బాట్వింగ్) *a.* resembling the wing or wings of a bat, గబ్బిలం రెక్కలవంటి.

**bau'ble,** (బాబుల్) *n.* something that is small and decorative but of little real value, అల్పమూల్యాభరణము.

**bauson,** (బాసన్) *n.* a badger, నీటి కుక్క.

**bausond,** (బాసన్డ్) *a.* (of animals) having a white patch on the forehead, or a white stripe down the face, నుదుటిపైన తెల్లని మచ్చ లేక ముఖంపై తెల్లని చారగల జంతువు వంటి.

**bawd',** (బాడ్) *n.* 1) a woman who runs a brothel, తార్పుడుకత్తె, వేశ్యాగృహం నిర్వహించు స్త్రీ. 2) obscene talk or words, అశ్లీలపు మాటలు.

**bawd'house,** (బాడ్‌హౌస్) *n.* house of a prostitute, వేశ్యాగృహము.

**bawd'ry,** (బాడ్‌రీ) *n.* 1) the quality of being man of bawd, తార్పుడుతనము, 2) vulgar and lewd language, అశ్లీల భాష, 3) supplying of prostitutes for men, వేశ్యలను సమకూర్చుట.

**bawd'y,** (బాడీ) *a.* rebawled in a frank humorous and often crude way, గర్హితమైన, అపవిత్రమైన.
 ***synonyms*** **:** erotic, indecent, obscene.
 ***antonyms*** **:** chaste, clean.

**bawl',** (బాల్) *vi.* 1) something in a loud and usually aggressive voice, అరచు, –*n* 2) అఱపు.

**bay,** ★★ (బె) *a.* 1) reddish brown, కొంచెమెఱ్ఱని, –*n.* 2) a wide recess in the slope of a sea or lake, a gulf, అఖాతము, 3) an inlet of the sea, సముద్రశాఖ, 4) the situations of being cornered and forced to fight, వెంబడించు శత్రువు ఎదుట పారిపోవుట మాని యెదిరించుట, –*vi.* 5) to bark with deep sound, (కుక్కలు) మొఱుగు.




**bay'onet,** (బెయినెట్) *n.* blade that can be attached to the end of a riffle, used for stabbing, సన్నీ అను తుపాకి కొసను తగిలించు బాకు.

**bay window,** (బెవిన్డొ) *n.* 1) a window or set of windows projecting from a wall to form an alcove or small space in a room, గోడ నుండి ముందుకు వచ్చి గూడువలె ఏర్పడిన కిటికీ. 2) (Slang, Figurative.) a large projecting abdomen, బానకడుపు.

**bazaar,'** (బజా) *n.* 1) market place, అంగడి వీధి. 2) shop, అంగడి.

**bdellium,** ((బ)డెలియమ్) *a.* a tropical tree of Asia that produces resin similar to myrrh, గుగ్గిలపుచెట్టు, గుగ్గిలము.

**bdelloid,** ((బ)డెలాయిడ్) *a.* in the shape of a leech, జలగ ఆకారముగల.

**be,** ★★★ (బి) *vi.* 1) exist, ఉండు. 2) become, అగు, అయిఉండు.

**be,** (బి) *vi.* 1) present indicative sing. am, are, is, pl. are, past indicative sing. was, were, was, pl. were, present subjunctive be, past subjunctive were, past participle been, present participle being, వర్తమాన కాలములో ఉనికిని, స్థితిని తెలుపు క్రియ, సహాయక పదము. 2) to have reality, exist, యదార్థతను పొందు. live. (SYN) subsist, ఉనికిగల, 3) to take place, happen. (SYN) occur, జరుగు, అగు. 4) to remain, ఉండిపోవు. 5) continue. (SYN) stay, abide, కొనసాగు. 6) to equal, సమానమగు. 7) represent, ప్రాతినిధ్యము వహించు.

**bea-ch,** ★★ (బీచ్) *n.* 1) seashore, a strip of the sand or perhaps at the point where land meets the sea or lake, సముద్రతీరము. –*vt.* 2) to run or haul up as a vessel, దరితట్టించు. 3) run a boat ashore, పడవను ఒడ్డుకు పట్టించు.

**beach ball,** (బీచ్‌బాల్) *n.* a large, inflated plastic or rubber ball, to play with at a beach, సముద్రతీర బంతిఆట.

**beach crab,** (బీచ్‌క్రాబ్) *n.* = sand crab. ఇసుక పీత,

**beachfront,** (బీచ్‌ఫ్రంట్) *a.* 1) very near to or adjoining a beach, తీరమునకు చాలా దగ్గరలోని. -*n.* 2) a beachfront area, land that is near to or on a beach. తీరమునకు అతి దగ్గరి ప్రాంతం.

**bea'con,** (బీకన్) *n.* a light house or signaling buoy that produces a flashing light to warn or guide ships, ఓడలకు రాత్రిలో అపాయకరమైన స్థలము తెలియుటకై ఆ స్థలములో ఉన్నతముగా పెట్టిన దీపము మొ. గుర్తు.

**beaconage,** (బీకనిజ్) *n.* 1) a system of beacons, తీరప్రాంత రాత్రిదీపముల వ్యవస్థ. 2) a charge for its maintenance, తీరప్రాంత రాత్రి దీపముల కొరకు వసూలు చేయు సొమ్ము.

**bead,** (బీడ్) *n.* పూస, 1) rosary of beads = జపమాల. 2) telling beads = జపమాలలోని పూసలు లెక్కించుట. 3) bead man = జపము చేయువాడు.

**beading,** **(బీడింగ్)** *n.* a trimming made of beads threaded into patterns, beadwork, పూసల పని.

**bea'dle,** **(బీడిల్)** *n.* 1) a messenger or crier of a court, న్యాయస్థానములో కక్షిదారులను పిలిచెడు బంట్రౌతు. 2) an official who leads procession, ఉత్సవములో ముందు నడుచువాడు. 3) the macebearer, దండధారి.

**beadsman,** **(బీడ్స్‌మన్)** *n.* one employed to pray for another, రుద్రసన్యాసి, రుద్రాక్షధారి, పకీరు.

**beady,** **(బీడీ)** *a.* beadier, beadiest. 1) small, round, and shiny, beadlike, గుండ్రని, చిన్న, పూసలవలె ఉండే కాంతిగల. 2) trimmed or ornamented with beads, beaded, పూలతో అందముగా చేసిన. 3) full of bubbles, పూర్తి బుడగలుగల. 4) having a bead or beads, frothy, పూస లేక పూసలుగల. *adv.* beadily.

**beady-eyed,** **(బీడీ అయిడ్)** *a.* having eyes which resemble beads, especially sharp and penetrating; acutely vigilant, పూసలవంటి కన్నులుగల, ప్రత్యేకంగా తేజోవంతమైన, సూటియై చొచ్చుకొనిపోయే చూపుగల.

**beagle,** **(బీగిల్)** *n.* a small smooth haired dog often used for hunting, చిన్న వేటకుక్క.

**beagler,** **(బీగ్లర్)** *n.* a person who hunts with beagles, చిన్నవేట కుక్కలతో వేటాడువాడు.

**beagling,** **(బీగ్లింగ్)** *n.* the sport of running on foot after a beagle in hunting small game, చిన్న కుక్క వెంట కాలినడకన పోయేవానిని వేటాడు.

**beak,** **(బీక్)** *n.* the bill of a bird, పక్షిముక్కు.

**beak'ed,** **(బీక్డ్)** *a.* having a beak, పక్షిముక్కు వంటి అంగముగల.

**beak-er,** **(బీకర్)** *n.* a wide mouthed cup without a handle, ముక్కుగిన్నె, గిండిపాత్రము, బీకరు.

**beaker folk or people,** **(బీకర్ ఫోక్ ఆర్ పీపల్)** *n.* a prehistoric group of European people before the Bronze Age whose significant artifact was pottery in the shape of a bell or beaker, కంచు యుగానికి ముందు ఐరోపా ఖండములో నివసించిన పురా చారిత్రక మనుష్యులు.

**beakful,** **(బీక్‌ఫుల్)** *pl.* -fuls. as much as a beak can hold, ముక్కులో పట్టగలిగినంత.

**beakiron,** **(బీకిరాన్)** *n.* 1) the horn or tapering end of an anvil, దాగలికి సన్నని వైపున. 2) an anvil with such a horn, సన్నని చివరగల దాగలి.

**be-all and end-all,** **(బి-ఆల్ అండ్ ఎన్డ్ ఆల్)** the whole or essence of anything, సంపూర్ణంగా, ముఖ్యమైనది.

**beam',** ★ **(బీమ్)** *n.* 1) a straight heavy piece of timber, iron or the take serving for support or consolidation of light, దూలము. 2) ray, కిరణము. *–vi.* 3) shine, ప్రకాశించు. 4) to emit as light or radio signals in the form of rays or beam, కిరణములను వెదజల్లు, వెలువరచు.

**beam'ing,** **(బీమింగ్)** *a.* shining, ప్రకాశమానమైన.

**beam'y,** **(బీమీ)** *a.* 1) shining, ప్రకాశించుచున్న, 2) like a beam, కాంతి పుంజము వంటి. 3) heavy or massive, చాలా బరువైన. 4) emitting beams or rays of light, కాంతిని వెదజల్లు. 5) radiant, ప్రకాశవంతమైన.

**bean,** ★★ **(బీన్)** *n.* a climbing or short bushy plant cultivated for its edible green pods and seeds, చిక్కుడుకాయ, చిక్కుడుగింజ.

**beanbag,** **(బీన్‌బ్యాగ్)** *n.* a small bag partly filled with dried beans, used to toss in play, ఆటలో ఎగురవేయుటకు వాడు చిక్కుడు గింజల సంచీ.

**bean cake,** **(బీన్‌కేక్)** a compressed cake of beans from which the oil has been removed, చిక్కుడు చెక్క.

**bear,** **(బేర్)** *vt.* 1) support, carry, మోయు, భరించు, 2) wear, ఫలించు. 3) contain, కలిగియుండు. 4) keep (in mind), (మనసులో) పెట్టుకొను. 5) endure, ఓర్చు. 6) bring forth, B (స్త్రీ) కను, (జంతువు) ఈను. 7) produce, (చెట్టు) కాయు. (used *reflexively)* 8) behave, నడచుకొను. B. out = స్థిరపఱచు. *-vi.* 9) the fruitful, కాయుచుండు. 10) endure, ఓర్చుకొను. B. with. = ఓర్చి క్షమించు. *-n.* 11) a large strong omnivorous four legged mammal having thick shaggy fur, ఎలుగుగొడ్డు, ఎలుగుబంటి. 12) one who sells stocks short hoping to cover or replace them later at a lower price and thereby profit from the transaction, స్టాకు మార్కెట్‌లో కొద్ది ధరకే షేర్లు అమ్మువాడు.

**bear,** ★★★ **(బేర్)** bore or bare, borne or born, bearing. *-vt.* 1) to hold up or support. (SYN) sustain, భరించు లేక బలపరచు. 2) to put up with, సహించు. 3) to undergo, experience, suffer, మార్పుచెందు. 4) to take from one place to another, carry, (SYN) transport, convey, bring, ఒక చోట నుండి ఇంకొక చోటునకు తీసుకొనిపోవు. 5) to give birth to, have (offspring), జన్మనిచ్చు. 6) to act in a certain way, behave, conduct, ఒక విధముగా నిర్వహించు. 7) to bring forward, give. (SYN) render, ముందుకు తెచ్చు, ఇచ్చు. *-vi.* 8) to bring forth fruit or the like, ఫలితమును కొనసాగించు. 9) to press, push, నొక్కు, ఒత్తు. 10) to move, go, ముందుకు కదలు, పోవు. (SYN) tend, వంగు, 11) to lie, be situated, అబద్ధమాడు.

**NOTE :** *Bear* అనే verb కి participle రూపంలో *borne, born* అని రెండు రూపాలున్నాయి. (*bear - bore - borne*) ఈ పదానికి ఇచ్చిన give birth to అనే అర్థంలో మాత్రమే *born* ను ఉపయోగించాలి. ఇతర అన్ని అర్థాలలోను *borne* అనే రూపాన్నే వాడాలి. eg : He is *born* on 5th September. **borne ఉపయోగాలు :** *Most of the persons were borne by the ship and helicopter; The findings of the committee have been borne out by the realities.*

**bear'able, (బేరబుల్)** *a.* not too pleasant to put up with or accept, ఓర్చదగిన.

**bearbaiting, (బీర్ బెయిటింగ్)** *n.* the sport of setting dogs to fight a chained bear,గొలుసులతో కట్టివేసిన ఎలుగుబంటిని కుక్కలతో ఉసిగొల్పి వేటాడుట.

**bearcat, (బేర్క్యాట్)** or bear cat, a lively, energetic person, ఒకజాతి పిల్లి: హుషారుగా వుండే వ్యక్తి.

**beard', ★ (బియడ్)** *n.* 1) hair growing on man's chin; గడ్డము, గడ్డపు వెంట్రుకలును మీసమును. –*vt.* 2) to oppose or confront something or somebody confidently or disrespectfully, గడ్డము పట్టి ఈడ్చు, ఎదిరించు.

**beard'ed, (బియర్డిడ్)** *a.* having a beard, గడ్డపు వెంట్రుకలుగల.

**beard'less, (బియర్డ్లెస్)** *a.* not having a beard, గడ్డమును మీసమునురాని.

**bear-er, (బేరర్)** *n.* 1) one who bears or that which bears, మోయువాడు. 2) one who carries or conveys, తీసికొనిపోవువాడు. 3) somebody who brings or carries something, తెచ్చినవాడు (పల్లకి) బోయి.

**bearing, ★ (బేరింగ్)** *n.* 1) the product of bearing as a crop, (చెట్టు) కాపు. 2) demeanor, conduct, కాచుట, (స్త్రీ) కానుపు, (జంతువు) ఈత, వైఖరి, నడత. 3) direction, నడత. 4) connection, సంబంధము.

**bearing rein, (బేరింగ్ రీన్)** *n.* the rein by which the head of a horse is held up, checkrein, గుఱ్ఱపు శిరః కళ్ళెం.

**bear'ish, (బేరిష్)** *a.* like that of a bear, ఎలుగుబంటివంటి, Bear's foot, *n.* కటుక రోహిణి.

**bear'ness, (బేర్నెస్)** *n.* the quality of sustaining, ఓర్పరితనము, ఓర్చుకొను గుణము.

**beast', ★★ (బీస్ట్)** *n.* 1) an animal especially a large four-legged mammal, brute, మృగము, పశువు. 2) a brutal person. beast epic, మోటువ్యక్తి. 3) a long narrative poem in which the characters are animals who act like people; దీర్ఘవర్ణనాత్మక జంతు కథల కవిత.

**beastie, (బీస్టీ)** *n.* a small animal, as a mouse, ఎలుకవంటి చిన్న జంతువు.

**beastly, (బీస్ట్లీ)** -lier, -liest, *a.* 1) like a beast, మృగప్రాయమైన. 2) coarse, మోటైన. 3) dirty, మురికియైన. 4) brutal, పశువు వంటి. 5) vile, దుర్మార్గమైన. 6) very bad or irritating, ఆగ్రహం తెప్పించే. 6) unpleasant, disgusting, ఇంపుకాని.

**beast of burden,** *n.* **(బీస్ట్ ఆఫ్ బర్డన్)** an animal used for carrying or pulling heavy loads, బరువులు మోసే జంతువు.

**beast of prey, (బీస్ట్ ఆఫ్ ప్రే)** *n.* an animal that kills other animals for food, తన ఆహారం కొరకు ఇతర జంతువులను చంపే జంతువు.

**beast'liness, (బీస్ట్లినెస్)** *n.* behaviour like a beast, పశుత్వము.

**beat, ★★★ (బీట్)** beat, beaten or beat, beating, -*vt.* 1) to strike again and again, మరల మలర కొట్టు. 2) strike, కొరడాతో కొట్టు. వాయించు, మోదు, 3) whip, వాయించు, మోదు. 4) thrash; గట్టిగా దెబ్బలు కొట్టు 5) to drive by blows, force by blows. దెబ్బలతో వెళ్ళగొట్టు 6) to dash or strike against, as water or wind. (SYN) vanquish, conquer, గాలి లేక నీటిని ఎదురుగా ఎదుర్కొను. 7) to cheat, swindle, మోసము చేయు, దుర్వినియోగము చేయు. to make flat, shape with a hammer, forge, చదునుగా చేయు, సుత్తితో సాగగొట్టు. 9)to make flat by much walking, tread (a path), తొక్కి అణగగొట్టు. గరిటె, చెంచావంటి వానితో కలియబెట్టు. to mix by stirring or striking with a fork, spoon, or other utensil, పైకి, క్రిందికి కదలు్చు. to move up and down, flap, అధిగమించు, దాటిపోవు. to outdo, surpass, excel. -*vi.* ఒకటేపనిగా కొట్టు, దంచు. to strike repeatedly, pound, నొక్కు. to throb. కొట్టి శబ్దము చేయు. to make a sound by being struck, గెలుచు, జయించు. to win. -*n.* దెబ్బ, తట్టు, a stroke or blow made again and again, నొక్కు, a throb. (SYN) పొడి. pulsation, పోలీసు లేదా కాపలాదారులు ఒకసారి తిరిగి వచ్చిన వంతు. a regular round or route taken by a policeman or watchman, విజేత, విజయము. a person, thing, or event that wins. -*a.* చివికిపోయిన, కృశించిపోయిన. worn out, అలసిపోయిన. exhausted, ఆశ్చర్యముతో గొనిన. overcome by astonishment; ఆశ్చర్యపడిన. taken aback.

✦ **'కొట్టడం' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| *1. beat* | : | to hit a lot of times especially very hard, గట్టిగా కొట్టడం. |
| *2. thrash* | : | to hit a person or an animal many times with a stick, ఒక వ్యక్తిని లేదా జంతువుని కర్రతో చాలాసార్లు కొట్టడం. |
| *3. flog* | : | to hit someone many times with a whip or a stick as a punishment, వ్యక్తిని పలుమార్లు కొరడాతో తీవ్రంగా కొట్టడం. |

*4. spank* : to hit especially a child several times on his bottom as a punishment, పిల్లల్ని పిర్రలపై కొట్టడం.

*5. hit* : beat with one's hand or an object with a lot of force, చేతితో లేదా వస్తువుతో కొట్టడం.

*6. cane* : to hit a child with a cane as a punishment, బెత్తంతో పిల్లల్ని శిక్షించడం.

*7. strike* : to hit someone with your hand, చేతులతో కొట్టడం.

*8. pelt* : to hit a person or animal by throwing stones or things at, రాళ్ళు, వస్తువులతో కొట్టడం.

*9. jab* : to hit someone with a lot of force using a pointed object or one's fist, వాడి అయిన ఆయుధంతో పొడవడం లేదా పిడికిలి బిగించి కొట్టడం.

*10. clip* : to hit the edge or side of something, వ్యక్తి, వస్తువు పక్క భాగాన్ని లేదా అంచుని కొట్టడం.

*11. wallop* : to hit someone or something very hard, తీవ్రంగా కొట్టడం.

*12. tap* : to hit someone or some thing quickly and lightly, నెమ్మదిగా కొట్టడం.

*13. rap* : to hit a hard surface quickly several times making noise, గట్టి ఉపరితలంపై అనేకసార్లు శబ్దం చేస్తూ కొట్టడం.

*14. slap* : to hit someone especially on one's cheeks with the flat part of one's hand, వ్యక్తిని ప్రధానంగా చెంపపై అరచేత్తో కొట్టడం.

*15. swipe* : to hit someone or something with your hand or an object by swinging one's arm, భుజాన్ని మెలితిప్పి కొట్టడం.

*16. pat* : to hit / touch someone or something gently several times with your hand flat especially as a sign of affection, మృదువుగా, ప్రేమతో భుజంపై తట్టడం.

*17.bang* : to hit something in a way that makes a loud noise, గట్టిగా కొట్టడం.

*18. sock* : to hit someone hard, ఒకరిని గట్టిగా కొట్టడం.

*19. punch* : to hit someone or something hard with your fist, పిడికిలితో గట్టిగా గుద్దటం.

*20. whack* : to hit someone or something very hard, బలంగా కొట్టడం.

*21. batter* : to hit someone or something very hard several times, రూపు మారిపోయేలా చాలాసార్లు కొట్టడం.

*22. butt* : to hit or push someone or something hard with your head, తలతో కొట్టడం.

*24. swat* : to hit something especially an insect using one's hand or a flat object, కీటకాలను కొట్టడం.

*25. cuff* : to hit someone quickly and lightly with one's hand especially in a way that is ` not serious, చేతితో ప్రేమగా తట్టడం.

**beat'en,** (బీటెన్) *a.* 1) old, పాతబడిన. 2) common, సాధారణమై.

**be'a-tif'ic,** (బీటిఫిక్) *a.* 1) blissful, పరమానందకరమైన. 2) having heavenly happiness, స్వర్గతుల్యంగా సంతోషకరమైన.

**beatification,** (బీటిఫికేషన్) *n.* 1) the act of making blessed, భగవదీకరణము చేయుట. 2) the state of being made blessed, దివ్యానందము పొందుట. 3) the declaration by a decree of the Pope that a dead person is among the blessed in heaven, and deserves religious honour, దివ్యానంద ప్రకటన.

**beatify,** (బీటిఫై) *vt.*, -fied, -fying. 1) to make supremely happy, పరమానందము కలుగజేయు. 2) bless, దీవించు. 3) to declare (a dead person) by a decree of the Pope to be among the blessed in heaven and to deserve religious honour, దివ్యానంద ప్రకటనచేయు.

**beat'ing,** ⋆ (బీటింగ్) *n.* an attack or punishment in which somebody is repeatedly hit, కొట్టుట, వాయింపు, (దూదిని) ఏకుట, నాడి ఆడుట, నిరంతర దాడి, శిక్ష, కొట్టుట.

**be-at'itude,** (బియాటిట్యూడ్) *n.* bliss, heavenly happiness, మోక్షానందము.

**beat man,** (బీట్‌మన్) *n.* a newspaper reporter who regularly covers a particular news source, క్రమము తప్పక ఒక ప్రాంతమునుంచి వార్తలు సేకరించు వార్తా విలేకరి.

**beau, (బో)** *n.* 1) fop, సొగసుకాడు. 2) a fashionably dressed man, కొత్త ఫ్యాషన్ల ప్రకారము దుస్తులు వేసుకొనువాడు.

**beau'teous, beau'tiful, (బ్యూటియస్, బ్యూటిఫుల్)** *a.* 1) handsome, సుందరమైన. 2) beautiful to look at, చూచుటకు అందమైన. 3) delightful,ఆనందకరమైన.

**beautician, (బ్యూటీషియన్)** *n.* a specialist in the use of cosmetics and in the care of the hair and skin, అందమును పెంచు అలంకరణలు చేయు వ్యక్తి, అలంకరణకారుడు.

**beautification, (బ్యూటిఫికేషన్)** *n.* a making or becoming beautiful or more beautiful, beautifying, అందమును ఇనుమడింపజేయుట, అందముగా అలంకరించుట.

**beau'tifully, (బ్యూటీఫులీ)** *adv.* 1) well, అందముగా, 2) nicely, సుందరముగా.

**beau'tify, (బ్యూటిఫై)** *vt.* 1) adorn, అలంకరించు. 2) make beautiful, సౌందర్యము కలుగజేయు.

**beauty, ★★★ (బ్యూటి)** *n, pl.* -ties. 1) good looks; అందము. 2) the quality that continues to please in flowers, pictures, music, and other fine things, సౌందర్యము. 3) something beautiful, అందమైనది. 4) a beautiful woman, సుందరి. 5) something remarkable or outstanding, ప్రత్యేకతగలది. 6) an attractive or advantageous characteristic or feature, ఆకర్షణీయమైన రూపం.

***synonyms*** **:** bloom, elegance, loveliness.
***antonyms*** **:** ugliness

**beauty contest, (బ్యూటీ కంటెస్ట్)** a contest among young women to decide who is the most beautiful, అందాలపోటీ.

**✦ 'అందాన్ని, ఆకర్షణీయత' ను సూచించే పదాలు :**

| | | |
|---|---|---|
| *1. beautiful* | : | having beauty, అందంగా ఉన్న. సాధారణంగా ఈ పదాన్ని స్త్రీలను వర్ణించడంలో ఉపయోగిస్తారు. |
| *2. handsome* | : | good looking, రూపంలో, పరిమాణంలో అందమైన. ఈ పదాన్ని మగవారికి విశేషంగా ఉపయోగిస్తారు. |
| *3. fair* | : | having light coloured complexion, ప్రకాశవంతమైన శరీరచాయ గల అనే అర్థాన్నిస్తుంది ఈ పదం. స్వచ్ఛత, పవిత్రతో కూడిన అందాన్ని ఈ పదం సూచిస్తుంది. |
| *4. lovely* | : | beautiful, attractive, అందమైన, ఆకర్షణీయమైన అని అర్థం. ఈ పదాన్ని బాహ్యమైన ఆకర్షణకు మాత్రమే ఉపయోగిస్తారు. |
| *5. pretty* | : | pleasing to the eye, చూపులకు మాత్రమే అందంగా కనిపించినపుడు ఈ పదాన్ని వాడుతారు. ప్రత్యేకించి స్త్రీలను లేదా బాలికలను వర్ణించుటలో ఈ పదాన్ని ఉపయోగిస్తారు. |
| *6. winsome* | : | pleasant and attractive, సుందరమైన, ఆకర్షణీయమైన అని అర్థం. |
| *7. gorgeous* | : | very beautiful, చాలా అందమైన అని అర్థం. ప్రత్యేకించి ఒకరి జుత్తు, దుస్తులను ఉద్దేశించి చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు. |

**beauty shop, (బ్యూటీషాప్)** *n.* parlor, or salon, a place where women have their hair, skin, and fingernails cared for, సౌందర్య పోషక కేంద్రం.

**beauty sleep, (బ్యూటీ స్లీప్)** *n.* 1) the first two or three hours of sleep before midnight, అర్ధరాత్రికి ముందు నిద్ర. 2) any short nap, కునుకు.

**beauty spot, (బ్యూటీ స్పాట్)** 1) a small, black patch worn on the face to show off the whiteness of the skin, ముఖము పైగల మచ్చ. 2) a mole or other small spot on the skin; చర్మము పైగల మచ్చ.

**beaux, (బ్యూఅజ్)** *n.* beaus, a plural of beau.

**beaux-arts, (బ్యూఅజ్ ఆర్ట్స్)** -*n. pl.* the fine arts, especially painting, sculpture, and music, చిత్రము, శిల్పము, సంగీతము వంటి లలిత కళలు.

**bea'ver, (బీవ(ర్))** *n.* furry flat-tailed water animal, నీటను, నేలను ఉండు ఒక జంతువు.

**be-calm', (బికామ్)** *vt.* to bring peace and quiet to somebody, నెమ్మదిచేయు, శాంతిని కలిగించు.

**became', (బికేమ్)** *p.t.* of Become.

**be-cause', ★★★ (బికాజ్)** *conj.* 1) as, for, ఎందుచేతననగా. 2) the reason that follows, ఆ కారణము చేత. 3) since, as, అందువలన, because of = కారణముచేత.

**beck, beck'on, (బెక్, బెకన్)** *n.* 1) nod, wave or similar gesture, తలతోగాని చేతితోగాని చేయు సంజ్ఞ. –*vt. & vi.* gesture to somebody to come, సంజ్ఞచేయు.

**be-cloud', (బిక్లౌడ్)** *vt.* to cover or conceal something with cloud or mist, మబ్బుకప్పు.

**be-come', ★★★ (బికమ్)** *vt.* to change or develop into something, అగు, అయిపోవు. What has b. of it? = అది ఏమైపోయినది ? –*vt.* be proper for; అగు, తగియుండు.

***synonyms*** **:** behove, harmonise.
***antonyms*** **:** unbecoming.

**be-com'ing,** **(బికమింగ్)** *a.* proper, suitable, తగిన, ఉచితమైన, యుక్తమైన.

**be-comingly,** **(బికమింగ్లీ)** *adv.* 1) befitting, తగినట్టుగా. 2) appropriate or fitting for somebody, ఉచితముగా.

**be-crip'ple,** **(బిక్రిపల్)** *vt.* to make lame, కుంటిగాజేయు.

**bed,** ★★★ **(బెడ్)** bedded, bedding. *-n.* 1) anything to sleep or rest on, నిద్రించుటకు వీలు కల్పించునది. 2) a bedstead, పరుపు, బొంత. 3) any place where people or animals sleep or rest, మనుష్యులు, జంతువులు నిద్రించు స్థలము. 3) a flat base on which anything rests, ఏదైనా వస్తువుకు ఆధారముగా ఉండు సమతలము. 4) foundation, పునాది. 5) the ground under a body of water, నీటి క్రింది నేల. 6) a piece of ground to grow plants in, మడి, నేల చెక్క. 7) garden, తోట. 8) the plants growing in it, మడిలో పెరుగు మొక్కలు. 9) (Geology.) a layer, stratum, భూమిపొర. 10) the level surface in a printing press on which the form of type is laid, ముద్రణశాలలో అక్షరములు ఏర్పాటు చేయు పలక. 11) the layer of mortar or cement in which such a brick, stone, slate, or tile is set, గచ్చు, సిమెంటులతో ఇటుకలను పేర్చుటకు ముందుచేయు తలము. *-vt.* 12) to provide with a bed; put to bed, పక్క ఏర్పాటుచేయు, పక్కవేయు. 13) to fix or set in a permanent position, embed, స్థిర స్థానము కల్పించు. 14) to plant in a garden bed, లోపల కూర్చిన. 15) to lay flat or in order, చదునుగా పరచు. 16) to go to bed with, వేరొకనితో పడుకొను. *-vi.* 17) to go to bed, నిద్రకు ఉపక్రమించు. 18) retire for the night, రాత్రికి విశ్రాంతిగొను. 19) to form a compact layer. bed down, చక్కని తలమును కూర్చు. 20) to make or arrange a sleeping place for, నిద్రించు స్థలమును ఏర్పాటుచేయు. 21) to go to bed, నిద్రించు. 22) lie down for the night, రాత్రికి పడుకొను.

**be-dab'ble,** **(బిడాబుల్)** *vt.* sprinkle, పైన చల్లు, తడుపు.

**be-dag'gle,** **(బిడాగిల్)** *vt.* to invoke or inflict with a curse, బురదలో పొర్లించు, ముఖికివేయు.

**bed and board,** **(బెడ్ అండ్ బోర్డ్)** *n.* 1) a place for sleep and meals, భోజనము, విశ్రాంతికి అనువైన స్థలము. 2) the facilities and privileges of a home, ఇంటిలో కలుగు సౌకర్యములు.

**bedarken,** **(బెడార్కెన్)** *vt.* to darken completely, పూర్తి చీకటిచేయు.

**bedash,** **(బిడాష్)** *vt.* 1) to dash with water or other liquid, నీరు లేక ఇతర ద్రావణములను చల్లు. 2) cover with dashes of water, mud, paint, or other liquid, బురద, రంగు లేక ఇతర ద్రవములను జల్లుగా జల్లు.

**be-daub',** **(బిడాబ్)** *vt.* to smear a surface thickly or carelessly with something that spoils it or makes it dirty, అలుకు, పూయు.

**be-daz'zle,** **(బిడ్యాజిల్)** *vi.* to dazzle completely, make blind or confuse by dazzling, కండ్లు మిఱుమిట్లు కొనునట్లు చేయు.

**bed'ding,** **(బెడింగ్)** *n.* the coverings, and mattresses and pillows used to prepare a bed, పడక, పఱపు.

**be-deck',** **(బిడెక్)** *vt.* 1) adorn, అలంకరించు. 2) to make something loose pretty or festive by decorating it, అందముగా, ఆడంబరముగా అలంకరించుకొను.

**be-dew',** **(బిడ్యూ)** *vt.* moisten (with dew), (మంచుతో) తడుపు.

**bedight,** **(బెడైట్)** *vt.* to deck out with clothes or finery, అలంకరించు (కావ్య పదము).

**be-dim',** **(బిడిమ్)** *vt.* make dim by clouds etc, మబ్బు క్రమ్మునట్లు చేయు.

**be-diz'en,** **(బిడిజెన్)** *vt.* decorate excessively, మితిమించి అలంకరించు.

**bedlamite,** **(బెడ్లెమైట్)** *n.* a crackish person, వెఱ్ఱివాడు.

**be-drench',** **(బిడ్రెన్చ్)** *vt.* to soak in some liquid, తడుపు.

**bed'ridden,** **(బెడ్ రిడెన్)** *a.* confined to the bed by sickness, రోగముచేత మంచముపట్టిన.

**bed'room,** ★★★ **(బెడ్రూమ్)** *n.* room for sleeping, పడకగది, పడకటిల్లు.

**be-drop',** **(బిడ్రాప్)** *vt.* to decorate with drops, చుక్కలు పెట్టు.

**bed'sore,** **(బెడ్ సోర్)** *n.* an ulcer on the skin caused by pressure and friction from bedding when somebody's confined to bed for a long time, అధిక కాలము మంచము పట్టుటచే వీపుమీద కలుగు కుఱుపు.

**bedspace,** **(బెడ్స్పేస్)** *n.* beds or space for beds in a hotel, hospital, dormitory, or the like, ఆసుపత్రి, శయనాగారము, ఒక హోటల్ వంటి వానిలో పడక స్థలము.

**bedspread,** **(బెడ్స్ప్రెడ్)** *n.* 1) a cover for a bed that is spread over the blankets to protect them and make the bed look neater, ప్రక్కపై పరచు ఆచ్ఛాదన, దుప్పటి, (SYN) 2) coverlet; చిన్న ఆచ్ఛాదనలు.

**bedstead,** **(బెడ్‌స్టెడ్)** *n.* couch, the structural frame work of a bed, మంచము.

**be-duck',** **(బిడక్)** *vl.* 1) to keep the head in water, నీళ్లలో తలను ముంచు. 2) to swim by keeping the head inside the water, తలను ముంచి ఈదు.

**be-dwarf',** **(బిడ్వార్ఫ్)** *vt.* 1) to make short, పొట్టిగా చేయు, 2) to make short by means, కుఱుచచేయు.

**bed'time,** **(బెడ్‌టైమ్)** *n.* 1) the time when somebody normally goes to bed, పండుకొనబోవువేళ. 2) the usual hour of retiring to rest, విశ్రాంతివేళ.

**bedtime story,** **(బెడ్‌టైమ్ స్టోరీ)** *n.* 1) a story, such as a fairy tale, told at bedtime to a child or children, పిల్లల పేదరాశి పెద్దమ్మ కథలు, 2) any nice but incredible report, news, etc.; నమ్మదగని చక్కని కథ.

**bee,** ★★ **(బీ)** *n.* (honey b.) honey making insect (bumble b.) తేనెటీగ, తుమ్మెద.


bee

**beech',** **(బీచ్)** *n.* a kind of tall tree found in temperate regions, ఒక పెద్ద వృక్షము.

**beechwood,** **(బీచ్‌వుడ్)** *n.* the wood of a beech tree, బీచ్ వృక్షపు కొయ్య.

**bee eater,** **(బీఈట(ర్))** any one of a family of insect-eating birds, కీటకములను తిను ఒకజాతి పక్షి.

**beef,** ★★ **(బీఫ్)** *n.* meat from a cow, heifer, bull or bullock, గొడ్డుమాంసము, *pl.* beeves.

**bee'hive',** **(బిహైవ్)** *n.* hive for bees, తేనెగూడు, తేనెపట్టు.

**been,** **(బీన్)** (*prin.* బీన్. aux. బిన్.) *p.p.* of be.

**beep,** **(బీప్)** *n.* 1) a sharp, short sound issued as a signal in broadcasting or by a radio direction-finding apparatus, రేడియో ప్రసారణలో ఏ దిశలో ప్రసారము వెళ్ళుటను తెలుపు శబ్దము. 2) any sharp, short sound, such as the sound of an automobile horn, ఏదైనా కీచుమనే మోటుగా ఉండు హారన్ వంటి ధ్వని. *vt.*, *& vi.* 3) to make or cause (something) to make sharp, short sounds, బీప్‌మని ధ్వనిచేయు. *n.* beeper.

**beer,** ★★★ **(బీ(ర్))** *n.* a bitter tasting alcoholic drink brewed from fermenting malt with sugar and yeast, బీరు అనుసారాయి.

**bees'- wax,** **(బీస్‌వాక్స్)** *n.* wax made by bees, మైనము.

**beet,** **(బీట్)** *n.* a plant with a large swollen root, తినుటకుపయోగించెడు ఒక జాతి దుంప గడ్డ.

**bee-tle,** **(బీటిల్)** *n.* an insect belonging to a larger order characterised by a hard covering for the inner pair (దిమ్మెసయను నేల దట్టించు పనిముట్టు) a large tool with a long handle and a heavy wooden head used for ramming and pounding, పేడపురుగు, ఉరిడె, కుమ్మరపురుగు.

**bee tree,** **(బీట్రీ)** *n.* a hollow tree in which bees hive, తేనెపట్టుగల చెట్టు.

**beetroot,** **(బీట్రూట్)** *n.* a beet, especially the red beet when used as a vegetable, తియ్యని రుచి, ఎఱ్ఱని రంగుగల ఒకజాతి దుంప.

**beet sugar,** **(బీట్ షుగర్)** *n.* sugar made from the roots of sugar beets, బీట్‌రూట్ దుంపల నుంచి తయారుచేసిన పంచదార.

**beeve,** **(బీవ్)** *n.* 1) a beast, పశువు, 2) an animal, గొడ్డు.

**be-fall,** **(బిఫాల్)** *vt. & vi.* 1) take place, సంభవించు, 2) happen (to), కలుగు.

**be-fit,** **(బిఫిట్)** *vt.* 1) suitable, తగు. 2) become, తగియుండు.

**be-fool,** **(బిఫూల్)** *vt.* 1) to make fool of somebody, వెఱ్ఱివానినిగా ఆడించు. 2) to hackle, fool, హేళనచేయు. 3) to fool somebody, బుద్ధిహీనునిగా జేయు.

**be-fore',** ★★★ **(బిఫోర్)** *prep. & adv.* 1) in front, ముందఱ. 2) in front of, ఎదుట. 3) previously, మునుపు. 4) previously to, పూర్వము.

**be-fore'hand,** ★ **(బిఫోర్‌హ్యాండ్)** *adv.* in advance, ముందుగానే.

**be-foul',** **(బిఫౌల్)** *vt.* 1) to make something dirty or foul, ముఱికిచేయు. 2) to make somebody's moral purity diminish, అపకీర్తి కలిగించు.

**be-friend',** **(బిఫ్రెండ్)** *vt.* 1) aid, సహాయము చేయు. 2) to be friendly to somebody and help, వేరొకనికి సహాయము చేయుచు స్నేహముతో మెలగు.

**beg,** ★★ **(బెగ్)** *vt.* 1) to ask or supplicate in charity, వేడుకొను. 2) to ask for earnestly, అడుగుకొను. 3) ask, request, బ్రతిమాలుకొను. -*vi.* ask alms, భిక్షమెత్తుకొను.

**be-gan',** **(బిగాన్)** *p.t.* of Begin.

**be-get',** **(బిగెట్)** *vt.* 1) to procreate, కను. produce. కలుగజేయు.

**beg'gar,** **(బెగర్)** *n.* 1) one who asks alms, భిక్షకుడు. -*vt.* 2) impoverish- పేదవానిగాజేయు.

**beggarliness,** **(బెగర్లీనెస్)** *n.* the quality of insufficiency and showing richness, మిక్కిలి దరిద్రత.

**beg'garly,** **(బెగర్లీ)** *a.* 1) poor, బీద. 2) mean, నీచమైన.

**beg'gary,** **(బెగరీ)** *n.* a state of extreme poverty, బిచ్చమెత్తుకొనుట, నిఱుపేదఱికము.

**begin',** ★★★ **(బిగిన్)** *vi.* 1) to originate, ఆరంభమవు. –*vt.* 2) commence, to take rise, మొదలుపెట్టు.

✦ 'ప్రారంభించు' అనే అర్థాన్నిచ్చే పదాలు :

1. *begin* : to start doing something, ఒక పనిని ప్రారంభించారని చెప్పడానికి 'begin' అనే పదాన్ని వాడతారు.
2. *start* : to begin doing something, పనిని ప్రారంభించారని చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు.
3. *commence* : to begin to happen, పనిని ప్రారంభించారని చెప్పడానికి 'commence' అనే పదాన్ని కూడా వాడతారు. ఈ పదాన్ని కార్యక్రమ ప్రారంభ సందర్భంగా వాడతారు.
4. *inaugurate* :to officially start an organization, ఒక కొత్త సంస్థని ప్రారంభించారు అని చెప్పడానికి 'inaugurate' ను వాడతారు.
5. *initrate* : to make something begin, ఒక పనిని ప్రారంభించడానికి మొదటి చర్య తీసుకొనుటకు ఈ పదం సూచిస్తుంది.
6. *start off* : to start happening or begin something, పనిని మొదలుపెట్టారని చెప్పడానికి 'start off ' అనే phrase ను ఉపయోగిస్తారు.
7. *open* : to start a business or an organization, ఒక వ్యాపారాన్ని లేదా కొత్త సంస్థను ప్రారంభించారని చెప్పడానికి ఈ పదాన్ని ఉపయోగిస్తారు.
8. *break out* : starting of an unpleasant event like a disease or war suddenly, ఒక వ్యాధి ప్రబలిందని లేదా యుద్ధం ప్రారంభమైందని చెప్పడానికి ఈ 'phrase' ను వాడతారు.

**be-gin'ner,** ★ **(బిగినర్)** *n.* 1) originator, ఆరంభించువాడు. 2) learner, one who begins, ఆరంభకుడు.

**beginning,** ★★★ **(బిగినిన్గ్)** *n.* 1) a start, మొదలు. 2) the time when anything begins. మొదలైన సమయము. (SYN) 3) outset, మొదట. 4) the first part, మొదటి భాగము. 5) the first cause, మొదటి కారణము. 6) source, మూలము. 7) origin. (SYN) genesis, నిలుపుదల. -*a.* 8) that begins. (SYN); మొదలు అయిన. 9) incipient, అప్పుడే ప్రారంభమైన. 10) inceptive, ప్రారంభదశలో ఉన్న.

**be-gird,** **(బిగార్డ్)** *vt.* to circle round, చుట్టుకొను.

**be-gone',** **(బిగన్)** *interj.* go away, used to tell somebody to go away, పో పో.

**be-got',** **(బిగాట్)** *p.t. & p.p.*, ***be-gotten',*** *p.p.* of beget.

**be-grime',** **(బిగ్రెయిమ్)** *vt.* to cover something with dirt or soot, మలినముచేయు.

**be-guile,** **(బిగయిల్)** *vt.* 1) while away,ప్రొద్దుపుచ్చు. 2) deceive, మోసపుచ్చు.

**be'gum,** **(బేగమ్)** *n.* the queen, a title of respect for women in some Islamic countries, రాణి, కొన్ని ఇస్లామిక్ దేశాలలో రాణీ గారి బిరుదు.

**be-gun',** **(బిగన్)** *p.p.* of begin.

**be-half',** ★★ **(బిహాఫ్)** *n.* side. for somebody's benefit or support or in somebody's best interest, పక్షము. on my b. = నా పక్షమున.

**behave',** ★★ **(బిహేవ్)** *vi.* 1) to act in a particular way, నడచుకొను. -*vt.* (with the *refl. pron*) 2) to conduct oneself in confirmity with proper, acceptable standard, నడచుకొను, సరిగా ప్రవర్తించు.

**be-hav'ior, be-haviour,** ★★★ **(బిహేవియ(ర్))** *n.* 1) manner of behaving or acting, నడత. 2) conduct, ప్రవర్తన.

**be-head',** **(బిహెడ్)** *vt.* 1) to cut the head off as a form of execution, శిరచ్ఛేదము చేయు. 2) sever the head from, తలను తీసివేయు.

**beheld',** **(బిహెల్డ్)** *p.t. & p. p.* of behold.

**be-hemoth,** **(బిహెమాత్)** *n.* a huge beast referred to in the Bible thought to be hippopotamus, సముద్రాశ్వము, బైబిల్‌లో పేర్కొన్న ఏనుగు, ఖడ్గమృగము లేక మొసలివంటి ఒక పెద్ద జంతువు. 2) any huge or grotesque animal or thing, ఏదైనా పెద్ద జంతువు లేక వస్తువు.

**be-hest',** **(బిహెస్ట్)** *n.* order or urgent request; ఆజ్ఞ, ఉత్తరువు.


behind

**be-hind,** ★★★ **(బిహైన్డ్)** *prep.* 1) at the back of ,వెనుక. 2) in the absence of, పరోక్షమున. -*adv.* 3) at the back, వెనుకను. 4) in or toward the rear,వెనుకకు. 5) not sufficient, తక్కువగా. -*n.* 6) backward, వెనుకవైపు.

**be-hold,** **(బిహోల్డ్)** *vt. & vi.* 1) see, చూచు. 2) take note, గమనించు. -*interj.* 3) look! అదిగో.

**be-hold'en',** **(బిహోల్డెన్)** *a.* 1) under an obligation to somebody, ఉపకారబద్ధుడైన. 2) indebted, obligated, ఋణపడిన.

**be-hoof',** **(బిహూఫ్)** *n.* that which is advantageous, ప్రయోజనము.

**be-hoove', be-hove',** **(బిహూవ్)** *vt.* తగు, 1) to be fit or meet for, తగియుండు. 2) become, to be right and proper or appropriate for somebody, అవసరమునకు తగిన. 3) with respect to necessity or convenience.

**be'ing,** ★★ **(బీయిన్గ్)** *n.* 1) existence, ఉనికి, స్థితి. 2) life, that which has life, ప్రాణి. 3) creature, జీవి, *pr. p;* of be.

**be-la-bour,** (బీలాబ(ర్)) *vt.* 1) beat, to hit somebody hard and repeatedly with something, దుడ్డుకఱ్ఱతోబాదు. 2) to argue for an unnecessary length of time, చాలాకాలము వాద వివాదముచేయు.

**be-la'te',** (బిలేట్) *vt.* 1) to make late, ఆలస్యముచేయు. *-a.* belated, *a.* 2) being subsequent to the appointed time. belatedly, ఆలస్యము చేసిన(గల). *adv.* 3) delayed, belongness, ఆలస్యముగా. 4) late, ఆలస్యము.

**belaud,** (బిలాడ్) *vt.* 1) to laud highly, ఎక్కువగా పొగడు. 2) bepraise, ప్రశంసించు.

**belch,** (బెల్చ్) *vt. & vi.* 1) to involuntarily eject wind from the stomach in a noisy manner, తేన్పు, తేపు. *–n.* 2) an act or the noise of bumping release gas from mouth noisily, to throw out or eject with violence as from the stomach through the mouth, తేన్పు.

**beldam,** (బెల్డామ్) *n.* 1) an old woman, ముసలిది. 2) an ugly old woman, కురూపి ముసలి స్త్రీ.

**be-lea'guer,** (బిలీగ(ర్)) *vt.* 1) besiege to surround somebody or something with an army, సైన్యముతో ముట్టడించు. 2) to make somebody feel harassed, బాధించు.

**bel'fry,** (బెల్ఫ్రీ) *n.* the part of a church tower in which bells are hung, గంటగల గోపురము.

**be'lial,** (బిలియల్) *n.* 1) man of belial, దయ్యము. 2) the spirit of evil personified, చెడు గుణము. 3) a worthless person, పనికిమాలిన వాడు.

**be-lie',** (బిలై) *vt.* 1) falsify, అబద్ధపఱచు. 2) to disguise the true nature of something, ఒక వస్తువు యొక్క నిజ స్వభావమును మరుగుపరచు. 3) to distort the truth of, belier, నిజమును కనబడకుండాచేయు. *n.* 4) one who distorts the truth, అబద్ధము ఆడువాడు.

**be-lief',** ★★★ (బిలీఫ్) *n.* 1) faith, a firm persuasion of the truth of religious tenets, నమ్మిక. 2) creed, మతము. 3) an opinion especially a firm and considered one, అభిప్రాయము.

**be-liev'able,** (బిలీవబుల్) *a.* 1) capable of being believed, నమ్మదగిన. 2) a seeming to be true and authentic, సత్యముగాను, యథార్థముగాను కన్పడు.

**be-lieve',** ★★★ (బిలీవ్) *vt. & vi.* 1) trust, నమ్ము, 2) consider, somebody with a religious faith, మత విశ్వాసము యథార్థమని తలచు. 3) to be convinced of the truth, విషయము సత్యమని భావించు.

***synonyms*** **:** assure, presume, trust.
***antonyms*** **:** disbelieve.

**be-liev'er,** (బిలీవ(ర్)) *n.* 1) one who believes, నమ్మెడువాడు. 2) theist, ఆస్తికుడు. 3) an adherent of some religious faith, శ్రుతి ప్రమాణము నందు నమ్మకము గలవాడు. 4) supporter of an idea or faith, ఒక విశ్వాసముపై నమ్మకము కలవాడు.

**be-like',** (బిలైక్) *adv.* 1) perhaps, బహుశః 2) may be, ఏమో. 3) probably, కాబోలు.

**be-little,** (బిలిటిల్) *vt.* 1) make little, చిన్నదిగాచేయు. 2) to make something seem less good or important than it is, హీనపరచు, కొంచెము చేయు.

**bell,** ★★ (బెల్) (1), *n.* 1) a hollow metal cup that makes a musical sound when struck by a clapper or hammer, గంట. 2) anything that makes a ringing sound as a signal, చిహ్నమువంటి ధ్వనిని చేయు ఏదేని వస్తువు. 3) the stroke or sound of a bell, గంట దెబ్బ లేక ధ్వని. 4) anything shaped like a bell, గంట ఆకారముగలది. *-vt.* 5) to put a bell on, గంట మ్రోగించు. 6) furnish with a bell, గంటను సమకూర్చు. 7) to cause to swell or bulge out like a bell, గంటలవలె ఉబ్బునట్లు లేక వాచునట్లు చేయు. *-vi.* 8) to swell out like a bell, flare, గంటలవలె వాచు. 9) to make the sound of a bell, toll, గంటానాదము చేయు. *-a.* 10) shaped like a bell, గంట ఆకారముగల.

**bell,** (బెల్) (2), *v.i., v.t.* 1) to bellow, roar, cry, పెద్దగా అరచు, కేకవేయు. *-n.* 2) the cry of a deer at rutting time, ఎదకు వచ్చిన సమయములో లేడి అఱపు.

**bel'la-don'na,** (బెలాడెనా) *n.* a drug used in medicine obtained from poisonous plant, వసనాభివంటి ఒక విష మూలిక.

**be'llatrix,** (బిలాట్రిక్స్) *n.* పరితృప్తి.

**bell-bottom,** (బెల్‌బాటమ్) *-a.* with the bottom of the legs flared, కాళ్ళవద్ద బాగా వెడల్పుగా ఉబ్బిన.

**bellboy,** (బెల్‌బాయ్) *-n.* a man or boy whose work is carrying baggage and doing errands for the guests of a hotel or club, bellhop, హోటల్‌లో గంట కొట్టగానే వచ్చి అవసరమైన పనులుచేయువాడు.

**bell curve,** (బెల్‌కర్వ్) 1) (Statistics.) a bell-shaped curve, గంట ఆకారపు రేఖ. 2) normal curve, సాధారణ రేఖ.

**belle,** (బెలి) *n.* a popular and attractive girl or woman, సొగసుకత్తె.

**belles-lettres,** (బెల్‌లెటర్స్), n. pl. 1) polite or elegant literature, సాహిత్య విద్య. 2) a term including rhetoric, poetry, history criticism and the languages in which the literature is written, అలంకార శాస్త్రము. 3) literature as a fine art, కళగా సాహిత్యము.

**belletrism or bellettrism,** (బెలెట్రిజ్మ్) *n.* devotion to belles-lettres, సాహిత్య విద్యపైగల ఆసక్తి.

**bel'licose,** (బెలికోస్) *a.* ready to fight or quarrel, జగడమాడ కుతూహలుడైన. 2) war like, యుద్ధమువంటి.

**bel-lig'erent,** (బెలిజరెంట్) *a.* 1) a country at war, యుద్ధముచేయుచున్న. 2) angry and ready to fight, కయ్యమునకు సిద్ధముగా ఉండు. 3) actively hostile, పూర్తి విరోధముగల. *n.* 4) a nation, power or person engaged in war, యుద్ధములో నిమగ్నమైన దేశము. 5) a combatant, యోధుడు.

***synonyms*** **:** aggressive, militant, warlike.
***antonyms*** **:** calm peaceable.

**bellig'erency,** (బెలిజరెన్సీ) *n.* the state of being ready for war or fight, యుద్ధ సంసిద్ధత.

**bell'met'al,** (బెల్‌మెటల్) *n.* an alloy used to make bells and other household utensils, కంచు.

**bell-mouthed,** (బెల్‌మౌత్డ్) *a.* having a mouth or opening that flares out like a bell, ముఖమువద్ద గంటలవలె వెడల్పుగా తెరుచుకొని ఉన్న.

**bellona,** (బెలానా) *n.* a Roman goddess of war, రోమనుల యుద్ధదేవత.

**bellow,** (బెలో) *vi.* 1) to cry as a bull, cow or deer, (ఎద్దు) అంకెవేయు. 2) to make the loud deep hollow sound typical of a bull, అఱచు. -*n.* 3) roar, అంకె. 4) roar, bawl, బొబ్బ. 5) the act or sound of bellowing, అంకెవేయుట.

**bellows,** (బెలోస్) *n, sing & pl.* an instrument used for producing a strong stream of air, కొలిమితిత్తి.

**belly,** ★ (బెలి) *n., pl.* -lies, -lied, -lying. 1) the lower part of the human body, which contains the stomach and intestines, మానవుని ఉదరము. 2) abdomen, కడుపు. 3) the under part of an animal's body, జంతు శరీరపు క్రింది భాగము. 4) the stomach, పొట్ట. 5) the bulging part of anything, or the hollow in it, ఏదైనా ఉబ్బియుండు భాగము లేక దానిలోని ఖాళీ ప్రదేశము. 6) a hollow in a surface, as the part of a sail filled with wind, తెరచాపలో గాలి నిండి ఉండు భాగము. 7) the thick portion of a muscle, కండలో గట్టియైన భాగము. 8) the surface of a bow facing the string, అల్లెత్రాడువైపునగల బాణతలము. -*vi.* 9) to swell out, వాచు. 10) bulge, ఉబ్బు, 11) to move on one's belly, కడుపుపై పాకు. 12) crawl,దేకు. -*vt.* 14) to cause to swell out, వాచునట్లు చేయు.

**bel'ly-ache,** (బెలిఏయిక్) *n.* 1) colic, an ache in the belly, కడుపునొప్పి. 2) something unimportant. అప్రాముఖ్యమైన.

**bel'ly-bound,** (బెలిబౌండ్) *a.* 1) having constipation, belly button, మలబద్ధకముగల. *n.* 2) navel, బొడ్డు.

**bel'ly-ful,** (బెలిఫుల్) *a.* 1) full of belly, పొట్టనిండిన. 2) an amount that is more than one can bear, తృప్తి కలిగినంత.

**bel'ly-god,** (బెలిగాడ్) *n.* 1) one who is very much interested in eating, ఉదరంభరుడు. 2) a glutton, తిండిపోతు.

**bellyhold,** (బెలిహోల్డ్) *n.* the hold for cargo beneath the passenger cabin in the fuselage of an aircraft, విమానములో ప్రయాణీకులు కూర్చొను భాగమునకు, చక్రము క్రింద సామానులు ఉంచు భాగము.

**belly laugh or laughter,** (బెలిలాఫ్ ఆర్ లాఫ్టర్(ర్)) a hearty, unrestrained fit of laughter, కడుపుబ్బ నవ్వుట.

**bel'ly-worm,** (బెలివమ్) *n.* a kind of worm grows in the interstice of the stomach, ఏటికపాము లేక ఏలికపాము.

**be-long,** ★★★ (బిలాంగ్) *vi.* (with to) 1) to be the property part, or a native (of), చెందు. 2) pertain, సంబంధించు. 3) to be in the right place or situation, సరియైన స్థానములో, స్థితిలో ఉండు.

**belongings,** ★ (బిలాంగింగ్జ్) *n.* the things somebody owns or has with him or her, ఒక వ్యక్తికి సంబంధించిన లేక చెందు వస్తువులు.

**be-loved,** (బిలవ్డ్) *a.* 1) loved grately, ప్రియమైన. 2) dear, ముద్దైన. 3) a person who is dearly loved, అతి ప్రియమైన వ్యక్తి.

***synonyms*** **:** admired, cherished, favourite.
***antonyms*** **:** despaired, unwanted.

**below,** ★★★ (బిలో) *adv.* 1) in or to a lower place, క్రింద, అడుగున. 2) on the lower side or on the bottom, అడుగు భాగమున, క్రిందివైపున. 3) on a lower floor or deck, downstairs, క్రింది అరలో లేక అంతస్తులో. 4) in or from a direction thought of as lower, downstream, క్రిందివైపు అడుగు ప్రవాహము. 5) after or later on a page or in a book or article: See the note below, పుటయొక్క అడుగున లేక తరువాత. 6) lower in rank or power, అధికారము లేక హోదాలో క్రింద ఉండు. 7) below zero, శూన్యముకంటే తక్కువైన. 8) in hell,

నరకములో. 9) on the earth, భూమిపై. *prep.* 10) lower than, under, క్రింద, తక్కువ. 11) (Figurative.) less than, తక్కువగా. 12) lower in rank or degree than, తక్కువ హోదాగల. 13) too low to be worthy of, చాలా క్రిందుగా. 14) unworthy of, పనికిరాని.

***synonyms*** : down, under.
***antonyms*** : above, higher, up.

> **NOTE :** కొన్ని సందర్భాలలో *below* కు బదులుగా *under* ను కూడా ఉపయోగిస్తారు. eg : he is *below* twenty - he is *under* twenty; the stream flows *below* the bridge - the stream flows *under* the bridge. కాని the work is *below* the average మొదలైన ప్రయోగాలలో *under* ను ఉపయోగించరు. the work is *under* the average అనరాదు.

**belowdecks, (బెలోడెక్స్)** *a., adv.* 1) under the deck, in or into the cabin or hold of a ship, ఓడ అడుగు భాగమున. 2) belowground, నేల అడుగు భాగమున. *a. & adv.* 3) underground, భూగర్భములో.

**below-the-line, (బిలో ద లైన్)** *a.* indicating an out-of-the-ordinary revenue or expense, సాధారణస్థాయికంటె అతి తక్కువలో ఆదాయము, ఖర్చుగల.

**belt, ★★ (బెల్ట్)** *n.* 1) girdle, దట్టి నడికట్టు, పటకా. 2) a band worn around the waist to support clothing as a decoration etc, మెడమీద డవాలి. 3) an area that has a particular quality or part, కొంత మేరలోని ప్రాంతము. 4) an endless circular and of leather or other material used for driving a machine or for making things from one place to another, యంత్రములకు చుట్టు పటకా. 5) an act of hitting someone hard, ఒకరిని గట్టిగా కొట్టు. 6) powerful blow, గట్టి దెబ్బ. 7) below the belt, అహేతుకముగా.

**belt'ed, (బెల్టిడ్)** *a.* 1) having a belt, నడికట్టు గల. 2) furnished with a belt, లేక దట్టిగల, డవాలిగల.

**bemaul, (బిమాల్)** *vt.* to maul severely, కొయ్య, సమ్మెటలతో బలముగా కొట్టు.

**bemaze, (బిమేజ్)** *vt.*, -mazed, -mazing, 1) to daze, ఆశ్చర్యపరచు. 2) bewilder, ఆశ్చర్యపడు.

**be-moan', (బిమోన్)** *vt.* 1) lament, (గుఱించి) ఏడ్చు. 2) to express grief or disappointment about something, విచారమును వెల్లిబుచ్చు, చింతించు.

**bench, ★★ (బెన్చ్)** *n.* 1) a long seat, నాలుగు కాళ్లబల్ల. 2) the seat of judges in a court, న్యాయాసనము, న్యాయపీఠము. 3) the judges in a court of law as one group, న్యాయమూర్తుల సమూహము.

**bend, ★★★ (బెన్డ్)** *vt.* 1) curve, వంచు. 2) incline, వాలుచు. 3) turn down, మడచు, 4) turn, త్రిప్పు. 5) subdue, లొంగదీయు. *-vi.* 6) curve, వంగు. 7) lean, వాలు. 8) yield, లోబడు. *-n.* 9) turn, వంపు, వంకర. 10) curve, కమాను. 11) bent or bended, వంచిన లేక వంగిన. 12) bending, వంగుచు. *vi.* 13) to be crooked, curve, వంపు తిరుగు. (SYN) 14) turn, తిరుగు. 15) twist, మెలిపెట్టు. 16) crook, వంగునట్లు చేయు. 17) to stoop, క్రిందికి వంగు. 18) bow, విల్లు వలె వంగు. (SYN) 19) incline, వాలు. 20) to submit, లొంగు, సమర్పించు. *-vt.* 21) make crooked, curve, వంపు అగునట్లు చేయు. (SYN) 22) turn, twist, crook, to tie or fasten (a sail, rope, cable, or anchor), కట్టు, బిగించు. 23) to pervert from the right purpose or use, సరియైన ఉపయోగము. *-n.* 24) a part that is not straight, వంపు. 25) curve, turn, వంపు. (SYN) 26) crook, వంకర. 27) a stoop, bow, వంపు. 28) crazy, అత్యాసక్తిగల. *a.* 29) bendable, వంగదగిన.




**ben-eath', ★★★ (బినీత్)** *prep. & adv.* 1) under, క్రింద. 2) at the bottom, lower in place than something which rests above, below, దిగువున, అడుగున. 3) lower than *(conj)*, తక్కువగా. 4) lower than in rank, dignity or excellence, హోదాలో తక్కువ.

**ben'edick, (బెనిడిక్)** *n.* newly married person, నూతన వివాహితుడు.

**benedict, (బెనిడిక్ట్)** *n.* 1) a recently married man, especially one who was a bachelor for a long time, కొత్తగా పెళ్లైన యువకుడు. 2) a married man, వివాహితుడు.

**ben'e-dic'tion', (బెనిడిక్షన్)** *n.* a prayer or religious service giving of blessing, దీవన.

**ben'e-fac'tion, (బెనిఫ్యాక్షన్)** *n.* 1) benefit, ఉపకారము. 2) gift, doing good or giving for a good purpose, దానము. 3) money so given, అట్లు ఇచ్చిన ధనము (దానము).

**ben'e-factor, (బెనిఫ్యాక్టర్)** *n.* one who confers a benefit, ఉపకారి.

**ben'e-fac'tress, (బెనిఫ్యాక్ట్రెస్)** *n.* a woman who does good or who gives money for good purpose, ఉపకారిణి.

**ben'efice, (బెనిఫిస్)** *n.* 1) the pay and position of the Christian priest of a Parish, గుడిమాన్యము, చర్చిలోని ఫాదర్‌కు ఇచ్చు ధనము. *vt.* 2) to appoint to a benefice and it endowment, చర్చిఫాదర్‌గాను, గుడిమాన్యము పొందుటకు అర్హత కలిగించు నియామకము.

**ben'eficed, (బెనిఫిస్డ్)** *a.* one who is helped, ఉపకారము చేయబడిన.

**ben'e-f'icence, (బెనిఫిసన్స్)** *n.* 1) the practice of doing good, ఉపకారము. 2) generosity or charity, ధర్మము, దయాగుణము.

**ben'e-ficent, (బెనిఫిసన్ట్)** *a.* 1) doing or producing good, క్షేమకరమైన. 2) performing or causing to be done, acts of kindness and charity, మేలు చేసెడు.

**ben'e-f'icial,★★ (బెనిఫిషియల్)** *a.* 1) conferring benefit, లాభకరమైన. 2) contributing to a valuable end, మేలుకలిగించెడు. 3) profitable, producing good, మంచిచేసెడు.

**ben'ef'iciary, ★ (బెనిఫిషియరీ)** *n.* somebody who receives a benefit from something, ఉపకారము పొందినవాడు.

**ben-efit, ★★★ (బెనిఫిట్)** *n.* 1) profit; any thing that is for the good of a person or thing, ప్రయోజనము. 2) a kindness or favour, లాభము. 3) good done or received, మేలు. 4) use, good, మంచి. –*vt.* 5) profit మేలుచేయు. –*vi.* మేలుపొందు.

**be-nev'olence, (బెనవలన్స్)** *n.* 1) the disposition to do good, దయ. 2) composition, కనికరము. 3) kindness, దయాళుత్వము.

**be-nev'olent, (బెనవలన్ట్)** *a.* 1) kind, దయాళువైన. 2) compassionate, దయగల.

**be-night, (బినైట్)** *vt.* 1) to surround with the darkness of night or ignorance, చీకటికమ్ము. 2) fully entangled in darkness, చీకటిచేత చుట్టుకొను.

**be-night'ed, (బినైటెడ్)** *a.* 1) over taken by night, చీకటిలో చిక్కిన. 2) completely without knowledge or understanding, వివేకశూన్యమైన. 3) involved in moral darkness, నైతిక జ్ఞాన శూన్యమైన.

**be-nign', be-nig'nant, (బినైన్, బినిగ్నాన్ట్)** *a.*1) kind hearted, దయాళుడైన. 2) kind and gentle,కనికరముగల. 3) wholesome, హితమైన.
***synonyms*** **:** amiable, benevolent, harmless.
***antonyms*** **:** harmful, malignant.

**be-nig'nity, (బినిగ్నిటీ)** *n.* kindness and gentleness, దయాళుత్వము.

**beni'son, (బెనిసన్)** *n.* 1) a blessing uttered by a person, ఆశీస్సు. 2) a benediction, a blessing or benidiction, ఆశీర్వాదము, శుభచింతనము.

**bent, (బెంట్)** *n.* 1) a condition of being curved from an original straighteness as a bow, వంపు. 2) inclination, ఇష్టము. 3) leaning, అభిరుచి. 4) any stiff wing grass or grass like plant such as grows on waste ground or sandy shores, గరిక. -*p. t. & p. p.* of Bend. *a.* 5) deviated from a straight, even or level condition, సూటిదనము నుంచి వంగిన.

**be-numb, (బినమ్)** *vt.* 1) to make numb or torpid, to deprive of sensation,తిమ్మిరి పట్టునట్లు చేయు. 2) deaden, having all sense of feeling taken away, తిమురుకలుగజేయు. 3) to stupefy, తిమ్మిరిపట్టించు. 4) to render inactive, చలనము పోగొట్టు.

**ben-zoin', (బెన్‌జాయిన్)** *n.* a toxic white crystalline solid occurring in natural resins or manufactured synthetically,chiefly used in medicine, cosmetics, perfumes and in incense, సాంబ్రాణి.

**be-queath', (బిక్వెత్)** *vt.* 1) give or leave by will, మరణశాసనపూర్వకముగ ఇచ్చు. 2) to give to other after death, వారసత్వముగా సంక్రమింపచేయు.

**be-quest, (బిక్వెస్ట్)** *n.* 1) legacy, money or property that is bequeathed, మరణశాసనపూర్వకముగా ఇయ్యబడినది. 2) the act of bequeathing or leaving by will, మరణశాసనపూర్వకముగా ఇచ్చుట.

**berate, (బిరేట్)** *vt.* 1) to chide vehemently, తీవ్రముగా మందలించు. 2) to scold, తిట్టు. 3) to admonish, బెదిరించు.

**berceuse, (బెర్‌స్యూజ్)** *n.* 1) a craddle song, ఉయ్యాలపాట. a lullaby, జోలపాట.

**be-reave', (బిరీవ్)** *vt.* 1) to deprive of someone loved or something that is prized, విహీనపరచు. 2) deprive (with of) to take away especially by death, నష్టపరచు.

**be-reaved, (బిరీవ్డ్)** *a.* 1) grieving over the death of a relative or friend, శోకాకులుడైన. 2) (someone) whose close relative has just died, శోకార్తుడైన, నష్టము పొందిన, దగ్గర బంధువు మరణముచేత నష్టపడు. -*n.* 3) the act of bereaving, నష్టము పొందించిన చర్య. 4) state of being bereaved, శోకార్తుడైన స్థితి. 5) particularly the loss by death, మరణముచేత పారిపోయినది అగుట.

**be-reave'ment, (బిరీవ్‌మెంట్)** *n.* deprivation, the state of occasion of having bereaved, నష్టము పొందుట.

**be-reft', (బిరెఫ్ట్)** *p.p.* of bereave. 1) deprived, robbed or devoid as of life, hope or happiness, లేని. 2) deprived of somebody or something loved or natural, విహీనమైన.

**beret, (బిరిట్)** *n.* a flat round cap of felt, wool etc, చదునైన, గుండ్రనిదైన, ఊలుతో చేయబడిన టోపీ.

**berg, (బెర్గ్)** *n.* 1) large mass of ice, హిమశిల. 2) a big ice berg, హిమవత్పర్వతము.

**be-ribe'ri, (బెరిబెరి)** *n.* a disease of the nerves caused by lack of Vitamin B, ఒక విధమైన ఉబ్బు వాయువు, నంజువ్యాధి.

**ber'ry,** ★ **(బెరీ)** *n.* 1) a small fruit, చిన్నకాయ. 2) any small juicy or freshy fruit, చిన్న రసముగల కాయ ఏదైనా. *vi.* 3) to bear or produce berries, బెర్రీ కాయలు కాయు. 4) to pick berries, బెర్రీకాయలు కోయు.

**berserk, (బెర్‌సెర్క్)** *a.* 1) violent, తీవ్రమైన. 2) in an uncontrolled rage, పట్టరాని కోపము గల. *adv.* 3) into a violent flenzy, తీవ్రమైన ప్రకోపముతో. -*n.* 4) one who is berserk, తీవ్రమైన కోపావేశము గలవాడు.

**berth, (బెర్త్)** *n.* 1) a space allowed for convenience or safety, స్థానము. 2) a place to sleep in; పడక, 3) appointment, a job, ఉద్యోగము. 4) a place where a ship can stop and be tied up, ఓడ ఆగు స్థలము. 5) a sleeping place or berth in a ship, railroad, car etc, ఓడ, రైలు మొదలగు వానిలో నిద్రించు చోటు. -*vt.* 6) to place in or assign to a berth, to provide with a berth or berths, స్థలమును ఏర్పరచు. *vi.* 7) to have or occupy a berth, నిద్రించు స్థలమును పొందు.

**ber'yl, (బెరైల్)** *n.* 1) green precious stone, a silicate of aluminium and beryllium occurring in various colours especially green, గరుడపచ్చ అను రత్నము. 2) a clear pale bluish green, స్వచ్ఛమైన సముద్ర నీలము, ఆకుపచ్చ కలసిన రంగు.

**besan, (బిసాన్)** *n.* food same as gram flour, పప్పులపొడి (పిండి) వంటి ఆహారము.

**be-seech', (బిసీచ్)** *vt.* 1) beg, బ్రతిమాలుకొను. 2) to ask eagerly and anxiously, ఆత్రముగా బ్రతిమాలు.

**be-seech'er, (బిసీచ(ర్))** *n.* one who asks somebody for something eagerly and anxiously, బ్రతిమలాడువాడు.

**be-seech'ing, (బిసీచింగ్)** *n.* to beg somebody eagerly and anxiously, బ్రతిమలాడుట.

**be-seech'ingly, (బిసీచింగ్లీ)** *adv.* as if in a begging way, బ్రతిమలాడుటగా.

**be-seem, (బిసీమ్)** *vt.* to be suitable or proper for, తగు, ఒప్పు.

**be-set', (బిసెట్)** *vt.* నలుప్రక్కల చుట్టుకొను, surround, అన్ని విధముల బాధించు. to trouble from all directions, తీవ్రముగా ఎదుర్కొను. attack continuously, దాడిచేయుటకువలె చుట్టుకొను. to surround as in seize or attack on all sides. all sides, *n.* besetment, చుట్టు కమ్ముకొనుట. the act of besetting or the state of being beset, చుట్టుకొనునది. something that besets.

**be-shrew, (బిష్రూ)** *vt. interj.* to curse or wish evil upon somebody, దాని తల పడిపోను, అని నిందించు, తిట్టు.

**be-side',** ★★★**(బిసైడ్)** *prep.* 1) at or by the side of, ప్రక్కన. 2) out of, (త్రోవ మొదలైనవి) తప్పి. 3) in comparison with పోలికగా 4) in addition to, అంతేగాక 5) not connected with, సంబంధములేని. 6) to be out of one's wits or senses, ఒకనికి తెలియకుండానే.

**be-sides',** ★★ **(బిసైడ్స్)** *prep.* 1) over and above, కాక,ఇదిగాక. 2) moreover, in addition to, ఇంతే కాకుండ. 3) along the side of, ప్రక్కన. 4) separate or distinct from, ప్రత్యేకముగా.

**be-siege, (బిసీజ్)** *vt.* 1) to lay seize to, ముట్టడించు. 2) beset or surround with armed forces, సేనతో చుట్టుకొను. 3) to crowd around somebody in an oppressive way, ఒకరిని చుట్టుముట్టి బాధించు. 4) to be set, to harass, సతాయించు. 5) to harass a person or organization with insistant demands or complaints, బాధించు.

**be-sieg'er, (బిసీజ(ర్))** *n.* one who besieges, ముట్టడించువాడు.

**be-slaver', (బిస్లేవర్)** *vt.* to speak in a sweet voice, లాలనతో పలుకు.

**be-smear', (బిస్మీర్)** *vt.* 1) to smear, పూయు. 2) to cover with dirty, sticky or oily marks, చరుము.

**be-smirch', (బిస్మిర్చ్)** *vt.* 1) to damage a person or character in the opinion of others, to sully, అవమానపరచు. 2) to tannish, మలినపరచు.

**besmoke, (బిస్మోక్)** *vt.* -smoked, -smoking. 1) to fill with smoke, పొగతో నింపు. 2) make smoky. పొగతో నిండునట్లుచేయు. 3) to blacken with smoke, పొగతో నల్లగా అగునట్లు చేయు.

**be-som', (బిసమ్)** *n.* 1) material for sweeping, అలుకుచుట్ట. 2) a broom especially made with a bundle of twigs, చీపురుకట్ట మొదలైనవి.

**be-sot', (బిసాట్)** *vt.* 1) to make foolish or unable to behave sensibly by strong drink or powerful feeling, తెలివిపోగొట్టు. 2) to make mentally dull as with drunk, మానసికముగా మందునిగా చేయు.

**be-sot'ted, (బిసాటిడ్)** *a.* 1) stupefied, మత్తెక్కిన, ఒళ్లుతెలియని. 2) in a confused mental state especially through having drunk too much alcohol, ఎక్కువగా త్రాగుటచే చిత్తవిభ్రమ కలుగుట, ఒళ్ళు తెలియకుండుట.

**be-sought', (బిసాట్)** *p.t. & p.p.* of bseech.

**be-spang'le, (బిస్పాంగిల్)** *vt.* to ornament something with something bright especially spangles, ప్రకాశవంతమగు వానితో అలంకరించు.

**be-spatter, (బిస్పాటర్)** *vt.* 1) mark all over with mud, బురదచల్లు. 2) to asperse with slander or reproach, నిందలతో, బెదిరింపులతో భయపెట్టు.

**be-speak',** (బిస్పీక్) *vt.* 1) to speak before hand for something wanted, engage beforehand, ముందుగా మాట్లాడియుంచుకొను. 2) show, తెలుపు. 3) to reserve or order something in advance, ముందుగా ఏర్పాటు చేసుకొను. 4) politely ask for something, మర్యాదగా అడుగు. 5) to indicate by outward appearance, బాహ్య రూపముతో సూచించు.

**best,** ★★★ (బెస్ట్) *a. & adv. superl.* of Good & Well. 1) having good qualities or attainments in the highest degree, ఉత్తమమైన, 2) possessing the highest advantages, శ్రేష్ఠమైన. ఉత్తమముగా, శ్రేష్ఠముగా. 3) better than all others, అన్నిటిలో మిక్కిలి బాగుగా. *–n.* 4) utmost, highest endeavour, యావచ్ఛక్తి, పూర్ణ బలము. *n.* 5) highest possible state of excellence, అత్యుత్తమ స్థితి. 6) all that one can do or show in oneself, ఒకడు పూర్తి చేయగలిగినది. *vt.* 7) to defeat, ఓడించు. 8) to outdo. Eg. He bested his opponent. at best, అధిగమించు. 9) considered or looked at in the most favourable right. make the best of, అత్యుత్తమమైన విధముగా పరిగణించిన. 10) to use to the best advantage, వీలైనంత ఎక్కువగా ఉపయోగించు.

**be-stead,** (బిస్టెడ్) *vt.* 1) to help, avoid, సాయపడు. *vi.* 2) situated, placed, ఉంచిన.

**bes-tial,** (బెస్టియల్) *a.* 1) of beasts or lower animals, పశుప్రాయమైన. 2) beastly, of or like an animal, మృతతుల్యమైన. 3) very cruel , చాలా క్రూరమైన. 4) inhuman, brutal, మానవత్వము లేని. 5) like a beast in qualities or behaviour, పశువువంటి.

***synonyms*** : barbaric, inhuman, savage.
***antonyms*** : civilised, humane.

**bestiality,** (బెస్టియాలిటి) *n.* 1) bestial quality, character or behaviour, జంతు లక్షణము. 2) a bestial act or practice, జంతు విధానము. 3) sexual relations between a person and an animal, జంతువుతో సంభోగ సంబంధము.

**be-stir',** (బిస్టి(ర్)) *vt.* 1) to stir to action, త్వరపెట్టు. 2) rouse, చుఱుకు కలుగజేయు. 3) to cause to move quickly or become active, చురుకుదనమును కలిగించు.

**be-stow',** (బిస్టో) *vt.* 1) to give or present as a gift, ఇచ్చు. 2) to give : foll. *by on* or *upon*, as, to b. a thing upon a man, దయచేయు.

***synonyms*** : award, endow, grant.
***antonyms*** : deprive, take away.

✦ 'ఇచ్చు' అనే అర్థాన్నిచ్చే పదాలు :

| | | |
|---|---|---|
| *1. bestow* | : | confer a gift, right, ఔదార్యంతో, అనుగ్రహంతో ప్రసాదించుటను ఈ పదం సూచిస్తుంది. |
| *2. confer* | : | to give somebody an award, degree, title etc., ఒకరికి అవార్డు, డిగ్రీ వంటివి ప్రదానం చేయుటను ఈ పదం సూచిస్తుంది. |
| *3. donate* | : | give money etc., willingly to the fund of an institution, ఒక సంస్థ కోసం నిధులను స్వచ్ఛందంగా ఇచ్చుటను (విరాళమిచ్చుటను) 'donate' పదం సూచిస్తుంది. |
| *4. present* | : | give as a gift or prize, కానుకగా లేదా బహుమతిగా ఇచ్చు అనే అర్థంలో ఈ పదం ఉపయోగించ బడుతుంది. |
| *5. give* | : | handover to another, ఇతరులకు అందజేయు, ఇచ్చు అనే అర్థంలో give ఉపయోగించ బడుతుంది. |
| *6. grant* | : | give what is asked, అడిగినది ఇచ్చుటను ఈ పదం సూచించ బడుతుంది. |
| *7. award* | : | give by official decission as a prize, punishment or grant, అధికారిక నిర్ణయం ద్వారా బహుమతి, శిక్ష, దానం ప్రకటించు అనే అర్థంలో ఈ పదం ఉపయోగించ బడుతుంది. |

**be-stow'al,** (బిస్టోవల్) *n.* giving, ఇచ్చుట.

**be-strew',** (బిస్ట్రూ) *vi.* 1) to scatter things over something or over some surface, వెదజల్లు. 2) to lie scattered over or about a surface, వెదజల్లినట్లుగా పడి ఉండుట.

**be-stride',** (బిస్ట్రైడ్) *vt.* 1) stand keeping between the legs, కాళ్లనడుమ ఒక వస్తువు నుంచుకొని నిలుచు. 2) to sit or stand with one leg on each side of something, ఒక వస్తువునకు రెండు వైపులా కాళ్ళువేసి కూర్చొను, నిలుచు. 3) straddle, రెండు కాళ్ళు విడిగా ఉంచినడచు, అంగలువేయు.

**best seller,** (బెస్ట్ సెల్లర్) 1) anything, especially a book, that has a very large sale, ఉత్తమ అమ్మకము కలది. 2) the author of a best-selling book, ఉత్తమ అమ్మకాలుగల పుస్తక రచయిత.

**bet,** ★★ (బెట్) *n.* 1) to risk money on the result of a future event, పందెము, పందెములో ఒడ్డిన

సొమ్ము. -*vt.* 2) wager, a sum of money risked in a bet, పందెము వేయు. - *vt.* 3) bet or betted, betting, to promise (money or a certain thing) to another if he is right and you are wrong. (SYN) stake, పందెములో ఒడ్డు. 4) gamble, పందెముకాయు. 5) to be very sure, ఒక విషయమును గురించి ఎక్కువ నమ్మకము కలిగియుండు. -*vi.* 6) to make a bet, lay a wager, పందెము ఒడ్డు. *n.* 7) a promise to give some money or a certain thing to another if he is right and you are wrong, wager, పందెము. 8) the money or thing promised, పందెపు ధనము, 9) certainly, తప్పక.

**be-take',** **(బిటేక్)** *vt.* (with the *refl. pron.)* 1) resort, అవలంబించు. 2) to go somewhere, ఒక చోటికి పోవు.

**be'tel,** **(బీటెల్)** *n.* a leaf which is wrapped round pieces of bitter red nut and other things and is chewed; తమలపాకు తీగ. b. leaf = తమలపాకు.

**be'tel-nut,** **(బీటెల్ నట్)** *n.* arecanut, one of the dark red seeds of the betel palm that is wrapped in betel leaves and chewed, వక్క

**betel palm,** **(బీటెల్ పామ్)** *n.* a palm tree (Areca catechu) grown in South East Asia, పోకచెట్టు.

**betel pepper,** **(బీటెల్ పెప్పర్)** *n.* a tropical Asiatic climbing plant of the pepper family, తమలపాకు తీగ.

**be-think',** **(బీథిన్క్)** *vt.* (with the *refl. pron*). & *vt.* 1) to recollect, to think about, consider, జ్ఞాపకము తెచ్చుకొని ఆలోచించు. 2) recollect, తెచ్చుకొను. 3) to remind, జ్ఞాపకముచేయు.

**be-tide',** **(బిటైడ్)** *vi.* 1) to happen, సంభవించు. 2) to befall, జరుగు.

> **NOTE :** The use of the word *'betide'* is mostly limited to poetic usage.

**be-times',** **(బిటైమ్స్)** *adv.* 1) early or early enough, పెందలకడ. 2) early, in good time, promptly, వేళమించకుండ. 3) quickly, వేగముగా.

**betise,** **(బిటైజ్)** *n.* 1) a foolish act, remark etc., మూర్ఖపు పని, మాట మొదలగునవి. 2) stupidity or foolishness, మూర్ఖత్వము.

**be-to-ken,** **(బిటోకెన్)** *vt.* 1) to be token or sign of, సూచించు. 2) indicate, తెలుపు. 3) to be a sign of, గుర్తుఅగు. 4) to show beforehand, ముందుగానే చూపు.

**be-tray,** ★★ **(బిట్రే)** *vt.* 1) deliver treacherously into the hands of an enemy, ద్రోహముచేత (ఒకనిని వాని) శత్రువులకు అప్పగించు. 2) to be disloyal or unfaithful, to deceive, నమ్మినవానిని మోసపుచ్చు. 3) to lead astray, పరాకున బయలుపఱుచు. 4) mislead, తప్పు మార్గములోపెట్టు. 5) to give away or make known especially a secret, బయలు పెట్టు. 6) to revel unknowingly or against one's wishes, తెలియక రహస్యమును బయల్పరచు లేక ఒకని కోరికకు విరుద్ధముగా బయటపెట్టు. 7) to deceive, మోసము చేయు.

***synonyms*** : deceive, expose, sell out.
***antonyms*** : defend, protect.

**be-tray'al,** **(బిట్రేయల్)** *n.* the act of helping the enemy by detaining something treacherously, ద్రోహముగా శత్రువులకు అప్పగించివేయుట.

**be-tray'er,** **(బిట్రేయ(ర్))** *n.* 1) one who is a traitor, deceiver, ద్రోహి. 2) one who betrays other or deceives other, విశ్వాసఘాతకుడు.

**betrim,** **(బిట్రిమ్)** *vt.,*-trimmed, -trimming. 1) to set in order, to trim up, ఒక పద్ధతిలో ఏర్పరచు. 2) deck out, క్రమపరచు. 3) bedeck, అలంకరించు.

**be-troth',** **(బిట్రోత్)** *vt.* 1) to promise to marry, పెండ్లి వాగ్దానముచేయు. 2) affiance, ప్రదానముచేయు. 3) to promise to marry or give in marriage, వివాహము చేసుకొనుటకు లేక వివాహము చేయుటకు వాగ్దానము చేయు.

**be-troth'al, be-troth'ment,** **(బిట్రాథల్, బిట్రాథ్‌మెంట్)** *n.* 1) affiance, ప్రదానము. 2) the act of becoming engaged to marry somebody or the state of being engaged to somebody, పెండ్లి వాగ్దానము. 3) mutual pledge to marry, వివాహమాడుటకు పరస్పర అంగీకారము.

**bett'er,** ★★★ **(బెట(ర్))** *a. & adv. compar,* of Good & Well, 1) superior (to), surpassing another or other, మఱియొకదాని కంటె మేలైన. 2) preferable (to), మంచిదైన. 3) higher, హెచ్చైన. 4) improved in health, జాడ్యము నయమైన, కొంచెము కుదిరిన. 5) in a superior manner, మఱియొక దానికంటె బాగుగా, 6) better half one's spouse especially one's wife; –*vt.* భార్య, 7) improve; గుణపఱచు, బాగు చేయు బాగగు, నయమగు –*vi.* 8) improve; గెలుపు, –*n.* 9) victory; అధికుడు, 10) one who is superior, తనను మించినవాడు, 11) one who surpassed, superior, తనను మించినవాడు. 12) he out did his opponent, He got the b. of his enemy = వాడు తన విరోధి గెలిచెను. (బెట్టర్) పందెము పెట్టినవాడు.

**better half,** **(బెటర్ హాఫ్)** *n.* somebody's wife or husband (informal humorous), ఒక వ్యక్తి యొక్క భార్య లేక భర్త (లాంఛన ప్రాయంగా హాస్యంగా ఉపయోగించే పదం).

**better-off,** **(బెటర్ఆఫ్)** comparative of well-off, క్షేమతరము.

**bet'terment,** **(బెటర్‌మెంట్)** *n.* 1) improvement, అభివృద్ధి. 2) a change that improves something especially somebody's financial or social condition, ఆర్థిక, సాంఘిక స్థితికి మెరుగుదల.

**bet-tor,** **(బెటార్)** *n.* a person who engaged in a bet,' పందెము వేసినవాడు.

**be-tween, be-twixt,** ★★★ **(బిట్వీన్, బిట్విక్స్ట్)** *prep.* 1) in an intermediate space, నడుమ, in or into a space or period of time that is between, మధ్య. *-adv.* at intervals. Also. between whiles, మధ్యమధ్యలో.

**bevel square,** **(బెవెల్ స్క్వేర్)** a try square whose blade can be adjusted to any angle and held there by a screw, బెవెల్ కోణమానిని.

**bev'erage,** **(బెవరిజ్)** *n.* 1) a drink, పానకము. 2) a liquid for drinking especially one that is not water or medicine, పానీయము.

**bev'y,** **(బెవి)** *n.* 1) a large group or collection assembly, సమూహము. 2) flock, a group of certain kinds of birds, పక్షులగుంపు. 3) a group especially of girls or women, బాలికలు లేక స్త్రీ సమూహము.

**be-wail,** **(బివెయిల్)** *vt. & vi.* 1) lament, దుఃఖించు. 2) to express a deep sorrow for or disappointment about, విచారమును వెలిబుచ్చు. 3) to wail over or complain about, నేరమును ఒకరిపై మోపు.

*synonyms* : bemoan, grieve for, mourn.
*antonyms* : gloat, glorify.

**be-ware',** ★ **(బివేర్)** *vi.* to be very careful, జాగ్రత్తగానుండు. 2) take care; commonly foll, by *of.* సంరక్షించుచుండు.

**bewigged,** **(బివిగ్డ్)** *adj.* wearing a wig, విగ్గును ధరించి ఉన్న.

**be-wil'der,** **(బివిల్డర్)** *vt.* 1) perplex, దిగ్భ్రమముచేయు. 2) perplex, to confuse especially the presence of many different things at the same time, గాబరాచేయు. 3) perplex, తికమక కలిగించు.

*synonyms* : baffle, confound, perplex.
*antonyms* : amuse, clarify.

**be-wil'dered,** **(బివిల్డర్డ్)** *a.* in a state of utter confusion, దిగ్భ్రమ జెందిన.

**be-wildering,** **(బివిల్డరింగ్)** *a.* 1) extremely confusing. bewilderingly, ఏమియును తోచకుండ జేసెడు. *adv.* 2) extremely confused or perplexed, ఏమియు తోచకుండా ఉన్న.

**be-wil'derment,** **(బివిల్డర్‌మెంట్)** *n.* 1) jumble, గాబరా, దిగ్భ్రమ, 2) extreme confusion. తడబాటు.

**be-witch,** **(బివిచ్)** *vt.* 1) to have a magic effect on, మంత్రించు. 2) enchant, శూన్యముపెట్టు. 3) charm, put under one's power by magic, వశ్యముచేసికొను. 4) to charm as if by magic, మంత్రముతో ప్రభావితము చేయు.

**be-witch'ment,** **(బివిచ్‌మెంట్)** *n.*1) power to bewitch, మోహము పుట్టించుట. 2) fascination creating, వశ్యము చేసికొనుట. 3) very attractive to somebody, లొంగదీసుకొనుట. 4) a power to bewitch, వశ్యము చేసుకొను శక్తి. *n.* be witching, *n.* 5) power of a spell to attract somebody, వశ్యత.

**bewitched,** **(బివిచ్‌ట్)** *-a.* 1) under the influence of magic, వశీకరణమునకు లోబడి ఉన్న. 2) charmed, delighted, మంత్ర ప్రభావితము చేసిన. 3) fascinated, లొంగదీసుకొనిన.

**bewitching,** **(బివిచింగ్)** *-a.* 1) fascinating, ఆకర్షించు. 2) captivating, లొంగదీయు. 3) enchanting, లోబరచుకొను.

**bewray'** **(బిరే),** *vt.* 1) to reved, బుద్ధిపూర్వకముగా బయటపెట్టు. 2) betray, మోసపుచ్చు. 3) to divulge, బహిరంగ పరచు.

**beyond,** ★★★**(బియాండ్)** *prep & adv.* 1) on or to the farside of, అవతల. 2) on the other side of , అటుప్రక్క, 3) more or better than, మించి. 4) farther or more than (*conj.*) past, దాటి, పైగా. 5) far than on the time than. the beyond; తరువాత కాలములో. 6) whatever is beyond or far away, అతి దూరముగా లేక అవల ఉన్న. 7) whatever follows death, మరణమును అనుసరించు. 8) whatever is beyond or far away, జీవితమునకు అవల ఉన్న. 9) whatever follows death, మరణమును అనుసరించు.

**bezel',** **(బెజెల్)** *n.* 1) the groove that holds the diamond in a jewel, నగయందు వజ్రము స్థాపింపబడిన గూడు. 2) a sloping surface, as the cutting edge of achisal, ఉలి యొక్క పదును భాగమున ఉండు వాలువంటి వాలు భాగము. 3) the slanting faces of the upper part of a cut gem, వజ్రమునకు పైన వాలుగా కోసిన భాగము.

**bi,** **(బై)** *pref.* 1) having two, రెండైన, రెండుగల. 2) doubly, రెండుగా. 3) both sides, రెండువైపులా. 4) in two ways, రెండు విధముల. 9) in two directions, రెండు దిక్కులలో. 10) coming, happening or issued every two, ప్రతి రెండుసార్లకు వచ్చు, జరుగు, అగు.

**biannual,** **(బైయాన్యుఅల్)** *-a.* 1) occurring twice a year, ద్వివత్సరీక, *adv.* 2) biannually, సంవత్సరమునకు రెండుమార్లుగా.

**biannulate,** **(బైయాన్యులేట్)** *-a.* (Zoology.) displaying two encircling rings, or ringlike bands, generally having some colour, రెండు చుట్టూ ఉన్న ఏదో ఒక రంగుతో అంగుళ్యాకార బంధనములుగల.

**bi'as,** ★★ **(బైయాస్)** *n.* పక్షపాతము, partiality, సమభావనతో నిర్ణయించక ఒకవైపు మొగ్గుట, to cause to form fixed opinions for or against something without enough information to judge fairly *-vi.* పక్షపాతము కలిగించు, prejudice, పక్షపాతము వహించు, to cause to have a bias.

***synonyms*** **:** bent, onesidedness, prejudice.

***antonyms*** **:** fairness, impartiality.

**bi'ased,** **(బైయాస్ట్)** *a 1)* prejudiced, . పక్షపాత దృష్టిగల. 2) having a fixed opinion for or against something without thorough information to judge fairly ముందే యొక లాగున అభిప్రాయపడి ఉన్న.

**biaxial,** **(బైయాక్సిల్)** *a.* having two axes, రెండు అక్షములుగల.

**bib,** **(బిబ్)** *vt.* 1) to drink in excess, అధికముగా–తఅచుగా త్రాగు. *-n.* an apron like cloth or plastic napkin tied under a child's chin at meals, బిడ్డ రొమ్ము గుడ్డ, వస్త్రము ముఱికి కాకుండ పైకట్టు గుడ్డ. 3) the front upper part of an apron or overalls, పైన కట్టుకొను వస్త్రము యొక్క పైభాగము. Bib'ber, *n.* 4) a drunkard, త్రాగుబోతు.

**bi-bas'ic,** **(బైబేసిక్)** *a.* (chem.) (రసా.) dibasic, రెండు క్షారములు కలిగిన.

**bib'ber,** **(బిబర్)** *n.* somebody who regularly drinks alcohol, త్రాగుబోతు.

**bibelot,** **(బిబెలాట్)** *n.* 1) a small object valued for its beauty, rarity, or interest, అందము, తరచుదనములేమి, దానిపై గల ఆసక్తిని బట్టి ధర ఉండెడి చిన్న వస్తువు. 2) a book of unusually small size, అతిచిన్న పరిమాణముగల పుస్తకము.

**Bi'ble,** ★★**(బైబల్)** *n.* the sacred book of the christian religion, క్రీస్తుమత గ్రంథము.

**bib'lical,** **(బిబ్లికల్)** *a.* 1) relating to the Bible or written about the Bible, బైబిల్ గ్రంథమునకు లేక బైబిల్ గురించి వ్రాసిన వానికి సంబంధించిన. 2) in keeping with or according to the Bible, బైబిల్‌ను అనుసరించి.

**bib'licist,** **(బైబ్లిసిస్ట్)** *n.* 1) one who propagates Bible, బైబిలు ప్రచారము చేయువాడు. 2) one who studies the Bible, బైబిల్‌ను అధ్యయనము చేసినవాడు. 3) somebody who interprets the Bible in a strict or literal way, బైబిల్‌ను వ్యాఖ్యానము చేయువాడు.

**biblio,** **(బిబ్లియో)** *combining form.* 1) book, books, పుస్తకములు. 2) the Bible, బైబిల్‌కు సంబంధించిన.

**bib'li-og-rapher,** **(బిబ్లియోగ్రాఫ(ర్))** *n.* 1) a person who makes a bibliography, సారస్వత చరిత్ర తెలిసినవాడు. 2) a person who compiles Bibliography, పుస్తకముల చరిత్రను గురించి వ్రాయువాడు.

**bib'li-og'raphy,** **(బిబ్లియోగ్రఫీ)** *n.* 1) a list of writings on a subject, గ్రంథముల వివరణ పట్టి. 2) a list of books, articles etc. used or referred to by an author, ఒక గ్రంథకర్త ఉపయోగించిన పుస్తకములు మొదలైన వాని సూచి (గ్రంథ సూచి).

**bib'li-olater,** **(బిబ్లియోలేటర్)** *n.* 1) one who worships books, గ్రంథములను పూజించువాడు. 2) a person who adheres to a literal interpretation of the Bible, బైబిల్‌ను అతిగా అనుసరించి ఆరాధించువాడు.

**bib'li-ola'try,** **(బిబ్లియోలేట్రి)** *n.* 1) the deep devotion towards the Bible, బైబిలునందలి ప్రేమ. 2) excessive veneration of books, పుస్తకములపై ఉండు ప్రగాఢ భక్తి.

**bib'li-om'ancy,** **(బిబ్లియోమాన్సీ)** *n.* 1) an attempt to foretell the future or answer a question by picking a passage at random from a book especially the Bible, గ్రంథములను బట్టి శకునము కనుగొనుట.

**bib'li-om'ania,** **(బిబ్లియోమానియా)** *n.* an extreme fondness for books or an obssessive urge to collect them especially rare ones, అపూర్వ గ్రంథములను ప్రోగుచేయుట యందు మిక్కిలి అభిలాష కలిగియుండుట.

**bibliopegy,** **(బిబ్లియోపెజి)** *n.* the art of book binding, పుస్తకములకు అట్టలు కట్టెడి కళ.

**bibliophile,** **(బిబ్లియఫైల్)** *n.* 1) a person who loves or admires books, పుస్తకములపై అత్యాసక్తికల వ్యక్తి. 2) a person who collects books, పుస్తకములు సేకరించు వ్యక్తి.

**bib'ulous,** **(బిబ్యులస్)** *a.* 1) absorbing liquids, ద్రవములను పీల్చుకొనెడి. 2) highly absorben, అధికముగా ద్రవములను పీల్చుకొను. 3) liking to drink too much alcohol, ఎక్కువగా మద్యము త్రాగవలెనని కలుగుకోరిక.

**bicameral,** **(బైకామెరల్)** *a.* made up of having two legislative chambers, రెండు శాసనసభలుగల.

**bicameralism,** **(బైకామరిలిజ్మ్)** *n.* the system of having two legislative chambers, ఉభయ శాసనసభా విధానము.

**bi-car'bonate,** **(బైకార్బొనేట్)** *a.* an acid salt of carbonic acid containing the monovalent, magnetic radical. రెండుపాళ్లు అంగార క్షారముగలది.

**bicentenary, bicentenial,** **(బైసెంటినరీ, బైసెంటినియల్)** *a.* 1) happening once in a period of 200 years, ద్విశతవర్ష పర్యంతమైన. *n. 2)* the day or year exactly 200 years after a particular event, సంవత్సరముల తరువాత జరుగు సంఘటన. 3) 200th anniversary or its commemoration, ద్విశత వార్షికోత్సవం.

**biceph'alous,** **(బైసెఫాలస్)** *a.* having two heads, ద్విశిరయుతమైన.

**biceps,** **(బైసెప్స్)** *n.* a muscle having two heads or points of origin, రెండు తలలుగల కండరము.

**bicipital,** **(బైసిపిటాల్)** *adj.* something with two heads or points of origin, రెండు తలలు లేక ఆరంభములు గల.

**bicker,** **(బిక(ర్))** *vi.* to quarrel especially about unimportant matter, పోరాడు, తకరారుపడు, అప్రాముఖ్య విషయములను గూర్చి పోట్లాడుకొను.

***synonyms*** : altercate, dispute, wrangle.

***antonyms*** : agree, settle with.

**bickerer,** **(బికరర్)** *n.* somebody who quarrels about unimportant matter, చిన్న విషయములకు పోట్లాడువాడు.

**bickering,** **(బికరింగ్)** *n.* a small quarrel among children for toys, చిన్న జగడము.

**biconcave,** **(బైకాన్కేవ్)** *a.* concave on both surfaces, ద్విపుటాకార.

**biconvex,** **(బైకాన్వెక్స్)** *a.* convex on both sides, ద్వికుంభాకార.

**bicultural,** **(బైకల్చరల్)** - *a.* 1) having or blending two distinct cultures, in a single region, ద్విసాంస్కృతిక.-*adv.* 2) biculturally, ద్విసాంస్కృతి కముగా,

**biculturalism,** **(బైకల్చరలిజ్మ్)** *n.* 1) the principle or policy of political union between two cultures on a bicultural or bilingual basis; ద్విసాంస్కృతిక విధానము. 2) the practice or support of such a policy, ద్వి సాంస్కృతిక ఆచరణ. 3) the quality or state of being bicultural, ద్వి సాంస్కృతికత.

**bi'cycle,** ★ **(బైసికిల్)** *n.* a two wheeled vehicle which one rides by pushing its pedals, రెండు చక్రముల త్రొక్కుడు బండి, సైకిలు.

**bid,**★★ **(బిడ్)** *vt.* 1) order, ఆజ్ఞాపించు. 2) call in, పిలుచు. 3) offer as a price at an auction, వేలములో వెల పాడు. 4) say as, bid farewell etc, చెప్పు, వీడ్కోలు చెప్పు. 5) bid fair, బహుశా అగునట్లుండు. –*n.* 6) a bidding of an amount in an auction, వేలములో పాడుట లేక అడుగుట. 6) offer of a price at an auction, ఒకడు పాడిన వెల, పాట.

***synonyms*** : greet, propose, wish.

***antonyms*** : obey, neglect.

**bid'der,** **(బిడర్)** *n.* a person who offers some money for an article or any other thing at an auction, వేలములో వెల పాడిన వాడు.

**bid'ding,** **(బిడింగ్)** *n.* command, to tell somebody to do something, ఆజ్ఞ.

**bide,** **(బైడ్)** *vt.* 1) to stay, ఓర్పియుండు. 2) remain or wait, కాచియుండు. –*vi.* 3) to dwell, ఉండు. 4) remain, stay or reside in a place, to stay, remain or wait, స్థిరముగా నుండు.

**biden'tal,** **(బైడెంటల్)** *a.* having two teeth, రెండు దంతములుగల.

**bi-en'nial,** **(బైఏనియల్)** *a.* 1) happening once in two years, రెండేండ్ల కొకసారి వచ్చునట్టి, ద్వివార్షిక, 2) lasting or living for two years, రెండు సంవత్సరములపాటు ఉండు లేక బ్రతుకు. *n.* 3) a biennial ever or occurrence, రెండు సంవత్సరములకు ఒకసారి జరుగు సంఘటన. 4) a plant that lasts two years, (వృక్ష) రెండు సంవత్సరముల పాటు బ్రతుకు మొక్క.

**bier,** **(బియ(ర్))** *n.* a wooden frame on which a corpse or coffin is carried to where it will be burried, పీనుగుబండి, శవమును లేక శవపేటికను ఉంచు పీఠము. a table on which a coffin or corpse is placed.

**biest-ings,** **(బియిస్టింగ్స్)** *n. pl.* 1) the first milk of an animal which gave birth to a calf, జున్నుబాలు. 2) colostrum especially of a cow, ఆవు ఈనగానే ఇచ్చెడు పాలు.

**bi'fork, bi'formed,** **(బైఫోర్క్, బైఫార్మ్డ్)** *a.* 1) having two forms, రెండు రూపములుగల. 2) bi-frous, రెండాకారములుగల. *a.* 3) having two leaves, రెండు విధములైన ఆకులుగల.

**bi-fur'cate,** **(బైఫర్కేట్)** *vt.* 1) to divide into two parts, **b**i-fur'cated, రెండుగా విడదీయు. *a.* 2) separating or branching off into two parts, రెండు పాయలయిన. 3) bi-fur'cation, *n.* having separated into two parts or branches, రెండుపాయలయి యుండుట. 4) a forking or division into two parts, రెండు పాయలుగా చీలుట.

**big**, ★★★ **(బిగ్)** bigger, biggest, *a.* 1) great in amount or size, పరిమాణములో పెద్ద. 2) large, పెద్దదైన. (SYN) 3) huge, చాలా పెద్ద. 4) extensive, భారీ అయిన. 5) immense, అపరిమితమైన. 6) grown up, వృద్ధి చెందిన. 7) important, ముఖ్యమైన. 8) great, గొప్ప. 9) of high position or standing, ఉన్నతస్థాయి, గౌరవముగల. 10) full, loud, సంపూర్తియైన, బిగ్గరగా. 11) filled, teeming, నిండిన. 12) generous, noble, దాతృత్వముగల, ఘనమైన. (SYN); 13) magnanimous, liberal, గొప్ప హృదయముగల. 14) boastful, pompous, పొగడదగిన, ఆడంబర పూరితమైన. 15) pregnant, గర్భముతో ఉన్న, 16) stout, mighty, లావైన, దృఢమైన. *adv.* 17) boastfully, ఆడంబరపూరిత. 18) prosperously, సౌభాగ్యవంతమైన. *-n.* 19) a thing or person that is big, పెద్ద వ్యక్తిలేక వస్తువు. *adv.* 20) bigly, పెద్దగా.

**bigamist, (బైగమిస్టు)** *n.* a person married to more than one person at one time, ఒకే సమయములో ఒక భార్య ఉండగా ఇంకొక స్త్రీని వివాహమాడిన వాడు, ఇద్దరు భార్యలుగల పురుషుడు, ఇద్దరు భర్తలుగల స్త్రీ.

**bigamous, (బైగమస్)** *a.* 1) guilty of bigamy, involved in bigamy, ద్వి భార్యత్వ దోషమునకు పాల్పడిన లేక ద్వి భర్తృత్వమునకు పాల్పడిన. 2) involving bigamy, ద్విభర్తృత్వముగల.

**big'amy, (బైగమి)** *n.* marrying somebody while being married to somebody else, ఇద్దరు భార్యలను గాని భర్తలనుగాని పెండ్లాడుట.

**biggie, (బిగీ)** *n.* an important person or thing; ముఖ్యమైన వ్యక్తి లేక వస్తువు.

**biggin, (బిగిన్)** *n.* 1) a dish, గిన్నె. 2) a cap or hood especially for children, పిల్లలకుళ్లాయి. 3) a night cap, టోపీ. 4) a building, కట్టడము. 5) a house, గృహము.

**bighearted, (బిగ్‌హార్టెడ్)** *a.* 1) quick to give or for give, త్వరగా క్షమించగల. 2) generous or magnanimous, ఉదారుడైన.

**big jaw, (బిగ్‌జా)** actinomycosis of cattle and swine, కొన్ని పశువులలో, పందులలో వచ్చు వ్యాధి.

**big labor, (బిగ్‌లేబర్)** very large labor unions, taken collectively, అనేకములు కలసి ఉన్న పెద్ద కార్మిక సంఘాలు.

**big lie, (బిగ్‌లీ)** a large and often obvious untruth reiterated until it is believed, ప్రచారము కొరకు అబద్ధమును విస్తృతముగా వ్యాపింపచేసిన సమాచారము.

**big name, (బిగ్‌నేమ్)** a well-known or established person or thing, బాగా పేరు కలిగిన, స్థిరపడిన వ్యక్తి. *a.* big-name, పేరుగల.

**bigness, (బిగ్‌నెస్)** *n.* 1) size, పరిమాణము. 2) magnitude, bulk (large or small), పెద్ద లేక చిన్న.

**big noise, (బిగ్ నాయిస్)** 1) (Slang.) a person of importance, ప్రాముఖ్యతగల వ్యక్తి. 2) bigwig, పెద్ద మనిషి.

**big'ot, (బిగట్)** *n.* somebody who has very strong opinions especially on matter of politics , religion etc. and refuses to accept different views, మూర్ఖముగా ఒక రాజకీయ పక్షమును లేదా మతమును అవలంబించు వాడు.

***synonyms*** **:** fanatic, zealot.
***antonyms*** **:** humanitarian, liberal.

**big'oted, bigo'tted, (బిగాటెడ్)** *a.* blindly attached to some creed, ఒక మతమును మూఢమైన పట్టుదలతో నమ్మునట్టి.

**big'otry, (బిగ్రట్రీ)** *n.* 1) unreasoning attachment to one's own creed, స్వపక్షమందలి దురభిమానము. 2) intolerance towards people who hold different views, ఇతరుల అభిప్రాయములను సహించలేనితనము.

**big tent, (బిగ్‌టెంట్)** 1) accommodating differing opinions within an organization, ఒక వ్యవస్థలో భిన్నాభిప్రాయములకు తావు ఇచ్చు. 2) tolerance of differing opinions, ఇతరుల అభిప్రాయములు సహించలేనితనము.

**big-ticket, (బిగ్ టికెట్)** *a.* 1) high-priced, ఖరీదైన, 2) a expensive, ఎక్కువ ధర ఉండు.

**big time, (బిగ్‌టైమ్)** the top level, especially in the arts, sports, public affairs, industry, or the theater, కళలు, క్రీడలు, ప్రజా వ్యవహారాలు, పరిశ్రమలు, నాటక రంగములలో అత్యున్నత స్థానము.

**big top, (బిగ్ టాప్)** 1) the largest tent of a circus, అతి పెద్దబన సర్కస్ గుడారము. 2) the circus, సర్కస్. 3) the canvas covering the main tent of a circus where the principal acts are shown, సర్కస్ గుడారములో ముఖ్య ప్రదర్శనలు చూపెడి ప్రధాన గుడారపు కాన్వాస్ బట్ట.

**big wheel, (బిగ్‌వీల్)** an important person, ప్రముఖ వ్యక్తి.

**big'wig, (బిగ్‌విగ్)** *n.* an important person with a lot of influence, పెద్ద మనుష్యుడు, పెద్దతల (కొంచెము అపహాస్యముగా చెప్పుమాట).

**bijou, (బీజూ)** *n.* a small but fashionable and elegant jewel, చిన్న భూషణము.

**bi-jugate,** **(బిజుగేట్)** *(bot.), n.* having two pairs of leaflets, జంటలైన రెండు ఆకులుగల.

**bike,** ★★ **(బైక్)** *n.* 1) a bicycle, సైకిలు వాహనము. -*vi.* to bicycle, సైకిలు నడుపు.

**bikini,** **(బిక్ని)** *n.* a women's very scanty two piece bathing suit, స్త్రీలు స్నానమునకు ధరించు రెండు ముక్కల వస్త్రము.

**bilabial,** **(బైలాబియల్)** *a.* 1) of a speech sound produced when the lips or close or touching, bi-labi'ate, రెండు పెదవుల సంబంధముగల. *a.* 2) having two lips,రెండు పెదవులుగల.

**bi-la'teral,** **(బైలేటరల్)** *a.* 1) pertaining two or affecting two or both sides, రెండు వైపుల గల. 2) two-sided. bilaterally, *adv.* రెండు ప్రక్కలుగల.

**bil'berry,** **(బెల్‌బెరీ)** *n.* the edible fruit, whortle berry, కోరిందపండు, నల్లగుత్తిపండు వంటి చిన్న అడవి తుప్పపండు.

**bilbo,** **(బిల్‌బో)** *n.* a sword, కత్తి.

**bile,** ★ **(బైల్)** *n.* a bitter viscid, yellow or greenish alkaline liquid secreted by the liver and adding indigestion, జీర్ణక్రియకు తోడ్పడే కాలేయంలో ఏర్పడే పైత్య రసము.

**bile acid,** **(బైల్ యాసిడ్)** any one of the closely related acids found in bile, పైత్య రసము.

**bile duct,** **(బైల్ డక్ట్)** an excretory duct of the liver and gall bladder, పిత్తాశయ నాళము.

**bile pigment,** **(బైల్‌పిగ్మెంట్)** one of the colouring substances in bile, such as bilirubin and biliverdin, కాలేయములో ఏర్పడే రంగు పదార్థాలలో ఒకటి.

**bilge,** **(బిల్జ్)** *vi.* 1) to be or cause a boat to be damaged in the lower part of the hull and start leaking, ఓడ అడుగు భాగమున నీరు, ఊరు, చెమర్చు. –*n.* 2) a part of a boat below the water where water starts leaking, ఓడ అడుగున నీరు చెమర్చు భాగము. 3) the protruberent part of a cask, పెద్ద తొట్టె యొక్క విశాల భాగము. 4) the breadth of a ship bottom, ఓడ అడుగు భాగమున వెడల్పైన భాగము.

**bi'lim'bi,** **(బైలిమ్బి)** *n.* a kind of fruit, బిలిబిలికాయ.

**bi-lin'gual,** **(బైలింగ్వల్)** *adj.* 1) able to speak two languages easily and naturally, రెండు భాషలు తేలికగా మాట్లాడకలిగిన. 2) containing or expressed in two different languages, ద్విభాషాయుత.

**bil'ious,** **(బిలిఅస్)** *a.* 1) pert. to the bile, పిత్త సంబంధమైన, 2) having an excess of bile, పిత్తాధిక్యమైన. 3) bad temperor, దుష్టప్రవృత్తిని కనబరచునట్టి.

***synonyms*** **:** angry, irritable
***antonyms*** **:** calm, composed.

**bilirubin,** **(బిలిరూబిన్)** *n.* a reddish yellow pigment of urine, blood or bile, పసుపు, ఎరుపురంగు కలిగిన మూత్ర, రక్త లేక కాలేయ సంబంధ పదార్థము.

**bilk,** **(బిల్క్)** *vt.* 1) to cheat somebody especially by swindling him or her out of money, ధనము తీసుకొని మోసపుచ్చు. 2) disappoint, నిరుత్సాహ పరచు.

**bill,** ★★★ **(బిల్)** *n.* 1) bird's beak, పక్షి ముక్కు, 2) an account of money due, లెక్కచీటి. 3) cheque, హుండీ. 4) notice, a formed written or printed declaration as a statement of particulars, ప్రకటన కాగితము. 5) proposed law, ఆలోచనకు తేబడిన న్యాయ చట్టము. b. of exchange = హుండి, బరాతము. b. of lading = వారినామా.

**bil'let-doux,** **(బిలెట్‌డాక్స్)** *n.* a love note or short love letter, ప్రేమలేఖ.

**bill'hook,** **(బిల్‌హుక్)** *n.* a wood cutting tool with a wooden handle and a large broad curved blade, పెద్ద వంకర కత్తి.

**bil'liard-room,** **(బిలియర్డ్ రూమ్)** *n.* a room or hall where billiards game is played, దంతపు గుండ్ల ఆట ఆడెడు గది.

**bil'liards,** **(బిలియర్డ్స్)** *n.* an indoor game in which a felt tipped stick is used to hit three coloured balls across a cloth covered table into pockets, దంతపు గుండ్లాట.

**billing,** **(బిలింగ్)** *n.* 1) the order in which the names of performers or acts are listed in a playbill or similar advertisement, ఒక ప్రకటనలో నటులు ప్రదర్శించబోవు ప్రదర్శనల వరుస క్రమము. 2) the position in such a listing, ఇట్టి క్రమములోని వరుస స్థానము. 3) the total amount billed to customers or clients for goods or services, usually within a specified period, ఒక నిర్ణీత కాలములో ఖాతాదారులకు చేసిన సేవల ఖరీదు లేక వస్తువుల ఖర్చుకు సంబంధించిన పూర్తి ఖర్చుల వివరము.

**bil'lings-gate,** **(బిలింగ్స్ గేట్)** *n.* 1) rude or offensive language, బూతుమాటలు. 2) profane or abusive language, అశ్లీలపు మాటలు.

**bil'lion,** **(బిలియన్)** *n.* one thousand million written as one followed by nine zeros or one million millions written as one followed by 12 zeros, లక్షకోట్లు.

**bil'low, (బిలో)** *n.* 1) a great wave or surge of the sea, పెద్దఅల, కెరటము. 2) a wave like mass, అలవంటి ఎక్కువ పదార్థము. *vi.* 3) to swell, వాచు. 4) to rise and roll in large waves or surges, పెద్దగా పెరిగికదలు.

**bil'lowy, (బిలోయీ)** *a.* full of billows, పెద్ద అలలుగల.

**billy club, (బిలీక్లబ్)** a policeman's club, billy, పోలీసుల క్రీడా క్లబ్బు.

**billycock, (బిలీకాక్)** *n.* a derby hat, bowler, ఒక రకమైన టోపీ.

**billy goat, (బిలీగోట్)** a male goat, మగమేక.

**bi-lo'bate, (బైలోబేట్)** *a.* 1) biloc'ular, రెండు తిత్తులుగల. *a.* 2) bilo'dular, ద్విభస్త్రాత్మకమైన. *a.* 3) divided into two lobes, ద్వికణాత్మకమైన.

**bimanual, (బైమాన్యువల్)** *a.* involving the use of both hands, రెండు చేతులు ఉపయోగించవలసిన.

**bi-ma'stism, (బైమాస్టిజ్మ్)** *n.* 1) having two breasts, రెండు స్తనములు కలిగియుండు. 2) the quality of having two breasts, ద్విస్తనత్వము.

**bi-met'allic, (బైమెటాలిక్)** *a.* having two metals as components, రెండు లోహముల సమ్మేళనము గల.

**bi'monthly, (బైమంత్లీ)** *adj* : occurring once in two months or twice in a month, రెండు నెలలకొకసారి వచ్చు లేక నెలకు రెండుసార్లు వచ్చు.

> **NOTE :** *bimonthly, biweekly, biyearly* - ఈ పదాలలో ఉండే అస్పష్టత వలన వీటిని సాధారణంగా ఉపయోగించుట లేదు. రెండు నెలలకొకసారి అనే అర్థంలో *two-monthly* అనే ప్రయోగం కొన్నిచోట్ల వుంది.

**bi-mu'scular, (బైమస్క్యులర్)** *a.* having two muscles, రెండు కండరములు గల.

**bin, ★ (బిన్)** *n.* 1) box, తొట్టి. 2) a large storage container గాదె. eg. for grain or coal,

**binary, (బైనరీ)** *a.* 1) consists of two things or parts, double, రెండు చేరిన. 2) of a system of counting using the two numbers 0 and 1; ద్వి సంఖ్యామానమునకు చెందిన.

**binary coded decimal, (బైనరీ కోడెడ్ డిసిమల్)** a system of coding numbers in binary units used in programming computers, కంప్యూటర్ ప్రోగ్రాములలో ఉపయోగించు ద్విసంఖ్యామానమునకు చెందిన గణన.

**binary compound, (బైనరీ కాంపౌండ్)** (Chemistry.) a compound of two elements, or of an element and a radical, or of two radicals, ద్విసంయోగిక పదార్థము.

**binary digit, (బైనరీ డిజిట్)** either of the digits 0 or 1 used in binary notation, ద్విసంఖ్యామాన అంకె.

**binary fission, (బైనరీ ఫిషన్)** the division or splitting of a cell, especially a protozoan, into two equal parts, ద్వి సంఖ్యాక విభజన.

**bi'nate, (బైనేట్)** *a.* 1) leaves that grew in doubles, ద్వికర్ణికాపత్రము. 2) being double or in couples, రెండుగా ఉన్న, జంటలుగా ఉన్న.

**bi'nd, ★★★ (బైండ్)** *a.* 1) compel, నిర్బంధించు. 2) oblige, బద్ధునిజేయు. 3) to fasten a book together and enclose it in a cover, పుస్తకమునకు అట్టలుకట్టు.

**binder, (బైండర్)** *vt.* a person or a machine that binds especially books, పుస్తకములను కుట్టి అట్టకట్టువాడు.

**bind'ing, ★★ (బైండింగ్)** *n.* 1) tying, కట్టుట. 2) obligation, బాధ్యత. 3) a book cover, పుస్తకమునకు అట్టలువేయుట. -*a.* 4) having the power to demand obedience or fulfilment to a law or of a promise, తప్పని, విధియైన.

**binocle, bin-oc'ular, ★ (బైనాకిల్, బైనాక్యుల(ర్))** *n.* 1) a pair of glasses like short telescopes for both eyes used for looking at distant objects,జోడు దుర్భిణి. 2) suitable for the simultaneous use of both eyes, రెండు కండ్లతో చూచుటకు వీలుగల.

**binom-ial, (బైనామియల్)** *a.* an expression consisting of two numbers, letters etc connected by sign + or – ; రెండు భాగములతో కూడిన.

**binom'inal, (బైనామినల్)** *a.* having or using two names as of genus and spices, రెండు పేర్లుగల.

**bi-nu'clear, (బైన్యూక్లియర్)** *a.* having two nuclei, రెండు కేంద్రములుగల.

**bi'oblast, (బయోబ్లాస్ట్)** *n.* 1) cell having life, a very small complex unit of protoplasm which is an organ of life, biochemist, జీవకణము. *n.* 2) a scientist or an expert in the subject of biochemistry, జీవ రసాయన శాస్త్రజ్ఞుడు. *n.* 3) a science that deals with the chemistry of life process in plants and animals,biodynam'ics, bioche'mistry, జీవధాతుచలన శాస్త్రము. *n.* bioen'ergy, *n.* జీవశక్తి. bi'ogen, *n.* జీవి సంతానము, జీవి నుండి జీవి పుట్టుననే వాదము, జీవి నుండి జీవిపుట్టుట. *a.* bioge'netic,జీవినుండి జీవి పుట్టే.

bioge'nous, *a.* జీవులనాశ్రయించిన. Biog'eny, *n.* జీవి పరిణామ శాస్త్రము. bio-geogr'aphy, *n.* భూమిపైగల జీవుని వర్ణనము. biol'ogy, *n.* జీవశాస్త్రము. biomagnetism, *n.* జీవాకర్షణము, biome'trics, biometry, *n.* జీవుల జనాభామితి. bion, *n.* స్వతంత్రజీవి. Bion'omic, *a.* జీవనియా మకమైన, జీవవృద్ధినియామక మైన. bion'omics, *n.* ఆవరణమును బట్టి జీవుల సంబంధమును కనుగొనే శాస్త్రము. bi'ophyte, *n.* జంత్వాధారౌషధి. biopla'sm, *n.* జీవరసము. bi'oplast; *n.* సంతానోత్పత్తి చేయగల అతిసూక్ష్మ జీవ రస బిందువు, జీవ రసబిందువు, bi-organ, *n.* జీవాంగము. bios, *n.* జీవి bio-scope, *n.* జీవికళతో ఓ చిత్రములను చూపించే యంత్రము.

**bi'og'rapher, (బయోగ్రాఫర్)** *n.* a writer of biography, ఒకని జీవితచరిత్రను వ్రాసినవాడు.

**bi'og'raph'ical, (బయోగ్రఫికల్)** *a.* of or relating to the life history of somebody, ఒకని చరిత్ర సంబంధమైన.

**bi-og'raphy, ★ (బయోగ్రఫి)** *n.* an account of a person's life written by someone else, ఒకని చరిత్రము.

**bi-ol'ogist, ★ (బయాలజిస్ట్)** *n.* somebody who made a deep study of the science of living things, జీవశాస్త్రజ్ఞుడు.

**bi-ology, ★ (బయోలజి)** *n.* the scientific study of living things, జీవశాస్త్రము.

**bi-oscope, (బయోస్కోప్)** *n.* an instrument that projects a motion picture on screen, తెరపై చిత్రపటములు ప్రదర్శించు యంత్రము.

**bi'ostatics, (బయోస్టాటిక్స్)** *n.* 1) biota, జీవితరంగ ధర్మ సంబంధ నిర్ణయ శాస్త్రము. *n.* 2) biot'ic, ఏకప్రదేశములో జీవించి వృద్ధి పొందే జంతువులు (ఓషధులు). *a.* 3) bi-ovu'late, జీవ సంబంధమైన. 4) having two cells, సంబంధమైన ద్విమాతృకణములుగల.

**bi-p'arous, (బైపేరస్)** *a.* one who gives birth to two children in one delivery, కవలపిల్లలను కనునట్టి.

**bipartisan, (బైపార్టిసన్)** *a.* of or supported by two political parties, రెండు రాజకీయ పక్షములకు చెందిన, లేక రెండు రాజకీయ పక్షములు బలపరచుచున్న.

**bipartisanism, (బైపార్టిసానిజ్మ్)** *n.* 1) bipartisan action, condition, or quality, రెండు పక్షములుగల చర్య, స్థితి లేక విధానము. 2) a doctrine or policy of support by two political parties, ద్విరాజకీయ పక్ష విధానము.

**bipartisanship, (బైపార్టిజన్‌షిప్)** *n.* support by two political parties, రెండు రాజకీయ పక్షములు బలపరచుట.

**bi-p'artite, (బైపార్టైట్)** *a.* having two parts, రెండు భాగములుగాగల.

**bi-ped, (బైపెడ్)** *n.* a two legged animal, ద్విపాదజంతువు.

**bi-petalous, (బైపెటలస్)** *a.* 1) having two petals, రెండు దళములుగల. 2) having two hands, రెండు చేతులుగల.

**bi-po'lar, (బైపోలా(ర్))** *a.* 1) having two hands; ద్విభుజీయమైన, 2) of or having two poles - bi-pola'rity, ద్విధ్రువకమైన. *n.* 3) the quality or situation of or involving both of the earth's polar regions, ద్విధ్రువకత్వము.

**biramous, (బైరామస్)** *adj.* having two branches as the appendages of crustaceans, రెండు శాఖలుగల.

**birch, (బిర్చ్)** *n.* a tree common in northern countries with a smooth bark and thin branches, కొండరావిచెట్టువంటి చెట్టు – అశ్వత్థ వృక్షము.

**bird, ★★★ (బర్డ్)** *n.* 1) an animal that has wings, feathers, two legs, and a beak or bill, రెక్కలు, ఈకలు, ముక్కు కలగిన ఒక జంతువు. 2) a bird hunted for sport, game bird, వేటాడబడు పక్షి,




3) shuttlecock, షటిల్‌కాక్ అనే క్రీడ. 4) a person, ఒక వ్యక్తి. 5) a prison sentence, time served in prison, జైలుశిక్ష. 6) the eagle as an insigne of military rank, మిలటరీ హోదాకు తగిన గద్ద. 7) an attractive girl or young woman, ఆకర్షణీయమైన యువతి. 8) the young of any fowl, ఏ పక్షి పిల్ల అయినా. -*vi.* 9) to watch wild birds, పక్షులను పరిశీలించు. 10) act as a bird watcher, పక్షుల అన్వేషకునిగా పనిచేయు. 11) to catch or shoot birds. bird in (the ) hand; పక్షులను పట్టుకొని కాల్చు. 12) of no worth, without value or importance. get the bird, విలువలేని. 13) to be booed or hissed from the stage by the audience, ప్రేక్షకుల నిరాదరణకు గురి అగు.

**bird band, (బర్డ్ బాండ్)** a band put on a bird's leg to identify it for study of its range, పరిశోధక పక్షుల దళం.

**birdbath, (బర్డ్‌బాత్)** *n.* a shallow basin raised off the ground and filled with water for birds to bathe in or drink, పక్షులు నీళ్ళుతాగే పళ్లెం.

**bird'cage, (బర్డ్‌కేజ్)** *n.* a cage with wire or bamboo bars used to keep birds in captivity, పంజరము.

**bird'-catcher,** (బర్డ్ కేచర్) *n.* a person whose profession is to catch birds and sell them, పక్షులను పట్టువాడు.

**bird-fancier,** (బర్డ్‌ఫాన్సీర్) *n.* a person who takes pleasure in breeding birds and feeding them for fancy, పక్షులను పెంచుట యందభిరుచిగల వాడు.

**bird'lime,** (బర్డ్‌లైమ్) *n.* a sticky substance for trapping birds, పక్షులను పట్టుటకు ఉపయోగించు బంక.

**bird's -eye-view,** (బర్డ్స్ ఐ వ్యూ) *n.* 1) a view that is seen from some where very high up, స్థూలదర్శనము, ఉన్నత స్థానము నుండి పక్షివలె చూచుట. 2) an over all impression or summary of something without details, పరాగ్ర వీక్షణము.

**bird's -nest,** (బర్డ్స్ నెస్ట్) *n.* the living place of the birds constructed by them only, పక్షిగూడు.

**bird-of-paradise,** (బర్డ్ ఆఫ్ ప్యారడైజ్) *n.* a bird with bright feathers used in spectacular meeting displays, నందనవనము నందలి పక్షి.

**bi-ros'trate,** (బైరాస్ట్రేట్) *a.* రెండు ముక్కులుగల.

**birth,** ★★★ (బర్త్) *n.* 1) the act or process of being born, పుట్టుక. 2) the event of being born, ఆరంభము. 3) origin, జన్మము. 4) somebody's special or nations' origins, వంశము, జాతి.

**birth control,** (బర్త్ కంట్రోల్) 1) the control of births or of childbearing by deliberate measures to control or prevent conception, జనన నియంత్రణ. 2) contraception, గర్భ నిరోధకము.

**birth-day,** ★★ (బర్త్‌డే) *n.* anniversary of day of birth, పుట్టిన దినము.

**birth'place,** (బర్త్ ప్లేస్) *n.* a place where somebody was born or where something first started, జన్మభూమి.

**bi-saccate,** (బైసాకేట్) *a.* having two sacs or bags, రెండు సంచులుగల.

**bis'cuit,** ★★ (బిస్కట్) *n.* 1) a crisp, unleavened wafer, రొట్టెబిళ్ళ. 2) a small flat cake, బిస్కత్తు.

**bi-sect,** (బైసెక్ట్) *vt.* 1) to split something into two parts, రెండు సమభాగములుగా భాగించు. 2) to cut into two, రెండుగా కోయు.

**bi-sec'tion,** (బైసెక్షన్) *n.* dividing something into two exactly equal parts, రెండు సమభాగములు చేయుట.

**bi-sec'tor,** (బైసెక్టర్) *n.* 1) a thing that bisects, రెండుగా విభజించునది. 2) a straight line or plane that divides itself or another line or plane, into two exactly equal parts, ద్విఖండన రేఖ.

**bisectrix,** (బైసెక్ట్రిక్స్) *n., pl.* bisectrices. a line which bisects the angle of the optic axes in a biaxial crystal, ద్వి అక్ష స్ఫటికములలో, దృశ్య అక్షరములను రెండు సమాన భాగములుగా ఖండించు రేఖ.

**bisegment,** (బైసెగ్మెంట్) *n.* one of the segments of a bisected line or angle, ద్వి ఖండన భాగములలో ఒకటి.

**bisensory,** (బైసెన్సరీ) *a.* affecting two senses, రెండు జ్ఞానేంద్రియములను ప్రభావితముచేయు.

**biserial,** (బైసీరియల్) *a.* 1) arranged in two series, especially in two related series, ద్విక్రమ విధానములో ఏర్పరచిన. 2) of or having to do with two series, ద్విక్రమంలోగల, ద్విక్రమమునకు సంబంధించిన.

**biserrate,** (బైసరేట్) *a.* 1) (Botany.) doubly serrate, రెండు వైపులా రంపం పళ్ళవలె చీలిన. 2) (Zoology.) serrate on both sides, రెండు వైపులా రంపపు పళ్ళవలె గాళ్ళుగల.

**bisetose,** (బైసెటోస్) *a.* (Zoology, Botany.) having two bristles or bristlelike appendages, రెండు నిక్కబొడుచుకున్న కుచ్చులుగల.

**bisexual,** (బైసెక్స్యుఅల్) *a.* 1) of or having to do with both sexes, ద్విలింగాత్మకమైన. 2) combining both male and female organs in one individual animal or plant, hermaphroditic, ఒక మొక్క లేక జంతువులలో స్త్రీ, పురుష రెండు జాతులకు చెందిన అవయవములుగల. 3) attracted to both sexes, రెండు లింగములవారిచే ఆకర్షింపబడు. *-n.* 4) an animal or plant that is bisexual; ద్విలింగాత్మక జంతువు లేక మొక్క. 5) an individual attracted to both sexes, స్త్రీ పురుషులచేత ఆకర్షింపబడు వ్యక్తి. *-adv.* 6) bisexually, ద్విలింగాత్మకముగా.

**bisexuality,** (బైసెక్స్యుయాలిటీ) *n.* bisexual quality or condition, ద్విలింగాత్మకము.

**bish'op,** ★★ (బిషప్) *n.* a senior Christian cleric, especially in the Roman Catholic, Anglican, and Orthodox churches, who is incharge of the spiritual life and administration of a particular region, క్రైస్తవుల యొక్క గురువు.

**bish'opess,** (బిషపెస్) *n.* a female senior Christian cleric, క్రైస్తవుల ఆడగురువు.

**bishop's-weed,** (బిషప్స్‌వీడ్) *n.* a sort of weed, ఓమరపు చెట్టు (వాము).

**bismuth,** (బిస్మత్) *n.* a heavy reddish white crystalline metallic element that breaks easily and is widely used in alloys, బిస్మత్తు అను ధాతువు, తగరమువంటి లోహము.

**bisnaga, (బిస్నాగ)** *n.* 1) a globular, spiny cactus, గుండ్రని నాగజెముడు వంటి ముళ్ళ మొక్క, 2) any one of various thorny barrel cactuses, ముళ్ళతో ఉన్న ఎడారి మొక్కల జాతిలో ఏదైనా ఒకటి.

**bisociation, (బైసోసియేషన్)** *n.* an associating of two unrelated or disparate meanings, arguments, ideas, or the like, especially in literature and art, సాహిత్యము కళలకు చెంది ఒక దానితో ఒకటి సంబంధము లేని అర్థాలు, వాదాలు, భావాలు వంటి వాని కలయిక.

**bi'son, (బైసన్)** *n.* 1) a large hairy animal resembling an ox, కారెనుము, అడవి ఎద్దు, అడవి దున్న.

**bissexti'le, (బైసెక్టైల్)** *n.(a leap year)* designating or of a leap year, denoting the extra day of a leap year, దినాధిక సంవత్సరము.

**bis'toury, (బిస్టూరీ)** *n.* a surgical knife with a narrow blade used to open abscesses or fistulas, శస్త్రము చేయుటకు వైద్యులు ఉపయోగించే కత్తి.

**bistro, (బిస్ట్రో)** *n.pl.*-tros. a small wine shop or restaurant where wine is served, సారాయి అమ్మే చిన్న దుకాణము.

**bi-striate, (బిస్ట్రైయిట్)** *a.* having two opposite lines, రెండు ఎదురుగీతలుగల.

**bi-sulcate, (బైసల్కేట్)** *a.* 1) having two grooves, రెండు గాడుగులుగల. 2) clutch, చీలిన. 3) cloven-footed, చీలిన పాదముగల.

**bit, ★★★ (బిట్)** (1), *n.* 1) a small piece. (SYN), చిన్న ముక్క, 2) fragment, తునక. 3) morsel, చిన్న తునక. 4) portion, భాగము. 5) particle, కొద్దిపాటి. 6) speck, అల్పభాగం. 7) a small amount, కొద్ది పరిమాణం. 8) a short time, కొద్దికాలం. 9) a bit part,small part in a play or motion picture, చలనచిత్రంలోని చిన్నభాగం. 10) a little, slightly, కొద్దిగా. 11) somewhat, ఏదో కొంత. 12) a bit much, excessively inconvenient or inconsiderate, గణింపుకురాని. 13) bit by bit, little by little, కొద్దికొద్దిగా. 14) bits and pieces, stray or small articles, odds and ends. do one's bit, చిన్నచిన్నగా. 15) to do one's share, every bit, తనవంతు వరకు చేయు. 16) entirely, quite. not a bit, పూర్తిగా. 17) not at all, not a bit of it, not at all, not likely, ఏమాత్రం లేని.

**bit, (బిట్)** (2), *v.* the past tense and a past participle of bite.

**bit, (బిట్)** (3), bitted, bitting. *n.* 1) a tool for boring or drilling that fits into a handle called a brace or into an electric drill, ఎలక్ట్రిక్ డ్రిల్లులో వాడు లోహపు ముక్క, 2) the biting or cutting part of a tool, పనిముట్టులో ఖండించు భాగం. 3) anything that curbs or restrains,నిరోధించునది. *vt.* 4) to put a bit in the mouth of (a horse), accustom to the bit, bridle, గుర్రపు నోట్లో కళ్ళెమును ఉంచు. 5) to curb, restrain, ఆపు, నిరోధించు. 6) to be restless or impatient, ఓర్పులేమి అగు. 7) to move ahead or act on one's own, ముందుకుపోయి ఇష్టము వచ్చినట్లు చేయు. 8) to become unmanageable, నియంత్రణ చేయుటకు వీలుకానట్లగు.

**bit, (బిట్)** (4), *n.* the basic unit of information in a digital computing system, expressed in binary notation so as to specify a choice between two possibilities, such as yes or no, off or on, etc, కంప్యూటర్లలో ప్రాథమిక సమాచార భాగము.

**bi-tangent, (బైటాన్జెంట్)** *a.* having two tangents or lives touching a figure, ద్విస్పర్శరేఖకల.

**bitch, (బిచ్)** *n.* 1) a female dog or a female fox, ఆడుకుక్క లేక ఆడునక్క, 2) a whore, a prostitute, వేశ్య.

**bitchery, (బిచరీ)** *n.* 1) bitchy quality, లంజరికము, 2) spitefulness, తనకుతానే హాని కలిగించుకొను గుణము.

**bitchy,** bitchier, bitchiest. spiteful and ill-tempered, హానిచేయు గుణము, చెడు మనస్తత్వముగల.

**bite, ★★ (బైట్)** *vt. & vi.* 1) to hold something tightly, కరచు 2) tear something off or cut something using the teeth, పండ్లతో కొఱుకు. -*n.*the action of taking something between the teeth and tearing it off, కాటు.

**biter, (బైట(ర్))** *n.* one who bites, కఱచువాడు.

**biting, (బైటింగ్)** *a.* 1) having the nature of taking something between the teeth and tearing off, కఱచెడు. 2) cold enough to cause discomfort or pain, చాలా ఎక్కువ చల్లగా ఉన్న.

**bit-no'ben, (బిట్నోబెన్)** *n.* a kind of salt used in preparation of certain medicines, బిడాలవణము.

**bit'ter, ★★(బిట(ర్))** *a.* 1) strong and sharp in taste, resentful, చేదైన. 2) severe, కఠినమైన. 3) painful, నొప్పి కలిగించెడు. 4) sad, దుఃఖకరమైన.
***synonyms*** **:** biting, grievous, sour.
***antonyms*** **:** contented, genial, sweet.

**bit-tern, (బిటన్)** *n.* a wading bird of the heron family similar to herons, తుంపొడియను నొక పక్షి, బూటిమారుపక్షి.

**bit'terness, (బిటర్నెస్)** *n.* 1) the taste of being bitter, చేదు. 2) hatred, పగ. 3) grief, దుఃఖము.

**bit'ters, (బిటర్జ్)** *n.* a slightly alcoholic liquid flavoured with plant extracts and used as a mixture with some cocktails, చేదురసము.

**bitts, (బిట్స్)** *(nav.)* any of the strong deck posts usually in pairs, around which rope or cables are wound and held fast, as in moving, పిల్లోతులు, ఓడపై తాళ్లు వేసి కట్టివేయటానికి ఉంచే చిన్న చిన్న జంతు స్థంబాలు.

**bitu'men,** **(బిటూమెన్)** *n.* a sticky mixture of hydro carbons derived from petroleum and found in substances such as asphalt and tar used for road surfacing, మట్టి తైలము, తారు.

**bi-valency,** **(బైవలెన్సీ)** *n.* 1) bi-valent, ద్విధాకలయిక శక్తి. *a.* 2) the quality or state of being brilliant, ద్వైధాకలయిక శక్తికమైన, రెండింతలు శక్తిగల.

**bi-valve,'** **(బైవాల్వ్)** *n.* consisting of two values, closed with two ventricles, రెండు చిప్పలచేత మూయబడినది.

**biv'ouac,** **(బివూయాక్)** *vi. & n.* 1) a night guard to avoid surprise attack, రాత్రియందు సేన శత్రు భయముచేత మేలుకొని యుండుట. 2) a short stay, usually over night often with minimum equipment, రాత్రిపూట కొద్ది పరికరములతో కాపలాకాయుట.

**bi-zar're,** ★ **(బిజా(ర్))** *a.* amusingly or grotesquely strange or unusal, అద్భుతమగు.

> ***synonyms*** : abnormal, freakish, ridiculous.
> ***antonyms*** : normal, firm, ordered.

**blab,** **(బ్లాబ్)** *vt. & vi.* 1) to talk in indiscreetly about something, వదరు. 2) prattle, వాగు. 3) to give away a secret in an idle chater, వ్యర్థప్రసంగంలో రహస్యములు వెల్లడించు. 4) loose chatter, gossip, వదరుట. 5) a person who blabs, ఊరక వదరు వ్యక్తి.

**blab'ber,** **(బ్లాబర్)** *n.* 1) prattler, వదరుపోతు. 2) a person who talks loudly and incoherently, వ్యర్థ ప్రసంగము చేయు వ్యక్తి.

**black,** ★★★ **(బ్లాక్)** *a.* 1) dark, నల్లని. 2) opposite to white, తెలుపుటకు వ్యతిరేకమైన. 3) totally without light, కాంతిలేని. 4) incomplete darkness, పూర్తి చీకటిలో. 5) without cream, milk etc. (said of coffee), మీగడపాలులేని (కాఫీ), –*n.* 6) dark colour, నలుపు. 7) negro, నల్లనివాడు, సిద్ధి. –*vt.* 8) to make something black or cover something in black, నలుపుచేయు.

**blackamoor,** ★ **(బ్లాక్‌మూర్)** *n.* a dark skinned person, a highly offensive term used for person or somebody with black skin, నీగ్రో అనెడు ఆఫ్రికా దేశస్థుడు.

**black-board,** ★ **(బ్లాక్‌బోర్డ్)** *n.* a board of either a dark colour or white that is written on with contrasting chalk used especially in class rooms, లెక్కలు మొ. వ్రాయు నల్లరంగు వేసిన పలక.

**black'cap,** **(బ్లాక్ క్యాప్)** *n.* a small brown grey song bird, ఒకజాతి కంపపిట్ట.

**black'en,** **(బ్లాకెన్)** *vt.* make black, నలుపుచేయు, -*vi.* become black, నల్లబడు.

**black'guard,** **(బ్లాక్ గార్డ్)** *n.* 1) a wicked man, దుర్మార్గుడు. 2) scoundrel, దుష్టుడు.

**black'guardism,** **(బ్లాక్‌గార్డిజ్మ్)** *n.* wickedness, దుర్మార్గము.

**black'hole',** **(బ్లాక్ హోల్)** *n.* a most uncomfortably overcrowded place, చీకటి గది.

**black'ish,** **(బ్లాకిష్)** *a.* slightly black, కొంచెము నల్లని.

**black-lettered,** **(బ్లాక్ లెటర్డ్)** *a.* printed in black letter, నల్లని అక్షరముతో ముద్రించిన.

**blacklist,** **(బ్లాక్ లిస్ట్)** *n.* 1) a list of persons, corporations, or groups who are believed to deserve punishment, blame, or suspicion, అర్హత కోల్పోయినవారి పట్టీ. - *vt.* 2) to put on a blacklist, అర్హత కోల్పోయినవారిని పట్టీలో చేర్చు.

**blackly,** **(బ్లాకీ)** *a.* 1) dismally, ఘోరంగా. 2) gloomily, విచారంగా. 3) angrily, కోపముతో. 4) sullenly, చిరచిరతో. 5) evilly, చెడుగా. 6) wickedly, దుర్మార్గముగా.

**black magic,** **(బ్లాక్ మ్యాజిక్)** 1) magic performed with the aid of evil spirits, క్షుద్ర దేవతోపాసన. 2) sorcery, మాయాజాలం. 3) witchcraft, క్షుద్ర దేవతల ఆరాధన.

**black-mail,** ★ **(బ్లాక్ మెయిల్)** *n.* the act of forcing somebody to pay money or do something by threatening to reveal shameful or incriminating facts about him or her, రహస్యములను బయట పెట్టెదనని బెదిరించి వసూలు చేయుట.

**black mark,** **(బ్లాక్ మార్క్)** *n.* an unfavourable item in one's record, ఒకని రికార్డులలో చెడుగా నమోదు చేయబడిన విషయము.

**black'ness,** **(బ్లాక్‌నెస్)** *n.* the quality of being black, నలుపు, నలుపుదనము.

**black money,** **(బ్లాక్ మనీ)** *n.* income especially from illegal activities, not reported to the government so as to avoid paying taxes on it, నల్లధనం.

**black'smith,** **(బ్లాక్ స్మిత్)** *n.* iron-smith, somebody whose job is making and repairing iron and metal objects, కమ్మరివాడు.

**black-wood,** **(బ్లాక్ ఉడ్)** *n.* a tree having very strong wood used for furniture manufacture, విఱుగుడుమ్రాను.

**bladder,** **(బ్లాడ(ర్))** *n.* an organ or other body part for storing a liquid or gas especially the sac that stores urine, మూత్రాశయము.

**bladdery,** **(బ్లాడరీ)** *a.* 1) thin, inflated, and hollow, పలుచగా ఉండి, ఉబ్బి, లోపల ఖాళీగా ఉన్న, 2) having bladders, బుడగలవంటి ఏర్పాట్లు గల.

**blade,** ★★ **(బ్లేడ్)** *n.* 1) the leaf of a plant especially of grass, గడ్డి మొ. వాని పోచ. 2) leaf, ఆకు. 3) the blade of a sword or a razor, కత్తి, కత్తియంచు. 4) the oar of a boat, పడవ తెడ్డు. 5) the flat sharp edged cutting part of a tool or weapon or anyother thing, దేనికైనా చివరనుండు వెడల్పైన భాగము.

**blain, (బ్లెయిన్)** *n.* 1) an inflamed sore or swelling, చీము కురుపు. 2) a blister, బొబ్బ.

**blam'able, (బ్లేమబుల్)** *a.* censurable, a person worth of considering responsible for something wrong or unfortunate that has happened, నిందింపదగిన.

**blame,** ★ ★★ **(బ్లేమ్)** *n.* responsibility for something bad, నింద. *-vt.* 2) censure, నిందమోపు. 3) to consider someone or something responsible for something bad, నేరము మోపు.

**blame'less, (బ్లేమ్‌లెస్)** *a.* free from guilt or blame, తప్పులేని.

**blame-worthy, (బ్లేమ్‌వర్ధీ)** *a.* deserving blame or disapproval, నిందార్హమైన.

**blan'card, (బ్లేన్ కార్డ్)** ***n.*** a variety of cloth made of coarse linen, ఒక జాతి నారబట్ట.

**blanch, (బ్లాన్చ్)** *vt.* 1) to make a plant or plant product colourless, తెలుపుచేయు. 2) to become white or pale with fear, cold etc, భయముతో పాలిపోవు. *–vi.* 3) to became white or pale, తెల్లపడు.

**bland, (బ్లాండ్)** *a.* 1) pleasant and smooth in manner, శాంతమైన. 2) soft, gentle, మృదువైన. 3) showing no strong feelings or opinions for other noticeable qualities, ఎట్టి బలమైన భావములు చూపని.

**blan'dish, (బ్లాండిష్)** *vt.* 1) to flatter or coax in persuading, cajole, తియ్యని మాటచేత సంతోషింప జేయు. 2) to persuade or influence a person to do something wrong, చెడు చేయవలెనని ఒక వ్యక్తిని ప్రభావితము చేయు.

**blan'dishment, (బ్లాండిష్‌మెంట్)** *n.* 1) allurement, తియ్యనిమాటలు. 2) flattery, లాలన. 3) cajolery, బుజ్జగింపు. 4) intended to persuade or influence a person to do something wrong, తప్పు చేయవలసినదిగాక కమ్మని మాటలతో ప్రేరేపించు.

**blank,** ★★**(బ్లాంక్)** *a.* 1) empty, వట్టి. 2) containing no writing, వ్రాతలేని. 3) having no knowledge or understanding, ఏ విధమైన జ్ఞానం, అవగాహన లేని. *–n.* 4) empty or expression less, వ్రాయక విడిచిన స్థలము.

***synonyms*** **:** confounded, dull, unfilled.
***antonyms*** **:** full, active.

**blan'ket, (బ్లాంకెట్)** *n.* 1) a large piece of cloth used for warmth as a bed cover or a covering for animals, కంబళి. 2) anything used as or resembling a blanket, దుప్పటి. 3) a thick usually woollen covering used especially on beds, బనాతు.

**blanketing, (బ్లాంకెటింగ్)** *n.* material for blankets, కంబళిత వస్త్రాలు.

**blank verse, (బ్లాంక్ వర్స్)** 1) unrhymed poetry having five iambic feet in each line,అంత్యప్రాసలేని ఒక ఆంగ్ల ఛందము. 2) any unrhymed verse, అంత్యప్రాసలేని ఆంగ్ల పద్యము ఏదైనా.

**blare, (బ్లేర్)** *n.* loud and unpleasant sound of a musical instrument, బాకాయొక్క కర్ణకఠోర ధ్వని.

**blar'ney, (బ్లానీ)** *n.* pleasant talk intended to persuade or deceive, బుజ్జగింపుమాట, మాయమాట.

**blas-pheme, (బ్లాస్ఫీమ్)** *vt.* 1) speak of with irreverence, దైవదూషణ చేయు, 2) disrespectful or bad language about God or holy things, భగవంతుని గురించి అగౌరకరముగా. నిందాపూర్వకముగా మాట్లాడుట.

***synonyms*** **:** abuse, desecrate, outrage.
***antonyms*** **:** flatter, revere.

**blass-phem'er, (బ్లాస్ఫెమర్)** *n.* a person who commits to disrespect or uses bad language about God or holy things, దైవదూషణచేయువాడు.

**blas-phem'ious, (బ్లాస్ఫెమియస్)** *a.* 1) irreverent, భక్తి విహీనమైన. 2) of or belonging to blasphemy, దైవదూషకరమైన.

**blas'phemy, (బ్లాస్ఫెమీ)** *n.* 1) impious speech, అపవిత్ర భాషణము. 2) disrespectful or bad language about God or holy things, దైవదూషణ.

**blast,** ★ **(బ్లాస్ట్)** *n.* 1) a strong, sudden rush of wind or air, బలంగా వీచిన గాలితెర. 2) the blowing of a trumpet, horn, or whistle, బాజా, ఈల మొదలగునవి పెద్దగా శబ్దము అగునట్లు మ్రోగించుట. 3) the sound made by blowing a trumpet, horn, or whistle, బాజా ఈల మొదలగువాని పెద్ద ధ్వని. 4) a strong current of air used in smelting, especially iron, ఇనుము ఉత్పత్తి చేయునప్పుడు గాలి కొలిమిలోనికి పంపుగాలి ప్రవాహము. 5) a stream of air forced from the mouth, a bellows, or a nozzle, సన్నని చిల్లు లేక కొలిమి తిత్తి నుండి పంపుగాలి. 6) a charge of dynamite, gunpowder, or other explosive that blows up rocks, earth, or minerals, ప్రేలుడు. పదార్థములతో సృష్టించిన ప్రేలుడు, a blasting; explosion. (SYN) detonation, ప్రేలుడు 7) the wave of high-pressure air that spreads

out from an explosion, ప్రేలుడు నుంచి అధిక పీడనముతో వచ్చు తరంగములు. 8) a cause of witherering, blight, or ruin, పాలిపోవుట, శిథిల మగుటకు కారణము. *vt.* 9) to blow up (rocks, earth, or minerals) with dynamite, gunpowder or other explosive, పేల్చివేయు. 10) to cause to wither; blight, destroy, (SYN) shrivel, ruin, ఎండిపోవునట్లు చేయుట. 11) to force air into or against, ఒక దానిలోకి గాలిని పంపు. 12) to blow (a trumpet, horn, or whistle), బాజాను మ్రోగించు. 13) to criticize severely, denounce, తీవ్రముగా విమర్శించు. - *vi.* 14) to blow up rocks or earth with dynamite, gunpowder, or some other explosive, డైనమైటు వంటి వానితో రాళ్లు, మట్టి మొదలైనవానిని ప్రేల్చి వేయు. (Slang.) 15) to get out, go away, scram. in blast, వెళ్ళిపోవుట. 16) *n.* blaster, పేల్చునది.

**blast area, (బ్లాస్ట్ ఏరియా)** the area within which casualties are to be expected and immediate damage is suffered due to the force of an explosion, ప్రేలుడు జరుగు స్థలము.

**blasted, (బ్లాస్టిడ్)** *a.* 1) belonging to that which is blasted or blown off, ధ్వంసమైపోయిన, 2) withered, వాడిపోయిన, ఎండిపోయిన.

**blast off, (బ్లాస్ట్ ఆఫ్)** *n.* the launching of a rocket, missile, space craft etc, రాకెట్‌ను ఆకాశములోనికి పంపుట.

**blat, (బ్లాట్)** *vt.* 1) to cry as a calf, ఆవు దూడవలె అరచు. 2) to blat as a sheep, గొఱ్ఱెవలె 'బా' అను. 3) give forth a harsh sound, పెద్దగా అరచు. 4) talk loudly and senseless or indiscreetly, అర్థం పర్థం లేకుండా వాగు.

**blatant, (బ్లెటెన్ట్)** *a.* excessively noisy, సందడియైన, మొఱిగే.

***synonyms*** **:** arrant, glaring, sheer.
***antonyms*** **:** covered, hidden, mitigated.

**blather, (బ్లాదర్)** *n.* 1) voluble foolish talk, మూర్ఖ ప్రసంగము. -*vi.* 2) to speak foolishly, తెలివితక్కువగా మాట్లాడు.

**blaze, ★ (బ్లేజ్)** *n.* 1) bright flame, మంట. 2) a white spot on the face of a horse, cow, ఆవు, గుఱ్ఱములు ముఖముపై ఉండు తెల్లని మచ్చ. 3) a mark made on a tree as by removing a piece of the bark, చెట్టు బెరడును తొలగించి గుర్తుగా ఏర్పరచుట. –*vi.* to burn with a bright flame, మండు, వెలుగు.

**blazer, (బ్లేజ(ర్))** *n.* 1) that which blazes, ప్రకాశించునది. 2) a bright coloured jacket or short coat worn by members of a school, గాఢమైన రంగుగల చొక్కా.

**bla'zon, (బ్లెజాన్)** *vt.* 1) to announce something widely or ostentatiously, బహిరంగపఱచు, వర్ణించు. *n.* 2) a coat of arms; heraldic shield, emblem or banner, వంశ సంబంధమైన డాలు, ముద్ర, బిరుదాదళి లేక పతాక వాటి వర్ణన. 3) showy display, ఆడంబర ప్రదర్శన.

**bleach, (బ్లీచ్)** *vt.* 1) whiten, తెలుపుచేయు. 2) to make something whiter or tighter or become tighter or whiter, (బట్టలు) చలువ చేయు. -*n.* any substance for bleaching, తెలుపు చేయు పదార్థము.

**bleachers, (బ్లీచర్స్)** a section of cheaper seats, usually bare benches in times without a roof; ప్రదర్శనలు జరుగుచోట వేయు చౌకరకపు ఆసన ఏర్పాట్లు.

**bleak, ★ (బ్లీక్)** *a.* 1) cold and cutting, మిక్కిలి చలిగానున్న. 2) exposed to wind and cold, చలికి గాలికి ఆపులేక వున్న. 3) without hope or success or improvement, నిరాశ పరచెడి.

***synonyms*** **:** barren, cold, discouraging.
***antonyms*** **:** cheerful, congenial, fertile.

**bleakness, (బ్లీక్‌నెస్)** *n.* 1) coldness, చల్లన. 2) disappointment and hopelessness, నిస్పృహ నిరాశలు.

**blear, (బ్లీర్)** *a.* 1) watery, rheumy, పుసికట్టిన (కన్ను), 2) made dim by tears, mucus etc. said of eyes, మసకగా నున్న (కన్ను). 3) not seeing clearly owing to mistiness or blurring, స్పష్టముగా చూడలేని.

**blear-eyed, (బ్లియర్ఐడ్)** *a.* 1) having beary eyes, కలగిన కండ్లుగల. 2) seeing unclearly especially because of an eye disease, సరిగా కనిపించని కండ్లుగల.

**bleat', (బ్లీట్)** *n.* 1) the wavering cry of a sheep, goat or a calf, మేక అఱపు. *vi.* 2) to make the wavering cry of a sheep or a goat, అఱచు.

**bleat'ing, (బ్లీటింగ్)** *n.* the wavering cry of a goat or a sheep, మేక అఱపు.

**bleb, (బ్లెబ్)** *n.* 1) like an air bubble as in water or glass, నీటి బుగ్గవలె తవతవలాడు. 2) a small swelling under the skin, పొక్కు.

**bled, (బ్లెడ్)** *p.t. & p.p.* of bleed, to loose blood from the body through a wound or because of illness, రక్తము స్రవించు.

**bleed, ★ (బ్లీడ్)** *vi.* 1) emit blood, నెత్తురుకాఱు. –*vt.* 2) draw blood from, నెత్తురు తీయు. 3) to take blood from a person, ఒక వ్యక్తి నుండి రక్తము తీసుకొను.

**bleed'ing, (బ్లీడింగ్)** *n.* the flow of blood or release of blood, రక్తస్రావము.

**bleeding heart,** (బ్లీడింగ్ హార్ట్) a person given to insincere, exaggerated, or professional display of pity, sorrow, or sympathy, నిస్పృహతో కూడిన హృదయము గల వ్యక్తి.

**blem'ish,** (బ్లెమిష్) *n.* 1) a mark of imperfection that spoils the appearance of something, spot, stain, కళంకము. 2) defect, లోపము.

**blench,** (బ్లెన్చ్) *vi.* to move back or away in fear, జంకు, సంకోచించు.

**blend,** (బ్లెండ్) *vi.* 1) to mix or mingle so as to produce a desired flavour, కలుపు. 2) to mix or fuse thoroughly so that the parts merge, మిశ్రమముచేయు. -*vi.* 3) mix, కలియు. 4) to mix different substances together, కలుపు.

**bless,** ★ (బ్లెస్) *vt.* 1) to ask divine favour for, దీవించు. 2) wish or pray for the happiness of, ఆశీర్వదించు.

***synonyms*** : anoint, endow, sanetify.

***antonyms*** : condemn, curse, desecrate.

**bless'ed,** (బ్లెస్డ్) *a.* 1) holy, శుభమైన. 2) secred, పావనమైన. 3) consecrated, used to add emphasis in an expression of hoping joy, made hallowed, holy, ధన్యుడైన. 3) enjoying bliss, పరమానంద మనుభవించెడు.

**bless'ing,** ★ (బ్లెసింగ్) *n.* 1) the act or prayer of one who blesses, దీవెన. 2) in vocations or benediction approval of good wishes, ఆశీర్వాదము.

**blest,** (బ్లెస్ట్) = **blessed.** (p.p. of bless)

**blew,** (బ్లూ) *p.t.* of blow.

**blewits,** (బ్లూవిట్స్) *n.* an edible, bluish-purple mushroom, తినటానికి వీలైన నీలపు ఎఱుపురంగుతో ఉండు పుట్టకొక్కు.

**blight,** (బ్లైట్) *n.* 1) decay, నాశము. 2) distructive force, injury, పాడు. 3) any of several plant diseases as rust mildew or smut, మొక్కలను ఆశించే ఒక పీడ. -*vt.* 4) blast, to spoil or damage something severely, నాశము చేయు. 5) to disappoint or frustrate, నిరాశపరచు. *vi.* 6) to suffer blight,అనుభవించు.

**blighted,** (బ్లైటెడ్) *a.* 1) spoiled, చెడిపోయిన. 2) destroyed, నాశనమైన.

**blind,** ★ (బ్లైండ్) *a.* 1) sightless, గ్రుడ్డి. 2) thoughtless, వివేకహీనమైన. 3) a narrow lane for which the would be no exit on the other side, అటువైపు పోను మార్గంలేని (సందు). 4) a (wall) without a door or windows, ద్వారమును కిటికీలును లేని (గోడ). -*vt.* deprive of sight, గ్రుడ్డిగాచేయు. -*n.* 5) a curtain, తెఱ. 6) a door of thin wood, screen, ఆకుతెక్కల తలుపు.

***synonyms*** : dark, ignorant, unaware.

***antonyms*** : aware, clear, sighted.

**blind'fold',** (బ్లైండ్ ఫోల్డ్) *vt.* 1) bandage the eyes of, కండ్లుమూయు. -*a.* 2) with the eyes covered, కండ్లకు గంతకట్టిన.

**blind'ly,** (బ్లైండ్లీ) *adv.* unable to see permanently or temporarily, గ్రుడ్డితనముగా.

**blind'man's-buff',** (బ్లైండ్మన్స్ బఫ్) *n.* a children's game in which one player is blind folded and had to catch and identify other players, దాగుడుమూతలాట.

**blind'ness,** (బ్లైండ్నెస్) *n.* the quality that obscures or prevents sight, గ్రుడ్డితనము.

**blink,** (బ్లింక్) *vi.* to close and reopen with eyes rapidly, మిణకరించు.

**blink'ard,** (బ్లింకార్డ్) *n.* a person who closes and reopens with eyes, మిణకరించువాడు.

**blinker',** (బ్లింకర్) *n.* a pair of flaps attached to a horse's bridle. One beside each eye to keep the horse from looking anywhere, గుఱ్ఱము యొక్క కండ్లకు కట్టెడు గంత.

**blinkered,** (బ్లింక(ర్)) *a.* 1) having a restricted outlook, చూపు నిరోధించిన. 2) narrow - minded, సంకుచిత మనస్తత్వము గల.

**blinking,** (బ్లింకింగ్) *a.* 1) that blinks, మిణకరించునది. 2) confounded, భంగపరచిన. *adv.* 3) blinkingly, మిణకరించుచు.

**blip,** (బ్లిప్) *n* : 1. a minor error, చిన్న తప్పు లేక పొరపాటు, 2. a quick popping sound, తపతపమని బొట్లుగా పడు శబ్దము.

**bliss,** (బ్లిస్) *n.* perfect untroubled happiness,' బ్రహ్మానందము.

***synonyms*** : blessedness, heaven, joy.

***antonyms*** : damnation, misery.

**bliss'ful,** (బ్లిస్ఫుల్) *a.* happy. perfectly happy and joyful, పరమానందకరమైన.

**bliss'ness,** (బ్లిస్నెస్) *n.* a perfect happiness, బ్రహ్మానందము.

**blis'ter,** (బ్లిస్టర్) *n.* 1) a raised patch of skin, పొక్కు. 2) a medicine used to apply for the blister, పొక్కుమందు. –*vt.* 3) a painful swelling on the skin containing fluid (serum), పొక్కునట్లు చేయు.

**blithe, blithe'some,** (బ్లైది, బ్లైదిసమ్) *a.* happy, cheerful and carefree, glad, ఉల్లాసముగల, సంతోషముగల.

***synonyms*** : carefree, happy, merry.

***antonyms*** : morose, worried.

**bliz'zard,** (బ్లిజర్డ్) *n.* a severe snow storm with strong winds and poor visibility- హిమవృష్టి.


blizzard

**bloat,** (బ్లోట్) *vt.* 1) cause to swell, ఉబ్బించు. –*vi.* 2) swell, ఉబ్బు.

**bloat'ed,** (బ్లోటెడ్) *a.* 1) swollen, ఉబ్బిన. 2) swell to become swollen or to make something do this, వాచిన.

**blob',** (బ్లాబ్) *n.* 1) a drop or small lump of thick, viscous substance something coloured of vague or indefinite form, ద్రవబిందువు. 2) a small spot or splash of colour, రంగు ముద్ద, రంగుమచ్చ.

**blob'ber, lipped,** (బ్లాబర్, లిప్డ్) *a.* 1) having thick and big lips, తుట్టపెదవులుగల. 2) having very thick and protruded lips, దళసరిగా ఉండి ముందుకు తోసుకొనివచ్చిన పెదవులుగల.

**block,** ★★★ (బ్లాక్) *n.* 1) a log, మొద్దు. 2) a, solid and bulky piece,దుక్క 3) obstruction, అడ్డము. –*vt.* obstruct, అడ్డమువేయు.

**block-ade',** (బ్లాకేడ్) *n.* 1) siege, ముట్టడి. 2) prevention of access, అడ్డగింపు. –*vt.* 3) besiege, ముట్టడించు. 4) to stop and prevent access, అడ్డగించు.

**block'age,** (బ్లాకేజ్) *n.* something that obstructs movement through a pipe or channel, అడ్డము వేయుట.

**block-head,** (బ్లాక్ హెడ్) *n.* 1) a dolt, మొద్దువాడు. 2) stupid person, జడుడు. 3) a person regarded as very unintelligent, మందమతి.

**block'ish,** (బ్లాకిష్) *a.* stupid, మందమతియైన.

**blockship,** (బ్లాక్షిప్) *n.* a ship used to block a harbor, canal, or other waterway, జలమార్గమును అడ్డగించుటకు ఉపయోగబడు ఓడ.

**block tin,** (బ్లాక్‌టిన్) commercial tin cast into molds, అచ్చులుగా పోసిన వ్యాపార తగరపు లోహం.

**blocky,** (బ్లాకి) *a*, blockier, blockiest. 1) like a block, దుంగవలె. 2) chunky, solid, మొద్దువలె. 3) having patches of light and shade, నలుపు తెలుపు చారలుగల. -*adv.* 4) blockily, ఏకరీతిగా. -*n.* 5) blockiness, ఏకరీతి విధానము.

**bloke,** ★★ (బ్లవుక్) *n.* 1) man, మనుష్యుడు. 2) fellow, వ్యక్తి.

**blonde,** ★★(బ్లండ్) *a.* 1) fair, సొగసైన. a beautiful woman with pale or yellow coloured hair. 2) బంగారపు వర్ణం జుట్టు గల అందమైన యువతి.

**blood,** ★★★ (బ్లడ్) *n.* 1) the liquid in the veins, arteries, and capillaries of vertebrates, the red liquid that flows from a cut, జీవుల శరీరములో ప్రవహించు ద్రవము. 2) relationship by descent from a common ancestor, family, parentage, రక్త సంబంధము. 3) descent. (SYN) పుట్టుక. 4) race, వంశము. 5) high lineage, especially royal lineage, ఉన్నత వంశము. 6) a man of dash and spirit. (SYN) rake, dandy, గొప్ప వ్యక్తి. 7) bloodshed, రక్తపాతము.

**blood-and-guts,** (బ్లడ్–అండ్–గట్స్) *a.* 1) sarage, అనాగరికమైన. 2) a ruthless, జాలి, కనికరములేని. 3) lurid, భయంకరమైన, ప్రకోపించిన.

**blood and iron,** (బ్లడ్ అండ్ ఐరన్) military force as distinguished from diplomacy, సైనిక శక్తి.

**blood brother,** (బ్లడ్ బ్రదర్) 1) a brother by birth; real brother, సొంత సోదరుడు. 2) a person who goes through a ceremony of mixing some of his blood with another person's, తన రక్తాన్ని వేరొకరి రక్తంతో కలిపే మతపరతంతులో పాల్గొనే వ్యక్తి.

**blood cancer,** (బ్లడ్ క్యాన్సర్) = leukemia, నెత్తుటి క్యాన్సర్ జబ్బు

**blood cell,** (బ్లడ్‌సెల్) a corpuscle or a platelet contained in blood, రక్త కణము.

**blood count,** (బ్లడ్ కౌంట్) a count of the number of red and white blood cells and the amount of hemoglobin in a sample of a person's blood to see if it is normal, రక్త గణన.

**bloodcurdling,** (బ్లడ్‌కర్డలింగ్) *a.* terrifying; horrible; రక్తం గడ్డ కట్టేంత భయంకరమైన.

**blood group,** (బ్లడ్ గ్రూప్) anyone of the groups into which human blood may be divided; రక్తపు వర్గము.

**blood'guilty,** (బ్లడ్ గిల్టీ) *a.* murdered, హత్యచేసిన.

**blood heat,** (బ్లడ్‌హీట్) the normal temperature at which the blood keeps the human body, 98.6 degrees Fahrenheit, శరీర సాధారణ ఉష్ణోగ్రత.

**blood-hound,** (బ్లడ్ హౌండ్) *n.* a large powerful dog with drooping ears formerly used for tracking, ఒకజాతి వేటకుక్క.

**blood'red,** (బ్లడ్ రెడ్) *a.* deep vivid red in colour, like blood, నెత్తురువలె ఎఱ్ఱని.

**blood-shed,** (బ్లడ్ షెడ్) *n.* 1) slaughter, ప్రాణనష్టము, 2) activities resulting in killings or injuries, రక్తపాత చర్యలు.

**blood'suck'er,** (బ్లడ్ సకర్) *n.* 1) a parasite that sucks blood from its host, జలగ మొదలైన నెత్తురు పీల్చెడి జంతుజాతి, తొండ. 2) somebody who exploits somebody else, పీడించువాడు.

**blood'thirsty,** (బ్లడ్‌థర్స్టీ) *a.* 1) thirsting for blood, క్రూరమైన. 2) eager to take part in or witness violence and blood shed, రక్తదాహముగల.

**blood'vessel,** (బ్లడ్ వెసల్) *n.* any of the arteries, viens, or capillaries through which blood flows, రక్తనాళము.

**blood'y,** (బ్లడీ) *a.* 1) resembling or stained with blood, రక్తమువంటి, రక్తమయమైన. 2) cruel, క్రూరమైన.

**bloom,** (బ్లూమ్) *n.* 1) flower, పువ్వు. 2) opening, వికసించుట, -*vi.* 3) flower, బాల్యము. పూచు. 4) open, వికసించు.

**bloom'ing,** **(బ్లూమింగ్)** *a.* flourishing and in exceptionally good health or condition, నవయౌవనముగల.

**bloom'y,** **(బ్లూమి)** *a.* 1) blossomed, వికసించిన. 2) full of flowers, mass of flowers appearing on a tree or bush, పువ్వులుగల.

**blos'som,** **(బ్లాసమ్)** *n.* 1) flower, పువ్వు. –*vi.* to open into flower, పూచు, వికసించు.

***synonyms*** **:** bloom, develop, prosper.
***antonyms*** **:** die, dry, wither.

**blossomy,** **(బ్లాసమి)** *a.* of or relating to flowers, పుష్ప సంబంధమైన.

**blot,** **(బ్లాట్)** *vt.* 1) score out, తుడుపుపెట్టు. 2) to soak up liquid from the surface of something using absorbent material, ఒక వస్తువు మీద నుండి ద్రవమును తొలగించు. 3) stain, సిరా ఆరునట్లు ఒత్తుడు కాగితముతో ఒత్తు. -*v.* 4) to bring dishonour on somebody's reputation,అపకీర్తి తెచ్చు. -*n.* 5) scoring out, తుడుపు. 6) spot, మచ్చ. 7) reproach, కళంకము, అపకీర్తి.

***synonyms*** **:** defect, disfigure, disgrace.
***antonyms*** **:** merit, decorate.

**blotch,** **(బ్లాచ్)** *n.* 1) any large blot or stain, చెమటకాయ. 2) a discoloured patch or blemish on the skin, మచ్చ. 3) an irregularly shaped spot or mark, గుర్తు.

**blot'ting-paper,** **(బ్లాట్టింగ్ పేపర్)** *n.* soft paper, used for soaking up ink from paper, ఒత్తుడు కాగితము.

**blouse',** ★ **(బ్లౌజ్)** *n.* 1) a women's fitting shirt, స్త్రీలు ధరించెడు రవిక. 2) workman's smock, కార్మికుడు బిగుతుగా ధరించు చొక్కా.

**blow,** ★★★ **(బ్లో)** *n.* 1) stroke, దెబ్బ. 2) calamity, ఆపద. –*vi.* 3) to move with some force, (గాలి) blossom, వీచు. 4) to send for the air by mouth, వికసించు. –*vt.* 5) to sendout break and make driven, ఊదు. 6) to burst or explode, ఊదు, ఊది యెగరగొట్టు. 7) electric blowers = మందుగుండు కాల్చి పగులగొట్టు. 8) Foot blowers = విద్యుచ్ఛక్తివలన పనిచేయు కొలిమి తిత్తులు. 9) table blowers = మేజాపై పనిచేయు కొలిమితిత్తులు.

> **NOTE :** *Blow, stroke* పదాలకు అర్థంలో పెద్దగా తేడా లేకపోయినా ఈ క్రింది భేదం గమనించాలి. *Blow* emphasises force, violence and heaviness (eg : *a blow on the head*) *stroke* emphasises sharpness, precision and unexpectedness. (eg : *a heart stroke, a stroke of misfortune etc.*)

**blub'ber,** **(బ్లబ్బ(ర్))** *vi.* to weep with a loud sound, మిక్కిలి యేడ్చు, loudly and unattractive manner, to sob in a, ఎక్కిళ్ళతో ఏడ్చు. to say something while sobbing, ఏడ్చుచు చెప్పు. *n.* the fat of the whale and the other sea mammals, తిమింగలపు కొవ్వు.

**blud'geon,** **(బ్లడ్జెన్)** *n.* a short stout club used as a weapon. - *vt.*, దుడ్డుకఱ్ఱ. to strike with or as with a bludgeon, దుడ్డుకఱ్రతో కొట్టు. to bully or force, బల ప్రయోగముచేయు.

**bludger,** **(బ్లడ్జెర్)** *n.* an idle or good-for-nothing person, పరమ పనికిమాలినవాడు.

**blue,** ★★★ **(బ్లూ)** *a.* Having the colour of the sky on a cloudless day, or any similar shade -*n.*., నీలమైన. azure, నీల వర్ణము.

**blue'stone, blue'-vit'riol,** **(బ్లూ స్టోన్, బ్లూవిట్రియల్)** *n.* copper sulphate, మైలుతుత్తము.

**blue tongue,** **(బ్లూటన్గ్)** a virus disease of sheep, somewhat similar to foot-and-mouth disease, నీలి నాలుక, గొఱ్ఱెలకు వచ్చు ఒక జబ్బు.

**blue vitriol,** **(బ్లూ విట్రియల్)** a poisonous, blue, crystalline compound of copper and sulphuric acid, used in dyeing and printing, మైలుతుత్తము.

**blue wavey,** **(బ్లూవేవీ)** = blue goose, నీలపు బాతు.

**blueweed,** **(బ్లూవీడ్)** *n.* a prickly weed of the borage family, having showy, blue flowers, నీలపుపూలు పూచే ముండ్ల మొక్క.

**blue whale,** **(బ్లూ వేల్)** a blue-gray whale with yellowish underparts, sometimes growing to over 95 feet in length; sulphur-bottom, నీలి తిమింగలము.

**blue-winged teal,** **(బ్లూవింగ్డ్ టీల్)** a small, wild, North American duck having patches of dull-blue feathers on the wings, నీలపు రెక్కల బాతు.

**bluff,** **(బ్లఫ్)** *a.* rough, మోటైన. blunt but kind in manner, కఠినంగా ఉన్న, దయగల స్వభావంగల.

**blu'ish,** **(బ్లూయిష్)** *a.* somewhat blue, of a colour that is near to blue or contains some blue, కొంచెము నీలమైన.

**blun'der,** **(బ్లండ(ర్))** *n.*a serious or embarassing mistake usually the result of carelessness or ignorance —*vi*, పొరపాటు. act in a confused way, make a mistake, పొరపాటుపడు.

***synonyms*** **:** bungle, fumble, misjudge.
***antonyms*** **:** put right, steady.

✦ **'తప్పు లేక పొరపాటు' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

*1. blunder* : a serious or embarrassing mistake usually the result of carelessness or igno - rance, నిర్లక్ష్యం లేదా అజ్ఞానం కారణంగా తీవ్రమైన పొరపాటు జరిగిందని చెప్పడానికి 'blunder' అనే పదాన్ని ఉపయోగిస్తారు.

*2. error* : unintended mistake, అనుకోకుండా జరిగే పొరపాటును ఈ పదం సూచిస్తుంది.

*3. lapse* : a slight error, చిన్న పొరపాటు, బలహీనత వల్ల గాని, మరపు వల్ల గాని జరిగే పొరపాటును ఈ పదం సూచిస్తుంది.

*4. mistake* : an error in action,పొరపాటు పని, ఉద్దేశపూర్వకంగా కాకుండా కేవలం అర్థం చేసుకోవడంలో జరిగిన తప్పును ఈ పదం సూచిస్తుంది.

*5. fault* : mistake, error, పొరపాటును సూచించడానికి 'fault' అనే పదాన్ని కూడా వాడతారు.

**blun't, (బ్లంట్)** *a.* 1) not sharp, మొద్దైన, వాడిలేని. 2) uncivil, మోటు. *–vt.* 3) make something less sharp or blunt, తగ్గించు, మొద్దుచేయు. 4) lessen or weaken, బలహీనపరచు.

***synonyms*** **:** dull, pointless, uncivil.
***antonyms*** **:** sharp, tactful.

**blun'tly, (బ్లంట్లీ)** *adv.* 1) in a rough manner, in a less sharp manner. blunt'ness, మొద్దుగా. *n.* 2) quality of not having sharpness, పదును లేకుండా.

**blur, (బ్లర్)** *n.* 1) blot, మఱక. *–vt.* 2) to make to become less clear or distinct, stain , మాపు. 3) distraught,చెదరగొట్టు. 4) make indistinct, స్పష్టముగా కనిపించనట్లు చేయు.

***synonyms*** **:** blemish, darken, obscure.
***antonyms*** **:** clear, brighten.

**blurredly, (బ్లరెడ్లీ)** *a.* 1) in a blurred manner, చిందరవందరగా. 2) dimly, స్పష్టముగా కనిపించని విధముగా.

**blurredness, (బ్లర్డ్‌నెస్)** *n.* blurriness, అలికివేసినట్లుగా స్పష్టముగా కనిపించకుండ ఉండుట.

**blurry, ★ (బ్లరీ)** -rier, -riest. 1) dim; indistinct, అస్పష్టత. 2) full of smears and smudges, పూర్తి, పులుముడు, మరకలుగల. *n.* 3) blurriness, అస్పష్టత.

**blurt', (బ్లర్ట్)** *vt.* 1) suddenly, అకస్మాత్తుగా. 2) to say something suddenly or impulsively as if by accident, ఎలుగెత్తి గోల చేయు.

**blush, ★ (బ్లష్)** *vi.* 1) to turn red in the face because of emotion, embarassment, shame, modesty or pleasure, బుగ్గలు ఎఱ్ఱబాఱు, సిగ్గుపడు. *–n.* 2) reddening of the face by shyness, ముఖమునందలి ఎఱుపు. 3) shy, సిగ్గు.

**blushing, (బ్లషింగ్)** *a.* feeling or having shyness, సిగ్గుపడెడు.

**bluster, (బ్లష్టర్)** *vi.* 1) to boat oneself, డంబములు చెప్పుకొను, డంబము. *–n.* 2) boast; to speak loudly boisterously or arrogantly or to say something in this way, బడాయిగా మాట్లాడు.

***synonyms*** **:** boast, swell, talk big.
***antonyms*** **:** calm modesty, peacefulness.

**blus'tering, (బ్లష్టరింగ్)** *a.* behaving in a naughty way, బడాయిపోయెడు.

**bo'a, bo'a-con-stric'tor, (బోవా, బోవాకాన్‌స్ట్రిక్ట్(ర్))** *n.* a large snake of the boa family that lives in tropical areas, కొండ చిలువ.

**boa'bab, (బావాబాబ్)** *n.* a tree of tropical areas giving edible fruit, సీమచింత, తోరక్షము.

**bo'aner'ges, (బోనరేజెస్)** *n.* an orator who argues with a loud voice, పెద్ద కంఠముగల వక్త.

**boar, (బోర్)** *n.* 1) a male pig that has not been castrated, అడవి పంది, విత్తులు తీయని మగపంది. 2) wild boar, అడవి పంది.

**board, ★★★ (బోర్డ్)** *n.* 1) thin plank, పలక. 2) deck of a ship, ఓడయొక్క తట్టు. 3) table, మేజా. 4) meals, భోజనము. 5) assembly, సభ. 6) council, సభానంఘము. *–vt.* 7) cover with b-s, పలకలుపఱచు. 8) supply with daily meals, అన్నముపెట్టు. *–vi.* 9) receive meals. on b. the ship, భోజనముచేయు.

**board'er, (బోర్డర్)** *n.* somebody who pays for a room and usually for daily meals, డబ్బిచ్చి భోజనముచేయువాడు.

**board'ing-house, (బోర్డింగ్ హౌస్)** *n.* a private house that provides a room and meals to paying guests who are long term guests, పూటకూళ్ల ఇల్లు.

**boast, ★ (బోస్ట్)** *vt. & vi.* 1) to talk proudly about deeds, abilities etc, డంబములు చెప్పుకొనుట. 2) to speak proudly about possessions or accomplishments, ప్రజ్ఞలు పలుకు. *n.* 3) brag, బడాయి. 4) brag, excessively proud statement, డంబములు.

***synonyms*** **:** brag, exaggerate.
***antonyms*** **:** belittle, deprecate.

> **NOTE :** *Boast, brag.* ఈ మాటలు రెండూ దాదాపు తన్నుతాను పొగడుకొను అర్థాన్నే సూచిస్తాయి. కాని *boast* అనే పదాన్ని talk too much about one's self which may be reasonable - అనే అర్థంలో ఉపయోగించాలి.
> *brag* అనే పదాన్ని talk with exaggeration అతిశయోక్తులతో చెప్పుకొను అనే అర్థంలో ఉపయోగించాలి.

**boast'er, (బోస్టర్)** *n.* a person who makes excessively proud statements, డంబములు పలుకువాడు.

**boast'ful, (బోస్ట్‌ఫుల్)** *a.* bragging, making excessively proud statements, డంబములు చెప్పుకొనెడు.

**boast'ing, (బోస్టింగ్)** *a.* taking in an excessively proud manner, డంబములు కొట్టెడు.

**boat, ★★★ (బోట్)** *n.* 1) a small vessel for travelling on water, పడవ. –*vi.* 2) to travel by a small vessel or ride in a vessel for pleasure, పడవలో పోవు.

**boat'swain, (బోట్‌స్వెయిన్)** *n.* 1) a ship's warrant officer, incharge of the deck crew, తండేలు. 2) an officer on a ship incharge of the maintenance of the ship, its boats and other equipment, పడవలమీది అధికారి.

**bob, (బాబ్)** *n.* a small hanging or bouncing object, వ్రేలాడునట్టిది.

**bobadil, (బాబాడిల్)** *n.* one who talks proudly and incess, assaulty, గొప్పలు చెప్పువాడు.

**bobbery, (బాబరీ)** ***n.*** 1) father! exclamation of sorrow or surprise, అల్లరి, బాపురే. 2) commotion, కేకలు వేయుట.

**bobbin, (బాబిన్)** *n.* a reel or spool for thread or yarn, used in spinning weaving machine, sewing etc., దారపు ఉండ పెట్టుకొనే గొట్టము.

**bob'tail, (బాబ్‌టెయిల్)** *n.* an animal's tail that is naturally short or has been cut short, మొండితోకగల జంతువు.

**bode, (బోడ్)** *vt. & vi.* to be an indication of something particular that is about to happen, రాబోవుదానిని ముందుగా తెలుపు.

**bodhi tree, (బోధిట్రీ)** = bo tree, బుద్ధుడు జ్ఞానోదయము పొందిన వృక్షము.

**bod'ice, (బాడిస్)** *n.* corset, the part of a woman's dress or undergarment that covers the upper body, రవిక.

**bod'ied, (బాడీడ్)** *a.* having the body of, తనుధారియగు, శరీరమును దాల్చిన.

**bod'iless, (బాడిలెస్)** *a.* not having the body of, అశరీరియగు.

**bod'ily', (బాడిలీ)** *a.* 1) pert. to the body, corporeal, శరీర సం.,–*adv.* 2) the whole body completely, శరీరము యావత్తును.

**bod'kin, (బాడ్కిన్)** *n.* a large thick blunt needle with a large eye, దబ్బనము.

**body, ★★★ (బాడి)** *pl.* bodies, bodied, bodying. *v.* 1) the whole material or physical part of a person, animal, or plant, జంతువు, మనుష్యుడు, వృక్షము మొదలైనవాని మొత్తము భౌతికరూపము ఉండు భాగము, శరీరము. 2) the main part of an animal from which other parts, such as the head,




limbs, or tail, stick out. (SYN) torso, జంతువు యొక్క ముఖ్య భాగము. 3) the main part of anything, such as the nave of a church, the hull of a ship, or the part of a vehicle that holds the passengers or the load, దేనిదైనా ముఖ్య భాగము. 4) the fuselage of an aircraft, విమాన శరీరము. 5) the main part of a speech or document, minus the introduction, appendix, or the like, ఉపోద్ఘాతం మినహాయించగా ఉండు ముఖ్య భాగం, 6) a group of persons or things considered together. (SYN) aggregate, corpus, వస్తువులు, మనుష్యుల సమూహాన్ని ఒకటిగా భావించునది. 7) a person, వ్యక్తి. 8) a dead person or animal, corpse, మృత వ్యక్తి లేక జంతువు, శవము. 9) a portion of matter, mass, పదార్థము యొక్క భాగం. 10) that part of a garment which covers the trunk above the waist, వస్త్రము యొక్క ముఖ్య శరీర భాగము అనగా మొండెమును కప్పు భాగము. 11) a corporation, technically regarded as a person; body corporate, వ్యక్తిగా భావించు జన సమూహ సంఘం. 12) a geometric figure of three dimensions; a solid, మూడు దిశలుగల రేఖా, గణిత క్షేత్రము. -*vt.* 13) to provide with a body, embody, శరీరము ఇచ్చు. 14) as a unit, in a group,all together. keep body and soul together, శరీరము ఆత్మలు ఒకటిగా భావించు ఏర్పడు రూపము.

**body blow, (బాడిబ్లో)** 1) a blow to the body, in boxing or fighting, బాక్సింగు క్రీడలో శరీరమునకు తగిలెడు దెబ్బ. 2) a serious setback, తీవ్రమైన లోపము.

**body build,** or **body-build, (బాడిబిల్డ్)** *n.* bodily structure, build, or physique, శరీర నిర్మాణము లేక రూపము.

**body burden, (బాడీ బర్డన్)** radioactive or other toxic material absorbed in an individual's system, వ్యక్తి యొక్క శరీరములో ప్రవేశించిన, రశ్మిద్గార లేక ఇతర విష పదార్థము.

**body cell, (బాడీసెల్)** a somatic cell, శరీర కణము.

**bodyguard, ★ (బాడీగార్డ్)** *n.* 1) a man or men who guard a person, అంగరక్షకుడు. 2) a retinue, escort, రక్షకుడు.

**body language, (బాడీ లాంగ్వేజ్)** the unconscious gestures of the body as a form of communication, శరీరభాష.

**body paint, (బాడీ పెయింట్)** a paint or cosmetic for decorating parts of the body with designs or figures, అందమైన బొమ్మలు, డిజైన్లతో శరీరమును అలంకరించు అలంకారపు రంగు పదార్థం.

**body politic, (బాడీ పొలిటిక్)** a people forming a political group with an organized government, విధానపర ప్రభుత్వం నడిపే రాజకీయుల సమూహం.

**body press, (బాడీ ప్రెస్)** a wrestling hold in which the weight of the body is used to pin an opponent on his back, ఎదుటి పోటీదారుని వీపుపై మొత్తం బలం కేంద్రీకరించే ఒక కుస్తీ పట్టు.

**body shirt, (బాడీ షర్ట్)** a tight-fitting shirt or blouse. శరీరానికి అతుక్కొని ఉండే చొక్కా

**body slam, (బాడీ స్లామ్)** a wrestling throw in which the opponent is lifted and then flung down, ఎదుటి పోటీదారుని పైకెత్తి క్రింద పడవేసే కుస్తీ పట్టు.

**body snatcher, (బాడీ స్నాచర్)** a person who steals corpses from graves, especially for the purpose of dissection, శ్మశానం నుండి శవాలను దొంగిలించేవాడు.

**boffo, (బోఫో)** *pl.* -foes or -fos. adj. 1) funny, hilarious, హాస్యం పుట్టించే, ఆనందం కలిగించే, 2) popular or successful, ప్రజాదరణకల, విజయ వంతమైన. -*n.* 3) a very hearty laugh, కడుపు నిండా నవ్వు. 4) that which evokes a very hearty laugh; a gag or joke, మంచి సంతోషము, నవ్వును కలిగించేది. 5) a very successful musical comedy or other light dramatic performance, బాగా విజయవంతమైన సంగీత రూపకం లేక నాటకం.

**bofors gun, (బోఫోర్స్‌గన్)** an automatic weapon of Swedish origin with twin 40-millimeter barrels, బోఫోర్సు ఫిరంగి.

**bog', (బగ్)** *n.* 1) marsh, బురదనేల. 2) an area of wet, marshy ground, చిత్తడి నేల.

**bogan, (బోగాన్)** *n.* a backwater or stagnant branch of a river or stream, నది యొక్క నీరు నిలువ ఉన్న ప్రాంతం.

**bogberry, (బాగ్‌బెరీ)** *pl.* -ries. = European cranberry, ఐరోపా ఖండంలో కాసే ఒక రకమైన బేరీ పండ్లు.

**bog'e, bogy, (బోగీ)** *a.* the compartment of railway train, రైలు బండ్లలో ఒక పెట్టె.

**bogey, (బోగీ) (1),** *pl.* -geys, *n.* 1) bogy, a goblin, దయ్యం. 2) a score of one stroke over par for any hole on a golf course, గోల్ఫ్ ఆటలో కొట్టిన ఒక దెబ్బకు పేరు. 3) a score in golf that players try to equal, par, గోల్ఫ్ ఆటలో ఇద్దరి స్కోరు సమానం కావటానికి కొట్టే దెబ్బ. 4) an unidentified aircraft, ఒక గుర్తింపు లేని విమానం. *vt.* (Golf.) to play (a hole) in par plus one stroke, గోల్ఫ్ ఆట ఆడు.

**bogey, (బోగీ) (2),** *pl.* -geys.

**bogeyman, (బోగీమ్యాన్)** *n, pl.* -men. a frightening imaginary creature, bogy, goblin, మనిషి ఆకారంగల దయ్యము.

**boggish, (బోగిష్)** *a.* 1) marshy, చిత్తడియైన, 2) swampy, బురదగా ఉండు.

**bog'gle, (బోగెల్)** *vi.* 1) to hesitate, సందేహించు. 2) to astonish or confuse, తికమకపడు. 3) to make a trivial mistake or mismanage, తప్పుచేయు.

**bog'gy, (బాగీ)** *a.* swampy, wet and muddy, బురదగానున్న.

**bogie, (బోగీ)** *n.* a pivoted frame, the compartment or car of a railway train, క్రింద ఆధారముగల చట్రము, రైలుపెట్టె.

**bog'le, bogy, (బాగిల్, బాగీ)** *n.* a frightening imaginary creature, దయ్యము. 2) a demon, భూతము. 3) a scare crow, దిష్టిబొమ్మ.

**bogus, (బోగస్)** (collo.), *a.* 1) false, బూటకపు. 2) dishonest or fraudulently imitating something, దగా. 3) useless, పనికిరాని. 4) bad or useless, చెడు.

**boil, ★ (బాయిల్)** *vi.* 1) be heated so as to bubble, ఉడుకు. –*vt.* 2) to cause a liquid to reach the temperature at which it turns to gas, ఉడుకబెట్టు. –*n.* a painful pus-filled abscess on the skin, కురుపు.

**boil'er, (బాయిలర్)** *n.* water heating large tank like vessel, బాన, కాగు.

**boil'ing, ★ (బాయిలింగ్)** *a.* to trouble up and vapourise over direct heat, సలసల కాగెడు.

**bois'terous, (బాయిస్టరస్)** *a.* full of noisy, enthusiasm and energy, and often roughness or wildness, మిక్కిలి ధ్వనిచేసెడు, సందడి చేసెడు.

***synonyms*** : clamorous, disorderly, unruly.
***antonyms*** : calm, quiet, restrained.

**boisterously,** (బాయిస్టరస్లీ) *adv.* with full of noise enthusiasm and energy combined with roughness and wildness, మిక్కిలి సందడిగా.

**bois'terous'ness,** (బాయిస్టర్‌నెస్) *n.* quality of roughness, దుందుడుకుతనము.

**bold,** ★★ (బోల్డ్) *a.* 1) brave, ధైర్యముగల. 2) courageous, సాహసముగల.

> ***synonyms*** : brave, prominent, vivid.
> ***antonyms*** : diffident, restrained.

**bold'ness,** (బోల్డ్‌నెస్) *n.* 1) courage, ధైర్యము, 2) adventure, సాహసము.

**bold-faced,** (బోల్డ్‌ఫేస్డ్) *a.* 1) impudent, సిగ్గులేని. 2) brazen, కర్కశమైన. 3) (of type) having a thick face, మందమైన అక్షరము. 4) (of letters or words) printed in boldface, మందముగా అచ్చువేసిన అక్షరము.

**bole,** (బోల్) *n.* the trunk of a tree, చెట్టు యొక్క అడుగు భాగము.

**boll,** (బోల్) *n.* 1) a round seed pod or capsule especially of cotton, కాయ, గుళిక.

**bol'ster,** (బోల్‌స్టర్) *n.* 1) long and firm, cylindrical pillow, స్థూపాకారపు పెద్ద తలగడ. *vt* : support with a bolster, స్తంభంతో బలపరచు. support, prevent falling, క్రింద పడకుండా ఆధారమునిచ్చు. (eg : *Her sympathy bolstered his courage.*)

> ***synonyms*** : augment, boost, buttress.
> ***antonyms*** : decrease, undermine.

**bolt,** ★ (బోల్ట్) **(1)**, *n.* 1) a metal rod with a head at one end and a screw thread for a nut at the other, బోల్టు. 2) a sliding fastening for a door or gate, especially a bar slid or dropped into place in a bracket, తలుపులకు బిగించు సాధనము, 3) the part of a lock moved by a key, తాళపు చెవితో తిప్పు తాళపు భాగము. 4) a short arrow with a thick head గట్టి పైభాగముగల చిన్న బాణము. దెబ్బలాట. quarrel, 5) a discharge of lightning. (SYN) thunderbolt, కాంతి విసర్జనము. 6) a sudden start, a running away, కుదుపు. 7) a roll of cloth (in the United States usually 40 yards), 40 గజాలు కలిగిన వస్త్రపు చుట్ట. 8) a roll of wallpaper, గోడకు అతికించే కాగితముచుట్ట. 9) a refusal to support one's political party or its candidates, ఒక రాజకీయ పక్షాన్ని దాని అభ్యర్థులను బలపరచటానికి నిరాకరించుట. *vt.* 10) to eat hastily, త్వరత్వరగా తిను. 11) swallow (food) quickly without chewing, నమలకయే ఆహారమును మింగు. 12) to blurt out, say hastily, గబగబా మాట్లాడు. 13) to break away from (one's political party), తన రాజకీయ పక్షం నుండి విడిపోవుట. 14) refuse to support (a party or its candidates), ఒక రాజకీయ పక్షాన్ని లేదా వ్యక్తిని బలపరచటానికి నిరాకరించు. 15) to make up (cloth or wallpaper) into bolts, కాగితము లేదా వస్త్రమును చుట్టలుగా చుట్టుట. *-vi.* 16) to dash off; run away, పారిపోవు. 17) to break away from or refuse to support one's political party or its candidates, రాజకీయ పక్షం నుంచి విభేదించు. *-adv.* 18) with one bolt or rush, directly. bolt from the blue, నేరుగా కదుపుతో. 19) a sudden, unexpected happening, surprise. bolt upright, అనుకొనని ఆశనిపాతము. 20) to do as much or as well as one can, చేతనైనంత చేయుట. 21) expend all one's available resources, తనకుగల అన్ని వనరులను ఖర్చుచేయుట. *a.* 22) boltless, బోల్టులేని.

**bolt,** (బోల్ట్) **(2)**, *vt.* 1) to sift through a cloth or sieve. Flour is bolted to remove the bran, జల్లించు. 2) to examine by sifting, జల్లించి పరీక్షించు. 3) search into carefully, జాగ్రత్తగా అన్వేషించు. 4) separate, విడదీయు.

**bolus,** (బోలస్) *n.* 1) a large pill, పెద్దమాత్ర. 2) a soft rounded ball especially of chewed food, గుండ్రని ఆహారపు ముద్ద. 3) intravenous injection of a drug, నరములలోనికి ఇచ్చు సూదిమందు.

**bomb,** ★★★ (బాంబ్) *n.* shell, containing explosive or other destructive material, ఒక విధమైన ఫిరంగిగుండు.

**bom-bard',** (బంబార్డ్) *vt.* 1) be siege with artillery, ఫిరంగులు కాల్చి ముట్టడించు. 2) to attack somebody persistently and vigorously, మర ఫిరంగులతో కాల్చు.

**bom-bard'ier,** (బొంబార్డియర్) *n.* a person who fires bombs, ఫిరంగులు ప్రయోగించు వాడు.

**bom-bard'ment,** (బొంబార్డ్‌మెంట్) *n.*attack by bombs or artillery, ఫిరంగులు వేయుచు చేయు ముట్టడి.

**bom'bast,** (బంబాస్ట్) *n.* too high -sounding words, నిరర్థక శబ్దపుష్టి.

> ***synonyms*** : brag, pomposity, verbosity.
> ***antonyms*** : reserve, restraint.

**bom-bast'ic,** (బాంబాస్టిక్) *a.* having too high - sounding words, నిరర్థక శబ్దపుష్టిగల.

**bomb shell,** (బాంబ్‌షెల్) *n.* 1) an artillery shell or bomb, ఒక విధమైన ఫిరంగి గుండు. 2) an unexpected and shocking piece of news ఆశ్చర్యకరమైన వార్త. 3) an exceedingly attractive and glamorous woman, ఆకర్షణీయమైన స్త్రీ.

**bomb'yx,** (బాంబిక్స్) *n.* a moth found chiefly in tropical regions, as the silk worm moth, పట్టుపురుగు.

**bon' , bonne,** (బాన్, బానె) *(Fr.), n.* a good maid, మంచి పరిచారిక.

**bona-fide, (బోనఫైడ్)** *a.* 1) in good faith, సద్భావముగల. 2) authentic and genuine in nature, అధికారికముగా సరిఅయిన.

**bon'a-fides, (బొనఫైడ్స్)** *n.* a sincere statement or evidence of good intentions, సద్భావములు.

**bonami, (బొనామి)** *n.* 1) a good friend, మంచి స్నేహితుడు. 2) a sweet heart, మంచి ప్రియురాలు, ప్రియుడు.

**bonan'za, (బొనన్జా)** *n.ఓఎ.* 1) lucky, అదృష్టము. 2) prosperity, సిరి. 3) a source that yields great riches or success, భాగ్యము, సుభిక్షితమైన, సంపత్కరమైన.

**bon'bon, (బాన్బన్)** *n.* 1) sugarplum, మిఠాయి. 2) a sweet confection, తియ్యని వంటకము. 3) anything overly sweet or satiating, అతి తియ్యని వండిన భక్ష్యము ఏదైనా.

**bond, ★★ (బాండ్)** *n.* 1) cord, త్రాడు. 2) anything that finds, confines or holds together as a cord, a chair or rope, tie, బంధము. b-s, *pl.* 2) imprisonment, ఖైదు. 3) document, పత్రము, దస్తావేజు. 4) a legal instrument or document under seal finding the maker to some specification, ఒడంబడిక. -*vt.* 5) to bind or join firmly together. bonder, బంధించు, కట్టివేయు, *n.* one who bonds, బంధించువాడు.

**bond'age, (బాండేజ్)** *n.* 1) slavery or involuntary servitude, దాస్యము. 2) captivity, చెఱ. 3) binding, కట్టు.

***synonyms*** **:** enslavement, restraint.
***antonyms*** **:** freedom, independence.

**bond maid, (బాండ్మెయిడ్)** *n.* a female slave or one bound to serve without wages, జీతములేకుండ పని చేసెడు దాసి, వెట్టిచాకిరీ చేయు స్త్రీ.

**bond paper, (బాండ్ పేప(ర్))** *n.* a superior grade of rag pulp white paper treated to resist penetration of ink or moisture and used frequently for documents and stationary, ఉన్నత శ్రేణి కాగితము.

**bondsman, (బాండ్స్మన్)** *n.* 1) yeoman, బానిసవాడు. 2) a man slave or one bound to service without wages, వెట్టి చాకిరీ చేయువాడు.

**bonds'man, (బాండ్స్మన్)** *n.* 1) surety, somebody who assures responsibility for a legal bond, జామీనుదారుడు. 2) a made slave or serf, బానిసవాడు.

**bonds' slave, (బాండ్స్ స్లేవ్)** *n.* a serf, a male servant who works without salary, సేవకుడు.

**bond stone, (బాండ్స్టోన్)** *n.* a stone which extends through the wall of a structure for bonding it together, మూలరాయి, భవనములు కట్టునప్పుడు గోడమూలలో గట్టితనమునకు చేర్చురాయి.

**bond woman, (బాండ్ ఉమన్)** *n.* a female servant who works without salary, దాసి.

**bonduc-nut, (బాండక్నట్)** *n.* a kind of hard fruit like nut, గచ్చకాయ.

**bone, ★★★ (బోన్)** *n.* 1) anyone of the hard parts forming the skeleton in vertebrate animals, ఎముక. 2) a separate part of the skeleton of a vertebrate, వెన్నెముక గల జంతువుల శరీర అస్థిపంజరములోని ఒక భాగం. *n. pl.* bones, 3) the complete skeleton of a body bone, శరీర అస్థి పంజరము. -*vt.* 4) to remove the bones from bowl or meat, మాంసము నుండి ఎముకలను తొలగించు.

**bone'ash, (బోన్యాష్)** *n.* the ash obtained after burning bones. also. bone earth, అస్థి భస్మము.

**boneless, (బోన్లెస్)** *a.* not having any bones, ఎముకలులేని.

**bone'oil, (బోన్ ఆయిల్)** *n.* oil made by grinding the bones,అస్థి తైలము.

**boner, (బోనెర్)** *n.* 1) a mistake, తప్పు. 2) a silly blunder, to pull a blunder, శుద్ధ తప్పిదము. 3) to make a mistake, usually careless or foolish, తప్పుచేయు.

**bon'fire', ★ (బాన్ఫైర్)** *n.* a large fire built outside for burning rubbish or garden refuse, as part of a celebration, దీపోత్సవము, భోగిమంట.

**bong, (బాంగ్)** *n.* 1) a reverberating sound, as of a large bell, ప్రతిధ్వనించే ధ్వని. *vt.* 2) to make a reverberating sound, ప్రతిధ్వని వచ్చే ధ్వనిచేయు.

**bongo, (బాంగో)** *n. pl.* bongos. one of a pair of small connected drums, played by the hands, ఒక జత చిన్న ధ్వని వాయిద్యములు.

**bonhomie, (బానేమీ)** *n.* 1) good nature, మంచి నడత, 2) unaffected affability, పూర్తిగా కలసిపోవు స్వభావము.

**bon'mot, (బాన్మాట్)** *n.* 1) a witty comment, హాస్యపుమాట, 2) a witty repartee, పరిహాసపు పలుకు.

**bonne, (బానె)** *n.* 1) a maidservant, పరిచారిక. 2) a child's nurse, దాది, ఆయా. 2) nursemaid, దాదిగా పనిచేయు సేవకురాలు.

**bonne amie, (బానెఎమియా)** the feminine form of bon ami, స్త్రీ, చెలికత్తె.

**bonne bouche, (బానెబౌచ్)** a dainty morsel saved for the end of a meal, భోజనం సంపూర్తి కోసం ఉంచుకొన్న రుచికరమైన చిన్న భక్ష్యం.

**bonne foi, (బానెఫాయి)** good faith, మహా విశ్వాసము.

**bonne nuit, (బానెన్యూట్)** good night, శుభరాత్రి.

**bonnet,** ★ **(బానెట్)** *n.* 1) a covering for the head, usually tied under the chin with strings or ribbons, worn by women and children, కుళ్ళాయి, చిన్న పిల్లలకు, స్త్రీలకు తలకు కట్టుకొను టోపీ వంటి వస్త్రం. 2) a cap worn by men and boys in Scotland, స్కాట్లండులో మగపిల్లలు, పురుషులు ధరించు టోపీ. 3) a headdress of feathers worn by North American Indians, ఉత్తర అమెరికా ఇండియన్లు తలపై ధరించు ఈకలుగల శిరస్త్రాణము. 4) a cover or cap over part of a machine or object, ఒక వస్తువు లేక యంత్రమునకు పైన కప్పి ఉంచు కప్పు. 5) a cowl for a chimney, కార్లు మొదలగువాని ఇంజనును కప్పి ఉంచు పైకప్పు. 6) (British.) the hood covering the engine of an automobile, truck, etc.; పొగ గొట్టమునకు పైన ఏర్పరచు టోపీవంటి ఆచ్ఛాదన, - *vt.* 7) to put a bonnet on, మూతతో మూసివేయు.

**bon'net, (బానెట్)** *n.* cap, a hat framing the face and usually tied under the chin worn by a woman or a child, కుళ్ళాయి.

**bonny, (బోనీ)** *a.* 1) handsome, సుందరమైన. 2) gay, pleasing to look at, ఉల్లాసముగల. 3) fairly large,పెద్ద. 4) extremely good, అతిచక్కని.

***synonyms*** **:** cheery, fair, lovely.
***antonyms*** **:** morose, sorrowful, unfair.

**bonsai, (బోన్సాయి)** *pl.* bonsai. *n.* 1) a miniature shrub or tree, dwarfed by controlling its root area and its food supply, and used in a dish or pot for decoration, అలంకరణకోసం పెరుగుదలను సంకోచపరచిన మరుగుజ్జు గుల్మము లేక చెట్టు. 2) the Japanese art of growing miniature shrubs and trees, జపానువారు చెట్ల గుల్మములను చిన్నవిగా పెంచు కళ.

**bon soir, (బొన్సాయిర్)** 1)(French.) good evening, శుభసాయంత్రము. 2) good night, శుభరాత్రి.

**bonspiel, (బొన్స్పీల్)** *n.* a curling match or tournament, మంచుమీద ఆడు ఆటపోటీ.

**bonton, (బాన్‌టన్)** 1) good style, మంచి లక్షణ విధానం. 2) fashion, ఫ్యాషన్. 3) fashionable society, నవీన సమాజము. 4) good breeding, మంచి వంశము.

**bo'nus,** ★★ **(బోనస్)** *n.* extra payment, paid to employees in addition to normal pay, జీతము తరువాత అదనముగా చెల్లించు ధనము. 2) an extra unexpected advantage, ఊహించని అదనపు లాభము.

**bony, (బోనీ)** *a.* 1) containing many bones, ఎముకలుగల. 2) consisting of or like bone, ఎముకల వంటిది ఉన్న.

***synonyms*** **:** lean, skinny.
***antonyms*** **:** fat, plump.

**boo, (బూ)** *interje.* an exclamation used to express contempt, ఛూ!(తృణీకారమును వ్యక్తపరచు ఆశ్చర్య పదము).

**boob, (బూబ్)** *n.* a person who is appealingly gullible and subject to ridicule, మందబుద్ధి గల వ్యక్తి.

**boobish, (బూబిష్)** *a.* stupid, మూఢమగు.

**booby, (బూబీ)** *n.* 1) dunce, a stupid person, మూఢుడు. 2) a large tropical sea bird with white plumage, ఒకజాతి సముద్రపు పక్షి.

**book,** ★★★ **(బుక్)** *n.* 1) volume, a written or printed work of some length as a treatise or other literary composition, పుస్తకము. 2) treatise, గ్రంథము. 3) chapter, సర్గము. *–vi.* 4) register in a book, పుస్తకములో నెక్కించుకొను.

**book'-bind'er, (బుక్ బైండర్)** *n.* somebody or some firm, who binds books especially as a profession, పుస్తకములకు అట్టలు అనగా అత్తడములు కట్టువాడు.

**book'-binding, (బుక్ బైండింగ్)** *n.* the act or practice of fixing pages together and put them in a cover to form a book, పుస్తకములకు అట్టలు కట్టుట.

**book-case,** ★ **(బుక్‌కేస్)** *n.* a set of up right shelves either fixed to wall or free standing used for holding books, పుస్తకములు పెట్టెడు బీరువ.

**bookie, (బూకి)** *n.* a book maker in a horse racing and other gambling, పందెములు నమోదుచేయువాడు.

**book-'ish, (బుకిష్)** *a.*1) learnt from books, పుస్తకములవలన తెలిసికొనబడిన. 2) devoted to reading, especially to the exclusion of other things, పుస్తకములలో నిమగ్నమైన. 3) giving to reading or study, పుస్తకములు చదువుటలో ఉన్న.

**book-keep'er, (బుక్‌కీపర్ )** *n.* accountant, some body whose profession is recording the money received and spent by an individual, business or organisation, జమాఖర్చు లెక్కలు వ్రాయు గుమాస్తా.

**book'keep'ing, (బుక్‌కీపింగ్)** *n.* the art or activity or profession of keeping accounts, జమాఖర్చు లెక్కలు వ్రాయు విధము.

**book'let,** ★★ **(బుక్‌లెట్)** *n.* a small book with a paper cover and few pages, చిన్న పుస్తకము.

**book louse, (బుక్‌లౌస్)** *n.* any wingless insect that lives in and often ruins old books and paper, పుస్తకాల పురుగు.

**book maker, (బుక్ మేకర్)** *n.* 1) one who writes and publishes books especially a printer, or

binder of books, పుస్తకములు ప్రకటించువాడు. 2) a person generally a professional gambler who accepts bets on horse racing and other sport events, వృత్తిరీత్యా పందెములు కాయువ్యక్తి.

**book mark,** **(బుక్ మార్క్)** *n.* a ribbon or the like placed between the pages of a book to mark a place, a book plate, పుస్తక సూచి.

**book'mus'lin,** **(బుక్ మస్లిన్)** *n.* cloth used for binding the books, సన్నని సెల్లా లేక బట్ట.

**book review,** **(బుక్ రివ్యూ)** *n.* a critical analysis or examination of a recently published book, పుస్తక సమీక్ష.

**book reviewer,** **(బుక్ రివ్యూయర్)** *n.* a member of a magazine or newspaper staff who makes an evaluation of current books, పుస్తక సమీక్షకుడు.

**book'seller,** **(బుక్ సెల్లర్)** *n.* somebody who buys and sells books, పుస్తక వర్తకుడు.

**book stall,** **(బుక్ స్టాల్)** *n.* 1) a stand where second hand books are usually sold, వాడిన పుస్తకములు అమ్ము దుకాణము. 2) a book selling stores, పుస్తకముల దుకాణము.

**book value,** **(బుక్ వేల్యూ)** *n.* the net worth of a business, especially the capital stock as shown in the official company accounting, లెక్క ప్రకారము విలువ.

**book'worm,** **(బుక్‌వమ్)** *n.* 1) an insect which feeds on books, చిమ్మట పురుగు. 2) somebody who reads books and scholarly pursuits a great deal, ఎల్లప్పుడు పుస్తకములు చదువువాడు.

**boom,** ★★ **(బూమ్)** (1), *n.* 1) a long, deep, hollow sound. (SYN), పెద్ద, సుదీర్ఘమైన ధ్వని. 2) reverberation, ప్రతిధ్వనించుట. 3) a rumbling or roaring, గర్జన వంటి ధ్వని. 4) a buzzing, humming, or droning, ఝుమ్మను, హమ్మను ధ్వని. 5) a sudden activity and increase in business, prices, or values of property; rapid growth; వ్యాపార ధరల విలువలలో అకస్మాత్తుగా అనుకోకుండా కలిగిన వృద్ధి. 6) a vigorous pushing or urging; తీవ్రంగా త్రోయు, ప్రేరేపించు. 7) an increase in public favor, as of a political candidate, or a vigorous movement in favor of a candidate or cause, ఒక రాజకీయ వేత్తయొక్క ప్రభావము అకస్మాత్తుగా పెరిగిపోవుట. 8) the cry of the bittern, గంభీరంగా, పెద్దగా ధ్వని చేయు. - *vi.* 9) to make a deep, hollow sound, పెద్దగా అరచిన ధ్వని. 10) to make a rumbling, humming, or droning noise, ఝుమ్మని ధ్వని చేయు. 11) to increase suddenly in activity, grow rapidly. (SYN) flourish, కార్యాచరణ అకస్మాత్తుగా పెరిగిపోవు. -*vt.* 12) to utter with a deep, hollow sound, పెద్దగా మాట్లాడు. 13) to push or urge to rapid progress, అకస్మాత్తుగా అభివృద్ధికి ప్రయత్నించు. -*a.* 14) produced by a boom, అకస్మాత్తు పెరుగుదల జరిగిన. 15) marked by a boom, booming, అకస్మాత్తు పెరుగుదల.

**boom,** **(బూమ్)** (2), *n.* 1) a long pole or beam, పొడవైన కర్ర లేక దూలం. 2) a logjam or other obstruction to the current of a stream, ప్రవాహానికి అడ్డంగా వేసిన దుంగల సమూహము. -*vt.* 3) to extend (a sail) with a boom, పొడవు కర్రతో తెరచాపను పెంచు. - *vi.* 4) to sail very fast. lower the boom, వేగముగా తెరచాపతో పడవ వెళ్ళు. 5) to take stern measures, కఠినమైన చర్యలు తీసుకొను. 6) crack down, తగ్గిపోవు.

**boom-and-bust,** **(బూమ్ అండ్ బస్ట్)** *n.* (Informal.) an economic cycle of great prosperity followed by a serious depression, తీవ్రమైన మాంద్యము తరువాత ఆర్థిక చక్రం గొప్పగా పెరిగిపోవు.

**boomerang,** **(బూమర్యాంగ్)** *n.* 1) a bent or curved piece of hard wood used as a missile by the native Australians which can be thrown as to return to the thrower, ఆస్ట్రేలియా ఖండ ఆదివాసుల చేతి ఆయుధము. 2) a statement, plan etc. which recoils on the originator, వేసినవానినే తిరిగి కొట్టు (ప్రకటన, పథకము మొదలైనవి).

**boomlet,** **(బూమ్‌లెట్)** *n.* a small boom, such as on the stock exchange, తీవ్రమైన మాంద్యము తరువాత ఆర్థిక చక్రం గొప్పగా పెరిగిపోవు.

**boomy,** **(బూమి)** *a.* 1) of a boom, ఒక్కసారి జరిగిన పెరుగుదలకు సంబంధించిన. 2) like a boom; ఒక్కసారి జరిగిన పెరుగుదలవంటి, *n.* 3) boominess; అకస్మాత్తు అభివృద్ధి.

**boon,** **(బూన్)** *n.* 1) a favour sought or granted, great benefit, gift,వరము. 2) favour, ఉపకారము. –*a.* 3) gay, jovial, ఉల్లాసమైన. 4) merry, సంతోషకరమైన.

**brim-cometer,** (బ్రిమ్ కొమొటర్) *n.* an instrument which measures the content of sulphur in any mixture or the like, గంధవమాపకము.

**brin'ded, brindled,** (బ్రిండెడ్, బ్రిండ్‌లెడ్) *a.* 1) marked with spots or streaks, చాఱలుగల. 2) streaked (of an animal), మచ్చలుగల. 3) brownish with streaks of another colour, వేరు వేరు రంగుమచ్చలుగల (జంతువు).

**brine,** (బ్రైన్) *n.* 1) salt water, ఉప్పునీరు. 2) water with a high salt content, కాఱుప్పునీరు. 3) ocean, సముద్రము.

**brine shrimp,** (బ్రైన్ ష్రింప్) a small crustacean found in salt lakes, salt ponds, and the like, anostracan, ఉప్పునీటి రొయ్య.

**br'ing,** ★★★ (బ్రింగ్) *vt.* 1) carry, fetch, తెచ్చు. 2) accompany to a place, పిలుచుకొనివచ్చు. 3) lead, దారిచూపు. 4) produce cause to be in a particular position or state, కలుగజేయు. 5) b. to light = బయలు పరచు. 6) b. to an end = ముగించు. 7) b. forth = కను, ప్రసవించు. 8) b. to mind = జ్ఞప్తికి తెచ్చు. 9) b. up = look after a child until it is an adult, పెంచు, నేర్పు, వృద్ధికి తెచ్చు, పెంచు. 10) b. to pass = cause to happen, సంభవింపజేయు.

> **NOTE :** *Bring* and *fetch* give the meaning that a thing is carried towards a person. *Bring* suggests the person is carrying a thing from another place. *Fetch* sug gests that the person should go to a place, get the thing and carry it to him.

**brin'jal,** (బ్రింజాల్) *n.* mad apple, aubergine, వంకాయ.

**brin'y,** (బ్రైనీ) *adj.* 1) saltish, salty, ఉప్పగానున్న. *n.* 2) the sea, సముద్రము.

**br'io,** (బ్రియో) *n.* 1) liveliness, ఉత్సాహము. 2) vigour or energy, ఉల్లాసము.

**brioche,** (బ్రియోషి) *n.* 1) a type of light, soft loaf or roll rich with butter and eggs, వెన్న, గుడ్డుతో కలసిన మెత్తని తేలికైన భక్ష్యము.

**brisk,** (బ్రిస్క్) *a.* 1) active, lively and energetic, చురుకైన. 2) slightly abrupt, తొందరైన.

**brisket,** (బ్రిస్కెట్) *n.* 1) the breast, వక్షస్థలము. 2) the breast of an animal especially the part next to the ribs, జంతువు వక్షస్థలము.

**brisk'action,** (బ్రిస్క్ యాక్షన్) *n.* an action or work done actively and energetically in a short time, చురుకైన పని.

**brisk-fire,** (బ్రిస్క్ ఫైర్) *n.* a flame which is bright, చురుకైన మంట.

**brisk'ness,** (బ్రిస్క్‌నెస్) *n.* liveliness, gaiety, *vi-*vacity, చురుకుదనము.

**bris'tle,** (బ్రిజిల్) *n.* 1) a short stiff hair on an animal or plant, నిక్కబొడుచుకొను వెంట్రుకల సమూహము, పందివెంట్రుక. -*vi.* 2) to make the hair or fur stand up light in response to fear or anger or show such a response, Set up one's bristles, నిక్కబొడుచుకొను. 3) to show resistance, నిరోధము, ప్రదర్శించు.

**bris'tling,** (బ్రిజిలింగ్) *a.* thick with stiff hairs, నిక్కబొడుచుకొనిన.

**british,** (బ్రిటిష్) *a.* relating to United Kingdom of Great Britain or its people or culture, ఆంగ్లదేశ సంబంధమైన.

**briton,** (బ్రిటన్) *n.* somebody who was born or brought up in Great Britain or who is a citizen of Great Britain, ఆంగ్లదేశీయుడు.

**brit'tle,** (బ్రిటెల్) *a.* easily broken, fragile, hard and likely to break or crack, పెళుసైన.

**brit'tleness',** (బ్రిటెల్‌నెస్) *n.* the quality of being hard and likely to break or crack, పెళుసుదనము.

**bro,** (బ్రో) *n.* a place for which one feels great affinity because of birth, upbringing, long residence etc. there, పుట్టి, పెరిగిన లేక దీర్ఘకాలం నివాసమున్నందుకు చాలా బంధము ఉన్నదని భావించే స్థలం.

**broach,** (బ్రౌవుచ్) *vt.* open introduce, to introduce a subject discussion, మొదలుపెట్టు, ప్రస్తావించు.

**broad,** ★★★ (బ్రాడ్) *a.* wide, large from one side to the other, వెడల్పయిన, పెద్దదైన.

*synonyms* : beamy, extensive, wide.
*antonyms* : narrow, limited.

**broad-axe,** (బ్రాడ్‌యాక్స్) *n.* a heavy battle axe with a wide blade, గండ్రగొడ్డలి.

**broad'cast',**★★ (బ్రాడ్‌కాస్ట్) *a.* 1) widely diffused, వెదజల్లిన. 2) a widely scattered, విస్తృతంగా వ్యాపింపచేసిన. –*adv.* 3) make something widely known in all directions, అంతట వ్యాపించునట్లుగా. *vt.* 4) to transmit a programme or information on radio or television, వార్తలను ప్రసారముచేయు.

**broad'cloth,** (బ్రాడ్‌క్లాత్) *n.* a fine closely woven clothes of wool, cotton or silk with a shiny finish, బనాతు.

**broad'en,** ★ (బ్రాడెన్) *vt.* వెడల్పుచేయు. -*vi.* 1) to make something wider or become wider, increase in width become more wide in range. Broad-day light, వెడల్పగు. 2) clear open day light, స్పష్టమైన పగటి కాంతితో.

**broad'side,** (బ్రాడ్‌సైడ్) *n.* the side of a ship above the water line from bow to quarter, ఓడయొక్క ప్రక్క.

**brocade,** (బ్రాకెయిడ్) *n.* a heavy fabric of silk, cotton, or wool woven with a raised design often using metallic threads, బంగారు వెండి జలతారు, సరి బుట్టావేసిన పట్టు వస్త్రము.

**bro-chure',** ★ (బ్రోచర్) *n.* a booklet or pamphlet that contains descriptive information, ఒక చిన్న పుస్తకము.

**brogue,** (బ్రాగ్) *n.* a regional accent especially the accent of Irish people speaking English, ఏసమాటలు.

**broil',** (బ్రాయిల్) *n.* 1) a brawl, a rough and noisy fight usually in a public place and between large numbers of people. Broilen, జగడము. *n.* 2) a person who stirs up broils, ఎగద్రోయువాడు. -*vt.* 3) to cook over hot coals, ఎఱ్ఱని, బొగ్గులపై వండు.

**broke,** (బ్రోక్) *p.t.* of break, *adj.* 1) having no money to spend, totally bankrupt. go for broke : పూర్తి దివాలా తీసిన. to make an all-out bid or supreme effort or to gamble everything అతిగొప్ప ప్రయత్నముచేయు.

**bro'ken',** ★★ (బ్రోకెన్) *p.p.* of break. -*a.* 1) no longer whole, పగిలిన, విఱిగిన, మొత్తము, ఒకటిగాలేని. 2) became pieces in two or more, ముక్కలైన, 3) physically weakened, నిరాశోపహతుడైన, క్రుంగిపోయిన. 4) disorganised, తరిఫీదు చేయబడిన, అన్వయము లేని.

**broken-backed,** (బ్రోకెన్ బేక్డ్) *a.* the spine having been broken, వెన్నెముక విరిగిన.

**bro-ken-heart'ed,** (బ్రోకెన్ హార్టెడ్) *a.* extremely sad, e.g. after somebody's death, a great disappointment or the end of a love affair, దుఃఖముచేత మనసు క్రుంగిన.

**bro'ker,** ★ (బ్రోకర్) *n.* a person who is paid to act as an agent for others, దళారి, తఋుగరి.

**bronchial,** (బ్రాన్‌ఖియల్) *a.* relating to or affecting the tubes (bronchi) that carries air from the wind pipe into the lungs, శ్లేష్మ సంబంధమైన.

**bron-chi'tis,** (బ్రాంకైటిస్) *n.* inflammation of the mucous membrane in the air ways of the lungs, రొమ్ము పడిసెము.

**bron'chue,** (బ్రాన్‌క్యూ) *n. (pl. bronchi.)* శ్వాసనాళశాఖ, వాయు నాళము.

**broncho,** (బ్రాంకొ)-*(combining form)* relating to the Bronchi, ఊపిరితిత్తులకు సంబంధించిన.

**bronze,** ★★ (బ్రాన్జ్) *n.* a hard yellowish brown alloy of copper and tin, ఒక రకపు కంచు.

**bronchus,** (బ్రాన్కస్) *n.* either of the main books of the wind pipe, గొంతులోని రెండు ప్రధాన వాయు నాళాలకు సంబంధించిన.

**bronzed,** (బ్రాన్జ్‌డ్) *a.* 1) plated with bronze, కంచు మలామా చేసిన, . 2) bronze coloured, ఇత్తడిరంగుగల.

**bronze Medal,** (బ్రాన్జ్‌మెడల్) *n.* కాంశ్య పతకము.

**brooch,** (బ్రూచ్) *n.* a piece of jewellery that is fastened to a garment by a hinged pin and catch worn by women, చొక్కాకు గ్రుచ్చుకొను అలంకారము.

**brood,** (బ్రూడ్) *vt. & vi.* 1) sit on and cover eggs,గ్రుడ్లపైని కూర్చుండి పొదుగు. 2) think long, దీర్ఘముగా ఆలోచించు. foll. by *over* or *on.* -*n.* 3) the young of an animal, ఒకసారి పొదిగిన పక్షి పిల్లలు. 4) offspring, సంతానము. 5) something bread, పొదిగినది.

**brood mare,** (బ్రూడ్‌మేర్) *n.* a mare kept for breeding, సంతానోత్పత్తి కొరకు నిర్దేశించిన ప్రత్యేకమైన ఆడ గుఱ్ఱము.

**brood nest,** (బ్రూడ్ నెస్ట్) a round area in the center of a bees' nest consisting of cells containing eggs and developing bees, తేనె పట్టులో గుడ్లు, పెరుగుతున్న తేనెటీగలు ఉండు ప్రదేశము.

**broody,** (బ్రూడీ) *a.* broodier, broodiest. 1) brooding, పొదుగుట. 2) inclined to brood as a hen does, moody, కోడిపెట్టవలె పొదుగుటకు సిద్ధపడిన. - *n.* 3) broodiness, పొదుగు గుణము.

**brook,** (బ్రూక్) *n.* 1) rivulet, a small fresh water stream, చిన్నయేఱు. –*vt.* 2) bear, to put up with something, సహించే, ఓర్చు.

**brook'let,** (బ్రూక్‌లెట్) *n.* a small brook, చిన్నయేఱు.

**broom,** ★ (బ్రూమ్) *n.* చీపురుకట్ట, a brush with a head of twigs or bristles attached to a long thin handle, used for sweeping indoors or outdoors. Broomy, *a.* చీపురు కలిగిన. covered with or consisting of a broom. Not know a broom from a Broom stick, చాలా అమాయకమైన. to be very ignorant.

**broom'stick',** (బ్రూమ్‌స్టిక్) *n.* the long handle of a broom, చీపురుకట్ట కట్టిన కొయ్య.

**broth,** (బ్రాత్) *n.* a thin nourishing soup of poultry, meat or vegetables to which barley or rice is sometimes added, ఏదైన ఆహార పదార్థము వేసి కాచిన చారు.

**broth'el,** (బ్రోథల్) *n.* a place where people pay to have sexual intercourse with prostitutes, వ్యభిచారిణుల ప్రదేశము.

**broth'er,** ★★★ (బ్రదర్) *n.* a boy or man who has the same father and mother as another person, సహోదరుడు. (elder) అన్న, (younger -) తమ్ముడు.

**brother'hood,** (బ్రదర్‌హుడ్) *n.* 1) the relationship of brother, సహోదరత్వము. 2) an organization of men eg. a trade union that is united for, fraternity, the state of being a brother, వర్గము, తెగ. 3) an association of men for any purpose, ఏదైనా లక్ష్యము కొరకు కొందరు ఒకటిగా కలియుట.

**brother-in-law,** (బ్రదర్-ఇన్-లా) *n.* the husband of somebody's sister or the brother of somebody's wife, బావమఱది.

**brotheren,** (బ్రదరెన్) *n. pl.* the whole mankind as to some man, మానవజాతి సోదరులు, సోదరకులజులు.

**broth'erly,** (బ్రదర్లీ) *n.* 1) worthy of a brother, సహోదరునికితగిన. 2) like a brother,సహోదరునివంటి, 3) fraternal, సహోదరుని సం., 4) affectionate, ప్రేమగల.

**brough'am,** (బ్రూయెమ్) *n.* a one horse carriage with an open seat at the front for the driver and a closed compartment at the back for passengers, ఒంటిగుఱ్ఱపుబండి.

**brought,** (బ్రాట్) *pt. & p.p.* of bring.

**brow,** ★ (బ్రో) *n.* 1) eyebrow, కనుబొమ. 2) the edge of a steep place, శిఖరము. 3) the ridge over the eyes, కంటిపైగల ఉచ్ఛుభాగం.

**browless,** (బ్రోలెస్) *a.* 1) without eye brows, కనుబొమలు లేని. 2) without shame. brow'beat, సిగ్గులేని. *vt.* 3) to fully or intimidate somebody sternly, కోపించు. 4) to bear down on with stern looks or speech, కఠినమైన చూపులు లేక మాటలను ఎదుర్కొను.

**brown,** ★★★ (బ్రౌన్) *a. & n.* 1) a colour that varies between red and yellow and ranges from light to dark such as the colour of wood or soil. fire into the brown, గోధమవర్ణము. 2) to shoot into an area without aiming at a particular target, ప్రత్యేక లక్ష్యం లేకుండా తుపాకి పేల్చుట. *-vt.* 3) to give brown colour to, గోధుమవర్ణముగా చేయు. 4) to roast until brown, ఎఱ్ఱగా అగువరకు కాల్చు. *-vi.* 5) to become brown, గోధుమవర్ణమునకు మారు.

**brown'ish,** (బ్రౌనిష్) *a.* of or related to brown colour, కొంచెము గోధుమవర్ణముగల.

**browse,** ★ (బ్రవుజ్) *vt. & vi.* 1) to feed or graze, on tender vegetation such as the short leaves or twigs of shurbs or trees, ఆకులుమేయు, 2) to read through something, quickly or superficially. browser, పై పైన చదువు. *n.* 3) a person or animal that browses, మేసెడి వ్యక్తి, జంతువు. 4) a software that acts as an interface between the user and the content on the internet or on an internet work, (కంప్యూటర్) విషయము కొఱకై కంప్యూటరులో వెదకు సాఫ్ట్‌వేర్.

**bruckle,** (బ్రకిల్) *a.* 1) liable to break, విరుగదగిన. 2) brittle and unstable, పెళుసైన.

**bruin,** (బ్రూయిన్) *n.* used as a name for a bear in folklore, fables and children's stories, పిల్లల కథలు, జానపద గీతాలలో ఎలుగుబంటికిగల సాధారణమైన పేరు.

**bruise,** ★ (బ్రూయిజ్) *vt.* 1) an injury caused by an impact, injure, నలగగొట్టు. *–n.* 2) to injure or sustain an injury to a part of the body resulting in discoloration caused by blood leaking, దెబ్బ, గాయము.

**bruiser,** (బ్రూయిజ(ర్)) *n.* 1) a machine which pounds grain to separate husk from corn, ధాన్యమును దంచు యంత్రము. 2) a person or thing that bruises, దంచు, చితుకగొట్టు వ్యక్తి.

**brumer,** (బ్రూమ(ర్)) *n.* fog, vapour, పొగమంచు.

**brummagem,** (బ్రమాజమ్) *a.* something especially imitation jewellery that is cheap and gaudy, అట్టహాసముగ ఉండియు నిరుపయుక్తమైన, దగాయైన.

**brum'ous,** (బ్రూమౌస్) *a.* 1) foggy, పొగమంచుతో నిండిఉన్న. 2) wintry, ధూమికావృతమైన, శీతలమైన.

**brunette,** (బ్రూనెట్) *n.* a girl or woman with dark brown hair, నల్లని జుట్టుగల స్త్రీ.

**brunt,** (బ్రాన్ట్) *n.* 1) the force of a blow, తీవ్రత. 2) main force, of something, shock, దెబ్బ, తాకుడు. 3) the heat or fury of an onset, యుద్ధములో తీక్షణమైన భాగము.

**brush,** ★★ (బ్రష్) *n.* 1) a tool with bristles attached to handle, కుంచె. *–vt.* 2) rub or clean with a brush, కుంచెతో తుడుచు. 3) pass lightly over, తాకుకొనిపోవు.




**brush up,** (బ్రష్అప్) 1) to freshen one's appearance. Brush aside or off, శుభ్రపరచుకొను. 2) to ignore or dismiss, వదలివేయు, త్యజించు.

**brushy,** (బ్రషీ) *a.* shaggy, like a brush, కుంచెవంటి.

**brusque,** (బ్రస్క్యు) *a.* 1) blunt, మోటైన. 2) abrupt or curt in manner or speech, మాటలు, ప్రవర్తనలో అసభ్యముగా ఉన్న. *a.* 3) brusquely, మోటుగా. *- n.* 4) brusqueness, మోటుతనము.

***synonyms*** : blunt, discourteous, impolite.
***antonyms :*** courteous, tactful.

**bru'tal,** ★ (బ్రూటల్) *a.* 1) pert. to a brute, మృగప్రాయమైన. 2) like a brute, మృగము వంటి. 2) cruel, extremely ruthless or cruel, క్రూరమైన.

**brutalism,** (బ్రూటలిజ్మ్) *n.* deliberate crudeness of style in art, architecture literature etc, కళలలో కావాలని చూపే అనాగరికత, మోటుతనం.

**bru-tal'ity,** (బ్రూటాలిటి) *n.* 1) cruel, harsh or ruthless behaviour or treatment, క్రూరత్వము. 2) savage, క్రూరకృత్యము.

**bru'talize,** (బ్రూటలైజ్) *vt.* 1) to make somebody brutal, inhuman or unfeeling, క్రూరత్వముగలుగ జేయు. 2) to treat somebody brutally, cruelly or insensitively, క్రూరముగా ప్రవర్తించు.

**bru'tally,** (బ్రూటలీ) *adv.* in a cruel or harsh manner, క్రూరముగా.

**brute,** (బ్రూట్) *n.* 1) beast, మృగము. 2) a brutal person, క్రూరుడు. 3) savage, మూర్ఖుడు. 4) one of the lower animals, పశువు. *-a.* 5) belonging to the lower animals, పశువులకు చెందిన. 6) irrational, stupid, మూర్ఖుడైన.

***synonyms*** : beast, devil, savage.
***antonyms*** : gentleman, kindhearted.

**brutish,** (బ్రూటిష్) *a.* 1) like a beast, పశుప్రాయమైన. 2) irrational, వివేక శూన్యమైన. 3) cruel, barbaric, క్రూరమైన.

**bruxism,** (బ్రూక్సిస్మ్) *n.* habitual grinding of the teeth, అలవాటుగా పళ్ళు కొరకటం.

**bubble,** ★ (బబుల్) *n.* 1) a thin film of something usually spherical, or dome-shaped and filled with air or a gas, నీటిబుగ్గ. 2) false show, వట్టి బూటకము. *-vi.* 3) to form or produce spherical or dome shaped pockets of air or gas in a liquid rise in b.s, (నీరు మొ.) బుగ్గలుగా లేచు, పొంగు.

**bu'bo,** (బూబో) *n.* swelling and inflammation of a lymph node especially in the area of arm pit or groin, బిళ్ళ సంకటము లేక వ్యాధి.

**bu'bon'ic,** (బూబోనిక్) *a.* used to describe a swelling of the lymph nodes, వ్యాధి అయ్యేదు, బిళ్ళ సంబంధమైన.

**buccaneer,** (బక్‌నీర్) *n.* a pirate especially one who preyed on Spanish colonies and shipping in the West Indies in the 17th century, సముద్రముపై తిరుగు దొంగ.

**buck,** (బక్) *n.* 1) a male animal of some species including antelope, deer, goat, hare and rabbit, లేడి, చెవులపిల్లి మొ. వానిలో మగది. *vt.* 2) to soak or steep in dye, a process in bleaching, విరంజనము చేయు విధానము.

**buckaroo,** (బకారూ) *n, pl.* -roos. a cowboy, గొడ్లుకాచేవాడు.

**buck-basket,** (బక్‌బాస్కెట్) *n.* a basket used for keeping worn clothes, ఉతుకుటకై రేవుకు బట్టలువేసి తీసుకొనిపోవు గంప.

**buck-et,** ★★ (బకిట్) *n.* a tub for drawing up water, give the bucket, చేద, నీళ్ళుతోడుతొట్టి. 2) to dismiss, kick the bucket , ఉద్యోగముల నుంచి తొలగించు. 3) to die, మరణించు.

**bucketful,** (బకెట్‌ఫుల్) *a.* the contents of a bucket, చేదనిండైన the amount that a bucket will hold, చేదెడు,

**buck-le,** (బాకిల్) *n.* 1) a device for fastening, కొక్కి, గుండీ. *- vt.* 2) fasten with a buckle, కొక్కి తగిలించు.

**buck-ram,** (బక్‌రామ్) *n.* coarse cotton or linen fabric that has been stiffened with starch, gum or latex, పిండి పెట్టిన ముతకగుడ్డ.

**buck-skin,** (బక్‌స్కిన్) *n.* the skin of a male deer, జింక చర్మము.

**buck-stool,** (బక్ స్టూల్) *n.* a three or four legged wooden stool used while washing clothes, బట్టలుతుకుపీట.

**buck-tooth,** (బక్‌టూత్) *n.* a protruding upper front tooth, నోటి వెలుపలకు తోసుకువచ్చిన పన్ను.

**buck-wheat,** (బక్ వీట్) *n.* an Asian plant grown for its edible triangular seeds, గట్టిచేసిన పెద్ద గోధుమలు.

**buckytube,** (బకేట్యూబ్) *n.* 1) a microscopic carbon tube with a molecular structure similar to the buckyball, అరవై కర్బన పరమాణువులతో ఏర్పడిన బక్కీ గోళం వంటి అణు నిర్మాణంగల సూక్ష్మదర్శక కర్బన గొట్టము. 2) channel, కాలుష్య కుల్య.

**bud,** ★ (బడ్) *n.* 1) undeveloped flower, మొగ్గ. 2) shoot, అంకురము. *-vt.* 3) put forth buds, మొగ్గలువేయు. *-vi.* 4) to start shooting, మొలుచుట ఆరంభించు. 5) to rise a little, కొంచెము లేచు. 6) sprout, అంకురించు.

**budge,** (బడ్జ్) *vi.* move off, తొలగు.

**budg'et,** ★★★ (బడ్జెట్) *n.* 1) bag, సంచి, జోలె. 2) an often itemized estimate of income and spending of a country or company or anything during a specified period, రాబోవు సంవత్సరమునకు సుమారైన రాబడి మదింపు లెక్క.

**buff,** (బఫ్) *n.* 1) the leather of a buffalo, ఎనుముతోలు. 2) pale yellowish brown, కొంచెము పసుపు వర్ణము. *-a.* 3) made of buff leather, గేదె తోలుతో చేసిన.

**buf'falo,** (బఫెలో) *n.* 1) a name for certain large animals of the cattle family, గేదె, ఎనుము. 2) a soft leather made of a buffalo, గేదె జాతి జంతువు చర్మము. 3) (he buffalo) పోతు. (she buffalo) గేదె, a type of horned cattle, బఱ్ఱె. *-vt.* 4) to be wilder, to overawe, ఆశ్చర్యపరచు.

**buffalo chips,** (బఫెలో చిప్స్) *n.* dried buffalo dung used as fuel, పిడకలు.

**buff'er,** ★ (బఫర్) *n.* somebody or something that reduces shock or impact or protects against other harm by interception, buffer state or zone, రెండు బండ్లు మొ. తాకునపుడు వానికి దెబ్బ తగులకుండ మధ్య నుండు మెత్తవంటిది. 2) a neutral country or zone lying between two others whose relations are or may become strained, తటస్థ దేశము.

**buffer stock,** (బఫర్‌స్టాక్) a stockpile of an essential commodity held in reserve to keep its fluctuating price within an agreed range, అత్యవసర పరిస్థితుల కొరకు నిలువచేసిన ఆహార నిల్వలు.

**buf'fet,** (బఫెట్) *n.* 1) a blow with the fist, పిడి గుద్దు. *–vt.* 2) strike with the hand or fist, cuff, గుద్దు. 3) a meal at which people serve themselves from various dishes set out on a table or a counter, తనంతట తాను వడ్డించుకొను భోజనము.

**buffo,** (బఫో) *a.* 1) comic, హాస్యమైన. *-n.* 2) a comic actor in an opera, సంగీత రూపకంలో హాస్యనటుడు.

**buf-foon', (బఫూన్)** *n.* 1) clown, somebody who amuses other by clowning or by ridiculous behaviour, హాస్యకాడు.

**buf-foon'ery, (బఫూనరీ)** *n.* silly behaviour, హాస్యము.

**buff stick, (బఫ్‌స్టిక్)** a small stick covered with leather or the like, used in polishing, మెరుగు కఱ్ఱ.

**buffy, (బఫీ)** *a.* buff-coloured or approaching buff in colour, వెలవెలపోయే పసుపు వర్ణంగల.

**bug, ★ (బగ్)** *n.*1) an insect with thickened fore wings and mouth parts adapted for piercing and sucking, నల్లి. 2) a name applied loosely to certain insects, కొన్ని కీటకాలకు అన్వయించేపేరు. 3) a disease germ. Big bug, రోగకారక కీటకము, 4) an important person, ముఖ్యుడు.

**bug-bear, (బగ్‌బేర్)** *n.* 1) a bogy, scare crow, బూచి. 2) a source of obsessive or ground less fear. bug-word, వట్టి బెదరు పుట్టించునది. 3) a terrifying or threatening word, బెదరించుమాట.

**bug'ger, (బగ్గర్)** *n.* 1) somebody who practises sodomy, మరియొక మగవానితోగాని మృగములు మొదలయినటువంటివానితోగాని సంభోగించువాడు. 2) a contemptible or low person, నీచుడు. 3) a chap, fellow, ఒకడు. 4) something troublesome or unpleasant, ఇష్టము కానిది. -*vt.* 4) to commit buggery with. bugger about, జంతు సంపర్కము జరుపువాడు. 5) to be unprofitably busy. bugger off, to go away, ఆదాయములేక తీరికలేని. 6) get out. bugger up, వెళ్ళిపోవు. 7) to throw into confusion, తక్కువచేయు.

**buggery, (బగరీ)** *n.* the crime of sodomy, స్వజాతి పురుష సంపర్కము లేక జంతు సంపర్కము.

**bug-gy, (బగీ)** *n.* 1) a light weight horse drawn carriage, ఒంటిగుఱ్ఱపు బండి. *adj.* 2) infested with bugs, నల్లులతో నిండిన (పడక, మంచం మొ॥వి.)

**bu'gle, (బగిల్)** *n.* a brass instrument like a short trumpet without valves used for military signals, ఒక విధమైన బాకా.

**build, ★★★ (బిల్డ్)**, *vt.* 1) to erect (eg : a bridge, house etc.), కట్టు. 2) construct, నిర్మించు. -*n.* 3) construction, నిర్మాణము. 4) the physical structure, shape and size of a person or any construction, ఆకారము.

**builder, ★★ (బిల్డర్)** *n.* a person or company engaged in building or repairing houses or other large structures, కట్టువాడు, నిర్మించువాడు.

**building, ★★★ (బిల్డింగ్)** *n.* 1) construction, కట్టుట. 2) the business of constructing houses and other large structures, నిర్మించుట. 3) structure with walls and a roof, ఇల్లు కట్టడము.

**built, (బిల్ట్)** *p.t & p. p.* of build.

**built-in, (బిల్ట్‌ఇన్)** *a.* 1) included in or provided for as part of the plan or design of anything, not movable or removable,నిర్మాణములోనే ఏర్పాటు చేసిన. 2) having as a part of one's nature, స్వభావములోనేగల. 3) included as an integral part, ఒక ముఖ్య అంతర్గత భాగములుగాగల. -*n.* 4) any built-in household fixture, ఇంటిలో నిర్మాణములోనే స్థిరముగా చేర్చబడిన ఏదైనా.

**built-up, (బిల్ట్ అప్)** *a.* 1) having many houses or other buildings, చాలా ఇళ్ళు భవనములుగల. 2) urban or suburban, పట్టణ, ఉప పట్టణ భాగములైన. 3) made up of separate parts or layers, ప్రత్యేక భాగములు లేక తలములుగా నిర్మించిన.

**bulb, ★ (బల్బ్)** *n.* 1) any underground plant storage organ eg. corn, tuber or rhizome from which a new plant grows, గడ్డ, దుంప, దండ. 2) glass container of lamp filament, గాజుగోళ దీపము.

**bulb'ous, (బల్బస్)** *a.* 1) of or like a bulb, దుంపసం. 2) bulblike, దుంపవంటి, గుండ్రని.

**bul-bul, (బుల్‌బుల్)** *n.* 1) a nightingale, a greyish or brownish songbird of tropical Asia or Africa, పికిలిపిట్ట. 2) a song bird frequently mentioned in Persian poetry, పర్షియన్ కవితలో పేర్కొనబడిన పక్షి.

**bulge, (బల్జ్)** *n.* 1) swell or jet out, ఉబికియుండునది. 2) a protuberance, పొడుచుకొని వచ్చినది. 3) temporary increase, తాత్కాలిక పెరుగుదల.

**bulk, ★★ (బల్క్)** *n.* 1) volume, లావు. 2) great size, స్థూలత. 3) a huge body or mass, a sudden temporary increase, mass,size, పరిమాణము. 4) the largest or principal portion, అధికభాగము. –*v.* 5) to expand or swell, లావగు, ఉబ్బు.

***synonyms* :** dimension, extent, magnitude.
***antonyms* :** meagreness, smallness.

**bulk'y, (బల్కీ)** *a.* awkwardly, large, massive, stout, లావైన, స్థూలమైన.

**bull, ★★ (బుల్)** *n.* 1) male of cattle, ఎద్దు. 2) an edict of the Pope and bearing an official seal, రోమన్ కాథలిక్ మతాచార్యుల ఆజ్ఞాపత్రిక. 3) the taurus in the Zodiac, జ్యోతిష్యరాశులలో వృషభరాశి.

**bull-bait'ing, (బుల్ బెయిటింగ్)** *n.* chasing of bulls by bull dogs, ఎద్దులమీద కుక్కలను ఉసికొలుపుట.

**bull-dog,** **(బుల్‌డాగ్)** *n.* a smooth and muscular dog belonging to a breed developed in England by full baiting, ఒకజాతి భీకరమైన పెద్దకుక్క.

**bul'let,** ★★ **(బులెట్)** *n.* a projectile fire from a hand gun, rifle or other small fire arm, small ball, తుపాకి గుండు, చిన్న ఉండ.

**bullet'head** **(బులెట్‌హెడ్)** *n*: 1) obstinate person, పెంకితనం గల వ్యక్తి. 2) a clean round head, బోడిగుండు.

**bullet-headed** **(బులెట్ హెడెడ్)** *adj* : having a round head like a bullet, బోడిగుండు కలిగిన.

**bulletin** ★ **(బులెటిన్)** *n* : 1. an official statement of news or information, వార్తను, సమాచారాన్ని తెలిపే అధికార ప్రకటన. (eg : *news bulletin, health bulletin. etc.,*) 2. a magazine or news paper issued regularly by a society or an organization, ఒక సంఘం గాని, సంస్థ గాని సమాచారాన్ని తెలియజేయటానికి నడిపే పత్రిక.

**bulletproof,** **(బులెట్‌ప్రూఫ్)** *-a.* 1) that will not let bullets through, resistant to bullets, తుపాకి గుండు నిరోధక. *-vt.* 2) to make bullet-proof, తుపాకి గుండు నిరోధకముగా చేయు.

**bullfight,** **(బుల్ ఫైట్)** *n.* a fight between men and a bull in an arena. Bullfights are popular in Spain, Portugal, Mexico, and parts of South America, మదించిన ఎద్దులతో పోరు సల్పుట.

**bullfighter,** **(బుల్‌ఫైటర్)** *n.* a man who fights a bull in an arena, matador, ఎద్దుతోపోరు యోధుడు.

**bull'finch,** **(బుల్‌ఫించ్)** *n.* a small Eurasian bird with a short thick beak, a black head and a pink breast, జీనువాయిజాతిదైన ఒక పక్షి.

**bul'lion,** **(బులియన్)** *n.* 1) gold or silver in the form of bars or ingots, కడ్డీలు లేకపాళములుగా నున్న వెండి బంగారులు. 2) any metal in the form of an unshaped mass, కడ్డీలుగా ఉన్న లోహము.

**bull market,** **(బుల్ మార్కెట్)** a generally rising market, ధరలు పెరుగుతున్న విపణి.

**bull-mastiff or bullmastiff,** **(బుల్‌మస్టిఫ్)** *n.* a fearless, agile dog with a dense coat, a cross between a bulldog and mastiff, ఒక రకపు పెద్ద కుక్క.

**bullnecked,** **(బుల్ నెక్‌డ్)** *a.* having a thick neck, ప్రేలాడు లావు మెడలుగల.

**bull nettle,** **(బుల్ నెటెల్)** a silvery-leaved, prickly weed of the nightshade family, ఒక చెట్టు.

**bullock,** **(బులక్)** *n.* 1) a young domestic bull, చిన్న ఎద్దు లేక వృషభము. 2) a castrated domestic bull, విత్తులు తీసిన ఎద్దు.

**bull'y,** ★ **(బుల్లీ)** *n.* 1) somebody who distresses or persecutes others with threats, జగడాలమారి. 2) an aggresive person who intimidates or mistreats weaker people, అధిక ప్రసంగి. *-vt.* worry to intimidate or mistreats weaker people, బెదరించు, తొందరచేయు.

**bullyboy,** **(బుల్లీబాయ్)** *n.* a person hired to gain ends by violence or the threat of violence, thug, బెదరించి పనులు చేయించుకొనుటకు నియమించు వాడు.

**bullyrag,** **(బులీరాగ్)** *vt.* -ragged, -ragging. 1) to attack with abusive language, bully, బూతు మాటలతో దాడిచేయు. 2) abuse, బూతులు తిట్టు.

**bul'rush,** **(బుల్‌రష్)** *n.* a tall marsh plant with brown burry flower spices, జమ్ము, లేక జంబు అను చెట్టు.

**bul'wark,** **(బుల్ వర్క్)** *n.* 1) a fortification, బురుజు. 2) protection, కాపు. 3) protection, a walk like structure built to keep out attackers, రక్షణ, బురుజు.

**bum',** **(బమ్)** *n.* 1) the buttocks, పిరుదులు. 2) the anus; గుదము, ముడ్డి. *-vt.* 3) to have anal intercourse with, గుద మైథునము చేయు.

**bumbag,** **(బమ్‌బ్యాగ్)** *n.* a small bag usually worn on a belt round the wrist, నడుము చుట్టు బెల్టు బిగించి కట్టు సంచీ.

**bum'ble'bee,** **(బంబుల్‌బీ)** *n.* bumblebee, a large, wild loud-humming bee, పెద్ద రొదచేయు తుమ్మెద.

**bum-boat,** **(బమ్‌బోట్)** *n.* a small boat that is used for selling goods to ships at anchor, ఓడ మీదికి పండ్లు, సామగ్రి అమ్ముటకు తీసికొనిపోవు చిన్న పడవ.

**bummer,** **(బమర్)** *n.* 1) a tramp, దేశదిమ్మరి. 2) a disolute fellow, సోమరి. 3) something that creates difficulties, ఇబ్బంది కలిగించు వస్తువు.

**bump,** ★ **(బంప్)** *n.* 1) a light blow or impact, swelling, బుడిపి, బొప్పి. 2) a dull, heavy blow, దెబ్బ. *–vi. & vt.* 3) thump, to hit or knock somebody, దబ్బున కొట్టు. 4) to move in a jotting or bouncing way, కుదుపులతో కదులు. 5) to make a loud noise, పెద్ద ధ్వని చేయు.

**bumper,** **(బంపర్)** *n.* 1) a cup or glass filled to the brim for drinking a coast, సుధతో నింపిన గిన్నె. 2) bumper crop , unusually large crop, సుభిక్షితమైన పంట. 3) a protecting rim or bar on the front or back of a vehicle, వాహనములకు ముందు రక్షణగా ఉంచు లోహపు కమ్మి.

**bump'kin,** **(బంప్‌కిన్)** *n.* 1) country lout, పల్లెటూరివాడు. 2) a clown, హాస్యగాడు. 2) a pole at the back of a ship or boat to which a sail is attached by a rope, ఓడ లేక పడవకు వెనుక తెరచాపకట్టు కొయ్య.

**bumptious,** (బమ్షియస్) *a.* stating opinions aggressively or self importantly, దురభిమానియగు.

**bumpy,** (బంపీ) *a*, bumpier, bumpiest. 1) having bumps, full of bumps, కుదుపులుగల. 2) causing bumps, rough, కుదుపులు కలిగించు. *-adv.* 3) bumpily, కుదుపులతో. - *n.* 4) bumpiness, కుదుపుల గుణము.

**bum's rush,** (బమ్స్‌రష్) 1) a forcible ejection (of a person from a place), బలవంతముగా గెంటివేత, 2) any means used to get rid of someone, వెళ్లగొట్టు పద్ధతి.

**bum-steer,** (బమ్‌స్టీర్) 1) something misleading, తప్పుదోవ పట్టించేది. 2) false or worthless, give someone the bum's rush, తప్పుడు, ఉపయోగములేనిది. 3) to eject someone by force, బలవంతంగా పంపివేయు. 4) to dismiss someone summarily from one's employment, ఉద్యోగం నుంచి పూర్తిగా తొలగించు.

**bun,** ★ (బన్) *n.* 1) a small round bread roll, ఒక దినుసు మిఠాయి, చిన్న గుండ్రని రొట్టె. 2) hair formed into a rounded mass, కొప్పులోపెట్టుకొను వెంట్రుకల బంతి.

**bunch,** ★★ (బన్ఛ్) *n.* 1) cluster, గెల. 2) a collection of number of things grouped or joined together, గుత్తి.

**bunch-backed,** (బన్ఛ్ బేక్డ్) *a.* hump backed, గూనిగల.

**bunch'y,** (బన్ఛీ) *a.* 1) having bunches, గెలలుగల. 2) growing in branches or like a bunch, గెలలుగా పెరుగు.

**bunco,** (బన్కో) *pl.* -cos, -coed, -coing. *n.* 1) a swindle, especially one perpetrated by means of cardsharping or some form of confidence trick, మోసం. 2) a kind of card game, ఒక రకమైన పేకాట. *-vt.* 3) to swindle or cheat. Also, bunko, మోసము చేయు.

**bun'combe,** (బన్‌కూమ్) *(bunkum)*, *n.* 1) humbug, దగా. 2) claptrap, మోసము. 3) bombastic speech making intended for the newspapers rather than to persuade the audience, ప్రేక్షకులను కాక వార్తా పత్రికలను మాత్రమే ఉద్దేశించి చేసిన శబ్దాడంబర ఉపన్యాసం.

**bund,** (బండ్) *n.* 1) mean made embankment or dam, గట్టు. 2) an embankment or dyke surrounding rice fields, అడ్డుకట్ట.

**bun'dle,** ★ (బండిల్) *n.* 1) a collection of things tied wrapped or held together, మూట, కట్ట. 2) loose package, పొట్లము. *-vt.* 3) tie in a bundle, మూటకట్టు. 4) to push somebody or something roughly and hurriedly, త్రోసి వేయు.

**bungalow,** (బంగలో) *n.* a one storeyed building, ఒకే అంతస్తు గల భవనము, బంగళా.

**bungee,** (బంగీ) *n.* elastic rope for securing baggage, సామానులు కట్టటానికి ఉపయోగించే సాగే త్రాడు.

**bung-full,** (బంగ్‌ఫుల్) *a.* crammed or stuffed full, నిండా కూరిన, కుక్కిన.

**bung'hole,** (బంగ్ హోల్) *n.* a hole in a barrel or net used for drawing the contents and closed with a bung, పీపానోరు, లేక రంధ్రము.

**bun'gle,** (బన్గిల్) *vt. & vi.* 1) anything clumsily done, మడ్డిగా పనిచేయు. 2) to cause something to fail through carelessness or incompetence, చిందరవందరగా చేయు.

**bungler,** (బంగ్లర్) *n.* a person whose carelessness or incompetence causes failure, మడ్డిగా కృషిచేయు పనివాడు.

**bungling,** (బంగ్లింగ్) *n.* work of carelessness or incompetence, మడ్డిగా పనిచేయుట.

**bunion,** (బనియన్) *n.* inflammation of the sac around the first joint of the big toe, మడమశూల.

**bunk,** (బంక్) *n.* 1) a simple narrow bed built on a shelf or in a recess, ఓడమీది కేబినులోని పడకబల్ల, చిన్న పడక. *-vt.* 2) to occupy a bunk, పడక భాగమును తీసుకొను.

**bun'ker,** (బంకర్) *n.* 1) a full storage container on ship, ఓడమీది బొగ్గుతొట్టె. 2) a large out door bin or chest, పెద్ద తొట్టి వంటి నిలువ పరికరము. 3) an underground bomb proof shelter, భూగర్భములో బాంబుల నిరోధక గృహము. 4) a thin worsted cloth made of hair forship's colours, సన్నని రోమపుగుడ్డ. 5) a bird of the flinch genus, జీనువాయివంటి ఒక పిట్ట. 6) a box or recess in a ship's cabin, ఓడ గదిలో విశ్రాంతికి ఏర్పాటు చేసిన చిన్న పెట్టెవంటి భాగము. 7) a sleeping berth any where, నిద్రాశయ్య.

**bunt'ing,** (బన్టింగ్) *n.* 1) something which floats, తేలునట్టిది. 2) a floating secured mark, serving as a guide as a warming, లంగరుగాని ఊళ్లు మొ. గాని అడుగున ఉన్నవని తెలియుటకు నీటిపైన ఆ తావున తేలవేయు గురుతు. 3) to provide or mark with a buoy, తేలవేయువానిని సమకూర్చు. *-vt.* 4) float, తేలవేయు.

**buoy'ancy,** (బాయన్సీ) *n.* 1) the tendency of a liquid or gas to causeless dense objects to float or raise to the surface, lightness, తేలునట్టి గుణము. 2) cheerfulness, ఉల్లాసము.

**buoy'ant,** (బాయన్ట్) *a.* 1) tending to float or to buoy up, తేలెడి, తేలికైన. 2) light, చులకని. 3) light hearted, vivacious, ఉల్లాసముగల.

**burble,** **(బర్బుల్)** *n.* 1) a murmur, గొణుగుడు. *vt & vi.* 2) to murmur, గొణుగు.

**bur'den,** **(బర్డన్)** *n.* 1) a load being carried, బరువు, భారము. 2) chorus in a song, పాటయొక్క పల్లవి. 3) a pilgrim's staff, చేతికర్ర. *-vt.* 4) load, to cause somebody or something to carry a burden, బరువెక్కించు.

*synonyms* : anxiety, obligation, stress.
*antonyms* : easy thing, enjoyment.

**bur'densome,** **(బర్డన్సమ్)** *a.* 1) heavy, బరువైన. 2) difficult or worrying to bear or deal with, కఠినమైన.

**bu'reau,** ★★ **(బ్యూరో)** *n.* 1) a chest of drawers, బీరువ, అల్మరా. 2) an organization or its branches, సంస్థ లేక దాని శాఖలు. 3) a writing table combined with a chest of drawer, సొరుగులుగల వ్రాతబల్ల. 4) a government department, ప్రభుత్వశాఖ.

**bu-reau'cracy,** ★★ **(బ్యూరోక్రసీ)** *n.* an administrative system especially in a government that divides work into specific categories carried out by special departments of nonelected officials, రాజకీయ శాఖలలోని రాజ్య పరిపాలనా పద్ధతి, అధికార స్వామ్య పరిపాలన.

**bureaucrat,** ★ **(బ్యూరోక్రాట్)** *n.* 1) an official in a bureaucracy, పరిపాలనా శాఖోద్యోగి. 2) a government official who insists on rigid routine, విధాన పర నియమాలను కఠినంగా అనుసరించే ప్రభుత్వోద్యోగి.

**bureaucratese,** **(బ్యూరోక్రాటీస్)** *n.* officialese, ఉద్యోగ విధానం. bureaucratic jargon, విధానపర పద్ధతులు.

**bureaux,** **(బ్యూరోక్స్)** *n. Pl. pl.* of bureau, అల్మరాలు.

**bur'gess,** **(బర్గెస్)** *n.* one who lives in a city, నగరవాసి.

**bur'gh,** **(బర్గ్)** *n.* a town or a city, ఊరు, పురము.

**burg'lar,** ★ **(బర్గర్)** *n.* housebreaker, somebody who enters a house illegally in order to steal something, కన్నపుదొంగ.

**burg'lary,** ★ **(బర్గరీ)** *n.* house-breaking, somebody who enters a house illegally or an instance of such a crime, కన్నపుదొంగతనము.

**burgle,** **(బర్గిల్)** *vt., vi.,* -gled, -gling. 1) to break into (a building) to steal, దొంగతనము చేయుటకు కన్నమువేయు. 2) burglarize, దొంగతనముచేయు.

**burgomaster,** **(బర్గోమాస్టర్)** *n.* the major or chief magistrate in some Northern European towns, ఊరిపెద్ద.

**bur'grass,** **(బర్గ్రాస్)** *n.* a type of grass, అంట్రింతగడ్డి, అక్షింతల గడ్డి.

**bur-ial,** ★ **(బరియల్)** *n.* 1) interment, పూడ్చుట. 2) sepulture, ఖననము చేసిన ప్రదేశము. 3) the act or ceremony of putting a dead body into the ground or into the sea, పాతిపెట్టుట.

**burial-ground,** **(బరియల్‌గ్రౌండ్)** *n.* an area of land where dead bodies are burried especially an ancient site, శ్మశానభూమి.

**burial-service',** **(బరియల్‌సర్వీస్)** *n.* the performance or rioted of burying a dead boy, దహన సంస్కార కర్మ.

**buried,** **(బరీడ్)** *a.* one that is buried, పాతిన, పూడ్చిపెట్టిన.

**bu'rier,** **(బరియర్)** *n.* one who buries, పాతిపెట్టువాడు.

**bu'rin,** **(బరిన్)** *n.* a kind of chisel of tempered steel used in copper engraving, రాగిపట్టాలపై చెక్కుటకు ఉపయోగించే గంటము.

**burke,** **(బర్కె)** *vt.* 1) to murder somebody silently and without leaving marks or wounds, గొంతుక నులిమి చంపు. 2) to prevent spread of information, సమాచారము పొక్కకుండా దాచు.

**bur-lesque',** **(బర్లెస్క్)** *n.* 1) a ludicrous imitation, ఎగతాళి. 2) mockery by ludicrous imitation, పరిహాసము.

**bur'ly,** **(బర్లీ)** *a.* 1) big and sturdy, లావైన. 2) strong and with a broad sturdy frame, స్థూలమైన.

**burn,** ★★★ **(బర్న్)** *vt.* 1) set on fire to, to burn, కాల్చు. 2) roast, వేపు. 3) to cause a mark by making hot by intense heat, brand, చుఱకపెట్టు, వాతవేయు. *-vi.* 4) be on fire, కాలు, మండు. *-n.* 5) brand, కాలిన గాయము, చురక.

✦ **'కాలడం' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

*1. burn* : to be on fire, దేనినైనా కాల్చారు అని చెప్పేందుకు ఈ పదాన్ని వాడతారు.

*2. char* : to become black by burning, మండటం వల్ల నల్లగా మారింది అని చెప్పేందుకు 'char' అనే పదాన్ని వాడతారు.

*3. blacken* : to make something black, నిప్పు వల్ల నల్లగా మారింది అని చెప్పేందుకు 'blacken' అనే పదాన్ని వాడతారు.

*4. scald* : to burn part of your body with hot liquid or steam, వేడినీరు లేదా ఆవిరితో కాలింది అని చెప్పేందుకు 'scald' అనే పదాన్ని వాడతారు.

*5. scorch* : to burn and lightly damage the surface by making it too hot, వేడితో ఉపరితలం మండింది అని చెప్పేందుకు 'scorch' ను వాడతారు.

| | | |
|---|---|---|
| *6. sear* | : | to burn the surface of something in a sudden and powerful way, వేడి లేదా మంట వల్ల ఉపరితలం కాలింది అని చెప్పేందుకు ఈ పదాన్ని వాడతారు. |
| *7. singe* | : | to burn the surface of something by mistake, అనుకోకుండా కాలింది అని చెప్పేందుకు 'singe'ను వాడతారు. |
| *8. blaze* | : | to burn brightly and strongly, కాంతివంతమైన నిప్పుతో మండుతోంది అని చెప్పేందుకు 'blaze' అనే పదాన్ని వాడతారు. |
| *9. flame* | : | to burn with a bright flame, అగ్నిజ్వాలలో కాలింది అని చెప్పేందుకు ఈ పదాన్ని వాడతారు. |
| *10. flare* | : | to burn with a bright flame for a short time, మంచి కాంతితో తక్కువ సమయం పాటు మండింది అని చెప్పేందుకు ఈ పదాన్ని వాడతారు. |
| *11. roast* | : | to burn food directly on fire, నిప్పు మీద కాల్చారు అని చెప్పేందుకు 'roast' పదాన్ని వాడతారు. |
| *12. sizzle* | : | to burn with a noise, శబ్దం చేస్తూ కాలింది అని చెప్పేందుకు ఈ పదాన్ని వాడతారు. |
| *13. set a fire* | : | to burn something నిప్పు అంటించారు అని చెప్పేందుకు ఈ phraseను వాడతారు. |
| *14. incinerate* | : | to burn something until it is completely destroyed, పూర్తిగా కాలిపోయింది అని చెప్పేందుకు ఈ పదాన్ని వాడతారు. |
| *15. cremate* | : | to burn the dead body as funeral ceremony, దహన సంస్కారం అని చెప్పేందుకు ఈ పదాన్ని వాడతారు. |
| *16. smoulder* | : | to burn slowly without flames, మంట లేకుండా చిన్నగా కాలుతోంది అని చెప్పేందుకు 'smoulder' అనే పదాన్ని వాడతారు. |
| *17. light* | : | to start something to burn, జ్యోతి వెలిగించారు అని చెప్పేందుకు ఈ పదాన్ని వాడతారు. |
| *18. ignite* | : | to start to burn, వెలిగించారు లేదా మండించారు అని చెప్పేందుకు ఈ పదాన్ని ఉపయోగిస్తారు. |

**burn'ing,** ★★ **(బర్నింగ్)** *n.* 1) on fire, కాలుట, మండుట. *–a.* 2) to consume or injure by fire, కాలుచున్న, మండుచున్న. 3) on fire producing flames, మండెడు. 4) extremely hot, చాలా వేడియైన.

**burn'ing-glass, (బర్నింగ్ గ్లాస్)** *n.* a convex lens that can concentrate the sun's rays to produce an intense spot of heat, భూతద్దము.

**burn'ing-question, (బర్నింగ్ క్వెషెన్)** *n.* a problem which has to be solved immediately, వెంటనే పరిష్కారము చేయవలసిన ప్రశ్న.

**burning-place, (బర్నింగ్‌ప్లేస్)** *n.* place where dead bodies are burnt on pyres in some countries, శ్మశానభూమి.

**bur'nish, (బర్నిష్)** *vt.* 1) to polish metal until it shines, మెఱుగుపెట్టు. *–n.* 2) polish, a smooth shiny finish, మెఱుగు.

**bur'nishing, (బర్నిషింగ్)** *a.* 1) that which is used for polishing.burnishment, మెఱుగుపెట్టెడు. *n.* the act of burnishing, మెఱుగుపెట్టుట.

**burnt, (బర్న్ట్)** *a.* affected or spoiled by burning, కాలిన, మండిన. *p. t & p. p.* of burn.

**burnt almonds, (బర్న్ట్ ఆల్‌మండ్స్)** almonds cased in burnt sugar, పంచదార పాకంలో పెట్టిన బాదం పప్పులు.

**burnt offering, (బర్న్ట్ ఆఫరింగ్)** 1) an offering, especially a whole animal, burned on an altar as a sacrifice to a god or gods, బలిపీఠంపై కాల్చి చేసిన పశుబలి. anything offered as a sacrifice, బలి.

**burnt-out, (బర్న్ట్ అవుట్)** *a.* 1) exhausted, పూర్తి అలసిపోవు. 2) worn out, శక్తి ఉడిగిన. 3) dissipated, శక్తి శూన్యుడు.

**burnt sienna, (బర్న్ట్‌సీయినా)** 1) a dark-brown colour, ముదురు గోధుమరంగు. 2) a pigment of this colour, ముదురు గోధుమ రంగు మూలకం.

**burnup, (బర్నప్)** *n.* the consumption of fuel in a nuclear reactor, పరమాణు రియాక్టర్‌లో ఇంధనము పూర్తిగా అయిపోవుట.

**burny, (బర్నీ)** *a,* burnier, burniest. 1) (Informal.) burning, మండెడి. 2) fiery, భయంకరమైన.

**burr, (బర్)** *n.* also, buhr. 1) a rough ridge or edge left by a tool, especially on metal or wood after cutting, drilling, or punching it, కరకైన అంచులుగలది. 2) a tool used especially by engravers and die makers to cut and shape metal, లోహమును ఖండించుటకు వాడు పనిముట్టు. 3) a tool with a head shaped like a bur, used by dentists in drilling, దంతవైద్యులు వాడే పనిముట్టు.

-*vt.* = bur, 4) to form a rough ridge or edge on, గుంద్రని రంపమువంటి ధ్వనిచేయు. -*a.* 5) burrlike, బర్రు పరికరమువంటి.

**burra sahib, (బుఱాసాహిబ్)** a title of respect for the head of a family, a chief officer, etc., in India, భారతదేశంలో కుటుంబ పెద్దను పిల్చే గౌరవ వాచకము.

**bur reed, (బర్‌రీడ్)** anyone of a genus of perennial aquatic plants with narrow, reedlike leaves and burlike fruits, అంట్రింతలు, చిగిరింత గడ్డి.

**bur-row, (బరో)** *n.* a hole in the ground, కొన్ని జంతువులు నేలలో చేసికొనియుండు కన్నము, బొక్క, బొరియ. -*vt.* to make a hole or turnel by digging, బొక్కచేయు.

**bur'sar, (బర్సార్)** *n.* 1) an official who has charge of funds particularly in a university, college or school or monastery, బొక్కసముపై అధికారి. 2) treasurer, కోశాధికారి.

**bur-sary, (బర్‌శారీ)** *n.* 1) treasury, బొక్కసము. 2) a grant or scholarship to a student at a school, college or a university, విద్యార్థికి ఇచ్చు ఉపకారవేతనము.

**burse, (బర్స్)** *n.* 1) a fund or foundation to provide allowances for students, విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వటానికి ఏర్పాటుచేసిన నిధి. 2) such an allowance, ఉపకార వేతనం.

**bursiform, (బర్శిఫామ్)** *a.* 1) shaped like a purse, pouchlike, సంచీవంటి ఆకారముగల. 2) vesicular, బుడుగవంటి ఆకారముగల.

**bursitis, (బర్సిటిస్)** *n.* inflammation of a bursa, usually near the shoulder or hip, భుజం దగ్గర, నడుం దగ్గర ఏర్పడే గడ్డవలన బాధ.

**burst, ★★ (బర్స్ట్)** *vi.* 1) to break open or cause to give way suddenly, పగులు. 2) to break into pieces, పేలిపోవు. 3) break open, బద్దలయిపోవు. –*vt.* 4) break open, పగులగొట్టు. –*n* 5) an act, occasion or result by bursting, దడాలున బ్రద్దలయిపోవుట. 6) suddenly coming out, బయటపడుట. 7) a. b. of laughter = పకాలున నవ్వుట.

**burthen, (బర్దెన్) =** 1) a load, భారము. 2) something grievous, oppressive or difficult to fear, a Burden, కష్టమైన పని.

**bur'y, ★★ (బరి)**, *vt.* to dig a hole, put something in it and replace the soil or other material removed, పాతిపెట్టు.

**bus, buss, ★★★ (బస్)** *n.* 1) a road vehicle with one or two decks for transporting passengers, మోటారుబండి. -*vi.* 2) to transport by bus, బండి ఎక్కిపోవు. 3) to go by bus, బస్సు ద్వారా ప్రయాణము చేయు.

**bu'sh, ★★★ (బుష్)** *n.* thicket a woody plant that is smaller than a tree and has many branches growing up, పొద.

**bushy,** *a.* 1) full of or like bushes, పొదలుగల, పొదలవంటి. 2) thick, very thick and full, దట్టమైన. 3) like a bush, పొదవలె.

**busily, (బిజీలీ)** *adv.* actively in an active energetic and concentrated way, మిక్కిలి పనిగా.

**busi'ness, ★★★ (బిజినెస్)** *n.* 1) employment, పని. 2) occupation, వృత్తి. 3) affair, కార్యము. 4) affair, matter, సంగతి. 5) trade, వర్తకము. 6) concern, జోలి, సంబంధము. 7) a particular trade or profession, ఒక కార్య విధానము.

**busi'ness-like, (బిజినెస్‌లైక్)** *a.* showing qualities or attributes that are useful and desirable in a business context, వ్యవహారము తెలిసిన, వ్యవహారపు రీతిని క్రమముగానైన.

**bus'kin, (బస్కిన్)** *n.* a thick soled laced boot worn by tragic actors in ancient Greece to give them extra height, ప్రాచీనకాలములో గ్రీసు దేశంలోని విషాద నాటకనటులు ధరించే ఒక మోస్తరు జోడు.

**busload, (బస్‌లోడ్)** *n.* as many as a bus can hold or carry, బస్సులో పట్టనంతమంది.

**busman, (బస్‌మన్)** *n, pl.* -men. a driver or conductor on a bus, బస్సు కండక్టరు లేక డ్రైవరు.

**busman's holiday, (బస్‌మాన్స్ హాలిడే)** a holiday spent in doing what one does at one's daily work, బస్సు పనివారికి ఇచ్చు సెలవు.

**buss, (బస్)** *n.* to kiss somebody or something in a rude and clumsy manner, మోటుతనముగ ముద్దు పెట్టుకొనుట.

**bust, ★(బస్ట్)** *n.* 1) a sculpture of the head and shoulders of a person, (ఊర్ధ్వభాగము) నడుమునకు పైభాగము మాత్రమున్న బొమ్మ. 2) a woman's breasts or the measurement around this part of her upper body, స్త్రీ యొక్క రొమ్ము పై భాగములేక ఆభాగపు కొలత.

**bustard, (బస్టార్డ్)** *n.* a bird with long legs and a rotund body that lives on open grassy lands, కొంగజాతి పక్షి.

**bus'tle, (బస్టిల్)** *vt.* 1) move noisily, సందడిచేయు, -*n.* 2) hurried activity, సందడి. 3) energetic buzy and noisy activity, హడావిడి.

**bus'y, ★★★ (బిజీ)** *a.* 1) fully occupied in a particular work or activity, పనిగానున్న, పనిలోనున్న. –*vt.* 2) employ, engage, to start doing something that keeps occupied and working, పనిలోపెట్టు.

**bus'y-body, (బిజీబాడి)** *n.* 1) a person who tends to meddle in other people's business, అధిక ప్రసంగి. 2) a mirror at a window arranged to show the street below, కిటికీ దగ్గర వీధులను చూపుటకు ఏర్పాటు చేసిన అద్దము.

**busyness, (బిజీనెస్)** *n.* being busy, పని తొందర, పనిలో నిమగ్నత.

**busywork, (బిజీవర్క్)** *n.* work assigned or done merely to fill time or to appear to be busy, పనితొందరలో ఉన్నట్లు కన్పించటానికి లేక కాలం గడపటానికి వచ్చే పని.

**but, ★★★ (బట్)** (1), *conj.* 1) on the other hand, అట్లు కానియెడల. 2) yet,అయినను. 3) if not, కానియెడల. 4) unless, కాకపోతే. 5) except that, అదికాక. 6) other than, దానికంటె. 7) otherwise than, ఆ విధంగా కాక. 8) except, save, that, తప్ప. 9) that not,అదికాని. - *prep.* 10) with the exception of, అది లేకుండా. 12) except, తప్ప. 13) save, కాక. 14) other than, అట్లుకాక. -*pron.* 15) who not, ఎవరుకాని. 16) which not, ఏదికాని. - *adv.* 17) no more than, only, అంతకంటె ఎక్కువకాని. 18) merely, కొద్దే. 19) only, మాత్రమే. 20) not otherwise, వేరు విధముగాకాక. 21) definitely, తప్పక. 22) positively, సకారాత్మకముగా.

**but, (బట్)** (2), *n.* 1) an outer room (kitchen) of a cottage, especially the outer of two (the inner being the ben ), చిన్న ఇంటిలో బయటిగది. -*a.* 2) outside, outer, బయటగా. 3) exterior, బయట ఉన్న. -*adv.* 4) in the outer part of a cottage, చిన్న ఇంటి బయట భాగంలో. 5) outside, బయటివైపు.

**butch, (బుచ్)** *n.* 1) a kind of poisonous herb,వత్సనాభి, వసనాభి, విషనాభి. 2) a very short haircut for men or women, స్త్రీలు పురుషుల చిన్న తల క్షౌరము. 3) an aggressively tough men, లొంగని వ్యక్తి. -*a.* 4) tough, లొంగని.

**butch'er, ★(బుచర్)** *n.* 1) somebody who cuts up, prepares and sells meat, కసాయివాడు, –*vt.* 2) to kill people in a brutal way, గొడ్డును చంపునట్లు చంపు. 3) to slaughter and prepare the meat of an animal for food, జంతువును చంపి మాంసమును తయారుచేసి అమ్ము.

**butch'er-bird, (బుచర్ బర్డ్)** *n.* an Australian song bird of the magpie family, దూదేకుల పిట్ట.

**butch'ery, (బుచరీ)** *n.* 1) great or cruel slaughter, కటికపని. 2) the work or trade of a butcher, కసాయిపని. 3) brutal senseless and cruel slaughter of people, జనహననము. 4) a slaughter house, కసాయికొట్టు.

**but'ler, (బట్లర్)** *n.* 1) an employee who is appointed or engaged incharge of stores, ఉగ్రాణముపై నియమింపబడిన పనివాడు లేక నౌకరు. 2) the male head servant in large or important household with responsibilities of serving food, over looking servants and articles, పెద్ద పెద్ద ఇళ్లలో గానీ, హోటళ్లలోగానీ, భోజన పదార్థములు, ఇతర వస్తువులపై పర్యవేక్షణ చేయు నౌకరు.

**butt, (బట్)** *n.* 1) the thicker end (of gun etc.), (తుపాకి మొ. వాని) మొద్దు భాగము. 2) target, గుఱి. 3) subject, ఆస్పదము. 4) a large cask of varying capacity, నూటయిరువది ఆరు గాలనుల పీపా. 5) Make a b. of = ఎగతాళి చేయు. 6) The b. of the company = అందఱి అపహాస్యమునకు ఆస్పదమైనవాడు. –*vt.* & *vt.* 7) to push with head or horns as a goat etc, కొమ్ములతో పొడుచు.

**butt-end, (బటెండ్)** *n.* 1) as pear, ఈటె. 2) an arrow, బాణము. 3) the thicker or larger end of something such as the part of a rifle held against shoulder, తుపాకి మొ. వాని అడుగు మొద్దు భాగము.

**but'ter, ★★ (బటర్)** *n.* 1) an edible fatty solid obtained from cream by chuning, వెన్న. –*vt.* 2) cover with b, Buttered వెన్న, చమురు. -*a.* 3) buttered, వెన్నపులిమిన.

**buttered fingers, (బటర్డ్ ఫింగర్స్)** *n.* 1) fingers smeared in butter, వెన్న తగిలిన వ్రేళ్ళు. 2) somebody who drops things accidentally out of clumsiness or poor coordination, వస్తువులను పడవేయు వాడు.

**butterfish, (బటర్ ఫిష్)** *n.pl.* fishes or (collectively) - fish. anyone of several small, edible, silvery fishes with slippery skins, ఒక రకమైన చేపలు.

**butterflied, (బటర్ప్లయిడ్)** *a.* split and spread apart like the wings of a mounted butterfly, సీతాకోక చిలుక రెక్కలవలె చీలి వ్యాపించిన.

**but'terfly, ★ (బటర్ఫ్లై)** *n.* an insect with big colourful wings which is developed from caterpillar stage, సీతాకోక చిలుక.

**butterfly chair, (బటర్ఫ్లై ఛెయిర్)** *n.* a wide-backed easy chair with a canvas support for the body and a metal frame, వెడల్పువెనుకభాగము గల వాలుకుర్చీ.

**butterfly fish, (బటర్ఫ్లై ఫిష్)** *n.* any one of several fishes noted for their bright colours or for their broad fins somewhat resembling the wings of the butterfly, రంగు రంగుల చేపలు.

**butterfly stroke, (బటర్ఫ్లై స్ట్రోక్)** *n.* a breaststroke in which both arms are brought out of the water and over the head and drawn back together, ఈతలో చేతులుజారజాపి ఈదు విధానము.

**butterfly tail,** **(బటర్‌ఫ్లై టెయిల్)** *n.* an aircraft tail assembly having the stabilizers and elevators set at an acute dihedral, forming a v, ప్రత్యేకమైన విమానపు తోక.

**butter-head,** **(బటర్‌హెడ్)** *n.* a type of lettuce that forms a smaller head than crisp lettuce, and has waxy or buttery leaves, ఒక రకపు ఆకుకూర.

**butterine,** **(బటరిన్)** *n.* an artificial butter, oleo-margarine or margarine, కృత్రిమ వెన్న.

**butteris,** **(బటరిస్)** *n.* a steel instrument for pairing the hoofs of horses, గుర్రపు నాడాలతో తయారుచేయు ఉక్కుపరికరము.

**butter knife,** **(బటర్ నైఫ్)** *n.* a small knife with a dull edge for cutting and spreading butter at the table, వెన్న చురుము కత్తి.

**butter milk,** **(బటర్ మిల్క్)** *n.* a sour tasting drink that is made by adding certain micro organisms to milk, మజ్జిగ, చల్ల.

**but'-ter-tooth,** **(బటర్ టూత్)** *n.* the tooth that is in the front part of the mouth, ముందటిపల్లు.

**but'tery,** **(బటరీ)** *a.* resembling, tasting like or containing butter, వెన్నవంటి.

**but'tock,** **(బటక్)** *n.* breech, in humous either of the two fleshy mounds above the legs and below the hollow of the back, పిఱుదు, పిఱ్ఱ.

**button,** ★★ **(బటన్)** *n.* 1) knob, బొత్తాము. 2) a knob or disc, used as a fastening ornament or badge, గుండి, కొక్కెము, గుబ్బ. – *vt.* 3) fasten with a button, బొత్తాము తగిలించు.

**but'tress,** **(బట్రెస్)** *n.* 1) a projecting support built on to the outside a wall to support it, అండగోడ. 2) a supporting wall that is built against a wall to support it, దన్నుగోడ.

**bux'om,** **(బక్సమ్)** *a.* 1) healthy & lively, ఉల్లాసముగా నున్న. 2) with large breasts , పెద్ద వక్షములు గల. 3) used to describe a woman with a full figure, భారీ కాయముగల స్త్రీని తెలుపు పదము.

**buxomly,** **(బక్సమ్లీ)** *adv.* 1) jolly, ఆనందముగా. 2) lively, ఉల్లాసముగా. 3) in a manner of plumps and healthy looking and acitve, ప్రఫుల్లముగా.

**buy,** ★★★ **(బై)** *vt.* 1) to purchase by money, కొను. 2) acquire something by paying price, ధనమును ఇచ్చి సొంతముచేసుకొను.

**buy'er,** ★★★ **(బైయర్)** *n.* one who buys, కొనెడివాడు.

**buy-out or buyout,** **(బైఅవుట్)** *n.* the purchase of an entire company or of the entire stock of a product, ఒక కంపెనీ మొత్తమును గానీ, వారి ఉత్పత్తి మొత్తమునుకానీ కొనుట.

**buzz,** **(బజ్)** *n.* 1) steady humming sound, ఝుంకారము. 2) humming noise, గోలగోల. -*vi.* 3) hum, ఝుంకారముచేయు.

**buz'zard,** **(బజార్డ్)** *n.* a large hawk, ఒక విధమగు డేగ.

**buzzer,** **(బజర్)** *n.* 1) an apparatus that makes a buzzing sound, ఝుంకారము చేయునది. 2) an electronic device that makes a humming or buzzing sound when activated, విద్యుద్ఘంట.

**by',**★★★ **(బై)** *prep.* 1) with, వలన చేత. 2) through, గుండా, ద్వారా. 3) at the side of, దగ్గఱ. 4) nearer or next to , వద్ద. 5) at the rate of, చొప్పున. B. & b. = అన్నట్టవును, నాకొక సంగతి జ్ఞాపకము వచ్చినది. 6) B. the b. = అన్నట్టవును, నాకొక సంగతి జ్ఞాపకము వచ్చినది. 7) Day b. day = దినదినముగా. 8) B. degrees = క్రమక్రమముగా. 9) B.turns = వంతుల ప్రకారము. 10) How did you come b. this book? నీకు ఈ పుస్తక మేలాగు వచ్చినది? -*adv.* 11) near, దగ్గఱ, సమీపమున. 12) aside, ప్రక్కను, ఓరగా.

**by'-blow',** **(బై బ్లో)** *n.* 1) a side blow, ప్రక్కదెబ్బ. 2) a man's illegitimate child, అనైతికముగా పుట్టిన బిడ్డ.

**by-byes,** **(బైబైస్)** *n. pl.* = sleep, నిద్రకు పిల్లలు వాడు మాట.

**bye** ★★★ **(బై)** *n.* 1) not important, అప్రధానమైనది. 2) in sports automatic advance to next round, తరువాత పోటీకి పోవు అవకాశము కలుగు. 3) extra run without hitting a ball in cricket, అదనపు పరుగు (క్రికెట్). -*a.* 4) aside from the main point, ముఖ్య విషయము కాక. 5) incidental, మధ్యలో వచ్చిన. 6) by the bye, అది అలా ఉండగా. 7) incidentally. go bye-bye, బయటకుపోవు. 8) to go out, బయటకు పోవు. 9) leave, వదలిపోవు.

**bye-bye,** **(బైబై)** *interj.* good-by, వీడ్కోలు.

**by-election,** **(బై ఎలక్షన్స్)** *n.* 1) (British.) a special election, ఉప ఎన్నిక. 2) election held at a time other than that of the regular elections, సాధారణ ఎన్నికలు కాక ప్రత్యేకముగా నిర్వహించు ఎన్నిక.

**by-end,** **(బై ఎన్డ్)** *n.* a secondary or incidental aim or object, especially a private end, or secret purpose or design, అప్రాముఖ్య లక్ష్యము, మధ్యలో ఏర్పడిన లక్ష్యము.

**by-gone', (బైగాన్)** *a.* 1) past, gone by, జరిగిపోయిన. 2) having happened a long time ago, గతించిన.

**by-lane, (బైలేన్)** *n.* private lane, సందు.

**by'-law', (బైలా)** *n.* 1) a law made by a local authority that applies only in that area, నియమావళి, ఆయా సంఘమువారలు చేసికొను చట్టము. 2) a secondary law, ఉపనియమము.

**by-line, (బై లైన్)** -lined, -lining. *n.* 1) a line at the beginning of a newspaper or magazine article giving the name of the writer, వార్తాపత్రిక, పత్రికలలో రచయిత పేరు తెలుపు ఉపపంక్తి. -*vt.* 2) to write and sign one's name to, పేరు వ్రాసి సంతకము చేయు.

**by'name, (బై నేమ్)** *n.* somebody's nick name, హాస్యమునకుగాని ముద్దుచేతగాని పెట్టుపేరు.

**by-pass or bypass, ★ (బైపాస్)** *n.* 1) a road, channel, or pipe providing a secondary passage to be used instead of the main passage, ప్రక్కన ఏర్పాటు చేసిన దారి. 2) a pathway or passage made surgically between two or more blood vessels to divert the blood from its normal channels; shunt, రెండవ లేక ఎక్కువ రక్తనాళముల మధ్య ఏర్పాటుచేసిన ఉపమార్గము. -*vt.* 3) to go around, తిరుగు. 4) to provide a secondary passage for, రెండవ ఉప మార్గము. 5) to go over the head of (an immediate superior) to a higher authority, తనపై అధికారిని తప్పించి అంత కంటె పైవారి దగ్గరకు పోవు. 6) to set aside or ignore (regulations or the like) in order to reach a desired objective, ప్రక్కకు పెట్టు లేక త్యజించు. 7) to get away from, దూరముగా పోవు. 8) avoid, తప్పించు. 9) escape, తప్పించుకొను.

**bypast, (బైపాస్ట్)** *a.* = bygone, gone in the past, గతించిన, గడచిపోయిన.

**by'path, (బై పాత్)** *n.* a rarely used path especially in the country, అడ్డుత్రోవ.

**by'play, (బై ప్లే)** *n.* matters of subsidiary. importance or interest that take place while the main action is going on eg : in a stage play, ఉపనాటకము.

**by-product, (బైప్రొడక్ట్)** *n.* something produced as a secondary result of the manufacture or production of something else, ఉపఫలము.

**byre, (బైర్)** *n.* a cowshed, గోశాల.

**byre man or byre womaen, (బైర్‌మాన్, బైర్ ఉమన్)** *n.* a farm-several who looks after cows, ఆవులనుకాచే మనుష్యుడు లేక స్త్రీ.

**by'road', (బైరోడ్)** *n.* a side road carrying a small volume of traffic, చిన్నత్రోవ.

**by'stand'er, (బైస్టాండర్)** *n.* on-looker, somebody who observes an activity but is not involved in it, దగ్గఱ నిలుచున్నవాడు.

**by'street, (బైస్ట్రీట్)** *n.* a side street that is not regularly used by people or traffic, చిన్న సందువీధి.

**by-talk, (బై టాక్)** *n.* 1) small talk, కొద్దిపాటి మాటలు, 2) gossip, ఉబుసుపోక మాటలు.

**byte, (బైట్)** *n.* a unit of eight bits in a computer memory, కంప్యూటర్ మెమరీలో ఎనిమిది బిట్లుగల ప్రమాణాలు.

**by'way', (బైవే)** *n.* a small side road not used regularly by people or traffic, చిన్న సందుత్రోవ.

**by'-word', (బైవర్డ్)** *n.* 1) a proverb, common to a particular place group or time, సామెత, లోకోక్తి. 2) somebody or something that is well known for a particular quality, ప్రసిద్ధ ఉదాహరణము.

**by-your-leave, (బైయువర్‌లీవ్)** *n.* an expression of apology for not having asked permission, అనుమతి తీసుకోనందుకు క్షమాపణగా చెప్పు పదము.

**byzantine, (బైజన్టైన్)** *adj.* 1) extremely complex or intricate, అత్యంత సంక్లిష్టమైన లేక చిక్కులుగల. 2) marked by deviousness or scheming, కుటిలతతో కూడిన లేక కుట్ర పూరితమైన.

**byzantine empire, (బైజన్టైన్ ఎంపైర్)** *n.* the eastern part of the late Roman empire, from ad 330 to 1453, when its capital Constantinople fell to the Ottoman Turks. It was the center of Orthodox Christianity, క్రీ.శ.330 నుంచి 1453 వరకు దాని రాజధాని కాన్‌స్టాంటినోపిల్ ఆటో మాన్ టర్కులకు వశం అయినంత కాలం వరకు ఉన్న రోమన్ సామ్రాజ్యపు తూర్పు భాగము. అది సంప్రదాయిక క్రైస్తవానికి కేంద్రంగా ఉండేది.

**byzantium, (బైజాన్టమ్)** ancient Greek city on the site of modern-day Istanbul, conquered by the Romans in ad 196, and rebuilt in ad330 by Constantine the Great, who renamed it Constantinople. As the capital of the Byzantine Empire (until 1453), it was the largest city in the Christian world; ప్రస్తుత కాలంలో ఇస్తాంబుల్‌గా పిలువబడుతున్న భాగంలో ఉన్న ప్రాచీన గ్రీకు నగరము. క్రీ.శ. 196లో అది రోమన్‌లచేత జయింపబడి, తిరిగి క్రీ.శ. 330లో కాన్‌స్టాంటిన్ ది గ్రేట్ అనే రాజుచే పునర్నిర్మాణం చేయబడింది. ఆయనే దానికి కాన్‌స్టాంటినోపిల్ అనే పేరును తిరిగి పెట్టాడు. అది 1453 వరకు బైజాయింటిన్ సామ్రాజ్యానికే రాజధానిగా ఉండి మొత్తం క్రైస్తవ ప్రపంచంలోనే పెద్ద నగరంగా ఉండేది.

**bz., (బెంజీన్)** benzene, బెంజీను.

**C** (సి) : *n* : 1) the third letter in the lower case, ఆంగ్ల అక్షరమాలలో మూడవ చిన్న అక్షరం. 2) a symbol for 100 in Roman numerals, రోమన్ సంఖ్యామానంలో 100ను సూచించునది. 3) abbr. for century, శతాబ్దము అనుటకు సంక్షిప్తరూపం. (eg : *in the 19th C, also C 19th publication [American usage]*). 4) an abbreviation for circa, సుమారు అనుటకు సంక్షిప్తరూపం. (eg : C 5000 BC) 5) third known coordinate in algebra or geometry. (eg : *a* + *b* = *C)* c is the side of a triangle opposite the vertex

C ie AB in ------ 6) a computer programming language.

**ca'aba,** (కా'బా) **n.** the most sacred shrine of the muslims, situated in Makka, మక్కాలో గుడి.

**cab,** (క్యాబ్) *n.* 1) a light weight horse drawn carriage, ఒక విధమైన గుఱ్ఱపుబండి. 2) the part of a large vehicle where driver or operator sits, వాహనచోదకుడు కూర్చొను పెట్టె వంటి భాగం.

**caba,** (కాబా) *n.* (in the Philippines) a measure of capacity equal to about 1 U.S. bushels, ఫిలిప్పీన్ దీవులలో ద్రవమును కొల్చు ప్రమాణం.

**cab-al,** (కబా'ల్) *n.* 1) an exclusive group of people, 2) a group of conspirator or plotters formed for political purposes, రాజకీయ కుట్రదారుల దళం.

**cab-ala,** (కాబా'లా) *n.* mystical Jewish teachings, గూఢశాస్త్రం, గుప్తవిద్య.

**cabaletta,** (కా'బలెటా) *n.* an operatic song in random form with variations imitating the hoof beats of a cantering horse, గుఱ్ఱపు గిట్టల చప్పుడు వంటి వాయిద్య ధ్వనిలో ఉండు సంగీత రూపములోని పాట.

**cabalic,** (కా'బాలిక్) *a.* of or having to do with the cabala, గుప్త విద్యకు సంబంధించిన.

**cabalist**, (కా'బలిస్ట్) *n.* a secret intriguer or plotter, రహస్యకుట్రదారు.

**caba'listic,** (కా'బలిస్టిక్) *a.* 1) belonging to cabala, నిగూఢమైన. 2) secret, mystical, గుప్తమైన.

**caban'a,** (కాబనా) *n.* 1) a cigar, పొగచుట్ట, (చేసినవాని పేరుపట్టి వచ్చిన మాట) 2) a shelter like a small tent or cabin, used on a beach or near a swimming pool for dressing or to provide shade, చిన్న గుడారం లేక పెట్టివంటి కొట్టు, 3) bathhouse, స్నానశాల, 4) a cabin, చిన్నగది.

**cab'bage,** ★ (కాబిజ్) *n.* a leafy vegetable, కోసుకూర, క్యాబేజీ.

**cab'in,** ★★ (కాబిన్) *n.* 1) a small, simple cottage, చిన్నగుడిసె, గదివంటి నిర్మాణం. 2) a small room in a ship, ఓడలోని గది లేక అఱ, 3) the part of a passenger aeroplane where the passengers sit, విమానంలోని ఒక అంతర భాగం, 4) crew quarters on space ship, అంతరిక్ష నౌకలో అంతరిక్ష యాత్రికులు ఉండు చోటు.

**cabinet,** ★★★ (కా'బినెట్) *n.* 1) a small room, చిన్నగది. 2) a set of drawers,. బీరువ, 2) group of senior government ministers, ప్రభుత్వం యొక్క అంతరంగ సభ, మంత్రివర్గం.

**cab'inet-maker,** (కా'బినెట్ మేకర్) *n.* a skilled woodworker who is specialised in making furniture, బీరువాలు చేయువాడు.

**cabinet-photograph,** (కా'బినెట్ ఫోటోగ్రాఫ్) *n.* a photograph of a specific size, 5 1/2" × 4" సైజుగల ఛాయా పటం.

**cabinetwork,** (కా'బినెట్ వర్క్) *n.* any beautifully made furniture or woodwork, చక్కని చెక్కపని.

**cabin ship,** (కా'బిన్‌షిప్) a passenger ship providing accommodation for only one class of passengers, ఒకే తరగతికి వసతి ఏర్పాటు చేయబడు ప్రయాణీకుల ఓడ.

**ca'ble,** ★★ (కేబుల్) *n.* 1) large strong rope, or wire, మోకు, లావుత్రాడు లేక తీగ. 2) a bundle of electrical wires, విద్యుత్తీగల సముదాయం, 3) a mooring rope or chain, ఓడ లంగరుకు కట్టిన త్రాడు లేక గొలుసు.

**cable-access,** (కేబుల్ యాక్సెస్) *a.* of or having to do with cable-television channels reserved for local public use, స్థానిక కేబుల్ టెలివిజన్ అవకాశానికి సంబంధించిన.

**cablecar,** (కేబుల్ కార్) *n.* a car pulled by a moving cable that is operated by an engine, such as a streetcar or a car on a ski lift; grip car, కేబుల్‌కారు, కొండలమీదకు ప్రయాణీకులను చేరవేసే యాంత్రిక ఏర్పాటు.

**cablecast,** (కేబుల్‌కాస్ట్) 1) *n.* a telecast by cable television, కేబుల్ ద్వారా టెలివిజన్‌ను ప్రసారం చేయుట. 2) *-vi.* to telecast by cable television, కేబుల్ ద్వారా టెలివిజన్ ప్రసారం చేయు.

**cablecasting,** (కేబుల్‌కాస్టింగ్) *n.* broadcasting by cable TV, కేబుల్ ద్వారా టెలివిజన్ ప్రసారం.

**ca'blegram,** (కేబుల్‌గ్రామ్) *n.* a telegram originally sent by under sea cable but now by satellite, సముద్రం గుండా పంపు తంతి వార్త.

**cable television,** **(కేబుల్ టెలివిజన్)** a system for transmitting television programs by co-axial cable to individual subscribers, కేబుల్ ద్వారా ఇంటింటికి చేయు టెలివిజన్ ప్రసారం.

**caboose,** **(కబూస్)** *n.* 1) the kitchen on a ship, ఓడలోని వంటగది. 2) the Gaurd's van on a freight train, గూడ్సు రైలుబండిలోని గార్డుగది.

**cab rank,** **(కా'బ్‌రాంక్)** (British) a place where cabs are or can be drawn up for hire; cabstand, చిన్నకార్ల స్టాండు.

**cabretta,** **(కా'బ్రెటా)** *n.* a durable leather obtained from haired sheep of South America and Africa, దక్షిణ అమెరికా, ఆఫ్రికాలోని గొఱ్ఱెల చర్మం.

**'cabriolet,** **(కా'బ్రియోలె)** *n* :1) a small two wheeled carriage drawn by a horse, గుర్రపు బండి. 2) an automobile with a convertible top, పై కప్పును తొలగించడానికి వీలైన చిన్న కారు.

**caca'o,** **(కకో)** **n. & a.** 1) chocholate tree, కోకోచెట్టు, 2) the seeds from which cocoa and chocolate are made, కోకో మరియు చాకోలెట్ తయారు చేయు విత్తనం.

**cacao bean,** **(కకో బీన్)** the seed of the cocao, కోకో చెట్ల విత్తనం. Also, cocoa bean.

**cachaca,** **(కచకా)** *n.* a Brazilian rum distilled from sugarcane, చెరుకు రసం నుంచి తీసిన బ్రెజిల్ దేశపు రమ్ అను మద్యం.

**cachalot,** **(కచెలాట్)** *n.* the sperm-whale, ఒక తరహా తిమింగలం.

**cache,** **(కా'ష్)** *n.* 1) a hidden store of things especially weapons or valuables, యుద్ధ సామగ్రి దాచిన స్థలం, *-vt.* 2) to store a hidden supply of things, దాచు.

**cachet,** **(కా'చ్‌ట్)** *n.* 1) a private seal or stamp, especially of an important or powerful person, శక్తిమంతుడైన ప్రముఖ వ్యక్తిగత ముద్ర, 2) a distinguishing mark of quality or genuineness; stamp, స్వచ్ఛతకు, నిజాయితీకి గుర్తు, ముద్ర, 3) a stamped or printed slogan, design, or the like, on mail, ఉత్తరాలపై వేసిన నినాదం, డిజైన్ వంటివి.

**cachexia,** **(కా'చెక్సియా)** *n.* a general condition of weakness and emanciation due to a serious chronic disease, దీర్ఘకాల వ్యాధివలన కలిగిన నీరసస్థితి.

**cachinnate,** **(కా'చెనట్)** *vt.* to laugh convulsively and loudly, బిగ్గరగా నవ్వు.

**cac'hinnation,** **(కా'చినేషన్)** *n.* laughing convulsively and loudly, అట్టహాసంగ నవ్వుట.

**cachot,** **(కా'చాట్)** *n.* a dungeon cell, usually subterranean, భూగర్భంలోని చీకటి కొట్టు.

**cachou,** **(కా'చౌ)** *n.* a confection, usually in the form of a pill, used for sweetening the breath; lozenge, పిప్పరమెంట్ బిళ్ళవంటి తీపి బిళ్ళ.

**cac'kle,** **(కా'క్లి)** *vt.* 1) to squawk, shrills especially after laying an egg, (కోళ్లు బాతులు మొ.వి) గుడ్లు పెట్టిన తరువాత అల్లరిగా అఱచు. *-n.* 2) the shrill cry of a duck or hen, కోళ్ళ అఱుపు. 3) laugh harshly, గట్టిగా నవ్వు.

**cackler,** **(కా'క్లర్)** *n.* one who cackles like ducks and cocks, కోళ్ళవలెను, బాతులవలెను అఱచువాడు.

**cackling,** **(కా'క్లింగ్)** *n.* the cry of a hen or duck, crying like ducks and cocks, కోళ్ళవలెను, బాతులవలెను అరచుట.

**caco-demon,** **(కకోడెమన్)** *n.* 1) an evil spirit, దయ్యం, 2) a sorcerer who practises witchcraft, చిల్లంగి పెట్టువాడు.

**cacography,** **(కకోగ్రఫీ)** *n.* 1) bad handwriting, చెడుచేతివ్రాత, 2) incorrect spelling, తప్పుడు వ్రాత.

**cacology,** **(కకాలజీ)** *n.* 1) bad choice of words, పదములను సరిగా ఎన్నుకొనకపోవుట, 2) faulty diction, తప్పైన పద గుంఫనం. 3) bad pronunciation, తప్పు ఉచ్చారణ.

**caconym,** **(కకోనిమ్)** *n.* 1) a name which is in any way undesirable or objectionable, ఏ విధముగానైనను అవాంఛనీయమైన పేరు, 2) misnamer, పదాన్ని తప్పుగా వాడటం, 3) barbarism, అనాగరకత.

**caconymy,** **(కకానమీ)** *n.* the use of caconyms; bad or poor terminology, పదాలను తప్పుగా వాడుతూ, అవాంఛనీయమైన పదజాలాన్ని ఉపయోగించటం.

**cacoon,** **(కంకూన్)** *n.* a large, flat, tropical bean of 6 to 8 ft. in length, తమ్మకాయలవంటి 6 నుండి 8 అడు గుల పొడవు ఉండే కాయలు గల చిక్కుడు జాతిచెట్టు, కాయ.

**cacophonist,** **(కకొఫోనిస్ట్)** *n.* a composer or a lover of music marked by dissonances, అపశ్రుతులతో కూడిన సంగీత కూర్పరి.

**cacophonize,** **(కకోఫొనైజ్)** *vt.*, -nized, -nizing. to render cacophonous or ill-sounding, అపశ్రుతి సంగీతాన్ని కూర్చు.

**cacophony,** **(కకొఫానీ)** *n.* an unpleasent combination of loud, often jarring sounds, అపశబ్దం, పెద్ద కీచు ధ్వనులతో కూడిన శబ్దాలు.

**cacta'ceous,** **(కాక్టేసియస్)** *a.* of or related to spiking plants, ఆకులకు మారుగ ముండ్లుగల మొక్కలకు సం.

**cactus,** **(కాక్టస్)** *n.* a plant which is leafless with fleshy stems and branches found in dry desert places, ఆకులకు మారుగ ముండ్లుగల మొక్క, నాగజెముడు బ్రహ్మజెముడు వంటి మొక్క.

**cactus family,** (**కాక్టస్ ఫా'మిలి**) a group of dicotyledonous plants found in the dry regions of tropical and subtropical America, including the prickly pear, night-blooming cereus, and saguaro, నాగజెముడు, బ్రహ్మజెముడు జాతి.

**cacumen,** (**కకూమెన్**) *n.* the top of anything, శిఖరం, పైభాగం.

**cacuminal,** (**కకూమినల్**) (Phonetics.) *a.* 1) articulated by drawing the tip of the tongue up and back and placing it near or against the hard palate above the alveoli; retroflex; cerebral, జిహ్వాగ్రాన్ని కఠిన తాలువు వంకకు మడిచి పలికే ధ్వనులు. *-n.* 2) a cacuminal consonant, తాలువులు.

**cad,** (**కా'డ్**) *n.* 1) a man who does not behave like a gentleman, నీచుడు, 2) computer aided designs, కంప్యూటర్‌పై తీయు కొన్ని నమూనాలు.

**cadang-cadang,** (**కడాంగ్-కడాంగ్**) *n.* a blight of coconut trees common in the Philippines, marked by the discolouration and decay of the palm leaves, ఫిలిప్పైన్స్ దీవులలో కొబ్బరిచెట్లకు వచ్చు తెగులు.

**cadastral map,**(**క్యాడస్ట్రల్ మ్యాపు**) a map indicating the extent and ownership of land, భూమి హక్కులను సూచించు పటం.

**cadastral survey,** (**క్యాడస్ట్రల్ సర్వే**) a survey of lands for the purposes of a cadastre, భూమి హక్కుల నిర్ధారణకై జరుపు సర్వేక్షణ.

**cadaver,** (**క్వాడావర్**) *n.* a dead body especially one that is to be dissected, కోసి పరిశీలించుటకు తగిన శవము.

**ca-dave'rous,** (**కాడ్యావరస్**) *n.* 1) like a dead body, శవమువలె. 2) thin to the point of resembling a skeleton or corpse, శవము లేక అస్థిపంజరము వలె అతి సన్నని.

**caddie bag,** (**కా'డీబా'గ్**) a bag for golf clubs, గోల్ఫు, కర్రలు ఉంచటానికి ఉప యోగించే సంచి.

**caddis** or **caddice**, (**కా'డిస్**) *n.* 1) a weaved yarn, braid or binding, అల్లిన ఉన్ని దారం, 2) caddis worm, నీటిలో ఉంటూ గొట్టంవలె కప్పుచేసుకొని ఉండే చిన్న క్రిమి.

**caddish ,** (**కా'డిష్**) *a.* 1) like a cad, మొరటువానివంటి, 2) ungentlemanly, మొరటుగా, *-adv.* 3) caddishly, సభ్యత లేకుండా. *n.* 4) caddishness, అసభ్యత.

**caddy,** (**కా'డీ**) *n.* a small box or tin used for storing something especially tea, తేయాకు ఉంచెడి చిన్న పెట్టె.

**ca'dence,** (**కా'డిన్స్**) *n.* a short sequence of notes in music that marks the end of a piece or passage of music, అవరోహణం.

**cadet,** (**కా'డెట్**) *n.* a young man or woman who is training to become a full member of the armed forces, the police force as an officer, నావికాశాఖలోగాని సైనికశాఖలోగాని తర్ఫీదు పొందువాడు.

**cadette,** (**కాడెటి**) *n.* 1) a young woman appointed to a civil-service position after passing a competitive test, ప్రజాసేవారంగంలో పనిచేయటానికి నియమించబడిన యువతి, 2) Cadette, a member of the Girl Scouts from 12 to 14 years old or in the seventh, eighth, or ninth grades, ఆడపిల్లల స్కౌటులోగల బాలభటురాలు.

**cadge,** (**కా'డ్జ్**) *vt., vi.,* 1) to beg or go about begging, భిక్షించు, 2) to earn by begging, భిక్షచే పొందు.

**ca'di,** (**కాదే**) *n.* judge, a minor judge in a Muslim community where Islamic law is followed, ముస్లిముల న్యాయాధిపతి, కాజీ.

**cadjan,** (**కా'డ్జన్**) *n.* the matted coconut -palm leaves used in southern India for thatching, కొబ్బరి ఆకుల తడిక.

**cadmean victory,** (**కా'డ్మియన్ విక్టరీ**) a victory involving one's own ruin, ఒక వినాశనంతో ముడిపడి ఉన్న విజయం.

**cadmic,** (**కా'డ్మిక్**) *a.* of cadmium, క్యాడ్మియం లోహానికి సంబంధించిన.

**cadmiferous,** (**కా'డ్మిఫెరస్**) *a.* containing cadmium, కాడ్మియం కలిగి ఉన్న.

**cadmium,** (**కాడ్మియమ్**) *n.* a soft, bluish-white chemical element, resembling tin, used in plating, to prevent corrosion and in making alloys, క్యాడ్మియం అను రసాయన మూలకం.

**cadmium orange,** (**కా'డ్మియం ఆరెంజ్**) an orange-yellow pigment, కాషాయం పసుపు రంగు.

**cadre,** (**కాడ(ర్)**) *n.* 1) the staff of officers and enlisted men of a military unit necessary to establish and train a new unit, సైన్యంలో నియమించబడిన సిబ్బంది, మూలబలం. 2) a group of trained men in any activity, especially a group that forms the core of an organization, సంస్థ కొరకు ఒక పనికై శిక్షణ ఇచ్చి నియమింప బడిన వ్యక్తుల సమూహం. 3) a framework or scheme, ప్రణాళిక.

**cadreman,** (**కాడరమన్**) *n, pl.* -men. a person who belongs to a cadre, ఒక సంస్థ మూలబలానికి చెందిన వ్యక్తి.

**caduceus,** **(కాడ్యుసియస్)** *n, pl.* -cei. 1) the staff of Mercury, or Hermes, with two snakes twined around it and a pair of wings on top, దేవదూత, మెర్క్యురీ లేక హెర్మిస్ చేతిలోగల అల్లుకున్న రెండు పాములపైన రెండు రెక్కలు ఉండే దండం వంటి దండం, ఇది వైద్యుని చిహ్నం, 2) herald's wand, పూర్వ కాలంలో అగ్రగామి అయిన రాజదూత చేతిలో ధరించే దండం.

**caducity,** **(కాడ్యూసిటి)** *n.* 1) the infirmity of old age; senility, ముసలితనం వలన కలిగిన అస్థిరత, 2) the tendency to fall away; perishableness, అవయవ భాగాలు పని అయిన తరువాత రాలిపోవటం.

**caesar,** **(సీజర్)** *n.* the title given to a Roman king, రోమన్ రాజుల బిరుదు.

**caesardom,** **(సిజిరేడమ్)** *n.* the dominion or dignity of the Caesars, సీజర్ యొక్క రాజదర్పం, సీజర్ సార్వ భౌమాధికారం.

**caesarean or Caesarian,** **(సిజేరియన్)** *a.* 1) by caesarean section, తల్లి పొత్తి కడుపుకోసి శిశువును బయటకు తీయు శస్త్రచికిత్స, 2) of the Caesars, సీజర్ యొక్క, 3) of Julius Caesar, జూలియస్ సీజర్ యొక్క. 4) a follower of Caesarism, also Cesarean, Cesarian, సీజర్ అనుయాయులు.

**caesarean section or operation,** **(సిజేరియన్ సెక్షన్ లేదా ఆపరేషన్)** an operation by which a baby is removed from the uterus by cutting through the abdominal and uterine walls; hysteroectomy. It is performed when delivery cannot take place through the birth canal, తల్లి పొత్తికడుపుకోసి శిశువును బయటకు తీయు శస్త్రచికిత్స.

**caesarism,** **(సీజరిజ్మ్)** *n.* 1) absolute government, నిరంకుశ ప్రభుత్వం. 2) autocracy, నిరంకుశత్వం.

**caesarist,** **(సీజరిస్ట్)** *n.* a person who advocates or believes in Caesarism, నిరంకుశత్వం పాటించువాడు లేక విశ్వసించేవాడు.

**caesaropapism,** **(సీజిరోపాజిజ్మ్)** *n.* supremacy of the state or secular authority over the church, చర్చికంటే అనగా మతం కంటే రాజే పై అధికారి అని చెప్పే సిద్ధాంతం.

**caesura,** **(సీజారా)** *n, pl.* -suras, -surae. a pause in a line of verse, generally agreeing with a pause required by the sense. The caesura is the chief pause if there is more than one. In English poetry it usually comes near the middle of a line, either within or after a metrical foot. (E.g.:) "To err is human, / to forgive is divine.", ఛందస్సులోని యతిస్థానం.

**caesural,** **(సీజారల్)** *a.* of or having to do with a caesura, యతిస్థానమునకు సంబంధించిన.

**cafe',** ★★ **(కా'ఫే)** *n.* a small informal restaurant serving drinks, snacks and often light meals, కాఫీ అంగడి.

**cafeteri'a,** **(కా'ఫేటెరియ)** *n.* a self serving restaurant or coffee bar, స్వయంసేవ కాఫీశాల.

**caffeic,** **(కాఫెయిక్)** *a.* 1) of or having to do with coffee, కాఫీకి సంబంధించిన. 2) derived from coffee, కాఫీ నుంచి ఉత్పన్నమైన.

**caffeine or caffein,** **(కా'ఫీయిన్)** *n.* a slightly bitter, stimulating drug found in coffee and tea, కొద్దిగా చేదుగా ఉండి, ఉత్తేజితులను చేసే కాఫీలో ఉండే పదార్థం.

**caffeol,** **(కా'ఫెఅల్)** *n.* an aromatic oil developed in coffee by roasting, కాఫీ గింజలను వేయించటం వలన ఉత్పత్తి అయ్యే సువాసనగల నూనె.

**caftan,** **(కాఫ్టన్)** *n.* 1) a long-sleeved, ankle-length tunic with a girdle, worn under the coat by men, especially in Turkey and Egypt. Also, kaftan, ప్రాచ్యదేశీయులు లోపల ధరించే నడుము పట్టీగల అంగరఖా వంటి పొడుగైన దుస్తు. 2) a woman's long, flowing gown, used for lounging or evening wear, స్త్రీలు లోపల ధరించే పొడుగైన దుస్తు.

**caftaned,** **(కాఫ్టన్డ్)** *a.* wearing a caftan, పొడుగైన అంగరఖా వంటి దుస్తులను ధరించిన.

**cafuso,** **(కఫ్యూసో)** *n.* (in Brazil) the child of a Negro and an Indian; sambo, నీగ్రో ఇండియన్ల బిడ్డ.

**cage,** ★ **(కెయిజ్)** *n.* 1) an enclosure made of wires or bars to keep birds, గూడు, పంజరం, బోను. –*vt.* to put animal or person in a cage, గూటిలో పెట్టు.

**caged,** **(కేజ్డ్)** *a.* that which is kept in a cage, బోనులో బంధింపబడిన.

**cagel-ing,** **(కేజిలింగ్)** *n.* a bird that is kept as a pet in a cage, పంజరమున ఉంచబడిన పక్షి.

**'cagey,** **(కేజ్డ్)** *adj* : not willing to give out information, సమాచారం చెప్పడానికి ఇష్టంలేని. *adv.* cagily

**cain,** **(కెయిన్)** *n.* Adam's elder son who murdered his own brother, స్వంత తమ్ముని చంపిన ఆదాము పెద్ద కొడుకు. భ్రాతృఘ్నుడు.

**caique,** **(కెయిక్యు)** *n.* a long, narrow Turkish rowboat, much used on the Bosporus, బోస్పరస్‌లో వాడే పొడవైన తేలిక పడవ. 2) a small Mediterranean sailing ship, మధ్యధరా ప్రాంతంలోని చిన్న ఓడ.

**caiquejee,** **(కెయికుజీ)** *n.* one of the oarsmen of a caique, కెయిక్యు అనే తేలికరకం పడవను నడిపేవారిలో ఒకడు.

**caird, (కేయర్డ్)** *n.* 1) a travelling tinker, తిరుగుబోతు. 2) gypsy, స్థిరనివాసం లేనివాడు. 3) tramp, ఒకచోట ఉండలేనివాడు. 4) vagrant, తిరుగుతు ఉండేవాడు.

**cairn, (కెయిర్న్)** *n.* a pile of stones set on a hill or mountain to mark a spot for walkers and climbers or as a memorial to somebody who died there, సమాధిపై పోయబడిన రాళ్లగుట, పర్వతములపై ఆనవాలు కొఱకు పోయబడిన రాళ్ళ గుట్ట.

**caisson, (కేయిజన్)** *n.* a wagon to carry ammunition, especially artillery shells, మందుగుండు సామానులు వేసిన బండి.

**caisson disease, (కెయిజన్ డిజీస్)** severe pain, loss of physical control, and asphyxia, caused by changing too suddenly from high air pressure, as in a caisson, to ordinary air pressure; decompression sickness; the bends, గాలి ఒత్తిడి ఎక్కువగా ఉన్నచోట నుంచి ఒక్కసారి సాధారణ ఒత్తిడి ఉన్న చోటికి వచ్చిన వారికి వచ్చే జబ్బు.

**cai'tiff, (కేయిటిఫ్)** *n.*1) despicable person, దుర్మార్గుడు, 2) a coward, పిరికివాడు.

**ca'jole, (కాజోల్)** *vt.* coax, wheedle, to persuade somebody to do something by flattery or gentle but persistent argument, మోసపుచ్చు, బుజ్జగించు.

**synonyms :** beguile, entice, tempt
**antonyms :** bully, force

**ca-jol'ery, (కజోలరీ)** *n.* a sort of persuastion by constant flattery or gentle argument, వంచన, బుజ్జగింపు.

**cake, ★★ (కేయిక్)** *n.* a thin loaf, a baked sweet flour-based food, a shaped portion of savoury food, రొట్టె, పిండివంట, భక్ష్యం, బిళ్ళ.

**cake-eater, (కేయిక్ ఈటర్)** *n.*(Slang.) 1) a lady's man, ఒక యువతికి మిత్రుడు. 2) playboy, విలాసాభిలాషి.

**cake flour, (కెయిక్ ఫ్లోర్)** *n.* a fine flour made from wheat that is low in gluten content, used in the baking of cakes, రొట్టెల పిండి.

**cakes and ale, (కేయిక్స్ అండ్ ఏల్)** 1) good things, మంచి విషయాలు, 2) pleasures of life, జీవితానికి ఆనందాన్ని ఇచ్చేవి, జీవన సుఖాలు.

**cakewalk, (కేక్‌వాక్)** *n.* 1) a dance with prancing high steps that developed from an earlier march or promenade for couples, పెద్ద అంగలతో చేయు నృత్యము, నడక. 2) (Slang, Figurative.) something easily and certain to be carried out; cinch, చాలా తేలికగా చేయగలిగిన విషయము. - *vi.* 3) to do a cakewalk, పెద్ద అంగలతో నృత్యముచేయు. *n.* 4) cakewalker, పెద్ద అంగలతో నాట్యంచేయు వ్యక్తి.

**cal'abash, (కా'లబాష్)** *n.* the hollowed out dried shell of the calabash fruit or of the bottle gourd used as a container, ఎండిన సొరకాయ బుఱ్ఱ.

**calaman'co, (కాలమాన్‌కో)** *n.* a satin twilled woollen fabric with a checkered or brocaded design woven into the wrap, ఒక తరహా కంబళి.

**cal'amine, (కా'లమైన్)** *n.* a pink powder made from zinc oxide and ferric oxide, శుభ్రంచేయని తుత్తనాగం, ఒక రకమైన సంయోగ పదార్థం.

**calamine lotion, (క్యాలమైన్ లోషన్)** a soothing preparation containing zinc oxide, used for skin irritations, sunburns, and the like, ముఖపూతగా ఎండ బొబ్బలు వంటి వానికి వాడే ఔషధ ద్రావణం.

**ca-lam'itous, (కల్యామిటస్)** *a.* 1) sad, దుఃఖకరమైన, 2) disastrous, causing great trouble, tragedy or disaster, ఆపదయైన.

**ca-lam'ity, (కల్యామిటి)** *n.* misfortune, a disastrous situation or event, ఆపద, విపత్తు, 2) misery or distress, దుఃఖం.

***synonyms* :** adversity, catastrophe, mishap
***antonyms* :** blessing, fortune, jubilation

**calamus, (క్యలామస్)** *n, pl.* -mi. 1) a plant with long, sword-shaped leaves; sweet flag, పొడవైన కత్తుల్లాంటి ఆకులుగల మొక్క 2) the quill of a feather, ఈక యొక్క ఈనె.

**calando, (కా'లన్డో)** *adv.*, & *a.* (Music.) gradually diminishing in tone and pace, మంద్రస్థాయి.

**calandria, (కల్యాంఢ్రియా)** *n.* a tank or boiler using heavy water to moderate fission in a nuclear reactor, అణు రియాక్టర్‌లో భార జలాన్ని ఉపయోగించి పరమాణు విచ్ఛిత్తిని తగ్గించటానికి వాడే పెద్ద పాత్ర.

**cal'ash, (కలాష్)** *n.* a cart with a hood drawn by horses, టాపులబండి, కప్పుగల గుఱ్ఱపు బండి.

**cal'car, (కాల్‌కార్)** *n.* 1) cal-careous, సున్నపుబట్టీ, *a.* 2) having the qualities of lime, సున్నపు గుణములుగల.

**ca-lca'reous, (కాల్‌కేరియస్)** *a.* of calcium carbonate (lime), containing or characteristic of calcium carbonate, సున్నపు. సం.

**calcariform, (కాల్‌కేరిఫామ్)** *a.* having the shape of spur, గుఱ్ఱపు రికాబు వంటి.

**cal'ci-nation, (కాల్సినేషన్)** *n.* heating solid to a high temperature converting it to a powdery residue, భస్మం చేయుట.

**cal'cine, (కాల్సైన్)** *vt.* to heat a solid to a high temperature converting it to a powdery residue by drying lime, భస్మీకృతం చేయు.

**cal'cined, (కాల్సిన్డ్)** *a.* made of or like lime, భస్మం చేయబడిన.

**cal'cium, ★ (కాల్షియమ్)** *n.* 1) lime, సున్నం, 2) a soft silver element that is an alkaline earth metal, క్యాల్షియమ్ అను మూలకం.

**calci'vorous, (కాల్సివోరస్)** *a.* living by eating lime, సున్నం తిని బ్రతికే.

**calc'spar, (కాల్క్స్పర్)** *n.* a mineral, calcium carbonate crystallized in the hexagonal system, స్రోతోంజనం, తెల్లసుద్ద.

**cal'culable, (కా'ల్క్యులబుల్)** *a.* able to be worked out or estimated, using mathematics, గణింపదగిన, ఎన్నదగిన.

**cal'culate, ★★ (కా'లుక్యులేట్)** *vt. &vi.* reckon upto, figure out or estimate a figure using mathematics, లెక్కపెట్టు, గణించు.

**cal'cula'tion, ★★ (కా'ల్క్యులేషన్)** *n.* reckoning, the process or a step in the process of working out the answer to a mathematical problem, లెక్క, గణన.

**cal'cu-la'tor, ★ (కా'ల్క్యులేటర్)** *n.* 1) a person who calculates a mathemetical problem, లెక్కచేయువాడు, గణించువాడు, 2) a device used to carryout arithmetical operations, by a handheld electronic device, గణనయంత్రం.

**calculiform, (కా'ల్కూలిఫామ్)** *a.* shaped like a pebble, గులకరాయి ఆకారములో గల.

**calculus, (కా'ల్కులస్)** *a.*1) caused by, కలనగణిత శాస్త్రమువలన, 2) containing a calculus or calculi, కలన గణితశాస్త్రంగల.

**cal'culus, (కా'ల్కులస్)** *n.* a branch of mathematics dealing with the way that relating between certain sets are affected by very small changes in one of their variables as they approach zero, కలనగణితం, గణితశాస్త్రంలో ఒక పద్ధతి.

**calculus of variations, (క్యాల్కులస్ ఆఫ్ వేరియేషన్స్)** a branch of mathematics that studies the maximum and minimum values of functions that depend on a curve or other geometric figure rather than on a number or numbers, కలనగణిత విభేదములు.

**cal'dron, Caul'dron, (క్యాల్డ్రన్, కాల్డ్రన్)** *n.* 1) a large metal pot in which liquids are boiled, అండా, 2) a large kettle for boiling or heating water, నీళ్ళుకాచు బాన.

**calefacient, (కేల్ఫ్యాషియంట్)** *a.* producing heat, వేడిమిని కలిగించెడు.

**calefaction, (కేల్ఫ్యాక్షన్)** *n.* 1) the act or process of producing heat, వేడిమి కలిగించుట, 2) the state of being hot, వేడి అయిన స్థితి.

**calefactory, (కా'ల్ఫ్యాక్టరీ)** *a.* producing heat, వేడిమిని కలిగించెడు.

**cal'endar, ★★ (కా'లెండర్)** *n.* 1) almanac, పంచాంగం, 2) a system of calculating the days and months of the year and when the year ends and begins, సంవత్సరంలోని తిథి వారములను గణించు విధానం.

**calendar clock, (కా'లిండర్ క్లాక్)** *n.* a large clock having dials or other appliances for indicating the days of the week, month or year, with sometimes the phases of the moon, as well as the hours and minutes, తిథి వారములు, చంద్రుని వృద్ధి క్షయములు గంటలు, నిమిషాలు అన్ని చూపే గడియారం.

**calendar month, (కా'లెండర్ మన్త్)** *n.* one of the 12 parts into which a year is divided; నెల, month, సంవత్సరంలోని 12వ వంతుగల కాలం.

**calendar year, (కా'లెండర్ యియర్)** *n.* (according to the Gregorian calendar) a period of 365 days (or in leap year, 366 days) that begins on January 1 and ends on December 31, సంవత్సరానికి 366 రోజులు, లీపు సంవత్సరానికి 365 రోజులు ఉండే గ్రిగేరియన్ పద్ధతిలో గణించబడిన సంవత్సరం.

**cal'ender, (కా'లెండర్)** *n.* machine with rolers to form thin sheets from paper, plastic, cloth or other material or to import a desired surface finish, బట్టలు మొదలగు వానిని నునుపు చేయుటకు పెట్టి నొక్కెడు యంత్రం.

**calends, (కా'లెండ్స్)** *n.* the first day of the month in the ancient rome calendar, ప్రాచీన రోము పంచాంగంలో ప్రతి నెల యొక్క మొదటిరోజు.

**cal'enture, (కా'లెన్చర్)** *n.* 1) a tropical fever or delirium caused by heat, నావికులను సముద్రంలోనికి ఉఱుకునట్లు చేయు సన్నిపాత జ్వరం, 2) heat stroke, తాపజ్వరం.

**calescence, (కా'లిసెన్స్)** *n.* 1) growing warmth, వేడి పెరుగుట, 2) increasing heat, ఉష్ణం ఎక్కువగుట.

**calf, ★ (కాఫ్)** *n.* 1) a young cow or bull of domestic cattle, దూడ, 2) the fleshy part at the back of the leg below knee, (కాలి)పిక్క 3) a large piece of ice that has broken away from an iceberg, పెద్ద మంచు శిలాఖండం.

**calf diphtheria, (కాఫ్ డిఫ్తీరియా)** a usually fatal inflammation of the mouth occurring among calves and other animals. It is a necrotic disease caused by certain anaerobic bacilli, దూడలలో నోటికి వచ్చు దొమ్మరోగం.

**calfless,** **(కాఫ్‌లెస్)** *a.* 1) having a thin calf, సన్నని పిక్కగల, 2) thin-legged, ఊచకాళ్ళుగల.

**calf-love,** **(కాఫ్‌లవ్)** *n.* 1) the love or infatuation felt by adolescents, బాల ప్రాయపు ప్రేమ, లీల, 2) puppy love, శైశవ ప్రేమ.

**calfskin,** **(కాఫ్‌స్కిన్)** *n.* 1) the skin of a calf, దూడ చర్మం, 2) leather made from it, దూడ చర్మం నుంచి తయారైన తోలు.

**cal'iban,** **(కా'లిబన్)** *n.* a man of brutish or uncouth nature (from the character of that name in Shakespear's Tempest), మృగప్రాయుడైన మనుష్యుడు (కవి కల్పితం).

**cal'iber, cal'ibre,** **(కా'లిబర్)** *n.* 1) the quality సమర్థత. a person's ability, intelligence or character, సామర్థ్యము, తెలివి, వ్యక్తిత్వము, 2) the inner diameter of a pipe or a barrel, ఒక గొట్టపు లోపలివ్యాసం, 3) the size of a bullet, తుపాకీ గుండు పరిమాణం.

**'calibrate,** **(కా'లిబ్రేట్)** *vt* : 1) mark with a standard scale of readings, ప్రామాణిక కొలతలను గుర్తుపెట్టు. 2) determine the strength of, బలమును నిర్ణయించు.

**calicle,** **(కా'లికిల్)** *n.* a cup-like formation or depression, as in corals; calculus, పగడములలోవలె గిన్నె ఆకారంలో ఏర్పడిన గుంట.

**cal'ico,** **(కా'లికో)** *n.* a coarse cotton cloth unbleached, విరంజనంచేయని ఒక రకపు నూలు గుడ్డ.

**calid,** **(కా'లిడ్)** *a.* వెచ్చనైన, warm.

**ca'lipers, ca'liper-com'passes,** **(క్యాలిపర్స్, క్యాలిపర్ కంపాసిస్)** *n.* compasses with legs suitable for measuring the inside or outside diameter of bodies, పరిమాణ పటకారు, వస్తువుల అంతర్వ్యాస బహిర్వ్యాసముల కొలుచు సాధనం.

**cal'iph,** **(కాలిఫ్)** *n.* title taken by a Muslim ruler especially Turkish Sultan who asserted religious authority, మహమ్మదీయులలో పెద్ద గురువు.

**caliphate,** **(కాలిఫేట్)** *n.* the territory over which a caliph's rule extends or the time for which it lasts, మహమ్మదీయుల పెద్ద గురువు యొక్క శాసనం లేక పదవి.

**cal-is-then'ic,** **(కాలిస్థనిక్)** *a.* of or relating physical exercises or gymnastics, కసరత్తు సం.

**cal'is-then'ics,** **(కాలిస్థనిక్స్)** *n.* light gymnastics, కసరత్తు.

**calix,** **(కా'లిక్స్)** *n, pl.* calices. 1) a cup, కప్పు, గిన్నె. 2) a chalice, పాన పాత్ర.

**calk,** **(కాల్క్)** *n.* 1) a pointed piece on a horseshoe to prevent slipping, గుఱ్ఱపు డెక్కలను కాలి చెప్పులకును అవి జారిపోకుండా ఉండుటకై వేసిన మేకు,-*vt.* 2) to transfer a design etc. by rubbing the back with colouring matter and then tracing with a blunt point on the picture to a surface placed beneath, చిత్రముల ప్రతి తీయునప్పుడు రంగుపూసి ఆకారంను నొక్కి వ్రాయు.

**calkin,** **(కాల్కిన్)** *n.* a calk on a horseshoe, గుఱ్రపు డెక్కలను, కాలి చెప్పులను జారిపోకుండా ఉండటం కోసం వేసిన మేకు.

**call,** ★★★ **(కాల్)** *vt.* 1) speak loudly, పిలుచు. cry aloud, రమ్మను. 2) name, పేరు పెట్టు, అను, C. (any one) names = తిట్టు. -*vi.* 3) to cry aloud, గట్టిగా అఱచు, 4) to call by name, పిలుచు, చెప్పు, లేక అను, 5) make a brief visit, చూచుటకు పోవు లేక వచ్చు. C. on or upon = పోయి చూచు, దృఢంగా కోరు, invite,–*n.* 6) addressing, పిలుపు. 7) summoning, రమ్మనుట, 8) a brief visit, దర్శనమునకు పోవుట.

**called,** **(కాల్డ్)** *p. a.* 1) call as, known as, అనెడు, అనబడు, 2) named, అని చెప్పబడు.

**cal-lig'raphy,** **(కా'లిగ్రఫి)** *n.* the art or skill of producing beautiful handwriting, సొగసైన వ్రాత.

**call'ing,** **(కాలింగ్)** *n.* 1) address, పిలుచుట, 2) occupation, a strong urge to follow a particular career, వృత్తి, పని.

**callipers,** **(కాలిపర్స్)** *n. pl.* a measuring instrument with two linked legs and an attached scale to measure the distance between the tips of the legs used particularly to measure the diameters, ఉబ్బెత్తు వస్తువుల యొక్క బాహ్యాంతర పరిమాణం కొలుచు వలయాకార పాదములుగల కంపాస్సు అను సాధనం.

**calliope,** **(కా'లియోప్)** *n.* a musical instrument having a series of steam whistles played by pressing keys on a keyboard, ఒక సంగీత వాయిద్యం.

**'calliper,** **(కా'లిపర్)** *n* : a compass with bowed legs used to measure diametre of convex bodies, వక్రతలాలు గల వస్తువు వ్యాసమును కొలుచుటకు ఉపయోగించే కంపాస్.

**cal-listhenic,** **(క్యాలిస్థనిక్)** *a.* of or relating to vigorous physical exercises for improving fitness and muscle time, శరీర దారుఢ్యమును లేక అంగసౌష్ఠవం నొందుటకు చేయు వ్యాయామము.

**call letters,** **(కాల్ లెటర్స్)** *n.* the letters sent for interviews of jobs and other purposes, ఉద్యోగ నియామకం మొదలగు వానికై పిలుపును ఇచ్చుచు పంపులేఖలు.

**call loan,** **(కాల్ లోన్)** *n.* చేబదులు, అడిగినప్పుడు తిరిగి ఇవ్వ వలసిన అప్పు, a loan that must be paid back on demand.

**call money, (కాల్‌మని)** *n.* money borrowed that must be paid back on demand, అడిగిన వెంటనే తిరిగి చెల్లించుటకు గాను ఇచ్చిన ధనం.

**call note, (కాల్ నోట్)** *n.* the call or cry of a bird or other animal to its mate or its young, ఎద అయినపుడు వేయు కేక.

**call number, (కాల్ నెంబర్)** *n.* a number put on a library book to enable the user to identify and find it, గ్రంథాలయములో గ్రంథములను తేలికగా గుర్తుపట్టుటకు ఇచ్చు సంఖ్య.

**callosity, (కా'లోసిటి)** *n.* 1) a hardening and thickening of the skin, కాయ, కిణం, 2) insensibility, నొప్పిలేమి, స్పర్శలేమి.

**cal-lous, (కా'లస్)** *a.* 1) hardened, కాయగాచిన, నొప్పి. 2) unfeeling, దుఃఖము మొ. వానిని పొందనట్టి, 3) showing no concern if other people are hurt or upset, పట్టించుకొనని.

**call-out, (కాల్ అవుట్)** *n.* a summons into service or for some special duty or purpose, ఉద్యోగంలోనికి లేక ప్రత్యేక విధికి రావలసినదిగా ఇచ్చు ఆజ్ఞాపత్రం.

**call-over, (కాల్ ఓవర్)** *n.* the reading aloud of a roll or list of names; roll call, హాజరుపట్టీలోని పేర్లు పిలుచుట.

**call'ow, (కాలో)** *a.* 1) unfledged, రెక్కలురాని, 2) young or immature, and lacking the experience of life that comes with adulthood, అనుభవం లేని.

**call rate, (కాల్ రేట్)** *n.* the rate of interest charged on call loans, అడిగిన వెంటనే తిరిగి చెల్లింపవలసిన అప్పులపైగల వడ్డీరేటు.

**call slip, (కాల్ స్లిప్)** *n.* a printed form in a library which is filled out to request a particular book, గ్రంథాలయంలో పుస్తకం కావాలని ఇచ్చే అభ్యర్థన పత్రం.

**call-up, (కాల్‌అప్)** *n.* a summoning of persons to duty or training, especially a summoning of men to military duty or training; draft, విధి నిర్వహణకు లేక శిక్షణకు రావలసినదిగా పిలుపు, ముఖ్యంగా సైనిక విధులు లేక శిక్షణకు పిలుపు.

**callus, (కాలస్)** *n, pl.* -luses, Also, callosity. 1) a hard, thickened place on the skin, చర్మంమీద గట్టి ప్రదేశం. 2) a new growth to unite the ends of a broken bone, విరిగిన ఎముకల చివర ఏర్పడిన కొత్త ఎముక పదార్థం, 3) a substance that grows over the wounds of plants, మొక్కలు విరిగినచోట పెరిగే పదార్థం, -*vi.* 4) to form or develop a callus, చర్మంమీద కొంత ప్రదేశం గట్టిపడు. -*vt.* 5) to form or develop a callus on, కొంతమేర మొద్దుబారు.

**calm, ★★ (కామ్)** *a.* 1) still, నిశ్చలమైన, 2) quiet, చలనంలేని, 3) quiet, శాంతమైన, 4) without anxiety or strong emotion, నెమ్మదియైన, –*n.* 5) quiet, ప్రశాంతత, 6) tranquility, నిమ్మళం, నెమ్మది, 7) still weather, without wind or waves caused by wind, గాలితీవ్రత లేకుండుట, –*vt.* 8) make less tense, నెమ్మదిపఱచు.

**synonyms :** composed, relaxed, still
**antonyms :** excitable, rough, storm.

**calmingly, (కామింగ్లీ)** *adv.* in a way that calms or soothes, నెమ్మదిగా, ప్రశాంతమైన.

**calm-ly, (కామ్లీ)** *adv.*1) quietly, శాంతంగా, 2) without anxiety or tension, నెమ్మదిగా.

**calm'ness, (కామ్‌నెస్)** *n.* 1) quietness, నెమ్మది, నిమ్మళం, నిశ్చింత, 2) free from agitation or disturbance, శాంతి, నిశ్చలత్వం.

**calmy, (కామి)** *a.* tranquil; peaceful, నెమ్మదైన, ప్రశాంతమైన.

**cal'omel, (కాలోమెల్)** *n.* mercuric chloride, a white compound used as a fungicide and as a purgative in former times, రసభస్మం.

**calo'ric, (కా'లోరిక్)** *n.* 1) heat, ఉష్ణం, 2) warmth, వేడిమి, -*a.* 3) relating to calories or heat transfer, ఉష్ణమునకు చెందిన.

**calorie or calory, (కా'లరీ)** *n, pl.* -ries. 1) either of two units for measuring the amount of heat, ఉష్ణ ప్రమాణరాశి, 2) a unit of the energy supplied by food, ఆహారంవలన లభ్యమగు శక్తికి ప్రమాణం. 3) the quantity of food capable of producing such an amount of energy, ఈ ప్రమాణ శక్తి లభ్యం కావటానికి అవసరమైన ఆహార పరిమాణం.

**calorimetry, (కా'లరీమెట్రి)** *n.* 1) the quantitative measurement of heat, కెలోరిమితి, ఉష్ణరాశి ప్రమాణమును కొలుచుట. 2) studies involving the use of the calorimeter, కెలోరీమీటర్‌ను ఉపయోగించు శాస్త్రంను తెలుపు.

**calorizing, (కా'లరైజింగ్)** *n.* (Metallurgy.) the process of coating the surface of a metal, especially steel, with aluminum, in order to protect it from rust and heat, ఉక్కువంటి వాని ఉపరితలంను తుప్పు పట్టకుండా అల్యూమినియం వంటివానితో పూతపూయుట.

**cal'otte, (కా'లొటి)** *n.* a plain skull cap worn by Roman catholic priests, మత గురువుల టోపీ.

**calumba, (కా'లుమ్బా)** *n.* the root of an East Africa plant used as a stomachic tonic, ఒక రకపు వేరు.

**ca-lum'niate, (కా'లమ్నియేట్)** *vt.* to accuse falsely or slander somebody, vilify, నిందపఱచు, అవమానపఱచు, దూషించు.

**ca-lum'ni-a'tion,** **(కా'లమ్నియేషన్)** *n.* slander, the act of accusing falsely and slandering somebody, దూషించుట.

**ca-lum'ni-a'tor,** **(కా'లిమ్నియేటర్)** *n.* somebody who falsely accuses, slanderer, దూషించువాడు.

**ca-lum'niatory,Ca-lum'nious,** **(కా'లమ్నియేటరీ, క్యాలమ్ని యస్)** *a.* 1) slanderous, vilifying, అపవాదకరమైన, 2) of the nature of calumny, slanderous, అపవాదులు వేయు స్వభావంగల.

**cal'umny,** **(కా'లమ్నీ)** *n.* 1) false accusation or statement, అపవాదం. 2) the making of false statements about somebody with malicious intent; slander, దూషణం.

**synonyms :** defamation, libel, vilification
**antonyms :** appreciation, praise

**calvary,** **(కాల్వ్యారి)** *n.* the place near ancient Jerusalem where Jesus died on the Cross; Golgotha (in the Bible), జీసస్‌క్రీస్తు శిలువపై మరణించిన జెరూసలెమ్‌లోని ప్రాచీన ప్రదేశం.

**calvary,** **(కాల్వ్యారి)** *n, pl.* -ries. a statuary group representing the Crucifixion, usually lifesize and placed in the open on a hill, but sometimes smaller and in a chapel, కొండపై ఆరుబయలులో క్రీస్తును శిలువవేసిన నిలువెత్తు శిలా విగ్రహములు, 2) an experience or period of great personal suffering and hardship, తీవ్ర కష్టములను, బాధలను వ్యక్తి తన జీవితంలో అనుభవించిన కాలం.

**calve,** **(కావ్)** *vi* or *vt.* 1) to give birth to a calf, ఈను, దూడనువేయు, 2) to release a mass of ice, that breaks away, పెద్ద మంచుముక్కను వదలు.

**calx,** **(కాల్క్స్)** *n.* 1) oxide, లోహభస్మం. 2) the powder oxide of a metal formed when an ore or mineral is roasted, లోహచూర్ణం.

**cal'yx,** **(కాలిక్స్)** *n.* the group of sepals, usually green, around the out side of a flower that encloses and produce the flower bid, రక్షక పత్రములు.

**calzada,** **(కాల్‌జాడ)** *n.* (Spanish.) 1) a paved road or highway, నున్నగా చేసిన రహదారి, రాస్తా, 2) (in Latin America) a wide street or avenue, పెద్ద వీధి, చెట్ల వరుస మధ్య గల పెద్ద బాట.

**calzone,** **(కాల్‌జోన్)** *n.* a dome-shaped baked pie filled usually with cheese, జున్నుతో నింపిన ఉబ్బెత్తు భక్ష్యం.

**camalig,** **(కామలిగ్)** *n.* 1) a warehouse for storing goods, సామాన్ల నిలువ గోదాం. 2) a small house or cabin, చిన్న ఇల్లు లేక పెట్టెవంటి గది.

**camaraderie,** **(కామరడియరీ)** *n.* 1) comradeship, సహోదరత్వం. 2) friendliness and loyalty among comrades, కామ్రేడుల మధ్య ఉండు విశ్వాసం, స్నేహం.

**camarilla,** **(కామరిల్లా)** *n.* a group of private advisers; cabal. (SYN) clique, coterie, వ్యక్తిగత సలహాదారుల దళం.

**cam'bist,** **(కామ్‌బిస్ట్)** *n.* 1) a person skilled in the science of financial exchange, ధన వినిమయము నందు నిపుణుడు, 2) a manual or lists of currency exchange rates, వివిధ దేశముల ధన విలువలను తెల్పు పట్టీ.

**cambistry,** **(కా'మ్‌బిస్ట్రీ)** *n.* the science or practice of the cambist, ధన వినిమయమును గురించి తెలుపు శాస్త్రం.

**cambium,** **(కా'మ్బియమ్)** *n.* a layer of soft growing tissue between the bark and the wood of trees and shrubs. New bark and new wood grow from it, చెట్టు బెరడుకు, కొయ్యకు మధ్య పెరుగు మెత్తని కణజాలం.

**cambodian,** **(కాంబోడియన్)** *a.* 1) of or having to do with Cambodia (Kampuchea) or its people, కంబోడియా దేశమునకు, కంబోడియా వాసులకు చెందిన. -*n.* 2) a native or inhabitant of Cambodia, కంబోడియా వాసి.

**cam-bric,** **(కా'మ్బ్రిక్)** *n.* a thin white linen or cotton fabric, ఒక రకపు నాణ్యమైన సన్నబట్ట.

**cambric tea,** **(కా'మ్బ్రిక్ టీ)** *n.* a drink made of hot water, milk and sugar, sometimes flavoured with a little tea, నీరు, పాలు, పంచదార ఒక్కొక్కప్పుడు కొద్దిపాటి టీపొడితో కాచిన పానీయం.

**came,** **(కెయిమ్)** *p.t.* of Come.

**cameist,** **(కా'మియిస్ట్)** *n.* 1) a gem engraver, రత్నములు సానబెట్టువాడు, 2) a person who cuts or carves cameos, చిత్రాలుగల రత్నాలను చెక్కులేక సానబెట్టువాడు, 3) a person who is a collector or connoisseur of cameos, విలువైన వజ్రాలను సేకరించే వ్యక్తి.




**cam'el,** **(కా'మెల్)** *n.* a ruminant animal that has either one or two humps and is adopted to an arid climate, ఒంటె, లొట్టిపిట్ట.

**cam'el-corps,** **(కా'మెలకోజ్)** *n.* soldier fighters who fight mounting a camel, ఒంటెలమీది యుద్ధ భటులు.

**cameleer,** **(కా'మెలీర్)** *n.* 1) a camel driver, ఒంటెలను తోలువాడు, 2) a soldier mounted or riding on a camel, ఒంటెపైన ప్రయాణం చేయుచున్న సైనికుడు.

**camel gun,** **(కా'మెల్‌గన్)** a gun, such as a machine gun, made light and short so it can be carried by camel, తేలికపాటి యాంత్రిక మరతుపాకి.

**camel-hair,** **(కా'మెల్ హెయిర్)** *a.* camel's hair, ఒంటెబొచ్చు, వెంట్రుకలు.

**cameleon,** **(కా'మెలియన్)** *n.* a thing or article that is made of hair of the camels, ఒంటె బొచ్చుతో చేయబడిన వస్తువు.

**cam'eline, Cam'elry,** *n.* a herd of camels, ఒంటెల మంద.

**ca-mel'opard = Giraffe,** **(కా'మిలోపార్డ్)** a giraffe, giraffe had a camel like head with spots like a leopard, జిరాఫి.

**camel's nose,** **(కా'మెల్స్ నోస్)** *n.* A small part of something large, especially something difficult or unpleasant to deal with, పెద్ద వస్తువులోని చిన్న భాగము, ముఖ్యంగా వ్యవహరించటానికి ఇష్టం కలిగించని వ్యవహారం.

**camel walk,** **(కా'మెల్ వాక్)** a dance resembling the walk of a camel, in vogue in the 1920's, 1920లలో ప్రచారంలో ఉన్న ఒంటెనడక వంటి నృత్యం.

**camembert,** **(కా'మెంబ(ర్)ట్)** *n,* or Camembert cheese, మెత్తని చక్కని జున్ను, a rich, soft, ripened cheese.

**cameo,** **(కా'మియో)** *n.* a semi precious stone carved to give a design in one colour against a background of another, అమూల్యమైన నగిషీ చెక్కబడిన వజ్రం.

**cameo glass,** **(కా'మియోగ్లాస్)** an artistic glass consisting of layers of different colours, the outermost being cut away to leave the design in relief, వివిధ రంగుల పొరలుగల కళాత్మక గాజు పరికరం.

**cam'era,** ★★★ **(కా'మిరా)** *n.*1) chamber, గది, 2) a device for taking photographs, ఛాయాచిత్రదర్శిని.

**cameralist,** **(కా'మరలిస్ట్)** *n.* a person versed in public finance, దేశ ఆర్థిక విషయాలలో నిష్ణాతుడు.

**cameralistic,** **(కా'మరలిస్టిక్)** *a.* having to do with finance and public revenue, ప్రజా ఆదాయం, ఆదాయ వ్యయములకు సంబంధించిన.

**cameralistics,** **(కా'మరిలిస్టిక్స్)** *n.* the science of public finance, ప్రజా ఆదాయ శాస్త్రం.

**camera-shy,** **(కా'మరషై)** *a.* 1) nervous or fearful before cameras, కెమేరా సిగ్గు, 2) afraid of being photographed, ఫోటో దిగటానికి భయం.

**camik,** **(కా'మిక్)** *n.* a boot made of soft sealskin, used in arctic regions; muckluck, అంటార్కిటిక్ ప్రాంతంలో వాడే మెత్తని సీల్ చేప చర్మంతో తయారుచేసిన బూటు (పాదరక్షలు).

**camiknickers,** **(కా'మిక్ నిక్కర్స్)** *n. pl.* a woman's undergarment combining a camisole and knickers, లాగు, వక్షస్థల ఆచ్ఛాదన ఉడుపులు కలిసి ఉండే స్త్రీయొక్క లోదుస్తు.

**cam-let,** **(కా'మ్లెట్)** *n.* a luxurious cloth of Asian origin used in the middle ages, రొజాయి.

**cammomile,** **(చమోమైల్)** *n.* also **Cam'omile,** a name for several plants related to chrystanthemum or their dried flowers, చేమంతి వంటి యొక్క పుష్పజాతి.

**camouflage,** **(కా'మఫ్లాజ్)** -flaged, -flaging. *n.* 1) a disguise or false appearance in order to conceal, దాక్కోవటానికి వీలుగు మారురూపంలో ఉండు, 2) protective colouration, రక్షక వర్ణాన్ని ధరించటం, 3) giving soldiers, weapons, vehicles, planes or ships a false appearance to conceal them from the enemy, సైనికులు, ఆయుధాలు, విమానాలు లేక ఓడలు మొదలైన వాటికి వివిధ రంగులుపూసి శత్రువుల నిజరూపం బయట పడనీయకుండా చేయటం. -*vt.* 4) to give a false appearance in order to conceal; disguise, దాక్కొనటానికి మారురూపం చూపుట. -*vi.* 5) to engage in camouflage; conceal by or as if by camouflage, మారువర్ణంలో ఉండటం, దాక్కొనటం. *n.* camouflager.


camouflage

**camp,** ★★★ **(కా'మ్ప్)** *n.* 1) a place where short term accommodation has been erected or sited, శిబిరం, విడిది, బస, మకాం. –*vi.* 2) to stay temporarily, బసచేయు, మకాంచేయు, 3) encamp, దండుదిగు. –*vt.* 4) encamp, బసలోదింపు.

**cam-paign,** ★★★ **(కా'ంపెయిన్)** *n.* 1) military operation in a definite theatre, యుద్ధం, 2) a large open plain, మైదానం, 3) a planned and organized series of actions to achieve a specific goal, లక్ష్య సాధనకు చేయు ఉద్యమం. 4) a series of events including rallies and speeches that are intended to persuade voters to vote, ఓట్లకొరకు చేయు ప్రయత్నకార్యములు. *vt.* 5) to take part in a campaign to achieve a specific aim, ఉద్యమంలో పాల్గొను.

**campanile,** **(కా'ంపనీలి)** *n, pl.* -niles, -nili. a tower built to contain a bell or bells. It may be a separate building, గంటలను బిగించటానికి ప్రత్యేకంగా నిర్మించిన గోపురం.

**campanologer,** **(కా'ంపనలాగర్)** *n.* campanologist, గంటలు కొట్టు వ్యక్తి.

**campanological,** **(కా'ంపనలాజికల్)** *a.* having to do with campanology, గంటలు కొట్టుటయందు నైపుణ్యంగల.

**campanologist,** **(కా'ంపనాలజిస్ట్)** **n.** a person skilled in the art of campanology, గంటలు కొట్టటంలో నైపుణ్యం గల వ్యక్తి.

**campanology,** **(కా'ంపనాలజీ)** *n.* 1) the art or practice of bell ringing, గంటలు కొట్టు కళ, 2) the study of bell pounding, గంటలను కొట్టు విద్య.

**campbed,** **(కా'ంప్‌బెడ్)** *n.* a small narrow bed for occasional use that folds for easy storage and carriage, ప్రయాణపు పఱుపు.

**camp-equipage,** **(కా'ంప్ ఎక్విపేజ్)** *n.* equipment and other accessories used in a camp, ప్రయాణపు సామగ్రి.

**camp-followers,** **(కా'ంప్‌ఫాలోయర్స్)** *n.* servants and other men who accompany during a travel, ప్రయాణపు సేవకులు.

**campaign'er,** **(కా'ంపనీర్)** *n.* somebody involved in a campaign for social or political change, ఉద్యమపు పనులలో ఆరితేరినవాడు.

**cam'phor,** **(కా'ంఫర్)** *n.* a strong smelling compound used in medicinal creams and preparation of explosives, హారతి కర్పూరం.

**cam'phoro'ceous,** **(కా'ంఫరోసియస్)** *a.* like camphor, కర్పూరంవంటి.

**Camp'horated,** **(కా'ంపరేటిడ్)** *a.* something having camphor as an ingredient, కర్పూరంతో కూడిన.

**cam'phor-oil,** **(కా'ంఫర్ ఆయిల్)** *n.* the oil that is distilled from the steamed bark and wood of the camphor tree, కర్పూర తైలం.

**campsite,** **(కా'ంప్‌సైట్)** *n.* the site of a camp; a place suitable or used for camping, తాత్కాలిక వసతి స్థానం.

**campstool,** **(కా'ంప్‌స్టూల్)** *n.* a lightweight, folding seat, తేలికగా ఉండే మడిచిపెట్టగలిగే ఆసనం.

**campus,** ★ **(కా'ంపస్)** *n.* 1) the grounds of a college, university or school, కళాశాల, పాఠశాల, విశ్వవిద్యాలయ ప్రాంగణం. 2) college or university life; the academic world, కళాశాల లేక విశ్వవిద్యాలయ జీవితం. 3) an open field used in ancient Rome for public games, military exercises, etc, ప్రాచీన రోమ్ నగరంలో క్రీడలు, సైనిక విన్యాసాలకు ఉపయోగించిన ఆరుబయలు స్థలం.

**can,** ★★★ **(కెన్, క్యాన్)** *n.* 1) a sealed metal container, usually cylindrical in which food or drink is preserved, చెంబు, గిన్నె, స్థూపాకార పాత్ర. —*aux. v.* 2) be able to, as, he can read, (శక్యర్థకమైన ఉపక్రియ) కలుగగల, = వాడు చదువగలడు.

**can'aan,** **(కా'నాన్)** *n.* 1) the Palestinian country, పాలస్తీనా దేశం. 2) heaven, స్వర్గలోకం.

**canaille,** **(కా'నైలీ)** *n.* the lowest class of people; rabble; riffraff, అలగాజనం.

**ca-nal',** ★★ **(కన్యాల్)** *n.* an artificial water way constructed for irrigation or travel, పెద్దకాలువ.

**ca-nalisa'tion,** **(కా'నలైజేషన్)** *n.* the building of canals, కాలువలు ఏర్పరచుట.

**canalside,** **(కెనాల్‌సైడ్)** *a.* on or at the side of a canal, కాలువ ప్రక్కన.

**can'ard,** **(కా'నార్డ్)** *n.* a deliberately false report or rumour especially something silly intended as a joke, వికృతపుమాట లేక కథ.

**ca-na'ry,** **(కా'నరీ)** (bird) *n.* a small yellow finch bird domesticated as a pet and song bird, పాడునట్టి ఒకజాతి పక్షి.

**can'cel,** **(కాన్సిల్)** *vt.* invalidate a legal or official document, కొట్టివేయు. 2) stop something from happening, annul, రద్దుచేయు. 3) blot out, తుడుపు పెట్టు.

**synonyms :** annul, counter balance, nullify.
**antonyms :** operate, validate.

**cancellated,** **(కా'న్సిలేటెడ్)** *a.* that which is cancelled, కొట్టివేయబడిన.

**can'cel-la'tion,** **(కా'న్సిలేషన్)** *n.* the cancelling of something, రద్దు, కొట్టివేయుట.

**can'cer,** ★★★ **(కా'న్సర్)** *n.* 1) crab, ఎండ్రకాయ. 2) a malignant tumour or growth caused when cells multiply, కొరుకుపుండు, 3) a constellation in the northern hemisphere and the 4th sign of zodiac, కర్కటరాశి.

**can'cerous,** **(కా'న్సరస్)** *a.* affected by cancer, causing harm, కొరుకుపుండు సంబంధమైన.

**candela'brum,** **(కా'ండెలాబ్రమ్)** *n.* a large decorative candle holder with several arms or similarly shaped electrical light fitting, పాయలు ఏర్పఅచిన నగిషీ పనిగల దీపపు సెమ్మె, స్టాండు.

> **NOTE :** *Candelabrum* is a stand on which several candles or lamps can be lighted, chandelier is a hanging to support candle lights or lamps.

**candescent,** **(కా'ండిసెంట్)** *a.* 1) lustrous, ధావళ్యమైన, 2) bright, ప్రకాశమానమైన.

**can'did,** **(కా'ండిడ్)** *a.* 1) frank, నిష్కపటమైన. 2) honest or direct in a way, యథార్థమైన.

**synonyms :** blunt, plain, unbiased.
**antonyms :** cagey, devious, evasive.

**can'didate,** ★★★ **(కా'ండిడేట్)** *n.* 1) somebody who runs for election to a political office or an official position, ఉద్యోగం మొదలగునవి కోరువాడు. 2) applicant, a person who had applied for an office or any other thing, దరఖాస్తుదారుడు.

> **NOTE :** *Candidate*, aspirant, nominee- these three words are used almost in the same sense but with the following distinctions.

**candidate** - a person who is proposed by himself or by others, తనకు తానుగా లేక ఇతరులచే ప్రతిపాదించబడి వచ్చిన వ్యక్తి.
**aspirant** - a person who wants the position on the basis of his merit, తన అర్హతలను బట్టి ఆశించు వ్యక్తి.
**nominee** - a person who is selected by an authority competent to select, అధికారం గలవారిచే నియమింపబడిన వ్యక్తి.

**candidateship, (కా'ండిడేట్‌షిప్)** *n.* offering of himself as a candidate, దరఖాస్తు పెట్టుట.

**candidature, (కా'ండిడేచర్)** *n.* candidacy, offering of himself as a candidate, అభ్యర్థిత్వం.

**can'didly, (కా'ండిడ్లీ)** *adv.* without any hypocracy or prejudice or bias, నిష్కపటంగా.

**candidness, (కా'ండిడ్‌నెస్)** *n.* 1) honesty, యథార్థత. 2) free from bias or prejudice, నిష్కాపట్యం.

**candid camera, (కా'ండిడ్ క్యామరా)** 1) a small camera with a fast lens for photographing persons unposed, and often unaware that their picture is being taken, రహస్య ఛాయాచిత్ర దర్శిని, 2) any very small camera, అతిచిన్న ఛాయ చిత్ర దర్శిని.

**can'dle, ★★ (కా'ండిల్)** *n.* taper, a moulded piece of wax or other fatty substance with a wick running through it used for giving light, మైనపు లేక క్రొవ్వు వత్తి.

**candle dipping, (కా'ండిల్ డిప్పింగ్)** the process of manufacturing candles by dipping as distinguished from molding, కొవ్వొత్తులను అచ్చులలో పోసి కాక, ముంచుటచేత తయారుచేయుట.

**candle-end, (కా'ండిల్ ఎండ్)** *n.* the remnant of a used candle, కొవ్వొత్తి కాలగా మిగిలిన ముక్క.

**can'dle'holder, (కా'ండిల్ హోల్డర్)** *n.* a holder for a candle, క్రొవ్వొత్తి పెట్టు సెమ్మె.

**can'dlemas, (కా'ండిల్‌మాస్)** *n.* a Christians feast day held on 2nd February memorising purification of Virgin Mary, ఫిబ్రవరి 2వ తేదీన వచ్చు క్రైస్తవుల పండుగ.

**can'dle-stand, (కా'ండిల్ స్టాండ్)** *n.* a stand fitted with holders for candles, మైనపు వత్తి పెట్టెడు స్తంభం.

**candle-stick, (కా'ండిల్ స్టిక్)** *n.* a tall thin holder for a candle, క్రొవ్వొత్తి స్తంభం లేక సెమ్మె.

**candor, (కా'ండర్)** *n.* 1) speaking openly what one really thinks, మనసులో ఉన్నదానిని బహిరంగ పరచుట, 2) honesty in giving one's view or opinion; frankness and sincerity, తన అభిప్రాయాలను తెలపటంలోని నిజాయితీ, 3) fairness, impartiality, స్పష్టత, పక్షపాత రహితత. 4) freedom from malice, అసూయ లేకపోవటం, 5) kindliness, దయ, 6) stainlessness of character; purity, శీలంలో మచ్చలేనితనం.

**can'dour, (కా'ండర్)** *n.* 1) frankness, honesty or directness whether refreshing or distasteful, నిష్కాపట్యం.

**can'dy, (కా'ండీ)** *vt.* 1) to turn sugar solution into crystals, చక్కెరతో పాకంపట్టు, *n.* 2) small sweet food item such as chocolate bars etc., కలకండ, 500 రతుల తూనిక, చారువ, . 3) heroin, cocaine or any other hard drug, చక్కెర పాకంతో చేసిన తిను పదార్థం మాదక ద్రవ్యములు. –*vt.* పంచదార పాకంతో పూతపూయు, to coat food with sugar or sugar syrup.

**cane, ★ (కేన్)** *n.* 1) rattan, బెత్తం, పేము. 2) a stick that people use to help them walk, walking stick, చేతికట్ట, చెఱకు.–*vt.* 3) to beat with a cane, beat, బెత్తంతో కొట్టు, 4) furnish with c, కుర్చీలు మొదలగువానికి బెత్తం నేయు.

**cane-sugar', (కేన్ షుగర్)** *n.* sucrose obtained from sugarcane or sugar beet, పంచదార.

**ca-nine, (కెనైన్)** *a.* pert. to a dog or wolf, కుక్క లేక తోడేలు సంబంధమైన, C. tooth = కోరపల్లు.

**caning, (క్యానింగ్)** *n.* 1) beating with a cane, బెత్తంతో కొట్టుట, 2) a resounding defeat, అనేక సార్లు గుర్తుకు వచ్చే ఓటమి.

**canister, (క్యానిస్టర్)** *n.* a pressurised metal container holding a substance released as a spray, లోహంతో చేసిన చిన్న పెట్టె.

**can'ker, (కా'న్కర్)** *n.* 1) any disease that creates open wounds on the trunks and branches of woody plants, కొరుకుపుండు, కుళ్ళు, 2) any of several diseases of animals, జంతువులకు వచ్చు కొన్ని రోగములు. *vt.* 3) to develop canker or cause the trunks and branches of woods plants to develop canker, పుండ్లుపడు లేక చెట్లపై గాయముల వంటివి ఏర్పడు.

**can'kerous, (కా'న్కరస్)** *a.* corroding, developing and eating away by cankers, కొఱుకుపుండువలె తినివేయునట్టి.

**can'nibal, (కా'నిబల్)** *n.* 1) somebody who eats human flesh, నరమాంసభక్షకుడు, 2) animal that eats its own specie, తన సంతతినే తిను జంతువు.

**can'nibalism, (కా'నిబాలిజ్మ్)** *n.* the eating of human flesh by other human beings, నరమాంస భక్షణం.

**can'non, (కా'నన్)** *n. sing. & pl. (pl. cannons)* a great gun or guns, ఫిరంగి, ఫిరంగులు. [L. *canna*, tube.]

**can'non-ade',** (కా'ననేడ్) *n.* a sustained bombardment with heavy artillery, ఫిరంగులు కాల్చుట.

**cannon-eer'** (కా'ననీర్) gunner : a solider who fired cannons in olden days, పాతకాలంలో ఫిరంగులు పేల్చే సైనికుడు.

**can'not,** ★★★ (కా'నట్) *aux.v.* be not able to, చేయలేని, అశక్తిని తెలుపు సహాయక్రియ.

**'cannula,** (కా'న్యులా) *n* : a small tube that can be inserted into the body to allow a fluid to enter or come out, లోపలికి ఆహారం పంపుటకు, వాంతి అయ్యేలా చేయుటకు ఉపయోగించే గొట్టం.

**can'ny,** (కా'ని) *a.* shrewd enough not to be easily deceived, చమత్కారంగల, తెలివిగల.
**synonyms :** acute, careful, prudent
**antonyms :** foolish, impudent

**ca-noe',** ★ (కను) *n.* a light weight boat identically pointed at each end, దోనె, పడవ.

**canoeist,** (కనూయిస్ట్) *n.* 1) a person who paddles a canoe, దోనెను నడిపేవాడు, 2) an expert in paddling a canoe, దోనెను నడపటంలో నేర్పరి.

**can'on,** (కా'నన్) *n.* 1) a general rule, విధి, నియమం, 2) rule, చట్టం, 3) a decree issued by a religious authority, క్రైస్తవులలో ఒక గురువు, ఇచ్చిన శ్రీముఖం. 4) a member of clergy attached to a cathedral, ఒక స్థాయికి చెందిన క్రైస్తవ గురువు.

**can'oness,** (కా'ననెస్) *n.* in the Roman Catholic church, a woman who belongs to one of several religious orders in which members live under a rule not a vow, శపథములు చెల్లింపకుండా చర్చినియమాలనుసరించే క్రైస్తవ వర్గానికి చెందిన స్త్రీ.

**ca-non'ic, Ca-non'ical,** (కా'ననిక్, కా'ననికల్) *a.* 1) relating to the principle of, ధర్మశాస్త్ర సం. 2) pert. or according to a canon or canons, విధితుల్యం.

**canonize,** (కా'ననైజ్) *vt.* declare as a saint, మహాత్ముల జాబితాలో చేర్చు.

**cano'pus,** (కా'నోపస్) *n.* 1) the brightest star in the southern constellation carina, అగస్త్య నక్షత్రం. 2) an ancient Egyptian vase with a carved top or stopper in the form of a human or animal head, ప్రాచీన కాలంలో ఈజిప్టు వారు వాడిన ఒక పాత్ర.

**can'opy,** (కా'నోపి) *n.* 1) a covering fixed above something else to provide, shelter or for decoration, వితానం, మేలుకట్టు. –*vt.* 2) to cover with a canopy, మేలుకట్టు వేయు.

**canor'ous,** (కా'నోరస్) *a.* 1) musical singing, సుస్వరంగల, 2) resonant, మధుర స్వరంగల.

**cant,** (కా'ంట్) *n.* the special language or vocabulary of a particular group especially a group whom some people look down on, slang, ఏసమాటలు, గ్రామ్యభాష, 2) any technical phraseology, పరిభాష.

**cantan'kerous,** (కా'ంట్యాన్కరస్) *a.* quarrelsome and stubborn, జగడమాడే స్వభావంగల, కలహ ప్రియమైన.

**can'telope, Can'taloup,** (క్యాంటిలోప్) *n.* a small musk melon with a ribbed skin, ఒక జాతి కర్బూజా పండు (పండే స్థలంపేరును బట్టి వచ్చిన మాట).

**canteen,** ★ (క్యాంటీన్) *n.* 1) portable bowls and eating utensils, portable drinking flask, సిపాయిలు మద్యమును తీసికొనుపోవుటకు ఉపయోగించు పాత్ర, 2) a place where food is served especially in a school or work place, తిను బండారములు పంచు కేంద్రం, 3) a shop selling food, loiterers and other items on military basis, సైనికులకు వస్తువులను అమ్ము కేంద్రం, 4) temporary food stand, తాత్కాలిక ఆహార కేంద్రం, 5) a recreation centre or social club, వినోద కేంద్రం.

**can'ter,** (క్యాంటర్) *n.* a smooth easy gait of a horse slower than a gallop but faster than a trot, ఒక తరహా గుఱ్ఱపు నడక.

**can'tharides,** (కా'ంథరైడ్స్) *n.* a green European blister beetle which are causes of sores, పుండ్లు కలుగజేయు ఈగలు.

**can'ticle,** (కా'ంటిసిల్) *n.* a song or chant containing words from the Bible used in churches, సొలోమనుయొక్క కీర్తన, పాట, గీతం.

**cantilever,** (కా'ంటిలీవర్) *n.* a large, projecting bracket or beam that is supported at one end only, ఒక వైపు మాత్రమే ఆధారం గల పొడవుగా ఉండి, బయటకు వచ్చే దంతం. -*vt.* 2) to build (something) with cantilevers or a cantilever, ఒక వైపు ఆధారంగాగల దండంతో నిర్మించునది. -*vi.* to extend out, as a cantilever does, ఒక వైపు ఆధారంగల దండంవలె పొడుచుకొని వచ్చునట్లు చేయు, -*adj.* formed on the principle of the cantilever or with the use of cantilevers. Also, cantalever, cantaliver.

**cantilever bridge,** (క్యాంటీలీవర్ బ్రిడ్జ్) a bridge made of two cantilevers whose projecting ends meet but do not support each other, క్యాంటి లివర్ వంతెన.

**can-tillate,** (క్యాంటిలేట్) *vt. & vi.* to chant or intone something from Hebrew scriptures, గానంచేయు, లయతో పాడు.

**can'to, (క్యాంటో)** *n.* any of the main divisions of a long poem, కాండం, సర్గం.

**can'ton, (కా'టంన్)** *n.* division of a country especially one of the states into which Switzerland is divided, తాలూకా, జిల్లా.

**can'tonment, (కంటోన్‌మెంట్)** *n.* a military training camp especially in former times, సేన ఉండు స్థలం,

**can'vas, ★ (కా'న్వాస్)** *n.* a strong, heavy closely woven fabric of cotton, hemp or jute, కిత్తనారగుడ్డ.

**can'vass, (కా'న్వాస్)** *vi & vt.* 1) examine, విచారించు, కోరు, 2) visit & apply to for patronage, అభిప్రాయముల నడుగు. 3) to cover or line something with canvas, కాన్వాసు అడుగున వేసి కుట్టుట, -*n.* to request for a favourable opinion, అనుహలాభిప్రాయముల కొఱకు ప్రార్థించుట.

**canvasser, (కా'న్వాసర్)** *n.* somebody who canvasses, especially for a political party, అనుకూలాభిప్రాయముల కొఱకు ప్రార్థించు వాడు.

**can'yon, can'on, (కా'నియన్)** *n.* గడ్డ; లోతైన కనుమ, లోయలోని ప్రవాహము, ప్రవాహకృతమైనది.

**can'y, (క్యానీ)** *a.* పేములు లేక బెత్తములతో చేయబడిన, పేముమయమైన.

**caoutchouc, (కూచుక్),** *n.* rubber, రబ్బరు.

**cap, ★★ (కా'ప్)** (1), capped, capping. *n.* 1) a soft, close-fitting covering for the head, usually having little or no brim, but often with a visor, కుళ్ళాయి, టోపీ. 2) a special head covering worn to show rank or occupation, హోదా, వృత్తిని తెలిపే ప్రత్యేకమైన శిరోవేష్టనం, 3) the top or pileus of a mushroom, కుక్క గొడుగుపై భాగం, 4) the kneecap, మోకాలి చిప్ప, 5) a part of the afterbirth sometimes attached to a baby's head when born, బిడ్డ పుట్టిన తరువాత కొన్ని సమయాలలో తలలకు అంటుకొని ఉండే మాయలోని భాగం. -*vt.* 6) to put a cap on, టోపీ పెట్టుకొను, 7) to put a top on, పైకప్పును చేర్చు, 8) cover the top of, పైభాగాన్ని మూయు, 9) to cover at the end; protect the end of, చివరి భాగాన్ని కప్పు, 10) to form or serve as a cap, covering, or crown to; lie on top of, పైకప్పువలె ఏర్పడు. 11) to take off one's cap to (a person) as a mark of respect, గౌరవ సూచకంగా టోపీని తీయు, 12) (Scottish.) to confer an academic degree on, విద్యా సంబంధ డిగ్రీని ఇచ్చు. 13) to place the white cap of a nurse upon (a nursing school graduate), నర్సు శిక్షణ పూర్తి చేసిన వారి నెత్తిపై తెల్లని టోపీని ఉంచు, 14) to complete; crown, పూర్తిచేయు, *adj.* capless, టోపీలేని.

**cap, (కా'ప్)** (2), *n.* (Scottish.) a wooden bowl or dish, often with two ears or handles, formerly used as a drinking vessel, రెండు చెవులు ఉండే కొయ్యపాత్ర.

**cap, (కా'ప్)** (3), *vt.*, capped, capping, 1) (Scottish.) to seize (a vessel) as a prize; capture, లాక్కొను, ఆక్రమించు. 2) to entrap or ensnare, చిక్కులో ఇరికించు, 3) to arrest, బందీగాచేయు.

**ca'pa-bil'ity, ★★ (కా'పబిలిటి)** *n.* the ability necessary to do something, capacity, శక్తి, సామర్థ్యం.

**ca'pable, ★★★ (కా'పబల్)** *a.* 1) able, competent, శక్తిగల. 2) good at a particular task or job or at a number of different things, సామర్థ్యంగల.

> **NOTE : able, capable, competent :** These words are almost similar in meaning with the following distinctions - *able* - emphasises the power to act. (పనిచేయగల శక్తిని తెలుపుతుంది.)
> *capable* denotes fitness to act. (పని చేయుటకు గల అర్హతను తెలుపుతుంది.) *competent* - denotes possession of skill or authority. (శక్తి, నైపుణ్యములను కలిగి ఉండుటను సూచిస్తుంది.)

**capableness, (కా'పబుల్‌నెస్)** *n.* ability, competency, సామర్థ్యం.

**ca-pa'cious, (కపేషస్)** *a.* large, big enough to contain a large quantity, spacious, అధికం పట్టునట్టి, విశాలమైన. [L. *capio*, to take.]

**ca-pac'itate, (కపా'సిటేట్)** *vt.* enable, to make somebody able, fit or qualified to do something, శక్తి కలుగజేయు.

**ca-pac'ity, ★★★ (కపా'సిటి)** *n.* 1) extent of room or space, పరిమాణం, పట్టెడు శక్తి, విశాలత, 2) ability, శక్తి సామర్థ్యం, 3) position, స్థానం. profession, ఉద్యోగం.

**synonyms :** ability, competence, gift
**antonyms :** incapacity, inability

**cap'-a'-pie, (కెపాపెయి)** *adv.* from head to foot, నిలువెల్ల.

**ca-par'ison, (కపారిజన్)** *n.* 1) an ornamental covering for a horse especially for a war horse in former times, గుఱ్ఱం మొ. వానిపైన అలంకారమునకు వేయు గుడ్డ, సజ్జు, –*vt.* 2) cover with housings, సజ్జువేయు.

**caparisoned, (కపారిజన్డ్)** *a.* decorated, అలంకరింపబడిన.

**cape, (కేప్)** *n.*, a point of land that juts out into water especially a headland significant for navigation, promontory, headland, అగ్రం, సముద్రంలోకి చొచ్చి ఉండెడు భూ భాగం. [L. *caput*, head.]

**ca'per,** **(కేపర్)** *n. -vi.* leap, jump, skip, spring, దుముకు, గంతు, దుముకులాడు, గంతులు వేయు. [L. *caper*, a goat.]

**cap'illaceous,** **(కా'పిల్లాసియస్)** *a.* like a hair, resembling a hair, వెంట్రుకలవలె సుతిమెత్తని.

**cap'illament,** **(కా'పిలామెంట్)** *n.* thin fibre obtained, సన్నని నార.

**capillose,** **(కా'పిలోస్)** *a.* like a hair, resembling a hair, వెంట్రుకలవంటి.

**cap'illary,** **(కా'పిలరి)** *a.* resembling a hair, fine, వెంట్రుకలవంటి, సన్నమైన. *-n.*

**capillary action,** **(కా'పిలరీ యాక్షన్)** *n.* the raising or lowering of the surface of a liquid which is in contact with a solid of small bore, as in a capillary tube, caused by surface tension, కేశికత.

**capillary attraction,** **(కా'పిలరీ అట్రాక్షన్)** *n.* the force that causes a liquid to rise in a small tube or when in contact with a solid. It is this force of adhesion and surface tension that allows a porous substance to soak up a liquid, కేశిక ఆకర్షణ.

**capillary repulsion,** **(కా'పిలరీ రిపల్షన్)** *n.* the force that causes a liquid to be depressed when in contact with the sides of a narrow tube, as is mercury in a glass tube, కేశిక వికర్షణ.

**capillary tube,** **(కా'పిలరీ ట్యూబ్)** *n.* a tube with a very slender, hairlike opening or bore, కేశిక నాళిక.

**cap'ital,** **(కా'పిటల్)** *a.* 1) chief, ముఖ్యమైన, ప్రధానమైన. 2) excellent, శ్రేష్ఠమైన, 3) punishable with death, *-n.* 4) capital or government chief city, రాజధాని, 5) money or stock in trade, పెట్టుబడి, మూలధనం, [L.*caput*, head.], (ఇంగ్లీషు నందు) పెద్ద అక్షరం. 6) the upper part of an architectural pillar or column, స్థంభమునకు పైన కప్పుకు ఆధారంగా ఉండు ఫలకం.

**capital,** **(కా'పిటల్)** *n.* 1) the head or part of a column, that supports the entablature, స్తంభశీర్షం, 2) the upper part of an architectural pillar or column, స్తంభాగ్రం, 3) a chapter in a book, అధ్యాయం.

**cap'ital-crime,** **(కా'పిటల్ క్రైమ్)** *n.* greatest sin, మహాపాపం.

**cap'ital-punishment,** **(కా'పిటల్ పనిష్‌మెన్ట్)** *n.* the punishment of death, మరణ దండన.

**capital ship,** **(కా'పిటల్ షిప్)** *n.* any large warship, except an aircraft carrier, especially a battleship or heavy cruiser, అతి పెద్ద యుద్ధనౌక.

**capital stock,** **(కా'పిటల్ స్టాక్)** *n.* the capital used in carrying on a business. It is represented in shares, వ్యాపారం నడుపుటలో ఉపయోగించు మూలధనం.

**cap'italist,** ★★ **(కా'పిటలిస్ట్)** *n.* 1) one who has capital, ధనికుడు. 2) somebody who invests money in business, పెట్టుబడిదారు.

**cap'itally,** **(కా'పిటల్లీ)** *adv.* principally, excellently, మిక్కిలి బాగుగా, శ్రేష్ఠంగా, పసందుగా.

**capitate,** **(కా'పిటేట్)** *a.* 1) shaped like a head, శీర్షాకృతిగల, 2) having head knob or capitulum, అగ్రం గల, Cap'ita'tion, *n.* 3) polltax, తలసరిపన్ను.

**capitol,** **(కా'పిటాల్)** *a.* the temple of Jupiter at Rome, రోమునగరమందలి గురుదేవుని (జ్యూపిటర్) ఆలయం.

**capi-ta'tion,** **(కా'పిటేషన్)** *n.* poll tax, a form of taxation in which each person pays the same, fixed amount, తలసరిపన్ను.

**ca-pit'ulate,** **(కా'పిచ్యులేట్)** *vi.* to draw up terms of agreement to yield or surrender, ఓడిపోయి శత్రువునకు వశమైపోవు. *-vt.* 2) to surrender under specified conditions, ఓడిపోయి ఇచ్చివేయు.

***synonyms :*** give in, yield
***antonyms :*** fight on, defy

**ca-pit-u-la'tion,** **(కా'పిట్యులేషన్)** *n.* 1) to surrendering to the enemy, శత్రువునకు వశుడైపోవుట. 2) surrender or a giving up of resistance, ఓడిపోయి యిచ్చివేయుట.

**caponata,** **(కా'పొనాట)** *n.* a dish made from chopped eggplant and other vegetables, వంకాయలు, ఇతర కూరగాయలను చిన్న చిన్న ముక్కలు చేసి తయారుచేసిన వంటకం.

**capote,** **(కా'పోట్)** *n.* 1) a long cloak with a hood, టోపీ కూడా కలిగి పొడవైన దుస్తు, 2) a close-fitting bonnet with strings, సరిగా సరిపోవు శిరోవేష్టనం.

**cap pistol,** **(కా'ప్‌పిస్టల్)** a toy pistol that shoots caps, తలపై టోపీలను పేల్చు ఆట పిస్తోలు.

**cappucino,** **(క్యాపూషినొ)** *n.* 1) a drink made by adding foaming hot milk to espresso coffee, ఎక్స్‌ప్రెస్ కాఫీకి నురుగుతో కూడిన పాలను కలిపిచేయు పానీయం. 2) a hot chocolate drink laced with rum or brandy, రమ్ము లేక బ్రాందీ కలిపి చేసిన వేడియైన చాకొలెట్ పానీయం.

**capreolate,** **(క్యాప్రియోలేట్)** *a.* 1) (Botany) having tendrils, నులితీగలు కలిగిన, 2) (Anatomy) like tendrils, నులి తీగలవంటి.

***synonyms :*** fancy, fickleness, impulse
***antonyms :*** sensibility, steadiness, reasonability

**ca-price',** (కప్రైస్) *n.* freak, whim. a sudden idea, impulsive decision or change of mind, చలచిత్తత, చాపల్యము. [L.*capra*, *a* she-goat, ఆడగొఱ్ఱె.].

**ca-pri'cious,** (కప్రీషియస్) *a.* freakish, whimsical, tending to make sudden and unpredictable changes, చలచిత్తుడైన.

**cap'ricorn,** (కప్రికార్న్) *n.* the tenth sign of the Zodiac, మకరరాశి.

**caprine,** (కా'ప్రైన్) *a.* relating to or resembling a goat, గొఱ్ఱెవంటి.

**capsicum,** (కా'ప్సికమ్) *n.* a dried hot red pepper, the fruit of the capsicum plant, also called green or red pepper, మిర్చి, లాల్ మిర్చి అని పేరుగల కాయగూర.

**capsicum frutescens,** (కా'ప్సికమ్ ఫ్రూటెసెన్స్) *n.* the plant with hot testing principle of fruits, మిరప చెట్టు.

**cap-size',** (కా'ప్‌సైజ్) *vi. & vt.* 1) to overturn, తలక్రిందుగానగు, 2) upset, to overturn on the surface of the water or cause a boat to overturn, తలక్రిందుగా పడు.

**cap'stan,** (కా'ప్‌స్టన్) *n.* a device consisting of a vertical rotatable drum around which a cable is wound, used to move heavy weights, ఓడలో బరువులను పైకి ఈడ్చు యంత్రం.

**capstone,** (కా'ప్‌స్టోన్) *n.* 1) one of the stones along the top of a wall or of some other structure, గోడ లేక ఇతర నిర్మాణమునకు పైభాగమున అమర్చిన రాళ్ళల్లో ఒకటి. 2) a finishing touch, చివరి నగిషీ. 3) climax, చివరిస్థాయి.

**capsular,** (కా'ప్సులర్) *a.* 1) of or having to do with a capsule, చిన్న సంచీకి సంబంధించిన, 2) formed or shaped like a capsule, సంచీ లేక కోశమువలె ఏర్పడిన, 3) in a capsule, కోశములో.

**cap'sule,** (కా'ప్స్యూల్) *n.* 1) membranous sac, చిన్న సంచి, బీజకోశం, విత్తనముల చుట్టు నుండు పొర, 2) a pill consisting of a small cylindrical container made of a soluble substance, enclosing a dose of medicine or a nutritional supplement or the container itself, చిన్న కోశము వంటి మందుబిళ్ళ.

**cap'tain,** ★★★ (కా'ప్టిన్) *n.* 1) chief officer, నాయకుడు, పెద్ద, 2) the commanding officer of a vessel, నావపై అధికారి, నావికుడు. [l. *caput*, head.] 3) team leader, దళనాయకుడు.

**cap-taincy,** (క్యాప్టెన్సీ) *n.* 1) the position or rank that a captain holds, నాయకత్వం, 2) the period or term that a captain holds that rank or position, నాయకత్వకాలం.

**cap'tainship,** (కా'ప్టెన్‌షిప్) *n.* captaincy, the position or rank that a captain holds, నాయకత్వం.

**captan,** (కా'ప్టన్) *n.* a plant fungicide, sold under various trade names, అనేక పేర్లతో అమ్మబడుతున్న శిలీంధ్ర నాశని.

**captation,** (కా'ప్‌టేషన్) *n.* speaking in an attractive manner, పామరజనరంజకంగా మాటలాడుట.

**caption,** (కా'ప్షన్) *n.* 1) Cap'tious, (న్యాయాధికారి ఆజ్ఞ ప్రకారం ఒకరిని) బంధించుట. *a.* 2) caviling, carping, fault-finding, లేనిపోని ఆక్షేపణలు చేయునట్టి, తప్పులువెతకెడు, 3) fretful, peevish, చీటికి మాటికి కోపగించునట్టి, చిఱచిఱలాడెడు.

**cap'tious,** (కా'ప్షస్) *a.* cavilling, tending to find fault and make trivial and excessive criticism, లేనిపోని ఆక్షేపణలు చేయునట్టి.

***synonyms :*** critical, fault finding, irritable
***antonyms :*** amiable, good natured, pleasant

**cap-tiously,** (కాప్షస్‌లీ) *adv.* finding trivial and unnecessary criticisms, లేనిపోని ఆక్షేపణగా.

**captiousness,** (కా'ప్షస్‌నెస్) *n.* the nature of a person who makes excessive criticism, లేనిపోని ఆక్షేపణలు చేయు లక్షణం.

**cap'tivate,** (కా'ప్టివేట్) *vt.* 1) charm, వశ్యంచేసికొను, 2) to attract and hold somebody's attention by charm or other pleasing features, మనస్సు నాకర్షించు.

***synonyms :*** attract, enchant, mesmerize
***antonyms :*** appal, repel

**cap'ti-va'ting,** (కా'ప్టివేటింగ్) *a.* 1) attractive, fascinating, మనోహరమైన, 2) fascinating, charming, మనస్సును వశముచేసికొనెడు.

**cap'ti-va'tion,** (కా'ప్టివేషన్) *n.* 1) fascination, మనసు నాకర్షించుట, 2) the nature of attracting and holding somebody's attention by charm or other pleasing features, వశీకరణం.

**cap'tive,** ★ (కా'ప్టివ్) *n.* 1) a prisoner, చెఱలో పెట్టబడినవాడు, ఖైది, *-a.* 2) imprisoned kept in bondage, చెరసాల యందుంచబడిన. *-adj.* 3) prevented from escaping, తప్పించుకొన లేని, బందీయైన.

***synonyms :*** caged, enchained, imprisoned
***antonyms :*** free, unfettered

**cap-tiv'ity,** (కా'ప్టివిటి) *n.* 1) imprisonment, చెఱ, 2) the state of being a prisoner, ఖైదు, 3) a period of time that somebody is held a prisoner, ఖైదులో ఉండు కాలం.

**cap'tor,** (కా'ప్టర్) *n.* 1) capturer, జయించినవాడు. 2) a person or animal who takes or holds another person or animal prisoner, పట్టుకొనినవాడు.

**captress,** (కా'ప్ట్రెస్) *n.* a woman who has been captured, జయింపబడిన స్త్రీ.

**cap'ture,** ★★ (కా'ప్చర్) *n.* 1) the act of taking, లోబరుచుకొనుట, 2) seizure, పట్టుకొనుట. -*vt.* 2) to win control or possession of, జయించు, 3) to take by force, seize, take possession of, పట్టుకొను, స్వాధీనము చేసికొను. [L. *capio*, to seize.]

**capuche,** (కా'పుచి) *n.* a hood or cool especially that worn by capuchins, చివర కూచిగా ఉండే, శిరోవేష్టనం (ముఖ్యంగా కపూచియన్‌లు అను క్రైస్తవ శాఖకు చెందినవారు ధరించునది).

**capuchin,** (కా'పుచిన్) *n.* 1) a hooded cloak, ఒక విధమైన దుస్తు, 2) a kind of pigeon, ఒక విధమైన పావురం, 3) an agile and intelligent long tailed monkey, ఒక తోక పొడువుకోతి.

**cap'ut,** (కా'పుట్) *n.* a bony protuberance, పొంగిన, ఎముక, గుబ్బ, 2) the head, తల.

**caput-mortum,** (కా'పుట్‌మోర్టమ్) *n.* the residue left over while distilling or analysis of a solution, బట్టీపట్టునపుడు మిగిలినమైల, తేరినమైల.

**car,** ★★★ (కార్) *n.* 1) chariot, రథము, బండి, 2) cart, బండి, 3) a self propelled wheeled, vehicle, carrying road passengers also called a car, కారు.




**car'acal,** (కారకల్) *n.* 1) the desert lynx of North America and South Asia having long legs and black tipped ears, ఒక జాతి అడవిపిల్లి, జంగురు పిల్లి. 2) its full, బొచ్చుగల దాని చర్మం.

**carafe,** (కరా'ఫ్) *n.* a container with a wide cylindrical base, used to serve wine or water at table, బల్లపై నుంచెడి నీటి సీసా.

**caramel,** (కారమెల్) *n.* a dark brown substance produced from sugar by loss of water on heating used in colouring and flavouring food and drink, దగ్ధశర్కర.

**car'apace,** (కారపేస్) *n.* 1) the thick hard shell made of bone or chitin of the crab, tortoise etc. ఎముకచిప్ప, 2) an impenetrable outer shell of the tortoise, తాబేటి చిప్ప.

**car'at,** (క్యారట్) *n.* a standard unit of mass used for precious stones equal to 200 milligrams, a unit for gold purity on scale of 1 to 24, రత్నములు తూచెడు తూనిక విశేషం, బంగారం యొక్క వన్నె.

**car'ata,** (కారటా) *n.* కారాసిమట్టలు.

**car'avan,** ★★(కా'రవాన్) *n.* 1) a company of travelling merchants or others, బిడారు, వర్తకులైన బాటసారులు మొదలగువారి సమూహం, 2) a group of people, vehicles or supervised animals travelling together for security, ప్రయాణీకుల బిడారు.

**cara-van'eer,** (కారవానీర్) *n.* somebody who stays in or travels about with a caravan, వర్తకులైన బాటసారి సమూహంలోనివాడు.

**car'avan'sary,** (కారవాన్సరీ) *n.* a kind of inn (also caravanserai), a large desert inn for travelling caravans, బిడారు దిగు సత్రం.

**car-away,** (కారవే) *n.* a plant whose aromatic fruits are used to flavour food, సీమసోపు విత్తులు, కేకు విత్తులు.

**car'b'ine,** (కార్బాయిన్) *n.* a lightweight rifle with a short barrel, చిన్న తుపాకి.

**carbo'lic,** (కార్బాలిక్ యాసిడ్) (acid) *n.* a strong smelling acid used to remove bad odours, phenol, చెడ్డవాసనను పోగొట్టు ద్రావకము, ఫినాలు.

**car'bon,** ★★ (కార్బన్) *n.* 1) pure charcoal, బొగ్గు. 2) a nonmetallic chemical element, ఒక లోహేతర రసాయన మూలకం.

**car-bon'ic,** (కార్బానిక్) *a.* of or containing carbon, బొగ్గు సంబంధమైన.

**car-bon'iferous,** (కార్బానిఫెరస్) *a.* 1) containing or yielding coal or carbon, బొగ్గునొసగెడి, C. acid = a weak acid formed when carbon dioxide dissloves in water, అంగార ఆమ్లం.

**car'bon'ize,** (కార్బనైజ్) *vt.* to turn into carbon or turn something into carbon by partial burning, అగ్ని సహాయంతో బొగ్గుగా మార్చు.

**carbon microphone,** (కార్బన్ మైక్రోఫోన్) a microphone in which an electric current passes through a package of carbon grains whose conductivity varies with its degree of compression. The transmitter in a telephone is a carbon microphone, అంగార మైక్రోఫోన్.

**carbon monoxide,** (కార్బన్ మోనాక్సైడ్) a colourless, odourless, very poisonous gas formed when carbon burns with an insufficient supply of air, కార్బన్ మోనాక్సైడు అను విషవాయువు.

**carbon paper,** (కార్బన్ పేపర్) *n.* thin paper having a preparation of carbon or other inky substance on one surface, కార్బన్ కాగితం.

**carbon process,** (కార్బన్‌ప్రాసెస్) *n.* a photographic process for producing permanent prints in black and white by the use of paper treated with carbon in gelatin, కార్బన్ ముద్రణ విధానం.

**car'boy, (కార్బాయ్)** *n.* a large glass or plastic bottle with basket work or other casing used for containing or transporting dangerous chemicals, అపాయకర ద్రవములతో బుట్టలో పెట్టి భద్రంగా ఉంచిన రంగుసీసా.

**car-buncle,(కార్బన్కల్)** *n.* 1) a rounded red gemstone, సూర్యకాంత మాణిక్యం, 2) a multiple head boil, రాచపుండు.

**car'buncled, (కార్బన్కల్డ్)** *a.* having arranged with carbuncle or rounded red gemstone, సూర్యకాంత మాణిక్యములతో కూర్చిన.

**carbu'rettor, (కా(ర్)బ్యురేటర్)** *n* : an apparatus for mixing petrol and air in an internal combustion engine, మోటారు వాహనాల అంతర్దాహక యంత్రాలలో పెట్రోలు, గాలిని మిశ్రమం చేసే పరికరం.

**carcanet, (కార్కానెట్)** *n.* a kind of necklace worn in the neck, కంఠభూషణం.

**car'case, car'cass, (కార్కాస్)** *n.* 1) dead body of an animal, పీనుగు, డొక్క, 2) the remains of something decayed or almost destroyed, శిథిలమైన మానవ లేక జంతు కళేబరం.

**car coat, (కార్కోట్)** *n.* a short topcoat for casual wear, పైన తొడుక్కొనే చిన్నకోటు.

**card, ★★★ (కార్డ్)** *n.* 1) paste-board, అత్తడం, ఆటకాగితం, చీటి. –*vt.* 2) to comb out and clean wool, cotton or other materials before spinning, చిక్కుదీయు.

**car'der, (కార్డర్)** *n.* one who combs out and cleans hair or cotton, రోమమును చిక్కుతీయువాడు, దూదేకులవాడు.

**car'der's bow, (కార్డర్స్ బౌ)** *n.* the bow like instrument used by a carder to comb out clean cotton, దూదేకులవాని విల్లు.

**car'damom, (కార్డమమ్)** *n.* the aromatic pods and seeds used as a spice, of cardamom plant, ఏలకికాయ.

**car'diac, (కార్డియాక్)** *a.* 1) pert. to the heart, గుండెకాయ సం. 2) cardial, stimulant, గుండెకాయకు బలము కలుగుజేయునట్టి, ఉత్సాహమును పుట్టించునట్టి, *n.* 3) cardial stimulant, cardiac muscle fibre, జీర్ణశక్తిని, గుండెకాయ యొక్క బలమును వృద్ధిచేయు మందు, ఉత్సాహమును పుట్టించు మందు. *n.* 4) Cardiac orifice, విరాజికేసరం. ఆమాశయ ద్వారం, హృదయ ద్వారం. C. pain, గుండెనొప్పి, హృదయశూల; C. plexus, అనాహత చక్రం; హార్దప్లక్షకం. Car-diacal, *a.= Cardiac. Car'dialgia, n.* heart-burn, ఆమ్లపిత్తం, హృద్రోగం.

**car'dinal, (కార్డినల్)** *a.* 1) fundamental, ప్రధానమైన. C. points = నాల్గు దిక్కులు. C. numbers = సంఖ్యా వాచకములు. -*n.* in the Roman catholic church, one of the group of clergy next to the Pope, రోమన్ కాథలిక్కు మతంలో ఒక పదవిలో ఉండు గురువు.

**cardoon', (కార్డూన్)** *n.* a large southern European plant having edible roots and leaf stalks, ఒక తరహా దుంప.

**card table, (కార్డ్ టేబుల్)** *n.* a light table usually with folding legs, used or intended to be used for playing card games, పేకాట ఆడటానికి ఉపయోగించే కాళ్ళు మడవటానికి వీలైన చిన్నబల్ల.

**card vote, (కార్డ్ ఓట్)** *n.* a method of voting in trade union meetings by which the vote of each delegate is valued according to the number of his constituents, సంఘ సభ్యుల సంఖ్యను బట్టి ప్రతినిధి ఓటు విలువను నిర్ణయించు విధానం.

**care, ★★★ (కేర్)** *n.* 1) heed, watchfulness, జాగ్రత్త, పదిలం, 2) charge, custody, guardianship, కాపు, సంరక్షణ. 3) anxiety, చింత, విచారం, వ్యసనం. –*vt.* 4) be anxious, చింతించు, విచారించు. (with/for) heed (t.), లక్ష్యంచేయు.

**ca-reer, ★★★ (కరీర్)** *n.* 1) life, actions, చర్య, నడత, 2) running, వేగమైన గమనం, 2) a job or occupation regarded as a long term or life long activity, జీవన వృత్తి, వ్యాపకం, 3) somebody's progress in a chosen profession or during that person's working life, వృత్తిలో అభివృద్ధి.

**care'ful, ★★★ (కేర్ఫుల్)** *a.* 1) cautious, జాగ్రత్తగా నున్న, 2) watchful, ఏమరుపాటు లేని, 3) showing close attention to accuracy and detail, గమనిక బాగా కలిగిఉన్న.

**care'fully, (కేర్ఫులీ)** *adv.* with pains taking attention, to detail, జాగ్రత్తగా.

**care'fulness, ★ (కేర్ఫుల్నెస్)** *n.* caution and attention given to something so as to avoid damage or potential problems, జాగ్రత్త, పదిలం.

**care-less, (కేర్లెస్)** *a.*1) inattentive, negligent, అశ్రద్ధగా నున్న, 2) not giving enough careful attention to the details of something, జాగ్రత్తలేని.

**care-lessly, (కేర్లెస్లీ)** *adv.* 1) without showing any care to the details of something, అజాగ్రత్తగా, 2) in an inattentive manner, అశ్రద్ధగా.

**care'lessness, (కెర్లెస్నెస్)** *n.* 1) lack of carefulness, అజాగ్రత్త, 2) lack of careful attention to the details of something, అశ్రద్ధ.

**ca-ress', (కారెస్)** *vt.* 1) to fondle, ముద్దులాడు, 2) fondle, లాలించు. -*n.* 3) touching effectively; ముద్దులాట, touching with tenderness, ప్రేమపూరకంగా స్పృశించు, to touch, pass over, or affect somebody in a soothing or pleasant way.

**ca-ret, (కారెట్)** *n.* a mark (∧) made on printed or manuscript material to show where something such as a letter or a word should be inserted, హంసపాదం, ( ∧) ఇట్టి గురుతు.

**caretaker, (కేర్‌టేకర్)** *n.* 1) a person who takes care of another person a place, or a thing, often for the owner or for somebody else, సంరక్షకుడు. *-a.* 2) (of a government or management) carrying on the functions of an office on a temporary basis pending an election, the accession of a new administration, or the like, ఆపద్ధర్మ ప్రభుత్వముగల.

**care'-worn', (కేర్‌వర్న్)** *a.* exhausted or otherwise badly affected by anxiety or worry, చింతచేత నలగిన.

**car'go, (కార్గో)** *n.* 1) goods conveyed in a vessel, ఓడలోని సరుకు, 2) freight, goods carried by road or air, రవాణా సరుకు.

**caribbean, (కరిబియన్)** *a.* of or relating to the Caribbean sea and the islands of the West Indies, their inhabitants or their culture, కరిబియాన్ సముద్రమునకు లేక వెస్ట్ ఇండీస్ దీవులు, వాని నివాసితులు, వాని సంస్కృతికి సంబంధించిన.

**car'icature, (క్యారికేచర్)** *n.* 1) a representation in a ridiculous fashion, పరిహాసార్థం వికారంగా వ్రాసిన చిత్రం లేక వర్ణన. *-vt.* 2) to represent somebody or something with comic exaggeration, వికారంగా చిత్రం వ్రాసి గాని వర్ణించి గాని పరిహాసం చేయు.

**ca'ries, (క్యారీస్)** *n.* progressive decay of a tooth or less commonly, a bone, ఎముక పుచ్చెడి వ్యాధి.

**ca'rious, (అ)** *a.* 1) decaying, పుచ్చిన, 2) having caries in the teeth or bone, పుప్పిపట్టిన.

**cark, (కార్క్)** *n.* 1) care, జాగ్రత్త, 2) anxiety, ఆత్రుత, vt. 3) to herass or burden, సతాయించు.

**car'king, (కార్కింగ్)** *a.* burdensome, బరువైన.

**carl, (కార్ల్)** *n.* 1) a husband man, పల్లెటూరివాడు, 2) clown, churl, మూర్ఖుడు. 3) miser, పిసినిగొట్టు.

**car'man, (కార్మన్)** *n.* the cart driver, బండివాడు.

**car'min'ative, (కార్మినేటివ్)** *n.* a medicine that expels or relieves flatulence or which relieves from the inconvenient gases formed in the stomach, వాయుహరమైన మందు.

**carmine', (కార్మైన్)** *n.* a deep red colour tinged with purple, కెంపువన్నె రంగు, ఎఱ్ఱని చాయ.

**car'nage, (కా(ర్)నేజ్)** *n.* 1) bloodshed, సంహారం, 2) slaughter, వధ, 3) wide spread and indiscriminate slaughter or massacre, జనహననం.

**car'nal, (కార్నల్)** *a.* 1) pert. to the body, శరీర సం., 2) worldly, ఐహికమైన, 3) sensual, lustful, విషయ సుఖాసక్తమగు హృదయం గల.

***synonyms* :** fleshy, lustful, worldly
***antonyms* :** chaste, pure, spiritual

**car'nal'-minded', (కార్నల్‌మైండెడ్)** *a.* more particular to somebody's physical needs or appetites as contrasted with spiritual or intellectual interests, విషయ సుఖాసక్తమగు హృదయం గల.

**car'nal-intercourse, (కార్నల్ ఇంటర్‌కోర్స్)** *n.* sexual intercourse, సంభోగం, సుఖసంయోగం.

**car'nal'ity, (కార్న్యాలిటి)** *n.* 1) the taste of being carnal or sexual desire, కామం, 2) sensual or sexual interest, ఇంద్రియ సుఖాసక్తి.

**car-na'tion, (కార్నేషన్)** *n.* 1) natural fleshy colour, మాంసవర్ణం. 2) rosy pink colour, లేత గులాబీరంగు.

**car-nel'ian, (కార్నెలియన్)** *n.* a semi precious gem, a fine kind of quartz, generally translucent red, కురువింద రత్నం.

**car'neous, (కార్నియస్)** *a.* 1) like flesh, మాంసంవంటి, 2) fleshy, మాంసంతో కూడిన.

**car'nify, (కార్నిఫై)** *vi.* become like flesh, మాంసమగు.

**car'nival, (కార్నివాల్)** *n.* 1) a feast observed by Roman catholics just before lent, క్రైస్తవుల యొక్క పండుగ, 2) feasting and revelry, తిని త్రాగి మత్తెక్కి త్రుళ్లుట.

**car'nivore, (కార్నివోర్)** *n.* an animal that eats other animals, మాంసభక్షక జంతువు.

**car-niv'orous, (కార్నివోరస్)** *a.* feeding mainly on the flesh of other animals, మాంసంను తినునట్టి.

**carol, (క్యారల్)** *n.* 1) a song or hymn of joy, సంతోషంచేత పాడు పాట. *-vt.* & *vi.* 2) to sing, hymns that celebrate Christmas, క్రిస్మస్ గీతాలు.

**carolla, (క్యారొలా)** *n.* a plant which gives fruits of bitterness used as a vegetable, bittergourd, కాకరచెట్టు.

**ca-rot'id, (కరొటిడ్)** *n.* 1) the two great arteries that supply blood to the head and neck, మెడగుండా పోవు పెద్ద ధమని, మన్య. Carotid artery = గళధమని. C.canal = మాతృకాపరిఖ.

**ca-rous'al, (క్యారాసెల్)** *n.* 1) jovial feast, విందు, 2) drunken revel, త్రాగి చేయు వేడుక. 3) a noisy and blusterous drinking party, త్రాగి తుళ్లుట.

**ca-rouse, (కరౌజ్)** *vi.* 1) engage in a drunken revel, అమితంగా త్రాగి త్రుళ్లు. *-n.* 2) the making of drunken revel, త్రాగి త్రుళ్లుట.

**carou'sel, (కరౌసల్)** *n* : 1) a merry-go-round, రంగులరాట్నం. 2) rotating delivery system using a conveyor, కన్వేయర్ బెల్టు ద్వారా సామానులను ఎవరివి వారికి అందించే ఏర్పాటు.

**ca-rouser', (కరౌజర్)** *n.* one who is engaged in a noisy and blusterous drinking party to keep complaining, త్రాగి త్రుళ్లువాడు.

**car'p,** **(కార్ప్)** *vi.* 1) to nag about trivialities, లేనిపోని ఆక్షేపణలుచేయు, 2) finding fault (with), తప్పులుపట్టు, foll. by *at. n.* a large fresh water fish, గండుచేప.

**car'pal,** **(కార్పల్)** *a.* relating to the bones in the wrist, మణికట్టుతో చేరిన.

**car'pel,** **(కార్పెల్)** *n.* 1) the outer skin of fruits like orange etc., కమలాపండు మొ. వాని తొన లేక తోలు, 2) the female organ of a flower, పుష్పం లోని గర్భకోశం.

**car'penter,** **(కార్పెంటర్)** *n.* 1) joiner, వడ్లవాడు, 2) builder of wooden structures or objects, వడ్రంగి పనివాడు.

**car'pentry,** **(కార్పెంట్రీ)** *n.*1) joinery, వడ్లపని, 2) the work or occupation of building and repairing things made of wood, వడ్రంగం.

**car'per,** **(కార్పర్)** *n.* somebody who complains on something,లేనిపోని ఆక్షేపణలు చేయువాడు.

**car'pet,** ★★ **(కార్పెట్)** *n.*1) thick fabric for covering a floor,రత్నకంబళి, తివాచీ, -*vt.* 2) to cover a floor or the floor of a room with a carpet, తివాసితో కప్పు.

**car'pet-bag,** **(కార్పెట్ బ్యాగ్)** *n.* a medium sized travelling bag originally made of thick fabric such as carpet, తివాచీతో చేయబడిన ప్రయాణపు సంచి.

**car'peting,** **(కార్పెటింగ్)** *n.* 1) materials of which carpets are made, తివాచీలు. 2) carpets, regarded collectively, రత్నకంబళులు.

**carpho'logy,** **(కార్ఫాలజీ)** *n.* floccillation or behaviour nearing death, fitful plucking movements as in delirium, విపరీతంగా గుడ్డలు లాక్కొంటూ ఉండే, ఒక తరహా సన్నిపాత జ్వరం.

**carping,** **(కార్పింగ్)** *n.* 1) fault finding, దూషణం. 2) cavilling or making petty trifling objects, పరీవాదం.

**car'pology,** **(కా(ర్)పాలజి)** *n* : study of the structure of fruit and seeds, పండ్లు, విత్తనముల నిర్మాణానికి సంబంధించిన అధ్యయన శాస్త్రం.

**carpus,** **(కార్పస్)** *n.* the wrist or the corresponding part of the forelimb, మణిబంధాస్థి, మణికట్టు.

**car'riage,** ★ **(క్యారిజ్)** *n.* a four wheeled horse drawn private passenger vehicle, conveyance, బండి, రథం, 2) carrying, మోసుకొనిపోవుట. 3) expense of carrying, మోతకూలి. 4) bearing, రీతి, 5) behaviour, నడత, 6) way of holding the body, వైఖరి.

**car'riage-stand,** **(కా'రిజ్‌స్టాండ్)** *n.* a place where carriages are stopped and kept, బండ్లు నిలుచు చోటు.

**car'rier,** **(కా'రియ(ర్))** *n.* a person or company whose function or business is to transport things or people, మోసికొనిపోవువాడు.

**car'rier-pigeon',** **(కా'రియ(ర్) పిజియన్)** *n.* a domestic pigeon trained to deliver messages and return home, వార్తలను చేరవేయు పావురం.

**car'riole,** **(కారియోల్)** *n.* 1) a small open carriage, ఒక్కరుమాత్రం కూర్చుండతగిన బండి. 2) a light cart, చిన్నబండి.

**carrion,** **(కా'రియన్)** *n.* the rotting flesh of a dead animal, క్రుళ్ళిన మాంసం.

**car'rion-eater,** **(కారియన్ ఈటర్)** *n.* 1) somebody or some animal who eats the dead body's flesh, క్రుళ్లిన మాంసమును తినువాడు, మృత శరీర భక్షకుడు, 2) anything vile or rotten, కుళ్లిన వాసన కొట్టునది. -*a.* 3) rotten, కుళ్లిన. 4) vile, రోతపుట్టించే.

**car'rot,** ★ **(క్యారట్)** *n.* a thin tapering yellow or orange coloured root of the carrot plant that is eaten raw or cooked as a vegetable, పచ్చుముల్లంగి.

**carrousel,** **(కరౌసల్)** *n.* also, carousel; 1) a merry-go-round, రంగులరాట్నం. 2) a circular conveyor, as for the delivery of luggage at an airport. Also, carousal, విమానంలో సామాన్లు తీసుకువెళ్ళే గుండ్రంగా తిరిగే యంత్రం, 3) a tournament in which companies of knights engaged in various exercises, often including chariot races and other entertainments, ప్రాచీనకాలంలో యోధుల ఆటలపోటీలు.

**car'ry,** ★★★ **(క్యారి)** *vt.* 1) convey, మోసికొనిపోవు. 2) bear, మోయు. 3) take, తీసికొనిపోవు. 4) win, gain, జయించు, సాధించు. 5) wear, ధరించు. 6) have, contain, కలిగియుండు. 7) (with the *reflex. pron.*) conduct, behave, నడచుకొను, ప్రవర్తించు. అంకెల కూడికలో పైస్థానమందు వేసికొను. C. out = నెరవేర్చు. C. on = జరిగించు, సాగించు. C. one's point = పట్టినపట్టును సాధించు. C. tales = చాడీలుచెప్పు. C. through = పట్టుదలతో తుదముట్టించు. [OF *ca*, a cart.]

**cart,** ★ **(కార్ట్)** *n.* 1) a horse or bullock drawn vehicle with two wheels for carrying goods or men, carriage, బండి. –*vt.* 2) to pull or take somebody or something roughly or with difficulty on a cart, బండిమీద వేసికొనిపోవు.

**NOTE :** The words ***carry, convey*** and **transport** seem to have a similar meaning. But the following distinction is to be made. Carry suggests movement with the help of a vehicle etc. ***convey*** suggests communication of ideas etc. ***Transport*** suggests large scale movement by means of vehicles.

**car'tage, (కా(ర్)టిజ్)** *n.* the cost of transporting or delivering goods by cart, బండిలో వేసికొనిపోవుట, బండికూలి.

**carte, (కార్టె)** *n.* the fourth of the eight parrying or attacking positions in fencing (sword fighting), కత్తి సాముచేయునపుడు కనబరచెడు ఒక విధమైన అంగ విన్యాసం.

**carte-blanche, (కార్టెబ్లాన్‌కి)** *n.* permission or authority given to somebody to act with freedom or discretion, చేవ్రాలు చేసి మీ చిత్తం వచ్చినట్లు వ్రాసుకొమ్మని చేతికిచ్చిన తెల్లకాగితం.

**car'tedevisite, (కాట్‌డ్‌విజిట్)** *(Fr), n.* తన నామరూపములు తెలియజేయు చీటి.

**cartel, (కార్టెల్)** *n.* 1) a written challenge to participate in a dual, ద్వంద్వ యుద్ధమునకు ఢీకొనుచు పంపిన చీటి. 2) an alliance of business companies formed to control production, competition and prices, వ్యాపార కార్యక్రమాలను నియంత్రించటానికి చేసుకొనిన ఒడంబడిక.

**cart'er, (కార్టర్)** *n.* somebody who uses a cart for transporting goods or for farm work, బండి తోలువాడు.

**car'tilage, (కార్టిలేజ్)** *n.* the tough elastic tissue that is formed in the nose, throat and ears, తరుణాస్థి, మృదులాస్థి.

**car'ti-lag'inous, (కార్టిలాజినస్)** *a.* of or belonging to cartilage, తరుణాస్థి సం.

**cart'load, (కార్ట్‌లోడ్)** *n.* as much as will fill a cart, the amount that a cart can carry, బండెడు సరకు.

**carto'grapy, (కార్టొగ్రఫీ)** *n.* the skill or practice of making maps and charts, దేశ పటములు వ్రాయుట.

**cartomancy, (కార్టొమన్సి)** *n.* a divination or the telling of fortune playing cards, చీట్లాడి భావి విషయములు (అదృష్టము) చెప్పుట.

**car'ton', (కార్టన్)** *n.* 1) a small white disc within the bull's eye of the target, తుపాకి గుఱి, నేర్చుకొనువారు గుర్తుగా పెట్టుకొను వలయములోని మచ్చ. 2) a container made of card board, అట్టపెట్టె.

**car-toon, (కార్టూన్)** *n.* 1) a large picture, కాగితంపైన వ్రాసిన చిత్రం, 2) a humorous drawing published in a newspaper or magazine and commenting on a topical event or theme, వ్యంగ్య చిత్రం.



cartoon

**cartoonist, (కార్టూనిస్ట్)** *n.* a person who draws cartoons, వ్యంగ్య చిత్రకారుడు.

**car-touch, (కార్టచ్)** *n.* casing for a fine work or gun powder or cartridge, గుండ్లతూటాలు పెట్టు సంచి.

**cartridge, (కార్ట్రిజ్)** *n.* a cylindrical case holding an explosive charge and a bullet or shot, తోటా లేక తూటా.

**car'tulary, (కార్ట్యులరీ)** *n.* 1) a register book usually of a monastery etc., రికార్డు దస్త్రం. 2) the person who kept the records, రికార్డు, దస్త్రములు వ్రాయువాడు. 3) the place where the registers are kept, రికార్డు దస్త్రములు ఉంచు ప్రదేశం.

**cart'wright', (కార్ట్‌రైట్)** *n.* cart-maker, somebody who makes carts, బండ్లుచేయువాడు.

**carun'cle, (కారంకిల్)** *n.* an out growth in or on the body; a fleshy growth on the head or body like cock's comb, సీమకోడి మెడక్రింద వ్రేలాడు మాంసపు కండ; కిణం, 2) an outgrowth near the micropyle on some seeds, బీజపుచ్ఛం.

**carve, ★★ (కార్వ్)** *vt. & vi.* to make an object or design by cutting and shaping a hard material such as wood or stone. engrave, చిత్తరువులు చెక్కు, పోగరుపనిచేయు, 2) to cut cooked meat into slices, (మాంసమును) పొరలుగా కోయు.

**carver, (కార్వర్)** *n.* 1) one who carves designs or things out of wood, పోగరుపనిచేయు శిల్పి, 2) a knife for slicing cooked meat, మాంసపుకత్తి, 3) a person's device that carves meat, మాంసమును ముక్కలు చేయువాడు, చేయునది.

**carv'ing, (కార్వింగ్)** *n.* 1) the act or art of sculpture, పోగరుపని. 2) act of carving something, చిత్రములు చెక్కు పని.

**carya'tid, (కార్యాటిడ్)** *n.* a female figure used instead of a column to support an extablature, స్తంభములపై వస్త్రముల కాధారయైన స్త్రీ విగ్రహం.

**carypsial, (కారిప్సియల్)** (bot.) *n.* having only one seed, ఏక బీజమైన.

**cas-cade', (క్యాస్‌కెయిడ్)** *n.* a small waterfall or series of waterfalls, సెలయేఱు, నిగరం.

**case, ★★★ (కెయిన్)** *n.* 1) box, పెట్టె, డబ్బి, 2) covering, ఒఱగవుసెన. 2) state, స్థితి, అవస్థ, 3) event, సంగతి, విషయం, 4) instance, దృష్టాంతం, 5) suit, వ్యాజ్యం. విభక్తి. 6) In any c. = ఎట్లైనను. In c. of success = జయం కలుగునెడల. –*vt.* పెట్టెలో ఉంచు, ఒరలో ఉంచు.

**case'-harden, (కెయిస్ హార్డెన్)** *vt.* 1) to harden on the surface as by carbonizing iron, ఇనుమువలె గట్టి చేయు. 2) Case'hardened, మూర్ఖునిగ జేయు. *a.* 3) became send and insensitive, ముక్కాకలు తీతిన. 4) become flaunt, మొండిపడిన. 5) cauous and insensitive, మూర్ఖమెక్కిన.

**case'mate,** (కెయిస్‌మేట్) *n.* a fortified compartment on an old sailing ship or rampart where a cannon was mounted, కోట గోడయందు తోటాలు తుపాకులు ఉంచు గది.

**case'ment,** (కేస్మంట్) *n.* 1) window, కిటికీ. 2) a window that opens on hinges, మడత బందులపై తెరుచుకొను కిటికీ.

**caser'n(e),** (కేస(ర్)న్) *n. (pl.)* a barrack or billet soldiers, కోటలో ప్రాకారముల ప్రక్కన సైనికులకు ఉండే ఇండ్లు.

**cash,** ★★★ (కా'ష్) *n.* 1) coins or paper money, పైకం, 2) money, సొమ్ము. 3) pie, కాసు, దమ్మిడి. 4) ready money, నగదు. 5) immedite payment, రొక్కం, అరువు (అప్పు) కానిది. *-vt.* 6) to turn into or exchange for money, నగదుసొమ్ము ఇచ్చు లేక పుచ్చుకొను. 7) exchange for money, సొమ్ముచేయు.

**cash'book,** (కా'ష్‌బుక్) *n.* a book for keeping a record of money spent and received, నగదు చిట్టా.

**cash carrier,** (కా'ష్ క్యారియర్) *n.* an automatic device for conveying money received at the counters of a store to the cashier and returning the change, మిగిలిన చిల్లర ఇచ్చు యంత్రం.

**cash cow,** (కా'ష్ కౌ) (U.S. Finance.) a regular and reliable source of income or profit, క్రమం తప్పకుండా నమ్మకమైన ఆదాయ వనరు.

**cash credit**, (కా'ష్ క్రెడిట్) *n.* cash account, నగదు బేరాలను తెలిపే జమా ఖర్చుల పుస్తకం.

**cash crop,** (కా'ష్ క్రాప్) *n.* a crop grown for sale, rather than for consumption on the farm, వ్యాపారపంట.

**cash customer,**(కా'ష్ కస్టమర్) a purchaser who pays cash and does not buy on account, నగదు బేరగాడు.

**cash discount,** (కా'ష్ డిస్కౌంట్) *n.* the privilege of a purchaser to subtract a percentage from his bill if payment is made within a pre-established period of time, నగదు బేరానికి యిచ్చే పట్టము లేక రుసుము లేక తగ్గింపు.

**cash dividend,** (కా'ష్‌డివిడెండ్) *n.* a dividend paid in money to a stockholder, rather than in stock or other form, నగదుడివిడెండు.

**ca-shew',** (కా'షూ) *n.* 1) a spreading tropical tree bearing edible nuts, జీడిమామిడి, ముంత మామిడి. 2) cashew apple, జీడిమామిడిలోని పండు భాగం.

**cash'ier',** (కా'షియర్) *n.* 1) cash-keeperþ షరాబు, *–vt.* 2) to dismiss somebody from armed forces because of misconduct, ఉద్యోగం నుండి త్రోసివేయు, 6) to work as a cashier, ధనం తీసుకొనువానిగా పనిచేయు.

**cash-keep'er,** (కా'ష్‌కీపర్) *n.* shroff, one who keeps and accounts money transactions, బొక్కసముపై అధికారి.

**cas'ing,** (కేసింగ్) *n.* 1) an outer covering, మూత, కప్పు, ఒఱ. 2) a frame containing a door or window. వస్తువుకు చుట్టూ ఏర్పరచు చట్రము.

**ca'sings',** (కేసింగ్స్) *n.* the dried dung cakes; పిడకలు, ఏఱుపిడకలు.

**casi'no,** (కాసినో) *n.* a club or room where gambling takes place; నాట్యశాల, కేళిశాల.

**cask,** (కాస్క్) *n.* a barrel container, పీపా. *–vt.* barrel, to store in a barrel, పీపాలో వేయు,

**cas'ket,** (కాస్కెట్) *n.* 1) a decorative box or tin for valuables, బరణి, డబ్బి. 2) coffin (used in US); శవపేటిక. 3) a hallow round container for holding liquor made of woodensteves found with hoop, చెక్కలతో నిర్మించి, ఇనుప బద్దలు బిగించిన స్థూపాకారపు డబ్బా, పీపా.

**casque,** (కాస్క్) *n.* helmet from a suit of armour, శిరస్త్రాణము, ఇనుపకుళ్ళాయి.

**cassan'dra,** (కసాన్డ్ర) *a.* somebody who had the gift of prophecy but not of being believed; రాబోవు కీడును చెప్పే ప్రవక్త, (కవికల్పితము), రాజకీయ సాంఘిక విషయములపై నిరుత్సాహ పూరితాభిప్రా యములు పలుకుచుండువాడు.

**cas'sation,** (కాసేషన్) *n.* 1) a court of appeal;రద్దు పఱచు స్థానము. 2) annulment, the questions of a decision of a court, రద్దు పరచుట.

**'casserole** (కాసరోల్) *n* : a covered dish containing cooked food, వండిన పదార్థములతో కూడిన భోజనం ప్లేటు.

**'cassette,** (కేసట్) *n* : 1) a sealed case containing a length of tape, ribbon etc. టేపు, రిబ్బను మొదలైనవాటిని చుట్టుకొని వుండే మూయబడిన పెట్టె. 2) audio tape or video tape in a plastic case, ఆడియో టేపు లేక వీడియో టేపు ఉన్న పెట్టె. 3) a film role ready for insertion in a camera, కెమెరాలో అమర్చుటకు వీలుగా ఉన్న ఫిల్ము చుట్ట.

**cas'sia,** (కాసియా) *n.* an evergreen Asian tree with an aromatic bark, a kind of coarser cinnamon tree, కసింద చెట్టు.

**cas'sock,** (క్యాసాక్)*n.* a full length usually black robe worn by priests, క్రైస్తవమత గురువులు ధరించు ఒక విధమైన అంగీ.

**cas'sowary,** (క్యాసోవరీ) *n.* any number of a genus causeries of flightless birds, closely related to the emu, ఈముపక్షి జాతికి సంబంధించిన ఒక పక్షి.

**cast,** **(క్యాస్ట్)** *vt.* 1) throw, వేయు, విసరు, 2) melt & pour into a mould, కరిగించిపోయు, 3) throw off, shed, విడుచు, 4) reckon, లెక్కచేయు. C. a horoscope = జాతకం గురించి వ్రాయు. C. up = లెక్కచేయు. –*vt.* 5) consider, తలపోయు. 6) vomit, వమనంచేయు. -*n* 7) throw, వేయుట, 8) form, shape, appearance, పోత, ఆకారం, రూపం.

**cas'tanets,** **(కాస్టానెట్స్)** *n. pl.* either of the pair of small curved pieces of wood or plastic used to make rhythmic sound, చిరతలు, వాయించెడి మ్రాని బిళ్లలు.

**cast-away,** **(కాస్ట్అవే)** *a.* 1) rejected, పాఱవేయబడిన. 2) useless, పనికి మాలిన. *n.* 3) somebody who has been ship wrecked, ఓడ ప్రమాదంలో చిక్కుకొనినవాడు.

**caste,** **(క్యాస్ట్)** *n.* 1) a social class amongst Hindus in India, కులం. 2) class, జాతి. 3) race, వర్గం.

**cas'tellan,** **(కాస్ట్ఎలాన్)** *n.* in former times somebody who governed or managed a castle, దుర్గపాలకుడు.

**cas'tel-la'ted,** **(కాస్ట్ఎలేటెడ్)** *a.* with battlements or a serrated top edge like the walls of a castle, బురుజురీతిగా కట్టిన.

**cast'er,** **(క్యాస్టర్)** *n.* 1) a small solid swivelling wheel attached to furniture enabling it to be easily moved, కుర్చీలు మొదలగువాని కాళ్ల కమర్చెడి చక్రం. 2) a vessel with perforated top for sprinkling sugar, etc., పైన బిల్లులలో ఉండే పాత్ర.

**cas'tigate,** **(కాస్టిగేట్)** *vt.* 1) to punish or scold, శిక్షించు. 2) punish by stripes, దెబ్బలుకొట్టు. 3) reprove, rebuke, నిందించు.

**cas'ti-gation,** **(కాస్టిగేషన్)** *n.* 1) punishment, దెబ్బలు కొట్టుట. 2) severe criticism or rebuke, కఠినమైన దండన.

**cas'ti-ga'tor,** **(క్యాస్టిగేటర్)** *n.* somebody who punishes someone seriously, శిక్షించువాడు, దండించు వాడు.

**cast-ing,** **(క్యాస్టింగ్)** *n.* the making of a solid object by pouring molten metal or glass into a mould, పోత, పోతపని.

**cast'ing-net,** **(కాస్టింగ్ నెట్)** *n.* a net that is thrown out or thrown off, విసరివేయు వల, చేతి వల.

**cast-i'ron,** **(క్యాస్ట్ ఐయిన్)** *n.* 1) iron with a higher carbon content, పోతయినుము. *a.*2) made from cast iron, ఇనుము పోతపోసి చేసిన.

**cas'tle,** **(కాసిల్)** *n.* 1) a fortified house, fortress, కోట. 2) a defensive tower born on an elephants back, ఏనుగుపై అంబారి. 3) rook, ఏనుగు (చదరంగములో) C. in the air = గొంతెమ్మ కోరిక.

**cas'tled,** **(క్యాస్టిల్డ్)** *a.* 1) provided with or having castles, కోటలుగల. 2) with battlements or a serrated top edge like the wall of castle, అంబారీకట్టిన.

**cas'tor',** **(క్యాస్టర్)** *n.* 1) the beaver, నీటికుక్క. 2) caster, నీటికుక్క బీజం.

**cas'to'reum,** **(క్యాస్టోరియమ్)** *n.* the dried perineal sacs of the beaver, జున్ను.

**cas'tor-oil',** **(కాస్టర్ ఆయిల్)** *n.* thin yellowish oil obtained from the seeds of the castor oil plant, ఆముదం, చిట్టాముదం.

**castramentation,** **(కాస్ట్రామెంటేషన్)** *n.* the creation and laying out of a military encampment, దండు దిగు స్థలముల లక్షణములు తెలుపు విద్య.

**cas'trate',** **(కాస్ట్రేట్)** *vt.* geld, to remove testicles of a man or a male animal, ఎద్దు మొ. వానికి విత్తులుకొట్టు.

**cas-trated animal,** **(కాస్ట్రేటెడ్ యానిమల్)** *n.* a male animal whose testicles are removed, విత్తులు కొట్టిన జంతువు.

**cas-tra'tion,** **(కాస్ట్రేషన్)** *n.* the act of removing testicles of a man or a male animal, ఎద్దు మొ. వానికి విత్తులు కొట్టుట, లేక తీయుట.

**cas'ual,** ★★ **(కా'జువల్)** *a.* accidental, happening or done by chance or without piror thought or planning, ఆకస్మికమైన.

**synonyms :** incidental, random, unforeseen
**antonyms :** deliberate, planned

**cas'ual leave',** **(కా'జువల్ లీవ్)** *n.* leave given to an employee to attend to casual and unpredicted things without loss of wages or salary, వేతన నష్టం లేకుండ ఆకస్మిక అవశ్యకతల కొసగు శలవు.

**cas'ually,** **(కా'జువలీ)** *adv.* unexpectedly, అకస్మాత్తుగా.

**cas'ualty,** **(కా'జువాల్టీ)** *n.* 1) accident, దైవికం, ఆకస్మికంగ కలుగునది. 2) somebody who is seriously injured or killed in an accident, ప్రమాదంలో అకస్మాత్తుగా జరిగిన మరణం.

**cas'ua-ri'na,** **(కా'జురిన)** *n.* a tree with needle shaped leaves used mainly as a timber and firewood, చవుకు మ్రాను, సరుగుడుచెట్టు, సర్విచెట్టు.

**cas'uist,** **(కా'జుయిస్ట్)** *n.* a person especially a theologian who tries to settle questions of ethics and morals in order to resolve them, ధర్మాధర్మ విచారకుడు.

**cas'uistry,** **(కా'జుస్ట్రీ)** *n.* the application general rules and principles to questions of ethics and morals, ధర్మాధర్మ విచారణ.

**casula,** **(కా'జులా)** *n.* a priest's vestment; chasuble, చర్చిలో బోధకుడు ధరించు ఉడుపు.

**casus,** **(కా'సస్)** *n.* (Latin.) 1) a case, ఒక ఘటన. 2) an occurrence, ఒక సంఘటన. 3) matter, విషయం. 4) occasion, సందర్భం.

**casus belli,** **(కాసస్‌బెలీ)** (Latin.) an occurrence or series of events which is considered a justification for going to war, యుద్ధం జరగ బోతున్నదని సూచించే సంఘటనల క్రమం.

**cat,** ★★★ **(కా'ట్)** *n.* catted, catting. *n.* 1) a small, four-footed, furry mammal, often kept as a pet or for catching mice and rats, పిల్లి, మార్జాలం, 2) any animal of the group including cats, lions, tigers, and leopards, పెద్దపులి, సింహం, చిరుత వంటి పులిజాతి జంతువు. 3) an animal resembling a cat, పులి వంటి జంతువు. 4) a mean, spiteful woman, హీనురాలైన స్త్రీ. 5) the skin or fur of a cat, పిల్లి చర్మం. 6) to hoist (an anchor) and fasten to a beam on the ship's side, లంగరు తీయు. -*vi.* (British slang.) 7) to vomit, వాంతిచేసుకొను. 8) bell the cat, to undertake to do something dangerous, cat around, ప్రమాదకరమైన పని చేయు. 8) (Slang.) to seek aimlessly for amusement. let the cat out of the bag, వినోదం కోసం ఏదోచేయు. 9) to tell a secret. put (or set) the cat among the pigeons, (British Informal.), రహస్యం బయటపెట్టు. 10) to pit enemies against each other; set the stage for an inevitable fight. rain cats and dogs, విరోధులను ఒకరిపై ఒకరిని ఎగద్రోయు. 11) to pour down rain very hard, the cat's pajamas (or whiskers ), కుంభవృష్టి కురియు, 12) something considered outstanding, the most, turn cat in the pan, ప్రత్యేకమైనది. 13) to change one's views or position, or change sides, for personal advantage, అభిప్రాయాలను మార్చుకొను లేక స్వలాభం కోసం పక్షాలను మార్చు. 14) which way (or how) the cat jumps, what direction events are taking, ఏ దిశలో వ్యవహారాలు నడుస్తున్నాయి.

**catabaptist,** **(కా'టబాప్టిస్ట్)** *n.* a person who rejects the orthodox doctrine of baptism, బాప్టిజంతో క్రైస్తవీకరణను నిరాకరించు వ్యక్తి.

**catabasis,** **(కా'టబాసిస్)** *n, pl.* -ses. a going down, క్రుంగిపోవుట.

**catabatic,** **(కా'టబాటిక్)** *a.* (especially of a fever or disease) going down or declining in intensity; subsiding, జబ్బు తగ్గిపోవుచున్న స్థితిలో గల. 2) of or exhibiting catabolism. -*adv.* catabolically, జీవ కణాల క్షయంచే జీవన శక్తి విడుదల అగుచున్న.

**catabolism,** **(కా'టబాలిజ్మ్)** *n.* the process of breaking down of living tissues into simpler substances or waste matter, thereby producing energy, జీవన చర్యలు జరిగేటప్పుడు జీవకణాలు క్షయం కావటం.

**catachre'sis,** **(కా'టక్రిసిస్)** *n.* 1) the incorrect use of words, ఒక పదమునకు మఱొక పదం ప్రయోగించుట. 2) using wrong terminology, పదములు నిరర్థకంగా ప్రయోగించుట.

**cat'aclasm,** **(కా'టక్లాస్మ్)** *n.* a disrupting, a breaking down, ఘోరవిచ్ఛేదం.

**cat'aclysm,** **(కా'టక్లిజెమ్)** *n.* 1) deluge, a terrible and devasting flood, జల ప్రళయం. 2) a sudden and violent disaster that causes great changes in society, మహావిపత్తు.

**cat'acomb,** **(కా'టాకూమ్బ్)** *n.* an underground cementery consisting of tunnels leading to buried chambers, శవములను పాతిపెట్టు లోవ.

**catad'romous,** **(కా'టాడ్రోమస్)** *a.* (of fishes) descending periodically for spawning to the lower parts of a river or to the sea, (చేపలు మొ. జలచరములు.

**catalec'tic,** **(కా'టలెక్టిక్)** *a.*1) lacking one syllable in the last foot of a poem, చివరగణంలో ఒక మాత్ర చాలనట్టి. 2) incomplete, అసంపూర్తియైన.

**ca'ta-lep'sis, Cat'a-lep'tic,** **(కా'టలెక్టిక్)** *n.*1) a state where one is more or less completely incapacitated with bodily rigidity as in hypnotic trances, అపస్మారం అను రోగం, కాకిసోమాల. *a.* 2) of or belonging to catalepsy, అపస్మార రోగ సంబంధమైన.

**cat'a-lep'sy,** **(కా'టలెప్సీ)1** *n.* actual or apparent unconsciousness while muscles become rigid, అపస్మారం అను రోగం.

**cat'a-leptic,** **(కా'టలప్టిక్)** *a.* of or belonging cataleps, అపస్మారక రోగ సంబంధమైన.

**cat'alogue,** ★★ **(కా'టలాగ్)** *n.* 1) a systematic list of names, books, pictures etc., పట్టీ. 2) list of goods for sale, జాబితా. —*vt.* 3) to classify and list items to form a catalogue, పట్టీగా వ్రాయు.

**cat'amaran',** **(కా'టామర్యాన్)** *n.* a simple raft made from logs or floats tied together, తెప్ప.

**cat'a-me'nia,** **(కా'టమెనియా)** *a.* 1) the menstrual discharges, రజస్సు, ఋతువు. 2) mensus, స్త్రీల ముట్టు, అంటు.

**cat'a-me'nial,** **(కా'టమెనియల్)** *a.* menstruous, స్త్రీ ఋతు సంబంధమైన.

**cat'aplasm,** **(కా'టప్లాస్మ్)** *n.* poultice, a warm moist preparation placed on an aching or inflammed part of the body to ease pain, లయపిండి.

**cat'apult,** **(కా'టపల్ట్)** *n.* 1) a small forked stick having an elastic string fixed to the ten prongs used for firing small stem, 2) a large heavy war machine used to hurl large stones at an enemy in medieval times, ఒడిసెల. రాళ్లు విసరెడు ప్రాచీనకాలపు యంత్రం.

**cat'aract,** **(కా'టరాక్ట్)** *n.* 1) a series waterfalls, సెలయేరు, కొండమీదనుండి పడెడు ప్రవాహం. 2) an eye disease in which the lens becomes covered in an opaque film, కంటిలోని పొర, కంటిశుక్లములు అను కంటిజబ్బు.

**ca-tarrh',** **(కాటా(ర్))** *n.* inflammation of the mucus membrane especially in the nose and throat causing an increase in the production of mucus, పడిసెము, జలుబు.

**ca-tas'trophe,** **(కటా'స్ట్రొఫి)** *n.* 1) great misfortune, మహావిపత్తు, గొప్ప ఆపద. 2) the final result, తుదకైనది, పర్యవసానం.

**catastrophism,** **(కటా'స్ట్రొఫిజ్మ్)** *n.* the old theory of geological changes was unconnected by catastrophe and new creations, ఆకస్మిక సృష్టివాదం.

**catcall,** **(కా'ట్‌కాల్)** *n.* 1) a shrill cry or whistle to express disapproval. Actors who perform poorly are sometimes greeted by catcalls from the audience, పిల్లికూతలు, 2) an instrument which produces such a sound; ఈల, a whistle, పిల్లికూతల వంటి శబ్దం చేసే పరికరం. -*vi.* 3) to make catcalls, పిల్లికూతలు కూయు. -*vt.* 4) to attack with catcalls, పిల్లికూతలతో ఎదుర్కొను.

**catch, caught, catching,** ★★★ **(కా'చ్, కాట్, కా'చింగ్)** *vt.* 1) seize, పట్టుకొను, 2) arrest, (దొంగ మొ. వానిని) పట్టుకొను. 3) overtake, అందుకొను, 4) spread to, నిప్పు మొ. తగులుకొను, అంటుకొను. 5) engage, charm, మనసును ఆకర్షించు. –*vt.* 6) be entangled, (జాడ్యము మొ.ది) సోకు, చిక్కుకొను, తగలుకొను. 7) spread, వ్యాపించు, సోకు. Catch at = పట్టుకొనబోవు, -*n.* 8) grasp, పట్టుకొనుట. 9) a fastening, కొక్కీ, ఒకసారి పట్టుకొనబడినది.

**catch'penny,** **(కా'చ్‌పెనీ)** *a.*1) cheap and made to be sold quickly and easily without much regard for quality, బూటకమైన, డబ్బుకొఅకు చేయబడిన. –*n.* 2) a cheap shoddy item made to be sold quickly, బూటకంగ చేయబడినది.

**catch-pole,** **(కా'చ్‌పోల్)** *n.* person who collects money from debtors, తలారివాడు.

**catch'y,** **(కా'చీ)** *a.*1) attractive, deceptive, పట్టుకొనెడి. 2) easy to remember because of having a simple and effective melody or working, అందుకొనెడి.

**cat'e-chet'ic, cat'e-chet'ical,** **(కాటెక్టిక్, కాటెక్టికల్)** *a.* arranged or explained in a question and answer method, ప్రశ్నోత్తరములుగా నేర్పఅచిన.

**cat'echise,** **(కా'టకైజ్)** *vt.* to teach somebody using questions and answers, ప్రశ్నోత్తర క్రమంగా బోధించు.

**cat'echism,** **(కా'టకిజమ్)** *n.* a book in the form of questions and answers, ప్రశ్నోత్తర క్రమంగా వ్రాసిన సంగ్రహ గ్రంథం.

**cat'echist,** **(క్యాటకిస్ట్)** *n.* somebody who instructs people in the manner of questioning and answering, ప్రశ్నోత్తర క్రమంగా బోధించువాడు.

**catechu,** **(కా'టచు)** *n.* a dark extract of Indian plants (a cacia, betel-nut etc.) which are rich in tanin;కాచు, a water soluble substance used in medicine and dyeing, తాంబూలంలో వేసికొను ఒక రకమైన వస్తువు.

**catechu'men,** **(కా'టెకుమెన్)** *n.* a person receiving instruction for Christian baptism, ప్రశ్నోత్తరక్రమంగా ఉపదేశింపబడేవాడు, శిష్యుడు.

**categoricaely,** **(కా'టగాలికలీ)** *adv.* absolute, certain and unconditional with no room for doubt or contradiction, రూఢిగా, నిశ్చయంగా.

**categorize,** **(కా'టగరైజ్)** *vt.* to place somebody or something in a particular category, రూఢిగా, నిశ్చయంగా.

**category,** **(కా'టగరీ)** *n.* 1) class, వర్గం, తరం. 2) condition, state, a group or set of things, people or actions that are classified together because of common characteristics, స్థితి.

**cate'na,** **(కేట్నా)** *n.* a chain or connected series, ఎడతెగని వరుస.

**cate'nation,** **(కే'టనేషన్)** *n.* incidents or things which have connection with each other on like in a chain of rings, పరస్పరాన్వయం.

**catenoid,** **(కా'టనాయిడ్)** *a.* like a chain of rings, గొలుసువంటి.

**cater,** ★★ **(క్యాటర్)** *vi.* 1) to provide food and drink, తిండిపెట్టు, కూటికిచ్చు. 2) to provide what is wanted or needed, సమకూర్చు, కావలసినది ఇచ్చు.

**cater-corner,** **(కా'టర్ కార్నర్)** adjective, adverb. = cater-cornered, diagonal, కర్ణంగా ఉన్న.

**cater-cornered,** **(కా'టర్ కార్నర్డ్)** *a.* 1) diagonal; placed diagonally, కర్ణమువలె మూలగా ఏర్పరచిన. *adv.* 2) diagonally, కర్ణంగా.

**ca'ter-cous'in,** **(కా'టర్ కజిన్)** *n.* remote relation, దూరపు బంధువు.

**ca'terer,** **(కా'టరర్)** *n.* a person or company that provides and sometimes serves the food and drink for a function, భోజన సామాగ్రి ఏర్పాటు చేయు వ్యక్తి.

**ca'teress,** **(కా'టరస్)** *n.* a woman who provides and sometimes preserves the food and drink for a function, భోజన సామాగ్రి జాగ్రత్త పెట్టునది.

**cat'er-pillar,** **(కా'టర్ పిల్లర్)** *n.* 1) the larva of a butterfly or moth, గొంగళిపురుగు, కంబళి పురుగు. 2) the cry of a cat sometimes made abnormally especially when in heat, పిల్లి ఒకనొక సమయమునందు చేయు అఱపు.

**cat'er-wauling,** **(కా'టర్ వవ్‌లింగ్)** *n.* the shriek or cry by a domestic cat especially when in heat, పిల్లి ఒకానొక సమయము నందు పెట్టెడి యఱుపు.

**cates,** **(కేట్స్)** *n.pl.* dainties and delicacies, భోజన పదార్థములు.

**cat'-eyed',** **(కా'ట్ అయిడ్)** *a.* having eyes like that of a cat or able to see in darkness also like a cat, పిల్లి కండ్లుగల, చీకటిలో దృష్టి కనిపించెడు.

**cat'fish,** **(కా'ట్‌ఫిష్)** *n.* a scaleless fresh water fish with long whiskers, వాలుగ చేప.

**cat-foot,** **(కా'ట్ ఫుట్)** *vi.* to move in a cat-footed manner; go furtively like a cat, పిల్లివలె శబ్దం కాకుండా నడుచు.

**cat'gut',** **(కా'ట్‌గట్)** *n.* a long tough cord made from the dried intestines of sheep and other animals, నరముతో చేసిన తీగ.

**catharism,** **(కాథరిజ్మ్)** *n.* the doctrine of the Catharists, సాహిత్యంలో పరిశుద్ధవాదుల సిద్ధాంతం.

**catharist,** **(క్యాథరిస్ట్)** *n.* 1) a member of any one of various sects aiming at or professing a superior purity, పరిశుద్ధతను కోరుకొనే దళ సభ్యుడు. 2) Puritan, పరిశుద్ధుడు.

**catharistic,** **(క్యాథరిస్టిక్)** *a.* of or having to do with the Catharists, పరిశుద్ధవాదులకు సంబంధించిన.

**catharsis,** **(క్యాథర్సిస్)** *n.* 1) purification, evacuation of bowels, ఉద్రేకం, దేహశుద్ధి. 2) purification of the emotions, achieved, according to Aristotle through the witnessing of theotrical tragedy, భావశుద్ధి.

**cat'hartic,** **(కథార్టిక్)** *a.* the purgative, భేదిమందు. –*a.* having purgative effect on bowels, విరేచనకారియైన.

**catheads,** **(కా'థియడ్స్)** *(nav.) n.* one of two strong beams projecting from the bow of a ship through which parks the tackle by which the anchor is raised, కీటుత్రాళ్లు, లంగరు చేదుటకై ముక్కుదూలమునకు రెండు ప్రక్కలనుండు ద్రాకులు.

**ca-the'dral,** ★★ **(కథీడ్రల్)** *n.* a church that contains a Bishop's throne and is most important church in Bishop's diocese, క్రైస్తవుల పెద్ద గుడి.

**ca-ther'ine wheel,** **(కా'థరిన్ వీల్)** *n.* a rotating fire work, గిఱ్ఱున తిరిగెడి బాణా సంచా చక్రము, విష్ణు చక్రము అను బాణాసంచా.

**cath-eter,** **(కా'థెటి)** *n.* a tube for admitting or removing gases or liquids through channels of the body especially for removing urine from the bladder, రోగి యొక్క మూత్రమును దీసెడు సన్నపు గొట్టం; మూత్రోద్ధరణ నాళిక.

**cath'olic,** **(కా'థాలిక్)** *a.* 1) inclusive or concerned with all the people, universal, సర్వజన సమ్మతమైన. 2) of or Roman catholic, రోమను కాథలిక్‌మత సం. –*n.* 3) belonging to or characteristic of Roman catholic church, రోమను కాథలిక్కు మతస్థుడు.

**ca-tho-l'icism,** **(కా'థోలిసిజ్మ్)** *n.* the beliefs, doctrines and rituals of Roman catholic church, రోమను కాథలిక్ మతం.

**cath'o-lic'ity,** **(కా'థొలిసిటి)** *n.* liberality of sentiments, సర్వజనసమ్మతత్వం, ఉదారబుద్ధి.

**ca-thol'icon,** **(కా'థోలికన్)** *n.* panacea, అన్ని రోగములకు నొక మందు, సర్వరోగహరి.

**cathoscope,** **(కా'థోస్కోప్)** *n.* an instrument for exhibiting the optical effects of X-rays, X- కిరణాల దృశ్య శక్తులను ప్రదర్శించే ఒక పరికరం.

**catkin,** **(కా'ట్‌కిన్)** *n.* crowded spike or left of small unisexual flower with reduced scale like bracts, ఏకలింగ పుష్పశూలం.

**catkins,** **(కా'ట్‌కిన్స్)** *(dried), n.* the dry stick of a mint like labiatis plant attractive to cats, పిప్పలికట్టె.

**cat'like,** **(కా'ట్‌లైక్)** *a. & adv.* like a cat, noiselessly, stealthy, పిల్లివంటి, పిల్లివలె చప్పుడు లేకుండ, దొంగతనంగ.

**cat'ling,** **(కా'ట్‌లింగ్)** *n.* 1) a little cat, చిన్నపిల్లి. 2) kitten, పిల్లిపిల్ల. 3) a surgical knife used in amputation, అవయవ ఛేదంలో వాడే చిన్నకత్తి.

**cat'mint',** **(కా'ట్‌మింట్)** *n.* *(Malabar c.)* a mint like labiate plant, మగబీర, మాభేరి, చిన్న రణభేరి అనే నీలిరంగు పువ్వులుగల సువాసన మొక్క.

**cator,** **(క్యాటర్)** *n.* అవగామి.

**cat'o-nine'tails,** (కా'టోనైన్ టెయిల్స్) *n.* a whip with usually nine strands of knotted rope used in the past, తొమ్మిది త్రాళ్ల కొరడా.

**cat's-eye',** (కా'ట్స్ ఐ) *n.* a semi-precious stone, వైడూర్యం.

**cat's-paw',** (కా'ట్స్ పా) *n.* somebody or something who is ticked or manipulated into doing something for another person, తన ప్రయోజనమునకు ఉపయోగించు కొనబడునది.

**cat'tle,** (కా'టిల్) *n. pl.* cows, sheep, and other domestic quadrupeds, పశువులు, గొడ్లు, పశుధనం.

**cattle-dung,** (కా'టిల్ డంగ్ ) *n.* the excreta of cattle or an animal, పేడ.

**cattle-grid,** (కా'టిల్ గ్రిడ్) *n.* (British.) a cattle guard, పశువులనుంచి రక్షణకు నేలపై ఏర్పాటు చేసిన ఇనుప కడ్డీల వరుస.

**cattle guard,** (కా'టిల్ గార్డ్) parallel iron bars over a hole near a railroad crossing or pasture entrance to prevent cattle from wandering but letting vehicles pass, పశువుల నుంచి రక్షణకు నేలపై ఏర్పాటు చేసిన ఇనుప కడ్డీల వరుస.

**cattlelifter,** (కా'టిల్ లిఫ్టర్) *n.* (British.) cattle rustler, పశువుల దొంగ.

**cattleman,** (కా'టిల్ మన్) *n, pl.* -men. 1) a man who raises cattle, పశు పోషకుడు. 2) a cattle owner, పశువుల యజమాని.

**cattle pen,** (కా'టిల్ పెన్) an enclosure for cattle, పశువుల దొడ్డి.

**cattle plague,** (కా'టిల్ప్లేగ్) rinderpest, పశువులకు వచ్చే అంటువ్యాధి.

**cattle run,** (కా'టిల్ రన్)a wide extent of grazing land, పశువుల మేత బీడు.

**catwalk,** (కా'టిల్ వాక్) *n.* a narrow place to walk, on a bridge, near the ceiling of a stage, in or around heavy machinery or in an airship, ఇరుకు ప్రదేశంలో నడక.

**cau'dal,** (కాడాల్) *a.* 1) pert. to a tail, తోక సం. 2) having a tail, తోకగల. Caudate, *a.* తోకగల.

**cau'dle,** (కాడిల్) *n.* a drink made of alchohol or wine with bread and spices, సారాయి, గ్రుడ్లను కలిపి చేసెడి ద్రవ పదార్థం.

**caught,** (కాట్) *p.t & p. p.* of Catch.

**caul,** (కాల్) *n.* a net used by women of European countries, దొరసానులు తలకు వేసికొనెడు వలగుడ్డ.

**caul'dron,** (కాల్డ్రాన్) = Caldron, a large metal pot in which liquids are boiled, పెద్ద గంగాళం.

**cau'li-flow'er,** (కాలిఫ్లవర్) *n.* a vegetable plant of the cabbage family whose flowers are used as food or vegetable, కోసుపువ్వు.

**cau'line,** (కాలైన్) *a.* belonging to or growing from a stem, బోదె లేక దంటు లేక కాండానికి సంబంధించిన లేక కాండం నుంచి పెరుగుతున్న.

**caulk,** (కాక్) *vt.* to render planks etc. of a boat water, tight by pressing oakum or another suitable material into the sum, (పడవలు మొ. వానికి అడుగున సందులు లేకుండా చేయుటకు) తారుపూయు.

**caus'al,** ★ (కాజల్) *a.* 1) expressing a cause, హేత్వర్థకమైన. 2) causative, హేతుసం., –*n.* 3) causative, being or involving the cause, ప్రేరణక్రియ.

**cau-sal'ity,** (కాజా'లిటి) *n.* the principle that everything that happens must have a cause, కారణత్వం, హేతుత్వం.

**causally,** (కాజలీ) *a.* 1) in a causal manner, కారణ విధానంలో. 2) by way of cause and effect, కార్య కారణ సంబంధంచే.

**cau-sa'tion,** (కాజేషన్) *n.* causing, the fact that something causes an effect or the action of causing an effect, కారణత్వం, కలిగించుట.

**caus'ative,** (కాజేటివ్) *a.* 1) causing, కారణమైన, కలిగించెడు. 2) denoting a cause, కారణమును దెలిపెడు. – *n.* 3) a causative verb or a form or class of causative verbs, హేత్వర్థకం.

**cause,** ★★★(కాజ్) *n.* 1) reason, origin, ground, కారణం, హేతువు, మూలం. 2) suit, వ్యాజ్యం. 3) side, పక్షం. Make common c. with one = ఏకశత్రుభంజనమునకు ఒకనితో చేరు లేక కలియు. –*vt.* 4) produce, create, సంభవింపజేయు, కలుగజేయు. 5) make, చేయించు.

**cause celebre,** (కాజ్సెలిబ్రి) (Fr.) *n.* a very famous or notable trial, నలుగురి దృష్టిని ఆకర్షించే ప్రసిద్ధమైన దావా.

**cause'less,** (కాజ్లెస్) *a.* groundless, not having sufficient cause or ground, కారణంలేని.

**caus'er,** (కాజర్) *n.* somebody who is responsible for something, కారకుడు, చేయించువాడు, కర్త.

**causerie',** (కాజరి) *(Fr.), n.* a conversations paragraph about literature or art, a short and informal essay on only a subject in a newspaper or magazine, వార్తాపత్రికలో సంభాషణ శైలిలో వ్రాసిన వ్యాసం.

**cause'way,** (కాజ్వే) *n.* a raised passage over wet ground, తడినేలయందు ఎత్తుగా మన్నుపోసి చేసిన బాట, కట్ట.

**caus'tic,** **(కాస్టిక్)** *n.* కారము, పుండు మొ. వానికి పెట్టెడు కారము, పుండుపై వేయుమందు. -*a.* 1) burning, కాల్చునట్టి, 2) sharp, cutting, కోయునట్టి. corroding, కారమైన; మనస్సు నొప్పించెడు. 3) corrosive or burning by chemical action, రసాయనిక చర్యచే తినివేయునట్టి.
***synonyms :*** bitter, corroding
***antonyms :*** mild, soothing

**cautel,** **(కాటెల్)** *n.* a traditionary caution or written direction about the proper manner of administering the sacraments, పారంపర్యమైన కుటుంబ సంస్కారముల గూర్చిన హెచ్చరిక.

**cau'ter,** **(కాటర్)** *n.* burning or destroying with a caustic substance, a hot metal implement etc. to destroy infected tissue in a wound, దాహకశలాక, శలాకతోగాని దాహక క్షారముతో గాని చుఱక పెట్టుట.

**cau'terism, cauteri-zation,** **(కాటెరిజ్మ్, కాటిరిజేషన్)** *n.* 1) cauterizing. cau'terize, కాల్చుట, వాతవేయుట, చురక పెట్టుట. *vt.* 2) burn or sear with a cautery or caustic, వాతవేయు, చుఱకపెట్టు. Cau'tery, *n.* 3) burning or searing with a hot iron or caustic, వాత, చుఱక. 4) the iron used in cauterizing, ఇనుపపుల్ల.

**cau'terize,** **(కాటిరైజ్)** *vt.* to seal a wound or destroy abnormal or infected tissue with a heated instrument, వాతవేయు, చుఱకపెట్టు.

**cautery,** **(కాటెరీ)** *n, pl.* -teries. 1) an instrument or substance used in cauterizing, వాతవేయుటలో వాడు పరికరం లేక పదార్థం. 2) a cauterizing, వాతతో నయంచేయుట.

**cau'tion,** ★★ **(కాషన్)** *n.* 1) care, prudence, పదిలం, ముందుజాగ్రత్త. 2) warning, హెచ్చరిక, భద్రం చెప్పుట. –*vt.* 3) warn, ముందు జాగ్రత్త చెప్పు, భద్రం చెప్పు. 4) give a legal warning instead of firing or giving punishment, చట్టబద్ధమైన హెచ్చరిక చేయు.
***synonyms :*** care, discreetness, vigilence
***antonyms :*** heedlessness, impudence, rashness

**caution money,** **(కాషన్ మని)** *n.* money deposited as security for good behaviour, e.g. by a student to cover damage to accommodations, furniture or equipment, నష్టపరిహార నిధి : సత్ప్రవర్తనతో ఉండటానికి భద్రత కోసం నిక్షిప్తపరచిన ధనం. ఉదా : ఒక విద్యార్థి వసతికి, ఫర్నిచరుకు లేక సరంజామా కోసం దెబ్బతింటాయేమోనని ముందుగా చెల్లించే ధనం.

**cau'tionary,** **(కాషనరీ)** *a.* involving giving or being a warning, ముందుజాగ్రత్త దెలుపునట్టి.

**cau'tious,** ★ **(కాషస్)** *a.* careful, having or showing care, thoughtfulness, restraint and lack of haste, ముందుజాగ్రత్తగల.

**cau'tiously,** **(కా'షస్లీ)** *adv.* carefully, with prudence, జాగ్రత్తతో.

**cau'tiousness,** **(కాషస్‌నెస్)** *n.* the quality of having care, thoughtfulness, restraint and lack of haste, ముందు జాగ్రత్త.

**cav'al-cade',** **(కా'వల్‌కేడ్)** *n.* a procession especially one of people on horses, in carriages or in cars, చాలామంది గుఱ్ఱములను ఎక్కి విహారముగా పోవుట.

**cav'a-lier,** **(కా'వలీర్)** *n.* 1) horse-man, గుఱ్ఱపు రౌతు. 2) a mounted soldier, gallant, శూరుడు.

**caval'ly,** **(కా'వల్లీ)** *n.* an American fish of the scad family, ఒకతరహా ఉష్ణమండలపు చేప.

**cav'alry,** **(కా'వల్రీ)** *n.* a mounted soldier, horse-soldiers. (L. *coballus,* a horse.), the party of an army made up of soldiers trained to fight on horse back, గుఱ్ఱపు దండు.

**cave,** ★★ **(కేవ్)** *n.* cavern, den, a large naturally hollowed out place in the ground or in rock above ground, గుహ.

**ca'veat,** **(కా'వియాట్)** *n.* 1) objection, ఆక్షేపణ. 2) protest, something said as a warning, caution or qualification, అడ్డం.

**cav'ern,** **(కా'వెర్న్)** *n.* 1) large cave, పెద్ద కొండగుహ. [caves, hollow], a large under ground cave or a large chamber in an under ground series of caves.

**cavernous,** **(కా'వెర్నస్)** *a.* 1) like a cavern, కొండగుహవంటి. 2) large and hollow, పెద్దగా బోలుగా ఉండే. 3) characteristic of caverns, కొండగుహ వలె ఉండు. 4) (Figurative.) hollow-sounding; resonant, ప్రతిధ్వనించు. 5) full of caverns, పూర్తి కొండగుహలుగల. 6) full of cavities or hollows, ఎక్కువగా ఖాళీలు, డొల్లభాగం గల. 7) porous, ఛిద్రములున్న. *adv.* 8) cavernously, గుహవలె బోలుగా ఉండు.

**cav'il,** **(కా'విల్)** *n.* 1) a trivial or unreasonable objection, అక్రమమైన నింద. –*vt.* 2) foll. by *at,* to make objection about something on small and unimportant matters, దురాక్షేపణచేయు, లేనిపోని తప్పులు పట్టు.

**cav'iler, cav'iller,** **(కా'విలర్)** *n.* one who cavils, one who makes petty, trifling objections, తప్పులుపట్టువాడు, దురాక్షేపణలు చేయువాడు, కుశంకలు చేయువాడు.

**cav'ity,** **(కా'విటి)** *n.* 1) a hole, సందు, రంధ్రం. 2) hollow, space in someting, తొఱ్ఱ. [L. *cavus,* hollowl.]

**caw,** **(కా)** *vi.* 1) to make the loud harsh, cry of a crow, కాకివలె కూయు. -*n.* 2) the loud harsh cry of a crow or a related bird, కాకికూత.

**cawquaw,** (కాక్వా) *n.* a porcupine of northern North America whose spines were often used for ornamentation by the Indians, ఏదుపంది ముళ్ళు, ముళ్ళపంది వంటిపై ఉండు ముళ్ళవంటి పెద్ద ఈకలు.

**cay,** (కే) *n.* a low island; reef; key, నీటి నడుమగల దీవి, ఇసుక నేల మొదలైనవాని గట్టు.

**cayenne pepper,** (కేయెన్ పెపర్) *n.* a very hot tasting red pepper made of the dried and ground fruit of chillies, కారంపొడి.

**cease,** ★★ (సీజ్) *vi.* 1) stop happening, మాను, విడుచు, వదలు. *-vt.* 2) stop, చాలించు, నిలుపుచేయు.
**synonyms :** conclude, discontinue
**antonyms :** begin, continue

**cease'less,** (సీజ్‌లెస్) *a.* unceasing, without pause or end, ఎడతెగని, విడువని.

**cease'lessly,** (సీజ్‌లెస్లీ) *adv.* 1) without any stop, ఎడతెగకుండ. 2) without pause or end, తెంపులేకుండ, విడవకుండ.

**cecitis,** (సెసిటిస్) *n.* inflammation of the cecum, సంచీవలె ఉబ్బిన భాగమునకు కలుగు మంటతో కూడిన బాధ.

**cec'ity,** (సిసిటి) *n.* blindness, గ్రుడ్డితనం, అంధత్వం.

**ce'dar,** (సిడార్) *n.* a tall evergreen tree with spreading branches and large rounded upright cones, దేవదారు వృక్షం.

**cedarwood,** (సిడార్ ఉడ్) *n.* 1) the wood of a cedar tree, దేవదారుకొయ్య. 2) a woods of cedar, దేవదారు అడవి.

**cede,** (సిడ్) *vt.* to surrender and give up something, ఓడిపోయి ఇచ్చివేయు.

**ce'ded,** (సీడ్‌డ్) *a.* that which is given away as a mark of surrender, ఇచ్చివేయబడిన.

**cedilla,** (సిడిలా) *n.* a mark placed beneath the letter C as (ç) and (ṣ) in some languages, C అనే అక్షరంను శ వర్ణంగా పలుకవలెనని తెలియజేసే గురుతు.

**ceil,** (సీల్) *vt.* to construct a ceiling for a room, లోకప్పు వేయు, సరంబి వేయు.

**ceil-ing,** ★★ (సీలింగ్) *n.* 1) the inside top of a room, సరంబి, లోకప్పు. 2) (L. caelum,heaven.), అటుక క్రింది భాగం.

**cel'ebrate,** ★★★ (సెలబ్రేట్) *vt.* 1) to show something good or special has happened by doing such things as eating and drinking together, పండుగ లేక ఉత్సవం చేయు, కొనియాడు. 2) praise, స్తుతించు. 3) celebrate, చేయు. 4) perform, యథావిధిగా జరిగించు.
***synonyms :*** commemorate, glorify, rejoice
***antonyms :*** obscure, ignore

**cel'e-bra'ted,** ★ (సెలిబ్రేటెడ్) *a.* famous and admired, ప్రసిద్ధికెక్కిన.

**cel'ebra-tion,** ★★ (సెలిబ్రేషన్) *n.* celebrating, performing a special occasion or day by festivities, ఉత్సవం చేయు, కొనియాడుట, యథావిధిగా జరిగించుట.

**ce'leb'-rity,** (సెలిబ్రిటీ) *n.* 1) fame, renoun, ప్రసిద్ధి, కీర్తి, పేరు, 2) a person of renoun, somebody who is famous during his or her own life time, జీవిత కాలంలోనే ప్రసిద్ధుడైన పురుషుడు.

**celer'iac,** (సలరియాక్) *n.* a vegetable that is a type of celery with an edible root and eaten cooked or raw, ఒక తరహా ఆకుకూర (దుంపలు కలది).

**ce-ler'ity,** (సెలరిటి) *n.* 1) quickness in movement or doing something, వేగం, 2) rapidity, జవం.

**cel'ery,** (సెలరీ) *n.* a vegetable plant with long crisp flattish stems that are eaten raw or cooked, ఒక జాతి తోటకూర.

**celes'te,** (సెలస్టి) *n. & a.* 1) of sky blue colour, నీలి (రంగు). *n.* 2) a musical instrument with keys that are placed to make hammers strike metal plate making a soft tinkling sound, హార్మోనియం మొదలగు సంగీతపు పట్టెలలో శబ్దం పలికించుటకుగాని ఆపి వేయుటకుగాని ఉపయోగించే బిళ్ల.

**ce-les'tial,** (సెలస్టియల్) *a.* 1) heavenly, స్వర్గ సం. 2) relating to involving or observed in the sky or outer space, ఆకాశ మండలి, 3) something like heaven, స్వర్గము వంటి.*–n.* 4) heavenly being, స్వర్గవాసి. 5) any of the objects that are permanently present in the sky, అంతరిక్షపు గ్రహములు, నక్షత్రములు మొ॥వి.
***synonyms :*** astral, divine
***antonyms :*** earthly, mundane

**cel-es'tial empire,** (సెలస్టియల్ ఎంపైర్) *n.* a name for the former Chinese Empire, చీనాదేశం.

**celes'tial orbs,** (సెలస్టియల్ ఓర్బ్స్) *n.*heavenly bodies, సూర్యచంద్ర నక్షత్రాదులు.

**ce-les'tial sphere,** (సెలస్టియల్ స్ఫియర్) *n.* the imaginary sphere around the earth on which the sun, moon, stars and planets appear to be placed, ఖగోళం.

**ce'lib'acy,** (సెలిబసి) *n.* unmarried life, a state of sexual abstinence for religious reasons or as a personal choice, బ్రహ్మచర్యం.

**celibatarian,** (సెలిబటేరియన్) *n.* a person who lives as a celibate or favours celibacy, బ్రహ్మచారి.

**cel'ibate,** (సెలిబేట్) *n.* 1) somebody who abstains from sex, బ్రహ్మచారి. *-a.* 2) abstaining from sex, బ్రహ్మచారియైన.

**cell,** ★★★ **(సెల్)** *n.* 1) a small room, చిన్నగది. 2) hollow place, గుహ, బిలం.

**cel'lar,** ★ **(సెలార్)** *n.* a room underground, పాతఱ, నేలమాళిగ.

**cel-laret, (సెలారెట్)** *n.* a cabinet or side board for storing bottles and glasses, సీసాలు ఉంచబడు అర.

**'cellophane, (సెలఫేన్)** *n* : a thin transparent paperlike material for covering, పైన కవరుగా వాడుటకు ఉపయోగించు పలుచని కాగితం వంటిది.

**cellular, (సెల్యులార్)** *a.* 1) containing small parts or groups, అరలు అరలుగాగల, 2) involving living cells, జీవకణములుగాగల.

**cellular phone or telephone, (సెల్యులర్ ఫోన్ ఆర్ టెలిఫోన్)** a mobile telephone unit, especially in a motor vehicle, capable of extending communication over a wide geographical area by means of low-power radio transmitters linking many smaller areas called cells, మొబైల్‌ఫోను.

**cellulite, (సెల్యులైట్)** *n.* fatty deposits beneath the skin, చర్మం క్రింద ఉండే కొవ్వు నిల్వలు.

**cel'luloid, (సెల్యులాయిడ్)** *n.* a type of transparent plastic made from nitrocellulose and a plasticizer such as camphor, వృక్ష జీవాణువులతో చేయబడిన పదార్థం.

**cellulose, (సెల్యులోజ్)** *n.* a carbohydrate forming the chief component of cell walls in plants and in wood and wood pulp, జీవకణ నిర్మాణ ద్రవ్యం.

**cell wall, (సెల్‌వాల్)** the hard, transparent outer covering of a plant cell, జీవకణపు బాహ్య కుడ్యం.

**celtuce, (సెల్‌ట్యూస్)** *n.* a crisp, leafy type of lettuce with an edible stem that combines the flavours of celery and lettuce, రుచిగల ఒక ఆకుకూర.

**cembalist, (సెమ్‌బాలిస్ట్)** *n.* 1) a performer upon a cembalo, సెంబాలో అనే తంత్రీ వాయిద్యాన్ని వాయించే వాడు. 2) the player of the piano in an orchestra, వాద్య దళంలో పియానో వాయిద్యగాడు.

**cembalo, (సెమ్‌బాలో)** *n, pl.* -los. a harpsichord, a dulcimer, ఒక తంత్రీ వాయిద్యం.

**ce-ment,** ★ **(సిమెంట్)** *n.* 1) a kind of mortar, గచ్చు, గార. 2) any glutinous substance, బందన, గోదు, లప్పం. – *vt.* 2) unite, అంటించు, ఒకటిగా చేయు,. –*vt.* become united, అంటుకొను, ఒకటియగు.

**cement gun, (సిమెంట్ గన్)** a machine used to apply a mixture of cement, sand and water under pneumatic pressure, used especially in construction and repair of masonry, ఇసుక సిమెంటు, నీటిని కలిపి సిమెంటుగా తయారుచేయు యంత్రం.

**cem'etery,** ★ **(సెమిట్రి)** *n.* graveyard, an area of ground in which the dead are burried especially that is not in the church, చర్చిబయట, శ్మశానం, సమాధుల స్థలము.

**cen'obite, (సెనోబైట్)** *n.* a monk, సన్యాసి.

**cen'otaph, (సెనోటాఫ్)** *n.* an empty tomb erected in honour of one buried elsewhere, ఖాళీ గోరీ.

**cenote, (సెనోట్)** *n.* a natural underground reservoir of water; sinkhole, కొన్ని ప్రాంతాలలో భూగర్భంలో ఉండే సహజ నదీ దొరువులు.

**cense, (సెన్స్)** *vt. & vi.*1) burn or scatter incense, ధూపంవేయు. Cen'ser, *n.* 2) a vessel in which incense is burned, ధూపార్తి, ధూపకలశం.

**cen'ser, (సెన్సర్)** *n.* a vessel in which incense is burned, ధూపార్తి, ధూపకలశం.

**cen'sor, (సెన్స(ర్))** *n.* 1) critic, గుణదోష విమర్శకుడు. 2) an official who examines plays, films, etc. with a view to removing or banning content considering to be offensive, తప్పులుపట్టువాడు.

**censorship, (సెన్సర్‌షిప్)** *n.* the act or system of censoring, దోషరహితం చేయుట.

**cen-surable, (సెన్సరబుల్)** *a.* 1) deserving censure, తప్పిదమైన. 2) blamable, నింద్యమైన, చెడ్డ.

**cen-sure, (సెన్స(ర్))** *n.* 1) blame, ఆక్షేపణ. 2) reproof, చీవాట్లు. నింద. -*vt.* 3) to form or give unfavourable opinion or judgment of, చీవాట్లుపెట్టు. 4) blame, నిందించు. 5) blame, rebuke, ఆక్షేపించు.

**cen'sus,** ★ **(సెన్సస్)** *n.* an official count of population carried out at set intervals, ఒక దేశపు జనుల సంఖ్యాది వివరణం, జనాభా లెక్క.

**cent, (సెంట్)** *n.* 1) a coin of the United States and Canada, usually an alloy of copper; penny. 100 cents make one dollar, అమెరికా మరికొన్ని ఇతర దేశాలలోని ఒక నాణెం. 2) the value of this coin; 1/100 of a dollar, డాలరులో నూరవవంతు. 3) one hundredth part of the basic unit of money in certain other countries. (Abbr:) c., ct, కొన్ని దేశాలలో ప్రమాణధనరాశిలో నూరవవంతు.

**cent,** ★ **(సెంట్)** *n.* a sub unit of currency in countries such as US, Canada, Australia etc., నూఱు, నాలుగు దమ్మిడీల వెలగల అమెరికా దేశపు నాణెం.

**cen-taur, (సెంటార్)** *n.* నరాశ్వమను కవి కల్పిత మృగం, a wild creature with waist and above of a man joined to the body of a horse at its neck in Greek mythology.

**cente-na'rian, (సెంటెనేరియన్)** *n.* a person who is 100 years old, నూతేండ్లవాడు.

**cen-tenary, (సెంటెనరీ)** *n.* an anniversary of a hundred years or its celebration, నూతేండ్లకాలం, శత వార్షికోత్సవం.

**cen-ten'nial, (సెంటెనియల్)** *a.* relating to or involving a period of a hundred years, నూతేండ్లకాలం, అయ్యేడు.

**centennium, (సెంటెనియమ్)** *n, pl.* -tenniums, -tennia.1) a period of a hundred years, వంద సంవత్సరముల కాలం. 2) century, శతాబ్దం.

**center, (సెంటర్)** *n.* 1) a point within a circle or sphere equally distant from all points of the circumference or surface, వృత్తంలో గోళంలో పరిధి నుంచి అన్ని దిక్కులలో సమాన దూరంలో ఉండే బిందువు. 2) the middle point, place, or part, మధ్య బిందువు. 3) the point, axis, or line around which something turns, ఒకదానిచుట్టూ భ్రమణం చేయుటకు వీలగు బిందువు లేక రేఖ. 4) a person, thing, or group in a middle position, కొంతమంది సమూహంలో మధ్యగా ఉండే వ్యక్తి. 5) a point toward which people or things go, or from which they come; main point, జనులు లేక వస్తువులు చేరే ప్రాంతము. -*vt.* 6) to place in or at the center, కేంద్ర స్థానంలో ఉంచు. 7) to concentrate, focus, rest, కేంద్రీకరించు. 8) to mark or provide with a center, కేంద్రంను ఏర్పాటుగా గుర్తించు. -*vi.* 9) to gather or collect at a center, కేంద్ర స్థానంలో ఉండు. (Figurative.) 10) to be concentrated in; rest (on), 1 -*adj.* 11) of the center, కేంద్రం యొక్క. 12) at or comprising the center, కేంద్రం నుంచి, వద్ద.

**center circle, (సెంటర్ సర్కిల్)** *n.* the circle in the center of the playing area of hockey and basketball, బాస్కెట్‌బాల్, కాలిబంతి ఆటలో క్రీడాకోర్టు మధ్యలో గీచిన వృత్తం.

**center of gravity, center of graving, (సెంటర్ ఆవ్ గ్రావిటి)** *n.* (Physics.) that point of a body around which its weight is evenly balanced; that point at which the force of gravity acting on the body may be said to be concentrated, గరిమనాభి కేంద్రం.

**cen'tes-imal, (సెంటెసిమల్)** *a.* divided into hundredths, నూఅవవంతైన.

**cen'tigrade, (సెంటిగ్రేడ్)** *a.* divided into 100 grades, నూఱు అంశములుగా భాగింపబడిన.

**centigrade ther'mom'eter, (సెంటిగ్రేడ్ థర్మోమీటర్)** *n.* thermometer used to measure temperature the freezing point of water as 0° C and the melting point as 100° C, నూఱు డిగ్రీల కొలతగల ఉష్ణమాపకం.

**centil'lion, (సెంటిలియన్)** *n.* 1) (in Great Britain) 1 with 600 zeroes following it, పది లక్షలను శతగుణం చేయగా వచ్చిన సంఖ్య; అనగా 1 వేసి ప్రక్కన 6 వందల సున్నలు పెట్టగా వచ్చిన సంఖ్య. 2) (in the U.S. and France) 1 with 303 zeroes following it, 1 వేసి ప్రక్కన 303 సున్నలు పెట్టగా వచ్చిన సంఖ్య.

**centi-me'tre, (సెంటిమీటర్)** *n.*the hundredth part of a metre, మీటరులో నూఅవ భాగం.

**centiped, cen'tipede, (సెంటిపెడ్)** *n.* any myriapod of the class Chilopoda, ceremonious flattened animal with many segments each bearing one pair of legs, జెఱ్ఱి, శతపాది.


centipede

**cento, (సెంటో)** *n.* a poem manufactured putting together lines or passengers of one author or several authors, బొంతకావ్యం, శ్లోక సంగ్రహం.

**cen'tral, ★★★ (సెంట్రల్)** *a.* 1) of the centre; being or forming the centre, మధ్యస్థమైన. 2) middle, నడిమి. 2) from the center; head, కేంద్రం నుంచి. 3) equally distant from all points, అన్ని బిందువుల నుంచి సమాన దూరం లోగల. 4) (Figurative.) main; chief; principal. (SYN) dominant, ముఖ్యమైన, ప్రధానమైన. -*n.* 5) (U.S.) a telephone exchange, టెలిఫోన్ ఎక్స్ఛేంజి. 6) a telephone operator in a central exchange, టెలిఫోన్ కేంద్రంలోని ముఖ్య నిర్వాహకుడు. *n.* 7) centralness, కేంద్రత్వం.

**centralise, (సెంట్రలైజ్)** *vt., vi,* -ised, -ising. centralize, కేంద్రీకరణంచేయు.

**centralism, (సెంట్రలిజ్మ్)** *n.* 1) a theory or principle of centralizing control, especially in a government. *n.* centralist, ప్రభుత్వ కేంద్రీకరణం.

**centralistic, (సెంట్రలిస్టిక్)** *a.* of centralism; having to do with or favouring centralism, కేంద్రీకరణంగల.

**centrality, (సెంట్రాలిటీ)** *n.* central position or character, కేంద్రస్థానం.

**cen'tralize, (సెంట్రలేజేషన్)** *vt.* 1) the bringing of something to the central point, మధ్యమునకు దెచ్చు. 2) to remove political or administrative power in a central authority, అధికారం కేంద్రీకృతంచేయు.

**centralization, (సెంట్రలైజేషన్)** *n.* bringing to a central point, మధ్యమునకు తెచ్చుట.

**cen-tre, ★★★ (సెంటర్)** *n.* 1) middle, మధ్యము, నడుమ. −*vt.* 2) be in the centre, మధ్యముగా నిలుచు. -*vi.* 3) place in the centre, మధ్యముగా నిలుపు.

**cen'tre piece,** (సెంటర్‌పీస్) *n.* an object placed in the middle of something as decoration or to attract attention, మధ్య ప్రదేశమున ఉంచబడు భూషణం.

**cen'tre-plate,** (సెంటర్ ప్లేట్) *n.* a plate kept in the central place, మధ్యభాగమున నుంచబడు పళ్ళెం.

**cen'tric,** (సెంట్రిక్) *a.* central, at or constituting the middle of something, నడిమి.

**cen-trip'etal,** (సెంట్రిపిటల్) *a.* acting, moving or pulling towards a centre or axis, మధ్యగామియైన, కేంద్రాభిసరణమైన.

**cen'tuple,** (సెంటుపల్) *a.* hundred times, నూఱురెట్లు అయిన, శతగుణమైన.

**centu'plicate,** (సెంటుప్లికేట్) *a.n.&vt.* 1) centu'rion, నూఱు ప్రతులు గలది, నూఱు ప్రతులు తీయు. *n.* శతసైనిక నాయకుడు, ఏ విధముననైనను దేనియందైనను శత సంఖ్య పొందినవాడు.

**cen'tury,** ★★★ (సెంచరీ) *n.* any period of a hundred years, నూఱేండ్లు, శతాబ్దం.

**cephalad,** (సెఫలాడ్) *a.* (Zoology.) toward the head or anterior end of the body, తలవైపు.

**cephalalgia,** (సెఫలాల్‌జియా) *n.* a headache, తలనొప్పి.

**cephalic,** (సెఫాలిక్) *a.* 1) relating to the head, శిరస్సుకు సంబంధించిన. -*n.* 2) an ointment for the headache, తలనొప్పికి మందు.

**cephalitis,** (సెఫాలిటిస్) *n.* headache or severe pain of the head, శిరోవేదనం.

**ce-ram'ics,** (సెరా'మిక్స్) *n.*1) the potter's art, కుమ్మరపని. 2) the science or study of the ceramic materials, దానికి సంబంధించిన శాస్త్రం, కుంభకారక విద్య.

**ce'ras'tes,** (సెరాస్టెస్) *n.* 1) any venomous viper, కొమ్ములుగల పాము. 2) an African horned viper with horny process over each eye, కొమ్ములుగల ఆఫ్రికా పాము.

**ce'rate,** (సెరేటి) *n.* a medicated paste or stiff ointment containing wax, మైనంతో చేసిన ఒక విధమైన లేపనం లేక ప్లాస్త్రి.

**cer'berus,** (సెర్బెరస్) *n.* an imaginary demon having three heads in the Greek mythology, మూడుతలలుగల నరక ద్వారపాలక రాక్షసుడు.

**cere,** (సెరి) *vt.* to coat with wax, మైనముపూయు.

**ce'real,** ★ (సెరియల్) *a.* 1) pert. to edible grain, ధాన్య సం. -*n.* 2) a plant belonging to the grass family cultivated for its nutritious grains, ఒక ధాన్యపుజాతి మొక్క.

**cere'bellar, cere'bellous,** (సెరిబెలార్, సెరిబెలస్) *a.* 1) C. fossa, పృష్ఠ మేదస్సుకు సం. 2) C. peduncle, అధరకేదారం. 3) of or to the lower posterior part of the brain, ఉపమస్తిష్కపదకం, అధరమస్తిష్కం.

**cer'e-bel'lu-m,** (సెరిబెలమ్) *n.* the part of the brain that is located directly behind the front part, మెదడు యొక్క వెనుకటి భాగం.

**cer'e-bral,** (సెరిబ్రల్) *a.* relating to the front of the brain, మెదడు సంబంధమైన.

**cer'ebrum,** (సెరిబ్రమ్) *n.* the front part of the brain, మెదడులోని ముందరి భాగం.

**cere'cloth',** (సెరిక్లాత్) *n.* fabric that has been coated with melted wax to make it waterproof, (శవములను కట్టుటకు చేయ బడిన) మైనపు గుడ్డ.

**cer-emo-nial,** (సెరిమోనియల్) *n.* 1) a system of rules, rites or ceremonies to be observed on any occasion, ఆచారం, కర్మం. -*a.* 2) pert. to rites, కర్మ సం.

**cer'emo'nious,** (సెరిమోనియస్) *a.* very formal, excessively formed or polite, యథావిధిగనైన, మర్యాద ప్రకారమైన.

**cer-emo'niously,** (సెరిమోనియస్లీ) *adv.* as per formalities, strictly adhering to all formalities, యథావిధిగా, మర్యాదతో.

**cer'emony,** ★★ (సెరిమొని) *n.* 1) a religous or other rite or observance, కార్యం, క్రియ, సంస్కారం. 2) formality, ఆచారం, మర్యాద. 3) Stand on c = అన్యునియెడలవలె నడచుకొను. [L. SK. *karma*, deed]

**cerise,** (సెరైస్) *a.& n.* deep vivid red colour with a tinge of pink, ఎఱ్ఱని, లేత ఎఱుపు.

**cer'tain,** ★★★ (స(ర్)టెన్) *a.* 1) sure, నిశ్చలమైన, రూఢియైన. 2) confident, నమ్మకంగల. 3) sure, నిశ్చయంగల. 4) definite, నిశ్చితమైన. 5) fixed, definite, నిర్దిష్టమైన. ఒకానొక. 6) For certain = నిశ్చయంగా.

**cer'tainly,** ★★★ (స(ర్)టెన్లీ) *adv.* 1) surely, నిశ్చయంగా. 2) without any doubt, నిస్సందేహంగా.

**cer-tainty,** ★★ (స(ర్)టెన్టీ) *n.* 1) surely, నిశ్చయం. 2) fact, వాస్తవం. 3) confidence, a conclusion or outcome that is beyond doubt, రూఢి, నమ్మకం.

**cer'tes,** (సర్టెస్) *adv.* certainly, truly, assuredly, ధ్రువంగా, నిస్సంశయంగా.

**cer-tif'icate,** (సర్టిఫికేట్) *n.* 1) document providing official evidence, నిదర్శన పత్రిక. 2) testimonial, document showing conformity to standard, యోగ్యతాపత్రిక.

**cer'ti'fier,** (సర్టిఫైర్) *n.* somebody who confirms a certain fact, ధృవీకరించువాడు.

**cer'tify,** (సర్టిఫై) *vi.* to declare as true, to attest, ధృవీకరించు, రూఢిచేయు. [L.*certus*, certain + *faciv*, to make.]

**cer'titude,** (సర్టిట్యూడ్) *n.* 1) certainty, నిశ్చయం. 2) the feeling of conviction about something especially an opinion or a religious faith, రూఢి.

**ce-ru'lean,** (సెరూలియన్) *a.* 1) like the sky on a clear day, ఆకాశవర్ణంగల. 2) of a deep blue colour, నీలవర్ణమైన.

**ce-ru'men,** (సెరూమెన్) *n.* earwax, గులిమి.

**ce'ruse,** (సెరూజ్) *n.* 1) white lead, used as pigment, సీసాభస్మం, 2) cosmetic containing white lead, సీసాభస్మం వాడిన సౌందర్య పోషక పదార్థం.

**cer'vical,** (సెర్వికల్) *a.* 1) of the neck, మెడ సం. C. vertebrae, మెడపూసలు. Cer'vix, *n.* మెడ, కంఠం.

**cer'vine,** (సెర్వైన్) *a.* relating to resembling or typical of a deer, దుప్పి సంబంధమైన.

**cesarean, caesarean operation,** (సిజేరియన్, సిజేరియన్ ఆపరేషన్) *n.* delivery of a child by cutting through the walls of the abdomen, గర్భిణియొక్క గర్భం ఛేదించి శిశువును బయటికి తీయుట.

**cess,** (సెస్) *n.* 1) a rate or tax, పన్ను, కప్పం, 2) luck, అదృష్టం. -*vt.* 3) to impose tax, పన్నువేయు.

**ces-sa'tion,** (సెసేషన్) *n.* 1) a stop, నిలుపు. 2) pause, విరామం. 3) interruption, ceasing, stopping permanently, ఆపుదల.

**ces'sion,** (సెషన్) *n.* ceding, or giving up of something especially land, property or a right, yielding, ఇచ్చివేయుట, అప్పగింత.

**cesspit,** (సెస్‌పిట్) *n.* a pit for refuse, చెత్తగుంట.

**cess'pool,** (సెస్‌పూల్) *n.* a covered under ground tank or well for the collection of waste matter and water especially sewage, మురికినీటి గుంట.

**cestus,** (సెస్టస్) *n.* 1) a girdle, ఒడ్డాణం. 2) an ancient Roman boxing glove loaded with metal, ప్రాచీన రోమ్ నగరంలో ముష్టియుద్ధంలో వాడే లోహంతో నింపిన చేతి తొడుగు.

**ceta,** (సెటా) *n.* 1) Ce-ta'ccous, తిమింగలం, సముద్రమందలి పెద్దచేప. *a.* of or relating to sea whale, తిమింగలమునకు సంబంధించిన.

**ce-ta'cea,** (సెటాసియా) *n.* a large aquatic mammal. e.g. a whale or a dolphin, తిమింగలం.

**ceterisparibus,** (సెటెరిస్పారిబస్) (L.) *adv.* other things being equal; తక్కినవి యథాపూర్వకంగా (సమముగ) ఉన్నప్పుడు, విశేషమేమియు లేకున్న.

**cetolithe,** (సెటోలిథె) *n.* the skeleton body of a whale which was embedded long ago in the past, ఎన్నడో పాతుకొనిపోయిన తిమింగిలాస్థి పంజరం.

**chab'lis,** (షా'బ్లీ) (*Fr.*), *n.* a very dry white wine used in central France, ఫ్రెంచివారు త్రాగే తెల్లని ద్రాక్షారసం.

**chack,** (షా'క్) *n.* 1) a snack, అవసర భోజనం. 2) a snapping shut or pinching as by a door or window, కిటికీ తలుపు అకస్మాత్తుగా వేయడంవలన తగిలిన దెబ్బ.

**chafe,** (ఛేఫ్) *vi.* 1) rage, రేగు. 2) be excited or heated, కోపపడు.

**chaff,** (ఛాఫ్) *n.* (coarser,) పొట్టు, ఉముక (finer) 1)husk, తవుడు. 2) worthless matter, నిరర్థకమైనది. *v.* 3) to tease somebody in fun, ఏడిపించు, ఉడికించు.

**chaf'fer,** (ఛాఫర్) *vi.* & *vt.* to haggle or bargain about something, బేరమాడు.

**chaf'ferer,** (ఛాఫరర్) *n.*one who haggles or bargains about something, a bargainer, బేరమాడువాడు, వర్తకుడు.

**chaf'finch,** (ఛాఫిన్చ్) *n.* a finch bird native to Asian and Europe, జీనువాయివంటి యొక పిట్ట.

**chaf'fy,** (ఛాఫీ) *a.* 1) like husk of corn, ఉముకవంటి. 2) worthless, పనికిమాలిన.

**cha'grin,** (షా'గ్రిన్) *n.* 1) a feeling of vexation or humiliation due to disappointment about something, vexation, mortification, కోపం, అవమానం వలన కలుగు మనస్తాపం. –*vt.* 2) vex, through frustration, కోపం పుట్టించు.

**chagrined,** (షా'గ్రిన్డ్) *a.* having a feeling of vexation, annoyance of embarrassment, కోపంవచ్చిన, చీదఅపడిన. చిన్నవోయిన.

**chain,** ★★★ (చెయిన్) *n.* 1) series, line, row, గొలుసు, వరుస, పంక్తి. 2) bond, fetter, కట్టు, బంధం, సంకెల. కొలత. –*vt.* 3) fetter, సంకెళ్ల వేయు. 4) fasten with a c, గొలుసుతో కట్టు, చేర్చికట్టు.

**chain-bridge,** (చెయిన్ బ్రిడ్జ్) *n.* a suspension bridge constructed by using many chains, గొలుసుల వంతెన.

**chain-driven,** (చెయిన్ డ్రివెన్) *a.* driven by means of chain gears, గొలుసు కవచం.

**chain-mail,** (చెయిన్ మెయిల్) *n.* inter linked rings of metal forming flexible piece of armour, గొలుసుల కవచం.

**chain reaction,** (చెయిన్ రియాక్షన్) a chemical or nuclear process of releasing atomic energy by a series of nuclear fissions that continues automatically once it has been started; any series of events or happenings, each caused by the preceding one or ones, శృంఖల అణుచర్య.

**chain-shot,** **(చెయిన్ షాట్)** *n.* two cannon balls or half balls connected by a chain formerly used to destroy a ship's rigging, వరుసగ ప్రయోగింపబడు ఫిరంగి గుండ్లు.

**chain-stitch,** **(చెయిన్‌స్టిచ్)** *n.* a sort of stitching done by a hand machine in which each stitch forms a loop to resemble the links of a chain, గొలుసుకట్టు.

**chain'-work',** **(చెయిన్‌వర్క్)** *n.* a work done in series, గొలుసు పని.

**chair,** ★★★**(ఛెయిర్)** *n.* seat with a back and sometimes arm rests, కుర్చీ.

**chair'man,** ★★★**(ఛెయిర్మన్)** *n.* 1) president, సభాధ్యక్షుడు. 2) somebody who presides over something, అగ్రాసనాధిపతి.

**chairman'ship,** **(ఛెయిర్మన్‌షిప్)** *n.* presidentship, అగ్రాసనాధిపతిత్వం.

**chair-woman,** **(ఛెయిర్ ఉమన్)** *n.* a female president, సభాధ్యక్షురాలు.

**chaise,** **(ఛెయిజ్)** *n.* a small open horse drawn carriage, ఒక విధమైన గుఱ్ఱపు బండి.

**chal-ced'ony,** **(ఛాల్‌సిడొనీ)** *n.* ఒక విధమైన ఱాయి, ఎఱ్ఱ స్ఫటికం, పుష్పరాగం, కురువిందం.

**chal'cog'raphy,** **(చాల్‌కోగ్రఫీ)** *n.* engraving on copper or brass, రాగిమీద గాని ఇత్తడిమీద గాని, చేయు నగిషీ పని.

**chaldean,** **(చాల్డియన్)** *n.* చాల్డియా దేశస్థుడు, సోదె చెప్పు వాడు.

**chal'dron,** **(చాల్డ్రాన్)** *n.* a former unit of capacity especially a unit equivalent to 1.268 cubic metres, కొలత విశేషం.

**chal'ice,** **(చాలిస్)** *n.* cup, a metal drinking cup or goblet, పాత్ర, గిన్నె.

**chalk,** **(చాక్)** *n.* powdery white rock, Red chalk, సీమసున్నం, సుద్ద.

**chalk'pit,** **(చాక్‌పిట్)** *n.* a quarry where chalk is excavated, జేగురు, కావిఱాయి.

**chalk'y,** **(చాకీ)** *a.* 1) consisting of chalk, సీమసున్నంగల. 2) like chalk, సీమ సున్నంవంటి. 3) white, తెల్ల.

**chal'lenge,** ★★★ **(ఛాలెంజ్)** *vt.* 1) call for a contest, జగడమునకు పిలుచు. 2) object to, ఆక్షేపించు. -*n.* 3) defiance, నీవెవరని అడుగు. (పహరావాడు) వచ్చినవానిని నీవెవరని అడుగుట.

**chalumean,** **(చాలుమియన్)** *n.* వేణువు, పిల్లనగ్రోవి.

**chalyb'eate,** **(చాలిబియేట్)** *a.* 1) containing iron salts, ఇనుము కలిసిన, ఇనుప లవణములు కలిసి ఉన్న. 2) having a taste like iron, ఇనుము వంటి రుచిగల.

**cham,** **(చామ్)** *n.* నిరంకుశాధికారంగల విమర్శకుడు, స్వతంత్రకవి.

**chamber,** ★★ **(చాంబర్)** *n.* 1) room, గది, అఱ. 2) a bed room or other room in somebody's home, పడకగది.

**chamber'-coun'cil,** **(చాంబర్ కౌన్సిల్)** *n.* a meeting of limited persons held in secret, గుప్తసభ.

**chamber-counsel,** **(చాంబర్ కౌన్సెల్)** *n.* a lawyer who gives his advice secretly, ఇంటివద్దనే సలహా యిచ్చు వకీలు.

**chamber'fe'llow,** **(చాంబర్ ఫెలో)** *n.* సహకారిగా తన గదియందుండు వాడు.

**chamber'-maid,** **(చాంబర్ మెయిడ్)** *n.* a woman employed to keep bed rooms tidy and clean in palaces of kings and queens or hotels or guest houses, దాసి.

**chamber'-pot,** **(చాంబర్ పాట్)** *n.* a large bowl used in a bed room for urination and defecation, మూత్రపుపాత్ర.

**chamber'-practice,** **(చాంబర్ ప్రాక్టీస్)** *n.* ఇంటివద్దనే ప్లీడరు సలహా ఇచ్చుట.

**cham'ber-lain,** **(చాంబర్ లెయిన్)** *n.* 1) an official who manages the house hold of a monarch or member of the nobility, గొప్పవారి నగరులలో అంతఃపురములను జాగ్రత్త పెట్టు ఉద్యోగి, 2) the treasurer of a municipality, పురపాలక సంఘపు కోశాధికారి. 3) a priest who is an attendant of the pope, పోప్ అను రోమన్ కాథలిక్ మత పెద్దకు సహాయ అనుచరుడు.

**cha-me'leon,** **(కమీలియన్)** *n.* a tree dwelling lizard found in Asia and Africa having the ability to change colour, తొండజాతిదైన ఒక జంతువు, ఊసరవెల్లి.

**cham'ois,** **(షామ్వా)** *n.* 1) Europian goat, వాతప్రమి, కొండజింక. 2) a sort of soft pliable leather, ఒక విధమైన మెత్తని తోలు. 3) an agile goat antelope that has smooth and soft leather, కొండజింక, మెత్తనితోలు గలది.

**cham'omile,** **(క్యామమయిల్)** *n.* సీమచేమంతి చెట్టు.

**champ',** **(చామ్ప్)** *vt.* & *vi.* *n.* the process of biting, chewing or grinding something vigorously, తొందర తొందరగా నమలు.

**cham-pagne',** **(షాంపేన్)** *n.* a dry white sparkling wine, ఒక విధమైన సారాయి.

**cham-paign,** **(ష్యాంపెయిన్)** *n.* a wide expanse of open countryside, బయలు, మైదానం.

**champerty,** **(చాంపర్టి)** *n.* an agreement between a litigant and somebody who aids or finances in return for a share of the proceeds following successful outcome, దావా గెలిచిన తరువాత అందు వచ్చెడి ఆస్తిలో కొంత భాగం నిచ్చు షరతుపై తన పక్షమున ఒక మనిషిని ఏర్పాటుచేయుట.

**cham'pion,** ★★★ **(చాంపియన్)** *n.* 1) warrior, యోధుడు. 2) combatant, వీరుడు. 3) hero, శూరుడు. 4) defender, ఒక పక్షమున పోరాడువాడు. –*vt.* 5) defend, advocate, support, (ఒక పక్షమును) పూనుకొను, ఒక పక్షమున పోరాడు.

**cham'pioness,** **(చాంపియనెస్)** *n.* యోధత్వం.

**cham'pionship',** ★★★ **(చాంపియన్‌షిప్)** *n.* 1) contest to decide a champion, యోధత్వమునకై జరుగు పోటీ, 2) title or time of being champion, యోధత్వ బిరుదం.

**chance,** ★★★ **(చాన్స్)** *n.* 1) accident, అకస్మాత్తు. 2) fortune, fate, అదృష్టం, దైవయోగం. –*a.* accidental, unexpected, అదృష్టవశముననైన, అకస్మాత్తుగ నైన, అనుకొనని. –*vi.* 3) happen, సంభవించు, ఘటిల్లు.

**chance'-comer',** **(చాన్స్ కమర్)** *n.* a person who comes unexpectedly, ఆగంతుకుడు.

**chance'-guest,** **(చాన్స్ గెస్ట్)** *n.* somebody who comes as a guest unexpectedly, అనుకోని అతిథి.

**chancel,** **(చాన్సెల్)** *n.* an area of church near the altar for the use of clergy, క్రైస్తవుల గుడిలోని గర్భకోవెల వంటిది.

**chancellor,** ★★ **(చాన్సలర్)** *n.* 1) the president or the chief justice of a court of chancery, ప్రథమ న్యాయాధిపతి, అధ్యక్షుడు. 2) the chief minister of government in some parliamentary democracies, కొన్ని ప్రజాస్వామ్య దేశములలో ప్రధానమంత్రి.

**chance-medley,** **(చాన్స్‌మెడ్లీ)** *n.* 1) the killing of an assailant in self defence during an unexpected brawl, ఆకస్మికంగ కలహించి ఒకరినొకరు చంపుకొన యత్నించుట. 2) something happening by chance, ఆకస్మికంగా జరుగు.

**chan'cery,** **(చాన్సరీ)** *n.* న్యాయస్థానం, న్యాయసభ.

**chan'cel'lorship,** **(చాన్సలర్‌షిప్)** *n.* office of the chief justice or chief minister, ప్రథమ న్యాయాధిపతిత్వపు హోదా.

**chan'cre,** **(ష్యా'ంకర్)** *n.* ulcer indicating syphilis and other diseases, సవాయి పొక్కు లేక కొఱుకు అను వ్యాధి.

**chan'de-lier,** **(షాండలియర్)** *n.* a decorative hanging light with several branches and holders for candles or light bulbs, పలవలు కల దీపస్తంభం.

**chan'dler,** **(చాండర్)** *n.* a candle maker and seller, మైనపువత్తులు చేయువాడు లేక అమ్మువాడు.

**change,** ★★★ **(చేంజ్)** *vt.* 1) alter, మార్చు, వేఱురూప మిచ్చు. 2) exchange, మార్చుకొను. 3) turn, వేఱు నాణెములుగా మార్చు, త్రిప్పు. –*vi.* 4) be altered, మాఱు. become different. –*n.* 5) alteration; మార్పు, భేదం, 6) variety, మారుదల, అన్యవిధం, 7) novelty, క్రొత్తదనం. 8) small money, చిల్లర నాణెములు.

**✦ 'మారడం' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| 1. *change* | : | to become different, మారడం. |
| 2. *alter* | : | to change something or someone, వస్తువుని లేదా వ్యక్తిని మార్చడం. |
| 3. *vary* | : | to change according to situ ation, పరిస్థితికి అనుకూలంగా మారడం. |
| 4. *temper* | : | to change the metal by heat ing and then cooling it, లోహాన్ని వేడిచేసి రూపు మార్చడం. |
| 5. *modulate* | : | to change the quality of the voice to creat an effect, స్వరం నాణ్యతను మార్చడం. |
| 6. *turn* | : | to change the position of the body, శరీర స్థితి మార్చడం. |
| 7. *shift* | : | to change opinions, attitude, views about something, ఒక విషయానికి సంబంధించి మన అభిప్రాయం, దృక్పథం మారడం. |
| 8. *tack* | : | to change the direction of a boat to travel in the direction in which the wind is blowing, గాలి గమనాన్ని బట్టి పడవ ప్రయాణదిశను మార్చుకోవడం. |
| 9. *modify* | : | to change something slightly to suit the purpose, ప్రయోజనానికి అనుగుణంగా వస్తువును మార్చడం. |
| 10. *transform* | : | to change the form, appearance or character of some thing or someone, వ్యక్తి లేదా వస్తువు పరిమాణం, స్వభావం మారడం. |
| 11. *transfigure* | : | to change the appearance of something beautiful, వస్తువును మరింత అందంగా మార్చడం. |
| 12. *transonute* | : | to change something into something different, ఒక వస్తువును ఇంకొక వస్తువుగా మార్చడం. |
| 13. *convert* | : | to change from one form, purpose, system, religion etc., to another ఒక రూపం |

నుండి మరో రూపానికి ఒక విధానం నుండి మరో విధానానికి ఒక మతం నుండి మరో మతానికి మార్చడం.

*14. remodel* : to change the structure or shape of something, ఒక వస్తువు పరిమాణం లేదా రూపం మార్చడం.

*15. evolve* : to change gradually from a simple form to a complicated form, పరిణామం చెందడం (క్రమంగా క్లిష్టంగా మారడం)

*16. amend* : to change a law, a docu ment, a statement etc., slightly to correct a mis take or improve it, ఒక చట్టం, పత్రం, ప్రకటనలో తప్పులు సరిదిద్దడానికి, అభివృద్ధి చేయడానికి మార్చడం.

**change'abil'ity, (చేంజియబిలిటి)** *n.* the quality of change or liable to change, మాఱెడు గుణం.

**change'able, (చేంజియబుల్)** *a.* 1) liable to change, mutable, variable, మార్చదగిన, మాఱెడు. 2) fickle, చంచలమైన.

**change'ableness, (చేంజియబుల్‌నెస్)** = Changeability, ability to change.

**change'ful, (చేంజ్‌ఫుల్)** *a.* 1) fickle, చంచలమైన. 2) inconstant, చపలమైన. 3)uncertain, mutable, అనిత్యమైన, 4) change frequently, తరచుగా మారు.

**change'less, (చేంజ్‌లస్)** *a.* 1) immutable, మాఱని. 2) eternal, not having any change, శాశ్వతమైన.

**change'ling, (చేంజ్‌లింగ్)** *n.* in folklore a child who is secretly substituted for another by fairies, మార్చివేయబడినది(శిశువు మొ.).

**chan'ger, (చేంజర్)** *n.* money changer, డబ్బులు మొదలగు చిల్లర ఇచ్చువాడు.

**chan'nel, ★★★ (చానల్)** *n.* 1) the bed of a stream, నది మొ. వాని అడుగు భాగం. 2) a wide strait, విశాలమైన జలసంధి. 3) canal, కాలవ. 4) way, మార్గం, 5) a flat piece of wood or metal projecting horizontally from the side of a shop, పొడుగైన ఇనుప లేక కొయ్య దుంగ.

> **NOTE :** *Channel* and canal almost mean the same, but with a difference.
> *Channel* lays stress on the course. (మార్గం)
> *Canal* lays stress on the strength o f flow. (ప్రవాహం)

**chant, (చాంట్)** *vi.* & *vt.* 1) sing, పాడు, –*n.* 2) song, పాట, గీతం.

**chan'tage, (చాంటిజ్)** *n.* blackmail, దోపిడిగాండ్రు తమ్ము వధింపకుండుటకై కాపులను, పాళెగాండ్రును వారికి మామూలుగా నిచ్చెడు లంచం; తఱచు నిరాధారమైన రహస్యగోపనమునకై బెదరించి నిర్బంధించి పుచ్చుకొను లంచం.

**chan'ter, (చాంటర్)** *n.* singer, Chant'ress, గాయకుడు, పాటగాడు.

**chanti'cleer', (చాంటక్లేల్)** *n.* a cock especially in fairy tales, కోడిపుంజు.

**cha'os, ★★ (కేయస్)** *n.* the unbound space and formless matter supposed to have existed before the creation of the universe, సృష్టికి ముందు ఏ విభజనమును లేక సంకులంగా నుండిన స్థితి, అవ్యక్త స్థితి.

**cha-ot'ic, (కెయటిక్)** *a.* 1) confused like chaos, గలిబిలిగానున్న,2) in a state of complete disorder and confusion, చిందరవందఱయైన, అధ్వాన్నమైన.

**chap, (చాప్)** *n.* 1) crack, chink, బీట, పగులు. 2) a fellow, as a clever c, దవుడ (coll.) మనుష్యుడు.

**chap'el, ★★ (చాపెల్)** *n.* 1) a small church, చిన్నగుడి, 2) a place of worship in a big building like school, hospital etc., ఒక పెద్ద భవనములో ప్రార్థనాగది.

**chap'eron, (చాపరాన్)** *n.* a matron accompanying a young lady, చిన్న పడుచు వెంట తోడుగా బోవు పెద్ద మహిళ, ఆడతోడు.

**chap'fall'en, (చాప్‌ఫాలెన్)** *a.* dispirited, unhappy and miserable, పెదవి వ్రేల వేసికొనిన, ముఖం చిన్నబోయిన.

**chap'lain, (చాప్లిన్)** *n.* a member of the clergy employed to give religious guidance, గురువు, పురోహితుడు.

**chap'laincy, (చాప్లియన్సీ)** *n.* a post or position as chaplain, పౌరోహిత్యం.

**chap'let, (చాప్లెట్)** *n.* 1) a string of beads used by Roman catholics in country prayers, జపమాల, 2) a garland, a decorative circle of beads or flowers worn on the head, పూలదండ.

**chap'man, (చాప్‌మాన్)** *n.* hawker, a wandering pedlar, వీథులలో తిరుగుచు చిల్లర వస్తువులమ్మెడు వాడు.

**chapter, ★★★ (చాప్టర్)** *n.* 1) one of the main divisions of a book, section, అధ్యాయం, ఆశ్వాసం, పరిచ్ఛేదం. 2) an assembly of clergymen, మతవిషయక కార్యర్థమై మతాధికారుల సభ.

**char, (చార్)** *vt.* to blacken something or become blackened by burning or scorching, కాల్చి బొగ్గుచేయు.

**char'acter, ★★★ (క్యారక్టర్)** *n.* 1) quality, nature, గుణం, స్వభావం. 2) behaviour, నడత. 3) good

conduct, యోగ్యత. 4) name, reputation, పేరు, కీర్తి. 5) letter, అక్షరం. 6) writing, లిపి. 7) symbol, గుఱుతు. 8) mark, లక్షణం. 9) one of the people portrayed, in a book, play or film, నాటకంలోని వేషం లేక పాత్ర. 10) capacity, a particular role position or function that one has in society or in an organization, స్థానం.

**char'acter-istic,** ★★ **(క్యారక్టరిస్టిక్)** *a.* 1) constituting the character, peculiar, distinctive, స్వాభావికమైన, సహజమైన. –*n.* 2) distinguishing quality, లక్షణం, చిహ్నం, గుణం. 3) the whole number found to the left of the decimal point in a common logarithm, కలన గణితంలో ప్రధాన సంఖ్య.

**char'acter'is'tical, (క్యారక్టరిస్టికల్)** *a.* peculiar, natural to a particular type of things, సహజమైన, స్వాభావికమైన.

**char-acterize,** ★★ **(క్యారక్టరైజ్)** *vt.* 1) describe the character or characteristic of something or somebody, లక్షణములు చెప్పు, గుణములు చెప్పు. 2) be a characteristic of, mark, గుణమైయుండు.

**char'acterless, (క్యారక్టర్‌లెస్)** *a.* without any special or distinctive features, గుణములు తక్కువగా నుండు, శీలం లేని.

**chara'de, (షరాడ్)** *n.* an absurdly false or pointless act or situation, ప్రశ్న, సమస్య, అసందర్భ సందర్భం.

**char'coal', (చార్‌కోల్)** *n.* a black or dark grey form of carbon, బొగ్గు.

**charge,** ★★★ **(చార్జ్)** *vi.* ఒకరి యింట కొలువువుండి పనులుచేయు. *n.* 1) load, burden, fill, జీవనోపాధికైచేయు చిల్లర పనులు. నింపు, మోపు, భారంవేయు. 2) accuse, నేరం మోపు. 3) attack, పైబడు, తాకు. 4) load, తుపాకి మొ. వానిని దట్టించు. 5) command, ఆజ్ఞాపించు. 6) take as a price, వెలగా పుచ్చుకొను. 7) debit, ఖర్చుచేయు. –*n.* 8) custody, వశం, అధీనం. 9) what is entrusted to one's care, ఒకని అధీనమున నుంచబడినది. 10) price, వెల. 11) price for a service, కూలి. 12) accusation, నింద, మోపబడిన నేరం. 13) attack, onset, rushing upon, పైబడుట, ఎదిరింపు. 14) order, ఆజ్ఞ. 15) the amount of explosive used to detonate a shell or cartridge, తుపాకి మొ. వానిలో వేసెడు బారు.

> **NOTE :** *Charge, accuse,* -both mean to put the blame on, నింద మోపుట అనే అర్థం ఇస్తాయి. కాని ఉపయోగాలు వేరుగా ఉంటాయి.
>
> **charge** - suggests a formal statement of an offence or wrong doing.
> eg : *The report* **charges** *him of lying.*
>
> **accuse** - suggests a direct expression of the blame to the person committing it.
> eg : *He accuses me of lying.*

**charge'able, (చార్జియబుల్)** *a.* liable or able to be charged, మోపదగిన.

**charge'ful, (చార్జిఫుల్)** *a.* costly, వెల ఎక్కువైన.

**charge-sheet', (చార్జ్‌షీట్)** *n.* a police document, recording criminal charges and court appearances, పోలీసు స్టేషనుకు పంపిన కేసుయొక్క రిపోర్టు.

**charge'd af'faires, (చార్జ్‌డ్ అఫయిర్స్)** *n.* a diplomat ranking immediately below an ambassador who deputizes in the ambassador's absence, రాయబారి గైరుహాజరైనపుడు వాని స్థానే పని చూచు సహాయ రాయబారి.

**char'ger, (చార్జర్)** *n.* 1) war horse, a large strong cavalry horse, యుద్ధాశ్వం. 2) battery charger, విద్యుద్ఘట ప్రేరకం.

**char'iot, (చారియట్)** *n.* car, carriage, an ancient two wheeled horse drawn vehicle, రథం, బండి, తేరు.

**char'iot-eer', (చారియటీర్)** *n.* a driver of a chariot, రథ సారథి.

**char'itable,** ★ **(చారిటబుల్)** *a.* 1) generous to people in need, దాతృత్వంగల, ఈవిగల. 2) kind, దయగల. 3) tolerable, forgiving, పరదోష సహనంగల. 4) intended for charity, ధర్మార్థమైన.

**char'itably, (చారిటబ్లీ)** *adv.* in a charitable way, ధర్మంగా.

**char'ity,** ★★★ **(చారిటీ)** *n.* generosity, almsgiving, దాతృత్వం, ఈవి, ధర్మం, భిక్షం, దానం. 2) kindness, దయాళుత్వం.

**char'latan, (షాలటన్)** *n.* somebody who falsely claims a special skill or expertize, quack, ప్రజ్ఞలు పలుకువాడు, కువైద్యుడు.

**char'les's wain, (షాలస్‌వెయిన్)** *n.* the plough, సప్త ఋషుల రాశిలోని తారల యొక్క పేరు.

**charm,** ★★ **(చామ్)** *n.* 1) spell, మంత్రం. 2) amulet, రక్ష. 3) attraction, మనోహరత్వం. 3) a trinket worn on a watchguard, గడియారమునకు వ్రేలాడగట్టు చిన్న ఆభరణం. –*vt.* 4) enchant, మంత్రించు. 5) attract, delight, వలపించు.

> **NOTE** : *Charm, attract, allure* - These words seem to be similar in meaning: 'to win by pleasing' with the following distinctions.
>
> **Charm** - suggests winning the admiration.
>
> **Attract** - suggests winning the pleasure of.
>
> **Allure** - suggests attracting by appeal to senses and feelings.

**char'mer, (చామర్)** *n.* magician, మంత్రకాడు, మాంత్రికుడు.

**charm'ing,** ★★ **(చామింగ్)** *a.* captivating, beautiful, lovely, మనోహరమైన, సుందరమైన.

**charm-ingly,** **(చామింగ్లీ)** *adv.* delightfully or fascinatingly, మనోహరం.

**char'nel-house',** **(చానెల్‌హౌస్)** *n.* a building or vault in which bones of dead bodies are placed, చనిపోయినవారి అస్థికల నుంచు స్థలం.

**char'on,** **(చరాన్)** *n.* చనిపోయిన వారిని వైతరణి దాటించేవాడు (యవన పురాణం), మృత్యుసమయం (గౌణార్థం).

**charred,** **(చారన్)** *a.* made coal by burning or charring, బొగ్గుగా చేయబడిన.

**chart,** ★★ **(చార్ట్)** *n.* 1) a marine map, దీవులు మొ. వానిని చూపు నావికుల పటం. 2) map, a diagram or table displaying detailed information ఏవేని వివరములు వ్రాసియుండెడు పటం. 3) a document issued by a ruling body authorising something, రాజశాసనం, అధికార పత్రం.

**char'ter,** ★★ **(చార్టర్)** *n.* 1) hire or lease of any transport or a ship to grant a charter, ఓడను అద్దె కిచ్చుట లేక పుచ్చుకొనుట. -*vt.* 2) establish by c., grant, శాసనమిచ్చు, అధికారపత్రమిచ్చి నిర్ణయించు. 3) let or hire by c, అద్దెకిచ్చు లేక పుచ్చుకొను. [L. *charta*, paper.]

**chartered,** **(చార్టర్డ్)** *a.* that has been granted a charter, శాసనపూర్వకంగా ఇచ్చిన, అద్దెకియ్యబడిన లేక పుచ్చుకొనబడిన.

**char'tered company,** **(చార్టర్డ్ కంపెనీ)** *n.* an organization of business granted establishment under a charter, శాసన రక్షణం క్రింద ఏర్పాటు చేసిన వర్తకశాల.

**chartered-house',** **(చార్టర్డ్ హౌస్)** *n.* an alm house established in London for beggars under a charter, బీదల నిమిత్తం శాసన రూపమున లండన్ నగరంలో ఏర్పరచిన వసతి గృహం.

**char'tered-party,** **(చార్టర్డ్ పార్టీ)** *n.* సరకులను ఓడలలో చేరవేయుటకై శాసన రూపంగా నేర్పాటుచేసికొనిన (అగ్రిమెంటు) ఒప్పంద పత్రం.

**char'tism,** **(చార్టిజ్మ్)** *n.* the principles and practises of the movement advocating political and social reform in England in the 19th century, రాజ్యాంగ సంస్కార ప్రియుల స్వతంత్రోద్యమం.

**chartography,** **(చార్టోగ్రఫీ)** *n.* పటముల వ్రాత.

**chartreuse',** **(చార్ట్రూజ్)** *n.* ఒకతరహా ద్రాక్షరసం.

**char'wom'an,** **(చా ఉమన్)** *n.* a woman employed to clean a house or office, కూలిస్త్రీ.

**char'y,** **(చారి)** *a.* careful, జాగ్రత్తగల.
*synonyms :* careful, reluctant, uneasy
*antonyms :* generous, heedless

**chase,** ★★ **(చేజ్)** *vt.* 1) hunt, వేటాడు. 2) pursue, వెంటతగులు, తఱుము. 3) drive (away), వెళ్ళగొట్టు. లేకుపైని చిత్రం చెక్కు. -*n.* 4) hunt, వేట. 5) pursuit, తఱుముకొనిపోవుట. 6) an open hunting ground, వేటాడు బయలు. 7) a rectangular frame into which metal type or blocks are fitted so that a page or plate can be printed or made, కూర్చిన అచ్చక్షరం లను బిగించి పెట్టెడు ఇనుప చట్రం.

**chasm,** **(కా'జమ్)** *n.* 1) breach, బీట,సందు. 2) a deep hole in the earth, లోతైన గొయ్యి, 3) abyss, అగాధం 4) break, gap, ఛిద్రం. వెలితి, emptiness, a wide difference in feelings ideas or interests, భావనలలో, ఆలోచనలలో ఎక్కువ తేడా, భేదం.

**chasse,** **(చాసీ)** *n.* కాఫీకి తర్వాత పుచ్చుకొనుసారాయి.

**chassis,** **(ష్యాసీ)** *n.* (షాసీ) మోటారుబండి రైలుబండి మొదలగువాని చక్రములతో కూడిన అడుగు చట్టము.

**chaste,** **(చేస్ట్)** *a.* 1) virtuous, sexually faithful, పతివ్రతయైన స్త్రీ. 2) pure in thought and deed, మనస్సు, కర్మలలో పవిత్రమైన.
**synonyms :** austere, innocent, unaffected
**antonyms :** indecorous, sexy,

**chas'ten,** **(చేజెన్)** *vt.* to make somebody less self-satisfied, or self assertive and more subdued, బాగుచేయు, బుద్ధివచ్చునట్లుచేయు.

**chas'te-ness,** **(చేస్‌నెస్)** *n.* purity in mind, action and deed, పాతివ్రత్యము, స్వచ్ఛత, పరిశుద్ధత.

**chas-tise,** **(చాస్టైజ్)** *vt.* to punish or scold somebody, శిక్షించు, దండించు.

**chas'tisement,** **(చాస్టైస్‌జ్‌మెంట్)** *n.* punishment, శిక్ష, దండన.

**chas'tity,** **(చాస్టిటీ)** *n.* purity of thought, action and deed of a woman, (స్త్రీ యొక్క) పాతివ్రత్యం, పరిశుద్ధత్వం.

**chat,** ★★ **(చాట్)** *vi.* 1) talk idly, gossip, ముచ్చటలాడు. –*n.* 2) light talk, gossip, ముచ్చట, ఉబుసు, ఉబుసుపోక మాటలు, 3) an informal exchange of messages in real time with one or more other computer users, కంప్యూటర్‌లో ఒకరికొకరు సమాచారం పంపుకొను.

**chateau,** **(షా'టో)** (Fr.) *n.* a castle or large house, one that has a vineyard, పొలంలోని ఇల్లు.

**chatelaine,** **(చాటలెయిన్)** *n.* a chain and clasp formerly worn at the waist by women to hold keys and other items, పటకా గొలుసు.

**chat-tel,** **(చాటెల్)** *n.* any article of personal property, movable property, గృహోపకరణం, వస్తువు, జంగమం లేక చరాస్తి.

**chat-ter,** **(చాటర్)** *vi.&vt.* 1) prate, వదరు, ప్రేలు. 2) to babble, అస్పష్టమైన ధ్వనులుచేయు. –*n.* 3) prattle, వదరుట, కోతి అఱుపు.

**chat'terer, (చాటరర్)** *n.* very talkative person especially about unimportant matters, అతిగా మాటలాడువాడు.

**chatty, (చాటీ)** *n.* an earthernware small pot, మట్టిపిడత.

**chauffer, (చాఫర్)** *n.* నిప్పులు పోసుకొనే ఇనుపతొట్టె.

**chauffeur, (షాఫర్)** *n.* మోటారుబండి నడుపువాడు.

**chau'vinism, (షావినిజ్మ్)** *n.* దేశాభిమానముచేత పుట్టిన యుద్ధ ప్రీతి, స్వదేశాభిమానముచే జనించిన విదేశద్వేషము.

**chaw, (చా)** *vt.* to chew, నమలు.

**cheap, ★★★ (చీప్)** *a.* 1) of small cost, చవుకయైన, 2) worth little, underserving of respect, విలువ తక్కువ.

*synonyms :* economical, inferior, vulgar
*antonyms :* costly, superior

**cheap'en, (చీపెన్)** *vt.* 1) make something cost less, చవుకచేయు, వెలతక్కువచేయు, 2) degrade somebody or something, విలువ తగ్గించు.

**cheap'ly, (చీప్లీ)** *adv.* at a low cost, చవుకగా.

**cheapness, (చీప్‌నెస్)** *n.* low cost, చవుక, అగ్గువ.

**cheat, ★ (చీట్)** *vt.* 1) deceive, మోసపుచ్చు, వంచించు. –*n.* 2) deceit; మోసం. 3) deceiver, మోసగాడు.

**check, ★★★ (చెక్)** *vt.* 1) restrain, curb, అణచు, ఆపు. 2) chide, rebuke, కోపగించు, గద్దించు. 3) compare & verify, సంప్రదించు, సరిచూచు. –*n.* 4) obstruction, hindrance, ఆటంకం, అడ్డం. 5) rebuke, గద్దింపు, కోపించుట.

**check'er, (చెకర్)** *vi.* 1) mark with small coloured squares, గదులు గదులుగా రంగులు వేయు. -*n.* 2) somebody who carries out a check on something, సరిచూచువాడు.

**check'ered, (చెకర్డ్)** *a.* గదులు గదులుగా రంగులు వేయబడిన.

**check'mate, (చెక్‌మేట్)** *n.* 1) winning position in chess, complete check, defeat, చదరంగంలో ఆటను లేక రాజును కట్టివేయుట. –*vt.* అడ్డివేయు, కట్టివేయు.

**ched'dar, (చెడ్డర్)** *n.* ఒకతరహా జున్ను.

**cheek, ★★ (చీక్)** *n.* the side of the face below the eye, చెంప, బుగ్గ, దవుడ.

**cheek'iness, (చీకీనెస్)** *n.* 1) impudence, అధిక ప్రసంగం, మొండితనం, 2) speaking disrespectfully to somebody, అగౌరవంగా మాట్లాడు.

**cheek'-tooth, (చీక్‌టూత్)** *n.* grinder, a premolar or molar of a mammal or anyone of the teeth behind the canines, దవుడ పల్లు.

**cheek'y, (చీకీ)** *a.* impudent, bold, insolently or playfully rude or disrespectful, అధిక ప్రసంగియైన, మొండియైన.

**cheer', ★★ (చీర్)** *n.* 1) mirth, ఉల్లాసం, సంతోషం. 2) courage, ధైర్యం. 3) a shout of joy or approval, భోజనం, భక్ష్యములు, ఉత్సాహ సూచకమైన కేక లేక ధ్వని. -*vi.* 4) grow cheerful, ఉత్సాహపడు, ధైర్యం తెచ్చుకొను. 5) utter shouts of joy, సంతోషసూచకంగా కేకలువేయు. -*vt.* 6) gladden, ఉత్సాహపఱచు. 7) encourage, ధైర్యపరచు.

**cheer'ful, ★ (చీర్‌ఫుల్)** *a.* joyful, in a happy and optimistic mood, ఉత్సాహంగానున్న, సంతోషంగా నున్న.

**cheer'fully, (చీర్‌ఫులీ)** *adv.* in an optimistic and happy mood, happily, optimistically, సంతోషంతో, ఉత్సాహంతో.

**cheer'fulness, (చీర్‌ఫుల్‌నెస్)** *n.* happiness and optimism, సంతోషం, ఉల్లాసం.

**cheer'ily, (చీరిలీ)** *adv.* happily, ఉల్లాసకరంగా.

**cheer'ingly, (చీరింగ్లీ)** *adv.* in a way of cheering and encouraging in good spirits, ఉల్లాసకరంగ.

**cheer'less, (చీర్‌లెస్)** *a.* sadly, not having happiness, సంతోషంలేని.

**cheer'y, (చీరి)** *a.* 1) cheerful, ఉల్లాసంగల. 2) happy or in good spirits, ఉల్లాసకరమైన.

**cheese, ★★ (చీజ్)** *n.* 1) the solid food made from milk of cows, goat etc., జున్ను. 2) solid and concrete, నిర్దుష్టమైనది.

**cheese-monger, (చీజ్‌మాంగర్)** *n.* a supplier of cheese and other dairy products, జున్ను అమ్మువాడు.

**chee'tah, (చీతా)** *n.* leopard, a large member of the cat family with a yellowish brown black spotted coat, చిఱుతపులి.


cheetah

**chef, ★ (షెఫ్)** *n.* Chefd'ce'uvre, (షొడవర్), *(Fr.) n.= one's* masterpiece. చూ. master-piece, వంటచేయువారిలో పెద్దవాడు, వంటల పెద్ద.

**cheiropteran, (కీరొప్టరాన్)** *n.* గబ్బిలంవంటి ఱెక్కలుగల జంతువు.

**chela, (చెలా)** *n.* 1) the nail of a bird; *(Hind)* పక్షిగోరు. 2) a disciple, శిష్యుడు.

**chemi'cal, ★★★ (కెమికల్)** *a.* రసాయనశాస్త్ర సం. –*n.* 1) relating to chemistry, రసాయన పదార్థం, 2) composed of or involving the use of chemicals, రసాయనములుగల.

**chemic'al affnity, (కెమికలాఫ్‌నిటి)** *n.* the natural power of combining with other substances chemically, రసాయనిక సమ్మేళన శక్తి.

**chemically, (కెమికలీ)** *adv.* రసాయనికంగా.

**chem'ist,** ★★ **(కెమిస్ట్)** *n.* one versed in chemistry, రసాయన శాస్త్రజ్ఞుడు.

**chemistry,** ★★ **(కెమిస్ట్రీ)** *n.* రసవాద శాస్త్రం, Analytical c. వైశేషిక రసాయన శాస్త్రం. Applied c. = వ్యావహారిక రసాయన శాస్త్రం. Biological c. = జీవరసాయన శాస్త్రం, Experimental c. = ప్రయోగిక రసాయన శాస్త్రం. Industrial c. = పారిశ్రామిక రసాయన శాస్త్రం. Inorganic c. = ఆకాళిక రసాయన శాస్త్రం. Metallurgical c. = ధాతు రసాయన శాస్త్రం. Mineralogical c. = ఖనిజ రసాయన శాస్త్రం, Physiological c.= శరీర రసాయన శాస్త్రం, Practical c. = ప్రయోగిక రసాయన శాస్త్రం. Theorietical c. = సిద్ధాంతిక రసాయన శాస్త్రం.

**chemistry, inorganic, (కెమిస్ట్రీ, ఇనార్గానిక్)** *n.* నిరింద్రియ రసాయనిక శాస్త్రం.

**chemistry, organic, (కెమిస్ట్రీ, ఆర్గానిక్)** *n.* సేంద్రియ రసాయన శాస్త్రం.

**cheque, (చెక్)** *n.* a small printed form which when filled in and signed instructs a bank to pay a specified sum of money, హుండి, బరాతం, చెక్కు.

**cheq'uer, (చెకర్) = Checker.**

**cher'ish, (చెరిష్)** *vt.* 1) love and care for somebody, nourish, foster, కాపాడు, పోషించు, పెంచు. 2) hold dear, ప్రేమతో పెట్టుకొను, గారాబంతో చూచు.

**che-ris'her, (చెరిషర్)** *n.* somebody who loves and cares for someobdy, పోషకుడు, పెంచువాడు.

**cher'ry, (చెరీ)** *n.* the small round fruit of the cherry tree, ఒక దినుసు, ఎఱ్ఱని పండు.

**cher'ub, (చెరబ్)** *n.* an angel, దేవదూత, గంధర్వుడు.

**cheru'bic, (చెరుబిక్)** *a.* pert. to an angel, దేవదూత సంబంధమైన.

**cher'ubim, (చెరూబిమ్),** *n. pl.* of Cherub.

**cher-up, (చెరప్)** *vi.* chirp, (పక్షులు) కిచకిచలాడు, పక్షులు అఱచు.

**chervil, (చేవిల్)** *n.* ఒక రకమైన తోటకూర.

**chess,** ★ **(చెస్)** *n.* a game played on a chequred board by two players each with 16 pieces representing a king and his attendants, చదరంగం.

**chess-board, (చెస్‌బోర్డ్)** *n.* a square board divided into 64 alternate light and dark squares used for playing chess, చదరంగపు బల్ల.

**chessman, (చెస్‌మన్)** *n.* any of the 32 pieces used in a game of chess, చదరంగపు బొమ్మలేక కాయ. Chessmen. *pl.* = చదరంగపు బలం.

**chest,** ★★★ **(చెస్ట్)** *n.* 1) the upper part of the body below the neck and above the stomach, రొమ్ము గుండె. 2) large box, పెట్టె.

**chest'nut, (చెస్ట్‌నట్)** *n.* a tree or shrub which bears edible nuts, బాదం వంటి ఒకజాతి అడవికాయ.

**chev'a-lier, (షెవలీర్)** *n.* 1) French knight, ఫ్రాన్సు దేశపు శూరుడు. 2) horseman, రౌతు. 3) French title of honour, ఫ్రాన్సుదేశపు ఒక బిరుదు.

**chew, (చ్యూ)** *vt. & vi.* 1) to grind up food before swallowing, నమలు. 2) C. the cud = నెమరువేయు.

**chia'ro scuro', (కయిరాస్కురో)** *(It.), n.* 1) the use of light and shade in painting and drawings or the effect produced by this, పటములు చిత్రించినపుడు చాయలు పొందుపఱచుట, పరస్పర విరుద్ధగుణ వర్ణనచేసి ప్రస్తుత విషయంను హృద్యంగా స్పష్టపరచుట.

**chic, (షిక్)** *n.* నేర్పు, ప్రస్తుతరీతి.

**chi-cane', chi-can'ery, (షికేన్, షికెనరీ)** *a.* a deception or tickery especially by the clever manipulation of language, వాదంలో చేయు కృత్రిమం, కుయుక్తి.

**chick, chick'en,** ★★ **(చిక్,చికెన్)** *n.* a young chicken, young fowl, young bird, కోడిపిల్ల.

**chick'en-heart'ed, (చికెన్ హా(ర్)టిడ్)** *n.* easily frightened or lacking sufficient courage boldness or confidence, పిరికియైన.

**chick'en-pox, (చికెన్ పాక్స్)** *n.* a highly infectious viral disease effecting children, చిన్నమ్మవారు, తట్టమ్మవారు, నూకాలమ్మ.

**chick'-pea', (చిక్‌పీ)** *n.* an edible pale yellow seed about the size of a large pea, సెనగగింజ.

**chic'ory, (చికొరి)** *n.* a plant cultivated for beans and roots whose dried roasted and ground roots are used as a coffee additive, ఒక విధమైన మొక్క.

**chide, (చాయిడ్)** *vt. & vi.* to reproach or scold somebody, rebuke, scold, చీవాట్లు పెట్టు, గద్దించు, కోపించు.

**chid'ing, (చాయిడింగ్)** *n.* reproaching or scoldings, చీవాట్లు, పెట్టు, గద్దించు, కోపించు.

**chief,** ★★★ **(చీఫ్)** *n.* 1) most important, principal, ముఖ్యమైన, ప్రధానమైన, ముఖ్యుడైన.—*n.* 2) leader, head, headman; commander, ముఖ్యుడు, పెద్ద. [F. *chief*, head, top; L. *caput*, the head.]

**chief'-jus'tice, (చీఫ్ జస్టీస్)** *n.* a judge who presides over a court that has several judges, ప్రధాన న్యాయాధిపతి.

**chief'ly,** ★**(చీఫ్లీ)** *adv.* 1) principally, ముఖ్యంగా, 2) above all, most importantly, ప్రధానంగా.

**chief'leader, (చీఫ్ లీడర్)** *n.* leader, head, నాయకుడు, సేనాధిపతి, మొనగాడు.

**chif-fonier, (షిఫానీర్)** *n.* a low cabinet or cup board with shelves above it, అడుగున చక్రంలుగల చిన్న బీరువా.

**chig'oe, chigre, chigger, (షిగొయి, షిగ్రీ, షిగ్గర్)** *n.*

ఒక తరహా కొణుసు, కొణుజు, పిదుజు.

**chil'blain',** (చిల్‌బ్లెయిన్) *n.* a red itchy swelling on the ears, fingers caused by exposure to damp and cold, శీతాకాలమందు పిల్లలకు కలుగు గజ్జివంటి రోగం.

**child,** ★★★ (చైల్డ్) *n.* 1) a son or a daughter, బిడ్డ, సంతానం. 2) female child, ఆడుబిడ్డ, బాలిక, పిల్ల, బాలుడు. 3) young human being, baby, చిన్నది, శిశువు. Be with c. = గర్భిణిగా నుండు.

**child'bear'ing,** (చైల్డ్ బేరింగ్) *n.* the process of carrying a child in the womb and giving birth to it, పిల్లలను కనుట.

**child'bed',** (చైల్డ్ బెడ్) *n.* confinement, పురుటిపడక.

**child'birth',** (చైల్డ్ బర్త్) *n.* bringing forth a child, labour, the state of a woman in the process of giving birth to a child, ప్రసవం, కానుపు.

**chil'dermas-day',** (చైల్డ్‌రమాస్‌డే) *n.* the festival of holy innocents day which falls on December 28th, డిసెంబరు 28వ తేదిని వచ్చు క్రైస్తవుల పండుగ.

**child'hood,** (చైల్డ్‌హుడ్) *n.* the state of being a child or the period of somebody's life when he or she is a child, బాల్యం, పసితనం, చిన్నతనం.

**child'ish,** ★ (చైల్డిష్) *a.* like that of a child, or suitable for a child, పిల్లతనపు, బాల్యపు, బుద్ధిహీనమైన.

**childishly,** (చైల్డిష్లీ) *adv.* 1) as if a child, పిల్లతనంగా, అవివేకంగా, 2) immature, పరిపక్వతలేని.

**child'ishness,** (చైల్డిష్‌నెస్) *n.* the state of a child, పసితనం, పిల్లతనం, బుద్ధిహీనత.

**child'less,** (చైల్డ్‌లెస్) *a.* having no children, బిడ్డలులేని, సంతతిలేని.

**child'like',** (చైల్డ్ లైక్) *a.* like a child, meek, బిడ్డవంటి, సాధువైన.

**chil-dren,** (చిల్డ్రన్) *n. pl.* of child; 1) boys or girls, బిడ్డలు, పసివాండ్రు, పిల్లలు. 2) offspring, issue, సంతానం, సంతతి.

**child-murder',** (చైల్డ్ మర్డర్) *n.* the murdering of a child, బాలఘాత.

**child's-play',** (చైల్డ్స్ ప్లే) *n.* something that is very straight forward for somebody to do, బాలక్రీడ.

**child'-widow',** (చైల్డ్ విడో) *n.* a widow who was married when she was a child, బాల వితంతువు.

**child'-wife',** (చైల్డ్ వైఫ్) *n.* a girl who was married at a very early age, బాలపత్ని.

**chil'iad,** (చిలియడ్) *n.* వేయి, వేయి సంవత్సరముల కాలం.

**Chil'iasm,** *n.* Chil'iast, క్రీస్తు వేయేండ్లు భూలోకమున రాజ్యం చేయునను మతం. *n.* క్రీస్తు వేయేండ్లు భూలోకమున రాజ్యం చేయునని నమ్మినవాడు.

**chill,** (చిల్) *a.* 1) cold, చల్లని, జిల్లుమనెడు. *–n.* 2) cold, చలి, శీతలం. *–vt.* 3) make cool, చల్లగాచేయు. 4) be discouraging somebody or something, ఉత్సాహం పోగొట్టు. *–vi.* 5) make something cold, చల్లార్చు.

**chil'li,** (చిలీ) *n.* a narrow, usually red or green pod having very hot taste, మిర(రె)పకాయ.

**chill'iness,** (చిలీనెస్) *n.* coldness, చలి.

**chil'ling,** (చిల్లింగ్) *a.* very cold, causing a feeling of dread or horror, చల్లని, అధైర్యకరమైన.

**chil'ly,** (చిలీ) *n.* cold moderately or noticeably cold, usually enough to cause discomfort, చలిచేత వణకు పుట్టించెడు.

**chil'tern Hun'dreds,** (చిల్‌టెర్న్‌హండ్రెడ్స్) *n.pl.* apply for, accept the Ch. H. = పార్లమెంటు ప్రతినిధిసభలో సభ్యత్వము విడిచిపెట్టుకో.

**chime,** (చెయిమ్) *n.* the musical ringing sound made by a bell or bells, సమతాళం, గంటల చప్పుడు. *–vi. & vt.* 2) sound harmoniously, ఏకతాళంగానుండు లేక చేయు.

**chi-me'ra,** (క్రైమిఅ) *n.* 1) something totally unrealistic or impractical, వట్టిభ్రమ, 2) vain fancy, పిచ్చి యోచన.

**chi-mer'ical,** (క్రైమిఅరికల్) *a.* imaginary, wild, vain, వట్టి భ్రమయైన.

**chim'ney,** ★ (చిమ్నీ) *n.* a hollow structure for venting gas or smoke, పొగగొట్టం.

**chim'ney-piece',** (చిమ్నీపీస్) *n.* a part of the chimney, పొగ గొట్టం యొక్క భాగం.

**chim'ney-shaft',** (చిమ్నీ షాఫ్ట్) *n.* the tall industrial cylindrical chimney barrel, పొగపోవు గొట్టం.

**chim-ney-sweep,** (చిమ్నీ స్వీప్) *n.* somebody whose job is removing soot from chimneys, పొగగూటిని ఊడ్చువాడు.

**chim-pan'zee,** (చింప్యాన్జీ) *n.* a medium sized ape from the forests of equatorial region covered with a coat of hair except face, ఒకజాతి కోతి.

**chin,** (చిన్) *n.* the part of the face below the lips including the usually protruding front portion of the lower jaw, గడ్డం.

**Chi'na,** (చైనా) *n.* 1) porcelain, పింగాణి. 2) the country of China, చైనాదేశం.

**China'almonds,** (చైనా ఆల్మండ్స్) *n.* almonds brought from the country of China, చైనా బాదంకాయలు.

**China-root,** (చైనా రూట్) *n.* పరంగి చెక్క.

**China-rose, (చైనా రోజ్)** *n.* a rose that is native to China as pink, red or white flowers, చీనాగులాబి, వాసన లేని ఒక జాతి గులాబి.

**China-ware, (చైనా వేర్)** *n.* porcelain articles of plates, dishes and the tableware made of China, పింగాణి సామాను.

**chinch, (చించ్)** *n.* (అమెరికా) నల్లి.

**chin'cough', (చిన్‌కాఫ్)** *n.* కక్కువాయి దగ్గు.

**chine, (చినే)** *n.* వెన్నెముక, back-bone.

**chink, (చిన్క్)** *n.* 1) a small narrow crack or slit, బీట, పగులు, 2) a sharp metallic sound, ఖంగుమను లోహధ్వని.

**chintz, (చిన్జ్)** *n.* a glazed fabric made of cotton and printed with a brightly coloured pattern, రంగులగుడ్డ, చీటీగుడ్డ.

**chip, ★★ (చిప్)** *vt.* 1) cut small pieces from something, చెక్కు, చివ్వు, చిన్న ముక్కలుగా కోయు. –*n.* 2) a small piece or fragment, broken or cut off, పేడు, చెక్కు, కోసిన చిన్న ముక్క

**chi-ret'ta, (చిరెటా)** *n.* నేలవేము అను మందుచెట్టు, భూనింబ.

**chi-rognomy, (చిరాగ్నొమి)** *n.* సాముద్రిక శాస్త్రము.

**chi-rograph, (చిరోగ్రాఫ్)** *n.* వ్రాతమూలమైన దస్తావేజు.

**chi-rog'raphy, (చిరోగ్రఫీ)** *n.* 1) writing, వ్రాత. 2) handwriting, calligraphy, దస్తూరి.

**chi-rol-ogist, (చిరాలజిస్ట్)** *n.* సంజ్ఞలతో అభిప్రాయములను తెలుపువాడు.

**chi-rol'ogy, (చిరాలజీ)** *n.* సంజ్ఞలతో అభిప్రాయములను తెలుపు విద్య.

**chi-roman'cer, (చిరొమన్సర్)** *n.* సాముద్రిక శాస్త్రజ్ఞుడు, palmist.

**chi-r'oman'cy, (చిరొమన్సీ)** *n.* సాముద్రిక శాస్త్రము, palmistry.

**chi-ropodist, (చిరొపాడిస్ట్)** *n.* somebody who is a specialist in the care and treatment of the feet, పాదములకు చికిత్స చేయుటలో నిపుణతగల వైద్యుడు.

**chirp, chir'rup, (చిర్ప్, చిరప్)** *vi.* a sharp high pitched sound especially made by a bird, (పక్షులు) కూయు, కిచకిచలాడు.

**chisel, (చిజిల్)** *n.* ఉలి, చీరణము, a tool for cutting and shaping wood and stone with flat bevelled blade. —*vt.* ఉలితో చెక్కు, cut with a c.

**chit, (చిట్)** *n.* 1) sprout, మొక్క. 2) child, girl, పిల్ల. 3) a slip of a paper, short note, చీటి.

**chit'chat, (చిట్‌చాట్)** *n.* casual conversation or small talk with somebody, ఊసుపోక మాటలు, ముచ్చట మాటలు, ఇష్టాగోష్ఠి.

**chit'terlings, (చిటర్‌లింగ్స్)** *n.* పంది మొదలగు జంతువుల చిన్న ప్రేగులు.

**chiv'alric, chiv'alrous, (షివల్‌రిక్)** *n.* heroic, magnanimous, unselfish, పరాక్రమంగల, ఔదార్య సాహసాది గుణములుగల.

**chiv'alry, (షివల్‌రీ)** *n.* heroism, magnanimity, high - mindedness, పరాక్రమం, ఔదార్య సాహసాది గుణములు.

**chives, (చివేజ్)** *n.* కింజల్కం, కేసరం, ఉల్లివంటి మొక్క

**chlor'al, (క్లోరల్)** *a.* స్మృతితప్పించు, నొప్పితెలియకుండజేయు.

**chlorodyne, (క్లోరొడైన్)** *n.* a type of medicine, ఒక మందు.

**chlo'roform, (క్లోరోఫామ్)** *n.* a colourless sweet smelling tonic liquid that rapidly changes to vapour and causes unconsciousness, వాసన వలన స్మృతి తప్పునట్లు చేయు ఒక మందు.

**chock, (చోక్)** *n.* బండ్లు జారిపోకుండాకాని వాటి వేగమును తగ్గించుటకుగాని చక్రములకు అడ్డుగా పెట్టే కీలం, కట్టుదుక్క, *vt.* అడ్డు, వేగమును తగ్గించు.

**choc'olate, ★★ (చాకొలేట్)** *n.* smooth sweet brown food, ఒక దినుసు పానకం, ఒక విధమైన తియ్యని తినుపదార్థం.

**choice, (చాయిస్)** *n.* 1) choosing, selection, ఏర్పుకొనుట, ఇష్టం, కోరిక. 2) scope for selection, ఏర్పుకొనుటకు అవకాశం. 3) the best part, శ్రేష్ఠభాగం. –*a.* 4) select, best, superior, fine, ఏర్చితీర్చిన, శ్రేష్ఠమైన.

**choicely, (చాయిస్‌లీ)** *adv.* chosen from among several as being the best or most suitable, ఇష్టంగా, ప్రశస్తంగా, బాగుగా.

**choiceness, (చాయిస్‌నెస్)** *n.* selectiveness, ఇష్టత, కోరిక.

**choir, (కాయర్)** *n.* 1) an organized band of singers, పాటకుల మేళం. 2) the part of a church where the choir performs, చర్చిలో పాటకుల మేళం కూర్చొను స్థలం.

**choke, ★ (చోక్)** *vt.* 1) stop breathing through blockage of throat, suffocate, ఊపిరి తిరగకుండజేయు. 2) block up passage or channel, అడ్డుకొను.

**choke'damp', (చోక్ డ్యాంప్)** *n.* the poisonous gases that evolve in a mine that prevent breathing, గనులయందుండు విషవాయువు.

**chok-y, (చోకీ)** *a.* 1) preventing breathing or bad temperature, ఊపిరి తిరుగకుండ చేసెడు. *n.* 2) prison, జైలు.

**chola'chrome, (కోలాక్రోమ్)** *n.* పిత్తవర్ణం.

**chola'gogue, (కాలాగాగ్)** *n.* మృదుచ్ఛేదనం, మృదు విరేచనకారి.

**chol'er, (కాలర్)** *n.* anger or bad temper, కోపం, క్రోధం,

**chol-era,** **(కలరా)** *n.*an acute and often fatal intestinal disease, వాంతిభేది, విషూచి,

**chol'eric,** **(కలరిక్)** *a.* abounding with bile, పిత్తంగల, producing bile, పైత్యకారియైన, angry, కోపంగల.

**chol'erine,** **(కలరిన్)** *n.* వేసవికాలంలో పుట్టే విరేచనముల రోగం.

**cho'lesterol,** ★★★ **(కొలస్టిరాల్)** *n* : a fatty substance found in blood which accumulates and restricts flow of blood in bloodvessels, రక్తనాళాలలో పేరుకొని పోవటం ద్వారా రక్త ప్రవాహాన్ని నిరోధించే శక్తిగల ఒక క్రొవ్వు పదార్థం.

**cholum,** **(చోలమ్)** *n.* జొన్నలు.

**choose,** ★★★ **(చూజ్)** *vt. & vi.* decide from among a range of options, ఏర్చుకొను, ఎంచుకొను, select, ఇష్టపడు, to take a deliberate decision, నిశ్చయం చేసికొను.

✦ **'ఎంచుకోవడం' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| 1. *choose* | : | to decide which thing or person one wants out of the ones available, ఉన్నవాటిలో దేనినైనా ఎంచుకోవడం. |
| 2. *select* | : | to choose somebody or something carefully from a group, ఒక గుంపు నుండి జాగ్రత్తగా దేనినైనా ఎంచుకోవడం. |
| 3. *elect* | : | to choose somebody to do a job by voting for them, ఓట్లు వేసి ఒక వ్యక్తిని ఒక బాధ్యత నిర్వర్తించడానికి ఎంచుకోవడం. |
| 4. *opt* | : | to choose a particular course of action, ఒక ప్రత్యేక పద్ధతిని ఎంపిక చేసుకోవడం. |
| 5. *espouse* | : | to choose and suppose a belief, policy etc., ఒక ఆలోచన, ప్రతిపాదన లేదా నమ్మకాన్ని ఎంచుకోవడం. |
| 6. *vote* | : | to choose somebody for a position or an award by voting, ఒక వ్యక్తికి ఒక హోదాకి లేదా ఒక బహుమతి ఇవ్వడానికి ఓటువేసి ఎన్నుకోవడం. |
| 7. *pick* | : | to choose something or somebody from a group, ఒక గుంపు నుండి ఒక వ్యక్తిని లేదా వస్తువుని ఎంపిక చేయడం. |
| 8. *designate* | : | to choose somebody for a particular job or position, ఒక వ్యక్తిని ఒక పదవికి లేదా ఒక ఉద్యోగానికి ఎన్నుకోవడం. |
| 9. *handpick* | : | to choose personally and carefully, తనంతటతానే ఒక వస్తువును జాగ్రత్తగా ఎంచుకోవడం. |
| 10. *nominate* | : | to choose somebody for an important position, prize, award etc., ఒక పదవికి లేదా ఒక పురస్కారం ఇవ్వడానికి ఎవరినైనా ఎంచుకోవడం. |
| 11. *prefer* | : | to choose something be cause one likes it, రెండు విషయాల్లో ఒకదానిని ఒకరికి ఇష్టం కాబట్టి ఎన్నుకోవడం. |

**choose'r,** **(చూజర్)** *n.* one who chooses from among a range of things, ఎంచుకొనువాడు.

**choosing,** **(చూజింగ్)** *n.* selecting or choosing from among a range of things, ఎంచుకొనుట.

**chop,** ★★ **(చాప్)** *vt.* 1) cut, నఱకు, తఱుగు. 2) cut into pieces, చిన్న ముక్కలుగా నఱుకు. –*n.* 3) a stroke with a cutting instrument, నఱుకు. 4) piece chopped off, ముక్క, తునక. 5) jaw, దవుడ.

**chop-fallen,** **(చోప్ఫాలెన్)** = Chapfallen, unhappy and miserable.

**chop-house,** **(చోప్హౌస్)** *n.* a restaurant where graved meat is served cheaply, చౌక భోజనాలయం.

**chop'-log'ic,** **(చోప్ లాజిక్)** *n.* one using or bandying unnecessary arguments, వితండవాది, అధిక ప్రసంగి.

**chop'per,** **(చోపర్)** *n.* 1) a small axe, చిన్నపిడి గల పొడవైన కత్తి, 2) cleaver, a cutting tool with a handle and sharp blade used for chopping meat, మాంసము కొట్టు కత్తి.

**choral,** **(కోరల్)** *a.* pert. to a chorus arranged for or performed by a chorus or choir, గాయకుల మేళం సం.

**chord,** ★ **(కార్డ్)** *n.* the string of a musical instrument, వాద్య సాధనం యొక్క తీగె. The c. of an arc = జ్యా.

**chore'a,** **(కరియల్)** *n.* చిన్నపిల్లలకు వచ్చే బెట్టు, వాత రోగం.

**chor'ion,** **(చొరియన్)** *n.* గర్భపిండం పైపొర, గర్భకోశం, వేష్టనం.

**cho'rist, chor'ister,** **(కోరిస్ట్, కోరిస్టర్)** *n.* a singer in a choir, a member of a chorus, choir or other group of singers, గాయకుడు, పాటకుడు.

**cho'roid,** **(కొరాయిడ్)** *n.* నేత్రమధ్య పటలం.

**chortle,** **(చోర్టిల్)** *n.* గట్టిగా నవ్వు.

**cho'rus,** ★ **(కోరస్)** *n.* 1) the part of a song which recurs at intervals, బృందగానం. 2) a company or group of singers singing in concert, ఒకసారి కలిసి పాడు గాయకులు లేక పాటకాండ్రు, పల్లవి.

**chose,** **(చోజ్)** *p. t.* of Choose.

**cho'sen,** ★ **(చోజెన్)** *p.a.* choice, selected, picked out from or preferred to the rest, ఏర్చుకొనబడిన, శ్రేష్ఠమైన.

**chou,** **(చౌ)** *n.* గుడ్డపువ్వు (మండన విశేషం)

**chough,** **(చౌహ్)** *n.* a Eurasian bird of the crow family, ఎఱ్ఱకాళ్ళ కాకి, నీటికాకి.

**choul'try,** **(చౌల్ట్రీ)** *n.* a building or place where free accommodation and food are provided to pilgrims, సత్రం, సత్తరువు.

**chouse,** **(చౌస్)** *n.* మోసగాడు. *vt.* మోసంచేయు.

**chow'ry,** **(చౌవరీ)** *n.* అచామంం, whisk.

**choya-root,** **(చోయా రూట్)** *n.* చిరివేరు.

**chre'matist,** **(క్రిమాటిస్ట్)** *n.* Chrematis'tic, రాజకీయార్థశాస్త్రజ్ఞుడు. *n.* ఆదాయవ్యయ విషయములలో కూడిన చేసే స్వభావంగల, ధనమార్జించే స్వభావంగల. Ch. s. *n, pl.* విత్తార్జన శాస్త్రము.

**chrestom'athy,** **(క్రెస్టోమతి)** *n.* a collection of literary passages especially one assembled for language study, ప్రసిద్ధమైన కావ్యఖండముల సంగ్రహము, పాఠావళి.

**chrism,** **(క్రిస్మ్)** *n.* consecrated oil, or consecrated balsam and oil used for anointing people at some ceremonies, పవిత్రమగు నూనె, అభిమంత్రితమైన తైలం.

**christ,** **(క్రైస్ట్)** *n.* Jesus christ, the founder of Christianity, క్రీస్తు.

**christen,** **(క్రిస్న్)** *n.* give name to somebody or something, నామకరణంచేయు, పేరుపెట్టు.

**christendom,** **(క్రిస్న్‌డమ్)** *n.* the whole body of Christians, all the areas of the world where Christianity is accepted as the main religion, క్రీస్తు మతం ననుసరించెడు సమస్త దేశములు, క్రీస్తుమతస్థులైన సర్వప్రజ.

**chris'tian,** ★★★ **(క్రిస్టియన్)** *n.* క్రీస్తుమతస్థుడు, *-a.* క్రీస్తుమత, సం., C. name = baptismal name, ఇంటిపేరు గాక క్రైస్తవులు పెట్టుకొను ముఖ్యనామం.

**chris'tian'ity,** **(క్రిస్టియానిటి)** *n.* religion that follows Jesus Christ's teachings, క్రీస్తు మతం.

**chris'tianize,** **(క్రిస్టియనైజ్)** *vt.* 1) to make christian, క్రీస్తుమతస్థునిగా చేయు. 2) to change the beliefs and practices of a person or group from another religion to christianity, క్రీస్తుమత విశ్వాసములను నమ్మునట్లు చేయు.

**christ'mas,** ★★★ **(క్రిస్మస్)** *n.* Christian festival celebrating birth of Jesus Christ on 25th December of every year, డిసెంబరు 25వ తేదిన క్రీస్తు పుట్టుకను కొనియాడి చేయు పండుగ.

**chro-mat'ic,** **(క్రొమాటిక్)** *a.* relating to colour, రంగుల సం.

**chro'mograph,** **(క్రొమోగ్రాఫ్)** *n.* Chromolith'o-graph, లేఖన యంత్ర విశేషం. *n.* రాతి అచ్చుల నుండి తీసిన బొమ్మ.

**chron'ic,** ★ **(క్రానిక్)** *a.* continuing a long time, దీర్ఘమైన, తీఅని. C. disease = దీర్ఘరోగం.

***synonyms :*** deeprooted, incurable, inveterate

***antonyms :*** acute, curable, temporary

**chron'icle,** **(క్రానికల్)** *n.* 1) history, an account of events presented in a chronological order, చరిత్ర. *-vi.* 2) to record an event or serving events in chronological order, చరిత్రగావ్రాయు.

**chron'icler,** **(క్రానిక్లర్)** *n.* historian, చరిత్ర వ్రాయువాడు.

**chro'nogram, chronograph,** **(క్రోనోగ్రామ్, క్రోనోగ్రాఫ్)** *n.* సంవత్సర సంఖ్య జ్ఞప్తియందుంచుకొనుటకు గాను ఏర్పఅచిన సంకేతాక్షరములు.

**chron'o-lo-'gic, chron'o-logical,** **(క్రోనలాజిక్, క్రోనాలాజికల్)** *a.* according to the order of time, (ఆయా కార్యములు) జరిగిన కాలముల వరుస ప్రకారమైన, కాలక్రమానుసారమగు.

**chro-nol'ogist,** **(క్రోనాలజిస్ట్)** *n.* somebody who studies or is an expert in applying the methods used to determine the correct sequence of events, పూర్వచరిత్రములోని కార్యముల కాలములను నిశ్చయించువాడు.

**chro-no'logy,** **(క్రొనోలజీ)** *n.* the order in which events occur or their arrangement according to this order, చరిత్ర, కాల నిర్ణయం. [Gr. *chronos*, time + *logos*, discourse.]

**chro-nom-eter,** **(క్రోనోమీటర్)** *n.* an accurate time - keeper, any instrument designed to measure time accurately, సున్నితమైన గడియారం.

**chrys'alis,** **(క్రిసాలిస్)** *n.* an insect at the stage of changing from larva to adult, కొన్ని పురుగులు ఱెక్కలురాక మునుపు ఉండెడి స్థితి.

**chrysan'themum,** **(క్రిశాంతమమ్)** *n.* a plant with brightly coloured globe shaped flowers and small densely clustered petals, చేమంతి పువ్వు.

**chrys'o-ber'yl,** **(క్రైసోబరైల్)** *n.* a green, yellow or brown mineral used as a gem stone, ఒకజాతి నీలం.

**chrys'olite,** **(క్రైసోలైట్)** *n.* the mineral olivine, చంద్రకాంతమణి.

**chub'by, (చబీ)** *a.* plump, pleasantly or charmingly plump, ఉబ్బినట్లున్న.

**chub-faced', (చబ్‌ఫేస్డ్)** *a.* having a plump and round face, బూరెబుగ్గలును, గుండ్రని ముఖమును గల.

**chuck, (చక్)** *n.* 1) the cry of a chicken, కోడి అఱపు. *vi.* 2) cluck, కోడివలె కూయు. –*vt.* 3) toss, విసరివేయు.

**chuc'kle, (చకిల్)** *vi. & n.* to laugh quietly or to oneself, సంతోషంచేత తనలోతాను నవ్వుకొనుట,కులుకు.

**chuck'ler', (చక్లర్)** *n.* shoe-maker, గొడారివాడు, చెప్పులు కుట్టువాడు.

**chuff, (చఫ్)** *n.* మూఢుడు.

**chum', (చమ్)** *n.* a close friend, బాలసఖుడు, సహచరుడగు మిత్రుడు.

**chump, (చమ్ప్)** *n.* 1) thick piece of wood, కొయ్యదుక్క. 2) an unwise person, తెలివితక్కువ వాడు. 3) somebody's head or mind, తల.

**chu-nam', (చునమ్)** *n.* 1) quicklime, సున్నం. 2) plaster of paris, గచ్చు.

**church, ★★★ (చర్చ్)** *n.* a place of public worship for Christians, గుడి, కోవెల.

**church'man, (చర్చ్‌మన్)** *n.* clergyman, a male member of the clergy, ఫాదర్.

**church'yard, (చర్చ్‌యార్డ్)** *n.*(క్రైస్తవుల) an area surrounding a church used as a burial place, graveyard, శ్మశానభూమి.

**churl, (చర్ల్)** *n.* 1) rustic, boor, పల్లెటూరి మోటువాడు. 2) miser, లోభి.

**churl'ish, (చర్లిష్)** *a.* 1) characteristic of somebody who is ill-bred, rude, మోటయిన, సభ్యతలేని. 2) niggard, లుబ్ధుడైన.

**churn, (చర్న్)** *n.* 1) a device which makes butter after churning, a churning staff, మజ్జిగ చిలికెడు కవ్వం. —*vt.* 2) stir or beat in order to make butter, (మజ్జిగ మొ.వి) చిలుకు, తరచు, కవ్వంచేయు.

**churning-staff, churning-stick, (చర్నింగ్ స్టాఫ్, చర్నింగ్ స్టిక్)** *n.* a device which makes butter, కవ్వం.

**chute, (ష్యూట్)** *n.* a smooth rapid descent of water, సరళముగను, వేగముగను నీరు క్రిందికి జాఱుట, జలపాతం.

**chut'ney, (చట్నీ)** *n.* a sweety and spicy relish made from fruit and tamarind, పచ్చడి, ఊరుబిండి.

**chyle', (చైల్)** *n.* a milky fluid, consisting of lymph in the intestines during digestion, అన్న రసం.

**chyme, (చైమ్)** *n.* a thick fluid mass of partially digested food passed from the stomach, జీర్ణరసంవలన పాకంగా మారిన ఆహార పదార్థం, కైమారసం, పాకం.

**cibo'rium, (సిబోరియమ్)** *n.* 1) a canopy that stands on fampillars over the altar in some Christain churches, వితానం, వితానంగల పవిత్ర మందిరం. విలువంపు మూతగల కలశం.

**cicada, cisala, (సికాడా, సిసాలా)** *n.* 1) a large winged insect which makes a shrill sound, ఇలకోడి, ఝిల్లిక. 2) a large winged insect that lives in trees and tall grass, చిర్రు చిర్రుమని ధ్వనిచేయు రెక్కలుగల కీటకం.

**cic'atrie, cic'atrix, (సికాట్రి, సికాట్రిక్స్)** *n.* a scar, పుండు మానిన పిదప కాయ కాచిన మచ్చ.

**cicatrize, (సికాట్రైజ్)** *vt.* to heal or cause a wound to heal and form a scar, గాయం మానుటకు ఆరంభించు. –*vt.* 2) heal and form a scar, గాయం మాన్పు.

**ci'ce-ro'ne, (సిసిరోని)** *n.* one who shows to strangers the curiosities of a place, guide, ప్రసిద్ధ ప్రదేశములలోని వింతలు చూపించువాడు.

**cicisbe'o, (సిసిబియో)** *n.* a married womans' lover, మగనాలిని ఉంచుకొన్న విటకాడు.

**ci-der, (సైడర్)** *n.* an alcoholic drink made from apples, సీమరేగుపండ్ల సారాయి.

**cidevant, (సైడ్‌వాంట్)** *n.* used to indicate that what follows was somebody's former name, office or title, పూర్వకాలీనమైన.

**ci-gar', (సిగర్)** *n.* a cylindrical roll of tobacco leaves for smoking, పొగచుట్ట.

**cig'a-rette', ★★★ (సిగరెట్)** *n.* a role of shredded tobacco leaves for smoking, చిన్న పొగచుట్ట, సిగరెట్టు.

**cil'ice, (సిలైస్)** *n.* a garment made of hair cloth, కంబళి.

**cim-me'rian, (సిమరియన్)** *a.* intensely dark, గాఢాంధకారమైన.

**cin-cho'na, (సిన్కోనా)** *n.* a shrub from the bark of which quinine is obtained, ఒకానొక ఔషధపు చెట్టు.

**cinc'ture, (సిన్క్చర్)** *n.* a girdle or belt, especially a cord sash tied round a priest's monks or nun's habit, నడికట్టు, పటకా.

**cin'der, (సిండర్)** *n.* a small piece of charred wood or coal, బొగ్గు కాలగా నిలచినది, చిట్లెం.

**cinderel'la, (సిండరెలా)** *n.* rags to riches, అనాదరంచేత వన్నెకెక్కినది.

**cinema,** ★★ **(సినమ)** *n.* films considered collectively, తెరమీద బొమ్మలాడునట్లు సినిమెటగ్రాఫ్ ద్వారా ప్రదర్శించెడి రంగశాల, సినిమా.

**cin'ematograph, (సినమటోగ్రఫ్)** *n.* a machine or device which projects pictures on a screen, ఫొటోగ్రాఫు బొమ్మలను అతివేగంగా తెరమీద ప్రతిఛాయబడునట్లు గావించి అవి కదలుచున్నట్లు చూపించు యంత్ర సాధనం.

**cinenarium, (సినారియమ్)** *n.* అస్థిభస్మకుంభశాల.

**cin'er-a'ceous, (సినరేసియస్)** *a.* ashy, Cin'erary, బూడిదరంగుగల. *a.* ashy. Cin'era'tion, బూడిదగల; బూడిద సం. *n.* reducing to ashes, బొగ్గు లేక బూడిదగా చేయుట.

**cinnabar, (సినాబార్)** *n.* mineral source of mercury, ఇంగిలీకం.

**cinnamon, (సినామన్)** *n.* spice obtained from bark, లవంగపట్ట, దాల్చిని.

**cinque, (సిన్క్)** *n.* అయిదు (పాచికలు లేక పేకాటయందు), foil, *n.* అయిదు రేకులు గల పుష్పం, అయిదు చీలికలుగల ఆకు.

**ci'pher, (సైఫర్)** *n.* 1) zero, సున్న. 2) a written code in which the letters of a text are substituted according to a system, అంకె, అక్షరం, సంకేత లిపి. —*vi.* De-cipher = లెక్కలుచేయు. 3) to study something that is written in code or in an unknown form of writing until it can be understood, సంకేతంను గుర్తించి చదువగలుగుట.

**cir-car', (సర్కార్)** *n.* సర్కారు, జిల్లా.

**cir-cle,** ★★★ **(సర్కిల్)** *n.* 1) shape of a perfect hollowing, వర్తులం, వలయం, చక్రం. 2) district, ఒక అధికారమునకు లోబడిన ప్రదేశం. –*vi.* 3) surround, చుట్టుకొను. 4) move round, చుట్టు తిరుగు. –*vi.* 5) move circularly, గుండ్రంగ తిరుగు.

**cir'clet, (సర్క్లెట్)** *n.* a small circle, చిన్న చక్రం లేక వర్తులం.

**cir'cuit,** ★★ **(సర్కిట్)** *n.* 1) revolution, చుట్టును తిరుగుట. 2) a journey, దేశ సంచారం, కమాను. 3) district, ప్రదేశం. C. court = సాయరుదారు కచ్చేరి, సంచార కార్యాలయం.

**cir'cu'itous, (సాక్యుటస్)** *a.* round about, indirect, చుట్టయిన, తిన్ననికాని.

**cir'cular,** ★ **(సాక్యలర్)** *a.* 1) round, గుండ్రని, వట్రువైన, *n.* a notice circulated to several persons, పలువురకు పంపబడు ప్రకటన పత్రిక.

**cir'cu-lar'ity, (సాక్యలా'రిటి)** *n.* roundness, గుండ్రన.

**cir'culate,** ★★ **(సాక్యలేట్)** *vi.* 1) to move freely though a circuit or to follow a circular route, చుట్టు తిరుగు, వ్యాపించు, అంతటను ప్రవహించు. *vt.* 2) spread, వ్యాపింపజేయు. 3) send from person to person, అందరికి పంపు.

**cir'culation,** ★★ **(సర్క్యులేషన్)** *n.* 1) spreading, చుట్టుతిరిగి వచ్చుట, వ్యాపించుట. 2) sending from person to person, అందరికిని పంపుట. 3) the flowing of the blood in the body, దేహమందలి రక్త ప్రసరణ.

**cir'culatory, (సాక్యలేటరీ)** *a.* relating to the flowing of the blood in the body, రక్త చలన సం.

**circum-ambiency, (సకమాంబున్సీ)** *n.* surrounded in all directions, అన్ని ప్రక్కల చుట్టియుండుట.

**cir'cum-am'bulate, (సకమ్‌బ్యులేట్)** *vi.* to walk round, something, అన్ని ప్రక్కల చుట్టుతిరుగు.

**cir'cumcise, (సకమ్‌సాయిట్)** *vt.* to remove all or part of the foreskin from the penis, సున్నతిచేయు.

**cir'cum'ference, (సకమ్‌ఫెరెన్స్)** *n.* the distance around the edge of a circle, వర్తులం యొక్క చుట్టు తీగ, కైవారం.

**cir'cum'feren'tial, (సర్కమ్‌ఫరెన్షియల్)** *a.* of or relating to the circumference of the cirlce, పరిధి సం.

**circumfuse', (సకమ్‌ఫ్యూజ్)** *vt.* to surround or cover something especially with liquid, చుట్టునుపోయు.

**circumgy'rate, (సకమ్‌గైరేట్)** *vi.* C-tion, పరిభ్రమించు. *n.* పరిభ్రమణం.

**cir'cum-ja'cent, (సకమ్‌జాసెంట్)** *a.* bordering on every side, చుట్టును అంటి యుండు.

**cir'cum-lit'toral, (సకమ్‌లిటోరల్)** *n.* దరిచేరెడు, తీర సమీపమైన,

**cir'cumlo-cu-tion, (సకమ్‌లక్యూషన్)** *n.* round about expression, indirect way of telling something, అత్యుక్తి, వాక్య బాహుళ్యం, డొంక తిరుగుడుగా చెప్పబడినది.

**cir'cum'loc'utory, (సకమ్‌లోక్యూటరీ)** *a.* round about, తిరుగుడుగా చెప్పబడిన.

**cir'cum-nav'igable, (సాకమ్‌నావిగబుల్)** *a.* one which can be sail or flown around something, చుట్టును ఓడ పోదగిన.

**cir'cum-nav'igate, (సాకమ్‌నావిగేట్)** *vt.* sail completely round, to sail or fly around something, చుట్టును నౌకా యాత్ర చేయు.

**cir'cum-nav'i-gation, (సాకమ్ నావిగేషన్)** *n.* sailing or flying around something, చుట్టును నౌకాయాత్ర చేయుట.

**cir'cum-navigator, (సాకమ్ నావిగేటర్)** *n.* one who sailed or flew around something, చుట్టును నౌకాయాత్ర చేయువాడు.

**cir'cum-scribe', (సాకమ్‌స్క్రైబ్)** *vi.* 1) draw a line round, చుట్టును గీతగీయు. 2) bound, సరిహద్దు ఏర్పరచు. 3) restrict, మితము పెట్టు, మట్టుపఱచు.

**cir'cumspect,** (సాకమ్‌స్పెక్ట్) *a.* watchful in all directions, cautious, అన్ని విధములను జాగ్రత్త గల, హెచ్చరికగా నున్న.

**cir'cum-spection,** (సాకమ్‌స్పెక్షన్) *n.* caution, vigilance, జాగ్రత్త, మెలకువ, అన్ని విధములను జాగ్రత్త.

**cir'cumstance,** ★★ (సాకమ్‌శ్టాన్స్) *n.* 1) event, fact, సంగతి స్థితి, సంభవించినది. 2) detail, వివరము. c-s. *pl.* situation; position, surroundings, స్థితి, ఆస్తి, శక్తి, త్రాణ.

**cir'cum-stanced,** (సాకమ్‌స్టాన్స్‌డ్) *a.* situated, living in particular state or set of condition, (ఏదేని యొక్క) స్థితియందున్న.

**cir'cum-stan'tial,** (సాకమ్‌శ్టాన్షియల్) *a.* 1) minute, particular, వివరమైన, సవిస్తరమైన, 2) based on inference, ఆధార సహితమైన.

**circumval-la'tion,** (సాకమ్‌వ్యాలేషన్) *n.* a wall or rampart round anything, చుట్టును కట్టిన గోడ మొదలైనది. ప్రాకారం, ఆవరణం.

**cir'cum-vent',**(సాకమ్‌వెంట్) *vt.* to find a way of avoiding restrictions imposed by a rule or law without actually breaking it, మోసంచేయు, నియమములను మోసపూరితంగా అధిగమించు.

**cir'cum-ven'tion,** (సాకమ్‌వెన్షన్) *n.* avoiding a rule by cunning methods, మోసం.

**cir'cum-volu'tion,** (సాకమ్‌ఒల్యూషన్) *n.*Whirl, భ్రమణం.

**cir-cus,** (సాకస్ లేక సార్కస్) *n.* a group of entertainers including clowns, acrobats and animal trainers and their animals giving a performance, రంగస్థలం, జెట్టీలు గుఱ్ఱముల మీద మొగ్గలు మొ. విద్యలు చేయు స్థలం, జెట్టీల జట్టు, సర్కసు.

**cir'que,** (స(ర్)క్) *n.* స్వతస్సిద్ధంగా ఏర్పడిన రంగస్థలం.

**cirrate,** (సరేట్) *a.* చిన్న కేసరములుగల.

**cirrho'sis,** (సిరొసిస్) *n.* a disease of the liver, కాలేయ సంబంధమైన రోగం, యకృత్తూ్పతి (మద్యపానముచే కలుగును).

**cir'ripede,** (సిరిపిడ్) *n.* a marine crustacean that lives fixed in one spot and draws food by means of slander hairs, ముంగురువంటి పాదములు గలిగి మఱియొక దానిని అంటియుండి పెరిగే సముద్ర జంతువు.

**cist,** (సిస్ట్) *n.* 1) a wood or stone coffin of the stoneage, శవమును పెట్టుటకు మ్రానుగాని, ఱాయిగాని తొలిచి వేసిన పెట్టె, సమాధి. దేవతార్చన వస్తువులు పెట్టుకొనే సంపుటం.

**cis'tern,** (సిస్టెర్న్) *n.* water tank. తొట్టె, పీపా.

**cit'adel,** (సిటాడల్) *n.* fortress, కోట, దుర్గం.

**ci-ta'tion,** (సిటేషన్) *n.* 1) a quotation from an authoritative source used to support an idea or argument, ఉదాహరణంగా చెప్పుట లేక ఉదాహరణ వాక్యం, 2) reference to previous decision, పాత నిర్ణయంను ప్రస్తావించుట.

**cite,** ★ (సైట్) *vt.* to name somebody officially in a court case, ఉదాహరించు, ఒక గ్రంథం నుండి ఎత్తి వ్రాయు, quote; హాజరు కమ్మని ఆజ్ఞాపించు.

**cit'izen,** ★★★ (సిటిజన్) *n.* 1) an inhabitant of a city, townsman, పురజనుడు, నగరవాసి. 2) somebody who has the right to live in a country because of his/her birth, పౌరుడు.

**cit'izenness,** (సిటిజన్‌నెస్) *n.* the living of a person in a city rather than in a rural area, నగరవాసిత్వం.

**cit'izenship,** (సిటిజన్‌షిప్) *n.* the legal status of being a citizen of a country, నగరవాసాధికారం, పౌరసత్వం.

**cit'ric,** (సిట్రిక్) *a.* relating to citrus fruit, నిమ్మ సంబంధమైన.

**cit'ron,** (సిట్రాన్) *n.* a small thorny ever green citrus tree with edible fruit, దబ్బకాయ, దబ్బచెట్టు.

**cit'y,** ★★★(సిటి) *n.* 1) a large town, పట్టణం, 2) an intensive built-up area where large number of people live and work, నగరం.

**civ'et,** (సివిట్) *n.* a small carnivorous animal that look like a cat which secretes a substance smelling like musk, పునుగు, పునుగుపిల్లి.

**civic,** (సివిక్) *a.* relating to a city or citizen, పుర(జన) సం.

**civic address,** (సివిక్ అడ్రెస్) a felicitation done by the people of a city to somebody, పౌర సన్మానం.

**civ'il,** ★★★ (సివిల్) *a.* 1) polite, courteous, మర్యాదగల, నాగరికతగల. 2) pert. to the citizens, పురజనుల సం. 3) involving individual people or groups in legal action other than criminal proceedings, ద్రవ్యవివాద విషయకమైన. c. War = అంతఃకలహం.

**civ'il-ad'ministr'ation',** (సివిల్ అడ్మినిస్ట్రేషన్) *n.* దేశ పాలనం.

**civ'il-court',** (సివిల్ కోర్ట్) *n.* దావాలు పరిష్కరించు కచ్చేరి, న్యాయస్థానం.

**civ'il death',** (సివిల్ డెత్) *n.* punishment of exile from the country, దేశంనుండి బహిష్కరణం.

**ci-vil'ian,** ★ (సివిలియన్) *n.* somebody who is an ordinary citizen rather than a member of the armed forces, న్యాయశాస్త్రవేత్త, సైనికుడు తప్ప తక్కిన ఉద్యోగి, సాధారణ పౌరుడు.

**ci'vil'ity,** (సివిలిటీ) *n.* 1) courtesy, politeness, మర్యాద, సన్మానం. 2) good breeding, good manners, నాగరికత్వం, సభ్యత.

**civ'iliza'tion,** ★ (సివిలైజేషన్) *n.* refinement, a society that has high level of culture and social organization, నాగరికత.

**civ'ilize, (సివిలైజ్)** *vi.* refine, polish to creat a high level of culture and end barbaric or primitive practices in a society or region, నాగరికతను కలుగజేయు.

**civ'ilized, (సివిలైజ్డ్)** *a.* refined having advanced culture and social development, నాగరికత గల.

**civi'l law, (సివిల్ లా)** *n.* law of a state dealing with the rights of private citizens, ఆస్తిని గురించిన ధర్మశాస్త్రం.

**civ'il list, (సివిల్ లిస్ట్)** *n.* 1) the list of employees working in a country, దేశీయోద్యోగుల సూచిక, 2) in the United Kingdom the money paid by the state to support the Royal family, ఇంగ్లండులో రాజకుటుంబ పోషణకై ప్రభుత్వం ఇచ్చు సొమ్ము.

**civ-illy, (సివిల్లీ)** *adv.* politely, showing politeness in a cold formal way, మర్యాదగా.

**civ-il power, (సివిల్ పవర్)** *n.* the power of making and administrating laws, శాసనములు చేయు అధికారం.

**civ'il suit, (సివిల్ సూట్)** *n.* a suit filed in a court of law about property or land or some other thing, ఆస్తి లేక సొత్తును గురించిన దావా.

**civ'il'war,** ★ **(సివిల్ వార్)** *n.* a war between opposing groups within a country, దేశంలో తిరుగుబాటులవలన కలుగు యుద్ధం, అంతర్యుద్ధం.

**clack, (క్లాక్)** *n.* a short hard noise made by two things hitting each other, టక్కుటక్కుమని ధ్వని.

**clad, (క్లాడ్)** *a.* clothed, covered. —*p.t & p.p.* of clothe, కప్పబడిన, మూయబడిన.

**claim,** ★★★ **(క్లెయిమ్)** *vt.* 1) assert a right to, తనదని వాదించు, తనదని అడుగు. –*n.* 2) right, title, హక్కు, స్వామ్యాధికారం. 3) fitness, worthiness, యోగ్యత, అర్హత. [L. *clamo*, to shout.]

**claim'able, (క్లెయిమబుల్)** *a.* establishing the legal right, హక్కుగల, స్వామ్యాధికారంగల.

**claim'ant, clim'er, (క్లెయిమెంట్, క్లెయిమర్)** *n.* one who claims or receives something, తనదని పోరువాడు, హక్కుగల వాడు.

**clairaudience, (క్లెయిరాడియన్స్)** *n.* the supposed ability to hear beyond the range of human audibility, అప్రత్యక్ష శ్రవణం.

**clair-voy'ance, (క్లయర్‌వాయన్స్)** *n.* the supposed ability to see things beyond the range of human vision, యోగదృష్టి, జ్ఞానదృష్టి.

**clair-voy'ant, (క్లయర్‌వాయంట్)** *n.* somebody supposedly able to see things beyond the range of normal human vision, యోగదృష్టిగలవాడు. యోగి. —*a.* యోగదృష్టి సం., యోగదృష్టిగల.

**clam, (క్లా'మ్)** *n.* a fresh water burrowing shellfish, నత్తగుల్ల, కాకిచిప్ప.

**clam'ant, (క్లా'మెంట్)** *a.* loud or noisy, అరిచే, అల్లరిచేసే, బొబ్బలు పెట్టే.

**clam'ber, (క్లా'మ్బర్)** *vi.* climb with hands and feet, climb with difficulty, ఎగబ్రాకు, కష్టంతో ఎక్కు.

**clamjamphrie, (క్లా'మ్జామ్ఫ్రి)** *n.* అవస్కరం, పామరగణం.

**clam'miness, (క్లా'మినెస్)** *n.* the nature of stickiness, బంక, జిగట.

**clam'my, (క్లా'మి)** *a.* sticky, glutinous, జిగటగానున్న, బంకగానున్న.

**clam'or, (క్లా'మర్)** *n.* 1) outcry, noise, uproar, కూత, బొబ్బలు, సందడి. –*vi. & vt.* 2) utter loud sound, shout, complain, అఱచు, బొబ్బలుపెట్టు, మొఱపెట్టు.

**clam'orous, (క్లా'మరస్)** *a.* noisy, howling loud, turbulent, అఱచెడు, బొబ్బలు పెట్టెడు.

**clamp, (క్లా'మ్ప్)** *n.* 1) a mechanical device used to hold two things firmly, బందు, బిగించు సాధనం. –*vt.* 2) to fasten two or more things firmly together using a clamp, బందువేయు, బిగించు.

**clan, (క్లా'న్)** *n.* 1) tribe, కులం. 2) family, వంశం. 3) a group of families related through a common ancestor, race, తెగ.

**clan-destine, (క్లా'న్ డిస్టైన్)** *a.* 1) secret, రహస్యమైన. 2) private, stealthy and usually illegal, దొంగతనంగానైన, చట్టబద్ధంకాని.

**clandes'tine marriage, (క్లా'న్‌డెస్టైన్ మ్యారేజ్)** *n.* a marriage celebrated secretly, దొంగతనంగా జరిగిన వివాహం, గుప్త వివాహం.

**clang, (క్లా'ంగ్)** *n.* a ringing sound, గణగణమను ధ్వని. —*vi.* give out a c, గణగణమని ధ్వనిచేయు.

**clan'gor, (క్లా'ంగర్)** *n.* a clang or a repeated loud clanging, గణగణ ధ్వని.

**clank, (క్లా'న్క్)** *n.* a short loud noise made by two heavy metal objects hitting each other, గొలుసులాగినపుడు కలుగు ధ్వని.

**clan'nish, (క్లా'నిష్)** *a.* ఒక తెగవారివలె కూడియుండెడు. like a clan.

**clannish feeling, (క్లా'నిష్ ఫీలింగ్)** *n.* a feeling among some people as if they belong to one clan though they do not, జాతీయ భావం.

**clap, (క్లా'ప్)** *vt.* 1) strike together, తట్టు. –*vi.* సంతోషంచే చప్పట్లు కొట్టు. –*n.* 2) stroke, దెబ్బ, చఱపు. 3) striking of hands, చప్పట్లు. 4) striking of hands in applause, మెచ్చుకొనుటకు తెలుపు చప్పట్ల ధ్వని. 5) sudden noise, హఠాత్తుగా వినబడుధ్వని.

**clap'per, (క్లా'పర్)** *n.* a piece of metal inside a bell that strikes its sides making it ring, గంటయొక్క నాలుక.

**clap'per-cla,** **(క్లా'పర్ క్లా)** *n.* a piece of metal inside a bell that strikes its sides making it ring, గంటయొక్క నాలుక.

**clap'trap,** *n.* pompous or important sounding nonsense, తనకు శ్లాఘన వచ్చునట్లు చేయు యుక్తి.

**claq'ue,** **(క్లా'క్)** *n.* a group of people hired to applaud a performance, తనను మెచ్చుకొనుటకై లంచమిచ్చి తెచ్చుకొన్నవారి సంఘము.

**clar'encieux,** **(క్లారన్సూ)** *n.* వంశావళి విమర్శచేసే అధికారి.

**clar'et,** **(క్లా'రెట్)** *n.* a sort of stone of deep purplish red colour, ఒక విధమైన రాయి.

**clarifi-cation,** **(క్లా'రిఫికేషన్)** *n.* 1) purifying of fat, శుద్ధిచేయుట, 2) purifying of a liquid, ద్రవమును శుద్ధిచేయుట, 3) a detailed explanation. సంజాయిషి.

**clari-fier',** **(క్లా'రిఫైయ(ర్))** *n.* somebody for removing impurities, a device for removing impurities, శుద్ధిచేయువాడు.

**clarify,** ★**(క్లా'రిఫై)** *vt.* 1) make clear, శుద్ధిచేయు, నిర్మలముచేయు, 2) to make something clear by detailed explanation, సందేహ నివృత్తిచేయు. *n.* clarity.

**synonyms :** cleanse, explain, simplify
**antonyms :** confuse, obscure

**clar'i-net,** **(క్లా'రినెట్)** *n.* a music instrument of the wood wind family, సన్నాయి.

**clar'ion,** **(క్లా'రియన్)** *n.* a kind of trumpet, a four foot organ stop that sounds like a trumpet, ఒక విధమైన ఊదెదు కొమ్ము.

**clar'io-net,** **(క్లా'రినెట్)** Clarinet, సన్నాయి.

**clash,** ★★ **(క్లా'ష్)** *vi.* 1) come into violent collision, ఒకటి మీద ఒకటి కొట్టుకొను లేక తాకు. 2) disagree, వికటించు, పొసగకపోవు. —*n.* 3) collision, దెబ్బ, సంఘర్షం. 4) opposition, contradiction, విరోధం, పొసగమి.

**clas'hing,** **(క్లా'షింగ్)** *n.* meet in opposition, ఒకదానికొకటి పొసగకపోవుట, వికటించుట.

**clasp,** ★ **(క్లా'స్ప్)** *n.* 1) a catch, hook, కొలికి, కొక్కెం. 2) close embrace, కౌగిలింత, ఆలింగనం. 3) grasping, పట్టుకొనుట. –*vt.* 4) embrace, కొలికి తగిలించు, కౌగలించు. 5) grasp, పట్టుకొను.

**class,** ★★★ **(క్లా'స్)** *n.* 1) group, kind, species, tribe, వర్గం, కులం, తెగ, జాతి, 2) a number of pupils pursuing the same studies, తరగతి. –*vi.* తరగతిగా ఏర్పఱచు, తరగతిలో చేర్చు.

**clas'sic,** ★★★ **(క్లా'సిక్)** *n.* —*n.* fr. of Classical, మహాకావ్యం లేక మహాకవి.

**clas'sical,** ★★ **(క్లా'సికల్)** *a.* 1) of the first class or rank; chaste, pure, refined, శ్రేష్ఠమైన, సాంప్రదాయకమైన, ప్రయోగసిద్ధమైన. 2) relating to old languages, ఆదిభాషల సంబంధమైన.

**clas'sifi-cation,** ★★ **(క్లా'సిఫికేషన్)** *n.* forming into classes, organisation into groups, తరగతులుగా ఏర్పాటు చేయుట.

**clas'sics,** **(క్లా'సిక్స్)** *n. pl.* works of literature of the highest class, art, music etc., సారస్వత గ్రంథములు, మహా కావ్యములు.

**clas'sify,** ★★ **(క్లా'సిఫై)** *vt.* form into classes, sort, to assign things or people to classes or groups, తరగతులుగాఏర్పరచు.

*synonyms* : categorise, sort out, tabulate
*antonyms* : confuse, conglomerate, mix up

**class'mate',** **(క్లా'స్మేట్)** *n.* class-fellow, somebody who is or was in the same calss as another at school, సహాధ్యాయుడు, సహపాఠి.

**clastic,** **(క్లా'స్టిక్)** *a.* able to be separated into parts, శకలమయమైన.

**clat'ter,** **(క్లా'టర్)** *vi.* 1) to make a bold rating noise or cause something to make a rating noise, చటచటమని చప్పుడగు, ప్రేలు, వదరు. –*n.* పటపట ధ్వని, వదరుట.

**clause,** ★ **(క్లా'జ్)** *n.* (subordinate) sentence, a group of words, part of a sentence consisting of a subject and its predicate. (L.*claudo*, to close), (ఉప) వాక్యం.

**claus'teral,** **(క్లా'స్టెరల్)** *a.* మఠమునకు చెందిన.

**clav'icle,** **(క్లా'వికల్)** *n.* the long curved bone that connects the upper part of the breast bone with the shoulder blade at the top of each shoulder in humans, గళబంధాస్థిక.

**claw,** **(క్లా)** *n.* 1) a sharp hooked nail, on the end of each toe in birds and reptiles, (పక్షులు మృగములు మొ. వానియొక్క) వాడియైన వంకరగోరు. పంజా, మృగముల యొక్క పాదం. —*vi.* 2) scratch with c-s, to scratch or dig at something or somebody with claws, fingernails or something similar, గోళ్ళతో బరుకు.




**clay,** ★★ **(క్లే)** *n.* plastic earth, a type of fine soil or rock, బంకమన్ను.

**clay'ey,** **(క్లేయీ)** *a.* like clay, బంకమట్టితో చేసిన, బంకమన్నువంటి.

**clay'ish,** **(క్లేయిష్)** *a.* pert. to clay, బంకమట్టి సంబంధమైన.

**clay'more', (క్లేమోర్)** *n.* a large double edged broad sword, పెద్ద ఖడ్గం.

**clean, ★★ (క్లీన్)** *a.* 1) pure; clear, పరిశుద్ధమైన, నిర్మలమైన, పవిత్రమైన. 2) undefiled, దోషరహితమైన. –*vt.* 3) purify, శుభ్రం చేయు బాగుచేయు, నిర్మలంచేయు. –*adv.* 4) completely, బొత్తిగా.

*synonyms :* decent, fresh, honest
*antonyms :* dirty, polluted

**cleaning, (క్లీనింగ్)** *n.* making pure and clear, శుభ్రంచేయుట.

**clean'ly, (క్లీన్లీ)** *a.dv.* in a clean way, purely, నిర్మలంగా, శుభ్రంగా.

**cleanliness, (క్లీనీనెస్)** *n.* neatness, purity, the degree to which somebody keeps clean or a place is kept clean, పరిశుద్ధత, శుభ్రత, నిర్మలత్వం.

**clean'ly, (క్లెన్లీ)** *a.* 1) habitually clean, in a way that is clean, ఎల్లప్పుడును నిర్మలంగా నుండెడు, శుభ్రంగా నుండెడు. (–క్లీన్లీ), *adv.* 2) neatly, purely, నిర్మలంగా, శుభ్రంగా.

**clean'ness, (క్లీన్‌నెస్)** *n.* purity, నైర్మల్యం, పరిశుభ్రత.

**cleanse, (క్లెన్స్)** *vt.* clean, purify, శుభ్రంచేయు, కడుగు.

**cleansing, (క్లెన్జింగ్)** *n.* cleaning, pruifying, శుభ్రంచేయుట.

**clear, (క్లియర్)** *a.* 1) transparent, bright, తేటయైన, నిర్మలమైన. 2) pure plain, evident, స్పష్టమైన, తేటయైన, విశదమైన, 3) unambiguous net, తేటయైన బుద్ధిగల, పరిష్కారం చేయబడిన, త్రోపుడులు తీసివేసిన, స్పష్టమైన. –*vt.* 4) make plain; make unambiguous, స్పష్టంచేయు, తేటపఱచు. 5) gain as net profit, నికరమైన లాభంగా సంపాదించు. 6) remove, తీసివేయు 7) free from encumbrance, పరిష్కారంచేయు. –*vi.* 8) become free from clouds etc., తేటపడు, తేఱు, ప్రకాశమగు, స్వచ్ఛమగు. 9) be removed, తీసిపోవు.

*synonyms :* apparent, definite, well defined
*antonyms :* cloudy, guilty, vague

**clear'age, (క్లియరేజ్)** *n.* clearing, removing, తొలగించుట, పరిష్కారం.

**clear-ance, (క్లియరెన్స్)** *n.* clearing, removing unwanted things or objects, తీర్చివేయుట, పరిష్కారం.

**clear'ing nut, (క్లియరింగ్ నట్)** *n.* a seed of a herb which purifies water when its rubbed paste is added, చిల్ల గింజ, ఇందుగుపిక్క.

**clear'ly, ★★★ (క్లియర్లీ)** *adv.* purely, lucidly, స్పష్టంగా, తేటగా.

**clear'ness, (క్లియర్‌నెస్)** *n.* 1) plainness, lucidity, స్పష్టత. 2) transparency, brightness, తేటదనం, స్వచ్ఛత, నిర్మలత్వం.

**cleat', (క్లీట్)** *n.* 1) device for tying boat, పీటకఱ్ఱ, త్రాళ్ళుకట్టి ఓడలమీది సామానులు కదలకుండ నుంచు పలక, 2) hard piece of metal fixed under shoe, పాదరక్షల అడుగున కొట్టు నాడెం.

**cleave, (క్లీవ్)** *vi.* 1) to split, పగులు, 2) to split something crack, పగులగొట్టు. 3) stick, cling, closely, అంటుకొను, పట్టుకొను. —*vt.* 4) split, బద్దలుచేయు.

**cleav'er,** *n.* a heavy knife with a blade used by butchers, కటికవాని కత్తి, గండ్రగొడ్డలి.

**cleft, (క్లెఫ్ట్)** *a.* 1) split having been separated into two or more sections, బద్దలైన, పగిలిన. –*n.* 2) crack, a small indentation in a surface, పగలు, బీట. –*p.t.* & *p.p.* of Cleave.

**clerk, (క్లార్క్)** *n.* ఒక విధమైన బంతి ఆటకఱ్ఱ, ఇనుప పిడిగలది.

**cleg, (క్లెగ్)** *n.* జోరీగ, గోమక్షిక.

**cleistogam'ic, (క్లీస్టొగా'మిక్)** *a.* పైనుండి పురుషబీజం అక్కఱ లేకుండ ముకుళీతమైన గర్భకోశం గలిగి స్వయంగా ఫలించునట్టి.

**clemency, (క్లిమెన్సీ)** *n.* 1) kindness, compassion, క్షమ, దయ, కనికరం. 2) mildness of the weather, gentleness, temperateness, చల్లదనం, శీతోష్ణాదుల అనుగ్రత.

**clem'ent, (క్లిమెంట్)** *a.* mild, merciful, కనికరంగల, దయగల.

*synonyms :* calm, fine, kind
*antonyms :* harsh, inclement, ruthless

**clench, (క్లెంన్చ్)** *vt.* Clinch, hold teeth or fist tightly together, పండ్లు లేక పిడికిలి గట్టిగా బిగించు.

**cleps'ydra, (క్లిప్సిడ్రా)** *n.* an ancient device used for measuring time, కాలమును తెలుపు జల యంత్రం.

**cler'gy, ★★(క్లార్జీ)** *n.* the body of people ordained for religious service in the churches, మతాచార్యులు, మతగురువులు.

**cler'gyman, (క్లార్జీమన్)** *n.* an ordained minister, మతాచార్యుడు, పురోహితుడు.

**cler'ical, ★ (క్లెరికల్)** *a.* 1) a man relating or belonging to the clergy, పౌరోహిత్య సం., 2) pert. to a clerk or office work, గుమాస్తా లేక వ్రాత (కాని) సం.

**clerk, ★ (క్లార్క్)** *n.* writer, a worker who performs general office duties, వ్రాయువాడు, గుమాస్తా.

**clerk'ship, (క్లార్క్‌షిప్)** *n.* the work of a clerk, గుమాస్తాపని.

**clev'er,** ★★(క్లెవర్) *a.* skilful, adroit, dexterous, smart, able, తెలివిగల, నేర్పుగల, నిపుణతగల.
**synonyms :** apt, ingenious, talented
**antonyms :** foolish, naive, senseless

**clev'erly,** (క్లెవర్లీ) *a.* skilfully, నేర్పుగా, నిపుణతతో.

**cleverness,** (క్లెవర్‌నెస్) *n.* skill, ability, నేర్పు, నిపుణత, చతుర.

**clew,** (క్ల్యూ) = **Clue,** a clever way of achieing something, యుక్తి, నిపుణతతో కూడిన మార్గం.

**click,** ★(క్లిక్) *n.* 1) sharp, short sound, కటుక్కుమను శబ్దం. —*vi.* 2) tick, make or cause sharp short sound, కటుక్కుమను.

**cli'ent,** ★★★ (క్లయింట్) *n.* 1) party whose case is conducted by a lawyer, వకీలును కోరుకొన్న వ్యాజ్యగాడు, కక్షిదారుడు, 2) somebody using professional service, నిపుణుని సేవలను వినియోగించు కొనువాడు.




**cliff,** ★★ (క్లిఫ్) *n.* high steep rock, నిట్రంగా నుండు ఎత్తైన కొండ.

**'cliffhanger,** (క్లిఫ్ హ్యాంగ(ర్)) *n* : suspenseful ending to a story or an episode of a serial, కథకు గాని, ధారావాహికలో ఒక భాగానికి గాని ఆసక్తి ప్రేరకమైన తుదిమలుపు.

**climacter'ic,** (క్లైమాక్టరిక్) *n.&a.*, ఏమికానున్నదో చెప్పశక్యముకాని అవస్థ, పరివర్తన కాలము, - గల.

**cli'mate,** ★★ (క్లైమేట్) *n.* condition of a place in regard to temperature & moisture, ఒక దేశం యొక్క శీతోష్ణాది స్థితి. [L. & Gr. *clima*, **a slope, a zone of the earth.]**

**cli-mat'ic,** (క్లైమాటిక్) *a.* relating to the temperature, weather and humidity of a country or place, ఒక దేశం యొక్క శీతోష్ణస్థితి సంబంధమైన.

**climati'cal,** (క్లైమాటికల్) *a.* regarding the atmospherical condition of a country. ఒక దేశం యొక్క శీతోష్ణస్థితి సంబంధమైన.

**cli'max,** ★(క్లైమ్యాక్స్) *n.* 1) the highest point, the greatest degree, ఔన్నత్యం, ఉత్కర్షం, ముమ్మరం. 2) gradual increase, క్రమంగా ఎక్కుట లేక హెచ్చుట. [Gr. "a lader."]

**climb,** ★★★ (క్లైమ్) *vt.* & *vi.* ascend or mount labouriously, ఎక్కు.

**clime,** (క్లయిమ్) *n.* a region of the earth, a place with a particular type of climate, దేశం, ప్రదేశం.

**clinch,** (క్లిన్చ్) *n.* 1) grasp, గట్టిగా పట్టుకొనుట. —*vt.* hold firmly, దృఢంగా పట్టుకొను. 2) confirm, స్థిరపఱచు.

**cling,** ★★ (క్లిన్గ్) *vi.* 1) stick, adhere, hold tightly, అంటుకొని యుండు, విడువకుండు, 2) retain ideas or customs, ఉద్దేశ్యములు, భావములను మార్చుకొనని.

**clinic,** ★★ (క్లినిక్) *n.* 1) bed-ridden patient, రోగం వలన మంచంపట్టినవాడు. 2) a medical centre, వైద్య కేంద్రం.

**clin'ical,** ★★ (క్లినికల్) *a.* 1) pert. to a bed. esp. a sickbed, పడక సం. 2) based on Medical treatment or observation, రోగి సం., రోగ పరీక్ష సం.

**clink,** (కిన్క్) *vi.* 1) ringing sound, the sound of metal or glass objects, ఖంగుమని మ్రోగు. —*n.* 2) to make or cause something to make short high pitched ringing sound that a metal or galss article make, ఘల్లుఘల్లుమను శబ్దం.

**clinom'eter,** (క్లినోమీటర్) *n.* any instrument used in surveying to measure the angle of slope or incline, ఏ ప్రదేశమందైన దాని వాల్పు ఎత్తు మొగ్గు కొలిచే యంత్రం.

**clinq'uant,** (క్లిన్క్వాంట్) *n.* కాకి బంగారు. a. తళతళమను.

**clio,** (క్లియో) *n.* the muse of history, ఇతిహాస దేవత.

**clip,** ★(క్లిప్) *vt.* 1) cut off with scissors, కత్తిరించు. 2) cut short, తక్కువ చేయు. *n.* 2) any of numerous devices that grip or clasp loose things together or that holds things firmly, కత్తిరింపు, కోయుట, కాగితములను పట్టుకొను చిన్న సాధనం.

**clip'per,** (క్లిపర్) *n.* 1) a hand tool for cutting or clipping something, ఒక విధమైన కత్తెర, 2) fast sailing ship, article, వేగంగా పోయే పడవ.

**clip'ping,** (క్లిపింగ్) *n.* a piece clipped, తునక, కత్తిరించిన ముక్క.

**clique,** (క్లీక్) *n.* a party, plot, a close group of friends of colleagues having similar interests and goals whom out siders consider as including them, కుట్రచేసినవారు, జుట్టు, కుట్ర.

**'clitoris,** (క్లిటరిస్) *n* : the small erectile part of the female genitals, స్త్రీ జననేంద్రియ ప్రదేశంలో పురుషాంగ ఆకారంలో వుండే చిన్న అవయవం.

**cloaca,** (క్లోకా) *n.* a sewer, a privy, భూమిలోపలయందు ముఱుగుకాలువ, మలకుండం.

**cloak,** ★(క్లోక్) *n.* 1) a loose outer garment, పైన కప్పుకొను వస్త్రం. 2) pretext, మిష, వాజ్యం. —*vt.* hide, close, కప్పు, మూయు.

**clock,** (క్లాక్) *n.* [E. *clocca*, bell] a device that displays time, గడియారం.

**clock-maker,** (క్లాక్‌మేకర్) *n.* somebody who makes and repairs clocks and watches for a living, గడియారపు పనివాడు.

**clock'work',** (క్లాక్ వర్క్) *n.* a mechanism consisting of logs and a wound spring used to drive a traditional clock or toy, గడియారంవంటి పని, కీలుపని, బిస.

**clod,** (క్లాడ్) *n.* a lump of earth, మంటిగడ్డ, మంటిపెళ్ళ.

**clog,** (క్లాగ్) *vt.* 1) hamper, బరువు కలుగజేసి వేగమును తగ్గించు. 2) hinder, ఆటంకపఱచు. –*n.* 3) hindrance, అడ్డం, చలనంను అడ్డగించునది, 4) a log of wood or weight restricting the animal's movement by tying it in its neck, టొంప, పశువులు పారిపోకుండ మెడకు కట్టెడు కొయ్య.

**clog'gy,** (క్లాగీ) *a.* clogging, ఆటంకపరచెడు, ఆటంకకరమైన.

**clois'ter,** (క్లాయిస్టర్) *n.* 1) monastery or convent, జపంచేసికొను ఇల్లు, సన్యాసుల మఠం. —*vt.* 2) to find a fine private place where one can remain undisturbed, గదిలోపల పెట్టు.

**'clonus,** (క్లోనస్) *n* : a spasm with alternate contraction and expansion of muscles, కండరం సాగి, కుంచించుకుంటున్న అదురు, కంపనం.

**cloop,** (క్లూప్) *n. & vt.* సీసామూత తీసినప్పుడు కలిగే చప్పుడు – చప్పుడుచేయు.

**close,** ★★★ (క్లోజ్) *vt.* 1) shut, దగ్గఱగా చేర్చు, మూయు. 2) finish, ముగించు. –*vt.* కలియు, కలిసికొను, 3) come together; దగ్గఱకు వచ్చు, సమీపించు, 4) come near, ముగించు, 5) be shut, మూసికొను. 6) end, ముగియు. –*a.* 7) near, దగ్గఱ. 8) shut, మూసియున్న. 9) thick, తఱచైన, దట్టమైన. 10) narrow; ఇఱుకైన, 11) tight, బిగువైన. 12) without ventilation, ఉక్కగానున్న. 13) stingy, పిసినారియైన. 14) secret, రహస్యమైన, 15) exact, సరియైన. 16) not remote, సన్నిహితమైన. –*n.* 17) end, తుద, అంతం. –*adv.* 18) near, దగ్గఱ దగ్గఱగా. 18) tightly, బిగువుగా. [L. *clauda*, to shut.]

**close'fist'ed, close'hand'ed,** (క్లోస్‌ఫిస్టెడ్, క్లోజ్ హాండిడ్) *a.* reluctant to spend money, miserly, లోభియైన.

**close'ly,** (క్లోజ్‌లీ) *adv.* 1) nearly, దగ్గఱగా, సమీపమున. 2) thickly, తఱచుగా. 3) tightly, బిగువుగా.

**close'ness,** (క్లోజ్‌నెస్) *n.* 1) nearness, దగ్గఱ, సమీపం. 2) thickness, the quality of being close to somebody or something in space, time relationship or intimacy, తఱచు.

**closet,** (క్లోజెట్) *n.* 1) a small room, గది, అఱ. 2) a room for privacy, మఱుగైన గది. –*vt.* 3) shut up in a c. గదిలో పెట్టు, 4) a walk in wardrobe or wall cup board, పెద్ద బట్టల అలమర.

**clo'sure,** ★★ (క్లోజర్) *n.* 1) closing, shutting, మూయుట, 2) bringing together, దగ్గఱచేయుట. the permanent ending of a business or activity, ఒక వ్యాపారమును, కార్యక్రమమును శాశ్వతముగా మూసివేయుట.

**clot,** (క్లాట్) *n.* 1) a mass of thickened liquid like blood, గడ్డ, ముద్ద, కదుం. –*vi.* 2) coagulate, thicken, గడ్డకట్టు, ముద్దయగు. –*vt.* 3) coagulate, గడ్డకట్టునట్లు చేయు.

**cloth,** ★★(క్లాత్), *n.* cloth or clothes, వస్త్రం, బట్ట.

**clothe,** (క్లోద్) *vt.* 1) dress somebody, బట్టలువేయు, దుస్తులువేయు. 2) provide clothing for somebody, దుస్తులు సమకూర్చు.

**clothes,** ★★★ (క్లోద్స్) *n. pl.* dress, garments, ధరించు వస్త్రములు, దుస్తు, ఉడుపు.

**clothes'basket,** (క్లోద్స్ బాస్కిట్) *n.* a basket used to keep used away dresses, మైలవస్త్రములు వేయు బుట్ట.

**clothes'-horse,** (క్లోద్స్ హార్స్) *n.* a frame on which clothes are hung to dry indoors, బట్టలారవేయు చట్రం.

**clothes'-line,** (క్లోద్స్ లైన్) *n.* a cord or wire on which clean laundry is hung to dry, తడిబట్టలారవేయు తీగ, త్రాడు.

**cloth'ier,** (క్లోదియర్) *n.* somebody who sells clothes or cloth retail, బట్టలు అమ్మెడు వర్తకుడు.

**cloth'ing,** ★★ (క్లోదింగ్) *n.* dress, clothes collectively, బట్టలు, వస్త్రములు, దుస్తు.

**clot'ted,** (క్లాటెడ్) *a.* 1) composed of clots, పేరుకొనిన, ఉండలు కట్టుకొనిన. 2) matted, జడలు కట్టిన.

**clot'ty,** (క్లాటీ) *a.* గడ్డలుగడ్డలుగా ఉన్న.

**cloud,** ★★★ (క్లవుడ్) *n.* మేఘం, మబ్బు, –*vt.* 1) over spread with c-s, మేఘంతో కప్పు, మబ్బుకప్పు. 2) darken, చీకటి చేయు. అస్పష్టముచేయు, [as, *clud*, a hillock.]

**cloud-burst',** (క్లవుడ్ బర్స్ట్) *n.* a sudden heavy rain shower, మిక్కుటముగ వానకురియుట.

**cloud'-cast',** (క్లవుడ్ కా'స్ట్) *a.* covered with clouds, మేఘావృతమైన, మేఘచ్ఛన్నమైన.

**clouded,** (క్లవుడిడ్) *a.* covered with clouds and became dark, మబ్బుకమ్మిన, చీకటి కమ్మిన.

**cloud'iness,** (క్లవుడినెస్) *a.* having a cover of clouds, మబ్బుగా ఉండుట, మసక మసకగా ఉండుట.

**cloud'less,** (క్లవుడ్‌లెస్) *a.* without a cloud, clear, bright, మబ్బులేని, మేఘంలేని, నిర్మలమైన.

**cloud'let,** (క్లవుడ్‌లెట్) *n.* a little cloud, చిన్న మేఘం.

**cloud'y,** (క్లవుడీ) *a.* 1) overcast with clouds, మబ్బుక్రమ్మిన. 2) dim, gloomy, మసకమసకగా ఉన్న.

**cloud'y, countenance',** (క్లవుడీ కౌంటనన్స్) *n.* face covered with black like a cloud, నల్లబడిన ముఖం, వికాస హీనమైన ముఖం.

**cloud'y diam'ond',** (క్లవుడీ డైమండ్) *n.* diamond having low lustre, మంద ప్రకాశం గల వజ్రము.

**clough,** (క్లఫ్) *n.* a narrow valley, a ravine, కొండచరియ, చిన్న కొండల నడిమి లోయ.

**clout, (క్లవుట్)** *n.* a rag or piece of cloth, గుడ్డ తునక, అతుకుగుడ్డ.

**clove, (క్లోవ్)** *n.* a strongly aromatic spice that is the dried flower bud of a tropical tree, లవంగం, లవంగమొగ్గ. – *p.t.* Cleave.


clove

**'clove 'hitch', (క్లోవ్‌హిచ్)** *n* : knot for tying a rope round a log or block, దుంగకు, దూలానికి తాడుతో వేసే జారుడు మెలిక, ఏనుగు మెలిక.

**clo'ven, (క్లోవెన్)** *p.a.* splitor, divided into two, చీల్చిన పగిలిన, బద్దలైన —*p.p.* of cleave.

**clo'ven-foot, (క్లోవెన్‌ఫుట్)** *n.* foot which has broken at heal due to cold, పగిలిన పాదం.

**clo'ven-footed, (క్లోవెన్ ఫుటెడ్)** *a.* having foot which is split or broken, పగిలిన పాదములుగల.

**clo'ver, (క్లోవర్)** *n.* a plant with thread lobed leaves and small round flower heads, పరిమళమైన గడ్డిమొక్క.

**clown, (క్లవున్)** *n.* 1) ill mannered person, మోటువాడు, పల్లెటూరివాడు. 2) a comic performer usually in a circus, హాస్యకాడు. 3) jester, buffoon, విదూషకుడు.

**clown-ish, (క్లవునిష్)** *a.* 1) resembling or characteristic of a clown, మోటైన, నాగరికంలేని. 2) rude, చేతగాని.

**cloy, (క్లాయి)** *vt.* glut, to sicken somebody, or become sick with too much sweetness from an initially pleasing thing, అసహ్యం కలుగు నంతవఱకు తినిపించు.

**cloyed, (క్లయిడ్)** *a.* satiate, మొగచాటు వచ్చిన, మొగం మొత్తిన.

**cloying, (క్లాయింగ్)** *a.* becoming sick with too much of anything, మొగం మొత్తెడు.

**club, ★★★ (క్లబ్)** *n.* 1) a heavy staff, దుడ్డుకఱ్ఱ. 2) a society, సంఘం. 3) black symbol on playing cards, ఆట కాగితములలో కళావరు. *–vi.* 4) form a c, సంఘముగా చేరు.

**cluck, (క్లక్)** *vi. & n.* the call of a hen to her chickens, to make hen's sound, (కోడి) పిల్లలను పిలుచుటకు అఱచు, అట్టి కోడిఅఱుపు.

**clue, ★★ (క్లూ)** *n.* 1) aid in solving mystery, నూలు ఉండ, జాడ. 2) hint, explanation for behaviour, కిటుకు, మర్మం.

**clump, (క్లంప్)** *n.* 1) a clump of mass, మొద్దు, దుక్క 2) a thumping sound, థం అను శబ్దం.

**clumsily, (క్లమ్జిలీ)** *adv.* awkwardly, said or done in an insensitive way, మోటుగా, వికారంగా.

**clum'siness, (క్లమ్జినెస్)** *n.* awkwardness, insensitivity, మోటుతనం, వికారత్వం.

**clum'sy, ★ (క్లమ్జి)** *a.* 1) awkward, వికారమైన, మోటైన. 2) unskilful, చేతకాని, నేర్పులేని.

**clunch, (క్లన్చ్)** *n.* సున్నపుఱాయి.

**clung, (క్లన్గ్)** *p.t.* & *p.p.* of Cling.

**clus'ter, ★ (క్లస్టర్)** *n.* 1) dense, bunch, గెల, గొల, గుత్తు. 2) group, గుంపు, సమూహం. *–vi.* గుంపులుగా కూడు. *–vt.* 3) to gather something into or form a small group, గుంపులుగా చేర్చు.

**clutch, ★★ (క్లచ్)** *n.* 1) grasp, a mechanical device that enables two rotating shafts to be connected and disconnected, యంత్ర పరికరము. *–vt.* 2) seize with the hand, చేతితో పట్టుకొనుట. *–vi.* (with *at*) 3) a tight grip on something, బిగుతైన పట్టు.

**clutter, (క్లటర్)** *n.* 1) bustle, అల్లరి, గొలగొల ధ్వని. *–vt.* 2) bustle, గొలగలధ్వని చేయు. 3) an untidy collection of articles, చిందరవందరగా ఉన్న వస్తువులు.

**clyp'eus, (క్లైపియస్)** *n.* పురుగుతలలో డాలువంటి భాగం.

**clys'ter, (క్లిస్టర్)** *n.* an enema, వస్తి, వస్తికర్మ, ఆసనం గుండా ఎక్కించు మందు.

**co, (కో)** *prep.* 1) together, jointly, సహకారంను తెలుపు అవ్యయం. *–n.* 2) company (used in names of busines, వర్తకశాలకు హ్రస్వనామం.

**coach, ★ (కోచ్)** *n.* 1) a close four-wheeled carriage, బండి, రథం. 2) a bus designed for long distance travel, దూర ప్రయాణములకు ఉపయోగించు బస్సు, 3) a railway carriage, రైలు పెట్టి, 4) a special tutor, somebody who trains sports players, పరీక్షకు తర్ఫీదు చేయువాడు, *—vt.* 5) prepare by special instruction, పరీక్షకు తర్ఫీదుచేయు.

**coach'fellow', (కోచ్‌ఫెలో)** *n.* పంగుడు.

**coach-man, (కోచ్‌మన్)** *n.* the driver of a horse drawn carriage, బండితోలువాడు.

**co-ac'tion, (కోయాక్షన్)** *n.* force, బలాత్కారం.

**co-ad'jutant, (కోయడ్జూటంట్)** *a.* somebody who helps another, helping, పరస్పర సహాయమైన.

**co-adjutor, (కోయడ్జుటర్)** *n.* a helper for somebody, సహాయకారి.

**co-ag'ulant', (కోయాగ్యులన్ట్)** *n.* a substance that causes or assists coagulation of the blood, పేరుకొనినది, గడ్డ కట్టునది.

**co-ag'ulate', (కోయాగ్యులేట్)** *vi.* 1) to thicken or cause a liquid to thicken into a soft semisolid mass, పేరుకొను, గడ్డకట్టుకొను. *–vt.* 2) congeal, curdle, group together in a larger mass, పేరబెట్టు, గడ్డకట్టునట్లు చేయు.

***synonyms :*** curdle, thicken

***antonyms :*** melt, diffuse

**co-ag'u-lation, (కోయాగ్యులేషన్)** *n.* becoming semisolid, పేరుకొనుట, గట్టిపడుట.

**co-ag'ulative, (కోయాగ్యులేటివ్)** *a.* made into semi-solid, ఘనీభవింపజేసెడు.

**coal, ★★★ (కోల్)** *n.* black rock used as fuel, a black combustible substance dug from beds in the earth or obtained by burning wood, బొగ్గు, గనిబొగ్గు, జాతిబొగ్గు.

**coal'black', (కోల్‌బ్లాక్)** *a.* very black, completely black, బొగ్గువలె నల్లని.

**co'a-lesce', (కోలెసి)** *vi.* unite, to merge or cause to merge things into a single body, కూడుకొను, కలసిపోవు, ఒకటియగు.

**co'a-les'cence, (కోల్‌సెన్స్)** *n.* unite, merging into a single body, కలియుట, కలసిపోవుట.

**co'a-lesc'ent, (కోల్‌సెంట్)** *a.* merging into a single body, కలిసిపోయెడు.

**coal-field, (కోల్‌ఫీల్డ్)** *n.* region in which deposits of coal occur, బొగ్గుగనులుండు ప్రదేశం.

**coa'lition, ★★ (కోయిలిషన్)** *n.* a temporary union between two or more groups especially political parties, కలిసిపోవుట.

**coal'pit, (కోల్‌పిట్)** *n.* a pit where coal is dug, బొగ్గు త్రవ్వియెత్తిన పల్లం.

**coal'-scuttle', (కోల్‌స్కటిల్)** *n.* a metal container for holding and pouring coal for a domestic fire, బొగ్గులుండెడి గిన్నె.

**coa'mings, (కొమింగ్స్)** *n.* పడవ చుట్టును నీరు రాకుండ జేయుటకు ఉంచిన అంచు.

**coarse, ★★ (కోయర్స్)** *a.* 1) not fine, rough; harsh, ముతుక, సన్నంకాని. 2) rude, vulgar, unrefined, మోటు, సరసతలేని.

***synonyms :*** crude, impolite, uncivil
***antonyms :*** fine, polite, sophisticated

**coarse'ly, (కోయర్స్‌లీ)** *adv.* roughly, lumpy, ముతుకగా, మోటుగా.

**coarse'ness, (కోయర్స్‌నెస్)** *n.* roughness, lumpiness,ముతుకదనం, మోటుదనం.

**coast, (కోస్ట్)** *n.* 1) seashore, సముద్రతీరం, ఒడ్డు. –*vi.* 2) travel along shore, sail near a c., సముద్రతీరముననేపోవు. [L. *costa*, rib, side.] coastal, *adj.* 3) along, near, వెంట, దగ్గర. 4) near a cost, తీరంనకు సంబంధించి.

**coas'ter, (కోస్టర్)** *n.* a vessel employed in sailing along a coast, ఒడ్డుననే పోవు ఓడ.

**coast'guard, (కోస్ట్‌గార్డ్)** *n.* 1) a member of the coast guard, నావికాదళపు పోలీసు. 2) one who rescues people in difficulties at sea, తీర ప్రాంత రక్షకుడు.

**coast'wise, (కోస్ట్‌వైజ్)** *adv.* along the coast, సముద్రపు ఒడ్డు వెంబడి.

**coat, (కోట్)** *n.* 1) warm outer garment, covering, చొక్కా. 2) application of a liquid substance, పూత. 3) layer, పొర. –*vt.* 4) cover with any substance, పూయు.

**coati'ing, (కోటింగ్)** *n.* layer, పూత.

**coax, (కోక్స్)** *vt.* 1) persuade by gentle words, flatter, మంచి మాటలచేత ఒప్పించు, వంచించు, 2) to get something from somebody by gentle persuasion, మాటల పొగడ్తల చేత పనిసాధించు.

**✦ 'ఒప్పించడం' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| *1. coax* | : | to make someone do something by telling to them sweetly, ఒకరితో మెత్తగా మాట్లాడి ఒప్పించడమనే అర్థంలో ఈ పదాన్ని వాడతారు. |
| *2. cajole* | : | to make sombody do some thing by talking to them sweetly, ఒకరితో తీయగా మాట్లాడి పని చేయించుకోవడమనే అర్థంలో cajole అనే పదాన్ని ఉపయోగిస్తారు. |
| *3. persuade* | : | to make someone do something by talking to them convincingly, ఒకరితో చక్కగా మాట్లాడి ఒప్పించడం. |
| *4. glorify* | : | to make something seem better or more important than it really is, ఎక్కువగా మెచ్చుకోవడం అని అర్థం. దేవుణ్ణి స్తుతించడం అనే అర్థంలో కూడా ఈ పదాన్ని వాడతారు. |
| *5. smooth talk* | : | to talk to somebody sweetly to get things done, ఒకరితో పని చేయించుకోవడానికి తీయగా మాట్లాడటం అని అర్థం. |
| *6. sweet talk* | : | smooth talk , దీనిని అర్థంలోనే ఉపయోగిస్తారు. |
| *7. butter up* | : | to talk to somebody sweetly or praise to get things done, కాకాపట్టడం అనే అర్థంలో దీనిని వాడతారు. |

**coaxer, (కాక్సర్)** *n.* a person who gently persuades others and make accepted, మంచి మాటలచేత ఒప్పించువాడు, వంచించువాడు.

**cob, (కాబ్)** *n.* 1) a male swan, మగహంస. 2) a rounded loaf of bread, గుండ్రని రొట్టె. 3) a short legged riding horse, ఒక జాతి గుఱ్ఱం.

**co'balt, (కోబాల్ట్)** *n.* a tough brittle silvery white metallic chemical element, ఒక దినుసు కావిరాయి, మణిశిల.

**cob'ble,** (కబల్) *vt.* 1) mend (shoes), 2) make or patch foot wear, (చెప్పులు). బాగుచేయు.

**cob'bler,** (కాబ్లర్) *n.* somebody who makes or patches footwear, a mender of shoes, చర్మకారుడు, గొడారివాడు.

**cobra, co'bra',de-ca-pel'lo,** (కోబ్రా) *n.* a venomous snake found in tropical Asia and Africa that when excited rears up and spreads the skin behind its head to form a hood, నాగుబాము, త్రాచుపాము.

**cob'web,** (కాబ్‌వెబ్) *n.* a fine thread or web of fine threads spun by spiders, సాలెపురుగుపట్టు.

**co'caine,** (కొకేన్) *n* : a drug derived from coca used as a local anaesthetic or stimulant, మత్తు కలిగించడానికి, ఉత్తేజం కలిగించడానికి కోకా నుండి తయారైన ఔషధం.

**'coccyx,** (కాక్‌సిక్స్) *n* : a small triangular bone at the base of spinal column, వెన్నుపాముకు అడుగుభాగంలో ఉన్న త్రిభుజాకారపు ఎముక.

**coch'ineal,** (కచ్‌నీల్) *n.* 1) a small red scale insect that feeds on cacti, ఆరుద్ర పురుగు, ఇంద్రగోపం , చప్రాతి పురుగు. 2) a red dye obtained from the crushed dried bodies of female insect, ఎఱ్ఱని రంగు పదార్థం.

**cock,** (కాక్) *n.* 1) the male of the domestic fowl, కోడిపుంజు. 2) a pile of hay, గడ్డికుప్ప. 3) the hammer in the lock of a fire-arm, తుపాకిచెవి యందలి గుఱ్ఱం. –*vt.* 4) prepare gun for firing, తుపాకి గుఱ్ఱంను వెనుక కీడ్చు.

**cock-ade',** (కాకేడ్) *n.* a rosette ribbon or other ornament worn usually on a hat, టోపీపైనుంచుకొనెడు తురాయి.

**cock'-adood'le'-do,** (కాక్ అడూడల్ డూ) *n.* the sound of a cock when it crows, కోడికూత.

**cock-a-hoop,** (కాక్ ఎ హూప్) *adj* : crowing boastfully, పెద్దగా తనను తాను పొగడుకొనునట్టి.

**cock'-atoo',** (కాకటూ) *n.* Australian parrot, ఒక విధమైన చిలుకవంటి పక్షి.

**cock'boat',** (కాక్‌బోట్) *n.* a small rowing boat especially one that belongs to a larger ship, చిన్నదోనె లేక పడవ.

**cock'chafer',** (కాక్‌చేఫర్) *n.* a large European beetle with larvae that destroy trees and other plants, ఒకజాతి పేడ పురుగు.

**cock'crow, cock'crow'ing,** (కాక్‌క్రో) *n.* the early morning, the time of day when the Sun begins to show above the horizon, కోడికూత సమయం, తెల్లవారువేళ.

**coc'ket,** (కాకెట్) *n.* the seal of the customs department, సుంకముల కార్యాలయం వారి శిఖాముద్ర.

**cock'fight,** (కాక్‌ఫైట్) *n.* an organized fight between two cocks, each of which is fitted with sharp metal spurs, కోడి పందెం.

**cockle,** (కాకుల్) *n.* a small mollusc that has a rounded or heart shaped ridged shell inter parts, గుల్ల పురుగు.

**cock'loft,** (కోక్‌లాఫ్ట్) *n.* a small room beneath the roof of a building, మిద్దెపైనుండు చిన్న అఱ, అటుక.

**cock'ney,** (కాక్‌నీ) *n.* వట్టిబేల, వెఱ్ఱిబాగులు.

**cock'pit,** (కాక్‌పిట్) *n.* 1) place for cockfighting, కోడిపందెములు వేయు స్థలం. 2) the compartment in an air–craft where the pilot and other crew members sit, విమానములు అంతరిక్ష యాత్రికులు దానిని నడుపునప్పుడు కూర్చొను స్థలం.

**cock-roach',** (కాక్‌రోచ్) *n.* a nocturnal insect with a flat oral body, బొద్దిక, బొద్దింక, బరిణె పురుగు.

**cocks'comb',** (కాక్స్‌కూమ్) *n.* 1) the red fleshy crest that grows on the top of a domestic cock's head, కోడిపుంజు యొక్క జుట్టు. 2) fop, సోగసుకాడు, నీటుకాడు.

**cock'spur,** (కాక్‌స్పర్) *n.* 1) a sort of thorny bush, ఒక విధమైన ముండ్ల చెట్టు. 2) a curved part on the foot of some male birds, కొన్ని మగ పక్షుల పాదములపై ఉండు వంపు.

**cock'sure,** (కాక్‌స్యూర్) *a.* (col.) arrogantly confident and self assumed, దృఢమైన, నమ్మకముగల.

**cock'swain,** (కాక్‌స్వయిన్) *n.* coxwain, somebody who is incharge of a life boat and its crew and who steers it, తండేలు అను పడవవాండ్ర పెద్ద.

**cock'up,** (కాక్ అప్) *n.* 1) a sort of fish, పండుచేప, పండుమీను. 2) a blunder, a piece of mis–management, తప్పిదం, నిర్వహణలో లోటు.

**cocky,** (కాకీ) *n.* arrogant, confident and sure, గడుసైన.

**co'coa,** (కోకో) *n.* 1) cocoanut tree, కొబ్బరిచెట్టు, 2) a brown powder made from roasted cocoa powder or beans, వేయించబడిన కోకో లేదా బీన్స్ నుండి తయారుచేయడిన పొడి.

**co'co-nut,** (కోకోనట్) *n.* co-conut, hard shelled, fruit of the co-conut plant, కొబ్బరికాయ, టెంకాయ.

**co-coon',** (కకూన్) *n.* the silky covering with which a caterpillar or other insect larva encloses itself during its transition to an adult state, పిసినికాయ, పట్టుపురుగు ఉండెడి కాయ.

**cod',** (కాడ్) *n.* 1) salt water food fish, గుండుమీను అను చేప. 2) mildly unintelligent person, కొద్దిపాటి మందమతి.

**cod'dle,** **(కాడిల్)** *vt.* 1) parboil, కొంచెం ఉడుకబెట్టు. 2) fondle, మిక్కిలి ముద్దు చేయు. 3) to treat somebody in an over protective and indulging way, అతిగా శ్రద్ధ తీసుకొను.

**code,** **(కోడ్,)** *n.* a system of accepted laws and regulations that gives procedure or behaviour., స్మృతి, న్యాయచట్టం, ధర్మశాస్త్రం, ఏర్పాటు, పద్ధతి.

**cod'ex,** **(కోడెక్స్)** *n.* a collection of ancient manuscript texts, of the scriptures in book form, బైబిల్ గ్రంథమునకు ప్రాచీన వ్రాతప్రతి.

**codger,** **(కోడ్జెర్)** *n.* వృద్ధుడు, చాదస్థుడు.

**cod'ical,** **(కోడికల్)** *a.* మరణశాసనమునందు మఱల వ్రాయబడిన అనుబంధం.

**cod'icil,** **(కాడిసిల్)** *n.* an additional part of a will that modifies or revokes part of it, మరణశాసనమునందు మఱల వ్రాయబడిన అనుబంధం.

**codi-fication,** **(కొడిఫికేషన్)** *n.* the act of arranging laws, rules or codes of behaviour into organized systems or any arrangement of these, చట్టబద్ధంచేయుట.

**codify,** **(కొడిఫై)** *vt.* to arrange laws, rules or principles into an organized system, చట్టబద్ధంచేయుట.

**cod'piece',** **(కాడ్‌పీస్)** *n.* a decorative pouch attached, worn by men, షరాయికి ముందు వ్రేలాడు గుడ్డ.

**coe'cum,** **(సీకమ్)** *n.* uvula, లంబిక, కొండనాలుక.

**coeducation,** **(కో ఎడ్యుకేషన్)** *n.* సహాధ్యయనం, బాలబాలికలు కూడి చదువుట.

**co'eff-i'cient,** **(కోఎఫిషియంట్)** *n.* numerical part of algebraic term, సహకారి నకారణం, గుణకం.

**coe'liac,** **(కోయలియాక్)** *a.* relating to, involving or contained in the abdomen, కడుపునకు సం.

**coemption,** **(కోయంప్షన్)** *n.* the purchase of all available supplies of a particular commodity, వస్తు మొత్తమును కొనుట.

**co'equal,** **(కోయీక్వల్)** *a.* 1) of the same size or belonging to the same rank or status, సమానమైన. –*n.* 2) somebody of same status or rank, సమానుడు.

**co-erce',** **(కోయర్స్)** *vt.* force to pressurise somebody on something, నిర్బంధంచేయు, బలాత్కారం చేయు.

**co-er'cion,** **(కోయర్స్)** *n.* the use of force or threats to make people do things against their will, నిర్బంధం, బలాత్కారం.

**co-er'cive,** **(కోయర్సీవ్)** *a.* compelling, using force or having the power to use the force, to make people do things against their will, నిర్బంధకరమైన, బలాత్కారమైన.

**coercive force,** **(కోయసివ్‌ఫోర్స్)** *n.* the magnetic force necessary to demagnetize a substance, ఒక వస్తువులోని అయస్కాంతత్వాన్ని పోగొట్టి సాధారణంగా మార్చటానికి అవసరమైన అయస్కాంత శక్తి.

**co-er-cive measures,** **(కోయర్సివ్ మెజర్స్)** *n.* procedures that are used to make people to do something against their will, నిర్బంధోపాయములు.

**co-er-cive process,** **(కోయర్సివ్‌ప్రాసెస్)** *n.* a method of making people to do something against their will, నిర్బంధకరమైన పద్ధతి.

**co-er-cive treatment,** **(కోయర్సివ్ ట్రీట్‌మెంట్)** *n.* treating people by methods of making people to do something against their will, నిర్బంధకరమైన ప్రవర్తన.

**co'eter'nal,** **(కోఎటర్నల్)** *a.* existing together throughout eternity, సమనిత్యమైన.

**co'e-ter'nity,** **(కోయటర్నిటీ)** *n.* eternal existence with somebody or something else, సమనిత్యత.

**co'e-val,** **(కోయవల్)** *a.* 1) having the same age, duration or date of origin. Co'ex-ist, సమకాలీనమైన, *vi.* 2) to exist together at the same time and in the same place, ఏకకాలమందుండు.

**co'ex-ist'ence,** **(కోఎగ్జిస్టెంట్)** *n.* state of being togethers in the same place at the same time, ఏకకాలమందుండుట.

**co'ex-ist-ent, co'ex-ist-ing,** **(కోఎగ్జిస్టెంట్)** *n.* being at the same time with somebody, ఏకకాల మందున్నట్టి.

**co'ex-tend',** **(కోఎక్స్టెండ్)** *vi.* to spread or make things spread in or through the same space or length of time, సమంగా వ్యాపించియుండు.

**coex-ten'sion,** **(కోఎక్స్టెన్షన్)** *n.* spreading equally or in the same way as others, సమవ్యాప్తి.

**co'ex-ten-sive,** **(కోఎక్స్టెన్సివ్)** *a.* extending equally, sharing the same limits, boundaries or scope, సమంగా వ్యాపించియున్న.

**cof'fee,** ★★★ **(కాఫీ)** *n.* a drink made from ground or processed coffee beans which has mildly stimulating effect, కాఫీ గింజలు లేక విత్తులు, కాఫీనీళ్లు లేక కషాయం.

**cof'fee-pot,** **(కాఫీపాట్)** *n.* a tall narrow pot with a curved spout and lid designed for brewing coffee, కాఫీ నీళ్లు కాచెడు పాత్రం.

**cof'fer,** **(కాఫర్)** *n.* a chest for keeping money or valuables, రూకలుంచు పెట్టె, భోషాణం.

**cof'fin,** ★★ **(ఫిన్)** *n.* a long oblong container, usually made of wood in which a dead body is placed for burial or cremation, శీనుగుపెట్టె.

**coffle',** **(కాఫిల్)** *n.* పశువులమంద, బానిసల గుంపు.

**cog,** **(కాగ్)**—*n.* the tooth of a wheel in a mechanism, యంత్రములలోని చక్రం యొక్క పల్లు. *vi.* మోసంచేయు.

**co'gency,** **(కాజెన్సీ)** *n.* force, the power of an argument or piece of reasoning to convince somebody on an intellectual and rational level, వాదనా శక్తి.

**co'gent,** **(కాజెంట్)** *a.* powerful, strong, convincing, forceful, బలమైన, నిరుత్తరమైన, ఒప్పించగల.

**co'gently,** **(కాజెంట్లీ)** *adv.* in a way of forcing or convincing, బలంగా.

**cog'-itable,** **(కొజిటబుల్)** *a.* one which is to think deeply, ఆలోచనీయమైన.

**cog'itate,** **(కొజిటేట్)** *vi.* to think, deeply and carefully about something, యోచించు, తలపోసికొను.

**cogi'-ta'tion,** **(కొజిటేషన్)** *n.* deep thought or consideration that somebody gives to a particular problem or subject, ఆలోచన, చింతన, తలపోత.

**cog'itative,** **(కొజిటేటివ్)** *a.* thinking deeply about, ఆలోచించెడు.

**co'gnac,** **(కాన్‌జాక్)** *n.* a high quality brandy distilled from white grapes, ఒక విధమైన సారాయి.

**cog'nate,** **(కాగ్నేట్)** *a.* 1) allied by blood, సంబంధంగల, చుట్టరికంగల. 2) of the same family, from the same stock, having the same linguistic root, సజాతీయమైన.

**synonyms :** affiliated, allied, similar
**antonyms** : separated, unconnected

**cog'na'tion,** **(కాగ్నేషన్)** *n.* relationship, సంబంధం.

**cog'ni-tion,** **(కాగ్నిషన్)** *n.* knowing, తెలిసికొనుట, గ్రహణం.

**cog'ni'tive,** **(కాగ్నిటివ్)** *a.* relating to the process of acquiring knowledge by the use of intuition or perception, తెలిసికొనదగిన, గ్రహింపదగిన.

**cog'ni'tive faculties,** **(కాగ్నిటివ్ ఫాకల్టీస్)** *n.* తెలిసికొనదగిన మనశ్శక్తి విశేషములు.

**cog'nizable,** **(కాగ్నిజబుల్)** *a.* 1) knowable, తెలిసికొనదగిన, 2) falling under judicial notice, revised, న్యాయాధిపతి విచారింపదగిన.

**cog'nizance,** **(కాగ్నిజన్స్)** *n.* knowledge or awareness of something, తెలిసికొనుట, ఆలోచనలోకి తీసికొనుట.

**cog'nizant,** **(కాగ్నిజన్స్)** *a.* conscious, being fully aware or having knowledge of something, ఎఱిగిన.

**cog-nomen,** **(కాగ్నోమెన్)** *n.* a sick name or name that describes somebody, a surname or family name, ఇంటిపేరు, మారుపేరు.

**co-hab'it,** **(కోహ్యాబిట్)** *vi.* (వాడుకలో) have sexual intercourse, సంభోగించు, రమించు.

**co-hab'ita'tion,** **(కోహ్యాబిటేషన్)** *n.* 1) sexual intercourse, (వాడుకలో) సంభోగం, సంగమం. 2) to live together without being formally married, కలిసి జీవించుట.

**co-heir',** **(కోఎయిర్)** *n.* దాయాది, పాలివాడు.

**co-heir'ess,** **(కోఎయిరెస్)** *n.* joint heiress, పాలికత్తె, దాయాదురాలు.

**co'here,** **(కోహియర్)** *vi.* stick together, అతుకుకొను, అంటుకొను.

**coher'ence, co-her'ency,** **(కొహెరెన్స్, కొహెరెన్సీ)** *n.* 1) sticking together, అంటుకొని ఉండుట, పట్టు. 2) connectedness, పొందిక, సంబంధం.

**co-her'ent,** ★ **(కొహెరెంట్)** *a.* 1) sticking together, అంటుకొనియుండునట్టి. 2) form a united, whole, సంబంధించిన, 3) consistent, సందర్భంగల.

**co-he'sion,** **(కొహెషన్)** *n.* sticking to form a united, holding or working together, whole, అంటుకొనియుండుట.

**co-he'sive,** **(కొహెసివ్)** *a.* sticking together, అంటుకొనెడు, జిగటగా నున్న.

**co'-hobate,** **(కొహాబేట్)** *vt.* 1) distil again, పునః పచనంచేయు. Co'ho-ba'tion, *n.* పున పాకం, repeated distillation.

**co'hort,** **(కోహార్ట్)** *n.* a united group of people, పటాలం.

**coign,** **(కోయిన్)** *n.* a place affording a good view, చక్కని దృశ్యమునిచ్చుచోటు.

**coif,** **(కోయిఫ్)** *n.* a close fitting linen cap worn by woman.

**coil,** ★ **(కాయిల్)** *vt.* 1) wind, చుట్టు, చుట్టబెట్టు. –*vi.* 2) wind, చుట్టుకొను. –*n.* 3) a ring into wh. a rope is wound, a series of connected loops into which something has been wound, చుట్ట, ముడుత.

**coied, (కాయిడ్)** *p.a.* wound, చుట్టుకొనిన, చుట్టబడిన.

**coin, ★★ (కాయిన్)** *n.* 1) a circular flat piece of metal stamped with its value as money, నాణె. –*vt.* 2) make into c-s, నాణెములుగా ముద్రించు. 3) invent, fabricate, make, నూతనంగా కల్పించు.

**coin'age, (కాయినేజ్)** *n.* 1) making coins, నాణెంను ముద్రగా వేయుట. 2) currency in the form of coins, నాణెములు. 3) inventing, నూతనంగా కల్పించుట.

**co'in-cide', ★★ (కోయిన్‌సైడ్)** *vi.* 1) occupy the same place, ఒకటే స్థలంను ఆక్రమించు. 2) agree, ఏకీభవించు. 3) occur at the same time, to happen at or around the same time, ఏకకాలమందు సంభవించు.

**co-in'cidence, ★★ (కోయిన్సిడెన్స్)** *n.* 1) occupying the same place, ఏకస్థలాక్రమణం. 2) exact correspondence, ఏకీభవించుట. 3) happening at the same time, ఏకకాలమందు సంభవించుట. 4) something that happens by chance in a surprising or remarkable way, అనుకోకుండా సంభవించు.

**co-in'cident, (కోయిన్సిడెంట్)** *a.* 1) occupying the same place, ఒకటే స్థలంను ఆక్రమించెడు. 2) happening at the same time or occupying the same position in space, ఏకకాలమందు సంభవించెడు.

**co-in-cidently, (కోయిన్సిడెంట్లీ)** *adv.* in a way that happens at the same time or place, ఏక సమయమున సంభవించునట్లుగా, ఏకీభవించునట్లుగా.

**coiner, (కాయినర్)** *n.* a person who mints coins, నాణెములను ముద్రించువాడు.

**coin'ing, (కాయినింగ్)** *n.* minting of coins.

**coir, (కాయర్)** *n.* a kind of coarse fibre, నార. 2) rope, త్రాడు.

**co-i'tion, (కోయిషన్)** *n.* 1) intercourse, సంగమం. 2) copulation, coitus, సంభోగం, రతి.

**coke, (కోక్)** *n.* a solid residue consisting mainly of carbon, ఒక దినుసు బొగ్గు.

**col'ander, (కలాండర్)** *n.* strainer, a bowl shaped dish with holes in it, used for draining something, జల్లెడవంటి వడియగట్టు సాధనం.

**col'chicum, (కాల్‌చికమ్)** *n.* పసుపుజాతి మొక్క, దానితో సంబంధించిన మందు.

**cold, ★★★ (కోల్డ్)** *a.* lacking heat or warmth, శీతలమైన,చల్లని. 2) frigid, అతిశీతలమైన. 3) feeling no warmth, చలిగల. 4) indifferent, నిరుత్సాహమైన. –*n.* 5) low temperature, శీతలం. 6) frigidity, అతిశీతలం. 7) chillness, చలి. 8) catarrh, జలుబు, పడిసెం.

**cold'blood'ed, (కోల్డ్ బ్లడెడ్)** *a.* 1) having cold blood, చల్లని నెత్తురుగల. 2) deliberately cruel, showing a total lack of kindness, క్రూరమైన.

**cold'ly, (కోల్డ్‌లీ)** *adv.* 1) without warmth, చల్లగా. 2) calmly, శాంతంగా. 3) unkindly, నిర్దయగా. 4) indifferently, నిర్లక్ష్యంగా. 5) without emotion, effection, friendliness or sympathy, ఆవేశం, ప్రేమ, స్నేహం, దయలేకుండ

**cold'ness, (కోల్డ్‌నెస్)** *n.* 1) frigidity, చల్లదనం, శీతలం. 2) sensation of chillness, చలి. 3) indifference, ఉదాసీనత.

**cole colewort, (కోల్ కోల్‌వర్ట్)** *n.* ఒక తరహా తోటకూర.

**colep'tera, (కొలెప్టెరా)** *n. pl.* coleap'teral, coleop'terous, పేడజాతి పురుగులు, *as.* పేడ పురుగు సం.

**col'ic, (కలిక్)** *n.* stomach ache, belly-ache, కడుపునొప్పి.

**col'lab'orate, ★ (కొల్యాబొరేట్)** *vi.* to work with another person or group in order to achieve something, సహాయంగ పనిచేయు, సహాయపడు, తోడుపడు.

**col'lab'o-ra'tor, (కొల్యాబొరేటర్)** *n.* somebody working with one or more other people to achieve something, సహాయంగా పనిచేయువాడు.

**col-lapse', ★★ (కొలాప్స్)** *vi.* 1) shrink together, ముడుగు, ముకుళించు, అంటుకొనిపోవు. 2) to fail or come to an end suddenly, భంగమైపోవు. –*n.* 3) shrinking, ముడుచుకొనిపోవుట, 4) failure, అంటుకొనిపోవుట, భంగం. 5) to fall down suddenly, పడిపోవు.

**col-laps-ed, (కొలాప్స్‌డ్)** *a.* shrink, have the side parts all in together, fail, ముడిగిన, ముకుళించిన, అంటుకునిపోయిన, ఎండిపోయిన.

**col'lar, ★★ (కాలర్)** *n.* 1) necklace, మెడకు వేసికొను భూషణం. 2) the band of a garment which passes around the neck, చొక్కా యొక్క మెడ కప్పు గుడ్డ.




**col'lar-bone, (కాలర్ బోన్)** **Clavicle,** the bones that are on both sides of neck.

**col-late, (కాలెయిట్)** *vt.* compare, property or goods used as rats, సరిచూచు, సంప్రతించు.

**col-lat'eral, (కాలేటరల్)** *a.* 1) at the side, running side by side in parallel or corresponding in some way, ప్రక్కనుండి కలిగెడు, ప్రక్కవైపు నందలి. 2) descending from the same ancestor, ముఖ్యాంశములో చేరిన, సంబంధం మాత్రం కలిగియున్న, దాయాదులైన, 3) additional, అదనపు.

**col-la'tion, (కాలేషన్)** *n.*1) comparison with another copy, సంప్రతించుట. 2) light repost, ఫలహారం, భక్ష్యం.

**col-league,** ★★ **(కలీగ్)** *n.* fellow-officer, a person somebody works with, సహోద్యోగి.

**col-lect',** ★★ **(కలెక్ట్)** *vt.* 1) gather, కూడదీయు, చేర్చు, ప్రోగుచేయు. 2) assemble, (మనుష్యులను) చేర్చు. 3) demand and receive, (సొమ్ము) జమచేయు, వసూలుచేయు. —*vi.* 4) accumulate, కూడు, చేరు, ప్రోగగు. 5) assemble, (మనుష్యులు) చేరు. –(Col.–), *n.* a short formal prayer that can vary according to the day, సంక్షేపమైన ప్రార్థన.

**✦ 'సేకరించడం' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

1. *collect* : to bring something together from different places or persons over a period of time, ఒక వస్తువును వివిధ ప్రదేశాలు, వ్యక్తుల నుంచి కొంతకాలంగా సేకరించడం.
2. *gather* : to collect things that been spread around, చుట్టూ పడివున్న వస్తువులను ఒక చోటుకి చేర్చడం.
3. *assemble* : to collect people or things as a group, మనుష్యులను లేదా వస్తువులను సమూహంగా చేర్చడం.
4. *accumulate* : to gradually collect something over a period of time, ఒక వస్తువును కొంతకాలంగా సేకరించడం.
5. *amass* : to colect something in large quantities, ఒక వస్తువును పెద్ద మొత్తంలో సేకరించడం.
6. *stock* : to collect something to use it later, ఒక వస్తువును సేకరించి, నిల్వ చేసుకోవడం.
7. *heard* : to collect large amounts of money, food etc., డబ్బు లేదా వస్తువులను రహస్యంగా సేకరించి, దాచిపెట్టడం.
8. *unite* : to collect people in order to do something, ఒక పని చేయడానికి సమైక్యమవడం.

**col-lect-ed,** **(కలెక్టిడ్)** *a.* 1) gathered together, కూడబెట్టబడిన. 2) money collected, వసూలు చేయబడిన. 3) composed, calm and in control of self, నెమ్మదియైన, చెదరిన మనసును కూడదీసికొనిన.

**collect'ednes,** **(కలెక్టిడ్‌నెస్)** *n.* calmness and composure, నెమ్మదితనం, మనస్థైర్యం.

**col-lection,** ★★★ **(కలెక్షన్)** *n.* 1) gathering, కూర్చుట, చేర్చుట. 2) coming together, కూడిక, చేరిక. 3) gathering, assembly, group, గుంపు, సముదాయం. 4) accumulation, సంగ్రహం. 5) receiving payment, జమచేయుట. 6) receipts.

**col-lect'ive,** ★★ **(కలెక్టివ్)** *a.* 1) made or shared by everyone in a group, ఏకముగాకూడిన, ఏకమైన. C. noun = a noun that refers to a group of people or things considered as a single unit, సముదాయ నామవాచకం.

**col-lecti'vely,** ★ **(కలెక్టివ్‌లీ)** *adv.* unitedly, in the aggregate, గుంపుగా, ఒకటిగా, ఏకంగా.

**col'lect'or,** ★★ **(కలెక్టర్)** *n.* 1) someone who collects objects of a particular type for their interests, ప్రోగుచేయువాడు. 2) an officer who collects taxes, etc., పన్నులు మొదలైనవి జమచేయు ఉద్యోగస్థుడు, 3) something in which things are collected intentionally either useful or unwanted, వస్తువులు ప్రోగు చేయు పెద్ద పాత్ర.

**col-lect'orate,** **(కలెక్టరేట్)** *n.* the district over which a Collector presides, జిల్లా.

**collect'orship',** **(కలెక్టర్‌షిప్)** *n.* the office of the district collector or the duration of a district collector, కలెక్టరు హోదా.

**col'lege,** ★★★ **(కాలిజ్)** *n.* an institution of higher or further education, especially one offering courses in specialised or practical subjects, శాస్త్రపాఠశాల, కళాశాల.

**col'le'gian,** **(కలీజియన్)** *n.* a college undergraduate, కళాశాలలో చదువుకొనువాడు, విద్యార్థి.

**col-legiate,** **(కలిజియేట్)** *a.* involving, belonging to, appropriate to or being a college including its students and their pursuits, శాస్త్రపాఠశాల సం, కళాశాల సం.

**col'let,** **(కాలెట్)** *n.* a band or claw that holds a gem stone, ఉంగరంలో రత్నమును ఉంచెడు భాగం.

**col'lide,** **(కొలైడ్)** *vi.* dash against each other, to hit a person or object moving towards a person or object somebody who is moving towards, తాకుకొను, ఒక దానిపైనొకటి కొట్టుకొను.

**col'lier,** **(కాలియర్)** *n.* one engaged in digging or dealing in coal, a coal miner, బొగ్గులు త్రవ్వువాడు, లేక అమ్మువాడు.

**col'liery,** **(కాలియరీ)** *n.* coalmine and the buildings associated with it, బొగ్గుగని.

**coll'i-gation,** **(కాలిగేషన్)** *n.* binding, together, కట్టుట, సంధానం.

**col'limate,** **(కొలిమేట్)** *vt.* గురిచూచు.

**collinear,** **(కొలినియర్)** *a.* సమరేఖాస్థితమైన, ఒకటే రేఖపై ఉండు.

**col-lin'gual,** **(కొలింగల్)** *a.* ఒక భాష సం.

**col-li'sion,** ★ **(కొలిజన్)** *n.* clashing, encounter, the action of two moving vehicles, ships, aircraft or other objects hitting each other, ఒకటిపై నొకటి కొట్టుకొనుట, తాకుడు.

**col'lo-cate, (కాలకెయిట్)** *vt.* 1) to occur frequently with another word, కూర్చు. 2) to arrange something so that it is next to or close to something else, చేర్చిపెట్టు. 3) word that is frequently or typically used with another word, ఇంకొక పదంతో కలసి వచ్చు పదం.

**col'lo-cation, (కాలకేషన్)** *n.* 1) arrangement, ఒకచోట ఉంచుట, లేక ఉండుట. 2) the association between two words that are typically or frequently used together, రెండు కలిసివచ్చుట.

**col'loid, (కొలాయిడ్)** *a & n.* బంకగా ఉన్న పదార్థం, జిగట వస్తువు, ప్రతిస్ఫటిక.

**collop, (కొలాప్)** *n.* a piece of flesh, చిన్న మాంసపుముక్క.

**col-lo'quial,** ★ **(కలోక్వియల్)** *a.* conversational, informal, సామాన్య సంభాషణలో వాడుకొనెడు, గ్రామ్యమైన, వ్యావహారికమైన.

**col-lo'quism, (కలోక్విజ్మ్)** *n.* an informal word or phrase that is more usual in conversation than informed speech or writing, సామాన్యంగా సంభాషణంలో వాడుకొనునది.

**col-lo'quist, (కలోక్విస్ట్)** *n.* a person who uses the language of the common people, గ్రామ్యభాష వాడు వ్యక్తి.

**col-loquy', (కలోక్వి)** *n.* an informal conversation or discussion, సంభాషణ, సంవాదం.

**col-lu'de, (కల్యూడ్)** *vi.* conspire, to cooperate with somebody secretly in order to do something illegal or undesirable, కుట్రచేయు, మంత్రాంగంచేయు.

**col-lu'sion, (కల్యూజన్)** *n.* secret agreement, secret cooperation between people inorder to do something illegal or undesirable, కుట్ర, మంత్రాంగం.

**col-lu'sive, co-llu'sory, (కల్యూజివ్, కల్యూజరి)** *a.* secretly arranged or secretly cooperating, కుట్రయైన, మంత్రాంగంతో కూడిన.

**collu'sively, (కల్యూజివ్లీ)** *adv.* in a secret or cooperating manner, కుట్రగా.

**col-lyrium, (కొలీరియమ్)** *n.* an ointment like substance applied to eyes, కాటుక, అంజనం.

**col'ocynth, (కాలీసిన్థ్)** *n.* vine with bitter fruit, వెఱ్ఱిపుచ్చ, చిట్టిపాపర.

**co'lon,** ★ **(కోలన్)** *n.* 1) punctuation mark used to divide distinct but related elements, చదువునపుడు నిలుపుటకు వేసెదు (;) ఇట్టి గురుతు. 2) a mark after a vowel in a system of phonetic writing that shows that the vowel is lengthened, లిపి ప్రకారం వ్రాతను సూచించు ఒక గుర్తు.

**colo'nel,** ★ **(కర్నల్)** *n.* a military officer of certain rank, సేనాధిపతి.

**co-lo'nial, (కలోనియల్)** *a.* fr. Colony of or related to a colony.

**col'onist, (కాలనిస్ట్)** *n.* a settler, somebody who goes to live in a new colony or is among the founders of that colony, దూరప్రదేశమున క్రొత్తగా నివాసం ఏర్పరచి కొనినవాడు.

**col'oni-za'tion, (కాలనైజేషన్)** *n.* fr. of Colonize, to go and live in a colony or other civilized setting established in a foreign place.

**col'onize, (కాలనైజ్)** *vt.* emigrate to & setlle in, to establish a colony in another country or place, అన్యదేశమున క్రొత్తగా నివాసములను ఏర్పఱచుకొని ఆక్రమించు.

**col'on-nade, (కాలనేయిడ్)** *n.* series of columns, a row of columns, స్తంభముల వరుస.

**col'ony,** ★★ **(కాలనీ)** *n.* 1) a settlement made by emigrants, క్రొత్తగా అన్యదేశమునందు ఏర్పఱచుకొనిన గ్రామం. 2) a country or area that is ruled by others, క్రొత్తగా విదేశములలో ఏర్పరచుకొన్న వలస.

**col'ophon, (కోలోఫన్)** *n.* the particulars of the poet and other information given at the end of a book, ఆశ్వాసాంత గద్య.

**col'or, (కలర్)** (colour), *n.* 1) hue, వర్ణం, రంగు. (usually in the *pl.*) 2) paint, చాయ. 3) flag, టెక్కెం, జండా. 4) excuse. –*vt.* 5) dye, paint, రంగువేయు, చాయఅద్దు. –*vi.* 6) blush, సిగ్గువలన ముఖమెఱ్ఱబారు.

**col'orable, (కలరబుల్)** *a.* appears to be justified, చూపునకు న్యాయంగానున్న, న్యాయంగా నున్న.

**col'ored, (కలర్డ్)** *a.* dyed, painted, రంగువేయబడిన, నానావర్ణమైన.

**col'orist, (కలరిస్ట్)** *n.* a person who paints or who dyes, రంగులువేయువాడు.

**col'orless, (కలర్‌లెస్)** *a.* 1) without color, రంగులేని. 2) not having any colour, ఏ రంగును లేని.

**co-los-sal, (కలోజల్)** *a.* gigantic, unusually or impressively large, బ్రహ్మాండమైన, చాలా పెద్దదైన.

**colosseum, (కలోసియమ్)** *n.* a large amphitheater in Rome, completed in A.D. 80. Parts of it are still standing. Also, Coliseum, ప్రాచీన రోమ్‌లోని పెద్ద క్రీడా ప్రదర్శనశాల.

**co-los-sus, (కలోసస్)** *n.* a gigantic statue, a statue that is several times bigger than life size, బ్రహ్మాండమైన విగ్రహం.

**colour, ★★★ (కలర్)** *n.* = colour, property causing visual sensation. *adj.* colourful, *adv.* colourfully, రంగు, వర్ణం.

**col'ourific, (కలరిఫిక్)** *n.* the appearance or pattern of colour of an object, ఒక వస్తువుకు సం. రంగు.

**col'ouration, (కలరేషన్)** *n.* the act of giving colour to something, రంగులు వేయుట.

**col'ouring, ★ (కలరింగ్)** *n.* to paint some colour to something, రంగువేయుట.

**col'por'ter, col'por'teur, (కల్‌పోర్టర్, కల్‌పోర్ట్యూర్)** *n.* one who goes about selling religious tracts, వీధివీధికి తెచ్చి మత గ్రంథములను అమ్మువాడు.

**col'poscopy, (కాల్పాస్కపి)** *n* : examination of the vagina and the neck of the womb, **colposcope -** *n* (instrument used for colposcopy), యోనిని, గర్భసంచి ద్వారమును పరీక్ష చేయుట.

**colt, (కోల్ట్)** *n.* 1) the young uncastrated mule or horse etc., గుఱ్ఱం మొదలగు జంతుజాతికి చెందిన దూడ. 2) an inexperiental youth especially in sports and games, అనుభవ శూన్యుడైన యువకుడు. -*vt.* 3) to cheat, మోసగించు.

**col'ter, (కోల్టర్)** *n.* the nest of a pigeon, పావురముల గూడు.

**colt'ish, (కొల్టిష్)** *a.* 1) moving with a lot of energy but in an awakened way, తుంటరి అయిన. 2) frisky, త్రుళ్ళిపడెడు. 3) like a colt, గుఱ్ఱపు పిల్లవంటి.

**colt's-foot, (కోల్ట్స్‌ఫుట్)** *n.* a composite plant with a shaggy stalk and large soft leaves, కాసమర్దం, కాసఘ్నియను మూలిక.

**col'umbaray, (కొలంబారే)** *n.* 1) a niche for pigeons, a dove cot, పావురముల గూడు. 2) a recess in a wall to receive the end of a rafter, దూలములను ఉంచుటకు గోడలో ఏర్పాటు చేసిన గూడు.

**col'umbine, (కొలంబైన్)** *a.* 1) like a pigeon, పావురంవంటి. 2) having the colour of pigeons, పావురపు రంగుగల. *n.* 3) any plant of the renunculaceous genus with coloured sepals and spurred petals giving the appearance of a bunch of pigeons, ఒక విధమైనచెట్టు.

**col'umn, (కాలమ్)** *n.* 1) pillar, స్తంభం. 2) a set of lines in writing arranged one under another, వరుస, దొంతి.

**co-lum'nal, (కాలమ్‌నల్)** *a.* 1) in the shape of a column, స్తంభాకారమైన. -*n.* 2) an upright cylinder used as support or adornment, అలంకరణ కోసం ఉంచిన స్తంభాకార పాత్ర. 3) any upright body or mess like a column, స్తంభంవంటి ఆకారంకలది. 4) a body of troops forming a long, narrow procession, ఉత్సవంలో పాల్గొనే సైనికుల వరుసల దళం.

**co-lum'nar, (కాలమ్‌నర్)** *a.* like a column, స్తంభాకారమైన.

**co-lure', (కల్యూర్)** *n.* either of the two great circles on the celestial spheres that intersect at the celestial poles, (జ్యోతి) క్రాంతిపాతం, విషుమండలం, మేషాయనమండలం, అయనాంశ వృత్తం.

**co'ma, (కోమా)** *n.* a luminous cloud of gas and dust surrounding the head of a comet, ధూమకేతువు యొక్క చుట్టునుండు భాగం. insensibility, stupor, prolonged state of deep unconsciousness, మూర్ఛ, అపస్మారక స్థితి.

**comate, (కొమేట్)** *n.* 1) a companion, స్నేహితుడు. 2) a mate, చెలికాడు.

**co'ma'tose', (కొమటోజ్)** *a.* 1) in a coma, స్మృతి తప్పిన, 2) in a tired or drunken state, అతిగా నిద్రలో ఉన్న. 3) affected with coma, స్పృహలేని. 4) extremely drowsy or sleeping heavily, అతిగా నిద్రలో ఉన్న.

**comb, ★ (కోమ్)** *n.* 1) instrument with a row of long teeth used to make hair tidy, దువ్వెన, పన్నె, కోడికొండె లేక జుట్టు. 2) a honey comb, తేనెపట్టు. -*vt.* 3) to tidy hair or fur with a comb, దువ్వు.

**com'bat, ★ (కంబ్యాట్)** *vi.* 1) to content or struggle, పోరాడు 2) to fight, contend, . జగడమాడు, పోట్లాడు. –*vt.* 3) to fight against, ఎదిరించు. 4) to resist, అడ్డగించు. 5) to oppose, నిరోధించు. –*n.* 6) fight, పోరు, పోట్లాట. 7) contest, జగడం యుద్ధం. Single c. = duel. ద్వంద్వ యుద్ధం, ఇద్దరి పోట్లాట.

**com-batant, (కంబ్యాటెంట్)** *n.* 1) fighter, జగడమాడువాడు. 2) fighter, warrior, పోట్లాడువాడు. 3) duelist, ద్వంద్వయుద్ధం చేయువాడు. -*a.* 4) having the nature of fighting or arguing, పోట్లాడెడు స్వభావంగల.

**com'bative, (కంబ్యాటివ్)** *v.* disposed to combat, జగడమందిచ్చగల.

**combat team, (కంబ్యాట్ టీమ్)** *n.* a force composed of two or more units of different military branches acting together in battle, యుద్ధంలో పాల్గొను దళం.

**combat zone, (కంబ్యాట్ జోన్)** *n.* any area where combat takes place or is expected, యుద్ధ ప్రాంతం.

**combe, (కాంబె)** *n.* 1) a deep hollow surrounded on three sides by hills, కొండ పార్శ్వపు కనుమ, 2) narrow valley, తీరం నుండి లోపలికి పోయే చిన్న లోయ. Also, comb, coom, coomb.

**comb honey,** **(కోమ్‌హానీ)** *n.* 1) honey in the comb, or still containing portions of comb, పుట్టతేనె, పుట్టుతేనె. 2) unstrained honey, పట్టులో నుంచి పిండని తేనె.

**combinability,** **(కాంబినబిలిటీ)** *n.* the fact or condition of being combinable, కలిపివేయదగిన గుణం.

**com'bi-na'tion,** ★★★ **(కాంబినేషన్)** *n.* 1) the act of mixing different things, joining, కలుపుట, చేర్చుట. 2) union, కలిసిపోవుట. 3) alliance, కూడిక. 4) union, alliance, an association between groups or individuals to accomplish something, మేళనం.

**combinatorial analysis,** **(కాంబినటోరియల్ యానాలిసిస్)** *n.* the branch of higher mathematics which deals with analysis by means of combinations, permutations, etc., సంకలన, ప్రసార విశ్లేషణం, అనుగణిత విభాగం.

**com-bine',** ★★★ **(కంబైన్)** *vt.* 1) unite, join, mix together, చేర్చు, కలుపు. -*vi.* 2) unite, కూడు, చేరు, కలిసికొను.

**com-bined,** ★ **(కంబ్పైన్డ్)** *a.* 1) united, associated, కూడిన, కలిసిన, ఏకమైన. *n.* 2) asking event involving competition in down hill and slalom runs, ఒక విధమైన పర్వతక్రీడ.

**com-bin'edly,** **(కంబైన్డ్‌లీ)** *adv.* unitedly, కూడి, కలిసి, ఒకటిగా.

**combings,** **(కోమింగ్స్)** *n. pl.* a small loose pieces of hair wool or other fibre that are collected during coombing, వెంట్రుకల యొక్క చిక్కు.

**combing jacket,** **(కోమింగ్ జాకెట్)** *n.* a loose jacket worn while dressing the hair, క్షవరం చేయించుకొనేటప్పుడు వేసుకొనే వదులు చొక్కా.

**combing wool,** **(కోమింగ్ ఊల్)** *n.* wool fibers over two inches long, రెండు అంగుళాలకు పైగా ఉండే ఉన్ని దారాలు.

**combining form,** **(కంబైనింగ్ ఫామ్)** *n.* a form of a word used for combining with other words or other combining forms to make new words. Ex. Psycho- + analysis = psychoanalysis, సమాన రూపములు.

**combust,** **(కంబస్ట్)** *vt.* 1) to burn up, కాల్చు. 2) set ablaze, నిప్పుపెట్టు. -*vi.* 3) to burn up, కాల్చివేయు. 4) flame out; blaze forth, అగ్ని దగ్ధం చేయు, -*a.* (Astrology.) so near the sun as to be obscured by it, కనుపించనంతగా సూర్యునికి దగ్గరగా వచ్చిన.

**com-b-us'tibil'ity,** **(కంబస్టిబిలిటీ)** *n.* 1) aptness to catch fire, కాలెడు గుణం, 2) capacity to catch fire and burn, మండే శక్తి.

**com-bus'tible,** **(కంబస్టిబుల్)** *a.*1) capable of taking fire, inflammable, కాలునట్టి, నిప్పంటు కొనెడు. *n.* 2) any substance that will burn, able to catch fire and burn, నిప్పంటుకొని కాలదగిన వస్తువు.

**com-bus'tion,** **(కంబషన్)** *n.* 1) burning, కాలుట, మండుట, 2) the buring of fuel in an engine to provide power, చాలిత వాహనములలో ఇంధనం మండుట.

**come,** ★ **(కమ్)** *vi.* (*opp.* to go)1) arrive, వచ్చు, చేరు, ప్రవేశించు. 2) happen, సంభవించు,కలుగు. 3) become, అగు. C.off = తప్పించుకొను. C. out = C. to light, బయలుపడు. C. about = సంభవించు. C. to one's self = తెలివికివచ్చు. C. to pass = సంభవించు.

**co-me-dian,** **(కమీడియన్)** *n.* 1) a humorous entertainer, comic actor, సంతోషనాటకములు వేయు నటుడు. 2) an amusing person a female entertainer who tells jokes; హాస్యనటి, comic actress, హాస్యగాడు, వినోదపరచువాడు.

**com'edien'ne,** **(కమీడియని)** *n.* a writress who writes comedy, సంతోషనాటకములు చేయు కవయిత్రి.

**comedist,** **(కమెడిస్ట్)** *n.* a writer of comedies, సంతోషాంత నాటక రచయిత.

**comedo,** **(కమెడో)** *n, pl.* -dones, -dos. (Medicine.) a blackhead, నల్లని పుట్టుమచ్చ.

**comedown,** **(కమ్ డౌన్)** *n.* (Informal.) a loss of position, rank, or money which is unexpected, తగ్గుట, హీనమగుట.

**com'edy,** **(కామెడీ)** *n.* play or drama in which the termination is happy, సంతోషకరమైన నాటకం.

**comedy drama,** *n.* |**(కామెడీ డ్రామా)** a dramatic play containing an element of comedy and usually having a happy ending, సుఖాంత నాటకం.

**comedy of manners,** **(కామెడీ ఆఫ్ మేనర్స్)** *n.* comedy marked by wit and social satire, సామాజిక వ్యంగ్యం, హాస్యంగల సుఖాంత నాటకం.

**come-hither,** **(కమ్‌హిదర్)** *n.* 1) an inviting or persuasive call to a child or animal, జంతువు లేక బిడ్డను రమ్మని పిలచేమాట. 2) (Informal.) an alluring invitation; enticement. -*a.* (Informal.) inviting; alluring, ఆకర్షించే పిలుపు.

**come-lately,** **(కమ్‌లేట్లీ)** *a.* lately or newly arrived; Johnny-come-lately, అప్పుడే వచ్చిన.

**come'liness,** **(కమ్‌లీనెస్)** *n.* 1) handsomeness, అందం, చక్కదనం, 2) physically attractiveness, చూపులకు కనపడు అందం.

**come'ly,** **(కమ్‌లీ)** *a.* handsome, physically attractive, beautiful, సొగసైన, అందమైన, చక్కని.

**come-on,** **(కమ్‌ఆన్)** *n.* something offered to attract or allure; enticement; inducement, ఆకర్షించటానికి ఇవ్వజూపినది.

**come-outer,** **(కమ్ అవుటర్)** *n.* (U.S.) a person who separates himself from an established organization; a social or political reformer, బయటకు వచ్చినవాడు.

**comer,** **(కమర్)** *n.* 1) a person who comes. (Syn) visitor, వచ్చువాడు, 2) arrival, సందర్శకుడు. 3) a person who has recently come, రాక. 4) (Informal.) a person who seems likely to succeed or shows promise, గెలువగలిగినట్లు కనబడినవాడు.

**co-mes'tibles,** **(కమెస్టిబుల్స్)** *n. pl.* something edible usually a cooked food, తినుబండారములు, భక్ష్యములు.

**com'et,** **(కామెట్)** *n.* a celestial body that is composed of a mass of ice and dust and has a long luminous tail, తోకచుక్క, ధూమకేతువు.

**comet seeker or finder,** **(కామెట్ సీకర్ / ఫైన్డర్)** a telescope of low power but with a wide field, used in searching for comets, తోక చుక్కల అన్వేషక దూరదర్శిని.

**com'fit,** **(కమ్ఫిట్)** *n.* a sweet, మిఠాయి, భక్ష్యం, ఉస్తెకాయలంతేసి బూరె(సుకియ)లు.

**com'fort,** ★★ **(కంఫర్ట్)** *vi.* 1) console, ఓదార్చు, ఊరడించు. 2) treat kindly, ఆదరించు, సుఖం కలుగజేయు. -*n.* 3) freedom from pain etc., సుఖం. 4) something providing relief, consolation, solace, ఓదార్పు, శమనం. 5) state of being comfortable, సౌఖ్యం, సుఖం.

*synonyms :* cheer, help, satisfaction
*antonyms :* distress, torment

**com'fortable,** ★★★**(కమ్ఫర్టబుల్)** *a.* 1) affording comfort or ease, సుఖమైన, సౌఖ్యమైన. 2) having comforts, happy, సుఖంగానున్న.

**comfortably,** **(కమ్ఫర్టబ్లీ)** *adv.* happily, with a feeling of comfort or ease, సుఖంగా.

**co'mforter,** **(కమ్ఫర్టర్)** *n.* somebody who relieves other people's grief or anxieties, ఓదార్చువాడు, సుఖపెట్టువాడు.

**com'fortless,** **(కమ్ఫర్ట్లెస్)** *a.* affording no comfort, సుఖంలేని, సంతోషం లేని.

**com'frey,** **(కమ్ఫ్రి)** *n.* a foraginaceous plant of the genus, symphytum having hairy leaves used in herbal medicine, ఒకజాతి చెట్టు.

**com'ic, com'ical,** ★ **(కామిక్, కామికల్)** *a.* so amusing that it induces smiles or laughter, హాస్యకరమైన, నవ్వును పుట్టించెడు.

*synonyms :* farcical, jocular, witty
*antonyms :* serious, tragic

**comically,** **(కామికలీ)** *adv.* 1) so amusing that it induces smiles or laughter, నవ్వు పుట్టించునట్లుగా. 2) in a way that it creates laugh and amuse, హాస్యకరంగా, వికారంగా.

**comic book,** **(కామిక్ బుక్)** *n.* a magazine of comic strips, హాస్య ప్రసంగాలు ఉండే పత్రిక.

**comic opera,** **(కామిక్ ఒపేరా)** *n.*an amusing light opera having some spoken dialogue, కొన్ని సంభాషణలతో కూడిన ఆసక్తిదాకయ నృత్య ప్రధాన వ్యావహారిక భాషగల సంగీత రూపకం.

**comic strip,** **(కామిక్ స్ట్రిప్)** *n.* a group of drawings, sometimes funny, often presenting an adventure or a series of happenings, సాహస కృత్యాలు లేక వరుస సంఘటన హాస్య రూపకము.

**com'in'g,** ★★ **(కమింగ్)** *n.* 1) the arrival of a person or an event , approach, arrival, happening soon, about to happen or start, రాక, వచ్చుట, ఆగమనం. –*a.* 2) approaching, future, the next, రాబోవు.

**coming-in,** **(కమింగ్ ఇన్)** *n*, *pl.* comings-in. 1) entrance, ప్రవేశం. 2) introduction, పరిచయం.

**comingle,** **(కమీంగిల్)** *vt.*, & *vi.*, -gled, -gling. 1) commingle, కలియు. 2) mingle together, కలిసిపోవు.

**coming-out party,** **(కమింగ్ ఔట్ పార్టీ)** a formal party or reception celebrating the introduction of a young woman into the established polite society of a given city or region; debut, ఒక సమావేశం.

**com'ity,** **(కామిటి)** *n.* 1) civility, courtesy, మర్యాద, సౌజన్యత. C. of Nations, the mutual recognition among nations of one another's laws, customs and institutions, అంతర్జాతీయాచారములు.

**comitragedy,** **(కామిట్రాజిడి)** *n. pl.* -dies. a tragedy containing an element of comedy, సుఖాంత భావాలు కలిగి దుఃఖాంతంగా అగు.

**comma,** ★ **(కామా)** *n.* a punctuation mark that represents a slight pause in a sentence or is used to separate words and figures in a list, చదువుటలో కొంచెం నిలుపవలసిన చోట వేయు (,) ఇట్టి గురుతు.

**comma bacillus,** **(కామాబాసిలస్)** *n.* the comma-shaped bacterium that causes Asiatic cholera, ఆసియా ఖండపు కలరా వ్యాపింపచేసే సూక్ష్మాంగజీవి.

**comma fault,** **(కామాఫాల్ట్)** *n.*(Grammar.) a comma between related main clauses not connected by a coordinate conjunction; comma splice. (E.g:) We were early, hence we waited outside, కామాను లేక లఘు విరామాన్ని ఉంచక పోయిన తప్పు.

**com-mand,** ★★★ **(కమ్యాండ్)** *vt.* 1) order; ఆజ్ఞాపించు, విధించు, 2) lead, నాయకుడుగా నుండు. 2) have at one's disposal, స్వాధీనంలో కలిగి యుండు. 3) produce, as, money c-s comfort, కలుగుజేయు, తెచ్చు. అగపడునట్లు చేయు. —*n.* 4) order, injunction, ఆజ్ఞ, ఉత్తరువు, 5) authority, leadership, పై అధికారం. 6) control, disposal, స్వాధీనం, వశం. 7) group of officers who control part of an army, అధికారం వహించు, అధికారుల సమూహం.

**com'-man'dant',** **(కమాన్‌డ్యాంట్)** *n.* commander, అధిపతి, సేనాధిపతి.

**com-mandeer,** **(కమ్యాండియర్)** *vt.* 1) an officer in command of a military establishment, సైనికదళంలో కొంత భాగానికి అధిపతి, 2) to force somebody to serve in the armed forces, బలవంతంగా యుద్ధంలో సేవచేయించు.

**com'mand'er,** **(కమాండర్)** *n.* leader, chief, an officer in command of a military unit, సేనానాయకుడు, అధికారి.

**com-mand'ing,** ★★ **(కమాండింగ్)** *a.* bringing within sight a wide view of regions, అధికారం చేయుచున్న, గంభీరమైన, dignified; విస్తారప్రదేశం, దృష్టికి తేగల.

**com-mand'ment,** **(కమాండ్‌మెంట్)** *n.* 1) command, injunction, order, mandate, ఆజ్ఞ, విధి, ఉత్తరువు. 2) a command from God especially one of the ten commandments, భగవంతుని ఆజ్ఞ.

**commeilfaut',** **(కమీల్‌ఫో)** *a.* 1) honest, సువినీతుడైన. 2) honest, tradition loving, సదాచారపరుడైన.

**com'mem'orable,** **(కమెమరబుల్)** *a.* that which can be remembered as honour, జ్ఞాపకముంచుకొని కొనియాడదగిన.

**com-mem'orate,** ★ **(కమెమొరేట్)** *vt.* 1) to honour the memory of somebody or something in a ceremony, జ్ఞాపకార్థం ఉత్సవములు మొదలగునవి చేయు. 2) celebrate with honour and solemnity, కొనియాడు.

**com-mem'o-ra'tion,** **(కమెమొరేషన్)** *n.* 1) a ceremony or religious service to commemorate a person or event, జ్ఞాపకార్థం ఉత్సవం చేయుట, 2) honouring the memory of some person or event, స్తుతి, కొనియాడుట.

**com-mem'orative,** **(కమెమొరేటివ్)** *a.* honouring the memory of a person or an event, జ్ఞాపకార్థమైన.

**commence',** ★★ **(కమెన్స్)** *vt.* 1) to begin happening or to begin something, ఆరంభించు, జరుగు మొదలుపెట్టు, –*vi.* 2) begin, ఆరంభమగు, మొదలుకొను.

**com-mence'ment,** **(కమెన్స్‌మెంట్)** *n.* 1) the beginning of something, ఆరంభం, మొదలు. 2) a ceremony during which degree and diplomas are conferred in US in schools and colleges, అమెరికాలో జరుగునట్టి ప్రధాన ఉత్సవం.

**com-me'nd,** **(కమెండ్)** *vt.* 1) praise, మెచ్చుకొను, పొగడు. 2) to praise somebody or something in a formal way, recommend, to entrust something by somebody, దయతో ఆదరించుమని అప్పగించు.

***synonyms :*** applaud, entrust, praise
***antonyms :*** criticize, blame.

**com-mend'able,** **(కమెండబుల్)** *a.*praiseworthy, మెచ్చదగిన, శ్లాఘ్యమైన.

**com-men-dation,** **(కమెండేషన్)** *n.* 1) praise of somebody's abilities, స్తుతి, మెచ్చుట. 2) an award or citation, given to somebody in recognition of an outstanding achievement, ఒక ఘన కార్యమునకు మెచ్చి గౌరవించుట.

**com-mend'atory,** **(కమెండేటరీ)** *a.* expressing praise, స్తుతించునట్టి.

**commensual,** **(కమెన్సు ్యఅల్)** *a. & n.* a relationship between organisms of two different spices in which one derives food or other benefits from the association while the other remains unharmed and uneffected, ఒక కంచంలోనే భుజించు, పరాన్నభుక్తు, బదలిక.

**com'men'surable, com-men'surate,** **(కమెన్సరబుల్, కమెన్సురేట్)** *a.* 1) equal interms of something else, తగిన. 2) adapted, related by virtue of sharing the same system of measurement, అనురూపమైన.

***synonyms :*** appropriate, proportionate
***antonyms :*** inappropriate, disproportionate

**com-mensuration',** **(కమెన్సురేషన్)** *n.* equal in size or extent for different things, అపవర్తించుట.

**com'ment,** **(కమెంట్)** *vi.* 1) annotate, వ్యాఖ్యానంచేయు. –*n.* 2) annotation, criticism, a remark that states a fact or expresses an opinion, వ్యాఖ్యానం.

**com'mentary,** ★ **(మెంటరీ)** *n.* 1) exposition, a series of notes explaining or interpreting a written text, వ్యాఖ్యానం, టీక. 2) a spoken description of an event as it happens, especially of a sporting event being broadcast on radio or television, ప్రత్యక్ష వ్యాఖ్యానం. 3) an example illustrating a situation, సందర్భ వివరణ. an essay or book that explains a text, commentaries (n.pl), వివరణ వ్యాసం. 4) a record of events, usually written by somebody who participated in them, స్వవ్యాఖ్యానాలు.

**com'men'tator, com'ment'er,★★ (కమెంటర్, )** *n.* 1) annotator, a person who wrote notes to a text, వ్యాఖ్యానకర్త, టీక వ్రాసినవాడు, 2) a broadcaster for radio or television who describes events especially sporting events as they happen, ప్రత్యక్ష వ్యాఖ్యానకర్త.

**com'merce, ★★ (కామర్స్)** *n.*trade, the large scale selling and buying of goods and services, వర్తకం.

> **NOTE :** *Trade* and *commerce* are used as supplementary and complementary. *Trade* refers to transaction of goods. Commerce includes transaction of money, transport and other activities.

**com-mer'cial, ★★★ (కమర్షియల్)** *a.* mercantile, relating to the buying and selling of goods and services, వర్తక సంబంధమైన.

**commercial agency, (కమర్షియల్ ఏజెన్సీ)** *n.* a concern which investigates, for the benefit of its subscribers, వ్యాపార ప్రతినిధి సంస్థ.

**commercial art, (కమర్షియల్ ఆర్ట్)** *n.* art used in business, especially for advertising. Commercial art includes designing, drawing, photography and other art work, వ్యాపారకళ లేక నైపుణ్యం.

**commercial attache, (కమర్షియల్ అట్యాచ్)** *n.* an officer attached to an embassy or legation as the business and trade representative of his country, ఒక దేశపు రాయబార కేంద్రానికి అనుబంధంగా ఉండే వ్యాపార ప్రతినిధి.

**commercial bank, (కమర్షియల్ బ్యాంక్)** *n.* a bank that renders all or most banking services, as distinguished from savings banks and other specialized banks, వ్యాపార బ్యాంకు.

**com'mercial college, (కమర్షియల్ కాలేజీ)** *n.* a college that teaches primarily business - related subjects, వ్యాపార పాఠశాల.

**com'mercial credit, (కమర్షియల్ క్రెడిట్)** *n.* the temporary credit given by a wholesale agency to a retailer for shorter periods, వ్యాపార పరపతి.

**com'mercial establishment, (కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్)** *n.* an institution started for performing business, వ్యాపార సంస్థ.

**com'mercial usage, (కమర్షియల్ యూసేజ్)** *n.* the methods and privileges given to a firm by another commercial organization, వ్యాపార మర్యాద.

**commerge', (కమెర్జ్)** *vi.* 1) to merge together, లీనమగు. 2) to become one, ఒకటిగా కలియు.

**commi-nation, (కామినేషన్)** *n.* threatening, formal denunciation of somebody or something, a warning of punishment or vengeance, especially punishment by God, భయపెట్టుట, జడిపించుట.

**com-min'gle, (కమింగిల్)** *vt.* 1) to blend or mixture or more things or become mixed or blened, కలుపు, మిశ్రముచేయు. –*vi.* 2) mix, కలియు. 3) to put a number of funds or properties into a single fund or stock, నిధులు ఒకటి చేయు, మిళితమగు.

**com'minute, (కమిన్యూట్)** *vt.* 1) to break or cuase a bone to break into small pieces, పొడిచేయు. 2) divide something into small parts, చిన్న భాగములుగా విడగొట్టు.

**com'mi-nu'tion, (కమిన్యూషన్)** *n.* the act of crushing or grinding something into powder, పొడిచేయుట.

**com-miserate, (కమిసరేట్)** *vt.* 1) pity, జాలిపడు. 2) feel compassion, to express sympathy or sorrow, కనికరించు.

**com'mis-er-a'tion, (కమిసరేషన్)** *n.* pity, compassion, feeling of compassion or sympathy, జాలి, కనికరం.

**com-mis'sa'riat, (కమిసరియట్)** *n.* an army department responsible for organising food and supplies, సేవకు భోజనసామాగ్రి జాగ్రత్తపెట్టెడు ఉద్యోగస్థులు.

**commissary, (కమిసరీ)** *n.* 1) a person of army service who is responsible for preserving food items, సేనకు భోజన సామగ్రి మొ. వానిని జాగ్రత్త పెట్టు ఉద్యోగస్థుడు. 2) a deputy or representative especially of a bishop, ఉపమతాధికారి.

**commissary general, (కమిసరీ జనరల్)** *pl.* commissaries general. 1) a chief commissary, భోజన సామాగ్రి మొదలగునవి ఏర్పాటు చేయు ఉద్యోగుల పెద్ద. 2) the head of an army commissariat, సైనికులకు భోజన సామాగ్రి ఏర్పాటు చేయు పెద్ద ఉద్యోగి.

**com-mis'sion, ★★★ (కమిషన్)** *n.* 1) a piece of work entrusted to one, చేయుట, జరిగించుట, doing; నమ్మి చేయుమని పెట్టిన పని. 2) mandate, ఆజ్ఞ. 3) office, ఉద్యోగం. 4) authority given, అధికార పత్రిక. 5) brokerage, రుసుం, తఱుగు. -*vt.* 6) send out with a charge, నియమించు, అధికారమిచ్చి పంపు. C. agent = రుసుం పుచ్చుకొను ప్రతినిధి.

**commis'sioned, (కమిషన్డ్)** *a.* C. officer = a military officer who holds ranks by appointment above subordinate ranks such as in the army sergeant or corporal, నియమింపబడిన. సైన్యములో అధికారమొసగబడిన ఉద్యోగి.

**com-mis'sioner, ★★ (కమీషనర్)** *n.* somebody authorized by a commission to carry out

prescribed duties or tasks, ఒకపనిని చేయుటకు అధికారమును పొంది పంపబడినవాడు. 2) a government representative in an administrative area, ప్రభుత్వ ప్రతినిధి. 3) a member of a commission, ఒక సంఘమున సభ్యుడు.

**com-mi'ssure,** (కమిస్యూర్) *n.* సంధి, కపాలసంధి, సంధి స్థానోపరి తలము, సీవనం (కుట్టు).

**com-mit',** ★★★ (కమిట్) *vt.* 1) perpetrate, (దుష్కర్మం) చేయు. 2) intrust, ఒప్పగించు, అధీనం చేయు. 3) imprison, చెఱ లేక ఖైదులోపెట్టు. 4) to do something wrong or illegal, చెడు పనిచేయు.

> **NOTE :** *Commit, consign, entrust* seem to have similar meaning. However-*commit* emphasises handing over,*consign* emphasises handing over in writing *en trust* emphasizes, trust and confidence in the receiver.

**com-mitment,com-mit'tal,** (కమిట్‌మెంట్, కమిటల్) *n.*1) imprisonment, కావలిలో పెట్టుట. 2) intrusting, అధీనం చేయుట. 3) doing a criminal act, (నేరం) చేయుట.

**com-mit'tee,** ★★★ (కమిటీ) *n.* a group of people appointed or chosen to perform a function on behalf of a larger group, ప్రత్యేకంగా కార్యనిర్వహణమునకు నియమింపబడిన సభ, సంఘం.

**committeeman,** (కమిటిమన్) *n, pl.* -men. a member of a committee, కార్యవర్గ సభ్యుడు.

**committee of one,** (కమిటి ఆఫ్ వన్) *n.* a person who is given an assignment or responsibility usually handled by a committee, ఏక సభ్య కార్యవర్గం.

**committee of the whole,** (కమిటి ఆఫ్ ద హోల్) *n.* a committee made up of all the members present of a legislature, club or other group, సర్వసభ్య కార్యవర్గము.

**committee room,** (కమిటి రూమ్) *n.* a room in which a committee holds its meetings, కార్యవర్గ సమావేశ మందిరం.

**committee woman,** (కమిటి ఉమన్) *n, pl.* -women. a woman member of a committee, కార్యవర్గ సభ్యురాలు.

**com-mix',** (కామిక్స్) *vt.* com-mix'ture, మిశ్రంచేయు, సంకరంచేయు, మిళితం చేయు. *n.* మిశ్రం, సంకరం.

**com-mode',** (కమోడ్) *n.* 1) decorated cabinet, పెద్ద పెద్ద సొరుగులుగల బీరువా వంటి పెట్టె. 2) a chair or box shaped piece of furniture holding a chamber pot or washbasin, మలవిసర్జనము చేయుటకు ఉపయోగించు తొట్టె.

**com-mo'dious,** (కమోడియస్) *a.* 1) convenient, వసతిగానున్న. 2) spacious, విశాలంగానున్న.

**com-mod'ity,** ★★ (కమొడిటీ) *n.* an article of merchandise, an item that is bought and sold, వర్తకపు సరకు.

**com'mo-dore',** (కమొడోర్) *n.* an officer in the Navy ranked above a captain and below a rear admiral, కొన్ని ఓడల సముదాయంపై లేక నౌకాదళంలో అధికారి.

**com'mon,** ★★★ (కామన్) *a.* 1) ordinary, usual, సాధారణమైన, సామాన్యమైన. 2) belonging equally to more than one, అనేక పదార్థములకుసామాన్యమైన. C. noun = జాతి వాచకం. C. sense = సహజ వివేకం. –*n.* 3) an open public ground, commonality, బయలు, మైదానం. *n.* 4) the sharing of characteristics or quality with other individuals, సమాన గుణధర్మం. 5) a shared characteristic or quality, సామాన్య గుణం.

***synonyms :*** average, familiar, simple
***antonyms :*** note worthy, special, uncommon

**com'monalty,** (కామన్యాల్టీ) *n.* the ordinary people as distinct from the upper classes and rich categories, సామాన్య ప్రజలు.

**com-moner,** (కామనర్) *n.* an ordinary person who does not belong to the nobility, సామాన్య జనుడు.

**com'monly,** ★★ (కామన్లీ) *adv.* usually, సాధారణంగా.

**com'monness,** (కామన్‌నెస్) *n.* the quality of having the samething in many people or things, ordinary nature, సాధారణత్వం.

**com'mon-place,** (కామన్ ప్లేస్) *a.* 1) ordinary, trite, encountered or happening often, సర్వసాధారణమైన, సామాన్యమైన, చప్పనైన. 2) dull and uninteresting as a result of being unoriginal, నిస్సారమైన, ఆసక్తి గొల్పని.

**com'mon-place'book,** (కామన్‌ప్లేస్ బుక్) *n.* a personl notebook used for copying down quotations and memmorable passages from other books, జ్ఞాపకార్థం అనేక సంగతులు వ్రాసికొనెడు పుస్తకం.

**com'mons,** (కామన్స్) *n.* the common people as distinct from the ruling classes, సామాన్య జనులు, ప్రభు పట్టం లేనివారు. the House of C. = the politicians who are elected to the House of Commons in UK and Canadian Parliament and represent all the people, ప్రజా ప్రతినిధి సభ.

**common school,** (కామన్ స్కూల్) *n.* a public elementary school, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల.

**common scold,** (కామన్ స్కోల్డ్) *n.* a woman whose practice of frequent scolding disturbs the peace of the neighbourhood, ఊరి జగడాలమారి.

**common-sense,** (కామన్ సెన్స్) *n.* 1) good sense in everyday affairs, నిత్య కృత్యాలలోని మంచి భావాలు. 2) practical intelligence, ప్రాయోగిక విజ్ఞత.

**common-sense,** ★ (కామన్ సెన్స్) *a.* 1) having or showing ordinary goodsense, సాధారణ విజ్ఞత ప్రదర్శించు. 2) sensible, ప్రతిస్పందించు. 3) practical, ప్రయోగితగల.

**com'mon-weal', com'mon-wealth,** (కామన్ వీల్, కామన్ వెల్త్) *n.* 1) democratic government, ప్రజా ప్రభుత్వం. 2) republic, మహానాడు. 3) state, రాజ్యం, రాష్ట్రం.

**com-mo'tion,** *n.* 1) tumult, గడబిడ. 2) disturbances, కలవరం. 3) excitement, క్షోభం. 4) agitation, కలహం.

**synonyms :** agitation, disorder, uproar
**antonyms :** calm, peace, order

**com-mu'nal,** (కమ్యూనల్) *a.* relating to a commune or a community, ప్రజా సం., సంఘ సంబంధమైన.

**com-mune',** (కమ్యూన్) *vi.* 1) converse, సంభాషించు. 2) to experience deep emotional or spiritual relationship with something, గాఢ ఆధ్యాత్మిక లేక వర్గసంబంధంను కలిగిఉండు.

**com-mu-nicable,** (కమ్యూనికబుల్) *a.* 1) affable, తెలియజేయదగిన, 2) easily communicated or capable of being communicated, తేలికగా వివరించగల, 3) able to pass from one person, animal or organism to another, తేలికగా సంక్రమించగల.

**com'mu-nicate,** ★★ (కమ్యూనికేట్) *vt.* 1) convey, inform one of, తెలియజేయు, ఎరుక జేయు. 2) transmit, (వ్యాధి మొ.వి) అంటించు, సంక్రమింప చేయు, తగిలించు. –*vi.* 3) to have intercourse, కలసి సంభాషించు. 4) be connected by some channel or passage, సంబంధం కలిగియుండు. 5) correspond, ఉత్తరప్రత్యుత్తరములు వ్రాసికొను.

**com-mu'ni-ca'tion,** ★★★ (కమ్యూనికేషన్) *n.* 1) sending information of, తెలియజేయుట. 2) letter, జాబు. 3) message, వార్త. 4) correspondence, ఉత్తర ప్రత్యుత్తరములు. 5) intercourse, సంసర్గం, రాకపోక. 6) passage, way, మార్గం, త్రోవ. 7) catching infection, అంటుట, సోకుట.

**com-mu'nicative,** ★ (కమ్యూనికేటివ్) *a.* not reserved, open, inclined or ready to talk, ధారాళంగా మనసు తెలిసి మాట్లాడునట్టి.

**com-mun'ion,** ★ (కమ్యూనియన్) *n.* 1) fellowship, అన్యోన్య సంబంధం. 2) intercourse, సంసర్గం. 3) association, సహవాసం. 4) conversation, సంభాషణ. క్రైస్తవులలో దైవ ప్రసాదమునునది.

**com-mu'nique,** (కమ్యూనికే) *(F)* *n.* official intimation, అధికార వార్త.

**com-mu'nism,** ★ (కమ్యూనిజ్మ్) *n.* 1) a system in which most or all property is owned by the state and is supposed to be shared by all. Communism comes from a philosophy based on the writings of Karl Marx and Friedrich Engels, సార్వజనీన సమాజస్వామ్య సిద్ధాంతం; సంఘమున ప్రతివ్యక్తి తన శక్తివంచన లేక శ్రమించుట, వలసినంత పొందుట. 2) a political, social and economic system in which the state, governed by an elite party, controls production, labour, and distribution and, largely, the social and cultural life and thought of the people, సామ్యవాదం. 3) a social order in which property is held in common by the community or the state, సమాజమే ఆస్తికి సంపూర్ణ బాధ్యురాలని తెలుపు సామాజిక సిద్ధాంతం. 4) communalism, కుల లేక వర్గ సామ్యావాదం.

> **NOTE :** In most countries *communalism* and *communism* are considered to be similar in meaning and context.
> But in post independent India, *communalism* has acquired a religious aspect in view of the distinction between Hindu, Muslim and other religious communities.

**com-mu'nist,** ★★ (కమ్యూనిస్ట్) *n.* a supporter of or believer in communism, సార్వజనీన సమాజ స్వామ్య సిద్ధాంతంను నమ్మువాడు.

**com-mu'nity,** ★★★ (కమ్యూనిటీ) *n.* 1) a group of the people, ప్రజలు, జనం. 2) who live in the same area or the area in which they live, సంఘం.

**com-mut'able,** (కమ్యూటబుల్) *a.* interchangeable, capable of being shortened or made less severe, మార్చదగిన.

**com-mu'tation,** (కమ్యుటేషన్) *n.* 1) change, మార్పుట. 2) to reduce the sentence to a lesser one, హెచ్చుశిక్షను తక్కువ శిక్షకు మార్చుట.

**commutation ticket,** (కమ్యుటేషన్ టికెట్) *n.* (U.S.) a ticket sold at a reduced rate, entitling the holder to travel over a given route a certain number of times or during a certain period, పరివర్తన ప్రయాణ టిక్కెట్టు.

**commutator,** **(కమ్యుటేటర్)** (*pl.* commutators) *n.* a device that maintains the direction of flow of electric current in a generator or reverses it in an electric motor, ఒక విద్యుజ్జ నకంలో ఒక దిశలో విద్యుత్ ప్రవహించేటట్లు చేయునది గానీ, లేక విద్యుత్ మోటారులో విద్యుత్ప్రవాహ దిశను వ్యతిరేక దిశలో మార్చే సాధనం.

**com-mute',** **(కమ్యూట్)** *vt.* 1) to travel regularly from one place to another especially between home and work, change, మార్చు, ఒక చోటనుంచి ఒక చోటకు మారు. 2) lessen, తగ్గించు.

**co'mose,** **(కమోజ్)** *a.* tufted, జుట్టుగల, కుచ్చుగల,.

**com-pact',** **(కంపా'క్ట్)** *a.* 1) closely clustered or packed together, close, dense, దట్టమైన, చిక్కనైన, తరచైన. –(Com). –*n.* 2) an agreement, especially an informed or private agreement, ఒడంబడిక.

**com-pact'ly,** **(కంపా'క్ట్లీ)** *adv.* close, dense, దట్టంగా, తఱచుగా, చిక్కగా.

**com-pact'ness,** **(కంపా'క్ట్నెస్)** *n.* the quality of being compact, గట్టి, దట్టం.

**compages,** **(కంపేజెస్)** *n.* a structure, పలుభాగముల కూర్పు, రూపం.

**compag'inate,** **(కంప్యాజినేట్)** *vt.* 1) to connect, దగ్గఱగాను గట్టిగాను చేర్చు. 2) to job, కూర్చు.

**com-pan'ion,** ★★ **(కంపానియన్)** *n.* comrade, associate, somebody who is accompanying him, to spend time with somebody or his friend, చెలికాడు లేక చెలికత్తె, స్నేహితుడు, కూడ నుండువాడు, జత, జోడు.

**com-pan'ionship,** **(కంపానియన్షిప్)** *n.* fellowship, the company of friends and the relationship that emits between them, సహవాసం.

**companionway,** **(కంప్యానియన్వే)** *n.* 1) stairway from the deck of a ship to the rooms or area below, ఓడ పైభాగం నుండి లోపలగల గదులలోనిక దారిగా ఉన్న మెట్ల వరుస. 2) space where such a stairway is, పైభాగం నుండి లోపల గదులకు దారిగా ఉన్న మెట్ల వరుస ఉన్న స్థలం.

**company,** ★★★ **(కంపెనీ)** *n.* 1) society, association, కూడ ఉండుట, సహవాసం. 2) assemblage, ఒకచోట కూడినవారు, సంఘం. 3) party, జట్టు, మేళం. 4) attendants, పరిజనం. 5) guests, విందుకు వచ్చినవారు. 6) a firm, భాగస్థులుగా చేరిన వర్తకుల సంఘం. పటాలంలో నూర్గురు సిపాయిలు గల భాగం. Keep c. with = సహవాసం చేయు.

**com'parable,** ★★ **(కంపేరబుల్)** *a.* 1) similar, ఉపమింపదగిన, సమానమైన. 2) capable of being compared, తారతమ్యం చూడదగిన.

**com'parably,** **(కంపారబ్లీ)** *adv.* when one can be compared, ఉపమింపదగినదిగా.

**com-parative,** ★★ **(కంపారటివ్)** *a.* 1) able to be passed from one person, animal, or organism to another, తారతమ్యం చొప్పునవైన, తేలికగా సంక్రమించగల. మఱియొక దాని కంటె హెచ్చును తెలిపెడు. C. degree = తరప్రత్యయార్థకం.

**com-par'atively,** ★ **(కంపారటివ్లీ)** *adv.* by comparison, తారతమ్యం చూడగా, ఇతరుల కంటె.

**com-pare',** ★★★ **(కంపేర్)** *vt.* 1) liken, పోల్చు, సరిపోల్చు. 2) to examine two or more people or things in order to discover similarities and differences between them, తారతమ్యం చూయు. సరిచూచు, సంప్రదించు, (విశేషం యొక్క) తారతమ్య రూపములను చెప్పు. –*vi.* 3) to make a comparison, పోల్చు, సరి పోల్చు. 4) to have difference, తారతమ్యం కలిగి యుండు.

**com-par'ison',** ★★★ **(కంపారిజన్)** *n.* 1) difference, contrast, తారతమ్యం. 2) similarity, చూచుట, పోలిక, ఉపమానం. 3) to examine for similarities, సరిచూచుట.

**comparison spectrum,** **(కంపారిజన్ స్పెక్ట్రమ్)** (Astronomy) a spectrum formed for comparison, wave length by wave length, with the spectrum under observation, తారతమ్య వర్ణ పటం.

**comparsa,** **(కంపార్సా)** *n, pl.* -sas.1) a style of Cuban folk dance and song, క్యూబాదేశపు జానపద నృత్యం. 2) a dancing procession in a Cuban carnival, క్యూబన్ల ఉత్సవంలో నాట్య ప్రదర్శన.

**compart,** **(కంపార్ట్)** *vt.* 1) to divide or mark off into parts, భాగములుగా విభజించు. 2) partition, భాగ విభజన. (Architecture.) to lay out according to a plan, ప్రణాళికా పటం ప్రకారం ఏర్పరచు.

**compartimento,** **(కంపార్ట్మెంటో)** *n, pl.* -ti. one of the 20 territorial divisions of modern Italy, each including several provinces, ఆధునిక ఇటలీలోగల 20 ప్రాదేశిక విభాగములలో ఒకటి.

**com-part'ment,** **(కంపార్ట్మెంట్)** *n.* 1) room, గది. 2) one of the areas into which an enclosed space is divided, అఱ.

**com-pass,** **(కంపాస్)** *vt.* 1) surround, చుట్టుకొను. -*n.* 2) a device for finding direction usually with a magnetised pointer that automatically swings to magnetic north; ఆవరణం, 3) the scope of something such as a subject or area, దిక్కులుచూపు పరికరం.

**com'passes,** **(కంపాసెస్)** *n. pl.* a device for drawing circles or measuring distances, చక్రం గీచుటకు సాధనం.

**com-pas'sion,** **(కంప్యాషన్)** *n.* pity, sympathy for the suffering of others, కనికరం, దయ

***synonyms :*** concern, fellow-feeling.

***antonyms*** **:** apathy, indifference.

**com-pas'sionate, (కంప్యాషనేట్)** *a.* 1) showing feelings of sympathy for the suffering of others. pitiful, merciful, జాలిపడెడు, కనికరంగల. –*vt.* 2) pity, కనికరించు, జాలిపడు.

**com-pat'i-bil'ity, (కంప్యాటిబిలిటీ)** *n.* a state which enables to exist, live or work together without conflict, అనుగుణ్యత, పొసగియుండు స్థితి.

**com-pat'ible, ★ (కంప్యాటిబుల్)** *a.* 1) consistent సంగతమైన. 2) able to exist, live or work together without conflict, పొసగిన, అనుగుణమైన.

**com-pati'bleness, (కంప్యాటిబుల్‌నెస్)** *n.* the quality of withstanding which enables to exist, live or work together, అనుగుణ్యత, నష్టపూర్తి.

**com-pa'triot, (కంప్యాట్రియాట్)** *n.* one of the same country, somebody from the same country as another, తన దేశస్థుడు.

**compatriotism, (కంప్యాట్రియాటిజ్మ్)** *n.* the position of being compatriots; compatriotic feeling or sympathy, ఒక దేశీయులుగా ఉన్న స్థితి, తన దేశస్థునిపై ఉండు అభిమానం లేక ప్రేమ.

**com-peer', (కంపీర్)** *n.* 1) equal, సమానుడు. 2) somebody who is the equal or peer of something else, సాటివాడు, తుల్యుడు.

**com-pel, ★★ (కంపెల్)** *vt.* 1) to force somebody to do something, బలవంతం చేయు. 2) force, oblige, బలాత్కారంచేయు.
**synonyms** : coerce, enforce, urge.
**antonyms :** obstruct, restrain.

**compella'tion, (కంపెలేషన్)** *a.* 1) an act or style of addressing someone, సంబోధించు విధానం. 2) an appellation, పేరు, సంజ్ఞ.

**com-pen'dious, (కంపెన్డియస్)** *a.* brief, short, concise but comprehensive, సంగ్రహమైన.

**com-pen'dium, (కంపెన్డియమ్)** *n.* 1) summary, abridgement, సంక్షేపం. సంగ్రహం, 2) containing a wide range of information in a concise form.

**com-pensate, ★★(కంపెన్సేట్)** *vi. & vt.* 1) to pay somebody for work done or for something lost, నష్టమునకు పరిహారం ఇచ్చు. 2) make up for, నష్టపూర్తిచేయు. 3) remunerate, వేతనం మొ. ప్రతిఫల మిచ్చు.

**com'pen-sation, ★★ (కంపెన్సేషన్)** *n.* 1) amends, చెల్లు, బదులు. 2) an amount of money or something else given to pay to loss, damage or work done, నష్టపరిహారం, నష్టమునకు చెల్లు. 3) remuneration, వేతనం మొదలగు ప్రతిఫలం.

**com'pensa-tory, (కంపన్సేటరీ)** *a.* 1) giving compensation, పరిహారం చేయదగిన. 2) serving to set of the negative effects or results of something else, నష్టమునకు చెల్లుచేయదగిన.

**com-pete', ★★★ (కంపీట్)** *vi.* 1) to seek for something, పోటీ కెక్కు. 2) vie, strive, to do something with the goal of outperforming others or of winning something, ఆ ఏకఫలమునకు పలువురు ప్రయత్నించు.

**com'petence, com'petency, ★★ (కాంపిటెన్స్, కాంపిటెన్సీ)** *n.* 1) efficiency, అర్హత. 2) suitability, యోగ్యత. 3) fitness, the ability to do something well or to a required standard, సమర్థత. 3) an income that is enough to live on, సుఖ జీవనమునకు మాత్రం చాలునంత ఆస్తి.

**com'petent, ★★ (కాంపిటెంట్)** *a.* 1) having enough skill or ability to do something, తగిన, అర్హమైన. 2) fit, capable, qualified, ఒక కార్యమునకు కావలసినంత సామర్థ్యంగల. C. authority = అర్హతగల అధికారి. C. understanding = తగిన జ్ఞాపకశక్తి.
***synonyms :*** able, equal to, suitable.
***antonyms :*** incompetent, unsuitable.

**com'petently, (కాంపిటెంట్లీ)** *adv.* 1) in a fitting manner, తగినట్టుగా. 2) be convenient from, అర్హమైనట్టుగా. 2) able to have enough skill to do something, ఒక కార్యమునకు లేక ఒక పనికి కావలసినంత సామర్థ్యం కలిగిన.

**com'pe-ti'tion, (కాంపిటిషన్)** *n.* 1) rivalry, vying, పోటీ. 2) the activity of doing something with the goal of out -performing others or winning something, ఏకఫలాపేక్షచే పోరుట.

**com'pe-ti'tive, (కాంపిటిటివ్)** *a.* involving or decided by trying to do something better than others or win something, ఏక ఫలమునకై ప్రయత్నించెడు.

**com-pet'itor, (కాంపిటీటర్)** *n.* 1) rival, పోటీచేయువాడు. 2) a person or animal taking part in a competition, పోటీకెక్కువాడు.

**com'pi-la'tion, (కంపిలేషన్)** *n.* 1) a collection, సంగ్రహం. 2) something gathered together from various places, వేర్వేరు గ్రంథములలో నుండి ఎత్తి రచించినవి.

**com-pile', (కంపైల్)** *vt.* 1) to write or compose, సంగ్రహించు. 2) collect from other writings, వేఱు గ్రంథముల నుండి ఎత్తి రచించు.

**com-pil'er, (కంపైలర్)** *n.* somebody who gathers things together, especially to create a whole, వేఱు గ్రంథముల నుండి యెత్తి కూర్చినవాడు.

**compiler language,** **(కంపైలర్ లాంగ్వేజ్)** *n.* a coding system for programming an electronic computer, consisting of ordinary words and word combinations, సాధారణ పదాలు, పదబంధాలు కలిగిన కంప్యూటర్ భాష.

**com-pla'cence, com-pla'cency,** **(కంప్లేసెన్స్, కంప్లేసెన్సి)** *n.* pleasure, satisfaction, సంతోషం, తృప్తి.

**com-pla'cent,** **(కంప్లేసెన్ట్)** *a.* self satisfied, usually in an uneffective way and without being aware of possible dangers, సంతోషంగానున్న.

**com-plain',** ★★★ **(కంప్లెయిన్)** *vi.* 1) express grief, మొఱపెట్టుకొను. 2) make an accusation, ఫిర్యాదుచేయు. 3) grumble, murmur, మూలుగు.

**com-plain'ant,** **(కంప్లెయినన్ట్)** *n.* petitioner, prosecutor, a person or organization that takes legal action against another, ఫిర్యాదు చేసినవాడు.

**com-plaint',** ★★ **(కంప్లెయింట్)** *n.* 1) expression of grief, charge; వ్యాధి, జాడ్యం. 2) disease, sickness, జబ్బు.

**com'plai-sance',** **(కంప్లైసెన్స్)** *n.* 1) courtesy, మర్యాద. 2) an obliging manner or attitude, దాక్షిణ్యం. 3) disposition to oblige, ఉపకార గుణం.

**com-plai-sant,** **(కంప్లైసెంట్)** *a.* 1) courteous, మర్యాదగల. 2) obliging, దాక్షిణ్యం గల. 2) showing willingness to please others by carrying out or allowing them to carry out, ఉపకార బుద్ధిగల.

**complanation,** **(కాంప్లనేషన్)** *n.* 1) a making plane or level, చదునుగాచేయుట. 2) flattening out, సమతలంగా చేయుట. 3) (Mathematics.) the reduction of a curved surface to an equivalent plane area, వక్రాకార ఉపరితలాన్ని సమతల క్షేత్రంగా మార్చుట.

**complect,** **(కాంప్లెక్ట్)** *vt.* 1) to weave together, అల్లు. 2) interweave, ఒకదానితో ఒకటి అల్లిన.

**complected,** **(కాంపెక్టిడ్)** *a.* (U.S. Informal.) complexioned, రంగుగల లేక శరీర వర్ణంగల.

**com'plement,** ★ **(కాంప్లిమెంట్)** *n.* something that completes or perfects something else, పూర్తిచేయునది. 2) completing, fullness, పూర్తి.

**com'ple-men'tal, com'ple-men'tary,** **(కాంప్లిమెంటల్, కాంప్లిమెంటరీ)** *a.* able to complete or make perfect, పూర్తిచేయునట్టి.

**com-plete',** ★★★ **(కంప్లీట్)** *a.* 1) entire, whole, full, సంపూర్ణమైన. 2) finished, నెఱవేఱిన, ముగిసిన. –*vt.* 3) finish, ముగించు, సమాప్తిచేయు. 4) fill up, సంపూర్ణంచేయు.

***synonyms :*** absolute, entire, whole.
***antonyms :*** imperfect, incomplete.

**com-plete'ly,** ★★★ **(కంప్లీట్‌లీ)** *adv.* 1) fully, పూర్తిగా. 2) wholly, సాంతంగా. 3) thoroughly, సంపూర్ణంగా.

**com-plete'ness,** **(కంప్లీట్‌నెస్)** *n.* 1) fullness, పూర్తి. 2) the condition of being full, సంపూర్ణత. 3) entire of finished, మొత్తం అయినది.

**com'ple'tion,** ★★ **(కంప్లీషన్)** *n.* 1) finishing, end, సమాప్తి. 2) finishing of something or making something whole, ముగింపు.

**com'plex,** ★★★ **(కాంప్లెక్స్)** *a.* 1) having many parts, మిశ్రితమైన, అనేకం కలిసిన. 2) difficult to analyse understand or solve, composed of more than one kind, intricate, చిక్కైన, సంక్లిష్టమైన. 3) a group of inter-connected buildings functioning as a whole, కలిసిపోయి ఉన్న భవనములు.

***synonyms :*** complicated, intricate, tangled.
***antonyms :*** plain, simple.

**complex fraction,** **(కాంప్లెక్స్ ఫ్రాక్షన్)** 1) a fraction having a fraction or mixed number in the numerator, in the denominator or in both, సంక్లిష్ట భిన్నం. 2) compound fraction, సంయుక్త భిన్నం.

**complexify,** **(కాంప్లెక్సిఫై)** *vt.*, -fied, -fying. to make complex or complicated, చిక్కుగా చేయు లేక సంక్లిష్టం అగునట్లుచేయు.

**complex'ion,** ★ **(కాంప్లెక్షన్)** *n.* 1) colour of the face and also the skin, ముఖం యొక్క చాయ, ముఖ వర్చస్సు. 2) the character of something or the way it appears, గుణ గణములు.

**com-plex'ity,** ★★ **(కాంప్లెక్సిటీ)** *n.* 1) state of being composed of more than one kind, intricacy, అనేకం కలిసియుండుట, మిశ్రమంగా ఉండుట, చిక్కు, 2) the condition of being difficult to understand, సంక్లిష్ట స్వభావం.

**complex number,** **(కాంప్లెక్స్ నంబర్)** *n.* the sum of a real number and an imaginary number, సంక్లిష్ట సంఖ్య.

**complex sentence,** **(కాంప్లెక్స్ సెంటెన్స్)** *n.* a sentence having one main clause and one or more subordinate clauses. (Example:) When the engineer pulls the cord, the whistle blows, సంశ్లిష్ట వాక్యం.

**complexus,** **(కాంప్లెక్సస్)** *n.* 1) a complex, సంశ్లిష్టత కలిగినది. 2) complicated whole, సంశ్లిష్ట మొత్తం.

**complex word,** **(కాంప్లెక్స్ వర్డ్)** *n.* a word consisting either of a free form and a bound form or of two bound forms, సంక్లిష్ట పదము.

**com-pliance,** ★ **(కాంప్లైయన్స్)** *n.* 1) consent, సమ్మతి. 2) obedience, కోరిన ప్రకారం చేయుట.

**com'pli'ant,** (కంప్లైంట్) *a.* 1) the state or act of conforming with or agreeing to do something, ఒప్పుకొనునట్టి. 2) readiness to accept, ఒప్పుదలకు సిద్ధపడుట. 3) yielding, civil, ready to conform or agree to do something, విధేయుడైన. 4) made or done according to requirements, అవసరములకు తగునట్లు చేయు.

**com-pli'casy,** (కాంప్లికసి) *a.* intricacy, the condition of being complex or complicated, చిక్కుగా నుండుట, చిక్కు.

**com-pli'cate,** ★★ (కాంప్లికేట్) *a.* 1) to make something difficult or complex, మిశ్రమమైన, అనేకమైనవి కలిసియున్న. –*vt.* చిక్కుచేయు.
**synonyms :** confuse, entangle, mix up.
**antonyms :** clear up, simplify.

**com'pli-ca'ted,** (కాంప్లికేటిడ్) *p.a.* 1) composed of many inter -related parts and so difficult to understand, చిక్కైన. C. case = చిక్కుతో కూడిన వ్యాజ్యం, C. disease = చిక్కుతో కూడిన జాడ్యం, a disease which has full of problems to diagnose.

**com'plica'tion,** ★★ (కాంప్లికేషన్) *n.* 1) complexity, చిక్కు. 2) a difficult or confused state caused by many inter-related facts, అనేకమైనవి కలిసియుండుట.

**complicit,** (కాంప్లిసిట్) *adj.* involved in something illegal or wrong, చెడు పనిలో భాగస్వామ్యం, నేరంలో భాగం, చట్టవిరుద్ధమైన లేక తప్పుడు పనితో చిక్కుకొనిన.

**com-plic'ity,** (కాంప్లిసిటి) *n.* invovled with another in doing something illegal or wrong, దుష్కృత్యమునందు చేరియుండుట.
**synonyms :** connivance, involvement.
**antonyms :** ignorance, innocence.

**com'pliment,** ★ (కాంప్లిమెంట్) *n.* 1) praise, statement of priase, శ్లాఘన, స్తుతి, మెచ్చుకొనుట. 2) a ceremonious greeting, నమస్కారం, దండం, వందనం. -*vt.* 3) praise, say something nice to somebody that expresses praise and approval, మెచ్చుకొను, స్తుతించు.

**com'pli-men'tary,** (కాంప్లిమెంటరీ) *a.* 1) expressing praise or approval, మెప్పును తెలియజేసెడు, స్తుతిని తెలిపెడు. 2) given prize freely as a courtesy or favour, ఉచితంగా ఇచ్చినది.

**complimentary close,** (కాంప్లిమెంటరీ క్లోస్) *n.* a polite parting phrase used in closing a letter, as "Sincerely yours.", అభినందన పూర్వక ముగింపు.

**com-ply',** ★★ (కంప్లై) *vi.* consent, agree; usually foll, by *with, to* obey or confirm with something, సమ్మతించు, ఒప్పుకొను, కోరిక ప్రకారం చేయు.
**synonyms :** accede to, conform to, fulfill.
**antonyms :** disobey, resist.

**com-po'nent,** ★★ (కంపొనెన్ట్) *a.* constituent, that of something usually of somebody or something together, భాగమైన, అవయవమైన, *n.* ఒకదానిలో చేరియున్న భాగం.

**com-port',** (కంపోర్ట్) *vi.* (with a *refl. pron.)* 1) to behave in a particular way, నడచుకొను, 2) conduct, ప్రవర్తించు. –*vt.* 3) consent, to agree or be consistent with something, అంగీకరించు, సమ్మతించు, ఒప్పుకొను.

**com-port'ment,** (కంపోర్ట్‌మెంట్) *n.* behaviour, the way in which somebody behaves, నడత, ప్రవర్తన.

**com-pose',** ★★ (కంపోజ్) *vt.* 1) put together, make up, కూర్చు, చేర్చు. 2) write, (గ్రంథమును) రచించు, చేయు. 3) calm, quiet, శాంతం చేయు, నెమ్మదిపఱచు. 4) set up., to put things together to form a whole, (అచ్చు అక్షరములను) కూర్చు. 5) to change things in an order to achieve an effect, సంగతమును కూర్చు.

**com-posed',** (కంపోజ్డ్) *a.* calm, tranquil, not agitated or distracted, శాంతమైన, నెమ్మదిపడిన.

**com-posed'ness,** (కంపోజ్డ్‌నెస్) *n.* tranquility, calmness, శాంతం.

**com-pos'er,** ★★ (కంపోజర్) *n.* somebody who composes, writer of music, రచించువాడు, సంగీత రాగములు కూర్చువాడు.

**com-pos'ing,** (కంపోజింగ్) *n.* అచ్చుకూర్చుట. C. frame = అచ్చు కూర్చుటలో ఉపయోగించు రూలు. C. stick = అచ్చులను కూర్చుటలో నుపయోగించు చేతి చట్రం.

**com-pos'ite,** ★ (కంపోజిట్) *a.* 1) compound, made up of different parts, అనేక పదార్థములు చేరియున్న. 2) something made from different parts, అనేక పదార్థములు కలిపిచేర్చిన.

**compo-si'tion,** ★★ (కంపొజిషన్) *n.* 1) the way in which something is made, especially in terms of its different parts, writing, రచన, కవనం. 2) literary work, a short piece of writing especially a school exercise, గ్రంథం. 3) mixture, మిశ్రం, మేళనం. 4) the setting of type in preparation for printing, అచ్చు అక్షరములను కూర్చుట.

**compo-si'tor,** (కంపోజిటర్) *n.* somebody who sets text in type, అచ్చు అక్షరములు కూర్చువాడు.

**com-post,** (కంపోస్ట్) *n.* a mixtue of decayed plants and other organic matter, ఎరువు, పెంట.

**com-po'sure, (కంపోజర్)** *n.* calmness, calm and steady control over the emotions, శాంతం, నెమ్మది.

**com-pound', ★★ (కాంపౌండ్)** *vt.* 1) mix, unite, కలుపు, కూర్చు, కలియ నూరు. 2) compromise, something made by the combination of two or more different things, రాజీచేయు. —*a.* అనేకమైనవి కలిసిన, మిశ్రమమైన, C. sentence = ద్వంద్వ వాక్యం, మహావాక్యం. C. word = సమానపదం. C. fraction = మిశ్రభాగం. C. interest = వడ్డీకివడ్డీ. C. ratio = మిశ్రమములవంతు. C. word = సంయుక్త శబ్దం. –*n.* మిశ్రమ పదార్థం, సమాస(పద)ం, ఇంటి ఆవరణం, దొడ్డి. inclosure.

**compounder, (కాంపౌండర్)** *n.* a person who mixes one or more drugs and prepares mixed medicine, మందులు నూరు లేక కలుపువాడు.

**com'pre-hend', (కాంప్రిహెండ్)** *vt.* 1) understand, గ్రహించు, తెలిసికొను. 2) contain, to grasp the meaning or nature of something, to include something as a part of something else, లోన కలిగియుండు.

**com-pre-hen'sible, (కాంప్రిహెన్సిబుల్)** *a.* capable of being understood, తెలిసికొన దగిన.

**com'pre-hen'sion, ★ (కాంప్రిహెన్షన్)** *n.* understanding, the grasping of the meaning of something, గ్రహించుట, తెలిసికొనుట.

**com'pre-hen'sive, ★★ (కాంప్రిహెన్సివ్)** *a.* large, covering many things or a wide area, able to understand, అనేక విషయములు కలిసియున్న, విస్తారమైన, అధికమైన, పెద్ద.

**compre-hen'siveness, (కాంప్రిహెన్సివ్‌నెస్)** *n.* the state of including a large number of everything, విస్తారత.

**com'press', (కంప్రెస్)** *vt.*1) press, condense, అణచు, కొంచెంగాజేయు, నొక్కు. 2) abridge, to make something smaller by some analogous process, సంగ్రహంచేయు.

**compres'sed, (కంప్రెస్‌ట్)** *a.* squeezed or condensed and made smaller or shorter, అణచబడిన, నొక్కబడిన.

**com-press-ible, (కంప్రెసిబుల్)** *a.* yielding to pressure, that which can be reduced in volume, a mass or something by applying pressure or another thing, అణచదగిన, నొక్కదగిన.

**com-pres'sion, (కంప్రెషన్)** *n.* pressing, reduction in size, అణచుట, నొక్కుట.

**com-pressive, (కంప్రెసివ్)** *a.* having the power or tendency to compress, అణచెడు, నొక్కెడు.

**com-prise', ★★ (కంప్రైస్)** *vt.* include, contain, to incorporate or contain something, లోనగలిగియుండు, లోనడగించుకొని యుండు.

**com-prised', (కంప్రైస్డ్)** *a.* having many parts included in it, ఇమిడియున్న, అణగియున్న.

**com-pri'sing, (కంప్రైజింగ్)** *a.* 1) containing, something to incorporate or contain something, కలిగియున్న, కల. 2) to be made up of something, నిర్మించబడి ఉన్న.

**com'promise, ★★ (కాంప్రమైజ్)** *n.* 1) settlement of differences, సమాధానం, రాజీ. –*vt.* 2) affect unfavourably, to undermine or devalue something or by somebody making concessions, సమాధానంచేయు, రాజీచేయు, (గౌరవనామం మొ. వానికి) హానితెచ్చు.

**comptrol', (కంట్రోల్)** *vt.* = Control, to control or organise, to limit or restrict, నియంత్రించు, అధికారంలో ఉంచుకొను.

**com-ptrol-ler, (కంట్రోలర్)** *n.* somebody in a managing, supervising or monitoring position who examines accounts, లెక్కలు పరీక్షించెడు ఉద్యోగస్థుడు.

**com-pul'sion, (కంపల్షన్)** *n.* force, a force that makes somebody to do something, బలవంతం, నిర్బంధం, బలాత్కారం.

**com-pul'sory, ★★ (కంపల్సరీ)** *a.* 1) obligatory, necessary, తప్పని, తప్పక చేయవలసిన. 2) required by law or an authority.

**com-punc'tion, (కంపంక్షన్)** *n.* regret, feelings of shame about doing something wrong, పశ్చాత్తాపం, తప్పు చేసితిననెడి విచారం.

**com'pu-ta-tion, (కంప్యుటేషన్)** *n.* 1) calculation, లెక్కచేయుట, గుణించుట. 2) the result of a calculation, గణనఫలితం. 3) the use of a computer, especially calculation or something calculated using a computer, కంప్యూటర్‌తో గుణించుట.

**com-pute, ★ (కంప్యూట్)** *vt.* 1) to calculate an answer or result, లెక్కచేయు, లెక్కించు, గుణించు. 2) to use a computer or calculator for, కంప్యూటర్‌తో లెక్కించు.

**computer', ★★★ (కంప్యూటర్)** *n.* 1) reckoner, calculator, a person who calculates figures or amounts using a machine, లెక్కించువాడు, గుణించువాడు. 2) an electronic device that accepts, processes, stores and outputs details at a high speed according to programmed instructions, కంప్యూటర్, గణన యంత్రం.



**computerise, (కంప్యూటరైజ్)** *vt* : 1) equip with a computer, కంప్యూటర్‌లను సరఫరా చేయు. 2) store, perform and/or produce by computer, కంప్యూటర్‌లో నిల్వచేసి ప్రదర్శించు.
**computerate, (కంప్యూటర్)** *n* : computer + literate, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన వ్యక్తి.

**com'rade, (కామ్రేడ్)** *n.* companion or friend' a fellow member of communist or socialist party, సహవాసి, కూడవుండువాడు, స్నేహితుడు.

**com'tism, (కాంటిజ్మ్) = Positivism,** *n. (Auguste Comte)* కొమ్టే అనునొక తత్త్వజ్ఞుడు బోధించిన మతము, ప్రత్యక్ష ప్రమాణమే నమ్మదగినది అని చెప్పే మతము.

**con, ★ (కాన్)** *vt.* 1) commit to memory, వల్లించు, 2) to study with great care and attention, శ్రద్ధతో పరిశీలించు. *n.* 3) a convict, నేరస్థుడు, 4) an argument against doing something or evidence or opinion stating that something should not be done, ఒక పనిని నిరోధించు వాదము, విధానము. 5) somebody who opposes or not in favour or votes against something, సమ్మతములేని వ్యక్తి. *-vt.* 6) to cheat somebody usually out of money or property by first convincing the victim of something that is untrue, తప్పుడు మాటలతో నమ్మించి మోసము చేయు. 7) to presuade somebody to get agreed to something, ఒప్పించు.

**con-cat'enate, (కన్‌కాటనేట్)** *vt.* 1) link together, జతపఱచు, గొలుసుగా జోడించు, ఒకటి వెంబడి ఒకటి ఉండునట్లుచేయు. Con-cate-na'tion, *n.* Chain, వరుస, మాలిక, అనుక్రమం, ఒకటి వెంబడి నొకటియుండుట.

**con'cave, (కాన్‌కెయివ్)** *a.* curved inward like the inner surface of a bowl or sphere, పల్లంగానున్న.

**con-cavi'ty, (కాన్‌క్యావిటి)** *n.* 1) the state of being concave, పల్లం. 2) a concave part of something, గుంటగా ఉన్న భాగం.

**con-ceal', ★★ (కన్‌సీల్)** *vt.* hide, to put or keep something or somebody out of sight or prevent the person or thing from being found, దాచు, మఱుగుచేయు.

**✦ 'దాచడం' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| *1. conceal* | : | to hide something, ఒక వస్తువును దాచిపెట్టారని చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు. ఒకరు తన భావాలను ఇంకొకరికి తెలియకుండా దాచారని చెప్పడానికి కూడా ఈ పదాన్ని ఉపయోగిస్తారు. |
| *2. hide* | : | to keep something in a place where it cannot be seen, దాచుకున్నారని లేదా ఒక వస్తువును దాచిపెట్టారని చెప్పడానికి hide ను ఉపయోగిస్తారు. ఈ పదాన్ని కూడా భావోద్వేగాలను దాచిపెట్టారని చెప్పడానికి వాడవచ్చు. |
| *3. secrete* | : | to hide something which is very small, మరీ చిన్న వస్తువును దాచిపెట్టారని చెప్పడానికి secrete ను వాడతారు. |
| *4. cover* | : | to place something over in front of a thing in order to hide it, ఒక వస్తువుపై మరో వస్తువుని పెట్టి కనిపించకుండా చేశారని 'cover' అనే పదాన్ని వాడతారు. ఒక నేరం లేదా తప్పు బయటకు తెలియకుండా చేశారని చెప్పేందుకు 'cover up' అనే 'phrase' ను వాడతారు. |
| *5. cloak* | : | to cover or hide something, దేనినైనా దాచిపెట్టారని చెప్పడానికి ఈ పదాన్ని ఉపయోగిస్తారు. |
| *6. hush up* | : | to hide information about a situation because you don't want people to know about it, ఒక సంఘటన గురించి ఎవరికీ తెలియకుండా దాచిపెట్టారని చెప్పడానికి ఈ 'phrase' ను ఉపయోగిస్తారు. |

**con-cealed, (కన్‌సీల్డ్)** *p.a.* hidden something or somebody, దాగియున్న, మఱుగుగా నున్న.

**con-ceal'ment, (కన్‌సీల్‌మెంట్)** *n.* 1) hiding, దాపు, దాచుట. 2) hidden state, secrecy or the act of hiding somebody or something, మఱుగు, చాటు. 3) the protection of troops from observation in combat or something that provides such protection, సైన్యమును మరుగు పఱుచు క్రియ.

**con-cede', ★ (కన్‌సీడ్)** *vt.* admit or ackonowledge something often grudgingly or with reluctance, సరియని ఒప్పుకొను.
 **synonyms :** allow, relinquish, yield.
 **antonyms :** deny, dispute.

**con-ceit, (కన్‌సీట్)** *n.* vanity, a high opinion of one's own qualities or abilities especially one that is not justified, అహంభావం, దర్పం.
 **synonyms :** arrogance, egoism, vanity.
 **antonyms :** diffidence, modesty.

**con'ceit'ed, (కన్‌సీటెడ్)** *a.* proud, having or showing an excessive high opinion of one's own qualities or abilities, గర్వియైన.

**con'ceivable, (కన్‌సీవబుల్)** *a.* possible to imagine, understand or believe. *adv.* conceivably, తలపశక్యమైన.

**con-ceive, ★★ (కన్‌సీవ్)** *vt.* & *vi.* 1) imagine, think, తలచు, ఊహించు, భావించు. 2) devise, ఆలోచించు, కల్పించు. 3) become pregnant with, గర్భం ధరించు. 4) to understand something, అర్థంచేసికొను, గ్రహించు.

**con-cen'trate,** ★★★ **(కాన్‌సెంట్రేట్)** *vt.* 1) bring to a centre, నడిమికి తెచ్చు, ఒకచోటికి తెచ్చు. 2) to focus all of one's thoughts or mental activity on one subject or activity, ఒకదానిని గురించి దీర్ఘంగా ఆలోచించు. 3) to direct attention, time and resources to one particular area or activity, మనస్సును ఒక విషయంపై లగ్నం చేయు.

**concen-tra'ted,** **(కాన్‌సెన్‌ట్రేటిడ్)** *a.* 1) involving or characterised by the focussing or intensity of an activity or process, మధ్యకు తేబడిన. 2) used to describe a substance especially a liquid made of thicker or stronger by the removal of water, గాఢమైన.

**con-cen-tra'tion,** ★★★ **(కాన్‌సెన్‌ట్రేషన్)** *n.* 1) directing to one object, నడుమను చేరుట, ఏకాగ్రత. C. of mind = ఏక ధ్యానం.

**concen'tre,** **(కాన్‌సెంట్రి)** *vt.* to direct things to a common centre or to arrange at a common centre, మధ్యకు తెచ్చు.

**con-cen'tri'c,** **(కాన్‌సెంట్రిక్)** *a.* 1) having a common centre, ఒకటే మధ్యంగా గల. 2) with a common axis as when rotating elements are mounted on shafts that have a common centre line, సమాన అక్షం గల.

**con'cept,** ★★★ **(కాన్‌సెప్ట్)** *n.* general conception or notion, సామాన్యమైన ఊహ, కల్పన, ప్రత్యయం, భావన, మతి.

**con-cep-tion,** ★★ **(కన్‌సెప్షన్)** *n.* 1) the fertilisation of an egg by a sperm at the beginning of pregnancy, కడుపుతో ఉండుట. 3) image, idea, general understanding of something, తలంపు, భావన. 4) embryo, పిండం.

**con-cern',** ★★★ **(కన్‌సర్న్)** *n.* 1) connection, సంబంధం. 2) interest, నిమిత్తం, అక్కఱ, అభిమానం. 3) anxiety, చింత, వ్యాకులం. 4) business, వ్యాపారం, పని. —*vt.* 5) relate to, సంబంధించు. 6) interest, అక్కఱ కలుగజేయు.

**con-cerned,** ★★★ **(కన్‌సర్న్‌డ్)** *a.* 1) involved, having an active role in something or anything to do with something, anything connected, సంబంధంగల. 2) worried, anxious, చింతగల. 3) interested and caring in general or giving care and attention to a particular thing or area, అక్కఱగల.

**con-cerning,** ★★ **(కన్‌సర్నింగ్)** *prep.* regarding, with or involving something or somebody, గుఱించి.

**con-cern'ment,** **(కన్‌సర్న్‌మెంట్)** *n.* concern or matter of interest, anxiety, సంబంధం, చింత.

**con-cert,** ★★ **(కన్‌సర్ట్)** *vt.* 1) aggrement, harmony or occurred in purpose of action; అంగీకరము, ఒడంబడిక, plan together, కలిసి ఆలోచనచేయు. Con.–*n.* 2) unified fair or group, సమ్మతి, కలసి ఆలోచించుట. 3) public musical concert, పాటకులు మొ. వారి మేళనం, పాటకచ్చేరి.

**con-cert'ed,** **(కన్‌స(ర్)టిడ్)** *a.* planned or carried out by two or more people working together or with the same aim, కలిసి యోచించిన, నిశ్చయించుకొనిన.

**con'cer-tina,** **(కన్‌స(ర్)టినా)** *n.* musical instrument used for orchestra or chamber ensemble, ఒక వాయిద్యం.

**con-ces'sion,** ★★ **(కన్‌సెషన్)** *n.* 1) something acknowledged or admitted even if unwillingly, yielding, సమ్మతి, ఒప్పుకొనుట. 2) something such as a particular privilege, right or kindness that is allowed or granted to an individual or group, usually in view of special circumstances, సమ్మతించి ఇవ్వబడినది, ప్రత్యేక మినహాయింపు. 3) a special reduced price at which tickets for travel or entertainment are sold, తగ్గింపుతో ముదరా కొనుగోలుపై ఏర్పాటు చేయు.

**conch,** **(కాఞ్చ్)** *n.* a tropical marine mollusc with a large spiral shell.

**con-choidal,** **(కఞ్చాయిడల్)** *a.* a shape like a conch shell, శంఖాకారమైన.

**con-chology,** **(కఞ్చాలజీ)** *n.* a branch of zoology dealing with the study of sea shells and the animals that inhabit them, శంఖపరీక్ష, శాస్త్రం.

**concierge,** **(కన్సీర్జ్)** *n.* an attendant, a door keeper, somebody who protects somebody else, ప్రతీహారుడు, ద్వారపాలకుడు, పాలకుడు, రక్షకుడు.

**con-cil'iate,** **(కన్సిలియేట్)** *vt.* 1) reconcile; bring disputing sides together, సఖ్యపఱచు, సమాధానపఱచు. 2) appease, please, to give something espically somebody friendship good will or respect by behaving pleasantly, సంతోషపెట్టు, కోపం పోగొట్టు, శాంతిచేయు.
**synonyms :** appease, placate, satisfy.
**antonyms :** alienate, antogonise.

**con-cil'i-ation,** **(కన్సిలియేషన్)** *n.* 1) reconciling, సమాధానం. 2) appeasing, action taken to reach agreement or restore trust, friendship, or a good will that has been lost, సంతోషపెట్టుట, శాంతిచేయుట.

**con-ciliatory,** **(కన్సిలియేటరీ)** *a.* 1) done or said to be appeased somebody, to bring about agreement or restore trust or goodwill, pacify, సమాధానం చేసెడు, కోపంను పోగొట్టెడు. C. policy = సమాధానకరమగు పద్ధతి.

**con-cinnity,** **(కన్‌సినిటి)** *n.* a balanced, graceful polished quality particularly in a literary work, సరళమగు రచన.

**con-cise,** **(కన్‌సైజ్)** *a.* brief, using a few words as possible to give the necessary information or compressed in order to be brief, సంక్షేపమైన, సంగ్రహమైన.

*synonyms :* abridged, condensed, summary.
*antonyms :* diffusive, expansive.

**con'cise'ly,** **(కన్‌సిషన్)** *adv.* briefly, in a shortend form or brief form, సంగ్రహంగా.

**con-ci'sion,** **(కన్‌సిషన్)** *n.* cutting off, ఛేదనం, కోత.

**con'clave,** **(కన్‌క్లేవ్)** *n.* 1) private meeting, గుప్తసభ, 2) the secret meeting at which Roman Catholic Cardinals assemble to elect a new Pope, రోమన్ క్యాథలిక్ పోప్‌ను ఎన్నుకొను మహాసభ.

**con'clude,** ★★★ **(కన్‌క్లూడ్)** *vt.* 1) bring to an end, close, to come to an end, ముగించు, తీర్చు, సొంతంచేయు, 2) decide, నిశ్చయించు. 3) infer. –*vi.* 4) end, ముగియు, అంతమగు. (నిశ్చయంగ తలచు, think.)

*synonyms :* complete, deduce, terminate.
*antonyms :* begin, introduce.

**con-cluded,** **(కన్‌కూడిడ్)** *p.a.* finished, settled, సమాప్తమైన, ముగిసిన.

**con-clu-ding,** **(కన్‌క్లూడింగ్)** *a.* last, that which is finished, కడపటి.

**con-clu'sion,** ★★★ **(కన్‌క్లూజన్)** *n.* 1) end, అంతం, సమాప్తి, ముగింపు. 2) final decision, result, తుదకు నిశ్చయింపబడిన అభిప్రాయం. 3) inference, కారణముల నుండి ఊహింపబడినది.

**con-clu'sive,** ★ **(కన్‌క్లూజివ్)** *a.*1) final, last, కడపటి. 2) decisive, being such that what is specified proving a matter beyond all doubt, నిష్కర్షమైన, నిస్సంశయమైన.

**con-clu'sively,** **(కన్‌క్లూజివ్‌లి)** *adv.* in a deciding way, నిష్కర్షగా.

**con-coct',** **(కన్‌కాక్ట్)** *vt.* 1) contrive, కల్పించు. 2) plot, to have a bad plan, కుట్రచేయు. 3) to create something, by mixing or combining various ingredients in a new way, కొన్ని పదార్థములను కలిసి కొత్తది చేయుట.

**con-coc'tion,** **(కన్‌కాక్షన్)** *n.* something that has been concocted especially a drink, to fabricate a story, కల్పన, పన్నిక.

**con-comitant,** **(కన్‌కామిటెంట్)** *a.* accompanying, happening or existing along with or at the same time as something else, అనుసరించుకొని యుండెడు.

*synonyms :* coexistent, incidental.
*antonyms :* accidental, unrelated.

**con'cord,** **(కన్‌కార్డ్)** *n.* 1) agreement, friendly relations or peace, a peace treaty, సమ్మతి, ఐకమత్యం.సంధి ఒప్పందం, 2) the pleasing combination of sounds, (వ్యాకరణంనందు)లింగ వచనాదుల అన్వయం, ఏక తాళం.

*synonyms :* accord, friendship, peace.
*antonyms :* discord, enmity.

**con-cord'ance,** **(కన్‌కార్డన్స్)** *n.* 1) similarity or agreement between two or more things, అనుగుణ్యం. 2) index of words used by an author, అకారాదిగా వ్రాసిన సూచిక, పదప్రయోగ పట్టిక.

**con-cord'ant,** **(కన్‌కార్డెంట్)** *a.* showing harmony unity or agreement, అనుసరించి యుండెడు.

**con'course,** **(కన్‌కోర్స్)** *n.* assembly, a large open space where people can gather in a public place or building, సమూహం.

**con'cre-mation,** **(కన్‌క్రిమేషన్)** *n.* sati, సహగమనం, సహ దహనం.

**concre'scence,** **(కన్‌క్రిసెన్స్)** *n.* meeting at one place, ఏకస్థలమున చేరుట, కలిసి పెరుగుట, ఏకమగుట.

**con'crete,** ★★ **(కాన్‌క్రీట్)** *a.* 1) united, సంయుక్తమైన ఆకారం గల, *opp.* to Abstract, 2) a mixture of cement, sand, graval and water in a specific proportions that hardens to a strong stony consistency over varying lengths of time, కాంక్రీటు.

*synonyms :* actual, factual, specific.
*antonyms :* abstract, unreal.

**con-cre'tion,** **(కాన్‌క్రిషన్)** *n.* the act or process of separate parts or particles coming together into a solid mass, కలియుట, కూడుట.

**con-cu'binage,** **(కన్‌కుబినేజ్)** *n.* the state of being or keeping a concubine, స్త్రీని ఉంచుకొనుట.

**con-cubine,** **(కన్‌కుబైన్)** *n.* a kept mistress, a woman who is the lover of a wealthy married man but with the social status of a subordinate form of wife, ఉంచుకొనిన స్త్రీ.

**con-cu'piscence,** **(కన్‌కుపిసెన్స్)** *n.* lust, powerful feeling of physical desire, మదనాగ్ని, కామ వికారం.

**con-cu-piscent,** **(కన్‌కుపిసెంట్)** *a.* lustful, libidinous, having a powerful desire of, కామంగల.

**con-cur',** **(కన్‌క(ర్))** *vi.* 1) agree, సమ్మతించు. unite, 2) agree to have the same opinion or reach agreement, అభిప్రాయంలో ఒక్కటియగు, ఏకీభవించు.

*synonyms :* accede, coincide, cooperate.
*antonyms :* differ, disagree.

**con-cur'rence,** **(కన్‌కరెన్స్)** *n.* agreement, the act of commiting or agreeing to have the same opinion, సమ్మతించుట, ఐకమత్యం.

**con-cur'rent, (కన్‌కరెంట్)** *a.* cooperating, taking place or hapening at the same time or running in parallel, ఏకమార్గమున పోవునట్టి, ఏకీభావమైన.

**con-cur'rently, (కంకరెంట్లీ)** *adv.* with an idea of acceptance, acceptingly, ఏకీభావంగా.

**con-cus'sion, (కంకషన్)** *n.* 1) shock, collision, ఘాతం, ఒకటిపై ఒకటి కట్టుకొనుట, తాకుడు. 2) an injury to the brain often resulting from a blow to the head, మెదడుకు కలిగిన దెబ్బ.

**con-demn, (కండెమ్)** *vt.* 1) blow, blame, నిందించు, తప్పుపట్టు, తప్పిదంగా ఎంచు. 2) convict, sentence to punishment, శిక్ష విధించు, 3) to state that something or somebody is in some way wrong or unacceptable, దోషియని తీర్పుచేయు.

**synonyms :** blame, denounce, disapprove.
**antonyms :** approve, praise.

**con'dem-na'tion, (కండెమ్నేషన్)** *n.* 1) blame, నింద. 2) censure, తప్పిదంగా ఎంచుట, 3) conviction, శిక్ష విధించుట.

**con-dem'natory, (కండెమ్నెటరీ)** *a.* containing censure, నిందలు తెలిపెడు, దూషణను తెలుపునట్టి.

**con-demned', (కండెమ్డ్)** *p.a.* నిందింపబడిన, దండనార్హమని నిర్ణయింపబడిన.

**con-dens'ate, (కండెన్సేట్)** *vt.* the state of being compressed or made briefer or the act or result of summary of it, కొంచెం చేయు, సంక్షేపం చేయు.

**con'den-sa'tion, (కండెన్సేషన్)** *n.* 1) abridgement, epitome, సంగ్రహం- లేక సంక్షేపం చేయుట, సంగ్రహము. 2) reducing to a denser form, కొంచెమునకు కుదించుట. 3) solidification, epitomising, గడ్డగా చేయుట, సంకుచితపఱచుట.

**con-dense', (కండెన్స్)** *vt.* 1) to loose heat and change from a vapour into a liquid or to make a vapour change to a liquid, గట్టిచేయు, ఘనీభవింపజేయు. 2) abridge, solidify, to make thick and hard like a solid, కొంచెమునకు దించు, సంగ్రహంచేయు , సంకుచితం చేయు.

***synonyms :*** abridge, epitomise, precipitate.
***antonyms :*** dilute, elaborate, expand.

**con-densed', (కండెన్స్డ్)** *a.* thicking by evapourating or made short, గట్టిగాచేయబడిన, సంక్షిప్తమైన.

**con-denser, (కండెన్సర్)** *n.* converter of gas to liquid, ఘనీభవింపజేయు యంత్రం.

**con-de-scend, (కండెసెన్డ్)** *vi.* 1) deign, stoop, descend voluntarily to an equality with inferiors; దయచేయు, సమ్మతించు, తన గౌరవమునకు తక్కువైన కార్యమును చేయనొప్పుకొను. 2) to behave towards other people as though they are less important or less intelligent than you are, తక్కువ వారిగా పరిగణించు.

**con-de-scending, (కండెసెన్డింగ్)** *a.* behaviour or an example of behaviour that implies that somebody is greater than his or herself and graciously lower him, నమ్రతగల, నిగర్వమైన.

**con'de-scen'sion, (కండెసెన్షన్)** *n.* stooping to the level of one's inferiors, నమ్రత, నిగర్వం, తన అంతస్తునకు తక్కువైన కార్యమైనను చేయ సమ్మతించుదమను ఘనమైన బుద్ధి.

**con-dign, (కన్‌డెయిన్)** *a.* well-deserved, and completely appropriate, suitable, తగిన, అర్హమైన.

**condiment, (కాండిమెంట్)** *n.* something used to give relish to food, సంబారం, మిరియం మొదలగు ఆకలి పుట్టించు పదార్థం.

**con'di'tion, ★★★ (కండిషన్)** *n.* 1) the particular state of repair or ability to function of an object, situation, circumstances, స్థితి, అవస్థ. 2) rank, అంతస్తు. 3) stipulation, provision, నిబంధన, షరతు. –*vt.* 4) qualify by or impose as a c, షరతుమీద, అనగా నియమంలో ఉంచు. 5) to make people or animals act or react in certain way by gradually getting them used to a particular occasion or certain pattern of events, కొన్ని జంతువులకు శిక్షణను ఇచ్చు.

**con-di'tional, ★ (కండిషనల్)** *a.* 1) depending on conditions, షరతుతో గూడిన, నిబంధనకు లోపబడిన. –C. sale = షరతులు గల విక్రయం. C. mood = క్రియయొక్క చేదర్థక రూపం.

**con'di'tionally, (కండిషనల్లి)** *adv.* subject to conditions, with promise that all valid conditions be met, షరతు లేర్పరుపబడిన.

**con-ditioned, (కండిషన్డ్)** *a.* 1) as specified performance or quality level, షరతు లేర్పరుపబడిన. Ill c. = చెడ్డ షరతులేర్పరుపబడిన. Well c. = మంచి షరతు లేర్పరుపబడిన.

**con-dolatory, (కండొలేటరీ)** *a.* having sympathy or expressing sympathy, పరామర్శ పూర్వకమైన.

**con-dole', (కండోల్)** *vi.* express sympathetic sorrow; (foll. by *with.*) to express sympathy to somebody who is experiencing grief, loss or pain especially over a death, కూడ దుఃఖపడు, వ్యథతోనున్న వానిని పరామర్శచేయుట.

**NOTE :** *Condole* and *console* appear to be similar in meaning.
Condole expresses sympathy to the person suffering the loss.
Console means to give comfort to the person suffering the loss.
Hence they should not be confused.

**con-dole'ment, con-dol'ence,** **(కండోల్‌మెంట్, కండోలెన్స్)** *n.* expression of sympathy with another in grief, సానుభూతి చూపుట, కూడ దుఃఖించుట, ఆపద సంభవించిన వానిని పరామర్శ చేయుట.

**con-dol'er, (కండోలర్)** *n.* one who condoles or sympathises, పరామర్శ చేయువాడు, సానుభూతి చూపువాడు.

**condominium, (కండొమినియమ్)** *n.(diplom.)* joint control of a state's affairs vested in two or other states, ఒక రాష్ట్రం వారిరాజ్య వ్యవహారములపై ఇతర రాష్ట్రములవారు సమష్టిగా పొందిన అధికారం, సహాధికారం, సంయుక్తసత్త.

**Con-done, (కండోన్)** *vt.* 1) pardon, క్షమించు. 2) to regard something that is considered immoral or wrong in a tolerant way, without criticizing it or feeling strongly about it, సరిపెట్టుకొను.

**con'dor, (కండోర్)** *n.* a large vulture of the Andes with white around the neck, గూళి లేక సాళువ డేగ అను పక్షి.

**condottier'e, (కండోటియరీ)** *n.* Captain of mercenary soldiers during renaissance, పరదేశమందు కొలువు చేయుచున్న సైనికులకు నాయకుడు.

**con-duce', (కన్‌డ్యూస్)** *vi.* contribute, tend, aid, to help, contribute or lead to bringing out an action or event, దేనినేని కలుగజేయుటకు సహకారిగ నుండు, కారణమగు.

***synonyms*** **:** beneficial, helpful, stimulative.
***antonyms*** **:** adverse, unfavourable.

**con-du'cive, (కన్‌డ్యూసివ్)** *a.*1) tending, కలుగజేసెడు. 2) contributive, tending to encourage or bring about a good or intended result, కారణమైన.

**con-d'ucivement, (కన్‌డ్యూసివ్‌మెంట్)** *n.* encouraging or that which brought a good or intended result, అనుకూలమైనది.

**con'duct, ★★★ (కన్‌డక్ట్)** *n.* 1) behaviour, నడత, ప్రవర్తన. 2) management, నడిపించుట, జరిగించుట. –*vt.* 3) to carry out, manage, నడిపించు, జరిగించు. 4) lead, తీసుకొనిపోవు, దారిచూపు. (with the *refl. pron.*) 5) behave, నడచుకొను. 6) to lead instrumental or vocal group of people, వాయిద్యకారులకు సూచనలు ఇచ్చు.

> **NOTE :** *Conduct* and *behaviour* are given almost same meaning but with a difference.
> *Conduct* refers to a person's way of acting according to accepted principles.
> *Behaviour* refers to a person's way of acting in relation to other people.

**con-duc'tion, (కన్‌డక్షన్)** *n.* the passage of energy through something particularly heat or electricity, లోహంగుండ (వేడిమి మొదలగునవి) పోవుట, ఉష్ణవాహనం.

**con-duc'tive, (కన్‌డక్టివ్)** *a.* transmitting or able to transmit energy particualrly heat or electricity, నడిపించెడు.

**con-duct'or, (కన్‌డక్టర్)** *n.* 1) guide, director, somebody who takes money for tickets on a bus or train, నడిపించువాడు, దారి చూపువాడు. 2) director of orchestra or choir, సంగీతదళమును నిర్దేశించువాడు. 3) something that conveys heat or electricity, వాహకం.

**con-duc'tress, (కన్‌డక్ట్రెస్)** *n.* a woman who collects fares on a bus or train, నడపెడు స్త్రీ.

**con'duit, (కాండిట్)** *n.* 1) canal, కాలువ. 2) pipe or channel, that carries liquid to or from a place, passage, జలదారి.

**cone, ★ (కోన్)** *n.* any object or shape that has a circular base and tapers to a point at the top or has a circular top and tapers to a point at the bottom, కూచియైన ఆకారం, శంఖాకారం, శంఖువు.

**con-fab'u-la'tion, (కోన్‌ఫాబులేషన్)** *n.* 1) chat, ముచ్చటలు. 2) leisurely, సల్లాపం. 3) about something, సంభాషణ.

**confec'tion, (కన్‌ఫెక్షన్)** *n.* sweetmeat, a sweet food made by combining ingredients such as fruit nuts and sugar, మిఠాయి, భక్ష్యం.

**con-fec'tioner, (కన్‌ఫెక్షనర్)** *n.* somebody who makes or sells sweets, మిఠాయి అంగడివాడు.

**con-fec'tionery, (కన్‌ఫెక్షనరీ)** *n.* 1) a shop where sweets are sold, మిఠాయి అంగడి. 2) cook, the skill, technique, or practice of making sweets, మిఠాయి తయారు చేయు విధానము. 3) sweets, considered collectively, మిఠాయిలు, భక్ష్యములు.

**con-fed'eracy, (కాన్‌ఫెడరసీ)** *n.* an alliance, of people who have joined together to do something unlawful or joined together in an alliance, సంధి, పలువురు ఒక కార్యమున చేరుట.

**con-fed'erate, (కాన్‌ఫెడరేట్)** *n.* ally, one or two more people, groups or nations that have formed an alliance for some common purpose, సహాయుడు, ఒక కట్టుబాటులో చేరినవాడు.

**con-fed'er-a'tion, (కాన్‌ఫెడరేషన్)** *n.* league, alliance, a group of states that are allied together to form a political unit in which they keep most of their independence but act together for certain purposes such as defence, కట్టుబాటు, పరస్పర సహాయార్థం చేరిక.

**con-fer',** ★ **(కన్ఫర్)** *vi.* 1) to talk to somebody in order to compare opinions or make decisions, converse, మాటలాడు, సంభాషించు. –*vt.* 2) bestow, to give somebody or something a certain status or characteristic, ఇచ్చు, దయచేయు.

**con'ference,** ★★★ **(కాన్ఫరెన్స్)** *n.* conversation, consultation, సంభాషణ, కూడి ఆలోచించుట. 2) a meeting for consultation, గోష్ఠి, సభ.

**con-ferential, (కాన్ఫ్‌రెన్షియల్)** *a.* relating to or concerned with a conference, సమావేశ సం.

**con-fess,** ★★ **(కన్ఫెస్)** *vi. & vt.* to admit, openly a wrong doing, crime or error, చేసితినని ఒప్పుకొను, తన తప్పు ఒప్పుకొను.

**con-fes'sion,** ★ **(కన్ఫెషన్)** *n.* 1) an admission, of having done something wrong or embarrassing acknowledgment, చేసితినని ఒప్పుకొనుట, 2) a formal declaration of sins confidentially to a priest of God, పాపములను అంగీకరించుట.

**con-fes'sional, (కన్ఫెషనల్)** *a.* suited to typical of, resembling an act of confession, ఒప్పుదల సంబంధమైన.

**con-fess'or, (కన్ఫెసర్)** *n.* a priest who hears confessions and sometimes acts as a spiritual adviser, పాపములనుండి విమోచనమిచ్చెడి క్రైస్తవుల గురువు.

**confi-dant', (కాన్ఫిడ్యాంట్)** *n.* a trusted person with whom personal matters and problems are discussed, నమ్మకంగల, ధైర్యంగల, నిశ్చయంగల.

**con'fide',** ★ **(కన్ఫైడ్)** *vt.* 1) intrust, నమ్మి ఒప్పగించు, అధీనంచేయు. –*vi.* 2) trust, repose confidence; usually foll. by *in.* to tell somebody something, నమ్ము, విశ్వసించు.

***synonyms :*** admit, disclose, whisper.
***antonyms :*** hide, suppress.

**con'fidence,** ★★★ **(కాన్ఫిడెన్స్)** *n.* 1) trust, నమ్మకం, విశ్వాసం. 2) assurance of mind, belief or self assurance in somebody's ability, ధైర్యం, నిశ్చయం.

**confident,** ★★ **(కాన్ఫిడెన్ట్)** *a.* sure, certain of having the ability, judgement and resources needed to succeed, నమ్మకంగల, ధైర్యంగల, నిశ్చయంగల.

**con'fiden'tial,** ★ **(కాన్ఫిడెన్షియల్)** *a.* 1) private and secret, ఆంతరంగుడైన, 2) trustworthy, ఆప్తుడైన. 2) not available to the public, రహస్యమైన, 3) secret, carriedout, మర్మమైన.

**con'fiden'tially, (కాన్ఫిడెన్షియలీ)** *adv.* in away or method of secrecy, రహస్యంగా.

**con'fidently, (కాన్ఫిడెంట్లీ)** *adv.* 1) in a determined way, నిశ్చయంతో, 2) with belief, ధైర్యంగా.

**con-fi'gu-ra'tion,** ★ **(కాన్ఫిగరేషన్)** *n.* the way the parts or elements of something are arranged and fit together, ఆకారం.

**con'fine,** ★ **(కన్ఫైన్)** *n.* 1) boundary, limitations, restriction within bounds, పొలిమేర, ఎల్ల. –*vt.* 2) to keep somebody or something within limits, హద్దులో పెట్టు, 3) imprison, చెరలో నుండు. Be c-d = ప్రసవించి ఉండు.

***synonyms :*** bind, enclose, restrict.
***antonyms :*** free, uncover.

**con-fined', (కన్ఫైన్డ్)** *p.a.* 1) restricted in scope or application, imprisoned, కావలిలో పెట్టబడిన, ఒక హద్దులో ఉంచబడిన. 2) in childbed, giving birth or about to give birth, ప్రసవించిన.

**con-fine'ment, (కన్ఫైన్‌మెంట్)** *n.* restriction or limitation within the boundaries, imprisonment; చెఱ, కావలి, ఖైదు, నిర్బంధం, being in childbed, ప్రసవం.

**confinity, (కన్ఫినిటీ)** *n.* సామీప్యం, సాన్నిధ్యం.

**con-firm',** ★★★ **(కన్ఫామ్)** *vt.* to verify the truth of or validity of something thought to be valid, corroborate, strengthen, fix, settle, స్థిరపఱచు, దృఢపఱచు.

***synonyms :*** approve, support, validate.
***antonyms :*** deny, disapprove.

**con'fir-ma'tion, (కన్ఫమేషన్)** *n.* 1) corroboration, something that supports validates or verifies something, స్థిరపరచుట, రూఢి చేయుట, 2) formal acceptance into a church, చర్చిలోనికి అంగీకరించు.

**con-firm'ative, (కన్ఫమేటివ్)** *a.* that which confirms a thing, స్థిరపరచెడు.

**con'firm'atory, (కన్ఫమేటరీ)** *a.* that which confirms something, రూఢిచేసెడు.

**con'firmed', (కన్ఫామ్‌డ్)** *p.a.* established, that which is established or settled, స్థిరపఱుపబడిన.

**con'fiscate, (కాన్ఫిస్కేట్)** *vt.* seize somebody's property as by authority or appropriate, జప్తిచేయు, సర్కారులో కలుపుకొను.

**con'fis-cation, (కాన్ఫిస్కేషన్)** *n.* seizure of the property by the sanction of the ruling power, జప్తి, సర్కారులో చేర్చుకొనుట.

**con-fla-gra'tion, (కన్ఫ్లగ్రేషన్)** *n.* a great fire that causes a great deal of damage, పెద్దమంట, తగులబడుట.

**conflate,** (కన్‌ఫ్లెయిట్) *vt.* గ్రంథములలో రెండు పాఠాంతరములను ఒకటి చేయు, ఏకీకరించు.

**conflation,** (కన్‌ఫ్లెషన్) *n.* joining two or more things into one, ఏకీకరణం.

**con-flict,** ★★ (కాన్‌ఫ్లిక్ట్) *n.* 1) strife, యుద్ధం. 2) contention, విరోధం. 3) fight, జగడం. 4) struggle, పోసగమి. –*vi.* 5) strive, contend, fight, clash, విరోధించు, పోసగకపోవు, పోరాడు.
***synonyms :*** collision, contest, discord.
***antonyms :*** agreement, concord.

**con-flicting,** (కాన్‌ఫ్లిక్టింగ్) *a.* opposing, contending, clashing, contrary, పరస్పర విరుద్ధమైన, వికటించెడు, పోరాడెడు.

**con-flic'tion,** (కాన్‌ఫ్లిక్షన్) *n.* a continued struggle or battle, especially open warfare between opposing forces, యుద్ధం, పోరాటం, జగడం, వికటం.

**con-fluence,** (కాన్‌ఫ్ల్యూయన్స్) *n.* a flowing together of two or more streams, a point at which streams combine or a stream formed by their combining, సంగమం, రెండు మూడు నదులు కలియు స్థలం.

**con'fluent,** (కాన్‌ఫ్లూయంట్) *n.* tributary, one of two or more streams that flow together, పెద్ద నదిలో కలియు చిన్న నది.

**con'flux,** (కన్‌ఫ్లక్స్) *n.* a group, గుంపు, సంఘం.

**con-form',** ★ (కన్‌ఫామ్) *vi.* 1) to be have or think in a socially acceptable or expected way, comply, అనుసరించు, అనుగుణంగా నడచుకొను, ఒప. –*vt.* 2) make like, adapt, bring into agreement, అనుసరింపజేయు.
***synonyms :*** accord, adopt, suit.
***antonyms :*** differ, reject.

**con-form'able,** (కన్‌ఫామబుల్) *a.* 1) corresponding, agreeable, అనుగుణమైన. 2) suitable, consistent with something, అనుసరించియున్న.

**con-form'ably,** (కన్‌ఫామబ్లీ) *adv.* agreeably, in a way which is consistent with something, అనుగుణంగా, అనుసరించి.

**con-for'mation,** (కన్‌ఫామేషన్) *n.* configuration, or the shape, out line, form of something determined by the way in which its parts are arranged, రూపం, ఆకృతి.

**con-form'ity,** (కన్‌ఫామిటి) *n.* correspondence, agreement, resemblance, అనుసరించియుండుట.

**con-found',** (కన్‌ఫౌండ్) *vt.* 1) perplex, confuse, భ్రమపరచు, కలవరపెట్టు, గందరగోళపఱచు, తబ్బిబ్బుచేయు. 2) to fail to distinguish between two or more things, mistake for another, identify falsely, వేఱొకటిగా భ్రమించు.
***synonyms :*** baffle, bewilder, perplex.
***antonyms :*** clarify, clear up.

**con-found'ed,** (కన్‌ఫౌండిడ్) *p.a.* 1) confused, perplexed, కలవరపడిన, గాబరాపడిన, భ్రమజెందిన. 2) annoyed or irritated, చిరాకుపడిన. 3) not sure what to say or do because of having been shown to be wrong, తప్పును ఎత్తిచూపుటచే మాట్లాడలేకపోవు.

**con-frater'nity,** (కన్‌ఫ్రాటర్నిటి) *n.* సోదరభావం, మతం, ధర్మం మొ. వానికి సంబంధించిన సంస్థలలో పనిచేయువారు; వారి భ్రాతృత్వం, సంప్రదాయం.

**con-fre're,** (కన్‌ఫ్రెరి) *n.* ఒకేవృత్తి వ్యాపారంగల వారిలో ఒకడు, సమవ్యవసాయి.

**con-front',** ★★ (కన్‌ఫ్రంట్) *vt.* face, stand, facing or in front of to come face to face with somebody, ఎదుర్కొను, ముఖాముఖియగు.
***synonyms :*** accost, challenge, defy.
***antonyms :*** evade, escape.

**con-fuse',** ★★(కన్‌ఫ్యూజ్) *vt.* 1) perplex, confound, భ్రమపఱచు, కలవరపెట్టు. 2) disorder, తారుమారుచేయు.

> **Note :** *Confuse, embarrass, disconcert* - all mean causing discomfort or disturbing a person. But, *confuse* implies that the person cannot think properly; *embarrass* implies that the person cannot talk or act naturally; *disconcert* means that the person loses his self-control for a time.

**con-fused',** ★★ (కన్‌ఫ్యూజ్డ్) *p.a.* 1) disordered, తాఱుమాఱుగా నున్న. 2) perplexed, unable to think or reason clearly or to act sensibly, భ్రమచెందిన, తబ్బిబ్బు పడిన.

**con-fu'sion,** ★★ (కన్‌ఫ్యూజన్) *n.* 1) lack of clarity, perplexity, సంభ్రమం, తత్తరపాటు, గాబరా, తబ్బిబ్బు. 2) shame, సిగ్గు. 3) disorder, తాఱుమాఱు. 4) tumult, bustle, అల్లరి.

**con-fu-tation,** (కన్‌ఫ్యుటేషన్) *n.* refutation, to prove something is false, invalid or faulty, ఖండనం, తప్పు అని నిరూపించుట.

**con-fute,** (కన్‌ఫ్యూట్) *vt.* refute, disprove, ఖండించు, తప్పు అని సాధించు.
***synoyms :*** disprove, invalidate, rebut.
***antonyms :*** confirm, prove.

**con-geal,** (కన్‌జీల్) *vt.* 1) to become thick and soild or cause a liquid to thicken and solidify, గడ్డకట్టునట్లు చేయు. –*vi.* 2) to become or cause to become firm and strong.

**con-geal'ment,** (కన్‌జీల్‌మెంట్) *n.* the process of becoming strong and hard, transforming into a solid substance, గడ్డకట్టుట.

**con-gee',** (కన్‌జీ) *n.* 1) rice gruel, అన్నం వార్చిన గంజి. 2) porridge, జావ.

**con-gen-ial,** **(కన్‌జీనియల్)** *a.* 1) suited to the disposition, ఏకస్వభావమైన, అనుగుణమైన, అనుకూలమైన. 2) pleasant and suitable to somebody's character or taste or to a situation, ఇంపైన, స్వభావమునకు సరిపోవు.

**con-gen'ital,** **(కన్‌జెనిటల్)** *a.* 1) existing from birth, పుట్టుక నుండి ఉన్న. 2) firmly established as part of somebody's character or beliefs, జన్మతః వచ్చిన.

**con-geries,** **(కన్‌జెరీస్)** *n.* a collection or assortment of things, అనేక పదార్థముల మిశ్రపు గుట్ట, కుప్ప, రాశి.

**con-gest',** **(కన్‌జెస్ట్)** *vt.* to accumulate an abnormal amount of blood or fluid in an organ or body part as a result of disease, ఒకచోటను రక్తాధిక్యం కలుగజేయు.

**con-gest'ed,** **(కన్‌జెస్టిడ్)** *a.* having abnormal amount of blood at an organ, రక్తం గడ్డకట్టుకొనిన.

**con-ges'tion,** **(కన్‌జెషన్)** *n.* the state of having abnormal amount of blood in an organ at one place, దేహంలో ఒకచోట రక్తం అధికంగా కూడుట.

**con-glo'bate,** **(కన్‌గ్లోబేట్)** *a.* 1) shaped like a globe, గుండ్రని. 2) shaped like a ball, ఉండగానున్న. –*vt.* 3) to form or be formed into a globe or a ball, ఉండగా చేయు, గోళీకరించు.

**con-glom'erate,** **(కన్‌గోమరేట్)** *vt.* gather into a ball or mass, bring things together to form into a ball or a mass, ఉండగాచేయు, ఒకటిగా చేయు.

**synonyms :** accumulate, congregate.
**antonyms :** diversify, separate.

**con-glom'er-a'tion,** **(కన్‌గ్లామరేషన్)** *n.* a mixed mass, an accumulation or mass of dissimilar material or elements, ఉండ అగుట, ఒకటి అగుట, మిశ్రమ.

**con-glu'tinant,** **(కన్‌గ్లూటినెంట్)** *a.* 1) Conglu'tinate, కలుపునట్టి, అంటించెడు. *vt.* 2) glue together, అంటించు, జిగటతో అంటించు. 3) Conglu'tion, *n.* అంటుకొని ఉండుట; అంటింపు.

**con-grat'ulate,** ★ **(కన్‌గ్రాచ్యులేట్)** *vt.* felicitate, to express pleasure or a approval to somebody for an achievement or good fortune or on a special occasion, ఒకరికి కలిగిన మేలు జయం మొదలైనవానిని చూచి తాను సంతసించు, అభినందించు.

**con'grat'u-lation,** ★ **(కన్‌గ్రాచ్యులేషన్)** *n.* 1) expression of sympathetic pleasure, కూడ సంతోషించుట. 2) the expression of pleasure to somebody for an achievement or good fortune or on a special occasion, అభినందనం.

**con-grat'ulatory,** **(కన్‌గ్రాచ్యులేటరీ)** *a.* expressive of sympathetic joy, on some body's success achievement or on good fortune, కూడ సంతోషమును తెలిపెడు.

**con-gregate,** **(కాన్‌గ్రిగేట్)** *vi.* 1) to come together in a group, గుంపుగా కూడు. –*vt.* 2) bring together, assemble, గుంపుగా చేర్చు.

**con'gre-gation,** ★ **(కాన్‌గ్రిగేషన్)** *n.* 1) an act of coming together or assembling, గుంపుకూడుట. 2) assembly, a gathering, సభ, సమాజం. 3) a group of people who have gathered together for a religious service, మత సమావేశం.

**con-gre-ga'tional,** **(కాన్‌గ్రిగేషనల్)** *a.* of or related to a congregation, సమాజ సం.

**con'gress,** **(కాన్‌గ్రెస్)** *n.* 1) conference or meeting or representatives, సభ, సమాజం. 2) coition, sexual intercourse, రతి, సంభోగం.

**con'gruence,** **(కాన్‌గ్రూయన్స్)** *n.* 1) a coinciding, agreeing, or being in harmony, consistency (maths), అనుగుణ్యత, పొసగుట, అవిరుద్ధత. 2) a statement that two quantities or geometrical structures are congruent, రెండు రాసులు లేక క్షేత్రములు సమానతను తెలుపు నిర్దేశం.

**con-gruent,** **(కాన్‌గ్రూయన్ట్)** *a.* 1) consistent, corresponding to or consistent with each other or something else, అనుగుణ్యమైన, సంగతమైన, అవిరుద్ధమైన. 2) with identical geometrical shapes, ఒకే రకమైన క్షేత్రంతో సర్వసమతగల.

**con-gru-ity,** **(కాన్‌గ్రూయటి)** *n.* consistency or aggrement, అనుగుణ్యత, అవిరుద్ధత.

**con'gruous,** **(కాన్‌గ్రూయస్)** *a.* consistent, accordant, suitable, అనుగుణ్యమైన, అవిరుద్ధమైన, పరస్పర విరుద్ధంలేని, ఒకటితో ఒకటి పొసగెడు.

**con'gruously,** **(కాన్‌గ్రూయస్లీ)** *adv.* in a way which is congruent, అనుగుణ్యంగా.

**conic, conical,** **(కోనిక్,కోనికల్)** *a.* of the form of a cone, అదొకపాటుగానున్న, కూచిగానున్న, శంఖాకారంగా ఉన్న.

**con-jectural,** **(కన్‌జెక్టరల్)** *a.* guessed at, based on conjective or guess, ఊహింపబడిన, ఉజ్జాయింప బడిన.

**con-jec'ture,** **(కన్‌జెక్చర్)** *n.* ఊహ, ఉజ్జాయింపు *vt.* &*vi.* guess, surmise, a conclusion, judgement or statement based on incomplete or inconclusive information, ఊహించు, ఉజ్జాయించు, అనుకొను.

**con'join,** **(కన్‌జాయిన్)** *vi.* unite to join two or more things together or become joined together, చేర్చు.

**con-joint,** (కన్‌జాయింట్) *a.* 1) united; done by involving or relating two or more combined entities, సంయుక్తమైన, కూడిన, ఒకటిగా. 2) joined together or combined, ఒకటిగా చేసిన.

**con-jointly,** (కన్‌జాయింట్లీ) *adv.* unitedly, in a way in which two or more things are joined together, కలసి, కూడి, చేరి, ఒకటిగా.

**con-jugal,** (కాన్‌జుగల్) *a.* relating to marriage or husbands and wives, వివాహ సం.

**con'jugate,** (కాన్‌జుగేట్) *vt.* give the inflections of a verb for tense, number etc., క్రియారూప నిష్పత్తిచేయు.

**con'ju-ga'tion,** (కాన్‌జుగేషన్) *n.* the different patterns of inflection of a given verb, క్రియారూప నిష్పత్తిచేయు, 2) set of verb inflections, క్రియల రూపములు.

**con-junct',** (కాన్‌జన్క్ట్) *a.* attached or joined, సంయుక్తమైన, కూడిన.

**con-junc'tion,** (కన్‌జన్‌క్షన్) *n.* 1) combining of several things, union, చేరిక, సంయోగం. 2) a word that is used to link sentences, clauses, phrases or words eg. 'and', but 'if' etc., సముచ్చయం.

**con-junctive,** (కన్‌జెక్టివ్) *a.* connecting, serving to join things together, కలిపెడు, కలుపునట్టి.

**con-junc'ture,** (కన్‌జన్క్చర్) *n.* 1) union, కలియుట. 2) juncture, crisis, సమయం, తరుణం.

**con-ju'ration,** (కన్‌జ్యురేషన్) *n.* 1) binding by an oath, ఒట్టుపెట్టుట. 2) incantation, అభిమంత్రణం, 3) a word or phrase that a magician says when casting a spell, మంత్రం.

**con-jure',** (కన్‌జూర్) *vt.* ఒట్టుపెట్టు, ఆనపెట్టి పిలుచు. – *vi.* juggle, to perform illusions and magic tricks that require agile magic tricks, గారడీ విద్యచేయు, యక్షిణీ విద్యచేయు, మంత్రించు.

**conj'urer,** (కన్‌జూరర్) *n.* juggler, somebody who performs tricks involving manual agility and the illusion of magic as an entertainment, గారడీవాడు, మాంత్రికుడు.

**con-jur'ing,** (కన్‌జూరింగ్) *n.* magic, the performance of tricks that involve manual agility or the illusion of magic, గారడీ విద్య.

**conk,** (కాన్క్) *n.* ముక్కు, (గ్రామ్యపదం).

**con-nas'cence, con-nas'cency,** (కనాసెన్స్, కనాసెన్సీ) *ns.* 1) con'nate, ఏకకాలమందు జన్మించుట, జంటగా పుట్టుట. *a.* 2) connatural, ఏకకాలమందు జన్మించిన, జంటగా పుట్టిన, సహజాతమైన. *a.* సహజమైన, సమస్వభావమైన.

**con-nect,** ★★★ (కనెక్ట్) *vt.* join, unite, combine, associate, to link or join two or more parts, things or people together, చేర్చు, కూర్చు, సంబంధం కలుగజేయు.

*synonyms :* associate, combine, unite.
*antonyms :* disconnect, disunite.

**con-nect'ed,** ★ (కనెక్టిడ్) *p.a.* joined, related, joined or linked formerly together, చేరిన, సంబంధించిన.

**con-nec'tion,** ★★★ (కనెక్షన్) *n.* 1) the linking or joining of two or more parts, things or people, union, కూడిక, చేరిక, కలియుట. 2) bond, link, కలుపునది. 2) relationship, సంబంధం, బంధుత్వం. 3) relation, బంధువు, చుట్టం. 4) context, సందర్భం. 5) coherence, dependence, పొందిక, సంబంధం. 6) intercourse, సంసర్గం.

**con-nect'ive,** (కనెక్టివ్) *a.* 1) linking or joining two or more parts, things or people, కలిపెడు.

**con'nex'ion,** (కనెక్షన్) connection, the linking or joining of two or more parts, things or people, కలుపుట.

**con-niv'ance,** (కనాయివన్స్) *n.* 1) voluntary oversight, passive consent, చూచిచూడనట్లు ఊరకుండుట. 2) secret joint conspiring or plotting, రహస్యపు అంగీకారం.

**con'niv'e,** (కనాయివ్) *vi.* 1) overlook *(t);* usually foll by *at,* చూచిచూడనట్లూరకుండు. 2) to plan secretly to do something usually something wrong or illegal, రహస్యపు కుట్రకు ఆలోచనచేయు.

**con'nois-seur',** (కనాయిస్యూ(ర్)) *n.* critical judge, somebody who has a specialist knowledge in a particular field, గుణజ్ఞుడు, రసజ్ఞుడు, అభిజ్ఞుడు.

**con'no'ta'tion,** (కనోటేషన్) *n.* 1) meaning, అర్థం, 2) an additional sense or senses associated with or suggested by a word or phrase, అధికార్థం, శబ్దార్థం.

**con'note,** (కనోట్) *vt.* have as additional implied meaning, అర్థమిచ్చు.

**con'nu'bia'l,** (కన్యూబియల్) *a.* conjugal, matrimonial, dealing with or relating to marriage, వివాహ సం.

**con'quer,** ★ (కాన్కర్) *vt.* 1) to win and take into control of a place by force of arms, గెలుచు. 2) seize area by military force, vanquish, defeat, overcome, subdue, surmount, జయించు, ఓడించు.

*synonyms :* annex, overcome.
*antonyms :* surrender, yield.

**conquered,** (కాన్కర్డ్) *p.a.* that which is won, జయింపబడిన.

**conqueror,** **(కాన్కరర్)** *n.* 1) victor, winner, vanquisher, జయించినవాడు, 2)somebody who has enjoyed great success at war and has defeated an enemy or enemies, విజేత.

**con'quest,** ★ **(కాన్వెస్ట్)** *n.* 1) victory, జయం, గెలుపు. 2) that which is conquered, లోబఱచుకొనుట, జయింపబడినది. 3) taking control, of a place or people by force of arms, ఆక్రమించుకొనుట.

**consan-guin-eous,** **(కన్‌శాన్‌గ్వినస్)** *a.* 1) related by birth, రక్తసంబంధం గల, 2) descended from the same family or ancestors, ఒకే వంశమునకు చెందుట.

**consan-guin'ity,** **(కన్‌శాన్‌గ్వినటీ)** *n.* 1) blood-relationship, రక్తసంబంధం, 2) descending from the same family or ancestors, ఒకే వంశమునకు చెందుట.

**con'science,** ★★ **(కన్‌షన్స్)** *n.* the moral sense, the internal sense of what is right and what is wrong that governs somebody's thoughts and actions urging him to do right rather than wrong, మనస్సాక్షి.

**con'sci'entious,** **(కాన్‌షియెన్‌షస్)** *a.* 1) scrupulous, న్యాయబుద్ధిగల. 2) right, just, a task, న్యాయమైన, మనస్సాక్షికి సమ్మతమైన. 3) thorough and diligent in performing, చిత్తశుద్ధిగల.

**con'sc'ientiously,** **(కాన్‌షియస్‌స్లీ)** *adv.* in accordance with somebody's conscience, న్యాయబుద్ధితో, మనస్సాక్షికి సమ్మతముగా, న్యాయముగ.

**con'scionable,** **(కాన్‌షియనబుల్)** *a.* 1) just, న్యాయమైన, ధర్మమైన, 2) acceptable according to somebody's conscience, చిత్తానుసారమైన.

**con'scious,** ★★ **(కాన్‌షస్)** *a.* 1) knowing or aware that one lives & thinks, తెలివిగల. 2) knowing, aware, sensible, జ్ఞాపకముగల, ఎఱిగియున్న. He is c. of his faults = వాడు తన తప్పులను ఎఱుగును.

*synonyms :* alert, heedful, intentional.
*antonyms :* careless, heedless, unconscious.

**con'sciously,** **(కాన్‌షియస్‌లీ)** *adv.* knowingly, ఎఱిగి, ఎఱుకతో.

**con'sciousness,** ★★ **(కాన్‌షియస్‌నెస్)** *n.* 1) faculty of knowing what passes in one's own mind, ఎఱుక, చైతన్యం, జ్ఞాపకం.

**con'script,** **(కాన్‌స్క్రిప్ట్)** *n.* one who is enrolled in the army by force, సేనలో చేర్చుకొనుటకు బలవంతంగా తేబడినవాడు.

**con-scrip'tion,** **(కాన్‌స్క్రిప్షన్)** *n.* obligatory enrolment of citizens for a period of national service usually in the armed forces, బలవంతంగా సేనలో చేర్చుకొనుట.

**con'secrate,** **(కాన్‌సిక్రేషన్)** *vt.* 1) devote to sacred uses, పవిత్రంచేయు, సమర్పించు, భగవత్కార్యమునకు వినియోగపఱచు. 2) to ordain a priest as a bishop, బిషప్‌గా నియమించు. 3) to dedicate to something or purpose, ఒక పనికి అంకితంచేయు.

*synonyms :* dedicate, devote.
*antonyms :* desecrate, disdain.

**con'se-cra'tion,** **(కాన్‌సిక్రేషన్)** *n.* 1) to make sacred, పవిత్రంచేయుట. 2) dedication to the service of God, సమర్పణ, దైవ విషయమై వినియోగ పఱచుట.

**con'secutive,** **(కాన్‌సిక్యూటివ్)** *a.* 1) successive, following one after another, as c. numbers or years, వరుసగానున్న, నడుమను తెంపులేకుండ నున్న, 2) following a logical or chronological sequence, హేతుబద్ధమైన చారిత్రక పద్ధతిని అనుసరించు.

*synonyms :* succeeding, unbroken.
*antonyms :* discontinuous, broken.

**con-sec'utively,** **(కాన్‌సిక్యూటివ్‌లీ)** *adv.* one after another without interruption, వరుసగా, నడుమను తెంపు లేకుండ.

**consene'scence,** **(కన్‌సెన్‌సెన్స్)** *n.* వార్ధక్యంవలన క్షీణించుట.

**con'sen'sus,** ★★★ **(కాన్‌సెన్‌సస్)** *n.* 1) unanimity, సమ్మతం, ఏకీభావం. 2) general or wide spread agreement among all the members of a group, సర్వాంగీకారం.

**con'sent,** ★★ **(కన్సెంట్)** *n.* 1) agreement, సమ్మతి, అంగీకారం. –*vt.* 2) agree, assent; accede, ఒప్పుకొను, సమ్మతించు.

**consen-ta'neous,** **(కన్సెంటానియస్)** *a.* suitable, అనుగుణమైన, తగిన.

**consen'tient,** **(కాన్‌సెన్షియంట్)** *a.* agreeing, ఒప్పుకొనిన, ఏకాభిప్రాయంగల.

**con-sequence,** ★★★ **(కాన్‌సీక్వెంన్స్)** *n.* 1) something that follows as a result, effect, ఫలం, పర్యవసానం. 2) importance, ముఖ్యత, ఆవశ్యకత. In c. = ఆ హేతువుచేత.

**con'sequent,** ★ **(కాన్‌సీక్వెంట్)** *a.* following as a result or effect, కలిగెడు, ఫలంగా ఏర్పడెడు.

**con'sequen'tial,** **(కాన్‌సీక్వెన్షియల్)** *a.* 1) resulting, సంభవించెడు. 2) used to describe costs, loss or damage beyond the market value of the object lost or damaged, including other indirect costs arising, ఫలితంగా జరుగు, అగు.

**con'sequently',** **(కాన్‌సీక్వెంట్లీ)** *adv.* 1) therefore, కాబట్టి, కనుక. 2) as a result or in the view of this, ఫలితంగా.

**con-serv'ancy,** (**కన్సర్వెన్సీ**) *n.* 1) preservation, రక్షణం, కాపాడుట. 2) a commission, court or board with authority to regulate and protect a water way, port or area of and often wildlife, రక్షక వ్యవస్థ.

**con-serv'ant,** (**కన్సర్వెంట్**) *a.* one that protects or preserves, భద్రంచేసెడు.

**con-ser'va'tion,** (**కన్సర్వేషన్**) *n.* 1) preservation, రక్షణం, కాపాడుట. 2) safety, క్షేమం. 3) the keeping or protecting of something from loss or damage, సంరక్షణం.

*synonyms :* economy, maintenance, upkeep.
*antonyms :* change, destruction, neglect.

**con-serv-atism,** (**కన్సర్వేటిజ్మ్**) *n.* reluctance to accept a change or new ideas, మార్పులకు ఇష్టంలేక యుండుట, పూర్వాచార పాలనం.

**con'serv'ative,** (**కన్సర్వేటివ్**) *a.* 1) preservative, సంరక్షించెడు. 2) supporting, belonging to or associated with a conservative party, opposed to change, సంప్రదాయములను వదలకుండవలెననుపట్టుదల గల. –*n.* 3) one who is opposed to change, మార్పులకు ఇష్టం లేనివాడు, సాంప్రదాయ పాక్షికుడు.

**con'ser'va-toire',** (**కన్సర్వేటాయి(ర్)**) *n.* advanced music or drama school, సంగీతపాఠశాల.

**con'ser-va'tor',** (**కన్సర్వేటర్**) *n.* protector, preserver, somebody who is responsible for looking after or restoring exhibits, in a museum or other things like wild animals etc., సంరక్షించువాడు.

**con-serv'atory,** (**కన్సర్వేటరీ**) *n.* 1) greenhouse, మొక్కలు మొ. వానిని జాగ్రత్త పెట్టుస్థలం. –*a.* 2) preserving, a room with galss wall and roof where plants are grown and displayed for summer, సంరక్షకమైన.

**con-serve',** (**కన్సర్వ్**) *vt.* 1) preserve, జాగ్రత్తపెట్టు, కాపాడు. 2) preserve with sugar etc., to keep something especially a cultural or environmental resource, పండ్లు మొదలగువానిని చక్కెర మొదలగువానితో వేసి చెడకుండునట్లు చేయు.

*synonyms :* contemplate, examine, ponder.
*antonyms :* ignore, neglect.

**con-sider,** ★★ (**కన్సిడర్**) *vt. & vi.* 1) to think carefully, ఆలోచించు, విచారించు, 2) regard, look upon, view, తలచు, ఎంచు. [L. *con.* together + *sidus, siderirs,* star. lit. to look at the stars.]

**con-siderable,** ★★★ (**కన్సిడరబల్**) *a.* 1) not little, large, much, కొంచెముకాని, ఆలోచింపదగినంత, విస్తారమైన, అధికమైన, 2) important, గొప్ప. 3) large enough to be important, పరిగణింపదగినంత.

**con-siderably,** ★★ (**కన్సిడరబ్లీ**) *adv.* 1) to a significant degree, పరిగణింపదగినంత, 2) with a far from negligible amount of something, కొంచెం కాకుండ, ఆలోచనకు తేదగినంత విస్తారంగా, 3) greatly, much, మిక్కిలి.

**consid'erate,** (**కన్సిడరేట్**) *a.* 1) thoughtful, ఆలోచనగల, నిదానంగల, ఆత్రపడక విచారించెడు. 2) deliberate, mindful of the needs, wishes and feelings of the others, బుద్ధిపూర్వకమైన.

**con-sid'erately,** (**కన్సిడరేట్లీ**) *adv.* with a well thought over idea or plan, ఆలోచనతో, చక్కగా ఆలోచించి.

**con-sid'eration,** ★★★ (**కన్సిడరేషన్**) *n.* 1) thinking, deliberation, ఆలోచన, విచారణ. 2) reason, కారణం. 3) compensation, ప్రతిఫలం.

**con-sid'ering,** ★★ (**కన్సిడరింగ్**) *prep.* 1) in view of, చూడగా, ఆలోచించి. 2) taking something into account, పరిగణలోనికి తీసుకొని.

**con-sign',** (**కన్సైన్**) *vt.* deliver, to hand somebody or something into, ఒప్పగించు, స్వాధీనము చేయు.

**con'sign-ee',** (**కన్సైనీ**) *n.* the person, people or organization to whom something is delivered, సరుకులను ఒప్పగింత చేసికొనిన వాడు.

**con-sign'ment,** (**కన్సైన్మెంట్**) *n.* 1) consigning, ఒప్పగింత. 2) goods sent for sale or being disposed, అమ్మకము కొఱకు పంపబడిన సరకులు.

**consilience,** (**కన్సీలియన్స్**) *n.* 1) acceptance, concilient, సమ్మతి. *a.* 2) accepted or agreed upon, సమ్మతించెడు.

**con-sist,** ★★★ (**కన్సిస్ట్**) *vi.* (foll. by *of* or *in*) 1) to be made up of several diverse elements, be composed or made up; foll, కలిగియుండు, అయియుండు, చేయబడి ఉండు. by *with,* 2) to be made up, పొసగియుండు.

**con-sist'ence, con-sistency,** ★ (**కన్సిస్టెన్స్, కన్సిస్టెన్సీ**) *n.* 1) congruity, agreement, సంగతము, అవిరుద్ధత, అనుగుణ్యత. 2) degree of density, the ability to maintain a particular standard or repeat a particular task with minimal variation, చిక్కన, చిక్కదనము.

**con-sistent,** ★★ (**కన్సిస్టెంట్**) *a.* 1) congruous, compatible, accordant, సంగతమైన, అవిరుద్ధమైన, పొందికగా ఉండెడు, అనుగుణ్యమైన. 2) uniform, reasonably logically harmonious, ఏకరీతిగా నున్న.

**con-sistently,** (**కన్సిస్టంట్లీ**) *adv.* in a way which is suitable, అనుగుణ్యముగా, పొందికగా.

**consistory,** (**కన్సిస్టరీ**) *n.* పరిషత్తు, ఆచార్యపరిషత్తు.

**conso'ciate,** **(కన్‌సోసియేట్)** *n. & a.* to enter or welcome some body into a friendly association, జతపడుట, జతకూడుట, జతకట్టుట, జతకూడిన.

**con-sole',** **(కన్‌సోల్)** *vt.* solace, cmfort, soothe, alleviate the grief of, ఓదార్చు, ఊఱడించు, దుః ఖోపశమనము చేయు.

**con'so-la'tion,** **(కన్‌సొలేషన్)** *n.* solace, soothing, a source of comfort to somebody who is upset, distressed or deserved, ఓదార్పు, ఊరడింపు.

**con-sola'tory,** **(కన్‌సొలేటరీ)** *a.* soothing, solacing, to comfort somebody in distress, ఓదార్చెడు.

**con-sol'idate,** ★ **(కన్‌సాలిడేట్)** *vt.* 1) unite, combine to bring business or business activities together or come together into a single unit;, కూర్చు, ఒకటిగాజేయు. 2) to strengthen in one's position and power, శక్తులను కూడగట్టుకొను.
**synonyms :** combine, solidify, unify.
**antonyms** : diffuse, divide, separate.

**con-sol'i-dated,** **(కన్‌సాలిడేటిడ్)** *p.a.* that which is strengthened, that which is brought together, గట్టిచేయబడిన, ఒకటిగా జేయబడిన.

**con-sol'i-da'tion,** **(కన్‌సాలిడేషన్)** *n.* bringing together of two or more activities together, combination, any process by which a loose deposit is compacted into a hard one, పేరుకొనుట, గట్టిచేయుట, ఒకటిగా చేయుట.

**con-sols,** **(కన్‌సోల్‌జ్)** *n.pl.* government loans with a fixed interest rate and no date of maturity in U.K., దొరతనమువారు అప్పుపుచ్చుకొని ఇచ్చుపత్రం లేక పత్రములు.

**con'sonance,** **(కన్‌సొనన్స్)** *n.* 1) congruity, consistency, agreement or harmony, పొందిక, ఐకమత్యం, ధ్వని, మేళనం. 2) close similarity between consonants or groups of consonants especially at the end of words, హల్లుల మధ్యగల ఏకరూపత, అంత్యప్రాస. eg. come - home.

**con'sonancy,** **(కన్‌సోనన్సీ)** *n.* agreement or harmony with others, having similar sounds, పొందిక, ఐకమత్యం.

**con'sonant,** ★ **(కన్‌సొనంట్)** *a.* 1) consistent, agreeing, అనుసరించియున్న, అవిరుద్ధమైన, పొసగియున్న. *–n.* 2) speech sound other than vowel, a speech sound produced partly or totally blocking the path of the air through the mouth or the letter of the air, హల్లు, వ్యంజనం, పొల్లు.

**con'sonantly,** **(కన్‌సొన్యాంట్లీ)** *adv.* in a consistent way in an agreeable manner, అనుసరణంగా, పొసగికగా.

**con'sort,** **(కన్‌సార్ట్)** *n.* 1) companion, సహవాసి. 2) wife, భార్య. 3) husband, భర్త. 4) ship that escort another ship, ఒక ఓడను అనుసరించి ఉండు ఇంకొక ఓడ. *–vi.* to associate with or spend time in the company of, సహవాసం చేయు, కలిసిఉండు.

**con'spectus,** **(కాన్‌స్పెక్టస్)** *n.* synopsis of something, సంగ్రహం, సారనిదర్శనం.

**cen'spi-cu'ity,** **(కాన్‌స్పిక్యూటీ)** *n.* conspicuousness, easily or clearly visible thing something which attracts attention, స్ఫుటంగా కనబడుట, దృష్టిని కట్టివేయునది.

**con-spicuous,** **(కాన్‌స్పిక్యుఅస్)** *n.* 1) prominent & distinct, స్ఫుటంగా కనబడెడు. 2) eminent, easily or clearly visible, attracting attention, ప్రధానమైన.
***synonyms :*** apparent, glaring, visible.
***antonyms :*** inconspicuous, insignificant.

**con'spi-c'uously,** **(కాన్‌స్పిక్యులస్లీ)** *adv.* in a way attracting attention, easily or clearly visible, సుస్పష్టంగా, స్ఫుటంగా.

**con-spic'uousness,** **(కాన్‌స్పిక్యుఅస్‌నెస్)** *n.* a system of attracting attention, స్ఫుటంగా కనబడుట, సుస్పష్టత.

**con-spir'acy,** ★ **(కాన్‌స్పిరసీ)** *n.* plot, a plan or agreement among somebody of a secret plot to commit an illegal or subversive action, కుట్ర, దురాలోచన.

**con'spir'ant,** **(కాన్‌స్పిరన్ట్)** *a.* a person who takes part in a secret plot to commit an illegal or suppressive action, దురాలోచన చేసెడు.

**con-spir-ator,** **(కాన్‌స్పిరేటర్)** *n.* plotter, one who takes part in conspiracy, కుట్రలో చేరినవాడు.

**conspire,** **(కన్‌స్పైర్)** *vi. & vt.* plot together, to plan or agree in secret with others to commit an illegal or subversive act, కుట్రచేయు, దురాలోచన చేయు.

**conspurca'tion',** **(కాన్‌స్పర్కేషన్)** *n.* అసహ్యతను తెలియజేయుట, ఒక వ్యక్తికిగాని చట్టమునుగాని ఆచారమునుగాని ప్రచారంనుండి తప్పించవలసినదని ఘోషపెట్టుట.

**con'stable,** ★★ **(కాన్‌స్టబుల్)** *n.* a police officer of the lowest rank, బంట్రౌతు, పోలీసు.

**con'stabulary,** **(కాన్‌శ్టా'బ్యులరీ)** *n.* 1) a police force for a city or a district, పోలీసులు, 2) an organised force or constables operating in an area, పోలీసుల వర్గం.

**con'stancy,** **(కాన్‌స్టెన్సీ)** *n.* 1) steadiness, firmness, unchangeableness, నిలకడ, స్థిరత, నిశ్చలత. 2) firmness of mind, fidelity, ప్రేమ, అభిమానం మొదలైనవి విడువమి, 3) loyalty, the quality of remaining faithful to a person, విశ్వాస పాత్రత.

**con'stant,** ★★★ (కాన్‌స్టాన్ట్) *a.* 1) always, continual, ఎడతెగని, నిరంతరమైన. 2) unchanging, firm, invariable, స్థిరమైన, మారని. 3) permanent, శాశ్వతమైన. 4) resolute, స్థిరబుద్ధిగల.
*synonyms :* dependable, incessant, steady.
*antonyms :* fickle, irregular, variable.

**constant dollars,** (కాన్‌స్టాన్ట్ డాలర్స్) *pl. n.* dollars valued at a rate that applied on a particular date in the past, గడచిన కాలంలో ఒక డాలరు యొక్క విలువను ఒక ప్రత్యేక సమయానికి ఎంత విలువ ఉన్నదో తెలుపుట.

**con'stantly,** ★★ (కాన్‌స్టాన్‌ట్లీ) *adv.* 1) always, continually, ఎడతెగకుండ, నిరంతరంగా. 2) forever, శాశ్వతంగా.

**con'stel-la'tion,** (కానస్టలేషన్) *n.* a group of stars, visible from earth that forms a distinctive pattern and has a name linked to its shape, నక్షత్ర సముదాయం, నక్షత్రరాసి.

**con-sternate',** (కాన్‌స్టర్నేట్) *vi.* to fill somebody with alarm, confusion or dismay, తల్లడపాటు చెందు, భీతిచెందు.

**con'ster na'tion,** (కాన్‌స్టర్నేషన్) *n.* terror, alarm, a feeling of bewilderment and dismay, తల్లడపాటు, భీతి.

**con'stipate,** (కాన్‌స్టిపేట్) *vt.* to cause somebody or something to become constipated, మలబంధంచేయు.

**con'sti-pa'tion,** (కాన్‌స్టిపేషన్) *n.* constiveness, a condition in which a person or animal has difficulty in eliminating solid waste from the body and the faeces are hard and dry, మలబద్ధం.

**con-stit'uency,** ★★ (కాన్‌స్టిట్యూయన్సీ) *n.* one of the district into which a country is divided for election purposes, నియామకుల సముదాయం, నియోజకవర్గం.

**con'stit'uent,** ★★ (కాన్‌స్టిట్యూయంట్) *a.* 1) component, ఒకదానియొక్క అవయవమైన. –*n.* 2) component element; one of the materials or elements that make up something, ఒకదానిలో చేరియున్న భాగం. 3) voter, నియామకుడు.

**con'stitute,** ★★ (కాన్‌స్టిట్యూట్) *vt.* 1) appoint, ఏర్పఱచు, నియమించు. 2) form, compose, make up, to be amount to or have the status of a particular thing, రచించు, కట్టుబాటుచేయు.

**con'sti-tu'tion,** ★★★ (కాన్‌స్టిట్యూషన్) *n.* 1) formation, నిర్మాణం, ఏర్పాటు. 2) regulation, కట్టుబాటు, నిబంధన. 3) a written statement outlining the basic laws or principles by which a country or organization is governed, the fundamental principles, as of a government, రాజనీతి, పద్ధతి, రాజ్యాంగం, సంవిధానం. 4) natural condition of the body, nature, శరీర ప్రకృతి, స్వభావం.

**con'sti-tu'tional,** ★★ (కాన్‌స్టిట్యూషనల్) *a.* 1) natural, organic, జన్మసిద్ధమైన, సహజమైన. 2) lawful, legal, involving the constitution of a country or an organisation, నిబంధనకు లోబడిన, క్రమమైన.

**con-strain',** ★ (కన్‌స్ట్రెయిన్) *vt.* compel, to force, somebody to do something especially through pressure of circumstances or a sense of obligation, బలవంతంచేయు, నిర్బంధించు.
*synonyms :* check, confine, curb.
*antonyms :* free, relax.

**con-straint',** (కన్‌స్ట్రెయింట్) *n.* 1) compulsion; force, నిర్బంధం, బలవంతం. 2) restraint, something that limits the freedom to act spontaneously, అడ్డం.

**con-strict,** (కన్‌స్ట్రిక్ట్) *vt.* 1) to make something narrower or become narrower, అదుము, అణచు. 2) to suffocate prey by squeezing, ఎరను అణచి చంపు.

**con-strict'er,** (కాన్‌స్ట్రిక్టర్) *n.* a large non venomous snake like anaconda, boa, కొండచిలువ.

**con'stric'tion,** (కాన్‌స్ట్రిక్షన్) *n.* contraction, the process of becoming narrower or of making something narrower, అదుముట, అణచుట.

**con-strin'ge,** (కన్‌స్ట్రింజ్) *vt.* to cause something to contract or grow narrow, ముడుచుకొనజేయు.

**con-strin'gent,** (కన్‌స్ట్రిన్జెంట్) *a.* compressing, having the quality of causing something to contract or grow narrower, ముడుచుకొనజేయు స్వభావంగల.

**con-struct',** ★★★ (కన్‌స్ట్రక్ట్) *vt.* 1) build, కట్టు, నిర్మించు, 2) form, to assemble something by putting together different parts in an ordered way, కల్పించు, రచించు.
*synonyms :* compose, erect, formulate.
*antonyms :* demolish, destroy.

**con-structer,** (కన్‌స్ట్రక్టర్) = Constructor, one who builds or constructs something.

**con-struc'tion,** ★★★ (కన్‌స్ట్రక్షన్) *n.* 1) building, కట్టుట, నిర్మాణం. 2) interpretation, వాక్యమందలి అన్వయం, అర్థం, తాత్పర్యం, వ్యాఖ్యానం, 3) a geometric figure drawn acurately in accordance with given measurements, జ్యామితిలో క్షేత్ర నిర్మాణం.

**con-struct'ive,** ★ **(కన్‌స్ట్రక్టివ్)** *a.* 1) involved in construction, నిర్మించుశక్తిగల. 2) based on what somebody infers from other statements, ఆధారపరంగా.

**con-struct'or, (కన్‌స్ట్రక్టర్)** *n.* one who built, కట్టినవాడు.

**con'strue, (కన్‌స్ట్రూ)** *vt.* 1) interpret, అర్థం చెప్పు. 2) phrase, అన్వయం చెప్పు. 3) to analyse the grammar of a piece of text, for a text, to be translated, అన్వయం వివరించు.

**consub-stan'tial, (కన్‌సబ్‌శ్టాన్షియల్)** *a.* of the same kind or nature, ఏకీభూతమైన.

**con'suetude, (కాన్‌సుట్యూడ్)** *n.* a long standing custom or right, రూఢి, మామూలు, ఆచారం, వ్యవహారమందు నిలిచి ఉన్నది.

**con'sul, (కన్‌స్యూల్)** *n.* a government official living in a foreign city to promote the commerce of the official's own state and protect its citizens, ఒక రాజ్యంనందు పరరాజ్యం తరఫున నుండు మంత్రి.

**con-sular, (కన్‌స్యూలర్)** *a.* relating to the person who lives in another country on behalf of his native country, ఒక రాజ్యమున మఱియొక రాజ్యం తరపున నుండు మంత్రి సంబంధమైన.

**con'sulate, (కన్‌సులేట్)** *n.* 1) consuls office or official residence, ఒక రాజ్యమున నుండు మరియొక రాజ్యం తరపు మంత్రి యొక్క స్థానం, 2) the political office or period of office of a consul or the jurisdiction of a consul, రాయబారి యొక్క ఉద్యోగ కాలము.

**con-sult,** ★★ **(కన్‌సల్ట్)** *vt. & vi.* 1) take the opinion of, ఒకరితో ఆలోచించు, సలహా అడుగు. 2) to ask for specialist advice or information especially from a professional, నిపుణుని అభిప్రాయం కోరు.

**con'sul-ta'tion,** ★★ **(కన్‌సల్‌టేషన్)** *n.* a discussion especially in order to ascertain opinions or reach an agreement, ఒకరితో ఆలోచన చేయుట.

**consul-ta'tive, (కన్‌సులేటివ్)** *a.* available for consultation or involved in consultation, ఒకరితో ఆలోచన చేసెడు.

**con-sume',** ★★ **(కన్స్యూమ్)** *vt.* 1) waste, destroy, హరించు, క్షీణింపజేయు. 2) eat up, భక్షించు, తిను. 3) burn, దహించు. 4) spend, వ్యయం చేయు. 5) to fill somebody's mind or attention fully, మనస్సును పూర్తిగా మరల్చు. 6) to buy goods or services produced by other people, ఇతరులు తయారుచేసిన వస్తువులనుకొను.

*synonyms :* absorb, devour, spend.
*antonyms :* preserve, save.

**con-sum'er,** ★★★ **(కన్స్యూమర్)** *n.* somebody who buys goods or services, somebody or something that consumes something, by eating it, drinking it or using it up, వ్యయంచేయువాడు, అనుభవించువాడు.

**con-su'ming, (కస్స్యూమింగ్)** *a.* so intense as to take up all of somebody's attention, time and energy, దహించెడు, తినివేసెడు.

**con-sum'mate, (కన్సమేట్)** *a.* 1) perfect, complete, పూర్వమైన, అత్యంతమైన.–con' –*vt.* 2) complete, to bring something such as a business deal to a conclusion, పూర్తిచేయు, సమాప్తిచేయు. 3) to bring a relationship to completion or to gratify desire especially by having sexual intercourse bringing of something to a satisfying completion, సంబంధంను సంపూర్తిచేయు.

**con-sum'ma'tion, (కన్సమేషన్)** *n.* completion, సమాప్తి.

**con-sump'tion,** ★★ **(కన్‌జమ్షన్)** *n.* 1) waste, క్షయం. 2) expenditure, అనుభవించుట, వినియోగపఱచుట, కాజేయుట. 3) eating, తినుట. 4) pulmonary tuberculosis, క్షయరోగం.

**con-sump'tive, (కన్‌సంప్టివ్)** *a.* affected by tuberculosis, afflicted with consumption, వ్యయకరమైన, క్షయరోగియైన.

**contabe'scence, (కంటాబెసెన్స్)** *n.* Con-tabes'cent, పుప్పొడికోశంలో నుండి పైకి రాకుండ హరించిపోవుట. *a.* కృశించెడు, క్షయించెడు, క్షీణించు.

**con'tact,** ★★★ **(కన్‌టాక్ట్)** *n.* touch, స్పర్శ, తాకుట.

**con-ta'gion, (కన్‌టేజియన్)** *n.* 1) communication of diseases by touch, స్పర్శ వలన రోగ వ్యాపనం, అంటు. 2) a harmful or corrupting influence with a tendency to spread, హాని కలిగించు ప్రభావం.

**con'ta'gious, (కన్‌టేజియస్)** *a.* catching by touch, able to be passed by contact, స్పర్శ వలన వ్యాపించెడు, అంటెడు.

**con-tain',** ★★★ **(కంటెయిన్)** *vt.* comprise, hold, to have something inside or to hold something, పట్టు, కలిగియుండు, ఇముడ్చుకొనియుండు.

**contained, (కంటెయిన్డ్)** *pa.* comprised, that which is kept inside or which is lying inside, లోపల అణగియున్న, ఇమిడియున్న.

**containing, (కంటెయినింగ్)** *a.* having, comprising, లోపల కలిగియున్న.

**con-tam'inate, (కంటామినేట్)** *vt.* pollute, defile, to make something impure, unclean or polluted especially mixing harmful impurities into it, అంటుచేయు, అపరిశుద్ధం చేయు.

*synonyms :* debase, stain, vitiate.
*antonyms :* clean, purify.

**con-tami'nation, (కంటామినేషన్)** *n.* pollution, the act or process of contaminating something or becoming contaminated or the unclean or impure state that results from them, అంటు, అశుచి.

**contango, (కంట్యాంగో)** *n.* (*pl. oes.*), formerly the postponement of the delivery of stock to a broker and payment for it from one account day to the next, షావుకారికి వస్తువులు కొనేవాడు, ఇచ్చే డోకడా.

**con-temn', (కన్‌టెమ్)** *vt.* despise, scorn, to view or treat somebody with contempt, అలక్ష్యంచేయు, తృణీకరించు.

**con'template, ★★ (కాంటెంప్లేట్)** *vt. & vi.* 1) meditate, ధ్యానించు. 2) intend, తలచు, ఉద్దేశించు. 3) view, చూచు, 4) to look at something thoughtfully and steadily, పరిశీలించు. 5) to think about spiritual matter, ఆధ్యాత్మిక విషయాలను గురించి ఆలోచించు.

**con'tem-pla'tion, (కాన్‌టెంప్లేషన్)** *n.* meditation, long and attentive consideration or observation of something, ఆలోచన, ధ్యానం.

**con-tem-plative, (కాంటెంప్లేటివ్)** *a.* meditative, calm and thoughtful or inclined to be this way, ధ్యానపరుడైన.

**con-tem'po-ra'neous, (కంటెంపరానియస్)** *a.* contemporary, existing, occurring or beginning at the same time or during the same period of time as something else, ఏకకాల మందుండెడు.

**con-tem'porary, ★★★ (కంటెంపరరీ)** *a.* 1) existing at the same time, ఏకకాలమందుండెడి. –*n.* 2) one who lives at the same time with another, సమకాలికుడు.

**con-tempt', ★ (కంటెమ్ప్ట్)** *n.* scorn, disregard, attitude of utter disgust or hatred, అలక్ష్యం, తిరస్కారం.
*synonyms :* derision, disgrace.
*antonyms :* admiration, regard.

**con-tempt'ible, (కంటెమ్ప్టబుల్)** *a.* 1) disgust or hatred, తిరస్కరింపబదగిన. 2) mean, vile, deserving to be hated with contempt, హేయమైన, నీచమైన.

**con-temp'tuous, (కన్‌టెంప్ప్యుఅస్)** *a.* scornful, insolent, feeling, expressing or demonstrating a strong dislike or utter lack of respect for somebody or something, తిరస్కరించెడు, తృణీకరించెడు.

**contemp'tuously, (కంటెంప్ప్యుఅస్‌లీ)** *adv.* in a contemptuous manner, తృణీకారంతో, తిరస్కారంతో.

**con-tend', ★ (కంటెండ్)** *vi.* 1) fight, strive, contest, to argue or claim that something is true, పోరాడు, కలహించు, జగడమాడు. 2) to compete for something especially a prize or trophy, పోటీపడు.

**con-tend'ing, (కంటెండింగ్)** *a.* in away to argue or claim that something is true, పోరాడెడు.

**con'tent, ★★★ (కంటెన్ట్)** *a.* 1) satisfied, తృప్తిపొందిన. –*vt.* 2) satisfy, తృప్తి పొందించు. –*n.* 3) satisfaction, తృప్తి. Con' – లోనిది, లోపలనున్నవి, 4) that wh. is contained; కొలత.
*synonyms :* appease, pacify.
*antonyms :* displease, discontent.

**content'ed, (కన్‌టెన్‌టిడ్)** *p.a.* satisfied, peacefully happy and satisfied with the way things are or with what one has done or achieved, తృప్తి పొందిన.

**con-tent'edly, (కన్‌టెన్‌టిడ్లీ)** *adv.* with satisfaction, in a satisfied way, in a happy mood, తృప్తితో, సంతోషంతో.

**con-tent'edness, (కన్‌టెన్‌టిడ్‌నెస్)** *n.* contentment, తృప్తి, సంతుష్టి.

**con-ten-tion, ★ (కన్‌టెన్షన్)** *n.* contest, strife, fight, dispute, పోరు, జగడం, వివాదం.

**con-ten'tious, (కన్‌టెన్షస్)** *a.* quarrelsome, disputatious, కలహప్రియుడైన.

**con-tent'ment, (కన్‌టెన్ట్‌మెంట్)** *n.* satisfaction, content, తృప్తి, సంతుష్టి.

**con'tents, ★ (కన్‌టెట్స్)** *n. pl.* 1) the things contained; కొలత, the amount of something contained in something other; లోపలనుండు వస్తువులు లేక విషయములు, 2) subject matter, పఠన విషయములు.

**con-ter'minous, (కన్‌టెర్మినస్)** *a.* 1) contiguous, చేరియున్న. 2) enclosed inside a common boundary, ఒక సరిహద్దుగల. 3) meeting end to end so that where or when one finishes the next begins, ఒకటి వెంట ఇంకొకటి జరుగు.

**con-test, ★★ (కన్‌టెస్ట్)** *vt.* & *vi.* 1) contend for, పోరాడు, వివాదంచేయు. 2) dispute, పోటీపడు. –Con' –*n.* 3) contention, dispute, పోరు, జగడం, 4) an orgnized competetion for a prize or title, ఉత్తమమైనది కనుగొనుటకు పెట్టుపోటీ, 5) struggle for control, పోటీ.

**con-test'able, (కన్‌టెస్టబుల్)** *a.* that which can be argued or contested, వాదింపదగిన.

**con-text,** ★★★ **(కన్‌టెక్స్ట్)** *n.* the words phrases or passages that come before and after a particular word or passage in a speech or piece of writing, పూర్వోత్తర సందర్భం, సంబంధం.

**con'ti-gu'ity, (కన్‌టిగ్విటి)** *n.* contact, closeness in space or time to something or actual contact with it along one side, చేరిక, తాకియుండుట.

**con-tig'uous, (కన్‌టిగ్యుఅస్)** *a.* 1) touching, adjoining, adjacent, చేరియున్న, తాకియున్న, 2) neighbouring, ప్రక్కన ఉన్న.

**con'tinence, (కన్‌టినన్స్)** *n.* self restraint, control over physical, especially sexual, impulses leading to self-restraint, moderation or abstinence, ఇంద్రియ నిగ్రహం.

**con'tinent,** ★★ **(కాంటినెన్ట్)** *n.* 1) any of the seven large continuous land masses that constitute most of the land on the surface of the earth, మహాద్వీపం, అవిచ్ఛిన్నమైన భూఖండం. 2) land above sea level, నీటికి పైన ఉండు నేల.

**con'tinen'tal,** ★★ **(కంటినెన్టల్)** *a.* relating to earth's continents, మహాద్వీప సం.

**con-tin'gence, con-tin'gency, (కంటిన్‌జెన్స్, కంటిన్‌జెన్సీ)** *n.* chance, accident, casualty, an event that may occur in the future, జరుగదగినది, అనిశ్చయత్వం, దైవఘటన.

**con-tin'gent, (కంటిన్‌జెన్ట్)** *a.* casual, accidental, dependent on what may happen and as yet unknown event or circumstance, జరుగదగిన, అనిశ్చయమైన, దైవవశమైన.

**con-tin'ual,** ★ **(కంటిన్యుఅల్)** *a.* unceasing, constant, happening again and again especially regularly, ఎడతెగని, విడువని.

**con-tin'ually, (కంటెన్యుఅలీ)** *adv.* something that stops from time to time but continues intermitnently over along period, ఎడతెగకుండ, విడువకుండ.

**con'tin'uance, (కంటిన్యుఅన్స్)** *n.* 1) continuation, ఉన్నస్థితిలోనే ఉండుట. 2) constancy, the fact or quality of continuing to be in a particular situation, to exist or to occur beyond the present time into the future, స్థిరత్వం.

**con-tinua'nt, (కంటెన్యుఅన్ట్)** *a.* stop to take a change, ఉన్నస్థితిలో నుంచెదు.

**con-tinua'te, (కంటిన్యుయేట్)** *a.* to continue without any stop or pause, విడువకుండ నడపెదు.

**con-tin'u-a'tion,** ★ **(కన్‌టిన్యుయేషన్)** *n.* 1) continuance, prolongation, ఉన్నట్లే ఇంకను నుండుట, చేయుచున్నట్లే ఇంకను చేయుట. 2) rest, remainder, మిగులు, శేషము. 3) the renewal of an action, event or process after it has been interrupted, ఆపిన తరువాత తిరిగి ప్రారంభించు, కొనసాగింపు.

**con-ti'nue,** ★★★ **(కన్‌టిన్యు)** *vi.* 1) remain in the same state, keep on, ఉన్నస్థితిలోనే ఉండు, ఎడతెగకుండ ఉండు, ఇంకను ఉండు. —*vt.* 2) prolong, extend, do still more or longer, ఎడతెగకుండ చేయు, సాగించు, ఇంకను చేయు.

**con'ti-nuity,** ★★ **(కన్‌టెన్యుటి)** *n.* uninterrupted succession, ఎడతెగకుండ ఉండుట.

**con-tin'uous,** ★★ **(కన్‌టిన్యుఅస్)** *a.* unceasing; prolonged, uninterrupted, protracted, ఎడతెగని, విడువని.

> **NOTE :** 1. **continual; continuous;**
> continual emphasises happening frequently with breaks.
> continuous emphasises happening without any break.
> **2. continuance; continuation;**
> continuance relates to intransitive senses - be in existence.
> continuation relates to transitive senses - keep up, resume etc.

**con'tin'uously, (కన్‌టిన్యుఅస్‌లీ)** *adv.* without any break or interruption, ఎడతెగకుండ, తెంపులేకుండ, విడువకుండ.

**cont'line, (కాంట్‌లైన్)** *n.* పేనిన త్రాటి పిరుల నడుమనుండే నరద.

**con-torniate, (కంటార్నియేట్)** *a.* (పతకమందు) నాలుగు ప్రక్కలను తగులుచుండు వలయాకారంగా చెక్కిన నరదగల. *n.* పతకం.

**contorno, (కంటార్నో)** *n.* రూపరేఖ.

**con-tort', (కంటార్ట్)** *vt.* twist out of natural shape, వంకరచేయు.

**con-tort'ed, (కన్‌టా(ర్)టిడ్)** *a.* greatly or violently twisted out of shape, వంకరపోయిన.

**con-tor'tion, (కంటార్షన్)** *n.* a twisting of something especially a part of the body out of its natural shape, వంకర, వికారం.

**con'tour', (కంటూర్)** *n.* an out line, especailly of something curved or irregular, ఆకృతి, ఆకారం.

**contra, (కంట్రా)** (prefix), 1) against, opposite, contrasting, eg. contraband, lower in pitch, contrabass. విరుద్ధమైన, విపరీతమైన. తక్కువ ధ్వని తీవ్రతగల. eg.

**con'traband, (కంట్రాబ్యాండ్)** *a.* 1) bought or sold especially imported or exported illegally, నిషేధింపబడిన. —*n.* 2) goods that are illegally imported or exported, తీసుకొని రాగూడని నరుకు.

**con'tract,** ★★★ **(కాంట్రాక్ట్)** *vi.* 1) shrink; ముడుచుకొనిపోవు, చిన్నదగు, 2) make an agreement, ఒప్పందం చేసికొను, గుత్తచేయు. –*vt.* 2) press, compress, lessen, condense, చిన్నదగునట్లుచేయు, ఇముడ్చు, అణచు. 3) acquire, catch, as to c. a disease, తగ్గించుకొను, తనకు అబ్బునట్లు చేసికొను. 4) abbreviate, అక్షరలోపంచేసి చిన్నదిగా చేయు. C. a debt = అప్పుచేయు. –*n.* 5) agreement to marry, ఒప్పందం, జట్టి, గుత్త, ఒడంబడిక, వివాహ ఒడంబడిక. [L. *Con*, together + *traho*, to draw].

**con-tract'ed,** **(కంట్రాక్టిడ్)** *a.* 1) shrunken, ముడుచుకొనిన. 2) that which was agreed upon by a written agreement, ఒప్పందం చేసికొనబడిన, గుత్తచేయబడిన.

**con-tractile,** **(కంట్రాక్టైల్)** *a.* able or tending to shrink together or become narrow, ముడుచుకొనెడు, చిన్నదిగా చేయునట్టి.

**con-trac'tion,** **(కంట్రాక్షన్)** *n.* 1) shrinking; reducing in size, ముడుచుకొనిపోవుట. 2) catching, తగిలించుకొనుట. 3) abbreviation, అక్షరలోపం చేసి చిన్నదిగా జేయుట. C. of debts = అప్పులుచేయుట.

**con-tract'or,** ★ **(కంట్రాక్టర్)** *n.* a company or individual with a formal contract to do a specific job supplying labour and materials and providing and overseeing staff if needed, ఒప్పందం చేసికొనినవాడు, గుత్తకాడు.

**con'tra-dict',** ★ **(కాంట్రడిక్ట్)** *vt.* deny, oppose, gainsay. [L. *contra*, against + *dico*, to speak.] to argue against the truth or correctness of somebody's statement or claim, కాదను, లేదను, ఎదిరించు.

*synonyms :* counter, dispute, negate
*antonyms :* agree, confirm, corroborate

**con'tra-dic'tion,** ★ **(కాంట్రడిక్షన్)** *n.* 1) denial, opposition, కాదనుట, మాఱాడుట. 2) inconsistency, అసంగతం, విరుద్ధం.

**con'tra-dict'ory,** **(కాంట్రడిక్టరీ)** *a.* 1) opposite, విరుద్ధమైన. 2) inconsistent, పరస్పర విరుద్ధమైన.

**con'tradis-tinc'tion,** **(కాంట్రాడిస్టిన్క్షన్)** *n.* distinction by contrast, differences between two things by identifying their contrasting qualities, భేదం, వ్యత్యాసం, తేడా.

**con'tradis-tin'guish,** **(కంట్రాడిస్టిన్గ్విష్)** *vt.* to make difference between two things by contrasting their different qualities, భేద పఱచు, తేడా కనపఱచు.

**contra-posi'tion,** **(కంట్రాపొజిషన్)** *n.* opposition, contrast a position opposite to or against something, వ్యత్యాసం, విరోధం, విపర్యయం.

**con'tra-ri'ety,** **(కంట్రారిటి)** *n.* the state or quality of opposing or being contrary, పరస్పర విరోధం, వ్యతిరేకం.

**con'trarily,** **(కాంట్రరిలి)** *adv.* 1) opposite in direction, విరుద్ధంగా. 2) not at all in agreement with something, ప్రతికూలంగా.

**con'trary,** ★ **(కాంట్రరీ)** *a.* 1) opposite in direction, విరుద్ధమైన, ప్రతికూలమైన, వ్యతిరేకమైన. –*n.* 2) opposite, contradictory, విరుద్ధమైనది, వ్యతిరేకం.

*synonyms :* adverse, discordent, opposite
*antonyms :* obliging, similar

**con-trast',** ★★★ **(కాంట్రాస్ట్)** *vt.* 1) to compare different things or arrange them in away that highlights their differences, భేదంను చూపు. –*vi.* భేదం కలిగియుండు. –Con'–*n.* 2) a difference or something that is different, compared with something else, భేదం, వ్యత్యాసం.

*synonyms :* disparity, distinction, opposition
*antonyms :* comparison, difference, similarity

**con'trate,** **(కంట్రేట్)** *a.* to have saw like teeth for a plane in perpendicular position, తలమునకు సమకోణంగా రంపంవంటి పండ్లుగల (చక్రం).

**con-travalla'tion,** **(కంట్రావలేషన్)** *n.* the line of buildings and other constructions made between the fort attacked and the army residences, ఒక నగరంను ముట్టడించినవారు నగరమునకును, తమ శిబిరమునకు నడుమకట్టిన కట్టడములు, గోడలు మొదలగువాని పంక్తి.

**con'tra-vene',** **(కంట్రవీన్)** *vt.* 1) to break a law or rule, ఎదిరించు. 2) oppose to disagree with or oppose a statement or decision, అడ్డగించు.

*synonyms :* break, disobey, violate
*antonyms :* uphold, support, confirm

**con'tra-ven'tion,** **(కంట్రవెన్షన్)** *n.* opposition, breaking a rule or law, విరోధం, ప్రతికూలం.

**con'trib'ute,** ★★★ **(కంట్రిబ్యూట్)** *vt.* to give money to something such as a fund or charity, for a specific purpose along with others, give as aid, ఇతరులతోకూడ కలిసి కొంత మట్టుకు ఇచ్చు, సహాయం చేయు. చందాయిచ్చు. —*vi.* 2) to do or give something along with others that helps to achieve a specific purpose or goal, సహాయమగు, అనుకూలించు.

**con'tri-bution,** ★★★ **(కంట్రిబ్యూషన్)** *n.* 1) aid, సహాయం, 2) subscription, something given such as money or time especialy to a common fund or for a specific purpose, చందా.

**con-trib'utive,** **(కంట్రిబ్యూటివ్)** *a.* that which gives some help or aid, సహాయకారియైన.

**con-trib'utor,** **(కంట్రిబ్యూటర్)** *n.* 1) one who contributes, సహాయం చేయువాడు, చందా ఇచ్చువాడు. 2) one of the people supplying material for a publication or broadcast, ప్రకటింపబడిన పుస్తకమునకు లేక ప్రసారమైన భాషణమునకు వ్రాతమూలక సహకారం ఇచ్చినవాడు.

**con-trib'utory,** **(కంట్రిబ్యూటరీ)** *a.* having the quality of contribution or aiding, సహకారియైన.

**con'trite,** **(కంట్రయిట్)** *a.* repentant, genuinely and deeply repentive or sorry about something, పశ్చాత్తాపంగల.

**con-tri'tion,** **(కంట్రిషన్)** *n.* repentence, deep and genuine feelings of guilt and remorse, పశ్చాత్తాపం.

**con'triv'ance,** **(కంట్రివన్స్)** *n.* 1) clever idea, యుక్తి, ఉపాయం. 2) device, plan, కల్పన. 3) a cleverly made device or machine especially one that is unusual, నేర్పుగా చేయబడిన పరికరం. 4) a plan intended to deceive, కపటోపాయం.

**con'triv'e,** **(కంట్రైవ్)** *vt.* devise, plan, to accomplish something by being clever and creative, యుక్తిచేయు, కల్పించు, పన్ను.

**con-triver,** **(కంట్రైవర్)** *n.* schemer, a person who cleverly formulates deceitful or skilful ideas, పన్నువాడు, కల్పించినవాడు, యుక్తిచేసినవాడు.

**con-trol,** ★★★**(కంట్రోల్)** *n.* 1) power or authority, అధికారం. 2) take under, స్వాధీనం, వశం. 3) check, limit, restraint, ఆపు, అదుపు, హద్దు, ఖాయిదా. –*vt.* 4) rule, ఏలు, 5) subdue, అణచు, కట్టుబాటులో నుంచు.

**con-trol'lable,** **(కంట్రోలబుల్)** *a.* that which can be controlled or kept under authority, అణచగూడిన, వశ్యం చేసికొనగల.

**con-trol'ler,** ★ **(కంట్రోలర్)** *n.* 1) somebody in a managing, supervising or monitoring position, అధికారి, విచారణ కర్త. 2) one who checks the accounts of others by a counter-roll, లెక్కలను పరిశీలనచేసెడి అధికారి.

**con'tro-ver'sial,** ★★ **(కంట్రావర్షియల్)** *a.* provoking strong disagreement or disapproval, వివాదాస్పదమైన.

**con'tro-ver'sialist,** **(కంట్రవర్షియలిస్ట్)** *n.* one given to controversy, especially in public debate etc., వాదించువాడు.

**con'tro-ver'sy,** ★★ **(కంట్రవర్సీ)** *n.* dispute, disagreement on a contentions topic strongly felt or expressed by all those concerned, వాదం, తర్కం.

***synonyms :*** argument, quarrel, wrangle
***antonyms :*** accord, agreement

**con-trovert,** **(కంట్రవర్ట్)** *vt.* dispute, to argue strongly against something, కాదని వాదించు, తర్కించు.

**con-tro-ver'tible,** **(కంట్రవర్టిబుల్)** *a.* having the reason or cause to disagree on something, వివాదాస్పదమైన.

**con'tu-ma'cious,** **(కన్ట్యుమసియస్)** *a.* 1) obstinate, stubborn, fragrantly insubordinate or rebellious, అణగని, తిరుగబడెడు. 2) persistently refusing to appear in court or to obey a court order without good reason, కోర్టుధిక్కారం.

**con'tumacy,** **(కన్ట్యూమసి)** *n.* disobedience, fragrant disobedience or rebelliousness, తిరుగబడుట.

**con'tu-me'lious,** **(కన్ట్యూమెలియస్)** *a.* insolent, having or showing an insulting, scornful or contemptuous attitude, తిరస్కరించెడు.

**con'tumely,** **(కన్ట్యూమ్లీ)** *n.* insolence, insulting, scornful or contemptuous language or treatment, తిరస్కారం.

**con-tuse',** **(కన్ట్యూస్)** *vt.* beat or bruise, to bruise a body part, నలగగొట్టు.

**con-tu'sion,** **(కన్ట్యూషన్)** *n.* a bruise or an injury to the body in which skin and bones are not broken but damage is done to tissues under the skin causing a bruise or bruises, నలగగొట్టుట, చితుకగొట్టు.

**co-nun'drum,** **(కనన్డ్రమ్)** *n.* riddle, చిక్కుగల ప్రశ్న, విడికథ.

**con'va-lesce',** **(కన్వలెస్)** *vi.* recover health, to spend time recovering from an illness or medical treatment especially by resting, స్వస్థమగు, గుణమగు, బాగగు.

**con'va-les'cence,** **(కన్వల్‌సెన్స్)** *n.* gradual recovery of health after an illness or medical treatment for the period spent recovering, స్వస్థమగుచున్న స్థితి, రోగంనుండి తిరుగుముఖం.

**con'va'les'cent,** **(కన్వల్‌సెన్ట్)** *a.* somebody who is recovering from sickness or medical treatment, రోగం కుదిరి యథాస్థితికి వచ్చుచున్న, తేఱుచున్న. –*n.* వ్యాధి కుదిరి స్వస్థపడుచున్నవాడు.

**con-vec'tion,** **(కన్వెక్షన్)** *n.* ద్రవంలోను, వాయువులలోను ఉష్ణాదులు వ్యాపించు విధం, ప్రవాహం, ఉష్ణసంవహనం.

**con-vene',** **(కన్వీన్)** *vt.* 1) to call together for or arrange a formal meeting, సభ కూర్చు, సమావేశపరచు. –*vi.* 2) assemble, to come together, సభకూడు, సమావేశమగు.

**conven'er,** **(కన్‌వీనర్)** *n.* one who forms or calls together for or arrange a formal meeting, సభకూర్చువాడు, సమావేశ కర్త.

**con-ven'ience,** ★ **(కన్‌వీనియన్స్)** *n.* 1) ease, comfort, suitableness, the quality of being easy, useful or suitable, అనుకూలం, సౌఖ్యం, వసతి, వాటం, 2) somebody's personal comfort, వ్యక్తిగత సౌఖ్యం.

**con-veni-ent,** ★★ **(కన్‌వీనియంట్)** *a.* useful or suitable, because it makes things easier or does not involve much effort or trouble, అనుకూలమైన, వసతిగా నున్న, వాటంగానున్న.

**con-ven'iently,** ★ **(కన్వీనియంట్లీ)** *adv.* close by, without difficulty, in a convenient way, అనుకూలంగా, వసతిగా, వాటంగా.

**con'vent,** **(కాన్వెంట్)** *n.* monastery, సన్యాసుల మఠం.

**con-ven'ti'cle,** **(కన్వెంటికల్)** *n.* 1) an unlawful or secret religious gathering or the building where it is held, గుప్త సమాజం. 2) usage, లోకరూఢి, సంకేతం, ఆచారం, సంప్రదాయం. 3) assembly, సభ. 4) agreement, ఒడంబడిక.

**con-ven'tional,** ★★★ **(కన్వెన్షనల్)** *a.* 1) resting on general agreement, సాంకేతికమైన, లోకరూఢియైన, సంప్రదాయకమైన. 2) conforming to socially, accepted customs of behaviour or style, పదుగిరిచే అంగీకరింపబడి అనుసరింపబడు.

**con-vent'ual,** **(కన్వెంచుఅల్)** *a.* relating to or resembling a convent in quietness, simplicity or discipline, సన్యాసుల మఠ సంబంధమైన.

**con-verge',** **(కన్వర్జ్)** *vi.* 1) tend to one point, ఒకచోట కూడు, ఒకచోట కలియు. 2) to reach the same point coming from different directions, అనేక దిక్కుల నుంచి వచ్చి ఒక బిందువు వద్ద కూడు. 3) gradually to become less different and eventually the same, ఒకటి అగు.

***synonyms :*** concentrate, gather, mingle.
***antonyms :*** disperse, diverge.

**con-ver'gence,** **(కన్వర్జెన్స్)** *n.* combining together from different directions, ఒకచోట కూడుట.

**con-vergency,** **(కన్వర్జెన్సి)** *n.* characteristic of meeting at one point coming from many directions, ఒకచోట కూడుట, ఏకస్థలమును కూడుట.

**con'versant,** **(కన్వర్సెంట్)** *a.* 1) knowing about something or familiar with it from experience or study, తెలిసిన. 2) acquainted, versed (in); generally used with *with* or *in*, నిపుణుడైన.

**con'ver-sa'tion,** ★★★ **(కన్వర్సేషన్)** *n.* an informal talk with somebody especially about ideas etc., familiar talk, సంభాషణ.

**con'versa'tional,** **(కన్వర్సేషనల్)** *a.* pert. to a discourse or talk especially to the ability to say interesting things, సంభాషణ సంబంధమైన.

**con'ver-sa-tionalist, con'ver-sa'tionist,** **(కన్వర్‌సేషనలిస్ట్, కన్వర్‌సేషనిస్ట్)** *n.* 1) one who excels in conversation, చక్కగా సంభాషించువాడు. 2) somebody who enjoys talking to people or has the ability to converse in an interesting engaging manner, చక్కని మాటకారి.

**con-verse',** **(కన్వర్స్)** *vi. a.* 1) discourse, talk, to have a conversation, మాటలాడు, సంభాషించు. –*a.* 2) the opposite of something, reversed, తలక్రిందు చేయబడిన. –*n.* 3) that which is reversed, తలక్రిందైనది. 4) conversation, సంభాషణ.

**con'versely,** ★ **(కన్వర్స్‌లీ)** *adv.* opposite or reverse, తలక్రిందుగా.

**con-ver'sion,** ★★ **(కన్వర్షన్)** *n.* 1) change, in the nature, form or a function of something, మార్పు. 2) change of one's own religion, అన్యమత ప్రవేశం, మతాంతరీకరణం.

**con-vert',** ★★ **(కన్వర్ట్)** *vt.* 1) to change the nature of or form of something, change, transform, మార్చు. 2) admit into a new religion, మతాంతరీకరణంచేయు, అన్యమతంలో ప్రవేశింపజేయు. –*n.* 3) proselyte, neophyte, అన్యమతంలో ప్రవేశించినవాడు.

**con-vert'ible,** **(కన్వర్టిబుల్)** *a.* changeable, capable of being changed from one form, function or use to another, మార్చదగిన.

**con'vex,** **(కన్వెక్స్)** *a.* *opp.* to Concave, with a surface that curves out wards rather than inwards, బోడి, ఉబ్బెత్తుగా ఉన్న, కుంభాకారపు.

**con-vex'ity,** **(కన్వెక్సిటి)** *n.* quality of outwardly curving, న్యుబ్జత, బోడిగా నుండువైపు, కుంభాకారం.

**con-vex'ly,** **(కన్వెక్స్‌లీ)** *adv.* in a way curving outside, ఉబ్బెత్తుగా.

**con-vey,** ★★ **(కన్వే)** *vt.* 1) carry to another place, take transmit, తీసుకొనిపోవు, మోసికొనిపోవు. 2) transfer, (దాన విక్రయాదులవలన) ఇచ్చు. 3) communicate, impart, తెలియజేయు.

**con-vey'ance,** **(కన్వేయన్స్)** *n.* 1) carrying, తీసికొని పోవుట. 2) carriage, బండి మొదలైనది. దాన విక్రయాది పత్రం.

**con-vey'ancer,** **(కన్వేయన్సర్)** *n.* a person who writes legal documents, పత్రములు వ్రాసే పనిచేయువాడు.

**con-vict',** (కన్విక్ట్) *vt.* 1) pronounce guilty, sentence, దోషి అని తీర్పు చేయు, తప్పుమోపు. –Con', *n.* 2) criminal, నేరస్థుడు, ఖైది. 3) somebody serving a prison sentence, జైలుశిక్ష అనుభవించు చున్నవాడు.

**con-vic'tion,** ★★ (కన్విక్షన్) *n.* 1) sentence, నేరస్థాపన. 2) strong belief or opinion held firmly, convictive, నిశ్చయం, నమ్మకం. *adj.* powerful enough to convince or persuade, అభిప్రాయమునకు వచ్చునట్లు చేయగల.

**con-vince',** ★★★ (కన్విన్స్) *vt.* satisfy by proof, to make somebody sure or certain of something, నమ్మించు, ఒప్పించు.

**con-vinced',** ★ (కన్విన్స్‌డ్) *p.a.* that which can persuade or do something, నమ్మిన, ఒప్పిన.

**con-vin'cible,** (కన్విన్సిబుల్) *a.* that which can make believe certain things or ideas, నమ్మింపదగిన.

**con-vin'cing,** ★★ (కన్‌విన్సింగ్) *a.* producing conviction or belief, నమ్మకమును పుట్టించెడు, ఒప్పించెడు.

**con'vivi'al,** (కన్వివియల్) *a.* 1) enjoyable because of its friendliness, ఉల్లాసమైన, 2) gay, jovial, ఉత్సవ సం.

**con-vi-viality,** (కన్వివియాల్టి) *n.* gayness, joy, ఉత్సాహం, ఉల్లాసం.

**con'vo-cation,** (కన్వొకేషన్) *n.* 1) a large formal, assembly, సభ. 2) the arranging or calling of a formal meeting, సంప్రదాయపూర్వక సభను ఏర్పాటుచేయుట. 3) a university meeting, పట్టప్రదాన సభ.

**con-voke',** (కన్వోక్) *vt.* convene, to call a formal meeting or call people together for such a meeting, సభ కూర్చు.

**con-volute,** (కన్వల్యూట్) to twist or coil something in folds, మెలిచుట్టు.

**convo-luted,** (కన్వల్యూటిడ్) *a.* 1) having many twists, coils or whorls, మెలితిరిగిన. 2) too complicate or intricate to understand easily, చాలా చిక్కైన.

**con'vo-lu'tion,** (కన్వల్యూషన్) *n.* 1) winding, a curve, coil or twist, మెలి, చుట్టు తిరుగుడు. 2) a complexity or intricacy especially one of many, చిక్కు, తికమక.

**con-volve',** (కన్వల్వ్) *vt.* to wind up, twist or coil, మెలిచుట్టు, పెనచు.

**con-voy,** (కన్వాయి) *n.* 1) escort, తోడు, కావలి, మార్గమున సాయంగా వచ్చెడు బలం. 2) a group of vehicles or ships travelling together, often with an escort for protection, గౌరవంగా తోడువచ్చు వాహనములు.

**con-vulse,** (కన్వల్స్) *vt.* 1) cause to shake with laughter or a strong emotion, గడగడ వణకించు. 2) contract violently, shake, ఈడ్పులను, కంపమును కలుగజేయు. 3) an extreme disruption or disturbance, తీవ్ర నిరోధం.

**convul'sed,** (కన్వల్స్‌డ్) *a.* having severe shaking of the body or limbs కొట్టుకొనుచున్న, ఈడ్పులుగల.

**con-vul'sion,** (కన్వల్షన్) *n.* violent contraction of the muscles, spasm, వణకు, ఈడ్పు, కొట్టుకొనుట, వంకరపోవుట.

**con-vul'sive,** (కన్వల్సివ్) *a.* 1) sudden jerky or uncontrollable, వంకరలుపోవునట్టి. 2) under going or producing uncontrollable jerking of the body or limbs, వణకించునట్టి, ఈడ్పులుగల.

**con-vuls'ively,** (కన్వల్సివ్‌లీ) *adv.* in a way producing uncontrollable jerking of the body or limbs, వంకరలు తిరుగునట్టి గుణం గలదిగా.

**cony, coney,** (కోనీ) *n.* a rabbit especially the common domesticated European rabbit, గుంటచెవులపిల్లి.

**coo,** (కూ) *vi.* to make the soft warbling sound that is characteristic of pigeons, (పావురం) కూయు.

**cook,** ★★★ (కుక్) *n.* (*f.*), 1) one who prepares food, వంటవాడు, వంటకత్తె. -*vt.* 2) prepare for eating, వండు, పచనంచేయు.

**cooked,** (కుక్డ్) *p.a.* that which is heated on fire and made ready to eat, వండబడిన.

**cook'ery,** ★ (కుకరి) *n.* 1) cooking, వంట, పాకం. 2) the art of cooking, the skill or activity of preparing food, పాకశాస్త్రం.

**cooking,** ★★ (కుకింగ్) *n.* 1) the skill or practice of preparing food, వంట, పచనం. *adj.* 2) intended for use in cooking rather than for consumption, వంటకు తగిన.

**cook'maid,** (కుక్‌మెయిడ్) *n.* a woman servant who is employed for help in cooking, a female engaged for cooking, వంటకత్తె, వంటవానికి సహాయం చేయునది.

**cook'room,** (కుక్ రూమ్) *n.* kitchen, the part of the house where cooking is done, వంటయిల్లు.

**cool,** ★★★ (కూల్) *a.* 1) moderately cold, చల్లని. 2) calm, నెమ్మదియైన. 3) indifferent, ఉత్సాహ హీనమైన. -*vt.* 4) make cool, చల్లార్చు, ఆరబెట్టు. 5) calm, శాంతపఱచు. -*vi.* 6) lose heat, చల్లారు, ఆరు. 7) unfriendly or unenthusiastic, స్నేహపూర్వకంగాలేని. 8) excellent or very good, చాలామంచి.

**cool'er,** **(కూలర్)** *n.* a compartment or container in which something is cooled or kept cool, నీళ్లు చల్లబరచు తొట్టె, చల్లగా చేయుపాత్ర, పరికరం.

**cool'ing,** **(కూలింగ్)** *p.a.* that which makes something cool, చలువచేసెడు.

**cool'ly,** **(కూలీ)** *adv.* 1) calmly, in a calm or relaxed way, చల్లగా, నెమ్మదిగా. 2) without friendliness or enthusiasm, స్నేహభావం, ఆసక్తి, లేని.

**cool'ness,** **(కూల్‌నెస్)** *n.* 1) the quality of being cool, moderate cold, చల్లదనం. 2) indifference, ఉత్సాహహీనత.

**coo'ly,** **(కూలీ)** *n.* labourer, a local man hired cheaply to do labouring or portering work, కూలివాడు.

**coom,** **(కూమ్)** *n.* soot, dusty or greasy diet, కఱదూపం.

**coomb,** **(కూమ్)** *(e), n.* తీరంనుండి లోనికి పోయే లోవ; కొండల నడుమ నుండే లోవ (కనుమ).

**coon,** **(కూన్)** *n.* జిత్తులమారి, ధూర్తుడు, శఠుడు.

**coop,** **(కూప్)** *n.* a pen, a grated box, కోళ్లు మొ. వానిని మూయుగూడు, *-vt.* a cage గూటిలోపల పెట్టి మూయు.

**coop'er,** **(కూపర్)** *n.* 1) skilled in making and repairing wooden barrels, పీపాలుచేయువాడు. *–vti* 2) to make or repair wooden barrels, కొయ్య పీపాలు తయారుచేయు.

**co-operant,** **(కోఆపరెన్ట్)** *a.* to work unitedly, or jointly, కలిసి పనిచేసెడు.

**co-op'erate,** ★ **(కోఆపరేట్)** *vi.* act or work jointly together, to work or act together to achieve a common aim, సహాయపడు, కూడ పనిచేయు. 2) to do what is asked for, అడిగినదానికి అంగీకరించు.

**co-op'er-a'tion,** ★★ **(కోఆపరేషన్)** *n.* joint operation or effort, the act of working together, to achieve a common aim, కూడ పనిచేయుట, సహాయం చేయుట.

**co-op'erative,** ★ **(కోఆపరేటివ్)** *a.* 1) doing or willing to do what is asked or required, సహాయంచేసెడు. 2) working or acting together with others, సహకారం గల.

**co-op'er-a'tor,** **(కోఆపరేటర్)** *n.* collaborator, one who helps somebody in a work, somebody or something others, సహాయుడు.

**co-ordinate,** ★ **(కోఆర్డినేట్)** *a.* 1) equal in rank, సమానమైన, తుల్యమైన. *–vt.* 2) work together, కలిసిపనిచేయు. 3) organise a complex enterprise in which numerous people are involved, కష్టమైనదానిని చేయు.

***synonyms :*** correlate, integrate, organise.

***antonyms :*** subordinate, unequalise.

**co-or-dina'tion,** ★ **(కోఆర్డినేషన్)** *n.* the combining of diverse parts or groups to make a unit, సమానావశ్యకత.

**co-or-dina'tive,** **(కోఆర్డినేటివ్)** *a.* to create equal necessity in many, సమానావశ్యకతను కలుగజేసెడు,.

**coot,** **(కూట్)** *n.* నామం కోడి – బోడికోడియనెడి నీటికోడి.

**cop,** **(కాప్)** *n.* కదురులో పెట్టిన నూలు ఉండ.

**co-pai'ba, co-pai'va,** **(కొపైబా, కొపైవా)** *n.* ముందుగా ఉపయోగించు ఒక దినుసుబంక.

**co-pal,** **(కోపల్)** *n.* a hard resin from various tropical trees used to make varnish, రంగులయందు ప్రయోగించు ఒక విధమైన జిగురు పదార్థం.

**co-par'cenary,** **(కొపార్సెనరి)** *n.* co-heir, భాగస్వామి, దాయాది.

**co-par'cener,** **(కొపార్సెనర్)** *n.* a partner, one who has got a share in ancestral property, భాగస్వామి, దాయాదుడు.

**co-part'ner,** **(కోపార్ట్‌నర్)** *n.* a close partner or associate especially one who has an equal stake in a company, భాగస్థుడు.

**co-part-nership,** **(కోపార్ట్‌నర్‌షిప్)** *n.* a share holder about equally having right to take a share, భాగస్థుడుగా ఉండుట.

**cope,** ★★★ **(కోప్)** *n.* 1) a long sleeveless ceremonial cape worn by priests in some churches, ఒక విధమైన ఫాదరీల అంగీ. *-vi.*2) match or equal (*t.*) foll. by *with.* to deal successfuly with a difficult problem or situation, ఎదిరించు, పోటీకెక్కు, చాలు, ఈడగు.

**co'peck,** **(కొపెక్)** *n.* *also* Kopeck, రష్యా దేశపు రాగి నాణెం (కాల విలువగలది).

**co'per,** **(కాపర్)** *n.* గుఱ్ఱముల వ్యాపారం చేసేవాడు.

**coper'nican,** **(కోపెర్నికన్)** *a.* C. theory; కోపర్నికస్ అనే సిద్ధాంతి చెప్పిన సిద్ధాంతమునకు సంబంధించినది. సూర్యుని చుట్టును భూమి మొ. గ్రహములు తిరుగుచున్నవనే సిద్ధాంతం.

**cop'ier,** **(కాపియర్)** *n.* a person who makes a copy of the given thing, ప్రతి వ్రాయువాడు.

**cop'ing,** **(కాపింగ్)** *n.* the top often sloping course of brick or stone on top of a wall, ప్రాకారపు గోడమీది మదురు.

**cop'ious,** **(కోపియస్)** *a.* 1) produced or existing in large quantities, విస్తారమైన, అధికమైన. 2) ample, plentiful, యథేష్టమైన. [. co, with + *ops., opis,* wealth.]; 3) using many words in writing or speech, రచనలో పదాడంబరం చూపుట.

**co'piously,** **(కోపియస్‌లీ)** *adv.* amply, plentifully, విస్తారంగా, ధారాళంగా.

**cop'per,** ★★ **(కాపర్)** *n.* a reddish brown metallic chemical element that bends easily and is a good conductor of electricity and heat, రాగి.

**cop'peras, (కాపర్‌యాజ్)** *n.* ferrous sulphate, అన్నభేది.

**cop'per-smith, (కాపర్‌స్మిత్)** *n.* a worker who makes or repairs articles of copper, రాగిపనివాడు.

**cop'pery, (కాపరీ)** *a.* that which is made of copper, రాగితో చేయబడిన.

**cop'pice, (కాపిస్)** *n.* underwood, an area of densely growing small trees especially one in which trees are regularly cut back to encourage more growth, చిన్న పొదలుగల అడవి.

**co-planar, (కాప్లానర్)** *a.* స్పర్ధీయధరాతలం.

**co-polar, (కోపొలర్)** *a.* ధ్రువస్పర్ధి.

**co'pra,** *n.* the dried flesh of the coconut, కొబ్బరికురిడి.

**coprolatic, (కోప్రొలాటిక్)** *n.* అశ్లీలవాక్య రోగం, తిట్లరోగం.

**copse, (కాపస్)** *n.* a wood of small growth, coppice, చిన్న పొదగల యడవి, చిట్టడవి, తుప్పడవి.

**cop'ula, (కాప్యులా)** *n.* 1) a verb such as 'be' or seem that links the subject of a sentence with an adjective or noun phrase, కర్తను ఆఖ్యాతమును చేర్చు పదం. 2) link between two things, రెండిటిని కలుపునది.

**cop'u-late, (కాప్యులేట్)** *vi.* to have sexual intercourse, సంభోగం చేయు.

**cop'u-lation, (కాప్యులేషన్)** *vi.* coition, sexual intercourse, రతి, సంభోగం.

**cop'u-lative, (కాప్యులేటివ్)** *adj, n.* సముచ్చయార్థక అవ్యయం. –*a.* linking or joining, కలిపెడు, కలుపునట్టి.

**cop'y,** ★★★ **(కాపి)** *n.* 1) transcript, ప్రతి, నకలు. 2) model line, ఒరవడి, మేలు బంతి. చూచి నేర్చుకొనదగినది. –*vt.* 3) transcribe, ప్రతి వ్రాయు, చూచివ్రాయు. 4) imitate, అనుసరించు, మఱియొకనివలె జేయు.

**copy-book, (కాపీబుక్)** *n.* a book containing models of hand writing for young students to copy, ఒరవడి పుస్తకం.

**copy-hold, (కాపీహోల్డ్)** *n.* a tenure of a land held at the will of a land owner originally a land lord, ఒక విధమైన భూస్వామ్యం.

**cop'yist, (కాపీయిస్ట్)** *n.* copier, somebody whose job is making copies of hand written documents, ప్రతివ్రాయువాడు.

**creep'ing,** **(క్రీపింగ్)** *a.* developing or advancing gradually over a period of time, crawling, ప్రాకెడు.

**creese, crease,** **(క్రీజ్, క్రీజి)** *n.* a kind of sword used in Malyasia, మలయాదేశపు కత్తి.

**cre'mate,** **(క్రిమేట్)** *vt.* to burn a dead body, కాల్చు, దహనముచేయు.

**cre-ma'tion,** **(క్రిమేషన్)** *n.* 1) the burning (a dead body) until only ashes are left, (శవ) దహనం, కాల్చుట. 2) a funeral ceremony during which the dead body is cremated, దహనయాత్ర, దహన కర్మకాండ.

**cre-m'ato-rium,** **(క్రిమటోరియం)** *n.* a building or furnace where bodies are incinerated, శ్మశానం.

**crem'atory,** **(క్రిమేటరీ)** *n.* 1) a place where dead bodies are cremated, శవదహన స్థలం. *adj.* 2) relating to or used for cremation, శవదహనమునకు సంబంధించిన.

**cren'ate,** **(క్రినేట్)** *n.* (a leaf) with projection scalloped edge or a surface with rounded projections, అంపంవంటి అంచుగల ఆకు.

**crene'lle,** **(క్రినెలి)** *n.* 1) crenal, a rectangular opening in the top of a castle wall or parapet for guns, కోటగోడపైని ఫిరంగులు ఉంచుటకు అనుకూలమైన రంధ్రం. 2) a rounded protrusion from the edge or surface of something, గుండ్రంగా ముందుకు చొచ్చుకొనివచ్చినట్టిది.

**cre'ole,** **(క్రియోల్)** *n.* a language or a person of mixed origin, సంకరభాష. సంకరజాతివాడు, యూరోపియను పురుషునికి నీగ్రో స్త్రీకి పుట్టినవాడు,

**cre'osote,** **(క్రియోసొట్)** *n.* a thick yellowish to brown oily substance derived from coaltar used as a wood preservative, తారునుండి తీసిన తైలం వంటి ద్రవం, కార్బోలిక్ ఆసిడ్.

**cre'pitate,** **(క్రెపిటేట్)** *vi.* to make a crackling or grating sound, పటపటమను, చిటచిటమను.

**crepi-tation,** **(క్రెపిటేషన్)** *n.* crackle, చిటచిట, పటపట.

**crept,** **(క్రెప్ట్)** *p.t* & *p.p.* of creep.

**cres'set,** **(క్రిసెట్)** *n.* a metal cup or basket mounted on a pole and kept as a light, ఆకాశదీపం.

**cres'cent,** **(క్రిసెంట్)** *n.* 1) a curved shape like that of the moon when it is less than half illuminated, అర్ధచంద్రుడు, అర్ధచంద్రాకృతి. — *a.* 2) shaped like a crescent, అర్ధచంద్రాకారంగానున్న.

**cre'ss,** **(క్రెస్)** *n.* a plant of the mustard family with small pungently flavoured leaves, వెగటైన వాసనతో కూడిన ఆకులుగల మొక్క, అడియాలు చెట్టు.

**crest,** **(క్రెస్ట్)** *n.* 1) tuft, శిఖ. 2) a plume of feathers, తురాయి. 3) the comb of a cock, కోడిజుట్టు. 4) the top part of something that slopes or rises upwards, పర్వత శిఖరం ఏటవాలుగా ఉండు దాని శిఖరం లేక వాలు. 5) the highest stage or culminating point in an activity or achievement, అత్యున్నతస్థితి స్థానం. –*vt.* 6) to decor a tuft, తురాయి పెట్టు. 7) to reach the top of something, అత్యున్నత స్థితికి చేరు. 8) to be at the top of something, అత్యున్నత స్థానంలో ఉండు.

**cret'aceous,** **(క్రిటాషియస్)** *a.* resembling or consisting of chalk, సున్నంతో సమానమైనది, సున్నం వంటిది, సున్నంగలది.

**crest'ed,** (క్రెస్టిడ్) *a.* having a tuft or other growth on the head of something, తురాయిగల.

**crest'-fall'en,** (క్రెస్ట్ ఫాలెన్) *a.* disappointed or humiliated especially after being enthusiastic or confident, అపజయంనొందిన, చిన్నవోయిన.

**crev'ice,** (క్రివైస్) *n.* cleft, rent a narrow crack or opening especially in a rock, సందు, బీటిక, పగులు.

**crew,** ★★★ (క్రూ) *n.* 1) company, గుంపు, సంఘం. 2) the company of seamen belonging to a vessel, ఒక ఓడలో పోవుజన సమూహం. 3) group of friends, స్నేహితుల సమూహం. –*vt.* 4) to be a member of a crew, సమూహంలో ఒకడుగా ఉండు. 5) to serve as a member of the crew of a boat, ship, aircraft or spaceship, ఓడ మొదలైన ప్రయాణసాధన నిర్వాహకులలో ఒకడగు. –*p.t.* of crow.

**crew'el,** (క్రూయల్) *n.* wool, embroidery yarn, కంబళిదారం, కంబళినూలు.

**crib,** (క్రిబ్) *n.* 1) a small room, a hut, చిన్న గది, గుడిసె, 2) cot, మంచం. 3) a stall for cattle or horses, జంతువులశాల. 4) a basket, బుట్ట.

**crib'bage,** (క్రిబిజ్) *n.* a card game, ఒక విధమైన కాగితముల ఆట.

**crib'ble,** (క్రిబుల్) *n.* 1) a crude sieve, ముతక జల్లెడ. – *vt.* 2) to sieve, జల్లించు.

**crick,** (క్రిక్) *n.* painful stiffness or muscle spasm in the neck or back, ఇలుకునొప్పి, బెణుకునొప్పి.

**crick'et,** ★★ (క్రికెట్) *n.* 1) a leaping insect that has biting mouth parts, long legs. The male produces a chirping sound, ఇలకోడి, కీచురాయి. 2) an out door sport played by two teams of 11 players using a flat bat, a small hard ball and wickets, ఒక విధమైన బంతులాట, క్రికెట్ఆట.


cricket

**cri'coid,** (క్రికాయిడ్) *a. & n.* related or in the region of the lower most cartilage of the larynx, వలయాకారంగల, గొంతునరం.

**cri'er,** (క్రయర్) *n.* 1) a person who announces bids in an auction, వేలంపాడువాడు, చాటించువాడు. 2) a person or animal that cries, అఱచునది/వాడు.

**crime,** ★★★ (క్రైమ్) *n.* 1) an action prohibited by law or a failure to act as required by law, నేరం. 2) acivity that involves breaking the law, చట్టవిరుద్ధమైన పని. 3) undesirable act, చేయరాని పని. 4) immoral act, అవినీతికరమైన పని. 5) offence, wrong, దోషం, తప్పిదం.

**NOTE :** *Crime* and *offence* are both used in the meaning of an act against the law. But *crime* is an act against the law in force and is punishable by law. *Offence* is an act against a moral or social law and is not legally punishable in some cases.

**crim'inal,** ★ (క్రిమినల్) *a.* 1) culpable, guilty, నేరంగల, తప్పిదమైన. 2) involved in or relating to a crime, నేరము సం. – *n.* 2) culprit, నేరస్థుడు, అపరాధి.

**crim'inal'ity,** (క్రిమినాలిటీ) *n.* 1) guilt, a criminal character or quality, నేరం, అపరాధిత్వం, 2) tendency to break law, నేరస్వభావం.

**crim'inally,** (క్రిమినలీ) *adv.* in the manner or way how one is considered as a criminal, తప్పుగా, అక్రమంగా.

**crim'inate,** (క్రిమినేట్) *vt.* to charge someone as a criminal, నేరంమోపు.

**crim'ple,** (క్రిమ్పుల్) *vt.* ముడుచు, చుట్టుచుట్టు.

**crim'son,** (క్రమ్జన్) *n.* 1) a deep rich red colour tinged with purple, కెంపువన్నె, ఎఱుపు. – *a.* 2) red, of a deep rich red colour tinged with purple colour, రక్తవర్ణమైన, ఎఱ్ఱనైన.

**cringe,** (క్రిన్జ్) *vi.* 1) bend or crouch servilely, దయకొఱకు ఒకని దగ్గఱ నీచంగా ప్రవర్తించు, 2) to pull the head and body quickly away from something or somebody in a frightened or service way, భయపడినట్లుగా శరీరంను కదిలించు.

**cringel'ing,** (క్రిన్జలింగ్) *n.* fawner, ఇచ్చకములాడువాడు, దయ కొరకు ఒకనిదగ్గఱ నీచంగా ప్రవర్తించువాడు.

**crin'ging,** (క్రిన్జింగ్) *n.* fawning, దయకొఱకు నీచంగా నడచుకొనుట.

**crinite,** (క్రినైట్) *a.* hairy, having hairs, వెంట్రుకలుగల.

**crinkle,** (క్రింకిల్) *vi. & n.* = Wrinkle.

**cri'noid,** (క్రినాయిడ్) *n.* కలువపువ్వువంటి ఆకారంగల సముద్రపుష్ప విశేషం.

**crin'oline,** (క్రినొలయిన్) *n.* a stiff fabric made of horse hair, గుఱ్ఱపుబొచ్చుపెట్టి కుట్టిన బొంత.

**cripple,** (క్రిపుల్) *n.* 1) a disabled person, a lame person, కుంటివాడు. –*vt.* 2) to hurt or damage a person seriously and often permanently impairing the ability to move, కుంటివానిగాజేయు.

**crip'pled,** (క్రిపుల్డ్) *a.* 1) lame, disabled, కుంటి, సొట్ట. *n.* 2) a disabled person, వికలాంగుడు, అశక్తుడు.

**NOTE :** *Crippled* and *disabled* are used to mean that one is deprived of power to use his limbs for normal activity. But *crippled* refers to ina-blity to use legs, arms, feet etc.; *disabled* refers to a general inability to a thing as the man is disabled by a heart attack.

**cri'sis,** ★★★ **(క్రాయిసిస్)** *n.* crisis, 1) a situation or period in which things are very uncertain, difficult or painful, ఆపద. 2) a time when something very important for the future happens or is decided, ఆపత్కాలం. 3) a point in the course of a disease when the patient suddenly begins to get worse or better, జబ్బుపడిన సమయంలో పూర్తి ప్రమాదస్థితి.

**cri'ses,** **(క్రాయిసెస్)** *n.pl.* of crisis, decisive points, turning points, సందేహ సమయములు, సందిగ్ధ స్థితులు, గండములు.

**crisp,** ★ **(క్రిస్ప్)** *a.* 1) hard but easily broken, పెళుసైన. 2) dry and firm, brittle, friable, కరకరలాడెడు. 3) curled, ఉంగరంవలె చుట్టుకొనియున్న. –*vi.* 4) to become or make something crisp or crisper, ఉంగరం వలె చుట్టుకొనునట్లు చేయు, ఫెళఫెళలాడునట్లు చేయు.

***synonyms :*** brittle, orderly, vigorous.
***antonyms :*** flabby, limp, vague.

**cri-te'ria,** ★★★ **(క్రైటేరియా)** *n. pl.* accepted standards used in making decisions or judgements about something, లక్షణములు, గుఱుతులు.

**crite'rion,** **(క్రైటేరియన్)** *n.* a standard test and accepted standard used in making decisions or judgement about something, లక్షణం, గుఱుతు, సూత్రం.

**crit'ic,** ★★★ **(క్రిటిక్)** *n.* 1) somebody who makes a judgement about or an appraisal of something or somebody and gives comments, గుణదోష విచారకుడు. 2) reviewer; somebody especially a journalist, who writes or broadcasts opinions on the quality of things such as a book, drama production, art and literacy works, తప్పొప్పులు కనబఱచువాడు. 3) somebody who finds faults, carper, caviler, తప్పులు పట్టువాడు.

**crit'ical,** ★★★ **(క్రిటికల్)** *a.* 1) tending to find fault with a particular person or thing or with people or things in general, గుణదోష వివేచకమైన, 2) accurate, సూక్ష్మములను గమనించునట్టి. 3) containing or involving, ఆక్షేపించెడు, 4) dangerous, సందిగ్ధమైన, ఆపత్తైన.

**crit'ically,** ★ **(క్రిటికలీ)** *adv.* 1) comments and opinions that analyse or judge something absolutely correct, కచ్చితంగా. 2) closely, minutely, సూక్ష్మములను విడువకుండ.

**crit'icise,** ★★ **(క్రిటిసైజ్)** *vt.* 1) to comment on or point the faults of people or things or find something bad or wrong about them. review, విమర్శించు, తప్పొప్పులు కనిపెట్టు. 2) point out defects in, తప్పులు పట్టు.

***synonyms :*** analyse, blame, condemn.
***antonyms :*** praise, support.

**crit'icism,** **(క్రిటిసిజ్మ్)** *n.* 1) a spoken or written opinion or judgement of what is wrong or bad about somebody or something, విమర్శనం. 2) review, తప్పొప్పులు కనిపెట్టుట. 3) finding fault, ఆక్షేపణ.

**cri-tique',** ★ **(క్రిటీక్)** *n.* a written or broadcast assesment of something, usually a creative work with comments on its good and bad qualities, గుణదోష పరీక్ష.

**croak,** **(క్రవుక్)** *vi.* (కప్పలు) 1) to make a rough low pitched vibrating call, కూయు, మూలుగు, గొణుగు. —*n.* 2) a rough usually low-pitched vibrating sound made by a frog or crow, కప్పకూత.

**cro'ceate,** **(క్రోషే')** *(-shi, siat)*, *a.* పసుపు రంగుగల.

**crochet,** **(క్రొచెట్)** *n.* a form of needle work used to make clothes or decorative item from wool or needle, కొంకి సూదులతో అల్లుట, క్రోషా అల్లిక.

**crock,** **(క్రాక్)** *n.* a pot made of clay, కుండ లేక కూజా.

**crock'ery,** **(క్రోకరీ)** *n.* 1) plates, cups, saucers and other household items made of China, పింగాణిసరకు, 2) earthenware, మట్టిపాత్ర సామాను.

**croc'odile,** **(క్రొకడైల్)** *n.* alligator, మొసలి.

**cro'ny,** **(క్రోనీ)** *n.* a close friend, sometimes one to whom special treatment and preference is given, ప్రాణస్నేహితుడు.

**cro'ny capitalism,** **(క్రోనీ కేపిటలిజం)** *n.* ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం.

**crook,** **(క్రూక్)** *n.* 1) abent or curved part of something, a long stick with a curved end used by a shepherd to catch or guide a sheep, curve, వంకర. దోటికట్టె, దోనెకట్టె. –*vt.* 2) bend to curve or make somethng bend, వంచు.

**crook'ed,** **(క్రూకిడ్)** *a.* bent, curved, sharply bent, వంగిన, వంకరైన.

**crook'edly,** **(క్రూకిడ్లీ)** *adv.* in a bent position, వంకరగా.

**crook'edness,** (క్రూకిడ్‌నెస్) *n.* curvedness, the quality of being spoiled, వంకర.

**crop',** ★★ (క్రాప్) *n.* 1) harvest, fruit, పైరు, పంట. –*vt.* 2) cut off the tips of, కొనలు కత్తిరించు. 3) reap, కోయు. –*vi.* (with *out* or *up*) 4) appear, spring up, బయలుపడు, తెలియవచ్చు.

**crop'ful,** (క్రాప్‌ఫుల్) *a.* పూర్ణంగా నిండిన.

**crop'sick,** (క్రాప్‌సిక్) *a.* అధికంగా తిని సంకటపడుచున్న, మిక్కుటంగా తినిన.

**cro'quet,** (క్రాక్వెట్) *n.* కఱ్ఱబంతులతో మైదానంలో ఆడే ఒకవిధమైన ఆట.

**crore,** (క్రోర్) *n.* ten million or the equivalent, కోటి, నూఱులక్షలు.

**crosier,** (క్రోసర్) *n.* a staff with a hooked end like a shepherds crook carried by Christian Bishops, ఆర్చిబిషప్పులు (పాదిరి పూజారులు) నడచునప్పుడు ముందర నుంచుకొనియెడి శిలువ, అమర్చబడిన క్రీస్తు చిహ్నంగల దండం, వంకర కఱ్ఱ, కొక్కెం.

**cross,** ★★★ (క్రాస్) *n.* 1) trial, క్రైస్తవమత చిహ్నమైన శిలువ అనబడు (†) ఇట్టి గురుతు, కష్టం. 2) hybrid, సంకరజాతి. –*a.* 3) contrary, అడ్డంగా ఉన్న, ప్రతికూలమైన, విరుద్ధమైన. 4) peevish, angry, చిరాకుగానున్న, చిఅచిఅలాడునట్టి. 5) hybrid, తిరుగుబాటు చేసెడు, సంకరమైన. –*vt.* 6) oppose, contradict, అడ్డమాడు, ఎదిరించు. 7) meet in the way, త్రోవలో ఎదురుపడు. 8) draw a line across, పైన అడ్డుగీత గీయు. 9) pass over, ఒకదానిపైనొకటి అడ్డుగా పెట్టు, దాటిపోవు. –*vi.* 10) move from one side to the other, దాటిపోవు.

**cross'bow',** (క్రాస్‌బౌ) *n.* a medieval weapon, or its modern sports successor, ఒక విధమైన విల్లు.

**cross'breed',** (క్రాస్‌బ్రీడ్) *n.* hybrid, an animal or plant produced by cross breeding, సంకరజాతి.

**cross'-demand,** (క్రాస్‌డిమాండ్) *n.* ఎదురుకోరుట.

**cross-ex-am'i-na-tion,** (క్రాస్ ఎగ్జామినేషన్) *n.* questioning a witness for the opposing side in a hearing or trial, ఎదుటి కక్షివాని సాక్షిని ప్రశ్నలడుగుట.

**cross'-examine,** (క్రాస్ ఎగ్జామిన్) *vt.* to question a witness by the oppositng side in a hearing or trial, ఎదుటి కక్షివాని సాక్షిని ప్రశ్నలు అడుగు.

**cross'-eye,** (క్రాస్ ఐ) *n.* eye with an alignment that makes one or both eyes turn in towards the nose, మెల్లకన్ను.

**cross-grained,** (క్రాస్‌గ్రెయిన్డ్) *a.* bad tempered and difficult to deal with, వక్రబుద్ధిగల.

**cross-legged,** (క్రాస్‌లెగ్‌డ్) *a.* in a sitting position with the legs bent to that the knees are apart and ankles are crossed in front, వంకర కాళ్లుగల.

**cross'ly,** (క్రాస్‌లీ) *adv.* in a questioning mood, angrily, అడ్డంగా, కోపంగా.

**cross'ness,** (క్రాస్‌నెస్) *n.* having a mood of often getting angry and for no sufficient reason, చిఅచిఅలాడెడు గుణం.

**cross'purposes,** (క్రాస్‌పర్పసెస్) *n.* conflicting or contrary purpose, పరస్పర విరుద్ధమగు పనులు.

**cross'-ques'tion,** (క్రాస్‌క్వెశ్చన్) *vt.* to ask questions as if a lawyer questions to a witness being cross-examinated in a court case, అడ్డు ప్రశ్నలడుగు.

**cross'way,** (క్రాస్‌వే) *n.* from one side or corner to another, in a slanting line, అడ్డుత్రోవ అడ్డుదారి,

**cross'wayroad,** (క్రాస్‌వేరోడ్) *n.* road way where two or more roads meet, కూడలిరోడ్డు.

**cross-wise',** (క్రాస్‌వైజ్) *adv.* across, side ways across something, అడ్డంగా.

**crota'-laria,** (క్రోటలేరియా) *n.* 1) the part of the human body where the legs join the trunk, గజ్జలు. 2) the area of a pair of trousers or underpants that covers somebody's genitals, లంగోటా ధరించు శరీరభాగం. 3) a part of a tree where it forks into two branches, చెట్టుయొక్క పంగ. 4) a pole or stick with a forked end, or the fork itself, పంగల కఱ్ఱ, రాపుకఱ్ఱ.

**crotch'et,** (క్రాచిట్) *n.* a perverse whim, పిచ్చి అభిప్రాయం.

**crotch'ety,** (క్రాచటి) *a.* 1) whimsical, పిచ్చి అభిప్రాయంగల. 2) irritable and difficult to please, కోపం తెప్పించు.

**cro'ton,** (క్రోటన్) *n.* a tropical plant belonging to the spurge family, నేపాళం, ఒక విధమైన ఉష్ణదేశపు మొక్క జాతి.

**crouch,** (క్రవుచ్) *vi.* to squat down on the balls of the feet with knees bent and body hunched over, bend down low, cringe, నక్కుకొనియుండు, వంగి దాగుకొని యుండు.

**croup,** (క్రూప్) *n.* 1) the hind quarters of a four legged animal especially a horse, గుఱ్ఱంయొక్క వెనుకటి భాగం. 2) an inflamatory condition of the larger and trechea especially in young children, కింకవాయువు అను బిడ్డలకు వచ్చు రోగం.

**croup'er,** (క్రూపర్) = crupper, crouper, croup, గుఱ్ఱం యొక్క వెనుకభాగం.

**crow,** (క్రో) *n.* 1) a large bird with shiny black feathers, కాకి, – *vi.* 2) to give the loud shrill cry of a cock, (కోడి కూత) (కోడి) కూయు.

**crow'bar,** (క్రోబార్) *n.* an iron or steel bar with one end flattened, often bent or forked end that is used to lever things up or off, గునపం, గడ్డపాఱ.

**crowd,** ★ (క్రవుడ్) *n.* 1) an ancient stringed instrument that was bowed or plucked, పాతకాలమున వాడిన ఒక వాయిద్యం, a throng, గుంపు, సమూహం,–*vi.* 2) throng, collect, గుంపుచేరు, గుంపుకూడు. –*vt.* 3) collect, గుంపుగా చేర్చు. 4) fill with a c, గుంపుకూడి నిండినట్లు చేయు.

**crowded,** ★ (క్రవ్‌డిడ్) *a.* filled with crowd, గుంపుతో నిండిన, సమ్మర్దమైన, క్రిక్కిరిసిన.

**crown,** ★★★ (క్రౌన్) *n.* 1) head dress symbolising royalty, కిరీటం. 2) sovreignity, ప్రభుత్వం. 3) top, శిఖరం. 3) the topmost part of the head, నడినెత్తి. 4) perfection, శ్రేష్ఠమైనది. 5) a former British coin worth five shillings, రెండున్నర రూపాయలకు సమమైన ఒక నాణెం. 6) victory, జయం. –*vt.* 7) invest with a c, కిరీటంపెట్టు, పట్టాభిషేకం చేయు. 8) give a finish to, సంపూర్ణంచేయు. [L. *corona;* Sk. *kireeta.*]

**crowned,** (క్రౌన్డ్) *p.p.* & *a.* wearing crown, కిరీటం ధరించిన.

**crown-glass,** (క్రౌన్‌గ్లాస్) *n.* high quality glass with a low refractive index used for making lenses, శ్రేష్ఠమైన అద్దం.

**crown'-post,** (క్రౌన్‌పోస్ట్) *n.* king post, ఇంటియొక్క పెద్ద స్తంభం.

**cro'zier,** (క్రాజీర్) *n.* rod carried by a Bishop, వంకరకఱ్ఱ, కొక్కెం, క్రైస్తవమత చిహ్నం సం., లేక అటువంటి,

**cru'cial,** ★★★ (క్రూషియల్) *a.* 1) vital to the outcome of something severe, searching, కఠినమైన, తప్పక నిజమును బయలుపఱచునట్టి. 2) very important or significant, అతి ముఖ్యమైన.

**cru'cible,** (క్రూసిబుల్) *n.* a heat resistant container in which ores or metals are melted, melting pot, లోహాలను కరిగించు మూస.

**cru'cify,** (క్రూసిఫై) *vt.* put to death by nailing one to a cross or gibbet, మానుపైపెట్టి చీలలుకొట్టు, శూలారోపణ చేయు.

**cru'cifix,** (క్రూసిఫిక్స్) *n.* the figure of Christ upon the cross, మ్రానుపై బెట్టి మేకులు కొట్టబడిన క్రీస్తుయొక్క ప్రతిమ.

**cru-ci-fix'ion,** (క్రూసిఫిక్షన్) *n.* a form of execution used in ancient times that involved binding or nailing somebody to an upright cross until death, మ్రానుపై పెట్టి మేకులు కొట్టి చంపివేయుట.

**cru'ciform,** (క్రూసిఫామ్) *a.* shaped like a cross, క్రీస్తుమత చిహ్నాకారముగల.

**crucify,** (క్రూసిఫై) *vt.* to execute somebody by crucifixion, మ్రానుపైపెట్టి చీలలు కొట్టు.

**crude,** ★ (క్రూడ్) *a.* 1) in an unprocessed state or condition, అపరిష్కృతమైన. 2) unrefined, ముతుక. 3) rude, మోటు, అనాగరికమైన. 4) raw, పచ్చి, పండని.
***synonyms :*** clumsy, indecent, primitive
***antonyms :*** finished, polite, tasteful

**crudely,** (క్రూడ్‌లీ) *adv.* 1) roughly, మోటుగా. 2) in an unrefined state, అనాగరికంగా.

**crude'ness, crudity,** (క్రూడ్‌నెస్, క్రూడిటి) *n.* 1) roughness, మోటుతనం. 2) the quality of unskilled ness, ముతుకతనం.
***synonyms :*** brutal, heartless, pitiless
***antonyms :*** kind, merciful, pitiful

**cru'el,** ★★ (క్రూయల్) *a.* merciless, pitiless, savage, inhuman, క్రూరమైన.

**cru'elly,** (క్రూయలీ) *adv.* in a pitiless way, క్రూరంగా.

**cru'elty,** ★ (క్రూయల్టీ) *n.* inhumanity, cruel deed, క్రూరత్వం.

**cru'et,** (క్రూయిట్) *n.* 1) a small container for holding salt, pepper etc., ఒక మాదిరి బుడ్డి. 2) a sea voyage for a short distance, కొంచెం దూరం పోవు సముద్రయాత్ర. 3) a pirate ship or a warship, యుద్ధపుఓడ, దొంగల ఓడ. మొ. —*vi.* 4) to go on ocean for short distances, సముద్రంపైని కొంచెం దూరం పోవుట, సముద్రముపైని ఓడ సంచరించు కొంచెం దూరం పోయివచ్చు.

**cruise,** ★ (క్రూయిజ్) *n.* 1) travel by ship over a sea for a pleasure trip, కొంచెం దూరం పోవు సముద్రయాత్ర. -*vi.* 2) a pleasure trip by sea.

**cruis'er,** (క్రూయిజర్) *n.* an armed vessel, a fast and easily manoeuvrable war ship, యుద్ధపు ఓడ.

**crum, crumb,** (క్రమ్) *n.* a very small fragment of bread, cake, biscuit or similar food, రొట్టెముక్క రొట్టె యొక్క మెత్తని భాగం.

**crum'ble,** (క్రబ్‌బుల్) *vt.* 1) *(dimi.* of Crumb)to make or break something, break into tiny bits, నలిపి పొడిచేయు. –*vi.* 2) to disintegrate and fall apart, పొడియగు, పొడిపొడిగా రాలు.

**crum-bling,** (క్రబ్లింగ్) *a.* falling apart, పడిపోవుచున్న.

**crum'pet,** (క్రమ్పెట్) *n.* a griddle cake, pan cake, అప్పడం, అట్టు, దోసె.

**crum'ple,** (క్రమ్పుల్) *vt.* 1) to become or make something become full of creases and wrinkles, press into wrinkles, నలచు, నలగునట్లు చేయు. —*vi.* నలగు.

**crunch,** (క్రన్చ్) *vt.* crunch, to crush crisp foods audibly with the teeth, to make crushing sound, కరకరమని నమలు.

**crunchy,** (క్రన్చీ) *adj.* crisp and making a crunching sound when eaten or pressed upon, తిన్నా లేక దానిని తొక్కినా కరకరమనే శబ్దం చేయు.

**crupper,** (క్రపర్) *n.* a strap that passes under the tail of a horse and is attached to a saddle to prevent it from sliding forwards, జీనిలోనుండి గుఱ్ఱపు తోకకు తగిలించెడు తోలువాఱు.

**cru'ral,** (క్రూరల్) *a.* pert. to the leg or thigh, కాలి స.

**cru-sade',** (క్రూసేడ్) *n.* any of several military expeditions made by European Christians in the 11th to 13th centuries, క్రైస్తవులు ఒకానొక కాలమందు చేసిన దండయాత్ర.

**cru-sad'er,** (క్రూసేడర్) *n.* 1) a soldier who took part in any of the crusades, క్రైస్తవులు చేసిన దండయాత్రలో చేరిన వ్యక్తి, 2) somebody who campaigns vigorously for or against something, దేనికైనా అనుకూలంగా లేక ప్రతికూలముగా తీవ్రకృషి చేయువాడు.

**cruse,** (క్రూజ్) *n.* a small earthernware or glass container, సన్నని గాజుగిన్నె.

**crush,** ★★ (క్రష్) *vt.* 1) beat, pound, నలగగొట్టు, చితుకగొట్టు. 2) subdue, to pound or compress somebody or something, అణగద్రొక్కు. –*n.* 3) pressure of a crowd, నలగుట, సమ్మర్దంలో కలుగు రాపిడి.

**crust,** ★ (క్రస్ట్) *n.* outer shell or covering of anything, రొట్టెయొక్క బిరుసుగా ఉండెడి పైభాగం, గుల్ల, పైచెక్క.

**crus-t'acean, crus-t'aceous,** (క్రస్టేషన్, క్రస్టేషియస్) *a.* గుల్లగల, *n.* an arthropod with several pairs of jointed legs, ఒక జాతి సముద్రజంతువు.

**crust'y,** (క్రస్టీ) *a.* with a crisp crust, గట్టి, గట్టిదైన పైభాగంగల.

**crutch,** (క్రచ్) *n.* a staff with a cross - piece at the head and a rest for the arm or arm pit to help somebody who is lame or injured to walk, చంకకఱ్ఱ, కుంటివాని చంక క్రింది కఱ్ఱ, ఊతకోల.

**crux** (క్రక్స్) *n* : 1) the most important point, ఊతమిచ్చు, అతి ముఖ్యమైన అంశం. కీలకాంశం. (eg : *crux of the problem*) 2) a puzzling question, తికమకపెట్టే ప్రశ్న.

**cry,** ★★★ (క్రై) *vi.* 1) shout, call, అఱచు, కూయు, ఏడ్చు, కేకవేయు. 2) lament, wail, ఏడ్చు, మొఱపెట్టు. 3) utter, అను. –*n.* 4) shout, bawl, outcry, అఱుపు, కూత, కేక. 5) lamentation, మొఱ్ఱ, ఏడ్పు.

**✦ 'అరచు' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| 1. *cry* | : | to shout loudly, గట్టిగా కేకలు వేయడం. |
| 2. *shout* | : | to say something in a loud voice, గట్టిగా చెప్పడం లేదా అరవడం. |
| 3. *yell* | : | to shout loudly because you are angry, excited, fright ened or upset, కోపం, భయం, ఉత్సాహం లేదా బాధతో గట్టిగా అరవడం. |
| 4. *scream* | : | to shout in a loud and high voice as you are hurt, frightened,excited or angry, బాధ, కోపం, ఉత్సాహం లేదా భయంతో పెద్దపెట్టున అరవడం. |
| 5. *shriek* | : | to shout because you are frightened, in pain or excited, భయం, నొప్పి లేదా ఉత్సాహంతో గట్టిగా అరవడం. |
| 6. *squeak* | : | to speak loudly in a high voice because you are nervous or excited, ఆందోళనతో లేదా ఉత్సాహంతో గట్టిగా కేకలు వేయడం. |
| 7. *howl* | : | to make a loud cry in a high voice because you are nervous or excited, నొప్పితో, బాధతో, కోపంతో లేదా ఉత్సాహంతో అరవడం. |
| 8. *squeal* | : | to speak in a very high voice, especially when you are excited or nervous, ఉత్సాహంతో, ఆందోళనతో గట్టిగా మాట్లాడడం లేదా అరవడం. |
| 9. *whoop* | : | to shout loudly because you are happy or excited, సంతోషంతో లేదా ఉత్సాహంతో అరవడం. |
| 10. *bawl* | : | to shout loudly, బిగ్గరగా అరవడం. |
| 11. *holler* | : | to shout loudly, గట్టిగా అరవడం. |
| 12. *yelp* | : | to give a sudden short cry usually of pain, నొప్పి వల్ల గట్టిగా అరవడం. |
| 13. *hoot* | : | to make a loud noise, గట్టి చప్పుడు చేయడం. |
| 14. *shrill* | : | to make a loud unpleasant sound, గట్టి ఇబ్బందికరమైన శబ్దం చేయడం. |

*15. whimper :* to make loud, weak crying noises, సన్నగా రోదించడం లేదా చిన్న గొంతుతో చప్పుడు చేయడం.

*16. mewl :* to make a weak crying sound, మూల్గడం.

**cry-ing,** (క్రైయింగ్) *n.* మొఱ్ఱ, ఏడ్పు. —*p.a.* 1) calling for notice, ఏడ్చుచున్న. 2) desperate or deplorable and demanding a remedy, చింతింపతగిన, విముక్తికి బాధపడు.

**'cryogen** (క్రైయొజన్) *n* : 1) freezing mixture, ద్రవమును గడ్డ కట్టించే మిశ్రమం. 2) a substance used to produce very low temperature, చాలా తక్కువ ఉష్ణోగ్రత ఏర్పడునట్లు చేయు పదార్థం.

**'cryo'genics** (క్రైయొజనిక్స్) *n* : a branch of physical sciences that studies very low temperatures, అతి తక్కువ ఉష్ణోగ్రతల గురించిన అధ్యయన శాస్త్రం. (భౌతికశాస్త్రంలో ఒక భాగం.)

**cry'onics** (క్రైయోనిక్స్) *n* : the technique of deep freezing of bodies for further experiments, అదనంగా ప్రయోగాలు చేయవలసివున్న మృత శరీరాలను గడ్డ కట్టించి నిలువ చేసే సాంకేతిక ప్రక్రియ.

**'cryostat** (క్రైయస్టట్) *n* : an apparatus for maintaining a very low temperature, అతి తక్కువ ఉష్ణోగ్రతలు నిలబెట్టటానికి ఉపయోగించే పరికరాలు.

**'cryo'surgery** (క్రైయొసర్జరి) *n* : surgery using the local application of intense cold instead of applying anaesthesia, మత్తుమందుకు బదులుగా అతి శీతలశక్తిని ఉపయోగించి చేసే శస్త్ర చికిత్స.

**crypt,** (క్రిప్ట్) *n.* an under ground room or vault, often below a church used as a burial chamber, గోరీ, పీనుగునుపాతు గొయ్యి.

**cryp'tic, cryp'tical,** (క్రిప్టిక్, క్రిప్టికల్) *a.* 1) mysterious and seeming to have a hidden meaning, అతి రహస్యమైన. 2) secret, రహస్య.

**cryp'togam,** (క్రిప్టోగమ్) *n.* a plant that reproduces by means of spores instead of seeds, కింజల్కములును అండ కోశంను లేకపోవుటచేత పువ్వులు స్పష్టంగా కనబడని చెట్టు.

**cryp'tograph,** (క్రిప్టోగ్రాఫ్) *n.* 1) a text or message that is in code or cipher, గూఢలిపి. 2) secret symbol with secret significance, రహస్యగుర్తు.

**crys'tal,** (క్రిస్టల్) *n.* 1) a clear colourless mineral, especially quartz, స్ఫటికం, నున్నని పలుకులుగల గడ్డ. -*a.* 2) like a crystal, స్ఫటికం వంటి. 3) clear, నిర్మలమైన.

**crys'talline,** (క్రిస్టలైన్) *a.* 1) relating to, made of, containing or resembling crystals, స్ఫటిక సం. 2) pure, transparent, very clear and sparkling, నిర్మలమైన, స్వచ్ఛమైన.

**crys'talli-za'tion,** (క్రిష్టలైజేషన్) *n.* the process of becoming or making something a crystal, స్ఫటికం వలె గడ్డకట్టుట.

**crys'tallize,** (క్రిస్టలైజ్) *vi . & vt.* 1) form into crystals, make or become well defined, స్ఫటికంవలె గడ్డలు కట్టు లేక చేయు. చక్కని సౌష్ఠవ ఆకారము పొందు/చేయు.

**cub,** (కబ్) *n.* 1) the young of certain animals, కూన, పిల్ల. 2) a cheeky young person, యువకుడు. 3) a novice and inexperienced person of apprentice, క్రొత్త, అనుభవం లేని. –*vt.* & *vi.* 4) bring forth, (పులి మొ.) ఈను, పిల్లవేయు.

**cubby** (కబి) a small room, a confined place, చిన్న గది, ఆవరణ గల చిన్న ప్రదేశం.

**cube,** (క్యూబ్) *a.* a solid figure of six equal sides, నిడివి, వెడల్పు, ఎత్తు, ఘనం: ఈ మూడు కొలతలును సమానముగా గల ఆకారం.

**cubeb,** (క్యూబెబ్) *n.* a climbing plant of south-east Asia that has heart shaped leaves, తోక మిరియం.

**cube-root,** (క్యూబ్‌రూట్) *n.* a number or quantity that when multiplied by itself twice equals a given number or quantity, ఘనమూలం.

**cu'bic, cu'bical,** (క్యూబిక్, క్యూబికల్) *a.* 1) shaped like a cube, ఘన పరిమాణంగల. 2) having three dimensions, a small partitioned area for private use in a larger, more public room, మూడు కొలతలుగల.

**cu'bicle,** (క్యూబికిల్) *n.* బదులలో ప్రత్యేకముగా ఏర్పఱచిన చిన్న పడకగది.

**cubit,** (క్యూబిట్) *n.* [L. *cubitus,* elbow.] an ancient unit of length equal to the distance from the elbow to the tip of the middle finger, మూర, మూరెడు.

**cuck'old,** (కకోల్డ్) *n.* a husband whose wife is unfaithful to him, వ్యభిచారం చేయు భార్య కలవాడు.

**cuck'oo,** (కుకూ) *n.* a European song bird that lays its eggs in the nests of other birds, కోకిలజాతిలో చేరిన పక్షి.

**cu'cullate, cu'cullated,** (కకులేట్, కకులేటెడ్) *a.* పడగగల, పడగవంటి ఆకారముగల.

**cu'cumber,** (క్యూకంబ(ర్)) *n.* a climbing or trailing annual mud plant of the gourd family grown for its edible green or yellow fruit, దోసకాయ.

**cud,** (కడ్) *n.* 1) partly digested food that cows and other ruminants return to the mouth, after it has passed into the first stomach, to chew again as an aid to digestion, పశువులు నెమరుకు తెచ్చుకొనెడు ఆహారం. 2) Chew the c. = ruminate, the process of rumination, (పశువులు) నెమరువేయు.

**cud'dle,** (**కడిల్**) *vi.* 1) to nestle together or hold somebody or something close for affection, warmth or comfort crouch, nestle, దాగిపోవు, ముడుచుకొని వెచ్చగ పండుకొను. –*vt.* 2) embrace, కౌగలించుకొను. –*n.* 3) embracement, కౌగలింత.

**cuddy,** (**కడీ**) *n.* 1) a donkey or horse, గాడిద. 2) an unwiseman, మూర్ఖుడు. 3) a small cabin or gallery on a boat, పడవలో క్రిందనుండు పెద్దగది. 4) the officer's mess on a ship, ఓడలోని భోజనం చేయు గది.

**cudg'el,** (**కడ్జిల్**) *n.* 1) a short thick stick used as a weapon, దుడ్డుకఱ్ఱ, బడిత. –*vt.* 2) to beat somebody with a cudgel club, కఱ్ఱతో బాదు, మొత్తు.

**cue,** ★ (**క్యూ**) *n.* 1) signal to speak or act, hint, ఒక విధమైన గుండ్లాటలోని సొగటాకఱ్ఱ, సైగ, జాడ, సూచ. 2) end, కొన. 3) pigtail, జుట్టు, పిలక.

**cuff,** (**కఫ్**) *n.* 1) blow, box, slap, దెబ్బ, చఱపు, గుద్దు. 2) the fold at the end of the sleeve nearest wrist, చొక్కా యొక్క చేతిలో మణికట్టు దగ్గఱ మడిచి కుట్టిన అంచు. –*vt.* 3) strike or hit with open hand, slap, గుద్దు, చఱచు. 4) put turnups on a pair of trousers, ప్యాంటును మడచు. 5) put hand cuffs on somebody, బేడీలు వేయు.




**cui-bono,** (**క్యూబోనో**) (L.) the usefulness of something used to measure its value, ఎవరికి లాభం కలిగినది? ఎవరు చేసి ఉందురు? ఫలమేమి.

**cui-rass',** (**క్యూరాస్**) *n.* breast-plate, corselet, a piece of body armour made of metal or leather, ఱొమ్ము కవచం.

**cui-ras-sier',** (**క్యూరాసీర్**) *n.* a mounted soldier wearing an armour, కవచం వేసికొనిన సిపాయి.

**cui'sh,** (**క్యూయిష్**) *n.* a piece of armour worn in battle to protect the thigh, తొడలకు వేసికొను కవచం, మంఖుణం.

**cui'sine,** (**క్విజైన్**) *n.* a specialist style of cooking, వంట సరంజామ, వంటచేయు విధం.

**cul-de-sac,** (**కల్‌డిశాక్**) [*Fr.*] *n.* a road or a tube with no exit at one end, ఒకవైపు మాత్రమే తెఱచియున్న గొట్టం, సంధు, వీధి.

**cu'linary,** (**కలినరి**) *a.* relating to the food or kitchen or cookery, వంటయింటి సం., పాకం లేక వంట సం.

**cull,** (**కల్**) *vt.* select, pickout, choose, gather, ఏర్చితీయు.

**cul'lender,** (**కలెండర్**) *n.* strainer, a sieve, జల్లెడ, చిల్లులసిబ్బి.

**cul'let,** (**కలెట్**) *n.* broken or waste glass, అద్దపు పెంకు.

**cul'lion,** (**కలియూన్**) *n.* a contemptible or dispicable person, పోకిరి, క్షుద్రుడు.

**cul'ly,** (**కలీ**) *n.* 1) somebody who is easily tricked, సులభంగా మోసపోవువాడు. 2) a friend, స్నేహితుడు. *vt.* 3) to cheat or deceive.*pt. & pp.* cullied, మోసపుచ్చు.

**culm,** (**కల్మ్**) *n.* a coalmine waste, ఒక దినుసు గని బొగ్గు. గడ్డి మొ. వానికాడ.

**cul'minate,** (**కల్మినేట్**) *vi.* 1) come to the meridian, ఉచ్చస్థానమునకు, అనగా ఆకాశ మధ్యమునకు వచ్చు. 2) reach the highest point, అత్యున్నత స్థితిని పొందు.

***synonyms :*** conclude, end, finish
***antonyms :*** begin, start, continue

**cul'mi-na'tion,** (**కల్మినేషన్**) *n.* 1) the highest or less commonly the lowest point ఉచ్చస్థానమునకు, అనగా ఆకాశమధ్యమునకు వచ్చుట. 2) the highest, most important or final point of an activity, ఉన్నత స్థితిని పొందుట.

**cul'pa-bil'ity,** (**కల్పబిలిటి**) *n.* 1) crime and unlawful act, నేరం, అపరాధనేరం, తప్పిదనేరం, guilt.

**cul'pable,** (**కల్పబుల్**) *a.* 1) deserving blame or punishment for a wrong, నేరంగల, 2) criminal, తప్పైన.

***synonyms :*** guilty, liable, sinful
***antonyms :*** blameless, innocent

**cul'prit',** (**కల్‌ప్రిట్**) *n.*1) somebody who is responsible for or guilty of an offence or misdeed, అపరాధి, 2) criminal, నేరస్థుడు.

**cult,** (**కల్ట్**) *n.* a system of religious or spiritual beliefs especially an informal and transient belief systems regarded by others as misguided or unorthodox, పూజాపద్ధతి, మతం.

**cul'ter,** (**కల్టర్**) *n.* also spelt *colter*. Cul'trate, నాగేటికఱ్ఱు, *a.* knife-edged, కత్తివంటి అంచుగల (ఆకులు).

**cul'tivable,** (**కల్టివబుల్**) *a.* land capable of being cultivated, సాగుచేయదగిన.

**cul'tivate,** ★ (**కల్టివేట్**) *vt.* 1) till, వ్యవసాయంచేయు, సాగుచేయు, దున్ను. 2) labour to promote, అభివృద్ధిచేయు. 3) study, వ్యాసంగం చేయు.

***synonyms :*** develop, improve, promote
***antonyms :*** neglect, spoil

**cul'ti-vated,** (**కల్టివేటిడ్**) *p.a.* 1) prepared or used for growing crops, దున్నబడిన, సాగుచేయ బడిన, 2) well educated, knowledgeable and well mannered, బాగుగా అధ్యయనం చేసిన.

**cul'ti-va'tion,** ★ **(కల్టివేషన్)** *n.* 1) tillage, agriculture, కృషి, వ్యవసాయం,సేద్యం, సాగు. 2) study, culture, పరిజ్ఞానం, విద్యావ్యాసంగం, 3) improvement or development especially through study or education, అభివృద్ధి.

**cul'ti-va'tor, (కల్టివేటర్)** *n.* 1) tiller, husband man, farmer, కాపు, రయితు, సేద్యకాడు. 2) any gardening or farm tool or machine for breaking up soil, సేద్యంలో ఉపయోగించు పరికరం.

**cul'ture,** ★★★ **(కల్చర్)** *n.* 1) tillage, కృషి, సాగు. 2) training, discipline, refinement, వ్యుత్పన్నత, విద్యావ్యాసంగం. 3) the arts collectively, కళలు. 4) shared beliefs and habits and values of a group, సంస్కృతి. *vt.* 5) cultivate, సాగుచేయు. 6) educate, పరిజ్ఞానం కలుగజేయు.

**cul'tured, (కల్చర్డ్)** *a.* 1) disciplined, well educated, విద్యావ్యాసంగముచే పరిష్కృతమైన 2) generally educated and informed about the arts and related intellectual activity, సంస్కృతిగల.

**cul'ver, (కల్వర్)** *n.* a kind of pigeon, బెల్లగువ్వ.

**cul'verin, (కల్వరిన్)** *n.* a sort of big mortar, ఒక విధమైన పెద్ద ఫిరంగి.

**cul'vert, (కల్వర్ట్)** *n.* 1) a small bridge or part of a road that covers a culuent, చిన్న కాలువపై చిన్న వంతెన వంటిది. 2) an underground duct, భూగర్భ కాలువ.

**cum'bent, (కంబెన్ట్)** *a.* bent down, వంగియున్న.

**cum'ber, (కంబర్)** *vt.* 1) to burden, బరువుగా పైనబడు, 2) to make haste, తొందరపెట్టు, 3) to hamper or hinder, పనికి అడ్డగించు. *n.* excum.

**cum'bersome,(కంబర్సమ్)** *a.* 1) burdensome, బరువైన, మోయలేని. 2) hindering, embarrassing, ఆటంకకరమైన. 3) complicated, problematic not easy to deal with, చిక్కైన, సంక్లిష్టమైన.

**cum'brance, (కంబ్రాన్స్)** *n.*1) burden, భారం. 2) impediment, cumbersomeness, తొందర, ఆటంకం.

**cum'brous, (కంబ్రస్)** *a.* 1) burdensome, బరువైన. 2) clogging, impending, ఆటంకకరమైన, తొందరకలుగజేసెడు.

**cum'in, cum'min, (కుమిన్)** *n.* an aromatic plant having seeds used whole or ground as a spice, జీలకఱ్ఱ, జీరకం.

**cu'mulate, (క్యుములేట్)** *vt.* 1) heap together, ప్రోగుచేయు, 2) merge to combine two or more items into one, కలుపు.

**cu'mu-la'tion, (క్యుములేషన్)** *n.* 1) heaping together, ప్రోగుచేయుట, 2) gradually building up, క్రమంగా పెరుగుట.

**cu-mulative,** ★ **(క్యుములేటివ్)** *a.* ప్రోగైన, C. argument = అంతకంతకు గుచ్చెత్తిన వాదన. C. medicine = గుణములను బట్టి అమర్చిన ఔషధం. C. punishment = దండన యేర్పాటు చేసిన శిక్ష.

**'cumulo'nimbus (క్యుము'లోనింబస్)** *n* : a formation of clouds formed in towering masses at a height of 1600 to 20,000 feet, resembling small mountains, పర్వతాల ఆకారంలో ఏర్పడే మేఘాల గుంపు.

**cu'mulose, (క్యుములోజ్)** *a.* ప్రోగులతో నిండియున్న.

**cun'eate, (క్యునియేట్)** *a.* in a triangular shape, ఉలి ఆకారంగల.

**cuneiform, Cu'niform, (క్యూనిఫా(ర్)మ్)** *a.* & *n.* with the narrowly triangular shape of a wedge, ఉలి ఆకారంగల, వ్రాత, శరాకారలిపి.

**cun'ning, (కన్నింగ్)** *a.* 1) skilful, ఉపాయంగల, యుక్తిగల, చమత్కారంగల. 2) crafty and deceitful, artful, deceitful, sly, తంత్రంగల, చిత్తులమారియైన, కపటమైన. –*n.* 2) craft, artfulness, కపటం, టక్కు తంత్రం, జిత్తులు. [AS. *cunnan*, to know.]

**cun'ningly, (కనింగ్లీ)** *adv.* 1) in a clever and artful way, that is intended to deceive, కపటంగా, 2) attractive in a pleasant delicate way, చమత్కారంగా.

**cunt, (కంట్)** *n* : 1) the genital organ of a woman, స్త్రీ మర్మాంగం. 2) an unpleasant person, అప్రియమైన వ్యక్తి.

**cup,** ★★★ **(కప్)** *n.* bowl, goblet, drinking container, గిన్నె, పాత్ర.

**cupbear'er, (కప్‌బేరర్)** *n.* a servant who pours wine in a royal house hold, వడ్డించు పరిచారకుడు.

**cup'board,** ★★ **(కబోర్డ్)** *n.* a piece of furniture either built in or free standing used for storing things, ఒక విధమైన బీరువ.

**cu'pel, (కుపెల్)** *n.* a small container in which precious metals are refined, లోహములను కరిగించెడు మూస.

**cup'ful, (కప్‌ఫుల్)** *n.* 1) as much as a cup holds, గిన్నెడు, 2) the amount held by a cup, గిన్నె పట్టినంత.

**cup'id, (కుపిడ్)** *n.* the Roman god of love, the son of Venus, మన్మథుడు.

**cu'-pid'ity, (కుపిడిటి)** *n.* 1) greed, అత్యాశ. 2) avarice, లోభం. 3) greed for money or possession, ధనకాంక్ష.

**cu'pola, (క్యూపలా)** *n.* a small dome, a roof of ceiling in the shape of a dome, గోపురశిఖరం.

**cur, (కర్)** *n.* 1) a mixed breed dog especially an ill natured or worthless one, దొంగకుక్క, 2) an inferior dog, చెడ్డకుక్క.

**cur'able, (క్యూరబుల్)** *a.* remediable, able to be treated medically, కుదుర్చుటకు సాధ్యమైన.

**cu'racy, (క్యూరసి)** *n.* the position or term of office of a curate (Priest's assistant), క్రైస్తవుల యొక్క పురోహితస్థానం.

**cu'rate, (క్యూరేట్)** *n.* a member of the clergy who assists a vicar, rector or priest, క్రైస్తవుల యొక్క పురోహిత స్థానము గలవాడు.

**cu'rative, (క్యూరేటివ్)** *a.* 1) able to restore health, బాగుచేసెడు. 2) curing, remedial, కుదిర్చెడు.

**cu-ra'tor, (క్యూరేటర్)** *n.* 1) the adminstrative head of a museum, gallery and other art collections, వస్తు ప్రదర్శనాశాలకి పై విచారణ కర్త. 2) custodian, keeper, జాగ్రత్తచేయువాడు. a minor's guardian, చిన్న పిల్లల సంరక్షకుడు,

**curb, (కర్బ్)** *n.* 1) a horse's bit with a chain or strap attached, passed under the horse's jaw, పెద్ద కళ్ళెం. 2) check, ఆటంకం. –*vt.* 3) impose restriction, అణచు, అడ్డగించు. 4) to restrain, control or limit, check, లొంగదీయు.

**curbed, (కర్బ్డ్)** *p.a.* 1) a bridled horse, కళ్ళెంచేసిన. 2) something brought under control, లొంగదీయబడిన.

**cur'cuma, (కర్కుమా)** *n.* turmeric, పసుపు, పసుపుచెట్టు.

**curd, (కర్డ్)** *n.* 1) solid part of a sour milk, పెరుగు. 2) coagulated or thickened milk, దధి.

**cur'dle, (కర్డిల్)** *vi.* 1) to separate or cause, a liquid such as milk to separate into curds and whey, thicken, పేరుకొను, తోడుకొను. –*vt.* 2) cause to coagulate, thicken, తోడబెట్టు, పేరబెట్టు. 3) go bad or spoil something, చెడిపోవు.

**curd'y, (కర్డీ)** *a.* curdled, coagulated, పేరిన, పేరుగుగానున్న.

**cure, ★★ (క్యూర్)** *n.* 1) restoration of a sick person or animal to health, కుదురుపాటు. 2) healing, బాగగుట, గాయం మొ.వి మానుట. 3) remedy, మందు. –*vt.* 4) to bring about recovery from an illness disorder or injury, కుదుర్చు, బాగుచేయు. 5) restore to health, స్వస్థపఱచు. (గాయం మొ. వానిని). 6) heal. –*vi.* become healed, కుదురు, గుణమగు, స్వస్థమగు.

**cure'less, (క్యూర్‌లెస్)** *a.* impossible to restore health, incurable, irremediable, మానని, కుదరని, బాగుచేయ నసాధ్యమైన.

**cur'few, (కార్‌ఫ్యూ)** *n.* 1) in the middle ages, the rinigng of a bell in the evening as a reminder to put out fires and lights, ఇంగ్లండులో పూర్వం సాయం కాలమందు వాయించుటకు నిర్ణయించిన గంట. 2) an official restriction on people's movements requiring them to remain indoors after a specific time or for a specified time, ప్రజలను బయట తిరుగకుండా నిషేధించు అధికారపూర్వక నిరోధం. 3) the time at which a curfew takes place or the signal given at this time, 'కర్ఫ్యూ' కొరకు సమయం లేక గుర్తు, 4) the duration of a curfew, 'కర్ఫ్యూ' కాలం.

**curio', (క్యూరియో)** *n.* an object that is valued, collected for its interest or rarity, విచిత్ర వస్తువు, వింత.

**curi-os'ity, ★ (క్యూరియాసిటి)** *n.* 1) desire to know something, వింత, తెలిసికొనవలెనని ఇచ్ఛ. 2) novelty, విచిత్రం,సూడిద, అపురూపం; ఆశ్చర్యం.

*synonyms :* enquiry, interest, oddity.
*antonyms :* indifference, normality.

**cu'rious, ★★ (క్యూరియస్)** *a.* 1) eager to know about something or to get information, వింతైన, అపురూపమైన, విచిత్రమైన. 2) singular, strange, ఆశ్చర్యకరమైన. 3) desirous to know, తెలిసికొని ఇచ్ఛగల.

**cu'riously, ★ (క్యూరియస్‌లీ)** *adv.* 1) strangely, eagerly, విచిత్రంగా, ఆశ్చర్యకరంగా. 2) surprisingly, వింతగా. 3) inquisitively, తెలిసికొన ఇచ్ఛతో.

**curl, ★ (కర్ల్)** *vt.* 1) make hair or something curly, చుట్టలు చుట్టలు పడునట్లు చేయు. 2) form into ringlets, twist, చుట్టుకొనునట్లు చేయు. –*vi.* 3) to move in a curve or spiral, చుట్టుకొను. 4) bend in ringlets, మెలిపడు. –*n.* 5) ringlet, చుట్టు, ఉంగరపు వెండ్రుక.

**curled, (కర్ల్డ్)** *a.* having curles, curly, చుట్టలుచుట్టలుగా నున్న, ఉంగరమువలె చుట్టుకొనిన.

**cur'lew, (కర్ల్యూ)** *n.* a larger shore bird with brownish plumage, long legs and a long slender bill that curves downwards, ఒకజాతి పెద్ద ఉల్లంకి.

**curling, (కర్లింగ్)** *a.* turned in a spiral shape, మెలికలు తిరిగెడు.

**curling-hair, (కర్లింగ్ హెయిర్)** *n.* hair that turned like curls, ఉంగరాలు తిరిగిన శిరోజములు.

**curly, ★ (కర్లీ)** *a.* arranged in curls or curling naturally, curled, with curls, చుట్టలుచుట్టలుగా నున్న.

**cur-mud'geon, (కార్‌మడ్జియాన్)** *n.* 1) miser, niggard, లోభి, పిసినారి. 2) a bad tempered disagreeable or stubborn person, దుష్టుడు.

**cur'rant, (కరంట్)** *n.* a small kind of dried grape used in cookery, ఎండబెట్టిన ద్రాక్షపండు, కిసుమిసు పండు.

**cur'rency,** ★★★ (కరెన్సీ) *n.* 1) a system of money, or the notes and coins,ధనం, డబ్బు. 2) the period of time during which someting is current, చెల్లుట, వాడుట, చలామణి, 3) wide spread acceptance, circulation, వ్యవహారం. 4) the system of coins in a country, ఒక రాజ్యమునందలి నాణెముల ఏర్పాటు.

**cur'rent,** ★★★ (కరెంట్) *a.* 1) existing now, చెల్లెడు, వ్యవహారములో నున్న. 2) generally received circulating, సాధారణమగు. 3) presently accepted, present, వర్తమానపు, ఇప్పటి. –*n.* 4) stream, ప్రవాహం. 5) course, గతి. [L. fr. *currere*, to run.]B

*synonyms :* accepted, customary, prevail ing.

*antonyms :* antiquated, old fashioned, obsolete.

**cur'rently,** ★★★ (కరెంట్లీ) *adv.* 1) at the present time, ప్రస్తుత సమయమున, 2) commonly, సాధారణంగా.

**cur'-riculum,** ★★ (కరికులమ్) *n.* 1) fixed course of study, విద్యార్థులకు నిర్ణయింపబడిన గ్రంథసముదాయం, 2) the subjects taught in an educational institution, ఒక విద్యాసంస్థలో బోధించు అన్ని విషయములు, 3) the elements taught in a particualr subject, ఒక విషయమునందు బోధించు అన్ని అంశములు.

**curriculum vitae,** (కరికులమ్ వీటా) *n.* a summary of a person's educational qualifications, skills and professional history, ఒక వ్యక్తి యొక్క విద్యార్హతలు, నైపుణ్యములు, వృత్తివిద్యా వివరముల సంగ్రహం.

**cur'rier,** (కరియర్) *n.* somebody who dresses and finishes leather after it has been tanned, తోళ్లు పదునుచేయువాడు.

**cur'rish,** (కరిష్) *a.* having a very hostile or disagreeable disposition, కుక్కవంటి, శత్రుభావం గల.

**cur'ry,** (కరీ) *vt.* 1) to make leather flexible and waterproof as the final stage in its processing, (తోలును) పదునుచేయు. 2) to groom a horse, (గుఱ్ఱమును) తోము. –*n.* 3) highly spiced savoury dish, కూర. 4) seasoning for curry, కూరకొరకు పెట్టు తాలింపు.

**cur'ry-comb,** (కరీ కూమ్) *n.* a comb with metal or rubber teeth used to groom horses, గొఱపం, గుఱ్ఱమును తోమెడు సాధనం.

**cur-ry'powder,** (కరీపౌడర్) *n.* a mixture of finely ground spices, usually turmeric, ginger etc., used to make curry, మసాల, సంబారం.

**cur'ry-stuff,** (కరీస్టఫ్) *n.* vegetables and cooked vegetables etc., కూరగాయలు, శాకం.

**curse,** ★ (కర్స్) *vt.* 1) swear to utter swear, తిట్టు, శపించు, దూషించు. –*n.* 2) causes used as oath, శాపం, తిట్టు. 3) evil, misfortune, బాధ, చెడుగు.

**crus'ed,** (కర్స్డ్) *a.* 1) words or obscenities, having been wished evil, శపింపబడిన, 2) wicked, hateful, abominable, చెడ్డ, దుష్ట.

**cur'sive,** (కర్సివ్) *a.* 1) written in flowing style, running, గొలుసుకట్టుగా వ్రాసిన. C. hand = flowing script, గొలుసుకట్టువ్రాత లేక దస్తూరి.

**cur-so'rial,** (కర్సోరియల్) *a.* having a body or body parts that are particularly well adapted for running, నడచుటకుగాని పరుగెత్తుటకు గాని ఉపయుక్తమైన.

**cur'sory,** (కర్సరీ) *a.* 1) hurried, superficial, slight, done in a quick or superficial way, పైపై, మీదిమీది, శ్రద్ధతోకాని, 2) super-running rapidly, over something, ఒకదానిపై వేగంగా పరుగెత్తుట.

**curt,** (కర్ట్) *a.* 1) terse, using few words, short and sharp, కొద్దిమాటలలో చెప్పబడిన. 2) uncivil, rude and abrupt, మోటైన.

**cur'tail,** (కర్టయిల్) *vt.* to reduce the length and duration of something, lessen, diminish. [L. *curtus.* short], reducing the length and duration of something, తగ్గించు, తక్కువచేయు.

**cur-tail'ment,** (కర్టయిల్‌మెంట్) *vt.* reducing the length and duration of something, shortening, తగ్గింపు, తక్కువ చేయుట.

**cur'tain,** ★★ (కర్టెయిన్) *n.* 1) hanging screen, a piece of cloth hung at a window, in a door way or round a bed, cloth at front of a stage, తెర, పరదా. 2) wall connecting other structures, ఇతర విభాగములతో వేరుచేయు గోడ.

**'curtilage** (క(ర్)టిలిజ్) *n* : an area attached to a dwelling place enclosed by fence, wall etc., భవనం చుట్టూ కంచె లేక ప్రాకారంతో కూడి ఉన్న స్థలం.

**cur'tly,** (కర్టిలీ) *adv.* in brief words, using few words, కొద్దిమాటలతో, సంక్షేపంగా.

**curt'sy,** (కర్ట్‌సీ) *n.* to bend the knees with one foot behind the other as a gesture of respect, వందనం, గౌరవ సూచకంగా మోకాళ్ళు వంచుట.

**cu'rule,** (కరూల్) *a.* 1) relating to a car or chariot, రథ సం., 2) in ancient Rome having the status to sit on an official chair, ప్రాచీన రోమ్‌లో అధికారపీఠముపై కూర్చొను అర్హత గలుగు.

**cur-vation,** (కర్వేషన్) *n.* bending smoothly, to make something bend in a curve, వంచుట, వంపు కలుగజేయుట.

**cur'vature,** (కర్వేచర్) *n.* bend, curve, the quality of being curved, వంకర, వంపు.

**curve,** ★★ (కర్వ్) *n.* 1) a bend or flexure without angles, వంపు, వంపుగీత, వక్రరేఖ. *–vt.* 2) bend, crook, to make something bend in a curve, వంచు, వంపుగాజేయు.

**curved,** ★ (కర్వ్‌డ్) *a.* bent, with a rounded or bending shape, వంగిన, వంపుగల.

**curv'edness,** (కర్వ్‌డ్‌నెస్) *n.* bending, the quality of being in a curved shape, వంపు.

**cur'vet,** (కర్వెట్) *vi.* 1) to execute a leap or jump of a horse, దుముకు, గంతు, *–n.* 2) a leap by a horse in dressage in which hind legs are raised just before the forelegs touch the ground, ఒక విధమైన గుఱ్ఱపుదాటు.

**cur'vi-lin'eal, cur-vi-lin'ear,** (కర్విలీనియల్) *a.* being a curve or having a curved part or parts, వక్రరేఖా వృతమైన.

**cush-ion,** (కుషన్) *n.* 1) soft filled bag for sitting on or lean on, కూర్చుండు మెత్త, ఒఱగుదిండుగుడు. 2) pillow, తలగడ. *–vt.* 3) furnish with c.s., కుర్చీలు మొ. వానికి మెత్తలు వేయు.

**cusp,** (కస్ప్) *n.* మొన, రెండు వక్రరేఖలు కలియు మూల.

**cuss-cuss,** (కస్‌కస్) *n.* వట్టివేరు.

**cus'tard,** (కస్టర్డ్) *n.* 1) a sweet sauce made with eggs, milk, sugar and thickening agent, పాలను గ్రుడ్లును కలిపి వండినది. 2) C. apple = a large heart shaped green fruit, సీతాఫలం.

**cus-to'dian,** (కస్టోడియన్) *n.* keeper, somebody responsible for something valuable, పదిలం చేయువాడు, జాగ్రత్తగా చూచువాడు, సంరక్షకుడు.

**cus'tody,** ★★ (కస్టడి) *n.* 1) the state of being held under the protection of something or somebody, guarding, care, కావలి, జాగ్రత్తగా చూచుకొనుట, పదిలపఱచుట. 2) confinement, imprisonment, చెఱ.

**cus'tom,** ★★ **(కస్టమ్)** *n.* 1) the way somebody normally or routinely behaves in a situation, అలవాటు. 2) habit, అభ్యాసం. 3) something that people always do or always do in a particular way by tradition, ఆచారం. 4) practice, మామూలు. (generally c.s-. *pl.)* 5) tax, సంతకం, తీరువ. 6) regular buying from a shop, వాడుకగా ఒక అంగడిలో సరకులు కొనుట.

**customable, (కస్టొమబుల్)** *adj.* liable for import or export duties, ఎగుమతి, దిగుమతి పన్నులు వేయదగిన / వేయ వలసిన.

**cus'tomarily, (కస్టొమరిలి)** *adv.* in a way made or done in, వాడుకగా, మామూలుగా.

**customary,** ★ **(కస్టొమరి)** *a.* 1) in habitual way or traditional way, వాడుకైన, అలవాటైన. 2) habitual, usual, wanted, మామూలైన.

**cus'tomer,** ★★★ **(కస్టొమర్)** *n.* an usual buyer or a trader, a person or company who buys goods or services, వాడుకగా ఒక అంగడిలో కొను వాడు.

**cus'tom-house', (కస్టమ్ హౌస్)** *n.* an office at a port where taxes are collected and where ships are given permission to enter or leave, ఓడ సరుకులపై సుంకములను జమచేయు కచ్చేరి.

**cus'tos, (కుస్టోస్)** *n.* a ruler, a protector, పాలకుడు, సంరక్షకుడు.

**cut,** ★★★ **(కట్)** *vt.* 1) fell, కోయు, నఱకు, తెంచు (చెట్టు మొ.వానిని) నఱకు, పడగొట్టు. 2) reap, (చేను మొ.వానిని) కోయు. 3) engrave, (చిత్రం మొ.వానిని) చెక్కు. 4) The child is cutting teeth = బిడ్డకు పండ్లు వచ్చుచున్నవి. 5) C. a good or a bad figure = మంచిపేరు గాని చెడ్డపేరుగాని తెచ్చుకొను. —*vi.* (కత్తి) కోయు, తెగు (వస్తువు), తెగు. (ఆటకాగితములను) కోయు – *a.* 6) divided, కోయబడిన, తెగిన. –*n.* 7) notch, gash, కోత, నఱకు. 8) wound, గాయం, దెబ్బ. 9) fashion, style, as of a garment, చొక్కా మొ.వాని యొక్క కత్తిరించు మాదిరి లేక విధం. చిత్రం చెక్కిన దిమ్మ. A short c. = దగ్గఱత్రోవ.

**cu-ta'neous, (కుటానియస్)** *a.* relating to the skin, చర్మ సంబంధమైన.

**cutch'ery, (కచెరి)** *n.* an office, a court, కచ్చేరి.

**cu'ticle, (క్యుటికిల్)** *n.* 1) epidermis, చర్మం యొక్క పై పొర, 2) skin at the base of nails, వేళ్ల గోళ్ల క్రింది భాగమున ఉండు చర్మం.

**cu'tis, (క్యుటిస్)** *n.* skin, వేదని, స్థూల చర్మం..

**cut'lass, (కట్‌లస్)** *n.* 1) a short heavy curving sword, ఒక మోస్తరు ఖడ్గం లేక కత్తి, 2) a thrusting sword with curved blade, వంకరగా ఉండు ఖడ్గం.

**cut'ler, (కట్‌లర్)** *n.* 1) a dealer in knives & c., కత్తులు, మొ.వి. అమ్మువాడు, 2) somebody who makes and sells cutlery for a living, భోజనపాత్రలు తయారుచేయువాడు లేక అమ్మువాడు.

**cut'lery, (కట్లరీ)** *n.* 1) making and dealing in cutting instruments, కత్తులు మొ.వి. చేయుట లేక అమ్ముట. 2) cutting instruments collectively, కత్తులు మొ. సామానులు.


cutlery

**cut'let, (కట్‌లెట్)** *n.* 1) a piece of lamb or veal taken from the neck of the animal, మాంసపు తునక, 2) a mixture of chopped meat, fish, nuts, vegetables or other foods made into a flat round shape covered with bread crumbs and fried, మాంసము మధ్యలో ఉంచిన రొట్టెబిళ్ళ.

**cut'purse,** **(కట్‌పర్స్)** *n.* pick-pocket, కత్తెర దొంగ.

**cut-throat,** **(కట్‌త్రోట్)** *n.* 1) murderer, గొంతుకలు కోయువాడు. *–a.* 2) murderous, హత్యచేసెడు, 3) aggressive and merciless in striving for supremacy, ఆధిక్యత కొరకు దేనికైనా సిద్ధపడువాడు.

**cut'ting,** ★ **(కటింగ్)** *n.* 1) a twig cut off from a stock for planting, చెట్టునుండి కోసిన చిన్న కొమ్మ. 2) a part cut out of a newspaper, వర్తమాన పత్రికలో నుండి కత్తిరించి తీసిన భాగం. *—a.* 3) severe, biting, తీక్ష్ణమైన, కారమై.

**cut'tle-fish,** **(కటిల్ ఫిష్)** *n.* a marine mollusc that lives on the seabed that has ten hands and an internal shell, ఒక జాతి చేప.

**cyber,** **(సైబర్)** a perfix used in forming words with a meaning related to electronic communication, ఎలక్ట్రానిక్ ప్రసారాలకు సంబంధించిన పదములకు ప్రత్యయంగా ఉపయోగపడే పదం.

**'cybernate,** **(సైబర్‌నేట్)** *vt* : automate by a computer, కంప్యూటర్ ద్వారా స్వయం చలనంగా పనిచేయించు.

**'cyber'nation,** **(సైబర్‌నేషన్)** *n* : automatic control by using of computers, కంప్యూటర్ల ద్వారా నియంత్రణ.

**'cyber'netics,** **(సైబ(ర్)నెటిక్స్)** *n* : 1. the comparative study of the human and animal nervous system and impulse and response systems, మానవులలో, జంతువులలో ఉండే నరముల వ్యవస్థను గూర్చిన అధ్యయన శాస్త్రం. వాటి ద్వారా ప్రేరణ, ప్రతిక్రియ వ్యవస్థలను అధ్యయనం చేస్తుంది. [This word was coined by an American Mathematician - Norbert Weiner in 1948]

**'cyberspace,** **(సైబ(ర్)స్పేస్)** *n* : the notional environment in which electronic communication occurs, ఎలక్ట్రానిక్ ప్రసారాలు సంభవించే భావాత్మక పరిసరం.

**cy'cle,** **(సైకిల్)** *n.* 1) circle, చక్రం. 2) revolution, turn, చుట్టివచ్చుట, వర్తులాకారంగా తిరుగుట. 3) a circle or period of time; age, కాలచక్రం. 4) age, యుగం. త్రొక్కుడు బండి. *–vi.* త్రొక్కుడు బండిపైని పోవు. 5) ride a C. of eclipses = గ్రహణచక్రం. 6) C. metonic = చాంద్రచక్రం. 7) c. of the moon = చాంద్ర చక్రం. 8) C. of the sun = సౌరచక్రం.

**cyc'lic, cycl'ical,** **(సైక్లిక్, సైక్లికల్)** *a.* occurring or repeated in cycles, కాలచక్ర సం., తిరిగి తిరిగి వచ్చునట్టి.

**cy'cling,** **(సైక్లింగ్)** *n.* to go on a cycle, త్రొక్కుడు బండిపైని పోవుట.

**cy'clist,** ★ **(సైక్లిస్ట్)** *n.* one who rides a cycle, త్రొక్కుడు బండిపైని పోవువాడు.

**cy'clone,** **(సైక్లోన్)** *n.* a violent circular storm, గాలివాన, తుఫాను.

**cy'clo-paedia, cy'clo-pe'dia,** **(సైక్లోపీడియా)** =Encyclopedia, విజ్ఞాన సర్వస్వము.

**cy'clops,** **(సైక్లోప్స్)** *n.* నొసటి నడుము ఒక కన్నుగల రాక్షసుడు.

**'cyclo'style,** **(సైక్లొస్టైల్)** *n* : 1) an apparatus for making copies of matter written on a stencil, స్టెన్సిల్ పేపరుపై వ్రాసిన దానిని ఇతర కాగితాలపై ప్రతులుగా ముద్రించు సాధనం.
*vt* : 2) make copies with the help of a cyclostyle, సైక్లొస్టైల్‌ద్వారా ప్రతులు తయారుచేయు.

**'cyclo'themia** **(సైక్లోథీమియ)** *n* : a mental disorder with symptoms of alternating cheerfulness and misery, ఆనందం, దుఃఖం ఒకదాని తర్వాత ఒకటిగా సంభవించే మానసిక వైకల్యం.

**cyg'net,** **(సిగ్నెట్)** *n.* a young or baby swan, హంసపిల్ల.

**cyli'nder,** ★ **(సిలిండర్)** *n.* a shape with straight sides and circular ends of equal size, వర్తుల స్తంభాకారం, స్థూపాకారం.

**cylindric, cy'lin-drical, (సిలిండ్రిక్, సిలిండ్రికల్)** *a.* with straight sides, circular ends of equal size and constant circular crosssection, వర్తుల స్తంభాకారమైన, స్థూపాకారమైన.

**cylosis, (సైలోసిస్)** *n.* జీవకణంలోని జీవరస ప్రవాహం.

**cym'bal, (సైబల్)** *n.* a circular brass percussion instrument played with a stick, వాయించెడి చేతాళం.

**cyn'ic, (సినిక్)** *n.* 1) misanthrope, మనుష్యద్వేషి. 2) belonging to characteristic of or relating to the cynics, చిఱచిఱలాడెవాడు.

**cyn'ical, (సినికల్)** *a.*1) snaring, captious, చిఱచిఱలాడెడె స్వభావంగల. 2) misanthropic, doubting or contemptuous of human nature or of the motives, goodness or sincerity of other, మనుష్య ద్వేషియైన.

**cyn'icism, (సినిసిజ్మ్)** *n.* misanthropy, cynical attitudes, beliefs, character or quality, మనుష్యద్వేషం, చిఱచిఱలాడు స్వభావం.

**cy'nocephalus, (సైనోసిఫలస్)** *n.* dog's head, శునక కపాలం.

**cy'nosure, (సైనోస్యూర్)** *n.* జ్యోతీరథం (Ursa Minor), ధ్రువనక్షత్రం, (Pole Star), ఆకర్షించునది.

**cy'on, (సైయాన్)** *n.* మొక్క, చిన్నకొమ్మ.

**cy'pher, (సైఫర్) = cipher.**

**cy'press, (సైప్రస్)** *n.* a coniferous evergreen tree that has hard wood and dark green leaves, చీకటి మ్రాను.

**cyst, (సిస్ట్)** *n.* a closed usually spherical membranous sac that develops abnormally in human or any other animal tissue, తిత్తి, శరీరంలో ద్రావకంను పుట్టించు తిత్తి.

**cytoblasteme, (సిస్టోబ్లాస్టమి)** *n.* ఆద్యజీవకణం.

**cytology, (సైటాలజి)** *n.* study of cells, జీవకణ అధ్యయన శాస్త్రం.

**'cytoplasm, (సైటొప్లాజమ్)** *n* : the protoplasmic content of a cell excluding the nucleus, కేంద్రకం కాక కణంలో నిండి ఉండు ప్రోటోప్లాజమ్.

**'cyto'skeleton, (సైటొస్కెలిటన్)** *n* : the essential framework of a cell structure, కణ నిర్మాణ చట్రం.

**czar, (జార్)** *n.* the emperor of Russia, రష్యా దేశపు చక్రవర్తి.

**cza-rina, (జారిన)** *n.* the empress or the wife of emperor of Russia, రష్యా దేశపు చక్రవర్తిని.

**czar'owitz, (జాలోవిట్జ్)** *n.* the title held by the eldest son of a czar, రష్యాదేశపు చక్రవర్తి యొక్క పెద్ద కుమారుని బిరుదు.

**D** (డి) *n* : 1) the fourth letter of the English alphabet in the upper case, ఆంగ్ల అక్షరమాలలో పెద్ద అక్షరములలో నాల్గవది.
2. a thing shaped like this letter, ఈ అక్షరం ఆకారంలో ఉన్న వస్తువు. 3. the number 500 indicated in Roman numerals, రోమన్ అంకెలలో 500ను సూచించు సంఖ్య. 4. the fourth highest class of merit, పైనుండి నాల్గవ శ్రేణి.

**dab,** (డా'బ్) *vt.* 1) tap gently, మెల్లగా తట్టు. –*n.* 2) a small mass, ముద్ద. 3) a gentle tap, తట్టుట. 4) a kind of fish, ఒక విధమైన చేప. 5) a finger print especially of a suspected criminal, చేతివేలి ముద్ర.

**dabble,** (డా'బుల్) *vi.* 1) to dabble play or splash in water, నీటియందు ఆడు. 2) to have a casual or superficial interest in something, బాగుగా తెలియని పని చేయబోవు.

**dab'bler,** (డా'బ్లర్) *n.* superficial meddler, బాగుగా చేతకాని పనిని చేయబూనుకొనువాడు.

**da-coit',** (డకాయిట్) *n.* one of a gang of armed robbers, బందిపోటు దొంగ.

**da-coit'y,** (డెకాయిటీ) *n.* gang robbery, బందిపోటు దొంగతనము, దోపిడి.

**dac'ty-ology,** (డాక్టియాలజీ) *n.* communication using signs made with the hands often used by the deaf. మూగవాండ్రు ఒకరికొకరు తెలుపుకొనుటకు ఉపయోగించు హస్త సంజ్ఞా పద్ధతి,

**dad,** (డాడ్) *n.* used especially by a child or as a term of address to refer to a father, అప్ప, నాయన, అయ్య, నాన్న, చిన్నపిల్లలు తండ్రిని పిలుచుటకు ఉపయోగించు ముద్దుమాట.

**dae'dal,** (డెడాల్) *a.* Ded'ea lian (-lean), నిపుణతగల, తెలుసుకొనలేని (కావ్య భాషాపదము). *a.* పద్మవ్యూహామునకు సంబంధించిన.

**dad'dle,** (డా'డిల్) vi. బిడ్డలు తప్పి తప్పి నడచు.

**dad'dy,** (డా'డి) = Dad, father, used especially, by a young child or a term of address to refer to a father, తండ్రి, నాన్న.

**daf'fodil,** (డా'ఫోడిల్) *n.* a European plant that has yellow trumpet shaped flowers and long slender leaves, ఒక పుష్పము.

**daft,** ★(డా'ఫ్ట్) *a.* not sensible, obviously silly or unreasonable, మూర్ఖుడైన, పిచ్చిపట్టిన.

**dag'ger,** (డ్యా'గర్) *n.* 1) poniard, బాకు, కటారి. –*vt.* 2) stab with a dagger, బాకుతో పొడచు.

**dag'gle,** (డ్యా'గిల్) *vi.* తడియు, –*vt.* moisten, తడుపు.

**dah'lia,** (డెహ్లియా) *n.* a tall perennial plant that has large brightly coloured flowers, నానావర్ణములు గల ఒక విధమైన పుష్పము.

**daily,** ★★★(డెయిలీ) *adv.* 1) every day, ప్రతిదినము, దినదినము. –*a.* 2) of everyday, ప్రతిదినపు. –*n.* 3) a newspaper published every day, దినవర్తమాన పత్రిక.

**daintily,** (డెయింటిలీ) *adv.* delicate and pretty and delicious and pretty, భోగ్యముగా, రుచిగా.

**dain'tiness,** (డెయింటీనెస్) *n.* 1) deliciousness, రుచి, భోగ్యత. 2) delicacy, సుకుమారత.

**dain'ty,** (డెయిన్టీ) *a.* 1) delicious, రుచిగల, భోగ్యమైన, 2) nice, delicate, నాజూకైన, సుకుమారమైన. –*n.* 3) a delicacy, రుచిగల పదార్థము.

**dai'ry,** (డెయిరీ) *n.* a farm that produces dairy by products, పాలు పెరుగు మొదలగునవి ఉంచెడు ఇల్లు.

**dai's,** (డయాస్) *n.* a raised platform at the end of a hall or large room, వేదిక, అరుగు.

**dai'sy,** (డెయిజీ) *n.* a plant of European origin that has short stems and flowers. ఒక విధమైన చిన్న సీమపువ్వు,

**dak,** (డాక్) = Dawk, a system of mail delivery or passenger transportation used in the past in India, భారతదేశపు ఉత్తరముల బట్వాడా లేక రవాణా విధానము.

**dal,** (డాల్) *n.* split pulse, a thick Indian stew made from pulses, onions and spices, పప్పు.

**dale,** (డేల్) *n.* a small low land valley, లోయ, కొండలసందు, కనుమ.

**dal'liance,** (డాలియన్స్) *n.* 1) caressing, fondling, సరసము, ముద్దులాట, చెలగాట, చెల్లాటము. 2) delay, ఆలస్యము. 3) frivolous or idle wasting of time, సమయమును నిరర్థకముగా గడుపుట.

**dal'ly,** (డాలీ) *vi.* sport, play, toy, to act in an amorous, flirtation of playful manner, ముద్దులాడు, సరసమాడు.

**'daltonism** (డాల్టనిజమ్) *n* : colour blindness which comes with birth, పుట్టుకతో వచ్చిన రంగులు గుర్తించలేని దృష్టి లోపము.

**dam',** (డామ్) *n.*1) the female parent of an animal, తల్లిమృగము. 2) bank, గట్టు, ఆనకట్టు. –*vt.* 3) obstruct by a dam, గట్టుకట్టి నీరు నిలుపు.



**dam'age,** ★★★(డామేజ్) *n.* 1) injury, harm, loss, నష్టము, హాని, చెరుపు, దక్కా. d-s. *pl.* 2) compensation for injury caused, amends, ఒకనికి కలుగజేసిన నష్టమునకు గాను ఇచ్చుకొనవలసిన సొమ్ము. –*vt.* injure, నష్టపరచు, హానిచేయు. [D. *damnum*, loose]

**dam'aged,** (డామేజ్డ్) *a.* injured, spoiled, చెడిపోయిన, హానిపొందిన.

**dam'ascene,** (డెమాసీన్) **= Damson, Damu- skeen,** *a.* డమాస్కసు సంబంధమైన. *vt.* బుట్టాలు వేయు, *n.* నేరేడుజాతి పండు, విచిత్రమయిన వస్త్రము.

**dam'ask,** (డా'మస్క్) *n.* a reversible fabric usually of cotton linen or silk with a pattern woven into it, రంగులులేకుండ నేతలో చేయబడిన బుట్టాలు గల సెల్లా.

**dame,** (డేమ్) *n.* mistress of a family, the woman incharge of a household, ఇంటికి పెద్దయైన ఆడుది, ఇల్లాలు.

**dam'mar, Dam'mara,** (డెమార్, డెమారా) *n.* Black d. గుగ్గిలము వంటి ఒక వస్తువు. నల్లరోజిను, ధూపద వృక్షము యొక్క బంక.

**damn,** (డా'మ్) *vt.* 1) send to hell, నరకము కలుగజేయు, 2) curse, used as a mild swear-word to emphasize irritation, displeasure, disappointment or frustration, తిట్టు,

**dam'nable,** (డా'మ్నబుల్) *a.* 1) desiring device condemnation or damnation, నరకదండనార్హమైన. 2) abhorrible, మిక్కిలిచెడ్డ.

**dam-nation,** (డా'మ్నేషన్) *n.* condemnation to hell or eternal punishment, నరకము, దండన.

**dam'natory,** (డా'మ్నేటరీ) *a.* 1) dooming to eternal punishment, శపించునట్టి. 2) causing, expressing or threatening, condemnation, నరకప్రాప్తి కలుగునట్లు హెచ్చరించు, శపించు.

**damned,** (డా'మ్డ్) *a.* abominable, condemned to hell or eternal punishment, నరకములో బడిన, అతి పాపిష్టియైన.

**dam'oclean,** (డామొక్లీన్) *a.* sword of D, మరణభయం.

**damp,** ★★★(డామ్ప్) *a.* 1) moist, slightly wet, –*n.* చెమ్మ, తేమ, 2) moisture, చెమ్మగానున్న, తేమగానున్న, –*vt.* moisten, చెమ్మచేయు, కొంచెము తడుపు. discourage, depress, ఉత్సాహమును లేక ధైర్యమును పోగొట్టు.

> **NOTE :** *Damp, moist, humid* are words that mean being wet. But they differ in context.
>
> *Damp* implies unpleasantly wet.
> *Moist* implies no unpleasantness, slightly less wet.
> *Humid* implies the degree of moisture in the air.

**dampen,** (డాంపెన్) *vt.* to make something slightly wet, moisten. చెమ్మచేయు, కొంచెము తడుపు,

**damp'ness,** (డాంప్‌నెస్) *n.* moisture, wetness. తడి, చెమ్మ, తేమ.

**dam'sel,** (డామ్‌సెల్) *n.* a girl or a young unmarried woman originally one of the noble birth. పడుచు, కన్య, యువతి.

**dam'son,** (డామ్‌సన్) *n.* plum tree to move the feet and body rhythmically usually in time to music. నేరేడుపండువంటి పండు.

**dance,** ★★★(డాన్స్) *vi.* ఆడు, నృత్యముచేయు –*n.* a series of rhythemical steps and body movements usually performed in time to music. ఆట, నృత్యము, నాట్యము.

**dan'cer,** ★★(డాన్సర్) *n.* a person who dances. ఆడెడువాడు, ఆడునది, నటి.

**dan'cing,** ★(డాన్సింగ్) *n.* dance, a series of rhythmic steps and body movements performed in time to music. నృత్యము, నాట్యము, ఆట.

**dan'de-li'o,** (డాండిలియో) *n.* పాల ముల్లంగి వంటి పువ్వులు గల ఒక తరహా అడవి మొక్క.

**dan'dle,**(డాన్‌గల్) *vt.* fondle, to move a baby or small child gently up and down in somebody's arms or knees, ముద్దుగా చేతనెత్తుకొని ఆడించు.

**dandriff, dandruff,** (డాండ్రఫ్) *n.* loose dry scales of dead skin that are shed from the scalp. చుండ్రు.

**dan'dy,** (డాండీ) *n.* fop, coxcomb, man too concerned with appearance, సొగసుకాడు, నీటుకాడు.

**dan'dyish,** (డాండయిష్) *a.* foppish, appearing as a dandy person, సొగసుకానివలె నున్న.

**dan'dyism,** (డాండిజ్మ్) *n.* foppery, appearance as a dandy person, సొగసుకానితనము.

**dan-ger,** ★★★(డేంజర్) *n.* 1) peril, గండము. 2) hazard, అపాయము. 3) risk, హాని. exposure or vulnerability to harm, injury or loss, ఆపద, విపత్తు.
*synonyms :* insecurity, peril, trouble.
*antonyms :* safety, security.

**dan'gerous,** ★★★(డేంజరస్) *a.* 1) perilous, అపాయకరమైన, 2) hazardous, risky, హానికరమైన.

**dangerously,** (డేంజరస్‌లీ) *adv.* అపాయకరముగా, హాని కలుగబోవునట్లు, in a way to cause harm, D. ill = వ్యాధి చేత అపాయస్థితిలో నున్న, in a way to cause serious harm.

**dan'gle,** (డాన్గిల్) *vi.* 1) hang loosely, వ్రేలాడు, ఊగు. –*vt.* 2) swing, వ్రేలాడవేయు,

**dan'gler,** (డాన్గ్లర్) *n.* somebody who hangs loosely or who is very anxious to get something, ప్రాకులాడువాడు.

**dan'iel,** (డానియల్) *n.* పక్షపాతము లేశమయినా లేని న్యాయాధికారి.

**dank,** (డాన్క్) *a.* damp and cold, చెమ్మగానున్న, చిత్తడిగానున్న,

**dap'per,** (డాపర్) *a.* small & active, spruce, trim, smart, చిన్నదియై చురుకుఐన, సొగసైన, నీటైన,

**dap'ple,** (డాపుల్) *a.* 1) dappled, చిత్రవర్ణముగల. మచ్చుమచ్చులుగా నున్న. —*vt.* 2) variegate with spots, మచ్చలుగానున్న.

**dap'pled,** (డాపుల్డ్) *a.* spotted, marked with spots or patches of a different colour or with light and shade, నానావర్ణములుగా, మచ్చలు మచ్చలుగా నున్న.

**darby and Joan,** (డార్బీ అండ్ జోన్) *n.* a contented and devoted couple who have long lived together in domestic harmony; అనురాగముతో దీర్ఘకాలము కలిసి జీవించిన దంపతులు, పార్వతీ పరమేశ్వరుల వంటివారు.

**dare,** ★★(డేర్) *vi.* & vt. , venture, be bold, తెగించు, సాహసించు.

> **NOTE :** *Dare* and *Venture* both mean 'to be bold'. But *dare* emphasises doing something important and facing a situation. and *venture* emphasises the idea of willingness to take chances.

**dar'ing,** (డేరింగ్) *a.* bold, fearless, సాహసముగల, తెగువగల. –*n.* boldness, courage, తెగువ, సాహసము.

**dar'ingly,** (డేరింగ్లీ) *adv.* in a way that involves taking a risk and is likely to be exciting or shocking, ధైర్యముగా, సాహసముతో.

**dark,** ★★★(డార్క్) *a.* 1) gloomy, చీకటియైన. 2) dusky, ముని చీకటియైన. 3) black, నల్లని. 4) not light - coloured, గాఢమైన రంగుగల, 5) obscure, mysterious ,గూఢమైన, రహస్యమైన, చక్కగా తెలియని, బలహీనమైన. 6) ignorant, అతిదుష్ట. atrocious. *n.* చీకటి. 7) gloom అంధకారము, 8) ignorance. అజ్ఞానము, తెలియనితనము.

***synonyms :*** bleak, concealed, mysterious.
***antonyms :*** bright, happy, lucid.

**dark'en,** (డార్కెన్) *vt.* 1) obscure చీకటిచేయు, 2) blacken , నలుపుచేయు. తెలియకుండజేయు –*vi.* grow dark, fairly dark, చీకటియగు.

**dark'ish,** (డార్కిష్) *a.* 1) fairly dark in colour or shading, dusky, మునిచీకటియైన, కొంచెము చీకటియైన. 2) blackish, కొంచెము నల్లని.

**dark'ly,** (డార్క్‌లీ) *adv.* 1) in dark colour or black చీకటిగా. 2) in a way that conveys a threat or a sense of foreboding, అస్పష్టముగా, భయంకరముగా.

**darkness,** (డార్క్‌నెస్) *n.* 1) gloom, చీకటి, అంధకారము, 2) blackness నలుపు. the absence or lack of light, want of clearness గూఢత, అస్పష్టత. 3) ignorance, అజ్ఞానము.

**dark'some,** (డార్క్‌సమ్) *a.* gloomy, without light or unpleasant, చీకటియైన.

**dark'y,** (డార్కీ) *a.* 1) having dark చీకటిగానున్న. a 2) black person, నల్లజాతి వాడు.

**dar-ling,** ★★★(డార్లింగ్) *a.* 1) dear, beloved. ప్రియమైన ముద్దైన. –*n.* one dearly beloved, favourite, ప్రియుడు, ప్రియమైనది, ముద్దైనది.

**darn,** (డార్న్) *vt.* mend with interlacing stitches of thread, to mend a hole in a cloth, బెజ్జము పడిన వస్త్రమును సరిచేయు.

**dar'nel,** (డార్నెల్) *n.* a plant that damages the crops పైరును చెడిపెడు 'గురుగాను' అను ఒకానొక కలుపు.

**darrent,** (డారెంట్) *n.* విశ్రమము.

**dart,** ★(డార్ట్) *n.* బాణము, ఒకజాతి చేప. –*vt* 1) throw, వేయు, విసరు. 2) emit, ప్రసరింపజేయు. –*vi.* fly or pass swiftly, బాణమువలె వేగముతో పోవు. start suddenly, హఠాత్తుగా బయటపడు.

**dar'tingly,** (డార్టింగ్లీ) *adv.* swift and sudden or making swift and sudden movements, చొరవగా.

**darwin'ian,** (డార్వీనియన్) *a.* & *n.* డార్విను సిద్ధాంతమును నమ్మునట్టి, డార్విను మతమునకు సంబంధించిన, డార్వినును నమ్మినవాడు. Dar'winism, *n.* డార్విను అను పండితుడు చెప్పిన పరిణామవాదము.

**dash,** ★(డాష్) *vt.* 1) throw with violence; కలుపు, 2) mix, కొట్టు, విసరికొట్టు, (with *out*) 3) strike out, కొట్టివేయు, తీసివేయు. –*vi.* 4) rush violently, వేగముతో పోవు, చొరబడు. –*n.* 5) collision, తాకుడు దెబ్బ. (—) 6) a short horizontal line representing along sound or unrelated things in transcription, ఇట్టి గురుతుగల గీత.

**dash'ing,** **(డాషింగ్)** *a.*, 1) bold, spirited, confident and full of bravado and spirit,చొరవగల. ధైర్యముగల, జోరైన. 2) smart and stipules, హుషారైన.

**das'tard,** **(డాస్టార్డ్)** *n.* పిఱికి, 1) coward. –*a.* cowardly, పిఱికియైన. 2) mean and treacherous. క్రూరమైన.

*synonyms :* base, despicable, sneaking.
*antonyms :* heroic, noble, spirited.

**das'tardly,** **(డాస్టార్డ్లీ)** *a.* timid, treacherously and cowardly, పిఱికియైన.

**dasym'eter,** **(డసీమీటర్)** *n.* ఘనత్వమాపకము.

**da'ta,** ★★**(డేటా)** *n. pl.* of Datum, information often in the form of facts or figures, the given particulars, దత్తాంశములు.

**date,** ★★★**(డేట్)** *n.* [L. *datum*, given.] తేదీ, తారీఖు, the time when a writing is made. [L. & Gr. *daktylos* a finger.] ఖర్జూరపు చెట్లు, ఖర్జూరపు పండు Wild d. tree = ఈతచెట్టు, —*vt.* తేదీవేయు, write down the d. on.

**da'ted,** **(డేటిడ్)** *a.* 1) bearing date, తేదీగల. 2) no longer used or in vogue, పాతబడిన.

**date'less,** **(డేట్‌లెస్)** *a.* 1) undated, with no limit in time, తేదీలేని. 2) unlikely to become, సమయము కాని. 3) old fashioned or obsolete, కాలము చెల్లిన.

**da-tive,** **(డేటివ్)** *n.* a grammatical form (case) of nouns, pronouns and other parts of speech indicating the incident of object of a verb or is used after certain prepositions, చతుర్థీ విభక్తి.

**da'tum,** **(డేటమ్)** *n.* single piece of information, a given piece of information, మూల సిద్ధాంతము, దత్తాంశము.

**da-tu'ra,** **(దతురా)** *n.* a kind of wild plant with thorny fruits, ఉమ్మెత్తచెట్టు.

**daub,** **(డాబ్)** *vt.* 1) besmear, పూయు, అలుకు. –*n.* 2) a smear, to paint or apply crudely and inexpertly, పూత, మరక.

**daugh'ter,**★★★**(డాటర్)** *n.* [As., Sk : *duhitri*, lit. the milker; *duh*, to milk.] somebody's female child, కూతురు, కుమార్తె.

**daugh'ter-in-law,** **(డాటర్-ఇన్-లా)** *n.* the wife of somebody's son, కోడలు.

**daugh'terly,** **(డాటర్లీ)** *a.* becoming a daughter, typical or expected of a daughter, కుమార్తె, సం., కుమార్తెకు తగిన లేక అర్హమైన.

**daunt,** **(డాన్ట్)** *vt.* dismay, to make somebody feel anxious intimidated or discouraged, భయపరచు, గద్దించు.

*synonyms :* deter, frighten, scare.
*antonyms :* encourage, hearten, undaunt.

**daunt'less,** **(డాన్ట్‌లెస్)** *a.* fearless, undaunted, unlikely or unable to be frightened or discouraged, నిర్భయుడైన.

**daunt'lessly,** **(డాన్ట్‌లెస్‌లీ)** *adv.* in a daring and dashing way, నిర్భయముగా.

**daw,** **(డా)** *n.* a jack daw, ఒక జాతి కాకి.

**daw'dle,** **(డాడిల్)** *vi.* & *vt.* 1) waste time కాలము, వ్యర్థపుచ్చు. to walk or move slowly and reluctantly or idly, నెమ్మదిగా నడచు.

**daw'dler,** **(డాడ్లర్)** *n.* a person who spends time in an idle way using far more time than is expected, కాలము వ్యర్థము చేయువాడు.

**dawk'** **(డాక్)** *n.* transport system in India for the delivery of mails, టప్పాలు, అంచె.

**dawn,** ★★**(డాన్)** *n.* 1) the first appearance of the sun in the sky, the break of day,తెల్లవాఱువేళ, వేకువ. 2) beginning, ఆరంభదశ, మొదలు.

**dawning,** **(డానింగ్)** *n.* the beginning of a new day or of a new period of time in history or a new period of time, అరుణోదయమగుట.

**day,** ★★★**(డే)** *n.* daytime, దినము, రోజు, పగలు. Win. the d. = జయించు, గెలుచు. D. after d. = D. by d. ప్రతిదినము, దినదినము day in day out, రోజంతా, ప్రతిరోజూ.

**day'-book,** **(డే బుక్)** *n.* a book in which financial transactions are recorded day by day, కవిలె, రోజు చిట్టా, రోజు లెక్కల న్నింటిని వ్రాయు వర్తకుల పుస్తకము.

**day'break,** **(డే బ్రేక్)** *n.* dawn, the break of the day, the time when light first appears in the sky at the beginning of a day, ప్రాతఃకాలము, వేకువ, తెల్లవాఱు సమయము.

**day-dream,** **(డే డ్రీమ్)** *n.* a pleasant wise or hope that is unlikely to be fulfilled, వట్టి భ్రమ, అసాధ్యమైన ఆలోచన, పగటికల.

**day'labor, day'-labour,** **(డే లేబర్)** *n.* a manual work for which hired and paid on a day-to-day basis, రోజుపని, రోజు కూలికి చేయుపని.

**day'la'borer, day'la'bourer,** **(డే లేబరర్)** *n.* one who works for daily wages, a manual worker who is hired and paid on a day to - day basis, రోజు కూలికి పని చేయువాడు.

**day-light,** ★**(డే లైట్)** *n.* natural light from the sun, పగటి వెలుగు, సూర్యప్రకాశము.

**day'-long,** **(డే లాంగ్)** *a.* throughout the day or entire day, దినమంతయు.

**day'spring,** (డే స్ప్రింగ్) *n.* dawn., the first light of a day, అరుణోదయ కాలము.

**day'-star,** (డే స్టార్) *n.* 1) star, వేకువచుక్క 2) the sun. సూర్యుడు.

**day-'time,** (డే టైమ్) *n.* the part of the day when there is natural light, పగలు, దినము.

**daz'zle,** (డాజిల్) *vt.*, 1) overpower with excessive light, కండ్లను చెదరజేయు, మిరుమిట్లుగొలుపు. 2) bewilder, భ్రమింపజేయు, –*vi.* 3) be intensely bright, కండ్లు చెదరునట్లు మిక్కిలి ప్రకాశించు. 4) to amaze somebody with brilliance or skill or with a wonderful spectacle or display, ఆశ్చర్యపడునట్లు చేయు.

**daz'zling,** (డాజిలింగ్) *a.* 1) excessively brilliant, కండ్లు చెదురునట్లు చేసెడు, మిక్కిలి ప్రకాశించునట్టి, 2) bewildering, భ్రమింపజేసెడు. 3) spectacularly skilful or impressive, ఆశ్చర్యము కలిగించునంతటి ప్రతిభ, నైపుణ్యము గల.

**dea'con,** (డీకాన్) *n.* 1) ordained person ranking below a priest, క్రైస్తవుల గుడిలో ఒకానొక స్థానము గలవాడు. 2) in a protestant church a lay person who is appointed or elected to assist the priest, ఉపగురువు.

**dead,** ★★★(డెడ్) *a.* చచ్చిన, మృతిపొందిన, deceased, అచేతనమైన, ప్రాణములేని, inanimate, lifeless; గాఢమైన, death-like, deep. D.beat = అలసిపోయిన D. calm = నిశ్శబ్దముగా, D. drunk = అమితముగ త్రాగిన, D. men = చనిపోయినవారు, D. men's shoes.= చనిపోయిన వారిజాడలు, D. sleep = అమితమగు నిద్ర, D. silence = ప్రశాంతము, D. Letter office = విలాసములు తెలియని జాబులను పరిష్కరించు కార్యాలయము. D. march = శ్మశానము నకుపోవు ఊరేగింపు, D. house = మరణమందిరము. D. language = ఇపుడు వాడుకలో లేని ప్రాచీనభాష, D. letter = చిరునామాదారు దొరకని జాబు. —*n.* మృతిపొందిన వాడు, లేక వారు, the deceased; మిగుల నిశ్శబ్దమైన కాలము, the most quiet time. In the d. of night = అర్ధరాత్రివేళ.

**dead'en,** (డెడెన్) *vt.* 1) blunt, కొఱడు పాఱునట్లు చేయు, మొద్దుచేయు. 2) to lessen the intensity of something such as pain or sound, తగ్గునట్లు చేయు.

**deadlock',** (డెడ్‌లాక్) *n.* 1) complete obstruction, standstill, ఎటువైపును పోజాలని స్థితి,ప్రతిష్ఠంభన. 2) a situation in which no further progress is possible in a dispute, ఎటూ కదలలేని పరిస్థితి.

**dead'ly,** (డెడ్లీ) *a.* fatal, able or likely to cause death, ప్రాణాంతకమైన, ప్రాణహానికరమైన,

***synonyms*** : cruel, destructive, ruthless.
***antonyms*** : harmless, healthy.

**dead'ness,** (డెడ్‌నెస్) *n.* 1) lack of activity, ప్రాణములేమి. 2) D. of the limb = మందత. 3) numbness, lack or loss of sensation in a part of the body, అవయవము జడత్వము కలిగి ఉండుట.

**'dead stock** (డెడ్ స్టాక్) *n* : 1) farm machinery, implements etc., వ్యవసాయ పరికరాలు, యంత్రాలు. (as different from LIVE STOCK) 2) stock of articles in a shop which cannot be sold easily but held to fill the racks, ఎక్కువ అమ్ముడు పోకుండా దుకాణంలోఅలంకారం కోసం నిల్వ ఉన్న సరుకులు.

**'deadweight** (డెడ్ వెయిట్) *n* : 1) weight of a lifeless thing, నిర్జీవ పదార్థం బరువు. 2) a heavy burden, మోయలేని బరువు. 3) debt not covered by assets, ఆస్తుల హామీలేని ఋణము. 4) weight of a vehicle without the cargo (unladen weight), సామాను లేకుండా వాహనం బరువు.

**deaf,** (డెఫ్) *a.* wanting the sense of hearing, hard of hearing, hearing impaired, చెవిటి, చెవులు వినపడని.

**deafen,** (డెఫెన్) *vt.* to make somebody temporarily, or permanently unable to hear, చెవుడు చేయు.

**deaf'mute',** (డెఫ్‌మ్యూట్) *n.* one who is deaf and dumb, one who is unable to hear or speak, చెవిటి మూగ.

**deaf'ness,** (డెఫ్‌నెస్) *n.* partial or total hearing impairment in one or both ears, చెవుడు.

**deal,** ★★★(డీల్) *n.* 1) part, భాగము. 2) an indefinite quantity, మొత్తము, కొంత. 3) fir or pine wood especially when cut to a standard size, దేవదారు అను మ్రాను. A good or great d. = విస్తారము, అధికము. –*vt.* 4) distribute, పంచిపెట్టు, ఇచ్చు. –*vt.* 5) trade, వర్తకము చేయు. 6) manage to do, నిర్వహించు, సంబాళించు, పనిచేయు.

**deal-er,** ★★★(డీలర్) *n.* an individual or company whose business is buying and selling, trader, merchant, వర్తకుడు,

**deal'ing,** ★★(డీలింగ్) *n.* business, transaction, trade, వర్తకము, వృత్తి, పని, వ్యవహారము, నడచుకొనుట. Double d. = ద్వంద్వవ్యవహారము. Fair d. = న్యాయమైన వ్యవహారము. Unfair d. = అన్యాయమైన వ్యవహారము.

**dealt,** (డెల్ట్) *p.t.* & *p.p.* of Deal.

**dean,** (డీన్) *n.*1) a senior member of the clergy who holds an administrative time, position in a cathedral, క్రైస్తవులలో ఒక గురుస్థానము గలవాడు. 2) a senior member of the academic staff of a university or college, విద్యా సంబంధ నిర్వాహకుడు.

**dear,** ★★★**(డియర్)** *a.* 1) beloved, ప్రియమైన, ఇష్టమైన. 2) costly, high priced, హెచ్చు వెలగల, ప్రియమైన, –*adv.* 3) dearly, ప్రియముగా, హెచ్చు వెలకు. –*n.* a dear one, darling, ప్రియుడు (*m.*), ప్రియురాలు (*f.*), ప్రియమైనది (*n.*).

***synonyms :*** beloved, costly, precious.
***antonyms :*** cheap, hateful.

**dear'ly, (డియర్లీ)** *adv.* 1) with great intensity or love, affectionately, lovingly, ప్రియముగా, ప్రేమతో. 2) at a high price, హెచ్చువెలకు, గిరాకిగా, ప్రియముగా.

**dear'ness, (డియ(ర్)నెస్)** *n.* 1) costliness, highprice, ప్రియము, వెల హెచ్చు. 2) fondness, love, ప్రీతి, ప్రేమ.

**dearth, (డెర్త్)** *n.* lack of something, scarcity, want, కఱవు, గిరాకి, ప్రియము.

**✦ 'కొరత' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

1. *dearth* : lakh of something or not enough of being something, ఏదైనా లోటు ఉందని చెప్పడానికి '*dearth*' అనే పదాన్ని వాడతారు.

2. *deficiency* : a state of having something or not enough of somethig essential, ఏదైనా తక్కువగా ఉందని చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు. మన శరీరంలో ఖనిజ లవణాల కొరత ఉందని చెప్పడానికి కూడా ఈ పదాన్ని వాడతారు.

3. *shortage* : a situation when there are not enough people or things that are needed, వ్యక్తులు లేదా వస్తువుల కొరత ఉందని చెప్పడానికి '*shortage*' పదాన్ని వాడతారు.

4. *inadequency* : The state is not being enough or goodenough సరిపోయినంత లేదని చెప్పడానికి ఈ పదాన్ని ఉపయోగిస్తారు.

5. *scarcity* : a situation when there are not enough of something and it is difficult to obtain it, పూర్తి కొరత ఉందని చెప్పడానికి '*scarcity*' పదాన్ని వాడతారు. వస్తువు అసలు దొరకని పరిస్థితిలోనూ ఈ పదాన్ని ఉపయోగిస్తారు.

6. *deprivation* : the feet of not having something that you need like food, money, home etc., కనీస అవసరాలైన ఆహారం, ధనం, ఇల్లు కొరతగా ఉందని చెప్పడానికి ఈ పదాన్ని ఉపయోగిస్తారు.

7. *paucity* : a small amount of something, less than enough, చాలా తక్కువ మొత్తం క్రిందని చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు.

**death,** ★★★**(డెత్)** *n.* 1) decease, చావు, మరణము. 2) the destroyer of life, మృత్యువు, యముడు. 3) end of something, తుది,చివర,

**death'-bed', (డెత్ బెడ్)** *n.* 1) the bed on which somebody dies, చావు పడక. the last days of a man before death, మరణశయ్య. చివరిరోజులు.

**death'blow', (డెత్ బ్లో)** *n.* fatal blow, an action or event that destroys or ends something, చావుదెబ్బ.

**death'less, (డెత్‌లెస్)** *a.* 1) immortal, చావులేని. 2) undying, చిరంజీవియైన. 3) imperishable, శాశ్వతమైన.

**death-like, (డెత్ లైక్)** *a.* very risky, చావువంటి

**de'bacle (డిబాకల్)** *n* : 1) total defeat, సంపూర్ణ పరాజయము. 2) breaking up of ice in a river, నదిలో గడ్డకట్టిన మంచు కరిగిపోవుట.

**de-bar', (డిబార్)** *vt.* bar, prevent, to exclude somebody from entering or taking part in something, అడ్డగించు, అడ్డముపెట్టు.

**de-bark', (డిబార్క్)** *vt.* & *vi.* disembark, to take something off a vehicle, or importing it, ఓడపై నుండి దింపు లేక దిగు.

**de'bar-ka'tion, (డిబార్కేషన్)** *n.* to get something off the ship, ఓడపైనుండి దింపు లేక దిగు.

**de-bar'ment, (డిబార్‌మెంట్)** *n.* prevention, ఆటంకము, అడ్డగింపు.

**de-barred', (డిబార్డ్)** *a.* prevented, to exclude somebody from entering or taking part in something, అడ్డగింపబడిన, ఆటంకపఱుపబడిన.

**de-base', (డిబేస్)** *vt.* degrade, lower, to reduce something in value or quality, నీచపరచు, హీనపరచు, తక్కువచేయు, చెరచు.

***synonyms :*** corrupt, degrade, pollute.
***antonyms :*** elevate, upgrade, purify.

**de-base'ment, (డిబేస్‌మెంట్)** *n.* degradation, a reduction in value, quality or significance, హీనమగుట, తక్కువగుట.

**de-bat'able, (డిబేటబుల్)** *a.* 1) disputable, questionable, వివాదాస్పదమైన. 2) liable to be questioned or disputed, ప్రశ్నింపదగిన.

**de-bate',** ★★★**(డిబేట్)** *n.* 1) discussion, argument, వాదము, తర్కము, చర్చ. 3) to talk about something at length or in detail, to talk out

something argue, discuss, ఒక విషయమును గురించి విచారించు. *–vi.* 4) argue, చర్చించు, వాదించు. *–vi.* 5) argue, చర్చించు, వాదించు,

***synonyms :*** argue, contend, ponder.
***antonyms :*** agree, assent.

**de-bate'ments, (డిబేట్‌మెంట్స్)** *n.* making arguments, వాదనలు చేయుట.

**de-bat'er, (డిబేటర్)** *n.* somebody who makes argument, వాదన చేయువాడు.

**de-bauch', (డిబాచ్)** *n.* 1) intemperance, drunkenness, మిక్కుటముగా తిను, త్రాగు. 2) lewdness, పోకిరి నడత, జారత్వము. *–vt.* 3) corrupt, pollute, చెఱుపు, చెడగొట్టు. 4) seduce, స్త్రీని చెఱచు.

***synonyms :*** corrupt, pervert, pollute.
***antonyms :*** cleanse, purge, purify.

**de-bauched', (డిబాచ్‌డ్)** *a.* unrestrainedly and immorally self indulgent, dissolute, profligate, పోకిరియైన, చెడునడతగల.

**de-bauchee, (డిబాషి)** *n.* one given to intemperance and lewdness, somebody who leads an immoral, unrestrained and self indulgent life, త్రాగుబోతు, జారుడు, ముండలమారి.

**de-bauch-ery, (డిబాచరి)** *n.* unrestrained self indulgent behaviour or an instance of this, lewdness, profligacy, పోకిరితనము, జారత్వము, ముండల మారితనము.

**de-ben'ture, (డిబెంచర్)** *n.* a bond backed only by the credit standing of the issuer, దొరతనమువారు ఇచ్చు అప్పు పత్రము.

**de-bil-itate, (డెబిలిటేట్)** *vt.* weaken, enfeeble, to sap strength of somebody or something, దుర్బలపఱచు, బలము పోగొట్టు.

**de-bil-ita'tion, (డెబిలిటేషన్)** *n.* reducing somebody's strength or energy, బలహీనపరచుట.

**de'bil'ity, (డెబిలిటి)** *n.* weakness, feebleness, a general lack of energy and strength, బలహీనత, దుర్బలత్వము, నిస్త్రాణ.

**debit, (డెబిట్)** *n.* 1) a debt, అప్పు, బాకి. 2) debtor side of an account, ఖర్చు, సెలవు. *–vt.* 3) enter on the debtor side of an account; *opp:* to Credit, ఖర్చువ్రాయు, సెలవువ్రాయు. drawback, something that is disadvantageous or unfavourable, లోపము, ఇబ్బంది.

**deb'o-nair', (డెబనాయ(ర్))** *a.* looking well dressed, sophisticated and at ease, elegant, నాగరికమైన, సరసుడైన, సభ్యుడైన.

**de-bouch', (డిబూష్)** *vi.* emerge into a wider place, బయలుదేరు, దాగియున్న స్థలము నుండి బయటకు వచ్చు.

**de'bris', (డెబ్రిస్),** *n.* remains, ruins, rubbish, fragments of something that has been destroyed or broken down, పడిపోయిన ఇల్లు మొదలగునవి, చెత్త కుప్ప.

**debt, ★★★(డెట్)** *n.* 1) liability, ఋణము, అప్పు, బాకీ. obligation. [L. *deditum, debeo,* to owe, de. from + *habeo,* tr have.] a sin or trespass. పాపము.

**debt'or, ★★(డెట్టర్)** *n.* one who is in debt :*opp.* to Creditor, అప్పు పుచ్చుకొనినవాడు, ఋణగ్రస్తుడు,

**debut', (డెబు)** *n.* 1) De'butant, ప్రారంభము, ప్రవేశము, క్రొత్తగా సభలో ప్రసంగించుట. *n.* De'butante, క్రొత్తగా ప్రారంభము చేయువాడు, క్రొత్తగా సభలో ప్రసంగించువాడు. *n.* క్రొత్తగా సభయందు నృత్యము మొ.నవి ఆరంభముచేయు స్త్రీ.

**dec'ade, ★★(డికేడ్)** *n.* దశవర్షము, a period of ten years; పది సంవత్సరములు, decennium; పదుల సమూహము, set or serving of ten.

**de-ca'dence, deca'dency, (డికడెన్స్,డికడెన్సీ)** *n.* the process of decay, or decline in a society especially in its morals, క్షయము, క్షీణము.

**decadent, (డికడెన్ట్)** *a.* 1) in a process of decline or decay, క్షయ సంబంధమైన. 2) showing uninhibitedly self indulgent behaviour, అవినీతికరమైన.

***synonyms :*** corrupt, degenerating, immoral.
***antonyms :*** flourishing, moral, rising.

**dec'agon, (డెకాగన్)** *n.* a ten-sided figure, a polygon with ten straight sides and ten angles, దశభుజి, దశకోణము, దశాస్రము.

**decal'cify, (డికాల్సిఫై)** *vt.* to loose calcium from bone or teeth, ఎముకను శుభ్రపరచు, దానిలోని సున్నము పోవునట్లు శుద్ధిచేయు.

**dec'alogue, (డెకలాగ్)** *n.* the Ten Commandments of God, దేవుడు (మోసెసునకు) ఇచ్చిన పది నీతి ఆజ్ఞలు,

**de-camp', (డికామ్ప్)** *vi.* to run away, from a place abruptly and secretly, రహస్యముగా లేచిపోవు, పారిపోవు.

**decanate, (డికానేట్)** *n.* (జ్యోతి) ప్రసరించు.

**de-cant', (డికాంట్)** *vt.* to pour a liquid gently and carefully from one container to another so as not to disturb sediment, పైతేట వంచు, తేర్చు.

**de-cant'er, (డికాంట(ర్))** *n.* vessel for receiving decanted liquors, సారాపాత్ర, a decorative bottle with a stopper used for holding and serving drinks especially wine, ద్రవపదార్థమును పట్టు పాత్ర లేక బుడ్డి.

**de-cap'itate,** **(డిక్యాపిటేట్)** *vt.* 1) behead, తలకొట్టు. 2) to cut off the head of somebody or something, శిరచ్ఛేదనము చేయు.

**de-capi-tation,** **(డిక్యాపిటేషన్)** *n.* cutting off the head of somebody or something, శిరచ్ఛేదము.

**dec'pod,** **(డెక్‌పాడ్)** *n.* పదిపాదములు గల జలచరము, పీతవంటిది.

**decasylla'bic,** **(డెకాసిలబిక్)** *(line), a.* పది అక్షఱములు గల (పద్యచరణము).

**de-cay',** ★**(డికె)** *vi.* 1) decline, క్రమక్రమముగా నశించు, క్షీణించు. 2) rot, క్రుళ్ళిపోవు. –*n.* 3) decline, నాశము, క్షయము. 4) decomposition, rotting, క్రుళ్ళిపోవుట. [L. *de*, down + *codo*, to fall.]

**de-cay'ed,** **(డికేయిడ్)** *a.* rotten, decomposed, చెడిపోయిన, క్రుళ్లిన.

**deccan,** **(డెకన్)** *n.* triangular plateau that marks up much of southern India, South of the Satpura range, దక్షిణ(భారత)దేశము.

**de-cease',** **(డిసీజ్)** *n.* death, చావు. –*vi.* చచ్చు.

**de-ceased',** **(డిసీజ్డ్)** *a.* చనిపోయిన, die, somebody who has died recently and not alive, dead. The d. = చనిపోయినవాడు, dead person.

**de-ceit',** **(డిసీట్)** *n.* the act or practice of deceiving or misleading somebody, cheating, deception, fraud, మోసము, వంచన.

***synonyms :***cheating, cunning, fraud.
***antonyms :*** honesty, openness, trust.

**de-ceit'ful,** **(డిసీట్‌ఫుల్)** *a.* fraudulent, false, cheating, మోసమైన, మాయమైన, నమ్మరాని.

**de-ceit'fuly,** **(డిసీట్‌ఫులీ)** *adv.* intentionally misleading or fraudulent in lying to proper or not telling them the whole truth, మోసముగా.

**de-ceit'fulness,** **(డిసీట్‌ఫుల్‌నెస్)** *n.* the intention deceit or cheating, మోసముచేయు బుద్ధి, వంచకము.

**deceive,** ★**(డిసీవ్)** *vt.* to cheat, to impose upon, వంచించు, మోసముచేయు, ఏమరచు. [k. *de*, down + *capio*, take.]

***synonyms :*** beguile, mislead, swindle.
***antonyms :*** enlighten, ensure.

**de-ceiv-er,** **(డిసీవర్)** *n.* cheat, somebody who deceives others or misleads others, మోసగాడు, వంచకుడు.

**De-cember,** ★★★**(డిసెంబర్)** *n.* the 12th month of the year in the Gregorian calendar, పంద్రెండవ ఇంగ్లీషు నెల.

**decemfied,** **(డిసెమ్‌ఫైడ్)** *a.* పదిభాగములుగా విడిన.

**de-cency,** **(డీసెన్సీ)** *n.* 1) propriety, మర్యాద, మానము. 2) modesty, అజ్జ, బిడియము. 3) conformity with moral standards. నైతిక సూత్రాలకు బద్ధుడు అగుట,

**de'cennial** **(డిసెన్నియల్)** *adj* : occurring once in ten years, పది సంవత్సరముల కొకసారి వచ్చు. adv. decennial.

**de-cen'nium,** **(డెసినియమ్)** *n.* decade, దశవర్షము, దశాబ్దము.

**de-cent,** **(డీసెంట్)** *a.* 1) conforming to accepted standards of moral behaviour, proper, becoming, మర్యాదయైన, తగిన, ఉచితమైన. 2) fit, suitable, తగుపాటి, యుక్తమైన. 3) modest, kind,considered, సిగ్గుగల, మానాభిమానముగల,

***synonyms :*** acceptable, appropriate.
***antonyms :*** indecent, rough.

**de'cently,** **(డీసెంట్లీ)** *adv.* in a way that conforms to accepted standards of conduct or appearance, మర్యాదగా,యుక్తముగా,లజ్జా పూర్వకముగా.

**de'centralise** **(డిసెంట్రలైజ్)** *vt* : 1) distribute power among local governments, స్థానిక ప్రభుత్వాలకు అధికారములు పంపిణీ చేయు, వికేంద్రీకరించు. 2.) reorganise into smaller units, చిన్న విభాగాలుగా పునర్వ్యవస్థీకరించు. (eg: *decentralise industries*)

**de'ception,** **(డిసెప్షన్)** *n.* 1) deceit, cheating, మోసము, వంచన. 2) an act, trick or device intended to deceive somebody, భ్రాంతి, మాయ.

**de-cep'tive,** **(డిసెప్టివ్)** *a.* 1) capable of being mistaken for something else, నమ్మరాని, భ్రాంతి కలుగజేయునట్టి. 2) false, delusive, నిజముకాని, మాయయైన.

**de-cide',** **(డిసైడ్)** *vt.* & *vi.* 1) determine, settle, నిశ్చయించు, తీర్పుచేయు, పరిష్కరించు. 2) to make a choice or to come form a conclusion about something, form a definite opinion, నిశ్చయించుకొను. [L. *de*, away —*caedo*, to cut.]

**de-cid'ed,** **(డిసైడిడ్)** *a.* 1) clearly seen, felt or noticed, నిశ్చలమైన, నిశ్చయింపబడిన. 2) determined, settled, conclusive, final, నిష్కర్షయైన.

**de-cid-edly,** **(డిసైడిడ్లీ)** *adv.* without doubt, beyond question, నిశ్చయముగా, నిష్కర్షగా, పరిష్కారముగా.

**de-cid-uous,** **(డిసిజుఅస్)** *a.* falling off at a certain season, కాలానుగుణముగా ఆకులు రాలుచు మఱల పుట్టించుచుండెడు, కలుగుచుండెడు.

**decil'lion, (డిసిలియన్)** *a.* పదిలక్షలకు పదిరెట్లు అయిన సంఖ్య.

**dec'imal, (డెసిమల్)** *n.* –*a.* using the number of tens, దశగుణక సంఖ్య, దశాంశమైన. [L. *decem*, ten.] 2) a base and counted or ordered in variety of ten, or belong to a system, దశగుణితమైన.

**dec'imate, (డెసిమేట్)** *vt.* 1) Deci-ma'tion, పదియవదానిని కొట్టు, పదియవ భాగమును కొట్టివేయు, పదిమందిలో ఒకనివంతున చంపు, నాశనము చేయు, పాడుచేయు, హతముచేయు. *n.* 2) Decimeter, చీట్లువేసి పదిమందిలో ఒకనిని ఎంచుకొనుట. *n.* దశమితి, మీటరులో దశాంశము.

**de-ci'pher, (డిసైఫ(ర్))** *vt.* make out, read, to establish what a word or piece of writing says when it is difficult or almost impossible to read, (చిక్కువ్రాతను) తెలిసికొని చదువు, విడదీయు.

**de-ci'sion, ★★★(డిసిషన్)** *n.* 1) determination, తీర్పు, నిశ్చయము. 2) resolution, resoluteness, నిశ్చయబుద్ధి

**de-ci'sive, ★★(డిసైసివ్)** *a.* conclusive, settling or ending something, నిశ్చయమైన, నిష్కర్షయైన.

**de-ci'sively, (డిసైసివ్లీ)** *adv.* in a way that brings a clear and definite decision or an end, నిశ్చయముగా, నిష్కర్షగా.

**deck, ★★(డెక్)** *n.* 1) the floor-like covering of a ship, ఓడయొక్క పైభాగము లేక తట్టు. 2) a floored self contained area of a ship or of a passenger vehicle like a bus or a train etc, ఒక వాహనము నందలి నేలవంటి భాగము. 3) a wide, flat piece of audio equipment that contains a player for tapes, records or cassettes, శ్రవ్యపరికరము. 4) the floor or platform of a road bridge,వంతెన ఉపరిభాగమునగల రోడ్డు. 5) a pack of playing cards, పేకముక్కల కట్ట. 6) an open unroofed area of a floor extending from the back of a house, గృహపు పై భాగము. –*vi.* 7) decorate or ornament, అలంకరించు. 8) clothe, adorn, embellish, శృంగారించు,


deck

**deckan, (డెకాన్)** *n.* Deccan, triangular plateau that makes up much of southern India, దక్షిణభారతదేశము.

**decked, (డెక్డ్)** *a.* 1) done up decoratively, అలంకరించబడిన, 2) having or fitted with a deck, కొంత స్థలము ఏర్పాటు చేయబడిన.

**de-claim', (డిక్లెయిమ్)** *vi.* 1) make a speech, harangue, ప్రసంగించు, ఉపన్యసించు. 2) speak formally and dramatically, నాటకీయరీతిలో ఉపన్యసించు.

**dec'la-ma'tion, (డిక్లమేషన్)** *n.* a speech or presentation spoken in a formal and theatrical style, ప్రసంగము, ఉపన్యాసము.

**dec'lama'tory, (డిక్లమేటరీ)** *a.* formal and dramatic in public speech, ప్రసంగరూపకమైన.

**dec'la-ra'tion, ★★★(డిక్లరేషన్)** *n.* distinct statement, announcement, assertion, ప్రకటన, బయలుపరచుట, తెలియజేయుట.

**de'clar'atory, (డిక్లరేటరీ)** *a.* announcing, stating and clarifying something especially a legal right, status or judgment, ప్రకటించెడు, తెలియజేయునట్టి.

**declare', ★★★(డిక్లేర్)** *vt.* 1) assert, state. బహిరంగముగా చెప్పు, తెలియజేయు. proclaim, announce, బయలుపరచు, చాటించు, ప్రకటించు. [L. *de*, intent + *clarus*, clear.]

**declass, (డిక్లాస్)** *vt.* to give somebody a lower status or class in society, వర్గ భ్రష్టునిచేయు.

**declas'se, (డిక్లేస్)** *n.* జాతిభ్రష్టుడు, –e. జాతిచెడ్డ స్త్రీ.

**de-clen'sion', (డిక్లెన్షన్)** *n.* 1) a group of nouns, adjectives or pronouns that all change their form or word - endings in the same way according to gender, number or grammatical case, విశేష్య విశేషణ శబ్దముల రూప భేదములను చెప్పుట, క్షీణించుట. 2) the process by which some sets of nouns, adjectives and pronouns vary in form to show gender, number or grammatical case, పదముల రూపములను నిర్దేశించు పద్ధతి. 3) a downward slope especially of terrain, నేల యొక్క వాలు. 4) loosening or falling away, క్షీణించు, పతనమగు. 5) decline, క్షయము.

**dec'li-na'tion, (డిక్లినేషన్)** *n.* bending decrease, diminish, not accepting, వంగుట, క్షీణత, వద్దనుట.

**de-cline', ★★★(డిక్లైన్)** *vt.* 1) decay, fall, క్షీణించు, క్షయించు. 2) bend, వంగు, ఒరగు. 3) refuse, వద్దను. –*vi.* 4) refuse, reject, వద్దని త్రోసివేయు, అక్కరలేదను. 5) to show the grammatical forms of noun, adjective or pronoun or have various grammatical forms, శబ్దముయొక్క రూప భేదములను చెప్పు, —*n.* 6) decay, క్షయము, క్షీణదశ,

**de-clining, (డిక్లైనింగ్)** *a.* going down, decreasing, diminishing, క్షీణించిపోవుచున్న, నానాటికి తగ్గుచున్న.

**de-clin'ity, (డిక్లినిటి)** *n.* a slope, or a terrain, or descent of the ground, దిగుడు, ఏటవాలుగా నుండు స్థలము.

**de-cliv'ity,** **(డిక్లివిటి)** *n.* , a slope or descent of the ground, inclination, downward, *opp.* to *acclivity,* దిగుడు ఏటవాలుగా ఉండు స్థలము

**de-coct',** **(డికాక్ట్)** *vt.* to extract the essence or active ingredient from a substance by boiling, కషాయము కాచు.

**de-coc'tion,** **(డికాక్షన్)** *n.* 1) an extract got by boiling a substance in water, కషాయము, 2) a concentrated substance that results from decoction, కషాయము ద్వారా లభించు గాఢత గల పదార్థము.

**decol-la'tion,** **(డెకొలేషన్)** *n.* decapitation, శిరచ్ఛేదము.

**de-col'or,** **(డికలర్)** *vt.* వర్ణము – 1) bleach, De-col'orent, రంగు పోగొట్టు. *n.* 2) a bleaching substance. De-colour-a'tion, రంగు పోగొట్టు వస్తువు. 3) removal of colour. De-col'orize, రంగు పోగొట్టుట, రంగు పోవుట లేక మూయుట. *vt.* 4) whiten, రంగు పోగొట్టు.

**dec'omplex,** **(డికాంప్లెక్స్)** *a.* సంకీర్ణ భావముగల.

**de'com-pose',** **(డికంపోజ్)** *vt.* ఒక వస్తువులో నుండు మూల పదార్థములను విడదీయు, resolve into constituent parts; rot, క్రుళ్ళజేయు. *–vi.* rot.

**synonyms** : atomise, decay, disintegrate.
**antonyms** : combine, mix up, unify.

**dec'om-posed',** **(డికంపోజ్డ్)** *a.* క్రుళ్ళిపోయిన, rotten, putrefied.

**de-com'po-si-tion,** **(డికంపొజిషన్)** *n.* క్రుళ్ళిపోవుట, చివికిపోవుట, decay, dissolution; భాగములను విడదీయుట, analysis, resolving into constituent parts.

**dec'orate,** ★★★**(డెకొరేట్)** *vt.* అలంకరించు, శృంగారించు, adorn, ornament, to make something more attractive by adding ornate or stylish element to it.

> **NOTE :** *decorate, adorn* - both mean to beautify. But *decorate* emphasises the use and arrangement of things to add colour, variety etc., *Adorn* emphasizes a thing which is beautiful by itself added to a beautiful figure. Hence we decorate a hall with flowers etc., but the guest of honour adorns the stage.

**dec'o-ra'tion,** **(డెకొరేషన్)** *n.*1) ornamentation, అలంకరించుట. 2) ornament, embellishment, అలంకారము, శృంగారము, ఆభరణము. 3) a medal or other honour or a ward given to somebody to acknowledge bravery, dedication etc. పతక ప్రధానము.

**dec'orative,** **(డెకొరేటివ్)** *a.* 1) serving merely to look attractive rather than having a functional purpose, అలంకారమైన. 2) adorning, శృంగారమును కలుగజేసెడు.

**dec'ora'tor,** **(డెకొరేటర్)** *n.* somebody whose job is to decorate something, అలంకారము చేయువాడు.

**de-co'rous,** **(డెకోరస్)** *a.* 1) becoming, proper, మర్యాదగల, వినయముగల. 2) conforming to what is acceptable or accepted in formal settings in dress or behaviour, పదుగురు సంప్రదాయములు అంగీకరించు.

**de-cor'ticate,** **(డెకార్టికేట్)** *vi.* 1) to remove outer layer from a plant, తోలు ఒలుచు, పొట్టుదీయు, పొట్టు పోగొట్టు. 2) De-corti-ca'tion, *n.* తోలు ఒలుచుట, remove, పొట్టుదీయుట. something from an organ,

**de-co'rum,** **(డెకొరమ్)** *n.* propriety, decency of conduct, politeness, dignity or correctness that is socially expected, మర్యాద, వినయము, యుక్తత.

**de-coy',** **(డికాయ్)** *vt.* entice, allure, to deceive or entrap a person or animal by using a decoy or bait, మర్యాద, వినయము, యుక్తత. *–n.* 2) bait, lure, a hunting lure, ఎర.

**de-crease',** **(డిక్రీజ్)** *vt.* 1) become less, diminish, తగ్గు, తక్కువగు. *–vt.* 2) diminish, reduce, lessen, తగ్గించు, తక్కువచేయు. *–n.* 3) diminution, reduction; *opp.* to increase, తక్కువ, తగ్గుదల.

✦ **'తగ్గించడం' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| *1. decrease* | : | to become or make so thing smallest in size, number etc., పరిమాణం, సంఖ్య మొ॥వి తగ్గించడం. |
| *2. dimish* | : | to decrease the strength, size, importance etc., of something or someone, వస్తువు లేదా వ్యక్తి బలం, పరిమాణం, ప్రాముఖ్యత మొ॥వి తగ్గడం. |
| *3. lessen* | : | to decrease the strength, size, importance etc., of something or someone. వస్తువు లేదా వ్యక్తి బలం, పరిమాణం, ప్రాముఖ్యత మొ॥వి తగ్గడం. |
| *4. fall* | : | to decrease in amount, numbers or strength or someone, మొత్తం సంఖ్య లేదా బలం తగ్గడం. |
| *5. wane* | : | to become gradually weaker or less important, క్రమక్రమంగా బలహీనపడటం లేదా తక్కువ ప్రాముఖ్యత కలది కావడం. |

*6. subside* : to decrease the emotions, pain, size of something or someone, భావోద్వేగాలు, నొప్పి లేదా పరిమాణం తగ్గడం.

*7. dwindle* : to gradually decrease the strength, size, or numbers of something or someone. క్రమంగా ఒక వస్తువు శక్తి, పరిమాణం, సంఖ్య తగ్గడం.

*8. abate* : to make less strong or severe,.తీవ్రతను తగ్గించడం.

*9. depreciate* : to decrease the value of something, వస్తువు విలువ తగ్గడం.

*10. lower* : to decrease something or decrease the value, quality, etc., of something, తగ్గించడం లేదా ఒక వస్తువు విలువ లేదా నాణ్యత తగ్గడం.

*11. attenuate* : to decrease the strength or effect of something; ఒక వస్తువు లేదా ప్రభావాన్ని తగ్గించడం.

*12. mitigate* : to decrease the harmful effect of something ఒక వస్తువు దుష్ప్రభావాన్ని తగ్గించడం.

*13. moderate* : to decrease the severity or extremity of something; ఒక వస్తువు తీవ్రతను తగ్గించడం.

*14. reduce* : to decrease the strength, size, quantity, price etc., of something; వస్తువు తీవ్రతను తగ్గించడం.

*15. shorten* : to decrease the strength, size or length of something, ఒక వస్తువు పరిమాణం లేదా పొడవును తగ్గించడం.

**de-cree',** **(డిక్రీ)** *vt.* 1) decide, తీర్పుచేయు. 2) to make an official order, pronouncement or legal ruling to effect something, order, ఆజ్ఞాపించు. *–n.* 3) decision, judgment, తీర్పు, నిర్ణయము. 4) an order or ordinance with the power of legislation issued by a ruler or group with authority, ఆజ్ఞ, శాసనము.

**dec'rement,** **(డిక్రిమెంట్)** *n.* 1) decrease, diminution; opp. to *increment*, తగ్గింపు, తక్కువ, క్షయము.

**de-crep'it,** **(డిక్రిపిట్)** *a.* 1) weak, old and in poor condition, దుర్బలమైన, వార్ధక్యముచే బలముడిగిన.

**de-crep'itate,** **(డిక్రెపిటేట్)** *vt.* వేగించు, వేచు, *vi.* చిటచిటలాడు. De-crepita'tion, *n.* వేచుట, చిటచిటలాడుట.

**de-crep'itude,** **(డిక్రెపిట్యూడ్)** *n.* infirm old age. ముదిమి, వార్ధకపు క్షీణదశ .

**de-cres'cent,** **(డిక్రిసెంట్)** *a.* క్రమక్రమముగా క్షీణించుచున్న.

**de-cre'tal,** **(డిక్రిటాల్)** *n.* శ్రీముఖము, ఆజ్ఞ, స్మృతి *a.* తీర్పు సం., (మతమునకు సంబంధించిన పదము) Dec'retory, *a.* తీర్పుచేత స్థాపింపబడిన, నిశ్చయించునట్టి, న్యాయ విచారణకు సంబంధించిన.

**de-cry',** **(డిక్రాయ్)** *vt.* to express strong disapproval of or openly criticize somebody or something, cry down, censure, నిందించు, దూషించు.

**ded'icate,★★(డెడికేట్)** *vt.* 1) consecrate, సమర్పించు, అర్పణచేయు. 2) set something a part as to express words of gratitude to somebody on publishing a book, holy, అంకితంచేయు. inscribe; 4) devote, set apart, వినియోగము చేయు, 5) to spend time or energy doing something, ఒక విషయముపై దృష్టిని లగ్నముచేయు,

**ded'i-cation',** **★(డెడికేషన్)** *n.* 1) consecration, 2) inscription, సమర్పణ. to express words of gratitude to somebody at the time of publication of a book, అంకితము.

**de-duce',** **(డిడ్యూస్)** *vt.* 1) infer, reach a conclusion, to come to a conclusion often without all the necessary relevant information, ఊహించు.

**de-du'cible,** **(డిడ్యూసిబుల్)** *a.* 1) which can be deduced, liable to deduction, ఊహింపదగిన,

**de-duct',** **(డిడక్ట్)** *vt.* to subtract an amount for some purpose, (ఒక మొత్తములో నుండి మరియొక మొత్తమును) తీసివేయు లేక త్రోయు.

**de-duc'tion,** **(డిడక్షన్)** *n.* 1) subtraction, త్రోపుడు. 2) inference, తగ్గించిన మొత్తము, తక్కువ (తర్కమునందు) అనుమానము, అనుమతి.

**de-duct'ive,** **(డిడక్టివ్)** *a.* deductible, based on logical or reasonable deduction, అనుమానికమైన, ఊహింపబడిన.

**deed,** **★★(డీడ్)** *n.* 1) something done, act, పని, కార్యము. 2) noteworthy, కృత్యము, చేత. action; 3) achievement, మహాకార్యము. 4) document, దస్తావేజు, పత్రము. In d. = నిజముగా, వాస్తవముగా, D. of acquittance = విడుదల దస్తావేజు D. of compromise = రాజీనామా దస్తావేజు. D. of dissolution = విడిపోవునపుడు వ్రాసుకొను దస్తావేజు. D. of divorce = విడాకుల దస్తావేజు. D. of gift = దానపత్రము. D. of purchase = ఖరీదుచేసిన దస్తావేజు. Mortgage d. = తనఖా దస్తావేజు. Sale d. = క్రయ దస్తావేజు.

**deem,** ★★(**డీమ్**) *vt. & vi.* to judge or consider something in particular, think, regard, consider, తలచు, ఎంచు.

**deep,** ★★★(**డీప్**) *a.* 1) down from a surface, లోతైన, లోతుగల. extending below the surface; 2) far from an edge, far down, గంభీరమైన, లోతైన, 3) profound, thoughtful, ఆలోచన గల. 4) abstruse, గూఢార్థముగల. 5) profound, sound, గాఢమైన (నిద్ర,దుఃఖము మొ.) 6) dark, not light, దట్టమైన, గాఢమైన (రంగు). –*n.* లోతుగా ఉండునది, సముద్రము, sea. –*adv.* లోతుగా, deeply. D. Distress = దారుణదుఃఖము, D. silence = మిక్కిలి నిశ్శబ్దము. D. sleep = దీర్ఘనిద్ర. D. despair = మిక్కిలి నిరాశ. D. mouthed = బిగ్గరగా మాట్లాడెడు. D. nursing = మిక్కిలి ఉపచారముచేయుట, D. rooted = లోతుగా వేళ్లు పారిన. Knee D. = మోకాలిలోతు.

**deep'en,** (**డీపెన్**) *vt.* 1) to become or make something deeper, లోతుచేయు. 2) increase. హెచ్చించు. –*vi.* 3) become deeper, లోతగు. 5) increase, హెచ్చు. 6) to become or make something more intense, తీవ్రముచేయు.

**deep'ly,** ★★★(**డీప్లీ**) *adv.* 1) deep inside, profoundly or intensly, లోతుగా. 2) soundly, very, గంభీరముగా, గూఢముగా, మిక్కిలి.

**deep'ness,** (**డీప్‌నెస్**) *n.* having good depth, *opp.* to shallowness, లోతు.

**deer,** ★(**డీర్**) *n. sing. & pl.* 1) a mammal distinguished by the branched antlers on males, లేడి, దుప్పి, దుప్పులు. D. eyed = లేడికన్నులుగల. D. skin = లేడిచర్మము. D. stalking = వేట



deer

**de-face',** (**డిఫేస్**) *vt.* to spoil the appearance of something especially intentionally, disfigure, injure, mar, spoil, చెరుపు, తుడిచివేయు, రూపు చెడగొట్టు.

***synonyms :*** damage, mutilate, tarnish.
***antonyms :*** clarify, repair.

**de-face'ment,** (**డిఫేస్‌మెంట్**) *n.* 1) the deliberate spoiling of the appearance of something, obliteration, defecate, చెరుపుట, మాపుట. *vi.* 2) defecate, రూపు చెడగొట్టుట. 3) to expel faeces from the bowel through the anus, మలవిసర్జనచేయు. 4) to remove impurities from a solution, మలినములు తొలగించు,

**de-facto,** (**డిఫాక్టో**) *(Lat.), a. & adv.* వాస్తవముగా.

**de-fal-cate,** (**డిఫాల్కేట్**) *vt. & vi.* to misuse something especially money or property that belongs to somebody else and is held in trust, embezzle, అపహరించు, దుర్వినియోగము చేయుట.

**de'fal-ca'tion,** (**డిఫాల్కేషన్**) *n.* embezzlement, ద్రవ్యాపహరణము.

**def'a-mation,** (**డిఫామేషన్**) *n.* 1) an attack on somebody's good name, అపకీర్తి కలుగజేయుట. 2) slander calumny, అపఖ్యాతి. D. of character = మానహాని, Damages for d. of character = మానహాని, పరిహారములు. charter or reputation.

**de-fam'atory,** (**డిఫామేటరి**) *a.* harmful to somebody's good name, character or reputation, calumnious, slanderous, అపవాదమైన, అపనింద కలుగజేసెడు, అపఖ్యాతికరమైన.

**de-fame,** (**డిఫే**) *vt.* 1) to attack somebody or somebody's reputation, character or good name by making slanderous or libellous statements, పేరు చెరచు, అపకీర్తి కలుగజేయు. 2) slander, calumniate, నిందించు.

**de-fault',** (**డిఫాల్ట్**) *n.* 1) omission, neglect of duty, fault, తప్పు, లోపము, నేరము. 2) failure to do something, ఒకపని చేయుటలో అసమర్థత. 3) non appearance in court of law, న్యాయస్థానమునకు హాజరు కాకపోవుట.

**de-faulter,** (**డిఫాల్టర్**) *n.* 1) one who makes a default, అపరాధి, పొరపాటు చేసినవాడు. 2) somebody who failed to comply with a financial obligation, ఆర్థిక చెల్లుబడి చేయుటలో విఫలమైనవాడు.

**de-fea'sance,** (**డిఫీశాన్స్**) *n.* 1) making void, defea'sible, రద్దుచేయుట. *a.* 2) capable of being made or declared null and void, రద్దుపఱుపబడిన.

**de-feat',** ★★(**డిఫీట్**) *n.* 1) overthrow, ఓడిపోవుట, అపజయము భంగము. –*vt.* 2) beat a competitor, conquer, baffle overcome, beat, ఓడగొట్టు, ఓడించు, అపజయము నొందించు. 3) frustrate, భంగము చేయు.

**de'fecate,** (**డిఫకెయిట్**) *vt.* 1) defaecate, స్వచ్ఛము చేయు. 2) to expel faeces from the bowel through the rectum, మల విసర్జనచేయు,

**de-fect',** ★★(**డిఫెక్ట్**) *n.* 1) flaw, లోపము. 2) want, deficiency, fault, తక్కువ కొరత.

***synonyms :*** desert, rebel, revolt.
***antonyms :*** cling to, hang on.

**de-fect'ion ,** (**డిఫెక్షన్**) *n.* to abandon allegiance to a cause or party when this involves supporting somethings previously opposed, ధర్మత్యాగము, రాజకీయ పక్షమును వదలివేయుట.

**de-fect'ive,** (**డిఫెక్టివ్**) *a.* 1) faulty, తక్కువైన, లోపమైన. 2) incomplete imperfect, deficient, లోపముగల. D. verb = న్యూనక్రియ.

**de-fect'iveness, (డిఫెక్టివ్‌నెస్)** *n.* the quality of defect or flaw, న్యూనత్వము.

**de-fence',★★★(డిఫెన్స్)** *n.* 1) protection of something from attack by an enemy, కాపు, రక్షణ, దెబ్బ మొ.వి తగులకుండ జేయు. 2) protection guard, అడ్డములేక మఱుగు. 3) a defendant's answer, explanation, ముద్దాయి లేక ప్రతివాది ఇచ్చు జవాబు లేక సమాధానము, ప్రతివాదము. 4) a country's armed forces, సాయుధ దళములు. 5) an excuse or justification of something, తప్పును అంగీకరించక సమర్థించుకొనుట.

**de-fence'less, (డిఫెన్స్‌లెస్)** *a.* unprotected, రక్షణములేని, కాపులేని, lacking any form of protection and therefore vulnerable.

**de-fend', ★★★(డిఫెండ్)** *vt.* 1) protect, రక్షించు, కాచు, కాపాడు. 2) justify, vindicate, uphold, ప్రతిపాదించు.

**de-fend'ant, ★★(డిఫెండన్ట్)** *n.* a person, party or company required to answer criminal or civil charges in a court, ప్రతివాది, ముద్దాయి.

**de-fend'er, ★★(డిఫెండర్)** *n.* 1) advocate, ఒక పక్షమున వాదించువాడు. 2) somebody who protects a person or place against attack, రక్షించువాడు.

**de-fense', (డిఫెన్స్) =** De-fence, రక్షణ, protection.

**de-fense'less, (డిఫెన్స్‌లెస్) = Defenceless,** not having protection, రక్షణలేని, కాపులేని.

**de-fen'sive, ★★(డిఫెన్సివ్)** *a.* aiming to deflect or avoid perceived criticism, *opp.* to offensive, serving to defend, రక్షణార్థమైన.

**de-fer', (డిఫర్)** *vt.* to put something off until a later time, postpone, నిలిపిపెట్టు, మరియొకప్పటికి త్రోసిపెట్టు, వినయముతో మరియొకరి యభిప్రాయమునకు ఇచ్చు లేక లోబరచు. –*vi.* 2) to give way to and usually acknowledge the merit of somebody else's judgement, opinion, wishes or action, వినయముచేత ఇతరుని అభిప్రాయమును ఒప్పుకొను. 3) yield to the wishes of another, లక్ష్యపెట్టు,

**de-ference, (డిఫరెన్స్)** *n.* respectful submission, especially putting another person's interests first, సమ్రతచేత ఇతరుల అభిప్రాయమునకు లోబడుట,

**de-fi'ance, (డిఫియన్స్)** *n.* 1) challenge, aggressively, జగడమునకు పిలుచుట. 3) opposition, తిరస్కరించుట, అలక్ష్యము.

**de-fi'ant, (డిఫియంట్)** *a.* 1) challenging, aggressively, జగడమునకు పిలుచునట్టి. 2) disobedient, resisting, అలక్ష్యముపెట్టెడు. 3) challenge aggressively, ప్రతీకారముతో సవాలుచేయు.

**de-ficience, de-ficiency, ★(డిఫిషియన్సి)** *n.* 1) defectiveness, incompleteness, తక్కువ, కొఱత, లోపము. 2) defect, want, deficit, చాలని భాగము. 3) open, bold or hostile refusal to obey or conform, పాటించుటకు, అంగీక రించుటకు విరుద్ధముగా, సవాలుచేయుట.

**de-fi'cient, (డిఫిషియంట్)** *a.* 1) lacking, incomplete, తక్కువగా నున్న, లోపముగల. 2) imperfect, insufficient, చాలని,

*synonyms :* faulty, inadequate, scarce.
*antonyms :* excessive, superfluous.

**de-f'icit', (డెఫిసిట్)** *n.* deficiency, a falling short, lack, లోటు, the amount by which a total is less than it should be, తక్కువ, లోపము, వెలితి.

*synonyms :* deficiency, shortfall.
*antonyms :* excess, superfluity.

**de-fi'de, ★★ (డిఫైడ్)** *(Lat.), a.* required to be held as an article of faith, నమ్మకము కలుగుటకు కావలసిన.

**defilade, (డిఫిలేడ్)** *n.* (*pl.* defilades) fortifications or protection against enemy gunfire that might be aimed at a line of troops, శత్రు భేద్య రక్షకము, సైనిక దళముపై శత్రువు యొక్క తుపాకి కాల్పుల నుంచి ఏర్పాటు చేసుకున్న రక్షకములు.

**de-file, (డిఫైల్)** *vt.* 1) destroy sanctity of something, pollute, corrupt, మాలిన్యముచేయు, అశుచిచేయు, అంటు చేయు, అపవిత్రము చేయు. –*n.* 2) a narrow pass between two hills, కనుమ, రెండుకొండల సందు త్రోవ. 3) a passage only wide enough for people to pass single file, ఇరుకు త్రోవ.

**defile'ment, (డిఫైల్‌మెంట్)** *n.* pollution, foulness, corruption, dirtiness, అశుచి,అంటు, మైల.

**defi-'nable, (డిఫైనబుల్)** *a.* that which can be defined or described, describable, నిర్వచింపదగిన.

**define' ★★★(డిఫైన్)** *vt.* to give precise meaning of a word; నిర్వచించు, to state or describe clearly, నిరూపించు, fix the meaning; of, describe accurately.

**de-fine'ment, (డిఫైన్‌మెంట్)** *n.* 1) characterisation of somebody or something, నిర్వచనత. 2) to show something; clearly, నిరూపత్వము,

**def'inite,★★★(డెఫినిట్)** *a.* with clearly distinct shape or outline, unquestionable and unmistakable, precise, exact, clear, నిశ్చితమైన, నిర్ణయమైన, స్పష్టమైన, నిష్కర్షయైన.

**de'finitely,** ★★ **(డెఫినిట్లీ)** *adv.* , certainly, without a doubt, స్పష్టముగా, నిష్కర్షగా

**def'ini'tion, (డెఫినిషన్)** *n.* a brief precise statement of what a word or expression means, లక్షణములను చెప్పుట, నిర్వచ నము, నిరూపణము.

**de-fini'tive,** ★**(డిఫినిటివ్)** *a.* conclusive and final, నిశ్చయమగు.

**de-flagrate, (డిఫ్లాగ్రేట్)** *vt.* to burn or make something bur violently, దగ్ధము చేయు.

**de-flagration, (డిఫ్లాగ్రేషన్)** *n.* the process of burning or making burn something violently, దగ్ధము చేయుట, భస్మము చేయుట.

**de'flate (డిఫ్లేట్)** *vt* : 1) let out air from a tyre, balloon etc.,టైరు నుండి, బుడగనుండి గాలిని తీసివేయు. 2) cause to lose confidence, ఆత్మవిశ్వాసమును పోగొట్టు. 3) lower the value of currency, ద్రవ్య విలువను తగ్గించు. adj deflationary as n deflation.

**de-flect', (డిఫ్లెక్ట్)** *vt.* turn aside, bend, to change course because of hitting or change some things course by coming into contact with it, ప్రక్కకు త్రిప్పు.

**de-flec'tion, (డిఫ్లెక్షన్)** *n.* changing of course, తిన్నని మార్గము నుండి తప్పి పోవుట.

**de-flow'er, (డిఫ్లవర్)** *vt.* 1) to have sex with a virgin, చెఱచు, భ్రష్టుచేయు. 2) to remove some or all the flowers from a plant, పూలను కోసివేయుట.

**de-flux'ion, (డిఫ్లక్షన్)** *n.* స్రవణము, కాఱుట.

**de-foliate, (డిఫోలియేట్)** *vt.* to strip trees and plants of their leaves, ఆకులు రాలజేయు.

**de-folia'tion,(డిఫాలియేషన్)** *n.* the process of making to strip trees and plants of their leaves. పత్రములను రాలజేయుట,

**de-force'ment, (డిఫోర్స్‌మెంట్)** *n.* బలవంతముగా ఒకని సొత్తును ఉంచుకొనుట.

**de-form', (డిఫామ్)** *vt.* disfigure, to make or become distorted, damaged or disfigured, కురూపిచేయు, వికారముచేయు, అందము చెడగొట్టు.

**def'or-ma'tion, (డిఫార్మేషన్)** *n.* disfigurement, defacement, the act or process of damaging disfiguring, or spoiling the look of something, వికారము చేయుట.

**de-formed', (డిఫామ్డ్)** *a.* disfigured, abnormal or unnatural in shape and often unattractive to look at., వికారమైన, రూపవికృతమైన.

**de-form'ity, (డిఫార్మిటి)** *n.* ugliness, the condition of being disfigured or badly formed, వికారము, కురూపము.

**de-fraud', (డిఫ్రాడ్)** *vt.* to deprive somebody of money or property by dishonest manners, మోసముచేసి అపహరించు.

**de-fray', (డిఫ్రే)** *vt.* pay, to provide money to pay for part of all the cost of something, సెలవుచేయు, ఖర్చుపెట్టు, సొమ్ము ఇచ్చు.

**de-fray'ment, (డిఫ్రేమెంట్)** *n.* payment, the process of providing money to pay for part or all the cost of something, సొమ్ము ఇచ్చుట, ఖర్చు పెట్టుట.

**deft, (డెఫ్ట్)** *a.* showing good sense and skill in achieving or acquring things; సొగసైన, moving or acting in a quick smooth and skilful way, నేర్పుగల.

**deft'ly, (డెఫ్ట్‌లీ)** *adv.* in a clever way or in a skillfulway, నేర్పుతో, చాతుర్యముతో.

**de-funct', (డిఫన్క్ట్)** *a.* 1) dead, deceased, చచ్చిన. 2) not functioning or existing anymore, ఉనికిలేని.

**de'fuse, (డిఫ్యూజ్)** *vt* : 1) remove the fuse and prevent from exploding, ఫ్యూజును తీసివేసి ప్రేలకుండాచేయు. 2) reduce tension, ఉద్రిక్తతను సడలించు. 3) prevent a possible danger, రాగల అపాయాన్ని నిరోధించు.

**de-fy',** ★ **(డిఫై)** *vt.* 1) challenge, జగడమునకు పిలుచు. 2) to refuse to obey something or someone, ధిక్క రించు. 3) treat with contempt, set at nought, ఎదిరించు, తిరగబడు.

***synonyms :*** confront, disregard, elude.
***antonyms :*** retreat, yield.

**de-gen'eracy, (డిజనరసి)** *n.* the state of someone or somebody to whose behaviour or functioning is worse, removal, decline.క్షీణదశ, తక్కువకు వచ్చిన స్థితి,

**de-gen'erate, (డిజనరేట్)** *vi.* 1) decline, become worse, క్షీణించు, తక్కువ స్థితికి వచ్చు. –*a.* 2) immoral, in a worse state than before, degraded, హీనస్థితికి వచ్చిన, క్షీణదశకు వచ్చిన.

**de-gen'er-ation, (డిజనరేషన్) =** Degeneracy, a situation or condition that makes somebody feel ashamed and makes people lose respect, క్షీణత, హీనస్థితి.

**deglu-ti-tion, (డిగ్లుటిషన్)** *n.* the act or process of swallowing, కబళించుట.

**deg'ra-dation, (డిగ్రదేషన్)** *n.* 1) lowering, తక్కువస్థానమునకు త్రోయుట. 2) process of changing into a worse condition or lowered condition, fall, నీచదశ, హీనదశ. 3) disgrace, పరువు, తక్కువ, అవమానము.

**de-grade',** **(డిగ్రేడ్)** *vt.* 1) to make something worse, lower, తక్కువ స్థానమునకు త్రోయు. 2) to treat someone so badly that they feel ashamed, disgrace, గౌరవమును తక్కువ చేయు, అవమానపరచు. [L. *de*, down + *gradus*, step.]

*synonyms :* corrupt, debase, humiliate.
*antonyms :* enhance, improve, upgrade.

**de-grad'ed,** **(డిగ్రేడెడ్)** *a.* brought down to a mean stage, lowered, debased, low, mean, హీనస్థితికి వచ్చిన, తక్కువ స్థితికి వచ్చిన.

**de-gree',** ★★★**(డిగ్రీ)** *n.* 1) an amount of something such as a feeling or a quality, step, grade, gradation, మెట్టు, అంతస్తు, తరగతి. 2) extent, పరిమాణము. 3) rank, position, దశ, స్థితి, స్థానము. 4) a unit for measuring temperature, అంశము, పరిధిలో మున్నూట యరువదవ భాగము, పట్టము, బిరుదు, ఉష్ణోగ్రత కొలుచు ప్రమాణము. 5) a unit of measuring angles, కోణములను కొలుచు ప్రమాణము.

**dehauten bas,** **(డిహాటెన్‌బాస్)** *(Fr.), adv.* సగర్వముగా, అతిశయముతో.

**dehiscence,** **(డిహిసెన్స్)** *n.* భేదనము, విదారణము, పగిలే స్వభావము.

**dehor-ta'tion,** **(డిహార్టేషన్)** *n.* de-hart'atory, వద్దని బోధించుట. *a.* వద్దని బోధించెడు.

**de'hydrate,** **(డిహైడ్రేట్)** *vt.* to lose water from something or somebody's body, feeling weak or ill because water is lost, శరీరంలో నీటిశాతం తగ్గించుట. —*a.* శరీరంలో నీటి శాతం తగ్గుట.

**de'hydration,** **(డిహైడ్రేషన్)** *n.* removal of water from something, జల వియోజనము.

**deifi-ca'tion,** **(డిఇఫికేషన్)** *n.* state of having been made of God or Goddess, making somebody a God or Goddess, దేవతలలో చేర్చుట, 2) exaltation to divine powers, దైవముగా నెంచుట.

**de'iform,** **(డిఇఫామ్)** *a.* like a God or Goddess in appearance, దేవతా సమానమగు, దేవతా తుల్యమగు.

**de'ify,** **(డెయిఫై)** *vt.* 1) to honour or adore somebody as if he / she were divine, దేవతలలో చేర్చు. 2) make a god of, దైవముగా ఎంచు.

**de'ign,** **(డెయిన్)** *vt.* & *vi.* condescend, stoop, to do something in a way that shows that you consider it a great favour, అనుగ్రహించు, దయచేయు, కృపచేయు.

**de'ism,** **(డియిజ్మ్)** *n.* belief in God based on reason rather than revelation and not having belief in any scriptures, శ్రుతులను నమ్మక దేవుడున్నాడని మాత్రము నమ్ముమతము.

**de'ist,** **(డియిస్ట్)** *n.* somebody who believes in God, but doesn't accept scriptures, దేవుడున్నాడని మాత్రము ఒప్పుకొని శ్రుతి ప్రమాణమక్కరలేదను మతస్థుడు.

**de'ity,** **(డెయిటి)** *n.* a god or goddess, దైవము, దేవత. The D. = ఈశ్వరుడు.

**deject',** **(డిజెక్ట్)** *vt.* 1) to make somebody to lose hope and become depressed, విచారము చేత మనసు క్రుంగునట్లు చేయు. 2) dispirit, discourage, చిన్నపుచ్చు.

**de'ject'ed,** **(డిజెక్టిడ్)** *a.* 1) having or showing low spirits seeing sad or disappointed, చింతచే క్రుంగిన, చిన్నపోయిన. 2) sad, depressed, sorrowful, విచారము గల.

**de-jec'tion,** **(డిజెక్షన్)** *n.* mental depression, sadness, lowness of spirits, విచారము, వ్యసనము.

**de-jure,** **(డిజూర్)** *(Lat.) a.&adv.* by right according; to the law, హక్కు, మాత్రముగల, పేరుకుమాత్రము, నామకా.

**de'l-amina'tion,** **(డిల్యామినేషన్)** *n.* the process of separating something into or pealing off in thin layers or the state of being separated into thin layers, కణవిభాగము, సన్నగా, పొరలుగా, విడదీయుట.

**de-lay',** **(డిలే)** *n.* 1) the act of delaying or the state of being delayed, ఆలస్యము, కాలయాపనము. 2) putting off, postponement, నిలుపుదల. –*vi.* ఆలస్యముగు –*vt.* 3)to move to a later time, ఆలస్యముచేయు. 4) to cause to be late, put off, postpone, నిలిపిపెట్టు.

*synonyms :* check, hinder, protract.
*antonyms :* accelerate, expedite, hurry.

**de-lec'table,** **(డిలెక్టబుల్)** *a.* 1) highly pleasing, delightful.De-lecta'tion, అతిరమ్యమైన, రమణీయమైన, మనోహరమైన. *n.* 2) great pleasure, వినోదము, ఆహ్లాదము, సంతోషము.

**del'egate,** ★★**(డెలిగేట్)** *vt.* 1) to give part of one's power or rights to someone else for a certain time, depute, బదులుగా పంపించు, అధికారం బదలాయించు. 2) intrust, అప్పగించు. –*n.* 3) a person who is sent as a representative to some body else, ఆ ప్రతినిధి, representative, deputy, బదులుగా పంపబడినవాడు.

**del'e-gation,** ★★**(డెలిగేషన్)** *n.* the act of delegating or the state of being delegated, deputing, బదులుగా పంపుట.

**del'e-te'rious,** **(డిలెటిరియస్)** *a.* harmful to the mind or body, హానికరమైన.

**de-lib'erate,** ★★**(డెలిబరేట్)** *vi. & vt.* 1) to consider carefully, ponder, ఆలోచించు, యోచించు. *–a.* 2) intentional, designed, ఆలోచన పూర్వక మైన, ఉద్దేశపూర్వకమైన. [L. *de*, intent + *libra*, a balance.]

*synonyms :* careful, considered, planned.
*antonyms :* spontaneous, unintentional.

**de-lib-erately, (డెలిబరేట్లీ)** *adv.* done on purpose or as a result of careful planning intentionally, ఆలోచనపూర్వకముగా.

**de'lib'erateness, (డెలిబరేట్‌నెస్)** *n.* calm consideration, circumspection, ఆలోచన, సమీక్షణము.

**de-lib'er-a'tion, (డెలిబరేషన్)** *n.* careful consideration through examining a matter, ఆలోచన, యోచన.

**de-lib'er-a'tive, (డెలిబరేటివ్)** *a.* for the purpose of deliberating, ఆలోచించునట్టి.

**del'icacy, (డెలికసి)** *n.* 1) tenderness, softness, మృదుత్వము, నాజూకు, సుకుమారత. 2) weakness, సున్నితము, బలహీనత. 3) agreeableness to the senses, రుచి, కమ్మదనము. 4) a luxury, సూడిద, రుచిగల పదార్థము. 5) refined taste, nicety, మర్యాద, సరసత.

**del'icate, (డెలికేట్)** *a.* 1) needing careful handling, మృదువైన, నాజూకైన. 2) fine, tender, soft, సుకుమారమైన. 3) sensitive, weak, సున్నితమైన, సన్నమైన, బలహీనమైన. 4) agreeable, nice, delicious, beautiful, రుచి గల, కమ్మని, భోగ్యమైన.

*synonyms :* delicious, flimsy, sensitive.
*antonyms :* harsh, imprecise, strong.

**del'icately, (డెలికేట్లీ)** *adv.* 1) in a way to be treated carefully, మృదువుగా, నాజూకుగా. deliciously, nicely, మెల్లగా.

**de-li'cious,** ★**(డిలిషియస్)** *a.* 1) tasty and pleasing but not strong, రుచిగల, భోగ్యమైన. 2) delightful, agreeable, tasteful, మధురమైన, ఇంపైన.

*synonyms :* agreeable, pleasant, tasty.
*antonyms :* disagreeable, unpleasant.

**de-li'ciously, (డిలిషియస్‌లీ)** *adv.* delightfully, in a way to please the senses of taste and smell, రుచిగా, రమ్యముగా.

**de-li'ciousness, (డిలిషియస్‌నెస్)** *n.* the quality of giving great pleasure or amusement, ఆనందత.

**delict', (డిలిక్ట్)** *n.* నేరము, అపరాధము, offence.

**deligatlon, (డెలిగేషన్)** *n.* a binding up, ligature, కట్టు, గాయమునకు కట్టుకట్టు, పట్టికా బంధనము.

**de-light, (డిలైట్)** *n.* 1) pleasure, gladness, సంతోషము, ఉత్సాహము, ఆనందము, శీలిగి. *–vi.* 2) to rejoice, to be pleased, సంతోషించు, ఆనందించు. *–vt.* 3) to please, gratify, gladden, charm, satisfy, రంజింపజేయు, సంతోష పరచు.

★**de-light'ful, (డిలైట్‌ఫుల్)** *a.* pleasant, charming, సంతోషకరమైన, ఆనందకరమైన, రమ్యమైన.

**de-light'fully, (డిలైట్‌ఫులీ)** *adv.* charmingly, in a way to be very pleasant, సంతోషకరముగా, రమ్యముగా.

**de-lin'eate, (డిలినియేట్)** *vt.* 1) sketch, చిత్రము వ్రాయు. 2) describe, వర్ణించు. 3) show by drawing or describing, చిత్రము ద్వారా లేక వర్ణన ద్వారా వివరించు.

**de-lin'e-ation, (డిలినియేషన్)** *n.* 1) picture, చిత్రము వ్రాయుట, చిత్రము. 2) description drawing, వర్ణన.

**de-lin'e-aor, (డెలినియర్)** *n.* somebody or something that outlines or describes something, చిత్రములు వ్రాయువాడు.

**de-lin'quency, (డిలిన్క్వెన్సీ)** *n.* fault, offence, behaviour of your people which is not in accordance with acceptable social standards or with the law, నేరము, అపరాధము, తప్పు.

**de-lin'quent, (డిలిన్క్వెంట్)** *n.* 1) offender, తప్పు చేసినవాడు, అపరాధి. —*a.* 2) offending, తప్పుచేసిన, అపరాధియైన.

**de-li'quesce, (డిలిక్వేస్)** *vi.* taking up water from the air and so becoming liquor, గాలిలో తేమను ఆకర్షించు, ద్రవమగు, కరగు.

**de-li'quescent, (డిలిక్వెసెంట్)** *a.* taking up water from the air and becoming liquid, గాలి తగులుటవలన ద్రవమగు,

**de-liri'ous, (డిలిరియస్)** *a.* raving, in an excited dreamy state caused by illness, జన్ని లేక సన్నిపాతమువలన వెఱ్ఱియెత్తిన.

**de-lir'ium, (డిలిరియమ్)** *n.* mental aberration, an excited dreamy state in serious by illness, జన్ని, సన్నిపాతము, తెలివి తప్పిన, స్థితి.

**delirium-tremens, (డిలిరియమ్ ట్రెమెన్స్)** *n.* a nervous state in which unreal things are seen caused by habitually drinking too much alcohol, మధిరమును అధికముగా త్రాగుటచే అచేతను దగుట.

**de-liv'er,** ★★★**(డిలివర్)** *vt.* 1) to set free, release, liberate, విడుదలచేయు, విముక్తిచేయు. 2) save, రక్షించు, కాపాడు. 3) give, hand over, ఒకని అధీనము చేయు, ఒప్పగించు, ఇచ్చివేయు. 4) utter,

speak or read aloud to people listening, చెప్పు, ఉచ్చరించు, ఉపన్యసించు. 5) bringforth, కను, ప్రసవించు. 6) to help in the birth of, ప్రసవము చేయించు.

**de-liv'erance, (డిలివరెన్స్)** *n.* 1) the state of being saved, విడుదల. 2) the act of saving from harm or danger, saving, release, విమోచనము, రక్షణ.

**de-liv'erer, (డిలివరర్)** *n.* 1) liberator, saviour, one who saves from harm or danger, రక్షకుడు, విమోచనము చేయువాడు. 2) one who delivers goods to people, వస్తువులను తెచ్చిఇచ్చువాడు.

**de-liv'ery, ★★★(డెలివరి)** *n.* 1) handing over, the act of taking or giving something to someone, ఇచ్చివేయుట, అప్పగింత. 2) release, liberation, ప్రసవము, కానుపు. 3) childbirth, విమోచనము, రక్షణ. 4) manner or style of speaking, ఉచ్చారణ, ఉపన్యసించెడు ధోరణి లేక విధము.

**dell, (డెల్)** *n.* a small valley, with grass and trees, లోయ, రెండు కొండల సందున నుండు పల్లము.

**del'ta, (డెల్టా)** *n.* 1) an area of low land shaped like a Δ where a river divides into branches, నదియొక్క రెండు




పాయలకును, సముద్రమునకు మధ్యనుండు భూమి. (Δ) 2) the fourth letter of the Greek alphabet, గ్రీకుభాషలోని నాల్గవ అక్షరము

**deltod, (డెల్టాడ్)** *n.* గ్రీసు దేశపు త్రికోణ అక్షరములవంటిది (Δ)

**de-lude', (డెల్యూడ్)** *vt.* మోసపుచ్చు, భ్రమింపజేయు, mislead, deceive.

**de'luge, (డెల్యూజ్)** *n.* 1) a great flood, inundation, జలప్రళయము, వెలువ్ల –*vt.* 2) to cover with a great flood of water, ముంచివేయు. 3) inundate, జలమయముచేయు.

**de-lu'sion, (డెల్యూజన్)** *n.* false impression if strongly held, భ్రాంతి, భ్రమ కలిగించుట. 2) an act of deluding, భ్రాంతి 3) the state of being deluded, భ్రాంతిదశ.

**delusions of grandeur, (డెల్యూసన్స్ అఫ్ గ్రాండ్యుర్)** *pl. n.* gross and false overestimation of personal worth, importance, powerfulness, or attractiveness, ఘనతకు పట్టిన ప్రళయం, వ్యక్తిగత విలువ, ప్రాముఖ్యత, శక్తి, ఆకర్షణ గురించి వేసుకొన్న తప్పుడు అంచనాలు.

**de-lu-sive, (డిల్యూసివ్)** *a.* misleading, నిజస్థితి కంటే భిన్నముగా కనబడెడు, భ్రాంతి కలుగజేసెడు.

**delve, (డెల్వ్)** *vt. & vi.* 1) dig, త్రవ్వు. 2) to search deeply, లోతుగా అన్వేషించు.

**dem'agogue, (డెమగాగ్)** *n.* a leader of the people who tries to gain or has gained power by exciting people's feelings rather than by reasoned argument, జనసముదాయము యొక్క ఆవేశమును రెచ్చగొట్టి ప్రజాందోళన చేయు నాయకుడు.

**de-mand', ★★★ (డిమాండ్)** *vt.* ask with authority, claim, as if by authority, ఆవశ్యకముగాను అధికారముతోను అడుగు, లేక తెమ్మను. –*n.* asking with authority, claiming, అధికారముతో అడుగుట. need, want, ఆవశ్యకము, జరూరు, అవస రము, అక్కఱ.

**demarcate, (డిమార్కేట్)** *vi.* to mark the limits of, ఎల్లల నేర్పరచు.

**de'mar-ca'tion, de'markation, (డిమార్కేషన్)** *n.* marking the boundaries, ఎల్లలను అనగా సరిహద్దులను ఏర్పరచుట.

**de-mean', (డిమీన్)** *vi.* (foll. by the *refl. pron.)* 1) to lose one's sense of personal pride, conduct, behave, నడచుకొను. 2) debase, lower, degrade, నీచముగా నడచుకొను.

**de-mean'or, de-mean'our, (డిమీన(ర్))** *n* behaviour towards others, చూపట్టు రీతి, వైఖరి, నడవడి. carriage, bearing, behaviour, mien, deportment, ప్రవర్తన.

**de-ment'ed, (డిమెంటిడ్)** *a.* , insane, of unbalanced mind, పిచ్చిపట్టిన.

> ***synonyms :*** deranged, foolish, insane.
> ***antonyms :*** poised, sane.

**dementi, (డిమెంటి)** *(Fr.)*, వదంతి తప్పు అని రాజ్యాధికారులు తెలియజేసే ప్రకటన.

**de-mer'it, (డిమెరిట్)** *n.* 1) bad quality, అయోగ్యత, లోపము, తక్కువ, దోషము. 2) defect, fault, blemish, తక్కువ, దోషము.

**demesne' (డిమీన్)** *n.* ఒక ప్రభువు సొంత ఉపయోగమునకు ఉంచుకొన్న భూమి.

**dem'i, (డెమి) prefix.** half, half part. సగము, అర్ధము,

**demi-god, (డెమిగాడ్)** *n.* a half-god, someone greater than a human and less than God, దేవత, వేలుపు.

**dem-i-john, (డెమిజాన్)** *n.* a large narrow necked bottle often with a small handle, holding from about a height, వెదురుబద్దలు చుట్టును కట్టిన జాడి.

**de-mise', (డిమైజ్)** *n.* death, గతించుట, చావు.

**de'mit (డిమిట్)** *vt* : give up, relinquish, n.demission, త్యజించు.

**demobilization, (డిమొబలైజేషన్)** *n.* 1) the act of sending home the members of an armed force at the end of a war, పటాలములను రద్దు చేయుట. 2) to allow or leave military service, సైన్యమునుంచి విముక్తులను చేయుట.

**de-mo'bilize,** **(డిమొబలైజ్)** *vt.* to allow or to leave military service, పటాలమును, నావికా దళమును రద్దుచేయుట.

**de-moc'racy,** ★★★**(డిమొక్రసి)** *n.* government by the people or by the elected representatives of the people, ప్రజాప్రభుత్వము.

**demo'crat,** **(డెమొక్రాట్)** *n.* a person who believes in or works for democracy, ప్రజాప్రభుత్వవాది.

**demo'-crat'ic, dem'o-crat'ical,** ★★★**(డెమొక్రటిక్, డెమొక్రటికల్)** *n.* 1) republican, of or favouring democracy, ప్రజాప్రభుత్వ సం. 2) believing or practising the principle of democracy, ప్రజాస్వామ్యముపై విశ్వాసము చూపు.

**de'mography** **(డిమొగ్రఫి)** *n* : study of the people of a community or communities illustrated by births, deaths, disease, movements etc., జనన మరణాలు, వ్యాధులు, కదలికలు మొదలైన అంశముల ద్వారా ప్రజానమూహాల సిస్థతిగతులను అధ్యయనం చేసే శాస్త్రము.

★**de'mol'ish,** **(డిమాలిష్)** *vt.* 1) to destroy, pull down, throw down, పాడుచేయు, పడగొట్టు, నాశనము చేయు. 2) to eat up hungrily, ఆకలితో ఆబగా తిను.

***synonyms :*** annihilate, destroy, undo.
***antonyms :*** build up, construct, put up.

**dem'olition,** **(డిమాలిషన్)** *n.* act of pulling down, destruction, పడద్రోయుట, నాశనము చేయుట.

**de'mon,** **(డీమన్)** *n.* 1) devil, దయ్యము. 2) an evil spirit, పిశాచము.

**demonetization,** **(డీమనిటైజేషన్)** *n.* the act of stopping using especially a coin or a note as a standard of money, నాణెము చలామణి నుండి తొలగించుట.

**demonetize,** **(డీమనిటైజ్)** *vt.* to stopping especially a coin or a note as a standard of money, నాణెముల చలామణి తొలగించు.

**de-mo'niac,** **(డిమానియాక్)** *a.* 1) devilish, పిశాచ సం., –*n.* one possessed by a demon, దయ్యము పట్టినవాడు.

**dem'oni'acal,** **(డిమానియాకల్)** *a.* fr. of Demoniac, by a demon or being a demon.

**demono'latry,** **(డిమానిలేటరీ)** *n.* the worship of demons and as a part of it worshipping dead bodies and spirits, భూతపూజ, ప్రేతపూజ.

**demon'ol'ogy,** **(డిమనాలజీ)** *n.* the study of demons those that are frequent in folklore or certain societies, పైశాచిక శాస్త్రవిద్య, తంత్ర శాస్త్రము.

**demon'strable,** **(డిమాన్స్ట్రబుల్)** *a.* provable, easily shown to be capable of being shown to exists or be true, రుజువు పరచదగిన.

**de-mon'strate,** ★★★**(డెమన్స్ట్రేట్)** *vt.* 1) to explain or describe how to do something, prove, రుజువు చేయు, నిదర్శనము చూపు. show, బయటికి తెలుపు.

**dem'on'stration,** ★★**(డెమన్స్ట్రేషన్)** *n.* 1) display, రుజువు చేయుట. 2) showing how to do something, proof, నిజపరచుట. showing, exhibition, manifestation, బయటికి అగుపరచుట.

**de-mon'strative,** **(డిమాన్స్ట్రేటివ్)** *a.* proving, obviously affectionate towards some- body, రుజువిచ్చునట్టి. D. person = ప్రమాణములు చూపించెడు మనుష్యుడు. D. pronoun = నిశ్చయవాచక సర్వనామము.

**demon-stra'tor,** **(డెమన్స్ట్రేటర్)** *n.* 1) somebody who protests or supports something publicly, నిరూపించువాడు. explainer of devices, పద్ధతులను వివరించువాడు.

**de-mor-aliza'tion',** **(డిమోరలైజేషన్)** *n.* corruption of morals, the act of eroding or destroying the morals of a person or group, నీతిని చెరచుట, నీతి చెడుట.

**de'mor'alize,** **(డిమోరలైజ్)** *vt.* to erode or destroy the morals of a person or group, corrupt morals of, నీతిని చెడగొట్టు, గుణమును చెడగొట్టు.

**de'mote** **(డిమోట్)** *vt* : reduce to a lower rank or position, దిగువ శ్రేణికి లేక దిగువ స్థానానికి తగ్గించు. [See for opposite .PROMOTE]

**de'motic** *(డిమాటిక్) adj* : colloquial, vulgar, దేశ్యమైన సంస్కారంలేని. (eg : *demotic words etc.,*)

**demoralizing,** **(డిమోరలైజింగ్)** *a.* the act of corrupting somebody's morals, నీతిని చెదరగొట్టెడు, దుర్నీతికరమైన,

***synonyms :*** cripple, debase, weaken.
***antonyms :*** encourage, strengthen.

**de-mul'cent,** **(డిమల్సెంట్)** *a.* మృదుత్వమును కలుగజేయునట్టి.

**de'mur',** **(డిమార్)** *vi.* 1) object, ఆక్షేపించు. foll. by *to.* — *n.* 2) objection, scuple, to reluctance to do something, ఆక్షేపణ.

**de-mure',** **(డిమ్యూర్)** *a.* grave, looking or behaving in a modest manner with reserve or seriousness, బయటికి గంభీరముగా కనబడెడు.

**de-mur'rage,** **(డిమరిజ్)** *n.* the amount of compensation paid when there is a delay in loading or unloading process being its scheduled time of departure, ఓడను నిర్ణయకాలముకంటె హెచ్చుకాలము రేవులో నిలుపుటకిచ్చు హెచ్చు సొమ్ము.

**de'my', (డిమై)** *n.* a type of printing or writing paper, ఒక విధమైన పరిమాణము గల కాగితము.

**den, (డెన్)** *n.* 1) cave, గుహ. 2) lair, of wild animals, a place where animals lie down, దాగుడు స్థలము, మృగములు పండుకొని యుండెడి చోటు.

**d'enary,(డెనరీ)** *n.* decimal, పది *a.* దశసంఖ్యగల,

**de-nationalization, (డినేషనలైజేషన్)** *n.* to sell industries and other major assets owned by the state or government to private buyers, deprivation of national property, జాతీయ ఆస్తులను విచ్ఛిన్నము చేయుట.

**de'nature (డీనేచర్)** *vt* : 1) change the natural qualities of a substance by heating, acidity etc., వేడిచేసిగాని, ఆమ్లీకరణం ద్వారా గాని సహజ లక్షణములను మార్పుచేయు. (eg : *denatured protein.*) 2) make unfit for drinking by adding another substance, మరొక పదార్థం కలుపుట ద్వారా త్రాగుటకు అనర్హం చేయబడిన. (eg : *denatured alcohol.*)

**dendri-form, (డెండ్రిఫామ్)** *a.* shaped like a tree, చెట్టువలెనున్న.

**'dendrochro'nology (డెండ్రోక్రనాలజి)** *n* : the system of assigning the age of timber by the study of the growth of rings, చెట్టు కలప అడ్డుకోతలో ఏర్పడే వలయాకారాలను బట్టి దాని వయస్సును నిర్ణయించే విధానము.

**dendro-logy, (డెండ్రాలజీ)** *n.* the study of trees and other woody plants, వృక్షశాస్త్రము, వృక్షచరిత్రము.

**dene, (డీన్)** *n.* 1) narrow wooded valley, వృక్షాలతో నిండిన ఇరుకైన లోయ, 2) a low sand hill by the sea, సముద్రతీరాన ఏర్పడే ఇసుకతిన్నె.

**den'gue, (డెన్గ్యూ)** *n.* a deadly tropical disease caused by virus that is transmitted by mosquitoes, అంటురోగమగు కీళ్లనొప్పులు గల విషజ్వరము.

**de-ni'able, (డినైయబుల్)** *a.* something that can be disclaimed or declared untrue, కాదనదగిన, లేదనదగిన.

**de-ni'al, ✦(డినయల్)** *n.* 1) contradiction, కాదనుట, లేదనుట. 2) refusal, ఇవ్వననుట. 3) disowning, తనది కాదనుట. self d. = విరక్తి, భోగములను విడచుట, non acceptance of worldly pleasures voluntarily.

**'denigrate (డెనిగ్రేట్)** *vt* : spoil the reputation of, ప్రతిష్టను దిగజార్చు.

*synonyms :* abuse, belittle, slander.
*antonyms* : praise, respect.

**'denim, (డెనిమ్)** *n* : blue hardwearing cloth used for making jeans, జీన్‌పాంటులకుప యోగించే గట్టి నీలంరంగు వస్త్రము. (eg : *denim jacket etc.*)

**den'izen, (డెనిజ్న్)** *n.* 1) somebody who resides in a particular place, country or area, dweller, కాపురస్తుడు. 2) (naturalized) citizen, పట్టణవాసి. 3) habitual visitor to a place, a foreigner with rights of residence, తరచుగా ఒక ప్రాంతమునకు వచ్చువాడు.

**de-nom'inate, (డినామినేట్)** *vt.* 1) give name, designate, పేరుపెట్టు. 2) to express in monetary terms, ధనపరిమాణములో ప్రకటించు.

**de-nom'i-na'tion, (డినామినేషన్)** *n.* 1) naming, పేరుపెట్టుట, నామకరణము. 2) name, పేరు. 3) class, sect, తరగతి. 4) kind, రకము. 5) religious denomination, మతపరముగా ఒక వర్గమని పేరు పెట్టుకొనుట. 6) a unit of monetary value, ధన ప్రమాణము.

**de-nom-inator, (డినామినేటర్)** *n.* 1) number below line in a fraction, గణితములో భిన్నరాశి యందలి హారము. 2) common characteristic. సామాన్యధర్మము.

**de-no-ta-tion, (డినొటేషన్)** *n.* 1) separation, వేరుచేయుట, తెలుపుట. 2) the most specific or rivel of word, ప్రాథమిక అర్థము.

**de-note', (డినోట్)** *vt.* make out, indicate, signify, mean, ఎరుకచేయు, తెలియజేయు, చూపు.

**deno'ting, (డినోటింగ్)** *a.* explaining, signifying, తెలియజేసెడు.

**de-noue-ment, (డిన్యూమెంట్)** *n.* a final part of a story or anything in which everything is made clear and no questioning or surprises remaining, ఒక కథయందు గూఢముగా ఉండు అంశమును స్పష్టపరచుట, (నాటకము నందు) నిష్ఠ.

**de-nounce', ⋆(డినౌన్స్)** *vt.* 1) criticise publicly and harshly, బహిరంగముగా నిందించు. accuse publicly, condemn, censure, తప్పుపట్టు, ఆక్షేపించు.

*synonyms :* accuse, censure, decry.
*antonyms :* acquit, praise, pronounce.

**de-nounce'ment, (డినౌన్స్‌మెంట్)** *n.* 1) public and harsh criticism, ఆక్షేపించుట. 2) denouncing, తప్పు అని బాహాటముగా చెప్పుట.

**denouveau, (డినొవో)** *[F.]*, Denovo *(Lat). adv.* మరల, క్రొత్తగా.

**dense, ⋆(డెన్స్)** *a.* 1) very thick , దట్టమైన. 2) tightly packed, thick, సాంద్రమైన, దగ్గర దగ్గరగా నున్న.

*synonyms :* compact, packed, substantial.
*antonyms :* sparse, thin.

**dense'ly, (డెన్స్‌లీ)** *adv.* దట్టముగా, in a very thick manner, తరచుగా. frequently, చిక్కగా దగ్గరగా.

**dense'ness, den'sity, ⋆⋆(డెన్స్‌నెస్, డెన్సిటీ)** *a.* 1) how full an area is, దట్టము, చిక్కన. 2) closeness, తరచు. 3) a measure of a quantity such as a mass or electric charge per unit, volume, సాంద్రత.

**dent,** **(డెంట్)** *n.* 1) slight depression, నొక్కు, సొట్ట, గంటు. –*vt.* 2) make a d. upon, indent, నొక్కు కలుగజేయు.

**den'tal,** ★**(డెంటల్)** *n.* pert. to the teeth. దంత్యమైన, దంత సం., –*n.* దంత్యాక్షరము. [T. *dens, dentis* (gem.) a tooth.].

**dentante, dentated,** **(డెన్టెంటే, డెన్టేటిడ్)** *n.* toothed, పండ్లుగల, edged with pointed or tooth shaped projection, పండ్ల ఆకారముగల,

**dent'ed,** **(డెన్టిడ్)** *a.* indented, నొక్కులుపడిన.

**den'ticle,** **(డెన్టికిల్)** *n.* a small tooth, చిన్నపల్లువంటిది.

**dentiform,** **(డెన్టిఫామ్)** *a.* shaped like a tooth, దంతాకారముగల.

**den'tifrice',** **(డెన్టిఫ్రైస్)** *n.* tooth-powder, a paste or similar compound for cleaning teeth, పండ్లుతోముకొనుపొడి.

**den'tist,** ★**(డెన్టిస్ట్)** *n.* dental surgeon, somebody trained and licensed to practice general dentistry or a branch of dentistry, దంతవైద్యుడు, ఊడిపోయిన పండ్లబదులు పండ్లు పెట్టువాడు.

**den'tistry,** **(డెన్టిస్ట్రీ)** *n.* dental surgery, the medical science concerned with the prevention and treatment of tooth and gum disorders and diseases, దంత చికిత్స.

**den-ti'tion,** **(డెన్టిషన్)** *n.* teething, the process of developing and cutting new teeth, పండ్లు మొలచుట.

**den'talium** **(డెంటాలియమ్)** *n* : a tusk or tooth, దంతము, పన్ను.

**denture** **(డెంచర్)** *n* : removable artificial teeth, బయటకు తీసి తిరిగి పెట్టుకోటానికి వీలైన కట్టుడు పళ్ళు.

**denu'dation,** **(డిన్యుడేషన్)** *n.*1) making bare, to remove everything and making nude or bare, దిగంబరము చేయుట, మీద ఏమియు లేకుండ చేయుట. 2) the process of falling of leaves of the trees during a particualr season of a year, ఆకులురాల్చుట.

**de'nude',** **(డిన్యూడ్)** *vt.* 1) strip, దిగంబరము చేయు, లేకుండజేయు. 2) to make fall of the leaves off the tree, ఆకులురాల్చు.

**de'nun'ci-ation,** **(డెనన్సియేషన్)** *n.* arraignment, a public accusation or condemnation of something or somebody, నిందించుట, ఆక్షేపణ, తప్పు అని బహిరంగముగా చెప్పుట.

**de-ny',** ★★ **(డినై)** *vt.* 1) to refuse something to somebody, లేదను, కాదను. 2) contradict, ఇవ్వనను.

***synonyms :*** bare, expose, uncover.
***antonyms :*** cover, hide, shelter.

**de-o'dorize,** **(డియోడరైజ్)** *vt.* to disguise or eliminate unpleasant smells, కంపుపోగొట్టు.

**deontol'ogy,** **(డియాన్టాలజి)** *n.* the study of what is obligatory, permissible, right or wrong in moral terms, నీతిశాస్త్రము.

**de'ovolen'te,** **(డివొలెన్టె)** *(Lat.) abbr. Dv., adv.* God willing, దేవుని కృపవల్ల మరియేమీ అడ్డులేకున్న యెడల.

**de-part',** ★★ **(డిపార్ట్)** *vt. & vi.* set off, to quit, to leave, వెళ్ళిపోవు, విడిచిపోవు, బయలుదేరు. to die, చనిపోవు. 2) to deviate, తప్పినడుచు, అతిక్రమించు.

***synonyms :*** differ, exit, vanish.
***antonyms :*** arrive, stay.

**depart'ed,** **(డిపార్టిడ్)** *a.* 1) dead, having died, చనిపోయిన. 2) somebody who is dead recently, మరణించినవాడు.

**de-part'ment,** ★★★**(డిపార్ట్‌మెంట్)** *n.* 1) appointed work, province, నియమించిన పని, ఇలాకా. 2) division, branch, భాగము, ప్రకరణము. 3) a separate section of an organization, ప్రత్యేక విభాగము. 4) speciality or particular area of responsibility, ప్రత్యేకత.

**de-part'mental,** ★**(డిపార్ట్‌మెంటల్)** *a.* fr. of department relating to or for a department in government or an organisation.

**de-par'ture,** ★★**(డిపార్చర్)** *n.* 1) the action of setting off on a journey, leaving, ప్రయాణము, వెళ్ళిపోవుట, విడిచిపోవుట, 2) death, చావు. deviation from the usual or expected way, వేరుమార్గమున పోవుట.

**de-pend',**★★**(డిపెన్డ్)** *vi.* 1) to be affected or decided by other factors, rely, నమ్ముకొనియుండు, (ఒకరిపైని) భారము వేసికొని యుండు. 2) be supported, hang, with *on or upon* పైన ఆనుకొని-యుండు, వ్రేలాడు. [L. *de.* down + *pendo,* to hang.]

***synonyms :*** hang on, lean on.
***antonyms :*** be firm, straight up.

**de-pend'ent,** **(డిపెండెన్ట్)** *n.* hanger on, one in another's maintenance, ఆశ్రితుడు, ఒకని పోషణలో నుండువాడు.

**de-pend'ence,** ★★**(డిపెన్డెన్స్)** *n.* 1) a need for somebody or something to be available in order to exist or survive, భారము వేసికొనియుండుట. 2) reliance, నమ్ముకొని యుండుట. 3) subjection, పరాధీనత. 4) being support ed, ఒకదానిపైన ఆనుకొని యుండుట. 5) connection, సంబంధము.

**de-pend'ency,** **(డిపెన్డ్‌న్సీ)** *n.* 1) a country or state that belongs to another non adjacent country, సామంత రాజ్యము. 2) tributary state, ఒక రాజ్యమునకు లోబడిన చిన్న రాజ్యము.

**de-pend'ent,** ★★★**(డిపెండెంట్)** *a.* 1) relying or supported to something else, నమ్మియుండెడు. ఆశ్రయించుకొనిన, పరాధీనమైన. *n.* 2) one who is in another's maintenance, ఒకని పోషణలో నుండువాడు, ఆశ్రితుడు. 3) affected or decided by stated fails or circumstances, షరతుల ప్రకారము ఆధారపడునట్టిది.

**dephlegme'tion,** **(డిఫ్లెగ్మేషన్)** *n.* 1) removal of water or water vapour from something by any process, నీటిని తొలగించు- ము.

**de-pict',** ★★**(డిపిక్ట్)** *vt.* 1) to describe or show in a picture, portray, చిత్తరువు వ్రాయు. 2) describe, వర్ణించు.

**dep-ic'tion,** **(డిపిక్షన్)** *n.* a picture, description or other representation of something, వర్ణనము, చిత్రించుట.

**depi-late,** **(డెపిలేట్)** *vt.* to remove hair from the body usually from the legs or underarms, వెంట్రుకలను తొలగించు.

**depi-lation,** **(డెపిలేషన్)** *n.* the removal of hair including its roots from the body or from hides or leather, రోమములను తొలగించుట.

**de-pil'atory,** **(డిపిలట్రి)** *n.* used for removing-hair from the body, వెంట్రుకలను తొలగించునది.

**deplane,** **(డిప్లేన్)** *v.* to disembark from an-airplane to get off, విమానం నుంచి దిగిపోవు.

**de-plete',** **(డిప్లీట్)** *vt.* 1) to empty some- thing, ఖాళీచేయు. 2) to use or reduce- something especially supplies resources or energy, వినియోగించు, తగ్గించు.

**de-ple'tion,** **(డిప్లీషన్)** *n.* 1) something which is emptied, ఖాళీచేయుట. 2) the act of reducing, తగ్గించుట.

**de-plor'ability,** **(డిప్లోరబిలిటీ)** *n.* 1) sorrowfulness, దుఃఖము, వ్యసనము. 2) something which is not acceptable, చింతింపతగినది.

**de-plor'able,** **(డిప్లోరబుల్)** *a.* lamentable, దుఃఖకరమైన వ్యసనపడదగిన. 2) sorrowful, చింతింపతగిన.

**de-plora'bly,** **(డిప్లోరబ్లీ)** *adv.* in a way which is highly lamentable, దుఃఖకరముగ.

**de-plo-ra'tion,** **(డిప్లోరేషన్)** *n.* the act of lamenting or the process of sorrowfulness, respectfulness, శోకించుట, దుఃఖించుట.

**de-plore',** **(డిప్లోర్)** *vt. & vi.* 1) lament, mourn, దుఃఖించు, వ్యసనపడు. 2) find extremely unacceptable, ఏమాత్రము అంగీకరింపబడని.

> ***synonyms :*** abhor, condemn, regret.
> ***antonyms :*** dilate, praise.

**deploy,**★**(డిప్లాయ్)** *vt.* 1) to open and keep ready, విప్పి తెరచు. 2) to position troops, weapons or resources in a specified area in readiness for action, సైన్యమును సిద్ధపరచు.

**deployment,** **(డిప్లాయ్‌మెంట్)** *n.* the act of deploying troops, resources or equipment, విప్పి- తెరచుట.

**de-plume',** **(డిప్లూమ్)** *vt.* pluck off the feathers of a bird, రెక్కలను ఊడదీయు, పోగొట్టు.

**deponent,** **(డిపొనెన్ట్)** *n.* somebody who makes-an affidavit or who testifies under oath, సాక్షి.

**de-pop'ulate,** **(డిపాప్యులేట్)** *vt.* to cause a reduction in the number of residents in an area, ప్రజానాశముచేయు, నిర్మానుష్యముచేయు.

**depop'u-la'tion,** **(డిపాప్యులేషన్)** *n.* the act of reduction in the number of residents in an area, ప్రజానాశము, నిర్జనముగా జేయుట.

**de-port',** **(డిపోర్ట్)** *vt.* exile, to force a foreign national, to leave a country, banish, దేశమునుండి వెళ్ళగొట్టు.

**de'por'tation,** **(డిపోర్టేషన్)** *n.* banishment, the act of expelling a foreigner from one country, దేశమునుండివెళ్ళ గొట్టుట.

**de-port'ment,** **(డిపోర్ట్‌మెంట్)** *n.* demeanor, bearing, behaviour, the way somebody stands is at or moves, వైఖరి, రీతి, ప్రవర్తన, నడవడిక.

**de-pose',** **(డిపోస్)** vt. 1) remove from a throne or other high office, dethrone, సింహాసనము మొ. స్థానములనుండి త్రోసివేయు, స్థానభ్రష్టుని జేయు, 2) state on oath, వాఙ్మూలమిచ్చు. –*vi.* 3) bear witness, సాక్ష్యము చెప్పు, వాఙ్మూలమిచ్చు.

> ***synonyms :*** dethrone, dismiss.
> ***antonyms :*** enthrone, install.

**de-pos'it,** **(డిపాజిట్)** *vt.* 1) place, put, ఉంచు, పెట్టు. 2) lodge, సొమ్మును (బ్యాంకు కోటీలో ఉంచు). –*n.* 3) cash security, ఉంచబడినది, ఒకని అధీనమున ఉంచబడిన సొమ్ము మొ. నది, నగదు జామీను. 4) sediment, మడ్డి, అడుగునకు దిగినది.

> ***synonyms :*** dump, put, store.
> ***antonyms :*** take out, withdraw.

**deposit-receipt,** **(డిపాజిట్ రిసీట్)** *n.* a piece of paper given with authority in token of keeping certain amount or articles in somebody's custody, ధరావత్తు రసీదు.

**de-pos'itary,** **(డిపాజిటరీ)** *n.* one who keeps and safeguards in his custody, ఒప్పగింత చేయబడినదానిని పదిలపరచువాడు.

**de-p'osi'tion,** **(డిపొజిషన్)** *n.* 1) evidence taken down in writing, వాఙ్మూలము, సాక్ష్యము. 2) removal from any high station or office, సింహాసనము మొ. స్థానములనుండి తీసివేయుట. 3) something that has been deposited, ధరావత్తు చేయబడినది.

**de-pos'itory,** **(డిపాజిటరీ)** *n.* a place where something is kept for safe keeping or storage, జాగ్రత్తగా ఏవేని సరకులు ఉంచు స్థలము.

**de'pot,** ★**(డిపో)** *n.* 1) store-house, పలు సరకులు ఉంచెడు స్థలము, కొట్టు, ఉగ్రాణము. 2) vehicle base, వాహనములు ఉంచు స్థలము. 3) a place where military supplies are stored, సైన్యపు ఉగ్రాణము.

**dep'ra-vation,** **(డిప్రవేషన్)** *n.* corrupting, corrupting of somebody morally, నీతి చెడగొట్టుట,నీతి చెడుట.

**de-prave',** **(డిప్రేవ్)** *vt.* corrupt, to have a morally bad influence on somebody, నీతి చెఱచు.

*synonyms :* debase, degrade, subvert.
*antonyms :* improve, upgrade.

**de'praved',** **(డిప్రేవ్డ్)** *a.* immoral, wicked, showing great moral corruption or wickedness, నీతిచెడిన,అతిదుర్మార్గమైన.

**deprav'ity,** **(డిప్రవిటి)** *n.* 1) a state of moral corruption, దుర్మార్గము, దుర్నీతి. 2) wickedness, vice, a corrupt act, చెడ్డనడత.

**dep-recate,** **(డిప్రికేట్)** *vt.* disapprove of, deeply regret, to express condemnation of something or somebody, కూడదను, తప్పుగా ఎంచు, గురించి మిగుల చింతించు.

*synonyms :* deplore, reject.
*antonyms :* approve, commend.

**dep're'ca'tion,** **(డిప్రికేషన్)** *n.* 1) showing or expressing disapproval, కూడదనుట, వద్దని మొర పెట్టుకొనుట. 2) drop in value, lessening the value, dropping the value, తక్కువగా ఎంచుట, వెలతగ్గించుట.

**dep'recatory,** **(డిప్రికేటరి)** *a.* showing its approval, to lessen in value or to become less valuable, కూడదనెడు.

**de-pre'ciate,** **(డిప్రిషియేట్)** *vt.* & *vi.* 1) undervalue, విలువ తక్కువచేయు, చులకనగా ఎంచు. 2) to decrease the value of something for tax purposes, విలువను తక్కువగా చూపు.

**synonyms :** detract, lessen, undervalue.
**antonyms :** appreciate, overrate, praise.

**de-pre'ci-a'tive, de-pre-ciatory,** **(డిప్రిషియేటివ్, డిప్రిషియేటరి)** *n.* undervaluing, reducing the value, తక్కువగా ఎంచెడు.

**dep'redate,** **(డిప్రిడేట్)** *vt.* & *vi.* 1) plunder, దోచుకొను. 2) lay waste to rarsack and plunder a place after attacking and over running, కొల్లపెట్టు, (దేశమును) పాడుచేయు.

**dep're-da'tion,** **(డిప్రిడేషన్)** *n.* 1) plundering, దోపిడి. 2) laying waste, కొల్ల. 3) an attack involving plunder and pillage, దేశముపైబడి నాశము చేయుట.

**dep're-da'tor,** **(డిప్రిడేటర్)** *n.* plunderer, దోపిడి దొంగ, కొల్లకాడు.

**dep-re-da-tory,** **(డిప్రిడేటరి)** *a.* plundering, దోచుకొనెడు, కొల్లపెట్టెడు, దేశమును నాశనము చేసెడు.

**depre-hend',** **(డిప్రిహెండ్)** *vt.* to catch suddenly without notice, దడాలున తెలియకుండ పట్టుకొను.

**de-press',** ★**(డిప్రెస్)** *vt.* 1) to weaken something or make something hopeless, lower, అణచు, తగ్గించు, దించు. 2) make dull, మందము చేయు. 3) to weaken something or make less active, అధైర్య పరచు. 4) deject, dispirit, sadden, discourage, (మనసును) క్రుంగించు. 5) to make sad, విచారించు, దుఃఖించు.

*synonyms :* deject, devaluate, weaken.
*antonyms :* cheer, enliven, exalt.

**de-pressed',** ★★★**(డిప్రెస్ట్)** *a.* 1) economically lacking, lowered, అణచబడిన. 2) unhappy, having depression, వ్యసనము, కలిగిన. 3) dejected, మనసు క్రుంగిన. 4) less active, బలహీనపడిన.

**depressing,** ★**(డిప్రెసింగ్)** *a.* 1) making somebody feel sad, విచారకరమైన. 2) disheartened, dispiriting, dejecting, మనసును క్రుంగజేసెడు.

**de-pres'sion,** ★★**(డిప్రెషన్)** *n.* 1) a hollow, పల్లము, గుంట, నొక్కు. 2) a state of unhappiness,(మనస్సు) క్రుంగియుండుట, విచారము. 3) dejection, అధైర్యము. 4) psychiatric disorder, dullness, మందత, జబ్బుగా నున్న స్థితి. 5) economic slump, ఆర్థిక ఇబ్బంది. 6) low pressure, అల్పపీడనము.

**depress'ive,** **(డిప్రెసివ్)** *a.* causing or relating to depression, క్రుంగజేసెడు, అధైర్యపరచెడు, మందగించు.

**dep'ri-va'tion,** **(డెప్రివేషన్)** *n.* 1) state of poverty resulted by denying facilities, bereaving, లేకుండ జేయుట, పోగొట్టుట. 2) act of taking away something away from somebody or preventing somebody from having it, loss, bereavement, నష్టము, లేకుండ జేయబడుట.

**de'prive',** (డిప్రైవ్) *vt.* not to allow to have, bereave, strip, rob; foll. by *of;* as to d. a man of a thing, లేకుండజేయు, పోగొట్టు, విహీనపరచు.

**de-profun'dis,** (డిప్రొఫన్డిస్) *adv.* profoundly, from the depth of, లోతు నుండి గంభీరముగా (Latin phrase)

**depth,** ★★★(డెప్త్) *n.* 1) deepness, లోతు, నిమ్నత. 2) completeness, profoundness, సంపూర్ణత, గంభీరత, లోతు. 3) intensity, గాఢత్వము. 4) the middle part, మధ్యభాగము, నడిమికాలము, మొ.

**depth'less,** (డెప్త్లెస్) *a.* 1) shallow, లోతులేని. 2) unfathomable, bottomless, లోతు అందని.

**de'purate** (డిప్యూరేట్) *vt* : make free from impurities, మలినములను, కల్మషములను తొలగించు. adj. departure of n. depuration.

**dep'-u-ta-tion,** (డెప్యుటేషన్) *n.*1) deputing, ఒక కార్యమునకు పంపుట, బదులుగా పంపుట. 2) the persons deputed, one's work, authority or duties to somebody else, బదులుగా పంపబడినవారు.

**de-pute',** (డిప్యూట్) *vt.* 1) to delegate, to represent, బదులుగా పంపు.

**dep'uty,** ★★★(డెప్యూటి) *n.* 1) somebody's representative, బదులుగా నియమింపబడినవాడు. 2) an assistant who is authorized to act in a superior's place, రెండవవాడు, సహాయుడు. 3) an assistant acting for a higher officer, a substitute, క్రింది ఉద్యోగస్థుడు.

**de'racinate** (డిర్యాసినేట్) *vt* : 1) tear up by the roots, సమూలంగా పెకలించు. 2) obliterate, రూపు కనపడకుండా చేయు.

**de'rail,** (డిరెయిల్) *vt.* to make a train or a tram come off the rails, throw off the rails,(పొగబండిమొ.వానిని) ఇనుప కమ్ములపై నుండి తప్పించు.

**de-rail'ment,** (డిరెయిల్మెంట్) *n.* going off the rails, పొగబండి మొ.వి కమ్ముల పైనుండి తప్పుట.

**de-range',** (డిరేంజ్) *vt.*1) disorder, వరుస లేక క్రమము చెడగొట్టు. 2) confuse, కలిపివేయు. 3) disarrange, తారుమారుచేయు. 4) render insane, పిచ్చిగా చేయు.

**derange'ment,** (డిరేంజ్మెంట్) *n.* 1) a complete lack of rationality, especially with great emotional excitement, వరుస తప్పిపోవుట, క్రమము చెడుట. 2) disorder, confusion; insanity, lunacy, తారుమారు.

**der'e-lic'tion,** (డెరలిక్షన్) *n.* neglect of duty, omission, ఉపేక్షించుట, అశ్రద్ధ.

**de-ride,** (డిరైడ్) *vt.* 1) to ridicule or show contempt for somebody or something, గేలిచేయు, ఎగతాళిచేయు.

**synonyms :** belittle, insult, scorn.
**antonyms :** exalt, praise.

**de-ri'sion,** (డిరిజన్) *n.* contempt and mockery, ఎగతాళి, వెక్కిరింపు, గేలి, పరిహాసము.

**de-ri'sive,** (డిరైసివ్) *a.* mocking, showing contempt or ridicule, అపహాస్యమైన, ఎగతాళి చేసెడు.

**de-riv'able,** (డెరివబుల్) *a.* obtainable, traceable, పొందదగిన.

**der'i-vation,** (డెరివేషన్) *n.* 1) the origin and source of something eg. a word or somebody's name, tracing of a word, శబ్దవ్యుత్పత్తి. 2) origin, పుట్టుక.

**de-riv'ative,** (డెరివేటివ్) *a.* 1) copied from somewhere, పుట్టిన. 2) derived, వ్యుత్పన్నమైన. –*n.* 3) a word derived from another, ఒక మాటలో నుండి పుట్టిన మాట. 4) a chemical substance that is formed from a related substance, ఉత్పన్న రసాయనము.

**de'rive,** ★★★(డిరైవ్) *vi.* 1) to obtain something or come from a source, పొందు, పడయు. 2) =trace the origin of to reach a conclusion about something by reasoning, శబ్దముయొక్క వ్యుత్పత్తి చెప్పు.

**'derma'titis** (డె(ర్)మటైటిస్) *n* : inflammation of the skin, చర్మముపై కలిగే వాపు, మంట.

**'dermato'glyphics** (డె(ర్)మటొగ్లిఫిక్స్) *n* : study of skin patterns, finger prints etc.,; చర్మముపై గీతలు, వ్రేలిముద్రలు మొదలైన వాటిని అధ్యయనం చేసే శాస్త్రము.

**derma'tology** (డ(ర్)మటాలజి) *n* : science and study of diseases of skin,· చర్మవ్యాధుల అధ్యయనానికి సంబంధించిన శాస్త్రము.

**der'mic,** (డెర్మిక్) *a.* 1) der'mis, లోపలి చర్మమునకు సం. *n.* 2) involving located in or made up of skin or its main layer, వేధన అను లోపలి చర్మము.

**dernier ressort,** (డెర్నియర్ రిసార్ట్) (*Fr*), *n.* Last resort, desperate expedient, గత్యంతరము లేక చేయవలసినది.

**derogate,** (డెరగేట్) *vi.* 1) lessen, తక్కువచేయు. — *vt.* 2) detract; deviate from conditions, కొంతమట్టుకు తీసివేయు. 3) to criticize somebody or something negatively, usually with *from,* వ్యతిరేకముగా విమర్శించు.

**der'o-gation,** (డెరగేషన్) *n.* 1) detraction, తక్కువచేయుట, గౌరవ లోపము, అవమానము. 2) a deviation from a rule or law, చట్ట విముఖత.

**de-rog'atory,** (డిరొగేటరీ) *a.* 1) lowering, తక్కువైన. 2) expressing a low opinion or negative criticism, గౌరవ హానికరమైన, మర్యాదకు తక్కువైన.

**der'rick,** (డెరిక్) *n.* 1) a simple crane that is often used for moving cargo on to or from a ship, బరువుల నెత్తు సాధనము,లేక యంత్రము. 2) a structure placed over an oil well used to raise and lower oil piping, నూనె బావి త్రవ్వకమునకు ఉపయోగించు యంత్రము.

**der'vish,** (డెర్విష్) *n.* fakeer, member of a Muslim religious group, ఫకీరు.

**des-cant,** (డెస్క్యాంట్) *vi.* 1) discourse at large, ప్రసంగించు, విస్తరించి చెప్పు. 2) a comment, remark or criticism on a particular subject, విమర్శ. 3) highest in range of family of musical instruments, అత్యధిక స్వరస్థాయి గల.

**de-scend',** ★★(డిసెండ్) *vt.* 1) go, come, move, or pass down, fall, దిగే, దిగివచ్చు, క్రిందికి వచ్చు. 2) come down from ancestors, పూర్వికుల నుండి వచ్చు. 3) make an attack or incursion, అకస్మాత్తుగా పైబడు. –*vi.* 3) to go down, దిగు.

***synonyms :*** alight, derive, swoop.
***antonyms :*** ascend, improve.

**de-scend'ant,** ★(డిసెండంట్) *n.* one who is descended lineally from another. *a.* descendent, సంతతివాడు, వంశస్థుడు.

**de-scend'ent,** (డిసెండెంట్) *a.* 1) descending, పడుచున్న, దిగుచున్న. 2) proceeding from an ancestor, పూర్వీకుని నుండి వచ్చెడు.

**de-scen'sion,** (డిసెన్షన్) *n.*1) descent, క్రిందికి దిగుట. 2) falling, క్రిందపడుట. 3) coming from ancestor, వంశపారంపర్యముగా వచ్చినది.

**de-scent',**★(డిసెంట్) *n.* 1) going down, descending, దిగుట. 2) slope, incline, దిగుడుగా నున్న స్థలము. 3) a decline or change from something better to something worse, తక్కువ స్థితికి వచ్చుట. 4) incursion, శత్రువులపైబడుట. 5) lineage, birth, జన్మము, ఉత్పత్తి. 6) inheritance, procedure by generation, వంశక్రమముగా వచ్చుట.

**de-scrib'able,** (డిస్క్రయిబబుల్) *a.* that which can be described, వర్ణింపదగిన.

**de'scribe',** ★★★(డిస్క్రయిబ్) *vt.* 1) setforth, depict, వర్ణించు, వివరించు. 2) relate, చెప్పు, కథించు. [L.*de.* down + *scribo,* to write.]

**de-scrip'tion,** ★★★(డిస్క్రిప్షన్) *n.* 1) a written or verbal account, representation or explanation of something, sketch, వర్ణన, వివరము. 2) process of narration, చెప్పుట, కథనము. 3) kind, sort, విధము, దినుసు, మోస్తరు.

**de-scrip'tive',** (డిస్క్రిప్టివ్) *a.* 1) being description, వివరించెడు. 2) describing, వర్ణనారూపకమైన. 3) classifying, వర్గీకరించు.

**dine, (డైన్)** *vi.* eat the principal regular meal of the day, దినమందలి ముఖ్య భోజనముచేయు.

**ding, (డిన్గ్)** *vi.*–*n.* to make ring or some sound, ధ్వనిచేయు. 2) ring, ధ్వని, మ్రోత.

**ding'dong, (డిన్గ్‌డాన్గ్)** *n.* the sound of a bell being struck two or more times, గణగణ ధ్వని, మ్రోత.

**din'gle, (డిన్గిల్)** *n.* a narrow dale, లోవ, రెండు కొండలసందు.

**ding'y, (డిన్జి)** *a.* soiled, or a dusky colour, మాసిన, మయిలగా నున్న.

**dining, (డైనింగ్)** *n.* 1) to have the principle meal of the day, భోజనము చేయుట. –*a.* 2) taking meal, భోజనము చేసెడు.

**'dinky (డింకి)** *adj* : 1) (British usage) neat and attractive, పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా ఉన్న. 2) (N. American) trifling, most unimportant, అతిచిన్న, ఏమీ ప్రాముఖ్యంలేని.

**dinner, ★★★(డిన్నర్)** *n.* 1) the principal meal of the day, భోజనము, మధ్యాహ్న భోజనము. 2) entertainment, feast, విందు.

**'dinosaur ★(డైనసా(ర్))** *n* : a large reptile of an ancient era now extinct, ప్రాచీన కాలంలో ఉండి ప్రస్తుతం నశించి పోయిన పెద్ద సరీసృపజాతికి చెందిన జంతువు.


dinosaur

**dint,** **(డింట్)** *n.* 1) the mark left by a blow; బలము, force, నొక్కు, సొట్ట, దెబ్బవలన కలుగు పల్లము, –*vt.* 2) dent, కొట్టి నొక్కు లేక పల్లము పడునట్లు చేయు.

**dip,** **★★(డిప్)** *vi.* 1) to put briefly in liquid, plunge, ముంచు, అద్దు.–*vi.* 2) sink, మునుగు. –*n.* 3) plunge, మునక, మునుగుట. 4) move downwards, క్రిందకుదిగు.

**diphthe'ria,** **(డిఫ్తీరియా)** *n.* అంటురోగమువల్ల కలిగే అంగుడువాపు.

**diph'thong,** **(డిఫ్తాంగ్)** *n.* two vowels as one syllable a complex vowel sound in which the first vowel is gradually raised, స్వరద్వయ సంధి.

**di-plo'ma,** **(డిప్లొమా)** *n.* 1) an official certificate bestowing some honour, యోగ్యతాపత్రిక, ప్రశంసాపత్రము. 2) courses certificate, శిక్షణ పూర్తిచేసిన యోగ్యతా పత్రము.

**di-plo'macy,** **(డిప్లమసి)** *n.* the inter communication of governments through agents, రెండు రాజ్యములకు మధ్య రాయబారము, రాజదూత వ్యవహారము.

**dip'lo-mat'ic, dip'lo-mat'ical,** **★★(డిప్లమాటిక్, డిప్లమాటికల్)** *a.* relating to international negotiations or to the foreign ministers at a court, రాజదూత కార్య సం., పరరాజ్య విషయక మంత్రాంగ సం.

**di-plo'matist,** **(డిప్లమాటిస్ట్)** *n.* a foreign minister at court, రాజ్యములకు నడుమ రాయబారి లేక మంత్రి.

**'diplont** **(డిప్లాంట్)** *n* : an animal or plant which has double the number of chromosomes in a cell, ఒకే కణంలో రెండేసి క్రోమోజోమ్‌లు గల జంతువు లేక వృక్షము.

**di'plopia** **(డిప్లొపియ)** *n* : double vision, ఒకే వస్తువు రెండుగా కనపడే దృష్టి లోపము.

**dipsoma'nia,** **(డిప్సోమ్యానియా)** *n.*a habitual and uncontrollable craving for alcohol, త్రాగుడుకోసము పడు ఆతురత.

**dire,** **(డైర్)** *a.* terrible, భయంకరమైన.

**di-rect',★★★(డైరెక్ట్)** *a.* 1) straight, shortest, సరియైన, సూటియైన, తిన్నని. 2) immediate, not mediate, వేరొకదాని గుండా కాని. 3) straight forward, సరళమైన, నిష్కపటమైన. –*vt.* 4) guide, త్రోవచూపు, లేక చెప్పు. 5) instruct, అజ్ఞాపించు. 6) point, గురిపెట్టు. 7) superscribe, పై విలాసము వ్రాయు. 8) govern, manage, నడపు, జరిపించు. D. combination = ఋజు సంయోగము.

**di-rec'tion,** **★★★(డైరెక్షన్)** *n.* 1) the point to which anything is moving or is turned, దిక్కు, వైపు. 2) line, course, మార్గము, త్రోవ. 3) aim, గురి, 4) instruction, order, ఆజ్ఞ, ఉత్తరువు. 5) prescription, rule, మార్గము, పద్ధతి, విధము. 6) showing the way, దిక్కుచూపుట, మార్గము చూపుట. 7) address, పై విలాసము. 8) management, కార్యమును జరుపుట.

**di-rect'ly,** **★★★(డైరెక్ట్లీ)** *adv.* 1) straight, తిన్నగా, సరిగా. 2) without a medium, మధ్యస్థము లేకుండ. 3) immediately, తక్షణము, వెంటనే.

**di-rect'or,** **★★★(డైరెక్టర్)** *n.* manager, పై అధికారి, నడుపువాడు.

**di-rect'ory,** **(డైరెక్టరీ)** *n.* a book containing the names of people and organisation usually with telephone numbers, addresses and other information about them, ముఖ్య ప్రజలు ఉండెడు స్థలములు ఉద్యోగములు మొ. వానిని కనబరచెడు పుస్తకము.

**dire'ful,** **(డైర్‌ఫుల్)** *a.* dreadful, being extremely threatening or ominous, భయంకరమైన.

**dirge,** **(డర్జ్)** *n.* 1) a funeral hymn, చచ్చినవానిని గురించి దుఃఖమును తెలిపెడు పాట. 2) mournful music, మరణ సంగీతము. 3) a funeral service that sung, మరణ సమయమున పాడు పాట.

**dirk,** **(డర్క్)** *n.* dagger, బాకు, కటారి.

**dirt,** **★(డర్ట్)** *n.* filth, impurity, మురికి, మైల, మలినము.

**dirt'ily,** **(డర్టిలీ)** *adv.* in a filthy manner, in a dirty way.adj. dirty, మురికిగా, అశుభ్రముగా.

**dirt'iness,** **(డర్టినెస్)** *n.* filthy, unclean, impure, మురికి, మైలగా నున్న, మలినమైన. –*vt.* 2) soil, మురికిచేయు.

**dis'a-bil'ity,** **★★★(డిసబిలిటి)** *n.* 1) restricted capability to perform particular activities, weaknes, అశక్తి, అసామర్థ్యము. 2) legal disqualification, చట్ట ప్రకారము అయోగ్యత, అనర్హత.

**dis-able,** **(డిస్‌ఏబుల్)** *vt.* 1) to make somebody unable to perform the activities needed, weaken, disqualify, దుర్బలపరచు, అశక్తి కలుగజేయు. 2) deprive of right, హక్కును పోగొట్టు.

**disabled,** **★★(డిస్‌ఏబుల్డ్)** *p.a.* 1) unable to perform particular activities, దుర్బలుడైపోయిన, అశక్తుడైపోయిన. 2) unable to operate, చేయలేని.

**dis-able'ment,** **(డిస్‌ఏబుల్‌మెంట్)** *n.* inability incapability of doing some activites, దుర్బలత, అశక్తత.

**dis-a'buse',** **(డిస్‌అబ్యూస్)** *vt.* undeceive, to tell somebody or make somebody realise that an idea is not true, భ్రమ నివారణచేయు, పొరపాటును కనబరచు.

**dis'ad'van-tage,** ★★ (డిస్అడ్వాంటేజ్) *n.* 1) an unfavourable circumstance, weakness, అననుకూలము, సులువులేమి, లోపము. 2) loss, damage, చెరుపు, నష్టము.

**dis'ad'van'ta'geous,** (డిస్అడ్వాంటేజియస్) *a.* hindering success, inconvenient, అననుకూలమైన. injurious, not helpful or favourable, నష్టమైన, హానికరమైన.

**dis'af-fect',** (డిస్అఫెక్ట్) *vt.* to make somebody dissatisfied with somebody or something, ప్రేమను తగ్గించు.

*synonyms : n* : alienation, discord, resenment.
*antonyms : n* : amity, contentment, loalty.

**dis-af-fect'ed,** (డిస్అఫెక్టెడ్) *a.* alienated in feeling, ప్రేమచెడిన, కోపము వచ్చిన.

**dis-af-fection,** (డిస్అఫెక్షన్) *n.* dislike, hostility, కోపము, ప్రేమ తప్పుట.

**dis'a-gree',** ★★(డిస్అగ్రి) *vi.* 1) disapprove of, ,భేదించు. 2) differ, భిన్నాభిప్రాయము కలిగియుండు. 3) be unsuited (usu. foll. by *with*, sometimes by *to*), అనుకూలించకపోవు, వికటించు.

**dis'a-gree'able,** (డిస్అగ్రియబుల్) *a.* 1) causing feelings that are not enjoyable, సరిపడని, అనిష్టమైన. 2) unsuitable, unpleasant, అసహ్యమైన, అహితమైన.

**disa-gree'ableness,** (డిస్అగ్రియబుల్నెస్) *n.* unpleasantness, అసహ్యత.

**dis'a-gree'ably,** (డిస్అగ్రీబ్లీ) *adv.* unpleasantly, అసహ్యముగా.

**dis-a-greement,** ★★(డిస్అగ్రీమెంట్) *n.* 1) difference, variance, భేదము, వ్యత్యాసము. 2) misunderstnading, dissension, dispute, విరోధము, సరిపడని, జగడము.

**dis'al-low',** (డిస్అలౌ) *vt. & vi.* disapprove, నిషేధించు, కూడదను.

**diasn-nul',** (డిసనల్) *n.* 1) cancel, రద్దుపరచు. abolish. Disan-nul'ment, కొట్టివేయు. *n.* 2) cancellation, abolition, రద్దు పరచుట.

**disap-parel,** (డిసప్పిరల్) *vt.* disrobe, వస్త్రహీనముచేయు.

**disap-pear',** ★★★ (డిసప్పియర్) *vi.* vanish, కనబడకపోవు, అదృశ్యమగు, దాగు.

**dis'ap'pear'ance,** (డిసప్పియరెన్స్) *n.* vanishing, కనబడకపోవుట, అదృశ్యమగుట.

**dis'-appoint',** ★★ (డిస్అపాయింట్) *vt.* fail to fulfil expectations, ఆశాభంగము చేయు.

**dis'ap-pointed,** ★ (డిస్అపాయింటెడ్) *p.a.* ఆశాభంగమును పొందిన.

**dis'ap-pointment,** ★★ (డిస్అప్పాయింట్మెంట్) *n.* failure of expectation, ఆశాభంగము.

**dis-ap'pro-ba'tion, dis-ap'prov'al,** (డిస్అప్రొబేషన్, డిస్అప్రువల్) *n.* censure, objecting to, అనంగీకారము, సమ్మతింపకపోవుట, నింద, ఆక్షేపణ.

**dis'ap-prove',** ★(డిస్అప్రూవ్) *vt.* 1) not accept, dislike, సమ్మతింపక పోవు, అంగీకరించకపోవు. 2) condemn, object to, disallow, ఆక్షేపించు, బాగుకాదను.

**dis-arm',** (డిస్ఆమ్) *vt.* deprive of weapons, give up weapons, నిరాయుధునిగా జేయు, ఆయుధములను తీసివేయు.

**dis-arm'ament,** (డిస్ఆ(ర్)మమెంట్) *n.* 1) depriving of arms or weapons, నిరాయుధునిగా జేయుట, ఆయుధములను తీసికొనుట. 2) give up weapons, నిరాయుధుడు అగు.

**dis'ar-range',** (డిస్అరేంజ్) *vt.* derange, disorder, to disturb or spoil the order of arrangement of something, క్రమమును లేక ఏర్పాటును చెడగొట్టు, వరుస తప్పించు.

**disar-ray',** (డిస్యారే) *n.* 1) disorganised state, disorder, కలవరము, తాఱుమాఱు, వరుస తప్పిపోవుట. *vt.* 2) to make something confused and disorganised, వ్యూహము చెడగొట్టు, తాఱుమాఱుచేయు, వరుస తప్పించు.

**dis-as'ter,** ★★★ (డిజాస్టర్) *n.* calamity, misfortune, విపత్తు, ఆపద. [D. *dis.* neg + *astrum*, star.]

**dis-as'trous,** ★ (డిజాస్ట్రస్) *a.* 1) unfortunate, calamitous, ఆపత్కరమైన, దురదృష్టమైన. 2) completely successful, పూర్తి విఫలమైన.

**dis'a-vow',** (డిసవ్) *vt.* disclaim to deny any knowledge of or responsibility for something or any association with somebody or something, ఒప్పుకొనకపోవు, తనకు సంబంధము లేదను.

**dis'a-vow'al,** (డిసవ్అల్) *n.* 1) disown, ఒప్పుకొనకపోవుట. 2) disowning, denial, తనకు సంబంధము లేదనుట.

**dis-band',** (డిస్బా'న్డ్) *vt.* 1) to break up as a group or organisation, చెదరగొట్టు, విడదీసివేయు. 2) break up, disperse, (పటాలమును) ఎత్తివేయు. – *vi.* 3) to give up an office, చెదరిపోవు, సైనిక నౌకరి మానుకొనిపోవు.

**dis-be-lief,** (డిస్బిలీఫ్) *n.* distrust, unbelief, నమ్మమి, అపనమ్మిక.

**dis'-believe,** **(డిస్‌బిలీవ్)** *vt.* 1) distrust, refuse to believe, నమ్మకపోవు, అపనమ్మకపడు. 2) have no faith, విశ్వాసము లేకపోవు.

**dis'be-liev'er,** **(డిస్‌బిలీవర్)** *n.* unbeliever, (క్రైస్తవమతమును) నమ్మనివాడు, అవిశ్వాసి.

**dis-bur'den,** **(డిస్‌బర్డెన్)** *vt.* unload, disencumber, బరువుదించు, తీసివేయు.

**dis-burse',** **(డిస్‌బర్స్)** *vt.* pay out, expend, చెల్లించు, (సొమ్ము) ఇచ్చు.

**dis'burse'ment,** **(డిస్‌బర్స్‌మెంట్)** *n.* paying out, payment, చెల్లించుట, సొమ్ము ఇచ్చుట.

**disc,** ★★**(డిస్క్) = disk** 1) round flat object, గుండ్రని చదరమైన వస్తువు. 2) brake part, వాహన బ్రేకులో ఒక భాగము. 3) part between bones and spine,ఎముకలకు, వెన్నుకు మధ్యన ఉండు భాగము.

**dis-card',** **(డిస్కార్డ్)** *vt.* cast away, dismiss, reject, give up, త్రోసివేయు, విడిచిపెట్టు, నిరాకరించు.

**dis-cern',** **(డిజర్న్)** *vt. & vi.* perceive, see, discriminate, తెలిసికొను, కనుగొను, భేదమువలన తెలిసికొను.

**dis-cern'ible,** **(డిజార్నిబుల్)** *a.* perceptible, see or notice something unclear, తెలిసికొనదగిన, అగుపడునట్టి.

**dis-cern'ing,** **(డిజార్నింగ్)** *a.* sagacious, acute, shrewd, తెలివిగల, వివేకశాలియైన.

**dis-cern'ment,** **(డిజార్నమెంట్)** *n.* good taste and judgement, discrimination, judgment, తెలిసికొనుట, వివేకశాలియైన.

**discharge,** ★★**(డిశ్చార్జ్)** *vt.* 1) unload, బరువును తీసివేయు. 2) disburden, నిండియుండు దానిని లేకుండ జేయు, విసర్జించు. 3) dismiss, ఉద్యోగము మొ. వాని నుండి త్రోయు. 4) shoot, (బాణము గుండు మొ. వానిని) వేయు లేక విసరు. 5) fire off, (తుపాకి మొ. వానిని) అగాదుచేయు, లేక కాల్చు. 6) repay, return, (అప్పు మొ. వానిని) తీర్చు, లేక ఇచ్చివేయు. 7) perform, (పనులు మొ. వానిని) తీర్చు లేక నెరవేర్చు. 8) acquit, పూచీ, అప్పు మొ. వి తీసివేయు లేక విమోచనము చేయు. 9) release, (కైదు నుండి) విడుదల చేయు. —*n.* 10) removal of a burden, బరువు తీసివేయుట. 11) dismissal, విడిచిపెట్టుట. 12) release, కైదు నుండి విడుదల. 13) acquittal, నిర్దోషి అని విడిచిపెట్టుట. 14) setting free, పూచీ అప్పు మొ. వాని నుండి విమోచనము. 15) performance, నెరవేర్చుట. 16) repayment, చెల్లించుట,తీర్చుట. 17) firing off, అగాదు చేయుట లేక కాల్చు. 18) flowing out, కారుట. D. speak = విస్ఫులింగము. silent d. = నిశ్శబ్ద విసర్గము.

**dis-ci'ple,** **(డిసైపల్)** *n.* pupil, follower, learner, శిష్యుడు.

**dis-ci'plin-a-rian,** **(డిసిప్లినేరియన్)** *n.* 1) one who trains others, teacher, శిక్షకుడు, తర్ఫీదు చేయువాడు. 2) one who is particular about displine, క్రమశిక్షణ నేర్పువాడు.

**dis'cipline,** ★★★**(డిసిప్లిన్)** *n.* 1) training, education, శిక్ష, ఉపదేశము, తర్ఫీదు, నేర్పుట. 2) subjection to rule, habit of obedience, శిక్ష, కాయిదా, భయము. drill. —*vt.* 3) train, educate, నేర్పు, శిక్షలో బెట్టు, తర్ఫీదుచేయు, కవాతు నేర్పు. drill

**dis-claim',** **(డిస్‌క్లెయిమ్)** *vt.* disown, deny a connection with, తనది కాదను, తనకు హక్కు గాని సంబంధముగాని లేదను.

**dis'close',** ★★**(డిస్‌క్లోజ్)** *vt.* 1) make known, తెలియజేయు. 2) reveal, expose, బహిరంగముచేయు. 3) open, uncover, తెరచు,

**dis-clo'sure,** ★**(డిస్‌క్లోజర్)** *n.* the revealing of information that was kept secret, (రహస్యమును) బయలుపరచుట, బహిరంగము చేయుట, తెరచుట.

**dis-colour,** **(డిస్‌కలర్)** *vt.* 1) change the colour of, stain, సహజమైన రంగును మార్చు. make something to lose the colour, రంగును పోగొట్టు.

**disc'ol'our-a'tion,** **(డిస్‌కలరేషన్)** *n.* a change in the original or proper colour of something that gives it unpleasant and dirty appearance, changing in colour, రంగు చెడగొట్టుట, రంగు మారుట.

**dis-col'oured,** **(డిస్‌కలర్డ్)** *a.* having lost the original colour, రంగు మారిన.

**dis-com'fit,** **(డిస్‌కమ్‌ఫిట్)** *vt.* 1) defeat, ఓడించు, భంగపరచు. 2) confound, disconcert, కలవరపెట్టు. 3) to thwart plans of others, ఇతరుల ఆలోచనలను భంగపరచు.

**dis-com'fiture,** **(డిస్‌కమ్‌ఫిచర్)** *n.* defeat, failure, అపజయము, భంగము, ఓటమి.

**dis-com'fort,** **(డిస్‌కమ్‌ఫర్ట్)** *n.* 1) state of physical unease, అసౌఖ్యము, ఇబ్బంది. 2) sorrow, కష్టము. 3) embaressment, చిరాకు. 4) cause of lack of comfort, సౌఖ్యముగా లేకపోవుట.

**dis-com-pose',** **(డిస్‌కంపోజ్)** *vt.* 1) to make somebody to lose his or her composing ruffle, కలతపరచు, మనసు చెదరగొట్టు, క్రమము తప్పించు.

**dis'com-po'sure,** **(డిస్‌కంపోజర్)** *n.* 1) agitation, perturbation, కలత, తొందర, మనసు చెదరుట, వ్యాకులత్వము. 2) disorder, తారు మారు.

**dis-con-cert',** **(డిస్‌కన్‌సర్ట్)** *vi.* 1) frustrate, defeat, భంగపరచు, ఏర్పాటు లేక పన్నుగడను చెడగొట్టు. 2) confuse, సంభ్రమపరచు, తత్తర పరచు. —*n.* 3) disagreement, పొసగమి, ఏర్పాటులేమి.

**dis'con-nect',** **(డిస్‌కనెక్ట్)** *vt.* sever, separate, disjoin, వేరుచేయు, ప్రత్యేకముచేయు.

**dis'con-nec'tion,** **(డిస్‌కనెక్షన్)** *n.* break in telephone, power or gas connection line, separation, సంబంధమును వేరు చేయుట, వేరు.

**dis'con-solate,** **(డిస్‌కన్‌సొలేట్)** *a.* inconsolable, దుఃఖభరితుడైన.

**dis-con'so-la-tion,** **(డిస్‌కన్‌సొలేషన్)** *n.* grief, sorrow, not having happiness, విచారము, దుఃఖము, సంతోషము లేమి.

**dis'con-tent,** **(డిస్‌కంటెంట్)** *n.* 1) dissatisfaction తృప్తిలేమి.. *–a.* 2) dissatisfied, తృప్తిలేని. *–vt.* 3) dissatisfy, అతృప్తిచేయు.

**dis'con-tent'ed,** **(డిస్‌కంటెంటిడ్)** *a.* dissatisfied, feeling unhappy or dissatisfied with a situation, తృప్తిలేని, అతృప్తిగా నున్న.

**dis'con-tent'edly,** **(డిస్‌కంటెంటిడ్లీ)** *adv.* dissatisfaction, without any contentment, not satisfied, అసంతృప్తిగా.

**dis'con-tent'ment,** **(డిస్‌కంటెంట్‌మెంట్)** *n.* అతృప్తి, అనంతుష్టి, discontent, dissatisfaction; అసంతోషముతో, కోపముతో, అలుకతో, with dissatisfaction.

**dis'con-tent'edness,** **(డిస్‌కంటెంటిడ్‌నెస్)** *n.* discontent, dissatisfaction, అతృప్తి, అసంతుష్టి.

**dis'coun-tin'nuance, dis'con'tin'u-ation,** **(డిస్‌కంటిన్యుయన్స్, డిస్‌కంటిన్యుయేషన్)** *n.* 1) stopping, తెంపు, విరామము, నిలుపు చేయుట. 2) cessation, నిలిచిపోవుట, ఆగుట. 3) interruption, భంగము.

**dis'con-tin-ue,** **(డిస్‌కంటిన్యూ)** *vi.* 1) to stop, నిలిచిపోవు. ఆగిపోవు. *–vt.* 2) to make stop something, నిలుపు. 3) cease, stop, చాలించు, ఆపు.

**dis-conti-nuity,** **(డిస్‌కంటిన్యూటి)** *n.* interruption, విచ్ఛేదము, తెంపు.

**dis'con-tin'uous,** **(డిస్‌కంటిన్యూఅస్)** *a.* interrupted, proceeding intermittently, నడుమనడుమ తెంపులుగల.

**dis-cord',** **(డిస్‌కార్డ్)** *n.* 1) disagreement, difference, విరోధము, పొసగమి, గిట్టమి, అసమ్మతి. 2) dissonance, (సంగీతమునందు) శ్రుతి విరుద్ధము, అపశ్రుతి.

**dis-cordance, dis-cord'ancy,** **(డిస్‌కార్డెన్స్, డిస్‌కార్డెన్సీ)** *n.* 1) inconsistency, disagreement, విరోధము, భేదము.

**dis-cord'ant,** **(డిస్‌కార్డెన్ట్)** *a.* 1) disagreeing, dissonant, సరిపడని, పొసగని, పరస్పర విరుద్ధమైన. 2) sounding, unpleasant, discordantly, చెవులకు ఇంపుగా లేని. *adv.* 3) in a harsh way, కర్ణ కఠోరమైన. 4) disagreeingly, అంగీకరించకుండా.

**dis'count',** ★★**(డిస్‌కౌంట్)** *n.* 1) a deduction, a reduction in price, త్రోపుడు, వట్టము, తక్కువ చేయబడిన సొమ్ము. *–vt.* 2) deduct, to reduce the price of something, give at a lower price, వట్టము త్రోసియిచ్చు, తక్కువచేసి యిచ్చు.

**dis'coun'tenance,** **(డిస్‌కాంటెనన్స్)** *vt.* 1) discourage, నిరాకరించు, ఉపేక్షించు. 2) to make somebody embarrassed, చిరాకెత్తించు. *–n.* 3) unfriendly regard, నిరాకరణము, ఉపేక్ష.

**dis'cour'age,** ★**(డిస్‌కరిజ్)** *vt.* 1) dispirit, అధైర్యపరచు, ఉత్సాహభంగము చేయు. 2) check, అణచివేయు.

**dis-cour'agement,** **(డిస్‌కరిజ్‌మెంట్)** *n.* 1) loss or weakening of courage, అధైర్యము, ఉత్సాహ భంగము. 2) obstruction, deterring cause , అడ్డము, ప్రతికూలము. 3) to make less optimistic, ఆశాభంగము కలిగించు.

**dis'course,** ★**(డిస్‌కోర్స్)** *n.* 1) talk, సంభాషణ. 2) serious conversation, ప్రసంగము. 3) serious speech or piece of writing, treatise, గ్రంథము. *–vt.* 4) to talk seriously on a particular subject, సంభాషించు, ప్రసంగించు.

**dis'cour'teous,** **(డిస్‌కోర్టియస్)** *a.* 1) uncivil, impolite, rude, అమర్యాదయైన. 2) lacking in politeness or good manners, సభ్యతలేని.

**dis-cour'tesy,** **(డిస్‌కర్టసీ)** *n.* impoliteness, that is bad mannered or impolite behaviour or an action, అమర్యాద, మోటుతనము.

**dis-cov'er,** ★★★**(డిస్‌కవర్)** *vt.* 1) be find, to find or learn, కనిపెట్టు, కనుగొను. 2) find out about, తెలిసికొను, ఆవిష్కరణ చేయు. 3) show, reveal, చూపు, కనబరచు.

**dis-cov'erer,** **(డిస్‌కవరర్)** *n.* one who is the first to find out something new or to find a new place or thing, క్రొత్తగా కనిపెట్టినవాడు.

**dis-cov'ery,** ★★★**(డిస్‌కవరి)** *n.* 1) finding out for the first time, కనుగొనుట, ఆవిష్కారము, కనిపెట్టుట. 2) showing, బయలుపరచుట.

**dis-cred'it,** **(డిస్‌క్రెడిట్)** *n.* 1) loss or reputation, అపకీర్తి. 2) disrepute, dishonour, పరువు తక్కువ, అప్రతిష్ఠ. 3) unreliability,నమ్మరాని స్థితి. 4) disbelief, అపనమ్మిక. *–vt.* 5) disbelieve, అపనమ్మకపడు. 6) to harm or impair others's reputation, ఇతరుల మంచిపేరును చెడగొట్టు.

**dis'cred'itable,** **(డిస్‌క్రెడిటబుల్)** *n.* bringing shame or dishonour to somebody's good name or reputation, disreputable, disgraceful, పరువు తక్కువైన, అపకీర్తికరమైన, సిగ్గుతేదగిన.

**dis'creet',** ⋆**(డిస్క్రీట్)** *a.* 1) circumspectly subtle, వివేకముగల, తెలివిగల. 2) careful and modest, జాగ్రత్తగల. 3) prudent, sagacious,విచక్షణగల. 4) careful to avoid offending people, ఎదిరించువారిని జాగ్రత్తగా దూరముగా ఉంచు.

***synonyms :*** circumspect, guarded, tactful.

***antonyms :*** careless, indiscreet, tactless.

**dis-crep'ance,dis-crep'ancy, (డిస్క్రిపాన్స్, డిస్క్రిపాన్సి)** *n.* a distinct difference between two things, inconsistency, భేదము, అసందర్భము.

**dis-cre'tion,** ⋆⋆**(డిస్క్రెషన్)** *n.* 1) the good judgement needed to avoid embarrassing or upsetting others, తెలివి, వివేకము, పదిలము. 2) prudence, wisdom, జాగ్రత్త. 3) freedom of choice, ఒకనికి తోచిన ప్రకారము జరిగించుటకు స్వేచ్ఛ. 4) the ability to keep sensitive information secret, రహస్యములను కాపాడు సామర్థ్యము.

**dis'cre'tional, dis-cre'tionary, (డిస్క్రెషనల్, డిస్క్రెషనరీ)** *a.* 1) left to discretion, free, unrestrained, తన అభిప్రాయము ప్రకారము జరిగించుటకు అధికారముతో గూడిన. 2) able to use as desired without any stipulations, కోరినట్లుగా ఉపయోగించు కొనగలుగు.

**dis-crim'inate,** ⋆**(డిస్క్రిమినేట్)** *vt.&vi.* 1) to treat one person or group unfairly, వేరుచేయు, భేదము చూపు. 2) to recognize or identify difference, separate, distinguish, able to be used as desired without any stipulations, వివేచించు.

***synonyms :*** assess, evaluate, separate.

***antonyms :*** confound, confuse, indiscriminate.

**dis-crim'ina'tion,** ⋆⋆**(డిస్క్రిమినేషన్)** *n.* 1) recognizing distinctions and valuing quality, వివేకము. 2) discernment, తెలివి. 3) distinguishing, వేరుపరచుట. 4) the ability to notice subtle differences, సూక్ష్మ భేదములను కనిపెట్టు సునిశితబుద్ధి.

**dis-criminative, (డిస్క్రిమినేటివ్)** *a.* distinctive, recognizing distinction, వివేచనగల, భేదమును తెలుపునట్టి.

**dis-cur'sion, (డిస్కర్షన్)** *n.* విస్తరించి చెప్పుట.

**dis'cus, (డిస్కస్)** *n.* a waited disk thrown in competition by an athlete who spins without stretched arms to launch it from the flat of his/her hand, చక్రము.

**dis'cuss,** ⋆⋆⋆**(డిస్కస్)** *vt.* 1) argue, తర్కించు, వాదించు, చర్చించు. 2) investigate, examine, విచారించు పరీక్షించు.

> **Note :** *Discuss, argue* and *debate* mean to talk over a thing with others.
> *Discuss* suggests considering of all sides of a question.
> *Argue* suggests taking one side and give reasons for it.
> *Debate* suggests a public argument on clearly drawn up sides i.e., for and against.

**discus'sion,** ⋆⋆⋆ **(డిస్కషన్)** *n.* 1) talk or a talk between two or more people about a subject, disputation, వాదము, తర్కము. 2) investigation, examination, విమర్శ, చర్య. 3) a detailed examination of a topic in writing or speech, వ్రాతపూర్వక లేక మౌఖిక పరీక్ష.

**dis-dain, (డిస్డెయిన్)** *vt.* 1) to regard somebody or something as not worthy of respect, despise, తిరస్కరించు, అలక్ష్యముచేయు. –*n.* 2) extreme, contempt, scorn, తిరస్కారము, అలక్ష్యము. [L.*dis.* priv. +*difnus,* worthy.]

***synonyms :*** arrogance, dislike, scorn.

***antonyms :*** admiration, respect.

**dis-dain'ful, (డిస్డెయిన్ఫుల్)** *a.* showing or feeling contempt or disrespect for something or somebody, scornful, haughty, contemptuous, తిరస్కరించెడు, తక్కువగా చూచెడు, గర్వముగల.

**dis-ease',** ⋆⋆⋆ **(డిస్యీజ్)** *n.* 1) illness, sickness, రోగము, వ్యాధి. –*vt.* రోగము కలగజేయు. [L.*dis,* priv + ease.] 2) a serious problem in society, సమాజములో ఒక తీవ్రసమస్య.

**dis-eased', (డిస్యీజ్డ్)** *a.* 1) having disease, sick, రోగియైన, రోగగ్రస్తుడైన. 2) caused by disease, రోగమువల్లనైన.

**dis-edge', (డిసెఎడ్జ్)** *vt.* to make the sharpness of a blade blunt, పదునుపోగొట్టు.

**dis'em'bark', (డిసెమ్బార్క్)** *vt.* 1) to get off a passenger vehicle especially a ship, air craft or train, ఓడ నుండి దించు. దిగుమతి చేయు, –*vi.* 2) go ashore, land, ఓడలో నుండి దిగు.

**dis-em-bar-ka'tion, (డిస్ఎంబార్కేషన్)** *n.* getting off from a ship or any other vehicle, దిగుమతి, ఓడలో నుండి దిగుట.

**disem–bar'rass,** (డిస్ఎంబ్రరాస్) *vt.* disem–bar'rassment, చిక్కులోనుండి వదలించు. *n.* చిక్కులో నుండి తప్పుట.

**dis-embod'ied,** (డిస్ఎంబడీడ్) *a.* incorporeal, coming from somebody who cannot be seen often regarded as fightening, శరీరము విడిచిన, అశరీరమైన,

**disem-bogue',** (డిసెమ్‌బాగ్) *vi.* & *vt.* సముద్రములోనికి పోయి చేరు.

**disem-bowel',** (డిసెమ్‌బౌఅల్) *vt.* కడుపుచీల్చి పేగులు బయటికి తీయు.

**disem-broil',** (డిసెమ్‌బ్రాయిల్) *vt.* చిక్కులో నుండి తప్పించు.

**disem-ploy',** (డిస్ఎంప్లాయ్) *vt.* Disem–ploy'ment, పనిలో నుండి త్రోయు. *n.* పనిలో నుండి తప్పింపబడుట.

**diseam-pow'er,** (డిస్ఎంపవర్) *vt.* అధికారమునుండి తప్పించు.

**dis'en-chant,** (డిస్ఎన్చాంట్) *vt.* 1) to free from magic spell, disillusionize, ప్రతి మంత్రముచేత నివారణము చేయు. 2) to make somebody to stop believing that something or some-body is worth while, నమ్మకమును పోగొట్టు.

**disen-chant'ment,** (డిస్ఎన్చాట్‌మెంట్) *n.* to make free from enchantment, ఒక మంత్రబలమును ప్రతి మంత్రము వలన పోగొట్టుట. 2) the loss of happi-ness or satisfaction with enthusiasm about something or somebody, అసంతృప్తి కలుగుట, నమ్మకము పోవుట.

**dis'en'cumber,** (డిస్ఎన్కంబర్) *vt.* disburden, to relieve somebody or something of a burden or problem, బరువు తప్పించు, సులువుచేయు.

**dis-en-cum'brance,** (డిస్ఎన్కంబ్రాన్స్) *n.* relief of burden, బరువు తీరుట.

**disen'gage',** (డిస్ఎన్గేజ్) *vt.* 1) stop fighting in war, release, set free, విడదీయు, విడిపించు, వదలించు, తప్పించు. –*vi.* 2) become detached or disconnected, వేరగు, విడిపోవు.

**dis'en'gaged',** (డిస్ఎన్గేజ్డ్) *a.* 1) something that is, set free, విడువబడిన. 2) not engaged, ఊరక ఉన్న, పనిలేక ఉన్న.

**dis'en-gage'ment,** (డిస్ఎన్గేజ్‌మెంట్) *n.* 1) releas-ing from something, setting free, వదలించుట. 2) becoming free, వదలి పోవుట. 3) leisure, తీరుబడి. 4) the withdrawal of army or troops from a war, సైన్యమును ఉపసంహరించుట.

**dis'en-slave',** (డిస్ఎన్స్లేవ్) *vt.* to release or set free somebody from slavery, బానిసత్వము నుండి తప్పించు.

**dis'en-tan'gle,** (డిస్ఎన్ట్యాంగిల్) *vt.* 1) extricate, set free, విడిపించు, వదలించు, చిక్కులోనుండి తప్పించు. 2) to untangle and set free things that are muddled, tied or knotted together, ముడి విప్పదీసి వదలించు.

**dis'en-tan'glement,** (డిస్ఎన్ట్యాంగిల్‌మెంట్) *n.* the act of untangling the things which are knotted, చిక్కు దీయుట, విడిపించుట.

**dis'en-thrall',** (డిస్ఎన్థ్రాల్) *vt.* disenslave, to set somebody free from a situation of harsh control or a condition resembling servi-tude, బానిసత్వమునుండి తప్పించు.

**dis'en-title,** (డిస్ఎన్టైటిల్) *vt.* deprive of claim, to take away somebody's title or somebody's right to something, హక్కు లేకుండ జేయు.

**disen-tomb,** (డిస్ఎన్టూంబ్) = untomb, to take a body out of a tomb or from a place like a tomb, సమాధి నుంచి శవమును బయటకు తీయు.

**dis'es-teem',** (డిస్ఎస్టీమ్) *n.* 1) lack of esteem or respect, అలక్ష్యము,అగౌరవము. –*vt.* 2) disregard, to have a low opinion of somebody or something, అగౌరముతో పెంచు.

**dis-fa'vor,dis-fa'vour,** (డిస్ఫేవర్) *n.* 1) condi-tion of disapproval, want of favour or favourable regard, discountenance, అనుగ్రహము లేమి, ప్రతికూలత. 2) disobliging act., అపకారము. –*vt.* 3) discountenance or like or approve of. అనుగ్రహము చూపుటమాను, కోపించు.

**dis-fig'u-ra'tion,** (డిస్ఫిగరేషన్) *n.* deformation, not like or approve of, రూపుగ చెడ్డగొట్టుట, కురూపముగా చేయుట.

**dis-figure,** (డిస్ఫిగర్) *vt.* deform, to mar the appearance of somebody or something, వికారముగా చేయు, కురూపము చేయు.

**dis-fig'ured,** (డిస్ఫిగర్డ్) *a.* deformed, spoilt appearance of somebody or something, కురూపముగా జేయబడిన.

**dis-fig'urement,** (డిస్ఫిగర్‌మెంట్) *n.* 1) deforma-tion, కురూపము చేయుట. 2) being disfigured, కురూపమగుట. 3) something that worsens somebody's appearance, కురూపము చేసినట్టిది. 4) act, process or state of disfiguring, కురూపము చేయు పని.

**dis-fran'chise,** (డిస్ఫ్రాన్చైజ్) *vt.* 1) deprive of a franchise, నగరవాసులకు గల అధికారము మొ. వాని నుండి తప్పించు. 2) to deprive a person or organisation the privileges, immunity, le-gal rights especially the right to vote, ఒక సంస్థ లేక వ్యక్తికి గల సౌకర్యములు, చట్టబద్ధ హక్కులు ముఖ్యముగా ఓటు హక్కులేకుండా చేయు.

**dis-fran'chisement,** **(డిస్‌ఫ్రాన్‌చైజ్‌మెంట్)** *n.* fr. of disfranchise, deprivation of person or organisation certain privileges especially right to vote, కొన్ని సౌకర్యములు ముఖ్యముగా ఓటు హక్కు లేకుండా చేయుట.

**dis-fur-nish,** **(డిస్‌ఫర్నిష్)** *vt.* to take away certain things of somebody, లేకుండజేయు, విహీనపరచు.

**disgorge',** **(డిస్‌గార్జ్)** *vi. & vt.* 1) regurfitate, vomit, కక్కు, వెళ్లగక్కు. 2) make restitution of, అపహరించినదానిని ఇచ్చివేయు. 3) act or process of letting people out, మనుష్యులను బయటకు పంపివేయు.

**dis-grace',** **(డిస్‌గ్రేస్)** *n.* 1) dishonour, shame, అవమానము, అపకీర్తి, సిగ్గు, తలవంపు. 2) cause of shame or disrespect, blemish, సిగ్గుతెచ్చెడు సంగతి. *–vt.* 3) dishonour, అవమానించు, అమర్యాద చేయు. 4) cause feelings of shame to somebody, సిగ్గుపరచు. 5) bring reproach or shame upon, అపకీర్తి తెచ్చు,

**dis-grace'ful,** **(డిస్‌గ్రేస్‌ఫుల్)** *a.* shameful, dishonourable, అవమానకరమైన, అపకీర్తికరమైన, సిగ్గు కలుగజేసెడు.

**dis-grace'fully,** **(డిస్‌గ్రేస్‌ఫులీ)** *adv.* shamefully, disrespectfully, అవమానకరముగా, సిగ్గుపడునట్లుగా.

**disgruntle,** **(డిస్‌గ్రంటిల్)** *vt.* to make somebody feel dissatisfied or irritated, గర్వభంగము చేయు.

**dis-guise',** **★(డిస్‌గయిజ్)** *vt.* 1) change somebody's appearance for concealment. change the appearance of, mask, మారువేషము వేయు. 2) hide, మరుగుజేయు. *–n.* 3) false dress మారు వేషము. 4) mask, (ముఖమునకు) ముసుగు. 5) false appearance, concealment, hide something to prevent others knowing, మారు రూపము, ప్రచ్ఛన్నత.

**dis-guis'edly,** **(డిస్‌గయిజెడ్లీ)** *adv.* in disguise, in a changed appearance to prevent recognition, మారురూపముతో, ప్రచ్ఛన్నముగా.

**dis-gust',** **(డిస్‌గస్ట్)** *n.* 1) dislike, అసహ్యము, చీదర, విసుగు. *–vt.* 2) a strong disapproval or revulsion, cause of dislike in, విసుగు చెందునట్లు చేయు, అసహ్యము కలుగజేయు. [L. *dis.* priv + *gustus.* taste.]

**dis'gust'ful, dis'gust'ing,** **★(డిస్‌గస్ట్‌ఫుల్, డిస్‌గస్టింగ్)** *a.* repulsive, creating impatient irritation, అసహ్యమైన, చీదర లేక అసహ్యమును పుట్టించెడు.

**dis-gust'ingly,** **(డిస్‌గస్టింగ్‌లీ)** *adv.* repulsively in a disgusting manner, అసహ్యముగా, చీదరగా.

**dish,** **★★(డిష్)** *n.* 1) plate, పళ్ళెము, తట్ట, తబుకు. 2) bowl, చట్టి. 2) the food served in a plate, పళ్ళెములో వడ్డించబడిన భోజన పదార్థము. 3) food prepared to recipe or stipe, తినటానికి లేక ప్రదర్శనకు తయారు చేసి ఉంచిన ఖాద్య పదార్థము. 4) a shallow open container like that one used in laboratories or hospitals, ఖాళీగా ఉండే పాత్ర. 5) a dish shaped aerial transmitting or receiving radio or television signals, రేడియో/టెలివిజన్, ఏరియలు. 6) a shallow depression, ఖాళీ డొల్లగా ఉన్న భాగం, సొట్ట, నొక్కు. 7) a good looking person, అందంగా కనిపించే వ్యక్తి. 8) dishes, తినివదలిన, అంట్లు, బోకులు. 9) the plates, eating utensils and pans that are dirtied during the cooking and eating, ఇంటిలో కడగవలసిన పాత్రలు. *–vt.* 10) depress in the middle, hollow out, నడుమును పల్లముపడునట్లు చేయు.

**disha-bille',** **(డిషబిలి)** *n.* a dress or costume worn on carelessly and loosely, వదులుగాను, అశ్రద్ధగాను వేసికొనిన ఉడుపు.

**dish'cloth,** **(డిష్‌క్లాత్)** *n.* hand cloth like a thick and rough cloth used for cleaning purpose, పాత్రలు తుడుచు గుడ్డ.

**dis-heart'en,** **(డిస్‌హార్టెన్)** *vt.* discourage to make somebody lose hope and enthusiasm, అధైర్యపరచు, ధైర్యము పోగొట్టు.

**di-shevel',** **(డిషెవెల్)** *vt.* to disorder somebody's hair or clothes, (కొప్పు) విరియబోసికొను.

**di-shev'elled,** **(డిషెవ్‌ల్డ్)** *a.* 1) disarranged, చింపిరిగానున్న. 2) having the hair in loose disorder or disarranged, కొప్పు విరియబోసికొనియున్న.

**dis-hon'est,** **(డిస్‌ఆనెస్ట్)** *a.* 1) immoral, నీతిలేని. 2) unworthy, అయోగ్యుడైన. 3) illogical, అక్రమమైన. 4) untruthful, అసత్యమైన. 5) deceitful, వంచనయైన.

**dis-hon'estly,** **(డిస్‌ఆనెస్ట్‌లీ)** *adv.* deceitfully, in a lying or deceitful way, అసత్యముగా, అక్రమముగా, మోసముగా.

**dis-hon'esty',** **(డిస్‌ఆనెస్టీ)** *a.* 1) deceitful behaviour, మోసము, వంచన. 2) deceit, cheating, అసత్యము, దగా.

**dis-hon'or, -our,** **(డిస్‌ఆనర్)** *n.* 1) loss of other people's respect, అవమానము, అమర్యాద. 2) disgrace, shame, అపకీర్తి. *–vt.* 3) to bring shame on other people's respect, అవమానపఱచు. 4) disgrace, insult, అమర్యాదచేయు. 5) refuse to pay, failure to pay cheque, (హుండీని) చెక్కును చెల్లించక త్రిప్పివేయు.

**dis-hon'ourable,** **(డిస్ఆనరబుల్)** *n.* 1) shameful and to somebody's discredit, అమర్యాదయైన, అవమానకరమైన. 2) disgraceful, shameful, base, mean, అగౌరవమైన, మానహీనమైన.

**dis-hon'ourably,** **(డిస్ఆనరబ్లి)** *adv.* 1) disgracefully, అవమానకరముగా. 2) without morals or integrity, గౌరవహీనముగా, అనైతికముగా.

**dis-horn',** **(డిస్హార్న్)** *vt.* to take out horns of an animal, కొమ్ములుతీసివేయు.

**disil-lu'sionize,** **(డిస్ఇల్యూజనైజ్)** *vt.* 1) destroy illusion, disenchant, భ్రమపోగొట్టు. 2) to destroy or undermine an illusion or mistaken belief that is held by somebody, ఆదర్శము, భ్రమ, తప్పుడు అభిప్రాయములను పోగొట్టు.

**dis-in'cli-na'tion,** **(డిస్ఇన్క్లినేషన్)** *n.* unwillingness, dislike, reluctance to do something, అనిష్టము. దేనినైనను చేయుటకు నిరాకరణము.

**dis'in-cline',** **(డిస్ఇన్క్లైన్)** *vt.* 1) make unwilling, ఇష్టము లేకుండజేయు. 2) to make somebody reluctant or unwilling to do something, ఒక పని చేయుటకు నిరాకరించునట్లు చేయు.

**dis-in-clined,** **(డిస్ఇన్క్లైన్డ్)** *p.a.* 1) unwilling, ఇష్టములేని. 2) reluctant, అంగీకారము లేని.

**dis'in-cor'porate,** **(డిస్ఇన్కార్పొరేట్)** *vt.* to deviate or to break off a society functioning, విడదీయు, సంఘమును రద్దుచేయు.

**dis-in-fect',** **(డిస్ఇన్ఫెక్ట్)** *vt.* purify, to clean something so as to destroy disease carrying micro organisms and prevent infection, దుర్వాయువులను పోగొట్టు, శుభ్రపరచు.

**dis-in-fect'ant,** **(డిస్ఇన్ఫెక్ట్యాన్ట్)** *a.* 1) purifying, దుర్వాయువులను పోగొట్టెడు.–*n.* 2) purifier, a disinfecting agent, అంటురోగమునకు కారణములైన దుర్వాయువులు మొ. వానిని పోగొట్టు మందు. 3) a chemical that destroys or inhibits the growth of micro organism that cause disease, క్రిములను చంపి రోగక్రిములను నిరోధించు రసాయనము.

**dis'in-fec-tion,** **(డిస్ఇన్ఫెక్షన్)** *n.* purification, cleaning of a surface by spraying a chemical, చెడువాయువులను పోగొట్టుట.

**dis'in-gen'uous,** **(డిస్ఇన్జెన్యుఅస్)** *a.* 1) not frank or open, uncandid, కపటమైన, కుటిల బుద్ధిగల. 2) giving a false impression of sincerity or simplicity, కపట శ్రద్ధను, నిరాడంబరతను చూపు. 3) with holding or not taking account of known information, సమాచారమును రహస్యముగా ఉంచు.

**dis'in-her-it,** **(డిస్ఇన్హెరిట్)** *vt.* 1) cut off from hereditary right, వారసత్వము నుండి తప్పించు. 2) to deprive somebody of a natural or established right or privilege, హక్కు నుండి తప్పించు.

**dis'in-tegrate,** **(డిస్ఇంటిగ్రేట్)** *vt.* 1) break up into constituent parts, decompose, భాగములు విడదీయు, శిథిలముచేయు. 2) to split the nuclei of atoms or cause the nuclei of atoms to split, అణువులను విచ్ఛేదించు. –*vi.* 3) decompose; శిథిలమైపోవు 4) loose wholeness, crumble, పొడిగా రాలిపోవు,

**dis-in'tegra'tion,** **(డిస్ఇంటిగ్రేషన్)** *n.* 1) irreversible breaking into components or fragments, భాగములైపోవుట. 2) decomposition, శిథిలము. 3) crumbling away, పొడిగా రాలిపోవుట. 4) loss of unity, cohesion or integrity, ఐక్యత, ఒకటిగా ఉండుటను పోగొట్టు కొను.

**dis-in-ter',** **(డిస్ఇన్టర్)** *vt.* 1) dig up, unbury,(పాతినదానిని) త్రవ్వియెత్తు. 2) to dig up or remove a dead body from a grave or tomb, పాతిపెట్టిన శవమును బయటకు తీయు. 3) to expose something hidden, దాచినదానిని బహిరంగము చేయు.

**disinterested,** **(డిస్ఇన్టరెస్టిడ్)** *a.* 1) unselfish, స్వప్రయోజనార్థము కాని, ఉపకారముగా చేసిన. 2) impartial, నిష్పక్షపాతమైన. 3) indifferent, not interested or no longer interested, ఆసక్తిలేని.

**dis-in-terestedly,** **(డిస్ఇన్టరెస్టిడ్లీ)** *adv.* 1) impartially, selflessly, స్వప్రయోజనమును చూడక పరోపకారముగా. 2) in a way of not having any interest, ఆసక్తిలేకుండా, అనాసక్తితో.

**dis'interestedness,** **(డిస్ఇన్టరెస్టిడ్నెస్)** *n.* selflessness, impartiality, no longer having interest, స్వప్రయోజనాపేక్ష లేమి, పరోపకారము.

**disin-ter-ment,** **(డిస్ఇంటర్మెంట్)** *n.* exhumation, removing - dead body which was burried in a grave, పాతినదానిని త్రవ్వి యెత్తుట.

**disin-thrall',** **(డిస్ఇన్థ్రాల్)** *vt.* to disenthral, to set somebody free from slavery, విమోచనముచేయు, సేవకా వృత్తి నుండి విడిపించు.

**disin-thrall'ment,** **(డిస్ఇన్థ్రాల్మెంట్)** *n.* setting free of somebody from slavery, బానిసతనము నుండి విమోచనము.

**dis-join',** **(డిస్జాయిన్)** *vt.* 1) to disconnect parts, joints or ideas or become separated, separate, విడదీయు, ప్రత్యేక పరచు, వేరు చేయు.–*vi.* 2) part, విడిపోవు, వేరగు.

**dis-joint',** **(డిస్జాయింట్)** *vt.* 1) to separate something at the joints, కీలు తప్పించు, కీలు తప్పిపోవు. –*a.* 2) be separated by disjoining, dislocated, వేరుచేయబడిన.

**dis'joint'ed,** **(డిస్‌జాయింటిడ్)** *a.* disconnected, having joints separated, separate, కీలు తప్పిన, బెణికిన, వేరు వేరు, విడి.

**dis-joint'ly,** **(డిస్‌జాయింట్లీ)** *adv.* in a way in which things are separate, వేర్వేరుగా.

**dis-junct,** **(డిస్‌జన్క్ట్)** *a.* separate, things which have lost joints, విడిన, వేరైన.

**dis-junc'tion,** **(డిస్‌జంక్షన్)** *n.* the process of dividing, వేరగుట.

**dis-junc'tive,** **(డిస్‌జంక్టివ్)** *a.* 1) disjoining, వేరుచేసెడు. 2) serving to divide or having the effect of dividing, విడిపోగల లేక విడిపోవు హక్కుగల.

**disk,** ★★**(డిస్క్)** *n.* 1) flat circular plate, గుండ్రనిబిళ్ళ లేక చక్రము. 2) the apparent figure of a heavenly body, బింబము, మండలము. 3) a device consisting of one or more magnetically or optically etched thin plates used in a computer to store information, కంప్యూటర్‌లోని సమాచారమును నిక్షిప్త పరచు గుండ్రని బిళ్ళవంటి సాధనము.

**dislike',** ★★**(డిస్‌లైక్)** *n.* 1) to consider something or somebody disagreeable or unpleasant, అసమ్మతి, అనిష్టము. 2) aversion, repugnance, అసహ్యము. –*vt.* 3) hate, disrelish, అసహ్యపడు, అనిష్టపడు. 4) personally disagreeable, వ్యక్తిగతముగా అనిష్టము కలిగించు.

**dis-locate,** **(డిస్‌లోకేట్)** *vt.* 1) disjoint, displacement of a body part, కీలుతప్పించు, బెణకించు. 2) to put or force something out of its usual place, స్థానభ్రంశము చెందించు.

**dis-lo-cation,** **(డిస్‌లొకేషన్)** *n.* 1) displacement of the bones of a joint, బెణుకుట, కీలుతప్పుట, కీలు తొలుగుట 2) the displacement of something from its usual fitting, స్థానభ్రంశము చెందినది.

**dis-lodge',** **(డిస్‌లాడ్జ్)** *vt.* remove to force somebody or something from a previously fixed or secure position, స్థలమునుండి లేవగొట్టు, వెళ్ళగొట్టు.

**dis-lodgement,** **(డిస్‌లాడ్జ్‌మెంట్)** *n.* the process or act of forcing somebody or something from a previously secure position, ఒక స్థలము నుండి లేవగొట్టుట, వెళ్ళ గొట్టుట.

**dis'loy'l,** **(డిస్‌లాయల్)** *a.* not true or faithful to a sovereign or superior, showing lack of faith in or loyalty to somebody or something, రాజభక్తిలేని, స్వామిద్రోహియైన.

**dis-loy'ally,** **(డిస్‌లాయలీ)** *adv.* faithlessly, having lack of faithfulness, స్వామి ద్రోహము, భక్తి లేక.

**dis-loy'alty,** **(డిస్‌లాయల్టీ)** *n.* faithlessness, where allegiance is due, a lack of loyalty to a person, vow organisation or state, రాజద్రోహము, స్వామి ద్రోహము.

> **Note :** *Disloyalty*, *treachery* and *treason* give the meaning of faithlessness.
> *Disloyalty* suggests lack of faith generally to those to whom we should be loyal.
> *Treachery* suggests an act of betraying a person.
> *Treason* suggests treachery against one's own country.

**dis'mal,** **(డిస్మల్)** *a.* 1) frightful, sad, cheerless, dreary, భయంకరమైన, దుఃఖకరమైన. 2) dark, gloomy, చీకటియైన. 3) depressing, hopless, నిరాశపరచు. 4) of poor quality, నాణ్యత తక్కువైన.

**dis'mally,** **(డిస్మలీ)** *adv.* frightfully, depressingly, in poor quality, భయంకరముగా, దుఃఖకరముగా.

**dis-mantle,** **(డిస్‌మాంటిల్)** *vt.* 1) strip of dress, వస్త్రహీనము జేయు. 2) strip of furniture, ఏమియు లేకుండజేయు, సామగ్రి తీసివేయు. 3) break down, demolish, పాడుచేయు, ధ్వంసముచేయు. 4) to take something apart in a way that causes it to stop working, తీసివేయు.

**dis-man-tled,** **(డిస్‌మాంటిల్డ్)** *a.* 1) stripped off, వస్త్రహీనము చేయబడిన. 2) ruined, strip of all belongings, ఏమియులేకుండ చేయబడిన, ధ్వంసము చేయబడిన.

**dis-mask',** **(డిస్‌మాస్క్)** *vt.* to remove the hidden appearance, to remove the cover, వేషము తీసివేయు, మూతతీయు, ముసుగు తీయు.

**dis-mast',** **(డిస్‌మాస్ట్)** *vt.* to break off or remove the mast or masts of a boat or ship, ఓడను స్తంభము లేకుండ జేయు.

**dis-may',** **(డిస్‌మే)** *vt.* 1) to cause somebody to feel discouraged or disappointed, terrify, discourage, భయము కలుగజేయు, దిగులు పరచు. –*n.* 2) fear, terror, loss of courage, feeling of discouragement, భయము, దిగులు.

**dis-mem'ber,** **(డిస్‌మెంబర్)** *vt.* break up, to remove or cut off a limb or other part of a person or animal, to cut or tear something into pieces, అవయవములను లేక భాగములను విడదీయు.

**dis-mem'berment,** **(డిస్‌మెంబర్‌మెంట్)** *n.* separation into parts, breaking up into parts, విడదీయుట, విడిపోవుట.

**dis-miss',** **(డిస్‌మిస్)** *vt.* 1) to give formal permission to leave, సెలవిచ్చు. 2) send away, ఉద్యోగము మొ. వాని నుండి త్రోసివేయు. 3) remove from service & c, బర్తరఫ్‌చేయు. 4) reject without further hearing in court of law,

(వ్యాజ్యమును) కొట్టివేయు. 5) to end the innings of a batsman or a team, క్రికెట్‌లో ఆటగాడిని లేక జట్టును ఆటనుండి పంపు.

***synonyms :*** banish, dispel, set aside.
***antonyms :*** admit, appoint.

**dis-miss'al,** ★★**(డిస్‌మిసల్)** *n.* 1) ending of somebody's employment, పంపివేయుట, బర్తరఫు. 2) discharge from service & c., సెలవిచ్చుట, ఉద్యోగము నుండి త్రోపుడు. 3) rejection, కొట్టివేయుట. 4) the rejection of something from consideration, నిరాకరణ. 5) the ending of a batsman's or team's innings, క్రికెట్‌లో ఆటగాడిని ఆటనుండి పంపివేయుట.

**dis'mis'sion, (డిస్‌మిషన్)** *n.* discharge, ending of employment, rejection of something, త్రోపుడు, త్రోసివేయుట.

**dis'mount', (డిస్‌మౌంట్)** *vt.* 1) to get down from the back of a horse or another animal, దించు, దింపు, గుఱ్ఱముపై నుండి దింపు. *–vi.* 2) come down, దిగు. 3) alight from a horse & or remove something from a mounted position, గుఱ్ఱము మొ. వాని పైనుండి దిగు.

**dis'o-be'dien'ce, (డిస్‌ఒబీడియన్స్)** *n.* refusal or failure to obey, అవిధేయత, చెప్పినట్లు వినకపోవుట.

**dis'o-be'die'nt, (డిస్‌ఒబీడియన్ట్)** *a.* refusing or failing to obey especially habitually, అవిధేయుడైన, చెప్పినట్లు వినకపోవుట.

**diso-bediently, (డిస్‌ఒబీడియన్ట్లీ)** *adv.* in away which is against to what is ordered or instructed, ఆజ్ఞకు విరుద్ధముగా.

**dis'o-bey, (డిస్‌ఒబే)** *vt. & vi.* to refuse or fail to obey a rule, instruction or authority, transgress the commands of, చెప్పినట్లు వినకపోవు, మీరు, అతిక్రమించు, నిర్లక్ష్యపెట్టు.

**dis-ob'li-ga'tion, (డిస్‌ఆబ్లిగేషన్)** *n.* unkindness, un willingness to help, అనుపకారము.

**dis'o-blige, (డిస్‌ఒబ్లైజ్)** *vt.* 1) to be unwilling to help somebody, ఉపకారముచేయకపోవు. 2) fail to oblige or to do a friendly service, సహాయము చేయకపోవు.

**dis'o'bli'ging, (డిస్‌ఒబ్లైజింగ్)** *a.* not obliging, selfishly or rudely unwilling to help, ఉపకారబుద్ధిలేని.

**dis'o-bligingly, (డిస్‌ఒబ్లైజింగ్‌లీ)** *adv.* unwilling to help, అనుపకారబుద్ధితో.

**dis'o-bli'gingness, (డిస్‌ఒబ్లైజింగ్‌నెస్)** *n.* not helping, ఉపకారము చేయమి.

**dis'or'der, (డిస్‌ఆర్డర్)** *n.* 1) lack of order, క్రమభంగము. 2) lack of line, వరుస తప్పుట, వరుసలేమి. 3) irregularity, confusion, తారుమారు. 4) tumult, disturbance, అల్లరి, కలత. 5) disease, sickness, జాడ్యము, జబ్బు, అస్వస్థత. 6) a state of untidiness, శుభ్రతలేమి. *–vi.* 7) upset arrangement, disarrange వరుసలేక ఏర్పాటు చెడగొట్టు, తారుమారు చేయు. 8) disturb the natural functions of, derange, స్వస్థతపోగొట్టు.

**disor'dered,** ★★ **(డిస్ ఆర్డర్డ్)** *a.* 1) marked by confusion or disarray; untidy, వరుస తప్పిన, క్రమముచెడిన. 2) deranged, స్వస్థత చెడిన. 3) unruly, అదుపులేని. 4) not functioning normally, సరిగా పనిచేయని.

**dis-or-derly, (డిస్‌ఆర్డర్లీ)** *a.* 1) disarranged, confused, వరుసగాలేని, క్రమములేని, ఏర్పాటులేని. 2) unruly, అవిధేయుడైన, లొంగని. 3) tumultous, అల్లరియైన. 4) untidy, శుభ్రతలేని. *–adv.* disturbing the peace irregularly, క్రమము లేకుండ, తారుమారుగా, ప్రశాంతత లేకుండా. D. house = తారుమారుగా ఉన్న గృహము.

**dis-or'gani-za'tion, (డిస్‌ఆర్గనైజేషన్)** *n.* destruction of an order or system, ఏర్పాటును చెడగొట్టుట, నిర్వహణ లేక ఉండుట.

**dis-or'ganize, (డిస్‌ఆర్గనైజ్)** *vt.* breakup, destroy the constitution, to destroy or disrupt the organisation, system or unity of something, ఏర్పాటు చెడగొట్టు.

**dis'own', (డిస్‌ఓన్)** *vt.* disclaim to refuse or no longer acknowledge a connection with somebody or something, తనది కాదను, ఒప్పుకొనకపోవు.

**dis-pair, (డిస్‌పె(ర్))** *vt.* to separate a pair of things, జత లేక జోడు విడదీయు.

**dis-par'age, (డిస్‌పరేజ్)** *vt.* undervalue, depreciate, తక్కువపరచు, తిరస్కరించు.

**dis'par'agement, (డిస్‌పరేజ్‌మెంట్)** *n.* 1) negative or adverse criticism, తక్కువపరచుట, నిందాపూర్వక విమర్శ. 2) depreciation, detraction, తృణీకరణము.

**dis-par'agingly, (డిస్‌పరేజింగ్‌లీ)** *adv.* slightingly, showing or expressing a control, తృణీకరముగా, అవమానకరముగా.

**dis-par'ate, (డిస్‌పరేట్)** *a.* word used to describe things or people so competely unlike each other that they cannot be compared, అసమానమైన.

***synonyms :*** dissimilar, distinct, unequal.
***antonyms :*** equal, similar.

**dis-pa'rity, (డిస్‌ప్యారిటి)** *n.* 1) lack of equality between things or people, అసమానత. 2) inequality, unlikeness, difference, హెచ్చుతగ్గు, భేదము.

**dis-pas'sion, (డిస్ప్యాషన్)** *n.* absence of prejudicial feelings, సమబుద్ధి, అపక్షపాతము, శాంతము.

**dis-pas'sionate, (డిస్ప్యాషనేట్)** *a.* feeling impartial, calm, cool, నిష్పక్షపాతమైన, సమ బుద్ధిగల.

**dis-pas'sionately, (డిస్ప్యాషనేట్లీ)** *adv.* not influenced by emotion or personal feelings, నిష్పక్షపాతముగా, సమబుద్ధితో.

**dis-patch' (డిస్ప్యాచ్) =** Despatch, పంపుట, to send of something, 1) eat up quickly, త్వరగా తినుట. 2) news report, వార్తా నివేదిక.

**dis'pel', (డిస్పెల్)** *vt.* 1) drive away, scatter, చెదరగొట్టు, తొలగగొట్టు, పోగొట్టు, పారదోలు. [L. *dis.* asunder + *pello,* to drive.], 2) to rid somebody's mind of a particualr or idea, మనస్సు లగ్నము చేయని.

***synonyms :*** allay, disperse, expel.
***antonyms :*** gather, hold together, intensify.

**dis-pen'sable, (డిస్పెన్సబుల్)** *a.* able to be dispensed with or replaced, ఇవ్వతగిన, మానుకొన తగిన.

**dispen'sary, (డిస్పెన్సరీ)** *n.* distribution point for medicines, temporary medical centre, ఔషధశాల, మందుల అంగడి.

**dis'pen-sa'tion, (డిస్పెన్సేషన్)** *n.* 1) distribution, పంచుట, ఇచ్చుట. 2) divine ordering or management of things, ఇయ్యబడినది, దైవవిధి, విధానము. 3) exemption or release from a rule or exemption, మినహాయింపు.

**dispen-sa'tor, (డిస్పెన్సేటర్)** *n.* a person who distributes something or who grants religious dispensation, పంచి ఇచ్చువాడు.

**dis-pense', (డిస్పెన్స్)** *vt.* 1) give, distribute, ఇచ్చు, పంచిపెట్టు *–vi.* (foll. by *with*) 2) give up, part with, విడిచిపెట్టు, మానుకొను. 3) do without, లేకుండ గడపుకొను.

**dis-penser, (డిస్పెన్సర్)** *n.* giver, ఇచ్చువాడు.

**dis-people, (డిస్పీపుల్)** *n.* depopulate, నిర్మానుష్యముచేయు,

**dis-perse', ★(డిస్పర్స్)** *vt.* 1) to cause something to scatter, spread or go away in different directions, చెదర గొట్టు, వెదజల్లు. *–vi.* 2) be scattered to distribute over a wide area or become wide spread, చెదరిపోవు. 3) to cause something to disappear, అదృశ్యమగుటకు కారణము కలిగించు. 4) to distribute particles evenly throughout a medium, సమానముగా వ్యాపించు. 5) to separate white light into the component colours of the spectrum, వర్ణ విశ్లేషణము చెందు.


disperse

***synonyms :*** broadcast, diffuse, scatter.
***antonyms :*** concentrate, gather.

**dis-persed', (డిస్పర్స్డ్)** *a.* scattere, చెదరగొట్టబడిన, చెదిరిపోయిన. 2) spread, వ్యాపించిన.

**dis-pers'er, (డిస్పర్సర్)** *n.* person or thing which disperses itself or makes something to disperse, చెదరగొట్టువాడు.

**dis'per-sion, (డిస్పర్షన్)** *n.* 1) being scattered, చెదరిపోవుట. 2) scattering, చెదరగొట్టుట.

**dis-pers'ive, (డిస్పర్సివ్)** *a.* dispersing, tending to cause dispersion, చెదరగొట్టునట్టి, వెదజల్లునట్టి.

**dis-pir'it, (డిస్పిరిట్)** *vt.* to discourage or dishearten somebody, అధైర్యపరచు.

**synonyms :** deject, depress, sadden.
**antonyms :** encourage, hearten.

**dis-pir'ited, (డిస్పిరిటెడ్)** *a.* depressed in spirit, affected by lack of energy and a loss of enthusiasm, అధైర్యపరచు.

**dis-place', (డిస్ప్లేస్)** *vt.* 1) remove or move from a usual place, స్థలమునుండి తప్పించు. 2) force to leave home or home country, దేశము, గృహము వదలవలసినదిగా బలవంతముచేయు. 3) to take the place of somebody or something, స్థానభ్రంశము చెందు. 4) to take the place of another atom or group in a compound, స్థానభ్రంశము కలిగించు.

**dis-place-ment, (డిస్ప్లేస్‌మెంట్)** *n.* 1) removal, స్థలము నుండి తప్పించుట, తావునుండి తీసివేయుట. 2) putting in a wrong place, తప్పు స్థలములో ఉంచుట. 3) disorder, స్థలము తప్పియుండుట.

**dis-plant', (డిస్ప్లాంట్)** *vi.* uproot, displace, తావునుండి కదలించు, వెళ్ళగొట్టు.

**dis-play', ★★★(డిస్ప్లే)** *vt.* 1) to make evident, పరచిచూపు. 2) spread before the eyes, shew, తెరచిచూపు, చూపు. 3) make known, show, డంబముగ కనబరచు, కనబరచు, తెలియజేయు. *–n.* 4) exhibition, పరచి లేక విప్పి అగుపరచుట, చూపుట, వినోదములు మొ.వి చూపుట. 5) ostentatious show, parade, exhibition for effect, డంబము, ఆడంబరము. 6) show data, సమాచారమును కంప్యూటర్ తెరపై చూపు.

**dis-please', (డిస్ప్లీజ్)** *vt.* offend, provoke, make angry, vex, irritate, కోపము పుట్టించు, కోపము తెప్పించు.

**displeased, (డిస్ప్లీజ్డ్)** *p.a.* angry, offended, annoyed or dissatisfied, కోపము వచ్చిన.

**dis-pleasing,** **(డిస్ప్లీజింగ్)** *a.* offensive, causing annoyance or dissatisfaction, అసహ్యమైన, కోపమును పుట్టించెడు.

**dis-plea'sure,** **(డిస్ప్లెజర్)** *n.* 1) a feeling of annoyance or displeasure, కోపము, అసంతోషము. 2) anger, irritation, offence, dislike, అనిష్టము.

**dis-plode',** **(డిస్ప్లోడ్)** *vt.* to explode, ప్రేలించు, పగులగొట్టు, పెద్ద ధ్వనితో పగులు.

**dis-plume',** **(డిస్ప్లూమ్)** *vt.* to make fall the plume of somebody or something, పింఛము పడగొట్టు.

**dis-port',** **(డిస్పోర్ట్)** *n.* 1) a form of entertainmen, ఆట, క్రీడ. –*vi.* 2) play, ఆడు, క్రీడించు. 3) to show off or try to draw attention to yourself, ఇతరుల దృష్టిని మళ్లించు ప్రయత్నము చేయు.

**dis-pos'al,** ★★**(డిస్పోజల్)** *n.* 1) parting with, ఇచ్చివేయుట. 2) sale, అమ్మివేయుట. 3) using, వినియోగించుట. 4) power to dispose of, వినియోగించుటకు అధికారము, అధీనము. 5) settlement, పరిష్కరించుట, తీర్పుచేయుట. 6) arrangement, వరుసగా పెట్టుట, ఏర్పాటు. 7) the process of throwing away or getting rid of something, వదిలించుకొను ప్రయత్నము. 8) an orderly arrangement distribution or placement, చక్కని ఏర్పాటు. 9) the transfering of something valuable to another by sale or gift, ఒక వస్తువును ఇంకొక దానిగా మార్చుట. 10) the disposing of domestic rubbish, ఇంటి చెత్తను పారవేయుట. D. for life = యావజ్జీవము మరియొకరి అధికారములో నుంచుట, అమ్మివేయుట.

**dis-pose',** ★★**(డిస్పోజ్)** *vt.* 1) to put in proper place, arrange, క్రమపరచు, క్రమముగా ఉంచు. 2) settle, పరిష్కరించు, తీర్చివేయు. 3) employ, ఉపయోగపరచు. 4) incline, ఇష్టము పుట్టించు. 5) to make somebody willing, అంగీకరింపచేయు. 6) to bestow, ఇచ్చు లేక బహూకరించు. 7) disposal.వదిలించుకొను. D. of = (పని మొ.వి) తీర్చివేయు, అమ్మివేయు.

**dis-posed',** **(డిస్పోజ్డ్)** *p.a.* inclined, minded, ఇష్టముగల.

**dis-poser',** **(డిస్పోజర్)** *n.* one who disposes, అమ్మివేయువాడు, ఇచ్చివేయు వాడు.

**dis-posi-tion,** **(డిస్పొజిషన్)** *n.* 1) inclination, ఇష్టము, మనసు. 2) behavioural tendency, స్వభావము. 3) personality nature, temper, గుణము. 4) order, వరుసక్రమము. 5) arrangement, regulation, ఏర్పాటు. 6) settlement of a business or a legal matter, పరిష్కరణము.

**dis'pos-sess',** **(డిస్పజెస్)** *vt.* put out of a possession, to take away possession or occupancy of something especially property, ఆస్తి, అధికారము మొ. వాని నుండి తొలగించు, లేవగొట్టు.

**dis'pos-ses'sion,** **(డిస్పజెషన్)** *n.* ejection, taking away of power position or property, ఏదేని తీసికొని వెళ్ళ గొట్టుట.

**dis-praise,** **(డిస్ప్రైజ్)** *n.* 1) disapproval, నింద, నిరాకరించుట. –*vt.* 2) to express disapproval of something, నిందిచు, నిరాకరించు.

**dis-proof,** **(డిస్ప్రూఫ్)** *n.* 1) evidence proving something wrong, ఖండన. 2) proving wrong, refutation, కాదని రుజువు పరచుట.

**dis-pro-por'tion,** **(డిస్ప్రపోర్షన్)** *n.* 1) something that is out of proportion or unequal, భాగముల యొక్క పరస్పరాననుకూలత. 2) inequality, unsuitableness, తేడా, అసమ్మతి.

**dis-pro-por'tional, dis-pro-por'tionate,** **(డిస్ప్రపోర్షనల్, డిస్ప్రొపోర్షనేట్)** *a.* unsuitable, inadequate, unequal or out of proportion in quantity, shape or size, అననురూపమైన, వ్యత్యాసమైన, తగని.

**do'tard,** (డొటార్డ్) *n.* 1) a person of advanced years lacking clear thoughts, బుద్ధి నశించిన ముసలివాడు. 2) one foolishly affectionate, పిచ్చిప్రేమ గలవాడు.

**do-tation,** (డొటేషన్) *n.* 1) endowing a marriage portion on a woman, హరణము, స్త్రీ ధనమిచ్చుట. 2) in law, the giving of a dowry, వరకట్నము ఇచ్చుట.

**Dote,** (డోట్) *vi.* be excessively fond : with *on* or upon, ముసలితనముచేత బుద్ధిచెడియుండు, పిచ్చి ప్రేమ కనపరచు, హెచ్చుగా ప్రేమించు.

**dot'er,** (డోటర్) *n.* 1) one who foolishly demonstrates great love for somebody, బుద్ధి నశించిన ముసలివాడు. 2) dotard, మిక్కిలిగా ప్రేమించువాడు.

**doth,** (డోత్) = Does, 3rd person present singular of do.

**dot'ing,** (డాటింగ్) *a.* expressing and demonstrating excessive fondness love to somebody or something, అతి ప్రేమగల, మిక్కుటముగా ప్రేమించెడు.

**dot'ingly,** (డాటింగ్‌లీ) *adv. n.* in a way showing excessive love to somebody or something, వెఱ్ఱిగా, అతి ప్రేమతో.

**dot'ish,** (డొటిష్) *a.* foolish, weak or patterned, వెఱ్ఱియెత్తిన, బుద్ధి నశించిన.

**dot'ted',** (డాటేడ్) *a.* marked or patterned with dots, చుక్క పెట్టిన, చుక్కలు పెట్టిన.

**dot'terel,** (డొటెరల్) *n.* a reddish brown Eurasian bird, ఒక విధమైన చిన్న ఉల్లంగి పిట్ట.

**'dottle** (డాటల్) *n* : an unburnt part of tobacco in a pipe, పుగాకు గొట్టంలో కాలి పోకుండా మిగిలిపోయిన పొగాకు.

**'dotty** (డాటి) *adj* : 1. eccentric, చిత్తచాంచల్యం గల. 2) absurd, అసంబంధమైన. 3) infatuated with, తీవ్రమైన కాంక్ష కలిగిన.

**dou'ble,**★★★(డబుల్) *n & a.* 1) used to describe a note or rent increased by half, twice as much , రెండంతలైన, రెట్టింపైన, సగము విలువ పెరిగిన. 2) existing in a pair, జోడు, జమిలి, జంట. 3) insincere, కపటమైన. –*vt.* 4) make twice as great, రెట్టించు. 5) fold, మడుచు. 6) pass round or by, (దేనినేని) చుట్టుకొని పోవు. –*vi.* 7) increase to twice as much, రెండింతలగు. –*n.* 8) twice as much, రెట్టింపు, రెండింతలు. 9) fold, మడత, మడుపు. 10) duplicate, ప్రతిరూపు.

**doub'le-bond,** (డబుల్ బాండ్) *n.* a chemical bond in which two atoms share two pairs of electrons, ద్విబంధము,

**dou'ble-deal'er,** (డబుల్ డీలర్) *n.* one who deceitfully acts two different parts, trickster, మోసగాడు.

**dou-ble-deal'ing,** (డబుల్ డీలింగ్) *n.* false dealing, deliberately deceitful behaviour especially involving the betrayal of a partner or associate, మోసము, కపటము. —*a.* 2) deceitful, మోసమైన.

**double-edged,** (డబుల్ఎడ్జ్‌డ్) *a.* 1) having two cutting edges, రెండంచులుగల. 2) having two possible meanings or interpretation, సందిగ్ధమైన. 3) achieving two purposes or having two effects, రెండు పనులను చేయుచు.

**double-entendre,** (డుబల్ ఎంట్రెండ్రి) *(Fr.), n.* a remark that is ambiguous and sexually suggestive, రెండర్థములుగల మాట (వాటిలో ఒక అర్థము అశ్లీలమైనది).

**double-faced',** (డబుల్‌ఫేస్‌డ్) *a.* 1) behaving insincerely or deceitfully, మోసమైన, కపటియైన. 2) used to describe fabricks that are finished on both sides, రెండువైపుల అలంకరించబడిన (వస్త్రము). 3) having two faces or sides that can be both used, వాడుటకు వీలైన రెండు అంచులు గల.

**dou'ble-handed,** **(డబుల్ హేండిడ్)** *a.* deceitful or insincere, మోసము చేసెడు.

**dou'ble-hearted,** **(డబుల్ హార్టిడ్)** *a.* deceitful, treacherous, ద్రోహచింతగల.

**dou'ble-lock',** **(డబుల్‌లాక్)** *vt.* having with two locks, రెండు బీగములు వేయు, రెండు గడియలు వేయు.

**dou'ble-meaning,** **(డబుల్‌మీనింగ్)** *a.* 1) having two maxims, రెండర్థములుగల. 2) ambiguous, ద్వ్యర్థమైన.

**dou'ble-mind'ed,** **(డబుల్‌మైండిడ్)** *a.* unsettled, insincere, చలపచిత్తుడైన.

**dou'bleness,** **(డబుల్‌నెస్)** *n.* 1) two times the amount or something, ద్విగుణము, రెట్టి. 2) ambiguousness, కపటము.

**doub'let,** **(డబ్లెట్)** *n.* a man's close fitting jacket with or without sleeves close fitting garment, ఒక మోస్తరు చొక్కా. 2) pair, జత, జోడు.

**dou'ble-tongued,** **(డబుల్ టంగ్డ్)** *a.* deceitful or insincere, రెండు నాలుకలుగల, కపటియైన.

**doub'lets,** **(డబ్లెట్స్)** *n. pl.* పాచికలలో జతగా పడెడు పందెము.

**dou'bly,** **(డబ్లీ)** *adv.*twofold, రెండంతలుగా, రెట్టింపుగా.

**doubt,** **★★★(డౌట్)** *vt. & vi.* 1) distrust, suspect.సందేహించు, సంశయించు, అనుమానపడు. –*n.* 2) distrust, suspicion, uncertainty, సందేహము, అనుమానము, సంశయము.

**doubt'ful,** **★★(డౌట్‌ఫుల్)** *a.* unsure or undicided about something, సందేహమైన, నిశ్చయముకాని. 2) unlikely to happen, uncertain, dubious, సంశయమైన. 3) inviting suspicious, distrustful, సందేహము గల. 4) ambiguous, సందిగ్ధార్థముగల.

**doubt'fully,** **(డౌట్‌ఫుల్లీ)** *adv.* suspiciously, with or expressing doubt, సందేహముగా.

**doubt'fulness,** **(డౌట్‌ఫుల్‌నెస్)** *n.* suspiciousness, సందిగ్ధత, సందేహము.

**doubt'less,** **★(డౌట్‌లెస్)** *adv.* 1) certainly or almost certainly, నిస్సందేహముగా. 2) undoubtedly, నిశ్చయముగా. 3) probably, certain impossible to doubt, బహుశః

**dou'ceur,** **(డూశ్యూర్)** *n.* bribe, reward, something given as a tip or a bribe, లంచము, పారితోషికము.

**douche,** **(డూష్)** *n. vt. & vi.* a cleaning of part of the body, with a jet of water or air, చిమ్మన గొట్టముతో నీరు కొట్టి దేహభాగములను కడుగుట. 2) to clean a part of the body or body cavity with a jet of water or air, కడుగు, జలసేకము.

**dough,** **(డౌ)** *n.* mixture of flour and water, పిసికిన పిండి.

**dough'ty,** **(డౌటీ)** *a.* valiant, brave and determined, పరాక్రమముగల.

**dou'ghy,** **(డౌయి)** *a.* 1) not fully baked, చక్కగా కాలని. 2) resembling dough in consistency soft, stick and election, గట్టితనముతో పిండివలె ఉన్న.

**douse,** **(డౌజ్)** *vt.* immerse something in water, నీటిలో ముంచు.

**dove,** **(డవ్)** *u.* pigeon, bird of pigeon family, పావురము.

**dove'cot', dove'cote,** **(డవ్‌కాట్)** *n.* dove house, a building or structure mounter on a pole pigeons set into a wall for housing domestic, పావురము గూడు.

**dove'tail,** **(డవ్‌టెయిల్)** *n.* 1) a flaring tenon with a corresponding mortise or socket or the fastening or joining by it, పలకను చేర్చుటయందు కొనను వెడల్పుగా చెక్కిన కూసం లేక పల్లు, లేక అట్టి కూసంతో చేర్చుట. –*vt.* 2) joning by d-s, కూసంవేసి చేర్చు.

**dow'ager,** **(డవేజర్)** *n.* a widow in possession of a dower or jointure, భర్తయొక్క ఆస్తిలో కొంత భాగమునకు హక్కు పొందిన విధవ. 2) a rich looking or respected woman of advanced years, ధనవంతురాలైన విధవరాలు.

**dow'dy,** **(డవ్‌డీ)** *n.* 1) unattractively plain and unfashionable in style, నాగరికతలేని స్త్రీ. 2) a woman in plain dress, సాధారణ దుస్తులుగల స్త్రీ.

**dow'er, dow'ry,** **(డవ్‌ర్, డౌరీ)** *n.* a dead man's estate inherited by his widow, హరణము, తండ్రి కూతురి కిచ్చు ఆస్తి.

**down,** **(డౌన్)** *n.* soft fluffy feathers, that are a young bird's first plumage, (usu. in the *pl.* d-s.), పక్షుల యొక్క మెత్తని వెండ్రుకలు, సన్నబొచ్చు. 2) grassy, treeless hills, మైదానము, ఇసుక దిబ్బలు. –*a.* క్రిందికి పోయెడు, ఏటవాలుగా నున్న, –*prep. & adv.* 3) to a lower place, క్రిందికి, అడుగునకు, దిగువకు. 4) to an inferior state, హీనస్థితికి. 5) made in part payment, వాయిదాలలో చెల్లించు.

**down'cast,** **(డాన్‌క్యాస్ట్)** *a.* 1) looking or directed towards the ground, వ్యసనమువలన క్రిందికి వంచుకొనిన. 2) sad and pessimistic, dejected, (ముఖము) చిన్నబోయిన.

**down-fall,** **(డౌన్‌ఫాల్)** *n.* 1) failure, నాశము. 2) ruin, decline, fall, క్షీణము. 3) cause of ruin, నాశనమునకు కారణము. 4) fall of rain or snow, వర్షపాతము లేక మంచుపడు.

**down'fall'en,** **(డౌన్ ఫాలెన్)** *a.* in a seriously ruined or neglected condition, నాశమైన.

**down'hill',** **(డౌన్‌హిల్)** *a.* 1) sloping down, దిగుడుగానున్న. –*n.* 2) slope, ఏటవాలు ప్రదేశము. –*adv.* 3) down a hill, కొండక్రిందికి.

**down'pour',** **(డౌన్‌పోర్)** *n.* a heavy and sustained fall of rain, జడివాన.

**down'right',** **(డౌన్‌రైట్)** *a.* 1) complete and utter, స్పష్టమైన, పరిష్కారమైన. 2) plain, direct, blunt, open, పచ్చి. –*adv.3)* positively and undevicebly, స్పష్టముగా, పరిష్కారముగా. 4) frank in expressing opinions, అభిప్రాయము చెప్పుటలో స్పష్టముగా.

**down'rightly,** **(డౌన్ రైట్లీ)** *adv.* plainly, clearly, స్పష్టముగా.

**down'stairs',** ★★ **(డౌన్ స్టెయిర్స్)** *a.* 1) below stairs or to a lower floor . మేడక్రింది, మిద్దెక్రింది.–*adv.* 2) to a lower floor, మేడక్రిందికి, మిద్దెక్రిందికి.

**down'ward,** ★ **(డౌన్‌వర్డ్)** *a.*1) moving lower in space, క్రిందికైన, క్రిందివైపై.–*adv.* downwards, moving to lower level, to a later times or generation, తరువాత తరానికి లేక కాలానికి.

**down'wards,** **(డౌన్‌వర్డ్జ్)** *adv.* 1) to a lower place, క్రిందికి, దిగువకు. 2) to a lower condition, తక్కువ స్థితికి.

**down'y,** **(డౌనీ)** *a.*1) covered with down; covered with soft fine hairs, మెత్తని వెంట్రుకలతో కప్పబడిన, 2) soft, సన్నమైన. 3) made of down, made of soft fine hairs, మెత్తని బొచ్చుతో చేయబడిన.

**dow'ry,** **(డౌరీ) =** dowry, వరకట్నము, an amount of money or property given in some societies by a bride's family to her bride groom or his family when they marry, కన్యాశుల్కము,man's gift to bride, స్వతసిద్ధ శక్తి, తెలివితేటలు, a natural talent.

**dox-ol'ogy,** **(డాక్సాలజి)** *n.* in Christian religious services, a hymn, prayer or formulae of worship in praise of God, ఈశ్వర స్తుతి.

**doxy,** **(డాక్సీ)** *n.* a set of beliefs especially religious beliefs, ధార్మిక మతము.

**'doyen,** **(డాయన్)** *n* : the most senior or most prominent of a particular category of people, ఒక ప్రత్యేక రంగానికి సంబంధించిన విశిష్ఠ వ్యక్తి (eg : *JRD Tata is considered the doyen of Indian Industry.*)

**doze',** **(డోజ్)** *vi.* 1) to sleep lightly for a short time, slumber, కునుకు, తూగు, నిద్రమబ్బుగా నుండు. —*n.* 2) a short light sleep, కునికి పాటు, నిద్రమత్తు.

**doz'en,** ★ **(డజన్)** *n.* & *a.* 1) twelve, పండ్రెండు. a 2) large number of, చాలా.

**doz'y,** **(డోజీ)** *a.* 1) sleeply, నిద్రమబ్బుగానున్న. 2) half asleep or tending to fall asleep or doze, అరకన్నులు పడగా.

**drab,** **(డ్రా'బ్)** *n.* 1) offensive term for a dirty woman, a prostitute, వ్యభిచారిణి 2) a dull coloured fabric, .తొత్తు. –*a.* బూడిద రంగుగల.

**'drabble,** **(డ్రాబల్)** *vi* : become dirty with water and mud, బురద అంటుకొని మలినమగు.

**drachm,** **(డ్రా'కమ్) = Dram,** *n.* dram, one sixteenth part of one ounce, అవున్సులో పదియారవ వంతు.

**draff,** **(డ్రాఫ్)** *n.* a residue left in brewing after the grain has been fermented used as a food for cattle, కుడితి, కదుగు, బీరుమడ్డి.

**draft,** ★★ **(డ్రాఫ్ట్)** *n.* 1) drawing, ఈడ్చుట, ఈడ్పు, ఆకర్షణము. 2) drawing into the mouth, పీల్చుట. 3) the first rough sketch of a writing, గ్రుక్కెడు, ముసాయిదా, చిత్తుప్రతి, నకలు. 4) an order for payment, హుండీ, బరాతము. 5) sketch, చూచాయగా వ్రాసిన పటము, నమూనా. 6) a current of air.ఒక పర్యాయము వీచినగాలి, A treasury draft = సర్కారు వారి హుండీ,–*vt.* 7) outline in writing, draw up, ముసాయిదా వ్రాయు.–*a.* 8) used for drawing or pulling, లాగుటకు ఉపయోగించెడు.

**drafts'man,** **(డ్రాఫ్ట్స్‌మన్)** *n.* one who makes drawings, నమూనాలు మొ.వి. వ్రాయువాడు.

**drag,** ★★ **(డ్రా'గ్)** *vt.* 1) pull, draw,ఈడ్చు, లాగు. –*vi.* 2) move heavily, కష్టముతో కదలు. –*n.* 3) a heavy harrow, బరువైన బండి, దున్నిన భూమిలో మట్టి పెళ్ళలను పగులగొట్టు పెద్ద యంత్రము.

**drag'gle,** **(డ్రా'గిల్)** *vi.* 1) to make something wet and dirty by trailing it along the ground, బురదలో ఈడ్చి మురికిచేయు. 2) to follow along behind somebody else, రహస్యముగా వెంటాడు.

**drag'net',** **(డ్రా'గ్‌నెట్)** *n.* 1) a net to be drawn along the bottom of a body of water, పెద్ద విసరు వల. 2) a hat that is drawn across the ground and used to trap small game, వేటవల.

**drag'on,** **(డ్రా'గన్)** *n.* 1) a fabulous winged serpent, భయంకరమైన కవికల్పితమగు నాగుపాము, లేక మొసలి. 2) a short musket, పెద్ద బల్లి, a large lizard, చిన్న తుపాకి.


dragon

**drag'onet,** **(డ్రా'గనెట్)** *n.* a little dragon, a small brightly coloured shiny marine fish, ఒక జల జంతువు.

**dragon-fly,** **(డ్రా'గన్‌ఫ్లై)** *n.* an insect with a large head and eyes that can be seen before a rain, తూరీగ, తూనీగ.

**drag'on's blood,** **(డ్రాగన్స్ బ్లడ్)** *n.* a red resinous substance used to colour varineshes, సీమగాండామృగపు నెత్తురు, ఒక దినుసు గుగ్గిలము.

**dra-goon,** **(డ్రా'గూన్)** *n.* 1) mounted infantry men, తురగపుసవారు. 2) mounted soldier, a cavalry man of the late 18th and 19th century, గుఱ్ఱపు సవారైన సైనికుడు.

**drain,★★** **(డ్రెయిన్)** *n.* 1) emptying, ఉత్తదిగా చేయుట, ఖాళీ చేయుట. 2) sewage pipe, gutter, కాలువ, జలదారి, తూము. *–vt.* 3) to empty or dry by allowing the water to flow out of or of it, empty or dry, వట్టిచేయు, ఖాళీచేయు. *–vt.* 4) flow off, కారిపోవు.

**drain'age,** **(డ్రెయినేజ్)** *n.* 1) flowing off, నీళ్ళు బయటికి పోవుట. 2) the system of drains in a town, కాలువల ద్వారా ఊరిలోకి నీళ్లుపోవు ఏర్పాటు.

**drake,** **(డ్రేక్)** *n.* a male duck, మగబాతు.

**dram,** **(డ్రామ్)** *n.* 1) a unit of mass in the avoirdupois dupois system equal to 1/16 of an ounce, ఔన్సు అను తూనికలో పదునారవ భాగము. 2) a small amount of alcoholic drink, కొద్ది పరిమాణంలో ఆల్కహాల్ పానీయం.

**dra'ma,** ★★★ **(డ్రామా)** *n.* play, a play written for performance on stage, radio or T.V, నాటకము,

**dra'matic, dra'mat'ical,** **(డ్రమ్యాటిక్, డ్రమ్యాటికల్)** *a.* 1) pert. to the drama, నాటక సంబంధమైన. 2) written for the theatre, రంగస్థలమునకై వ్రాసిన. 3) exciting and intense, ఆసక్తిని, ఉత్సాహమును రేకెత్తించుట.

**dra-mat'ically,** **(డ్రమ్యాటికలీ)** *adv.* 1) on a startling and attention grabbing way, నాటకరీతిగా. 2) in a very noticeable degree, గుర్తింపు కలుగునట్లుగా.

**dra'matist,** **(డ్రమటిస్ట్)** *n.* a writer of dramas or plays for the stage, radio or television, నాటకములు వ్రాసిన కవి.

**dram'atize,** **(డ్రమటైజ్)** *vt.* 1) compose in the form of a drama, reduce to the form of a drama, నాటకరూపముగా వ్రాయు. 2) to make something more dramatic especially to exaggerate the importance of a situation, అతిశయోక్తిగా వర్ణించు.

**drank,** **(డ్రా'న్క్)** *p.t.* of drink.

**drape,** **(డ్రేప్)** *vt.* to hand or place piece of fabric over something so that it falls in folds around in a decorative way, బట్టతో కప్పు, అలంకరించు.

**dra'per,** **(డ్రేపర్)** *n.* a dealer in cloths and sewing materials in a shop, బట్టల వర్తకుడు.

**dra'pery,** **(డ్రేపరీ)** *n.* 1) dealing in cloths, బట్టల వ్యాపారము, జవుళీవ్యాపారము. 2) cloths and sewing materials, బట్టలు, జవుళీసరకులు. 3) the hangings of a room, పరదాలు, జాలరులు. 4) a piece of fabric used as a decorative cover or garment hanging in loose elegant fold, అందంగా వ్రేలాడుతూ ఉండే వస్త్రపు తెరలు.

**dras'tic,** **(డ్రా'స్టిక్)** *a.* 1) powerful in effect violent, బలమైన, కఠినమైన. *–n.* 2) violent purgative, వెంటనే పనిచేయు భేదిమందు.

**draught,** ★ **(డ్రాఫ్ట్)** *n.* = Draft.

**draughts,** **(డ్రాఫ్ట్స్)** *n. pl.* checkers, a game that is played with 12 black and 12 white pieces on a chequered board, సొగటాలవంటి ఒక విధమైన ఆట.

**draught'sman,** **(డ్రాఫ్ట్స్‌మన్) =** draftsman, a man who makes detailed plans or drawings for buildings, ships etc.

**draughty,** **(డ్రాఫ్టీ)** *a.* వాతాహతము, గాలిచే కొట్టబడినది.

**dra'vid'ian,** **(డ్రవిడియన్)** *a.* 1) of or relating to Dravidas or inhabitants of South India, ద్రావిడ సంబంధమైన. *–n.* 2) a family of over 20 languages spoken in Southern India and northern Srilanka like Tamil, Telugu, Kannada and Malayalam, ద్రవిడభాషలు మాట్లాడువాడు, ద్రావిడభాషలు.

**draw,** ★★★**(డ్రా)** *vt.* 1) pull, ఈడ్చు, లాగు. 2) attractm, ఆకర్షించు, 3) extend, సాగదీయు, సాగగొట్టు. 4) sketch, గీయు, వ్రాయు. 5) write, వ్రాయు. 6) bring out, బయటికి తీయు. 7) receive, పుచ్చుకొను. 8) suck up, పీల్చు. 8) describe, వర్ణించు. D. up. = నకలు వ్రాసి తయారుచేయు. D. lots = చీట్లువేయు. Drawn battle = సమాన యుద్ధము; ఒకనికిని జయము నిశ్చయము కానిది. *–vi.* 9) pull, లాగు, ఈడ్చు. 10) form pictures, చిత్రములు వ్రాయు. 11) shrink, వర్ణించు, చిన్నదగు. 12) move, come, వచ్చు, జరుగు, కదలు. 13) to make a demand for dues, హుండీవ్రాయు. D. back = వెనుకదీయు D. near = దగ్గరకు వచ్చు, సమీపించు.

> **NOTE :** *Draw, drag* and haul give the meaning of pulling. But *draw* suggests easiness in pulling (eg : *draw a cart*) *Drag* suggests heaviness and slowness in pulling. (eg : *drag a log along the road*) Haul suggests a large amount to be pulled. (eg : *haul a train up the mountains.*)

**draw'back',** **(డ్రాబ్యాక్)** *n.* disadvantage, hindrance, something causes problems or is a disadvantage or hindrance, లోపము, అననుకూలము, ప్రతిబంధము.

**draw'bridge,** (డ్రాబ్రిడ్జ్) *n.* a bridge that is hinged at one end or in the middle and can be lifted up to cut off access to a place or allow something to pass beneath it, అగడ్తపైన వేసెడు లేక ఎత్తివేయుటకు వీలైన వంతెన.

**draw-ee,** (డ్రాయి) *n.* one on whom a bill of exchange is drawn, హుండీకి సొమ్ము చెల్లించవలసినవాడు.

**draw'er,** ★★ (డ్రాయర్) *n.*1) a sliding box in a table or the like, పెట్టె, మేజా మొ. వానిలోని సొరుగు. 2) somebody who draws a cheque or money order, నీళ్లు చేదెడు పనివాడు, హుండీ వ్రాసినవాడు. D-s *(pl)*= 3) short trousers, చిన్న ఇజారు, షరాయి. 4) somebody or something that draws pictures or plans, చిత్రములు లేక ప్లాన్లు వ్రాయువాడు,

**draw'ing,** ★★★ (డ్రాయింగ్) *n.* 1) sketching, చిత్రములు వ్రాయుపని. 2) sketch, picture, పటము, నమూనా. చీట్లు ఎత్తుట. D. box = చిత్రకారుని పరికరములుంచెడు పెట్టె.

**draw'ing-room,** (డ్రాయింగ్‌రూమ్) *n.* reception room, a large room formed in a house in which guests are entertained, దర్శన గృహము, ఇంటిలోని ముందు గది.

**drawl,** (డ్రాల్) *vi. & vt.* 1) to draw out the vowel sounds and pronounce word, దీర్ఘములతో మాట్లాడు.—*n.* 2) slow lengthened utterance, దీర్ఘపు మాటలు.

**drawn,** (డ్రాన్) *p.p.* of Draw. D. battle = సమానమైన యుద్ధము. D. game = సమానమైన ఆట.

**draw-well,** (డ్రావెల్) *n.* a well from which water is drawn with the help of a bucket, తోడెడు బావి, చేదెడు బావి.

**dray,** (డ్రె) *n.* 1) a strong low cart, (సరకులువేయు) దృఢమైన పొట్టిబండి, శకటికము. 2) a squirrel's nest, ఉడుతయొక్క గూడు.

**dread,** (డ్రెడ్) *n.* 1) a feeling of great fear causing fear and extreme anxiety, fear, భయము, భీతి, దిగులు. –*a.* 2) extremely frightened, భయంకరమైన. –*vt. & vi.* 3) fear, to feel, భయపడు.

**dreaded,** (డ్రెడెడ్) *adj.* inspiring great fear (*sometimes used humorously*), భయానక, గొప్ప భయాన్ని కలుగునట్లుచేయు.

**dread'ful,** ★★(డ్రెడ్‌ఫుల్) *a.* fearful, terrible, extremely unpleasant harmful or serious in its effect, భయంకరమైన.

**dread'fully,** (డ్రెడ్‌ఫులీ) *adv.* 1) in a very unsatisfactory or unpleasant way, భయంకరముగా. 2) to a very great extent, చాలా

**dread'fulness,** (డ్రెడ్‌ఫుల్‌నెస్) *n.* very unsatisfactory and serious nature, భయంకరత్వము.

**dread'less,** (డ్రెడ్‌లెస్) *n.* fearless, నిర్భయమైన.

**dread nought,** (డ్రెడ్‌నాట్) *n.* a heavily armed battleship whose main guns are all of the same calibre, తుపానుగాలి తగులకుండుటకు తొడుగు కొను దళసరిగుడ్డ కోటు, యుద్ధనావ.

**dream,** ★★★ (డ్రీమ్) *n.* 1) a vision in sleep, a sequence of images that appear involuntarily to the mind of a sleeping person, కల, స్వప్నము. –*vi.* 2) have a vision in sleep, కలగను. –vt. 3) see in a dream, to experience vivid mental images of events while sleeping, కలలో చూచు, కలగను.

**dream'y,** (డ్రీమీ) *a.* 1) dreamful, dreamlike, vague, స్వప్నమయమైన, స్వప్నమువలె నున్న. 2) having a tendency to spend time, day dreaming or lost in thought, పగటికలలు కనే.

**drear,** (డ్రీర్) *a.* = Dreary, చీకటిగా, అస్పష్టముగా, dark and gloomy.

**drearily,** (డ్రియరిలీ) *adv.* in a dark and gloomy manner, భయంకరముగా, బావురుమనుచు.

**drear'iness,** (డియరినెస్) *n.* in a state of gloomy, unexciting and certain to have a wearying and depressing influence, భయంకరత్వము, బావురుమనుచు.

**drear'isome,dreary,** (డ్రియరిసమ్, డ్రియరీ) *a.* dismal, waste and desolate, భయంకరముగా ఉండెడు, పాడుగా నుండెడు, బావురుమనుచున్న, నిర్జనముగానున్న.

**dredge,** (డ్రెడ్జ్) *n.* 1) machine for digging under water, చేపలు పట్టెడు ఒక మోస్తరు వల, నీటి అడుగున త్రవ్వే యంత్రము.–*vt.* 2) catch or gather with a dredge, వలవేసి పట్టు. 3) search with a dredge, యంత్ర సహాయంతో శోధించు.

**dreg,** (డ్రెగ్) *n.* sediment (used chiefly in the *pl.)* a small amount especially a small remainder, మడ్డి, మస్టు గసి. The d-s of society = అధములు, నీచులు.

**dreg'gish, dreg'gy,** (డ్రెగిష్, డ్రెగీ) *a.* foul, feculent, muddy, మడ్డితో నిండిన మలినమైన, మస్టుగల, కశ్మలము మాకిలి గల.

**drench,** (డ్రెన్చ్) *vt.* wet, thoroughly soak, immerse, తడుపు, ముంచు.

**dress,** ★★★ (డ్రెస్) *vt.* 1) clothe, apparel, బట్టలు తొడుగులేక కట్టు. 2) arrange, trim, సవరించు, చక్కబెట్టు, దిద్దు. 3) cook, వండు. 4) treat with remedies, bandages & c, (పుండు మొ. వానిని మందువేసి కట్టు.–*vi.* 5) put on garments, బట్టలు తొడుగుకొను, వస్త్రములు ధరించు. –*n.* 6) clothes, apparel, garments, బట్టలు, ఉడుపు, దుస్తు. 7) to cook, వండు. 8) to clean and prepare mutton etc, మాంసమును శుభ్రము చేయు.


dress

**dressed,** ★ (డ్రెస్ట్) *p.a.* 1) somebody who put on dress, బట్టలు తొడుగుకొనిన. 2) cooked, వండబడిన.

**dress'er,** (డ్రెసర్) *n.* hospital assistant who dresses wounds & c, కురుపులు మొదలైనవి శుభ్రముచేసి మందువేసి కట్టుకట్టు వైద్యుడు.

**dress'ing,** ★ (డ్రెసింగ్) *n.* 1) putting on clothes, బట్టలు తొడుగుకొనుట. 2) cleaning the wound and bandaging after applying medicine, గాయము మొ.వి కట్టుట. D. case = సింగారపు దాను.

**dres'sy,** (డ్రెసీ) *a.* 1) stylish and elegant, అలంకారప్రియుడైన. 2) showy in dress, డాంబికమునందు ప్రీతిగల. 3) over dressed, ఎక్కువగా బట్టలు ధరించిన.

**drest,** (డ్రెస్ట్) *p.p.* of Dress.

**drew,** (డ్రూ) *p.t.* of Draw.

**drib'ble,** (డ్రిబల్) *vi.* 1) fall in drops, బొట్లుబొట్లుగా కారు లేక పడు. 2) to let saliva spill out of the mouth, ఉమ్మి తుంపరలుపడు.

**drib'blet, driblet,** (డ్రిబ్లెట్) *n.* 1) a small piece, కొంచెము. 2) a small sum, చిల్లర సొమ్ము. 3) a tiny amount of a liquid, కొద్దిపాటి ద్రవము.

**dried,** ★★ (డ్రైడ్) *p.t. & p. p.* of Dry. —*a.* 1) became dry, ఎండిన. 2) evaporated, ఇంకిన, ఆరిన. వట్టిపోయిన.

**drift,** ★★(డ్రిఫ్ట్) *n.* 1) a slow gentle movement in which something is or seems to be, carried along on a current of air or water, driving, కొట్టుకొనిపోవుట, తోసికొని పోవుట. 2) drove, మంద, గుంపు. ఉరవడి. 3) force, వేగము, బలము. 4) course, దారి. 5) direction, పోవుచున్న దిక్కు. 6) object, తాత్పర్యము, ఉద్దేశము. –*vi.* 7) be carried along, float or be driven along by a current, నీటిలో కొట్టుకొని పోవు లేక తేలివచ్చు. –*vt.* 8) drive or carry along with the current, (తేలుచున్నదానిని) తీసికొని కొట్టుకొనిపోవు.




**drift'age,** (డ్రిఫ్టిజ్) *n.* material that has drifted along on, and been deposited by air or after currents, కొట్టుకొనిపోవుట, తీసికొనిపోయిన పదార్థము.

**drift'less,** (డ్రిఫ్ట్లెస్) *a.* aimless, purposeless, గురిలేని, ఉద్దేశశూన్యమైన.

**drill,** ★(డ్రిల్) *vt.* 1) bore, perforate, రంధ్రముచేయు, తొలుచు. 2) train in military exercises, కవాతు నేర్పు. 3) train, discipline, తర్ఫీదు చేయు. –*n.* 4) military training, కవాతు. 5) repeated exercise, practice, సాధకము, శిక్ష. 6) a tool that bores holes, రంధ్రములు చేయు యంత్రము, బరమా. 7) a rough thick cloth or fabric, ఒక దినుసు దళమైన, గుడ్డ.

**dril'ling,** (డ్రిలింగ్) *n.* a heavy twilled fabric, ఒక దినుసు దళమైన గుడ్డ.

**drill-plough,** (డ్రిల్ప్లవ్) *n.* a type of tool used in tilling the soil, వెదగొఱ్ఱు.

**dri'ly,**(డ్రైలీ)Dryly, with subtle and almost imperceptible irony or humour, కనిపించని వ్యంగ్యము హాస్యములతో గ్రహింపగలిగిన.

**drink,**★★★ (డ్రిన్క్) *vt.* 1) swallow, quaff, త్రాగు, పానముచేయు. 2) suck up, పీల్చు. –*vi.* 3) take intoxicating liquors, త్రాగు, పానముచేయు, కల్లుత్రాగు, మద్యపానము చేయు. D. the health or to the health of = (ఒకనికి) క్షేమమును కోరుచు త్రాగు. –*n.* 4) intoxicating liquor, నీరు పానకము మొదలగు త్రాగెడి పదార్థములు, పానీయము, సారాయి.

**'త్రాగడం' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| *1. drink* | : | to take liquid into your mouth, త్రాగారని చెప్పడానికి 'drink' అనే పదాన్ని వాడతారు. |
| *2. consume* | : | to drink or eat త్రాగడం, తినడం రెండింటికే ఈ పదాన్ని వాడతారు. |
| *3. gulp* | : | to swallow a lot of drink/ food quickly ఎక్కువ పరిమాణంలో ఆహారాన్ని మింగారు లేదా పానీయాన్ని తాగారని చెప్పడానికి 'gulp' అనే పదాన్ని వాడతారు. |
| *4. slurp* | : | to drink wisly శబ్దం చేస్తూ తాగారని చెప్పడానికి ఈ పదాన్ని ఉపయోగిస్తారు. |
| *5. sip* | : | to drink something taking little by little పానీయాన్ని కొద్ది కొద్దిగా తాగారని చెప్పడానికి "sip"అనే పదాన్ని వాడతారు. |
| *6. lap* | : | to drink by lifting up with tongue జంతువులు నాలుకతో కతుకుతూ త్రాగాయని చెప్పడానికి ఈ పదాన్ని ఉపయోగిస్తారు. |
| *7. take* | : | to drink or eat త్రాగారని లేదా తిన్నారని చెప్పడానికి 'take' అనే పదాన్ని వాడతారు. |

**drink'er,** (డ్రిన్కర్) *n.* 1) somebody who drinks a particular type of beverage, త్రాగువాడు. 2) somebody who drinks alcoholic beverages especially to excess, మద్యములను త్రాగువాడు.

**drink'ing,** ★★ (డ్రింకింగ్) *n.* taking spirituous liquors, కల్లుత్రాగుట.

**drink-money,** (డ్రింక్ మనీ) *n.* money kept separately for spending for the purchase of drinks, త్రాగుడు నిమిత్తము ప్రత్యేకింపబడిన సొమ్ము.

**drink-offering,** (డ్రింక్ ఆఫరింగ్) *n.* an offering of wine, etc., మద్యాది సమర్పణము.

**drip,** (డ్రిప్) *vi.* 1) fall in drops, కారు. *–vt.* 2) let fall in drops, కార్చు. *–n.* 3) falling in drops, కారుట.

**dripping,** (డ్రిపింగ్) *n.* 1) falling or that which falls in drops, బొట్లుబొట్లుగా కారుట, లేక కారినది. 2) the fat that melts off meat when it is being cooked, మాంసము నుండి వచ్చు కొవ్వు.

**drip'stone,** (డ్రిప్‌స్టోన్) *n.* a stone drip used to protect a projection over a door or window, నీరు వడియగట్టు ఒక విధమైన రాతిపలక, గుమ్మముపైకి వచ్చు గోడరాయి.

**drive,** ★★★(డ్రైవ్) *vt.* 1) impel or urge onward, తోలు, నడిపించు, ముందుకు పంపు. 2) guide, కదుపు, నడుపు. 3) chase, వెంట తరుము. 3) send out, వెళ్ళగొట్టు, 4) compel, (మేకు మొ.దానిని) దిగగొట్టు, బలవంతపరచు. *–vi.* 5) go in a carriage, బండిలో వెళ్లు. 6) be forced along, కొట్టుకొనిపోవు, ఉరవడితో ముందుకు పోవు. 7) aim, ఒక ఉద్దేశమునందు గురి ఉంచి మాటలాడు లేక ప్రయత్నించు. *–n.* 8) trip in a carriage, విలాసార్థము బండిలో పోవుట. 9) a paved area or private road that goes between a house and street, ఇంటి ముంగిటనుంచి రోడ్డును కలుపు దారి.

**drivel,** (డ్రివల్) *n.* 1) slaver, saliva, చొంగ, జొల్లు, అర్థంలేని మాటలు. *–vi.* 2) to let saliva dribble from the mouth, చొంగ కార్చుకొను. 3) to talk silly and irrelevant or inaccurate nonsense, అర్థంపర్థంలేకుండా వాగు.

**driv'eler,** (డ్రివ్లెర్) *n.* 1) slaverer, idiot, fool, చొంగ కార్చుకొనువాడు. a person who talks irrelevant and in an excessive manner, ఎక్కువ మాట్లాడువాడు.

**driv'eling,** (డ్రివ్‌లింగ్) *a.* 1) slavering, చొంగకార్చు కొనుచున్న talking nonsense in an excessive manner, అర్థంలేని మాటలు ఎక్కువగా మాట్లాడు.

**driv'en,** (డ్రివెన్) *p.p.* of Drive.

**driv'er,**★★★ (డ్రైవర్) *n.* 1) coachman, somebody who can drive, బండి మొ.వానిని ఇతర ప్రయాణ సాధనములను తోలువాడు, సారథి. 2) a part of a machine that causes another part to move, యంత్రములోని భాగము.

**driz'zle,** (డ్రిజిల్) *vi.* light rain, rain alightly in very small drops, చినుకులుగా కురియు, తుంపరలుగా వర్షించు, తేలికపాటి వర్షము. *–n.* fine small rain.

**driz'zly,** (డ్రిజిలీ) *a.* characterised by drizzle, చినుకులుగా, న్యాయప్రకారమైన హక్కు.

**droit,** (డ్రాయిట్) *n.* legal claim, అధికారము, న్యాయప్రకారమైన హక్కు.

**droll,** (డ్రోల్) *n.* 1) buffoon, హాస్యకాడు. *adj.* 2) amusing in a wry or odd way, వినోదపరచిన.

**droll'ery,** (డ్రోలరి) *n.* 1) buffoonery, sportive, tricks, slightly odd or wry humour, ఎగతాళి, హాస్యము. 2) talking or acting in a wrong manner, వినోదం పుట్టిస్తూ మాట్లాడటం లేక నటించడం.

**drom'edary,** (డ్రామడరీ) *n.* an Arabian camel, అరబ్బీ లొట్టియ, బేగిరావు.

**drone,** (డ్రోన్) *n.* 1) male of the non worker, honey bee, (తేనె చేయని) మగతేనెటీగ. 2) a lazy idle fellow, సోమరి, పనికిమాలినవాడు. 3) a continous low sound, ఝుంమ్మనే ధ్వని. *vi.* 4) to make a continuous low humming sound, ఝుమ్మని ధ్వనిచేయు.

**dronish, dron'y,** (డ్రోనిష్,డ్రోని) *a.* like a drone, indolent, slow, సోమరియైన, బద్ధకముగల, చురుకుదనములేని.

**droop,** (డ్రూప్) *vi.* 1) hang or bend down, వ్రేలబడు. 2) sink, languish, దుర్బలమగు, వాలిపోవు, క్రుంగిపోవు. *–vt.* 3) hang, వ్రేలవేయు. 4) be dispirited, నిరాశపడిపోవు. 5) to bend to a lowered sagging or slumped position, డీలా పడిపోవు.

**droop'ing,** (డ్రూపింగ్) *a.* 1) hanging, వాలిపోయిన. 2) weak, నిస్సత్తు వగనున్న.

**droop'ingly,** (డ్రూపింగ్‌లీ) *adv.* in a lowered sagging or slumped position, బలహీనముగా, వ్రేలబడిపోవుచు.

**drop,** ★★★(డ్రాప్) *n.* 1) liquid globule, చుక్క, బిందువు, బొట్టు. 2) a small ball, చిన్న ఉండ లేక మాత్ర. 3) a pendant or hanging ornament, బావిలీ మొ.వ్రేలాడు అలంకారము. 4) sudden fall, చటాలున పడుట. 5) the tender root of a tree, చెట్టుయొక్క ఊడ. *–vt.* 6) pour or let fall in drops, చుక్కలుగా పడనిచ్చు లేక పోయు. 7) let fall, let down, జారవిడుచు, పడవేయు, దించు. *–vi.* 8) fall in drops, చుక్కలుగా పడు, కారు. 9) fall suddenly, చటాలున పడు.

**drop'ping,** (డ్రాపింగ్) *n.* 1) to fall or make fall in drops, చుక్కలుగా పడుట, చుక్కలుగా పోయుట. D-s = చుక్కలు, బొట్లు, D's (*Pl.*) పక్షుల రెట్ట, animal or bird excrement left on the ground or another surface.

**drop'sical,** (డ్రాప్సికల్) *a.* fr. Dropsy, oedema, జలోదరము అనురోగము, an abnormal build up of serous fluid between tissue cells.

**drop'sy,** (డ్రాప్సి) *n.* anasarca, oedema, an abnormal build up of serous fluid between tissue cells, మహోదరము లేక జలోదరము అనురోగము.

**dross,** (డ్రాస్) *n.* waste matter, refuse, చిట్టము, లోహములోని మస్టు. scum, పనికిరానిది.

**dros'sy,** **(డ్రాసీ)** *a.* 1) full of dross, కల్మషముగల, మస్తుగల. 2) impure, worthless or very low in quality, పనికిరాని.

**drought,** **(డ్రౌట్)** *n.* 1) want of rain, వర్షములేమి. 2) scarcity, a long period of extremely dry weather when there is not enough rain for the growing of crops, కరువు, క్షామము. 3) a lengthy serious lack of something, ఏదైనా లభ్యముకాని కాలము.

**drought'y,** **(డ్రౌటి)** *a.* wanting rain, not having rain for a long time, వర్షములేని.

**drove,** **(డ్రోవ్)** *n.* 1) a collection of cattle, మంద, గుంపు, — 2) a broad edged chisel used for dressing stone, ఒక విధమైన రాతి ఉలి. 3) very large number of people, జనుల సమూహము. *pt.* of drive.

**dro'ver,** **(డ్రోవర్)** *n.* somebody whose job is to move herds or flocks of animals from one place to another, పశువులు, మేకలు మొ. వానిని తోలువాడు.

**drown,** ★★ **(డ్రౌన్)** *vt.* 1) plunge, sink, ముంచు. 2) kill by immersion in water, ముంచి చంపు. 3) over power, అణచివేయు. —*vi.* 4) sink, మునిగిపోవు. 5) die by suffocation in water, మునిగి చచ్చిపోవు. 6) kill by immersion in water, నీటిలోముంచి చంపు.

**drowned,** **(డ్రౌన్డ్)** *p.a.* 1) having died by immersion in water, plunged, immersed, మునిగిపోయిన, నీళ్ళలో పడి చచ్చిన. 2) thoroughly soaked with water or another liquid, పూర్తిగా నానిపోవు.

**drowning,** **(డ్రౌనింగ్)** *n.* dying by immersion in water, నీళ్ళలోపడి చచ్చుట.

**drowse,** **(డ్రౌజ్)** *vi.* 1) to be in a state part way between sleeping and waking, కునుకు, నిద్రపోవు. –*n.* 2) slumber, slightly sleeping state, కునుకు, నిద్ర.

**drow'sily,** **(డ్రౌజీలి)** *adv.* 1) in a state slightly sleepy, నిద్దురమత్తుగా. 2) sluggish and dull, నిద్రమత్తులో. 3) tending to make somebody feel sleep, నిద్ర కలిగించునట్లు.

**drow'siness,** **(డ్రౌజీనెస్)** *n.* drowsy state, sleepy condition, నిద్దురమత్తు, నిద్దురముంపు లేక మైకము.

**drow'sy,** **(డ్రౌజీ)** *a.* sleepy, dozy, almost alseep, నిద్దురమబ్బుగానున్న, నిద్రచేత మైకముగా నున్న.

**drub,** **(డ్రబ్)** *vt.* 1) to beat someone using a heavy club or stick, thrash, కొట్టు, బాదు. 2) defeat an opponent, ప్రత్యర్థిని ఓడించు. –*n.* దెబ్బ.

**drudge,** **(డ్రడ్జ్)** *vi.* 1) do hard mean work, కష్టమైన కూలిపనిచేయు. 2) work hard, మిగుల పాటుపడు. – *n.* 3) one who toils hard in menial work, అతికష్టమైన, పనిచేయు సేవకుడు, కష్టజీవి.

**drudg'ery,** **(డ్రడ్జరీ)** *n.* 1) exhausting, boring, unpleasant work, wearisome labour, మిక్కిలి కష్టమైనపని. 2) menial service, హీనవృత్తి.

**drudg'ing-box,** **(డ్రడ్జింగ్ బాక్స్) =** Dredging-box.

**drudgingly,** **(డ్రడ్జింగ్‌లీ)** *adv.* with boring and unpleasant work, toiling very hard, అతికష్టముతో, మిక్కిలి పాటుపడి.

**drug,** **(డ్రగ్)** *n.* 1) a substance used as medicine, మందు దినుసు. 2) any medical substance, మందు సరకు. 3) an addictive substances that causes behavioural changes and perception, మాదకద్రవ్యము.

**drug'get,** **(డ్రగిట్)** *n.* a thick heavy fabric made of wool used to cover floors, గొంగళి, కంబళి.

**drug'gist,** **(డ్రగిస్ట్)** *n.* a dealer in drugs, pharmaceutical chemist, మందులంగడివాడు.

**drum,** ★★ **(డ్రమ్)** *n.* 1) percussion instrument, డోలు, భేరి, నగారా, ఢంకా, మద్దెల, తుడుము. 2) (of the ear) ear drum, కర్ణభేరి, (చెవి) గూబ. 3) kettled. = a big trumpet, నగారా, తబలా. 4) a regular tapping sound made by something striking a surface, ధన్‌ధన్‌మనే ధ్వని. 5) a large cylindrical container used for storing liquids etc., పెద్ద స్థూపాకారపాత్ర. 6) a large spool around which wire, cable or rope is wound for storage, త్రాడు, తీగ మొదలైనవి చుట్టటానికి వాడే వస్తువు. 7) part in a machine, యంత్రములోని ఒక భాగము. 8) fish that makes a rhythmic sound, నిరంతరము శ్రావ్యధ్వని చేయు చేప. 9) one of the cylindrical stone blocks used to make a column, స్థూపాకారపు రాతి ముక్క.

**drum-beat,** **(డ్రమ్‌బీట్)** *n.* 1) beating sound of the drum, డోలు మొ. వాని వాయింపు. 2) having unending criticism, typically public criticism, ఆపులేని తీవ్ర విమర్శ.

**drum-major,** **(డ్రమ్‌మేజర్)** *n.* somebody who leads a marching band and conducts, డోలు లేక భేరి వాయించువారి పెద్ద.

**drum'mer,** **(డ్రమర్)** *n.*1) somebody who plays the drums, డోలు మొ.వి కొట్టువాడు. 2) a travelling sales person, తిరిగి వస్తువులను అమ్మువాడు.

**drum'ming,** **(డ్రమింగ్)** *a.* 1) playing a drum, డోలు మొ.వానిని వాయించెడు. 2) D. heart = having heart which beats like a drum, గబగబలాడు హృదయము.

**drum'-stick',** **(డ్రమ్‌స్టిక్)** *n.* stick for beating a drum, a long fruit of a tree, డోలు వాయించు కొయ్య, మునగ కాయ.

**drunk,** ★★**(డ్రన్క్)** *p.p.* of Drink. –*a.* toxicated with alcohol, కల్లుత్రాగిన, మత్తెక్కిన.

**drunk'ard,** **(డ్రన్కర్డ్)** *n.* taper, somebody who habitually drinks alcoholic liquids always, త్రాగుబోతు.

**drunk'en,** **(డ్రన్కెన్)** *a.* involving alcohol, intoxicated, inebriated, కల్లుత్రాగిన, మత్తుగా నున్న, మైకముగా నున్న, త్రాగిఉన్న.

**drunk'enness,** **(డ్రన్కెన్‌నెస్)** *n.* a state of intoxication, మత్తు, మైకము.

**drupe,** **(డ్రూప్)** *n.* stone–fruit, ముట్టె (టెంక) గల పండు.

**dry,** ★★★ **(డ్రై)** *a.* 1) not wet or moist, ఎండిన, ఆరిన, తడిలేని, పొడిగానున్న. 2) thirsty, దాహముగల. 3) not giving milk, వట్టిపోయిన (ఆవు మొ.). 4) uninteresting, మనోరంజకముకాని. D. cultivation = మెట్టసాగు, పుంజ–*vt.* 5) free from water or moisture, ఎండబెట్టు, ఆరబెట్టు, తడి తుడుచు. –*vt.* 6) become free from moisture, ఎండు ఆరు. 7) evaporate, ఇంకు, ఆవిరిగాపోవు. 8) wither, ఎండించు.

**dry-bread,** **(డ్రైబ్రెడ్)** *n.* a bread stocked for many days and became dry, ఆరిపోయిన రొట్టె, నిలువరొట్టె.

**dry ice** **(డ్రైబ్రెడ్)** *n* : solid carbon dioxide ఘనీభవించబడి కార్బన్‌డైఆక్సైడ్

**dry-money,** **(డ్రై మనీ)** *n.* payment to be made on the spot, నగదు రొక్కము.

**dry'ness,** **(డ్రైనెస్)** *n.* 1) without moisture, తడిలేమి. 2) lack of rains, పొడిగా నుండుట, ఎండిపోవుట, వర్షములేమి. 3) not possessing sentiment, హీనత. ఆరంజకత.

**dry'nurse',** **(డ్రైనర్స్)** *n.* a nurse who rears a child without giving in the breast; *opp.* to wet nurse, చేపాలుపోసి బిడ్డను కాపాడెడు దాది.

**dry-shod,** **(డ్రైషాడ్)** *adv.* not having the feet allowed to dry, పాదములు తడువకుండ.

**du'al,**★ **(డ్యూయల్)** *a.* 1) expressing two, రెంటిని తెలియజేసెడు, ద్వివచనమైన. 2) double, జంటయైన.

**du'alism,** **(డ్యూయలిజ్మ్)** *n.* 1) state of having two parts, ద్వైతము. 2) a philosophical theory based on the idea of opposing concepts especially the theory that human beings are made up of two independent constituents, the body and the mind or soul, ద్విభావనా సిద్ధాంతము.

**du'alist,** **(డ్యూయలిస్ట్)** *n.* a person who believes in dualism, ద్వైతి.

**du'al-is-tic,** **(డ్యూయలిస్టిక్)** *a.* relating or of dualism, ద్వైత సం.,

**du-al'ity,** **(డ్యూయాల్టీ)** *n.* a situation or nature that has two states or parts that are complementary or opposed to each other, జంటగా నుండుట.

**dub,** ★**(డబ్)** *vt.* 1) strike, తట్టు, కొట్టు. 2) confer a knighthood on somebody, పట్టము లేక బిరుదు ఇచ్చు. 3) give descriptive nickname to somebody, call , పేరు పెట్టు, పిలుచు. 4) to dress a material or make it smooth or even, ఒక వస్తువును నున్నగా చేయు. *n.* 5) sound of a drum, మద్దెల చప్పుడు. 6) new sounds added by dubbing, సినిమాలు, టి.వి. క్యాసెట్లకు కొంత కలుపుట. 7) a style of popular music originated in 1970s, ఒక తరహా సంగీతము. 8) to make a contribution to the cost of something, ఒక వస్తువు ఖరీదుకు సరిపోవునది ఇచ్చు. –*n.* 9) blow, దెబ్బ, పెట్టు.

**dub-ber,** **(డబర్)** *n.*a leather bottle, నూనె మొదలయినవి పోయుటకు వీలయిన సన్నని మూతగల పాత్ర.

**du'bi'ety,** **(డ్యూబాయిటీ)** *n.* 1) uncertainity about something, సందేహత్వము. 2) something doubt which one is unsure, అనుమానాస్పదము.

**du'bious,** ★**(డ్యూబియస్)** *a.* 1) doubtful, uncertain, not clear, అనుమానమైన, సందేహమైన, అనిశ్చయమైన. 2) likely to be dishonest and morally worrying in some way, అవినీతిపరుడు, నిజాయితీ లేనివాడు కాగల.

**du'biously,** **(డ్యూబియస్‌లీ)** *adv.* doubtfully in a suspicious condition, సందేహముగా.

***synonyms*** **:** ambiguous, indefinite, suspicious.

***antonyms*** **:** certain, reliable, specific.

**du'biousness,** **(డ్యూబియస్‌నెస్)** *n.* being dubious, సందేహత్వము.

**du'cal,** **(డ్యూకల్)** *a.* fr. Duke (ప్రభువుకు చెందిన), (వలె), belonging to, relating to, or like a duke or dukedom.

**duc'at,** **(డకెట్)** *n.* a gold or silver coin formerly used in some European countries, ఒక నాణెము.

**duch'ess,** **(డచెస్)** *n. fem.* of Duke, wife or widow of a duke, a noble woman of high rank, రాణి, ప్రభువు భార్య.

**duch'y,** **(డచీ)** *n.* dukedom, the territory over which a duke or dutchess has jurisdiction, డ్యూక్ అను ప్రభువు యొక్క సంస్థానము.

**duck,** **(డక్)** *n.* పొట్టిబాతు, ఆడుబాతు. Make d-s and drakes = నీటిపైన పలుచని రాళ్లు కప్పవలె గెంతునట్లు రువ్వు. –*vt.* చటాలున నీటిలో ముంచి యెత్తు, నీటిలో ముంచు, to bend or move the head down quickly to avoid being seen, –*vi.* నీటిలో మునిగి లేచు, నీటిలో తలముంచు, to push somebody under water or move quickly so as to go below the surace of the water, ఒక విషయమునుండి తప్పించుకొను, to avoid something.

**duck'ing,** **(డకింగ్)** *n.* to go beneath water like a duck, మునుగుట, మునుక.

**duck'-legged',** (**డక్‌లెగ్డ్**) *a.* to have short legs, like that of a duck, దొడ్డికాళ్లుగల, బాతువలె పొట్టికాళ్లుగల,

**duck'ling,** (**డక్‌లింగ్**) *n.* a young duck, బాతుపిల్ల.

**duct,** (**డక్ట్**) *n.* tube, channel through which something flows, నాళము, నరము, గొట్టము.

**duc'tile,** (**డక్‌టాయిల్**) *a.* 1) that may be drawn into a wire, able to be drawn out into wire or hammered into very thin sheets , తీగగా రేకులుగా సాగునట్టి, మెత్తని. 2) pliable, విధస్త్రయతగల.

**duc'-til'ity,** (**డక్టిలిటి**) *n.* pliableness, the quality of a metal stretching into wires or thin sheets, మెత్తదనము, సాగెడు గుణము.

**dudg'eon,** (**డడ్జెన్**) *n.* a fit of anger and irritation, కోపము, ద్వేషము.

**due,** ★★ (**డ్యూ**) *a* 1) owed, owing , ఇవ్వవలసిన, చెల్లింపవలసిన, బాకీయున్న. 2) to be received, రావలసిన 3) proper, bevomin, తగిన, అర్హమైన. 4) proper and appropriate, just, obligatory, ధర్మమైనవిధియైన. 5) owing, caused(by), బాకీఉన్న 6) bound to arrive, రాదగిన.-*n*,బాకీ, 7) debt, రావలసినది. తగనిది, అర్హమైనది, -*adv.*8) directly, సూటిగా, తిన్నగా.

**du'el,** (**డ్యూయల్**) *n.* 1) struggle between two parties, formed fight over matter of honour, ఇద్దరి పోట్లాట. 2) single combat, ద్వంద్వయుద్ధము, మల్లయుద్ధము, కుస్తీ. –*vt.* 3) engage in one to one or a single combat, మల్లయుద్ధము చేయు. 4) to be involved in a conflict or struggle with somebody, ఎదిరించు.

**du'eller,** (**డ్యూయలర్**) *n.* one who fights in single combat, మల్లయుద్ధము చేయువాడు, మల్లుడు.

**du'eling,** (**డ్యూయలింగ్**) *n.* to fight with a single person or be involved in a conflict with somebody, ద్వంద్వయుద్ధము చేయుట.

**du'ellist,** (**డ్యూయలిస్ట్**) *n.* dueler, somebody who fights with a single person or who is involved in a conflict with a single person, ద్వంద్వయుద్ధము చేయువాడు.

**du'enna,** (**డ్యూయెనా**) *n.* a woman acting as a chaperon or governess to a younger woman in former times in Europe, ఆడపిల్లలకు విద్యా బుద్ధులు నేర్పుటకును, తోడుగా ఉండుటకును నియోగింపబడిన స్త్రీ.

**du–et',** (**డ్యూయెట్**) *n.* a musical composition for two voices or instruments, ఇద్దరు చేరి పాడెడు - వాయించెడు పదము - సంగీతము.

**duffer,** (**డఫర్**) *n.* 1) a stupid person, useless, broken or of very mean person, పనికిమాలిన వాడు. 2) unintelligent person, తెలివితక్కువవాడు.

**dug,** (**డగ్**) *n.* teat of animals, ఆవు మొ. జంతువుల పొదుగు యొక్క మొన. *p.t. & p.p.* of Dig.

**duke,** (**డ్యూక్**) *n.* 1) a noble man of very high rank, ఒక ప్రభువు పట్టము లేక స్థానము. 2) a prince who rules a duchy, principality or other small state, కొంత దేశ భాగమును పాలించువాడు.

**duke'dom,** (**డ్యూక్‌డమ్**) *n.* the rank, position and the title of the duke, డ్యూక్ అను ప్రభువు యొక్క రాజ్యము, లేక స్థానము.

**dul'cet,** (**డల్‌సిట్**) *a.* sweet to the ear, melodious, pleasant to hear, especially by being soft or something, చెవికింపైన లేక మధురమైన.

**dulc'ify,** (**డల్సిఫై**) *vt.* sweeten, to make something agreeable especially to the senses, మాధుర్యముచేయు.

**dul'cimer,** (**డల్‌సిమర్**) *n.* a zither (a sort or stringed instrument) played with light weight hammers or something by plucking, ఒక విధమైన తీగెలు గల వాద్య విశేషము.

**'dulcitone** (**డల్సిటోన్**) *n* : a keyboard instrument with steel tuning forks played by a hamme హార్మోనియం వంటి కీబోర్డు వాద్యము(దీనిలో చిన్న ఉక్కు పంగలుంటాయి.వాటిని సుత్తులతో కొట్టటం ద్వారా ధ్వని వస్తుంది ఇది శ్రుతి బద్ధంగా ఆహ్లాదంగా ఉంటుంది.)

**dull,**★★ (**డల్**) *a.* 1) stupid, మందబుద్ధియైన, మొద్దయిన. 2) sluggish, చురుకుదనము లేని. 3) blunt, మొండి, వాడిమిలేని. 4) unfeeling, నొప్పి మొ. 5) make or become less bright, dim, మకమకలాడెడు. 6) cloudy, మబ్బుగానున్న. 7) uninteresting, arousing no interest or excitement, ఉత్సాహమును కలుగజేయని. – *vt.* 8) to make blunt or less sharp, మొద్దుచేయు, వాడిమి పోగొట్టు, కాంతిని పోగొట్టు. D. day = పనిపాటలు లేని రోజు.

***synonyms*** **:** blunt, feeble, tiresome.

***antonyms*** **:** alert, clear, sharp.

**dull'ard, dull'head,** (**డలర్డ్, డల్‌హెడ్**) *n.* a stupid person, somebody regarded as unintelligent or slow to comprehend, జడుడు, మొద్దు, మందబుద్ధి.

**dullish,** (**డలిష్**) *a.* somewhat dull, something or activity creating boring nature, కొంచెము మందమైన, విసుగు పుట్టించెడు.

**dull'ness,** (**డల్‌నెస్**) *n.* 1) in activity, stupidity, మందబుద్ధి, చురుకుదనము లేమి. 2) slowness, మాంద్యము. 3) dimness, ప్రకాశము లేమి.

**dul'ly,** (**డల్లీ**) *adv.* in a slow and dull manner, మందముగా, మెల్లగా, మందబుద్ధితో.

**dul-ness,** (**డల్‌నెస్**) = dullness, stupidity, మందబుద్ధి.

**duly,** **(డ్యూలీ)** *adv.* 1) as requring, తగినట్లుగా. 2) properly, suitably, justly, యథోచితముగా, క్రమముగా, న్యాయముచొప్పున. 3) at the proper time, యుక్తకాలమునందు.

**dumb,** **(డమ్)** *a.* 1) unable to speak, mute, మూగయైన. 2) silent, lacking human speech, మౌనముగానున్న, మాటలాడకున్న.

*synonyms* : dull, mum, mute.
*antonyms* : active, intelligent.

**dumb'-bell,** **(డంబెల్)** *n.* an excessive weight in the form of a metal bar with a metal disc or bull at each end, కసరత్తు చేయునపుడు చేతితో త్రిప్పెడు ముద్గరము లేక లోడీ.

**dumb'found,** **(డమ్‌ఫౌండ్) =** Dumfound, *vt.* confound, to make somebody temporarily speechless with astonishment, ఏమియు తోచకుండ జేయు.

**dumb'ly,** **(డమ్‌లి)** *adv.* mutely, in a dumb manner, మూగగా.

**dumb'ness,** **(డమ్‌నెస్)** *n.* muteness, disability to speak or utter something, మూగతనము.

**dumb'show,** **(డమ్‌షో)** *n.* pantomime, communication without words by actions using gesture or facial expressions, మాటలాడకుండ చేయు ఒక విధమైన అభినయము.

**dum'dum,** **(డమ్‌డమ్)** (bullet), *n.* a bullet with a soft core or vertical cuts made in its points that expands on impact and inflicts a severe wound, చిన్నవిగా ఉండి దేహములోనికి పోయిన కొలది విస్తరించు తుపాకి గుండు.

**dummy(డమ్మి)** *n* : 1) a model of a human being, మానవాకారము. 2.) doll used by a ventriloquist, వివిధ దూరాల నుంచి వస్తున్నట్లు స్వరం వినిపించగల కళాకారుడు ఉపయోగించే బొమ్మ.(బొమ్మయే మాట్లాడుతున్నట్లుభ్రమ కలిగించు కళ) 3) . a figurehead, నామమాత్రపు వ్యక్తి. 4) a figure used to model clothes in a shop window,దుకాణంలో దుస్తులను ప్రదర్శించటానికి ఉపయోగించే బొమ్మ. 5) a target used in practising firearm, తుపాకి శిక్షణలో ఉపయోగించు ఒక లక్ష్యము *adj* : counterfiet, ;నకిలీ అయిన.

**dump** ★★ **(డంప్)** *vt* : 1) put down clumsily, (eg: *He dumped the books on the table.*) 2) collect and deposit (rubbish etc.),చెత్త మొదలైన వానిని పోగుచేసి ఒక చోట పోయి, 3) send and store unsaleable goods to a foreign market to capture new markets, కొత్త మార్కెట్ల కోసం దేశంలో అమ్మకం కాని సరుకులను మరొక దేశం పంపి నిల్వచేయు *n* : 1) a place for depositing rubbish, చెత్తను నిల్వచేసే స్థలము 2) an unpleasant place, ఆహ్లాదకరంకాని స్థలము.

**dump'y,** **(డంపీ)** *a.* having a short and plum build or shape, పొట్టియైన, కురుచైన, లావైన.

**dun,** **(డన్)** *a.* కపిలవర్ణమైన, గోధుమవర్ణమున నలుపును చేరిన రంగుగల, of a dull brown or smoky colour. –*vt.* బాకీ సొమ్మును ఇమ్మని మిక్కిలి తొందరచేయు, to press or harass somebody persistently for the settlement of a debt,–*n.* బాకీ సొమ్ము ఇమ్మని తొందరపెట్టి అడుగుట. pressing or harassing somebody persistantly to clear the debts.

**dunce,** **(డన్స్)** *n.* 1) somebody who is felt to be unintelligent, జడుడు, మొద్దు. 2) a stupid person, మూఢుడు.

**dun'der-head,** **(డన్డర్‌హెడ్)** *n.* 1) somebody who is regarded as unintelligent, జడుడు. 2) a dullard, a stupid person, మూఢుడు.

**dune,** **(డ్యూన్)** *n.* sandhill, a mound or ridge of sand, ఇసుక దిబ్బ.


dunes

**dung,** **(డన్గ్)** *n.* 1) the stored excrement of animals especially large animals, such as cattle or horses, (పశువుల) పేడ. 2) excrement of an animal, (పక్షుల) రెట్ట, (మనుష్యుల) మలము. to cover land with dung or manure, నేలను పేడతో అలికి శుభ్రముచేయు.

**dun'geon,** **(డన్జెన్)** *n.* close prison, a prison cell often underground especially beneath a cabin, చెరసాల.

**dung-hill,** **(డన్‌హిల్)** *n.* 1) a pile of solid animal excrement, dung heap, పేడకుప్ప, పెంటకుప్ప. Gold from d. hill = పెంటకుప్పలోని బంగారము.

**dungy,** **(డంగీ)** *a.* 1) covered with dung, పేడతో నిండియున్న ,అసహ్యముగా నున్న. or OC ward.

**dun'nage,** **( డనిజ్)** *n.* packing material used to cushion cargo on a ship, ఓడలలో సరకులు పొర్లకుండను, తడియకుండను అడుగునవేయు కట్టెలు మొ.వి.,

**du'o,** **(డ్యూఓ)** *n.* duet, a duet especially one for two instruments, ఇద్దరు పాడెడు పాట.

**du'o-decimal,** **(డ్యూఓడెసిమల్)** *n.* పంద్రెండవ భాగము, based on 12, ద్వాదశాంశము, using the number 12 as a base and counted or ordered in units of 12 or 12th.

**du'o-decimo,** **(డ్యూఓడెసిమో)** *n.* a book size in which each leaf is formed by folding the printing sheet twelve times or a book of the size, పెద్ద టావును పంద్రెండు పత్రములుగా మడచి వేసిన పుస్తకము.

**du'o-denum,** **(డ్యూఓడెనమ్)** *n.* twelve-inch intestine, the first short section of the small intestine immediately beyond the stomach, అంత్రము, ప్రథమాంత్రము.

**du'opoly,** **(డ్యూఆపలి)** *n* : controlling of trade in a commodity by two sellers, మార్కెట్‌లో ఒక వస్తువు యొక్క వ్యాపారంలో ఇద్దరు ఆధిపత్యం కలిగి ఉండుట ద్వంద్వాధిపత్యము [compare opposite monopoly, ఏకాధిత్యము]

**dupe,** **(డ్యూప్)** *n.* 1) somebody who is tricked or deceived, మోసపోయినవాడు. 2) one who is or can be easily deceived, సులభముగా మోసపోవాడు. –*vt.* 3) deceive, to persuade or induce somebody by trickery or deception, మోసపుచ్చు, ఏమరచు.

**duplex,** **(డ్యూప్లెక్స్)** *a.* two folds, consisting of two parts especially two identical or equivalent parts, జంటయైన, జమిలి.

**du'plicate,** **(డూప్లికేట్)** *n.* 1) copy, an exact copy especially of a document, జత, ప్రతి, అదేవిధముగా చేయబడినది. –*a.* 2) double, being an exact copy of something, consisting of or existing in two parts, జంటయైన, జతగానున్న.

**du-plic'ity,** **(డూప్లిసిటి)** *n.* deceit, double dealing, the fact of being deceptive, dishonest or misleading, the state of being double or in a pair, కపటము, మోసము, వంచన.

**du'ra-bil'ity,** **(డ్యూరబిలిటి)** *n.* 1) power of lasting long, lastingness, దీర్ఘకాలము మన్నెడు గుణము, గట్టి. 2) permanence, చెడకుండుట, స్థిరత, నిలుకడ.

**du'rable,** **(డ్యూరబుల్)** *n.* 1) lasting for a long time, strong, దీర్ఘకాలము మన్నునట్టి. 2) permanent, శాశ్వతమైన.

***synonyms*** : enduring, long lasting, stable.
***antonyms :*** fragile, perishable, weak.

**du-ra'men,** **(డ్యూరమెన్)** *n.* heartwood, మానులోని చేవ.

**dur'ance,** **(డ్యూరెన్స్)** *n.* 1) forcible confinement or imprisonment, ఖైదు. 2) duration, కాలము. 3) the period of duration of something, ఒకదాని నిలుచు కాలము.

**du-ra'tion,** ★★★ **(డ్యురేషన్)** *n.* 1) the time of the existence of anything, the period of time that something lasts or exists for the duration, ఏదేని ఉండు కాలము. 2) for the entire period of time that something is going on or will continue to go on, మొత్తము కాలమునకు.

**dur'bar,** **(దర్బార్)** *n.* court of a prince, formerly an office reception held by a local prince or British official in colonial India, కొలువుకూటము, ఆస్థానము, దర్బారు, రాజసభ.

**du'ress,** **(డ్యూరెస్)** *n.* 1) imprisonment, కావలిలో ఉంచుట, ఖైదు. 2) the use of force or threats to make somebody to do something, జల ప్రయోగము చేయుట. 3) illegal force or coercion used against a criminal in lawful custody before trial, చట్ట విరుద్ధమైన జల ప్రయోగము.

**during,** ★★★ **(డ్యూరింగ్)** *prep.* లో, అందు, at some point, throughout a particular period or vent, అప్పుడు, పర్యంతము, in the course of.

**dusk,** **(డస్క్)** *n.* 1) period after day but before night, సందె చీకటి. 2) twilight, మునిచీకటి. 3) darkish colour, కొంచెము నలుపురంగు.

***synonyms*** : darkness, nightfall.
***antonyms*** : brightness, dawn.

**dusk'y,** **(డస్కీ)** *n.* 1) having little or insufficient light, partially dark, మునిచీకటిగా నున్న. 2) partially black, కొంచెము నల్లని. 3) dark colour- ed, ముదురు రంగులో ఉన్న,

**dust,** ★★ **(డస్ట్)** *n.* 1) small dry particles of sand or earth, దుమ్ము ధూళి. 2) fine powder, మసి, పొడి. –*vt.* 3) free from d., brush, shake offd. from, ధూళి తుడిచివేయు. As d. in the scale = త్రాసులోని ధూళివలె, to bite the d. యుద్ధములో నేలకూలుట. To raise the d. = లేనిచోట తగాదా లేవనెత్తుట. To throw d. into the eyes = కంటిలో దుమ్ముకొట్టుట, మోసము చేయుట.

**dust-bin,** ★ **(డస్ట్‌బిన్)** *n.* a large lidded usually cylindrical container for house hold rubbish, పెంటలువేయు తొట్టి.

**dust'er,** **(డస్టర్)** *n.* 1) one who cleans the dust, దుమ్ము తుడుచువాడు. 2) cleaning cloth, దుమ్ము తుడుచు గుడ్డ. 3) one who or that which clears from dust, దుమ్ము తుడుచునది.

**dust'man,** **(డస్ట్‌మ్యాన్)** *n.* somebody employed to remove rubbish, especially from dust bins, కుప్పవాడు, వీధులు ఊడ్చువాడు.

**dust'pan,** **(డస్ట్‌ప్యాన్)** *n.* a container with a flat base and an open front into which dirt and dust can be swept, చేట.

**dust'y,** ★**(డస్టీ)** *a.* 1) covered with dust, containing full of dust, దుమ్ముగానున్న, ధూళితో కప్పబడియున్న. 2) containing things of grey with other colour, బూడిద రంగుతో ఉన్న.

**dutch,** **(డచ్)** *a.* pert. to Holland or belonging to Holland, హాలెండు దేశ సంబంధమైన.

**du'teous,** **(డ్యూటియస్)** *a.* dutiful, obedient, obedient or submitting, తన ధర్మము ప్రకారము నడచుకొనెడు, విధేయుడైన.

**dutiable,** **(డ్యూటియబుల్)** *a.* subject to customs or other duties, taxable, సుంకము పుచ్చుకొనదగిన.

**du'tiful, (డ్యూటిఫుల్)** *a.* 1) done to fulfill obligations often with little enthusiasm, తన ధర్మము ప్రకారము నడచుకొనెడు. 2) duteous, obedient, acting according to obligation, విధేయుడైన.

**du'ty, ★★★ (డ్యూటీ)** *n.* legal, religious or moral obligation or binding, what one ought to do, ధర్మము, స్వధర్మము, విధి. పని, వియోగము, assigned business, work, office; భారము పూచీ, responsibility, respect owed to others; ఇతరులకు ఇవ్వవలసిన మర్యాద, సుంకము, tax, toll, customs d. = సరకుల మీది సుంకము. daily d. = నిత్యకర్మ. imperative d. అవశ్యము చేయదగిన ధర్మము. Transit d. = రహదారి పన్ను. Sense of d. = తన విధిని తెలిసియుండుట.

**dwarf, (డ్వార్ఫ్)** *n.* 1) small humanoid creature in folklore, person small for medical reasons, మరుగుజ్జు. 2) a very diminutive human being, వామనుడు, పొట్టివాడు. 3) a plant or animal that is much smaller than others of its species usually a result of selective breeding, చిన్న జంతువు లేక మొక్క.

**dwarf'ish, (డ్వార్ఫిష్)** *a.* stunted, very short, looking very short like a dwarf, మరుగుజ్జు, పొట్టి, గిటక.

**dwell, (డ్వెల్)** *vi.* 1) to live and have a home in a particular place, కాపురముండు. 2) reside, live, నివసించు. 3) dilate, విస్తరించి చెప్పు.

**dwell'er, (డ్వెలర్)** *n.* inhabitant, one who dwells in a particular place, కాపురమున్నవాడు, నివాసి.

**dwell'ing, ★ (డ్వెలింగ్)** *n.* house or other building or place in which somebody lives, habitation, abode, నివాసము, ఉనికిపట్టు, ఇల్లు.

**dwell'ing-house', (డ్వెలింగ్ హౌస్)** *n.* a house where someone or some people dwell, కాపురముండు ఇల్లు.

**dwelling-place, (డ్వెలింగ్‌ప్లేస్)** *n.* a place where some people dwell, నివాసస్థలము.

**dwelt, (డ్వెల్ట్)** *p.t. & p.p.* of Dwell.

**dwin'dle, (డ్విండల్)** *vi.* 1) to decrease little by little in size, number or intensity, తగ్గిపోవు. 2) diminish, క్షీణమగు.

**dyad, (డైయాడ్)** *n.* అర్ధము, ద్విబంధనము, ద్వైతము, ద్వికము, ద్వంద్వము, జంట.

**dye, (డై)** *n.* 1) colour, రంగు, ఛాయ, అద్దకము. –*vt.* 2) stain, to colour or stain something by soaking it in a colouring solution, రంగువేయు, చాయవేయు. *n.* 3) colouring agent, రంగునిచ్చు పదార్థము.

**dyed, (డయిడ్)** *p.a.* coloured, రంగువేసి, చాయ అద్దిన.

**dye'ing, (డయింగ్)** *n.* stained with colouring agent, రంగువేయుట.

**dy'er, (డయర్)** *n.* somebody whose job is to paint colour to something else.

**dye-stu'ff, (డయి స్టఫ్)** *n.* material used in dying, చాయ వేయు వస్తువు.

**dying, ★ (డయింగ్)** *a.* on the point of death, occurring just before death, pert. to death, pert. to the time of death, మరణ సంబంధమైన, మరణ కాలపు, occurring as something is about to reach its end, –*n.* మరణము, చావు, D. bed = మరణశయ్య, D. declaration = మరణ వాఙ్మూలము.

**dyke, (డైక్) = Dike,** an embankment, built along the shore of a sea or beside a river to hold back the water and prevent flooding, కట్ట, సముద్రపు గోడ.

**dynam'ic,★★ (డైనమిక్)** *a. & n.* 1) vigorous and purposeful, బల–శక్తి సం., 2) active and changing, ఉత్సాహవంతుడై అవసరమగు మార్పును పొందగల.

**dyn'amite, (డైనమైట్)** *n.* 1) a powerful explosive, అతిబలిష్ఠమైన ప్రేలుడుమందు. 2) a very exciting and powerful substance, అతిగా ప్రేరేపించు బలముగల పదార్థము.

**dy'namo, (డైనమో)** *n.* 1) generator of electricity from mechanical energy, విద్యుచ్ఛక్తి జనక యంత్రము. 2) an energetic person, శక్తివంతుడైన వ్యక్తి.

**dy'nasty, (డైనాస్టీ or డినాస్టీ)** *n.* 1) a succession of sovereigns of the same family, ఒక వంశమునకు చెందిన రాజులు. 2) a prominent and powerful family or group of people whose members retain their power and influence through several generations, ప్రముఖ శక్తివంతమైన కుటుంబము.

**dyne, (డైన్)** *n.* 1) the unit of force in the C.G.S. system equal to the force which will accelerate a mass of one gram one centimeter per second, బలపరిమాణము.

**dysen-ter'ic,(డిసెంట్రిక్)** *a.* fr.Dysentery, గ్రహణి సంబంధమైన.

**dys'entery, (డిసెంటరీ)** *n.* the disease of the lower intestine caused by infection marked by severe diarrhoea and passage of blood and mucus, చీము నెత్తురులు మలముతో పడువ్యాధి, నులిగడుపు, అతిసారము, గ్రహణి.

**dys-pep'sia,** (డిస్‌పెప్సియా) *n.* acid indigestion, అజీర్ణ వ్యాధి.

**dys-pep'sy,** (డెస్‌పెప్సి) *n.* 1) a disease resulting acid indigestion, అజీర్ణ రోగము. 2) an irritable bad tempered person, చిరాకుపడుతూ ఉండే దుష్టబుద్ధిగలవాడు.

**dys-pep'tic,** (డిస్‌పెప్టిక్) *a.* 1) pert. to dyspepsia, అజీర్ణముతో కూడిన. –*n.* 2) in a bad temper or having a bad tempered disposition, అజీర్ణరోగి చెడు ప్రవర్తనగల.

**dys-pha'gia,dys-pha-gy,** (డిస్‌ఫాజియా, డిస్‌ఫాగీ) *n.* difficulty in swallowing with a variety of possible causes, ఆహారమును అనేక కారణములచేత మ్రింగలేకపోవుట.

**dys'phoria** (డిస్‌ఫోరియా) *n* : a state of mental discomfort, మనస్సుకు అసౌకర్యమైన స్థితి

**dysplasia** (డిస్‌ప్లేసియా) *n* : abnormal growth of tissues, కండరాలు అసాధారణంగా పెరిగి వాపు ఏర్పడుట

**dys-pnoe'a,** (డిస్‌ప్నోయా) *n.* difficulty in breathing caused by heart disease or over emotion, శ్వాసకృచ్ఛ్రము, శ్వాసపీల్చలేకపోవుట.

**dysteleology,** (డిస్టెలియోలజీ) *n.* ప్రకృతిలో ఉద్దేశము లేదని హెగెలు *(Hegel)* చేసిన వాదము.

**dys-to'cia,** (డిస్టోసియ) *n.* abnormally difficult chid birth, కష్టమైన ప్రసవము.

**dys'topia** (డిస్టోపియ) *n* : 1. a condition of total imperfectness అసమగ్రంగా పరిస్థితులున్న స్థితి (contrast : the opposite Utopia)

**'dystrophy** (డిస్ట్రఫి) *n* : 1) defective nutrition, పోషణలో లోపము 2) impaired growth of an organ or part of the body; ఒక అవయవంగాని, శరీరంలోని ఒక భాగంగాని పోషణలేక పెరుగుదల ఆగిపోవుట

**dys'uria**(డిస్‌యూరియా) *n* : painful urination, మంటతో కూడిన మూత్రవిసర్జన

**dys'ury,** (డిసరీ) *n.* pain or difficulty in urinating, మూత్రబంధ రోగము.

**E** **(ఇ)** *n* : 1) fifth letter of the English alphabet in the higher case, ఆంగ్ల అక్షరమాలలో ఐదవ పెద్ద అక్షరము. 2) a symbol for the fifth of a series, వరుసక్రమంలో ఐదవదానిని సూచించే చిహ్నము. (eg : *seat number 5 in the series E Ð E5.*) 3) fifth grade considered as the failing grade in an examination ranking, పరీక్షఫలితాల శ్రేణులలో అనుత్తీర్ణతను సూచించే ఐదవ గ్రేడు. (eg : *Pupils with grade E are required to take the examination again.*) 4) anything shaped like E. E ఆకారంలో ఉన్నది. (eg : *an E shaped building*)
abbr. for East, English.

**each,** ★★★ **(ఈచ్)** *a. or pron.* used to refer to every member of a group of people or things, every one. ప్రతి, తల, ఒకడొకడు, ఒక్కొక్కనికి, One side ఒక్కొక్క ప్రక్కను, one another and all others, ఒకరి నొకరు, పరస్పరము.

> **NOTE :** *Each, every*: These words almost mean the same - one and all. But *each* suggests one and all of a given number as individuals. Every suggests one and all generally in a group without exception.
> eg (1) *Each of the two dogs has a name.* (2) *Every dog has a name.* (means any dog anywhere)

**ea'ger,** ★★ **(ఈగర్)** *a.* 1) enthusiastic and excited, ఆతురమైన, ఆతురతగల. 2) keenly, desirous, impatient, ఆశగల, కోరికగల.

*synonyms :* anxious, interested
*antonyms :* casual, uninterested

**ea'gerly, (ఈగర్లీ)** *adv.* 1) enthusiastically, eagerly, ఆతురంగా, ఆతురతతో. 2) longing, ఆశతో.

**ea'gerness, (ఈగర్‌నెస్)** *n.* keen desire, impatience, longing, enthusiasm, excitement, ఆతురత, ఆతురతతో కూడిన కోరిక.

**ea'gle,** ★ **(ఈగల్)** *n.* 1) a large bird of pray with a hooked bill and broad wing span, రాబందు, గూళి. 2) a score 2 under point for a single hole in golf, గోల్ఫ్‌క్రీడలో ఒక పాయింటు.

**ea'gle-eyed', (ఈగిల్ ఐడ్)** *a.* sharp-sighted, extremely keen eye sighted or having the ability to notice what other people might miss, దూరదృష్టిగల, సూక్ష్మదృష్టిగల.

**ea'glet, (ఈగ్లెట్)** *n.* a young eagle, especially before it leaves the nest, రాబందుపిల్ల.

**ea'gle-wood', (ఈగల్ ఉడ్)** *n.* a kind of tree giving a scented resin, అగరు అను పరిమళముగల మ్రాను.

**ean, (ఈన్)** *vt.* bring forth, yean, ఈను, పిల్లవేయు.

**eanling, (ఈన్‌లింగ్)** *n.* a lamb just brought forth, మేకపిల్ల,.

**ear,** ★★★ **(ఇయర్)** *n.* 1) organ of hearing, చెవి. 2) external part of hearing organ, పాలి, కర్ణము. 3) attention, వినుట. 3) plant part containing grain, a head of corn or grain, కంకి, వెన్ను. give e. to = విను, లక్ష్యపెట్టు, ఆలకించు. outer e. = బాహ్య కర్ణము. lobe of e. = కర్ణపాలి, చెవి తమ్మె. root of e. = కర్ణమూలము. tip of e. = శ్రవణ పాలి. having the e-s pricked = స్తబ్ధకర్ణుడగుచు. e. ache = చెవిపోటు. e. drops = చెవిపోటుకు మందు. e. lap = కర్ణపాలి. e. prick = గులిమితీయు తెడ్డు. e. ring = చెవిపోగు. To be within e. shot = శ్రవణ గోచరమగునంతటి సమీపమున నుండు. itching e-s = దురదపెట్టెడు చెవులు.

**ear'drop, (ఇయర్ డ్రాప్)** *n.* liquid medicine that can be put into the ears, చెవిపోటుకు చుక్కల మందు.

**ear'drum, (ఇయర్ డ్రమ్)** *n.* tympanum, a membrane of the skin that vibrates in response to sound waves, చెవిగూబ.

**earl, (అర్ల్)** *n.* a British noble man ranked above a viscount and below a Marquis, Marquis అను ప్రభువునకు క్రింది ప్రభువు.

**earl'dom, (అర్ల్‌డమ్)** *n.* the rank and position of an earl or countress, Earl అను ప్రభువు యొక్క జమీను.

**earl'y,** ★★★ **(అర్లీ)** *a.* 1) first; ముందటి, తొలి, తొంటి. 2) in or before the proper time, శీఘ్రంగా నైన, పెందలకడనైన. –*adv.* 3) during the first stages; మొదట, తొలుత. 4) soon betimes, పెందలకడ, ముందుగా, శీఘ్రంగా. e. birds = ప్రాతఃకాలపు పక్షులు, 5) some body who get up early in the morning, ముందు నిద్రలేచువారు. e. fruit = ప్రథమమున పండిన ఫలములు. e. sow = మొదటి సాగు.

*synonyms :* advanced, premature.
*antonyms :* delayed, late.

**earn, (అర్న్)** *vt.* make money by working, gain, ఆర్జించు, సంపాదించు, గడించు.

*synonyms :* acquire, merit, obtain.
*antonyms :* lose, spend, waste.

**ear'nest, (అర్నెస్ట్)** *a.* 1) intensely serious and sincere, మనఃపూర్వకమైన. 2) done in a deeply sincere way, వాస్తవమైన, అక్కరగల. 3) hearty; నిజమైన. 4) serious.–*n.* 5) earnest money; సంచకరం, సంచకరవు. 6) something given to bind a bargain, handsel; హాస్యంకాని. 7) determination; నిశ్చయము, పట్టుదల. నిజం, హాస్యంకానిది, seriousness. In e. = నిజముగా, హాస్యము కాకుండ. (*opp.* to 'in jest') 8) a sign, forecast or pledge of something to come, రాబోవుదానికి సూచన.

***synonyms :*** devoted, firm, steady
***antonyms :*** apathetic, flippant, unsteady

**ear'nestly, (అర్నెస్ట్లీ)** *adv.* 1) heartily; మనఃపూర్తిగా, అక్కరతో. 2) sincerely, నిజంగా. 3) seriously, హాస్యం కాకుండా.

**earnest-money, (అర్నెస్ట్మని)** *n* 1) money paid to bind a bargain,. సంచకరం. 2) a small advance payment that confirms a contract, ధరావత్తు.

**ear'nestness, (అర్నెస్ట్నెస్)** *n.* 1) deserving a serious matter or worthy of serious attention, మనఃపూర్తిగా, అక్కరతో. 2) heartiness, zeal; అక్కర. 3) seriousness, నిజం, హాస్యం కానిది.

**earnest-penny, (అర్నెస్ట్పెన్నీ)** *n.* an advance payment or advance deposit paid in token of binding a contract, బజానా, సంచకరం.

**earn-ing, (అర్నింగ్)** *n.* gain, income, money earned either through paid employment, as profit or from investments, సంపాదన, గడన.

**ear'-ring, ★(ఇయర్రింగ్)** *n.* a ring worn as an ornament, చెవిపోగు, అంటుపోగు, తమ్మంటు, బావిలి. e. rings = అంటు జోళ్ళు.

**ear'shot, (ఇయర్షాట్)** *n.* reach of the ear, the distance within which sound is audible to somebody, వినబడునంతదూరం.

**earth, ★★(అర్త్)** *n.* 1) earth, 3rd planet from the sun, land; భూగోళము, భూమి, నేల. 2) soil, మన్ను.

**earth-born, (అర్త్ బార్న్)** *a.* born on or originating from the earth and so human marked or earthy, terrigenous, భూమియందు జన్మించిన.

**earth'en, (ఎర్తెన్)** *a.* made of earth, or baked clay, మట్టిచేసిన, మట్టితో తయారైన.

**earth'en-ware', (అర్తెన్వేర్)** *n.* pottery, made of fairely course textured baked clay that is fired at a very low temperature, మట్టిపాత్రలు, మట్టి సామాను.

**earth'ling, (అర్త్లింగ్)** *n.* a land animal, a human being, నరుడు, భూజంతువు.

**earth'ly, (అర్త్లీ)** *a.* characteristic of this world, worldly, ఐహికమైన, ఈ లోక సంబంధమైన.

**earth'oil, (అర్త్ ఆయిల్)** *n.* petroleum, మట్టితైలం, రాతి తైలము.

**earth'nut, (అర్త్నట్)** *n.* a plant, వేరుసెనగకాయ. e.g. the peanut that has under ground pods.

**earth'quake, ★ (అర్త్క్వేక్)** *n.* a concussion of the earth due to internal igneous forces, భూకంపం.

**earth'work, (అర్త్వర్క్)** *n.* 1) a fortification made of earth, మట్టిపని, మట్టికట్ట కట్టుట. 2) excavation and earth moving work, త్రవ్వుట, మట్టి దూరంగా తీసుకొనిపోవు పని.

**earth'worm, (అర్త్వామ్)** *n.* angle-worm, dew-worm, a worm that burrows in the soil and helps to aerate and improve it, వానపాము, ఎఱ్ఱ.

**earth'y, (అర్తీ)** *a.* 1) pert. to earth, relating to or consisting of soil, భూ సం., మట్టితో కలిసియున్న. 2) having or showing a hearty cheerful no-nonsense acceptance of the realities and facts of life, పరిస్థితులను యథార్థంగా గ్రహించువాడు, ఇహలోక.

**ear'wax, (ఇయర్వ్యాక్స్)** *n.* cerumen, గులిమి.

**ear'wit'ness, (ఇయర్విట్నెస్)** *n.* one who gives evidence from his own hearing, చెవులార వినిన, సాక్షి, శృతసాక్షి.

**ease, ★★ (ఈజ్)** *n.* 1) lack of difficulty in doing, నెమ్మది, నిమ్మళం. 2) comfort, quiet, rest; సుఖం, సౌఖ్యం. 3) facility, సులభం. –*vt.4)* calm; శాంతపరచు. 4) relieve; ఉపశమనం చేయు, నొప్పి పోగొట్టు. 5) disburden, బరువుతీయు.

***synonyms :*** calmness, flexibility
***antonyms :*** discomfort, rigidity

**ea'sel, (ఈజెల్)** *n.* a free standing up right support for a painter's canvas or a school blackboard, (చిత్తరువు మొ.వి) వ్రాయునప్పుడు పెట్టుకొను ఏటవాలుగా ఉండు బల్ల.

**ease'ment, (ఈజ్మెంట్)** *n.* 1) that which gives ease or relief and convenience, సుఖమును, సదుపాయమును కలుగజేయునది. 2) a limited right to make use of a property owned by another, ఇతరుల ఆస్తులను మితంగా ఉపయోగించు హక్కు.

**eas'ily, ★★★(ఈజిలీ)** *adv.* 1) in an easy manner, సులభంగా. 2) with ease, without difficulty, సునాయాసంగా. 3) comfortably, సుఖంగా, నెమ్మదిగా, త్వరగా శ్రమలేకుండా. quickly and after comparatively little effort, stress or provocation, in a relaxed and untroubled way, ప్రశాంతంగా.

**eas'iness, (ఈజీనెస్)** *n.* 1) lack of difficulty, సులభత. 2) freedom from difficulty, అనాయాసం. 3) comfort, సుఖం.

**east,** ★★★ **(ఈస్ట్)** *n.* 1) direction in which the sun rises, తూర్పు. 2) the part of an area, తూర్పు దేశం. 3) region or country that is situated in or towards the east, తూర్పు నందలి, తూర్పు నుండి వచ్చునట్టి.

**east'er, Easter-day,** ★ **(ఈస్టర్, ఈస్టర్‌డే)** *n.* 1) the Christian festival commemorating the resurrection of Jesus Christ, క్రైస్తవుల యొక్క ఒక పండుగ. 2) day of the Easter festival, ఈస్టరు పండుగ జరుపుకొను రోజు.

**easterly, (ఈస్టర్లీ)** *a.* 1) coming from the east situated in or , తూర్పు నుండి వచ్చెడు. 2) in the east, towards, the east, going towards the east, తూర్పునున్న, తూర్పుగా పోయెడు *–adv.* తూర్పుగా.

**east-ern,** ★★★ **(ఈస్టర్న్)** *a.* 1) situated in or towards the east, తూర్పు సం., తూర్పున ఉన్న. 2) wind blowing towards east, తూర్పుగా పోయెడు. *–n.* 3) a person belonging to eastern countries like India, China or Burma, తూర్పు దేశస్థుడు.

**east'ward, (ఈస్ట్‌వర్డ్)** *adv.* 1) to the eastern countries like India, తూర్పునకు. *–a.* 2) towards the east, తూర్పువైపైన.

**eas-y,** ★★ **(ఈజీ)** *a.* 1) not causing problems, సులభమైన, కష్టంకాని. 2) not difficult, సులవైన, నిమ్మళమైన. 3) effortless, నెమ్మదిగల. 4) relaxed, calm; సుఖమైన, comfortable, giving ease. e. of utterance = సుఖోచ్చారణం. e. style = సుగమ భాషా సరణి. e. to get = సౌలభ్యం. e. in going = సుఖ చరణం. e. circumstances = అనుకూల పరిస్థితులు.

***synonyms :*** affable, liberal, undisturbed
***antonyms :*** demanding, difficult, uneasy

**eas'y-chair, (ఈజీఛెయిర్)** *n.* a comfortably upholstered chair especially an arm chair, చేతులుగల ఏటవాలైన కుర్చీ, పడక కుర్చీ.

**eat,** ★★ **(ఈట్)** *vt.* 1) consume as substance, తిను, భక్షించు. 2) devour, (జంతువులు) మేయు. 3) to penetrate the surface of something by corrosive or mechanical action, తినివేయు, కొరికివేయు. 4) corrode, waste away, అపహరించు. e. one's own words = తాను చెప్పినది తప్పని ఒప్పుకొను. *–vi.* 5) take food, భోజనంచేయు. 6) mess; తినివేయు. 7) gnaw, హరించు.

**✦ 'తినడం' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| *1. eat* | : | to put food in to your mouth, chew and seallow, తిను. |
| *2. chew* | : | to masticate, ఆహారాన్ని నమిలారని చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు. |
| *3. masticate* | : | to chew food, ఆహారాన్ని దంతాలలో బాగా నమిలారని చెప్పడానికి *masticate* పదాన్ని వాడతారు. |
| *4. swallow* | : | to make a food or drink go down your throat, ఆహారాన్ని మింగారని చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు. |
| *5. consume* | : | to eat or drink, తిను లేక తాగు. |
| *6. devour* | : | to eat quality when you are hungry, మనం ఆకలితో త్రిన్నప్పుడు హడావుడిగా ఉన్నామని చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు. |
| *7. gobble* | : | to eat something very fast, ఆహారాన్ని శబ్దం చేస్తూ తిన్నారని చెప్పడానికి ఈ పదాన్ని ఉపయోగిస్తారు. |
| *8. gulp* | : | to swallow a lot of food or drink quickly, పెద్ద పరిమాణంలో ఆహారాన్ని మింగారు లేదా పానీయాన్ని తాగారు అని చెప్పడానికి ఈ పదాన్ని ఉపయోగిస్తారు. |
| *9. crunch* | : | to eat noisily crushing the food between the teeth, ఆహారాన్ని దంతాలతో శబ్దం చేస్తూ నములుతున్నారని చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు. |
| *10. munch* | : | to eat something noisily, ఆహారాన్ని చప్పుడు చేస్తూ నములు. |
| *11. nibble* | : | to taste small bites of food, ఆహారాన్ని చిన్న చిన్న ముక్కలుగా కొరికారని చెప్పడానికి '*nibble*' పదాన్ని వాడతారు. |
| *12. grew* | : | to keep biting it hard, ఆహారాన్ని అదేపనిగా నెమ్మదిగా కొరుకుతూ ఉన్నారని చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు. |
| *13. snack* | : | to eat snacks instead of meals, అల్పాహారం తిన్నారని చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు. |
| *14. gorge* | : | to eat a lot of food till your stomach is full, ఆహారాన్ని అతిగా తిన్నారని చెప్పడానికి '*gorge*' అనే పదాన్ని వాడతారు. |

**eat'able, (ఈటబుల్)** *a.* 1) fit to be eaten, తినదగిన, భక్షణీయమైన. *–n.* 2) edible, something that is fit or suitable for eating, తినదగినది, తినుబండారము, భక్ష్యము.

**eat'en, (ఈటెన్)** *p. p.* of eat.

**eat'er, (ఈటర్)** *n.* a person who or animal that eats a particular food or eats in a particular way, తినువాడు.

**eat'ing, (ఈటింగ్)** *n.* 1) food, especially of a particular quality, taking food, తినుట, భక్షించుట, భోజనము, ప్రత్యేక భోజనము. flesh e. = మాంసాశనము. dead body e. = శవాసనము, e. together = సహపంక్తి భోజనము. e. house = భోజనశాల, *adj.* 2) suitable for eating, తినుటకు తగిన. 3) eating to or used for the consumption of food, తినుటకు సంబంధించిన.

**eau, (యూ)** *n.* water, నీరు.

**eau'de co-logne', (యూడకాలెయాన్)** *n.* a liquid perfume, ఒక విధమైన సువాసనగల ద్రవ్యము, ఉదుకులోము.

**eaves, (ఈవ్స్)** *n.* the edge of a roof that projects beyond the wall that supports it, ఇంటిముంజూరు.

**eaves'drop, (ఈవ్స్‌డ్రాప్)** *vi.* 1) to listen to a conversation without the speakers being aware of it, పొంచియుండి విను, దాగియుండి విను. – *n.* 2) water that drops from the eaves, ముంజూరు చినుకులు.

**eaves-drop-per, (ఈవ్స్‌డ్రాపర్)** *n.* a secret listener or who overheads a conversation between others, పొంచియుండి లేక దాగి యుండి వినువాడు.

**eaves'drop'ping, (ఈవ్స్ డ్రాపింగ్)** *n.* the crime committed by over hearing the conversation between others, పొంచియుండి విను నేరము.

**ebb, (ఎబ్)** *n.* 1) decline, to recede from the land, as the tide falls, సముద్రము యొక్క పోటు (*opp.* to Flood) క్షీణగతి, క్షయము. –*vi.* 2) flow back, ప్రవాహము మళ్ళిపోవు, తగ్గు. 3) to diminish or lessen in intensity, decline, తగ్గిపోవు, క్షీణించు. ebb and flow = సముద్రముయొక్క ఆటు, పోటు, 4) the movement of a receding tide away from the land, పోటు సమయము.

**ebb'tide, (ఎబ్‌టైడ్)** *n.* = Ebb, పోటు, a receding tide or the time when this happens.

**eb'on, (ఎబాన్)** *a.* 1) made with the wood of ebon tree, నల్లచేవ మ్రానితో చేసిన. 2) of a black colour tinged with olive or brown, నల్లని.

**eb'ony, (ఎబొనీ)** *n.* 1) a tree of tropical Asia that yields a hardwood, నల్లచేవ మ్రాను. 2) the blackish hard wood of an ebony tree, నల్లచేవ కొయ్య.

**e-br'iety, (ఎబ్రియటీ)** *n.* intoxication, the state of intoxication obtained by taking excessive alcholic drinks, మత్తు, కైపు, మైకము.

**ebri-os'ity, (ఎబ్రియాసిటి)** *n.* habitual drunkenness, of alcoholic drinks in excess, త్రాగుబోతుతనము.

**eb'rious', (ఎబ్రియస్)** *a.* intoxicated, మత్తెక్కిన, కైపెక్కిన.

**ebul-lence, ebul-lience, (ఇబులియన్స్, ఇబులియన్సి)** *n.* 1) boiling up, పొంగుట. 2) lively and enthusiastic, ఉత్సాహముగా ఉండుట.

**ebul-lient, (ఇబులియంట్)** *a.* 1) boiling up, పొంగెడు, ఉబికెడు. 2) manifesting exhilaration, ఉత్సాహమును కనబరచెడు.

**synonyms :** bubbling, excited, zestful
**antonyms :** apathetic, dull

**eb-ul'lition, (ఇబులియేషన్)** *n.* 1) boiling or bubbling up, పొంగులుగా లేచుట, 2) a sudden outbreak of violent emotion, ఉబుకుట. అకస్మాత్తుగా తీవ్ర భావోద్రేకము చూపుట.

**ecar'te, (ఇకార్టె)** *n.* a card game for two people with 32 cards, ఇద్దరు మాత్రమే ఆడుకొను పేకాట.

**ec-cen'tric, ec-cen'trical, (ఎక్సెంట్రిక్, ఎక్సెన్ట్రికల్)** *a.* 1) odd, whimsical, విపరీతమైన, వెఱ్ఱియైన, వింతయైన. 2) away from the centre or axis, కేంద్రాభిసరణమైన. 3) circular with different centres, బహు కేంద్రములుగల (వృత్తము).

***synonyms :*** abnormal, capricious, uncommon.
***antonyms :*** normal, sane.

**ec'cen-tricity, (ఎక్సెంట్రిసిటి)** *n.* 1) oddness, singularity, వైపరీత్యము, వింతైన గుణము. 2) distance between a main and a secondary axis, ప్రధాన, ఉప అక్షముల మధ్య దూరము.

**ec-cle'si-as'tic, (ఎక్లిసియాస్టిక్)** *n.* 1) priest, క్రైస్తవుల గురువు, పురోహితుడు. 2) a member of the clergy, క్రైస్తవుల గురువు సం., పౌరోహిత్య సం.,

**ec-cle'si-as'tical, (ఎక్లిసియాస్టికల్)** *n.* ecclesiastic of or belong to the clergy, = మత గురువులకు సంబంధించిన.

**ecdemic, (ఎక్‌డిమిక్)** *a.* not belonging to the native place or native country, స్వస్థలముకాని; దేశీయులు కాని.

**ec'dysis, (ఎక్‌డైసిస్)** *n.* the regular moulting of an outer layer by anthropods, పాములు మొ. కుబుసము విడుచుట.

**ech'o, ★★(ఎకో)** *n.* 1) resounding, the repeated sound, ప్రతిధ్వని, మారుమ్రోత. 2) sympathetic reaction, సానుభూతి చర్య. –*vi.* 3) to make sound repeat, ప్రతిధ్వని నిచ్చు. –*vt.* 4) to repeat a sound or statement, resound, reverberate, తిరిగి ఉచ్చరించు, ప్రతిధ్వనిగా పలుకు.

**ec-lat',** (ఇక్లాట్ or ఎక్లాట్) *n.* 1) brilliant success, జయము. 2) ostentatious display, స్తుతి, మెచ్చు కొనుట. 3) applause, demonstration of joy, సంతోషమును తెలుపుట. 4) renown based on achievement, కీర్తి.

***synonyms :*** applause, pomp, renoun.
***antonyms :*** disapproval, dullness

**ec-lec'tic,** (ఇక్‌లెక్‌టిక్) *a.* 1) choosing what is best or preferred from a variety of sources or styles, selected, ఎంచుకొనునట్టి. 2) selected and collected, ఏర్చియెత్తినట్టి. 3) made up of elements from various sources, అనేకముల నుంచి సేకరించిన.

**ec-le'cticism,** (ఇక్లిటిసిజ్మ్) *n.* 1) the doctrine of selecting the best from every source or religion, అనేక మతముల నుండి వాస్తవములను ఎంచుకొని అవలంబించు మతము.

**e-clipse',** (ఇక్లిప్స్) *n.* 1) obscuring of a celestial body, (సూర్యాది) గ్రహణము. *vt.* 2) hide, మరుగునట్లు చేయు. 3) surpass, మించు. 4) a loss of status,




power or favour, క్షీణించు. Solar e. = సూర్యగ్రహణము, Lunar e. = చంద్రగ్రహణము, Annular e. = కంకణ గ్రహణము, Total e. = సంపూర్ణగ్రహణము, Partial e. = పాక్షికగ్రహణము.

**e-clip'tic,** (ఇక్లిప్టిక్) *n.* the apparent path of the sun's annual motion relative to the stars, సూర్యుని చుట్టూ భూమి తిరుగు మార్గము. *adj.* of an eclipse, గ్రహణ సంబంధమైన.

**ec'logue,** (ఇక్‌లాగ్) *n.* idyll, a pastoral poem usually in the form of a dialogue between shepherds, గోపికాగీతమువంటి ఒకవిధమైన కావ్యము.

**ecol'ogy, oecology,** ★(ఇకాలజీ, ఓయికాలజీ) *n.* the study of the relationships and interactions between living organisms and their natural or developed environment, జీవావరణ సంబంధ శాస్త్రము.

**e'co-nom'ic, e'co'nomical,** ★★ (ఇకనోమిక్, ఇకనోమికల్) *a.* 1) domestic, ఇంటి లేక కుటుంబ సం., 2) frugal, thrifty, మిత వ్యయము చేసెడు, పోడిమిగల. 3) relating to economics, the economy of a country or money in general, గృహ కార్యనిర్వహణా సం., అర్థశాస్త్ర సం.,

***synonyms :*** cheap, cost-effective, modest.
***antonyms :*** expensive, uneconomical, wasteful

**e'co-nom'ically,** ★★ (ఇకనొమికలీ) *adv.* 1) with regard to economics, the economy of a country or financial matters in general, ఆర్థికశాస్త్రమునకు, మిత వ్యయమునకు సంబంధించిన. 2) frugally, పోడిమిగా, మితవ్యయంతో. 3) profitably, లాభకరముగా.

**e'co-nom'ics,** ★★ (ఇకనోమిక్స్) *n. sing.* 1) domestic economy, గృహకృత్య శాస్త్రము. 2) the study of production, distribution and consumption of goods and services, అర్థశాస్త్రము.

**e-con'omist,** ★ (ఇకనమిస్ట్) *n.* 1) a frugal person, మితవ్యయి. 2) a student or an expert in the field of economics, అర్థశాస్త్ర ధర్మము తెలిసినవాడు.

**e-con'omize,** (ఎకనమైజ్) *vt. & vi.* expend with frugality, మితముగా వ్యయము చేయు. to reduce expenditure or use resources less wastefully.

**e-con'omy,** ★★★ (ఇకానమి) *n.* 1) the prudent managing of resources to avoid extravagant expenditure or waste, frugality, మిత వ్యయము, పోడిమి. 2) orderly arrangement & management, ఏర్పాటు, క్రమము. domestic e. = గృహకృత్య నిర్వాహక శాస్త్రము, political economy = ప్రభుత్వ ఆర్థిక శాస్త్రము.

**ec'stasy,** (ఎక్టసి) *n.* 1) a feeling of intense delight, పరవశత. 2) loss of self control by obtaining a mental state usually caused by intense religious experience or sexual pleasure or drugs, మైమరపు, భావప్రాప్తి. 3) rupture, excessive joy, పరమానందము. 4) a drug used illicitly as a stimulant and relaxer of inhibitions, మాదకద్రవ్యము.

***synonyms :*** bliss, joy, rapture.
***antonyms :*** torment, weariness

**ec-static,** (ఇక్‌స్టాటిక్) *a.* 1) delighted showing or feeling a great pleasure or delight, పరవశుడైన. 2) completely dominated by an intense emotion, పారవశ్య ముతో కూడుకొనిన. 3) rapturous, ఆనంద భరితమైన.

**ectoderm,** (ఎక్టోడెర్మ్) *n.* the outer most layer of the body skin, బయటి చర్మము.

**ectozoon,** (ఎక్టోజూన్) *n.* జీవికి బయలనుండే బదనిక.

**ecu-men'ic, ec'u–men'ical,** (ఎక్యూమెనిక్, ఎక్యూమెనికల్) *as.* general, universal, సర్వసాధారణమైన, సర్వ పనులును చేరిన.

**e-da'cious,** (ఎడాషియస్) *a.* voracious, తిండిపోతైన. e–dac'ity, *n.* తిండిపోతుతనము, voracity.

**ed'dy,** (ఎడీ) *n.* 1) whirlpool, నీళ్ళసుడి, సుడి. 2) a relatively unimportant divergence from or movement contrary to the main stream of something, మారు ప్రవాహము.

**e'den,** **(ఈడెన్)** *n.* 1) in the Bible the garden where Adam and Eve first lived, దేవుడు మొదట ఆదాము ఈవు (అవ్వ) అను ఇద్దరిని సృజించి పెట్టిన తోట. 2) any place seen as being perfect, highly pleasing or happy, అత్యుత్తమ ప్రదేశము.

**edge,** ★★★**(ఎజ్)** *n.* 1) border, brink, rim, అంచు, ఓర, ఒడ్డు. 2) sharpness, (కత్తి మొ. వాని) అంచు లేక వాయి, వాడిమి. e. of a brook = ఏటి ఒడ్డు. double edged = ఉభయ ధారలుగల, రెండు వైపుల పదునైన.

***synonyms :*** advantage, boundary, force.
***antonyms :*** disadvantage, plane.

**edged,** **(ఎజ్డ్)** *p.a.* 1) bordered, అంచువేసిన. sharp, వాడియైన.

**edge'-tool,** **(ఎజ్‌టూల్)** *n.* a tool with a sharp edge or blade, వాడియైన ఆయుధము.

**edge'wise,** **(ఎజ్‌వైజ్)** *adv.* equally for every edge, ఓరగా అంచుకు సమానముగా.

**ed'ible,** **(ఎడిబుల్)** *a.* 1) able to be eaten by human beings or fit for eating, తినదగిన. –*a.* 2) things to eat, eatable, భక్ష్యము.

**e'dict,** **(ఎడిక్ట్)** *n.* 1) a formal or authoritative command, a public command by a sovereign, proclamation, రాజాజ్ఞ, రాజశాసన ప్రకటనము.

**ed'ifi-ca'tion,** **(ఎడిఫికేషన్)** *n.* 1) instruction or enlightenment especially when it is morally or spiritually uplifting, జ్ఞానవృద్ధి చేయుట. 2) mental, moral or spiritual upbuilding, ఉపదేశము.

**ed'ifice,** **(ఎడిఫిస్)** *n.* 1) a building especially a large or impressive one, ఇల్లు, కట్టడము. 2) a large or complex structure or organization, నిర్మాణము.

**ed'ify,** **(ఎడిఫై)** *vt.* instruct and improve, to improve the morals or knowledge of somebody, బోధించు, జ్ఞానవృద్ధిచేయు.

**ed'i-fy-ing,** **(ఎడిఫైయింగ్)** *a.* instructive, providing morally useful knowledge or information, జ్ఞానవర్ధకమైన, నైతిక జ్ఞానమును కలిగించు.

**edit,** ★★**(ఎడిట్)** *vt.* 1) prepare for publication, సవరించి ప్రచురించు. 2) decide the content of a publication, ప్రచురణకు తీసుకొనవలసిన విషయములను నిర్ణయించు,సంపాదకత్వము వహించు.

**e-di'tion,** ★★**(ఎడిషన్)** *n.* a work published at one time, ఒకసారి అచ్చువేయించుట, లేక అచ్చువేయించిన గ్రంథము, కూర్పు.

**ed'itor,** ★★★**(ఎడిటర్)** *n.* 1) somebody who prepares a text for publication by correcting errors, అచ్చువేయుటకు గ్రంథమును సవరించి ఇచ్చువాడు. 2) one who edits a book or newspaper, వార్తాపత్రికా సంపాదకుడు.

**ed'ito'rial,** **(ఎడిటోరియల్)** *a.* 1) relating to, involving or concerned with the editing or something such as a text or a broadcast, గ్రంథమును సవరించి ఇచ్చెదు పత్రికాధిపతికి సం., –*n.* 2) a leading article in a periodical, సంపాదకీయము.

**ed'ucate,** ★★★ **(ఎడ్యుకేట్)** *vt.* 1) to teach, instruct, విద్యాభ్యాసము చేయించు, చదువు చెప్పు, బోధించు. 2) train, bring up, discipline, తర్ఫీదుచేయు.

**ed'u-ca'ted,** **(ఎడ్యుకేటిడ్)** *a.* 1) learned, చదువుకొనిన, విద్యావంతుడైన. 2) learned, trained, brought up, చదువరియైన. 3) developed, విద్యావంతుడైన.

**ed'u-ca'tion,** ★★★ **(ఎడ్యుకేషన్)** *n.* 1) instruction, చదువు, విద్యాభ్యాసము. 2) training, teaching, శిక్షణ.

**ed'u'cational,** ★★★ **(ఎడ్యుకేషనల్)** *a.* 1) pertaining to education, educationalist, విద్యా సం., *n.* 2) an expert in theories or administration of education, విద్యావేత్త.

**edu-ca'tionist,** **(ఎడ్యుకేషనిస్ట్)** *n.* educationalist, one versed in the art of education, విద్యచెప్పుటయందు నేర్పుగలవాడు.

**ed'u-cator,** **(ఎడ్యుకేటర్)** *n.* 1) a professional teacher, విద్యచెప్పువాడు. 2) teacher, బోధకుడు. 3) an expert in the theories or administration of education, విద్యావేత్త.

**e–duce,** **(ఎడ్యూస్)** *vt.* 1) bring or draw out , తెచ్చు, కనబడునట్లు చేయు. 2) e–du'cible, గ్రహించు, ఊహించు. *a.* 3) educ'tion, ఊహింపదగిన. *n.* ఆవిష్కరించిన.

**e-dul'corant,** **(ఎడుల్‌కోరన్ట్)** *a.* 1) e–dul'corate, పులుపునుపోగొట్టి తీపుచేసెడు. *vi.* 2) to remove soluble impurities from something by washing, తీపుగాచేయు; శుద్ధిచేయు.

**eel,** **(ఈల్)** *n.* a long thin fish that has a long thin body resembling that of a snake, పామువలె నుండు చేప, బుక్కడము, తవుటిపాము.

**e'en,** **(ఈన్)** even (కావ్యమందు వాడుక.)

**e'er,** **(ఈర్)** ever. (కావ్యమందు వాడుక.)

**ee'rie, eery,** **(ఈరీ)** *a.* unnerving or unusual in a way that suggests a connections with the supernatural, పిచ్చి నమ్మకమువల్ల పిరికి అయిన.

**ef'fable,** **(ఇఫేబుల్)** *a.* utterable, చెప్పనలవియైన.

**ef'face',** **(ఇఫేస్)** *vt.* 1) to remove or obliterate by wearing away or rubbing, తుడిచివేయు. 2) blot out, erase, చెరిపివేయు.

**ef'face'ment,** **(ఇఫేస్‌మెంట్)** *n.* the act of removing or obliterating by rubbing, తుచిడివేయుట. obliteration.

**ef'fect',** ★★★ (ఇఫెక్ట్) *n.* 1) result, ఫలము. consequence, గుణము, కార్యము. e-s. *pl.* 2) goods, చరాస్తి, ఆస్తి. –*vt.* produce, కలుగ జేయు, కలిగించు. fulfil, నెరవేర్చు, చేయు, సఫలము చేయు. Of no e. = నిష్ఫలము, నిష్ప్రయోజనము. to this e. = ఈ పర్యవసానమునకు. to take e. = ఫలించుటకు. to take no e. = నిష్ఫలమగుటకు. to what e. = ఎందుకొరకు? to destroy the e. of = ప్రయోజనమును చెరుపుటకు. In e. = పర్యవసానములో.

**ef-fect'ive,** ★★★ (ఎఫెక్టివ్) *a.* 1) producing a result, సార్థకమైన. effectual, having a striking result, గుణకరమైన, ఉపయుక్తమైన, పనికివచ్చునట్టి.

**ef'fectively,** ★★★ (ఎఫెక్టివ్‌లీ) *adv.* 1) a particular term, సార్థకమగునట్లు. 2) effectually, in a way that produces a desired result, గుణము చేయునట్లు.

**ef'fec'tual,** (ఎఫెక్చ్యుఅల్) *a.* 1) potentially successful in producing a desired or intended result, గుణకారియైన, గుణము చేసెడు. 3) efficacious, సార్థకమైన. 4) valid or legally in force, చలామణిలో ఉన్న, చట్టబద్ధమైన.

**ef'fec'tually,** (ఇఫెక్చ్యుఅలీ) *adv.* in an effective way, successfully achieving the desired result, అమోఘముగా, సార్థకముగా.

**ef'fem'inacy,** (ఇఫెమన్సీ) *n.* womanishness, unmanliness, behaving like a girl or woman, cowardice, ఆడంగితనము, పిరికితనము, అధైర్యము.

**ef'fem'inate,** (ఇఫెమినేట్) *a.* lacking bravery, unmanly, timid, similar to or imitating a girl or women or the behaviour appearance or speech traditionally associated with women and girls, ఆడంగియైన, పిరికియైన, ధైర్యములేని,

*synonyms :* delicate, feminine, soft.
*antonyms :* manly.

**e'fferent,** (ఇఫరెంట్) *a.* conducting outwards or directing away from an organ, బహిర్గమనముగల, బహిర్వాహియైన; క్రియావాహినియైన.

**ef'fer'vesce',** (ఇఫవీజ్) *vi.* 1) to give off gas in tiny bubbles producing foam, bubble, పొంగు, బుస్సుమని పొంగు. 2) be lively and energetic, చలాకీగా, ఆనందంగా ఉండు.

**ef'fer-res'cence, ef'fer'ves'cency,** (ఇఫరెసెన్స్, ఇఫరవెన్సీ) *n.* 1) bubbling, పొంగు. to be likely and excited, ఉత్సాహముతో ఉప్పొంగుట.

**effer-ves'cent,** (ఇఫర్‌వేసెంట్) *a.* bubbling, పొంగెడు.

**ef-fete',** (ఇఫిట్) *a.* barren, no longer productive, lacking or heaving lost the strength or ability to get things done, సారము చచ్చిన, సారముపోయిన.

*synonyms :* corrupt, decayed.
*antonyms :* vigorous

**ef-fi-ca'cious,** (ఎఫికేషస్) *a.* 1) having the power to produce the desired result, గుణము చేసెడు, ప్రయోజనకరమైన, ఫలకరమైన. effective, సార్థకమైన.

*synonyms :* effective, energetic.
*antonyms :* ineffective, useless.

**ef-fi'cacy,** (ఎఫికసి) *n.* effectiveness, ability to produce the desired results, సార్థకత్వము, గుణము చేయుట.

**ef-fi'cience, effi'ciency,** ★★(ఇఫిషియన్స్, ఇఫిషియన్సీ) *n.* the ability to do something well or achieve a desired result without wasting energy or effort, సమర్థత, శక్తి.

*synonyms :* capability, effectiveness;
*antonyms :* inefficiency.

**effi'cient,** ★★★(ఇఫిషియంట్) *a.* 1) able, capable, సమర్థతగల, కార్యసాధకమైన. 2) performing tasks in an organized and capable way, కార్యసాధకమైన. 3) effectual, capable, ప్రయోజనకరమైన, ఫలకరమైన.

*synonyms :* able, competent, skilful.
*antonyms :* inefficient, unskilled.

**ef'figy,** (ఇఫిజి) *n.* image, likeness, a dummy often roughly made and intentionally amusing or insulting representing somebody or something or despised, ఒకని యొక్క రూపము, దిష్టిబొమ్మ.

**ef-fl'ores'cence,** (ఎఫ్లోరసెన్స్) *n.* the loss of water from a crystal, a powdery substance that forms on the surface of some rocks, గాలిలో పెట్టుటచేత కొన్ని పదార్థములపైన కలుగు తెల్లని పొడి, స్ఫటికముల నుంచి నీరు వెడలి పోవుట.

**ef-ffluent,** (ఎఫ్లూయంట్) *n.* 1) a stream or river that flows out of a larger body of water such as a lake or stream, నదియొక్క శాఖ, చిన్న నది. 2) liquid waste discharged from a sweage system, factory, nuclear power station or other industrial plants, నిరుపయోగ ద్రవము.

**ef-flu'via,** (ఎఫ్లూవియా) *n. pl.* of effluvium, an unpleasant smell or harmfulness, క్రుళ్ళిన వస్తువుల నుండి వచ్చు దుర్గంధము లేక విషవాయువు.

**ef-flu'vium,** (ఎఫ్లూవియం) *n.* an unpleasant smell or harmful fumes given off by something usually waste or decaying matter, క్రుళ్ళిన వస్తువు నుండి వచ్చు విషవాయువు, దుర్గంధము.

**ef'flux',** (ఎఫ్లక్స్) *n.* 1) flowing out, outflow, the act or process of flowing out, స్రావము, కారుట. 2) passing away of something, గడచిపోవుట.

**ef'fort,** ★★★ **(ఎఫర్ట్)** *n.* exertion, endeavour, attempt, ప్రయత్నము, ఉద్యమము.

**ef-front'ery,** **(ఇఫ్రంటరీ)** *n.* impudence, shamelessness, boldne, behaviour or an attitude that is so bold or arrogant as to be insulting, సిగ్గులేమి.

*synonyms :* arrogance, boldness, insolence.
*antonyms :* mildness, timidity, shame.

**ef-ful'gence,** **(ఇఫల్జన్స్)** *n.* brilliance, brightness or a brilliant light radiating from something, తేజస్సు, కాంతి, ప్రకాశము.

**ef'fol'gent,** **(ఇఫల్జంట్)** *a.* shining, brilliant, ప్రకాశమానమైన.

**ef-fuse,** **(ఇఫ్యూజ్)** *vt.* 1) pour out, పోయు. 2) to pour out words and ideas or speak profusely about something, మాటలు, భావాలను వెలువరించు.

**ef-fusion',** **(ఇఫ్యూజన్)** *n.* 1) flowing out, ప్రవించుట, కారుట. 2) pouring out, ధారగా పోయుట. 3) an extravagant and sometimes excessive expression of feelings in speech or writing, తెంపు లేక మాట్లాడుట.

*synonyms :* effluence, emission.
*antonyms :* composure, restraint.

**eft,** **(ఇఫ్ట్)** *n.* a european lizard or newt, సీమబల్లి – గౌళి.

**eft,** **(ఇఫ్ట్)** *adv.* 1) Eft'soons', తర్వాత, వెంబడి. *adv.* 2) afterwards, తరువాత, పిమ్మటనే (కావ్యపదము).

**egad',** **(ఈగ్యాడ్)** *inter.* used as an exclamation generally to express surprise, దైవసాక్షిగా.

**e-gest',** **(ఇజెస్ట్)** *vt.* 1) void, egesta', విసర్జించు, మలవిసర్జనము చేయు. *n. pl.* 2) e–gest'-tion, మలము, విసర్జింపబడినది. *n.* 3) voiding, విసర్జనము, బయటికి వెడలునట్లు చేయుట.

**egg,** ★★★**(ఎగ్)** *n.* a large sex cell produced by birds, fish, reptile etc. enclosed in a protective covering, గ్రుడ్డు, అండము.

**egg'plant,** **(ఎగ్ప్లాంట్)** *n.* mad-apple, a plant with large edible fruit, aubergine, వంగచెట్టులోనొక జాతి.

**eg'lantine,** **(ఎగ్లన్టైన్)** *n.* a kind of rose flower, ఒక రకము గులాబీ పువ్వు.

**e-glom'erate,** **(ఎగ్లామరేట్)** *vt.* unwind, బంతినుండి దారము విప్పు, విప్పు.

**e'go,** **(ఇగో)** *n.* 1) self, somebody's ideas of his or her own importance or worth, usually of an appropriated level, తాను, నేను, అహం. 2) an exaggerated sense of one's own importance and feeling of superiority to other people, తనను గురించిన చాలా ఎక్కువ అభిప్రాయము.

**e'goism,** **(ఇగోయిజ్మ్)** *n.* making personal welfare and interests one's primary or only concern sometime at the expense of others, అహంకారము, ఆత్మాభిమానము.

**e'go-is'tic,(ఎగోయిస్టిక్)** *a.* of or concerned with egoism and self, అహంకారమును తెలిపెడు.

**e'gotism,** **(ఎగోటిజ్మ్)** *n.* inflated sense of self importance, self praise, నేను నేననుట, తన్ను గురించి పలు మారు చెప్పుకొనుట, అహంభావము.

**e'gotist,** **(ఎగోటిస్ట్)** *n.* 1) somebody with an exaggerated sense of his self importance, ఎప్పుడూ తనను గురించి మాట్లాడువాడు. 2) selfish-person, స్వార్థపరుడు.

**e'gotis'tic,** **(ఇగోటిస్టిక్)** *a.* conceited, vain, self exaggerating and talking extravagently about self at the cost of others, గర్వమును తెలిపెడు, అహంభావము చూపెడు.

**e-gre'gious,** **(ఇగ్రిజియస్)** *a.* bad blatant or ridiculous to an extraordinary degree, మిక్కిలి చెడ్డ, ఘోరమైన.

**e'gress,** **(ఇగ్రెస్)** *n.* 1) act of going out or coming in, బయలు వెడలుట, బయలుదేరుట. 2) the right to leave or go out from a place, బయటకు పోవుటకు లోపలికి వచ్చుటకు గల హక్కు.

**e'gret,** **(ఇగ్రెట్)** *n.* a species of heron, తెల్ల కొంగ.

**eh,** **(ఎహ్)** *interj.* used to ask somebody to repeat something, కొంచెము ఆశ్చర్యమును తెలుపు మాట.

**ei'der,** **(ఐడ(ర్))** *n.* a species of sea-duck ఒక విధమైన సముద్రపు బాతు.

**ei-der-down',** **(ఐడర్డౌన్)** *n.* a bed covering placed on top of sheets and blankets for extra warmth, Eider అను బాతు యొక్క మృదువైన వెంట్రుకలు.

**ei'dograph,** **(ఐడోగ్రాఫ్)** *n.* ఒక బొమ్మను పెద్దదిగా గాని, చిన్నదిగా గాని మార్చి వ్రాయుటకు ఉపయోగించే సాధనము.

**eidol'en,** **(ఐడోలెన్)** *n.* a ghost or a demon, దయ్యము, పిశాచము.

**eight,** **(ఎయిట్)** *a.* & *n.* 1) the number eight which is one more than 7 and one less than 9, ఎనిమిది. 2) a long narrow rowing boat, పొడుగునావ.

**eight'een,** **(ఎయిటీన్)** *a.* & *n.* the number eighteen one more than 17 and less than nineteen, పదునెనిమిది.

**eight'eenth,** **(ఎయిటీన్త్)** *a.* eighteenth part of something, పదునెనిమిదవ. –*n.* పదునెనిమిదవ భాగము.

**eight'fold',** **(ఎయిట్‌ఫోల్డ్)** *a.* 1) eight times a quantity, ఎనిమిదింతలైన. 2) consisting eight parts, ఎనిమిది భాగములుగల.

**eighth,** **(ఎయిత్)** *a.* one of the eight equal parts of something, ఎనిమిదవ. *–n.* ఎనిమిదవ భాగము.

**eight-ieth,** **(ఎయిటియత్)** *a.* one of eighty equal parts of something, ఎనుబదియవ. *–n.* ఎనుబదియవ భాగము.

**eight'y,** **(ఎయిటీ)** *a. & n.* the number 80, 80 equal parts of eight parts, ఎనుబది.

**eiren'icon,** **(ఎయిరెనికాన్)** *n.* a proposal made in order to achieve peace or harmony, సంధి చేసుకొనుటకైన రాయబారము.

**ei'ther,** ★★★ **(ఈదర్, ఐదర్)** *a. pron, & conj.* one of two; రెంటిలోఇదియును అదియును, each of two, రెంటిలో ఒకటి, ఇదియైనను అదియైనను.

**e-jac'ulate,** **(ఎజ్యాక్యులేట్)** *vt.* 1) exclaim, something suddenly, వడిగా అనగా ఆశ్చర్యాదులను తెలుపుతున్నట్లు ఉచ్చరించు. 2) eject semen from penis during an orgasm, రతి కార్యము చివర వీర్యము వెడలగ్రక్కు.

**e-jac'ulation,** **(ఎజాక్యులేషన్)** *n.* 1) exclamation, something suddenly, వడిగా, అనగా ఆశ్చర్యాదులను తెలుపునట్లు ఉచ్చరించుట. 2) ejaculate semen during orgasm from penis, భావప్రాప్తి సమయములో వీర్యము శిశ్నము నుంచి చిమ్మించు.

**e-jac'ulatory,** **(ఎజాక్యులేటరీ)** *a.* exclamatory, something that is pronounced in an astonishing manner, ఆశ్చర్యమును తెలుపునట్లు ఉచ్చరింపబడిన.

**e-ject',** **(ఇజెక్ట్)** *vt.* expel, drive out, బయటకు త్రోయు, వెళ్ళగొట్టు.

**e'jec-tion, e-ject'ment,** **(ఎజెక్షన్, ఎజెక్ట్‌మెంట్)** *n.* expulsion, sending out by force, వెళ్ళగొట్టుట, బయటికి త్రోయుట.

**eke,** **(ఈక్)** *vt.* out, 1) increase; commonly with *out*, పొడిగించు, హెచ్చుచేయు. *–adv.* 2) also, కూడ. 3) make something last with sparing use, పొదుపుగా ఖర్చుచేయు. 4) get something only with effort, కష్టముగా సాధించు.

**e-lab'orate,** ★★**(ఇలా'బరట్)** *vt.* 1) produce with much labour, మిక్కిలి పాటుపడి చేయు. *–a.* 2) wrought with much labour, మిగుల శ్రమపని చేసిన లేక వ్రాసిన. 3) having many different parts or a lot of detail and being organised in a complecated way, సుదీర్ఘమైన చిక్కులుగల.

*synonyms :* detailed, minute, thorough.
*antonyms :* plain, simple.

**e-lab'oration,** **(ఇలాబరేషన్)** *n.* 1) working out with much labour, మిక్కిలి పాటుతో చేయుట, లేక వ్రాయుట. 2) to write about something in detail, సుదీర్ఘముగా పెంచి వ్రాయు. 3) to write in a detailed and through manner, పూర్తిగా వివరంగా వ్రాయు.

**elaeometer,** **(ఎలాయోమీటర్)** *n.* an instrument used to measure the quantity of oil, తైలమాపకము.

**elan,** **(ఎలా'న్)** *[Fr.]*, *n.* vigour and enthusiasm often combined with selfconfidence and style, చురుకుతనము, చురుకుతనము వల్ల కలిగే తొందర, తొందరపాటు.

**e'land,** **(ఈల'ండ్)** *n.* the largest of the living antelopes, found in Africa, ఆఫ్రికా దేశపు లేడి.

**e-lapse',** **(ఇలా'ప్స్)** *vi.* pass away or go by especially in a graded, slow or imperceptible way, కడచు, కడచిపోవు, జరుగు.

**e-lapsed',** **(ఇలా'ప్స్‌ట్)** *p.a.* passed, కడచిన, గతించిన.

**e-las'tic,** **(ఇలా'స్టిక్)** *a.* springing back, springy, able to return quickly to its original shape and size after being bent, stretched or squashed, ఈడ్చినగాని నొక్కినగాని, తిరిగి పూర్వపు ఆకారమునకు వచ్చునట్టి, తిరిగి ఎగురునట్టి, విల్లువంటి గుణముగల, స్థితిస్థాపకధర్మము గల.

**e-las'tic'ity,** **(ఇలా'స్టిసిటీ)** *n.* ability to return to original shape, tendency to recover shape, విల్లువంటి గుణము, స్థితిస్థాపక ధర్మము.

**e-late',** **(ఇలేట్)** *vt.* 1) to make somebody very happy and excited, puff up, ఉల్లాసపరచు, ఉప్పొంగించు. *–a.* 2) puffed up, very happy and excited, సంతోషముచేత ఉప్పొంగిన, ఉబ్బిపోయిన.

**ela'tion,** **(ఇలేషన్)** *n.* being puffed up, a feeling of extraordinary happiness and excitement, ఉల్లాసము,ఉబ్బు, ఉప్పొంగుట.

**el'bow,** ★★ **(ఎల్బో)** *n.* 1) the joint of the arm, మోచేయి, చేతి ముడుసు. 2) part of sleeve covering the elbow, చొక్కా చేయి. *–vt.* 3) push or hit with the elbow, మోచేతితో పొడుచు.

**el-bow'chair',** **(ఎల్బోచెయిర్)** *n.* armchair, చేతులుగల కుర్చీ.

**el'der,** ★ **(ఎల్డర్)** *a. compar.* old. 1) born earlier, older, జ్యేష్ఠుడైన, పెద్దయైన, ముందు పుట్టిన. *–n.* 2) senior; 3) senior member of a community, ఇంటిలో లేక ఊరిలో పెద్ద. e. tree = ఒక జాతి చెట్టు.

**eld'erly,** ★★★ **(ఎల్డర్లీ)** *a.* 1) advanced beyond middle age and approaching the rest of life, పెద్ద కాలము గడిపిన,అనుభవము గల. 2) olden people considered as a group, సమూహక వాచకముగా వృద్ధులు.

**eld'est, (ఎల్డెస్ట్)** *a. superl.* of old, first either in age or seniority, వయస్సు లేక అనుభవములో మొదటివాడు.

**el'dritch, (ఎల్డ్రిచ్)** *a.* hideous, వికారమైన, భయంకరమైన.

**e-lect', ★★★ (ఇలెక్ట్)** *vt.* 1) choose somebody by vote, ఏర్చుకొను, కోరుకొను. 2) select, choose, ఏర్పరచు. –*a.* 3) chosen but not yet in office, ఏర్పరచబడిన, కోరుకొనబడిన. 3) specially chosen by God for favour slavation or a task, భగవంతునిచే ఎన్నబడిన.

**e-lect'ion, ★★★(ఇలక్షన్)** *n.* 1) choice, ఏర్చుకొనుట, కోరుకొనుట. 2) an organized event at which somebody is chosen for something especially a public office by vote, ఎన్నిక.

**e-lect'ive, (ఇలక్టివ్)** *a.* 1) choosing; requiring election, ఏర్చుకొనునట్టి, ఏర్పరచుకొనునట్టి. 2) not compulsory, అనివార్యము కానట్టి. e. franchise = ఓటు ఇచ్చు అధికారము, the right to vote.

**synonyms :** optional, selected.
**antonyms :** non-elective, imposed.

**elector, (ఇలెక్టర్)** *n.* 1) voter, somebody who votes or is entitled to vote in an election, కోరుకొనువాడు, నియామకుడు. 2) a member of an electoral college ఎన్నిక చేయువారిలో ఒక సభ్యుడు.

**e'lect'oral, ★★(ఇలక్టరల్)** *a.* relating to or pert. to an elector or electored, involving elections, నియామకుల సం.,

**e-lec'torate, (ఇలెక్టరేట్)** *n.* 1) group of voters, నియామకుల సముదాయము, ఎన్నుకొనువారి సముదాయము. 2) all the officially qualified voters within a given area or country for a given election, ఓటు వేయుటకు అర్హులైనవారందరు.

**e-lec'tress, e-lec'toress, (ఇలెక్ట్రెస్, ఇలెక్టొరెస్)** *n.* a woman voter who is qualified to vote, నియమాధికారము గల స్త్రీ.

**e-lec'tric, ★★(ఇలెక్ట్రిక్)** *a.* విద్యుచ్ఛక్తి సం., e. cell = విద్యుద్ఘటము. e. current = విద్యుత్ప్రవాహము. e. discharge = విద్యుదుద్గారము. e. furnace = విద్యుత్ కొలిమి. e. lamp = విద్యుద్దీపము, E. plant = విద్యుదుత్పత్తి స్థానము, E. spark = విద్యుచ్చాపము. e. unit = విద్యుత్ ప్రమాణము.

**e-lec'trical, ★★★(ఇలెక్ట్రికల్)** *a.* pert. to electricity, involving the electrical application. విద్యుచ్ఛక్తి సం., విద్యుత్ పరికరములకు సంబంధించిన,

**e-lec'trician, (ఇలెక్ట్రీషియన్)** *n.* one versed in electricity, somebody who inserts, maintains or repairs electrical wiring or electrical goods, విద్యుచ్ఛక్తి శాస్త్రజ్ఞుడు.


electrician

**e-l-ecric'ity, ★★★ (ఇలెక్ట్రిసిటీ)** *n.* a fundamental form of kinetic or potential energy created by the free or controlled movement of charged particles such as electrons and ions, విద్యుచ్ఛక్తి. dynamical e. = చలన విద్యుత్తు. Frictional e. = ఘర్షణ విద్యుత్తు. statical e. = స్థావర విద్యుత్తు. Positive e. = ధన విద్యుత్తు. negative e. = ఋణ విద్యుత్తు.

**e-lec'trify, (ఇలెక్ట్రిఫై)** *vt.* 1) charge with electricity, convert to using electricity, విద్యుచ్ఛక్తి నొసగు. 2) charge with electricity, విద్యుత్‌తో పూరించు. 3) to cause somebody to feel a sudden and surprising shock, ఝల్లుమనిపించు.

**e-l'ectrisation, (ఇలెక్ట్రైజేషన్)** *n.* electrolysis, విద్యున్మయీకరణము.

**e-l'ectrode, (ఇలెక్ట్రోడ్)** *n.* 1) either of the two conductors through which electricity enters or leaves something such as a battery or a piece of electrical equipment, విద్యుద్ద్వార.

**e-l'ec'trolyse, (ఇలెక్ట్రోలైస్)** *vt.* to use electrolysis to decompose a chemical compound, విద్యున్మయముచేయు, విద్యుద్విభజన.

**e-l'ectro, (ఇలెక్ట్రో)** *a.* వైద్యుత, విద్యున్మయమగు. e. analysis = వైద్యుత విశ్లేషణము. e. chemistry = వైద్యుత రసాయనము. e. coppering = వైద్యుత తామ్రరంజనము. e. gilding = వైద్యుత స్వర్ణ రంజనము. e. magnet = విద్యుదయస్కాంతము. e. meter = విద్యున్మాపకము. e. motive force = విద్యుచ్చాలక శక్తి. e. metallurgy = వైద్యుత స్వర్ణ రంజనము. e. nickellig = వైద్యుత లోహ రంజనము. e. phone = విద్యుత్స్వర యంత్రము. e. phorous = వైద్యుత ధారకము. e. plating = వైద్యుత రంజనము. e. silvering = వైద్యుత రౌప్యరంజనము. e.therapeutics = విద్యుత్ చికిత్స. e. typing = వైద్యుత ముద్రణము. e. valancy = విద్యుద్బంధకము.

**e'lectron ★ (ఇలెక్ట్రాన్)** *n* : the particle in an atom which has a negative charge, పరమాణువులో ఋణవిద్యుదావేశం ఉన్న పరికరం.

**elec'tronic ★★★ (ఇలెక్ట్రానిక్)** *adj* : 1) produced by or involving the flow of electrons, ఎలక్ట్రానుల ప్రవాహం ద్వారా తయారైన. (eg : *radio, T.V. transmission etc.,*) 2) of a device using electronic components, ఎలక్ట్రానిక్ విడిభాగాల ద్వారా తయారైన పరికరము. (eg : *radio, T.V. etc.,*) 3) (of musical instruments) producing sounds by electronic means, ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా శబ్దమును వెలువర్చునట్టి (వాద్యములు)

**e'lectronic 'mail (ఎలక్ట్రానిక్ మెయిల్)** *n* : messages sent by electronic means - from one computer system to one or more recipients, ఒక కంప్యూటర్ వ్యవస్థ ద్వారా మరొకరికి లేక అనేక మందికి వార్తలను పంపే వ్యవస్థ. దీనినే E-mail అని కూడా అంటారు.

**ele'ctronics** (ఇలెక్ట్రానిక్స్) *n. pl* : a branch of physics and technology concerned with the behaviour of electrons, ఎలక్ట్రాన్‌ల పరివర్తనను గూర్చి తెలిపే భౌతికశాస్త్ర విభాగము.

**el'egance, el'egancy,** (ఎలిగన్స్, ఎలిగన్సి) *n.* a satisfying or admirable neatness, ingenious simplicity or precision in something, సొంపు, సొగసు, సౌందర్యము, అందము, beauty, grace, గాంభీర్యత.

**el'egant,** ★★(ఎలిగంట్) *a.* executed or made with a combination of skill ease and glace, beautiful, handsome, సొగసైన, సుందరమైన, లక్షణమైన, సొగసు నైపుణ్యముగల. e. manners = శిష్టాచరణ. e. speaker = మధుర వక్త. e. style = మనోహరమైన శైలి.

***synonyms :*** beautiful, exquisite, graceful.
***antonyms :*** inelegant, ugly, unmannered.

**el'egantly,** (ఎలిగెంట్లీ) *adv.* handsomely, సుందరముగా, సొగసుగా.

**e'legiac,** (ఎల్జాయిక్) *a.* 1) plaintive, mournful, expressing sorrow or regret, శోకరసముగల. 2) resembling or characteristic of a poetic elegy in form or content, ఎలిజీ అను పద్యము వంటి.

**el'egise,** (ఎలిజిస్) *vt.* to write or speak about somebody or something in a mournful, sorrowful way, విషణ్ణాంతక రచనచేయు.

**e'legy,** (ఎలజి) *n.* 1) a poem of lamentation or reflective poem, శోకరసముగా నుండు ఒక విధమైన కావ్యము. 2) a poem written in elegiac complets or stanzas, ప్రత్యేక తరహా బంధంలో వ్రాసిన రచన.

**el'ement,** ★★ (ఎలిమెంట్) *n.* 1) a separate identifiable part of something, మూల వస్తువు, భూతము, మూల పదార్థము. 2) the natural place of anything, any substance that cannot be broken down into simpler one by a chemical reaction, దేని యొక్క గాని స్వభావమైన స్థితి లేక స్థానము. మూలకము; ; e.s = ఒక శాస్త్రము యొక్క ఆరంభ భాగములు, rudiments, one of the four primary substances earth, air, fire and water that were formerly thought to be the materials from which all matter is constructed, పంచభూతములు. a part of a given mathematical or geometric quantity, Euclid's elements = ప్రారంభిక రేఖా గణితము; the five elements = భూమి, నీరు, గాలి, అగ్ని, ఆకాశం (పంచభూతములు)

**el'e-men'tal,** (ఎలిమెంటల్) *a.* 1) basic and essential, ఆదిమ. 2) relating to or caused by powerful natural forces, primary, ప్రథమ, పంచభూత సం.

**el'e-men'tary,** ★(ఎలిమెంటరీ) *a.* 1) rudimentary, involving or encompassing only the most single and basic facts or principles, ఆదిభూతమైన, మూలమైన. 2) simple, నిరవయవమైన. 3) introductory, ప్రారంభకరమైన. e. property = మూలగుణము, ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన, related to the elementary school or the education provided there.

***synonyms :*** primary, simple.
***antonyms :*** advanced, complex.

**elen'chus,** (ఎలెన్‌చస్) *n.* an argument that refutes a proposition by providing the opposite of its conclusions.

**elenc'tic,** (ఎలెన్క్‌టిక్) *a.* of or relating to elenchus, (తర్కశాస్త్రము ననుసరించి) ఖండించు, కాదని వాదించు.

**el'e-phant,** ★(ఎలిఫెంట్) *n.* a large grey or greyish brown animal with a long flexible trunk, prominent ears, thick legs and pointed tusks, గజము, కరి, కుంజరము, ఏనుగు. she e. = కరిణి, ఆడ ఏనుగు. young e. = ఏనుగు గున్న, కలభము. e. driver = మావటివాడు. wild e. = వన్య గజము. Furious or rutting e. = మద గజము, గర్విత గజము. e. out of rut = నిర్మద కుంజరము, చాలా పెద్దదైన, something very large, head of a herd of elephants = గజయూధనాథుడు. war e-s = యుద్ధ గజములు. globe of an e. = గజ కుంభము. E.'s forehead = గజ లలాటము. e.'s eyeball = ఏనుగు యొక్క కనుబంతి. e.'s side = గజ పార్శ్వము. e.'s temple -juice = గజ మదము. e.' trunk = ఏనుగు తొండము. e,' roaring = గజ ఘీంకారము.

**el'ephan-ti'asis,** (ఎలిఫెంటియాసిస్) *n.* a chronic disease in which parasitic worms obstruct the lymphatic system causing enlargement of parts of the body such as the legs and scrotum, బోదకాలు, బూరగాలు లేక వాపుకాలు మొ. రోగము.

**el'evate,** (ఎలివేట్) *vt.* 1) to raise something to a higher level or position, ఉన్నత మందు పెట్టు, పైకెత్తు. 2) raise; గొప్ప పరచు. 3) exalt, cheer, ఉత్సాహపరచు.

***synonyms :*** augment, promote, raise.
***antonyms :*** lessen, demote.

**el'e'vated,** (ఎలివేటిడ్) *a.* 1) raised above ground level or situated at a higher level than something else, high, lofty, పైకెత్తిన, ఉన్నతమైన. 2) dignified high or higher rank or status, గొప్ప చేయబడిన, ఘనమైన.

**el'eva-tion, (ఎలివేషన్)** *n.* 1) a height above a specific reference point, ఔన్నత్యము,ఎత్తు. 2) exaltation, ఘనత. 3) mountain, కొండ. 4) a mond, తిప్ప. 5) a hill, దిబ్బ.

*synonyms :* altitude, hill, uplift.
*antonyms :* baseness, informality.

**e-lev'en, (ఇలెవన్)** *a. & n.* 1) the number 11 which is one, more than 10 and 1 less than 12, పదునొకొండు. 11 articles, a group of 11 objects, 11 గల సమూహము.

**e-lev'enth', (ఇలెవెన్త్)** *a.* one of 11 equal parts of something, పదునొకండవ.

**eleventh hour, (ఇలెవెన్త్ అవర్)** *n.* the last moment before something happens, చివరి క్షణాలు.

**elf, (ఇల్ఫ్)** *n.* 1) a small lively creature resembling a human being often considered to have a mischievous nature and magical powers, goblin, పిశాచము, దయ్యము. dwarf, పొట్టివాడు.

**el-f'ish, (ఎల్ఫిష్)** *a.* like or relating to an elf, పైశాచికమైన.

**elf'lock, (ఎల్ఫ్లాక్)** *n.* a tangled coil of hair, hair matted or twisted into a knot as if by elves, జడలు కట్టిన తల వెంట్రుకలు.

**e-lic'it, (ఎలిసిట్)** *vt.* 1) to cause or produce something as a reaction or response to a stimulus of some kind, draw out something hidden, బయటదీయు, ఉపాయముగా వెళ్ళ దీయు. 2) deduce, తర్కించి నిజమును తెలిసికొను.

**elide', (ఎలైడ్)** *vt.* to omit a vowel, consonant or syllable of a word or leave out part of a sentence or phrase, suppress, ఒక దానిని వదలివేయు, to omit, ignore or delete something, (ఒక అక్షరమును) లోపింపజేయు.

**el'igi-bil'ity, (ఎలిజిబిలిటి)** *n.* entitlement or qualification to do, be or get something, అర్హత, యోగ్యత.

**el'igible, ★★(ఎలిజిబుల్)** *a.* 1) entitled or qualified to do, be or get something, ఎంచుకొనదగిన. 2) fit to be chosen, desirable, కోరదగిన. 3) considered a good candidate for marriage, పెళ్ళికి తగిన.

**e-lim'inate, ★★(ఎలిమినేట్) vt.** to remove something or somebody from a list or group or decide to disregard somebody or something as irrelevant or unimportant, త్రోసివేయు, తీసివేయు.

*synonyms :* delete, eradicate, omit.
*antonyms :* accept, enliven.

**elim'i-nation, (ఎలిమినేషన్)** *n.* removal, removed or disregarding for something, త్రోసివేయుట.

**e-li'sion, (ఎలిజన్)** *n.* 1) cutting off for suppression of a vowel or syllable, while pronouncing or writing something, లోపము,అక్షరలోపము. 2) any omission or deletion, ఏదైనా తీసివేయుట.

**elite', ★★(ఇలీట్)** *n.* a choice or select body, the flower, ఒక సంఘములో శ్రేష్ఠులు, శిష్టులు, శిష్ట జనము.

*synonyms :* the best, noble, selected.
*antonyms :* ordinary, random.

**e-lix'ir, (ఇలిక్స్(ర్))** *n.* an imaginary miraculous, medicine which prolongs life indefinitely or transform base metals into gold, సంజీవి, అమృతము.

**elk, (ఎల్క్)** *n.* the largest north American and Eurasian species of deer, కణుజు.

**ell, (ఎల్)** *n.* 1) a measurement of one and one fourth of a yard, ఒకటింపావు గజము కొలత. 2) an extension of a building usually at right angle to the main part, ఒక భవనానికి లంబంగా ఒక మూల నుంచి కట్టిన ఇంకొక భవనము.

**el'lipse', (ఇలిప్స్)** *n.* oval, a shape like a stretched circle with slightly longer, flatter sides, కోడిగ్రుడ్డు రూపుగా నుండు రేఖ.

**el-lip'sis, (ఇలిప్సిస్)** *n.* omission, of one or more words, శబ్దలోపము.

**el-lip'tic, el-lip'tical, (ఇలిప్టిక్, ఇలిప్టికల్)** *a.* 1) oval, అండాకారమైన. 2) having a part omitted, in the shape or pattern of a geometrical ellipse, ఒక భాగము లోపించిన. 3) highly concise in speech or writing, వ్రాత, మాటలలో చాలా పొదుపు.

**elm, (ఎల్మ్)** *n.* a large decidous tree, తవిసి చెట్టువంటి ఒక చెట్టు.

**el'o-cu'tion, (ఎలక్యూషన్)** *n.* impressive speaking or reading, వాగ్ధాటి, వాక్శుక్తి, వక్తృత్వము.

**el'o-cu'tionist, (ఎలక్యూషనిస్ట్)** *n.* one versed in elocution, one who is versed with good speeches and speaking, వాక్శక్తిగలవాడు.

**el'ogium, el'ogy, (ఎలోజియం, ఎలజీ)** *n.* eulogy, to make something longer or become longer, స్తోత్రము.

**e-lon'gate,** **(ఈలంగేట్)** *vt.* to make something longer or become longer, lengthen, పొడుగుచేయు.

**synonyms :** extend, prolong, stretch.
**antonyms :** quicken, shorten.

**e'lon'gated,** **(ఈలంగేటిడ్)** *a.* elongate, that which is stretched, something made longer, నిడువుగా ఉన్న.

**e-lon'ga'tion,** **(ఈలంగేషన్)** *n.* length, the act of lengthening something or the condition or state of being them lengthened, పొడుగు, దీర్ఘత.

**e-lope',** **(ఇలోప్)** *vi.* run away with lover or paramour, in order to get married without the knowledge or consent of parents or guardians or to live with a lover, మగనిగాని తలిదండ్రులనుగాని విడిచి విటకానితో పారిపోవు.

**e-lopement,** **(ఇలోప్‌మెంట్)** *n.* eloping, the act of running away with lover and in order to get married or loving together, తండ్రినిగాని మగనిని గాని విడిచి విటకానితో పారిపోవుట.

**el'oquence,** **(ఎలక్వన్స్)** *n.* 1) fluence of speech, వక్తృత్వము. 2) notable ability to speak forcefully, expressively and persuasively, వాక్ఝురి, వాగ్ధాటి.

***synonyms :*** fluency, oratory.
***antonyms :*** inexpressiveness.

**el-oquent,** **(ఎలక్వంట్)** *a.* speaking or spoken beautifully and forcefully, వాగ్ధాటిగల, శబ్దచాతుర్యముగల, వక్తయైన.

**el'oquently,** **(ఎలక్వంట్‌లీ)** *adv.* వాగ్ధాటితో, శబ్దచాతుర్యముతో.

**else,** ★★ **(ఎల్స్)** *adv. & conj.* 1) in addition, అట్లుకాకున్న, అంతేకాక. 2) otherwise, లేకున్న. if it was not so. –*a. & pron.* other, different, తక్కిన, ఇతరము.

**else'where,** ★★★ **(ఎల్స్‌వేర్)** *adv.* at, in, or to another place, in some other place, రెండవచోట, వేరు స్థలమందు.

**e-lu'cidate,** **(ఇలూసిడేట్)** *vt.* to explain or clarify something, make clear, explain, తేటపరచు, విశదముచేయు.

***synonyms :*** annotate, illustrate.
***antonyms :*** confuse, obscure.

**e-lu'cida'tion,** **(ఇలూసిడేషన్)** *n.* explaining and clarifying something, explanation, clarification, స్పష్టపరచుట, విశదము చేయుట.

**e-lude',** **(ఇలూడ్)** *vt.* 1) to escape from or avoid somebody or something by cunning skill or resourcefulness, తప్పించుకొను, దొరకకపోవు. 2) evade, escape, చిక్కకపోవు.

***synonyms :*** avoid, dodge, escape.
***antonyms :*** confront, face.

**e-lu'sion,** **(ఇల్యూజన్)** *n.* the act of avoiding or escaping from somebody or something, escape, తప్పించుకొనుట, తప్పిపోవుట.

**e-lusive, e-lu'sory,** **(ఇల్యూసివ్, ఇల్యూసరీ)** *a.* 1) difficult to find or catch, తప్పించుకొనెడు, పట్టుదొరకని. 2) eluding the grasp, తప్పిపోయెడు. 3) difficult to understand, define or identify, అర్థంకాని. 3) not easily called to mind or memory, జ్ఞాపకము ఉంచుకొనుటకు కష్టమైన.

**elve,** **(ఎల్వ్)** = elf, a small super natural mischief maker, దయ్యము, పిశాచము.

**elv'ish,** **(ఎల్‌విష్)** = elfish, 1) of or like or relating to an elf, దయ్యమువలె, పిశాచమువలె. 3) full of lively mischief, పూర్తిగా అల్లరిచేయు.

**e-ly'sian,** **(ఎలిసియాన్)** *a.* 1) pert. to elysium, దివ్యమైన, స్వర్గీయమైన, పరమానందప్రదమైన. 2) full of or giving great pleasure and delight, ఆనంద ప్రదమైన.

**e-ly'sium,** **(ఎలిసియమ్)** *n.* 1) the abode of the blessed souls after death, స్వర్గము, వైకుంఠము, ఆనంద స్థానము. 2) any ideally delightful or blessfull for place or condition, ఏదైనా చక్కని ఆనందకరమైన ప్రదేశము.

**e-ma'ciate,** **(ఇమాషియేట్)** *vi.* to become or make somebody or something become, extremely thin, కృశించు, క్షీణించు, శుష్కించు, కృశింపజేయు. become lean. –*vt.* reduce to leanness. –*a.* emaciated, క్షీణించునట్టి, చిక్కిపోయినట్టి.

**e-ma'ciated,** **(ఇమాషియేటెడ్)** *p.a.* extremely thin especially because of starvation or illness, wasted, thin, చిక్కిన, కృశించిన, సన్నగిల్లిన.

**e-ma'ciation,** **(ఇమాషియేషన్)** *p.a.* emaciated condition, the state or condition of emaciation because of starvation or illness or any other reason, చిక్కిపోవుట, శుష్కించుట.

**em'anate,** **(ఎమనేట్)** *vi.* 1) arise, కలుగు, పట్టు. 2) issue forth, ప్రసరించు. 3) to come from or come out of somebody, something or give out something, ఉద్గారము. 4) to emit, send out, or give out something such as rays or information, వెదజల్లు, ప్రసరింపజేయు.

**em'a-na'tion,** **(ఎమనేషన్)** *n.* 1) issuing forth, ప్రసరణము. 2) arising, కలుగుట. 3) that issues efflux, the act of sending out or giving out something, ప్రసరించినది. 4) something that issues or is sent out or given out from somebody or something, బయటకు పంపుట.

**e-man'cipate,** **(ఇమ్యాన్సిపేట్)** *vt.* to set free or liberate from slavery, దాస్యము మొ. వాని నుండి విమోచనముచేయు, స్వేచ్ఛనిచ్చు.

*synonyms :* liberate, set free.
*antonyms :* enslave, restrict.

**e-man'ci-pa'tion,** **(ఇమా'న్సిపేషన్)** *n.* 1) liberation, freedom, the act or process of setting somebody or something free from restrictions, దాస్య విమోచనము, విడుదల. 2) the condition or fact of being set free or freed from some restriction, విడుదల అగుట.

**e-mas'culate',** **(ఇమా'స్క్యులేట్)** *vt.* to castrate, geld, to deprive of pro-creative power, వృషణములను కొట్టు, విత్తులు తీయు, మగతనము చెడగొట్టు.

*synonyms :* cripple, impoverish.
*antonyms :* boost, vitalise.

**e-mascu-la'tion,** **(ఇమా'స్క్యులేషన్)** *n.* 1) depriving of virility, కొజ్జాగా చేయుట, విత్తులు తీయు, మగతనము చెడగొట్టు. 2) emasculated state, నపుంసకత్వము.

**em-balm',** **(ఎంబామ్)** *vt.* 1) to treat a dead body to preserve from decay by means of a preservative substance, కుళ్ళిపోకుండా పరిమళ ద్రవ్యములలో వేసి యుంచు, సువాసన కలుగజేయు. 2) to preserve something from change or obvious, ఒక వస్తువును మార్పుకు గురికాకుండా ఉంచు. 3) to give a sweet scent to something, సువాసన కలిగించు.

**em-bank',** **(ఇమ్‌బ్యాన్క్)** *vt.* bank up, to surround or line a road, canal or other area with an embankment, గట్టువేయు, గట్టుకట్టు.

**em-bankment,** **(ఇమ్‌బ్యాన్క్‌మెంట్)** *n.* bank, a ridge or raised platform built of earth or stone to confine a water way or support a rail or road way, కట్ట, గట్టు.

**em-bark',** ★★ **(ఇమ్బార్క్)** *vt.* 1) put on ship board, ఓడపైని ఎక్కించు, ఎగుమతిచేయు. –*vi.* 2) to go on board a vessel, ఓడపైకి ఎక్కు.

**em-bar-ka'tion,** **(ఇమ్‌బార్కేషన్)** *n.* 1) putting on board a ship, ఎగుమతి, ఓడలో ఎక్కించుట. 2) going on board a ship, ఓడమీది కెక్కుట.

**em'bar'rass,** ★ **(ఇమ్బరాస్)** *vt.* 1) to become or cause somebody to become painfully self conscious, ashamed humiliated or ill at ease, perplex, puzzle, కలవరపెట్టు, తత్తరపరచు. 2) entangle, చిక్కులుబెట్టు. 3) to hinder or impade somebody or something, ఆటంక పరచు. 4) beset with urgent demands, ఇబ్బంది పరచు, తొందరపెట్టు.

*synonyms :* confuse, discomfit.
*antonyms :* clear up, comfort.

**em-bar'rass'ment,** ★ **(ఇమ్బరాస్‌మెంట్)** *n.* 1) a feeling of painful self consciousness, shame or humiliation, perplexity, కలవరము, తత్తరపాటు. 2) difficulty, trouble, ఇబ్బంది, తొందర. 3) a state of financial difficulties, ఆర్థిక ఇబ్బంది.

**em-bas'sador,** **(ఎంబాసడర్)** *n.* 1) envoy, రాయబారి, రాజదూత. 2) the charge or business entrusted to an embassador, రాయబారమునకు పంపబడినవాడు లేక వారు.

**em'bassage, em'bassy,** **(ఎంబాసేజ్, ఎంబసీ)** *n.* 1) the charge or business entrusted to an embassador, రాయబారము, రాయబారమునకు పంపబడినవాడు లేక వారు. 2) the residence and place of business of an ambassador, రాయబారి నివాసము. 3) an ambassador with his or her staff, రాయబార కార్యాలయ ఉద్యోగులు.

**em-bat'tle,** **(ఎంబా'టిల్)** *vt.* 1) to arrange forces in readiness for battle, యుద్ధమునకు సిద్ధపరచు. 2) to fortify something such as a building village or position in battle, యుద్ధములో అడ్డుగా ఏర్పాటు చేయు.

**em-bat'tlement,** **(ఎంబా'టిల్‌మెంట్)** battlement, an assault or subject to controversy, ready for or engaged in a battle, యుద్ధము లేక యుద్ధ సన్నద్ధత.

**em-bed',** **(ఇమ్బెడ్)** *vt.* 1) place or be placed solidly, lay or set in surrounding matter, దేనిలోనైనా పొదుగు లేక చెక్కు. 2) something that visually symbolizes an object, idea, group or quality, చుట్టుముట్టు.

**em-bed'ment,** **(ఇమ్బెడ్‌మెంట్)** *n.* the act of placing or be placing something solidly in some other article, పొదుగుట.

**em-bel'lish',** **(ఇమ్బెలిష్)** *vt.* 1) adorn, decorate, to increase the beauty of something by adding ornaments or decoration, శృంగారించు, అలంకరించు. 2) to make an account or description more interesting by inventing, or exaggerating details, వర్ణనలలో రచనను అలంకరించు.

*synonyms :* decorate, enrich.
*antonyms :* denude, simplify.

**em-bel'lishment,** **(ఇవెబ్బలిష్‌మెంట్)** *n.* 1) beautification of something, అలంకరించుట. 2) adornment, శృంగారించుట. 3) something added for beautification ornament, శృంగారము, అలంకారము.

**em-ber,** **(ఎంబర్)** *n.* (used chiefly in the *pl.* e.s.) a live or lighted coal smouldering amid ashes, నివురు కప్పిన నిప్పు, బూడిదలో కలసియున్న అగ్గి.

**em-bez-zle,** **(ఇమ్బెజ్ల్)** *vt.* misappropriate, (నమ్మి ఒప్పగించి ద్రవ్యము మొదలగు వానిని) అపహరించు, అక్రమముగా వినియోగించు.

**em-bezzlement,** **(ఇమ్బెజిల్‌మెంట్)** *n.* misappropriation, to take for personal use money or property that has been given or trust by others without their knowledge or permission, ఒప్పగించిన సొమ్మును అపహరించుట, అక్రమముగా వినియోగించుట.

**em-bit'ter,** **(ఎమ్బిటర్)** *vt.* 1) make bitter, చేదుచేయు. 2) sadden, to make somebody feel bitter or aggrieved, దుఃఖము కలుగజేయు.

***synonyms :*** disillusion, infuriate.
***antonyms :*** pacify, appease.

**em-bit'terment,** **(ఇమ్బిటర్‌మెంట్)** *n.* 1) making bitter something, చేదు చేయుట. 2) somebody or something saddening, దుఃఖము కలుగజేయుట. 3) to make something more bitter or acrimonious, ఉన్నదానిని పాడుచేయుట.

**em-bla'zon,** **(ఇవ్‌బ్లేజన్)** *vt.* 1) blazon, ధగధగలాడునట్లు శృంగారించు, అలంకరించు. 2) in heraldry, to decorate or adorn a shield or flag by depicting something especially a coat of arms, వంశపారంపర్య రాజచిహ్నాల షీల్డును అలంకరించు. 3) to decorate or adorn something such as clothing with bright colours or symbol or pictures, ఒక వస్తువును ప్రత్యేక నగిషీలలో అలంకరించు. 4) to celebrate somebody or something famous, ఒక వ్యక్తికి కీర్తి వచ్చునట్లు చేయు.

**em-bla'zonment, em-bla-zonry,** **(ఇమ్‌బ్లెజన్‌మెంట్, ఎంబ్లాజోర్ని)** *n.* 1) act of decorating with coat arms, శృంగారము. 2) emblazoning, adding design and decorating, చిత్రములుంవ్రాని అలంకరించుట.

**em'blem,** **(ఎమ్‌బ్లెమ్)** *n.* 1) something that visually symbolizes an object, idea, group or quality, sign, symbol, చిహ్నము, లాంఛనము, గురుతు. 2) a badge or sign that represents a person, group or organization, వ్యక్తికి గుర్తింపు కొరకు వాడు చిన్నబ్యాడ్జి. 3) an allegorical picture often with another used to illustrate a novel lesson, సాంకేతిక చిత్రము.

**em'blem-at'ic, em'blem-at'ical,** **(ఎమ్‌బ్లెమా'టిక్, ఎమ్‌బ్లెమా'టికల్)** *a.* symbolic, relating to consists of or acting as emblem or symbol, సూచకమైన, గురుతైన, చిహ్నమైన.

**em-blic myrobalan,** **(ఎమ్‌బ్లెక్ మైరోబలన్)** *n.* ఉసిరిక కాయ, నెల్లికాయ.

**em-bod'ied,** **(ఇంబాడిడ్)** *p.a.* reduced to a visible body, to something obstruct, మూర్తీభవించిన, దేహియైన.

**em-bod'iment,** **(ఇంబాడిమెంట్)** *n.* 1) physical shape or body, somebody who or something that is the tangible or visible expression of an idea or quality, మూర్తి లేక ఆకారముగా ఏర్పడినది, ఒక భావమును వ్యక్తపరచు. 2) the act or process by which something is made to tangible or visible, ఆకారములో కనబడునట్లు చేసినది.

**em-bod'y,** ★ **(ఎంబాడి)** *vt.* 1) invest with a body, to give a tangible or visible form something abstract, రూపమిచ్చు, ఒక ఆకారముగా జేయు. 2) to personify something to express or exemplify something abstract in bodily form, వ్యక్తి, ఆకారము కల్పించు. 3) to gather and organize a number of things into a whole, విషయమును క్రమబద్ధీకరణ చేయుట.

**em-bold'en,** **(ఎంబోల్డెన్)** *vt.* encourage, to give somebody courage or boldness, ధైర్యపరచు.

***synonyms :*** encourage, inspire, stimulate.
***antonyms :*** dishearten, mollify.

**em-bo'som,** **(ఎమ్బోజమ్)** *vt.* 1) take into or one's arms place in the bosom, హృదయమునందు పెట్టుకొను. 2) to surround or envelope somebody or something, in a protective way, రక్షణగా చుట్టుకొను.

**em-boss',** **(ఇమ్బాస్)** *vt.* 1) raise the surface into bosses, ఉబుకునట్లు చేయు లేక చెక్కు. 2) ornament with raised pattern of something, ఉపరిభాగము పైకి లేచినట్లు యుండునట్లు (చిత్రము) చెక్కు.

**em-bow'er,** **(ఇమ్‌బవర్) =** imbower, to shelter or enclose somebody or something in a bower or a place or structure resembling a bower, పొదరింటిలో ఉంచు.

**em-brace',** ★★ **(ఇంబ్రేస్)** *vt.* 1) clasp in the arms, to hung somebody one's arms fondly, కౌగిలించుకొను, ఆలింగనము చేయు. 2) include, something a part or whole, take in, contain, లోనగలిగియుండు లేక అణగించుకొను. *—n.* 3) affectionate or passionate hug, కౌగిలింత. 4) pressing to the bosom clasp, ఆలింగనము.

***synonyms :*** clasp, contain, grasp, include.
***antonyms :*** deny, reject.

**em-bra'sure,** **(ఇమ్‌బ్రేజర్)** *n.* 1) an aperture or indent in a battlement, కోటలో ఉండు ఫిరంగులను కాల్చెడు రంధ్రము. 2) an opening in the wall of a building for a door or window, tapered so as to be wider on the inside than on the outside, వాలుగా ఉండు గోడలోనీ ఖాళీ.

**em-broider,** (ఇంబ్రాయిడర్) *vt.* 1) ornament with needle work, to use needle work to make a decoration, గుడ్డలమీద బుటాలు వేయు. 2) to add exaggerated or fictitious details to an account of something to make it more interesting, అలంకరణకు కుట్టు.

**em-broid'ery,** (ఇంబ్రాయిడరి) *n.* 1) needle work enriching textile fabrics, బుటేదారి పని, బుటా వేయుట. 2) something provided by or ornamented with decorative needle work, కుట్టుపనితో అలంకరించినట్టిది.

**em-bryo,** (ఎంబ్రియో) *n.* foetus, గర్భమునందలి పిండము.

**em'bry-o'logy,** (ఎంబ్రియోలజి) *n.* the science relating to the formation and development of the embryo, పిండోత్పత్తి, వృద్ధులను గురించిన శాస్త్రము.

**em'end,** (ఇమెండ్) *vt.* correct, amend, to make corrections or alterations to imrove a text, సరిచేయు, దిద్దుబాటు చేయు.

> **Note :** The words *amend* and *emend* are very similar in pronunciation as well as meaning - to correct a fault. But amend is used when there is a correction in the form of the text to give a desired meaning (eg : *amending the constitution*) and emend is used when there is a correction of mistakes or errors. (eg : *emending an essay.*)

**em-erald,** (ఎమరాల్డ్) *n.* a form of beryl coloured green by chromium that is highly valued as a germstone, పచ్చ, మరకతము.

**e-merge',** ★★★ (ఇమర్జ్) *vi.* 1) rise out of a fluid, issue and appear, పైకి తేలు. 2) to appear out of or from behind something, బయటకి వచ్చు. 3) to come out of an experience, condition or situation especially a difficult one, క్లిష్టపరిస్థితిని దాటి బయటపడు.

**e-mer'gence, e-mer'gency,** ★★★ (ఇమర్జెన్స్, ఇమర్జెన్సి) *n.* 1) pressing necessity, urgency, అవసరము, అత్యవశ్యము, మిక్కిలి అగత్యము. 2) unforeseen occurrence, అకస్మాత్తుగా కలుగునది. 3) appear or happen, నిర్గమనము, emerging, issuing, నీటి నుండి కాని దాగిన స్థలమునుండి కాని, బయటకు వచ్చుట.

**e-mer'gent,** (ఎమర్జెంట్) *a.* 1) urgent, calling for prompt action, అగత్యమైన, అత్యావశ్యకమైన. 2) newly or recently independent as a nation, క్రొత్తగా స్వతంత్ర జాతిగా అవతరించిన. 3) appearing, arising, occurring or developing, especially for the first time, క్రొత్తదైన.

**e'meritus** (ఇమెరిటస్) *adj* : retired but retaining one's title as an honour. (eg: *professor emeritus*) 2. honourably discharged from service, గౌరవప్రదంగా ఉద్యోగ విరమణ పొందిన.

**e'mersed** (ఇమెర్స్‌డ్) *adj* : reaching above the surface of water, నీటి పైకి వచ్చిన, (మొక్క మొదలుగునవి).

**e'mersion** (ఇమెర్షన్) *n* : an instance of coming up the surface of water, నీటి ఉపరితలంపైకి వచ్చు స్థితి.

**em'ery,** (ఇమెరి) *n.* corundum in the form of powder, used an abrasive for polishing hard surfaces, కురువింద శిల యొక్క పొడి.

**e-met'ic,** (ఎమిటిక్) *n.* 1) a medicine which causes vomiting, వాంతి మందు. E. nut = మంగకాయ, మండాకాయ, *adj.* 2) causing a person or animal to vomit, వాంతి కలిగించు.

**em'igrant,** (ఎమిగ్రంట్) *n.*1) one who emigrates, from his native country to go and live in another country, వలసపోయినవాడు, పరదేశము నకు వలస వెళ్ళిపోయినవాడు. *adj.* 2) relating to those who have left a place, especially their native country to go and live in another country, వలసపోయినవారికి చెందిన.

**em-igrate,** (ఎమిగ్రేట్) *vi.* remove from one's country for residence in another, వలసపోవు, పరదేశమునకు వెళ్ళిపోవు.

**em'igra'tion,** (ఎమిగ్రేషన్) *n.* the act of leaving the native country for residence in another, వలసపోవుట, పరదేశమునకు వెళ్ళిపోవుట.

**'emi'gratory** (ఎమిగ్రేటరీ) *adj* : emigrating, వలసపోతున్న

***antonyms :*** immigratory.

**'emigre** (ఎమిగ్రి) *n* : a political exile, రాజకీయ ఆశ్రయం కోరిన వ్యక్తి.

**em'inence,** (ఎమినెన్స్) *n.* 1) a high or raised area of ground, elevated place, ఉన్నత స్థలము, పర్వతము మొ. ఎత్తైన స్థలము. 2) high rank, lofty position, a position or rank of distinction or superiority, ఘనమైన, గొప్ప, ప్రసిద్ధికెక్కిన. 3) a projecting area of the body, especially a bone, పొడుచుకొని వచ్చిన ఎముకలేని శరీర అవయవం.

***synonyms :*** distinction, esteem, superiority.

***antonyms :*** humble, trifle.

**em'inent,** (ఎమినెంట్) *a.* 1) in a high or raised position, high, ఉన్నతమైన, ఎత్తైన. 2) distinguished, lofty, exalted, superior in position fame or achievement, ఘనమైన, గొప్ప, ప్రసిద్ధికెక్కిన.

**em'inently, (ఎమినెంట్లీ)** *adv.* to a great degree, loftily, exaltedly, శ్రేష్ఠముగా, అత్యంతముగా, మిక్కిలి.

**em'issary, (ఎమిసరీ)** *n.* 1) a spy, a secret agent, చారుడు, వేగువాడు. 2) an agent or representative sent on a particular mission, దూత, ప్రతినిధి.

**e-mis'sion, (ఇమిషన్)** *n.* 1) sending, బయటికి పంపుట, ప్రసారణము. 2) the act or process of letting something out or giving something out, (రేత) స్ఖలనము. 3) something released from the body, శరీరము నుండి బైటకు వెడలినది.

**e-mit', (ఎమిట్)** *vt.* 1) to give out or send forth, ప్రసరింపజేయు. 2) issue forth, పైకి విడుచు, బయటికి పంపు. 3) to utter something as a sound, శబ్దము కలిగించు. 4) to put currency in circulation, ద్రవ్యమును చలామణిలోనికి తెచ్చు.

***synonyms :*** diffuse, give out, radiate.
***antonyms :*** absorb, take in.

**em'met, (ఇమిట్)** *n.* ant, చీమ.

**emol'lient, (ఇమాలియంట్)** *a.* 1) softening, making supple, మెత్తనచేయునట్టి, మార్దవకరమైన. *n.* 2) a softening or soothing external application, పైకి రాచెడు మందు, ఆలేపనము, అభ్యంగము. e-mol'liate, *vt.* 3) soften, మెత్తనచేయు. 4) render effeminate, పౌరుషమును పోగొట్టు.

**e'mol'ument, (ఇమాల్యుమెంట్)** *n.* any payment or remuneration for work, gain, ప్రతిఫలము, ఆదాయము, వేతనము.

**e'mote (ఇమోట్)** *vi* : show excessive emotion, భావావేశము అతిగా ప్రదర్శించు.

**e-mo'tion, (ఎమోషన్)** *n.* 1) a strong feeling about somebody or something, మనోవికారము. 2) the feelings or agitation caused by strong feelings, రాగము, భావము.

**e-mo'tional, (ఇమోషనల్)** *a.* 1) relating or expressing emotion, pert. to feeling, మనో వికార సం. భావ ప్రేరితమైన. 2) easily moved, సులభముగ, భావోద్వేగము పొందెడు.

**'empathy (ఎమ్‌పతీ)** *n* : the power of identifying oneself mentally with a person or object of contemplation, తన దృష్టికి వచ్చిన వ్యక్తులతో గాని, వస్తువులతో గాని, మానసికంగా తాదాత్మ్యం చెందేస్థితి.

***synonyms :*** excitable, responsive.
***antonyms :*** calm, detached, unemotional.

**em'peror, ★(ఎంపరర్)** *n.* 1) the supreme monarch of an empire, చక్రవర్తి. 2) a man who rules an empire, సామ్రాట్టు.

**em'phasis, ★★★ (ఎమ్ఫసిస్)** *n.* 1) special stress of utterance or force of voice, ఒత్తి పలుకుట. 2) particular impressiveness of expression, నొక్కి చెప్పుట. 3) extra stress of voice put on a syllable, word or phrase to show its significance, ఒక పదముపై ఒత్తి పలుకుట.

***synonyms :*** force, impressiveness.
***antonyms :*** playing down, under statement.

**em'phasize, ★★ (ఎమ్ఫసైజ్)** *vt.* 1) lay stress upon, ఒత్తి పలుకు. 2) impress with special forces, నొక్కి చెప్పు, గట్టిగా చెప్పు.

**em-phat-ic, em-phat'ical, (ఇంఫా'టిక్, ఇంఫా'టికల్)** *a.* 1) forcible and definite, నొక్కి చెప్పబడిన. 2) uttered with stress of voice, forcible & strong, మనస్సునకు పట్టునట్లు ఒత్తి పలికిన. 3) used to describe a grammatical form that shows emphasis, వ్యాకరణ రీత్యా ప్రత్యేకముగా నొక్కిచెప్పు.

**em-phat-ically, (ఇంఫా'టికలీ)** *adv.* 1) impressively, strongly, with great force or definitness, ఒత్తి, నొక్కి, గట్టిగా. 2) used to reinforce the accuracy or appropriateness of a description, వర్ణనను ప్రత్యేకముగా పేర్కొను.

**em'pire, ★★ (ఎంపై(ర్))** *n.* 1) kingdom, రాజ్యము, రాష్ట్రము. 2) sovereignty, చక్రవర్తిత్వము, ప్రభుత్వము. 3) a group of nations, territories or peoples ruled by a single authority, ఒకే వ్యక్తి పాలనలో గల అనేక దేశములు, ప్రాంతముల సామ్రాజ్యము. 4) a monarchy that has an emperor or express as its ruler, చక్రవర్తి లేక చక్రవర్తిణి పాలనలోగలది. 5) the period during which an empire exists, సామ్రాజ్యపు ఉనికి కాలము. 6) a very large powerful and entensive industrial or commercial organisation, చాలా దూర ప్రాంతాలకి విస్తరించిన వ్యాపారము. 7) supreme or absolute power, నిరంకుశాధికారము.

**em-pir'ic, (ఇంపెరిక్)** *n.* 1) one who relies on his experience alone without scientific knowledge, శాస్త్రజ్ఞానము లేకయే తన అనుభవమును మాత్రమే ఆధారముగా చేసికొనినవాడు. 2) a charlatan or quack especially in medicine, అనుభవ వైద్యము.

**em-piri'cal, ★ (ఇంపిరికల్)** *a.* = empiric, based on observation and experiment rather than on theory, శాస్త్రీయజ్ఞానము వలన గాక అనుభవము ఆధారముగా చేసికొనిన.

**em-piri'cally, (ఎంపిరికలీ)** *adv.* derived solely not on experiment and only on experience, అశాస్త్రీయముగా, స్వానుభవమును బట్టి.

**em'placement (ఎమ్‌ప్లేస్‌మెంట్)** *n* : the act of putting in position, సరియైన స్థితిలో ఉంచే ప్రక్రియ.

**em'plane (ఎమ్‌ప్లేన్)** *vt, vi* : put or go on board an aeroplane, విమానంలోకి ఎక్కించుట, ఎక్కుట.

**em-ploy',** ★★★ **(ఇమ్ప్లాయ్)** *vt.* 1) to hire somebody to work in exchange for money, పనిలో బెట్టు. 2) engage, ఉద్యోగమిచ్చు. 3) to keep somebody occupied doing something, use, apply, ఉపయోగపరచు, వినియోగించు. –*n.* 4) a job or occupation, service, ఉద్యోగము, కొలువు.

**em-ploy'ee,** ★★★ **(ఇంప్లాయీ)** *n.* somebody, who is paid by somebody else to do work, పనిలో నున్నవాడు, ఉద్యోగి.

**em-ploy'er,** ★★★**(ఇంప్లాయ(ర్))** *n.* 1) a person business or organisation that engages and pays one or more workers, యజమానుడు, పనినిచ్చువాడు. 2) somebody who uses or makes use of something, ఉపయోగించువాడు.

**emp-loy-ment,** ★★★**(ఇంప్లాయిమెంట్)** *n.* 1) the condition of working for pay, పని, ఉద్యోగము. 2) service, engagement, నౌకరి. 3) work, occupation, వ్యాపారము, వృత్తి.

**empo'ison, (ఇంపాయిజన్)** *vt.* 1) to give poison and kill, విష ప్రయోగము చేయు. 2) to make somebody resentful or bitter, ఒకని మనస్సు విరుచు.

**em-po'rium, (ఎంపోరియమ్)** *n.* a commercial centre, usually a larger one that offers a wide selection of goods, వర్తకము బాగుగా జరిగెడు స్థలము, వాణిజ్య స్థానము.

**em-pow'er, (ఎంపవర్)** *vt.* authorize, to give somebody power or authority, అధికారమిచ్చు.

**em'press, (ఎంప్రెస్)** *n.* the consort of an emperor, a woman who rules an empire, చక్రవర్తి యొక్క భార్య, రాణి.

**emp'tiness, (ఎమ్ప్టీనెస్)** *n.* vacancy, not possessing anything, unoccupied, శూన్యత, ఉత్తదిగా ఉండుట, వట్టిదిగా ఉండుట.

**emp'ty, (ఎమ్ప్టీ)** *a.* 1) vacant, unfilled, శూన్యమైన, ఉత్త, వట్టి, ఖాళీగా నున్న. 2) meaningless, అర్థములేని. 3) useless, ఫలములేని. 3) insincere, నిజముకాని. –vt. 4) remove the contents from, vacate, ఏమియు లేకుండ జేయు, ఖాళీచేయు. 5) pour out, ఒలకబోయు. –*vi.* 6) become e, వట్టిదియగు. 7) discharge itself, ఒలుకు, ప్రవహించు.

**empyrean, (ఎమ్పైరియన్)** *n.* 1) the highest heaven, ఉత్తమ స్వర్గము, వైకుంఠము. 2) the sky, heaven or celestial sphere, ఆకాశము.

**e'mu, (ఇమూ)** *n.* a large flightless bird native to Australia, నిప్పుకోడివంటి ఒక పెద్ద పక్షి.




**e'm'ulate, (ఇమ్యులేట్)** *vt.* 1) to try hard to equal or surpass somebody or something especially by imitation, ఒకనితో సమానమగుటకు గాని మించుటకుగాని యత్నించు. 2) vie with, strive to equal and excel, పోటీకెక్కు.

**em'ula'tion, (ఇమ్యులేషన్)** *n.* 1) rivalry, the endeavour to excel or equal another, ఒకదానితో సమానము కావలెనను లేక మించవలెనను ఇచ్ఛ, పోటీ. 2) the process of successful duplicating the performance of a computer device or programme, కంప్యూటర్ విధానమును అనుసరించు.

**em'ulative, (ఎమ్యులేటివ్)** *a.* rivaling, vying, సమానముగాని హెచ్చుగాని అగుటకు యత్నించెడు.

**e-m'ulous, (ఎమ్యులస్)** *a.* 1) rivaling, seeking to match or rival another's achievement or performacne, సమానం లేక హెచ్చు అగుటకు ఇచ్ఛగల, పోటీ చేసెడు. 2) motivated or characterised by rivalry or imitation, పోటీతత్త్వంతో స్పర్ధ పెంచుకొను.

**e-mul'sion, (ఇమల్షన్)** *n.* 1) milk-like mixture of medicinal preparation, పాల రూపంగా నుండునట్టి మందులతో చేయబడిన రసం లేక రసాయనం. 2) a suspension of one liquid in another, ఒక ద్రవములో రంగరించి కలిపిన వేరొక ద్రవ్యం.

**en-a'ble,** ★★★**(ఇనేబుల్)** *vt.* 1) render competent, empower, to provide somebody with the resources, authority, or opportunity to do something, శక్తి కలుగజేయు, సమర్థత నిచ్చు. 2) to make something possible or feasible, వీలుకలిగించు, అవకాశము కలిగించు.

**en-act', (ఇనాక్ట్)** *vt.* 1) to make proposed legislation into law, pass into an act, play, న్యాయచట్టంగా చేయు. 2) act, play, (నాటకం) ఆడు. 3) to perform or relate something using acting, నాటకంలో ఒక వేషం వేయు.

**en'act'ment, (ఇనా'క్ట్మెంట్)** *n.* 1) the act or process of enacting something, law, చట్టంగా చేయుట, చట్టం, శాసనం. 2) acting, నాటకమాడుట, వేషం వేయుట. 3) something that is enacted especially law, చట్టం చేయబడినట్టిది.

**en-amel, (ఎనామిల్)** *n.* 1) a glassy protective and decorative coating, తెల్లని పింగాణి వంటి ఒక పదార్థం. –*vt.* 2) to decorate or coat all or part of an object with enamel, గట్టి పింగాణి వంటి పదార్థమును ఒక వస్తువుపైని పూతవలె పూయు.

**en-am'or, (ఇనామ(ర్))** *vt.* charm, (with *of* or) to charm fascinate or captivate somebody, to inspire somebody with love or passion, మోహింపజేయు, అత్యభిలాష లేక ప్రేమ కలుగునట్లు చేయు.

**en-am'ored, (ఇనామోర్డ్)** *p.a.* foll. by *with* or *of*, inspired with love or passion, వలచిన, మోహించిన.

**en-am'our,** (ఇనామ(ర్)) = enamor.

**en'arthrosis** (ఎనార్త్రోసిస్) *n* : a ball and socket joint, బంతి గిన్నె కీలు.

**en-cage,** (ఇన్‌కేజ్) *vt.* to confine somebdoy or something in or in something resembling cage, గూడు అనగా పంజరంలో పెట్టు.

**en-camp',** (ఇన్‌కా'ంప్) *vi.* 1) form a camp and halt on a march, (దండు మొ.వి.) మకాంచేయు, దేరాలు మొ.వి వేసికొని బసచేయు. –*vt.* 2) to lodge in a camp or provide somebody with a camp, place in a camp, మకాం చేయించు, బస యేర్పరచి ఉంచు.

**en-camp'ment,** (ఇన్‌కా'ంప్‌మెంట్) *n.* 1) staying in a camp, దేరాలు మొ.వి. వేసికొని బసచేయుట. 2) residence in a camp, encamping, మకాం చేయుట. 3) a place occupied by a camp, మకాం, camp, శిబిరం, దండు దిగిన స్థానం.

**en-case,** (ఎన్‌కేస్) *vt.* inclose as in a case, to surround something completely with a case or cover, పెట్టె ఒఱ మొ. వానిలో పెట్టు, మూయు.

**en'cash** (ఎన్‌కాష్) *vt* : convert bills and receive cash, బిల్లులను నగదుగా మార్చుకొను.

**en-caus'tic,** (ఇన్‌కాస్టిక్) *n.* an object or work of art whose colours are fused to a surface by the application of heat especially on porcelain tiles etc., పింగాణుల మీద పూవులు మొ॥వి వేయు చిత్రపు పని.

**en–cave',** (ఇన్‌కేవ్) *vt.* hide in a cave or recess, గుహలో–బిలంలో దాచు.

**en'ceinte',** (ఎన్‌సేంట్) *a.* pregnant, గర్భిణిగా నున్న.

**encephal'ic,** (ఎన్‌సిఫాలిక్) *a.* located within the cranium, కపాల సంబంధమైన, మెదడుకు సంబంధించిన.

**'encepha'lopathy** (ఎన్సిఫలోపతి) *n* : treatment of the disease of the brain, మెదడు వ్యాధులకు జరిపే చికిత్స.

**en-chain',** (ఎన్‌చైన్) *vt.* 1) bind somebody or something with a chain, గొలుసులతో కట్టు. 2) hold fast, గట్టిగా కట్టు. 3) to dominate somebody's attention or thoughts, దృష్టిని ఆకర్షించు.

**en-chant',** (ఎన్‌చాంట్) *vt.* 1) charm, delight or captivate somebody's, bewitch, మంత్రించు. 2) put under a magic spell, మంత్రంచేత కట్టు. వశం చేసికొను. 3) subdue by charms or spells, భ్రమింపచేయు.

**en-chant'ed,** (ఎన్‌చాంటెడ్) *a.* 1) bewitched, charmed, delighted or captured by somebody or something, మంత్రబద్ధమైన. 2) under a magic spell, మంత్రప్రభావంతో.

**en-chant'er,** (ఎన్‌చాంటర్) *n.* 1) sorcerer, మాంత్రికుడు. 2) somebody who is beautiful, సౌందర్యవంతుడు. 3) somebody who casts spells, మంత్రగాడు.

**en-chanting,** (ఇన్‌చాంటింగ్) *a.* charming, captivating or delightful, అతి మనోహరమైన.

**en-chant'ment,** (ఇన్‌చాంట్‌మెంట్) *n.* 1) the act or condition of being enchanted, మంత్రం, మంత్ర విద్య. 2) fascination, a magic spell, వశ్యం, వశీకరణం.

**en-chant-ress,** (ఇన్‌చాన్ట్రెస్) *n.* 1) sorceress, మోహిని. 2) a woman who is charming or delightful, అత్యద్భుత సౌందర్యవతి. 3) a woman who casts spells, మంత్రగత్తె.

**en-circle',** (ఇన్‌సర్కిల్) *vt.* 1) to form a circle around somebody or something in close, చుట్టుకొను. 2) surround, పరివేష్టించు.

**en'clasp** (ఎన్‌క్లాస్ప్) *vt* : hold in a clasp or embrace, గట్టిగా కౌగిలించుకొను.

**en'clave** (ఎన్‌క్లేవ్) *n* : 1) a portion of territory of one state surrounded by the territory of another state, ఇతర రాజ్యాల ప్రదేశంతో చుట్టబడి యున్న ప్రదేశం లేక ప్రాంతం. (eg : *Vatican city is an Italian enclave.*) 2) a small piece of land surrounded by other's property, ఇతరుల ఆస్తులచే చుట్టబడియున్న చిన్న ప్రదేశం.

**en-close,** (ఇన్‌క్లోజ్) *vt.* 1) surround, shut in; in close, చుట్టుకొను, పరివేష్టించు. 2) separate by a fence, ఆవరణమేర్పరచు. 3) put within an envelope enclose, లోనపెట్టి మూయు, (ఒక కవరులో ఉత్తరం లేదా మఱి దేని నైన బిడాయించు.

**en-clo'sure,** (ఇన్‌క్లోజ(ర్)) *n.* 1) an area of land surrounded by a fence, wall or other boundary, compound, ఆవరణం. 2) a barrier or fence round a compound; something inside added to a letter or package, చుట్టుగోడ,ప్రహరి, కంచె, మొ॥వి. 3) a paper inclosed in a cover, లోపలపెట్టిన కాగితం, జాబు మొ. వానిలో బిడాయించినది. 4) the part of a convent or monastery, especially the living quarters, that is restricted to members, సన్యాసుల మఠంలోని నిషేధిత ప్రాంతం.

**en'co'mist,** (ఇన్‌కోమిస్ట్) *n.* panegyrist, somebody who speaks or writes an encomium, శ్లాఘించువాడు.

**en-comi-as'tic,** (ఎన్‌కోమియాస్టిక్) *a.* praising something which is written or spoken praising somebody or something, స్తుతిని తెలిపెడు.

**en-co'mium,** (ఎన్‌కోమియమ్) *n.* praise, eulogy, a text that express high praise for somebody, శ్లాఘన, స్తోత్రం, స్తుతి.

**en-com'pass,** (ఎన్‌కంపాస్) *vt.* 1) encircle, surround, to include the enterity of something, చుట్టుకొను, పరివేష్టించు. 2) to cause something or bring something about, ఒక విషయం జరుగునట్లు చేయు.

**en-core,** **(ఎన్‌కోర్)** *adv.* once more, again, additional or repeated performance of something, తిరిగి, తిరిగి ఒక మారు.

**en-coun'ter,★★(ఎన్‌కౌంటర్)** *n.* 1) an unexpected meeting, face to face, ఎదురుపడుట, తారసిల్లుట. 2) meet somebody or something in conflict, ఎదిరించుట, తాకుదల. 3) a running against, onset, combat, యుద్ధం. –*vt.* 4) meet, ఎదురుపడు, తారసిల్లు. 5) oppose, struggle with, ఎదిరించు, పోట్లాడు. –*vi.* 6) meet, ఎదుర్కొను, సంధించు. 7) fight, జగడమాడు, యుద్ధంచేయు.

**en-cour'age,** ★★★**(ఇన్‌కరిజ్)** *vt.* 1) to give somebody hope, confidence, or courage, give courage to, cheer, ధైర్యపరచు, ఉత్సాహపరచు. 2) to urge somebody in a helpful way to do or be something, promote, (కార్యమును) ప్రోత్సాహ పరచు.

**synonyms :** cover, encase.
**antonyms :** open, uncover.

**en-cour'agement,**★★★ **(ఇన్‌కరిజ్‌మెంట్)** *n.* 1) support of a kind that inspires confidence and a will to continue or develop, ప్రోత్సాహం. 2) incitement, support, somebody who or something that encourages, ధైర్యపరచుట, ధైర్యం.

**en-cour'aging,** ★★**(ఎన్‌కరేజింగ్)** *a.* giving hope, confidence or courage, cheering, ప్రోత్సాహ పరచునట్టి, ధైర్యం పుట్టించెడు, ఆశలు కలుగజేసెడు.

**en-cour'agingly,** **(ఎన్‌కరేజింగ్లి)** *adv.* cheeringly, in a way giving encouragement, ధైర్యం కలుగునట్లుగా.

**en-croach',** **(ఎన్‌క్రవుచ్)** *vi.* to exceed the proper limits of something, trespass, to intrude gradually or stenlthily, often taken away somebody's authority, rights or property, ఇతరుల స్థలంపైకి గాని, హక్కుల పైకిగాని అక్రమంగా పోయి ఆక్రమించు, అతిక్రమించి పోవుట.

**en-cra'dle,** **(ఎన్‌క్రాడెల్)** **vt.** cradle, ఉయ్యాలలో పెట్టు.

**en-croach'ment,** **(ఎన్‌క్రాచ్‌మెంట్)** *n.* trespass, the act of occupying somebody's property unauthorizedly, అన్యాయాక్రమణం, అతిక్రమించి పోవుట.

**en-crust', en-crus-ta'tion,** **(ఎన్‌క్రస్ట్, ఎన్‌క్రస్టేషన్)** in crust, 1) to cover something with a hard thick coating, దళసరి పూతతో కప్పు. 2) decorate something richly, బాగా అలంకరించు.

**en-cum'ber,** **(ఎన్‌కంబర్)** *vt.* 1) load, burden, బరువెక్కించు. 2) hinder, obstruct, ఆటంకపరచు, తొందరపెట్టు, 3) load with debts, (ఆస్తిని) ఋణగ్రస్తంగా చేయు.

**encum'brance,** **(ఎన్‌కంబ్రెన్స్)** *n.* 1) load, burden, బరువు. 2) hindrance, obstruction, తొందర, చిక్కు, జంజాటం. 3) a liability on an estate, ఒకని ఆస్తిపైన ఉండు అప్పు మొ. ది.

**en-cy'clo-pae'dia', en-cy'clo-pe'dia,** ★ **(ఇన్‌సైక్లో పీడియా)** *n.* cyclopedia, a reference work offering comprehensive information on all or specialized areas of knowledge, సర్వవిషయములను గురించి అకారాదిగా వ్రాయబడిన గ్రంథం, విజ్ఞాన సర్వస్వం, సర్వ సంగ్రహ నిఘంటువు.

**en-cyclo-ped'ic,** **(ఎన్‌సైక్లోపీడిక్)** *a.* covering or including a broad range of detailed knowledge such as is found in an encyclopedia, విజ్ఞాన సర్వస్వ సంబంధమైన, సర్వతోముఖమైన.

**end,** ★★ **(ఎన్డ్)** *n.* 1) extremity, termination, తుద, కొన, చివర. 2) close, conclusion, ముగింపు. 3) death, మరణం. 4) remnant, మిగిలిపోయిన కొన, ముక్క. 5) object, aim, ఉద్దేశం, అభిప్రాయం. 6) use, తలపడిన ఉపయోగం. 7) result, ఫలం. cut an e. to = నిలిపివేయు. to no e. = నిరర్థకంగా. to gain one's e. = మనోరథ సిద్ధి. at the e. = కడపట. at lose e. s = గడబడిగా. in the end = కట్టకడపట. to bring to an end = అంత్యమునకు తెచ్చుట. to draw to an end = అంత్యమునకు లాగుట. to what end? = ఏ పర్యవసానమునకు. odds and ends = కష్టములు, ఫలితములు. to make both ends meet = రెండు కొనలను చేర్చుట, జీవయాత్ర సాగించుట. at one's finger ends = విషయమంతయు తెలిసి యుండుట, వ్రేళ్ళయొక్క కొనలయందు. –*vt.* 8) finish, ముగియు, అయిపోవు. -*vi.* 9) come to an end or close, ముగియు, అయిపోవు.

**✦ 'ముగింపు' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| *1. end* | : | finish something, ముగించడం. |
| *2. extent* | : | to end the existence of something especially a species, ఒక జాతి అంతరించి పోవడం. |
| *3. expire* | : | to end the period of someone's service or the validity of an agreement etc., గడువు ముగింపు. |
| *4. complete* | : | to end making or doing something, పనిని పూర్తి చేయడం. |
| *5. close* | : | to end or make something end, ఒక పనిని ముగించడం. |
| *6. conclude* | : | bring or come to an end, ముగించడం. |

7. *finish* : to come to an end or bring something to end, ముగింపునకు రావడం, ముగింపు తీసుకురావడం.

8. *cease* : to end something from happening or existing, జరుగుతున్న దానిని ఆపడం.

9. *stop* : to end something or make something end, ముగింపు లేదా ఆపు.

10. *halt* : to end the movement or sometime, కాసేపు ఆగడం.

11. *terminate:* to end: to make something end, ముగించు,ఆపు: to end the validity of a contract or agreement ఒప్పందాన్ని నిలిపివేయడం.

**en-dan'ger,** (ఎన్‌దేంజర్) *vt.* to expose somebody or something to danger, imperil, risk, అపాయములోనికి తెచ్చు.

***synonyms :*** imperil, threaten.
***antonyms :*** protect, sheild.

**en-dear',** (ఇన్‌డియర్) *vt.* 1) to make somebody or something effectionately loved or greatly liked, ప్రియమగునట్లు చేయు. 2) make dear or beloved, ప్రీతిపాత్రునిగా చేయు.

**en-dear'ing,** (ఇన్‌డియరింగ్) *a.* creating affection, producing feelings of affection or fondness, ప్రేమను బుట్టించెడు, ప్రీతిగొలిపెడు.

**en-dear'ment,** (ఇన్‌డియర్‌మెంట్) *n.* an expression of affection especially if spoken, ముద్దు, ప్రీతి, ప్రియం. 2) that which creates affection, ప్రేమను పుట్టించునది.

**endeav'or, en-deav'our,** (ఇన్‌డీవర్) *n.* 1) an earnest exertion in order to achieve something, attempt, ప్రయత్నం, పాటు. *–vi. & vt.* 2) to make an attempt to achieve something, attempt, try, పాటుపడు, కష్టపడు, ప్రయత్నంచేయు.

**endecagon,** (ఇన్‌డెకాగన్) *n.* a geometrical figures having eleven angles and sides, పదకొండు ప్రక్కలు, కోణములు గల చిత్రం.

**en'ding,** ★★(ఎన్డింగ్) *n.* 1) the final part of something, ముగింపు. 2) termination, అంతం. 3) the final letter, ముగించిన విధానం. 4) the way in which something is ended, ముగించిన విధానం. 5) the process of concluding a relationship, సంబంధమును తెంచుకొనే విధానం.

**end'less,** ★★ (ఎండ్‌లెస్) *a.* 1) without an end, తుదలేని, కడముట్టని. 2) unending, eternal, everlasting, అనంతమైన. e. chain = కొసలేని గొలుసు.

**end'most,** (ఎండ్‌మోస్ట్) *a.* 1) nearest or at the end, కట్టకడపటి. 2) last or most distant, చిట్టచివరి.

**en'docarp,** (ఎండోకా(ర్)ప్) *n.* the innermost of the three layers of the wall of a fruit, పండుమీది లోపలి తొక్క.

**endoder'mis,** (ఎండోడెర్మిస్) *n.* a layer of cells that marks the boundary between the inner core and outer surrounding tissue of a plant root, అంతశ్చర్మం.

**en-dog'amy,** (ఎండోగమి) *n.* en–dog'amous, ఒక వంశం (తెగ) లోపలనే వివాహములు చేసుకొనెడి పద్ధతి. *a.* 1) the social practice of marrying another member of the same clan, people or other kinship group, ఒక వంశం (తెగ) లోపలనే వివాహ ములు చేసుకొనెడు. 2) self pollination, pollution between the flowers of the same plant, ఆత్మ పరాగ సంపర్కం.

**en-dorse',** ★★ (ఎన్డార్స్) *vt.* 1) write upon the back of a paper, (ఆర్జీ, హుండీ మొ. వాని) వెనుక వైపున వ్రాయు. 2) to give formal approval or permission for something to give public, support to somebody or something, తన సమ్మతం గూడ తెలియజేసి బలపరచు.

***synonyms :*** affirm, authorise, sign.
***antonyms :*** denounce, disapprove.

**en-dorse'ment,** (ఎన్డార్స్‌మెంట్) *n.* the writing on the back of a paper, వెనుకవైపున వ్రాయుట లేక వ్రాసినది.

**en'doscope,** (ఎన్డోస్కోప్) *n.* మూత్రాశయాది పరీక్ష సాధనం.

**en'dosperm',** (ఎన్డోస్పెర్మ్) *n.* బీజ పోషకమైన వస్తువు.

**en-dow',** (ఎన్డోవ్) *vt.* 1) furnish with a fund for support, ఆధార ద్రవ్యమిచ్చు, దానమిచ్చు, సొమ్మునిచ్చు. 2) gift, furnish as with any faculty, దయచేయు.

**en-dowed,** (ఎన్డోవ్డ్) *p.a.* (with *with*) provided with something desirable, gifted, కల, కలిగియున్న.

**en-dow'ment,** (ఎన్డోమెంట్) *n.* 1) property given as a support, fund, ఆధార ద్రవ్యం, దానం. 2) gift, talent, శక్తి.

**en'due,** (ఎన్డ్యూ) **= endow,** to provide a person or institution with income or property, ఆధార ద్రవ్యం సమకూర్చు.

**en-dur'able,** (ఇన్‌డ్యూరబుల్) *a.* sufferable, able to be borne or tolerated, సహింపకూడిన, తాళకూడిన.

**en-dur'ance,** (ఇన్‌డ్యూరన్స్) *n.* 1) bearing, suffering, patience, సహనం, ఓర్పు. 2) continuance, ఉండుట, నిలుచుట.

**en-dure',** ★ **(ఇన్‌డ్యూర్)** *vt.* 1) to experience exertion, pain or hardship without giving up, bear with patience, suffer, సహించు, పడు, ఓర్చు. –*vi.* 2) last, continue, remain, to last or servive over a period of time especially when faced with difficulties, ఉండు, చెడకుండు.

**en-dur'ing,** **(ఇన్‌డ్యూరింగ్)** *a.* 1) persisting or surviving in the face of difficulties, patient, ఓర్చునట్టి. 2) lasting, శాశ్వతమైన.

**end-ways',end-wise',** **(ఎన్డ్‌వేస్, ఎన్డ్‌వైజ్)** *adv.* 1) on end with an end up or forwards, నిలువుగా, నిలిచినట్లు, 2) towards ends, చివరల దిశగా. 2) with one end next to another end, అంచులు, చివరలు తగులుతుండగా.

**en'ema,** **(ఎనిమా)** *n.* an injection into the rectum or lower intestines, as a treatment for constipation or as an aid to diagnosis, ఆసనం ద్వారా లోపలికి ఇచ్చు మందు, లేక వస్తికర్మ.

**en'emy,** ★★★ **(ఎనిమీ)** *n.* 1) opponent, foe, శత్రువు. 2) adversary, antagonist, విరోధి. 3) unfriendly a military opponent, పగవాడు. 4) a hostile nation or power, శత్రుదేశపు విరోధి, 5) something that harns or opposes, శత్రుదేశం హానికరమైన విషయం.

**en'er'getic, en'erget-ical,** **(ఎనర్జటిక్, ఎనర్జిటికల్)** *a.* having energy, forcible, displaying great vigour or force, శక్తిగల, బలముగల,

> ***synonyms :*** active, dynamic, powerful.
> ***antonyms :*** idle, lazy, sluggish.

**en'er-getically,** **(ఎనర్జిటికలీ)** *adv.* vigorously, potently, actively, శక్తితో, బలంతో.

**en'ergy,** ★★★ **(ఎనర్జీ)** *n.* 1) vigour, శక్తి. 2) liveliness and forcefulness, బలం. 3) power, strength, వీర్యం.

**e-ner'vate,** **(ఎనర్వెట్)** *vt.* enfeeble, debilitate, to weaken somebody's physical, mental or moral vitality, దుర్బలం చేయు.

> ***synonyms :*** forcefulness, power, vitality.
> ***antonyms :*** inertia, lethargy.

**en'er-va-tion,** **(ఎనర్వేషన్)** *n.* weakness, the process or act of weakening one's enemies, బలహీనపరచుట, బలహీనత, దుర్బలం.

**en-face',** **(ఎన్‌ఫేస్)** *vi.* enface'ent, మీద వ్రాయు. *n.* 2) write or writing on the face of, ఎదుటి వైపున వ్రాయుట.

**enfee'ble,** **(ఎన్‌ఫీబుల్)** *vt.* to weaken somebody's physical, mental or moral vitality, దుర్బలం చేయు.

**en-fee'blement,** **(ఎన్‌ఫీబుల్‌మెంట్)** *n.* 1) weakening, దుర్బలం చేయుట, బలహీనపరచుట. 2) weakness, reduction of the strength of somebody or something to the point of weakness, బలహీనత.

**en-force',**★★ **(ఇన్‌ఫోర్స్)** *vt.* 1) to compel obedience to law, regulation or command, బలాత్కారంచేయు. 2) to impose something by force, జరిపించు, బలవంతంగా అమలులోనికి తెచ్చు. 3) put in force, give effect to, చెల్లించు.

**en-force'ment,** ★★ **(ఇన్‌ఫోర్స్‌మెంట్)** *n.* 1) compulsion, బలాత్కారం, బలవంతం. 2) putting into execution, చెల్లించుట, నడపించుట, అమలులోనికి తెచ్చుట.

**en-for-cible,** **(ఇన్‌ఫోర్స్‌బుల్)** *a.* that which can be executed, వాడుకలోనికి తేబడదగిన.

**en-fran'chise,** **(ఇన్‌ఫ్రా'న్‌చైజ్)** *vt.* confer the franchise, to give somebody the right to note in an election, పురవాసి యొక్క హక్కులను అధికారములను ఇచ్చు.

> ***synonyms :*** empower, deputize.
> ***antonyms :*** disenfranchise, enslave.

**en-fran'chisement,** **(ఇన్‌ఫ్రా'న్‌చైజ్‌మెంట్)** *n.* the act of giving the right to vote in an election, పురవాసుల యొక్క హక్కులనిచ్చుట.

**en-gage',** ★★ **(ఇన్‌గేజ్)** *vt.* 1) bind by contract or promise, ఒడంబడికచేయు, ఒప్పందంచేయు, ఖరారు చేసికొను లేక మాట్లాడుకొను. 2) employ, పనిలోపెట్టు, పని కలుగజేయు, కొలువులో పెట్టుకొను. 3) occupy, ఆకర్షించు. ఆకర్షించు, attract; యుద్ధంచేయు. –*vi.* మాట ఇచ్చు, promise; పూనుకొను, తలపెట్టు, embark; యుద్ధం చేయు, begin to fight.

> ***synonyms :*** appoint, attract, employ.
> ***antonyms :*** disengage, dismiss.

**en-gaged',** ★★ **(ఇన్‌గేజ్డ్)** *a.* 1) promised, మాటలాడి నిశ్చయింపబడిన, ఖరారు చేయబడిన. 2) having agreed to be married, వివాహం నిమిత్తం ప్రదానం చేయబడిన. 3) occupied, busy, నిమగ్నమై ఉన్న. 4) having in the activity of fighting a military battle, యుద్ధంలో మునిగి ఉన్న.

**en-gage'ment,** ★★ **(ఇన్‌గేజ్‌మెంట్)** *n.* 1) promise, contract, ఒప్పుదల, ఒడంబడిక, ఖరారు. వివాహం నిమిత్తం ప్రదానం, holds; యుద్ధం, తాకుదల, fight, combat, battle; పని, occupation, business.

**en-ga'ging,** **(ఇన్‌గేజింగ్)** *p.a.* charming and pleasing in a way that attracts and holds the attention, pleasing, మనోహరమైన, మనస్సునాకర్షించునట్టి. E. countenance = మనోహరమగు రూపం.

**engen'der,** **(ఎన్‌జెండ(ర్))** *vt.* to arise or come into existence or cause something to do so, produce, create, breed, cause, కలుగజేయు, కలిగించు, పుట్టించు.

**en-gine,** ★★★ **(ఎన్జిన్)** *n.* a machine that converts energy into mechanical power or motion, యంత్రం, శక్తిని యాంత్రిక శక్తిగా లేక చలన శక్తిగా మార్చునట్టి సాధనం. Loco motive e. రైలు ఇంజను. steam e. = ఆవిరి యంత్రం. **e. driver** ఇంజను నడుపువాడు. something that supplies the driving force or energy to a movement, system or trend, చలనం, శక్తిజనకంగా పనిచేయునది.



a steam engine

**en-gi'neer',** ★★★ **(ఇన్జినీ(ర్))** *n.* one versed in the art of engineering, somebody who is trained in a branch of professional engineering, యంత్రకారుడు, యంత్రము నిర్మించువాడు, వాస్తు శాస్త్రజ్ఞుడు.

**en'gi-neer'ing,** ★★★ **(ఇన్జినీరింగ్)** *n.* the application of science in the design, planning, construction and maintenance of buildings, machines and other manufactured things, యంత్రములను నడుపు శాస్త్రం లేక విద్య, వాస్తు శాస్త్రం.

**en'ginery,** **(ఇన్జినెరీ)** *n.* a group of engines, యంత్రములు.

**en'gird, en-gir'dle,** **(ఇన్‌గ(ర్)డ్, ఎన్‌గ(ర్)డ్‌ల్)** *vt.* to surround or encircle something, చుట్టుకొను, పరివేష్టించు.

**engiscope,** **(ఎన్‌జిస్కోప్)** *n.* ప్రతిక్షేప సూక్ష్మ దర్శకం.

**englander,** **(ఇన్‌గ్లాండర్)** *n.* a person belonging to England, ఇంగ్లాండు దేశస్థుడు.

**eng'lish,** **(ఇంగ్లిష్)** *n.* ఆంగ్లేయభాష, ఆంగ్లేయ దేశస్తులు. –*a.* ఆంగ్లేయ దేశ సం., ఆంగ్లేయ భాషా సం., old E. = ప్రాచీన ఆంగ్ల భాష. middle E. = మధ్య కాలపు ఆంగ్లభాష. modern E. = అభినవ ఆంగ్లభాష. the King's or queen's E. = శుద్ధాంగ్ల భాష.

**eng'lishman,** **(ఇంగ్లిష్‌మన్)** *n.* a man who was born in England or is a British citizen living in England, ఆంగ్లేయ దేశస్థుడు.

**en-glue',** **(ఎన్‌గ్లూ)** *vt.* to attach with glue, బంకతో అంటించు.

**en-gorge',** **(ఎన్‌గార్జ్)** *vt.* &*vi.* 1) devour greedily, ఆతురతో మ్రింగు – తిను. 2) en–gorge'ment, *n.* swallowing with voracity, glutting, ఆతురతో మ్రింగుట.

**engraft,** **(ఇన్‌గ్రాఫ్ట్)** *vt.* 1) ingraft, to graft a bud or other plant part from one plant onto another part or onto another animal, మరియొక వృక్షమునకు అంటుకట్టు. 2) to attach something permanently to something else by a process resembling grafting, ఒకదానిని వేరొక దానికి కలుపు.

**en-grain,** **(ఎన్‌గ్రెయిన్)** = ingrain. *vt.* impress something on somebody's mind, ఒక వ్యక్తిపై ప్రభావము కలిగించు.

**en-grasp',** **(ఎన్‌గ్రాస్ప్)** *vi.* గట్టిగా పట్టుకొను.

**en'grave',** **(ఇన్‌గ్రేవ్)** *vt.* cut figures by carving, to carve or etch a hard surface with a design or lettering for decoration or printing, (మ్రాను మొ. వానిపైని చిత్తరువు) చెక్కు.

**ev'ery'thing,** ★★★**(ఎవ్రిథింగ్)** *n.* 1) the whole, సకలం, అంతం. 2) entirely, all the items, actions or facts in a given situation, ప్రతివస్తువు. 3) used to emphasize that somebody or something is the most important person or thing there is, ప్రాముఖ్యమైనవి అన్నీ.

**ev'ery'where',** ★★★**(ఎవ్రివేర్)** *adv.* in or to all conceivable places, అంతట, అన్నిచోట్ల.

**eves'drop',** **(ఈవెజ్‌డ్రాప్)** *vi.* to hear something of the conversation of other people by hiding himself without being noticed, పొంచి ఉండి విను.

**eves'drop'per,** **(ఈవెజ్‌డ్రాపర్)** *n.* some body that overhears the conversation of others hiding himself without being noticed, పొంచి ఉండి వినువాడు.

**e-vict',** **(ఇవిక్ట్)** *vt.* 1) to eject, somebody from a property, వెళ్ళగొట్టు. 2) to force somebody to leave a place, ఒక స్థలం నుండి పంపివేయు.

***synonyms :*** dislodge, expel.
***antonyms :*** put up, include.

**e-vic'tion,** **(ఇవిక్షన్)** *n.* ejectment, outsting, the act of sending somebody out by force from a place or property, బయటత్రోయుట.

**ev-idence,**★★★ **(ఎవిడెన్స్)** *n.* 1) something that gives a sign or a proof, సాక్ష్యం, నిదర్శనం, రుజువు. –*vt.* 2) evince, కనబరచు, తెలియజేయు. 3) prove, the objects information used to prove or suggest the guilt of somebody accused of a crime, రుజువు చేయు, సాక్ష్యమగు. circumstantial e. = అవస్థాఘటితమైన సాక్ష్యం. False e. = తప్పుడు సాక్ష్యం. king's e. = సర్కారువారి సాక్ష్యం.

**ev-ident,** ★★ **(ఎవిడెంట్)** *a.* clear, plain, manifest, easy or clear to see or understand, స్పష్టంగా కనబడుచున్న లేక తెలియుచున్న, స్పష్టమైన, ప్రత్యక్షమైన, విశదమైన.

**ev'i-den'tial,** **(ఎవిడెన్షియల్)** *a.* relating to, consisting of or based on evidence, రుజువు నిచ్చెడు, సాక్ష్యం సంబంధమైన.

**ev'idently,** ★★ **(ఎవిడెంట్లీ)** *adv.* 1) clearly; plainly, manifestly, used to indicate that something is understedly true, often because it is there to be seen, స్పష్టంగా, ప్రత్యక్షంగా, తేటగా. 2) used to indicate that something may be true based on available evidence, స్పష్టంగా వచ్చును.

**evil,** ★★ **(ఈవిల్)** *a.* 1) bad, చెడ్డ. 2) wicked, vicious, దుష్ట, పాపిష్ఠి, 3) injurious, హానికరమైన. 3) calamitous, దురదృష్టకరమైన, దుఃఖకరమైన. –*n.* 4) injury, harm, చెరుపు, అపకారం. 5) calamity, కష్టము, ఆపద. 6) the quality of being profoundly immoral or wrong, wickedness, పాపం, దుర్మార్గత. k.g's evil = గండమాల. e. gotten, e. spent = పాపకర్మోపార్జితమైన ధనం పాపములకే ఉపకరించును. to cast an e. eye = దృష్టి దూషితమగు చూపును ప్రయోగించుట, to speak e. of = చెడ్డగా మాట్లాడుట. of e. = repute = దుష్టప్రసిద్ధత.

**evil-doer,** **(ఈవిల్ డూయర్)** *n.* somebody who does evil things, పాపకర్ముడు.

**e'vil-eye',** (ఈవిల్ఐ) *n.* 1) a piercing look that conveys strong feelings of hatred, disapproved, jealousy or malice or that supposedly can cause harm, దృష్టిదోషం. 2) a supernatural or magical power that some people believe can bring harm or cause bad luck, దిష్టితగులు.

**e'vil-eyed',** (ఈవిల్అయిడ్) *a.* 1) one who is supposed to have a sight that conveys strong feelings of hatred disapproval jealousy or malice that can supportedly cause harm, అసూయగల. 2) one who is supposed to have a supernatural or magical power that some people believe can bring harm or cause bad luck, దిష్టితగులగల.

**e'vil'mind'ed,** (ఈవిల్మైండెడ్) *a.* have very cruel and bad intentions, దుష్టస్వభావం గల, దురాలోచన గల, దుష్టబుద్ధియైన.

**e'vil'speak-ing,** (ఈవిల్స్పీకింగ్) *n.* having the nature of abusing and blaming others even at small mistakes of others, దుర్భాష, నిందించుట, చాడి.

**e'vince',** (ఇవిన్స్) *vt.* 1) show, display, to show a feeling or a quality clearly, చూపించు, తెలియజేయు, అగపరచు. 2) to indicate something by action or implication, రహస్యం విప్పు.

**e'vince-ment,** (ఇవిన్స్మెంట్) *n.* 1) the action of showing a feeling or a quality clearly, కనబరచుట. 2) indicating something by action or implication, చర్యలతో సూచించు.

**ev'irate,** (ఎవిరేట్) *vt.* 1) to remove the testicles of a male animal a male animal or a man making reproduction impossible, (జంతువుల) విత్తులు కొట్టు –తీయు, పురుషుని మగటిమి నశింపజేయు. 2) to take away the strength, power, force or vigour of somebody or something, నిర్వీర్యముచేయు.

**e-voke,** (ఇవోక్) *vt.* 1) call out, పిలుచు. 2) to bring to mind a memory or feeling especially from the past, కలుగునట్లు చేయు, తట్టిలేపు, తెప్పించు. 3) to provoke a particular reaction or feeling, ఒక నిర్దేశిత భావమును రేపు. 4) to make beings appear who are normally invisible, మంత్రోచ్చాటనచే అదృశ్య శక్తులను కనబడునట్లు చేయు.

**ev'olution,** ★★ (ఇవల్యూషన్) *n.* 1) the natural or artificially induced process by which new and different organisms develop as a result of things in genetic material, వికసించుట, విస్తరించుట. 2) the emission of heat gas or vapour, the theoretical process by which all species develop from earlier forms of life, ఉష్ణమును వాయువును విడుదలచేయు. 3) unfolding, development, పరిణామం. 4) a military exercise carried out according to a plan, manoeuvre, సేనా విన్యాసం.

**ev'olu'tionist,** (ఇవల్యూషనిస్ట్) *n.* somebody who believes in the theory of biological evolution, పరిణామవాదం చేయువాడు.

**e'volve',** ★★(ఇవాల్వ్) *vt.* 1) to develop something gradually often into something more complex or advanced or undergo such development, వికసింపజేయు. 2) unfold, open, develop, విడదీయు. 3) derive, బయలుదీయు. –*vi.* 4) be developed, in evolutionary theory to develop from an earlier biological form or to develop characteristic the way, వికసించు, వీడు. 5) appear, బయలువెడలు. 6) to give off gas heat or vapour, వాయువును ఉష్ణమును వెలువరించు.

**e'vulsion** (ఇవల్షన్) *n* : pull out by force, బలవంతంగా పెరికివేయుట.

**ewe,** (యూ) *n.* the female of the sheep, especially when fully grown, ఆడగొఱ్ఱె.

**ew'er,** (యూఅ(ర్)) *n.* a large jug or pitcher with wide spout, చెంబు, కూజా.

**ex,** (ఎక్స్) *pref.* 1) former as ex-governor, మునుపటి, గతమైన, మాజీయైన. 2) outside, away, బయట, బయటగా, దూరంగా. 3) not without, లేక, లేకుండా.

**ex-ac'erbate,** (ఇగ్జా'సబెట్) *vt.* 1) to make an already bad or problematic situation worse, (రోగం మొ. వానిని) హెచ్చుచేయు. 2) irritate, exasperate, ఉద్రేకింపజేయు, కోపం తెప్పించు, కోపం పుట్టించు.

**ex-ac'erba'tion,** (ఇగ్జా'సబెయిషన్) *n.* disuse becoming exacerated or become worse, వ్యాధి యొక్క ముమ్మరం, ఉద్రేకం.

**ex-act,** ★★(ఎగ్జా'ట్) *a.* 1) correct, సరియైన. 2) accurate and correct in all important details, precise and not allowing for any variation, కచ్చితమైన. 3) strict, used to emphasize that what is being referred to is one precise, strict, rigorous and thorough, ఖండితమైన, ఖరారైన. –*vt.* 4) extort, to make somebody endure something unpleasant, to call for something as a matter of necessity or urgency, బలాత్కారంగా పుచ్చుకొను, నిర్బంధించి అడుగు.

*synonyms :* accurate, detailed, identical.
*antonyms :* inexact, approximate.

**ex-act'ing,** (ఇగ్జా'క్టింగ్) *p.a.* 1) demanding pitilessly, hard work and great effort, బలాత్కారంగా పుచ్చుకొనెడు. 2) requiring concentration and strict attention to detail, దృష్టిని కేంద్రీకరించ వలసిందిగా హెచ్చరించు.

**ex-action,** **(ఎగ్జా'క్షన్)** *n.* 1) extortion, బలాత్కారంగా పుచ్చుకొనుట, నిర్బంధించి తీయుట. 2) the act of forcing somebody to give something especially payment, కక్కసించి పుచ్చుకొనబడినది. 3) an unfair or excessive demand for something especially money, సమంజసంకాని కోరిక.

**ex-actitude,** **(ఇగ్జా'క్టిట్యూడ్)** *n.* exactness, the quality of state of being exact, precise or accurate, సరి, కచ్చితం, ఖండితం, ఖరారు.

**ex-act'ly,** **(ఎగ్జా'క్టిలీ)** *adv.* 1) accurately, used to emphsize, that a particular quality or quantity is stated precisely, సరిగా, కచ్చితంగా, ఎచ్చు తక్కువ లేకుండా, ఖరారుగా. 2) used to emphasize that what is stated is true in all details or to the fullest extent, పూర్తిగా. 3) used to indicate argument that what has been said is correct or true, సమ్మతిని సూచించును.

**ex-act'ness,** **(ఎగ్జా'క్ట్‌నెస్)** *n.* the quality of accuracy, సరి, కచ్చితం, హెచ్చుతగ్గులు లేమి, ఖండితం, ఖరారు.

**ex-ag'gerate,** **(ఎగ్జాజరేట్)** *vt.* 1) overstate, to state that something is better, worse, larger more common or more important than is true or usual, కొంచెం గొప్పగా చెప్పు, హెచ్చుచేసి చెప్పు. 2) to make something more noticeable or prominent than is usual or desirable, ఎక్కువగా గమనించునట్లు చేయు.

***synonyms :*** amplify, enlarge, overdo.
***antonyms :*** belittle, understate.

**ex-ag'ger-a'ted,** **(ఎగ్జా'జరేటిడ్)** *a.* the which is stated something more, better, worse, larger, than is true or usual, నిజస్థితికంటే హెచ్చుచేసి చెప్పబడిన, సరిగా నిజంకాని.

**ex-ag'ger-a'tion,** **(ఎగ్జా'జరేషన్)** *n.* 1) overstatement, the act or activity of exaggerating something, కొంచెమును గొప్పగా చెప్పుట, అతిశయోక్తి. 2) behaviour or a statement that exaggerates something, అతిశయోక్తిగా చెప్పిన విషయం.

**ex-ag'gerative,** **(ఎగ్జా'జరేటివ్)** *a.* hyperbolical, that which was praised higher than actually somebody or something is, అతిశయంగా చెప్పేదు, నిజస్థితికంటె హెచ్చుచేసి చెప్పేదు.

**ex-alt,** **(ఇగ్జాల్ట్)** *vt.* 1) to praise or worship somebody or something, పైకెత్తు, గొప్పచేయు, స్తుతించు. 2) raise high, elevate, to raise somebody or something in rank, position, or esteem, ఉన్నతస్థితిలో బెట్టు. 3) to increase the intensity or effect of something, తీవ్రతను పెంచు. 4) to stimulate a mental quality or faculty, ఉత్తేజమును కల్పించు, ప్రోత్సహించు. 5) to raise somebody or something physically, పైకిఎత్తిపట్టుకొను.

***synonyms :*** applaud, elevate, glorify.
***antonyms :*** debase, dethrone.

**ex'al'tation,** **(ఇగ్జాల్టేషన్)** *n.* 1) elevation, raising somebody or something in rank, position or esteem, the position obtained by getting exalted, ఉన్నతస్థితి, ఘనత, గొప్పతనం. 2) a feeling of intense or excessive happiness or exhilaration, అత్యంత సంతోషం కలిగించు భావన. 3) the act of raising or holding something up, పైకెత్తుట.

**ex-alt'ed,** **(ఇగ్జాల్టెడ్)** *a.* 1) position or esteem, ఉన్నతస్థితియందుపెట్టబడిన, ఉన్నతమైన. 2) grand or noble in character, elevated, high in rank, మహత్తైన భావనగల. 3) in very high spirits, ఉత్సాహవంతమైన భావనగల.

**ex-am'ina'tion,** ★★★ **(ఇగ్జా'మినేషన్)** *n.* 1) the process or looking at and considering something carefully with the aim of hearing, test, పరీక్ష. 2) investigation, inquiry, a medical inspection carried out on a patient, రోగ విచారణ, విమర్శ. 3) the study of samples from a patient in order to diagnose an illness, ప్రయోగశాలలో రోగ నిర్ధారణ కొరకు చేయు పరీక్ష. 4) an interrogation of a witness or party to a case in a court of law, న్యాయస్థానంలో వాదిని, సాక్ష్యమును విచారించుట.

**ex-am'ine,** ★★★ **(ఇగ్జా'మిన్)** *vt.* 1) test, పరీక్షించుట. 2) study to inspect or study somebody or something in detail to test the knowledge or ability of somebody setting written oral or practical examinations, విమర్శించు, పరిశీలించు. 3) investigate, inquire into, పరిశోధించు.

**ex-am'i-nee,** **(ఇగ్జా'మినీ)** *n.* somebody or something on whom examination has to be performed or conducted, పరీక్షితుడు, పరీక్షింపబడిన వాడు.

**ex-am'iner,** **(ఇగ్జామిన(ర్))** *n.* a person who performs or conducts an examination, పరీక్షకుడు.

**ex-am'ple,** ★★★ **(ఇగ్జాంపుల్)** *n.* 1) illustration, ఉదాహరణం, దృష్టాంతరం. 2) sample, మచ్చు, మాదిరి. 3) model, pattern, మార్గదర్శకం, మార్గదర్శి. follow an e. = ఒకరిని చూచి అటువలె నడచుకొను. make an e. of a man = ఒకరిని శిక్షించి ఇతరులు అట్లు చేయకుండ భయం పుట్టించు.

**ex-an'imae,** **(ఇగ్జా'నిమే)** *a.* 1) dead or lifeless, ప్రాణంపోయిన. 2) lifeless in appearance or spiritless, నిశ్చేతనమైన.

**ex-as'perate,** **(ఇగ్జా'స్పరేట్)** *vt.* 1) to make somebody very angry or frustrated often by repeatedly doing something annoying, కోపం

వచ్చునట్లు చేయు. 2) enrage, provoke anger, irritate, ఉద్రేకం పుట్టించు. 3) to make an unpleasant condition or feeling worse, పాడుచేయు.

**ex-as'per-a'tion, (ఎగ్జా'స్పరేషన్)** *n.* rage, fury, annoyance and frustration often caused by an irritation that cannot be over come or stopped, కోపం, ఆగ్రహం, ఉద్రేకం.

**ex-cavate, (ఎక్స్‌కవేట్)** *vt.* 1) to remove earth or soil by digging or scooping out, త్రవ్వు. 2) form a cavity or hole in, తొలుచు, సొరంగం చేయు. 3) to discover or uncover something valuable by effort, తెలుసుకొను, బహిరంగ పరచు.




**ex'ca-va-tion, (ఎక్స్‌కవేషన్)** *n.* 1) cavity, the act or process of digging, removing earth, hollowing something out or excavating an archeological site, త్రవ్వుట, గొయ్యి, తొఱ్ఱ. 2) a hole made by digging or hollowing something out, సొరంగం, బిలం.

**ex'ca-va'tor, (ఎక్స్‌కవేటర్)** *n.* 1) a person or animal that digs or hollows something out, త్రవ్వువాడు. 2) a large machine with a hinged metal bucket attached to a hydraulic arm used to move large quantities of earth or soil, త్రవ్వెడు యంత్రం.

**ex-ceed', ★★★(ఇక్సీడ్)** *vt.* 1) go beyond, surpass, to be greater than something in quantity degree or scope, మించు, మీరు, అతిక్రమించు. *–vi.* 2) go too far, to go beyond the limits of something in quantity degree or scope, హద్దుమించు, మితం మించు. 3) to be better than something or somebody, దాటిపోవు, అధిగమించు.

**ex-ceed-ing, (ఇక్సీడింగ్)** *a.* 1) very great, very large, మించిన, అతిశయమైన, అధికమైన, బహు.*–adv.* 2) to an unusally high degree, మిక్కిలి.

**exceedingly, (ఇక్సీడింగ్లీ)** *adv.* very greatly, very much, to an unusually high degree, అతిశయంగా, మిక్కిలి, మిగుల, అధికంగా, మహా.

**ex-cel', (ఇక్సెల్)** *vt.* 1) to do very well or do better than all others or than a given standard, surpass, మించు, మీరు, అతిశయించు. *–vi.* 2) to be out standing or have a particular talent in something, surpass others, మించియుండు, శ్రేష్ఠమైయుండు.

***synonyms :*** exceed, outshine, predominate.
***antonyms :*** lag, recede.

**ex-cellence, (ఎక్సలెన్స్)** *n.* 1) the quality or state of being out standing and superior, శ్రేష్ఠత, ఉత్తమత్వం. 2) superiority, great worth, a feature or respect in which somebody or something is superior and outstanding, ప్రశస్తత, మేలిమి.

**ex-cellency, (ఎక్సలెన్సీ)** *n.* 1) superiority, శ్రేష్ఠత. 2) a title and form of address for some higher officials, as, his e. the Governor, కొన్ని స్థానములయందుండు వారికి ఉండు గౌరవ వాచకం.

**ex-cellent, ★★★(ఎక్సలెంట్)** *a.* 1) of very high quality or standard, దివ్యమైన, శ్రేష్ఠమైన, దొడ్డ, మంచి, మేలైన. 2) superior, used to show whole hearted approval or agreement, ప్రశస్తమైన, పసందైన.

**ex-cellently, (ఎక్సలెంట్లీ)** *adv.* 1) eminently, శ్రేష్ఠంగా, మిక్కిలిబాగుగా, ప్రశస్తంగా. 2) in a very high quality or standard, ఎప్పుడును వృద్ధినొందుచున్న.

**ex-celsior, (ఎక్స్‌ల్‌సియర్)** *a.* packing material made from wood shavings, చిత్రికపొట్టుతో చేసిన బంగీలు (ప్యాకెట్లు కట్టటానికి వాడే పదార్థం).

**ex-centric'ity, (ఎక్స్‌ంట్రిసిటీ) = eccentricity,** unconventionality, especially of a whimsical sort; అతితనపు పనులు, an example or instance of unconventional whimsical behaviour, సాధారణ ప్రవర్తన లేకపోవుట, అసాధారణంగా ప్రవర్తించుట, అతితనం.

**except', ★★★ (ఎక్సెప్ట్)** *vt.* 1) to leave out or exclude somebody or something, exclude, విడుచు, వినాయించు. *–prep.* 2) excepting, but grammatical word indicating the only person or thing that does not apply to a statement just made or a fact that modifies the truth of that statement, తప్ప, కాక, వినా, విడిచి, వినాయించి. *–conj.* unless, అట్లుకాకున్న.

**ex-cept'ing, (ఎక్సెప్టింగ్)** *prep. & conj.* (properly a participle) except, but, used to indicate the only person or thing excluded from statement just made, విడిచి, వినాయించి, వినా.

**exception, ★★★(ఎక్సెప్షన్)** *n.* 1) the act or condition of being excluded, excepting, వినాయించుట. 2) somebody or something that is not included in or does not fit into a general rule, pattern or judgement, వినాయింపు, విడిచిపెట్టబడినది. ఆక్షేపణ, అపవాదం, a criticism usually a negative one, objection, disapprobation; అనుసరించునది, అన్వయించని నియమం, a clause in a legal document that limits the effects of a part or whole of it. take e. to = ఆక్షేపించు. with the e. of = మినహాగా.

**ex-cep'tionable, (ఎక్సెప్షనబుల్)** *a.* causing or liable to cause objection or offence, objectionable, open to exception, ఆక్షేపణీయమైన, కాని, కూడని.

**ex-cep'tional, ★★(ఎక్సెప్షనల్)** *a.* 1) not conforming a general rule or pattern, forming an exception, uncommon, ఒక సూత్రమును అనుసరించి యుండని, 2) having or showing intelligence or abilities well above average, అసాధారణమైన.

**excerpt', (ఎక్సార్ప్ట్)** *n.* 1) a section or passage taken from a longer work. e.g. a book, film or document, ఒక గ్రంథమునుండి ఎత్తుకొనిన భాగం. *vt.* 2) to select a section or passage from a longer work, పెద్దదాని నుండి ఒక భాగమును లేక సందర్భమును తీసుకొను.

**ex-cess', ★★(ఎక్సెస్)** *n.* 1) more than is usual, required or allowed, surplus, అధికం, ఎక్కువ, హెచ్చు. 2) superfluity, మితిమించుట, అతి. 3) intemperance, behaviour or activity that goes beyond what is socially or morally acceptable, దుష్ప్రవర్తన, దుర్మార్గం. *adj.* 4) that constitutes or is reqired as an additional payment, అధికముగా కావలసిన. *vt.* 5) to dismiss an employee as a part of a programme of redundancies, ఉద్యోగము నుంచి తొలగించు.

**excess'ive, ★★(ఎక్సెసివ్)** *a.* immoderate, intemperate, undue, అతి, అతిశయమైన, నిండ, బహు, అధికమైన.

**ex-cess'ively, (ఎక్సెసివ్లీ)** *adv.* extravagantly, అధికంగా, మిక్కిలి, మిగుల, మితం.

**ex-change', ★★★(ఎక్స్ఛేంజ్)** *vt.* 1) to give something and receive something different in return, మార్చు, ఒకటి యిచ్చి మరియొకటి పుచ్చుకొను. 2) barter, వస్తువు మార్పిడి. –*vi.* 3) to give something and receive another of the same or an equivalent in return, బదులుగాపోవు, మారు. –*n.* 4) the action or process or an instance of exchanging something for something else or for something the same, barter; వివాదం, a short conversation usually between two people or groups who are angry, మార్పు, మారకం, పాటా. 5) a building formerly or still used as a centre for the treading of commodities, securities or other assets, ఒక పట్టణంలోని వర్తకులు కలసి మాటలాడు చావడి. e. at par = సరికి సరి మారకం. e. above par = సరాసరికి మించిన మారకం. e. draft = మారకపు హుండి. bill of e. = మారకపు హుండి. rate of e. = the rate at which a unit of the currency of one country can be exchanged for a unit of the currency of another, మారకపు రేటు.

**ex-change'abil'ity, (ఎక్స్ఛేంజియబిలిటి)** *n.* interchangeability, మార్చదగి యుండుట.

**ex-change'able, (ఎక్స్ఛేంజియబుల్)** *a.* interchangeable, మార్చదగిన.

**exchanger, (ఎక్స్ఛేంజర్)** *n.* a person or an organisation that is engaged in the exchange of currencies and in such business matters, షరాబు, మారకపు వ్యాపారస్థుడు.

**ex-cheq'uer, (ఎక్స్చెకర్)** *n.* formerly in the UK and in some other countries the government department responsible for collecting taxes and managing public spending, treasury, బొక్కసం, ఖజానా, రాజకోశ గృహం. E. bills = సర్కారువారి నోట్లు.

**ex-cise', (ఎక్సైజ్)** *n.* taxation of or a tax imposed on goods for a domestic market only; తీరువ, సుంకం, దేశీయ పన్ను, licensing charge, a tax paid for a licence. అనుమతి సుంకం, *vt.* to impose an excise on somebody or something; దేశీయ పన్ను వసూలు చేయు, to edit or delete a part of something. e.g. a text; తొలగించు, తీసివేయు, to remove something by cutting especially insurgery, శస్త్రచికిత్సలో తొలగించు.

**ex-cise'man, (ఎక్సైజ్‌మన్)** *n.* formerly somebody hired by the government to collect excise duty and prevent smuggling, సుంకమును వసూలు చేయువాడు.

**exci-sion, (ఎక్సిషన్)** *n.* an act or process of removal of something by cutting, especially in surgery, కోత, శస్త్రం.

**ex-cit'a-bil'ity, (ఎక్సైటబిలిటీ)** *n.* proneness to be excited, the nature of a person to easily become nervous and liable to become quickly excited, సులభంగా కోపం వచ్చెడు గుణం.

**ex-cit-able, (ఎక్సైటబుల్)** *a.* 1) irritable, nervous and liable to become quickly excited, సులభంగా కోపం వచ్చెడు. 2) used to describe a nerve or tissue that is able to respond to a stimulus, ప్రేరణలకు స్పందించెడు గుణంగల.

**excitant, (ఎక్సైటెంట్)** *n.* –*a.* 1) stimulant, చురుకు పుట్టించెడు, 2) tending to excite or stimulate something, శరీరమునకు చురుకు పుట్టించెడి.

**ex-citation, (ఎక్సైటేషన్)** *n.* 1) the act or process of exciting something, ప్రేరణ, రేపుట. 2) the state of being excited, ప్రేరేపించుట. 3) the activity or altered condition produced in a cell, tissue or organ as a result of stimulation, ప్రేరేపణ చర్య. 4) production of a magnetic field in a generator or motor by passing electricity by the coil, అయస్కాంత ప్రేరణ ఉత్పత్తి.

**ex-cit'ative, ex-cit'atory, (ఎక్సైటేటివ్, ఎక్సైటేటరీ)** *a.* rousing, stimulating, ప్రేరేపించెడు, చురుకు పుట్టించెడు.

**ex-cite', ★ (ఎక్సైట్)** *vt.* 1) to cause somebody to feel enjoyment or pleasurable anticipation, rouse, stir up, irritate, provoke, ప్రేరేపించు, రేపు, పురికొలుపు. 2) to make a person or animal feel nervous apprehension or an unpleasant state of heightened emotion, తీవ్ర భావోద్వేగమునకు గురిచేయు. 3) to cause somebody to feel a particular emotion or reaction, తీవ్ర భావోద్వేగమునకు గురిచేయు. 4) to cause a memory thought or other response to form in the mind, ఉత్తేజితునిజేయు.

***synonyms :*** activate, arouse, evoke.
***antonyms :*** bore, pacify, quell.

**ex-cite'ment, ★★(ఎక్సైట్‌మెంట్)** *n.* 1) rousing, stiring up, ప్రేరేపణ, రేపుట. 2) the act or process of exciting something, irritated condition, ఉద్రేకం. 3) agitation, తత్తరపాటు. 4) something the engages people's attention to emotion in lively and compeling way, ఉద్రేకస్థితి.

**excit'er, (ఎక్సైటర్)** *n.* 1) one who stirs up, some body or something that causes excitement, ప్రేరేపించువాడు, పురికొలుపువాడు. 2) a small generator or transmitter that provides the necessary energy to run a larger device or amplifier, పెద్ద యంత్రమును ప్రేరేపణ కల్పించి పని చేయించే చిన్న యంత్రము.

**ex-cit'ing, ★★(ఎక్సైటింగ్)** *pa.* rousing, causing feelings of happiness and enthusiasm or nervousness and tension, ప్రేరేపకమైన, రేపెడు.

**ex-claim', ★★(ఎక్స్‌క్లెయిమ్)** *vt. & vi.* cryout, shout in surprise, & c, to speak out or cry out loudly and suddenly often though surprise, anger, or excitement, కేకవేయు, అరచు, బిగ్గరగా లేక గట్టిగా ఆశ్చర్యం మొ.వి తెలుపునట్లు అను.

**ex'cla-ma'tion, (ఎక్స్‌క్లమేషన్)** *n.* loud utterance, a word, phrase or sentence that is shouted out suddenly often through surprise, anger or excitement. exclaiming : the act of crying out suddenly, అరపు, లేక కూత, ఆశ్చర్యాదులను తెలుపునట్లు గట్టిగా పలుకుట.

**ex-clam'atory, (ఎక్స్‌క్లమేటరీ)** *a.* interjectional, using of the nature of, or relating to an exclamation or exclamations, కేక వేసెడు, మొరపెట్టి చెప్పెడు, ఆశ్చర్యార్థకమైన.

**ex-clude', ★★★ (ఎక్స్‌క్లూడ్)** *vt.* 1) to prevent somebody or something from entering or participating, చేరకుండచేయు, త్రోసివేయు. 2) to prevent somebody or something from being considered or accepted, keep or shut out, except, వినాయించు, విడిచిపెట్టు. [E. *ex*, out + *cloudo*, to shut.]; 3) to fail to include something or somebody, వదలివేయు. 4) to ban a child from attending school on disciplinary grounds, విద్యార్థిని పాఠశాల నుండి తొలగించు.

***synonyms :*** boycott, expel, leave out.
***antonyms :*** admit, allow, include.

**ex-cluding, ★ (ఎక్స్‌క్లూడింగ్)** *prep.* debarring, త్రోసి, విడిచి, వినాయించి, వినా.

**ex-clu'sion, ★(ఎక్స్‌క్లూజన్)** *n.* 1) the act of excluding somebody or something, చేర్చకపోవుట, త్రోపుడు. 2) the state of being included especially from mainstream society and its advantages, shutting out, excepting, rejection, బహిష్కారం, వెలి. 3) somebody or something that has been excluded, బహిష్కారం చెందిన వ్యక్తి.

**ex-clu'sive, ★★ (ఎక్స్‌క్లూజివ్)** *a.* 1) excluding, లోపల చేర్చుకొననట్టి, విడుచునట్టి, వినాయించెడు. 2) limited to a group of people especially one considered fashionable or wealthy, ప్రత్యేకించబడిన, ఉన్నత వర్గమునకు చెందిన. 3) sole, being the only one, ఒకే ఒక. 4) limited to one thing and excluding everything else, ఒక విషయమునకే పరిగణింపబడు.

**ex-clu'sively, ★★(ఎక్స్‌క్లూజివ్‌లీ)** *adv.* to the exclusion of other things or men, limiting only to certain persons or categories and not to all, కేవలం, మాత్రమే, ప్రత్యేకంగా.

**ex-cog'itate, (ఎక్స్‌కాజిటేట్)** *vi.* to consider or think about something carefully and thoroughly, విచారించు.

**ex'cogi-tation, (ఎక్స్‌కాజిటేషన్)** *n.* the act of thinking seriously about something and taking a decision carefully, విచారణ, కల్పన.

**ex'com-mu'nicate, (ఎక్స్‌కమ్యూనికేట్)** *vt.* 1) expel from a community, to exclude a person from participating in the social activities confined to a particular category like caste, religion etc., బహిష్కరించు, వెలివేయు. 2) to exclude a baptized Christian from taking part in communion because of doctrine or moral behaviour that is adjudged to offend against God or the Christian community, క్రైస్తవ సంఘము నుండి వెలివేయుట.

**ex'com-mu'nica'tion, (ఎక్స్‌కమ్యూనికేషన్)** *n.* expulsion from a community, the act of excluding a member or members of a religion, caste, or creed from the social and cultural activities pertaining to that religion, caste or creed, వెలి, బహిష్కారం.

**ex'com'mu'nicatory,** (ఎక్స్‌కమ్యూనికేటరీ) *a.* having authority to exclude from a religion, caste or creed, వెలివేసెడు.

**ex-co'riate,** (ఎక్స్‌కారియేట్) *vt.* 1) to tear the skin off a person or animal, చర్మమును దోగగొట్టు. 2) to destroy or remove an area of skin often through abrasion or chemical action, చర్మమును తొలగించు. 3) to criticize somebody or something very strongly, తీవ్రంగా విమర్శించు, మందలించు.

**ex-coria'tion,** (ఎక్స్‌కారియేషన్) *n.* the process of tearing the skin off a person or animal, చర్మం దోగిపోవుట.

**ex'crement,** (ఎక్స్‌క్రిమెంట్) *n.* faeces, ordure, dung, waste material particularly faeces discharged from the body, మలం, పురీషం మొ. ది.

**ex-cre-me'ntal, ex-crementi'tious,** (ఎక్స్‌క్రిమెంట్, ఎక్స్‌క్రిమెంటేషన్) *as.* pert to or consisting of excrement, మల సం., మలం కలిగియున్న.

**ex-cres'cence,** (ఎక్స్‌క్రిసెన్స్) *n.* 1) tumor, a growth that sticks out from the body of a human animal or plant especially an abnormal or diseased one, కణితి, కాయ, కిణం, గ్రంథి. 2) an ugly addition or extension to something. e.g. a building, వికారంగా ఉండే చేర్పు, కూడిక.

**ex-cres'cent,** (ఎక్స్‌క్రిసెంట్) *a.* 1) added or growing out unnecessarily, కణితివలె పెరిగెడు, కాయ గాచెడు. 2) relating to or like an out growth on an organism, అదనంగా పెరగటానికి సంబంధించిన. 3) used to describe a speech sound that occurs in a word to allow case of, సౌలభ్యంకోసం పదములకు చేర్చబడిన ధ్వని.

**excreta,** (ఎక్స్‌క్రీట) *pl. n.* any waste matter discharged from the body, *e.g.* faeces or urine (technical), శరీర విసర్జకం, శరీరం నుండి విసర్జించబడే వ్యర్థ పదార్థం ఏదైనా. ఉదా: మలం లేక మూత్రం.

**ex-crete',** (ఎక్స్‌క్రీట్) *vt.* 1) eject, to isolate and discharge waste matter generated during metabolism, e.g. through urinating or defecating, (శరీరం నుండి) విసర్జించు. 2) to eliminate waste matter from leaves and roots, జీవకణాల నుంచి మలినాలను తొలగించు.

**ex'cre'tion,** (ఎక్స్‌క్రీషన్) *n.* 1) juice exuded from a tree, స్రావం, వృక్షాదుల యొక్క రసం లేక బంక మొ. ది. 2) a fluid discharge from body, శరీరం నుండి విసర్జింపబడెడు, మల మూత్రాదులు. 3) discharging from the body, శరీరం నుండి విసర్జించుట.

**ex-cretory,** (ఎక్స్‌క్రీటరీ) *a.* relating to the organs that discharge waste materials from, మలములు వెలుపలకు విడచెడు.

**ex-cru'ciate,** (ఎక్స్‌క్రూసియేట్) *vt.* torture, to inflict severe metal and emotional distress on somebody, to inflict physical pain on somebody, అత్యంతంగా నొప్పించు, బాధించు.

**ex-cru'ciating,** (ఎక్స్‌క్రూసియేటింగ్) *a.* 1) racking, extremely painful, physically or emotionally, అత్యంతమైన నొప్పిని కలుగజేసెడు. 2) intolerably, embarassing, tedious or irritating, సహింపలేని, భరించలేని.

**ex-cr'uci-a'tion,** (ఎక్స్‌క్రూసియేషన్) *n.* torture, intolerably embarrassing and irritating pain, physical or mental agony which cannot be tolerated, అతి తీవ్రమైన నొప్పి.

**ex'cul-pate,** (ఎక్స్‌కల్పేట్) *vt.* exonerate, absolve, acquit, to free somebody from blame or accusation of guilt, నిరపరాధి అని నిరూపించు.

**ex'cul-pa'tion,** (ఎక్స్‌కల్పేషన్) *n.* exoneration, the act of providing and leaving somebody free from blame or accusation of guilt, నిర్దోషి అని నిరూపించుట.

**ex-cul'patory,** (ఎక్స్‌ల్పేటరీ) *a.* exonerative, tending to prove that somebody is free from guilt or blame, నిరపరాధిగా చేసెడు.

**ex–cur'rent,** (ఎక్స్‌కరెంట్) *n.* 1) something that flows, స్రవించెడు. 2) flowing, ప్రవహించెడు.

**ex-cur'sion,** (ఎక్స్‌కర్షన్) *n.* 1) a pleasure trip, a short trip to a place and back for pleasure or a purpose, విహారం, విలాసార్థం పోవు ప్రయాణం. 2) a group of people who are on an excursion, విహారయాత్రా దళం. 3) a temporary change of direction, తాత్కాలిక దిశమార్పు. 4) a military raid or attack, సైనికదళం వారి చిన్నదాడి. 5) the movement of a part or organ of the body, శరీరాంగ కదలిక.

**ex-cur'sive,** (ఎక్స్‌కర్సివ్) *a.* 1) wandering, roving, విహరించెడు. 2) erratic, rambling; tending to digress from the main topic often in a rambling and wordy manner, మార్గమును విడిచి ఏదో మాట్లాడుట.

**ex-cus'able,** (ఎక్స్‌క్యూజబుల్) *a.* pardonable, that which can be pardoned or excused, క్షమింపదగిన.

**ex-cuse',** ★★(ఎక్స్‌క్యూజ్) *vt.* 1) to make allowances for somebody or something ; pardon, forgive, క్షమించు, మన్నించు. 2) to release somebody from blame or crticism for a mistake or wrong doing, remit, ఇయ్యవలసిన దానిని విడిచిపెట్టు, మాపుచేయు. (with the *refl. pron.)* 3) to provide a reason or explanation for somebody's behaviour that makes it appear

more acceptable or less offensive, offer an apology (for), క్షమించమని అడిగికొను, కోరినది. *–n.* 4) a reason or explanation given in order to make something appear more acceptable or less offensive, pardon, మన్నింపు, క్షమాపణ. 5) justification, సమాధానం. 6) plea, ground, మిష, నెపము, సాకు. false e. = అసంబద్ధపు క్షమాపణ. lame e. = అసంబద్ధపు క్షమాపణ, కుంటిసాకు. frivolous e. = అర్థంలేని క్షమాపణ.

**ex'eat, (ఎక్సీట్)** *n.* 1) a short leave of absence from a boarding school or institution, పాఠశాలాదికములలో కొంచెం సేపు ఆవలకు పోయి వచ్చుటకు అనుజ్ఞ. 2) formal leave to move to a new diocese granted by a bishop to a priest, మత బోధకునికి ఇచ్చు అనుజ్ఞ.

**ex'ecreable, (ఎక్స్‌క్రియబుల్)** *a.* 1) deserving to be detested, deserving to be execrated, శపింపదగిన. 2) extremely bad or of very low quality, accursed, అతి దుష్టమైన, అతి దుర్మార్గమైన.

**ex'ecrate, (ఎక్సిక్రేట్)** *vt.* 1) curse; to feel loathing of somebody or something, శపించు, తిట్టు. 2) hate to declare somebody or something to be loathsome, గర్హించు, అసహ్యపడు.

**ex'e-cra'tion, (ఎక్సిక్రేషన్)** *n.* 1) cursing, శపించుట. 2) a curse, శాపం. 3) something that is cursed or detested, శపింపబడినది. 4) the act of execrating somebody or something or the state of being execrated, ద్వేషించుట, అసహ్యపడుట.

**ex'ecutant (ఎగ్జిక్యుటెంట్)** *n* : 1) a music performer, సంగీత కచేరి చేయు వ్యక్తి. 2) a person who carries out (an order, decree etc.) into effect, న్యాయస్థాన ఆదేశములను అమలులోపెట్టు వ్యక్తి.

**ex'ecute,** ★★ **(ఎక్సిక్యూట్)** *vt.* 1) to put an instruction or plan into effect, carry out, perform, జరిగించు, నెరవేర్చు, చేయు. 2) to complete or perform an action or movement especially one requiring skill, పత్రం మొ. వ్రాసి యిచ్చు, అమలు చేయు. 3) to produce or create something usually a work of art to a specific design, enforce, సృష్టించు, జరిపించు. 4) to put somebody to death as a part of a judicial or intrajudicial process, ఉరిదీయు.

**executed, (ఎక్సిక్యూటిడ్)** *a.* 1) of a person who was put to death as part of a judicial process, ఉరిదీయబడిన, జరిగించుట, చేయుట. 2) that which was carried out as terms laid out in a will, legal document or legal decision, చేయబడిన, అమలు జరుపబడిన.

**ex-e-cution,** ★★**(ఎగ్జిక్యూషన్)** *n.* 1) carrying out; performance, నెరవేర్చుట, జరిగించుట, చేయుట. 2) enforcement, అమలు జరిగించుట. ఉరితీయుట, అమలుగావించుట. to put into e. = అమలులోనికి తెచ్చుట. e. of order = ఆజ్ఞా పాలనం. about to be taken in e. = కార్యములను అమలులో పెట్టుటకు సిద్ధంగా నున్న. deed of e. = అమలు దస్తావేజు. place of e. = అమలు జరిగిన ప్రదేశం. to use out e. = డిక్రీ అమలు చేయుట.

**exe'cuter, (ఎగ్జిక్యూటర్)** *n.* one who puts in practice an instruction or plan into effect, రాజాజ్ఞను అమలుపరుచువాడు.

**exe-cutership, (ఎగ్జిక్యూటర్‌షిప్)** *n.* the act or practice of keeping the instruction of a king, రాజాజ్ఞను అమలుపరచు.

**ex'ecu'tioner, (ఎగ్జిక్యూటనర్)** *n.* 1) hangman, headsman, somebody who puts to death somebody who has been sentenced to capital punishment, ఉరితీయు తలవరి. 2) a hired assassin, కిరాయి హంతకుడు.

**exec'utive,** ★★**(ఇగ్జిక్యూటివ్)** *a.* 1) administrative, responsible for or relating to the making and implementing of general decisions in a company organisation or government, నెరవేర్చు అధికారంగల. 2) very expensive and is affordable by very few, చాలా ఖరీదైన. *–n.* 3) the administration of government, చట్టముల ప్రకారం పరిపాలన చేయు అధికారులు. 4) the section of a country's government responsible implementing legislative decisions, పాలనచేయు అధికార గణం. 5) senior manager in a company or organisation whose job is to make and implement major decisions, కార్యనిర్వహణాధికారి.

**e-xec-utor, (ఇగ్జిక్యూటర్)** *n.* somebody named in a will or appointed by a court to carry out the instructions contained in a will, one who executes, నెరవేర్చువాడు, చనిపోయినవాని మరణ శాసనం ప్రకారం జరిగించుటకు అధికారం గలవాడు.

**exe'cutress, (ఇగ్జిక్యూట్రస్)** *n.* 1) a woman who has the right or authority to get into force the order of a king or any governing body, రాజాజ్ఞను అమలుపరచు స్త్రీ. 2) somebody, a woman named in a will or appointed by a court to carry out the instruction contained in a will, విల్లులోని అంశములను జరిగించుటకు అధికారంగల స్త్రీ.

**exe-c'utrix, (ఇగ్జిక్యూట్రిక్స్)** *n.* executress, a woman who has the authority to enforce a certain order of the king or any governing body, రాజాజ్ఞను అమలుపరచు ఆడది.

**exe-ge'sis, (ఎక్సిజెసిస్)** *n.* exposition, the explanation or interpretation of texts especially from the Bible or an explanation or interpretation of a particualr text, భాష్యం, టీక, వివరణం.

**exegete,** **(ఎక్సిజెటి)** *n.* somebody who interprets texts especially religious writings, టీకా కర్త, వ్యాఖ్యానకారుడు.

**ex-em'plar,** **(ఎగ్జెంప్లర్)** *n.*1) model, pattern, type, a typical example or instance of something, మాదిరి, నమూనా, ఉదాహరణం. 2) an ideal example of something worthy of being copied or imitated, ఆదర్శమైనది, మూలమైనది. 3) a copy of a book or text especially one from which further copies have originated, మూలప్రతి, అసలు ప్రతి.

**exemplary,** **(ఎగ్జెంప్లరి)** *a.* 1) so good or admirable that others would do well to copy it, worthy of imitation, excellent, ఇతరులు చూచి నేర్చుకొనదగిన, మార్గదర్శకమైన, శ్రేష్ఠమైన, ఉత్తమమైన. 2) serving as a warning to others, ఇతరులకు గూడ బుద్ధివచ్చునట్లు చేయునట్టి. 3) serving as an illustration or example of something, నమూనాగా పనికి వచ్చునట్టి.

**ex-em'plifi-ca'tion,** **(ఎగ్జెంప్లిఫికేషన్)** *n.* 1) the process of giving examples to illustrate or explain something, ఉదాహరణ ఇచ్చుట. 2) a thing that acts as an example or illustration of something, ఉదాహరణ. 3) an official copy of a legal document, పత్రం యొక్క అధికారప్రతి.

**ex-em'plify,** **(ఇగ్జెంప్లిఫై)** *vt.* 1) to give an example or examples in order to make something clear or more convincing, illustrate, ఉదాహరణ ఇచ్చు. 2) be an example of something, ఉదాహరణముగా అగు. 3) to make an official copy of a legal document, ఒక చట్టపరమైన పత్రమునకు నకలు వ్రాయు.

**ex-empt',** **(ఇగ్జెంప్ట్)** *vt.* 1) free from or not subject to some obligation, such as a duty, tax that others have to do or pay, విధింపబడిన దానిని చేయనక్కరలేకుండ వినాయించు. e. from taxation = to allow or entitle somebody not to do something that is others are obliged to do, పన్ను నుండి మినహాయింపు చేయబడుట. –*a.* free from some obligation, వినాయింపబడిన.

**ex-emp'tion,** ★★**(ఇగ్జెంప్షన్)** *n.* 1) freedom from some obligation, వినాయించుట, మన్నింపు. 2) somebody who or something that is exempt from something especially an amount of money that is not subject to taxation, మినహాయింపుదారుడు.

**exen'terate,** **(ఎక్సెన్‌టరేట్)** *vt.* 1) to take out something which is burried, పాతిపెట్టినది. 2) to remove surgically all the organs and other contents of the body cavity to minimize the spread of cancer, కేన్సర్‌ను నిరోధించుటకు కొన్ని శరీర అవయవములను శస్త్రచికిత్సచే తొలగించు. 3) to tak up, పైకి తీయు. 4) to take out, బయలు పెట్టు.

**ex'equies,** **(ఎక్స్ఎక్వీస్)** *n. pl.* of *Exequy;* a funeral ceremony, ఉత్తరక్రియ. to perform e. = to perform funeral rites, ఉత్తరక్రియలు చేయుట.

**ex-equry,** **(ఎక్స్ఎక్వ్యూరీ)** *n.* funeral rite or cermony (usually in the *pl.*), the rites performed to a dead person, ఉత్తరక్రియ, అంత్యకర్మం.

**ex'er-cisable,** **(ఎక్సర్‌సైజబుల్)** *a.* that which may be exercised, అభ్యాసం చేయతగిన.

**ex'ercise,** ★★★**(ఎక్సర్‌సైజ్)** *n.* 1) practice of a skill or procedure; physical training, gymnastics, అభ్యాసం, సాధనం. 2) a piece of work intended to test somebody's knowledge or skill, task, lesson, పని, పాఠం. 3) using, ఉపయోగపరచుట, ప్రయోగం. 4) to take e. = use, employ, practice, కసరత్తు చేయుట. –*vt.* 5) train, discipline, drill, ఉపయోగపరచు, అమలులోనికి తెచ్చు. To e. powers = అధికారం చలామణి చేయుట.

**exercita'tion,** **(ఎక్సర్‌సైటేషన్)** *n.* గ్రంథరచన వక్తృత్వం మొ॥వి. అభ్యసించుట, వ్యవసాయం.

**exergue,** **(ఎక్సర్గ్)** *n.* the part of a coin or medal that carries details such as the date and place of minting, నాణెముల వెనుక ప్రక్క చెక్కిన అక్షరములు, నాణెపు సంవత్సర సంఖ్య.

**ex-ert',** ★**(ఇగ్జర్ట్)** *vt.* 1) to apply influence, pressure or authority in an attempt to have a powerful effect on a situation, use, employ, ఉపయోగపరచు, ప్రయోగించు, పనిలో పెట్టు. 2) e. one's self = attempt, try, endeavour, to make a strenuous physical or mental effort, ప్రయత్నం చేయు.

**ex-er'tion,** **(ఇగ్జర్షన్)** *n.* 1) strenuous physical exercise or effort, labour, endeavour, ప్రయత్నం, పాటు. 2) an action that involves strenous physical activity and effort, పరిశ్రమ. 3) the application of pressure or influence, బలవంతం, అధిక ఒత్తిడి.

**ex-er'tive,** **(ఇగ్జర్టివ్)** *a.* using exertion, having pressure or influence, పరిశ్రమ చేసెడు, పాటుపడెడు.

**ex'eunt,** **(ఎక్సిఅన్ట్)** *vt. & pl.* 1) they go out or retire from the scene or stage, (నాటక పరిభాష) నిష్క్రమించుచున్నారు. e. omnes = అందరు నిష్క్ర మింతురు. exit, *sing.* పోవును, నిష్క్రమించును.

**'exfiltrate** **(ఎక్స్‌ఫిల్‌ట్రేట్)** *vt* : withdraw secretly, నిశ్శబ్దంగా ఉపసంహరించు.

**exfo'liate,** **(ఎక్స్‌ఫోలియేట్)** *vt.* 1) to remove or shad a thin outer layer from something. exfolio-a'tion, పొరలూడు, పొరలు లేచు. 2) to come off the outer surface of something in their flakes, scales or layers, *n.* ఎముక మొ॥ వానిపై పొరలు ఊడి పోవుట, పొరలూడుట, త్వగ్విదళనం.

**ex'ha-la'tion,** **(ఎక్స్‌హాలేషన్)** *n.* 1) a scent, a vapour or fumes given off by something, ఆవిరి మొ. 2) a breath exhaled from the lungs, ఆవిరి విడుచుట, ఊపిరి బయటకు విడుచుట. 3) the act of breathing out, నిశ్వాసం.

**ex-hale',** **(ఎక్స్‌హెయిల్)** *vt.* 1) to breatheout or breath something out, (ఊపిరి మొ.) బయట విడుచు, శ్వాస విడుచు. 2) emit to give off something such as a smell or a vapour or be given off, ఆవిరి మొ. విడుచు.

**ex-haust',** ★ **(ఇగ్జాస్ట్)** *vi.* 1) to use up all that is available of something, spend the whole of, consume, వ్యయంచేయు, తరుగగొట్టు, కాజేయు. 2) empty, అంతయు బయటికి తీసివేయు, ఉత్తదిగా చేయు, ఖాళీచేయు. 3) examine thoroughly, పరిపూర్తిగా శోధించు, 4) to make somebody feel very tired or weak, tire fatigue, అలసిపోవునట్లుచేయు. 5) to try out or consider every one of a number of possibilities, అన్ని రకములుగా ప్రయత్నము చేయు. 6) to draw off or use up all the reasources contained within something.

***synonyms :*** consume, deplete, empty.
***antonyms :*** fill, refresh.

**ex-haust'ing,** **(ఇగ్జాస్టింగ్)** *a.* 1) making somebody feel very tired or weak, అలసటను కలుగజేసెడు. 2) fatiguing, ఆయాసకరమైన.

**ex-haus'tion,** **(ఇగ్జాషన్)** *n.* 1) spending the whole, అంతయు వ్యయము చేయుట లేక కాజేయుట. 2) being completely spent out, అయిపోవుట. 3) the process of using up the entire stock or contents of something, emptiness, ఉత్తది అగుట. 4) fatigue, a state of extreme physical or mental tiredness or collapse, అలుపు.

**ex-haust'ive,** **(ఇగ్జాస్టివ్)** *a.* 1) exhausting, ఏమియు లేకుండ జేసెడు. 2) involving or dealing with everything relevant to the matter in hand, ఒక అంశమునైనను వదలిపెట్టని.

**ex-hib'it,** ★★ **(ఇగ్జిబిట్)** *vt.* 1) show, చూపు. 2) something to others to look at or admire, display, కనపరచు. *–n.* కనపరచిన వస్తువు. to e. a complaint = to display something especially a work of art in a public place, అభియోగమును ప్రదర్శనం చేయుట. to e. a prize = బహుమానమును ప్రదర్శించుట. to e. in detail = అంశముల వారీగా ప్రదర్శించుట. to e. in account = లెక్క బుక్కులలో ఎక్కించుట.

**'చూపించు' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| 1. *exhibit* | : | to show something in a public palce for people to enjoy or to give them information, వస్తువులను ప్రదర్శించారని ఈ పదాన్ని వాడతారు. ఒకరు తన సామర్థ్యం లేదా భావాలను తెలియపరచారని చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు. |
| 2. *display* | : | to put something in a place where people can see it early , అందరు చూడటానికి వస్తువులను ప్రదర్శించారని చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు. ఒకరు తన సామర్థ్యం లేదా భావాలను తెలియజేయడానికి కూడా ఈ పదాన్ని ఉపయోగిస్తారు. |
| 3. *show* | : | to let someone see some thig, చూపించు. ఈ పదాన్ని ఒకరు తమ భావాలను తెలియజేయడానికి కూడా వాడతారు. |
| 4. *illustrate* | : | to use pictures or diagrams and make something clear, ఉదాహరణలతో, తగిన పటాలతో వివరించు. మనం చెప్పే విషయాన్ని బొమ్మలతో వివరించేటప్పుడు ఈ పదాన్ని వాడతారు. |
| 5. *expose* | : | to show something that is usually hidden, వెల్లడించడం; తన శరీరావయవాలను అనవసరంగా చూపించారని చెప్పడానికి కూడా ఈ పదాన్ని వాడతారు. |
| 6. *demonstrate* | : | to show and explain how something work, 'ఒక పనిని ఎలా చేయాలో చూపించు' అని అర్థం. |
| 7. *present* | : | to show or describe something in a particular way, ప్రదర్శించడం. ఉపన్యాసం ఇచ్చారని లేదా ఒక నాటకాన్ని ప్రదర్శించారని చెప్పడానికి కూడా ఈ పదాన్ని వాడతారు. |
| 8. *flaunt* | : | to show something you are proud of, ఆకర్షించడం కోసం ఒకరు తన వస్తువుల్ని గర్వంగా ప్రదర్శించారని అర్థం. |
| 9. *show off* | : | to show people something that you are proud of, ఒకరు తన వస్తువుల్ని గర్వంతో ప్రదర్శించారని అర్థం. |

**ex-hi-bi-tion,** ★★★(ఇగ్జిబిషన్) *n.* 1) display, showing, కనుపఱుచుట, చూపుట. 2) public display usually for a limited period of collection of works of art or objects of special importance, నానావిధ వస్తు ప్రదర్శనం. 3) to make an e. of one's self = to behave embarrassingly in public and attract attention of oneself, తనను తాను ప్రదర్శించుకొనుట.

**ex-hil'arant,** (ఇగ్జిహిలరంట్) *a.* enlivening, ఉల్లాసమును కలుగజేసెడు.

**ex-hil'arate,** (ఇగ్జిహిలరేట్) *vt.* gladden, cheer, to make somebody feel happy, excited and more than usually vigorous and alive, ఉల్లాసమును కలుగజేసెడు.

**synonyms :** delight, enliven, thrill.
**antonyms :** bore, discourage.

**ex-hila-ra'ting,** (ఇగ్జిహిలరేటింగ్) *a.* cheering, ఆనందకరమైన, ఉల్లాసకరమైన.

**ex-hil'a-ra'tion,** (ఇగ్జిహిలరేషన్) *n.* cheerfulness, gladness, a feeling of happiness and excitement contained with renewed vigour and a heightened sense of being alive, ఉల్లాసం, ఉత్సాహం.

**ex-hort',** (ఇగ్జార్ట్) *vt.* 1) encourage, to urge somebody strongly and earnestly to do something, ప్రోత్సహించు, ప్రేరణచేయు. 2) to give somebody urgent or earnest advice, చక్కని ప్రోత్సాహకర సలహా ఇచ్చు.

**ex'hor-ta'tion,** (ఎగ్జార్టేషన్) *n.* 1) something said or written in order to urge somebody strongly to do something, బోధనం, ప్రోత్సాహం. 2) advice, encouragement, the giving of earnest advice or encouragement, బుద్ధిచెప్పుట.

**ex-hor'tative, ex-hor'tatory,** (ఇగ్జారేటివ్,ఎగ్జార్టేటరీ) *a.* inciting, encouraging, intended to urge or inspire somebody to do something, బోధించునట్టి, బుద్ధిచెప్పునట్టి, ప్రోత్సాహ పరచెడు.

**ex-huma'tion,** (ఎక్స్‌హుమేషన్) *n.* 1) disinterment, digging up of a corpse or some other thing from a grave or ground, పాతినదానిని తిరిగి పైకి తీయుట. 2) to revealing reestablishing or referring again to something long forgotten or neglected, పాత పద్ధతిని పునరుద్ధరించుట.

**ex-hume,** (ఎక్స్‌హ్యూమ్) *vt.* 1) disinter, to dig up something burried already, పాతినదానిని త్రవ్వి తీయు. 2) to dig up a corpse from a grave, శవమును త్రవ్వి పైకితీయు. 3) to reveal reestablish or refer again to something long forgotten or neglected, పాత విధానాలను, పద్ధతులను తిరిగి ప్రవేశపెట్టు.

**ex'igence, ex-igency,** (ఎక్సిజన్స్, ఎక్సిజెన్సీ) *n.* necessity, urgency, a difficult situation requiring urgent action, అక్కర, అవసరం, ఆవశ్యకం, ఆగత్యం.

**ex-ile,** ★(ఎక్సైల్) *n.* 1) official expultion from a home country or area, banishment, దేశం నుండి వెళ్ళగొట్టబడుట, దేశభ్రష్టత. 2) expulsion, వెళ్ళగొట్టుట. 3) a person banished from his country, to live in another country, దేశంనుండి వెళ్ళగొట్టబడినవాడు. *–vt.* 4) banish, to order somebody to leave and stay away from his or her own country or home as a punishment, దేశంనుండి వెళ్ళగొట్టు. దేశ బహిష్కారం చేయు.

**ex-i'lement,** (ఇగ్జైల్‌మెంట్) *n.* the act of ordering somebody to leave and stay away from his or her own country or home as a punishment, దేశంనుండి వెళ్ళగొట్టబడియుండుట, దేశభ్రష్టత.

**ex-ist',** ★★★(ఇగ్జిస్ట్) *vi.* 1) be; to be especially to be a real, actual, or current thing not merely something imagined or written about, ఉండు. 2) to be alive or continue to live, బ్రతుకు, జీవించు. 3) happen, to be present or found in a particular place or situation, అగు, జరుగు. 4) to manage to survive or stay alive, survive, live, జీవంతో ఉండు.

**ex-ist'ence,** ★★★(ఇగ్జిస్టన్స్) *n.* 1) being, reality, to state of being real, actual or current rather than imagined, invented or absolute, ఉండుట, స్థితి. 2) life, lifetime, జీవిత కాలం. 3) a way of living especially a life of severe hardship, ఉనికి, జీవన విధానం. 4) all living things, అన్ని జీవులు. 5) something that lives or exists, ఒకే బ్రతికి ఉన్న జీవి.

**ex-isten't,** (ఇగ్జిస్టంట్) *a.* 1) real or actual not imagined or invented, present, ఉన్న, వర్తమానపు. 2) currently existing or in operation, జీవించి ఉండెడు. *n.* 3) a real or living thing, యథార్థమైనట్టిది.

**ex-ist'ibility,** (ఇగ్జిస్టిబిలిటి) *n.* existing, being, presence, reality, ఉండుట, ఉనికి, స్థితి.

**existing,** ★★★ (ఇగ్జిస్టింగ్) *a.* present, currently present in operation or available, ఉన్న, వర్తమానపు, ప్రస్తుతపు, ఇప్పటి.

**ex'-it,** ★ (ఎక్సిట్) *n.* 1) departure, an act of leaving a room or building, వెళ్ళిపోవుట. 2) a door or other means of leaving a room or building, వదలిపోవుటకు వీలు కల్పించు మార్గం. 3) de- parture from life, మరణం. 4) an actor's departure from the stage, నటులు రంగస్థలమును వదలుట. 5) an act of terminating a comptuer operation, కంప్యూటర్‌ను పనిచేయించుట ఆపుట.

***synonyms :*** doorway, leave taking, withdrawal
***antonyms :*** entrance.

**exit permit, exit visa (ఎగ్జిట్ పర్మిట్, ఎగ్జింట్ వీసా)** *n* : authorisation to leave a country, దేశమును వదిలి బైటకు వెళ్ళుటకు ఇచ్చే అనుమతి పత్రం.

**ex'odus, (ఎక్సొడస్)** *n.* a departure or going out or away from a place that involves large numbers of people, అనేక ప్రజలు విడిచి వెళ్ళిపోవుట.

**ex-of-fi'cial, (ఎక్సఅఫిషియల్)** *a.* authority or power conferred by virtue of a position, ఉద్యోగం వలన కలిగిన.

**ex'-of-fi'cio, (ఎక్సఅఫిషియో)** *adv.* as a result of the official position somebody holds, ఉద్యోగమును బట్టి లేక చొప్పున.

**ex-og'amy, (ఎక్సొగమి)** *n.* 1) marrying outside their people's own tribe, colour or social group, ex-og'amous, వేరుతెగ వారిలో వివాహం చేసికొనుట, అన్యజాతి వివాహం. *a.* 2) marrying outside their people's own tribe, colour and social group, వేరు తెగవారిలో వివాహం చేసికొనెడు.

**ex-on'erate, (ఇగ్జొనరేట్)** *vt.* 1) acquit, absolve, to declare officially that somebody is not to blame or is not guilty of a crime, నిర్దోషి అని నిరూపించు. 2) to relieve somebody from an obligation or responsibility, బాధ్యత లేక బంధకం నుంచి తప్పించు.

**ex'on'er-a'tion, (ఇగ్జొనరేషన్)** *n.* freeing from a charge, declaring officially that somebody is not to be blamed or is not guilty of a crime, నిర్దోషి అని నిరూపించుట.

**exophthal'mia, exophthal'-mus, (ఇగ్జాఫ్థాల్మియా, ఇగ్జాఫ్థాల్మస్)** *ns.* protrusion of the eye ball, కంటిగ్రుడ్డుపైకి ఉబుకుట.

**ex'orable, (ఇగ్జొరబుల్)** *a.* 1) prepared to know the difficulties of others when narrated, మొరవినెడు. 2) compassionate, kind hearted, దయాళువైన.

**exoration, (ఇగ్జొరేషన్)** *n.* 1) knowing the difficulties of others, మొరవినుట. 2) kind heartedness, pity, compassion, దయాళుత్వం.

**ex-or'bitance, ex-or'bitancy, (ఇగ్జార్బిటెన్స్, ఇగ్జార్బిటెన్సీ)** *n.* 1) far greater or higher than is reasonable, అమితం. 2) going beyond what is reasonable proper or manageable, చాలా హెచ్చు.

**ex-or'bitant, (ఇగ్జారిటెంట్)** *a.*1) for greater or higher than is reasonable, అమితమైన. 2) excessive, అధికమైన. 3) unjust, అన్యాయమైన.

**ex-or'bitantly, (ఇగ్జార్బిటెంట్లీ)** *adv.* in a far greater or higher way or quantity, అమితంగా.

**ex-orcise, (ఎగ్జార్సైజ్)** *vt.* 1) to use prayers and religious rituals with the intention of ridding a person or place of the presence or influence of evil spirits, cast out, (దయ్యమును) తోలు లేక వదలగొట్టు. 2) deliver from an evil spirit, to use prayers and religious rituals with the intention of driving away an evil spirit believed to have been possessing a person or place, దయ్యం నుండి విడుదల లేక విమోచనం చేయు. 3) to clear the mind of a painful or oppressive feeling or memory, దయ్యం పట్టినదనే భ్రాంతిని లేక బాధించే భావనలను తొలగించు.

**ex'orcism,(ఎగ్జార్సిజమ్)** *n.* the act or process of ridding an evil spirit believed to have been possessing of a person or place, దయ్యమును వదలగొట్టుట.

**ex'orcist, (ఎగ్జార్సిస్ట్)** *n.* somebody who is believed to have been possessing the powers of ridding evil spirits by prayers or religious rituals, దయ్యమును వదలగొట్టు మంత్రవాది.

**ex-or'dium, (ఎక్సార్డియం)** *n.* 1) introduction, ఉపోద్ఘాతం. 2) an opening section especially of a lecture or a piece of scholarly writing, ప్రస్తావం, గ్రంథారంభం.

**exo-ter'ic, exo-ter'ical, (ఎక్సొటెరిక్, ఎక్సొటెరికల్)** *a.* capable of being understood by most people, not just an informed or select minority, బాహాటమైన, సామాన్యమైన, అందరికీ ప్రజా బాహుళ్యానికి తెలిసిన.

**ex-ot'ic, (ఇగ్జోటిక్)** *a.* 1) from or relating to distant, especially tropical places, అన్య దేశీయమైన. 2) something unsual and strikingly different, ప్రత్యేకంగా అకర్షించునవి. *–n.* 3) somebody or something that is exotic especially a plant or animal, అన్యదేశీయమగు వ్యక్తులు చెట్లు మొదలగునవి.

**face,**★★★ **(ఫేస్)** *n.* 1) the front of the human head, countenance, ముఖము. 2) look, a person being looked at, a facial expression or look, ముఖవైఖరి. 3) exterior, పైతట్టు, మీది ప్రక్క. 4) front, ఎదుటిభాగము, ముందటివైపు. 5) presence, సమక్షము. f. to f. = ముఖమునకు ముఖ మెదురగునట్లు, ముఖాముఖిగా. in f. a lion, but in heart a deer = పైకి సింహంలా కఠినంగా కనబడినా, మనసు లేడిలా సున్నితంగా ఉండడం. to make wry f. = ముఖము ముడుచుట. in the f. of = ముఖము ముందర. to set one's f.against = విముఖత్వము చూపుట. to set a bold f. upon = ధీరత్వముతో ఎదుర్కొను. to make f. at = ముఖముతో సంజ్ఞలు చేయుట. f. to f. the truth comes out = ముఖాముఖిని నిజము వెలువడును. to

look in the f. = ముఖమును తీవ్రముగ పరికించుట. To fly in the f. of = ఆజ్ఞలను తిరస్కరించుట. *–vt.* 6) oppose, to meet or confront or confront somebody or something directly and bravely, ఎదిరించు. 7) stand wih the face toward, *–vi.* ఎదురుగానుండు. 8) turn the face, ముఖము త్రిప్పు. 9) to have the prospect of experiencing something unpleasant, చెడును శంకించు. 10) to line or trim the edge of something with a contrasting material, వరుసలో ఉంచి అలంకరించు. 11) to accept the reality of a difficult or unpleasant situation, విషయములను అంగీకరించు.



face

**face'-card,** **(ఫేస్‌కార్డ్)** *n.* the king, queen or jack in a set of playing cards, court card, రాజుబొమ్మ కార్డు (చీట్లపేకలో).

**face'-cloth,** **(ఫేస్‌క్లాత్)** *n.* a small piece of rough cloth used to wash the face or hands, చేతులు తుడుచుకొను వస్త్రము, చేతిగుడ్డ.

**face-value,** **(ఫేస్ వా'ల్యూ)** *n.* 1) the value that is stated on something especially a note, coin or stamp, ముద్రవేసిన వెల. 2) what something seems to mean or be worth which may be better than its true worth or meaning, ముఖవిలువ.

**fac'et,** **(ఫాసెట్)** *n.* 1) any of the faces of a cut gem stone, వజ్రము మొ. వానియొక్క పట్టె లేక చిన్న పలకగా ఉన్న ముఖము. 2) any one of the several parts or possible aspects of something, ఒక వస్తువు యొక్క అనేక ముఖాలలో ఒకటి.

**fa'ce'tious,** **(ఫేసిషస్)** *a.* 1) intended to be humorous but often silly or inappropriate, jocular, humorous, funny, సరసమైన, హాస్యకరమైన. 2) not to be taken seriously, గంభీరంగా తీసుకొన అవసరము లేని.

**face'tiously,** **(ఫేసిషస్‌లీ)** *adv.* jocularly; humorously, in a humorous or funny way, సరసముగా, హాస్యముగా.

**face'tious'ness,** **(ఫేసిషస్‌నెస్)** *n.* humour, సరసత.

**fa'cial,** **(ఫేషియల్)** *a.* pert. to the face, on somebody's face or connected with somebody's face, ముఖ సంబంధమైన.

**fac'ile,** **(ఫ్యాసైల్)** *a.* 1) too simple, lacking careful thought or understanding, easy, సులభమైన. 2) produced without effort or speaking so fluently and easily as to seem insincere or superficial, ready, quick, నేర్పులేని, దక్షతలేని. 3) easy to do requiring little effort, తేలికగా చేయతగు. 4) working or acting smoothly and easily, తేలికగా, శ్రమలేకుండా పనిచేయు.

***synonyms :*** dextrous, plausible, smooth

***antonyms :*** clumsy, profound, rough

**fa'cilitate,★** **(ఫెసిలిటేట్)** *vt.* to make something easy or less difficult to do, సులభముచేయు, సులువుచేయు, కష్టము లేకుండజేయు.

**fa-cil'ita'tion,** **(ఫెసిలిటేషన్)** *n.* the process of making something easy or easier, సులభముచేయుట, సులువు చేయుట.

**fa-cil'ity,** **★★★** **(ఫెసిలిటీ)** *n.* 1) an ability to do something easily, సులువు. 2) ease in doing something or in being done, easiness, సులభత, చులకన. 3) skill, నేర్పు, కౌశలము. 4) something designed or created to provide a service or fulfill need, సౌకర్యము.

**fa'cing,** **(ఫేసింగ్)** *a.* 1) pointed in the opposite direction of one to one, opposite to, అభిముఖముగా ఉన్న, ఎదురుగాఉన్న, ఎదుటి. 2) a lining that finishes the edge of something especially a piece of fabric sewn and turned in on a garment to finish the edges neatly, వస్త్రమును అంచు చివర మడిచి కుట్టుట, కుచ్చు కుట్టుట. 3) a layer of material that covers the outer surface of a wall applied for decoration or protection, గోడ అంచు.

**fac'sim'ile,** **(ఫా'క్సిమిలి)** *n.* an exact likeness or reproduction of some thing e.g., a document, a coin or somebody's handwriting, ప్రతి, తుల్యముగా ఉండునది, తద్వత్తుగా నుండునది.

**fact,** **★★★** **(ఫా'క్ట్)** *n.* 1) some thing that can be shown to be true to exist or to have happened, reality, truth, వాస్తవము, నిజస్థితి, యథార్థము. 2) event, occurrence, జరిగిన సంగతి, కార్యము. Matter of f. = నిజస్థితి, the truth or actual existence of something, In f. = నిజముగా, The matter of the f. = నిజముగా. a piece of information such as a statement of the truth; ఈ విషయము యొక్క యథార్థము, సమాచారము, the circumstances of an event, motion, occurrence or state of affairs rather than interpretation of its significance; సాక్ష్యాధారమైనది, something that is based on evidence.

***synonyms*** : actuality, event, happening

***antonyms :*** conjecture, idea, unreality

**fac'tion,★★★ (ఫా'క్షన్)** *n.* 1) party, కక్షి, కుట్రచేయువారు, కట్టు. 2) conflict or dissension, or discord within a group, కలత. 3) a group that is a minority within a larger group and has specific interests or beliefs that are not always in harmony with the larger group, ఒక పెద్ద వర్గములోని అసమ్మతి పరులైన కొందరు.

**fac'tionary, (ఫా'క్షనరీ)** *n.* a person who is having specific interests or beliefs that are not always in harmony with the larger group, కుట్రలో చేరినవాడు.

**fac'tionist, (ఫా'క్షనిస్ట్)** *n.* some one belonging to a faction, కుట్రలో చేరినవాడు.

**fac'tious, (ఫా'క్షస్)** *a.* 1) dissentious, turbulent, liable to cause taking part in or typical of conflit with in a group, కుట్రచేయుచున్న. 2) contrived and insincere, rather than genuine, చిత్తశుద్ధిలేని. 3) artificial not real or natural, కృత్రిమమైన. 4) artificial, sham, unnatural, అస్వాభావికమైన, కల్పితమైన, బూటకపు.

**fac'tiousness, (ఫా'క్షస్‌నెస్)** *n.* the quality of somebody taking part in or typical or conflict within a group, కుట్ర, కలత.

**fac-ti'tious, (ఫా'క్టిషస్)** *a.* 1) artificial, sham, unnatural, affected. Fac'titive, *a.* అస్వాభావికమైన, కల్పితమైన, కృత్రిమమైన. causative, కారకము, సాధకము.

**fac'tor, (ఫా'క్ట(ర్))** *n.* 1) a person or organisation that buys and sells goods for commission, agent, గుమాస్తా. 2) one of the two or more numbers or quantities that can be multiplied together to give a specified number or quantity, భాజకము, లబ్ధమూలము. Prime f. = ముఖ్యభాజకము. Judicial f. = ఆస్తి చక్కబెట్టుటకు కోర్టువారిచే నియమింపబడిన నిబంధన.

**fac'torage, (ఫా'క్టరేజ్)** *n.* 1) the fees or commission charged by a factor or agent, గుమాస్తా ఫీజు లేక కమీషను. 2) the business of working as a factor, కమీషను గుమాస్తా యొక్కపని,

**fac'torial, (ఫా'క్టోరియల్)** *n.* the number resulting from multiplying a whole number by every whole number between itself and one, భాజక సం.

**factorize, (ఫా'క్టొరైజ్)** *vt.* to divide a number into its factors, to find out or calculate the factors of a given integer or equation, భాజకముచేయు.

**fac'tory, ★★★ (ఫా'క్టరీ)** *n.* 1) a place or building or group of buildings where any goods are manufactured in large quantities using machines, సామానులు చేయు ఇల్లు, కార్ఖానా. 2) in the past, a place where business was carried out abroad by commercial agents, ఏజెంట్లు విదేశములలో వ్యాపారమును చేయు ప్రదేశము.

**fac'totum, (ఫా'క్టోటమ్)** *n.* a servant or worker who has to do many different kinds of jobs for some one, సమస్తమైన పనులను చేయుటకు నియమింప బడినవాడు.

**fac'ulty, (ఫా'కల్టి)** *n.* 1) a special mental power or ability that somebody has like reason or memory, talent, gift, ప్రత్యేక శక్తి, మనశ్శక్తి, బుద్ధి. The f.of speech = వాక్‌శక్తి. The f. = గొప్పబుద్ధి. 2) a mental ability such as the ability to see, hear or think clearly, సహజశక్తి. 3) a department or group of departments dealing with a particular subject in a university or college, విశ్వవిద్యాలయంలో ఒక విభాగం. 4) the entire teaching staff of a university, college or school including any administrators holding academic rank, ఒక విభాగానికి నియమితులైన ఉపాధ్యాయుల బృందం.

**fad, (ఫా'డ్)** *n.* 1) something that is important only to a particular person, భ్రమ, భ్రాంతి. 2) something that is very popular but only for a short time, freak, whim, కొద్ది కాలం పాటు నిలిచే ఫ్యాషన్.

**fad'dish, (ఫా'డిష్)** *a.* faddy, వెఱ్ఱిభ్రమలుగల, tending to have strongly held but brief enthusiasm.

**fade, ★★ (ఫేడ్)** *vi.* 1) to lose or make something loose brightness, colour or loudness suddenly or gradually become dull or dim or tired, వాడిపోవు, వర్ణము చెడు, మూయు. 2) whither. –*vt.* క్షయించు. 3) deprive of freshness or vigour, వాడునట్లుచేయు. 4) to lose strength, freshness and vigour, అలసిపోవు. 5) to become less effective temporarily on, ప్రభావము పోగొట్టుకొను. 6) an instance of something gradually becoming quieter, less bright or less distinct, క్రమముగా తగ్గుట. 7) a gradual disappearance of an image in a film or television show, ప్రతిబింబము క్రమముగా కనుమరుగగు.

**fad'ed, (ఫేడిడ్)** *a.* grown dim, వాడిపోయిన, మాసిన, కాంతిపోయిన.

**fad'ing, (ఫేడింగ్)** *a.* losing colour or brightness, వాడిపోయెడు.

**faeces, (ఫీసీజ్) = Feces,** మానవ మలము. the body's solid waste material composed of undigested food, bacteria, water and bile pigments and discharged from the bowel through the anus. *n, pl.* పురీషము, మలము, మడ్డి.

**faery,** **(ఫీరీ)** *n.* the world of the fairies, యక్షిణీలోకము, యక్షిణి. *a.* ఐంద్రజాలికము, కాల్పనికము.

**fag,** **(ఫా'గ్)** *n.* 1) errand boy in some British schools who has to do jobs for an older student, drudge;సేవకుడు, నిరంతరము కష్టించి పనిచేయువాడు. cigarette, సిగరెట్టు. 2) a homosexual person. *v.* స్వలింగ సంపర్కుడు. 3) a junior or student who has to do jobs for an older student at a British Public school, తనకంటె పై తరగతి విద్యార్థికి సేవలు చేయు చిన్న విద్యార్థి.

**fag-end',** **(ఫా'గ్ఎన్డ్)** *n.*1) the remaining part of a piece of cloth, most of which has been used, బద్దె, బట్టకొనలనుండు పూర్తిగా నేయని దారములు. 2) the last part of something after the best of it has been used, ఒక వస్తువుయొక్క చివరి పనికిరాని భాగము.

**fag'got, Fag'ot,** **(ఫా'గట్)** *n.* 1) a bundle of sticks or twigs for burning on a fire, పుల్లలకట్ట, కట్టెపుల్లల దిండు లేక మూట. 2) a ball made of meat mixed with bread which is cooked, మాంసము, పిండి కలిపిచేసిన ముద్ద. 3) a homosexual, స్వలింగ సంపర్కుడు. 4) an impolite word for someone or somebody do not like, especially a woman, నచ్చని వారిని అనే అమర్యాద పూర్వకమైన మాట.

**fah'renheit,** **(ఫారన్‌హీట్)** *n.* a scale of the temperature in which water freezes at 32° and boils at 212°, నీరుగడ్డకట్టు కొలత 32 డిగ్రీలుగను, నీరు ఆవిరియగు కొలత 212 డిగ్రీలుగను గుర్తు పెట్టబడి తయారుచేసిన ఉష్ణమాపక కొలత.

**fail,★★★** **(ఫెయిల్)** *vi.* 1) to be unsuccessful in trying to do something, తప్పిపోవు, ఓడిపోవు. 2) to be incapable of doing something or choose not to do something; fall short, భంగపడు, చాలకపోవు. 3) to collapse financially becoming insolvent or bankrupt. –*vt.* (వర్తకుడు) నష్టపడిపోయి దివాలాయగు. 4) to let somebody down by not doing what is expected or needed, disappoint, చాలకపోవు. 5) to judge a student not good enough to pass an examination or a course, పరీక్షలలో తప్పు. 6) to lose strength, loudness or brightness. *n.* బలహీనమగు, నీరసించు. 7) an instance of falling short of the standard required to pass an examination or course, వైఫల్యము, పరీక్షలలో తప్పుట. Without f. = తప్పకుండ. To f. him = భంగముచేయు.

***synonyms :*** decline, miscarry, neglect

***antonyms :*** gain, prosper, succeed

**failing,** **(ఫెయిలింగ్)** *n.* defect, a fault or weakness, లోపము, న్యూనత, దోషము, నేరము, తప్పిపోవుట, దివాలాయగుట. F. male issue = పుత్రసంతానము కలుగకుండుట. unfailing source = అక్షయమగు ఉత్పత్తిస్థానము. without failing; if some thing does not happen. జరగకపోతే

**fail'ure,** **★★★ (ఫెయిల్యూర్)** *n.* 1) a lack of success in something or an unsuccessful attempt at doing something; failing, తప్పుట. 2) something that falls short of what is required or expected; defect, భంగము, 3) a financial collapse to usually trading bankruptcy, దివాలా. 4) somebody who or something that is unsuccessful, వైఫ్యలము. 5) a break down or decline in the performance of something or an occasion when something stops working or stops working adequately, వైఫల్యముచెందుట. 6) inadequate growth, development or production of something, అభివృద్ధిలేకపోవుట.

**fain,** **(ఫెయిన్)** *a.* 1) with gladness or eagerness. –*adv.* సంతోషముగల, ఇష్టముగల. 2) gladly; (used with *would*) సంతోషముతో, ఇష్టముతో. 3) in preference, ముఖ్యముగా, ప్రధానముగా. 4) forced by an obligation or circumstances, బలవంతముగా.

**faint,** **★★ (ఫెయింట్)** *vi.* 1) to suddenly become unconscious for a short time; swoon, మూర్ఛిల్లు, మూర్ఛపోవు. 2) grow feeble. –*a.* బల హీనమగు. 3) inclined to swoon, సొమ్మసిల్లిన, మూర్ఛిల్లనున్న. 4) week, నిస్త్రాణముగా ఉన్న. 5) dim, మకమక లాడెదు, అస్పష్టమైన. 6) low. *n.* మెల్లని. 7) an act of becoming unconscious. *adj.* మూర్ఛ, సొమ్మ సిల్లుట. 8) difficult to see, hear, smell etc., చాలా నెమ్మదిగా వినిపించు, కొద్దిగా కనిపించు, వాసన వచ్చు. feeling weak, బలహీనముగా.

***synonyms :*** delicate, feeble, vague.

***antonyms :*** clear, strong.

**faint'hear'ted,** **(ఫెయింట్ హా(ర్)టిడ్)** *a.* lacking courage, boldness or enthusiasm, పిరికియైన.

**faint'ing,** **(ఫెయింటింగ్)** *n.* losing consciousness briefly, మూర్ఛ.

**faint'ly,** **(ఫెయింట్‌లీ)** *adv.* in a weak and dull manner, బలహీనముగా, మందముగా.

**faint'ness,** **(ఫెయింట్‌నెస్)** *n.* the state or act of becoming unconscious or weak or feeble, మూర్ఛపోయిన స్థితి, బలహీన స్థితి, నిస్త్రాణ.

**fair,** **★★★ (ఫెయిర్)** *a.* 1) beautiful, సుందరమైన, అందమైన, చక్కని. 2) not dark, తెల్లని. 3) not stormy, cloudless, మబ్బులేని. 4) reasonable or unbiased, impartial, నిష్పక్షపాతమైన, న్యాయమైన. just. F. play= నిష్పక్షపాతము, న్యాయము, 5) done prop-

erly, బాగుగాచేసిన. 6) light coloured or with light coloured hair or skin, తెలికరంగులుగల. 7) reasonably large in size or quantity , సరి సమానమైన లేక అవసరమైనంత ఎక్కువ. 8) no more than acceptable or average, సరిపోవు. 9) seemingly true or good but actually false or insincere, కృత్రిమంగా కనిపించెడి. The f. sex = స్త్రీ జాతి, స్త్రీలు. F. copy = శుద్ధ (తాజా) ప్రతి. F. field and no favour = పక్షపాత రహితమగు గుణగ్రహణకత. By f. means or foul = మంచివిగాని చెడుగును గాని. F. fall you = మంగళమగుగాక! F. words butter no pars. nips = కేవలము మాటలతో కడుపు నిండదు. F. weather friends = సుసమయము నందు మిత్రులు. F. faces need no paint = అందమైన ముఖములకు రంగులవసరంలేదు, పద్మినీ స్త్రీలకలంకార మనవసరము. F. without and foul within = పైన మెరుగు, లోపల చెడుగు. F. dealing = నికరమైన వ్యవహారము. Day after the f. = అంతా ముగిసిన తరువాత. –*adv.* 10) in accordance with the rules or what is expected.–*n*, న్యాయముగా. 11) a periodical market, సంత. 12) a festival and sale of fancy articles, వేడుకలతో గూడిన సంత, వివిధ వస్తు ప్రదర్శనము.

***synonyms :*** beautiful, decent, satisfactory

***antonyms :*** cloudy, poor, unfair.

**fair'ly, (ఫెయిర్లీ)** *adv.* 1) to a reasonable or moderate degree, చక్కగా. 2) well, బాగుగా. 3) beautifully, సొగసుగా. 4) justly, న్యాయముగా. 5) honestly, in a just and honest, proper or legitimate way, నిష్పక్షపాతముగా. 6) in a complete, full or utter way, పూర్తిగా, సంపూర్ణముగా.

**fair'ness, (ఫెయిర్‌నెస్)** *n.* 1) beauty or the condition of being pleasing to look at, చక్కదనము. 2) the condition of being just or impartial, న్యాయముగా, పక్షపాతము లేకుండా.

**fair'spoken, (ఫెయిర్ స్పోకెన్)** *a.* speaking in a pleasant and polite way, నాగరికముగా మాట్లాడునట్టి, చక్కగా లేక సరసముగా పలుకబడిన.

**fair'y, ⋆ (ఫెయిరీ)** *n.* 1) an imaginary super natural being usually resembling a small person with magic powers;–*a.* మోహిని, యక్షుడు, కిన్నరుడు, గంధర్వుడు. 2) relating to, belonging to or typical of fairies, యక్షుల సంబంధమైన. F. land = గంధర్వదేశము. F. tale = గంధర్వకథ, F. king = గంధర్వరాజు. F. queen = గంధర్వుల రాణి.

**fait accompli (ఫేట్ అక్కాంప్లి )** *n.* an accomplished fact against which arguing is useless, వాదనలవల్ల ప్రయోజంలేని వాస్తవిక రూపం పొందిన అంశము.

**faith, ⋆⋆⋆ (ఫెయిత్)** *n.* 1) belief, trust, confidence, belief in, devotion to, or trust in somebody or something without logical proof, విశ్వాసము,నమ్మిక. 2) fidelity, మాట తప్పని, సత్యము. 3) belief and devotion to God, allegiance, భక్తి విదువమి. 4) a system of religious belief or the group of people who adhere to it, creed, మతము, మతానుయాయులు. To break f. = విశ్వాసము పోవుట. In good f. = మంచి నమ్మకముతో. To keep f. with = నమ్మకముంచుట. Defender of the f. = ధర్మ రక్షకుడు. Protector of the f. ధర్మరక్షకుడు. In bad f. = అపనమ్మకముతో.

***Synonyms :*** allegiance, conviction, loyalty

***antonyms :*** mistrust, treachery, faith lessness.

**faith'ful, ⋆ (ఫెయిత్‌ఫుల్)** *a.* 1) consistently trust worthy and loyal especially to a person, a promise or duty, having faith or belief, నమ్మకముగల, విశ్వాసముగల. 2) most promiscuous, not having sexual relations with somebody other than a spouse or partner, loyal; స్వామి భక్తిగల. 3) trustworthy, ప్రామాణికమైన, నమ్మదగిన, నిజమైన. 4) exact, సరియైన, హెచ్చుతగ్గు లేకుండ చెప్పబడిన. F. wife = పతిపరాయణ అగు స్త్రీ. F. memory = మంచి జ్ఞాపకశక్తి. F. narrative = సత్యమైన కథనము.

**faith'fully, ⋆ (ఫెయిత్‌ఫులీ)** *adv.* 1) accurately, విశ్వాసముగా, నమ్మకముగా, సరిగా. 2) in a loyal, true, or accurate way, వ్యత్యాసము లేకుండ.

**faith'fulness, (ఫెయిత్‌ఫుల్‌నెస్)** *n.* accurateness, the nature of remaining loyal to a person, belief, political party or some other thing, విశ్వాసము, నమ్మకము, భక్తి, సత్యము, నమ్మదగియుండు.

**faith'less, (ఫెయిత్‌లెస్)** *a.* 1) somebody who cannot be trusted, not believing, విశ్వాసములేని, నమ్మకములేని. 2) untrustworthy, not to be trusted or relied, వంచనయైన ద్రోహియైన. 3) treacherous, dishonest or disloyal to somebody or something, సత్యములేని, నీతిలేని. 4) not believing a religious faith, మత నియమములపై నమ్మకము ఉంచని.

**faithlessly, (ఫెయిత్‌లెస్లీ)** *adv.* perfidiously, in an untrustworthy nature, dishonestly, విశ్వాసములేకుండ.

**faith'lessness, (ఫెయిత్‌లెస్‌నెస్)** *n.* treacherousness, the nature or quality of somebody behaving in an untrust worthy manner, విశ్వాసరాహిత్యము.

**fake, (ఫేక్)** *vt.* మడుచు, చుట్టచుట్టు. *n.* త్రాటిచుట్ట. *vt.* దోచుకొను, వంచించు. *n.* వంచన, నకిలీ, ప్రతారణము, మిథ్యాకృతి.

**fa'kir, (ఫకీర్)** *n.* a religious Muslim who lives by begging, a mendicant Muslim, సన్యాసి, ఫకీరు.

**falchion, (ఫాల్చియాన్)** *n.* a short broad - bladed slightly curved sword, వెడల్పయిన కొద్ది వంపుగల ఖడ్గము లేక పెద్ద కత్తి. a sword, ఖడ్గము.

**fal'con, (ఫాల్కన్)** *n.* 1) a bird of prey related to the hawk that is fast and powerful and often catches birds as they fly, బైరియను పక్షి, డేగజాతిలో చేరిన పక్షి. 2) a hawk that is trained to hunt small birds and animals, వేట కొరకు శిక్షణ ఇచ్చిన డేగ. F. eyed = తీక్ష్ణ దృష్టిగల.

**fal'coner, (ఫాల్కనర్)** *n.* 1) one who hunts with hawks, డేగతో వేటాడువాడు. 2) somebody who breeds falcons or trains or uses them to hunt small birds, డేగలను పెంచుతూ, శిక్షణనిస్తూ చిన్న పక్షులను వేటాడువాడు.

**fal'conry, (ఫాల్కనరీ)** *n.* the breeding, training and use of falcons or other hawks to hunt small prey and return from flight at a falcon's direction, డేగతో వేటాడుట.

**fal'deral, (ఫాల్డెరాల్)** *n.* క్షుద్రమండనము, పాటలు పాడునపుడు పాడే అర్థము లేని పల్లవి. *(also Folderal).*

**fall,★★★ (ఫాల్)** *vi.* 1) drop,to come down freely from a higher to a lower position, పడు, రాలు. 2) sink, కూలు. 3) to drop or be dropped or lowered, decrease, దిగిపోవు, తగ్గు. 4) decline, క్షీణించిపోవు. 5) happen, సంభవించు. F. in with = ఏకీభవించు, సమ్మతించు, ఎదుర్కొను, సంధించు. F. out = జగడమాడు. F. off = తగ్గిపోవు, విడిచిపెట్టిపోవు. F. short చాలకపోవు. To f. foul of = పోరాడుట. To f. in love with = ఏకీభవించుట. To f. in with = మోహితు డగుట. To f. out = కోపగించి ఎదుర్కొనుట. – *n.* 6) falling, పడుట. 7) dropping, పాటు. 8) decrease, తగ్గుట. 9) decline, క్షీణదశ, నాశము, భంగము. 10) a brook, సెలయేఱు.

**fal'lacious, (ఫలాషస్)** *a.* containing or involving a mistaken idea or belief, illogical, sophistical, delusive, సరియైన కారణముకాని, మిథ్యా హేతువైన.

**fal'laciously, (ఫలాషస్‌లీ)** *adv.* 1) sophistically, సరియైన కారణము లేకుండ. 2) illogically, మిథ్యా హేతువుగా. 3) delusively, భ్రాంతి జనకముగా.

**fallacy, (ఫ్యాలసీ)** *n.* 1) mistaken belief or idea believed to be truth but is erroneous, మిథ్యాహేతువు. 2) unsound reasoning illogical argument, హేత్వాభాసము. 3) an argument or reasoning in which the conclusion does not follow the premises, ఆధార రహిత వాదము. 4) the condition of being misleading or deceptive, మోసగించుట, తప్పుదారి పట్టించుట.

***synonyms :*** deceipt, error, untruth

***antonyms :*** fairness, truth

**fall. back, (ఫాల్‌బ్యాక్)** *n.* reserve, మూలనిధి

**fallen, (ఫాలెన్)** *a.* 1) killed in a battle, చచ్చిన. 2) fallen on the ground after dropping down, dropped, పడిన. 3) decreased, తగ్గిన. 4) ruined. –*p.p.* of fall, పతితుడైన, పాపియైన, హీనదశకు వచ్చిన, క్షీణించిపోయిన.

**fall guy, (ఫాల్‌గై)** *n.* an easy victim, త్వరగా చేజిక్కే వ్యక్తి, బాధితుడు.

**fal'lible, (ఫ్యాలిబుల్)** *a.* 1) liable to make mistakes or errors, పొరపాటు పడదగిన, భ్రమించెడు. 2) liable to be wrong or misleading, యదార్థముగాని, తప్పుకాదగు.

**fal'ling, (ఫాలింగ్)** *a.* 1) dropping on the ground.– *n.* పడెడు, పడుచున్న. *2)* the act of falling on the ground or decreasing, పడిపోవుట, తగ్గుట. 3) coming down, క్షీణము.

**fal'ling-sickness, (ఫాలింగ్ సిక్‌నెస్)** *n.* epilepsy, a medical disorder involving episodes of abnormal electrical discharge in the brain and characterized by periodic sudden loss or impalement of consciousness often accompanied by convulsions, మూర్ఛ, వాయువు.

**fall-out, (ఫాల్-ఔట్)** *n.* 1) quarrel, తగాదా, 2) after effect, పరిణామ ఫలితము.

**fal'low, (ఫ్యాలో)** *a.*1) untilled, బీడుగానున్న. 2) left unseeded after ploughing for a period of time, వ్యవసాయము లేక యున్న. 3) pale, yellow or red, పాలిపోయిన, పచ్చని లేక ఎఱ్ఱని రంగుగల. 4) currently inactive but with possibility of activity or use in the future. *n.* ప్రస్తుతం చురుకుదనంలేని. 5) land that has been left fallow, బీడుభూమి.

**fal'low-deer, (ఫ్యాలో డీర్)** *n.* a deer that lives in Europe and Asia, the male of which has broad flattened antlers, ఒకజాతి సీమ దుప్పి.

**false, ★★ (ఫాల్స్)** *a.* 1) not confirming to facts or truth, untrue, అబద్ధమైన, అసత్యమైన, తప్పైన. 2) done with or having the intention of deceiving somebody, treacherous, unfaithful, ద్రోహియైన. 3) insincere, కపటమైన. 4) intentionally made or adopted to deceive somebody, చేయబడిన, బూటకమైన. 5) artificial, వట్టి కృత్రిమమైన. 6) unfounded, నిరాధారమైన.

***synonyms :*** artificial, fake, unreal

***antonyms :*** honest, reliable, true

**false'faced, (ఫాల్స్ ఫేస్‌ట్)** *a.* deceitful, దొంగముఖముగల, కపటియైన.

**false-hearted,** (ఫాల్స్ హా(ర్)టిడ్) *a.* somebody who is treacherous and unfaithful, కపటహృదయముగల, ద్రోహియైన.

**false'hood,** (ఫాల్స్‌హుడ్) *n.* 1) telling of lies and untruths, అబద్ధము. 2) a lying or erroneous statement, untruth, lie, అసత్యము. 3) something that is untrue, కపటము. 4) treachery, ద్రోహము.

**false'ly,** (ఫాల్స్‌లీ) *adv.* 1) in an erroneous untruthful manner, అసత్యముగా, అబద్ధముగా. way, మోసముగా.

**false'ness,** (ఫాల్స్‌నెస్) *n.* 1) untruth, అబద్ధము. 2) lies, అసత్యత. 3) deceitfulness, ద్రోహము.

**fal'sifi-ca'tion,** (ఫాల్సిఫికేషన్) *n.* 1) disproof, to prove that something is not correct, అబద్ధమని నిరూపించుట. 2) altering something in order to deceive somebody, మోసము చేయుటకు దిద్దివేయుట. 3) misrepresenting the facts in order to mislead, తప్పుగా ప్రచారము చేయుట.

**fal'sify,** (ఫాల్సిఫై) *vt.* 1) to alter something in order to deceive somebody, నిజము కాదని అగపరచు. 2) to prove that something is incorrect, అబద్ధము చేయు. 3) to misrepresent the facts in order to mislead, disprove, తప్పుగా తెలియజేయు.

**fa'lsity,** (ఫాల్సిటీ) *n.* 1) the fact or condition of being untrue, అబద్ధము,అసత్యత. 2) falsehood, మాయ. 3) something that is incorrect or untrue, అసత్యము, యదార్థముకానిది.

**fal'ter,** (ఫాల్టర్) *vi.* 1) to become unsure and hesitant, మాటయందు తడబడు. 2) hesitate in speech, తొట్రుపడు. 3) to lose strength power or vitality, strumble, to move unsteadily, నడకయందు తొట్రుపడు. 4) totter, సంకోచించు. 5) hesitate, వెనుకదీయు.

**fal'terin'g,** (ఫాల్టరింగ్) *a.* 1) trembling in speech, వణకుచున్న. 2) hesitating and stumbling. – *n.* సంకోచించెడు, సంశయించెడు. 3) the act of hesitating and receding back, సంకోచించుట, సంశయించుట.

**fal'teringly,** (ఫాల్టరింగ్‌లీ) *adv.* 1) in a trembling manner, సంకోచముతో, వణకుచు. 2) in a hesitating and flaring manner, తొట్రుపాటుతో.

**fame,** ★★ (ఫేమ్) *n.* 1) the condition of being very well known, కీర్తి, యశస్సు, ఖ్యాతి. 2) renown, somebody's reputation, name, పేరు, ప్రతిష్ఠ.

**fa-mil'iar,** ★★★ (ఫమిలియర్) *a.* 1) with a thorough knowledge and good understanding of something, బాగుగా తెలిసిన లేక ఎఱిగిన. 2) intimate, స్నేహముగల, చనవుగల. 3) in or characteristic of a close personal relationship with somebody, పరిచయముగల. 4) common, సాధారణమైన. F. dialogues = గృహ సంభాషణములు. To be f. with = కలిసిమెలసి ఉండుట. To grow f. = మైత్రిచేయుట.

***synonyms :*** amicable, cordial, friendly

***antonyms :*** formal, reserved, unfamiliar.

**fa-mil'iar'ity,** (ఫమిలియార్టీ) *n.* 1) the quality of being familiar, చనవు. 2) closeness and friendliness in a personal relationship, చేరిక. 3) intimacy, స్నేహము. 4) close acquaintance, పరిచయము. 5) thorough knowledge and understanding of something, అలవాటు, బాగుగాతెలియుట. F. breeds contempt = ఇద్దరి మధ్య మైత్రి యేర్పడినపుడు ఒకరి లోటుపాట్లు ఒకరికి తెలిసి ఉభయులు గౌరవముతగ్గి సంచరింతురు.

**fa-mil-iarize,** (ఫమిలియరైజ్) *vt.* 1) accustom, అలవాటు పఱచు. 2) make familiar, to acquire or provide somebody with information or experience necessary for understanding or doing something, వాడుకచేయించు.

**fa-mil'iarly,** (ఫమిలియర్లీ) *adv.* intimately, in a well known and easily recognised manner, చనవుగా, వాడుకగా, సాధారణముగా.

**fam'ily,** ★★★ (ఫ్యామిలి) *n.* 1) a group of people who are closely related by birth, marriage or adoption, a group of people living together and functioning as a single household usually consisting of parents and their children, a household, కుటుంబము. 2) tribe, తెగ. 3) all the people who are descended from a common ancestor, descent, వంశము,. F. circle = కుటుంబ పరివారము. In the f. way = గర్భవతియై. F. man = గృహస్థుడు.



family

**fam'ine,** ★ **(ఫ్యామిన్)** *n.* 1) dearth, కఱవు, కాటకము. 2) a severe shortage of food resulting in wide spread hunger, scarcity of food, క్షామము. 3) a severe shortage of something, ఏ వస్తువైనా అరుదుగా లభించటం. 4) extreme hunger and starvation, అంతులేని ఆకలి, క్షుద్బాధ. F. relief fund = క్షామ నివారణ నిధి. F. stricken = క్షామపీడితమైన.

**fam'ish, (ఫ్యామిష్)** *vt.* 1) to die or kill somebody by starvation.–*vi.* పస్తు ఉంచి చంపు, పస్తు ఉంచు. 2) to be extremely hungry or make somebody extremely hungry, పస్తుపడి చచ్చు. starve, పస్తుపడి ఉండు.

**fam'ishment, (ఫమిష్‌మెంట్)** *n.* becoming extremely hungry, starvation, పస్తుపడి ఉండుట.

**fa'mous,** ★★★ **(ఫేమస్)** *a.* 1) renowned, కీర్తిగల. 2) celebrated, ప్రఖ్యాతిగల. 3) known and recognised by many people, ప్రసిద్ధికెక్కిన. 4) excellent and satisfying, noted, పేరు పొందిన.

**fa'mously, (ఫేమస్‌లీ)** *adv.* in a way known to many people and recognised by many, ప్రసిద్ధముగా.

**fan,** ★★ **(ఫాన్)** *n.* 1) a device to cool, circulate currents of air especially one made with bamboo, palm leaves or with rotating blades, విసనకఱ్ఱ. 2) a bamboo made winnowing device used in house holds to winnow or clean grains.–*vt.* చేట. 3) kindle, విసరు, రాజబెట్టు. 4) excite, రేపు. To f. the flame = నిప్పును మండజేయుట.

**fa-nat'ic, (ఫనాటిక్)** *a.* 1) having extreme and sometimes irrational enthusiasms.–*n.* మూఢభక్తిగల, అమితమైన పట్టుదల గల, ఉన్మత్తుడైన. 2) somebody who has extreme and sometimes irrational enthusiasms or beliefs especially in religion or politics, మూఢభక్తిగలవాడు, స్వమతమందు అతిమూర్ఖాభిమానము గలవాడు. 3) somebody who is very enthusiastic about a past time, hobby or a cine actor, ఒకరికి అభిమాని.

**fa-natical, (ఫనా'టికల్)** *a.* fanatic, excessively enthusiastic about a particular belief or cause, activity or person.

**fa-nat'ically, (ఫనా'టికలీ)** *adv.* in an excessive enthusiasm about a particular belief or cause, activity or person, ఉన్మత్తతతో.

**fa-nat'icism, (ఫనా'టిసిజ్మ్)** *n.* religious frenzy, an extreme often irrational belief or enthusiasm, వెఱ్ఱిభక్తి, మూర్ఖాభిమానము, ఉన్మత్తత.

**fan'ciful, (ఫా'న్సిఫుల్)** *a.* 1) strangely and imaginatively designed or made, odd, వింతైన, విచిత్రమైన. 2) led by imagination rather than realism or practicality, whimsical, fantastic, చపలచిత్తుడైన. 3) based on imagination or dreams, ఊహాకల్పితమైన.

**fan'cifully, (ఫా'న్సిఫులీ)** *adv.* 1) fantastically, చిత్రవిచిత్రముగా. 2) in a strange and imaginative manner, వింతగా.

**fan'cy,** ★★ **(ఫా'న్సీ)** *n.* something imaginary, భావము. 2) imagination, తలంపు. 3) an unfounded belief, whim, భ్రమ. 4) playful imaginativeness, ఇష్టము, మోహము. 5) a sudden liking, fondness. –*vi.* మోజు. 6) flatter onself, తనలో తాను పొగడుకొను. 7) imagine. –*vt.* తలచు, అనుకొను, భ్రమించు. 8) suppose, తలచు అనుకొను. 9) imagine, ఊహించు. 10) wish for, like. –*a.* ఇచ్ఛగించు, ఆశించు. 11) find sexually attractive, ornamental, pleasing the f, చిత్రవిచిత్రమైన, ఇష్టమునకు అనుకూలమైన. After one's f. = తన తలపున కనుకూలముగా. To take a f. to = భ్రమగొను, మోహపడు. *adj.* 12) elaborate and ornate, చాలా ఆడంబరముగా, అలంకారాలతో ఉన్న. 13) intricately and skilfully performed, నైపుణ్యంతో సున్నితంగా చేసిన. 14) aiming to impress, ఇతరులను సమ్మోహనపరచాలని, ఆకర్షించాలని. 15) expensive, ఖరీదు ఎక్కువ అయిన.

**fan'cy-ball', (ఫా'న్సీబాల్)** *n.* a meeting of the males and females for a dance and banquet, స్త్రీ పురుషులు కలిసి నృత్యం చేసి విందు భోజనం చేయుట.

**fan'cy-goods', (ఫా'న్సీ గూడ్స్)** *n.* small items sold as gifts or novelties, రంగురంగుల చిత్ర వస్తువులు.

**fan'cy-fair', (ఫా'న్సీ ఫెయిర్)** *n.* a fair or an exhibition where goods of novelty and decoration are sold, విచిత్రవస్తు విక్రయశాల.

**fan'cy-monger', (ఫా'న్సీ మాంగర్)** *n.* somebody who is interested in novelties, intricate and skilfully manufactured and ornamental and decorative goods, విచిత్రవస్తువుల యందు ఆసక్తి గలవాడు.

**fan'cy-work', (ఫా'న్సీ వర్క్)** *n.* ornamental work, embroidery and other decorative needle work, చిత్రమైన పని.

**fan-dan'go, (ఫ్యాన్‌డాన్‌గో)** *n.* a kind of vigorous dance of Spain, నృత్య విశేషము.

**fane, (ఫేన్)** *n.* a temple or shrine to a god or gods, దేవాలయము, గుడి.

**fan'fare', (ఫా'న్‌ఫేర్)** *n.* 1) a trumpet flourish, బాకాలధ్వని. 2) a showy display to announce or publicize something, ఒక వస్తువును ప్రచారము లేక ప్రకటన చేయటానికి ఆడంబరంగా చేసే ప్రదర్శన.

**fang,** (ఫా'ఙ్గ్) *n.* 1) a long pointed tooth or tusk, a canine tooth, కోఱ, దంతము. 2) a venomous snake's tooth, పాము యొక్క కోర. 3) a high speed drive in a motor vehicle. *v.* చాలా వేగముతో మోటారువాహనమును నడుపుట. 4) to drive a motor vehicle at high speed, వేగంగా మోటారు బండిని నడుపు.

**fanner,** (ఫా'నర్) *n.* in the last century, a person whose profession was to pull a fan (Punkha), పంకా లాగువాడు.

**fanta'sia,** (ఫా'న్టాజియా) *n.* an instrumental music composition based on well known melodies, రాగమాలిక.

**fan-ta-stic, fan-tas'tical,** ★★ (ఫా'న్టాస్టిక్,ఫా'న్టాస్టికల్) *a.* 1) extremely strange or weird in appearance, fanciful, queer, odd, విపరీతమైన, చోద్యమైన. 2) extraordinarily good, చాలా మంచి. 3) incredible but real or true, చూడటానికి అసంభవముగా కనిపించి, నిజమో అబద్ధమో తెలియని. 4) enormous, చాలా ఎక్కువ. 5) imaginary, ఊహాజనితమైన.

***synonyms :*** ambitious, enormous, strange

***antonyms :*** plain, poor, simple

**fan'tasy,** (ఫా'న్టసీ) *n.* 1) the creative power of the imagination, కల్పన. 2) a fantasia, a creation of the imagination, చోద్యము, విపరీతము. 3) an impractical idea, అచరణాత్మకం కాని ఉపాయము. 4) imaginative supernatural power, a glare of fictioning with imaginary worlds any and supernatural events, దైవశక్తులతో నిండిన సంఘటనలు, ఊహాకల్పిత వస్తువులతోను కలిసిన కల్పన.

**far,** ★★★ (ఫార్) *adv.* 1) to a great distance, దూరముగా. 2) very much, చాల మట్టుకు. 3) a long time off. –*a.* చాలా కాలము క్రిందటి. 4) a long way off distant. By f. దూరమైన, దూరముననున్న. 5) much or many, మిక్కిలి, చాలమట్టుకు. As f. as = వఱకు, మట్టుకు, దాక, దనుక. F. off = దూరపు. From f. = దూరము నుండి F. and wide = నాలుగు వైపుల, దూరదూరము వఱకు. Who can find a virtuous woman? For, her price is far above rubies = పవిత్రవంతమగు స్త్రీని ఎవరు కనుగొనగలరు? ఎందుచేతననగా ఆమె విలువ కెంపుల కన్న అధికమైనది. F. seeing = దూరదర్శకమగు. In so f. as = అంతటి పర్యంతము.

**far'ad,** (ఫా'రాడ్) *n.* the SI unit of capacitance, విద్యుత్కణము.

**faradiza'tion,** (ఫా'రడైజేషన్) *n.* the process of using an alternating current to stimulate nerve and muscle function, ధనుర్వాతకరణము.

**far'ce,** (ఫార్స్) *a.* 1) a comic play or style of drama with absurd events, హాస్య నాటకము, ప్రహసనము. 2) an absurd situation, నవ్వుటాల స్థితి, సంఘటన.

**far'cical,** (ఫార్సికల్) *a.* 1) ludicrous, absurd and confused, నవ్వును కలుగజేసెడు. 2) in the style of farce, నవ్వులాట పట్టించే, నవ్వులాటకు గురిచేసే.

**fare,** ★★ (ఫేర్) *vi.* 1) turn out in a specified way, సాగు జరుగు, నడుచు. 2) to go on a journey, go, pass, యాత్రకైపోవు. 3) manage in doing something, జరుగుబాటు కలిగియుండు, 4) get on, live, బ్రతుకు, జీవించు, జీవనముచేయు. 5) eat. –*n.* భోజనముచేయు, 6) passage money, an amount paid to somebody to travel, బండి మొ. వానికిచ్చు కూలి. 7) food, భోజనము. 8) a paying passenger, తిండికి ధనము చెల్లించువాడు. 9) food provided, భోజనము,ఆహారము.

**farewell',** (ఫేర్‌వెల్) *n.* 1) an expression of parting good wishes. *adj.* సెలవుపుచ్చుకొని పోవునపుడు ఒకరికొకరు చెప్పుకొను ఉపచార వచనము. 2) marking an end, conclusion or leave taking. –*interj.* చివరను సూచించు. 3) good bye! –*a.* సుఖముగుగాక. 4) parting, కడపటి, సెలవు పుచ్చుకొని పోవునప్పటి.

**far-famed',** (ఫార్‌ఫేమ్డ్) *a.* renowned and famous, మిగులదూరము వ్యాపించిన కీర్తిగల.

**far-fetched',** (ఫార్‌ఫెట్చ్‌డ్) *a.* 1) forced, strained, not natural, ప్రయాసముతో అర్థము కల్పించిన. 2) exaggerated and unconvincing, అతిశయోక్తిగా, హేతుబద్ధము కానట్టి.

**fa'ri-na'ceous,** (ఫేరినేషియస్) *a.* mealy, containing or consisting of starch, నేకలుగానున్న, పిండిగానున్న, పిండివంటి.

**farm,** ★★★ (ఫామ్) *n.* 1) agricultural lands and buildings, సాగుచేయబడు నేల, ఇజారానేల, గుత్త పొలము. 2) an area of land or water where particular animals birds, fish or crops are raised for commercial purpose, ప్రత్యేక పంటలు పండించు క్షేత్రము. 3) a farm house or group of farm buildings.–*vt.* వ్యవసాయక్షేత్ర భవనాలు. 4) to use land for growing crops and rearing animals for sale, సాగు చేయు. 5) cultivate, కౌలుకు పుచ్చుకొని వ్యవసాయముచేయు. 6) lease, గుత్తకిచ్చు. 7) take on lease, గుత్తచేసి కొను. Home farm = గృహమునంటి యుండు పొలము. F. stead = భవనములుగల యిజారానేల. F. yard = పొలము యొక్క చౌకు, లేక వెనుకదొడ్డి.

**farm'er,** ★★★ **(ఫార్మర్)** *n.* 1) somebody who owns or operates a farm, కాపు, వ్యవసాయదారుడు. cultivator. f. general = చౌదరి, వ్యవసాయదారులలో ముఖ్యుడు, Under f. = చౌదరి క్రింద పనిచేయు వ్యవసాయదారు.

**farm'-house',** ★ **(ఫామ్‌హౌస్)** *n.* a house on a farm especially to main dwelling place of the farmer, పొలము దగ్గఱ కాపు ఉండెడు ఇల్లు.

**farm'ing,** ★ **(ఫార్మింగ్)** *n.* 1) agriculture and animal rearing.–*a.* వ్యవసాయము. 2) of or relating to agriculture, వ్యవసాయ సంబంధమైన.

**far'most',** **(ఫార్‌మోస్ట్)** *a.* 1) far off, in a long distance, అతిదూరమైన.

**farm'yard',** **(ఫామ్‌యార్డ్)** *n.* an enclosed or surfaced area beside farm buildings, పొలము, కాపుయొక్క పెరడు, దొడ్డి.

**far'off,** **(ఫార్‌ఆఫ్)** *a.* distant, far most, in a long distance, దూరపు.

**far'rier,** **(ఫా'రియర్)** *n.* 1) horseshoer, somebody who makes and fits horse shoes, గుఱ్ఱములకు నాళములు (లాడములు) వేయువాడు. 2) veterinary doctor, గుఱ్ఱపు వైద్యుడు.

**far'riery,** **(ఫా'రియరీ)** *n.* 1) fitting shoes to the horses, shoeing horse, నాళములు లేక లాడములు వేయుపని. 2) veterinary surgery, గుఱ్ఱపువైద్యము.

**far'row,** **(ఫా'రో)** *n.* 1) a litter of young pigs. *adj.* పంది ఒకమారు ఈనిన పిల్లలు. 2) not pregnant with a calf. *vi.* పంది చూడుతో ఉండకుండా ఉండు. 3) to give birth to a litter of pigs, పంది పిల్లలను పెట్టు, ఉత్పత్తిచేయు.

**far'se'eing, Far'sigh'ted,** **(ఫార్‌సీయింగ్, ఫార్‌సైటెడ్)** *a.* having foresight, దూరదృష్టిగల.

**far'sight'edness,** **(ఫార్‌సైటెడ్‌నెస్)** *n.* 1) foresight, presence, *adj.* దూరదృష్టి. 2) wise and able to anticipate the future, నేర్పుతో రాబోయే సంఘటలను ఊహించి తెలుసుకొనగల.

**fart,** **(ఫాట్)** *n.* 1) the release of intestinal gases through the anus. *v.* అపానవాయువు, పిత్తు, పిత్తుట. 2) a highly offensive term for somebody who is unpleasant, boring or irritating, సరిగాలేక, విసుగుపుట్టిస్తూ, చిరాకెత్తించే వ్యక్తికి వాడే అశ్లీల పదం.

**far'ther,** **(ఫార్‌దర్)** *a. compar.* 1) of Far. more distant, in space or time, దూరమైన. 2) that is more than or adds to the quantity or extent of something, –*adv.* అదనంగా, అంతే కాకుండా. 3) moreover, మఱియు, ఆవల, ఇంతే కాకుండ. 4) to a greater degree or extent, పైగా. 5) to or at a point that is more distant in space or time, ఇంకా దూరంగా, ఇంకా వెనుక కాలంలో.

**far'thest,** **(ఫార్‌దెస్ట్)** *a. superl.* 1) of far, to a more distant point in space or time than anything else; most distant. –*adv.* అన్నింటికంటె దూరమైన, కడపటి. 2) to the greatest distance, to a more distant point in space or time than any thing else, మిక్కిలి దూరముగా. 3) to a greater degree or extent than any thing else, అన్నింటికంటె ఎక్కువగా, ఎక్కువ పరిమాణంలో.

**farthing,** **(ఫార్థింగ్)** *n.* 1) a former British coin worth a quarter of the old penny, ఏగాని లేక రెండుదమ్మిడీల వెలగల ఆంగ్లేయదేశనాణెము. F.g's worth = ఒక దమ్మిడి విలువ గలది, అన్నింటికంటే తక్కువ విలువగలది, the lowest value or smallest amount. Not to care a f. = ఎంత మాత్రము లక్ష్యము చేయకపోవుట.

**fas'cicle,** **(ఫా'సికిల్)** *n.* పువ్వులు మొ. వాని గుత్తి, గుచ్ఛము. Fas-cic'ulus, *n.* విడికాగితముల చిన్న పుస్తకము, దస్తరము, గుత్తి, గుచ్ఛము.

**fas'cinate,** ★ **(ఫా'సినేట్)** *vt.* 1) captivate, charm, to hold somebody's attention completely or irrestibly, భ్రమపుట్టించు, మోహింపజేయు, మరులు కొలుపు. 2) enchant, మంత్రముచేత కట్టు. 3) to make somebody or something unable to move, especially out of fear, భయముచే దిగ్భ్రాంతి కలిగి కదలలేకపోవు.

**fas-ci-nation,** **(ఫా'సినేషన్)** *n.* 1) captivation, భ్రమ. 2) something that inspires great interest, attraction, ఆకర్షణము, 3) captivating, మోహింపజేయుట. 4) the power to hold somebody's attention completely or irresistibly, భ్రమపుట్టించుట. 5) enchantment, మంత్రమువలన కట్టుట. 6) complete absorption in something interesting, ఆసక్తికలదానిపై పూర్తి లగ్నమగు.

**fas-cine,** **(ఫా'సిన్)** *n.* a long piece of wood used for engineering purposes to line or fill a trench, కట్టెలదిండు.

**fash'ion,** ★★★ **(ఫా'షన్)** *n.* 1) shape, వైఖరి. 2) form, విధము. 3) model, మాదిరి. 4) style in clothing, hair, and personal appearance generally, style, మోస్తరు. 5) the style of dress, behaviour, way of living or other expression that is popular at present, prevailing mode, custom, practice, వాడుక, మర్యాద, సర్వజనులను అవలంబించిన రీతి లేక తీరు. 6) a particular way of behaving or doing something, నాగరికత, polite life; ఒక ప్రత్యేక జీవన పద్ధతి. Man of f. = తీరుగల మనుష్యుడు. F. monger = తీరు గలిగి ప్రవర్తించుటలో ఆసక్తిగలవాడు. –*vt.* 7) shape, mould, to give shape or form to something, రూపమేర్పఱచు, ఆకారమేర్పఱచు. 8) to change somebody's character or beliefs by influence or training, ప్రభావము కలిగించి ఒకనిని మార్చు.

**fash'ionable,** ★★ **(ఫా'షనబుల్)** *a.* 1) prevailing, వాడుకైన. 2) current, సర్వజనులు అవలంబించుచున్న. 3) well bred, నాగరికమైన. 4) popular with or frequented by rich, famous or other wise glamorous people, సొగసైన, రకమైన. 5) following a style or fashion that is currently popular, ప్రస్తుతం చలామణిలో ఉన్న పాత ఫ్యాషన్లు. F. dress = తీరైన దుస్తులు.

**fash'ionably, (ఫా'షనబ్లీ)** *adv.* in a fashionable way, నాగరికముగా, సొగసుగా, రకముగా.

**fash'ion-mon'ger, (ఫా'షన్‌మాంగర్)** *n.* somebody who follows, sets, or studies fashion, సొగసుకాడు, నీటు కాడు.

**fast,** ★★ **(ఫాస్ట్)** *vi.* 1) to abstain from all or certain types of food especially as an act of religious observance, ఉపవాసముండు, పస్తుపడియుండు, లంకణముచేయు. 2) to deprive a person or animal of food. –*n.* భోజనము లేకుండా చేయు. 3) a period of time spent abstaining from food. ఉపవాసము, పస్తు, లంకణము. To break one's f. ఉపవాసము విడుచుట. –4) quick; *a.* వేగముగల 5) firm, గట్టిగానున్న. 6) fixed, బిగువుగానున్న. 7) lasting, durable (colours) , దృఢమైన, గట్టి. 8) sound (sleep), గాఢమైన. 9) faithful. –*adv.* దృఢ విశ్వాసముగల. 10) quickly, వేగముగా. 11) firmly, స్థిరముగా, గట్టిగా. F. by = దగ్గఱ, సమీపమున.

*synonyms :* accelerated, rapid

*antonyms :* lethargic, lazy, slow

**fast-day, (ఫాస్ట్‌డే)** *n.* the day on which fasting is observed, ఉపవాస దినము.

**fas'ten,** ★ **(ఫా'సెన్)** *vt.* 1) to attach something firmly, usually using parts or devices made to achieve thing or become firmly attached in this way, కట్టు, సంధించు. 2) to shut or close something firmly or securely, bind, tie, బిగించు. 3) attach. –*vi.* అంటగట్టు, తగిలించు. 4) to use a tool device or body part to hold somebody or something firmly, cling, అంటుకొను, తగులుకొను. 5) concentrate attention, దృష్టి కేంద్రీకరించు. To f. a quarrel upon = ఎవరినైన జగడములో ఇరికించుట. A leech will hardly f. a fish = జలగలు చేపల నెప్పుడును గాలమునకు తగిలింపవు.

*synonyms :* attach, clamp, secure

*antonyms :* detach, loosen, unfasten

**fast'ener, fast'ening, (ఫా'సనర్, ఫా'సనింగ్)** *n.* tie, a device. e.g. a button or hook or zip used to close something, especially a piece of clothing, బిగించునది, బందుకట్టు, మూల రేకు.

**fas-tid'ious, (ఫాస్టిడియస్)** *a.* 1) concerned that even the smallest details should be just right, సున్నితమైన, దేనికిని సమ్మ తించని. 2) difficult to please, సులభముగా మెచ్చని. 3) easily disgusted by things that are not perfectly clean, సున్నిత మనస్తత్వముగల.

*synonyms :* discriminating, precise, punctilious

*antonyms :* careless, undemanding.

**fasting, (ఫా'స్టింగ్)** *n.* 1) abstention from all or certain types of food, especially an act of religious observation.–*n.* ఉపవాసము, పస్తు, లంకణము. 2) without taking food, పస్తుగానున్న, పరగడపుగా నున్న.

**fast'ness, (ఫాస్ట్‌నెస్)** *n.* 1) swiftness of movement or progress, quickness, వడి,వేగము. 2) firmness, గట్టి, బిగువు. 3) a remote and secluded or secret place, fortress, a secure retreat, కోట,దుర్గము. 4) the ability of a dye to retain its colour and not to fade, ఛాయ వెలవని గుణము. 5) the state or quality of being firm, fixed or secure, స్థిరత్వము, దృఢత్వము.

**fat,** ★★ **(ఫా'ట్)** *n.* 1) a nutritional component of food, క్రొవ్వు. 2) a solid or liquid substance such as butter or sunflower oil that is derived from animals or plants and is used as cooking medium or ingredient.–*a.* తైలము, వంటనూనె. 3) containing fat, flesh, క్రొవ్విన. 4) bulky, stout, బలిసిన, లావైన. 5) oily, చమురుగల. fertile. –*vt. & vi.* – ఫలవంతమైన. Fatten, బలియునట్లుచేయు.

*synonyms :* beefy, fleshed, productive

*antonyms :* thin, unproductive

**fa'tal,** ★★ **(ఫెటల్)** *a.* 1) causing death or capable of causing death, ప్రాణాంతకరమైన. 2) causing destruction, disaster or ruin, deadly, mortal, destructive, ప్రాణహానికరమైన. 3) at which time important decisions of choices are made, నిర్ణయాత్మకమైన.

**fa'talism, (ఫ్యాటలిజ్మ్)** *n.* 1) predeterminism, predestinarianism, the philosophical doctrine holding that all events are fated to happen and that human beings cannot therefore change their destinies, అన్నిటికి అదృష్టమే ప్రధానమను మతము, సర్వమును పూర్వనిర్ణీతమనుట. 2) the belief; the belief that people are powerless against fate or the attitude of resignation and passivity that sometimes results from this belief, కర్మ సిద్ధాంతము.

**fa'talist, (ఫెటలిస్ట్)** *a.* 1) predestinarian, అదృష్టమే కారణమనువాడు. 2) somebody who believes in the philosophical doctrine of fatalism, సర్వమును పూర్వ నిర్ణీతమనువాడు.

**fa-tal'ity, (ఫెటలిటి)** *n.* 1) an event or train of events thought to be determined by fate, దైవఘటన. 2) a death resulting from accident or disaster, ఆకస్మిక మరణము. 3) the ability to cause death, disaster or destruction, destiny, ఆపద కలిగించు. 4) the quality or state of being predetermined by fate, accident, ఆపద, గ్రహచారము.

**fa-tally, (ఫెటలీ)** *adv.* 1) in a manner that results in death, mortally, ప్రాణాంతకముగా. 2) in a manner resulting in ruin or disaster, నాశనమగునట్లుగా. 3) as a result of unalterable fate, తిరుగులేని, దైవఘటనగా.

**fate, ★★ (ఫేట్)** *n.* 1) the force or principle believed to predetermine events, destiny, fortune, విధి, అదృష్టము, గతి. 2) a consequence or result, ఫలితము. 3) something consequential that inevitably happens to somebody or something, కర్మ. 4) a disastrous or ruinous outcome. *vt.* మహావిపత్తు. 5) to predetermine something usually with negative results, గతి, విధి.

**fated, (ఫేటెడ్)** *p.p. & a.* 1) destined, విధింపబడిన. 2) decreed by fate, doomed,believed to be controlled or predetermined, దైవికమైన, విధివశమైన.

**fa'ther, ★★★ (ఫాదర్)** *n.* 1) male-parent of a human being or animal, తండ్రి. 2) a man who is an ancestor especially the founder of a family or people, పూర్వీకుడు. 3) grand-father, తాత. 4) a man who establishes, founds or originates something, వంశమునకు ఆదిపురుషుడు, ఒక సంస్థ, జాతి మొదలైన వానిని ప్రారంభించినవాడు. 5) a man who brings up and looks after a child as if he were its male parent. *v.* తండ్రి వలె సంరక్షించువాడు. 6) beget off spring as a male parent, మగ సంరక్షకునిగా బిడ్డలను పెంచు. 7) to act as a father to somebody especially giving advice, comfort and protection, తండ్రివలెపెంచు. 8) to create, found or establish something, ఒక విషయమును పుట్టించు, ఉత్పత్తిచేయు, స్థాపించు. 9) progenitor, అదికారణుడు. 10) teacher, గురువు. 11) priest, పూజ్యుడు. F. of the bar = అందరికన్న పురాతనపు వకీలు. To be gathered. to one's f-s = చనిపోయిన వారిని పెద్దలతో చేర్చుట. F. of lies = సైతాను. adoptive f. = పెంచుకొనిన తండ్రి.

**fa'ther'hood, (ఫాదర్‌హుడ్)** *n.* the status of a man who is somebody's father or the fact that he is a father, పితృత్వము.

**fa'ther-in-law, (ఫాదర్-ఇన్-లా)** *n.* 1) the father of somebody's husband or wife, మామ. 2) a step father, సవతి తండ్రి.

**fa'ther-land, (ఫాదర్‌ల్యాండ్)** *n.* 1) one's native country, స్వదేశము, పితృభూమి, (మాతృభూమి). 2) the native land of somebody's ancestors, పూర్వీకుల దేశము.

**fa'therless, (ఫాదర్‌లెస్)** *a.* having no father, or no one identified as father, తండ్రిలేని.

**fa'therliness, (ఫాదర్లీనెస్)** *n.* the fact of having or showing the quality associated with father, usually, use, support and protection, పితృత్వము.

**fa'therly, (ఫాదర్లీ)** *a.* 1) having or showing the qualities associated with father usually lone support and protection, paternal, తండ్రి సం., 2) father-like affectionate, పితృతుల్యమైన, తండ్రికి ఉండదగిన.

**fath'om, (ఫాదమ్)** *n.* 1) a unit of 1.83 m/6ft used mainly in nautical contexts for measuring the depth of water,–*vt.* ఒక మనుష్యుని పొడుగు కొలత, నిలువు, నీటిలోతు కొలుచు ప్రమాణము. 2) find the depth of, sound (depth of water), లోతుచూచు. 3) to comprehend usually something profound or mystifying, క్రొత్త విషయమును అర్థము చేసుకొను.

**fath'omable, (ఫాదమబుల్)** *a.* soundable, that which can be measured or whose depth could be found out, లోతు కొలువదగిన.

**fath'omless, (ఫాదమ్‌లెస్)** *a.* unfathomable, something whose depth cannot be measured, అగాధమైన, లోతుఅందని.

**fatigue', ★ (ఫటీగ్)** *n.* 1) weariness, అలపు. 2) tiredness, ఆయాసము. 3) extreme tiredness or weariness resulting from physical or mental activity, అతిక్రమము. 4) manual or mechanical work done by soldiers. –*vt.* ఆయుధములు, యుద్ధమునకు సంబంధించని పనిని సైనికులు చేయుట. 5) to tire some body out, అలసట పుట్టించు. 6) weary, tire. Fatigues, ఆయాసపెట్టు. 7) informal military uniforms worn day to day and in battle as distinct from formed uniforms, యుద్ధపు ఉడుపులు.

***synonyms :*** debility, heaviness

***antonyms :*** energy, freshness

**fatigued, (ఫాటీగ్డ్)** *a.* 1) exhausted or weary as a result of physical or mental activity, అలపుచెందిన, ఆయాసపడిన. 2) weakened or broken as a result of being subjected to prolonged or repeated stress, బలహీనపడిన.

**fatiguing, (ఫాటీగింగ్)** *a.* exhausted or weary, అలసట చెందెదు, ఆయాసపడెదు.

**fat'ling, (ఫా'ట్‌లింగ్)** *n.* a lamb made fat before a slaughter, కొవ్వబెట్టిన గొఱ్ఱెపిల్ల మొదలైనది.

**fat'ness, (ఫా'ట్‌నెస్)** *n.* corpulence, the state of becoming fat, క్రొవ్వియుండుట, బలుపు.

**fat'ten', (ఫా'టెన్)** *vt.* 1) make fat, to become fat or fatter, or make somebody fat or fatter, క్రొవ్వబెట్టు. 2) to make land or soil more fertile, (నేల మొ. వానిని) సత్తువచేయు. 3) to make an animal fat by feeding it plentifully usually for slaughter, జంతువును బలియునట్లు చేయు. 4) to make something larger, richer or fuller.–*vi.* పెద్దదిచేయు. 5) grow fat, క్రొవ్వు, బలియు.

**fat'ty, (ఫా'టి)** *a.* 1) oily, చమురుగల. 2) containing fat, in large or distasteful amounts, క్రొవ్వుగల. 3) derived from fat or chemically related to fat, కొవ్వునుంచి పుట్టిన. 4) containing accumulated fat sometimes in undesirable amounts, శరీరములో పేరుకొన్న క్రొవ్వుతో.

**fatu'itous, (ఫా'చుటస్)** *a.* 1) stupid, మూర్ఖుడైన. 2) showing lack of intelligence coupled with lack of awareness, బుద్ధిలేని.

**fatu'ity, (ఫా'చుటి)** *n.* 1) stupidity, బుద్ధితక్కువతనము. 2) complacency combined with lack of intelligence or through, తెలివితక్కువ. 3) an action or remark that is unintelligent or thoughtless, తెలివితక్కువ పని.

**fat'uous, (ఫా'చువస్)** *a.* stupid, showing lack of intelligence coupled with a lack of awareness, బుద్ధిలేని, మూఢుడైన.

**fau'ces, (ఫాసెస్)** *n.* కొండనాలుక దగ్గఱి ఆహారము పోయెడు సన్నపు మార్గము.

**fau'cet, (ఫాసెట్)** *n.* పీపాలోనుండి నీరుపైకితీయుటకు పెట్టు చిన్న గొట్టము.

**faugh, (ఫా)** *interj.* అబ్బా! చీ!

**fault, ★★★ (ఫాల్ట్)** *n.* 1) responsibility for a mistake, failure or act of wrong doing an error especially in calculation, offence, తప్పు, తప్పిదము, నేరము. 2) personal short coming, defect, లోపము, కొఱత. 3) blemish, తప్పు, పొరబాటు, error; దోషము, కళంకము, మచ్చ. 4) a displacement of rock layers in the earth's crust, భూమి యొక్క లోపలి పొరలలో వచ్చు ఖాళీ. 5) invalid serve in racket games, క్రీడలలో 'సర్వీసు' విలువలేనిదగుట. Find f. with = తప్పుపట్టు, నిందించు, to a f. కడపటి పొరపాటు వఱకు. To be at f. = తప్పులో నుండుట. To be in f. = తప్పుచేసి యుండుట.

***synonyms :*** blemish, deficiency, lapse

***antonyms :*** advantage, praise, strength

**faul'tiness, (ఫాల్టినెస్)** *n.* the act of doing mistakes or commiting errors, పొరపాటుతనము.

**fault'less, (ఫాల్ట్‌లెస్)** *a.* 1) free from faults, నిర్దోషమైన, తప్పులులేని. 2) perfect, కొఱతలేని. 3) having no faults or defects, నిష్కళంకమైన.

**fault'y, (ఫాల్టీ)** *a.* 1) guilty, నేరముచేసిన. 2) wrong, తప్పైన. 3) containing defects especially ones that cause malfunctions, లోపములు గల. 4) erroneous, తప్పైన. 5) defective, సరికాని.

**faun, (ఫాన్)** *n.* a rural God often depicted as a creature with the body of a man and the legs and horns of a goat in Romen mythology, వనదేవత.

**fauna, (ఫానా)** *n.* the animal life of a particular region or period, considered as a whole, జంతు జీవజాలము.

**fauteuil, (ఫాటియిల్)** (*pl.* fauteuils) *n.* an upholstered armchair, usually with open sides (technical), చేతులు లేకుండా ఉండే మెత్తలు బిగించి ఉన్న పడక కుర్చీ.

**faux-pas, (ఫాక్స్‌పాస్)** *n.* 1) an embarrassing blunder that breaks social conventions of somekind, తప్పునడత. 2) a false-step, తప్పుమెట్టు.

**favo'nian, (ఫెవోనియన్)** *a.* blowing from the west or relating to the west wind, పడమటిగాలికి – మలయానిలమునకు సం.,

**fa'vor, ★★★ (ఫేవర్)** *vt.* 1) do a kindness to, aid, be-friend. –*n.* దయచేయు, అనుగ్రహించు, ఉపకారము చేయు. 2) kindness, goodwill, దయ, అనుగ్రహము, అభిమానము. 3) a kind act, benefit, ఉపకారము. 4) gift, అనుగ్రహించి యిచ్చినది, (దయ చేసి వ్రాసిన)జాబు. In f. of = అనుకూలపక్షమున, To get into one's f. = ఒకనియొక్క అంతఃకరణమును చూరగొని ఉండు. To curry f. = అనుగ్రహమును పొంది ఉండు.

***synonyms :*** benefit, gift, patronage

***antonyms :*** disfavour, hate, hindrance

**fa'vorable, ★★ (ఫేవరబుల్)** *a.* 1) advantageous, acting in a beneficial way, friendly, అనుకూలమైన, ఉపయుక్తమైన. F. prospect = అనుకూలమైన లాభము.

**fa'vorably, (ఫేవరబ్లీ)** *adv.* 1) approvingly, అనుకూలముగా. 2) advantageously, in an advantageous way, దయగా, అభిమానముగా.

**fa-vored,** (ఫేవర్డ్) *a.* 1) preferred to any other, distinguished, అనుకూలించెడు. Ill f. = అననుకూలుడైన, 2) Well f. సానుకూలుడైన.

**fa'vorite,** ★★ (ఫేవరిట్) *n.* 1) most liked or preferred above all others, ఇష్టుడు, ప్రియుడు, ఇష్టురాలు. 2) a person looked upon with special favour, ఇష్టమైనది. A f. of fortune = లక్ష్మీపుత్రుడు,–*a.* ప్రియమైన, ఇష్టమైన.

**fa'voritism,** (ఫేవరిటిజ్మ్) *n.* 1) the practice of giving special treatment or unfair advantages to a person or group, అన్యాయముగా తన ఇష్టులకు మాత్రము ఉపకారములు చేయుట. 2) the state of being a favourite person, partiality, పక్షపాతము.

**fav'our,** (ఫేవర్) = **Favor,** 1) an act of kindness performed or granted out of good will, దయ. 2) an approving, friendly or supportive attitude, అనుమతి, అంగీకారము. 3) preferential treatment shown to somebody, ప్రత్యేకత. 4) some thing given to worn as a token of love, allegiance or goodwill, విశ్వాసపాత్రత. 5) a small gift, చిన్న బహుమతి.

**fawn,** (ఫాన్) *n.* 1) a young deer.–*vi.* జింకపిల్ల. 2) cringe, flatter meanly; (foll. by *on* or *upon*) to seek attention or curry favour by flattery and obsequious behaviour, ఇచ్చకమాడు, దయకొఱకు ఒకని దగ్గఱ నీచముగా ప్రవర్తించు. 3) to attempt to please somebody by showing enthusiastic affection, సంతోషపెట్టుటకు వెంపర్లాడు. 4) to give birth to a young deer or fawn, జింకపిల్లను ఈను.

**faw'ning,** (ఫానింగ్) *a.* in a flattering way and with obsequious behaviour, pleasing somebody by showing enthusiastic affection, ఇచ్చకములాడెడు.

**fax,** (ఫ్యాక్స్) *n.* 1) facsimile transmission of a message, ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా నకలు ప్రతిని పంపుట. 2) a message sent by this means, ఈ విధానం ద్వారా పంపబడిన సమాచారము.

*vt.* send by facsimile, ఫ్యాక్స్ ద్వారా సమాచారము పంపు.

**fay,** (ఫె) *n.* 1) a fairy elf or other small supernatural being from folklore, అప్పరస్త్రీ. 2) faith, religious or personal *vt.* మత, వ్యక్తిత్వగత విశ్వాసము. 3) to join pieces of wood together tightly or fit tightly inside another piece of wood, కొయ్య ముక్కను 'కుసి' ద్వారా బిగించు.

**faze,** (ఫేజ్) *vt.* disturb greatly, ఎక్కువగా అస్థిరపరచు, *(eg : His failure did not faze him and he continues his effort)*

**fealty,** (ఫిఅల్టీ) *n.* 1) homage, the loyalty sworn to a feudal lord by a vassal or tenant, రాజభక్తి, స్వామిభక్తి. 2) loyalty or allegiance shown to any one, విశ్వాసము.

**fear,** ★★★ (ఫియర్) *n.* 1) an unpleasant feeling of apprehension or distress caused by the presence or anticipation of danger, dread, terror, fright, భయము, భీతి, బెదరు. 2) an idea thought or other entity that causes feelings of fear, భయ కారణము, ఆలోచన. 3) awe or reverence especially towards God, భక్తి. 4) a concern about something that threatens to bring bad news or results, ఆందోళన, బాధ. For f. of = భయముచేత. No. f. = భయములేదు. F. is a part of prudence = భయము సావధానత భాగము యొక్క 5) dread be afraid (of), –*vt. & vi.* భయపడు. 6) to show respect for or be in awe of somebody or something, భక్తిచూపు. 7) to make somebody afraid, భయపెట్టు. 8) to be sorry to say something, విచారమును వ్యక్తపరచు.

✦ **భయాన్ని తెలిపే పదాలు :**

| | | |
|---|---|---|
| *1. fear* | : | the bad feeling when you are in danger, అపాయం ఎదురైనపుడు కలిగే భావం. |
| *2. fright* | : | a feeling of fear, usually sudden, అకస్మాత్తుగా కలిగే భయం. |
| *3.foreboding* | : | a strong feeling that something unpleasent or dangerous is going to happen, రాబోవు ప్రమాదాన్ని గురించి ముందుగానే మనసులో కలిగే భీతి. |
| *4. alarm* | : | fear or worry that somebody feels when something dangerous or unpleasant might happen, ప్రమాదం జరుగుతుందని అనుకోవడం వల్ల కలిగే భయం. |
| *5. apprehension* | : | worry or fear that something unpleasant may happen, రాబోవు కీడు తెలిసి కలుగు భయం |
| *6. panic* | : | a sudden feeling of great fear, తీవ్ర భయాందోళనలను సూచించే పదం |
| *7. terror* | : | a feeling of extreme fear, విపరీతమైన భీతి. |
| *8. horror* | : | a feeling of great shock, fear or disgust, తీవ్రమైన భయం, అసహ్యమును సూచించే పదం. |
| *9. phobia* | : | an abnormal fear or aversion, అసాధారణమైన భయం లేక బెరుకు. |

**fearful, (ఫియర్‌ఫుల్)** *a.* 1) frightening, causing or likely to cause fear, dreadful, terrible, భయంకరమైన, భయమును పుట్టించునట్టి. 2) afraid, frightened, timid, భయముగల, భయపడి. 3) feeling anxiety or apprehension, అందోళన చెందిన. 4) nervous and easily frightened, పిరికి. 5) feeling awe or reverence for somebody or something, భక్తిగల. 6) extreme in degree, intensity or badness, చాలా చెడు.

**fear'fulness, (ఫియర్‌ఫుల్‌నెస్)** *n.* frightfulness, the nature of somebody or something to become fearful, భయత్వము.

**fearfully, (ఫియర్‌ఫులీ)** *adv.* frightfully, in a way that shows somebody is afraid, భయంకరముగా.

**fear'less, (ఫియర్‌లెస్)** *a.* bold, brave, courageous, in the face of danger or challenges, నిర్భయమైన, ధైర్యముగల, భయము లేని.

**fearlessly, (ఫియర్‌లెస్లీ)** *adv.* in a courageous way without any fear, నిర్భయముగా.

**fear'lessness, (ఫియర్‌లెస్‌నెస్)** *n.* the quality of not having any fear, the quality of feeling brave in the face of dangers, నిర్భయత్వము.

**fea'si-bil'ity, (ఫీజిబిలిటి)** *n.* 1) practicability, the degree to which something can be carried out or achieved, సాధ్యత, శక్యమైయుండుట. 2) something that can be carried out or achieved, సాధ్యము అగునట్టిది.

**fea'sible, ⋆ (ఫీజిబుల్)** *a.* 1) practicable, సాధ్యమైన. 2) possible, capable of being accomplished or put into effect, శక్యమైన. 3) reasonable enough to be believed or accepted, నమ్మదగిన, హేతువుగల.

***synonyms :*** achievable, viable, workable

***antonyms :*** impossible, unpracticable

**feast, (ఫీస్ట్)** *n.* 1) celebratory meal, entertainment, banquet, treat, విందు. 2) a large meal, షడ్రసోపేత భోజనం. 3) festival, ఉత్సవము, పండుగ. 4) something that provides a great deal of pleasure, చాలాఅనుకూలమైనది. 5) a periodic religious celebration often marked by a special meal. –*vi.* మత సంబంధ ఉత్సవము. 6) to be present at a celebratory meal, తృప్తిగా భోజనముచేయు. 7) to eat heartily, bedelighted. –*vt.* ఆనందించు. 8) to provide feast for or to entertain somebody with a feast, విందు పెట్టు. 9) to derive great pleasure from something or enjoy something at length, delight, ఆనందపఅచు.

**feas'ting, (ఫీస్టింగ్)** *a.* celebrating a feast or an elaborate meal, విందులు కుడిచెదు.

**feast-day, (ఫీస్ట్‌డే)** *n.* 1) a day on which a religious festival takes place, మత సంబంధ విందు దినము. 2) a day on which an elaborate celebratory meal is enjoyed, విందుల దినము.

**feat, (ఫీట్)** *n.* 1) an art, skill or profession, అద్భుతకృత్యము. 2) a remarkable act of achievement involving skill, courage or strength, పరాక్రమమును బలమును చూపెదు కార్యము. 3) a striking display of strength and courage *adj.* విద్దె. 4) possessing or demonstrating great skill, నైపుణ్యముగల. 5) elegant or neat in appearance, విలాసముగా ప్రదర్శించు.

**feath'er, ⋆ (ఫెదర్)** *n.* 1) part of birds plumage, plume, పక్షి ఱెక్కలోని యీక. 2) something resembling feather, రెక్కవంటి. 3) a feather shaped flaw, especially one found in a precious stone, విలువైన రాళ్ళ (వజ్రము)లతో కనబడు ఛాయ. 4) something small trivial or of mimimal value, అప్రాముఖ్య వస్తువు. 5) a piece of feather attached to the end of an arrow, బాణమునకు కట్టు ఈక. 6) a projecting strip of wood fitted into a groove in the edge of a boat to form a joint, చెక్కకుసి యొక్క పొడుగు భాగం, F. by f. a goose is plucked = ఒక్కొక్క యీకనే బాతు నుండి పెఱికెదరు. Birds of the same f. = ఒక్కజాతిపక్షులు. A f. in one's cap = ఆదర చిహ్నము. To fly white f.s = భీతిని చూపించుట. In high f. = ఉత్సా హముతో. F. weight = ఈక అంతటి తేలికయైన. –*vt.* 7) to fit something eg., an arrow with a feather or feathers, పక్షి యీక (ల) ను తగిలించు. 8) to grow feathers or form feathers on the body of a bird, ఈకలు పెరుగు. 9) to grow or move out at an angle from a central line in a pattern resembling the structure of a feather, వ్యాపించు.

**feather'bed, (ఫెదర్‌బెడ్)** *n.* to pamper somebody or protect somebody from unpleasantness, తూలికాతల్పము, మృదువైన శయ్య. *vt.* అసౌకర్యము, అయిష్టతల నుంచి తప్పించు.

**feath'ered, (ఫెదర్డ్)** *a.* 1) covered or decorated with feathers, ఈకలుగల, ఱెక్కలుగల. 2) with many fine parallel strands, ఈకవలె, ఱెక్కవంటి.

**feath'erless, (ఫెదర్‌లెస్)** *a.* not having any feathers, ఱెక్కలులేని.

**feath'ery, (ఫెదరీ)** *a.* 1) covered with or resembling feathers, ఱెక్కల సం., ఈకలతో కప్పబడిన, మిగుల సన్నమైన. 2) similar to a feather or feathers especially in lightness or softness, ఱెక్కలవంటి. 3) made of or covered in feathers, ఈకలుగల.

**fea'ture,** ★★★ **(ఫీచర్)** *n.* 1) any part of the face, ముఖములో చేరిన ఒక అవయవము. 2) the make, form, cast, or appearance of the face, ముఖవైఖరి, రూపము, ఆకృతి. 3) a part of something that distinguishes it, ప్రత్యేక అవయవము. 4) a full length film or formerly the main cinema in a cinema, programme, పూర్తి నిడివిగల చిత్రము. 5) a regular item in a newspaper or a magazine. *–pl.* దిన వార్తాపత్రిక లేక పత్రికలలో ప్రత్యేకముగా వచ్చు శీర్షిక. F.s = ముఖము, ముఖవైఖరి.

**Note :** Feature, characteristic and trait mean a distinguishing quality. But feature suggests a visible detail. Characteristic suggests an expression of the detail and trait suggests a mental disposition.

**fea'tured,** **(ఫీచర్డ్)** *a.* 1) giving prominence or treated as a special attraction, ముఖవైఖరిగల, ప్రత్యేక ఆకర్షణగల. 2) having facial features of a particular kind, ప్రత్యేక ముఖ కవళికలుగల.

**fea'tureless,** **(ఫీచర్‌లెస్)** *a.* lacking any characteristics or properties that can be considered distinctive, ప్రత్యేక ముఖకవళికలు లేకుండు, ముఖవైఖరి లేకుండు.

**feaze,** **(ఫీజ్)** *vt.* untwist the end, కొసపురి విప్పు.

**fe-brific,** **(ఫెబ్రిఫిక్)** *a.* 1) somebody to have a capable of causing fever, జ్వరోత్పాతదకమైన. 2) affected by fever, జ్వరము ఉన్న.

**feb'rifuge,** **(ఫెబ్రిఫ్యూజ్)** *n.* 1) a drug or treatment that is capable or reducing a fever. *adj.* జ్వరహరమైన మందు. 2) capable of reducing fever, febrifugal, జ్వరహరమైన.

**fe'brile,** **(ఫిబ్రైల్)** *a.* relating to, involving or typical of fever, జ్వర స.ం.

**feb'ruary,** ★★★ **(ఫెబ్రుఅరి)** *n.* the second month of the year in the Gregorian calendar between January and March. It has 28 days, except in every fourth year when it has 29, ఇంగ్లీషు నెలలలో రెండవది.

**fe'cal,** **(ఫెకల్)** *a.* relating to, involving or typical of human excreta, మల సంబంధమైన.

**fe'ces,** **(ఫేసెస్)** *n. pl.* 1) excrement, మలము. 2) dregs, మస్టు, చిట్టెము.

**feckless,** **(ఫెక్‌లెస్)** *adj.* feeble, inefective, unthinking, బలహీనమైన, ప్రభావరహితమైన, ఆలోచన రహితమైన.

**fec'ulence,** **(ఫెక్యులెన్స్)** *n.* 1) muddiness, మడ్డిగానుండుట. 2) too much of dustiness especially when polluted by excrement, మలము కుళ్ళుటచే ఏర్పడు కశ్మలము.

**fec'ulency,** **(ఫెక్యులెన్సీ)** *n.* muddiness, మడ్డిగా ఉండుట.

**fec'ulent,** **(ఫెక్యులెంట్)** *a.* muddy, turbid, మడ్డిగా ఉన్న.

**fec'und,** **(ఫెకండ్)** *a.* 1) prolific, capable of producing much vegetation or many off spring, బహుసంతతిగల. 2) capable of producing many different works or works that are highly imaginative, బాగా ఉత్పత్తిచేయగల.

**fec'undate,** **(ఫెకండేట్)** *vt.* 1) impregnate, to fertilize something or make somebody pregnant, గర్భముచేయు. 2) to make somebody or something fruitful or productive, ఒకరిని లేక వస్తువును ఉత్పత్తి అగునట్లు చేయు.

**fec'un-da'tion,** **(ఫెకండేషన్)** *n.* impregnation, గర్భమవుట.

**fe-cun'dity,** **(ఫెకండిటీ)** *n.* 1) fertilitym, సంతాన బాహుళ్యము. 2) the ability to produce off spring, especially in large numbers, సంతానము పుట్టించగల సామర్థ్యము. 3) the ability to produce many different and original ideas, సృజనాత్మక ఉత్పత్తి సామర్థ్యము.

**fed,** **(ఫెడ్)** *p.t. & p.p.* of feed.

**fed'eral,** **(ఫెడరల్)** *a.* 1) pert. to league or treaty, leagued, relating to a form of government in which several states or regions defer certain powers, while retaining some powers to self government, రాజ్యములు చేసికొను సంధి సం., సంయుక్తమైన, కూడిన. 2) relating to a political unit established on federal basis especially its central government, ఫెడరల్ కేంద్ర.

**fed'er-ate,** **(ఫెడరేట్)** *vi.* to join or cause various bodies to join together in a federation, సంయుక్తమగు, సంధి సంబంధ మగు.

**fed'er-a'tion,** **(ఫెడరేషన్)** *n.* 1) league, సంధి. 2) uniting in a league, an act of joining in a federal union or a federal system of government, సంయుక్తత. 3) a political unit formed from small units on federal basis, రాజకీయ విభాగము. 4) a group of various bodies or parties that have united to achieve a common goal, సంధి.

**fee,** ★★★ **(ఫీ)** *n.* 1) pay, జీతము. 2) remuneration, కూలి. 3) payment for service, వేతనము. 4) a charge made by an institution, ఒక సంస్థ వసూలుచేయు రుసుము. 5) an extra sum of money given to somebody, బక్షీసు. 6) a right to land that can be passed on by inheritance, ఈనాము భూమి. F. farm = ఈనాముభూమి. F-c on notice = నోటీసు రుసుము. Customary f. = మామూలు రుసుము.

**fee'ble, (ఫీబుల్)** *a.* 1) physically or mentally weak, దుర్బలమైన, బలహీనమైన. 2) unlikely to convince, సముదాయింపరాని, ఒప్పింప వీలుకాని. F. minded = బలహీనమైన మనస్సుగల.
*synonyms :* delicate, flimsy, ineffective
*antonyms :* strong, sturdy, worthy

**fee'bleness, (ఫీబుల్‌నెస్)** *n.* weakeness, the quality of not possessing physical or mental strength, బలహీనత, దుర్బలత్వము.

**fee'bly, (ఫీబ్లీ)** *adv.* in a physically or mentally weak state, దుర్బలముగా, బలహీనముగా.

**feed, ★★★ (ఫీడ్)** *vt.* 1) to give food to a person or an animal, భోజనము పెట్టి పోషించు, తినిపించు. 2) supply. –*vi.* అందించు. 3) eat; (with *on* or *upon*) భోజనము చేయు, (జంతువులు) మేయు. To f. the fire = అగ్నికి కట్టెలు చేర్చుట. To f. the hopes = ఆశలు పుట్టించుట. F. motion = ఒక యంత్రమునకు సహాయముగా మరియొక యంత్రము నమర్చి వృద్ధిపరచిన గమన వేగము. –*n.* 4) food especially for the animals and babies; fodder, మేత, జంతువులు తిను పదార్థము. 5) a meal especially a large and satisfying one, విందు. 6) a device that supplies material to a machine as does the paper tray on a printer, సరఫరా చేయునది, పచ్చిక నేల.

**feed back** ***(ఫీడ్‌బ్యాక్)*** *n* : response to an experiment, survey etc, ప్రయోగము, సర్వేక్షణ మైదలైనవాని ఫలితముగా వచ్చే స్పందన.

**feed'er, (ఫీడర్)** *n.* 1) somebody who or something that eats gives food to others or is fed, తినువాడు, మేపువాడు. 2) a stream or river that joins the flow of a larger one, నీటిని పంపుటకు కాలువ. 3) a baby's bib or bottle, చిన్న పిల్లల పాలసీసా. 4) a power line that carries power from a generating station to a substation or network, విద్యుత్ తీగల లైను. 5) a line that connects an aerial to a receiver or transmitter, సంబంధము ఇచ్చు తీగ.

**feed'ing, (ఫీడింగ్)** *n.* F. bottle = చంటిపిల్లలకు పాలు కుడుపు బుడ్డి, a bottle with a plastic or rubber teat used to give milk or other liquids to a baby or young animal, మేయుట, మేత, పచ్చిక నేల.

**feeding ground, (ఫీడింగ్ గ్రౌండ్)** *n.* an area where animals, birds or fish regularly come to feed, మేత మైదానము, పశువుల బీడు.

**feel, ★ (ఫీల్)** *vt. & vi.* 1) perceive by the touch, స్పర్శచేత తెలిసికొను, తాకి యెఱుగు. 2) touch, తాకు, స్పర్శించు. 3) experience, పొందు, అనుభవించు, పడు. F. after = వెతుకు, తడవుకొను. –*n.* స్పర్శ, తాకిచూచుట.

**feel'er, (ఫీలర్)** *n.* 1) an organ of touch in various animals and insects, పురుగుయొక్క మీసము. 2) somebody who or something that feels something, భావించువాడు, అనుభవించువాడు. 3) something said or done to test the reaction of others to an idea plan or project, ఇతరుల ప్రతిస్పందనను పరీక్షించే ప్రయత్నం.

**feeling, ★★★ (ఫీలింగ్)** *a.* 1) tender. –*n.* మెత్తని మనసుగల, దయారసముగల. 2) sense of touch, స్పర్శము. 3) emotion, sentiment, భావము, చిత్తవృత్తి. 4) pity, కనికరము, దయారసము. 5) the ability to perceive physical sensation in a part of the body, స్పర్శ గ్రహించగల శక్తి. 6) a perceived physical or mental sensation, శరీరంతో మానసికంగా స్పృశించబడినది. 7) a perceived emotion, భావోద్వేగంవలన కలిగిన చిత్తవృత్తి.

**fee-simple, (ఫీ సింపుల్)** *n.* a form of property ownership in which the owner has out right and unconditional disposal of rights, వంశపరంపరగా అనుభవింపదగిన స్థిరాస్తి.

**feet, (ఫీట్)** *n. pl.* of foot; a unit for measuring lengths or distances which is equal to twelve inches or 1/3 of a yard, అడుగులు.

**feign, (ఫేన్)** *vt.* 1) to make a show or pretence of something, pretend, నటించు, టక్కుచేయు. 2) To f. ignorance = అజ్ఞానమును నటించు. 3) To f. sickness = to imitate or copy somebody or something, జబ్బు చేసినట్లు నటించు. 4) to make up or fabricate something, ఒక విషయమును కనుగొను.

**feigned, (ఫేన్డ్)** *p.a.* 1) a sport or activity that is deceptive, కపటపు. 2) pretended, నటింపబడిన. 3) false, టక్కైన. F. issue = మిధ్యావాదము, అబద్ధపు దావా.

**feigning, (ఫెయినింగ్)** *a.* 1) not true and decepting.–*n.* నిజముకాని, టక్కుచేసెడు. 2) pretending, టక్కు. F. illness = శరీరాస్వస్థత నటించు, F to be dead = మరణించి నటుల నటించు. F. anger = కోపమునటించు. F. sleep = నిద్ర పోవునట్లు నటించు. F. quarrel = జగడము నటించు. F. dress = బట్టలు తొడుగుకొనునటుల నటించు. F. asceticism = సన్యాసత్వమును నటించు.

**feint, (ఫేన్‌ంట్)** *n.* 1) a deceptive action made to disguise what is really intended, వంచన. 2) pretence, కపటము. 3) a mock attack by a military force intended to draw the enemy's attention away from the true attack, కపట యుద్ధము. 4) a deceptive move in a competitive sport, పోటీ పందాలలో అవతలి పక్షంవారిని నమ్మించటానికి చేసే చర్య.

**fe-lic'itate,** (ఫెలిసిటేట్) *vt.* to congratulate somebody or wish somebody happiness, సంతోషమగుగాకయని కోరు, కూడ సంతోషించు.

**fe-lic'ita'tion,** (ఫెలిసిటేషన్) *n.* 1) an act of congratulation, సంతోషమగుగాక యని కోరుట. 2) congratulation, అభినందనము. 3) wish somebody happiness, కూడ సంతోషించుట.

**fe-lic'itous,** (ఫెలిసిటస్) *a.* 1) pleasing or agreable, happy or fortunate, సంతోషకరమైన, సంతోషము గల. 2) happily expressed, మిగుల యుక్తమైన వచనముతో చెప్పబడిన. 3) appropriate or highly suitable, తగిన, యుక్తమైన.

**fe-lic'ity,** (ఫెలిసిటి) *n.* 1) happiness or contentment, ఆనందముతో, సంతోషము. 2) skill, చతురత, నేర్పు. 3) something producing happiness, ఆనందము కలిగించునది. 4) an appropriateness or pleasing manner, యుక్తమైనది,తగినది.

**fe-line,** (ఫీలయిన్) *a.* 1) belonging to the or typical of animals of the cat family including lions, tigers and domestic cats, catlike, పిల్లిజాతి సంబంధమైన. 2) similar to a cat especially in graceful movment or stealthiness. –*n.* పిల్లివలె శరీర నిర్మాణముగల. 3) an animal belonging to the cat family. Domestic cats, lions, and tigers are felines, పిల్లిజాతి జంతువు. F. amenities = హృదయమర్మములను భేదించునట్టి, జిత్తుల మారియెత్తుల మాటలు.

**fell,** (ఫెల్) *a.* 1) cruel. –*n.* క్రూరమైన. 2) hide. –*vt.* తోలు. 3) cut down. *p.t.* of Fall, నతికి పడద్రోయు, కొట్టి పడవేయు. F. –est foes = నిర్దయులగు వైరులు. F. disease = వాతరోగము. F. monger = తోళ్ళబేరముచేయువాడు. F. lurking = ఘాతుక దృష్టితో తచ్చాడెడువాడు.

**fel'latio** (ఫెలేషియో) *n* : oral stimulation of the penis, నోటితో పురుషాంగమును స్తంభింపచేయుట.

**fell-er,** (ఫెల్లర్) *n.* 1) some body who cuts down trees, చెట్టు మొదలగునవి నఱకువాడు. 2) a person who or a machine attachments that fells seams, చెట్లు నఱుకువాడు, నఱుకునది. 3) a man or boy, మనుష్యుడు లేక పిల్లవాడు.

**fell'ness,** (ఫెల్‌నెస్) *n.* cruelty, lack of kindness, నిర్దయత్వము.

**fel'low,** ★★ (ఫెలో) *n.* 1) companion or colleague, తనతోటివాడు, సహవాసి. 2) an equal, సమానుడు. 3) either one of a pair of objects, mate, జోడు, జత. 4) member of a society, సభికుడు, సాంఘికుడు. 5) a person, మనుష్యుడు, ఒకడు. 6) somebody considered to be socially inferior, espcially in belonging to the working class or not having money, సాంఘికముగా తక్కువ వర్గమునకు చెందినవాడు. 7) somebody on the governing board of the university or college usually also a member of the teaching staff, విశ్వవిద్యాలయ సభ్యుడు. 8) a graduate student who is supported by a university to teach or do research, పట్టభద్రత తరగతిలో చదవుతున్న విద్యార్థి. 9) a man or a boy, పరుషుడు లేక బాలుడు. 10) A young f. = యువకుడు, 11) an ignoble or mean man. తుచ్ఛుడు, నీచుడు F. citizen = ఏకదేశస్థుడు, స్వీయదేశస్థుడు. 12) Fine f. = సులక్షణుడు, 13) Jolly f. = రసికుడు. 14) F. creature = సజాతీయుడు. 15) F. feeling = సోదర సానుభూతి. *adj.* 16) belonging to the same group, occupation, rank or location, ఒకే వర్గ మునకు చెందిన.

**fel'low-creature,** (ఫెలోక్రీచర్) *n.* తన్ను సృజించిన సృష్టికర్త చేతనే సృజింపబడిన జీవి లేక జంతువు, తనవంటి ప్రాణి.

**fel'low-feel'ing,** (ఫెలోఫీలింగ్) *n.* sympathy, an awareness of having interests in common with others people and feeling sympathy for them, కనికరము, దయ.

**fel'low-servant,** (ఫెలోసర్వెంట్) *n.* an employee whose employer's not legally responsible for harm or injury done to him or her by another employee, తోటినౌకరు.

**fel'lowship,** ★ (ఫెలోషిప్) *n.* 1) companionship, a sharing of common interests goals experiences or views, సహవాసము, స్నేహము. 2) a group of people who share common interests goals or views, సమాజము. 3) membership of governing body of a university or college also involving teaching duties, విశ్వ విద్యాలయ సభ్యత్వము.

**fel'low-student,** (ఫెలోస్టూడెంట్) *n.* schoolmate or a college mate, somebody who has studied or who has been studying in the same college, school or educational institution with another student, కూడ చదివెడు విద్యార్థి, సహాధ్యాయి.

**fel'ly,** (ఫెలీ) *n.* an outer wooden rim of a wheel or a segment of this with a metal tyre shrunk around it, బండి చక్రముయొక్క చుట్టును ఉండు కొయ్య భాగము.

**fel'on,** (ఫెలాన్) *n.* 1) criminal, నేరస్థుడు, గొప్ప తప్పు చేసినవాడు. 2) somebody whose behaviour and actions are evil or depraved. *adj.* చెడుచేసినవాడు. 3) characterized by evil or depravity, చెడు.

**fe-lo'nious,** **(ఫెలోనియస్)** *a.* 1) criminal, relating to felonies or consisting a felony, తప్పైన, దుర్మార్గమైన. 2) characterised by evil or depravity, చెడుదైన.

**fel'ony,** **(ఫెలనీ)** *n.* serious crime such as murder that is punished more severely than a misdemeanour, నేరము, మహాపరాధము.

**fel'spar,** **(ఫెల్‌స్పార్)** *n.* moonstone, an extremely common aluminosilicate mineral found in most igneous and metamorphic rocks and many sediments, ఒక రకపు శిల, చంద్రకాంతము, భూస్ఫటికము, ఫేనోపలము.

**felt,** **(ఫెల్ట్)** *p.t. & p.p.* of feel. –*n.* 1) a synthetic fabric made by the process of matting used to seal roofs. *vt.* నేయకుండ బొచ్చును గట్టన వేసి చేసిన ఒక విధమైన వస్త్రము లేక బనాతు టోపీ, కృత్రిమ వస్త్రము. 2) to become matted or come to resemble felt, కృత్రిమ వస్త్రముగా చేయు.

**fe-luc'ca,** **(ఫిలుకా)** *n.* a small sailing boat with curving triangular sailing, ఒక మోస్తరు పడవ.

**fe'male,** ★★★ **(ఫిమేల్)** *n.* 1) woman, (మనుష్యులలో) ఆడుది, స్త్రీ. 2) relating to, belonging to or considered typical of women or girls, జంతువులలో) పెట్ట, పెంటి. –*a.* ఆడు, స్త్రీలకు సంబంధించిన. 3) relating to belonging to or characteristic of the sex that produces eggs or young, పిల్లలను కనగలిగిన జాతికి చెందిన. The f. sex = ఆడుజాతి. F. craft = స్త్రీ భేదములు. F. apartment = స్త్రీలగది. F. of rank = కులాంగన, మహిళ. F. servant = దాసి.

**feme** **(ఫీమ్)** *n* : (in law) 1. a woman or wife, స్త్రీ లేక భార్య.
*feme covert – a married woman*
*feme sole – a woman without a husband*

**fem'inine,** ★ **(ఫెమినిన్)** *a.* 1) pert. to the female sex, ఆడు, స్త్రీ, సం. 2) conventionally believed to be typical of or appropriate for a woman or girl , స్త్రీవంటి,స్త్రీకి తగిన. 3) considered to be specific to women, స్త్రీలకు మాత్రమే తగినట్టి. 4) effeminate, used to describe qualities, actions, or types of behaviour in a man or boy that are conventionally associated with women or girls, ఆడ లక్షణాలుగల. 5) womanly, స్త్రీలింగమైన. 6) F. gender = స్త్రీలింగము.

**fe'mur,** **(ఫిమర్)** *n.* 1) main bone in human thigh, ఊర్విక, ఊర్వస్థి. 2) thighbone. Fem'oral, *a.* తొడయెముక. 3) relating to or contained in the thigh, తొడ సం., తొడలోని.

**fen,** **(ఫెన్)** *n.* 1) moor, పట్టు. 2) low lying inland marshy area, now after drained and cultivated because of its nutrient rich soil, చిత్తడి భూమి.

**fence,** ★★ **(ఫెన్స్)** *n.* 1) hedge, కంచె. 2) enclosing structure, వెలుగు. 3) protection, కాపు, రక్షణము. 4) the art of practice of fencing, ఆయుధ విద్య, సాము. 5) buyer of stolen goods, దొంగసామానులు కొనేవాడు. 6) Ring f. = గుండ్రని కంచె. –*vt.* 7) hedge, ఆవరణకు చుట్టును కంచెవేయు. 8) protct. –*vi.* కాచు. 9) to fight with a slender sword, రక్షించు. 10) to avoid answering a question, ప్రశ్నలకు జవాబులు ఎగవేయు. 11) to engage in repartee or witty argument with somebody, వాదించు.

**fen-cer,** **(ఫెన్సర్)** *n.* a person who is engaged infighting with a slender sword with another person, సాముచేయువాడు, గరిడీచేయువాడు.

**fen'cing,** **(ఫెన్సింగ్)** *n.* 1) the art of practice of attack and defence with the slender swords or the foil, సాము, గరిడీ. 2) materials used in making fence. e.g. posts and wire, కంచె కట్టటానికి వాడే సామగ్రి. 3) fences considered collectively, కంచెలు. 4) evasiveness in responding to questioning, తప్పించుకొని ఎగగొట్టటం. 5) repartee or witty argument, ప్రతివచనం హాస్య ప్రసంగం. 6) the business of buying and selling stolen goods, దొంగతనం చేసి తెచ్చిన సరకులను అమ్ముట.

**fend,** **(ఫెండ్)** *vt. & vi. (contr.* of Defend) 1) to defend something or somebody from harm, తప్పించుకొను, కాచుకొను. 2) to strive or make an effort. *n.* శ్రమించు, కష్టపడిపనిచేయు. 3) an effort especially one somebody makes for himself or herself, కృషి, శ్రమ.

**fend'er,** **(ఫెండర్)** *n.* 1) a metal guard built on to the front of an open fire to prevent coals from falling out, రక్షణము, పడవలో అడుగునది ఓడకు తగులకుండ కట్టు దిండు, నిప్పు చెదరకుండ పొయ్యి యెదుటనుంచెదు ఇనుపచక్రము. 2) a metal guard built on to the front of a locomotive to push away obstruction and lessen injury to people or animals struck by the locomotive, రైలువంటి స్వయంచాలిత వాహనాలలో ముందు భాగాన ఉండే లోహ రక్షణ కవచము. 3) an inflatable cylinder, rubber tyre or something similar hung over the side of the vessel to protect it from rubbing against a pier or another ship, రక్షణ మెత్త.

**fen'nel,** (ఫెనల్) *n.* an aromatic plant of European origin, the seeds and feathers leaves of which have a light aniseed flavour and are used in cooking, సోపు, పెద్దజీలకఱ్ఱ వంటి ఒక దినుసు గింజలు.

**fen'ny,** (ఫెనీ) *a.* marshy, చిత్తడి భూమిగానున్న.

**fen'ugreek,** (ఫెనుగ్రీక్) *n.* 1) a Eurasian plant with white flowers and aromatic seeds, మెంతిచెట్టు. 2) the aromatic seeds of the fenugreek plant, used medicinally and to flavour food, మెంతులు.

**fe'ral,** (ఫెరల్) *a.* 1) having become wild from a state of domestication as animals, or from a state of cultivation, as plants, మచ్చిక తప్పి అరణ్యమృగప్రాయమందిన, అడవి సంబంధమైన, క్రూరమైన. Feine, *a.* అడవి మృగమునకు సంబంధించిన, మోటయిన.

**fer'etory,** (ఫెరిటరీ) *a.* a container or an area in a church where relics are kept, క్రైస్తవసన్యాసుల గోరీ.

**fer'ial,** (ఫెరియల్) *a.* in a Roman catholic church any week day on which there is no feast, పని జరగని, సెలవు దినములకు సంబంధించిన, క్రూరము, వన్యము.

**fer-in'gee,** (ఫెరంగీ) *n.* పరంగివాడు.

**fer'ment,** (ఫెర్‌మెంట్) *vi.*1) undergo organic decomposition. –*vt.* పులియు,పులిసి పొంగు. 2) to subject something to fermentation or be subjected to fermentation. –*n.* పులియబెట్టు. 3) a state or situation of extreme agitation or commotion about something, పులియుట, పొంగు, వేడిమి, అల్లకల్లోలము. 4) substance like an agent, an enzyme or cell that causes fermentation, పులియునట్లు చేయు పదార్థము.

**fer-men-ta-tion,** (ఫెర్మెంటేషన్) *n.* 1) the biochemical process in which a micro organism breaks down a substance into simpler ones especially the creation of alcohol by the action of yeast on sugar, పులియుట, పొంగుట. 2) agitation, excitement, commotion, పొంగు, అల్లకల్లోలము, కలత.

**fern,** (ఫెర్న్) *n.* a plant that has roots stems and fronds but no flowers and reproduces by means of spores, అడవి మొక్క , పుష్పించని జాతికి చెందిన ఒక మొక్క.

**fern'ery,** (ఫెర్నరీ) *n.* 1) a place where ferns are grown, పలు దినుసు మొక్కలను పెంచెడు స్థలము. 2) a collection of growing ferns, ఫెర్న్ మొక్కల సమూహము.

**fe-ro'cious,** (ఫెరోషియస్) *a.* 1) very intense, క్రూరమైన, ఉగ్రమైన. 2) very fierce or savage, grim, భయం కరమైన, భీతికరమైన.

**fe-ro'city,** (ఫెరోసిటి) *n.* 1) fierceness, క్రౌర్యము. 2) savageness, క్రూరత్వము. 3) grimness, భయంకరము.

**fer'reous,** (ఫెరస్) *a.* relating to or containing iron, ఆయోధర్మ సంబంధమైన, లోహమయమైన.

**fer'ret,** (ఫెరెట్) *n.* 1) a typically albino polecat bred for use in hunting rabbits or rats and kept as a pet, ముంగిస వంటి ఒక జంతువు. 2) a narrow silk tape used for edging or binding fabric.–*vt.* ముతక పట్టునాడా. 3) to hunt rabbits or rats using a ferret, వెతకి దాగిన స్థలమునుండి పాఱదోలు, వెతకిపట్టు లేక కనుగొను.

**ferr'ic,** (ఫెరిక్) *a.* containing iron, especially with a valency of three, ఆయసమైన.

**'ferro'concrete** *(ఫెరొకాంక్రీట్)* *n* : concrete strengthened by use of iron, ఇనుముతో బలంగా తయారుచేయబడిన కాంక్రీటు. *(eg : reinforced concrete)*

**'ferrous** *(ఫెరస్)* *adj* : containing iron, ఇనుమును కలిగియున్న *(eg : ferrous metals)*

**fe'rrule,** (ఫెరూల్) *n.* 1) a metal ring or a cap on the end of a cane & c., బెత్తము మొ. వాని పొన్ను లేక కట్టు, అనగా లోహపు ఉంగరము. 2) a metal cylinder used to make a pipe joint, గుండ్రంగా ఉండే లోహపు అతుకు గొట్టం. 3) a connection that joins the pieces of a fishing rod consisting of male and female couplings that fit together, చేపలు పట్టే గాలపు కఱ్ఱను 'ఆడమగ' జంటకా (కపిలింగులు) లతో ఒకటిగాచేయుట.

**fer'ry,** ★ (ఫెరీ) *n.* 1) a boat used to transport passengers vehicles or goods across water, especially one operating regularly across a water source, ఏటిని దాటించెడి పడవ. 2) a commercial service transporting passengers vehicles or goods across water, వ్యాపార రవాణా సేవలు, నీటి రవాణాచేయు హక్కు. 3) a legal right to operate and charge for a ferry service, దోనె, పడవ, –*vt.* & *vi.* పడవలో ఏటిని దాటించు, పడవలో ఏటినిదాటు.

**fer-ry-boat',** (ఫెరీబోట్) *n.* a boat used to transport passengers, vehicles or goods across water, ఏఱుదాటు పడవ.

**fer-ry-man,** (ఫెరీమన్) *n.* somebody who owns operates or works on a ferry, ఏటిలో పడవ నడుపువాడు.

**fer'tile,** ★ **(ఫొటైల్)** *a.* 1) capable of breeding or reproducing, బిడ్డలను కనగల. 2) fruitful, ఫలవంతమైన. 3) able to produce fruits or seeds, rich, సారవంత మైన. 4) readily able to produce new ideas, inventive, అధిక కల్పనాశక్తిగల. 5) used to describe an egg or seed that has the capacity to grow and develop; సత్తువగల, rich in plant nutrients, అభివృద్ధిచెందుతూ పెరుగగల.

***synonyms*** **:** fruit bearing, productive, yielding.

***antonyms*** **:** arid, barren

**fer'tility,** H **(ఫొటిలిటి)** *n.* 1) fruitfulness, the quality or condition of being fertile, సారము, సత్తువ, ఫలవంతము. 2) the birth rate of a population, జననాలరేటు..

**fer'tili-zation, (ఫర్టిలైజేషన్)** *n.* 1) applying fertiliser to soil or plants, ఎరువు వేయుట. 2) the act or process of enabling reproduction by insemination or pollination, ఫలవంతముగా చేయుట. 3) the union of male and female reproductive cells, స్త్రీ పురుష బీజాణువు సంయోగము చెందుట.

**fertilize, (ఫర్టిలైజ్)** *vt.* to apply fertiliser to soil or plants, make fertile, భూమికి సత్తువను కలుగజేయు, ఎరువువేయు.

**fer'ula, (ఫెరూల)** *a.* వేత్రము.

**fer'vency, (ఫెర్వన్సీ)** *n.* 1) extreme intensity of emotion or belief, మనఃపూర్వకత. 2) ardor, earnestness, ఉత్సాహము, ఆసక్తి. 3) intense heat, అతి ఎక్కువ వేడిమి.

**fer'vent, (ఫెర్వెంట్)** *a.* 1) showing ardent or extremely passionate enthusiasm, మనః పూర్వకమైన. 2) so hot as to glow, ardent, earnest, తీక్షణమైన, తీవ్రమైన, ఉగ్రమైన, వేడిగల.

***synonyms :*** animated, earnest, vigorous
***antonyms :*** calm, pacified, weak

**fer'vently, (ఫెర్వన్ట్లీ)** *adv.* ardently, in an ardent manner, మనఃపూర్వకముగా.

**fer'vor, Fer'vour, (ఫెర్వర్)** *n.* 1) ardor, తీవ్రము. 2) earnestness, మనఃపూర్వకత.

**fes'cue, (ఫెస్క్యూ)** *n.* a perennial grass that has spiky leaves, పిల్లలకు అక్షరములను చూపుటకై ఉపయోగించెడు బెత్తము, శలాక, పుడక, పచ్చిక.

**fes'tal, (ఫెస్టల్)** *a.* 1) festive, పండుగ సం. 2) relating to a festival or someother thing, ఉత్సవ సం.

**fester, (ఫెస్టర్)** *vi.* 1) to produce pus because of an infection or ulceration usually on the skin, చీముపట్టు, చీముపోయు. 2) become rotten, రేగు, కుళ్లు. 3) to become or make somebody become increasingly bitter irritated క్షీణదశకు చేరు. –*n.* పుండు, కురుపు.

**fes'tival,** ★★★ **(ఫెస్టివల్)** *a.* 1) typical or appropriate to a festival, a day period of celebration, one of religious significance, ఉత్సవమైన. 2) festive. –*n.* పండుగైన. 3) festive celebration, ఉత్సవము, పండుగ. 4) a programme or series of performances or other cultural events usually held at regular intervals, often in one place, సాంస్కృతిక కార్యక్రమములు.

**fes'tive, (ఫెస్టివ్)** *a.* 1) festival or holiday, ఉత్సవమైన. 2) relating to, suitable for or typical of a feast, సంతోషమైన. 3) festal, వేడుకైన. 4) marked by cheerfulness, and joy, joyous, సంతోషకరమైన.

**fes-tivity, (ఫెస్టివిటి)** *n.* 1) festival, వేడుక, ఉత్సవము, పండుగ. 2) celebrations or merry making, సంబరము. 3) gaiety, ఉల్లాసము. 4) joy, the enjoyment or merry making typical of a celebration, ఆనందము.

**fes-toon, (ఫెస్టూన్)** *n.* 1) an ornamental chain of flowers, leaves or ribbons hanging in a loop or curve between two points, తోరణము. 2) a curved or painted representation of a festoon. *vt.* తోరణమువలె కళాత్మకముగా తీర్చుట. 3) decorate something with festoons, తోరణములతో అలంకరించు.

**fetch,** ★★ **(ఫెచ్)** *vt.* 1) to go after and bring back somebody or something, పోయితెచ్చు. 2) to make somebody or something appear or come, go and bring, get, తీసికొని వచ్చు. 3) to sell for a certain price, కొంత ధరకు అమ్ము. 4) to retrieve animals that have been thrown or shot, తిరిగి పొందు.

**fete, (ఫెట్)** *n.* 1) a religious festival, పండుగ. 2) festival, a bazar, sale or other event organised to raise money for a cause, విందు, ఉత్సవము. 3) a holiday or day of celebration. శలవు, వేడుక. 4) to entertain or honour somebody with a fete, feast or other entertainment, *vt.* వేడుక లేక గౌరవమునకు విందుచేయు.

**fet'id, (ఫెటెడ్)** *a.* stinking, with a rotten or offensive smell, కంపుకొట్టెడు, దుర్గంధమైన.

**fetish, (ఫెటిష్)** *n.* an object idea or activity that some body is irrationally obsessed with or attached to, పూజ్యభూత వస్తువు.

**fet'lock, (ఫట్‌లాక్)** *n.* 1) the tuft of hair growing on a fetlock, గుఱ్ఱపుకాలి చీలమండకు వెనుక తట్టున వెంట్రుకలుండెడు ఉబ్బెత్తైన భాగము. 2) a part of the lower leg of a horse or related animal siterated above and behind of and projecting down from the associated of joint, అట్టి వెంట్రుకల కుచ్చు.

**fet-ter, (ఫెట్టర్)** *n.*1) a chain or shackle for the feet, సంకెల. 2) restraint. *vt.* లంకె, నిర్బంధము, అడ్డంకి. 3) to chain, to shackle, సంకెళ్ళు వేయు. 4) to restrain, నిర్బంధపఱచు.

**fet'tle, (ఫెటిల్)** *n.* అవస్థ, దశ. *vt.* to make something ready సక్రమ పఱచు, సిద్ధముచేయు,

**fe'tus, Foetus, (ఫెటస్, ఫోయిటస్)** *n.* embryo, పిండము, గర్భము లోని శిశువు.

**feu, (ఫ్యూ)** *n.* 1) a form of land tenure in feudal times in England, పంట నేలకు ఇచ్చు కట్టుబడిసొమ్ము. 2) a piece of land hold by for an annual payment, కట్టుబడికి తీసికొన్న నేల.

**feud, (ఫ్యూడ్)** *n.* 1) any prolonged dispute or quarrel, కలత. 2) a bitter prolonged violent quarrel or state of hostility between families, class or other groups, quarrel, strife, వంశకలహము. 3) fief, మాన్యపు భూమి.

**feu'dal, (ఫ్యూడల్)** *a.* typical of or resembling relating to feudalism, pert. to feuds or fiefs, మాన్యము సం.

**feu'dalism, (ఫ్యూడలిజ్మ్)** *n.* 1) the legal and social system that existed in Medieval Europe in which vassals held land from lords in exchange for military services, యుద్ధమప్పుడు సహాయము చేయుటకు మాన్యములిచ్చు పద్ధతి, మధ్యయుగముల నాటి భూస్వామ్య వ్యవస్థ. 2) a system of economic, political or social organization resembling European feudalism, భూస్వామ్య వ్యవస్థ వంటి విధానము.

**feu'datory, (ఫ్యూడేటరీ)** *a.* 1) relating to or typical of the relationship between a feudal lord and vassal, మాన్యము సం. 2) subject to feudal allegiance to an overload or another state, భూస్వామికి సంబంధించిన. 3) the tenant of a feud or fief, – *n.* పాలెగాడు, మాన్యమును పుచ్చుకొనిన వాడు. 4) somebody holding land by feudal tenure, పాలెగాడుగా నున్న.

**fever, ★ (ఫీవ(ర్))** *n.* 1) abnormally high body temperature, జ్వరము, ఉష్ణము. 2) a body temperature that is abnormally high usually caused by bacterial or viral infections, తీవ్ర శరీర ఉష్ణోగ్రత. 3) a state of intense agitation, excitement, తీవ్ర ఉద్విగ్న స్థితి. 4) an intense and often brief enthusiasm or crazy, తీవ్ర ఆసక్తి. 5) Dengue f. = ఉదర్ద జ్వరము. 6) Eruptive f. = రక్తపిత్త జ్వరము. 7) Hectic f. = అస్థిగత జ్వరము. 8) Intermittent f. = వరుస జ్వరము. 9) Malarial f. = మన్యపు జ్వరము, విషమ జ్వరము. 10) Puerperal f. = సూతికా జ్వరము. 11) Quartan f. = చాతుర్థిక జ్వరము. 12) Quotidi'an f. = ఐకాహికా జ్వరము. 13) Remittent f. = సంతత జ్వరము. 14) Simple f. = సామాన్య జ్వరము, 15) Tertain f. = ద్వ్యాహిక జ్వరము. 16) Typhoid f. = విషజ్వరము. 17) Yellow f. = కుంభకామెల జ్వరము.

**fe'verish, (ఫీవరిష్)** *a.* 1) affected by or having the symptoms of fever, suffering from fever, జ్వరముగల. 2) relating to, causing or caused by fever, జ్వర సం. 3) showing agitation, excitement or restlessness, కలతచెందిన.

**fe'verishness, (ఫీవరిష్‌నెస్)** *n.* 1) the quality having the symptom of fever, జ్వర లక్షణము. 2) the state of having the fever, జ్వరము తగిలి యుండుట.

**few, ★★★ (ఫ్యూ)** *a.* కొద్ది, కొన్ని (*new*), కొందఱు, a grammatical word used to indicate that there are not many or hardly any people or things, *(m & f.)*, not many, small in number. –*n.* కొద్దిమంది, కొద్ది వస్తువులు. A good f. = చాలమంది. Not a f. = కొద్దిమంది కాదు. Some f. = చాల స్వల్పపు మంది, not very many people or things.

> **note :** *few, a few* and *the few* are generally mean a small number. But, *few* suggests only a *negligible* number, *a few* suggests a small number and *the few* suggests a minority of the whole.

**few'ness, (ఫ్యూనెస్)** *n.* smallness, the state of having not very many but only a small in number of things, అల్పసంఖ్య.

**fey (ఫే)** *adj* : 1) strange, otherworldly, వింతైన, మరో లోకానికి సంబంధించిన. 2) behaving in a way that he would die soon, తొందరలో చనిపోతాననే భావనతో ప్రవర్తించునట్టి. 3) mentally unbalanced, మానసిక సమత్వము కోల్పోయిన.

**feyness** - *abs. n;* **feyly** - *adv;*

**fez, (ఫెజ్)** *n.* a brimless felt hat shaped like cone with a flat top, usually red with a black tassel, worn by men, తురుష్కుల టోపీ.

**fiance', (ఫియన్స్)** *(m); n.* పెండ్లి నిశ్చయమైనవాడు, Fiancee; *(f)* పెండ్లి నిశ్చయమైన అమ్మాయి.

**fiasco, (ఫియస్కో)** *n.* a total failure, especially a humiliating or ludicrous one, పూర్తిగా ఫలింపకపోవుట.

**fiat, (ఫియట్)** *n.* 1) command, ఆజ్ఞ. 2) a formal or official authorisation of something, శాసనము.

**fiat money** ***(ఫైయట్ మనీ)*** *n* : inconvertible paper money made legal tender by a Government decree. ప్రభుత్వాదేశంతో చలామణి ద్రవ్యంగా పరగణించబడే మార్చుటకు వీలులేని కాగిత ద్రవ్యము. (ఇది అమెరికాలో ఎక్కువ అమలులో ఉంది.)

**fib, (ఫిబ్)** *n.* 1) an insignificant, harmless or small lie.–*vi.* అబద్ధము, బొంకు. 2) lie, to tell an insignificant harmless or small lie, అబద్ధమాడు.

**fiber, Fibre, ★★ (ఫయిబర్)** *n.* a long slender thread or filament, పీచు, నార, నారలోని ఒకపోగు.

**fibred, (ఫయిబర్డ్)** *a.* having fibre or of the fibre, నారగల.

**fibrous, (ఫయిబ్రస్)** *a.* 1) consisting fibres or resembling fibres, పీచుగానున్న. నారగానున్న, F. root = used to describe a mineral that crystallizes in their elongated threads, నారగల వేరు, పొడవైన పీచుల వంటివి కలిగి ఉన్న.

**'fibula** ***(ఫిబ్యులు)*** *n* : the smaller and outer of the two bones between the knee and ankle, మోకాలికి, మడమకు మధ్య ఉండే రెండు ఎముకలలో బయటి వైపున ఉండే ఎముక. **fibular -** *adj;*

**fic'kle, (ఫికిల్)** *n.* 1) likely to change especially in affections, intentions, loyalties or preferences, unsteady, changeable, స్థిరబుద్ధిలేని, చంచలమైన, చపలమైన. Of a f. disposition = చపల స్వభావము.

***synonyms :*** capricious, fluctuating, un steady

***antonyms :*** constant, steady

**fic'kleness, (ఫికిల్‌నెస్)** *n.* 1) irresoluteness, చంచలము,అస్థిరబుద్ధి. 2) the nature of getting changed or having instability, చపలచిత్తత.

**fic'tile, (ఫిక్‌టైల్)** *a.* 1) moulded in earth or clay by a potter, కుమ్మరవాడు మన్నుతో చేసిన. 2) relating to the making of earthen ware or pottery, కుండల తయారీకి సంబంధించిన. 3) moulded or capable of being moulded. e.g., clay can be for making pottery, సాగెడి గుణముగల.

**fic'tion, ★★ (ఫిక్షన్)** *n.* 1) fable, కల్పన, కల్పనాకథ. 2) fabrication, literary works of imaginative, కట్టుకథ. 3) a novel, a story or other work of fabricated story, కల్పిత కథ. 4) something that is untrue and has been made up to deceive people, యథార్థముకాని కథనము.

***synonyms :*** fable, fantasy, legend

***antonyms :*** fact, reality, truth

**fic'tionist, (ఫిక్షనిస్ట్)** *n.* one who writes novels, stories and other literature of fiction, కల్పనకథ వ్రాయువాడు.

**fic'tious, (ఫిక్షస్)** *a.* 1) false, not true or genuine and intended to deceive, fabulous, false, కల్పితమైన. 2) invented by somebody's imagination especially as part of a work of fiction, కృత్రిమముగా సమకూర్చిన.

**fid, (ఫిడ్)** *n.* అన్నపుముద్ద, *(nav.)* పావిడోలు, a tapered wooden instrument used to separate the starches of a rope in splicing;చారుకట్ట (నావలలో క్రిందికొయ్యమీద యెత్తినపుడు ఆ మీది కొయ్య యెత్తినపుడు ఆ మీది కొయ్య బరువును ఆపుటకు ఏర్పఱచిన కట్టె. దీనిని ఒకప్పుడు ఇనుముతో కూడ చేయుదురు).

**fid'dle, ★ (ఫిడల్)** *n.* 1) violin, ఫిడేలు. 2) a musical instrument of the viol or violin family, especially the violin, సారంగి. 3) a fraudulent or illegal way of getting money, అనైతిక కార్యము. 4) a difficult activity or operation requiring intricate work with the hands, నైపుణ్యముతో చేయుపని. 5 ) nonsensical or trivial matters of behaviour, అల్ప విషయములు. 6) To play first f. = నాయకత్వము వహించు. 7) To play second f. = అధీన నాయకత్వమును వహించు. 8) to play on violin, –*vt.* సారంగి వాయించు.

**fid-dler, (ఫిడ్లర్)** *n.* 1) violinist, some body who plays the violin, సారంగి వాయించువాడు. 2 ) somebody who plays or fiddles with something aimlessly, లక్ష్యం లేకుండా ఒక వస్తువును నిర్లక్ష్యంగా పట్టించుకోనివాడు. 3) something who cheats or swindles others, ఇతరులను ధన విషయంలో మోసగించేవాడు.

**fid'dle-stick, (ఫిడిల్ స్టిక్)** *n.* 1) a bow for playing a violin, ఫిడేలు వాయించెడు వెండ్రుకలు కట్టిన విల్లు. 2) something that is unimportant or worthless fiddlesticks intjec. used to express mild annoyance, disagreement or impatience, విలువలేని వస్తువు.

**fi-del-ity, (ఫిడిలిటి)** *n.* 1) loyalty to an allegiance, promise or vow, faithfullness, భక్తి, శ్రద్ధ, విశ్వాసము. 2) adherence, విడువమి. 3) faithfulness to a sexual partner, especially a husband or a wife, honesty, నీతి, నమ్మకము. 4) F. of reproduction = accuracy in describing or reporting facts or details, అనువాదముచేయు విశ్వస నీయత.

**fidg'et, (ఫిడ్జెట్)** *vi.* 1) to move about in a restless absent minded or uneasy manner, చపలముగా కదలుచుండు. 2) to fiddle or play with something in a restless absent minded uneasy manner, కదలుచు ఫిడేలు వాయించు.

**fidg'ety, (ఫిడ్జిటి)** *a.* 1) restless, tending to fidget, కదలెడు, నిలచిన చోట నిలువని. 2) restless or ill at ease, చలించెడు.

**fiduciary, (ఫిడూషరీ)** *a.* ధనసంబంధమైన, F. money, ప్రతినిధి ధనము.

**fie, (ఫె)** *interj.* used to express disapproval, annoyance or disgust with somebody or something, ఛీ! ఛీ పో!

**fief, (ఫీఫ్)** *n.* feud, a piece of land rather than money, formerly granted by a feudal lord to somebody in return for service, మోఖాసాభూమి, మాన్యపుభూమి, ఇనామునేల.

**field, ★★★ (ఫీల్డ్)** *n.* 1) cultivated ground;, పొలము, మడి, చేను. 2) scope, room, యుద్ధభూమి, బయలు, మైదానము, an open space చోటు, అవకాశము. 3) To be slain in the f. = యుద్ధ భూమిలో చంపబడుట. 4) To gain in the f. = యుద్ధ భూమిలో పైచేయి అగుట. 5) To keep the f. against the enemy = శత్రువునకు యుద్ధరంగము స్వాధీనము కాకుండ చేయుట. 6) To lose the f. = యుద్ధరంగమున అపజయ మొందుట. 7) F.bed = యాత్రికశయ్య. 8) F. book = భూమి కొలతయందుపయోగించు పుస్తకము. 9) F. day = కవాతు చేయు రోజు. 10) F. equipage = యుద్ధసామగ్రి. 11) F. gun = యుద్ధములో బండిపైనుంచి ప్రయోగించు చిన్న ఫిరంగి.

**field-marshal, (ఫీల్డ్‌మార్షల్)** *n.* an officer holding the highest rank in the British army or in the armies of some other countries, సేనాధిపతి.

**field-mouse, (ఫీల్డ్ మౌస్)** *n.* a small Eurasian mouse with large eyes and ears and a long tail that lives in fields and gardens, పొలము ఎలుక.

**field-officer, (ఫీల్డ్ ఆఫీసర్)** *n.* a military officer of the middle rank. e.g. a major, colonel, దండులోని ఒక ఉద్యోగస్థుడు.

**field-piece', (ఫీల్డ్ పీస్)** *n.* field -gun, a small range mortar used in combats and on battle-fields, చిన్న ఫిరంగి.

**field -sport, (ఫీల్డ్ స్పోర్ట్)** *n.* outdoor country sports that involve killing or capturing animals especially hunting, shooting and fishing, కసరత్తు, వేట, సాము మొ.ది.

**fiend, (ఫీన్డ్)** *n.*1) devil, దయ్యము. 2) an evil supernatural being, especially a device from hell, పిశాచము. 3) somebody who is extremely wicked or cruel, చెడువాడు, దుర్మార్గుడు. 4) somebody who is keen and devotedly interested in a particular topic, occupation or activity, బలమైన ఆసక్తిగలవాడు.

**fiend'ish, (ఫీన్డిష్)** *a.* 1) like a devil or demon, పిశాచతుల్యమైన. 2) devilish, నిర్దయాత్మకమైన. 3) characterised by devilish cunning, ingenuity and malice, కపట నైపుణ్యంగల. 4) extremely difficult to solve or analyse, తీర్చడానికి, తెలుసుకోడానికి అతి కష్టము అయిన.

**fierce, ★★ (ఫియర్స్)** *a.* 1) ferocious, cruel, భయంకరమైన. 2) violent, characterised by or showing aggression or anger, ఉద్రేకమైన, బలమైన. 3) characterised by the violence or intensity of the forces, activity or participants involved, క్రూరమైన, ఉగ్రమైన. 4) deeply and intensively felt and often aggressively expressed, గాఢమైన.

*synonyms :* brutal, ferocious, wild
*antonyms :* calm, gentle, kind.

> **Note :** Fierce, ferocious and savage - all mean wild and cruel. But Fierce suggests violent feelings.Ferocious suggests brutal appearance Savage suggests uncivilized attitude.

**fiere'ly, (ఫియర్లీ)** *adv.* 1) furiously, in a fearful or ferocious manner, భయంకరముగా. 2) unkindly, క్రూరముగా. 3) cruelly, తీవ్రముగా.

**fierce'ness, (ఫియర్స్‌నెస్)** *n.* 1) ferociousness, భయంకరత్వము. 2) ferocity, క్రూరత. 3) the nature or quality of fear, తీవ్రత, ఉగ్రత.

**fiery, (ఫైరీ)** *a.* 1) glowing hot by burning or full of hot; consisting of fire, అగ్నిమయమైన, 2) like fire, నిప్పువంటి. 3) ardent, తీవ్రమైన.
***synonyms :*** afire, burning, heated
***antonyms :*** cold, impassive, patient

**fi'esta** ***(ఫిఎస్టా)*** *n* : 1) a holiday celebration. సెలవు రోజు సరదా. 2) a religious festival in some countries. కొన్ని దేశాలలో మత సంబంధమైన పండుగ.

**fife, (ఫైఫ్)** *n.* a small high pitched flute without keys often used in military and marching bands, వేణువు, పిల్లనగ్రోవి.

**fif'er, (ఫైఫర్)** *n.* a person or some body who blows the musical instrument, పిల్లనగ్రోవి ఊదువాడు.

**fif'teen', (ఫిఫ్టీన్)** *a.* & n. 1) the number 15, something in a numbered series with a value of 15, పదునయిదు. 2) a group of 15 objects or people, వస్తువుల సమూహము. 3) a team of fifteen players, 15 మంది క్రీడాకారుల దళము.

**fif'teenth', (ఫిఫ్టీన్త్)** *a.* one of 15 equal parts of something; the ordinal number assigned to item number 15 in a series, పదునయిదవ. *–n.* పదునయిదవ భాగము.

**fifth, (ఫిఫ్త్)** *a.* 1) one of five equal parts of something, అయిదవ. –*n.* అయిదవ భాగము. 2) the ordinal number assigned to item number 5 in a series, ఒకశ్రేణిలో 5లోపుగా.

**fifth column (ఫిఫ్త్ కాలమ్)** *n* : a ring of spies operating in an enemy country in times of war, యుద్ధ సమయాలలో శత్రుదేశంలో పనిచేసే గూఢచార దళ వ్యవస్థ.

**fifth columnist –** *n* (a spy.)

**fifth wheel (ఫిఫ్త్‌వీల్)** *n* : 1) an extra wheel of a coach, బండికి ఉన్న నాలుగు చక్రాలు కాక అదనంగా ఉండే చక్రము. 2) a superfluous person or thing, అవసరం లేని అదనపు వ్యక్తి లేక వస్తువు.

**fif'tieth, (ఫిఫ్టీయత్)** *a. 1)* one of 50 equal parts of something, ఏబదవ.–*n.* ఏబదవ భాగము. 2) the ordinal number assigned to item numbers 50 in a series, ఒక శ్రేణిలో ఏబది.

**fif'ty, (ఫిఫ్టీ)** *a.* & n. 1) the number 50, equal to 5 times 10, ఏబది. 2) the ordinal number assigned to item number 50 in a series, ఏబది వస్తువులలో 50 వస్తువులు లేక మనుష్యులు గల.

**fig, (ఫిగ్)** *n.* 1) sweet tasting, అత్తిచెట్టు, అత్తిపండు, (నీచార్థ మందు) తృణమాత్రము. The holy f. = అశ్వత్థము, రావి (చెట్టు) Wild f. = అడవి అత్తిచెట్టు, బ్రహ్మమేడిచెట్టు.

**fight, ★★★ (ఫైట్)** *vt. & vi.* 1) strive contend, జగడమాడు, పోట్లాడు. 2) to f. shy of = అయిష్టముతో పోరుట. 3) to f. it out = అంత్యమువరకు పోరి చూచుట. 4) combat, *n.* జగడము. 5) battle, యుద్ధము. 6) struggle, పోట్లాట. In the heat of the f. పోరాటపువేడిమిలో, Single f. = ద్వంద్వ యుద్ధము.

**Note :** The words fight, combat and conflict mean struggle of one kind or other.
Fight suggests a direct struggle between two or more persons.
Combat suggests a battle between armed forces.
Conflict suggests clash of interests, ideas etc.,

**fight'ing, (ఫైటింగ్)** *a.* యుద్ధము చేయుచున్న, యుద్ధమునకు తగిన. To live like f. cocks = పందెముల నిమిత్తము పెంచబడు కోళ్లవలె మంచి ఆహార పానీయములను తినుచు జీవించుట.

**fig'ment, (ఫిగ్‌మెంట్)** *n.* 1) fiction, కల్పన. 2) something produced by or only existing in somebody's imagination, కట్టుకథ.

**fig'urative, (ఫిగరేటివ్)** *a.* 1) not literal, using or containing a nonliteral sense of a word or words, ఉపమానముగా లేక అలంకారముగా చెప్పబడిన. 2) relating to or representing form in art by means of human or animal figures, చిత్ర రూపములో గల. 3) abounding in figure of speech by means of human or animal figures, అర్థాలంకారములతో నిండియున్న. 4) using an allegorical or emblamatic human or animal figure to respond an abstract idea or quality, సంకేతాత్మక చిత్రములను చూపు.

**fig'uratively, (ఫిగరేటివ్‌లీ)** *adv.* in a way using or containing a non literal sense of a word or words, ఉపమానముగా, అలంకారముగా.

**fig-ure, ★★★ (ఫిగర్)** *n.* 1) form, ఆకృతి. 2) shape, ఆకారము, రూపము. 3) picture, బొమ్మ, ప్రతిమ. 4) a numeral, అంకె. 5) diagram, రేఖాచిత్రము. 6) F. of speech = అలంకారము. 7) Cur a f. = కీర్తిపొందు, పేరుతెచ్చుకొను. –*vt.* 8) shape, ఆకారము కల్పించు. 9) imagine, భావించు. –*vi.* ప్రవర్తించు, ప్రసిద్ధిని పొందు.

**fi-la'ceous, (ఫిలాసియస్)** *a.* పోగులు – దారములుగల.

**fil'ament, (ఫిలమెంట్)** *n.* 1) thread, a slender strand or fibre of a material, నూలుపోగువంటిది. 2) a thin wire or ribbon which when an electric current passes through it acts as the light producing element, విద్యుత్ బల్బులో తీగ వాహకము.

**fila'ria, (ఫిలారియా)** *n.* బూర, బోదరోగక్రిమి. Filaria'sis, *n.* బోదరోగము, ఏనుగకాలు, శ్లీపదము.

**'filature (ఫిలేచర్)** *n* : 1) a process of reeling silk from cocoons. పట్టుకాయల నుండి పట్టుదారం తీసే ప్రక్రియ. 2) a place where silk is reeled from cocoons. పట్టుకాయల నుండి దారము తీయు స్థలము.

**filch, (ఫిల్చ్)** *vt.* pilfer, to steal something furtively, usually a small item or amount of little value, దొంగిలించు.

**file, ★★★ (ఫైల్)** *n.* 1) line, వరుస, పంక్తి. 2) list, జాబితా. 3) a collection of letters & c, జాబులు మొ. వాని దొంతి. 4) a metal tool with sharped ridges that is used to smooth down or wear away wood or metal.–*vt.* జాబులు గుచ్చెడు తీగె, ఆకురాయి. 5) to smooth or wear away the surface of something using a file, ఆకురాతితో రాచు. 6) place in a f., జాబులు మొ. వానిని దొంతిగా చేర్చు, దాఖలు చేసికొను. 7) place before a court, (అర్జీ మొ. వానిని) దాఖలుచేయు. –*vi.* ఒకని వెంట ఒకడు వరుసగా పోవు. 8) To gnaw a f. = నిరర్థక కార్యమును చేయుట. 9) Rank and f. = సామాన్య జనులు. 10) To draw up in f-s = పంక్తులుగా తీర్చు. 11) To f. with = సమ్మేళనమొనర్చు 12) To f. off = ఆకురాయితో రాయి.

**fil'emot, (ఫైల్‌మాట్)** *n.* ఎండిన ఆకు రంగు.

**filer, (ఫైలర్)** *n.* a person who files to smooth or wear away the surface of something using a file, సానబట్టువాడు.

**'filet (ఫీలిట్)** *n* : a kind of net with square mesh, చదరపు జాలీలుండే ఒక రకం వల.

**fi'lial, (ఫిలియల్)** *a.* 1) relating or appropriate to a child's relationship with or feelings towards his or her parents, pert. to or becoming son or daughter, కుమారునికి లేక కుమార్తెకు తగిన, పుత్ర లేక పుత్రికాయోగ్యమగు. 2) F. love = పుత్ర పుత్రికాయోగ్యమైన ప్రేమ. 3) F. obedience = మాతాపితృయోగ్యమైన విధేయత.

**fil'igree, (ఫిలిగ్రీ)** *n.* పూసలు, తీగలు మొ. వానితో చేసిన డబ్బీలు మొ. వానిపై నతికించు వెండి, బంగారముల చిత్రపుపని.

**fil'ing, (ఫైలింగ్)** *n.* F-s = ఊపొడి, the powder or small particles fallen by filing to smooth or wear away the surface of something using a file, ఆకురాతితో ఊచుటవలన పడిన రవ్వ లేక రాపొడి, బీడు.

**fill, ★★★ (ఫిల్)** *vt.* 1) make full, నింపు, నిండించు. 2) become full, (ఒక ఉద్యోగమందు) ఉండు లేక ఉంచు. –*a.* నిండు. 3) To weep one's f. = దుఃఖోపశమనమగు పర్యంతము దుఃఖించుట. 4) To eat one's f. = కడుపునిండ భుజించుట. 5) a full supply, –*n.* కావలసినంత, చాలుకొలది.

***synonyms :*** congest, engage, overspread
***antonyms :*** clear, empty

**fil'let, (ఫిలిట్)** *n.* 1) a little band or ribbon worn to tie the hair of the head, తల వెంట్రుకలను ఎత్తికట్టు నాడా. 2) a boneless portion cut from a fish, a poultry breast or the rib area of a beef, lamb or pork, చేప లేక మాంసములో ఎముక ఉండని మెత్తని భాగము.

**fil'lip, (ఫిలిప్)** *vt.* 1) snap with the finger, వ్రేలితో మీటు లేక కొట్టు, చిటికవేయు. 2) something that stimulates or encourages something or somebody. –*n.* ప్రోత్సాహకముగా చేయు పని. 3) snapping movement of the finger against the thumb, మీటు, చిటిక, మిట్టకాయ.

**fil'ly, (ఫిలి)** *n.* 1) a young mare (female horse) under four years of age, ఆడ గుఱ్ఱపు పిల్ల. 2) an offensive term for a young woman or girl, యువతిని (అగౌరవంగా) పిలిచే పదం.

**film, ★★★ (ఫిల్మ్)** *n.* 1) a thin layer, పొర. 2) films collectively considered as a medium for recording events, a form of an entertainment or an art form. *vt.* చలన చిత్రాలు. 3) to record somebody or something on film, ఫోటోతీయు. 4) to make or be involved in the making of a motion picture, చలనచిత్రము తీయు.

**filmy, (ఫిల్మీ)** *a.* 1) membranous, పొరలుగల. 2) consisting or made of very thin translucent material, తేలిక అయిన. 3) covered or misted over with a thin layer of something, పల్చనిపొర లేక ఫిలిమ్‌తో కప్పబడిన.

**fil'ter, ★★ (ఫిల్టర్)** *n.* 1) strainer, a device made of or containing a porous material used to collect particles from a liquid or gas passing through it, నీళ్లు వడియగట్టు సాధనము, –*vt.*వడియగట్టు, 2) strain. –*vi.* (నీళ్ళు) వడియు, ఇంకు లేక దిగు. 3) F. drainer = నీరు వడియగట్టు పాత్ర. 4) F. paper = నీరు వడియగట్టు కాగితము. 5) F. press = నీరు వడియగట్టు మర. 6) F. ring = నీరు వడియగట్టెడి మరకు వేయు వలయము. 7) F. stand = నీరు వడియగట్టు మర నుంచు చట్రము. 8) F. tube = నీరు వడియగట్టు గొట్టము.

**filth, (ఫిల్త్)** *n.* 1) dirt or refuse that is disgusting or excessive, ముఱికి. 2) something considered extremely morally objectionable or obscene, నైతికంగా అభ్యంతరపరచవలసిన పదార్థములు. 3) an offensive term for the police, పోలీసులకు నిందారూపక పదము.

***synonyms :*** foulness, impurity, sludge
***antonyms :*** cleanliness, decency, purity

**filth'ily, (ఫిల్తిలీ)** *adv.* 1) dirtily, in an extremely dirty or disgusting by dirty, అసహ్యముగా. 2) considered extremely morally objecting or strongly disapproving, అశ్లీలాత్మకమైన.

**filth'iness, (ఫిల్తీనెస్)** *n.* extreme, dirtiness, మురికి, రోత, అసహ్యత.

**filth'y, (ఫిల్తీ)** *a.* 1) foul, ముఱికిగానున్న. 2) dirty, రోతగానున్న. 3) unclean, something which is very very dirty and giving very unpleasant smell, అసహ్యముగా నుండెడు.

**fil'trate, (ఫిల్ట్రేట్)** *vt.* 1) to pass through or put thing through a filter, వడియగట్టు. 2) filter, –*vi.* వడియు. 3) percolate; *n.* ఇంకు. 4) the material that emerges from a filtering process usually a liquid or gas from which impurities have been removed, వడియగట్టిన పదార్థము.

**fil'tra'tion, (ఫిల్ట్రేషన్)** *n.* 1) filtering, వడియగట్టుట. 2) percolation, వడియుట, ఇంకుట.

**fim'ble, (ఫిమ్బుల్)** (-hemp), *n.* విత్తులుండని జనుపచెట్టు, (మగజనుము).

**fimbria, (ఫింబ్రియా)** *n.* అంచు.

**fin, (ఫిన్)** *n.* a flexible organ sometimes paddle shaped, fan shaped or triangular extending from the body of a fish or aquatic animal, చేపతెక్క, పొలుసు.

**fi'nal, ★★★ (ఫైనల్)** *a.* 1) ultimate, కడపటి. 2) last, of a number or series of similar things, అంత్యపు. F.cause = కడపటి కారణము.

***synonyms :*** absolute, conclusive, ultimate
***antonyms :*** beginning, indefinite, unfinished

**finale, (ఫినాలి)** *n.* a scene or number that brings a stage performance or an act of a performance to an end, కడపటి.

**fin'ality, (ఫైన్యాలిటి)** *n.* the quality, state or condition of being concluded or decided permitting no further progress or development, పూర్ణత.

**fi'nally, ★★★ (ఫైనలీ)** *adv.* lastly, a long period of time or a long delay and often after previous unsuccess, తుదను, అంతమునకు.

**fi-nance', ★★★ (ఫైనా'న్స్)** *n.* 1) revenue, పన్నుల రాబడి, రాజద్రవ్యము. 2) income, వచ్చుబడి, ఆదాయము. F-s = ద్రవ్యము, సొమ్ము. F. Minister = ఆర్థిక మంత్రి, రాజకోశమంత్రి.

**finan'cial, ★★★ (ఫైనా'న్షియల్)** *a.* 1) pert. to finance, రాజద్రవ్య సం. 2) relating to or involving money or finances, ధన సం.,

**fi-nan'cialist, Fin'ancer, (ఫైనా'న్షియలిస్ట్, ఫైనా'న్సర్)** *n.* 1) treasurer, కోశాధ్యక్షుడు, రాజద్రవ్యాధి కారి. 2) one skilled in financial matters, దివాణపు జమా ఖర్చు లెక్కలు బాగుగ తెలిసినవాడు.

**find, ★★★ (ఫైండ్)** *vt.* 1) to discover something or somebody after a search, కనుగొను, కనిపెట్టు. 2) see, చూచు. 3) gain, attain to, పొందు. 4) learn, understand, తెలసికొను. 4) determine, (న్యాయాధిపతి) నిశ్చయించు. 5) F. out = కనిపెట్టు. 6) F. fault with = తప్పుపట్టు. –*n.* కనిపెట్టబడిన, దొరకినది.

**fin'ding, (ఫైన్డింగ్)** *n.* 1) discovery, కనుగొనుట. 2) a piece of information obtained from an investigation, especially scientific research, పరిశోధనా ఫలితము. 3) verdict, తీర్పు.

**fine, ★★★ (ఫైన్)** *a.* 1) excellent, నాణ్యమైన. 2) beautiful, శ్రేష్ఠమైన. 3) thin,delicate, సన్నమైన. 4) sharp, వాడియైన. 5) pure, మంచి, నీటైన, నిర్మలమైన. 6) F. arts = (సంగీతాది) శృంగార లలితకళలు. 7) a pecuniary penalty, *n.* జరిమానా లేక జుల్మానా, అపరాధము. 8) In f. = తుదకు, కడపట. 9) to mulct, –*vt.* జరిమానావేయు.

**fine'draw', (ఫైన్డ్రా)** *vt.* రఫ్ఫుతీయు, పోగుతీయు.

**fine'ly, ★ (ఫైన్లీ)** *adv.* 1) into small, thin or delicate pieces, చక్కగా, బాగుగా, పసందుగా, సన్నముగా, నాజూకుగా. 2) in a careful delicate or sensitive way, జాగ్రత్తగా నైపుణ్యముతో.

**fine'ness, (ఫైన్నెస్)** *n.* in a delicate and fine manner, సన్నదనము, నాజూకు నాణ్యము, శుద్ధత.

**fin'ery, (ఫైనరీ)** *n.* ornament, showy, decoration, clothing jewellery or accessories that are especially dress and smart usually worn on special occasion, సొగసు, శృంగారము, ఆడంబరము.

**finesse', (ఫైనెస్)** *n.* 1) physical skill, యుక్తి. 2) elegant ability and dexterity, నైపుణ్యము. 3) to use a delicate and skilful approach, –*vt.* తంత్రము చేయు.

**fin'ger, ★★★ (ఫింగర్)** *n.* 1) చేతివ్రేలు, Index f, బ్రొటన వ్రేలి తరువాత వ్రేలు, తర్జని. చూపుడు వ్రేలు 2) The middle f. = నడిమివ్రేలు. 3) The little f. = చిటికెనవ్రేలు. Ring f. = అనామికము, ఉంగరపు వ్రేలు. 4) The f. of God = ఈశ్వరుని శక్తి. 5) To have at one's f. ends = అత్యంతావగాహన కలిగియుండుట. 6) To have f. in every pie = ప్రతి విషయమునందును ప్రవేశము యుండుట. 7) To look through one's f-s = సవిమర్శకముగా తిలకించుట. 8) To stir a f. = ప్రతివిషయమున వ్రేలు ఉంచుట. 9) To twist a peson round his f. = అదుపులో నుంచుట, 10) F. board = సితారు యొక్క పైపొర. 11) F. bowl = భోజనానంతరమున చేతులు కడుగుకొను గిన్నె. 12) To burn one's f-s = వ్రేళ్లు కాల్చుకొనుట. కష్టములో చిక్కుట, 13) touch, to feel or move the finger across something often in a gentle, effectionate or thoughtful way, –*vt.* ముట్టు, తాకు. 14) to tell the police about the where or illegal activities of somebody, పోలీసులకు ఒకని చట్ట వ్యతిరేక కార్యకలాపములను గురించి తెలుపు.

**fin'gering, (ఫింగరింగ్)** *n.* 1) the action or technique of using the fingers in playing a musical instrument, తంతి వాయిద్యమున వ్రేళ్ళు సారించుట. 2) the use of the fingers to do something, వ్రేళ్లను ఉపయోగించుట.



**finger-post, (ఫింగర్‌పోస్ట్)** *n.* guide-post, a notice shaped like a pointing hand indicating the direction and usually the distance to a particular place, దారిని తెలుపుటకు బల్ల కట్టిన స్తంభము.

**finial, (ఫినియల్)** *n.* 1) a carved decoration at the top of the gable, spire or arched on the top or the end of a part of a piece of furniture, శిఖరము మీది పచ్చిక, నిర్మాణ అలంకరణ. 2) a curve the ends of a main stroke in some Italic type faces, అచ్చుపని అలంకరణ.

**fin'ical, (ఫినికల్)** *a.* very attractive and beautiful, అధిక అందము గల, సొగసు గల.

**finish, ★★ (ఫినిష్)** *n* 1) coming to an end or the terminating part of something, సమాప్తి, ముగింపు. 2) a surface texture or final coat applied to something especially wood or metal, పై ప్రత్యేకపొర. 3) a final part of a race, especially a sprint, acceleration or challenging near the finishing line, పరుగుపందెంలో చివరకు చేరుట.

**fin'ish, ★★★ (ఫినిష్)** *vt.* 1) complete, ముగించు. 2) end, to come to an end, సమాప్తిచేయు. 3) exhaust, to eat drink or use all of something, to kill, ruin or exhaust some body or something, కాజేయు. 4) polish to treat something especially wood or metal in order to achieve the design. – *n.* మెఱుగుపెట్టు. 5) completion, సమాప్తి. 6) polish, మెఱుగు.

**fin'ished, ★ (ఫినిష్‌ట్)** *a.* 1) completed, పరిపూర్ణముగా చేయబడిన. 2) produced and completed with skill and professionalism, తీరిన. 3) polished, మెఱుగుపెట్టబడిన. 4) with no further prospect of success or development, ఇక ఏ మాత్రము ఉపయోగము ఉండని.

**fin'ishing, (ఫినిషింగ్)** *n.* 1) the task that completes the production process of a garment, fabric or material.*a.* ఏదేని పనికి కడపట ఇచ్చు మెఱుగు మొదలైనవి. 2) polished after completion, కడపట మెఱుగు పెట్టబడిన.

**fi'nite, (ఫైనైట్)** *a.* 1) subject to measurable limitation ,with an end or limit, మితముగల. 2) limited. *opp.* to Infinite, హద్దుగల, ఆద్యంతములుగల. 3) having a countable number of elements, లెక్కింపగల. 4) appearing in a verb form that limits person number and tense, క్రియ యొక్క ఉపయోగించు విధానము.

***synonyms :*** definable, fixed, terminable
***antonyms :*** infinite, emending

**Note on pronunciation :**
The word FINITE is pronounced as ఫైనైట్ in standard English. But it is generally acceptable in India to pronounce as ఫైనిట్.

**fin'ny, (ఫినీ)** *a.* a fish, having fins, ఱెక్కలు గల (చేప).

**fiord, fjord, (ఫియార్డ్)** *n.* భూభాగములోనికి పొడవుగా కొంత దూరము చొచ్చిన సముద్ర (జల) భాగము.

**fir, (ఫర్)** *n.* an evergreen tree with single flat needle shaped leaves and erect female cones, దేవదారు వృక్షము (ఇది చవుకు మ్రానువలె ఉండును).

**fire, ★★★ (ఫైర్)** *n.* 1) burning, అగ్ని, అగ్గి, నిప్పు, జ్వలనము. 2) the rapid production of light heat and flames from something that is burning, మంట. 3) in ancient and medieval philosophy, one of the five elements, the active principle of fire, also considered important in astrology, ప్రాచీనులు చెప్పిన పంచభూతములలో ఒకటి. 4) the shine and sparkle of a diamond or similar gemstone, వజ్రము యొక్క కాంతి. 5) ardor, ఉగ్రము, ఉద్రేకము. 6) discharge of fire arms, తుపాకి కాల్చుట, అగాదుగుండ్లు పేల్చుట. 7) On f. = మండుచున్న, తగులబడుచున్న, 8) Set on f. = తగులబెట్టు.–*vt.* కాల్చు, అగాదుచేయు,నిప్పుపెట్టి పేలించు. 9) discharge, ఉద్రేకము పుట్టించు. 10) excite, rouse, తుపాకులు గాని ఫిరంగులు గాని కాల్చు, 11) To set on f. = నిప్పు తగుల్చుట, 12) To take f. = నిప్పు ముట్టుకొనుట. 13) Between two f.s = ఉభయజ్వాలల మధ్యను. 14) To set the Thames on f. = అసాధ్య సాధన మొనర్చుట. 15) Out of frying pan into fire = ఒక ఆపద నుండి ఇంకొక ఆపదలో పడుట. 16) To fire off a gun = తుపాకి పేల్చుట, 17) To fire up = క్రోధమున మునుగుట.

**fire alarm, ★ (ఫైర్ అలార్మ్)** *n.* a bell or siren that is sounded if a fire starts, నిప్పు హెచ్చరిక గంట.

**fire'arm', (ఫైర్‌ఆమ్)** *n.* a portable weapon such as a pistol or rifle that fires ammunition, మందుల వలన కాల్చెడి తుపాకి మొదలగు ఆయుధము.

**fire'brand', (ఫైర్‌బ్రాండ్)** *n.* 1) a piece of burning wood carried by somebody as a torch or a weapon, కొఱవికట్టె. 2) mischief-maker, జగడములు కలుగజేయువాడు.

**fire'brigade, ★ (ఫైర బ్రిగేడ్)** *n.* an organisation of people trained to prevent, control, and extinguish fires and to rescue people from fires and the dangerous situations, నిప్పు చల్లార్చుటకుండు పటాలము.

**fire'-engine,** (ఫైర్ ఇంజన్) *n.* a large road vehicle equipped with ladders, horses and other equipment to fight fires and rescue people, మంటను ఆర్పెడు జల యంత్రము.

**fire'-escape',** (ఫైర్ఎస్కేప్) *n.* a specially designed mea ns of getting clear of a building if it catches fire, especially an exterior metal stair way attached to the building, తగులబడుచున్న మిద్దెపై నుండి మనుష్యులు తప్పించుకొని దిగిపోవుటకు సాధనము.

**fire'–fly,** (ఫైర్ ఫ్లై) *n.* a luminous winged insect, మిణుగురు పురుగు.

**fire-irons,** (ఫైర్ అయిరన్స్) *n.* a collection of implements used for tending a fire in a fire place especially a shovel, tongs, pocker and a brush, ఇనుప పట్టకారులు.

**fire'lock',** (ఫైర్ లాక్) *n.* in early fire arms, a mechanism that struck a spark from the flint or steal and caused a charge to explode, జానికి త్రాడు తుపాకి.

**fire'man,** (ఫైర్మాన్) *n* 1) a man who is a firefighter especially one who works for a brigade, నిప్పును చల్లార్చుటకుండెడు పటాలములోని పనివాడు. 2) a man who stokes a furnace especially on a steam locomotive or steam boat, ధూమ యంత్రము నందు నిప్పును ఎగద్రోయువాడు. 3) an assistant to the driver of an electric or diesel train, వాహన చోదకునికి సహాయకుడు.



fire man

**fire'-pan',** (ఫైర్పాన్) *n.* a plate or a bowl to take off burning coal, నిప్పునెత్తెడి తట్ట.

**fire'place',** ★ (ఫైర్ప్లేస్) *n.* పొయ్యి, నిప్పుగూడు, a hearth, a recess usually with a metal piece above it, built into the wall of a room as a place to light an open fire.

**fire'proof',** (ఫైర్ ప్రూఫ్) *a.* 1) treated or manufactured so as to be impossible or very difficult to burn and therefore destroy by fire. *vt.* నిప్పుచేత కాలని. 2) make fire by, proof against fire, నిప్పుచేత కాలనిదానిగా చేయు.

**fire'side,** (ఫైర్సైడ్) *n.* 1) a place around the fire place or hearth. *adj.* పొయ్యిప్రక్క. 2) of a cosy, familiar or homely nature, సౌఖ్యకరంగా, భద్రంగా ఉండే స్థలం.

**fire'-stick',** (ఫైర్స్టిక్) *n.* a burning piece of wood intended for fire wood, కొఱవికట్టె.

**fire'stone,** (ఫైర్స్టోన్) *n.* flint, a form of sand stone that can withstand great heat used to line kilns and furnaces, చెకుముకిఱాయి.

**fire'-water,** (ఫైర్వాటర్) *n.* strong and harsh - tasting alcoholic spirits, ఘాటైన సారాయి.

**fire'wood',** (ఫైర్ఉడ్) *n.* wood that is burned as fuel, వంట చెఱకు, కట్టెలు, కఱ్ఱలు.

**fire'work,** ★ (ఫైర్ వర్క్) *n.* 1) a package of manufactured chemicals designed to make a loud and brilliant explosion when lit F–s. ఆకాశబాణము మొ. బాణసంచా, మందు గుండు సామాను. 2) a pyrotechnic exhibition, a display of many brilliant fireworks, బాణసంచా కాల్చుట.

**fir'ing,** (ఫైరింగ్) *n.* కాల్చుట, అగాదుచేయుట, వాత, చురక.

**fir'ing-i'ron,** (ఫైరింగ్ అయిరన్) *n.* an iron or metal rod used to heat a substance while tinkering, వాతకోల.

**firkin,** (ఫాకిన్) *n.* ముప్పది రెండు సేర్ల పది చటాకుల కొలత,తొమ్మిది గాలనులు, బారెలులో (barrel) నాల్గవ వంతు, ఆల్కహాలిక్ ద్రవాలను కొలవటానికి ఉపయోగించే బ్రిటన్ ప్రమాణము, a small wooden tub, చిన్న కొయ్యతొట్టె.

**firm,** ★★★ (ఫ(ర్)మ్) *a.* 1) not yielding to the touch, దృఢమైన. 2) strong, బలమైన. 3) compact and solid when pressed, స్థిరమైన. 4) fixed, steady, *–n.* గట్టి. 5) a group of people who form a commercial organization selling goods or services, కొఠీ, వర్తక సంఘము. 6)a commercial house. *adv.* కొట్టు. 7) in a determined and unshakable way. *vt.* దృఢచిత్తంతో. 8) to form a commercial organisation, ఒక వర్తక సంఘముగా ఏర్పడు. 9) to become firm or firmer or make something firm or firmer, దృఢముగా నిశ్చయము చేసికొను, ధైర్యముగా నిలబడు.
***synonyms :*** abiding, determined, inelastic
***antonyms :*** infirm, soft, unsound.

**fir'mament,** (ఫమేమెంట్) *n.* the sky or heavens, considered as an arch, పందిరిగా భావించబడిన ఆకాశము.

**fir'man,** (ఫర్మా'న్) *n.* a written proclamation of a king given in somebody's favour, రాజాజ్ఞ, మార్గస్థునికి రక్షణార్థము ఇయ్యబడు ఫర్మానా.

**firm'ly,** (ఫామ్లీ) *adv.* in a firm manner, దృఢముగా, గట్టిగా, నిశ్చలముగా.

**firm'ness,** (ఫామ్నెస్) *n.* 1) fixedness, దృఢత్వము, గట్టి. 2) remaining on an idea or thought fixdly, స్థయిర్యము. 3) resoluteness, ధైర్యము, నిలుకడగల బుద్ధి.

**'firmware (ఫ(ర్)మ్‌వే(ర్)** *n* : a permanent kind of software programmed into a read only memory, చదవటానికి మాత్రమే వీలయిన శాశ్వత మెమొరి గల సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాం.

**firoze, (ఫిరోజ్)** *n.* నీలమణి.

**first, ★★★ (ఫస్ట్)** *a.* 1) foremost, మొదటి. 2) before the rest in numerical order or position, తొలి. 3) earlier than the rest, earliest, ప్రథమ (మైన). 4) most important, chief, principal. *–adv.* ముఖ్యమైన, శ్రేష్ఠమైన. 5) before all others. *n.* మొదట, ముందుగా. 6) something that has not been done before or has never existed before, ఇంతకు ముందు జరగనిది. 7) the person or thing that is number one in a series, మొదటిది /వాడు. 8) the lowest gear in a motor vehicle, మోటారు వాహనంలో అన్నింటికన్నా తక్కువగేరు. 9) At f. = At the f. = మొదట, ఆరంభమందు, 10) From the f. = మొదటినుండియు, In the f. place = ముందు, మొట్టమొదట. 11) F. come f. served = ముందు వచ్చినవాడు ముందుగా ఆదరణ చేయబడును. 12) At the f. blush = మొదటి ప్రణయము నందు, 13) At f. hand = మొట్టమొదట. F. person = ప్రథమ పురుషము.

**first - aid (ఫ(ర్)స్ట్ ఎయిడ్)** *n* : help or treatment given to an injured person before the doctor come in, డాక్టర్ వచ్చేలోగా గాయపడిన వ్యక్తికి చేయవలసినది – ప్రథమ చికిత్స.

**first'born', (ఫస్ట్‌బాన్)** *a.* eldest off- spring, first in birth order, అగ్రజుడైన, మొదట పుట్టిన. *n.*

**first-class, ★ (ఫస్ట్‌క్లాస్)** *a.* 1) the first rank or standard, శ్రేష్ఠమైన, మొదటి తరగతియైన, best. *n.* మొదటి శ్రేణికి లేక తరగతికి చెందినది. 2) the best accommodation offered on a plane, ship or train, విమానం, రైలు మొదలైన వానిలో ఉన్నత తరగతి, స్థానము.

**first cousin, (ఫస్ట్ కజిన్)** *n.* మేనమామ, పెదతండ్రి, పిన తండ్రి, మేనత్త, పినతల్లి యొక్క కుమారుడు /కుమార్తె.

**first-hand, (ఫస్ట్‌హ్యాండ్)** *a.* from the original source, క్రొత్తయైన, తాజాయైన, fresh; మూలము నుంచి.

**first light (ఫ(ర్)స్ట్ లైట్)** *n* : light of the dawn. ఉషోదయ కాంతి.

**first'ling, (ఫస్ట్‌లింగ్)** *n.* the first offspring, తొలియీత దూడ, మొదట పుట్టినది.

**First'ly, ★★ (ఫస్ట్‌లీ)** *adv.* improperly used for *first*, used to introduce the first point in an argument or discussion, మొదట.

**first-rate', (ఫస్ట్‌రేట్)** *a.* 1) excellent, మొదటితరమైన. 2) best quality or the highest standard, శ్రేష్ఠమైన, ఉత్తమమైన.

**firth, (ఫిర్త్)** *n.* a river estuary or a wide inlet of the sea, చిన్న సముద్రశాఖ.

**fisc, (ఫిస్క్)** *n.* 1) a public treasury, రాజకోశము. 2) royal funds belonging to empires or emperors, దివాణపు ఖజానా.

**fis'cal, ★★ (ఫిస్కల్)** *a.* 1) financial, relating to public revenues especially revenue from taxation, రాజద్రవ్య సం., ఖజానా సం. 2) relating to financial matters in general, ఆర్థిక విషయములకు సంబంధించిన.

**fiscal year, (ఫిస్కల్ ఇయర్)** *n.* 1) financial year, ఆర్థిక సంవత్సరము. 2) a 12 month period at the end of which all accounts are completed in order to furnish a statement to represent the financial position of an organisation or government, చివరగా ప్రభుత్వ సంబంధమైన అన్ని జమాఖర్చులు క్రోడీకరించు 12 నెలల సంవత్సరము.

**fish, ★★★ (ఫిష్)** *n.* 1) cold blooded aquatic vertebrate animal that typically has jaws, fins, scales and a slender body, చేప, మత్స్యము. All is f. that comes to his net = చేతికి వచ్చినదెల్ల బంగారమే, *vi.* చేపలుపట్టు. *–vt.* 2) search, వెతకు. 3) catch, వెదకిపట్టు.




**fisher, (ఫిషర్)** *n.* a carnivorous mammal of northern north America, ఒక జాతి జంతువు.

**fisher folk (ఫిషర్ ఫోక్)** *n* : people whose profession is to catch fish. మత్స్యకారులు, బెస్తవారు.

**fisherman, ★ (ఫిషర్‌మన్)** *n.* somebody who fishes as a sport or occupation, చేపలు పట్టువాడు, జాలరి.

**fish'ery, (ఫిషరీ)** *n.* 1) the catching, processing or selling of fish, fishing, చేపలుపట్టు వృత్తి. 2) a place for catching fish, చేపలు పట్టెడు స్థలము. 3) a business that harvests, processes or sells fish, చేపల వ్యాపారం. Pearl f. = మంచి ముత్యములు తీయుట.

**fish'hook', (ఫిష్‌హుక్)** *n.* an angle or hook for catching fish, చేపలు పట్టు గాలము.

**fish'ing, ★★ (ఫిషింగ్)** *n.* చేపలుపట్టు వృత్తి, వ్యాపారము లేక వినోదము, the sport, industry or occupation of catching fish. F.rod = చేపలుపట్టు ఇనుపకడ్డీ, a long flexible pole to which a fishing line and a reel are attached for catching fish.

**fish'mon'ger,** **(ఫిష్‌మాంగర్)** *n.* somebody who sells fish to eat, చేపలమ్మువాడు.

**fishwife (ఫిష్‌వైఫ్)** *n* : a noisy woman. ఎప్పుడూ రొద చేసే స్త్రీ.

**fish-wom'an, (ఫిష్ ఉమన్)** *n.* a woman selling fish in former times, చేపలమ్ము స్త్రీ, జాలరిస్త్రీ.

**fish'y, (ఫిషీ)** *a.* 1) abounding in fish, చేపలుగల. 2) fishlike, చేపవంటి. 3) arousing suspicion, అనుమానము కలిగించు. 4) cold and expressionless like the eye of a fish, ఎటువంటి భావాలులేకుండా, అంతగా ఉత్సాహంలేని.

**fis'sile, (ఫిసయిల్)** *a.* 1) fis'si-ling'ual, ఆకులుగా–ఈనెలుగా చీల్పదగిన. *a.* 2) having the tongue forked. Fis'sion, చీలిననాలుకగల *n.* 3) cleaving, splitting, పగులుట, చీల్చుట. Fis'siped, Fissip'edal, *as.* చీలిన డెక్కలు (పాదములు) గల.

**'fission (ఫిషన్)** *n* : splitting into two or more parts, అనేక భాగాలుగా విడగొట్టుట, విభజించుట, విచ్ఛేదించుట.

**fis'siparious (ఫిసీపరస్)** *adj* : tending to split, విభజనకు దారితీయునట్టి.

**fis'sure, (ఫిషర్)** *n.* 1) a long narrow crack or opening especially in rock, బీటిక, పగులు, సందు. 2) process of splitting of dividing along a line, పగులగొట్టుట. 3) a natural or pathological division in a body part, ఎముక చిట్లుట.

**fist, ★★ (ఫిస్ట్)** *n.* 1) the closed hand, పిడికిలి, ముష్టి. 2) a hand, చేయి. *vt.* 3) to hit somebody or something with a fist, పిడికిలితో ముష్టి ఘాతములు కొట్టు.

**fist'icuff, (ఫిస్టికఫ్)** *n.* 1) a cuff or blow or fighting with the fist or hand ; f–s, *pl.* గుద్దు. 2) boxing, గ్రుద్దులాట, ముష్టియుద్ధము.

**fis'tula, (ఫిస్టులా)** *n.* an abnormal opening or passage between two organs or between an organ and the skin, భగందరమను వ్యాధి.

**fis'tulous, (ఫిస్టులస్)** *a.* having or resembling a fistula, భగందర సంబంధమైన లేక భగందరము వంటి.

**fit, ★★★ (ఫిట్)** *a.* 1) proper, తగిన. 2) suitable, యుక్తమైన. 3) becoming to be appropriate, అర్హమైన, యథోచితమైన. 4) qualified, తగిన, యోగ్యతగల. 5) competent, అర్హుడైన. 6) convenient to be compatible. సదుపాయమైన. –*vt.* 7) suit, adjust, అమర్చు, ఇమిడించు, కుదుర్చు. 8) try clothing on; qualify, తగునట్లుచేయు, బట్టలు సరిపోయినవో లేదో చూచు. 9) be suitable to, తగియుండు *(i)*, అమరు *(i)*. 10) F.out = to equip some body or something with equipment of a particular kind, కావలసిన సామగ్రితో సిద్ధము చేయు. 11) F.up = అలంకరించు, ఉపకరణములతో అమర్చు. 12) To be f. for = తగియుండు, 13) F.to do a work = పని చేయతగి యుండు. 14) To f. an arrow = బాణసంధాన మొనర్చు. 15) Ill - fits for the work = కార్య సాధనమునకు అనుకూలుడు. 16) F.of anger = కోపావేశము.– *vi.* 17) be suitable, suit. తగు, సరిపడు, అమరు, – *n.* 18) an attack of disease; ఉద్రేకము, ముమ్మరము, ఆవేశము. 19) a convulsion; ఈడ్పు, మూర్ఛ. 20) By f–s and starts = గడియకొక విధముగా, చపలముగా, ఉండి. 21) A fainting f. = మూర్ఛ పోవుట. 22) A drunken f. = త్రాగుడువల్ల కలుగు మూర్ఛ.

> **Note :** The words *fit, suitable, appropriate* mean having right qualities for something. But *fit* suggests having all necessary qualities. *Suitable* suggests particular qualities for an occasion. *Appropriate* suggests readiness or suitableness for a particular activity.

**fit'ful, (ఫిట్‌ఫుల్)** *a.* starting and stopping irregularly, full of fits, impulsive, చంచలమైన, చపలమైన, నిలకడలేని.

**fit'fully, (ఫిట్‌ఫులీ)** *adv.* impulsively, in an arbitrary way, చంచలముగా, చపలముగా.

**fit-ly, (ఫిట్‌లీ)** *adv.* in an appropriate way or place, తగినట్టుగా తగినస్థలములో, సరిగా, సరిపడునట్లు.

**fit'ness, ★★ (ఫిట్‌నెస్)** *n.* 1) suitability of somebody or something to a particular purpose, యుక్తత, తగియుండుట. 2) being physically fit, దేహపరముగా తగినట్లు ఉండుట. 3) suitableness, అర్హత, సరిపడియుండుట.

**fitter, (ఫిటర్)** *n.* 1) some body who alters clothes to make them fit, పొందికచేయువాడు. 2) somebody who maintains, repairs or assembles mechanical equipment, యంత్రములను కాపాడు వాడు, నిర్వహించువాడు.

**fit'ting, ★ (ఫిటింగ్)** *a.* 1) suitable, తగిన, యుక్తమైన. 2) appropriate for the circumstances. అనుకూల మైన. – *n.* 3) a detachable part trying on of clothes, కట్టు, బందు. 4) fitter's work, (క్రొత్త) బట్టలు సరిపోతవో లేవో చూచు, యంత్రములు నిర్వహించువాని పని. 5) a size of clothes or shoes, ఒక పరిమాణానికి తగిన వస్త్రములు, పాదరక్షలు.

**fit'tingly, (ఫిటింగ్లీ)** *adv.* in a suitable way, యుక్తముగా, తగినట్లు.

**fitz, (ఫిట్జ్)** *n.* (prefix) 1) son, కొడుకు. (సమాసములందే ప్రయోగము) 2) Fitzroy = son of a king, రాజపుత్రుడు. 3) Fitzclarence = the son of clarence, క్లారెన్సు ప్రభువు గారి కొడుకు.

**five,** **(ఫైవ్)** *n & a.* 1) the number 5, అయిదు. 2) Bunch of f-s = a group of 5 objects or people, అయిదు (వస్తువుల) గుత్తి, 3) something with value of 5, ఐదు విలువగలది ఏదైనా.

**five'fold,** **(ఫైవ్ ఫోల్డ్)** *a. & adv.* 1) with or equal to five times as much or as many, అయిదంతలు, అయిదు రెట్లు. 2) composed of five parts or sections, ఐదు భాగములతో.

**fix,** ★★★ **(ఫిక్స్)** *vt.* 1) establish, settle, స్థాపించు, నాటు. 2) fasten, గట్టిగా తగిలించు. 3) settle, determine, స్థిరపఱచు, నిలుపు. 4) direct steadily, ఉంచు, పెట్టు, నిలుపు. – *vi.* 5) make or become stable and strong. – *n.* (collo.), నాటుకొను. పాదుకొను,గట్టిపడు. 6) a predicament or difficult situation, ఎటు వైపును తోచని స్థితి.

**fixation,** **(ఫిక్సేషన్)** *n.* 1) the act of fixing something firmly, నాటుట, స్థాపించుట, స్థిరపడుట, గట్టిపడుట. 2) a child hood attachment that results in immature psychosexual behaviour, ఒక విధమైన ఉన్మాదము, an obsession; చిన్నతనములోఎక్కువైన స్నేహముచేత కలిగిన పరిపక్వతలేని మానసిక కాముక ప్రవృత్తి. 3) the conversion of soil bacteria of atmospheric nitrogen to a stable and biologically available form, నత్రజని వాయువు వివిధ రూపములలోనికి పరివర్తనము చెందుట.

**fix'ative,** **(ఫిక్సేటివ్)** *a.* 1) a substance applied to dyed fabrics to make the dye colour fast, రంగును గట్టిపరచు పటికారము వంటి పదార్థము. 2) a liquid sprayed on to a drawing, photograph or other surface to protect, సంరక్షక ద్రవ్యము. 3) a chemical solution that preserves a biological specimen, నిల్వ ఉంచుటకు వాడు రసాయనము.

**fixed,** ★★ **(ఫిక్స్డ్)** *a.* 1) firm, గట్టి. 2) settled, established, స్థిరమైన. 3) F.oils = నిలువయుండెడు నూనెలు. 4) F.stars = చలింపకుండ ఏకస్థానమున నుండెడి తారలు.

**fix'edly,** **(ఫిక్స్డ్లీ)** *adv.* in a firm and strong manner, స్థిరముగా, గట్టిగా, దృఢముగా.

**fix'edness, Fixity,** **(ఫిక్స్డ్‌నెస్, ఫిక్సిటి)** *n.* 1) the state or quality of being fixed and unchanging, స్థిరత. 2) firmness, మార్పు చెందనిది. 3) something that is unchanging, మారనిది.

**fix'ing,** **(ఫిక్సింగ్)** *n.* 1) a means for holding an item in place, fixings. గట్టిబిగింపులు (యంత్ర సంబంధమైన బిగింపులు). *n.pl.* 2) the ingredients required for a dish, ఒక వంటకానికి కావలసిన దినుసులు.

**fix'ture,** **(ఫిక్స్చర్)** *n.* 1) a permanent appendage, స్థావరమైన వస్తువు. 2) an object with a fixed position and function, స్థిరముగా అతికివేయబడిన లేక చేర్చివేయబడిన భాగము. 3) a sports event or its date, ఒక క్రీడా అంశము లేక దాని తేదీ.

**fiz'gig',** **(ఫిజ్‌గిగ్)** *n.* a flippant or flirtatious girl, వన్నెలాడి, కులుకులాడు.

**fizz, fizzle,** **(ఫిజ్ ఫిజిల్)** *vi.* 1) to produce bubbles of gas with a hissing sound. చుయ్‌మనిధ్వని చేయు. -*n.* 2) a fiasco or total failure, భంగము, అకాల ప్రయత్నము. 3) a gentle hissing sound, చుయ్‌మను ధ్వని.

**flabbiness,** **(ఫ్లాబినెస్)** *n.* something that has no firmness and very soft, మెత్తని, దృఢములేనిది.

**flab'by, flac'cid,** **(ఫ్లాబీ, ఫ్లాసిడ్)** *a.* 1) having excess body fat or slagging flesh, వదులైన, మెత్తని, ధృడముకాని. 2) soft, limp or lacking firmness, బిగిలేని. 3) lacking energy, enthusiasm or competency, శక్తి, ఉత్సాహము, తగిన యోగ్యతలేని.

**flac-cid'ity,** **(ఫ్లాసిడిటి)** *n.* flabbiness, not having or lacking firmness, బిగువు లేమి.

**fla-ccid'ness,** **(ఫ్లాసిడ్‌నెస్)** *n.* flabbiness not having or lacking firmness, బిగువులేమి.

**flag,** ★★ **(ఫ్లాగ్)** *vi.* 1)to hang down, limply or droop, వదులుగా వ్రేలబడు. 2) droop, ధైర్యము చెడు, అలయు, బలహీనమైపోవు. 3) become weak or tired or less attentive. ఉత్సాహము లేకుండ పోవు– *n.* 4) banner, standard, ధ్వజము, టెక్కెము, జెండా. 5) cloth flown as emblem, గుర్తుగా ఎగురవేయు రంగులుగల వస్త్రము. 6) a small ornament emblem or badge showing the colours and design of a flag, అలంకారమునకు కట్టు రంగురంగుల వస్త్రపు పీలికలు. 7) national identity symbolized by flag, జాతి సమైక్యతను ధ్వజముగా సూచన. 8) a marking device e.g. a tab attached to something to make it easier to identify or more conspicuous, గుర్తుకు కట్టు వస్త్రము. 9) hair fringe beneath dog's tail, కొన్ని జాతి కుక్కల తోకమీద మొలుచు వెంట్రుకల కుచ్చు. 10) the tail of a deer. *vt.* దుప్పితోక. 11) to make some thing in order to draw attention to it, గుర్తించు, చిహ్నము ఏర్పరచు. 12) to draw somebody's attention to something, సూచించు. 13) send information by flags, జెండాలతో సమాచారము పంపు. 14) attract animal's attention, జంతువుల దృష్టిని ఆకర్షించు. 15)Black f. = నల్లజెండా. 16) f. of truce = సంధిజండా. Red f. = యుద్ధపు జండా. 17) to hang out a white f. = సంధిని కోరు జండా. 18) to hang the f.half mast high = శోక సూచకముగా జండాను సగముదించు. 19) to lower the f. = లొంగిపోవుటను సూచించుటకు జండా వాల్చుట. 20) to unfurl the black f. = యుద్ధారంభము తెలుపుటకుగాను నల్లజండా విప్పు.

**flag captain,** (ఫ్లాగ్ కెప్టెన్) (*plural* flag captains) *n.* the captain of the flagship of a fleet, నౌకాదళమునందు ముఖ్య ఓడ యొక్క అధిపతి లేక కెప్టెన్.

**flag'ellate,** (ఫ్లాజిలేట్) *vt.* to whip, somebody for sexual or religious purposes, కొరడాతో కొట్టు.

**flag-el-lation,** (ఫ్లాజిలేషన్) *n.* flogging the act of whipping for himself or somebody else, especially for sexual or religious purposes, కొరడాతో కొట్టుట.

**flag'eo-let,** *n.*(ఫ్లాగ్-ఇయో-లెట్) a musical instrument of the medieval ages similar to the flute, మురళి, అలిగోజా.

**flag'gy,** (ఫ్లాగీ) *a.* 1) flexible, వంగునట్టి. బలహీనమైన, జబ్బైన, weak; తుంగతో నిండిన.

**fla-gi'tous,** (ఫ్లాగిటస్) *a.* 1) atrocious, ఘోరమైన. 2) extremely cruel, wicked or vicious, heinous, చెడ్డ.

**flag-officer,** (ఫ్లాగ్ ఆఫీసర్) *n.* a naval officer of admiral level who is entitled to fly the flag, యుద్ధపు ఓడల అధికారి.

**flag'on,** (ఫ్లాగన్) *n.* 1) a jug with a handle, narrow neck, spout and sometimes a lid, కూజా వంటి పాత్ర. 2) a large bottle with a short or narrow neck for an alcoholic drink, సారాయితో నింపి ఉంచే పెద్ద పాత్ర.

**flagrancy,** (ఫ్లాగ్రెన్సీ) *n.* 1) atrocity, ఘోరత. 2) enormity, ప్రత్యక్షమైన దుర్మార్గత్వము.

**fla'grant,** (ఫ్లాగ్రెంట్) *a.* 1) atrocious, చెడ్డ, ఘోరమైన, ప్రత్యక్షముగా అక్రమమని తెలియుచున్న. 2) on fire or blazing, మండుతున్న.

**flag'rate,** (ఫ్లాగ్రేట్) *vi.* to blaze or burn, మండు.

**flag'ship,** (ఫ్లాగ్‌షిప్) *n.* the ship from which the admiral or unit commander controls the operation of a fleet; యుద్ధపు ఓడలలో సేనాధిపతియును ధ్వజమును ఉండెడు ఓడ, most important of group, ఒక దానితో ఒకటి సంబంధం ఉండి ఒకే రకమైన వస్తువులలో అతి ముఖ్యము అయినది.

**flag'staff,** (ఫ్లాగ్‌శ్టాఫ్) *n.* a pole on which a flag is flown, ధ్వజస్తంభము.

**flail,** (ఫ్లెయిల్) *n.* scale, a manual threshing instrument consisting of a wooden handle, బడితె, ధాన్యమును నూర్చు సాధనము.

**flair,** (ఫ్లెయ(ర్)) *n.* 1) a natural ability or aptitude, సహజ సామర్థ్యము. 2) obvious elegance or stylishness, విలాసము, ఉన్నత ప్రవర్తనాశైలి.

**flak** (ఫ్ల్యాక్) *n :* 1) anti - aircraft fire, విమాన విధ్వంసక శతఘ్ని, 2) abuse, దూషణ.

**flake,** (ఫ్లేక్) *n.* a layer formed on some thing naturally or by making artificially, పొర, పెచ్చు, చెక్కు

**flambeam,** (ఫ్లేమ్‌బీమ్) *n.* torch, దివిటీ, కాగడా.

**flam'beaux,** (ఫ్లేమ్‌బ్యూ) *n. pl.* of Flam beau; కాగడా, దివిటీ, a light torch made of wicks dipped in wax.

**flamboyant** (ఫ్లాంబాయంట్) *adj :* 1) flaming, మండుచున్న 2) showy, ostentatious, చూపులకు ఆడంబరంగా ఉన్న. 3) coloured brightly to be attractive, రంగురంగులతో ఆకర్షణీయంగా ఉన్న.

**flame,** ★★ (ఫ్లేమ్) *n.* 1) hot blowing body of burning gas, మంట, జ్వాల. 2) to have or develop a fiery glow. తీవ్రమంటను పుట్టించు. – *vi.* 3) produce flame, blaze, మండు, జ్వలించు.

**flam'ing,** (ఫ్లేమింగ్) *a.* 1) blazing, burning and producing flames, మండుచున్న. 2) very angry intense or passionate, చాలా తీవ్రమైన కోపంతో ఉద్రేకంతో ఉన్న. 3) brightly glowing, వెలుగుచున్న.

**fla- min'go,** (ఫ్లెమింగో) *n.* a large wading bird native to tropical braekish waters that has a long neck and legs, ఒక జాతి ఎఱ్ఱని కొంగ, రాజ హంస.

**flange,** (ఫ్లా'న్జ్) *n.* projecting edge or rim or rib on an object for fixing it to another object, holding it in place or strengthening it, ముందుకు పొడుచుకొని వచ్చియుండు అంచు.

**flank,** (ఫ్లా'న్క్) *n.* 1) the side of an army, సేన యొక్క పార్శ్వము. 2) either side of the body of a human or an animal between the last rib and the hip or any object, మనిషి, ఏదైనా వస్తువు లేక జంతువు యొక్క ప్రక్క, అంచు, ఓర. – *vt.* ప్రక్కనుండు. 3) be on or at the side of something or somebody, *v.* ఒక ప్రక్కగా ఉండు.

**flan'nel,** (ఫ్లా'నెల్) *n.* 1) a sort of soft cotton cloth, ఒక రకపు, సన్నని కంబళి. 2) soft woolen cloth, మెత్తని ఉన్ని వస్త్రము. 3) insincere and evasive talk, మెరమెచ్చు, తప్పుకోలు మాటలు. *vt.* 4) talk in an insincere and evasive way, మెరమెచ్చు, తప్పుకోలు మాటలు మాట్లాడు. F.-fool = క్రికెట్టు ఆడెడు వాని ప్రభృతి.

**flap,** ★ (ఫ్లా'ప్) *n.* 1) a flat thin piece of something, attached at one edge used as a cover.–*vt. & vi.* తెక్క, దళము, తెక్కవలె వ్రేలాడుభాగము. 2) move something such as wings or arms up and down, flutter , తెక్కలు జాడించు, తెక్కలతో కొట్టు లేక కొట్టుకొను. 3) move or sway repeatedly, తట్టు, కొట్టు, చరచు.

**flare,** ★ (ఫ్లే'ర్) *vi.* 1) shine out with an unsteady light, మండు, భగ్గుమను, చలించుచు వెలుగు. 2) give out a dazzling light or flame, ప్రకాశించు. 3) shine out with gaudy colours, ధగధగలాడు. To f. = become suddenly angry. ఆగ్రహించు,

**flash,** ★★ **(ఫ్లా'ష్)** *n.* 1) emit light suddenly a game, మెఱపు. 2) a sudden burst of mood or thought, స్ఫురణము, అకస్మాత్తుగా తోచుట. – *vi.* 3) emit light suddenly, gleam, మెఱయు, తళుక్కుమను. 4) to have a sudden burst of mood or thought, స్ఫురించు, తోచు. 5) F. of lightning = మేఘముల రాపిడి వలన కలుగు మెఱుపు. 6) f.language = దుష్ట ప్రజలు మాటలాడు భాష. 7) To f. in the pan = a sudden brief success that is not, or not likely to be, repeated, అకస్మాత్తుగా ఊహించని, ఇక ఎప్పుడూ కలుగుతుందని ఆశించలేని విజయం,

**flash'y,** **(ఫ్లా'షీ)** *a.* 1) momentarily brilliant, క్షణమాత్రము మెఱసెడు. 2) dazzling for a moment, తళుక్కుమనెడు. 3) ostentatiously smart, అకస్మాత్తుగా దేనినైనా ఎదుర్కొనటానికి సంసిద్ధుడగు. 4) F. dress = తళతళమెఱసెడు దుస్తులు.

**flask,** **(ఫ్లా'స్క్)** *n.* 1) a small bottle used in a laboratory, ఒక మోస్తరు బుడ్డి. 2) Glass f. = small flat container for alcohol, గాజుగిన్నె, 3) Distillation f. = స్రవణ పాత్రము. 4) Extraction f. = నిష్కర్షణ పాత్రము. 5) Filtering f. = నిస్యందక పాత్రము. 6) Graduated f. = అంశాంకిత పాత్రము. long necked f.= లంబగ్రీవ పాత్రము. 7) Measuring f. = కొలత గిన్నె. 8) Standard f. = ప్రమాణ పాత్రము. 9) vacuum - distilling f. = శూన్య స్రవణ పాత్రము. 10) Wide necked f. = మూతి వెడల్పుగల పాత్రము. 11) thermas flask = వేడి వస్తువులను వేడిగా, చల్లని వస్తువులను చల్లగా ఉంచు శూన్యపాత్ర.

**flat,** ★★★ **(ఫ్లా'ట్)** *a.* 1) level and horizontal, చదునైన, సమమైన, పరచినట్టున్న. 2) dull , రుచిలేని, చప్పని. 3) even and smoother, సమతలముగా ఉండి నున్నగా ఉండిన. 4) lacking excitement, ఉత్తేజ రహితమైన. 5) downright, ఖండితమైన, నిర్దాక్షిణ్యమైన. – *n.* బయలు, సమభూమి, చదును.

***synonyms :*** even, prostrate, smooth
***antonyms :*** broken, rough, uneven

**flat-head** **(ఫ్ల్యాట్ హెడ్)** *n* : a foolish person తెలివితక్కువ వ్యక్తి.

**flat'ly,** **(ఫ్లా'ట్లీ)** *adv.* 1) evenly, firmly and without qualification, చదునుగా, సమముగా. 2) in a prostrate manner, సాగిలబడి. 3) totally, బొత్తిగా. 4) without spirit, రసహీనముగా. 5) plainly in flat voice, మొగమోటము లేకుండ. 6) in a cold and unencouraging tone, కంఠస్వరంలో ఎటువంటి ఉత్తేజం లేకుండా నిరుత్సాహంగా.

**flat'ness,** **(ఫ్లా'ట్‌నెస్)** *n.* evenness, చదును, సమత్వము.

**flat'ten,** **(ఫ్లా'టెన్)** *vt.* 1) to make or become flat, level, సమముచేయు, చదునుచేయు. 2) to stand flat against something, నిటారుగా నిలబడు.

**flat'ter,** **(ఫ్లా'టర్)** *vt.* 1) flatter somebody in order to win favour, పొగడు. 2) give false praise to, ముఖస్తుతి చేయు.

***synonyms :*** compliment, laud, soothe
***antonyms :*** criticise, lament

**flat'terer,** **(ఫ్లా'ట్టర(ర్))** *n.* sycophant, one who praises somebody or something, పొగడువాడు, ముఖస్తుతి చేయువాడు.

**flattering,** **(ఫ్లా'టరింగ్)** *a.* pleasing, complimenting, పొగడెడు, ప్రీతికరమైన.

**flat'tery,** **(ఫ్లా'టరీ)** *n.* 1) compliment, ముఖస్తుతి. 2) the paying of compliments to win favour, false praise, ఇచ్చకము, పొగడిక.

**flat'ulence, flat'ulency,** **(ఫ్లా'ట్యూలెన్స్, ఫ్లా'ట్యూలెన్సీ)** *n.* 1) windiness, వాయు రోగము. 2) excessive gas in the stomach and intestines, కడుపులో వాయువు అధికమగుట. 3) pretentiousness or pomposity in speech or writing, ఆడంబర శబ్దాలతో నిండిన భాష, వ్రాత.

**flat'ulent,** **(ఫ్లా'ట్యులెంట్)** *a.* 1) windy, full of or causing wind in the digestive system, వాయు పూర్తియైన. 2) pompous or self important, తన ప్రాముఖ్యతకే ప్రాధాన్యం ఇస్తూ ఆడంబర లక్షణాలుగల.

**flat'ulently,** **(ఫ్లా'టులెంట్లీ)** *adv.* in a way causing wind in digestive system, వాయుపూరితముగా.

**flat'wise',** **(ఫ్లా'ట్‌వైస్)** *a.* 1) having the flat side down wards or foremost.– *adv.* పండుకొనునట్లున్న. 2) with the flat side downwards or foremost, సాగిలబడి, ఒత్తిగిలి, ఒక ప్రక్కకు తిరిగి, అడ్డముగా.

**flaunt,** **(ఫ్లాన్ట్)** *vi.* 1) move ostentatiously. –*vt.* కులుకు, విఱ్ఱవీగు. 2) display impudently, డంబముగా ఎదుటబెట్టు, లేక చూపు. 3) to wave or flutter in the wind or make something wave or flutter by moving it around, ఊపు, ఇటునటు కదల్చు.

**flaun'ting,** **(ఫ్లాన్టింగ్)** *a.* 1) displaying ostentatiously, కులికెడు. 2) parading one self without shame or modesty, డంబమైన.

**fla'vor,** ★★ **(ఫ్లేవర్)** *n.* 1) taste, రుచి. 2) relish, చవి. 3) characteristic, zest, కమ్మదనము. 4) a substance caused to give food or drink, a distinctive and identifiable taste; ప్రత్యేక సువాసన, రుచి నిచ్చు పదార్థము. సువాసన, 5) savour. –*vt.* రుచి కలుగజేయు.

**fla'vored,** **(ఫ్లేవర్డ్)** *a.* having taste and a characteristic smell.Fla'vour – Fla'vor, రుచిగల.

**flaw,** **(ఫ్లా)** *n.* 1) a blemish making something imperfect, దోషము. 2) an imperfection, short coming or weakness in something abstract, defect, fault, తక్కువ, లోపము, 3) in a legal document, a defect that can make it invalid, చట్ట ప్రకారముగ్రాయు లేఖనములను తప్పువలన చెల్లనివిగా చేయు.

**flaw'less, (ఫ్లాలెస్)** *a.* 1) faultless, నిర్దోషమైన. 2) without any flemish or imperfection, లోపములు లేని.

**flaw'lessly, (ఫ్లాలెస్‌లీ)** *adv.* faultlessly, in a way not having any defect, నిర్దోషిగా.

**flax, (ఫ్లా'క్స్)** *n.* a plant with blue flowers which is widely cultivated for its seeds which produce linseed oil and its stems from which the fibre to make linen is obtained, ఎల్లగిసెచెట్టు, ఎల్లగిసెనార, అవిసె, అగిసె.

**flax'en, (ఫ్లా'క్సెన్)** *a.* ఎల్లగిసెనార సం., లేక రంగు గల,made of flax or the colour of flax, made from flax fibres; ఎల్లగిసె నార నుంచి తయారు చేసిన.

**flax'y, (ఫ్లా'క్సీ)** *a.* like flax, resembling flex in appearance or texture, ఎల్లగిసె నార వంటి.

**flay, (ఫ్లెయ్)** *vt.* 1) strip off the skin, తోలును తీసివేయు, చర్మమును ఒలుచు. 2) to whip or beat a person or animal severely, తీవ్రముగా కొరడాతో కొట్టు లేక బాదు. 3) to crticise somebody harshly and severely, తీవ్రముగా విమర్శించు. 4) to take all the money or valuables from some body, సర్వము దోచుకొను, తీసివేయు.

**flea, (ఫ్లీ)** *n.* 1) a small leaping blood sucking insect, త్రుళ్ళుపురుగు. 2) a flea in somebody's ear, మిణ్ణలి.

**flea'-beetle, (ఫ్లీబీటిల్)** *n.* a very small beetle with large hind legs adapted for jumping, గుమ్మడి పురుగు.

**fleam', (ఫ్లీమ్)** *n.* 1) a surgical knife formerly used to open a vein in blood-letting, నెత్తురుతీయు (కత్తి) సాధనము. 2) a bevelled cutting edge on the teeth of a saw, రంపపు పండ్ల అంచు.

**fleak, (ఫ్లీక్)** *n.* 1) blot, మచ్చ. 2) spot, చుక్క. –*vt.* 3) spot, dapple, variegate, మచ్చలు పెట్టు.

**fleck, (ఫ్లెక్)** *vt.* to mark something with small streaks or spots, మచ్చలు పెట్టు.

**fleckered, (ఫ్లెకర్డ్)** *a.* having fleaks or spots in the body, మచ్చలుగల, పొడలుగల.

**flec'tion, (ఫ్లెక్షన్)** *n.* = Flexion; 1) the bending of a limb or joint, కీలు లేక అవయవమును మడుచు. 2) the position of a bent limb or joint, మడిచిన భాగము.

**fled, (ఫ్లెడ్)** *p.t & p.p.* of flee.

**fledge, (ఫ్లెడ్జ్)** *vt.* 1) to grow the wing and tail feathers necessary for flying, ఱెక్కలు కలుగజేయు. 2) furnish with feathers, ఱెక్కలిచ్చు. 3) to equip arrow with feathers, బాణమునకు ఈకలు కట్టు. 4) to provide or cover something with feathers or something similar, ఈకలతో కప్పివేయు.

**fledged, (ఫ్లెడ్జ్డ్)** *p.a.* provided with feathers, ఱెక్కలు వచ్చిన.

**fledge'ling, (ఫ్లెడ్జ్‌లింగ్)** *n.* young bird with new flight feathers, ఱెక్కలువచ్చిన పక్షిపిల్ల.

**flee, ★★ (ఫ్లీ)** *vi.* to run away from something, పాఱిపోవు, పరుగెత్తిపోవు. –*vt.* 2) to pass or run away from some place quickly, విడిచి పాఱిపోవు.

**fleece, (ఫ్లీస్)** *n.* 1) woolly coat of sheep.– *vt.* గొఱ్ఱె మొదలగు వాని బొచ్చు. 2) to shear wool from a sheep, బొచ్చు తీసివేయు, ఒలుచు. 3) to cruelly rob, క్రూరముగా దోచుకొనెడు. 4) the wool shorn at one time from a sheep, ఒకసారి గొఱ్ఱె శరీరము నుండి తీసివేయబడిన గొఱ్ఱెబొచ్చు.

**fleeced, (ఫ్లీస్‌ట్)** *a.* 1) shorn, బొచ్చు గల, బొచ్చు తీసివేయబడిన. 2) completely robbed, పూర్తిగా దోచుకొనబడిన.

**fleecy, (ఫ్లీసీ)** *a.* 1) like or covered with fleece, బొచ్చు వంటి, బొచ్చుగల. 2) made of fleece, బొచ్చుతో తయారు చేసిన. 3) resembling fleece or something similar in appearance or texture, బొచ్చువంటి.

**fleer', (ఫ్లీర్)** *n.* 1) a ridicule, joke, ఎగతాళి, హాస్యము. 2) a person who flees away.– *vi. & vt.* పాఱిపోవువాడు. 3) to ridicule, ఎగతాళి చేయు.

**fleet, ★★ (ఫ్లీట్)** *n.* 1) group of naval ships, ఓడలగుంపు. 2) a body or squadron of ships especially war vessels, యుద్ధనావల సమూహము. 3) number of road vehicles, boats or aircraft owned, working or managed as a unit. *n.* aircraft owned, working or managed as a unit. *n.* ఒకే వ్యక్తి ఆధిపత్యమున ఉండు అనేక పడవలు, విమానాలు మొదలైనవి. 4) a crack or inlet. –*a.* బీటిక, పగులు లేక తూము. 5) swift.-*vi.* వడిగల, వేగమైన. 6) moving quickly or nimbly, fly or pass swiftly, వేముగా పోవు, నడచు లేక కదచు.

**fleet'foot', (ఫ్లీట్‌ఫుట్)** *a.* moving fast or quickly, వేగముగల, వడిగల.

**fleet'ing, (ఫ్లీటింగ్)** *a.* passing or fading quickly, transient, నశ్వరమైన, అనిశ్చయమైన, అనిత్యమైన.

**fleet'ly, (ఫ్లీట్లీ)** *adv.* fastly or quickly, వేగముతో, వడిగా.

**fleet'ness, (ఫ్లీట్‌నెస్)** *n.* swiftness, rapidity, వేగము, వడి.

**flesh, ★★ (ఫ్లెష్)** *n.* 1) soft muscles and fat covering body, meat, కండ, మాంసము. 2) human skin as outer surface, మానవ శరీరము, శరీర సంబంధమైనది. 3) people in general, జనులు. 4) mankind, మానవకోటి. 5) pulp of fruits and vegetables, పండుగుజ్జు లేక గుజ్జు. 6) F. and blood = సన్నిహిత బందుగుడు. 7) Human f. = నరమాంసము. 8) Of one f. = ఏక గర్భజనితము.

**flesh'-brush', (ఫ్లెష్‌బ్రష్)** *n.* a small device that is used to scrub the body for producing warmth, వేడిమి కలిగించుటకు ఒడలు రుద్దెడు కుంచె.

**flesh' - fly, (ఫ్లెష్–ఫ్లై)** *n.* a fly, whose larvae feed on the flesh of living or dead animals, మాంసము తినెడు పెద్ద ఈగ.

**fleshing, (ఫ్లెషింగ్)** *n.* 1) a piece of cloth in the colour of the body *f.s-n. pl.* శరీరవర్ణముగా నుండు ఒక విధమైన గుడ్డ. 2) flesh scraped from an animal's hide, జంతువు పచ్చి చర్మము నుండి తొలగించిన మాంసము.

**flesh'less, (ఫ్లెష్‌లెస్)** *a.* without fat or not having flesh, బక్క పలుచని.

**flesh'ly, (ఫ్లెష్లీ)** *a.* 1) pert. to flesh, మాంస సం. 2) relating to the human body, మానవ శరీర సంబంధమైన. 3) pert . to body, జంతు సం., శరీర సం. 4) plump, లావైన. 5) not spiritual, worldly, ఐహికమైన. Abstain from f. lusts సాంసారికాభిలాషల నుండి మరలుట.

**flesh meat, (ఫ్లెష్‌మీట్)** *n.* the meat of any animal, జంతు మాంసము.

**flesh'y, (ఫ్లెషీ)** *a.* 1) plumpy or fat; గుజ్జుగల, pulmpy, కండగల, పుష్టిగానున్న. 2) with thicker or softer flesh than other parts of the body, ఎక్కువ మాంసముగల. 3) with thick soft juicy pulp, మెత్తగా రసము ఎక్కువగల.

**fletch, (ఫ్లెట్చ్)** *vt.* to put feathers on arrow, బాణములు మొ. వానికి కంకపత్రములు కట్టు.

**fleur -de- lis, (ఫ్లర్‌డలీస్)** *n,* 1) a lily like flower;, కలువ జాతి పువ్వు. 2) a heraldic symbol or design in the form of three tapering petals tied by a surrounding band formerly used by the kings of France, యోధులు ధరించే కలువవంటి యోధ చిహ్నము.

**flew, (ఫ్ల్యూ)** *p.t.* of fly.

**flex, (ఫ్లెక్స్)** *vt.* 1) to bend, a joint of the body, వంచు. 2) to bend or be able to be bent;, వంగులేక వంచుటకు వీలుగా ఉండు. 3) to move or tense a muscle or become tense or contracted, కండరములను సంకోచింపజేయు.

**flex'i-bil'ity, ★★ (ఫ్లెక్సిబిలిటి)** *n.* 1) being able to bend without breaking, pliancy, వంగునట్టి గుణము. 2) tractability, నమ్రత. 3) the ability to change or be changed according to circumstances, క్రొత్త పరిసరాలకు అనుగుణ్యముగా మెలగగల శక్తి.

**flex'ible, ★★ (ఫ్లెక్సిబుల్)** *a.* 1) pliable, able to bend without breaking ,వంగెడు,మృదువైన, మెత్తని. 2) tractable, being subject to influence, వశపరచుకొన దగిన, సులభముగ మనసు త్రిప్పదగిన.

**flex'ile, (ఫ్లెక్సైల్)** *a.* flexible, వంగెడు.

**flex'ion, (ఫ్లెక్షన్)** *n.* see flection. వంకర, flexure.

**flex'ure, (ఫ్లెక్షర్)** *n.* 1) flexion, వంగుట. 2) a bending or being flexed, వంకర. 3) a bend or curve in a body part or organ, శరీర అవయవములోని వంపు లేక వంకర చార.

**'flibberti'gibbet (ఫ్లిబ(ర్)టి జిబిట్)** *n* : a gossiping and frivolous person, ఉబుసుపోక కబుర్లు చెప్పే వ్యక్తి.

**flick, ★ (ఫ్లిక్)** *vt.* 1) flip, దులుపు, విదిలించు. 2) move jerkily, త్వరగా కదలు. 3) hit with quick blow, గట్టి దెబ్బతో కొట్టు. 4) To f. the dirt from boots = పాదరక్షల యొక్క దుమ్ము దులుపుట.

**flick'er, (ఫ్లికర్)** *vi.* 1) flutter or move jerkily, shake. –*n.* ఆడు,కొట్టుకొను, చలించు. 2) to burn or shine unsteadily, ఆడుట, చలించుట, (దీపము ఆటి పోవుటకు ముందు) చటాలున భగ్గుమనుట. 3) appear briefly, కొద్దిగా కనిపించు.

**flight, ★★★ (ఫ్లైట్)** *n.* 1) process or act of flying , ఎగురుట. 2) running away, పాఱిపోవుట, పరిగెత్తిపోవుట, పలాయనము. 3) flock or group, పక్షులు మొ.వాని గుంపు. 4) a series of steps or stairs, చెట్ల వరుస, రెండు అంతస్తుల మధ్య ఉండు సోపానము. 5) To put to f. = పాఱగొట్టుట. 6) To take f = పారిపోవుట.

**flight'y, (ఫ్లైటీ)** *a,* 1) transient, క్షణభంగురమైన. 2) eccentric, చపలబుద్ధి గల, భ్రాంతిమతి గల. 3) variable, capricious and constantly changing opinions, నిలకడలేని, దుష్ట స్వభావము గల, నమ్మదగని ప్రవర్తనగల.

**flimflam, (ఫ్లిమ్‌ఫా'మ్)** *n.* అనర్థకము, తుచ్ఛము, కపటము, వంచన.

**flimsiness, (ఫ్లిమ్జీనెస్)** *n.* weakness and fragile, బలహీనత, సారహీనత.

**flimsy, (ఫ్లిమ్జీ)** *a.* 1) weak and easily broken, బలహీనమైన, సారహీనమైన. 2) not strong, easily torn, మెత్తని, దుర్బలమైన. 3) unconvincing and difficult to believe, సమర్థించలేని, నమ్మలేని.

**flinch, (ఫ్లిన్చ్)** *vi.* 1) draw back, సంకోచించు, జంకు. 2) to make an involuntary, small backward movement in response to pain or something frightening or shocking, భయ పడి లేక పాలుమాలి వెనుకదీయు.

**flinch'ing, (ఫ్లిన్చింగ్)** *n.* hesitation and fear, సంకోచము, జంకు.

**flinch'ingly, (ఫ్లిన్చింగ్లీ)** *adv.* hesitatingly, సంకోచముగా.

**flin'der-mouse', (ఫ్లిన్డర్‌మౌస్)** *n.* bat, గబ్బిలము.

**flin'ders, (ఫ్లిన్డర్స్)** *n. pl.* fragments, bits, తునకలు.

**fling, ★(ఫ్లిన్గ్)** *vt.* 1) hurl, పారవేయు, ఱువ్వు. 2) throw violently, విసరివేయు. 3) To f. away = పారవేయుట. 4) To f. down = క్రింద విసరివేయుట. To f. in = పోనిచ్చుట, విడిచి పెట్టుట. 5) To f. off = విసరివేయుట. 6) To f. open the door = తలుపు దడాలున తెరచుట. 7) To f. out = గట్టిగ అరచుట. 8) To f. in one's teeth = ఏ విషయమైన ఉపలక్షించి తిరస్క రించుట 9) Full f. = అతి వేగము గల విసురుడు. a throw, –*n.* వేత, విసరు.

**flint, (ఫ్లిన్ట్)** *n.* very hard quartz that makes sparks when struck with steel, చెకుముకిఱాయి.

**flint'glass, (ఫ్లిన్ట్‌గ్లాస్)** *n.* a high quality glass containing lead oxide that has a high refractive index and is used to make lenses, cut glass and costume jewellery, శ్రేష్ఠమైన అద్దము.

**flint'lock, (ఫ్లిన్ట్‌లాక్)** *n.* 1) a firing mechanism that has a flint embedded in the hammer to produce the spark required to fire gun powder, చెకుముకిఱాయి. 2) a type of firearm with a firing mechanism, తుపాకి.

**flint'y, (ఫ్లిన్టీ)** *a.* 1) containing or related to flint , చెకుముకిఱాళ్ళమయమైన. 2) flintlike, ఱాతివంటి. 3) hard, కఠిన. 4) inflexible and showing no emotions, ఏ మాత్రం లొంగని, ఎటువంటి భావోద్రేకాలు లేని.

**flip, (ఫ్లిప్)** *n.* 1) an alcoholic drink containing beaten egg, ఒక విధమైన సారాయి కలిపిన పానకము. 2) the spin of a coin or other object as it is tossed or thrown, నాణెమును గిర్రున తిరుగునట్లు చేయుట.

**flip pancy, (ఫ్లిపన్సీ)** *n.* 1) pertness, అధిక ప్రసంగము. 2) inconsiderate volubility, నోటి దుడుకుతనము.

**flip'pant, (ఫ్లిపన్ట్)** *a.* 1) talkative, వాచాలత్వముగల. 2) pert, inconsiderate, వేగముతో అధికముగా మాటలాడెదు, అలక్ష్యముగా మాటలాడెదు. 3) showing a lack of seriousness that is thought in appropriate, విషయముపై లక్ష్యశుద్ధిలేని.

**flippantly, (ఫ్లిపన్ట్‌లీ)** *adv.* inconsiderately, వాచాలత్వముగా.

**flirt, (ఫ్లాట్)** *vi.* 1) coquet, సరసమాడు. 2) behaving in playful and alluring way, పరిహాసముచేయు –*vt.* 3) fling suddenly, విదిలించు. 4) throw with a jerk, జాడించు –*n.* coquette, కులుకులాడి. 5) a pert girl, వగలాడి. 6) jerk, విదిలింపు, విసరు.

**flir'ta'tion, (ఫ్లాటేషన్)** *n.* 1) a short playful interaction based on high-hearted feeling or behaviour, సరసాలాపము. 2) coquetry, తనుకు. 3) a period of considering or participating in something in a superficial way, మూన్నాళ్ల ముచ్చట.

**flit, (ఫ్లిట్)** *vi.* 1) move from place to place, కదలు. 2) move easily, సులభముగా జరిగిపోవు. 3) fly away quickly, ఎగురు, తుఱ్ఱున ఎగిరిపోవు. 4) to move to a different house, ఇల్లుమారు. 5) to be briefly present or visible, కొద్దిసేపు ఒకచోట ఉండు.

**flitch, (ఫ్లిచ్) n.** ఎండబెట్టి బాగుచేసిన పందిమాంసపు కండ.

**flit'ter - mouse, (ఫ్లిటర్–మౌస్)** *n.* a bat, గబ్బిలము.

**flit'ting, (ఫ్లిటింగ్)** *n.* 1) flying, movement of the wings or sides, ఎగురుట, ఱెక్కలు కొట్టుకొనుట. 2) an act of moving house, ఇల్లు మారుట.

**float, ★(ఫ్లోట్)** *vi.* 1) be buoyed up, తేలు. 2) drift. తేలుచుపోవు –*vt.* 3) to place something or make something move on the surface of a liquid, cause to f. – *n.* తేలవిడచు, తేలించు. 4) raft, తెప్పతేలు, తేలునది, కట్టుమాను.

**floatel (ఫ్లోటల్)** *n* : a hotel on a boat, పడవలో ఉండే హోటలు. (float + hotel)

**floating, ★ (ఫ్లోటింగ్)** *a.* 1) not fixed into position, తేలుచున్న, యథాస్థితిలో లేని. 2) F. account = జరుగుచున్న ఖాతా. 3) F.bridge = తేలెడు కఱ్ఱల వంతెన. 4) F.light = వెలుగుచున్న దీపము.

**flock, ★ (ఫ్లాక్)** *n.* 1) a collection or group of sheep or birds, గొఱ్ఱెలమంద లేక పక్షుల సమూహము. 2) crowd. –*vi.* గుంపు, సమూహము, ప్రజ. 3) to gather in large numbers; గుంపుకూడు, gather in a f. or crowd, మందచేరు.

**floe, (ఫ్లో)** *n.* నీటిపై తేలుచున్న మంచుగడ్డ, మంచుగడ్డతేలు చున్న జలభాగము; ice floes, హిమఖండము.

**flog, (ఫ్లాగ్)** *vt.* 1) beat a person or animal very hard, కొయ్యతో గాని కొరడాతో గాని కొట్టు. 2) beat, whip, శిక్షించు. 3) to sell something, అమ్ము.

**flogging, (ఫ్లాగింగ్)** *n.* beating a person or animal very hard, కొట్టుట, కొరడా దెబ్బలు.

**flood, ★★ (ఫ్లడ్)** *n.* 1) water covering previously dry area, ప్రవాహము. 2) an overflowing or inundation, వెల్లువ, వఱద. 3) deluge, జలప్రళయము. 4) high tide, the flowing in of the tide (*opp.* to Ebb); సముద్రపుపోటు. 5) very huge number. –*vt.* అతి పెద్ద సంఖ్య. 6) over flow, వెల్లువపాఱి ముంచు. 7) inundate, వఱద వచ్చి ముంచు.

**flood'gate', (ఫ్లడ్ గేట్)** *n.* a gate in a sluice that is used to control the flow of water, తూము, మదుము, ప్రవాహ ద్వారము.

**floor,** ★★★★ (ఫ్లోర్) *n.* 1) the bottom of a room or house, నేల, నట్టిల్లు. 2) a storey of a building, మేడ అంతస్తు. 3) the ground at the bottom of an ocean lake, cave, valley or forest, భూతలము. 4) a flat open space for an activity or seating, సమతల ప్రదేశము. 5) part of the building housing a legislative body where the members sit. –*vt.* శాసనసభలో సభ్యులు కూర్చుండు స్థలము, క్రింద ఖాళ్ళు పఱచు, నేలను చదునుచేయు.

**floor'ing,** (ఫ్లోరింగ్) *n.* 1) the materials from which a floor is made, నేలను సమతలముగా నునుపుగా చేసినట్టి సామానులు.

**flop,** (ఫ్లోప్) *vt. & vi.* 1) to move the wings up and down, ఱెక్కలు కొట్టుకొను. 2) to make move something, ఆడించు. 3) to sit or lie down heavily by relaxing the muscles and letting the body fall, బలంగా కూర్చొను లేక పడుకొను. 4) to move limply or heavily, కుంటుతూ లేక కష్టంగా నడచు, కదలు. 5) to fail totally, పూర్తిగా విఫలమగు.

**floppy or floppy disc** (ఫ్లాపి, ఫ్లాపి డిస్క్) *n* : a magnetic disc in which data is stored in digital form, కంప్యూటర్‌లో సమాచారాన్ని డిజిటల్ రూపంలో నిల్వచేసే అయస్కాంత ఫలకము.

**flops** (ఫ్లాప్స్) *n* : a unit of speed in the operation of a computer, కంప్యూటర్‌లో పనివేగమునకు ఒక కొలప్రమాణము. (eg : mega'flops = one million flops per second, gigaflops = one billion flops per second.) acronym for Floating point operations per second.

**flo'ral,** (ఫ్లోరల్) *a.* 1) pert. to flowers, పుష్ప సంబంధమైన. 2) decorated with flowers, పుష్పములతో అలంకరించిన.

**flori'd,** (ఫ్లోరిడ్) *a.* 1) having an unhealthily glowing pink or red complexion, పుష్పములుగల, ప్రకాశమానమైన రంగులు గల, ఎఱ్ఱబాఱిన. 2) figurative, శృంగారమైన. 3) flowery, ornate in wording and general style, అలంకారములతో నిండిన.

**flo'riken, Flo-rikin,** (ఫ్లోరికిన్) *n.* నేల నెమలి, కన్నె లేడి పిట్ట, కామిలేడిపిట్ట.

**flor'in,** (ఫ్లోరిన్) *n.* 1) a unit of currency used in Britain equivalent to two shillings, కొను, ఒక వెండి నాణెము, బ్రిటిష్ వారి పాత కాలపు నాణెము. 2) a gold coin first minted in Florence in 1252, ఫ్లోరెన్సు నగరములో మొదటిసారి ముద్రించబడిన నాణెము.

**flo-rist,** (ఫ్లోరిస్ట్) *n.* 1) somebody who owns or works in a shop that sells flowers and ornamental plants, a dealer in flowers, పుష్ప వర్తకుడు. 2) one who writes on flora, ఉద్భిజ్జవర్ణము వ్రాయువాడు.

**flo-til'la,** (ఫ్లోటిలా) *n.* a little fleet or a fleet of small vessels, చిన్న యుద్ధపు ఓడల సముదాయము, లఘునౌకాగణము.

**flot'sam,** (ఫ్లోట్సమ్) *n.* wreckage, debris or refuse from a ship found, ఓడపగిలిపోయి సముద్రములో తేలిపోయిన సామాను.

**flounce,** (ఫ్లవున్స్) *vi.* 1) to move with exaggerated angry swaggering motions showing displeasure or indignation, 1) struggle, flounder, ఎగిరిపడు, త్రుళ్లు, మిడిసిపడు, మిట్టిపడు. 2) an exaggerated movement of the body that shows displeasure or indignance, –*n.* జాలరు, కుచ్చె, కుచ్చు, ఎగురుట, త్రుళ్ళుట.

**flounder,** (ఫ్లవుండ(ర్)) *vi.* 1) struggle, తన్నుకొను. 2) roll, to make clumsy uncontrolled movement while trying to regain balance or move forward, గిజగిజ లాడు, కొట్టుకొను.

**flour',** ★ (ఫ్లో(ర్)) *n.* meal, powder, finely ground cereal grains, పిండి, గుండ, పొడుము.

**flour'ish,** ★ (ఫ్లరిష్) *vi.* 1) do well, అభివృద్ధియగు, వర్ధిల్లు. 2) prosper, క్షేమముగా నుండు. 3) brandish, wave, be healthy or grow well, ప్రబలియుండు, జీవించియుండు, శృంగారముగా వ్రాయు. –*vt.* శృంగారించు, ఝళిపించు. 4) to wave something in a dramatic way that draws attention to it. –*n.* ఊపు. 5) decoration, ఝళిపించుట, శృంగారము. 6) an embellishment to something hand written, such as a loop or curly line, వ్రాతలోని సొగసైన విసరు. 7) a fanfare heralding the arrival of an important person, సంప్రదాయ బూర ఊదుట.

***synonyms :*** advance, boom, increase
***antonyms :*** decrease, fail, languish

**flour'ishing,** (ఫ్లరిషింగ్) *a.* 1) prosperous, అభివృద్ధిగానున్న. 2) thriving, వర్ధిల్లుచున్న.

**flour'ishingly,** (ఫ్లరిషింగ్లీ) *adv.* prosperously, thrivingly, అభివృద్ధిగా, ఆడంబరముగా.

**flour'y,** (ఫ్లోరీ) *a.* 1) mealy, పిండి వంటి. 2) covered or coated with flour or tasting of flour, పిండితో నిండిన. 3) easily crumbling when cooked, విడిపోవు.

**flout,** (ఫ్లవుట్) *vt.* 1) mock, తిరస్కరించు, వెక్కిరించు. 2) to show contempt for a law or convention by openly disobeying or defying it, బహిరంగముగా చట్టమును లేక కట్టుబాటును నిరసించు.

**flow,** ★★★ (ఫ్లో) *vi.* 1) run as a stream, ప్రవహించు, పాఱు. 2) ooze, స్రవించు. 3) issue forth , ప్రవాహము వలె పోవు లేక వచ్చు. 4) rise as the tide (*opp.* to Ebb). (సముద్రము) పోటెక్కు. 5) stream, – *n.* ప్రవాహము. 6) the rise of the tide, సముద్రపు పోటు. 7) oozing, కాఱుట. 8) F. of tears = అశ్రు పాతము, కన్నీటిధార. 9) F.of words = అనర్గళ వాక్సరణి.

**flow'er,** ★★★ **(ఫ్లవర్)** *n.* 1) coloured part of plant, blossom, పుష్పము, పువ్వు. 2) the best part, శ్రేష్ఠభాగము, నిగ్గు. 3) selectmen. శ్రేష్ఠులు. – *vt.* 4) blossom, పుష్పించు, పూచు.

**flower'bed, (ఫ్లవర్‌బెడ్)** *n.* a clearly delineated area of a garden or park planted with flowering plants, పూలమడి.

**flow'eret, (ఫ్లవరెట్)** *n.* a small flower, చిన్న పువ్వు.

**flower- garden, (ఫ్లవర్ గార్డెన్)** *n.* పూలతోట.

**flow'ering, (ఫ్లవరింగ్)** *n.* 1) a period of producing noticeable flowers, పుష్పించునట్టి కాలము.–*a.* 2) capable of producing noticeable flowers, పువ్వులు పూచునట్టి. 3) period of success, విజయము సిద్ధించిన కాలము.

**flow'ery, (ఫ్లవరీ)** *a.* 1) resembling flowers, పుష్పములవంటి. 2) full of flowers, పుష్పములుగల. 3) figurative, full of ornate, overly elaborate expressions, అలంకారములతో నిండిన. 4) decorated or patterned with flowers, పుష్పములతో అలంకరింపబడిన. 5) like flowers, పుష్పములవలె.

**flow'ing, (ఫ్లోయింగ్)** *a.* a liquid in a state of moving freely, ప్రవహించుచున్న, పాఱుచున్న, జీరాడెడు, వదులుగా వ్రేలాడుచున్న.

**flown, (ఫ్లొన్)** *p.p.* of Fly.

**fluc-tuant, (ఫ్లక్ట్యుయంట్)** *a.* 1) moving backwards and forwards, ముందుకు వెనుకకు ఆడెడు. 2) frequently changing up and down, హెచ్చుతగ్గులయ్యెడు.

**fluc'tuate, (ఫ్లక్ట్యుయేట్)** *vi .* 1) wave, అల్లాడు. 2) to change often from high to low levels or from one thing to another in an unpredictable way, ముందుకు వెనుకకు ఆడు. 3) rise and fall , హెచ్చు తగ్గులగు. 4) be constantly moving, చాంచల్య ముగా ఉండు. 5) to doubt or to hesitate, సందేహించు.

**fluc'tu-a'ting, (ఫ్లక్ట్యుయేటింగ్)** *a.* 1) changing from high to low, హెచ్చుచు తగ్గుచు ఉండెడు. 2) not fixed, నిలకడ లేని స్థిరముకాని.

**fluc'tu-a'tion, (ఫ్లక్ట్యుయేషన్)** *n.* 1) rise and fall, ముందుకు వెనుకకు ఆడుట,హెచ్చు తగ్గులగుట. 2) unsteadiness, అస్థిరత. 3) constant unpredictable change in the level, degree or intensity of something, చాంచల్యము.

**flue, (ఫ్లూ)** *n.* 1) a shaft, tube, or pipe used as an outer to carry smoke gas or heat from a chimney or furnace, an air - passage, గాలివచ్చుటకు గాని పొగపోవుటకు గాని పెట్టి యుంచు గొట్టము. 2) fluff, లేత బొచ్చు.

**flu'ency, (ఫ్లూయెన్సీ)** *n.* 1) ability to speak language effortlessly and correctly, వాగ్వేగము, వాగ్ధోరి. 2) flowing, ప్రవహించుట. 3) the ability to express something effortlessly and clearly, కష్టంలేకుండా స్పష్టంగా మాట్లాడుట.

**flu'ent,** ★ **(ఫ్లూయంట్)** *a.* 1) able to speak with ease, వాగ్వేగముగల. 2) smoothly flowing, ప్రవహించెడు. 3) flowing, సులభముగా పాఱెడు. 4) spoken or expressed effortlessly, కష్టం లేకుండా వ్యక్తీకరింపగల.

**flu'ently, (ఫ్లూయంట్లీ)** *adv.* in a fast and unhesitating manner, వేగముగా, అనర్గళముగా.

**fluff, (ఫ్లఫ్)** *n.* 1) flue, లేతబొచ్చు. 2) the soft downy fuzz found on young birds or some seeds, కొన్ని పక్షులు, విత్తనాలపై కనిపించే మెత్తని వెంట్రుకల వంటి ఏర్పాటు.

**flu'id,** ★ **(ఫ్లూయిడ్)** *a.* 1) any thing liquid, నీరుగానున్న, ద్రవమైన. – *n.* 2) a liquid or gas, ద్రవద్రవ్యము లేక వాయుద్రవ్యము. [ D. *fluo*, to flow]

***synonyms*** **:** adjustable, flexible, watery
***antonyms*** **:** solid, stable, stiffness

**flu'idity, (ఫ్లూడిటి)** *n.* the quality of being a fluid, ద్రవత్వము, నీరుగా లేక వాయువుగా ఉండుట.

**fluke (ఫ్లూక్)** • *n* : 1 ) a lucky chance; అదృష్టవశమున లభించినది. (eg : *He won by a fluke shot)* 2) a triangular piece of an anchor that holds in the ground. లంగరులో నేలను పట్టుకొను వుండే త్రికోణపు మొన. 3) barbed head of an arrow, బాణపు ములుకు • *vt :* achieve by chance. యాదృచ్ఛికంగా సాధించు.

**flume, (ఫ్లూమ్)** *n.* నీటిధార – ప్రవాహము.

**flum'mery, (ఫ్లూమరి)** *n.* 1) a cream, milk or custard dessert, ఒక విధమైన గంజి. 2) meaningless words, statements or language especially when intended as flattery, వట్టిపిచ్చిమాటలు, మిథ్యాశ్లాఘన.

**'flummox (ఫ్లమక్స్)** *vt :* confound, confuse తికమకపెట్టు, గందరగోళపరచు.

**flung, (ఫ్లంగ్)** *p.t & p.p.* of fling.

**flun'key, (ఫ్లన్కీ)** *n.* 1) a footman, నౌకరు, 2) an assistant who carries out unimportant jobs for somebody, పని సహాయకుడు. 3) a man servant in livery, ప్రత్యేక వేషంలో ఉండే పురుష సేవకుడు.

**fluor'spar, (ఫ్లోర్‌స్పా(ర్))** *n.* fluorite, a mineral form of calcium fluoride, నాపరాయి.

**flur'ry, (ఫ్లరీ)** *n.* 1) commotion, తొట్రుపాటు. 2) agitation, తడబాటు. 3) a short period when a lot of things happen, అనేక పనులు ఒకేసారి వచ్చుట. 4) a short period of snowfall or rainfall or a gust of wind, వాతావరణంఒక్కసారిగా మారి మంచు లేక వర్షం పడుట.

**flush, ★ (ఫ్లష్)** *vi.* 1) blush. దడాలున ప్రవహించి వ్యాపించు, ఎఱ్ఱబాఱు. –*vt.* 2) to become or cause somebody to become red in the face or on the skin, ఎఱ్ఱబారించు. 3) to clean or clear something by liberally pouring water, మనస్సును పొంగించు, నీళ్ళు నిండుగ పోసి కడుగు. –*n.* 4) a sudden flowing, దడాలున ప్రవహించుట. 5) flush, ముఖమెఱ్ఱబాఱుట.

**flus'ter, (ఫ్లస్టర్)** *vi.* 1) make or become nervous, be confused, కలవరపడు. –*n.* 2) heat or glow as from drinking, (త్రాగుట మొ. వాని వలన కలుగు) ముఖము యొక్క ఎఱుపు. 3) a nervous or agitated state, క్రుంగిన, కలత చెందిన స్థితి.

**flute, (ఫ్లూట్)** *n.* a wood wind instrument with a cylindrical metal body, producing high pitched sound, వేణువు, పిల్లనగ్రోవి.


flute

**flut'er, flut'ist, (ఫ్లూటర్, ఫ్లూటిస్ట్)** *n.* 1) somebody who is a flute player, flautist, పిల్లనగ్రోవి ఊదు వాడు. 2) somebody who makes fluting in something, పిల్లనగ్రోవిని తయారుచేయువాడు.

**flutter, (ఫ్లట(ర్))** *vi.* 1) move or flap the wings rapidly, ఱెక్కలు కొట్టుకొను, అల్లాడు. 2) be in agitation, కలతపడు. – *vt.* 3) to make somebody feel agitated or nervous. ఆడించు, దడదడకొట్టు, కలతపెట్టు. – *n.* 4) agitation, తత్తరపాటు, తల్లడము. 5) flapping of the wings, ఱెక్కలతోకొట్టుకొనుట

**fluttering, (ఫ్లటరింగ్)** *a.* 1) to move or make somebody move with quick changes, అల్లాడెడు. 2) shiver severely, గడగడ వణకెడు.

**flu'vial, (ఫ్లూవియల్)** *a.* produced by or found in a river or stream, ప్రవాహమునకు సంబంధించిన, నదీ విషయకమైన.

**flux, (ఫ్లక్స్)** *n.* 1) flowing and oozing like a liquid, కాఱుట. 2) flowing of a liquid, ప్రవహించుట.

**fly, ★★★ (ఫ్లై)** *vi.* 1) move through air, soar , ఎగురు. 2) flee, పారిపోవు. –*vt.* 3) float or make somebody float through air, cause to f., ఎగిరించు, ఎగురవేయు. 4) flee from, తప్పించుకొని పారిపోవు. – *n.* 5) a two winged insect, ఈగ. *adj.* 6) clever and sharp, చురుకుగల, తెలివైన.

**fly'-boat', (ఫ్లైబోట్)** *n.* a small fast boat, చిన్నపడవ, దోనె.

**fly'-catch'er, (ఫ్లైక్యాచర్)** *n.* a song bird that has a slender bill and feeds on insects caught in flight, దాసరిపిట్ట.

**fly' -flap, (ఫ్లైఫ్లాప్)** *n,* a brush like device with smooth hairs of the tail of an animal lived in Himalayas used in temples to fan the idol, చామరము, ఈగలను తోలెడు కుంచె.

**fly'ing, ★ (ఫ్లైయింగ్)** *a.* 1) capable of flying, ఎగిరెడు. 2) able to fly, ఎగిరిపోయెడు. 3) moving very quickly, వేగముగా పోయెడు.

**fly -leaf, (ఫ్లై-లీఫ్)** *n.* the first page in a hard back book which forms a continuous sheet with the page stuck inside the front cover, పుస్తకము యొక్క మొదటి వట్టి పత్రము.

**fly -wheel, (ఫ్లై వీల్)** *n.* a heavy wheel or disk that helps to maintain a constant speed of rotation in a machine or to store energy, యంత్రములోని ఒక ముఖ్య చక్రము.

**foal, (ఫోల్)** *n.* 1) the young of an equine animal, గుఱ్ఱపు జాతి జంతువుల పిల్ల. –*vi.* 2) to bring forth a.f., (గుఱ్ఱము గాని గాడిద గాని) పిల్ల వేయు.

**foam, (ఫోమ్)** *n.* 1) a mass of bubbles on the surface of a liquid, froth. –*vi.* నురుగు. 2) to produce a mass of bubbles, froth, నురుగుకట్టు. 3) be in a violent rage or be angry, కోపముతో మండిపడు.

**foam'y, (ఫోమీ)** *a.* frothy, covered with, full of or consisting of foam, నురుగుతో కప్పబడిన.

**fob, (ఫాబ్)** *n.* 1) a chain or ribbon used to attach a pocket watch to a waist coat, వాచీ. 2) watch -pocket, గొలుసు గడియారమును పెట్టుకొను చిన్నజేబు. *vt.* 3) cheat, వంచించు.

**fo'cal, (ఫోకల్)** *a.* 1) pert. to a focussing image, కేంద్ర సం. 2) main and most important, ముఖ్యమైన, ప్రధానమైన. 3) at or from focal point, ప్రధాన నాభి కేంద్రం నుంచి లేక వైపుగా.

**fo'cus, ★★★ (ఫోకస్)** *n.* 1) centre, కేంద్రము. 2) centrally located place, మండలమధ్యము. 3) a point where all the rays drawn out of a lense or some other thing, meet, కిరణములు కలియు స్థలము. –*vt.* 4) to bring all rays to meet at a point to give a clear image, కేంద్రమునకు దెచ్చు.

**fod'der, (ఫోడర్)** *n.* 1) food for cattle, పశువులమేత. 2) grass, కసవు.

**foe,** **(ఫో)** *n.* an enemy or opponent of somebody or something, శత్రువు.

**foe'man,** **(ఫోమన్)** *n.* personal antagonist, పగవాడు, ఎదిరి.

**foe'tor,** **(ఫోయిటర్)** *n* stench, a strong offensive smell, కంపు.

**foe'tus,** **(ఫీటస్)** *n.* embryo, an unborn vertebrate when all the structural features of the adult are recognizable especially an unborn human offspring, గర్భములోని పిండము.

**fog,** ★ **(ఫాగ్)** *n.* thick mist; condensed water vapour in the air at or near ground level, పొగమంచు.

**fog'gy,** **(ఫాగీ)** *a.* 1) misty; filled with or obscured by fog, పొగమంచుగల. 2) vague and very unclear or hazy, స్పష్టముకాని. 3) visually unclear, స్పష్టముగా కనిపించని.

**foh,** **(ఫా)** *interj.* ఛీ, ఛీపో.

**foible,** **(ఫోయిబిల్)** *n.* 1) an idiosyncrasy or small weakness, దోషము, చిన్న తప్పిదము. 2) the weakest part of a sword blade from the middle point, కత్తిలోని పదునుగా ఉండు భాగము. 3) fault, failing, పొరబాటు.

**foil,** **(ఫాయిల్)** *vt.* 1) to thwart somebody's success, defeat, ఓడగొట్టు, భంగపఱచు. –*n.* 2) a very thin leaf or sheet of metal, మిక్కిలి పలుచని ఱేకు లేక తగడు. 3) a long thin sword with a small disc on the end used in fencing, సాము చేయువాడు ఉపయోగించెడు మొద్దు కత్తి.

**foist,** **(ఫోయిస్ట్)** *vt.* 1) insert or thrust in surreptitiously, interpolate, ఒక గ్రంథము మొ. వానిలో దొంగతనముగా వేఱు పదములను చేర్చు, చొప్పించు. 2) pass off as genuine, palm off, (నిజము కానివానిని) వాస్తవమైనదిగా ప్రకటించు.

**fold,** ★ **(ఫోల్డ్)** *n.* 1) a doubling, plait, మడత. 2) sheep-pen, గొఱ్ఱెలదొడ్డి. –*vt.* 3) double, plait , మడతపెట్టు, పడుచు. 4) become folded, (గొఱ్ఱెలను) దొడ్డిలో బెట్టు. –*vi.* ముడుచుకొను, ముకుళించు.

**fold'ing,** **(ఫోల్డింగ్)** *n.* 1) a doubling, plait, మడుపు, మడత. 2) F.bed = మడతమంచము. 3) F.machine = మడత వేయదగిన మర. 4) something designed to be folded for compact storage, *adj.* భద్రంగా చిన్న స్థలంలో ఉంచటానికి మడత వేయటానికి వీలుగా నిర్మాణం చేసిన.

**foli-a'ceous,** **(ఫాలియాసియస్)** *a.* 1) leaflike, ఆకువంటి, ఆకురూపమైన. 2) leafy, ఆకులుగల. 3) laminated, పొరలుగల.

**fo'liage,** **(ఫోలిజ్)** *n.* 1) leaves of a plant or tree, ఆకులు. 2) decoration consisting of or like plant leaves, ఆకులవంటి ఆకారముగల.

**fo'liate,** **(ఫోలియట్)** *a.* 1) of or like leaves, leafy, ఆకులు గల. 2) in the shape of a leaf, ఆకువంటి ఆకారంగల. –*vt.* 3) to number the leaves of a book or manuscript, పుస్తకములోని పుటలకు సంఖ్యలు వేయు, పలుచగా పాదరసముపూయు, 4) to separate something into very thin layers or to undergo this process, సన్నని పొరలుగా చేయు.

**fo'lio,** **(ఫోలియో)** *n.* 1) a book or manuscript in the largest size usual for books, కాగితములను రెండుగా మడచి కుట్టిన పుస్తకము. 2) a large sheet of a paper that folds to give four pages, పుస్తకం కోసం పెద్ద కాగితాలను 4 పుటలుగా మడిచినది.

**fo'liose,** **(ఫోలియస్)** *a.* used to describe the body of a lichen or similar plant that is thin flattened and lobed like a leaf, అనేక పత్రములు గల.

**folk,** ★★ **(ఫోక్)** *n.* 1) people especially people of the same type, జనులు, ప్రజలు, లోకులు. 2) used to address a group of people in- formally, ప్రజలను సంబోధించటానికి వాడే పదం. 3) parents of close family, దగ్గర బంధువులు.

**folk'-land',** **(ఫోక్ ల్యాండ్)** *n.* a piece of land donated by a ruler or landlord for a common purpose evading payment of tax, గ్రామస్థుల భోగమునకు పట్టాలేకుండ ప్రభువు ఇచ్చిన మాన్యము.

**follicle,** **(ఫాలిసిల్)** *n.* 1) a small anatomical sac, cavity or gland involved in secretion or excretion, లఘు రంధ్రము,పుటము. 2) dry seed pod, పైరేకులు, పైతోలు, పైచిప్పలు, పై పెంకులు.

**fol-low,** ★★★ **(ఫాలో)** *vt & vi.* 1) to come after somebody or something, వెంబడించు. 2) go or come after, accompany, వెంటబోవు, కూడబోవు, వెనుక వచ్చు. 3) to add to something already done by doing something else, chase, తఱుముకొనిపోవు, ఇంతకుముందు చేసిన దానికి కొంత కలుపు. 4) To f. suit = పై పద్ధతి ననుసరించుట, 5) to have somebody's movement, under constant surveilence, నిఘాక్రింద ఉంచు. 6) to act in accordance with somebody's instructions, పాటించు, ఆచరణలో పెట్టు.

**fol'lower,** ★★ **(ఫాలోవర్)** *n.* 1) attendant, అనుచరుడు, వెంబడించువాడు. 2) adherent, disciple, అనుసరించువాడు.

**fol'lowing,** ★★★ **(ఫాలోయింగ్)** *a.* 1) accompanying , వెంబడించెడు. 2) adhering to, అనుసరించెడు. 3) succeeding, తరువాతి, వెనుకటి. 4) mentioned below, క్రింద జెప్పిన. 5) F.day = మరుసటి దినము. 6) followers , *n.* పరిజనము. 7) adherents, అనుసరించువారు.

**fol'ly, (ఫోలి)** *n.* 1) recklessness, అవివేకము. 2) thoughtlessness, తెలివితక్కువ. 3) foolishness , పిచ్చితనము. 4) foolish act, బుద్ధి తక్కువ పని. 5) a thoughtless or reckless act or idea, సమంజసకారణము లేని పని. 6) a building of eccentric or over elaborate design usually built for decorative rather than practical purposes, అతి పరిమాణాలుగల భవనము.

**fo-ment', (ఫోమెంట్)** *vt.* 1) to cause or stir up trouble or rebellion, ఒత్తడమువేయు, కాపడము వేయు, ప్రోత్సాహము చేయు, కలత నధికముచేయు. 2) F.mischief = అల్లరితనమును ప్రోత్సహించుట, 3) to promote or encourage mischief to encourage people to have angry feelings or to protest or fight, to promote or encourage mischief. అల్లరితనమును ప్రోత్సహించుట, 4) F.dissension = encouragement especially towards destruction, విభేదమును ప్రోత్సహించుట.

**fo'men'tation, (ఫోమెంటేషన్)** *n.* 1) the applying of warm liquids to relieve pain, ఒత్తడము, కాపడము. 2) fomenting, excitation, instigation, ప్రోత్సాహము.

**fond, ★★ (ఫాండ్)** *a.* 1) liking and caring about some one very much, over - affectionate, అతి ప్రేమగల, అమితముగా ప్రేమించెడు. 2) something for which some one very much want to happen, affectionate, loving, ఆశగల, ఇష్టముగల, ప్రియముగల.

**fon'dant, (ఫండెంట్)** *n.* a kind of sweet-meat, ఒక విధమైన మిఠాయి.

**fon'dle, (ఫాన్డిల్)** *vt.* caress, treat or handle in a loving manner, ముద్దులాడు, లాలించు.

**fon'dling, (ఫాండ్‌లింగ్)** *n.* caressing, ముద్దులాట, ముద్దు, లాలనము.

**fond'ly, (ఫాండ్లీ)** *adv.* 1) in a way showing love, ప్రేమతో. 2) in a way that someone loved another with affection, అతి వాత్సల్యముతో. 3) a ffectionately, పామరముతో. 4) foolishly, వెఱ్ఱితనము చేత, తెలివితక్కువగా.

**fond'ness, (ఫాండ్‌నెస్)** *n.* 1) love, ప్రేమ. 2) affection, attachment, love, భ్రమ, పామరము.

**✦ ప్రేమను తెలియజేసే పదాలు :**

*1. fondness* : affection for somebody, especially some body you have known for a long time, గారాబము, ప్రేమను వ్యక్తీకరిస్తుందీ పదం

*2. affection* : the feeling of liking or loving somebody very much and caring about them, వాత్సల్యము, సన్నిహితత్వంతో పాటు ప్రేమానురాగాలు గల భావాన్ని వాత్సల్యం అంటారు.

*3. attachment* : a strong feeling of affection for somebody, స్నేహము, సాన్నిహిత్యము, దీనిలో ప్రేమభావం ఉన్నా లేకున్నా ఈ పదాన్ని ఉపయోగించవచ్చు.

*4. tenderness*: softness, kindness, మృదుత్వము, సుకుమారత, ఇది సున్నితమైన మనోభావాన్ని సూచిస్తుంది. ఇతరుల భావాలకు, సుఖసంతోషాలకు ప్రాముఖ్యమిచ్చే పదం.

**font, (ఫాన్ట్)** *n.* 1) a well or a spring, ఊట, చెలమ. 2) a full set of printing type or of printed or screen characters of the same design and size, పోత పోసిన అచ్చు.

**fontage, (ఫాన్టేజ్)** *n.* పెద్దకొప్పు, పెద్ద కొండె.

**fontanel'le, (ఫాన్టెనలీ)** *n.* a soft membrane covered space between bones at the front and the back of a young baby's skull, శిశువు నెత్తిమీదనుండే మెత్తని మాడు భాగము.

**food, ★★★ (ఫుడ్)** *n.* 1) nutriment, ఆహారము, అన్నము, తిండి, (జంతువుల) మేత. 2) F. and raiment = అన్నవస్త్రములు.

**fool, ★★ (ఫూల్)** *n.* 1) unintelligent or thoughtless person, అవివేకి, బుద్ధిలేనివాడు. 2) a stupid person, simpleton, తెలివి తక్కువవాడు. 3) idiot, పిచ్చివాడు. 4) jester, buffoon, హాస్యగాడు *vi.* 5) befool, తెలివి తక్కువగా ప్రవర్తించు, – *vt.* పిచ్చివానిగా జేయు. 6) cheat, మోసముచేయు. 7) To play the f. = అవివేకి వలె వర్తించుట. 8) To make a f. of one = ఒకనిని అవివేకి చేయుట.

> **note :** *fool, idiot and imbecile* give the meaning of a foolish person.
> But *fool* suggests absence of intelligence; *idiot* suggests a mental weakness; *imbecile* suggests born mental weakness;

**fool'ery, (ఫూలరీ)** *n.* 1) irresponsible or playful behaviour, బుద్ధి తక్కువ. 2) folly, వెఱ్ఱి నడత. 3) an irresponsible or playful act, బుద్ధితక్కువ పని.

**fool'har-diness, (ఫూల్‌హార్డినెస్)** *n.* rashness, boldness or courage but not wisdom or good sense, పిచ్చి సాహసము.

**fool'- har'dy, (ఫూల్‌హార్డీ)** *a.* 1) foolishly bold, పిచ్చి తెగువగల. 2) rash, showing boldness or courage but not wisdom or good sense, మూర్ఖ సాహసముగల.

**fool'ish, ★ (ఫూలిష్)** *a.* 1) not sensible, వివేకములేని. 2) seeming or appearing ridiculous, బుద్ధిలేని. 3) unwise, stupid, తెలివిలేని, బుద్ధి హీనుడైన (మనుష్యుడు), అవివేకమైన, (పని).

**fool'ishly,** (ఫూలిష్‌లీ) *adv.* 1) insensibly, అవివేకముగా. 2) stupidly, తెలివి తక్కువగా.

**fool'ishness,** (ఫూలిష్‌నెస్) *n.* 1) insensibility, అవివేకము. 2) ridiculousness, తెలివితక్కువ. 3) folly or foolery, బుద్ధిహీనత.

**fools'cap',** (ఫూల్‌స్కేప్) *n.* a large size of paper approximately 13.5 inches by 17 inches mostly used for writing and printing, ఒక పరిమాణము గల కాగితము.

**foot,** ★★★ (ఫుట్) *n.* 1) part at the end of the leg, పాదము. 2) a unit of length, అడుగు, పం్రెండు అంగుళము కొలత. 3) unit of poetic metre, (ఛందస్సులో) గుణము. 4) the lowest part or bottom of something, base , దేనియొక్క గాని అడుగు భాగము లేక మొదలు. 5) infantry, కాల్బలము. 6) On f. = By f. నడచి, కాలినడకను. 7) Set on f. = ప్రారంభించు. – *vt.* 8) to dance, త్రొక్కు, మట్టు, అడుగువేయు, tread. –*vi.* నాట్యము చేయు. 9) pay full cost of, పూర్తి విలువచెల్లించు. 10) to add up the figures in a column, ఒక వరుసలోని సంఖ్యలను కూడు.

**foot'ball',** ★★★ (ఫుట్‌బాల్) *n.* 1) a game in which two teams of 11 players try to kick or head a round ball into the goal, defended by the opposing team, ఆటలో కాలితో తన్నెడు బంతి, బంతిని కాలితో తన్నెడు ఆట. 2) a point or problem that is used as an excuse for argument by opposite groups without any real attempt at finding a solution, సమస్యకు సాధన కనుక్కోకుండా ఒక సమస్యనే పట్టుకొని అనేకులు చర్చించడం.

**foot'board',** (ఫుట్‌బోర్డ్) *n.* 1) a vertical part across the bottom end of a bed stead, త్రొక్కుడు బల్ల, కాళ్ళ క్రింద ఎత్తుగా నుండు బల్ల. 2) a board or small platform used to support the feet in a vehicle, పాదాల క్రింద ఎత్తుపీట, బల్ల.

**foot'boy',** (ఫుట్‌బాయ్) *n.* a boy employed as a servant or page, నౌకరు, బంట్రౌతు.

**foot'bridge,** (ఫుట్‌బ్రిడ్జ్) *n.* a narrow bridge suitable for people walking and not for vehicles, చిన్న వంతెన.

**foot'ed,** (ఫుటిడ్) *a.* having feet, a foot or a walk of a specified kind or specified number of feet, used in comp. of verse as four f, పాదములు గల.

**foot'fall',** (ఫుట్‌ఫాల్) *n.* 1) foot-step, అడుగు, అడుగువేయుట. 2) sound of the step, అడుగుచప్పుడు.

**foot'fight',** (ఫుట్‌ఫైట్) *n.* a war or battle or soldiers on foot or infantry wing, పదాతి యుద్ధము.

**foot'guards',** (ఫుట్‌గార్డ్స్) *n.pl.* soldiers engaged for protecting somebody or something, రక్షణార్థమేర్పడిన కాల్బలము.

**foot'hold',** (ఫుట్‌హోల్డ్) *n.* 1) place for climber's foot, footing, కాలు ఉంచుటకు స్థలము. 2) firm base for progress, అభివృద్ధికి లేక ముందుకు పోవుటకు దృఢమైన ఆధారము.

**foot'ing,** (ఫుటింగ్) *n.* 1) stability of feet, ఆధారము. 2) ground for the foot, నిలుచు స్థానము. 3) condition, అవస్థ, దశ. 4) base for the progress, అభివృద్ధికి ఆధారము. 5) the status or condition of something often in relation to something else, ఇంకొక దానితో పోల్చగా ఒక దాని యొక్క స్థానము.

**foot-lick'er,** (ఫుట్‌లికర్) *n.* somebody behaving in a mean way and trying to win favour by mean and base flattery, నీచముగా ఇచ్చకములాడుచు స్తుతి చేయుచు వర్తించువాడు.

**foot'man,** (ఫుట్‌మన్) *n.* 1) liveried servant of aristocracy, నౌకరు. 2) a soldier who fights on foot; somebody who travels by walking, పదాతిదళ సిపాయి.

**foot'mark,** (ఫుట్‌మార్క్) *n.* 1) foot-print, కాలిజాడ, అడుగుజాడ. 2) out line of foot, పాదచిహ్నము.

**foot'note',** (ఫుట్‌నోట్) *n.* 1) information at the foot of a page, అథోజ్ఞాపిక, పుస్తకము నందు పత్రము యొక్క అడుగున వ్రాయబడు వివరము. 2) an extra comment or information added to what has just been said, అదనపు వివరములు. 3) a relatively unimportant part of a larger issue or event, అల్ప వివరాలు, అప్రాముఖ్య వివరాలు.

**foot'pad,** (ఫుట్‌పా'డ్) *n.* 1) a robber or highway man who operated on foot rather than on a horse, దారియందు కొట్టి దోచుకొనువాడు. 2) a flat structure at the end of a leg of a space craft, designed to prevent the craft sinking into the surface it has landed on, అంతరిక్షనౌక క్రింది భాగంలో, లేక దిగిన స్థావరం అడుగునగల భూమి అడుగుకు దిగిపోకుండా నిర్మించిన సమతలపాదం.

**foot'path',** (ఫుట్‌పాత్) *n.* 1) foot - way, కాలిత్రోవ. 2) a path for walkers, కాని నడకనపోయే వారికి రోడ్డు ప్రక్కగా నిర్మించిన ప్రత్యేకబాట.

**foot'print',** (ఫుట్‌ప్రింట్) *n.* 1) out line of the foot, కాలిజాడ. 2) foot - mark, అడుగుపడిన గుఱుతు. 3) space occupied by a machine, యంత్రం ఆక్రమించిన స్థలం. 4) the area over which something occurs or is effective when signal from a communication satellite can be received, ప్రసారం చేయదగిన పరిధి.

**foot'soldier, (ఫుట్ సోల్జ(ర్))** *n.* a soldier who fights principally on foot, not on horse back or in a vehicle, సిపాయి, పదాతి, కాలిబంటు.

**foot'stalk', (ఫుట్‌స్టాక్)** *n.* the stalk that acts as a rest for a flower beneath it, ఆకుకాడ, పువ్వుకాడ.

**foot'step', ★ (ఫుట్‌స్టెప్)** *n.* 1) the action of raising a foot and putting it down some where else, while walking, అడుగు, కాలిజాడ. 2) foot - mark, పాదముపడిన గుఱుతు. 3) sound of the step, అడుగుచప్పుడు.

**foot'stool', (ఫుట్‌స్టూల్)** *n.* a low stool often with a padded top on which to rest the feet while sitting down, కాళ్ళు పెట్టుకొనుటకు పీట.

**footway, (ఫుట్‌వే)** *n.* 1) foot - path, కాలిత్రోవ. 2) a narrow path or walk for people on foot, కాలిబాట.

**foo'zle, (ఫాజిల్)** *vt & n* 1) somebody or something done badly or clumsily especially a bungled shot in golf, తొట్రుపాటు పడి పనిచేయువాడు. *n.* 2) to do something badly or clumsily especially to bungle a shot in golf, *vt.* చెడేటట్లుగా పనిచేయుట.

**fop, (ఫాప్)** *n.* 1) dandy, సొగసుకాడు. 2) coxcomb, a man who is so obsessed by fashion and vain about his own appearance that he becomes ridiculous, నీటుకాడు.

**fop'pery, (ఫాపరి)** *n.* 1) foolish show, పిచ్చిసొగసు. 2) vain and any or all of the characteristics of a fop, such as his extravagant style of dress or affected manners, డంబము, నీటు.

**fop'pish, (ఫాపిష్)** *a.* 1) coxcombical, పిచ్చిసొగసు గల. 2) showy, ఆడంబరము గల.

**for', ★★★ (ఫర్)** *prep.* 1) on account of, కొఱకు, కై, కోసము, నిమిత్తము. 2) intended to be received or used by or aimed at some body, గురించి. 3) by reason of , వల్ల, వలన, చేత, నుంచి. 4) to, కి, కు. 5) through, వఱకు, 6) during, పక్షముగా, 7) on behalf of ; బదులుగా, 8) instead of. = *conj.* ఎందుచేత ననగా, 9) because. F. ever = ఎప్పటి కిని, శాశ్వతముగా. 10) For instance = ఉదాహరణకు.

**for'age, (ఫరిజ్)** *n.* 1) food for animals, మేత. 2) search for provisions, భోజన సామగ్రుల కొఱకు వెతకుట. –*vi.* 3) rove in search of food, ఆహారము కొఱకు తిరుగు. 4) to search or try to find something, వెదకు,అన్వేషించు. 5) to give fodder to cattle, horse and other animals, జంతువులకు మేతవేయు.

**fo'ramen (ఫొరామెన్)** *n :* a hole in a bone, ఎముకలో ఏర్పడే రంధ్రము

**for'ay, (ఫొరె)** *n.* 1) a sudden attack or raid by a military force, దోపుడు, కొల్లగొట్టుటకు దేశము పైబడుట. *v.* 2) to make sudden attack or raid, అకస్మాత్తుగా, కొల్లగొట్టుటకు దేశముపైబడు.

**for-bade, (ఫర్‌బేడ్)** *p.t.* of Forbid.

**for - bear', (ఫబే(ర్))** *vi.* 1) hold back from something, be patient, ఓర్పు, సహించు, తాళు. 2) be tolerant, ఓర్పు వహించు. 3) to give up or avoid gunning, cease. మాను, విడుచు, ఊరకుండు. –*vt.* 4) omit, avoid, abstain from, విడిచిపెట్టు.

**for-bear'ance, (ఫోర్బెరెన్స్)** *n.* 1) patience, tolerance or self control, ఓర్పు,తాలిమి, క్షమ. 2) abstinence, avoidance, refraining from doing something, మానుకొనుట, వదలుకొనుట.

**for- bearing, (ఫోర్బెరింగ్)** *a.* having patience tolerance or self control, patient, ఓర్పు గల, శాంతము గల, సహించెడు.

**for'bears', (ఫోర్బేర్స్)** *n.pl.* ancestors, పూర్వీకులు, తాతలు.

**for-bid', ★★ (ఫర్బిడ్)** *vt.* 1) to state authoritatively that something must not be done, కూడదను, వలదను, అనుమతించని. 2) make something impossible, prohibit, వీలుకాకుండా చేయు. 3) I forbade him to speak = మాట్లాడవద్దని వానిని అజ్ఞాపించితిని. 4) God f. = భగవంతుడట్లు కలిగింపకుండు గాక!

**for -bid'dance, (ఫర్బిడన్స్)** *n.* prohibition, నిషేధము.

**forbid-den, (ఫర్బిడన్)** *a.* 1) some thing which was not permitted, నిషేధింపబడిన. 2) prohibited, కూడదనిన. 3) F. countenance – నిషేధింపబడిన ముఖ విశేషము.

**for-bid'ding, (ఫర్బిడింగ్)** *a.* disagreeable, అసహ్యకరమైన, వెగటు పుట్టించెడు.

**for-bore', (ఫర్బో(ర్))** *p.t.* of forbear.

**for-borne', (ఫర్‌బోర్న్)** *p.p.* of forbear.

**force', ★★★ (ఫోర్స్)** *n.* 1) energy, బలము. 2) power, strength, శక్తి, సత్తువ. 3) efficacy, సారము, పస. 4) violence, బలాత్కారము. 5) physical power or effort, జోరావరి. 6) army, దండు, సేన, ఫౌజు. 7) effectiveness or validity, అమలు. 8) used as, come or bring into f, ఉపయోగము. 9) F. s in equilibrium = సమబలశక్తులు. 10) To f. away = త్రోసిపుచ్చు. 11) No f. = బలము లేకుండుట. 12) F. meat = కైమా. – *vt.* బలవంతము చేయు, నిర్బంధించు, 13) compel ; బలాత్కారముగా పుచ్చుకొను, 13) export. To f. open = బ్రద్దలుకొట్టి తెరచు. 14) To.f. away = బలవంతముగా త్రోయు. 15) To f. upon one = బలవంతముగా ఇంకొకనిపై జొనుపు. 16) To. f. a man's hand = ఇష్టము లేకున్నను చేయించు. 17) To.f. the pace = వేగమును వృద్ధిచేయు.

**force'd, (ఫోర్స్డ్)** *a.* 1) compelled and done because somebody who has power requires it, బలాత్కారముగా చేయబడిన. 2) not natural or spontaneous, strained, unnatural, అస్వాభావికమైన. 3) not done voluntarily but out of necessity, అవసరార్థము.

**force'less, (ఫోర్స్‌లెస్)** *a.* 1) not having required strength, బలహీనమైన. 2) weak, feeble, దుర్బలమైన.

**force'meat, (ఫోర్స్‌మీట్)** *n.* meat chopped fine and highly seasoned and used as a stuffing or alone, చిన్న తునకలు తునకలుగా కోసి మిగుల రుచ్యముగ వండిన మాంసము.

**for'ceps, (ఫోర్‌సెప్స్)** *n.* 1) a kind of pincers or tongs, పటకారు, చిమ్మట. 2) a body part that is shaped or works like pincers, such as the grasping part of some insects, శరీర అవయవములు.

**force'pump, (ఫోర్స్‌పంప్)** *n.* నీటిని మిక్కిలి ఎత్తునకు పంపు యంత్రము, forcing pump; శక్తి జలయంత్రము.

**for'cible, (ఫోర్సిబుల్)** *a.* 1) powerful, బలమైన. 2) strong, దృఢమైన. 3) violent, బలాత్కారమైన. 4) using physical power against somebody or something that resists, బలమైన దైహికశక్తిని ఉపయోగించుట. 5) powerful or tending to persuade people, బలంగా వెంటాడు, అంగీకరించటానికి శక్తిని ఉపయోగించు.

**for'cibly, (ఫోర్సిబ్లీ)** *adv.* in a forced manner, బలాత్కారముగా, జోరావరిగా.

**for'cing, (ఫోర్సింగ్)** *n.* process of forcing somebody to get a necessary thing done, అకాలముగా పడునట్లు చేయుట, బలవంతముగా జరుగునట్లు చేయుట.

**forcing-pump, (ఫోర్సింగ్ పంప్)** *n.* = Force pump; a pump that displaces water or any liquid from a place to another in a forcible manner, పీడన పంపు.

**ford, (ఫోడ్)** *n.* 1) a shallow part of a river where it may be passed by wading, రేవు, ఏఱు మొ. వానిలో దిగి పోదగిన స్థలము. –*vt.* 2) to pass or cross by wading, రేవు దాటు, నీటిలో దిగిపోవు, దాటు.

**ford'able, (ఫోడేబుల్)** *a.* capable of being forded, దిగిపోదగిన.

**fore, (ఫో(ర్))** *a.* 1) situated at or toward the front, as compare with something else, ముందటి. – *adv.* 2) before, first in place, time, order or rank, ముందఱ. –*n.* 3) the front, ముందటి భాగము, ముందు. 4) To the f. = forward. ముందుకు, 5) F. and aft = parallel to or running along the length of something especially a ship, నావయొక్క ముందు వెనుకల నుండు శిబిరము మధ్య గల పొడవు,

**fore'arm, (ఫోర్‌ఆర్మ్)** *n.* 1) the part of the human arm between the elbow & the wrist, ముంజేయి. –*vt.* 2) to prepare or arm somebody before hand or in advance, ముందుగా ఆయుధములతో యుద్ధ సన్నద్ధముచేయు.

**forebear, (ఫోర్‌బేర్)** *n.* a forefather, ancestor, పూర్వీకుడు.

**fore'bode', (ఫోర్‌బోడ్)** *vt. & vi.* 1) to be or give an advance warning of something that may happen especially something undesirable, ముందుగా సూచించు, రానున్న విపత్తును సూచించు. 2) to have a feeling that something bad is going to happen, foretell, ఏదో విపత్తు సంభవించునని భావించు.

**fore-bode'ment, (ఫోర్‌బోడ్‌మెంట్)** *n.* prognostication, presagement, ముందుగా విపత్తును సూచించుట.

**fore-bod'ingly, (ఫోర్‌బోడింగ్‌లీ)** *adv.* ominously in a predicting way about a coming bad thing, విపత్ సూచకముగా.

**fore'cab'in, (ఫోక్యాబిన్)** *n.* ఓడలో మొదటి భాగమునందు ఉండే గది.

**fore-cast', ★★ (ఫోక్యాస్ట్)** *n.* 1) to be an advance indication of something that is likely or certain to happen, దీర్ఘదృష్టి. 2) to predict or work out something that is likely to happen, fore- sight, రాబోవు దానిని గుఱించిన ఊహ.

**fore'cas'tle, (ఫోకాజిల్)** *n.* the space at the front end of a ship below the main deck, a raised section of deck at the bow of a ship, ఓడ తట్టుపైన ఎత్తుగా కట్టిన ముందటి భాగము.

**fore'cas'tle, (ఫోక్యాజిల్)** *p.a.* పై చెప్పబడిన, ముందు ఉదాహరించిన.

**foreclose', (ఫోక్లోజ్)** *vt.* preclude, prevent, bar, ప్రతిబంధము చేయు, ప్రతిషేధించు.

**fore'court, (ఫోకోర్ట్)** *n.* ప్రాంగణము.

**fore'date', (ఫోడేట్)** *n.* antedate, ముందుతేదీవేయు.

**fore'de-sign', (ఫోడిజైన్)** *vt.* ముందుగా యోచించు.

**fore'de-ter'mine,(ఫోడిటమిన్)** *vt.* ముందు నిశ్చయించు.

**fore'dis-pose', (ఫోడిస్పోజ్)** *vt.* 1) predestinate. Fore'doom', ముందుగా ఇచ్చు. *n.* 2) predestination, విధి.

**fore- doom, (ఫోడూమ్)** *vt.* predestinate, to condemn something or somebody in advance to failure or destruction, ముందుగా విధించు.

**fore'-end', (ఫోఎండ్)** *n.* the end in front, ముందరి భాగము.

**fore-father, (ఫోఫాదర్)** *n.* 1) a male ancestor, usually one who died long ago, పూర్వీకుడు. 2) a member of an earlier generation from whom traditions, values or ideas have been inhabited, వంశకర్త, వంశములో పూర్వము లబ్ధప్రతిష్ఠుడు.

**fore-fend', (ఫోఫెన్డ్)** *vt.* fend off, avert, నివారించు, ఆటంకముచేయు, రాకుండ జేయు, కాపాడు, నిషేధించు.

**fore fin'ger, (ఫోఫింగర్)** *n.* the finger next to the thumb, index - finger, చూపుడువ్రేలు, ముందటివ్రేలు.

**fore'foot, (ఫోఫుట్)** *n.* either of the front feet of a four legged animal, చతుష్పాద జంతువు యొక్క ముందటి పాదము.

**fore'front', (ఫోఫ్రంట్)** *n.* 1) the foremost part or place, మొగదల. 2) the most prominent, important, active or responsible position in something, ముందు భాగము, ముందటి లేక మొదటి స్థలము.

**forego, (ఫోగో)** *vt.* give up, lose, to go or come before some thing in position, time or sequence, విడుచుకొను, వదలు, నష్టపడు.

**fore-go-ing, (ఫోర్గోయింగ్)** *a.* 1) going or coming before something especially in speech or writing, ముందుపోయిన. 2) in speech or writing the thing that has just been mentioned, ఇంతకుముందు చెప్పిన. 3) abovesaid, పైన జెప్పిన, 4) aforesaid, సదరు.

**fore-gone', (ఫోగాన్)** *p.p.* of forego ; కడచిన, ముందు పోయిన, predetermined; ఇంతకుముందు చెప్పినట్టిది, previously completed or determined; ఇంతకు ముందుటి, previous or former.

**fore'ground', (ఫోగ్రౌండ్)** *n.* the part of a painting which seems to lie nearest the eye of the observer, the front, చిత్రములో ముందుగా నున్నట్లు కనబడు స్థలము.

**fore'hand, (ఫోహ్యాండ్)** *n.* 1) the part of a horse infront of the rider and saddle, గుఱ్ఱముయొక్క ముందటి జబ్బ. 2) the important part of any ting.*a.* ముఖ్యభాగము. 3) something that is made in the first chance, ముందుగా చేయబడిన.

**fore'head, ★★ (ఫోహెడ్)** *n.* the part of the face above the eyebrows below the hair line and between the temples, నొసలు, నుదురు, లలాటము.

**for'eign, ★★★ (ఫారిన్)** *a.* 1) alien, అన్యమైన. 2) introduced from outside into a place where it does not belong, పరాయి. 3) other, ఇతరమైన. 4) not native, బయటి. 5) relating to, from or located in a country or countries other than one's own, పరదేశీయమైన. 6) unconnected, not relevant or related, సంబంధము లేని, 7) not usually associated with a particular person or thing, సంబంధములేని.

**for'eigner, ★★ (ఫారిన(ర్))** *n.* 1) somebody who was born or comes from a country other than one's own, అన్యదేశస్థుడు. 2) stranger, పరదేశి.

**fore-judge', (ఫోజడ్జ్)** *vt.* నిజస్థితియు తత్ప్రమాణమును రుజువగుటకు పూర్వమే విమర్శించి తీర్పుచేయు, ముందా లోచనచేయు, ముందు విమర్శచేయు.

**fore- knowl'edge, (ఫోనాలెడ్జి)** *n.* the knowledge or awareness that something is going to happen either from information that has been acquired or by paranormal means, భవిష్యత్ జ్ఞానము.

**fore-land, (ఫోల్యాండ్)** *n.* 1) cape, a stretch of land that just out into the sea or an estuary, అగ్రము. 2) land described in relation to what is behind it, especially a plain in front of mountains, ముందరి భాగమున గలనేల.

**fore-leg, (ఫొలెగ్)** *n.* either of the two front legs of an animal, ముందటి కాలు.

**fore'lock', (ఫోలాక్)** *n.* 1) front lock, a lock of hair that grows or falls over the forehead, ముందటి జుట్టు, ముంగురులు. 2) the part of a horse's mane that falls forward between its ears, గుఱ్ఱపుజూలులో ముందరి భాగము.

**fore'man, (ఫోమన్)** *n.* 1) the chief workman, మొదటి పనివాడు. 2) a man who is incharge of a group of other workers, ముఖ్యుడైన ఉద్యోగస్థుడు. 3) somebody chosen by the other members of a jury to be their leader, న్యాయ(జ్యూరీ) సభ్యులలో నాయకుడు.

**fore'mast', (ఫోమాస్ట్)** *n.* the mast nearest the front or bow of a vessel with two or more masts, ఓడ యొక్క ముందటి స్తంభము.

**fore'men'tioned, (ఫోమెన్షన్డ్)** *a.* mentioned already or before this item in writing or in speech, ముందు చెప్పబడిన.

**fore'most', (ఫోమోస్ట్)** *a.* 1) most advanced, మొట్టమొదటి. 2) most important or notable, ముఖ్యమైన. 3) nearest to the front, అందరికంటె ముందున్న. *adv.* 4) most importantly or in the most important position, మొదటి స్థానంలో. 5) at or towards the front, ముందుగా.

**fore'mother, (ఫోమదర్)** *n.* a woman ancestor usually one who died long ago, పూర్వీకురాలు.

**fore'noon', (ఫోనూన్)** *n.* the part of the day from morning to noon, మధ్యాహ్నమునకు పూర్వము, ప్రొద్దుటిపూట.

**fore'or-dain',** (ఫోరాడిన్) *vt.* preordain, predetermine to arrange or determine an event in advance of its happening, ముందుగా నియమించు, ముందుగా నిర్ణయించు.

**foren'sic, fo-ren'sical,** (ఫోరెన్సిక్, ఫోరెన్సికల్) *as.* 1) pert. to courts of law, న్యాయసభ సం., వ్యావహారికమైన. 2) argumentative, వాగ్వాద సం.

**fore'or'di-na'tion,** (ఫోఆడినేషన్) *n.* predetermination, something that is determined before the event had taken place, విధి.

**fore'part,** (ఫోపాట్) *n.* 1) the front part of something, ముందటి భాగము. 2) the first or early part of a given period of time, ఆరంభము.

**fore'rank,** (ఫోర్‌్యాంక్) *n.* the first rank, ముందటి వరుస, మొదటి పంక్తి.

**fore-run',** (ఫోరన్) *vt.* run before, ముందుగా పరుగెత్తలేకపోవు. 2) prognosticate, to serve as an indication of or anticipate something that is to happen, సూచించు. 3) to prevent or forestall something, నిరోధించు లేక నిలిపివేయు.

**fore-run'ner,** (ఫోరన్నర్) *n.* 1) an earlier person or thing that had a role or function similar to somebody or something coming later, ముందుపోయి ఇతరుల రాకను తెలియజేయువాడు. 2) somebody or something that brings news of or is an indication of what is to happen, భవిష్యత్తును సూచించువాడు. 3) foretoken, సూచన, సూచకము.

**foresaw,** (ఫోసా) *p.t.* of foresee.

**fore -see,** (ఫోసి) *vt.* to know, or expect that something is going to happen before it does, see before hand, జరుగబోయెడు దానిని ముందుగా తెలిసికొను, భవిష్యత్తును తెలిసికొను.

**fore -seen',** (ఫోసీన్) *p.p.* of Foresee.

**fore - shad'ow,** (ఫోషాడో) Fore - shew', Fore - show', *vt.* prefigure to indicate or suggest something usually something unpleasant that is going to happen, ముందుగా సూచించు లేక కనుపఱచు.

**fore- sight',** (ఫాసైట్) *n.* 1) fore- thought, వివేకము, prudence, ముందు జాగ్రత్త. 2) ability to envisage possible future problem, దూరదృష్టి. 3) an act or instance of knowing something before hand, భావి జ్ఞానము. 4) the act of looking forwards, ముందు చూపు.

**fore'skirt,** (ఫాస్కర్ట్) *n.* the front portion that is hanging before a coat, చొక్కా యొక్క ఎదుట వ్రేలాడు భాగము.

**for'est ,** ★★★ (ఫారెస్ట్) *n.* a large dense growth of trees, అడవి, అరణ్యము. *–a.* 2) related to forest, అరణ్య సం. *vt.* 3) to plant an area with a large number of trees, అరణ్యమును తయారుచేయు.

**fore-stall',** (ఫాస్టాల్) *vt.* 1) to prevent or hinder somebody from doing something or something from happening by acting in advance, ఇతరుల కంటే, ముందు ఆక్రమించు కొను. 2) to think of or do before hand, pre-occupy, ముందు ఆరంభించు. 3) To f. the market = to stop or slowdown sales of a product at one event or market by buying that product in large quantities before hand, అందరి కన్న ముందుగ బజారునందు బేరము ప్రారంభించు.

**for'ester,** (ఫోరిస్టర్) *n.* 1) a person or animal living in a forest, woodman, somebody engaged in forest management and conservation, అడవులపై ఉద్యోగస్థుడు, అడవి మనుష్యుడు. 2) a wood land moth that flies by day, అడవి శలభము.

**fore'taste',** (ఫోటేస్ట్) *n.* 1) a taste beforehand, తొలి రుచిచూచుట. 2) indication, fore-taste, తొలి రుచి చూచెడు లక్షణము. 3) a sample or indication of what is to come. భవిష్యత్తుకు సూచన, *vt.* భవిష్యత్తు సూచన వచ్చు లేక కనిపించు.

**fore-tell',** (ఫోటెల్) *vt.* 1) to predict what is going to happen especially by means of supposed magic or supernatural powers, భవిష్యత్తును చెప్పు లేక తెలియజేయు. 2) prognosticate, సూచించు.

**fore-tell'er,** (ఫోటెల(ర్)) *n.* prophet, a person who indicates something that is going to happen in future, భవిష్యత్తును చెప్పువాడు.

**fore'thought',** (ఫోథాట్) *n.* foresight, careful thought in order to be prepared for the future, ముందు యోచన, పూర్వాలోచన.

**fore'to'ken,** (ఫోటోకెన్) *vt.* 1) to be or give a warning sign of what is to come, foreshow, రాబోవుదానిని తెలియజేయు. *–n.* 2) prognostication, a warning sign of what is to come, ముందుసూచన, శకునము.

**fore-tooth',** (ఫోటూత్) *n.* ముందటిపల్లు, incisor; కత్తెరపన్ను.

**fore-ev'er,** ★★ (ఫరెవర్) *adv.* 1) for all future time, శాశ్వతముగా. 2) always for a very long time or what seems to be a very long time, ఎప్పటికిని. 3) regularly or constantly and often annoyingly, స్థిరంగా. 4) at all times or on every occasion, అన్ని సమయములలో.

**fore-warn',** **(ఫోవాన్)** *vt.* caution before - hand, to warn somebody about something that is going to happen, ముందు జాగ్రత్త చెప్పు.

**fore-warning,** **(ఫోవానింగ్)** *n.* previous caution, a warning or caution given in advance of something that is going to happen, ముందు జాగ్రత్త.

**fore-went',** **(ఫోవెంట్)** *p.t.* of forego.

**for'feit,** **(ఫోఫిట్)** *n.* 1) something that is taken away as a punishment or has to be given up to make up for a mistake or wrong doing, fine, అపరాధము, ప్రాయశ్చిత్తము. 2) something that is taken away as a penalty for breaking a law or contract, loss, నష్టము, పోగొట్టుకొనుట. 3) an object that a player must give up or a task that a player must perform as a penalty in a game, ఆటలో జరిమానా 4) loss. – *vt.* పోగొట్టుకొను, విడుచుకొను, నష్టపోవు.

**for'feiture,** **(ఫోఫీచ(ర్))** *n.* 1) something that has been taken away or has had to be given up as a penalty for breaking a law or contract, losing, నష్టపోవుట, విడుచుకొనుట. 2) loss, fine, నష్టము, అపరాధము. 3) the act of forfeiting something, విడుచుకొనుట.

**for'gave',** **(ఫగేవ్)** *p.t.* of forgive.

**forge,** ★ **(ఫోర్జ్)** *n.* 1) a workshop where metal is heated and shaped into objects by hammering, furnace, కొలిమి, లోహములతో పనిచేసెడు స్థలము. –*vt.* 2) to hammer pieces of metal into specific shapes, సాగగొట్టి యేదేని యొక రూపమిచ్చు. 3) fabricate, అబద్ధముగా కల్పించు. 4) To f. a signature = దొంగ చేవ్రాలు చేయుట, దొంగ చేవ్రాలు లేక సంతకముచేయు.

**for'ger,** **(ఫోర్జ(ర్))** *n.* one who fabricates a false document or counterfeits another's signature for a financial gain, తప్పు దస్తావేజు పుట్టించువాడు లేక తప్పుచేవ్రాలు చేయువాడు.

**for'gery,** **(ఫోర్జరీ)** *n.* 1) the act of making or producing an illegal copy of something so that it looks genuine, తప్పు దస్తావేజు పుట్టించుట లేక దొంగ సంతకముచేయుట. 2) an illegal copy of something, false document, అబద్ధపు దస్తావేజు.

**for-get',** ★★★ **(ఫర్గెట్)** *vt.* 1) to fail or be unable to remember something, మఱచిపోవు. 2) to leave something behind accidentally, పరాకు పడి వదలివేయు. 3) to stop thinking or worrying about somebody or something, విచారపడుట లేక బాధపడుట మానివేయు. 4) to fail to mention somebody or something, తిరిగి చెప్పుటలో విఫలమగు. 5) to lose control of somebody's manners, emotions or behaviour, నియంత్రణ కోల్పోవు. 6) to fail to give due attention to somebody or something, పరాకుపడు. To f. oneself = తనను తాను మరచుట.

***synonyms :*** disregard, ignore, overlook
***antonyms :*** carefor, remember

**for-get'ful,** **(ఫర్గెట్‌ఫుల్)** *a.* 1) tending to forget things, మఱచిన. 2) not remembering, జ్ఞాపకములేని. 3) absent minded, మఱపుగల. 4) neglectful, of weak memory, not giving due attention to somebody or something, పరాకుగల.

**for-get'fully,** **(ఫర్గెట్‌ఫులీ)** *adv.* 1) in a way unable to remember something, జ్ఞాపకములేమితో. 2) in an absent minded way, పరాకుగా.

**for-get'me-not',** **(ఫర్గెట్‌మినాట్)** *n.* a small herbaceous plant of the bolage family that has small delicate pale blue flowers, చిన్న నీలమైన పూవులు గల కలుపు మొక్క.

**for'ging,** **(ఫోర్జింగ్)** *n.* 1) a profession in which a metal is heated and shaped by a hammer, లోహపుపని. 2) to fabricate an illegal document, తప్పు దస్తావేజు పుట్టించుట. 3) to affix a wrong signature, దొంగసంతకము చేయుట.

**for-give',** ★★ **(ఫర్గివ్)** *vt.* 1) pardon to excuse somebody for a mistake, misunderstanding, wrong doing or an inappropriateness, క్షమించు. 2) to cancel an obligation such as a debt, excuse, మన్నించు.

***synonyms :*** absolve, condone, pardon
***antonyms :*** blame, censure, punish

**for-give'ness,** **(ఫర్గివ్‌నెస్)** *n.* 1) the act of pardoning somebody for a mistake or wrong doing, అపరాధమును క్షమించుట. 2) pardon, మన్నింపు. 3) the tendency to forgive offences readily and easily, క్షమించు గుణము.

**for-giving,** **(ఫర్గివింగ్)** *a.* 1) merciful, willing to forgive especially in most circumstances, క్షమించెడు, మన్నించెడు. 2) allowing for or coping well with a degree of imprecision, lack of skill or other imperfection, తక్కువ గుణమును కూడా క్షమించి వదలు.

**for-go',** **(ఫర్‌గో)** **vt.** 1) give up, విడుచుకొను, వదలుకొను. 2) to do with out something especially voluntarily, నష్టపడు.

**forgot',** **(ఫగాట్)** *p.t.* & *p.p.* of forget ;

**forgot'ten,** **(ఫగాటెన్)** *p.p.* of forget.

**fork,** ★ **(ఫోర్క్)** *n.* ముండ్లగరిట, a utensil for eating, a small usually metal utensil with a handle and two, three or four prongs used for picking up food for eating or turning food; భాగము, పాయ, branch; తోట లేక వ్యావహారిక పరిసరము.

**forked, (ఫోర్క్డ్)** *a.* furcated, divided into two or more branches, పాయలైన.

**for-lorn', (ఫలాన్)** *a.* 1) lonely and miserable as though disented or abandoned, దిక్కుమాలిన, నిరాధారమైన. 2) helpless, friendless, hopeless, గతిలేని. F. hope = నిరాధారమైన ఆశ

*synonyms :* cheerless, deserted, destitute
*antonyms :* happy, hopeful

**form,** ★★★ **(ఫామ్)** *n.* 1) the nature, structure or essence of a thing considered apart from its context, condom, texture or composition; shape, రూపము, ఆకృతి, ఆకారము. 2) system, పద్ధతి. 3) a type or kind of something that has various different type or kinds, model, ఆచారము, వ్యవహారము, వాడుక, నమూనా. 4) a long low wooden seat or bench with no back rest, పాఠశాల యందు చిన్న వాండ్రు కూర్చుండు బల్ల. 5) class, తరగతి. 6) To take f. = రూపమును ధరించు. 7) To f. an opinion = అభి ప్రాయమును ఏర్పాటు చేసికొను, –*vt.* 8) to give a shape or arrangement to some thing or take shape, రూపమిచ్చు, ఆకారమిచ్చు. 9) to acquire or establish and develop something intangible such as a habit or relationship, shape, make, చేయు, ఏర్పఱచు. 10) contrive. –*vt.* కల్పించు, సృష్టించు. 11) become, ఏర్పడు, ఆగు.

**Note :** *Form*, *shape* and *figure* give the meaning of appearance.
But *form* suggests arrangement of parts; *shape* suggests the bulk of a thing and *figure* suggests only an outline of the object.

**form'al,** ★★★ **(ఫామల్)** *a.* 1) characterised by or organized in accordance with conventions governing ceremony behaviour or dress, పద్ధతి ప్రకారమైన,మర్యాద ప్రకారమైన. 2) done in due form, వ్యావహారికమైన.

*synonyms :* ceremonious, impersonal
*antonyms :* informal, personal

**for-mal'ity,** ★ **(ఫామాలిటి)** *n.* 1) the quality or condition of being formed or the degree to which something is formed, ఆచారము, సంప్రదాయము. 2) ceremony, మర్యాద, లాంఛనము.

**form'ally, (ఫామాలీ)** *adv.* 1) in the quality or condition of being formed or the degree to which something is formed, మర్యాద చొప్పున, పద్ధతి ప్రకారముగా. 2) ceremoniously, ఆచార ప్రకారముగా.

**for'mat,** ★★ **(ఫామ్యాట్)** *n.* 1) the layout and presentation of a publication including its size and the type of paper and type used, పుస్తకముయొక్క ఆకారము, పరిమాణము. 2) the way in which something is presented, organized or arranged, ఒక వస్తువుయొక్క నిర్మాణ విధానము.

**for-ma'tion,** ★★★ **(ఫామేషన్)** *n.* 1) the process by which something develops or takes a particular shape, making, చేయుట, నిర్మాణము, ఏర్పఱచుట, సృష్టి, రచన. 2) becoming, అగుట. 3) the shape or structure that something develops into figure, ఆకారము, రూపము.

**for-m'ative, (ఫామాటివ్)** *a.* important and influential, particularly in the shaping or development of character, రూపమును ఏర్పఱచెడు.

**for'mer,** ★★★ **(ఫామ(ర్))** *a.* 1) occurring at or existing in an earlier time or period, మొదటి. 2) previous, earlier, first- mentioned, మొదట జెప్పిన. 3) ancient, having had the name or status specified during an earlier period, పూర్వపు, మునుపటి. 4) the first of two things or people mentioned, రెండింటిలో మొదటిది.

**for'merly,** ★★ **(ఫామలీ)** *adv.* 1) in times past, పూర్వమందు, పూర్వము. 2) first, మొదట. 3) during or at an earlier period, but no longer, ఇంతకు ముందుటి.

**'formi'cation (ఫా(ర్)మికేషన్)** *n* : a sensation like that when ants move on the body, ఒంటిపై చీమలు ప్రాకినట్లుండుట

**for'midable, (ఫార్మిడబుల్)** *a.* 1) causing fear, dread or alarm, terrible, భయంకరమైన. 2) in spining respect or wonder because of size, strength or ability, ఉగ్రమైన. 3) tremendous, ప్రబలమైన. 4) difficult to deal with or over come, బలీయమైన.

*synonyms :* challenging, dreadful, powerful
*antonyms :* easy, general

**for'midably, (ఫామిడబ్లీ)** *adv.* terribly in an act of inspiring overwhelming admiration or deep respect, భయంకరముగా.

**form'less, (ఫోమ్‌లెస్)** a. shapeless, రూపములేని.

**for'mula,** ★★ **(ఫోమ్యులా)** *n.pl.* formulas or formulae (-లీ) 1) expressed in symbols, సంకేతములలో లేక సంఖ్యలలో చెప్పబడిన. 2) rule, సూత్రము. 3) a plan for or method of doing something, విధానము లేక ప్రణాళిక. 4) a prescribed and more or less invariable way of

doing something to achieve a particular end, ఒక పనిని చేయు విధానము. 5) an established and recognised form of words in a ceremony or legal document, స్థిరమైన పదముల కూర్పు. 6) a representation of the chemical composition of a chemical compound using symbols to represent the types of atoms involved, రసాయనిక పదార్థ నిర్మాణమును తెలుపు పదముల లేక సంకేతముల సమూహము. 7) Centric f. = కేంద్ర సూత్రము, 8) Graphic f. = చిత్ర సూత్రము, rational f. = ఉత్పన్న సూత్రము, 9) Structural f. = రచనా సూత్రము.

**formulary, (ఫామ్యులరీ)** *n.* 1) a fixed group of formulae for doing something or dealing with something, సూత్రసముదాయము. 2) a reference book containing a list of pharmaceutical products with details of use, production and formulas, ఔషధశాస్త్ర పరిశీలక గ్రంథం.

**for'mulate, ★(ఫామ్యులేట్)** *vt.* 1) reduce to a formula, సూత్రముగా ఏర్పఱచు. 2) to express or communicate something carefully in specific words, వ్యక్తపరచు.

**for'nicate, (ఫోర్నికేట్)** *vi.* 1) to have sexual intercourse outside marriage, వ్యభిచరించు. *adj.* 2) with an arched vaulted or bending form, ఆర్చీవలె ధనురాకారముగా వంపుగా నున్న.

**for'nica'tion, (ఫోర్నికేషన్)** *n.* 1) sexual intercourse between a man and woman who are not married or any form of sexual behaviour considered immoral, జారత్వము, వ్యభిచారము. 2) sexual intercourse between two consenting adults who are not married to each other, ఇద్దరు వయోజనుల మధ్య పరస్పర అంగీకారముతో ఏర్పడు కామ సంబంధము.

**for'ni-ca'tor, (ఫోర్నికేటర్)** *n.* a person who had sexual contacts with the wife or husband of another person, వ్యభిచరించువాడు, జారుడు.

**for-sake, (ఫోర్‌సేక్)** *vt.* 1) leave, విడిచిపెట్టు. 2) desert, to withdraw companionship, protection or support from somebody; వదిలివేయు, to give up, renounce or sacrifice something that gives pleasure, త్యజించు.

*synonyms :* desert, give up, reject
*antonyms :* nourish, resume

**for'saken, (ఫోర్‌సేకెన్)** *p.p*, for-sook', *p.t.* of forsake.

**for-sooth', (ఫోర్‌సూత్)** *adv.* in truth, indeed, సరే, సుమీ, నిజముగా.

**for-swear, (ఫోర్‌స్వే(ర్))** *vt.* 1) to deny something under oath or completely, శపథముచేసి విడిచిపెట్టు. 2) to vow to stop doing, having or using something;(with the *refl.pron.)* ఒట్టు వేసికొని ఆపుట లేక మానుట. 3) perjure. *–v i.* తప్పును సత్యముచేయు. 4) swear falsely, తప్పును సత్యముచేయు, 5) to be guilty of giving false evidence under oath, తప్పు సాక్ష్యము చెప్పు.

**for-swore', (ఫోర్‌స్వో(ర్)** *p.t*, for-sworn', *p.p* of for swear.

**fort, ★(ఫోర్ట్)** *n.* 1) a fortified place. (L.*fortis*, strong), a building or group of buildings with strong defences, usually strategically located and grouped by troops, కోట, దుర్గము. 2) a permanent military post consisting of several buildings, సైన్యము వాడుకొను భవనములు.

**fort'alice, (ఫోర్టఎలైస్)** *n.* a small fort or part of the fortification of a larger fort, చిన్నదుర్గము,లేక కోట.

**forte, (ఫోర్టె)** *n.* 1) the strong point, that in which one excels, బలమైన భాగము, ఒకడు ప్రవీణత పొందిన విషయము. 2) the strongest section of a sword's blade between the middle and the hilt, కత్తియొక్క బలమైన భాగము.

**forth, ★★ (ఫోర్త్)** *adv.* 1) forward in time, place, degree or order, ముందుకు. 2) out into view, away. దూరంగా, abroad, away from a particular place, బయటికి, వెలుపలికి, అవతలకు. *prep.* 3) out of or away from, దూరస్థలములో. 4) And so. f = మొదలైనవి, ఇత్యాది.

**forth'com'ing, ★★ (ఫోర్త్‌కమింగ్)** *a.* 1) about to appear or happen, రానున్న, రాబోయెడు. 2) willing to talk or give information, సమాచారము ఇచ్చు. 3) available when required or requested, అవసరమైనప్పుడు సిద్ధముగా ఉన్న.

**'forth'right (ఫో(ర్)త్ రైట్)** *adj* : 1) frank and outspoken, కపటంలేని, ఉన్నది ఉన్నట్లు చెప్పునట్టి. (eg : *forthright objections*) 2) proceeding in a straight course, తిన్నని మార్గంలో పోతున్న (eg : *a forthright journey*)

***synonyms*** **:** blunt, plain-speaking
***antonyms :*** devious, tactful

**forth'with', (ఫోర్త్‌విత్)** *adv.* immediately, without delay, తక్షణము, వెంటనే.

**for'tieth, (ఫోటీయిత్)** *a.* 1) one of 40 parts of something, నలువదియవ. *– n.* 2) one of 40 equal parts of something, నలువదియవ భాగము. 3) somebody's fortieth birthday, నలభైయవ జన్మదినోత్సవము.

**for'tifica'tion,** **(ఫోటిఫికేషన్)** *n.* 1) strengthening, బలపఱచుట. 2) fort, కోట. 3) fortress, దుర్గము. 4) a structure or structures like a wall or ditch or rampart built in order to strengthen a place's defences, a position or place that can be defended, ప్రాకారము మొ. రక్షణార్థమైన కట్టడము.

**fortified,** **(ఫోటిఫైడ్)** *p.a.*(కోట) something that is made suitable for defending by construction of a fortification or ditch, కందకము మొ. వానిచే బలపఱచ బడిన.

**fortified,** **(ఫోటిఫైడ్)** *vt.* strengthen by a fort or other works , కోట మొ. వి కట్టి బలముచేయు. 2) strengthen. (L. *fertis,* strong + *facio,* to make.) బలపఱచు.

**for'titude,** **(ఫోటిట్యూడ్)** *n.* courage, strength and endurance in a difficult or painful situation, ధైర్యము, మనస్థైర్యము.

**fort-let,** ★★ **(ఫోట్‌లెట్)** *n* a small fort, చిన్నకోట.

**fort'night,** **(ఫోట్‌నైట్)** *n.* a period of fourteen (nights) days, పదునాలుగు దినములకాలము, రెండు వారములు, పక్షము.

**fort'night'ly,** **(ఫోట్‌నైట్లీ)** *a.* 1) occuraring once every 14 days, పక్షమునకు ఒకసారియైన, –*adv.* రెండు వారముల కొకసారి. 2) a publication that appears once every two weeks, –*n.* పక్షపత్రిక.

**for'tress,** **(ఫోట్రెస్)** *n.* 1) fort, దుర్గము, కోట. 2) something that is impenetrable or acts as protection, చొచ్చుటకు వీలు లేనిది. 3) a fortified place with a long term military presence often including a town, సైనిక స్థావరము.

**for-tu'itous,** **(ఫోచూయిటస్)** *a.* 1) accidental or happening by chance, ఆకస్మికమైన, దైవాధీనమైన. 2) happening as a result of a lucky accident, అదృష్టమువలన జరుగు. 3) bringing or indicating good fortune, అదృష్టకరమైన.

**for-tui'tously,** **(ఫోచుయిటస్లీ)** *adv.* accidentally, luckily, ఆకస్మికముగా.

**for-tu'ity,** **(ఫోచుయిటీ)** *n.* 1) chance, occurrence, ఆకస్మికము. 2) something that happens by chance or accident, దైవాధీనత. 3) lucky chance or accident, అదృష్టము.

**for'tunate,** ★★ **(ఫోచునట్)** *a.* 1) enjoying a good luck, అదృష్టము గల. 2) happening as a result of good luck, lucky, happy, prosperous, భాగ్యము గల, అదృష్టము వలననైన. 3) bringing good luck, అదృష్టము తెచ్చు.

***synonyms :*** auspicious, prosperous, successful

***antonyms :*** unlucky, unfortunate

**for'tunately,** ★★ **(ఫోచునట్లీ)** *adv.* 1) by lucky chance, భాగ్యవశమున. 2) luckily, అదృష్టవశమున. 3) used to show that the speaker or writer is happy to be able to report something, సంతోషముతో.

**for'tune,** ★★ **(ఫోచున్)** *n.* 1) luck, అదృష్టము. 2) fate, destiny, భాగ్యము, విధి. 3) success, జయము. 4) prosperity, శుభము. 5) great wealth or property, riches, చాలా ధనము, ఆస్తి. 6) F.to frown = అదృష్టదేవతకు కోపము వచ్చుట. 7) F. to smile = అదృష్టము పట్టుట.

**for'tune- hun'ter,** **(ఫోచూన్‌హంటర్)** *n.* somebody who wants to become rich quickly and easily especially by making a deliberate attempt to marry a wealthy partner, భాగ్యవంతుడగుటకు ధనవంతురాలిని పెండ్లియాడుటకు చూచువాడు.

**fortune-teller,** **(ఫోచూన్ టెల్లర్)** *n.* soothsayer, who makes predictions about somebody's future by such methods as reading palms, looking into a crystal ball, using tarot cards or examing tea leaves, సోదె చెప్పువాడు, ఎఱుకలవాడు.

**fortune-telling,** **(ఫోచూన్ టెల్లింగ్)** *n.* sooth-saying, making predictions about somebody's future by such methods as reading palms, looking into a crystal ball or by intuition, సోది చెప్పుట, ఎఱుక చెప్పుట.

**for'ty,** **(ఫోటీ)** *a & n.* 1) the number 40, నలువది. 2) a group of 40 objects or people, నలభై మంది సమూహము.

**forum,** ★★ **(ఫోరమ్)** *n.* 1) a law court or tribunal, న్యాయస్థలము. 2) a medium like a magazine or news paper in which the public may debate an issue or express opinions, అభిప్రాయవేదిక. 3) a meeting to discuss matters of general interest, చర్చకై కలయిక.

**for'ward,** ★★ **(ఫోర్‌వర్డ్)** *adv.* 1) onward, ముందుకు. 2) to or towards a front position or direction, *opp.* to Backward, ఎదుటికి. – *a.* 3) inclined, ఇష్టము గల, అతురత గల. 4) bold, అతి ధైర్యముగా ముందుకు వచ్చెడు. 5) front, ఎదుటి. – *vt.* 6) send, రవాణా చేయు, పంపు. 7) promote, further, సహాయము చేయు. 8) F-s and backwards = ముందుకు వెనుకకు.

**for'wardly ,** **(ఫోవర్డ్లీ)** *adv.* 1) eagerly, అతురతగా. 2) in a bold manner, defying moral or social restraints, ధైర్య ముగా తెగింపుతో.

**for'wardness,** **(ఫోవర్డ్‌నెస్)** *n.* 1) zeal, ఉత్సాహము,ఆతురత. 2) eagerness, చొరవ. 3) behaviour in showing boldness indefiance of moral or social restraints, సాహసము.

**for'wards,** **(ఫోవర్డ్స్)** *adv.* 1) of Forward, to or towards what is ahead in space or time, ముందుకు. 2) progressing towards a goal, ఒక లక్ష్యం వైపు ప్రయాణించు. 3) indicates that something progresses or improves, అభివృద్ధిని సూచించు. 4) towards the front of something such as an aircraft or a building, ముందు వైపుకు.

**fosse,** **(ఫోసే)** *n.* a wide ditch usually filled with water and is used for defence, అగడ్త, కందకము, పరిఖ.

**fos'sil,** ★★ **(ఫాసిల్)** *n.* 1) petrified animal or vegetable remains dug out of the earth, భూమి నుండి త్రవ్వి యెత్తబడిన శిలారూపమైపోయిన జంతు సం. గాని, ఉద్భిజ్జం గాని అయిన వస్తువు, శిలాజము. 2) somebody who is hopelessly out of date or unwilling to accept change, మారని మనిషి. 3) something that has out lived its usefulness, నేటి కాలానికి పనికిరానిది. 4) a word or part of a word that was once used generally but now surviving only in a few contexts, చాలా తక్కువగా వాడబడే, ఇప్పుడు ప్రచారంలో లేని పదం.


fossil

**fos'silize,** **(ఫాసిలైజ్)** *vt.* 1) to convert something into a fossil, to preserve something as a fossil or to become a fossil, శిలాజరూపము కలుగజేయు. 2) to become outdated, fixed or unchanging, మారలేని.

**fos'ter,** ★ **(ఫాస్ట(ర్))** *vt.* 1) to look after or bringup in your home a child who is not your own, పెంచు, కాపాడు. 2) to put a child temporarily in the care of adults who are not its parents, బిడ్డయొక్క సంరక్షణకు ఏర్పాటు చేయు. 3) to keep a thought or a feeling alive. nourish, bring up, ఒక అభిప్రాయాన్ని లేక భావాన్ని ప్రచారంలోనే ఉంచు. 4) promote, to encourage the development of something, వృద్ధి చేయు. *adj.* 5) giving or receiving a home and parental care and upbringing, పోషక బాధ్యత కలిగించిన, ఏర్పాటు చేసిన.

**foster - brother,** **(ఫోస్ట(ర్)బ్రదర్)** *n.* a person who was fostered by the same person , తన్ను పెంచిన దాది చేతనే పెంచబడిన వాడు.

**foster - child,** **(ఫోస్ట(ర్) చైల్డ్)** *n.* a child, looked after and brought up, who is not one's own, పెంపుడు బిడ్డ.

**foster - father,** **(ఫోస్ట(ర్) ఫాదర్)** *n.* a person who had taken the responsibility of bringing up a child who is not his own, పెంచిన తండ్రి.

**fostering,** **(ఫోస్టరింగ్)** *a.* looked after or brought up, పోషించెడు, రక్షించెడు, వృద్ధి బొందించెడు.

**fos'terling,** **(ఫోస్టర్లింగ్)** *n.* a child who is fostered, పెంపుడుబిడ్డ.

**foster - mother,** **(ఫోస్ట(ర్) మదర్)** *n.* a woman who looked after and brought up a child who is not her own, పెంచిన తల్లి, దాది.

**foster'son,** **(ఫోస్ట(ర్) సన్)** *n.* a person who is looked after and brought up a child who is not her own, పెంపుడు కొడుకు.

**fought,** **(ఫోట్)** *p.t & pp.* of fight.

**foul,** ★ **(ఫౌల్)** *a.* 1) covered in dirt, మలినమైన. 2) contaminated by impurities, అసహ్యమైన. 3) clogged with dirt or so obstructed to be unsuitable, filthy, dirty, unclean , ముఱికియైన. 4) abusive, obscene, దూషణయైన, బూతు, బండ. 5) rainy, వర్షము మొ. వానితో కూడుకొనిన. 6) unfair, dishonest, అన్యాయమైన, అక్రమమైన. 7) Fall f. = జగడమాడు. 8) Through f. and fair = కష్టసుఖముల గుండా, లాభనష్టముల గుండా. 9) To claim foul = ఆటలో అన్యాయ మున కపరాధము కోరుట. *–vt.* 10) make dirty, ముఱికిచేయు.

***synonyms :*** bad, disagreeable, offensive
***antonyms :*** clean, fair, worthy

**foull'y,** **(ఫవుల్లీ)** *adv.* 1) filthily, ముఱికిగా. 2) dishonestly, అన్యాయముగా.

**foul'-mouthed,** **(ఫావుల్ మౌత్డ్)** = Foul - spoken; using obscene or otherwise offensive language especially habitually, అలవాటుగా బూతులతో మాట్లాడెడి లేక అభ్యంతరకరముగా మాట్లాడెడి.

**foul'ness,** **(ఫావుల్‌నెస్)** *n.* 1) dirt, ముఱికి. 2) uncleanliness, అశుభ్రత. 3) dishonesty, అక్రమము.

**foul'spo'ken,** **(ఫావుల్‌స్పోకెన్)** *a.* 1) abusive, బూతులాడెడు. 2) using obscene or other wise offensive language, దుర్భాషలు లేక చెడు మాటలాడెడు.

**found,** ★★★ **(ఫవుండ్)** *p.t & p.p.* of find. *–vt.* 1) to establish and organise something for the future, స్థాపించు, ఏర్పఱచు. 2) establish, నిర్మించు, ప్రాతిపదిక సమకూర్చు. 3) to cast; something especially metal or glass by melting and pouring it into a mould, లోహాదులను కరగించిపోయు. 4) to produce articles like machine parts by melting metal or glass and pouring it into moulds, లోహ లేక గాజు వస్తువులను తయారుచేయు.

**foun'da'tion,** ★★★ (ఫౌండేషన్) *n.* 1) basis, a part of a building, below the ground that transfers and distributes the weight of the building on the ground, పునాది, మూలము, ఆధారము. 2) establishment, స్థాపించుట, ప్రతిష్ఠ. 3) F. stone = the setting up of an institution or organisation, పునాది, ప్రతిష్ఠ సమయమున వేసెడి ఱాయి, శంకుస్థాపన రాయి,

**found'er,** ★ (ఫౌండర్) *n.* 1) establisher, స్థాపించినవాడు. 2) a person who establishes an institution, business or organisation, originator, ఏర్పఱచినవాడు. 3) builder, కట్టిన వాడు. caster, లోహములను పోతపోయువాడు –*vi.* 4) sink, to become filled with water and sink or make something to sink, మునిగిపోవు. 5) to collapse and fell to the ground, పడిపోవు, శిథిలమగు. 6) to become stuck in soft ground or snow, బురద లేక మంచులో కూరుకొనిపోవు.

**found'ery,** (ఫౌండరీ) = Foundry; 1) a building equipped for the casting of metal or glass, లోహములు, గాజు మొదలగునవి పోతపోయు కర్మాగారము. 2)the skill of practice of casting metal or glass, మూసలను తయారు చేయు.

**found'ling,** (ఫౌండ్‌లింగ్) *n.* a deserted or abandoned infant of unknown parentage, దిక్కుమాలిన బిడ్డ, తల్లిదండ్రుల వలన పాఱ వేయబడిన లేక విడిచిపెట్టబడిన బిడ్డ.

**fount, fountain,** ★ (ఫౌంట్, ఫౌంటెన్) *n.* 1) a fountain or natural spring of water, సహజ ఊట, చెలమ. 2) a source of something, మూలము, ఆదికారణము. 3) an ornamental structure featuring a jet or jets of water often emerging from a statue into a pool, అందానికి కట్టిన నీటిచెలమ. 4) a small jet of drinking water, especially one in a public place, త్రాగునీటి ఫౌంటెన్.

**four,** (ఫో(ర్)) *a & n.* 1) the number four, నాలుగు. 2) something in a numbered series with a value of 4, క్రమముగా నాలుగు విలువగల వస్తువులు, వ్యక్తుల మొదలగునవి. 3) in cricket a shot that hits the ground and then bounces out of bounds, క్రికెట్టు ఆటలో హద్దుదాటిపోవునట్లు కొట్టినదెబ్బ. 4) On all four = రెండు కాళ్ళ మీదను, రెండు చేతుల మీదను.

**four - fold,** (ఫో(ర్)ఫోల్డ్) *a.* 1) four times as great in size or amount, నాలుగింతలైన. 2) with four elements or members, నాలుగు మహా పదార్థాలుగల. 3) consisting of 4 parts or made up of 4 parts, నాలుగు భాగములు గల.

**four'footed,** (ఫో(ర్) ఫూటి'డ్) *a.* 1) having four legs, నాలుగుకాళ్లు గల. 2) quadruped, చతుష్పాదమైన.

**four'score',** (ఫో(ర్) స్కోర్) *a.&n.* having four scores or 4 × 20 = 80, the number 80 or a quantity of 80, ఎనుబది.

**four'square',** (ఫో(ర్)స్క్వేర్) *a.* 1) square, నలుచదరమైన. 2) showing certainty and determination, దృఢ నిశ్చయము చూపు. 3) solidly built and strong, చక్కగా నిర్మాణంచేయగా దృఢంగా ఉన్న.

**four'teen',** (ఫోటీన్) *a. & n.* 1) the number 14, పదునాలుగు. 2) something in a number series with a value of 14, పధ్నాలుగు విలువగల ఏదైనా. 3) a group of 14 objects or people, 14 వస్తువుల సమూహ ముగల.

**four'teenth',** (ఫోటీన్త్) *a.* 1) one of fourteen equal parts of something, పదానాల్గవదియగు. 2) the ordinal number assigned to item number 14 in a series, పధ్నాలుగవ.

**fourth,** (ఫోత్) *a.* one of four equal parts of something, నాలుగవ. – *n.* నాలుగవ భాగము.

**fourth dimension,** (ఫోత్ డైమెన్షన్) *n.* time, in relativity theory modified mathematically and used in combination with the usual three spatial dimensions to specify the location in space and time of events, నాల్గవరాశి, సాపేక్ష సిద్ధాంతంలో దిశరాశులైన, x, y, z లలో 'కాలము' ఒక రాశిగా పరిగణింపబడుట.

**fourth estate,** (ఫోత్ ఎస్టేట్) *n.* journalists, the press or the media in general, నాల్గవ పాలక స్థాపితము, పాత్రికేయులు, పత్రికలు, ప్రచార మాధ్యమాలు మొత్తంగా.

**fourth generation language,** (ఫోత్ జనరేషన్ లా'ంగ్విజ్) *n.* an advanced computer programming language that is more like human language than are the standard high level programming language, నాల్గవతరం కంప్యూటర్ భాష.

**fourth'ly,** (ఫోత్‌లీ) *adv.* used to introduce the fourth point in an argument or discussion, నాలుగవదిగా, నాలుగవ స్థలమున, నాల్గవ సారి.

**four-wheeled',** (ఫోర్‌వీల్డ్) *a.* having four wheels, నాలుగు చక్రములుగల.

**fowl,** (ఫౌల్) *n.* 1) cock or hen, కోడి. 2) bird, పక్షి. 3) any bird that is used as food or hunted for sport, ఆహార పక్షి లేక వేటపక్షి. 4) any bird at all, ఏదైనా పక్షి. 5) the flesh of an edible bird, traditionally chicken especially an old or male bird, పక్షి మాంసము. –*vi.* 6) catch or kill wild f-s, పక్షులను వేటాడు.

**fowl'er,** (ఫౌలర్) *n.* a sportsman who takes or kills wild fowls as a livelihood or for sport, పక్షులను వేటాడువాడు, షికారి.

**fowl'ing, (ఫౌలింగ్)** *n.* the shooting or trapping of wild birds as a livelihood or for sport, పక్షుల వేట, పక్షులను పట్టుట.

**fowling - piece, (ఫౌలింగ్ పీస్)** *n* a light gun, that fires small shot used in bird hunting game , వేట తుపాకి, తేలికయైన చిన్న తుపాకి.

**fox, ★★(ఫాక్స్)** *n.* 1) a carrivorous mammale of the dog family, relying on cunning and an acute sense of hearing and smell, గుంటనక్క. 2) a sly and cunning person, టక్కులమారి.


fox

**fox'hound', (ఫాక్స్ హౌండ్)** *n.* a small short haired dog that has a great speed belonging either of the two breeds that are used to hunt foxes, పెద్ద వేటకుక్క.

**fox -trap, (ఫాక్స్ ట్రాప్)** *n.* a trap used to hunt or catch foxes, నక్కలను పట్టు బోను.

**foxy, (ఫాక్సీ)** *a.* 1) like a fox especially in appearance or through having a strong pungent smell, నక్క వంటి. 2) of a reddish brown colour like the fur of the fox, ఎఱ్ఱగింపుగా ఉండే గోధుమరంగు. 3) clever in a cunning or deceitful way, జిత్తులమారి అయిన.

**foyer, (ఫయి(ర్))** *n.* 1) the recaption area in a public building such as a hotel or theatre, నాటకశాలలో సభ్యులకు విశ్రాంతి పొందుటకు ఇచ్చిన గది. 2) the entrance hall or vestibule in a private house, ప్రవేశద్వారము గల విశాలమైన గది.

**fracas, (ఫ్రా'కాస్)** *n.* uproar, brawl, a noisy quarrel or fight, బొబ్బలతో కూడిన పోట్లాట.

**frac'tion, ★★(ఫ్రా'క్షన్)** *n.* 1) a number that is not a whole number forming by dividing one quantity into another, భిన్నము. 2) a small part, amount or portion of something, భాగము. 3) a part or element of a large whole or group, అంశము. 4) an individual component or portion of a mixture separated by differences in chemical or physical properties, portion, part, fragment, భిన్నరాశి.

**✦ Fractions :**

½ : one half

⅓ : one third

1/4 : one fourth or one quarter

1/12 : one twelth

1/16 : one sixteenth

2/3 : two thirds

3/4 : three fourths or three quarters

9/10 : nine tenths

2½ : two and a half

5 2/3 : five and two thirds

**frac'tional, (ఫ్రా'క్షనల్)** *n.* 1) involving or relating to fractions, భిన్నములకు చెందిన. భాగముల సం., భిన్నరాశియైన. 2) f.crystallisation = భిన్నరాశికి చేరిన స్ఫటికీకరణయోగము, అంశిక స్ఫటికీకరణము. 3) F. distillation = భిన్న స్రవణ యోగము. 4) F. precipitation = భిన్నావక్షేపణ యోగము. 5) F. –ating column = భిన్నాకారమైన వరుస లేక శ్రేణి. 6) F. share = భాగము సంబంధమైనవంతు.

**frac'ture, (ఫ్రా'క్చర్)** *n.* 1) a break, split or crack in an object or a material, breach, పగులు, బీట. 2) the act of breaking some thing, విఱుగుట. 3) the breaking of a bone, ఎముక విఱుగుట. –*vt.* 4) break, విఱుగగొట్టు.

**frag'ile, ★ (ఫ్రా'జయిల్)** *a.* 1) easy to break, damage or harm usually because delicate or brittle, పెళుసైన, సులభముగా విఱిగెడు. 2) in a weak or delicate bodily state usually as a result of illness, దుర్బలమైన, బలహీనమైన. 3) easily destroyed or not strong, sound or secure and unlikely to withstand any stress and strain that may be put on it. తేలికగా నశింపచేయగలిగిన.

***synonyms :*** brittle, feeble, infirm

***antonyms :*** durable, robust, tough

**fra-gil'ity, (ఫ్రాజిలిటి)** *n.* 1) brittleness, పెళుసు. 2) weakness, సులభముగా విఱుగుట. 3) vulnerability for easy destruction, దుర్బలము.

**frag'ment, ★ (ఫ్రాగ్‌మెంట్)** *n.* 1) a piece, usually a small piece broken off, something or left when something is shattered, ఖండము. 2) an incomplete or isolated piece of something, తునుక. *vt.* 3) to break or break something into small pieces, ముక్కలుగా చేయు. 4) to lose or cause something to leave a sense of unity, విడిపోవు. 5) part, piece, portion, ముక్క.

**frag'mentary, (ఫ్రాగ్‌మెంటరీ)** *a.* 1) consisting of the physical fragments of something or of small disconnected item, ముక్కలైన. 2) composed of pieces, తునుకలతో చేయబడిన. 3) not complete, అసంపూర్ణమైన.

**fra'grance, fra'grancy,** (ఫ్రాయిగ్రన్స్, ఫ్రయిగ్రన్సీ) *n.* 1) the characteristic of being pleasant smelling, పరిమళము. 2) sweet smell, సువాసన. 3) something such as a perfume or cologne which has a distinct smell, ప్రత్యేక సువాసనగల.

**fra'grant',** (ఫ్రాగ్రన్ట్) *a.* 1) having a pleasant or sweet smell, సువాసనగల. 2) sweet - smelling, odorous, పరిమళమైన.

**frail,** ★ (ఫ్రెయిల్) *a.* 1) easy to break or damage, సులభముగా పగిలెడు. 2) easily broken, పెళుసైన. 3) in a weakened state or in bad health, weak , దుర్బలమైన. 4) perishable, అస్థిరమైన, అనిత్యమైన. 5) weak in resolution, lacking any substantial foundation in fact or reality and unlikely to be realized or be successful, మనోదృఢములేని. 6) easily tempted and led into sin or wrong doing, నైతికముగా బలహీనమైన.
*synonyms :* feeble, infirm, vulnerable,
*antonyms :* firm, strong, tough

**frail'ty,** (ఫ్రెయిల్టీ) *n.* 1) weakness, దౌర్బల్యము. 2) failing, అస్థిరత, తప్పు. 3) fault, దోషము, పొరబాటు. 4) in heart moral weakness in humanity or in an individual, నైతిక బలహీనత. 5) a character flaw arising out of moral weakness, దుశ్శీలము.

**frame,** ★★ (ఫ్రేమ్) *vt.* construct , ఏర్పఱచు, సృష్టించు, కల్పించు. 2) to form a surrounding border or a frame work especially a decorative or contrasting one around something, చట్రము కట్టు లేక వేయు. 3) to express something in a particular type of language, ఒక ప్రత్యేక విధముగా వ్యక్తీకరించు. 4) to mouth words silently, శబ్దము రాకుండా నోటితో సంజ్ఞచేయు. 5) To f. a lie = అబద్ధపు మాటలు బనాయించు. – *n.* 5) a structure for supporting things, చట్రము. 6) a person's body, దేహము.

**frame-up** (ఫ్రేమ్ అప్) *n* : a conspiracy to make an innocent person appear guilty,; ఒక అమాయకుడిని నేరస్థుడిగా రుజువు చేయటానికి జరిగే కుట్ర.

**frame'work,** ★★ (ఫ్రేమ్వర్క్) *n.* 1) fabric, చట్రము, అల్లికపని. 2) support, a structure of connected horizontal and vertical bars with spaces between them especially one that forms the skeleton of another structure, ఆధారమైనది. 3) a set of ideas, principles, rules or agreements that provide the basis or the outline for something that is more fully developed at a later stage, నిగూఢమైన భావ పరంపర.

**franc,** (ఫ్రాన్క్) *n.* the basic unit of French currency, ఒక వెండి నాణెము, ఫ్రెంచివారి ధన ప్రమాణము.

**fran'chise,** ★ (ఫ్రాన్చైజ్) *n.* 1) a right or privilege or an exemption from a duty or obligation granted, స్వాతంత్ర్యము, హక్కు. –*vt.* 2) enfranchise, స్వాతంత్ర్యమిచ్చు. 3) the right to vote especially to elect representative to a national legislature or parliament, ఓటువేయు హక్కు. 4) an agreement or licence to sell a company's products, ఒక సంస్థవారి వస్తువులను అమ్ము హక్కు.

**fran'chisement,** (ఫ్రాన్చైజ్మెంట్) *n.* 1) enfranchisement, the right of giving permission to sell a company's products, స్వాతంత్ర్యమిచ్చుట. 2) right to vote to elect a legislative member or parliament, ఓటువేయు హక్కు.

**fran'colin,** (ఫ్రాన్కోలిన్) *n.* a kind of bird, కకోరకోడి, ఒక జాతి కముజు కోడి.

**fran'gi-bil'ity,** (ఫ్రాన్జిబిలిటి) *n.* brittleness, quality of easy vulnerability for breakage or damage, పెళుసుదనము.

**fran'gible,** (ఫ్రాన్జిబుల్) *a.* brittle, capable of being broken or damaged, సులభముగా పగిలెడు, పెళుసైన.

**frank,** ★(ఫ్రాన్క్) *a.* 1) expressing true opinion, మనస్సుదాచని. 2) open, honest and sometimes forceful in expressing true feelings and opinions, candid, నిష్కపటమైన. 3) allowing people's true feelings and opinions to be openly and often bluntly stated, మొగమాటము లేని.
*synonyms :* honest, plain, sincere
*antonyms :* evasive, insincere

**frank'incense,** (ఫ్రాన్కిన్సెన్స్) *n.* 1) an aromatic gum or resin often burned as an incense especially in religious ceremonies and also used in perfumes, పరంగి సాంబ్రాణి. 2) Indian f. = హిందూ దేశపు సాంబ్రాణి.

**frank'ly,** ★ (ఫ్రాన్క్లీ) *adv.* openly, in an open and blunt manner, నిష్కపటముగా.

**frank'ness,** (ఫ్రాన్క్నెస్) *n.* candor, openness, నిష్కపటము.

**fran'tic,** ★ (ఫ్రాన్టిక్) *a.* 1) in a state in which it is impossible to keep feelings or behaviour under control usually through fear, mad, worry or frustation, వెఱ్ఱి, ఉన్మత్తమైన. 2) violent, wild, characterized by great haste and excitement and a lot of usually disorganised activity, ఉగ్రమైన, ఉద్రేకమైన.

***synonyms*** **:** desparate, furious, mad
***antonyms*** **:** calm, composed, sane

**fra-ter-nal, (ఫ్రా'టెర్నల్)** *a.* existing between brothers or felt by one brother for another, brotherly. (L.*frater*, brother.) సోదరుని సం., భ్రాతృ సం.

**fra-ter-nally, (ఫ్రా'టెర్నలీ)** *adv.* in a way of feeling brotherhood, సహోదరభావముతో, భ్రాతృ భావముతో.

**fra-ternity, (ఫ్రా'టెర్నిటీ)** *n.* 1) a group of people with some thing common, సహోదరభావము. 2) brotherly love or feelings of friendship and mutual support between people, సౌభ్రాతృత్వము. 3) a group or society formed by people who share the same interest, brotherliness, ఉమ్మడి సమస్యల సాధనకు ఏర్పాటైన సమాజము. 4) society, సంఘము, సమాజము.

**fra-terni-zation, (ఫ్రా'టెర్నైజేషన్)** *n.* meeting of people having common interests like brothers or like members of one family, సోదరులవలె కూడుట.

**fraternize, (ఫ్రా'టర్నైజ్)** *vi.* associate as brothers, to spend time with other people socially especially people with whom some one should not be friendly, అన్నదమ్ములరీతిగా నుండు, ఐకమత్యముగా నుండు.

**frat'ri-ci-dal, (ఫ్రా'ట్రిసైడల్)** *a.* of or relating to the murder or killing of a brother, భ్రాతృహత్య సం.

**frat'ricide, (ఫ్రా'ట్రిసైడ్)** *n.* 1) the crime in which somebody kill his or her own brother, సహోదరహత్య, సం. 2) murder or murderer of a brother, భ్రాతృహంతకుడు.

**fraud ★★(ఫ్రాడ్)** *n.* 1) crime of cheating people for obtaining money or some other benefit by deliberate deception, మోసము. 2) something that is intended to deceive people, వంచన. 3) deception, trick, దగా, కపటము. 4) somebody who deliberately deceives people by imitation or impersonation, వంచకుడు, మాయ.

**fraud'ulence, fraud'ulency, (ఫ్రాజులెన్స్, ఫ్రాజులెన్సీ)** *n.* deceit, dishonest, untrue and unfair, మోసము, వంచన, దగా.

**fraud'ulent, (ఫ్రాజులెంట్)** *a.* 1) not honest, true or fair and intended to deceive people, మోసమైన, దగాయైన (పని), మోసము చేసెడు. 2) deceitful, dishonest, వంచించెడు (మనుష్యుడు).

**fraud'ulently, (ఫ్రాజులెంట్లీ)** *adv.* deceitfully in a cunning manner, మోసముగా, వంచన చేత.

**fraught, (ఫ్రాట్)** *a.* 1) full of or accompanied by problem, danger or difficulty, నిండిన. 2) full of or expressing nervous tension and anxiety, ఆందోళన పూరితమైన. 3) filled, charged, నింపబడిన.

**fraxinel'l, (ఫ్రాక్సినల్)** *n.* the leafy vegetables of a kitchen garden, తోటలోని ఆకుకూరలు.

**fray, (ఫ్రెయి)** *n.* 1) affray, అల్లరి, కలత. 2) an argument, fight or quarrel, జగడము. 3) an exciting energetic or stressful activity or situation, ఉత్సాహవంతమైన పరిస్థితి.

**freak, (ఫ్రీక్)** *n.* 1) a person, activity animal or plant that is strikingly unusual and appearance to be unique or occurs very rarely, whim, చపలచిత్తముతో చేయు కార్యము, విపరీతచేష్ట. –*vt.* 2) to streak or spot something with colour, వేర్వేఱు రంగులువేయు.

**freak'ish, (ఫ్రీకిష్)** *a.* 1) whimsical, extremely or rediculously unusual, చలపచిత్తముగల. 2) tending to change suddenly and unpredictably, చపలచిత్తమైన.

**frec'kle, (ఫ్రెకిల్)** *n.* పుట్టుమచ్చ, a harmless small brownish patch on somebody's skin. vi. be marked with freckles, శరీరంపై పుట్టుమచ్చలు ఏర్పడు.

**free, ★★★ (ఫ్రీ)** *a.* 1) not controlled, restricted or regulated by any external thing, స్వేచ్ఛగానున్న, స్వతంత్రముగానున్న. 2) at liberty, నిర్బంధములేని. 3) released, not or no longer physically bound or restraint. e.g. as a prisoner or in slavery, విడిచిపెట్టబడిన. 4) familiar, నిశ్చింతగా నున్న, చనవైన. 5) open, నిష్కపటమైన. 6) liberal, ధారాళమైన, ఔదార్యముగల. 6) exempt from payments, కూలి సుంకము మొ. వి లేని. 7) F.school = ధర్మపాఠశాల. 8) F. scholar = బడిజీతమియ్య నక్కఱ లేని విద్యార్థి. –*vt.* 9) release, liberate, విడుదలచేయు. 10) to release somebody from physical bonds or restrictionss, captivity or slavery, విడిపించు.

**free'agent, ★ (ఫ్రీ ఏజెంట్)** *n.* 1) somebody who is not responsible to or for anyone else and can do as he or she pleases, స్వతంత్రుడు. 2) a professional athlete who is in a position to sign for any team, స్వతంత్ర వృత్తి క్రీడాకారుడు.

**free'boot'er, (ఫ్రీ బూటర్)** *n.* 1) pillager, కొల్లగొట్టువాడు. 2) somebody who lives by plundering others especially a pirate, కొల్లకాడు.

**free'boot'ery, free'boot'ing, (ఫ్రీబూటరీ, ఫ్రీబూటింగ్)** *n.* plunder, the act of plundering or stealing by force, దోపుడు, కొల్ల.

**free'born',** (ఫ్రీ బార్న్) *a.* 1) born free, a free citizen, rather than in slavery or serfdom, పుట్టుక నుండి స్వతంత్రము గల లేక అపరాధీనుడైన. 2) relating to or intended for people who are free born, స్వతంత్ర పౌరులకు సంబంధించిన.

**free'cost,** (ఫ్రీ కాస్ట్) *n.* to transport an article free of cost or without paying any money, కూలి ఖర్చులు లేకపోవుట.

**free'dom,** ★★★ (ఫ్రీడమ్) *n.* 1) liberty, స్వేచ్ఛ, స్వతంత్రము. 2) release, from captivity or slavery, విమోచనము, నివారణము. 3) familiarity, చనవు, నివారణ లేమి. 4) improper liberty, license, మర్యాద మీఱుట.

**free -hand,** (ఫ్రీ హేండ్) *a.* 1) done by hand and without using drawing instruments such as rulers or compasses, సాధనముల సహాయము లేకుండ చేసిన. 2) complete freedom to take action or make decisions, సంపూర్ణ స్వేచ్ఛ, నిర్ణయాధికారము.

**free'hold,** (ఫ్రీహోల్డ్) *n.* 1) legal ownership of a property giving the owner unconditional rights including the right to grant leases and take out mortgages, పన్ను లేని భూమి. 2) a property that has free hold status, స్వతంత్ర ఆస్తి.

**free'holder,** (ఫ్రీ హోల్డర్) *n.* a property owner who has a freehold, పన్ను లేకుండ భూమి అనుభవించువాడు.

**free'liver,** (ఫ్రీలివర్) *n*, somebody who is able to live or move independently rather than being parasitic, symbiotic or sessile, స్వేచ్ఛగా తిరుగువాడు.

**free'living,** (ఫ్రీలివింగ్) *n.* able to live or move independently rather than depending on others for a living, స్వేచ్ఛానుగతిగా జీవించుట.

**free love** (ఫ్రీ లవ్) *n* : sexual relations according to one's choice and not restricted by marriage, వైవాహిక బంధము లేకుండా స్వేచ్ఛగా స్త్రీ పురుషుల లైంగిక సంబంధాలు.

**freely,** ★★ (ఫ్రీలీ) *adv.* 1) without restriction, controls, limits or restraint, స్వేచ్ఛగా, ధారాళముగా, నిరాటంకముగా. 2) voluntarily, ఇష్టపూర్వకముగా. 3) gratuitously, కూలిలేకుండ, ప్రతి ఫలము లేకుండ. 4) in large or generous quantity, పెద్ద మొత్తములలో. 5) honestly and openly, కపటములేకుండా, నిజాయితీగా. 6) used to persuade others that somebody is being open and honest by accepting criticism, నిజాయితీ ప్రోత్సహించు.

**free'man,** (ఫ్రీమన్) *n.* 1) one who is not a slave or not in serfdom, స్వతంత్రుడు, దాసత్వములేని వాడు. 2) a man who has been formally given citizenship of a place together with various special privileges as an honour, ఒక ప్రాంతమునకు స్వేచ్ఛా సంచారము ఇవ్వబడిన వ్యక్తి.

**free'ma'son,** (ఫ్రీమెయిసన్) *n.* a member of a worldwide society of men, the free and accepted masons that is known particularly for its charitable work and for its secret rites, ఒకానొక రహస్య సంఘములో చేరినవాడు.

**free'ma'sonry,** (ఫ్రీమెయిసన్రీ) *n.* 1) the institutions beliefs and practices of the freemasons, ఒకానొక రహస్య సంఘము. 2) an instinctive understanding and comradeship amongst people with something in common, సాజాత్య ఆలోచనలుగల వారి సౌభ్రాత్వము.

**free'minded,** (ఫ్రీ మైండిడ్) *a.* having ideas of thinking freely and independently rather than depending on others, స్వేచ్ఛానుగతమైన బుద్ధిగల.

**free'quar'ters,** (ఫ్రీక్వార్ట(ర్)జ్) *n.* a living quarter or quarters given to an employee or to a person as an honour for the office he is holding without any payment, బాడిగ అనగా అద్దె లేకుండ ఇచ్చిన నివాస స్థలము.

**free'spoken,** (ఫ్రీ స్పోకెన్) *a.* 1) speaking without reserve, జంకులేక మాటలాడెడు. 2) expressing opinions frankly, without worrying about embrassing or offending others, స్వేచ్ఛగా అభిప్రాయమును తెలిపెడు.

**free'will,** (ఫ్రీవిల్) *n.* 1) the ability to act or make choices as a free and autonomous being and not solely as a result of compulsion or predestination, స్వేచ్ఛానుగతమైన మానసము. *adj.* 2) done willingly rather than by compulsion, స్వేచ్ఛగా చేసిన.

**freeze,** ★★ (ఫ్రీజ్) *vi.* 1) congeal, చలిచేత పేరుకొను. 2) turn liquid to solid through cold. గడ్డకట్టు, ఘనీభవించు – *vt.* 3) to become blocked or cause something to become block, పేరుకొనునట్లు చేయు. 4) to stop or cause somebody to stop and remain still as a result of fear or surprise or as part of a game, చలనము లేక బిగిసికొను.

**freezing mixture,** (ఫ్రీజింగ్ మిక్చ(ర్)) *n.* a mixture of substances usually ice and salt, used in laboratories to produce a temperature below the freezing point of water, హిమీకరణ మిశ్రమము.

**freezing point,** **(ఫ్రీజింగ్ పాయింట్)** *n.* the temperature at which a liquid solidifies. e.g. the temperature at which water turns to ice, నీరు గడ్డకట్టు స్థానము (ఉష్ణోగ్రత).

**freight,** ★ **(ఫ్రెయిట్)** *n.* 1) good or cargo carried by a commercial means of transport, ఓడమీది సరకు. 2) a charge paid for the transport of goods, కేవు, కూలి, సరకు ఎక్కించిన కూలి. *–vt.* 3) to load a ship, train, aircraft or vehicle with goods, సరకుతో నింపు లేక నిండించు. 4) to load something said or done with something such as significance or emotion, నింపు లేక బరువువేయు.

**freight'age,** **(ఫ్రెయిటేజ్)** *n.* 1) charge for transportation of goods or cargo, కేవుకూలి, మోతకూలి. 2) cargo, the goods that are carried by a particular ship or vehicle, ఓడమీది సరకు. 3) the commercial transport of goods or cargo, సరకుల రవాణా.

**freighter,** **(ఫ్రెయిటర్)** *n.* 1) somebody who is responsible for sending forwarding or receiving freight or who charters a ship to carry freight, ఓడమీదికి సరకు పంపువాడు. 2) a ship or air craft designed to carry freight, రవాణాసాధనము.

**french,** **(ఫ్రెన్చ్)** *a. & n.* 1) relating to or typical of France or its people or culture, ఫ్రెంచి దేశము, అందలి ప్రజల సం. 2) belonging to or relating to the French language, ఫ్రెంచి భాషకు చెందిన. *n.* 3) the official language of France and many countries world wide, ఫ్రెంచిభాష. *n. pl.* 4) the people of French collectively, ఫ్రెంచి ప్రజలు.

**fren'zied,** **(ఫ్రెన్జీడ్)** *a.* 1) maddened, వెఱ్ఱిపట్టిన. 2) characterized by uncontrolled activity, agitation or emotion such as excitement or rage, ఆవేశమెత్తిన, ఉన్మత్తుడైన.

**fren'zy,** **(ఫ్రెన్జీ)** *n.* 1) a state of uncontrolled activity, వెఱ్ఱి. 2) agitation or emotion such as excitement or rage, ఆవేశము. 3) madness, a burst of energetic activity, ఉన్మత్తత.

***synonyms*** **:** aberration, fury, passion
***antonyms*** **:** calm, patience, placidity

**fre'quency,** ★★★ **(ఫ్రీక్వెన్సీ)** *n.* 1) the fact of happening often or regularly at short intervals, తఱచుగా సంభవించుట, పలు మారు జరుగుట, తఱుచు (దనము). 2) oftenness, the number of occurrences that something happens during a particular period of time, పలుమాఱు.

**fre'quent,** **(ఫ్రీక్వెంట్)** *a.* 1) occurring often, తఱచుగా సంభవించెడు. 2) happening often or regularly at short intervals, మాటిమాటికి కలిగెడు, పలుమాఱైన. 3) belonging to the class specified on a regular basis, అలవాట్ల ప్రకారం జరిగెడు.

**freque'nt,** ★★ **(ఫ్రీక్వెంట్)** *vi.* 1) visit often, పదే పదే పోవు, మాటిమాటికి వచ్చు. *vt.* 2) to go to or be in a place often, తఱచుగా ఒక ప్రదేశమునకు పోవు. 3) F. guest తరుచుగా సందర్శించే అతిథి.

**fre'quentative,** **(ఫ్రీక్వెంటేటివ్)** *a.* 1) that expresses repeated action, పునరుక్తిని దెలిపెడు. *n.* 2) frequentative word; a frequentative verb, తరచుగా పలుకు పదము. 3) verb form or affix, తరచుగా పలుకు పదబంధము, క్రియ.

**fre'quently,** ★★★ **(ఫ్రీక్వెంట్లీ)** *adv.* often, on many occasions with little time between them, తఱచుగా, మాటిమాటికి, పలు మాఱు.

**fres'co,** **(ఫ్రెస్కో)** *n.* 1) a painting on a wall or ceiling made by brushing water colours onto fresh damp plaster, or onto partly dry plaster, అప్పుడే వేసిన గచ్చు పైన చిత్రములు వ్రాయుట. 2) the technique or method of painting on fresh plaster, గచ్చుపైన చిత్రములు వ్రాయు నైపుణ్యము.

**fresh,** ★★★ **(ఫ్రెష్)** *a.* 1) new, క్రొత్తయైన, నవీనమైన. 2) unused, వాడని. 3) not old or stale, తాజాయైన. 3) unfaded, అప్పుడే వచ్చిన లేక తెచ్చిన, వాడిపోని. 4) done or obtained again, తిరిగిచేసిన లేక తెచ్చిన. 5) cool, చల్లని. 6) not saltish or brackish, ఉప్పదనములేని. 7) inexperienced, అనుభవములేని. *–n.* 8) a flood : generally used in the *pl.*, వఱద, క్రొత్తనీరు. 9) the cool early part of the day, రోజులోచల్లని సమయము. *adv.* 10) quite recently, ఈ మధ్యనే, ఇటీవల.

***synonyms*** **:** clean, green, new
***antonyms*** **:** faded, stale, tired

**fresh'blown,** **(ఫ్రెష్‌బ్లోన్)** *a.* blown just at that specified time or period, నవకుసుమితమగు.

**fresh'en,** **(ఫ్రెషెన్)** *vt.* 1) to make something fresh or fresher or to become fresh or fresher, తాజాచేయు, చల్లపఱచు. 2) to blow more strongly (refers to wind), బలమును పెంచు. 3) to refill somebody's glass or drink, గ్లాసులో ద్రవమును తిరిగి నింపు.

**fresh'ly,** ★ **(ఫ్రెష్లీ)** *adv.* done recently, క్రొత్తగా, నూతనముగా, తాజాగా, చల్లగా.

**freshman,** **(ఫ్రెష్‌మన్)** *n.* somebody who is new in a particular post or position or a beginner at something, క్రొత్త విద్యార్థి, క్రొత్త ఉద్యోగస్థుడు.

**fresh'ness,** (ఫ్రెష్‌నెస్) *n.* 1) newness, తాజాతనము, క్రొత్తదనము. 2) coolness, చల్లదనము.

**fresh'wa'ter,** (ఫ్రెష్‌వాటర్) *n.* 1) water which is not saltish, మంచినీరు. 2) drinking water, దాహోదకము. *adj.* 3) relating to, consisting of or living in fresh water, ఉప్పునీటికాని. 4) used on or accustomed to only in land waters not the sea, భూప్రాంతమునకు చెందిన, సముద్రమునకు సంబంధించని.

**fret,** (ఫ్రెట్) *n.* 1)anger, కోపము. 2) a restless complaining state brought on by anxiety or irritation, చిఱ్ఱుబోతుతనము. 3) a hole, groove or mark made by constant wear or rubbing, వాడుకదనముచే పడిన కన్నము. –*vt.* 4) worry or make somebody worry, విచారము కలుగజేయు, కలతపెట్టు. 5) vex, తొందరపెట్టు. –*vi.* 6) be vexed or angry, వ్యాకులపడు, చిఱచిఱలాడు, కోపపడు. 7) to wear away or corrode the surface of something or to become worn away or corroded, అరిగిపోవు, చివికిపోవు. 8) to create a hole or groove in something by constant wear or rubbing, ఎక్కువగా రుద్దుటచేత రంధ్రము పడి తయారగు.

**fret'ful,** (ఫ్రెట్‌ఫుల్) *a.* 1) angry, కోపపడెడు. 2) peevish, easily worried, irritated or agitated by something, చిఱచిఱలాడెడు.

**fret'fulness,** (ఫ్రెట్‌ఫుల్‌నెస్) *n.* the nature of easily worrying, irritation or agitating himself, కోపము, ముక్కోపితనము.

**fret'ted,** (ఫ్రెటిడ్) *p.a.* 1) of or related to some body who is worried, కోపము వచ్చిన. 2) irritated or agitated, కలత చెందిన.

**fret'work',** (ఫ్రెట్‌వర్క్) *n.* ornamental wood work made by cutting many holes in a piece of wood with a fret saw to create an intricate pattern of wood and space, చిత్రపు పని.

**fri'ar,** (ఫ్రయి(ర్)) *n.* monk, a man belonging to any of several Roman catholic religious orders, సన్యాసి.

**fri'ary,** (ఫ్రయిరీ) *n.* monastery, convent, a community of friars or the buildings in which they live, రోమన్ కాథలిక్ మతములో ఒక వర్గపు సన్యాసుల తెగ, సన్యాసులుండు మఠము.

**frib'ble,** (ఫ్రిబుల్) *vi.* 1) to behave foolishly out of incapability, చేతగాక తడబడు, తెలివితక్కువగా ప్రవర్తించు. *n.* 2) somebody who is incapable of doing anything, ఒకటియు చేతగానివాడు.

**fric'as-sec',** (ఫ్రికాసెస్) *n.* ఒక తరహా మాంసపుకూర, కబాబు.

**fric'tion,** (ఫ్రిక్షన్) *n.* 1) the rubbing of two objects again, రాపిడి, ఒరయిక. 2) rubbing, disagreement or conflict stopping short of violence between individuals, groups or nations with differing aims or views, సంఘర్షణము.

*synonyms :* antagonism, discord, opposition
*antonyms :* amity, smoothness

**fric'tional,** (ఫ్రిక్షనల్) *a.* 1) having friction, born of friction, రాపిడి గల. 2) F. electricity = సంఘర్షణము వలన జనించిన విద్యుచ్ఛక్తి, ఘర్షణ విద్యుత్తు.

**friday,** ★★★ (ఫ్రైడే) *n.* 1) the fifth day of the week coming after Thursday and before Saturday, శుక్రవారము. 2) Good F. = ఈష్టరుకు ముందు వచ్చు శుక్రవారము. ఆరోజున క్రీస్తు శిలువ వేయబడెను.

**fridge,** ★ (ఫ్రిడ్జ్) *n.* a refrigerator, శీతలీకరణ పరికరము.

**fried,** ★★ (ఫ్రయిడ్) *p.t & p.p* of fry. –*a.* 1) having been cooked by frying, వేపిన, వేచిన, వేయించిన. 2) in capacitated by alcohol or drugs, మత్తిల్లిన. 3) in coherent from fatigue, పూర్తిగా అలసిన.

**friend,** ★★★ (ఫ్రెండ్) *n.* 1) somebody who has a close personal relationship of mutual affection and trust with another, మిత్రుడు, స్నేహితుడు, చెలికాడు *(m.)*, స్నేహితురాలు *(f.)*. 2) somebody who has a casual relationship with another, పరిచయస్తుడు. 3) somebody who is not an enemy, తోటివాడు, సహచరుడు. 4) somebody who defends or supports a cause, group or principle, companion, comrade, ఒక నిమిత్తము కొరకు బలపరచువాడు. 5) well-wisher, హితము లేక మేలు కోరువాడు, హితుడు. 6) A f. in need is a f. indeed = అవసరమున కుపయోగపడువాడే నిజమైన స్నేహితుడు. 7) F-s are plenty when the purse is full = ధనము సంచినిండ ఉండినపుడు అందరు స్నేహితులే. 8) Female f. = సఖి, చెలి. 9) Quakers' Society of F-s = క్రైస్తవ సోదరుల యొక్క ఒక తెగ వారి మిత్ర మండలి.

**friend'less,** (ఫ్రెండ్‌లెస్) *a.* 1) unfriended, దిక్కులేని. 2) helpeless, నిరాధారమైన, సహాయములేని. 3) without a friend, స్నేహితుడులేని.

**friend'liness,** (ఫ్రెండ్లీనెస్) *n.* 1) goodwill, స్నేహభావము. 2) behaving in a friendly way దయ. 3) behaviour suitable for a friend, అనుకూలత.

**friend'ly,** ★★★ (ఫ్రెండ్లీ) *a.* 1) characteristic of or suitable to a relationship between friends, ప్రీతిగల, విశ్వాసముగల. 2) tending to be beneficial or favourable towards somebody or something, kind, దయగల, స్నేహము గల. 3) not hostile, శత్రువు కాని. 4) favourable, అనుకూలమైన.

5) F. breeze = అనుకూల పవనము; 6) with a pleasant welcoming atmosphere.

**friend'ship,** ★★ **(ఫ్రెండ్‌షిప్)** *n.* 1) a relationship between two or more people who are friends, స్నేహము. 2) amity, good will, మైత్రి, ప్రేమ.

**frieze,** **(ఫ్రీజ్)** *n.*1) a coarse woollen cloth, కంబళి, గొంగళి. 2) a band of decoration running along the wall of a room usually just below the ceiling, స్తంభము పైనుండు చిత్రపు పనిలోని ఒక భాగము.

**frig'ate,** **(ఫ్రిగిట్)** *n.* 1) a kind of warship, next in size below a destroyer and with a similar arrangement and function, ఒక విధమైన యుద్ధనావ. 2) a fast square rigged fightingship equipped for war though used for sailing, యుద్ధము కొఱకు మార్చిన ప్రయాణీకుల ఓడ.

**fright,** **(ఫ్రయిట్)** *vt.* 1) terror, fear, a sudden intense feeling of being threatened or in danger, జడిపించు, భయపెట్టు *–n.* భయము, దిగులు, హడలు. 2) an experience of fright, భయానుభవము. 3) somebody or something that looks grotesque, ludicrous or extremely unattractive, చాలా వికారంగా భయం కలిగించేది.

**fright'en,** ★★ **(ఫ్రయిటెన్)** *vt.* 1) terrify, భయపెట్టు. 2) to make somebody feel fear to be made feel fear, బెదరించు. 3) to force or drive somebody or something away through fear, భయముతో వెళ్లిపోవునట్లు చేయు. 4) Frightener = భయమును కలిగించు వ్యక్తి లేక వస్తువు

**fright'ful,** **(ఫ్రైట్‌ఫుల్)** *a.* 1) dreadful, fearful, used to indicate the seriousness or severity of something, భయంకరమైన. 2) extremely bad or unpleasant, అతి దృష్టమైన. 3) used to indicate that somebody or something is an extreme example of something specified, చాలా గొప్పదైన.

**fright'fully,** **(ఫ్రైట్‌ఫుల్లీ)** *adv.* extremely or excessively, భయంకరముగా.

**fright'fulness',** **(ఫ్రైట్‌ఫుల్‌నెస్)** *n.* very seriousness or severity, terribleness, భయంకరత్వము.

**frig'id,** **(ఫ్రిజిడ్)** *a.* 1) with a great chill temperature, cold, అతిశీతలమైన. 2) unable or unwilling to respond sexually to enjoy sexual intercourse or to have orgasm during intercourse, కామపరంగా చలనం ఉండని. 3) without or behaving without warmth, friendliness or enthusiasm, భావోద్వేగ భావ ప్రకటనలేకపోవుట. 4) F.zone = శీతల మండలము.

***synonyms*** **:** chill, passionless, unfeeling
***antonyms*** **:** amorous, responsive, warm

**frigid'ity,** **(ఫ్రిజిడిటి)** *n.* 1) coldness, very cold and chill to bring to a position of becoming frigid, అతిశీతలము. 2) not having any response in sexual intercourse, రతి క్రియలో ఆసక్తి లేకపోవుట.

**frill,** **(ఫ్రిల్)** *n.* 1) border, చెంగు, కొంగు, కుచ్చె 2) a strip of material gathered into many tight folds and sewn along one edge and usually attached as a decoration to something, కుచ్చిళ్ళు, 3) an addition to something that is unnecessary though it may enchance its appearance interest or value, అనావశ్యక చేర్పు.

**fringe,**★**(ఫ్రింజ్)** *n.* 1) ornamental appendage to the border of a garment, జాలరు, అంచు. *–vt.* 2) adorn with a f, to form a fringe or border around something, జాలరు కట్టు. 3) to decorate something with a fringe, జాలరుతో అలంకరించు.

**fring'y,** **(ఫ్రింగీ)** *a.* something decorated at the edge like a fringe, అంచున అలంకరింపబడిన.

**fringed,** **(ఫ్రింజ్డ్)** *a.* bordered with a fringe, జాలరు గల.

**frip'pery,** **(ఫ్రిపెరి)** *n.* 1) something of little value or importance, పాతగుడ్డలు,నిష్ప్రయోజనమైన వస్తువులు. 2) a showy article of clothing or an adolument worn for display or effect, అలంకారం కోసం ఉంచిన వస్తువులు, ధరించిన వస్త్రాలు. 3) pretention display or showiness, ఆడంబర ప్రదర్శన. *adj.* 4) unnecessary, essentially, valueless and worn or used simply for display or effort, అనవసరమైన, విలువలేని.

**frisk,** **(ఫ్రిస్క్)** *vi.* 1) skip or dance around in a carefree way, ఆటకాయతనంతో కుప్పిగంతులువేయు. 2) to leap, దుముకులాడు. 3) to search somebody with a quick pass of the hands over clothes and into pockets, జేబులు తడిమి వేగంగా వెదకు. *–n.* 4) a skip, a playful leap skip or dance, కుప్పిగంతు, దుముకు. 5) a quick search of somebody's clothes and pockets, జేబులు, ఒళ్ళుతడిమి వెదకటం.

**frisk'iness,** **(ఫ్రిస్కినెస్)** *n.* a lively playful behaviour or a trial to behave, ఉల్లాసము, త్రుళ్లు.

**frisk'ful, frisk'y,** **(ఫ్రిస్క్‌ఫుల్, ఫ్రిస్కి)** *a.* frolicsome, having full of frisking behaviour, ఉల్లాసముగా నున్న, గెంతెడు, ఆడెడు.

**frith,** **(ఫ్రిత్)** *n.* a small inlet of a sea, చిన్న సముద్రశాఖ.

**frit'ter,** **(ఫ్రిటర్)** *vt.* 1) to break, cut or tear something into small pieces or shreds, తునకలుచేయు,బ్రద్దలుచేయు. 2) F. away = to waste piece by piece.–*n.* కొంచెము కొంచెముగా వ్యర్థముచేయు. 3) a piece of meat, fish, vegetable or fruit dipped in butter and fried, తునుక, బద్ద, ముక్క.

**fri'vol'ity,** **(ఫ్రివోలిటి)** *n.* 1) silly and trivial behaviour or activities, అల్పత్వము, లాఘవము. 2) levity, నిరర్థక వ్యాపారము. 3) a frivolous action or thing, అల్పమైనది, నిరర్థకమైనది. 4) the state of being trivial and unimportant, ప్రాముఖ్యతలేని, అతి అల్పము.

**friv-olous,** **(ఫ్రివోలస్)** *a.* 1) silly and trivial, slight, petty, అల్పమైన, నిష్ప్రయోజనమైన. 2) silly, lacking in intellectual substance and not worth serious consideration, అల్పగుణము గల.

**friv'olously,** **(ఫ్రివోలస్‌లీ)** *adv.* in a mood lacking seriousness, అల్పముగా, అల్పబుద్ధితో, తుచ్ఛముగా.

**friv'olousness,** **(ఫ్రివోలస్‌నెస్)** *n.* frivolity, అల్పత్వము, తుచ్ఛత.

**friz',** **(ఫ్రిజ్)** *vt.* 1) crisp, to form or to cause the hair to form a mass of tight curls or tufts, వెంట్రుకలు చుట్టలు చుట్టలుగా అగునట్లు చేయు. *n.* 2) a mass of tight curly or tufted hair, చుట్టలుగా తిరిగిన వెంట్రుకలు. 3) the frizzing of hair, వెంట్రుకల చుట్టలు.

**fro,** **(ఫ్రో)** *adv.* 1) backwards, వెనుకకు. 2) To and fro = ఇటునటు, ముందుకు వెనుకకు,

**frock,** **(ఫ్రాక్)** *n.* 1) a loose baggy outer garment with sleeves that cover the top half of the body to below the waist traditionally worn by artists and farm workers, వదులుగా నుండు పెద్ద ఉడుపు. 2) a kind of gown worn by women or girls, బాలికలు, స్త్రీలు ధరించు పై ఉడుపు. *vt.* 3) to invest somebody as a member of the clergy, మత బోధకునిగా నియమించు. 4) to assume the title, uniform and authority but not the salary of the next highest military rank being officially promoted to it, ఉన్నత పదవి విధానానికి తగిన వేతనము లేకనే స్వీకరించు.

**frog,** ★ **(ఫ్రాగ్)** *n.* 1) a small tailless amphibious animal with smooth moist skin, webbed feet and long backlegs, కప్ప. 2) an object with spikes or preformation to support the stems of flowers when making a flower arrangement, పూల అమరికకు ఆధారవస్తువు.

**frolic,** **(ఫ్రోలిక్)** *n.* 1) play, sport, something lively and carefree, కేళి, క్రీడ, ఆట, లీల, ఉల్లాసము. –*a.* 2) merry, సరసమైన, వేడుకైన. –*vi.* 3) skip, play, to frisk about behave or play in a carefree uninhibited way, కుప్పిగంతులు వేయు,త్రుళ్ళు, ఆడు.

**frol'icsome,** **(ఫ్రోలిక్‌సమ్)** *a.* 1) skipping, గంతులు వేసెడు. 2) merry, త్రుళ్ళెడు. 3) playful, ఉల్లాసముగల. 4) frisky and full of fun and high spirits, పరిహాసము చేసెడు, పరిహాసమైన.

**frol'icsomeness,** **(ఫ్రోలిక్‌సమ్‌నెస్)** *n.* the nature or habit of frisking with full fun and high spirits, గంతులిడు లక్షణము.

**from,** ★★★ **(ఫ్రమ్)** *prep.* 1) a preposition used to indicate the source or beginning of something in terms of location, situation or time; నుంచి, నుండి, వద్ద నుంచి, 2) used to indicate a range either of time, amount or things, leaving *(pr. p.)* out of; వలన, 3) by reason of; చేత, 4) on account of; కారణము. 5) F. above = మీద నుండి. 6) F. top to toe = శిరస్సు నుండి బొటన వ్రేలి వరకు. 7) F. time immemorial = ప్రాచీన కాలము నుండియు. 8) F. hand to mouth = చేతి నుండి నోటికి (దూరము హెచ్చు గనుక చాలా దుస్థితియని అర్థము.) 9) F. a boy = బాలుడుగా నున్నప్పటి నుండి. 10) F. bad to worse = అంతకంతకు చెడిపోవుచుండెడు.

**front,** ★★★ **(ఫ్రంట్)** *n.* 1) the part of surface facing forward, ఎదుటి భాగము. 2) the foremost part; ఎదురు, ముందు. 3) the area, section or position just ahead of close to or at the forward part of something, presence; నొసలు, forehead, ముందు, సముఖము. 4) face, ముఖము. –*a.* 5) fore, foremost, ఎదుటి, ముందరి. 6) opposite, ఎదురుగానున్న. 7) the beginning or first pages of a book or magazine, పుస్తకంలోని మొదటి లేక ముందరి పేజీలు. 8) the facade of a building especially the one that faces the street or a part of it, భవనపు ముందరి భాగము.

**fron'tal,** **(ఫ్రంటల్)** *a.* 1) situated at or in the front of something, నొసటి సం., ఎదుటి. 2) showing or depicting the front of somebody or something especially the full view of a naked body, ఒక వస్తువు ముందరి భాగము చూచుట. 3) direct, forceful and intended to be overwhelming, సూటిఅయిన శక్తివంతమైన.

**frontier,** ★★ **(ఫ్రంటియర్)** *n.* 1) a border between two countries or the land immediately adjacent to this, ఎల్ల, పొలిమేర, సరిహద్దు. 2) the furthest limit of knowledge in a particular field, విజ్ఞానమునకు హద్దు.

**fron'tispiece,** **(ఫ్రాంటిస్‌పీస్)** *n.* 1) an illustration at the beginning of a book usually facing the title page, మొదటిభాగము, పుస్తకము యొక్క మొదటి పత్రమందుండు ప్రతిమ. 2) a pediment usually ornamental above a window or door, కిటికీ లేక ద్వారానికిపైన విల్లువలె వంపుగా కట్టిన నిర్మాణం.

**front'locks,** **(ఫ్రంట్‌లాక్స్)** *n.* forelocks, the curls that fall on the forehead, ముంగురులు.

**frost,** **(ఫ్రాస్ట్)** *n.* 1) crystals of frozen water deposited on a cold surface, frozen dew, గట్టిపడిన మంచు. 2) severe cold, అతి శీతలము. 3) the act or process of freezing, గడ్డకట్టుట. 4) a coldness of manner, వైఫల్యము.

**frost'y,** **(ఫ్రాస్టీ)** *a.* 1) attended with frost, మంచుగల. 2) very cold, freezing, enough for the formation of frost, అతి శీతలమైన. 3) covered in frost especially hoar frost, మంచుతో కప్పబడిన. 4) cold and unwelcoming in manner, ఉత్సాహములేని పద్ధతి. 5) looking like hoar frost especially in whiteness, మంచువలె తెల్లని.

**froth,** **(ఫ్రాత్)** *n.* 1) foam, a mass of bubbles in or on the surface of a liquid, నురుగు. *–vi.* నురుగుకట్టు. 2) a foamy mixture of saliva and air bubbles produced at the mouth in some deceases or by exhausting, నురుగుతో కలసిన ఉమ్మి.

**froth'y,** **(ఫ్రాతీ)** *a.* 1) foamy, characterised by, covered in or producing foam, నురుగు గల. 2) with no serious content or purpose, చాలా అల్పమైన.

**frou'zy,** **(ఫ్రౌజీ)** *a.* to make twist something, జడలవలెచేసిన.

**fro'ward,** **(ఫ్రోవర్డ్)** *a.* 1) perverse, చెప్పినట్టు వినని. 2) stubbornly, మూర్ఖ మైన. 3) disobedient, మొండి, పెడసరమైన.

**frown,** ★★ **(ఫ్రౌన్)** *vt.* 1) express displeasure by contracting the brow, కోపముఖము చూపు, కనుబొమ ముడి వేయు. *–n.* 2) a wrinkling of the brow or the face, కోపముఖము, కనుబొమముడి, భ్రుకుటి.

**frown'ingly,** **(ఫ్రౌనింగ్లీ)** *adv.* in an angry look contracting the eye brow, కోపముఖముతో.

**frow'y,** **(ఫ్రౌవీ)** *a.* unpleasant to be in because of mustiness staleness or a bad smell, కంపుకొట్టుచున్న.

**fro'zen,** ★ **(ఫ్రోజెన్)** *p.p.* of freeze. *–a.* 1) congealed, covered by or made into ice, చలిచేత పేరుకొనిన. 2) affected by ice, మంచుచేత ప్రభావితమైన. 3) preserved by freezing for eating at a later time, చలిచేత నిలువ చేసిన. 4) immobile or unable to move, చలించని.

**fruc'tiferous** **(ఫ్రక్‌టిఫరస్)** *adj* : bearing fruit, ఫలించునట్టి.

**fructifica'tion,** **(ఫ్రక్టిఫికేషన్)** *n.* 1) producing fruit, సఫలమగుట, ఫలించుట. 2) rendering productive of fruit, సఫలమగునట్లు చేయుట. 3) the fruit produced by a seed bearing plant, సఫలమగునట్లు చేయుట. 4) a seed bearing or spore bearing part of a plant, algae or fungus, పండులో విత్తనముండు భాగము.

**fruc'tify,** **(ఫ్రక్టిఫై)** *vt.* 1) to become or cause to become productive or fruitful, make fruitful, ఫలింపజేయు, సఫలమగునట్లు చేయు. *–vi.* 2) bear fruit, ఫలించు, పండు, సఫలమగు.

**'fructose** **(ఫ్రక్టోజ్)** *n* : a sugar present in many fruits and honey, పండ్లలోను, తేనెలోను ఉండే చక్కెర.

**fru'gal,** **(ఫ్రూగల్)** *a.* 1) characterised by thriftiness and avoidance of waste, మితవ్యయము చేసెడు. 2) involving very little expense, economical, thrifty, పొడిమిగల.

***synonyms :*** meagre, prudent, thrifty
***antonyms :*** plentiful, sumptuous, wasteful

**fru-gal'ity,** **(ఫ్రూగా'లిటీ)** *n.* 1) thriftiness, మితవ్యయము. 2) avoidance of wastage, పొడిమి. 3) economy, thrift, పొదుపు.

**fru'gally,** **(ఫ్రూగలీ)** *adv.* 1) making only a little spending, మితవ్యయముతో. 2) in a way of avoiding waste, economically, పొడిమిగా.

**fru-gif'erous,** **(ఫ్రూగీఫెరస్)** *a.* 1) fruit-bearing. Fru-giv'ourous, పండ్లు పండెడు. *a.* 2) feeding on fruit & c, ఫలాదులు తినెడు.

**fru'it,** ★★★ **(ఫ్రూట్)** *n.* (ripe) 1) an edible part of a plant usually fleshy and containing seeds, పండు, ఫలము. 2) the produce of any plant grown or harvested by humans, (unripe) కాయ, *(pl.)* పండ్లు, పంట, ఫలము, కాపు. 3) result, the product of consequence of something done, ప్రయోజనము, లాభము.



**fruit'ful,** ★ **(ఫ్రూట్‌ఫుల్)** *a.* 1) bearing much fruit especially in abundance, productive, fertile, ఫలవంతమైన, పండెడు. 2) producing many off-spring, సఫలమైన, చాలామంచి సంతానాన్ని ఉత్పత్తిచేయు. 3) highly productive or creative, successful or beneficial, సృజనాత్మకమైన.

**fruit'fulness,** **(ఫ్రూట్‌ఫుల్‌నెస్)** *n.* giving high yields or very good success in a work or achievement, ఫలవత్త్వము, అధికముగ ఫలించుట.

**fruition,** **(ఫ్రూయిషన్)** *n.* 1) the enjoyment of a desired outcome when it happens, సుఖానుభవము, భోగము. 2) a state or point in which something has come to maturity or has a desired out come, ఒక పని లేక వేరొకటి సఫలమై ఫలితమునిచ్చు దశ.

**fruit'less,** **(ఫ్రూట్‌లెస్)** *a.* 1) not bearing fruit or producing no fruit, barren, పండ్లులేని, కాయలుకాయని. 2) useless, ineffectual, unsuccessful producing nothing or nothing worth while, నిష్ఫలమైన, నిరర్థకమైన.

**fruit'lessly,** **(ఫ్రూట్‌లెస్లీ)** *adv.* uselessly, in a useless way, in an unsuccessful method, నిష్ఫలముగా, నిరర్థకముగా.

**fruit tree,** **(ఫ్రూట్‌ట్రీ)** *n.* a tree that produces edible fruit and is cultivated for that reason, ఫలవృక్షము.

**fru'mentry,** **(ఫ్రూమెంట్రీ)** *n.* an old fashioned pudding of wheet cooked to a porridge usually with milk added, ఒక విధమైన గోధుమ పాయసము.

**frump,** **(ఫ్రమ్ప్)** *n.* a woman who is considered not to be good looking or dressed well, గయ్యాళి.

**frus'trate,** ★ **(ఫ్రస్ట్రేట్)** *vt.* 1) to prevent, somebody or something from succeeding or something from coming to fruition, defeat, baffle, భంగముచేయు, విఫలము చేయు, చెఱచు. 2) to make somebody feel discouraged exasperated or weary, నిరుత్సాహపరచు. 3) thwarted or blocked, అడ్డగించు.
*synonyms :* baffle, check, thwart
*antonyms :* fulfil, promote

**frus'tra'tion,** ★**(ఫ్రస్ట్రేషన్)** *n.* 1) an act or instance of causing somebody or something to be dissatisfied or unfulfilled, భంగము, నిష్ఫలమైపోవుట. 2) something that blocks, thwarts and upsets somebody all at the same time, అడ్డగింపు.

**fry,** ★ **(ఫ్రై)** *vt.* 1) to cook something in fat over high heat, or be cooked in this way, వేగించు, వేపు.–*vi.* 2) to become extremely hot as a result of the surrounding environment or temperature, roast over fire or in boiling oil, వేగు. 3) to execute somebody or be executed in an electric chair, విద్యుత్‌కుర్చీలో ఉరితీయు, ఉరిపోసుకొను. –*n.* 4) the young of various fish, చిన్న చేపల గుంపు. 5) the young of various animals that breed or hatch in large numbers, చిన్న జంతువుల సమూహము. 6) small off springs of human parents, చిన్న పిల్లలు.

**fry'ing,** **(ఫ్రయింగ్)** *a.* something that is useful for frying, వేయించుట కుపయోగించునట్టి, వేగునట్టి.

**fry'ing-pan',** **(ఫ్రయింగ్‌పాన్)** *n.* 1) a shallow metal pan with a long hand used for frying food, బూరెలమూకుడు, మంగలము. 2) Out of f. into the fire = from one difficult or dangerous situation to an even worse one, పెనము నుండి నిప్పులోనికి, అనగా ఒక అపాయము నుండి అంత కన్నా గొప్ప అపాయములోనికి.

**fu'el,** ★★★ **(ఫ్యూయల్)** *n.* 1) firewood, combustible matter to feed fire, something burned to provide power or heat, వంటచెఱకు, కట్టెలు, పిడకలు, బొగ్గులు మొ.వి, 2) the fissionable material used to create power in a nuclear generator, అణుశక్తికి మూలము. 3) something that stimulates or maintains something else especially an emotion, ప్రేరకశక్తి.

**fu'gitive,** **(ఫ్యుటిజివ్)** *a.* 1) fleeing from pursuit, పాఱిపోయెడు. 2) moving about from place to place, నిలవని, అస్థిరమైన. 3) fleeting, transitory, పట్టునకు దొరకని. 4) lasting only briefly, కొద్ది క్షణాలుగా మాత్రం ఉండే. 5) written or composed for a particular occasion or on a subject of only passing interest, ఒక ప్రత్యేక సందర్భమును పురస్కరించుకొని వ్రాసిన. –*n.* 6) one who flees, పాఱిపోయినవాడు, పలాయితుడు.

**fu'gleman,** **(ఫ్యూగ్లిమన్)** *n.* 1) somebody acting as a file-leader or example to others, మార్గదర్శకముగ పటాలమునకు దారి చూపెడు సిపాయి. 2) a soldier formerly used to teach drill movements by performing them in front of trainees, ఇతరులకు శిక్షణ ఇచ్చెడి సైనికుడు.

**ful'fil',** ★★ **(ఫుల్‌ఫిల్)** *vt.* 1) to do what is necessary to bring about or achieve something expected, derived or promised, నెరవేర్చు, ఈడేర్చు. 2) to do what is necessary to carry out a request or command, నిర్వహించు. 3) to do what is necessary to complete or bring something to an end, పూర్తిచేయు. 4) accomplish, perform, సఫలము చేయు.

**ful-fil'ment,** **(ఫుల్‌ఫిల్‌మెంట్)** *n.* 1) accomplishment, నెఱవేర్చుట, నెఱవేర్పు. 2) performance, సిద్ధి నిర్వాహము.

**ful-fill,** **(ఫుల్‌ఫిల్)** = fulfil; 1) to do what is necessary to achieve something, నెరవేర్చు. 2) to feel satisfied with what somebody is doing or realize expectations or ambitions, కోరికలను సఫలము చేసికొనుటచే తృప్తిపడు.

**ful-filment,** **(ఫుల్‌ఫిల్‌మెంట్)** = fulfilment, completion of something; నెరవేర్చుట, సిద్ధింపజేయుట, getting satisfaction to somebody as an activity or goal in life.

**ful'gency,** **(ఫుల్‌జెన్సీ)** *n.* 1) shining, తేజస్సు. 2) brilliant; gleam, effulgence, కాంతి.

**ful'gent,** **(ఫుల్‌జెన్ట్)** *a.* effulgent, shining or gleaming brilliantly, ప్రకాశమానమైన.

**full,** ★★★ **(ఫుల్)** *a.* 1) holding as much or as many as is possible, నిండు, సంపూర్ణమైన, నిండిన. 2) with much or many, filled up; ఖాళీగాలేని, not empty or vacant, పూర్తిగానున్న. 3) complete, entire, లోపములేని. 4) abundant, ample, యథేష్టమైన, కావలసినంత. 5) F. stop = పూర్ణమైన, నిలుపు లేక విశ్రామము 6) At the f. = హెచ్చు. –*n.* 7) utmost, extent, సంపూర్తిగా చేరుట, పూర్ణత. -*adv.* 8) the greatest extent or highest degree, సంపూర్ణముగా, నిండుగ. 9) quite, completely. *vt.* (బట్ట) శుభ్రముచేయు. లేక చలువ చేయు, అంతయు.

***synonyms :*** ample, maximum, plentiful
***antonyms :*** empty, incomplete, minimum

**full'blown',** **(ఫుల్‌బ్లౌన్)** *a.* 1) blooming and fully open, పూర్తిగా వికసించిన. 2) in its most complete, extreme strongest or developed form, సంపూర్తిగా ఉన్న. 3) fully expanded, పూర్తిగా వ్యాపించిన.

**full'-dressed,** **(ఫుల్‌డ్రెస్‌ట్)** *a.* having dressed in clothes, suitable or prescribed for a ceremony or formal occasion, పూర్తిగా ఉడుపు వేసికొనిన.

**full'er,** **(ఫులర్)** *n.* somebody who makes cloths bulkier by dampening and beating it, చాకలివాడు.

**fuller's-earth,** **(ఫులర్స్ అర్త్)** *n.* an absorbent clay used in fulling cloth and in filtering liquids, చాకలిచవుడు, చవుటిమన్ను.

**full'ery,** **(ఫులరీ)** *n.* a place where somebody fulls clothes, చాకిరేవు.

**full'fed,** **(ఫుల్‌ఫెడ్)** *a.* having eaten bellyful and satisfied, కడుపునిండిన.

**full-formed,** **(ఫుల్‌ఫామ్డ్)** *a.* having developed fully and possessing complete formation, సంపూర్ణాకారముగల.

**full'-grown',** **(ఫుల్‌గ్రోన్)** *a.* matured, సంపూర్ణముగ వృద్ధికి వచ్చిన, పూర్తిగా ఎదిగిన లేక పెరిగిన.

**full'-heart'ed,** **(ఫుల్ హార్టెడ్)** *a.* సంపూర్ణ ధైర్యముగల.

**full'ness,** **(ఫుల్‌నెస్)** *n.* 1) the quality or condition of being full or complete, పూర్ణత, పూర్తి. 2) completeness, నిండు. 3) ripeness, పరిపక్వత, పరిపాకము.

**ful'ly,** ★★★ **(ఫులీ)** *adv.* 1) completely, entirely, amply, పూర్ణముగా, నిండుగా. 2) to the full extent of the time, quantity of the time, quantity of number specified, నిర్ణయించబడినంతగా. 3) F. and completely = పూర్ణముగాను, సంపూర్ణముగాను.

**ful'minate,** **(ఫుల్‌మినేట్)** *vt. & vi.* 1) to express forcible criticism, గర్జించిచెప్పు. 2) thunder forth menaces or censures, గద్దించిచెప్పు. 3) to detonate or explode violently or cause something to detonate or explode violently, ప్రేలు, తీవ్రముగాప్రేలునట్లు చేయు. *n.* 4) any explosive salt or ester of fulminic acid especially fulminate of mercury, ఏదైనా ఫర్మిని కామ్లము యొక్క లవణము.

**ful'mi-na'tion,** **(ఫుల్‌మినేషన్)** *n.* 1) strongly reprimanding somebody, గర్జించి చెప్పుట, గద్దింపు. 2) exploding or making something explode violently, ప్రేలుట.

**ful'ness,** **(ఫుల్‌నెస్)** = Full'ness; 1) the quality or condition of being complete, సంపూర్తి. 2) In the f. of time = కాలపరిపక్వమైనపుడు.

**fulsome,** **(ఫుల్‌సమ్)** *a.* excessive, gross, అసహ్యమైన, చీదరైన.

**fum'ble,** **(ఫంబుల్)** *vi.* 1) to grope clumsily in searching for something, తడమాడు, తడబడు. 2) to act clumsily hesitantly or unsuccessfully, తటపటాయించు, వెనుక ముందులాడు. 3) to do something clumsily or inefficiently, కలగాపులగం చేయు.

**fum'bler,** **(ఫంబ్ల(ర్))** *n.* somebody who gropes clumsily and bungles things, తడవులాడువాడు.

**fum'bling,** **(ఫంబ్లింగ్)** *n.* the act of groping clumsily and bunging, తడబాటు.

**fume,** ★ **(ఫ్యూమ్)** *n.* 1) smoke, vapour or gas especially when unpleasant, పొగ, ఆవిరి. 2) an acrid or nauseating smell, భరించలేని ఘాటు వాసన. 3) a state of great anger, తీవ్రమైన కోపము.–*vi.* 4) smoke to exit gas, smoke or vapour or be emitted in this form, పొగ

ఎగయు. 5) to feel great anger, especially anger that is not fully expressed, కోపము పొందు. 6) to treat something with a gas, smoke or other fumigant, పొగబెట్టు. 7) F. chamber = ధూమకోష్ఠము. 8) F.–ming cupboard = ధూమకోష్ఠము. 9) In a f. = మిక్కుటమగు క్రోధము కలిగిన సమయములో, 10) To f. away = పొగయగు, క్రోధావేశమగు.

**fu'migate,** **(ఫ్యూమిగేట్)** *vt.* apply smoke to, to treat something with fumes especially to disinfect it or to kill pests, పొగబారించు, ధూపము వేయు.

**fu'mi-ga'tion,** **(ఫ్యూమిగేషన్)** *n.* the process of treating something with fumes in order to disinfect or darken wood, ధూపము వేయుట, పొగ బారించుట.

**fum'ous, Fumy,** **(ఫ్యూమస్, ఫ్యూమి)** *a.* having full of fumes or evolving fumes or vapours, పొగగల, ఆవిరిగల.

**fun,** ★★ **(ఫన్)** *n.* 1) a time of feeling enjoyment or amusement, పరిహాసము, ఎగతాళి, ఆవిరిగల. 2) joke, jest, హాస్యప్రసంగము చేయు. 3) To be of great f. = చాల హాస్యకరముగ నుండుట. 4) In f. = పరిహాసము కొఱకు. 5) To make f. of = to make somebody or something appear ridiculous, పరిహాసము చేయు.

**fu'nam'bulist,** **(ఫనంబులిస్ట్)** *n.* an acrobat who walks while balancing on a suspended rope, త్రాటిమీద నడచు విద్య నేర్చినవాడు.

**funambulism,** **(ఫనంబులిజ్మ్)** *n.* the art of walking on a suspended rope while balancing, త్రాటిమీద నడచు విద్య.

**function,** ★ **(ఫన్క్షన్)** *n.* 1) an action or use for which something is suited or designed, పని. 2) an activity or role assigned to somebody or something, పాత్ర, చర్య. 3) a social gathering or ceremony especially a formal or official occasion, సంఘటన. 4) variable quantity determined by others, values, ప్రమేయము (గణిత సం). 5) duty, కార్యము,వృత్తి. 6) business, వ్యాపారము. 7) office, అధికారము.

**func'tionary,** **(ఫన్క్షనరీ)** *n.* one charged with a function or office for performing official duties especially somebody whose duties are regarded as trivial, అధికారి, నియోగింపబడినవాడు.

**fund,** ★★★ **(ఫండ్)** *n.* 1) a stores of stock or capital of money, మూలధనము, భండారము. 2) store, సముదాయము, సంచయము. 3) Consolidated f. = సంచితమైన మూలధనము. 4) Sinking f. = ఆదాయముగా దాచిన ధనము. 5) Trust f. = నమ్మకము మీద దాచిన ధనము.–*vt.* 6) provide with a fund, మూలధనమేర్పఱచు.

**fun'dament,** **(ఫండమెంట్)** *n.* 1) the buttocks or the anus, గుదము. 2) an underlying principle or theory on which something is founded, ఆధారసూత్రము.

**fun'da-men'tal,** ★★★ **(ఫండమెంటల్)** *a.* 1) basic, relating to or affecting the underlying principles or structure of something, మూలాధారమైన. 2) essential, primary, ప్రధానమైన. 3) serving as an essential part of something, కేంద్రమైన. *n.* 4) a basic and necessary component of something especially an underlying rule or principle, మూల సూత్రము.

**fun'da-men'tally,** ★ **(ఫండమెంటలి)** *adv.* essentially, in a way that relates to or affects something at its most basic level, ముఖ్యముగా, మూలాధారముగా.

**fu'neral,** ★★ **(ఫ్యూనరల్)** *n.* పీనుగును పూడ్చు లేక దహనము చేయు క్రియ, ఉత్తరక్రియ, అంత్యకర్మము, శ్రాద్ధాదికర్మము, పాతిపెట్టుట (burial), దహనము,(cremation), a rite held to mark the burial or cremation of a corpse especially a ceremony held immediately before burrial or cremation; అంత్యదశ, an end to something's existence. –*a.* ఉత్తరక్రియ సం., శ్రాద్ధాదికర్మ సం. F. fire = చితాగ్ని, F. procession = మరణోత్సవము, శవము యొక్క ఊరేగింపు, a procession of mourners following a body to its place of burial or cremation. F. pyre = చితి. F. ground = శ్మశానభూమి.

**fun'gus,** **(ఫంగస్)** *n.* (*pl.* fungi) a single celled multicellular organism without chlorophyll, fungi includes mildews moulds, mushrooms, rusts, smuts and yeasts, కుక్కగొడుగు, పుట్టగొడుగు, పుట్టకొక్కు, బూజు.

**funk** **(ఫంక్)** •*n* : 1) fear, panic, భయము. 2) a coward, పిరికివాడు.
•*vi* : 1) shrink from, వెనుదీయు. 2) evade, . బాధ్యతను తప్పించుకొను.

**fun'nel,** **(ఫనెల్)** *n.* 1) a cone shaped utensil with a large opening at the top and a small opening tube at the bottom used to guide liquids and other substances into containers, గరాటు, గళ్ళా, గొట్టము, గరగ, బుడ్లు మొ. వానిలో ద్రవ పదార్థములు పోయుట కుపయోగించు సాధనము. 2) a vertical pipe from which smoke and exhaust gases escape, పొగ గొట్టము.

**funnily,** (ఫనిలీ) *adv.* 1) jocularly, ironically, used to introduce a comment on something considered strange or odd, నవ్వించునట్లు, హాస్యకరముగా. 2) in a way that seems strange or odd, వింతగా. 3) in an amusing or humorous way, హాస్య యుత ముగా.

**fun'ny,** ★★★ (ఫనీ) *a.* 1) out of the ordinary in a quaint or comical way, నవ్వించెదు, ఎగతాళియైన. 2) causing amusement especially enough to provoke laughter, jocular, laughable, ironical, హాస్యకరమైన, నవ్వును పుట్టించెదు. *n.* 3) in an amusing remark or joke, హాస్యపుమాట.

**fur,** ★ (ఫర్) *n.* 1) short soft dense coat of hair, on a hairy mammal, కొన్ని జంతువుల బొచ్చు, రోమము. 2) the skin of a beast with hair, బొచ్చుగల చర్మము. 3) the coat of morbid matter on the tongue, నాలుకపై పాచి. –*a.* 4) made of fur, బొచ్చుతో చేసిన.

**fur'bish,** (ఫర్‌బిష్) *vt.* 1) to brighten something by polishing to refurbish something, తోము. 2) rub, scour, మెఱుగుపెట్టు.

**fur'fur,** (ఫర్‌ఫర్) *n.* 1) scurf, dandruff. Furfura'ceous, చుండ్రు. *a.* 2) made of bran, scurfy. Fur'furan, పొట్టు, తవుడు మొ. వానితో సం., తవుడుతో చేసిన, చుండ్రుగల. *n.* 3) a colourless oily substance. Furfura'tion, రంగులేని ఒక విధమైన చమురు, తైలము. *n.* 4) falling of scurf from the head. Fur'turous, తలనుండి చుండ్రు రాలిపోవుట, పొట్టుపడిపోవుట. *a.* 5) made of bran, పొట్టుతోచేసిన.

**fur'furol,** (ఫర్‌ఫురల్) *n.* 1) a colourless oily liquid of a pleasant odour obtained by the distillation of bran, sugar etc. Fur'furine, *n.* furfurol, పొట్టు, చక్కెర మొ. వాని నుండి వచ్చిన చమురు, తైలము, రంగులేనిది, కమ్మనివాసన గలది. 2) a white crystalline base obtained indirectly from furfural, నుండి ఏర్పడిన పదార్థము (తెల్లగా స్ఫటికమువలె నుండును).

**fu'rious,** ★★ (ఫ్యూరియస్) *a.* 1) angry, raging, violent, కోపము వచ్చిన, ఆగ్రహముగల, రేగిన, ఉగ్రమైన. 2) extremely or violently involving a great deal of energy, violence or speed, చాల శక్తివంతమైన.

***synonyms :*** enraged, incensed, stormy
***antonyms :*** calm, pleased

**fu'riously,** (ఫ్యూరియస్‌లీ) *adv.* in an extremely violent and energetic way, ఉగ్రముగా, కోపముగా.

**fu'riousness,** (ఫ్యూరియస్‌నెస్) *n.* extreme anger and rage, కోపము, ఉగ్రము.

**furl,** (ఫర్ల్) *vt.* to roll up and secure something made of fabric. e.g. an umbrella, a flag or a sail or be rolled up and secured, చుట్టికట్టు, ఎత్తికట్టు.

**fur'long,** (ఫర్లాంగ్) *n.* 1) one-eighth of a mile, ఒక మైలులో ఎనిమిదవ భాగము. 2) a measure of distance equal to 220 yards, 220 గజముల దూరము.

**furl'ough,** (ఫర్‌లా) *n.* leave of absence from duty, especially military duty, or an official paper authorising leave, ఒక ఉద్యోగి పుచ్చుకొను సెలవు.

**fur'nace,** (ఫర్నేస్) *n.* 1) an enclosure in which heat is produced by burning fuel to smelt metal etc, కొలిమి, అగ్నికుండము, లోహములను కరగించెదు బట్టీ. 2) an intensely hot place, చాలా ఎక్కువ వేడి ఉండు ప్రదేశము. 3) a testing or demanding experience, భయంకరమైన అనుభవము. 4) F. combustion = దహనమొనర్చు అగ్నికుండము. 5) F. muffle = సంవర్తక అగ్నికుండము. 6) F. reverberatory = పరావర్తక అగ్నికుండము. 7) F.tube = అగ్నికుండ నాళము.

**furnish,** ★ (ఫర్నిష్) *vt.* 1) to provide and instal furniture and other fittings, అమర్చు, ఉపకరణములతో నింపు. 2) to supply something or to provide somebody with something, fit up; ఇచ్చు, give, provide, సిద్ధపఱచు.

**fur'nisher,** (ఫర్నిషర్) *n.* somebody who supplies and installs furniture, ఉపకరణములతో అమర్చువాడు, ఇచ్చువాడు, అమర్చువాడు.

**fur'niture,** ★★★ (ఫర్నిచర్) *n.* 1) the equipment or accessories used for an activity, సామాను, ఉపకరణములు. 2) articles used in a house for convenience or decoration, గృహోపకరణములు.

**Note :** The word FURNITURE is used only in singular but with a plural meaning eg : *furniture* is available in the shop. When a plural is to be used, we should not say furnitures but say 'articles of furniture' (eg : *All the articles of furniture are available*)

**fur'rier,** (ఫరీ(ర్)) *n.* 1) a dealer in furs, బొచ్చుగల నాణ్యమైన తోళ్ళు అమ్మువాడు. 2) a person or establishment that makes or sells clothes and accessories of animal fur, బొచ్చుతో తయారుచేసిన ఉడుపులు అమ్మువాడు.

**fur'row,** **(ఫరో)** *n.* 1) a narrow trench in soil made by a plough, నాగటిచాలు. 2) a wrinkle on the forehead, వృద్ధాప్యమువలన గాని, బలహీనుడగుట వలన గాని ముఖమున నేర్పడు గీత లేక మడత. 3) a rut or groove in a surface to make furrows in something such as land or the forehand or become marked with furrows, చార, గాడి. –*vt.* 4) plough, దున్ను.



furrow

**fur'ry,** ★**(ఫరి)** *a.* 1) covered in or with a coat that is covered in fur, బొచ్చుగల. 2) resembling fur in texture or appearance, బొచ్చువలె కనిపించుచున్న, అనిపించుచున్న.

**fur'ther,** ★★★ **(ఫర్దర్)** *a. compar.* 1) more remote, to or at a point that is more distant in place or time, దూరతరమైన, చాలా దూరమందున్న. 2) to a greater degree or extent, అధికమైన. 3) additional, మరియొక. 4) next, ఆవతలి, ఆవలి. 5) following, పిమ్మట. –*adv.* 6) more over, మఱియును, పైగా, ఇంకను. 7) to a greater distance. –*vt,* హెచ్చు దూరమునకు. 8) promote, advance, help, సహాయముచేయు, ప్రోత్సాహముచేయు.

**fur'therance,** **(ఫర్దరెన్స్)** *n.* the aiding or advancement of the progress of something, సహాయము, ప్రోత్సాహము.

**fur'ther-more,** ★★ **(ఫర్‌దర్‌మోర్)** *adv. & conj.* (used to introduce an additional statement or point) moreover, besides, ఇంతే కాకుండ. 2) more distant or remote, ఇంకా ఎక్కువ దూరంగా.

**fur-thest,** ★ **(ఫర్దెస్ట్)** *a. superl.* 1) more in place or time than anything else, distant and to greatest distance in space or time, కడపటి, దూరతమమైన. 2) to a greater degree or extent than anything else, చాలా ఎక్కువగా. – *adv.* 3) most remotely, మిక్కిలి దూరముగా.

**furtive,** **(ఫర్టివ్)** *a* 1) done in a way that is intended to escape notice, రహస్యమైన. 2) with the appearance or giving the impression of somebody who has something to hide, stealthy, దొంగతనముగానైన.

**fur'tively,** **(ఫర్టివ్‌లీ)** *adv.* in a concealing and hiding manner, దొంగతనముగా, రహస్యముగా.

**fury,** ★ **(ఫ్యూయరి)** *n.* 1) rage, violent anger, అతికోపము, ఉగ్రము. 2) burst of anger, wrath, కోపావేశము. 3) violence, తీవ్రత. 4) a state of excited or frenetic activity, అతికోపంతో పట్టరాకపోవుట.

**fuse,** ★ **(ఫ్యూజ్)** *vt.* melt, to liquify or to melt something such as metal or plastic or become melted at a very high temperature. –*n.* (Also fuze) కరగించు, కరుగు. –*vi.* కరగు. 2) explosive lead, a cord or a trial of a combustible substance that is ignited at one end to carry a flame to an explosive device further away, తుపాకిముందునకు నిప్పు అంటించు వత్తి, ఫిరంగులు కాల్చెడు వత్తి, జానకి త్రాడు. 3) an electrical safety device containing a piece of metal that melts if the current running through it exceeds a certain level, thereby breaking the circuit, విద్యుత్ వలయ విధ్వంసిని. 4) to stop functioning or to cause an electrical circuit or appliance because of a damaged electrical fuse, ఫ్యూజు (వలయ విధ్వంసిని) దెబ్బతినినందున పనిచేయకపోవు.

**fu-sible,** **(ఫ్యూసిబుల్)** *a.* 1) easily melted or liquified, కరగెడు. 2) capable of being melted, కరగింపదగిన.

**fusil,** **(ఫ్యూసిల్)** *n.* a light weight musket with a flint look firing machine, చిన్న తుపాకి.

**fu'sil-eer, fu'sil-ier,** **(ఫ్యూసిలీ(ర్))** *n.* 1) a soldier armed with a fusil, చిన్నతుపాకి పట్టెడు సిపాయి. 2) a soldier armed with a light weight musket (fusil), చిన్న తేలికపాటి తుపాకి ధరించి ఉండు సిపాయి.

**fu'sil'-lade,** **(ఫ్యూజిలెయిడ్)** *n.* simultaneous discharge of fire-arms, తుపాకులు ఒక్కొక్కటిగా ప్రేలించుట.

**fu'sion,** ★**(ఫ్యూజన్)** *n.* 1) melting, కరగించుట *(t)*, కరగుట, *(i)*. 2) union, ఒకటియైపోవుట. 3) a sustained burst of of gun fire, క్రమానుగత దాడి.

**fuss,** ★**(ఫస్)** *n.* 1) needlessly or excessively busy or excited activity, bustle, అనావశ్యకమైన సద్దు, రచ్చ, గడబిడ. –*a.* 2) bustling, making needles and excessive activity, అనావశ్యకముగా సద్దు చేసెడు.

**fusty** **(ఫస్టీ)** *adj* : 1) stale smelling, కుళ్ళిపోయిన వాసన కలిగిన, 2) antiquated, old fashioned, కాలంచెల్లిన, పూర్వ పద్ధతిలో ఉన్న.

**fu'tile, (ఫ్యూటైల్)** *a.* 1) with no practical effect or useful result, నిష్ఫలమైన. 2) useless, vain, lacking serious value, substance or a sense of responsibility, పనికిమాలిన.

**✦ ఆశించిన ఫలితాన్ని కలిగించలేదనే అర్థాన్నిచ్చే పదాలు :**

*1. futile* : having no purpose because there is no chance of success, అవగాహన లేకపోవడం వల్లగాని, తెలివితక్కువ తనం వల్ల గాని విజయం లభించే అవకాశం లేదనే భావంలో ఈ పదాన్ని వాడతారు.

*2. fruitless* : producing no useful results, కష్టపడినప్పటికీ ఫలితం దక్కలేదనే భావంలో ఈ పదాన్ని ఉపయోగిస్తారు.

*3. vain* : that does not produce the result you want, నిష్ఫలమైన అని అర్థం.

**fu'til'ity, (ఫ్యూటిలిటీ)** *n.* 1) lack of usefulness or effectiveness, వ్యర్థత. 2) uselessness, నిరర్థకత్వము. 3) an action that has no use, purpose or effect, నిరర్థక చర్య.

**fu'ture, ★★★★ (ఫ్యూచర్)** *a.* 1) time that is to come hereafter, రాబోయెడు. -*n.* 2) what is to happen hereafter, భవిష్యత్కాలము, time to come; భవిష్యత్తు, జరుగబోవునది. 3) Ftense = భవిష్యత్కాలము.

**fu-tu'rity, (ఫ్యూచరిటి)** *n.* 1) an event that is going to happen or has not happened yet, భవిష్యత్కాలము. 2) time to come, రాబోవు కాలము. 3) future state, the future as a concept or state, భవిష్యత్తు, రాబోవుగతి.

**fuzz, (ఫజ్)** *n.* a mass of short fine hairs or fibres, సన్నని దారపు పోగులు లేక వెంట్రుకల సమూహము.

**fuzz, (ఫజ్)** *vt.* 1) to become covered or cover something with fuzz, దారపు పోగులు, వెంట్రుకలతో కప్పబడు, పొగగా లేచిపోవు, దుమ్ముగా ఎగసిపోవు. 2) to make something blur or become blurred e.g. an image or explanation, అస్పష్టపరచు.

**fuzz'ball', (ఫజ్‌బాల్)** *n.* a kind of mushrum, ఒక విధమైన కుక్కగొడుగు.

**fy, (ఫై)** *interj.* word used to express rebuke or hatred, ఛీ!

**G**.(జి) *n* : 1) seventh letter of English alphabet in higher case; ఆంగ్ల అక్షరమాలలో పెద్ద అక్షరమాలలో ఏడవ అక్షరం. 2) a symbol of the seventh in a series, (eg : *the row 'G' in a theatre)*
[G in cursive writing]

**gab,** **(గా'బ్)** *n.* 1) the mouth, నోరు. 2) talking at length about trivial matters, వ్యర్థపు మాటలు. 3) light conversation about nothing in particular, అల్ప విషయాలను గురించి అసందర్భంగా మాట్లాడుట.

**gab-ar-dine,** **(గా'బర్డీన్)** *n.* 1) the smooth hard wearing cotton, wool or synthetic fabric woven with a pattern of parallel diagonal ridges, ఒక విధమైన వస్త్రం. 2) gabardine garments, గాబర్డిన్‌తో కట్టబడిన ఉడుపులు.

**gab-ber,** **(గా'బర్)** *n.* babbler, a person who talks much about nothing in particular, వదరుబోతు.

**gab-ble,** **(గా'బల్)** *vi.* 1) prattle, వదరు. 2) to speak or say something rapidly and incoherently, ప్రేలు. 3) to make high throaty sounds that geese and some other birds make, బాతులు శబ్దం చేసినట్లు అస్పష్టంగా మాట్లాడు. *–n.* 4) meaningless talk, పిచ్చికూతలు, వెఱ్ఱిమాటలు. 5) rapid incoherent talking, అస్పష్టమైన అసందర్భమాటలు. 6) the high throaty sound that geese and some other birds make, బాతుల వలె శబ్దం చేయు.

**gab-bler,** **(గా'బ్లర్)** *n.* 1) prattler, somebody who makes rapid incoherent talking, వదరుబోతు.

**ga'bion,** **(గా'బియన్)** *n.* a wicker work basket filled with rocks and earth, used as a temporary fortification, కోటగోడలలో పెట్టే మట్టి తట్ట.

**gable,** **(గేబల్)** *n.* 1) peak of buildings side wall, కురుమాడు. 2) the vertical triangular portion of the end of a building, ఇంటి పార్శ్వమందు కోణంగా నుండు శిఖరం లేక కప్పు. 3) a triangular structure. eg. a canopy over a door or window added to a building for decoration, త్రిభుజాకారంలో, భవనమునకు చేయు అలంకార నిర్మాణం.

**gaby,** **(గా'బి)** *n.* simpleton, అవివేకి.

**gad,** **(గా'డ్)** *n.* 1) spike, ఆణి. 2) nail, చీల. 3) a thorn, ముల్లు. 4) goad, ములుకోల. *–vi.* 5) rove idly, to go around having fun in a carefree and aimless manner, ద్రిమ్మరిగ, సరదాగా లక్ష్యం లేకుండా, తిరుగు. *n.* 6) carefree or aimless wandering, ఏమీ పనిలేకుండా, సరదాగా తిరుగు. 7) a heavy steel or iron wedge with a pointer or chisel shaped edge used in mining, గనుల త్రవ్వకంలో వాడే పెద్ద పనిముట్టు. 8) a sharp pointed tool used to drive cattle, ముల్లుగర్ర.

**gad'fly,** **(గా'డ్ఫ్లై)** *n.* 1) a fly that irritates livestock by biting them and sucking their blood, జోరీగ. 2) somebody who persistently irritates or torments another person, ఊరక బాధించే వ్యక్తి, చెవిలో జోరీగ.

**gaff,** **(గా'ఫ్)** *n.* 1) a pole attached at the back of a mast and used to support the upper end of a gaff, ఓడ యొక్క మూడవ స్తంభంలో తెరచాప కట్టుటకై యుండు పైకఱ్ఱ. 2) a pole with a large hook on the end that is used to hold and land a large fish, ఒక విధమైన పెద్ద చేపలను పట్టు గాలం.

**gaf'fer,** **(గా'ఫర్)** *n.* 1) an old fellow, man of advanced years, తాత, ముసలయ్య. 2) somebody's husband, భర్త. 3) the boss, owner or supervisor of a work place, పై అధికారి. 4) the chief eletrician incharge of lighting on a film or television set (The foreman of a squad or workmen), సినిమా సెట్లపై ముఖ్య ఎలక్ట్రీషియన్.

**gaffle,** **(గా'ఫిల్)** *n.* a metal spur that is fixed to the leg of a fighting cock, కోడి కాలికి కట్టెడు కత్తివంటి ఆయుధం.

**gag,** **(గా'గ్)** *vt.* to choke to keep something such as a cloth that is forcibly put into somebody's mouth to prevent the person from speaking or crying out, a restraint on free speech, నోటిలో ఏమైనను కుక్కి మాటలాడ నియ్యకుండజేయు, వాకట్టు, నోటికట్టు.

**gage,** **(గేజ్)** *n.* 1) gauge, కొలత 2) measure, పరిమాణం. 3) to pledge, something that is given or left as security until a debt is paid or an obligation is fulfilled, తాకట్టు. *–vt.* 4) measure, కొలుచు. 5) pledge to offer something that is kept as security against a debt or other obligation, తాకట్టుపెట్టు. 6) to offer something as a stake in a bet, పందెం కాయు.

**gag'gle,** **(గా'గుల్)** *vi.* cackle, to make high throaty sounds that geese and some other birds make, బాతువలె అరచు.

**gai'ety,** **(గెయిటీ)** *n.* 1) mirth, ఉల్లాసం. 2) merriment, సంతోషం, కులాసా. 3) a light hearted, a lively feeling or way of behaving, కులాసా. 4) the showiness or bright colourful appearance of something such as clothing in a happy, cheerful or carefree manner, విలాసంగా, ఆడంబరంగా కనిపించుట.

**gaily, (గెయిలీ)** *adv.* 1) merrily, ఉల్లాసంగా, సంతోషంగా. 2) showily, సొగసుగా. 3) showing a lack of concern or awareness, ఏమీ పట్టనట్లుగా ప్రవర్తించటం. 4) brightly or colourfully, విలాసంగా, ఆడంబరంగా ఉన్న.

**gain, ★★★ (గెయిన్)** *n.* 1) an advantage or improvement that has been earned or acquired through effort. profit, ఆదాయం, లాభం. 2) benefit, ఫలం, ప్రయోజనం. 3) financial profit or personal advantage, ఆర్థిక ప్రయోజనం. –*vt.* 4) get, acquire, సంపాదించు. 5) obtain, గెలుచు, జయించు. 6) be successful in, చేరు, ప్రవేశించు. 7) reach, లాభమును పొందు. –*vi.* 8) have profit, అభివృద్ధియగు, పెరుగు, హెచ్చు. 9) progress, జయంపొందు. G. ground = స్వపక్షమునకు మరల్చు. G. over to one's side = స్వపక్షమునకు మరల్చు. G. a battle = యుద్ధమును జయించు. G. the day = జయం పొందు. G. upon one's steps = వెంటబడి కలిసికొను.

***synonyms :*** acquire, achieve, secure, get
***antonyms :*** lose, forget, trouble

**gain'er, (గెయినర్)** *n.* 1) one who is profited, లాభమును పొందినవాడు. 2) winner, గెలిచినవాడు. 3) a dive in which the diver jumps forwards, does a back somersault in the air and enters the water, నీటిలో ఈదుటకు ముందు చేయు ఒక ప్రత్యేక విన్యాసం.

**gain'ful, (గెయిన్‌ఫుల్)** *a.* profitable, bringing profit or advantage, లాభకరమైన, ఆదాయంగల.

**gain'less, (గెయిన్‌లెస్)** *a.* unprofitable, bringing no profit or useless, లాభంలేని, నిరర్థకమైన.

**gain'say, (గెయిన్‌సే)** *vt.* to deny the truth of something or of what somebody says, కాదను. 2) to say that something is false, deny, అబద్ధమని వాదించు.

**gair'ish, (గెయిరిష్)** *a.* showy and pompous, ఆడంబరమైన.

**gait, (గెయిట్)** *n.* 1) manner of walking, running or moving along on foot, నడక, నడచు రీతి. 2) any one of the four paces of a horse namely, walk, trot, cantor and gallop, గుఱ్ఱం యొక్క నడకలోని ఒక ప్రత్యేక విధానం.

**gai'ter, (గెయిటర్)** *n.* a covering of cloth for the leg from the ankle to the knee. This is used by climbers, walkers or skiers in modern times, మోకాలి క్రింద నుండి మడమ వరకు కాలికి చుట్టూ ఉండే తొడుగు.

**ga'la, (గాల)** *n.* festivity-special festive occasion that typically includes food and entertainment, పెద్దవిందు, పండుగ.

**ga'la-day, (గాలడే)** *a.* a day of festivity, పండుగ దినం, ఉత్సవ దినం.

**galangal, (గలాంగల్)** *n.* *(galangal-)* ఒక మందు దినుసు.

**gal'axy, ★ (గ్యాలక్సీ)** *n.* the Milky Way, a group of millions of stars and their planets, gas and dust that extends over many thou sands of light years and forms a unit within the universe, నక్షత్రవీధి.


galaxy

**gal'ban, gal'banum, (గాల్బన్, గాల్బనమ్)** *ns.* a yellowish to green or brown aromatic bitter gum, resin derived from several related Asian plants and used in incense or medicinally as a counter irritant, సాంబ్రాణి వంటి ఒక దినుసుబంక.

**gale, (గేల్)** *n.* 1) a violent wind, పెనుగాలి. 2) an extremely strong wind that measures 8 or 9 on the Beaufort scale having a speed of 63km and 87 km. per hour, వడిగాలి. 3) a light breeze, అసందర్భపు మాటలు.

**galimat'ias, (గలిమటైస్)** *n.* a prattle, అసందర్భపు మాటలు.

**gal'ion, (గలియన్)** *n.* 1) a light fast ship propelled by sails and oars, చిన్న ఓడ. 2) a light shallow single masted Dutch merchant ship used in the past, ఒకే తెరచాపగల ఓడ.

**gall, (గాల్)** *n.* 1) bile, పిత్తం. 2) a feeling of bitterness or resentment, చేదు. 3) malignity, పగ. 4) a swelling on a tree or plant - caused by insects, fungi, bacteria or external damage, ఆకుల మీదను, కొమ్మల మీదను లేచెడు ఒక విధమైన కాయవంటిది. –*vt.* 5) vex, హింసపెట్టు. 6) annoy, మనస్సును నొప్పించు.

**gal'lant, (గా'లంట్)** *a.* 1) brave, ధైర్యంగల. 2) spiritual and honourable courageous and courteous especially towards women, సాహసంగల. 3) majestic and noble, ఔదార్యం గల, ఘనమైన. 4) stylish or showy in dress, సొగసైన, దంబంగా కనబడెడు. 5) gay, ఉల్లాసంగల. –*n.* 6) dandy, a fashionable young man, విటకాడు, స్త్రీలోలుడు, ఉల్లాస పురుషుడు, నీటుకాడు. 7) a gay fashionable man, సొగసుకాడు, ధైర్యం గలవాడు. 8) a brave and honourable man, ధైర్యంగలవాడు.

**gal'lantry, (గా'లంటరీ)** *n.* 1) bravery; especially in war or in a situation of great danger, ధైర్యం, శౌర్యం. 2) courteous and thoughtful behaviour especially towards women, స్త్రీల యెడల మర్యాద లేక గౌరవం.

**gall'- blad'der,** (గాల్ బ్లాడర్) *n.* a small muscular sac on the right underside of the liver in which bile secreted by the liver is stored and concentrated until needed for the digestive process, పిత్తాశయం, చేదుకట్టు.

**gall'-duct,** (గాల్ డక్ట్) *n.* the tube that carries the bile secreted by the liver to the gall bladder where it is stored, పైత్యవాహిక.

**gal'leon,** (గా'లియన్) *n.* a large three masted sailing ship used by the spanish navigators, ఒక విధమైన ఓడ.

**gal'lery,** ★★ (గా'లరీ) *n.* 1) a long covered corridor or passage way that is open on one or both sides, వసార. 2) a seating area projecting from the back and sides out over the main floor of a theatre especially the highest section of this area, containing the cheapest seats, ప్రదర్శనశాలలో భాగం. 3) a place where artwork is exhibited and sometimes sold, కళా ప్రదర్శనలు నిర్వహించు స్థలం. 4) a corridor, hall or other enclosed passage way inside a building, చుట్టూ గోడగల నడవా. 5) an underground tunnel or passage especially one made by an animal or one that is part of a mine or a military site, భూగర్భ సొరంగం లేక మార్గం. 6) the seats located in the gallery of a theatre, నాటకశాలలో కూర్చుండుటకు మెట్లవలె అంచెలుగ కట్టు బల్లల వరుస.

**galley,** (గా'లీ) *n.* 1) a kind of large ship using oars and sails in medieval ages, ఒక విధమైన ఓడ. 2) a frame in which the letter types are arranged side by side to form a text and fixed for printing, అచ్చు అక్షరములను కూర్చి అమర్చి పెట్టెడు చట్రం.

**galley-slave,** (గా'లీ స్లేవ్) *n.* 1) one of a team of criminals or enslaved men forced in the past to row a galley ship, ఓడలో నుంచబడిన నేరస్థుడు. 2) somebody who is given menial tasks to do, నీచమైన పనులు చేయుటకు నియమించ బడినవాడు.

**gal'liam'bic,** (గాలియంబిక్) *a.& n.* a kind of verse in European languages, పాశ్చాత్య భాషలలోని ఛందో విశేషం.

**gal'liard,** (గాలియార్డ్) *n.* 1) a person who is lively and spirited, సొగసుకాడు. 2) lively dance popular in European countries in the medieval ages, ఒక విధమైన నృత్యం. *adj.* 3) lively and spirited, ఉత్సాహంగాను, ఆనందం కలిగించేదిగా ఉండే.

**gal'li-gas'kins,** (గాలిగాస్కిన్స్) *n. pl.* 1) loose fitting breeches or stockings that were worn by men in the 16th and 17th centuries in the Europe, ఇజారు. 2) very loose fitting trousers, వదులుగా ఉండే పంట్లాం.

**gal'li-na'cean,** (గాలినేషియన్) *n.* a bird of the genus Chicken, కోడి జాతి పక్షి.

**gal'li-na'ceous,** (గాలినేషియస్) *a.* of or relating to a bird of the chicken family, కోడిజాతికి చెందిన.

**gall-ing,** (గాలింగ్) *a.* with the effect of vexing, and annoying somebody, మనస్సును నొప్పించెడు.

**gal'linule,** (గాలిన్యూల్) *n.* an aquatic bird of swampy regions that both walks and swims, నీరుకోడి.

**gal'lipot,** (గాలిపాట్) *n.* a small pot used by chemists as a container for medicaments, ఔషధం పెట్టెడు బరణి, సంపుటం.

**gall- nut,** (గాల్‌నట్) *n.* a small round swelling or a plant, మాచికాయ, చెట్లకు వచ్చు ఒక జబ్బు.

**gallon,** (గ్యాలన్) *n.* a unit of capacity in the British system equal to eight imperial pints approximately 4.55 litres, ద్రవద్రవ్యములను కొలుచు గ్యాలను అను కొలత, బ్రిటిష్ పద్ధతి.

**gal'loon,** ★ (గలూన్) *n.* a narrow band of embroidery lace, braid or silver or gold thread used as a trimming on cloths or upholestry, ఒక విధమైన జలతారు.

**gal'lop,** ★ (గ్యాలప్) *vi.* 1) the fastest pace of a horse in which all four feet are off the ground at the same time, (గుఱ్ఱం) దాట్లువేసి పరుగెత్తు. 2) run with leaps, దౌడుతీయు. –*vt.* 3) to ride a horse at a gallop, (గుఱ్ఱమును) దాటు వేసి పరుగెత్తించు. 4) cause to g, దౌడుతీయించు. –*n.* 5) moving or running with leaps or bounds, దాట్లువేసి పరుగెత్తుట, దౌడు.

**gal'loway,** (గాలోవే) *n.* a horse brought from the region of Galloway in south western Scotland, part of British isles, గాలోవే అను దేశపు గుఱ్ఱం.

**gal'lows,** (గాలోస్) *n. sing.* a frame work used for hanging a man, ఉరిమ్రాను.

**gall'stone',** (గాల్‌స్టోన్) *n.* a small hard mass that forms in the gall bladder, sometimes as a result of infection or blockage, గోరోజనం.

**gallup poll,** (గా'లప్ పోల్) *n* : assessment of the performance of voters based on an assessment of public opinion by questioning samples of voters immediately after the poll, ఓట్లు వేసివచ్చిన ఓటర్లలో కొందరిని ప్రశ్నించటం ద్వారా ప్రజాభిప్రాయాన్ని అంచనా వేసే పద్ధతి. ఈ పద్ధతిని అమెరికా నిపుణుడైన G. H. Gallup 20వ శతాబ్దప్రారంభంలో కనిపెట్టాడు. అందువలన దీనికి అతనిపేరు ఏర్పడింది.

**gal'ly, (గా'లీ)** = galley.

**ga-loche, (గాలోచ్)** *n.* a pair of water proof shoes made of rubber worn over other shoes as protection against rain or snow, ఒక విధమైన చెప్పు.

**galop (గా'లప్)** *n* : a lively dance to music in 2-4, చురుకైన ఒక నృత్యరీతి.

**gal-vanic, (గాల్‌వానిక్)** *a.* of or relating to chemically produced direct current, విద్యుచ్ఛక్తి గల.

**gal'vanism, (గాల్‌వానిజ్మ్)** *n.* production of electricity by chemical reaction, విద్యుచ్ఛక్తి.

**gal'vanize, (గాల్వనైజ్)** *vt.* coat metal with zinc, to make electricity flow from something, విద్యుచ్ఛక్తిని ప్రయోగించు, తుత్తునాగము పూయు లేక పారించు.

**gam'bade, (గా'మ్బేడ్)** *n*: 1) a horses's leap, గుర్రపు గంతు. 2) a fantastic movement, ఆశ్చర్యకరమైన కదలిక. 3) a wild adventure, దుస్సాహసం.

**'gambit, (గా'ంబిట్)** *n*: 1) the way of opening a game of chess by sacrificing a pawn for some advantage, చదరంగంలో ఒక ప్రయోజనం కోసం బంటును బలి ఇచ్చే ప్రారంభపుఎత్తు. 2) an opening move or action for advantage, లాభించే విధానంగా తీసుకునే ప్రారంభచర్య. (eg : *He started his business with a gambit by underselling the product.*)

**gam'ble, ★ (గా'ంబుల్)** *vi.* 1) play games of chance for money or other stake, జూదమాడు. 2) to bet a sum of money on the outcome of an event or competition, పందెంవేయు.

**gam'bler, (గా'ంబ్లర్)** *n.* one who gambles, జూదరి.

**gam'bling, (గా'ంబ్లింగ్)** *n.* playing games of chance or betting for stakes in the hope of winning money, జూదం.

**gam'boge', (గా'మ్బోజ్)** *n.* a resin obtained from an Asian tree that is the main constitutent of a yellow pigment, రేవల్చిన్ని పాలు.

**gam'bol, (గా'ంబల్)** *vi.* 1) to leap or skip about playfully, గంతులువేయు, దుముకులాడు. –*n.* 2) frisk, an instant of leaping about playfully, గంతులు, తాండవం, దుముకు.

**game, ★★ (గేమ్)** *n.* 1) something played for fun, sport, ఆట. 2) gambling, జూదం. 3) animals taken in the chase, వేట జంతువులు. –*vi.* 4) to play, ఆడు. 5) to gamble, జూదమాడు.

**game'cock, (గేమ్‌కాక్)** *n.* a cock bred or used to fight, fighting cock, పందెపు కోడి.

**game'keep'er, (గేమ్‌కీపర్)** *n.* somebody employed to look after birds or animals hunted for sport on an estate or game reserve, వేట మృగాదులను పరులు చంపకుండ కాచి యుండు కావలివాడు.

**game'some, (గేమ్‌సమ్)** *a.* 1) eager to play or have fun, పరిహాసశీలుడైన, ఉల్లాసం గల, 2) gay, playful, ఆటలాడెడు.

**games'ter, (గేమ్‌స్టర్)** *n.* 1) one skilled in games, మంచి ఆటకాడు. 2) gambler - somebody who plays gambling games, జూదరి.

**gamete', (గా'మెటి)** *n.* a specialised male and or female cell with half the normal number of chromosomes that unites with another cell of the opposite sex in the process of sexual reproduction, శుక్ల ధాతువు.

**gamin (Fr.), (గా'మిన్)** *n.* a young child usually a boy often homeless who roams the streets, దిమ్మరిబాలుడు.

**'gamin, (గా'మిన్)** *n* : a mischievous boy, అల్లరి పనులు చేసే బాలుడు.

**gaming, (గేమింగ్)** *n.* 1) play, ఆట. 2) gambling, games such as poker or roulette for money, జూదం. *adj.* 3) relating to or involving gambling games, జూదమునకు సంబంధించి.

**gam'mer, (గేమర్)** *n.* an old woman, a woman of advanced years especially a woman from the country, అవ్వ, ముసలమ్మ.

**gam'mon, (గా'మన్)** *n.* 1) the lower part of a side of bacon, cooked whole or cut into slices, పొగలో కట్టిన పంది తొడ మాంసం. 2) gambling game, ఆట. 3) deceit, మోసం. –*vt.* 4) to make believe somebody by telling lies, అబద్ధం పలికి నమ్మించు.

**gam'ut, (గా'మట్)** *n.* 1) the complete range of musical note, స్వరగ్రామం, సరళి. 2) the entire range of something, దేనినైనను పూర్తిస్థాయి.

**gamy, (గా'మి)** *adj.* having a strong bad smell, చాలా దుర్వాసనగల.

**gan'der, (గా'న్డర్)** *n.* 1) the male of the goose, పెద్ద మగబాతు. 2) a look or glance at somebody or something, చూపు, దృష్టి.

**gang', ★★ (గా'ంగ్)** *n.* 1) company, party, గుంపు, సమూహం. 2) group of troublemaking young people, అల్లర్లు చేసే యువకులగుంపు. 3) group of criminals, నేరస్థుల గుంపు. 4) a group of people working together, పనివారల దళం.

**'gangle, (గా'ంగల్)** *vi* : move ungracefully, వికృతంగా కదలు. *adj.* gangling.

**gang'lion, (గా'ఙ్గ్లియన్)** *n.* 1) a harmless swelling similar to a cyst that forms on a joint or tendon, నాడివాపు. 2) a structure that contains a dense cluster of nerve cells, నాడీ సమూహం.

**ganges,** **(గా'న్జీజ్)** *n.* 1) river in Northern India regarded sacred by Hindus. It rises in the Indian Himalayas, flows southeastwards and empties into the Bay of Bengal. Its length is 2,511 kms, గంగానది.

**gan'grene,** **(గా'న్‌గ్రీన్)** *n.* 1) local death and decay of soft tissues of the body as a result of lack of blood to the area, మాంసమును క్రుళ్ళజేయు లేక తినివేయు పుందు, పూతి. *vt.* 2) to affect body tissue with gangrene or become affected, శరీర మాంసమును కుళ్ళునట్టు చేయు.

**gang'way',** **(గా'ంగ్‌వే)** *n.* a narrow passage, especially a temporary passway, ఎక్కెడు దిగెడు త్రోవ.

**ganiage,** **(గా'నియేజ్)** *n.* the tools and implements used in agriculture or cultivation, వ్యవసాయ సామగ్రి.

**ganja,** **(గంజా)** *n.* the dried hemp plant, a potent form of marijuana used for smoking, గంజాయి.

**gant'let,** **(గా'ంట్‌లెట్)** = Gauntlet. a shore with a long wide cuff that covers the part of the forearm made of metal worn as part of armour, ఒక విధమైన హస్త కవచం.

**gaol,** **(జేల్),** *n* = jail, చెఱసాల.

**gaoler,** **(జెయిలర్)** *n.* jailer, an officer or employee kept to look after the prisoners and to see the prisoners not to escape, చెరసాలాధ్యక్షుడు.

**gap,** ★★★ **(గా'ప్)** *n.* 1) a break or opening in a structure or arrangement between mountains, రంధ్రం, సందు. 2) break ; opening, పర్వతముల మధ్యగలఖాళీ, తెంపు. 3) deficiency, మొట్టి, లోపం. Stop a gap = రంధ్రమును పూడ్చుము, బలహీనంగా నున్న దానిని బలపరచుము. A g. in a book = గ్రంథపాతం.

**gape,** **(గీప్)** *vi.* 1) to stare with mouth open in surprise or wonder, ఆశ్చర్యమున నోరు తెరచు. 2) yawn, ఆవులించు. 3) a stare of wonder to surprise in which the mouth is wide open, long, ఇచ్చగించు, నోరు తెరచు.–*n.* 4) yawn, ఆవులింత. 5) an opening of the mouth to yawn, ఆవులింతకై నోరు తెరచుట.

**gap'er,** **(గేపర్)** *n.* one who opens the mouth wide in surprise or in wonder, ఆశపడి నోరు తెరచియుండువాడు.

**gaping,** **(గేపింగ్)** *n.* 1) yawning, ఆవులింత. –*a.* 2) with mouth wide open and deep yawning, నోరు తెరచుకొనియున్న.

**gar'age,** ★★ **(గా'రిజ్) (Fr.),** *n.* 1) a building for parking or storing one or more motor vehicles, (బండ్లు, మోటారులు మొ.) ఉంచెడు శాల. 2) an establishment that repairs and sells motor vehicles, మరమ్మత్తుల కోసం, వాహనమును నిలిపి ఉంచు, ప్రదేశం.

**garb,** **(గాబ్)** *n.* 1) dress, ఉడుపు. 2) clothing, వస్త్రం. 3) a particular type of clothing especially the uniform or the typical outfit worn by a profession, ప్రత్యేక దుస్తులు. 4) fashion, వేషం, రీతి. 5) the out ward appearance that somebody or something has, costume, ఆకారం.

**gin,** (జిన్) *n.* 1) trap; a square or trap usually one consisting of a noose made of wire for catching small animals, a simple hoist operated by hand, ఉరి. 2) a machine, యంత్రం. *vt.* 3) to separate cotton from its seeds with a gin, ముడి ప్రత్తిని జిన్ యంత్రంతో శుభ్రం చేయు. 4) a kind of liquor, a strong colourless alcoholic spirit distilled from grain and flavoured with juniper berries, ఒక విధమైన సారాయి. 5) a kind of card game, ఒక రకమైన పేకాట. *vt.* 6) to catch something in a trap with a gin, వేటాడు.

**gin'ger,** (జిన్జర్) *n.* (green g.) 1) a widely cultivated; Asian plant with an edible undergound stem, అల్లం. (dried g.) 2) a yellow colour with an orange or brownish tinge, శొంఠి, సొంటి, (mango g.) మామిడి అల్లం, కాషాయం లేక గోధుమ పసుపురంగు. *adj.* 3) of an orange brownish yellow colour, కాషాయ లేక గోధుమ పసుపు రంగుగల.

**ginger ale,** (జింజర్ ఏల్) *n.* an effervescent, non alcoholic drink flavoured with ginger, అల్లపు సారం కలిసిన ఒక విధమైన సోడా నీరు.

**gin'ger - bread',** (జింజర్బ్రెడ్) *n.* 1) a moist dark cake made with syrup or treacle and flavoured with ginger, అల్లం వేసిన ఒక విధమైన మిఠాయి. 2) a ginger flavoured biscuit, అల్లం వేసిన బిస్కత్తులు. 3) elaborate decoration made outside a building, భవనానికి బయటవైపు చేసే అలంకారం.

**gin'gerly,** (జింజర్లీ) *adv.* 1) in a very cautious, wary or tentative way, జాగ్రత్తగా. 2) in a tasty manner, రుచిగా.

**gin'gily,** (జిన్జిలీ) *n* 1) seeds, నువ్వులు, తిలలు. 2) sesame (oil), మంచినూనె, తిలతైలం.

**'gingi'vitis,** (జింజివైటిస్) *n* : inflammation of the gums, చిగుళ్ళు పుండుపడుట, చిగురువాపు.

**gip'sy ,** (జిప్సీ) *n.* somebody who has a nomadic unconventional life style, చెంచువాడు, ఎఱుకలవాడు, సంచార జీవనుడు.

**gi–raffe,** ★ (జిరాఫీ) *n.* camelopard, an african ruminant mammal with an extremely long neck, ఒంటె వలె పొడుగైన మెడ గలిగి మచ్చలు గల సాధువైన ఒక జంతువు.

**gird,** (గార్డ్) *vt.* 1) tie round to put a girdle or belt around oneself or another person, కట్టు దట్టికట్టు. 2) encircle, to secure something to oneself with a belt, straps or a girdle, చుట్టుకొను. 3) to prepare oneself for conflict or vigorous activity, సిద్ధంగా ఉండు, సంసిద్ధుడగు. 4) to surround or encompass something, చుట్టు, చుట్టుకొను.

**gird'er,** (గాడ(ర్)) *n.* a large strong beam, often of steel forming a main spinning and supporting element in a frame work, బారుదూలం.

**gir'dle,** (గాడిల్) *n.* 1) waistband, belt, a woman's elasticated foundation garment or corset extending from the waist to the thigh, నడికట్టు, కాసెకోక. –*vt.* 2) to surround or encircle something, చుట్టు ఒకొనియుండు. 3) to fasten or tie up something around, చుట్టునుకట్టు.

**girl,** ★★★ (గాళ్) *n.* 1) a human female child from birth until the age at which she is considered an adult, పడుచు, చిన్నది, ఆడుబిడ్డ. 2) a young woman, యువతి. 3) a woman of any age especially one who is a friend, a contemporary or younger than the speaker, ఏ స్త్రీ అయినా. 2) somebody's daughter, especially when a child, కుమార్తె. 3) a female animal or other creature especially a young one eg. a girl puppy, స్త్రీ జీవి.

**girl'hood,** (గాల్హుడ్) *n.* the state of being a girl, పడుచుతనం, కన్యాదశ.

**girl'ish,** (గాలిష్) *a.* 1) befitting a girl, typical or characteristic of girls, ఆడుబిడ్డకు తగిన, చిన్న ఆడుపిల్ల వంటి. 2) more suitable for a girl than for an adult woman, యుక్తవయసు రాని.

**'giro,** (జైరో) *n* : a system of credit transfer between banks, post offices etc., బ్యాంకులు, పోస్టాఫీసుల మధ్య పరపతి బదలీవ్యవస్థ.

**girt,** (గ(ర్)ట్) *p.t & p.p.* of gird. –*vt.* 1) encircle or surround something, చుట్టునుకట్టు, చుట్టుకొను. 2) to take the measurement round the body, శరీరం చుట్టును కొలుచు.

**girth,** (గాత్) *n.* 1) the broad band which fastens a saddle & c. of a horse to keep a saddle in place, టంగువారు, గుఱ్ఱం కడుపు క్రింద నుండు జీను మొ.వి కట్టెడు తోలు పట్టె. 2) the distance round something thick and cylindrical, లావైన వస్తువుల చుట్టుకొలత. *vt.* 3) to put or fasten a girth on a horse, గుఱ్ఱం జీనువేయు.

**gist, (జిస్ట్)** *n.* 1) substance, the essential meaning or point of something, సారాంశం, ముఖ్యాంశం, ఫలితార్థం. 2) the essential grounds for a legal action, చట్టబద్ధచర్య కొరకు అవసరమైన అంగములు.

**give, ★★★ (గివ్)** *vt.* 1) grant, yield, bestow; pass something to somebody, ఇచ్చు, ఇచ్చివేయు. 2) pay, (సొమ్ము) ఇచ్చు, చెల్లించు. g. out= బహిరంగం చేయు. g. over or up = విడిచి పెట్టు, చేయివిడచు, ఆశ విడుచుకొను. *–vi.* 3) yield, ఇచ్చు, లోబడు, వంగు, క్రుంగు. g.in = లొంగిపోవు, సమ్మతించు. g.over = చాలించు. g. chase = వెన్నంటి తరుము. g. ear = చెవి యొగ్గి విను. g. ground = లొంగు. g.one's self up = లొంగిపోవు. g. offence = కోపం తెప్పించు. g. utterance = వచించు. g. away = ఇచ్చివేయు, g. back = తిరిగియిచ్చు. g. forth = ఆతురతతో ఇచ్చు. g. up for lost = నష్టమయినట్లు ఎంచి విడిచిపెట్టు.

**giv'en, ★ (గివెన్)** *p.p.* of Give. *adj.* 1) relating to a specific person, thing or concept, ఇవ్వబడిన, మంజూరు చేయబడిన. 2) previously arranged or specified, ఇంతకుముందు ఏర్పాటు చేయబడిన.

***synonyms :*** grant, impart, donate, supply, render

***antonyms :*** take, withdraw, retain, seize

**giv'er, (గివర్)** *n.* 1) donor, bestower, grantor, దాత. 2) somebody who gives something, ఇచ్చువాడు.

**giv'ing, (గివింగ్)** *n.* 1) gift, బహుమతి ఇచ్చుట. 2) the act of making something somebody's own or handed over temporarily, ఇచ్చుట.

**gizzard, (గిజర్డ్)** *n.* a thick walled muscular sac in the alimentary tract of birds situated immediately behind the first chamber of the stomach, పక్షి యొక్క కడుపులో నుండు రాతి సంచి.

**glabrate, (గ్లాబ్రేట్)** *adj.* 1) smooth and lacking hairs or bristles, రోమము లేక నున్నగా ఉన్న. 2) almost completely smooth and hairless, దాదాపు పూర్తిగా రోమములు లేని.

**glabracent, (గ్లాబ్రసెంట్)** *adj.* becoming hairless over time, కాలక్రమమున వెంట్రుకలు లేకుండా అగు.

**glabrous, (గ్లాబ్రస్)** *a.* smooth and lacking hairs or bristles, రోమములు లేకుండ నున్నగానున్న.

**gla'cial, (గ్లాసియల్)** *a.* 1) icy, relating to or caused by a glacier or glaciers, మంచుగడ్డ సం. 2) characterised by the presence of ice masses, పెద్దపెద్ద మంచు గడ్డలుగల. 3) used to describe any geological time when a large part of the earth was covered in ice, హిమయుగమునకు చెందిన.

**gla'cier, (గ్లాసియర్)** *a.* an immense field continuously accumulating ice and compacted snow formed in mountain valleys or at the poles, మంచుగడ్డ, హిమానీనది.



glacier

**gla'cis, (గ్లాసిస్)** *n.* (pl. n - glacises) 1) an easy slope of earth especially one that is not very long or steep in front of a fortification, కోటగోడను ఆనుకొని ఏటవాలుగానుండు బయలు. 2) a stretch of neutral ground between two opposing or warring forces, తటస్థ ప్రాంతం.

**glad, ★★★ (గ్లా'డ్)** *a.* 1) pleased, joyful and happy, సంతోషంగల, ఆనందంగానున్న. 2) pleasing, సంతోషకరమైన. 3) appreciative of or grateful for something, కృతజ్ఞతతో కూడిన సంతోషంగల. 4) giving pleasure, delight or happiness, సంతోషపరచు. 5) bright and cheerful, సంతోషకరమైన.

***synonyms :*** happy, cheerful, delighted, joyous

***antonyms :*** sad, unhappy, morose, depressed

**glad'den, (గ్లా'డెన్)** *vt.* make glad, delight, to feel or cause somebody to feel cheerful and hopeful, సంతోషపెట్టు, ఆనందం కలిగించు.

**glade, (గ్లేడ్)** *n.* an open space or passage or a kind of avenue without trees or bushes in a wood or forest, వనమార్గం, అడవియందు చెట్లు లేకుండా ఖాళీగానుండు స్థలం లేక మార్గం.

**glad'i-a'tor, (గ్లేడియేట(ర్))** *n.* 1) a professional boxer, జెట్టి, మల్లుడు. 2) a professional sword-player or fighter in ancient Rome who fought another combatant or a wild animal in public entertainments set in an arena, కత్తిసాము చేయువాడు. 3) somebody who vigorously fights for or against a cause or actively campaigns for or against something, తీవ్రంగా బలపరిచేవాడు, వ్యతిరేకించేవాడు.

**glad'ly, (గ్లాడ్లీ)** *adv.* 1) joyfully, సంతోషంగా. 2) more than willingly; in a pleased cheerful or happy way, ఆనందంగా.

**glad'ness, (గ్లా'డ్‌నెస్)** *n.*1) joy, సంతోషంగా. 2) cheerfulness, ఆనందం.

**glad'some, (గ్లా'డ్‌సమ్)** *a.* 1) joyful, సంతోషంగల. 2) exhilarating, feeling, showing or bringing happiness, ఉల్లాసకరమైన.

**glair', (గ్లె(ర్))** *n.* a sizing, glazing or adhesive substance made from egg white and used especially in book binding; అండశుక్లం. 2) a substance that resembles glain in appearance or function, అండశుక్లం వంటి పదార్థం.

**glair'y, (గ్లైరీ)** *a.* of or relating to the glain or like glain, గ్రుడ్డులోని తెల్లనిసొన సంబంధమైన.

**gla-mour, (గ్లా'మ(ర్))** *n.* 1) spell, magic, witchcraft, fascination, ఇంద్రజాలం, కనుకట్టు, మాయ మబ్బు. 2) an irresistible, alluring quality that somebody or something possess by virtue of seeming much more exciting, romantic or fashionable than ordinary people or things, ప్రత్యేక ఆకర్షణ.

**glance, ★★ (గ్లాన్స్)** *n.* 1) a quick cast of the eyes, glimpse, వేగమైన ఒక చూపు, దృష్టి. –*vi.* 2) gaze, హఠాత్తుగా వేగముగ చూచు, దృష్టివేయు, ప్రక్కనుండి త్రిప్పిచూచు. 3) to look over or through something without really studying it; ప్రకాశించు, to reflect or shine for only a short time, ప్రత్యేక దృష్టితో పరిశీలించు. 4) in cricket to hit a bowled ball with the bat held at an angle so that the ball is deflected to the leg side, క్రికెట్ బంతిని కాలివైపు త్రిప్పివేయు.

**glancing, (గ్లా'న్సింగ్)** *a.* able to be seen, చూచెడు.

**glan'cingly, (గ్లా'న్సింగ్లీ)** *adv.* in a way of looking to have a quick light contact, చూచునట్లుగా.

**gland, (గ్లాండ్)** *n.* a mass of cells or an organ that removes substance from the blood stream and excretes them or secretes them back into the blood in altered or concentrated form with a specific physiological purpose, మాంసగ్రంథి, కాయ.

**glanders, (గ్లేండర్స్)** *n.* an infectious often fatal disease of horses characterised by ulcers of the skin, lungs or upper respiratory tract and heavy discharge of mucus from the nose, గుఱ్ఱములకు దవుడ క్రింద వాచి ముక్కులవెంట నురగవచ్చు ఘాతుకమైన అంటురోగం.

**glan'dular, glan'dulous, (గ్లాండ్యుల(ర్), గ్లాండ్యులస్)** *a.* 1) pert. to functioning as or affecting a gland or glands, మాంసగ్రంథుల సంబంధమైన. 2) characterised by the presence of a gland, మాంసగ్రంథిగల. 3) bodily, natural to the body, especially harmonally or sexually, శారీరక.

**glare, ★ (గ్లే(ర్))** *vi.* 1) dazzle, to stare intenlly and angrily, కండ్లు చెదరునట్లు మెరయు, ధగాలుమను. – *n.* 2) excessive brightness, కండ్లు, మిఱుమిట్లు కొనునట్లుచేయు కాంతి. 3) dazzle, అతి ప్రకాశం. 4) a prolonged stare usually expressing anger, disapproved, contempt or another negative emotion, ఉగ్రదృష్టి. 5) excessive attention from the media, మోటు అలంకరణ. 6) gaudy coloration or decoration, ప్రచార మాధ్యమాల ఎక్కువ దృష్టి.

**glar'ing, (గ్లేరింగ్)** *a.* 1) dazzlingly or intensely bright, కండ్లు చెదరగొట్టునట్లు ప్రకాశించెడు. 2) clear, bare-faced, సుస్పష్టమైన, ప్రత్యక్షమైన.

**glar'ingly, (గ్లేరింగ్లీ)** *adv.* dazzlingly in a way that something makes somebody stare, ప్రత్యక్షంగా, సుస్పష్టంగా.

**glar-ingness, (గ్లేరింగ్‌నెస్)** *n.* the quality or nature of intense or dazzling brightness, దేదీప్యమానత, కండ్లు చెదరెడు ప్రకాశత్వం.

**'glasnost, (గ్లాస్‌నస్ట్)** *n* : a policy of openness in administration and free access to information, పరిపాలనలో నిష్కపటత్వం, సమాచార స్వేచ్ఛలతో కూడిన విధానం.

**glass, ★★★ (గ్లాస్)** *n.* 1) a hard, usually transparent substance that shatters easily; గాజుగిన్నె, tumbler, గాజు, అద్దం. 2) looking-glass, చూపు టద్దం. 3) a telescope, చిన్న దర్భిణి. g. es = spectacles, సులోచనములు. –*a.* గాజుతో చేసిన. G. (Bohemian) = బొహీమియా దేశపు గాజు. g.(crystal) = బిళ్ళోరీ గాజు. g. disk = గాజు చక్రం. G.rod = గాజుకడ్డీ. tempered g. = పదును. (క్రమ మిశ్రమం) పెట్టి పంపబడినగాజు. Flint g. = చెకుముకి గ్లాసు గిన్నె. g. of antimony = అంజనకాచం. borosilicate g. = టంకశైలితకాచం, ruby g. = కెంపుగాజు, Burning g. = కాలుచున్న గాజు. *vt.* 4) to cover or fit something with glass, గాజుతో కప్పు. 2) to put something into a glass container, . గాజు వస్తువులో చొచ్చునట్లుచేయు. 3) to injure somebody with a drinking glass usually in the face, గాజును ఉపయోగించి గాయపరచు.

**glass-blower, (గ్లాస్ బ్లోయ(ర్))** *n.* one who forms or shapes of a glass object by blowing air through a tube into a mass of semi molten glass, గాజుపనివాడు.

**glass-cutter, (గ్లాస్ కటర్)** *n.* 1) somebody whose job is to cut glass or to make cut glass, అద్దం కోయువాడు. 2) a tool used to cut glass or to etch designs into glass, అద్దమును కోయుటకు వాడు పరికరం.

**glass'grind'er, (గ్లాస్ గ్రైన్డ(ర్))** *n.* somebody whose job is to grind the edges of glass and making them smooth, గాజును సానపట్టువాడు.

**glass-painting, (గ్లాస్ పెయింటింగ్)** *n.* the art of painting designs, pictures etc., on glass, గాజుపై రంగుల చిత్రములు వేయుట.

**glass'-ware, (గ్లాస్‌వే(ర్))** *n.* glass articles. objects made of glass considered as a group, గాజు సామాను.

**glass-work,** **(గ్లాస్‌వర్క్)** *n.* the technique or result of cutting and fitting glass, especially glass panes for windows etc., గాజుపని, గాజు పలకలను బిగించుట. 2) the production or manufacture of glass or glass objects, గాజును తయారుచేయుట.

**glas'sy,** **(గ్లాసీ)** *a.*1) made of glass, గాజుతో చేసిన. 2) resembling glass, in being smooth reflective or transparent, గాజువంటి, తళతళలాడెడు. 3) having a highly smooth, slippery, often reflective surface, సున్నని జారిపోయే గుణంగల. 4) lacking expression or animation, ముఖంపై ప్రభావం లేక శూన్యంగా ఉన్న.

**glau'ber's salt,** **(గ్లాబర్స్ సాల్ట్)** *n.* sulphate of soda or a colourless crystalline sodium sulphate, used in solar energy systems, in making dyes, glass and paper and as a laxative, సోడాసల్ఫేటు.

**glauco'ma,** **(గ్లకోమ)** *n.* eye disorder marked by abnormally high pressure with the eye ball that leads to damage of optic disc, నీటి కాసులు అనే ఒక విధమైన దృష్టి దోష రోగం.

**glaze,** **(గ్లేజ్)** *vt.* 1) to put a clear or coloured coating on a ceramic object and fire it in a kiln. make smooth and shining, మెఱుగుపెట్టు, నునుపుచేయు. 2) furnish with glass, అద్దం వేయు. –*n* 3) a shiny smooth transparent coloured glass coating, మెఱుగు, నునుపు.

**gla'zier,** **(గ్లేజియ(ర్))** *n.* one who works in glass or somebody whose job is to fit glass especially in windows and doors, గాజుపనివాడు.

**gleam,** **(గ్లీమ్)** *n.* 1) a steady bright shine, తళుకు. 2) a beam of light especially one that is reflected or dim, మిణుకు, మెఱుపు. 3) a gleam of light, ప్రకాశం. –*vi.* 4) to flash, flicker or appear briefly or indistinctly, మెఱయు. 5) glitter, to shine brightly and continuously, ప్రకాశించు.

**gleaming,** **(గ్లీమింగ్)** *a.* glittering or shining especially with health, cleanliness or newness, తళుక్కుమని మెఱసెడు, నిగనిగ మెఱయు.

**gleam'y,** **(గ్లీమీ)** *a.* flashing or shining brightly, తళుక్కుమనెడు, మెఱసెడు.

**glean,** **(గ్లీన్)** *vt.* 1) to obtain information in small amounts over a period of time, సమాచారం సేకరించు. 2) gather, కూడదీయు, కూడబెట్టు. 3) pickout, చేరు. 4) to go over a field or area that has just been harvested and gather by hand any usable parts of the crop that remain, ఏర్చు, లేక ఏరు.

**glean'er,** **(గ్లీన(ర్))** *n.* one who gathers or picks out, కూడదీయువాడు, ధాన్యపుగింజలు ఏరుకొనువాడు.

**glean'ing,** **(గ్లీనింగ్)** *n.* 1) objects or ideas that have been gathered or amassed over a period of time, కూడదీయుట, పంటకోతయైన తరువాత పడియుందు ధాన్యమును ఏరుకొనుట, పఱిగ ఏరుట, (–s) కూడదీసినది. 2) the usable parts of a crop that are left behind in a harvested field, పఱిగ.

**glede',** **(గ్లెడ్)** *n.* a kite or eagle, గద్ద.

**glee,** **(గ్లీ)** *n.* 1) joyful or animated delight, ఉల్లాసం. 2) jubiliant, often smug pleasure, especially as a result of somebody else's bad luck or failure, ఆనందం, సంబరం. 3) joy, mirth, సంతోషం.

**gleet,** **(గ్లీట్)** *n.* a discharge of pus and mucus in a late stage of gonorrhoea, ప్రమేహం, తెలుపు కనిపించుట.

**glen,** **(గ్లెన్)** *n.* dale, a long narrow valley, కొండలసందు, లోవ.

**gley,** **(గ్లే)** *n*: sticky water-logged soil, బురదనేల, చిత్తడినేల.

**glib,** **(గ్లిబ్)** *a.* 1) smooth, నున్నని, జారైన. 2) fluent in a superficial or insincere way, త్వరితంగా మాటాడెడు. 2) shallow and lacking thought or preparation, ఆలోచనలేని పేలవమైన, 3) easy, unconcerned and informal in attitude, పట్టించుకోకుండా తేలికగా తీసుకొనే.

**glib'ly,** **(గ్లిబ్లీ)** *adv.* fluently in a superficial way without any sincere thought, వేగంగా.

**glibness,** **(గ్లిబ్‌నెస్)** *n.* fluency habituated for superficial and insincere talk, త్వరితంగా మాట్లాడెడు లక్షణం.

**glide,** ★ **(గ్లైడ్)** *vi.* 1) to move or cause something to move, in a smooth, effortless and graceful way slide, slip, జారు, జరుగు. –*n.* 2) a smooth, effortless and often graceful movement, జారుట, జరుగుట. 3) a dance step characterised by smooth flowing movement, నృత్య తాడన రీతి. 4) a controlled aircraft descent using no engine power, యంత్రపు శక్తి ఉపయోగించకుండా విమానం నేలపై దిగుట.

**glim'mer,** **(గ్లిమ(ర్))** *vi.* 1) to emit a faint or intermittent light, మిణుకు మిణుకుమను. 2) to be present faintly or in only a small amount, twinkle, కొంచెం ప్రకాశించు. –*n.* 2) faint flashing light, twinkle, glitter, మిణుకు, రవంత కాంతి.

**glim'mering,** **(గ్లిమరింగ్)** *n.* emitting a faint or intermittent light, మిణుకు, కొద్ది కాంతి.

**glimpse,** ⋆ **(గ్లింప్స్)** *n.* 1) a quick or incomplete look or sighting of somebody or something; క్షణదర్శనం, 2) a short hurried view, కొంచెం మాత్రం కనబడుట.

**glint,** **(గ్లింట్)** *n.* 1) a slight or momentary gleam or flash, చూడ్కి. 2) a slight shiny or glossy appearance, క్షణకాంతి. *vi.* 3) to gleam or flash, especially brightly or momentarily, చూడ్కిసారించు, కాంతి ప్రసరింపజేయు.

**glissade',** **(గ్లిసేడ్)** *n.* 1) a controlled slide down a snowy slope made without skies by somebody in a standing or crouching position, పర్వతారోహణంచేయుట. *vi.* 2) to slide down a snowy slope in a controlled manner without skies in a standing or crunching position, మంచుకొండ ప్రక్కలమీద జారు.

**glis-ten,** **(గ్లిస్న్)** *vi.* 1) to shine brightly, or reflect light from a wet surface, మెఱయు. 2) to have a glossy sheen, sparkle, glistter, నిగనిగలాడు. *n.* 3) having a bright shine or reflection of light from a wet surface, మెఱపుతో కూడిన కాంతి.

**glistening,** **(గ్లిస్నింగ్)** *a.* 1) shining, మెఱసెడు. 2) gleaming, నిగనిగలాడెడు.

**glis'ter,** **(గ్లిస్ట(ర్))** *vi.* 1) to glitter brightly, మెఱయు. 2) glisten, ప్రకాశించు. –*n.* 3) glitter, కాంతి, తళుకు. 4) a bright shine, కాంతి, తళుకు.

**glis'tering,** **(గ్లిస్టరింగ్)** *a.* glittering, ప్రకాశించెడు, మెఱసెడు.

**glit'ter,** **(గ్లిట(ర్))** *vi.* 1) to be characterised by the presence of somebody or something glamorous, glister, to sparkle or shinner brightly, మెఱయు, తళతళలాడు. 2) to look bright or expensive with an emotion such as anger or love, భావోద్రేకంతో ప్రకాశించు. 3) to exhibit liveliness and charm, ఉత్సాహాన్ని ప్రదర్శించు. –*n* 4) bright sparkling light, తళుకు, మెఱపు. 5) small pieces of reflective material, మెరిసిపోయే అలంకరణ. 6) dazzling glamour, అందంతో కూడిన ఆకర్షణ.

**gloaming,** **(గ్లోమింగ్)** *n.* the period of fading light after sunset but before dark, సంధ్యారాగము, సంజవెలుగు.

**gloat,** **(గ్లోట్)** *vi.* 1) see with desire, ఆశతో చూచు. 2) feast with the eyes & contemplate with evil satisfaction, మోహంతో చూచు, బులియు. *n.* 3) the act or an instance of feeling or expressing smug self satisfaction about something, ప్రత్యర్థికన్నా ఆధిక్యం వలన కలుగు సంతోషం.

**globe,** **(గ్లోబ్)** *n.* 1) sphere, గోళం. 2) ball, గుండు, ఉండ. 3) a hollow sphere representing the earth and illustrated with the continents, seas and islands, భూగోళం. 4) the planet earth, భూమి. 5) a hollow sphere usually made of gold that forms part of a monarch's regalia and symbolizes the sovereignty of the ruler, సామ్రాట్టు అధికార దండం. *a.* global - representing the whole world.




**glob'ular,** **(గ్లోబ్యుల(ర్))** *a.* 1) spherical, having the shape of a ball or globule, గుండ్రమైన, గోళాకారమైన. 2) containing or consisting of globules, ఉండలు కలిగి.

**glob'ule,** **(గ్లోబ్యుల్)** *n.* 1) a little globe, చిన్న గోళం, లేక ఉండ. 2) a little pill or pellet, మాత్ర.

**glom'erate,** **(గ్లోమరేట్)** *vi.* 1) formed into a tight ball or cluster, ఉండగా కూడు, ముద్ద అగు. tightly wound together like a ball of string, ఉండగాచేయు.

**glom'eration,** **(గ్లోమరేషన్)** *n.* 1) gathering into a ball, ముద్దయగుట. 2) winding tightly together like a ball of string, దారపు ఉండవలె బంతిగా చేయుట.

**gloom,** ⋆ **(గ్లూమ్)** *n.* 1) darkness, చీకటిగా నున్న. 2) a feeling of despair, despondency or misery and sadness. a state of darkness or partial darkness especially one where shadows or poor visibility create a cheerless or despiriting atmosphere, మనోవ్యాకులం.

**gloom'iness,** **(గ్లూమినెస్)** *n.* 1) darkness, చీకటి. 2) a feeling of despair, desponency or misery and sadness, మనోవ్యాకులత.

**gloom'y,** ⋆ **(గ్లూమి)** *a.* 1) dark; చీకటిగా నున్న, 2) sad, morose and hopeless in offering little prospect that things will improve, చింతగానున్న, చిన్నబోయిన, నిరుత్సాహపడిన. 3) feeling sad and without hope often with a morbid or uninterested outlook on life, జీవితంపై నిస్పృహతో కూడిన.

***synonyms*** **:** dark, moody, sorrowful, dispirited
***antonyms*** **:** bright, sunny, merry, high-spirited

**glo'rifi-ca'tion,** **(గ్లోరిఫికేషన్)** *n.* 1) to enter something or somebody highly, glorifying, శ్లాఘనం. 2) causing of something to seem more pleasant, important or desirable then is actually the case, ఎక్కువగా చేసి స్తుతించు. 3) worshipping or offering praise to a deity, స్తవం, స్తోత్రం.

**glo'ri'fy, (గ్లోరిఫై)** *vt.* 1) praise, to praise somebody or something highly, స్తుతించు. 2) extol, to worship or offer praise to a deity, స్తోత్రంచేయు. 3) honour, adore, మహిమను తెలుపు. 4) to claim something to seem more pleasant, important or desirable than is the case, ఘనత ఉన్నట్లు కనిపింపచేయు.

***synonyms*** **:** enthrone, honor, reverse, adore, dignify
***antonyms*** **:** debase, abuse, degrade, dishonor

**glo'rious,** ⋆ **(గ్లోరియస్)** *a.* 1) splendid, మహిమగల, దివ్యమైన. 2) noble, so good or distinguished as to merit praise and lasting fame, ఘనమైన. 3) renowned, ప్రఖ్యాతిగల.

**glory,** ⋆⋆ **(గ్లోరీ)** *n.* 1) the fame, admiration, and honour that is given to somebody who does something important, మహిమ, ప్రభావం. 2) achievement or distinction. greatness, majesty, ప్రతాపం. 3) brilliancy, శోభ, ప్రకాశం. 4) paise and thank giving offered as an act of worship to a deity, స్తవం, స్తోత్రం. 5) fame, ప్రఖ్యాతి, కీర్తి. –*vi.* 6) exult, be proud, ఉప్పొంగు, గర్వించు, తన మహిమకు సంతోషించు.

**gloss, (గ్లస్)** *n.* 1) explanatory word or phrase commentary, వ్యాఖ్యానం, టీక. 2) a shiny quality, especially on a smooth surface, polish, తళుకు, మెఱుగు. –*vt.* & *vi.* 3) to talk in a concealiating manner, కొంచెం దాచి చెప్పు. 4) polish, to apply a coating or glass to a surface to make it shine, మెఱుగుపెట్టు.

**glos'sary, (గ్లసరీ)** *n.* 1) an explanatory vocabulary, అపూర్వపదముల నిఘంటువు, 2) an alphabetical collection of specialist terms and their meanings usually in the form of an appendix to a book, పదానుక్రమణి.

**glos'siness, (గ్లాసీనెస్)** *n.* the quality of shining of something with a smooth finish, నిగనిగలాడెడు లక్షణం.

**glos'sy,** ⋆ **(గ్లసీ)** *a.* 1) having a smooth and shiny surface or textur, నిగనిగలాడెడు, నునుపును మెఱుగునుగల. 2) creating a superficial impression of wealth, beauty or fashionable elegance, పైన ఆకర్షణీయంగా, ప్రత్యేకంగా ఉండు.

**glot'tis, (గ్లటిస్)** *n.* 1) the elongated opening between vocal cords at the upper part of a vertebrate's wind pipe, ఉపజిహ్వ. 2) all of the anatomy of the larynx that is involved in producing the voice, ఉపపేటిక.

**glove,** ⋆⋆ **(గ్లవ్)** *n.* a shaped covering for the hand, చెయిజోడు, చేతి మేజోడు.

**glove-money, (గ్లవ్‌మనీ)** *n.* an amount or someother thing given in token of gratitude for achieving or doing something, నజరానా.

**glov'er, (గ్లవ(ర్))** *n.* a maker and seller of gloves, చేతి మేజోళ్ళు చేసి అమ్మువాడు.

**glow,** ⋆ **(గ్లో)** *vi.* 1) shine with an intense heat, కాలి ప్రకాశించు, వెలుగు, మండు. –*n.* 2) a light produced by something that has been heated to a high temperature but is not inflame, మంట. 3) a soft steady light without heat or flames, నిలకడగా ఉన్న ప్రకాశం. 4) shining heat, ప్రకాశం.

**glow'ing, (గ్లోయింగ్)** *a.* 1) shining softly and steadily, వెలుగుచున్న, ప్రకాశమానమైన. 2) rich, strong or bright in colour especially when reddish or gold, ఎఱ్ఱగా మండుచున్న. 3) praising somebody or something in very warm appreciative terms, బాగా ప్రశంసించే.

**glow'worm, (గ్లోవమ్)** *n.* fire-fly, మిణుగుఱు పురుగు.

**gloze, (గ్లోజ్)** *vt.* & *vi.* 1) to use flattery on somebody; పొగడు. 2) to attempt to underplay or minimise something unpleasant or embarrasing, స్తుతించు, ఒక విషయంపై దాటవేయు.

**glucose, (గ్లూకోజ్)** *n.* a simple sugar produced in plants by photosynthesis and in animals by the conversion of carbohydrates, proteins and fats, ద్రాక్ష చక్కెర.

**glue,** ⋆ **(గ్లూ)** *n.* 1) a natural or synthetic substance used as an adhesive, జిగురు లేక బంక. –*vt.* 2) stick with glue. or reconstitute something using an adhesive substance, సర్వేసుతో అంటించు.

**glu'ey, (గ్లూయీ)** *a.* glutinous, sticky like a glue, జిగటగా నున్న.

**glum, (గ్లమ్)** *a.* moody, quietly melancholic or miserable, చిన్నబుచ్చుకొనిన, ముఖం ముడుచుకొనిన.

**glut, (గ్లట్)** *vt.* 1) to make a larger supply of something than is needed, నింపు, అతియగునట్లు నింపు. 2) stuff, కూరు. –*n.* 3) excessive supply, వెక్కసం, అపరిమితం, ఎక్కువ.

**glu'ten, (గ్లటెన్)** *n.* a protein combination found in some cereals especially wheat, గోధుమలోని జిగటభాగం.

**glu'tinous, (గ్లటినెస్)** *a.* gluey, having a sticky consistency, జిగటగానున్న.

**glut'ton, (గ్లటన్)** *n.* 1) voracious eater, తిండిపోతు, కుక్షింభరి. 2) somebody who eats and drinks to excess, ఆశపోతు.

**glut'tonous,** (గ్లటనస్) *a.* 1) given to excessive eating, తిండిపోతైన, కుక్షింభరియైన. 2) greedy, ఆశపోతుగుణంగల.

**glut'tony,** (గ్లటనీ) *n.* 1) excessive eating, తిండిపోతుదనం. 2) the act or practice of eating and drinking to excess, కుక్షింభరిత్వం.

**gly'cerine,** (గ్లిజరిన్) *n.* a thick, sweet, odourless, colourless or pale yellow liquid obtained from fats and oils as by product of soap manufacture, క్రొవ్వునుండి తీసిన తైలం (నిగనిగలాడుచు, వర్ణహీనమై సువాసన కలిగియుండును).

**glyc'ogen,** (గ్లైకోజన్) *a.* a white compound stored in the liver and muscles of humans and animals and easily converted to glucose as a source of energy, జంతువుల కండల నుండి తీసిన చక్కెర.

**glycosu'ria,** (గ్లైకోసురియ) *n.* the presence of sugar in the urine usually a sign of diabetes, మధుమూత్ర రోగం.

**glyp'tic,** (గ్లిప్టిక్) *a.* relating to the art of engraving or carving, especially on a precious stone, చెక్కడం సం. Glyptog'raphy, *n.* కుందనపుపని, నగిషీపని, వజ్రములపై చెక్కడపు పని.

**gnarl',** (నార్ల్) *vi.* to snarl, or growl, గుఖ్ఖుమని ధ్వనిచేయు.

**gnash,** (నా'ష్) *vi. & vt.* to grind or strike the teeth together in anger or pain or frustration, కోపంచేత లేక నొప్పి చేత పండ్లు కొఱకు.

**'gnashers,** (నాష(ర్)స్) *n* : false teeth, కట్టుడు పళ్ళు.

**gnat,** (నా'ట్) *n.* a small two winged biting fly such as a black fly or a midge.

**gnaw,** (నా) *vt.* 1) to chew, కొఱుకు. 2) bite on something little by little, nibble at, కొంచెం కొంచెంగా తిను. 3) to make something by grinding with the teeth and chewing, నమలి కొఱుకుటచే ఒకదానిని చేయు. 4) to wear something away often until it reaches a particular shape or size, శిథిలమగునట్లుచేయు.

**gneiss,** (నీయిస్) *n.* a coarse-grained highgrade metamorphic rock formed at a higher pressures and temperatures in which light and dark mineral constituents and segregrated into visible bands, ఒక విధమైన ఱాయి.

**gnome,** (నోమ్) *n.* one of a race of small beings usually portrayed as hunch backed men with long white beads who live in the earth guarding treasure, a person who is small and often ugly, ధన పిశాచం, పొట్టివాడు.

**gno'mon,** (నోమన్) *n.* the arm of a sundial, used to show the time of the day by the position of its shadow, నీడ గడియారం ముల్లు.

**'gnosis,** (నోసిస్) *n* : knowledge of God and spiritual mysteries, భగవంతుని గూర్చిన ఆధ్యాత్మిక భావాల జ్ఞానం.

**gnu,** (నూ) *n.* a large African antelope with a head resembling that of an ox, మునుబోతువంటి ఒక మృగం, ఎద్దువంటి జింక.

**go,** ★★★ (గో) *vi.* 1) pass, పోవు. 2) move; a basic intransitive verb of motion expressing movement from an unspecified point of departure or from a place that is already known or assumed, వెళ్ళు. 3) depart, విడిచివెళ్ళు. 4) walk, నడచు. 5) arrive, చేరు. 6) get on, fare, సాగు, చెల్లు, జరుగు. 7) be lost, నశించిపోవు, అంతమైపోవు. G.over = చదువు, చూచు. G. about = చుట్టును లేక సమీపమున తిరుగు, ప్రయత్నించు. G. out = ఆరిపోవు, I am going to do so = నేనట్లు చేయబోవుచున్నాను. –*n.* (collo.) త్రోవ, మార్గం, సాధనం.

**goad,** (గోడ్) *n.* 1) a long pointed stick used for prodding cattle and other animals, అంకుశం, ఎద్లను తోలు ముల్లుకఱ్ఱ, ములుకోల. 2) a pointed instrument to urge a beast on, ములుకోల. –*vt.* 3) to prod an animal with a long pointed stick, prick, ములుకోలతో పొడుచు. 4) incite, ప్రేరేపించు. 5) urge, ప్రోత్సాహపరచు. 6) stimulate, to provoke or incite somebody into action, రేపు.

**goal,** ★★★ (గోల్) *n.* 1) the space or opening into which a ball or pack must go to score points in a game such as football or hockey usually a pair of posts with a cross bar and often a net, పందెపు గుర్తు. 2) something that somebody wants to achieve destination, గమ్యస్థానం. 3) the end of, అంతం, తుద. 4) purpose, ఉద్దేశం. 5) aim, అభిప్రాయం.

**goar,** (గోర్) *n.* = Gore. 1) thick coagulating blood, especially bloodshed as a result of violence, గడ్డకట్టిన చిక్కని రక్తం. *vt.* 2) to pierce the flesh of a person or animal with horns or tusks, కొమ్ములతో పొడుచు.

**goat,** ★ (గోట్) *n.* 1) an agile ruminant mammal that is related to sheep and has backward curving horns, మేక, అజం. 2) a lecherous man, scape goat = ఆశపోతు అయిన మనుష్యుడు, బలిపశువు.



goat

**goa'tee,** (గోటీ) *n* : a person with a beard like that of a goat, మేక గడ్డంవంటి గడ్డం గల వ్యక్తి.

**goat-herd',** (గోట్‌హె(ర్)డ్) *n.* one who tends goats or somebody who looks after goats, మేకలు కాచువాడు.

**goat'ish, (గోటిష్)** *a.* like a goat or behaving in a silly way often like a goat, మేకవంటి.

**goat'suck'er, (గోట్‌సక(ర్))** *n.* a kind of bird, అసకప్పెరగాడు అను ఒక పక్షి.

**gob, (గాబ్)** *n.* 1) a lump of soft or wet substance; మెత్తని లేక తడిగా ఉన్న పదార్థపు ముద్ద. 2) the human mouth, మానవుని నోరు. 3) waste material from mining, గనుల నుంచి వచ్చు వ్యర్థ పదార్థం. *vi.* 4) to split or eject phlegm from the throat, కేకరించి ఉమ్మివేయు.

**gob'bet, (గాబిట్)** *n.*1) a piece of chunk of something, especially raw meat, తునక, 2) a quantity of liquid often in a sticky blotch, Gobe'mouche, కబళం. *n.* వార్తలను తాను నమ్మి వ్యాపింజేయుడు.

**gob-ble, (గాబల్)** *vt.* to eat or swallow something quickly and greedily, వేగంగా, ఆబగా మ్రింగు, బొక్కు.

**gobbledygook,** or **gobbledegook, (గాబెల్డీగూక్)** *n.* language that is difficult or impossible to understand, especially nonsense or technical jargon (informal), అర్థం పర్థంలేనిది లేక సంకేత మాండలికంలో ఉండే అర్థం చేసుకొనటానికి క్లిష్టమైన భాష.

**go'-be-tween', (గోబిట్వీన్)** *n.*1) middle man, somebody who communicates or mediates between two groups or two individuals during a negotiation, transaction or secret operations, మధ్యస్థుడు. 2) a tout, దళారి.

**gob'let, (గబ్లెట్)** *n.* 1) cup, stemmed drinking vessel with a stem and base especially one of metal or glass, గిన్నె. 2) a large bowl shaped cup used for drinking in former times, పెద్ద గిన్నె (కప్పు).

**gob'lin, (గబ్లిన్)** *n.* 1) devil, దయ్యం. 2) an evil spirit, an elf., పిశాచం. 3) in folk tales, a creature resembling a small man of unpleasant appearance usually evil or mischievous, జానపద కథలలోని వికారవ్యక్తి.

**go'cart', (గోకార్ట్)** *n.* 1) a wooden cart of a rectangular frame attached with small wooden wheels to enable, children to walk, బిడ్డలకు నడక నేర్పుటకైన చిన్న బండి. 2) a child's car with an engine, ఇంజను ఉన్న చిన్న పిల్లల కారు.

**god, ★ (గాడ్)** *n.*1) the Creator; the being believed in monotheistic religious to be the all powerful, all knowing creator of the universe, దేవుడు, ఈశ్వరుడు. *interjec.* 2) used to express or emphasize feelings such as anger, helplessness and frustration, దేవుడా. 3) a deity, దేవత, అమరుడు, వేల్పు. By God = ఈశ్వరుని పేరు మీద శపథం.

**god forbid !, (గాడ్ ఫర్‌బిడ్)** = ఈశ్వరుడు నివారించుగాక; G. willing = భగవంతుని యనుమతియుండిన. My G. = ఓయి నారాయణ! God's penny = సంచకరువు. God's acre = శ్మశానభూమి.

**god'-child', (గాడ్ చైల్డ్)** *n.* somebody whose spiritual upbringing is made the responsibility of a god mother or a god father or both. This arrangement is declared at the person's baptism or christening, ధర్మశాస్త్రం ప్రకారం జ్ఞాన స్నానమీయబడిన శిశువు.

**god-daughter', (గాడ్ డాటర్)** *n.* a girl or woman who is somebody's god child, ధర్మస్నానమీయబడిన ఆడపిల్ల.

**god'dess, (గాడెస్)** *n.* 1) a female god or deity, one of the group of supernatural female beings in some religions, worshipped as the personification or controller of some aspect of the universe, దేవి, దేవత, అమ్మవారు. 2) a representation of a goddess used as an object of worship, దేవీ ప్రతిమ, దేవీ విగ్రహం.

**god'fa'ther, (గాడ్‌ఫాదర్)** *n.* 1) sponsor. a man who is somebody's god parent, క్రైస్తవులలో శిశువునకు జ్ఞానస్నానమను సంస్కారం చేయించునపుడు ఆ శిశువు పేరను మతమును స్వీకరించి శిశువు యొక్క సుశిక్షకు పూచీ పడువాడు. 2) a man who heads a criminal organization especially a mafia leader, కూడిన ముదాలకు అధిపతి.

**god'head, god'hood, (గాడ్‌హెడ్, గాడ్‌హుడ్)** *n.* 1) divinity, divine nature or essence, దైవత్వం. 2) the christian god, especially when considered as the Holy Trinity, క్రైస్తవుల దేవుడు.

**god'less, (గాడ్‌లెస్)** *a.*1) not believing in or worshipping god or any god, దేవుని నమ్మని. 2) of an evil or immoral character or nature or wicked, పాపిష్ఠి, దుష్ట.

**god'like', (గాడ్‌లైక్)** *a.* divine, fit for god or a god or having the qualities of a god or of god, దైవ 'వీ., దేవునివంటి, దైవతుల్యమైన.

**god'liness, (గాడ్‌లీనెస్)** *n.* 1) piety, దైవభక్తి, ధర్మాసక్తి. 2) the quality of a god or God attributed to somebody or something, దైవత్వం.

**god'ly, (గాడ్లీ)** *a.* 1) devout, దైవభక్తిగల. 2) pious, devoted to or worshipping God, ధర్మపరాయణుడైన. *–adv.* 2) piously. fit for God or a god or having god or having god like qualities, భక్తిగా.

**god'-mother', (గాడ్‌మదర్)** *n.* a woman who is somebody's god parent, ధర్మ సంస్కార సమయమున బిడ్డ పేరను మతం పుచ్చుకొని దాని శిక్షణమునకై పూచీపడు స్త్రీ, ధర్మమాత.

**go-down',** (గోడౌన్) *n.* warehouse especially in India and Malaysia, సరకుల కొట్టు గిడ్డంగి, కొట్టడి.

**god'send',** (గాడ్‌సెండ్) *n.* 1) boon. something good that happened unexpected by, వరం, ఈశ్వర ప్రసాదం, అదృష్టవశంగా లభ్యమైనది. 2) something received that proves extremely useful or somebody who arrives and give much needed help, చాలా ఉపయోగకరమైనది.

**god'ship,** (గాడ్‌షిప్) *n.* divinity, godliness, the qualities essential for a god or God, దేవత్వం.

**god'speed',** (గాడ్‌స్పీడ్) *n.* 1) success, జయం, శుభం, మేలు. 2) prosperity used to wish somebody a safe journey or successful endeavour, శుభము, మేల.

**god'ward,** (గాడ్‌వర్డ్) *adv.* towards God, దేవునిగూర్చి, ఈశ్వరునియెడల.

**god'wit,** (గాడ్‌విట్) *n.* a large wading bird, found world wide, నేల నెమిలి.

**'gofer,** (గోఫ(ర్)) : a person who runs errands. కావలసిన వస్తువలను తెచ్చి అందించే వ్యక్తి, చిన్న చిన్న పనులు చేసిపెట్టే వ్యక్తి.

**gof'fer,** (గాఫర్) *vt.* 1) to plate or flute, కాల్చిన ఇనుప యంత్రంతో వంగునట్లు వెంట్రుకలను వంకరలు వంకరలుగా చేయు. 2) to make hair wavy or crimped using a heated iron or similar device, వెంట్రుకలను వంకరలు వంకరలుగా చేయు. 3) to press pleats into a fabric to produce an ornament frill, వస్త్రాన్ని కుచ్చిళ్ళ వలె మడతలుగాచేయు.

**gof'fering,** (గాఫరింగ్) *n.* the process of pressing pleats to produce an ornamental fill using a heated iron or similar implement, కాల్చిన ఇనుప యంత్రంతో వంగునట్లు చేయుట, నిలువుగ్రుడ్లతో చూచు.

**gog-gle,** (గాగిల్) *vt.* 1) to stare with eyes wide open usually in astonishment; కనుగ్రుడ్లు త్రిప్పు, 2) to roll the eyes about, or roll about in the eye socket, *adj.* 3) bulging from the eye socket, కనుగ్రుడ్ల దొబ్బినవి.

**gog'gle-eyed,** (గాగిల్ఐడ్) *a.* with staring eyes, వికారమైన కనుగ్రుడ్లుగల.

**gog'gles,** (గాగుల్స్) *n. pl.* protective glasses, usually made of plastic or glass and fitting tight to the face, కండ్లలో ధూళి పడనియ్యని చలువ సులోచనములు.

**gog'let,** (గగులెట్) *n.* gurglet, an earthenware jug, అకూజా.

**go'ing,** (గోయింగ్) *n.* 1) an act of leaving somewhere, పోవుట. 2) the state of the ground as it effects ease and speed of movement, గమనం. *adj.* 3) currently operating successfully, చక్కగా కొనసాగుతున్న. 4) currently in existence or available, ప్రస్తుతం ఉనికితో ఉన్న. 5) conditions for making progress of anykind, enlargement of the thyroid gland appearing as a swelling of the front of the neck, నడక, గతి.

**goi'tre,** (గోయిటర్) *n.* bronchocele, గొంతుక మీద పుట్టు కాయ.

**gold,** ★ (గోల్డ్) *n.* 1) soft yellow metallic element, బంగారం, సువర్ణం, కనకం. 2) money, riches, wealth, ధనం, ద్రవ్యం, ఐశ్వర్యం. 3) yellow colour, పసుపు పచ్చని రంగు. Jeweller's g. = కల్తీ బంగారం. g. nitride = స్వర్ణ నత్రజనిదం. g. pating = బంగారు మలామా. g. trichloride = స్వర్ణ త్రిహరిదం.

**gold-beat'er,** (గోల్డ్ బీట(ర్)) *n.* somebody whose job is to beat gold and prepare thin gold leaves, కుందనపు తేకు కొట్టువాడు.

**gold'dust,** (గోల్డ్ డస్ట్) *n.* small particles of gold occuring naturally, బంగారుపొడి.

**gold'en,** ★★★ (గోల్డెన్) *a.* 1) made of gold, బంగారు వర్ణమైన with the deep rich yellow colour or sheen of gold. శ్రేష్ఠమైన, excellent, G. rule = ఇతరులను నీ యెడ ఎటుల ప్రవర్తింపవలె ననుకొనెదవో అటులనే ఇతరుల యెడ నీవు ప్రవర్తింపుము. G. wedding = వివాహమైన 50 ఏండ్లకు చేయు ఉత్సవం. 50th anniversary of marriage or its celebration.

**gold'finch',** (గోల్డ్ ఫిన్చ్) *n.* a small flinch with yellow and black markings, బంగారు పిచ్చుక.

**gold-lace,** (గోల్డ్ లేస్) *n.* the border of a cloth or garment laced with tiny gold leaves, బంగారు సరిగ లేక జలతారు.

**gold-leaf,** (గోల్డ్‌లీఫ్) *n.* gold that is beaten out into very thin sheets and used for gilding and lettering, బంగారు రేకు, కుందనపు రేకు.

**gold-proof,** (గోల్డ్ ప్రూఫ్) *a.* proof against bribery, somebody who has not fallen prey for money or bribe, ధనమునకు లేక లంచములకు లోబడని.

**gold'smith,** (గోల్డ్‌స్మిత్) *n.* somebody who makes articles or ornaments out of gold or deals in them, కంసాలి, బంగారు పనివాడు.

**gold-thread,** (గోల్డ్ థ్రెడ్) *n.* the very thin string of gold used for lacing or knitting the boarders of certain garments etc., బంగారు దారం, జలతారు జరీ.

**gold-washer,** (గోల్డ్ వాషర్) *n.* a person who washes ash and collects gold out of the ash, బూడిద కడిగి బంగారం తీయువాడు.

**gold-wire,** **(గోల్డ్ వైౖ(ర్))** *n.* a thin thread like string made of gold, బంగారు తీగ.

**golf** ★★★ **(గోల్ఫ్)** *n.* an out door game in which an array of specially designed clubs with long shafts are used to hit a small ball from a prescribed starting point into a hole, కఱ్ఱతో బంతిని తట్టెడు ఒక విధమైన ఆట.

**golfer,** **(గోల్ఫ(ర్))** *n.* somebody who plays the game of golf, కఱ్ఱతో తట్టెడు బంతి ఆట ఆడువాడు.

**golfing,** **(గోల్ఫింగ్)** *n.* the activity of playing golf, కఱ్ఱతో తట్టెడు బంతి ఆట ఆడుట.

**'gollop,** **(గాలప్)** *vt* : swallow greedily - ఆబగా త్రాగు, మ్రింగు.

**gon'dola,** **(గొండల)** *n.* 1) a narrow flat bottomed boat, used on the canals of Venice that has a curved prow and stern and is moved along with a long pole, ఒక విధమైన పడవ. 2) a basket or cabin suspended from a balloon or airship, గాలిబుడగ క్రింద వేలాడదీయు తట్ట.

**gon'do-lier,** **(గొండలీ(ర్))** *n.* somebody who propels a gondola through the water especially on the canals of venice, పడవ త్రోయువాడు.

**gone,** **(గన్)** *p.p.* of go. absent after leaving somewhere, హాజరులోలేని. Dead and g. = చచ్చిపోయెను. If g. let him go = వెళ్ళితే వెళ్ళనిమ్ము. Lost and g. = నష్టమైపోయినది.

**gong,** **(గన్గ్)** *n.*1) a flat saucer-like bell, a circular bronze plate that makes a resonant sound when struck with a mallet, చేగంట, పెద్దగంట. 2) a round metal bell used as an alarm bell, హెచ్చరిక గంట.

**goniometer,** **(గొనియొమీట(ర్))** *n.* 1) an instrument for measuring angles especially those between crystal faces, కోణమాపకం. 2) a devise for establishing the bearing of an incoming radio signal, రేడియోతరంగాల దిశామాపకం.

**'gono'coccus,** **(గోనకాకస్)** *n* : a bacterium which causes gonorrhoea, గనేరియా వ్యాధిని కలిగించే సూక్ష్మజీవి.

**gon'or-rhoe'a,** **(గనేరియా)** *n.* sexually transmitted disease that causes inflammation of the genital mucous membrane, సెగ సంకటం, తెలుపు సెగ.

**good,** ★★★ **(గుడ్)** *a.* 1) not bad, మంచి. 2) proper, బాగైన. 3) desirable, యోగ్యమైన. 4) fit, మెచ్చదగిన. యుక్తమైన, right; an adjective indicating that something is approved of or desirable, right; సన్మార్గంగల, నీతిగల, moral, virtuous; దయగల, kind, benevolent; నేర్పుగల, clever, skilful; ఉపయుక్తమైన, useful; పనికివచ్చెడు, suited; చెడి పోని, sound; చాల, కొంచెం కాని, not small, considerable. g. morning, g. night & c. = ఒకరికొకరు అభినందనం చేయునపుడు చెప్పుమాటలు. make g. = నష్టము కట్టి యిచ్చు, నష్టం పూర్తిచేయు, –*n.* మంచి బాగు, welfare; మేలు, లాభం, ఫలం, benefit, advantage. g-s, *pl.* సరుకులు, వస్తువులు, wares, commodities. for g. ఖాయంగా, స్థిరంగా, g. and bad = మంచి చెడ్డలు. g. for nothing = పనికిమాలినది. g. fellow = మంచివాడు. A g. many = చాలా, As g. as = సమానమైన In g. faith = శుద్ధాంతఃకరణతో, to make g. = పూర్తిచేయుట, g. fellowship = మంచి సహవాసం.

***synonyms :*** honest, genuine, humane, kind

***antonyms :*** bad, evil, unfriendly, vicious

**good'-breed'ing,** **(గుడ్‌బ్రీడింగ్)** *n.* 1) a person having and showing cultured and civilized way of behaviour, మర్యాదయైన నడవడి. 2) polite manners, నాగరికం, సుశీలం, సుజనత్వం.

**good'-by, good'bye,** ★ **(గుడ్‌బై)** *n. & interj.* 1) used when people part or end a telephone conversation, సెలవు పుచ్చుకొనియెదను, farewell; సెలవు తీసికొనిపోవునపుడు చెప్పు మాట. 2) the act of making a farewell, సెలవు.

**good-friday,** **(గుడ్ ఫ్రైడే)** *n.* Christian holiday observed on the friday before Easter commemorating the death of Jesus Christ on the Cross, క్రీస్తు మరణం నొందిన దినం.

**good'-hu'moured,** **(గుడ్ హ్యూమర్డ్)** *a.* disposed to be good tempered, of a cheerful spirit or reflecting such an attitude, ఉల్లాసమైన, సుస్వభావంగల.

**good'-hu'mouredly,** **(గుడ్ హ్యూమరిడ్లీ)** *adv.* cheerfully and friendly, or reflecting such an attitude, ఉల్లాసంగా, సంతోషంగా.

**good-look'ing,** ★★ **(గుడ్ లుకింగ్)** *a.* 1) handsome, అందంగల. 2) having a pleasant personal especially facial appearance, చూపరియైన.

**good'ly,** **(గూడ్లీ)** *a.* 1) of a pleasing quality, ఇంపైన. 2) pleasant, అందమైన. 3) attractive having a fine appearance, సుందరమైన. 4) comely, పెద్ద. 5) moderately large in quantity or extent, అధికమైన.

**good'man,** **(గుడ్‌మన్)** *n.* 1) the master of a house, the man incharge of a household or family, especially a married man, ఇంటిపెద్ద, యజమానుడు. 2) formerly used as a polite form of address before the surname of a person who was not a gentleman or nobleman, మర్యాద పూర్వకంగా పిలిచేపేరు.

**good-na'tured, (గుడ్‌నేచర్డ్)** *a.*1) of good nature, మంచి గుణం గల. 2) temper or disposition, మంచి స్వభావంగల.

**good'ness,** ★★ **(గుడ్‌నెస్)** *n.* personal, having or showing a pleasant and obliging disposition, virtue or kindness, benevolence, మంచితనం.

**goods,** ★★★ **(గుడ్స్)** *n* : 1) personal belongings, వ్యక్తిగతమైన వస్తువులు. 2) movable property, చరాస్తులు. 3) things for sale, అమ్మకానికి పెట్టిన సరుకు. *adj* : relating to goods, సరుకుకు సంబంధించిన. (eg : *goods freight, goods train, goods transport* etc.)

**good'speed, (గుడ్‌స్పీడ్)** *n.* 1) good success, జయం. 2) good luck, god-speed, used to wish somebody a safe journey or successful endeavour, సఫలం.

**good'-tem'pered, (గుడ్‌టెంపర్డ్)** *a.* 1) having or showing a placid disposition, సులభంగా కోపం రాని. 2) good-natured, సుస్వభావం గల.

**good'wife, (గుడ్‌వైఫ్)** *n.* 1) the mistress of a house, ఇంటామె, ఇల్లాలు. 2) the woman in charge of a household or family, especially a married woman, గృహిణి. 3) polite alternative for Mrs., శ్రీమతికి బదులుగా వాడు పదం.

**good'-will',** ★ **(గుడ్‌విల్)** *n.* 1) friendly disposition towards somebody or something, ప్రీతి. 2) cheerful willingness to do something, ఇష్టము. 3) kindly feeling, దయ. 4) the established popularity of a trading place, అంగడి యొక్క గౌరవం.

**'gooey, (గూయీ)**: 1) sticky, అంటుకొనినట్టి. 2) sickly, జబ్బుగా ఉన్నట్టి. 3) sentimental, మూఢ నమ్మకాలతో కూడిన.

*abs. n :* **gooeyness**

**goof, (గూఫ్)** *n* : 1) a foolish or stupid person, తెలివితక్కువ వ్యక్తి, మందమతి. 2) a mistake, పొరపాటు.

*vt* : mess up, కలగాపులగం చేయు.

*adj :* **goofed**

**'goofy, (గూఫి)** *adj* : 1) stupid, తెలివిలేని. 2) having protruding front teeth, పొడుచుకు వచ్చిన ముందుపళ్ళుగల, ఎత్తుపళ్ళు గల.

**'googol, (గూగల్)** *n* : a number equal to 10 raised to the power of 100, ($10^{100}$), పదియొక్క నూరవ ఘాతం. (ఇది ఎక్కువ వాడుకలో లేని ఊహాజనిత సంఖ్య.)

**goon, (గూన్)** *n* : a stupid playful person, తెలివితక్కువ ఆటకాయితనం గల వ్యక్తి.

**goose, (గూస్)** *n.* 1) a large water fowl with a long neck and webbed feet, పెద్దబాతు. 2) a silly stupid fellow, వెఱ్ఱిమొగం. 3) to poke or pinch somebody on the buttocks, గిలిగింతలు పెడ్తూ పిఱ్ఱలమీద పొడుచుట.


goose

**goose'ber'ry, (గూస్‌బెరి)** *n.* 1) a spiny fruit bush that produces green or red edible berries, సీమలో నుండు ఒక పండు. 2) an unwanted single person with a couple or a group otherwise made up of a couples, వెఱ్ఱివాడు. 3) the acid tasting fruit of a gooseberry plant, ఉసిరికాయ.

**goose-quill, (గూస్‌క్విల్)** *n.* a pen made of the quill of a goose used in former times, pen, బాతుకలం, పేనా.

**goose-skin, (గూస్‌స్కిన్)** *n.* the roughness of skin produced by cold, fear & excitement, ఒడలి గగురుపాటు.

**gor'dian, (గార్డియన్)** *a.* 1) complicated, inextricable, చిక్కైన. 2) To cut the g. knot, చిక్కైన కార్యంను సాధించుట.

**gore, (గోర్)** *n.* 1) thick or clotted blood, పేరిన నెత్తురు. 2) a triangular piece of cloth used in making a loose skirt, త్రిభుజాకారంలో ఉండి స్కర్టులు తయారుచేయటంలో వాడే వస్త్రం. *–vt.* 3) to pierce with the horns, కుమ్ము, కొమ్ములతో పొడుచు. 4) stab, గ్రుచ్చు.

**gorge, (గార్జ్)** *n* 1) throat, కంఠం, గొంతుక, సన్నపుత్రోవ, కబళించు, క్రుక్కు. 2) a narrow passage, గొంతుక మోయతిను. *–vt.* swallow; glut. *–vi.* eat to excess.

**gor'geous,** ★ **(గార్జియస్)** *a.* 1) magnificent, ఉజ్జ్వలమైన. 2) outstandingly beautiful or richly coloured splendid, అతి శోభగల. 3) very pleasant, ఇంపు కలిగించు.

**gor'geously, (గార్జియస్‌లీ)** *adv.* in an out standing beautiful or rich manner, అతి శోభగా.

**gor'geousness, (గార్జియస్‌నెస్)** *n.* the quality or nature of something to be outstandingly beautiful or richly coloured, అతిశోభత్వం.

**gor-get, (గార్జెట్)** *n.* 1) neckplate, a crescent shaped piece of armour for protecting the throat, కంఠకవచం. 2) a circular or crescent shaped ornament worn round the neck, కంఠాభరణం. 3) the part of nun's head dress that covers the neck and the shoulders, సన్యాసిని యొక్క శిరోవస్త్రంలోని భాగం.

**gorgon, (గార్గన్)** *n.* in Greek mythology a monstrous woman with snakes for hair those who looked at her turned into stone, సర్పకేశియను రాక్షసి.

**gorilla,** **(గొరిల్లా)** *n.* 1) the largest ape with a relatively short but very powerful body and coarse dark hair, అడవి మనుష్యుడు, కోతి రూపం గల గొప్ప అడవి జంతువు. 2) a large or brutal person especially a hired one, కిరాయి గూండా, గూండా.

**gor'mand,** **(గార్మాడ్)** *n.* glutton. a person who eats food to larger extent, తిండిపోతు.

**gor'mander,** **(గార్మాండర్)** *n.* glutton. somebody who eats food to a larger extent, తిండిపోతు.

**gor'mandise, gor'mandize,** **(గార్మాండైజ్)** *vi.* eat voraciously, to eat food gluttonously, అతిగా భక్షించు.

**'gormless,** **(గా(ర్)మ్‌లిస్)** *adj* : foolish, lacking sense, తెలివితక్కువ, విచక్షణా జ్ఞానం లేని.

**gorse,** **(గార్స్)** *n.* a shrub with fragrant yellow flowers thick green spines and black pods, ఒకానొక ముండ్ల చెట్టు (ముండ్ల గోరింట చెట్టు).

**gor'y,** **(గోరీ)** *a.* 1) covered with gore or blood, పేరుకొని నెత్తుటితో కప్పబడిన. 2) involving much blood shed, రక్తపాతం కలిగి. 3) horrible arousing horror or terror, భయంకరమైన.

**gos'hawk,** **(గాస్‌హాక్)** *n.* a large fierce hawk with broad rounded wings and a long tail, సాళువం, పెద్ద డేగ.

**gos'ling,** **(గాజ్లింగ్)** *n.* a young goose, బాతుపిల్ల.

**gos'pel,** **(గాస్పెల్)** *n.* 1) a set of beliefs held strongly by a group or person, దృఢమైన విశ్వాసం. 2) good news, శుభవార్త, శుభ వర్తమానం. 3) the life of Jesus Christ, ఏసుక్రీస్తు చరిత్ర. 4) something believed to be absolutely and unquestionably true, అత్యంత యధార్థం. 5) teachings of Jesus Christ, ఏసుక్రీస్తు బోధలు. 6) any one of the biblical books Mathew, Mark, Luke or John, బైబిల్ పుస్తకం.

**gos'samer,** **(గసమ(ర్))** *n.* 1) a kind of fine cobweb floating in the air, కొన్ని కాలములందు గాలిలో తేలుచుండెడు సాలెపురుగు పట్టువంటి పొర. 2) a fabric or gauze that is delicate, sheer and soft, అతి సున్నితమైన వస్త్రం.

**gos'sip,** **(గాసిప్)** *n.* 1) conversation about personal or intimate rumours or facts especially whole malicious, పనిలేని మాటలు, ముచ్చట. 2) informal and chatty conversation or writing about recent and often personal matters, కాలక్షేపపుమాటలు. 3) chitchat, idle talk, సుద్దు. 4) idle tattler, వదరుబోతు. –*vi.* 5) chat, వృథా మాటలాడు. 6) talk idly, ప్రేలు, ఉబుసుపోక మాటలాడు. *n.* 7) a close woman friend, ఆడ స్నేహితురాలు.

**got,** **(గాట్)** *p.t & p.p.* of get.

**goth,** **(గోత్)** *n.* a member of ancient Germanic people who settled south of the Baltic sea and from the 3rd to the 5th centuries founded kingdom in many parts of the Roman empire, బాల్టిక్ సముద్రతీరం యొక్క దక్షిణ భాగమున నివాసమేర్పఱచుకొనిన ప్రాచీన కాలపు యూరపు ప్రాంతపువాడు.

**gothic,** **(గోతిక్)** *a.* 1) barbarous or un civilized, అనాగరికమైన. *n.* 2) somebody who is uncivilized or barbaric, అనాగరికుడు. 3) a style of popular music, ఒక రకమైన సంగీతం.

**got'ten,** **(గాటెన్)** *p.p.* of get.

**gouge,** **(గాజ్)** *n.* 1) a chisel with a curved blade, used for cutting grooves and holes in wood, వంపుగోరు ఉలి. 2) a mark groove or hole usually made with a pointed tool, చిన్న రంధ్రం. *vt.* 3) to cut or scoop out a hole or groove in something usually using a sharp tool, బెజ్జంచేయు.

**gourd,** **(గార్డ్)** *n.* a hard skinned fleshy fruit produced by several different plants, related to cucumbers and marrows eaten when ripe or dried and used as decoration, bowls or cups, గుమ్మడి మొ. కాయ దినుసు. angular g. = బీరకాయ, snake g. = పొట్లకాయ, bottle g. = ఆనపకాయ. bitter g. = చేదు కాకరకాయ.

**grit'ty,** (గ్రిటీ) *a.* 1) resembling, containing or covered with grit, ఇసుకగానున్న, ఇసుకవలె ఉన్న. 2) courageous, resolute or persistent, దృఢమైన, ధైర్యమైన. 3) having a stark realism, యదార్థ దృష్టికల.

**griz'zle,** (గ్రిజిల్) *n.* 1) gray, grey colour, నెరిసిన వన్నె. 2) hair that is grey or streaked with grey, నెరసిన జట్టు. 3) a grey coloured wig, బూడిద రంగు విగ్గు. *vt.* 4) to make something grey or streaked with grey, బూడిదరంగులోనికి మారు. 5) to cry and whine quietly and persistently, ఆపకుండా ఏడ్చు.

**grizz'led,** (గ్రిజిల్డ్) *a.*1) streaked with grey, especially with grey hair, నెఱిసిన వన్నెగల. 2) having hair that is grey or streaked with grey, నెఱిసిన జుట్టుగల.

**griz'zly,** (గ్రిజ్‌లీ) *a.* grayish, నెరిసిన.

**groan,** (గ్రోన్) *vi.* 1) moan in pain or sorrow, మూలుగు. మెల్లగ మొరపెట్టు, దుఃఖంతో నిట్టూర్పు తీయు. –*n.* 2) a long low cry expressing pain or misery, moan, మూలుగు.

**groaning,** (గ్రోనింగ్) *n.* 1) moaning, a long low cry expressing pain or misery, మూలుగు. 2) a complaint; a loud cracking sound, కీచుమనే పెద్ద ధ్వని.

**groat,** (గ్రోట్) *n.* 1) a coin, ఒక నాణెం. 2) grain, especially oats that has been crushed or has had to remove husks, పొట్టుతీసి దంచిన ధాన్యం.

**groats,** (గ్రోట్స్) *n.pl.* grain especially oats that has been crushed or has had the husks removed, పొట్టుదీసిన గోధుమలు మొ. వాని పెద్ద నూక.

**gro'cer,** (గ్రోస(ర్)) *n.* 1) somebody who owns or runs a shop selling food and other house hold goods, భోజనపు సరుకులు, తేయాకు కాఫీ విత్తులు మొ. సరుకులు అమ్మువాడు. *pl.n.* 2) a shop that sells food and other household goods, భోజన సామాగ్రి అమ్మువాని దుకాణం.

**gro'cery,** (గ్రోసరీ) *n.* 1) goods especially food sold in a grocer's shop, తేయాకు, కాఫీవిత్తులు మొ. సరుకులు. 2) the trade or profession of a grocer, భోజన పదార్థములు అమ్మువాని వృత్తి.

**grog,** (గ్రాగ్) *n.*1) a mixture of alcohol, especially rum and water, నీళ్ళు కలిపిన సారాయి. 2) a beverage that contains alcohol, సారాయి.

**grog-blossom,** (గ్రోగ్‌బ్లసమ్) *n.* the pimple that raises on the nose shine like a blossom of a young woman, ముక్కుమీద మొటిమ.

**grog'gy,** (గ్రోగీ) *a.* 1) of or like a mixture of alcohol and water, నీళ్లు కలిపిన సారాయి వంటి. 2) feeling week or dizzy especially because of illness or over indulgence, తలత్రిప్పుడు, నీరసంగా బాధపడుచున్న.

**grog-shop',** (గ్రోగ్ షాప్) *n.* a shop where grog is sold, సారాయి దుకాణం.

**grog'ram,** (గ్రోగ్‌రామ్) *n.* a stiff fabric of silk and wool or mohair, పట్టుతోగాని, ఊలుతోగాని నేయబడిన ఒక విధమైన ముతక వస్త్రం, మైనపు గుడ్డ.

**groin,** (గ్రోయిన్) *n.* 1) the loin or the region between the abdomen and the thigh, గజ్జ, పొత్తికడుపునకు, తొడకును నడిమి ప్రదేశం. 2) the genitals especially the testicles, మర్మావయవములు. 3) a curved line forming the edge between two intersecting vaults, స్తంభాల, ఆర్చీల మధ్యన ఉండు ధనురాకార రేఖ.

**groom,** (గ్రూమ్) *n.* 1) somebody whose job is to look after horses by cleaning them and their stables, horsekeeper, గుఱ్ఱపువాడు. 2) any of various officers in a royal house hold,

servant, పనివాడు, నౌకరు. 3) bridegroom, పెండ్లికొడుకు. –*vt.* 4) curry or clean or comb (a horse), (గుఱ్ఱమును) తోము, మాలీసుచేయు. 5) to clean the fur skin or feathers of another animal or of it self often with the tongue, ఒక జంతువు వేరొక జంతువు శరీరమును నాలుకతో నాకి శుభ్రపరచు. 6) to train and prepare somebody for a particular position, ఒక వృత్తి కొరకు తయారుచేయు.

**groom's-man, grooms-man,** (గ్రూమ్స్ మన్) *n.* a man who is an attendant to a bride, groom, తోడు పెండ్లికొడుకు.

**groove,** (గ్రూవ్) *n.* 1) furrow, channel, worn path, rut, పల్లంపడిన గీత, బండి చక్రం మొ. వాని వలన పడుగీత. 2) the track cut in a record, గ్రామఫోన్ రికార్డులో చేయు గీత. 3) a cleft in the rock, రాతిలోని చీలిక. –*vt.* 4) furrow to cut a grove in a surface, పల్లం పడునట్లు గీతగీచు. 5) to play jazz or dance music with a strong beat, సంగీతంను తాళయుక్తంగా పాడు.

**grooved,** (గ్రూవ్డ్) *a.* పల్లం పడునట్లు గీతలు గీయబడిన.

**grope,** (గ్రోప్) *vt.&vi.* 1) feel one's way in the dark, to search for something blindly or uncertainly by feeling with the hands, చీకటిలో చేతులతో తడవు, తడవులాడు, దేవులాడు. 2) to strive blindly or uncertainly for something, మార్గదర్శనం లేకుండా ఉండు. 3) to caress or touch somebody's body for sexual pleasure often roughly, cowardly or without the person's consent, ఒక వ్యక్తికి ఇష్టం లేకుండానే తడుము.

**grop'ingly,** (గ్రోపింగ్లీ) *adv.*in a manner of searching in darkness for something blindly, తడవులాడుచు.

**gross,** (గ్రవుస్) *a.* 1) coarse, మోటైన. 2) rough, మొద్దయిన. 3) not fine or delicate, మడ్డియైన. 4) plain, glaring, ముదురైన. 5) obscene, స్పష్టముగా తెలిపెడు. 5) disgusting or highly unpleasant, సిగ్గుమాలిన. 6) low, obscene, ముతుక. 7) total, without deduction, ముత్తమైన, తరుగులు త్రోయని. ముఖ్యభాగం, మొత్తం, నూటనలుబది నాలుగు. –*n.* 8) (twelve dozen) వస్తువులు, g. measurement = స్థూలమానం. Gg. fault = మహాపరాధం, g.body = స్థూల లేక జడదేహం. g.darkness = అంధతమం. g. error = గొప్ప పొరపాటు. g. ignorance = సంపూర్ణమైన అజ్ఞానం. g. produce= కచ్చితమైన పంట.

**grossly,** (గ్రవుస్లీ) *adv.* 1) rudely, మోటుగా. 2) absolutely, బొత్తిగా. 3) shamefully, కేవలం సిగ్గుకరంగ. G. corrupted = అతిదుష్టం.

**gross'ness,** (గ్రవుస్‌నెస్) *n.* 1) roughness, మోటుతనం. 2) an obscene and rough nature, సిగ్గుమాలినతనం. Passage of g. = అశ్లీల పదజాలం.

**grot,** (గ్రోట్) *n.* 1) a grotto or cave especially one with interesting natural features, గుహ. 2) an imitation cave, especially as an ornamental shelter in a formal garden, కృత్రిమగుహ.

**gro-tesque',** (గ్రోటెస్క్) *a.* 1) strange, వికారమైన, వింతైన, విపరీతమైన. 2) wild, వింతైన, విపరీతమైన. 3) distorted, especially in a strange or disturbing way, విపరీతమైన. 4) a style of art especially in 16th century Europe, in which representation of real and fantastic figures are mixed, కళలో యదార్థతను, కల్పనను జోడించిన విధానం.

**gro-tesquely,** (గ్రొటెస్క్లీ) *adv.* 1) in a ludicrous and wild manner, వికారంగా, వింతగా, విపరీతంగా. 2) in a manner of mixing reality and fentasticity, కల్పనను, యదార్థతను జోడింపుగా.

**gro-tesqueness,** (గ్రోటెస్క్‌నెస్) *n.* 1) strange or fantastic, వింత. 2) the grotesque quality of something, విపరీత్యం.

**grot'to,** (గ్రోటో) *n.* 1) a cave, especially one with interesting natural features, గుహ. 2) an imitation cave especially one with ornamental shelter in a formal garden, శృంగార మండపం.

**grotty,** (గ్రాటి) *adj.* unpleasant, shabby, విచారకరమైన, అసహ్యకరమైన.

**ground,** (గ్రౌండ్) *n.* 1) the surface of the land, నేల. 2) the earth or soil, భూమి. 3) sea bottom, నట్టిల్లు, అడుగు. 4) floor, క్రింద. 5) support, ఆధారం. 6) cause, a reason, a basis, g–s, నిమిత్తం, కారణం, హేతువు. *pl.* 7) sediment, మస్టు, మురికి, గసి. –*vt.* 8) establish, స్థిరపరచు, స్థాపించు. 9) support, మోపు. 10) cause to run aground, దరితట్టించు. –*vi.* 11) run aground, (ఓడ) దరితట్టు, గట్టుతట్టు. *p.t. & p.p.* of grind. A gem g. on a polishing or touch stone = సానపట్టిన మణి. g.by heavy taxes = పన్నుల బాధ వలన చూర్ణమయ్యెడు. gain g. = లాభమును పొందు, విజయం నొందు. Lose g. = నష్టం నొందు

**ground'-floor,** (గ్రౌండ్ ఫ్లోర్) *n.* 1) the floor of a building that is level with a or nearest to street level, క్రింది నట్టిల్లు. 2) the first floor, మొదటి యంతస్తు.

**ground'less,** (గ్రౌండ్‌లెస్) *a.* 1) not based on evidence or reason and not justified or true, నిర్నిమిత్తమైన. 2) causeless, unfounded, కారణం లేని. 3) false, అబద్ధమైన.

**ground-lessly,** (గ్రౌంగ్‌లెస్లీ) *adv.* in a way without having sufficient evidence or reason and in unjustifiable method, నిర్నిమిత్తమైన.

**ground'-nut,** (గ్రౌండ్‌నట్) *n.* the peanut, earth–nut.

**ground plan',** (గ్రౌండ్‌ప్లాన్) *n.* 1) a scale drawing of a floor of a building especially the ground floor, నేల యొక్క పటం. 2) a preliminary plan or general out line of something, ఒక ప్లాను చిత్రం.

**ground'rent',** (గ్రౌండ్ రెంట్) *n.* rent paid by a person who leases land for a specified term, especially with a view to building on it, నేల పన్ను.

**ground'sill',** (గ్రౌండ్ సిల్) *n.* the joist that is nearest the ground in a timber structure, గడప పలక.

**ground'-work,** (గ్రౌండ్ వర్క్) *n.* the basic preparatory tasks that form the foundation for something else, పునాది, ఆధారం, మూలం.

**group,** ★★★ (గ్రూప్) *n.* 1) a number of people or things considered together or regarded as belonging together, collection, crowd. –*vt.* collect, gather to come together as a unit or to bring people or things together to form a unit, గుంపు, సముదాయం. *adj.* 2) relating to groups or forming a group, సమూహములకు చెందిన.

**Group names of animals**

| | | |
|---|---|---|
| Ants | : | colony |
| Bears | : | sleuth, sloth |
| Cats | : | clutter, clowder |
| Cattle | : | drove |
| Crows | : | murder |
| Ducks | : | brace, team |
| Elephants | : | herd |
| Elk | : | gang |
| Fish | : | school, shoal |
| Foxes | : | leash, skulk |
| Geese | : | flock, gaggle, skein |
| Goats | : | trip |
| Gorillas | : | band |
| Hens | : | brood |
| Horses | : | pair, team |
| Hounds | : | cry, mute, pack |
| Kangaroos | : | troop |
| Kittens | : | kindle, litter |
| Lions | : | pride |
| Oxen | : | yoke draught |
| Oysteres | : | bed |
| Parrots | : | company |
| Pigs | : | litter |
| Ponies | : | string |
| Rabbits | : | nest |
| Seals | : | pod |
| Sheep | : | drove, flock |
| Swans | : | bevy, wedge |
| Toads | : | knot |
| Turtles | : | bate |

**grouse,** (గ్రౌస్) *n.* a large game bird that nests on the ground on moors and in forests. ఒక విధమైన వన కుక్కుటము.

**grove,** (గ్రోవ్) *n.* 1) a plantation of trees grown for their produce, తోపు, తోట. 2) a small wood, ఉపవనం.

**grov'el,** (గ్రోవెల్) *vi.* 1) to crawl or lie face down on the ground in humility or fear, నేలబడి పొర్లాడు, ప్రాకు. 2) delight in low things to act in a serviling way, showing exaggerated and false respect in order to please somebody or out of fear, నీచ ప్రవర్తనతో సంతోషించు.

**grov'elling,** (గ్రోవెలింగ్) *a.* 1) mean, నీచుడైన. 2) low, servile showing exaggerated and false respect, తుచ్ఛమైన.

**grov'ellingly,** (గ్రోవెలింగ్లీ) *adv.* in a servile manner showing exaggerated and false respect, నీచంగా, తుచ్ఛంగా.

**grow,** ★★★ (గ్రో) *vi.* 1) to become larger in size through natural development, పెరుగు. 2) increase in size, ఎదుగు. 3) to expand or become larger in any way, హెచ్చుగు. 4) advance, వృద్ధిపొందు. 5) become, ఆగు. 6) result, కలుగు. –*vt.* 7) cultivate, పైరుచేయు. 8) to make something especially plants grow and develop, produce, పెంచు.

*synonyms* : extend, develop, enlarge, increase
*antonyms* : wane, shrink, diminish, decrease

**grow'er,** ★★★ (గ్రోయర్) *n.* a person or organization growing plants of a particular kind, especially as a commercial enterprise, పైరు, లేక పెంచువాడు.

**grow'ing,** ★★★ (గ్రోయింగ్) *a.* 1) becoming big in a natural process, పెరిగెడు, ఎదిగెడు. 2) increasing, హెచ్చుగుచున్న.

**growl,** ★ (గ్రోవల్) *vi.* 1) to make or communicate something by means of a low nonver-

bal sound in the throat that expresses hostility, snarl, గుఱ్ఱుమను. 2) to make a rumbling sound, సన్నని గురగుర ధ్వనినిచేయు. గుఱ్ఱుమను ధ్వని. –*n.* 3) a grumbling sound, గుఱ్ఱుమను ధ్వని. 4) something said in a hostile throaty voice, విరోధంతో అనిన మాటలు.

**grown, (గ్రోన్)** *p.p.* of grow., *adj.* having developed and matured, పెద్దది అయిన.

**grown-up, ★ (గ్రోన్‌అప్)** *a.* 1) relating to or for adults, పూర్ణవయస్సుగల. 2) fully developed and mature, ఎదిగిన. 3) adult, పెద్దవాడై. *n.* 4) an adult person, పెద్దవాడైన వ్యక్తి.

**growth, ★★★ (గ్రోత్)** *n.* 1) the process of becoming larger and more mature through natural development, పెరుగుట. 2) an increasing number, size, power, intensity, ఎదుగుట, పెంపు. 3) growing, వృద్ధి. 4) production, ఉత్పత్తి. 5) produce, పంట. 6) something that grows or has grown, ఎదుగునట్టిది. 7) an abnormal formation of tissue such as a tumour growing in or an organ, అసాధారణ జీవకణం.

**groyne, (గ్రోయిన్)** *n. & vt.* 1) to build such a structure, సముద్రం పొంగి మీదికి రాకుండా అడ్డుగా కట్టలతో కట్టిన ఆనకట్ట. 2) a structure resembling a wall built out into a river or the sea to protect the shore from erosion, ఈ విధంగా ఆనకట్ట కట్టుట.

**grub, (గ్రబ్)** *vt.* 1) dig, త్రవ్వు.–*n.* 2) the worm like larva of various insects especially beetles, పురుగు పిల్ల, 3) food especially a meal, (slang) తిండి, మేత. G.street = కడుపు కక్కుర్తి కొఱకు గ్రంథములు వ్రాయు గ్రంథకర్తల వీధి.

**grudge, (గ్రడ్జ్)** *vt.&vi.* 1) a feeling of resentment or ill-will especially one lasting for a long time, అసూయపడు, సహించలేకపోవు. 2) envy, గిట్టకుండు. 3) to allow give something reluctantly, ఇష్టం లేక యిచ్చు, ఇష్టపడకపోవు. 4) to grumble, మూలుగుకొను. 5) to groan, సణుగు. –*n.* 6) hatred, విరోధం. 7) illwill, పగ. 8) to be envious or resentful of somebody for something, కోపం. 9) secret enmity, గిట్టమి.

**grudg'ingly, (గ్రడ్జింగ్‌లీ)** *adv.* in a reluctant and grudging manner, అనిష్టంగా, మూలుగుకొనుచు, అర్ధాంగీకారంతో.

**gru'el, (గ్రూయల్)** *n.* a thin porridge made by boiling meal especially rice or wheat meal in water, గంజి, జావ, అంబలి.

**'gruelling, (గ్రూయలింగ్)** *n* : 1) harsh punishment, కఠినశిక్ష, 2) exhausting experience, తీవ్ర అలసట కలిగించే అనుభవం.

**grue'-some, (గ్రూసమ్)** *a.* disgusting, involving or depicting death or injury in a disturbing or sickening way, విసుగు లేక అసహ్యం పుట్టించెడు.

**gruff, (గ్రఫ్)** *a.* surly, harsh, abrupt angry or impatient in manner or speech, చిఱచిఱలాడెడు.

**gruff'ness, (గ్రఫ్‌నెస్)** *n.* abrupt angry or impatient speech or manner, చిఱచిఱ.

**grum'ble, (గ్రంబుల్)** *vi & vt.* 1) to complain or mutter in a discontent way, మూలుగుకొను. 2) murmur, సణుగు. 3) rum'ble, గొణుగు. 4) murmur, rum'bler, ఇష్టం లేక యుండు. *n.* 5) a complaint or expression of discontentment, సణుగువాడు, మూలుగుకొనువాడు. 6) a rumbling or growling noise, గొణుగుడు.

**grum'bling, (గ్రంబ్లింగ్)** *n.* 1) complain or mutter, సణుగుకొనుట. 2) making rumbling noises, మూలుగుకొనుట. 3) expressing dissatisfaction, అసంతుష్టి. 4) a muted complaint or protest, అతృప్తి.

**grume, (గ్రూమ్)** *n.* a lump of something, ముద్ద.

**gru'mous, (గ్రూమస్)** *a.* something formed into a lump, ముద్దకట్టిన.

**'grumpy, (గ్రంపీ)** *adj* : ill-tempered, క్రోధ స్వభావం కల. *n* : a grumpy person, ముక్కుమీద కోపం ఉండే వ్యక్తి.

**grunt, (గ్రంట్)** *n.* 1) a half throaty, half nasal noise that a pig makes or a speech sound that resembles it, (పంది) గుఱ్ఱుగుఱ్ఱుమనుట, ఘుర్ఘురం. –*vi.* 2) to make the half nasal, half throaty noise that a pig makes, (పంది) గుఱ్ఱుమని అఱచు, ఘుర్ఘురించు.

**grunt'er, (గ్రంటర్)** *n.* hog, పంది.

**gruntled, (గ్రంట్‌ల్)** *adj.* pleased or happy, సంతోషంగా, తృప్తిగా.

**grunt'ling, (గ్రంట్‌లింగ్)** *n.* a young hog, పందిపిల్ల.

**gryl'lus, (గ్రిలస్)** *n.* an insect resembling like an earwig, కుమ్మర పురుగువంటి పురుగు.

**gua'na, (గ్వానా)** *n.* iguana, ఉడుం.

**gua'no, (గ్వానో)** *n.* accumulated droppings of birds, bats and seals occurring where large established colonies of these animals are situated used as manure to farms and fields, పొలములకు ఎరువుగ నుపయోగింపదగిన ఒకానొక సముద్రపు పక్షియొక్క మలం లేక రెట్ట.

**guar'an'tee', ★★ (గా'రంటీ)** guar'anty, *n.*1) surety, ఉత్తరవాదం, పూచీ. 2) assurance, అభయం.(–tee) 3) surety, పూటపడువాడు. –*vt.* 4) assure, ఉత్తరవాదిగానుండు, పూటపడు. 5) become bound for the soundness of, పూచీపడు. 6) to give a formal usually printed promise that a product will be repaired free of cost if it fails within a specified period, వస్తువుల నాణ్యత, మన్నికకు పూచీపడు. 7) to accept responsibility, బాధ్యతను అంగీకరించు.

**guard,** ★★★ **(గార్డ్)** *vt. & vi.* 1) protect, కాపాడు. 2) protect, defend, రక్షించు. 3) keep watch over, కావలికాచు. *–n.* 4) watch, కావలి, కాపు. 5) a watch, a sentinel, రక్షకుడు, కావలివాడు. చిన్నవాచీ గొలుసు. On the g. = జాగ్రత్తగా.

**guard -chamber, (గార్డ్ చాంబర్)** *n.* guard –room or guard house, కావలివారు ఉండు గది.

**guard-ed, (గార్డెడ్)** *a.* 1) wary or noncommittal. 2) protected, జాగ్రత్తయైన. 3) cautious, జాగ్రత్తగా చెప్పబడిన.

**guard'edly, (గార్డెడ్లీ)** *adv.* in a careful way protecting something, జాగ్రత్తగా.

**guard'ian, (గార్డియన్)** *n.* 1) a protector, who watches over or protects somebody or something or an organisation with a protecting role, పాలకుడు. రక్షకుడు. *–a.* 2) acting as somebody's protector, రక్షణార్థమైన. 3) protecting, రక్షణచేసెడు.

**guard'ian -angel', (గార్డియన్ ఏన్జల్)** *n.* 1) somebody seen as the special protector of somebody's interests, జన్మ సంబంధమైన రక్షకుడు. 2) an angel believed to look after a particular individual, వ్యక్తిగత రక్షకుడు.

**guardianship, (గార్డియన్‌షిప్)** *n.* protection, care, the responsibility taking the care of somebody, పోషణం, సంరక్షత్వం.

**guard'room, (గార్డ్‌రూమ్)** *n.* guard chamber, కావలివారు ఉండుగది.

**gua'va, (గువా)** *n.* the large pear shaped edible fruit of the tropical countries that has red or yellow green skin and cream or pink flesh or its tree, జామిచెట్టు లేక పండు.

**gu'ber-nat'or'ial, (గూబర్నటోరియల్)** *a.* pert. to involving, belonging to or typical of a governor, especially a united states governor, గవర్నరు అనగా పరిపాలకుని సం.

**gud'geon, (గడ్జెన్)** *n.* a small European fresh water fish often used as bait, ఒక చిన్న మంచినీటి చేప.

**guer'don, (గార్డెన్)** *n.* 1) a reward or recompense, ప్రతిఫలం, బహుమానం. *vt.* 2) to give somebody a reward or recompense, బహుమానం ఇచ్చుప్రతిఫలం చూపు.

**guer-ril'la,** ★ **(గెరిలా)** *n.* a member of an irregular paramilitary unit usually with some political objective such as the over throw of the government, బందిపోటు దొంగ. G. warfare = an operation made in small groups to harass and carry out sabotage, యుద్ధమునకు నిలువక శత్రువులపై మాటిమాటికి ఆకస్మికంగా పడుచుండుట.

**guess,** ★★★ **(గెస్)** *vt.* 1) conjecture, ఊహించు. 2) surmise, పోల్చుకొను. 3) to form an opinion about something without enough evidence to make a definite judgement, ఊహించి తెలుసుకొను. *–n.* 4) an act or the process or guessing; ఉజ్జాయింపు. 5) an opinion or answer arrived at by gnashing, conjecture, ఊహ, అంచనా. By g. = అంచనా వలన. Random g. = ఆకస్మికపు అంచనా, ఉజ్జాయింపు.

**guess'work', (గెస్‌వర్క్)** *n.* the process of making guesses or the conclusion arrived at by guessing, ఉజ్జాయింపు.

**guest, (గెస్ట్)** *n.* 1) somebody who receives hospitality, అతిథి. 2) visitor, a person entertained in one's house, విందునకు పిలువబడినవాడు. 3) a creature especially an insect that shares the shelter of another or lives alongside the other as a parasite, వేరు గూడును వినియోగించుకొనే జంతువు.

**guest'-chamber', (గెస్ట్ చాంబర్)** *n.* a room or a small house where guests are entertained, guesthouse, అతిథిశాల, అతిథుల కాహ్వానమిచ్చు గది.

**guf-faw', (గఫా)** *n.* 1) to laugh loudly and raucously, అట్టహాసం, అమితమైన నవ్వు, బాతాఖానీ. 2) a horselaugh, గుఫ్ఫా.

**gug'gle, (గగుల్) =** Gurgle, 1) to make the deep bubbling noise that liquid mates when it is poured from a bottle, బుడబుడమని ధ్వనిచేయు. 2) the sound or act of gurgling; a bubbling sound in the throat, పుక్కిలించిన ధ్వని.

**guid'ance,** ★★ **(గయిడెన్స్)** *n.* 1) direction, త్రోవచూపుట. 2) piloting, systems and devices that control the flight of an aircraft missile or space craft, నడపించుట. 3) advice, advice or counselling, especially counselling given to students on academic matters, ఉపదేశం. 4) leadership or direction, నాయకత్వం.

**guide,** ★★★ **(గైడ్)** *vt.* 1) to lead in the right direction, దారిచూపు. 2) pilot (a ship), నడిపించు, కడపు. 3) advise, సలహాఇచ్చు, ఉపదేశించు. *–n* 4) leader, దారిచూపువాడు. 5) adviser, ఉపదేశకుడు. Spiritual g. = గురువు. G. book = యాత్రస్థులకు దారిని తెలుపు గ్రంథం.

**guide'post', (గైడ్‌పోస్ట్)** *n.* sign-post, a direction post at a road side, త్రోవచూపు స్తంభం.

**guild',** (గిల్డ్) *n.* 1) association, a club, society or other organization of people with common interests or goals, సభ, సమాజం. 2) an associations of merchants or crafts people in medieval India and Europe formed to give help and advice to its members, మధ్యయుగపు వర్తక సంఘములు.

**guilder,** (గిల్డర్) *n.* the standard unit of made up of 100 cents, currency of the Netherlands, హాలెండ్‌వారి ఒక నాణెం.

**guildhall,** (గిల్డ్‌హాల్) (*pl.* guildhalls) *n.* the meeting place of a modern or medieval guild, ఆధునిక లేక మధ్య యుగపు వ్యాపార సంఘం యొక్క సమావేశ స్థలం, వ్యాపార సంఘ సమావేశ భవనం.

**guile,** (గయిల్) *n.* 1) carft, మోసం, వంచన. 2) wile, వంచన. 2) cunning, deceitful and treacherous quality or type of behaviour or particular skill and cleverness in tricking or deceiving people, కపటం.

**guileful,** (గయిల్‌ఫుల్) *a.* crafty; wily, deceitful, having or showing deceit or expectation of being deceived, కపటంగల.

**guile'less,** (గయిల్‌లెస్) *a.* artless, simple, frank, having or showing no deceit or expectation of being deceived, నిష్కపటమైన.

**guil'lo-tine',** (గిలటీన్) *n.* a machine for executing people by beheading consisting of a vertical wooden frame with a grooves for a heavy sliding blade to be dropped from a height on to a person's neck, నేరస్థుని తల తీసి వేసెడు పెద్ద గండ్రగొడ్డలికల సాధనం.

**guilt,**★★ (గిల్ట్) *n.* 1) crime, నేరం. 2) offence, తప్పు, అపరాధం. 3) an awareness of having done wrong or committed a crime accompanied by feelings of shame and regret, పాపం.

**guilt'iness,** (గిల్టినెస్) *n.* criminality, responsibility for a crime or wrong doing or deserving blame or criticism, అపరాధిత్వం.

**guilt'less,** (గిల్టీలెస్) *a.* innocent, not responsible for a crime or wrong doing or not deserving blame or criticism, నిర్దోషియైన, నేరంలేని.

**guilt'lessly,** (గిల్ట్‌లెస్‌లీ) *adv.* innocently, దోష రహితంగా.

**guilt'y,** ★★★ (గిల్టీ) *a.* 1) responsible for wrong doing, తప్పుచేసిన. 2) responsible for crime, అపరాధియైన. 3) criminal, wrong, దోషియైన. 4) involving guilt, wrong, దోషంగల, నేరంగల. To plea g. = నేరస్థుడినని అంగీకరించుట. To plead not g. = నేరస్థుడనుగానని వాదించుట.

***synonyms :*** blame, criminal, responsible, culpable
***antonyms :*** blameless, innocent, guiltless

**guin'ea,** (గిని) *n.* 1) a gold coin worth 21 shillings that was a British unit of currency in sixteenth to 19 centuries, ఒక బంగారు నాణెం. 2) G. fowl = a plump short tailed bird with a bare head and neck, ఒక విధమైన కోడి, పక్షి విశేషం. 3) G. pig = a plump short eared furry domesticated rodent widely kept as a pet and used as a subject in scientific experiments, ఒక విధమైన అమెరికా దేశపు పంది.

**guin'ea-corn,** (గినీకార్న్) *n.* జొన్నలు.

**guinea-fowl, guin'ea-hen,** (గినిఫౌల్) *n.* a plump short tailed bird with a bear head and neck and the female of guinea fowl, సీమకోడి, గినీ కోడి.

**guin'ea-pig,** (గినీపిగ్) *n.* a plump short eared furry domesticated rodent native to South America widely kept as a pet and used as a subject in scientific experiments, సీమ పందికొక్కు, బరిణె పంది.

**guise,** (గయిజ్) *n.* 1) a shape or form especially a changed one, in which something presents itself or is presented, appearance, వేషం, దుస్తు. 2) personal appearance, garb, వైఖరి, రూపం, ఆకారం. False g. = deceptive or false outward appearance, అబద్ధపు రూపం.

**gui-tar',** ★★★ (గిటార్) *n.* a musical instrument with a long neck, a flat body shaped like a figure of eight and usually six strings that are plucked or strummed, వీణవంటి వాద్య విశేషం.


guitar

**gulch,** (గల్చ్) *n.* gully, a small rocky revive, especially one with a fast flowing stream running through it, బంగారు రేణువులుగల కనుమ, జల ప్రవాహంచే కొండలో నేర్పడినసందు.

**gu-lan'cha,** (గులాన్చా) *n.* extract of g. = తిప్పతీగ, గుడూచి. తిప్పసత్తు.

**gules,** (గుల్స్) *n.* the colour red on a coat of arms, ఎఱుపురంగు.

**gulf,** (గల్ఫ్) *n.* 1) a large inlet of a sea similar to a bay but often longer and more enclosed by land, భూమిలోనికి చొచ్చియుండు సముద్రభాగం. 2) a deep wide hole in the ground, abyss, సింధుశాఖ, పల్లం, అగాధం, భూమిలోని పెద్ద రంధ్రం. 3) a great difference regarded as dividing or separating people or groups, అత్యంత భేదం, పెద్ద తేడా. G. stream = మెక్సికో అఖాతం నుండి ప్రవహించు వేడినీటి ప్రవాహం.

**gull,** ★★★ **(గల్)** *vt.* 1) to trick or deceive somebody, మోసంచేయు. 2) cheat, వంచించు. –*n.* 3) a fairly large web-footed white and grey sea bird with yellow beak, సముద్రపు కాకివంటి ఒక పక్షి. 4) dupe, మోసం. 5) somebody who is easily deceived, మోసపోయినవాడు.

**gul'let, (గలిట్)** *n.* the oesophagus or throat, కుతుక, కంఠనాళం, అన్నవాహిక.

**gul'ly, (గలీ)** *n.* 1) a gutter, open drain or other artificial channel for water especially one at a road side, కాలువ. 2) a narrow path between buildings or fences, భవనాల మధ్యనగల సన్నని మార్గం. 3) a channel or small valley especially one carved out by persistent heavy rainfall, వాగు. 4) a narrow passage between two rocky slopes on a mountain, సందు.

**gul'ly-hole', (గలీహోల్)** *n.* the hole that is dug or made naturally to let out water from a household or other building.

**gulp, (గల్ప్)** *vt.* 1) swallow up fastly, గుటుక్కున మ్రింగు. To g. up = గుటుక్కున మ్రింగు, –*n.* 2) a swallow, ఒక గ్రుక్క, గ్రుక్కెడు.

**gum,** ★**(గమ్)** *n.* 1) a sticky substance formed inside some plants, especially trees that hardens when exposed to air and dissolves when put in water, adhesive, బంక, జిగురు. 2) the flesh or tissue which covers the teeth, దంతమాంసం, పంటి చిగురు, పంటి కుదురు. G. Arabic = తుమ్మబంక, G.elastic = రబ్బరు, –*vt.* జిగురుతో అంటించు.

**gum'boil, (గమ్‌బాయిల్)** *n.* an abscess on the gum, especially near the root of a decayed tooth, చిగురు వాపు.

**gumdrop,(గమ్‌డ్రాప్)** (*pl.* gumdrops) *n.* a chewy fruit-flavoured candy coated with sugar, పండ్ల వాసనతో చీకటానికి వీలైన పంచదార పాకం పూసిన తీపి పదార్థం.

**gum'my, (గమీ)** *a.* 1) sticky, like gum especially in being sticky or thick and slow flowing, బంకగానున్న. 2) covered clogged or stuck together with a sticky substance of some kind, బంకతో నిండి గట్టిపడిపోయిన.

**gun,** ★★★ **(గన్)** *n.* 1) weapons that fires bullets, musket, తుపాకి. 2) cannon, ఫిరంగి. Machine gun = మరతుపాకి, మరయే గుండ్లను తీసికొను ప్రేల్చెడు తుపాకి. A great g. = గొప్ప తుపాకిని ప్రేల్చుట, To blow a great g. = Son of a g. = దురాత్ముడు.

**gun'bar'rel, (గన్‌బారెల్)** *n.* the cylindrical pipe attached to the main part of the gun to allow bullet to travel straight, తుపాకి గొట్టం.

**gun'boat', (గన్‌బోట్)** *n.* a small fast ship with large guns mounted on it, యుద్ధంలో ఫిరంగు లెక్కించి కాల్చు పడవ.

**gun-carriage, (గన్ క్యారిజ్)** *n.* a platform with wheels on which a large military gun is mounted and transported or on which a coffin is laid during state funerals, ఫిరంగి బండి.

**gun'-cot'ton, (గన్‌కాటన్)** *n.* a chemical compound produced by the reaction of nitric acid and sulphuric acids on cellulose, used in the manufacture of plastics, explosives and lacquers, తుపాకిమందుకు బదులుగా ఉపయోగించెడు గంధక ద్రావకాదులలో నానవేసిన దూది.

**gun-metal, (గన్‌మెటల్)** *n.* 1) a dark grey bronze formerly used to make cannons, తొమ్మిది పాళ్ళు రాగియును ఒక పాలు తగరమును చేర్చి ఫిరంగులు చేసెడు లోహం. 2) any of various dark grey alloys formerly widely used to make household and industrial items and children's toys, బూడిదరంగులోని ఏదైనా లోహం.

**gun'nel, (గనెల్)** = Gunwale, the top edge of a ship's sides that forms a ledge round the wholeship above the deck, ఒక ఓడ ప్రక్కభాగం యొక్క ఎత్తైన భాగం.

**gun'ner, (గనర్)** *n.* one who works on a larger gun, cannoneer, తుపాకి లేక ఫిరంగి కాల్చువాడు.

**gun'nery, (గనరీ)** *n.* 1) the science of artillery or the knowledge and techniques involved in the effective use of guns or in their design and construction, యుద్ధమందు ఫిరంగులను ఉపయోగించు విధమును గుణించిన శాస్త్రం. 2) the use of guns, especially of large guns in battle, ఫిరంగుల ఉపయోగం.

**gun'ning, (గనింగ్)** *n.* to fire guns and motors, తుపాకులు ప్రేల్చుట.

**gun'ny, (గనీ)** *n.* 1) a kind of coarse jute or hemp cloth sack commonly used for making sacks, అంకెం. 2) a sac made from such cloth, గోనె.

**gun'pow'der, (గన్‌పౌడర్)** *n.* an explosive mixture of potassium nitrate, charcoal and sulphur formerly used as the charge in fire arms, తుపాకిమందు.

**gun'shot', (గన్‌షాట్)** *n.* 1) the reach or range of a gun, తుపాకి లేక ఫిరంగి గుండు పోవు దూరం. 2) the sound of a gun being fired, ఫిరంగి శబ్దం. 3) bullets or shots fired from a gun, పేల్చిన గుండ్లు.

**gun'smith',** (గన్‌స్మిత్) *n.* somebody who is a manufacturer of guns and repairs fire arms or sells them in a shop, తుపాకులు చేయువాడు.

**gun'stick,** (గన్‌స్టిక్) *n.* the trigger of a gun that when pressed activates the gun, తుపాకి గుఱ్ఱం.

**gun'stock',** (గన్‌స్టాక్) *n.* the shaped wooden or metal handle of a rifle that is pressed against the shoulder when the rifle is being fired, తుపాకి యొక్క కుండా లేక అడుగు.

**gun'ter,** (గంట(ర్)) *n.* రెండు అడుగుల రాళ్ళకఱ్ఱ (కొన్ని విధములయిన లెక్కలు కట్టునప్పుడు పనికివచ్చేది.)

**gun'wale,** (గన్‌వేల్) *n.* the top edge of a ships that forms a ledge round the whole ship above the deck, ఓడయొక్క పై అంచు.

**gur'gle,** (గార్గిల్) *vi.* 1) flow with a purling sound, (పారెడు నీరు) జిల జిలమని ధ్వనిచేయు. 2) to make the deep bubbling noise that liquid makes when it is poured from a bottle, గుడగుడమని ధ్వనిచేయు. 3) to make a bubbling sound in the throat or to say something with a bubbling sound, పుక్కిలించిన ధ్వని.

**gur'glet,** (గార్గ్లెట్) *n.* goglet, a water jug, కూజా.

**gush,** (గష్) *vi.* 1) to flow out, or to send a liquid out, rapidly and in large quantity, వేగంతో స్రవించు. 2) issue with force, బయలువెడలు, ఝల్లున ప్రవహించు. –*n.* 3) a rapid flow or stream that flows from somewhere, బలంతోపడిన ధార. 4) an out burst of over emotional speech or behaviour, ఆవేశంతో మాటలు వెళ్ళకక్కు.

**gus'hing,** (గషింగ్) *a.* something like a liquid that flows rapidly, వేగంతో స్రవించెడు.

**gus'hingly,** (గషింగ్లీ) *adv.* in a rapid flow or stream, వేగ స్రవంతో.

**gus'set,** (గసెట్) *n.* a piece of fabric, usually triangular in shape inserted in a garment when added strength or freedom of movement if needed, చొక్కాలకు బలంగ నుండుటకై వేయబడు అతుకు గుడ్డ.

**gussy up,** (గస్అప్) *tran. v.* to dress somebody in fancy clothes, or decorate something elaborately (informal), తళుకు తళుకు బట్టలు తొడుగు లేక ఆడంబరంగా అలంకరించు.

**gust,** (గస్ట్) *n.* 1) a sudden, a violent blast of wind, పెద్దగాలి, ప్రబలవాయువు. 2) an out burst of emotion such as anger, ఆవేశంతో ఊగిపోవుట.

**gust'ful,** (గస్ట్‌ఫుల్) *a.* wind, blowing in a terrible manner, తుపానుగానున్న.

**gust'fully,** (గస్ట్‌ఫులీ) *adv.* blowing of wind in a terrible manner, తుపానుగా.

**gust'iness,** (గస్టీనెస్) *n.* being in terrible blow of wind, తుపానుగానుండుట.

**'gusto,** (గస్టీనెస్) *n* : enjoyment or vigour, ఆనందం, శక్తి.

**gust'y,** (గస్టీ) *a.* tempestuous, తుపానుగానున్న.

**gut,** (గట్) *n.* 1) bowel, the whole of the alimentary canal in people and animals from the mouth to the anus, కడుపులోని ప్రేగు. 2) somebody's belly especially if it is noticeably large, పొట్ట.

**gutta,** (గటా) *n.* 1) a drop of a medicine, బిందువు. 2) gum, జిగురు. 3) an ornament carved on a doric entablature, ఒక ఆభరణం.

**gut'ta-per'cha,** (గటాపార్చా) *n.* 1) a soft pliable substance made from the latex taken from a malasian tree used in soft balls for water proofing, రబ్బరువంటి ఒక పదార్థం. 2) tree from which gutta-percha is taken, ఈ పదార్థం తీయు చెట్టు.

**gutta-serena,** (గటాసెరీనా) *n.* the water available in the oyster of a pearl, ముత్యంలోని నీరు.

**gut'ter,** (గట(ర్)) *n.* 1) a metal or plastic channel on a roof for carrying away rain water, మురికినీరు పోవు కాలువ. 2) drain, హీననీచ స్థాయికి దిగిన స్థితి, 3) an impoverished and degraded existence or way of life, హీననీచ స్థాయికి దిగిన స్థితి. 4) the blank space formed by the inner margins of two facing pages of a book, పుస్తకంలోపలి మార్చిన గీత.

**'gutteral,** (గటరల్) *adj* : 1) throaty, బొంగురుగా ఉన్న. 2) sounded from the back of the throat, అంగుడి నుండి ధ్వని వచ్చునట్టి.

**gutter'-blood',** (గటర్‌బ్లడ్) *n.* a birth that took place in a heinous family or class, నీచపు పుట్టుక.

**gutter'-snipe',** (గటర్‌స్నాయిప్) *n.* 1) a child who wears dirty ragged clothes, has rough manners and lives in the streets, వీధులలో తిరుగు నీచపు పిల్లవాడు. 2) somebody with a vulgar manner, especially somebody with lower class back ground, నిమ్న వర్గమునకు చెందినవాడు.

**gut'tural,** (గటరల్) *a.* 1) pert. to or produced in the throat, characterized by harsh and grating speech sound made in the throat or toward, the back of the mouth, కంఠ్యమైన, కంఠమందు ఉచ్చరింపబడిన. –*n.* 2) a speech sound formed in the throat or at the back of the mouth, కంఠ్యం, కంఠజన్యవర్ణం.

**guy,** ★★ (గై) *n* : 1) a boy or man, (informal use). 2) an effigy in rugged clothing, దిష్టిబొమ్మ. 3) person dressed in an ugly manner, అందవికారంగా దుస్తులు వేసుకున్న వ్యక్తి.

**guz'zle,** (గజల్) *vi.* to eat or drink something greedily or consume something rapidly and in large quantities, మిక్కుటంగా కల్లు త్రాగు.

**guz'zler,** (గజ్ల(ర్)) *n.* an immoderate drinker or voracious eater who takes in rapidly and in large quantities, మిక్కుటంగా కల్లు త్రాగినవాడు.

**gy'al,** (గైల్) *n.* గవయం, మనుబోతు – గురుపోతు అను మృగం.

**gym,** (జిమ్) *abbr.* for gymnasium

**gymkhana,** (జింఖానా) *a.* a building equipped for physical exercises or physical training of various kinds, తాలింఖానా, వ్యాయామం చేయువారు సాధన చేయు స్థలము, వ్యాయామశాల.

**gym-na'sium,** (జిమ్నాజియం) *n.* a place for the practice of gymnastic exercises or physical training of various kinds, గరిడీశాల, కసరత్తు లేక సాము చేసెడు ఇల్లు.

**gym'nast,** (జిమ్నాస్ట్) *n.* 1) athlete, కసరత్తు చేయువాడు. 2) one who practises or teaches gymnastic exercises, కసరత్తు నేర్పువాడు. 3) somebody who is good at gymnastics, especially somebody involved in gymnastics as a competitive sport, సాహసక్రీడలు చేయువాడు.

**gym-nas'tic, gym-nas'tical,** (జిమ్నాస్టిక్, జిమ్నాస్టికల్) *a.* 1) athletic, relating to or involving gymnastics, సాము సం., కసరత్తు సం. 2) involving or demonstrating athletism and agility, క్రీడా సంబంధ చురుకుదనంకల.

**gym-nas'tics,** (జిమ్నాస్టిక్స్) *n. sing.* 1) athletics, కసరత్తు, సాము. 2) physical training using equipment such as bars, rings and muscular strength, ప్రత్యేక పరికరాల ఉపయోగించి చేయు శరీర వ్యాయామం. 3) the competitive sport in which athlete performs a series of exercises on piece of gymnastic equipment, ప్రత్యేక వ్యాయామ పరికరాలను ఉపయోగించి పోటీ క్రీడలలో పాల్గొనుట.

**gym-nosperms,** (జిమ్నోస్పెరమ్స్) *n.* a woody vascular plant such as conifer, cycad or ginglo in which the ovules are carried naked on the scales of a come, నగ్నబీజములు.

**gyn'archy, gy-nocr'acy,** (గైనార్కీ, గైనాక్రసి) *n.* 1) the ruling of a country by a woman, స్త్రీ పరిపాలనం. 2) an actual or theoretical political dominance by woman or a political system that gives supremacy to woman, స్త్రీ రాజ్యపాలనం.

**gynacolgy,** (గైనకాలజీ) *n.* 1) the branch of medicine of womens health especially with the health of women's reproductive organs, వైద్యశాస్త్రంలోనొక శాఖ. Gyn'archy, Gynoc'racy, స్త్రీరోగ విజ్ఞానం. *n.s.* స్త్రీలవలని పరిపాలనం, స్త్రీ పరిపాలనం.

**gyp'sum,** (జిప్సమ్) *n.* a naturally occurring colourless or white mineral hydride calcium sulphate, that is used to make cement or plaster of paris, ఒక లోహ సంబంధమయిన వస్తువు, హర శోతం.

**gyp'sy,** (జిప్సీ) *n.* somebody who has a nomadic or unconventional life style, ఎఱుకలవాడు, సంచార జీవనుడు.

**gy'rate,** (గైరేట్) *vi.* revolve, to move with a circular or spiral motion especially around a fixed central point, గిఱ్ఱునతిరుగు.

**gy-ra'tion,** (గైరేషన్) *n.* 1) movement in a circle around a fixed centre, గిఱ్ఱున తిరుగుట. 2) a spiral or coil shaped thing or part, తిరుగునట్టిది.

**gyve,** (జైవి) *n.* 1) a fetter or shackle usually for the leg, కాలి సంకెల. *vt.* 2) to shackle or fetter somebody especially by the leg, సంకెలలు వేయు.

# H

**H**(ఎచ్) *n* : 1) the eighth letter of the English alphabet in the higher case, ఆంగ్ల అక్షరాలలో ఎనిమిదవ అక్షరం. పెద్ద అక్షరం. 2) anything in the form of a H. ఈ అక్షరం ఆకారంలో వున్న వస్తువు. (కొంత మంది దీనిని హెచ్ అని పలుకుతారు. కాని ఇది ప్రమాణీకృత ఉచ్ఛారణ కాదు.) 3) a symbol for certain elements or an abbreviation for words, కొన్ని మూలకాలకు చిహ్నంగాను, కొన్ని పదాలకు సంక్షిప్తంగాను ఉపయోగపడేది. 4) one of the letters of the group, ఒక ఎచ్ అను అక్షరము. (eg : *There are two H's in Howrah.*) 5) the eighth of a series, శ్రేణిలో ఎనిమిదవ స్థానము.

**h** (ఎచ్) *n* : 1) the eighth letter of the English alphabet in the lower case, ఆంగ్ల అక్షరమాలలో ఎనిమిదవ చిన్న అక్షరం. 2) a symbol for certain elements and abbreviation for words, కొన్ని మూలకాలకు చిహ్నంగాను , కొన్ని పదాలకు సంక్షిప్తంగాను ఉపయోగపడేది.

**ha,** ★★ (హా) *interj.* 1) expressing various emotions like triumph, surprise, scorn or happiness depending on the way the speaker speaks it, ఆహా! అయ్యో!. 2) a word repeated to represent in writing the sound of laughter, నవ్వును వ్యక్తపరచు పదం.

**habeas-cor'pus,** (హెబియస్ కార్పస్) *n.* 1) a writ issued in order to bring somebody who has been detained, into court usually for a decision on whether the detention is lawful, చెరసాల అధికారికి ఖైదీని తెచ్చి చూపి అతనిని నిర్బంధించిన కారణాన్ని వ్యక్తపరుస్తూ జారీచేసిన ఆజ్ఞాపత్రం, 2) H. Act, ప్రజావ్యక్తిత్వ రక్షకశాసనం.

**hab'er-dash'er,** (హా'బర్డ్యాష(ర్)) *n.* 1) a dealer in small wares, చిల్లర సామానులు అమ్ముకొనువాడు. 2) somebody who deals in small articles used in sewing, కుట్టు సామానులు అమ్మువాడు. 3) somebody who owns or works in a store that sells men's clothing accessories, పురుషుల దుస్తుల వ్యాపారి.

**haber-dash'ery,** (హా'బర్డ్యాషరీ) *n.* 1) small wares, the items sold by a haber dasher, చిల్లర అమ్మకపు సరుకులు. 2) a shop or a department in a larger store that sells haberdashery, చిల్లర సామాన్లు అమ్ము దుకాణం.

**hab'er-dine',** (హా'బర్డైన్) *n.* a kind of fish that is salted and dried, ఉప్పుతో ఎండబెట్టిన ఒక విధమైన చేప.

**ha-ber'geon,** (హబర్జియాన్) *n.* a short hauberk, a sleeveless chain mail jacket worn under armour, వక్ష కవచము.

**ha-bil'iment,** (హా'బిల్మెంట్) *n.* 1) a garment, h-s. *pl.* బట్ట, వస్త్రం, 2) dress, clothing or an item of clothing, దుస్తులు. (–s) *n.pl.* 3) the equipment and gear needed for a task or activity; ప్రత్యేక సరంజామా. 4) items of clothing associated with somebody's work or position or an occasion. ప్రత్యేక దుస్తులు.

**ha-bil'itate,** (హా'బిలిటేట్) *vi.&vt.* 1) to qualify for employment or an office, ఉద్యోగమునకు తగియుండు. 2) to provide a mine with the equipment and money needed for operation, గని త్రవ్వుటకు మదుపు పెట్టు. 3) to clothe somebody in a particular way, వస్త్రములు ప్రత్యేక రీతిలో ధరించు.

**hab-it,** ★★ (హా'బిట్) *n.* 1) an action or behaviour pattern that is regular, repetitive, and often unconscious, అభ్యాసము, అలవాటు. 2) an addiction to drug, అలవాటుకు బానిస అగు. 3) custom, practice, మామూలు, వాడుక. 4) special clothes associated with somebody's work or position or an occasion, attire, dress, ఉడుపు, దుస్తు. –*vt.* 5) clothe, to dress somebody in clothing distinctive to a party, ఉడుపుచేయు.

**hab'itable,** (హా'బిటబుల్) *a.* 1) considered fit to be lived in a place, వాసము చేయదగిన. 2) inhabitable, వాసయోగ్యమైన.

**hab'itant,** (హా'బిటెంట్) *n.* 1) somebody living in a place, నివాసి. 2) inhabitant, వాసము చేయువాడు.

**'habitat,** (హా'బిటట్) *n* : the natural home of a living being, జీవరాసుల సహజ నివాస స్థలం.

**hab'i-ta'tion,** (హా'బిటేషన్) *n.* 1) a place to live, వసతి. 2) the occupancy of a place by people or animals, వాసము,వాసస్థానం. 3) a dwelling house, abode, ఇల్లు, ఉనికిపట్టు. 4) a group of dwellings and their inhabitants, నివాసములు.

**hab'ited,** (హా'బిటెడ్) *p.p. & a.* dressed, ఉడుపువేయబడిన.

**habit-forming,** (హా'బిట్ ఫామింగ్) *adj.* said of a drug, activity, etc: likely to become a habit or addiction, వ్యసనముగా మార్చు లేక మారు, వదలలేని అలవాటు అగు, అలవాటుగా మారు లేక ఆ అలవాటుకు వ్యసన పరునిగా మార్చటానికి తగిన స్వభావం లేక చర్యను గురించి తెలుపుటకు వాడు పదం.

**ha-bit'ual, (హా'బిట్యువల్)** *a.* 1) done regularly and frequently, వాడుకయైన. 2) continuing in some practice as a result of an ingrained tendency, అలవాటైన. 3) customary, usual, మామూలైన. 4) h.drunkard, నిత్య పానాసక్తుడు, త్రాగుబోతు. 5) h.worker, క్రియాశీలుడు.

**ha-bit'ually, (హా'బిట్యువలీ)** *adv.* 1) continuing in some practice, వాడుకగా. 2) as a habit, మామూలుగా.

**ha-bituate, (హా'బిట్యుయేట్)** *vt.* 1) to a custom a person or animal to something through prolonged and regular exposure, అలవాటుపరచు. 2) to learn or teach somebody to ignore something, వాడుకపరచు, అభ్యాసము కలుగజేయు. 3) become accustomed to, మప్పు, అలవాటుపడు.

**ha-bit'u-ation, (హా'బిట్యుయేషన్)** *n.* 1) the act of becoming accustomed to something through prolonged and frequent exposure, accustoming, అలవాటు కలుగ జేయుట. 2) habit, అలవాటు.

**hab'itude,(హా'బిట్యూడ్)** *n.* a tendency to act in a particular way, అలవాటు.

**habit'ue, (హా'బిట్యూ)** *(fr.), n.* somebody who visits a place regularly, తరచుగా వచ్చే వ్యక్తి.

**hachure, (హా'చర్)** *n.* 1) a system of parallel lines on a map to show the contours of hills, in which the closeness of the lines indicates steepness, పర్వత ఉన్నతి తెల్పు సమాంతర రేఖలు, పర్వతోన్నత రేఖలు, పర్వతం, దేశపటంలలో కొండలు యొక్క ఉన్నతి (ఎత్తు)ను తెలియజేయు సమాంతర రేఖలచేత సూచించు విధానంన వాడు రేఖలు. ఈ రేఖలు దగ్గరగా ఉన్న కొలది, ఎత్తు ఎక్కువఅగుటను సూచించును. 2) any of these lines. *v.* to shade with hachures, ఈ రేఖలు ఏవైనా పర్వత ఉన్నతిరేఖలచేత దేశపటంను సూచించు.

**hack, ★(హా'క్)** *vt.* 1) to cut or chop something by striking it with short repeated blows using a sharp tool such as a knife or an axe, ముక్కలు ముక్కలుగా నరకు. 2) to cut irregularly or into shape or dividing something roughly or carelessly, చిందర వందరగా ఖండించు. *–n.* 3) a horse or a cart that is hired for riding or drilling, hackney, కూలి గుఱ్ఱము లేక బాడుగబండి. *–a.* 4) hired, కూలికి పెట్టుకొనిన, అద్దెకు తీసికొనిన.

**hack'ery, (హా'కరీ)** *n.* a cart driven by bullocks, ఎడ్లబండి.

**hac'kle, (హా'కిల్)** *n.* 1) raw silk etc, *–vt.* చక్కజేయని పట్టు మొ. 2) comb, ఏకు, చిక్కుదీయు, దువ్వు.

**hack'ney, (హా'క్నీ)** *n.* 1) a car, carriage or similar vehicle providing a taxi service, a horse or carriage kept for hire, – *a.* అద్దె గుఱ్ఱము, అద్దె బండి. 2) something that is hired, అద్దెకు ఇవ్వబడిన లేక తీసికొనిన.

**hack'ney-coach', (హా'క్నీకోచ్)** *n.* a hired cart drawn by horse, అద్దె గుఱ్ఱపుబండి.

**hack-ney-man, (హా'క్నీమన్)** *n.* somebody whose job is to hire carts and horses, బండ్లను, గుఱ్ఱములను అద్దెకిచ్చువాడు.

**had, (హ్యాడ్)** *p.t. & p.p.* of have, కలిగియుంటిని మొ.

**had'dock, (హ్యాడక్)** *n.* a North Atlantic fish that is related to but smaller than the cod and it is a popular food fish, ఉత్తర అట్లాంటిక్ ప్రాంతపు చేప.

**hades, (హెయిడీజ్)** *n.* 1) the nether world, the place of departed souls, పితృలోకము. 2) in Greek mythology the under world kingdom inhabited by the souls of the dead, గ్రీకు దేవతల పాతాళ రాజ్యం. 3) in Greek mythology the God of the under world and husband of Persephone, పాతాళ లోకానికి రాజైన గ్రీకు దేవుడు.

**hae'mal, (హీమల్)** *a.* 1) found in or associated with blood or blood vessels, రక్త సం., 2) located in or associated with the side of the body where the heart and major arteries and an vien are found, గుండెకాయస్థితికి చెందిన. 3) Haemachrome, *n.* the coloured matter of the blood, రక్తంలోని రంగుపదార్థం.

**hae'mat'ic, (హీమటిక్)** *a. & n.* relating to or acting on blood, రక్త సం. మందు.

**haematid, (హీమటిడ్)** *n.* the red corpuscle present in the blood, ఎర్ర రక్తకణం.

**hae'metite, (హిమటైట్)** *n.* a mineral that is an important iron ore, ఎర్రని లోహము, ఇనుము యొక్క ఒక ముడి ఖనిజం.

**haemorrhage, (హెమరిజ్)** *n.* 1) a loss of blood from a reptured blood vessel either internally or externally *v.* , రక్తస్ఫోటకం, రక్తస్రావం. 2) to bleed profusely and uncontrollably, అధికంగా రక్తస్రావం అగు.

**haemorrhoids, (హెమరాయిడ్స్)** *n.pl.* painful varicose veins in or near the anus రక్తమూలవ్యాధి, అర్శము గుదాంకురము.

**haematogenesis, (హెమటోజనిసిస్)** *n.* the red corpuscle present in the blood, రక్తజననం.

**haemiid, (హెమీడ్)** *a.* వెన్నెముకకు హృదయం వైపుగా నున్న.

**haemostatic,** (హెమస్టాటిక్) *a.* stopping or slowing down the flow of blood, రక్తస్రావ స్తంభకము.

**haffet,** (ఆఫెట్) *n.* కపోలము, కుంభము.

**haft,** (హా'ఫ్ట్) *n.* 1) the handle of a knife, axe or other weapon or tool, పిడి. *vt.* 2) to fit a weapon or tool with a handle, పిడినివేయు, పిడిబిగించు.

**hag,** (హా'గ్) *n.* 1) an ugly old woman, వికారమైన ముసలిది. 2) a witch, sorceress especially one late in life, మంత్రగత్తె 3) a hag fish, ఒక రకమైన చేప. 4) a demon in the shape of a woman, రాక్షసి. 5) a solid place in a fog, బురదకయ్యలో గట్టిగా ఉండే స్థలం.

**hag-gard,** (హా'గడ్) *a.* 1) worn in appearance, కృశించిపోయిన. 2) tired looking and thin in face, కండ్లులోతుకుపోయిన. 3) wasted , నిరుపయోగమైన. 4) wild and unruly in appearance,ఆకారంలో మోటుగా అడ్డూ ఆపులేని వ్యక్తిగా కనిపించే. 5) a captured wild, adult hawk, పట్టుబడిన పెద్ద డేగ .

**hag'gle,** (హా'గిల్) *vi.* 1) be difficult in bargaining, గట్టిగా బేరమాడు. 2) stick at small matters, స్వల్పమునకు పట్టుదలచేయు. 3) to cut something roughly, మోటుగా ఖండించు. 4) an argument over something in an attempt to reach an agreement, ఒప్పందానికి ముందు చేసే చర్చ లేక వాదన.

**hagi-ographer,** (హా'గియోగ్రఫర్) *n.* 1) somebody who writes biographies of the saints, పుణ్య పురుషుల చరిత్రము వ్రాసినవాడు. 2) somebody who writes biographies that treats their subjects with undue reverence, భక్తిపూర్వక జీవితచరిత్రకారుడు. 3) writer of part of the Hebrew Bible, హీబ్రూ బైబిల్ కొంత భాగం వ్రాసిన వ్యక్తి.

**hagi-og-raphy, hagi-ol'ogy,** (హా'గియోగ్రఫీ, హా'గియోలజి) *n.* 1) biography of a saint or saints, పుణ్య పురుషుల చరిత్ర. 2) biography that treats their subjects with undue reverence, భక్తి పూర్వక జీవిత చరిత్ర. 3) literature about the lives of the saints, ఋషులను మునులను గురించిన చరిత్రలు. 4) biography of a saint or a collection of such biographies, ఋషి జీవిత చరిత్ర.

**hah,** (హ) *interj.* 1) ha or haw, హా! ఆహా! అయ్యో! a word repeated to represent in writing the sound of laughter, నవ్వును వ్యక్తీకరించు.

**hail,** (హెయిల్) *n.* 1) frozen rain, వడగండ్లు. 2) hail-stones,వడగండ్లు. 3) pouring down of something harmful, ప్రమాదకరమైనవి కురిపించుట. 4) salutation, వర్ధిల్లు, దండము, నమస్కారము. –*vi.* 5) come, వచ్చు, తన స్థలము పేరు మొ. చెప్పుకొనుచు వచ్చు. – *vt.* 6) accost, call loudly to or after, address, కేక వేసి పిలుచు, అఱచి పిలుచు. 7) salute, నమస్కారము చేయు. –*interj.* దండము నమస్కారము. – *a.* ఆరోగ్యముగా నున్న, to h. from = వచ్చిన.

**hail'storm',** (హెయిల్ స్టామ్) *n.* frozen raindrop. a pellet of ice, a storm that includes a downpour of hailstones, వడగళ్ళ వాన, కరక.

**hair,★★★** (హెయిర్) *n.* 1) any of the fine strands that grow on the skin of a person or animal, వెంద్రుక. 2) the mass of fine flexible protein strands that grow from follicles on the skin of a person or animal especially those on somebody's head, రోమము, వెంద్రుకలు, రోమసముదాయము, కొప్పు. 3) a fabric made from animal hair, జంతు రోమములతో నేసిన వస్త్రం. 4) a tiny amount or degree, కొద్దిపాటి మొత్తం ధనం.

**hair'breadth,** (హెయిర్‌బ్రెడ్త్) *n.* 1) a minute distance, వెంద్రుకంత వెడల్పు. –*a.* 2) very narrow, exceedingly narrow, వెంద్రుకయంత వెడల్పుగల, సన్నమైన. ah. escape = కొంచెములో తప్పిపోవుట.

**hair'clo'th ,** (హెయ(ర్) క్లాత్) *n.* a fabric or cloth made of animal hair, కంబళి, గొంగళి.

**haircut, ★** (హెయిర్‌కట్) *n.* 1) the cutting of someone's hair, క్షవరము. తలపై గల వెంద్రుకలను కత్తిరింప చేసుకొనుట. 2) the shape or style in which it is cut, వెంద్రుకలు కత్తిరింప జేసే ఆకారము లేక రీతి.

**hair'dres'ser,★** (హెయిర్ డ్రెసర్) *n.* 1) barber, somebody who cuts, styles, colours or curls hair as a profession, వెంద్రుకలను దువ్వి కత్తిరించు మంగలి. a shop or saloon where a hair dresser works, వెంద్రుకలను అలంకరించువాని దుకాణము లేక మంగలి దుకాణము.

**hair'less,** (హెయిర్‌లెస్) *a.* bald, not having any hair on head or any other part of the body; shaved, బోడి, వెంద్రుకలు లేని.

**hair -pencil,** (హెయిర్ పెన్సిల్) *n.* a fine brush or pencil made of hair, రంగులు వేయు కుంచె.

**hair - powder,** (హెయిర్ పౌడర్) *n.* a perfumed powder for sprinkling on the hair of the head, కొప్పు మీద చల్లుకొనెడు సువాసననిచ్చు పొడి.

**hair'y,★** (హెయిరీ) *a.* 1) covered with hair, వెంద్రుకలుగల. 2) made of hair , వెంద్రుకలతో చేసిన. 3) resembling hair, వెంద్రుకల వంటి.

**hake,** (హేక్) *n.* a marine fish similar to the cod with two dorsal fins and an elongated body, ఒక విధమైన సముద్రపు చేప.

**ha-kim',** (హాకిమ్) *n.* 1) a muslim doctor who uses traditional remedies, వైద్యుడు. 2) a muslim judge, ruler or administrator, మహమ్మదీయుల న్యాయాధీశుడు, పరిపాలకుడు లేక నిర్వాహకుడు.

**hal'berd,** (హా'ల్‌బడ్) *n.* a kind of spear & battle –axe combined, an axe blade and pick with a spearhead on top mounted on a long handle and used as a weapon in the medieval ages, ఒక విధమైన పూర్వకాలపు బల్లెము.

**halcyon,** (హా'ల్స్యన్) *n.* 1) a king–fisher, లకుముకి అను పక్షి. 2) in Greek mythology a bird resembling the king fisher believed to have had the power to calm the waves at the time of winter solstice when it nested at sea, కవికల్పిత పక్షి. –*a.* 4) tranquil and free from disturbance or care. calm, quiet, నెమ్మదిగా నున్న. h. days = నెమ్మదియైన దినములు, two weeks of calm weather during the winter solstice.

**hale,** (హేల్) *a.* 1) healthy, ఆరోగ్యమైన. 2) in robust good health, చిరంజీవ. *vt.* 3) to pull or drag somebody or something with great effort, చాలా కష్టంగా ఈడ్చు. 4) to compel somebody to go somewhere especially to court, ఒక ప్రదేశమునకు పోనిచ్చు.

**half,** ★★★ (హాఫ్) *n. & a.* 1) one of two equal parts, moiety,సగము, అర, అర్ధము. *(n.)* 2) to cut in h.s = రెండు సగములుగ చీల్చుట. 3) h. and h. = సగము సగము. 4) h.done = సగము పనిచేసియున్న. 5) h.bound = అట్టలతోడను తోలు తోడను సగము వఱకు అట్టకట్టబడిన. 6) h.moon = అర్ధ చంద్రుడు. 7) h.cheek = ముఖము యొక్క అర్ధభాగము. 8) h. cracked = సగము బీటవారిన. 9) h. seas over = సగము త్రాగి మత్తుగొనిన. –*adv.* 10) partially, సగము మట్టుకు, కొంతమట్టుకు. 11) imperfectly, అసంపూర్తిగా. plural halves, *n.* 12) either of two periods of play into which some games are divided, ఆడు కాలము. 13) a fare consisting more or less half the ordinary amount, సగము చార్జి.

**half'blood,** (హాఫ్‌బ్లడ్) *n.* 1) somebody who is related to somebody else by having one parent in common, మాఱుతండ్రి లేక తల్లి ద్వారా సంబంధము. 2) the relationship between two people who have one parent in common, మాఱు తండ్రి లేక తల్లి ద్వారా ఒకరికి వేరొకనితో సంబంధము.

**half–bound',** (హాఫ్ బౌండ్) *a.* used to describe a book that is bound on the back and sometimes the corner in one material and on the sides in another, సగము మట్టుకు తోలు అట్టలతో కట్టబడిన.

**half'-bred',** (హాఫ్ బ్రెడ్) *a.* used to describe somebody who has not been brought up with good manners and polished behaviour, చక్కగా మర్యాదలు నేర్చియుండని.

**half–breed,** (హాఫ్‌బ్రీడ్) *n.* 1) one born of parents of different races, సంకరజాతివాడు. 2) an animal or plant that is a hybrid product of two distinct types, సంకరజాతి మొక్క లేక జంతువు.

**half -broth'er,** (హాఫ్ బ్రదర్) *n.* a brother by one parent only or a son of one of somebody's parents by a different partner, మాఱుతండ్రి యొక్క గాని తల్లి యొక్కగాని కుమారుడు.

**half-dead,** (హాఫ్ డెడ్) *a.* tired and worn out, ప్రాణములు పోవుచున్న, అలసి నిస్త్రాణగా ఉన్న.

**half-eaten,** (హాఫ్ ఈటెన్) *a.* something that was eaten without taste or liking, సగము భుజింపబడిన లేక జీర్ణమైన.

**half'hearted,** (హాఫ్ హార్టెడ్) *a.* 1) with little enthusiasm and no real interest in result, పూర్ణమైన ఆసక్తి లేని. 2) indifferent, పూర్తిగా మనస్సు లేని. 3) luke-warm, half heartedly, ఇష్టము లేని. *adv.*

**half -holiday,** (హాఫ్ హాలిడే) *n.* either the morning or afternoon of a working day taken as a holiday, సగము ఆట విడుపు దినము.

**half'-hourly,** (హాఫ్ అవర్లీ) *a.* occurring once every half an hour, అరగంటకొకసారియైన.

**half-learned,** (హాఫ్ లెర్న్‌డ్) *a.* not having full command over a subject or not fully learnt, సగము పాండిత్యముగల.

**half'moon',** (హాఫ్‌మూన్) *n.* 1) the moon at the quarters when half of it is illuminated, during the first or last quarter, అర్ధచంద్రుడు 2) any thing with the shape of a semi circle or crescent, అర్ధచంద్రాకారములో ఉన్న. 3) a pale semi circle at the base of the finger nail, చేతివ్రేలుగోరుపైగల ప్రదేశం.

**half-pay,** (హాఫ్‌పే) *n.* half the wages or salary, సగము జీతము.

**half-penny,** (హాఫ్‌పెన్నీ) *n.*a former British coin worth half an old or new penny, పెన్ని అను నాణెములో సగము.

**half'price,** (హాఫ్ ప్రైస్) *n.* 1) half the usual price, మామూలు వెలలో గాని కూలిలో గాని సగము. *adj. adv.* 2) at half the regular price, సామాన్య ధరలో సగముగా ఉన్న.

**half'read',** (హాఫ్ రెడ్) *a.* not completely studied, having only a little knowledge of something, కొంచెము చదువుకొనిన, స్వల్ప పాండిత్యము గల.

**half'sister,** **(హాఫ్ సిస్టర్)** *n.*a sister by one parent only or a daughter of one of somebody's parents by a different partner, మాఱుతండ్రి యొక్కగాని మాఱు తల్లి యొక్కగాని కుమార్తె.

**half'starved,** **(హాఫ్ శ్టావ్డ్)** *a.* 1) not having the full or completely required food or meal, పూర్తిభోజనములేని. 2) fasting only for a short time, సగం ఉపవాసం ఉన్న.

**half'-way',** ★ **(హాఫ్ వే)** *adv.* 1) in the middle, మధ్యను. 2) at or to the middle point between two things in space or time, నడుమను. 3) to only some extent degree or distance, to the middle, సగము త్రోవకు.–*a.* 4) midway, నడిమి, మధ్యమైన.

**half'year,** **(హాఫ్ ఇయర్)** *n.* six months, అర్ధవర్షము, ఆఱుమాసములు, అర్ధసంవత్సరము.

**half'year'ly,** **(హాఫ్ ఇయర్లీ)** *a.* 1) happening once in every six months or in the middle of the calendar or financial year, ఆఱుమాసముల కొకసారి యైన. –*adv.* twice in a year, semi - annually, ఆరు మాసముల కొకసారి.

**hal'ibut,** **(హాలిబట్)** *n.* a large edible fat fish of the northern Atlantic and Pacific Oceans, ఒక పెద్దచేప.

**hall,** ★ ★ ★ **(హాల్)** *n.* 1) a connecting passage or corridor with doors leading to other rooms, కూటము. 2) an entrance room in a house, flat or building with doors leading to other rooms, ప్రవేశగది. 3) a building with a large room useful for public usage or activities such as meetings, entertainments etc, చావడి. h. of audience = a hall or big room where the king or other dignitaries meet people who wanted to visit them, దర్శన మొసగు మందిరము,

**hal'le-lu'jah,** **(హా'లిల్యూయ)** *n. & interj.* 1) used to express praise or thanks to God, మంగళము, జయము! జయము! 2) used to express relief, welcome or gratitude, వెసులుబాటును వ్యక్తముచేయు పదము.

**'hallmark(హాల్మా(ర్)క్)** *n* : 1) an official mark indicating the purity of a gold or silver article, బంగారు, వెండి మొదలైన వస్తువులపై వాటి నాణ్యతను, స్వచ్ఛతను తెల్పుతూ వేయబడిన అధికార ముద్ర. 2) a symbol of genuine quality, స్వచ్ఛతను సూచించే చిహ్నము. 3) a distinctive characteristic, ప్రత్యేకతను సూచించే లక్షణము. (eg : *good fielding is the hallmark of the team.*)

**hal-loo',** **(హలూ)** *vi, & vt.* 1) call or shout to attract attention, అఱచి పిలుచు, బొబ్బలిడు. –*n.* 2) call to urge on hunting dogs, పిలుపు, వేటకుక్కలను పిలుచు కేక. –*interj.* ఓహో! ఓయి!

**hal'low,** **(హా'లో)** *vt.* 1) to make somebody or something holy, పావనము చేయు, పవిత్రము చేయు. 2) to have great respect or reverence for somebody or something, గొప్పగా గౌరవం ఇచ్చు.

**hal'lowed,** **(హా'లోడ్)** *p.a.* 1) holy or kept for religious use, పవిత్రమైన. 2) sacred, holy, పావనమైన. 3) regarded with great respect or reverence, భక్తి గౌరవములు గల.

**hall porter,** **(హా'ల్ పోర్ట(ర్))** *n* : a porter who carries the baggage of customers in a hotel, హోటలు వసతి గృహాలలో ప్రయాణీకుల సామానులు మోసుకొని వచ్చే వ్యక్తి.

**ha'llucinate,** **(హలుసినేట్)** *vt* : produce illusions in the mind of (a person), మనసులో ఊహాచిత్రాలను కల్పించు.

**hal-lu'ci-na'tion,** **(హలూసినేషన్)** *n.* 1) the perception of somebody or something that is not really there, భ్రమ. 2) something somebody imagines, seeing, hearing or otherwise sensing when it is not present or actually occurring at the time, మతి విభ్రమము. 3) delusion, మహాప్రళయము.

**hal'lucinogen** **(హల్యూసినజెన్)** *n* : a drug causing hallucinations, మనసులో ఊహా చిత్రాలు కల్పించే మత్తుమందు.

**'hallux(హ్యాలక్స్)** *n* : 1) the big toe of a man, మనిషి కాలి బొటనవ్రేలు 2) the hind toe of a bird's foot, పక్షిపాదమునకు వెనుకవైపు గోరు.

**halm,** **(హామ్)** *n.* 1) the stems or stalks of grains, beans, peas, potatoes or grasses especially after harvesting and used for hatching or litter, గడ్డి, కాడ. 2) a single stem or grain, beans, peas, potatoes or grasses, ఒకే ఒక కాడ.

**ha'lo,** **(హేలో)** *n.* 1) a ring or circle of light around the head of a god or goddess or saint in a religious painting,పరివేషము. 2) something resembling a ring of light, కాంతిచక్రమువంటి. 3) a luminous ring appearing round the sun or the moon, సూర్యచంద్రుల చుట్టును కొన్ని సమయములందు కనబడెడు వలయము, పరిధి.

**'halogen** **(హ్యాలజన్)** *n* : a non-metallic element which can combine directly with a metal and produce salts, లోహాలతో ప్రత్యక్షంగా చర్య జరిపి లవణాలను ఉత్పత్తి చేయగల ఒక లోహా మూలకము.(ఇది విద్యుత్ కాంతిని బాగా ప్రతిఫలిస్తుంది. అందువలన కొన్ని అధికశక్తి దీపాలలో దానిని ఉపయోగించి విద్యుత్కాంతిని ప్రతిఫలింప చేస్తున్నారు.)

**hals'er, (హాల్స(ర్))** *n.* the roap or string used for mooring an anchor, లంగరుత్రాడు.

**halt, ★ (హాల్ట్)** *vi.* 1) to stop or make somebody or something stop, నిలుచు. 2) to act or behave without certainty or confidence, వెనుకముందులాడుతూ చేయు. 3) to stop temporarily for a short time at a place, మజిలీ చేయు. 4) a small often rural station especially one that has no ticket office or public toilets, రైలు లేక ఇతర ప్రయాణ సాధనము ఆగు చోటు. 5) stop in a journey, ప్రయాణము నిలుపు చేయు. 6) limp, మజిలీ. –*n.* 7) a stop or break in journey, ప్రయాణం మధ్యలో చేసెడు బస చేసెడు స్థలము.

**halt'er, (హాల్టర్)** *n.* 1) hanging rope, ఉరిత్రాడు. 2) a cord for tying an animal, పలుపు త్రాడు. 3) a woman's garment worn between shoulders and waist that fastens or passes behind the neck and leaves the arms, shoulders and back bare, వీపులేని ఉడుపు.

**haltingly, (హాల్టింగ్లీ)** *adv.* 1) stopping at many places, కుంటుచు, ఆగుచూ. 2) hesitantly or done with frequent irregular pauses, నిలుచుచు.

**halve, (హావ్)** *vt.* 1) to divide something into two equal parts, చెఱిసగముచేయు, రెండు సమభాగములుగా చేయు. 2) to divide something equally between two people, సమానముగా పంచు. 3) to reduce something by half or be reduced by half, సగమునకు తగ్గించు. 4) to draw at a hole or match by praying the same number of strokes as an opponent, ఆటలో సమానముగా పాయింట్లు సాధించు.

**halves, (హావ్స్)** *n.pl.* of half, అర్ధములు, సగాలు.

**halliard, halyard, (హ్యాలియర్డ్)** *n.* a rope used to raise or lower something eg. a sail or a flag, జండాను లేక ఇతరములను పైకి ఎత్తుటకు వాడు త్రాడు.

**ham, ★ (హా'మ్)** *n.* 1) the thigh of the hind leg of an animal, మృగము యొక్క తొడ. 2) meat cut from the thigh of the hindleg of a pig after salting or smoking, పందితొడ నుంచి కోసిన మాంసపు ముక్క. 3) the back of some body's leg from the knee upto and including the buttock, కాలికి వెనుక భాగము. 4) the hollow area behind somebody's knee, మోకాలికి వెనుక గుంటగా ఉండే భాగం. 5) somebody especially an actor who performs in an exaggerated showy style, అతిగా నటించే వ్యక్తి.

**ham'let, ★ (హా'మ్లెట్)** *n.* 1) a small village or group of houses, పల్లెటూరు, చిన్న గ్రామము. 2) a group of homesteads or households, గృహసముదాయాల సమూహము.

**ham'mer, (హ్యామర్)** *a.* (large) సమ్మెట, an instrument for driving in nails and beating metals & c, సుత్తి ; 2) the cock in the lock of a fire-arm, తుపాకి చెవియందలి గుబ్బము. 3)a powered mechanical striking tool, గట్టిగా బాదే యంత్రము. –*vt.* 4) beat with a hammer, సుత్తితో కొట్టు, సాగగొట్టు. 6) to cause something to be remembered, realised or understood by repeating it forcefully and frequently, గుర్తు ఉంచుకొనేటట్లుగా అనేకమార్లు పోరు.

**ham-merer, ham'merman, (హా'మరర్)** *n.* one who works with a hammer, సుత్తితో గాని సమ్మెటతోగాని కొట్టువాడు.

**ham'mock, (హా'మక్)** *n.* a hanging bed made of netting or canvas and suspended at both ends by ropes tied between two supports, నారగుడ్డ, చిక్కము మొ.వి. వ్రేలగట్టిన ఊయల.

**ham'per, (హేంపర్)** *n.* 1) shackle, టొంప, సంకెల. 2) obstruction, ప్రతి బంధకము. 2) a large basket, పెద్ద గంప, బుట్ట. 3) equipment on board a ship that is essential but likely to get in the way, అవసరం అయినా, దారిమధ్యలో లభించే ఓడ సరంజామా. –*vt.* 4) shackle , సంకెలవేయు. 7) to prevent the free movement or action of somebody or something impede, ప్రతిబంధకము చేయు.

**ham'string, (హా'మ్స్ట్రింగ్)** *n.* 1) the vein in the thigh of an animal or human, తొడనరము. 2) either of the two prominent common tendons of the three ham muscles behind the knee, మోకాలు వెనకుండే రెండు నరాలలో ఒకటి.

**han'aper, (హాన్పర్)** *n.* basket, గంప.

**hand, ★★★(హా'ండ్)** *n.* 1) the part of the human arm below the wrist consisting of fingers and a palm, చేయి, హస్తము, కరము. 2) arm , బాహువు. 3) palm , అరచేయి, కరతలము. 4) pointer on a clock dial, గడియారము మొ. వాని ముల్లు. 5) a palm , నాలుగు అంగుళముల కొలత బెత్తెడు. 6) workmanship, చేత. 7) labourer, workman, పనివాడు. 8) handwriting, దస్తూరి. 9) the cards dealt to a player in a card game, పేకాటలో ఆడువాడు. 10) a round in a card game, పేకాటలో పేక వేయవలసిన వాని వరుస. 11) the cards, somebody who plays a particular card game, పేకలు. 12) a worker especially one doing manual work, కార్మికుడు. 13) on all h–s = అందఱి వల్ల, సర్వత్ర. 14) at h. = దగ్గఱ. From h. to h. = ఒకని వద్ద నుండి యొకనికి. 15) h. in h. = జతగా, 16) h. to h. fight = చేతులు చేతులు కలిపిన యుద్ధము, ద్వంద్వ యుద్ధము. 17) live from h. to mouth = కష్టముగా జీవనము చేయు, నానాటికి జీవనము

సంపాదించుకొను. 18) the subject in h. = ప్రస్తుత విషయము. 19) be h. & glove = మిక్కిలి స్నేహము కలిగియుండు. 20) clap h.s = చేతులు తట్టి సంతోషమును దెలుపు. 21) come to h. = అందు. 22) take in h. = పూనుకొను. –*vt.* 23) deliver, చేతితో ఇచ్చు, ఎత్తి యిచ్చు, అందించు. 24) h. down = పరంపరగా చెందునట్లు చేయు లేక వ్యాపింపజేయు.

**hand - bar'row, (హా'ండ్ బారో)** *n.* a flat rectangular board for transporting loads that has a pair of handles at either end, సామానులు మోసికొనిపోయెడు పలక.

**hand'bell, (హా'ండ్ బెల్)** *n.* a small bell held in the hand to be rung, often one of a tune set used to play a musical piece or to practise ring changing, చేతి గంట.

**hand'bill, (హా'ండ్‌బిల్)** *n.* a loose, small printed sheet with a notice or advertisement for distribution by hand, చిన్న ప్రకటన పత్రిక, చీటి.

**hand'book', (హా'ండ్‌బుక్)** *n.* 1) a reference book especially one small enough to be carried in the hand giving concise information on a particular subject, చిన్న పుస్తకము. 2) a concise guide designed to help travellers and tourists find their way around a region, city or other geographical location, చిన్న యాత్రాదర్శిని. 3) aconcise manual explaining how something works or how to use it, చేతి పుస్తకము.

**hand'breadth', (హా'ండ్ బ్రెడ్త్)** *n.* 1) the width of a hand, చేతి అంత పరిమాణము. 2) used as an approximate measure of length. palm, అనగా బెత్తెడు.

**hand'craft, (హా'ండ్ క్రాఫ్ట్)** = handicraft. *vt.* చేతిపనితో ఒక వస్తువును తయారుచేయు, to make something using manual skill.

**hand'cuff', (హా'ండ్‌కఫ్)** *n.* 1) a pair of strong usually metal rings joined by a chain or bar placed as a restraint around somebody's wrists and locked, చేతి సంకెల. –*vt.* 2) manacle. to restrain somebody using handcuffs, చేతులకు సంకెళ్లు వేయు. 3) to make somebody or something in effective, నిర్వీర్యము చేయుట, ఫలితములేని దానిగా చేయు.

**hand'ful, ★★ (హా'ండ్‌ఫుల్)** *n.* 1) as much as the hand can grasp, hold or contain, పిడికెడు, చేరెడు, పుడిసెడు. 2) a small amount or number of people or things, కొద్ది పరిమాణము, సంఖ్య. 3) somebody or something that is difficult to cope up with or control, కష్టమైనది.

**hand'gallop, (హా'ండ్ గ్యాలప్)** *n.* the general run of a house, సాధారణపు దౌడు.

**hand'icap, ★ (హా'ండికాప్)** *n.* 1) an allowance or extra weight imposed in a race to make up for difference in advantages, పరుగు పందెములలో అందరికి ఉండు సులువులను సమపఱచుటకు కొందరికి వేయు దాళా లేక బరువు. 2) something that hinders or is a disadvantage to somebody or something, అడ్డంకి 3) a particular way in whcih somebody is physically or mentally challenged, శారీరిక, మానసిక సవాలు. – *vt.* 4) encumber with a h., place at disadvantage, హెచ్చు బరువు వేయు, సులువు తక్కువ చేయు.

**hand'icraft, ★ (హా'ండీక్రాఫ్ట్)** *n.* 1) a craft or occupation in which a manual skill is needed, చేతితో చేసెడి పని, శిల్పము, కంసాలి వడ్లవారల పని. e.g: weaving object made by hand, చేతితో చేసిన వస్తువు. 2) manual occupation, చేతిపని.

**hand'i-crafts'man or handicrafter, (హా'ండిక్రాఫ్ట్స్ మన్, హ్యాండీక్రాఫ్టర్)** *n.* artisan. a person whose profession or craft is production of somethings which need manual skill, శిల్పి, కంసాలి, సాలె, కంచర, వడ్రంగి మొ. పనివాడు.

**hand'ily, (హా'ండిలీ)** *adv.* 1) in a convenient way, సదుపాయముగా. 2) conveniently, వాటముగా. 3) in a skilful way, నేర్పుగా. 4) in an easy way, తేలికగా.

**hand'iness, (హా'ండినెస్)** *n.* 1) convenience, సదుపాయముగా. 2) easiness, వాటము. 3) skill, నేర్పు.

**hand-i-work, (హా'ండి వర్క్)** *n.* 1) action taken by somebody or the result of somebody's action, చేతిపని. 2) work done or produced by hand, చేతితో చేసిన కృషి. 3) the skill with which something is done especially manual skill. work, deed, కల్పన, సృష్టి, హస్త నైపుణ్యము.

**hand-kerchief, ★(హా'ండ్ కాచిఫ్)** *n.* a piece of cloth, or absorbent paper used mainly to wipe areas of the face, especially the nose, carried about by a person, చేతిరుమాలు, చ(వ్రకము.

**han'dle, ★★★ (హా'ండిల్)** *n.* 1) the part of a thing which is grasped by the hand. moved or operated, పిడి, చేతిపిడి. 2) somebody's name , ఒకని పేరు. 3) an opportunity, pretext or means of doing something, ఒక పని చేయటానికి ఆధారం. 4) the feel of a textile used to determine its quality, నాణ్యత చెప్పటానికి ముందు స్పృశించే వస్త్రపు స్పర్శ. 5) the total sum of money bet on a race or other event, మొత్తం పందెపు ధనం. – *vt.* 6) touch, use, hold or feel with the hand. finger , తాకు, చేతితో పట్టు. 7) manage, wield, వాడుక చేయు, ఉపయోగించు, సంబాళించు.

**han'dling,** ★**(హాం'డ్లింగ్)** *n.* 1) the way in which somebody handles or deals with a written work or other work of art, చేతితో తాకు పద్ధతి, ఉపయోగించు విధానము. 2) the transport and packaging of goods, బంగీలుగా కట్టి చేయు రవాణా. 3) the receiving of goods known to be stolen, దొంగ వస్తువులను పొందుట.

**hand'mad'e, (హాం'డ్ మేడ్)** *a.* made by hand not by machine, చేతితో చేసిన, చేతితో తయారైన.

**hand'maid, hand'maiden, (హాం'డ్ మెయిడ్, హాం'డ్ మెయిడెన్)** *n.* 1) a female servant or attendant, పనికత్తె, సేవకురాలు, దాసి. 2) something that provides help or support in a subsidiary role, సహాయముగా ఉండునట్టిది.

**hand-post', (హాం'డ్ పోస్ట్)** *n.* a guide–post which shows the way, త్రోవచూపు స్తంభము.

**hand'saw', (హాం'డ్ సా)** *n.* a saw for use with one hand, చేతి అంపము.

**hand'sel, Hansel, (హ్యాండ్‌సెల్, హాన్సల్)** *n.* 1) the first payment for something or the first money taken in sale or earning, మొదటి అనుభవము, బోణి. 2) earnest money, సంచకరువు. 3) a gift given for good luck at the beginning of something especially a new year, అదృష్టము వరించవలసినది అని చెప్పుచు ఇచ్చు బహుమతి. *vt.* 4) to begin or launch something with ceremony, ప్రారంభోత్సవము చేయు. అదృష్టమును వరించవలసినదిగా చెప్పుచూ బహుమతినిచ్చు.

**hand'some,** ★★ **(హాం'న్సమ్)** *a.*1) good looking, అందమైన. 2) amounting to a higher sum than expected, ఉదారమైన 3) beautiful, చక్కని, సుందరమైన. 5) suitable, becoming, తగిన, యుక్తమైన, మంచి. a. h. fortune = తృప్తి నొసగెడు సంపద.

**hand'somely ,(హాం'న్సమ్‌లీ)** *adv.* in an amount that is more than expected, సుందరముగా, బాగుగా.

**hand'someness, (హాం'న్సమ్‌నెస్)** *n.* the quality of beauty possessed by something or someone, సుందరత.

**hand'spike, (హాం'డ్‌స్పైక్)** *n.* a metal bar used as a lever, భారము నెత్తెడు కఱ్ఱ.

**handspring(హ్యాండ్‌స్ప్రింగ్)** *n* : a somersault, పిల్లిమొగ్గ.

**handstand(హ్యాండ్‌శ్టాండ్)** *n* : balan-cing on hands with feet in the air, కాళ్ళు పైకి పెట్టి చేతులు నేల కానించి నిలుచుట

**hand'work' , (హాం'డ్ వర్క్)** = handiwork. work done by hand, not by a machine.

**hand'writ'ing, (హాం'డ్ రైటింగ్)** *n.* 1) writing done by hand using a pen or a pencil, వ్రాత. 2) somebody's individual way of writing by hand, దస్తూరి, వ్రాలు.

**hand'y,**★ **(హాం'డీ)** *a.* 1) useful or easy to use, వాటముగా నున్న. 2) skilful at doing a number of different things, నైపుణ్యతగల. 3) located in a convenient place especially nearby and easy to reach, చేతికి దగ్గఱగా నున్న. 4) ready to the hand, near, సదుపాయముగా నున్న. 5) light, తేలికైన.

**hand'y -dandy, (హాం'డీ డ్యాండీ)** *n.*a play of litlle children in whcih a small piece of article is hidden somewhere and is to be identified, చేతిలో దాచినదానిని తెలిసికొనెడు ఒక విధమైన పిల్లల ఆట.

**hand'y -gripe', (హాం'డ్‌గ్రైప్)** *n*, to catch hold of something, చేతిలో పట్టుకొనుట.

**hand'y-work', (హాం'డీ వర్క్)** *n.* work done by hands and not by a machine, చేతి పని.

**hang,** ★★★ **(హాం'గ్)** *vt.* 1) to suspend or fasten something so that it is held up from above and not supported from below , వ్రేలాడదీయు. 2) execute on the gallows, ఉరితీయు. 3) to fix something such as a door on hinges so that it can move freely, మడత బందులతో బిగించు. –*vi.* 4) be suspended , వ్రేలాడు. 5) swing, ఊగు, వ్రేలు. 6) to decorate or furnish a place or object with something, అలంకరించు. 7) to let something especally the head, droop, వ్రేలాడవేయు. 8) used as a euphamism for damn, చిరాకుపడుచు, ఆశ్చర్యము వ్యక్తము చేయు.

**hangar, (హాం'గర్)** a large building in which aircrafts are kept or repaired, విమానములను మరమ్మత్తుల కొరకు ఉంచు పెద్ద భవనము.



**hang'er, (హాం'గ(ర్))** *n.* 1) a sword worn on a belt, ఖడ్గము, కరవాలము. 2) a support from which something can be hung, a peg or hook, వ్రేలాడదీయు కొక్కెము లేక కొయ్యముక్క. 3) somebody who hangs or suspends something, వ్రేలాడదీయువాడు. 4) a small wood on the side of a hill, చిన్న అడవి.

**hang'er-on', (హాం'గరాన్)** *n.* dependant, parasite. somebody who latches on a richer or more prominent person or group in the hope of personal gain, ఆశ్రితుడు.

**hang'ing,** (హా'ంగింగ్) *n.* 1) execution by a halter , ఉరితీయుట. h–s, *pl.* 2) curtains, a drapery, tapestry or decorative fabric hung on a wall, తెరలు, పరదాలు, జాలరులు. *adj.* 3) punishable by death or seen as deserving the death penalty, ఉరిచే శిక్షింపతగు. 4) tending to impose severe punishments especially the death penalty, క్రూరమైన, జాలి లేని. 5) positioned at the top of a steep slope or height, ఒక వాలు తలానికి పైన ఉన్న.

**hang'man,** (హా'ంగ్‌మన్) *n.* 1) public executioner. an official who carries out the death penalty of hanging, ఉరితీయువాడు. 2) a game in which one player has to guess a word, letter by letter, while the other player draws sketches of a hanged person. to win, the player has to guess the word before the drawing is complete, అక్షరాలతో ఆడే ఒక ఆట.

**hangout** (హ్యాంగౌట్) *n* : a place one frequently visits, తరచుగా వెళ్ళే స్థలము

**hangover** (హ్యాంగోవర్) *n* : after - effects caused by excessive drinking or drugging, అతిగా తాగటంవల్ల గాని, ఎక్కువ మందులు ఉపయోగించటం వలన గాని కలిగే దుష్ఫలితాలు.

**hank,** (హ్యాంక్) *n.* 1) a loose ball of thread, నూలు కండె. 2) a piece of something such as hair, rope, or wool that has been wrapped round itself to form a loose ball, వెంట్రుకలు లేక ఇతరముల తుట్టి.

**han'ker,** (హా'ంకర్) *vi* = be excessively desirous , అత్యాశపడు, కాంక్షించు. foll. by *for* or *after*.

***synonyms*** **:** covet, thirst for, wish for.
***antonyms*** **:** dislike, shun.

**han'ky'pan'ky,** (హా'ంకీప్యాంకీ) *n.* 1) underhand dealing, రహస్య ప్రవర్తన. 2) illicit or suspicious behaviour, కుట్ర. 2) frivolous and slightly indecent sexual activity, చిలిపి, అసభ్యమైన ప్రవర్తన.

**hap,** (హ్యాప్) *n.* 1) luck; యోగము, chance, lot, fate, fortune, a happening or occurence. -*vi.* 2) to happen or occur, సంభవించు.

**hap'haz'ard,** (హా'ప్యాజ్డ్) *n.* 1) happened or done in a way that has not been planned, mere chance, ఆకస్మికము, దైవాధీనము. –*a.* 2) by chance, అకస్మాత్తుగా. 3) at random, తోచినట్లు.

***synonyms*** **:** accidental, aimless, slipshod.
***antonyms*** **:** deliberate, planned.

**hap -less,** (హాప్‌లెస్) *a.* 1) unfortunate, దురదృష్టమైన. 2) unlucky, దౌర్భాగ్యమైన.

***synonyms*** **:** ill-fated, miserable, unlucky.
***antonyms*** **:** lucky, mirthful.

**hap'lography,** (హాప్‌లాగ్రఫీ) *n.* the accidental omission of a letter or syllable that should be repeated eg. mispell for misspell, రెండు సార్లు వ్రాయవలసినది ఒక్కసారి వ్రాయుటవల్ల కలిగిన తప్పు.

**hap'ly,** (హా'ప్లీ) *adv.* by chance. used to express the possibility or hope that something is or will be the case, అకస్మాత్తుగా, అదృష్టవశాత్తుగా.

**hap'pen,** ★★★ (హ్యాపెన్) *vi.* 1) occur, సంభవించు. 2) to take place, కలుగు. 3) to do something by chance and without a previous plan, అదృష్టవశాత్తు ఏదో ఒకటి జరుగు, అగు. 4)to affect somebody or something especially in an unpleasant way, వేరొకరికి ఆపాదించు. *adv.* 5) used to suggest that something may occur , బహుశః.

**hap'pier,** (హా'పియ(ర్)) *com.* hap'piest, *sup.* of happy. 1) feeling or showing pleasure, contentment or joy, చాలా సంతోషపడు. 2) causing or characterized by pleasure contentment or joy, సంతోషము కలిగించు.

**hap'pily,** ★★★ (హ్యాపిలీ) *adv.* 1) joyfully , సంతోషముగా. 2) comfortably , సుఖముగా. 3) fortunately, భాగ్యవశమున, అదృష్టమువల్ల. 4) with willingness, అనుమతితో.

**hap'piness,** ★★ (హా'పినెస్) *n.* 1) joy, సంతోషము. 2) gladness, ఆనందము. 3) comfort, సుఖము, సౌఖ్యము.

**hap-py,** ★★ (హ్యాపీ) *a.* 1) feeling or showing pleasure, contentment or joy. joyful, glad , సంతోషము గల, ఆనందముగా ఉన్న. 2) comfortable, సుఖముగా ఉన్న, నెమ్మదిగా ఉన్న. 3) fortunately, కృతార్థుడైన, అదృష్టవంతమైన. 4) successful, fortunate, శుభమైన. 5) feeling satisfied that something is right or has been done right , తృప్తిపొందిన. 6) willing to do something, అంగీకారము గల. 7) slightly drunk, కొద్దిగా తాగి ఉన్న. 8) used in formulae to express a hope that somebody will enjoy a special day or holiday, అభినందనలలో ఉపయోగింపదగిన. h. tidings = శుభవార్తలు, h. omen = మంచి శకునము.

***synonyms*** **:** blissful, cheerful, joyful.
***antonyms*** **:** displeased, unhappy.

**harakiri,** (హరాకిరి) *n.* a traditional form of suicide, sometimes ritually performed as a point of honour in Japan, involving disembowelment with a sword, ఒక రకమైన ఆత్మహత్య.

**ha-rangue',** (హర్యాంగ్) *n.* 1) speech, ఉపన్యాసము. 2) a vehement address, to address somebody loudly and forcefully to criticize or question somebody or try to persuade somebody to do something in a forceful angry way, ప్రసంగము. 3) a loud, forceful and angry speech criticizing somebody or trying to persuade somebody to do something, తీవ్ర ఆరోపణ లేక విమర్శ.–*vi.* 4) to criticize or question somebody or try to persuade somebody to do something in a forceful angry way, ప్రసంగించు, ఉపన్యసించు.

**har'ass,** (హా'రస్) *vt.* 1) to annoy and trouble, persistently,తొందరపెట్టు, బాధించు, పీడించు. 2) to exhaust an enemy by repeatedly attacking, అనేక దాడులతో విరోధిని విసిగించే.

***synonyms*** : bother, disturb, persecute.
***antonyms*** : assist, help, encourage.

**har'assing,** (హారసింగ్) *a.* 1) teasing, ఉపద్రవకరమైన. 2) annoying, బాధాకరమైన.

**har'assment,** ★ (హారస్‌మెంట్) *n.* 1) molestation, తొందరపెట్టుట. 2) annoyance, బాధించుట. 3) behaviour that threatens or torments somebody especially persistently, తొందర, ఉపద్రవము.

**har'binger,** (హార్బిన్జ(ర్)) *n.* 1) fore-runner. something or somebody that foreshadows or anticipates a future event, ముందుగా వచ్చు వాడు లేక వచ్చునది, రాబోవు చిహ్నము లేక గుఱుతు. *vt.* 2) to herald or foreshadow somebody or something, రాబోవుదానిని సూచించు.

**har'bor, harbour,** ★★ (హార్బర్) *n.* 1) part of a body of water near a coast in which ships can anchor safely, నౌకాశ్రయము. 2) haven, port, ఓడలు భద్రముగా నుండుట కిరవగు రేవు. 3) any place that is safe and sheltered. refuge, shelter, శరణము, ఆశ్రయము. –*vt.* 4) to provide somebody with shelter in a harbour, or shelter a ship in a harbour. shelter, protect, దాచు, ఆశ్రయమిచ్చు. 5) entertain, ఎడమిచ్చు, చోటిచ్చు. –*vi.* 6) take shelter , దాగు.

**har'borage,** (హార్బరేజ్) *n.* harbour any place that is safe and sheltered, దాగి యుండు స్థలము, శరణము.

**har'borer,** (హార్బర(ర్)) *n.* one who gives scope to somebody to hide or to take shelter, దాగుటకు ఎడమిచ్చువాడు.

**har'borless,** (హార్బర్‌లెస్) *a.* not provided with any support or shelter, నిరాశ్రయమైన.

**harbour,** (హార్బర్) = harbor. *n.* part of a body of water near a coast in which ships can anchor safely, ఓడరేవు

**hard,** ★★★ (హార్డ్) *a.* 1) firm, కఠినమైన. 2) not soft, గట్టి, దృఢమైన. 3) difficult, కష్టమైన. 4) cruel, క్రూరమైన. 5) severe, అధికమైన, తీవ్రమైన. –*adv.* 6) much, మిక్కిలి, నిండు. 7) with difficulty, కఠినముగా, కష్టముగా. h. by = దగ్గఱ. h. up = ద్రవ్యము మొ. ది యేదేని చాలక కష్టపడుచున్న. h. drinker = పానరతుడు. h. earned = కష్టోపార్జితమైన.

***synonyms*** : arduous, bitter, unjust.
***antonyms*** : gentle, harmless, soft.

**hard'en,** (హాడెన్) *vt.* 1) make hard; to become hard, firm or solid or make something become hard firm or solid, గట్టిపఱచు, దృఢపఱచు. 2) make insensible or unfeeling, మొండితేరించు, మొండి చేయు. –*vi.* 3) make or become hard and stronger, గట్టిపడు, దృఢపడు. 4) to become stable after fluctuation, స్థిరపడు. 5) to become or make or make somebody become more determined and resolute, దృఢచిత్తము పొందు, పాదించు. *adj.* 6) stubborn and disobedient or intransigent, అవిధేయత, మొండితనము గల.

**hard'ened,** (హాడెన్డ్) *a.* 1) made hard, గట్టియైన. 2) unfeeling, కఠినమైపోయిన. 3) cruel, క్రూరత్వమును వహించిన. 4) hopeless, హెచ్చు మార్పును జెందిన, ఆశలేని, మొండితేరిన.

**hard'-fa'vored,** (హార్డ్ ఫేవర్డ్) *a.*1) hard-featured, క్రూరముఖము గల. 2) ill-looking, మోటైన రూపముగల.

**hard'fea-tured,** (హార్డ్ ఫీచర్డ్) *a.* ill-looking, మోటైన రూపముగల.

**hard-fist'ed,** (హార్డ్ ఫిస్టెడ్) *a.* close-fisted, miserly, not generous with money, లోభియైన.

**hard'-heart'ed,** (హార్డ్ హార్టెడ్) *a.* pitiless, feelingless, showing no sympathy for other people's feelings, క్రూర హృదయముగల.

**hard'ihood,** (హార్డీహుడ్) *n.* 1) the quality of being tough and able to withstand difficulty or hard work, సాహసము. 2) pluck, courage, bold and audacity, అతి ధైర్యము.

**har-diness,** (హార్డినెస్) *n.* the quality of being hard and strong, గట్టితనము, కఠినత.

**har'dly,** ★★★ (హార్డ్లీ) *adv.* 1) scarcely, చాలిచాలక. 2) not quite, పూర్తిగ లేకుండ, కొంచెము తక్కువగా. 3) with difficulty. (an adverb with negative meaning used to indicate that something is true or exists to a very minimal extent), కష్టముతో, కఠినముగా, 4) indicates that something is almost entirely untrue or impossible, లేదు. 5) indicates that something seldom occurs, అరుదుగా.

**hard'ness, (హార్డ్‌నెస్)** *n.* 1) the state or quality of being firm solid and compact. stiffness, గట్టి, కఠినత. 2) being difficult, కష్టము. 3) the state or quality of tough and unyielding, లొంగని మొండితనము. 4) the degree to which water contains mineral salts, జలకాఠిన్యత. 5) the degree to which a metal may be scratched, abraded, indented, or machined, measured according to any of several scales, లోహకాఠిన్యత.

**hard'ship, (హార్డ్‌షిప్)** *n.* 1) difficulty, trouble. suffering caused by a lack of something especially money, కష్టములు, శ్రమ, అయాసము. 2) something that causes hardship, కష్టములకు కారణము.

**hard-ware', ★★ (హార్డ్‌వేర్)** *n.* 1) iron mongery, గట్టి సరకు. 2) tools and implements that are typically made of metal like hammers, hinges and cutlery, ఇనుప సామాను. 3)the equipment and devices that make up a computer system as opposed to the programmes that are used on it, కంప్యూటర్ పరికరములు, పద్ధతులు. 4) heavy military weapons and equipment, సైనిక పరికరములు,సాధనములు. 5) a gun or guns, ఆయుధములు.

**har'dy, (హార్డి)** *a.* 1) strong, దృఢమైన. 2) sufficiently robust to withstand fatigue hard ship or adverse physical conditions, సాహసము గల, నిర్భయుడైన. 3) used to describe plants that are able to live out doors during the winter,శీతలమునకు తట్టుకొనగలిగిన. 4) courageous and daring, ధైర్య సాహసములుగల. 5) enduring, bold, చాలా ఓర్పుగల.

**hare, (హే)** *n.* 1) a fast running animal that resembles a rabbit but is larger, has longer ears and legs and does not burrow, కుందేళ్ళలో పెద్ద కుందేలు, చెవులపిల్లి. *vi.* 2) to run or move very fast, వేగముగా పరుగెత్తు.

**hare'-brained, (హేబ్రెయిన్డ్)** *a.* wild, impractical and likely to fail, చపలబుద్ధిగల.

**hare'lip', (హేలిప్)** *n.* a malformation of the lip. a facial deformity, now rare in which somebody has the upperlip in two parts or has had the separation incompletely rectified by surgery, తొఱ్ఱి (పెదవి).

**hare'-lipped', (హేలిప్డ్)** *a.* having a hare-lip, తొఱ్ఱిగల, తొఱ్ఱి పెదవిగల.

**ha-rem, (హారిమ్)** *n.* 1) the separate private quarters reserved for wives and concubines in a Muslim home, అంతఃపురము. 2) the wives and concubines who live in a house. seraglio, zenana, అంతఃపుర స్త్రీలు. 3) any group of women admirers or followers, ఇష్టపడు స్త్రీలు. 4) a group of female animals of the same species associated for breeding purposes with one male, ఆడ జంతువుల సమూహము.

**hark, (హాక్)** *vi. imperative* used as an *interj.* listen, to listen to something or somebody, వినుట.

**hark'en, (హాకెన్)** = hearken, *vi.* to listen and pay attention, విను.

**har'lequin, (హాలిక్విన్)** *n.* 1) a clown or buffoon, హాస్యగాడు. *adj.* 2) varied in colour and having a pattern of irregular shapes, రంగురంగుల ఆకారాలుగల.

**har'lot, (హాలట్)** *n.* whore, prostitute, వ్యభిచారిణి, వేశ్య.

**harm, ★★ (హామ్)** *n.* a physical or mental injury, hurt or damage, హాని, చెఱుపు, కీడు, అపాయము. –*vt.* 2) to hurt, or injure somebody or something physically, mentally or morally, హాని చేయు, అపాయము చేయు, గాయపరచు.

**harm'ful,★ (హామ్‌ఫుల్)** *a.* hurtful, injurious. causing damage or injury, హానికరమైన, అపాయమైన.

**harm'less, ★ (హామ్‌లెస్)** *a.* 1) not likely to cause offence or upset, హానిచేయని. 2) innocent, inoffensive. not dangerous, not likely to cause damage or injury, అపాయములేని.

**har'mon'ic, har-mon'ical, (హార్మోనిక్, హార్మోనికల్)** *a.* 1) relating to produced or marked by harmony, ఏకస్వరమైన. 2) used to describe a frequency that is an integral multiple of a fundamental frequency. concordant, ఏకీకృత బహుపౌనఃపున్యమునకు చెందిన. 3) harmonious, మధుర స్వరముగల, సామరస్యముగల. 4) h. quantities = అనుకూల వస్తు సముదాయము, 5) h. progression = అనుకూలమైన అభివృద్ధి.

**har-mo'nious, (హార్మోనియస్)** *a.* 1) blending pleasantly, sounding harmony characterised by friendly agreement or accord, మధుర స్వరముగల, శ్రావ్యమైన. 2) pleasing, sweet, చెవికింపైన. 3) agreeing, peaceful, పరస్పరము స్నేహముగల, సమ్మతిగల, ఐకమత్యముగల.

**har-m'oniously, (హార్మోనియస్లీ)** *adv.* 1) in a pleasing way to the ear, శ్రావ్యముగా. 2) in a pleasant and harmonious way, చెవికింపుగా. 3) in any acceptable way, సమ్మతిగా. 4) not having any sort of quarrels, విరోధములు లేకుండ.

**har-mo'nium,** **(హార్మోనియమ్)** *n.* a type of organ in which a pair of bellows operated by the player's feet blow air into the reeds to produce sound, సంగీతపుపెట్టె.

**har-monise,** **(హార్మోనైజ్)** *vi.* 1) to blend pleasingly, సరిపడు. 2) be in a pleasant combination or make things combine pleasantly, agree, పొసగు. –*vi.* 3) to make rules, regulations or systems similar in accord with each other, పొందిక, చేయు, క్రమపఱచు. 4) cause to agree, విధానము పొందికగా ఉండునట్లు చేయు. 5) to provide a harmony for a melody, సంగీతమునకు శ్రావ్యత కలిగించు. 6) to sing or play musical instruments together in harmony, శ్రావ్యముగా సంగీత వాద్యములను వాయించు.

**har'-mony,★★** **(హార్మోని)** *n.* 1) pleasing union of sounds, ఏకస్వరము, శ్రావ్యము, మధుర స్వరము. 2) just adaptation of parts, పొందిక. 3) agreement, peace and friendship, అవిరోధము, ఐకమత్యము, సమ్మతి, స్నేహము.

**har'ness,** **(హానిస్)** *n.* 1) a set of straps fixed together and fitted to an animal such as a horse so that it can be attached to a cart or carriage for pulling, బండిగుఱ్ఱము యొక్క ముస్తాబు. గుఱ్ఱమును బండికి కట్టుటకు సామాను, జీను, –*vt.* 2) to put a h. on an animal , బండికి గుఱ్ఱమును కట్టు. 3) to gain control of something and use it for some purpose, నియంత్రణలోనికి తెచ్చుకొని ఉపయోగించు.

**harp,** **(హాప్)** *n.* 1) a triangular shaped stringed musical instrument that has a curved neck and strings stretched between the neck and the body at an angle to the sound box, ఒక విధమైన వీణ. –*vt.* 2) play on the, h. వీణవాయించు. jew's h. = మార్సింగు, ఒక విధమైన సంగీత వాద్య సాధనము.

**harp'er, harp-ist,** **(హాప(ర్), హాపిస్ట్)** *n.* 1) somebody who plays on the harp, వైణికుడు. 2) a player on the harp, వీణ పాటకుడు.

**har-poon',** **(హాపూన్)** *n.* 1) a kind of spear or javelin, a long pointed piece of metal that is attached to a cord and thrown or fired from a gun in order to capture whales or other large sea animals using a harpoon, పంట్రకోల, రువ్వెడు ఈటె, *vt.* 2) to catch a whale or other large sea animals using a harpoon, పంట్రకోల ఉపయోగించి తిమింగలాలను వేటాడు.

**harp'sichord,** **(హాప్సికాడ్)** *n.* a key board instrument resembling a piano and having horizontal strings plucked by leather or quill points connected to the keys, ఒక విధమైన సంగీతపు పెట్టె.

**har'py,** **(హాపీ)** *n.* In Greek mythology, a monster that was half woman and half bird of prey, కవి కల్పితమైన గంధభేరుండమువంటి యొక పక్షి; సర్వభక్షకుడు.

**har'quebus,** **(హాకిబస్)** *n.* an early type of portable gun supported on a tripod by a hook or on a forked post, ఒక విధమైన తుపాకి.

**har'ridan,** **(హ్యారిడన్)** *n.* an old woman who was a prostitute when she was in age, వృద్ధ వేశ్య.

**har'rier,** **(హ్యారియ(ర్))** *n.* 1) a small hound, resembling a fox hound used for hunting hares or rabbits, చిన్న వేటకుక్క. 2) a cross-country runner, పందెంలో పరుగిడువాడు. a slender hawk with long wings and tail, ఒక రకమైన గ్రద్ద . 3) Somebody who having somebody with repeated verbal or physical attacks, or some body who raids or pillages a place, సతాయించువాడు, దోపిడికాడు.

**har-row,** **(హ్యారో)** *n.* 1) an agricultural implement with sharp teeth or discs that is used to break up soil and clods of dust and to even up a ploughed field, దున్ని విత్తులు చల్లిన భూమిని చదును చేసెడు సాధనము, నొల్ల, పాపటము. –*vt.* 2) level with ash, నొల్లతో చదునుచేయు. 3) torment, harass, బాధించు, హింసించు.

**har'ry,** **(హ్యారీ)** *vt.* 1) to raid or pillage an area, or a town or village, especially during a war, కొల్లగొట్టు. 2) tease, బాధించు. 3) to cause somebody mental emotional or physical distress by repeated verbal or physical attacks, నిరంతరం మీదపడి చేసే దాడులతో బాధ పెట్టు.

**harsh,** ★★ **(హాష్)** *a.* 1) difficult to live in or endure because very uncomfortable or inhospitable severe, క్రూరమైన, కఠినమైన. 2) severely scrutinizing, critical and rigid in manner , పరుషమైన, వినసొంపుకాని. 3) extremely exacting to the point of being punitive. disagreeable, తీవ్రమైన, భరించలేని h. touch = కఠినమైన స్పర్శ. h. taste = అరుచ్యము, రుచిలేని.

***synonyms*** **:** austere, bitter, grim.
***antonyms*** **:** mild, smooth, soft.

**harsh'ly,** **(హాష్లి)** *adv.* in a very severely scrutinizing, critical and rigid manner, కఠినముగా, పరుషముగా, క్రూరముగా.

**harsh'ness,** **(హాష్‌నెస్)** *n.* 1) acrimony, పరుషత్వము. 2) asperity, కాఠిన్యము. 3) the nature or quality of being severe, severity, క్రూరత్వము.

**hart, (హాట్)** *n.* 1) a male deer, especially a male red deer of five years of age. stag, మగదుప్పి. h–t's horn = దుప్పికొమ్ము.

**har'um-scar'um, (హారమ్‌స్కరమ్)** *a.*1) exhibiting recklessness disorganised abandon, నిర్లక్ష్యమైన. – *n.* 2) somebody who is careless and irresponsible or a careless and irresponsible work, నిర్లక్ష్యమైన మనుష్యుడు లేక పని.

**har'vest, ★ (హావిస్ట్) *n.*** 1) reaping and gathering, పంటకోత. 2) crop, కోసినపంట, ఫలము. 3) the season or the time of reaping, కోతకాలము. – *vt.* 4) the results of post or prior acting or behaviour, to gather, crop for use or sale, (పంట) కోయు, పంటనూర్చుట, అంతకు ముందు చేసిన పనియొక్క ఫలము. 5) to collect or gather something other than a plant crop eg. fish raised commercially in hatchery, వృక్షేతరములైన వానిని సేకరించు,

**harvest-mouse, (హావిస్ట్‌మౌస్)** *n.* a small field-mouse, reddish brown in colour often lives in fields of corn and other grain., పొలమెలుక.

**has, (హాజ్)** *third per. sing.* of have. కలిగియున్నాడు మొ.వి.

**hash, (హాష్)** *vt.* chop into small pieces, ముక్కలు ముక్కలుగా నఱుకు, తఱుగు, కొందు. –*n.* తఱిగిన కూర, meat or vegetables chopped.

**hask, (హాస్క్)** *n.* a big basket of bamboo or leaves, గంప.

**hasp, (హాస్ప్)** *n.* 1) clasp, గొళ్ళెము. 2) a hinged metal fastening that fits over a staple and is secured by a pin, bolt or padlock, చిలుకు. *vt.* 3) to close something especially a door or window with a hasp, గొళ్ళెముతో మూయు.

**hast, (హాస్ట్)** *sec. per. sing.* of have, కలిగియున్నావు.

**haste, (హెస్ట్)** *n.* 1) great speed especially in a situation where time is limited, వేగము, త్వరగా. 2) hurry, తొందర, ఆతురము, అవసరము. make h. = త్వరపడు, to hasten; వేగిరపడు, *vt.* తొందరపడు, to make something happen more quickly.

*synonyms* : hurry, rapidity, speed.
*antonyms* : care, deliberation, slowness.

**has'ten, (హేస్న్)** *vt.* 1) to make something happen more quickly, hurry, త్వరపెట్టు, శీఘ్రముగా చేయించు. –*vi.* 2) to go some where quickly without delay, act quickly, త్వరపడు. 3) to do or say something without delay, often in order to correct what might other wise be a misleading impression, move or go on quickly, వేగముగానగు.

**has'tily, (హెస్టిలి)** *adv.* 1) quickly, త్వరగా, వేగముగా. 2) rashly, అవసరముగా, ఆతురముగా. 3) inconsiderately, బాగుగా ఆలోచించకుండ.

**has'tiness, (హేస్టినెస్)** *n.* 1) rashness, అతిత్వరితము. 2) done, taking place or acting in a hurry, చక్కగా ఆలోచించని, తొందరపాటు.

**has'tings, (హేస్టింగ్స్)** *n. pl.* the vegetables or crop harvested for the first time or early, మొదట పండిన కూరగాయలు.

**has'ty, (హాస్టీ)** *a.* 1) rash, అతి త్వరితముగల. 2) inconsiderate, ఆతురతగల, అతి అవసరపడెడు (మనుష్యుడు). 3) done, taking place or acting in a hurry because of impetuosity or lack of time, తొందరగా చేయబడిన. 4) rash, inconsiderate, అనాలోచితమైన (పని).

**hat, ★★★ (హ్యాట్)** *n.* 1) a covering for the head worn for protection from the weather or as a fashion accessory, టోపీ.–*vt.* 2) to pass round the, h. టోపీపెట్టు. = చందాలు వసూలు చేయుట.

**hat'band, (హా'ట్‌బ్యాండ్)** *n.* a thin strip of leather, cloth, ribbon or other material that is fixed round a hat just above the brim, టోపీచుట్టునుండు పట్టీ.

**hatch, (హా'చ్)** *vi.* 1) to break open so that the young inside may be released. produce young from (eggs), or produce (young) from eggs by brooding, (గ్రుడ్లను) పొదుగు, పిల్లలుచేయు. 2) to secretly devise a plot, plan or scheme usually an illicit or - illegal one or one that is illadvised in some way, రహస్యంగా కుట్రను పన్ను. –*n* 3) a brood, గ్రుడ్లను పొదుగుట, ఒకసారి పొదుగబడిన పిల్లలు. 4) a half door, దొడ్డివాకిలి.

**hatch'et, (హా'చిట్)** *n.* a small axe that can be used with one hand, చిన్న గొడ్డలి.

**hatch'way, (హ్యాచ్‌వే)** *n.* an opening in a ship's deck, ఓడలో ఒక అంతస్తు నుండి మఱి యొక అంతస్తునకు దిగెడు త్రోవ.

**hate, ★★★ (హేట్)** *vt.* 1) to dislike some body or something intensely, ద్వేషించు. 2) abhor, అసహ్యపడు. –*n.* 3) something that is hated, ద్వేషము. 4) a feeling of intense dislike, anger, hostility or animosity, పగ. 5) dislike, enmity, ill-will, అసహ్యము.

**hate'ful, (హేట్‌ఫుల్)** *a.* 1) characterised by malevolence or spite, అసహ్యమైన. 2) eliciting feelings or reactions of hatred; detestation or abhorrence, అసహ్యమును పుట్టించెడు.

**hat'er, (హేటర్)** *n.* one who detests or hates some other, అసహ్యపడువాడు, విరోధి.

**ha'tred, ★ (హేట్రిడ్)** *n.* 1) abhorrence, పగ.2) a feeling of intense dislike, anger, hostility or animosity, ద్వేషము.

**hat'ted, (హాటెడ్)** *a.* covered with a hat, టోపీగల.

**hat'ter, (హా'టర్)** *n.* a maker or seller of hats, టోపీలు చేయువాడు, లేక అమ్మువాడు.

**hau'berk, (హాబక్)** *n.* a long often sleeveless tunic or a long wide necked garment made of chain metal, కవచము.

**haugh'tily, (హాటిలీ)** *adv.* in an arrogant way, in a superior condescending way, గర్వముగా, అహంకారముతో.

**haugh'tiness, (హాటినెస్)** *n.* arrogance, pride, గర్వముగా, అహంకారము.

**haugh'ty, (హాటి)** *a.* behaving in a superior condescending or arrogant, and proud way, అహంకారము గల, గర్వముగల.

***synonyms*** **:** arrogant, lofty, proud.
***antonyms*** **:** friendly, humble.

**haul, ★ (హాల్)** *vt.* to transport something that is heavy and bulky from one place to another గుంజు, to pull or drag something with continuous and laborious movements, బలముతో ఈడ్చు. 2) pull, లాగు.–*n.* 3) drag, ఈడ్చు. 4) a violent pull, లాగుట. 4) to change a vessel's course so as to sail closer to the wind, దారిమార్చుకొను.

**haulm, Halm, (హామ్)** *n.* 1) straw. the stems or stalks of grain, beans, peas, potatoes or grasses especially after harvesting and used for the hatching or litter, గడ్డి. 2) a single stem of grain, beans, peas or grasses, ఒకటే కాండం.

**haunch, (హాన్చ్)** *n.* 1) hip. the part of the body comprising the hip, buttock and upper thigh, పిఱుదు, రొండి. 2) one of the backlegs of a four-legged animal either when it is alive, or as a cut of meat, నాలుగుకాళ్ళ జంతువుల ఒక వెనుకకాలు.

**haunt, ★ (హాన్ట్)** *vt.* 1) to cause somebody unease, worry or repeat by continual presence or recurrence in his or her life, తఱుచుగా పోవుచుండు లేక సంచరించు. 2) to follow often somebody frequent, చుట్టుకొని తిరుగు, సదా వెంటనుండు. 3) to frequent a place or appeal to somebody in the form of a ghost or other supposed supernatural being, (పిశాచాదులు) నివసించు. –*n.* 4) a place that somebody likes and often visits , తరచు సంచరించెడు స్థలము. 5) favourite resort, common abiding place, ఉనికిపట్టు.

**haunt'ed, (హాన్టిడ్)** *a.* 1) inhabited by or visited regularly by a ghost or other supposed supernatural being, frequented by ghosts, దయ్యములు తిరుగుచున్న. 2) looking strangely frightened or worried. Haunting *adj*, వింతగా కనపడి భయపెట్టు. 3) evoking strong emotion especially a sense of sadness that persists for a long time, తీవ్ర ఆవేశాన్ని కలిగించి చాలాకాలంపాటు నిలిచిపోయే విషాదపూరితమైన.

**haut'boy, (హాట్‌బాయ్)** *n.* 1) a kind of musical instrument,ఒక విధమైన సన్నాయి, నాగస్వరము. a strawberry native to central Europe and Asia with large fruit, ఎఱ్ఱని పండు.

**hau'teur, (హోటూ(ర్))** *n.*, 1) a haughty manner, feeling or quality, గర్వము, అహంకారము, దర్పనము, 2) haughtiness, పద్ధతి.

**have, ★★★ (హేవ్)** *vt.* 1) a verb indicating that somebody possesses something either materially or as a characteristic or attribute. possess, కలిగియుండు. –*aux. v.* used with the past participle to form perfect tenses. I have read, etc. = చదివాను, మొ. I had read, etc. = చదివాను మొ. expresses conviction or certainity. తప్పనిసరి అని వ్యక్తపరచును, to be the parent of a child or conceive, or give birth to a child బిడ్డను కనుటను తెలుపును. జరుగునట్లు చేయుటను, to direct or cause somebody to do something or cause something to happen.

**hav'elock, (హావ్‌లాక్)** *n.* a light coloured cover for a soldiers cap with a flap extending over the back of the neck to protect the head and neck from the sun, ఎండదెబ్బ తగులకుండ వేసికొను గుడ్డ టోపీ.

**ha'ven, (హ్యావెన్)** *n.* 1) a harbour or port facility where ships and boats come in and tie up, ఓడరేవు. 2) a place sought for rest, shelter or protection, ఆశ్రయము. 3) shelter, నివాసము.

**hav'ersack, (హ్యావర్‌శాక్)** *n.* a strong bag carried on the back or the shoulder, used especially by soldiers, travellers or hikers, సిపాయిలు ఆహార పదార్థములను ఉంచుకొని పోయెడు సంచి.

**hav'ing, (హావింగ్)** *n.* 1) to have existence or being of somebody or something, ఆస్తి, స్థితి, కలిగి యుండుట. –*p.a.* 2) possessing, కలిగియున్న, కల.

**hav'oc', (హ్యావక్)** *n.* 1) wide spread damage, ధ్వంసము. 2) destruction or demortation, నాశనము. 3) destruction, పాడు.

**haw, (హా)** *n.* hawthorn, ఆనుచెట్టు యొక్క పండు, a thorny tree or shrub of the rose family that has clusters of white or pink flowers and small reddish fruits. *vt.* to speak slowly and by pauses, నిలిపినిలిపి మాటలాడు.

**haw'finch', (హాఫిన్చ్)** *n.* grosbeak, a Eurasian bird that has a thick conical silver beak, brown plumage, black and white wings and a white tipped tail, జీనువాయి వంటి ఒక సీమపిట్ట.

**hawk, (హాక్)** *n.* 1) falcon, a diurual bird of prey, డేగ. *n.* 2) a noisy attempt to clear the throat of phlegm; కాండ్రించుట, ఓకరింత, a metal square with a wooden handle underneath used by a plasterer to hold wet plaster or mortar before applying it to a surface, తాపీ. *–vi.* 3) to hunt for prey on the wing or hunt for prey using hawks and similar birds of prey. practise falconry , డేగను విడిచి వేటాడు. 4) force up phlegm with noise, కాండ్రించు, ఓకరించు. *–vt.* 5) peddle, to engage in selling merchandise on the street or from door to door, వీధుల వెంట అఱచుచు అమ్ము.

**hawker, (హాక(ర్))** *n.* pedlar. somebody whose profession is selling merchandise on the street or from door to door, వీధుల వెంట తిరిగి అమ్మువాడు.

**hawk'-eyed', (హాక్ఐడ్)** *a.* sharp - sighted, quick to see things that are not obvious often as a result of having very keen eye sight, దూరదృష్టిగల.

**hawse'hole', (హా'జ్‌హోల్)** *n.* a hole arranged to allow the rope of the anchor to move on the edge of a ship's bow, లంగరు మోకు మొదలగు వానిని విడిచెడు ఓడ అంచున నుండు కన్నము.

**haws'er, (హాజ(ర్))** *n.* a large heavy cable that is used when mooring or towing a ship, పెద్దమోకు, త్రాడు, లంగరు మోకు.

**haw'thorn', (హాథార్న్)** *n.* a thorny tree or shrub of the rose family that has clusters of white or pink flowers and small reddish fruits, సీమ చింత వంటి సుగంధమైన పుష్పములు గల ఒక ముండ్ల చెట్టు లేక పొద.

**hay, ★ (హే)** *n.* grass cut and dried for fodder, కోసి యెండ వేసిన గడ్డి, ఎండు కసవు.

**hay'band, (హేబ్యాండ్)** *n.* a rope like thing made by twisting the hay used for laying hay cocks, త్రాడువలె నులిపిన గడ్డి, వెంటి.

**hay'cock', (హే'కాక్)** *n.* a conical heap of hay that is left in a field until it is dry enough to be stored, గడ్డి కుప్ప, కసవు వామి.

**hay'maker, (హేమేకర్)** *n.* 1) an agricultural worker whose job it is to cut, turn, toss spread or carry hay after it has been mown, కసవును కోసి యెండవేయువాడు. 2) a machine for breaking down stems of hay to improve the drying process, ఎండుగడ్డి తయారుచేయు యంత్రము.

**hay'making, (హే మేకింగ్)** *n.* the process of breaking down stems of hay and to leave it for mowning, కసవును కోసి యెండ వేయుట.

**hay'mow', (హేమవ్)** *n.* a mow or mass of hay. stored in a farm or loft, కోసి యెండ వేసిన గడ్డివామి.

**haz'ard, ★★ (హ్యాజడ్)** *n.* 1) chance , అకస్మాత్తు. 2) some thing that is potentially very, dangerous, ఆపద, గండము, విపత్తు.*–vt. & vi.* 3) risk, venture, తెగించు, సాహసించు. 4) a dangerous or other wise unwanted outcome especially one resulting from the failure of an engineered system; జూదము, a dice game, ప్రమాదకర ఫలితము. 5) a natural or constructed obstacle on a golf course, గోల్ఫ్ మైదానంలో అడ్డంకి. 6) in real tennis the receiver's side of the court, టెన్నిస్‌లో బంతిని స్వీకరించే వైపు. 7) a scoring stroke in Billiards, బిలియర్డ్స్ ఆటలో పాయింట్లు వచ్చే దెబ్బ.
***synonyms*** **:** accident, mischance, threat.
***antonyms*** **:** confidence, safety.

**haz'ardous, (హ్యాజాడస్)** *a.* 1) potentially, సాహసమైన. 2) very dangerous to living beings or the environment, risky, venturesome, అపాయమైన.

**haze, (హేజ్)** *n.* 1) mist, cloud or smoke suspended in the atmosphere and obscuring or obstructing the view, fog dimness; ; మబ్బుగా నుండు స్థితి, అసంబద్ధమైన కారణము, something that is vague and serves to obscure something; సరిగాఅర్థంకాని గందర గోళంగా ఉండే మానసిక స్థితి, a mental or physical state or condition when feelings and perception are vague are disorienting or obscure.

**ha'zel, (హేజ్ల్)** *n.*a shrub or small tree of the birch family that has edible brown nuts, పిక్కలు గల ఒక అడవి చెట్టు లేక పొద.

**ha'ziness, (హేజినెస్)** *n.*unclear or obscured state, అస్పష్టత.

**hazy, (హెయిజి)** *a.* 1) foggy, పొగ కమ్మి ఉన్న, మబ్బుగా నున్న. 2) dim, not clear, especially because partially obscured or obstructed by mist, cloud or smoke, స్పష్టముగా తెలియని. 3) not specific or clear remembered, పూర్తిగా జ్ఞాపకము లేని.

**he,** ★★★ **(హి)** *pron.* 1) the man, used to refer to a male person or animal who has been previously mentioned or whose identity is known, అతడు, ఆయన, వాడు. 2) this man , ఇతడు, ఈయన, వీడు. 3) himself , తాను. 4) that or this male animal , అది లేక ఇది. 5) a man, ఒక మనుష్యుడు.

**head,** ★★★ **(హెడ్)** *n.* 1) the top part of a body, శిరస్సు, తల, 2) the foremost part of the body,మొదటి భాగము, ముఖ్య భాగము. 3) the foremost position , మొదటి స్థానము. 4) chief, leader of others, ముఖ్యాధికారి, పెద్ద. 5) mind, బుద్ధి. 6) source , నది. మొ. వాని ఉత్పత్తి స్థానము. 7) subject , విషయము, అంశము. 8) ear, ధాన్యాదుల వెన్ను. –*a.* 9) chief, ముఖ్యుడైన, ప్రధానమైన. –*vt.* 10) lead , అధిపతిగా నుండు, నడిపించు. 11) go in front of , ముందుగా పోవు. . శీర్షిక వ్రాయుat the h. = అధిపతి స్థానమున, అగ్రస్థానమున, h. over ears = నిమగ్నత్వమున, get ahead = ముందుకు పోవు, జయించుకుపోవు. make h. against = ప్రతిఘటించు, h.ed by = ఆధిపత్యమున, నాయకత్వమున.

**head'ache,** ★ **(హెడేక్)** *n.* 1) a pain in the head, తలనొప్పి. 2) something that causes worry or difficulty, ఇబ్బందులకు మూలము.

**head'band, (హెడ్ బ్యాండ్)** *n.* a band of material that is worn round the head across the forehead especially to keep hair off the face or for recognition as a member of some association, తలనాడా, తలపట్టీ.

**head'-dress, (హెడ్డ్రెస్)** *n.* a covering of the head. a decorative covering worn on the head usually as a sign of rank for ceremonial purposes or as personal display, పాగ మొ.ది.

**head'ed, (హెడిడ్)** *a.* 1) having a heading , శీర్షిక గల. 2) with a specified kind of head or heads, ప్రత్యేకతలగల. 3) with a specified kind or colour or type of hair, ప్రత్యేక శైలిగల తలవెంట్రుకలతో. 4) with a specific temperament, characteristic or ability, ప్రత్యేక నడవడికగల.

**head'ing,** ★★ **(హెడింగ్)** *n.* 1) something that forms the head top, edge or front of something especially as a title for a paragraph, section, chapter or page, title, subject, శీర్షిక, విషయము యొక్క పేరు మొ.ది. 2) address, చిరునామా. 3) any of the divisions into which the subject matter of a document, discourse or discussion is divided, విషయ వర్గీకరణము. 4) the direction in which a ship or aircraft travels, ఓడిపోవు దారి.

**head'land, (హెడ్లాండ్)** *n.* 1) cape, a narrow piece of land jutting out into water usually with steep high cliffs, సముద్రములో చొచ్చియుండెడు భూమియొక్క అగ్రము. 2) strip of land left unploughed at the edge of a field, దున్నని, వ్యవసాయములో లేని నేల.

**head'less, (హెడ్లెస్)** *a.* 1) without a head on the body, తలలేని, మొండెముగానున్న. 2) having no leader, guide or director, అధిపతిలేని, నాయకుడులేని.

**head'long, (హెడ్లాంగ్)** *a.* 1) rash, ఆలోచించని. 2) acting, happening, or done in an impetuous way with little or no thought for the consequences , దుడుకైన. 3) topsy –turvy, తల క్రిందైన. –*adv.* 3) rashly , ఆలోచించక, దుడుకుగా. 4) with the head foremost infront of the rest of the body especially in a rapid uncontrolled movement, తలక్రిందుగా. 5) moving or travelling in a fast uncontrolled way, వేగంగా చలిస్తూ అదుపు కోల్పోయిన.

**head-man, (హెడ్మ్యాన్)** *n.*1) the leader of a community or village in some small scale socieities, పెద్ద. 2) a leader or overseer, యజమానుడు. 3) a head or leading man, ఊరిపెద్ద.

**head 'master, (హెడ్మాస్టర్)** *n.* principal, a man who is in charge of a school, ప్రధానోపాధ్యాయుడు.

**head'most', (హెడ్మోస్ట్)** *a.* 1) first, మొదటి. 2) forward to the greatest extent, అగ్రభాగ మందలి.

**head'piece', (హెడ్పీస్)** *n.* 1) helmet, morion, తలకు వేసికొనెడు కవచము. the part of a horse's bridle that fits around the head, గుఱ్ఱపుజీనులో తలకు వేయు భాగము. an ornamental design printed at the beginning of a text, పేజీకి పైన వేయు అలంకారిక చిత్రణ,

**head'quar'ters,** ★★ **(హెడ్ క్వార్టర్స్)** *n.pl.* 1) the quarters of any chief officer, a military commander's central office from which operations are controlled and orders issued, బస, నివాసము, residence ; సేనాధిపతి మొ. అధికారులుండు స్థలము, ఒక సంస్థ యొక్క కేంద్ర స్థానము, the administrative centre from which the affairs of an organisation are directed. *vt.* కేంద్రకార్యాలయము, to provide somebody with a centre of operations కేంద్ర స్థాన నిర్వహణకు ఏర్పాటు చేయుట, కేంద్ర స్థానములో కల్పించు,

**head'ship, (హెడ్షిప్)** *n.* , 1) chief place, somebody's position or authority as a leader, నాయకత్వము, ప్రధానత్వము. 2) a position as the principal of a school, ప్రధాన ఉపాధ్యాయత్వము.

**headsman,** (హెడ్స్‌మన్) *n.* a public executioner who beheads prisoners condemned to death, శిక్ష విధింపబడినవారి తలలు నఱుకువాడు, తలారి.

**headstall',** (హెడ్‌స్టాల్) *n.* the part of a bridle which encompasses the head, గుఱ్ఱము యొక్క ముఖము పట్టా.

**headstart,** (హెడ్‌స్టా(ర్) ట్) *n* : an advantage granted at the begining ప్రారంభంలో ఇవ్వబడే అదనపు సదుపాయము

**head'stone',** (హెడ్‌స్టోన్) *n* . 1) the chief or corner stone, పునాదిలో ముఖ్యమైన ఱాయి. 2) a slab of stone placed at the head of grave as a memorial to the person or people buried there, పాతిన శవమునకు తలతట్టు నాటుఱాయి.

**head'strong',** (హెడ్‌స్ట్రాంగ్) *a.* 1) self willed and determined, not to follow orders or advice, అవిధేయమైన మాటవినని. 2) obstinate, stubborn, మూర్ఖమైన, పట్టిన పట్టు విడువని.

**head-tire,** (హెడ్‌టై(ర్)) *n.* turban, తలపాగ.

**head'way',** (హెడ్‌వే) *n.* 1) progress towards achieving something, movement or rate of progress forwards, ఓడ ముందుకు పోవుట, అభివృద్ధి. the interval or distance between two vertical trains or ships travelling in the same direction, కాలములోను లేక దూరములోనుగల భేదము.

**headword** (హెడ్‌వ(ర్)డ్) *n* : a word forming the head of an entry in a dictionary etc., నిఘంటవు మొదలైన వాటిలో ప్రధాన పదము

**head'work',** (హెడ్‌వర్క్) *n.* 1) mental labour, mental activity or effort, బుద్ధి పరిశ్రమ. 2) decoration on the keystone of an arch, నిర్మాణాత్మక అలంకరణ.

**head'workman,** (హెడ్‌వర్క్‌మన్) *n.* 1) a leader of the workers, మేస్త్రి.

**head'y,** (హెడీ) *a.* 1) wilful, ungovernable, impulsive and rash in behaviour , మూర్ఖమైన, మొండి. 2) intoxicating, causing a feeling of light-headedness or intoxication, మత్తు చేసెడు. 3) causing or involving a feeling of energy, confidence and elation, ఉత్సాహవంతమొనర్చు.

**heal,** ★★ (హీల్) *vt.* 1) cure, from ailment, మాను, బాగుచేయు, కుదుర్చు. –*vi.* 2) be cured, నయమగు. 3) to be repaired and restored naturally like formation of scar tissue, సహజముగా మానిపోవు. 4) to repair or rectify something that causes discard and animosity, సరిచేయు, కుదురు. 5) to get rid of wrong, evil or spiritual affliction, నైతికముగా బాగుచేయు.

**heal'ing,** (హీలింగ్) *a.* 1) curing, scothing with the effect of curing or improving something, మాన్పెడు, స్వస్థపఱచెడు. *n.* 2) the process of curing somebody or something, మానుట, స్వస్థపఱచుట.

**health,** ★★★ (హెల్త్) *n.* the general condition of the body or mind in terms of the presence or absence of illness, injuries or impairments, ఆరోగ్యము,స్వస్థత.

***synonyms*** : fitness, tone.

***antonyms*** : disease, infirmity.

**health'ful,** (హెల్త్‌ఫుల్) *a.* 1) well, sound , ఆరోగ్యమైన. 2) wholesome, beneficial to physical or mental health, ఆరోగ్యకరమైన.

**health'iness,** (హెల్దీనెస్) *n.* health, the general condition of the body to make fit somebody to be well physically and mentally, ఆరోగ్యము.

**health'less,** (హెల్త్‌లెస్) *a.* not having the general condition of the body suitable for all kinds of work or rest, ఆరోగ్యములేని.

**health'y,** ★★★ (హెల్దీ) *a.* 1) in good physical or mental condition, free from disease, sound, సౌఖ్యముగానున్న, ఆరోగ్యవైన. 2) wholesome, ఆరోగ్యకరమైన.

**NOTE :** *Healthy* and *healthful* both mean being in good condition. But some people make a little distinction.*Healthy* suggests having good health. *Healthful* suggests giving good health. (eg : *A medicine is healthful. A person is healthy.*)

**heap,** (హీప్) *n.* 1) a large number of things lying on top of one another or a large quantity of material forming a roughly rounded shape, కుప్ప, ప్రోగు. 2) a large quantity of money, చాలా మొత్తం ధనం. 3) some thing that is old dilapidated or untidy-looking, పాతబడి చెడిపోయిన. 4) pile, collection, రాశి. –*vt.* 5) pile up, accumulate, ప్రోగు చేయు. 5) to give or supply something in large quantity or amounts, సమృద్ధిగా ఇచ్చు.

***synonyms*** : amass, burden, shower.

***antonyms*** : disperse, distribute, separate.

**hear,** ★★★ (హియ(ర్)) *vt.* 1) listen to, to perceive or be able to perceive sounds , విను. 2) attend to , ఆలకించు, విను, శ్రద్ధపెట్టు. 3) obey, లక్ష్యపెట్టు. 4) examine, try, విమర్శించు. –*vi.* 5) be informed or told, వినశక్తి కలిగి యుండు, విను లేక యెఱుగు. 6) to be informed of something especially by being told about it, గ్రహించగలుగు.

**heard,** **(హర్డ్)** *p.t & p.p.* of hear.

**hear'er,** **(హియరర(ర్))** *n.* listener, వినువాడు.

**hear'ing,** ★★ **(హియరింగ్)** *n.* 1) the perceptive of sound listening , వినుట. 2) the sense by which sound is perceived, శ్రవణేంద్రియము, 4) earshot, వినునంత దూరము. 5) an opportunity to be heard especially a chance to state an opinion or fact, విను అవకాశము. 6) the trial of a case in a court of law, న్యాయవిచారణ. 9) a preliminary judicial examination of an accused person, నేరారోపణ చేయబడిన వాని ప్రాథమిక విచారణ, ముద్దాయి ప్రాథమిక విచారణ.

**heark'en,** **(హాకెన్)** *vi.* hear, to listen and pay attention, విను, ఆలకించు.

**hear'say,** **(హియసె)** *n.* 1) rumour, వదంతి. 2) report, వినికి. 3) inormation that is heard from other people, వినికిడి, వినిన సంగతి. *adj.* 4) being or containing information heard from other people, వదంతిగా, వినికిడిగా.

**hearse,** **(హాస్)** *n.* bier, a vehicle in which a coffin is carried to a funeral or a dead body is taken away, మృతదేహాలను తీసుకుపోయెడు బండి.

**heart,** ★★★ **(హాట్)** *n.* 1) the central organ of the blood vascular system , గుండె, గుండెకాయ. 2) basis of emotional life, feelings , మనస్సు, హృదయము, అంతఃకరణము. 3) the qualities of somebody's character, sympathy, pity ,దయ, కనికరము, 4) courage , ధైర్యము. 6) centre , మధ్య స్థలము. 7) vital part, ముఖ్య భాగము. 8) part of vegetable around core, కాయ గూర లలో మధ్య భాగము. 9) animal heart used as food, ఆహారంగా ఉపయోగపడే జంతువు గుండెకాయ. 10) any one of a suit of cards marked with symbolic representation of one or more hearts, చీట్లపేక ఆటలోని ఒక రంగు కాగిత ముల గుర్తు. 11) somebody who is dearly loved, ప్రియమైన వ్యక్తి. by h. = కంఠస్థముగా, కంఠపాఠముగా, Hard h. = కఠిన హృదయము. tender h. = మెత్తని హృదయము. Heavy h. = చికాకుల చిత్తము. బరువైన హృదయము.

**heart'ache,** **(హాటేక్)** *n.* sorrow, a powerful feeling of sorrow anguish or regret, గుండెలో నొప్పి, వేదన.

**heart attack(హా(ర్)ట్ అటాక్)** *n* : sudden failure of the heart in its function, ఆకస్మికంగా గుండె పనిచేయకుండా ఆగిపోవుట.

**heart-beating,** **(హార్ట్‌బీటింగ్)** *n.* a vigorous contraction of the lower chambers of the heart that drives the blood through the body, హృదయము లబ్ డబ్‌మని కొట్టుకొను దెబ్బలు, గుండెలు కొట్టుకొనుట.

**heart'break'ing,** **(హార్ట్‌బ్రేకింగ్)** *a.* causing overpowering sorrow or distress, గుండెలు పగులునంత, దుఃఖకరమైన.

**heart'broken,** **(హార్ట్‌బ్రోకెన్)** *a.* deeply grieved, feeling intensely unhappy or disappointed because of something that has happened, గుండెలు పగిలిన, అతి ఖేదముగల.

**heart'burn,** **(హార్డ్‌బర్న్)** *n.* burning sensation in the stomach usually caused by stomach acid flowing back into the lower end of the oesophagus, కడుపులో మంట కలిగెడు ఆమ్ల పిత్త రోగము, అజీర్తి వలన కలుగు మంట.

**heart'burn'ing,** **(హార్ట్‌బర్నింగ్)** *n.* secret enmity and hatred on somebody, కడుపుమంట, పగ, ద్వేషము.

**heart'felt,** **(హార్ట్‌ఫెల్ట్)** *a.* arising from strong and sincere emotion, మనఃపూర్తియైన, వాస్తవమైన.

**hearth,** **(హాథ్)** *n.* 1) the floor or bottom of a fire-place, especially when it extends into the room, పొయ్యి, నిప్పుగూడు మొ. వానిలో నిప్పు వేయబడు చోటు. 2) the fireplace of a home thought of as a symbol of the home and the life of the family who live in it, గృహము, కుటుంబ జీవనము. 3) the lowest part of a foundry furnace where molten metal collects or ore is smelted, కొలిమిలోని కొంతభాగము.

**heart'ily,** **(హార్టిలీ)** *adv.* 1) in a sincere and enthusiastic way, మనఃపూర్తిగా. 2) in a loud, vigorous good natured way,మంచి ప్రవర్తనతో. 3) in a full and complete way, సంపూర్తిగా. 4) with a good appetite, ఆకలిగా.

**heart'iness,** **(హాటినెస్)** *n.* sincerity, a good natural way, మనఃపూర్తి.

**heartland,** **(హా(ర్)ట్ ల్యాండ్)** *n* : central place or region, కేంద్ర ప్రదేశము.

**heart'less,** **(హాట్‌లెస్)** *a.* 1) unfeeling, నిర్దయుడైన. 2) cruel, having showing no pity or kindness, క్రూరమైన.

**heart'lessly,** **(హాట్‌లెస్‌లి)** *adv.* 1) in a cruel and unkind way, నిర్దయగా, క్రూరముగా.

**heart'lessness,** **(హాట్‌లెస్‌నెస్)** *n.* cruelty, unkindness, క్రూరత్వము, నిర్దయాళుత్వము.

**heart'rend'ing,** **(హార్ట్‌రెండింగ్)** *a.* heartbreaking, causing intense sadness or distress especially in sympathy with somebody else's unhappiness or hardship, గుండెలు పగులగొట్టునట్టి.

**heartsearching,** (హా(ర్)ట్ సర్చింగ్) *n* : examination of self, ఆత్మపరిశీలన.

**heart'-strings,** (హార్ట్‌స్ట్రింగ్స్) *n.* somebody's feelings especially tender emotions sincere and enthusiastic, ప్రేమాంకురములు, ప్రీత్యంకురములు.

**heartwarming,** (హ(ర్)ట్ వా(ర్) మింగ్) *adj* : arousing sympathy, సానుభూతికరమైన.

**heart'y,** (హాటీ) *a.* 1) sincere and earnest and expressed in a cheerful enthusiastic way, నిష్కపటమైన, మనఃపూర్తియైన, ఆసక్తిగల. 2) done in an enthusiastic, loud, vigorous unrestained way, పెద్దగా ఆసక్తితో చేయు. 3) showing physical health, strength and vigour, ఆరోగ్యమైన. 4) sincerely and strong felt, బలమైన అనుభవమును చూచిన. 5) enthusiastic, ఆసక్తిగల.

**heat,** ★★★ (హీట్) *n.* 1) high temperature, వేడిమి, కాక, ఉష్ణము. తీవ్రము, ఉగ్రత, *vt.* 2) make hot, warm, కాచు, వేడిచేయు. automatic h. = పరిమాణ తాపప్రకోపము. mechanical h. = యాంత్రిక తాప ప్రకోపము. molecular h. = అణుతాప ప్రకోపము. h. of combustion = దహనతాప ప్రకోపము. H. of dilution = తనుతాప ప్రకోపము, h. of formation = ఉత్పాదన తాపము. h. of neutralisation = నిరాకరణ తాపము. h. of reaction = క్రియాతాపము. specific h. = విశిష్టతాపము, H. apoplexy = ఎండదెబ్బ.

***synonyms*** : animate, glow, rouse.
***antonyms*** : chill, cool, suppress.

**heat'ed,** ★ (హీటిడ్) *a.* 1) made warm by artificially generated heat, వేడిచేసిన, కాక చేసిన. 2) showing emotional intensity or anger, తీవ్రమైన కోపం చూపునట్టి.

**heath,** (హీత్) *n.* 1) a kind of low shrub, ఒక అడవిపొద. 2) a place overgrown with shrubs, పొదలతో కప్పబడియున్న నేల. 3) a butterfly with coppery-brown wings, గోధుమవర్ణంలో ఉండే సీతాకోకచిలుక.

**heath'cock',** (హీత్‌కాక్) *n.* the male of a black cock or grouse, ఒక జాతి అడవి కోడి.

**hea'then,** (హీదెన్) *n.* 1) a person who does not acknowledge the God of the Bible, Torah or Kuran, pagan, idolater, క్రీస్తుమతస్థుడు కానివాడు. 2) a term that deliberately insults somebody's non-belief in religion, మతమునందు విశ్వాసములేనివాడు. –*a.* 3) pagan, relating to one that does not belong to Christianity or its subjects, క్రీస్తుమత సంబంధము కాని.

**hea'thendom,** (హీదెండమ్) *n.* a country or religion or group of people who practise idol worship, విగ్రహ పూజ చేయు దేశము.

**hea'thenism,** (హీదెన్సిమ్) *n.* idolatry, a set of beliefs commonly followed by a society of people where idol worship is practically followed and observed, విగ్రహ పూజ ననుసరించు మతము.

**heath'er,** (హీదర్) *n.* heath, a small low shrubby ever green plant with spiky leaves, ఒక అడవి పొద.

**heat'ing,** ★★ (హీటింగ్) *a.* 1) heated, కాక చేసెడు. 2) warmed, వేడి చేసెడు. *n.* 3) the operation of warming something e.g. food, a room or the interior of a building, కాక, వేడి. 4) the equipment that produces heat to warm something, వేడికి సమకూర్చు సరంజామా.

**heave,** ★ (హీవ్) *vt.* 1) to lift; push, pull or throw something heavy by exerting great physical effort especially in a concentrated or concerted burst, పైకెత్తు. to exert great physical effort especially in concentrated or concerted rhythmic burst when pulling on a rope or attempting to move something heavy. పైకిలేపునపుడు ఒక లయలో, ఊపులో ఎక్కువ శక్తి వినియోగించు, –*vi.* 2) rise upward, ఉబ్బు, పైకి లేచు, –*n.* 3) raising, పైకి లేవనెత్తుట. 4) a rising, లేచుట, ఉబ్బు.

**hea'ven,** ★★ (హెవెన్) *n* 1) the sky overarching the earth, ఆకాశము. 2) perfect dwelling place after death, స్వర్గము. paradise; స్వర్గాధిపతి, దైవము, God; స్వర్గానందము, bliss. h. of h-s = ఈశ్వరలోకము.

**heaven-born,** (హెవెన్ బార్న్) *a.* of or relating to heaven or sky, దివిజమైన, స్వర్గీయమైన.

**heav'enly,** (హెవెన్లీ) *a.* 1) of God and heaven of Christian belief, స్వర్గ సం. celestial. 2) h. bodies = celestial bodies, any of the objects that are permanently present in the sky, ఆకాశమందుండెడు. 3) in the sky or space as seen from earth, నక్షత్రాదులు (ఆకాశములో) 4) h. minded = స్వర్గీయ విషయములపై లగ్నమైన మనస్సుగల.

**heav'ily,** ★★★ (హెవీలీ) *adv.* 1) with great weight, బరువుగా. 2) slowly and laboriously, మెల్లగా. 3) in a slow, clumsy and laborious way, శ్రమతో, కష్టముగా. 4) in a severe onerous or comprehensive way, కఠినంగా, కష్టంగా. 5) in large numbers or quantities, చాలా సంఖ్యలో. 6) in a sad and resigned way, విచారముగా, దుఃఖముతో.

**heaviness,** (హెవీనెస్) *n.* 1) the condition of being heavy, బరువు. 2) weight, భారము. 3) sluggishness, మందత. 4) sadness, విచారము.

**heavy,** ★★★ **(హెవీ)** *a.* 1) weighing a relatively large amount and thus difficult to lift, బరువైన. 2) weighty, భారమైన. 3) burdensome, కష్టమైన. 4) slow, sluggish, మెల్లనైన, ఆలస్యముగా పోయెడు. 5) not easily digested, సులభముగా జీర్ణముకాని. 6) h.laden = భారవంతమైన. 7) h. hearted = భారమైన హృదయము గల. 8) h. artillery = గొప్ప గొప్ప తుపాకులు, ఫిరంగులు.

**hebdomad, (హెబ్డొమాడ్)** *n.* 1) a group of seven people or thing, ఏడుగురి సమూహమునకు చెందిన. 2) a period of seven days, సప్తదినము, సప్తాహము, వారము.

**heb-dom'adal, (హెబ్‌డొమాడల్)** heb-doma'dary, *a.* occurring on a weekly basis, ప్రతివారమున జరిగెడు.

**hebe, (హిబి) [Gr.],** *a.* 1) in Greek mythology the goddess of youth and the daughter Zeus and Hera, యౌవన దేవత. 2) a servant maid in youth, యౌవనవతియగు పరిచారిక.

**heb'etate, (హెబిటేట్)** *vt.* used to describe a plant part that has a blunt or soft point, మందము చేయుట.

**heb'etude, (హెబిట్యూడ్)** *n.* 1) to make or transform something blunt, మందము చేయుట. 2) mental lethargy, మానసిక అలసత్వము.

**heb'raism, (హెబ్రాయిజ్మ్)** *n.* 1) the religion of Hebru, హీబ్రూ మతము. 2) a characteristic feature of the Hebrew language especially one borrowed by another language or something frequently found among the Hebrew people or their culture, హీబ్రూభాష యొక్క ఒక ముఖ్య లక్షణము.

**heb'raist, (హెబ్రాయిస్ట్)** *n.* a scholar who specializes in the study of Hebrew, హీబ్రూ పండితుడు.

**heb'rew, (హీబ్రూ)** *n.* 1) a descendant of Abraham, the first particular person in the Bible who was asked by God to sacrifice his son, అబ్రహాము వంశీయుడు. 2) one of the official languages of Israel, ఇజ్రాయిల్ దేశపు భాష. 3) a citizen of Israel, ఇజ్రాయిల్ దేశపు పౌరుడు.

**hec'atomb, (హెకాటూమ్)** *n.* a sacrifice of hundred beasts, a public sacrifice and feast in ancient Greece or Rome originally involving the slaughter of 100 oxen, శత జంతు బలి, 2) any large scale sacrific, గొప్పబలి.

**hec'tic, (హెక్టిక్)** *a.* 1) consumptive, క్షయ రోగ సంబంధమైన. 2) constitutional, symptomatic of or involving a recurrent afternoon fever especially accompanying tuberculosis, జన్మసిద్ధమైన. 3) characterised continued activity and haste, the lack of any time to rest and relax, ఎప్పుడూ హడావిడిగా, గందరగోళంగా ఉండే.

***synonyms*** : chaotic, furious.
***antonyms*** : leisurely, orderly.

**hec'tic-fever, (హెక్టిక్ ఫీవర్)** *n.* the tuberculosis, క్షయజ్వరము.

**hector, (హెక్టర్)** *n.* 1) somebody who persistently boasts of himself and his achievements and who threatens others, డంబములు చెప్పుకొనువాడు, డంబముగ బెదరించు వాడు. *vt.* 2) to speak to somebody in loud, threatening or domineering tone intended to intimidate, పెద్దగా అరచుచు మాటలు చెప్పుట.

**hedge,** ★★ **(హెడ్జ్)** *n.* 1) a fence formed by bushes, కంచె, వెలుగు. –*vt.* కంచెవేయు, వెలుగుకట్టు, fence; చుట్టుకొను, surround. H. marriage = గుప్త వివాహము. H. school = బహిరంగమైన మైదానము మీది పాఠశాల.

**hedge-bill, (హెడ్జ్‌బిల్)** *n.* bill-hook, మచ్చుకత్తి.

**hedge'hog', (హెడ్జ్‌హాగ్)** *n.* any of various small mammals of Europe, Africa and Asia  that have a small pointed head and a round body with stiff spines on the back, యూరప్, ఆఫ్రికా, ఆసియాలలో కనబడే ముండ్ల పంది.

**hedger, (హెడ్జర్)** *n.* somebody who clears or digs the hedge and make the site clean, కంచె త్రవ్వువాడు.

**hedge'row', (హెడ్జ్ రో)** *n.* a row of bushes or small trees forming a hedge especially round a field or along a country road or path, కంచెగా వేసిన పొదలు లేక చెట్లు.

**hedge-spar'row, (హెడ్జ్ స్పారో)** *n.* a European woodland bird that resembles the house sparrow but is distinguished from it by its thin bill and grey head and breast, ఒక విధమైన చిన్న పిచ్చుక.

**hedg'ing-bill, (హెడ్జింగ్ బిల్)** *n.* bill hook, మచ్చుకత్తి.

**hedonism, (హెడానిజమ్)** *n.* the doctrine that happiness is the highest good, ఆనందమే జన్మ యొక్క సాఫల్యతకు ముఖ్య సాధనమను ధర్మ సిద్ధాంతము.

**heed, (హీడ్)** *vt.* 1) to give serious attention to a warning or advice and take it into account when acting, లక్ష్యపెట్టు, అక్కఱచేయు. 2) care for, సలహా పాటించు. –*n.* 2) attention, మెలకువ, జాగ్రత్త. లక్ష్యం, care; serious attention paid to somebody or to something such as a warning, piece of advice or request.

**heed'ful, (హీడ్‌ఫుల్)** *a.* 1) attentive, జాగ్రత్త గల. 2) paying attention to somebody or something such as a waring, piece of advice or danger, లక్ష్యపెట్టెడు.

**heed'less, (హీడ్‌లెస్)** *a.* 1) careless, జాగ్రత్తలేని. 2) inattentive, లక్ష్యములేని.

**heed'lessly, (హీడ్‌లెస్‌లీ)** *adv.* carelessly, inattentively, అజాగ్రత్తగా కలుగబోవు హానిని లక్ష్యపెట్టకుండ.

**heed'lessness, (హీడ్‌లెస్‌నెస్)** *n.* carelessness, inattentiveness, అజాగ్రత్త, అలక్ష్యము.

**heel, ★★ (హీల్)** *n.* 1) the hinder part of the foot of a person immediately below the ankle or the same part of an animals foot or paw, కాలిమడమ. 2) the part of a sock, stocking, shoe or boot that covers the back part of somebody's foot, చెప్పు లేక మేజోడు యొక్క వెనుకభాగము. 3) the thicker part of the palm of the hand, అరచేతిలో మందంగా ఉండే భాగం. 4) the part of a glove that covers the part of the palm located next to the wrist, చేతి తొడుగులో ఒక భాగము. 5) the bottom end of a ship's or boat's mast, ఓడ యొక్క తెరచాప స్తంభపు క్రింది భాగము. –*vi.* 6) lean or tip to one side, (మడమతో త్రొక్కు ఓడ) ఒరగు, ప్రక్కకు వంగు. 7) fit or repair shoe's heal, పాదరక్షల అడుగుభాగము మరమ్మతుచేయు. 8) to follow closely at somebody's heels when commanded, ఒకనిని దగ్గరగా అనుసరించు. 9) to kick a ball with the heel, బంతిని కాలిమడమతో తన్ను.

**he'gemony, (హీజీమని)** *n.* control or dominating influence by one person or group over others especially by one political group over society or one native over others, ఆధిపత్యము, నాయకత్వము.

**he-gi'ra, Hejira, (హిజిరా)** *n.* 1) the withdrawl of the prophet Muhammad from Mecca to Madina, మహమ్మదు మెక్కానుండి పోవుట, మహమ్మదు శకము, (16th July, 622 A.D), the Muslim Era dated from the first day of the lunar year in which Muhammad's withdrawal to Madina took place;

**heif'er, (హెఫా)** *n.* a young cow, especially one that has never had a calf, ఆవు పడ్డ.

**heigh'-ho, (హైహో)** *interj.* used to express foredone disappointment or weary resignation, అబ్బ !

**height, ★★★ (హయిట్)** *n.* 1) the distance between somebody or something's lowest point and highest point; పొడుగు, elevation, tallness, ఎత్తు. 2) utmost degree, the most extreme degree or example of something, ముమ్మరము.

**height'en, (హయిట్న్)** *vt.* 1) increase the height of, పొడిగించు. 2) increase, అధికము చేయు. 3) to make something such as a feeling or emotion greater or more intense or become greater or more intense, పెద్దదిచేయు.

**hei'nous, (హీనస్)** *a.* atrocious, flagitious, shockingly evil or wicked, అతిదుష్ట, చెడ్డ.

**heir, ★★ (ఏర్)** *n.* 1) somebody who receives or who has by law the right to receive the property, position or title of another when that person dies, ఆస్తికి వారసుడు. 2) inheritor,ఒకని ఆస్తికి వారి అనంతరమున హక్కుదారుడు. 3) somebody or something that inherits something such as a tradition, problem, or characteristic from a predecessor, సంప్రదాయ వారసత్వము పొందినవాడు. Residuary h. = శేషించిన ఉత్తరాధికారి. Joint h. = సంయుక్త వారసుడు.

**heir-apparent, (ఏర్ అప్యారంట్)** *n.* 1) a king or queen's son who inherits the kingdom after the ruling king or queen, యువరాజు. 2) an heir whose entitlement to receive an inheritance can not be altered by the birth of another heir, అనుమానములేని చట్టబద్ధ వారసుడు. 3) somebody who is expected to inherit another's position, status or influence, కాదగిన వారసుడు.

**heir'presum'p'tive, (ఏర్ ప్రిజంటివ్)** *a.* an heir whose entitlement to an inheritance will cease if another heir is born whose entitlement is greater, వారసత్వం ఆపాదించబడిన యువరాజు.

**heir'dom, (ఏర్‌డమ్)** *n.* the kingdom of the heir, వారసుని యొక్క రాజ్యము.

**heir'ess, (ఏరెస్)** *n.* a female heir, ఆస్తికి వారసురాలు.

**heir'less, (ఏర్‌లెస్)** *a.* , having no heirs, ఆస్తికి వారసులు లేని

**heir'loom, (ఏర్‌లూమ్)** *n.*something valuable that has been in the possession of a family for a long time and has been passed on from one generation to the next, కుల ధనము, బహుకాలముగా ఒక కుటుంబమునకు చెందియున్న జంగమ ద్రవ్యము. 2) an item of personal property that is attached to the estate that the legal heir will inherit, చట్టప్రకారము వారసత్వము కలది

**heir'ship, (ఏర్‌షిప్)** *n.* right of inheriting, వారసత్వము.

**helco'sis, (హెల్కోసిస్)** *n.* ulceration, వ్రణమగుట, పుండు, కురుపు.

**held,** (హెల్డ్) *p.t. & p.p.* of hold.

**helical,** (హెలికల్) *a.* spiral in the shape of a helix or spiral, చుట్టలు చుట్టలుగా నుండెడు.

**heliac, holiacal,** (హెలియాక్, హోలియాకల్) *as.* 1) pertaining to sun. Heliacal'y, సూర్య సం., సౌరము. *adv.* 2) used to describe the rising or setting of a start that occurs at the same time as the rising of the sun because of their near conjunction, సూర్య, *n.* సూర్యసమాన నక్షత్రము.

**heliocentric,** (హెలియోసెంట్రిక్) *a.* 1) with the sun at the centre, సూర్యుని కేంద్రం సం., 2) measured from or considered as if viewed from the centre of the sun, సూర్యుని కేంద్రము నుండి.

**heliograph,** (హెలియోగ్రాఫ్) *n.* 1) an apparatus that is used to send messages in morse code by flashes of reflected sun light, సూర్య కిరణముల ద్వారా సందేశము పంపగల యంత్రము. 2) an apparatus used to photograph the sun, సూర్యుని ప్రతిబింబమును గ్రహించు యంత్రము.

**heliotrope,** (హెలియోట్రోప్) *n.* 1) any of various hairy herbaceous plants or shrubs of the borage family, సూర్యకాంతపు పూలమొక్క. 2) any of a number of plants with flowers that turn towards the sun, సూర్యునివైపుకు తిరిగి ఉండే పూల మొక్క. 3) a bluish purple colour, నీలవర్ణము.

**hell,** ★★★ (హెల్) *n.* 1) a place of punishment for the wicked after death, నరకము, అధోలోకము, దుర్గతి. 2) according to some religious place where the spirit of all people go after death, అధోలోకము. 3) a state or place of extreme pain or misery or something or somebody that causes extreme pain or misery, దుర్గతి. 4) used to express annoyance or surprise, చిరాకును తెలిపే పదం.

**hell'-cat,** (హెల్‌క్యాట్) *n.* a woman having extreme anger and violence, మిక్కుటమగు కోపముగల స్త్రీ.

**hel'lebore,** (హెల్‌బో(ర్)) *n.* కటుక రోహిణి.

**hel'leni'c,** (హెలెనిక్) *a.* 1) relating to or typical of ancient Greece or its people, languages or culture, గ్రీసు సంబంధమైన. *n.* 2) the branch of Indo-European consisting of the ancient and modern forms of Greek, గ్రీకు దేశపు భాషలు.

**hel'lenism,** (హెలెనిజ్మ్) *n.* 1) the Greek language, గ్రీకు భాష. the culture and civilization of ancient Greece especially in the period after Alexander the Great; ప్రాచీన గ్రీకు సంస్కృతి ప్రశంస, the enthusiasm for adoption of ancient Greek culture or customs; గ్రీకుల ఆచారాలు, నుడికారాలు, a Greek custom or idiom.

**hel'lenist,** (హెలెనిస్ట్) *n.* 1) somebody who is a specialist in the study of the Greek language, literature, culture or history or somebody who has a great enthusiasm for things of Greek, గ్రీకు పండితుడు. 2) somebody who adopted Greek customs language and culture, గ్రీకు పద్ధతులను అనుసరించే వ్యక్తి.

**hel'lenise,** (హెలెనైజ్) *vt.* to adopt the language and culture of the ancient Greeks or make something such as a culture move like that of the ancient Greeks, గ్రీకువారివలె చేయు.

**hell'ish,** (హెలిష్) *a.*pert. to hell, like hell; నరక సం., నరకము వంటి, so wicked or cruel that it seems characteristic of the devil, రాక్షసుని గుణములవలె కనిపించునంతటి క్రూరత. *adv.* used as intensifier, అతి ఎక్కువగా.

**helm,** (హెల్మ్) *n.* 1) the apparatus used to steer the ship especially the wheel or the handle by which the rudder isturned , ఓడచుక్కాని. 2) a position of leadership or control within an organization, counting or enterprise, నియంత్రణ స్థితి. *vt.* 3) to be at the helm of a ship steering it, ఓడను నడుపు.

**hel'met,** ★ (హెల్మెట్) *n.* 1) a defensive covering of the head worn to protect the head from injury, తలజీరా, ఇనుపకుళ్ళాయి. 2) any of various types of hat worn to give protection, రక్షక శిరస్త్రాణము.

**helms'man,** (హెల్మ్జ్‌మన్) *n.* 1) pilot, somebody who steers a ship, చుక్కాని త్రిప్పువాడు. 2) somebody who directs an organization, country or enterprise, నాయకుడు, నిర్దేశకుడు.

**he'lot,** (హెలాట్) *n.* a serf or slaved person, పరిచారకుడు, దాసుడు.

**he'lot-ism,** (హెలాటిజ్మ్) *n.* 1) slavery, a political or social system in which one group, class or nation is symmetrically oppressed by another, దాస్యము. 2) a type of symbiosis found especially among ants in which one species acts as workers for another, dominant species, పరస్పర జంతు సంబంధము.

**helot'ry,** (హెలాట్రి) *n.* a type of slavery దాస్యము.

**help,** ★★★ (హెల్ప్) *vt. & vi.* 1) aid, సహాయము చేయు. 2) succor; మాన్పు, prevent. he cannot h. laughing = వాడు నవ్వక మానలేదు. – *n.* సహాయము, assistance; ఉపకారము, succor; గతి, దిక్కు, means of deliverance.

**help'er,** (హెల్పర్) *n.*1) somebody who helps others in getting something done or by giving something, assistant, సహాయముచేయువాడు. 2) benefactor, ఉపకారి.

**hel'pful,** ★★★ (హెల్ప్‌ఫుల్) *a.* affording help, providing or willing to provide assistance, information or other aid, సహాయకరమైన, సహాయముచేసెడు.

**hel'ping hand,** (హెల్పింగ్ హ్యాండ్) *n.* something done to assist somebody else, సహాయము.

**help'less,** ★ (హెల్ప్‌లెస్) *a.* 1) destitute of help or strength, గతిలేని. 2) unable to manage without help, ఆధరవులేని. 3) unable to act or to do anything to protect somebody to prevent something happening, నిరాధారమైన. 4) unprotected and unable to provide an adequate defence against an attack, దిక్కులేని.

**help'lessly,** (హెల్ప్‌లెస్లీ) *adv.* 1) without any body or any thing to help, దిక్కులేకుండ. 2) destitutely, నిరాధారముగా.

**Help'lessness,** (హెల్ప్‌లెస్‌నస్) *n.* the state of not having any person or thing to help, దిక్కుమాలినతనము, నిరాధారత్వము.

**help'mate', help'meet,** (హెల్ప్‌మేట్, హెల్ప్‌మీట్) *n.* a helpful companion or partner especially a spouse (m.); (f.), helper, co-worker, సహాయుడు, సహాయిని. 2) wife, భార్య.

**hel-ter-skel'ter,** (హెల్టర్(ర్) స్కెల్టర్(ర్)) *adv.* 1) with hurry and confusion, తత్తరపాటుగా. 2) haphazardly and without order or organization, తబ్బిబ్బుగా, గాబరాగా. *n.* 3) a fair ground amusement consisting of a high tower with a spiral slide round it, సర్పిలాకారంలో ఉండే జారుడు బల్ల. 4) a hurried or disorganized state or situation, తత్తరపాటు, తబ్బిబ్బు.

**helve,** (హెల్వ్) *n.* the handle of an axe, pick or hammer, గొడ్డలిపిడి.

**hem,** (హెమ్) *n.* 1) a neat non fraying edge on something, మడచి కుట్టిన అంచు. –*vt.* 2) to fold over and stitch down fabric to make a hem on something, అంచు మడచి కుట్టు. 3) to surround and enclose somebody or something, చుట్టుకొను. 4) a word used to represent the sound made by somebody clearing his or her throat or coughing quietly in order to attract attention, warn somebody or hide embarrassment, గొంతు సవరించుకొను.

**hemeralopia,** (హెమరాలోపియా) *n.* impaired vision in daylight, దివాంధత్వము, పగటి గ్రుడ్డితనము.

**hem'i,** (హెమీ) *prep.* 1) half, సగము. 2) partial, పాక్షిక.

**hemicycle,** (హెమిసైకిల్) *n.* a structure or arrangement that has a semicircular shape, అర్ధచక్రము, గోళారము.

**hemio'pia, hemiop'sy,** (హెమీఓపియా, హెమియాప్సీ) *ns.* an impaired vision in which only a part of the thing that is seen is visible, దృష్టి లోపము, చూచుచున్న వస్తువులో ఒక భాగము మాత్రమే కనబడునట్టి రోగము.

**hemi'-ple'gia,** (హెమీప్లీగియ) *n.* a total or partial inability to move experienced on one side of the body, and caused by brain disease or injury, అర్ధ శరీరమునకు వచ్చు పక్షవాతము.

**hemi-sphere,** (హెమిస్ఫియ(ర్)) *n.* 1) a half sphere or of anything spherical in shape, అర్ధగోళము. 2) half of the earth, especially a half north or south of the equator or west or east of the prime meridian, భూగోళంలో సగం. Eastern h. = పూర్వార్ధగోళము, Western h. = పశ్చిమార్ధగోళము.

**hem'i-spher'ical,** (హెమి స్ఫెరికల్) *a.* of the form of a hemisphere, అర్ధగోళాకారమైన.

**hemi'stich,** (హెమిస్టిచ్) *n.* 1) an incomplete verse or line, అర్ధశ్లోకము. 2) half of a line of poetry usually separated from the rest by a caesura, పద్యపాదములో సగము, (యతిస్థానము).

**heml'ock',** (హెమ్‌లాక్) *n.* 1) a very poisonous herbaceous plant of the carrot family, విషముగల ఒక విధమైన మొక్క 2) an ever green tree of the pine family that has small cones and short blunt needles, ఒక సతత హరితవృక్షం.

**hem'orrhage,** (హెమారేజ్) *n.* 1) bleeding, the loss of blood from a ruptured blood vessel either internally or externally, నెత్తురు స్రవించుట లేక కాఱుట. 2) a large uncontrolled loss of something valuable, అడ్డులేని నష్టం. *vi.* 3) to bleed profusely and uncontrollably, అధికముగా రక్తస్రావము అగు.

**hem'orrhoids,** (హెమరాయిడ్స్) *n.pl.* piles, painful varicose veins in the canal of the anus hemorrhoids, మూలవ్యాధి.

**hemp,** (హెమ్ప్) *n.* (Sun h.) 1) a plant native to Asia, widely grown for the tough fibres obtained from the stems and as the source of marijuana cannabis, జనపచెట్టు. 2) a tough fibre from the stems of the hemp plant, used in making canvas, rope etc. (Indian h.), జనపనార. 3) any of several narcotic drugs made from various parts of the hemp plant, గంజాయి చెట్టు. h. seeds = మదనగింజలు.

**hemp'en, (హెమ్పెన్)** *a.* 1) of or relating to the hemp plant or something made of it, జనపనార సం., h. collar = a stiff cloth made of the fibres of hemp plant to stitch on the collar of a shirt, నార సంబంధమైన మెడ పట్టా.

**hen, (హెన్)** *n.* 1) the adult female domestic fowl, పెట్ట, ఆడకోడి. 2) any adult female bird, ఏదైనా ఆడపక్షి.

**hen'bane', (హెన్‌బేన్)** *n.* black h. seeds = కురాసాని ఓమము, కురింజి ఓమము, a poisonous Eurasian plant of the night shade family with hairs, sticky leaves and which is a source of the drugs, ఒక విధమైన విష వృక్షము, గంజాయి మొక్క

**hence, ★★★ (హెన్స్)** *adv.* 1) from this place, ఇక్కడ నుండి, 2) later than the present time, ఇది మొదలు, ఇప్పటి నుండి. 3) from this time, ఇకమీద. 4) away from this place, అవతలకు. 5) because of this, కనుక, ఈ కారణమువల్ల. 6) for this reason, ఇందు వలన. 7) from this source or origin, దీని నుండి

**hence'forth, hence'for'ward, (హెన్స్‌ఫోర్త్, హెన్స్ ఫార్వార్డ్)** *adv.* hereafter, from this time forwards, ఇక మీదట, ఇటుపైన.

**hench'man, (హెన్చ్‌మన్)** *n.* 1) a page or squire to somebody of high rank, నౌకరీ కుఱ్ఱవాడు. 2) a supporter or associate of somebody in a dubious cause, సేవకుడు. 3) a loyal supporter or follower especially of somebody who holds a high office or position, నమ్మకమైన అనుచరుడు.

**hen'coop, (హెన్కూప్)** *n.* a large hut or small building where hens or other domestic birds are kept, కోళ్ళగూడు.

**hendecagon, (హెన్డెకగన్)** *n.* a geometrical figure having eleven equal sides, ఏకాదశభుజి.

**hen-dec'a-syl'lable, (హెన్డెకసిలబుల్)** *n.* a line of verse that consists of eleven syllables, పదునొకండక్షరములు గల పద్య పాదము.

**hendi'adys, (హెన్డియాడిస్)** *n.* (In golden goblets, అనుటకు మాఱుగా, *In goblets and gold* అని చెప్పుట), a literary devise expressing an idea by means of two words linked by 'and' instead of a grammatically more complex form such as an adverb qualifying an adjective. e.g. 'nice and soft' rather than nicely soft, విశేషణ వాచకమును విడదీసి ప్రత్యేకముగా వాడుట.

**hen-pec'ked, (హెన్‌పెక్డ్)** *a.* a person who is annoyed persistently by his wife, భార్యకు భయపడునట్టి.

**hen'roost', (హెన్‌రూస్ట్)** *n.* an enclosed area within which hens or other domestic birds can move about freely, hen run, కోళ్ళగూడు.

**he-pat'ic, he-pat'ical, (హెపటిక్, హెపాటికల్)** *a.* 1) pert. to the liver, relating to or affecting to the liver, పిత్తాశయ సంబంధమైన. *n.* 2) any of several drugs that combat diseases of the liver, పిత్తాశయముపై పనిచేయు ఔషధము. H. artery = కాలేయధమని.

**heptad, (హెప్టాడ్)** *n.* a group of seven or seven persons or things, సప్తకము.

**hep'tagon, (హెప్టగాన్)** *n.* seven-sided figure, సప్తభుజ క్షేత్రము.

**hep'tagonal', (హెప్టాగొనల్)** *a.* a two dimensional geometrical figure having seven sides and seven angles, seven-sided, సప్తభుజములుగల.

**hep'tameride, (హెప్టామెరైడ్)** *n.* any thing that is divided into seven equal parts, ఏడు సమాన భాగములుగ విభజింపబడిన ఏదేని పదార్థము.

**heptangular, (హెప్టాన్గ్యుల(ర్))** *a.* having seven angles, సప్తకోణములుగల.

**hep'tarchy, (హెప్టార్కి)** *n.* 1) government by seven rulers or leaders, ఏడుగురు వ్యక్తులు పాలించు రాజ్యము. 2) a state governed by seven rulers or one divided into seven parts, each ruled by a different head, ఏడుగురిచే లేక ఏడు భాగములుగా పాలింపబడు ప్రాంతము.

**her, ★★★ (హర్)** *pron. & a.* used to refer to a woman or girl or female animal who has been previously mentioned or whose identity is known, ఆమె యొక్క, దానియొక్క, ఆమెను. used to refer to a country or nation when it has been mentioned or its identity is known, దానిని, దేశము.

**her'ald, (హెరాల్డ్)** *n.* 1) somebody who brings or announces important news; messenger, దూత. 2) an official messenger and representative of a king or leader in former times, జరుగబోవు దానికి గుర్తు. 3) proclaimer, ప్రకటించువాడు, చాటించువాడు, —*vt.* 4) announce, proclaim to give or be a sign that something is going to happen, చాటించు, ముందు తెలుపు.

**he-ral'dic', (హెరాల్డిక్)** *a.* pert to heraldry, belonging to or relating to heralds, దూత లేక వంశావళి సం.,

**her'aldry, (హెరాల్డ్రీ)** *n.* 1) the art or office of a herald, దూతకార్యము. 2) the science of recording genealogies & blazoning family arms or ensigns, వంశావళిని, వంశబిరుదులను వర్ణించు శాస్త్రము.

**herb,** ★ **(హెర్బ్)** *n.* 1) a low growing aromatic plant used fresh or dried for seasoning in cooking for its medical properties or in perfumes, ఓషధి, వంటలకు వాడు మొక్క, 2) a seed producing flowering plant that does not produce woody stems and that forms new stems and leaves each season, మెత్తనికాండముగల మొక్కలు.

**herbacious, (హెబిషస్)** *a.* 1) pert. to herbs, ఓషధుల (మొక్కల) యొక్క. 2) used to describe plants or plant parts that are fleshy and whiter after each growing season, గట్టి కాండములు ఉండని. 3) similar to leaves in colour and general appearance, ఆకులవలె ఉండు.

**herb'age, (హెర్బేజ్)** *n.* 1) herbaceous plants especially their leafy or succulent and edible parts, మొక్కలు. 2) herbs, grass, pasture, grass and other vegetation growing in fields, pasture land and meadows, పచ్చిక, పశువుల మేత.

**herb'al, (హెర్బల్)** *a.* 1) pert. to herbs, characteristic of consisting of or made with aromatic herbs, ఓషధుల సం., –*n.* 2) a book that lists individual herbs and describes their particular properties and possible uses, ఓషధులను గురించి తెలుపు పుస్తకం.

**herbalist, (హెర్బాలిస్ట్)** *n.* 1) somebody who grows, collects, sells or dispenses aromatic herbs, especially those considered to have medicinal properties, వనస్పతి విజ్ఞాత. 2) a traditional doctor who uses herbs and other medicines to remedy illness and discomfort, మూలికా వైద్యశాస్త్రజ్ఞుడు. 3) a botanist especially one concerned with the classification of plants, వృక్షశాస్త్రవేత్త.

**her-bi'vorous, (హెర్బీవోరస్)** *a.* eating herbs or plants, eating only or mainly grass or other plants or relating to the eating of such plants, మొక్కలు మొదలగువానిని తినెడు.

**her-cu'lean, (హెర్క్యులీన్)** *a.* 1) gigantic, requiring a great deal of strength, effort, stamina or resources, మహాకాయుడును అతి బలిష్ఠుడు నైన. 2) associated with or resembling Hercules, హెర్క్యులిస్ అను మహా బలిష్ఠునికి సంబంధించిన. 3) very difficult, అతి ప్రయాసమైన. eg. herculean task. కష్ట సాధ్యమైన పని.

> **NOTE :** This word has been taken from Hercules, a legendary figure of Greek mythology characterised by exceptional strength and size.

**herd,** ★ **(హెర్డ్)** *n.* 1) a number of beasts which are domestic feeding or driven together, మంద, పశువుల గుంపు. 2) one who looks after cattle, పశువులను కాచువాడు. –*vi.* 3) move or collect in a group, గుంపుగూడు. 4) form or move in a group, feed or go in a herd, మందగాగూడి మేయు.

**herd'man, herds'man, (హెర్డ్‌మన్, హెర్డ్స్‌మన్)** *n.* 1) one who tends a herd of cattle, పశువులను కాచువాడు, గొల్లవాడు. 2) somebody who owns or breeds cattle or other livestock, పశువులను సంరక్షించువాడు.

**here,** ★★★ **(హియర్)** *adv.* an adverb used to refer this place or this line; this place, ఇక్కడ. 2) to this place, hereafter ఇక ముందు. h. & there = అక్కడక్కడ.

**here-a-bout', here'a-bouts, (హియర్ అబౌట్(స్))** *adv.* 1) near here, in this neighbourhood or area, ఈ ప్రాంతములో. 2) about this place, ఈ సమీపమున.

**here -aft'er, (హియర్ ఆఫ్ట(ర్))** *adv.* 1) from now or at a time in this future, ఇకను. 2) in any following part or an article or document, ఇకమీదట. 3) in future, ఇటుపైని. –*n.* 4) the life that is thought by some to exist after death, పరము. 5) the next world, పరలోకము.

**here-at ', (హియర్ ఎట్)** *adv.* at this, ఇందుపైని, ఇందుకు.

**here-by, (హియర్‌బై)** *adv.* by means of this declaration, document or ruling by this, ఇందువల్ల.

**he-red'itary, (హెరిడిటరీ)** *a.* 1) passed genetically, వంశపారంపర్యమైన. 2) capable of being passed genetically from one generation to the next, వంశపరంపరగా వచ్చిన. 3) holding a right function or property by right of inheritance, inherited , పిత్రుసం., 4) possessed by or characteristic of both ancestors and descendants although not physically transmitted, ఆనవాలుగా కలిగిన లేక కలుగదగిన.

**he-red'ity, (హెరిడిటీ)** *n.* 1) the passing on of genetic factors such as the colour of hair or eyes from one generation to the next, ఆనవాలు. 2) the complete set of inherited characteristics of an organism, వంశపరంపరగా కలుగుట.

**here-in', (హియర్ ఇన్)** *adv.* 1) in this document, article or proceeding, ఇందులో. 2) introduce a clause in which some body states an opinion about the nature of the cause of something or goes on to give further detail, దీని ప్రకారం.

**here-of',** (హియర్ ఆఫ్) *adv.* 1) of or concerning this,- of this, దీనియొక్క. 2) from this, ఇందునుంచి.

**here-on',** (హియర్ ఆన్) *adv.* 1) following immediately after this, ఇందుమీద. 2) on or upon this, ఇందువల్ల.

**heresi'arch,** (హియరెసియార్క్) *n.* somebody who leads or instigates a heretical religious group or movement, స్వధర్మవిరోధుల నాయకుడు, భిన్నమత స్థాపకుడు.

**her'esy,** (హెరిసి) *n.* 1) the holding of or adherence to an opinion or belief that contradicts established religious teaching especially one that is officially condemned by religious authorities, భిన్నమతావలంబనము. 2) an opinion or belief that contradicts established religious teaching especially one that is officially condemned by a religious authority, భిన్నమత అభిప్రాయము.

**her'etic,** (హెరిటిక్) *n.* dissenter, somebody who holds or adheres to an opinion or belief that contradicts established religious teaching especially one that is officially condemned by religious authorities, భిన్నమతావలంబకుడు.

**he-ret'ical,** (హెరిటికల్) *a.* heterodox of or belonging to a person who holds to an opinion or belief that contradicts established religious teaching especially one that is officially condemned by religious authorities, భిన్నమతావలంబకమైన.

**here-to',** (హెరిటో) *adv.* to this document, proceeding or matter, ఇందుకు.

**here -to-fore,** (హియర్టు ఫోర్) *adv.* hitherto, up until this time, ఇదివఱకు, ఇంతకుముందు.

**here'-under,** (హియర్అండర్) *adv.* 1) under this, after this introduction, heading or sentence, దీని క్రింద. 2) by the terms of this instruction, agreement or ruling, ఈ ఒప్పందం లేక పత్రం ప్రకారం.

**here-'un-to,** (హియర్ అన్టు) *adv.* hereto, to this document, proceeding or matter, ఇందుకు.

**here'up-on',** (హియర్అపాన్) *adv.* 1) at this, immediately after or in response to this, ఇందుపైకి. 2) on this point, subject or matter, ఈ విషయమును గురించి, ఈ విషయంపైన.

**here'with,** (హియర్విత్) *adv.* 1) with this communication, ఇందులో. 2) with this letter or other writing, typed or printed message, దీనితో గూడ. 3) by this statement, ruling or document, ఈ ప్రకటన ద్వారా లేక నియమవర్తనం ద్వారా.

**her'itable,** (హెరిటబుల్) *a.* 1) inheritable to be passed on to an heir by the laws of inheritance, వారసత్వము చేత పొందదగిన. 2) having the legal right or qualification to inherit something, వారసత్వముచేత పొందగల.

**her'i-tably,** (హెరిటబ్లీ) *adv.* in a way having the legal right or qualification to inherit something, వారసత్వముచేత పొంద దగినదిగా.

**her'itage,** ★★ (హెరిటేజ్) *n.* 1) the status condition or character acquired by being born into a particular family or social class, inheritance, పిత్రార్జితము. 2) something such as a way of life or traditional culture that passes from one generation to another in a social group, వారసత్వము.

**her-maphrodite,** (హెర్మాఫ్రోడైట్) *n.* a plant or animal having both male and female reproductive organs and secondary sexual characteristics, స్త్రీ పురుష స్వభావ చేష్టలు రెండును గలిగిన జంతువు లేక వృక్షము. 2) somebody or something who has both male and female elements of genital structures and both male and female secondary sexual characteristics, రెండు లింగ లక్షణములు కలిగి ఉన్న వ్యక్తి. 3) somebody or something that contains two very different elements or qualities or seems to belong to two different classifications at once, రెండు విరుద్ధ ప్రకృత్తులు కలిగిన వ్యక్తి లేక వస్తువు ఏదైనా.

**her'me-neutics,** (హర్మిన్యూటిక్స్) *n.* 1) the science and methodologies interpreting texts, especially the books of the Bible, వ్యాఖ్యానించుటను తెలుపు శాస్త్రము. 2) the branch of theology that is concerned with explaining or interpreting religious concepts, theories and principles, మతభావనల వివరణశాస్త్రము.

**her-metic, hermetical,** (హర్మెటిక్, హర్మెటికల్) *a.* 1) involving or associated with alchemy or magic, రసవాద శాస్త్ర సంబంధమైన. 2) so tightly or perfectly fitting as to stop or prevent the passage of air, గాలి చొరకుండ చేయబడిన. 3) protected from or preventing any out side interference or influence, బహిరంగ ప్రభావాల బారి పడకుండా రక్షించిన. 4) obscure and difficult for outsiders to understand, అర్థంచేసుకొనటం కష్టమైన. H.art = రసాయనిక విద్య.

**her-metically,** (హర్మెటికలీ) *adv.* h.sealed = sealed in a way not to allow passage of air, గాలి చొరకుండ, గాలి చొరకుండ బంధింపబడిన.

**her-mit,** **(హెర్మిట్)** *n.* 1) a sage, ఋషి, 2) a hermit,సన్యాసి. 3) a seer, తపసి, 4) anchorite, ముని, 5) somebody who chooses to live alone and to have little or no contact with other people, ఏకాంతవాసి. somebody who in early Christian times chose to reject material things and to live apart from the rest of society especially in order to be completely devoted to God, సమాజానికి దూరంగా బ్రతికిన ప్రాచీన క్రైస్తవ సమాజికులు.

**her'mitage,** **(హెర్మిటిజ్)** *n.* 1) the retreat, cell or secluded residence of a hermit, a building or shelter where a hermit lives an isolated religious life , ఋష్యాశ్రమము, పర్ణశాల. 2) a place of isolation or solitude where somebody can live apart from society, ఏకాంతవాస గృహము.

**her'mitary,** **(హెర్మిటరీ)** *n.* cell or scheduled residence of a hermit, ఋష్యాశ్రమము.

**her'mo-dac'yl,** **(హెర్మడసిల్)** *n.* నురింజాను అను దుంప-వేరు.

**her'nia,** **(హెర్నియ)** *n.* protrusion of any internal organ from its normal position, rupture, ఆంత్రవృద్ధి, బుడ్డ, ఒఋబీజము మొ. వ్యాధి.

**he'ro,** ★★ **(హీరో)** *n.* 1) somebody who commits an act of remarkable bravery or who has shown great courage, strength of character or another admirable quality, వీరుడు. 2) somebody who is admired and looked upto for outstanding quality or achievements, శూరుడు. 3) valiant man , పరాక్రమవంతుడు. 4) the principal personage in a poem, film, novel or play especially one who plays a vital role in plot development or around whom the plot is structured, కథానాయకుడు. 5) a sandwich made from a long roll or loaf of bread, పొడవైన శాండ్‌విచ్ అనే తినే పదార్థం.

**he-ro'ic,** ★ **(హీరాయిక్)** *a.* 1) showing great bravery, courage or determination, శూరుడైన, వీరుడైన. 2) brave, valiant, శూరత్వము గల లేక తెలిపెడు. 3) characteristic of or suitable for a hero, శూరునికి తగిన. 4) large extensive or extreme, often daunting in aspect or done in response to a desperate situation, చాలా పెద్ద లేక అతి. H. age = శూరులయుగము, H. verse = వీరరస పద్య ప్రబంధము.

**he-roi'cal,** **(హీరాయికల్)** *a.* 1) heroic characteristic of or involving the heroes of legend or mythology, శూరుడైన, వీరుడైన. 2) written in or characteristic or heroic verse, వీరగాథా కావ్యమునకు చెందిన లేక అందలి.

**he-roi'cally,** **(హీరాయికలీ)** *adv.* 1) in a way which is suitable of a hero, శూరత్వముగా. 2) in a heroic way or manner, పరాక్రమముగా

**her'oine,** **(హీరోయిన్)** *n.* 1) a woman of heroic spirit, శూరురాలు. 2) a woman who is admired or looked upto for her qualities or achievements, ప్రశంసనీయమైన స్త్రీ. 3) the principal woman or girl character in a film, novel or play especially one who plays vital role in plot development, ఒక కల్పిత రచనలోని ముఖ్య స్త్రీ పాత్ర.

**her'oism,** **(హీరాయిజ్మ్)** *n.* bravery, valor, gallantry, remarkable physical or moral courage, శౌర్యము, శూరత్వము, పరాక్రమము.

**her'on,** **(హెరాన్)** *n.* any of several long legged birds with long necks and tapered beaks like in a range of fresh water habitats and feed mainly on fish, frogs and small mammals, నారాయణ పక్షి.

**her'onry,** **(హెరాన్రీ)** *n.* an area where herons nest and raise their young, నారాయణ పక్షులు పిల్లలను పెట్టు స్థలము.

**herpes,** **(హెర్పస్)** *n.* a skin –disease got by viral infection causing small painful blisters and inflammation most commonly at the junction of the skin and mucous membrane in the mouth or nose or in the genitals, సర్పి అను చర్మరోగము, బొబ్బలు, తామర, దురదలు.

**herpetolo'gy,** **(హెర్పిటోలజీ)** *n.* Zoology of reptiles, the scientific study of reptiles and amphibians, సరీసృపములను గూర్చిన శాస్త్రము.

**her'ring,** **(హెరింగ్)** *n.* 1) a kind of small fish, ఒక విధమైన చిన్న చేప. 2) a small edible fish with silvery scales that lives in large shoals, జెల్లచేప.

**hers,** ★★ **(హెర్జ్)** *pron.* 1) indicates that something belongs or relates to a woman, girl, or female animal who has been previously mentioned or whose identity is known, ఆమెవి, ఆమెది. 2) belonging to or associated with a country or nation when its identity is known, ఒక దేశమునకు చెందిన.

**her-self,** ★★★ **(హెర్సెల్ఫ్)** *pron.* = 1) the form of 'her' used in reflexive and emphatic contexts, ఆమెయే, తానే, తననే, తన్నే. 2) referring to female subject of verb, స్త్రీ కర్తగా ఉన్నప్పుడు అన్వయించు పదము. 3) used for emphasis, చెప్పుటకు స్త్రీకి చెందినవని తెలుపుటకు వాడు పదము.

**hes'itancy,** **(హెజిటన్సీ)** *n.* 1) vacillation,సందేహము. 2) hesitation, సంశయము.

**hes'itant ,** (హెజిటెంట్) *a.* hesitating or vacillating or reluctant to do or say something because of indecision or lack of confidence, సందేహించెడు, సంశయించెడు.

**hes'itate,** ★★ (హెజిటేట్) *vi.* 1) to be slow in doing something or pause while doing or saying something because of uncertainty or doubt, అనుమానించు. 2) to be reluctant to do or say something , ఒక పని చేయుటయందు ఆసక్తి లేక ఉండు. 3) doubt, సందేహించు. 4) waver, వెనుకదీయు, సంకోచించు.

**hes'itating,** (హెజిటేటింగ్) *n.* 1) doubting, అనుమానపడుట. 2) wavering, సంకోచించుట.

**hes-itatingly,** (హెజిటేటింగ్లీ) *adv.* 1) vacillatingly, అనుమానముగా. 2) in a doubtful manner, సందేహముతో.

**hes'i-tation,** ★ (హెజిటేషన్) *n.* 1) the state of being reluctant or undecided, అనుమానము, సందేహము, సంకోచము. 2) wavering, doubt, the act of hesitating or pausing, ముందు వెనుకలాలోచించుట.

**hes'itative,** (హెజిటేటివ్) *a.* having or possessing doubt or reluctance, అనుమానముతో కూడిన.

**hesper,** (హెస్పర్) *n.* a star that rises in the west during evening, సాయంకాలపు తార.

**hesperus,** (హెస్పరస్) *n.* the planet Venus especially just after sunset when it shines brightly, శుక్రుడు.

**hesperian,** (హెస్పేరియన్) *a.* 1) belonging to or connected with the west, పశ్చిమదిక్కు సంబంధమైన. 2) relating to the hesperides, పశ్చిమదిక్కు యొక్క.

**hesperides,** (హెస్పేరిడిస్) *n.* 1) in Greek mythology the daughters of Atlas and Hesperus and the guards of a tree bearing golden apples from which Hercules was required to gather fruit as one of his twelve labours, కవి కల్పిత గ్రీకు పురాణ వన దేవత. 2) in Greek mythology islands far to the west in which a tree with golden apples grew, గ్రీకు పురాణాలకు చెందిన దీవులు.

**hest,** (హెస్ట్) *n.* somebody's order, command or pressing request, ఆజ్ఞ.

**het'erarch',** (హెటరార్క్) *n.* the ruling of one country by another country, అన్యదేశ పరిపాలనము.

**heterochromous,** (హెటరాక్రోమస్) *a.* used to describe plant parts that exhibit different colours, భిన్నవర్ణమైన.

**het'eroclite,** (హెటరాక్లైట్) *n.* 1) a word that is formed in an unusual or irregular way, రూపవైచిత్ర్యము గల పదము. 2) used to describe a word that is formed in an unusual or irregular way, అసాధారణమైన రూపముగల శబ్దము.

**het'erodox,** (హెటెరాడాక్స్) *a.* not orthodox, heretical at variance with established or accepted beliefs or theories, especially in the field of religion, భిన్నమతముగల.

**het'ero-doxy,** (హెటిరోడక్సీ) *n.* 1) the condition of being at variance with established or accepted beliefs or theories especially in the field of religions, ప్రస్తుత మత విరుద్ధత. 2) heresy, భిన్నమతము. 3) an opinion, belief or theory that is at variance with established or accepted ones, సంప్రదాయ విరుద్ధ అభిప్రాయము.

**heterogeneity,** (హెటిరాజనియిటీ) *n.* 1) the diverse nature of something, వైజాత్యము. 2) the state of being difference to in qualities, వైధర్మ్యము, వైవిధ్యము.

**het'ero-ge'neous,** (హెటెరాజనీస్) *a.* 1) party or individual elements that are unrelated or unlike each other, possessed of different characteristics, సంకరమైన, నానా విధముగా నున్న. 2) not related or similar, సంబంధములేని, రెండు మూడు దశలుగల. 3) used to describe a chemical substance that has two or more phases, మాతాపితరులకు కలుగని జన్యువర్ణ సంకరము.

**het'ero-ge'nesis,** (హెటిరాజెనిసిస్) *n.* the appearance of mutation in a population, క్రొత్తగా కనుగొనుటకు పనిచేసే, అనుసంధానాత్మకము.

**'hetero'morphic** (హెటకొమా(ర్)ఫిక్) *adj* : having different forms at different stages of life cycle, క్రొత్తగా (eg : *mosquito*) విభిన్న రూపములు గల.

**heuris'tic,** (హ్యూరిస్టిక్) *a.* 1) relating to or using a method of teaching that encourages learners to discover solutions for themselves, serving to discover, క్రొత్తగా కనుగొనుటకు ఉపకరించు అనుసంధానాత్మకము. h. method, a method of solving a problem for which no formulae exists based on informal methods or experience and employing a force of trial and error, శిష్యుడు తనంత తాను కనిపెట్టి విషయమును గ్రహించేటట్లు చేయు బోధన పద్ధతి.

**hew,** (హ్యూ) *vt.* 1) to cut, or fell with an axe or the like, గొడ్డలి మొ. వానితో నరికి పడగొట్టు. 2) to form or create something by cutting wood or stone, నరకటము లేక చెక్కి తయారుచేయు. 3) cut something off from a larger block or mass, వేరొకదాని నుంచి చెక్కు. 4) to strike somebody with a sword or axe, కత్తితో కొట్టు.

**hew'er,** (హ్యూయర్) *n.* a feller or somebody who cuts and fells trees, నఱుకువాడు,

**hewn,** (హ్యూన్) *p.p.* of hew.

**hex-adact'ylous,** (హెక్సాడాక్టీలస్) *a.* having six fingers or toes, ఆరుబ్రేళ్ళు గల.

**hex'agon,** (హెక్సాగన్) *n.* a two dimensional six-sided figure, షట్కోణాకారము, షడ్భుజము.

**hex-ag'onal,** (హెక్సాగనల్) *n.* 1) having six sides, షట్ భుజము. 2) a two dimensional figure with six straight sides and six angles, షట్భుజక్షేత్రము.– *a.* 3) having six angles and six -sides, ఆరు మూలలు గల.

**hex-ag'onally,** (హెక్సాగనలీ) *adv.* in the shape of a hexagon or like a hexagon having six sides and six angles, షట్భుజక్షేత్రముగా.

**hex-am'eter,** (హెక్సామీట(ర్)) *n.* a verse of six– feet, a line or verse that has six metrical feet usually all in the same or a related metre, షట్పాదవృత్తము, షట్ పదిశ్లోకము.

**hex-apod,** (హెక్సాపాడ్) *n.* 1) six-footed animal, ఆరుపాదములు గల జంతువు. 2) a butterfly, తుమ్మెద.

**hex'astich,** (హెక్సాస్టిక్) *n.* 1) a poem of six verses or lines, ఆరుచరణముల పద్యము.

**hey,** ★★ (హే) *interj.* 1) used to express surprise, irritation or dismay, ఆహా! ఓరి! ఆశ్చర్యార్థక శబ్దము. 2) to get somebody's attention, వేరొకరి ధ్యాసను మళ్లించవలసినదిగా హెచ్చరించు. 3) used as a greeting, అభినందన సూచకంగా అను.

**hey'day',** (హేడె) *interj. n.* 1) joy, ఓరీ, విరామము 2) triumph, ఉల్లాసము. 3) the time of somebody's or something's greatest success, popularity or power, ఔన్నత్యము, సౌభాగ్యము, ఉచ్ఛస్థితి.

**hi,** ★★ (హి) *interj.* 1) hellow! , ఓయ్ !. used as an informal greeting; used to attract somebody's attention, ఒకరి దృష్టిని మరల్చుటకు వాడు పదము.

**hi–a'tus,** (హాయిటస్) *n.* 1) a break in something where there should be continuity, బీటిక, విరామము, 2) an opening or aperture in an organ, రంధ్రము. 3) a break in pronunciation between two vowels that are next to each other in consecutive syllables without an intervening consonant as in re-examination, అచ్చులకు మధ్య వచ్చు విరామము. 4) opening, gap, సందు.

**hi-ber-nacle,** (హాబర్నాకిల్) *n.* 1) winter quarters, the winter den of a hibernating animal or insect, శీతాకాలము గడిపెడు చోటు. 2) the covering of a plant bud that protects it during its dormant phase, మొగ్గపై ముడుచుకొని ఉండు రక్షక పత్రము.

**hi-ber'nate,** (హాబర్నేట్) *vi.* 1) winter, to be in a sleep like dormant shape over the winter while living off reserves of body fat, జీవచ్ఛవము వలె కదలకుండ ఉండి చలికాలమును గడుపు. 2) to become less active, especially by staying at home rather than giving out to socialize, చురుకుదనము తగ్గినవి అగు.

**hibernation,** (హాబర్నేషన్) *n.* the nature of an animal to be in sleep like dormant shape over the winter; శీతాకాలపు ఉనికి, the place where certain animals live in sleep like dormant shape over in the winter, చలికాలమున కొన్ని జంతువులు నిద్రలో ఉందు స్థితి.

**hic-cough, hick'up,** (హికప్) *n.* an abrupt in voluntary contraction of the diaphragm that causes in take of breath and closes the sound producing folds at the top of the wind pipe resulting in a convulsive gasp, to have a spasm of the diaphragm resulting in a hiccup, వెక్కిలి, ఎక్కిళ్ళు. –*vi.* వెక్కు.

**hid,** (హిడ్) *p.t & p.p.* of Hide.– *a.* 1) that which prevented from becoming known, దాచి ఉంచిన 2) concealed, secret, మఱుగైయున్న..

**hide,** ★★ (హైడ్) *vt.* 1) conceal , దాచు, మరుగుచేయు. 2) keep secret, తెలియకుండ నుంచు.–*vi.* 3) lie concealed, దాగు, మఱుగవు h. & seek = దొంగాట, దాగుడుమూతలాట, –*n.* 1) the skin of some larger animal, జంతుచర్మము, తోలు. 2) a person's skin, మానవచర్మము. 3) a place, often constructed to look like part of the natural environment where some body can hide in order to observe, or shoot wild animals, అడవి జంతువులను చూచుటకు ఉపయోగపడు ఎత్తైన స్థలము.

**hid-eous,** (హైడియస్) *a.* 1) extremely unpleasent or horrible to see, భయంకరమైన. 2) ghostly, వికారమైన. 3) shocking, frightful, చూచుటకు అసహ్యమైన. 4) frighteningly horible to hear, వినుటకు భయంకరమైన. 5) morally revulsive or disgusting, నైతికంగా సహించరాని. 6) causing a great deal of suffering, బాధను కలిగించు, బాధించు.

**hide'ously,** (హైడియస్లీ) *adv.* 1) shockingly in an extremely unpleasant frightening or revolting way, భయంకరముగా. 2) to a frightening or revolting extent, తీవ్రంగా.

**hide'ousness,** (హైడియస్నెస్) *n.* ghastliness, భయంకరత్వము.

**hid'ing,** (హైడింగ్) *n.* 1) concealment, దాచుట. 2) a place where somebody is hiding or can hide or the state of being hidden, మఱుగు.

**hi'ding-place, (హైడింగ్‌ప్లేస్)** *n.* a place where somebody hides or is hiding, దాగెడు స్థలము.

**hidrotic, (హైడ్రొటిక్)** *a.* 1) that which can produce or excrete sweat, స్వేదకరమైన, స్వేదనము, చెమటను కలిగించెడు. 2) having a disease that affects the sweat glands, చెమట ఎక్కువ కలిగించెడు జబ్బుగల.

**hie, (హాయి)** *vi.* hasten, to go somewhere in a hurry, త్వరగా పోవు.

**hai'erarch, (హాయిరార్క్)** *n.* an ecclesiastical chief ruler, somebody of high rank in hierarchy, especially priestly hierarchy, పెద్ద గురువు.

**hi'er-arch'y, (హాయిరార్కి)** *n.* 1) rule by the clergy, ఆచార్యాధిపత్యము. 2) an organization or group whose members are arranged in ranks, e.g., in ranks of power and seniority, సంప్రదాయ సిద్ధముగా ఏర్పరచిన పదవుల వరుస. 3) categorization of members of a group according to the importance of each, ప్రాముఖ్యతను అనుసరించి ఒక సముహాన్ని వర్గీ కరణం చేయటం.

**hi'ero-glyph'ic, (హాయిరోగ్లిఫిక్)** *n.* 1) a character with a hidden meaning, relating to or written in hieroglyphics, గూఢలిపి లేక సాంకేతిక లిపి అక్షరము. 2) difficult to read, చదువుటకు కష్టమైన, వీలులేని.

**NOTE :** The ancient Egyptians and some other peoples used this hieroglyphic writing in their inscriptions and edicts which has not been fully deciphered as yet.

**hi'eroglyph'ical, (హాయిరోగ్లిఫికల్)** *a.* in a difficult style or manner to read and understand, గూఢలిపిగా నున్న.

**hi-er'ophant, (హాయిరోఫాంట్)** *n.* 1) a priest who revealed the mistakes at the annual festival of Eleusis in ancient Greece, మఠాధిపతి, ముఖ్య గురువు. 2) somebody who explains or comments on every day matters, మంత్రోపదేష్ట, జరుగబోవు సంఘటనలను తెలుపువాడు. 3) somebody who interprets and expounds the meanings of obscure and mysterious matters, especially sacred doctrines or mysteries, విచిత్రములను వివరించువాడు.

**hig-gle, (హిగల్)** *vi.* 1) to bargain until the seller disposes his things, వచ్చునట్లు బేరమాడు. 2) a bargain or sale made which annoys others, పీకులాట. 3) haggle, బేరమాడు.

**hig'gler, (హిగ్లర్)** *n.* one who haggles over something, పీకులాట బేరగాడు.

**hig'gledypig'gledy, (హిగ్‌లిడిపిగ్‌లిడి)** *n.* 1) disorganized and untidy act, గందరగోళము, తొట్రుపాటు. *adv.* 2) in a disorganized untidy state, గందరగోళంతో, తొట్రుపాటుతో.

**high, ★★★ (హై)** *a.* 1) extending a long way from bottom to top, when viewed from bottom, ఉన్నతమైన. 2) tall, పొడుగైన. 3) lofty, ఎత్తైన. 4) excellent; superior, శ్రేష్ఠమైన, గొప్ప, ఉత్కృష్టమైన. 5) above somebody or something, అధికమైన. 6) great, హెచ్చు. 7) costly, గొప్ప వెలగల. 8) blowing strongly powerful, బలముతో వీచుచున్న. (as a high wind.) 9) H. birth = గొప్ప వంశమందు పుట్టు, 10) h. ground = ఉన్నత స్థలము, 11) h. & low = ఉత్తమాధములు, 12) h. & h. = అధికాధికము, 13) H. price = అధికమూల్యము, 14) on h. = ఎత్తున, ఉన్నత స్థానమున, 15) as h. as = సమతుల్యమగు ఉన్నత స్థానము, 16) h. time = మంచి సమయము, 17) h. treason = రాజద్రోహము. 18) h. water = సముద్రపుపోటు. 19) h. brow = మేధావి. – *adv.* 20) people of rank and high station, పొడుగుగా, ఎత్తుగా, మిక్కిలి, నిండా. – *n.* గొప్పవాడు.

**high'-born', (హైబార్న్)** *a.* born into an aristocratic family, గొప్ప వంశమందు పుట్టిన.

**high'-bred', (హైబ్రెడ్)** *a.* 1) born of or descended from superior breeding stock, గొప్ప వంశమందు పెరిగిన. 2) showing or having refined manners, చక్కని సభ్యతగల.

**high-flown, (హైఫ్లోన్)** *a.* 1) giving an unconvincing appearance of being elegant refined or exalted, గంభీరమైన. 2) elevated, ఉన్నతమైన.

**high'-hand'ed, (హైహ్యాండిడ్)** *a.* 1) unjust, అక్రమమైన. 2) overbearing and inconsiderate of other people's views or sensitivity, గర్వముతో గూడిన.

**high'land, (హైల్యాండ్)** *n.* 1) an elevated region, hilly ground, higher than its surroundings, ఉన్నతభూమి. 2) an area or region that is largely mountainous, పర్వత ప్రాంతము. *adj.* 3) relating to or coming from high lands, పర్వత ప్రాంతమునకు చెందిన లేక వచ్చిన.

**high'-lander, (హైల్యాండర్)** *n.* an inhabitant of highlands or somebody who was born in high lands, పర్వత ప్రదేశస్థుడు.

**high'ly, ★★★ (హైలీ)** *adv.* 1) extremely, very much, గొప్పగా. 2) greatly, very, హెచ్చుగా. 3) very favourably, చాలా అనుకూలముగా. 4) in a high position or rank, ఉన్నతమైన హోదాలో

**high'met'tled,** **(హైమెటల్డ్)** *a.* 1) high-spirited, తీవ్రమైన. 2) ardent; full of fire, వేగముగల.

**high'mind'ed,** **(హైమైండెడ్)** *a.* 1) having or showing high moral principles, ఘనబుద్ధిగల. 2) magnanimous, of elevated principle & feeling, ఔదార్యముగల.

**high'ness,** **(హైనెస్)** *n.* 1) loftiness, ఔన్నత్యము, ఘనత. 2) a title and style of address for members of a royal family other than a sovereign, కొందరికి గౌరవ సూచకముగా వాడు ఉప బిరుదము.

**high'road,** **(హైరోడ్)** *n.* 1) highway, a main road usually in a town or village, రాజవీధి. 2) the easiest or most direct way to somewhere, నేరుగా పోవు దారి.

**high-sounding,** **(హైసౌండింగ్)** *a.* 1) pompous, ostentatious, డంబమైన. 2) grandiose and pretentious but unlikely to come to anything, ఆడంబర పూరితమైన.

**hight,** **(హయిట్)** = height, ఎత్తు. *n.* the distance between somebody or some thing's lowest point and highest point; ఒకదానిపైగల దూరం, the distance that somebody or something is above the ground, sea or another reference point; ఉన్నతస్థితి, a high place or position especially one where somebody can see a view or how highup he or she is.

**high'way,** **(హైవే)** *n.* 1) any public road, బహిరంగమైన బాట లేక మార్గము, రాదారి. 2) a principal road especially one that connects towns or cities and is a part of a numbered system, ముఖ్యమైన మార్గము. 3) a direct route or course, నేరుగా పోవు మార్గము.

**high'wayman,** **(హైవేమన్)** *n.* a highway-robber, formerly somebody who forced people travelling by road to stop usually at gun point and robbed them, దారిఅడ్డి దోచుకొను దొంగ, బందిపోటు దొంగ.

**highway-robber,** **(హైవే రాబర్)** *n.* highwayman, బందిపోటు దొంగ.

**highway-robbery,** **(హైవే రాబరీ)** *n.* robbery on a highway, బందిపోటు దొంగతనము.

**hi-larious,** **(హిలేరియస్)** *a.* mirthful, causing great amusement, ఉల్లాసముగల.
***synonyms*** **:** amusing, entertaining, joyous.
***antonyms*** **:** grave, sad, serious.

**hilari'ously,** **(హిలేరియస్లీ)** *adv.* in an amused manner, ఉల్లాసముగా హెచ్చరికగా.

**hilari'ous'ness,** **(హిలేరియస్‌నెస్)** *n.* the act of feeling greatly amused or happy, ఉల్లాసము, ఆహ్లాదము.

**hi-lar'ity,** **(హిలేరిటి)** *n.* mirth, the act of feeling amusement and happiness, merriment, ఉత్సాహము, ఆనందము, హెచ్చరిక.

**hill,** ★★★ **(హిల్)** *n.* 1) a small eminence but far less than a mountain, చిన్నకొండ. 2) an eminence less than a mountain, a mound, మెట్ట. 3) an area of land, usually rounded in shape that is higher than the surrounding land but not as high as a mountain, మిట్ట. 4) a pile of something such as earth, ప్రోగు. 5) make earth into pile, heap, దిబ్బ. 6) a slope or gradient in a road, రోడ్డుపై వచ్చు మిఱ్ఱు.

**hilliness,** **(హిలీనెస్)** *n.* something that is having the nature or qualities of a mountain, పర్వత లక్షణముగలది.

**hill'ock,** **(హిలాక్)** *n.* a small hill or mound, మిట్ట, దిబ్బ, తిప్ప.

**hill'side',** ★ **(హిల్‌సైడ్)** *n.* the side or declivity of a hill, the slope or side of a hill, మెట్ట లేక చిన్న కొండ ప్రక్క.

**hill'y,** **(హిలీ)** *a.* 1) abounding with many hills, కొండలమయమైన. 2) having a steep incline, బాగావాలుగా ఉన్న.

**hilt,** **(హిల్ట్)** *n.* the handle of sword, knife or dagger, haft, కత్తి మొ. వాని పిడి.

**hilted,** **(హిల్టిడ్)** *a.* having a hilt, పిడిగల.

**him,** ★★★ **(హిమ్)** *pron.* pronoun used to refer to a man, boy or male animal who has been previously mentioned or whose identity is known, వానిని, అతనిని.

**him-self,** ★★★ **(హిమ్‌సెల్ఫ్)** *pron.* the form of 'him' used in reflexive and explatic contexts; తానే, ఒక్కడే సహాయము లేకుండా, used to show that a man, boy, or male animal who is alone or unaided; వాడే, తన్నే, వానినే, used to emphasize or clarify which man, boy, or male animal is being referred to often introducing a note of surprise or awe. నొక్కి చెప్పడానికి వాడే పదం, by h. = వాని యంతట వాడే, leave him to h. = వానిని వానికే వదలుము.

**hind,** **(హైండ్)** *a.* 1) at or forming the back part of an animal, rear, వెనుకటి. *–n.* 2) the female of the red deer or stag, ఆడు కణితి. 3) peasant, పల్లెటూరివాడు.

**hind'er,** **(హిండర్)** *a.* 1) at or towards the rear of something, hind, వెనుకటి. *–vt.* 2) to obstruct or delay the development or progress of something or somebody, అడ్డగించు. 3) prevent, impede, interrupt, ఆటంకపఱచు. h.end = వెనుకటి కొన.

**hind'erance, (హిండరెన్స్)** = hindrance. *n.* అడ్డంకి, somebody or something that prevent or makes it difficult for somebody to do something; the act of obstructing progress, అభివృద్ధికి ఆటంకం.

**hind-fore-most, (హైండ్‌ఫోర్‌మోస్ట్)** *a.* of or relating to the front portion of the hinder part of something, ముందు యొక్క వెనుకటి భాగ సం.

**hind'er-most', hind'most, (హిండర్‌మోస్ట్)** *a. superl,* of hind.

**hind'rance, (హింౖడాన్స్)** *n.* 1) obstruction,అడ్డము. 2) a hindrance, అభ్యంతరము. 3) interruption, ఆటంకము, విఘ్నము.

**hin'du, (హిందూ)** *n.* 1) an inhabitant of India, హిందూదేశస్థుడు. 2) somebody who practises the religion of Hinduism, హిందువు. *adj.* 3) relating to or following Hinduism, హిందూమతమునకు చెందిన. 4) relating to or typical of Hindus or their culture, హిందువులకు వారి సంస్కృతికి చెందిన. 5) relating to or typical of Hindus or their culture, హిందూదేశమునకు, ఆ దేశ ప్రజలకు సంబంధించిన. 6) relating to or found in India, or its people or culture, హిందూదేశమునకు, ఆదేశ ప్రజలకు సంబంధించిన.

**hin'duism, (హిందూయిజ్మ్)** *n.* the religion of India and the oldest of the world-wide religions, characterized by a belief in reincarnation and the essential unity of forms and theories, హిందూమతము.

**NOTE :** ***Hindu*** *and* ***Hinduism*** are commonly interpreted as a religious system. But in reality Hinduism is not a religion in the sense that Islam and Christianity are religions with a prophet and a dogma. Both the above are absent in Hinduism. At best Hinduism can be interpreted as a compendium of several religions which came up in India from time to time.

**hin'du-sta'ni, (హిందుస్తానీ)** *n.* 1) a group of Indian languages and dialects that includes all forms of both Urdu and Hindi, హిదూస్థానీ భాష. *adj.* 2) relating to or found in India, or its people or culture, హిందూదేశమునకు, ఆదేశ ప్రజలకు సంబంధించిన.

**hinge, (హింజ్)** *n.* 1) the joint on which a door or the like turns, తలుపు మొ. వి తిరుగుటకు వేసెడు కీలు. 2) support, ఆధారము. –*vi.* 3) depend, పైని నిలిచియుండు. –*vt.* 3) attach by or furnish with hinges, కీళ్ళుపెట్టు.

**hinged, (హింజ్డ్)** *a.* 1) jointed by hinge to fasten two things, కీళ్ళు వేయబడిన, గుడిదె వేయబడిన.

**hingeless, (హింజ్‌లెస్)** *a.* not having any joints or ligaments, కీళ్ళులేని.

**'hinny(హిన్ని)** *n* : offspring of a female donkey and male horse, ఆడ గాడిదకు, మగ గుర్రానికి కలిగిన సంతానము.

**hint, ★★ (హింట్)** *vt.&vi.* 1) suggest something indirectly, insinuate, సూచించు, సంజ్ఞచేయు. –*n.* 2) an idea or information conveyed in a round about way, జాడ. 3) a useful piece of advise or a practical suggestion, చిన్న సలహా. 4) an amount or trace of something that is so small that it can only just be noticed, చాలా కొద్ది పరిమాణము. 5) slight mention, insinuation, సూచన.

**'hinterland, (హింటర్‌లాండ్)** *n* : 1) the land behind a coast, సముద్ర తీరానికి వెనుక నున్న ప్రదేశము. 2) an area served by a port, ఒక రేవు పట్టణమునకు ఆధారమైన ప్రదేశము, వెనుక భూమి. 3) remote place, దూర ప్రాంతము.

**hip, ★ (హిప్)** *n.* 1) side of body below waist, తుంటి. 2) haunch, మొల క్రింద లావుగా నుండు భాగము. 3) the angle formed where two adjacent sides of a sloping roof meet, కప్పు యొక్క రెండు కోరులు కలియుచోటు. 4) rosehip, ఒక అడవి పండు. h. h. hurrah = జయ జయ ఆరావములు.

**hip'pocras, (హిపోక్రాస్)** *n.* a medieval drink of special honey aromatic medicated wine sweetened with honey, మసాలా దినుసులు వేయబడిన మధువు.

**hip'po-crene, (హిపోక్రీన్)** *n.* a fountain on the northern slopes of mount Helicon, హెలికోన్ పర్వతముల యొక్క ఉత్తర లోయలోని పవిత్రమైన ఊటనీరు.

**hip'po-drome, (హిపోడ్రోమ్)** *n.* 1) a variety theatre or an equestrain circus, ఒక సర్కసు. 2) an open air stadium in ancient Greece or Rome with an oval track that was used for horse or chariot racing, గుర్రపు పందాలకు ఉపయోగించు రంగస్థలము.

**hip'po-pot'amus, (హిపోపోటమస్)** *n.*



a large amphibious mammal of the rivers of eastern equatorial Africa that has a large head with a wide mouth, నీటిగుఱ్ఱము.

**hip'shot,** **(హిప్‌షాట్)** *a.* having the hip dislocated, తొలగిన తుంటికీలు.

**hire,** ★★ **(హాయి(ర్))** *vt.* 1) to rent something from some body for period of time, అద్దెకు తీసుకొను. 2) to let on something to somebody for a period of time on rent, అద్దెకు ఇచ్చు. –*n.* 3) wages, కూలి. 3) rent, the activity of renting something to somebody or of making the services of somebody available to another for pay, అద్దె, బాడుగ.

**hire'-ling,** **(హాయి(ర్)లింగ్)** *n.* 1) somebody who works only for money especially somebody who will do menial and unpleasant tasks, కూలివాడు, కూలిది. –*a.* 2) mercenary, కూలికి పనిచేసెడు.

**hir'er,** **(హాయిర(ర్))** *n.* somebody who hires something from somebody on rental basis, బాడుగ తీసికొనువాడు.

**hir-sute',** **(హస్యూట్)** *a.* 1) shaggy, having a large amount of hair, రోమములుగల. 2) used to describe a plant or plant part covered with long stiff hairs, సూటియైన రోమములు నిండి ఉన్న.

**his,** ★★ **(హిజ్)** *pron.* indicates something belonging or relating to a man, boy or male, animal who has been previously mentioned or whose identity is known, ఆయన యొక్క అతని, వాని, తన, అత నిది, వానిది, తనది.

**hiss,** ★ **(హిస్)** *vi.* 1) to make a sound like a loud continuous 's', బుసకొట్టు, బుస్సుమను. 2) to show disapproval or dislike of somebody or something by making a hissing sound, అనంగీకారమును సూచించు ధ్వనిచేయు. 3) to whisper loudly and angrily, పెద్దగా గొణుగు. –*n.* హుస్సనుట, బుస.

**hiss'ing,** **(హిసింగ్)** *n.* the act of making loud long sound of 's' expressing disapproval or dislike, హుస్సని ధ్వని చేయుట.

**hist,** **(హిస్ట్)** *interj.* hush, సద్దుచేయవద్దు, మాటలాడవద్దు.

**histology,** **(హిస్టాలజీ)** *n.* 1) a branch of anatomy concerned with the study of the microscopic structure of animal and plant tissue, Histolysis, జీవధాతుశాస్త్రము. *n.* 2) the breakdown and disintegration of bodily tissue, జీవధాతుశాస్త్రము.

**his-to'rian,** ★★ **(హిస్టోరియన్)** *n.* somebody who writes an account of historic events, chronicler, analyst somebody who is knowledgeable in history and who may write about or teach it, చరిత్రను అధ్యయనము చేసినవాడు.

**his-tor'ic, his-tor'ical,** ★★★ **(హిస్టారిక్, హిస్టారికల్)** *a.* 1) pert. to or contained in history, చరిత్ర సం. లేక చరిత్రలో చెప్పబడియున్న. 2) important in or affecting the course of history, చారిత్రాత్మకమైన. 3) existing or happening in the past,పాతకాలములో జరిగిన. 4) used in the past, పాతకాలములో వాడబడిన. 5) relating to the study of History, చరిత్ర అధ్యయనమునకు చెందిన. *adv.* historically

**his'tory,** ★★★ **(హిస్టరీ)** *n.* 1) narrative, chronicle, కథ, చరిత్రము. 2) what has happened in the past, గత కాలములో జరిగినది. 3) study of the past events, గతకాల సంఘటనల అధ్యయనము. 4) record of events, సంఘటనలను వ్రాతగా నమోదు చేయుట. 5) personal backround of somebody, వ్యక్తి యొక్క వ్యక్తిగత నేపథ్యము. civil and political h. = దేశ, పౌర, రాజకీయ చరిత్ర, natural h. = సృష్టి వృత్తాంతము. sacred h. = దేవదూతల వృత్తాంతము. ancient h. = ప్రాచీనకాల ఇతిహాసము, medieval h. = మధ్యయుగాల చరిత్ర, మధ్యకాల చరిత్రము, modern h. = నవ్యకాల చరిత్రము, ఆధునిక చరిత్ర.

**his'tri-on'ic,** **(హిస్ట్రియానిక్)** *a.* 1) theatrical, నాటకశాల సం., 2) over dramatic in reaction or behaviour, అతి నాటకీయత. 3) relating to acting or actors, నటనకు సంబంధించిన.

**hit',** ★★★ **(హిట్)** *vt.* 1) strike, కొట్టు. 2) knock against, తగులు, తాకు. –*vi.* 3) come in contact, తగులు తాకు. –*n.* stroke, blow. దెబ్బ, a lucky h. = అదృష్టవశాత్తుగా సంభవిం చినది, hard h. = కఠినమైన దెబ్బ. h. man = కిరాయి హంతకుడు.

**hitch,** **(హిచ్)** *n.* 1) entanglement, చిక్కు. 2) difficulty, తగలాటము. 3) an obstacle in the way of progress, అడ్డంకి, 4) a device used to connect two things, రెండింటిని కలుపు సాధనము. 5) a knot that can be easily untied used for temporarily securing a line to something, సులభముగా వీడు ముడి.

**hith'er,** **(హిదర్)** *adv.* 1) to this place, ఇక్కడకు. 2) here, ఇచ్చటకు. –*a.* 3) on the nearside of something, ఈ ప్రక్కనున్న, ఇవతలి. Hither and thither = ఇటునటు.

**hither-most,** **(హిదర్‌మోస్ట్)** *a.* nearest to this direction, మిక్కిలి సమీపమున.

**hith'er-to',** ★ **(హిదర్‌టు)** *adv.* 1) up to this present time or the time in question, ఇదివఱకు, ఇప్పటి వఱకు. 2) to this place, ఇక్కడి వఱకు.

**hith'er'ward,** **(హిదర్‌వర్డ్)** *adv.* in this direction, ఇక్కడికి, ఈవైపునకు.

**hive,** **(హైవ్)** *n.* 1) a shelter in which a colony of social bees especially honey bees builds its nest, తేనెపట్టు. 2) a colony of honey bees, తేనెటీగల గూడు. *–vt.* 3) store up, కూడబెట్టు. 4) to gather in a hive or cause bees to gather in a hive, తేనెటీగలను పట్టులోపెట్టు. 5) to store honey in a hive, తేనెను పట్టులో ఉంచు. 6) to store something for a later use, తరువాత ఉపయోగము కొరకు నిలువచేయు. 7) to live closely in a group, కలసి మెలసి జీవించు.

**hives,** **(హైవ్జ్)** *n. pl.* 1) a skin rash usually occurring as an elergic reaction that is marked by itching and small pale or red swellings and often lasts for a few days, పైత్యపు దద్దురులు. 2) urticaria, కడుపులో పుండ్లు పుట్టుట.

**ho,** **(హో)** *interj.* 1) hallo, ఓరి! ఓయి! 2) used to express surprise, triumph, admiration or derision depending on the way the speaker says it, అనేక భావోద్రేకములను వ్యక్తీకరించు పదము. 3) used to attract somebody's attention, దృష్టిమరల్చుటకు పిలుచు.

**hoar,** **(హె(ర్))** *a.* 1) grey, నెఱిసిన. 2) whitish or greyish white,తెల్లబాఱిన. *–n.* 3) white or greyish, white in colour usually as a result of age or frost, నెఱసిన స్థితి.

**hoard,** **(హోర్డ్)** *n.* 1) store, కుప్ప. , 2) a stores of something such as food or money that has been hidden for use in the future, పోగు, రహస్యముగా కూడబెట్టినది. 3) accumulation, సంగ్రహము. *–vt.* 4) amass, accumulate, to collect and store often secretly a large quantity of something such as food or money for use in the future, పోగుచేయు, కూడబెట్టు.

**hoar'frost',** **(హోర్‌ఫ్రాస్ట్)** *n.* the white frost particles of frozen dew that forms on grass or leaves in the morning when the dew freezes, మంచు, తుషారము.

**hoar'iness,** **(హెరీనెస్)** *n.* the state of becoming white or greyish white, నెరసిన స్థితి.

**hoar'se,** **(హెర్స్)** *a.* 1) sounding rough and grating, గొంతురాసిన. 2) having a harsh, rough & grating voice, ఎలుగు రాసిన, డగ్గుత్తికపడిన, గొంతుకమ్మిన, బొంగురు. to become hoarse = గొంతుక బొంగురగుట.

***synonyms*** **:** growling, harsh.
***antonyms*** **:** clear, smooth.

**hoarse'ness,** **(హెర్స్‌నెస్)** *n.* the rough, grating and hoarse voice, గద్గదస్వరము, డగ్గుత్తిక, గొంతు రావు.

**hoar'y,** **(హెరీ)** *a.* 1) white or grey with age, తెల్లని, నెఱసిన. 2) old and stale from over use, వాడబడినందున, పాతబడిపోయిన. 3) covered with grey or white hairs, తెల్లని వెండ్రుకలతో నిండిన.

**hoax,** **(హోక్స్)** *n.* 1) an act intended to trick people into believing something is real that is not, a practical joke, హాస్యము, తమాషా, గమ్మత్తు, పరిహాసము కొఱకు చేసిన పని. *–vt.* 2) deceive for sport, ఎగతాళికి మోసపుచ్చు.

**hob,** **(హాబ్)** *n.* 1) a flat surface containing cooking things, hot plates or burners either on top of a cooker or as a separate appliance, వస్తువులు వేడిగా నుంచుటకై పొయ్యి ప్రక్క ఏర్పరచిన రేకు. 2) a small shelf or rack level with the top of the grate of a fire place on which to set pans to keep them warm, పెనాలను వేడిగా ఉంచటానికి ఉపయోగపడే స్థలం.

**hob'ble,** **(హాబల్)** *vi.* 1) to walk haltingly and unsteadily taking short steps, కుంటుకొని నడచు. 2) to tie the legs of a horse loosely together with a rope or strap to prevent it from running away, గుఱ్ఱపు నడకను నెమ్మదిచేయు. 3) to restrict somebody's acting, ఒకని చర్యలను నిరోధించు. *–n.* 4) limp, కుంటి నడక.

**hob'bledehoy',** **(హాబల్‌డిహాయ్)** *n.* an awkward clumsy or rude youth between, boyhood & manhood, బాల్యమునకు యవ్వనమునకు మధ్య నుండు అసందర్భమైన వయస్సుగల యువకుడు.

**hob'by-horsical,** **(హాబిహార్సికల్)** *a.* , instable, చంచలమైన.

**hob'by, hob'by-horse',** ★ **(హాబి, హాబిహార్స్)** *n.* 1) horse figure used in folk dances, ముద్దుగా నుండు చిన్నగుఱ్ఱము. 2) toy horse from a stick, గుఱ్ఱపు బొమ్మ. 3) favourite object or topic, ఒకనికి అత్యభిరుచి గల వస్తువు లేక విషయము, అతి ప్రీతిగల వస్తువు.

**hob'gob'lin,** **(హాబ్‌గాబ్లిన్)** *n.* 1) a frightful goblin, imp, దయ్యము, పిశాచము. 2) a source of fear or worry, భయం లేదా బాధకలిగించునది.

**hob'nail',** **(హాబ్‌నెయిల్)** *n.* 1) a short nail with a broad head that is used to protect the soles of the boots, పెద్ద తల గల చిన్న మేకు, చెపులమేకు.

**hob'nob,** **(హాబ్‌నాబ్)** *vi.* to socialize in a familiar manner with somebody especially by participating in taking drinks, కలిసి మెలిసి మధుపానముచేయు.

**hock,** **(హాక్)** *n.* 1) an animal's lower leg joint, లో తొడ. 2) hough, పశువుల యొక్క గుదికాలు. –*vt.* 3) to cut the hocks of an animal, మడమలు తెగగొట్టు.

**hock'ey,** ★**(హాకి)** *n.* a field sport played between two teams of 11 players using wooden sticks with curved ends, పిల్లలు ఆడెడు ఒక ఆట.

**ho'cus,** **(హొకస్)** *vt.* 1) to deceive or trick somebody, దగాచేయు, మాయచేయు. 2) to incapacitate an animal or person with drugs, మాదకద్రవ్యములతో ఒక వ్యక్తి లేక జంతువును శక్తిహీనముగా చేయు.

**ho'cus-po'cus,** **(హొకస్‌పోకస్)** *n.* 1) a hoax or trickery, మాయ. 2) a phase or chant used by a magician or conjurer during a performance, తంత్రము. 3) a trick performed by a magician or conjurer, చిన్న ఇంద్రజాలము. 4) conjurer, a juggler or magician, మంత్రగాడు.

**hod,** **(హడ్)** *n.* a V-shaped tray on the end of a long pole, usually carried on the shoulder used to carry brick, mortar and the building material, సున్నపుతొట్టె, ఒక స్తంభపు చివరగల చిన్న తొట్టె.

**hodge'podge,** **(హాడ్జ్‌పోడ్జ్)** *n.* 1) a mixture of several unrelated things, నానా పదార్థముల మిశ్రమము. 2) a stew consisting of a varied mixture of ingredients usually mutton and vegetables, నానా పదార్థములు కలిసిన పులుసు.

**hod'man,** **(హాడ్‌మన్)** *n.* somebody hired to carry bricks and mortar in a hod, సున్నపుగచ్చు మొ.వి. మోయు కూలివాడు.

**hoe',** **(హొ)** *n.* 1) a garden implement for weeding or turning or digging over soil, బొరిగ, పాఱ, తొల్లిక. *vt.* 2) to dig or weed using a hoe, బొరిగను ఉపయోగించి నేలను త్రవ్వు, కలుపుతీయు.

**hog,** **(హాగ్)** *n.* 1) a full grown domestic pig especially a castrated male pig, పంది. 2) any of various mammals of the pig family, పంది జాతికి చెందిన జంతువు. 3) a young sheep that is older than a lamb and that has not yet been shared, చిన్న గొఱ్ఱె. 4) swine, సూకరము.

**hog'mane,** **(హాగ్‌మేన్)** *n.* the mane or hair of a horse that was cut, కత్తిరించిన గుర్రపు జూలు.

**hog'-plum',** **(హాగ్‌ప్లమ్)** *n.* the fruit of the pig-nut, మారేడుపండు.

**hogs'-head,** **(హాగ్స్‌హెడ్)** *n.* 1) a unit of capacity for liquids or dry goods used especially for alcohol equal to 54 imperial gallons, అరువది ఏబది ఆరు గాలనుల కొలత. 2) a large card or barrel especially one having a capacity of one hogs head, పెద్దపీపా.

**hoist,** **(హాయిస్ట్)** *vt.* 1) to raise or lift, పైకెత్తు. 2) elevate, something up especially using a mechanical device such as a winch, మీదికెత్తు. 3) a mechanical devise, పైకెత్తు పరికరము. 4) an act of hosting somebody or something, పైకెత్తుట.

**hoit'y'toity,** **(హాయిటిటాయిటి)** *n. a. & interj.* 1) riotous conduct, విచ్చలవిడి ప్రవర్తన. 2) arrogant and self important, గర్వముగా, అహంభావముగా ప్రవర్తించు.

**hold,** ★★★ **(హోల్డ్)** *vt.* 1) to take something firmly and retain it in the hand of arms, పట్టుకొను. 2) seize, catch, చేతితో పట్టు. 3) lift and keep imposition, అదుపు. 4) restrain, ఆపు, అణచు. 5) keep, ఉంచు. 6) have, కలిగియుండు. 7) contain, పట్టు. 8) think, తలచు. 9) believe, అభిప్రాయము కలిగియుండు, నమ్ము. 10) to embrace, కౌగలించుకొను. 11) h. out = చావు, అందించబోవు – 12) one's own = ఓడిపోకుండ నిలుచు. –*vi.* 13) stop, తాకు. 14) last, నిలుచు. 15) be contained, ఇముడు. 16) to keep in custody, అధీనములో ఉంచుకొను. 17) think, అభిప్రాయ పడు. 18) h. forth = ప్రసంగముచేయు. –*n.* 19) grasp, పట్టు. 20) prison, చెఱసాల. 21) fort, కోట. 22) the inner portion of a ships deck, ఓడయొక్క లోపలి భాగము.

**hold'er,** ★★ **(హోల్డ(ర్))** *n.* 1) something designed to hold another thing, పట్టుకొని ఉండునది /వాడు. 2) somebody who owns, occupies or is in possession of something, అనుభవించు వాడు, ఆధీనములో నుంచుకున్నవాడు. 3) handle, పిడి, చేపిడి. 4) H. of a bill or draft = హుండీ పొందినవాడు.

**hole,** ★★★ **(హోల్)** *n.* 1) a hollow space in a solid object or area, రంధ్రము. 2) a hollowed out area where an animal such as rabbit or mouse lives, కన్నము. 3) a gap or opening in or through something, aperture, బెజ్జము. 4) cave, గుహ. 5) a prison cell or dungeon, జైలులోని ఒక గది. 6) pit, పల్లము, గొయ్యి. –*vt.* 7) to hit or drive a ball into one of the holes of a golf course, ఆట గుండును గుంటలో పడునట్లు చేయు.

**hol'iday,** ★★★ **(హాలిడే)** *n.* 1) a day or a number of days of rest, ఆటవిడుపు, శలవు. 2) a festival day, ఏటేటవచ్చెడు పండుగ రోజు. to make a h. = శలవు అనుభవించుట, h. speeches = శలవు దినపు ఉపన్యాసములు.

**ho'liness,** **(హోలీనెస్)** *n.* sanctity, the state or quality of being holy, పవిత్రత. a title used in addressing or referring to the Pope, పోప్ అను క్రైస్తవ మత పెద్దకు వాడు ఉపబిరుదము.

**hol'la,** **(హాలా)** *interj.* Oh, ఓహో.

**hol'lo',** **(హలో)** *vt.* to cry loudly calling or addressing somebody, ఓరి, ఓయ్ అని కేకవేయు.

**hol'low,** (హలొ) *a.* 1) having empty space in side, గుల్లగానున్న. 2) empty, not solid, బోలు. 3) sunk deep into the surface of something, లోతుగా నున్న. 4) sunken, పల్లముగా నున్న. 6) resonating and echoing as if in an empty space, బొంగురు (ధ్వని). deep 7) not sincere, genuine or significant, ; బూటకమైన. 8) false, ఉత్తయైన. 9) having the feeling of an empty stomach, ఆకలిగొన్న. –*n.* 10) cavity, hole, తొఱ్ఱ, బొంద. 11) depression, పల్లము. –*vt.* 12) make h. –*vt.* తొలుచు, గుల్లచేయు. 13) to cry loudly, అఱచు.

***synonyms*** **:** concave, deceitful, pointless.
***antonyms*** **:** convex, honest, meaningful.

**hol'lowness,** (హాలొనెస్) *n.* the quality of something to have empty space inside, గుల్లతనము, బోలుతనము.

**hol'ly,** (హాలీ) *n.* an ever green tree or shrub with glossy prickly leaves and bright red berries, మోదుగ వంటి ఒక చెట్టు.

**hol'lyhock,** (హాలీహాక్) *n.* a plant of the mallow family that has very tall hairy stems and is often grown for its spikes of variously coloured flowers, ఒక విధమైన పూలచెట్టు.

**holm,** (హోమ్) *n.* 1) a small island in a river, lake, నదిలోని చిన్న దీవి. 2) a low-lying flat land next to a river or stream, లంక.

**hol'ocaust,** (హలాకాస్ట్) *n.* 1) a sacrifice that is totally consumed by fire, సర్వావయవ హోమము. 2) complete consumption by fire, especially of a large number of human beings or animals, సంపూర్తిగా అగ్నికి ఆహుతి అగుట. 3) wholesale or mass destruction of any kind, సంపూర్ణ వినాశనము.

**holop'tic,** (హాలోప్టిక్) *a.* having the two eyes came close in an ugly manner, రెండు కన్నులను వికారముగా కలిపిన.

**hol'ster,** (హాల్స్టర్) *n.* 1) a holder for a pistol arranged in the harness of horse or a person mounted on horse, గుఱ్ఱపు దళము నందలి యుద్ధభటుని యొక్క గుఱ్ఱము జీనునకు వ్రేలాడదీయబడిన పిస్తోలు పెట్టుకొనెడి తోలుసంచి. 2) a holder for a pistol usually worn on the hip or shoulder, పిస్తోలు పెట్టుకొను సంచి వంటి భాగము. *vt.* 3) to put a pistol in a holster, పిస్తోలును సంచీవంటి పట్టికలో వ్రేలాడదీయు.

**holt,** (హోల్ట్) *n.* a place where fish are available in plenty in the deep region of a river or a sea, ఏటిలో చేపలుండు లోతైన స్థలము.

**holy,** ★★ (హోలీ) *a.* 1) relating to, or belonging to, or coming from the divine being or power, పవిత్రమైన. 2) sacred, పావనమైన. 3) devoted to the service of God or Goddess, sinless, pure, పావనుడైన. 4) h. one = పరమేశ్వరుడు. 5) h. Writ = వేదము,బైబిలు.ఖురాను ధర్మ శాస్త్రము. 6) h. orders = పురోహితుని ఆజ్ఞలు. 7) h. ghost = పవిత్రాత్మ, 8) h. Thursday = ఏసుక్రీస్తు స్వర్గారోహణ మొనర్చిన దినము. 9) H. communion, ప్రభు భోజనము. 10) H. war = ధర్మ యుద్ధము.

**NOTE :** *Holy and Sacred* mean showing reverence to god. But *holy* suggests an inherent quality that is holy and *sacred* suggests that something is made holy. (eg : *a holy river, a sacred temple)*

**holy-day,** (హోలీడే) *n.* a religious festival, a day set aside for the celebration of a religious festival, పుణ్యదినము.

**hom'age,** (హోమిజ్) *n.* a formal public acknowledgement of allegiance on the part of a vassal towards a feudel lord, submission, రాజు యెడల ఒప్పుకొను విధేయత. 2) a show of respect, మర్యాద. 3) reverence and obeisance, towards somebody, పూజ, సేవ.

***synonyms*** **:** admiration, esteem, tribute.
***antonyms*** **:** defiance, dishonour, faith lessness.

**hom'ager,** (హోమేజర్) *n.* somebody who pays the tribute or subsidy to a king or feudal lord, రాజునకు కప్పము కట్టువాడు.

**home,** (హోమ్) *n.* 1) one's own house or dwelling, ఇల్లు, స్వగృహము. 2) one's native land or country, స్వదేశము. 4) place where somebody was born or brought up or feels he or she belongs, స్వస్థలము లేక జన్మస్థలము. –*adv.* 5) to one's h. or country, తన యింటికి, స్వస్థానమునకు. –*a.* 6) domestic, తన యింటి సం., 7) not foreign, స్వదేశ సం., విదేశ సం. కాని.

**homebird** (హెమ్బ(ర్)డ్) *n* : a person who likes to stay at home all the time, ఎప్పుడూ ఇంట్లోనే ఉందాలని అనుకునే వ్యక్తి.

**home'born', home'bred',** (హోమ్బార్న్, హోమ్బ్రెడ్) *a.* 1) brought up or raised at home, ఇంటబుట్టిన. 2) native, not foreign, ఇంటి సం. స్వదేశ సం., 3) without worldly experience, ప్రాపంచిక జ్ఞానము లేని.

**home'bound',** **(హోమ్‌బౌండ్)** *a.* 1) return back to house, ఇంటికి తిరిగి ప్రయాణమైపోవుచున్న. 2) unable to go out of doors because of illness or difficulty in travelling or because of severe weather, బయటికి పోలేక ఇంటికే అంటిపెట్టుకొని ఉన్న.

**home-keeping,** **(హోమ్ కీపింగ్)** *n.* the activity of looking after the house and maintenance of the household, గృహమును నిర్వహించుట.

**home'less',** ★ **(హోమ్‌లెస్)** *a.* 1) without a home of any kind, ఇల్లులేని. *n.pl.* 2) people without a home of any kind, ఏ రకమైన ఇల్లు లేనివారు.

**home'liness,** **(హోమ్‌లినెస్)** *n.* 1) plainness, సొగసులేమి. 2) want of elegance or beauty, సౌందర్యములేమి. 3) plain or less than pleasing in appearance, మోటుతనము.

**home'ly,** **(హోమ్లి)** *a.* 1) not handsome, సుందరముకాని. 2) simple comfortable and unpretentious, as if somebody's home or part of one, సాధారణమైన, అలంకరణలు లేక సాధారణముగానున్న, మోటైన.

**home-made,** **(హోమ్‌మేడ్)** *a.* 1) made at home using traditional methods rather than by a manufacturer, ఇంటజేసిన. 2) made at the home country, స్వదేశమందు జేసిన. 3) roughly or crudely constructed or made to perform, a specific function or purpose usually by an individual in his or her home, అవసరార్థము చేసిన.

**ho'meo-path'ic,** **(హోమియోపతిక్)** *a.* fr. of Homeopathy; of or pertaining to the methods and procedures of Homeopathy, హోమియోపతి అను వైద్య విధానము యొక్క లేక చెందిన.

**ho'meo-pathy,** **(హోమియోపతి)** *n.* a complementary disease treatment system in which a patient is given minute doses of natural drugs that in larger doses would produce symptoms of the disease itself, రోగియందు కనబడుచున్న గుణములనే కలిగించెడు మందులను మిక్కిలి సూక్ష్మ మాత్రలుగా ప్రయోగించు ఒక వైద్య సిద్ధాంతము లేక పద్ధతి.

**hom'er,** **(హోమర్)** *n.* a unit for measuring liquids which is equivalent to 75 gallons of imperial standard that is used in Greece, 75 గాలనులకు ఒక గ్రీకు దేశపు కొలత.

**home'sick',** **(హోమ్‌సిక్)** *a.* feeling sadness and longing to be at home with family and friends when away from them, ఇంటిపై భ్రాంతి నిలిపి విచారముగా నున్న, బెంగ పెట్టుకొనిన.

**home'sickness,** **(హోమ్‌సిక్‌నెస్)** *n.* 1) thinking to be at home or feeling that staying at home is better, ఇంటిపైని భ్రమ. 2) longing for home, ఇంటివైపు ధ్యానముచేత కలుగు బెంగ.

**home'spun,** **(హోమ్‌స్పన్)** *a.* 1) spun or woven by hand at home, స్వదేశమందు నేయబడిన లేక చేయబడిన. 2) spun or wrought at home, మోటు, ముతుక. 3) simple and unpretentious, ఆడంబరం లేక సాధారణంగా ఉన్న. *n.* a coarse plain cloth woven from home spun thread, ముతుకవస్త్రం.

**home'stall', home'stead,** **(హోమ్‌స్టాల్, హోమ్‌స్టెడ్)** *n.* a home & the enclosure or ground connected with it, ఇల్లు, దొడ్డి, ఇంటి ఆవరణము.

**home-ward,** **(హోమ్‌వర్డ్)** *adv.* 1) in the direction of home, ఇంటికి స్వదేశమునకు. –*a.* 2) going home, ఇంటికిపోవు, 3) towards home, స్వదేశము వైపైన.

**home'wards,** **(హోమ్‌వర్డ్జ్)** *adv.* = homewar = towards home; ఇంటివైపునకు, స్వదేశమునకు.

**hom'i-ci'dal,** **(హోమిసైడల్)** *a.* capable of or interesting to kill another human being unlawfully, pert. to homicide, ఖూనీ, లేక నరహత్య సంబంధమైన.

**hom'icide,** **(హోమిసైడ్)** *n.* 1) the act or an instance of unlawfully killing another human being, నరహత్య, 2) killing a human being, ఖూనీ. 3) man-slayer, somebody who has killed another human being unlawfully, హత్య చేసినవాడు.

**hom'ily,** **(హోమిలి)** *n.* 1) a sermon or discourse on a moral or religious topic, ధర్మోపదేశ ప్రసంగము. 2) a speech or other piece of writing with a moralizing theme, ధర్మోపదేశము.

**ho'mo-ge'neal, Homo-ge'neous,** **(హోమోజీనియల్, హోమోజీనియస్)** *a.* 1) having the same kind of constituent elements or being similar in nature, సజాతీయమైన. 2) having uniform composition or structure, ఒక జాతియైన. 3) of the same kind or nature, మిశ్రితము కాని.

**hom'o-graph, hom'onym,** **(హోమోగ్రాఫ్, హోమోనిమ్)** *n.* a word that is spelt in the same way as one or more other words but different in meaning. e.g. verb project, noun project, రెండర్థముల శబ్దము.

**homologous,** **(హోమోలాగస్)** *a.* 1) sharing a similar or related structure, position, తుల్యజాతీయమైన. 2) homologue, సమశ్రేణికయైన. *n.* 3) sharing the same origin but having a different function, సమమూలకము. 4) homology, సమకారకము, సదృశాంగము, నిర్మాణపరిణామ సాదృశ్యము, సమమూలక. 5) relating to a series of organic chemical compounds; సమధర్మత, సమశ్రేణికత.

**hom'on'ymous,** **(హోమోనిమస్)** *a.* 1) relating to homonyms or in the form of a homonym, రెండర్థములు గల. 2) having the same name as somebody or something else, వేరొకరితో సమాన పేరుగల.

**homun'cule,** **(హోమన్క్యూల్)** *n.* a little man or manikin without any deformity of psychology, చిన్న మనుష్యుడు.

**hone,** **(హౌన్)** *n.* 1) oil stone, a fine sedimentary rock used as a whet stone for sharpening razors and other cutting tools, ఒక విధమైన సానఱాయి. *vt.* to bring something into a state of increased intensity excellence or completion; especially over a period of time, కొన్ని క్రొత్తవి చేర్చి అభివృద్ధి పరచు. 3) to sharpen a blade on a fine whet stone, కత్తి అంచును సానపై రాచి పదును పెట్టు.

**hon'est,** ★★ **(ఆనెస్ట్)** *a.* 1) morally upright, నీతిగానున్న. 2) truthful or true, సత్య వంతుడైన. 3) respectable, యోగ్యుడైన. 3) upright, truthful, నిజస్థుడైన. 4) impartial, న్యాయమైన. 5) unpretentious, నిజమైన. 6) just, fair, సత్యమైన.

**hon'estly,** ★★ **(ఆనెస్ట్లీ)** *adv.* 1) in a way that is fair, just, truthful and morally upright, నీతిగా. 2) uprightly, సత్యముగా. 3) truthfully, justly, న్యాయముగా.

**hon'esty,** ★ **(ఆనెస్టీ)** *n.* 1) the quality, condition or characteristic of being fair, just, truthful and morally up right, నీతి. 2) integrity, యోగ్యత, న్యాయబుద్ధి. 3) truthfufulness, సత్యము. 4) uprightness, నిజాయితీ.

**hon'ey,** ★ **(హని)** *n.* 1) a sweet viscid fluid collected by bees from flowers, తేనె. 2) a term of affection or endearment used to address somebody, ప్రేమపూర్వకముగా పిలుచుటకు వాడు పదము. 3) somebody who is considered to be very nice or sweet, చాలా చక్కని వ్యక్తి. –*vt.* 4) cover with h., తేనెపూయు. 5) sweeten, తీపిచేయు.

**hon'ey-bee',** **(హనీబీ)** *n.* hive-bee, a honey producing bee that lives in organized groups and has been domesticated for its honey and bee's wax, తేనెటీగ.

**hon'ey-comb,** **(హనికూమ్)** *n.* the waxy structure formed by bees, having hexagonal cells in side a hive or nest in which honey is stored, eggs are laid and larvae develop, తేనెతుట్టి, తేనెపట్టు.

**hon'ey-month', hon'ey-moon',** ★ **(హానీమన్త్, హానీమూన్)** *n.* 1) the first month after marriage, వివాహమైన మొదటినెల. 2) a holiday taken by a newly married couple, వివాహము అయిన వెంటనే తీసుకొనుసెలవు. 3) a short period of harmony or goodwill at the beginning of a relationship especially in politics or business, చక్కని సంబంధాల సమయం.

**hon'ey-suc'ker,** **(హనిసకర్)** *n.* a small Australian marsupial with a very long snout adapted for feeding on pollen and honey, తేనె తినెడు ఒక చిన్న జంతువు.

**hon'ey-suckle,** **(హనీసకల్)** *n.* a climbing shrub that has turning stems and fragrant tubular flowers with spreading twin petal lobes, ఒక విధమైన పూలచెట్టు.

**hon'eytongued,** **(హనీటంగ్డ్)** *a.* honey-mouthed, seductive, speaking in a good manner, మధురముగా మాట లాడెడు.

hon'orably, *adv.* గౌరవముగా, మర్యాదగా, ఘనముగా,

**hon'ora'rium,** **(ఆనరేరియం)** *n.* 1) payment, ప్రతిఫలము. 2) an honorary amount of money paid to somebody especially a professional person for providing a service, పారితోషికము.

**hon'orary,** **(ఆనరరీ)** *a.* 1) serving as a matter of honour and receiving no payment for services provided in that office, మర్యాదకొఱకైన, గౌరవమునకు పనిచేసెడు, జీతము లేని. 2) dependant on somebody's sense of honour and honesty for fulfillment rather than on a legal agreement, చట్టబద్ధముగా బలవంత పరచలేని.

**hon'ori-f'ic,** **(ఆనోరిఫిక్)** *a.* 1) conferring honor, గౌరవార్థమైన. –*a.* 2) a merely honorary word or title, గౌరవ వాచకము, మర్యాద వాచకము.

**hon'our,honor,** ★★ **(ఆనర్)** *n.* 1) strong moral character or strength and adherence to ethical principles, గౌరవము. 2) respect, మర్యాద. 2) esteem, మానము. 3) dignity, గౌరవనీయత 4) nobleness, గొప్పతనము. 5) reputation, పరువు, ప్రతిష్ఠ, 6) uprightness, ఘనబుద్ధి, యోగ్యత, సత్యము. 7) uprightness, integrity, నీతి. debt of h. = తీర్చి తీరవలసిన ఋణము. code of h. = మర్యాదలు. h-s of war = యుద్ధ నైపుణ్యతకు మెచ్చి యిచ్చెడు పతకము. maid of h. = సఖియ, రాణిగారి సఖియ. word of h. = ప్రతిన, last h-s- కడపటి మర్యాదలు, అంత్యక్రియలు. –*vt.* గౌరవముచేయు, మర్యాదచేయు, respect; గొప్పచేయు, dignify, ennoble.

***synonyms*** **:** admiration, esteem, reverence.
***antonyms*** **:** disgrace, dishonour, shame.

**hon'ourable,** **(ఆనరబుల్)** *a.* 1) deserving or giving honour, పూజ్యుడైన, గౌరవనీయుడైన. 2) guided by or with a reputation for having strong moral and ethical principles,మర్యాదగల. 3) respectable, గొప్పయైన. 4) high-minded, ఘనబుద్ధి గల, నీతిగల. 5) morally upright, ధర్మమైన. 6) not mean or base, irreproachable, న్యాయమైన, క్రమమైన.

**hon'ourably,** **(ఆనరబ్లి)** *adv.* 1) in a respectable manner, గౌరవముగా. 2) irreproachably, మర్యాదగా, ఘనముగా.

**hood,** **(హుడ్)** *n.* 1) a loose covering for the head & shoulders, తలను భుజములను కప్పెడు టోపీవంటిది. 2) a crest, marking or other conspicuous part on the head of an animal, పాముపడగ. *vt.* 3) to cover the head of a person animal or bird with a hood, ఒకదాని తలను కప్పు.

**hood'man,** **(హుడ్‌మన్)** *n.* a boy or girl or an elderly person to whom the eyes are blindfolded with a piece of cloth as a part of a game, గంతల ఆటలో కన్నులకు గంతలు కట్టబడిన వాడు.

**hood'-wink,** **(హుడ్‌విన్క్)** *vt.* 1) to blindfold somebody, కండ్లు మూయు. 2) to deceive or dupe somebody, impose upon, మోసముచేయు. 3) to conceal or hide something, విషయమును దాచిపెట్టు.

**hood'-winker,** **(హుడ్‌విన్‌కర్)** *n.* 1) one who deceives others, మోసముచేయువాడు. 2) somebody who blindfolds other's eyes, కండ్లుమూయువాడు.

**hoof,** **(హూఫ్)** *n.* 1) the horny substance that covers the feet of certain animals, (జంతువుల యొక్క) డెక్క, గోరిజ.

**hoofed,** **(హూఫ్‌ట్)** *a.* having hooves or having hooves of a particular size and type, డెక్కలుగల, గొరిజలుగల.

**hook,** ★★**(హుక్)** *n.* 1) a bent piece of any material for catching or sustaining anything, కొక్కి, కొక్కెము. –*vt.* 2) fasten with a hook, తగిలించు, కొక్కెము తగిలించు.

**hook'ah,** **(హుక్కా)** *n.* an Asian pipe for smoking tobacco or marijuana consisting of a flexible tube with a mouth piece attached to a container of water through which smoke is drawn and cooled, హుక్కా.

**hook'-nosed,** **(హుక్‌నోస్డ్)** *a.* having a bent nose, వంగిన ముక్కు గల.

**hoo'ligan,** **(హూలిగన్)** *n.* an aggressive young man especially one acting as part of a group who commits acts of vandalism and violence in public place, జగడగొండి, దుర్మార్గుడు, పొగరు బోతు.

**hoop,** **(హూప్)** *n.* 1) a plain circular strip of wood or metal used to confine the staves of casks, పీపాకట్టు. –*vt.* 2) to surround something with a hoop or band, ఒక వస్తువు చుట్టు బద్దీ తగిలించు.

**hooping-cough,** **(హూపింగ్‌కాఫ్)** *n.* chincough, కుక్కువాయి దగ్గు, కోరింత దగ్గు.

**hoop'oe, hoop'oo,** **(హూపోయి, హూపూ)** *n.* a Eurasian bird with a pinkish brown head and back, a very prominent crest, a downward curving bill and a loud cry, తలమీద కొండె గల ఒక పక్షి, కూకుడు గువ్వ, గొల్లభామ, వడ్లపిట్ట,

**hoot,** **(హూట్)** *vi.* 1) the long sad - sounding cry of some owls, (గుడ్లగూబ) కూయు. 2) to cry, especially a sound of laughter derision or scorn, ఒకనిని ఎగతాళిచేసి కేకలు వేయు. –*vt.*3) assail with contemptuous words, కేకలువేయుచు వెంటబడు. 4) follow with derisive shouts, లేవిడీ కొట్టు.

**hooves,** **(హూవ్స్)** *n. pl.* of hoof.

**hop,** **(హాప్)** *vi.* 1) move by leaps, దుమికి దుమికి నడచు. –*n.* 2) a leap on one leg, ఒంటికాలి దుముకు. 3) a small jump on one, both, or all feet; కుందుట flight or leg of a flight in an aeroplane; విమానంలో చేయు చిన్న ప్రయాణం, 4) a social occasion at which people dance together usually to popular music, సంగీత విభావరులలో లేచి నృత్యం చేయుట.

**hope,** ★★★ **(హోప్)** *n.* 1) confidence, ఆశ, ఏదేని అగునను ధైర్యము. 2) trust, నమ్మిక, నమ్మకముతో గూడిన కోరిక. –*vt.* 3) have confidence, ఆశ గలిగి యుండు. 4) trust, నమ్మియుండు. –*vi.* 5) desire with expectation, కోరు ఆశించు, ఆపేక్షించు.

***synonyms*** **:** anticipation, expectation, prospect.

***antonyms*** **:** apathy, despair, pessimism.

**hope'ful,** ★ **(హోప్‌ఫుల్)** *a.* 1) feeling fairly sure that something that is wanted will happen, ఆశ కలిగియున్న. 2) making somebody feel confident that something desirable will happen, అగునను ధైర్యము గల. 3) showing a desire for something full of hope, నమ్ముకొని యున్న. 4) expectant, కాగల. 5) promising, బాగుపడెడు, వృద్ధికి రాదగిన.

**hope'fully,** ★★ **(హోప్‌ఫులీ)** *adv.* 1) in a way that shows somebody's hope of having or receiving some thing, ఆశతో, నమ్మకముతో. 2) with good hopes, ధైర్యముతో.

**hope'less,** ★ **(హోప్‌లెస్)** *a.* 1) with no hope of success, నిరాశగానున్న. 2) despairing, despondent, ఆశలేని. 3) giving no ground of hope, నిరాశయైన.

**hophead, (హోప్‌హెడ్)** *n.* a drug addict, మాదక పదార్థానికి బానిస, మాదక పదార్థ వ్యసనపరుడు.

**hop'per, (హపర్)** *n.* 1) a large funnel shaped container for storing and dispensing grain, fuel or other materials, వడ్లమరలో ధాన్యము జారిపడు భాగము. 2) somebody who or something that hops, ఎగురువాడు, దుముకు వ్యక్తి. 3) a jumping insect such as a leaf hopper, true hopper etc., దుమికే పురుగు.

**hop'ple, (హోపల్)** *vt.* to tie the legs of something or somebody loosely together with a rope or strap to prevent from moving away, బందెము వేయు, కాళ్ళు కలిపి కట్టు.

**ho'ral, Horary, (హోరల్, హోరరీ)** *a.* 1) pert. to an hour or hours, గంటల సం., ఘటికా సం., కాల సం., 2) hourly, గంటగంటకూ.

**horde, (హోడ్)** *n.* 1) gang, a large group of people, అల్లరిమూక. 2) a group of nomads especially of a people who live by hunting and foraging for food, సంచారజాతివారి సమూహము. 3) a large group of insects or other animals moving in a mass, కీటకముల సమూహము.

**hore'hound, (హోర్‌హౌండ్)** *n.* a bitter perennialmin of Europe and Asia that has downy leaves, square stems and small white flowers whose juice was used as a flavouring and is used in cough remedies, ఆడుబీరాకుచెట్టు.

**hori'zon,** ★★ **(హోరిజన్)** *n.* 1) place where earth meets sky, దిఙ్మండలము. 2) a circle formed on the celestial sphere by a plane tangent to a point on the earth's surface, దిక్చక్రము. 3) the line in the furthest distance where the land or sea seems to meet the sky, celestial, మనచుట్టును దృష్టి పారినంత దూరమున భూమ్యాకాశములు కలసినట్లగపడు చక్రము. 4) rational or true h. = క్షితిజ గర్భము, 5) apparent, sensible or visible h. = a circle formed on the celestial sphere by a plane through the centre of the earth and parallel to the tangent of a point on the earth's surface, స్పష్ట లేక చక్షు గర్భము.

**hori-zon'tal,** ★★ **(హోరిజాంటల్)** *a.* 1) parallel to the horizon, దిక్చక్రమమునకు సమాంతరముగా ఉన్న. 2) measured or operating in a plane parallel to the horizon, level, సమముగా నున్న, ఏవైపునకును వ్రాలని, నిలువుగ నిలిచియున్న, నీటి ఉపరిభాగమువలె సమమైన. 3) h. line = నిలువు సమముగ నున్నగీత. 4) h. parallax = సమదృష్టి లంబనము.

**hor'i-zontally, (హరిజాంటలీ)** *adv.* in a horizontal position, in a position which is parallel to the horizon, నీటి ఉపరిభాగముతో సమముగ.

**hormone, (హోర్మోన్)** *n.* a chemical substance produced in the body's endocrine glands or certain other cells that exerts a regulatory or stimulatory effect. e.g. in metabolism, నిర్మాణకణము.

**horn,** ★★ **(హోర్న్)** *n.* 1) one of a permanent pair of pointed projection on the head of certain mammals, కొమ్ము, శృంగము. 2) a solid outgrowth of keratin and fused hair from the nasal bone of rhinoceros, ఖడ్గమృగము ముక్కు నుండి పొడుచుకొని వచ్చిన కొమ్ము. 3) a device. e.g. in a car that produces a loud noise as a warning or signal, కార్లలో ఉండు హారన్.

**horn'beak, (హోర్న్‌బీక్)** *n.* a kind of fish, ఒక జాతి మత్స్యము.

**hornbill', (హోర్న్‌బిల్)** *n.* a noisy tropical bird that has a very large curved bill with a horny protuberance, ఇబెరిత అను ఒక పక్షి.

**hor'nbook, (హోర్న్‌బుక్)** *n.* a page of text formerly made for teaching of reading, usually printed with the alphabet, letter combinations, and a religious passage and covered with a thin layer of horn, ఓనమాల పుస్తకము.

**horned, (హోర్న్‌డ్)** *a.* having horns or a horn or one or more projections that look like horns, కొమ్ములుగల.

**hor'net, (హోర్నెట్)** *n.* a large strong social stinging wasp that builds large group nests of underground or hanging from a tree, కందిరీగ.

**horn'mad', (హోర్న్‌మ్యాడ్)** *a.* 1) quite mad, సంపూర్ణమైన వెఱ్ఱి. 2) extremely angry or enraged, తీవ్రకోపముగల.

**horn'pipe, (హోర్న్‌పైప్)** *n.* 1) a lively British dance traditionally performed by sailors, రోహిణి నాట్యము (నావికుల నాట్యము). 2) the music for a horn pipe or an orchestral piece based on this, నావికుల నాట్యమునకు కూర్చు సంగీతము. 3) a musical instrument with a single reed and a mouth piece made of horn, traditionally used to play the music for a horn pipe, వాయులీన వాయిద్యము.

**horn'y,** **(హార్నీ)** *a.* 1) hard or rough like horn, కొమ్మువంటి. 2) made of or resembling horn, కొమ్ముతో చేయబడిన. 3) sexually excited or easily aroused sexually, కామోద్రేకము పొందిన లేక తేలికగా పొందకలిగిన. 4) sexually attractive, శృంగారంగా కన్పించునట్టి. 5) having horn or horns, కొమ్ములుగల.

**hor'ologe,** **(హారోలాగ్)** *n.* any devise used to tell the time. e.g. clock or sundial, గడియారము.

**hor'ologist,** **(హారోలాగిస్ట్)** *n.* 1) somebody skilled in making clocks or watches, గడియారములు తయారుచేయు నిపుణుడు. 2) somebody who studies the science of measuring time, కాలమును గణించుటలో నిపుణత్వమును పొందినవాడు.

**hor'ology,** **(హారోలాగి)** *n.* 1) the art or skill of making clocks watches and other devices for telling the time, గడియారములు తయారుచేయు విద్య. 2) the study or science of measuring time, కాలమును లెక్కించే శాస్త్రం.

**horom'etry,** **(హారోమెట్రి)** *n.* the science of measuring time in hours, కాలమును గంటలుగా భాగించు పద్ధతి.

**hor'oscope,** **(హారోస్కోప్)** *n.* 1) the relative position of the stars or planets at a particular movement especially somebody's time of birth or a diagram showing this, జాతకము. 2) an astrologer's description of an individuals personality and future based on the position of the planets in relation to the sign of the Zodiac under which the person was born, జ్యోతిషగణన.

**hor'rendous,** **(హారెండస్)** *adj* : causing great horror, తీవ్రమైన భయాన్ని కలిగించునట్టి, *adv* : horen dously

**hor'rent,** **(హారెంట్)** *a.* standing on end like bristles, నిక్కిన, నిక్కబొడుచుకొనిన.

**hor'rible, hor'rid, hor'rific,** ★★ **(హారిబల్, హారిడ్, హారిఫిక్)** *a.* 1) terrific, భయంకరమైన. 2) very bad, very unpleasant or caused by anxiety or fear about something bad, దారుణమైన. 3) frightful, ఘోరమైన. 4) unkind, rude, or badly behaved, హేయమైన.

**horrify,** **(హారిఫై)** *vt.* 1) terrify, to make somebody feel horror, disgust or fright, భయపెట్టు. 2) to make somebody shocked or dismayed, తత్తరపడునట్లు చేయు.

**hor'rip'ilation,** **(హారిపిలేషన్)** *n.* 1) the bristling of hair, గగురు, గగుర్పాటు. 2) the standing on end of somebody's hair. e.g. because of fear or cold, రోమాంచము.

**hor-ror,** ★★ **(హారర్)** *n.* 1) a very strong painful feeling of fear shock or disgust, భీతి. 2) terror, fear, భయము. 3) a feeling of distress or distaste, అసహాయము. 4) abhorrence, కంపము.

**hor'ror-strick'en,** **(హారర్‌స్ట్రికెన్)** *a.* suddenly shocked, frightened or dismayed, దిగులుపడిన, భయము నొందిన.

**horse,** ★★★ **(హార్స్)** *n.* 1) a large four-legged animal with a mane, tail, hooves and a long tail and head, గుఱ్ఱము. 2) animal of the horse family; steed, గుఱ్ఱపుజాతికి చెందిన జంతువు. 3) cavalry, గుఱ్ఱపు దండు. 4) white h. = శ్వేతాశ్వము. 5) fleet of h. es = అశ్వదళము, 6) h. for sacrifice = అశ్వమేధి, 7) chariot h. = రథాశ్వము. 8) h.'s pace = అశ్వగతి, 9) stallion or gelding - an adult male horse, పెరిగిన మగ గుఱ్ఱం.

**horse'back',** **(హార్స్‌బ్యాక్)** *n.* 1) the back of the horse on which a rider sits, గుఱ్ఱము యొక్క వీపు. 2) on a horse's back, గుఱ్ఱపు సవారి, *adj. adv.* గుఱ్ఱపువీపు మీద.

**horse'bean,** **(హార్స్‌బీన్)** *n.* 1) broad bean, a vegetable fruit used as fodder for horses, చిక్కుడుకాయ.

**horse'-break-er,** **(హార్స్ బ్రేక(ర్))** *n.* a rough rider, గుఱ్ఱములకు సవారి నేర్పువాడు.

**horse'-courser,** **(హార్స్ కోర్స(ర్))** *n.* పందెపు గుఱ్ఱముల వర్తకుడు.

**horse'-dealer,** **(హార్స్ డీలర్)** *n.* somebody who buys and sells for a profit, గుఱ్ఱముల వర్తకుడు.

**horse'-doc'tor,** **(హార్స్ డాక్టర్)** *n.* farrier, గుఱ్ఱపు వైద్యుడు.

**horse'fly,** **(హార్స్‌ఫ్లై)** *n.* a large two winged fly, the female of which sucks the blood of horses and other mammals, జోఱీగ.

**horse-gram,** **(హార్స్‌గ్రామ్)** *n.* ఉలవలు,

**horse-keeper,** **(హార్స్ కీపర్)** *n.* groom, syce, గుఱ్ఱపువాడు.

**horse'laugh',** **(హార్స్‌లాఫ్)** *n.* 1) a loud, coarse and often scornful laugh, మోటునవ్వు. 2) a loud boisterous laugh, పకపక నవ్వు, అట్టహాసపు నవ్వు.

**horse'leech,** **(హార్స్‌లీచ్)** *n.* పెద్దజలగ, a large fresh water leech, పెద్ద మంచి నీటి జలగ.

**horse'man,** **(హార్స్‌మన్)** *n.* 1) a man who rides or is riding a horse especially a man who do so with skill, గుఱ్ఱపురౌతు. 2) a rider on horseback, a mounted man, equestrain, గుఱ్ఱపు సవారు, తురుపు సవారు.

**horse'manship,** **(హార్స్‌మన్‌షిప్)** *n.* skill in riding horses, గుఱ్ఱపు సవారి యందు నేర్పు, అశ్వశిక్షణ.

**horse'play, (హార్స్‌ప్లే)** *n.* rude, rough boisterous playful behaviour, ఎగుర్లాట, దొమ్ములాట.

**horse'pow'er, (హార్స్‌పవ(ర్))** *n.* a unit of power equal in the United Kingdom to 550 foot pounds per second, ఒక గుఱ్ఱము చేయగల పని లేక బలము, గుఱ్ఱపు బలము.

**horse-race, (హార్స్‌రేస్)** *n.* a match of horses in running, a race between horses ridden by jockeys on a flat circuit or over obstacles, గుఱ్ఱముల పందెము.

**horse-rad'ish, (హార్స్‌ర్యాడిష్)** *n.* moringa, a tall coarse plant that has white flowers and thick white pungent roots, ఒకజాతి చెట్టు.

**horse'shoe', (హార్స్ షూ)** *n.* a piece of iron plate nailed to a horse's foot, గుఱ్ఱపునాడము, నాళము.

**horse-tamer, (హార్స్ టేమర్)** *n.* somebody who domesticates horses, గుఱ్ఱములను సాదు చేయువాడు.

**horse'-trainer, (హార్స్ ట్రైనర్)** *n.* somebody who trains the horses and makes them fit for races, గుఱ్ఱములకు సవారి నేర్పువాడు.

**horse'whip, (హార్స్‌విప్)** *n.* 1) a whip for striking or managing horses, గుఱ్ఱపు కొరడా, చబుకు. – *vi.* 2) lash or strike with a h.w, కొరడాతో కొట్టు.

**horse'woman, (హార్స్ ఉమన్)** *n.* a woman who rides on a horse-back especially one who does so with skill, గుఱ్ఱపు సవారి చేయు స్త్రీ.

**hortatory, (హార్టేటరీ)** *a.* urging, encouraging or strongly advising a course of action to somebody, ధైర్యము చెప్పెడు, హెచ్చరిక చేసెడు.

**hor'ti-cul-tural, (హార్టికల్చరల్)** *a.* of or related to the art of cultivating gardens, తోటపని సం.,

**hor'ti-culture, (హార్టికల్చర్)** *n.* 1) the art of cultivating gardens, i.e. the science, skill or occupation of cultivating plants, especially flowers, fruits and vegetables in gardens or green houses, తోటపని, ఉద్యానవన, కృషి. 2) a simple form of agriculture based on working small plots of land without using dragout animals, ploughs or irrigation, ఎక్కువ పనిముట్లు వాడకం లేని వ్యవసాయము.

**hor'ti-cul'turer, (హార్టికల్చర(ర్))** *n.* a person whose profession is raising or developing gardens for flowers, fruit and vegetables, ఉద్యానవన కృషి చేయువాడు.

**horti'culturist, (హార్టికల్చరిస్ట్)** *n.* one who practises horticulture, ఉద్యానవన కృషి చేయువాడు.

**ho-sanna, (హోజానా)** *n.* interjec. జోహారు, మంగళము, a cry of praise to God.

**hose, (హోజ్)** *sing. & pl.* 1) close fitting trousers reaching to the knee, మోకాళ్ళ వఱకు ఉండు ఇజారు. 2) a flexible tube or pipe often made of rubber or plastic through which fluids such as water or petrol can flow, పొడవైన గొట్టము. *vt.* 3) to spray, soak wash or rinse something or somebody with water from a hose, గొట్టం ద్వారా నీరు చిమ్మించు.

**hosier, (హోజియర్)** *n.* somebody who makes or sells hosiery, ఇజారులు, మేజోళ్ళు మొ.వి అమ్మువాడు.

**ho'siery, (హౌజరీ)** *n.* socks, stockings and tights considered collectively, మేజోళ్ళు మొ.వి వస్తువుల వ్యాపారము లేక అట్టి వస్తువులు.

**hos'pice, (హాస్పిస్)** *n.* in former times, a place where pilgrims, travellers and the homeless or destitute were offered lodging usually by a religious order, కైరాతీసత్రము, ధర్మశాల, రాదారి బంగళా.

**hos'pitable, (హాస్పిటబల్)** *a.* 1) kind to strangers and guests, సందర్శకులకు, అతిథులకు సత్కారము చేసెడు. 2) pleasant, agreeable and providing what some body needs to live comfortably, అవసరములను సమకూర్చెడి.

***synonyms*** : amicable, friendly, sociable.
***antonyms*** : hostile, inhospitable.

**hospitably, (హాస్పిటబ్లీ)** *adv.* in a pleasant, agreeable and receptive manner to visitors and guests, అతిథి సత్కారములతో.

**hos'pital, ★★★ (హాస్పిటల్)** *n.* 1) an institution where people receive medical, surgical, or psychiatric treatment and nursing care, వైద్యశాల. 2) a place where something is mended, మరమ్మత్తుచేయు స్థలం. 3) a charitable institution providing shelter, care or education for orphaned children, senior citizens or the homeless or destitute, అనాథ శరణాలయము. 4) h. Saturday or Sunday = వీధుల యందును క్రైస్తవ దేవాలయము లందును వైద్యశాలల నిమిత్తము ధర్మము వసూలు చేయు దినము. 5) knight hospitaller = దుఃఖితుల నిమిత్తమును రోగుల నిమిత్తమును ధర్మశాలలను నిర్మించు ధర్మదాత.

**hos'pi-tal'ity, ★(హాస్పిటాలిటి)** *n.* 1) a friendly welcome and kind or generous treatment offered to guests and strangers, అతిథి సత్కారము. 2) kind reception of guests, ఆతిథ్యము, పరులను ఆదరణ చేయుట.

**host, ★★ (హోస్ట్)** *n.* 1) somebody who invites, welcomes and entertains guests, often providing them with food and drink, entertainer, విందు పెట్టువాడు. 2) somebody who

owns or runs a pub or hotel, inn-keeper, పూటకూళ్ళుపెట్టువాడు. 3) army, దండు. 4) multitude, సేన, గుంపు, సమూహము. 5) host computer, in a computer network, the main computer that controls certain functions or files, నెట్‌వర్క్‌లో ముఖ్య కంప్యూటర్.

**hos'tage,** ★**(హోస్టిజ్)** *n.* 1) a person handed over to the enemy as a pledge for the performance of treaty conditions, సంధి షరతులను నెఱవేర్చువఱకు కుదువ లేక తాకట్టు వలె ఇయ్యబడిన మనుష్యుడు. 2) a person or group of persons whose freedom of action is restricted or controlled by a more powerful organisation by implied threats or other means, బందీ.

**hos'tel, hos'telry, (హాస్టల్, హాస్టల్రీ)** *n.* 1) an inexpensive inn or place of lodging, చవుకైన పూటకూళ్ళ ఇల్లు. 2) a place where supervised lodging is provided to workers, juvenile offenders or ex-offenders or students of a school or college, విశ్వ విద్యాలయములలో విద్యార్థుల కొఱకు ఏర్పాటు చేయబడిన నివాస గృహము. 3) accommodation for people who are homeless, ఇళ్ళులేని వారి వసతి.

**host'ess, (హోస్టెస్)** *n.* 1) a female host, విందుచేయు స్త్రీ, ఇంటి ఆమె. 2) a female inn-keeper, పూటకూళ్ళమ్మ. 3) a woman who is employed to provide for the safety and comfort of passengers on an aircraft, ship, train or bus, ప్రయాణీకుల సంరక్షురాలు. *vt.* 4) to act as the hostess to an event or perform the duties of a hostess, అతిథి సంరక్షకురాలిగా పనిచేయు.

**hos'tile,** ★★ **(హాస్టైల్)** *a.* 1) showing or feeling hatred, enmity, antagonism, or anger towards somebody, ప్రతికూలమైన. 2) adverse, opposite, విరుద్ధమైన. 3) inimical, unfriendly, శత్రువైన.

***synonyms*** **:** adverse, inimical, unkind.
***antonyms*** **:** friendly, favourable, sympathetic.

**hos-til'ity, (హాస్టిలిటి)** *n.* 1) enmity, పగ. 2) unfriendliness, విరోధము. 3) opposition, ద్వేషము. 4) a feeling or attitude of hatred, enmity, antgonism or anger towards somebody, శత్రుత్వము.

**hos'tler, (హాస్ట్లర్(ర్))** *n.* groom, a person employed to look after horses at an inn, ostler, గుఱ్ఱపువాడు.

**hot,** ★★★ **(హాట్)** *a.* 1) at a high relatively high or very high temperature, వేడియైన. 2) feeling warmer than normal or desirable, ఉష్ణమైన. 3) very warm, కాకయైన. 4) causing much discussion, disagreement or controversy, తీవ్రమైన. 5) vehement, ardent, ఉగ్రమైన. 6) eager, ఆతురత గల. 7) spicy or peppery enough to cause of burning sensation in the mouth or throat, కారమైన. 8) unpleasant or uncomfortable because of antagonism, trouble or danger, pungent, తీక్షమైన, వేగముగా కోపము వచ్చెడు.

***synonyms*** **:** burning, excited, fiery.
***antonyms*** **:** calm, mild, moderate.

**'వేడిగా వున్న' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

1. *tact* : given off much heat, వేడిగా ఉన్న.
2. *tepid* : slightly warm, గోరు వెచ్చని.
3. *luckwarm*: not hot or cold enough to be enjoyable, గోరు వెచ్చని.
4. *warm* : a little hot, వెచ్చని.
5. *sweltering* : extremely hot in an uncom fortable, way, అసౌకర్యాన్ని కలిగించేంత వేడిగా ఉన్న. (వాతావరణం గురించి తెలిపేందుకు ఈ పదాన్ని వాడతారు.)
7. *boiling* : extremely hot , తీవ్రమైన వేడిగా వున్న.
8. *scalding* : very hot , చాలా వేడిగా వున్న. (ద్రవాల ఉష్ణోగ్రతల గురించి తెలియజేసేందుకు ఈ పదాన్ని వాడతారు)
9. *roasting* : so hot that you are uncom fortable , అసౌంకర్యం కలిగించేంత చాలా వేడిగా ఉన్న.
10. *baking* : very hot and dry, చాలా వేడిగా, పొడిగా వున్న

**hot'bath, (హాట్‌బాత్)** *n.* the act of bathing in warm water, వేడినీళ్ళ స్నానము.

**hot'bed', (హాట్‌బెడ్)** *n.* 1) a planting bed of earth heated by fermenting manure or electricity to aid in quick germination of seeds and growth of plants, వెచ్చపాదు, మొక్కలను పెంచెడు పొలము. 2) an environment where something flourishes or happens frequently especially something undesirable, కార్యకేంద్రస్థానము.

**hot'blood-ed, hot'brained, (హాట్‌బ్లడిడ్, హాట్ బ్రెయిన్డ్)** *a.* 1) irritable, శీఘ్ర కోపియైన. 2) impetuous, easily angered, excited or physically aroused, అతి సాహసముగల.

**hotch'potch', (హాచ్‌పోచ్)** *n.* 1) a confused mixture, కదంబము. 2) a mixture of several unrelated things, నానావిధ వస్తువుల మిశ్రమము. 3) jumble, సంకరము. 4) a stew consisting of a varied mixture of ingredients, usually mutton and vegetables, అనేక రకాల కూరగాయల పులుసు, దప్పళము.

**hot'coc'kles,** **(హాట్‌కాక్‌ల్స్)** *n.* a game played by young children, చీపురు మొట్టికాయలు అను ఒక పిల్ల ఆట.

**ho-tel',** ★★★ **(హోటల్)** *n.* 1) hostel, a building or commercial establishment where people pay for lodgings, meal and sometimes other facilities or services, పూటకూళ్ళ యిల్లు. 2) an establishment that sells alcoholic beverages, మద్యం అమ్మే దుకాణం. 3) a restaurant, ఫలహారశాల.

**hot'-head',** **(హాట్‌హెడ్)** *n.* somebody who acts hastily without thinking or who is too easily argued or excited, శీఘ్రంకోపి, దుడుకుతనముగల వాడు.

**hot'-head'ed,** **(హాట్‌హెడిడ్)** *a.* 1) hasty, శీఘ్రకోపియైన. 2) rash, అతిసాహసము గల. 3) too easily angered or excited and usually acting impetuously, దుడుకైన.

**hot'house',** **(హాట్‌హౌస్)** *n.* 1) a green house, conservatory, a heated building usually with glass walls and roof in which tropical or delicate plants can grow at a stable warm temperature, మొక్కలను మంచు మొ. వాని వలన హాని కలుగకుండ పెంచెడు ఉష్ణ గృహము. 2) a place where particular thing flourishes and develops usually in an intensive way, కార్యకేంద్రము.

**hot'-pot,** **(హాట్‌పాట్)** *n.* a stew of meat and vegetables. e.g. lamb, onion and potatoes cooked slowly in the oven in a covered container, బంగాళాదుంపలు మాంసము చేర్చి వండిన వంటకము.

**hot'press,** **(హాట్‌ప్రెస్)** *vt.* a machine used to apply heat and pressure to a material such as a paper or cloth, కాగితమును నునుపు చేయుట, నూనె ఆడుట మొ.పనులకు వేడిమి కలిగించుచు నొక్కు, *n.* అట్టి నొక్కుటను కలిగించు యంత్రము.

**hot'spur',** **(హాట్‌స్ప(ర్))** *n.* a rash or impetuous person, అతి కోపి, తల క్రొవ్వినవాడు.

**hough,** **(హఫ్)** *n.* 1) the lower leg joint of a four legged animal covers poding to the human ankle, లోతొడ. 2) a cut of beef from the leg used in stewing, మాంసపు పులుసులో వాడే గొడ్డుమాంసపు ముక్క – జంతువు కాలునుండి తీసినది. *vt.* 3) to remove the harm sting of an animal, జంతువుకాలి వెనుక నరాన్ని కోయు.

**hound,** **(హౌండ్)** *n.* 1) a hunting dog, వేటకుక్క జాగిలము. 2) grey h. = any domestic dog especially one viewed with disapproved, బూడిద రంగు గల వేటకుక్క, ఊరకుక్క, 3) a contemptible or despicable person, చేరకూడని మనుష్యుడు. 4) somebody who pursues, seeks or collects something with great enthusiasm or determination, అతి ఆసక్తిపరుడు.

**hour,** ★★★ **(అవర్)** *n.* 1) sixty minutes or one of 24 parts of a day, గంట, వేళ, సమయము, lucky h. = సుసమయము, సుముహర్తము, శుభలగ్నము, the small hours ప్రాతఃకాల = at the eleventh h. ఆఖరి సమయము లేక ఆఖరి ఘడియలు [E., Gr. & Sk. *hora*]

**hour'glass,** **(అవర్‌గ్లాస్)** *n.* a time measurement device consisting of two transparent bubbles connected by a narrow tube and containing an amount of sand that takes a specified time to flow between the bulbs after inversion, ఇసుక గడియారము.

**hour-hand,** **(అవర్‌హాండ్)** *n.* the hand or index which shows the hour on a time-piece, గంటలు చూపెడు ముల్లు.

**hou'ri,** **(హూరీ)** *n.* 1) an Islamic belief, one of the beautiful young women who attend Muslim men in paradise, అప్సర స్త్రీ. 2) an attractive woman, ఆకర్షణీయమైన స్త్రీ.

**hour'ly,** **(అవర్లీ)** *a.* 1) happening at sixty minute intervals, గంటకొకసారి అయ్యెడు. 2) happening frequently or continuously, ఎక్కువగా జరిగెడు. 3) calculated as a particular amount for each hour worked, గంటల ప్రకారము లెక్కించు. – *adv.* 4) every hour, గంటకొకసారి. 5) at any time shortly from now, వెనువెంటనే. 6) frequently or continually, తరచుగా. 7) with a particular amount being paid for each hour worked, గంటకుగాను.

**house,** ★★★ **(హౌస్)** *n.* 1) a building made for people to live in, ఇల్లు. 2) all of the people who are in a house at one time particularly the people who usually live there, గృహము. 3) dwelling, abode, నివాస స్థలము. 4) building, కట్టడము. 5) family, household, కుటుంబము. 6) lineage, family, వంశము. 7) a firm, a commercial establishment, వర్తకపు ఇల్లు. 8) h.of correction = కారాగారము, 9) h. of ill–fame = వ్యభిచారిణుల గృహము. 10) open h. = సత్కారముచేయు గృహము. –*vt.* 11) furnish with a dwelling, ఇంటిలో దిగు, బసచేయు. –*vi.* 12) lodge



**house'break'er,** **(హౌస్ బ్రేకర్)** *n.* burglar, కన్నపు దొంగ.

**house'-dog,** **(హౌస్ డాగ్)** *n.* a dog kept to guard over a house, ఇంటి కావలి కుక్క.

**house'hold,** ★★★ **(హౌస్‌హోల్డ్)** *n.* 1) the people who live together in a single home, కుటుంబము. 2) family, సంసారము. –*a.* 3) relating to belonging to or used in a house hold, ఇంటి సం. 4) domestic, సంసార సం. 5) very widely known, అందరికీ తెలిసిన.

**house-hold'er,** **(హౌస్‌హోల్డర్)** *n.* the master or head of a household or family, ఇంటి యజమాని, సంసారి, గృహస్థుడు.

**house'keep'er,** **(హౌస్‌కీపర్)** *n.* 1) the master (or mistress) of a family, somebody who carries out the work of looking after a house and the people who live there, ఇంటి పెద్ద, కుటుంబి. 2) somebody employed to carryout or manage the work of looking after somebody else's house and the people who lie there, వేరొకరి ఇంటిని సంరక్షించువాడు.

**house'keep'ing,** **(హౌస్‌కీపింగ్)** *n.* 1) the maintenance and the management of a house or family and the range of tasks involved in this, సంసారము చేయుట, గృహకర్మము. 2) money used to pay for the things needed in maintaining a house hold, ఇంటి సంరక్షణకు అవసరమగు ధనము. 3) the management and upkeep of equipment and property for a business or other organisation, స్థిర చర ఆస్తుల సంరక్షణ.

**house'less,** **(హౌస్‌లెస్)** *a.* 1) not possessing a house as one's own, స్వంత ఇల్లులేని. 2) homeless, వసతిలేని, నీడలేని.

**house'maid,** **(హౌస్‌మెయిడ్)** *n.* 1) a woman employed to do house work, పనికత్తె. 2) a female house –servant, దాసి.

**house'warming,** **(హౌస్‌వార్మింగ్)** *n.* a function celebrated for moving into a new house, గృహప్రవేశోత్సవము.

**house'wife,** ★ **(హౌస్‌వైఫ్)** *n.* 1) a woman who does not go out to work but stays at home to manage a household, ఇల్లాలు. 2) the mistress of a family, గృహిణి.

**hous'ing,** **(హౌసింగ్)** *n.* 1) a cloth covering for a horse's saddle, గుఱ్ఱపు జీను క్రింద వేయు జూలు గుడ్డ. 2) the ornamental trappings for a house, గుఱ్ఱపు అలంకారాలు. 3) houses and other buildings where people live, considered collectively, గృహసముదాయము, ఇళ్ళు, పరిసరాలు. 4) a frame or structure that protects part of a mchine, యంత్రపు రక్షణ ఏర్పాటు. 5) a small recess or hollow in which a statute can be placed, బొమ్మ ఉంచే గోడలోని గూడు.

**ho'vel,** **(హోవెల్)** *n.* hut, cottage, a small dirty or poorly built house, గుడిసె.

**hov'er,** ★ **(హోవర్)** *vi.* 1) to remain fluttering in the air without moving very far from the same spot, పైన ఎగురుచుండు. 2) move to and fro near a place, చుట్టును తిరుగుచుండు. 3) to wait near a person or place usually in a nervous, inquisitive or expectant way, ఒకరివద్ద లేక ఒకచోట, కాచుకొని ఉండు. 4) to be unable to decide between alternatives, అనిశ్చిత స్థితిలో ఉండు.

**how,** ★★★ **(హౌ)** *adv.* ఎట్లు, ఏలాగున, ఏవిధముగా. in what manner or way ? ఎంత మట్టుకు ; = to what degree? ఎందువలన, from what cause ?

**how-be'it,** **(హౌబీట్)** *conj.* albeit, although, however or nevertheless, అయినప్పటికిని.

**how'dah,** **(హౌదా)** *n.* a large seat for several people often with a canopy that rests on the back of an elephant, an adverb introducing some form of contrast, ఏనుగుపై వేయు అంబారి.

**how-ev'er,** ★★★ **(హౌఎవర్)** *adv & conj.* 1) at all events, అయినప్పటికిని. 2) in whaterever way, ఎట్లయినను. 3) to whatever degree, in whatever manner, ఎంతైనను కాని.

**how'itzer,** **(హవిట్‌సా)** *n.* a cannon with a bore diameter greater than 30 mm and a maximum elevation of 60° that fires projectile in a curved trajectory, పొట్టి ఫిరంగి, అవుటు గుండు, బొంబసు గుండు.

**howl,** **(హవుల్)** *vi.* 1) to make a long wavering or whining sound, కూయు. 2) to call something out in a long wavering way, అఱచు. 3) to cry aloud in pain, anger or distress, బొబ్బలు పెట్టు. –*n.* 4) a long sad wavering cry, కూత. 5) a long high loud wavering noise, అఱుపు. 6) a prolonged cry of distress, pain or anger, బొబ్బ.

**howl'et,** **(హౌలెట్)** *n.* the offspring of an owl or baby owl, గుడ్లగూబ పిల్ల.

**how-so-ev'er,** **(హౌసోఎవ(ర్))** *adv.* however, అయినప్పటికిని, ఏవిధముగా నైనను, ఏలాగుననైనను, ఎంతైనను.

**hoy,** **(హోయి)** *n.* a boat that is kept for emergency use on a ship, ఓడపై నుంచిన పడవ a word indicating various emotions like joy, wonder or anger, –*interj.* ఎ హెయ్.

**hoy'den,** (హాయిడెన్) *n.* a young girl of self control and thoughtfulness, చురుకైన పిల్ల.

**hub,** (హబ్) *n.* 1) nave, the central part of a wheel or a similar device that rotates. e.g. a propeller, చక్రము యొక్క నడిమి భాగము, పిడి. 2) a place that is a centre of activity or interest, కార్యకేంద్రస్థానము.

**hub'ble -bub'ble,** (హబల్‌బబల్) *n.* a kind of tobacco pipe, an Asian pipe for smoking tobacco or marijuana, కొబ్బరి బరికె హుక్కా గుడుగుడు.

**hub'bub,** (హబబ్) *n.* 1) confusion of voices, సందడి. 2) a fuss or period of excitement, గొల్లు. 3) a confused din especially a number of voices speaking at once, సద్దు. 4) loud noise, uproar, గడబిడ.

**hub'by,** (హబీ) *n.* a husband, used to say dearly about one's husband, మగనికి ముద్దు పేరు.

**huc-kle,** (హకల్) *n.* the hip, తుంటి.

**huck'le-bone',** (హకల్‌బోన్) *n.* the hip bone, తుంటి యెముక.

**huck'ster,** (హక్‌స్టర్) *n.* 1) somebody who sells small articles especially a street peddlar, చిల్లర అంగడివాడు. 2) somebody who uses aggressive methods to sell or promote something, వేగంగా, ఉద్ధృతంగా సరుకులు అమ్మేవాడు. *vt.* 3) to sell or peddle something, వస్తువులను ఇంటింటికి తిరిగి అమ్ము.

**hud'dle,** (హడల్) *vi.* 1) to group or gather in a tightly packed group and make noise, కూడి గందరగోళముచేయు. 2) to crowd together confusedly, గుంపుకూడు. –*vt.* 3) to crowd or assemble without order, గుంపుగా త్రోయు, నొక్కు, కుక్కు.

**hudibras'tic,** (హడిబ్రాస్టిక్) *n.* mock heroic especially written in the style or metre creating humour, హాస్యమునకు అల్పుని నాయకునిగా చేసి రచించిన కావ్యము.

**hue,** (హ్యూ) *n.* 1) a colour, రంగు. 2) a property of a colour that enables it to be perceived, వర్ణము. 3) a colour, a specific shade of a particular colour, వన్నె, 4) shouting, అఱపు, కేక. 5) a great uproar or commotion about something, తీవ్రమైన గందరగోళం. 6) Raise a h. and cry = వెంటబడి అఱచు, లేవుడి కొట్టు.

**huff,** (హఫ్) *n.* 1) a brief mood of anger or resentment at something somebody has done, కోపము. 2) a fit of petulance or anger, అలుక.

**huf'fish,** (హఫిష్) *a.* 1) prevailing a mood of resentment, అలిగెడు. 2) petulant, కోపించు కొనెడు.

**hug,** ★ (హగ్) *vt.* 1) embrace affectionately, కౌగిలించు. –*n.* 2) affectionate embrace, గాఢాలింగనము.

**huge,** ★★★(హ్యూజ్) *a.* 1) very big in size or amount, బ్రహ్మాండమైన. 2) very large or big, enormous, gigantic, మిక్కిలి పెద్దదియైన.

**hug'ger –mugg'er,** (హగ(ర్)-మగ(ర్)) *n. . adv. vt. & vi.* 1) clandestine or secret, రహస్యము; రహస్యపు. 2) a disorderliness or muddle, గందరగోళముగా. 3) confused or jumbled, మభ్య పరచు, బయలుపడకుండా చేయు.

**hulk,** (హల్క్) *n.* 1) the body of a ship excluding other parts like masts and engines, ఓడ యొక్క స్థూల భాగము. 2) the h–s = an old permanently moored ship, used in the past as a prison, పూర్వము కారాగారములుగా ఉపయోగింపబడిన ఓడలు.

**hull,** (హల్) *n.* 1) husk, పై పొట్టు; ఉముక; (of a nut ) పై పెంకు లేక గుల్ల. 2) the frame of a body of a ship, ఓడ యొక్క స్థూల భాగము. –*v.* 3) strip the h.of, పొట్టు తీయు. 4) to remove the outer rind or shell from a fruit or vegetable, పండ్లకు తోలు ఒలుచు.

**hum,** (హమ్) *vi.* 1) to make a steady prolonged droning sound, ఝుంకారము చేయు. –*n.* 2) buzz a steady droning sound, ఝుంకారము, తేనెటీగల ధ్వని. 3) To h. and haw = to hesitate while speaking or dividing about something. సరియైన సమాధానమిచ్చుటకు తటపటాయించు,

**hu'man,** ★★★ (హ్యూమన్) *a.* pert. to, involving or typical of man or mankind. or human beings. [ L. *homo*, man.], మానవ సం., మనుష్య, సం.

**hu–mane',** (హ్యూమేన్) *adj.* 1) showing the better aspects of the human character, especially kindness and compassion, దయాళువైన, మానవత్వము గల. 2) merciful, కరుణగల. 3) kind, కనికరముగల.

**hu'manist,** (హ్యూమనిస్ట్) *n.* 1) a person who believes in a system of thought that is based on the values, characteristics and behaviour that are believed to be best in human beings, మనుష్య స్వభావము గలవాడు, మానవత్వ భావనగ కల వ్యక్తి. 2) a person having compassion for others, కనికరము గలవాడు. 3) a kind hearted person, దయామయుడు.

**hu-mani-ta'rian, (హ్యూమనిటేరియన్)** *n.* 1) somebody who is kind and compassionate to other people, దయాళుడు, మానవత్వము కలవాడు. 2) somebody committed to improving the lives of other people, జనప్రియుడు, జనహితుడు.

**hu-manity,** ★★ **(హ్యూమానిటి)** *n.* 1) the qualities or characteristics considered as a whole to be typical of human beings, మనుష్యత్వము, మానవత్వము. 2) the human race considered as a whole, మనుష్య స్వభావము, మనుష్యజాతి. 3) mankind, మానవకోటి. 4) kindness or compassion for others, భూతదయ, కనికరము.

**hu'manize, (హ్యూమనైజ్)** *vt.* 1) to make something human or like humans or become human or like humans, మనుష్యత్వము (మానవత్వము) కలుగజేయు. 2) make human or humane by avoiding cruelty, క్రూరత్వమును పోగొట్టి సాధుత్వము కలుగజేయు.

**hu'man-kind', (హ్యూమన్‌కైండ్)** *n.* mankind, all human beings considered as a whole, నరులు, మానవజాతి.

**hu'manly, (హ్యూమన్లీ)** *adv.* 1) within the limits of human ability and knowledge, మనుష్యస్వభావ ప్రకారముగా. 2) in a way typical of humans, నరునివలె.

**hum'ble, (హంబల్)** *a.* 1) modest and unassuming in attitude and behaviour, అణుకువగల. 2) feeling or showing respect and deference towards other people, నమ్రుడైన, విధేయుడైన. 3) modest, lowly, meek, వినయముగల. 4) relatively low in rank and without pretensions, తక్కువయైన. 5) poor, అల్పస్థితిలో నున్న. 6) To eat h.pie = to lower somebody in rank or importance. [L. *humus*, the earth, ground.] తలవంచుకొనుట, *–vt.* అణుగద్రొక్కు అణచు,

**hum'ble -bee, (హంబల్ బీ)** *n.* a bumble -bee, తుమ్మెద.

**humb'leness, (హంబుల్‌నెస్)** *n.* the quality of feelings less important, proud or confident, దీనత, నమ్రత.

**hum'bly, (హంబ్లీ)** *adv.* 1) in a humble manner, నమ్రతతో. 2) in a manner of feeling less important, వినయముగా. 3) meekly, with humility, విధేయతతో.

**hum'bug, (హంబగ్)** *n.* 1) deceit, దగా. 2) something that is meant to deceive or cheat people, మోసము. 3) trick, పితలాటకము. 4) somebody who deceives others, మాయలమారి. 5) cheat, దగాకోరు. 6) something that is silly or nonsense, అర్థంలేనట్టిది. 7) a boiled mint flavoured sweet, పొదీనా వాసనవచ్చే ఖాద్యపదార్థము. *–vt.* 8) to deceive or cheat somebody, మోసపుచ్చు, దగాచేయు.

**hum-drum', (హమ్‌డ్రమ్)** *a.* dull because of being too familiar and lacking variety, మందుడైన, మూర్ఖుడైన.

**hu'mectant, (హ్యూమెక్టంట్)** •*adj* : preserving moisture (eg: *humectant powder*), తేమను నిలుపుకోగలిగిన. •*n* : a moisturiser, ముఖముపై తేమను నిలుపనట్టి పదార్థము.

**hu'meral, (హ్యూమరల్)** *a.* relating to, involving or located in the humanness of the upper arm or forelimb. Hu'merus, *n.* భుజ సం, ప్రగండిక, దండయెముక, భుజాస్థి.

**hu'merus, (హ్యూమరస్)** *n.* the long bone of the human upper arm or in a fore limb in other animals, దండ ఎముక, ప్రగండిక.

**hu'mid, (హ్యూమిడ్)** *a.* 1) with a relatively high level of moisture in the air, చెమ్మగా నున్న. 2) prevailing wet and damp, తేమగా నున్న. 3) damp, తడిగా నున్న.

**hu-midity, (హ్యూమిడిటి)** *n.* 1) dampness, తడి. 2) the amount of moisture in the air, తేమ. 3) the condition of having a high amount of moisture in the air, గాలిలో అధిక తేమగల స్థితి. 4) moisture, చెమ్మ.

**hu'midly, (హ్యూమిడ్లీ)** *adv.* in a state of the atmosphere or the area remain relatively in a dampened condition, చెమ్మగా, తేమగా.

**hu'mid'ness, (హ్యూమిడ్‌నెస్)** *n.* the nature or quality of dampness in the atmosphere, తేమలక్షణము.

**hu'miliant, (హ్యూమిలియంట్)** *a.* having the feeling of being lessened in dignity or pride, చిన్నవోయిన.

**hu'mil'iate, (హ్యూమిలియేట్)** *vt.* 1) mortify, అణచు. 2) humble, గర్వభంగము చేయు. 3) to damage somebody's dignity or pride especially publicly, చిన్నబుచ్చు, అవమానపరచు.

**hu-milia'ting, (హ్యూమిలియేటింగ్)** *a.* humbling, damaging somebody's dignity or pride, అవమానకరమైన.

**hu-mil'i-a'tion, (హ్యూమిలియేషన్)** *n.* 1) the act of damaging somebody's dignity or pride, తలవంపు. 2) mortification, అవమానము. 3) the feeling or condition of being lessened in dignity or pride, చిన్నతనము. 4) something that damages somebody's pride or dignity, తలవంపు తెచ్చునట్టిది.

**hu'mil'ity, (హ్యూమిలిటీ)** *n.* 1) humbleness, అణకువ. 2) modesty, నమ్రత. 3) the quality of being modest or respectful, వినయము.

**hum'ming, (హమింగ్)** *n.* making persistent 'hum' sound, ఝుంకారము.

**hum'ming-bird', (హమింగ్ బర్డ్)** *n.* a bird that makes a continuous humming, తేనెపిట్ట వంటిచిన్న పిట్ట.

**hum'ming - top', (హమింగ్ టాప్)** *n.* a child's spinning top that makes a humming sound as it spins, ఝుమ్మని తిరిగెడు బొంగరము.

**hum'moch, Hummock, (హమక్,హమక్)** *n.* 1) a small hill or mound, గుట్ట, మెట్ట, దిబ్బ. 2) a ridge of ice in an ice field, మంచుదిబ్బ.

**hu'mor, (హ్యూమర్)** *n.* 1) moisture, తడి, తేమ. 2) mood, శరీరములోని ద్రవము, గుణము. 3) temper, భాగము. 4) any of the four main fluids of the human body, blood, yellow bile black bile or lymph that determines a person's mood or temperament, మనోవృత్తి. 5) whim, చపలబుద్ధి. 6) the quality or content of something like a story, performance or joke that elicits amusement and laughter, రసము, నవ్వును పుట్టించెడు చమత్కార శక్తి. 7) wit. out of h. = కోపము వచ్చిన, కోపముగా నున్న, –*vt.* మనస్సు ప్రకారము పోనిచ్చు, 8) to do what somebody wants in order to keep him / her happy to act in accordance with something; చిత్తవృత్తిని అనుసరించు, 9) morbid h. = అసౌఖ్య స్వభావము. 10) dad h. = అప్రసన్న స్వభావము. 11) out of h. = క్రుద్ధుడగుట.

**hu-morist, (హ్యూమరిస్ట్)** *n.* 1) somebody known to be amusing and to have a quick wit, witty, నవ్వును పుట్టించువాడు. 2) somebody who writes or performs comic material, హాస్యరచయిత, హాస్యనటుడు.

**hu'morous, (హ్యూమరస్)** *a.* 1) funny, హాస్యమైన. 2) amusing or intended to make people laugh, witty or able to make people laugh, నవ్వును పుట్టించెడు.

**hu'mour, ★★ (హ్యూమ(ర్))** = humor. *n.* 1) the quality or content of something like a story, performance or joke, హాస్యము. 2) the ability to see that something is funny or the enjoyment of things that are funny, హాస్యము పుట్టించు శక్తి.

**hump, (హంప్)** *n.* 1) hunch, ఉబుకు, గుబ్బ. 2) a pronounced convex curvature of somebody's upper spine resulting from injury or disease, a congenital abnormality or an accumulation of fat, గూను. 3) a rounded protuberance on the back of some animals, మూపురము.

**hump'back', (హంప్‌బ్యాక్)** *n.* 1) a back that shows the pronounced curvature on the back, గూను, నడుము మీది వంపు. 2) somebody who has a hump on his or her back, hunchback, గూనివాడు.

**hump'-backed', (హంప్‌బ్యాక్‌ట్)** *a.* having a humped back, వంగిన వీపుగల, గూను గల.

**humped, (హంప్‌ట్)** *a.* having a hump, గూనుగల.

**humph, (హంఫ్)** *interj.* ఎబ్బే; అలాగుననా! హుం. *vi.* హుం అను.

**hum'pty-dum'pty, (హంప్టి డంప్టి)** *n.* a short dumpy person, (కథలలో) పొట్టివాడు, పొట్టిది (పడి పోయిన యెడల మఱి లేవలేని).

**hunch, (హన్చ్)** *n.* hump, గూను.

**hunch'back', (హన్చ్‌బ్యాక్)** *n.* humpback, గూను, గూనివాడు.

**hunch'backed', (హన్చ్‌బ్యాక్డ్)** *a.* humpbacked, గూనుగల, వంగిన వీపు గల.

**hun-dred, ★★ (హన్డ్రెడ్)** *n.* 1) the number of 100, నూఱు, వంద. 2) a group of hundred objects or people, వందయైన, –*a.* 3) a h. thousand = నూఱువేలు, లక్ష, 4) one in a h. = నూటిలో ఒకటి.

**hun'dreder, (హండ్రెడ(ర్))** *n.* an officer under whose control 100 people will be working, నూర్గురి మీద అధికారి.

**hun'dred -fold, (హండ్రెడ్‌ఫోల్డ్)** *n.* hundred times the count of something, నూఱురెట్లు.

**hundred -weight (owt), (హండ్రెడ్‌వెయిట్)** *n.* a unit of mass in the British imperial system, equal to 112 lbs, టన్నులో ఇరువదవ భాగము, లేక 112 పౌండ్ల బరువు.

**hun'dredth, (హండ్రెడ్త్)** *a.* one of 100 equal parts of something, నూరవ. –*n.* నూఱవ భాగము.

**hung, (హంగ్)** *p.t. & p.p.* of Hang. *adj.* unable to form a majority and therefore make to a decision or reach a verdict, సరియైన సంఖ్యా బలము చాలని సభ, త్రిశంకు.

**hun'ger, ★ (హంగర్)** *n.* 1) the need or desire for food; appetite, ఆకలి. 2) lack of food leading to illness or death, ఆహారలేమి. 3) a very strong need or desire for something, ఒకదానిపై తీవ్ర కోరిక. –*vi.* 4) feel h, ఆకలిగొను. 5) desire eagerly, ఆపేక్షించు.

**hungrily,** (హంగ్రిలీ) *adv.* 1) wanting or needing for food, ఆకలితో. 2) feeling or causing hunger using up a lot of energy and making wanting or needing for food, ఆకలిగా నున్న లేక ఆకలిగల. 3) wanting or desiring something very much, ఒక వస్తువుపై తీవ్ర కోరికగల. 4) having great ambition or a powerful desire, తీవ్రమైన అభినివేశంగల.

**hun'gry,** ★★ (హంగ్రి) *a.* feeling hunger, ఆకలి గొనిన.

**'ఆకలిగా వున్న' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| *1. hungry* | : | feeling that you want to eat , ఆకలిగా వున్న |
| *2. peckish* | : | quite hungry, చాలా ఆకలిగా వున్న. |
| *3. staring* | : | very hungry and wanting to eat immediately, వెంటనే తినాలినిపించేంత చాలా ఆకలిగా వున్న. |
| *4. famished* | : | extremely hungry espe - cially you have not eaten for a long time, చాలా కాలంగా తినని కారణంగా తీవ్రమైన ఆకలితో వున్న. |
| *5. appetising* | : | (food) that makes you feel hungry , ఆకలిని లేదా దాహాన్ని కలిగించే (ఆహారం) |

**hunks,** (హన్క్స్) *n.* nigard, లోభి, పిసినిగొట్టు.

**hunt,** ★★ (హంట్) *vt.* 1) chase for catching or killing , వేటాడు. 2) pursue, వెంట తఱుము. 3) search, వెతకు. –*vi.* 4) search, వేటాడు, వెతకు. –*n.* 5) the chasing of wild animals, వేట. 6) pursuit, వెంటతఱుముట. 7) search, వెతకుట.

**hun'ter,** ★ (హంటర్) *n.* 1) hunts–man, వేటకాడు. 2) a hunting dog, వేటకుక్క.

**hunt'ing,** ★★ (హంటింగ్) *n.* 1) the pursuit of game of wild animals, వేట. 2) the process of searching carefully for something, usually over a period of time, అన్వేషణ, వెదకుట.

**hunting-box,** (హంటింగ్ బాక్స్) *n.* an elevated platform or place constructed for watching birds or for hunting animals, వేటాడువారు కూర్చుండు స్థానము.

**hunting-crop,** (హంటింగ్‌క్రాప్) *n.* the whip used by hunters for controlling animals, వేటగాండ్ర కొరడా.

**hunting- horn,** (హంటింగ్‌హార్న్) *n.* bugle, a horn used to give signals during hunting especially fox hunting, వేటాడునప్పుడు ఊదు కొమ్ము.

**hunting -seat,** (హంటింగ్‌సీట్) *n.* the place where hunters sit and watch game birds or animals for shooting, వేటాడువారు కూర్చుండు స్థానము.

**hunt'ress,** (హంట్రెస్) *n.* a woman or goddess who hunts, వేటాడు స్త్రీ.

**hunts'man,** (హంట్స్‌మన్) *n.* 1) a man who hunts either for a living or for a pastime, hunter, వేటకాడు. 2) an official who is in-charge of the hounds belonging to a hunt, వేటకుక్కల సంరక్షకుడు.

**hurcarrah,** (హర్కార్(ర్)) *n.* a horse man, a servant who works with an officer in the administration or in court, హర్కారు, బంటు, బంట్రౌతు.

**hur'dle,** (హడిల్) *n.* 1) a light frame work intertwined branches or wattle that is used as a temporary fence, తడిక. 2) one of a number of light barriers over which runners have to jump in some athletic events, పరుగుపందెంలో అడ్డుగా ఉంచే చట్రం. 3) an athletic event in which runners have to race to clear a series of light barriers, అడ్డు చట్రాలను దుమికి పరుగెత్తే పరుగుపందెం. 4) a difficulty or obstacle that has to be over come, అడ్డంకి, కష్టము. *vt.* 5) to fence off an area with hurdles, తడకలు కట్టి మఱుగుచేయు. 6) to run in an athletics event in which hurdles must be jumped, అడ్డంకులపై పందెంలో పరుగెత్తు. 7) to clear a barrier in a race, పందెంలో అడ్డంకులను అధిగమించు, దాటు. 8) to overcome an obstacle or difficulty, కష్టాలను దాటు.

**hur'dle-race,** (హడిల్‌రేస్) *n.* a fence of intertwined branches or wattle that horses race over, or a race over fences of this type, గుఱ్ఱముమీద కూర్చుండి పరుగెత్తించుచు తడకలు మొదలగు వానిని దాటించు ఆట.

**hur'dy-gur'dy,** (హడీగడీ) *n.* 1) a medieval stringed instrument played by turning a wheel with one hand and depressing keys on a key board with the other, ఒక విధమైన సితారు వాయిద్యము. 2) a mechanical musical instrument such as a barrel organ that is played by tuning a handle, ఒక విధమైన లావు డబ్బా వంటి వాయిద్యము.

**hurl,** (హర్ల్) *vi.* 1) to throw some thing with great force, విసరివేయు. 2) throw, fling, రువ్వు. 3) to utter something with great violence or vehemence, తీవ్ర కసితో పెద్దగా తిట్టు, నిందించు. 4) to vomit, especially with considerable force, వాంతిచేసుకొను. –*n* 5) flinging, విసరుట, రువ్వుట. 6) a forceful throw or the act of throwing something with great force, బలంగా విసరుట. 7) a ride in any vehicle with wheels, చక్రాలున్న ఏదైనా వాహనంలో పోవుట.

**hur'ly-bur'ly, (హర్లీబర్లీ)** *n.* 1) bustle, అల్లరి. 2) noisy and bustling activity, కలత.

**hurrah, (హురా)** *interj.* & *n.* 1) hooray, శబాసు. 2) a shout of happy, excitement victory or jubilation, భళిర.

**hur-ri-cane, (హరికన్)** *n.* 1) high wind with speed above 119 km per hour, గాలివాన. 2) somebody or something resembling violent storm in force speed for effect, బలమైన శక్తిగలది. 3) a severe tropical storm with torrential rain and winds above 119 km/ per hour, tempest, తుపాను. 4) h. lamp = an oil or paraffin lamp with a glass cover to prevent the wick going off, తుపానుకు కూడా ఆరిపోని దీపపు బుడ్డి,

**hur'ry, ★★ (హరి)** *vt.* 1) to move or do something with great or excessive speed, త్వరపెట్టు. 2) to make or encourage somebody or something to act with greater speed, hasten, అవసరపెట్టు, త్వరితపఱచు. –*vi.* 3) make great haste, అవసరముగా పోవు, వేగిరపడు, తొందరపడు. -n. 4) a state in which somebody is doing something or moving at a greater or excessive speed, తొందర. 5) haste, అవసరము. 6) the need to do something quickly, ఆతురత. 7) confusion, తబ్బిబ్బు.

**hur'ry -scur'ry, (హరిస్కరి)** *n.* an undue rush to do something, గడబిడ.

**hur'ried, (హరీడ్)** *a* 1) in great haste, తొందరయైన. 2) done, made or performed too quickly, అత్యవసరమైన.

**hurriedly, (హరీడ్లీ)** *adv.* in an urgent manner or in haste, తొందరగా.

**hur'riedness, (హరీడ్‌నెస్)** *n.* doing something or performing too quickly, తొందరతనము.

**hurst, (హ(ర్)స్ట్)** *n* : 1) a grove, తోట,తోపు (eg: *a mango hurst*) 2) a wood, చిన్న ఆడవి 3) a sand bank formed by winds, గాలులచే ఏర్పడిన ఇసుక తిప్ప.

**hurt, (హర్ట్)** *vt.* 1) injure or wound somebody or something to cause physical pain, గాయముచేయు. 2) to cause some body physical pain, బాధించు. 3) to feel emotional pain or make somebody feel emotional pain, grieve, మనస్సు నొప్పించు. 4) damage, హాని కలిగించు, నష్టము కలిగించు. –*n.* 5) injury, wound, గాయము, దెబ్బ. 6) emotional or mental pain or suffering, pain of mind, బాధ, మనసునకు నొప్పి. 7) damage, హాని. 8) loss, - P.t. & P.P. of Hurt, నష్టము.

**hurtful, (హాట్‌ఫుల్)** *a.* 1) injurious, హానికరముగా. 2) harmful, బాధయైన. 3) causing emotional pain or suffering, మానసికముగా నొప్పించునట్టి. 4) damaging, నష్టకరమైన.

**hurtfully, (హాట్‌ఫులీ)** *adv.* in a hurting manner, హానికరమైన.

**hur'tle, (హాటిల్)** *vi.* 1) to make noise, సద్దుచేయు. 2) to move or travel at very high speed, చాలా వేగముగా ప్రయాణము చేయు, కదులు.

**hurt'less, (హాట్‌లెస్)** *a.* not causing any damage or harm, నిరుపద్రవమైన, హానిచేయని.

**hus'band, (హజ్‌బండ్)** *n.* 1) the man to whom a woman is married, పెనిమిటి, మగడు, భర్త, పతి. 2) h. and wife= భార్యా భర్తలు. 3) h-d's elder brother బావ. 4) h-d's younger brother = మరిది. 5) Second h. = రంకుమగడు, 6) h-d's sister=ఆడబిడ్డ. 7) h-d's brother's wife= తోడు కోడలు. 8) elder sister's h. = బావ. 9) younger sister's h.= మరిది.-vt. 10) to use and manage something economically, economise, మితముగా వ్యయముచేయు, వృధాగా పోకుండ చేయు.

**husb'andman, (హజ్‌బ్యాండ్‌మన్)** *n.* a farmer, కాపు, సేద్యగాడు, వ్యవసాయము చేయువాడు.

**hus'bandry, (హజ్‌బంఁడ్రి)** *n.* 1) the science, skill or art of farming, కృషి, వ్యవసాయము. 2) agriculture, సేద్యము. 3) economy, పోడిమి. 4) domestic management, గృహకృత్య నిర్వహణము. 5) the frugal and sensible management of resources, వనరుల పొదుపైన నిర్వహణ.

**hush, (హష్)** *a.* 1) silent -vt, నిశ్శబ్దమైన, సద్దులేని. 2) to make somebody silent; (with up), సద్దు అణచి వేయు. 3) suppress.-vt, బయట పడకుండజేయు. 4) to become silent, *interj*, ఊరకుండు. సద్దు చేయ కుండ. 5) silence !, నిశ్శబ్దము. 6) be quiet used as a request or demand for silene, సద్దు చేయకుము. *n.* 7) a stillness or silence, especially after a period of noise or in expectation of something, నిశ్శబ్దము.

**hushaby, (హుషాబి)** *interjec.* used to lull a child to sleep, హుష్!.

**hush-hush, (హష్‌హష్)** *adj.* secret or confidential, రహస్యమైన.

**hush'mon'ey, (హష్‌మనీ)** *n.* money paid as a bribe not to disclose information or for doing some favour, లంచము.

**husk, (హస్క్)** *n.* 1) the outer membranous covering of some grains, nuts and fruits, ఉముక, పొట్టు. 2) chaff, ఊక. 3) an empty outer shell or covering that no longer serves any useful purpose, పనికిరాని పైపెంకు లేక పొర. –*vt.* 4) deprive of the h, పొట్టుతీయు, దంచు.

**husky, (హస్కీ)** *a.* 1) containing or resembling husks, ఉముకతోనున్న. 2) abounding with husks, పొట్టుతో నున్న. 3) hoarse and dry, either naturally or as a result of illness or emotion, గొంతురాసిన, ఎలుగురాసిన. 4) with a solid burly, strong and compact physique, దృఢంగా, లావుగా ఉన్న. *n.* 5) a short padded or quilted waist coat, లోపల దూదిపెట్టి కుట్టిన దుస్తులు.

**hussan', (హసన్)** *n.* a soldier in any light cavalry unit that adopted on ornate uniform, గుఱ్ఱపు దళములోని యోధుడు.

**hussy, (హసీ)** *n.* a quarrelsome woman, గయ్యాళి స్త్రీ.

**hustings, (హస్టింగ్స్)** *n.* the political activities like speech making and the organization of public rallies that take place before an election, పార్లమెంటు (ప్రజాపతినిధి సభ)కు ఒకనిని ఎన్నుకొనుటకై కూడు సభ.

**hustle, (హసిల్)** *vt.* 1) hustle together, కదల్చు, కదిలించు. 2) push rudely, మోటుతనముగా త్రోయు. 3) convey somebody roughly or hurriedly from a place, ఒక స్థలంలో ఉన్నట్లు సూచనగా తెలపటం. 4) to go some where or do something fast or hurriedly, తొందరపడు. 5) to deal with somebody hurriedly, దేని గురించైనా తొందరపాటుతో ప్రయత్నించు.

**hus'wife, (హస్వైఫ్)** = housewife. a woman who does not go out to work but stays at home to manage a house hold, గృహిణి, ఇల్లాలు.

**hut, ★★ (హట్)** *n.* cottage, a small house constructed of mud walls and palmirah leaves or some other leaves as roof having only one room, గుడిసె, పాక.

**hutch, (హచ్)** *n.* 1) a small shelter, usually constructed from wire and wood for keeping small animals like rabbits, బోను. 2) a bamboo made granary or basket to store grain, గాదె.

**huz-za', (హజా)** *interj,* 1) hooray (huz), భళీ. – *n.* 2) hurrah, used as a shout of happy excitement, victory or jubilation, జయధ్వని.

**hy'acinth, (హయసింత్)** *n.* 1) a plant of the lily family, ఒక విధమైన పుష్పము. 2) a kind of semi precious stone used as a jewel, ఒక విధమైన రత్నము.

**hyacinthine, (హయసింతైన్)** *a* 1) of or belonging to or typical of hyacinth, ఒకానొక పుష్ప సంబంధమైన. 2) belonging to diamonds, రత్నముల సంబంధమైన.

**hy'ades, (హయాడస్)** *n.* a cluster of over 200 stars in the constellation Tarus. Its five brightest members forming a 'V' shaped group that is visible to the naked eye, వర్షజనక తారారాశి.

**hy'aline, (హయలైన్)** *a.* 1) a clear transcalent and containing no fibres or grumbler, martial, Hya-log'raphy, స్ఫటికమువలె తేటయైన. *n.* 2) the art of etching letters or messages on glass or mirrors, అద్దముపై వ్రాయు విద్య.

**hy'brid, (హైబ్రిడ్)** *a.* 1) bred from two distinct species or subspecies, సంకరమైన. 2) made up of different elements or components, మిశ్రితమైన. –*n.* 3) mongrel, a plant or animal produced from a cross between two plants or animals with different genetic constituents, సంకరజాతి జంతువు లేక చెట్టు.

**hy'dra, (హైడ్రా)** *n.* 1) a monster in Greek mythology that has nine heads, అనేకమైన తలలుగల కాల సర్పము. 2) the largest constellation, between Leo in the northern hemisphere and Centaurus in the southern hemisphere, అనేక విధముల కీడు చేయుచున్న కారణము;(astro) వాసుకి అనే అతి పెద్ద నక్షత్రాల సమూహం. 3) a fresh water polyp with a cylindrical body at one end and a mouth surrounded by tentacles at the other, బహు శీర్షి, హైడ్రా.

**hy'draulics, (హైడ్రాలిక్స్)** *n.* sing. the study of water or other fluids at rest or in motion especially with respect to engineering applications, జలయంత్ర శాస్త్రము.

**hy'drocele, (హైడ్రొసిల్)** *n.* an abnormal collection of serus fluid in the scrotum, బుడ్డ, వరిబీజము.

**hy'dro-ceph'alus, (హైడ్రోసెఫలస్)** *n.* an abnormal increase of celebrospinal fluid round the brain resulting in infants in an enlargement of the head, శిరోగ్రహము, శిరస్సున నీరుకూడు జాడ్యము.

**hy'dro-chlo'rate, (హైడ్రోక్లోరేట్)** *n.* నవాసారము, h. of ammonia, a chemical compound formed by the action of Hydrochloric acid with ammonia; వాస్తవానికి ఇది అమ్మోనియం క్లోరైడు అను ఆధునిక రసాయనం.

**hy'dro-chlo'ric' acid, (హైడ్రోక్లోరిక్ యాసిడ్)** *n.* a strong colourless acid formed when Hydrogen chloride gas dissociates in water, used in industrial and laboratory processes, హైడ్రో క్లోరిక్ ఆమ్లము, ఉదజహరికామ్లము, లవణధృతి, లవణ క్షారము,

**hy'drogen, (హైడ్రోజన్)** *n.* a highly reactive colourless gas, the lightest chemical element and the most abundant in the universe occurring mainly in water and most organic compounds, జలధాతువు, జలవాయువు, ఉదజని, హైడ్రోజన్.

**hy'drography, (హైడ్రోగ్రఫీ)** *n.* the scientific study of seas, lakes and rivers especially the charting of tides and changing coastal bathymetry or the measurement and recording of river flow, సముద్రాదుల ఆకార వివరణము, సముద్ర స్వరూప చిత్రమును లిఖించు విద్య.

**hy'dro-man'cy, (హైడ్రొమన్సీ)** *n.* 1) the attempt to find out about future events or unknown knowledge by studying the appearance or movement of water, నీళ్ళవలన ఒక విధానముగా సోది చెప్పుట. 2) hydromancer. *n.* నీళ్ళ ప్రవాహ దిశ వలన సోది చెప్పువాడు.

**hy'dromel, (హైడ్రొమెల్)** *n.* a drink made of honey mixed in water, మధుజల సంసృష్టము.

**im'manent,** **(ఇమనెన్ట్)** *a.* 1) existing within or inherent in something, అంతస్థమైన; 2) remaining within, indwelling, inherent, లోపలి, లోనున్న; 3) existing in and extending into, all parts of the created world, విశ్వం అంతటా వ్యాపించి ఉన్న.

**im'ma-te'rial,** **(ఇమటీరియల్)** *a.* 1) having no physical substance, అశరీరియైన; 2) not made of matter or not physically real, దేహములేని; 3) not consisting of matter, incorporeal, spiritual, నిరాకారియైన; 4) lacking relevance or importance, ఆవశ్యకముకాని; 4) unimportant, inconsequential, అముఖ్యమైన.

**im-ma'ture',** **(ఇమెచూర్)** *a.* 1) young and not fully grown or developed, అపక్వమైన; 2) lacking the wisdom or emotional development normally associated with adults, లేతయైన; 3) not yet having attained the perfection of a later, or fully developed style, unripe, అపరిపక్వమై విధానపరముగాలేని; 4) premature, అకాలమైన.

**Synonyms :** young, childish, youthful, juvenile

**Antonyms :** old, senile, elderly, mature.

**im'ma-tu'rity,** **(ఇమెచూరిటి)** *n.* 1) unripeness, అపక్వత; 2) incompleteness, అపరిపాకము.

**im'meas'urable,** **(ఇమెజరబుల్)** *a.* 1) bound-less, unlimited, అపరిమితమైన; 2) too large or too much to be measured, కొలువ శక్యముగాని.

**im-me'diate,** **(ఇమీడియెట్)** *a.* ***1) nearest in time, space or relationship, చేరియున్న సన్నిహితమైన; 2) close, next, దగ్గరి; 3) happening or done at first, at once or without delay, ఆలస్యములేని; 4) direct, వేరొకటి మధ్యలేని; 5) urgent or pressing and so needing to be dealt with before anything else, తక్షణమైన.

**imme-diately,** **(ఇమీడియట్లీ)** *adv.* ***1) at once, తక్షణము, తోడనే, వెంటనే; 2) without delay or without pausing before hand, ఆలస్యము లేకుండ; 3) very closely in space or time, మధ్య నేమియులేకుండ; 4) directly, ప్రత్యక్షముగా, నేరుగా.

**immed'icable,** **(ఇమెడికబుల్)** *a.*1) not having any sort of remedy or treatment, చికిత్సలేని, అచికిత్సమైన.

**im'me-mo'rial,** **(ఇమ్‌మెమోరియల్)** *a.* 1) so old that it seems always to have existed, అనాదియైన; 2) beyond memory, indefinitely ancient, ప్రాచీనమైన.

**im-mense',** **(ఇమెన్స్)***a.* **1) very large in extent or degree, అపారమైన; 2) too large to be measurable, అపరిమితమైన; 3) immeasurable, vast, బ్రహ్మాండమైన; 4) very good or showing excellence, చాలా చక్కని.

**im-mense'ly,** **(ఇమెన్స్‌లీ)** *adv.* to a very great extent or degree, బ్రహ్మాండముగా, అనంతముగా, మిక్కిలిగా.

**im-men'sity,** **(ఇమెన్సిటి)** *n.* 1) vastness, అపరిమితత్వము; 2) infinity, అపారత; 3) greatness, అధికత్వము.

**im-men'surable,** **(ఇమెన్ష్యరబుల్)** *a.* 1) vast, very large in extent or degree and hence cannot be measured, కొలువ శక్యముకాని, అపరిమితమైన.

**im-merge',** **(ఇమర్జ్)** *vt.* 1) to put something into a liquid so that the liquids surface covers it completely, plunge, ముంచు; 2) to become completely occupied with something giving all one's time, energy or concentration to it, ఒక విషయముపై పూర్తిగా లగ్నమగు.

**im-merse',** **(ఇమర్స్)** *vt.* 1) to put something into a liquid so that the liquid's surface covers it, plunge, sink, dip, immerge, bury, ముంచు; 2) to baptize somebody especially in the Baptist church by lowering the person's head and upper body or sometimes the whole body into water, క్రైస్తవ మతాంతరీకరణము చెందు.

**im-mer'sion,** **(ఇమార్షన్)** *n.* 1) the dipping of something into a liquid so that it is completely covered, ముంచుట; 2) submersion, మునిగియుండుస్థితి; 3) involvement in something that completely occupies all the time, energy or concentration available, పూర్తిగా నిమగ్నమగు; 4) an intensive method of teaching somebody a language in which all teaching is carried out in the language that is being learned, భాషను గట్టిగా నేర్పించుట; 5) the practice especially in the Baptist church of baptism by lowering a person's head and upper body or sometimes the whole body into water, శరీరమును నీటిలో ముంచుటచే క్రైస్తవ మతాంతరీకరణము చేయుట;6) the movement of a celestial body, such as the moon into the shadow of another body causing an eclipse, అంతరిక్ష ఖగోళము గ్రహణమునకు ముందు కనుపించకపోవుట.

**im'-me-thod'ical, (ఇమెథాడికల్)** *a.*1) disorderly, క్రమహీనమైన; 2) something that is not done or followed in a systematic way or orderly procedure, పద్ధతి ప్రకారము జరుగని.

**im'migrant, (ఇమిగ్రాంట్)** *n* *1) a settler from another country, పరదేశి, పరదేశము నుండి వలస వచ్చియుండువాడు; 2) a plant or animal that establishes itself in a place where it was not found before *adj.*, క్రొత్తస్థానంలోకి పుట్టిన మొక్క, వచ్చిన జంతువు; 3) relating to those who have come to settle in another country, వేరొకదేశములో వలస పొందిన.

**im-migrate, (ఇమిగ్రేట్)** *vi.* 1) remove and to settle in another country for the purpose of setling there, దేశాంతరము నుండి కాపురము వచ్చియుండు; 2) to become established in a new environment pertaining to plants and animals, మొక్కలు జంతువులు క్రొత్త స్థలమును చేరు.

**im-mi-gra'tion, (ఇమిగ్రేషన్)** *n.** immigrating, the act of people entering into a new country to settle permanently, దేశాంతరము నుండి కాపురము వచ్చియుండుట.

**im'minence, (ఇమినెన్స్)** *n.* threatening to occur immediately or about to happen, సంభవింపనుండుట, ఆసన్నత, సమీపత్వము.

**im'minent, (ఇమినెంట్)** *a.* 1) about to happen or threatening to happen, ఆసన్నమైన, తటస్థమైన, సమీపించియున్న; 2) impending, సంభవించుటకు సిద్ధముగా నున్న.

**im-mo'bile, (ఇమ్మొబాయిల్)** *a.* 1) unable to move or be moved, స్థిరమైన, చలనములేని; 2) without moving, Immo-bil'ity *n.*, అచలమైన ; 3) fixedness, స్థిరత్వము; 4) inability to move, immobilize *vt.*, అచలత్వము; 5) fix immovably, కదలకుండా చేయు; 6) make (troops) incapable of being mobilized, (పటాలమును) యుద్ధమునకు సిద్ధము కాకుండజేయు.

**im-mod'erate, (ఇమోడరేట్)** *a.* excessive, going beyond what is healthy, moral, appropriate or socially acceptable, మితముమీరిన.

**im-modera'tion, (ఇమోడరేషన్)** *n.* 1) intemperance, మితము మీరి యుండుట; 2) the nature of going beyond what is required or expected or healthy, moral appropriate or socially acceptable, హద్దులలో ఉండని, అతి.

**im'mod'est, (ఇమ్మోడెస్ట్)** *a.* 1) shameless, లజ్జలేని; 2) indecorous, సిగ్గు మాలిన; 3) boasting or tending to boast a great deal, హద్దులలో ఉండని, అతి; 4) likely to embarrass, offend or shock people especially because of open references to sexual matters or exposure of parts of the body that are normally covered, అసహ్యకరమైన.

**im-mod'esty, (ఇమ్మాడెస్టీ)** *n.* 1) shamelessness, సిగ్గుమాలినతనము; 2) indecency, నిర్లజ్జ; 3) rough and aggressive, అవినయము.

**im'molate, (ఇమ్మోలేట్)** *vt.* 1) sacrifice, to kill a person or animal as a ritual sacrifice or to commit suicide as a protest especially by burning, బలియిచ్చు; 2) to give up something that is highly valued చాలా విలువైనదిగా పరిగణించుదానిని త్యాగముచేయు.

**im-mo'lation, (ఇమ్మోలేషన్)** *n.* 1) a ritual sacrifice, self immolation, బలియిచ్చుట,బలి; 2) somebody getting himself killed or committed suicide for something highly valued, ఆత్మబలిదానము.

**im-mor'al, (ఇమ్మోరల్)** *a.* *1) wicked, దుర్నీతిగల; 2) vicious, పోకిరి యైన, అయోగ్యమైన, ధర్మము తప్పిన; 3) contrary to accepted moral principles, అవినీతికర మైన.

**Synonyms :** sinful, wicked, corrupt, indecent

**antonyms :** pure, chaste, virtuous, noble.

**im'mo-rality, (ఇమ్మోరాలిటి)** *n.* 1) vice, దుర్నీతి; 2) wickedness, అధర్మము; 3) profigancy, పోకిరితనము; 4) dissoluteness, చెడ్డ నడత.

**im-mortal, (ఇమ్మోర్టల్)** *a.* 1) able to have eternal life or existence, నిత్యమైన; 2) eternal, చావులేని; 3) undying, everlasting *n.*, శాశ్వతమైన; 4) a deathless being; నిత్యుడు, చావులేని వాడు, 5) very famous person who is likely to be remembered for a long time, శాశ్వతుడు.

**Synomyms :** infinite, eternal, perpetual, endless

**Antonyms :** mortal, finite, temporal, transient

**im'mortality, (ఇమ్మోర్టాలిటి)** *n.* 1) the nature of something who lives or exists forever, నిత్యత్వము, శాశ్వతత్వము; 2) exemption from death, unending existence, చావులేమి.

**im'mor'talize, (ఇమ్మోర్టలైజ్)** *vt.* 1) to make somebody or something famous for a very long time especially as the subject of a work of art such as a painting, novel, or film, శాశ్వతముగా ఉండునట్లు చేయు; 2) render immortal, perpetuate, నిత్యత్వము కలుగజేయు; 3) to cause something such as human cells to reproduce indefinitely, ఆపు లేకుండా పునరుత్పత్తిని కల్పించు.

**im-mov'ability,** **(ఇమ్‌మూవబులిటీ)** *n.* 1) the nature or inability to move from the place or position where something is fixed, అచలత్వము; 2) fixedness, కదలని.

**im-mov'able,** **(ఇమ్‌మూవబుల్)** *a.* 1) fixed in a permanent position or incapable of being moved, స్థావరమైన, కదలని; 2) fixed, అచలమైన; 3) *n.* something fixed in a permanent position, కదల్పవల్లకానిది; 4) I–s. *pl.* = property that consists of land or buildings which cannot be moved, స్థిరాస్తులు.

**im-mov'ably,** **(ఇమ్యోవబ్లీ)** *adv.* 1) not possible to move or incapable of being moved, కదల్పసాధ్యము కాకుండ.

**im'mune,** **(ఇమ్యూన్)** *adj.* * (+ against, + from) protected from disease or poison, వ్యాధి నుండి, విషమునుండి రక్షణ గల.

**im-mu'nity,** **(ఇమ్యూనిటీ)** *n.* 1) exemption or protection from something unpleasant such as a duty or penalty to which others are subjected, మాపు, ఏదేని ఒక కట్టడి లేక నిర్బంధము లేకుండ విడుదల, లేక స్వేచ్ఛ; 2) a body's ability to resist a particular disease whether existing naturally or as a result of inoculation or previous infection, రోగములు రాకుండా నిరోధత.

**'immuno'chemistry** ***(ఇమ్యూనొకెమిస్ట్రి)*** *n.* chemical study of the immune system, వ్యాధి నిరోధక రక్షణ వ్యవస్థల రసాయనిక అంశాల అధ్యయన శాస్త్రము.

**'immuno'deficiency** ***(ఇమ్యునొడెఫిషెన్సి)*** *n.* deficiency in the immunity mechanism of the body, శరీరంలోని వ్యాధి నిరోధక యంత్రాంగంలో లోపము.

**im-mure,** **(ఇమ్యూర్)** *vt.* 1) to enclose something in a wall or surround something with walls, చుట్టును గోడకట్టు; 2) to shut away or seclude somebody, imprison, మూయు; 3) to confine somebody in prison, ఖైదుచేయు.

**im-mu'sical,** **(ఇమ్యూజికల్)** *a.* not pleasing to the ear or to hear, చెవికింపుకాని.

**im'muta-bility,** **(ఇమ్యూటబులిటి)** *n.* 1) the nature of something or somebody remaining as it were or not changing or not able to be changed, నిర్వికారత; 2) unchangeableness, మార్పుచెందని.

**immutable,** **(ఇమ్యుటబుల్)** *a.* 1) not changing or not able to be changed, మారని; 2) unchangeable, మార్పుచెందని.

**imp,** **(ఇమ్ప్)** *n.* 1) little demon or devil, in children's stories a small mischievous creature resembling a fairy, చిన్నదయ్యము; 2) a highly spirited or mischievous child, అల్లరి పిల్లవాడు.

**impacable,** **(ఇమ్‌ప్యాకబుల్)** *a.* 1) unable to convince, ఓదార్చరాని; 2) not consolable, అనునయింపరాని; 3) not able to make less or short of grief, శమింప జేయజాలని.

**im'pact,** **(ఇమ్‌ప్యాక్ట్)** *n.* **1) the action of one object hitting another, ఒకటిని ఒకటి తాకుట; 2) a forcible contact *vt.*, బలంగా స్పృశించుట; 3) to strike something with force, త్రొక్కు, తాకు, అణచు; 4) to have an immediate and strong effect on something or somebody, వేరొకదానిపై బలమైన ప్రభావము కలిగించు.

**im-pair',** **(ఇమ్‌పెయిర్)** *vt.* 1) deteriorate, చెరుపు; 2) make worse, చెడగొట్టు; 3) to lessen the quality, strength or effectiveness of something, injure, weaken, హానిచేయు, బలహీన పరచు; 4) I-ed. in strength = క్షీణబలుడైన; 5) somebody or something losing the strength and force, నిస్సత్తువైన.

**Synonyms :** harm, spoil, damage, deface

**Antonyms :** repair, mend, ameliorate, enhance

**im-pale',** **(ఇమ్‌పేల్)** *vt.* 1) put to death by fixing on a sharp stake, కొరతవేసి చంపు; 2) inclose by stakes or poles as a fence, చుట్టును కొయ్యలు పాతు; 3) to pierce somebody or something with a pointed object, గ్రుచ్చు.

**im-pale'ment,** **(ఇమ్‌పేల్‌మెంట్)** *n.* 1) impaling, కొరతవేయుట; 2) imclosing by stares, చుట్టును కొయ్యలుపాతిన ఆవరణము.

**im-pal-pable,** **(ఇమ్‌పాల్పబిల్)** *a.* 1) not capable of being touched or not capable of being perceived by the senses, ఇంద్రియములకు తెలి యని, స్పర్శకు తెలియని; 2) that cannot be felt intangible, incorporeal, అతిసూక్ష్మమైన; 3) difficult to understand or grasp, అవగాహన చేసుకొనలేని.

**im-pan'el,** **(ఇమ్‌ప్యానల్)** *vt.* 1) to select a jury from a list of eligible persons, జాబితాలో ఎక్కించుకొను లేక దాఖలు చేసికొను; 2) to draw up a list of people to be selected for jury service, పంచాయితీని నియమించు.

**im-par'adise,** **(ఇమ్‌ప్యారడైజ్)** *vt.* (also Empar'adise), to make somebody derive divine happiness, దివ్యానందమును కలుగ జేయు.

**impar-ity,** (ఇమ్ప్యారిటి) *n.* 1) dissimilarity or incongruity, వైషమ్యము, ద్వేషము, భేదము; 2) lack of equality between things or people, సమానత్వము లేకపోవుట.

**impark,** (ఇమ్పార్క్) *vi.* to keep something or bring into a compound at a halting state, ఆవరణములో పెట్టు.

**im-par'lance,** (ఇమ్పారలెన్స్) *n.* the period of time given for making an agreement or truce in a war, (సంధికైన) గడువు.

**impart,** (ఇమ్పార్ట్) *vt.*1) give, ఇచ్చు; 2) to communicate information or knowledge, reveal, disclose, తెలియజేయు; 3) communicate, నేర్పు, అబ్బజేయు.

**impar-ta-tion,** (ఇమ్పార్టేషన్) *n.* 1) giving something a particular quality, ఇచ్చుట; 2) the act of communication of information or knowledge, తెలియజేయుట,నేర్పుట; 3) making acquainted with something, అబ్బజేయుట.

**im-par'tial,** (ఇమ్పార్షియల్) *a.* 1) fair, just, న్యాయమైన; 2) having no direct involvement or interest and not favouring one person or side more than another, నిష్పక్షపాతమైన.

**Synonyms :** unbiased, just, honest, fair.

**Antonyms :** fraudulent, dishonourable, partial.

**im-par-ti-al'ity,** (ఇమ్పార్షియాలిటీ) *n.* 1) the act or quality of not having direct involvement or interest and favouring one person or side more than another, న్యాయము; 2) fairness, justness, నిష్పక్షపాతము.

**im-parti-bil'ity,** (ఇమ్పార్టిబిలిటి) *n.* 1) indivisibility, అవిభజనీయత; 2) something which cannot be divided up, భాగములుగా చేయుటకు వీలుకానట్టిది.

**im'part'ible,** (ఇమ్పార్టిబుల్) *a.* 1) indivisible, not to be divided up, భాగములు చేయదగని ; 2) which cannot be given, ఇవ్వదగని; 3) communicable, తెలియజేయదగిన, నేర్పుటకు సాధ్యమైన.

**im-pass'able,** (ఇమ్ప్యాసబుల్) *a.* 1) incapable of being passed, దాటగూడని; 2) impossible to solve or over come, సాధించుటకు వీలుకాని.

**impasse,** (ఇంపాస్) *n.* a point at which no further progress can be made or agreement reached, దాటరాని లేక అంగీకారమునకు వచ్చిన స్థితి.

**im-pas'sible,** (ఇంపాసిబుల్) *a.* 1) having no feeling for happiness or sorrow, సుఖదుఃఖములు పొందని; 2) unfeeling, అభేద్యమైన, తరింపరాని.

**im-passion,** (ఇంప్యాషన్) *vt.* to arouse strong feelings in somebody, పరితపింపజేయు, ఆవేశము పొందించు.

**im-pas'sionate,** (ఇంప్యాషనేట్) *a.* 1) without passion or feeling. Im-pas'sioned, *p.p. & a,* మనస్సునకు తాకని, కామములేని; 2) showing warmth of feeling, ardent, animated, excited. Impas'sive, *a,* ఉద్రేకముతోగూడిన, మనస్సునకు తగులునట్లు చెప్పిన; 3) unfeeling, సుఖదుఃఖములు పొందని.

**im-pas'te,** (ఇంపేస్ట్) *vt.* to cover something thickly with paint, paste or crust, దట్టముగా రంగువేయు.

**impasto,** (ఇంప్యాస్టో) *n.* the technique of applying paint so thickly that brush or knife strokes can be seen, దట్టముగా రంగువేయు నైపుణ్యము.

**im-pa'tience,** (ఇమ్పేషన్స్) *n.* 1) to do something immediately any unwilling to wait, ఆతురత; 2) irritation at having to wait or at somebody or something that causes a wait, eagerness, తాళిమిలేమి, ఓర్పులేమి.

**im-pa'tient,** (ఇమ్పేషెంట్) *a.** 1) eager to do something immediately, and unwilling to wait, ఆతురపడెడు; 2) eager, restless, తాళిమిలేని; 3) intolerant and annoyed by being kept waiting or by being delayed, ఓర్వని, సహించని; 4) unable to tolerate a particular thing and easily annoyed by it, తేలికగా సహనము కోల్పోవు.

**impavid,** (ఇంపావిడ్) *a.* daring and fearless, not threatened by anything, నిర్భయమైన, సాహసికమైన, తెగువ గల.

**im-pawn',**(ఇంపాన్) *vt.* 1) to leave something with a pawn broker as security against money borrowed, తాకట్టుపెట్టు; 2)to pledge, కుదువబెట్టు.

**im'peach',** (ఇంపీచ్) *vt.* 1) to charge a serving government official with serious misconduct while in office, somebody of a crime especially treason or another crime against the state, దోషారోపణచేయు; 2) to accuse, arraign, censure, indict, నేరముమోపు; 3) to remove somebody holding a highest post from public office because of having committed high crimes and misdemeanours, ప్రజా పదవి నుండి తొలగించు.

**im-peach'able,** (ఇంపీచబుల్) *a.* 1) serious enough for the offender to be brought to trial, ఆక్షేపణీయమైన; 2) subject to a charge of crime and therefore liable to being brought to trial of a person who holds a public office, నేరారోపణ చేయతగిన.

**im-peach'ment,** (ఇమ్‌పీచ్‌మెంట్) *n.* 1) accusation, దోషారోపణ; 2) arraignment, నేరము మోపుట.

**im-pearl',** (ఇంపర్ల్) *vt.* 1) to arrange or decorate pearls in an attractive way, ముత్యములు కట్టు; 2) to decorate something with pearls, ముత్యములతో అలంకరించు.

**im-peccable,** (ఇంపెకబుల్) *a.* 1) not liabie to sin, పాపదూరుడైన; 2) so perfect in character as to be incapable of sinning, నిష్కళంకమైన; 3) so perfect or flawless as to be beyond criticism. impeccability, Im-pec'cancy, *ns,* నిర్దోషియైన, తప్పుపట్టవీలులేని; 4) sinlessness, నిర్దోషిత్వము; 5) Impeccant, *a.* నిర్దోషమైన, పాపములేని.

**impe-c'nious,** (ఇంపెక్నియస్) *a.* 1) having little or no money, and so unable to lead a comfortable life, ధనములేని, బీద, పేద; 2) Im-pecuni-os'ity, *n,* ధనహీనత; 3) poverty, దారిద్ర్యము; 4) not having sufficient money and so leading a very poor life, లేమిడి.

**im-pede',** (ఇంపీడ్) *vt.* 1) obstruct, అడ్డముచేయు; 2) obstruct, hinder, retard to interfere with the movement, progress or development of something or somebody, ఆటంక పరచు.

**im-ped'iment,** (ఇంపెడిమెంట్) *n.* 1) something that hinders progress in some way, ఆటంకము; 2) hindrance, ప్రతిబంధకము; 3) obstruction, అడ్డము; 4) the reason for a legal contract. e.g. a sale of property cannot be entered into, చట్టపరమైన అడ్డంకి; 5) an impairment especially one affecting speech, అవయవ లేక జ్ఞానేంద్రియ శక్తి లోపము.

**im-ped'ing,** (ఇంపెడింగ్) *a.* 1) obstruction, ఆటంకము; 2) hindrance, ప్రతిబంధకము, అడ్డము.

**im-pel',** (ఇంపెల్) *vt.* 1) to force somebody to do something or make somebody feel the need to do something, drive on, ముందరకు త్రోయు; 2) induce, urge, incite, ప్రేరేపించు; 3) to start or keep something or somebody moving in a particular direction, చలించునట్లు చేయు.

**im-pend',** (ఇంపెండ్) *vi.* 1) to be threateningly close to happen, జరుగనుండు, సన్నిహితమైయుండు; 2) to imminent, menance, తటస్థించు, సంభవించుటకు సిద్ధముగానుండు, సమీపించి యుండు; 3) to hover or hang above something usually in a threatening way, మీద వ్రేలాడుచుండు.

**im-pend'ing,** (ఇంపెండింగ్) *a.* 1) about to happen, సంభవింపబోయెడు; 2) to be threatening closely to occur immediately, రాబోయెడు, సమీపించియున్న; 3) hovering or hanging above something usually in a threatening way, తటస్థమైయున్న.

**im-pen'etra-bil'ity,** (ఇంపెనిట్రబిలిటి) *n.* 1) the power or ability of something not allowing anything or anybody to penetrate or pass through something, అభేద్యత; 2) imperviousness, చొరనశక్యత.

**im-pen'etrable,** (ఇంపెనిట్రబుల్) *a.* 1) not able to be passed through or entered, చొరరాని, అభేద్యమైన; 2) impervious, దూరరాని; 3) not open to intellectual or moral influences, unimpressible, అతిమంద బుద్ధియైన; 3) impossible to understand or discern, అర్థము అగుటకు వీలుకాని.

**im-pen'itent,** (ఇంపెనిటెంట్) *n.* 1) not contrite, having or showing no regret or sorrow for sin or misbehaviour, not repenting. *n,* పశ్చాత్తాపములేని; 3) somebody who is unrepentant. im-pen'itence, im-pen'itency, *ns,* చేసిన పాపమునుగూర్చి పశ్చాత్తాపము లేనివాడు; 4) not repenting, అనుతాపములేని, పశ్చాత్తాపములేని.

**im-pen'nous,** (ఇంపెనస్) *a.* not having wings or fins, రెక్కలులేని.

**im-per'ative,** (ఇంపరేటివ్) *a.* 1) commanding, forceful, obeyance and demanding the obedience and respect of others, ఆజ్ఞాపించెడు; 2) expressive of command, ఆజ్ఞార్థకమైన, విధ్యర్థకమైన; 3) absolutely necessary or unavoidable, విధాయకమైన; 4) binding, compulsory., తప్పక చేయవలసిన. 5) I, mood = విధ్యర్థకము; 6) the form of a verb used to give an order, ప్రార్థనార్థకము.

**im-per-cep'ti-bility,** (ఇంపెరిసెప్టిబిలిటి) *n.* 1) the quality of being very slight or gradual, అగోచరత్వము; 2) undiscernibleness, ఇంద్రియములకు తెలియని.

**imper-cep'tible,** (ఇంపెరిసెప్టిబుల్) *a.* 1) that lacking the ability to notice things or to understand somebody or something, కనబడని; 2) undiscernible by the mind or senses, అగోచరమైన, ఇంద్రియములకు తెలియని.

**im'per-cep'tibly,** **(ఇంపెరిసెప్టిబిలిటి)** *adv.* in a way not knowing or not noticed by, తెలియకుండ.

**imper'fect,** **(ఇంపెర్‌ఫెక్ట్)** *a.* 1) lacking a part, అసంపూర్ణమైన; 2) having a fault or defect, లోపముగల; 3) incomplete, defective, deficient, కొరతగా నున్న; 4) something losing the ability of reproduction for example a flower that lacks either a stamen or a pistil and is therefore unable to reproduce, తిరిగి ఉత్పత్తి చేయుటకు వీలుగాని; 5) unable to be enforced, బలవంతముచేయవీలుకాని.

**im'per-fection,** **(ఇంపెర్‌ఫెక్షన్)** *n.* 1) incompleteness, అసంపూర్ణత; 2) something that makes a person or thing less than perfect, లోపము; 3) defect, fault, కొరత; 4) the possession of faults or defects, తక్కువ.

**im-per'fectly,** **(ఇంపెర్‌ఫెక్ట్‌లీ)** *adv.* 1) in a way of lacking something and so in an incomplete way, అసంపూర్ణముగా.

**im-per'fectness,** **(ఇంపర్‌ఫక్ట్‌నెస్)** *n.* 1) the nature of not having complete or full things required, అసంపూర్ణత్వము; 2) something lacking a part, కొంతలేకపోవుట.

**im-per'forate, im-per'fo-rated,** **(ఇంపెర్ఫొరేట్, ఇంపెర్ఫొరేటెడ్)** *as.* 1) with no perforation or opening, రంధ్రములు లేని; 2) partially or completely closed, నీరంధ్రమైన.

**im-pe'rial,** **(ఇంపీరియల్)** *a.* 1) pert. to an emperor or an empire, చక్రవర్తి సం. లేక రాజ్య సం.,; 2) involving or relating to the authority of a country over colonies or other countries, ఒక దేశ రాజ్యాధికారమును తెలుపు; 3) holding supreme power, సంపూర్ణాధికారములుగల; 4) very grand or majestic, అతిగొప్పదైన; 5) belonging or conforming to the non metric system of weights and measures legally established in Britain that includes the foot, pound and gallon, బ్రిటన్ దేశమునకు చెందిన దశాంశమానములోలేని కొలతలు.

**im-peri'l,** **(ఇంపెరిల్)** *vt.* to put something or somebody in danger, హానికలుగుటకు ఆస్పదముచేయు.

**imperilment,** **(ఇంపెరిల్‌మెంట్)** *n.* putting somebody or something in danger, హానికలుగుటకు ఆస్పదము చేయుట.

**im-pe'rious,** **(ఇంపీరియస్)** *a.* 1) haughty and domineering, దురహంకారియైన; 2) proud, గర్వముగల, గర్వమును దెలిపెడు; 3) urgent, మిక్కిలి అవసరమైన.

**im-per'ishable,** **(ఇంపెరిషబుల్)** *a.* 1) not liable to become spoilt, weak or damaged through time and wear, చెడని, నశింపని; 2) not forgotten or ignored over time, నిత్యమైన; 3) indestructible, మృతిలేని.

**im-per'manence, im-per manency,** **(ఇంపర్మనెన్స్, ఇంపర్మనెన్సీ)** *n.* 1) the nature of something that will change, go away, disappear or fade, అశాశ్వతత్వము; 2) want of permanence, అనిత్యత్వము.

**im-permanent,** **(ఇంపర్మినెంట్)** *a.* 1) that will change, go away, disappear or fade, శాశ్వతముకాని; 2) not permanent or lasting, అనిత్యమైన.

**im-per'meable,** **(ఇంపెర్మియబుల్)** *a.* 1) not permitting the passage of liquid, gas or other fluid, ఎటువంటి ద్రావణాన్ని, వాయువును అనుమతించని; 2) impenetrable, చొరవశక్యమైన.

**imperseverant,** **(ఇంపర్సివరెంట్)** *a.* 1) not possessing a strong opinion or will on something, పట్టుదలలేని; 2) lacking strong and determined opinion on something, నిలకడలేని, హఠమైన.

**im-per'sonal,** **(ఇంపెర్సనల్)** *a.* *1) as an i .verb, పురుష భేదములు లేని; 2) not referring to individuals or reflecting personalities but focussing on events and facts, వ్యక్తి విభేదములకు చెందని; 3) not considering people as individuals, గుర్తుతెలియని, పేరులేని; 4) used to describe a clause or construction that includes a personal pronoun that does not refer to a specific person or thing such as 'it is raining' or 'you shouldn't go out now', ప్రత్యేకించి వివరములు తెలియని వాక్యభాగము.

**im-per'sonate,** **(ఇంపర్సనేట్)** *vt.* 1) personify, to mimic the appearance; voice and manners of another person especially to entertain, చేతనత్వమును ఆరో పించు; 2) represent, (నాటకములో) ఒకని వేషమును ధరించు; 3) personate; to pretend to be another person especially in order to deceive, ఒకనికి బదులుగా నటించు.

**im-per'son-a'tion,** **(ఇంపర్సనేషన్)** *n.* 1) pretending to be another person in order to deceive some others, ఒకనికి బదులుగా నటించుట; 2) personification, వేషము ధరించుట; 3) personation, చేతనత్వమును ఆరోపించుట.

**im-perspi-cu'ity,** **(ఇంపర్స్పిక్యుయిటి)** *n.* lacking clarity or clear meaning, అస్పష్టత.

**im-per-tinence,** **(ఇంపర్టినెన్స్)** *n.* 1) a disrespectful action or comment, అధిక ప్రసంగితనము; 2) boldness and rudeness especially to a superior, పొగరుబోతుతనము; 3) impudence, insolence, అవినయము; 4) lack of relevance to the matter in hand, సంబంధము లేకపోవుట.

**im-per'tinent,** **(ఇంపర్టినెంట్)** *a.* 1) impudent, insolent, అధిక ప్రసంగియైన; 2) showing a bold or rude lack of respect, especially to a superior, అహంకారపూరిత; 3) not appropriate or relevant, సంబంధించని.

**im-per'tinently,** **(ఇంపర్టినెంట్లీ)** *adv.* 1) in a bold or rude manner, lack of respect especially towards a superior, అమర్యాదగా, అవినయముగా; 2) in an inappropriate or relevant manner, పట్టించుకొననట్లుగా.

**im-per-turb'able,** **(ఇంపర్‌టర్బబుల్)** *a.* 1) cool, చలింపని; 2) not easily worried, distressed or agitated, మనస్సు చెదరని.

**im-per'vious,** **(ఇంపెర్వియస్)** *a.* 1) not allowing passage into or through something, అభేద్యమైన, చొరరాని; 2) impermeable, సందులేని; 3) remaining unmoved and unaffected by other people's opinions, arguments or suggestions, చలించని,పట్టించుకొనని.

**im-pet'u-osity,** **(ఇంపెచుఆసిటి)** *n.* 1) fury, ఉగ్రము; 2) a tendency to act rashly, ఉద్రేకము; 3) vehemence, వేగము, సాహసము; 4) an act performed on the spur of the moment after little or no consideration, క్షణికోద్వేగము.

**im-pet'uous,** **(ఇంపెచుఅస్)** *a.* 1) moving with great force and energy, ఉగ్రమైన; 2) done without thought as a reaction to an emotion or impulse, ఉద్రేకమైన; 3) acting on the spur of the moment, without considering the consequence; forcible, క్షణిక ఉద్వేగముగల.

**im'-petus,** **(ఇంపెటస్)** *n.* 1) momentum a force that causes the motion of an object to overcome resistance and maintain its velocity, దెబ్బ, వేగము, ఉరవడి; 2) something that provides energy or motivation to accomplish something or to undertake something, చోదక శక్తి.

**im'piety,** **(ఇంపయిటి)** *n.* 1) irreverenc, lack of due reverence for God or religion, అభక్తి; 2) an act that shows a lack of religious respect or devotion, అభక్తిక స్వభావం; 3) a lack of respect or dutifulness, గౌరవభావము లేకపోవుట.

**im'-pinge,** **(ఇంపింజ్)** *vi.* 1) to strike or hit something, కొట్టుకొను; 2) knock, dash, తాకు; 3) to affect the limits of something especially a right or law often causing some kind of restriction, జోక్యము కల్పించుకొని హద్దులుదాటు.

**im-pious,** **(ఇంపియస్)** *a.* 1) irreverent, not showing due reverence or something holy, భక్తిలేని; 2) showing a lack of respect for somebody or something, గౌరవములేని.

**im-pla'ca-bil'ity,** **(ఇంప్లాకబిలిటి)** *n.* enmity which is impossible to pacify or reduce in strength or force, తీరని పగ.

**im-pla'cable,** **(ఇంప్లెకబుల్)** *n.* irreconcilable, impossible to pacify or reduce in strength or force, విడువని శత్రుత్వము గల.

**im-plant',** **(ఇంప్లాంట్)** *vt.* 1) to fit or fix something small into something larger which then encases it, నాటు; 2) to fix something in the ground especially so that it glows, పాతిపెట్టు; 3) something inserted or embedded in the tissues or organs of the body during a surgical procedure such as encapsulated drugs or fluid filled sacs to replace or augment breast tissue, శస్త్రచికిత్సలో భాగంగా శరీరంలో ఉంచు; 4) to fix something deeply in somebody's mind or consciousness as a behaviour pattern thought or belief, మనసులో పట్టించు.

**im'plan-ta'tion,** **(ఇంప్లాంటేషన్)** *n.* 1) the state of being or process or becoming fixed or embedded in something, నాటుట; 2) making something to permanently stand in mind, మనసులో పట్టించుట; 3) the insertion or embedding of something into body tissues or organs during a surgical procedure, శస్త్రచికిత్స ద్వారా శరీరములో ఉంచివేయు; 4) the process by which or stage at which an embryo becomes embedded in the lining of the womb, గర్భాశయములో పిండము నిలుచుట.

**im-plau'sible,** **(ఇంప్లాసిబుల్)** *a.* hardly likely to be true, acceptable or possible, నమ్మదగినట్లు కనబడని.

**implead',** **(ఇంప్లీడ్)** *vt.* to bring a law suit against an individual or organization in court, న్యాయస్థానములో ఫిర్యాదుచేయు.

**im'plement,** **(ఇంప్లిమెంట్)** *n.* **1) a useful article of equipment, usually a specifically shaped object to do a particular task, పనిముట్టు; 2) something needed in order to achieve something, tool *vt.*, ఆయుధము, సాధనము; *3)* to put something into effect or active, పని నిర్వహించుటకు లేక తీర్చు.

**im'plicate,** **(ఇంప్లికేట్)** *vt.* 1) entangle, to imply or involve such as a consequence, చిక్కులోబెట్టు; 2) involve, to show that somebody or something played a part or is connected to an activity such as a crime, సంబంధము కలుగజేయు.

**im'pli-ca'tion,** **(ఇంప్లికేషన్)** *n.* ***1) something that is implicated as a natural consequence of something else, లోనణగియున్న అర్థము; 2) that which is implied but not expressed, inference, అర్థధ్వని; 3) the entanglement or involvement of somebody in something, చిక్కులో తగిలి యుండుట.

**im-plic'it,** **(ఇంప్లిసిట్)** *a.* *1) not stated but understood in what is expressed, మారుపలుకని; 2) unquestioning, తిరుగులేని; 3) not affected by any doubt or uncertainity, పరిపూర్ణమైన; 4) firm, దృఢమైన; 5) implied, present as a necessary part of something, లోనణగియున్న.

**im-plic'itly,** **(ఇంప్లిసిట్లి)** *adv.* 1) in a concrete and firm manner as a necessary part of something, దృఢముగా; 2) without getting affected by any doubt or uncertainity, తిరుగులేకుండ, తిరుగు చెప్పకుండ.

**im-plied',** **(ఇంప్లైడ్)** *a.* not expressed; involved, understood or suggested without expressly being stated, లోనణగియున్న ఊహింపవలసిన.

**im-pliedly,** **(ఇంప్లైడ్లీ)** *adv.* 1) being stated expressly, భావముగా, స్పష్టముగా చెప్పకుండ; 2) by implication, without involving.

**im'plode** **(ఇమ్ప్లోడ్)** *vt :* burst inwards లోపలనే పగిలిపోవు. (eg : Scratched tubes are likely to implode.)

**im'plo-ra'tion,** **(ఇంప్లోరేషన్)** *n.* 1) praying for something, begging, బ్రతిమాలుట; 2) pleading with somebody to do something, వేడుకొనుట.

**im'plore',** **(ఇంప్లోర్)** *vt. & vi.* 1) to plead to do something with somebody, ప్రార్థించు; 2) to beg or pray for something, beg, beseech, వేడుకొను.

**im-ply,** **(ఇంప్లై)** *vt.* *1) to make something understood without expressing it directly, భావమునిచ్చు; 2) to involve or contain something as a necessary part or condition, అర్థమగు, ధ్వనితార్థమిచ్చు.

**im-poi'son,** **(ఇంపాయిజ్న్)** *vt.* 1) to poison or spoil something by crooked methods, విషముపెట్టు; 2) to spoil, చెరపు.

**im-pol'icy,** **(ఇంపాలిసి)** *n.* something implying thoughtless or without any reason, అనాలోచన, అవివేకము.

**im-po-lite,** **(ఇంపొలైట్)** *a.* *1) not showing proper manners or respect, అమర్యాదయైన; 2) discourteous, మోటైన; 3) uncivil, నాగరికతలేని.

**Synomyms :** rude, discourteous, boorish, uncivil.

**Antonyms :** courteous, polite, civil, noble.

**im'po-lite'ly,** **(ఇంపొలైట్లీ)** *adv.* 1) rudely, అమర్యాదగా; 2) in a rude and uncivilised manner, not showing proper manners or respect, మోటుతనముగా.

**im'po-lite'ne'ss,** **(ఇంపొలైట్‌నెస్)** *n.* 1) incivility, అమర్యాద; 2) discourtesy, మోటుతనము.

**im-pol'itic,** **(ఇంపొలిటిక్)** *a.* 1) imprudent, ఆలోచనలేని; 2) unwise, అవివేకమైన; 3) likely to be disadvantageous and therefore not advisable, నష్టము కలిగించెడి.

**im-pon'derable,** **(ఇంపాండరబుల్)** *a.* 1) without sensible weight, బరువులేని; 2) not able to be weighed, తూచరాని, తూచవీలులేని; 3) very light that it cannot be weighed, తేలికైన.

**im-por'ous,** **(ఇంపోరస్)** *a.* 1) not containing any cavities, రంధ్రములులేని; 2) surface that does not contain pores or holes, నీరంధ్రమైన.

**im-port',** **(ఇంపోర్ట్)** *vt.* **1) to bring something or cause something to be brought in from another country, usually for commercial or industrial purposes, దిగుమతిచేయు; 2) bring from a foreign country, దేశాంతరమునుండి తెప్పించు; 3) to mean something often in addition to what is actually expressed, denote – *n.*, అర్థమిచ్చు, భావము కలిగి యుండు, 4) that which is obtained from a foreign country; opp. to export, దిగుమతి, దిగుమతి చేసిన సరుకు; 5) meaning, sense, అర్థము, తాత్పర్యము, భావము; 6) importance, ముఖ్యత, ఆవశ్యకత.

**im-por'tance,** **(ఇంపోర్టెన్స్)** *n.* ***1) considerable value, relevance or interest, consequence, weight, ఆవశ్యకత, ముఖ్యత; 2) with high social position or influence among people, ఘనత; 3) seeming to assume more status, significance or value than is actually done, position, గౌరవము; 4) Of like importance = సమాన ప్రాముఖ్యతగల.

**impor'tant,** **(ఇంపోర్టెంట్)** *a.* ***1) worthy of note or consideration especially for its interest value or relevance, ఆవశ్యకమైన, ముఖ్యమైన; 2) essential, జరూరైన; 3) weighty, సారమైన, సారముగల; 4) with high social position or influence among people, ఘనమైన; 5) influential, గొప్ప.

**im'por-ta'tion,** **(ఇంపోర్టేషన్)** *n.* 1) the bringing in of goods or commodities from another country, దిగుమతి; 2) anything, person or service from another country, separate source or external organization, వేరొకచోటినుంచి తీసుకొని వచ్చినది.

**im-port'er,** **(ఇంపోర్టర్)** *n.* a person or company that buys goods or services from abroad and then sells them in the domestic market, దేశాంతరమునుండి సరుకు తెప్పించువాడు.

**im-por-tunacy,** **(ఇంపార్చునసి)** *n.* importuning asking somebody continually, repeatedly or forcefully for something especially in a troublesome way, తొందరచేసి అడుగుట.

**im-por-tunate,** **(ఇంపార్చునేట్)** *a.* 1) requiring immediate attention and action, తొందర పెట్టుట; 2) continually asking for something especially in a forceful, insistent or troublesome manner, పీడించెడు; 3) troublesome by incessant demands, ఇబ్బంది పెట్టి అడిగెడు.

**im-por-tune',** **(ఇంపార్చూన్)** *vt.* 1) to ask somebody continually, repeatedly or forcefully for something especially in a troublesome way, తొందరపెట్టు, పీడించు; 2) annoy with unremitting demands –*a.*, ఇబ్బందిపెట్టి అడుగు; 3) to ask somebody to have sexual relations in exchange for money, ఇబ్బందిపెట్టి అడిగెడు; తొందరచేసెడు.

**im'por-tu'nity ,** **(ఇంపార్చూనిటి)** *n.*1) a demand made repeatedly or insistently, తొందర; 2) the fact of being troublesome demanding or insistently, demanding with troublesome pertinacity, ఇబ్బంది పెట్టుట.

**im-pose',** **(ఇంపోస్)** *vt.* *1) lay, వేయు; 2) lay, put, పెట్టు, ఉంచు; 3) enjoin, విదించు; 4) arrange & lock up or fasten in a chase for printing - vi., కూర్చిన అచ్చు ఆక్షరములను పత్రములుగా విభజించి అచ్చుకొట్టుటకు సిద్ధపఱచు; 5) (foll, by on or upon) deceive, మోసముచేయు, వంచించు. 6) to introduce a new law, rule, taxer, ఒక కొత్త న్యాయాన్ని, చట్టాన్ని, పన్నును వగైరా విధించుట.

**im-pos'er,** **(ఇంపోజర్)** *n.*మోసముచేయువాడు, మోసకాడు.

**im-pos'ing,** **(ఇంపోజింగ్)** *a.* 1) majestic, గంభీరమైన; 2) large and stately creating an impression of grandeur, ఆశ్చర్యకరమైన; 3) impressive, majestic, అద్భుతావహమైన ; విధించెడు, మోసపుచ్చెడు.

**im-po-si'tion,** **(ఇంపొజిషన్)** *n.* 1) laying on, వేయుట; 2) enjoining, విధించుట; 3) the official or legal process of laying down something compulsory such as a tax, fee or penalty, వేయబడినది; 4) the setting up and ordering pages for printing, ముద్రణకు పేజీల అమరిక; 5) burden, బరువు; 6) a tax fee or penalty that is imposed on people, పన్ను; 7) cheating, మోసము, వంచన.

**im-pos'si-bil-ity,** **(ఇంపాజిబిలిటి)** *n.* 1) a situation that cannot happen or anything that cannot exist or cannot be done, impracticability, అసాధ్యత; 2) an impossible thing the likelihood that something will not happen or cannot be achieved, అసాధ్యమైన పని.

**im-pos'sible,** **(ఇంపాసిబుల్)** *a.* ***1) that cannot exist or cannot be done, అసాధ్యమైన; 2) very difficult to deal with and apparently without a solution, శక్యముకాని; 3) not possible, impracticable, వల్లకాని.

**im'-post,** **(ఇంపోస్ట్)** *n.* 1) tax, పన్ను; 2) duty, తీరువ; 3) a tax or other payment levied on goods brought into a country, సుంకము.

**im-pos'tor,** **(ఇంపోస్టర్)** *n.* 1) pretender, మోసగాడు; 2) somebody who pretends to be somebody else in order to deceive or cheat, వంచకుడు; 3) an impostor who uses somebody else's name or documents, మారువేషము వేసికొని మోసము చేయువాడు.

**im-pos'ture,** **(ఇంపాశ్చర్)** *n.* 1) cheating , trick, the act of pretending to be somebody else in order to trick, people or an occasion on which this is done, మోసము, వంచన.

**impostume, imposthume,** **(ఇంపాస్టూమ్, ఇంపాస్థూమ్)** *n.* 1) a cyst or pus containing abscess found in or on any part of the body, విద్రధి, స్ఫోటము, వ్రణము, కుఱుపు, గడ్డ.

**im'potence, Im-potency,** **(ఇంపొటెన్స్, ఇంపొటెన్సీ)** *n.* 1) the lack of strength or power to do any thing, weakness, అశక్తత, దౌర్బల్యము; 2) the inability of a male to perform sexual intercourse usually because erection of the penis cannot be achieved or sustained, మగతనములేని, నపుంసకత్వము.

**im'potent,** **(ఇంపొటెంట్)** *n.* 1) without the strength or power to do anything effective or helpful, weak, శక్తిలేని, దుర్బలమైన; 2) destitute of the power of sexual intercourse, మగతనములేని, నపుంసకుడైన.

**impound',** (ఇంపౌండ్) *vt.* 1) to lock something such as an illegally parked car in an enclosure or compound, దొడ్డిలోబెట్టి మూయు; 2) to take goods or possessions into official custody, చట్టంప్రకారం అధీనంలోనికి తీసుకొను; 3) to withhold something by legal means, చట్టప్రకారం నిలిపివేయు, ఉపసంహరించు; 4) to save and collect water in a dam or reservoir, ఆనకట్టకట్టి నీటిని నిలవచేయు.

**im-pove'rish,** (ఇంపావరిష్) *vt.* 1) to cause somebody or something to make poor, దరిద్రునిగా జేయు; 2) reduce to poverty or indigence, బీద తనము కలుగజేయు.

**im-pow'er,** (ఇంపవర్) *vt.* 1) to give somebody power or authority, అధికారమిచ్చు; 2) to give somebody a sense of confidence or self-esteem, ధైర్యము కలిగించు.

**im-prac'tica'bil'ity,** (ఇంప్రాక్టికబిలిటి) *n.* 1) something which cannot be carried out effectively, అసాధ్యత; 2) infeasibility, impossibility to deal with, చేయగూడని.

**im-prac'ticable,** (ఇంప్ర్యాక్టికబుల్) *a.* 1) that cannot be carried out effectively, అశక్యమైన; 2) impossible, అసాధ్యమైన; 3) impossible or almost impossible to deal with, infeasible, చేయవల్లకాని; 4) not in a fit condition for use, ఉపయోగించుటకు వీలుకాని.

**im'precate,** (ఇంప్రికెయిట్) *vt.* 1) to call down something bad or harmful, especially a curse or somebody, శాపమిచ్చు, శపించు; 2) curse, తిట్టు.

**im'pre-ca'tion,** (ఇంప్రికేషన్) *n.* 1) an oath or curse, శాపము, తిట్టు; 2) the calling down of harm on somebody, శాపమును పెట్టుట; 3) swearing or blasphemy, ఒట్టుపెట్టుకొనుట లేక దైవ దూషణ.

**im'preg'na-bil'ity,** (ఇంప్రెగ్నబిలిటి) *n.* 1) unable to be shaken or destroyed by any outside influence, unconquerability, జయింపగూడని; 2) too strengthy to capture or opened by force, లొంగదీసుకొనుటకు వీలు కాని.

**im'preg'nable,** (ఇంప్రెగ్నబుల్) *a.* 1) incapable of being taken by assault, ముట్టడివేసి జయింప అసాధ్యమైన చొరనశక్యమైన; 2) unable to be shaken or destroyed by any outside influence, కదిలించుటకు లేక నాశనము చేయుటకు వీలు కాని.

**imp'reg'nate,** (ఇంప్రెగ్నేట్) *vt.* 1) to make a female pregnant, గర్భమిచ్చు, గర్భాధానము చేయు; 2) to incorporate a chemical into a porous material such as wood or cloth especially by soaking it thoroughly with a liquid, ద్రావణముతో సంతృప్తి పరచు; 3) make something express or contain a particular quality or idea throughout, తృప్తిపరచు.

**im'preg-nation,** (ఇంప్రెగ్నేషన్) *n.* fecundation, making a female pregnant, గర్భము చేయుట.

**im-press,** (ఇంప్రెస్) *vt.*** 1) stamp, ముద్రవేయు; 2) to make a pattern, design or mark on something by pressing or stamping, press, నొక్కు; 3) to bring about a strong or lasting effect, usually favourable on the mind or feelings of somebody, fix deeply in the mind, మనసున నాటించు; 4) to make sure that somebody has a clear and lasting understanding, memory or mental image of something, బాగా స్పష్టంగా అర్థం చేసుకొనునట్లు చేయు. Im', n .
5) a characteristic mark, imprint, ముద్రగురుతు.

**im-pres'sion,** (ఇంప్రెషన్) *n.* *** 1) stamping, నొక్కుట; 2) a pattern, design or mark made by something hard being pressed on to something softer, mark, ముద్ర, చిహ్నము, గురుతు; 3) a copy obtained by printing, అచ్చువేసినది; 4) a lasting effect, opinion or mental image of somebody or something, మనస్సున పడినది; 5) a belief about or understanding of something, ఎన్నిక, తలంపు; 6) effect on the mind, భావము.

**im-pres'sionable,** (ఇంప్రెషనబుల్) *a.* 1) ready to accept or be impressed by the experiences, opinions and personalities of other people, మనస్సును త్రిప్పుదగిన; 2) impressible, మెత్తని.

**im'pressionism** (ఇమ్‌ప్రెషనిజమ్) *n.* a style of art, literature or music which is concerned with the expression of feelings instead of detail, వివరాలకంటె భావాలకు ప్రాధాన్యమిచ్చే కళాశైలి, రచనాశైలి, సంగీతశైలి మొ॥నవి.

**im'pressionist** – *n;* (one who has faith in impressionism) మానసిక భావాలను రేకెత్తించునటి నమ్మకము కలవాడు.

**im-pressive,** (ఇంప్రెసివ్) *a.*** touching, moving that makes a deep and usually favourable impression on the mind or senses, మనసునకు తగిలెడు లేక నాటెడు.

**im-press'ment,** (ఇంప్రెస్‌మెంట్) *n.* the seizing of property or people and forcing them into public use or service or into war, ఓడలోనికి గాని దండు లోనికిగాని బలవంతముగా నౌకరికి తీసికొనుట.

**im-print',** (ఇంప్రింట్) *vt.* 1) to put a shape or design on something e.g. the surface of an object using a stamp or printing devise, అచ్చువేయు; 2) impress, stamp, ముద్రవేయు; 3) to fix an image, memory or opinion or idea in a vivid or lasting way, మనసుపై గాఢముద్రవేయు; 4) to learn attraction to members of the same species or substitutes very early in life, సామాజిక అనుబంధాలు కలవిగాచేయు. *5)* a printed or stamped sign on an object to indicate its origin, impress *n.*, ముద్ర, ముద్రణము, అచ్చు, గుఱుతు; 6) the name and address of the publisher and printer as shown at the front of a book, అచ్చు వేసిన వానిపేరు మొదలగునవి; 7) an effect that remains and is recognizable for a long time, చెరగని బాహుముద్ర.

**im-pris'on,** (ఇంప్రిజ్న్) *vt.* to put somebody up in prison, ఖైదులో బెట్టు, చెరసాలలో బెట్టు.

**im-pris'onment,** (ఇంప్రిజ్నమెంట్) *n.* ** confinement or putting somebody up in prison, చెర, ఖైదు.

**im-prob'a-bil'ity,** (ఇంప్రోబబిలిటి) *n.* 1) unlikelihood, అసంభావ్యత; 2) the state of not likely to be happening or to be true, బహుశ కాకపోవునట్టి స్థితి.

**im-prob-able,** (ఇంప్రొవబుల్) *a.* 1) unlikely, అసంభావితమైన; 2) not likely to happen or to be true, బహుశ కాకపోయెడు.

**im-promp'tu,** (ఇంప్రాంప్చూ) *n.* 1) something done or said without planning *adv.*, హఠాత్తుగా చెప్పు కవనము, ఆశు కవనము; 2) not prepared or planned in advance *a.*, అకస్మాత్తుగా చెప్పిన; 3) in an unrehearsed way, ముందుగా ఆలోచన చేయకయే చెప్పెడు, తాత్కాలోదితము.

**im-prop'er,** (ఇంప్రాపర్) *a.* 1) unbecoming, అక్రమమైన; 2) not appropriate to the context, the nature of the case, or the purpose in view, అనుచితమైన; 3) not in accordance with the accepted standards of something such as a profession, తగని; 4) not in accordance with accepted good manners or decorum, కూడని; 5) wrong, bad, యుక్తముకాని.

**im'prop'erly,** (ఇంప్రాపర్లీ) *adv.* 1) unbecomingly, అక్రమముగా; 2) in an inappropriate way, అయుక్తముగా; 3) not suitably, అనుచితముగా.

**im'pro-pri-ety,** (ఇంప్రాప్రయిటీ) *n.* 1) unbecomingness, అక్రమము; 2) impoliteness, అమర్యాద; 3) conduct not considered correct, moral or appropriate in a given context, అయుక్తత.

**improv'able,** (ఇంప్రూవబుల్) *n.* 1) able to be developed or enhanced, అభివృద్ధికాగల; 2) susceptible of improvement, బాగుపరుపదగిన.

**im-prove,** (ఇంప్రూవ్) *vt.* *** 1) to make property, such as land or buildings more valuable, అభివృద్ధిచేయు; 2) to make something better in quality or condition or to become better, వృద్ధిబొందించు; 3) better, amend, reform, బాగుపరచు; 4) to make good use of or employ something to good purpose, utilize – *vi.*, మంచి ఉపయోగముచేయు, సద్వినియోగము చేయు; 5) grow or become better I., అభివృద్ధియగు, వృద్ధిబొందు, బాగగు, వాసియగు; 6) on or upon = మరి కొంత బాగుచేయు, తేట తెచ్చు.

**Synonyms :** better, reform, refine, rectify.

**Antonyms :** debase, vitiate, impair, corrupt.

**improved,** (ఇంప్రూవ్డ్) *p.a.*** 1) that which is developed, అభివృద్ధి బొందిన; 2) bettered, బాగుపడిన, వాసికెక్కిన.

**im-prove'ment,** (ఇంప్రూవ్‌మెంట్) *n.* *** 1) the process of making something better or becoming better, బాగగుట, అభివృద్ధి; 2) betterment a change or addition that makes something better, betterment, progress, వాసి; 3) bettering, బాగు చేయుట.

**im-prov'idence,** (ఇంప్రావిడెన్స్) *n.* 1) failing to put money aside or give any thought to forward planing, అజాగ్రత్త; 2) want of foresight, ముందు యోచనలేమి.

**impro-vise',** (ఇంప్రవాయిజ్) *vt.* & *vi.* to make or do something using whatever is available, లభించుచున్న దానిని అభివృద్ధి పరచుట.

**im-prov'ident,** (ఇంప్రావిడెంట్) *a.* 1) failing to put money aside or give any thought to forward planning, అజాగ్రత్తయైన; 2) not sensible, cautious or wise, దూరదృష్టిలేని; 3) wanting foresight, ముందు యోచనలేని.

**im-pru'dence,** (ఇంప్రూడెన్స్) *n.* 1) a lack of wisdom, judgment or discretion, ముందు యోచన లేమి; 2) want of caution, అజాగ్రత్త; 3) foolishness, అవివేకము, తెలివితక్కువ.

**im-pru'dent,** (ఇంప్రుడెంట్) *a.* 1) showing no care, fore thought or judgement, అజాగ్రత్తయైన; 2) unwise, అవివేకమైన; 3) careless, ముందు యోచనలేని; 4) incautious and foolish, తెలివితక్కువయైన.

**im-pru'dently,** (ఇంప్రుడెంట్లీ) *adv.* 1) in an unwise manner, అవివేకముగా; 2) without showing care, foresight or judgement, ముందు జాగ్రత్త లేకుండ.

**im-pudence,** (ఇంప్యుడెన్స్) *n.* 1) impertinence, shamelessness, సిగ్గుమాలినతనము; 2) behaviour that shows a lack of respect and shameless boldness, audacity, insolence, అధిక ప్రసంగితనము, తులువ తనము; 3) a rude or disrespectful remark or act, అగౌరవ, అవివేకచర్య.

**im-pudent,** (ఇంప్యుడెంట్) *a.* 1) showing a lack of respect and excessive boldness, బిడియములేని; 2) audacious, సిగ్గుమాలిన; 3) impertinent, insolent, అధిక ప్రసంగియైన.

**impugn'** (ఇంప్యూన్) *vt.*1) to suggest that somebody or something cannot be trusted or respected, ఆక్షేపించు; 2) gainsay, తప్పుపట్టు; 3) a contradict, oppose, ఖండించు, వ్యతిరేకముగా చెప్పు.

**impu'issant,** (ఇంప్యూసంట్) *a.* 1) im-pu'issance *n.*, బలములేని, దుర్బలమైన, ఆసక్తి, దౌర్బల్యము.

**im-pulse,** (ఇంపల్స్) *n.** 1) the motion produced by a driving force, తాకు, దెబ్బ, వేగము; 2) driving onward with sudden force, ముందుకు త్రోయుట; 3) incentive, motive, ప్రేరేపణ; 4) hasty inclination, అకస్మాత్తుగా తోచినది.

**im-pul'sive,** (ఇంపల్సివ్) *a.* 1) moving, impellent, ముందుకు త్రోసెడు, తాకెడు; 2) based on or motivated by impulse, సాహసమైన; 3) actuated by transient feeling under the sway of emotions, హఠాత్తుగా తోచినట్లు చేసెడు.

**im-pu'nity,** (ఇంప్యూనిటి) *n.* exemption from punishment or harm or recrimination, శిక్షలేమి, నష్టములేమి, హాని లేమి.

**impure',** (ఇంప్యూర్) *a.* 1) unclean because containing something harmful, అశుచియైన; 2) combined with something of inferior quality, అపరిశుద్ధమైన; 3) dirty, మురికి యైన; 4) unclean, మలినమైన; 5) tainted with sin, పాపపంకిలమైన; 6) combining a mixture of steps or derived from more than one source, అనేక రకాలైన విధానాలు కలిసిపోయిన, సంకరమైన; 7) being mixed with other colours or with black or white, ఇతర రంగులు కలసి ఉన్న.

**im'pu'rity,** (ఇంప్యూరిటి) *n.* 1) the state or quality of being impure, అశుచి; 2) a substance that adulterates or contaminates something, కల్మషము; 3) dirt, మురికి.

**im'put'able,** (ఇంప్యూటబుల్) *a.* 1) fit to attribute legal charges against somebody because a person is responsible as he has committed an offence, ఆరోపింపదగిన; 2) that which can be attributed with a bad quality, మోపదగిన.

**im'puta'tion,** (ఇంప్యూటేషన్) *n.* 1) attribution, ఆరోపణ; 2) the act of accusing somebody or something or of attributing a result to a particular cause, నింద మోపుట; 3) an attribution of wrong doing or an attribution of blame, అపవాదము; 4) censure, నింద.

**im-pute',** (ఇంప్యూట్) *vt.* 1) to attribute a usually undesirable action or event to somebody, ఆరోపించు; 2) attribute, a quality to a person cause or source, మోపు.

**in,** (ఇన్) *prep.* ***1) a grammatical word indicating that something or somebody is within or inside something, indicates that something happens or is situated somewhere –*adv.*, లో, లోను, లోపల, అందులోనికి, లోపలకు, లోగా; 2) In great intimacy = ఎక్కువ మచ్చికగా. 3) In six days = ఆరు దినములలో. 4) In breadth = వెడల్పులో. 5) In order = క్రమపద్ధతిని. 6) In small quantity = అల్పపరిమాణమున. 7) In the same manner = ఆతీరున. 8) In as much as = అందుచేత.

**in'a-bility,** (ఇన్‌అబిలిటి) *n.** 1) incapacity, అశక్తి; 2) weakness, అసామర్థ్యము; 3) incapability, దౌర్బల్యము, (శక్తి); 4) a lack of the ability, means or power to do something, చాలమి.

**in absentia** (ఇన్‌అబ్సెన్షియ) *adv.* in one's absence, పరోక్షంలో. (eg : The decree was issued in absentia.)

**in'ac-cess'i-bil'ity,** (ఇన్‌యాక్సెసబిలిటి) *n.* 1) difficulty or impossibility to gain acess to or reach, దగ్గర చేర గూడమి; 2) difficulty or impossibility to afford or attain, సాధింపరాని; 3) difficulty or impossibility to understand, అర్థముకానట్టిది.

**in-'ac-cess'ible,** (ఇన్‌యాక్సెసబుల్) *a.* 1) difficult or impossible to gain access to or reach, చొరగూడని; 2) difficult or impossible to achieve, సాధింపరాని; 3) difficult or impossible to understand, అవగాహనకు సాధ్యముకాని; 4) not to be approached, దగ్గర పోగూడని.

**in-ac-curacy,** (ఇన్‌యాక్యురసి) *n.* 1) lack of accuracy or correctness, వ్యత్యాసము; 2) incorrectness, సరికామి; 3) inexactness, అబద్ధము, తప్పు.

**in-ac'curate,** (ఇన్‌యాక్యురేట్) *a.* 1) inexact, సరికాని; 2) incorrect, ఖరారు కాని; 3) not accurate or correct, వ్యత్యాసముగల; తప్పైన.

**Synonyms :** false, incorrect, wrong, faulty

**Antonyms :** right, accurate, true, correct

**in-ac'curately, (ఇన్‌యాక్యురేట్‌లీ)** *adv.* in a manner not having accuracy or correctness, సరిగాకాకుండ, వ్యత్యాసముతో.

**in-ac'tion, (ఇన్‌యాక్షన్)** *n.* 1) failure to take action when action is necessary, ఊరక యుండుట; 2) lack of activity especially laziness or idleness, పని లేక ఉండుట, సోమరిగా ఉండుట.

**in-ac'tive, (ఇన్‌యాక్టివ్)** *a.* 1) taking no action or not taking part in action that others are involved in, idle, ఊరకయున్న, పని లేకున్న; 2) not involving or taking part in physical activity, సోమరియైన; 3) lazy, చురుకుదనములేని; 4) having little or no chemical reactivity, మందకొడియైన; 5) having low or zero radioactivity, అతి తక్కువ రశ్మ్యుద్గారతగల.

*Synonyms :* lazy, indolent, inert, idle

*Antonyms :* active, industrious

**in-ac'tively, (ఇన్‌యాక్టివ్‌లీ)** *adv.* 1) not involving or taking part in physical activity, సోమరిగా.

**in'ac-tiv'ity, (ఇనాక్టివిటి)** *n.* 1) inaction, నిర్వ్యాపారత్వము, నిశ్చేష్టత; 2) laziness, సోమరితనము, చురుకులేమి.

**inadaptabil'ity, (ఇన్‌అడ్యాప్టబిలిటి)** *n.* 1) failure to adjust with the available things and inability to take up new things for practice or not possessing any opportunity for adaptation of such procedures, సరిపుచ్చుకోలేక పోవుట, పొందుపరచుటకు అవకాశములేకపోవుట.

**in-ad'equacy, (ఇన్‌యాడక్వసి)** *n.* 1) the failure to be adequate, to reach a required or expected standard, చాలకపోవుట; 2) insufficiency, తగియుండని; 3) a flaw or weakness that reveals inadequacy, లోపము.

**in'ad'equate, (ఇన్‌యాడిక్విట్)** *a.* ** 1) failing to reach an expected or required level or standard, చాలని; 2) insufficient, తక్కువ యైన.

**in'ad'equately, (ఇన్‌యాడిక్విట్‌లీ)** *adv.* wanting sufficient or expected level or standard, చాలకుండ, తక్కు వగా.

**inadhe'sive, (ఇన్‌అడ్‌హెసివ్)** *a.* inability to get attached or join together, అంటుకొనని.

**in'ad-mis'sibi'ity, (ఇన్‌అడ్మిసిబిలిటి)** *n.* 1) failure to get admissible or allowable especially in a court of law, ఒప్పుకొనగూడమి; 2) being inadmissible, అంగీకరింపదగక పోవుట.

**in'ad-mis'sible, (ఇన్‌అడ్మిసిబుల్)** *a.* 1) not admissible or allowable especially in a court of law, అంగీకరింపవల్లకాని; 2) unallowable, పనికిరాని.

**in-ad-vert'ence, in-ad-vertency, (ఇన్‌అడ్వర్టెన్స్, ఇన్ అడ్వర్టెన్సీ)** *n.* 1) inattention, పరాకు; 2) oversight, పొరపాటు; 3) negligence carelessness or lack of attention, అజాగ్రత్త.

**in'ad-vert'ent, (ఇన్‌అడ్వర్టెంట్)** *a.* 1) done unintentionally or without thinking, పరాకైన; 2) failure to pay enough attention or take enough care, careless, అజాగ్రతవల్లనైన.

**in'ad-vert'ently, (ఇన్‌అడ్వర్టెంట్లీ)** *adv.* 1) without intending to or without realizing, అజాగ్రత్తవల్ల; 2) inattentively, పరాకుగా.

**in-al'ienable, (ఇన్‌అలయినబుల్)** *a.* 1) which cannot be alienated, not able to be transferred or taken away because of being protected by law, పరాధీనము చేయు టకు వల్లకాని.

**in-ane', (ఇనెయిన్)** *a.* 1) empty, insubstantial or void, రిక్తమైన, శూన్యమైన, ఉత్తదియైన; 2) empty. In-a-ni'tion, In-an'ity, లోపల ఏమియులేని, వట్టి, సారములేని *ns.* 3) having little sense or importance, ఉత్తదియైన, లోపల ఏమియులేని; 4) empty. In-a-nition, In-an'ity *ns.*, వట్టి, సారములేని ; 5) perceived; emptiness, ఉత్తదిగానుండుట, సారహీనత, నిండి యుండని, ఏమియు లేక యుండుట; 6) great emptiness especially the emptiness of out space, నిరాహారము, పస్తు.

**in-an'imate, (ఇన్‌యానిమేట్)** *a.* 1) not active, energetic or lively, అచేతనమైన; 2) lifeless, జడమైన; 3) not alive, ప్రాణములేని; 4) belonging to the category of nouns that refer to things and concepts considered to be without life, dead, ప్రాణములేని నామవాచకములకు సంబంధించిన.

**in-an'i-ma'tion, (ఇన్‌యానిమేషన్)** *n.* 1) not active, energetic or lively, అచేతనత్వము; 2) not having life, ప్రాణములేమి; 3) lifelessness, జడత్వము.

**inanity, (ఇన్‌యానిటి)** *n, (pl.* -ties) 1) lack of sense, significance, or ideas; silliness, తెలివిలేనితనము, జ్ఞానము లేమి, భావములు, గుర్తింపు తెలియనితనము; 2) something inane, రిక్తమైనది, శూన్యమైనది, లేనిది.

**inappeasable, (ఇన్‌యాపెసబుల్)** *adj.* not appeasable; that cannot be appeased: inappeasable anger, సంతృప్త పరచలేని, సంతృప్త పరచుటకు సామర్థ్యము లేని, సంతృప్తపరచలేని లేక శాంత పరచలేని కోపము.

**in-ap'petence, in-ap'petency, (ఇన్‌యాపెటెన్స్, ఇన్ యాపెటెన్సీ)** *ns.* 1) lack of appetite or desire on anything like sex etc., కోరికలేమి అవాంఛ, అకామము; 2) want of desire, ఆకలి లేమి.

**in-ap'plica'bil'ity, (ఇన్‌యప్లికబిలిటి)** *n.* 1) unfitness, అనుపయుక్తత, పనికిరాని; 2) unsuitability, తగని; 3) not applicable, పనికిరాని; 4) not relevant, పొసగని.

**in-ap'plicable, (ఇన్‌యాప్లికబుల్)** *a.* 1) not applicable, suitable or relevant, ఉపయోగించని, పనికి రాని; 2) inappropriate, తగని; 3) unsuitable, పొసగని.

**in-ap'posite, (ఇన్‌యాపోజిట్)** *a.* 1) unsuitable or out of place, విరుద్ధమైన, అసంగతమైన; 2) not pertinent, సరిపోని, యుక్తముకాని.

**in'ap-pre'ciable, (ఇన్‌అప్రీషియబుల్)** *a.* too small to be perceived, noticed or significant, అతిసూక్ష్మమైన, ఇంద్రియములకు గోచరము కాని.

**in-apprehen'sible, (ఇన్‌యాప్రిహెన్సిబుల్)** *a.* 1) not easily comprehensible by mind; in-apprehen'sion *n.*, ఆవేదనీయమైన, బుద్ధికి పట్టు పడని; 2) not suitable for understanding; తెలియకపోవుట, ఆవేదనీయత.

**in'ap-pro'priate, (ఇన్‌అప్రాప్రియేట్)** *a.* ** 1) unsuited, తగని; 2) unsuitable, not proper, యుక్తముకాని.

**in-apt', (ఇన్‌యాప్ట్)** *a.* 1) unsuitable or appropriate, తగని, సరిపడని; 2) lacking aptitude, capability or skill, నైపుణ్యములేని.

**in-apt'itude, (ఇన్‌యాప్టిట్యూడ్)** *n.* 1) unsuitableness, తగని; 2) unfitness, ఒప్పని.

**in-ar'able, (ఇన్‌యారబుల్)** *a.* 1) not fit for cultivation or for ploughing, వ్యవసాయమునకు పనికిరాని.

**inarch', (ఇన్‌ఆర్క్)** *vt.* to graft part of one plant on to another without separating it from its parent, ఒక చెట్టుకొమ్మను నరికివేయకుండనే మరియొక దానిని అంటుకట్టు.

**in'ar-tic'ulate, (ఇన్‌ఆర్టిక్యులేట్)** *a.* 1) not good at choosing the right words or speaking fluently, సరియైన విధముగా ఉచ్చరించి మాట్లాడలేని; 2) indistinct, like the sounds of animals, జంతువుల ధ్వనులవలె అవ్యక్తమైన; 3) not divisible into syllables, అస్పష్టమైన; 4) not understandable as speech or language, అర్థముకాని; 5) used to describe certain body parts that have no joints or segments, స్నాయువులు గాని,కీళ్ళుగాని కొన్ని శరీర భాగములకు చెందిన.

**in'ar-tic'u-la'tion, (ఇన్‌ఆర్టిక్యులేషన్)** *n.* indistinctness in speech or language, మాటలాడుట యందు అస్పష్టత.

**in-art-fi'cial, (ఇన్‌ఆర్టిఫిషియల్)** *a.* 1) not made by man or not artificial, మనుష్యుడు చేసినది కాని, అకృతిమమైన; 2) plain and not possessing the quality of articulation, నిష్కపటమైన; 3) rough, plain and without decoration, చమత్కారములేని, మోటైన, అనలంకృతమైన.

**in'as-much', (ఇనాజ్‌మచ్)** *adv.* (With as) 1) because, since, ఎందుచేత ననగా; 2) seeing that, considering that, ఏలననగా.

**in'at-ten'tive, (ఇన్‌అటెంటివ్)** *n.*1) carelessness, అశ్రద్ధ; 2) inadvertence, అజాగ్రత్త; 3) negligence, not paying attention or taking proper care –*a.*, పరాకు. 4) careless, అశ్రద్ధగానున్న; 5) in attentively or without proper care, అజాగ్రత్తగానున్న; 6) negligent, పరాకుగానున్న.

**in-au'dible, (ఇనాడిబుల్)** *a.* 1) not loud enough to be heard, వినబడని; 2) which cannot be heard, మెల్లని.

**in-au'gural, (ఇనాగరల్)** *a.* 1) relating to or marking the official beginning of something, ఒక కార్యమును ఆరంభించునపుడు చెప్పబడిన లేక చేయబడిన; 2) pert, to an inauguration or being the first of a series such as the first issue of a magazine, ప్రారంభ సం.

**in-au'gurate, (ఇనాగరేట్)** *vt.* 1) to place somebody in office with a formal ceremony, ఆరంభముచేయు; 2) to begin or mark the opening of something such as a new building with a formal ceremony or dedication, స్థాపించు; 3) to initiate something or put it into operation especially in a formal or official manner, పనిని ప్రారంభించు.

**Synonyms :** commence, begin, start, initiate

**Antonyms :** end, finish, complete, terminate

**in-au'gu-ra'tion, (ఇనాగ్యురేషన్)** *n.* 1) initiation, స్థాపించుట; 2) beginning, ఆరంభము; 3) installation, నియమించుట; 4) investiture, ప్రదేశము.

**in'aus'pi'cious, (ఇనాస్పిషియస్)** *a.* 1) suggesting that the future is not very promising or that success is unlikely, అశుభమైన; 2) unfavourable, దుశ్శకునమైన; 3) unlucky, దురదృష్టమైన.

**in'being, (ఇన్‌బీయింగ్)** *n.* 1) innate, అంతర్భూతము; 2) born in or with one, inherent, natural, సహజమైన, పుట్టుక నుంచి యున్న.

**in'born, in'bread, (ఇన్‌బారన్, ఇన్‌బ్రెడ్)** *a.* 1) inherited from parents or possessed from birth, సహజమైన, పుట్టుకనుంచియున్న; 2) inherent, natural, స్వభావసిద్ధమైన.

**'inbuilt (ఇన్‌బిల్‌ట్)** *adj* : incorporated as a part of, ఒక భాగంగా నిర్మించబడిన (eg : in built safety mechanism.)

**in-cag'e, (ఇన్‌కేజ్)** *vt.* 1) to keep in a cage, పంజరములో పెట్టు; 2) coop up, గూటిలో పెట్టు.

**in-cal'culable, (ఇన్‌కాల్‌క్యులబుల్)** *a.* 1) too great or numerous to be measured, లెక్కచేయసాధ్యము కాని; 2) immeasurable, ఇంతయని చెప్పవల్లకాని; 3) beyond calculation, very, great, చెప్పనలవిగాని; 4) too uncertain to assess or plan for in advance, ఊహించుటకు వీలుకాని.

**inca-les'cent, (ఇన్‌కలసెంట్)** *a.* వేడి అయ్యెడు.

**in'can-des'cence, (ఇన్‌కండెసెన్స్)** *n.* 1) the emission of light by an object as a result of its being heated to a high temperature, జ్వలించుట; 2) glowing by intense heat, white heat, మండుట; 3) intensity of emotion such as anger or romantic passion, భావోద్వేగపు తీవ్రత.

**in'can-des'cent, (ఇన్‌కండేసెంట్)** *a.* 1) white glowing or luminous with intense heat, మండెడు, జ్వలించెడు; 2) shining or growing brightly, తేజోవంతముగా మండు; 3) feeling or displaying intense emotion such as anger or romantic passion, తీవ్ర భావోద్వేగముగల.

**incandescent lamp, (ఇన్‌కండెసెంట్ ల్యాంప్)** *n.* an electric lamp that produces light from an electrically heated filament, జ్వలించు దీపము.

**in'can-ta'tion, (ఇన్‌క్యాంటేషన్)** *n.* 1) the ritual chanting or use of supposedly magic words, మంత్రము; 2) a magical spell or charm, enchantment, మంత్రోచ్చారణము.

**in-ca'pa-bility, (ఇన్‌క్యాపబిలిటి)** *n.* 1) incapacity, అశక్తి; 2) incompetency, అసమర్థత, చాలమి.

**in-ca'pable, (ఇన్‌క్యాపబుల్)** *a.* 1) lacking the ability, character or strength required to do something, అసమర్థుడైన; 2) unable to function or perform adequately, అశక్తుడైన; 3) not able to look after oneself, చేతకాని; 4) incompetent, inefficient, సమర్థతలేని.

**inca-pa'cious, (ఇన్‌కెపాషియస్)** *a.* 1) narrow, విశాలముకాని; 2) small, స్థలము చాలని; 3) foolish, బుద్ధిబలములేని.

**in'ca-pac'itate, (ఇన్‌కెపాసిటేట్)** *vt.* 1) to deprive somebody or something of power force or effectiveness, దుర్బలపరచు; 2) to disqualify somebody or make somebody legally ineligible, ఒదగకుండజేయు; 3) disqualify, render unfit or incompetent, పనికి రాకుండజేయు.

**in'ca-pac'ity, (ఇన్‌కెపాసిటి)** *n.* inability, incapability, incompetency, అశక్తత.

**in-car'cerate, (ఇన్‌కార్సిరయిట్)** *vt.* 1) to imprison somebody, ఖైదులో పెట్టు; 2) to place somebody in a place or situation of confinement, ఇరుకునపెట్టు.

**incar-cer-a'tion, (ఇన్‌కార్సిరేషన్)** *n.* imprisonment, ఖైదు.

**incar'nadine, (ఇన్‌కార్నడైన్)** *a. & vt.* రక్తవర్ణముగల, ఎఱ్ఱని రంగువేయు.

**in-car'-nate, (ఇన్‌కార్నేట్)** *a.* 1) being the epitome of something, అవతరించిన; 2) having a bodily form especially a human form *vt.*, మానవ శరీరమెత్తిన 3) to give something a bodily form especially a human form, మానవ అవతారము ఎత్తు లేక ఎత్తించు.

**in'car-nation, (ఇన్‌కార్నేషన్)** *n.* 1) assuming or being manifested in a human body, అవతారము,మానవ జన్మ మెత్తుట; 2) one of a succession of lives or periods spent in the body of a particular animal or person, వరుస అవతారములలో ఒకటి; 3) a God's or spirits appearance in human or animal form, భగవంతుని అవతారము.

**in-case', (ఇన్‌కేస్)** *vt.* inclose, to surround something completely with a case or cover; encase, మూతలో పెట్టు, కప్పు, మూయు.

**in-cau'tious, (ఇన్‌కాషస్)** *a.* careless, rash or lacking in caution, imprudent, అజాగ్రత్తయైన.

**in-cen'diarism, (ఇన్‌సెండియరిజ్మ్)** *n.* 1) maliciously setting fire to a building, or other property = arson, ఇండ్లు, మొ.వి తగులబెట్టుట; 2) inflammatory talk or provocative behaviour designed or likely to cause civil unrest, అంతరంగిక ప్రజా ఆందోళన, అశాంతి రెచ్చగొట్టు భాషణము.

**in-cen'diary, (ఇన్‌సెంద్యరి)** *a.* 1) maliciously burning houses, ఇండ్లు తగులబెట్టెడు; 2) exciting factions or quarrels – n., కలహకారకుడైన; 3) one guilty of arson, కొంపలను తగులబెట్టువాడు; 4) one who inflames factions or quarrels, కలహకారుడు, జగడము పెట్టువాడు; 5) containing highly flamable substances that will cause a fire on impact, అగ్ని పుట్టించు రసాయనములుగల; 6) able to catch fire spontaneously or cause a fire easily, అంటుకొని మండి పోగల.

**in'cense, (ఇన్‌సెన్స్)** *n.* 1) the odours of spices or gums burned, ధూపము; 2) a fragrant and pleasant smell, సువాసన; 3) praise or adulation –*vt.*, పొగడ్త, ప్రశంస; 4) provoke, కోపము పుట్టించు, రేపు; 5)to honour a God by burning incense, సువాసనలతో దేవుని అర్చించు, ధూపములతో సువాసన కలిగించుట.

**in-cen'tive,** (ఇన్‌సెంటివ్) *n.*** 1) inducement, ప్రేరకము; 2) something that encourages or motivates somebody to do something, పురికొల్పెడు కారణము; 3) stimulus, encouragement or motivating, ఉత్సాహమును పుట్టించెడు కారణము.

**in-cep'tion,** (ఇన్‌సెప్షన్) *n.*1) the beginning of something, ఆరంభము; 2) beginning, commencement, మొదలు; 3) enrolment as a University student especially one studying for a master's degree or doctorate, విశ్వ విద్యాలయములో చేరుట.

**in-cer'titude,** (ఇన్‌సెర్టిట్యూడ్) *n.* 1) lack of confidence in some one, అనుమానము, సంశయము; 2) uncertainty or doubt, అనిశ్చయము.

**inces'sant,** (ఇన్‌సెసెంట్) *a.* 1) continuing for a long time without stopping, ఎడతెగని; 3) unceasing, నిరంతరమైన.

**in-ces'santly,** (ఇన్‌సెసెంట్‌లీ) *adv.* 1) in a continuous manner for a long time without stopping, ఎడతెగకుండ; 2) unceasingly, విడువకుండ.

**in-cest,** (ఇన్‌సెస్ట్) *n.* sexual intercourse with a person related within the degrees prohibited for marriage, వివాహముకూడని వరుస(వావి) గలవారి తోడి వ్యభిచారము.

**in-ces'tuous,** (ఇన్‌సెస్చువస్) *a.* guilty of incest, relating to or involving a sexual relationship between two people who are considered for moral and genetic reasons, too closely related to have such a relationship, వావి తప్పిన వారితో వ్యభిచారము చేయునట్టి.

**in'ch,** (ఇన్చ్) *n.* ** 1) a unit of length equal to 2.54 cm/ 1/12 of a foot symbol, అంగుళము; 2) a very small amount degree or distance *vti.*, చిన్నపరిమాణము; 3) to move or cause something to move very slowly or by small degrees, నెమ్మదిగా కదులు.

**in'choate,** (ఇన్‌కోట్) *a.* 1) just beginning to develop, ప్రారంభపు; 2) only partly formed, అప్పుడే ఆరంభించిన; 3) incipient, lacking structure, order or organization, పూర్తికాని.

**in-cident,** (ఇన్‌సిడెంట్) *n.* the impact that something moving. e.g. a ray of light or a projectile, makes with a surface, కాంతి కిరణము మొ. వి పడుట, సంభవించుట.

**in'cident,** (ఇన్‌సిడెంట్) *n.* *** 1) occurrence, సంగతి; 2) event, something happens, especially a single event –*a.*, జరిగిన పని. 3) naturally happening, సంభవించెడు, కలిగెడు; 4) accompanying something or occurring as a consequence of it, ఒకదానికి సంబంధించిన; 5) coming into contact with a surface, ఉపరితలముతో సంబంధము పొందు.

**in'ci-den'tal,** (ఇన్‌సిడెంటల్) *n.* 1) natural, సంభవించెడు, కలిగెడు; 2) happening or related to or accompanying something more important, ఏపనికేని ఆవశ్యకమైన లేక జరూరైన; 3) occurring by chance or without intention, యధాలాపముగా జరుగు; 4) unimportant or occasional, అప్పుడప్పుడు, సకృత్తుగా.

**in'ci-den'tally,** (ఇన్‌సిడెంటల్లీ) *adv.* * by chance or by accident used to introduce additional information such as something that the speakers has just thought, సందర్భవశమున, అకస్మాత్తుగా.

**in-ciner-a'tion,** (ఇన్‌సినరేషన్) *n.* 1) the act of burning something to ashes, భస్మముచేయుట; 2) to cause something to burn to ashes especially in an incineration, భస్మమగుట; 3) cremation. in-cin'erate *vi.*, బూడిదయగుట; 4) burn to ashes, భస్మము చేయు, కాల్చి బూడిదచేయు.

**in-cip'ience, incip'iency,** (ఇన్‌సిపియన్స్, ఇన్‌సిపెన్సీ) *n.* 1) beginning, ఆరంభము; 2) beginning to appear or develop, కనిపించుటకు మొదలగుట.

**in-cip'ient,** (ఇన్‌సిపెంట్) beginning, commencement to develop or appear, ఆరంభమందలి, ఆరంభమగుచున్న.

**in-cir'cumspect,** (ఇన్‌సర్‌కంస్పెక్ట్) *a.* 1) being careless. In-circum-spec'tion *n.*, అజాగ్రత్తగానున్న; 2) carelessness and inattentiveness, అజాగ్రత్త, పరాకు.

**in-cise,** (ఇన్‌సైజ్) *vt.* 1) cut into, కోయు; 2) to cover or engrave a pattern or design into something, నరుకు, గంటుపెట్టు.

**in-ci'sion,** (ఇన్‌సిజన్) *n.* 1) a cut gash, నరుకు; 2) a cut or the act of cutting especially when performed by a surgeon, కోత, గంటు; 3) a shot indentation in the edge of a leaf, ఆకుమొక్క చివరగల గాడి; 4) the fact of being quick to understand or able to express something clearly, చురుకుతనము.

**in-ci'sive,** (ఇన్‌సిసివ్) *a.* 1) sharp, acute, కోసెడు గుణముగల; 2) biting, కారమైన; 3) sarcastic, quick to understand, analyse or act, మనసుకు తగిలెడు.

**in-ci'sor,** **(ఇన్‌సైజ(ర్))** *n.* 1) foretooth, ముందరిపన్ను; 2) one of the flat sharp-edged teeth in front of the mouth used for cutting and tearing food, కత్తెరపళ్ళు.

**in'ci-tation,** **(ఇన్‌సిటేషన్)** *n.* 1) the stirring up of feelings or the provoking of action, especially militancy or violence, ప్రేరేపణ; 2) incitement something that stirup feelings or provokes action, పురికొలుపుట.

**in-cite',** **(ఇన్‌సైట్)** *vt.* 1) prompt to stirrup feelings in or provoke action by somebody, పురికొలుపు; 2) stimulate, induce, ప్రేరేపించు.

***Synonyms :*** goad, provoke, urge, encourage

***Antonyms :*** quiet, bore, pacify, soothe

**in-cite'ment,** **(ఇన్‌సైట్‌మెంట్)** *n.*1) stimulation, ప్రేరేపణ; 2) inducement, పురికొలుపుట; 3) motive, stimulus, ప్రోత్సాహపరచుట, ప్రోత్సాహ హేతువు.

**in'ci-vil'ity,** **(ఇన్‌సివిలిటి)** *n.* 1) rude or impolite behaviour or language, అమర్యాద; 2) a rude or impolite act or remark, అమర్యాదకర చర్య లేక వ్యాఖ్య; 3) impoliteness, disrepesct, మోటుతనము.

**in'civism,** **(ఇన్‌సివిస్మ్)** *n.* 1) neglect of one's duty as a citizen, పౌర ధర్మ నిర్వహణమునందు అనాదరణ, నాగరిక ధర్మోపేక్ష; 2) conduct unbecoming a good citizen especially of loyalty to the principles of French Revolution, పౌరునకు అనర్హమైన నడవడి; 3) want of good citizenship, అనాగరికత.

**in'clem'ency,** **(ఇన్‌క్లిమెన్సీ)** *n.* 1) showing little or no mercy, నిర్దయ; 2) cruelty, కఠినత్వము; 3) very cold, మిక్కిలిచలి; 4) unpleasantness in being stormy, rainy or snowy, severe cold, wind, rain & c, గాలివాన వెు.ది, మిక్కిలి తుఫానుగానుండు స్థితి.

**in-clem'ent,** **(ఇన్‌క్లిమెంట్)** *a.* 1) showing little or no mercy, దయలేని; 2) unkind, కఠినమైన; 3) unpleasant in being stormy, rainy or snowy, అతివర్షముగానున్న; 4) rigorously cold, అతి శీతలముగానున్న.

**in-cli-na'tion,** **(ఇన్‌క్లినేషన్)** *n.* * 1) a sloping surface, వంపు; 2) the tilting of something away from alive or surface or the degree to which it is tilted, leaning, వాలుట; 3) a feeling that pushes somebody to make a particular choice or take a particular decision, ఇష్టము; 4) desire, ఇచ్ఛ; 5) liking, ఆపేక్ష; 6) bent a tendency to do or prefer something or desire for something, మొగ్గ.

**in-cline,** **(ఇన్‌క్లైన్)** *vi.* 1) to tie at an angle or put something at an angle, వంగు; 2) lean, వాలు, ఒరుగు; 3) bend, మొగ్గు; 4) be disposed - vt., ఇష్టపడు, కోరు; 5) lean, slope, వంచు; 6) to tend or make somebody tend towards a particular belief or course of action, బుద్ధిపుట్టించు; 7) dispose, create a liking in -n., ఇచ్ఛపుట్టించు. 8) slope, ఏటవాలు నేల లేక స్థలము; 9) ascent, ఎగుడు; 10) descent (D.on + clino, to bend), దిగుడు.

**in-clined',** **(ఇన్‌క్లైండ్)** *p.p.* & a. * 1) disposed, ఇష్టముగల; 2) moved or persuaded to do something, ఒక పని చేయుటకు ప్రోత్సహించిన; 2) naturally talented or interested in a particular field or area, ఒక ప్రత్యేక రంగములో నైపుణ్యముగల; 3) sloping or forming an angle with something else, వాలుగల.

**inclined plane,** **(ఇన్‌క్లైండ్ ప్లేన్)** *n.* 1) one of the simple machines, a plane surface inclined to the horizon, or forming with a horizontal plane any angle but a right angle, వాలుతలము, సరళ యంత్రములలో ఒకటి. క్షితిజమునకు సమాంతరముగా ఉండు ఒక ఉపరితలములో లంబకోణము తప్ప వేరు ఇతర కోణమును చేయు మరి యొకే తలమును కలిపి ఉంచు యంత్రము.

**in-close',** **(ఇన్‌క్లోజ్)** = 1) enclose, to surround something or shut something in, ఆవరించు, చుట్టుకొను; 2) to add something to the contents of an envelope or package, ఒక వస్తువును వేరొకదానితో కప్పి ఉంచు.

**in-clo'sure',** **(ఇన్‌క్లోజ(ర్))** = 1) enclosure, an area of land surrounded by a fence, wall or othen boundary, సరిహద్దుల మధ్యలో గల స్థలము; 2) a fence, wall or other boundary surrounding something, కంచె.

**incloud',** **(ఇన్‌క్లౌడ్)** *vt.* to cover with clouds and make dark, to cover with darkness, మేఘములతో కప్పు, చీకటికమ్ము.

**in-clude,** **(ఇన్‌క్లూడ్)** *vt.**** 1) to make somebody or something part of a group, కలుపు; 2) take in, చేర్చు; 3) to have something as a constituent element, కలుపుకొను; 4) contain, comprise, embrace (F. in, in +clado, to shut up), చేర్చుకొను.

***Synonyms :*** contain, hold, accommodate, comprise

***Antonyms :*** omit, exclude, discharge

**in-'cluding,** **(ఇన్‌క్లూడింగ్)** *pr.p.* *** 1) used to introduce examples of people or things forming part of a particular group or whole, చేర్చుకొని; 2) taking in, కలుపుకొని.

**in-clu'sion,** **(ఇన్క్లూజన్)** *n.* * 1) somebody or something included in a group or mixture, కలుపుట; 2) taking in, కలుపుకొని.

**in-clu'sive,** **(ఇన్క్లూసివ్)** *a.* including; *opp.* to *Exclusive*, used to indicate that a span of time or a range within a series includes the dates times or other items stated at the beginning and end of the span, కలుపుకొనునట్టి, చేర్చుకొనునట్టి.

**in-clu'sively,** **(ఇన్క్లూసివ్లీ)** *adv.* 1) including many things or every thing, చేర్చుకొని; 2) so as to include, కలుపుకొని.

**in-cog,** **(ఇన్కాగ్)** *adv.* 1)with the identity disguised or hidden and under an assumed name *n.*, ఎవరికిని తెలియకుండ, మారువేషము వేసుకొని. 2) somebody who is acting or travelling incognito, మాయవేషధారి; 3) the character disguise or name assumed by somebody who is incognito. (contracted fr. of Incognito), మారు రూపము.

**in-cog'itative,** **(ఇన్కాజిటేటివ్)** *a.* inconsiderate or thoughtless, ఆలోచనలేని, ఆలోచింపని.

**in-cog'nito,** **(ఇన్కాగ్నిటో)** *adv.* in disguise –*n.*, తాను ఫలానివాడు అని ఇతరులకు తెలియకుండ, ప్రచ్ఛన్నముగ, మాఱువేషముతో తెలియకుండ ఉండుట, అజ్ఞాత వాసము.

**in'co-her'ence, In'co-her'ency,** **(ఇన్కోహరెన్స్, ఇన్కోహరెన్సీ)** *n.* 1) unconnectedness, అసందర్భము; 2) a lack of logical organization in the way something is thought out or expressed that makes it difficult to understand, పరస్పర సంబంధము లేని.

**in'co-her'ent,** **(ఇన్కోహరెంట్)** *a.* 1) not clearly expressed or well thought out, and consequently difficult to understand, అసంగతమైన; 2) unable to express thoughts or feelings clearly or logically, విరుద్ధమైన; 3) unconnected, పరస్పర సంబంధము లేని.

**in'co-herently,** **(ఇన్కోహరెంట్లీ)** *adv.* un connectedly, అసంబద్ధముగా, ఒకదాని కొకటి సంబంధము లేకుండ.

**in'com-bus'ti-bil'ity,** **(ఇన్కంబస్టిబిలిటి)** *n.* 1) incapability of being burnt, నిప్పు అంటని; 2) an incombustible object material or substance or quality, మండని గుణము.

**in'com-bus'tible,** **(ఇన్కంబిస్టిబుల్)** *a.* 1) not capable of catching fire, మండని; 2) incapable of being burnt, నిప్పు అంటని.

**in'come,** **(ఇన్కం)** *n.* *** 1) the amount of money received over a period of time either as payment for work, goods or services or as profit on capital, రాబడి; 2) gain, వచ్చుబడి; 3) earning, profit, ఆదాయము; 4) profit, లాభము; 5) a coming in or flowing in, లాభము లోపలికి ప్రవహించునది లేక వచ్చునది.

**in'com'er,** **(ఇన్కమర్)** *n.* somebody who settles in a place where he or she was not born, క్రొత్తగా ఒక స్థానమునకు వచ్చినవాడు.

**in'com'ing,** **(ఇన్కమింగ్)** *a.* 1) arriving, coming in or entering, వచ్చుచున్న; 2) being received or taken in, స్వీకరింపబడిన, ప్రవేశపెట్టబడిన; 3) an arrival or entrance, రాక, ప్రవేశము; 4) about to take up a particular job or office, succeeding, క్రొత్తగావచ్చిన.

**in'comm-en'surable, in-com-men'surate,** **(ఇన్కమెన్సరబుల్, ఇన్కమెన్సరేట్)** *a.* 1) not admitting of a common measure, అనునది రూపమైన; 2) unequal, inadequate, అసమానమైన; 3) not capable of being compared or measured, especially because lacking a common quality necessary for a comparison to be made, పోల్చుటకు, లెక్కించుటకు అలవికాని.

**incom-mode',** **(ఇన్కమోడ్)** *vi.* 1) to bother or inconvenience somebody, సదుపాయములేకుండ చేయు, తొందర పెట్టు; 2) inconvenience, ఇబ్బందిపెట్టు.

**in'com-mo'dious,** **(ఇన్కమోడియస్)** *a.* 1) uncomfortably lacking in space, ఇబ్బందిగా నున్న; 2) causing trouble or inconvenience, వసతిలేని; 3) unsuitable, సదుపాయముకాని.

**in'com'mu'nicable,** **(ఇన్కమ్యూనికబుల్)** *a.* 1) which cannot be spread, వ్యాపించని, ప్రసరించని; 2) tending not to say much or give much information, చెప్పగూడని; 3) not capable of being expressed or conveyed to others, which cannot be imparted, తెలియజేయగూడని.

**incom-mut'able,** **(ఇన్కమ్యూటబుల్)** *a.* not able to be changed, exchanged for something else or reduced in severity, మార్చనశక్యమైన, పరివర్తనము చేయనసాధ్యమైన, మార్పు చెందని.

**incom-pact',** **(ఇన్కంపాక్ట్)** *a.* not suitable for a certain thing because it does not suit, ఇమిడికగాలేని, పొందికలేని, వదులుగా నున్న.

**in-com'parable,** **(ఇన్కంపేరబుల్)** *a.* 1) impossible to compare with something else or with each other because there is no basis on which a comparison could be made, ఉపమాన రహితమైన; 2) so excellent, outstanding or unique as to have no equal, unequalled, matchless, అసమానమైన.

**in'com-pat'ibility,** (ఇన్‌కంపేటబిలిటి) *n.* 1) a basic inability, to cooperate, coexist or function in a combination with somebody or something else, అసంగతము; 2) a quality or feature that renders somebody or something not to coexist with somebody or something else, పొందికలేమి; 3) inconsistency, irreconcòlable ness, అసందర్భము.

**in'com-pat'ible,** (ఇన్‌కంప్యాటిబుల్) *a.* 1) inconsistent, తగని; 2) unable to exist cooperate, blend or get along with somebody or something else because of basic difference, పొసగని; 3) inconsistent, disagreeing, అసంగతమైన, విరుద్ధమైన.

**in'com'petence, in-com'petency,** (ఇన్‌కాంపిటెన్స్, ఇన్‌కాంపిటెన్సీ) *n.* 1) unfitness, అనర్హత; 2) inability, అయోగ్యత, అశక్తత; 3) incapacity, శక్తిచాలని.

**incom'petent,** (ఇన్‌కాంపిటెంట్) *a.* 1) lacking the skills, quality or ability to do something properly, శక్తి చాలని; 2) not having the necessary legal status, validity or powers for the purpose in question, అనర్హమైన; 3) incapable, unfit, unable, insufficient, తగని.

**in'complete',** (ఇన్‌కంప్లీట్) *a.* 1) imperfect, అసంపూర్ణమైన; 2) lacking something such as a particular part that properly or desirably belongs to it, తక్కువగా నున్న; 3) imperfect, defective, unfinished, partial, పూర్తికాని.

**incom-pli'ance,** (ఇన్‌కంప్లియన్స్) *n.* 1) incompli'ant, సమ్మతింపకపోవుట; 2) refusal *a.*, ఒప్పకపోవుట; 3) incompli'ant, సమ్మతింపకపోవుట; 4) stubborn, సమ్మతించని, వినని.

**in-com'pre-hensible,** (ఇన్‌కాంప్రిహెన్సిబుల్) *n.* 1) impossible or very difficult to understand, ఆగోచరమైన; 2) which cannot be understood, బుద్ధికి అందని, తెలిసికొన శక్యముకాని.

**in'com'pre-hen'sion,** (ఇన్‌కాంప్రెహెన్షన్) *n.* inability or failure to understand or a state of bewilderment resulting from this, తెలియని, బుద్ధిలేమి.

**in'com-press'i' bility,** (ఇన్‌కంప్రెసబిలిటి) *n.* 1) difficulty or impossible to compress, అణచ గూడమి; 2) incapability of reduction in volume by pressure, కాఠిన్యము.

**in-com-press'ible,** (ఇన్‌కంప్రసిబుల్) *a.* difficult or impossible to compress, నొక్కి చిన్నదిగా చేయుటకు సాధ్యము కాని, కఠినమైన.

**in-con-ceiv'a -bility,** (ఇన్‌కన్‌క్లూసిబిలిటి) *n.* 1) impossibility to have a sight of, అగోచరత; 2) impossibility to imagine or to grasp mentally and understand, అర్థముకాకపోవుట; 3) very unlikeliness as to be beyond belief or thought, impossible to understand, అసంగత.

**in'conceiv'able,** (ఇన్‌కన్సీవబుల్) *a.* 1) impossible to imagine or to grasp mentally and understand, భావింపశక్యముకాని; 2) so unlikely as to be beyond belief or thought impossible, ఊహింపగూడని; 3) unimaginable, అగోచరమైన.

**in'con-clu'sive,** (ఇన్‌కన్‌క్లూసివ్) *a.* not producing a clear cut result, firm conclusion or decisive proof of something, అనిశ్చయమైన, పరిష్కారము కాని, అసంపూర్ణమైన.

**in'con'gruent,** (ఇన్‌కన్‌గ్రూయంట్) *a.* 1) incongrous, అసంగతమైన; 2) not corresponding in structure or content, విరుద్ధము.

**in'con-gru'ity,** (ఇన్‌కన్‌గ్రూయిటీ) *n.* 1) inconsistency, అసంబద్ధము; 2) the fact of being incongruous, విరుద్ధము; 3) something that does not seem to fit in with or be appropriate to its context, inconsistency, unsuitableness, అసంగతము.

**in-con'grous,** (ఇన్‌కన్‌గ్రూయస్) *a.* 1) not in accord or consistent with something, అసంగతమైన; 2) disagreeing, విరుద్ధమైన; 3) unsuitable strange or out of place in a particular setting or context, inconsistent, unsuitable, పరస్పర సంబంధములేని.

**in-con'sequent,** (ఇన్‌కాన్‌సీక్వెంట్) *a.* 1) not following as a natural or logical result. incon'sequence *n.*, అసంబంధమైన, అసంగతమైన, యుక్తి. 2) lack of relevance and significance, అసంబంధము, యుక్తి విరుద్ధత; 3) inconsequential, అముఖ్యత. *a.* 4) of little or no importance, విరుద్ధమైన,అసందర్భమైన, ముఖ్యము కాని, అనల్పమైన.

**in'con-sid'erable,** (ఇన్‌కన్సిడరబుల్) *a.* 1) small in size, amount or value, అల్పమైన; 2) so unworthy as to be not important considering, వివేకములేని; 3) unimportant, small, trivial, ఆలోచించనక్కరలేని.

**in'con'sid'erate,** (ఇన్‌కన్సిడరేట్) *a.* 1) thoughtless, rash, hasty, ఆలోచనలేని; 2) lacking thought or consideration for other people and their feelings, వివేకములేని.

**in'consid'erately,** **(ఇన్‌కన్‌సిడరేట్లీ)** *adv.* hastily, without any consideration or thought for other people's feelings, ఆలోచించకుండ.

**in'con-sid'erateness,** **(ఇన్‌కన్సిడరేట్‌నెస్)** *n.* thoughtlessness, hastiness, ఆలోచన లేమి.

**in'con-sist'ence, in'con-sist'ency,** **(ఇన్‌కన్సిస్టెన్స్, ఇన్‌కన్సిస్టెన్సీ)** *n.* 1) disagreement, పరస్పర విరుద్ధము; 2) something that contradicts something else or that is not keeping with it, అసంగతము; 3) incongruity, అసంబద్ధము; 4) irreconcilability, పొందని.

**in'con-sist'ent,** **(ఇన్‌కన్సిస్టెంట్)** *a.* 1) containing elements that conflict with or contradict each other, పరస్పర విరుద్ధమైన; 2) incongruous, disagreeing, contradictory, సరిపడని.

**in'con-sist'ently,** **(ఇన్‌కన్సిస్టెంట్లీ)** *adv.* 1) in contradicting with or not corresponding to something such as a rule, principle or expectation, పరస్పర విరుద్ధముగా; 2) unpredictable or unreliable in being likely to behave differently or achieve a different result, అసంబద్ధముగా; 3) appropriately, అసంగతముగా.

**in'con-sol'able,** **(ఇన్‌కన్సోలబుల్)** *a.* 1) so deeply distressed that nobody can offer any effective comfort, ఓదార్పుగూడని; 2) disconsolate, ఊరడింపరాని.

**in-con'sonant,** **(ఇన్‌కన్సోనెంట్)** *a.* 1) not in harmony or not compatible with something else, ఐకమత్యములేని; 2) discordant, పొందిక లేని.

**incon-spic'uous,** **(ఇన్‌కాన్‌స్పిక్యుఅస్)** *a.* not easily seen or noticed; స్పష్టముగా తెలియని, అస్పష్టమైన.

**in'con-stancy,** **(ఇన్‌కన్‌స్టాన్సీ)** *n.* 1) unsteadiness, అస్థిరత; 2) fickleness, changeability, చాంచల్యము; 3) not faithful in relationship, సంబంధము లకు కట్టుపడలేని.

**in-con'stant,** **(ఇన్‌కన్‌స్టంట్)** *a.*1) likely to change frequently and unpredictably, అస్థిరమైన; 2) fickle, unstudy, changeable, చపలమైన.

**incon-sum'able,** **(ఇన్‌కన్స్యూమబుల్)** *a.* 1) which cannot be easily spent or not permanent, అక్షయమైన; 2) that cannot be burnt, అనశ్వరమైన, తరుగని, కాలని.

**incon-tam'inate,** **(ఇన్‌కంట్యామినేట్)** *a.* pure, which cannot be spoiled, పరిశుద్ధముగా నున్న.

**in'con-test'able,** **(ఇన్‌కన్‌టెస్టబుల్)** *a.* 1) impossible to question or dispute, నిరాక్షేపణీయమైన; 2) indisputable, వివాదము చేయగూడని.

**in-con'tinence, in-con'tinency,** **(ఇన్‌కంటినెన్స్, ఇక్‌కంటినెన్సీ)** *n.* 1) lacking restraint in sexual matters or engaging in premarital or extramarital sex, కామాతురత; 2) unrestrained and uncontrolled behaviour, అజితేంద్రియత్వము; 3) disability to control urination or defecation, lewdness, అణచు కొనలేకపోవుట.

**in'con'tinent,** **(ఇన్‌కంటినెంట్)** *a.* 1) lacking restraint in sexual matters or engaging in premarital or extramarital sex, కామాతురమైన; 2) unable to control the bladder or bowls and liable to urinate or defecate involuntarily, అణచుకొనలేని.

**in'con-trol'lable,** **(ఇన్‌కంట్రోలబుల్)** *n.*1) too strongly felt to be suppressed, లొంగదీయ శక్యముకాని; 2) too unruly or wild to discipline or control, ungovernable, అణపగూడని.

**incon-tro-ver'tible,** **(ఇన్‌కంట్రోవార్టిబుల్)** *a.* 1) certain undeniable and not open to question, నిరాక్షేపణీయ మైన; 2) indisputable, వివాదమునకు చోటు ఇవ్వని నిర్వివాదమైన.

**in'con-ven'ience, in'conven'ince,** **(ఇన్‌కన్‌వీనియన్స్)** *n.* 1) something that creates minor or unnecessary difficulties, అసదుపాయము; 2) want of convenience, అసౌఖ్యము; 3) disadvantage, అనుకూలము; 4) something that causes difficulties or annoyance, ఇబ్బంది; 5) want of convenience, తొందర.

**in-con-ven'ient,** **(ఇన్‌కన్వీనియంట్)** *a.* 1) uncomfortable, సదుపాయములేని, అసౌఖ్యమైన; 2) causing or involving difficulties or unwanted extra effort, work or trouble, అనుకూలముగా లేని, ఇబ్బందిగా నున్న.

**in'con-veniently,** **(ఇన్‌కన్వీనియంట్లీ)** *adv.* in a state causing or involving difficulty or unwanted extra effort, work or trouble, సదుపాయము లేకుండ, అసౌఖ్యముగా.

**incon-vert'ible,** **(ఇన్‌కన్వార్టిబుల్)** *a.* మార్చుడానికి వీలుకాని, త్రిప్పుటకు వీలులేని.

**in-cor'porate,** **(ఇన్‌కార్పొరేట్)** *vt.* ** 1) to merge or combine one thing with another, కూర్చు; 2) to unite or combine something with or include it within something already formed, చేర్చు; 3) combine, *a.* merged into a united whole, చేర్చు, ఒకటిగాజేయు; 4) combined, చేరిన, ఒకటియైన.

**in-cor'po-ra'tion,** **(ఇన్‌కార్పొరేషన్)** *n.* making a combination of two or more into a united whole, ఒకటిగా జేయుట.

**in-cor'po-real,** **(ఇన్‌కార్పొరియల్)** *a.* 1) without a physical body or existing solely as a spirit, నిరాకారమైన; 2) immaterial, bodiless, spiritual, స్థూలశరీరములేని.

**in-cor-rect',** **(ఇన్‌కరెక్ట్)** *a.* * 1) not appropriate, suitable or proper, సరికాని; 2) wrong, false or inaccurate, తప్పైన; 3) wrong, erroneous, నిజముకాని.

**in'correct'ly,** **(ఇన్‌కరెక్ట్లీ)** *adv.* not properly wrongly, falsely or inaccurately, తప్పుగా, సరికాకుండ.

**in'correct'ness,** **(ఇన్‌కరెక్ట్‌నెస్)** *n.* something which is not correct and which is wrong, సరికాని, తప్పు.

**in-cor'rigi-bility,** **(ఇన్‌కరిజిబిలిటి)** *n.* 1) impossibility to correct or reform, దిద్దుటకు సాధ్యము కాని; 2) incapability of being corrected, బాగుపరుప నసాధ్యత; 3) very difficult to control or keep in order, లొంగదీయుటకు వీలులేని.

**in-cor'rigible,** **(ఇన్‌కరిజిబుల్)** *a.* 1) impossible to correct or reform, దిద్దనశక్యమైన; 2) incurable, బాగుపరచనసాధ్యమైన.

**in'cor-rupt',** **(ఇన్‌కరప్ట్)** *a.* 1) morally pure and uncorrupted, untainted, పరిశుద్ధమైన; 2) above the influence of bribes, లంచము పుచ్చుకొనని; 3) unaffected by decay or spoiling, చెడిపోని.

**in-'cor-rupt'i-bility,** **(ఇన్‌కరప్టిబులిటి)** *n.* 1) incapability of being affected by decay or decomposition, కుళ్ళి చెడి పోకయుండుట; 2) incapability of corruption, పరిశుద్ధత.

**in'cor'rupt'ible,** **(ఇన్‌కరప్టిబుల్)** *a.* 1) incapable of being morally corrupted especially incapable of being bribed or motivated by selfish or base interests, pure, పరిశుద్ధమైన, నిజ స్థుడైన, లంచములకు లోబడని; 2) incapable of corruption, అనశ్వరమైన, చెడిపోని; 3) incapable of being affected by decay or decomposition, కుళ్ళిచెడిపోని.

**incor-ruption,** **(ఇన్‌కరప్షన్)** *n.* exemption from corruption, అనశ్వరత్వము, ఎన్నటికిని చెడని.

**in-creas'able,** **(ఇన్‌క్రీజబుల్)** *a.* able to make or become something larger in number, quantity or degree, హెచ్చుచేయదగిన, పెంచదగిన, వృద్ధి చేయదగిన.

**in-crease,** **(ఇన్‌క్రీస్)** *vt.* *** 1) to make something or become larger in number, quantity or degree, హెచ్చుచేయు, పెంచు, వృద్ధిచేయు; 2) augment, add to, enlarge - *vt.*, అధికముచేయు; 3) grow, extend -*n.*, హెచ్చుఅగు, వృద్ధియగు, పెరుగు, అతిశయించు, ప్రబలమగు. 4) addition, enlargement, హెచ్చు, వృద్ధి, పెంపు; 5) profit, లాభము; 6) offspring, సంతానము.

♦ **'పెరగడం' అనే అర్థంతో ఉన్న పదాలు :**

| | | | |
|---|---|---|---|
| 1) | **increase** | : | to make something greater in amount number or value, మొత్తంలో, సంఖ్యలో, విలువలో పెరుగు. |
| 2) | **enlarge** | : | to make something larger, పెద్దదిగా చేయు. |
| 3) | **exalt** | : | to make somebody rise to a higher rank or position, ఒకరిని పైస్థాయికి తీసుకెళ్ళు. |
| 4) | **multiply** | : | to increase in number, సంఖ్య ఎక్కువ అగు. |
| 5) | **escalate** | : | to become or make something greater, worse or more serious, పెరుగు, తీవ్రమగు. |
| 6) | **inflate** | : | to increase in price, ధరలు పెరుగు. |
| 7) | **appreciate** | : | to increase in value over a period of time, ఒక వస్తువు విలువ పెరుగు. ఈ పదానికి 'మెచ్చుకొను' అనే అర్థం కూడా ఉంది. |
| 8) | **pile on** | : | to increase something rapidly, చాలా త్వరగా పెరుగు. ఒక వ్యక్తి చాలా కొద్ది కాలంలోనే బరువు పెరిగారని చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు. |
| 9) | **mushroom** | : | to increase or grow repidly, త్వరగా పెరుగు. |
| 10) | **magnify** | : | to make something bigger, louder or stronger, ఒక వస్తువును పెద్దగా చేయడం. |
| 11) | **amplify** | : | to increase something in strength especially sound, పెంచు (ధ్వనిని పెంచే టప్పుడు వాడతాం) |

12) **intensify** : to increase in strength or degree, తీవ్రత ఎక్కువగు.

13) **heighten** : to become stronger or increase, బలం పెరుగు.

14) **grow** : to increase in size, number, strength or quality, ఒక వస్తువు పరిమాణం, సంఖ్య, బలం లేదా నాణ్యత పెరిగిందని చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు.

15) **hikes** : to increase prices or taxes suddenly by large amounts, ధరలు లేదా పన్నును అకస్మాత్తుగా పెంచు.

16) **raise** : to increase the amount or level of something, ఒక మొత్తాన్ని లేదా స్థాయిని పెంచు.

17) **boost** : to make something increase or become better or more successful, పెంచడం, విజయవంతం చేయడం.

**in-creasing, (ఇన్క్రీజింగ్)** *a.* 1) make or become larger in number, quantity or degree, వృద్ధియయ్యెడు; 2) expand, పెరిగెడు; 3) increase, హెచ్చెడు.

**in-creas'ingly, (ఇన్క్రీజింగ్లీ)** *adv.* *** 1) ever increasing over time, హెచ్చు, హెచ్చుగా, మరి మరి; 2) more and more, వర్ధమానముగా.

**in-cred'i-bil'ity, (ఇన్క్రెడిబిలిటి)** *n.* unbelievable nature, నమ్మగూడని, అద్భుతత్వము.

**in-cred'ible, (ఇన్క్రెడిబుల్)** *a.* * 1) impossible or very difficult to believe, నమ్మరాని; 2) very surprising, అద్భుతమైన; 3) unexpectedly or astonishingly large or great, unbelievable, అత్యాశ్చర్యమైన.

**in-credi'bly, (ఇన్క్రెడిబ్లీ)** *adv.* * 1) astonishingly unbelievable, నమ్మకము లేకుండ; 2) unbelievably, అపనమ్మకముగా.

**in-cre-du'lity, (ఇన్క్రెజులిటీ)** *n.* a state or feelings of disbelief, అపనమ్మిక, నమ్మికలేని, నమ్మకపోవుట.

**in-cred'ulous, (ఇన్క్రెజులస్)** *a.* 1) showing or characterised by disbelief, నమ్మికలేని; 2) unable or unwilling to believe something or completely unconvinced by it, నమ్మని; 3) unbelieving, విశ్వాసములేని.

**in-crement, (ఇన్క్రిమెంట్)** *n.* 1) the act or process of increasing, పెంపు; 2) increase or addition to in the amount or size of something, especially one of a series of small often regular or planned increases. e.g. to a salary, హెచ్చు; 3) a small positive or negative change in the value of a mathematical variable or function, (గణితం) చిన్నమార్పు.

**in-crim'inate, (ఇన్క్రిమినేట్)** *vt.* 1) to accuse somebody of a crime or error, నేరమును ఆరోపించు; 2) accuse, తప్పుమోపు; 3) to provide evidence of somebody's guilt or make somebody appear guilty of a crime or mistake, సాక్ష్యములతో తప్పును తెలుపు.

**in-criminating, (ఇన్క్రిమినేటింగ్)** *a.* 1) accusing somebody of a crime or error, నేరము ఆరోపింపదగిన, తప్పు మోపదగిన.

**incrimination, (ఇన్క్రిమినేషన్)** *n.* 1) accusation of crime or error of somebody, నేరము మోపుట; 2) providing evidence of somebody's guilt, సాక్ష్యములతో తప్పును తెలుపుట.

**in-crust', (ఇన్క్రస్ట్)** *vt.* 1) form a crust or hard coat on, పైపూతపూయు; 2) encrust, పైని కప్పు.

**in'crus'ta'tion, (ఇన్క్రస్టేషన్)** *n.* 1) crust, పూసినపూత; 2) hard thick coated covering of something, పైకప్పు లేక పెచ్చు.

**in'cubate, (ఇన్కుబేట్)** *vi. & vt.* 1) brood, to keep eggs warm by sitting on them so that the embryos inside can develop, పొదుగుటకు పైన కూర్చుండుట; 2) to keep a premature or unwell baby inside a controlled environment in order to keep it alive, నెలలు నిండక పుట్టిన బిడ్డను ప్రత్యేక ఉష్ణత కలిగించు పరికరములో ఉంచు.

**in'cu'ba'tion, (ఇన్క్యుబేషన్)** *n.* 1) the process of incubating something such as an egg or an idea, పక్షి గ్రుడ్డు పొదుగుట; 2) brooding, పొదుగుటకు గ్రుడ్లపై కూర్చుండుట; 3) keeping of a premature or unwell baby in a suitable environment to improve its health, నెలలు నిండక పుట్టిన బిడ్డను ప్రత్యేక పరికరములో ఉంచుట.

**incu-ba'tive, (ఇన్క్యుబేటివ్)** *a.* a hen sitting on the eggs to hatch, పక్షి గ్రుడ్లను పొదుగుటకు పైన కూర్చుండెడు.

**in'cu'bator, (ఇన్క్యుబేటర్)** *n.* 1) an apparatus used to keep temperature at a constant level so that eggs can be artificially hatched, కోడిగ్రుడ్లను పొదుగుటకు ఉపయోగించు సాధనము; 2) a hospital apparatus in which premature and unwell babies are kept in a controlled environment to assist its growth, నెలలు నిండక పుట్టిన బిడ్డను ఉంచి సంరక్షించు సాధనము.

**in'cubus,** **(ఇన్‌కుబస్)** *n.* nightmare, something that causes somebody much worry or anxiety, especially a nightmare or obsession, నిద్రలో గుండెలపై భారమువలె కలుగు తొందర.

**in-cul'cate,** **(ఇన్‌కల్‌కెట్)** *vt.*1) to fix something firmly in somebody's mind through frequent and forceful repetition, ఉపదేశించు, బోధించు; 2) teach, instil, నేర్పు.

**in'cul-ca'tion,** **(ఇన్‌కల్కేషన్)** *n.* 1) made to fix something in somebody's mind firmly through frequent and forceful repetition, ఉపదేశము; 2) teaching, బోధనము.

**in-cul'pate,** **(ఇన్‌కల్పేట్)** *vt.*1) to accuse, తప్పుమోపు; 2) blame, to incriminate somebody or put the blame for something on somebody, నేరము ఆరోపించు.

**in'cul-pa'tion,** **(ఇన్‌కల్పేషన్)** *n.* blame, censure, incriminating somebody or putting the blame for something on somebody, నేరము మోపుట.

**in-cum'bency,** **(ఇన్‌కంబెన్సీ)** *n.* 1) lying or resting on something, మోపుదల; 2) weight, భారము; 3) responsibility, పూచీ; 4) the period of time during which somebody occupies an official post, అధికార బాధ్యత నిర్వహణ సమయము; 5) an official position in a political or government organization, అధికార హోదా నిర్వహణ స్థితి; 6) something such as a duty that is necessary or obligatory, విధినిర్వహణ.

**in-cum'bent,** **(ఇన్‌కంబెంట్)** *a.* 1) lying on something, పైనున్న, భారముగానున్న; 2) obligatory –n., పూచీయున్న; 3) holder, somebody holding currently an official post especially in a church or political or government organisation, ఒక ఉద్యోగమందున్నవాడు.

**in-cum'ber,** **(ఇన్‌కంబ(ర్))** = Encumber.*vt.* 1) to hamper or impede somebody or something, అణగద్రొక్కు, అడ్డుకొను; 2) to burden or weight down somebody or something, త్రొక్కివేయు; 3) to fill something with superfluous matter or objects, అత్యధిక వస్తువులతో నింపు.

**in-cum'brance,** **(ఇన్‌కంబరెన్స్)** *n.* 1) a troublesome load, ఇబ్బందియైన బరువు; 2) somebody or something that hinders or burdens somebody, చిక్కు, ప్రతిబంధకము, ఆటంకము; 3) hindrance, గమన వేగమును తగ్గించునది; 4) a debt on an estate, ఒక ఆస్తిపై ఉన్న ఋణము మొ.

**incunabula,** **(ఇన్‌కన్‌బులా)** *n.* 1) a book that was printed when the printing press was newly invented, అచ్చు పనులు క్రొత్తగా కనిపెట్టబడిన క్రొత్త దినములలో అచ్చు వేయబడిన గ్రంథము – అనగా 600 లేదా 1501 సం॥రములకు వెనుక ముద్రింపబడిన గ్రంథము; 2) the early stages or beginnings of something, ఆరంభకాలము.

**in-cur',** **(ఇన్‌క(ర్))** *vt.* * 1) To incur debt పొందు, పడు, పాత్రుడగు 2) to become burdened with something such as a debt, అప్పు తీసికొనుట; 3) To incur the displeasure of ఋణమగుట = ఒకరి అసంతృప్తికి గురియగుట.

**in-cur'a-bil'ity,** **(ఇన్‌క్యూరబిలిటి)** *n.* 1) unreasonableness, కుదరని స్థితి; 2) a state of somebody or something with an illness or condition that cannot be cured, బాగుకాని గుణము.

**in-cur'able,** **(ఇన్‌క్యూరబుల్)** *a.* 1) remediless, కుదరని; 2) not possible to cure, మానని; 3) irrecoverable, బాగుకాని.

**in-cur'ableness,** **(ఇన్‌క్యూరబుల్‌నెస్)** *n.* irremediableness, కుదరని స్థితి.

**in-cu'rious,** **(ఇన్‌క్యూరియస్)** *a.* 1) showing no curiosity about or interest in something, అలక్ష్యమైన, పరామరికలేకయున్న; 2) incuri-os'ity *n.*, ఉపేక్ష చేసెడు; 3) uncaring, ఉపేక్ష, నిర్లక్ష్యము.

**in-cur-sion,** **(ఇన్‌కర్షన్)** *n.* 1) inroad, invasion, పైబడుట; 2) a brief, hostile and usually sudden invasion of somebody's territory, సరిహద్దుల ఆక్రమణ; 3) the act of flowing, running or intruding into something usually with unpleasant or damaging effects, చొచ్చుకొనివచ్చుట.

**in-cur'vate,** **(ఇన్‌కర్వేట్)** *a.* 1) curved or bending inwards; incur-va'tion, వంగిన; *n.* 2) an inside bending, వంపు.

**incus,** **(ఇన్‌కస్)** *n.* a small bone shaped like an anvil found in the middle ear of mammals, దాగలి ఎముక.

**inde-cid'uous,** **(ఇన్‌డిసిజుఅస్)** *a.* 1) evergreen, ఎప్పటికిని పచ్చగా నుండెడు; 2) always remaining in green colour, నిరంతరము పచ్చనైన; 3) not shedding any leaves at any time of the year, ఆకులు రాల్చని ; వార్షికముకాని.

**in-debt'ed,** **(ఇన్‌డెటెడ్)** *a.* 1) owing money to somebody, in a debt or debts, అప్పు(లు) పడిన; 2) obliged or grateful to somebody for something such as assistance or a favour received, బాధ్యుడైన, బద్ధుడైన.

**in-de'cence,** (ఇన్‌డిసెన్స్) *n.* an act that offends against accepted standards of decency, సిగ్గుమాలినతనము.

**in-decency,** (ఇన్‌డిసెన్సీ) 1) shamelessness, సిగ్గుమాలినతనము; 2) losing respect, మానహీనత; 3) rough and discourteous, బండతనము; 4) obscenity, బూతు; 5) indelicacy, అమర్యాద.

**in-de'cent,** (ఇన్‌డీసెంట్) *a.* 1) offensiveness according to accepted standards especially in sexual matters, సిగ్గుమాలిన, మానములేని; 2) inappropriate under the circumstances and disapproval by others, అమర్యాదయైన; 3) indelicate, obscene, బూతైన.

**in-de'cently,** (ఇన్‌డీసెంట్లీ) *adv.* 1) crossing the accepted norms of politeness, అమర్యాదగా; 2) shameless, సిగ్గుమాలిన; 3) in an offensive manner, మానహీనముగా.

**indeci'pherable,** (ఇన్‌డిసైఫ్రబుల్) *a.* impossible or very difficult to read or understand, వ్రాత తెలిసికొనుటకు అవకాశములేని, జిలుగైన.

**indeci'sion,** (ఇన్‌డిసిషన్) *n.* irresolution, hesitation, in ability to reach a decision or uncertainty resulting from somebody's inability or refused to reach a decision, అనిశ్చయము.

**in'de-ci'sive,** (ఇన్‌డెసిసివ్) *a.* 1) unable or reluctant to make decision generally or to come to a decision about something in particular, సందేహమైన; 2) not producing a clear result especially a clear victory for somebody, స్పష్టమైన ఫలితములేని; 3) doubtful, అనిశ్చయమైన; 4) wavering, చంచలమైన.

**in'de-ci'sively,** (ఇన్‌డెసిసివ్లీ) *adv.* without decision or without producing a clear result or victory for somebody, అనిశ్చయముగా.

**in'de-clin-able,** (ఇన్‌డిక్లయినబుల్) *a.* 1) existing in one form only and having no grammatical inflection *n.*, రూపభేదములులేని, విభక్తులులేని. 2) a word which has got no grammatical inflection like gender, number etc. and having only one form, రూప భేదములులేని పదము, అవ్యయము.

**in-decom-pos'able,** (ఇన్‌డికంపోజబుల్) *a.* 1) not possible to divide or seperate, వేఱుచేయు టకు వీలులేని; 2) indivisible, విభజింపరాని.

**in'de-co'rous,** (ఇన్‌డికోరస్) *a.* 1) impolite, uncivil, rude, rather rude or shocking because of being considered socially unacceptable, అమర్యాదయైన.

**inde-co' rously,** (ఇన్‌డికోరస్‌లీ) *adv.* in a rude or shocking manner, అమర్యాదగా.

**inde-co-rousness,** (ఇన్‌డికోరస్‌నెస్) *n.* rudeness and impoliteness, అమర్యాదత్వము.

**in'de-co'rum,** (ఇన్‌డికోరమ్) *n.* impropriety of behaviour that offends against what is socially acceptable and polite, అమర్యాద.

**in-deed',** (ఇన్‌డీడ్) *adv.* *** 1) an adverb indicating agreement with or confirmation of something, రూఢిగా, 2) really, in truth, in fact, truly, వాస్తవముగా, నిజముగా; –*interj.* అలాగుననా! used to introduce a statement that strengthens or adds to a point just made.

**in'de-fat'iga-bility,** (ఇన్‌డిఫ్యాటిగబిలిటి) *n.* 1) the quality of never showing any sign of getting tired or of relaxing an effort, అలపులేని, విసుగులేని; 2) untiredness, with standing for prolonged work without tiring, శ్రమను ఓర్చుట.

**in'de-fat'igable,** (ఇన్‌డిఫ్యాటిగబుల్) *a.* unwearing, never showing any sign of getting tired or of relaxing an effort, అలపులేని, విసుగులేని, శ్రమను ఓర్చెడు.

**inde-fat-igably,** (ఇన్‌డిఫ్యాటిగబ్లీ) *adv.* in a manner never showing any sign of getting tired or of relaxing an effort, అలపు లేకుండ.

**inde-fea'sible,** (ఇన్‌డిఫీజిబుల్) *a.* impossible to annul, make void or forfeit, అనివార్యమైన, నిరంకుశ మైన, అడ్డగింపురాని, త్రోయుటకు వీలులేని.

**indefect'ive,** (ఇన్‌డిఫెక్టివ్) *a.* without fault or imperfection, లోపములేని, పరిపూర్ణమైన.

**in'de-fensibility,** (ఇన్‌డిఫెన్సిబిలిటి) *n.* in a bad or blame-worthy state not to be in any way justified or excused, సమర్థించుకొనుటకు సమాధానము చెప్పుటకు వీలులేకుండుట.

**in'de-fen-sible,** (ఇన్‌డిఫెన్సిబుల్) *a.* incapable of being defended from attack, సమాధానము చెప్పుటకు వీలులేని.

**in-de-fi'able,** (ఇన్‌డిఫైయబుల్) *a.* which cannot be defined, impossible or very difficult to describe, define or analyse, ఇట్టిదని చెప్పవల్లగాని.

**in-defin-nite,** (ఇన్‌డిఫినిట్) *a.* 1) not fixed or limited in length, duration or quantity, ఇట్టిదని చెప్పవల్లగాని; 2) not clear or not precisely defined or fixed, అనిశ్చితమైన; 3) indeterminate, అస్పష్టమైన; 4) too many to count, unlimited, మేరలేని; 5) I. article ('a' and 'an'), = అనిశ్చయ వాచకము.

**in-def'initely,** **(ఇన్‌డిఫినిట్లీ)** *adv.* 1) unspecifically or vaguely, అస్పష్టముగా; 2) in a general and unspecific or vague and imprecise way, అనిశ్చయముగా; 3) for a length of time that has no fixed or obvious end, మేరలేకుండ.

**indehisc'ent,** **(ఇన్‌డెహిసెంట్)** *a.* not opening up or breaking up to release seeds when ripe, పగులని, పగులని స్వభా వముగల, తెరవని.

**in-de'lib'erate,** **(ఇన్‌డెలిబరిట్)** *a.* done without properly thinking, యోచింపకచేసిన.

**in-deli-bility,** **(ఇన్‌డెలిబిలిటి)** *n.* impossibility to remove or alter, చెరపగూడని.

**in-del'ible,** **(ఇన్‌డెలిబుల్)** *a.* 1) ineffaceable, physically impossible to rub, washout or alter, ఎప్పటికిని పోని, చెరపరాని; 2) containing indelible ink or lead, చెరిగిపోని పదార్థం కలిగి ఉండు; 3) impossible to remove and therefore remaining forever, శాశ్వతమైన.

**in'del'icacy,** **(ఇన్‌డెలికసి)** *n.* 1) rudeness, అమర్యాద; 2) indecency, సిగ్గు లేమి; 3) tactless, crude or too frank nature and therefore causing or likely to cause offence, బిడియము మాలినతనము, నాజూకులేని; 4) crude, rough or coarse in texture or appearance, రూపంలోనూ మోటు తనము.

**in-del'icate,** **(ఇన్‌డెలికేట్)** *a.* rude, indecent, tactless, crude or too frank, అమర్యాదయైన, బిడియము మాలిన, నాజూకుకాని.

**in-fold,** (ఇన్ఫోల్డ్) *vt.* 1) to enclose or surround somebody or something, చుట్టు; 2) to wrap or wrap something completely around somebody or something, మడచు; 3) to hold somebody or something in an embrace, enfold, కౌగలించు.

**in-form',** (ఇన్ఫామ్) *vt. & vi.* *** 1) to communicate information or knowledge to somebody, తెలియజేయు; 2) to inform or give confidential or incriminating information to the authorities about somebody else's activities especially to the police, acquatint, tell, ఎరిగించు; 3) I. a person of a fact = ఒకనికి ఒక సంగతిని తెలియజేయు.

**in-form'al,** (ఇన్ఫా(ర్)మల్) *n.* 1) suitable for casual or everyday situations, irregular, క్రమముతప్పిన, వాడుక, మర్యాదలు విడిచిన; 2) relaxed and casual rather than ceremonious and stiff, సంప్రదాయబద్ధము కాని; 3) not officially prepared, organised or sanctioned, అధికారికముకాని; 4) more appropriate in spoken than written, వ్యావహారికమైన.

***Synonyms :*** simple, easy, familiar, natural

***Antonyms :*** formal, reserved, proper.

**in'formal'ity,** (ఇన్ఫామాలిటి) *n.* irregular proceeding, సంప్రదాయ పద్ధతులను విడుచుట.

**in-formant,** (ఇన్ఫామన్ట్) *n.* 1) one who informs often to a newspaper, తెలియజేయువాడు; 2) informer, somebody who gives confidential or incriminating information to the police about somebody, ఒకని నేరమును బయలుపరచు వాడు.

**in'for-ma'tion,** (ఇన్ఫర్మేషన్) *n.* *** 1) definite knowledge acquired or supplied about somebody or something, ఎరుక, జ్ఞానము; 2) the communication of facts and knowledge, వర్తమానము; 3) computer data that has been organized and presented in a systematic fashion to clarify the underlying meaning, కంప్యూటర్‌కు సమకూర్చు అంశములు; 4) the collected facts and data about a particular subject, news, సమాచారము; 5) complaint, ఫిర్యాదు.

**'infor'mation tech'nology** (ఇన్ఫ(ర్)మేషన్ టెక్నాలజి) *n.* 1) use and application of computer systems for storing, retrieving and sending out information, సమాచారాన్ని నిల్వచేసి పునరుద్ధరించి బైటకు పంపటానికి అనుసరించే కంప్యూటర్ విధానాల ఉపయోగమునకు సంబంధించిన సంకేతిక ప్రక్రియ.

**in'form'er,** (ఇన్ఫామర్) *n.* 1) one who informs, తెలియజేయువాడు; 2) talebearer, కొండెములు చెప్పువాడు; 3) somebody who provides the police or authorities with information about criminal activities, ఒకని నేరమును బయలు పరచువాడు; 4) somebody or something that provides information about a subject or situation, సమాచారము చేరవేయువాడు, చేరవేయు నది.

**'info'tainment** (ఇన్ఫొటైన్మంట్) *n.* a television programme of entertainment intended for entertainment as well as advertisement, వినోద కార్యక్రమానికి, ప్రచార ప్రకటనలకు ఉపయోగించే విధంగా తయారుచేసిన టి.వి. కార్యక్రమము. (information + entertainment)

**in-frac'tion,** (ఇన్ఫ్రాక్షన్) *n.* 1) infringement, తప్పుట, మీరుట; 2) violation, ఉల్లంఘనము; 3) a failure to obey or fulfil a law, contract or agreement, భంగము.

**infrangible,** (ఇన్ఫ్రాన్జిబుల్) *a.* 1) unable to be disregarded or violated, భంగముచేయగూడని; 2) impossible to break or overlook, మీర శక్యము కాని; 3) unable to be broken or separated into pieces, భాగములు చేయుటకు వీలుకాని.

**infra,** (ఇన్ఫ్రా) *pref.* 1) below, beneath, inferior. Infra-red, అధఃకృత –అతీత; *a.* 2) the portion of the invisible electromagnetic spectrum consisting of radiation with wavelengths in the range of 750 mm to 1 mm between light and radio waves, పృథక్కృత వర్ణపట్టికలో పరారుణ కిరణము దిగువనున్న; *n.* 3) Infra-red rays, పరారుణ కిరణములు

**infrastructure** (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) *n.* * 1) the structural foundation of a society, సమాజం యొక్క మౌలిక నిర్మాణము 2) building up basic facilities for (roads, water etc.,), మౌలిక సదుపాయాల నిర్మాణము.

**in-fre'quency,** (ఇన్‌ఫ్రీక్వెన్సీ) *n.*1) rareness, అరుదు; 2) something which is not happening or encountered very often, తరచు జరుగనిది.

**in-fre'quent,** (ఇన్‌ఫ్రీక్వెంట్) *a.* not appearing, happening or encountered very often, rare, uncommon, అరుదైన, అపురూపమైన, తఱచు కాని.

**in-fringe',** (ఇన్‌ఫ్రింజ్) *vt.* 1) to fail to obey a law or regulation or observe the terms of an agreement, అతిక్రమించు; 2) break, తప్పు; 3) transgress, మీరు; 4) to take over land rights, privileges that belong to somebody else in a gradual way, ఇతరుల హక్కులను ఉల్లంఘించుట.

**in'fringe'ment,** (ఇన్‌ఫ్రిన్జ్‌మెంట్) *n.* 1) a failure to obey a law or right, అతిక్రమణము; 2) encroachment, తప్పుట; 3) trespass, మీరుట; 4) breach, భంగము చేయుట; 5) an encroachment on land, rights, privileges or activities that belong to somebody else especially in a gradual way, ఒకని హక్కుకు విరుద్ధముగా చేయుట.

**in-fru'gal,** (ఇన్‌ఫ్రూగల్) *a.* characterized by wastefulness and unnecessary spending of money, వ్యర్థవ్యయము చేసెడు.

**in-fumed',** (ఇన్‌ఫ్యూమ్డ్) *a.* smoke or vapour to send gas inside of something, to send gas or smoke or other fumigant, పొగపారించిన, లోనికి పొగ పాఱించిన.

**in-fu'riate,** (ఇన్‌ఫ్యూరియేట్) *a.* 1) enraged –*vt.*, మిక్కిలి కోపము వచ్చిన. 2) to make somebody extremely agree, enrage, అతి కోపమును పుట్టించు.

**in-fuse',** (ఇన్‌ఫ్యూజ్) *vt.*1) pour in, పోయు; 2) to instil something in somebody's mind with a strong emotion such as hatred, enthusiasm, or desire, మనస్సున పట్టించు; 3) to soak tea or herbs in liquid in order to extract to flavour of some other property, ద్రవములో నానవేయు.

**in-fu'sion,** (ఇన్‌ఫ్యూజన్) *n.* 1) pouring in, పోయుట; 2) instillation, మనస్సున పుట్టించుట; 3) the act of soaking something in a liquid inorder to extract something soluble, soaking, నానవేయుట; 4) a liquid extract obtained by soaking a substance in a liquid, కషాయము; 5) the introduction of a solution such as saline, sucrose or glucose through a drip in order to treat or feed a patient, బొట్లు బొట్లుగా ద్రవముపడునట్లు చేయుట.

**in-fuso',** (ఇన్‌ఫ్యూసో) *vt.* 1) pour in, shed, పోయు, లోనికి పోయు; 2) instil, inspire, మనస్సును పుట్టించు, కలగుజేయు; 3) steep. Infus'ible, నానబెట్టు; 4) that cannot be dissolved or melted. Infu'sible, *a.* కరగింపరాని, కరగని, పోయదగని.

**in'gath'ering,** (ఇన్‌గ్యాదరింగ్) *n.* 1) gathering of something in a harvest, సస్యసంగ్రహము, పంట కోసి కూడబెట్టుట; 2) coming together or assembling, దగ్గరకుచేరి ఒకటిగా కూడుట.

**in-geni-ous,** (ఇన్‌జీనియస్) *a.* * 1) keen, చమత్కారమైన; 2) possessing cleverness and imagination, సూక్ష్మ బుద్ధిగల; 3) clever original and effective, skilful, shrewd, తెలివిగల.

**in'ge-nuity,** (ఇన్‌జిన్యుయిటి) *n.* 1) cleverness, చతురత; 2) inventiveness, బుద్ధికుశలత; 3) skill, cleverness, and originality, సూక్ష్మబుద్ధి.

**in-gen'uous,** (ఇన్‌జన్యుఅస్) *n.* 1) appearing honest and direct, నిష్కపటమైన; 2) open, సరళమైన; 3) showing innocence and a lack of worldly experience, open, frank, candid, అమాయికమైన; 4) generous, గొప్పమనసుగల.

**Synonyms :** sincere, honest, candid, truthful

**Antonyms :** shy, contrived, wily

**ingest,** (ఇన్‌జెస్ట్) *vt.* 1) to take something such as food or liquid into the body by swallowing or absorbing it, కడుపులోవేయు, జఠరమున చేర్చు; Ingest'ary, *n.pl.* 2) Inges'tion, కడుపులోవేయు వస్తువులు. *n.* 3) the act of taking something such as food or liquid into the body by swallowing or absorbing it, కడుపులో వేయుట.

**in'girt,** (ఇన్‌గర్ట్) *vt.*1) encircle, చుట్టునుకట్టు. –*a.* 2) surrounded, చుట్టుకొనబడిన.

**ingle,** (ఇన్‌గిల్) *n.* a fire place or an open fire burning in a fire place, అంతికాగ్ని.

**inglobe',** (ఇన్‌గ్లోబ్) *vt.* to make or form in the shape of a globe or sphere, గోళముగా నేర్పడు.

**in-glo-rious,** (ఇన్‌గ్లోరియస్) *a.* 1) bringing shame or dishonour, అప్రతిష్ఠాకరమైన; 2) disgraceful, లజ్జాకరమైన; 3) not having received recognition and so unknown or obscure, అనామకమైన.

**inglu'vies,** (ఇన్‌గ్లువీస్) *n.* the stomach of a bird and the intestines of a bird inside the stomach, పక్షికడుపు, పక్షియాహారపు తిత్తి, పక్షి జఠరము.

**in'go'ing,** (ఇన్‌గోయింగ్) *n.* 1) entry into something, లోపలికిపోవుట, ప్రవేశము; 2) an amount paid by a new tenant for fixtures left by the previous tenant *a.*, ఇంతకుముందు ఉండిపోయిన వ్యక్తి వదిలిన సామాను ఖరీదును కొత్తగా అద్దెకు వచ్చిన వాడు చెల్లించుట; 3) relating to entering a place or taking up a new position, ప్రవేశించుచున్న స్థలమునకు సంబంధించిన.

**in-got,** (ఇన్‌గాట్) *n.* 1) a metal casting that is shaped for easy working or for recasting typically in an oblong way, బంగారు మొ. లోహపు కడ్డీ. పాళము; 2) bar, wedge, పాళా; 3) a mould used for the casting of ingots, కడ్డీలను పోత పోయు అచ్చు, మూస.

**in-graft,** (ఇన్‌గ్రాఫ్ట్) *vt.*1) to attach something permanently to something else by a process resembling grafting, అంటించు; 2) to implant something permanently or deeply in something else, శాశ్వతముగా నాటుకొనునట్లుచేయు; 3) to graft a bud or other plant part from one plant onto another, graft, insert, అంటుగట్టు.

**in-grain,** (ఇన్‌గ్రెయిన్) *vt.* 1) to dye something, రంగువేయు; 2) dye deep, రంగు బాగుగాపట్టించు; 3) work into the intellectual or moral constitution of imbue, గట్టిగా పట్టునట్లు చేయు.

**ingrained,** (ఇన్‌గ్రెయిన్డ్) *p.a.* 1) worked into the surface, pores or fibres of something, గట్టిగాపట్టిన; 2) very firmly fixed in somebody's mind and only removed or challenged with difficulty, మనస్సుపై బలమైన ప్రభావము చూపిన; 3) long established or confirmed in a habit or practice, అస్థిగతమైన, విడువని.

**in-grate',** (ఇన్‌గ్రేట్) *n.* 1) somebody who does not show or express gratitude. కృతఘ్నుడు, Ingrate'ful, *a.* 2) showing no gratitude, కృతజ్ఞతలేని.

**in-gratia'te,** (ఇన్‌గ్రెషియేట్) *vt.*(with the refl. pron). to try to enter into somebody's favour especially in order to gain an advantage, commend, bring into favour, దయకలుగునట్లు చేసికొను.

**in'gra'titude,** (ఇన్‌గ్రాటిట్యూడ్) *n.* 1) failure to show or express gratitude, కృతఘ్నత; 2) ungratefulness, మేలు మరచుట.

**in-gre'dient,** (ఇన్‌గ్రీడియంట్) *n.*** 1) a component part, that which enters into a compound or mixture, చేర్పబడిన వస్తువు, పాలు లేక భాగముగా చేరినది; 2) any of the different elements required for a situation, relationship or plan, అవసరమైన విషయము.

**in'gress, ingression,** (ఇన్‌గ్రెస్, ఇన్‌గ్రెషన్) *n.* 1) entrance, ప్రవేశము; 2) passage, ప్రవేశ మార్గము; 3) the right to enter a place, ప్రవేశహక్కు.

**in-gulf,** (ఇన్‌గల్ఫ్) *vt.* 1) to surround, మ్రింగు; 2) to overwhelm somebody or something with a great amount or number of something, ముంచు; 3) cover over and swallow up somebody or something as flood waters do, లోనికీడ్చు.

**in'guinal,** (ఇన్‌గ్విన‌ల్) *a.* located in or affected the groins, గజ్జలకు సం.,.

**in-hab'it,** (ఇన్‌హాబిట్) *vt.* 1) reside in, కాపురముండు; 2) live or dwell in, వాసముచేయు; 3) to be found or pervade something, నిలిచిపోవు.

**in-hab'itable,** (ఇన్‌హ్యాబిటబుల్) *a.* 1) fit to reside in permanently, వాసయోగ్యమైన; 2) habitable, కాపురముండదగిన.

**in-hab'itance, in-hab'itancy,** (ఇన్‌హ్యాబిటెన్స్, ఇన్ హ్యాబిటెన్సీ) *n.* living in a place as an inhabitant residence, కాపురముండుట.

**in-hab'itant,** (ఇన్‌హ్యాబిటెంట్) *n.*** 1) resident, కాపురస్థుడు; 2) resident a person or animal that lives in a particular place or area, వాసము చేయువాడు.

♦ 'నివాసితుడు' అనే అర్థంలో ఉన్న పదాలు :

| | | | |
|---|---|---|---|
| 1) | **inhabitant** | : | a person who lives in a particular place, ఒక నిర్దేశిత ప్రాంతంలో నివసించే వ్యక్తి. |
| 2) | **occupant** | : | a person who lives in a particular house, ఇక ఇంట్లో నివసించే వ్యక్తి. |
| 3) | **resident** | : | a person who lives in a particular place or who has a house there, నివాసితుడు. |
| 4) | **dweller** | : | a person who lives in a particular place, ఒక ప్రత్యేక ప్రాంతంలో నివసించే వ్యక్తి. |
| 5) | **tenant** | : | a person who pays rent for the use of a house or room, అద్దెకున్న వ్యక్తి. |

**in-hab'i-ta'tion,** (ఇన్‌హ్యాబిటేషన్) *n.* dwelling, కాపురముండుట.

**in-hale',** (ఇన్‌హేల్) *vt.* 1) breathe in, పీల్చు; 2) to breathe in or to draw a gas, liquid or solid into the lungs through the nose or mouth ; opp. to Exhale, ఊపిరితీయు, ఊపిరిలోని కీడ్చుకొను.

**in-har-mo'nious,** (ఇన్‌హార్మోనియస్) *a.* 1) discordant, lacking in harmony or sounding unpleasant, చెవికింపు కాని; 2) characterised by disagreement and conflict, సంతోషముకాని; 3) clashing or not matching, విరుద్ధముగా ఉన్న.

**in-here',** (ఇన్‌హియర్) *vi.* 1) belong or be innate (to), స్థిరముగా చెందియుండు, 2) exist (in), లోనుండు; 3) to be a natural and integral part of something, ఒక వస్తువుకు లోభాగముగా ఉండు.

**in-her'ence, inher'ency,** **(ఇన్‌హరెన్స్, ఇన్‌హరెన్సీ)** *n.* having inseparable connection, వీడని సంబంధములో నుండుట.

**in-her'ent,** **(ఇన్‌హరెంట్)** *a.* 1) inborn, విడువని; 2) natural, సహజమైన, స్వాభావికమైన; 3) unable to be considered separately from the nature of something because of being innate or characteristic, అంతర్జాతమైన.

**in-heri't,** **(ఇన్‌హెరిట్)** *vt.* 1) take by right as the heir, వారసత్వమువలన పొందు; 2) derive or acquire from ancestors, పూర్వీకులనుండి పడయు అనగా గుణములు మొదలగునవి పొందియుండు.

**inher'itable,** **(ఇన్‌హెరిటబుల్)** *a.* 1) used to describe a characteristic or quality that can be transmitted genetically from parent to offspring, వారసత్వమువల్ల పొంద దగిన; 2) capable of being inherited having the right, పూర్వీకులనుండి పొందదగిన.

**in-her'itance,** **(ఇన్‌హెరిటన్స్)** *n.* ** 1) money, property or a title that has been inherited or is to be inherited, వారసత్వమువల్ల సంపాద్య మయినది; 2) hereditary ownership of wealth or a title or the succession to wealth or a title, heritage పితృధనము లేక ఆస్తి, పిత్రీయము, పిత్రార్జితము; Partition of i = దాయభాగము.

**in-her'itor,** **(ఇన్‌హెరిటర్)** *n.* 1) somebody who has a right to inherit something, వారసుడు; 2) heir, వారసత్వమువల్ల పొందినవాడు.

**inher'itress, In-her'itrix,** **(ఇన్‌హెరిట్రెస్, ఇన్‌హెరిట్రిక్స్)** *n.* 1) heiress, a woman who has a right to inherit something, వారసురాలు.

**in'hibit** **(ఇన్‌హిబిట్)** *vt.* * 1) hold back, keep in check within oneself, వెనుకకు తగ్గు, తనలోనే అణచివేసుకొను.

**in-hos'pitable,** **(ఇన్‌హాస్పిటబుల్)** *a.* 1) not welcoming or friendly, ఆదరించని; 2) wanting in hospitality, సత్కరించని; 2) harsh and difficult to live or work in, అతిథులయందాదరణలేని.

**in-hos'pi-tality,** **(ఇన్‌హాస్పిటాలిటి)** *n.* 1) showing no interest in receiving guests, అతిథులయందు అనాదరణ; 2) inhospitableness, అతిథి సత్కారము చేయని.

**in-human,** **(ఇన్‌హ్యూమన్)** *a.* 1) showing great cruelty and a lack of humanity, క్రూరమైన; 2) brutal, cruel, pitiless, barbarous, నిర్దయాత్మకమైన.

**in-human'ity,** **(ఇన్‌హ్యూమనిటి)** *n.* 1) great cruelty and lack of humanity, క్రూరత్వము; 2) an act of great cruelty, క్రూరమైనచర్య.

**in'hume** **(ఇన్‌హ్యూమ్)** *vt.* bury inside, పాతిపెట్టు, ఖననం చేయు.

**in-im'ical,** **(ఇన్‌మికల్)** *a.* 1) unfavourable for something, విరోధమైన; 2) showing hostility, శత్రుత్వముగల; 3) antagonistic, ప్రతికూలమైన; 4) unfavourable, విరుద్ధమైన.

**in-im'table,** **(ఇన్‌యిమిటబుల్)** *a.* 1) hostile, విరోధమైన, శత్రుత్వము గల; 2) unfavourable, ప్రతికూలమైన, విరుద్ధమైన; 3) impossible to imitate especially because of being unique to a particular person or group, అనుకరించుటకు వీలుకాని; 4) matchless, unrivalled, అసమానమైన.

**in-iquitous,** **(ఇన్‌ఇక్విటస్)** *a.* 1) unjust, అన్యాయమైన; 2) wrong, అక్రమమైన; 3) immoral especially in a way that results in great injustice or great unfairness, దుర్మార్గమైన.

**in-iq'uity,** **(ఇన్‌ఈక్విటి)** *n.* 1) great injustice or extreme immorality, అన్యాయము; 2) sin, crime, wickedness, అక్రమము; 3) a grossly immoral act, దుష్కృత్యము.

**in-itial,** **(ఇనిషియల్)** *a.* *** 1) at the beginning of an event or process, మొదటి; 2) coming first or present, ఆరంభపు; 3) beginning *–n.*, ప్రథమమైన. 4) the first letter of a word or name, మాటయొక్క మొదటి అక్షరము, పొడి అక్షరము; 5) the first letter of the name of a person, place or organisation, పేరు యొక్క మొదటి అక్షరము; 6) the large and often highly ornate first letter of a verse, paragraph or page, అచ్చులో మొదటి పెద్ద అలంకరింపబడిన అక్షరము.

**in-itiate,** **(ఇనిషియేట్)** *vi.* ** 1) to cause something such as an important event or process to begin, introduce, ఉపదేశించు, అభ్యసింపజేయు, ప్రవేశపెట్టు; 2) commence *–a.*, ఆరంభించు, మొదలుపెట్టు. 3) belonging or relating to those who have been recently introduced to a new activity, interest or area, ప్రవేశపెట్టబడిన.

**in'i'tia'tion,** **(ఇనిషియేషన్)** *n.* 1) action that causes something, especially an important process or event to begin, ఉపదేశము; 2) the introduction of somebody to a new activity, interest or area, అభ్యాసము; 3) first instruction, ప్రవేశము; 4) beginning, ఆరంభము, మొదలు పెట్టుట.

**in-i-tiative,** **(ఇనిషియేటివ్)** *a.* *** 1) used in or relating to initiation, ఉపదేశకమైన మొదటి; 2) introductory *–n.*, ఆరంభపు; 3) the first step in a process that once taken determines subsequent events, ఆరంభము; 4) the first step, మొదటి యత్నము; 5) the ability to act and make decisions without the advice or help of other people, స్వయముగా పనులు నిర్వర్తించుశక్తి.

**in-i'tiatory,** (ఇనిషియేటరీ) *a.* 1) used in or characteristic of an initiation, బాలబోధకమైన, ఉపదేశకమైన; 2) occurring at or related to the beginning of something introductory, ఆరంభపు.

**ini'tio,** (ఇనిషియో) *adv.* at the beginning, మొట్టమొదటది.

**in-ject',** (ఇన్‌జెక్ట్) *vt.* * 1) throw in, లోపలికి చిమ్ము; 2) dart or cast in, లోపల వేయు; 3) to introduce a drug vaccine or other fluid into a part of the body using a syringe, లోపలికెక్కించు.

**in-jec'tion,** (ఇన్‌జెక్షన్) *a.* * 1) the process of spraying fuel through a pump into the inlet manifold or cylinder of an internal cumbustion engine, throwing in, లోనికి చిమ్ముట; 2) that wh. is injected, లోనికి చిమ్మినది.

**in'ju-di'cious,** (ఇన్‌జూడిషియస్) *a.* 1) lacking in judgement or discretion, అవివేకమైన; 2) unwise, ఆలోచనలేని.

**in-junc'tion,** (ఇన్‌జన్‌క్షన్) *n.* 1) a court order that requires somebody involved in a legal action to do something or refrain from doing something, ఆజ్ఞ; 2) a command or order especially from somebody in a position of authority, order, command, ఉత్తరువు.

**in'jure,** (ఇన్‌జ్యూర్) *vt.* ** 1) to cause physical hurt or damage to a person, animal or body part, హాని చేయు; 2) to cause somebody distress by an unkind action or words, కీడుచేయు; 3) to damage somebody's reputation, career or chances of success, నష్టముచేయు; 4) harm, hurt, damage, చెరుపు.

**in-ju'rious,** (ఇన్‌జ్యూరియస్) *a.* 1) causing harm, hurt, damage or distress, చెరిపెడు, హానికరమైన; 2) harmful, hurtful, damaging somebody's reputation career or chances of success, కీడుచేసెడు.

**in'jury,** (ఇన్‌జ్యూరీ) *n.* *** 1) harm, హాని; 2) hurt, చెరుపు; 3) damage, కీడు; 4) loss, నష్టము; 5) wound. 6) Mortal i. = గాయము, ఘాతుకమైన దెబ్బ.

**in-jus'tice,** (ఇన్‌జస్టిస్) *n.* 1) injustice, అన్యాయము, అధర్మము; 2) inquity, unfair or unjust treatment of somebody or an instance of this, అన్యాయమైన పని.

**ink,** (ఇన్క్) *n.* * 1) coloured liquid or paste used for writing, printing or drawing *vt.*, సిరా, మసి; – 2) to write or draw with ink on a piece of paper or other surface, సిరాతో నలుపుచేయు; 3) to coat something with ink or apply ink to something usually in preparation for printing, సిరాచేయు; 4) to put or obtain a signature on a contract or document, చేవ్రాలు చేయు; 5) Invisible or sympathetic i. = అదృశ్యపు సిరా.

**ink'horn',** (ఇన్క్‌హార్న్) *n.* 1) a small portable ink container made from horn or a similar material and used in former times *adj.*, మసిబుడ్డి, సిరాబుడ్డి లేక సిరా కొమ్ము; 2) excessively scholarly in style or language, especially in the use of terms derived from Latin and Greek, బాగా పండితుడైన.

**ink'ing,** (ఇన్కింగ్) *a.* 1) I. table సిరాపూసెడు = సిరాపూయు బల్ల. 2) I. roller = సిరాపూయు పొత్తరము.

**ink'ling,** (ఇన్క్‌లింగ్) *n.* 1) a vague idea or suspicion about a fact, event or person, జాడ; 2) an indication of how to go about something, hint, సూచన.

**ink'stand',** (ఇన్క్‌స్టాండ్) *n.* a rack or stand that is kept on a desk and contains pots of ink, pens and other writing materials, సిరాబుడ్డి.

**ink'y,** (ఇన్కీ) *a.* consisting of or covered in ink, మసివంటి నల్లని, సిరాచేత డాగుపడి.

**in-lace',** (ఇన్‌లేస్) *vt.* 1) to lap something round with laces or something similar, జల్తారుతో చిత్తరువు పనిచేయు; 2) to interwine with something or become interwined, అల్లు.

**in'laid',** (ఇన్‌లెయిడ్) *pt. & p.p.* of Inlay. 1) set into the surface of wood or another material usually to provide decoration, చుట్టూ కూర్చిన; 2) decorated with an inlaid pattern, చుట్టూ కూర్పుతో అలంకరించిన.

**in'land,** (ఇన్‌ల్యాండ్) *a.* * 1) in or relating to the part of a country that is not near the coast or a border, సముద్ర తీరమునకు దూరముగా నున్న దేశమందలి; 2) I. navigation = దేశ మధ్యమునందలి నదులు, సరస్సులు, కాలువలు మొ. వానియందు ప్రయాణం చేయు పడవలు. 3) I. revenue a government body responsible for the collection and administration of direct taxes such as income tax –*n.*, = లు, సుంకములు, ఇతరాదాయము. 4) the interior of a country, సముద్ర తీరమునకు దూరమైన లోన ప్రదేశము.

**in'lay,** (ఇన్‌లే) *vt.* 1) ornament by, setting precious stones etc., in some ground-work, రత్నాదులను కూర్చు; 2) to set pieces of material such as wood, ivory or stone into previously cut slots in a surface to form a decorative pattern, ఒక తయారైన వస్తువుతో కొన్నిటిని కూర్చు లేక పొదుగు.

**in'let, (ఇన్‌లెట్)** *n.* 1) entrance, an opening through which liquid or gas enters a machine or other device, లోపలికి ద్వారము; 2) a narrow stretch of water reaching inland from a sea or lake, తీరరేఖలోనికి చొచ్చుకొనివచ్చిన సముద్రశాఖ; 3) stretch of water between two islands, రెండు దీవులను వేరుచేయు నీటిశాఖ.

**in'ly, (ఇన్‌లీ)** *n.* 1) something that is deep and a secret *adv.*, లోపల రహస్యమైన; 2) in an inward way, లోపల, రహస్యముగా; 3) with deep or intimate understanding, గాఢ అంతరంగిక అవగాహనతో.

**in'mate', (ఇన్‌మేట్)** *n.* 1) dweller occupant, నివాసి, లోపలనున్నవాడు; 2) fellow occupant, సహవాసి, ఇంటిలో కూడనుండు వాడు; 3) somebody who has been confined within a prison or a psychiatric hospital, జైలులో లేక పిచ్చి ఆసుపత్రిలో ఉండువాడు.

**in'most',(ఇన్‌మోస్ట్)** *a.* 1) innermost, మిక్కిలిలోపలి; 2) deepest within, అంతరమైన.

**inn, (ఇన్)** *n.** 1) formerly a hall of residence for students especially those studying law, సత్రము; 2) a place providing food and lodging for travellers, బాటసారుల ఇల్లు; 3) a small hotel or pub offering food and sometimes accommodation, పూటకూళ్ళ యిల్లు.

**in'nate, (ఇనేట్)** *a.* 1) inborn, సహజమైన; 2) natural, స్వభావమైన; 3) relating to qualities that a person or animal is born with, పుట్టుకతో వచ్చిన; 4) forming an integral part of something, అంతర్భాగమైన.

**in-nav'igable, (ఇన్‌నావిగబుల్)** *a.* 1) not possible to pass by ship or boat especially as it is not deep enough and wide enough to allow ships or boats to sail through, ఓడలు పోగూడని, చాలని; 2) not able to be steered or otherwise controlled, అనావశక్యమైన, నావల రాక పోకలకు సాధ్యముకాని.

**in'ner, (ఇన్నర్)** *a.* ** 1) inward, లోని; 2) internal, located near or closer to the centre of something, అంతరమైన; 3) located or happening on the inside of something, లోపల ఉండు; 4) relating to somebody's feelings or happenings in somebody's mind, మేథకు సంబంధించిన.

**in'nermost', (ఇన్నర్‌మోస్ట్)** *a.* 1) most important, private or personal, మిక్కిలి లోపలి; 2) taking place or being situated farthest from the outside, inmost, అంతరతరమైన.

**inn'hold'er, (ఇన్‌హోల్డ(ర్))** *n.* a person who is incharge of an inn or a pub, సత్రపువాడు, పూటకూళ్ల వాడు.

**in'ning, (ఇన్నింగ్)** *n.* 1) turn, సారి, తేప, వంతు; 2) one of the divisions of a game of baseball or soft ball during which each team bats until it makes three outs, బేస్‌బాల్ ఆటలో భాగము; 3) the reclamation of marshy or flooded land from the sea, సముద్రతీరభూమిని ఉపయోగములోనికి తెచ్చుట.

**innings, (ఇన్నింగ్స్)** *n.* 1) the turn of cricket player or team at bating, క్రికెట్ ఆటలో క్రీడాకారునివంతు; 2) the runs scored during the team of a cricket player or team at batting, ఒక వంతులో సాధించిన పరుగులు; 3) a period of opportunity or success or a long active life or career, విజయకాలము.

**inn keeper, (ఇన్‌కీపర్)** *n.* innholder, who is incharge of an inn or pub, సత్రపువాడు, పూటకూళ్ళవాడు.

**in'nocence, innocency, (ఇనోసెన్స్, ఇన్నోసెన్సీ)** *n.* * 1) the state of not being guilty of a crime or offence, నిర్దోషత్వము; 2) freedom from sin, నిష్కళంకత్వము; 3) a lack of experience of the world especially when this results in a failure to recognize the harmful intention of other people, ప్రపంచానుభవము లేక పోవుట; 4) the state of being permitted by law, నేరములేమి; 5) guiltlessness, నిష్కాపట్యము; 6) harmlessness in intention; simplicity, కపటము లేమి.

**in'nocent, (ఇనోసెంట్)** *a.*** 1) guiltless, నిర్దోషియైన, నిరపరాధియైన, తప్పులేని, నేరములేని; 2) inoffensive, హాని చేయని; 3) simple, guiltless –*n.*, సాధువైన, నిష్కపటియైన, కపటములేని; 4) one who is incapable of giving offence, నిరపరాధి, నేరము చేయనివాడు, బుద్ధి బలము లేని వాడు.

**Synonyms :** pure, naive, sinless, blameless

**Antonyms :** guilty, corrupt, sinful, wise

**in-noc-uous, (ఇనాక్యుఅస్)** *a.*1) not intended to cause offence or provoke a strong reaction and unlikely to do so, నిరుపద్రవమైన; 2) harmless in effect, హానిచేయని.

**in'novate, (ఇనోవేట్)** *vt.&vi.* to introduce something new or doing something or a new device, క్రొత్తకల్పనచేయు, క్రొత్తమార్పులు చేయు.

**in-no-va-tion, (ఇనోవేషన్)** *n.* ** 1) something newly invented or a new way of doing things, క్రొత్తకల్పన; 2) the act or process of inventing or introduction of something new, క్రొత్తమార్పు.

**in'no-va'tor,** **(ఇనోవేట(ర్))** *n.* 1) a person who makes new inventions or new devices క్రొత్తమార్పు, చేయువాడు.

**in-nox'ious,** **(ఇనాక్షియస్)** *a.* harmless, నిరుపద్రవమైన, హానిచేయని.

**innu-en'do,** **(ఇన్‌యుయెండో)** *n.* 1) an indirect remark or gesture that usually carries a suggestion of impropriety, సూచన, జాడ, అన్యాప దేశము; 2) a figure of speech, వ్యతిరేకాలంకారము.

**in-nu'merable,** **(ఇన్‌న్యూమరబుల్)** *a.* 1) too many to be counted, లెక్క పెట్టలేని; 2) numberless, అనేకమైన.

**innu-tri-tious, in-nu'tritive,** **(ఇన్‌న్యూట్రిషస్, ఇన్‌న్యూట్రిటివ్)** *a.* 1) something that is not nutritious to the body, not giving sufficient energy to the body, దేహపోషకముకాని; 2) not having any useful things for the body which give strength, నిస్సారమైన, సత్తువ ఇయ్యని.

**in-oc'ulate,** **(ఇనాక్యులేట్)** *vt.* to vaccinate to inject or introduce a serum, antigen or a weakened form of a disease producing pathogen into somebody's body inorder to create immunity, టీకాలు వేయుట.

**in-oc'ulation,** **(ఇనాక్యులేషన్)** *n.* vaccination an injection or introduction of a serum, antigen or a weakened form of a disease producing pathogen into somebody's body in order to create immunity, టీకాలు వేయుట.

**in'odorous,** **(ఇన్‌ఓడొరస్)** *a.* having no smell, వాసనలేని.

**in-of-fen'sive,** **(ఇన్‌అఫెన్సివ్)** *a.* 1) innocent, కోపమును పుట్టించని, సాధువైన; 2) harmless, నిరపరాధియైన; 3) doing no injury, నిరుపద్రవకరమైన.

**in-op'erative,** **(ఇన్‌ఆపరేటివ్)** *a.* 1) not effective or no longer valid or able to be enforced, నిష్ఫలమైన; 2) useless, వ్యర్థమైన; 3) not functioning properly or as usual, సరిగా పనిచేయని.

**in-oppor-tune',** **(ఇన్‌ఆపర్ట్యూన్)** *a.* 1) untimely, అసమయమైన; 2) happening at a bad movement or at an inconvenient time, సమయము తప్పిన.

**in-or'dinate,** **(ఇన్‌ఆర్డినేట్)** *a.* 1) beyond reasonable limits in amount or degree, మితిమీరిన; 2) showing a lack of restraint or control, excessive, హద్దుమించిన.

**in'organ'ic, in-or-gan'ical,** **(ఇన్‌ఆర్గానిక్, ఇన్‌ఆర్గానికల్)** *a.* 1) inanimate, అవయవముల ఏర్పాటు లేని, నిర్జీవమైన, జంతు వృక్ష సంబంధములేని. 2) I. matter = జడ పదార్థము, 3) I. chemistry = నిరింద్రియ రసాయన శాస్త్రము, used to describe chemistry of substance that contain no carbon excluding the oxides of carbon, carbon disulphide, cyanides and their associated acids and salts.

**inos'culate,** **(ఇన్‌ఆస్క్యులేట్)** *vi. & vt.* of 1) *(blood vessels etc.)* join, have terminal connexion, (రక్తనాళములు) కలియు, కొనలందు అంటియుండు; 2) *(of fibers etc.)* be interwoven, నులిచికొని పోవు, మెలికలుపడియుండు.

**input** **(ఇన్‌పుట్)** *n* : 1) what is put in, పెట్టుబడిగా పెట్టినవి; 2) the power supplied to a machine, యంత్రానికి అందించే శక్తి; 3) coded information put into a computer, కంప్యూటర్‌లో పొందుపరచిన సమాచార సాంకేతికము. [contrast opp. output]

**inquest,** **(ఇన్‌క్వెస్ట్)** *n.* 1) judicial enquiry, విచారణ, విమర్శనము; 2) an official enquiry held by a coroner into the facts of a case such as a sudden unexpected death or the discovery of something valuable, (ముఖ్యముగా) దుర్మరణ కారణ విమర్శనము.

**in-qui'etude,** **(ఇన్‌క్వాయిట్యూడ్)** *n.* 1) a worried or restless state of mind, చింత, వ్యాకులత, నెమ్మది లేమి, ఆయాసము.

**in-quire',** **(ఇన్‌క్వైయిర్)** *vt & vi.* 1) to try to discover the facts of a case, విచారించు; 2) to ask questions, అడుగు; 3) ask a question, seek for information, విమర్శించు.

**in-quir'er,** **(ఇన్‌క్వైయిర(ర్))** *n.* 1) a person who questions about something, అడుగువాడు; 2) a person who enquires to discover the facts of a case, విచారించువాడు; 3) somebody who is interested in finding facts by asking questions, జిజ్ఞాసువు.

**in-quir'ing,** **(ఇన్‌క్వైరింగ్)** *p.a* 1) curious to learn new things, పరిశోధించి తెలిసికొనెడి బుద్ధిగల; 2) appearing to want to know or learn something, క్రొత్త విషయము లను తెలుసుకొనువానివలె ప్రవర్తించు.

**in-quir'y, in'quisi'tion,** **(ఇన్‌క్వైరీ, ఇన్‌క్విజిషన్)** *n.* ** 1) question, అడుగుట; 2) search, విచారణ; 3) examination or a formal investigation to determine the facts of a case, విమర్శనము.

**in-quisitive,** (**ఇన్‌క్విజిటివ్**) *a.* 1) curious, విమర్శించి తెలిసికొనెడు బుద్ధిగల; 2) eager for knowledge, శోధించుటయందిష్టముగల; 3) too curious about other people's business, తనకు నిమిత్తములేని సంగతులు తెలిసికొన బోయెడు; 4) prying, meddling, తనకు అడుగ పనిలేని సంగతులు అడిగెడు, అధిక ప్రసంగియైన.

**in-quis'itiveness,** (**ఇన్‌క్విజిటివ్‌నెస్**) *n.* 1) curiosity, తెలిసికొననిచ్చు; 2) trying to know about other people's business, తనకు పనిలేని సంగతులు తెలిసికొనపోవుట; 3) uncontrolled curiosity, అధిక ప్రసంగము.

**in-quis'itor,** (**ఇన్‌క్విజిట(ర్)**) *n.* 1) somebody who asks a succession of relentless and searching or hostile questions, విచారణకర్త.

**inrail',** (**ఇన్‌రెయిల్**) *vt.* 1) a fence around something, చుట్టుగ్రాదికట్టు; 2) to construct to go around something or to cover something by laying something around it, చుట్టుచుట్టు.

**in'road',** (**ఇన్‌రోడ్**) *n.* 1) invasion, పైబడుట; 2) a sudden attack on an enemy camp in roads *n.pl.*, శత్రువులు హఠాత్తుగావచ్చి దేశముపై బడుట; 3) a gradual encroachment on or of something, దురాక్రమణ.

**insal'ivate,** (**ఇన్‌సాలివేట్**) *vt.* to mix food with saliva in the process of chewing, ఉమ్మితో నోటిలో ఊరు ద్రావకముతో (అన్నము) కలిగియున్నట్లు చేయు, ఉమ్మితో కలియజేయు.

**in'sa-lu'brious,** (**ఇన్‌సాల్యూబ్రియస్**) *n.* unwholesome, not pleasant, healthy or wholesome, రోగకారియైన, అనారోగ్యమైన.

**in'sa-lubrity,** (**ఇన్‌సాల్యూబ్రిటి**) *n.* unwholesomeness, showing a complete lack of reason or foresight, రోగకారిత్వము.

**in-sane',** (**ఇన్‌సేన్**) *a.* 1) mad, వెర్రియెత్తిన; 2) lunatic, పిచ్చిపట్టిన, 3) I. hospital. a hospital where lunatic and insane people are lodged and treated, పిచ్చివాండ్ర వైద్యశాల.

**in-san'itary,** (**ఇన్‌శానిటరీ**) *n.* 1) unhealthy, అనారోగ్యకరమైన; 2) dirty or unhygienic and thus likely to cause disease, అపరిశుభ్రము, రోగకారకమైన.

**in-sanity,** (**ఇన్‌శానిటి**) *n.* 1) greediness, తృప్తిలేని, అత్యాశ; 2) extreme foolishness or an act that demonstrates it, అతి మూర్ఖత్వము; 3) legal incompetence or irresponsibility because of a psychiatric disorder, చట్టబద్ధమైన అశక్తత.

**in-sa'tia-bility,** (**ఇన్‌శాటిబిలిటి**) *a.* 1) madness, వెర్రి; 2) lunacy, పిచ్చి; 3) the behaviour of asking for more and more which is impossible to satisfy, సంతృప్తిపరుపలేని కోరికల పరంపర.

**in-sa'tiable, Insatiate,** (**ఇన్‌శాటియబుల్, ఇన్‌సేటియేట్**) *a.* 1) incapable of being satisfied, అసంతుష్టమైన, తృప్తినొందని, అత్యాశగల.

**in'sa-tiety,** (**ఇన్‌శాటియటి**) *n.* 1) greediness, insatiability, తృప్తిలేమి.

**in'scribe,** (**ఇన్‌స్క్రైబ్**) *vt.* 1) write, వ్రాయు; 2) engrave, చెక్కు; 3) message to somebody in a book or on a photograph often when presenting as a gift, అంకితము చేయు; 3) dedicate to write, print or engrave words or letters on a surface, కృతిఇచ్చు; 4) to add a name to a list or book, to write a sign, ఒక పుస్తకంలో లేక పట్టికలో ఒక పేరు చేర్చు.

**in-scrip'tion,** (**ఇన్‌స్క్రిప్షన్**) *n.* 1) a writing engraved on stone, శాసనము, శిలాదులపై చెక్కిన వ్రాత; 2) dedication, కృతి, అంకితము.

**in'scru'table,** (**ఇన్‌స్క్రిటబుల్**) *a.* 1) in hard to interpret because not expressing anything obviously, అతిగాఢమైన; 2) comprehensible, తెలిసికొన జాలని.

**in'sect,** (**ఇన్‌సెక్ట్**) *n.* ** 1) (L. insectum, cut in in+teco, to cut, from its shape) an air breathing invertebrate animal (arthropod) that has well defined segments. e.g. a head, thorax,



abdomen, two antennae three pairs of legs and usually two sets of wings; a small animal that resembles an insect, e.g. a spider or antipede, కీటకము, పురుగు, క్రిమి; 2) an unimportant person viewed with contempt, లెక్క చేయ నవసరము లేని వ్యక్తి.

**in'sectile,** (**ఇన్‌సెక్టైల్**) *a.* pert. to insects, పురుగుల సం.,

**in'secticide,** (**ఇన్‌సెక్టిసైడ్**) *n.* insect-killer, a chemical substance used to kill insects, క్రిమిహారి.

**in'secticidal,** (**ఇన్‌సెక్టిసైడల్**) *a.* of or relating to insecticide, క్రిములను చంపెడు.

**in'sectivore,** (**ఇన్‌సెక్టివో(ర్)**) *n.* 1) an animal that eats insects, a small nocturnal mammal that feeds primarily on insects, moles, shrews and hedgehogs are all insectivores, పురుగులను భక్షించెడు జంతువు; 2) any plant or animal that feeds primarily on insects, క్రిములను తిను మొక్కలు లేక జంతువులు.

**in'se-cure', (ఇన్‌సెక్యూర్(ర్))** *a.* 1) unsafe, అపాయమైన; 2) useful and unprotected, భద్రముకాని; 3) liable to fall down or fall off, పదిలము కాని; 4) apprehensive of danger, భయపడుచున్న.

**in-secu'rity, (ఇన్‌సెక్యూరిటి)** *n.* 1) the state of being unsafe or insecure, భద్రములేని; 2) unsafety, danger, fear, అపాయము; 3) a state of mind characterised by self doubt and vulnerability, రక్షణలేని భావన; 4) an instance or cause of being insecure, అభద్రతాభావము.

**in-sensate, (ఇన్‌సెన్‌సేట్)** *a.* 1) inanimate and thus unable to feel anything, destitute of sense, జడమైన; 2) stupid, బుద్ధిలేని; 3) foolish, మతిలేని; 4) entirey lacking in sympathetic feeling or human kindness, దయ జాలిలేని; 5) lacking in common sense or reasonable thought, సరియైన దృక్పథములేని.

**in-sen'si-bi'lity, (ఇన్‌సెన్సిబిలిటి)** *n.* 1) inanimate in nature and so not able to feel anything, అచేతనత్వము; 2) numbness, కొరడుపారిన స్థితి, తిమురు; 3) not having sympathetic feelings, మనసుకరుగని; 4) unfeelingness, కఠినత్వము.

**in-sen-sible, (ఇన్‌సెన్సిబుల్)** *a.* 1) imperceptible, ఇంద్రియములకు తెలియని; 2) without feeling or consciousness, స్మారకములేని; 3) unaware of or unresponsive to something, కొరడుబారిన; 4) numb, senseless, తిమురెక్కిన, తిమ్మిరెక్కిన; 5) callous, కఠినమైన, క్రూరమైన; 6) unfeeling, మనసు కరుగని; 8) so small or gradual as to be almost imperceptible, గమనించరాని.

**in-sep'ara-bility, (ఇన్‌సెపరబిలిటి)** *n.* incapable of separation, ఎడబాయని, వీడని.

**in-sep'arable, (ఇన్‌సెపరబుల్)** *a.* 1) sharing a close friendship and always seen or found together, ఎడబాయని; 2) so closely linked as to be impossible to consider separately, వీడని, వేరుకాని; 3) incapable of being separated, వేరుచేయ సాధ్యం కాని.

**insert, (ఇన్‌సొట్)** *vt.* *** 1) to put something inside or into something else, నడుమను పెట్టు; 2) to add new material to the body of something especially a text, ప్రవేశపెట్టు; 3) introduce, enter, include *n.*, చేర్చు; 4) a supplement in the form of a single sheet or booklet placed inside a magazine or a newspaper usually as advertising, పత్రికలో వ్యాపార ప్రకటనలు ఉండు అనుబంధ భాగము.

**in-ser'tion, (ఇన్‌సొషన్)** *n.* 1) putting in, adding, నడుమను పెట్టుట; 2) penetration, దూర్చుట; 3) that which is thrust in or added, ప్రవేశపెట్టినది, దూర్చినది.

**in'shrine', (ఇన్‌ష్రైన్)** = enshrine. *vt.* 1) to protect something from change. e.g. in a formal constitution, ప్రత్యేక రక్షణ కల్పించు; 2) to keep or cherish something in a shrine or other special place, ప్రత్యేక ఆలయములో ఉంచు.

**inside', (ఇన్‌సైడ్)** *a.* *** 1) a grammatical word indicating the interior part of something, the part that is enclosed by or surrounded with something or the place or part within internal –n., లోని, లోపలి; 2) internal position, interior –prep. or adv., లోపలి భాగము, లోనిది; 3) within, in, లోగా, లోతట్టుగా, లోపల.

**insid'ious, (ఇన్‌సైడియస్)** *a.* treacherous, slowly and subtly harmful or destructive, కపటమైన, కృత్రిమమైన, మోసమైన.

**in-sight, (ఇన్‌సైట్)** *n.* ** 1) the ability to see clearly and intuitively into the nature of a complex person situation or subject, ప్రవీణత, తెలివి, పరిజ్ఞానము; 2) deep or thorough knowledge, పరిచయము; 3) the ability of a person to understand and find solution to his or her personal problems, అంతరదృష్టి; 4) the perception lacking in some psychiatric disorders that symptoms such as delusions and hallucinations are not objective, చిత్తభ్రమలు యదార్థము కాదను తెలివిడి.

**in-sig'nia, (ఇన్సిగ్నియా)** *n. pl.* 1) a badge of authority or membership of a group, చిహ్నములు; 2) an identifying mark or sign, badges, tokens, decorations, బిరుదులు, లాంఛనములు.

**in'sig-nif'icance, in'sig-nif'icancy, (ఇన్‌సిగ్నిఫికెన్స్, ఇన్‌సిగ్నిఫికెన్సీ)** *n.* 1) something which is not considerable, అల్పము; 2) unimportance, smallness, ముఖ్యము కాని, అముఖ్యత, నిస్సారత.

**insig-nif'icant, (ఇన్‌సిగ్నిఫికెంట్)** *a.* 1) inconsiderable, అల్పమైన; 2) unimportant, ముఖ్యము కాని; 3) too small and unimportant to be relevant, నిస్సారమైన; 4) lacking in power or status, తుచ్ఛమైన; 5) mean, నీచమైన; 6) having little or no meaning, అర్థములేని.

**in'sin'cere', (ఇన్‌సిన్సియర్)** *a.* 1) false, కపటముగల; 2) hypocritical, మోసమైన; 3) not genuine and not reflecting true feelings, నిజముకాని.

**in'sin-cer-ity, (ఇన్‌సిన్సెరిటీ)** *n.* 1) not having genuity and not reflecting true feelings, కపటము; 2) hypocrisy, మోసపు బుద్ధి; 3) duplicity, కృత్రిమము.

**in-sin'uate,** (ఇన్‌సిన్యుయేట్) *vt & vi.* 1) to hint at something unpleasant or suggest it indirectly and gradually, ఉపాయముగాను, మెల్లగాను ప్రవేశపెట్టు, సూచించు; 2) to introduce oneself gradually and cunningly into a position especially a place of confidence or favour, hint, ఒక ప్రదేశము లేక హోదాకు నెమ్మదిగా ప్రవేశించు.

**in-sinuating,** (ఇన్‌సిన్యుయేటింగ్) *p.a.* indirectly suggested something unpleasant artfully to another person, ఉపాయముగా దయను సంపాదించెడు, సూచించెడు.

**in-sin'ua'tion,** (ఇన్‌సిన్యుయేషన్) *n.* 1) indirect, సూచన; 2) hint, suggestion, జాడ; 3) something unpleasant, artfully and indirectly suggested to another person, పరోక్షముగా అనిష్టమైన దానిని సూచించుట.

**in-sin'uative, in-sin'uatory,** (ఇన్‌సిన్యుయేటివ్, ఇన్ సిన్యుయేటరీ) *a.* 1) insinuating, pertaining to something hinting unpleasant or suggesting indirectly and gradually, సూచించెడు.

**in-sip'id,** (ఇన్‌సిపిడ్) *a.* 1) tasteless, రుచిలేని; 2) uniteresting, చప్పని; 3) bland and without flavour, నిస్సారమైన; 4) dull because lacking in character and lively qualities, నిరుత్సాహకరమైన.

**in'si-pid'ity,** (ఇన్‌సిపిడిటి) *n.* 1) tastelessness, చప్పని; 2) bland and without flavour, నిస్సారత; 3) tastelessness, రుచిలేని.

**in-sist,** (ఇన్‌సిస్ట్) *vi.* *** 1) to state or demand something firmly in spite of disagreement or resistance from others, పట్టినపట్టు విడువకుండు; 2) to state something firmly and steadfastly, హఠముచేయు; 3) persist, వాలాయించు, పంతము పట్టు.

**in-sist'ence,** (ఇన్‌సిస్టెన్స్) *n.* 1) continued assertion of something despite disagreement from others, హఠము; 2) persistence, పట్టు.

**in-situ,** (ఇన్‌సిచూ) *adv. adj.* in its natural or original place, యథాస్థానికముగా, యథాస్థానములో.

**in-snare,** (ఇన్‌స్నే(ర్)) *vt.* 1) catch in a snare, ensnare, వలలో తగిలించు; 2) entrap, చిక్కించుకొను; 3) to catch an animal in a trap, దొరికించుకొను; 4) to lure somebody into a bad situation from which it is difficult to escape, అవాంఛిత సందిగ్ధస్థితిలో ఇరికించు.

**in'so-briety,** (ఇన్‌సోబ్రియిటీ) *n.* 1) drunkenness, త్రాగుబోతుతనము; 2) lack of moderation especially in drinking, మద్యము త్రాగుడుతో సంయమనం లేక పోవుట.

**in'sociable,** (ఇన్‌సోషియబుల్) *a.*1) not coming forward readily to mix with others socially, ఒకరితో చేరని; 2) unsociable, కలిసిమెలసి ఉండని; 3) calm and dull in mingling with others, మౌనముగా నుండెడు.

**in-solate,** (ఇన్‌సొలేట్) *vi.* to expose something to sunlight, ఎండబెట్టు.

**in'so-lation,** (ఇన్‌సొలేషన్) *n.* 1) exposure of something to sunlight, ఎండబెట్టుట; 2) sunstroke, వడదెబ్బ; 3) the rate of solar radiation received per unit area, సౌర రేడియో కిరణముల పరిమాణము.

**inso-lence,** (ఇన్‌సొలెన్స్) *n.* 1) haughtiness, అహంకారము; 2) show of agreesive lack of respect in speech or behaviour, గర్వము, అమర్యాదయైన; 3) contemptuous treatment of others, haughtiness, ఆదరణ.

**insolent,** (ఇన్‌సోలెంట్) *a.* insulting, overbearing, rude, showing an aggressive lack of respect in speech or behaviour, అహంకారియైన, అమర్యాదగా నడచుకొను, అవమానము చేసెడు.

**in-sol'uble,** (ఇన్‌సొల్యుబుల్) *a.* 1) incapable of being dissolved in a liquid, కరగని; 2) not able to be solved, కఠినమైన, అధిగమించలేని, గట్టి.

**in-solv'able,** (ఇన్‌సాల్వబుల్) *a.* 1) something which is impossible to solve, తీర్చగూడని, సాధింప గూడని; 2) which cannot be solved, విడదీయుగూడని.

**in-sol'vency,** (ఇన్‌సాల్వన్సీ) *n.* the condition of being unable to pay one's debts, అప్పులు చెల్లించు శక్తిలేమి.

**in-sol'vent,** (ఇన్‌సాల్వంట్) *a.* 1) unable to pay one's debts, అప్పులు తీర్చలేని; 2) relating to people or business that are bankrupt, అప్పులు తీర్చలేక దివాలా తీసిన వారికి సంబంధించిన. 3) somebody who is unable to pay his or her debts –*n.*, ఋణగ్రస్తుడు;

**in-som'nia,** (ఇన్‌సోమ్నియా) *a.* 1) sleeplessness, inability to fall asleep or to remain asleep long enough to feel rested, especially as a problem continuing over time, నిద్రలేమి, నిద్రపట్టమి.

**in-som'nious,** (ఇన్‌సొమ్నియస్) *a.* 1) not having sleep, నిద్రలేని; 2) sleepless, నిద్రపట్టని.

**in-so'much',** (ఇన్‌సోమచ్) *adv.* to such a degree; foll. by that or as, అంత, అంతమటుకు, అట్లు, ఎంతమట్టు కనీస, కాబట్టి.

**insou'ciant, (ఇన్సూసియంట్)** *a.* cheerfully unconcerned or unworried about something, లక్ష్యములేని, జాగ్రత్తలేని, ఉదాసీనమయిన.

**in-spect', (ఇన్‌స్పెక్ట్)** *vt.*** 1) look at or examine, చూచు, పరిశీలనముచేయు; 2) view closely, శోధించు; 3) to examine something carefully in order to judge its quality or correctness, పరీక్షించు; 4) to examine or review something officially, తనిఖీచేయు.

**inspection, (ఇన్‌స్పెక్షన్)** *n.*** 1) looking at carefully, చూచుట, విమర్శనము; 2) examination, పరిశీలనము; 3) a critical examination of somebody or something aimed at forming a judgement or evaluation, పరీక్ష; 4) an official and authoritative examination of something, తనిఖీ.

**in-spect'or, (ఇన్‌స్పెక్ట(ర్))** *n.* ** 1) overseer, పరిశోధనము చేయువాడు, విచారించువాడు; 2) an official who examines something in order to judge its quality or compliance with rules or the law, తనిఖీ చేయువాడు; 3) a police officer of the rank above a sub inspector and below a deputy superintendent, మధ్య శ్రేణికి చెందిన పోలీసు ఉద్యోగి.

**in'spi-ra'tion, (ఇన్‌స్పిరేషన్)** *n.**** 1) breathing in, ఉచ్ఛ్వాసము, ఊపిరి లోనికి దీయుట; 2) supernatural or divine influence on human beings, ఈశ్వర ప్రేరిత జ్ఞానము, దైవజ్ఞానము, ఆవేశము; 3) something that stimulates the human mind to creative thought or to the making of art, సృజనాత్మకతను ప్రేరేపించు చర్య; 4) somebody or something that inspires somebody, ప్రోత్సహించునట్టిది; 5) a sudden brilliant idea, సృజనాత్మక ఆలోచన; 6) the quality of being stimulated to creative thought or activity or manifestation of this, సృజనాత్మకత.

**in-spire', (ఇన్‌స్పై(ర్))** *vt.* ** 1) to awake a particular feeling in somebody, మనసులో తోపించు; 2) to stimulate somebody to do something especially creative work or the making of art, సృజనాత్మక కార్యమునకు ప్రోత్సహించు; 3) to encourage people into greater efforts or greater enthusiasm or creativity, instill –*vi,* ప్రేరేపించు లోనికి తీయు లేక పీల్చు; 4) draw in breath, ఉచ్ఛ్వాసము చేయు, ఊపిరితీయు.

**in-spired', (ఇన్‌స్పైర్డ్)** *a.* 1) animated by supernatural influence, లోపలికి పీల్చబడిన, ఈశ్వర ప్రేరితమైన; 2) brilliant and creative / based on a particular motive or example, ప్రోత్సాహితుడైన.

**in-spirit, (ఇన్‌స్పిరిట్)** *vt.* encourage, to give energy or courage to somebody, ధైర్యమిచ్చు.

**in-spis'sate, (ఇన్‌స్పిసేట్)** *vt.* thicken, to become thicker in consistency or to cause something to thicken especially by boiling or evaporation, చిక్కనచేయు.

**in-spis'sability, (ఇన్‌స్పిసబిలిటి)** *n.* thickening, making a liquid thicker or causing something to thicken, చిక్కనచేయుట.

**in-sta'bility, (ఇన్‌స్టబిలిటి)** *n.* 1) lack of steadiness or firmness, అస్థిరత; 2) the quality of being unstable erratic or unpredictable, uncertainty, unsteadiness, చాంచల్యము.

**in-stable, (ఇన్‌స్టేబుల్)** *a.* 1) unstable, నిలకడలేని; 2) not having stability or firmness, అస్థిరమైన; 3) erratic or unpredictable, unsteady, చంచలమైన.

**instal', (ఇన్‌స్టాల్)** *vt.* ** 1) set, ఉంచు; 2) establish, పెట్టు; 3) place in an office or order, ఉద్యోగాదులయందు ప్రవేశపెట్టు; 4) to coronate, పట్టముగట్టు; 5) to crown, పట్టాభిషేకముచేయు; 6) to put machinery or equipment into place and make it ready for use, యంత్రములను బిగించి పనిచేయుటకు సంసిద్ధము చేయు; 7) to load software onto a computer, కంప్యూటర్‌లో సాఫ్ట్‌వేర్ నింపు; 8) to settle oneself comfortably somewhere, సౌకర్యవంత ముగా స్థిరపడు.

**in'stalla'tion, (ఇన్‌స్టలేషన్)** *n.*** 1) coronation, ఉద్యోగాదులయందు ఉంచుట, పట్టాభిషేకము; 2) the process of putting a piece of equipment or machinery in place and setting it up ready for use, యంత్రములను సిద్ధము చేయుట; 3) to place housing equipment or machinery for a particular use, పరికరములను ఉంచుట; 4) a piece or system of equipment that has been put in place and made ready for use, ఉంచబడినది, స్థాపించబడినది; 5) a military base or camp, సైనిక స్థావరము; 6) the act of appointing somebody to a particular position or of inducting somebody formally into office, నియామకముచేయుట; 7) an art work assembled by the artist involving the arrangement of three dimensional objects or the use of paint and other media directly on walls or floors, కళావస్తువులను ప్రదర్శనకు ఏర్పాటు చేయుట.

**in-stal'ment, In-stalment,** (ఇన్‌స్టాల్‌మెంట్) *n.* 1) a portion of a payment or of a work, వాయిదా సొమ్ము, చెల్లించవలసిన దానిలో కొంత భాగము, ఒకే సారి ఇయ్య (లేక చేయ) బడినది. I, bond 2) one of the parts of something that appears or is presented at intervals, = కిస్తీబంది పత్రము, మొత్తములోని ఒక భాగము.

**in'stance,** (ఇన్‌స్టన్స్) *n.* *** 1) suggestion, కోరుట; 2) solicitation, motion, an occurrence of something, తేప, సారి; 3) a legal proceeding or law suit, న్యాయపరమైన చర్య; occasion, case, సమయము; 4) an example of a particular event or situation, దృష్టాంతము, ఉదాహరణము. – *vt.* 5) mention as a case of example, for instance, ఉదాహరణము కనబరచు, దృష్టాంతముచూపు; 6) as an example, in the first instance, ఉదాహరణగా; 7) something happened first before other events or stages, మొదట జరిగినదిగా.

**in'stant,** (ఇన్‌స్టంట్) *a.* *** 1) immediate, తక్షణమైన; 2) present –*n.*, ప్రస్తుతపు; 3) time, క్షణము, నిమిషము; 4) a day of the current month, ఈ (నడచుచున్న) నెలలోని దినము.

**in'stan-ta'neous,** (ఇన్‌స్టంటేనియస్) *a.* occurring immediately or almost immediately, తక్షణమైన.

**in'stan-taneously,** (ఇన్‌స్టంటేనియస్లీ) *adv.* immediately or at once, తక్షణమే.

**in'stan-taneousness,** (ఇన్‌స్టంటేనియస్‌నెస్) *n.* at that instant only, తక్షణము.

**in'stantly,** (ఇన్‌స్టంట్లీ) *adv.* ** immediately, తక్షణమే.

**in-state,** (ఇన్‌స్టేట్) *vt.* install, to establish somebody in office, ఉంచు, పెట్టు.

**in-stead',** *adv.* *** 1) as a replacement or substitute for something, బదులుగా; 2) lien in, ప్రతిగా; 3) in the place, మారుగా.

**in'step,** (ఇన్‌స్టెప్) *n.*1) the arched middle portion of the human foot between the ankle and toes especially its upper surface, మీగాలు; 2) the part of a shoe that covers the middle portion of the shoe, పాదరక్షకు మధ్య భాగము.

**in'stigate,** (ఇన్‌స్టిగేట్) *vt.* 1) to cause trouble, especially by urging somebody to do something destructive or wrong, దుర్బోధనముచేయు; 2) to cause a process to start, tempt, prompt, induce, పురికొలుపు, ప్రేరేపించు.

**instigation,** (ఇన్‌స్టిగేషన్) *n.* 1) prompting, దుర్బోధనము; 2) causing a process to start, temptation, ప్రేరేపణ.

**in'sti-gator,** (ఇన్‌స్టిగేటర్) *n.* 1) somebody who causes trouble by urging somebody to do something destructive or wrong, దుర్బోధనము చేయువాడు; 2) prompter, ప్రేరేపకుడు.

**in-stil,** (ఇన్‌స్టిల్) *vt.* 1) to pour medicine or another liquid into something drop by drop, drop in, బొట్లుగా పోయు; 2) to impress ideas, principles or teachings gradually on somebody's mind, part, inculcate, మనసుపట్టించు.

**in'stil'la'tion,** (ఇన్‌స్టిలేషన్) *n.* inculcation, the process of impressing ideas, principles or teachings gradually on somebody's mind, మనసున పట్టించుట.

**in'stinct,** (ఇన్‌స్టింక్ట్) *n.*** 1) an informal pattern of behaviour characteristic of a species and shaped by biological necessities such as survival and reproduction, సహజజ్ఞానము, సహజాతము; 2) a natural gift or skill, సహజనైపుణ్యము; 3) a powerful impulse that feels natural rather than reasoned, సహజాతప్రకృతి; 4) animal sagacity, పశుబుద్ధి.

**in-stinc'tive,** (ఇన్‌స్టింక్టివ్) *a.* 1) involuntary, సహజమైన; 2) relating to, prompted by or based on a strong natural impulse, స్వభావమైన; 3) natural, having a particular quality or skill spontaneously and without effort or instruction, జన్మముతో పుట్టిన.

**in'stitute,** (ఇన్‌స్టిట్యూట్) *vt.**** 1) to start or initiate something in an official or formal way, ఏర్పరచు; 2) to appoint somebody to an office especially a religious one, నియమించు; 3) to set up or establish something establish, found, నిర్ణయించు; 4) begin –*n.*, ఆరంభించు; 5) precept, maxim, rule, శాస్త్ర విధానము, నియమము, విధి; 6) institution, స్థాపించబడినది; 7) society, సంఘము; 8) an organization for promoting something such as art, science or the well-being of a group, సమాజము; 9) an educational institution, especially concerned with technical subjects, ఉన్నత అధ్యయనమునకు ఉద్దేశించిన సంస్థ.

**jack-knife,** (జాక్నైఫ్) *n.* folded knife, మడత చాకు.

**jack'ketch,** (జాకెచ్) *n.* a person who hangs criminals who were confined with death punishment, ఉరితీయువాడు.

**jacko-lan'tern** (జాకొలాన్టర్న్) = Ignisatuus, a lantern made from a hollowed pumpkin that has facial features cut out of it, used as a part of Halloween decoration, will-o-the-wisp, గుమ్మడి కాయతో చేసిన దీపం.

**'jackpot** (జాక్పాట్) *n* : a prize set for three successive wins, వరుసగా మూడుసార్లు విజయం సాధించినందుకు ఇచ్చే బహుమతి.

**jack-pudding,** (జాక్ పుడ్డింగ్) *n.* 1) clown, విదూషకుడు. 2) baffoon, వైహాసికుడు.

**jac'obin,** (జాకోబిన్) *n.* 1) a member of a group of left wing extremists founded during the French revolution who opposed the authority of the king, రాజ అధికారమును అంగీకరించనివాడు. 2) a political radical, especially one who holds extreme left wing views, వామపక్ష భావజాల తీవ్రవాది. 3) a variety of pigeon with feathers over the neck and head that grow in the opposite direction to the others, giving it the appearance of having a hood, ఒకజాతి పావురము.

**jaco-binism,** **(జాకబినిజ్మ్)** *n.* 1) the policy of defying the ruling power and installation of revolutionary measures, అధికారధిక్కారము. 2) a political philosophy that supports political radicalism especially one declaring faith in extreme leftwing policies, తీవ్రవాద భావ సిద్ధాంతము.

**jaconet,** **(జాకనెట్)** *n.* a cotton fabric that is like muslin but slightly heavier and is used for clothing and bandages, ఒకవిధమైన సెల్లాగుడ్డ.

**jac'tation,** **(జాక్టేషన్)** *n.* throwing of something so as to fall at something at a distance, వేయుట, విసరుట, రువ్వుట.

**jaculate,** **(జాకులేట్)** *vt.* to throw or to threshing, వేయు, విసరు.

**jac'ulation,** **(జాకులేషన్)** *n.* the act of throwing or threshing of something as to fall at a distance, విసరుట, రువ్వుట.

**jaculatory,** **(జాకులేటరి)** *n.* being thrown or threshed, విసరెడు, రువ్వుట.

**jade,** **(జేడ్)** *n.* 1) old mare, and especially that is worn out through overwork, అలసిపోయిన ముసలి గుఱ్ఱం. 2) a wicked man or a woman, దుష్టముండ. –*vt.* 3) overdrive, అమితమగు ఉరవడితో ముందుకు నడపు. 4) fatigue, tire, weary, to wear somebody out or become exhausted especially through over work, అధిక నష్టముచేత అలయించు.

**jad'ish,** **(జేడిష్)** *a.* 1) vicious, చెడ్డ, దుష్ట, మొండి. 2) no longer creating any interest because of having been exposed to it, విసుగు పుట్టించునట్టి. 3) exhausted especially through work, అలసిపోయిన.

**jag,** **(జాగ్)** *n.* 1) tooth, a sharped projection, పల్లు. 2) a notch or indentation in something, గంటు. 3) a period of intoxication by drugs or alcohol, తాగి మత్తులో ఉన్న కాలము. 4) the state of being intoxicated from drugs or alcohol, తాగిన మైకము. 5) a period of time spent doing something in an uncontrolled or excessive way, తన నియంత్రణలేని కాలము. – *vt.* 6) cut something unevenly to cut notches in something or cut something unevenly, notch, గంటుపెట్టు, రంపపు అంచువలె పండ్లుగా కోయు.

**'jagger** **(జాగ(ర్)** *n* : a tool or wheel with jagged teeth for chistling copra, కొబ్బరి తురిమే కోరము.

**jag'ged,** **(జాగిడ్)** *a.* 1) having notches and teeth or sharp protruding parts or points, రంపపు పండ్లవలె కోయబడిన. 2) having rough and uneven edges or surfaces, సమముగా ఏకరీతిగాలేని.

**jag-gery,** **(జాగరి)** *n.* raw cane-sugar, unrefined brown coloured sugar made in south Asia from the sap of sugar cane or sap of palmtree, బెల్లము.

**jag'gy,** **(జాగీ)** *n.* uneven, jagged, something which is not level or uneven, హెచ్చుతగ్గులుగా నున్న.

**ja'ghir,** **(జాగీర్)** *n.* a piece of land given by a king or lord to somebody in token of recognition of bravery, erudition or something, to own without taxes, ఇనాము భూమి.

**ja'ghir-dar,** **(జాగీర్‌దార్)** *n.* a lord or a feudal having a certain area under his sway, జమీందారు.

**ja-guar,** **(జాగ్వార్)** *n.* the American tiger, a large cat related to the leopard but with a shorter tail and black spots inside black rings on its tawny coat, living mainly in the forests of in North Central America and South America, ఒక విధమైన చిరుతపులి, చిరుతపులి వంటి పులి.

**jah,** **(జా)** *n.* God, especially in Rastafarianism, భగవంతుడు, ఆఫ్రికా కరేబియన్ మత శాఖకు చెందిన పదము. ఈ మత శాఖవారు ప్రాచీన ఇథియోపియా చక్రవర్తిని పూజిస్తారు.

**jai alai,** **(జైఅలై)** *n.* a Latin American game similar to handball, played with baskets fastened to the arm for catching and throwing the ball, చేతి బంతి వంటి క్రీడ. ఇది ల్యాటిన్ అమెరికా ప్రాంతంలో ఆడబడుతుంది. బంతిని పట్టుకొనటానికి, విసరటానికి చేతికి కట్టుకున్న బుట్టలతో ఈ ఆటను ఆడతారు.

**jail,** ★ **(జైల్)** *n.* 1) prison, penitentiary; a secure place for keeping people found guilty of crimes or awaiting legal judgement, చెరసాల, ఖయిదు. –*vt.* 2) to keep somebody in a jail or other secure place , written also as gaol, ఒక వ్యక్తిని జైలులో బంధించుట.

**jail'bird',** **(జైల్‌బాడ్)** *n.* a current or former prisoner, especially somebody with more than one experience of prison, ఖయిదులో పడినవాడు.

**jail'er, Jailor,** **(జైలర్)** *n.* the officer in charge of prisoners in a jail or who is in overall charge of a jail (written also as) gaoler, చెరసాల అధిపతి.

**jalap,** (జాలప్) *n.* a Mexican twining plant of the convolvulus family, the dried tubes of which have a purgative effect, భేదిగడ్డ అనుమందు దినుసు.

**ja'lopy** (జలపి) *n* : old dilapidated motor vehicle, పాతబడి పనికిరాకుండా పోయిన మోటారు వాహనము.

**jam,** ★ (జామ్) *n.* 1) traffic jam, crowd, మనుష్యుల గుంపు, మూక. 2) a difficult, awkard or embarrasing situation, సంక్లిష్ట పరిస్థితి. 3) an instance of something being blocked or prevented from functioning, నిలుపుదల. 4) a blockage of radio or television signals, రేడియో తరంగాల నిలుపుదల. 5) a device that prevents something especially a prerecorded video tape from being copied, నకలు తయారు చేయటానికి నిరోధం. 6) a preserve of fruit spread made from fruit boiled with sugar, తాండ్ర, పండ్లరసములను ఎండబెట్టి లేక ఆరబెట్టి చేసిన ముద్ద. –*vt.* 7) to fill a place with people or things pressed closely together, అణుచు, ఇరికించు. 8) to cause a piece of machinery or equipment to stick or stop working or undergo such a stoppage, పని చేయుట నిలుపుదల అగు. 9) to block up something that functions as an exist passage or means of escape, ద్వారమును మూసివేయు. 10) to apply the breaks of car suddenly and hard, వాహనపుబ్రేకులను గట్టిగా వేయు. 11) to injure a part of the body especially by squeezing it or squashing it, శరీర అంగాలను నలిపివేయు. 12) to push something into a tight space with force, squeeze, ఒత్తు, నొక్కు.

**jam'beux,** (జామ్బూక్స్) *n.* pl. an armour that protects the lower part of the body especially the leg portion, కాళ్ళ కవచము.

**jamb** (జామ్) *n* : side post of a doorway or window, ద్వారబంధము, కిటికీవంటి వాటి నిలుపు బద్దీ.

**jam'book,** (జామ్బుక్) *n.* a whip made of leather, తోలు కొరడా.

**jam'boree,** (జామ్బరీ) *n.* 1) a large scale planned celebration with various events and entertainments, అనేక వినోదాలు, సంఘటనలు కలిగి ఉండే పిల్లల ఆట. 2) a large gathering of the members of the scout or guide movement, అంతర్జాతీయ బాలభట సమావేశము.

**jangle,** (జాంగిల్) *vi.* 1) to make a harsh noise or cause something of metal to make such a noise, గలగలలాడు. 2) to put somebody's nerves or quarrel, విసిగించు. –*vt.* 3) to make a harsh metallic noise, గలగలలాడించు. *n.* 4) a harsh metallic noise, గలగలమనుధ్వని.

**jan'itor,** (జానిటర్) *n.* 1) door-keeper, ద్వారపాలకుడు. 2) caretaker, ప్రతీహారుడు.

**jan'ty,** (జాన్టి) *a.* beautiful, fair, సొగసైన.

**jankers,** (జాన్కర్స్) *n.* a punishment for a service man or woman who has committed a military offence, సైన్యములోని వారికి విధించు శిక్ష.

**January,** ★★★(జాన్యుఅరి) *n.* the first month of the year in the Gregorian calendar. It is 31 days long, ఇంగ్లీషు నెలలో మొదటిది.

**ja-pan',** (జపాన్) *n.* 1) a lecquer that when used to coat wood or metal give a glassy black finish, ఒక విధమైన నల్లని మెరుగు నూనె లేక వార్నీసు. 2) j. silk = జపాను పట్టు. –*vt.* 3) to varnish an object with Japan decorative work that has been coated with Japan or similar kind of varnish, మెరుగు నూనె పూయు, వార్నీషువేయు.

**jape** (జేప్) *n* : a practical joke, తమాషా.

**'japlish** (జాప్లిష్) *n* : a blend of Japanese and English, జపాను, ఇంగ్లీషుభాషల మిశ్రమము.

**jar,** ★(జా) *vi.* 1) clash, విరుద్ధముగా నుండు. 2) quarrel, నిరోధించు. 3) make a harsh grating noise, sound harshly, సుతి కలియకపోవు, చెవికి కష్టముగా ధ్వనించు. 4) to have an irritating or upsetting effect on somebody's nerves or mind, చిరాకెత్తించు. 5) to have a sudden unsettling effect on somebody, ఏకాంతము భంగపరచు. 6) to look or seem bad or inappropriate in the context of something else, వేరొకరి దృష్టిలో చెడుగా కనిపించు. 7) to start vibrating or cause something to start vibrating, కంపన మొందించు లేక కంపించు. 8) to cause injury to a body part or by jolting it, గాయపరచు లేక అగునట్లు చేయు. –*n.* 9) a cylindrial container with a wide mouth and a lid but no spout typically made of glass, plastic or earthen ware, జాడి, పాత్ర. 10) alcoholic drink or a glass of beer, మద్య పానీయము. 11) the state of being open or ajar, కొంత తెరచి ఉన్న స్థితి. 12) gas j. = వాయు సంగ్రహణ పాత్ర. 13) glass j. = గాజుపాత్ర. 14) Measuring j. = మాపక కలశము, కొలజాడీ.

***synonyms :*** speech, dialert, argot, slang

***antonyms :*** babble, nonsense, drivel.

**jar'gon,** (జార్గన్) *n.* 1) unintelligible language;, అపభ్రంశమైన భాష. 2) confused, gibberish, అస్పష్టమైన మాటలు. 3) a language that is used by a particular group, profession or culture especially when the words and phrases are not understood or used by other people, ప్రత్యేక వృత్తిపరమైన భాష.

**jas'mine,** **(జాస్మిన్)** *n.* 1) a tropical or subtropical climbing plant with fragrant white yellow or red flowers, మల్లెచెట్టు, మల్లెపువ్వు. 2) perfume made from the oil of a variety of Jasmine, ఒక సువాసన ద్రవము, సెంటు.

**jas'per,** **(జాస్ప)** *n.* an impure form of chalcedony usually coloured red by iron impurity used for jewellery and ornaments, సూర్యకాంతము.

**jaun'dice,** **(జాన్‌డిస్)** *n.* 1) a condition in which there is yellowing of the whites of the eyes, skin and mucus membranes caused by bile pigments in the blood. It is a symptom of liver disease, పచ్చకామెర్ల రోగము, పచ్చకామాల రోగము. 2) an attitude that is characterized by cynical hostility, jealousy or prejudice, ఒక మానసిక స్థితిలో ప్రపంచాన్ని చూచేవాడు.

**jaun-diced,** **(జాన్‌డిస్డ్)** *a.* affected with jaundice, పచ్చకామాల రోగము గల.

**jaunt,** **(జోన్ట్)** *vi.* 1) stroll, to go on a short journey usually for pleasure, విహరించు, సంచరించు. –*n.* 2) a ramble, a trip especially a short one taken for fun or pleasure, విహారము.

**jaun'ty,** **(జోన్‌టీ)** *a.* 1) happy carefree and confident, హొయలుగల. 2) fashionable and eyecatching in a casual way gentle and mannerly, నీటైన. 3) showy, airy, దంబమైన.

**jave'lin,** **(జావ్‌లిన్)** *n.* 1) a sort of light spear to be thrown or cast in field competitions or used as a weapon, చిన్న యీటె. 2) a field event in which competitors try to throw a javelin as far as possible, ఈటె విసరు పోటీ.


javelin

**jaw,** ★★ **(జా)** *n.* 1) each of the upper and lower bony structures in vertebrates forming the frame work of the mouth and containing the teeth, దవుడ. 2) the grasping, biting or crushing mouth parts of an invertebrate, వెన్నెముక లేని జంతువు కొరకుడుకు వాడే నోటి భాగం. 3) the gripping parts of a wrench, vice etc, రెంచ్,దిమ్మకారు (vice) మొదలగు వస్తువులను పట్టుకొను భాగము. 4) the grasping or destructive power of something, ఒక వస్తువు యొక్క పట్టివేసే, నాశనంచేసే భాగము.

**jaw'bone',** **(జోబోన్)** *n.* a bone of the jaw especially that of the lower jaw, దవుడ ఎముక.

**jaw'tooth,** **(జోటూత్)** *n.* a back tooth, a molar grinder, దవుడ పల్లు.

**jay,** **(జె)** *n.* a noisy bird of the crow family with boldly patterned plumage, పాలపిట్ట.

**'jaywalk** **(జేవాక్)** *vi* : cross the street without regard for traffic, రోడ్డుపై రద్దీని లెక్కచేయకుండా దాటు. –*n.* **jaywalker**

**jeal'ous,** ★ **(జెలస్)** *a.* 1) feeling suspicious about 0 rivals or competitions influence especially in regard to a loved one, అనుమానపడెదు. 2) apprehensive of rivalry , సంశయపడెదు. 3) envious of someone else's achievements or advantageous, అసూయపడెదు.

**jealously,** **(జెలస్‌లి)** *adv.* 1) in a way of suspecting others without any belief, అనుమానముతో, అపనమ్మికతో. 2) in a jealous manner, అసూయతో.

**jeal'ousy,** **(జెలసీ)** *n.* 1) an instance of feeling jealous, అనుమానము. 2) fear of rivalry, అపనమ్మిక. 3) jealous feelings or behaviour, ఓర్వలేని తనము.

***synonyms :*** envy, resentfulness, covetousness

***antonyms :*** tolerance, indifference, liberality.

**jeel,** **(జీల్)** *n.* the marshy ground near a tank or a lake, చెరువు చిత్తడినేల.

**jeans** ★**(జీన్స్)** *n* : trousers made of a heavy twilled cotton cloth and having over - all pockets, బరువు, మందం కలిగిన నూలు వస్త్రంతో తయారైన పాంటు. దీనికి అన్నిరకాల వస్తువులను ఉంచుకోటానికి తగిన జేబుల ఏర్పాటు ఉంటుంది.

**'jeep** **(జీప్)** *n* : a small sturdy motor vehicle with a four wheel drive, నాలుగు చక్రాలను నడిపే ఇంజను గల దృఢమైన చిన్న మోటారు వాహనము – జీపు.

**jeer,** **(జియ(ర్))** *vt.* 1) to shout of laugh at somebody or something as an expression of disgust scorn or other displeasure, ఎగతాళిచేయు. 2) mock at, ridicule, అపహాస్యముచేయు. –*n.* 3) mockery, a scornful laugh or mocking or shout, ఎగతాళి, అపహాస్యము.

**jeer'er** **(జియర్(ర్))** *n.* one who makes mockery, ఎగతాళి చేయువాడు.

**jehoi'ada** **(జియోయిద)** *n.* a small box like article used to drop money from a slit into it to save money saved from their pocket money by children, పిల్లలు తమకు తల్లిదండ్రులిచ్చెడి డబ్బులో నుండి మిగిల్చుకొని దాచెడు పెట్టె.

**je'ho'vah,** **(జిహోవా)** *n.* God's name used in the old testament, హీబ్రూభాషలో దేవుని పేరు.

**je'june,** **(జిజూన్)** *a.* 1) not very fertile, నిస్సారమైన. 2) empty, వట్టి. 3) uninteresting and intellectually undemanding, విసుగు పుట్టించు. 4) lacking maturity or sophistication, చిన్న పిల్లలకు తగిన. 5) lacking or not providing proper nourishment, తగిన పోషణలేని.

**jekyll and Hyde (జెకిల్ అండ్ హైడ్)** *n* : a person of opposite characteristics - good and bad, మంచి, చెడు రెండు రకాల లక్షణాలు కలిగిన వ్యక్తి.

**jell'ied, (జెలీడ్)** *a.* 1) brought to the state of consistence of jelly, ముద్దగా చేయబడిన. 2) set in jelly or covered with a thin layer of jelly, ముద్దతోకూర్చిన లేక పలుచని ముద్దపై ఏర్పాటు చేసిన.

**jell'y, (జెలి)** *n.* 1) a semisolid gelatinous substance, ద్రవమునుగాన గట్టియునగాక కొంచెము జిగటగా నుండు పదార్థము, (చక్కెరతో) పాకముబట్టిన పండ్ల రసము. *vt.* 2) to set or cause something to set into a jelly, గట్టిపడునట్లు చేయు.

**jema-dar', (జమేదార్)** *n.* a non commissioned officer in the army, పటాలములోని ఒక ఉద్యోగస్థుడు.

**'jemmy (జెమి)** *n.* 1) a burglar's short crowbar which can be folded, మడత పెట్టుకోటానికి వీలైన దొంగలు కన్నం వేయటానికి ఉపయోగించే చిన్న పలుగు. *vt* : 2) force open with jemmy, పలుగుతో పగులగొట్టి తెరచు.

**jen'kins, (జెన్‌కిన్స్)** *n.* somebody who boasts others in their presence for achieving something for himself, ఇచ్చకములమారి.

**'jennet (జెనిట్)** *n* : a small Spanish horse, స్పెయిన్ దేశపు చిన్న గుర్రము.

**jen'ny, (జనీ)** *n.* 1) spinning jenny, a big spinning wheel used to spin thread more than one thread at a time used in the early stages, పెద్దరాట్నము. 2) a female donkey, ఆడగాడిద.

**jeo'pardy, Jeopardize, (జపాడి, జపాడైజ్)** *vt.* 1) to put somebody or something at risk of being harmed or lost, hazard, risk, endanger, imperil, తెగించు, సాహసించి అపాయమునకు ఆస్పదముచేయు. *n.* 2) the risk of loss, harm or death, ప్రమాదము. 3) the risk of being convicted when put on trial for a crime, విచారణలో శిక్షపడు అవకాశముగల.

***synonyms :*** risk, dare, imperil, venture

***antonyms :*** guard, determine.

**jeopard, (జపాడ్)** *n.* 1) danger, అపాయము. 2) risk, హాని, గండము. –*vt.* 3) to put somebody or something in jeopardy, తెగించు, సాహసించు.

**jerk, (జాక్)** *vt.* 1) to pull somebody or something with a sudden strong movement, చివుక్కున ఈడ్చు. 2) pull quickly and suddenly, చివుక్కున లాగుకొను. 3) to proceed or cause something or somebody to proceed with bumps and jolts, చిరుక్కున దెబ్బవేయు, కుదుపుతో లాగుకొను. 4) to utter sounds or words suddenly and forcefully from excitement, అకస్మాత్తుగా ఏదో ఒకటి అను. –*n.* 5) a sharp and suddenly arrested pull, ఈడ్పుట, చివుక్కున లాగుకొనుట. 6) a spasmodic pull or strike, చుకురు మట్టవేసిన దెబ్బ. 7) a lift in weight lifting in which a barbell is thrust from shoulder height to above the head, బరువులు ఎత్తే పోటీలలో తలపైకెత్తిన బరువు.

**jer'kin, (జాకిన్)** *n.* 1) a sleeveless coat or jacket worn by men or women, చొక్కాయి. 2) sleeveless tunic often made of leather or plastic, తోలు, ప్లాస్టిక్‌తో చేసిన కోటు.

**jess, (జాస్)** *n.* 1) a short strap with a ring for attaching a leash, fastened round one of the legs of a falcon or other trained bird of prey, అత్తము, డేగను చేతిమీద నెక్కించునప్పుడు చేతికి కట్టుకొనెడు చర్మము. *vt.* 2) to put a jess on a bird, అత్తముతో డేగను బంధించు.

**jes'samine, (జాసమిన్)** *n.* Jasmine, a tropical or subtropical climbing plant with fragrant white, yellow or red flowers, మల్లెచెట్టు.

**jest, (జెస్ట్)** *vi.* 1) to act, write or speak cleverly or humorously about something; joke, sport, పరిహాసముచేయు. –*n.* 2) Joke, ఎగతాళి, పరిహాసము. 3) Your j-s = మీ పరిహాసములు. 4) Uttered in j = పరిహాసముగా వచింపవడిన. 5) Made a j. of = పరియాచక మాడబడెను.

**jest'er, (జెస్ట)** *n.* 1) an entertainer employed at a medieval court to amuse the monarch and the guests, హాస్యగాడు. 2) buffoon, court-fool, విదూషకుడు. 3) somebody who is inclined to joke with others, ప్రసంగము చేయువాడు. 4) King's jester = రాజాస్థాన విదూషకుడు.

**jest'ing, (జెస్టింగ్)** *n.* entertaining or amusing others by jokes and humorous talks, హాస్యము చేయుట.

**jes'uit, (జెసుయిట్)** *n.* member of the society of Jesus, a catholic religious order engaged in religious and educational work world wide, క్రైస్తవుల ఒక తెగవాడు.

**jesu-it'ic, Jesu-it'ical, (జెజియిటెక్, జెజూయిటికల్)** *a.* 1) crafty, కపటమైన, కృత్రిమమైన. 2) deceitful, something or somebody regarded as crafty or scheming especially somebody who uses deliberately confusing terms or ambiguous words to deceive others, వంచనయైన.

**jesus, (జీసస్)** *n.* 1) a Jewish religious teacher who lived from about 4 BC to AD 33. His life and teachings form the basis of Christianity, Christians believe, he is the son of God, ప్రభువగు ఏసుక్రీస్తు. 2) in Christian science, the highest human, embodiment of the divine idea, మానవ స్వరూపములోని దైవము.

**jet,** ★(జెట్) *n.* 1) a dense black variety of the mineral lignite, cut and polished and used for jewellery and other ornaments; ధార, a thin concentrated steam of liquid, air or gas that is forced under pressure from a nozzle or opening, ఒక విధమైన నల్లరాయి. 2) a small opening or nozzle for letting out a stream of liquid or any fluid, to be emitted, or emit something in a thin powerful stream; వాయుయానము చేయు, to travel by air, especially by modern passenger aircraft, a spurt, సన్నని రంధ్రము. –*vt.* ధారగా పంపు. –*vi.* ధారగా కారు.

**jet'sam,** (జెట్సమ్) *n.* 1) cargo or equipment that either sinks or is washed ashore after being thrown over board to lighten the load of a ship in distress; Float sam, అపాయము కలుగనున్నప్పుడు సముద్రములోనికి ఓడ నుండి త్రోసివేయబడు సామాగ్రి. *n.* 2) things that have been discarded as useless or unwanted, ఓడ నుంచి పారవేసిన అనుపయోగ వస్తువులు.

**jetty,** (అ) *n.* 1) a landing pier , ఓడ సరుకుదిగు తావు. 2) a wall or other barrier built out into a body of water to shelter a harbour, protect a shore line from erosion, wharf, మనుష్యులు ఓడలోనికి పడవలలోనికి పోవుటకును వచ్చుటకును నీటిలోనికి రాళ్ళతో గట్టువలె కట్టిన కట్టడము. –*a.* 3) as black as or shiny as the mineral jet, మిక్కిలి నలుపైన.

**jew,** ★(జూ) *n.* 1) somebody who lived or was born in ancient Judah. Hebrew, యూదియా దేశస్థుడు. 2) somebody whose religion is Judaism, యూదు మతావలంబి. 3) J's ear = యూదుని చెవులు. 4) Worth a J's eye = మంచి మూల్యమైనది.

**jew'el,** ★(జూయిల్) *n.* 1) an ornament made of gem stone placed in a setting of gold; silver or other metal, ఆభరణము, నగ. 2) gem, a precious stone such as a diamond or a saphire, రత్నము, మణి. 3) a small crystal or precious stone used as a bearing in a watch, చేతి గడియారములో 'బేరింగు' వలె పనిచేయునది. 4) a fine example of a particular type of person or thing, గర్వకారణమైన వ్యక్తి.

**jewe'ler, Jew'eller,** (జూయిలర్) *n.* a dealer in or maker or repairer of jewels, నగలు చేయువాడు, ఆభరణముల వర్తకుడు, రత్న వర్తకుడు.

**jew'ellery, Jew'elry,** ★★(జూయిల్రి) *n.* 1) articles worn on the body for decoration like rings, necklaces, bracelets etc., jewels, నగలుచేయువాడు, ఆభరణముల వర్తకుడు, రత్నవర్తకుడు. 2) gems , రత్నములు. 3) the art or trade of a jeweller, నగలపని లేక వర్తకము.

**jew'ish,** (జూయిష్) *a.* 1) pert. to or practising Judiasm, యూదియా దేశస్థుల సం. 2) belonging to or relating to a people descended from the ancient Hebrews, యూదు మతస్థులకు చెందిన. 3) relating to or practising Judaism, యూదులకు చెందిన.

**jew's-'harp',** (జూస్హార్ప్) *n.* a small musical instrument held between the teeth and played by plucking a protuding metal tongue having a soft tanging sound, మోర్సింగు అనువాద్య విశేషము.

**jib',** (జిబ్) *n.* 1) a small triangular sail in front of the main or only mast of a sailing ship, ఓడ యొక్క ముందరి తెరచాప. 2) the projecting arm of a crane, 'క్రేన్' యొక్క బరువులు ఎత్తే పొడవైన బాహు భాగము. *vi.* 3) refuse to move on, కదులుటకు నిరాకరించు. 4) to be reluctant to do anything, ఏమీ చేయటానికి ఇష్టపడకపోవు.

**jib'-boom,** (జిబూమ్) *n.* an extension of the spear that sticks out from the front of a sailing ship (bowsprit) and supports the jib, ఓడ యొక్క ముక్కు కర్ర.

**jibe** (జైబ్) *vi* : be in harmony, agree with, సమన్వయం కలిగివుండు.

**jiff** [also **jiffy**] (జిఫ్, జిఫీ) *n* : a short time, a twinkling, క్షణకాలం.

**jig,** (జిగ్) *n.* 1) a lively folk dance in triple time with kicking or jumping steps, నాట్యము, చిందులుత్రొక్కుట. 2) a piece of music to which a jig is danced, నాట్యమునకు అనుగుణమైన సంగీతము. *vt.* 3) to move around or cause something to move around, వేగముగా గంతులువేయు.

**'jiggle** (జిగల్) *vt.* shake lightly, కొద్దిగా కదిపివేయు, కంపింపచేయు. *vi* : shake a little, కంపించు.

**jigjog,** (జిగ్జాగ్) *n.* a jerk that is experienced while sitting and travelling in a cart, బండిలో కూర్చున్నప్పుడు దేహమునకు కలుగు కుదుపు.

**jig'ot,** (జిగోట్) *n.* a piece of flesh cut from the leg of an animal, కాలి మాంసము.

**jilt,** (జిల్ట్) *n.* 1) somebody who abruptly breaks of a relationship with a lover, మోసకత్తె. *vt.* 2) to break off a romantic relationship with some body abruptly, ప్రేమ బంధమును అకస్మాత్తుగా త్రెంచుకొను.

**jim-crow** (జిమ్క్రో) *adj* : 1) discriminating against Negroes, నీగ్రోలకు వ్యతిరేకంగా విచక్షణ చూపునట్టి. (eg : *a jimcrow town*) 2) set apart for the use of the Negroes only, నీగ్రోలకు మాత్రమే ప్రత్యేకించబడిన. (eg : *a jimcrow bus.*)

**jim-jams**[1] **(జిమ్‌జామ్స్)** *n* : 1) delirious talk, సంధి ప్రేలాపన. 2) a fit of depression or nervousness, నరాల బలహీనత వల్ల ఏర్పడే అపస్మారక స్థితి.

**jin-gal', (జింగాల్)** *n.* a type of small gun, ఒక విధమైన చిన్న తుపాకి.

**jingle, (జింగాల్)** *vi.* 1) to (make) a light tinkling or clinking sound, గలగలలాడు, ఘల్లుఘల్లుమను. –*n.* గణగణమను ధ్వని, ఘల్లు ఘల్లుమను ధ్వని. 2) to make or have a sound or rhyme that is catchy or repetitious, తేలికగా గుర్తించదగు ధ్వని వచ్చుట.

**jin-gili, (జిన్‌జిలి)** *n.* the sesame seeds used for production of oil widely used in Asian and South Asian cooking, తిలలు.

**jin-rick'shaw, (జిన్‌రిక్షా)** *n.* Rickshaw, a small vehicle with two wheels and a seat for passengers, pulled along by somebody walking in front of it used especially in Asia, మనుష్యునిచేత ఈడ్వబడు ఒక విధమైన బండి.

**job, ★★★ (జాబ్)** *n.* 1) an activity such as a trade or profession that somebody does regularly for pay or a paid position doing this, మక్తాకు అనగా మొత్తమునకు ఒప్పుకొన్న పని. 2) an occasional or casual work, కూలిపని. 3) an individual piece of work of a particular nature, petty work, చిల్లరపని. 4) a computer programming task run as a single application or unit, కంప్యూటర్ ప్రోగ్రామును వినియోగించు. –*vi.* 5) work by service and live, కూలినాలి చేసుకొని బ్రతుకు.

**job'ber, (జోబ(ర్))** *n.* one who lives by a job or casual work, కూలినాలి చేసుకొనువాడు.

**job'bery, (జోబరీ)** *n.* 1) Jobbling, చిల్లరపని. 2) the corrupt practice of making private gains from public office or an instance of this, taking bribes, లంచము పుచ్చుకొనుట. 3) official corruption, రాజకార్యముల యందు పక్షపాతమును అన్యాయమును చేయుట.

**jock-ey, ★(జోకీ)** *n.* 1) rider of horse in races, especially a professional, పందెపు గుర్రములను పరుగెత్తించువాడు. 2) somebody whose work involves the use or operation of a particualr device, vehicle or object, ప్రత్యేక యంత్రచోదకుడు. *vt.* 3) to ride a race horse especially as a professional jockey, పందెపు గుర్రమును నడుపు.

**jo-cose', (జకోస్)** *a.* 1) with a playful joking disposition playfully humorous in style, ఎగతాళియైన. 2) jocular, పరిహాసమైన.

**joc'ular, (జోక్యుల(ర్)** *a.* 1) intended to be funny, పరిహాసమైన, సరసమైన. 2) fond of joking, jesting, రసికుడైన, పరిహాసేచ్ఛగల.

**joc'ularity, (జోక్యులారిటి)** *n.* 1) playful joking disposition, పరిహాసము. 2) playful, jesting, సరసత, రసికత.

***synonyms :*** humour, wit, joke, waggery

***antonyms :*** sorrow, gravity

**joc'und, (జోకండ్)** *a.* 1) playful and humorous in style, ఉల్లాసముగల. 2) merry, cheerful and full of good humour, వేడుకగా ఉన్న.

**jocun'dity, (జొకండిటి)** *n.* gaiety, mirth, పరిహాసము, సంతోషము.

**'jodhpurs (జాడ్‌ప(ర్)జ్)** *n* : long breaches tight from the knee downwards worn by a horse rider, గుర్రపు స్వారీ చేయు వ్యక్తి ధరించే పైజామా. ఇది మోకాళ్ళ నుంచి క్రింది దాకా కాలును పట్టి బిగుతుగా ఉంటుంది.

**'joey (జోయి)** *n* : 1) young Kangaroo, కంగారూ పిల్ల. 2) the young of any animal, జంతువు పిల్ల.

**jog, (జాగ్)** *vt.* 1) to give a light push or shake to something, కదిలించు. 2) shake, త్రోయు. –*vi.* 3) to progress at a slow dull pace, ఊగులాడుచు పోవు. 4) to run at a slow steady pace, నెమ్మదిగా పరుగెత్తు. 5) to run at a slow steady pace, as a fitness exercise, శరీర వ్యాయామునకై పరుగెత్తు. 6) move along at a slow steady pace, నెమ్మదిగా నిశ్చలముగా నడచు. 7) a slow steady pace or motion, నిశ్చలమైన నెమ్మది నడక.

**jog'gle, (జొగిల్)** *vt & n.* 1) to shake something gently, కదిలించు. 2) a gentle shaking action or motion, కుదుపు. 3) a joint between two pieces of masonry or concrete in which a projection on one fits into a recess of the other, అదురు, గోడ నిర్మాణపు అతుకు. *vt.* 4) to join pieces of masonry or concrete with a joggle, అతుకుతో నిర్మించు.

**join, ★★★(అ)** *vt.* 1) connect, చేర్చు. 2) combine, కూర్చు. 3) unite, కలుపు. 4) unite, జతచేయు, జోడించు. –*vi.* చేరు, కలియు. 5) combine, కూడు.

***synonyms :*** unite, attach, associate, assemble

***antonyms :*** separate, disconnect, part, detach

**join'er, (జోయిన(ర్))** *n.* 1) carpenter, somebody who is trained or skilled in making the wooden components of buildings usually the finished wood, work, వడ్లవాడు. 2) a formal acceptance of an issue offered in a law suit, ఆసక్తితో పాల్గొనువాడు.

**join'ery, (జోయినరీ)** *n.* 1) carpentry, the visible finished wood work in a building. e.g. door frames, window frames, వడ్లపని. 2) the work of a joiner or the techniques that a poor joiner uses, వడ్రంగిపని.

**join'hand', (జొయిన్ హాన్డ్)** running hand, cursive hand writing, కలిపివ్రాత.

**joint, ★★★(జొయిన్ట్)** *n.* 1) any of the parts of the body e.g. the elbow, knee or skull where bones are connected; hinge, కీలు. 2) node, కలుపు, గణపు. 3) attachment of an additional piece, అతుకు. –*a.* 4) owned in common by two or more people or concerns, ఉమ్మడిగానున్న. 5) existing and operating in combination, సమష్టిగానున్న. 6) united, combined, కూడియున్న. – *vt.* 7) to the place where parts or pieces of something are joined together, చేర్చు. 8) join, connect, కూర్చు, కీళ్ళుపెట్టి చేర్చు. 9) j. proprietor = సమిష్టి యజమాని. 10) j. family property = సమష్టి సొత్తు. 11) j. family = సమిష్టి కుటుంబము. 12) j. labour = సమిష్టి పరిశ్రమ. 13)j. stock company = సమిష్టి పరిషత్తు. 14) j. heir = సమిష్టి వారసుడు. 15 )j. estate = సమిష్టి ఆస్తి. 16) j. chair = ఉమ్మడికుర్చి. 17) j. ring = వివాహములో భార్యభర్తలు మార్చుకొను ఉంగరము. 18) j. tenancy = భాగస్వామిగా ఉండుట.

**joint'ly, (జొయింట్లీ)** *adv.* 1) together, కలసి. 2) unitedly, జతా, సమిష్టిగా. 3) in conjunction with or incooperation with a person or organization, పొత్తుగా, ఉమ్మడిని.

**jointure, (జొయించ(ర్))** *n.* property or an estate settled on a woman, by her husband at the time of her marriage, to take effect in the event of his death, స్త్రీ ధనము.

**joist, (జొయిస్ట్)** *n.* 1) one of the pieces of timber to which the laths of a roof or ceiling are nailed, ఇంటి కప్పులోవేయు వాసము, డాబా కమ్మి, కడ్డీ. 2) any of the parallel beams of wood metal or concrete that support to a floor, roof, or ceiling, దంతెలు, ఇంటి కప్పు, అంతస్తు లేక నేలకు ఆధారంగా ఏర్పరచిన సమాంతర కొయ్య పలకలు.

**joke, ★★(జోక్)** *n.* 1) a funny story, anecdote, or piece of word play that gets passed round and repeated, పరిహాసము. 2) something funny said or done to make people laugh, పేకాట, పేకాటలో ఒక ముక్క. 3) A practical j = నిజమైన పరిహాసము. *vt & vi.* 4) jest, పరిహాసము చేయు. 5) to tell funny stories or say or do things to make somebody laugh, హాస్య ప్రసంగములను వినిపించు. 6) to be trying to be amusing rather than serious or earnest, ఉగ్రముగా ఉండకుండుట.

**joker, (జోకర్)** *n.* 1) somebody who frequently makes jokes or plays jobs on other people, పరిహాసకుడు. 2) an extra playing card in a pack, bearing a picture of a jester, that in some games can be substituted for other cards, పేకాట, పేకాటలో ఒక ముక్క.

**joking, (జోకింగ్)** *n.* making jokes or playing jokes, something done with good humour and amusing, పరిహాసము చేయుట.

**jokingly, (జోకింగ్లి)** *adv.* 1) jestingly, ఎగతాళిగా. 2) with the intention of making a joke, rather than a serious comment or suggestion, పరిహాసముగా.

**jol'liness, Jol'lity, (జోలినిస్, జోలిటి)** *n.* 1) cheerful, joking or celebratory, behaviour, ఉల్లాసము. 2) gaiety, mirth, ఉత్సాహము.

**jol'ly, ★(జోలి)** *a.* 1) friendly and cheerful, especially in a hearty or exuberant way, ఉల్లాసముగల. 2) merry, mirthful, ఉత్సాహము గల. 3) happily festive in mood or tone, నీటైన. 4) fine, handsome, విలాసవంతుడైన.

***synonyms :*** merry, joyful, happy, sprightly

***antonyms :*** mournful, depressed, sullen, glum

**jolly along, (జోలి అలాంగ్)** *tran. v.* to keep somebody happy or cooperative by using flattery or encouragement (informal), పొగిడి లేక ఉబ్బివేసి ఒక వ్యక్తిని సంతోషంగా, సహకారిగా ఉంచడానికి ప్రోత్సహించు.

**jol'ly-boat, (జోలిబోట్)** *n.* a small boat carried on a largership, often one kept hoisted, ఓడలో నుండు చిన్న పడవ.

**jolt, (జోల్ట్)** *vi.* 1) to bump and down or shake from side to side while missing, కదలు, కుదులు. –*vt* 2) to shake or jerk suddenly and violently or to make somebody or something or jerk suddenly and violently as a result of sudden movement, shake, కదలించు, కుదిలించు, ఎత్తివేయు. –*n.* 3) a sudden violent movement or blow, a sudden shock or jerk, కదులుట, కుదలింపు.

**jolt'head, (జొల్ట్‌హెడ్)** *n.* 1) a dull headed fellow, మందమతి. 2) dunce, మూఢుడు, జడుడు.

**john'quil, (జాన్క్విల్)** *n.* a flowering plant native to Southern Europe that is a variety of narcsus, having intense fragrant, golden-yellow short tubed flowers, జాజిపువ్వువంటి ఒక పువ్వు.

**jos'tle,** (జొస్‌ల్) *vt.* 1) to knock or bump against somebody or to push or elbow somebody deliberately, పైనబడు. 2) hustle, elbow, త్రోసికొనిపోవు.

**jot,** (జొట్) *n.* 1) very small amount, రవంత. 2) a little, a particle, లేశము. –*vt.* 3) note down briefly, to write down something hastily for later reference, టూకీగా వ్రాసికొను.

**jour'nal,** (జానల్) *n.* 1) somebody's written daily, record of personal experiences rather more elaborate and detailed than a diary, dairy, దినచర్య పుస్తకము. 2) a magazine or periodical especially one published by a specialist or professional body for its members, news-paper, వార్తాపత్రిక. 3) a book for recording daily transactions especially in double entry book keeping, జమాఖర్చుల పుస్తకము. 4) the official daily record of proceedings kept by an association or body, especially a legislative body or parliament, అధికారిక రికార్డు.

**jour'nalism** ★(జానలిజ్మ్) *n.* 1) the profession of gathering, editing and publishing news reports and related articles for newspapers, magazines, television or radio, పాత్రికేయ వృత్తి. 2) writing or reporting for the media, as a literary genre or style, వార్తా సమర్పణ విధానం.

**journalist,** ★★(జానలిస్ట్) *n.* 1) the editor of a journal, వార్తాపత్రిక వ్రాయువాడు. 2) somebody who works as a writer or editor for a news paper or magazine or for television or radio, పాత్రికేయుడు.

**jour'nalize,** (జానలైజ్) to keep a journal or record something in a journal, దినచర్య పుస్తకములో ఎక్కించు.

**journey,** ★★★(జాని) *n.* 1) a trip or expedition from one place to another, ప్రయాణము. 2) tour, యాత్ర. 3) a gradual passing from one state to another regarded as more advanced e.g. from innocence to more matured awareness, అభివృద్ధి లేక ఎదుగుదలలోని వివిధ దశలు. 4) The fatigues of j = ప్రయాణాయాసము. 5) Resumed his j = పునఃప్రయాణము నారంభించెదు. 6) A week's j = వారము దినముల ప్రయాణము. 7) To return form a.J.= ప్రయాణము నుండి మరలి వచ్చుట. 8) May the j. be pleasant = ప్రయాణము సుఖకరమగు గాక. 9) To j. abroad = విదేశములకు పోవు. –*vi.* 10) to travel to a place or over a particular distance, ప్రయాణము.

**jour'neyman,** (జానిమన్) *n.* 1) an artisan who has completed an apprenticeship and is fully trained and qualified but still works for an employee, రోజుపనివాడు. 2) a mechanic hired to work by the day, కూలివాడు. 3) some body who is a competent and reliable performer or exponent without being brilliant or outstanding, సాధారణమైన నైపుణ్యముగల పనివాడు.

**jour'ney-work,** (జానివాక్) *n.* work done by the day, కూలి పని, రోజుకూలికి చేయుపని.

**joust,** (జూస్ట్) *n.* 1) a tilting match, a form of mock combat on horse back in medieval times held between two mounted men in full armour who charged at and tried at unseat each other with a lance, బల్లెముతో గుర్రముపైనుండి వేడుకకు పోట్లాడుట. –*vi.* 2) to take part in a joust, బల్లెపు యుద్ధములో పాల్గొను. 3) to take part in a contest against others, పోటీలో పాల్గొను, గుర్రములపై నుండి బల్లెముతో వేడుకకు పోట్లాడుట.

**jove** = Juptier, (జొవ్) 1) by jove, బుధుడు, బుధగ్రహము. 2) used to convey surprise or to emphasize a conviction, అమ్మో.

**jo'vial,** (జొవియల్) *a.* 1) cheerful in mood or disposition, ఉల్లాసముగల. 2) merry, gay, jolly, ఎల్లప్పుడును సంతోషముగా నుండెదు.

***synonyms :*** kindly, good-hearted, gleeful, good-humoured

***antonyms :*** solemn, sad, serious, grim

**jovi-ality, Jo'vialness, Jo'vialty,** (జొవియాలిటి, జొవియల్‌నిస్, జొవియాల్టి) *n.* 1) jolity, ఉల్లాసము. 2) the nature of being always cheerful in mood or disposition, ఎల్లప్పుడు సంతోషముగా నుండు గుణము.

**jowl,** (జవుల్) *n.* 1) the cheek, especially a prominent one, చెంప. 2) the jaw especially the lower jaw, దవుడ. 3) a flaccid plum fold of flesh under somebody's chin, మెడ క్రింద వ్రేలాడుతూ ఉండే చర్మము. 4) a dewlap under the neck of cattle or a wattle on the neck of a bird, కొన్ని జంతువుల మెడ క్రింద వేలాడుతూ ఉండే చర్మం, గంగడోలు.

**jowler,** (జవుల(ర్)) *n.* a heavy-jawed hound (as the beagle), పెద్ద దవుడలు గల వేట కుక్క.

**joy,** ★★(జొయి) *n.* 1) gladness, సంతోషము. 2) delight, ఆనందము. 3) feelings of great happiness or pleasure especially of an elevated or spiritual kind, happiness, ఉల్లాసము. 4) something that brings happiness or a pleasurable aspect of something or something that is seen as a source of happiness, ఆనందమును తెచ్చునది. *vt.* 5) derive joy from something or to give somebody joy, సంతోషపరచు, పొందు.

**joyance,** **(జొయన్స్)** *n.* feeling or expression of joy, ఆనందము, ఉల్లాసము.

**joyful,** **(జొయిఫుల్)** *n.* 1) full of joy or feeling, expressing or showing joy, ఆనందభరితుడైన. 2) glad, happy, సంతోషముగల. 3) J.news = something news or a message that brings joy or happiness to somebody, సంతోషవార్త.

***synonyms :*** cheerful, blissful, delighted, glad

***antonyms :*** gloomy, sad, solemn, morose

**joy'fully,** **(జొయిఫులీ)** *adv.* 1) in a happy and gay manner, సంతోషముతో. 2) gleefully, సంతోషముగా.

**joy'fulness,** **(జొయిఫుల్‌నిస్)** *n.* happiness, ఆనందము.

**joy'less,** **(జొయిలిస్)** *a.* without joy, lacking in warmth or happiness, సంతోషములేని.

**joy'ous,** **(జొయిఅస్)** *n.* 1) full of joy especially of a fervent and unrestrained nature, joyful, glad, సంతోషముగల. 2) giving joy, making people happy or joyful, సంతోషకరమైన.

**ju-bilant,** **(జూబిలన్ట్)** *a.* 1) feeling or expressing great delight over a success, achievement or victory, ఉల్లాసమైన. 2) exulting, triumphant, జయకీర్తనలు పాడుకొన్న.

**ju'bi-la'tion,** **(జూబిలేషన్)** *n.* 1) exultation, సంతోషము. 2) uninhibited rejoicing in the celebration of a victory or success, జయకీర్తనలుపాడు, జయధ్వని.

**ju'bilee,** **(జూబిలీ)** *n.* 1) a time or season of celebration, ఉత్సవము. 2) an act or period of jubilation, పండుగ. 3) a significant anniversary of an important event such as a wedding or some other memorable event, festivity, ఏబది సంవత్సరముల కొకసారి ఏదేని ఒక విషయమును గురించి జ్ఞాపకార్థము చేయు పండుగ. 4) The Hindu Grand J = హోళీ పండుగ.

**Ju'daism,** **(జూడియిజ్మ్)** *n.* 1) the religion of the Jews that has its basis in the Bible and the Talmud. In Judaism God is the creator of every thing and the source of all goodness, యూదియా మతము. 2) Jewish religious practices, customs and culture as a way of life, యూదియా మత జీవన విధానము.

**'judas¹** **(జూడస్)** *n* : 1) Judas Iscariot, a disciple of Jesus who betrayed Jesus to the enemies, ఏసుక్రీస్తును శత్రువులకు అప్పగించిన ఒక క్రీస్తు శిష్యుడు. 2) (a+) a person who betrays a friend, స్నేహితునికి ద్రోహం తలపెట్టే వ్యక్తి.

**'judas²** **(జూడస్)** *n* : a peephole in a door, బైటవారిని చూసి గుర్తించుటకై తలుపులో ఏర్పరచిన చిన్న రంధ్రము.

**'judder** **(జబ(ర్))** *vi* : 1) vibrate violently making noise, ధ్వనిచేస్తూ తీవ్రంగా కంపించు. 2) oscillate in intensity in singing, సంగీతంలో స్థాయిని మార్చిమార్చి పాడుట.

**judge,** **★★★(జడ్జ్)** *n.* 1) a lawyer of high rank who supervises court trails, instructs juris and pronounces sentence, న్యాయాధిపతి. 2) a person, sometimes one of several appointed to assess entries or performances in competitions and decides on the winner or winners, తగవరి. 3) critic, పరీక్ష చేయువాడు. –*vt. & vi.* 4) to act as a judge of a legal case, hear and determine, తీర్పుచేయు. 5) think, consider, విమర్శించు, ఆలోచించు, తలచు. 6) J.well = to act as a judge in a competition or as an adjudicator to pronounce officially on the entries. యుక్తముగా నిర్ణయించు. 7) j. ill = అయుక్తముగా నిర్ణయించు. 8) j. wrongly = అధర్మ నిర్ణయము. Civil j. = దావాలు తీర్మానించు న్యాయాధికారి. 9) Criminal j. = నేరములను తీర్మానించు న్యాయాధికారి. 10) Hight Court j. = ఉన్నత న్యాయస్థానాధికారి.

**judg'ment,** **★★(జడ్జ్‌మంట్)** *n.* 1) understanding, తెలివి, వివేకము. 2) opinion, అభిప్రాయము. 3) the decision arrived at and pronounced by a court of law, తీర్పు, విధి. 4) punishment, శిక్ష. 5) according to one's j. ఒకని నిర్ణయము ననుసరించి. 6) Divine J. = ఈశ్వర నిర్ణయము. 7) J. day = విచారణ దినము. (Bible). 8) J. hall = న్యాయస్థాన ముందు సావడి. 9) J. seat = ధర్మాసనము, న్యాయాసనము.

**ju'dicatory,** **(జుడికేటరి)** *n.* 1) a system of adminstering justice, న్యాయ విధానము. 2) court of law. –*a.* pert. to a judge, distributing justice, relating to a legal system or to judges or judgement, ధర్మసభ, న్యాయసభ.

**judicature,** **(జుడికేచ(ర్))** *n.* 1) the administration or dispensation of justice, న్యాయ విచారణ, న్యాయసభ. 2) the power or office of a judge or a judge's tenure of office, అధికారము. 3) a body of judges or of people holding judicial power, న్యాయాధీశుల వర్గము. 4) a law court or a system of law courts, న్యాయస్థానముల విధానము.

**ju-di'cial,** **★★(జుడిషల్)** *a.* 1) relating to a body of judges or to the system of administering justice, న్యాయ విచారణ సం. 2) relating to judges in performance their duties or to the judgement of a court of law, న్యాయమునకు సూక్ష్మ ధర్మమును తెలిసికొనెడు. 3) critical, impartial, నిష్పక్షపాతమైన. 4) j. decision = న్యాయస్థాన నిర్ణయము. 5) j. proceding. = వ్యవహారములలో న్యాయస్థానము లొసగు తీర్పులు.

**ju-dici'ary,** (జూడిషియరి) *n.* 1) a country's system of law courts, న్యాయసభ విధానము. 2) a country's body of judges, ధర్మాసనము, న్యాయాధికారులు. 3) the branch of a country's central adminstration that is concerned with dispensing justice, ప్రభుత్వమువారి న్యాయశాఖ. *adj.* 4) relating to courts, judges and judgement, న్యాయమూర్తులకు సంబంధించిన.

**ju-di'cious,** (జూడిషియస్) *a.* 1) wise, తెలివిగల. 2) prudent, showing wisdom, good sense or discretion often with the underlying aim of avoiding trouble or wastage, వివేకము గల.

**ju-di'ciously,** (జూడిషియస్లి) *adv.* 1) wisely, వివేకముగా. 2) prudently, తెలివిగా. 3) discretiously, నేర్పుగా.

**jug,** ★(జగ్) *n.* 1) a large vessel with a swelling body and narrow mouth for liquors, కూజా. 2) a large container for liquids typically of earthen ware or glass with a handle and a narrow mouth usually closed with a cork, ద్రవములు పోయు పెద్దపాత్ర.

**jugg'le,** (జగ్ల్) *vi.* 1) playtricks by sleight of hand, గారడీ విద్యలుచేయు, కనుకట్టు విద్య చేయు. 2) to keep several objects in motion in the air at the same time by throwing them and catching them in quick succession, అనేక వస్తువులను ఒకేసారి ఎగురవేసి పట్టుకొను. 3) to keep adjusting one's grip or stance in order to balance objects being held, ఒక వస్తువును పట్టుకొనుటలో శ్రమపడు. 3) to manipulate data in order to deceive, కంప్యూటర్‌లో వివరాలను మోసం చేయటానికి మార్చు. *–n.* 4) trick by sleight of hand, an imposture, గారడీ విద్య, మాయ.



**jug'gler,** (జగ్లర్)) *n.* conjurer, somebody who can juggle, especially an entertainer who juggles for a living, గారడీవాడు.

**jug'glery,** (జగ్లరి) *n.* legerdemain, sleight of hand, గారడీ.

**ju'gular,** (జగ్యులర్)) *n.* pert . to the neck, pert. to the throat, మెడలోని పెద్ద నెత్తుటి నాళము. *–a.* మెడ సం.

**juice,** ★★(జూస్) *n.* 1) the extractable liquid that is contained in fruit or vegetables or a drink made from this liquid, రసము. 2) the sap of vegetables, the fluid part of animal's matter, ద్రవము, పాలు, పసరు, గుజ్జు. 3) a natural fluid or secretion of the body, శరీరమునుండి స్రవించు సహజ ద్రవము. 4) the liquid that comes from a piece of meat when it is roasted or otherwise cooked, ఉడకబెట్టిన మాంసము నుంచి వెలువడే ద్రవము. 5) any liquid extract or essence especially from Biological matter, వినిర్గత ద్రవము.

**juiceless,** (జూస్‌లెస్) *a.* 1) not having any essence inside of something, నిస్సారమైన. 2) lack of any juice or secretion of any kind, రసములేని. 3) meaningless, సారములేని.

**jui'cy,** (జూసీ) *a.* 1) containing a lot of juice, రసముగల. 2) containing juice, సారముగల, ద్రవముగల. 3) repaying effort by providing plenty of stimulation and food for thought, కుతూహలము పుట్టించు. 4) containing scenes or details that evoke interest because of their sensational nature, సంచలనము కలిగించు. 5) extremely profitable or productive, లాభాపేక్ష చూపించు. 6) desirable in a sexual way, లైంగికముగా కోరదగు.

**ju'jube,** (జూజూబె) *n.* 1) a tree belonging to the buckthon family that has small yellow flowers and plum shaped dark - red edible fruits very common in Asia, రేగుచెట్టు, బదరీ వృక్షము. 2) fruit of the Jujube tree, రేగుపండు.

**'jukebox** (జూక్‌బాక్స్) *n* : a mechanical box which plays a selected musical recording when a coin is inserted, నాణెమును వేయటంతో ఎన్నిక చేసుకున్న సంగీతాన్ని వినిపించ గల ఒక యంత్ర సాధనం గల పెట్టె.

**ju'lep,** (జులెప్) *n.* 1) a sweet drink especially one in which medicine is taken, పానకము, కషాయము. 2) spirit (e.g. whisky), mixed with mint and ice, పొదీనా రసము, మద్యము, మంచు కలిపిన ద్రవము.

**Ju'ly,** ★★(జులై) *n.* the seventh month of the year in the Gregorian calendar made up of 31 days, ఇంగ్లీషు నెలలో ఏడవది.

**jum'ble,** (జంబుల్) *vt.* 1) to mix things together without order so that they are no longer neat or ordered, కలియగలుపు. *– n.* 2) to muddle things up in the mind, గందరగోళము. 3) a confused mixture, గలిబిలి, కలియగలుపుట.

**'jumbo** (జంబొ) *n* : 1) a very large person, animal or thing, అతి పెద్ద పరిమాణం గల మనిషి, జంతువు లేక వస్తువు. 2) (a jumbo jet) a large jetliner capable of carrying 300 passengers, మూడువందలమంది ప్రయాణీకులను తీసికొనిపోగల జంబోజెట్ విమానము. 3) any group or committee with a large number of executives, అధిక సంఖ్యలో నిర్వాహకులు గల సంఘము. (eg : *a jumbo cabinet*)

**jump,** ★★★(జంప్) *vi.* 1) to bent the knees and push the whole body quickly up of a surface or the ground, దుముకు. 2) to pass from one side of something to the other side by jumping, leap, దాటు, గంతు. –*n.* 3) act of leaping, దుముకుట.

**junc'tion,**★★ (జంక్షన్) *n.* 1) a place where two or more objects, roads or rail road lines join, meet or cross, సంధి. 2) the joining of things or their joining state, joining, meeting, సంగమము, సంతన, కలియుట. 3) a connection between electrical wires or cables, విద్యుత్ కలయిక.

**junc'ture,** (జంక్చర్) *n.* 1) a point in time especially an important or critical one, ముఖ్య సమయము. 2) place or point of union, తరుణము, సంకటపువేళ.

**June,** ★★★(జూన్) *n.* the sixth month of the year in the Greogorian calendar made up of thirty days, ఇంగ్లీషు నెలలలో ఆరవది.

**jun'gle,** ★(జంగ్ల్) *n.* 1) a thicket of tree, bush wood etc., an area of tropical rain forest covered with vegetation so close that it is largely impenetrable, అరణ్యము, అడవి. 2) any area covered with dense vegetation, బలమైన చెట్లతో కప్పబడిన భాగం. 3) a tangled or confusedness, చిక్కుతో కూడినది.

**jungle gym,** (జంగ్ల్ జిమ్) (*pl.* jungle gyms) *n.* a framework of interlocking metal, wooden, or plastic bars on which children can climb, ఒకదానితో ఒకటి కలిపి లోహము, కొయ్య లేక ప్లాస్టిక్ దండ ములతో పిల్లలు ఎక్కటానికి వీలుగా చేసిన చట్రము.

**jun'gly,** (జంగ్లీ) *a* . pert. to a jungle or related to a jungle, అడవిగా నున్న, అడవి సంబంధమైన.

**jun'ior,** ★★(జూనియర్) *a.* 1) yonger, relating to youth, childhood or children, చిన్న. 2) lower, inferior, వెనుకటి, తరువాతి, క్రింది. –*n.* 3) smaller than the standard or expected size, a younger person, చిన్నవాడు. 4) inferior person, వెనుకటి వాడు, క్రిందివాడు. 5) relating to or involving school children between the ages of 7 and 11 years, 7 నుంచి 11 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలు.

**jun-ior'ity,** (జూనియారిటి) *n.* one youger or one not advanced in age, కనిష్ఠత్వము, బాల్యము, చిన్నతనము.

**ju'niper,** (జూన్పర్) *n.* an ever green tree or shrub with small purple cones resembling ferries., చౌకుమానువంటి చిన్న చెట్టు.

**junk,** ★(జంక్) *n.* 1) a flat bottomed sailing boat, popular in Chinese waters, చీనా ఓడ. 2) the fibrous material discarded for disposal, పాత త్రాటిపీచు. 3) discarded things or things regarded as worthless, పనికిరాని వస్తువులు. 4) second hand goods offered for sale, అమ్మకానికి ఉంచిన వాడివేసిన వస్తువులు. 5) a salted and dried flesh or meat, ఉప్పువేసిన మాంసము.

**junket,** (జంకిట్) *n.* 1) a dessert made from milk that has been setup with rennet, ఫలాహారము, మిఠాయి. 2) a trip taken at somebody's else's expense especially one taken by a politician at public expense, ఇతరుల ఖర్చుతో జరిపిన యాత్ర. 3) an outing excursion or party of any kind, వినోద పరిచే సందర్భము.

**jun'keting,** (జంకిటింగ్) *n.* a party, excursion or outing of any kind, విందు.

**jun'to,** (జన్టో) *n.* 1) Junta, a council or other legislative body within the government in some parts of South or Central America, ముఖ్యమంత్రుల సభ. 2) a group of military officers who have taken control of a country following a coup detet, కుట్ర తరువాత ఉద్భవించిన కొత్త పాలకులు. 3) a small group of people, especially one secretly assembled for a common goal, ఏదో ఒక మార్పు కోసం రహస్యంగా ఏర్పడిన దళం.

**ju'piter,** (జూపిట(ర్)) *n.* 1) the largest planet in the solar system; fifth in order from the sun, బృహస్పతి గ్రహము, పెద్ద గ్రహము. 2) the chief God amongst the Romans, రోమను దేశస్థుల యొక్క పెద్ద దేవుని పేరు. 3) Jupiter's cycle of 60 years = అరుబది వత్సరముల పరిమితిగల బార్హస్పత్యమానము.

**'jural** (జూరల్) *adj* : 1) relating to law, చట్టమునకు సంబంధించిన. 2) of rights and obligations, హక్కులు, బాధ్యతలకు సంబంధించిన.

**ju'rassic** (జూరాసిక్) *adj* : relating to the period of the later Mesozoic era when large dinosaurs lived and first birds and mammals appeared, మొసొజొయిక్ శకంలో రెండవ భాగంలో డైనొసార్లు నివసించిన (కాలము) ఈ కాలంలోనే పక్షులు, క్షీరదాల ఆవిర్భావం జరిగిందని భావిస్తున్నారు.

**juridi'cal,** (జూరిడికల్) *a.* relating to the distribution of justice, judges, to the adminstration of the law or to law in general, న్యాయ విచారణ సంబంధమైన, న్యాయశాస్త్ర సంబంధమైన.

**ju'ris-con'sult, (జూరిస్‌కన్‌సల్ట్)** *n.* 1) one who is consulted on law, స్మృతిశాస్త్రజ్ఞుడు. 2) being an expert in law who gives advice on legal matters, especially in relation to civil or international law, ధర్మశాస్త్ర కోవిదుడు.

**ju'ris-diction, ★★(జూరిస్‌డిక్షన్)** *n.* 1) extent of authority, అధికారము యొక్క హద్దు. 2) district over which any authority extends, అధికారమునకు లోగా ఉండు దేశము. 3) limit of j. = అధికారమునకు లోబడి యుండెడు దేశ పరిమితి. 4) within j. = అధికారమునకు లోబడి యుండెడు దేశ సరిహద్దులలో.

**ju'risdic'tional, (జూరిస్‌డిక్షనల్)** *a.* pertaining to or connected with the extent of authority and its enforcement, అధికారమునకు చెందిన, హద్దుల సం.

**ju'ris-pru'dence, (జూరిస్‌ప్రూడన్స్)** *n.* 1) the science of law, or the philosophy of law, ధర్మశాస్త్రము. 2) system of law or the body of laws applied in a particular country or state, న్యాయ విధానము. 3) a branch of law or the law as it applies to a particular area of the life, న్యాయశాస్త్రములో ఒక విభాగము.

**juris-pru'dent, (జూరిస్‌ప్రూడంట్)** *a.* knowledgable in the science or philosophy of law, ధర్మశాస్త్రము తెలిసిన.

**ju'rist, (జూరిస్ట్)** *n.* 1) one who is versed in the science of law, ధర్మశాస్త్ర పండితుడు. 2) a student or graduate of law, న్యాయశాస్త్ర విద్యార్థి, పట్టభద్రుడు.

**ju'ror, (జూర(ర్))** *n.* 1) juryman, a member of a jury especially in a court of law, పంచాయితీ వారిలో నొకడు. 2) somebody who has sworn an oath. e.g. an oath of allegiance, ప్రమాణముచేయు వ్యక్తి.

**ju'ry, ★★(జూరి)** *n.* 1) a committee of judicators or examiners or a group of people usually twelve people chosen to give a verdict on a legal case that is presented before them in a court of law, కోర్టు వలన నియమింపబడిన పంచాయతీ వారు. 2) a group of people who judge a competition, పోటీలో విజేతను నిర్ణయించు సంఘము.

**knight'hood, (నైట్‌హుడ్)** *n.* 1) knight the rank, title or occupation of a knight, అను బిరుదు; 2) the qualities of chivalry, bravery and honour thought to be characteristics of a knight, పరాక్రమం, ధైర్యం, గౌరవభావం వంటివి యోధుని గుణాలు.

**knit, (నిట్)** *vt.* **1) to interlock loops of wool, together, అల్లు, ముడివేయు; 2) unite closely, దగ్గరగా చేయు, చేర్చు; 3) contract into wrinkles, ముడుతలు పడునట్లు చేయు; 4) to k. eye-brow – *n.*, భ్రుకుటీబంధన మొనర్చు; 5) a method or style of knitting, అల్లిక.

**knit'ter, (నిటరి)** *n.* one who knits or somebody who is a professional for knitting and producing knitted garments, అల్లువాడు,అల్లికపని చేయువాడు.

**knitting, (నిటింగ్)** * *n. 1)* the act or process of making knitted items or fabric by hand held needles or by machine, అల్లిక వస్తువులు తయారుచేయుట; 2) an item that is in the process of being knitted, అల్లినట్టిది.

**knit'ting-needle', (నిటింగ్ నీడిల్)** *n.* a needle used for knitting, అల్లిక సలాకము లేక సూది.

**knit wear, (నిట్ వే(ర్))** *n.* garments made from knitted fabric, అల్లిక దుస్తులు.

**knives, (నైవ్స్)** *n.* pl. of Knife.

**knob, (నాబ్)** *n.*1) any rounded lump or part projecting from the surface of something, గుబురు; 2) a hard protuberance or a rounded projcting part attached to a door, drawer, appliance or other object used as a handle or a dial or switch, గుబ్బ; 3) a raised ornament in carved wood - work, ఉబ్బెత్తుగా అలంకరణ కోసం చెక్కబడిన వస్తువు.

**knock,** **(నాక్)** *vt.* ***1) to strike loudly against something such as a door with the knuckles or an object in order to attract attention, కొట్టు, తట్టు; 2) strike, దెబ్బవేయు; 3) to make a regular rapping noise that is usually caused by faulty fuel combustion –*vi.*, టకటకమని శబ్దం చేయు. కొట్టుకొను; k.up= అలసిపోవు. k. with a stick = కఱ్ఱతో కొట్టు. k. with a fist = పిడికిలితో కొట్టు. k. one's head against a rock= తన తలను ఱాతిని బెట్టి కొట్టుకొను. k. down= క్రిందకు పడగొట్టు. –*n k. around* = ఒకరిని దుర్భాషలాడు. k. back చాలా వేగంగా పానీయాన్ని ముఖ్యంగా మద్యాన్ని త్రాగు; a blow struck against somebody or something or a collision with somebody or something, దెబ్బ; a stroke on door, తలుపు తట్టుట.

**knock'down',** **(నాక్ డౌన్)** *n. 1)* a powerful emotional or physical blow such as to overthrow, క్రింద పడగొటు దెబ్బ; 2) a reduction in the price of something, ఒక వస్తువు ధరలో తగ్గుదల; 3) an introduction to somebody *adj.*, అ; *4)* having an overwhelming powerful or very damaging affect, చాలా శక్తివంతమైన ప్రభావముగల; 5) reduced or very cheap, చౌక అయిపోయిన.

**knocker,** **(నాక(ర్))** *n.* 1) a metal fixture attached with hinges to the door of a house used for knocking on the door, తలుపునకు వేయు చేతినిడి; 2) somebody who finds fault with somebody or something, unfairly, అన్యాయంగా విమర్శ చేసేవాడు.

**knock'-kneed,** **(నాక్‌నీడ్)** *a.* 1) having a condition in which the legs are permanently bent so that the knees are close together and the ankles are spread far apart, లోపలికి వంగిన మోకాళ్ళు; 2) the knees of somebody with knock knee, గాడిద కాళ్ళుగల.

**knoll,** **(నోల్)** *vt.* 1) to ring a bell slowly or produce a slow ringing sound as a sign of mourning or to announce a death or funeral, knell, ring, (గంట) వాయించు; -*vi.* వాగు. –*n.* వాయింపు, knolling; a small rounded hill or mound, తిప్ప.

**knop,** **(నోప్)** *n.* a small decorative knob, అలంకారంకోసం ఉంచిన చిన్న గుబ్బలు.

**knot,** **(నాట్)** *n.* **1) a usually hard lump shaped object formed when a strand of something like string or rope is interlaced with itself or another strand and pulled tight,ముడి; 2) any of a number of set ways of joining or securing lengths of rope thread or other strands by trying the material togethr or around itself, పొడవు పెంచెడి విధానము; 3) a tightly tangled mass of strands that are hard to separate, విడదీయరాని బంధము; 4) a piece of material such as ribbon or braid tied in a knot or bow and is used as a decoration, ముడివంటి ఆకారంతోచేసిన అలంకరణ; 5) a hard patch on a tree out of which a branch or stem grows, చెట్టుపై ఏర్పడు గట్టి ముడి; 6) a lump on a tree trunk or branch, చెట్టుపై ఏర్పడు గట్టి భాగము; 7) a hard dark coloured patch in cut wood at a point where a branch or stem formerly grew out of the tree, కోసిన కొయ్యపై ఏర్పడి ఉన్న గట్టి రంధ్రము; a tie; 8) an intricacy. difficulty, కష్టమైన విషయము; 9) group, గుంపు, సమూహము; 10) nuptial, k. చెట్టుకొమ్మ మొదలగువాని గుంపు, కణుపు; = పెండ్లిలో వధూవరుల వస్త్రములకు వేయు ముడి; k. = slip, జారిపోయెడు ముడి, దూముడి. –*vt.* 11) tie or form into a k., ముడివేయు; 12) unite closely, చేర్చు.

**knot'grass',** **(నాట్‌గ్రాస్)** *n.* a creeping plant with prominent nodes on its stems and small pink flowers considered a troublesome weed, దుబ్బ, చిగిరింత గడ్డి.

**knothole,** **(నాట్‌హోల్)** *n.* a hole in wood where a knot has fallen out or been removed, ముడి రంధ్రము.

**knot'ted,** **(నాటిడ్)** *a.* 1) tied in a knot, tangled up in knots or made using decorative knots used to describe a plant that has stems with swellings resembling knots, full of tied or tangled, knots, ముళ్ళుగల; 2) entangled, చిక్కైన.

**knot'ty,** **(నాటి)** *a.* 1) full of tied or tangled knots, ముళ్ళుగల; 2) intricate, చిక్కైన; 3) very difficult to understand or solve, పరిష్కరించుటకు కష్టమైన; 4) containing or marked with many knots, knot work *n.*, ముడులుగల కొయ్యపని; 5) a type of decorative weaving produced by interlacing and tying knots in the cords, ముడులతో అందముగా అల్లిన వస్త్రము.

**knotty pine,** **(నాటి పైన్)** *n.* pine wood that has many knots in it. Use: paneling, furniture, చాలా ముడులు ఉన్న పైన్ కొయ్య లేక కర్ర. ఉపయోగం : గృహోపకరణాల తయారీ, చెక్కలుగా తయారుచేయుట.

**knot work,** **(నాట్ వర్క్)** *n.* decorative weaving produced by interlacing and tying knots in cords, దారాలకు ముడులు వేసి ఒకదానితో ఒకదానిని కలిపి కట్టి అందంగా అల్లికచేయుట.

**know,** **(నో)** *vt.* ***1) to have information firmly in the mind or committed to memory, తెలిసికొను; 2) perceive, understand –*vi.*, ఎఱుగు; 3) to believe firmly in the truth or certainty of something, జ్ఞానము కలిగియుండు; 4) to have a thorough understanding of something through experience or study, to possess knowledge, ఎఱిగియుండు.

**know'able,** **(నోవబుల్)** *a.* something fit to know, ఎఱుగదగిన, తెలిసికొనదగిన.

**know-all,** **(నోఆల్)** *n.* somebody who professes to know more or better than any one else about everything, అన్నీ తెలిసిన వ్యక్తి.

**know-how, (నో హౌ)** *n.* to practical ability and knowledge necessary to do something, పనిచేయు విధానము.

**know'ing, (నోయింగ్)** *p.a.* 1) suggesting that somebody knows a secret or something that others are unaware of, తెలిసిన; 2) aware of things and able to act cleverly and judge shrewdly, జ్ఞానముగల; 3) done on purpose, తెలియజేసిన; 4) capable of being known, నేర్పుగల.

**know'ingness, (నోయింగ్‌నెస్)** *n.* 1) ability to act cleverly, బుద్ధిసూక్ష్మత; 2) artfulness, నేర్పు; 3) skilfullness, చతురత.

**know'ledge, (నాలెడ్జ్)** *** *n.* 1) clear awareness or explicit information of a situation or fact, తెలిసికొనుట; 2) general awareness or possession of information, facts, ideas, truths or principles, ఎఱుక; 3) apprehension, తెలివి; 4) instruction, information, learning, విద్య, జ్ఞానము; 5) acquaintance, పరిచయము; spiritual k. = ఆత్మజ్ఞానము. acquiring k. = జ్ఞానార్జనము చేయుట. eager after k = జిజ్ఞాసా పిపాస. according to one's k. = స్వీయ పరిజ్ఞానమున‌నుసరించి. without the k. of = ఎఱుకలేకుండ. with the k. of = ఎఱుకతో. to come to the k. of = తెలిసికొను.

**knowledgeable, (నోలెడ్జ్‌బుల్)** *adj.* 1) possessing or showing a great deal of knowledge, awareness or intelligence, తెలిసికొనదగిన, జ్ఞానము కలిగించు.

**known, (నోన్)** *a.* ** 1) generally recognised as proven to be something, తెలిసిన; 2) certain and well established, ప్రసిద్ధమైన. – *p.p.* of know. k. quantity = వ్యక్తరాశి.

**knuc'kl'e, (నకల్)** *n.* 1) the joint of a finger especially a joint connecting a finger to the hand, వ్రేలి కనుపులేక గణుపు; 2) one of the rounded projections above the knuckle that appears on the back of a hand when a fist is made, పిడికిలి బిగించినపుడు గుండ్రముగా ఏర్పడు భాగము; 3) the cylindrical part of a hinge through which the pin passes, మడతబందులో గుండ్రముగా ఉండి మేకు దూర్చెడి భాగము.

**ko'dak, (కొడక్)** *n.* trade mark for a hand held small portable photographic camera invented by George Eastman in 1888 and for photograph supplies such as films, చిన్న ఫోటోగ్రాఫులు తీయు యంత్రము యొక్క వ్యాపార నామము.

**kodo-millet, (కొడో మిలెట్)** *n.* అరుగ.

**koni'meter(scope), (కోనిమీట(ర్) స్కోప్)** *n.* an instrument for measuring the amount of dust in the air, గాలిలోని దుమ్మును కొలిచెడి యంత్రము.

**koniology, (కొనియాలజి)** *n.* the study of air borne dust and its effects on the environment, గాలిలో ఏర్పడు దుమ్ము వాతావరణంపై దాని ప్రభావమును తెలుపు శాస్త్రము.

**kook (కూక్)** *n.* a crazy or eccentric person, అస్థిర, విచిత్ర ప్రవర్తన గల వ్యక్తి.

**ko'ran, (కొరన్)** *n.* the sacred text of Islam, believed by Muslims to record the revelations of God to Muhammad, ఖురాను, మహ్మదీయుల వేదము.

**kraft (క్రాఫ్ట్)** *n.* a strong, smooth, brown paper used for covers and wrappers of books, కవర్లు, పుస్తకాల అట్టలకు ఉపయోగించే గట్టి, నున్నని గోధుమరంగు కాగితము.

**krait, (క్రయిట్)** *n.* an extremely poisonous snake native to Southeast Asia that has brightly coloured bands on its back, తుట్టె పురుగు, నాగుబాము, కట్లపాము.

**krill (క్రిల్)** *n.* a erustacian of the sea that feeds on plankton, సముద్రంలో ప్లాంక్టన్‌ను ఆహారంగా తీసుకొనే ఒక రకం ఎండ్రకాయ, సముద్రపు పీత.

**kris, (క్రిస్)** *n.* a Malaya and Indonesian dagger with a wavy two edged blade, బాకు, కటారి.

**'krypton (క్రిప్‌టన్)** *n* : an inert gaseous element of the noble gas group, వాతావరణంలో కనిపించే ఒక మందని వాయువు. (దీనిని హీలియం దీపాలలో వినియోగిస్తారు).

**ksha-triya, (క్షత్రియ)** *n.* 1) the second of the four Hindu castes, originally a royal and warrior caste. In modern times its members are professionals administrators or military personnel, క్షత్రియ కులము; 2) a member of the Kshatriya caste, క్షత్రియుడు; 3) of or pertaining to the Kshatriya caste or of a member of the caste –*a.* క్షత్రియ సం.

**'kudos (క్యూడస్)** *n.* glory, renown, వైభవము, ప్రతిష్ఠ.

**'kung-'fu (కుంగ్‌ఫూ)** *n.* a Chinese method of fighting without weapons, ఆయుధాలు అవసరం లేకుండా పోరాడే ఒక చైనీయుల పద్ధతి.

**'Kuomain'tang (క్యూమిన్‌టాంగ్)** *n.* a Chnese national party organised by sanyat-sen చైనాలో సన్యట్‌సేన్ స్థాపించిన చైనా జాతీయ పార్టీ.

**'kurbash (కు(ర్)బాష్)** *n.* a whip used in awarding punishment, శిక్షను అమలు పరచుటలో ఉపయోగించే ఒక కొరడా.

**kv (కెవి)** *abbr.* for kilo volt

**kw (కెడబ్ల్యు)** *abbr.* kilo watt

**kyak (కియక్)** *n.* a pack sack, సరుకులు మూలకట్టే సంచి.

**'kymograph (కైమగ్రాఫ్)** *n.* an instrument to measure and record variatious of the motion or fluid pressure of muscles, కండరాలలోని ద్రవాల చలనాన్ని, ఒత్తిడిని కొలిచి నమోదు చేసే యంత్ర పరికరము.

**kymographic** – *adj.*

**ky'phosis (కైఫొసిస్)** *n.* excessive outward curvature of the spine, వెన్నుపాము బయటకు కనపడునట్లు బాగా వంగి యుండుట. గూని.

**kyphotic** – *adj.*

**L** (ఎల్) *n.* 1) the twelfth letter of English alphabet in the higher case, ఆంగ్ల అక్షరమాలలో పన్నెండవ పెద్ద అక్షరము. 2) a Roman numeral denoting 50, యాభై అను సంఖ్యను సూచించు రోమన్ సంఖ్య. 3) a thing shaped like L, ఎల్ ఆకారంలోని వస్తువు. (eg : *The pipe is connected with an L bend.*) 4) a symbol that denotes a learner in driving, కారు నడుపుట నేర్చుకొనువాడు అని సూచించు సంకేతము. (eg : *Keep an L board when you are trying to learn driving.*) 5) a symbol for the 12th of a series, వరుసలో 12వది అని సూచించు సంకేతము. (eg : *the fifth seat in the L row.*)

**La!** (లా) *interj.* used to show surprise or to emphasize what is being said, అదిగో చూడుము.

**la'bel,** (లేబల్) ** *n.* 1) a piece of paper, fabric or plastic attached to something to give instructions about it or identify it, ఉల్లాకు, చీటి; 2) a word or phrase used to describe a person or group used to identify *–vt.*, ఒకనిపేరు, సరకు వ్రాసిన విలాసము; 3) to attach a label to something as an identification or to give instructions, affix a *l.* to, పేరు విలాసము వ్రాసి అంటించు.

**la'bial,** (లబియల్) *a.* 1) in, on, close to or involving the lips or the labia, పెదవుల సంబంధ; 2) pert. to lips, formed by the lips *n.*, పెదవులతో పలుకునట్టి; 3) a sound formed by the lips, పెదవులతో పలుకునట్టి అక్షరము, ఓష్ఠ్యము.

**labio-den'tal,** (లెబియోడెంటల్) *a.* 1) pronounced with the upper teeth resting on the inside of the lower lip as in the sounds 'f' and 'v' *–n.*, దంత్యోష్ఠ, పెదవులను దంతములను కలిపి పలికెడు; 2) a letter which can be pronounced by joining the lips and teeth, పెదవులను దంతములను కలిపి పలికెడు అక్షరము.

**la-bor, labour** (లెయిబ(ర్)) *** *n.* 1) work done using the strength of the body, శ్రమము; 2) toil, కష్టము; 3) exertion, work, పాటు; 4) the process of giving birth to a baby from when the contractions start to the baby's delivery, or the time taken for this process, ప్రసవ వేదన; 5) travail, pains, కానుపు నొప్పులు; *–vi.* 6) to work hard especially at physical work, శ్రమపడు; 7) to struggle to do something very difficult or very tiring, కష్టపడు; 8) toil, work, పాటుపడు; 9) to be in the process of giving birth to a baby, ప్రసవ వేదనపడు, నొప్పులు పడు, కష్టపడిచేయు; *–vt.* pain of *l.* = ప్రసవ వేదన. bodily *l.* = దేహ పరిశ్రమ. Unpaid *l.* ప్రతిఫలశూన్య మగు శ్రమ. got by one's *l.* = కష్టార్జితము, *l.* ing under hundreds of anxieties = శతాధికములగు భారాక్రాంత చింతల నొందుచు. *l.* of love = ఏదైన కృషియందుగల ప్రేమచే చేసెడిపని. *l.* day = కూలి బట్వాడా యిచ్చురోజు. wages of *l.* = మజూరి.

**lab'oratory,** (లాబొరటరీ) ** *n.* 1) a chemist's work-room, ఔషధాది వస్తు పరిశోధనము చేయుచోటు; 2) a room or place with appropriate equipment for teaching science or doing scientific work, విజ్ఞానశాస్త్రము బోధించు గది; 3) a facility or a room in a facility where research and testing is carried out, శాస్త్ర పరిశోధనలు చేయు స్థలము.

**labo'rer,** (లెబర(ర్)) *n.* toiler, somebody who works in a job that requires physical strength and stamina, కూలివాడు, పాటుపడువాడు.

**labo'rious,** (లబోరియస్) *a.* 1) done with obvious effect or difficulty, కష్టపడెడు; 2) industrious, diligent, పాటుపడెడు, ఓపికగల; 3) requiring labour, మిగుల కష్టము కలుగజేసెడు, శ్రమకరమైన.

**la-bo'riously,** (లబోరియస్‌లీ) *adv.* 1) full of labour, పాటుపడి, కష్టముతో.

**la'bret,** (లాబ్రెట్) *n.* an ornament made of bone, shell or other materials that is worn pierced through the lips especially by some people in East Africa and South America, పెదవి ద్వారా పోవునట్లు తగిలించుకొనెడి ఎముక ముక్క, అడవి జాతులు ధరించు ఆభరణము.

**la'brose,** (లాబ్రోస్) *a.* having thick and rough lips, దళసరియైన పెదువులుగల.

**la-burnum,** (లబానమ్) *n.* a European or Asian tree or shrub having sprays of brightly yellow flowers and poisonous leaves, bark and seeds, ఒక చెట్టు.

**lab-yrinth,** (లాబరిన్త్) *n.* 1) a place of inextricable windings and a lot of criss-crossing or complicated passages, tunnels or paths in which it would be easy to become lost, లోపలికి వెళ్ళి బయటికి రాజాలని చిక్కుదారిగల ప్రదేశము; 2) something that is made up of many different parts that is complicated and hard to understand, చిక్కులు పెట్టునది.

***Synonyms*** **:** complexity, entanglement.
***Antonyms*** **:** simplicity, straight forwardness

**laby-rin'thian, laby-rin'thic, (లాబరిన్థియన్, లాబరిన్థిక్)** *a.* 1) consisting of or resembling a labyrinth of passages or paths, చాలా తిరుగుళ్లుగల; 2) extremely complicated and therefore difficult to understand, మిక్కిలి చిక్కైన.

**lac, (లాక్)** *n.* 1) one hundred thousand, లక్ష; 2) sealing-wax, లక్క; 3) a kind of dye, a resinous substance secreted by an insect, used in the past in the manufacture of shellac, లత్తుక.

**lace, (లేస్)** * *n.* 1) a delicate fabric made by weaving cotton, silk or a synthetic yarn in a pattern that leaves small holes between the threads, cord of gold, సరిగ, జల్తారు; 2) a long cord that is used to tie two parts of a garment, shoe, or boot together and is threaded through holes or hooks, tape, త్రాడు, నాడా; –*vt.* 3) to adorn with lace, కట్టు, అల్లు, సరిగవేయు; Applique *l.* = పువ్వులు పత్రములు అల్లెడి సరిగ.

**laced, (లేస్ట్)** *p.a* adorned with lace, అల్లిన, సరిగవేసిన.

**lace'man, (లేస్మన్)** *n.* a person who sells laces, and the like for profit, సరిగ నమ్మువాడు.

**lac-erate, (లాసిరేట్)** *vt.* 1) to tear, గీచు; 2) to cut or gash the skin so that the wound is deep with irregular edges, చీల్చు; 3) to rend, to wound, గాయముచేయు; 4) to distress somebody deeply or agonizingly, బాగుగా కలత పడునట్లు చేయు; *adj.* 5) used to describe leaves or petals that have jagged or irregular edges, హెచ్చు తగ్గులుగల అంచులున్నట్టి.

**lacer-a'tion, (లాసిరేషన్)** *n.* 1) wound, a deep and jagged cut in the flesh, గాయము; 2) something that is deeply wounding to the feelings, మనస్సును లోతుగా గాయ పరచునట్టిది.

**lacer'ta, (లాసర్టా)** *n.* 1) a small creature of the lizard genus, బల్లిజాతి ఒక జంతువు; 2) a small constellation in the northern hemisphere, ఉత్తరార్ధగోళములోని నక్షత్రగణము.

**lach'es, (లాచెస్)** *n.* negligence or delay in doing something, especially in pursuing a legal claim, న్యాయస్థానపు వాయిదా మరచిపోవుట, అశ్రద్ధ.

**lach-rymal, (లాక్రిమల్)** *a.* relating to tears or droplets of water falling from the eyes or weeping, కన్నీళ్ళ, సం., బాష్ప సం.,.

**lach'ryma'tion, (లాక్రిమేషన్)** *n.* the production of tears in the eyes, especially excessive production as in crying or in reaction to a foreign body, కన్నీరువిడుచుట.

**lack, (లాక్)** *** *vt. &vi.* 1) to have too little of something, want, need, కావలసి ఉండు; 2) not to have something that is needed, లేక ఉండు; 3) be without, లేక ఉండు; –*n.* 4) a shortage or complete absence of a particular thing, కొఱత; 5) want, తక్కువ; 6) deficiency, లోపము; 7) something that is needed but is in short supply or missing, ఆవశ్యకము; 8) need, want, ఆవశ్యకైమనది;

**'lacka'daisical (ల్యాకడైజికల్)** *adj.* idle, not enthusiastic, సోమరియైన ఉత్సాహంలేని. (eg : *A lackadaisical salesman is a liability.*) *adv.* **lackadaisically.**

*Synonyms* : apathetic, halfhearted.

*Antonyms* : active, dynamic.

**lack'-aday, (లాకెడే)** *interj.* used to express regret, disapproval or dismay, అయ్యో.

**lack'brain', (లాక్‌బ్రెయిన్)** *n.* somebody who is not clever and who is dull, బుద్ధిహీనుడు, తెలివితక్కువవాడు, మూఢుడు.

**lack'er, lackered, (లాక(ర్), ల్యాకర్డ్)** = lacquer and lacquered, a varnish made from the sap of an eastern Asian tree and used to give a protective surface to wood, ఒక రకమైన మెరుగు నూనె.

**lack'ey, (లాకీ)** *n.* 1) a footman or boy, who wears a uniform, నౌకరు, బంటు, రౌతు; 2) somebody excessively willing to obey another's orders, అధిక నమ్రతగల సేవకుడు.

**lack'lustre, (లాక్‌లస్ట(ర్))** *a.* lacking energy, excitement, enthusiasm or passion, మందమైన, మకమకలాడెడు, కాంతి విహీనమైన.

***Synonyms*** **:** dim, lifeless, prosaic.

***Antonyms*** **:** brilliant, polished.

**la-con'ic, la-con'ical, (లకోనిక్,లకోనికల్)** *a.* 1) brief, సంగ్రహమైన; 2) using very few words, సంక్షేపమైన, కొద్ది మాటలలో చెప్పబడిన.

***Synonyms*** **:** brief, compact, curt.

***Antonyms*** **:** garrulous, verbose.

**la-con'icism, la-c'onism, (లకోనిసిజ్మ్, లకోనిజ్మ్)** *n.* 1) the use of very few words, మితభాషణము; 2) something that is said in few words but is full of meaning, సంక్షిప్తముగా ఉన్నను ఎక్కువ అర్థవంత వాక్యములు.

**lac'quer, (లాక(ర్))** *n.* 1) a varnish made of lac and alcohol, లక్కరంగు; 2) a hard, glossy, clear or coloured coating, సన్నని రసాయనపు పూత; -*vt.* 3) to apply lacquer to or spray lacquer on something, లక్కబాతించు.

**lac'quered, (లాకర్డ్)** *p.a* something that is given with a coating of lacquer by applying or by spraying, లక్క బాతించిన, రంగువేసిన.

**lac'rymal, (ల్యాక్రిమల్)** = Lachrymal. *adj.* relating to tears or weeping, కంటి నీటికి సంబంధించిన లేక ఏడుపునకు సంబంధించిన.

**'lactase (ల్యాక్టేజ్)** *n.* an enzyme in the intestines which can decompose lactose into glucose and galactose, లాక్టోజును గ్లూకోజ్ గ్యాలక్టోజులుగా పరివర్తించే ఎంజైము.

**'lactate (ల్యాక్టేట్)** *vi.* 1) secrete milk from breasts, స్తనములనుండి పాలను స్రవింపజేయు. (eg : *The mother began to lactate on taking the child into her lap.)* 2) suck milk from mother's breasts, తల్లి స్తనముల నుండి పాలను త్రాగు. (eg : *The child is still lactating.*)

**lac'ta'tion, (లాక్టేషన్)** *n.* 1) giving suck or the production of milk, by the mammary glands, చనుబాలిచ్చుట, చనుబాలు ఉత్పత్తి అగుట; 2) the age or period of suckling or during which milk is produced by the mammary glands, చనుబాలిచ్చు కాలము.

**lac'teal, (లాక్టియల్)** *a.* 1) pert. to milk or milk production, milky, పాల సం.; –*n.* 2) any lymphatic vessel that originates in the small intestine and carries a milky fluid to the thoracic duct, క్షీరవాహిక, ధాతుప్రవాహిని.

**lac'tic, (లాక్టిక్)** *a.* 1) pert. to or delivered from milk, క్షీర సం., లేక క్షీరము నుంచి ఉత్పత్తి అయిన; 2) *L.*acid, a colourless organic acid produced in muscles and found in sour milk. It is used as a preservative in dying and in making adhesives and pharmaceuticals, ఆమ్లక్షీర రసము.

**'lac'tometer (ల్యాక్టోమీట(ర్))** *n.* an instrument to measure the density of milk, పాల సాంద్రతను కొలిచే పరికరము.

**lacu-na, (లకూన)** *n.* 1) gap, ఎడమ; 2) a ditch, సందు; 3) a space where something has been omitted or has come out; a missing portion in a manuscript, text etc., a gap or hiatus, గ్రంథ పాతము.

**lacus'trine, (లకస్ట్రైన్)** *a.* 1) of or having to do with a lake or lakes, తటాక సం.,; 2) found or formed in lakes, తటాకములో లభించెడి.

**lad, (లాడ్)** *n.* 1) a boy, కుఱ్ఱవాడు; 2) a boy or youth, పిల్లకాయ, బిడ్డడు, అబ్బాయి; 3) any man, ఏ మనుష్యుడైనా; 4) familiar or endearing term, ప్రియంగా లేక పరిచయంతో పిలిచే పదం.

**ladder, (లాడ(ర్))** *n.* **1) a frame made with steps placed between two upright poles by which one may descend or ascend a building, నిచ్చెన; 2) anything by means of which a person climbs or rises, పైకి చేర్చగలది ఏదైనా; 3) rising series of steps, stages or levels, పైకి చేర్చగలుగు, సోపానాలు, దశలు, స్థాయిలు ఏవైనా.

**lade, (లేడ్)** *vt.* 1) to load, బరువెక్కించు; 2) to drip or draw out water etc. with a ladle, (నీళ్లు మొ.) త్రోసి వేయు.

**lad'en, (లేడెన్)** *a.* (p.p.of Lade) 1) loaded, బరువెక్కించిన; 2) burdened, afflicted, బరువుతో నింపబడిన.

**lad'ing, (లేడింగ్)** *n.* 1) the act of one that lades, loading, సరుకు ఎక్కించుట; 2) cargo, frieght, ఎక్కించిన బరువు.

**la'dle, (లేడిల్)** *n.* 1) a large cup-like spoon, a long handled cup like spoon for dipping out liquids, పెద్ద గరిటె; 2) any device like a ladle as a large container for carrying and pouring molten metal, కరిగిన లోహాన్ని పోసే పెద్ద పరికరం.

**la'dle'ful, (లేడిల్‌ఫుల్)** *a.* something in full of a ladle, గరిటెడు.

**lady, (లేడి)** *** *n.* 1) a woman who has the rights, rule or authority of a lord, స్త్రీ, గొప్ప యింటి స్త్రీ; 2) a noble woman, దొరసాని; 3) a woman of a high social position, a gentle woman, మర్యాదగల స్త్రీ; 4) the mistress of a house hold, యజమానురాలు; 5) wife, భార్య.

**la'dy-bird', (లేడీబర్డ్)** *n.* any of a family of insects of small roundish flying beetles with spotted backs, usually brightly coloured, ఆరుద్రపురుగు, ఇంద్రగోపము.

**la'dy-day', (లేడీ డే)** *n.* 25th March, celebrated in the Christian calendar as the feast of the Annunciation and used as a quarter day in England Wales and Ireland, మార్చి 25వ తేదిన వచ్చెడు పండుగ.

**la'dy-like', (లేడిలైక్)** *a.* 1) behaving or done in the polite dignified way expected of an upper class woman, గొప్ప స్త్రీకి తగిన; 2) well-bred, నాగరికతగల; 3) delicate, నాజూకైన.

**la'dy-ship, (లేడిషిప్)** *n.* the title of a lady used when addressing or referring to a woman with the title of 'Lady', దొరసానితనము, దొరసానిపట్టము.

**lag',** (లాగ్) *vi.* 1) to go, develop or progress more slowly than somebody or something similar so as to fall back or fall behind, వెనుకబడు; 2) walk slowly, జబ్బుగా నడచు; 3) fall behind, linger, ఆలస్యమగు; 4) to decrease in strength or intensity, బలములో తీవ్రతలో తగ్గిపోవు; *n.* 5) the period of time between one event and a related event, రెండు సంఘటనలకు మధ్యగల కాలము; 6) the condition or instance of having fallen behind, వెనుకబడుట.

**'lager** (లాజ(ర్)) *n.* a kind of beer with fermentation and storage, పులియబెట్టి నిల్వ చేయబడిన బీరు పానీయము.

**lag'gard,** (లాగర్డ్) *a.* 1) slow or reluctant to do something, మందమైన, మెల్లని; –*n.* 2) a lazy slack fellow, somebody who something that falls behind and does not keep up with others, వెనుకనుండువాడు.

**lag'ger,** (లాగర్) *n.* somebody who always falls behind and does not keep up with others, వెనుకనుండువాడు.

**la-goon',** (లగూన్) *n.* 1) a shallow pond or lake, లోతులేని మడుగు, (చెఱువు) సరస్సు; 2) a small lake adjoining a larger one, పెద్ద జలాశయానికి ప్రక్కనే ఉండు చిన్న మడుగు; 3) a coastal body of shallow water formed where low lying rock, sand or coral presents a partial barrier to the open sea, తీరప్రాంతంలో సముద్రజలాలలో ఉండే ఉప్పుకయ్య.

**lagophthal'mia,** (ల్యాగోఫ్తాల్మియా) *n.* inability to close the eye, కన్ను మూయలేకపోవుట.

**laic,** (లయిక్) *a.* 1) lay, లౌకికమైన; 2) layman, relating to or involving followers of a religion who are not clergy -*n.*, లౌకికుడు.

**la'ical,** (లయికల్) *a.* lay, relating to or involving followers of a religion who are not clergy, లౌకికపు.

**laid,** (లెయిడ్) *p.t & p.p.* of lie (v.).

**laid-back,** (లెయిడ్ బ్యాక్) *adj.* 1) very relaxed, చాలా విశ్రాంతిగల; 2) easy going, అన్నిటినీ తేలికగా తీసుకొనే స్వభావంగల; 3) unworried, చీకు చింతలేని.

**lain,** (లెయిన్) *p.p.* of Lay, to rest, పడియుండు.

**lair,** (లెయ(ర్)) *n.* 1) the sleeping and resting place of a wild beast, అడవి మృగము యొక్క ఉనికిపట్టు, గుహ; 2) a retreat or hide away, చాటుగా ఉండే స్థలం; 3) an enclosure for livestock, పశువులదొడ్డి; *vti.* 4) to go to a lair or be taken or made to go to a lair, మృగముల ఉనికి పట్టుకు చేరు లేక చేర్చు.

**lairage,** (లెయిరేజ్) *n.* a place where livestock are kept temporarily, e.g. at docks or a market, తాత్కాలిక పశువసతి : తాత్కాలికంగా పశుగణాన్ని ఉంచే స్థలం. ఉదా : ఓడలు ఆగే చోట లేక విపణిలో.

**laird** (లే(ర్)డ్) *n.* a landed proprietor, భూస్వామి. *n.* **lairdship**

**laisse'ez-faire',** (లెసెజ్‌ఫె(ర్)) *n.* 1) a letting alone, జోక్యము కలిగించుకొనకుండ విడిచిపెట్టుట; 2) general principle of non-interference with the free action of individual, వ్యక్తి స్వాతంత్ర్యమును అంగీకరించుట; 3) the principle that the economy works best if private industry is not regulated and markets are free, పరిశ్రమలలో జోక్యము కలిగించుకొనుటకు వైముఖ్య సిద్ధాంతము; 4) refused to interfere in other people's affairs or the practice of letting people do as they please, ఇతరుల వ్యవహారములలో జోక్యమునకు వైముఖ్యము.

**la'ity,** (లెయిటీ) *n.* 1) the people as distinct from the clergy, లౌకికులు, లౌక్యులు; 2) all the people who are not members of a specific profession, as distinguished from those who are members, ప్రత్యేక వృత్తులకు చెందనివారు.

**lake,** (లెయిక్) *n.* 1) a large body of water within land, మడుగు, సరస్సు, చెంగావి రంగు; 2) a large pool of liquid that has collected or spilled somewhere, ఎక్కువ పరిమాణంలోగల ద్రవము.

**la'llegro,** (ల్యాలెగ్రో) *a.* the merry man, కులాసా పురుషుడు.

**lam** (ల్యామ్) *vt.* beat soundly, చితకబాదు.

**lamb,** (ల్యామ్) *n.*1) the young of the sheep, especially one under a year old and without permanent teeth, గొఱ్ఱెపిల్ల; 2) the meat of an immature sheep that is under a year old, గొఱ్ఱెమాంసము; 3) somebody who is gentle and innocent especially a baby or small child, సాధువు; *l.*of God = ఏసుక్రీస్తు, Jesus Christ, seen as a sacrifice whose crucifixion and resurrection redeemed human kind. l-b'sale = ఒక విధమైన సారాయము. l-b's wool = గొఱ్ఱెల బొచ్చు.

**lam'baste** (లంబాస్ట్) *vt.* 1) beat severely again and again, తీవ్రంగా అనేకసార్లు కొట్టు. 2) scold roughly and violently, తీవ్రంగా చివాట్లు పెట్టు, దూషించు.

**lam'bative,** **(ల్యామేటివ్)** *n.* a medicine to be licked with the tongue, lincture, నాలుకతో నాకెడుమందు, లేహ్యము.

**'lambda** **(ల్యామ్డ)** *n.* 1) the eleventh letter of the Greek alphabet, గ్రీకు అక్షరమాలలో 11వ అక్షరము. (Λ in higher case and λ in lower case) 2) a symbol for wavelength, తరంగదైర్ఘ్యమునకు చిహ్నము.

**lam'bent,** **(ల్యామ్బెంట్)** *a.* 1) moving lightly over a surface, కదలెడు; 2) plying lightly and brilliantly over a subject, చలించెడు; 3) plying on the surface, పైపైని ఆడుచున్న.
***Synonyms*** **:** flickering, glowing.
***Antonyms :*** burning, bright.

**lamb'kin,** **(లామ్కిన్)** *n.* 1) a small lamb, చిన్న గొఱ్ఱెపిల్ల; 2) sometimes used as a term of endearment for a baby or small child, చిన్నపిల్లలను ముద్దుగా పిలిచే పదం; 3) somebody who is easily cheated especially financially, తేలికగా మోసగింపబడువాడు.

**lamb'like',** **(లామ్లైక్)** *a.* meek, humble and innocent, సాధువైన.

**lame,** **(లేమ్)** *a.* 1) crippled, కుంటియైన; 2) walking unevenly because of a leg injury or motion impairment, చొట్టయైన; *–vt.* 3) to cause a person or animal to be unable to walk evenly because of injury or impairment, కుంటిగాజేయు; 4) somebody or something weak, Inadequate requiring special help, బలహీనపడిన వ్యక్తి; 5) an elected official who is either will not or may not legally run for another time in office, ఓడిపోయి తిరిగి పదవిలోనికి రాలేని వ్యక్తి; *l.*excuse = కుంటిసాకు, *l.*verse = కుంటి పద్యము, *l.*duck = దివాలాకోరు.

**lamella,** **(ల్యామెలా)** *n.* an erect sheet of cells on the midrib of a leaf in mosses, పత్రము, ఆకు.

**lame'ly,** **(లెయిమ్లీ)** *adv.* 1) inadequately, కుంటిగా, అసంపూర్తిగా; 2) unconvincingly or, సమర్థించుటకు వీలుకాని; 3) inaptly, అసంగతముగా.

**lame'ness,** **(లెయిమ్‌నెస్)** *n.* 1) the deformity or inability of walking evenly, కుంటితనము; 2) unconvincingness, సరిగా సమర్థించలేకపోవుట.

**la-ment',** **(లామెంట్)** *vt & vi.* 1) to express regret, annoyance or disappointment, ఏడ్చు; 2) to express sorrow about something, శోకించు; 3) mourn, bewail, ప్రలాపించు; *–n.* 4) an expression of regret or disappointment, దుఃఖము; 5) an expression of grief or sorrow, ఏడ్పు; 6) a wailing, ప్రలాపము.
***Synonyms*** **:** bemoan, regret, weep.
***Antonyms*** **:** celebrate, rejoice.

**lam'entable,** **(లామెంటబుల్)** *a.* 1) unsatisfactory, pitiful or deplorable, వ్యసనకరమైన; 2) sad, mournful and sorrowful, దుఃఖింపదగిన.

**lam'en-ta'tion,** **(లామెంటేషన్)** *n.* 1) an act or expression of grief or sorrow, శోకము; 2) wailing, ప్రలాపము; 3) sorrow, an act or expression of grief or sorrow, ఏడ్పు.

**lamented,** **(లామెంటెడ్)** *adj.* dead or departed and grieved for, మరణించుటచే విచారపడతగిన.

**lam'ina,** **(లామిన)** *n.* 1) a thin layer, plate or flake, ఱేకు, పొర; 2) the blade or flat part of a leaf, ఆకుయొక్క పత్రభాగము; 3) in hoofed mammals any of the parallel layers of sensitive tissue just inside the hard exterior of the hoof, గిట్టలోని రక్షక ఫలకము.

**lammas,** **(ల్యామస్)** *a.* August 1, a religious feast in the Roman Catholic Church commemorating the imprisonment and miraculous escape of Saint Peter, ఆగస్టు నెల మొదటి తేదీని వచ్చు క్రైస్తవుల పండుగ.

**lamp,** **(ల్యాంప్)** *n.* 1) a lamp of any kind, దీపస్తంభము, సెమ్మె, ప్రమిదె, దీపము; 2) a device that produces electric light, విద్యుద్దీపము; 3) a device that burns oil, gas or wax to produce light, కాంతిజనకము; 4) a device that supplies ultraviolet light or infra red radiation, రశ్మ్యుద్గారక మూలము.

**lamp'black',** **(ల్యాంప్‌బ్లాక్)** *n.* the black fine powdery substance formed by the burning of a lamp, దీపపు మసి లేక కాటుక.

**lam'pery,** **(ల్యామ్పరి)** *n.* a marine and freshwater animal having a body like an eel with gill slits like a fish and no jaws but a large, round mouth. Lampreys are vertebrates found throughout the world and are parasitic, some attaching themselves to fishes with their mouths to suck the body fluids, పెద్ద మలుగుచేప.

**lamp'light',** **(ల్యాంప్‌లైట్)** *n.* the light cast by a lamp, దీపపు వెలుగు.

**lam-poon',** **(ల్యాంపూన్)** *n.* a piece of satirical writing or verse ridiculing somebody or something, ఎగతాళియు నిందయు చేయుటకు వ్రాసిన గ్రంథము లేక పత్రిక; *vt.* 2) to use ridicule as a way of satirizing somebody or something in a piece of writing, హేళనతో వ్రాతలు వ్రాయు.

**lamp-stand, (ల్యాంప్‌స్టాండ్)** *n.* a post or a pillar that supports a street light, దీపస్తంభము, సెమ్మె.

**lanate, (లానేట్)** *a.* having a woolly covering or surface; lanose. lanary, ఉన్ని సం., పైభాగమున ఉన్నిగల.

**lance, (లాన్స్)** *n.* 1) a long pointed spear used in hunting or fishing, ఈటె, వేటాడు బల్లెము; *vt.* 2) spear, to pierce flesh with a sharp spear or instrument, బల్లెముతో పొడుచు.

**lan'cer, (లాన్స(ర్))** *n.* 1) a soldier on horse back armed with a lance, బల్లెపు బంటు; 2) spearman, ఈటెకాడు.

**lan'cet, (లాన్సిట్)** *n.* a surgical instrument, a scalpel, శస్త్రక్రియ చేయుటకు వాడియైన, రెండు అంచుల ఆయుధము.

**land, (లాండ్)** *n.* 1) an area or ground that somebody owns, స్థలము; 2) the solid part of the earth's surface not covered by a body of water, భూమి; 3) a part of the earth's surface of a particular kind or that is used for a particular purpose, నేల; 4) ground used for agriculture or rural agricultural areas as distinguished from villages, towns or cities, పంటనేల లేక భూమి; 5) a territory, country or nation inhabited by those who regard it as their home, దేశము, రాజ్యము; 6) an area, domain or realm that is notable for something, dominion, ఒక ప్రత్యేకతకు చెందిన స్థలము; 7) estate, ఒకటి ఆస్తియైన, భూమి; *–vt.* 8) disembark, ఓడనుండి రేవున దించు, దిగుమతి చేయు; *–vi.*9) disembark, way by *l.* = భూమార్గము, arable *l.* = దున్నదగిన భూమి, Barren *l.* = పట్టుభూమి, marshy *l.* = తేమ ఊరెడు భూమి, waste *l.* = నిరుపయుక్త భూమి, gift *l.* = దాన భూమి, *l.* animal = భూచరము, *l.* fight = భూమిపై జరుగు యుద్ధము, L. owner = భూస్వామి, somebody who owns land.

**land'ed, (లాండిడ్)** *a.* 1) possessing land especially a large rural property, భూస్థితిగల; 2) consisting of a large area of land, like land, భూరూపకమైన; *l.*property = స్థిరాస్తి *l.*proprietor = భూస్వామి.

**land'flood', (లాండ్ ఫ్లడ్)** *n.* a flow of water, వెల్లువ, ప్రవాహము.

**land-force, (లాండ్‌ఫోర్స్)** *n.* armed force serving exclusively on land.

**land'grave, (లాండ్‌గ్రేవ్)** *(m)*, land'gravine, (f), n 1) in Germany from the 13th century to 1806, a count who had jurisdiction over a region, పూర్వపు జర్మనీదేశపు ఒక ప్రభువుల బిరుదము; 2) the title given to certain princes in central Germany until 1806, కొందరు జర్మన్ రాజుల బిరుదు పదము.

**land'hold'er, (లాండ్ హోల్డర్)** *a.* a proprietor of land or the owner or occupant of a piece of land, భూస్థితిగలవాడు, ఇనాముదారుడు.

**land'ing, (లాండింగ్)** *n.* 1) the act of reaching, touching or alighting on the ground. e.g. after a jump or fall, ఓడనుండి దిగుట లేక దింపుట; 2) an arrival on the ground after having been in the air or at sea, a going or bringing on shores, భూమిపై విమానము నుండి, ఓడ నుంచి దిగి నేలపైకి వచ్చుట; 3) a place for loading or unloading where persons land, దిగుడు స్థలము, రేవు; 4) the level part of a staircase between the flights of steps, మెట్లలో విశాలముగా నుండెడు మెట్టు లేక మెట్లయొక్క అంతము; *l.* place = ఓడ దిగు రేవు.

**land-lady, (లాండ్‌లేడీ)** *n.* 1) a woman who owns property that she rents to tenants, lady with estate, భూస్థితిగల స్త్రీ; 2) the mistress of a lodging house or an inn offering accommodation. e.g. a bed and breakfast, బాడుగ యింటి లేక పూటకూళ్ళ యింటి యజమానురాలు; 3) a woman who manages a public house, పబ్ అనే చిన్న పానీయశాలను నడిపే స్త్రీ.

**land-lord, (లాండ్ లార్డ్)** ** *n.* 1) an owner or proprietor of land, భూస్థితిగలవాడు; 2) the master of a lodging house or an inn offering accommodation. e.g. a bed and breakfast, guest house, or lodging house, బాడుగ యింటి లేక పూటకూళ్ళ యింటి యజమానుడు; 3) a man who manages a public house, పానీయశాలను నడిపే వ్యక్తి.

**land'mark', (లాండ్‌మార్క్)** *n.* 1) anything serving to mark the boundary of land, పొలిమేర ఱాయి, హద్దు ఱాయి; 2) any object of land that serves as guide to seamen, నేలను నావికులు చూచుకొను గుఱుతు; 3) a prominent structure or geographical feature that identifies a location and serves as a guide to finding it, ఒక స్థలమును గుర్తించుటకు ఉండు ప్రత్యేక చిహ్నము; 4) an event, idea or item that represents a significant or historic development, క్రొత్తగా జరిగిన అభివృద్ధిని తెలుపునట్టి చిహ్నము; 5) a structure or site, identified and preserved because of its historical significance, చారిత్రక ప్రాముఖ్యతగల చిహ్నమును పరిరక్షించుట.

**land'scape, (లాండ్ స్కేప్)** ** *n.* 1) an expanse of scenery of a particular type, especially as much as can be seen by the eye, కన్నుపొడగునంతటి ప్రదేశము; 2) a portion of land seen in a single view, దృష్టికి గోచర మగునంతటి ప్రదేశము; 3) a painting, drawing or photograph of scenery especially rural scenery, ప్రకృతి దృశ్యమును చిత్రించిన చిత్ర పటము; 4) the branch of art dealing with the painting, drawing or photography of scenery, ప్రకృతిదృశ్యచిత్రణ.

**land-tax, (లాండ్ టాక్స్)** *n.* 1) an annual tax levied on landed property in certain countries, నేల పన్ను; 2) any characteristic group of intellectual or imaginative features, మనస్సునకు అందినంత మేర.

**land'water, (లాండ్ వాటర్)** *n.* రేవుబంటు.

**land'ward, (లాండ్ వర్డ్)** *adv.* facing towards the land, భూమివైపునకు.

**land wards, (లాండ్ వర్డ్స్)** *adv.* in the direction of the land, భూమివైపు.

**land-wind, (లాండ్ విన్డ్)** *n.* a wind blowing off the land on to the sea, నేలపై నుండి వచ్చు గాలి, భూపవనము.

**lane, (లేన్)** *n.* **1) a narrow street, path or road typically in older town areas or in the countryside often enclosed by walls or hedges, సందు, చిన్న వీధి; 2) a division of a road, street or motor way wide enough for a single line of motor vehicles, పెద్ద రోడ్డు నుంచి విడిన చిన్న మార్గము.

**lan'guage, (లాంగ్విజ్)** *** *n.* 1) the speech of a country, region or group of people including its diction, syntax and grammar, భాష; 2) speech, dialect, మాటలు; 3) style, శైలి, శయ్య; 4) the human use of spoken or written words as a communication system, మాటలతో భావ వినిమయము; 5) a system of communication with its own set of conventions or special words, భావ ఆదాన ప్రదాన విధానము; common *l.* = ఏక భాష, Court *l.* = కచ్చేరిభాష, polished 1. = యోగ్యమైన భాష.

**lan'guid, (లాంగ్విడ్)** *a.* 1) lacking vigour and energy, weary, అలసిన, బడలిక పొందిన; 2) slow, మందమైన, మెల్లని; 3) weak, sluggish or slow moving, బలహీనమైన; 4) listless and indifferent, ఉత్సాహము లేక వైముఖ్యము.
***Synonyms* :** feeble, inactive, lazy.
***Antonyms* :** alert, lively, quick.

**lan'guidly, (లాంగ్విడ్లీ)** *adv.* in a sluggish and slow moving manner, అలసటగా, మెల్లగా.

**langu'inous, (లాంగుయినస్)** *a.* 1) downy, నూగుగల; 2) covered with soft hair, మెత్తని రోమముగల.

**lan'guish, (లాంగ్విష్)** *vi.* 1) pine , క్షయించు; 2) droop, క్షీణించు; 3) to decline steadily becoming less vital strong or successful, కృశించు; –*n.* 4) to long for something that is being denied, అలపు, బడలిక, ఆయాసము; 5) to undergo hardship as a result of being deprived of something typically independence, freedom or attention, పట్టించుకొనపోవుటచే కృశించిన.
***Synonyms* :** decline, fade, wither.
***Antonyms* :** flourish, increase.

**lan'guishment, (లాంగ్విష్మెంట్)** *n.*1) weariness, అలపు; 2) loss of vitality and strength, బడలిక; 3) tiredness, ఆయాసము.

**lan'guor, (లాంగ్వ(ర్))** *n.* 1) a pleasant feeling of weariness or weakness, బడలిక; 2) listlessness and difference in speech or behaviour, weariness, weakness, ఆయాసము; 3) an oppressive heaviness or sultriness in the air, ఆయాసము.
***Synonyms* :** calm, heavines, inertia.
***Antonyms* :** alertness, light heartedness.

**'langur (ల్యాంగూ)** *n.* a long tailed large monkey, పొడవైన తోకగల పెద్ద కోతి.

**'laniary 'teeth (ల్యానియరి టీత్)** *n.* teeth suitable for tearing, చీల్చుటకు వీలైన కోరపండ్లు – కోరలు. (eg : *A dog has laniary teeth.*)

**la'niferous (లనీఫరస్)** *adj.* wool-bearing, మంచి ఉన్నిని ఇచ్చునటువంటి. (eg : *laniferous sheep variety*)

**Lank, (ల్యాన్క్)** *a.* lean, long and slender, సన్నమైన.

**'lanky (ల్యాంకి)** *adj.* having long and ungraceful limbs, వికృతంగా ఉన్న శరీరం, అవయవాలు గల. *adv.* **lankily.**

**lan'tern, (లాన్టన్)** *n.* 1) a portable case with transparent or translucent sides that protects and holds, a lamp, లాంతరు; 2) a room containing the large lamp at the top of the light house, లైట్ హౌస్ గది; 3) a structure with windows on all sides resembling a lantern, అన్ని వైపుల కిటికీలుండు నిర్మాణము; 4) a light for illuminating a stage or part of a stage, రంగస్థల దీపములు; Suspended *l.* = ఆకాశదీపము, *l.*service = మాజిక్ లాంతరు బొమ్మలు చూపించుట, dark *l.* = దొంగ దీపము, magic *l.* = చిత్రపటములను తెరపై ప్రదర్శించు దీపము, Chinese *l.* దీపములుంచు కాగితపు బుట్ట.

**'lanyard** **(లాన్‌యా(ర్)డ్)** *n* : 1) a short rope holding a whistle worn round in the neck or round the shoulder, మెడలోని, భుజం చుట్టూ గాని ధరించే ఈలతాడు. 2) a rope used for tightening, బిగించి కట్టటానికి ఉపయోగించే తాడు. (eg : *the lanyard of a tent etc.,*)

**lap,** **(లాప్)** ** *n.* 1) the part of a garment that hangs loosely across the thighs of somebody seated, skirt, చొక్కాయొక్క వ్రేలాడు భాగము; 2) the level area provided by the upper surface of the thighs of somebody who is seated, ఒడి, అడ్డాల(లు); 3) a hollow in the contours of land, especially the gap between hills, లోయ; 4) to drink a liquid by scooping it into the mouth with the tongue, నాలుకతో నాకు, కతుకు; *–vi.* ఒకటిపై నొకటి కొంచెము ఎక్కియుండు, to wrap something; ఒకటి ప్రక్కనొకటి యుండు. *vt.* ఒక దానిపై నొకటి కొంచెము ఎక్కించు, నాకి తిను లేక త్రాగు, lick up. In the *l.* of luxury = భోగవిలాసాదులలో Fortune's *l.* = అదృష్ట దేవత యొక్క ఒడి.

**'laparo'scope** **(ల్యాపరొస్కోప్)** *n* : a fibre optic inserted into the wall of the abdomen to get a view of the inside organ, లోపలి అవయవాలను స్పష్టంగా చూడగలగటానికి పొత్తికడుపులోనికి పంపించే ఒక దృశ్య పరికరము. **laparoscopy** – *n;* (use of laparoscope)

**lap'dog,** **(లాప్‌డాగ్)** *n.* 1) a small dog fondled in the lap, అడ్డాలలో నుంచుకొను ముద్దు కుక్క; 2) somebody who is willing to say or do anything at another's command, especially in an organization or institution, అన్నింటికీ ఊకొట్టే వ్యక్తి.

**lap'ful,** **(లాప్‌ఫుల్)** *n.* something kept full in the lap of somebody, ఒడి నిండునంత.

**lap'idary,** **(లాపిడరీ)** *n.* 1) somebody or an institution who deals with precious stones and gems, రత్నవర్తకుడు, పూసలవర్తకుడు; 2) somebody who is an expert at cutting, polishing and engraving gem stones, రత్నములు సానపెట్టెడువాడు; *adj.* 3) engraved in stone or on gem stone, రత్నములపై చెక్కిన; 4) relating to the art of engraving gem stones, రత్నములపై చెక్కుటను గురించిన; 5) careful elegant and dignified in style, హుందాగా భారీగా ఉన్న.

**la-pidifi -cation,** **(లాపిడిఫికేషన్)** *n.* to transform or convert somebody or something into stone, ఱాయిగా చేయుట.

**la'p'idist,** **(లాపిడిస్ట్)** *n.* one whose profession is to buy and sell gem stones, రత్న వర్తకుడు.

**la'pis-lazuli,** **(లాపిస్‌లజులి)** *n.* 1) a deep blue semi precious stone that is chiefly composed of lazurite and is used in making jewellery, వైదూర్యము; 2) of the same deep brilliant blue as lapis lazuli, ముదురు నీలం రంగు.

**lapse,** **(లాప్స్)** *n.* 1) a momentary fault or failure in behaviour or morality, slipping, జాఱుట; 2) pass-ing away, గడచిపోవుట; జరుగుట; 3) a slip, తప్పు, నోరుజాఱి వచ్చినమాట; 4) a break in the continuity of something, కొనసాగింపులో నిలుపుదల; 5) a passage of time, కాల విలంబనము; 6) a failure to exercise a right within a specified period of time like the failure to buy a property before the termination of an option to buy, సమయమునకు తగినట్లు వ్యవహరించలేకపోవుట; *–vt.* 7) pass away slowly, మెల్లగా గడచు, జరుగు; 8) fail in duty, తప్పిపోవు; 9) to gradually come to an end or stop doing something, క్రమముగా నిలిచిపోవుట; 10) to decline in value quality or conduct, ప్రాముఖ్యత కోల్పోవు; 11) to decline gradually becoming less important; to become null and void through disuse, negligence or death, పనికిరాకుండా పోవు.

**lapsus-calami (L),** **(లాప్సస్–కాలమి)** *n.* a slip of the pen, వ్రాతతప్పు.

**lapsus'linguae (L),** **(లాప్సస్ లింగా)** *n.* a slip of the tongue, నోటితప్పు.

**'laptop** **(ల్యాప్‌టాప్)** *n* : a micro-computer, radio etc., carried in hand suitable for use in travelling, ప్రయాణకాలంలో ఉపయోగించుటకు వీలుగా తయారైన చిన్న రకం కంప్యూటరు, రేడియో మొదలగునవి.

**lap'wing',** **(లాప్‌వింగ్)** *n.* a bird in the plover family that has a long crest and spurs and is noted for its shrill cry and erratic flight, తీతువపిట్ట.

**la'quear,** **(లకీ(ర్))** *n.* ఒక విధమైన సరంబికట్టు.

**lar'board,** **(లాబడ్)** *n.* the port or left side of a vessel, ఓడయొక్క ఎడమప్రక్క.

**lar'ceny,** **(లాసెని)** *n.* 1) the unlawful taking, carrying away, and using of the personal property of another person without his consent; theft. Lar'cenous, దొంగతనము; *a.* 2) thievish, దొంగతనమైన.

**lard,** (లాడ్) *n.* 1) the white, slightly soft melted fat of a hog (pork) used in cooking and baking and as a base in some ointments and perfumes, పందిక్రొవ్వు; *vti.* 2) to thread strips of fat or fatty bacon to keep the meat moist while cooking, వంటలో పందికొవ్వు ఉపయోగించు.

**larder,** (లార్డర్) (*pl.* larders) *n.* 1) a cool place, especially a small room or large cupboard, used for storing food, ఆహారపదార్థాల బీరువా: చల్లని స్థలముగల ముఖ్యంగా చిన్న గది లేక పెద్ద బీరువా. ఆహార పదార్థాలను నిలువ చేయటానికి ఉపయోగపడుతుంది; 2) a supply of food, ఆహార పదార్థాల సరఫరా.

**large,** (లార్జ్) *** *a.* 1) comparatively big in size, number or quantity or bigger in size, number or quantity than is usual or expected, పెద్ద, గొప్ప; 2) of tall and well built, heavy set, broad or overweight, abundant, ample, విస్తారమైన, అధికమైన; 3) extensive, విశాలమైన; 4) liberal, ఔదార్యముగల; He is left at *l.* = వాడు విడుదల చేయబడెను.
***synonyms*** **:** ample, enormous, vast.
***antonyms*** **:** little, small, tiny.

**large'heart'ed,** (లార్జ్ హార్టిడ్) *a.* 1) generous, ఔదార్యముగల; 2) noble, kind or understanding, గొప్ప మనస్సుగల.

**large'ly,** (లాజ్‌లీ) ****adv.* 1) on a big or grand scale, విస్తారముగా; 2) greatly, అధికముగా; 3) for the most part or mainly, ముఖ్యముగా.

**large'ness,** (లాజ్‌నెస్) *n.* 1) largeness, పెద్దతనము; 2) greatness, గొప్పతనము; 3) plentifulness, అధికత్వము.

**lar'gess, Lar'gesse,** (లాజెస్, లాజెసీ) *n.* 1) the gifts, money or favours given as a result of somebody's largesse, బహుమానము; 2) the generous giving of gifts money or favours, దానము; 3) generosity or liberality especially in spirit or attitude, ఔదార్యము.
***synonyms*** **:** alms, charity, grant.
***antonyms*** **:** meanness, miserliness.

**lar'gish,** (లాజిష్) *a.* quite big rather than enormous, పెద్దదియైన.

**lar'go,** (లాగో) *n.* 1) at a fairly slow and broad tempo, more slowly than lento but faster than grave, మెల్లని; 2) a large movement or musical piece, ఒక రకమైన సంగీత అంశము.

**lark,** (లార్క్) *n.* 1) a well-known singing bird with brownish plumage found worldwide and noted for its song, భరతపక్షి; 2) adventurous or risky, fun, దుస్సాహసము; 3) a carefree or harmless piece of fun, హానిలేని హాస్య సంఘటనము; 4) an activity, pastime or job referred to as though it is not being taken very seriously, అప్రాముఖ్యమైన చర్య.

**lar'um,** (లారమ్) *n.* an alarm; alarum, నిద్రలేపెడు గంటానాదము.

**larva,** (లావ) *n.* 1) the immature, wingless worm-shaped form of many insects that develops into a pupa before becoming an adult insect, (p*l.* larvae), అప్పుడే గ్రుడ్డునుండి వెలువడిన పురుగు; 2) an insect in its first stage after issuing from the egg, అప్పుడే గ్రుడ్డు నుండి వచ్చిన పురుగు; 3) the immature, early stage form of frogs and other animals that undergo marked changes during metamorphosis, ఎదగని ఉభయచరము లేక చేప.

**'laryn'gitis** (లారిన్‌జైటిస్) *n* : inflammation of the larynx, సర్వపేటిక వాపు లేక పుండు.

**lar'ynx,** (లారింక్స్) *n.* the upper part of the wind -pipe , the throat, కంఠములోని మాటలు పుట్టెడు నాళము.

**las'car,** (లాస్కర్) *n.* 1) an Indian or south east Asian sailor, army servant or artillery man, sailor, ఓడ కళాసువాడు; 2) a camp-follower, బంట్రోతు.

**las-civ'ious,** (లసివిఅస్) *a.* 1) showing a desire for or unseemly interest in sex, lustful, కామాతురతగల; 2) provoking or exciting lust, కామమును ప్రేరేపించు.

**'laser** (లేజర్) *n* : 1) acronym for light amplification by stimulated emission of radiation. 2) a device that produces a narrow beam of light of only one wavelength going only in one direction, ఒకే దిశలో ఒకే తరంగదైర్ఘ్యం కలిగి ప్రయాణించే కాంతి కిరణములను ఉత్పత్తి చేసే పరికరము. (లేజర్ కిరణాలు గట్టి పదార్థాలను కోయటానికి, కరిగించటానికి, వ్యాధిగ్రస్తమైన కండరాలను తొలగించటానికి ఉపయోగపడుతున్నాయి.)

**lash,** (లాష్) *n.* 1) the thong or code of a whip, కొరడాత్రాడు; 2) a stroke with a whip, కొరడాదెబ్బ; *vt.* 3) whip, కొరడాతో కొట్టు, త్రాటితో కొట్టు.

**lash'ing, (లాషింగ్)** *n.* 1) a beating with a whip or something resembling a whip, కొరడాదెబ్బలు కొట్టుట; 2) a severe rebuke or critical attack, తీవ్రంగా తిట్టుట. (p*l*.-s) 3) generous or plentiful amounts of something, ఒక వస్తువు యొక్క అధికమొత్తాలు; 4) rope, string or cord used for securing things, కట్టుత్రాడు.

**lass, (లాస్)** *n.* 1) a girl or young woman, పడుచు, చిన్నది, కుఱ్ఱది; 2) girl, అమ్మాయి; 3) a girl friend or sweet heart, ఆడస్నేహితురాలు (ప్రియురాలు); 4) a woman of any age, స్త్రీ.

**las'situde, (ల్యాసిట్యూడ్)** *n.* a state of weariness or weakness accompanied by listlessness or apathy, ఆయాసము, బడలిక, అలసట, బలహీనత.

**'lasso (ల్యాసొ)** • *n* : a long rope with a loop at one end used to catch running animals, పారిపోతున్న పశువులను పట్టుకోటానికి ఉపయోగించే ఒక చివర మెలిక గల పొడవైన తాడు, ఉచ్చుత్రాడు.
•*vt* : catch with a lasso, మెలిక తాడుతో పట్టుకొను.

**last, (లాస్ట్)** *** a grammatical word indicating that something is the most recent or final of al*l*. *a.* కడపటి, closing; తుది, final; చివరనున్న, being or occurring after all the others; అంతమందలి, concluding; తక్కువైన inferior or unpleasant, lowest; పోయిన, గడచిన, next before the present or current; అత్యంతమైన utmost, extreme. At *l.* = At the *l.* = కడపట, తుదను, to the *l.* = కడపటివఱకు, *l.* year = గత సంవత్సరము. *l.* night = గతరాత్రి, *l.* but one = కడపటి దాని ముందటిది. *l.* born = కడపట జన్మించినది. *l.* part= కడపటి భాగము. *l.* half= కడపటిసగము, the year before *l.* = గత సంవత్సరమునకు ముందు సంవత్సరము, - *adv.* క్రిందటి పర్యాయము, పోయినసారి, on the *l.* occasion; తుదకు, కడపట, చివరకు, finally -*vi.* జరుగు. continue; ఉండు, to continue to exist or happen for a period of time; చెడకుండ నిలుచు, to continue to be used or available for a period of time, bear use. –*n.* చెప్పులుకుట్టువాని దిమ్మ, జోడుయొక్కఅచ్చు, a wooden or metal block shaped like a human foot that a shoe maker or cobbler uses for making and repairing foot wear.

> **NOTE :** *last, final* and *ultimate* – all mean coming after all others.
> *Last* suggests the one after all others but does not mean the end of the series.
> *Final* suggests an end of the series.
> *Ultimate* suggests the last that can be reached either in the past or future.

**lasta'ge, (లాస్టేజ్)** *n.* a tax or custom, సుంకము.

**last'ing, (లాస్టింగ్)** * *a.* 1) enduring, చాలాకాలము ఉండెడు; 2) continuing for a very long time or indefinitely, నిలిచెడు, నిత్యమైన; 3) enduring, permanent. *L.* for several days స్థిరమైన, శాశ్వతమైన = చాల దినములకు సరిపడునట్టి, *l.* through life = జీవితాంతము, జీవిత పర్యంతము, –*n.* 4) continuance, ఉండుట, స్థిరత; 5) a strong durable twill fabric, mostly used for the uppers of shoes, పాదరక్షల తయారీలో వాడు వస్త్రము.

**last'ingly, (లాస్టింగ్లీ)** * *adv.* permanently, శాశ్వతముగా.

**last'ly, (లాస్ట్లీ)** *adv.* 1) as the final thing at the end of a series, తుదకు, కడపటికి; 2) at last, finally, మెట్టుకు.

**latch, (ల్యాచ్)** *n.* 1) a device for holding a door, gate, or other opening closed consisting of a movable or liftable bar that drops into a hole or notch, తలుపునకు వేయు గడియ; –*vt.* 2) to close or lock something with a latch, గడియవేయు.

**latch'et, (ల్యాచిట్)** *n.* 1) a device for holding a door, చిన్న తలుపు గడియ; 2) shoe-string, a leather thong for tying a shoe or sandal, కాలిజోడుకట్టెడు త్రాడు.

**late, (లేట్)** *** *a.* 1) happening or arriving after an expected or arranged time, సమయము మించిన; 2) coming happening or done after the usual or due time, ఆలస్యమైన; 3) having recently but no longer done something, కొన్ని దినముల క్రిందట జరిగిన; 4) lived somewhere or belonged to a group or organization, recent, గతించిన, చనిపోయిన, deceased; పూర్వము ఒక స్థాన మందుడిన, *adv.* ఆలస్యముగా, వేళమించి, after the time. Of *l.* = ఈ మధ్యను, ఇటీవల. At a *l.* hour = కాలాతీతమైన సమయమున, to be *l.* = కాలాతిక్రమణము గావించు, *l.* in life = వయసు మించిన కాలమున, too *l.* in the day = అతి పరాహ్ణము, too *l.* in the evening = అతిసాయం సమయమున.
***synonyms* :** delayed, overdue.
***antonyms* :** early, punctua*l*.

**late'ly, (లేట్లీ)** * *adv.* 1) within the last few days or weeks or not too long ago, ఈ మధ్యను; 2) recently, ఇటీవల; 3) of late, కొన్ని దినముల క్రిందట.

**late'ness, (లేట్‌నెస్)** *n.* state of being late or the condition of being late, ఆలస్యము.

**la'tent, (లేటెంట్)** *a.* 1) present or existing, but in an underdeveloped or unexpressed form, బయటకు కనపడని; 2) dormant or underdeveloped but able to develop normally under suitable conditions, గుప్తమైన, అప్రత్యక్షమైన; 3) potential, concealed, అంతర్గతముగానున్న; 4) present in the unconscious but not consciously expressed, అంతర్గతముగానున్న; *l.* heat = లోన అణగియున్న వేడిమి, *l.*period of a disease = రోగలక్షణములు వ్యక్తమగు లోపల గడచిన కాలము.
***synonyms* :** concealed, hidden, unrealised.
***antonyms* :** active, live, patent.

**lat'er, (లేటర్)** *** compar. of Late. *adv.* 1) after a particular period of time, the present time or the time being discussed, ఒక నిర్ణీత సమయము తరువాత; *interjec.* 2) used to say good bye, తరువాత కలుద్దాం.

**lat'eral, (ల్యాటరల్)** *a.* 1) belonging to, relating to, located at, or affecting the side, ప్రక్కనున్న; 2) situated on the side, పార్శ్వమందలి; 3) involving transfer to a different position in an organization or career, but without greater status or advancement, ఉద్యోగంలో ఉన్నతి కంటే ప్రక్కన ఉంచబడిన.

**lat'erally, (ట్యాటరల్లీ)** *adv.* sidewise, ప్రక్కవైపున, (కు) ప్రక్కనుండి.

**laterigrade, (లాటరిగ్రేడ్)** *a.* ఎండ్రకాయవలె ప్రక్కకు నడచే.

**lat'erite, (లాటరైట్)** *n.* a reddish soil rich in iron or aluminum and formed under tropical conditions by the decomposition of rock, common in parts of India, southwestern Asia, Africa, and elsewhere, తురకఱాయి, బొంతరాయి, ఎఱ్ఱబిళ్ళ ఱాయి, ఇష్టికాశిల.

**later-itious, (లేటరిషస్)** *a.* 1) having to do with or resembling bricks, ఇటిక వంటి; 2) of the red colour characteristic of bricks, ఇటిక రంగుగల.

**la'test, (లేటెస్ట్)** *** superlative of late. *a.* 1) newest, most recent or most upto date, కడపటి, మిక్కిలి, నూతనమైన; 2) the newest, most recent or most up-to-date news, fashion or version of something, అధునాతన వివరములుగలది.

**'latex (లేటెక్స్)** *n* : a milky fluid secreted by certain plants and trees when cut, కోత పెట్టినపుడు మొక్కలు, చెట్లనుండి స్రవించే తెల్లని పాలవంటి జిగురు పదార్థము.

**lath, (లాథ్)** *n.* 1) a thin cleft strip of wood used in slating, plastering etc, వాసములపైని పెంకులకు ఆధారముగ వేసి తాచెదు పెండెబద్ద; 2) a sheet of metal or a frame work of wire mesh used as a support for plaster work, గోడలు మొదలగునవి చాపు చేయుటకు ఆధారముగవాడు తీగవల; 3) a thin strip of wood especially one used in the building trades, పలుచని కొయ్యబద్ద.

**lathe, (లెయిద్)** *n.* 1) machine for turing and shaping articles of wood, metal etc, తతీమణి పట్టెడు సాధనము; *vt.* 2) to shape wood or metal using a lathe, తరిమెన సాధనముతో తతీమెన పట్టు.

**lath'er, (లాద(ర్))** *n.* 1) a foam or froth made with water and soap, సబ్బు మొ. వాని నురుగు; 2) white foam produced during periods of extremely heavy sweating, especially by horses, శ్రమవలన నోటి నుంచి పుట్టు నురుగు; 3) a state of agitation or nervous anxiety, ఆందోళనకర స్థితి.

**latin, (లాటిన్)** *n.* 1) the extinct Indo-European language of ancient Rome and its empire, ఇటలీదేశపు భాష; 2) of or relating to the people living in the Roman empire or their culture, ఇటలీ ప్రజ సం., Roman catholic church, = రోమనుల ఆరాధనాలయము.

**lat'itude, (లాటిట్యూడ్)** *n.* 1) room for freedom, స్వేచ్ఛకు అవకాశము; 2) an imaginary line joining points on the earth's surface that are all of equal distance north or south of the equator, అక్షరేఖ, అక్షాంశము; 3) a region of the earth's surface near a particular latitude, ఒక ప్రదేశము వద్ద భూ ఉపరితలము.

**la-trine, (లట్రిన్)** *a.* privy, a toilet especially a communal one on a military base, మఱుగు పెరడు లేక దొడ్డి.

**lat'ten, (లాటెన్)** *n.* an alloy identical with or closely resembling brass, often hammered into thin sheets, formerly much used for church utensils, ఒక విధమైన ఇత్తడి.

**lat'ter, (లాట(ర్))** *** *a.* 1) to the second of two people or things that have been mentioned or that are being considered or referred, mentioned in the second place, వెనుకటి, రెండవ,రెండవసారి చెప్పిన; 2) near the end of something, or near to the end than the beginning, చివరకు దగ్గరగా.

***synonyms*** **:** concluding, recent.
***antonyms*** **:** former, opening.

**lat'terly, (లాటర్లీ)** *adv.* of late, recently or in the most recent period, ఇటీవల, ఈ మధ్యన.

**lattice, (లాటిస్)** *n.* 1) an inter woven open mesh frame made by criss-crossing strips of wood, metal or plastic to form a pattern, అల్లిక తడక, లేక, కిటికీ. *vt.* 1) to make, decorate something with or provide a lattice, అల్లిక తడికను ఏర్పాటుచేయు.

**laud, (లాడ్)** *vt.* 1) to glorify somebody or praise somebody highly, స్తుతించు; *n.* 2) high praise, acclaim, or glorification, గొప్ప స్తుతి; 3) a hymn of praise or glorification, స్తోత్రగీతము; 4) to praise in words or with singing, స్తోత్రగీతము చేయు.

**laud'able, (లాడబుల్)** *a.* 1) admirable and worthy of praise, మెచ్చుకొనదగిన, స్తోత్రము చేయదగిన; 2) praiseworthy, ఘనమైన.

**laud'ably, (లాడబ్లీ)** *adv.* in an admiring and praising manner, ఘనముగా.

**lau'danum, (లాడనమ్)** *n.* a solution of opium in alcohol, formerly used to treat pain, tincture of opium, అభిని, నల్లమందు ద్రావణము.

**lau-da'tion, (లాడేషన్)** *n.* great praise and acclaim, often in the form of eulogy, స్తుతి.

**lau-da'tory, (లాడేటరీ)** *a.* expressing praise or admiration, స్తుతిచేసెడు.

**laugh, (లాఫ్)** ** **vi.* 1) to laugh, to make sounds from the throat while breathing out in short bursts or gasps as a way of expressing amusement, నవ్వు; *l.* at = పరిహాసము జేయు, to mock somebody or something; తృణీకరించు,అపహాస్యముచేయు, to express amusement, contempt or disrespect for something. *l.* in the sleeves = తనలోతాను నవ్వు, hoarse *l.* = బొంగురునవ్వు. –*n.* నవ్వు, a time of great fun and enjoyment or something that gives fun and enjoyment; హాసము, a series of sounds made when somebody laughs, laughter.

♦ **'నవ్వుట' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

**laugh** : to make sounds and movements of your face that show you are happy, సంతోషంగా ఉన్నప్పుడు ఏదైనా హాస్య సంఘటనకు గట్టిగా నవ్వారని చెప్పడానికి 'laugh' అనే పదాన్ని వాడతారు.

**smile** : look pleased by relaxing the features of mouth, ఆనంద సూచకంగా పెదవులు మొ॥వి కదిలించి చిరునవ్వు నవ్వారని చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు.

**giggle** : to laugh in a silly way because you are amused, nervous or embarrassed, చిలిపిగా నెమ్మదిగా నవ్వారని చెప్పడానికి 'giggle అనే పదాన్ని ఉపయోగిస్తారు.

**smirk** : to smile in an affected way, కృత్రిమంగా నవ్వారని చెప్పడానికి ఈ పదాన్ని ఉపయోగిస్తారు.

**grin** : to smile widely, పళ్ళికిలించి నవ్వారని చెప్పడానికి 'grin' అనే పదాన్ని వాడతారు.

**litter** : to laugh quietly in a nervous or embarrassed way, నెమ్మదిగా భయంతో నవ్వారని చెప్పడానికి ఈ పదాన్ని ఉపయోగిస్తారు.

**cackle** : to laugh in a loud unpleasant way in a high voice, పెద్దగా ధ్వనిచేస్తూ నవ్వారని చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు.

**snigger :** to laugh in a quiet unpleasant way at something rude or at someone's mistake or problem, ఒకరు చేసిన తప్పును చూసి లేదా ఒకరు సమస్యలో ఉన్నప్పుడు వెటకారంగా నవ్వారని చెప్పడానికి ఈ పదాలను ఉపయోగిస్తారు.

**rear :** to laugh very loudly, బిగ్గరగా నవ్వారని చెప్పడానికి 'roar' అనే పదాన్ని వాడతారు.

**geffaw :** to laugh noisily, పెద్ద పెట్టున నవ్వారని చెప్పడానికి ఈ పదాన్ని వాడతారు.

**laughable, (లాఫబుల్)** *a.* exciting laughter so inadequate as to cause laughter or redicule, నవ్వును పుట్టించెడు.

**laugh'er, (లాఫ(ర్))** *n.* one who laughs or somebody who has been laughing at the time of speaking, నవ్వువాడు.

**laugh'ing-gas, (లాఫింగ్ గ్యాస్)** *n.* nitrous oxide gas, a colourless nonflammable sweet smelling, sweet tasting gas used as an anesthetic in dentistry and surgery, నత్రికామ్లజనిదము.

**laugh'ing-matter, (లాఫింగ్‌మాటర్)** *n.* a humorous talk or conversation that produces laugh or amusement, నవ్వు మాటలు.

**laugh'ingly, (లాఫింగ్లీ)** *adv.* 1) with laughter that shows amusement or contempt at something or somebody funny or ridiculous, నవ్వులాటతో; 2) in a laughing manner, నవ్వుచు.

**laugh'ing-stock', (లాఫింగ్‌స్టాక్)** *n.* 1) somebody whose behaviour has made him or her an object of redicule or fun, హాస్యాస్పదము; 2) object of redicule, పరిహాసపాత్రము.

**laugh'some, (లాఫిసమ్)** *a.* in an amusing or funny behaviour, ఉల్లాసముగల.

**laugh'ter, (లాఫ్‌ట(ర్))** ** *n.* 1) the sound or an act of laug7hing, నవ్వు; 2) happiness expressed by laughing, హాసము. 3) Inward *l.* అంతర్హసనము.

**launch, (లాన్చ్)** *** *vi.* 1) to send a rocket missile or spacecraft into the air or the upper atmosphere, ఆకాశములోనికి రాకెట్‌ను పంపు; 2) glide into water, నీటిలో దిగు లేక పడు; 3) enter, ఆరంభించు; -*vt.* 4) to push or put a vessel into the water so that it is ready to sail, సముద్రములోనికి త్రోయు, వేయు, దింపు; 5) to launch a newly built vessel into the water for the first time usually with a special ceremony, ప్రవేశపెట్టు; 6) to cause to slide in water, దించు; 7) to begin an attack, campaign, investigation or other carefully planned activity, ఒక ఉద్యమమును, పనిని మొదలుపెట్టు; 8) to put a new product on sale to the public and begin promoting, ఒక వస్తువును క్రొత్తగా విపణిలో ప్రవేశపెట్టు; –*n.* 9) the largest boat carried by a man - of- war, ఓడతో నుండు పడవ; 10) the act of moving a ship into water, ఓడ సముద్రములోనికి దిగుట; 11) electric *l.* = విద్యుత్ నావ. 12) steam 1. a large motor boat, = పొగ ఓడ.

**laun'der, (లాండ(ర్))** *n.* a washerman or woman, a person who does washing and ironing, especially one who does other people's washing and ironing as a way of earning a living, చాకలివాడులేక, చాకలిది.

**laun'dress, (లాండ్రిస్)** *n.* washer woman, a woman who does washing and ironing of other people's clothes for a living, చాకలిది.

**laundry, (లాండ్రి)** * *n.* 1) a place where clothes are washed, చాకలిపనిచేయు ఇల్లు; 2) dirty clothes or linen put aside to be washed and ironed, మురికి బట్టలు; 3) freshly washed clothes or linen, ఉతికి ఇస్త్రీ చేసిన బట్టలు.

**laun'dryman, (లాండ్రిమన్)** *n.* a male worker in a laundry, చాకలివాడు.

**lau'reate, (లారియట్)** *a.* 1) crowned with a laurel, as a sign of honour, జయసూచకమైన మాటలతో నలంకరింపబడిన; 2) somebody who has been awarded a prize or is recognized for outstanding action in the arts or sciences, సన్మానము పొందిన వ్యక్తి; 3) poet *l.* = ఆస్థానకవి.

**laurel, (లారల్)** *n.* 1) a small evergreen tree that grows in Southern Europe and has glossy aromatic leaves and dark purple or black berries, పొన్న చెట్టువంటి ఒక చెట్టు; 2) the leaves of the laurel woven into a wreath and used as a mark of honour or victory in ancient times, లారెల్ ఆకుల గుచ్ఛము.

**la'va, (లావ)**-*n.* 1) the molten matter discharged from a burning mountain that flows on its sides, అగ్ని పర్వతములో నుండి ఊయి కరగి పాఱెడు ద్రవము; 2) rock formed by the rapid cooling and hardening of lava, సన్నని చిల్లులు గల రాయి.

**la-v'atory, (లావట్రీ)** *n.* 1) room or building, a place for washing or cleansing having toilet facilities, స్నానస్థలము; 2) a toilet or a small room or cubicle containing a toilet, మరుగుదొడ్డి.

**lave, (లెవ్)** *vt.* 1) to wash or bathe something, కడుగు; *n.* 2) remainder, మిగిలినది, శేషము.

**lave'ment, (లెవ్‌మెంట్)** *n.* 1) bathing, స్నానము; 2) washing, కడుగుట.

**lav'ender, (లావింద(ర్))** *n.* 1) a plant that has clusters of fragrant bluish purple flowers that produce a fragrant oil, తులసివంటి యొక మొక్క, దవనము; *adj.* 2) of a pale purple colour tinged with blue, నీలపు ఊదా రంగుగల.

**la'ver, (లావ(ర్))** *n.* 1) a large vessel for washing, పెద్ద తొట్టె; 2) a large basin in the temple in Jerusalem and in modern synagogues used for ritual washing, యూదుల దేవాలయంలో ఉండు పెద్ద పళ్ళెము; 3) a dried edible sea weed of the red algae family, ఒక జాతికి చెందిన ఎండపెట్టిన సముద్రపు నాచు.

**lav'ish, (లావిష్)** *a.* 1) prodigal, అమితవ్యయముచేసెడు; 2) given or produced in abundance or to excess, ఎక్కువగా ఉత్పత్తి చేసిన, ఇచ్చిన; *–vt.* 3) squander, అతి వ్యయము చేయు; 4) waste, దుర్వ్యయముచేయు; 5) to give or spend something generously or to excess, వ్యర్థము చేయు.
*synonyms* : excessive, prodigal, unlimited.
*antonyms* : economical, frugal, thrifty.

**lav'ishly, (లావిష్లీ)** *adv.* 1) waste-fully, వ్యర్థముగా; 2) in an excessive way and not to requirement, అనావశ్యకముగా; 3) waste-fully, దుబారాగా.

**law, (లా)** *** *n.* 1) a rule of conduct or procedure recognized by a community as binding or enforceable by authority, నియమము, విధి, శాసనము; 2) an act passed by a parliament or similar body, rule, regulation, చట్టము, పద్ధతి, న్యాయము,సూత్రము; 3) the principle of equity or justice, or the branch of knowledge or study concerned with the rules of a community and their enforcement, ధర్మశాస్త్రము, న్యాయశాస్త్రము; criminal *l.* = దండన విధులను తెలుపు శాస్త్రము. matter recognizable by *l.* = న్యాయశాస్త్ర సమ్మతమగు విషయము, common *l.* = సాధారణ ధర్మశాస్త్రము breaking *l.* = ధార్మితిక్రమణము, going to *l.* = ధర్మాతిక్రమణము. against *l.* = ధర్మవిరుద్ధము. *l.*breaker = ధర్మముల నతిక్రమించువాడు, *l.*suit = వ్యాజ్యము, ఫిర్యాదు. *l.* of constant proportion స్థిరానుపాత నిర్ణయము. *l.* of equivalent proportion = సమతుల్యానుపాత నిర్ణయము, *l.*of multiple proportion = సమతుల్యానుపాత నిర్ణయము, l of partial pressure = అపవర్త్యానుపాత నిర్ణయము, *l.* of reciprocal proportion = ఆంశిక పీడన నియమము, *l.* abiding = పరస్పరానుతాప నియమము. voluntarily and habitually obeying the law. *l.* book = న్యాయబద్ధుడగు, martial *L.* = సైనిక ధర్మ శాస్త్రము, divine *l.* = ఆధ్యాత్మిక ధర్మము, hindu *l.* = హిందూ ధర్మశాస్త్రము, mohanmmedan *l.* = మహమ్మదీయ ధర్మశాస్త్రము, military *l.* = సైనిక ధర్మశాస్త్రము, moral *l.* = నీతి శాస్త్రము.

**lawful, (లాఫుల్)** *a.*1) not forbidden by the law, న్యాయమైన; 2) authorized or recognized by law, క్రమమైన; 3) obeying or conforming to the law, legal, just, శాస్త్రీయమైన.

**law'fully, (లాఫుల్లీ)** *adv.* 1) in accordance with law and justice, క్రమముగా; 2) legally, చట్టప్రకారము.

**law'giv'er, (లాగివ(ర్))** *n.* 1) somebody who gives a code of laws to a people. e.g. from a source considered to be divine, ధర్మశాస్త్రవిధాయకుడు; 2) a legislator, చట్టములను నిర్ణయించువాడు.

**law-less, (లాలెస్)** *a.* 1) uncontrolled or unregulated, విధి విరుద్ధమైన; 2) not obedient to law or having no laws, చట్టములేని, నియమములులేని.

**law'mak'er, (లామేకర్)** *n.* a lawgiver, somebody who drafts laws and causes them to put into effect, చట్టములను నిర్ణయించువాడు.

**lawn, (లాన్)** ** *n.* 1) an area of closely mown grass, ground covered with grass, పసిరికబయలు; 2) a fine, light fabric used for clothing and house hold linen, రవసెల్లా; *L.* mower = పొలములోని గడ్డిని కోయు యంత్రము, machine often power operated that cuts grass with rotating blades. *L.* sprinkler = పొలములలో నీళ్ళు చల్లు యంత్రము. *L.* tennis = ఒక విధమైన టెన్నీసు ఆట, a game for two or four players played on a land or grass court of standard dimensions in which the players hit balls with rackets across a central net.

**law'suit, (లాస్యూట్)** **n.* 1) a legal action brought between two private parties in a court of law, వ్యాజ్యము; 2) a suit or process in law, ఫిర్యాదు, దావా.

**law'yer, (లాయ(ర్))** *** *n.* 1) somebody who is professionally qualified to give legal advice to others and represent them in court, వకీలు, న్యాయవాది; 2) pleader, పక్షవాది; 3) one versed in law, న్యాయ శాస్త్రజ్ఞుడు, ధర్మశాస్త్ర పండితుడు.

**lax, (లాక్స్)** *a.* 1) not tight or tense, loose, వదులైన, బిగువుగాలేని; 2) not strict or careful enough, మెత్తని, కఠినముకాని; 3) not strict, weak, ఖండితముకాని; 4) not easily controlled and producing loose faeces, విరేచనము అగునట్లుగా ఉన్న; 5) pronounced with the muscles of the jaw relaxed rather than tense as e.g. is the 'a' in 'hat', కండరాల పట్టు లేక ఉచ్చరించిన.
*synonyms* : casual, lenient, negligent.
*antonyms* : rigid, strict.

**laxity, (లాక్సిటి)** *n.* 1) the condition or fact of being not strict or careful enough, వదులు; 2) looseness, బిగువుగాలేని; 3) want of strictness, మెత్తదనము, ఖండితములేమి.

**lay,** (లే) *** *p. t.* 1) *of lie* (పడియుండు) –*vt.* 2) to put something down often carefully in a horizontal position, ఉంచు, పెట్టు; 3) put, place, వేయు; 4) to lay or deposit eggs, పక్షి మొ. వి. గ్రుడ్లనుపెట్టు; 5) impose, మోపు, పైనవేయు; *l.* away = *l.* by = సంగ్రహించిపెట్టు, *l.*out = సెలవుచేయు, *l.* up = కూడబెట్టు, పోగుచేయు, పడవేయు, ఆసక్తునిగాచేయు. –vi. గ్రుడ్లుపెట్టు –*n.* ఒక విధమైన కావ్యము, a short narrative poem that is sung; పచ్చికబయలు, ballad, medieval lyric and narrative song; పచ్చికబయలు. – *a.* లౌకికపు,not belonging to clergy; ప్రత్యేకమైన, తర్ఫీదులేని, unprofessional, without expertise or professional training in a particular field.

**lay'er,** (లెయ(ర్)) *** *n.* 1) a single thickness of something that lives over or under something or between other similar thicknesses, పొర; 2) fold, stratum, వరుస.

**layette',**(లెయెట్) *n.* a baby's outfit, a set of clothes and bedding for a newborn baby, శిశువు తాలూకు సజ్జు.

**lay'man,** (లేమన్) *n.* 1) somebody who does not belong to the clergy, లౌకికుడు; 2) somebody who is not trained or expert in a particular area, ప్రత్యేకముగా ఒక వృత్తిలో తర్ఫీదు కానివాడు.

**la'zar,** (లాజా(ర్)) *n.* a poor or diseased person, especially a leper, కుష్ఠురోగి, పెద్ద రోగముగలవాడు.

**laza-ret'to, Lazar-house',** (ల్యాజరెటో,ల్యాజర్‌హౌస్) *ns.* a hospital for people having contagious or loathsome diseases; pesthouse, అంటురోగములకు వైద్యశాల.

**laze** (లేజ్) *vi.* spend time doing nothing, ఏ పని చేయకుండా వృధాగా కాలం గడుపు.

**la'zily,** (లేజీలీ) *adv.* 1) unwillingness to do any work or make any effort, సోమరితనముతో; 2) in an unwilling manner to work or make an effort, idly, బద్ధకముగా.

**la'ziness,** (లేజీనెస్) *n.* idleness, not becoming ready to undertake work or to undertake any effort, సోమరితనము, బద్ధకము, ప్రాలు మాలిక.

**la'zy,** (లేజీ) ** *a.* 1) unwilling to do any work or make an effort, సోమరియైన; 2) contributing to an idleness and unwillingness to work or make an effort, idle, indolent slothful, మందమైన, బద్ధకముగల.

**lea,** (లీ) *n.* 1) a grassy field or meadow, పచ్చికబయలు; 2) a field sown with grass, గడ్డి విత్తిన పొలము.

**leach** (లీచ్) •*vt* : 1) run through or percolate, వడపోసి శుభ్రపరచు. 2) remove certain parts from a mixture by getting them dissolved in water, నీటిలో కరుగునట్లు చేసి కొన్ని పదార్థములను మిశ్రమం నుండి వేరుచేయు.
•*n* : a container with a perforated device, వడపోత ఏర్పాటు కలిగిన పాత్ర.

**lead,** (లెడ్) * *n.* 1) a heavy bluish grey metallic chemical element that bends easily, సీసము; సీసపురేకు, Red *l.* = సిందూరము, White *l.* = సీసపుభస్మము, *L.* man = సీసపుపనివాడు -*vt.* (లీడ్), guide; బుద్ధిచెప్పు త్రోవచూపు, to show the way to others usually by going ahead of them; తీసుకొనిపోవు, to bring somebody or something along with physical guidance; సలహా చెప్పు, counsel; కడపు, పుచ్చు, pass, spend. – *n.* దారి చూపుట, guidance; పెద్దతనము, పెత్తనము, guidance.

**leaden,** (లెడెన్) *a.* 1) made of lead, సీసపు; *l.* hearted = మొద్దయిన హృదయముగల. *l.* heeled = మెల్లగా పోయెడు.

**lead'er,** (లీడర్) ****n.* 1) somebody who guides or directs others by showing them the way or telling them how to behave, guide, దారిచూపువాడు; 2) chief, ముఖ్యుడు; 3) somebody or something infront of all others as in a race or profession, నాయకుడు; 4) a newspaper article expressing the opinion of the editor, వర్తమాన పత్రికలో ముఖ్యవ్యాసము, ప్రధాన వ్యాసము; 5) the main growing shoot of a tree or shrub, చెట్టు యొక్క ప్రధాన (తల్లి) కొమ్మ.

**lead'ing,** (లీడింగ్) *** *n.* 1) most important or well -known, ముఖ్యమైన; 2) cheif, principal, ప్రధానమైన; 3) ahead of all others. e.g. in a race or procession, అందరికంటే ముందుండెడి; *l.* question = కోరిన రీతిని–ఉత్తరువు నందిచ్చెడు రీతిని వేయబడు ప్రశ్న, a question asked in a way that prompts the desired answer. *l.* star = ప్రధాన తార, *l.*article = సంపాదకీయము, a newspaper article expressing the opinion of the editor.

**leading -strings,** (లీడింగ్ స్ట్రింగ్స్) *n. pl.* బిడ్డలకు నడక నేర్పుటకై కట్టెడు త్రాళ్ళు.

**lead-pencil,** (లెడ్‌పెన్సిల్) *n.* a thin cylindrical instrument used for drawing or writing, సీసపు కడ్డి లేక లేఖిని, పెన్సిల్.

**leaf,** **(లీఫ్)** *n.* 1) any of the flat green parts that grow in various shapes from the stems or branches of plants and trees and whose main function is photosynthesis, ఆకు; 2) any of the sheets of the paper that make up a book, పుస్తకములో ఒక కాగితము; 3) very thin metal foil, పత్రము; *l.*bud = ఆకుమొగ్గ, gold *l.* = బంగారపు రేకు, silver *l.* = వెండిరేకు, Fall of the *l.* = ఆకురాలుట. –*vt.* చిగురించు, produce leaves.

**leaf'age,** **(లీఫేజ్)** *n.* leaves or foliage, ఆకుల సముదాయము.

**leaf'less,** **(లీఫ్‌లెస్)** *a.* having no leaves, ఆకులులేని.

**leaf'let,** **(లీఫ్‌లెట్)** ** *n.* 1) a small or young leaf, చిన్న ఆకు; 2) a little leaf, చిగురు; 3) a tract, a sheet of printed paper usually folded that is distributed free, ఒంటికాగితములో ప్రచురించిన గ్రంథము; 4) any of the divisions of a compound leaf, ఆకులోని భాగము.

**leaf'y,** **(లీఫీ)** 1) full of leaves, ఆకులతో నిండియున్న; 2) covered with or having many leaves, చాలా ఆకులతో ఉన్న.

**league,** **(లీగ్)** *** *n.* 1) an association of nations, states, organizations or businesses with common interests or goals, కట్టు, పరస్పర సహాయార్థము రాజులు చేసికొను సంధి; 2) alliance, union, దాని సం. న సంఘము; 3) an association of sports clubs or teams that compete with each other, మూడుమైళ్ళ దూరము, క్రీడా సంఘాల సమాఖ్య; 4) a level of performance or skill, నైపుణ్యస్థాయి.

**league of nations,** **(లీగ్ ఆఫ్ నేషన్స్)** = 1) an alliance of nations established in 1920 to promote world peace and cooperation that was replaced by the United Nations Organization in 1946, నానాజాతి సమితి అను అంతర్జాతీయ సంఘము; – *vi.* 2) to form a league, కట్టుగానుండు, పరస్పర సహాయార్థము సంధి చేసికొను; – *vt.* 3) unite, ఒకటిగా చేయు, ఒకటిగాచేర్చు, కలుపు.

**lea'guer,** **(లీగ(ర్))** *n.* a member of the alliance, సంధిలోచేరినవాడు.

**leak,** **(లీక్)** * *n.* 1) to let something escape or enter accidentally or escape or enter in this way, కాఱుట; 2) a crack or hole, ఊఱుట, నీళ్ళు మొ.వి. కాఱెడు కన్నము -*vi.* 3) to let any fluid out through a leak, ఉఱియు, కాఱు.

**leak'age,** **(లీకేజ్)** *n.* 1) leaking,a gradual escape or entrance of something such as oil, gas, or electric current by a leak, కాఱుట; 2) an allowance for the waste by leaking, కాఱుటవలన గలిగిన తఱుగు లేక నష్టము.

**leak'y,** **(లీకీ)** *a.* 1) letting liquid or gas in or out accidentally through holes or cracks, కాఱెడు, ఉఱిసెడు; 2) allowing breaches in secrecy or confidentiality, రహస్యము బట్టబయలగు.

**lean,** **(లీన్)** *** *vi.* 1) to rest against something for support or rest something against something else, incline, ఆనుకొను, ఒఱగు, చేరబడు; 2) to be in or move to a position that is at an angle to the vertical, bend, వంగు; -*vt.* 3) incline, ఆనించు, చేరవేయు; 4) to have a preference or inclination for a particular thing or course of action, ఒక వైపు అభిప్రాయమునకు దగ్గరగు; –*a.* 5) thin, చిక్కిన, సన్నమైన, బక్కపలుచని.

**lean'ing,** **(లీనింగ్)** *n.* 1) to be in or move to a position that is at an angle to the vertical, వంపు; 2) to rest against something for support, వాలు; 3) inclination, మొగ్గు; 4) desire, an inclination or tendency towards something such as a particular set of opinions, ఇష్టము; –*a.* 5) slanting, వంగిన, వాలిన, మ్రొగ్గిన.

**lean'ness,** **(లీన్‌నెస్)** *n.* 1) having little or no fat, సన్నము, చిక్కియుండుట; 2) thinness, బక్క పలుచనితనము; 3) having no excess fat, అధిక కొవ్వు లేక ఉండుట; 4) not productive or profitable, ఉత్పాదకత లేమి.

**lean-to,** **(లీన్‌టూ)** *n.* 1) penthouse, an out building with a slanted roof that rests against the wall of a large building, పంచపాళి; 2) a shed or shack with a roof that slopes in one direction, వాలుకప్పుగల నిర్మాణము.

**leap,** **(లీప్)** ** *vi.* 1) to make a jump with a long or high arc, దుముకు; 2) move as if by jumping up or to jump over an obstacle, గంతు; 3) jump, గంతువేయు; -*vt.* 4) to jump over an obstacle, దాటు.

**leap'frog,** **(లీప్‌ఫ్రాగ్)** *n.* 1) a play in which a boy places his hand on the back of another stooping in front of him and vaults over his head, ఒక విధమైన పిల్లల ఆట, కప్ప గంతులాట; *v.* 2) to vault over somebody in the game of leap frog, కప్పగంతుల ఆట ఆడు; 3) to advance quickly in status or position, usually by passing competitors or colleagues, హోదాలో అధికారములో త్వరగా అంచెలంచెలుగా ఉన్నతి పొందు.

**leap'-year',** **(లీప్‌ఇయ(ర్))** *n.* every fourth year of 366 days adding one day to February, నాలుగేండ్ల కొకసారి వచ్చెడు అధికదినముల సంవత్సరము.

**learn,** (లెర్న్) *** *vt. & vi.* 1) to gain information about somebody or something, తెలిసికొను; 2) to acquire knowledge of a subject or skill through education or experience, నేర్చుకొను; 3) to memorize something. e.g. facts, a poem, a piece of music or a dance, అభ్యసించు; 4) to teach a topic or skill to somebody, acquire, practice, నేర్పు, బోధించు.

**learn'ed,** (లెర్న్డ్) *a.* 1) having gained much knowledge by study, చదివిన; 2) full of knowledge, పాండిత్యముగల. the *l.* 3) scholars or people who gained much knowledge, పండితులు.

**learn'er,** (లాన(ర్)) ** *n.* 1) pupil student, చదువుకొనువాడు, విద్యార్థి; 2) beginner, అభ్యసించుచున్న వాడు.

**learn-ing,** (లెర్నింగ్) ** *n.* scholarship, knowledge or skills gained through study or by being taught, విద్య, పాండిత్యము.

**learnt,** (లాంట్) *p.t & p.p.* of learn.

**lease,** (లీజ్) ** *n.* 1) a contract by which one party lets land, property, services etc. to another for a specified time in return for payment, ఒడంబడిక; 2) agreement of a contract, కౌలు; 3) letting; a tenure, బాడుగకు పుచ్చుకొనుట, గుత్త sub *l.* = ఇజారాకిచ్చుట, *–vi.* కౌలుకిచ్చు, గుత్తకిచ్చు, బాడుగకిచ్చు, let or rent on lease; అద్దెకు పుచ్చుకొను, కౌలుకు పుచ్చుకొను.

**lease'hold',** (లీజ్‌హోల్డ్) lease by contract, the holding of property by lease, కౌలు.

**leash,** (లీష్) *n.* 1) a lash or line by which a hawk is held, డేగను కట్టెడు తోలుపట్టె; 2) a dog's lead, కుక్కను కట్టు త్రాడువంటి పట్టి; 3) three, మూడు, త్రయము.

**least,** (లీస్ట్) *** *a.* super*l.* of little. అన్నిటిలో చిన్న, smallest in amount, extent or significance; ముఖ్యముకాని, most unimportant, not in the *l.* = ఎంత మాత్రమును కాదు at *l.* = ఆధమపక్షమున, if nothing else; కనీస పక్షమున, not less than. *l.*common multiple = లఘూత్తమ సమాపవర్త్యము, కనిష్ఠ సామాన్య గుణిజము, కారణాంకము, *adv.* మిక్కిలి స్వల్పముగా, to the smallest extent or degree.

**leath'er,** (లెద(ర్)) ** *n.* 1) a material made from the skin of an animal by tanning or by similar process, బాగుచేసిన తోలు; 2) tanned skin, చర్మము; 3) leather clothes worn by motor cyclists, *l.* మోటారు సైకిలు నడుపు వారు ధరించు తోలుదుస్తులు = వార్నిషువేసి నునుపు చేసిన చర్మము.

**leath'ern,** (లెదర్న్) *a.* made of leather, తోలుతో చేసిన.

**leath'ery,** (లెదరీ) *a.* like leather or having a tough, hard texture like leather, తోలువలెనుండెడు.

**leave,** (లీవ్) *** *n.* 1) time when one has permission to be absent from work or duty, సెలవు; 2) permission, అనుజ్ఞ; 3) parting, సెలవు పుచ్చుకొని వెళ్ళుట; *–vt.* 4) quit, విడుచు వదలు మానుకొను విడిచిపెట్టు; 5) cease, give up, మానుకొను విడిచిపెట్టు; 6) forsake, వదలివేయు; 7) let remain, ఉన్నట్టుండనిచ్చు; *–vi.* 8) stop, విడచియుండు; 9) cease, మానియుండు ఊరకుండు, చాలించు; 10) withdraw, నిలుపుజేయు.

♦ **'వదలివెళ్ళుట' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| **leaves** | : | to go away from, విడచి వెళ్ళు. |
| **set off** | : | to leave a place at the begining of a journey, ప్రయాణ నిమిత్తం బయలుదేరి పోవు. |
| **depart** | : | to leave a place (train, bus or aeroplane etc.,) (రైలు, బస్సు, విమానం మొ॥వి) బయలు దేరు. |
| **go away** | : | to leave a place in order to go some where else especially if you are taking a holiday, సెలవు తీసుకున్నప్పుడు ఎక్కడికైనా వెళ్ళు. |
| **get away** | : | to leave a place at a particular time, expecially when you need to go some where alse, ఎక్కడికైనా వెళ్ళవలసి వుండి ఒక ప్రత్యేక సమయంలో ఉన్నచోటి నుండి వెళ్ళు. |
| **storm out** | : | to leave a place in a way that shows you are angry, కోపంగా ఉన్నందున ఒక చోటు విడిచి వెళ్ళు. |
| **walk out** | : | a sudden departure from a room or the like, usually as a form of protest, నిరసనగా ఒక గది, సమావేశం మంచి వాటి నుండి వెళ్ళిపోవు. |
| **exit** | : | to leave a building or a vehicle through a particular place, ఒక ప్రత్యేక మార్గం ద్వారా భవనం లేదా వాహనం విడచి వెళ్ళు. |
| **vacate** | : | go away from and leave empty, ఖాళీచేసి వెళ్ళిపోవు. |

**leaved, (లీవ్డ్)** *a.* containing leaves, ఆకులుగల.

**leav'en, (లీవెన్)** *n.* 1) a substance added to dough to make it ferment and rise, పులియబెట్టిన పదార్థము; 2) a ferment which makes dough rise in a spongy form, కాడి; –*vt.* 3) (or dough or bread) fermented by adding leaven, పులియబెట్టు; 4) to rise with leaven, పులిసి ఉబ్బునట్లు జేయు; 5) improve, అభివృద్ధి పరచు.

**leaves, (లీవ్స్)** *n.* p*l.* of leaf, ఆకులు.

**leav'ings, (లీవింగ్స్)** *n.* p*l.* 1) things which have been left as worthless, ఉచ్ఛిష్టము, ఎంగిలి; 2) refuse, మిగిలిపోయినది.

**le-beau-mende, (లీబూమెండే)** (Fr.) *n.* the fashionable world, నవనాగరిక లోకము.

**lech (లెచ్)** *vi* : feel a strong sexual desire, అధికమైన లైంగిక కాంక్ష కలిగియుండు.
●*n* : strong desire for sexual contacts, లైంగిక కాంక్ష, సంభోగవాంఛ.

**lecher, (లెచ(ర్))** *n.* a lecherous man, కాముకుడు, రతి సంబంధ విషయములలో అత్యాసక్తి గలవాడు.

**lecherous, (లెచరస్)** *adj.* showing excessive or offensive sexual desire, రతి విషయములలో అత్యాసక్తిగల.

**lech'ery, (లెచరీ)** *n.* gross indulgence of lust; lewdness, వ్యభిచారిత్వము.

**lec'tion, (లెక్షన్)** *n.* 1) a different reading, పాఠభేదము; 2) a reading of a text found in a particular copy or edition, తరము.

**lec'ture, (లెక్చ(ర్))** ** *n.* 1) an educational talk to an audience, ప్రసంగము; 2) speech, ఉపన్యాసము; 3) a lengthy reprimand, చీవాట్లు; 4) reproof, బుద్ధిచెప్పుట. –*vt.* 4) give an educational lecture or lectures, ప్రసంగముజేసి బోధించు; 5) criticise or reprove, బుద్ధిచెప్పు; –*vi.* 6) deliver a lecture, ఉపన్యసించు.

**lec'turer, (లెక్చర(ర్))** ** *n.* 1) somebody who gives an information speech on a particular topic, ప్రసంగికుడు, ఉపన్యసించువాడు; 2) one who lectures, ఉపన్యాసకుడు; 3) somebody who works as a teacher in higher education in a college or a university, విశ్వవిద్యాలయ అధ్యాపకుడు.

**led, (లెడ్)** *p. t & p.p.* of lead.

**ledge, (లెడ్జ్)** *n.* 1) a layer or mass of metal-bearing rock; lode or vein, పొర; 2) layer, stratum, వరుస; 3) a ridge or reef of rocks, కట్ట, గనిమ, తిప్ప; 4) edge, అంచు, ఓర.

**ledg'er, (లెడ్జర్)** *n.* 1) the principal book of accounts among merchants in which the entries of all the other books are entered, ఆవర్జా పుస్తకము.

**lee, (లీ)** *n.* 1) the shelter from wind or weather giving by an object, గాలికి మఱుగున నుండుట; lee side 2) the side sheltered from the wind, = గాలి వాతావరణములకు మఱుగుగా ఉండు వైపు.

**leech, (లీచ్)** *n.* 1) a blood-sucking worm, జలగ; 2) a physician, వైద్యుడు; 3) a person who makes profit from or lives of others, ఇతరులను జలగవలె పీల్చి ధనము కాజేయువాడు; –*vt.* 4) Horse *l.* చికిత్సచేయు = పెద్దజలగ.

**leek, (లీక్)** *n.* a vegetable somewhat like a long, thick, green onion. A leek has larger leaves, a smaller bulb shaped like a cylinder, and a milder flavour than an onion. It is the national emblem of Wales, ఒక విధమైన ఉల్లి.

**leer, (లీయ(ర్))** *n.* a sly, nasty look to the side, an indirect glance, ఓరచూపు; *vi.* 2) evil glance, దురాలోచనతో ఓరచూపు చూచు; 3) cast a sidelong and malign look, ప్రక్కచూపుచూచు.

**lees, (లెస్)** *pl.* 1) sediment, మడ్డి; 2) dregs, మద్యపు మస్తు; 3) the sediment of wine in the barrel, మద్యపు మస్తు.

**leet, (లీట్)** *n.* a court held annually or semiannually in certain manors, an ancient English court, ఆంగ్లదేశమందలి ప్రాచీన న్యాయ విచారణసభ.

**leeward, (లీవ(ర్)డ్)** *a. & adv.* opp. to windward, on or towards the side sheltered from the wind or towards which the wind is blowing, గాలికొట్టుచున్నవైపు.

**leeway, (లీవే)** *n.* the amount of freedom to move or act that is available, ఒక పనిలోగల స్వాతంత్ర్యము.

**left, (లెఫ్ట్)** *p.t & p.p.* of leave. –*a* 1) on or towards the side of a person or of a thing which is to the west when the person or thing is facing north relating to a left, wing person or group, ఎడమ, దాపల; *adv.* 2) the left side or direction, ఎడమవైపుకు; 3) a left turn, ఎడమ వైపుకు తిరుగుట; 4) a person's left fist or a blow given with it, ఎడమ పిడికిలితో కొట్టిన ఒక దెబ్బ; 5) a left wing group or party, వామపక్షము; 6) pertaining to a person of left wing ideology, వామపక్ష భావజాలముగల వ్యక్తికి చెందిన.

**left field,** (లెఫ్ట్‌ఫీల్డ్) *adj.* 1) experimental, ప్రయోగాత్మకమైన; 2) unconventional, సంప్రదాయబద్ధముకాని.

**left'-hand,** (లెఫ్ట్‌హేండ్) **a.* 1) a region or direction on the left side, ఎడమ, ఎడమ పవైపు నున్న; *adj.* 2) on or towards the left side, ఎడమ చేతివైపున ఉన్న; 3) done with or using left hand, ఎడమచేతిని ఉపయోగించి చేసిన.

**left-handed,** (లెఫ్ట్‌హేండిడ్) *a.* 1) using or done with the left hand, ఎడమచేయి వాడుకగల; 2) turning to the left, ఎడమవైపుకు తిరుగు.

**left hander,** (లెఫ్ట్ హేండర్) *n.* 1) a left handed person, ఎడమచేయి వాటంగల వ్యక్తి; 2) a blow struck with a person's left hand, ఎడమచేతి దెబ్బ.

**left'-off,** (లెఫ్ట్ ఆఫ్) *a.* something which is left away, విడిచిపెట్టబడిన, వదలివేయబడిన.

**left'ward,** (లెఫ్ట్‌వ(ర్)డ్) *adv.* moving towards or located on the left, ఎడమకు.

**leg,** (లెగ్) ****n.* 1) each of the limbs on which a person or animal moves and stands, కాలు; 2) a long, thin support or prop especially of a chair or table, కుర్చీ మొదలైన వానికి ఆధారముగా గలది; 3) a section of a journey, process or race, ఒక పని, ప్రయాణంలో భాగం.

**leg'acy,** (లెగసి) ***n.* 1) bequest, an amount of money or property left to someone in a will, మరణశాసన పూర్వకముగా ఇచ్చిన సొత్తు; 2) something handed over by a predecessor, ముందువాడి నుండి అప్పగించ బడిన.

**legal,** (లీగల్) *** *a.* 1) permitted by law, న్యాయచట్టముల సం.,; 2) having to do with or required by the law, శాస్త్రోక్తమైన; 3) in accordance with the principles of law, lawful, న్యాయానుసారమైన; l adviser = న్యాయశాస్త్ర సంబంధమైన సలహాల నిచ్చువాడు. *l.* procedure = న్యాయశాస్త్ర చోదితమైన పద్ధతి.

**le-gal'ity,** (లిగాలిటి) *n.* 1) the state of being legal, శాస్త్రోక్తము; 2) obligations imposed by the law, న్యాయానుసారమగునట్లుజేయు; 3) strict adherence to law, న్యాయ సూత్రములు తప్పని.

**le-galize,** (లీగలైజ్) *vt.* 1) to make an activity legal by making or changing a law, చట్టబద్ధముచేయు; 2) to make legal, న్యాయానుసారమగునట్లు జేయు.

**le-gally,** (లీగల్లి) *adv.* 1) in accordance with law or law courts, చట్టప్రకారముగా; 2) according to law, న్యాయానుసారముగా.

**leg'ate,** (లెగేట్) *n.* 1) an ambassador, an official representative of a government especially a diplomat, రాయబారి; 2) an emissary of the pope, especially one who represents the Vatican in other countries, పోప్ యొక్క ప్రతినిధి.

**leg'end,** (లెజెండ్) ***n.* 1) a story that has been passed down for generations especially one that is presented as history but is unlikely to be true, పురాణము; 2) a popular myth that has arisen in modern times, ఆధునిక కాలపు అవాస్తవ కథ; 3) a marvellous story from early times, ఇతిహాసము, కథ.

**leg'endary,** (లెజెండరీ) *a.* 1) very famous in contemporary society described or commemorated in a legend, పురాణ సం., బాగా ప్రచారములో ఉన్న; 2) retold for generations as history but unlikely to be completely or even partially true, సంప్రదాయముగా వచ్చుచున్న; 3) appropriate for a legend, కల్పితకథ వంటి; 4) consisting of legends, అబద్ధమైన, నిజముకాని.

**leg'erde-main',** (లెజడమైయిన్) *n.* 1) skilful use of one's hand when performing trickery, హస్తలాఘవము; 2) conjuring tricks, కనికట్టు విద్య; 3) jugglery, slight of hand, గారడీవిద్య.

**leg'gin, leg'ging,** (లెగిన్, లెగింగ్) *n.* 1) women's trousers or footless tights made of stretchy material that fit very closely to the legs and hips, ఇజారు; 2) a protective covering made of strong material that is wrapped around the lower leg by labourers and players in certain sports, కాలి రక్షక మేజోడు.

**leg'ibility,** (లెజిబిలిటి) *n.* 1) clearness, enough of the clearness to be read either in printing or in writing, స్పష్టత; 2) capability of being easily understood or recognised, గుర్తుపట్టగలుగునట్లుచేయు సామర్థ్యము.

**leg'ible,** (లెజిబుల్) *a.* 1) clear enough to be read, చదువ శక్యమైన; 2) capable of being easily understood or recognized, plain, clearly, స్పష్టమైన.

**leg'ibly,** (లెజిబ్లీ) *adv.* to be able to be read or understood; plainly, clearly, స్పష్టముగా తెలియునట్లు.

**le'gion,** (లీజియన్) *n.* 1) a division of 3,000–6,000 soldiers in the ancient Roman army, దండు; 2) a vast number of people or things, దళము, గుంపు; 3) a military force, a great number, సమూహము; *adj.* 4) very numerous, చాలామంది.

**leg'is-late,** **(లెజిస్లేట్)** *vi.* 1) make laws, చట్టము లేర్పఱచు; 2) to write and pass laws, చట్టముగా తీర్మానించి వ్రాయు; 3) to make laws or rules designed to bring about some action or condition, చట్టములు చేసి నియమములు ఏర్పరచు.

**leg'is-lation,** **(లెజిస్లేషన్)** ****n.* 1) the process of writing and passing laws, ధర్మశాస్త్ర నిబంధనముల నేర్పఱచుట, చట్టము లేర్పఱచుట; 2) a law or laws passed by an official body, చట్టము లేక చట్టములు.

**leg'is-lative,** **(లెజిస్లేటివ్)** ***a.* 1) involved in the writing and passing of laws, చట్టములేర్పఱచెడు; 2) relating to or part of legislative, చట్టపరిషత్తులకు సంబంధించిన; 3) created by governmental legislation, చట్టముగా ఏర్పరచిన.

**legislative assembly,** **(లెజిస్లేటివ్ అసెంబ్లీ)** *n.* 1) the elected representative body of Indian States, రాష్ట్ర శాసనసభ; 2) a single chamber legislature especially the legislature of most Indian states, ఒకే సభగల రాష్ట్ర శాసనసభ; 3) lower house of Indian legislature, the lower house of a two chamber state legislature in some Indian states, దిగువసభ.

**legislative Council,** **(లెజిస్లేటివ్ కౌన్సిల్)** *n.* a permanent committee consisting of members of elected and selected from various categories of people who discuss issues of state concern, రాష్ట్ర శాసన మండలి.

**leg'is-la'tor,** **(లెజిస్లేట(ర్))** * *n.* one who makes laws, శాసనకర్త.

**leg'isla'ture,** **(లెజిస్లేచ(ర్))** *n.* an official body who have the power to make laws who have been chosen by election, with the power to make, change, and repeat laws, చట్టములను ఏర్పరచు అధికారులు.

**le'gist,** **(లెజిస్ట్)** *n.* 1) an expert in law, ధర్మశాస్త్రగ్రంథకర్త; 2) a writer on law, one skilled in the laws, స్మృతిజ్ఞుడు, స్మృతికారుడు.

**legit'imacy,** **(లెజిటిమసి)** *n.* 1) something which complying with the law, న్యాయయుతము; 2) something which is well reasoned and sincere, క్రమము; 3) a thing which is in accordance with the law or tradition, ధర్మము; 4) lawful birth, వారసత్వము.

**le-git'imate,** **(లెజిటిమేట్)** ** *a.* 1) complying with the law or under law, న్యాయమైన; 2) complying with recognized rules, standards or tradition, శాస్త్రసమ్మతమైన; 3) well reasoned and sincere and not spurious, lawful, క్రమమైన; 4) proper, సబబైన; 5) reasonable, యుక్తమైన; 6) born of legally married parents and so lawfully born, వారసుడైన; *L.* son = వారసపుత్రుడు.

**leg'ume', le-gu'min,** **(లెగుమి, లెగుమిన్)** *n.* 1) a plant which bears pods containing a number of seeds. beans and peas are legumes; they belong to the pea family, అపరాలు (కాయధాన్యము) ఉండెడు కాయ; leg'umes, *n.pl.* 2) legu'minous, pulses. కాయధాన్యము, అపరాలు; *a.* 3) pert. to pulse, కాయ ధాన్య సం.,.

**leibnit'zian,** **(లెబ్‌నీజియన్)** *a.* 1) of or having to do with the philosophy and works of Gottfried Wilhelm von Leibniz (or Leibnitz) (1646-1716). Leibnitzianism, జర్మనీదేశమందలి లెబ్‌నీజ్ అను తత్త్వవేత్త మతమునకు సం.,; *n.* 2) the philosophy of Gottfried Wilhelm von Leibniz (or Leibnitz), including the theory of monadism and the doctrine of optimism, as based on his idea that the structure of the human mind determines man's view of reality, లెబ్‌నిజ్ మతము, సృష్టియొక్క ప్రారంభమున అంతయు పొందికగాను బాగుగాను ఏర్పడి ఉండెనన్న మతము.

**leisure,** **(లెజ(ర్))** ** *n.* 1) time free from employment, సావకాశము; 2) freedom from occupation, తీతిక; 3) time during which somebody has no obligations or work responsibilities and therefore is free to engage in enjoyable activities, తీఱుపాటు.
***Synonyms*** **:** ease, holiday, pause.
***Antonyms*** **:** occupation, toil, work.

**lei'surely,** **(లెజలీ)** *a.* 1) not hasty or hastily, సావకాశముగా చేసెడు. -*adv.* 2) at leisure, సావకాశముగా; 3) relaxed, unhurried and enjoyable usually because done during free time, తీరుబాటుగా.

**le'man,** **(లెమన్)** *n.* an unlawful lover or mistress.

**lem'ma,** **(లెమ)** *n.* 1) (mathematics.) a subsidiary or auxiliary proposition to be used in the proof of a main proposition; (గణిత.) ముందు చెప్పబోయేదానికి ఆధారముగా ప్రదర్శించినది ప్రతిజ్ఞాతమయినది, అవలంబనము, ఉపప్రతిజ్ఞ.

**lem'ming,** **(లెమ్మింగ్)** *n.* 1) a small rodent (of two genera) nearly allied to voles, and found in northern subarctic regions, చిట్టెలుకవంటి యొక జంతువు; 2) a member of a large group of people who blindly follow one another on a course of action that will lead to destruction for all of them, అంధానుకారులు.

**lem'on,** **(లెమన్)** ** *n.* 1) a yellow or in some climates green round or oval citrus fruit with a thick fragrant rind and sour juicy flesh, పెద్ద నిమ్మపండు; the tree with glossy almond shaped leaves and spiky branches that bears lemons. *L.* grass = నిమ్మగడ్డి. *L.* squeezer = నిమ్మకాయల రసమును పిండు పరికరం.

**lem'on-ade',** **(లెమనేడ్)** *n.* an aerated drink made with lemon-juice, నిమ్మపండ్లతో చేసిన పానకము, నిమ్మనీరు.

**lemon-grass,** **(లెమన్‌గ్రాస్)** *n.* a fragrant perennial grass yielding an essential oil native to Southern India that is cultivated in the tropics for a lemon scented oil distilled from its leaves, నిమ్మగడ్డి.

**lem'ures,** **(లీమర్స్)** *n.pl.* (Roman Mythology.) the spirits of the departed; nocturnal spirits, పిశాచములు.

**lend,** **(లెన్డ్)** ***vt.* 1) give for temporary use and return or to allow somebody to take or use something on the understanding that it will be returned later, (వస్తువును) ఎఱువిచ్చు; 2) to allow a person or business to use a sum of money for a particular period of time, ధనమును అప్పు ఇచ్చు; 3) to give a certain quality or character to something, కొంత కలుపు.

***synonyms*** **:** bestow, grant, provide.
***antonyms*** **:** borrow, receive.

**lend'er,** **(లెన్డ(ర్))** *n.* one who lends money on interest or articles, అప్పిచ్చువాడు, ఎఱువిచ్చువాడు.

**lend'ing,** **(లెండింగ్)** *n.* the act of lending money or something on condition that it will be returned later, అప్పిచ్చుట.

**length,** **(లెంగ్త్)** *** *n.* 1) the condition or state of being long, నిడువి; 2) the measurement or extent of something from end to end, పొడుగు; 3) extent from end to end, నిడివి; 4) period, how long something is, when measured from the beginning the action to the end, కాలము; 5) a piece of something long and narrow, పొడవైన ముక్క; 6) a piece of something such as cloth that is measured or bought in units, పొడవు కొలచుటకు ప్రమాణము.

**length'en,** **(లెంగ్తెన్)** *vt.* 1) to make something longer, or become longer, నిడివిగాజేయు, పొడిగించు; 2) make longer, విస్తారము చేయు; 3) utter for a longer time, దీర్ఘముగా ఉచ్చరించు; –*vi.* 4) make or become longer, నిడివియగు, పొడుగవు, దీర్ఘమగు.

**length'way', length'wise',** **(లెంగ్త్‌వే, లెంగ్త్‌వైజ్)** *adv.* 1) in relation to something's length from end to end, నిడివికి; 1) in the direction of the length, నిడివివైపున.

**lengt'hy,** **(లెంగ్తీ)** *a.* lasting for a long time, especially excessively long, మిక్కిలి నిడివిగల, అతిదీర్ఘమైన.

**le'nience, le'niency,** **(లీనియన్స్, లీనియన్సీ)** *n.* 1) punishment, judgement or action that is not too severe, దయ; 2) clemency, kindness, కనికరము; 3) the personal characteristic or quality of being lenient, కరుణ.

**le'nient,** **(లీనియంట్)** *a.* 1) showing tolerance or mercy in dealing with crime or misbehaviour, దయగల; 2) kind, mercirful, కనికరించెడు.

***Synonyms*** **:** considerate, forgiving, kind.
***Antonyms*** **:** hard, punishing, severe.

**len'ity,** **(లెనిటి)** *n.* 1) action or treatment that is lenient, కరుణ, దయ; 2) kindness, కనికరము.

**lens,** **(లెన్జ్)** * *n.* 1) a piece of curved and polished glass or other transparent material that forms an image by refracting and focussing light passing through it, అద్దపుబిళ్ళ, కటకము; 2) a system of two or more lenses that is used in an optical instrument such as a telescope or camera, కటకముల సమాహారము. concave *l.* = ఉత్తాన పుటాకార కటకము, convex *l.* = కుంభకటకము, plano-concave *l.* = సమోత్తానకటకము లేక సమతల పుటాకార కటకము. plano-convex *l* = సమకుంభ కటకము లేక సమతల కుంభాకార కటకము.

**lent,** **(లెన్ట్)** *p.t & p.p.* of lend –*n.* an annual fast of 40 days before Easter in commemoration of Jesus Christ, క్రీస్తు ఉపవాస దీక్షకు తగిన.

**lent'en,** **(లెంటెన్)** *n. fr.* lent; happening in or suitable for lent, especially in being meagre, క్రీస్తుఉపవాస దీక్షకు తగిన.

**len-tic'ular,** **(లెంటిక్యుల(ర్))** *a.* having the form of a lens, especially a double-convex lens, as some seeds do; convexo-convex; bi-convex, అర్ధపుబిళ్ళ ఆకారముగల, కాయ ధాన్యం.,.

**lent'il,** **(లెంటిల్)** *n.* an annual plant having pods that contain small, flat seeds. It belongs to the pea family, కాయధాన్యము.

**len'tor,** **(లెంట(ర్))** *n.* lentous, *a.* జిగట, మందత, జిగటయైన.

**lenvoy',** **(లెన్‌వాయ్)** *n.* a kind of postscript appended to a literary composition, అనుబంధము.

**le'o,** **(లియో)** *n.*1) the fifth sign of the Zodiac, represented by the lion and lasting approximately 23 July to 22 August, సింహరాశి; 2) somebody whose birthday falls between 23 July and 22 August, సింహరాశిలో పుట్టినవాడు.

**le'onine,** **(లియోనయిన్)** *a.* 1) of or related to lion or pertaining to somebody who was born in between 23 July and 22 August, సింహ సం.,; 2) having to do with or resembling a lion or lions, సింహమువంటి.

**leop'ard,** **(లెపాడ్)** *n.* a large solitary cat that has a fawn or brown coat with black spots found in the forests of Africa and Southern Asia, చిఱుతపులి.

**lep'er,** **(లెప(ర్))** *n.* 1) a person suffering from leprosy, కుష్ఠురోగి; 2) a person who is shunned by others. e.g. a social leper, పదుగురిచే నిరసించబడిన వ్యక్తి.

**lepidap'tera,** **(లెపిడాప్టెరా)** *n. pl.* an order of insects with four wings, a lepidopterous insect, నాలుగు రెక్కలుగల పురుగులు.

**lep'orine,** **(లెపొరైన్)** *a.* of or like a hare, చెవులపిల్లి సం.,.

**leprosy,** **(లెప్రసి)** *n.* a contagious disease that causes discolouration and lumps on the skin and in severe cases, disfigurement and deformities, కుష్ఠురోగము, పెద్దరోగము.

**lep'rous,** **(లెప్రస్)** *a.* referring to or suffering from leprosy; కుష్ఠుగల, పెద్దరోగముగల.

**lepus,** **(లెపస్)** *n. (astro.)* శశము.

**le'sion,** **(లీజన్)** *n.* hurt, injury, హాని, దెబ్బ, చెక్కుకొని పడిన గాయము, నష్టము.

**less,** **(లెస్)** *a. compar.* of *little.* 1) smaller, shorter, inferior, మఱియొక దాని కంటె తక్కువైన, చిన్నదైన, స్వల్పతరమైన. *adv.* 2) in a smaller degree, తక్కువగా; *n.* 3) a smaller portion, చిన్న భాగము, చిన్నది.

> **NOTE :** The adjective *less* is used only with uncountable nouns. In the case of countable nouns, *fewer* is used to denote less number as *fewer people attended the session than expected.*

**lessee',** **(లెసీ)** *n.* 1) one to whom a lease is granted, ఒడంబడిక ఇచ్చి బాడుగకుండువాడు; 2) a person who holds the lease of a property, ఆస్తిపై లీజు హక్కుగల వాడు.

**less'en,** **(లెస్న్)** *vt.* 1) to make something less or become less, తగ్గించు; తగ్గు, reduce. –*vi.* 1) diminish, decrease, తగ్గు, తగ్గిపోవు.

**less'er,** **(లెస(ర్))** *a.* 1) less, significant or smaller in size or amount, తక్కువైన, చిన్నదైన; 2) smaller, స్వల్పతరమైన.

> **NOTE :** The words *less* and lesser are comparative forms of little. But *less* is used when referring to size or quantity. *Lesser* is used when referring to value or importance as *less food, lesser actor etc.,*

**les'son,** **(లెసన్)** *** *n.* 1) material to be learnt or studied, పాఠము; 2) something that acts as an example, punishment or warning by teaching something not previously understood or accepted, పనికివచ్చు అనుభవము; 3) precept, ఉపదేశము, బోధనము; 4) material to be taught or studied, శిక్ష; 5) warning, బుద్ధి; 6) reproof, a strong criticism or telling of usually instructing or reminding somebody how to behave correctly, కోపించి బుద్ధి చెప్పుట.

**les'sor,** **(లెసర్)** *n.* one who grants a lease on property to somebody else, అద్దెకిచ్చువాడు.

**lest,** **(లెస్ట్)** *conj.* 1) in order to prevent something happening especially something causing fear, అట్లు కాకుండ; 2) for fear that, that not, in order that not, అట్లగునేమోయని.

**let,** **(లెట్)** *** *vt.* 1) allow, అనుమతి ఇచ్చు; 2) used to express an intention, suggestion or order, permit, allow, కానిచ్చు; 3) allow someone to have the use of (a room or property) in return for payment, అద్దెకిచ్చు; 4) rent, hire out, బాడుగకిచ్చు; *l.* out = బయటికి విడిచిపెట్టు *l.* down = క్రింద దించు, a disappointment. *l.* alone = జోలికిపోకుండు l go = వెళ్ళనిచ్చు, *l.*loose = ఎడ మిచ్చు, *l.* slip = జారిపోనిచ్చు, *l.* in = లోనికి రానిచ్చు, *l.* off = దూరముగ పోనిచ్చు. –*n.* 5) a period during which a room or property is rented, గదిలేక ఆస్తి అద్దెలో ఉన్న కాలము; 6) used to express an assumption upon which a theory or calculation is to be based, సంభావ్యత.

**le'thal,** **(లీథల్)** *a.* 1) causing death; deadly, మరణకరమైన; 2) mortal. lethif'erous, *a.* మరణకరమైన.
*Synonyms* **:** deadly, fatal.
*Antonyms* **:** harmless, painless.

**lethal dose,** **(లీథల్ డోస్)** (*pl.* lethal doses) *n.* the amount of a drug or other substance that will cause death when administered, మరణ మోతాదు : రోగికి ఉపయోగించినప్పుడు మరణాన్ని కలిగించే ఔషధము లేక ఇతర పదార్థము.

**lethar'gic,** **(లెథర్‌జిక్)** 1) causing a state of physical slowness and mental dullness, మత్తుగా; 2) lethar'gical, మందముగా ఉన్న; *a.* 3) lacking energy or enthusiasm and feeling drowsy, pert. to lethargy, నిదురమత్తుగా ఉన్న; 4) physically slow and mentally dull as a result of tiredness, disease or drugs, అలసిన.

**leth'argy,** **(లెథర్జీ)** *n.* 1) heavy unnatural slumber, నిదురమత్తు; 2) dullness, సోమరితనము; 3) a state of physical slowness and mental dullness as a result of tiredness, disease or drugs, అలసిపోవుట; 4) lack of energy, activity or enthusiasm, శక్తి క్షీణత.
*Synonyms* **:** apathy, inaction, listlessness.
*Antonyms* **:** activity, liveliness.

**le'the,** **(లీథి)** *n.* 1) forgetfulness; oblivion. Lethe'an, విస్మృతి, మఱపు; *a.* 2) causing forgetfulness, మఱపును కలుగజేసెడు.

**le-toutensemble,** **(లెటేటెన్సిన్యెంబల్)** *(Fr)*, all together, అంతా.

**let'ter,** **(లెట(ర్))** *** *n.*1) each of a set of written or printed symbols representing a particular sound or set of sounds in a language and used for spelling words, అక్షరము, వర్ణము; 2) a type face or font, అక్షర రూపము; 3) a piece of hand written, typed or printed text addressed to, a particular person or organization and typically sent by post, జాబు; 4) epistle, note, పత్రిక; *L.* –s = 5) learning, విద్య, పాండిత్యము.

**let'tered,** **(లెటర్డ్)** *a.* 1) educated, knowledgeable and cultured, especially in literary matters, చదివిన; 2) able to read and write, చదువుట వ్రాయుట నేర్చిన; 3) marked with letters of the alphabet, అక్షరములు వ్రాసి ఉన్న.

**letter head,** **(లెటర్‌హెడ్)** paper, *n.* 1) a printed heading for official stationary, usually containing a company's name address etc. and often in including a logo and other details, జాబులువ్రాసెడు కాగితము; 2) a piece of writing paper with a printed letter head, చిరునామా అచ్చువేసిన కాగితము.

**let'tuce,** **(లెటిస్)** * *n.* the large, crisp, green leaves of a garden plant that are used in salad, ఒక విధమైన కూరాకు మొక్క.

**leucocyte,** **(లూకోసైట్)** *n.* one of the tiny, colourless cells in the blood that has a nucleus and destroys disease germs; white blood cell; white corpuscle. Normal blood contains five recognized types, the neutrophil, eosinophil, basophil, lymphocyte and monocyte, శ్వేతరక్త కణము.

**leu-co'ma,** **(లుకోమా)** *n.* a white opacity in the cornea of the eye, caused by inflammation, a wound, etc, కంటిలోని పువ్వు, పొర.

**leucoderma,** **(లుకోడెర్మా)** *n.* unnatural whiteness or white patches in the skin due to a deficiency of pigment, శ్వేతకుష్ఠము, బొల్లి.

**leucorrhoea,** **(లుకోరియా)** *n.* a whitish discharge of mucus or pus from the female genital organs, కుసుమరోగము.

**le-vant' ,** **(లివ్యాంట్)** *n.* 1) the point where the sun rises , the East, తూర్పు ప్రదేశము; 2) former name for the region in the eastern Mediterranean comprising modern day Lebanon, Israel and parts of Syria and Turkey, తూర్పుదేశము.

**lev'ee,** **(లెవి)** *n.* 1) an assembly received by a sovereign, usually held in the early afternoon, ఆస్థానము, రాజసభ, ప్రభుదర్శనార్థము వచ్చినవారు; 2) a natural embankment along side a river formed by sediment during times of flooding, నది ప్రక్కనగల సహజమైన గట్టు; 3) an artificial embankment along side a river, built to prevent flooding of the surrounding land, కృత్రిమంగా నిర్మించిన గట్టు, కట్ట.

**lev'el,** **(లెవల్)** *** *a.* 1) equal to or even with another individual or group in rank ability or condition, సమమైన; 2) flat and horizontal with an even surface or top, మెరక పల్లములులేని; 3) smooth and even horizontal, even, చదునైన; –*vt.* 4) make, సమముచేయు, చదునుచేయు; *L.* –*n.* 5) a horizontal line or surface, సమమైన లేక చదునైన రేఖ లేక భూమి; 6) an instrument for showing the horizontal, మట్టము; 7) spirit *l.* = సారామట్టము. 8) water *l.* = నీటి మట్టము.
*Synonyms* **:** aligned, calm, smooth.
*Antonyms* **:** behind, uneven, unstable.

**lev'eler,** **(లెవ్లర్)** *n.* 1) something or somebody that makes situation or people more equal, especially by removing distinction based on status or privilege, సమము చేయువాడు; 2) (written also as leveller), సమముచేయుట.

**le'veling,** **(లెవ్లింగ్)** *n.* 1) to completely demolish and destroy a building, place or area and make it flattened, సమముచేయుట; 2) to make something even flat and horizontal (written also as levelling), చదునుచేయుట.

**lev'er,** **(లీవర్)** *n.* 1) a rigid bar that pivots about a point and is used to move or lift a load at one end by applying force to the other end, మీట, బరువులను మీటించు కొయ్య; 2) a mechanical device or machine that operates using leverage, తులాదండము; 3) a device, tactic or situation that can be used to advantage, సాధన ప్రయత్నము.

**lev'eret,** **(లీవరిట్)** *n.* a young hare, especially one in its first year, ఒక సంవత్సరము లోపలి కుందేటిపిల్ల.

**lev'iable,** **(లెవియబుల్)** *a.* 1) able to be levied or assessed or imposed a tax, పన్ను వసూలు చేయదగిన; 2) capable of being levied, విధింప తగిన.

**le-vi'athan,** **(లెవియాథన్)** *n.* 1) a huge beast or aquatic sea animal (literary), మొసలివంటి ఒక గొప్ప కవి కల్పిత సముద్ర జంతువు; 2) a crocodile, మొసలి; 3) something extremely large and powerful in comparison with others of its kind, అతి పెద్దది అయిన; 4) a whale or other large sea animal, తిమింగలము.

**lev'igate,** **(లెవిగేట్)** *vt.* 1) to make into a fine powder by rubbing or grinding. Leviga'tion, మెత్తని పొడిచేయు, చూర్ణముచేయు, నుసుపుచేయు, తృణీకరించు, లాఘవముచేయు; *n.* 2) to making into smooth powder, మెత్తని పొడిచేయుట.

**lev'ity,** **(లెవిటి)** *n.* 1) lightness of weight, తేలిక, చులకన; 2) thoughtlessness, ఆలోచన లేమి, అల్పాలోచన; 3) remarks or behaviour intended to be amusing especially when they are out of keeping with a serious occasion, తేలికపాటి విమర్శలు.

**lev'y,** **(లెవి)** *vt.* 1) collect, enlist (troops),to use government authority to impose or collect a tax, కూర్చు, చేర్చు; 2) to enlist troops for military service, often by force, సైన్యమును చేర్చుకొనుట; 3) to seize property in accordance with a legal ruling, ఒక న్యాయతీర్పును ఇచ్చు టకు ఆస్తిని బలవంతముగా లాగుకొను; 4) collect (taxes), అధికారికముగా పన్ను వసూలు చేయు; 5) *l.* war = యుద్ధమున కారంభించు, –*n.* 6) collecting, వసూలు చేయుట.

**lew,** **(ల్యూ)** *n.* lukewarm, neither hot nor cold; moderately warm, గోరువెచ్చని.

**lewd,** **(ల్యూడ్)** *a.* 1) lustful, పోకిరియైన; 2) indecent, showing an inordinate interest in sex or sexual excitement, కామాతురముగల, బండబూతైన.

**lewd'ness,** **(ల్యూడ్‌నెస్)** *n.* lustfulness, inordinate interest in sex or sexual excitement, పోకిరితనము, కామాతురత.

**lex'icog'rapher,** **(లెక్సికోగ్రాఫర్)** *n.* one skilled in lexicography or somebody who compiles a dictionary, నిఘంటుకారుడు.

**lex'icog'raphy,** **(లెక్సికోగ్రఫి)** *n.* the act of writing and editing of dictionary, నిఘంటువు వ్రాయుట.

**lex'icon,** **(లెక్సికన్)** *n.* 1) a word-book or dictionary, a reference book with an alphabetical listing of words and their meaning, especially one dealing with an ancient language, అకారాది నిఘంటువు; 2) the entire stock of words belonging to a branch of knowledge or known by somebody, పదజాలము.

**li'a-bil'ity,** **(లయబిలిటి)** *n.*1) the state of being subjected or exposed, పాత్రత, అస్పదత్వము; 2) the responsibility for something especially costs or damages, answerability, responsibiity, జవాబుదారీ, బాధ్యత; *l.* ties = అప్పులు,anything for which somebody is responsible, especially a debt, debts. assets and l-ies = ఆదాయవ్యయములు employer's *l.* = యజమాని యొక్క జవాబుదారీ, limited. *l.* పరిమితమైన జవాబుదారీ.

**li'able,** **(లయబల్)** ** *a.* 1) likelihood or probability of something happening, అస్పదమైన; 2) something that holds somebody back or causes trouble, subject to, exposed, ఎడమిచ్చెదు; 3) responsible, by law, బాధ్యుడైన; 4) having legal responsibility for something especially costs or damages, జవాబుదారీయైన.

**liasion', (లైజన్)** * *n.*1) a connection between persons or groups to secure cooperation, such as between a customer and a manufacturer, a sales force and an engineering department, schools within a district, or departments of a government, సంబంధము; 2) an illicit intimacy between a man and a woman, వ్యభిచారము; 3) (in speaking French and other languages) joining a usually silent final consonant to a following word that begins with a vowel or mute 'h', ఫ్రెంచిభాషలో సంధి కార్యమునకు ఉచ్చరించే హల్వర్ణము.

**liar, (లయ(ర్))** *n.* 1) somebody who tells lies, అబద్ధమాడువాడు; 2) one who lies, బొంకరి.

**li'ard, (లయర్డ్)** *a.* a compact blue limestone rock, బూడిదవన్నెగల.

**li-ba'tion, (లైబేషన్)** *n.* 1) the pouring forth of wine or other liquid in honour of a deity as a sacrifice to a God or in honour of a dead person, సారాయి మొ.వి దేవతయెదుట క్రిందగాని, బలియిచ్చిన దానిపైగాని పోయుట; 2) a liquid such as wine or oil poured out as a religious offering, బలిగా ఏదో ఒకదానిని పోయుట; 3) an alcoholic drink, మద్యము.

**li'bel, (లైబెల్)** *n.* 1) a false and malicious published statement that damages somebody's reputation, దూషణపత్రిక; 2) the making of false and damaging statements about somebody, దూషణము; –*vt.* 3) to publish a false and malicious statements that damages somebody's reputation, దూషించు; 4) to give a false and damaging account of somebody, అపకీర్తి కలుగజేయు; 5) defame. malicious *l.* పేరు చెరచు, వైరపూర్వక అపవాదము.
*synonyms* : aspersion, defamation, slander.
*antonyms* : laudation, praise.

**li'beler, li' beller, (లైబెల(ర్))** *n.* 1) something which makes false and damaging statements about somebody, దూషించువాడు; 2) defamer, అపకీర్తి కలుగజేయువాడు.

**li'bellous, li'belous, (లైబెలస్)** *a.* 1) something which makes false and damaging statements about somebody, దూషణమైన; 2) false and damaging, పేరుచెరచెడు; 3) defamatory, అపకీర్తికరమైన.

**lib'eral, (లిబరల్)** ** *a.* 1) tolerant of different views and standards of behaviour in others, ఔదార్యముగల; 2) generous, దాతృత్వముగల; 3) bountiful, ధారాళమైన; 4) noble, large-hearted, ఘనబుద్ధిగల, ఉదారతగల; యథేష్ట మైన, ధారాళమైన, ample, abundant. *l.* education = సర్వవిషయజ్ఞానము, జీవనార్థము మాత్రము కానట్టి విశేష పాండిత్యము లేక విద్య, concerned with general cultural matters and boarding of mind rather than professional or technical status.–*n.* favouring gradual reform, especially political reforms that extend democracy distribute wealth more evenly and protect the personal freedom of the individual, one who advocates greater freedom in political institutions. జనులకు అధిక స్వేచ్ఛ నియ్యవలె ననువాడు.
*Synonyms* : ample, charitable, lavish.
*Antonyms* : illiberal, mean.

**lib'eral'ity, (లిబరాలిటి)** *n.* 1) generous provision of money, time or some other aspect, దాతృత్వము; 2) largeness in size or amount, ఈవి; 3) generosity, ఔదార్యము; 4) tolerant of different views and standards of behaviour in others, nobleness, ఘనబుద్ధి.

**lib'erally, (లిబరల్లీ)** *adv.* 1) giving money time or some other asset with generosity, ధారాళముగా, స్వేచ్ఛగా; 2) in large quantities or amounts, బాహుళ్యముగా.

**lib'erate, (లిబరేట్)** *vt.* 1) to release an individual, group, population, or country from political military control or from any severe physical constraint; 2) to release or set somebody free from traditional socially imposed constraints such as those arising from stereotyping or by sex or age, స్వేచ్ఛనిచ్చు; 3) to steal something, దొంగతనము చేయు.
*Synonyms* : deliver, release.
*Antonyms* : enslave, imprison.

**lib'er-a'tion, (లిబరేషన్)** *n.* 1) releasing somebody from imposed constraints, విడుదల; 2) releasing or making free something such as a gas from combination in a chemical compound during a chemical reaction, వాయువును విడుదల చేయుట; 3) release, విమోచనము.

**li'ber-a' tor, (లిబరేటర్)** *n.* somebody who sets others free, deliverer, విడుదల చేయువాడు.

**libertarianism, (లిబర్టేరియనిజ్మ్)** *n.* the principles or doctrines of libertarians, పురుషకారవాదము, ఆత్మవశతావాదము.

**lib'ertine, (లిబ(ర్)టైన్)** *n.* 1) somebody usually a man, who indulges in pleasures that are considered immoral and who has sexual relationships with many people, చెడునడత గలవాడు, దుర్నీతిమంతుడు; 2) chartered *l.* పోకిరి = ఇచ్చవచ్చినట్లు తిరుగువాడు, – *a.* 3) licentious, చెడునడత గల, నీతిదూరుడైన, పోకిరియైన.

**lib'erty, (లిబటి)** ** *n.* 1) freedom from captivity or slavery, స్వతంత్రము; 2) the freedom to think or act without being constrained by necessity or force, freedom, స్వేచ్ఛ; 3) release, విడుదల; 4) permission, అనుమతి; 5) any of the political, social and economic rights that belong to the citizens of a state or to all people, స్వేచ్ఛ, హక్కు. *l.* 6) of the press = పత్రికా స్వేచ్ఛ 7) civil *l.* = హక్కుల సంబంధమైన స్వేచ్ఛ, 8) natural *l.* = (స్వాభావిక) సహజ స్వాతంత్ర్యము.

**li'bido (లిబీడొ** *also pronounced as* **లిబైడొ)** *n*: 1) strong sexual energy, బలమైన సంభోగవాంఛ. 2) a strong vital force, బలమైన జీవవాంఛ.

**li'bra, (లిబ్రా)** *n.* 1) the seventh sign of the Zodiac, నక్షత్రరాశులలో ఏడవదైన తులారాశి; 2) a small constellation in the Southern hemisphere between virgo and scorpio. It is represented by a pair of scales and lasting from approximately 23 September to 22 October, చిన్న నక్షత్ర మండలము; 3) somebody born under Libra or 23 September to 22 October, తులారాశిలో పుట్టిన వ్యక్తి.

**li-bra'rian, (లైబ్రేరియన్)** * *n.* a person in charge of a library or who working in or is incharge of a library, పుస్తకశాలాధికారి.

**li'brary, (లైబ్రరీ)** *** *n.* 1) the room, building or institution where a collection of books or other research materials is kept, ఒకతావున నుండు పుస్తక సముదాయము; 2) a collection of books newspapers, records, tapes or other materials that are valuable for research or for use, పుస్తకశాల, పుస్తక భాండాగారము; lending *l.* = పుస్తకము లెరువిచ్చు పుస్తక భాండాగారము, *l.* edition = భాండాగారముల నిమిత్తము గావించిన మేలు ప్రచురణ, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌ల సేకరణ స్థలము, a collection of things for use on a computer, e.g. programs or diskettes or a collection of routines or instructions used by a computer programmer.

**li-bra'tion, (లైబ్రేషన్)** *n.* a being balanced; equipoise; balance, త్రాసువలె ఆడుట.

**lice, (లైస్)** *n. pl.* of louse, పేలు.

**license, (లైసెన్స్)** *** *n.*1) a printed or written document that gives official permission to a specific person or group to own something or do something, సెలవు అనుమతి, ఉత్తరువు; 2) permission, ఆజ్ఞ; 3) excessive liberty, abuse of freedom, అమితస్వేచ్ఛ, దుర్వినియోగము చేయబడు స్వేచ్ఛ; poetic *l.* = కవితా స్వాతంత్ర్యము, special *l.*= ప్రత్యేక స్వాతంత్ర్యత. –*vt.* సెలవిచ్చు, ఉత్తరువిచ్చు, authorize; చట్టబద్ధతగల అనుమతి, official permission to do something either from a government or under a law or regulation.

***synonyms*** **:** authority, entitlement, liberty.

***antonyms*** **:** ban, dependence, restriction.

**li-cen'tiate, (లైసెన్షియేట్)** *n.* 1) somebody who has been granted a licence to practice a particular profession or teach a particular skill, శాస్త్రి, వృత్తిస్వీకరణకు అర్హత పొందినవాడు; 2) an academical dignity or a degree awarded by some universities that ranks one step below that of a doctorate, యోగ్యతా పత్రికను బొందిన పండితుడు.

**licen'tious, (లైసెన్షస్)** *a.* 1) pursuing desires aggressively and selfishly unchecked by morality, especially in matters of sex, అమితమైన స్వేచ్ఛగల నీతికి లోబడని; 2) dissolute, పోకిరియైన; 3) unchaste, immoral, చెడునడతగల.

**li-cen'tiousness, (లైసెన్షియస్‌నెస్)** *n.* 1) the nature of pursuing desires aggressively and selfishly unchecked by morality, పోకిరితనము; 2) lewdness, చెడునడత.

**lich'en, (లైకెన్)** *(li'ken, lich'en)* *n.* 1) a grey, green or yellow plant appearing in often flat patches on rocks and other surfaces that is a complex organism consisting of fungi and algae growing together in symbiosis, పూతలేని మొలకలు; 2) a skin disease characterized by itching and reddish pimples in a small area, చర్మరోగ విశేషము.

**licit, (లిసిట్ )** *a.* lawful, permitted, క్రమమయిన, ధర్మసమ్మతమైన.

**lick, (లిక్)** *vt.* 1) pass the tongue over something either to wet or clean it or as a way to move something into the mouth, నాకు; 2) to brush or to touch lightly move against something, నాకితిను, త్రాగు, గతుకు; 3) to give somebody a physical beating, కొట్టు; 4) to defeat somebody easily or thoroughly, ఓడించు.

**lick'erish,** **(లికెరిష్)** *a.* 1) fond of choice food, మంచి రుచులను కోరెడు; 2) greedy, తిండిపోతైన; 3) eager to taste or enjoy, greedy, భోజనప్రియుడైన; 3) dainty, tempting the appetite, రుచియైన, కమ్మని, భోజ్యమైన.

**lic'tor,** **(లిక్టర్)** *n.* one of the group of attendants of a public official in ancient Rome who punished offenders at the official's orders, బంటురౌతు, కింకరుడు.

**lid',** **(లిడ్)** ** *n.* 1) a cover of a container that can be removed or raised on hinges to open, మూత; 2) a movable cover, కప్పు; 3) eyelid, నియంత్రణ; 4) a restraint or control on something that keeps it within acceptable bounds, నియంత్రణ; 5) a quantity of marijuana, usually an ounce, మారిజువానా అనే మాదక ద్రవ్యపు కొంత పరిమాణము.

**'lido** **(లైడో)** *n* : a public open air swimming pool, అందరికీ ఉపయోగపడే బహిరంగ ఈతకొలను.

**lie,** **(లై)** *** *n.* 1) a false statement made deliberately; కల్ల, untruth, falsehood, అబద్ధము; –*vi,* 2) deliberately say something, untrue, అబద్ధమాడు; 3) utter falsehood, speak untruth, అనృతము చెప్పు; 4) to stretch out on a surface that is horizontal or slanted, పండుకొను; 5) to be positioned on and supported by a horizontal surface, ఉండు; 6) be situated to be located in a particular place, పడియుండు; 7) consist, అయియుండు; 8) to be buried in a particular place, పాతిపెట్టబడి ఉండు.

**lief,** **(లీఫ్)** *adv.*1) willingly, ఇష్టముగా; 2) gladly, సంతోషముగా.

**liege,** **(లీజ్)** *a.* 1) faithful and loyal to a lord, ప్రభువునకు లోబడిన; 2) sovereign, ప్రభువునకు లోబడిన; –*n.* 3) a vassal or subject who owes loyalty and service to a lord or sovereign under feudal law, ప్రభువునకు లోబడినవాడు; 4) a lord or sovereign who deserves loyalty and service under feudal law, ప్రభువు.

**liege man,** **(లీజ్‌మన్)** *n.* a vassal, subject, a faithful or loyal follower, ఒక ప్రభువునకు లోబడినవాడు.

**li'en,** **(లియన్)** *n.* a legal right or claim to keep or sell somebody else's property as security for a debt, హక్కు పట్టు.

**li'er,** **(లైయ(ర్))** *n.* one who lies, పండుకొనువాడు.

**lieu,** **(ల్యూ)** *n.* 1) place or stead, చోటు, స్థానము; In *L.* of 2) instead of something else already mentioned or that is used in the current situation, = బదులుగా.

**lieu-ten'ancy,** **(లెఫ్టినెన్సీ)** *n.* a job or service in the army for acting as an assistant to or in place of somebody else, దండులోని యొక ఉద్యోగము.

**lieu-tenant,** **(లెఫ్‌టినన్ట్),** * *n.* 1) the rank below captain in the Indian army, దండులోని యొక ఉద్యోగస్థుడు; *L.* governor = సహాయ పరిపాలనాధికారి, a governor of the central provinces or union territories in Indian government. Lord *L.* = ఐర్లాండు దేశపు పరిపాలనాధికారి యొక్క బిరుదు.

**life,** **(లైఫ్)** *** *n.* 1) the quality that makes living animals and plants different from dead organisms and inorganic matter. Its functions include the ability to take in food, adopt to the environment, grow and reproduce, vitality, జీవము, ప్రాణము; 2) existence, ఆయుష్షు, జీవితకాలము; 3) conduct, behaviour, జీవించు తీరు, జీవనము, నడవడి; 4) a living creature or person often used when referring to the number, ప్రాణి; 5) biography, ఒకని చరిత్ర; 6) spirit, చురుకుదనము; love of *L.* = ప్రాణ ప్రీతి. deprived of *l.* = హత జీవి, Means of *L.* = జీవనోపాయములు. long *l.* = దీర్ఘాయువు. come to *l.* = సజీవుడగు, eetired *l.* = విశ్రాంత జీవితము. military *l.* = సైనికవృత్తి, public *l.* = దేశసేవ. *l.* annuity = వార్షికము, మనోవర్తి, *l.* insurance or assurance = జీవిత బీమా *l.*interest = జీవిత పర్యంతము గల హక్కు, *l.*weariness = జీవితముపై విసుగు జనించుట, gigh *l.* = గొప్ప జీవితము.

**life'blood',** **(లైఫ్‌బ్లడ్)** *n.*1) the blood necessary of an animal in the body which is a source of life, ప్రాణాధారమైన రక్తము; 2 something that is vitally important to the welfare of a larger entity, ఒక దానికి మూలాధారమైనది.

**life'boat,** **(లైఫ్‌బోట్)** *n.* 1) a boat having air-chambers for saving ship-wrecked persons, ఓడకు హాని వచ్చినప్పుడు ఉపయోగించు తేలికైన పడవ; 2) any of a number of small boats, kept on the deck or railings of a larger ship for use if the ship has to be abandoned, అత్యవసర పరిస్థితులలో వాడు పడవ.

**life'buoy,** **(లైఫ్‌బాయ్)** *n.* = Buoy, a float used in an emergency to keep somebody's head and shoulder's above water until help arrives, తెప్ప, తేల్చునది.

**life'guard, (లైఫ్‌గార్డ్)** *n.* a guard of the life or a person trained in rescue techniques whose job is to watch over swimmers at a beach or swimming pool and same those in danger of drowning, రక్షణార్థము కూడా పోవు బంటు లేక బంట్లు.

**lifeless, (లైఫ్‌లెస్)** *a.* 1) dead or seeming to be dead, ప్రాణములేని; 2) without life and incapable of supporting life, నిర్జీవమైన; 3) lacking excitement or animation, మందకొడి అయిన, జడమైన.

**life'like, (లైఫ్‌లైక్)** *a.* 1) looking alive or representing real life accurately, జీవకళగల; 2) resembling life, ప్రాణముతో నున్నట్లున్న.

**life'long', (లైఫ్‌లాంగ్)** *a.* lasting throughout a person's life, యావజ్జీవముండెడు, బ్రతుకునంత కాలముండెడు.

**life'pre-serv'er, (లైఫ్ ప్రిజర్వ(ర్))** *n.* an invention as a buoyant bell or jacket for the preservation of life in case of shipwreck, ఓడ బద్దలై నీళ్లలో బడినవాని రక్షించు సాధనము.

**life'-size, (లైఫ్ సైజ్)** *a.* being the size of the original in life, నిండు పరిమాణముగల.

**life'-time, (లైఫ్‌టైమ్)** ** *n.* 1) the length of time that somebody or something remains alive, ఆయుషు; 2) continuation or duration of life, జీవిత కాలము; 3) the length of time that something remains useful or in working order, ఉపయోగ కాలము; 4) an extremely long time, సుదీర్ఘకాలము.

**lifetime cap, (లైఫ్‌టైమ్ క్యాప్)** (*pl.* lifetime caps) *n.* a maximum rate of interest that can ever apply to an adjustable-rate mortgage, జీవితకాలపు హద్దు. మరే ధర తాకట్టుకు ఎప్పుడైనా అన్వయించే గరిష్ఠ వడ్డీ ధర.

**lift, (లిఫ్ట్)** *** *vt.* 1) pick up and move to a different position, ఎత్తు; 2) raise or be raised to a higher position, లేవనెత్తు; 3) to move to a higher level, raise, elevate, లేవనెత్తు; 4) to have the effect of raising somebody or something in terms of respect, status or public or official estimation, గొప్పచేయు; 5) improve, బాగుచేయు -*n.* 6) raising, ఎత్తుట; 7) help, సహాయము; 8) a hoisting machine, బరువును ఎత్తెడు యంత్రము.

*Synonyms* : boost, enhance, revoke.
*Antonyms* : drop, impose, lower.

**lig'ament, (లిగమెంట్)** *n.* 1) something that forms a connection or bond, కట్టు; 2) a sheet of band of tough fibrous tissue that connects bones or cartilages at a joint or supports an organ, muscle or other body part, బంధము.

**lig'ature, (లిగెచ(ర్))** *n.* 1) something that is used for binding things or tying things up, గాయమునకు కట్టెడు కట్టు; 2) a piece of surgical thread used to tie off a duct or blood vessel in order to cut off the supply of blood normally running through, ఒక విధమైన తెల్లని నరము.

**'liger (లైగ(ర్))** *n* : the offspring born of a male lion and a female tiger, మగ సింహానికి, ఆడపులికి జన్మించిన సంతతి. (lion + tiger = liger)

**lig'ger, (లిగ(ర్))** *n.* 1) a wooden or metal plank placed on a canal to enable people to cross, కాలువదాటుకు అడ్డముగా వేసిన బల్ల; 2) somebody who habitually does nothing, often abusing the generosity of others, సోమరిపోతు; 3) somebody who associates with influential people in the hope of benefitting materially from the association, ఆశ్రయించుకొని ఉండే వ్యక్తి.

**light, (లైట్)** *** *n.* 1) the energy producing a sensation of brightness that makes seeing possible, వెలుతురు, ప్రకాశము; 2) brightness, కాంతి; 3) a particular kind or quality of brightness, దీపము; 4) knowledge, జ్ఞానము; 5) publicity, బహిరంగత; come to *l.* = బయలుపడు. *l.* headed = లఘు చిత్తుడగు. *l.*spirited = లఘు హృదయుడగు, *l.* blue = లేత నీలిరంగు. *l.* food తేలికైన, Make *l.* of = నీచ మొనర్చు. Throw *l.* on = విశదపరచు. Inner *l.* = అంతర్జ్యోతి. –*a.* తేలికైన, weighing less than is correct or less than would be expected; చులకనైన, weighting comparatively little, not heavy; గాఢము కాని, లేతరంగు గల, low in density or intensity, not of deep colour; సులభమైన, easy; వెలుతురుగల, not dark. –*vt.* వెలుగునట్లుచేయు, kindle; వెలిగించు, రాజబెట్టు, illuminate, often with lamp. –*vi.* దిగు, వాలు, descend.

**light'en, (లైటెన్)** *vt.* 1) make or become lighter in weight make or become less serious, బరువు తక్కువచేయు; 2) make or become lighter in weight, తేలికచేయు; 3) make easier, సులువుచేయు; 4) make or become brighter, illuminate, ప్రకాశింపజేయు, వెలుగు కలుగజేయు; 5) to become or make somebody or something become more relaxed or lively, cheer, ఉల్లాసము కలుగజేయు.

**light'foot'ed, (లైట్ ఫుటిడ్)** *a.* 1) able to walk or run with light, కాలుచుఱుకుగల; 2) nimble, active, వడిగల; 3) agile easily flowing steps, వేగముగల.

**light'-heart'ed, (లైట్ హార్‌టిడ్)** *a.* 1) not weighed down with worries or trouble, ఉల్లాసముగా నున్న; 2) entertaining in an amusing care-free way, gay, merry, ఆనందింప తగిన.

**light-house', (లైట్ హౌస్)** *n.* a strategically placed coastal building often a tall round tower, with a powerful flashing light, designed to guide sailors or warn them of dangers such as rocks, ఓడలకు దిక్కు తెలియుటకై రేవున పెట్టి యుండెడు ఉన్నతమైన దీపస్తంభము.

**light'ly, (లైట్లీ)** ** *adv.* 1) in small or sparing amounts, చులకనగా; 2) in an easy graceful way, తేలికగా; 3) without exerting much pressure force or weight, స్వల్పముగా; 4) slightly, కొద్దిగా, చుఱుకుగా; 5) nimbly, swiftly, ఉపేక్షగా; 6) without seriousness, ఉపేక్షగా; 7) carelessly, నిర్లక్ష్యముగా.

**light'ness, (లైట్‌నెస్)** *n.* 1) the condition of something that weighs relatively little, తేలిక; 2) the illumination of something relative or its surroundings, తేజోవంతము; 3) the attribute of an object or a colour that enables an observer to quantify the amount of light it appears to reflect, కాంతి లేక వర్ణ తీవ్రత; 4) little weight, చులకన.

**light'ning, (లైట్‌నింగ్)** * *n.* 1) flashes of light seen in the sky when there is a discharge of atmospheric electricity in the clouds or between clouds and the earth, మెఱుపు; 2) thunder-bolt, పిడుగు; *L.* conductor = విద్యుద్వాహకము, విద్యుద్గహణి, *L.*arrester = విద్యుత్తును ప్రవహింపకుండ అరికట్టునది. *L.*trig = మెరుగుడు పూవు అను ఒక కీటకము, With lightining speed = మెరుపంతటి వేగముతో.

**lights, (లైట్స్)** *n. pl.* 1) the lungs of domestic animals especially those of pigs, sheep or cattle when they are used in making pet food or occasionally food for people, జంతువుల ఊపిరితిత్తులు; 2) the ideas, theories, principles, peculiar to a particular person, ఒక వ్యక్తి యొక్క ప్రత్యేకలు.

**light'some, (లైట్‌సమ్)** *a.* 1) gay, feeling and displaying happiness and freedom from worry, ప్రకాశమైన, వెలుగుగానున్న, ఉల్లాసమైన; 2) devoid of seriousness, నిర్లక్ష్యముగా; 3) with a graceful lightness of movement, హుందాగా.

**lig'num, (లిగ్నమ్)** *n.* an extremely heavy and hard wood used especially for making pulleys, rulers in and other things that get much use and hard wear, మ్రాని చేవ.

**lig'neous, (లిగ్నెయస్)** *a.* 1) pert. to, resembling or made of wood woody, మ్రానిసం., మ్రానువంటి, మ్రానితో చేయబడిన; lig'niform, *a.* 2) like wood, మ్రాని రూపముగల; lig'nite, *n.* 3) a soft, brown-black fossil fuel with visible plant remains and a high moisture content, ఒక రకము నేలబొగ్గు.

**lig'ure, (లిగూ(ర్))** *n.* an unidentified precious stone in the breastplate of the high priest, thought to be the jacinth, పద్మరాగము.

**like, (లైక్)** *** *a.* 1) similar to, పోలిన; 2) in the manner of, తుల్యమైన; 3) resembling , similar (to), వంటి; - *adv.* 4) in a way appropriate to, similar, అదేరీతిగా; –*prep.* 5) in this manner, వలె, అట్లే; 6) similar to, పోలి, వంటి; –*n.* similarly to –*n.* పోలియుండునది, things of the same kind; ప్రతి, having similar characteristics to another; copy; ఇష్టము, ప్రీతి, liking. –*vi.* ఇష్టపడు, choose –*vt.* ఇష్టపడు, find agreeable or satisfactory; ఆపేక్షించు, కోరు, wish for, want; ప్రీతితో జూచు, pleased with, approve.

*synonyms* : admire, choose, wish.
*antonyms* : detest, dislike.

**like'lihood, like'liness, (లైక్లీహుడ్, లైక్లీనెస్)** *n.*1) probability, the state of being likely, ప్రాయశః కానుండుట; 2) the chance of something happening, కాదగినట్టిది; 3) something that is likely to happen in all likelihood, జరుగదగిన సంఘటన; 4) very probably, చాలావరకు జరుగదగిన.

**like'ly, (లైక్‌లీ)** *** *adv.* 1) that will probably happen/ probably, బహుశః, ప్రాయశః; –*a.* 2) fit to be believed, బహుశః కాదగిన, నమ్మదగిన; 3) with a good chance of success or victory, విజయము, సఫలత సిద్ధించు అవకాశముగల.

*synonyms* : anticipated, hopeful, suitable.
*antonyms* : unlikely, unsuitable.

**lik'en, (లైకెన్)** *vt.* to compare something or somebody to another, especially in order to point out the similarities, పోల్చు, ఉపమించు.

**like'ness, (లైక్‌నెస్)** *n.* 1) resemblance, similarity, పోలిక, సామ్యము; 2) outward appearance, పటము, రూపము; 3) a portrait of a person, ప్రతిమ.

**like'wise', (లైక్‌వైజ్)** * *conj.* 1) also, కూడ; 2) in like manner, also, ఆ ప్రకారమే; 3) more over, అంతేగాక.

**lik'ing, (లైకింగ్)** *n.* 1) a fondness for something, ఇష్టము; 2) satisfaction, pleasure, ప్రీతి; 3) one's taste, ఇచ్ఛ, ఆశ; 4) desire, కోరిక.

**li'lac, (లైలక్)** *n.* 1) a shrub or small tree with fragrant violet, pink or white blossoms, ఒక విధమైన పూలచెట్టు; 2) a pale pinkish, violet colour, లేత ఊదారంగు.

**lilliput', (లిలీపుట్)** *n.* 1) somebody from the country of Lilliput in Jonathan Swift's Gulliver's Travels inhabited by 6 - inch high people, తక్కువ పొడవుగల మనుష్యుడు; *adj.* 2) very small or unimportant, చాలా చిన్న, అప్రాముఖ్యమైన.

**lilli-putian, (లిలీపుటియన్)** *a.* of or related to or typical of the people of Lilliputs in Jonathan Swift's Gulliver's Travels inhabited by 6 - inch high people, తక్కువ పొడవు మనుష్యుల సం., వారి దేశ సం.,.

**lilt, (లిల్ట్)** *vt., vi. & n.* 1) a gentle rhythym in a time, కులాసాగా పాడు పాట; 2) a characteristic rising and falling of the voice when speaking, ప్రత్యేక పద్ధతిలో గొంతులో హెచ్చు తగ్గులు చూపు విద్య; 3) sing or singing cheerfully, ఆనందముగా పాడు.

**lil'y, (లిలి)** *n.* 1) a plant with a large trumpet shaped flowers on a tall, slender stem, ఒక విధమైన పుష్పము; 2) water *l.* కలువ = పిరికి మనస్సు గల. *l.* livered = పిరికి, *l.*handed = వసంత ఋతువునందు వికసించెడు ఒక విధమైన పుష్పము, *l.* of the valley = a plant of the lily family with broad leaves and small, white, bell shaped flowers.

**lima'tion, (లిమేషన్)** *n.* నునుపుచేయుట, ఆకురాయి రాచుట.

**limb, (లిమ్)** *n.* 1) an arm, leg, or wing, అంగము; 2) one of the members of the body of animal, అవయ వము; 3) a large branch of a tree, చెట్టు యొక్క పెద్ద కొమ్మ; 4) a projecting part of a structure object or natural feature, ఒక నిర్మాణపు, వస్తువు యొక్క సహజ సిద్ధ వస్తువు యొక్క పొడుచుకొని వచ్చిన భాగము; చాలా దుష్టుడు. A *l.* of Satan = చాలా దుష్టుడు. A.*l.* of the law న్యాయమూర్తి.

**lim'ber, (లింబర్)** *a.* bending or moving easily; flexible, సులభముగా వంగునట్టి.

**lim'bo, limbus, (లింబో, లింబస్)** *n.* 1) a very near place to hell or nether world or underworld, నరకమునకు దగ్గర ప్రదేశము, పాతాళము; 2) a West Indian dance in which the dancer bends backwards to pass under a horizontal bar which is gradually lowered towards the ground, వెస్ట్ ఇండీస్ దీవులలో చేయు ఒక నృత్యము.

**lime, (లైమ్)** * *n.* 1) a round green citrus fruit, నిమ్మపండు; 2) quicklime or slaked lime or any salt or alkali containing calcium, సున్నము; 3) birdlime or similar sticky substance, పక్షులను పట్టు బంక.

**lime'kiln', (లైమ్‌కిలెన్)** *n.* a kiln in which quick lime is produced, సున్నపు ఆవము బట్టీ, సున్నపు కాలువ.

**lime-stone', (లైమ్‌స్టోన్)** *n.* a hard sedimentary rock composed mainly of calcium carbonate, from which lime is procured, సున్నపు ఱాయి.

**lime-twig, (లైమ్ ట్విగ్)** *n.* a stick smeared with birdlime, a snare, పక్షులను పట్టుటకు పెట్టెడు బంక రాసిన పుల్ల.

**lime-water, (లైమ్ వాటర్)** *n.* 1) a clear saturated aqueous alkaline solution of lime or calcium hydroxide in water used in skin lotions and as an antacid, సున్నపు నీళ్ళు; 2) water that is naturally high in dissolved calcium carbonate or calcium sulphate, క్యాల్షియమ్ లవణములుగల నీరు.

**lim'it, (లిమిట్)** *** *n.* 1) boundary, పొలిమేర; 2) border, సరిహద్దు; 3) restriction, మట్టు, మితము; 4) check, హద్దు; prison *l.*s = చెఱసాల హద్దులు. – *vt.* పొలిమేర ఏర్పఱచు, set, హద్దులో పెట్టు, limits or bounds to; హద్దులో పెట్టు, restrict; మితములో ఆపు, restrain.

**lim'ita'tion, (లిమిటేషన్)** *n.* 1) an imposed restriction that cannot be exceeded or sidestepped, హద్దు ఏర్పఱచుట, హద్దు; 2) the act of limiting something, హద్దులో బెట్టుట, హద్దులో నుంచుట; 3) the act of limiting something, గరిష్ఠ, అంతిమకాలపు హద్దును ఇచ్చుట.

**lim'ited, (లిమిటిడ్)** *** *a.* 1) on which some form of limit or restrict is imposed, హద్దుగల; 2) restricted, narrow, మితమైన, కొద్ది, స్వల్పమైన; *l.* liability = హద్దుమీరని పరిమితి, *l.* company = హద్దులో నుండు వర్తకాలయము, a private company whose owners have only a limited responsibility for its debts.

**lim'itless,** (లిమిట్‌లెస్) *a.* boundless, very great in amount, extent or degree, హద్దులేని, అమితమైన.

**limn,** (లిమ్) *vt.* 1) to draw or paint a picture of somebody or something especially in outline, చిత్తరువు వ్రాయు, రంగువేయు; 2) to describe something in words, వర్ణించు, వివరించు.

**lim'ner,** (లిమ్నర్)) *n.* 1) painter, artist, someone who draws or paints a picture of somebody or something especially in outline, చిత్తరువు వ్రాయువాడు; 2) someone who describes something in words, వర్ణించువాడు.

**lim'onite,** (లిమనైట్) *n.* a hydrated iron oxide ore that varies in colour from dark brown to yellow, గనిలోని ఇనుము.

**limosis,** (లిమొసిస్) *n.* 1) severe hunger, వెఱ్ఱి ఆకలి; 2) unbearable hunger, భరించ రాని ఆకలి.

**limp,** (లిమ్ప్) *vi.* 1) walk with difficulty because of an injured leg or foot, కుంటు; 2) walk lamely, కుంటుకొని నడచు; – *n.* 3) act of limping or move with difficulty, కుంటుట. *adj.* 4) without stiffness or rigidity, నిటారైన, వంగని; 5) without strength, power or firmness, నిటారైన, వంగని; బలహీనమైన; 6) lacking force, vitality or enthusiasm, తీవ్రతలేని.

*Synonyms* : drooping, flabby, relaxed.
*Antonyms* : stiff, strong, straight.

**lim'pet,** (లింపెట్) *n.* a shell fish with a muscular foot for clinging tightly to rock, ఒకవిధమైన నత్తగుల్ల.

**lim'pid,** (లింపిడ్) *a.* 1) (of a liquid or eyes) clear, తేటయైన; 2) (of writing or music) clear or tuneful, నిర్మలమైన.

*Synonyms* : bright, glassy, lucid.
*Antonyms* : dull, opaque, unintelligible.

**lim'pingly,** (లింపింగ్లీ) *adv.* 1) in a weak and lame manner, కుంటుకొనుచు; 2) in a powerless or lacking stiff manner, బలహీనముగా.

**lim'y,** (లైమీ) *a.* 1) sticky because of smeared lime, glutinous, జిగటగానున్న; 2) consisting of containing or pert to lime, సున్నము కలిసియున్న, సున్నము సం.,.

**lin,** (లిన్) *n.* a small pond filled with water, చిన్న నీళ్ళుగల పల్లము.

**lin'ament,** (లినామెంట్) *n.* a soft down or fleecy material obtained by scraping linen. Formerly lint was put on wounds to keep out air and dirt, గాయములకు వేసే దూది.

**linch'pin,** (లించ్‌పిన్) *n.* 1) a pin through the end of an axle keeping wheel in position, axle-pin, చక్రము పడిపోకుండ వేసెడు ఇరుసు చీల; 2) an extremely important person or thing, చాలా ప్రాముఖ్యతగల వస్తువు లేక వ్యక్తి.

**linc'ture, Linc'tus,** (లింక్చ(ర్), లింక్టస్) *n.* 1) a liquid cough medicine to be taken by licking because it is in the syrup form, నాకి తినదగిన మందు.

**lin'den,** (లిండన్) *n.* the lime tree, నిమ్మచెట్టు.

**line,** (లయిన్) *** *n.* 1) a row of written or printed words, పంక్తి; 2) a row or series of people or things, వరుస; 3) row, శ్రేణి, 4) a long narrow mark or band, గీత; 5) a direction, course or channel, లేక, క్రమము; 6) series, succession, వరుస; 7) a length of cord, wire etc., దారము; 8) string, rope, త్రాడు; 9) a telephone connection, టెలిఫోన్ తీగలతో కలుపుట; 10) a railway track or route, రైలు మార్గము; 11) an imaginary limit or line, ఊహా రేఖ; 12) family, race, సీసపు గుండుకట్టి లోతును కొలిచెడు త్రాడు, చిన్నజాబు, వంశము; 13) verses, పద్యము యొక్క చరణము; 14) a row of letters, అక్షర పంక్తి; 15) department, ఇలాకా; 16) a straight row of soldiers, సిపాయి వరుస; bi-medial *l.* = మధ్యయోగరేఖ, bi-nomial *l.* = యోగరేఖ, medial *l.* = యోగరేఖ, rational *l.* = మధ్యరేఖ, residual *l.* = అంకసంజ్ఞార్హ రేఖ, medial residual *l.* అంతరరేఖ, straight *l.* = మధ్యాంతర రేఖ. Isothermal *l.* = సమ శీతోష్ణ రేఖ, equinoctial *l.* = రేబవళ్లు సమానముగ నుండు రేఖ. horizontal *l.* = అడ్డరేఖ. – *vt.* లోపల (అస్తరుగుడ్డ మొ.) cover the inner surface of something with a layer of different material; వరుసగా నిలబడు లేక అక్కడక్కడ వరుస స్థానములలో ఉండు, stand or be positioned at intervals along; వరుసలో ఏర్పాటుచేయు, arrange in a row.

**lin'eage,** (లినీజ్) *n.* 1) ancestry or pedigree, వంశము; 2) race, descent, వంశ పరంపర.

**lin'eal,** (లినియల్) *a.* 1) linear or relating or pertaining to line, గీత సం.,; 2) hereditary, వంశ సం.,; 3) in a direct line of descent or ancestry, వంశ పరంపరగా వచ్చిన; *L.*measure = నిడివికొలత.

**lin'eament,** (లినియమెంట్) *n.* 1) the features of the face, రూపు, రేఖ, ఆకారము; 2) feature, form, ఆకృతి.

**lin'ear, (లినియ(ర్))** * *a.* 1) arranged in or extending along a straight line, గీతలుగానున్న, రేఖలుగానున్న; 2) of or belonging to a line, pert to a line, గీత సంబంధమైన; 3) consisting of lines or out lines, గీతలు కలిగి ఉన్న; 4) involving one dimension only, ఒక దిశ మాత్రమే కలిగియున్న; 5) progressing from one stage to another in a series of steps, క్రమముగా దశల ప్రకారము ముందుకు సాగుచున్న; 6) able to be represented by a straight line on a graph, గ్రాఫ్ కాగితముపై ఒక సరళరేఖగా గుర్తించతగిన.

**lin-en, (లినెన్)** * *n.* 1) cloth woven from flex, నార, నారబట్ట; – *a.* 2) articles such as sheets or clothes made or formerly made of linen, నారతోచేసిన.

**lin'en-dra'peer, (లినెన్‌డ్రాప(ర్))** *n.* somebody who sells and buys clothes woven from flax, నారబట్టల వర్తకుడు.

**ling, (లింగ్)** *n.* 1) a long bodied edible sea fish of the cod family, ఉప్పు చేప, ఒక రకమైన చేప; 2) a shrub with small purple flowers found on moors and heaths or barren lands, గడ్డి.

**lin'ger, (లింగర్)** * *vi.* 1) be slow or reluctant to leave, జాగుచేయు; 2) spend a long time over, loiter, delay, ఆలస్యముచేయు; 3) hesitate, సంశయముగా నుండు; 4) be slow to disappear or die, వెళ్ళి పోవుటలో నిదానముచూపు.

**lingerie', (లింజరి)** *n.* women's underwear and night clothes, స్త్రీల దుస్తులు (స్త్రీలు లోపల ధరించునవి).

**lin'gering, (లింగరింగ్)** *a.* 1) done slowly in order to prolong some thing as long as possible, జాగుచేసెడు; 2) remaining for sometime in the thoughts or mind, de-laying, మనస్సును తొలుచుచున్న; 3) long and drawn out especially with pain, protracted, దీర్ఘకాలము నుండి యున్న.

**lin'geringly, (లింగరింగ్లీ)** *adv.* 1) slowly in order to prolong time, ఆలస్యముగా; 2) withy, delay, slowly, మెల్లగా.

**lin'get, (లింగెట్)** *n.* ingot, లోహపుదుక్క.

**lin'go, (లింగో)** *n.* 1) the jargon of a particular subject or group, మాండలిక భాష; 2) a language that is not the speakers native language or a specialised set of terms requiring to be learned like a language, ఒక ప్రత్యేక ప్రాంతంలో మాట్లాడే భాషా రూపము.

**lin'gua, (లింగ్వా)** *n.* the tongue or a part resembling one, నాలుక, నాలుకవంటిది ఏదైనా.

**lin'gua-den'tal, (లింగ్వాడెంటల్)** *n.* a letter which can be pronounced with the help of tongue and teeth, దంతముల యొక్కయు నాలుక యొక్కయు సహాయము వలన పలికెడు అక్షరము.

**lin'gua-fran'ca, (లింగ్వాఫ్రాంక్వా)** *n.* 1) a language or a mixture of languages, సంకరభాష; 2) a language used as a common language between speakers whose native languages are different, వ్యావహారిక భాష, నానాజాతుల వారికిని సామాన్యమైన భాష.

**lin'gual, (లింగ్వల్)** *a* 1) relating to, using or similar to the tongue, నాలుక సం.,; *n.* 2) a letter or sound that's pronounced by the tongue, నాలుకతో పలుకబడు అక్షరము.

**lin'guist, (లింగ్విస్ట్)** * *n.* 1) a person skilled in speaking several languages, అనేక భాషలు తెలిసినవాడు; 2) somebody who studies linguistics, భాషా శాస్త్రమును అధ్యయనము చేయువాడు.

**lin-guis'tic, lin-guis'tical, (లింగ్విస్టిక్, లింగ్విస్టికల్)** * *a.* 1) relating to language or languages, భాష సం.,; 2) relating to linguistics, భాషా శాస్త్రమునకు సంబంధించిన.

**lin'iment, (లినిమెంట్)** *n.* a kind of ointment or liquid such as one containing alcohol and camphor, rubbed into the skin to relieve aches or pain, తైలము, మర్దనపు ఔషధము.

**lin'ing, (లైనింగ్)** *n.* 1) a layer or a material used to cover, protect or insulate the inner or unexposed surface of something, అస్తరు; 2) the cover of the inner surface of anything, లోని అస్తరు గుడ్డ మొదలగునవి.

**link, (లింక్)** *** *n.* 1) any of the connected single ring or division of a chain, గొలుసుయొక్క ఒక కొక్కెము, లేక ఉంగరము, వలయము, కొక్కి, గుండీ; 2) something that ties connects or relates to two or more things, tie, bond, బంధము, సంబంధము;–*vt.* 3) to meet and join with somebody or something else, జోడించు; 4) connect, join or associate somebody or something with another or to become joined with another, తగిలించు.

**link'boy', link'man', (లింక్ బాయ్, లింక్‌మన్)** *n.* 1) a man or boy who carrying a burning torch used in the past to give light, దివిటీ పట్టువాడు, మషాల్చి.

**lin'net, (లినెట్)** *n.* a small brownish song bird of the finch family that lives in Europe, Africa and Asia, ఒక దినుసు, జీనువాయుపిట్ట.

**lin'otype',** (లినోటైప్) *n.* 1) a print made from a design that has been cut in relief into a piece of linoleum and mounted on a block of wood or the design itself, అచ్చు కొట్టుటకు కొన్ని అక్షరములు కూర్చి పెట్టుకొన్న యంత్రము సజ్జు.

**lin'seed',** (లిన్‌సీడ్) *n.* 1) flax seed, అవిశవిత్తులు; *l.*cake = అవిశ విత్తుల పిండి, *l.*oil = ఆవిశ నూనె, *l.* poultice = అవిశ గింజలు నూరి ఉడికించిన లయ పిండి.

**lin'sey-wool'sey,** (లిన్జీవూల్జీ) *n.* a coarse cloth made from linen inter woven with wool or cotton, నారయును రోమమును చేర్చి నేసిన బట్ట.

**lint,** (లింట్) *n.* 1) linen scraped into a soft woolly substance for dressing wounds, గాయములకును, పుండ్లకును వేసి కట్టుటకు దూదివలె పీకిన నారపీచు; 2) little pieces of thread or fluff, చిన్నపాటి దారపు లేక నార ముక్కలు; 3) the fibres that surround unprocessed cotton seeds, దారపు పీచులు.

**lin'tel,** (లింటల్) *n.* the piece of timber or stone over a doorway that supports the weight of the wall above a window or a door, ద్వారబంధము మొ. వానిపైని బల్ల లేక ఊయి.

**li'on,** (లయన్) *n.* 1) a large wild member of the cat family that lives in Africa and India in extended family groups and hunts cooperatively for prey, సింహము; 2) somebody who is very brave, strong or fierce, బాగా ధైర్యము, సాహసము ఉన్న వ్యక్తి; 3) somebody who is admired and celebrated, గొప్ప వ్యక్తి; 4) lion's den, సింహపు గుహ; 5) Lion's mouth, సింహపు గుహాముఖద్వారము; 6) British, బ్రిటిషువారి సింహపు చిహ్నము *L.*

**li-onel,** (లయనెల్) *n.* a baby lion or lion cub, సింహపు పిల్ల.

**li'oness,** (లయనెస్) *n.* a female lion, ఆడు సింహము.

**li'onet,** (లయనెట్) = Lionel; a lion cub, సింహపుపిల్ల.

**li'on-heart'ed,** (లయన్‌హార్టెడ్) *a.* having great courage and bravery, సాహసముగల, ధైర్యముగల.

**lion's share,** (లయన్స్ షేర్) *n.* the largest part or share of something, సింహభాగము, హెచ్చు భాగము, అధిక భాగము.

**lip,** (లిప్) *** *n.* 1) either of the two fleshy folds around the mouth that help control eating, drinking and the production of sounds by the mouth, పెదవి, అధరము; 2) something like a lip, especially an edge or rim of something hollow, పెదవి వంటి.

**'lipase** (లైపేజ్) *n* : an enzyme that catalyses the break down of fats, క్రొవ్వు పదార్థాలను జీర్ణం చేసి చక్కెరగా, గ్లిసరిన్‌గా మార్చే ఒక ఎంజైము.

**lip'-devo'tion,** (లిప్‌డివోషన్) *n.* a prayer performed for only a show and not with any perfect devotion to God or others, నిజమైనభక్తిలేని ప్రార్థన.

**lip good',** (లిప్‌గుడ్) *a.* showy, somebody or something sweet in talk or for hearing only, మాటలలో మాత్రము మంచియైన.

**lip'la'bour,** (లిప్‌లేబ(ర్)) *n.* 1) babble, అర్థములేని మాటలు; 2) artful and cunning talk, కపటపు మాటలు.

**lip'ogram,** (లిపోగ్రామ్) *n.* a poem or writing written without using a particular letter or letters in the entire book or poem, ఒకానొక అక్షరము రాకుండగనే చేసిన కావ్యము.

**'lipography** (లిపొగ్రఫి) *n* : omission of letters or words in writing, వ్రాయునప్పుడు కొన్ని అక్షరాలను, పదాలను వదలివేయుట.

**li'poth'ymy,** (లిపోతిమి) *n.* మూర్ఛ.

**lip'pitude,** (లిపిట్యూడ్) *n.* pain caused by inflammation in the eyes, కండ్లనొప్పి.

**liq'wis'dom,** (లిప్‌విస్‌డమ్) *n.* not finding any tact or wisdom in behaviour that is found in talk only, నడతలో కనబడని మాటల వివేకము.

**liq'ue-faction,** (లిక్విఫాక్షన్) *n.* 1) the process of liquifying something or the state of having been liquified, కరగుట; 2) making liquid, కరగించుట, ద్రవమగునట్లు చేయుట.

**liq'ue-fiable,** (లిక్విఫయబుల్) *n.* which can be made or transformed into liquid, కరగెడు ద్రవమయ్యెడు.

**liq'uefy,** (లిక్విఫై) *vt.* to become or cause something to become liquid, to dissolve, కరగించు.

**liq'uid,** (లిక్విడ్) ** *a.* 1) a substance in a condition in which it flows, that is a fluid at room temperature and atmospheric pressure and whose shape but not volume can be changed, ద్రవము; 2) consisting of a liquid, ద్రవము కలిగి ఉన్న; 3) fluid, నీరుగానున్న, పలుచనైన; –*n.* 4) fluid, ఒరయిక లేని అక్షరము; 5) a consonant that is pronounced without friction and is capable of being prolonged like a vowel. In modern English 'L' and 'R' are liquids, ఒరయిక లేని అక్షరము.

**liq'uidate, (లిక్విడేట్)** *vt.* 1) to pay a debt or other financial obligation, discharge, pay off, (అప్పులు మొ.వానిని) తీర్చివేయు; 2) to wind up a business paying off its liabilities from its assets or to cease trading as a business in the way, వ్యాపారమును మూసివేయు; 3) to turn assets into cash, ఆస్తులను రొక్కముగా మార్చు.

**liq'ui-da'tion, (లిక్విడేషన్)** *n.* the clearing up of the money debts etc, తీర్చుట, చెల్లించుట, చెల్లింపబడుట, తీరిపోవుట.

**liquidator, (లిక్విడేటర్)** *n.* somebody appointed to oversee the liquidation of a business, వ్యాపారము మూసివేయునప్పుడు పర్యవేక్షణకై నియమింపబడిన వ్యక్తి.

**li-qui'dity, (లిక్విడిటి)** *n.* 1) the state or quality of being liquid, ద్రవత్వము, పలుచదనము; 3) assets that can easily be converted into cash, ఆస్తులను తేలికగా రొక్కముగా మార్చుట.

**liq'uor, (లిక(ర్))** *n.* 1) an intoxicating drink, an alcoholic drink especially of the type produced by distillation. e.g. whisky rather than of the type produced by fermentation e.g. wine or beer, సారాయి, కల్లు, మద్యము.

**liq'uorice, (లికొరైస్)** *n.* (root) a perennial plant that has spiked feathers blue leaves and a root with a sweet flavour. Indian or country, అతి మధురము, యష్టి మధుకము.

**lisp, (లిస్ప్)** –*vi.* 1) to speak imperfectly in a childish or halting way, (బిడ్డ) వచ్చి రానిమాటలాడు, అస్పష్టముగా మాటలాడు; –*n.* 2) speech or talk of the small children whose front teeth have not come through yet often have a temporary lisp, బిడ్డల యొక్క వచ్చిరానిమాటలు.

**lis'som, (లిసమ్)** *a.* 1) slender and able to bend easily and gracefully, వంగునట్టి; 2) quick light and graceful in movement, కదలికలో వేగము, తేలికతనము, నైశిత్యముగల.

**list, (లిస్ట్)** *** *n.*1) a series of related words names, numbers or other items that are arranged in order one after the other, జాబితా; 2) catalogue, పట్టీ;మల్లుల యుద్ధ రంగము యొక్క చుట్టు గీత, l-s = యుద్ధరంగము, the field enclosed for combat, active *l.* =యుద్ధము చేయుచున్న సిపాయిల జాబితా, civil *l.* = దేశ సేవకుల జాబితా, *vi.* ఆశించు, ఇచ్ఛగించు, desire; విను. listen. –*vt.* ఆలకించు, to place in a list; జాబితాలో ఎక్కించు, to engage in public service.

**lis'ten, (లిస్న్)** *** *vi.* 1) to concentrate on hearing somebody or something, ఆలకించు; 2) to pay attention to something and take it into account, hearken, శ్రద్ధతో విను; 3) obey, ఆజ్ఞను మన్నించు; 4) yeild to advice, obey, విను,లక్ష్యపెట్టు; *n.* 4) an act of making an effort to hear, వినుట.

**lis'tener, (లిస్న(ర్))** * *n.* one who listens especially somebody who tunes into a radio broadcast, ఆలకించువాడు, వినువాడు.

**list'less, (లిస్ట్‌లెస్)** *a.* lacking energy, interest or the willingness to make an effort, శ్రద్ధలేని; 2) careless, జాగ్రత్తలేని.

**list'lessness, (లిస్ట్‌లెస్‌నెస్)** *n.* 1) the act of not having interest, energy or willingness to make an effort, disinterestedness, అశ్రద్ధ; 2) carelessness, జాగ్రత్తలేమి.

**lit, (లిట్)** *p.t & p.p.* of light.

**litany, (లిటనీ)** *n.*1) a solemn form of supplication used in public worship, దైవప్రార్థన; 2) a long and repetitious list of things such as complaints or problems, నేరారోపణల చిట్టా.

**lit'eral, (లిటరల్)** * *a.* 1) following the basic meaning of exact words, మాటకుమాట అర్థము సరిగానున్న; 2) actual, not figurative, శబ్దము యొక్క ఉత్పత్తి సం., శబ్దార్థ ప్రకారమైన; *l.* meaning = శబ్దార్థము. *l.* translation = ప్రతి పదార్థము. *l.*error = అర్థమునందు తప్పు.
*Synonyms* : actual, exact, plain.
*Antonyms* : exaggerated, figurative, loose.

**lit'erally, (లిటరలీ)** ** *adv.* according to the natural meaning or import of words, శబ్దార్థ ప్రకారము.

**lit'erary, (లిటరరీ)** ** *a.* 1) pert. to literature or learning writing or the study of literature, విద్యాసంబంధమైన,సాహిత్య సంబంధమైన; 2) typical of literature rather than everyday speech, గ్రంథభాషను మాట్లాడు; 3) involved with literature or writing as a profession, సాహిత్య వ్యాసంగముగల; 4) well read or knowledgeable about literature, సాహిత్యములో ప్రవేశముగల; *l.* man = పండితుడు. The *l.* world = సారస్వత ప్రపంచము.

**lit'erate, (లిటరేట్)** *a.* 1) learned, చదివిన; 2) having the ability to read and write, అక్షరజ్ఞానముగల; 3) having a good understanding of a particular subject, పండితుడైన; 4) well educated and well read, బాగా చదువుకొనిన.

**lite-ra'ti, (లిటరెటి)** *n. pl.* of lite-ratus; 1) intellectuals or the educated class, విద్య, పాండిత్యము, సాహిత్యము; 2) authors and other people closely or professionally involved with literature and the arts, సాహిత్యంలో పూర్తి ప్రమేయంగలవారు.

**lit'erature, (లిటరేచర్)** *** *a.* 1) written works such as fiction, poetry, drama and criticism that are recognised as having important or permanent artistic value, learning, విద్య, పాండిత్యము, సాహిత్యము; 2) the body of written works of a culture, language, people or period of time, the whole body of literary productions, గ్రంథ సముదాయము; light *l.*=సులభ గ్రాహ్యమైన విజ్ఞానము. polite *l.* = పరిశుద్ధమైన విజ్ఞానము.

**lit'e-ra'tus, (లిటరేటస్)** *a.* (p*l.* Literati) a man who is well read in a particular language or art, పండితుడు.

**lith'agogue, (లిథగాగ్)** *a. & n.* దేహమందలి మూత్ర కోశము నుండి గాని మూత్రపిండముల నుండి గాని ఏర్పడిన రాళ్లను తీయటానికి ఉపయోగించే ఔషధము.

**lith'age, (లిథేజ్)** *n.* a yellow or reddish oxide of lead, used in making glass, glazes for pottery and driers for paints and varnishes; lead monoxide, మురుదారుసింగు అను మందుదినుసు (రసాయన పదార్థము).

**lithe', lithe'some, (లిథె, లిథెసమ్)** *as.* 1) plaint, వంగునట్టి; 2) flexible, మృదువైన, మెత్తని.

**lith'ograph, (లిథోగ్రాఫ్)** *n.* 1) a print made by lithography, ఱాతి అచ్చు; *vt.* 2) to make a printing using the lithography process, ఱాతి అచ్చు సహాయమున ముద్రణ జరుపు.

**lith'o-graph'ic, lith'o-graph'ical, (లిథోగ్రాఫిక్, తిథోగ్రాఫికల్)** *a* pert to lithography, ఱాతి అచ్చు సం.,

**li-thog'raphy, (లిథోగ్రఫీ)** *n.* a printing process using a plate on which only the image to be printed takes up ink. The non-printing area is treated to repel ink, ఒక విధమైన ఱాతిపైని కొన్ని మందు దినుసుల (రసాయన పదార్థముల) సహాయము వలన తీసెడు అచ్చు.

**lithol'atry, (లిథోలట్రీ)** *n.* worship of stones and rocks or the idols made of stones, శిలారాధన.

**lithol'ogy, (లిథాలజీ)** *n.* 1) the scientific study of rocks, శిలాశాస్త్రము; 2) the physical characteristics of a rock or a rock formation, శిలల భౌతికధర్మములు.

**litholyte, (లిథోలైట్)** *n.* a plant that grows among stone or rock, రాతిమీద పెరిగే మొక్క.

**litho-photog'raphy, (లిథోఫొటోగ్రఫీ)** *n.* a printing process of taking images on rocks, ఱాతిపైని అచ్చు, ప్రతులుతీయు కళ.

**lithot'omy, (లిథోటోమి)** *n.* the surgical removal of a stone from an organ or duct of the body, especially the urinary tract or bladder, మూత్ర ద్వారములో అడచుకొను ఱాతిని కోసి తీయు క్రియ.

**lith'otype, (లిథోటైప్)** *n.* to make moulds of something and taking articles of similarity, పోతపోసి అచ్చులు తీయుట.

**lit'igant, (లిటిగెంట్)** *n.* 1) a party engaged in a law suit, వ్యాజ్యములో, సంబంధించినవాడు; – *a.* 2) engaged in a law suit, వ్యాజ్యములో సంబంధించి ఉన్న.

**lit'igate, (లిటిగేట్)** *vt. & vi.* to contest (in law) or be involved in a law suit, వ్యాజ్యమాడు.

**lit'i-ga'tion, (లిటిగేషన్)** *n.* 1) a suit at law, వ్యాజ్యము; 2) the act or process of bringing or contesting a law suit, న్యాయస్థానములో వ్యాజ్యమువేయుట.

**li-ti'gious, (లిటిగ్యుఅస్)** *a.* 1) tending or wanting to take legal action, తగవులమారియైన; 2) quarrel-some, fond of litigation, వివాద ప్రియుడైన; 3) relating to litigation, వ్యాజ్యములకు సంబంధించిన.

**lit'mus, (లిట్మస్)** *n.* a powdery substance obtained from lichens that is used to indicate whether something is an acid or a base turning red in acids and blue in bases, సున్నపునీరు, క్షారము తగులగానే నీలవర్ణముగ మారిపోయెడి ఎరుపు రంగు పదార్థము.

**litotes, (లిటోటీజ్)** *n.* a figure of speech that makes an assertion by denying its opposite, ఆక్షేపాలంకారము.

**lit'ter, (లిట(ర్))** * *n.* 1) a sort of palanquin, డోలి, పల్లకి; 2) the young brought forth at one time by a sow, ఒకసారి పుట్టిన పంది మొ. దాని పిల్లలు; –*vt.* 3) to bring forth, to give birth to, (పంది మొ.) ఈను; 4) material such as hay or straw that is used as bedding for animals, జంతువుల పాన్పు; 5) the surface layer of a forest floor, consisting of partly decomposed leaves and twigs, అడవిలోని నేల తలము.

**litterateur, (లిటరేట(ర్))** (le-ta-ra-ter), *n.* a literary person; writer or critic of literature, a literary man, విద్యావంతుడు, సాహిత్యపరుడు.

**lit'tle,** **(లిటిల్)** *** *a.* an adjective meaning small or young or a grammatical word indicating that something exists in small quantities; కొంచెమైన, స్వల్పమైన, small, or less than average size, not much ; చిన్న, refers to a younger sister or brother, small; అల్పమైన, తుచ్ఛమైన, *n.* కొద్ది బుద్ధి గల కొంచెము, trivial and of no importance; రవంత, కొద్ది, a small quantity. –*adv.* కొంచెముగా, కొద్దిగా, slightly.

♦ **'చిన్న' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| **little** | : | small in quality or size, మోతాదులో కొంచెం, పరిమాణంలో చిన్న. |
| **small** | : | not large in size, amount or numbers, పరిమాణంలో, మోతాదులో లేదా సంఖ్యలో చిన్న. |
| **tiny** | : | very small in size or amount, పరిమాణంలో చాలా చిన్న లేదా మోతాదులో కొంచెం. |
| **minute** | : | extremely small, చాలా చిన్న |
| **miniature** | : | very small, చిన్న చిత్రం, చిన్న రూపం గల |
| **diminutive** | : | very small, చాలా చిన్న |
| **minuscule** | : | extremely small చాలా చిన్న |
| **teeny** | : | very small, చాలా చిన్న |
| **microscopic** | : | extremely small and difficult or impossible to see without a microscope, మైక్రోస్కోప్ లేకుండా కనిపించనంత చాలా చిన్నదైన. |
| **mini** | : | very small, చాలా చిన్న |
| **teensy** | : | very small, చాలా చిన్న |
| **wee** | : | very small in size or amount, పరిమాణంలో చిన్న లేదా మోతాదులో కొంచెం. |
| **teeny weeny** | : | very small, చాలా చిన్న |
| **teensy weensy** | : | very small, చాలా చిన్న, |
| **puny** | : | small and weak, చిన్న, బలహీనమైన. |
| **infinitesimal** | : | extremely small, చాలా చిన్న |
| **exiguous** | : | very small in size or amount, పరిమాణంలో చిన్న లేదా మోతాదులో కొంచెం. |
| **lilliputian** | : | extremely small, చాలా చిన్న |

**lit'tleness,(లిటిల్‌నెస్)** *n.*1) smallness, స్వల్పత్వము; 2) meanness, నీచత్వము.

**lit'toral,** **(లిటరల్)** *a.* on or near the shore, especially living near the shore, సముద్రతీరమునకు సం., సముద్రతీర ప్రదేశమందలి.

**li-tur'gical,(లిటజికల్)** *a.* 1) relating to liturgy, జపగ్రంథ సం.,; 2) relating to religious worship or to a service of worship, especially the communion, పూజా సంబంధమైన.

**lit'urgy,** **(లిటజీ)** *n.* 1) a form and arrangement of public worship laid down by a church or religion, ప్రార్థనా ప్రకరణము; 2) the form of service used to celebrate communion in church, జప గ్రంథము.

**live** , **(లివ్)** *** *vi.* 1) to be alive or have life, జీవించు; 2) to remain alive or to continue living, బ్రతుకు; 3) have life, ప్రాణముతో నుండు; 4) dwell, కాపురముండు; 5) reside, నివసించు; 6) pass one's time or life, కాలము పుచ్చు, జీవితము గడపు; horses *l.* on grass = గుఱ్ఱములు గడ్డితిని బ్రతు కును. – *vt.* కడపు, పుచ్చు, to earn or make a living; జీవనముచేయు, pass, spend. – *adj.* (లైవ్), ప్రాణముతో నున్న, a living; వెలుగుచున్న, మండుచున్న, burning. A. *l.* ox = జీవముతోనున్న యెద్దు, a.*l.* coal = వెలుగుచున్న బొగ్గు, *L.*stock = పశువులు మొదలగు జీవ జంతువులు.
*Synonyms* : alert, brisk, vital
*Antonyms* : apathetic, dead, still*l.*

**live'lihood,** **(లైవ్లీహుడ్)** *n.* 1) work done to earn a living or whatever provides a source of income, జీవనోపాయము; 2) subsistence, బ్రతుకు దరువు; 3) maintenance, జీవనము; 4) occupation, వృత్తి, పని, వ్యాపారము.

**live'liness,** **(లైవ్లీనెస్)** *n.*1) activity, చుఱుకుదనము; 2) animation, briskness, ఉల్లాసము.

**live'long',** **(లివ్‌లాంగ్)** *a.* 1) lengthy, దీర్ఘమైన; 2) full, అంతయును; 3) the complete, the whole, used to emphasise how long a period of time seems to last or how tedious, యావత్తు.

**live'ly,** **(లైవ్లీ)** ** *a.* 1) full of life and energy, చుఱుకైన; 2) animated, exalting or intellectual stimulating; active, brisk, ఉల్లాసమైన; 3) bright and colourful in a good looking way, ప్రకాశముగా నున్న; 4) very responsive to the helm, ప్రతిస్పందించెడి; 5) bright, తేజస్సుగానున్న.

**liv'er,** **(లివ(ర్))** ***n.* 1) somebody who lives in a specified way, జీవించువాడు; 2) the bile-secreting glandular organ situated in the right upper front part of the abdomen, కారిజము, కాలేయము, పిత్తా శయము; *l.* 3) complaint = కాలేయము పెరుగురోగము.

**liv'ery,** **(లివరీ)** *n.* 1) the peculiar or distinctive dress or uniform of the servants of noblemen and others, ప్రభువులు మొ. వారు నౌకరులకిచ్చు ఒకటే విధమైన ఉడుపు, గణవేషము; 2) the members of a group or trade especially man and boys who wear a livery, గణవేషమువారి సమూహము.

**liv'eryman,** **(లివరీమన్)** *n.* one who wears a livery, నౌకరు.

**liv'ery-sta'ble,** **(లివరిస్టేబుల్)** *n.*1) a stable where horses are kept for hire, బాడుగ గుఱ్ఱములశాల; 2) a stable that accommodates and looks after horses for their owners, గుఱ్ఱముల సంరక్షణశాల.

**live stock,** **(లైవ్‌స్టాక్)** *n.* 1) animals raised for food or other product or kept for use, especially farm animals such as meat and dairy cattle, pigs and poultry, పెంపుడు జంతువులు.

**livid,** **(లివిడ్)** ** *a.* 1) tinged with grey, కమలిన వర్ణముగల; 2) black and blue or discoloured as a result of bruising, నీలి వర్ణముగల; 3) very pale, especially when this is not natural, పాలిపోయిన; 4) very angry, చాలా ఎక్కువ కోపముగల.

**li-vidity, liv'idness,** **(లివిడిటి, లివిడ్‌నెస్)** *a.* livid colour, నీలవర్ణము.

**liv'ing,** **(లివింగ్)** *a.* 1) having life, not dead, జీవముతో నున్న; 2) residing, నివాసముచేసెడు; 3) realistic or true to life, యథార్థమైన; *–n.* 4) subsistence, sustenance, maintenance, జీవనము; 5) money or means of having occupation, profession, calling, వృత్తి, వ్యాపారము; *l.* death = జీవన్మృత్యుత్వము, a life or period of time that is full of misery or pain. *l.* force = గొప్ప చైతన్యము, *l.* language = ప్రచలితమైన భాష, good *l.* = సుఖవంతమైన (యోగ్యమైన) జీవితము.

**lix-iv'ium,** **(లిక్సివియం)** *n.* water impregnated with salts extracted by lixiviation, as lye from wood ashes, lye, క్షారోదకము.

**liz'ard,** **(లిజడ్)** *n.* a reptile with a long scaly body, movable eyelids, a long tapering tail and four legs typically living in hot dry regions. Lizards include the gecko, iguana, chameleon and horned toad, బల్లి, ఊసరవెల్లి.

**lla'ma,** **(లామ)** *n.* a shaggy coated long necked cud-chewing mammal related to the camel, kept to carry loads, ఒక విధమైన ఒంటె.

**lo,** **(లో)** *interj.* look, behold, used to draw attention to something, అదిగో, అదిగో చూడు.

**load,** **(లోడ్)** *** *n.* 1) a burden, బరువు; 2) a weight, భారము; 3) lading, cargo, మోపు, బరువు, సరుకు; 4) the charge of a fire arm, తుపాకి మొ. వానిలో వేయుబారు; *-vt.* 5) lay a burden on, fill with goods, బరువువేయు, బరువు నెక్కించు; 6) charge with load in a fire arm, మందును గుండును వేసి దట్టించు.

**load'star',** **(లోడ్‌స్టా(ర్))** *n.* 1) polestar, the north star (Polaris) used for navigation or as a reference position in astronomy, ధ్రువనక్షత్రము; 2) something that somebody uses as a model or principle to guide behaviour, దారి చూపునట్టిది.

**load'stone',** **(లోడ్‌స్టోన్)** *n.* 1) magnetic oxide of iron, magnetic or a piece of magnetite with magnetic properties, సూదంటుఱాయి; 2) somebody or something that attracts others like a magnet, ఆకర్షణ.

**loaf,** **(లోఫ్)** *n.* 1) a regularly moulded mass of bread; any thick lump, mass or cake, రొట్టె; 2) common sense or intelligence, గడ్డ, చెక్కి; *l.* sugar = తెలివి, sugar in the form of a large solid cone. *–vt. & vi.* సోమరిగా కాలముగడుపు, idle, lounge, to do very little and spend time in a lazy, rather wasteful way.

**loaf'er,** **(లోఫ(ర్))** *n.* 1) idler, a lazy lounger, who avoids work and wastes time, సోమరి; 2) a casual leather slip-on shoe, అవసరసమయాలలో ధరించే పాదరక్షలు.

**loam',** **(లోమ్)** 1) an easily worked fertile soil consisting of a mixture of clay sand and silt, సారవంతమైన ఒక రకపు బంకమట్టి; 2) a rich soil composed of sand and clay, నేల; *–vt.* 3) to use loam in the process of covering, filling or coating something, బంకమట్టితో కప్పు.

**loam'y,** **(లోమి)** *a.* containing loam, బంకమన్నుగల.

**loan,** **(లోన్)** *** *n.* (of money) 1) an amount of money given to somebody on the condition that it will be paid back later, అప్పు, బదులు, ఋణము; 2) (of articles) ఎరువు,; 3) the act of letting somebody use something temporarily, ఎరువు; lending. *l.* bearing no interest = వడ్డీలేని అప్పు, *l.* word = ఒక బాషలోని శబ్దమును ఇంకొక భాషలో ఎరవుగ ఉపయోగించుట.

> **NOTE :** *Loan and lend.* In standard English *loan* is used in the sense of a noun and *lend* is used in the sense of the verb. But in American usage both are used as verbs.

**loath,** (లోత్) *a.* 1) unwilling or reluctant to do something, అసహ్యపడెదు; 2) unwilling, averse, ఇష్టములేని.

**loathe,** (లోద్) *vt.* 1) to dislike or hate, abhor somebody or something intensely, అసహ్యమును పుట్టించునట్టి.

**loathe'ful,** (లోథ్‌ఫుల్) *a.* 1) hating, అసహ్యించు కొనునట్టి; 2) creating dislike of somebody or something, అసహ్యమును పుట్టించునట్టి; 3) abhorrible, అసహ్యమైన.

**lo-ath'ing,** (లోథింగ్) *n.* 1) abhorribleness, అసహ్యము; 2) extreme disgust, dislike of somebody or something, చీదర.

**loath'some',**(లోద్‌సమ్) *a.* 1) arising intense dislike and disgust, అసహ్యమైన; 2) disgusting, abhorrent, చీదరైన.

**loaves,** (లోవ్జ్) *n. pl.* of Loaf.

**lob,** (లాబ్) *n.* 1) a lump, మొద్దు; 2) a big log of wood, దుక్క; 3) a rough and uncivilized man, మొద్దువాడు; 4) a ball hit or thrown in a high curving path, బాగా ఎత్తుగా పంపిన బంతి; 5) a ball hit or thrown in a high curving path, బాగా వంపుగా తన్నిన బంతి; 6) a ball that travels over the head of a tennis player, టెన్నిసు ఆటలో ఆటగాడి తలమీదకు వచ్చిన బంతి.

**lob' by,** (లాబి) **n.* 1) a large entrance of a hotel, theatre or other public building, నడవ; 2) a group of campaigners and representatives of particular interests who try to influence political policy on a particular issue; విధానాన్ని ప్రభావితం చేసే అంతరంగికులు, ఉపగృహము.

**lobe,** (లోబ్) *n.* a division of an object of a somewhat rounded form *L.* of the ear భాగము, అంశము, చెక్కు వృత్తము = చెవితమ్మె.

**lob'lolly,** (లాబ్‌లలీ) *n.* 1) a jester, హాస్యకాడు; 2) a drug or medicine, మందు; *L.* boy 3) in former times a junior sailor acting as a medical assistant on board ship, = ఓడలో శస్త్రవైద్యుని అనుచరుడు.

**lob'ster,** (లాబ్‌స్టర్) *n.* a hard shelled edible marine crustacean that has a pair of large pincers, five pairs of limbs, eyes on stalks and long antennae, ఎండ్రకాయ వంటి యొక జంతువు.

**lob'worm,** (లాబ్‌వమ్) *n.* a large earth worm used by anglers as bait, ఎరగా ఉపయోగించు ఒక పెద్ద పురుగు.

**local,** (లోకల్) *** *a.* 1) relating to, situated in or providing a service for a particular area especially the area near home or work, స్థానికమైన; 2) typical of or only found in a particular area, దేశీయమైన, తద్దేశ సం., ఆయాస్థలమందలి; *l.* agency = స్థానిక సంస్థ. *l.* usage = స్థానికాచారము. *l.* times = స్థానిక వేళలు, *l.* government = స్థానిక పరిపాలనము.

**lo -cal'ity,** (లొక్యాలిటి) *n.* 1) a particular place, distinct or neigh bourhood, ప్రత్యేక స్థలము; 2) the place or setting where something happens, సంఘటన స్థానము; 3) a place, region, situation, ప్రదేశము.

**lo'cally,** (లోకల్లి) ** *adv.* with respect to a particular place, ఆయా స్థలములకు యుక్తముగ.

**lo'cate,** (లొకేట్) ** *vt.* 1) to establish a residence or business in a particular place;to put something in a particular place, place, put, పెట్టు; 2) to discover where something is, కనుగొను.

**lo-ca'tion,** (లొకేషన్) *** *n.* 1) locating, ఉంచుట; 2) the site or position of something, స్థానము; 3) place, locality, ప్రదేశము; 4) a place away from a studio where scenes for a film are shot, సినిమా చిత్రీకరణకు కృత్రిమ రంగస్థలమును ఏర్పరచుట; 5) the discovery of something, కనుగొనుట.

**loc'ative,** (లొకేటివ్) *a.* 1) indicating place or direction in grammar by the form or ending of a word, స్థలమును తెలిపెడు; *n.L.*case 2) the grammatical case indicating place or direction, సప్తమీ విభక్తి; 3) a word or expression in the locative case, సప్తమీ విభక్తిలోని పదము.

**loch,** (లాక్) *** *n.* 1) a lake, సరస్సు; 2) a narrow bay or arm of the sea stretching in land, సముద్రశాఖ.

**lo'chia,** (లాకియా) *n.pl.* the discharge of fluid from the vagina after childbirth, ప్రసవమైన తర్వాత స్రవించే మావి మొదలైనవి.

**lock,** **(లాక్)** *n.* 1) a mechanism used to fasten or secure a door, window or lid especially one operated by a key, తాళము, బీగము; 2) a short section of a canal or river with gates at each end and a mechanism for letting water in and out. Boats enter the lock and are raised or lowered as the water level is altered and then exit to a higher or lower section of the water way, కాలువలో నీరు పాఱకుండ నిలుపుటకై వేయు గట్టు మొ. పని, కాలువలో పడవలు మెరక పల్లములలో వెళ్ళుటకు తలుపులతో పల్లములతో చేసిన ఏర్పాటు; 3) a tuft of hair, వెంట్రుకల కుచ్చు; 4) a ringlet of hair, తుపాకి మొదలగునవాని చెవి; 5) the mechanism in a firearm by which it is discharged, తాళమువేయు, బీగమువేయు; –*vt.* 6) fasten with a *l.* తాళమువేయు, బీగము వేయు; 7) shut up or confine in a place with a *l.* లోపల బెట్టి బీగమువేయు, బీగమువేయు.

**locked'jaw',** **(లాక్డ్ జా)** = lock jaw; a sustained spasm of the jaw muscles, characteristic of the early stages of tetanus, ధనుర్వాతము.

**lock'et,** **(లాకెట్)** *n.* 1) a catch or spring to fasten a necklace, etc., పతకము, హారము మొ. వాని యొక్క చీలబిళ్ళ; 2) a small decorative metal case with a hinged cover containing a picture or momento, work on a neck chain or bracelet, దండలలోని హారములలోని మధ్య ఉండు పతకము.

**lock'jaw',** **(లాక్జా)** *n.* a form of tetanus; spasmodic rigidity of the under-jaw, దవుడ కదలకపోవుట, ఒక విధమైన రుగ్మత.

**lock'smith',** **(లాక్స్మిత్)** *n.* somebody who makes or sells locks and keys and repairs and installs locks, బీగములు చేయు కంసాలి.

**lock'up,** **(లాకప్)** *n.* 1) a place where persons under arrest are temporarily locked up, ఖైదీలను స్వల్ప కాలమువఱకు పెట్టు జైలు; 2) a garage usually one of several grouped together, that can be rented, వాహనపు గది; 3) a small shop with no accommodation attached to it, చిన్న దుకాణము; 4) the securing of a building by locking it, భవనమును తాళముతో సురక్షితము చేయుట; 5) the time at which a building is locked, భవనమునకు తాళమువేయు సమయము.

**lo'co-mo'tion,** **(లొకోమోషన్)** *n.* moving or power of moving from place to place, గమనము, చలనము, గమనశక్తి.

**lo'co-motive,** **(లొకోమోటివ్)** *a.* 1) moving from place to place, గమనశక్తిగల, సంచరించెడు; *n.* 2) a*L.* engine, a self-propelling carriage, గమనశక్తిగల యంత్రము; *adj.* 3) able to move about freely, కదలగలిగిన; 4) relating to, allowing or aiding in the ability to move, చలనము నకు సంబంధించిన.

**lo'cum-te'nentes,** **(లోకమ్టెనెట్స్)** *n.* somebody especially a doctor or a member of the clergy who stands in to do the job of another who is away or unwell, ఒకనికి బదులుగా పనిచూచు వాడు.

**lo'cus,** **(లోకస్)** *n.* (geom). 1) a set of points, the positions of which satisfy a set of algebraic conditions, విధానము; 2) a place where something happens, స్థలము; 3) the position of a gene in a chromosome, జీవకణములో ఒక 'జెని' యొక్కస్థానము.

**'locus 'standi** **(లోకస్ స్టాండి)** *n* : a recognised status, గుర్తించబడిన స్థానము, స్థాయి మొదలయినవి.

**lo'cust,** **(లోకస్ట్)** *n.* 1) a grasshopper found in warm regions that often swarms and devours crops and vegetation, మిడుత.

**locu'tion,** **(లొకూషన్)** *n.* 1) a phrase or expression typically used by a group of people, ప్రత్యేక సంభాషణ, మాటలు; 2) the way in which somebody speaks, సంభాషణా శక్తి.

**lode,** **(లోడ్)** *n.* 1) a deposit or vein of ore, లోహముగల గనిపొర; 2) a water way that acts as a drain off the land in an area of fenland, చిత్తడినేలలో నుండి వెలువడు నీటి ప్రవాహము.

**lodes'man,** **(లోడ్స్మన్)** *n.* a person who steers a boat or a ship, కర్ణధారుడు, ఓడను నడుపువాడు.

**lode'star,** **(లోడ్స్టార్)** *n.* 1) the north star (polaris) used for navigation or as a reference position in astronomy, మార్గమును చూపించు నక్షత్రము, ధ్రువనక్షత్రము; 2) something that somebody uses as a model or principle to guide behaviour, పథ ప్రదర్శకము.

**lode'stone,** **(లోడ్స్టోన్)** *n.* 1) magnetite or a piece of magnetite with magnetic properties, ఇనుమును ఆకర్షించురాయి; 2) somebody or something that attracts others like a magnet, ఆకర్షించునది.

**lodge,** **(లాడ్జ్)** * *vt.* 1) to place somebody in a temporary accommodation, నివసింపజేయు; 2) to furnish a temporary dwelling, దించు, బసయిచ్చు; 3) place, ఉంచు; 4) put, పెట్టు; 5) file, దాఖలుచేయు – *vi.* 6) dwell, నివసించు, దిగు; 7) reside, బసచేయు, విడియు; 8) come to a rest, be deposited, పడు, ఉండు, నిలుచు; *n.* 9) a temporary dwelling, బస, విడిది, ఇల్లు.

**lodge'ment,** **(లాడ్జిమెంట్)** *n.* 1) the accommodation of somebody in a particular place, a temporary place to stay, నివసించుట, బస; 2) a small area of land that has been captured and held on the edge of enemy territory, శత్రుస్థావరంలో ఆక్రమించుకొన్న చిన్నపాటి స్థలం.

**lodg'er,** **(లాడ్జెర్)** *n.* a temporary occupant or resident of a hired house, అద్దెకు కాపురముండువాడు, నివసించువాడు.

**lodg'ing,** **(లాడ్జింగ్)** *n.* 1) temporary habitation, స్థానము; 2) dwelling, బస; 3) abode or residence, విడిది.

**loft,** **(లాఫ్ట్)** * *n.* 1) the room or space under the roof and above the ceiling, అటుక, మిద్దెమీద నుండు చిన్నకొట్టు; 2) a large open living area in a converted warehouse or other large building, పెద్ద ధాన్యపు గోదామును తాత్కాలిక వసతిగా మార్చిన భవనము; 3) a gallery in a church or hall, చర్చిలో లేక పెద్ద భవనంలోగల కొంత భాగము.

**lofti-ness,** **(లాఫ్టినెస్)** *n.* 1) height, ఔన్నత్యము, పొడుగు; 2) pride, the appearance of tall and impressive, గర్వము; 3) morally goodness, నైతికముగా మంచితనము.

**loft'y,** **(లాఫ్టీ)** *a.* 1) tall and impressive, high, tall, ఉన్నతమై ఆకర్షణీయముగా ఉన్న; 2) proud, గర్వించిన; 3) noble, dignified, stately, గంభీరమైన మహత్తైన; 4) morally good, నైతికముగా మంచితనముగల; *L.* 5) style = ఉన్నతమైన శైలి.

**log,** **(లాగ్)** ** *n.* 1) a bulky piece or large branch of wood that has been cut off, మొద్దు, దుక్క, దుంగ; 2) a contrivance for measuring the rate of ship's motion, log book, నావికులు ఓడపోయిన దూరమును కొలిచెడు సాధనము; – *n.* 3) an official record of events during the voyage of a ship or aircraft, ఓడ లేక విమాన ప్రయాణంలో పోయిన దూరాలను నమోదుచేసే పుస్తకం; – *vt.* 4) enter facts in a log book, పుస్తకములో వివరములను నమోదుచేయు.

**log'arith,** **(లాగరిథ్)** *n.* logarithm, one of a series of numbers representing the power to which is fixed number (the base) must be raised to produce a given number, used to simplify calculations, సంవర్గమానము.

**log'-book',** **(లాగ్‌బుక్)** *n.* 1) an official record of events during the voyage of a ship or aircraft, ఓడ పోయిన దూరము మొ. సంగతులను ప్రతి దినమును వ్రాసికొనెడి పుస్తకము; 2) an official document recording details about a vehicle and its owner, ఒక వాహనము దాని ప్రయాణములను గురించి నమోదు చేయు అధికారిక పుస్తకము.

**log'ger-head',** **(లాగర్‌హెడ్)** *n.* 1) somebody perceived as unimportant, మొద్దు, మందుడు, జడుడు; 2) a tool consisting of a ball or bulb on a long handle that can be heated and used to melt pitch, తారును కరిగించు ఒక పరికరము; 3) Be at or get to l-s = దెబ్బలాడు, జగడమాడు.

**log'ic,** **(లాజిక్)** ** *n.* 1) the science of reasoning or pure and formal thought, తర్కశాస్త్రము, న్యాయశాస్త్రము; deductive *l.* వ్యాప్తి సాధకానుమానము. inductive *l.* = తర్కశాస్త్ర వ్యాప్తి సాధకానుమానము. gormal *l.* = ప్రాకారక న్యాయము. material *l.* = ప్రాభావశాలిక న్యాయము. natural *l.* = ప్రాకృతిక న్యాయము. pure *l.* = శుద్ధతర్కము.

**log'ical,** **(లాజికల్)** *a.*1) pert to philosophical logic, తర్కశాస్త్ర సం.; 2) conforming to the rules of logic, reasonable and able to think sensibly and come to a rational conclusion based on facts rather than on imagination, న్యాయానుసారమైన, యుక్తికి సరియైన.

**log'ically,** **(లాజికలీ)** *adv.* in a logical rational and well reasonable manner, తర్కశాస్త్రానుసారముగా, న్యాయ సమ్మతముగా.

**lo-gi'cian,** **(లాజిషియన్)** *n.* one skilled in logic or somebody whose special training is in philosophical logic, తార్కికుడు.

**logis'tics,** **(లాజిస్టిక్స్)** *a.* uninterpreted calculus or system of symbolic logic, లెక్కించుటలో నేర్పుగల.

**logis'tical,** **(లాజిస్టికల్)** *n.* 1) skilled in calculating, లెక్కించుటలో నేర్పుగల; 2) the planning and implementation of a complex task, సంక్లిష్ట విధాన నిర్వహణ; 3) the planning and control of the flow of goods and materials through an organization or manufacturing process, రవాణా నిర్వహణ; 4) the planning and organization of the movement of troops and their equipment and supplies, సైన్యపు కదలికల నిర్వహణ.

**log'man,** **(లాగ్‌మన్)** *n.* somebody who transports big logs and the like, దుక్కలు మోయువాడు.

**log'ogram,** **(లాగోగ్రామ్)** *n.* a symbol that represents the meaning of a whole word or phrase. e.g. the symbols used in shortened or the symbol '@' used instead of at the rate of, ప్రసంగమును సూచించెడు సంజ్ఞ.

**logog'rapher,** **(లోగోగ్రాఫర్)** *n.* a person who is a historian of the ancient past of Greek literature, గ్రీకు సాహిత్యమందు ప్రాచీన చరిత్రకారుడు.

**l'ogog'raphy,** **(లోగోగ్రఫి)** *n.* a system of printing in which words are in proportion to each other, మాటల పాళముగనుండెడు అచ్చు కూర్పులతో అచ్చు వేసెడి పద్ధతి.

**l'ogom'achy,** **(లాగోమ్యాకీ)** *n.* a war of words, an argument about the use of meaning of words, శుష్కవాగ్వాదము.

**log'os,** **(లోగాస్)** *n.* 1) the divine wisdom of the word of God, భూలోకమున కవతరించిన దేవుని మాట; 2) Jesus Christ so named in St. John's Gospel as the word of God, the personification of the wisdom of God and divine wisdom as the means for human salvation, భూమిపై అవతరించిన దేవునిగా క్రీస్తు యొక్క రూపము.

**loin,** **(లాయిన్)** *n.* the part of the body between the ribs and the lower limbs or the hunch bone, నడుము, రొండి.

**loi'ter,** **(లాయిట(ర్))** *vt.* 1) to do something in a slow lazy way, often stopping to rest, ఆలస్యముచేయు; 2) to stand around without any obvious purpose, linger, delay, కాల విలంబనముచేయు.

**loi'terer,** **(లాయిటర(ర్))** *n.* 1) somebody who does something in a slow and lazy way often stopping to rest, జాగుచేయువాడు; 2) somebody who stands around without any obvious purpose, ఆలస్యము చేయువాడు.

**loll,** **(లొల్)** *vi.* 1) to relax in a reclining and leaning position, recline, lean, lie at ease, సోమరితనముగా ఒఅగుకొనియుండు; 2) to let the tongue hang from the mouth, నాలుక వ్రేలాడించుకొని యుండు.

**lollipop** also **'lollypop** **(లాలిపాప్)** *n* : a flat round sweet on a small stick, పుల్ల పై భాగంలో అతికించబడి ఉండే తియ్యటి తీపి పదార్థము. (children are fond of lollipops)

**'lollop** **(లాలప్)** *vi* : flop about in a lazy mood, పనిలేకుండా విశ్రాంతిగా తిరుగు.

**lon'doner,** **(లండన(ర్))** *n.* somebody who resides in London, the capital of Great Britain or who has come form London, లండను పట్టణవాసి.

**lone,** **(లోన్)** * *a.* 1) lonely, having no one else around, ఒంటరియైన; 2) solitary, unfrequented, ఏకాంతమైన.

**lone'liness,** **(లోన్లీనెస్)** *n.* 1) solitude, ఏకాంతము; 2) seculsion, ఒంటరితనము; 3) a feeling of depression from solitude, ఒంటరిగా నున్నందున బెంగ లేక విచారము.

**lone'ly, lone'some,** **(లోన్లీ, లోన్‌సమ్)** ** *a.* 1) having or causing a feeling of being alone and sad, ఏకాంతమైన; 2) solitary, secluded, alone, ఒంటరిగానున్న; 3) depressed from solitude, ఒంటరిగా నుండి విచారముగా నున్న.

**long,** **(లాంగ్)** *** *a.* 1) extended in one direction, not short, పొడుగాటి, దీర్ఘమైన; 2) lasting during a considerable time, చాలా కాలమునుండి యున్న; In the *l.* run = తుదకు, –*adv.* 3) during a considerable time, చాలాసేపు, బహుకాలము; 4) over a great distance, బహుదూరము; *vi.* 5) desire eagerly; fol*l.* by an infinitive, or by *after* or *for*, మిక్కిలి ఆశించు, ఆపేక్షించు, కోరు.

**longa-nim'ity,** **(లాంగానిమిటి)** *n.* 1) patience, endurance of something, క్షమ; 2) forbearance, ఓర్పు.

**Long'boat',** **(లాంగ్‌బోట్)** *n.* the largest boat carried on a merchant sailing ship, ఓడలలోగల పెద్ద పడవ.

**lon-gevity,** **(లాంజెవిటి)** *n.* 1) long life, great span of life, ఆయుస్సు; 2) length or duration of life, ఆయుర్దాయము; 3) great length of life, దీర్ఘాయువు.

**long'-head'ed,** **(లాంగ్ హెడిడ్)** *a.* having much foresight, good sense or shrewdness, sagacious, సూక్ష్మబుద్ధిగల.

**lon'gi-lat'eral,** **(లాంగి లేట్రల్)** *a.* having long sides, దీర్ఘమైన పార్శ్వములు గల.

**lon-gim'anous,** **(లాంగిమనస్)** *a.* having long hands and round shoulders, నిడుపైన చేతులుగల, దీర్ఘమైన భుజములుగల.

**longi-m'etry,** **(లాంగిమెట్రి)** *n.* the system of measurement of lengths or measuring the lengths of something, నిడివి కొలుచుట.

**long'ing,** **(లాంగింగ్)** *n.* 1) strong wish to do or have something; భ్రాంతి, yearning, ఆశ, వాంఛ; 2) eager desire, earnest wish, కోరిక.

**long'ish,** **(లాంగిష్)** *a.* somewhat long or a little long, కొంచెము పొడుగైన.

**lon'gitude,** **(లాంగిట్యూడ్)** *n.*1) length, పొడవు; 2) distance east or west on the earth's surface measured as an arc of the equator (in degrees upto 180° or by the difference in time) between the meridian passing through a particular place and a standard or prime meridian usually the one passing through Greenwich, England, ధ్రువముల గుండా పోవు రేఖ, మధ్యాహ్నరేఖ, రేఖాంశము.

**NOTE :** The longitudes are measured on the entire circumference of the earth and so make up for 360°. They are equi - length. The Greenwich meridian is made the starting point and 180° are measured both east and west with the 180° synchronising.

**longi-tu'dinal, (లాంగిట్యూడినల్)** *a.* fr.longitude, 1) of or in length, పొడవునకు సంబంధించిన; 2) running or placed lengthwise, నిలువుగాపోవు; 3) of longitude, రేఖాంశమునకు సంబంధించిన.

**long'ly, (లాంగ్లీ)** *adv.* having or tending to have a long period of time, దీర్ఘకాలమువఱకు.

**long'pep'per, (లాంగ్‌పెప(ర్))** *n.* a kind of herbal spice used in herbal medicine, పిప్పళ్లు.

**long-sight', (లాంగ్‌సైట్)** *n.* 1) a defect of the eye sight which makes unable to see objects that are near, hypermetropia, చత్వారము; 2) the ability of taking future problems or needs into consideration, దూరదృష్టి.

**long'-sight'ed, (లాంగ్‌సైటెడ్)** *a.* 1) unable to see things clearly if they are close to the eyes, దూరపువస్తువులను చూడ గల; 2) hypermetropic, చత్వారముగల; 3) having the ability of taking future problems or needs into consideration, దూరాలోచన గల.

**long'suf'fering, (లాంగ్ సఫరింగ్)** *n.* 1) patience and endurance in the face of suffering of difficulty, తాళిమి, ఓర్పు; 2) having patience and endurance in the face of suffering or difficulty, తాళిమిగల, ఓర్పుగల.

**long'-tongued', (లాంగ్ టంగ్డ్)** *a.* 1) talkative and extravagant, వదరుబోతైన; 2) talking too much, careless or irresponsible in speech, అతివాగుడుగల.

**long'ways, (లాంగ్ వేస్)** *adv.* longwise or lengthwise, in the direction of the length, length ways, నిటారుగా,పొడవుగా, వెంట.

**long'wind'ed, (లాంగ్ విండిడ్)** *a.* 1) speaking or writing at great often tiresome length, చాలసేపు మాటలాడెడు, వ్రాసెడు; 2) capable of considerable exertion without getting out of breath, చాలా సేపు శ్రమను తట్టుకొనదగిన.

**long'wise, (లాంగ్‌వైజ్)** *adv.* 1) in the direction of the length, నిడివివైపున; 2) lengthways, పొడవువైపు.

**looby, (లూబీ)** *n.* 1) a big clumsy fellow, lout, మోటువాడు; 2) an unintelligent lazy fellow, పెద్ద సోమరి మొద్దు.

**look, (లుక్)** **** vt.* 1) to turn the eyes towards or on something, view, gaze, observe, చూచు; *–vi.* 2) seem, appear, కనబడు; 3) to use the eyes to examine watch or find somebody or something, ఎదురుచూచు; 4) expect, wait, నిరీక్షించు; 5) face, ఒక వైపునకు అభిముఖమై యుండు; *l.* after or to = జాగ్రత్తగా చూచుకొను, *l.* down upon = తిరస్కరించు, *l.* for = వెతకు, పరీక్షించు, *l.* into = పరిశోధించు, విచారించు, *l.* on = చూచుచు ఊరకుండు, *–vt.* చూపులవలన తెలియజేయు, express by a *l. l.* in the face = ధైర్యముతో నెదిరించు, *l.* sad = విషణ్ణ హృదయుడగు, *l.* like = తుల్యముగ కనుపించు, *l.* well = సుదృశ్యముగ కనిపించు, *l.* about = పునర్విమర్శన మొనర్చు, *l.* in all directions = దిశ దిశలను చూచు. *–n.* దృష్టి, చూపు, sight, glance; ముఖ విలాసము, రూపు, ఆకారము, countenance, air, mien; ఏదేని కనబడురీతి, దర్శనము, appearance.

**look'er, (లుకర్)** *n.* 1) somebody who watches especially an observer or spectator, చూపించువాడు; *l.* on 2) somebody who has been looking without having any connection or part in the thing that is happening at that moment at that place, = తనకేమియు సంబంధములేకయే చూచుచున్నవాడు.

**look'ing, (లుకింగ్)** *n.* 1) to use the eyes to examine, watch or find something or somebody, చూచుట; 2) to turn the eyes towards or on something, నిరీక్షణము; *l.* 3) up to heaven = నభోలగ్న దృష్టుల సంధించుట.

**look'ing-glass, (లుకింగ్‌గ్లాస్)** *n.* a (glass) mirror, అద్దము, దర్పణము.

**look'out', (లుకౌట్)** *n.* 1) an act of watching carefully for somebody or something, కాచుకొనియుండుట; 2) somebody who watches carefully for any signs of attack or danger, ప్రమాదములను పరికించువాడు; 3) a problem or concern, సమస్య; 4) a place or structure that affords a good view for observation, బాగా పరికించి చూచు వీలు కల్పించు స్థలం.

**loom, (లూమ్)** *n.* 1) a frame or machine for weaving, సాలెమగ్గము; 2) an appearance of something usually something large and threatening, పెద్దదిగా కనిపించుట; 3) the middle part of an oar between the blade and the handle, పడవ తెడ్డు యొక్క మధ్య భాగము; *–vi.* 4) appear at a distance or faintly, దూరమున లేక కొద్దిగా అగపడు; 5) appear enlarged or indistinct and sometimes menacing, shape, పెద్దదిగా అగపడు; 6) be imminent, often in a threatening way, తరచుగా బెదిరిస్తున్నట్లు కనిపించు.

**loom'ing,** **(లూమింగ్)** *n.* appearing of objects in a big and often berated form because of a certain state of air in the atmosphere, గాలి యొక్క ఒకానొక స్థితియందు పదార్థములు పెద్దవిగాను అస్పష్టముగాను అగుబడుట.

**loon,** **(లూన్)** *n.* 1) a clumsy stupid person, దుష్టుడు; 2) a crazy person or a harlot, పోకిరి; 3) a sort of bird which is capable of swimming in water, నీటిలో ఈదగల ఒక జాతి పక్షి.

**loop,** **(లూప్)** ** *n.* 1) a shape produced by a curve that bends round and crosses it self, noose, ఉంగరమువలె చుట్టుకొనియుండు దారపు మడత, ఉగ్గు; 2) fastened or packaged together, కలిపికట్టి ఉంచని పొట్లము; 3) not tied up or shut in, బంధించని; 4) not tied up or shut in, సరిగా అతికించని; 5) not fitting tightly, సరిపోని చొక్కా మొదలగునవి.

**loop'-hole,** **(లూప్‌హోల్)** *n.* 1) small aperture, కన్నము, రంధ్రము; 2) pretext, తప్పించుకొను సాధనము, మిష; 3) plea, వంక, సాకు.

**loose** , **(లూస్)** ** *a.* 1) not firmly or tightly fixed in place, slack, వదులైన; 2) not fastened or packaged together, విడువబడదగిన; 3) not tied up or shut in, untied, విప్పబడిన, చేర్చికట్టని; 4) dissolute, unchaste, దుర్వృత్తిగల, వ్యభిచారియైన, నీతి, నియమములు మీఱిన; –*vt.* 5) untie. loosen, విప్పు, వదలించు, విడదీయు; Break *l.* = కట్టు నుండి తప్పించుకొనిపోవు, Let *l.* = కట్టు నుండి విడిచిపెట్టు.
*Synonyms* : careless, free, relaxed.
*Antonyms* : compact, strict, tight.

**loose'ly,** **(లూస్‌లీ)** * *adv.* 1) in an untied up position, in a slack way, slackly, వదులుగా; 2) negligently, అశ్రద్ధగా; 3) dissolutely. *L.* inclined దుర్నీతిగా = మర్యాద లోపముగా.

**loos'en,** **(లూసెన్)** *vt.* 1) untie, వదులుచేయు; 2) make loose, untie, విప్పు; –*vi.* 3) become loose, వదులగు.

**loose'ness,** **(లూస్‌నెస్)** *n.* 1) slackness, వదులు; 2) dissoluteness, దుర్నడత; *L.* of the bowels = విరేచనములగుట, *L.* of morals or of principles = దుర్నీతి.

**loot,** **(లూట్)** *n.* 1) money or goods that have been pillaged during war time or a riot, కొల్ల, దోపిడి; 2) plunder, లూటి; 3) money or goods that have been stolen or obtained illegally, booty, కొల్లగొట్టినది; –*vt.* or *vi.* 4) plunder or steal valuable from a place during wartime or riot, కొల్లగొట్టు, దోచుకొను.

**lop,** **(లాప్)** *vt.* 1) cut off the branches of trees cleanly, కొమ్మలను నఱుకు; 2) cut off, తెగగొట్టు; —*n.* 3) a branch that has been lopped off or cut off, నఱికిన కొమ్మ మొ.

**lop'per,** **(లాపర్)** *vi.* spoiling and breaking of the milk and other things, పాలు మొదలగునవి పులిసి విఱిగిపోవు.

**lop'ping,** **(లాపింగ్)** *n.* that which is cut off, తునక, తుండు.

**lo-qua'cious,** **(లోకేషియస్)** *n.* 1) very talkative, వదరుబోతైన; 2) garrulous, వదరుబోతు.

**lo-quac'ity,** **(లాకేసిటి)** *n.* talkativeness especially when excessive, వదరుబోతు తనము.

**lord,** **(లార్డ్)** ** *n.* 1) a man who is a member of the nobility, స్వామి; 2) a powerful land or property owner with authority over an area, castle in the middle ages and ancient times, ప్రభువు; 3) a man who has considerable power, authority or influence over others, master, యజమాని; 4) ruler, రాజు, ప్రభువు; 5) a nobleman, ప్రభుపట్టముగలవాడు, జమీందారు; 6) a title Christians give to God or specifically to Jesus Christ, ఈశ్వరుడు; 7) The Supreme Being, సృష్టికర్త; 8) husband, భర్త, పెనిమిటి; *l.* lieutenant = ఐర్లాండు దేశపు రాజప్రతినిధి, *l*-s spiritual = ధర్మపాలకుల అధ్యక్షులు, *l*-s temporal = సంసారిక అధ్యక్షులు. House of *l*-s = ప్రభువుల సభ. *l.* of the Universe = లోకపాలకుడు. *l*-d's Day = వారములోని ప్రథమ దినము. *l*-d's supper = ప్రభువు భోజనము. –*vi.* గర్వముగా నడచుకొను, to act in a superior, masterful or bullying way towards others, domineer (generally with *over* and *it*).

**lord'ing,** **(లాడింగ్)** *n.* 1) haughtiness, డంబము, బడాయి, గర్వము; 2) a gentleman or a member of the nobility, ప్రభువుల వర్గపు సభ్యుడు; 3) a young lord, బాల ప్రభువు, చిన్న ప్రభువు.

**lord'ling,** **(లాడ్‌లింగ్)** *n.* a little or insignificant lord, చిన్న ప్రభువు, బాల ప్రభువు.

**lord'ly,** **(లాడ్‌లీ)** *a.* 1) very grand, magnificient and suitable for a lord, ప్రభువునకు తగిన; 2) arrogant, aloof and behaving in a superior way, దివ్యమైన, ఘనమైన, డంబమైన; 3) haughty, గర్విష్ఠియైన; 4) in the manner of a lord. –*adv.* ప్రభువునకు తగినట్లుగా, గర్వముగా.

**lord'ship,** **(లాడ్‌షిప్)** *n.* authority, the position held by, land owned by or period of tenure of a lord, ప్రభుత్వము, అధికారము, రాజ్యము.

**lore,** **(లో(ర్))** *n.* 1) knowledge or wisdom on a particular subject e.g. local traditions handed down by word of mouth and usually in the form of stories or historical ant antecedents, విద్య; 2) knowledge, learning, జ్ఞానము, చదువు.

**loricate,** **(లారికేట్)** *a.* having a lorica, రక్షకఫలములుగల.

**lorikeet,** **(లారికీట్)** *n.* any one of various small parrots, a kind of lory having a brushlike tongue, a small lory, పంచవన్నెల చిలుక.

**lor'imer,** **(లారిమర్)** *n.* a craftsman who in the past made small metal accessories for horses. e.g. bits and spurs, గుఱ్ఱపుజీను మొదలగునవి చేయువాడు.

**lorn,** **(లార్న్)** *a.* forsaken or forlorn, దిక్కుమాలిన, విడువబడిన.

**lo'ry,** **(లారీ)** *n.* any one of various small, bright-coloured parrots with a bristled tongue adapted to their diet of nectar, found in Australia and nearby islands, ఒక విధమైన పంచ వన్నెల చిలుక.

**lose,** **(లూజ్)** ** *vt.* & *vi.* 1) to be unable to find something often only temporarily, పోగొట్టుకొను; 2) to fail to win a victory in a contest, argument, war, game or in court, నష్టపడు, ఓడు; 3) to cease to possess or have something e.g. a job or home, ఓడిపోవు, నష్టపోవు; 4) to cease having a quality, belief, attitude or characteristic, చెడు; 5) to waste or fail to take advantage of something e.g. time or an opportunity, waste, throw away, వ్యర్థముచేయు; *l.* one's self = మైమఱచు.

**lo'sel,** **(లూజెల్)** *n.* 1) a worthless person, పోకిరి, తుంటరి; – *a.* 2) worthless, పనికిమాలిన.

**lo'selism,** **(లూజెలిజ్మ్)** *n.* the nature of being a losel, పోకిరితనము.

**los'er,** **(లూజ(ర్))** * *n.* 1) one that loses, పోగొట్టుకొనినవాడు; 2) somebody or a team of persons who has failed to win a particular contest, ఓడినవాడు; 3) somebody who is unsuccessful or unlucky and seems destined to fail repeatedly, విజయము సిద్ధించనివాడు, అదృష్టములేనివాడు.

**loss,** **(లాస్)** *** *n.* 1) a losing or being lost, నష్టము; 2) an instance of losing, తప్పిపోవుట; 3) failure, భంగము; 4) ruin, destruction, the damage, trouble disadvantage etc. caused by losing something, నాశము; be at a *l.* = ఏమియు తోచకుండుట, uncertain what to say or do.

**lost,** **(లాస్ట్)** ** *a.* 1) unable to be found for the moment, పోయిన; 2) wasted or not taken advantage, పోగొట్టుకొనబడిన; 3) not to be found, missing, నష్టమైన; 4) not gained or won, ఓడబడిన; 5) wasted, వ్యర్థము చేయబడిన; 6) unable to find the way, త్రోవ తప్పిపోయిన; 7) morally or spiritually past hoping forget, నీతిలేని; 8) used to tell somebody in a blunt and rude way to go away, మర్యాద లేకుండా వెళ్ళిపొమ్మని చెప్పు.

**lot,** **(లాట్)** *** *n.* 1) the things somebody has or experiences in life, అదృష్టము; 2) chance, fortune, యోగము, భాగ్యము; 3) share, వంతు, భాగము; 4) a set or group of things or people, a separate portion, ఒక మొత్తము; 5) a large number of people or things, చాల మొత్తము; 6) a great deal, విశేషము; draw l-s = 7) an item or group of items on sale at an auction, చీట్లువేయు, వేలంపాటలో వస్తువులు; 8) a film studio together with the land that belongs to it, చిత్ర నిర్మాణ స్టూడియో; 9) a small area of land that is fixed, చిన్న భూకమతము.

**loth,** **(లోథ్)** *n.* unwilling or reluctant to do something; loath, ఇష్టములేని, అనిష్టముగానున్న.

**lo'tion,** **(లోషన్)** *n.* a thick liquid preparation that is applied to the skin for cosmetic or medical reasons, పుండ్లు మొ. వానిని కడుగుటకు మందు నీళ్ళు.

**lot-tery,** **(లోటరీ)** * *n.* 1) drawing lots, చీట్లువేసి నిశ్చయించుట; 2) a large scale gambling game, usually organized to raise money for a public cause in which numbered tickets are sold and draw is held to select the winning numbers, లాటరీ; 3) an activity, situation or enterprise with an outcome dependent on chance, అదృష్టం మీద ఆధార పడిన పరిస్థితి.

**lot'to,** **(లోటో)** *n.* పాచికలతోగాని, చీట్లతోగాని ఆడెడు ఒకానొక ఆట.

**lo'tus,** **(లోటస్)** *n.* 1) water-lily, native to Asia and Australia with large leaves and fragrant pink flowers, regarded as sacred in India, China and Tibet, పద్మము,కమలము, తామరపువ్వు; 2) a fruit in Greek mythology that made people who ate it feel a pleasant drowsiness, మత్తును కలిగించే ఒక కాయ.

**loud, (లౌడ్)** *n.* 1) of a strong or great sound, గట్టి; 2) high in volume of sound, బిగ్గరైన; – *adv.* 3) expressing something forcefully and frequently, గట్టిగా; loudly. *l.* voice = పెద్ద గొంతుక, గొప్ప శబ్దము. a *l.* call = మిక్కిలి అవశ్యకమగు పిలుపు. to speak *l.* = బిగ్గరగా పిలుచు. *l.* lunged = కోలాహలకారుడు.

**loud'ly, (లవుడ్లీ)** *adv.* 1) in a loud way, గట్టిగా; 2) aloud, in a loud manner, బిగ్గరగా.

**loud'ness, (లవుడ్‌నెస్)** *n.* 1) the degree of volume of sound, బిగ్గర ధ్వని; 2) great sound, పెద్ద గొంతు.

**lough, (లాఫ్)** *n.*1) a lake, చెఱువు; 2) a long narrow inlet of the sea, మడుగు.

**lounge, (లవుంజ్)** * *vi.* 1) spend time lazily, సోమరిగా తిరుగు; 2) recline in an indolent manner, loll, బద్ధకముగా పడియుండు; –*n.* 3) sitting or acting in a casual relaxed way, సోమరిగా తిరుగుట; 4) a period of relaxation, laziness or inactivity, బద్ధకముగా పడియుండుట; 5) an extendable chair or a light weight usually adjustable couch designed to be comfortable for the user, పడు కొనెడు పెద్ద కుర్చీ.

**Loun'ger, (లవుంజ(ర్))** *n.* idler, somebody who typically sits or walks in an especially casual relaxed way, సోమరిగా పండుకొనియుండు వాడు.

**louse, (లౌజ్)** *n.(pl. lice)* a small wingless insect that lives as a parasite on humans and other animals, పేను.

**lousy, (లవ్‌జి)** *a.* 1) infested with lice, పేలుపట్టిన; 2) inferior or second - rate, తక్కువ నాణ్యతగల; 3) unpleasant or unacceptable, అంతగా ఇష్టం కలిగించని; 4) painful or in bad health, ఆరోగ్యము సరిగా లేని; 5) having a large amount of something, ఒక తరగతికి చెందినవి చాలా ఉండుట.

**lout, (లవుట్)** *n.* 1) bumpkin, మొద్దు; 2) clown, మోటువాడు. *vt.* 3) to bow or bend, వంగు, వంచు.

**lou'vre, (లవ్రీ)** *n.* 1) a structure such as a lantern turret on the roof of a building that allows smoke to escape, గదిలోని పొగ, కంపుగాలి పోవలెని ఇంటి కప్పునకు అమర్చిన గొట్టము; *L.* window = 2) any of the slatted opening generally for ventilation or cooling, క్రైస్తవులు ప్రార్థనా మందిరముల గోపుర భాగములకు అమర్చు కిటికీ.

**lov'able, (లవబుల్)** *a.* worthy of being loved, amiable, ప్రేమింపదగిన.

**lov'age, (లవిజ్)** *n.* a perennial herb, native to the Mediterranean with greenish flowers used for its small aromatic fruit in seasoning, పచ్చడి చేసుకొనుటకు పనికివచ్చెడు ఒక విధమైన మొక్క.

**love, (లవ్)** *n.*1) to feel tender affection for somebody. e.g. a close relative or friend or for something such as a place, an ideal or an animal, affection, ప్రేమ; 2) to feel romantic and sexual desire and confine for somebody, మోహము; 3) passion, వలపు; 4) kindness, దయ, భూతదయ, కారుణ్యము; 5) to like something or like doing something very much, strong liking, ఇష్టము; 6) Cupid, మన్మథుడు. –*vt.* 7) regard with affection, ప్రేమించు; 8) to love deeply, మోహించు.

> **NOTE :** *Love* and *affection* almost mean a strong liking but *love* is a general feeling between several types of persons mother - child, man - woman etc., *Affection* is limited to a fondness based on relationship.

**love'ap'ple, (లవ్ ఏపిల్)** *n.* tomato, మొలక్కాయ, కర్పూర వంకాయ, సీమ వంగపండు.

**love'less, (లవ్ లెస్)** *a.* 1) devoid of love, ప్రేమలేని; 2) not exhibiting or giving love, వలపులేని; 3) not receiving love, ప్రేమించని.

**love'let'ter, (లవ్‌లెట(ర్))** *a.* a letter of courtship, నాయకీనాయకులు వ్రాసుకొను జాబు.

**love'liness, (లవ్‌లీనెస్)** *n.* beauty, pleasantness, సౌందర్యము.

**love'lock', (లవ్ లాక్)** *n.* 1) a long lock of hair separated from the rest by a ribbon, worn forward over the shoulder in the 16th century or worn on the forehead in later periods, చెవి దగ్గర వ్రేలాడు కొప్పు; 2) earlock, వెంట్రుకలు, జునపము; 3) an ornament or jewellery hanging from the ear lobes of women, లోలాకులు.

**love'ly, (లవ్లీ)** *** *a.* 1) beautiful and pleasing especially in a harmonious way, మనోహరమైన; 2) very enjoyable or pleasant, beautiful, charming, సుందరమైన; 3) loving or friendly and caring, ప్రేమతో శ్రద్ధను కోరెడి; 4) attracting or inspiring love in others, ఆకర్షణీయమైన.

**love'pat', (లవ్‌పా'ట్)** *n.* a light patting on somebody's back shoulders with love or affection, ప్రేమతో కొట్టు మెల్లని దెబ్బ లేక తట్టు.

**love'r, (లవ(ర్))** ** *n.* 1) somebody's sexual partner especially if the two are not married to each other, కాముకుడు; 2) one who is in love, ప్రియుడు; 3) either of the two people involved in a love affair, ప్రేమిం చువాడు; 4) one who has a strong liking for anything, అభిమాని; 5) one strongly attached to another, పక్షపాతి.

**love'-sick, (లవ్ సిక్)** *a.* lustless or distracted because of love, విరహతాపముగల.

**lov'ing, (లవింగ్)** * *a.* 1) showing or feeling affection, ప్రేమగల; 2) expressing love or kindness and done with enjoyment and careful attention, ప్రేమను తెలిపెడు.

**low, (లో)** *** *a.* 1) relatively little in height between the top and bottom, ఉన్నతముకాని; 2) located close or closer than usual to the ground or the base of something, కుఱుచైన; 3) of little height, పొట్టి, పల్లమైన; 4) below the average or expected degree amount or intensity, తక్కువైన; 5) slight, little, తగ్గిన; 6) dejected, క్రుంగిన; 7) mean, బలహీనమైన; 8) vulgar, నీచమైన; 9) vulgar, తక్కువ, హీనమైన, అధములైన; 10) not loud, మెల్లని, బిగ్గఱగాని; –*adv.* 11) in or to a low position, state, degree or level, క్రిందుగా, తక్కువగా; 12) near or nearer to the ground, తగ్గగా; 13) with a low or deep pitch, humbly, హీనముగా; 14) meanly, నీచముగా; 15) not loudly, మెల్లగా; –*vi.* 16) make the calling or moving sound (like cows), (ఆవు మొ.) అఱచు; –*n.* 17) a characteristic noising sound made by cow or similar animal, ఆవు మొ. వాని అఱపు.

**low'born', (లోబార్న్)** *a.* 1) being of common rather than aristocratic parentage, అధములైన, తక్కువ స్థితిలో పుట్టిన; 2) born in a mean humble rank, of low or mean birth, తుచ్ఛులైన.

**low'-bred, (లోబ్రెడ్)** *a.* bred in a low condition of life, rude, impolite, vulgar, నీచస్థితిలో పెరిగిన.

**low'er, (లోఅ(ర్))** ** *vt.* 1) to move something down to a lower level or to move something downwards, let down, క్రిందికి దించు; 2) to reduce something in degree, తగ్గించు; 3) reduce, decrease, తక్కువచేయు; –*vi.* 4) fall, దిగు; 5) diminish, తగ్గు, తక్కువగు. – *a.* compare of low; వేరొకదాని క్రిందగల, physically below another thing especially one of the same type; తక్కువైన, తగ్గించిన, reduced or less in amount; నేలకు దగ్గరగా ఉన్న, close to the bottom or base of something; ప్రాముఖ్యతలేని, of lesser information or inferior status.

**lowe'r-most, (లోవర్ మోస్ట్)** *a.* very lowest, అన్నిటికి క్రిందియైన.

**low'ing, (లోయింగ్)** *n.* the calling sound of cows and other bovine animals, పశువుల అఱపు.

**low'land, (లోల్యాండ్)** *n.* land which is low with respect to the neighbouring country or adjacent land, పల్లపుభూమి, కొండదిగువ భూమి.

**low'liness, (లోలీనెస్)** *n.* 1) humility, వినయ విధేయత; 2) low condition, తక్కువ స్థితి.

**low'ly, (లోలీ)** *a.* 1) with a meek or humble way of behaving, వినయ విధేయతలుగల; 2) humble, modest, అణకువగల; 3) simple, plain and modest in behaviour and in character, తక్కువయైన; 4) in a low rank or conditon or importance, అల్పస్థితిలోని; –*adv.* 5) modestly or importance, వినయముతో; 6) at a subdued pitch or volume, మెల్లగా; 7) not loudly, బిగ్గఱగాకుండ.

**low'ness, (లోనెస్)** *n.* 1) shortness, కుఱుచదనము; 2) meanness, తక్కువ స్థితి; 3) dejection, భిన్నత; 4) want of loudness, మెల్లన.

**low'spir'ited, (లోస్పిరిటిడ్)** *a.* depressed of a state of unhappiness, helplessness or despondency, హెచ్చరికలేని.

**loxodrom'ic, (లాక్సోడ్రామిక్)** *a.* having to do with sailing obliquely across meridians on a rhumb line, pertaining to certain lines on the surface of a sphere to indicate the course held by ships sailing constantly towards the same point of the compass, ఎప్పుడును ఒక్క దిక్కుగానే పోయే ఓడల మార్గమును సూచించు భూగోళముపైని గీచిన గీతలకు సంబంధించిన.

**loy'al, (లాయల్)** ** *a.* 1) expressing or relating to loyalty, రాజభక్తిగల; 2) remaining faithful to a country, person, ruler government or ideal, విశ్వాసముగల; 3) true, faithful, విడువని.

**loy'alist, (లాయలిస్ట్)** *n.* somebody who firmly supports a country, ruler or government, భక్తిగలవాడు.

**loy'alty, (లాయల్టీ)** ** *n.* 1) allegience to the sovereign, రాజభక్తి; 2) faithfulness, భక్తి; 3) the quality or state of being loyal to somebody or something, విశ్వాసము.

**lozenge,** **(లాజింజ్)** *n.* 1) a medicated tablet or sweet that is dissolved in the mouth especially to soothe the throat, బిళ్ళ, చక్కెరవేసిన మందుబిళ్ళ; 2) a diamond shaped figure, (గణితం) వజ్రాకారంలోని చిత్రము.

**lub'ber,** **(లబ్బ(ర్))** *n.* 1) a big person who is clumsy or unintelligent, మోటువాడు; 2) somebody who is awkward aboard a ship because of a lack of experience at sea, land lubber, ఓడపై వికారముగా ప్రవర్తించేవాడు.

**lu'bric, lu'brical,** **(లుబ్రిక్,లుబ్రికల్)** *a.* having a surface which is smoother and glossy, నున్నని ఉపరిభాగముగల.

**lu'bricant,** **(లుబ్రికంట్)** *a.* 1) to lubricating, జాఱుచేయు; –*n.* 2) a substance typically oil or grease applied to a surface to reduce friction between moving parts, జాఱు చేయునట్టిది నూనె; 3) that which lubricates, oil, grease etc. used for reducing friction, ఒక విధమైన చమురు.

**lu-bricate,** **(లూబ్రికేట్)** *vi.* 1) to make something smooth or slippery, జాఱుచేయు; 2) to apply an oily, greasy substance to something in order to reduce friction to moving parts, కందెనవేయు.

**lubri-ca'tion,** **(లూబ్రికేషన్)** *n.* lubricating, making something smooth or slippery, జాఱుచేయుట.

**lu-bri-ca'tor,** **(లూబ్రికేటర్)** *n.* 1) contrivance for supplying a lubricant to machinery etc., కందెనగొట్టము; 2) somebody who is diplomatic and able to ease a difficult situation, పరిస్థితిని తేలికపరచు వ్యక్తి.

**lu-bric'ity,** **(లూబ్రిసిటి)** *n.* 1) smoothness, నునుపు; 2) slipperiness, జాఱు; 3) instability, చపలత్వము; 4) lewdness, వ్యభిచారము; 5) behaviour that is obscene or unchaste, జార ప్రవర్తన.

**lu'bricous,** **(లూబ్రికస్)** *a.* 1) slippery or oil, నున్నని, జారెడి; 2) lewd, obscene or intended to be sexually exciting, అనైతిక లేక జార ప్రవర్తనగల.

**lucid,** **(లూసిడ్)** *a.* 1) shining or emitting light, ప్రకాశమైన; 2) clear, తేటయైన; 3) clear and easily understood, స్పష్టముగా అర్థమగు; 3) rational and mentally clear especially only for a period between episodes of delirium or psychosis, హేతుపూరితమైన.

**lu'cid'ity, Lucidness,** **(లుసిడిటి, లుసిడ్‌నెస్)** *n.* clearness, తేటదనము, స్వచ్ఛత.

**lu'cifer,** **(లూసిఫర్)** *n.* 1) the plant Venus appearing before the sunrise as the morning star, వేగుచుక్క; 2) a rebellious archangel who is held to be the same as Satan, సైతాను; 3) match, అగ్గిపుల్ల.

**lu-cif'erous, lu-cif'ic,** **(లూసిఫెరస్, లూసిఫిక్)** *a.* bringing or emitting light, ప్రకాశమిచ్చెడు.

**lucimeter,** **(లూసిమీటర్)** *n.* an instrument used to measure the intensity of light, ప్రభాతీవ్రతామాపకము.

**lu'cigen,** **(లూసిజెన్)** *n.* a light which exists as a great intensified light, పెద్ద దీపము, చాలా కాంతిగల దీపము.

**luck,** **(లక్)** ** *n.* 1) good fortune, అదృష్టము; 2) the arbitrary distribution of events or outcomes, fortune, fate, chance, happy, యోగము.

**luck'ily,** **(లకిలీ)** * *adv.* fortunately, as a result of or the occasion for good luck, అదృష్టవశముగా.

**luck'less,** **(లక్‌లెస్)** *a.* unlucky, without success or fortune, అదృష్టములేని.

**luck'pen'ny,** **(లక్‌పెనీ)** *n.* 1) a coin, kept or given to bring good fortune, బోణి; 2) a small sum of money returned to a buyer for luck, కొనేవాడికి అదృష్టం కలసిరావాలని ఇచ్చే కొద్దిపాటి ధనం.

**luck'y,** **(లకీ)** *** *a.* 1) having good fortune, అదృష్టముగల; 2) producing or bringing good fortune, fortunate, భాగ్యముగల; *L.* day =శుభదినము, *L.* men = భాగ్యవంతులు, అదృష్టవంతులు, lucky people.

**lu'crative,** **(లూక్రేటివ్)** *a.* 1) producing profit or wealth, ఆదాయముగల; 2) profitable, లాభకరమైన.

**lu'cre,** **(లూకే)** *n.* 1) money wealth or profit, లాభము; 2) gain, profit, రూక, సొమ్ము.

**lucta'tion,** **(లూక్టేషన్)** *n.* struggle, పెనుగులాట, కొట్లాట.

**lu'cu-brate,** **(లుకుబ్రేట్)** *vi.* study by night, రాత్రి దీపమువద్ద చదువు.

**lucu-bra'tion,** **(లుకుబ్రేషన్)** *n.* 1) long hard study, especially at night, nocturnal study, రాత్రి దీపము దగ్గఱ చదువుట; 2) what is composed by night, రాత్రి వ్రాసిన గ్రంథము; 3) a written work resulting from prolonged study, often having a scholarly or pedantic style, పాండిత్య స్ఫోరక గ్రంథము.

**lu'culent,** **(లుకులెంట్)** *a.* 1) easy to understand, విశదమైన; 2) clear and visible, స్పష్టమైన; 3) shining or glowing, ప్రకాశమైన.

**lud,** **(ల్యూడ్)** *n.* Lord used to address a judge in court as 'my lud', అను పదమునకు వికృతి, న్యాయస్థానములో జడ్జిని సంబోధించు పదము.

**lu'dicrous,** **(లూడిక్రస్)** *a.* 1) exciting good humoured laughter, నవ్వును పుట్టించెదు; 2) utterly ridiculous because of being absurd, incongruous, impractical or unsuitable, పరిహాసాస్పదమైన.

**ludifi-ca'tion,** **(లూడిఫికేషన్)** *n.* laughable scorn, పరిహాసము.

**luff,** **(లఫ్)** *vt.* 1) to bring a boat closer into the wind or to sail too close to the wind, so that the sails flap, ఓడ మొనను గాలికి కొంచె మభిముఖముగా ద్రిప్పు; 2) to flap when a boat is in a position too close to the wind, గాలికి రెపరెపలాడు; *n.* 3) the front edge of a sail, తెరచాప ముందరి అంచు.

**lug,** **(లగ్)** *vt.* 1) to pull or carry something that is heavy or bulky, using great effort, గుంజు, లాగు; 2) to introduce irrelevant material into a discussion or conversation, అసందర్భంగా ఇద్దరి మాటలలో ప్రవేశించు; *n.* 3) the effort or action of pulling something very heavy, బరువును గుంజుట; 4) a projecting part especially one by which something can be moved rotated or supported, ముందుకు పొడుచుకొని వచ్చిన భాగం; 5) an ear, especially the external ear, చెవి, చెవి యొక్క బైట భాగము; 6) a man, especially one who is unintelligent or clumsy, జడుడైన మనిషి.

**lug'gage,** **(లగిజ్)** *n.* a traveller's trunks, suitcases, bags and other items for carrying somebody's belongings during a journey, ప్రయాణస్థుని సామాను.

**lu-gu'brious,** **(లూజూబ్రియస్)** *a.* extremely mournful, sad or gloomy, దుఃఖమును తెలిపెడు, దుఃఖపడుచున్న.

**lug'worm,** **(లగ్‌వమ్)** *n.* a segmented marine worm that burrows in sandy shores, has rows of tufted gills and is often used as angling bait, సముద్రపు ఒడ్డున ఇసుకలో ఉండెడు ఒక పురుగు (దాని నడక మెల్లగా నుండును. దానిని ఎరగా ఉపయోగింతురు).

**luke'warm',** **(లూక్‌వామ్)** *a.* 1) moderately warm especially of food or drink that is expected to be hot, గోరు వెచ్చని; 2) showing or having little enthusiasm, interest, support or conviction, కొద్దిపాటి ఆసక్తి ప్రదర్శించు.

**luke'warmness,** **(లూక్‌వామ్‌నెస్)** *n.* remaining in a moderately warm state, గోరువెచ్చగ నుండుట.

**lull,** **(లల్)** *vt.* 1) to soothe or calm a person or animal, especially by using gentle sounds or motions, నిద్రబుచ్చు; 2) put to sleep, జోకొట్టు; 3) to give somebody a false sense of security so that an unpleasant situation takes the person by surprise, soothe, calm, అణచు, ఉపశాంతిచేయు; –*vi.* 4) to become calm or calmer, అణగు; 5) become calm, నెమ్మదిపడు; –*n.* 6) a brief interval of calm or decreased activity, శాంతి; 7) a season or period of temporary calm or quiet, ఉపశమనము.

**lulli'ingly,** **(లలింగ్లీ)** *adv.* in a soothing manner making a person or animal calm, శాంతిగా, ఉపశమనముగా.

**lull'aby,** **(లలబి)** *n.* 1) a gentle song for soothing a child, especially into sleep, లాలిపాట; 2) a song to lull a baby to sleep, జోలపాట.

**lumb'a'go,** **(లంబాగో)** *n.* pain in the loins and the sides of the back, నడుము నొప్పి.

**lum'bal, Lumbar,** **(లంబల్, లంబ(ర్))** *a.* pert. to the loins or situated in the loins or the small of the back, నడుము సం.,.

**lum'ber,** **(లంబర్)** *n.*1) useless things, large objects that are not being used and are stored out of sight, పనికిమాలిన సామాను; *vt.* 2) to burden somebody with something unpleasant or unwanted especially a responsibility or a task, అధిక శ్రమతో ఇతరులను ఇబ్బందికి గురిచేయు.

**lum'berer,** **(లంబర(ర్))** *n.* a person who cuts down the trees in a region and converts them into saleable timber, కట్టెలు నరుకువాడు.

**lu'minary,** **(లూమినరీ)** *n.* 1) something that gives or emits light or shines for itself, తేజస్సుగల పదార్థము; 2) anything that gives light, ప్రకాశమైనది; 3) an eminent or famous person, మేధావంతుడైన వ్యక్తి; 4) an object especially a celestial body that emits light, సూర్యుడు చంద్రుడు, నక్షత్రముల వంటి కాంతి జనకము; 5) relating to or characterized by light, తేజస్సుగల, తేజో వంతమైన.

**lu'mi-nif'erous,** (లూమినిఫెరస్) *a.* generating or producing or yielding off light, ప్రకాశమునిచ్చెదు, కాంతి వంతమగు.

**lu'mi-nos'ity,** (లుమినాసిటి) *n.* 1) the state or quality of being luminous, ప్రకాశమానత్వము; 2) brightness, దేదీప్యమానత; 3) the energy radiated per second by a celestial body, ఖగోళములు వెలువరచు శక్తితీవ్రత.

**lu'minous,** (లూమినస్) *a.* 1) brightly illuminated, ప్రకాశించెదు; 2) shining, తేజోమయమైన, వెలుగొందెదు; 3) emitting or reflecting light, కాంతిని వెలువరచు లేక పరావర్తనము చెందించు; 4) clear and easy to understand, అర్థమగు; 5) enlightened and inspiring, ప్రోత్సాహపరచు.

**lu'minously,** (లూమినస్లీ) *adv.* in a manner of emitting bright light, ప్రకాశముగా, తేజోమయముగా.

**lump,** (లంప్) ** *n.* 1) a small irregularly shaped solid mass or piece, మొద్దు; 2) a tumour or other swelling in the body, ముద్ద, గడ్డ; 3) a small mass, తునుక; –*vt.* 4) to consider people, ideas or objects as a single group often without good reason; ఏకముగా చేయు, ముద్దగాజేయు.

**lump'ish,** (లంపిష్) *a.* 1) dull, స్థూలమైన; 2) tending to move awkwardly or slowly and heavily, కదలు; 3) with no intelligence, energy or enthusiasm, తెలివిలేక సోమరియైన.

**lum'py,** (లంపి) *a.* 1) having or filled with full of lumps, ముద్దలుముద్దలుగా నున్న; 2) used to describe semi liquid foods. e.g. sauces and soups that lack the normal appetizing smoothness of texture, మెత్తదనము,క్రమ ఆకారములేని.

**lu'nacy,** (లునాసి) *n.* 1) madness, పిచ్చి; 2) insanity, వెఱ్ఱి; 3) unintelligent, inconsiderate or misguided behaviour or an example of it, మతి భ్రమణము.

**lu'nar,** (లూనా(ర్)) *a.* 1) pert. to the moon or its movement around a planet especially the moon in relation to the earth, చంద్ర సంబంధమైన; *l.* eclipse = 2) an eclipse of the moon caused by the earth passing between the Sun and the moon and casting its shadow on the moon, చంద్రగ్రహణము.

**lu'natic,** (లునటిక్) *n.* 1) somebody who has psychiatric disorder, వెఱ్ఱివాదు; 2) a mad person, వెఱ్ఱిది; 3) somebody who behaves in a wildly reckless maner, బాధ్యతలేని వ్యక్తి; –*a.*4) thoughless, ridiculous or reckless, వెఱ్ఱియైన; 5) mad, insane, పిచ్చియెత్తిన; *L.*asylum = వెఱ్ఱి వాంద్ర నుంచెదు ఆసుపత్రి.

**lu-na'tion,** (లునేషన్) *n.* 1) the period of the moon's revolution round the earth, చంద్రుదు భూమి చుట్టు ఒకసారి తిరిగి వచ్చు కాలము; 2) lunar month, చాంద్ర మాసము.

**lunch, lunch'eon,** (లంచ్, లంచెన్) *** *n.* the food prepared and eaten at the midday meal; light repast between breakfast dinner and tiffin, ఎండవేళ చేయు లఘు భోజనము.

**lune,** (లూనె) *n.* crescent, a crescent shaped area on the surface of a plane or sphere defined by two semicircles whose common end points are diametrically opposed, బాలచంద్రాకృతి.

**lunette',** (లూనెట్) *n.* 1) any object that has a crescent shape, బాలచంద్రుదు; 2) an arch shaped window at the height of a doomed ceiling, ఇంటికప్పునకు వెలుగుకొఱకు ఉంచెదు రంధ్రము.

**lung,** (లంగ్) ** *n.* 1) an organ for respiration, in air breathing vertebrate animals either of the paired spongy respiratory organs situated inside the ribcage, ఊపిరితిత్తి, శ్వాసకోశము, శ్వాసావయవము, పుప్పుసము; 2) respiratory organs in invertebrates, అకసేరుకములు (వెన్నెముకలేని జంతువులలో) ఊపిరితిత్తి, శ్వాసకోశము.

**lunge,** (లంజ్) *n.* 1) exercise by causing to run round in a ring while held by a long halter, గుఱ్ఱమును కవాతు త్రిప్పుట లేక గుడి త్రిప్పుట, కవాతు, –*vt.* (గుఱ్ఱమును) కవాతు త్రిప్పు లేక గుడి త్రిప్పు; 2) a long rope used to hold a horse while it is being trained, గుఱ్ఱములకు శిక్షణ ఇచ్చు నప్పుడు వాడు త్రాడు; 3) an enclosed circular area where young horses are trained, గుఱ్ఱములకు శిక్షణనిచ్చు ఆరుబయలు.

**lu'niform,** **(లూనిఫామ్)** *a.* crescent shaped, చంద్రాకృతిగల.

**lunt,** **(లంట్)** *n.* 1) a flame, జ్వాల. *–vi.* 2) burn, మండు.

**lupin,** **(లుపిన్)** *n.* the seeds, often used for food, గోరుచిక్కుడుకాయ, మట్టికాయ.

**lu'pine,** **(లుపైన్)** *a.* 1) wildly hungry or greedy in behaviour or character, క్రూరమైన; 2) relating to wolves or resembling a wolf, తోడేలుకు సంబంధించిన.

**lu'pus,** **(లుపస్)** *n.* (astro.) a wolf, వృకము.

**lurch,** **(లాచ్)** *n.* 1) roll of a ship to one side, ఓడ పొరలుట లేక ఆకస్మికముగా ఒఱగుట; 2) moving along unsteadily swaying from side to side, ఏకరీతిగా కాక చలించుట; leave in the *l.* = దిక్కుమాలిన స్థితిలో విడచిపెట్టు. *–vi.* పొర్లు, ఒఱుగు, roll to one side.

**lurch'er,** **(లాచ(ర్))** *n.* 1) petty thief, నక్కెడు దొంగ, పొంచియుండు దొంగ; 2) a long limbed cross bred dog that has predominant grey hound features, especially one used by poachers for catching rabbits, ఒక జాతికి చెందిన వేటకుక్క.

**lure,** **(ల్యూ(ర్))** *n.* 1) something that attracts or entices somebody to do something or go somewhere, ఎర; enticement, bait, ఆశపెట్టి వంచించుటకు చూపబడినది; *–vt.* 2) allure, entice, ఆశచూపి వంచించు, ఎరచూపు; 3) to persuade a falcon to return by swinging a device in the air to attract its attention, వేట గద్దను అనుకరణతో పిలుచు.

**lu'rid,** **(ల్యురిడ్)** *a.* 1) gloomy, పాలిపోయిన; 2) sensational and shocking with graphic details of horror, devastation or violence, ఘోరమైన; 3) of sickeningly intense brightness or boldness of colour, dismal, భయంకరముగా పెరిగే.

**lurk,** **(ల(ర్)క్)** *vi.* lie in wait, to move about fertively or wait in concealed position or a shadowy corner with the intention of doing something wrong, నక్కు, పొంచియుండు, దాగిచూచు.

**lurk'er,** **(ల(ర్)క(ర్))** *n.*somebody that moves furtively or waits in concealed position, దాగియుండువాడు.

**lurki'ng-place,** **(ల(ర్)కింగ్ ప్లేస్)** *n.* a place where people with a plan to do something wrong lurk and wait in concealment, దాగియుండు స్థలము.

**lus'cious,** **(లషస్)** *a.* 1) with a rich sweet and juicy taste, తియ్యని; 2) very desirable physically with a strong and direct sexual presence,. శృంగారంగా కోరతగిన; 3) written in a dramatic and romantic stage with a strong appeal to the emotions and senses, కళాత్మకంగా భావావేశంతో వ్రాసిన.

**lush,** **(లష్)** * *a.* 1) full of juice, juicy, రసముతో నిండిన; 2) producing a lot of rich, vigorous growth, తీవ్రముగా పెరుగుచుండిన; 3) with luxurious decoration and furnishings, మంచి అలంకారాలతో కూడిన; 4) written in a dramatic style that is intended to produce an emotional response, నాటకీయ శైలిగల.

**lust,** **(లస్ట్)** *n.* 1) sexual desire, కామము, మోహము; 2) desire, ఇచ్ఛ, కోరిక; 3) longing, అత్యాశ; *–vt.* 4) desire or long eagerly, ఆశపడు; 3) have carval desire, మోహపడు.

**lust'er,** **(లస్టర్)** *n.* 1) somebody who has a strong desire to have sex with somebody, మోహించువాడు; 2) brilliancy, ప్రకాశము, వెలుగు.

**lust'ful,** **(లస్ట్‌ఫుల్)** *a.* 1) with strong feelings of sexual desire, కామాతురముగల; 2) lewd, sensual, strongly desiring sex, విషయనిరతుడైన.

**lus'tly,** **(లస్ట్‌లీ)** *adv.* vigorously, బలముతో.

**lus'trate,** **(లస్ట్రేట్)** *vt.* to make somebody or something spiritually pure by means of a special religious ceremony, ప్రోక్షించి శుద్ధిచేయు.

**lus'tration,** **(లస్ట్రేషన్)** *n.* making of somebody or something spiritually pure by means of a special religious ceremony, ప్రోక్షణ, శుద్ధి.

**lus'tre,** **(లస్టర్)** *n.* 1) brilliancy, వెలుగు; 2) cut glass, a soft sheen of reflected light especially from metal that has been polished gently, గ్లోబు.

**lustrous,** **(లస్ట్రస్)** *a.* bright, brilliant with a soft shine or glory, ప్రకాశమానమైన.

**lust'y,** (లస్టీ) *a.* 1) in extremely good physical health, especially possessing great stamina and strength, బలిసిన; 2) robust and full of energy, vitality and enthusiasm, పుష్టిగానున్న.

**lut'anist,** (లటానిస్ట్) *n.* one who plays on a lute, వైణికుడు, వీణ వాయించువాడు.

**lut'arious,** (లటారియస్) *a.* a living creature that lives in mud and muddy water, బురదలో జీవించెడు.

**lut'ation,** (లటేషన్) *n.* smearing the mud or clay on the body as a means of medical practice, బంకమన్ను పూయుట.

**lute,** (ల్యూట్) *n.* 1) a stringed musical instrument, similar to the guitar, వీణ; 2) cement of clay, బంకమన్నుతో చేసిన లప్పము; –*vi.* 3) to play on a lute, వీణ వాయించు.

**lut'er = lutist,** (ల్యూట(ర్)) a person who plays on lute and produces music.

**lute'string,** (ల్యూట్‌స్ట్రింగ్) *n.* the string of the lute that is plucked for producing music, వీణ, తీగ.

**lutist,** (ల్యూటిస్ట్) *n.* one who plays on a lute, వైణికుడు, వీణపాటకుడు.

**luxate,** (లక్సేట్) *vt.* to dislocate or displace the bones of a joint, కీళ్ళను స్వస్థానము నుండి తప్పించు.

**luxation,** (లక్సేషన్) *n.* the process or act of displacing the bones of a joint from its original position, కీళ్లను స్వస్థానము నుండి తప్పించుట.

**lux-u'riance, lux-u'riancy,** (లగ్జూరియన్స్, లగ్జూరియన్సీ) *n.* 1) a lot of young rich health growth, పెంపు, అతివృద్ధి; 2) growing thickly and profusely, విజృంభణము; 3) abundance, సమృద్ధి.

**lux-u'riant,** (లగ్జూరియంట్) *a.* 1) with a lot of young rich healthy growth, మిక్కిలి పెరిగిన; 2) growing thickly and profusely, abundant, విస్తారమైన; 3) producing vast quantities of something, ఎక్కువ పరిమాణాలలో కాయుచున్న.

**lux-u-riate,** (లగ్జూరియేట్) *vi.* 1) grow abundantly and vigorously, అతివృద్ధిగా పెరుగు; 2) live luxuriously, to enjoy something in a self-indulgent way taking great pleasure from the luxury and comfort that it offers, యథేష్టముగా తిను.

**lux-u'rious,** (లగ్జూరియస్) *a.* 1) very comfortable with high quality expensive fittings or fabrics, భోగియైన; 2) indulging in luxury, సుఖపరాయణుడైన; 3) living luxuriously, భోగ్యమైన.

**lux-u'riosuly,** (లగ్జూరియస్లీ) *adv.* indulging in luxury or luxuriously, సుఖముగా.

**lux'ury,** (లగ్జరీ) * *n.* indulgence in the pleasures of the table and other enjoyments of life in general, విశేష భోగము, సుఖము.

**lyard,** (లయార్డ్) *adj.* 1) having white or silver-gray spots, తెలుపు లేదా వెండి మకిల రంగు మచ్చలుగల; 2) gray, silvery gray, బూడిదరంగు లేదా వెండి మకిల రంగు.

**lycan-thrope,** (లైకన్‌థ్రోప్) *n.* a were wolf, తాను తోడేలైనట్లు తలచు వెఱ్ఱివాడు.

**lycan'throphy,** (లైకన్‌థ్రోఫి) *n.* in horror stories and legends the transformation of a person into a wolf or such a state of mind, మనుష్యుడు తోడేలైనట్లు భావించుకొను వెఱ్ఱి.

**lycaon,** (లైకాన్) *n.* a king of Arcadia who tested the divinity of Zeus by offering him human flesh to eat, and was changed into a wolf as punishment, దేవతల రాజైన జీయస్‌ను మానవ మాంసమును తినమని ఆదేశించి తోడేలు రూపమును శాపముగా పొందిన ఆర్కేడియా రాజు.

**lycee,** (లైసీ) *n.* a French secondary school maintained by the government, ప్రభుత్వ ఆధీనములోగల ఫ్రెంచివారి ఉన్నత పాఠశాల.

**lyce'um,** (లైసియమ్) *n.* 1) a building where concerts, lectures and other public events take place, ఉపన్యాస సభాస్థలము; 2) an organization that arranges or sponsors public events and entertainment, కార్యక్రమములను నిర్వహింపజేయువారు.

**lychnis, (లిక్నిస్)** *n.* anyone of a group of plants of the pink family having showy red or white flowers, such as the rose campion and the ragged robin, గులాబీరంగు జాతి మొక్కలకు సంబంధించిన పూల మొక్క ఏదైనా.

**lycopene, (లైకోపెని)** *n.* a red pigment, a carotenoid, occurring in ripe fruit, especially tomatoes, పండ్లలో లభించు కెరోటినాయిడ్ అనే ఎర్రని వర్ణ పదార్థము.

**lyddite, (లిడిటి)** *n.* a high explosive, consisting chiefly of picric acid, పిక్రికౌమ్లము ముఖ్య సంయోగ పదార్థముగ కల తీవ్రమైన ప్రేలుడు పదార్థము.

**lydian, (లిడియన్)** *adj.* of Lydia (an ancient country in western Asia Minor famous for its wealth and luxury), its people, or their language, లిడియా (పశ్చిమ ఆసియా మైనరులో గల సంపదకు, సుఖభోగాలకు నిలయమైన ప్రాచీన) దేశము ప్రజలు, వారిభాషలకు సంబంధించిన.

**lye, (లయ)** *n.* a strong solution of sodium hydroxide or potassium hydroxide in water used in industrial drain and oven cleaners, కారపు నీళ్ళు.

**ly'ing, (లైయింగ్) (pr. p. of lie),** *a.* 1) something that is laid over, పడియున్న; 2) somebody who tells lies, అబద్ధమాడెడు; పడియుండుట, అబద్ధమాడుట – *n.*

**ly-ing-in', (లైయింగిన్)** *n.* 1) the period of time leading up to and immediately following child birth during which woman used to be confined to bed, ప్రసవించుట; 2) confinement, బిడ్డను కనుట.

**lymph, (లింఫ్)** *n.* a fluid containing white cells, chiefly lymphocytes that is drained from tissue spaces by the vessels of the lymphatic system, మేధస్సు.

**lym-phat'ic, (లింఫ్యాటిక్)** *a.* 1) relating to lymph or the lymphatic system, మేధస్సు సం.,; –*n.* దేహమందు మేధస్సు పాఱెడు నాళము, శోషవాహిక. *l.* temperament = మంద స్వభావము, nature exhibiting no energy or enthusiasm. *L.* gland = కఫము.

**lynch, (లించ్)** *vt.* the condemnation and punishment of somebody by a mob or self appointed group without a legal trial, న్యాయ చట్టముల ననుసరింపక తీర్పు చెప్పు.

**lynx, (లింక్స్)** *n.* a short tailed cat found in northern coniferous forests, with a lightly mottled yellowish to reddish brown coat and tufted ears, పెద్ద అడవిపిల్లి, శివంగి.

**lynx'-eyed, (లింక్స్ అయిడ్)** *a.* with very good eyesight, సూక్ష్మదృష్టిగల.

**lyra, (లైరా)** *n.* a small prominent constellation of the northern hemisphere between Cygnus and Hercules. It contains a very bright star (Vega) and a planetary nebula (Ring nebula), స్వర మండలము.

**lyrae, (లైయరే)** *n.* genitive of Lyra, అభిజిత్తార.

**lyre, (లై(ర్))** *n.* a plucked string instrument consisting of a V-shaped frame with a cross bar from which the strings stretch down to the sound box, వీణవంటి వాద్య విశేషము.

**lyr'ic, (లిరిక్)** *a.* 1) pert. to a lyre or harp, వీణవంటి వాద్య విశేష సం.,; 2) appropriate for song, పాడుటకు తగిన; 3) relating to poetry that often has a musical quality and expresses personal emotion or thoughts, వ్యక్తిగత భావాలను వివరించు; –*n.* 4) *l.* poetry = ఒక విధమైన కావ్యము; a short poem expressing personal feelings or thoughts, పద్యకావ్యము.

**ly'rical, (లిరికల్)** *a.* 1) pert. to a lyre, వీణవంటి వాద్య విశేష సం.,; 2) wildly enthusiastic and emotional about something, తీవ్ర ఆసక్తితో భావావేశం ప్రతిబింబించు.

**lyricist, (లిరిసిస్ట్)** *n.* 1) somebody who writes words for songs especially popular songs, పాటలు వ్రాయు వ్యక్తి, గీత రచయిత; 2) a writer of lyric poems, గీత కవి.

**lyr'ist, (లిరిస్ట్)** *n.* a musician who plays on the lyre or harp, వీణ, పాటకుడు.

**'lysis (లైసిస్)** *n* : disintegration of a cell, కణ విచ్ఛిన్నము.

**'lysozyme (లైసొజైమ్)** *n* : a substance like an enzyme which can destroy many kinds of bacteria, చాలా రకాల బాక్టీరియాను నాశనం చేయగల ఎంజైము వంటి పదార్థము.

# M

**M,** **(ఎం)** 1) the thirteenth letter of English alphabet, ఇంగ్లీషు అక్షరమాలలో 13వ అక్షరము. 2) the Roman numeral for 1,000, రోమన్ సంఖ్యలలో 1000 విలువని సూచించును. 3) M.A. = Master of Arts; 4) M.D. = Doctor of Medicine. 5) M.L.C = Member of the Legislative Council.

**ma,** **(మా)** ★*n.* 1) mother, మాత, తల్లి. 2) a way of addressing or referring to a woman past middle age, మధ్యవయస్సు దాటిన స్త్రీ.

**ma'am,** **(మామ్)** *n.* madam, ఆడవారిని పిలుచుట కుపయోగించు గౌరవ పదము, అమ్మా!

**ma'cabre,** **(మకాబ(ర్)** *adj* . causing horror, భయమును కలిగించునట్టి.

**ma'cadam,** **(మకాడమ్)** *n* . road making material in the form of broken stones rolled tight, రోడ్డు వేయుటకు ఉపయోగించే కంకర. దీనిని పరచి రోలర్‌తో గట్టిగా ఉండేటట్లు చేస్తారు. (This method is named after JJ MC Adam, a British surveyor who invented it)

**mac-ad'amize,** **(మకాడమైజ్)** *vt.* cover with broken stones and form a hard surface, రాళ్లుపఅచి గట్టిచేసి చదునుచేయు.

**mac'aroni,** **(మాకరోని)** *n.* 1) a hollow tubular pasta, usually produced in short lengths, తేనె తొలలు అను ఫలాహారము, జంతికలు. 2) an affected foppish young man of 18th century Britain who adopted the fashions, manners and customs of the other countries he had visited, షోగ్గాడు.

**mac'aroon,** **(మాకరూన్)** *n.* a biscuit made from sugar and egg whites with ground almonds or pieces of dried coconut_folded in, ఒక విధమైన తీయని పిండివంట, బిళ్ళ.

**ma-caw',** **(మకా)** *n.* a large parrot with a long tail and brilliant plumage found in central and South America, పెద్ద తోకగల అమెరికా దేశపు ఎఱ్ఱని చిలుక.

**mace,** **(మేస్)** *n.* 1) a stick carried before a magistrate as an ensign of his authority, న్యాయాధిపతికి ముందు పట్టుకొనబడు (వెండి) కఱ్ఱ, బెత్తము. 2) a heavy staff or club, దుడ్డుకఱ్ఱ. 3) a kind of spice, the dried covering of the seed of the nutmeg, జాపత్రి. 4) a rod used in billiards, సోటాకఱ్ఱ.

**mace'-bear'er,** **(మేస్‌బేరర్)** *n.* an official who carries a mace on ceremonial occasions, బెత్తము ధరించువాడు.

**macer,** **(మేస(ర్)** *n* . an official keeping order in a law court, న్యాయస్థానంలో ప్రేక్షకులను క్రమపద్ధతిలో ఉండేటట్లు చూసే ఉద్యోగి.

**mac'erate,** **(మేసిరేట్)** *vt.* 1) soften something by soaking it in a liquid or to become soft by soaking in liquid, నానవేసి మెత్తబడునట్లు చేయు, చివుకబెట్టు. *n.* 2) something prepared by soaking in a liquid, నానబెట్టి తయారుచేసినది.

**mac'er-a'tion,** **(మేసిరేషన్)** *n.* the process or act of soaking something in a liquid, నానవేయుట.

**mache'te,** **(మాచెటి)** *n.* a large heavy broad bladed knife used as a weapon or as a tool for cutting a way through vegetation, ఒక విధమైన పెద్ద కత్తి.

**machiave-llian,** **(మా'క్యవెలియన్)** *a.* 1) using clever trickery amoral methods and expediency to achieve a desired goal in politics, పాపపుణ్యముల చింతలేక కార్యసాధన కొఱకు పన్నుగడ పన్నెడు. 2) relating to or characteristic of the statesman and political philosopher Niccolo Machiavelli, మాక్యవెల్లి విధానమునకు చెందిన. *n.* 3) somebody who adopts the Machiavellian methods, పన్నుగడ పన్నెడువాడు, తంత్రజ్ఞుడు, కార్యవేది, కుటిల నీతిజ్ఞుడు.

**machiave'llianism,** **(మా'క్యవెలియనిజ్మ్)** *n.* the political philosophy and methodology as promulgated by Niccolo Machiavelli of the 16th century, కుటిలనీతి, మాక్యవెల్లి (Machiavelli) అను కుటిల నీతిజ్ఞుడు నేర్పిన తంత్రము.

**mach'inate,** **(మా'చినేట్)** *vt. & vi.* 1) plot, contrive, తంత్రము పన్ను. 2) to devise secret cunning or complicated plans and schemes to achieve a goal or to cause harm to others, plan scheme, కుట్ర కల్పించు.

**mach'i-na'tion,** **(మా'షినేషన్)** *n.* 1) a plot, తంత్రము. 2) hostile or treacherous scheme or plan designed to achieve a particular end, ఉపాయము. 3) the devising of secret, cunning or complicated plans and schemes, తంత్రము పన్నుట, కుట్రచేయుట.

**mach'i-na'tor,** **(మా'షినేటర్)** *n.* plotter, artful schemer, somebody who plots secret cunning or complicated plans and schemes, కుట్రచేయువాడు.

**ma-chine'** (మెషీన్) ★★★ *n.* engine, a mechanical contrivance or device with moving parts often powered by electricity used to perform a task especially one that would be otherwise done by hand, యంత్రము, ఉపకరణము, సాధనము.

**machinery,** (మెషీనరీ) ★★ *n.* 1) machines (collectively), యంత్రములు, యంత్ర సముదాయము. 2) the aggregate parts that make up a machine or group of machines, యంత్రభాగములు. 3) an interconnected series of processes that work like a mechanical system to produce a particular result, నిర్ణీత విధానములు, పద్ధతులు.

**ma-chin'ist,** (మెషీనిస్ట్) *n.* 1) one versed in the construction or repairs of machines, యంత్రకారుడు. 2) somebody whose job involves machining something or operating a machine or machine tool, especially in a factory, ఒక విధానమును నియంత్రించు వ్యక్తి.

**mack'erel,** (మా'కరల్) *n.* a bony oily food fish of northern Atlantic coastal waters that has a greenish-blue body with dark blue bars and a forked tail, ఒక విధమైన సముద్రపు తైల చేప.

**mac-kintosh,** (మా'కిన్‌టోష్) *n.* 1) a water proof fabric, especially rubberized cotton, ఒక విధమైన మైనపు గుడ్డ – వానకు తడిసిపోనిది. 2) a water proof coat worn for protection against the rain, originally one made from the rubberized fabric, అట్టి గుడ్డగల పెద్ద కోటు.

**macrobio-sis,** (మా'క్రోబయాసిస్) *n.* longevity of life, living for a long time, దీర్ఘాయువు.

**macrobio'te,** (మా'క్రోబయోటి) *n.* somebody who lives for a very long time or one who lives eternally without death said to have been existed in myths, చిరంజీవి.

**macrobiot'ic,** (మా'క్రోబయోటిక్) *a.* having a very long life period or living for a long time, దీర్ఘాయువుగల.

**macrobiot'ics,** (మా'క్రోబయోటిక్స్) *n.* 1) study or practice of living for longer time, దీర్ఘాయుస్సును గురించిన విద్య. 2) a vegan diet of seeds, grains and organically grown fruit and vegetables said to prolong life, దీర్ఘాయుస్సు పొందు ఆహార విధానము.

**macrocephal'ic,macrocephal'ous,** (మా'క్రోసెఫలిక్, మా'క్రోసెఫలస్) *a.* having a head that is excessively large, పెద్ద పొడవైన శిరస్సుగల.

**mac'rocosm,** (మా'క్రోకాజ్మ్) *n.* 1) the universe, విశ్వము. 2) the great world, జగత్తు. 3) a complex structure such as the world or the universe considered as a single entity that contains numerous similar smaller scale structures, అఖిల ప్రపంచము.

**'macroeco'nomics** (మాక్రొఇకనామిక్స్) *n* . the science and study of general factors of an economy, ఆర్థిక వ్యవస్థలోని సాధారణ, సామాన్య విషయాలను అధ్యయనం చేసే శాస్త్రము, స్థూల ఆర్థికశాస్త్రము.

**'macroevo'lution** (మాక్రోఇవల్యూషన్) *n.* major evolution, any change over a long period, దీర్ఘకాల వ్యవధిలో కలిగే ప్రధాన పరిణామ దశ. *adj.* macroevolutionary.

**macrol'ogy,** (మా'క్రాలజీ) *n.* to speak or talk rudely without possessing any humbleness or simplicity, వినయము అంతగా లేక విశేషముగా ప్రసంగించుట.

**'macro'scopic** (మ్యాక్రొస్కోపిక్) *adj* . visible to the naked eye, పరికరాల సహాయం లేకుండా కంటికి కనిపించునట్టి. *adv.* macroscopically.

**mac'ula,** (మాక్యుల) *n.* 1) a small pigmented spot on the skin that is neither raised nor depressed, కళంకము. 2) a small yellowish spot in the middle of the retina that provides the greatest visual activity and colour perception, కంటి గ్రుడ్డుపై ఏర్పడు పసుపుపచ్చని మచ్చ. 3) a sun spot, సూర్యునిలోని మచ్చ.

**mac'ulate,** (మా'కులెట్) *vi.* 1) to make somebody or something with a spot, blotch or blemish, కళంకము కలుగజేయు. 2) to defile or pollute somebody or something, మలినపరచు. 3) having marks or spots or blemish, కళంకముగల.

**mad,** (మా'డ్) ★★ *a.* 1) insane, పిచ్చియైన. 2) crazy, disordered in intellect; lunatic, deranged in mind, distracted, పిచ్చియైన. 3) frantic, furious, raging, rabid, ఉన్మత్తుడైన, రేగిన, ఉద్రేకించిన. *–vt.* 4) make m, పిచ్చి యెత్తించు, ఉన్మాదు నొనర్చు. 5) go m. = పిచ్చియగు, 6) m. brain = పిచ్చియెత్తిన మేధస్సు. 7) m. with anger = కోపోన్మాదుడగు. 8) m. dog = పిచ్చికుక్క , 9) go m. with rage = కోపోన్మాదుడగు.

**mad'am, ma'dame,** (మాడమ్, మా'డామ్) ★ *n.* 1) used to address a woman official, యజమానురాలు. 2) a polite term of address for a woman especially a custom in a shop, restaurant or hotel, స్త్రీకి గౌరవ సంబోధన / అమ్మ. 3) a polite term of address gentlewoman, ఇల్లాలు. 4) a woman who manages a brothal, వేశ్యాగృహమును నడుపు స్త్రీ. 5) a petulant or selfwilled girl who expects everybody to do as she says, నిశిత జ్ఞానముగల స్త్రీ.

**mad-apple,** (**మాడ్ యాపిల్**) = egg-plant, fruit of the plant of the night shade family that comes originally from southern and eastern Asia giving large, oval, fleshy edible fruits, వంకాయ.

**madaro'sos,** (**మదారోసస్**) *n.* a disease, falling off the eyelashes and loss of the eyebrows, (కనుబొమలు మొ.) వెంట్రుకలు రాలిపోవుట.

**mad'cap',** (**మా'డ్క్యాప్**) *n.* an excitable, rash, hare-brained person or somebody who acts or behaves without caring or stopping to think about possible consequences, వెఱ్ఱివాడు.

**mad'den,** (**మా'డెన్**) *vt.* 1) to make a person or animal extremely angry or to become extremely angry, వెఱ్ఱి యెత్తించు. –*vi;* 2) to make or become mad, irrational or furious, వెఱ్ఱియగు.

**mad'der,** (**మాడ(ర్)**) *n.*1) comparative of mad, a root of the madder plant formerly used for obtaining a red dye by fermentation, చిరు వేరు వంటి చాయ వేరు. 2) a perennial Eurasian herb that has open clusters of small yellow flowers and red fleshy roots. పసుపుపచ్చని పూలగుత్తులు, ఎఱ్ఱని లావు వేర్లు కలిగిన ఒక రకమైన మొక్క.

**made,** (**మేడ్**) *p.t. & p. p.* of make. *adj.* 1) produced by artificial means, కృత్రిమముగా తయారైన, తయారుచేసిన. 2) certain of achieving success, విజయవంతము కాగల.

**mad'house',** (**మా'డ్హౌస్**) *n.* 1) a lunatic asylum or a hospital with residential facility for people who have psychiatric disorders, వెఱ్ఱివాండ్రనుంచు వైద్యశాల. 2) a place where there is much noise and activity and little order to control, గందరగోళ దృశ్యములు గల స్థలము.

**mad'ly,** (**మా'డ్లీ**) *adv.* 1) in a wild and uncontrolled way, వెఱ్ఱిగా. 2) with great haste or activity but without accomplishing much, ఉపయోగం లేకుండా. 3) in a rash and thoughtless way, తొందరపాటుగా. 4) wildly and with intense emotion, పిచ్చి తీవ్రతతో.

**mad'man,** (**మా'డ్మ్యాన్**) ★ *n.* 1) a lunatic person, వెఱ్ఱివాడు. 2) a man with psychiatric disorder, పిచ్చివాడు.

**mad'ness,** (**మా'డ్నెస్**)★ *n.* 1) psychiatric disorder, పిచ్చితనము. 2) insanity, వెఱ్ఱి. 3) extreme folly, మిక్కిలి బుద్ధిహీనమైన కార్యము. 4) rash or thoughtless behaviour, తీవ్రత. 5) great anger or fury, తీవ్ర కోపము. 6) great enthusiasm or excitement, తీవ్ర ఆవేశపూరిత ఆత్రుత.

**mad'rigal,** (**మా'డ్రిగల్**) *n.* 1) a short pastoral or love poem suitable for singing as a madrigal, చిన్న శృంగార పద్యము. 2) a song with parts for several usually unaccompanied voices, ఇంగ్లీషువారి ఒక తరహా పాట. 3) a secular Italian song of the middle ages written for three or four unaccompanied voices singing in harmony, మధ్య యుగాల ఇటలీవారి పాట.

**'maelstrom,** (**మేల్స్ట్రమ్**) *n* . 1) a great whirlpool, పెద్ద సుడిగుండము. 2) a state of confusion, గందరగోళ పరిస్థితి.

**'maestro,** (**మైస్ట్రో**) *n.* 1) a distinguished musician, ప్రసిద్ధ సంగీత విద్వాంసుడు. 2) a great performer in any art, ఏ కళలోనైనా ప్రసిద్ధి చెందిన వ్యక్తి. (eg : *painting maestro, maestro in sculpting etc.,*)

**maf'fled,** (**మాఫల్డ్**) *a.* confused and disturbed by foolishness of self-folly, తెలివి తక్కువచేత కలవరపడిన.

**maf'fling,** (**మాఫ్లింగ్**) *n.* foolishness or dullness, మందబుద్ధి.

**'mafia,** (**మాఫియ**) *n.* a group of persons indulging in hidden activities like smuggling, drug trafficking etc., అక్రమ రవాణా, మాదకద్రవ్యాల సరఫరా వంటి అక్రమ రహస్య కార్య కలాపాలలో నిమగ్నులైన వ్యక్తుల సమూహము. (mafia gang)

**mag'a-zine',** (**మా'గజీన్**) ★★★ *n.* 1) a publication issued at regular intervals, usually weekly or monthly, containing articles, stories, photographs, advertisements and other features with a page size that is usually smaller than that of a newspaper but larger than that of a book, కొన్ని దినములకు ఒకసారి ప్రచురించు చిన్న పుస్తకము. 2) a building in which gun powder, weapons, ammunition, explosives and other military equipment or supplies are stored, తుపాకిమందు గిడ్డంగి. 3) storehouse, ఆయుధశాల, కొట్టు, గిడ్డంగి. –*vt.* 4) store in a magazine, గిడ్డంగిలో చేర్చి పెట్టు. 5) a television or radio programme made up of an assortment of short factual items often of interest to a particular group of people, కార్య క్రమాలను తెలిపే వివరాలు. 6) a detachable container for cartridges or bullets that can be quickly inserted or removed from a gun, తుపాకి గుండ్లను పెట్టుకొనే పరికరం.

**mag'got,** (**మా'గట్**) *n.* 1) the worm shaped larva of any of various members of the fly family, క్రిమి, పురుగు, వ్రణక్రిమి. 2) a fanciful notion or idea, విచిత్రమైన అభిప్రాయం లేక ఆలోచన.

**mag'goty,** **(మా'గటి)** *a.* 1) full of or containing maggots, కీటకపూరితమైన. 2) extremely angry or irritated, పిచ్చి భ్రమగల. 3) extremely intoxicated by alcohol, పూర్తిగా త్రాగిఉన్న.

**ma'gi,** **(మా'గి)** *n. pl.* 1) man with super natural or magical powers especially in ancient times, మునీశ్వరులు, మునులు. 2) a priest in the ancient Persian religion of Zorastrianism, జొరాష్ట్రియనుల పురోహితుడు.

**mag'ic,** **(మా'జిక్)** ★★ *n.* 1) a supposed super natural power that makes impossible things happen or that gives control over the forces of nature, మంత్రవిద్య లేక శాస్త్రము, మాయ, ఇంద్రజాలము. 2) witchcraft, ఇంద్రజాలము. *–a.* 3) magical, మాయమైన. 4) natural m. = ప్రాకృతిక ఇంద్రజాలము 5) white m. = దయ్యముల సహాయము లేని ఇంద్రజాలము. 6) black m. = దయ్యముల సహాయముగల ఇంద్రజాలము. 7) m. wand = గారడీవాని మంత్ర దండము.

**magical,** **(మా'జికల్)** ★ *a.* 1) pert. to magic, ఇంద్రజాల సం., 2) made or created by or as if by magic, ఇంద్రజాలముచే సృష్టించబడిన. 3) so beautiful or pleasing as to seem supernaturally created, అత్యద్భుతమైన.

**ma-gi'cian,** **(మజీషియన్)** *n.* 1) an entertainer who performs conjuring tricks and illusions, మాంత్రికుడు. 2) somebody who has extraordinary skill, power or ability, అత్యద్భుత శక్తులుగలవాడు. 3) necromancer, మంత్రకాడు.

**magic-lantern,** **(మా'జిక్ ల్యాంటన్)** *n.* a projector of the former times which projects slides and films and amuse people, చిత్ర విచిత్రమైన రూపములు చూపెడు ఒక యంత్రము, వింతల లాంతరు.

**mag-iste'rial,** **(మా'జిస్టీరియల్)** *a.* 1) showing great authority and dignity, authoritative, న్యాయాధిపతి అధికారముగల. 2) pert. to a magistrate, న్యాయాధికారి సంబంధమైన. 3) behaving in an overbearing or dictatorial way, అధికార దర్పంతో ప్రవర్తించిన. 4) produced by or characteristic of a teacher, scholar or expert, విషయముపై అధికారయుతముగా ప్రవర్తించు.

**mag'istracy,** **(మా'జిస్ట్రసి)** *n.* 1) the office of a magistrate, న్యాయాధిపతిత్వము. 2) the body of magistrates, న్యాయాధిపతులు.

**mag'istrate,** **(మా'జిస్ట్రేట్)** ★ *n.* an executive or judicial officer of the lower court whose jurisdiction is limited to the trial of misdemeanours and the conduct of preliminary hearings on more serious charges, న్యాయాధిపతి.

**ma'gma** **(మాగ్మ)** *n* : 1) semifluid material under the earth's surface, భూగర్భంలో ఏర్పడే శిలాద్రవము. 2) a crude mixture of mineral in the form of a paste, ముద్దవలె ఏర్పడిన ఖనిజ మిశ్రమము. *adj.* magmatic.

**mag'na-nim'ity,** **(మా'గ్నానిమిటి)** *n.* 1) great generosity or noble spiritedness, గొప్ప బుద్ధి. 2) noble mind, గొప్ప ఆలోచన, ఉదారత. 3) a generosity or noble spirited act, కృత్యము.

**mag-nan'imous,** **(మా'గ్నానిమస్)** *a.* 1) greatminded, గొప్పబుద్ధి. 2) very generous, kind or forgiving, గొప్ప ఆలోచన, ఉదారత. 3) generous, ఉదారత గల.

**mag-nan'imously,** **(మా'గ్నానిమస్లీ)** *adv.* in a great generous, kind or forgiving mind, ఉదారతతో.

**mag'nate,** **(మా'గ్నెట్)** *n.* 1) a high ranking member of the nobility, ప్రభువు. 2) a person of rank, a noble, a grandee, a person of influence or distinction, గొప్పవాడు, ఘనుడు.

**magnesia,** **(మా'గ్నీషియా)** *n.* magnesium oxide, మాగ్నీష ఆమ్లజనిదము.

**magnesium,** **(మా'గ్నీషియం)** *n.* a light silver white metallic element that occurs naturally in compounds and is used in alloys metallurgy, photography and fine works. 1) M. Ammonium Phosphate = మాగ్నీష అహమ్మాన స్ఫురితము. 2) M. Arsenate = మాగ్నీష తాలితము. 3) M. Arsenide = మాగ్నీష తాలిదము. 4) M. Boride = మాగ్నీష టంకిదము. 5) M. Bromide = మాగ్నీష స్తంభిదము. 6) M. Carbide = మాగ్నీష కర్బనిదము. 7) M. Carbonate = మాగ్నీష కర్బనితము. 8) M. Chloride = మాగ్నీష హరిదము. 9) M. Dioxide = మాగ్నీష ద్వ్యమ్లజనిదము 10) M. Hydroxide = మాగ్నీషోదజనామ్లజనిదము. 11) M. Iodide = మాగ్నీషనత్రిదము. 12) M. Nitrate = మాగ్నీష అమ్లజన హరిదము. 13) M. Nitride = మాగ్నీష స్ఫురిదము. 14) M. Oxide = మాగ్నీష శైలిదము. 15) M. Oxychloride = మాగ్నీష ఆమ్లజన హరిదము. 16) M. Phosphide = మాగ్నీష స్ఫురిదము. 17) M. Silinide = మాగ్నీష శైలిదము. 18) M. Sulphate = మాగ్నీష గంధకితము. 19) M. Sulphide = మాగ్నీష గంధకిదము.

**mag'net,** **(మా'గ్నెట్)** *n.* 1) a piece of metal often bar shaped or U-shaped that has the power to draw iron or steel objects towards it and hold or move, సూదంటుఱాయి. 2) the loadstone, కాంతము, అయస్కాంతము. 3) somebody or something that has a great power of attraction over people, ఆకర్షణ పదార్థము. 4) artificial m. = కృత్రిమ అయస్కాంతము. 5) natural m. = స్వాభావికాయస్కాంతము. 6) permanent m. = శాశ్వతాయస్కాంతము.

7) temporary m. = తాత్కాలిక అయస్కాంతము. 8) horse-shoe m = గుఱ్ఱపులాడము వంటి అయస్కాంతము. 9) electromagnet = temporary magnet formed by passing electricity through an iron bar, విద్యుదయస్కాంతము.


Magnet

**magnet'ic, magnet-ical,** (మా'గ్నెటిక్, మా'గ్నెటికల్)★ *a.* 1) pert. to the properties of a magnet, అయస్కాంతము సం., 2) having power of a magnet to attract iron or steel objects, సూదంటురాయి గుణముగల. 3) attractive, ఆకర్షణమైన. 4) able to be magnetised or able to be attracted by a magnet, అయస్కాంతముగా మార్చదగిన. 5) m. equator = ఎక్కడైతే భూమి యొక్క నాలుగు కొనలు కలసి అయస్కాంతపు సూది కదలకుండ నిలచియుండునో అట్టిచోటు. 6) m. needle = అయస్కాంతపు సూది. 7) m. telegraph = అయస్కాంతపు తంతి యంత్రము.

**mag'netism,** (మా'గ్నటిజ్మ్) *n.* 1) the peculiar property of a magnet, సూదంటుఱాయి గుణము. 2) attraction, the phenomenon of physical attraction for iron, inherent in magnets or individually a moving electric charge or current, ఆకర్షణ శక్తి. 3) the force exerted by a magnetic field, అయస్కాంత క్షేత్ర శక్తి.

**mag'netize,** (మా'గ్నటైజ్) *vt.* 1) to become magnetic or to make an object or material magnetic, communicate magnetic properties to, అయస్కాంతపు గుణమును కలుగజేయు, అయస్కాంతీకరణ చేయించు. 2) attract somebody strongly, ఆకర్షించు.

**mag-nif'icence,** (మా'గ్నిఫిషన్స్) *n.* 1) beautiful, impressive and splendid in appearance, ఘనత్వము. 2) grandeur and exceptionally good of its kind, దివ్యత. 3) excellence, చాలా గొప్పతనం.

**mag-nif'icent,** (మాగ్నిఫిషియంట్) ★★ *a.* 1) grand, splendid, దివ్యమైన. 2) beautiful, impressive and splendid in appearance, ఘనమైన, దేదీప్యమానమైన.

**mag'ni-fi'er,** (మాగ్నిఫైయ(ర్)) *n.* 1) a convex lens in a frame with a handle used to make objects viewed through it appear larger, చిన్న వస్తువును పెద్దదిగా కనపఱచెడు అద్దము. 2) somebody who extols somebody to cause to appear more important than is infact the case, పొగిడి హెచ్చుగా చెప్పువాడు.

**magnify,** (మాగ్నిఫై) *vt.* 1) to cause something to appear larger than it is, especially by using a microscope or lens, enlarge, చిన్న వస్తువును పెద్ద వస్తువుగా కనబడునట్లు చేయు. 2) to praise and extol somebody, స్తుతించు, పొగడు.

**mag-nil'oquence,** (మాగ్నిలాక్వెన్స్) *n.* grandiloquence, impressive words employed in an exaggerated solemn and dignified style, అతిగంభీరమైన మాటలు.

**mag-nil'oquent,** (మాగ్నిలాక్వెంట్) *a.* grandiloquent, bombastic, employing impressive words and an exaggeratedly solemn and dignified style, అతి గంభీరముగా మాటలాడెడు.

**mag'-nitude,** (మాగ్నిట్యూడ్) ★ *n.* 1) greatness of size, volume or extent, పరిమాణము. 2) a great personal importance or status, గొప్పతనము. 3) size, extent, స్థూలత్వము. 4) the importance or significance of something, ప్రాముఖ్యత. 5) a measure of the energy of an earthquake, specified on the richter scale, భూకంప విస్తృత పరిమాణము.

**mag'pie,** (మాగ్పై) *n.* 1) a gregarious bird of the crow family with vivid black and white plumage, కొండకాటిగాడను పక్షి. 2) a hit on the magpie of a target, తుపాకి పట్టుట నేర్చుకొనువారు లక్ష్యముగా పెట్టుకొనే గుఱుతువలయములో అంచు భాగమందు తగిలే గుండుదెబ్బ. 3) an incurable chatterer, అతిగా వాగేవాడు. 4) the outermost but one ring on a dart board, గురికి పెట్టుకొనే బోర్డులో చివరిది కాక దాని ముందరి వలయము.

**ma-hog'any,** (మహాగని) *n.* 1) anyone of several evergreen hard wood tree native to tropical America, అతలషు అనెడు పొడుగైన చెట్టు. 2) a hard reddish brown wood of any mahogany tree, ఎఱ్ఱచందనపు కొయ్య, దేవదారు వృక్షము.

**ma-hout',** (మాహూట్) *n.* an elephant trainer, driver or keeper, ఏనుగును తోలువాడు, మావటివాడు.

**Mah-rat'a,** (మరాటా) *n.* 1) Maharath'i, మహారాష్ట్రుడు. 2) Mah-rat'i, *ns.* మహారాష్ట్ర భాష.

**mah'wa-tree',** (మహావాట్రీ) *n.* పిన్న ఇప్ప, ఇప్పచెట్టు.

**maid,** (మెయిడ్) *n.* 1) a young unmarried girl or woman, కన్య. 2) virgin, బ్రహ్మచారిణి. 3) maiden, బాలిక, పడుచు. 4) female servant. maid'servant, పనికత్తె. *n.* 5) female servant, దాసి, పనికత్తె, పరిచారిక.

**maid'en,** (మెయిడెన్) *a.* 1) a young unmarried (girl) or woman, కన్యయైన. 2) fresh, unused, నూతనమైన, క్రొత్త. 3) a kind of guillotine used to execute criminals, ఒక రకమైన వధ్య యంత్రము. 4) a frame on which wet laundry is hung to dry, బట్టలు ఆరవేసుకొనే చట్రం. 5) a horse that has never won a race, అప్పటి వరకూ గెలవని గుర్రము. 6) m. flower = ప్రథమ పుష్పము. 7) m. tongued = చంటి పిల్లలవలె ముద్దుమాటలాడెడు. 8) m. widow = అక్షతయోని, 9) m. sword = ప్రథమ పర్యాయము నెత్తురును చవిచూచు ఖడ్గము. 10) m. speech = ఒకని

యొక్క మొదటి యుపన్యాసము, 11) maiden = maid. 12) m. over = క్రికెట్టు ఆటలో పరుగులు లేని ఓవరు.

**maid'enhead, maid'enhood,** (మెయిడెన్ హెడ్, మెయిడెన్‌హుడ్) *n.* 1) virginity of a woman, కన్యాదశ. 2) the period of a woman's life before marriage or before becoming sexually active, కన్యాదశ కాలము.

**maid'enly,** (మెయిడెన్లీ) *a.* 1) of, like, or thought suitable for a maiden, కన్యకు ఉచితమైన. 2) modest, అణకువగల. 3) bashful, బిడియముగల.

**maid'servant,** (మెయిడ్ సెర్వెంట్) *n.* female servant especially one working in a large private house, దాసి, పనికత్తె, పరిచారిక.

**mail,** (మెయిల్) ★★ *n.* 1) a fabric made of metal rings interlinked, లోహపు ఉంగరములతో అల్లిన బుట్ట వంటిది. 2) a kind of flexible armour made of interlocking metal rings, కవచము, చొక్కా జీరా. 3) a bag to convey letters, తపాలా కట్ట లేక సంచి. 4) a carriage or runner carrying letters, తపాల జాబులు తీసికొనిపోవు బండి లేక మనుష్యుడు. –*vt.* 5) to cover or protect the body with mail, armour on, కవచము తొడుగు. 6) post, to send a letter, card periodically or package by mail, తపాల ద్వారా పంపు.

**mail'able,** (మెయిలబుల్) *a.* which may be sent by mail, తపాల ద్వారా పంపదగిన.

**maim,** (మెయిమ్) *vt.* 1) to inflict a severe and permanent wound on a person or animal especially one that renders a limb unable to move, కుంటిచేయు. 2) cripple, మొండిచేయు. –*n.* 3) mutilation, మొండి. 4) crippledness, వికలాంగత.

**maimed,** (మెయిమ్డ్) *a.* rendered a limb unable to move, వికలాంగుడైన.

**main,** (మెయిన్) ★★★ *n.* 1) greatest in size or importance, ముఖ్యమైన. 2) chief, ప్రధానమైన, పెద్ద, బలమైన. 3) exerted to the full or the utmost, strong, బలమైన. 4) main mast of a ship, ప్రధాన తెరచాప స్తంభము. –*n.* 5) strength, బలము. 6) the chief part, ముఖ్యభాగము. 7) the great sea, సముద్రము. 8) a principal duct or pipe, ముఖ్య నాళము లేక గొట్టము. 9) in the m. = చాలా మట్టుకు.

**main'land,** (మెయిన్‌ల్యాండ్) *n.* the principal land, the continent, ముఖ్యభూమి.

**main'ly,** (మెయిన్లీ) ★★★ *adv.* 1) principally, ముఖ్యముగా. 2) to a large extent or in most cases, విస్తారముగా. 3) principally, chiefly, చాలమట్టుకు.

**main'mast',** (మెయిన్‌మాస్ట్) *n.* the principal mast on a sailing ship with more than one mast usually either foremost mast or the second from the bow, ఓడ యొక్క ముఖ్య స్తంభము.

**main'pernor,** (మెయిన్ పెర్నార్) *n.* ఖైదీ యిచ్చెడు జామీను, పూటకాపు.

**main'prise,** (మెయిన్ ప్రైజ్) *n.* జామీను, పూట.

**main'sail,** (మెయిన్ సెయిల్) *n.* the principal largest and most important sail on a sailing ship, ఓడయొక్క ముఖ్య స్తంభమున గట్టు పెద్ద తెరచాప.

**main-spring',** (మెయిన్‌స్ప్రింగ్) *n.* 1) the principal largest and most important spring in a mechanism of a watch or clock, ఒక యంత్రమందలి ముఖ్యమైన విల్లు. 2) the driving or motive force behind something such as a course of action, చర్యకై ఏర్పడిన ముఖ్య కారణము.

**main'stay',** (మెయిన్ స్టే) *n.* the rope extending from the top of the main mast to the deck, ఓడయొక్క ముఖ్య స్తంభమునకు ఎదుట బిగించి కట్టు త్రాడు.

**main-tain',** (మెయిన్‌టెయిన్) ★★★ *vt. & vi.* 1) to make a situation or course of action continue in the same way as before, రక్షించు. 2) supply with food, clothing & m., bear the expenses of, support, కాపాడు, భరించు, పోషించు. 3) to ensure that something continues to work properly by checking it regularly and making repairs and adjustments if required, నిర్వహించు. 4) sustain, keep up, uphold, hold and defend, నిలుపు, ఉంచుకొను. 5) vindicate, justify, establish, సమర్థించు, సాధించు.

**main-tain'able,** (మెయిన్‌టెయినబుల్) *a.* kept and supportable, పోషించదగిన, కాపాడదగిన, సమర్థించదగిన.

**main-tain'er,** (మెయిన్‌టెయిన(ర్)) *n.* somebody or something who or that ensures that something continues to work properly by checking it regularly and making repairs and adjustments if required, సంరక్షకుడు, పోషకుడు.

**main'tenance,** (మెయిన్‌టనన్స్) ★★ *n.* 1) defence, సంరక్షణము. 2) support, పోషణ. 3) vindication, జీవనము. 4) means of support, మనువృత్తి. 5) work that is done regularly to keep a machine, building or piece of equipment in good condition and working order, సమర్థించుట, నిర్వహించుట.

**main'top,** (మెయిన్‌టాప్) *n.* the platform placed at the head of the main mast, ఓడయొక్క ముఖ్య స్తంభపు కొననుండు బల్లకట్టు.

**main'yard',** (మెయిన్‌యార్డ్) *n.* the log or piece of wood to which that main sail of the ship is fixed, పెద్ద తెరచాప కట్టియుండెడు అడ్డుకట్ట.

**maize,** (మెయిజ్) *n.* 1) the grain of the maize plant, జొన్న. 2) Indian corn, an annual cereal grass that yields densely packed ears (cobs) of yellow grains, మొక్కజొన్న.

**ma'jenta,** (మెజెంట) *n*: brilliant crimson colour, ప్రకాశవంతమైన ముదురు ఎరుపురంగు.

**ma-jes'tic, ma-jes'tical,** (మెజిస్టిక్, మెజిస్టికల్) *a.* 1) greatly impressive in appearance, మహనీయమైన. 2) showing great dignity and grandeur, ఘనమైన. 3) royal, గంభీరమైన, రాజయోగ్యమైన.

**maj'esty,** ★ (మెజిస్టి) *n.* 1) a deeply impressive dignified quality in appearance, మహత్వము. 2) supreme authority and power, ప్రభావము. 3) grandeur, ఘనత. 4) royal status, రాజ తేజస్సు. 4) the authority and dignity of sovereign power, రాజప్రతాపము. 5) the title used to address or refer to a king or queen, రాజును రాణీని పిలుచుటకు వాడు బిరుదపదము.

**ma'jor,** (మేజర్) ★★★ *a.* 1) more than half, as, the m. part or portion, సగము కంటె హెచ్చైన, పెద్ద. 2) m. axis = బృహదక్ష, *n.* 3) a military rank immediately below that of lieutenant colonel in many armed forces, దండులోని యొక ఉద్యోగస్తుడు. 4) of the age at which a person is deemed fully responsible for his or her actions, యుక్త వయస్సునకు వచ్చినవాడు. a person of full legal age, వ్యవహార యోగ్యుడు. 5) m. premise, వ్యాప్తి వాక్యము. 6) m.chord-main string in a music instrument, సంగీత వాయిద్యములోని ప్రధాన తంత్రి. - 7) m. term - greater period, ఎక్కువ కాలము, 8) ma-jor'ity, *n.* great in number or proportion, చాలామంది. సగముకంటే హెచ్చుమంది, అనేకులు, బాహుళ్యము. 9) more than half, the greater part, అర్థాధికసంఖ్య. 10) full legal age, యుక్తవయస్సు.

**make,** (మేక్) ★★★ *vt.* used with a range of nouns to describe an action where 'make' is used rather than a more specific verb; చేయు, produce; సృష్టించు, to manufacture something as a business; తయారు చేయు, కల్పించు, form; ఏర్పఱచు, create, shape, frame, fashion, construct. m. amends = నష్టమును పూర్తిచేయు, m. light of = నిర్లక్ష్యముచేయు, m. out = తెలిసికొను, m. over = ఇచ్చివేయు, ఒప్పగించు. m. up = సరిచేయు, పూర్తిచేయు, m. water = మూత్రమునకె పోవు. *vi.* proceed, move, go, పోవు, నడచు. m. away with = దొంగిలించుకొనిపోవు. m. bold = తెగించు, సాహసించు. m. off = పాఱిపోవు. *n.* structure, construction, formation, shape = ఆవాసము, స్వరూపము. workmanship = పనితనము, చేత.

✦ తయారుచేయడం అనే అర్థాన్నిచ్చే పదాలు :

*1. make* : to create something by combining materials, కొన్ని పదార్థాలను కలిపి ఒక వస్తువును తయారుచేయడం.

*2.create* : to make something, సృష్టించడం.

*3.form* : to make something in a particular way or shape, ప్రత్యేక పద్ధతిలో లేదా ఆకారంలో వస్తువును తయారుచేయడం.

*4.fashion* : to make something in a particular model with hands, చేతులతో ప్రత్యేక ఆకారంలో ఒక వస్తువును తయారుచేయడం.

*5.originate*: to make something new, కొత్తగా దేనినైనా తయారుచేయడం లేదా కనిపెట్టడం.

*6.produce* : to make something especially in large quantities to be sold, వస్తువులను అమ్మడం కోసం పెద్ద మొత్తంలో తయారుచేయడం.

*7.procreate*: to produce babies or young animals, పిల్లల్ని కనడం.

*8.breed* : to produce babies or young animals, పిల్లల్ని కనడం.

*9.devise* : to make something new or a new way of doing something, కొత్తగా దేనినైనా తయారుచేయడం లేదా ఒక పనిని చేయడానికి కొత్త పద్ధతిని కనిపెట్టడం.

*10.design* : to make something for a specific purpose, ఒక ప్రత్యేక ఉద్దేశం కోసం వస్తువును తయారుచేయడం.

*11.invent* : to make something that has not existed before, లేనిదానిని కొత్తగా కనిపెట్టడం.

*12.concoct* : to make something, especially food or drink, by mixing different things, చాలా రకాల పదార్థాలను కలిపి ఒక వస్తువును తయారుచేయడం.

*13.forge* : to make an illegal copy of something to cheat people. మోసం చేయడం కోసం దొంగ పత్రాలను సృష్టించడం.

*14.coin* : to make a new word or phrase that other people begin to use, కొత్త పదాన్ని సృష్టించడం.

**make'-be'lieve',** (మేక్ బిలీవ్) *n.* 1) show, టక్కు, నిజము కాని, 2) pretence, వ్యాజ్యము. –*a.* 3) unreal, sham, టక్కైన. 4) imaginary situations or events, that somebody especially a child praying, pretends are true, కల్పిత సంఘటన.

**make'-peace',** **(మేక్ పీస్)** *n.* peace-maker, somebody who pacifies a quarrel and bring both parties to an agreement, తగాదా పడుచున్నవారిని సమాధానము చేయువాడు.

**make'r,** **(మేకర్)** ★★ *n.* 1) somebody who creates something or is the source or cause of it, చేయువాడు. 2) a person or organisation that produces goods, manufacturer, వస్తువులను ఉత్పత్తిచేయువాడు. 3) creator, సృష్టికర్త.

**mak'ing,** **(మేకింగ్)** ★ *n.* 1) construction, workmanship, the activity of somebody who makes something that causes somebody's success or progress, చేత, పనితనము. 2) in the making = తయారైన విధానంలో.

**mak'ing-up,** **(మేకింగ్ అప్)** *n.* to bring an agreement, రాజీ లేక సమాధానపరచుట.

**mal'a-chite,** **(మాలకైట్)** *n.* a green naturally occurring carbonate of copper used as a decorative stone and a source of copper, ఆకుపచ్చని లోహము.

**mal'ad-min'is-tra'tion,** **(మాల్ అడ్మినిస్ట్రేషన్)** *n.* bad administration or management, incompetent or dishonest management or administration especially in public, చెడ్డ ప్రభుత్వము, నీతిలేని పరిపాలనము.

**mal'ady,** **(మలాడి)** *n.* a physical or psychological disorder or disease, disease, distemper, disorder, sickness, illness, రోగము.

**ma'lafi'de,** **(మలాఫిదే)** *(Lat.) adv.* with bad faith, done insincerely or dishonestly, దురుద్దేశముతో.

**ma-laise',** **(మలెయిజ్)** *n.* 1) a general feeling of illness or sickness without any specific diagnostic significance, ఆయాసము, రోగమున్నదను భ్రాంతి. 2) a general feeling of worry, discontent, satisfaction often resulting in lethargy, ఏదో తెలియని అసంతృప్తి.

**mal'apert,** **(మాల్ అపర్ట్)** *a.* 1) impudent or bold in speech or behaviour, తల క్రొవ్విన. 2) impudent, తుంటరియైన.

**mal-ap'ro-pos,** **(మాల్అప్రోపాస్)** *adv.* 1) not appropriate to the situation in which something is done or said, అసమయముగా. *adv.* 2) in an inappropriate way or at an inopportune movement, సమయముకాని సమయములో.

**mal'ar,** **(మాల(ర్))** *n.* 1) the cheekbone, దౌడ ఎముక *a.* 2) relating to the cheek, cheekbone or the side of the head, దౌడకు సంబంధించిన.

**ma-la'ria,** **(మలేరియా)** *n.* 1) air created by injurious gases, miasma, విషవాయువు, జ్వరాదులను పుట్టించు వాయువు. 2) an infectious disease caused by a parasite, that is transmitted by the bite of infectious mosquitoes, common in hot countries. The disease is characterised by recurring chills and fever, మాళువా, మాళియా, చలిజ్వరముచే వచ్చు ఒక వ్యాధి.

**ma-la'rial, mala'rious,** **(మలేరియల్, మలేరియస్)** *a.* pert. to or infected by malaria, మలేరియా జబ్బు సంబంధమైన.

**mal'con-tent',** **(మాల్కంటెంట్)** *n.* 1) one who is discontented, తృప్తిలేనివాడు. –*a.* 2) discontented, తృప్తిలేని.

**male,** **(మేల్)** ★★★ *a.* 1) relating or belonging to the sex that produces sperm to fertilize female eggs, వీర్యమును ఉత్పత్తి చేయగల. 2) relating to involving or traditionally characteristic of men or boys, మగ, పురుష, పోతు. –*n.* 3) a person or male belonging to the sex that produces sperm, మగ జంతువు, మగవాడు. 4) m. attire = పురుష వేషము. 5) m. child = మగపిల్లవాడు 6) m. cuckoo = మగ కోకిల. 7) m. species = పురుషజాతి. 8) m. tiger = పురుష వ్యాఘ్రము, 9) male chauvinist; పురుష అహంకారి, 10) a man who believes in the innate superiority of men over women, male chauvinism; పురుష అహంకారము (ఆధిపత్యము).

> **NOTE :** Male is mostly used in attributive function denoting the sex. But most people use it as a countable in place of man or men. We cannot say 'there are four males in the room. It should be 'there are four men in the room.'

**mal'edic'tion,** **(మా'లిడిక్షన్)** *n.* 1) cursing, curse, imprecation, execration, anathema, శాపము, తిట్టు. 2) slander or evil talk about somebody, దూషణ.

**mal'e-factor,** **(మాలిఫాక్టర్)** *n.* 1) somebody who does wrong especially a criminal, నేరస్థుడు. 2) evil - doer, తప్పు చేసిన వాడు.

**malefic,** **(మాలిఫిక్)** *adj.* having a harmful evil effect or influence, ప్రమాదకర ఫలితముగల, చెడు ఫలితముగల.

**ma-lef'icence,** **(మలెఫిషియన్స్)** *n.* doing harm, చెడు చేయుట.

**ma-lef-icent',** **(మలెఫిషియంట్)** *a.* causing harm or doing evil intentionally or capable of such acts, చెడుచేసెడు.

**ma-lev'olence,** **(మలెవలెన్స్)** *n.* 1) a desire to harm others, పగ. 2) hatred, ద్వేషము. 3) ill-will, శత్రుత్వము.

**ma-lev'olent, (మలెవలెంట్)** *a.* 1) evil-minded, పగగల. 2) envious, ద్వేషముగల, వైరముగల. 3) wishing evil, malicious, malignant, spiteful. *opp.* to benevolent, ఒకని చెడుకోరెడు.

**mal'fea'sance, (మా'ల్ఫిజన్స్)** *n.* 1) evil conduct, దుర్మార్గము. 2) wrong or illegal conduct especially in politics or in the civil service, చెడు నడత. 3) an unlawful act especially one committed by a politician or a civil servant, చట్టవ్యతిరేక చర్య.

**mal'for-mation, (మాల్ఫార్మేషన్)** *n.* 1) abnormality in shape or structure, అంద వికారము. 2) irregular or anomalous formation, deformity, కురూపము.

**malice, (మా'లిస్)** *n.* 1) the desire to cause harm to another or others, or to see somebody in pain, అసూయ. 2) the intention to commit an unlawful act that will result in harm to others and does not have excusable cause, ఇతరులకు హాని చేయవలెనను భావము. 3) ill-will, spite, ద్వేషము, కావేషము.

***synonyms :*** animosity, hate, spite.
***antonyms :*** friendliness, kindness.

**ma-li'cious, (మలీషియస్)** *a.* 1) motivated by or resulting from a desire to cause harm or pain to others, ద్వేషముగల. 2) malignant, ద్రోహబుద్ధిగల. 3) envious, అపకారబుద్ధిగల.

**malign', (మలెయిన్)** *a.* 1) harmful or evil in nature, effect or intention, దుష్టబుద్ధిగల. 2) malicious, spiteful; *(opp.* to benign.) అపకారబుద్ధిగల. –*vt.* 3) to say or write bad or unpleasant things about somebody or something especially things that are potentially damaging and may not be true, అపకీర్తి కలుగజేయు. 4) traduce, defame, slander, పేరు చెఱుపు, అపవాదములు చెప్పు, దూషించు.

***synonyms :*** abuse, defame, injure.
***antonyms :*** commend, compliment, praise.

**ma-lignance, ma-lig'nancy, (మాలిగ్నన్స్, మాలిగ్నన్సీ)** *n.* 1) the condition or quality of being malignant, ద్వేషము. 2) a tumour that invades surrounding tissue and may spread to distant parts of the body by way of the lymphatic system or the circulation of blood, రాచపుండువలె పెరుగునట్టిది. 3) strong desire to harm others, అపకారబుద్ధి.

**ma-lig'nant, (మాలిగ్నంట్)** *a.* 1) full of hate and showing a desire to harm others, ద్వేషముగల. 2) spiteful, full of hate and showing a desire to harm others likely to cause harm, అపకారబుద్ధిగల. 3) to describe a tumour that invades the tissue around it and may spread to other parts of the body, పెరుగగదగిన. 4) likely to cause death, మరణము కూర్చగల.

**ma-lign'-er, (మాలిగ్న(ర్))** *n.* somebody who hates some other and tries to harm him without reasonable cause, నిందించువాడు, ద్వేషి.

**mall, (మాల్)** (*pl.* malls) *n.* a large enclosed building complex containing stores, restaurants, and other businesses and facilities serving the general public, వస్తువులశాలలు, ఫలహార శాలలు, ఇతర వ్యాపార సౌకర్యాలు ఉండి ప్రజలకు సేవ చేసే సౌకర్యాలు కలిగిన పెద్ద భవన సముదాయము.

**mal'lea-bil'ity, (మా'లియబిలిటి)** *n.* the quality of being malleable or stretched without breaking by beating with a heavy hammer, కొట్టుటవలన సాగెడు గుణము.

**mal'leable, (మా'లియబల్)** *a.* 1) capable of being shaped or bent by hammering without breaking, కొట్టుట వలన సాగునట్టి. 2) easily persuaded or influenced by others, తేలికగా ప్రభావితము చేయగల.

***synonyms :*** complaint, manageable, soft.
***antonyms :*** hard, unmanageable, unworkable.

**mal'leate, (మాలియట్)** *vt.* 1) to hammer, సుత్తితో సాగగొట్టు. 2) to easily persuade or influence, ఇతరులను ప్రభావితం చేయు.

**mal'le-ation, (మాలియేషన్)** *n.* extension or shaping or bending by beating without breaking, సాగగొట్టుట.

**mal'let, (మాలెట్)** *n.* 1) a tool with a large usually wooden or metal head that is used for driving another tool such as a chisel, కొయ్యగూటము, మేకు. 2) a small maul, కొయ్య సమ్మెట. 3) a long stick with a cylindrical head used to hit the ball in the games of polo and croquet, పోలో ఆటలో ఉపయోగించే ఒక విధమైన కఱ్ఱ. 4) a small hammer often with a paded head used for playing musical instruments such as xylophones or drums, సంగీత వాయిద్యాలలో వాడే చిన్న సుత్తివంటి పరికరం.

**'malleus (మాలియస్)** *n.* the outermost of the three small bones in the ear, చెవిలో ఉండే మూడు చిన్న ఎముకలలో బయటి ఎముక.

**malm'sey, (మాల్మ్సీ)** *n.* 1) a kind of dark sweetest grapes, ఒక విధమైన ద్రాక్ష. 2) a dark fortified wine produced in Madeira, the sweetest type of wine, ఒక రకమైన ద్రాక్ష సారాయి.

**mal-practice,** (మాల్‌ప్రాక్టీస్) *n.* 1) evil practice, దుర్మార్గము. 2) illegal, unethical, negligent or immoral behaviour by somebody in a professional or officer's position, దుష్ప్రవర్తనము. 3) unethical, illegal, negligent or immoral behaviour by a physician, వైద్యుని దుష్ప్రవర్తనము.

**malt,** (మాల్ట్) *n.* 1) grain such as barley that has begun germination by being soaked in water, నానవేసిన బార్లీ, బియ్యము మొ.వి. *vt.* 2) to make cereal grain into malt by soaking it in water to start germination and then drying it in a kiln or undergo this process, ధాన్యమును నానవేసి పిండిగా చేయు.

**mal-treat',** (మాల్‌ట్రీట్) *vt.* 1) to treat, badly or cruelly somebody or something, దౌర్జన్యముచేయు. 2) ill-use, హింసించు. 3) ill-treat, పీడించు.

**mal-treatment,** (మాల్‌ట్రీట్‌మెంట్) *n.* ill-treatment of somebody or something by showing cruelty, అవమానించుట, హింసించుట.

**mam, mam-ma',** (మామ్, మమా) *n.* 1) mother, అమ్మ. 2) a woman who had given birth to somebody, తల్లి. 3) a woman especially somebody's girl friend or wife, భార్య.

**mam-ma',** (మమా) *n.* 1) mother, mam'ma అమ్మ, తల్లి. *pl.* 2) mam'mae, (మామి). 3) a breast, స్తనము. 4) udder, చన్ను (జంతువుల) పొదుగు.

**mam'mal,** (మామల్) ★ *n.* a class of warm blooded vertebrate animals that have, in the female, milk secreting organs for feeding the young, స్తనజాతి జంతువు.



**mamma-lia,** (మామలియా) *n.pl.* the class of warm blooded vertebrate animals that have in the female milk secreting organs for feeding the young. The class includes human beings, apes, many four legged animals, whales, dolphins and bats, స్తనజంతు జాతి.

**mam'mary,** (మామరీ) *a.* 1) pert. to mammae or breasts i.e., milk secreting organs of a female, స్తన సం., 2) m. glands = a large milk secreting glands in female mammals that consist of a network of ducts and cavities leading to a nipple or teat. Mammary glands usually occur in pairs, క్షీర గ్రంథులు.

**ma-mmif'erous,** (మా'మిఫెరస్) *a.* having breasts or mammary glands, స్తన విశిష్టమైన.

**mam'miform,** (మా'మీఫామ్) *a.* the form of a breast, స్తనాకారమైన.

**mam'mil'la,** (మా'మిలా) *n.* 1) a nipple or teat, చన్మొన. 2) a protuberance or organ that resembles a nipple or teat, చన్మొనవంటి భాగము.

**mam'millary,** (మా'మిలరీ) *a.* 1) pert. to the nipple or to the breast, చన్మొన లేక స్తన సం., 2) resembling a nipple in shape or function, చన్మొనవంటి.

**mam'mon,** (మా'మన్) *n.* 1) the riches, ధనము, ద్రవ్యము. 2) the god of riches, the personification of wealth portrayed as a false god in the Bible, ధనదేవత.

**mam'monism,** (మా'మోనిజ్మ్) *a.* the worship of mammon possessing view of money on all matters, ధనైక దృష్టి, ధనసేవ లేక పూజ.

**mam'monist, mam'monite,** (మా'మోనిస్ట్, మా'మోనైట్) *n.* one who considers money only as important and prominent of all things, ధనమునే ముఖ్యముగా ఎంచువాడు.

**'mammoth** (మామత్) ●*n* . a very large animal like the elephant which is considered extinct 10,000 years ago, పదివేల సంవత్సరాల క్రిందట అదృశ్యమైన ఏనుగు వంటి ఒక పెద్ద జంతువు. ●*adj* : very big and large, అతిపెద్ద పరిమాణంగల. (eg : *a mammoth gathering*)

**man,** (మా'న్) ★★★ *n.* 1) an adult male, human being, మనుష్యుడు, నరుడు. 2) an adult or grown-up male person or regardless of sex or age, మగవాడు, పురుషుడు. 3) an adult male human being with a particular occupation, responsibility, back ground or nationality. e.g., Milkman, watchman, wicked man and Englishman, మానవుడు, ప్రత్యేక వ్యక్తి. 4) the human race, mankind, మానవజాతి, నరజాతి. 5) a male servant, నౌకరు. 6) a husband. భర్త, పురుషుడు. 7) a piece in chess and similar games, చదరంగము మొ. ఆటలలోని కాయ, *vt.* 8) supply or furnish with men, మనుష్యులతో నింపు. 9) stengthen, బలపఱచు. 10) man'eater, a tiger or lion wh. has acquired the habit of feeding upon human flesh, మనుష్యులను తినమఱగిన పులి, సింహము. *n.* 11) man'ful, manfully, ధీరుడైన. 12) brave, ధైర్యముగల. *adv.* 13) man'hood, *n.* ధైర్యముగా. 14) humanity, మనుష్యత్వము, మనుష్య స్వభావము. 15) masculinity, adultness, పురుషత్వము, మగతనము, యౌవనము. 16) majority, అధికభాగం. 17) manliness, courage. ధైర్యము, పరాక్రమము. *n.* 18) man'kind', the

human race, మానవజాతి, మానవకోటి. 19) men, మనుష్యులు. *a.* 20) like (a) man'-like', man, manly. man'liness, మగవానికి తగిన మగతనము. *n.* 21) boldness, శౌర్యమైన, ధైర్యముగల, 22) bravery, పౌరుషము, ధైర్యము. 23) courage,man'ly, *a.* శూరత్వము. 24) pert. to or becoming a man, మగవాని సం., మగవానికి తగిన. 25) daring, undaunted, శౌర్యముగల. 26) brave, courageous, bold, self-reliant, ధైర్యముగల. *adv.* 27) courageously. mannish', ధైర్యముగా. *a.* 28) masculine. man'of'-war', మనుష్య స్వభావము గల, స్త్రీకి తగని ధైర్యముగల, మగ రూపుగల. *n.* 29) warship. యుద్ధనావ, man'-pow'er, *n.* 30) ఒక మనుష్యునకు సాధ్యమైన బల ప్రమాణము, ఏదైనా ఒక దేశమందు గాని, ఒక సంఘమందుగాని మనుష్యులశక్తి సముదాయము. *n.* 31) man'serv'ant, a male servant. *n.* man's laugh'ter, నౌకరు, పనివాడు. 32) *n.* the slaughter or killing of a man or men, మనుష్య హత్య.

**man'acle,** (మా'నకిల్) *n.* 1) a shackle for the hand or wrist of a prisoner joined by a chain, చేతి సంకెల. *vt.* 2) put hand cuffs, చేతిసంకెళ్లు వేయు. –*vt.* 3) put handcuffs upon, చేతికి సంకెళ్ళు వేయు.

**man'age,** (మా'నిజ్) ★★★ *vt.* 1) to succeed in doing something especially something th 2) to survive or continue despite difficulties especially a lack of resources, నిభాయించు. 3) to be incharge of something and be responsible for its smooth running, control, conduct, direct, నడిపించు. –*vt.* 4) to handle and keep control of something such as a weapon or tool and get things done, కార్యములను జరిపించు.

**man'ageable,** (మా'నిజబుల్) ★ *a.* 1) able to be handled or controlled without much difficulty, సాధ్యమైన. 2) controllable, నిభాయించదగిన.

**man'agement,** (మా'నిజ్‌మెంట్) ★★★ *n.* 1) conduct, నిర్వాహకము. 2) the act of handling of something successfully, direction, guidance, administration, government, కార్యములను జరిపించుట. 3) managers and employers considered collectively, especially the directors and executives of a business or organization, నిర్వాహకుల వర్గము.

**manager,** (మా'నిజర్) ★★★ *n.* 1) somebody who is responsible for directing and controlling the work and personnel of a business, or of a particular department within business, కార్యనిర్వాహకుడు. 2) one who manages, నిర్వాహకుడు. 3) m. of public affairs = దేశ కార్యాధ్యక్షుడు, 4) stage m. = రంగస్థల నిర్వాహకుడు. 5) m. of treasury = కోశాధ్యక్షుడు.

**man'damus** (మాన్‌డామస్) *n.* a written order from a higher court that certain act must be done,: ఒక పనిచేయవలసిందిగా నిర్దేశిస్తూ ఒక న్యాయస్థానం క్రింది న్యాయస్థానానికి గాని, ఒక వ్యక్తికి గాని, ఒక సంస్థకు గాని ఇచ్చే ఆదేశము. (in full **writ of Mandamus**)

**man'da-rin,** (మా'న్డరిన్) *n.* 1) in the Chinese Empire, a member of any of the nine highest ranks of public officials attained by examinations; చీనా దేశపు అధికారి. 2) a high ranking civil servant or bureaucrat with wide ranging powers, ఉన్నత స్థానమునకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి. 3) an influential member of an elite group, especially a literary or intellectual group, గొప్పవానిగా పరిగణన పొందిన వ్యక్తి. 4) a small citrus fruit with a loose orange skin or a small citrus tree, చిన్న నిమ్మకాయ లేక చెట్టు.

**man'date,** (మా'ండేట్) ★ *n.* 1) order, ఆజ్ఞ. 2) an official command or instruction from an authority, అధికారి ఆజ్ఞ. 3) support for government from electorate, ప్రజల నుండి ప్రభుత్వము ఏర్పరచవలసిందిగా అభిప్రాయ దానము.

**man'datory,** (మా'ండెటరీ) ★ *a.* 1) containing a command, ఆజ్ఞ యిచ్చెడు. 2) needing to be done followed or complied with usually because of being officially requried, తప్పనిసరియైన. 3) resembling or having the power of mandate, ఆజ్ఞ వంటి అధికారముగల.

**'mandible** (మాండిబల్) *n* : 1) the lower jaw in a mammal, జంతువుల క్రింది దవడ. 2) the moving part of a bird's beak, పక్షిముక్కులో కదిలే భాగము. **mandibular** - *adj.*

**'mandrake** (మాన్‌డ్రేక్) *n* : a poisonous plant having roots once thought to be in human form, మనిషి ఆకారంలో వ్రేళ్ళుగల ఒకరకం విషవృక్షము.

**mane',** (మేన్) *n.* 1) the long hair on the upper side of the neck of some animals like the horse, lion etc., గుఱ్ఱము, సింహము మొ. వాని మెడ మీది జూలు, వెంద్రుకలు. 2) a large amount of thick long hair on somebody's head, వ్యక్తి యొక్క జులపాల జుట్టు.

**man'-eat'er,** (మా'న్ ఈట(ర్)) *n.* a tiger or lion accustomed to eat upon human flesh, మనుష్యులను తినమరిగిన పులి లేక సింహము.

**ma-nege',** (మానేజి) *n.* 1) the art of riding or training horses, horsemanship, అశ్వశిక్షణ. 2) the movements that a horse has been trained to make, శిక్షణ పొందిన గుఱ్ఱపు నడకలు. 3) a school where people are taught to ride and horses trained, అశ్వశిక్షణ పాఠశాల.

**ma'nes, (మేనిజ్)** *n. pl.* spirits of dead ancestors, చనిపోయిన పితరులు.

**man'ful, (మా'న్‌ఫుల్)** *a.* brave, strong and resolute as a man is conventionally supposed to be, ధీరుడైన, ధైర్యముగల.

**man'fully, (మా'న్‌ఫులీ)** *adv.* in a strong and resolute manner as a man is conventionally supposed to be, ధైర్యముగా.

**man'ga-nese', (మా'ంగనీజ్)** *n.* a brittle greyish - white metallic chemical element found in pyrolusite and rhodonite and used in strengthening steel and alloys, ఒక విధమైన లోహము, మాంగనీసు.

**mange, (మెయిన్జ్)** *n.* the scab or itch of certain beasts resulting in hair loss, కొన్ని జంతువులకు వచ్చు గజ్జి.

**man'ger, (మెయిన్జ(ర్))** *n.* 1) a feeding trough or box for cattle, పశువులకు కుడితిపెట్టు తొట్టె. 2) a dog in the m. = తాననుభవించక ఇతరుల ననుభవించనీయక పోవునట్టి కుక్క, గడ్డి వామి వద్ద కుక్క

**man'go, (మా'ంగో)** *n.* 1) a tropical Asian evergreen tree of the cashew family grown for its edible fruit, మామిడిపండు, చూతఫలము. 2) the mango tree's red or green fruit with juicy orange yellow pulp, ఎఱ్ఱని తియ్యని పండు, గుజ్జు.

**man'go-tree, (మా'ంగో ట్రీ)** *n.* the tree of the mango, మామిడిచెట్టు.

**man'-grove, (మా'న్గ్రోవ్)** *n.* a tropical evergreen tree or shrub with inter wined roots and stems resembling stilts that grow in dense groves along tidal coasts, రావిచెట్టు వంటి సముద్ర తీరాలలో పెరిగే ఒక చెట్టు.

**manhandle, (మా'న్ హేండిల్)** *vt.* 1) to pull or push something around roughly, దురుసుగా ప్రవర్తించు. 2) to move something using human strength alone rather than machinery, చేతులతో త్రోసివేయు.

**man'hole, (మా'న్‌హోల్)** *n.* an opening with a detachable cover that gives access to an enclosed area especially a sewer, drain or tank, మనుష్యుడు దూతిపోదగిన రంధ్రపు మార్గము.

**man'hood, (మా'న్‌హుడ్)** *n.* 1) the state of being an adult male human, మనుష్యత్వము. 2) humanity, మనుష్య స్వభావము. 3) adultness, courage etc., which are considered conventionally to be the qualities thought to be of a man, యౌవనము, ధైర్యము, పరాక్రమము. 4) men considered collectively, మనుష్యజాతి. 5) a man's penis, మగవాని శిశ్నము.

**ma'nia, (మేనియా)** *n.* 1) madness, వెఱ్ఱి. 2) an excessive and intense interest in or enthusiasm for something; psychiatric disorder characterized by excessive physical activity, rapidly changing ideas and impulsive behaviour, తీవ్ర అభిమానము.

**maniac, (మెనియాక్)** *n.* 1) mad man, వెఱ్ఱివాడు. –*a.* 2) mad, a person who behaves in such an uncontrolled manner as to appear to be affected by mania, వెఱ్ఱియైన. 3) somebody who has an excessive and intense interest in or enthusiasm for a particular thing, తీవ్ర అభిమాని.

**ma-niacal, (మెనయికల్)** *a.* 1) mad, so uncontrolled as to appear to be affected by mania, వెఱ్ఱియైన. 2) indicative of mania, వెఱ్ఱిగల.

**'manicure (మానిక్యూర్)** •*vt*: 1) clean hands, trim, clean and polish fingernails, చేతులు శుభ్రం చేయు, చేతి గోళ్ళను శుభ్రంచేసి రంగువేయు. 2) trim a hedge, కంచెను సరిగా కత్తిరించి సరిచేయు.
•*n* : 1) care for hands and fingernails, చేతులను, వ్రేలిగోళ్ళను శుభ్రం చేయుట. 2) a single such cleaning; ఒకసారి శుభ్రం చేయుట.

**'manicurist** - *n* : (one who manicures.)

**man'ifest, (మా'నిఫెస్ట్)** ★ *a.* 1) clear to see or understand, ప్రత్యక్షమైన. 2) evident, తేటయైన. –*vt.* 3) to make something evident by showing or demonstrating it very clearly, ప్రత్యక్షముగా అగపఱచు. 4) to appear or be revealed, విశదపఱచు. 5) show plainly, తేటపఱచు. –*n.* 6) a list giving details of ship's cargo or passengers on a plane or train, its destination, and other particulars, ఓడలో తెచ్చిన సరుకుల పట్టీ.

**man-ifes-ta'tion, (మా'నిఫెస్టేషన్)** ★ *n.* 1) an act of showing or demonstrating something, ప్రత్యక్షము. 2) display, స్పష్టపఱచుట. 3) an indication that something is present, real or exists, ఒక దాని ఉనికిని గురించిన సూచన. 4) a public demonstration, usually over a political issue, రాజకీయ ప్రదర్శన.

**man'i-fes'to, (మా'నిఫెస్టో)** *n.* a public written declaration of principles, policies and objectives, especially one issued by a political movement or candidate, ప్రకటన పత్రము.

**man'ifold, (మా'నిఫోల్డ్)** *a.* 1) of many different kinds; పలు, having many parts, forms or applications, నానావిధమైన. 2) numerous,

అనేకములైన. *n.* 3) a chamber or pipe with several openings for receiving or distributing a fluid or gas, అనేక దారులు గల గది. *vt.* 4) to make several copies of a book or page, అనేక నకళ్ళుతీయు. 5) to multiply something, పెరుగునట్లు చేయు.

**man-ikin,** **(మా'నికిన్)** *n.* 1) dwarf, పొట్టివాడు, మఱుగుజ్జు. 2) an anatomical model of the human body, used in teaching art or medicine, మానవ శరీరములోని అంగములను అవయవములను విశదీకరించుటకై గట్టి అట్టముక్కలతో చేసిన మానవాకృతి. 3) a usually life size model of the human body used to display or fit clothes, దుస్తుల ప్రదర్శనకు ఉంచు బొమ్మ.

**ma'nila** **(మనిల)** *n.* 1) a strong hemp produced from a plant chiefly grown in manila of the Philippines ఫిలిప్పీన్ దీవులలో ప్రధానంగా పెరిగే నార మొక్కల నుండి తయారుచేసిన నార. 2) a thick paper, rope etc., made from hemp, నారతో చేసిన గట్టి రకం కాగితం, తాడు మొదలగునవి.

**ma-nipulate,** **(మా'నిప్యులేట్)** ★★ *vt.* 1) operate with the hands, skilfully, చేతితో పనిచేయు. 2) manage artfully or fraudulently, తంత్రముచేసి తెలియకుండజేయు. 3) to work with data on a computer, కంప్యూటర్‌పై సంఖ్యలతో సమాచారము సమకూర్చు. 4) to change or present something in a way that it is false but personally advantageous, తారుమారు చేయు.

**ma-nip'u-la'tion,** **(మా'నిప్యులేషన్)** ★*n.* 1) handling, skilful use of hands, చేతితో చేయుట. 2) controlling or influencing somebody or something in a clever or devious way, తంత్రముతో తెలియకుండా చేయుట. 3) treating a part of the body or moving a part such as a joint during examination, using the hands only, చేతు లతోనే ఇతర శరీర అంగములను కదిలించుట.

**ma-nipu-lator,** **(మా'నిపులేటర్)** *n.* one who manipulates, నేర్పుగా చేతితో పని చేయువాడు.

**man'kind',** **(మా'న్కైండ్)** ★ *n.* 1) the human race, మానవజాతి. 2) human beings considered collectively, మనుష్యులు. 3) men considered collectively as distinct from women, పురుషులు మాత్రమే.

**manlike',** **(మా'న్లైక్)** *a.* 1) manly, having qualities associated with men, such as courage and strength, శౌర్యమైన. 2) considered suitable or appropriate for a man, పురుషునికి తగిన.

**man'liness,** **(మా'న్లీనెస్)** *n.* courage and strength, మగతనము, పౌరుషము, ధైర్యము.

**man'ly,** **(మా'న్లీ)** *n.* 1) having or showing qualities conventionally thought to be typical of or appropriate to a man especially physical strength and courage, brave, శౌర్యముగల, ధైర్యముగల. –*adv.* 2) courageously, ధైర్యముగా.

**manna,** **(మా'న)** *n.* 1) divinely or miraculously furnished food, provided to Israelites in the wildness, ఆహార విశేషము, దివ్యప్రసాదము. 2) a sweet substance used in the past as laxative exuded from the European ash tree, మేనా, బేదిమందుగా ఉపయోగించెడు ఒక విధమైన చెట్టుబంక. 3) something very welcome or of great benefit that comes unexpectedly, అనుకొనని లాభము.

**man'ner,** **(మా'న(ర్))** ★★★ *n.* 1) the way in which something is done or happens, రీతి. 2) a type of kind, విధము. 3) the characteristic way in which somebody behaves, మార్గము. 4) the style in which a work of art is executed, చిత్రకళా విధానము. 5) manners social behaviour especially in terms of what is considered correct or unacceptable, సామాజిక విధానములు. 6) the characteristic way in which somebody behaves; mode, మార్గము. 7) custom, habit, వాడుక. 8) in a m. = ఒక విధముగా.

**man'nered,** **(మా'నర్డ్)** *a.* 1) characterized by affected mannerisms, వాడుకలుగల. 2) behaving in a particular way or having manners of a particular kind, ఒక విధానంలో ప్రవర్తించు.

**man'nerism,** **(మా'నరిజ్మ్)** *n.* 1) a particular gesture, habit or way of doing something;, పిచ్చి అలవాటు. 2) a peculiar practice carried to excess regarding speech, behaviour or writing, ఛాందసపు అభ్యాసము.

**man'nerly,** **(మా'నర్లీ)** *a.* 1) of good manners, మర్యాదస్థుడైన. –*adv.* 2) politely, in a well mannered or polite way, మర్యాదగా.

**man'nish,** **(మానిష్)** *a.* 1) masculine, considered characteristic of a man, మనుష్య స్వభావముగల. 2) resembling or suitable for a man instead of a man, మనుష్యుని వలె/వంటి.

**man'ners-bit',** **(మానర్స్‌బిట్)** *n.* the leavings of food so as to make others feel about one's manners, తిండిపోతువలె కనబడకుండుటకై తుదను విడిచిపెట్టివేయు ఆహారశేషము.

**ma-noeu'ver (vre),** **(మనూవ(ర్))** ★ *n.* 1) a planned movement of one or several military or naval units, సేనావిన్యాసము. 2) an action especially a devious or deceptive one, done to gain advantage, యుక్తి. 3) a movement or action that requires skill or dexterity, strategy, చమత్కారము. –*vt.* & *vi.* 4) perform military evolutions or movements, వ్యూహము, పన్ను, దండును నానావిధములుగ నిలుపు, లేక నడపు.

**man'-of-war', (మా'నవా(ర్))** *n.* a war-ship, యుద్ధనావ.

**manom'eter, (మానోమీట(ర్))** *n.* an instrument used to measure the pressure of a gas, ఏ వాయువు ఎంత పీడనము కలిగి ఉన్నదో కొలిచే యంత్రము.

**man'-or, (మా'న(ర్))** ★ *n.* 1) the house and the land reserved by a noble man specially for himself, ఒక ప్రభువు తన స్వంత ఉపయోగము కొఱకు ప్రత్యేకముగా పెట్టుకొనిన మిరాసి భూమి. 2) somebody's own local area or territory, ఒకని అధీనములోని భూమి హద్దు. 3) the area for which a particular local police station is responsible, స్థానిక పోలీసుల అధికార హద్దు.

**manor-house, manor-seat, (మానర్‌హౌస్, మానర్ సీట్)** *n.* the residence of the lord or lady of a manor, ఒక ప్రభువు యొక్క నగరు.

**man'serv'ant, (మా'న్‌సర్వెంట్)** *n.* a male servant, especially somebody's valet, పనివాడు.

**man'sion, (మాన్షన్)** ★ *n.* 1) a large and stately house, భవనము. 2) the house of a nobleman, గొప్పయిల్లు. 3) any one of the 28 divisions of the zodiac through which the moon passes successfully each month m.s.n. *pl.* నక్షత్ర రాశుల స్థానములు. 4) a large building that is divided up into separate flats, విభాగములుగా చేయబడిన పెద్ద భవనము.

**man'slaughter, (మా'న్‌స్లాట(ర్))** *n.* the slaughter or the unlawful killing of a man or men without advance planning, మనుష్య హత్య.

**man'tel, man'tel-piece', (మాన్‌టెల్, మాన్‌టెల్‌పీస్)** *n.* 1) a shelf or slab projecting above the fire-place, నిప్పు గూటిదగ్గఱి గోడ బల్ల. 2) an ornamental frame around a fire place, usually made of stone or wood, నిప్పుగూడు చుట్టూ ఉండే ఆకర్షణీయమైన చట్రం.

**man'tle, (మా'న్‌టల్)** *n.* 1) a short cape worn by women in the 19th century, ఉత్తరీయము. 2) a loose garment, పచ్చడము. –*vt.* 3) cover, మూయు, కప్పు. –*vi.* 4) spread, వ్యాపించు, అల్లుకొను.

**man'tra, (మా'న్‌త్రా)** *n.* a sacred word, chant or sound that is repeated during meditation to facilitate spiritual power and transformation of consciousness, మంత్రము.

**man'tua, (మా'న్‌ట్యూ)** a woman's gown, fitted above the waist, with an open front and draped skirt to show the under skirt worn in Europe in the late 17th and 18th centuries, దొరసానుల గౌను.

**man'ual, (మా'న్యుల్)** ★★ *a.* 1) pert. to, done or made by the hand, a small book, చేతి సం ., చేతితో చేయబడిన. 2) involving physical rather than mental exertion, శారీరక శక్తిని వినియోగించు. 3) operated by human effort rather than by a machine, వ్యక్తిచే చేయబడు. *n.* 4) handbook, a small book, చిన్న పుస్తకము, చేతి పుస్తకము.

**manu'brium, (మాన్యుబ్రియమ్)** *n.* 1) a necklace, కంఠభూషణము. 2) a handle shaped anatomical part. e.g. the upper part of a sternum or part of the inner ear, శరీర భాగము.

**man'u-fac'tory, (మా'నుఫాక్టరీ)** *n.* a building where any thing is manufactured, factory, వస్తువులు చేసెడు స్థలము, ఆవేశనము, పట్టెడ, కార్ఖానా.

**man'u-fac'ture, (మా'నుఫ్యాక్చ(ర్))** ★★ *n.* 1) making articles, చేయుట, చేత. 2) a place where goods are made, చేతిపనిశాల. –*vt.* 3) make, to make something into a finished product using raw materials especially on a large industrial scale, చేయు, పనిచేయు. 4) to produce something in the manner of a machine without creativity, యాంత్రికముగా ఉత్పత్తిచేయు.

**man'u-fac'turer, (మానుఫ్యాక్చర(ర్))** ★★★ *n.* a factory, individual or organization that produces finished goods from raw materials especially on a large industrial scale, one who manufactures goods, సామానులు చేయువాడు.

**man'u-mit, (మానుమిట్)** *vt.* 1) emancipate to free some body from slavery, manumis'sion, దాసత్వ విమోచనము చేయు. *n.* 2) emancipation, దాసత్వ విమోచనము, విడుదల.

**ma-nure', (మన్యూర్)** *n.* 1) fertilizers like animal excrement or any matter added to the soil to make it productive, ఎరువు. –*vt.* 2) to fertilize or spread manure on land or soil to fertilize it, ఎరువు వేయు, సత్తువ కలుగజేయు.

**ma'nur'ing, (మన్యూరింగ్)** *n.* fertilizing, ఎరువు వేయుట.

**man'uscript, (మా'నుస్క్రిప్ట్)** ★ *a.* 1) a paper or book or other text written by hand, especially one written before the invention of printing, చేతితో వ్రాసిన, –*n.* వ్రాత ప్రతి, చేతితో వ్రాసినది. 2) an author's text for a book article or other piece of written work as is submitted for publication, గ్రంథకర్త వ్రాసిన మొదటి ప్రతి. 3) hand writing as opposed to the printed word, చేతివ్రాత.

**ma'ny, (మెనీ)** ★★★ *a.* or *pron.* 1) numerous, అనేకమైన. 2) a considerable number of people or things, చాల, బహు. 3) the majority of people, ఉన్నవారిలో చాలామంది. –*n.* 4) a large number, బహుజనులు, అనేకులు.

**NOTE :** Many is used with countable nouns only. It is plural followed by a plural noun – many books. But it is also written with the singular article 'a' as - many a book.

**ma'ny-sid'ed,** (మెనీసైడిడ్) *n.* 1) having many sides aspects or abilities, అనేకమైన ప్రక్కలు అనగా వైపులు గల. 2) having many aspects, అనేక విధముల ఆలోచింపదగిన.

**ma'ny-way's, ma'ny - wise',** (మెనీవేస్, మెనీవైజ్) *adv.* in so many ways, methods and manners, అనేక విధములుగా.

**map,** (మా'ప్) ★★★ *n.* 1) a *(graphical)* or visual representation of the earth's surface or the like, పటము, నక్షా. *vt.* 2) represent by a map, sketch, పటముగా వ్రాయు.

**ma'ple,** (మా'పుల్) *n.* a deciduous tree of northern temperate regions with divided leaves, having winged seeds occurring in pairs, గంగిరేణివంటి చెట్టు.

**mar,** (మా(ర్)) vt. 1) to spoil or detract something, చెఱుపు. 2) injure, చెడగొట్టు. –*n.* చెఱుపు, హాని.

**'marathon,** (మారథన్) *n* : 1) a long distance running covering 26 miles 385 yards or 42.195 kilometres, 26 మైళ్ళ 365 గజాలు లేక 42.195 కిలోమీటర్లు గల దూరాన్ని పరుగెత్తే పందెము. 2) a long lasting task, దీర్ఘకాలం చేయవలసిన పని.

**ma-raud',** (మరోడ్) *vt.* 1) to rove around carrying out violent attacks or looking for plunder or to raid a place in search of plunder, కొల్లపెట్టు. –*n.* 2) roving around carrying out violent attacks or looking for plunder, దోపిడి కొఱకు దేశముపై పడుట.

**ma-raud'er,** (మరోడ(ర్)) *n.* plunderer, a person who roves around carrying wild and violent attacks for plunder, కొల్లపెట్టువాడు, దోపిడీ చేయువాడు.

**m ar'ble,** (మా(ర్)బల్) ★ *n.* 1) a form of limestone transformed through the heat and pressure of metamorphism into a dense variously coloured crystallysed rock used in building, sculpture and monuments, చలువఱాయి. 2) a kind of stone, బలపముఱాయి. 3) a little ball used by children in play, బిడ్డలు ఆడుకొను గోలిగుండు. –*vt.* 4) to colour, something usually paper, with mottled streaks to give the appearance of marble, చిత్రవర్ణమువేయు.

**mar'ble-paper,** (మా(ర్)బల్ పేపర్) *n.* paper coloured in imitation of variegated marble, ఒక విధమైన చిత్రవర్ణములుగల కాగితము.

**marc,** (మా(ర్)క్) *n.* the refuse of pressed grapes, ద్రాక్షపళ్ళు పిండి రసం తీయగా మిగిలిన పిప్పి.

**'marcel** (మా(ర్)సల్) *n.* a deep artificial wave in the hair, జుత్తును కృత్రిమంగా పెద్ద పెద్ద ఉంగరాలుగా తయారు చేయుట – ఉంగరాల జుత్తు.

**march,** (మా(ర్)చ్) ★★ *vi.* 1) to move with regular formalized steps of the arms and legs at a steady rhythmic pace, often in a military formation, క్రమముగా అడుగులు వేయుచు నడుచు. –*vt.* 2) to cause or to march with regular steps, క్రమముగా అడుగులు వేయుచు నడిపించు. –*n.* 3) advance of troops usually on foot, on a military campaign or expedition, సేనలు పోవుట లేక ప్రయాణము చేయుట. 4) the third month in the year, ఇంగ్లీషు నెలలో మూడవది. 5) a political demonstration or protest in the form of an organized walk in procession by a group of people to a place in support of a particular cause, నిరసనగా నడచు.

**mare,** (మేర్) *n.* 1) the adult female of a horse or adult female of a species closely related to the horse such as the zebra, ఆడ గుఱ్ఱము. 2) a night mare, పీడకల.

**'margarine** (మా(ర్)జరిన్) *n.* butter substitute made from vegetable oils, fats and milk, పాలు, క్రొవ్వులు, నూనెలు మొదలైన వాటితో తయారుచేసే కృత్రిమ వెన్న.

**margin,** (మా(ర్)జిన్) ★★ *n.* 1) border, అంచు. 2) the edge of something, especially the outer edge or the area close to it, ఓర. 3) that part of anything e.g. a society or organization that is least integrated with its centre least often considered, least typical or most vulnerable, కేంద్రము నుంచి దూరముగా ఉండు భాగము. 4) a boundary indicating the limit beyond which something should not go or below which something should not fall, హద్దు. 5) the difference between two amounts or scores, రెండు మొత్తాల మధ్య తేడా. 6) the profit on a transaction, లాభము. 7) a blank space on the left or right edge of a written or printed page, పుస్తకముపుటలో ఖాళీగా ఒక ప్రక్కన వదలు స్థలము.

**mar'ginal,** (మా(ర్)జినల్) ★ *a.* 1) pertaining to or of margin, అంచు, సం., 2) written in a margin, అంచున వ్రాసిన. 3) pert. to or placed in a margin, ప్రక్కను వ్రాసిన. 4) very small in scale or importance, చాలా తక్కువ పరిమాణముగల. 5) not of central importance or relevance, సంబంధం లేని. 6) at or close to the lowest acceptable or viable limit, చాలా తక్కువైన. 7) won by very small majority, తక్కువ తేడాతో గెల్చిన.

**mar'go'sa,** **(మార్గోసా)** *n.* the neem tree, the tall evergreen tree native to India grown for its bark, resin and seed oil, వేపచెట్టు.

**mar'grava,** **(మార్గ్రావ)** *n.* 1) Mar'gra- vine, in the past a German noble man of a rank equivalent to a British marquess. మార్గ్రావ, జర్మనీదేశమున జమీందారుడు. 2) the wife of a Margrava or a German nobleman, మార్గ్రావ అను జమీందారుని యొక్క భార్య.

**ma-rig'enous,** **(మారిజినస్)** *a.* produced in the sea, సముద్రమందు పుట్టిన.

**mar'igold,** **(మారిగోల్డ్)** *n.* 1) a kind of plant with yellow flowers, బంతిచెట్టు లేక పువ్వు. 2) a common garden plant native to tropical America with scented stems and rich orange yellow flowers, ఒక జాతి పూలచెట్టు లేక పూవు.

**'mariju'ana** **(మా(ర్)జువాన)** *n.* a plant, the parts of which are dried and used as an intoxicating agent, మత్తును కలిగించే మందుగా ఉపయోగపడే గంజాయిచెట్టు.

**ma'rina** **(మరీనా)** *n.* a dock for pleasure boats where the necessities of tourists are supplied, విహారం కోసం నడిచే పడవలను కట్టివేసే రేవు. ఇక్కడ యాత్రికులకు అవసరమైన వస్తువులు సరఫరా చేస్తుంటారు. (eg : *Marina beach*)

**ma'rine',** **(మరీన్)** ★ *a.* 1) relating to, found in or living in the sea, సముద్ర సం., 2) pert. to the sea, సముద్రపు. –*n.* 3) a sea soldier, ఓడ సిపాయి. 4) the whole navy of a country or state, ఒక దేశము యొక్క ఓడల సముదాయము. 5) relating to ships or sailing, నౌకా సంబంధమైన. 6) relating to soldiers who serve at sea as well as on land, నౌకాదళ సైనికులకు చెందిన. 7) a painting or photograph of a sea scape, ship or scene at sea, సముద్ర దృశ్య చిత్రము.

**mar'iner,** **(మా'రిన(ర్))** *n.* somebody who sails or navigates vessels, నావికుడు.

**mar'ital,** **(మా'రిటల్)** *a.* 1) relating to marriage or the marriage of a particular couple, వివాహ సం., 2) relating to a husband or husbands, భర్తలకు సంబంధించిన.

**mar'itime,** **(మా'రిటయిమ్)** *a.* 1) situated near the sea, సముద్రతీరమందుండెడు. 2) relating to the sea, shipping sailing in ships or living and working at sea, సముద్రమునకు చెందిన. 3) influenced by the sea and therefore generally temperate and with relatively small in variation in seasonal temperatures, సముద్ర ప్రభావిత.

**mark,** **(మా(ర్)క్)** ★★★ *n.* 1) a coloured, discoloured or dirty patch, a scratch, dent or impression, గుఱుతు. 2) a recognisable sign or symbol used, ఆన వాలు లక్ష్యము. 3) sign, ముద్ర, 4) stamp, ముద్ర. 5) spot, మచ్చ, బొట్టు. 6) coin, ఒక నాణెము. 7) a cross or other symbol used in place of a signature by somebody who cannot write, సంతకము చేయలేనివాడు పెట్టెడు నిశాని. –*vt.* 8) to make or gel a coloured or discoloured patch, dent, scratch or other mark on something, గుఱుతువేయు. 9) notice, to be an indicator, showing where something is situated, how far it is intending or where an event took place, కనిపెట్టు, చూచు.

**mark'er,** **(మా(ర్)క(ర్))** ★ *n.* 1) one who marks, గుఱుతులు వేయువాడు. 2) counter, ఎంచువాడు, లెక్కపెట్టువాడు. 3) an object or sign that indicates the position or presence of something or the direction in which somebody is to go, స్థాన, స్థల, మార్గములను తెలుపునది. 4) something used to make marks especially a felt tip pen, గుర్తులు పెట్టునది. 5) somebody who keeps a note of the score in certain games, క్రీడలలో రెండు పక్షముల పాయింట్లు వేయువాడు.

**mar'ket,** **(మా(ర్)కిట్)** ★★★ *n.* 1) a public place for trade, అంగడివీధి, బజారు. 2) fair, సంత. –*vi.* 3) to offer something for sale or sell something, వ్యాపారముచేయు. –*vt.* బజారులో అమ్ము.

**✦ క్రయ విక్రయాల ప్రదేశం అనే అర్థాన్నిచ్చే పదాలు :**

1. *market* : a place for buying and selling things, వస్తువులు కొనే లేదా విక్రయించే బజారు.
2. *mall* : a large building containing many stores, చాలా దుకాణాలు ఉన్న పెద్ద భవనము.
3. *mart* : a place where things are bought and sold, వస్తువులను కొనే లేదా అమ్మే చోటు.
4. *shop* : a small store, వస్తువులు అమ్మే చిన్న దుకాణం.
5. *stall* : a table or small shop with an open front where people sell things, ఒక టేబుల్ మాత్రమే పెట్టుకొని లేదా తెరచిన ముందు భాగం ఉన్న దుకాణం, వస్తువులను పెట్టుకొని అమ్మే చోటు.
6. *store* : a large shop where a variety of things are sold, చాలా రకాల వస్తువులను అమ్మే పెద్ద దుకాణం.
7. *grocery store* : a place where food and other daily needs are sold, కావలసిన సరుకులు లేదా నిత్యావసరాలైన వస్తువులు అమ్మే చోటు.

*8. departmental store :* a large retail store selling a wide variety of products in separate departments, చాలా రకాలైన వస్తువులను వేరువేరు విభాగాల కింద అమ్మే దుకాణం.

*9. general store :* a place where a variety of things are sold, చాలా రకాల వస్తువులను అమ్మే చోటు.

*10. convenience store :* a shop that sells newspapers, food and remains open the twenty four hours, ఇరవైనాలుగు గంటలు తెరచివుండే దుకాణం.

*11. consignment store :* a store where people take their old clothes etc., to be sold, పాత బట్టలు లేదా సామాన్లను తీసుకెళ్ళి అమ్మే దుకాణం.

*12. showroom :* a place to display a particular brand of goods, ఒక ప్రత్యేకమైన బ్రాండ్ వస్తువులను అమ్మే దుకాణం.

*13. flea market :* an outdoor market that sells second hand goods at lower prices, సెకండ్ హ్యాండ్ వస్తువులను తక్కువ ధరలో అమ్మే బహిరంగ మార్కెట్.

*14. fair :* a market where animals are sold or bought, ఆవు, మేక వంటి జంతువులను అమ్మే లేదా కొనే సంత.

*15. emporium :* a large shop that sells a particular type of goods especially related to arts, clothes, దుస్తులు లేదా కళలకు సంబంధించిన వస్తువులను అమ్మే పెద్ద దుకాణం.

*16. gallery :* a small shop where you can sell or buy works of art, కళకు సంబంధించిన వస్తువులను అమ్మే లేదా కొనే చిన్న దుకాణం.

*17. booth :* a small temporary structure at a market where you can buy something, పాలు మొదలైన వస్తువులను అమ్మే తాత్కాలిక దుకాణం.

*18. trade fair :* a place where many companies display their products and sell them, వేర్వేరు సంస్థలు ఉత్పత్తి చేసిన వస్తువులను ప్రదర్శించి అమ్మే చోటు.

**mar'ketable, (మార్కెటబుల్)** *a.* 1) fit to be sold, అమ్మదగిన. 2) in demand and therefore relatively easy to sell, గిరాకీగల.

**mar'keting, (మార్కెటింగ్)** ★★★ *n.* the business activity of presenting products or services to potential customers in such a way as to make them eager to buy, బేరము, వ్యాపారము.

**mar'ket-rate, (మార్కెట్‌రేట్)** *n.* the salable price of a commodity in the market, బజారు ధర లేక వెల.

**mar'ket-town', (మార్కెట్‌టౌన్)** *n.* a town in which a market is held regularly, usually the chief town of a farming area, సంతకూడెడి ఊరు.

**mar'king-ink, (మార్కింగ్‌ఇంక్)** *n.* a type of ink used for writing on such things as clothes and bed linen because it does not wash out, బట్టలకు గురుతులు వేయు సిరా.

**mar'king-nut, (మార్కింగ్ నట్)** *n.* a nut used for writing on such things as clothes and bed linen because it does not wash out, నల్లజీడిగింజ.

**marks'man, (మార్క్స్‌మన్)** *n.* somebody who is capable at shooting birds and other prey exactly, in hunting, గురిచూచి కొట్టుట యందు నిపుణత గలవాడు.

**marl, (మాల్)** *n.* a naturally occurring in fine crumbly mixture of clay and lime stone often containing shell fragments and sometimes other minerals, సత్తువమన్ను, గరువునేల.

**mar'line, (మాలిన్)** *n.* 1) a line of two strands, సముద్రతీరమందుగాని, ఏటి ఒడ్డున గాని నీటి అంచున ఏర్పడ్డ రెండుచాళ్ల నిడిమిరేఖ. 2) a light two-stranded rope used especially for binding around larger ropes to prevent them from fraying, రెండు పురులతో పేనిన త్రాడు.

**mar'ly, (మాలీ)** *a.* గరువుమంటి.

**mar'malade, (మామలెయిడ్)** *n.* a clear or thick preserve made with citrus fruits usually containing the shredded rind of the fruit, మిఠాయి దినుసు, నారింజకాయల పాకము.

**mar'quess, (మాకెస్)** *n.* a noble man ranking between the duke and an earl in great Britain, డ్యూక్ అను ప్రభువునకు దిగువ పదవి యందుండు ప్రభువు.

**marquiss, (మాకిస్)** *n.* in various European countries, a noble man ranking above a count, ఐరోపాఖండదేశములలో 'కౌంట్' అను ప్రభువునకు పైన ఉండు భూస్వామి.

**mar'riage, (మ్యారిజ్)** ★★★ *n.* 1) a legally recognised relationship established by a civil or religious ceremony between two people who intend to live together as sexual and domestic partners, పెండ్లి, వివాహము, పాణిగ్రహణము. 2) m. ceremonies = వివాహకర్మలు. 3) m. deed = వివాహ సమయమున వ్రాయు దానపత్రము. 4) m. fees = వివాహ సమయమున నొసగబడు పురోహితాది దక్షిణలు. 5) m. portion = కన్యాదానము. 6) m. chamber = వివాహ మండపము. 7) m. feast = వివాహవిందు. 8) m. present = కన్యాదానము. 9) m. favours = పుష్ప వస్త్రాది బహుమానములు. 10) m. contract = వివాహపు ఒడంబడిక, 11) civil m. = సర్కారువారి ధర్మశాస్త్రరీత్యా చేసుకొను వివాహము.

**mar'riageable,** **(మారిజబల్)** *a.* suitable or ready for marriage or old enough to be married, పెండ్లికి ఈడుగా నున్న, వివాహమునకు తగిన.

**married,** **(మా'రిడ్)** ★★★ *a.* 1) united in matrimony, వివాహమైన. 2) having a wife or husband, భార్య లేక భర్తగల. 3) completely dedicated to something and devoting a lot of time and effort, ఒక విషయమునకు పూర్తిగా అంకితమైన.

**mar'row,** **(మా'రో)** *n.* 1) the soft fatty matter in the hollow parts of the bones, medulla, అస్థిసారము, మజ్జ, మేధస్సు, మూలుగ, ఎముకనడిమి ప్రదేశము, గిజురు. 2) essence, the best part, సారాంశము, ముఖ్యాంశము. 3) mar'rowless, *a.* అస్థిసారములేని.

**mar'ry,** **(మా'రి)** ★★★ *vt.* 1) unite in wedlock or matrimony, wed, పెండ్లిచేయు. 2) take for wife or husband, wed, పెండ్లియాడు. *vi.* 3) enter into the conjugal or connubial state, take a wife or a husband. mar'ri- age, పెండ్లియాడు. *n.* 4) wedding, nuptial, పెండ్లి, వివాహము. 5) matrimony, wedlock. mar'riageable, పెండ్లి చేసికొనిన స్థితి. *a.* 6) fit for marriage. mar'ried, పెండ్లికి ఈడుగా నున్న, వివాహమునకు తగిన. *a.* 7) wedded, వివాహమయిన.

**mars,** **(మాజ్)** *n.* 1) the third smallest planet in the solar system and the fourth planet from the sun, which is having a reddish orange coloured surface, అంగారకుడు (గ్రహము). 2) in Roman mythology, the God of war and the father of Romulus, the founder of Rome, రోమన్‌ల యుద్ధదేవత.

**marsh,** ★ **(మాష్)** *n.* 1) an area of low lying water logged land, often beside water that is poorly drained and liable to flood, difficult to cross on foot and unfit for agriculture or building, చిత్తడినేల, బురదనేల, బాడువనేల, చవుడునేల. 2) swamp, morass; fen, చౌడుభూమి. 3) m.-gas, పంక వాయువు. 4) m. mallow, గుల్ ఖైరు. 5) m. mint, పుదీనా. 6) m. samphire, కొయలుగడ్డి. 7) marsh'y, బారిల్లకొయలు. *a.* 8) swampy, చితచితలాడెడు. 9) boggy, బురదగానున్న. 10) fenny, wet, soft and muddy underfoot or consisting of marshland, చెమ్మయైన.

**mar'shal,** **(మాషల్)** *n.* 1) an officer of the highest rank in some armies and air forces, సేనాధిపతి. 2) arrange things in an appropriate order so that they can be used effectively, arrange, dispose in order, వరుసలు దీర్చి నిలుపు లేక ఏర్పాటు చేయు, –*vt.* 3) to gather troops together and organize them or gather together and organize before embarking on a military campaign or expedition, guide, lead, direct, దారిచూపు. 4) to indicate something going to happen in future, రాబోవుదానిని సూచించు.

**marsh gas,** **(మాష్‌గాస్)** *n.* a gas, consisting mostly of methane formed by the decomposition of plant matter in the absence of air. e.g. marshes, ఒక రకమైన వాయువు.

**marsu'pial,** **(మార్సుపియల్)** *a.* a mammal e.g. a Kangaroo, carrying immature young that are developed in a pouch on the mother's abdomen, తిత్తిలో బిడ్డను పెట్టుకొనునట్టి, కంగారూవంటి జంతువు.

**mart,** **(మాట్)** *n.* a market, saleroom or large shop, అంగడి, బజారు.

**martel'lo-tow'ever,** **(మాటిలోటవ(ర్))** *n.* a fort in the form of a small town built on the coast for defence against invasion, సముద్రతీర మందు శత్రువులు ప్రవేశించకుండా ఆటంక పఱచుట కోసము కట్టిన వలయాకారపు కోట, దుర్గము.

**mar'ten,** **(మాటెన్)** *n.* a short legged bushy tailed mammal with a long slender body that lives in trees, it is carnivorous and found in northern forests, ఒక విధమైన పెద్ద ముంగిస.

**mar'tial,** **(మాషల్)** *a.* 1) pert. to war, military, యుద్ధ సం., 2) warlike, brave and fierce, వీరుడైన, శూరుడైన.

**martial art,** **(మాషల్‌ఆర్ట్)** ★ *n.* a system of combat and self defence, e.g. judo or karate , developed especially in Japan and Korea and now usually practised as a sport, యుద్ధ విద్య.

**martial law,** **(మాషల్‌లా)** *n.* the control and policing of a civilian population by military forces and according to military rules imposed. e.g. in war times or when the civilian government no longer functions, సైనికపాలన.

**mar'tin, mar'tinet,** **(మాటిన్, మాటినెట్)** *n.* a species of bird of the swallow kind with a notched or square tail, ఒక విధమైన వానకోయిల, బంకపిట్ట, భరద్వాజము, ఏట్రింత పక్షి.

**mar'ti-net,** **(మాటినెట్)** *n.* a strict disciplinarian or a military officer, who demands absolute adherence to military rules and behaviour by subordinates and peers, కఠినశాసనుడు.

**mar'tingal, martingale,** **(మాటింగల్, మాటింగేల్)** *n.* 1) a strap of a horse's harness connecting the girth to the reins to keep the horse from throwing its head back, సవారి గుఱ్ఱపు మోము పట్టుకును టంగువారుకును కట్టు చేరు బందు అను తోలు పట్ట. 2) gambling in which the stakes are doubled after each loss, జూద విధానం.

**mar'tyr, (మాటా)** *n.* 1) one who suffers for his belief, తన మతమునకై ప్రాణము నిచ్చినవాడు. 2) somebody who makes sacrifices or suffers greatly in order to advance a cause or principle, మృత వీరుడు. –*vt.* 3) to put to death for one's belief, మతవైరము చేత చంపు. 4) to make sacrifices or endure hardship for something, ఒక సమస్య కొరకు త్యాగము చేయుట.

**mar'tyrdom, (మాటాడమ్)** *n.* 1) state of being a martyr or having been killed for refusing to deny religious or political beliefs, తన మతమునకై చంపబడుట. 2) the hardship and endurance involved in making sacrifices for a cause, ఒక లక్ష్యం కోసం ప్రాణములు ఇచ్చుట.

**mar'tyr-l'ogy, (మాటార్లాజీ)** *n.* a history of martyrs, మతమునకై చంపబడినవారి చరిత్రము.

**mar'vel, (మావెల్)** *n.* 1) a wonder, అద్భుతము. 2) something that inspires awe, amazement or admiration, ఆశ్చర్యపరచునది. –*vi.* 3) to be very impressed wondered or bewildered, ఆశ్చర్యపడు.

**mar'vellous, mar'velous, (మావలస్)** ★★ *a.* 1) extraordinary impressive and wonderful, ఆశ్చర్యమైన. 2) astonishing, అద్భుతమైన. 3) very good or pleasing, చాలా మంచి, గొప్ప.

**marxism, (మా(ర్)క్సిజమ్)** *n.* the economic and political theory of Karl Marx, కారల్ మార్క్సు ప్రతిపాదించిన ఆర్థిక రాజకీయ సిద్ధాంతము. (This was later called Socialism and Communism)

**ma'ry-bud', (మేరీబడ్)** *n.* 1) Marigold; a common garden plant, with scanted stems and strikingly rich yellow flowers, బంతి చెట్టు, బంతి పూమొగ్గ.

**ma'scara (మాస్కర)** *n.* a cosmetic for darkening eyelashes కనురెప్ప వెంట్రుకలను నల్లగా చేసుకోవటానికి ఉపయోగించే అలంకార సాధనము.

**'mascot, (మాస్కట్)** *n.* 1) an animal, person or thing that is supposed to bring good luck, అదృష్టం తెస్తుందనే నమ్మకం ఉన్న వ్యక్తి, జంతువు, వస్తువు మొ॥నవి. 2) an emblem of animal, bird etc, selected to represent an event, ఒక ప్రధాన సంఘటనకు గుర్తుగా ఎంచుకోబడిన జంతువు లేక వస్తువు యొక్క చిత్రము, బొమ్మ.

**mas'culine, (మాస్క్యులిన్)** ★ *a.* 1) pert. to or of the male sex, not female, పురుష సం., 2) denoting or expressing the male sex, forming the names of male beings, మహదర్థకమైన, పుంలింగమైన. 3) suitable to or characteristic of man; manly; virile, ధైర్యాది పురుష లక్షణములుగల, మగవానికి తగిన. 4) m. gender = మహదర్థకము, పుంలింగము.

**mash, (మా'ష్)** *n.* 1) a mass of anything in a soft pulpy state, మిశ్రమమైన గుజ్జు, కలుపు, అంబలి. *vt.* 2) crush, నలగగొట్టు. 3) bruise, రుబ్బు. 4) bruise, reduce to a soft pulpy state, మిశ్రమముచేయు.

**mash'y, (మా'షీ)** *a.* produced by mashing, మిశ్రమమైన, ముద్దయైన.

**mask, (మాస్క్)** ★★ *n.* 1) false face made of cardboard & aptly coloured, ముఖమును మూసెడు గుడ్డ, కృత్రిమ ముఖము. 2) a disguise, వేషము. 3) something that conceals or disguises something else .e.g. true motives or feelings,



దాచిపెట్టినది. 4) a representation of a face used as an ornament or decoration, ముఖమువంటి ఆభరణము. 5) a natural or artificial feature that hides military troops and installations from an enemy, సైన్యము దాగుకొను స్థలము. 6) a facial preparation used to lighten the skin and remove impurities applied to the skin as a paste and allowed to dry before being removed, అందం కోసం చేసే ముఖ చికిత్స. –*vi.* 7) to conceal or disguise, వేషమువేయు. 8) conceal, దాచు, మఱుగు చేయు. 9) to prevent a chemical substance from reacting by the addition of another chemical, రసాయన చర్యను ఆపు.

**mask'er, (మాస్క(ర్))** *n.* someone who wears a mask at a masked ball, masquerader, వేషధారి.

**masochism, (మాసకిజమ్)** *n.* abnormal sexual pleasure from being physically abused, తనను తాను శరీరకంగా హింసించుకొనుట ద్వారా లైంగిక సంతృప్తి పొందుట.

**ma'son, (మాసన్)** *n.* 1) a builder in stone or brick, తాపీపనివాడు, ఱాతిపనివాడు. 2) a member of a secret society, ఒకానొక గూఢసంఘములో చేరినవాడు.

**ma-son'ic, (మాసోనిక్)** *a.* 1) relating to free masonry, ఒకానొక గూఢసంఘ సంబంధమైన. 2) relating to stone masons or their work, తాపీపనికి సంబంధించిన.

**ma'sonry, (మాసన్రీ)** *n.* 1) the work of a mason, తాపీపని, ఱాతిపని. 2) the stone or brick parts of a building or other structure, రాతిది నిర్మాణపు పని.

**mas'quer-ade', (మా'స్కరిడ్)** *n.* 1) an assembly of persons wearing masks generally at a ball, మాఱు మొగములు (కృత్రిమ ముఖములు) కట్టుకొని ఆడెడు ఆట. 2) a costume worn to masquerade, ముఖమునకు కట్టుకొను మాఱుమొగము. 3) a pretence or disguise, మారువేషము. –*vt.* 4) to pretend to be somebody or something else, మాఱు మొగము కట్టుకొని ఆడు.

**mas'quer-ad'er, (మా'స్కరీడ(ర్))** *n.* one who wears mask, వేషధారి.

**mass, (మాస్)** ★★★ *n.* 1) a body of matter that forms a whole but has no definable shape, ముద్ద. 2) lump, గడ్డ. 3) a collection of many individual parts, రాశి. 4) lump, a quantity of

matter cohering together, మొత్తము. 5) a large quantity, విస్తారము. 6) assembleage, సమూహము. 7) bulk, పరిమాణము. 8) a service that includes the holy communion and its liturgy, ఆరాధనము, ప్రార్థన. 9) the masses = mass'ive, mass'y, సామాన్యజనము, జన సామాన్యము. *a.* 10) consisting of a large mass, ponderous, heavy. mass'iness, స్థూలమైన, లావాటి, మిక్కిలి పెద్ద, బరువైన. *n.* 11) ponderousness, అధికభారము కలిగియుండుట.

**mas'sacre,** **(మా'సకర్)** ★ *n.* 1) the killing of a considerable number of human beings, carnage, జన సంహారము. 2) a contest in which one side is badly beaten, ఒక పక్షమువారు దారుణముగా ఓడుట. –*vt.* 3) kill in considerate numbers, slaughter, butcher, సంహరించు, వధించు. 4) to defeat somebody completely especially in a sporting contest, పూర్తిగా ఓడించు.

**mas'sage,** **(మా'సాజ్)** ★ *n.* 1) a rubbing of the body, ఒడలుపట్టుట, ఒళ్లు పిసుకుట. –*vt.* 2) to rub or knead somebody's muscles, ఒళ్ళు పట్టు. 3) shampoo, అంగ మర్దనముచేయు. 4) to manipulate statistics or other information in order to create a more suitable or falsely impressive result, లెక్కలను తారుమారుచేయు. 5) to give something a boast with kind or uplifting treatment especially somebody's ego with flattery. అహంభావమును పెంచు. 6) Massa'- gist, shampooer, అంగమర్దకుడు, ఒళ్ళుపట్టువాడు, సంవాహకుడు.

**mass'iness,** **(మా'సినెస్)** *n.* the quality of being in a large quantity, భారము కలిగియుండుట.

**mass'ive, massy,** **(మా'సివ్, మా'సీ)** ★★★ *a.* 1) large, solid and heavy, స్థూలమైన. 2) bulky, weighty, లావుపాటి. 3) extremely large, in amount, degree or scope, బాగా ఎక్కువైన. 4) large in comparison to what is typical or usual, అసాధారణంగా పెద్దదైన. 5) with no visible crystalline structure, ఖనిజములలో స్పటిక పదార్థములు కనబడకుండా.

**mast,** **(మాస్ట్)** *n.* 1) the pole or pillar set upright in a boat or vesel. Top mast, ఓడ స్తంభము, కూపకము. 2) a vertical pole, నిటారుగా ఉన్న స్తంభము. 3) the nuts of certain trees such as beek, oak and chestnut especially when used as food for pigs, కొన్ని వృక్షాల కాయలు. 5) Mast'less, *a.* 6) a tall broadcasting aerial, స్తంభము లేని (ఓడ).

**mastalgia,** **(మాస్టల్జియా)** *n.* pain in the breast, ఛాతిలో నొప్పి, స్తనములలో నొప్పి.

**mastectomy,** **(మాస్టెక్టమీ)** *n.* the surgical removal of one or both breasts, స్త్రీ స్తనములను శస్త్రచికిత్స ద్వారా తొలగించుట.

**mas'ter,** **(మాస్ట(ర్))** ★★★ *n.* 1) a man in a position of authority. e.g. over a business, servants or an animal, యజమానుడు. 2) chief, ప్రభువు. 3) head, పెద్ద. 4) leader, owner, lord, proprietor, employer, commander, director, నాయకుడు. 5) proficient, adept, expert, ప్రవీణుడు, పండితుడు, నిపుణుడు, పారంగతుడు. 6) teacher, tutor, గురువు, ఉపాధ్యాయుడు. 7) a title sometimes prefixed to a boy's surname in formal circumstances, పిల్లవానికి ఉపనామము. 8) a title used to address a man who is a religious leader or teacher, మత బోధకుడు. –*vt.* 9) over power, సాధించు. 10) conquer, జయించు. 11) subdue, వశము చేసికొను. 12) to become thoroughly conversant with, become an adept or proficient, or acquire proficiency in, ప్రవీణతపొందు.

**mas'terful,** **(మాస్ట(ర్)ఫుల్)** *a.* 1) skilful, demonstrating exceptional skill or ability in a specific area, నిపుణతగల. 2) showing the ability or tendency to lead others, నాయకత్వ లక్షణములను చూపు.

**mas'terly,** **(మాస్టలీ)** *a.* 1) like a master, పరిపూర్ణ సామర్థ్యమును కనబఱచెదు. –*adv.* 2) demonstrating outstanding skill, పరిపూర్ణ సామర్థ్యముతో.

**mas'tership,** **(మాస్టర్‌షిప్)** *n.* 1) the office of a master, యజమానత్వము. 2) ownership, control, అధికారము, కర్తృత్వము. 3) teachership, ఉపాధ్యాయత్వము. 4) proficiency, ప్రవీణత.

**mas'tery,** **(మాస్టరి)** *n.* 1) eminent skill or outstanding ability, ప్రవీణత. 2) supremacy, total control over somebody or something, ప్రభుత్వము,అధికారము. 3) victory, triumph, గెలుపు.

**mas'ticable,** **(మా'స్టికేబల్)** *a.* that may be chewed, నమలదగిన.

**mas'ticate,** **(మా'స్టికేట్)** *vt.* 1) chew, to grind and pulverize food inside the mouth, using the teeth and jaws, నమలుట. 2) to grind or crush something until it turns to pulp, మెత్తగా పిండివలెచేయు.

**masti-ca'tion,** **(మా'స్టికేషన్)** *n.* 1) grinding and pulverising food inside the mouth, నమలుట. 2) chewing, నమలుట.

**masti'cator,** **(మా'స్టికేటర్)** *n.* chewer, someone who chewes and makes a pulp, నమలువాడు.

**mas'ticatory,** **(మా'స్టికేటరీ)** *a.* 1) relating to chewing, masticatories, నమలునట్టి. 2) a medicine made to be chewed in order to increase the production of saliva, లాలాజలమును పెంచు మందులు.

**mas'tich, (మాస్టిచ్)** *n.* a pale yellow gum resin used for varnish, cement or liquor, గుగ్గిలము.

**mas'tiff, (మాస్టిఫ్)** *n.* a species of watchdog of a large size, ఒక విధమైన పెద్ద కుక్క, జాతికుక్క.

**masti'tis, (మాస్టిటెస్)** *n.* 1) inflammation of the female breast, స్త్రీల స్తనములకు సంబంధించిన వాపు, స్తనపాకము. 2) inflammation of an animal's udder, పొదుగు వాపు.

**mas'todon, (మా'స్టడోన్)** *n.* a large extinct mammal that resembled an elephant with shaggy hair and two sets of tusks, ఏనుగువంటి ఒక పెద్ద అంతరించిపోయిన జంతువు.

**mas'toid, (మా'స్టోయిడ్)** *a.* shaped like a nipple or breast, స్త్రీ స్తనములవంటి ఆకారముగల.

**mas'tur-ba'tion, (మాస్టర్బేషన్)** *n.* onanism, the stroking of genitals for sexual pleasure usually to orgasm, హస్త ప్రయోగము.

**mat, (మా'ట్)** *n.* 1) a fabric of rushes, straw and c., చాప. 2) a thick growth, అట్ట. 3) decoration or protection or for wiping the feet, నేలను కప్పు ఆచ్ఛాదన. 4) a piece of padded material placed on the floor for use in sports and activities, కొన్ని క్రీడలలో నేలను కప్పుటకు వాడు పరికరము. *–vt.* 5) cover with m-s, చాపవేయు. 6) interweave, జగకట్టు. 7) entangle, twist, twine or felt together, అల్లు.

**match, (మా'చ్)** ★★★ *n.* 1) somebody or something capable of competing equally with another, సమానుడు. 2) some thing or somebody that resembles another in certain qualities, ఈడు. 3) mate, జోడు, జత. 4) an equal, సరియైనవాడు. 5) a contest between opponents especially a sporting contest, opponent, rival, ఎదురుపోటీ. 6) a contest, పందెమునకు పోరాడుట లేక ఆట. 7) a marital partnership, marriage, పెండ్లి. 8) a small strip or split of wood tipped with a substance ignitable by friction, అగ్గిపుల్ల. 9) equal, suit, సరి సమానము అగు, *–vt.* 10) oppose as an equal, సమముగా ఎదిరించు. 11) marry, పెండ్లిచేయు. *–vi.* 12) suit, correspond, సరిపడు, తగియుండు. పెండ్లియాడు. 13) make a m. = సంబంధముచేయు, 14) a m. of equal merits = సమాన సాంప్రదాయములుగల పోటీ, 15) boxing m. = మల్ల క్రీడా ప్రదర్శనము, ముష్టిఘాత క్రీడా పోటీ.

**match-box, (మా'చ్‌బాక్స్)** *n.* a box for holding matches with striking surface along one or both sides, నిప్పు పుల్లల పెట్టె.

**match'able, (మా'చబల్)** *a.* 1) an equal, సరియైన. 2) suitable, తగిన.

**match'less, (మా'చ్‌లెస్)** *a.* 1) having no equal, సమానములేని. 2) so outstandingly great as to have no rival, పోలికలేని, నిరుపమమైన, అతులమైన.

**match'lock', (మా'చ్‌లాక్)** *n.* an old kind of musket containing an old trigger mechanism in guns that ignited the powder with a slow burning fuse, పూర్వకాలపు ఒక తుపాకి.

**match'-mak'er, (మా'చ్‌మేకర్)** *n.* 1) one who makes matches, అగ్గిపుల్లలు చేయువాడు. 2) one who tries to arrange marriages to bring about matches either professionally or informally, వివాహ ఘటనము చేయువాడు.

**mate, (మేట్)** *n.* 1) a friend, also used as a friendly or sometimes hostile form of address to a man, చెలికాడు. 2) man-servant, సహవాసి, (m). 3) companion, చెలికత్తె, (f.). 4) either of a pair of animals that breed together, match, equal, జత, జోడు. 5) a husband or wife, a sexual or marriage partner, భర్త లేక భార్య. 6) a petty officer in a ship, ఓడలోని కప్తాను క్రింది ఉద్యోగస్థుడు. *–vt.* 7) to be equal to, సరియగు. *–vi.* 8) to become a companion, జతయగు.

**mate'less, (మేట్‌లెస్)** *a.* without a mate or companion, జతలేని.

**mateol'ogy, (మేటియాలజీ)** *n.* a foolish, enquiry, తెలివితక్కువ ప్రశ్న.

**mater, (మేటర్)** *n.* 1) mother, తల్లి. 2) mamma, అమ్మ.

**mate-ria, (మెటీరియా)** *n.* m. medica = స్థూల ద్రవ్యము. ఔషధ పదార్థము, ఔషధ పదార్థతత్త్వ (శాస్త్ర)ము.

**ma-te'rial, (మటీరియల్)** ★★★ *a.* 1) relating to or consisting of solid physical matter, మూర్తివంతమైన. 2) physical, స్థూలమైన, జడమైన. 3) m. being = శరీర రూపధారి. 4) m. cause = విశేష కారణము. 5) m. evidence = ముఖ్యసాక్షి. 6) m. issue = ముఖ్య సారాంశము. 7) raw m. = ముడి సరుకు. *–n.* 8) the substance used to make things, సాధనవస్తువు, 9) the principal substance, ప్రధాన పదార్థము. 10) important, ముఖ్యమైన.

**ma-te'rialism, (మటీరియలిజ్మ్)** *n.* the theory that physical matter is the only reality and that psychological state such as emotions, reason, thought and desire will eventually be explained as physical functions, అనాత్మవాదము, భౌతికవాదము.

**mate'rialist, (మటీరియలిస్ట్)** *n.* 1) somebody who is concerned with material wealth and possessions at the expense of spiritual and intellectual values, అనాత్మవాదము. 2) somebody who supports the view that physical

matter is the only reality and that psychological states will eventually be explained as physical functions, భౌతికవాది.

**ma-te-ri-ality,** **(మటీరియాలిటి)** *n.* the existence of something physically, మూర్తిమత్వము.

**ma-te'rially,** **(మటీరియల్లీ)** *adv.* 1) essentially, ముఖ్యముగా. 2) substantially, to a great extent, ఆవశ్యకముగా. 3) with regard to the matter, substance or content and not the form, పదార్థము, భావము, స్థూల ద్రవ్యములకు సంబంధించిన. 4) with regard to material objects, interests etc., physically, భౌతికముగా, భౌతిక పదార్థములు, ఆసక్తులకు సంబంధించిన.

**ma-ter'nal,** **(మటార్నల్)** ⋆ *a.* 1) like or characteristic of a motherhood, మాతృకమైన. 2) derived, received or inherited from a mother, తల్లినుంచి వచ్చిన, పొందిన, వారసత్వంగా చేరిన. 3) motherly, తల్లి సం.,

**ma-ter'nity,** **(మటార్నిటి)** ⋆ *n.* 1) motherhood, the state of being a mother, మాతృత్వము. 2) the character or qualities of a mother, motherliness, తల్లియొక్క గుణములు.

**math,** **(మాత్)** *n.* a mowing, కోత.

**mathe-matic, mathe-matical,** **(మా'థిమ్యాటిక్, మా'థిమ్యాటికల్)** ⋆⋆ *a.* 1) pert. or according to mathematics, గణిత సం.,గణితము ప్రకారమైన. 2) precise, ఖచ్చితమైన. 3) accurate, సరియైన. 4) calculated or proved by mathematics, గణితము ప్రకారము లెక్కించిన.

**math'ema-ti'cian,** **(మా'థిమటీషియన్)** *n.* a student or one versed in mathematics or somebody whose job involves mathematics, గణిత శాస్త్రజ్ఞుడు.

**math'ematics,** **(మాథిమ్యాటిక్స్)** ⋆⋆ *n. sing.* 1) the science that treats of quantity, number and of all their relations, గణితశాస్త్రము. 2) the calculation involved in a process, estimate or plan, గణన, లెక్కించుట.

**mat'in,** **(మాటిన్)** *a.* 1) belonging or relating to matins or taking place during matins, ప్రాతః కాలపు. 2) pert. to the morning, ఉదయపుకాపు. *–n.* m-s. = ప్రాతఃకాలము. morning worship or prayers, ప్రాతఃకాలపు జపము లేక ప్రార్థన,

**mati-nee',** **(మాటిని)** *n.* 1) a performance of a play, concert or film that is given during the day especially in the afternoon, పగటి ప్రదర్శన. 2) a reception held in the daytime, సంగీతము మొ. ప్రదర్శనము (పగటివేళ యందు జరిగేది).

**ma'trices,** **(మేట్రిసీజ్)** *pl.of* matrix; 1) substances in which some things are embedded or enclosed, వేరొక దానిని తనలో ఉంచుకొను పదార్థములు. 2) the womb of a woman, స్త్రీ గర్భాశయము.

**mat'ricide,** **(మేట్రిసెడ్)** *n.* 1) the act of murdering one's own mother, మాతృహత్య. 2) the murder or murderer of one's own mother, మాతృహంతకుడు.

**ma-tric'ulate,** **(మేట్రిక్యులేట్)** *a.* 1) to admit as student to membership of a college or university, చేర్చుకొనబడిన. *–n.* 2) one who is enrolled as a student, చేర్చుకొనబడినవాడు. 3) one who passed the entrance examination, ప్రవేశపరీక్షలో తేరినవాడు. *–vt.* 4) somebody who is enrols, admit, ప్రవేశపెట్టు, చేర్చుకొను.

**ma-tric'u-la'tion,** **(మెట్రిక్యులేషన్)** *n.* 1) enrolment, ప్రవేశము. 2) entrance examination, ప్రవేశపరీక్ష. 3) the act or passing or matriculating at a college or university, ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణుడగుట.

**matri-mo'nial,** **(మా'ట్రిమోనియల్)** *a.* pert. to marriage, connubial, conjugal, వివాహ సం.

**matrimony,** **(మా'ట్రిమని)** *n.* 1) marriage, wedlock, the married state. matri-mo'nial, పెండ్లి, వివాహము. *a.* 2) pert. to marriage, connubial, conjugal, nuptial, వివాహ సం. 3) a type of card game in which players try to hold a king and a queen, ఒక రకపు పేకాట.

**ma'trix,** **(మా'ట్రిక్స్)** ⋆ *n.* 1) the womb, గర్భాశయము. 2) die, mould, అచ్చక్షరములు మొ. పోయు అచ్చు. 3) origin, ఉత్పత్తి స్థానము. 4) a substance in which something is embedded or enclosed, కొన్నింటిని తనలో కలిగిఉన్న పదార్థము. 5) a situation or set of circumstances that allows or encourages the origin, development or growth of something, అభివృద్ధి కాదగిన పరిస్థితులు.

**ma'tron,** **(మేట్రాన్)** *n.* 1) an elderly married woman, the mother of a family and is thought of as being mature, sensible and of good social status, ఇల్లాలు, ఇంటి యజమానురాలు, గృహిణి. 2) a woman incharge of the medical and house keeping arrangements in an institution like hostels and boarding schools, పర్యవేక్షకురాలు.

**ma'tronly,** **(మేట్రాన్లీ)** *a.* 1) like or befitting a matron; గృహిణివంటి, ఇల్లాలికి యోగ్యమైన, 2) mature and plump especially with a large bosom, పరిణతి చెందిన శరీర సౌష్ఠవము గల.

**matro-nym'ic,** (మేట్రానిమిక్) *n.* a name or appellation derived from the name of one's mother or a matrilineal ancestor, తల్లిపేరు వలన కలిగిన పేరు, మాతృక నామము.

**mat'ted,** (మా'టిడ్) *a.* 1) covered with a mat, చాప పఱచియున్న. 2) interwoven, entangled, జడలు కట్టిన, పెనగొనిన.

**mat'ter,** (మా'ట(ర్)) ★★★ *n.* 1) that of wh. the sensible universe is composed, స్థూల ద్రవ్యము. 2) the constituent substance of anything, material, సాధన వస్తువు, పదార్థము, సామగ్రి. 3) subject, విషయము, అర్థము, సారము. 4) cause, కారణము. 5) importance, consequence, ఆవశ్యకత. 6) affair, business, concern, కార్యము,వ్యవహారము, సంగతి, ప్రమేయము. 7) pus, purulent substance, చీము, రసి. *-vt.* 8) to be important, ముఖ్యమగు. 9) signify, import, ఆవశ్యకమై యుండు. 10) it m-s not = చింతలేదు, పర్వాలేదు. 11) mat'terless, *a.* ఉత్త, వట్టి. 12) m. of fact = adhering to facts or realities, not fanciful or imaginative, dry, prosaic, నిజమైన సంగతి, నిజముగా జరిగిన.

**mat'tery,** (మా'టరీ) *a.* purulent, చీముగల.

**mat'ting,** (మా'టింగ్) *n.* 1) mats (collectively), mat-work, a coarse material woven from natural fibres such as hemp or glass and is used especially to make mats or other coverings, చాపలు. 2) a bed or layer formed by natural materials e.g. by fallen leaves in a forest, సహజ పదార్థపు పైపొర. 3) the process of making a mat or mats, చాపలు అల్లుట.

**mat'tock,** (మా'టక్) *n.* a tool like a pick axe with one or both ends broad and flattened at right angles to its handle and used for loosening soil and cutting through roots, గుద్దలి, తొల్లిక, పిక్కాసు.

**mat'tress,** (మా'ట్రిస్) *n.* 1) a quilted bed, a large bed on which to sleep, మెత్త, పఱుపు. 2) a large pad that can be filled with air or water and is used as a bed or for floating on, e.g., in a pool, గాలిని నింపగలిగిన పై పరుపు.

**mat'urate,** (మా'చురేట్) *vt.* 1) ripen, పండునట్లుచేయు, పరిపాకమునకు తెచ్చు. *vi.* 2) ripen, పక్వమగు. 3) suppurate. matu-ration', చీముపట్టు. *n.* 4) maturing, ripening. mat'urative, పండుట, పక్వమగుట. *a.* 5) ripening, పక్వమునకు దెచ్చెడు.

**ma-ture',** (మచూ(ర్)) ★★ *a.* 1) full grown, పలుకజాలిన, అనుభవ యోగ్యమైన. 2) ripe, పండిన, పక్వమైన. 3) perfected, ready for action, సిద్ధమైన. *–vt.* 4) become ripe. matu-res'cent, matur'ing, పండునట్లు చేయు, పక్వమగునట్లుచేయు, పరిపాకమునకు వచ్చు. *a.* 5) approaching maturity, పక్వమునకు వచ్చుచున్న, పాకోన్ముఖమైన.

***synonyms :*** complete, perfected.
***antonyms :*** immature, imperfect.

**ma-tu'rity,** (మచూరిటి) ★ *n.* 1) perfection, పాకము. 2) the state or condition of being fully grown or developed, పరిపాకము. 3) ripeness, ఈడు, యుక్తవయస్సు. 4) full development, completeness, perfection, సమర సత్వము.

**matu-ti'nal,** (మా'చూటినల్) *a.* relating to or happening in the morning or in the early part of the day, ప్రాతఃకాల సం.

**mat'y,** (మా'టీ) *n.* 1) a servant, పనివాడు, నౌకరు. 2) used by a man to address another man, he does not know, అపరిచిత వ్యక్తిని పిలుచు పదము. 3) a man who is another man's friend and companion, స్నేహితుడు. *adj.* 4) friendly especially in a way that is familiar seems in sincere, స్నేహము గల.

**maud'lin,** (మాడ్లిన్) *a.* 1) excessively sentimental, easily moved to tears, tearful, అతి మెత్తని మనస్సుగల, సులభముగా కన్నీళ్లు వచ్చెడు, కన్నీరుతో గూడిన. 2) silly, అవివేకమైన. 3) silly, sickly sentimental, పిచ్చి. 4) drunk, మద్యపానము త్రాగియున్న, 5) m. eyes = కన్నీరుతో కూడుకొన్న కనులు.

**mau'ger, mau'gre,** (మాగర్) *prep.* in spite of, అయినప్పటికి, కాకుండ.

**maul,** (మాల్) *n.* 1) a heavy wooden hammer or beetle, సమ్మెట. *–vt.* 2) to beat with a maul, బాదు, నలగగొట్టు.

**maund,** (మాన్డ్) *n.* unit of weight used in the Indian subcontinent with a value that varies from place to place but is often equal to 37 Kg/82 lbs, మణుగు, ఎనిమిది వీసెల తూనిక.

**maund'er,** (మాన్డర్) *vi.* 1) to talk or say something in a vague, rambling or incoherent way, గొణుగు, మణుగు. 2) to move or act in a vague, aimless or direction less way, అసందర్భముగా ప్రవర్తించు, మాటలాడు.

**mauso-le'um,** (మాసలీమ్) *n.* a large tomb, especially one that is ornately decorated or made from expensive stone, గొప్పదైన గోరీ.

**ma'vis,** (మేవిస్) *n.* a song thrush, ఒక విధమైన కోకిలము.

**mavour'neen,** (మావర్నీన్) *n. & int.* 1) my darling, నా ముద్దుకూనా!. 2) my little love, మా అమ్మా! మా బాబూ!. 3) a term of endearment meaning my dear one, చిన్న పిల్లలను ప్రేమగా పిలిచే పదం.

**maw,** (మా) *n.* 1) the mouth, jaws, throat or stomach of animals, especially a carnivorous animal, పశుపక్ష్యాదుల పొట్ట, కడుపు. 2) the mouth throat or stomach of a greedy person, ఆశపోతువాని నోరు. 3) any thing that seems like a gaping hole that devours things or people, పెద్దగా తెరుచుకొని ఉన్న బిలమువంటిది.

**mawkin,** (మాకిన్) *n.* 1) a scarecrow, దిష్టిబొమ్మ. 2) a woman of indecent habits and form, అనాకారి, అశుభ్రత గల స్త్రీ.

**maw'worm',** (మావమ్) *n.* an intestinal worm, నులిపురుగు.

**mawk'ish,** (మాకిష్) *a.* 1) nauseous, రుచిలేని. 2) bland or unappetizing in taste or smell, అసహ్యకరమైన. 3) disgusting, వెగటు పుట్టించెడు.

**max'illar, max'illary,** (మాక్సిలర్, మాక్సిలరీ) *a.* pert. to the jaw, దౌడ సం.

**max'im,** (మాక్సిమ్) *n.* 1) apophthegm, ఉక్తి. 2) saying, సూక్తి, వచనము. 3) aphorism, సూక్తి, వచనము, నీతి వాక్యము. 4) a succinct or pithy saying that has some proven truth to it, ధర్మము. 5) adage, నిబంధన. 6) proverb, సిద్ధాంతము.

**max'imalist,** (మాక్సిమలిస్ట్) *n.* a Bolshevik, an extreme socialist, somebody who is determined to achieve a political aim by direct action or intervention if necessary and is unwilling to compromise, అమితముగా సాంఘిక బలమును గూర్చి వాదించువాడు.

**max'imize,** (మాక్షిమైజ్) *vt.* to bring something to the highest stage, అత్యున్నత స్థితికి తెచ్చు.

**max-imum,** (మా'క్సిమమ్) ★★ *n.* 1) the magnitude of a variable start at its greatest, అత్యుచ్ఛాయదశ. 2) the highest point or degree, అత్యున్నత దశ, ముమ్మరము. 3) the greatest quantity or value attainable,–*a.* of the greatest possible or permitted amount or value, ఉత్తమ సంఖ్య, మొత్తము, పరిమాణము. 4) in the highest degree attainable. (opp. to minimum), ఉత్తమస్థితిలో నున్న. *adv.* 5) at the maximum extent, అత్యున్నత స్థితిలో.

**may,** (మే) ★★★ *aux. v.* 1) a model verb indicating that something could be true or could have happened or will possibly happen in the future, వచ్చును. 2) as you m. go = నీవు పోవచ్చును. 3) m. you be happy = నీవు సంతోషముగా నుందువుగాక, –*n.* 4) the fifth month of the year made up of 31 days in the Gregorian calendar, ఇంగ్లీషు నెలలలో ఐదవది. –*vi.* 5) to pluck flowers in the mornings of May, మే నెలలో ఉదయ కాలమున పుష్పములు కోయు.

**may'be,** (మెబి) ★★★ *adv.* 1) expresses uncertainty, ఒకవేళ. 2) used to give response that is neither 'yes' nor 'no', కాబోలు. 3) used to introduce advice or suggestion, ఏమో. 4) perhaps, కావచ్చు, చేయవచ్చు. 5) approximately, దాదాపుగా.

**may'-bee'tle, may-bug',** (మేబీటెల్, మేబగ్) *ns.* a large brown North American flying beetle that is seen in late spring and feeds on leaves, పేడ పురుగువంటి పురుగు.

**may'day',** (మేడే) *n.* 1) the first of May, traditionally a time for celebrating of spring with dancing round a maypole sports and other festivities, మేనెల మొదటి దినము, వసంతోత్సవ దినము. 2) First of May, the international worker's day celebrated to show workers solidarity, కార్మికదినము.

**may'hap',** (మేహ్యాప్) *adv.* perhaps, ఒక వేళ, కాబోలు.

**may'or,** ★★(మేయ(ర్)) *n.* the person elected to be the chief officer of a municipal corporation, నగరాధ్యక్షుడు, పౌరాగ్రణి.

**may'pole',** (మేపోల్) *n.* a tall pole erected in an open place, about wh. the Mayday sports are held, మే నెల మొదటిదినమున బయలు నందు నాటి చుట్టును ఆడెడు స్తంభము, గడ.

**may'oralty,** (మేయరాలిటి) *n.* 1) the office or position of mayor, నగరాధ్యక్షుని అధికారము. 2) the length of time that a mayor holds office, మేయర్ యొక్క పదవీ కాలము.

**may'oress,** (మేయరెస్) *n.* 1) the wife of a mayor, నగరాధ్యక్షుని భార్య. 2) a woman elected to be head of government in a city, నగర అధ్యక్షురాలు.

**maze,** (మెయిజ్) *n.* 1) any confusing tangle or muddle, చెద్దచిక్కు. 2) a place full of intricate windings, గాబరా, బయటకి వచ్చుటకు కష్టమైన చాలా తిరుగుళ్లుగల ప్రదేశము. -*vt.* 3) to bewilder, to confuse, to stupefy somebody, చిక్కులోబెట్టు.

**ma'zy,** (మేజీ) *a.* 1) like a maze, intricate, perplexing, embarrassing, చిక్కైన. 2) confusing or complicated, తికమక పడచేయు.

**me,** (మీ) ★★★ *pron. (obj. case of I)* 1) used to refer to the speaker or writer, నేను. 2) myself, నన్ను.

**mea'cock',** (మీకాక్) *a.* 1) timorous, పిఱికి. 2) timorous, effeminate, cowardly, పౌరుషములేని.

**mead,** (మీడ్) *n.* 1) meadow, మైదానము, బయలు. 2) a kind of alcoholic drink made by fermented drink with honey and water often with added spices, మధువు, షరబత్తు.

**mead'ow,** (మెడో) *n.* 1) an area of low-lying grass land especially a marshy one near a river, పసిరికబయలు, మైదానము. 2) a level tract of land producing grass to be mow down, పచ్చిక బయలు సం.

**mead'owy,** (మెడోయి) *a.* pert. to meadows or grasslands, పచ్చిక బయలు సం.

**mea'ger, mea'gre,** (మీగ(ర్)) *a.* 1) unsatisfactory in quality, substance or size, బక్కపలుచని. 2) thin, చిక్కిపోయిన. 3) bad and unsatisfactory in quality strength or effectiveness, తక్కువ నాణ్యతగల. 4) weak, బలములేని. 5) very thin, especially through malnutrition, నీరసమైన. 6) barren, సారములేని. 7) scanty, little, అల్పమైన.

**mea'gerly, mea'grely,** (మీగర్లీ) *adv.* 1) poorly, అల్పముగా. 2) scantily, thinly, నీరసముగా. 3) mea'gre = meager. 4) mea-grely = meagerly.

**meal,** (మీల్) ★★★ *n.* 1) a substantial amount of food often more than one course that is provided and eaten at one time, తిండి. 2) the portion of food taken at one time, a repast, ఒకపూట భోజనము. 3) the edible part of a cereal crop that has been ground to a powder, విసిరిన ధాన్యపు పిండి. 4) any substance, ground to a fine or coarse powder, మెత్తగా నూరిన పదార్థము ఏదైనా.

**meal'y,** (మీలీ) *a.* 1) resembling meal, floury, soft, పిండివంటి, మెత్తని. 2) containing, made of or covered with meal, పిండితో తయారుచేసిన. 3) exceptionally pale, especially through malnutrition or illness, చాలా బలహీనంగా ఉన్న. 4) with a spotted or dappled hide or coat, మచ్చలుగల, పొడలుగల.

**meal'y-mouthed',** (మీలీమౌత్డ్) *a.* affectedly or timidly delicate of speech, smooth-tongued, తెంపుగా చెప్పక మెత్తని మాటలాడెడు.

**mean,** (మీన్) ★★★ *a.* 1) base, నీచమైన. 2) low, తుచ్ఛమైన. 3) ignoble, అల్పమైన. 4) vile, హీనమైన. 5) dishonourable, తక్కువైన. 6) sordid, అల్పబుద్ధిగల. 7) middle, సామాన్యమైన. 8) intermediate, నడిమి, సరాసరియైన. 9) midway between extremes, మధ్య పరిమాణముగల. *n.* 10) average, సరాసరి. 11) medium, మధ్యమ స్థితి. 12) moderation; (generally in the pl. form m-s), మితము. 13) instrument, instrumentality, agency, measure or measures adopted, సాధనము, కారణము. 14) resources, ఆధారము. 15) property, ఆస్తి. 16) income, రాబడి. *vt. & vi.* 17) design, తలచు. 18) intend, ఎంచు. 19) purpose, భావించుకొను. 20) signify, ఉద్దేశించు, అర్థమగు. 21) denote, indicate, అర్థమిచ్చు. 22) in the m. time = మధ్య కాలమున. 23) m. in spirit = క్షుద్రమానసుడు. 24) m. in birth = అంత్యకుల సంజాతుడు. 25) by any m.s = ఏరూపముననైన, 26) m.-s of subsistence = జీవన సాధనోపాయములు. 27) m. attire = నీచదుస్తులు, క్షుద్రవేషము. 28) arithmetical m. = అంకగణిత మధ్యమము. 29) harmonic m. = మధ్యమ స్వరము. 30) Quadratic m. = వర్గ మధ్యమ మానము.
***synonyms :*** base, low, miserly.
***antonyms :*** generous, noble, superior.

**me-an'der,** (మీయాండ(ర్)) *n.* 1) a crooked course, వంకరవంకరగా పోవుట, తిరుగుడు, చిక్కు త్రోవ. *–vi.* 2) to flow, run or proceed in a winding course, వంకర వంకరగా తిరుగుచుపోవు.

**me-an'drous,** (మియాంద్రస్) *a.* winding, వంకరవంకరైన.

**mean'ing,** (మీనింగ్) ★★★ *n.* 1) object, అర్థము, తాత్పర్యము. 2) object, intention, ఉద్దేశము, అభిప్రాయము. *adj.* 3) meaningful, అర్థవంతమైన.

**mean'ingless,** (మీనింగ్‌లెస్) ★ *a.* without meaning, అర్థములేని.

**mean-ingly,** (మీనింగ్లీ) *adv.* 1) having a discernible meaning, అర్థముగలిగి. 2) conveying a meaning or significance that is not directly expressed, ఉద్దేశ్యముతో.

**mean'ly,** (మీన్లీ) *adv.* 1) in an ungenerous and unkind way, నీచముగా. 2) basely, తక్కువగా.

**mean'less,** (మీన్‌లెస్) *n.* 1) baseness, నీచత్వము. 2) lowness, baseness, state of being mean, తక్కువస్థితి.

**means,** (మీన్స్) ★★★ *n.* (*sing.& pl.*) 1) something that is available and making it possible for somebody to do something, సాధనము. (*pl.*) 2) the money and other resources that somebody has to live on, (see mean) రాబడి, జీవనాధారము. *a.* 3) base, mean'spir'ited, నీచబుద్ధి కలిగిన.

**meant,** (మెన్ట్) *p.t. & p. p.* of mean.

**mean'time',** (మీన్‌టైమ్) ★★ *n.* 1) time measured with reference to the mean sun crossing a given meridian; the intervening time; – *adv.* mean'while, మధ్యకాలము. 2) at the same time as something is happening, ఈలోగా, ఇంతలోగా. 3) in the intervening time, during the interval, ఇట్లుండగా.

**mea'sles,** (మీజిల్జ్) *n.* 1) a very contagious acute viral disease with symptoms that include a high temperature and a bright red rash of small spots, చిన్నమ్మవారు, తట్టమ్మవారు. 2) Mea'sled, వేపపువ్వు. *a.* 3) spotted with measles that are characteristic of mea'sles, చిన్నమ్మవారి మచ్చలుగల.

**meas'urable,** (మెజరబుల్) *a.* capable of being measured or perceived, కొలువదగిన, లెక్కకు అందునట్టి, పరిమితిగల.

**meas'ure,** (మెజ(ర్)) ★★★ *n.* 1) the size or extent of something especially in comparison with a known standard, కొలత, కొల. 2) dimension, capacity, పరిమాణము. 3) measuring vessel, తూము, పడి, కళ్ల, త్రాడు మొ. కొలతలు. 4) moderation, మితము. 5) act, policy, కార్యము, పని, ఎత్తు. 6) musical time, లయ. 7) foot, metre, rhythm, గణము. 8) a particular system used to determine the dimensions, area, volume or weight of something, factor, ఒక సంఖ్యలో సరిగా భాగముపోవు మరియొక సంఖ్య, ప్రమాణము. 9) a common m. = సామాన్య ప్రమాణము, అపవర్తనము. 10) greatest common m. = గరిష్ఠాపవర్తనము, గరిష్ఠ సామాన్య ప్రమాణము. 11) in some m. = కొంతమట్టుకు. –*vt.* 12) as certain the dimension of, కొలుచు, పరిమాణమును తెలిసికొను. 13) be a factor of, మిగులులేకుండ భాగించు, అపవర్తించు. –*vi.* 14) have a certain size or capacity, కొలత గలిగియుండు.

**meas'ured,** (మెజర్డ్) *a.* 1) slow, deliberate or carefully considered, తొందరపాటు లేక పద్ధతిగా నిర్ణయించిన. 2) adjusted to be suitable or effective, మితమైన. 3) moderate, మట్టమైన. 4) determined as a result of measuring, కొలత ప్రకారము జరిగిన.

**measure-less,** (మెజర్‌లెస్) *a.* 1) too great to be measured, అపరిమితమైన. 2) without measure, మితములేని.

**measu'rement,** (మెజర్‌మెంట్) ★★ *n.* 1) measuring of something, కొలుచుట. 2) the size, length, quantity or rate of something that has been measured, కొలత. 3) size, dimension etc., పరిమాణము. 4) the size of a part of somebody's, especially used to fit or make clothing, వస్త్రములు కుట్టుటకై తీసుకొను శరీరపు కొలతలు. 5) exact m. = సరియైన కొలతలు. 6) rough m. = సుమారుగా కొలుచుట.

**meas'urer,** (మెజరర్) *n.* one who measures, కొలుచువాడు.

**meas'uring,** (మెజరింగ్) *a.* that measures or is fitted for measuring, కొలతగల, కొలుచుటకు ఉపయోగించెడు.

**meat,** (మీట్) ★★★ *n.* 1) food or meal, ఆహారము. 2) the flesh of animals that is considered edible, మాంసము. 3) the edible part of anything like that of a coconut, తినదగినది. 4) material that is interesting or stimulates thoughts, ముఖ్యభాగము, సరైన విషయము.

**mechan'ic,** (మెకానిక్) ★ *n.* 1) artisan, పనివాడు. 2) artisan, artificer, one engaged in mechanical trade, శిల్పి.

**me-chan-ical,** (మెకానికల్) ★★ *adj.* 1) operated by or using a machine or mechanism, యంత్రాదులచేత చేయబడిన. 2) made by machinery, యంత్రములవల్లనైన. 3) done automatically or as if by a machine instead of a human being, యంత్రముతో చేసినదానివంటి. 4) automatic, అనాలోచితమైన. 5) relating to; involving or typical of the science of machines, యాంత్రికముగా. 6) m. mixture = శుద్ధ మిశ్రమము.

**me-chan'ically,** (మెకానికల్లీ) *adv.* 1) like a machine, యంత్రమురీతిగా. 2) done automatically as if by a machine instead of a human being, అనాలోచితముగా.

**mech'a-ni'cian,** (మెకానిషియన్) *n.*1) mechanic, శిల్పి. 2) machinist, యంత్రకారుడు. 3) somebody who makes machines or tools, యంత్రములు తయారుచేయువాడు.

**me-chan'ics,** (మెకానిక్స్) *n. sing.* 1) the branch of physics and mathematics that deals with effects of energy and forces on systems, యంత్రగతిశాస్త్రము. 2) the science of motion & force, ప్రకృతి పదార్థగమన వేగాది శాస్త్రము. 3) the application of the science of machanics to the design, making and operating of machines, యంత్రముల నిర్మాణము, గమనము. *n.pl.* 4) the details of how something works or the way it is done, ఒక యంత్ర నిర్మాణము, పనిచేయు విధానము.

**mech'anism,** (మెకానిజ్మ్) ★★ *n.* 1) a machine or part of a machine that performs a particular test, యంత్రము. 2) the arrangement of the parts of a machine, యంత్రము యొక్క ఏర్పాటు. 3) something that is not a machine but is like one or is studied as if it were one, యంత్రమువంటిది. 4) a method or means of doing something, పద్ధతి లేక విధానము. 5) the methods, procedures involved in how something works or is done, ఒక పరికరము పనిచేయు విధానము.

**mechanist,** (మెకానిస్ట్) *n.* 1) mechinist, యంత్రగతిశాస్త్రము తెలిసినవాడు. 2) somebody who believes that all natural phenomena, including human behaviour can be explained by physical causes and processes, తాత్త్విక యాంత్రిక సిద్ధాంతమును బలపరచు వ్యక్తి.

**med'al,** (మెడల్) ★★★ *n.* 1) a coin shaped piece of metal issued as a reward of merit, బహుమానపు బిళ్ళ లేక పతకము. 2) a cut and shaped

piece of metal on which a religious image is often stamped, worn as a brooch or on a chain, మత సంబంధ చిహ్నపు బిళ్ళ. *vt.* 3) to win a medal in a competition, పతకమును గెల్చుకొను.

**me-dal'lic, (మెడాలిక్)** *a.* pert. to a medal, బిరుదు బిళ్ళ సం.

**medallion, (మిడాలియన్)** *n.* 1) a large medal, పెద్ద బిరుదుబిళ్ళ లేక పతకము. 2) a large metal disc worn as an ornament, usually on a chain round the neck, అందమైన పెద్ద పతకము. 3) a round thick slice or portion of meat or another food, గుండ్రని తినే పదార్థము. 4) a round or oval decoration on something especially a building vase, or piece of material, గుండ్రంగా ఒక వస్తువు చుట్టూ చేసిన అలంకరణ.

**med'allist, (మెడలిస్ట్)** *n.* 1) the receiver of a medal as a reward of mert, one who has gained a medal, బిరుదుబిళ్ళను బహుమతిగా పొందినవాడు. 2) somebody who designs, makes, collects or is an expert on medals, బిరుదుబిళ్లలను తయారుచేయువాడు, డిజైనుచేయువాడు, సంపాదించువాడు. 3) a golfer who wins a stroke play tournament medalist, గోల్ఫు ఆటలో విజేత. 4) somebody who won a medal of honour, పతక గ్రహీత, విజేత.

**med'dle, (మెడిల్)** *vi.* intermeddle, foll. by *with.* to interfere, or become involved in somebody else's concerns or with something that is somebody else's property, అనావశ్యకముగా ప్రవేశించు, జోలికి పోవు.

**med'dler, (మెడ్ల(ర్))** *n.* an officious person, a busybody, అనావశ్యకముగా ప్రవేశించు, జోలికిపోవు.

**med'dlesome, med'dling, (మెడిల్‌సమ్, మెడ్లింగ్)** *a.* interfering in the concerns of others or tending to interfere in other people's business, అనావశ్యకముగా ప్రవేశించెడు.

**media, (మీడియా)** ★★★ *n.* 1) the various means of mass communication thought of as a whole, including television, radio, magazines and news papers together with the people involved in their production, వార్తాపత్రికలు, ఆకాశవాణి, దూరదర్శనములు అన్నీ కలిసిన ప్రచార మాధ్యమములు. 2) the middle, muscular layer of the wall of a blood or lymph vessel, రక్తకణపు తలము. 3) a primary vein in an insect's wing, కీటకపు రెక్కలోని ఈనెవంటి నరము.

**me'dial, (మీడియల్)** *a.* 1) situated in or towards the middle, నడిమి. 2) of or pert. to a mean or average, సరాసరియైన. 3) not extreme or exceptional but average, సాధారణమైన. 4) occurring between the first and last position in a word or linguistic unit (morpheme), పదాంశము మధ్యలో కలుగు.

**me-dian, (మీడియన్)** *n.* 1) a straight line joining an angular point of a triangle with the middle point of the opposite side, త్రిభుజమందు కోణాగ్రము నుండి దాని యెదుటి భుజమందలి మధ్య బిందువు వఱకును గీచిన గీత. 2) a point, line, part or plane that is in the middle, మధ్యగత బిందువు. 3) the middle value in a set of statistical values that are arranged in ascending or descending order, సంఖ్యాకశాస్త్రములో అత్యధికము నుంచో, అత్యల్పము నుంచో ఏర్పరచబడిన సెట్ల మధ్యమము.

**me'diate, (మీడియేట్)** *vi.* 1) to work with both sides in a dispute in an attempt to help them reach an agreement, మధ్యస్థము చేయు. 2) to intercede, సమాధానముచేయు. –*a.* 3) involving or depending on an intermediary or an intermediate actions, మధ్యమైన. 4) middle, మధ్యముగా నున్న.

**me-di-a'tion, (మీడియేషన్)** *n.* intercession, intervention, interposition, arbitration, మధ్యస్థము వహించుట, మధ్యవర్తిత్వము.

**medi-a'tor, (మీడియేటర్)** *n.* 1) somebody who works with both sides in a dispute in an attempt to help them reach an agreement, మధ్యవర్తి. 2) one who mediates, సంధిచేయువాడు.

**me'diatory, (మీడియేటరీ)** *a.* intercessory, interceding, మధ్యస్థము చేసెడు.

**me'di-a'tress, me'dia'trix, (మీడియాట్రెస్, మీడియాట్రిక్స్)** *n. (f.)* female mediator, మధ్యస్థురాలు, సంధానకర్త్రి.

**med'icable, (మెడికబుల్)** *a.* curable, చికిత్స చేయదగిన.

**med'ical, (మెడికల్)** ★★★ *a.* 1) relating to the art of healing, చికిత్స సంబంధమైన. 2) m. jurisprudence = వైద్యులకు సంబంధించిన న్యాయసూత్ర శాస్త్రము. 3) m. man or practitioner = వైద్యుడు, చికిత్సకుడు.

**med'ically, (మెడికల్లీ)** *adv.* in accordance with the principles of the science of medicine, వైద్యశాస్త్ర ప్రకారము.

**med'icament, (మెడికమెంట్)** *n.* a medicine or a substance used to treat an illness, మందు, ఔషధము.

**med'icate, (మెడికేట్)** *vt.* 1) to treat a patient with medicine, చికిత్స చేయు. 2) tincture or impregnate with medicine, drug, ఔషధమును జేర్చు.

**medication, (మెడికేషన్)** *n.* 1) a drug used to treat an illness, ఔషధము. 2) treatment of an illness using drugs, ఔషధమును జేర్చు.

**medici'nal, (మెడిసినల్)** *a.* 1) having properties that can be used to treat illness, ఔషధ సం. 2) intended to improve somebody's physical or emotional well being in the way a medicine does, వైద్యప్రకారం పరిస్థితిని సరిచేయు ఉద్దేశ్యముగల. 3) like medicine, especially having a bitter taste, ఔషధమువలె.

**med'icine, (మెడిసిన్)** ★★ *n.* 1) a drug or remedy used for treating illness; remedy, మందు, ఔషధము. 2) the art of healing, వైద్య శాస్త్రము. 3) the diagnosis and treatment of illness, wounds and injuries, రోగచికిత్స. 4) the profession of treating illness as a doctor, వైద్య వృత్తి.

**medico, (మెడికో)** (*pl.* medicos) *n.* a doctor or medical student (informal), ఒక వైద్యుడు లేక వైద్య శాస్త్రమును అభ్యసించుచున్న విద్యార్థి.

**medie'val, (మీడియవల్)** (*-diae'val*) ★★ *a.* 1) relating to, involving or belonging to, typical of the middle ages, మధ్య యుగ సం. 2) old fashioned especially because lacking in modern enlightened attitudes, పాత విధానమునకు చెందిన.

**Note :** Three stages in the world history have been recognised as Ancient history before 400 A.D., Medieval history 400 A.D. to 1500 A.D. and Modern history after 1500 A.D. upto the present.

**medio-cre, (మీడియోక(ర్))** *a.* 1) ordinary, సామాన్యమైన. 2) adequate but not very good, మధ్యమమైన. 3) middling, మధ్యరకపు. 4) indifferent, common place, సాధారణమైన. *–n.* 5) a m. person, సామాన్య వ్యక్తి.

**medi-oc'rity, (మీడియోక్రిటి)** *n.* 1) an ordinary state, సామాన్యత. 2) a quality that is acceptable but not very good, an ordinary state; మధ్యమత్వము. 3) a mediocre person, సామాన్యుడు. 4) somebody who is not particularly good at anything, అసాధారణత లేనివాడు.

**med'itate, (మీడిటేట్)** *vi.* 1) think, ఆలోచించు. 2) reflect, యోచించు. 3) to empty the mind of thoughts or concentrate the mind on just one thing in order to develop the mind or spirit, aid contemplation or relax, ధ్యానించు. *–vt.* 4) to think about something carefully, seriously and for sometime, ఆలోచించు. 5) intend, ఉద్దేశించు. 6) design, plan, పన్ను.

**medi-tation, (మెడిటేషన్)** *n.* 1) contemplation, ఆలోచన. 2) the emptying of the mind of thoughts, or concentration of mind on just one thing, in order to aid mental or spiritual development, contemplation or relaxation, ధ్యానము. 3) the act of thinking about something deeply and carefully or an instance of such thinking, musing, లోతుగా ఆలోచించుట.

**med'itative, (మెడిటేటివ్)** *a.* contemplative, ఆలోచించెడు.

**mediter-ra'nean, medier-ra'neous, (మెడిటరేనియన్, మెడిటరేనియస్)** *a.* 1) the Mediterranean Sea or the lands bordering it, మధ్యధరా ప్రాంతపు, భూమధ్యస్థమైన, భూమి మధ్యమందున్న. 2) somebody who lives in or comes from a region bordering the Mediterranean sea, మధ్యధరా సముద్ర ప్రాంతమునకు చెందినవాడు.

**me'dium, (మీడియం)** ★★ *n.* 1) a substance or the environment in which an organism naturally lives or grows, నడుమనున్న పదార్థము. 2) intervening substance, means of passage or transmission, మధ్యవర్తి, మాధ్యమము. 3) m. of exchange = అంతర్దేశీయ సంబంధమైనవి యిచ్చి పుచ్చుకొనుటలలో ఉపయోగించు సిఖాహరులు, లేక నాణెములు లేక పత్రములు. 4) m. sized = మధ్యమ పరిమాణముగల, 5) of middling size or dimensions, neither large nor small, పూర్తి పెద్దవి చిన్నవికాని, మధ్యస్థంగా ఉన్న. 5) an intermediate state or condition half way between two extremes, మధ్యస్థస్థితి. 6) means of mass communication such as television radio or newspapers, ప్రజాబాహుళ్య సమాచార మాధ్యమములు.

**med'ley, (మెడ్లీ)** *n.* 1) jumble, సంకరము. 2) a mixture or assortment of various things, మిశ్రమము. 3) a continuous piece of music consisting of two or more different tunes or songs played one after the other, సంగీత విభావరి. 4) a relay swimming race in which each team member must use a different stroke, అనేక రకాల విధానాలు అవలంబించే ఈత పోటీ. 5) mixture, hodgepodge, కలగూరగంప.

**me-dul'la, (మెడులా)** *n.* 1) the marrow of bones of an animal or plant, మజ్జ, మూలుగు. 2) M. oblongata = the lower most part of the brain in vertebrates, it is continuous with the spinal cord and controls involuntary vital functions such as those involved with heart and lungs, మజ్జా ముఖము,

**me-dul'lar, med'ullary, (మెడుల(ర్), మెడులరీ)** *a.* pert. to medulla. మూలుగు లేక మజ్జ సం.

**meed, (మీడ్)** *n.* something given as a reward, recompense or compensation, బహుమానము, పారితోషికము, ప్రతిఫలము.

**meek, (మీక్)** *a.* 1) showing mildness or quietness of nature, సాత్వికమైన. 2) gentle, సాధువైన.

3) humble, నమ్రతగల. 4) mild, unassuming, soft, yielding, నిరహంకారమైన. 5) showing submissiveness and lack of initiative or will, ఒకరికి నమ్రతగా ఉండి ఆసక్తి శూన్యుడుగా ఉండు.

**meek'ly, (మీక్లీ)** *adv.* gently, having submissiveness and lacking of initiative or will, సాధువుగా, మెల్లగా.

**meek'ness, (మీక్నెస్)** *n.* 1) mildness, సాత్వికము, సాధుత్వము. 2) the nature of being gentle, mild, humble, unassuming and yielding, నమ్రత, దీనత.

**meer, (మీర్)** *n.* = mere; just what is specified and nothing more; అంతే, by itself and without anything more, మాత్రమే.

**meet, (మీట్)** ★★★ *vi.* 1) to encounter somebody without having arranged to do so before hand, కలిసికొను. 2) joint, చేరు. 3) come in contact with, కూడు. 4) come close to, సంధించు. – *vi.* 5) join, పొందు, కలియు. 6) assemble in a place to discuss something, సభ చేరు. –*a.* 6) suitable or fitting for a particular situations, fit, తగిన, యుక్తమైన.

**meet'ing, (మీటింగ్)** ★★★ *n.* 1) coming together, కలియుట. 2) joining, సమావేశము. 3) assembly, సభ. 4) junction, assembly, conference, congregation, convention, కూటము.

**meet'ly, (మీట్లీ)** *adv.* in a suitable or fitting manner, యుక్తముగా, తగినట్టుగా.

**megaceph'alous, (మెగాసెఫలస్)** *a.* having an excessively large head, పెద్ద కపాలముగల.

**megaloman'ia, (మెగలమనియ)** *n.* 1) a psychiatric disorder having the delusion that one is great or powerful and important, తాను పెద్దవాడు అధికుడు అను పిచ్చి నమ్మకము. 2) the enjoyment of having power over other people more of it, ఇతరులపై అధికారము కలదని అవధిలేని ఆనందము.

**megalopolis (మెగలొపలిస్)** *n.* a great city; ఒక పెద్ద నగరము.

**megalosaurus (మెగలొసారస్)** *n.* a large variety of dinosaur, పెద్ద రకానికి చెందిన డైనొసార్ రకపు జంతువు.

**meg'aphone, (మెగాఫోన్)** *n.* 1) an appliance shaped like a funnel for making words audible, ధ్వని ప్రవర్ధిని అను యంత్రము. 2) a form of speaking trumpet, ధ్వని ఎక్కువచేయు సాధనము.

**me'grim, (మెగ్రిమ్)** *n.* 1) a migraine headache, కఠినమైన తలనొప్పి, ఒంటి పార్శ్వపు నొప్పి. 2) a sudden change of mind or something about which somebody is briefly enthusiastic, megrims, చపలచిత్తము. *n.pl.* 3) a spell of melancholy or low spirits, తీవ్ర విచారము.

**melan-cho'lic, (మెలంకలిక్)** *a.* 1) feeling or tending to feel a thoughtful or gentle sadness, దుఃఖము గల. 2) experiencing psychiatric depression, దిగులుచెందిన. *n.* 3) somebody who has psychiatric depression, విచారగ్రస్తుడు. 4) dejected, unhappy, విచారము.

**mel'ancholy, (మెలంకలీ)** *a.* 1) sad, విచారముగల. – *n.* 2) thoughtful and pensive sadness, వ్యాకులము. 3) deep dejection, gloominess, దుఃఖము.

**melange', (మెలాంజి)** *n.* 1) a collection of things of different kinds, సంకరము, మిశ్రమము. 2) a region of rock that consists of a mixture of dissimilar rocking materials, వివిధ జాతి శిలల మిశ్రమము.

**mel'asma, (మెలస్మ)** *n.* a skin disease showing dark discoloration in spots, చర్మరోగము, (నల్ల మచ్చలు శరీరముపై ఉండును).

**melee', (మెలే)** (మెలే) *n.* confused and hand to hand fight or conflict, affray, దొమ్మియుద్ధము, జగడము.

**mel-iorate, (మెలియొరేట్)** *vt.* 1) to make better or become better, బాగుపఱచు. 2) improve, బాగుపడు, అభివృద్ధిచేయు. –*vi.* 3) to become better, బాగగు, అభివృద్ధియగు.

**melio-ra'tion, (మెలియరేషన్)** *n.* 1) improvement, బాగుచేయుట. 2) development, అభివృద్ధి.

**me-lif'erous, mel-lif'ic, (మెలిఫెరస్, మెలిఫిక్)** *a.* producing or bearing large quantities of honey, తేనెను చేసెడు.

**mel-lif'luence, (మెలిఫ్లూయన్స్)** *n.* 1) a sweet smooth flow, మధుర ప్రవాహము. 2) something which is pleasant and soothing to listen to and sweet or rich in tone, వినుటకు ఆహ్లాదకరముగా హాయిని కొల్పునది (సంగీతము మొదలైనవి).

**mel-lif'luent, mel-lif'luous, (మెలిఫ్లూయంట్, మెలిఫ్లూయస్)** *a.* 1) flowing sweetly or smoothly, మధుర ప్రవాహముగల. 2) pleasant and soothing to listen to and sweet or rich in tone, శ్రావ్యమైన.

**mel'low, (మెలో)** *a.* 1) soft, మెత్తని. 2) tender, పరిపక్వమైన. 3) ripe, మాగిన. 4) beautiful in appearance, లావణ్యముగల. 5) delicate, మృదువైన. 6) mildly intoxicated by drink or drugs, కొంచెము మత్తెక్కిన. 7) make m. పరిపక్వముచేయు. మెత్తన చేయు, మృదుత్వము కలుగజేయు. *vi.* become mellow, పక్వమగు, మెత్తనగు.

**mel'lowy, (మెలోయి)** *a.* soft, మృదువైన.

**me'lod-ious,** **(మెలోడియస్)** *a.* 1) tuneful or varied and interesting in tone, శ్రవణానందకరమైన. 2) flowing sweetly or smoothly, agreeable to the ear, చెవికింపైన.

**mel'odize,** **(మెలోడైజ్)** *vt.* 1) compose a melody or melodies or compose a melody to which lyric can be sung, శ్రవణానందకరమైన సంగీతమును కూర్చు. 2) to make something tuneful and pleasing to hear, చెవికింపగునట్లుచేయు.

**melo-dra'ma,** **(మెలోడ్రామా)** *n.* 1) a romantic play or drama, a dramatic or other literary work characterized by the use of stercotyped characters, exaggerated emotions and language simplistic morality and conflict, అత్యద్భుత విషయ విశిష్టమైన నాటక భేదము. 2) exaggerated behaviour or emotional displays like those characteristic of a melodrama, నాటకీయ ప్రవర్తన.

**melo-dramatic,** **(మెలడ్రమాటిక్)** *a.* 1) like a melodrama, behaving, speaking done or said in a way that is more dramatic, shocking or highly emotional than the situation demands, నాటకమువంటి, అస్వాభావికమైన, నాటకీయ. 2) relating to typical of melodrama, నాటకీయతగల లేక సంబంధిత.

**mel-ody,** **(మెలోడి)** *n.* 1) a series of musical notes that form a distinct unit, are recognizable as a phrase, and usually have a distinctive rhythm, శ్రావ్యత. 2) the musically expressive quality of something especially poetry, రక్తి. 3) a sweetness or agreeable succession of sounds, sweetness, స్వరమాధుర్యము.

**mel'on,** **(మెలాన్)** *n.* the round edible fruit of vines belonging to the ground family with a tough rind and sweet juicy flesh ranging in colour from pale yellow to deep orange, ఖర్బూజాపండు, కరపుచ్చకాయ.

**melt,** **(మెల్ట్)** ★★ *vt.* 1) liquefy, కరగు. 2) fuse, thaw, dissolve, కరగించు. 3) soften, (మనసు) మెత్తపరచు. –*vi.* 4) dissolve, కరగు. 5) become liquid, కరగిపోవు. 6) to soften, become tender, మెత్తపరచు, కరిగించు.

**melt'ing,** **(మెల్టింగ్)** *n.* 1) change of a substance from a solid to a liquid state by heating it or be changed in this way, కరగుట. 2) full of or causing sweet and tender or sentimental emotion, మనసును కరగించుట.

**member,** **(మెంబర్)** ★★★ *n.* 1) somebody who belongs to and participates in a particular group by birth, e.g. a family, species, or social class or by choice e.g. a club, church or organisation, సంఘములో నొకడు. 2) one of the persons composing a society or the like, సామాజికుడు, సభ్యుడు. 3) limb, అవయవము. 4) organ, అంగము, భాగము.

**mem'brane,** **(మెంబ్రెయిన్)** ★ *n.* a thin flexible sheet of tissue connecting, covering lining or separating various parts or organs in animal and plant bodies or forming the external wall of a cell, layer, sheet or tissue, పొర, సన్నటిచర్మము.

**mem'bra'neous, mem'branous,** **(మెంబ్రెయినస్)** *a.* relating to or similar to a membrane, especially in being thin, pliable and often translucent; పొర సం, pert. to or resembling a membrane, పొరవంటి, పొరలు గలిగియున్న.

**me-men'to,** **(మిమెన్టో)** *n.* 1) memorial, souvenir, reminder, జ్ఞాపకార్థమైన గుఱుతు. 2) an object given or kept as a reminder of or in memory of somebody or something, జ్ఞాపిక.

**mem'oir,** **(మెమాయిర్)** *n.* 1) a biography or an account of historical events especially one written from personal memories, చరిత్ర వృత్తాంతము. 2) history, account, స్వయంగా తెలిసికొన్న చరిత్ర. 3) biography, (ఒక మనుష్యుని యొక్క). 4) a short essay, article or report on a scholarly subject usually one in which the writer is a recognised specialist, పాండిత్య స్ఫోరక వ్యాసము.

**memoirs,** **(మెమాయిర్స్)** *n.pl.* somebody's written account of his or her own life or of events in which he or she took part, ఆత్మకథ.

**me-m'orable,** **(మెమొరబల్)** *a.* 1) worthy of being remembered, జ్ఞాపకముంచుకొనదగిన. 2) remarkable, ప్రసిద్ధమైన. 3) important, ముఖ్యమైన.

**memo-ran'dum,** **(మెమొర్యాండమ్)** *n.* (*pl. memoranda*) a record or note to help the memory, a note, a brief entry in a diary etc.

**me-mo'rial,** **(మెమోరియల్)** ★★ *n.* 1) monument, జ్ఞాపకార్థముగా నున్నది. 2) petition, అర్జీ, విన్నపము. –*a.* 3) serving to preserve remembrance, జ్ఞాపకమున నిలిపెడు.

**me-mo'rialist,** **(మెమోరియలిస్ట్)** *n.* one who presents a memorial, అర్జీదారుడు.

**me-mo'rialize,** **(మెమోరియలైజ్)** *vi.* 1) to present a written memorial accompanying a petition to somebody or a group in power, petition, మనవి వ్రాసికొను, అర్జీ వ్రాసికొను. 2) to serve as a memorial to somebody or something with a memorial, జ్ఞాపకార్థము నిర్వహించు.

**mem'orize,** (మెమరైజ్) *vt.* 1) learn by heart, వల్లించు. 2) to commit something to memory, కంఠస్థముచేయు.

**mem'ory,** (మెమరి) ★★★ *n.* recollection, the ability of the mind or of an individual or organism to retain learned information and knowledge of past events and experiences and the retirement, జ్ఞాపకము.

**men,** (మెన్) *n. pl.* of man, మనుష్యులు, జనులు, మగవాండ్రు, human beings belonging to the male sex.

**men'ace,** (మెనస్) *vt.* 1) to behave towards or speak to somebody in a way that threatens బెదరించు, harm, హాని కలిగించు. 2) threaten, భయపెట్టు. –*n.* 3) threatening, బెదిరింపు. 4) threat, భయపెట్టుట.

**men'acingly,** (మెనసింగ్లీ) *adv.* threateningly, బెదిరించునట్లు, బెదిరింపుతో.

**menage',** (మిన్యాజ్) *n.* 1) the training given to horses etc, గుఱ్ఱము మొ. జంతువుల తర్ఫీదు. 2) a group of people living together as a house hold, ఇంటివారు. 3) the running of a house hold, గృహ నిర్వహణ.

**men-ag'erie,** (మిన్యాజరి) *n.* 1) a collection of wild animals for exhibition, మృగ ప్రదర్శనశాల. 2) an enclosure in which wild animals are kept for exhibition, క్రూర మృగములను ఉంచు స్థలము. 3) a diverse, exotic or peculiar group of people or things, విభిన్న జాతులకు చెందినవారు.

**men'agogue,** (మినగాగ్) *n.* medicine that promotes the menstrual flux, ఋతుస్రావమును సరిగా కలుగజేయు మందు.

**mend,** (మెన్డ్) ★ *vt.* 1) to work on something that is damaged or defective and return it to its original or satisfactory condition, చక్కబెట్టు. 2) make something more acceptable, బాగుచేయు. 3) correct, దిద్దు. 4) repair, మరమ్మతు చేయు. –*vi.* 5) improve, గుణమగు. 6) become improved, చక్కబడు, బాగుగ.

**mend-able,** (మెన్డబుల్) *a.* improvable, corrigible, బాగుచేయదగిన, చక్కపెట్టదగిన.

**men-dac'ious,** (మెండేషియస్) *a.* 1) having lied in the past, or prone to lying at any time, అబద్ధమాడెడు. 2) lying, false, మోసము చేసెడు.

**men-dac'ity,** (మెండ్యాసిటి) *n.* 1) deliberate untruthfulness, అబద్ధము. 2) falsehood or a lie, అబద్ధములాడు గుణము.

**mend'er,** (మెండ(ర్)) *n.* 1) somebody who works on something to return to its original or satisfactory condition, బాగుచేయువాడు. 2) repairer, చక్కబెట్టువాడు.

**men'dicancy,** (మెండికన్సి) *n.* 1) begging, for and living on alms, భిక్షావృత్తి. 2) beggary, యాచన.

**men'dicant,** (మెండికంట్) *n.* 1) somebody who begs for money, usually in the street, భిక్షకుడు. 2) beggar, బిచ్చగాడు. –*a.* 3) begging, యాచించు. *adj.* 4) begging for and living on alms, యాచనము. 5) mendicancy, భిక్షత్వము.

**men'ial,** (మీనియల్) *a.* 1) suitable, typical of or relating to a servant or servants, సేవకుడైన. 2) performing low service, serving, దాసత్వము చేసెడు. 3) servile, low, mean, నీచమైన. –*n.* 4) one employed in low service, సేవకుడు, పరిచారకుడు. 5) a domestic servant, పరిచారకుడు. 6) somebody employed to do work that requires no skill or training, చాకిరివాడు.

**men'sal,** (మెన్సల్) *a.*1) occurring monthly, నెలకొకసారియైన. 2) monthly, మాసికమైన. 3) used or done at the meal table or connected with eating meals, భోజన సంబంధమైన, భోజనము వద్ద జరిగిన.

**men-ses,** (మెన్‌సెస్) *n. pl.* 1) the catamenial or menstrual discharge of a woman, ముట్టు, అంటు, ఋతువు. 2) monthly, నెలకొకసారి కలుగునట్టి. 3) pert. to the menses, menstruous. Men'struant, అంటు సం. *a.* 4) subject to menstruation. men'struate, ముట్టగుచున్న. *vi.* 5) discharge the menses, have the catamenal flow. menstrua'tion, ఋతిమతియగు, అంటగు. *n.* 6) the discharge of the menses. men'struous, ఋతుస్రావము. *a.* 7) having the monthly flow or discharge, menstruating, అంటుగానున్న, ముట్టైన. 8) catamenial, అంటు సం.

**men'struum,** (మెన్‌స్ట్రూమ్) *n.* a solvent especially one used to extract compounds from plant or animal tissue or in the preparation of drugs, కరగగొట్టెడు పదార్థము.

**men'sural,** (మెన్సురల్) *a.* pert. to or involving measurement or measurable values, కొలత సంబంధమైన.

**men'su-ra'tion,** (మెన్సురేషన్) *n.* 1) the act, process or skill of measuring something, కొలత. 2) applied geometry, the calculation of geometric quantities such as length, area, and volume from dimensions and angles that are already known, కొలతను గురించిన శాస్త్రము.

**men'tal,** (మెంటల్) ★★★ *a.* 1) relating to the mind, found in or occurring in the mind, మానసికమైన. 2) carried out in the mind without any physical action or the use of any physical aid, intellectual, మనస్సంబంధమైన, మనోభవమైన. 3) pert. to the chin, చుబుకము సం.

4) having a psychic disorder, పిచ్చిగల. 5) extremely unintelligent or silly, తెలివిలేని. 6) affected by extreme distress, anxiety, anger or other emotional reaction to somebody or something, తీవ్రమానసిక ప్రకోపముగల. 7) m. arithmetic. = నోటిలెక్క

**men-tally,** **(మెంటలీ)** *adv.* intellectually, మనస్సులో.

**men-t'ion,** **(మెన్షన్)** ★★★ *vt.* 1) speak briefly of, name, refer or allude to, ఉదాహరించు, చెప్పు. –*n.* 2) brief reference, allusion or statement, speaking, చెప్పుట, ఉదాహరించుట, అనుట. 3) Favourable m. = అనుకూల సంభాషణము.

**men'tor,** **(మెంట(ర్))** *n.* 1) adviser, monitor, counsellor, ఉపదేశకుడు. *vt.* 2) to act as a mentor to somebody especially to somebody who is younger in age, ఉపదేశము చేయు, బోధించు.

**men-to'rial,** **(మెంటోరియల్)** *a.* acting as a mentor to somebody, ఉపదేశమైన, బుద్ధి కఱపెడు.

**menu,** **(మెను)** ★★ *n.* 1) a bill of fare, a list of the dishes that can be ordered in restaurant or that are to be served at a formal meal, వండిన



పదార్థముల జాబితా. 2) a list on a computer screen of the various options available to the user of a program or function, కంప్యూటర్‌లో ప్రోగ్రాముల జాబితా.

**me-phitic,** **(మెఫిటిక్)** *n.* offensive to the smell, noxious, poisonous, pestilential, కంపుకొట్టెడు, ప్రాణహానికరమైన.

**mer'cantile,** **(మార్కంటయిల్)** *a.* 1) pert. to merchants or trade, వర్తక సం., 2) m. agency = వ్యాపార వర్తకాలయము. 3) m. law = వ్యాపార ధర్మసూత్రము. 4) m. marine = వ్యాపార నౌకాదళము.

**mer'cenary,** **(మార్సినరీ)** *a.* 1) serving for pay, కూలికి పనిచేసెడు. 2) hireling, జీతము కొరకే చేసెడు. 3) moved by the love of money, paid, hired, venal, sordid, ద్రవ్యాశచేత నీచ కార్యమునకు సమ్మతించెడు. –*n.* 4) one who is hired into foreign service for money, కూలి కొఱకే పనిచేయువాడు, జీవనమునకై పరరాజ్యపు సేవలో చేరినవాడు. 5) a professional soldier paid to fight for an army other than that of his or her country, ధనము కొరకు సైనికునిగా చేయువాడు.

**mer-cer,** **(మార్స(ర్))** *n.* a dealer in textile fabric, cloth merchant, especially in silks and other fine cloth especially formally, బట్టల వర్తకుడు.

**mer'cerise,** **(మార్సరైజ్)** *vt.* to treat cotton or thread with an alkali to strengthen it and make it so as to appear like silk, నూలును పట్టువలె కనబడునట్లు చేయు.

**mer'cery,** **(మార్సరి)** *n.* trade in fabrics, బట్టలవరస లేక వర్తకము.

**mer'chandise,** **(మార్కండయిజ్)** *n.* 1) goods bought and sold for profit, trade, వర్తకము. 2) goods; Merchandising, వర్తకము, సరుకు. *n.* 3) the promotion of a product by developing strategies for packaging, displaying and publicizing it, అమ్మకము, విధానము. 4) commercial products that are developed as spin offs from the success of a film, TV programme sports team or event, వ్యాపార ఉత్పత్తులు.

**mer'-chant,** **(మర్చంట్)** ★ *n.* 1) trader, shopkeeper, వర్తకుడు, వ్యాపారస్థుడు. –*a.* 2) pert. to trade, వర్తక సంబంధమైన.

**mer'chantman,** **(మార్చంట్‌మన్)** *n.* a trading vessel or merchant ship, వర్తకపు ఓడ.

**mer'chantry,** **(మార్చెంట్రీ)** *n.* trade of selling and buying of goods for profit, వర్తకము.

**mer'ciful,** *a.* 1) showing mercy or compassion to somebody, దయాళువైన. 2) kind, దయగల. 3) compassionate, కృపగల.

**mer'ciless,** **(మె(ర్)సిలెస్)** *a.* showing no mercy or compassion towards somebody or something, cruel, unmerciful, నిర్దయాత్మకమైన.

**mercu'rial,** **(మెర్క్యూరియల్)** *a.* 1) pert. to quicksilver, పాదరస సం. 2) containing or caused by mercury, పాదరసముగల. 3) formally a drug or chemical preparation containing mercury, పాదరసముగల ఔషధము. 4) lively, witty, fast talking and likely to do the unexpected, ఉత్సాహంగా ఊహకు అతీతంగా ఉన్న.

**mer-cu'rify,** **(మెర్క్యూరిఫై)** *vt.* to add mercury, పాదరసము చేర్చు.

**mer'cury,** **(మెర్క్యూరి)** *n.* 1) a poisonous heavy silver white metallic chemical element that is liquid at room temperature, quick silver, పాదరసము. 2) a star, the smallest planet in the solar system and the one nearest to Sun, బుధుడు (గ్రహము). 3) the Roman God of commerce and rhetoric who also acted as a messenger between humans and gods, రోమనుల ఒక దేవుడు. *a.* 4) pert. to quick silver, పాదరసము సం. 5) sprightly, ఉత్సాహముగల. 6) fickle, volatile, చపలమైన. 7) money-making, ద్రవ్యాశగల. 8) white sublimate of m. = రసకర్పూరము.

**mer'cy,** (మె(ర్)సీ) ★ *n.* 1) compassion, కరుణ. 2) kindness or forgiveness shown to an offender or to somebody a person has power over, కృప. 3) pity, grace, clemency, tenderness, దయ. 4) fountain of m. = కరుణాకరుడు, దయాసాగరుడు. 5) object of m. = కృపా పాత్రుడు. 6) show m. = దయచూపు. 7) m. oh! king = రాజా! రక్షింపుము, రక్షింపుము. 8) cry m. = క్షమించుమని వేడుకొను.

**mere,** (మియ) ★★ *a.* 1) just what is specified and nothing more, వట్టి, కేవలము. 2) by itself and without anything more, మాత్రము, ఉత్త. 3) bare, pure, simple, unmixed, absolute, unqualified, శుద్ధ. *n.* 4) a body of standing fresh water, especially a lake or pool, చెఱువు. 5) boundary, సరిహద్దు. 6) by m. touch = స్పర్శవలన.

**mere'ly,** (మియర్లీ) ★★★ *adv.* 1) only, ఊరకే, మాత్రము. 2) as described and nothing more, barely, ఉత్తనే.

**mere-tri'cious,** (మెరిట్రిషస్) *a.* 1) alluring by false show, కృత్రిమ శోభవలన మోహింపజేసెడు. 2) attractive in a superficial or vulgar manner but without real value, పైపైన మోహింపచేయు.

**merge,** (మా(ర్)జ్) ★★ *vt.* to combine, unite, కలుపు, ఒకటిగా చేయు.

**me-rid'ian,** (మారిడియన్) *n.* 1) an imaginary line between the north and south poles that crosses the equator at right angles, రేఖాంశ రేఖ, యామ్యోత్తర రేఖ, మధ్యాహ్నరేఖ. 2) the peak or a highest point. e.g. of development or success, ఉచ్చము, గొప్ప స్థితి, మధ్యాహ్నపు, ఉత్కృష్టమైన. 3) celestial m. = మధ్యాహ్నరేఖ, 4) prime m. = ప్రధాన మధ్యాహ్న రేఖ.

**me-rid'ianal,** (మరిడియనల్) *a.* 1) along, belonging to, relating to or like the meridian, మధ్యాహ్న సం. 2) typical of or located in the South especially Southern Europe, దక్షిణ ప్రాంతములకు చెందిన. *n.* 3) somebody born or living in the south especially the south of France, దక్షిణ ప్రాంతీయుడు.

**me-ri'no,** (మెరీనో) *n.* 1) a sheep of breed originally from Spain that is bred for its wool, స్పెయిను దేశపు ఒక జాతి గొఱ్ఱె. 2) a fine yorn or fabric made from the wool of the merino sheep often mixed with cotton, ఈ గొఱ్ఱె వెంట్రుకలతో చేసిన బట్ట. 3) the long fine yarn or wool of the merino sheep, మెరినో గొఱ్ఱె ఉన్ని.

**mer'it,** (మెరిట్) ★★ *n.* 1) a good or praise worthy characteristic that somebody or something has, గుణము. 2) value that deserves respect and acknowledgement, యోగ్యత. 3) worth, శ్రేష్ఠత. 4) spiritual reward, పుణ్యము, సుకృతము. – *vi.* 5) deserve, to be worthy of or earn something, పాత్రుడగు.

***synonyms :*** advantage, credit, talent.
***antonyms :*** defect, demerit, fault.

**mer'ited,** (మెరిటిడ్) *a.* deserved, తగిన, అర్హమైన.

**mer'itedly,** (మెరిటిడ్‌లీ) *adv.* deservedly, తగినట్లుగా.

**mer'i-torious,** (మెరిటోరియస్) *a.* 1) deserving honour and recognition, worthy, యోగ్యతగల. 2) having spiritual merit, పుణ్యముగల.

**mer'lin,** (మెర్లిన్) *n.* a small dark falcon found throughout northern hemisphere that has broad black band on the end of its tail, తురుముంతి డేగ.

**mer'maid,** (మామెయిడ్) *n.* a mythical sea creature with the head and upper body of a woman and the tail of a fish instead of legs, సముద్రకన్యక, కవికల్పిత నాగ కన్యక.

**mer'man,** (మా(ర్)మన్) *n.* a mythical sea creature with the head and upper body of a man and the tail of a fish instead of legs, నాగపురుషుడు.

**mer'rily,** (మెరిలీ) *adv.* gaily, in a mood full of or showing lively cheerfulness or enjoyment, funny and amusingly, సంతోషముగా, ఉల్లాసముగా.

**mer'riment,** (మెరిమెంట్) *n.* 1) gaiety, వేడుక. 2) mirth, ఉల్లాసము. 3) frolic, సంతోషము. 4) hilarity, సంభ్రమము.

**mer'ry,** (మెరీ) *a.* 1) gay, jovial, sportive mirthful, hilarious, blithe, vivacious, jocund, convivial, ఉల్లాసముగల, సంతోషముగానున్న, ఆనంద ముగానున్న. 2) causing mirth, gladness, or laughter, వినోదకరమైన, హాస్యకరమైన, నవ్వించెడు. 3) make m. = ఉల్లాసముగానుండు, వేడుకచేయు.

***synonyms :*** carefree, frolicsome, gleeful.
***antonyms :*** gloomy, serious, sober.

**mer'ry-an'drew,** (మెరియాండ్రూ) *n.* a baffoon, clown or jester, హాస్యగాడు.

**mer'ry-go-round',** (మెరిగోరౌండ్) *n.* 1) a fair ground or amusement park ride with a rotating circular plat form fitted with seats that are usually shaped like animals such as horses and move up and down to music, రంగులరాట్నము. 2) a busy or continuous cycle of fast paced activities or events, సుడివంటి అనేక కార్యక్రమాలు.

**mer'ry-make',** **(మెరిమేక్)** *vi.* make merry, be jolly, వేడుకచేయు.

**mer'ry-mak'ing,** **(మేరిమేకింగ్)** *n.* 1) merriment, lively celebration, fun or enjoyment, పండుగ, వేడుక. –*a.* 2) jolly, convivial, ఉల్లాసమును కలుగజేసెడు.

**mer'sion,** **(మ(ర్)షన్)** *n.* a dip in water, మునుగుట, మునుక.

**mesaticephal'ic,** **(మెసటిసెఫాలిక్)** *a.* intermediate between dolichocephalic and brachycephalic, వాటమైన కపాలము గల.

**mes'dames',** **(మెయిడామ్)** *n. pl.* of *Madame* and *Madam*, plural of Mrs. మహిళలు.

**meseems',** **(మీసీమ్జ్)** *n. impers.* it seems to me, కాబోలు, నాకు తోచుచున్నది.

**mes'enery,** **(మెసనరీ)** *n.* a membrane that supports an organ or body part, especially a double layered membrane of the peritoneum attached to the back wall of the abdominal cavity that supports the small intestine, పేగులను వాని స్థలమందు నిలిపెడు చర్మపు పొర.

**mesh,** **(మెష్)** *n.* 1) material or a piece of material made of plastic, thread or wire woven together like a hat, వలకన్ను. 2) the opening between the threads of a net, వలరంధ్రము. 3) net, వల. –*vt.* 4) catch in a net, వలలో చిక్కించు. 5) to fit or work closely or well together, or make things work closely or well together, దగ్గరగా కట్టు. 6) to catch or entangle somebody or something or become caught on entangled in a mesh, వలలో బంధించు.

**mesh'y,** **(మెషీ)** *a.* formed like network, netted, reticulated, వలవలె చేయబడిన.

**mes-meric, mes-mer'ical,** **(మెస్మిరిక్, మెస్మిరికల్)** *a.* 1) pert. to or induced by mesmerism, వశీకరణ సం., మాంత్రికమైన. 2) completely absorbing some- body's attention, పూర్తిగా ఒకని దృష్టినిలోగొనిన.

**mes'merism,** **(మిస్మిరిజ్మ్)** *n.* 1) the power to fascinate somebody in a way that is almost hypnotic, వశీకరణము. 2) the art of influencing the will of another through animal magnetism, వశ్యము, ఆకర్షణము, మంత్రవిద్య.

**mes'merist,** **(మెస్మరిస్ట్)** *n.* one who practises mesmerism, విశ్వవిద్య తెలిసినవాడు, మాంత్రికుడు.

**mes'merise,** **(మెస్మరైజ్)** *vt.* 1) to fascinate somebody or absorb all of somebody's attention, వశ్యపు మైకమును కలిగించు. 2) to hypnotize something formerly in a way believed to involve animal magnetism, మంత్రించు.(వశీకరణము).

**mess,** **(మెస్)** ★★ *n.* 1) a meal eaten together by a group of people, especially members of the armed forces, students in a hostel etc. food, భోజనము, ఆహారము. 2) dine together, కలిసి భోజనము చేయుట. 3) a disorderly mixture, తారుమారు. 4) confused state, చిక్కు –*vt.* 5) take meals in company with others, భోజనముచేయు, పొత్తుగా భోజనముచేయు.

**mes'sage,** **(మెసిజ్)** ★★★*n.* 1) commnication, in speech writing or signals, చెప్పి పంపిన సమాచారము. 2) a lesson, moral or important idea that somebdoy wants to communicate, నీతి లేక ఉపదేశం. 3) the mission or errand of a messenger, చేయవలసిన పని.

**mes'senger,** **(మెసింజ(ర్))** ★ *n.* 1) some one who bears a message or messages between people, వర్తమానము తీసికొనుపోవువాడు, దూత. 2) somebody who is employed to carry messages especially an employee of a courier or telegram delivery service or a government courier, కూలీకి నియమించిన వార్తాహరుడు. 3) somebody who runs an errand, చిన్నచిన్న పనులు చేయువాడు.

**mes-si'ah,** **(మెస్సైయా)** *n.* 1) in Christianity Jesus Christ regarded as the Messiah prophesied in the Hebrew Bible, ఏసుక్రీస్తు. 2) somebody regarded as or claiming to be a saviour or liberator of a country, people or the world, విముక్తి ప్రదాత.

**mes'sieurs,** **(మెస్జా)** *n. pl.* abbreviated to Messrs. which is used as the *pl.* of Mr, పెద్ద మనుష్యులు.

**mess'mate',** **(మెస్మాట్)** *n.* somebody with whom somebody regularly eats, especially in a hostel or in a military mess, కూడి లేక సహపంక్తి భోజనము చేయువాడు.

**mess'uage,** **(మెస్యూజ్)** *n.* a dwelling with its out buildings and the surrounding land that is used by the dwelling's occupants, నివాస స్థానము, కాపురముండెడి యిల్లు.

**met,** **(మెట్)** *p.t. & p.p.* of meet.

**meta-car'pal,** **(మెటాకార్పల్)** *a.* 1) relating to or belonging to the mate carpals, పాణిక సం. *n.* 2) the set of fine long bones (metacarpals) in the human hand between the wrist and digits or the similar bones in a vertebrate animal's forefoot, పాద భాగము లేక అరచేతి భాగమందుగల ఎముకలు.

**meta-car'pus, (మెటాకార్పస్)** *n.* the set of five long bones (metacarpals) in the human hand between the wrist and fingers; పాద భాగము, అరచేతి భాగము, the region between the wrist and the digits of the forefoot or hand of a vertebrate animal, పాణికము, చేతిలోని ఎముకలు.

**metach'ronism, (మెటాక్రోనిజ్మ్)** *n.* the anachronism of placing an event after its real time, ఒక కార్యము నిజముగా జరిగిన కాలమునకు తరువాతి కాలమందు జరిగినట్లు చెప్పుట.

**metagastric, (మెటాగ్యాస్ట్రిక్)** *n.* the front or fore part of the abdomen or intestines, కడుపు (అన్నకోశపు) ముందరి భాగము.

**met'age, (మెటిజ్)** *n.* 1) a charge for measuring an official measurement of the contents or weight of a load. e.g. of coal or grain, కొలతకూలి. 2) the official measurement of the contents of weight of a load. e.g. of coal or grain, అధికారిక కొలత.

**metagnos'tic, (మెటాగ్నొస్టిక్)** *a.* & *n.* transcending present knowledge, one who holds that there is a supreme being, but that he transcends knowledge, భావాతీతమైన, భావాతీ తుడైన, పరమాత్ముడు గలడనువాడు.

**met'al, (మెటల్)** ★★★ *n.* 1) a chemical element such as copper or iron that is usually solid in form which is usually a good conductor of heat and electricity, is malleable and ductile and has a characteristic lustre, లోహము. 2) iron ore, ధాతువు. 3) courage, ధైర్యము. 4) broken stones used in repairing roads, కంకరఱాళ్లు. *–vt.* 5) cover with broken stones, కంకర ఱాళ్ళతో కప్పు. 6) cover with iron, metals etc., ఇనుము. లోహములతో కప్పు. 7) base m. = మూల ధాతువు. 8) coarse m. = అపరిష్కృత ధాతువు. 9) fine m. = పరిష్కృత ధాతువు. 10) heavy m. = భారమైన ధాతువు. 11) light m. = లఘుధాతువు. 12) noble m. = ఘన ధాతువు.

**me-tal'lic, (మెటాలిక్)** *a.* 1) pert. made of or constituting to or consisting of metal, లోహముతో చేసిన. 2) typical of a metal, లోహము యొక్క. 3) shiny and highly reflective, మెరుపుగల. 4) like the sound of a metal object hitting or knocking against something, ఒకదానికి ఒకటి కొట్టుకొను ధ్వని వంటి ధ్వనిగల.

**met'alling, (మెటాలింగ్)** *n.* the process of making or repairing roads with broken stones or other materials, బాట మొ. స్థలములను కంకర వేసి దట్టి చేయుట.

**metallography, (మెటలోగ్రఫి)** *n.* the study of the composition and microscopic structure of metals, లోహ నిర్మాణశాస్త్రము: లోహముల యొక్క నిర్మాణము, సూక్ష్మదర్శినిచే చూడబడే అణువుల ఏర్పాటును తెలిపే శాస్త్రము.

**met'al-lurgist, (మెట్యాలజిస్ట్)** *n.* one who works in metals or in extracting metal from its minerals, లోహ శోధన తెలిసినవాడు.

**met'al-lur'gy, (మెట్యాలజి)** *n.* the art or study of working metals, the structure and properties of metals their extraction from the ground and the procedures for refining, alloying and making things from them, లోహ శోధనపు పని.

**met'a-mor-phic, (మెటామార్ఫిక్)** *a.* subject to change, changeable, రూపము మారెడు.

**meta-mor'phose, (మెటామార్ఫోజ్)** *n.* 1) change of form, మాఱురూపు. *–vt.* 2) change into a different form, రూపమును మార్చు. 3) relating to or involving a change in physical structure of rock that results from long term heat and pressure especially a change that increases the rock's hardness and crystalline structure, రూపాంతర పరివర్తన చెందు.

**meta-mor'phosis, (మెటామార్ఫోసిస్)** *n.* Metamorphose; భౌతిక రూపములో మార్పు, to undergo or make somebody or something undergo a complete or marked change of physical form, structure or substance; గుణములో మార్పు, change of appearance or character.

**met'aphor, (మెటఫ(ర్))** ★ *n.* a figure of speech in which a comparison is implied or the application of word or phrase to somebody or something that is not meant literally but to make a comparison. e.g. saying that somebody is a tiger, రూపకాలంకారము.

**meta-phor'ic, meta-phor'ical, (మెటఫరిక్, మెటఫరికల్)** *a.* 1) pert. to or containing a metaphor, ఉపమానముగా చెప్పబడిన. 2) m. use = రూపకాలంకారకృతమగు ప్రయోగము.

**met'aphrase, (మెటాఫ్రేజ్)** *n.* 1) a word for word translation of something, ప్రతిపద భాషాంతరము లేక అనువాదము. *vt.* 2) to translate something especially a word for word, ప్రతి పదమును భాషాంతరీకరణము చేయు. 3) to change the wording of a text, భాషలో పదములను మార్చు.

**meta-physic, meta-phys'ical, (మెటఫిజిక్, మెటఫిజికల్)** *a.* 1) based on speculative reasoning and unexamined assumptinous that have not been logically examined or confirmed by observation, తత్త్వవిచార సం., అప్రత్యక్షమైన. 2) extremely abstract or theoretical, మూర్తిమంతముకాని.

**meta-physi'cian,** **(మెటాఫిజీషియన్)** *n.* somebody who is an expert in metaphysics, తత్త్వ విచారకుడు.

**meta-phy'sics,** **(మెటాఫిజిక్స్)** *n. sing.* 1) the ultimate underlying principles or theories that form the basis of a particular field of knowledge, తత్త్వము. 2) the branch of philosophy concerned with the study of the nature of being and being's existence, time and space and causality, వేదాంతము. 3) abstract discussion or thinking, ontology, philosophy, అమూర్త భావనల చర్చ.

**me-tath'esis,** **(మెటాథీసిస్)** *n.* 1) a reversal of the order of two sounds or letters in a word either as a mispronunciation or as a historical development, అక్షర వ్యత్యయము, వర్ణ విప్లుతి.

**mete,** **(మీట్)** *vt.* 1) to measure, కొలతచూచు. –*n.* 2) measurement, కొలత.

**metemp'sy-cho'sis,** **(మెటింప్సికోసిస్)** *n.* 1) transmigration of the soul, పునర్జన్మము. 2) transmigration of the soul, reincarnation, దేహాంతరము నెత్తుట.

**me'teor,** **(మీటియ(ర్))** *n.* 1) a mass of rock from space that burns up after entering the earth's atmosphere, ఉల్క, ఆకాశమందు పడిపోవుచున్నట్లుగుపడు నక్షత్రమువంటి జ్యోతి. 2) the fall of a m.= ఉల్కాపాతము.

**meteorite,** **(మీటియోరైట్)** *n.* a mass of rock that has reached the earth from outer space, రోదసి నుండి భూమిపై పడిన ఉల్క యొక్క శిల.

**meteoritics,** **(మీటియోరిటిక్స్)** *n.* the scientific study of meteors and meteorites, ఉల్క యొక్క శకలముగా రోదసి నుంచి భూమిపై పడిన శిలాఖండము.

**meteorioid,** **(మీటియోరాయిడ్)** *n.* a mass of rock in space often a remnant of a comet, that becomes a meteor when it enters the earth's atmosphere and a meteorite when it falls to earth, రోదసిలో మిగిలిపోయిన శకలము.

**me-ter,** **(మీట(ర్))** ★ *n.* 1) a device that measures and records the quantity or flow of something such as electricity, gas, water, distance or time, కొలుచునది, కొలత యంత్రము. 2) measurer, మాత్రి. 3) rhythmical arrangement of words into verses, గుణము, ఛందము, ఛందస్సు. 4) verse, measure, వృత్తము, పద్యము. 5) inches, ఒక కొలత. -*vt.* 6) to measure the amount or flow of something such as electricity or water, using a metre, ఒక పదార్థమును కొలుచు.

**me-thinks',** **(మిథిన్క్స్)** *v. impers.* it seems to me, నాకు తోచుచున్నది.

**meth'od,** **(మెథడ్)** ★★★ *n.* 1) orderly thought, action or technique, క్రమము. 2) a way of doing something or carrying something out especially according to a plan, పద్ధతి. 3) system, rule, ఏర్పాటు. 4) the body of scientific or systematic techniques used by a particular discipline, especially a scientific one, విధము. 5) orderly thought, action or technique, mode, manner, రీతి, మార్గము.

**method'ic, method'ical,** **(మిథాడిక్, మిథాడికల్)** *a.* 1) systematic, క్రమముగా ఏర్పఱుపబడిన. 2) systematic, orderly, ఒక పద్ధతిననుసరించెడు.

**meth'odism,** **(మెథడిజ్మ్)** *n.* the doctrines, principles or organization of the Methodist Church or a specific feature of this church, క్రీస్తుమతమందొక తెగ.

**meth'odist,** **(మెథడిస్ట్)** *n.* 1) a member of the Methodist church, క్రీస్తు మతమందొక తెగవాడు. *adj.* 2) relating to Methodism or membership of the Methodist church, మెథడిస్టు అను క్రైస్తవశాఖకు చెందిన.

**meth-odize,** **(మెథడైజ్)** *vt.* reduce to a method set in proper or convenient order, ఒక క్రమమున ఏర్పఱచు.

**me-thought,** **(మిథాట్)** *p.t.* of methinks, నాకు తోచెను, నాకు అనిపించెను.

**methy'l,** **(మెథిల్)** *n.* containing the group of atoms $CH_3$, గుగ్గిలపు అరకు, *adj.* మీథేన్ వాయువు కలిగి ఉన్న.

**methy'late,** **(మెథిలేట్)** *vt.* 1) to mix something with methanal, సురాసారములో (మిథనాల్‌లో) గుగ్గిలము కలుపు. 2) to replace one or more hydrogen atoms in a molecule with the methyl group, హైడ్రోజన్ (ఒకటి లేక రెండు) పరమాణువుల స్థానములో మిథైలు వర్గమును ప్రవేశపెట్టు.

**methy'lated-spirit,** **(మెథిలేటిడ్ స్పిరిట్)** *n.* ethanol with methanol added, to make it undrinkable and coloured with a violet dye used as a fuel and insolvents, కాష్టార్కము, ఇథనాల్‌తో మిథనాల్‌ను కలిపి త్రాగుటకు వీలుగాకుండ చేయు.

**me-ton'ymy,** **(మెటానమి)** *n.* a figure of speech in which an attribute of something is used to stand for the thing itself. e.g. laurels when it stands 'for glory' or 'brass', when it stands for 'military officers', అన్యాపదేశము లక్షణము.

**me'tre,** (మీట(ర్)) ★★★ *n.* Meter, 1) the basic SI unit of length, equivalent to approximately 1.094 yards or 39.37 inches originally based on a metre long platinum-iridium bar kept in Paris, మీటరు. 2) an arranged pattern of rhythm in a line of verse, ఛందో విధానము.

**met'ric, met'rical,** (మెట్రిక్, మెట్రికల్) ★ *a.* 1) relating to measurement using the metric system of measurement, కొలత సం. 2) consisting of verses or relating to or using poetic metre, ఛందోబద్ధమైన.

**me-trop'olis,** (మెట్రోపొలిస్) *n.* 1) the chief city, రాజధాని. 2) capital, a very large city often the capital or chief urban centre of a country, state or region, ప్రధాన నగరము. 3) the centre or principal place for a particular activity, ఒక కార్యక్రమానికి కేంద్ర స్థానము.

**metro-pol'itan,** (మెట్రోపోలిటన్) ★★ *a.* 1) belonging to the metropolis, రాజధాని, సం., రాజధాని యందు నివసించెడు. 2) constituting a large urban area, usually including a city and its suburbans and outlying areas, పెద్ద మహా నగరమునకు చెందిన.

**met'tle,** (మెటెల్) *n.* 1) courage, spirit or strength of character, తేజస్సు, వీర్యము, పౌరుషము. 2) spirit, courage, constitutional ardor, fire, ఉత్సాహము, చుఱుకు,ధైర్యము. 3) temper, quality, సత్తువ, సరకు, సారము. 4) stuff, material, the particular metal and emotional character unique to an individual, ఒక వ్యక్తి యొక్క విశిష్ట భావాత్మక, మానసిక శక్తుల సమాహారము.

**met'tled, met'tlesome,** (మెటిల్డ్, మెటిల్‌సమ్) *a.* high-spirited, ardent and courageous, వీర్యము గల.

**mew,** (మ్యూ) *n.* 1) the highpitched cry of a cat or kitten, పిల్లికూత. 2) cage, గూడు. –*vt.* 3) shut up, confine, గూటిలో బెట్టు. –*vi.* 4) to moult or shed feathers, (పిల్లి) కూయు, రెక్కలు విదిలించి వదల్చుకొను.

**mewl,** (మ్యూల్) *vi.* to whimper or cry weakly, నొప్పిచేత మూలుగు, ఏడ్చు.

**mez'zo-for'te,** (మెజోఫోర్టే) *a. & adv.* rather loud, moderately, loudly, కొంచెము బిగ్గరగా.

**mi'asm, mias'ma,** (మియాజమ్, మియాజ్మా) *n.s. (pl. miasmata)* 1) a harmful or poisonous emanation, especially one caused by burning or decaying organic matter, రోగకారియైన విషవాయువు. 2) an unwholesome or menacing atmosphere, భరించలేని వాతావరణము.

**mi'ca,** (మైకా) *n.* black m. = any of several shiny silica mineral that occur in igneous and metamorphic rocks, వజ్రాభ్రకము, కృష్ణాభ్రకము, అభ్రకము.

**mi-ca'ceous,** (మైకాసియస్) *a.* relating to, typical of or made of mica, అభ్రక సం.

**mice,** (మయిస్) *n. pl.* of mouse; small rodents found all over the world, చిట్టెలుకలు.

**mich'aelmas,** (మికిల్‌మస్) *n.* Christian holy day on September, 29 celebrating the feast of St. Michael, the Archangel, సెప్టెంబర్ 29వ తేదీని వచ్చు రోమన్ కాథలిక్కుల పండుగ.

**mic'kle,** (మికిల్) *a.* 1) much, abundant or great, అధికమైన. *adv.* 2) greatly or much, గొప్పగా, ఎక్కువగా.

**mi'crobe,** (మయిక్రోబ్) *n.* germ, a microscopic organism especially one that transmits a disease, రోగకారక సూక్ష్మక్రిమి.

**mi'crocosm,** (మయిక్రోకోజ్మ్) *n.* a little world, *opp.* to *Macrocosm*, a miniature copy of something especially when it represents or stands for a larger whole, సూక్ష్మ ప్రపంచము.

**mi'crom'eter,** (మైక్రోమీట(ర్)) *n.* an instrument for measuring minute distances, small diameters, thicknesses or angles to a high degree of accuracy, అతి సూక్ష్మమైన వానిని కొలుచు సాధనము.

**mi'crophone,** (మైక్రోఫోన్) ★ *n.* an instrument for intensifying feeble sounds, చిన్నధ్వనిని పెద్దదిగా వినబడునట్లు చేయు సాధనము.

**mi'croscope,** (మైక్రోస్కోప్) ★ *n.* an optical instrument which magnifies minute objects by using a lens or a system of lenses, అతిసూక్ష్మ వస్తువులను పెద్దవిగా కనబఱచు యంత్రము.




**micro'scopic, micro-scop'ical,** (మైక్రోస్కోపిక్, మైక్రోస్కోపికల్) *a.* 1) invisible without the use of a microscope, ఉత్తకంటికి తెలియని. 2) very small, అతిసూక్ష్మమైన. 3) using or involving a microscope, సూక్ష్మ దర్శినిని వాడవలసిన.

**mi-cros'copy,** (మైక్రోస్కోపి) *n.* 1) the study and design of microscopes, కంటికి తెలియని సూక్ష్మ వస్తువులను యంత్రముతో శోధించుట. 2) an investigation observation or experiment that involves the use of a microscope, సూక్ష్మదర్శినిని ఉపయోగించి ప్రయోగించుట.

**mid,** (మిడ్) *a.* 1) middle, నడిమి, మధ్యమైన. 2) in the centre or half way through something, మధ్య మార్గమున.

**mid'day,** (మిడ్‌డే) ★ *n.* 1) twelve o' clock, noon or the period around the middle of the day, మధ్యాహ్నము. –*a.* 2) pert. to noon, మధ్యాహ్నపు.

**mid'dle,** (మిడిల్) ★★★ *a.* 1) central, mean, నడిమి. –*n.* 2) the part between or halfway between the beginning and end of a period of the time or an event, మధ్యము. 3) the part or position furthest from the sides, edges or ends of something, మధ్యభాగము. 4) mean part or point, నడుము.

**mid'dle-aged,** (మిడిల్‌యేజ్డ్) ★ *a.* 1) being between youth and old age, మధ్య వయస్సుగల. 2) characterised by the behaviour, attitudes, lifestyle or interests considered typical of middle age especially steadiness, conventionality or old fashionedness, మధ్య వయస్సువారికి చెందు ప్రత్యేకత గల.

**mid'dle-man,** (మిడిల్ మ్యాన్) *n.* broker, a trader who buys goods from a producer and then sells them to retailers or consumers, go-between, somebody who acts as a negotiator or intermediary, మధ్యస్థుడు, దళారి.

**mid'dle-most,** (మిడిల్ మోస్ట్) *a.* 1) midmost, situated at or nearest the centre of something, నడుమనున్న, నడిమి. *adv.* 2) in the middle or midst of something, మధ్యలో.

**mid-dling,** (మిడ్‌లింగ్) *a.* of middle rank, మధ్య తరగతియైన.

**midge,** (మిడ్జ్) *n.* a kind of fly, a small slender flying insect that occurs globally, particularly in swarms or a related biting insect that can transmit blood borne diseases, సన్నదోమ, కొత్తిమెర పురుగు, చీకటి ఈగ.

**mid'heav'en,** (మిడ్ హెవెన్) *n.* the middle part of the sky or the point on the apparent annual path of the sun in the celestial sphere where the meridian is crossed or the sign of the zodiac that contains it, అంతరిక్ష మధ్యము.

**mid'land,** (మిడ్‌ల్యాండ్) *a.* 1) interior part of a country, distant from the sea-coast, భూమధ్యమున నున్న. 2) relating to or being in the middle or interior of a country, మధ్య భాగమునకు చెందిన.

**mid-'life',** (మిడ్‌లైఫ్) *n.* the period in somebody's life when the person is no longer considered young, usually between 40 to 60, నడిమి వయస్సు.

**mid-most,**(మిడ్‌మోస్ట్) ★★ *adj.* 1) middlemost, నట్టనడిమి. 2) situated at or nearest the centre of something, మధ్యగాగల. *adv.* 3) in the middle or midst of something, మధ్యలో.

**mid'night',** (మిడ్‌నైట్) *n.* 1) twelve o' clock at night or the period around the middle of the night, అర్ధరాత్రి. 2) a period of intense darkness or gloom, బాగా చీకటిగా ఉండు సమయము, గాఢ నిశీధి. 3) the middle of the night, మధ్యరాత్రి.

**midriff,** (మిడ్‌రిఫ్) 1) diaphragm, ఉదర వితానము. 2) the area of the human body between the chest and the waist, మానవ శరీర ముందుభాగములో మధ్య భాగము. 3) an article of clothing that exposes the stomach area, బొడ్డు భాగమును బయల్పరచు వస్త్రధారణ.

**mid'shipman,** (మిడ్‌షిప్‌మన్) *n.* 1) an officer in the British or other navies who holds rank just above a navel cadet and below a sub-lieutenant, ఓడలో ఒక ఉద్యోగస్థుడు. 2) a student who is training to be a naval officer, నౌకాదళ ఉద్యోగిగా శిక్షణ పొందు ఉద్యోగి.

**midst,** (మిడ్స్ట్) ★ *n.* 1) the central or middle part of something, మధ్యభాగము, నడిమిభాగము. –*adv.* 2) amidst, amid, నడుమను, –*prep.* నడుమను.

**mid'sum'mer,** (మిడ్‌సమ్మర్) *n.* the period of time in the middle of summer, ఎండాకాలము, ఎండాకాలపు మధ్యభాగము.

**mid'way',** (మిడ్‌వే) *n.* 1) halfway between two points, parts or places, త్రోవనడుమ. 2) half way through an event, course of action or period of time, సగము దూరము. 3) the middle of the way, మార్గమధ్యము. –*a.* 4) in the middle of the way, నడుత్రోవలో నున్న, –*adv.* త్రోవనడుమను.

**mid'wife',** (మిడ్‌వయిఫ్) *n.* a woman who assists at child-birth or practises the obstetric art, a female obstetric art, a female obstetrician or accoucheur, మంత్రసాని.

**mid'wifery,** (మిడ్ వైయిఫరీ) *n.* obstetric, assistance at childbirth or parturition, మంత్రసానితనము.

**mid'winter,** (మిడ్‌వింటర్) *n.* the period in the middle of winter, చలికాలపు మధ్య దినములు.

**mid'wood',** (మిడ్‌ఉడ్) *n.* the middle part of a forest, అరణ్య మధ్యము.

**mien,** (మీన్) *n.* 1) appearance, ఆకారము. 2) air, వైఖరి. 3) carriage, కనబడు రీతి. 4) bearing, aspect, manner demeanor, look, ముఖాకృతి.

**might,** (మయిట్) ★★★ *n.* 1) force, శక్తి. 2) ability, సమర్థత. 3) strength, బలము. 4) power, capacity, energy, సామర్థ్యము. 5) violence, force, జోరావరి. 6) with m. and main = *p.t.* of may *aux. v.* పూర్ణశక్తితో.

**might'ily, (మయిటిలీ)** *adv.* 1) with considerable physical power and strength, powerfully, బలముగా. 2) to a great extent or degree, ఎక్కువగా.

**might-iness, (మయిటినెస్)** *n.* greatness, power, సామర్థ్యము.

**might'y, (మయిటీ)** *a.* 1) of great strength and power, బలముగల, శక్తిమంతమైన. 2) possessing might, powerful, strong, ప్రభావముగల, సామర్థ్యముగల. 3) vast, గొప్ప, బ్రహ్మాండమైన. 4) very great, extraordinary, wonderful, అద్భుతమైన.

**mignon-ette', (మిజ్ఞనెట్)** *n.* a mediterranean plant with small fragrant greenish-white flowers and spiky leaves, ఒక విధమైన చెట్టు, పుష్పము.

**migraine, (మైగ్రెయిన్)** *n.* a recurrent, throbbing, very painful headache, often affecting one side of the head and sometimes accompanied by vomiting or by distinct warning signs including visual disturbances, తీవ్రమైన పార్శ్వపు నొప్పి.

**mi'grant, (మైగ్రన్ట్)** *a.* 1) migratory, దేశాంతరమునకు పోయెడు. –*n.* 2) a migratory bird or other animal, దేశాంతరమునకు బోవు పక్షి లేక జంతువు.

**mi'grate, (మైగ్రేట్)** ★*vi.* remove or change residence from one country or region to another., వలసపోవు, దేశము విడిచి పరదేశమునకు పోవు.

**mi'gra'tion, (మైగ్రేషన్)** ★ *n.* migrating, మఱియొక దేశమునకు పోవుట.

**mi'gratory, (మైగ్రేటరీ)** *a.* 1) roving, wandering, సంచరించెడు. 2) moving as part of bird, fish or other animal population from one region to another every year usually at specific times in order to breed or avoid unsuitable weather conditions, ప్రతి సంవత్సరము వేరొక ప్రాంతమునకు పోవు.

**milch, (మిల్చ్)** *a.* 1) giving milk, పాడిగల, పాలు ఇచ్చు. 2) m. cow = a source of easily gained money or income, పాడి ఆవు, తేలికగా ధనము వచ్చే మూలము. 3) as, m. hearted, మృదువైన, మెత్తని.

**mild, (మైల్డ్)** ★★ *a.* 1) gentle, సాధువైన. 2) meek, శాంతమైన. 3) calm, నెమ్మదియైన. 4) not harsh or severe, కఠినముకాని. 5) soft, మృదువైన. 6) kind, clement, tender, placid, మంచి. 7) not acrid or pungent, వగరుగాను, ఘాటుగాను ఉండని.

***synonyms :*** amiable, lenient, moderate.
***antonyms :*** fierce, harsh, stormy.

**mil'dew, (మిల్డ్యూ)** *n.* 1) a grey or white fungus that grows on walls, paper, leather and other similar materials in damp conditions, బూజు, పాచి. –*vt.* & *vi.* 2) taint or become tainted with m, బూజుపట్టు.

**mil'dewy, (మిల్‌జుయి)** *n.* mouldy, బూజెక్కిన.

**mildly, (మైల్డ్లీ)** ★ *adv.* 1) gently, సాధువుగా. 2) softly, మృదువుగా. 3) slowly and tenderly, నెమ్మదిగా.

**mile, (మయిల్)** ★★★ *n.* 1) a unit of linear measurement on land equivalent to 1760 yards or 1.6 kms, మైలు, 1760 గజముల దూరము. 2) a considerable distance, చాలా దూరము.

**milestone, (మయిల్‌స్టోన్)** *n.* 1) a stone by the side of a road indicating the number of miles to a certain place, మైలురాయి. 2) a significant or important event. e.g. in the history of a country or in somebody's life, ప్రాముఖ్యతగల సంఘటన.

**mil'iary, (మిలియరీ)** *a.* like millet seed, జొన్నగింజవంటి.

**mil'itant, (మిలిటంట్)** ★*a.* 1) involved and in fighting, combating or warfare, యుద్ధము చేయుచున్న. 2) *n.* somebody who is active in the defence or support of a cause, often using methods that other people find unacceptable, హింసాత్మక పద్ధతులను అవలంబించు వ్యక్తి.

**military, (మిలిటరీ)** ★★ *a.* 1) pert. to war or army, యుద్ధ సం., సేన సం. 2) warlike, శూరత్వముగల. –*n.* 3) the army, సేన. 3) troops, పటాలము.

**mil'itate, (మిలిటేట్)** *vi.* 1) to have an influence, especially a negative one, on something, విరోధించు. 2) be opposed, ఎదిరించు.

**mi-litia, (మిలిష)** *n.* 1) the whole military force, సేన. 2) the body of citizens given military training, for service only in emergencies, యుద్ధమునకు వలయు అభ్యాసములు నేర్చుకొని అవసరమందు మాత్రము యుద్ధముచేయు పటాలము. 3) an unauthorized group of people who arm themselves and conduct quasi-military training, అనధికార సైన్యము.

**milk, (మిల్క్)** ★★★ *n.* 1) a nutritious white fluid that women and other female mammals produce to feed their young immediately after birth, (ప్రాణికోటియొక్క) పాలు, 2) a white sap or off-white liquid from a plant such as the liquid inside coconut or the sap of certain trees, juice, sap, చెట్లు మొ. వాని పాలు.

రసము. *–vt.* 3) draw or press milk from the breasts or udder of, పాలు పిండు. 4) draw from the breasts or udder, పిండు.

**milk-denti'tion, (మిల్క్ డెంటిషన్)** *n.* teeth in young mammals including humans that falls out in early life to be replaced by the adult teeth, పాలపండ్లు.

**milk-hedge', (మిల్క్ హెడ్జ్)** *n.* జెముడు చెట్టు, కాడజెముదు.

**milk'iness, (మిల్కీనెస్)** *n.* 1) the quality of milk, పాల గుణము. 2) soft and tenderness, మృదుత్వము.

**milk-livered, (మిల్క్‌లివర్డ్)** *a.* 1) cowardly, పిఱికియైన. 2) white livered, భీరువైన.

**milk'maid, (మిల్క్ మెయిడ్)** *n.* a woman who milks cows or is employed in the dairy, ఆవుపాలు పిండు స్త్రీ, పాలు పెరుగులను జాగ్రత్త పెట్టు స్త్రీ.

**milk'man, (మిల్క్ మ్యాన్)** *n.* milk seller, a man who delivers or sells milk door to door, పాలవాడు.

**milk'sop', (మిల్క్ సాప్)** *n.* 1) a week willed or ineffectual man, చేతగానివాడు. 2) feeble-minded man; ఆడంగి, an effeminate, వెఱ్ఱిముఖము.

**milk-tooth, (మిల్క్ టూత్)** *n.* a tooth of the milk-dentition or deciduous dentition, బిడ్డలకు మొదట వచ్చి ఊడి పోవు పాలదంతం.

**milk'-woman, (మిల్క్ ఉమన్)** *n.* a woman or girl who milks cows or does other jobs in a dairy, పాలది, గొల్లది.

**milk'y, (మిల్కీ)** *a.* 1) like milk in colour on consistency, పాలవంటి. 2) full of or containing milk, పాలతో చేసిన, పాలుగల. 3) mild, మృదువైన. 4) cloudy or translucent as if milk has been added, కాంతి నిరోధకమైన. 5) lacking courage, strength, or steadines, ధైర్యములేని, పిరికియైన. 6) m. way = the spiral galaxy to which the Earth and its solar system belong, some of which appears as a faint band of light in the night sky, ఆకాశగంగ, నక్షత్రవీధి.

**mill, (మిల్)** ★ *n.* 1) a machine for grinding, తిరుగలి, సాన. 2) any machine, ఏదేని యంత్రము. 3) a building with machinery, యంత్రములుగల యిల్లు. 4) water m. = జలయంత్రము, 5) wind m. వాయుయంత్రము. 6) m. cog = యంత్ర చక్రము యొక్క పన్ను, *–vt.* 7) grind and powder in mill, విసరు, పిండిచేయు, నలగగొట్టు.

**mill'dam, (మిల్‌డ్యామ్)** *n.* a dam built near a mill in order to raise the water level of a stream so that the flow is strong enough to turn a mill wheel, యంత్రమునకు నీళ్ళు పాఱుటకై అడ్డముగా కట్టిన కట్ట.

**mill'stone, (మిల్‌స్టోన్)** *n.* one of the two circular stones of a mill, తిరుగలి రాయి.

**mil'le-na'rian, (మిలేనేరియన్)** *n.* 1) relating to units of 1,000 especially 1,000 years, వేయి సంవత్సరముల. *adj.* 2) relating to Jesus Christ's second coming, క్రీస్తు తిరిగి రాకడను గురించిన. 3) relating to or expressing belief in the coming of some future, utopian age, రాబోయే అద్భుత కాలాన్ని గురించిన. 4) relating to the end of the world, మహాప్రళయానికి సంబంధించిన.

**mil'le-nary, (మిలెనరీ)** *a.* having 1,000 yards, వేయిగల.

**mil-len'nium, (మిలీనియమ్)** *n.* a period of 1,000 years especially a period that begins or ends in a year that is multiple of 1,000, సహస్రవత్సరముల కాల పరిమితి.

**mil'lepede, (మిల్లీపీడి)** *n.* a small plant eating arthropod with a tubular body of segments, each segment having two pairs of legs, రోకటిబండయను పురుగు, శతపది.

**mil'ler, (మిల(ర్))** *n.* 1) one who keeps or attends a flour-mill, పిండిని విసరువాడు. 2) a machine that mills materials, ధాన్యమును పిండిగా చేయు యంత్రము. 3) a kind of fish, ఒక విధమైన చేప. 4) any of various moths whose wings have a powdery appearance, ఒక విధమైన పురుగు.

**mil'let, (మిలెట్)** *n.* 1) a fast growig annual cereal plant grown for its seed and used for hay, ఒక విధమైన జొన్నపైరు. 2) the pale shiny grain of the millet plant used for food and as bird seed, జొన్నలు.

**mill'iarc, (మిలియర్క్)** *n.* one thousandth part of an arc, వలయచాపమందు సహస్రాంశము.

**mil'liary, (మిలియరీ)** *a.* denoting a mile or miles measured as one thousand and paces, మైలు లేక మైళ్ళు తెలిపెడు.

**mil'limeter, (మిలిమీట(ర్))** ★ *n.* a unit of length equal to one thousandth of a metre, మీటరు అను కొలతలో వేయవ భాగము.

**mil'liner, (మిలిన(ర్))** *n.* somebody especially a woman who designs, makes or sells hats for women, దొరసానుల టోపీలు మొ.వి. అమ్ము స్త్రీ.

**mil'linery, (మిలిన(రీ))** *n.* 1) hats and other accessories for women sold by a milliner, స్త్రీల టోపీలు మొదలగు సామాను. 2) the design, manufacture or sale of women's hats, టోపీల వ్యాపారము.

**mil'lion,** **(మిలియన్)** ★★ *n.* 1) a thousand thousands ($10^6$), పది లక్షలు. 2) a very large number; m.s. *n.pl*, చాలా పెద్ద సంఖ్య. 3) ordinary people considered collectively, సామాన్య ప్రజలు.

**mil'lion-aire',** **(మిలియనే(ర్))** ★ *n.* 1) somebody whose net worth or income is more than one million rupees or other unit of currency, కోటీశ్వరుడు. 2) a man possessing great wealth, అతి ధనవంతుడు.

**mil'lionth,** **(మిలియన్త్)** *a.* 1) one of a million equal parts of something, పది లక్షల. 2) something which is one millionth part of something, పది లక్షలవ భాగము.

**mill'wright,** **(మిల్‌రైట్)** *n.* a mechanic, యంత్రములు చేయువాడు.

**milt,** **(మిల్ట్)** *n.* 1) the spleen, ప్లీహ, గుల్మము. 2) mil'ter, చేపగ్రుడ్ల పిండము, మగచేప. *n.* 3) a fertile male fish during mating season, మగచేప. 4) the semen and seminal fluid of fish, చేపయొక్క వీర్యము, వీర్య ద్రవము. 5) the testis or sperm duct of a fish, చేప వృషణము.

**mime,** **(మయిమ్)** *n.* 1) a style of performance in which people act out situations to portray characters using only gesture and actions, హాస్య నాటకము, మూకాభినయము, కేవలము వాచకము లేకుండా ఆంగికముగానే నటించుట. 2) a performer who relies on gestures, facial expression and action rather than using the voice, మూకాభినయము చేయువాడు.

**mi-met'ic,** **(మిమెటిక్)** *a.* imitative of something or relating to imitating. e.g. in artistic or literary mimesis, వెక్కిరించునట్టి, అనుకరించునట్టి.

**mim'ic,** **(మిమిక్)** *n.* 1) a buffoon., somebody who imitates others, అనుకరించి నవ్వించు హాస్యకాడు. *–vt.* 2) to make fun of somebody by imitating him or her in an exaggerated way, imitate or ape for sport, అనుకరించి నవ్వించు. 3) to imitate somebody or copy somebody's voice, gestures or appearance, ఇతరులను అనుకరించు.

**mim'icry,** **(మిమిక్రీ)** *n.* 1) ludicrous imitation for sport or ridicule, వెక్కిరింపు, హాస్యము. 2) the imitating of the people's voices, gestures or appearance often for comic effect, ఇతరుల కంఠ ధ్వని మొదలైన వాటిని అనుకరించు.

**mi'mosa** **(మిమోజ)** *n* : a sensitive plant, స్పర్శజ్ఞానము గల మొక్క (ఎవరైనా ముట్టుకుంటే ఆకులన్నీ ముడుచుకుపోతాయి.) అత్తిపత్తి మొక్క

**minar',** **(మిన(ర్))** *n.* turret, tower, a tall slender tower attached to a mosque from which the muezzin calls the faithful to prayer, గోపురము.

**min-aret,** **(మినరెట్)** *n.* a tall slender tower connected with a mosque, మసీదుపై నుండు స్తంభము, శిఖరము.

**min'atory,** **(మినటరీ)** *a.* menacing or threatening, బెదరించెడు, గద్దించెడు.

**mince,** **(మిన్స్)** *vt.* 1) cut into small pieces, chop fine, hash, చిన్నచిన్న ముక్కలుగా తఱుగు. 2) diminish or weaken the force of, tell by degrees, extenuate, palliate, సగము సగము మాట్లాడు. 3) walk in a prim or affected manner, పూర్తిగా చెప్పక దాచు. *–vi.* కులుకు నడక నడచు.

**mince-meat,** **(మిన్స్‌మీట్)** *n.* 1) meat chopped very fine. min'cingly, చిన్న ముక్కలుగా కోసిన మాంసము. *adv.* 2) not fully, సంకోచముతో సగము సగముగా.

**mind',** **(మయిన్డ్)** ★★★ *n.* 1) the thinking part of living creature, the rational faculty, మనస్సు, బుద్ధి, మతి. 2) the soul, ఆత్మ. 3) inclination, ఇచ్ఛ, ఇష్టము. 4) memory, జ్ఞాపకము. 5) opinion, తలంపు. 6) make up one's m. = నిశ్చయించుకొను, 7) put one in m. of = జ్ఞాపకము చేయు. 8) time out of m. = అనాదిగా. *–vt.* 9) heed, care for, లక్ష్యపెట్టు, గణించు. 10) obey, pay attention to, గమనించు, గుఱిపెట్టు, మన్నించు. 11) have in mind, ఆలోచించు, మనస్సులో నుంచుకొను. 12) never m. = (it is) no matter, చింతలేదు, అదిపోనిమ్ము, పర్వాలేదు,

**mind'ed,** **(మైండిడ్)** *a.* మనస్సుగల, inclined to do a particular thing or act in a particular way. high m. *n.* గొప్పమనస్సుగల. low m. = అల్ప మనస్సుగల.

**mind'ful,** **(మైండ్‌ఫుల్)** *a.* paying attention or taking care, జాగరూకతగల, జ్ఞాపకము కలిగి యున్న.

**mind'less,** **(మైన్డ్‌లెస్)** *a.* 1) requiring or displaying very little intelligence, బుద్ధిలేని. 2) unconcerned or not careful, శ్రద్ధలేని. 3) unmindful, stupid, inattentive, లక్ష్యములేని. 4) having no apparent purpose or rational cause, కారణములేని.

**mine',** **(మయిన్)** ★★★ *pron. & a.* 1) what belongs to me; నా, belonging to me, my, నాది. *–n.* 2) a pit from wh. metallic ores & c. are taken by digging, గని, లోహాదుల యుత్పత్తి స్థలము. 3) an underground passage, కోట క్రింద త్రవ్వు సొరంగము. *–vi.* 4) dig a m, గనిత్రవ్వు. 5) make a hole or passage in the earth, సొరంగము త్రవ్వు. *–vt.* అడుగున త్రవ్వి పడద్రోయు.



**min'er,** **(మైనర్)** ★ *n.* 1) one who digs, సొరంగము త్రవ్వువాడు. 2) one who works in a mine digging for minerals especially coal, గనిత్రవ్వువాడు. 3) somebody whose task is to place and set explosive mines, నేలలో ప్రేలుడు పదార్థములు పెట్టువాడు.

**min'eral,** (మినరల్) ★ *n.* 1) an inorganic solid substance that occurs naturally in rocks and in the grounds and has its own characteristic appearance and chemical composition, లోహాదులు. 2) any naturally occurring substance that is mined or extracted from the ground, ఖనిజము, గనిలో నుండి యెత్తిన వస్తువు. 3) anything which is neither animal nor vegetable, జంతువును, ఉద్భిజమును కాని పదార్థము. –*a.* 4) pert. to minerals, ఖనిజము లేక లోహాదుల సం. 5) m. oil = మట్టి తైలము. 6) m. water = కొన్ని లోహాదులు చేరికవల్ల ఔషధ గుణములు గలిగిన నీరు. 7) m. acid = ఖనిజామ్లము. 8) m. charcoal = గనిబొగ్గు. 9) m. stone = గరుడపచ్చ రాయి. 10) m. water = ధాతుజలము.

**miner-al'ogist,** (మినరలాజిస్ట్) *n.* one who is devoted to the scientific study of minerals, ఖనిజశాస్త్రజ్ఞుడు.

**miner-al'ogy,** (మినరాలజీ) *n.* 1) the science which treats of minerals, their classification, distinguishing and locating them, ఖనిజశాస్త్రము. 2) a profile of an area's mineral deposits, ఒక ప్రాంతపు ఖనిజ వనరుల గుర్తింపు.

**mi-ner'va,** (మినర్వా) *n.* the Roman goddess of learning and wisdom, patron of arts, trade and the art of war, రోమన్ల సరస్వతి.

**min'gle,** (మింగిల్) *vt.* 1) to mix or mix ingredients, together gently or gradually, కలుపు. 2) mix, intermix, combine, join, చేర్చు, మిశ్రమము చేయు. –*vi.* కలియు, చేరు, మిశ్రమగు. 3) associate, unite to circulate among group of people. e.g. guests at a party, (మనుష్యులతో) కలసిపోవు.

**min'glement,** (మింగిల్‌మెంట్) *n.* 1) a mixture, మిశ్రము, కలియుట. 2) the act of combining or mixing with other things or people, ఇతర పదార్థములతో, వ్యక్తులతో కలిసిపోవుట.

**min'iature,** (మినియేచర్) ★ *n.* 1) the picture on a scale greatly reduced from the reality, నిజ స్వరూపము కంటె చిన్నదైన ప్రతిమ. 2) a very small detailed and well finished painting especially a portrait made to fit inside a locket or other piece of jewellery, అతి చిన్న వర్ణ చిత్రము. –*a.* 3) very small, మిక్కిలి చిన్నదైన.

***synonyms :*** diminutive, minute, tiny.
***antonyms :*** enlarged, giant, mega.

**min'ify,** (మినిఫై) *vt.* 1) make smaller and smaller, చిన్నదిగా చేయు. 2) reduce the apparent dimension of, పరిమాణమును చిన్నదిగా కుదించు. 3) to understate or reduce the size and importance of something, ప్రాముఖ్యతను తగ్గించు.

**min'ikin,** (మినికిన్) *a.* 1) small and delicate, చిన్న. –*n.* 2) a tiny or dainty thing or creature, చిన్న వస్తువు లేక ప్రాణి, ప్రియమైనది.

**minim,** (మినిమ్) *n.* 1) a unit of fluid measured equal to 1/60 of a fluid drachm, one drop, 0.066 millilitres, చిన్న వస్తువు, చుక్క, బొట్టు. 2) a downward vertical stroke of the pen in hand writing, ఒక కలంపోటు.

**min'imize,** (మినిమయిజ్) ★ *vt.* to reduce something to a minimum or the lowest possible amount or degree, తగ్గించి సాధ్యమైనంత స్వల్ప స్థితికి తెచ్చు.

**min'imum,** (మినిమమ్) *n.* (*pl. Minima*) 1) the lowest possible amount or degree of something, కనీసము. 2) the smallest quantity, సాధ్యమైనంత స్వల్ప పరిమాణము. 3) the lowest record amount or degree of something, నమోదైన వాటిలో అతి తక్కువ పరిమాణము గలది.

***synonyms :*** bottom, lowest, slightest.
***antonyms :*** highest, maximum, greatest.

**minion,** (మినియన్) ★★ *n.* 1) an obsequious or servile dependant, a fawning favourite, నీచస్తుతి చేత ప్రభువు దయను సంపాదించువాడు. 2) a favoured person, ప్రియుడు. 3) favourite, ఇష్టుడు.

**min'ister,** (మినిస్ట(ర్)) *n.* 1) a senior politician who leads a government department, especially in the parliamentary system of government, మంత్రి. 2) one who conducts the affairs of government, ప్రధాని. 3) a diplomat representing a country especially in the rank below ambassador, రాజప్రతినిధి. 4) ambassador, రాయబారి. 5) a member of the clergy of a Christian especially Protestant church, గురువు, 6) priest. మతాచార్యుడు. Chief m. = ముఖ్య మంత్రి. 7) M. of -war = యుద్ధశాఖను పాలించు మంత్రి. 8) M. of justice = న్యాయ శాఖను పాలించు మంత్రి. 9) M. of revenue = ఆదాయ శాఖను పాలించు మంత్రి. 10) M. of finance = ఆర్థిక శాఖను పాలించు మంత్రి. –*vt.* 11) act as a servant, ఉపచారము చేయు, పరిచర్యచేయు. –*vt.* 12) give, supply, ఇచ్చు. 13) Prime m. = ప్రధానామాత్యుడు. 14) M. for ordinary affairs = నిత్య వ్యాపారములను పాలించు మంత్రి.

**minis'terial,** (మినిస్టీరియల్) ★ *a.* 1) relating to a government minister or the minister's department, మంత్రి సం. 2) priestly, relating to a religious minister, ఆచార్య సం.

**min'istrant, (మనిస్ట్రన్ట్)** *a.* 1) giving aid or serving others, వేతొక యుద్యోగస్థుని క్రింద పనిచేసెడు. *n.* 2) somebody who gives aid to others, సహాయము చేయువాడు.

**minis-tra'tion, (మినిస్ట్రేషన్)** *n.* 1) help, treatment or service, ministry, ఉపచారము. 2) the service provided by a religous minister, మతాచార్యునిసేవ. 3) the supplying or administering of something, సమకూర్చుట, నిర్వహణ.

**ministroke, (మినిస్ట్రోక్)** *n.* a temporary blockage of blood circulation in some parts of the brain causing short-term stroke symptoms, e.g. dizziness, inability to speak or move or loss of sense, కొద్దిపాటి గుండెపోటు, మెదడులో రక్తం గడ్డకట్టుట.

**min'istry, (మినిస్ట్రీ)** ★★★ *n.* 1) service, పరిచర్య. 2) ministers collectively, మంత్రిత్వము. 3) ministry, ఆచారిత్వము. 4) the body of ministers, మంత్రులు. 5) the clergy, మతాచార్యులు.

**min'ium, (మినియం)** *n.* red lead, సిందూరము.

**minn'ow, (మినవ్)** *n.* 1) any small fresh water fish of the carp family commonly used as a fishing bait, ఒక విధమైన చేప. 2) any small silvery fresh water fish, ఏదైనా చిన్నచేప. 3) a person or organization of relatively low status or little importance, అప్రాముఖ్య వ్యక్తి.

**mi'nor, (మైన(ర్))** ★★★ *a.* 1) relatively small in quantity, size or degree, తక్కువైన. 2) smaller, కొద్దియైన. –*n.* 3) one who is legally under age or not an adult, యుక్త వయస్సునకు రానివాడు, వ్యవహారయోగ్యమైన వయస్సునకు తక్కువవాడు. 4) m. portion = స్వల్ప భాగము. 5) m. consideration = స్వల్ప ఆలోచనము.

**mi-nor'ity, (మైనారిటి)** ★★★ *n.* 1) nonage, బాల్యము. 2) less than half a number, సగముకంటె తక్కువ సంఖ్య. 3) a group of people or things that is small part of a much larger group, చిన్న సమూహము. 4) the state or period of being younger than the legal age of adulthood, చట్టపరంగా స్వతంత్రుడుకాక ఉండిన వయస్సు.

**min'otaur, (మెయినటో(ర్))** *n.* in Greek mythology, a monster with the body of a man and head of a bull that lived in a certain labyrinth and was fed human sacrifices until it was killed by theseus, నరవృషభమను నొక కవి కల్పిత జంతువు.

**min'strel, (మిన్స్ట్రల్)** *n.* 1) a harper, వీణపాటకుడు. 2) a medieval singer, musician or reciter of poetry who travelled around from place to place giving performances, మధ్య యుగంనాటి సంచార గాయకుడు. 3) one of a group of entertainers who wore black face make up and sang and performed in variety shows, విచిత్ర వేషధారణలో నల్లముఖమువాడు.

**min'strelsy, (మిన్స్ట్రల్సి)** *n.* 1) singing, సంగీతము, గానము. 2) musicians, పాటకుల సంఘము.

**mint, (మిన్ట్)** *n.* 1) a place where money of coins is coined, టంకసాల, నాణెములు చేయు స్థలము. 2) a large amount of money, ధనరాశి. –*vt.* 3) to make coins by stamping metal, నాణెపు ముద్రవేయు. 4) fabricate, కల్పించు. 5) to create or invent something especially a word or pharase that is new, క్రొత్తదానిని కల్పించు. *adj.* 6) in perfect condition as when first made, పరిపూర్ణ స్థితిలో.

**mint, (మింట్)** *n.* a plant with aromatic leaves that grows in northern temperature regions, some types like peppermint and spear mint are used for flavouring, సువాసనిచ్చు మొక్క, పొదీనా మొక్క.

**mint'age, (మిన్టిజ్)** *n.* 1) the coin made in a mint, ముద్రవేయబడిన నాణెము. 2) duty paid for coining, టంకసాల సుంకము. 3) the minting of coins, నాణెములను ముద్రవేయుట.

**mint'-mas'ter, (మిన్ట్మాస్ట(ర్))** *n.* somebody who is in charge of the mint, టంకసాల అధికారి.

**min'uend, (మిన్యూఎన్డ్)** *n.* the number from which another number is to be subtracted, వ్యవకలన మందలి పై సంఖ్య.

**min'uet, (మిన్యుయెట్)** *n.* a slow stately court dance in triple time that originated in France in the 17th century, నాట్యవిశేషము.

**min'us, (మయినస్)** ★★ *a.* 1) reduced by the substraction of a number, త్రోయవలసి యున్న. 2) requiring to be substracted, తక్కువ చేయవలసిన, ఊనమైన. 3) m. sign = used in marking or assessing something to show that it is slightly below the average standard indicated by a particular symbol, ఋణసంజ్ఞ,(–) ఇట్టి గుఱుతు, ప్రమాణిత విలువ కంటే తక్కువగా ఉన్న. 4) a quantity below zero, ఒక ఋణరాశి.

**mi-nute' (మైన్యూట్)** ★★★ *a.* 1) very small in size or scope, అతిసూక్ష్మమైన. 2) detailed extremely or laboriously through and pains taking and concerned with every detail, వివరముతో చెప్పబడిన. 3) critical, సూక్ష్మములను చూచు నట్టి. –*n.* 4) hour, (మినట్) నిమిషము, గంటలో అఱువదవ భాగము.

5) a short period of time, చాలా తక్కువ కాలము. 6) a note or record of meeting's proceedings, అయదాస్తుకు వ్రాసినది.–*vt.* 7) set or jot down a short note of, అయదాస్తుకొఅకు వ్రాయు.

**min'ute-hand', (మినట్ హ్యాండ్)** *n.* longer pointer or the hand of a clock or watch, indicates or marks the minutes, గడియారములో నిమిషములను తెలుపు ముల్లు.

**mi-nute'ly, (మయిన్యూట్‌లీ)** *adv.* 1) in detail, వివరములతో. 2) closely, to a very small extent, సూక్ష్మాతిదృష్టితో, సూక్ష్మములు తెలియునట్లు.

**mi-nutie, (మైన్యూటీ)** *n.* (*pl. Minutiae*) a minute particulars, a small or minor detail, సూక్ష్మాంశము, వివరము.

**minx, (మిన్క్స్)** *n.* 1) somebody who is impertinent or flirtatious, గయ్యాళి. 2) a sort of an animal, ఒక విధమైన జంతువు.

**min'y, (మయినీ)** *a.* 1) abounding in mines, గనులలో నిండియున్న. 2) underground, భూమిలోపలి.

**mir'acle, ★★(మిరకిల్)** *n.* 1) an event that appears to be contrary to the laws of nature and is regarded as an act of God, అద్భుతము. 2) totally amazing, ఆశ్చర్యకరమైన క్రియ. 3) an event or action that is extraordinary or unexpected something admired as a marvellous creation or example of a particular type of science or skill, wonder, ఉత్పాతము.

**mirac'ulous, (మిరాక్యులస్)** *a.* 1) wonderful, apparently contrary to the laws of nature and caused by a supernatural power, అద్భుతమైన. 2) totally unexpected extraordinary and marvellous, పూర్తి ఆశ్చర్యజనకమైన.

**mira-dor', (మిరాడార్)** *n.* a window balcony or turret designed to command a wide view, అత్యున్నతమందుండు కట్టడములోని బాల్కనీ.

**mirage, (మిరాజ్)** *n.* 1) an optical illusion of a sheet of water appearing in the desert or on a hot road caused by light being distorted by alternate layers of hot and cool air, ఎండమావులు, మృగతృష్ణ, మృగజలము, మరీచిక. 2) something that is unreal or merely imagined, ఎండమావి వంటిది ఏదైనా.

**mire, (మయి(ర్))** *n.* 1) an area of very marshy ground or deep slushy mud, బురద. 2) deep slimy mud, అడుసు. 3) wet spongy earth, రొంపి. 4) a troublesome or oppressive situation or state that is very difficult to escape from, క్లిష్టపరిస్థితి.

**mirk, mirky, (మిర్క్, మిర్కీ)** *a.* dark, చీకటియైన.

**mir'ror, (మిర(ర్))** ★★★ *n.* 1) a surface such as glass or polished metal that reflects light without diffusing it so as to give back a clear image of anything placed infront of it, అద్దము. 2) a looking - glass, దర్పణము. –*vt.* 3) to reflect something clearly in a surface, ప్రతిఫలింపజేయు. 4) to be very similar to or correspond closely with something else or to reproduce it accurately, అదే దానివలె ఉండు.

**mirth, (మర్త్)** *n.* 1) merriment, ఆనందము. 2) jollity, సంతోషము. 3) happiness or enjoyed especially accompanied by laughter, ఉల్లాసము. 4) gaiety, hilarity, gladness, glee, frolic, సంబరము. 5) fun, పరిహాసము.

**mirth'ful, (మార్త్‌ఫుల్)** *a.* 1) full of gaiety, laughter or amusing things, ఉల్లాసముగల. 2) merry, నవ్వునట్టి.

**mirth'less, (మార్త్‌లెస్)** *a.* joyless, without or not expressing amusement, good humour or gladness, సంతోషములేని.

**mir'y, (మెయిరీ)** *a.* muddy, బురదగానున్న.

**mis-ac'cep-ta-tion, (మిస్‌యాక్సెప్టేషన్)** *n.* misunderstanding, అపార్థము.

**mis'adven'ture, (మిస్ అడ్వెన్చ(ర్))** *n.* 1) an accidental cause of death, not involving a crime or negligence on the part of somebody else, ఆపద. 2) an unfortunate event especially something untoward unlucky or amusing that happens to somebody, కష్టము. 3) misfortune, దురదృష్టము.

**mis-advice', (మిస్‌అడ్వయిస్)** *n.* an advice given in the wrong way or encouraging to do something unsuitable of somebody, చెడ్డసలహా.

**mis-advise', (మిస్‌అడ్వయిజ్)** *vt.* give bad advice to, దుర్బుద్ధి చెప్పు, దురాలోచన చెప్పు.

**mis-anthrope', (మిస్ ఆన్త్రోప్)** *n.* somebody who hates mankind in general, మనుష్యద్వేషి.

**misan-throp'ic, misan-throp'ical, (మిస్‌అన్త్రొపిక్, మిస్‌అన్త్రొఫికల్)** *a.* hating mankind, cynical, సర్వప్రపంచ దూషకుడైన,మనుష్య ద్వేషియైన.

**mis-an'thropist, (మిస్‌ఆన్త్రొపిస్ట్)** *n.* misanthrope; somebody who hates humankind in general or dislikes and distrusts other people and tends to avoid their company, మనుష్య ద్వేషి.

**mis-an'thropy, (మిస్ అన్త్రోపి)** *n.* hatred of mankind, cynicism; *opp. to Philanthropy,* మనుష్య ద్వేషము, సర్వప్రపంచ దూషకత్వము.

**mis-ap'pli'cation, (మిస్ అప్లికేషన్)** *n.* a wrong application or use of something, తప్పుగా ప్రయోగించుట, దుర్వినియోగము.

**misap'ply,** (మిస్అప్లై) *vi.* (పదమును) 1) to apply wrongly, తప్పుగా ప్రయోగించు. 2) to use wrongly and spend money in a wrong way, దుర్వినియోగము చేయు.

**mis'appre-hend',** (మిసయాప్రహెన్డ్) *vt.* 1) misunderstand, అపార్థము చేసి కొను. 2) take in a wrong sense, తప్పుగా గ్రహించు.

**mis-appre-hen'sion,** (మిస్‌యాప్రహెన్షన్) *n.* 1) mistake, పొరపాటు. 2) misunderstanding, తప్పుగా గ్రహించుట.

**misap-pro-priate,** (మిస్అప్రాప్రియేట్) *vt.* 1) to take something especially money dishonestly or in order to use it for an improper or illegal purpose, ఉద్దేశింపబడిన పనిగాక వేఱొక పనికి వినియోగించు. 2) appropriate wrongly, embezzle, put to a wrong use, అక్రమమైన ఉపయోగము చేయు.

**misap-pro'priation,** (మిస్అప్రోప్రియేషన్) *n.* 1) wrongful use, అక్రమమైన వినియోగము. 2) embezzlement, దుర్వినియోగము.

**mis-arrange',** (మిస్ అరేన్జ్) *vt.* wrong arrangement, disorder, తప్పువరుస ఏర్పాటు.

**misar-range'ment,** (మిస్అరేన్జ్‌మెంట్) *n.* disorder, arranging of something in a wrong way, దోషక్రమము.

**misas-cribe',** (మిసాస్క్రైబ్) *vt.* to blame somebody for something for which he / she is not responsible, తప్పుగా ఆరోపణము చేయు.

**misbe-come',** (మిస్‌బికమ్) *vt.* 1) to be unsuitable for or detrimental to somebody or unfilling for an event or occasion, అనుచితమగు. 2) suit ill, కూడకయుండు. 3) not to be fit, తగకపోవు.

**misbe-got', misbe-got'ten,** (మిస్‌బిగాట్, మిస్‌బిగాటెన్) *a.* 1) born to parents who are not married to each other, వ్యభిచారమువలన పుట్టిన. 2) from a bad source, badly thought out, తప్పుగా భావించిన. 3) obtained by dishonest means, అనైతికముగా పొందిన.

**misbe-have,** (మిస్‌బిహేవ్) *vi.* 1) to behave in an unacceptable way, అయుక్తముగా నడచుకొను. 2) to function badly or not at all, తప్పుగా ప్రవర్తించు. 3) behave ill, అక్రమముగా నడుచు కొను, –*vt.* (with the *refl. pron.*) అక్రమముగా నడుచుకొను. 4) conduct one's self improperly, అసభ్యముగా ప్రవర్తించు.

**misbe-have'd,** (మిస్‌బిహేవ్డ్) *a.* 1) behaved improperly, తప్పుగా ప్రవర్తించిన. 2) rude, naughty, disobedient or troublesome, నాగరికతలేని.

**misbe-hav'ior, misbe-ha-viour',** (మిస్‌బిహేవియర్) *n.* 1) unacceptable behaviour, చెడు నడత. 2) bad conduct, దుష్ప్రవర్తనము.

**misbe-lief,** (మిస్‌బిలీఫ్) *n.* erroneous belief, a belief that is or is considered to be false or unorthodox, తప్పుడు నమ్మకము లేక మతము.

**misbe'liev'er,** (మిస్‌బిలీవర్) *n.* one who holds a false belief or who believes in unorthodox religion, తప్పుడు మతము నమ్మువాడు.

**mis'born,** (మిస్‌బార్న్) *a.* 1) unlucky, దురదృష్టవంతుడైన. 2) born to evil or misfortune, మందభాగ్యుడైన.

**miscal-culate,** (మిస్‌కాల్క్యులేట్) *vt.* 1) to calculate erroneously, తప్పుగా లెక్కచేయు. 2) to judge or assess something incorrectly or form false expectations as to the consequences of an action, తప్పుగా అంచనావేయు.

**mis-calcu-la'tion,** (మిస్‌కాల్క్యులేషన్) *n.* erroneous calculation, తప్పు లెక్క

**mis-call',** (మిస్‌కాల్) *vt.* call by a wrong name, for somebody or something, misname, తప్పుపేరు పెట్టి పిలుచు, తిట్టు.

**miscar'riage,** (మిస్ క్యారిజ్) *n.* 1) the mishandling or failure of something such as a plan or project, భంగము, విఘాతము. 2) abortion;, గర్భస్రావము. 3) an involuntary ending of a pregnancy, కడుపుదిగబడుట. 4) abortion, premature birth, అకాలప్రసవము.

**mis-car'ry,** (మిస్‌క్యారి) *vt.* 1) fail (of the intended effect), తప్పు, భంగమగు. 2) unable to reach the place intended, పంపిన తావునకు చేరకపోవు. 3) abort, to lose a foetus, especially a human foetus through a miscarriage, అకాలమందు కను లేక ప్రసవించు.

**miscel-la'neous,** (మిసిలీనియస్) *a.* 1) made up of many different things or kinds of things that have no necessary connection with each other, వివిధమైన. 2) mixed, mingled, నానావిధమైన.

**mis-cellany,** (మిసలని) *n.* a mixture, a collection of various kinds of writings, నానావిధ విషయ సంగ్రహము.

**mis-chance',** (మిస్‌చాన్స్) *n.* 1) ill-luck, దురదృష్టము. 2) misfortune, ఆపద.

**mis'chief',** (మిస్‌చీఫ్) *n.* 1) harm, చెఱుపు. 2) injury or damage caused by the action of somebody or something, హాని. 3) harm, damage, కీడు, అనర్థము. 4) a tendency to mildly troublesome or undesirable behaviour, కుచేష్ట. 5) troublesome or annoying conduct of children that is undesirable, ఆకతాయితనము.

**mis'chief-mak'er, (మిస్‌చీఫ్ మేకర్)** *n.* one who makes mischief or causes damage, or excites quarrels, పనిని చెఱుపువాడు, తంటాలమారి, తగాదాలు పెట్టువాడు.

**mis'chief-mak'ing, (మిస్‌చీఫ్ మేకింగ్)** *a.* 1) causing harm, చెఱుపు కలుగజేసెడు. 2) exciting quarrels, కలహములు పుట్టించెడు.

**mis'chievous, (మిస్‌చివస్)** *a.* 1) causing or meant to cause serious trouble, damage or hurt, పెంకితనము చేసెడు. 2) harmful, దృష్ట. 3) hurtful, దుర్మార్గమైన. 4) injurious, తుంటరియైన.

**mis-compre-hend, mis-con-ceive', (మిస్‌కాంప్రహెన్డ్, మిస్‌కన్‌సీవ్)** *vt.* misunderstand, mistake, తప్పుగా గ్రహించు.

**mis-con-cep'tion, (మిస్‌కన్‌సెప్షన్)** *n.* 1) false opinion, భ్రమ. 2) wrong notion, తప్పు భావము. 3) a mistaken idea or view resulting from a misunderstanding of something, అపార్థము.

**mis-con'duct, (మిస్‌కొన్‌డక్ట్)** *n.* 1) misbehaviour, దుర్మార్గము. 2) bad conduct, misdeed, చెడునడత. 3) misdemeanor, దౌష్ట్యవర్తనము. *–vt.* 4) conduct amiss, తప్పుగా నడిపించు. 5) mismanage; (with a *refl. pronon.),* అవివేకముగా. 6) misbehave, అక్రమముగా ప్రవర్తించు.

**mis-con-jec'ture, (మిస్‌కన్‌జెక్చ(ర్))** *n.* 1) a mistaken idea, తప్పైన ఊహ. 2) an idea or view resulting from a misunderstanding, తప్పైన తలంపు.

**mis-construct', (మిస్‌కన్‌స్ట్రక్ట్)** *n.* construe or interpret wrongly, అపార్థముచేయు.

**mis-con-struc'tion, (మిస్‌కన్‌స్ట్రక్షన్)** *n.* 1) wrong construction, అపార్థము. 2) a faulty understanding or interpretation of something, తప్పుడు అవగాహన. 3) a faulty grammatical construction, వ్యాకరణ దోషము.

**miscon'strue, (మిస్‌కన్‌స్ట్రూ)** mis-con'struct, to understand or interpret something incorrectly.

**mis-count', (మిస్‌కౌంట్)** *vt.* 1) to make a mistake when counting something, తప్పుగా లెక్కపెట్టు. *n.* 2) an incorrect count or calculation, తప్పుడు లెక్క.

**mis-creant, (మిస్‌క్రియంట్)** *n.* 1) villian, wrong doer, or generally wicked and contemptible person, దుష్టుడు. 2) unscrupulous fellow, దుర్మార్గుడు, పాపి.

**mis-date', (మిస్‌డేట్)** *n.* 1) a wrong date, తప్పుతేదీ. *–vt.* 2) date erroneously or by mistake deliberately, తప్పుతేదీవేయు.

**mis-deed', (మిస్‌డీడ్)** *n.* 1) a wicked, blameworthy or unlawful act, చెడుపని. 2) wicked action, తప్పిదము.

**mis-deem', (మిస్‌డీమ్)** *vt.* to think something in a wrong way, తప్పుగా తలచు.

**misde-mean', (మిస్‌డిమీన్)** *vt.* (with a *refl. pron.)* misbehave, తప్పుగా ప్రవర్తించు.

**misde-mean'or, misde-mean'our, (మిస్‌డిమీన(ర్))** *n.* 1) a relatively minor misdeed, చెడునడత. 2) ill-behaviour, దుర్మార్గము. 3) an action which is slightly bad or breaks a rule but is not a crime, నేరము కాని దుష్ప్రవర్తనము.

**misdi-rect', (మిస్‌డిరెక్ట్)** *vt.* 1) to give somebody wrong direction or instruction, direct wrongly, తప్పుడు త్రోవచూపు. 2) to put the address wrongly on an item of mail, తప్పుగా పై విలాసము వ్రాయు.

**misdi-rec'tion, (మిస్‌డిరెక్షన్)** *n.* 1) directing wrongly, తప్పుత్రోవ చూపుట. 2) directing letters wrongly, తప్పు పై విలాసము.

**misdo', (మిస్‌డు)** *vt.* 1) do wrongly, తప్పుగాజేయు. *–vi.* 2) go wrong, నేరముజేయు.

**mis-doer, (మిస్‌డూయ(ర్))** *n.* wrongdoer, somebody who does intentionally something wrong, అపరాధి.

**mis-do'ing, (మిస్‌డూయింగ్)** *n.* fault, తప్పిదము.

**misem-ploy, (మిస్ఎంప్లాయ్)** *vt.* misuse, చెడ్డ ఉపయోగముచేయు.

**mis'en-try, (మిస్ఎంట్రీ)** *n.* an entry made in the records which is wrong either deliberately or without knowing, తప్పు పద్దు.

**miser', (మయిజర్)** *n.* 1) niggard, లోభి. 2) a stingy or parasimonious person, లుబ్ధుడు. 3) skinflint, కృపణుడు. 4) lickpenny, పిసినారి. 5) muckworm; mi'sery, పిసినిగొట్టు. *a.* 6) niggardly, stingy, parsimonious, లోభియైన, లుబ్ధత్వముగల.

**mis-erable, (మిజరబుల్)** ★ *a.* 1) unhappy, దుఃఖముగానున్న. 2) very wretched, దౌర్భాగ్యమైన. 3) mean, నీచమైన.

***synonyms :*** depressed, gloomy, pitiable.
***antonyms :*** cheerful, comfortable, noble.

**mis'erably, (మిజరబ్లీ)** *adv.* wretchedly, దుఃఖకరముగా.

**mi'serly, (మయిజ(ర్)లీ)** *a.* 1) niggardly, లోభియైన. 2) stingy, లుబ్ధత్వ ముగల.

**mis'ery, (మిజరి)** ★★ *n.* 1) wretchedess, వ్యసనము. 2) great, unhappiness, distress, woe, దుఃఖము. 3) misfortune, calamity, suffering, దౌర్భాగ్యము, దురవస్థ, దైన్యము, కష్టము, దుర్దశ.

**mis-esteem',** **(మిస్ఎస్టీమ్)** *n.* disrespect, అగౌరవము.

**mis-faith',** **(మిస్ఫయిత్)** *n.* distrust, అపనమ్మిక.

**mis-fea'sance,** **(మిస్ఫియసెన్స్)** *n.* a wrong done, అక్రమము.

**mis-for'tune,** **(మిస్ఫార్చున్)** ★ *n.* 1) ill-luck, దురదృష్టము. 2) bad fortune, విపత్తు. 3) mischance, ఆపద. 4) mishap, calamity, disaster, కష్టము, దుర్దశ.

**mis-give',** **(మిస్గివ్)** *vt.* 1) fill with doubt, సందేహమును దిగులును కలుగజేయు. 2) deprive of courage, make irresolute, ధైర్యమును పోగొట్టు. 3) My heart m-s me = భయమగుచున్నది.

**mis-giv'ing,** **(మిస్గివింగ్)** *n.* 1) doubt, సందేహము. 2) a feeling of doubt or fear about what might happen or about whether some thing is right, అనుమానము, భయము, దిగులు.

**mis-got-ten,** **(మిస్గాటెన్)** *a.* something which is got by false means or by unlawful activities, అన్యాయముగా సంపాదింపబడిన.

**mis-gov'ern,** **(మిస్గవర్న్)** *vt.* 1) govern or administer ill or badly, ఓగుగా పాలించు. 2) to rule or administer in a bad way, చెడ్డ పరిపాలన చేయు. *n.* 3) bad government or administration, misrule, maladministration, చెడ్డ పరిపాలనము.

**mis-gov'ernment,** **(మిస్గవర్న్మెంట్)** *n.* governing or administering ill or badly, చెడ్డ పరిపాలనము.

**mis-guidance,** **(మిస్గయడెన్స్)** *n.* wrong guidance, తప్పుదారిలో బెట్టు.

**mis-guide',** **(మిస్గైడ్)** *vt.* guide wrongly, తప్పుదారిలో బెట్టు.

**mishap',** **(మిస్హ్యాప్)** *n.* 1) misfortune, దురదృష్టము. 2) mischance, ఆకస్మికమైన ఆపద. 3) ill luck, విపత్తు.

**mis-hear',** **(మిస్హియ(ర్))** *vt. & vi.* not to hear properly what some one says so that the listener thinks they said something different, తప్పుగా విను.

**mis-in-form',** **(మిస్ఇన్ఫామ్)** *vt.* to inform wrongly to give someone information that is incorrect, అబద్ధమైన (తప్పు) సమాచారము చెప్పు.

**mis-infor-ma'tion,** **(మిస్ఇన్ఫర్మేషన్)** *n.* incorrect or wrong information especially when deliberately intended to deceive people, తప్పు సమాచారము, అబద్ధము.

**mis-in-terpret',** **(మిస్ఇంట(ర్)ప్రిట్)** *vt.* interpret wrongly, not to understand the correct meaning of something that some one says or does or of facts that someone is considering, అపార్థము చేసి చెప్పు.

**mis-in-ter'pretable,** **(మిస్ఇంట(ర్)ప్రిటబుల్)** *a.* capable of giving wrong meaning, అపార్థము కాదగిన.

**misin-terpre-ta'tion,** **(మిస్ఇంట(ర్)ప్రిటేషన్)** *n.* wrong meaning, అపార్థము.

**mis-laid,** **(మిస్లెయిడ్)** *p.t. & p.p.* of mislay.

**mis-lay',** **(మిస్లే)** *p.t & p.p.t* of mislaid. *vt.* 1) put in a wrong place, తప్పుస్థలములో పెట్టు. 2) to forget where something is kept - వస్తువు ఎక్కడ పెట్టినది మరచిపోవుట.

**mis-lead',** **(మిస్లీడ్)** *vt.* lead into a wrong way or make someone believe something that is not true by giving them information that is false or not complete, తప్పుదారిలో పెట్టు.

**mis-led,** **(మిస్లెడ్)** *p.t. & p. p.* of mislead.

**mis-man'age,** **(మిస్మ్యానిజ్)** *vt.* 1) to manage ill, అక్రమముగా జరిపించు లేక నడిపించు. 2) administer badly, చెడగొట్టు, చెఱచు. 3) misconduct, భ్రష్టుచేయు.

**mis-man'agement,** **(మిస్మ్యానిజ్మెంట్)** *n.* 1) bad management, కార్యములను అక్రమముగా నడపించుట. 2) misconduct, చెఱచుట.

**mis-name',** **(మిస్నేమ్)** *vt.* to give a wrong name to somebody or something, తప్పు పేరు పెట్టు.

**mis-no'mer,** **(మిస్నోమ(ర్))** *n.* 1) a wrong name or unsuitable term for somebody or something, తప్పుపేరు పెట్టు. 2) a use of a wrong or unsuitable name or term to describe somebody or something, మారుపేరుతోపిలుచుట.

**mi-sog'amist,** **(మిసోగమిస్ట్)** *n.* somebody who has aversion to marriage and married state, వివాహద్వేషి.

**mi-sog'amy,** **(మిసోగమి)** *n.* an aversion to marriage and the married state, వివాహద్వేషము.

**mi-sogynist,** **(మిసోజమిస్ట్)** *n.* somebody who got hatred towards woman as a sexually defined group, స్త్రీద్వేషి.

**mi-sog'yny,** **(మిసోజిని)** *n.* the hatred of woman, స్త్రీ ద్వేషము.

**mis-place',** **(మిస్ప్లేస్)** *vi.* 1) put in a wrong place, bestow wrongly, తప్పు స్థలములో పెట్టు. 2) to put confidence, faith or trust in somebody or something unsuitable or unworthy, నియమిత స్థానమును తప్పించు.

**mis-place'ment,** **(మిస్ప్లేస్మెంట్)** *n.* being something kept in a wrong place or in a place where it is not suitable, తప్పు స్థలములో పెట్టుట.

**mis-praise',** (మిస్‌ప్రెయిజ్) *vi.* praise amiss, అబద్ధపు స్తోత్రముచేయు.

**mis-print',** (మిస్‌ప్రింట్) *vt.* 1) to print something wrongly, తప్పుగా అచ్చువేయు. *–n.* 2) a mistake or error in printing, typographical error, అచ్చుతప్పు.

**mis'pri'sion,** (మిస్‌ప్రిజన్) *n.* 1) negligence, నిర్లక్ష్యము. 2) contempt, పొరపాటు. 3) the failure of somebody who knows of but is not involved in a felony or treason to report it to the authorities, ప్రమాదము, నిజము దాచి పెట్టుట.

**mis-prize',** (మిస్‌ప్రైజ్) *vt.* 1) to consider somebody or something unworthy of respect or admiration, undervalue, అలక్ష్యము చేయు, స్వల్పముగా తలచు. 2) to fail to appreciate the true worth of something or somebody, ఒకనిలో నిజమైన ప్రత్యేక గుణములను పొగడకపోవు.

**mispro-nounce,** (మిస్‌ప్రొనౌన్స్) *vt.* to pronounce something incorrectly, తప్పుగా ఉచ్చరించు లేక పలుకు.

**mis-pro-nun'ci-a'tion,** (మిస్‌ప్రొనన్సియేషన్) *n.* wrong pronounciation, తప్పైన ఉచ్చారణ.

**mis-quote',** (మిస్‌కోట్) *vt.* 1) to quote somebody or something wrongly or incorrectly, తప్పుగా ఉదహరించు. 2) misquo-ta'tion, *n.* తప్పుగా ఉదహరించుట, అశుద్ధోదాహరణము.

**mis-read,** (మిస్‌రీడ్) *vt.* 1) to make a mistake in reading something e.g. reading about inaccurately, mistaking one word for another or misunderstanding the sense of what is written, తప్పుగా చదువు. 2) mistake the sense of, తప్పుగా అర్థము చేసికొను.

**mis-reck'on,** (మిస్‌రెకన్) *vi.* to count in a mistaken way or to fail in making a false account, తప్పుగా లెక్కపెట్టు.

**mis-recol-lec'tion,** (మిస్‌రికలెక్షన్) *n.* failing to recollect the person or thing placed, తప్పుజ్ఞాపకము, స్మృతి ప్రమాదము.

**mis-report',** (మిస్‌రిపోర్ట్) *n.* 1) a false report or account, తప్పు సమాచార నివేదిక. *–vt. & vi.* 2) to give an incorrect or untrue account of an event or situation, తప్పుగా తెలియజేయు. 3) report wrongly or falsely, అసత్యము చెప్పు.

**mis-repre-sent',** (మిస్‌రిప్రెజెంట్) *vt.* represent incorrectly, తప్పుగా తెలియజేయు.

**mis-represen-ta'tion,** (మిస్‌రిప్రజెంటేషన్) *n.* false statement, to deliberately give a wrong description of someone's opinion or of a situation, తప్పుగా తెలియజేయుట.

**mis-rule',** (మిస్‌రూల్) *n.* 1) bad government, అక్రమమైన అధికారము. 2) tumult, disorder, అల్లరి. *–vt. & vi.* 3) rule badly, అక్రమ పరిపాలనచేయు.

**miss,** (మిస్) ★★★ *n.* 1) loss, నష్టము. 2) mistake, లోపము. 3) error, పొరపాటు. 4) failure, తప్పుట. 5) a young unmarried woman or girl, పడుచు, చిన్నది. 6) a title of courtesy prefixed to the name of a girl or an unmarried woman, పెండ్లికాని స్త్రీ పేరుతో ఉపయోగించు మర్యాద వాచకము. *–vt.* 7) fail in hitting, తప్పిపోవు. 8) reach etc, పోగొట్టుకొను. 9) getting etc., fail to find, lose, నష్టపోవు. *–vi.* 10) fly wide, తప్పు. 11) fail to hit or strike, గురితప్పు.

**mis'sal,** (మిసల్) *n.* a book containing all the prayers said during each mass for the whole year in the Roman Catholic Church, కాథలిక్కు మతస్థుల జప గ్రంథము.

**mis-shape,** (మిస్‌షేప్) *vt.* to deform or to make someone lose the original form, కురూపమిచ్చు.

**mis'sile,** (మిసైల్, మిసిల్) *n.* 1) a weapon to be thrown which can fly over long distances and explodes when it hits the things it has been aimed at, బాణము, విసరదగిన ఆయుధము లేక అస్త్రము, క్షిపణి. *a.* 2) to be thrown or hurled, వేయదగిన, విసరదగిన.

**mis-sing,** (మిసింగ్) ★★ *a.* 1) not present in an expected place, absent or lost, తప్పిపోయిన. 2) not yet traced and not known for certain to be alive but not confirmed as dead, కానకపోయిన. 3) not yet traced and not known for certain to be alive but not certain to be alive but not confirmed as dead, lost, అగపడని. 4) never m. arrow = అమోఘమైన బాణము. 5) m. the mark = లక్ష్యమును తప్పిపోవు, 6) m. the opportunity = అవకాశాన్ని జారవిడచుట.

**mission,** (మిషన్) ★★ *n.* 1) a particular task given to a person or group to carry out, deputation, రాయబారము, కార్యార్థము పంపుట. 2) errand, కార్యవర్గము, నియమించిన పని. 3) persons sent on political business, రాయబారులు. 4) m. for the propagation of religion, మత ప్రచారకుల సంఘము. 5) a single flight or voyage of a military aircraft or a space craft, అంతరిక్ష యాత్ర. 6) a group of people sent to a country to represent their government, a business or other organization, ప్రతినిధుల వర్గము. 7) the vocation or work of a church or other religious organisation or of individuals in communicating their faith in a variety of ways to the widening community, విశ్వాసముల ప్రచారము.

**mis-sionary,** (మిషనరీ) *n.* 1) one sent to propagate a religion, మతమును బోధించుటకై పంపబడిన ఫాదిరి, మత ప్రచారకుడు. *–a.* 2) pert. to religious mission, మత బోధకుల సంబంధమైన.

**mis'sive,** (మిసివ్) *n.* 1) a letter or written communication, సమాచారము. 2) message, letter, జాబు. –*a.* 3) missile, విసర దగిన. 4) to be sent, పంపనున్న.

**mis'spell,** (మిస్‌స్పెల్) *vt.* to spell a word wrongly or incorrectly, తప్పుగా అక్షర గుణితముచేయు.

**mis-spend',** (మిస్‌స్పెండ్) *vt.* 1) to spend money or time a miss or for wrong purposes, దుర్వ్యయముచేయు. 2) squander, waste, దుర్వినియోగముచేయు.

**mis-state',** (మిస్‌స్టేట్) *vt.* to state something wrongly, incorrectly by giving false information or mispronouncing something, తప్పుగా చెప్పు.

**mis-state'ment,** (మిస్‌స్టేట్‌మెంట్) *n.* incorrect statement, తప్పుగా చెప్పుట లేక చెప్పినది.

**mis-step',** (మిస్‌స్టెప్) *n.* 1) a wrong step, తప్పు అడుగు. –*vt.* 2) take a wrong step, తప్పు అడుగువేయు.

**mist,** (మిస్ట్) ★★ *n.* 1) fog, a thin grey cloud of water droplets that condenses in the atmosphere just above the ground, limiting the view and making objects appear indistinct, పొగమంచు. –*vt.* 2) to cover or obscure something in a mist, పొగమంచుతో కప్పు, మబ్బు కప్పు. –*vi.* 3) rain in very fine drops. mis'tily, సన్నముగా వర్షించు. *adv.* 4) vaguely, obscurely, dimly, darkly. mist'y, అస్పష్టముగా. *a.* 5) overspread with mist, మంచు మూసికొనిన. 6) characterised by mist, మంచు కురియుచున్న. 7) dim, obscure, అస్పష్టమైన.

**mis-tak'able,** (మిస్టేకబల్) *a.* liable to be mistaken, అపార్థము చేసికొనదగిన.

**mis'take',** (మిస్టేక్) ★★★ *vt.* 1) take in a wrong sense, తప్పుగా గ్రహించు. 2) to misunderstand or misinterpret something, అపార్థము చేసికొను. 3) take for a wrong or different object (or person), పొరపాటుగా ఒకదానిని మరియొకదానిగా తలచు. –*vi.* 4) to identify somebody or something incorrectly or fail to recognize somebody or something, భ్రమించు. 5) err, పొరపాటుపడు. –*n.* 6) error, తప్పు. 7) an incorrect, unwise or unfortunate act or decision caused by judgement or lack of information or care, blunder, fault, పొరపాటు.

**mis-taken,** (మిస్టేకన్) *p.a.* 1) based on incorrect information or values, పొరపాటుపడిన. 2) in error, తప్పుచేసిన (మనుష్యుడు). 3) wrong, incorrect, తప్పైన, సరికాని.

**mistak'enly,** (మిస్టేకన్లీ) *adv.* by mistake, పొరపాటున, తప్పుగా.

**mis'ter,** (మిస్టర్(ర్)) *n.* 1) title of courtesy prefixed to the name of a man, written also in the abbreviated form Mr, అయ్యా. 2) used to refer to a woman's husband or man partner either by the woman or by another woman, తన భర్తనుగానీ వేరొక పురుషుని గాని ఒక స్త్రీ పిలుచు పదము.

**mis'tily,** (మిస్టిలీ) *adv.* dimly, అస్పష్టముగా.

**mis-time',** (మిస్‌టైమ్) *vt.* not to adopt to the time, అకాలముగా చేయు.

**mis'tletoe,** (మిసల్టో) *n.* a large thrush with a spotted breast and parasitic ever green plant of Europe and Asia that grows on trees such as apple and oak, బదనిక వంటి ఒక చెట్టు, తరు రోహిణి. చెట్టుపైన పెరుగుతున్న మరియొక చెట్టు.

**mis-took',** (మిస్‌టుక్) *p.t.* of mistake.

**mistreat,** (మిస్‌ట్రీట్) *vt.* to treat somebody or something badly or roughly, మోటుగా ప్రవర్తించు.

**mis'tress,** (మిస్ట్రెస్) ★ *n.* 1) chief or owner of a family, గృహిణి. 2) the female head , establishment, institution & c., యజమానురాలు. 3) a woman who is well skilled in anything or has mastered it, ప్రవీణురాలు. 4) female teacher, ఉపాధ్యాయురాలు. 5) the female head of a school, చదువుచెప్పు స్త్రీ, పండితురాలు. 6) concubine, ఉంచుకొనిన స్త్రీ, ఉపపత్ని.

**mis-trust,** (మిస్‌ట్రస్ట్) *vt.* 1) suspect, నమ్మకపోవు, సంశయించు. –*n.* 2) suspicion, సంశయము, సందేహము.

**mis-trust'ful,** (మిస్‌ట్రస్ట్‌ఫుల్) *a.* suspicious, సంశయించెడు, అపనమ్మక పడెడు.

**mist'y,** (మిస్టీ) *a.* 1) overspread with mist, మంచు మూసికొనిన. 2) rather dim and in distinct as if veiled by mist, అస్పష్టమైన.

**mis-under'stand',** (మిస్‌అండర్‌స్టాండ్) *vt.* 1) take in wrong sense, తప్పుగా గ్రహించు. 2) miscomprehend, misapprehend, misconceive, mistake, misjudge, అపార్థము చేసికొను.

**mis-under-stand'ing,** (మిస్‌అండర్‌స్టాండింగ్) ★ *n.* 1) mistake of the meaning; అపార్థము, error, misconception, తప్పుగా గ్రహించుట. 2) disagreement, విరోధము. 3) dissension, quarrel, difference, a mistake as to motive, చిన్న తగాదా.

**mis-us'age,** (మిస్‌యూసిజ్) *n.* misapplication, a wrong or inappropriate language, తప్పు ఉపయోగము.

**mis-use',** (మిస్‌యూజ్) *vt.* 1) use to a bad purpose, దుర్వినియోగముచేయు. –*n.* 2) the incorrect and improper use of something, దుర్వినియోగము.

**mis-yoke,** (మిస్‌యోక్) *vt.* to match in a wrong way, తప్పుగా జతచేయు.

**mite,** (మయిట్) *n.* 1) a kind of insect, a tiny eight legged creature related to spiders and ticks, తవుటిపురుగు. 2) a very small quantity, a particle, రవంత, లేశము, కొద్ది. 3) a small coin of little value, చిన్న నాణెము. 4) a small child or animal especially that inspires pity, చిన్న బిడ్డ, చిన్న జంతువు.

**mit'igable,** (మిటిగబల్) *a.* which can be mitigated, ఉపశాంతి చేయదగిన.

**mit'igant,** (మిటిగెంట్) *a.* made less harsh, severe or violent and so excusable, ఉపశాంతికరమైన.

**mit'igate,** (మిటిగేట్) *vt.* 1) to make an offence or crime less serious or more excusable, తక్కువచేయు. 2) allay, lessen, moderate, palliate, to make something less harsh, severe or violent, తగ్గించు.

*synonyms :* alleviate, ease, soften.
*antonyms :* aggravate, exacerbate, increase.

**miti-ga'tion,** (మిటిగేషన్) *n.* relief, ఉపశమనము.

**mit'igative, mit'igatory,** (మిటిగేటివ్, మిటిగేటరీ) *a.* alleviating, ఉపశమనకరమైన.

**mi'tre,** (మయిట(ర్)) *n.* the ceremonial head dress of a Christian Bishop or abbot consisting of a tall pointed hat creased across the top with two ribbons hanging down the back, బిషపు యొక్క కిరీటము.

**mit'ten,** (మిటెన్) *n.* 1) a glove with one covering for the tumb and one covering for the four fingers, వేర్వేఱుగా వ్రేళ్లులేని చేతి మేజోడు. 2) To give the m. to, తన్ను వలచిన వానిని నిరాకరించి పరిత్యజించు. 3) To handle without mittens, అనాదరముచూపు, మోటుగా ప్రవర్తించు.

**mit'timus,** (మిటిమస్) *n.* 1) an official order to send somebody to prison, ఒకరిని ఖైదుచేయుమని న్యాయాధిపతి ఇచ్చిన ఆజ్ఞాపత్రము. 2) an official order issued by a judge to send all records of a particular case from one court of law to another, ఒక విషయమునకు సంబంధించిన పత్రములు అన్నిటిని ఒక న్యాయస్థానము నుండి మరియొక న్యాయ స్థానమునకు పంపవలెనని న్యాయాధిపతి ఇచ్చిన ఆజ్ఞ.

**mix,** (మిక్స్) ★★★ *vt.* 1) to combine ingredients by putting them together or blending them to make a single new substance, కలుపు. 2) be combined or be capable of becoming combined, మిశ్రముచేయు. 3) mingle, blend, చేర్చు. 4) unite, (మనుష్యులను) కలియజేయు. *–vi.* 5) be blended, కలియు. 6) mingle, చేరు.

**mixed,** (మిక్స్‌డ్) ★★ *p.a.* 1) mingled, consisting of different elements of different kinds of things combined, మిశ్రితమైన. 2) intended for, used by or done by people of both sexes together, స్త్రీ పురుషులిరువురిని కలిపి ఉంచిన. 3) intended to be used by or done by people of different races together, అనేక జాతులను కలిపిన.

**mix'edly,** (మిక్స్‌డ్లీ) *adv.* in a manner of combining different kinds of things, మిశ్రితముగా.

**mix-ture,** (మిక్స్‌చ(ర్)) ★★★ *n.* 1) the combining or mixing of different ingredients or elements, కలుపుట, కలియుట. 2) a substance containing several ingredients combined or blended together, మిశ్రమము. 3) a number of different elements brought or existing together, అనేక వస్తువులు కలసినది. 4) compound, కలిసిన వస్తువు. 5) a liquid medicine, ద్రవముగా నుండు మిశ్రితౌషధము.

**miz'zen,** (మిజెన్) *n.* 1) a sail on a mizzenmast, ఓడయొక్క కడపటి తెరచాప. 2) relating to or used on a mizzenmast or its sail, ఓడ యొక్క కడపటి తెరచాప సం., *–a.*

**mne-mon'ic, mne-mon-ical,** (నీమానిక్, నీమానికల్) *a.* 1) assisting the memory, జ్ఞాపకము తెచ్చుకొనుటకు సహాయము చేసెడు. 2) a short rhyme phrase or other mental technique for making information easier to memorize, జ్ఞాపక సహాయకారి.

**mne-mon'ics,** (నీమానిక్స్) *n.sing.* the science of artificial memory or the practice of improving or helping the memory or the system used to achieve this, జ్ఞాపకమునకు సహాయమగు సూత్ర పద్ధతి.

**moan,** (మోన్) ★ *vi.* 1) to make a long, low sound that expresses pain or misery, దుఃఖముచేత మూలుగు. 2) to say something in a voice that expresses pain or misery, groan, మెల్లగా ఏడ్చు. *–vt.* 3) lament, bewail, దుఃఖించు, శోకించు. *–n.* 4) groan, a long low sound made by somebody expressing pain or misery, మూలుగు.

**moan'ful,** (మోన్‌ఫుల్) *a.* sorrowful and grooming, దుఃఖించుచున్న.

**moat,** (మోట్) *n.* 1) a wide water filled ditch around a castle or fort dug to give protection from invaders, కందకము (గొయ్యి). 2) a deep trench, ditch around fort filled with water to prevent access or escape. e.g. to confine animals in a zoo, జంతువులు పారిపోకుండా త్రవ్విన అగడ్త. *–vt.* 3) to surround a castle with a moat, చుట్టును కందకము (గొయ్యి) త్రవ్వు.

**mob,** (మాబ్) ★ *n.* 1) a large and unruly crowd of people, అల్లరి చేయుచున్న గుంపు. 2) a disorderly crowd, rabble, throng, అల్లరిమూక. 3) the masses, the populace, సామాన్యజనము. – *vt.* 4) crowd about, గుంపుగా పైబడు. 5) attack and annoy, దొమ్మిగాపైబడు.

**mob'bish,** (మాబిష్) *a.* 1) like a mob, అల్లరిమూకవంటి. 2) tumultuous, అల్లరి చేయుచున్న. 3) low. mob-oc'racy, నీచమైన. *n.* 4) the ascendency of or the control of public affairs by the mob or populace, మూకయొక్క ప్రాబల్యము, మూక పరిపాలనము.

**mo'bile,** (మొబయిల్) ★★ *a.* 1) able to move freely or easily, కదల్పగల. 2) movable, freely or easily moving, సులభముగా కదలెడు. 3) fickle; , చపలమైన. 4) operating from or set up in a vehicle that travels from place to place, ఒక వాహనము నుంచి నిర్వహింపబడుచున్న. 5) changing expressions quickly and easily, ముఖ కవళికలు త్వరగా మార్చుచున్న. 6) able or willing to change job, move home, or alter other arrangements, మార్పుకు సిద్ధపడి ఉన్న. 7) moving or able to move from one social or professional class or group to another, సామాజికముగా పరివర్తన చెందుచున్న.

**mo'bility,** (మొబిలిటి) ★ *n.* 1) susceptibility of motion, చలనశక్తి. 2) fickleness, చపలత. 3) mob, (opp. to nobility), mo'bilize, (–ise), అల్లరిమూక. *vt.* 4) the quality of being mobile, సేనలను యుద్ధమునకు సిద్ధముచేయు చలనము.

**moc'casin, (moc'assin),** (మొకసిన్) *n.* a native North American heelless shoe made of deer skin or other soft leather wrapped around over the foot and stitched on top, అమెరికా ఖండ మందలి స్వదేశస్థులు తొడుగుకొనే కాలిజోడు (మడమకప్పులు లేనిది).

**mock,** (మొక్) ★ *vt. & vi.* 1) imitate or mimic in sport, అనుకరించి ఎక్కిరించు. 2) contempt or derision, ఎగతాళిచేయు. 3) deride, ridicule, jeer, banter, gibe, flout, scoff at, పరిహాసముచేయు. –*n.* 4) ridicule, ఎగతాళి. 5) derision, jeer, sneer, gibe, పరిహాసము, వెక్కిరింపు. –*a.* 6) imitating the reality; వెక్కిరించునట్లున్న. false counterfeit, నిజముకాని కపటపు. 7) unreal, sham, assumed, artificial, అబద్ధమైన. 8) M. fight = వ్యాజ్య యుద్ధము.

**mock'er,** (మొకర్) *n.* derider, scoffer, somebody who imitates to make appear like some other in a scornful manner, వెక్కిరించువాడు.

**mock'ery,** (మొకరీ) *n.* 1) words or behaviour intended to make something or somebody look silly or ridiculous, వెక్కిరింపు. 2) derision, ridicule, ఎగతాళి. 3) mimicry, హాస్యము. 4) scoffing, తిరస్కారము. 5) sham, ఉత్త బూటకము. 6) a false show, అభాసము. 7) a butt of ridicule, ఎగతాళికి కారణమయినది. 8) subject of laughter, హాస్యాస్పదము.

**mock'ing-bird',** (మొకింగ్‌బర్డ్) *n.* a long tailed greyish North American bird that incorporates the songs and calls of other birds into its own song, వన భూషణము, ఇతర పక్షులవలె కూయగల ఒక పక్షి.

**mocking-stock' ,** (మొకింగ్ స్టాక్) *n.* somebody or something whose behaviour or appearance has made him or her an object of ridicule or fun, పరిహాసాస్పదము.

**mode,** (మోడ్) ★★ *n.* 1) method, విధము. 2) style, రీతి. 3) a way, manner or form in which something exists, method, way, fashion, custom, style, తీరు, వైఖరి, మర్యాద.

**mod-el,** (మొడల్) ★★★ *n.* 1) a copy of an object, especially one made on a smaller scale than the original, miniature representation, ఒక వస్తువు పోలికను చేసిన చిన్న స్వరూపము. 2) a simplified version of something complex used to analyse and solve problems or make predictions, మార్గదర్శకము. 3) example, మాదిరి. –*vt.* 4) to work as a fashion model wearing clothes make up and other items, ఆకారముగా ఏర్పఱచు. 5) shape or form after a pattern, మాదిరి ప్రకారము చేయు.

**mod'eler,** (మోడ్‌ల(ర్)) –*ller, n.* somebody who makes or manufactures models, మాదిరి తెలుపు చిన్న రూపములు చేయువాడు.

**mod'erate,** (మోడరిట్) ★★ *a.* 1) not large, great or severe, మితమైన. 2) not excessive, తగుమాత్రమైన. 3) m. desires = మితాభిలాషలు. 4) m. expenses = మితవ్యయములు. 5) m. meal = మిత భోజనము. 6) m. speech = మిత సంభాషణము. 7) m. height = ఎక్కువ ఎత్తైనది కాని. – *vt.* 8) reduce, తగ్గించు. 8) to become or make something become less great, extreme, violent or severe, abate, మితపఱచు. –*vi.* 9) become moderately big size, మట్టమగు. 10) abate, తగ్గు.

***synonyms :*** average, gentle, mild.
***antonyms :*** enlarged, extrem, wild.

**mod'erately,** (మోడరిట్‌లీ) *adv.* 1) limitedly, మితముగా. 2) m. heated = కొద్దిగా వేడియగు, 3) m. sharp = మిత తీక్షణమగు.

**mod'er-ation,** (మోడరిషన్) *n.* 1) the state in which something remains moderate rather than becoming extreme or excessive, తగుమాత్రము. 2) the limiting, controlling or restricting of something so that it becomes or remains moderate, మట్టు, శాంతము.

**mod'er-a'tor,** (మొడరేట(ర్)) *n.* 1) somebody who presides over an assembly, especially a legislative assembly or who acts as a mediator in discussions or negotiations, చర్చలను మితములో ఉంచువాడు. 2) somebody who controls the church prayers and prayer discussions in some churches, చర్చిలో ప్రార్థనలను నిర్వహించువాడు. 3) a substance e.g. graphite or beryllium that slows neutrons in a nuclear reactor, న్యూట్రానులను అణుధార్మిక చర్యలో గ్రహించునది.

**mod'ern,** ★★★(మొడె(ర్)న్) *a.* 1) new, క్రొత్త. 2) not ancient, ప్రాచీనము కాని. 3) recent, నవీనమైన. 4) present, ఆధునికమైన. 5) fresh; *opp.* to ancient, అధునాతనమైన, ఈకాలపు, ఇప్పటి. –*n.* 6) a person of modern times, ఈకాలపు మనుష్యుడు, నవీనుడు, ఆధునికుడు.

**mod'ernism,** (మొడె(ర్)నిజ్మ్) *n.* 1) a modern practice or usage, ఇప్పటి వాడుక. 2) the latest styles, attitudes or practices, ఆధునికత. 3) the revolutionary ideas and styles in art, architecture and literature that developed in the early 20th century as a reaction to traditional forms, చిత్రకళ, భవన నిర్మాణము, సాహిత్యములలో ఆధునిక రీతులు. 4) movement within Roman Catholicism in which scholars and the theologians attempt to accommodate the contemporary world view within Roman catholic theology and doctrine, రోమన్ క్యాథలిక్ క్రైస్తవ మతములో ఉద్యమము.

**mod'ernize,** (మొడనయిజ్) *vt.* to change something in order to make it conform to modern tastes, attitudes or standards, నవీన పద్ధతులకు తగునట్లు చేయు.

**mod'est,** (మొడిస్ట్) ★★*a.* 1) characterized by humility, నమ్రతగల. 2) unassumig, గర్వములేని. 3) humble, నిగర్వియైన. 4) unobtrusive, not presumptuous or forward, free from pride, అణకువగల. 5) bashful, సిగ్గుగల. 6) shy, coy, reserved, diffident, సిగ్గుగల. 7) moderate, మితమైన.

**mod'estly,** (మొడిస్ట్‌లీ) *adv.* 1) in a humble manner, వినయముగా. 2) without pride, నమ్రతతో.

**mode'sty,** (మొడిస్టీ) *n.* 1) simplicity, అణకువ, 2) humility, నమ్రత, 3) shy, లజ్జ, 4) bashfulness, సిగ్గు.

**modicum,** (మొడికమ్) *n.* a little, a small amount especially of something abstract such as a particular quality, కొంచెము, రవంత,కొద్ది.

**mod'ifi-cation,** (మొడిఫికేషన్) ★★ *n.* change, alteration, act of modifying, మార్పు, దిద్దుపాటు.

**mod'ify,** ★★(మొడిఫయి) *vt.* 1) change, మార్పు. 2) alter, దిద్దు, సవరించు, 3) limit, moderate, మిట్టు మితపఱచు, 4) qualify, (క్రియను) సరిచేయు.

**modish,** (మొడిష్) *a.* fashionable in or conforming to the very latest fashions or styles especially those considered extreme or outrageous, సొగసైన, నాగరికతగలవాడ వలంబించెడు.

**mod'ulate,** (మొడ్యులేట్) *vt.* 1) to change the tone, pitch or volume of sound or something that produces sound, శ్రుతికూర్చు. 2) regulate, adjust, లయకూర్చు. 3) vary in tone or sound, change from one key to another, స్వర భేదముచేయు.

**mo'du-la'tion,** (మొడ్యులేషన్) *n.* 1) adjustment of sound, శ్రుతికూర్చుట. 2) change of key or tune, స్వరభేదము.

**module,** (మొడ్యూల్) ★★★ *n.* 1) a unit that is combined with others to form a larger structure or system and is self-contained enough to be easily rearranged, replaced or interchanged to form different structures or system, దినుసు, మాదిరి. 2) a short course of study that forms part of larger academic course of training programme, అధ్యయనానికి కొంత భాగముగల విషయము. 3) one of the self contained units or crafts that make up a space vehicle, అంతరిక్ష నౌకలోని కొంతభాగం, 4) a unit of measurement in architectural measurements, కొలతకు ప్రమాణము.

**modus,** (మడస్) *n.* 1) m. operandi (L) = విధము, పద్ధతి, రీతి. 2) a particular way of doing things, కార్యపద్ధతి, కార్యవిధానము. 3) m. vivendi = అనుకూల జీవన పద్ధతి, the way that a particular person or group of people lives; భిన్న జాతుల, అభిప్రాయాల సహజీవనం, a practical arrangementthat allows conflicting people, group, or ideas to coexist.

**mo-fussil, mof-fus'sil,** (మొఫ్యూసిల్) *n.* the country as distinguished from the metropolis or presidency town, రాజధానిలోని ముఖ్య పట్టణము కాక పై గ్రామములు.

**mof'fussi'lite,** (మొఫ్యూసిలైట్) *n.* one living in the mofussil area and not in the metropolis, రాజధాని నివాసికానట్టి పై గ్రామస్థుడు.

**mogul',** (మొగల్) *n.* a member of the Muslim dynasty of the Mogul origin that ruled large parts of India from 1526 to 1857, మొగలాయి, తురక.

**mohair,** (మొహెయిర్) *n.* 1) the silky wool yarn made from mohair, అంగోరా మేకబొచ్చుతో నేసిన సున్నితమైన శాలువ, ఒక విధమైన శాలువ. 2) the silky wool of the Angora goat,. అంగోరా మేక ఉన్ని.

**mo'hur,** (మొహ(ర్)) *n.* 15 రూపాయల వెలగల బంగారు నాణెము, మొహరీ (ఇప్పుడిది వాడుకలో లేదు).

**mo-hur'rum,** (మొహరమ్) *n.* 1) a festival of the followers of Islam, మహమ్మదీయుల పండుగ. 2) the first month of the Islamic calender made up of 30 days and falling around the same time as September to October, మహమ్మదీయ సంవత్సరమున మొదటి నెల.

**moi'ety,** (మొయిటి) *n.* 1) a half, సగము, అర్ధ. 2) either of the two parts, not necessarily equals into which something is divided, రెండు భాగాలలో ఒకటి.

**moil,** (మొయిల్) *vi.* 1) to work very hard, toil, పాటుపడు. *–vt.* 2) soil, to dirty something especially with soil or mud, మురికిచేయు. *n.* hard work, అతి కష్టమైన పని. 3) sticky, slimy dirt or mud, బురద. 4) a state of agitation or turmoil, కలత, గందరగోళము.

**moist,** (మొయిస్ట్) *adj.* 1) slightly wet or damp, తడిగానున్న. 2) wet, damp, humid, చెమ్మగానున్న, తేమగానున్న. pleasantly fresh, rather than dry or stale, పొడిగా నిర్జీవంగా ఉండని. 3) full of tears, నిండా కళ్ళనీళ్ళుగల. 4) humid or rainy, especially with light rain or drizzle, వర్షం కురిసేటట్లు ఉన్న.

*synonyms :* damp, humid, watery.
*antonyms :* arid, dry.

**mois'ten,** (మొయిస్న్) *vt.* to make something moist or to become moist, wet, damp, తడుపు, తడిచేయు.

**moistness, mois'ture,** (మొయిస్ట్‌నెస్, మొయిస్చ(ర్)) *n.* wetness, especially droplets of condensed or absorbed liquid, dampness, తడి, చెమ్మ.

**mo'lar,** (మొల(ర్)) *n.* 1) a large back tooth in humans and other mammals, used for chewing and grinding. human beings have 12 moles, దవుడపల్లు. 2) a grinding or double tooth, నమలు దంతము. 3) back tooth, దంష్ట్రము. grinder, నమలు పల్లు. *–a.* grinding, crushing, నమలెడు. .

**mo-las'ses,** (మొల్యాసిజ్) *n.* sing. the thick dark, bitter residue produced at the end of the sugar refining process, బెల్లపు మడ్డి.

**mold, mould,** (మోల్డ్, మౌల్డ్) *n.* 1) a fungus that causes organic matter to decay, mildew, బూజు. 2) a container that gives a shape to a molten or a liquid substance poured into it, రూపు, స్వరూపము. 3) cast; form, అచ్చు. *–vt.* 4) to shape or form something in a mould, form, shape, ఆకారమేర్పఱచు. *–vi.* 5) to become covered with or affected by mould, become moldy, బూజెక్కు.

**mold'er,** (మోల్డర్) *n.* 1) somebody who makes moulds or who moulds things, అచ్చుపోయువాడు. *–vt.* 2) turn to dust, పొడిచేయు. *–vi.* 3) to crumble away or decay because of natural process or to make something crumble or decay, ధూళిగా రాలిపోవు.

**mold'iness,** (మోల్డీనెస్) *n.* having growth of mould on the surface of something, బూజుపట్టియుండుట.

**mol'ding,** (మోల్డింగ్) *n.* casting, something that is produced using a mould, పోతపోసిన వస్తువు.

**mold'y,** (మోల్డీ) *a.* 1) covered with mold growing on or inside it, బూజెక్కిన. 2) stale and unpleasant from old age, neglect or fungal growth, బూజునిండి రంగుపోయిన.

**mole,** (మోల్) ★ *n.* 1) a small dark, sometimes raised growth on the human skin, పుట్టుమచ్చ. 2) a spot or mark on the body, ఒంటిపై పుట్టెడు చిన్నకాయ. 3) a small mammal that usually lives underground and has large forelimbs for digging and dense velvet fur, బొరియలలో ఉండే ఒక చిన్న జంతువు. 4) a spy, గూఢచారి, 5) a massive wall, usually made of stone that extends into the sea and encloses or protects a harbour, సముద్రపుగోడ.

**mo-lec'ular,** (మోలిక్యులర్) ★★ *a.* pert. to molecules, పరమాణు సం. m. attraction = పరమాణువుల యొక్క పరస్పరాకర్షణము. m. weight = కణభారము.

**mol'ecule,** (మోలిక్యూల్) ★★ *n.* 1) the smallest physical unit of a substance that can exist independently consisting of one or more atoms held together by chemical forces, మిక్కిలి చిన్న పరమాణు సముదాయము. 2) a very small amount of something, అతి చిన్న పరిమాణము.

**mole-hill',** (మోల్‌హిల్) *n.* a little mound or hillock of earth on the surface of the ground dug up by burrowing moles, అడవి ఎలుకలు పోగుచేయు మట్టిదిబ్బ.

**mo'lest',** (మొలెస్ట్) *vt.* 1) vex, to pester, bother or distrub a person or animal, ఇబ్బందిపెట్టు. 2) to force unwanted sexual attentions on somebody especially a child or physically weaker adult, లైంగికంగా బాధించు.

**mol'es-tation,** (మొలిస్టేషన్) *n.* 1) molesting or being molested, ఇబ్బంది. 2) forcing for unwanted sexual attention on somebody, లైంగికముగా బాధించుట.

**mo-lest'ful,** (మొలెస్ట్‌ఫుల్) *a.* pestered, bothered or disturbed, ఉపద్రవకరమైన.

**mol'lient,** **(మొలియంట్)** *a.* 1) assuaging, శాంతికరమైన. 2) softening, మృదుకరమైన.

**mol-lifica'tion,** **(మొలిఫికేషన్)** *n.* mitigation, ఉపశమనము.

**mol'lify,** **(మొలిఫై)** *vt.* 1) appease, శాంతిపఱచు. 2) assume, pacify, ఉపశమనము చేయు. 3) soften, మృదువగునట్లు చేయు, కఠినత్వమును పోగొట్టు.
**synonyms :** allay, conciliate, lull.
**antonyms :** aggravate, anger, excite.

**mol'lusc, mol'lusk, mollusca,** **(మొలస్క్, మొలస్క)** *pl.n.* an invertebrate with a soft unsegmented body usually protected by a shell in one, two or three pieces, నత్త మొ. జాతి జంతువులు.

**mol'ten,** **(మోల్టెన్)** *p.a.* 1) melted, changed into liquid form by heat, కరిగించిన. 2) produced by melting a material and then shaping it in a mould, అచ్చులోపోత పోసిన. 3) glowing with great heat, మండుచున్న.

**mo'ly,** **(మోలి)** *n.* 1) In Homer's 'Odyssey' a magic herb with milky-white flower and black roots that Hermes gave to Odysseus to protect him from Circe's spells, అడవి తల్లి, మహిమగల ఒక మొక్క. 2) European plant with yellow flowers, పచ్చని పూలుగల ఐరోపా ఖండపు మొక్క.

**mo'ment,** **(మొమెంట్)** ★★★ *n.* నిమిషము, లిప్త, instant, twinkling; ముఖ్యత, ఆవశ్యకత, importance. pleasant for the m. = సమయానుకూలమగు రమ్యత్వముగల. but for a m. = క్షణమాత్రము. this m. = ఈ క్షణము. auspicious m. = శుభసమయము. of little m. = లాభించని, పనికిరాని, great m. = గొప్ప సమయము. critical m. = సందిగ్ధ సమయము. Last m = కడపటి సమయము. psychological m. = అనుకూల సమయము.

**mo'mentary,** **(మొమెంటరీ)** *a.* 1) transient, అస్థిరమైన. 2) lasting for a very short time, చాలా కొద్దిసేపు మాత్రమే ఉండు. 3) present or happening at every moment, ప్రతి క్షణము జరిగెడి. 4) living or continuing for only a relatively short time, తక్కువ జీవితకాలంగల. *adv.* mometarity.

**mo-men'tous,** **(మొమెంటస్)** *n.* very important, extremely important or crucial, especially in its effect on the future course of events, అతిముఖ్యమైన.

**mo-men'tum,** **(మొమెంటమ్)** ★ *n.* 1) the power to increase or develop at an ever growing pace, ఉరవడి. 2) the speed or force of forward movement of an object, impetus, వేగము. 3) the quantity that expresses the motion of a body and its resistance to slowing down. It is equal to the product of the body's mass and velocity, ముఖ్యాంశము, ద్రవ్యవేగము (భౌతి).

**mo'nandry** **(మనాండ్రి)** *n* : custom of having only one husband at a time, ఏక భర్తృత్వము.

**mon'arch,** **(మొనార్క్)** *n.* 1) sovereign, రాజు లేక రాణి. 2) ruler, king or queen emperor or empress, చక్రవర్తి లేక చక్రవర్తిని. 3) ruling, శ్రేష్ఠుడు. *a.* ఏలుచున్న. 4) most exceptionally powerful or best, శ్రేష్ఠమైన.

**mo-nar'chic, mo-nar'chical,** **(మొనార్కిక్, మొనార్కికల్)** *a.* pert. to a monarchy or monarch, the system of government in which a monarch rules, ఏకరాజాధిపత్యముగల.

**mon'archism,** **(మొనార్కిజ్మ్)** *n.* somebody having belief in or support for monarchy as a system of government, ఏకరాజాధిపత్య పద్ధతి, ఏకరాజధిపత్య పద్ధతిని బలపరచువాడు.

**mon'archist,** **(మొనార్కిస్ట్)** *n.* an advocate of monarchy, ఏకరాజాధిపత్యము యుక్తమను అభిప్రాయముగల వాడు.

**mon'archy,** **(మొనకి)** ★ *n.* 1) a political system in which a state is ruled by a monarch, ఏకరాజాధిపత్యము. 2) a monarch and his or her family, రాజ కుటుంబము. 3) a country ruled by a monarch, ఏక వ్యక్తి పాలక రాజ్యము.

**mon'astery,** **(మొనస్ట్రీ)** *n.* 1) abbey, సన్యాసుల ఆశ్రమము. 2) convent, a building or buildings in which a group of people observing religious vows, especially monks live together, (స్త్రీల యొక్క) మఠము.

**mo-nastic,** **(మన్యాస్టిక్)** *a.* 1) pert. to monasteries, మఠ సం.—*n.* 2) somebody especially a monk who lives with others in a monastery and observes religious vows, సన్యాసి.

**mon'day,** **(మన్డే)** *n.* 1) the first day of the traditional working week coming after Sunday and before Tuesday, సోమవారము. Easter M. = ఇందువారము, ఈస్టరు సోమవారము.

**mon-etary,** **(మనిటరీ)** *a.* 1) relating to a national currency, ద్రవ్య సం. 2) pert. to or involving money, రూకల సం.

**mon'ey,** **(మనీ)** ★★★ *n.* 1) the amount of coins and bank notes in somebody's possession, ద్రవ్యము. 2) money, సొమ్ము. 3) financial, పైకము. 4) pecuniary, fiscal. m. demand, ధనము. 5) m. supply, సొమ్ము, గిరాకీ. సొమ్ము సరఫరా. m. union = నాణెముల ఒడంబడిక, m. begs, బో డబ్బు గల వ్యక్తి. M. spinner, బాగా లాభాలు సంపాదించిపెట్టేది.

**moneyed,** **(మనీడ్)** *a.* 1) having a great deal of money, ధనవంతుడైన. 2) consisting of or resulting from money, ధనముగల లేక ధన ఫలితముగా కలిగిన.

**mon'ey-less,** **(మనీలెస్)** *a.* poor, not possessing money, బీద.

**mon'ger,** **(మఙ్గ(ర్))** *n.* 1) seller, అమ్మువాడు. 2) trader, dealer, వర్తకుడు. 3) promoter, వాణిజ్యవేత్త. –*vi.* 4) traffic, deal *(in)*, వర్తకము చేయు.

**mon'goose,** **(మంగూస్)** *n.* a small short legged carnivorous mammal that resembles a ferret and is




native to India, noted for its ability to kill poisonous snakes, ముంగి(స).

**mon'grel,** **(మఙ్గ్రల్)** *a.* 1) of a mixed, breed, hybrid, mixed, సంకరమైన. –*n.* 2) an animal of a mixed breed, hybrid, సంకర జంతువు.

**mo-ni'tion,** **(మనిషన్)** *n.* 1) monition, బుద్ధిచెప్పుట. 2) admonition, warning of danger, ప్రమాదము గురించి ముందుజాగ్రత్త చెప్పుట.

**monitive,** **(మనిటివ్)** *a.* 1) admonitory, బుద్ధిచెప్పెడు. 2) monitory, ముందు జాగ్రత్త చెప్పెడు.

**mon'itor,** ★★**(మనిట(ర్))** *n.* 1) adviser, somebody who gives a piece of advice counselling caution, బోధకుడు. 2) somebody who checks incorrect or unfair conduct, admonisher, బుద్ధిచెప్పువాడు. 3) a receiving device used in a closed circuit television or video system, దగ్గరగా చిత్రాలను ప్రసారం చేసే టెలివిజన్ సెట్. 4) a video device that displays data or images generated by a computer or terminal, దృశ్య పరికరము. 5) a loud speaker on a stage during concert used to let performers hear what they are playing, రంగస్థల లౌడ్ స్పీకర్. 6) somebody who listen to and checks broadcosts from other countries for information useful to the government or organization he or she works for, విదేశీ ప్రసారాలను ప్రభుత్వానికి తెలిపే వ్యక్తులు. 7) a receiver in a studio that enables the audience to watch the recorded portion of a show or performance, to view parts of a programme, స్టూడియోలో రికార్డు అవుతున్న అంశాలను చూడటానికి ఉపయోగించే పరికరం. 8) a large tropical carnivorous lizard found in Asia, Africa and Australia, పెద్దబల్లి. 9) a computer program that observes and controls other programs in a system, ఇతర ప్రోగ్రాములను చూపించే కంప్యూటర్ ప్రోగ్రాము. 10) a warship used to bombard coast lines, యుద్ధనౌక.

**mon'itory,** **(మనిటరీ)** *n.* 1) admonitory, బుద్ధి చెప్పెడు. 2) communicating a warning, హెచ్చరిక. 3) a letter usually from a bishop that warns somebody to refrain from doing something, హెచ్చరిక లేఖ, శ్రీముఖము.

**mon-itress, monitrix,** **(మనిట్రెస్, మనిట్రిక్స్)** *n.* Female monitor, బుద్ధి చెప్పునది.

**monk,** ★**(మంక్)** *n.* fairer, monastic, a man who withdraws entirely or in part from society and goes to live in a religious community to devote himself to prayer, solitude and contemplation, (మంక్) సన్యాసి, ముని, వానప్రస్థుడు.

**monk'ery,** **(మంకరీ)** *n.* 1) the way of life led by monks in a monastery, సన్యాసము. 2) Monk'hood, మునివృత్తి. *n.* 3) the condition of a monk. monk'ish, సన్యాసము. *a.* 4) pert. to or like a monk, monastic, సన్యాసి సం., వంటి. 5) monks as a group, సన్యాసుల సమూహము.

**monk'ey,** ★**(మన్కి)** *n.* 1) a medium sized primate found mostly in tropical areas, కోతి. 2) ape, వానరము. 3) baboon, మర్కటము. 4) somebody usually a child who behaves badly annoying or high spiritedly, అల్లరి పిల్లవాడు. *vt.* 5) to copy or imitate somebody or something, కోతిని అనుకరించు.

**monkey business** **(మంకి బిజినస్)** *n* : mischief, అల్లరి, చిలిపితనము.

**mon'keyism,** **(మన్గ్కిజ్మ్)** *n.* the nature of a monkey to behave badly annoying others or behaving high spiritedly, కోతి గుణము.

**monkeyshine,** **(మంకిషైన్)** *n* : monkey tricks, కోతిచేష్టలు.

**monk'ish,** **(మన్కిష్)** *a.* 1) pert. to or like a monk, సన్యాసి, సం., లేక వంటి. 2) characteristic of the life of a monk especially in being seclusive, self-denying or austere, సర్వసంగ పరిత్యాగము చేసిన.

**mon'ochord,** **(మొనకార్డ్)** *n.* 1) an ancient acoustical device consisting of a single string stretched over an oblong sounding box used to determine mathematical intervals between musical tones, ఒక తీగగల వాద్య విశేషము.

**mon'ochro-mat'ic,** **(మొనక్రామాటిక్)** *a.* 1) having or perceived as having only one colour, ఒక రంగుగల. 2) consisting of radiation, that has only one wavelength like the light of a laser, ఒకే తరంగ దైర్ఘ్యముగల. 3) relating to or having total colour blindness, పూర్తి వర్ణ అంధత్వమునకు చెందిన.

**mon'o-chron'ic,** **(మోనాక్రానిక్)** *a.* relating to one time, ఒక్క కాలపు.

**mon-oc'racy,** **(మొనక్రసి)** *n.* a form of government in which one person alone rules, ఒక్కని ప్రభుత్వము.

**mo-noc'ular,** **(మొనోకులర్)** *a.* 1) relating to affecting or having only one eye, ఒక కన్నుగల లేక ఒకే కన్నుకు చెందిన. 2) an optical device, such as a field glass or a microscope designed for use with one eye only, ఒక కంటికి చెందిన దృశ్య పరికరము.

**mon'odrama,** **(మోనొ[డ్రామా)** *a.* a drama with a single action, a dramatic piece written for one actor, ఏకపాత్ర నాటకము (భావమువంటి).

**mon'ody,** **(మొనడి)** *n.* 1) a poem that mourns somebody's death, ఒక విధమైన శోకకావ్యము. 2) in Greek tragedy, an ode for one actor to singular, ఏకపాత్ర శోకము గలది.

**mo'nog'amist,** **(మొనగమిస్ట్)** *n.* one who upholds monogamy, ఒకేసారి వివాహము చేసుకొనుటను సమర్థించువాడు.

**mo-nog'-amous,** **(మొనగమస్)** *a.* practising monogamy, ఒకేసారి వివాహము చేసికొనునట్టి.

**mo-nog-amy,** **(మొనగమి)** *n.* 1) the principle of single marriage, ఒకేసారి వివాహము చేసుకొనవలెనను మతము. 2) the practice of having only one mate at a time or during a life time, ఒకరితోనే వివాహము.

**mon'ogram,** **(మొనొ[గ్రామ్)** *n.* a character consisting of two or more letters usually the initials of a name or design inter-woven into one used to decorate or identify an object, అనేకాక్షరములు కలిసి ఒకటివలె కనబడునట్లు ముద్రలలో వేసెడు గురుతు.

**mon'ologue,** **(మొనలోగ్)** *n.* 1) soliloquy, తనలోతాను ఆడుకొను మాటలు. a long passage in a play or film spoken by one actor or an entire play for one actor only, ఒక నటుని సుదీర్ఘ సంభాషణ లేక ఏకపాత్ర నాటకము. 2) a long tedious uninterrupted speech during a conversation, సుదీర్ఘమైన ఆపులేని భాషణము. 3) a set of jokes or humour stories following one another without a break, told by a solo entertainer, హాస్యగాని సంభాషణ.

**mo-nol'ogy,** **(మొనలజీ)** *n.* soliloquizing, తనలోతాను మాటలాడుకొనుట.

**mo-nom'achy,** **(మొనోమేకి)** *n.* a duel fight, ద్వంద్వ యుద్ధము, ఇద్దరి పోట్లాట.

**mon'o-ma'nia,** **(మొనోమానియా)** *n.* mania or madness in regard to single idea or thought, ఒక విషయమును గూర్చి మాత్రము వెర్రి.

**mo-nop'olist,** **(మనోపొలిస్ట్)** *n.* 1) one who controls or possesses a monopoly, గుత్తకాడు, గుత్తదారుడు. 2) a supporter of monopolistic policies, గుత్త విధానమును సమర్థించు వ్యక్తి.

**mo-nop'olize,** **(మొనోపలయిజ్)** *vt.* 1) to have complete control of an industry or service and prevent other companies or people from participating or competing in it, గుత్త అధికారమును పొందు, గుత్తచేయు, గుత్తాధిపత్యము చేయు. 2) to demand or take all of somethies such as somebody's time, attention or affection in a selfish way, స్వార్థంతో అధికారం చలాయించు.

**mo-nopoly,** **(మొనోపలి)** ★★ *n.* 1) the sole right of selling or manufacturing of a commodity or service by only one company, గుత్త, ఒక సరకును ఒకడే అమ్ముటకు అధికారము, ఏక స్వతంత్ర వ్యాపారము. 2) a commodity which is the subject of protection or privilege of one company or business corporation with a commercial monopoly, గుత్త సరకు. 3) a legal right to the exclusive control of an industry or service as granted by a government, ప్రభుత్వమువారి చేత ఇవ్వబడిన చట్టబద్ధ అధికారము. 4) an exclusive right to have or to do something, ఒక వస్తువు పొందుటకు లేక పనిచేయుటకు సర్వాధికార హక్కు.

**mon'osyl-lab'ic,** **(మొనసిలాబిక్)** *a.* 1) containing of one syllable only, ఏకాక్షరమైన. 2) saying very little often in a way that gives an impression of unfriendliness or unintelligence, పనికిరానంత సంక్షిప్తత.

**mon'o-syl'lable,** **(మొనసిల్యాబుల్)** *n.* 1) a word or sentence consisting of only one syllable. Monosyllabic, ఏకాక్షర శబ్దము, ఒకటే అచ్చుగల పదము. *a.* 2) of one syllable, ఏకాక్షర శబ్దమైన. 3) consisting of monosyllables, ఏకాక్షర శబ్దములతో నున్న.

**mon'otheism,** **(మొనథీజ్మ్)** *n.* the doctrine that there is but one God, ఈశ్వరుడొకడేయను మతము.

**mon'otheist,** **(మొనథీయిస్ట్)** *n.* one who believes that there is but one God, ఈశ్వరుడొకడే యని నమ్మువాడు.

**mon'otone,** **(మొనటోన్)** *n.* 1) a single unvaried tone, ఏకస్వరము.

**mo-not'onous,** **(మొనటనస్)** *n.* 1) uttered or performed in one unvaried tone, ఏకరీతిగా చెప్పబడిన. 2) unchanging, ఏకప్రకారమైన. 3) tedious, uninteresting or boring as a result of being repetitive and unvaried, విసుగు పుట్టించెడు.

**mo-not'ony,** **(మనొటనీ)** *n.* 1) boredom or dullness arising from the fact that nothing different ever happens, ఏకరీతి, విసుగు

పుట్టించునంత అభేదత. 2) sameness of tone or sound with repetitiousness or lack of variation in pitch or tone especially in relation to music of speech, ఏక స్వనము.

**mon-sieur',** (మస్జా) *n.* Sir or Mr. a title for a man in French or a French speaking country, ఫ్రెంచివారి మర్యాద వాచకమగు పురుషుని నామములకు చేర్చు శబ్దము.

**mon-soon',** (మాన్‌సూన్) *n.* 1) a very heavy fall of rain, వర్షాకాలము. 2) a large scale wind system that seasonally blows in opposite direction and determines the climate of large regions. The reversal of wind direction is caused by the greater annuals temperature differences over large land marshes than over the adjacent waters, ఆఋనెలల వఱకు ఒకవైపున వీచెడు గాలి. 3) any period of heavy rain fall especially during the summer over South East Asia and India, ఋతుపవనము, వర్షాకాలము, వర్షవాయువు, వానగాలి.

**mon'ster,** (మొన్‌స్ట(ర్)) ★★ *n.* 1) something of abnormal size or shape, prodigy, విపరీతాకారము గలది, రాక్షసి. 2) one who is of an inhuman, అతి దుష్టుడు, క్రూరుడు. 3) huge, something extraordinarily or unusually large, పెద్ద ఆకారము కలవాడు. 4) a foetus that is markedly improperly formed especially one that cannot live outside the uterus, అస్తవ్యస్తంగా మానవగర్భంలో ఏర్పడిన పిండం.

**mon-stros'ity,** (మొన్‌స్ట్రోసిటి) *n.* 1) frightening size, shape and ugliness, విపరీతత్వము. 2) abnormality of an object, animal or person that is very unpleasant or frightening to look at often because it is large and strangely shaped, అద్భుతత్వము, అపరూపము.

**monstrous,** (మొన్‌స్ట్రస్) *a.* 1) wicked, cruel or unpleasant to an extent that is morall 2) abnormal, unnatural, భయంకరమైన. 3) extremely large often in a way that seems ugly and frightening, ఘోరమైన. 4) hateful, horrible, shocking, hideous, dreadful, భయంకరమైన, దుష్టమైన, 5) resembling a monster of the type found in folklore and fairytales, కథలోని భూతములవంటి. 6) greatly different from the norm, అసాధారణమైన.

**mon'tage** (మన్‌టాజ్) *n* : 1) process of selecting, editing and piecing together separate sections of a film, ; ఒక ఫిల్ము భాగాలను ఎంపికచేసి, మార్పు చేసి ముక్కలన్నీ అతికి ఒక చిత్రాన్ని రూపొందించే ప్రక్రియ. 2) the technique of producing a new composite picture out of cuttings from various pictures, వేర్వేరు చిత్రాలలోని భాగాలను తీసి మార్పుచేసి ఒక సమగ్ర చిత్రాన్ని రూపొందించే ప్రక్రియ.

**'montane** (మాన్‌టేన్) *adj* : inhabiting a mountainous country. పర్వత ప్రాంతాలలో నివసించునట్టి.

**'monte'ssori method** (మాంటిసొరి మెథడ్) *n*: a method of teaching young children by giving training to their senses and aiding self education, చిన్నపిల్లల ఇంద్రియ శక్తులను అభివృద్ధిపరచి వారు స్వయంగా విషయాలను తెలిసికొనునట్లు చేసే బోధనా ప్రక్రియ.
[This method was named after its initiator Marie Montessori an Italian educationist who died in 1952. This method stresses the use of games, model making and activities as tools of teaching rather than traditional methods.)

**month,** (మన్త్) ★★★ *n.* 1) any of the major named divisions of the year in various calendar systems, నెల, మాసము, 2) calendar m. = a time lasting from a specified date in one calendar month until the same date in the next calendar month, ఒక మాసము యొక్క ఒక తిథి మొదలు మరుసటి మాసము యొక్క అదే తిథి వరకుగల నెల. 3) a long time often an excessively or unacceptably long time, చాలాకాలం, 4) Lunar m. = చాంద్ర మాసము. 5) Solar m. = సూర్యమాస సంక్రాంతి, సౌరమాసము.

**month'ly,** (మన్త్‌లి) ★★ *a.* 1) done, held or arranged once every month, నెలకొకసారియైన. 2) m. course = రజస్వల యగుట, 3) m. memo = మాసచర్య. 4) m. magazine = published or issued once a month, మాసపత్రిక, *–adv.* 5) once a month, నెలనెలకు. *–n.* స్త్రీల యొక్క ఋతు కాలమాసము, 6) a publication, or periodic 7) a woman's monthly menstruation period, స్త్రీల యొక్క ఋతుకాలమాసము.

**mon'ument,** (మొన్యుమంట్) ★★ *n.* 1) something that remains as a reminder of something, especially something fine or distinguished, జ్ఞాపకార్థమైనది, గుఱుతు. 2) memorial something designed and built as a lasting public tribute to a person a group of people or an event, జ్ఞాపకార్థముగా కట్టిన కట్టడము. 3) a site or structure that is preserved because of its historical, cultural or aesthetic importance, కట్టడము. 4) a tomb stone plaque, or ornamented stone structure placed on somebody's grave, సమాధిరాయి.

**mon'umen'tal,** **(మొన్యుమెంటల్)** *a.* 1) preserving the memory of something, జ్ఞాపకార్థమైన. 2) memorial, జ్ఞాపకము నిలిపెడు. 3) relating to monuments or taking the form of monuments, జ్ఞాపక చిహ్నములకు చెందిన. 4) related to or involved in the making of tombstones and memorial items to go in cemetaries and churches, సమాధి రాళ్లకు చెందిన.

**mood,** **(మూడ్)** ★★★ *n.* 1) the way a group of people think and feel about something at a particular time, విధము. 2) mode, manner, రీతి. 3) a feeling or display of sullen anger or irritability especially one that begins suddenly or lasts a relatively short time, రసము, భావము, తీవ్రమైన భావావేశము, కోపము. 4) temper, humor, temporary state of mind, that somebody experiences at a particular time, మనస్సు యొక్క స్థితి. *(gram.);* స్వార్థకాది క్రియావృత్తి, –s, తర్కములు, 5) imperative m. = విధ్యాద్య ప్రయోగము. 6) indicative, *m.* స్వార్థక వృత్తి, 7) infinitive m. = భావార్థక క్రియాసంభావన. 8) potential m. = విధ్యర్థక క్రియాసంభావన. 9) precative m. = ఆశీరాద్యర్థక క్రియాప్రవృత్తి. 10) subjunctive m. = ఆనంతర్యాద్యర్థక క్రియా ప్రవృత్తి.

**mood-y,** **(మూడీ)** *a.* 1) gloomy, sullen, ముఖము ముడుచుకొని యున్న. 2) pensive, out of humor, కోపముఖముతో నున్న. 3) gloomy, sullen, melancholy, sad, వ్యసనముగానున్న.

**moon,** **(మూన్)** ★★ *n.* 1) the Earth's only natural satellite which is the astronomical body nearest to the earth, చంద్రుడు. 2) any natural satellite revolving around a planet, ఒక గ్రహము యొక్క ఉపగ్రహము. 3) new m. = ఆ నెల. అమావాస్య. 4) full m. = moon'beam, *n.* పూర్ణిమ, 5) a ray of moon-light, పున్నమి, చంద్రకిరణము.

**moon'blind', moon'eyed,** **(మూన్‌బ్లయిన్డ్, మూన్ అయిడ్)** *as.* 1) periodic episodes of impaired vision in horses that often leads to permanent loss of sight, అస్పష్టమైన దృష్టిగల, కండ్లు బాగుగ కనబడని, మాదిరి చూపుగల. 2) dimsighted, purblind, దృష్టి లోపముగల.

**moon'ish,** **(మూనిష్)** *a.* like the moon, చంద్రునివంటి.

**moon'less,** **(మూన్‌లెస్)** *a.* without moonlight, వెన్నెలలేని.

**moon'light',** **(మూన్‌లైట్)** ★ *n.* 1) the pale cool light of the moon, that shines on a clear night, often considered eerie or romantic, వెన్నెల, చంద్రిక. –*a.* 2) occurring or done by m, వెన్నెలలో జరిగిన. *vi.* 3) to have a second job in addition to a main job, often one done at night and kept secret, రెండవ వృత్తి నిర్వహించుచున్న.

**moon'lit,** **(మూన్‌లిట్)** *a.* lighted, brightened or illumined by the light from the moon, చంద్రప్రకాశితమైన.

**moon'rise,** **(మూన్‌రయిజ్)** *n.* 1) the time of day when the rising of the moon over horizon takes place, చంద్రోదయము. 2) the moon's rising in the sky over the horizon, ఆకాశములో చంద్రదర్శనము.

**moon'shee',** **(మూన్‌షి)** *n.* a teacher of Arabi who teaches the Islamic scripture and the related things to children, మహమ్మదీయోపాధ్యాయుడు.

**moon'shine',** **(మూన్‌షయిన్)** *n.* 1) moonlight, వెన్నెల. 2) unreality, talk opinions or ideas dismissed as senseless, వట్టిమాయ, డంబము. 3) whisky or other strong spirits produced and sold illegally, చట్ట విరుద్ధంగా ఉత్పత్తి చేసిన మద్యము.

**moon'stone,** **(మూన్‌స్టోన్)** *n.* a translucent variety of mineral feld spar that has a bluish-white luster and is used as a gemstone, చంద్రకాంతపుఱాయి.

**moon'struck',** **(మూన్‌స్ట్రక్)** *a.* 1) acting in a rather irrational, dreamy, confused way, often out of love, మద పిచ్చిపట్టిన. 2) lunatic, behaving in a wild or confused way, వెఱ్ఱిపట్టిన.

**moor,** **(మూ(ర్))** *n.* 1) a tract of waste uncultivated, treeless stretch of land frequently marshy and covered with heath; a heath, చిత్తడినేల, బీడైన ప్రదేశము. 2) a member of nomadic people of Arab and Berber descent who originally occupied lands in various parts of North Africa, సిద్ధి అను ఆఫ్రికాదేశపు ఉత్తర తీరపు నివాసి. –*vt.* 3) to fix or secure in a place by casting anchor or with cables or chains, anchor, లంగరువేసి నిలుపు, లంగరువేసి నిలువు. –*vi.* 4) cast anchor, anchor, లంగరువేసి నిలుచు.

**moor'-cock',** **(మూర్‌కాక్)** *n.* the male of the red grouse, అడవికోడి, పోలక.

**mooring',** **(మూరిన్గ్)** *n.* 1) anchoring, లంగరువేయుట. 2) anchors, cables, ropes used to stop a water craft or aircraft from drifting away & c, లంగరు త్రాళ్లు మొ. –*n* 3) a place where a boat, ship or aircraft can be moored, anchorage, లంగరువేయు స్థలము. 4) something such as a family bond that gives a feeling of emotional or physical security, బాంధవ్య లేక భావ బంధము.

**moor'ish,** **(మూరిష్)** *a.*1) culture, చిత్తడియైన. 2) boggy, marshy, fenny, బీడైన. 3) heathy, పొదలతో నిండియున్న. 4) built or designed in an architectural style popular in Spain in the past, noted for its use of ornate curving decoration, అలంకార నిర్మాణం కలిగిన.

**moor-land,** **(మూర్‌లాండ్)** *n.* moor, marsh, country side, or a piece of country side, consisting of a moor, మాగాణినేల, చిత్తడినేల.

**moot,** **(మ్యూట్)** *vt.* 1) to offer an idea for consideration or a topic for discussion, వాదించు. 2) to take part in a debate especially one organized as academic exercise, తర్కించు. 3) argue, debate, discuss, propose for discussion, ప్రసంగమునకు విషయముగా నెత్తు కొను. –*a.* 4) open to argument, తర్కించదగిన. –*n.* 5) an academic discussion in which people such as law students argue hypothetically, తర్కింపదగిన విషయము. 6) open to argument, disputable, debatable, వాదింపతగిన.

**moot-case', moot-point,** **(మూట్‌కేస్, మూట్‌పాయింట్)** *n.* 1) a disputable case, తర్కింపదగిన విషయము. 2) an unsettled question, కఠిన ప్రశ్న.

**mope,** **(మౌప్)** *vi.* 1) be dull, బద్ధకముగానుండు. 2) spiritless and gloomy, ఉత్సాహము లేక యుండు, ఆవులించు.

**'mophead** **(మాప్‌హెడ్)** *n* : a person with thick matted hair, చిక్కగా జడలు కట్టిన జుత్తుగల వ్యక్తి.

**mop'ish,** **(మొపిష్)** *a.* 1) dull, మందముగానున్న. 2) dejected, మొద్దుగా నున్న. 3) depressed, ఉత్సాహము లేక యున్న.

**mop'pet,** **(మొపెట్)** *n.* 1) a rag baby, a doll or puppet made of cloth, గుడ్డలతోచేసిన ఆటబొమ్మ. 2) a small child or a term of endearment for a child, చిన్న బిడ్డ లేక అట్టి బిడ్డను ముద్దుగా పిలిచే పదం.

**moraine',** **(మొరెయిన్)** *n.* a mass of earth and rock debris carried by an advancing glacier and left at its front and side edges as it retreats, హిమానీ ప్రవాహము యొక్క గట్టులందుండు రాళ్ల వరుస.

**mor'al,** **(మొరల్)** ★★★ *a.* 1) relating to issues of right and wrong and how individuals should behave, నీతి విషయమైన. 2) relating to duty or obligation, or the right and wrong in conduct, or virtue and vice, ethical, మానవ ధర్మముల సం. 3) virtuous, just, good, dutiful, honest, honorable, righteous, upright, true, నీతిగల, మంచి, సన్మార్గుడైన. 4) m. play = నీతి ప్రదమగు నాటకము. 5) m. sense = యుక్తాయుక్త వివేకము. 6) m. character = ఉచిత స్వభావము. 7) m. faculty = నీతి విజ్ఞానము. –*n.* (usu. in the *pl.)* 8) conduct, నీతి, నడత.

***synonyms :*** blameless, ethical, temperate.

***antonyms :*** immoral, unethical.

**morale,** **(మొరాల్)** ★ *n.* the general level of confidence or optimism felt by a person or group of people especially as it affects discipline and willingness, నీతి.

**mor'alist',** **(మొరలిస్ట్)** *n.* 1) somebody who criticizes or lectures other people about their standards of morality, or who tries to teach them better moral standards, నీతులు చెప్పువాడు. 2) one who studies or teaches morals as an academic discipline, నీతిశాస్త్ర విషయములు వ్రాయువాడు. 3) somebody who follows a strict, personal moral code, నీతిమంతుడు.

**mo'ral'ity,** **(మర్యాలిటి)** ★ *n.* 1) right conduct, standards of conduct that are accepted as right or proper, నీతి. 2) the rightness or wrongness of something as judged by accepted moral standards, ఏది సరియైనది ఏదికాదు. 3) a lesson in moral behaviour, నీతి పాఠము.

**moralization,** **(మొరలైజేషన్)** *n.* 1) lecturing others on their low moral standards or pronouncing on how general standards of behaviour should be improved, నీతులు చెప్పుట, ఫలితార్థము చెప్పుట. 2) the rightness or wrongness of something as judged by accepted moral standards, ఏది సరియైనది ఏదికాదు. 3) a lesson in moral behaviour, నీతిపాఠము.

**mor'alize,** **(మొరలైజ్)** *vi.* 1) to consider and explain something in terms of its moral significance, నీతులు మాటలాడు. 2) make moral reflection, నీతులు చెప్పు. –*vt.* 3) draw a moral from to criticize other people's conduct or standards of behaviour or give advice on general moral standards should be improved, నీతిమంతునిగ జేయు, ఫలితార్థము తీయు.

**morally,** **(మొరలీ)** *adv.* in a way of accepted rules of conduct and behaviour, నీతిగా, న్యాయముగా.

**morals,** **(మొరల్స్)** *n.pl.* 1) principles of right and wrong as they govern standards of general or sexual behaviour, నీతి, నడత. 2) behaviour, నడవడి, గుణము. 3) ethics, moral philosophy, నీతిశాస్త్రము, ధర్మశాస్త్రము.

**mo-rass',** **(మొర్యాస్)** *n.* 1) a tract of lowlying soft wet ground to a great depth and there-

fore difficult to walkon, చిత్తడినేల, మాగాణి నేల. 2) a frustrated, confusing or unmanageable situation that makes any kind of progress extremely slow, marsh, fen, అత్యుత్సాహ, గందరగోళ పరిస్థితి.

**morass'y,** **(మొర్యాసీ)** *a,* 1) marshy, చిత్తడియైన. 2) impeding progress, ముందుకు సాగనీయని.

**'mora'torium** **(మరటారియమ్)** *n* : 1) a temporary prohibition, తాత్కాలిక నిషేధము. (eg: *moratorium on lending*) 2) a legal authorisation to debtors to postpone payments, ఋణగ్రహీతల చెల్లింపులను వాయిదా వేయవలసినదిగా ఇచ్చే చట్టపరమైన ఆదేశము.

**mor'bid,** **(మొ(ర్)బిడ్)** *a.* 1) relating to or resulting in illness, రోగ సం. 2) showing a strong interest in unpleasant or gloomy subjects such as death, murder or accidents, diseased, sickly, unsound, pathological, వ్యాధిగ్రస్తమైన, రోగగుణమైన.

***synonyms :*** ailing, malignant, pessimistic.

***antonyms :*** healthy, genial, optimistic.

**mor-bid'ity,** **(మో(ర్)బిడిటి)** *n.* 1) the presence of illness or disease, రోగత్వము. 2) diseased state, the relative frequency of occurrence of a particular disease in a particular area, రోగము.

**mor-bif'ic,** **(మో(ర్)బిఫిక్)** *a.* generating disease, రోగకరమైన.

**mor-bose',** **(మో(ర్)బోస్)** *a.* something that arose out of disease, రోగమువలన కలిగిన.

**mor-da'cious,** **(మో(ర్)డాసియస్)** *a.* 1) capable of biting or tending to bite, కఱచెడు, తినివేయునట్టి. 2) deliberately bitter, or critical and intended to hurt other's feelings, తీవ్రంగా వ్యంగ్యమైన.

**'mordant** **(మో(ర్)డన్ట్)** •*adj* : 1) biting and sarcastic, వ్యంగ్యంగా బాధకలిగించునట్టి. (eg: *a mordant sense of humour*) 2) fixing colours in dyeing, రంగుల అద్దకంలో రంగు బాగా పట్టునట్లు చేయు. (eg : *apply mordant substance to the wool*) 3. acute, severe, తీవ్రమైన. (eg : *a mordant pain*) •*n* : 1) a substance that fixes a colour on a fabric, వస్త్రంపై రంగు నిలచి ఉండటానికి ఉపయోగించే పదార్థము. 2) an adhesive used to fix a gold leaf on an object, బంగారు రేకును తాపటం చేయటానికి ఉపయోగించే జిగురు పదార్థము.

**more,** **(మోర్)** ★★★ *a.* (*Compar.* of Much) 1) a grammatical word, the comparative of much and many used to indicate a greater number of some thing either a greater number than before than average or than same thing else greater (in quantity)&c; (*compar.* of many), అధికమైన, అధిక తరమైన, హెచ్చు. 2) of a greater number, హెచ్చు సంఖ్యగల. 3) additional, మఱికొంత, మఱికొన్ని. –*adv.* 4) to a greater extent or degree, అధికముగా, అధికతరముగా, హెచ్చుగా. మఱికొంత, పైగా విశేషణ ములకును క్రియా విశేషణములకును ముందు వచ్చునపుడు తర ప్రత్యయార్థమును దెలుపును. 5) he is no m. = వాడు చనిపోయెను. 6) m. and m. = మఱిమఱి, హెచ్చు, హెచ్చుగా –*n.* 7) a greater quantity, amount or number. no m. = మఱేమియు లేదు.

**moreen',** **(మొరిన్)** *n.* a stout ribbed woolen or cotton or a mixture of both and woollen curtain material, ఉన్నితోగాని ఉన్నియు నూలును కలిసిన దానితోగాని చేసినది.

**more-over,** **(మోరోవ(ర్))** ★★★ *adv.* 1) besides, ఇంతేకాకుండ. 2) in addition, ఇదిగాక. 3) further, also, furthermore, used to add a further piece of information that supports a previous statement, మఱియును.

**morgue** **(మా(ర్)గ్)** *n* : 1) a mortuary, మృతదేహాలను భద్రపరచే ప్రదేశము. 2) a file for information to be used in future obituaries, ఎవరైనా చనిపోయినచో వారిని గురించి ప్రచురించవలసిన సమాచారమును సేకరించి ఉంచిన ఫైలు.

**mor'ibund,** **(మొరిబన్డ్)** *a.* 1) nearly dead, చనిపోవనున్న. 2) dying, at the point of death, చనిపోవుచున్న. 3) becoming obsolete, ఉపయోగమునకు రాని. 4) having lost all sense of purpose or vitality, జీవము, ఉపయోగము లేని.

**morin'ga,** **(మొరింగ)** *n.* horse radish, మునగచెట్టు.

**mo'rion,** **(మొరియన్)** *n.* a kind of helmet, శిరస్త్రాణము.

**morn,** **(మో(ర్)న్)** *n.* 1) a morning, ప్రాతఃకాలము. 2) tomorrow, తరువాతి రోజు.

**morn'ing,** ★★★**(మో(ర్)నింగ్)** *n.* 1) the first or early part of the day, the part of the day between mid night and midday, ఉదయము, ప్రాతఃకాలము, ప్రొద్దున. 2) dawn or day break from dawn until noon or lunch time, సూర్యోదయ వేళ. –*a.* 3) occurring in the m., of the m, ప్రాతఃకాలపు, అర్ధరాత్రి నుంచి మిట్టమధ్యాహ్నము వరకు ఉదయమందు చేసెదు.

**morning-star,** **(మో(ర్)నింగ్‌స్టార్)** *n.* the planet Venus seen in the eastern sky when it rises before dawn, వేగుచుక్క, శుక్రుడు.

**mo-roc'co,** **(మొరోకో)** *n.* 1) a country ruled by a monarch in North Westren Africa, ఆఫ్రికాఖండమందొక దేశ నామము. 2) a soft leather made from goat skin used for covering books and for shoes, మెత్తని మేక చర్మపు తోలు.

**mo-rose',(మొరౌస్)** *a.* 1) sullen, చిఱచిఱలాడెడు. 2) having a withdrawn gloomy personality, కోప ముఖముగల. 3) surly, gruff, illhumored, gloomy, churlish, crusty, sulky, crabbed, ముఖము ముడుచుకొనిన.

**mor-phine,(మో(ర్)ఫీన్)** *n.* an alkaloid drug derived from opium and used in medicine to relieve severe pain, ఒక విధమైన నల్లమందు ద్రావకము.

**mor-row, (మారౌ)** *n.* 1) to-morrow, రేపు. 2) the day after to-day or ofter a particular day, మఱుసటి దినము. 3) the next following, or subsequent day, మఱునాడు. 4) the period of time following an event or occurrence, తరువాత జరిగినది.

**morse, (మో(ర్)స్)** *n.* clasp, గుండీ, కొక్కి.

**mor'sel, (మో(ర్)సల్)** *n.* 1) a small piece of something especially of food, కబళము. 2) a mouthful, bite, ముక్క, తునుక. 3) a small amount of something, ముక్క. 4) a little piece. Mor'suura, తునుక. *n.* 5) biting, కఱచుట.

**mor'tal, (మో(ర్)టల్)** ★ *a.* 1) certain to die eventually related to human beings, చచ్చెడు. 2)_ subject to death, మర్త్యుడైన. 3) destined to die, చావుతప్పని. 4) liable to perish, perishable, అనిత్యుడైన. 5) deadly, fatal destructive to life, చావును కలుగజేసెడు, మరణకరమైన. 6) tedious and dull, విసుగు పుట్టించెడు. 7) used for emphasis and sometimes indicating that the speaker is annoyed or frustrated, నొక్కి చెప్పుటకు ఉపయోగించెడు పదము. 8) a person, ప్రాణి.

**mor-tal'ity, (మో(ర్)ట్యాలిటి)** ★★ *n.* 1) eventually, చావు. 2) death, మరణము. 3) mortalness, మరణశీలము. 4) subjection to death, నశ్వరత. 5) perishability, అనిత్యత. 6) the number of deaths that occur at a given time, in a given group or from a given cause, చావుల సంఖ్య. 7) great loss of time, అనేక మరణాలు.

**mor'tally, (మో(ర్)టలీ)** *adv.* fatally, మరణకరముగా, చంపునట్లుగా, మరణాంతముగా.

**mor-tar, (మో(ర్)ట(ర్))** *n.* 1) a hard heavy bowl in which substances are ground into small pieces or powder by means of a club shaped tool, ఱోలు, కల్వము. 2) a cannon with relatively short and wide barrel used for firing shells at a high angle over a short distance, బొంబను, ఫిరంగి. 3) a mixture of sand, water and cement or lime that becomes hard like stone and is used in building to join and hold bricks and stone together, సున్నపుగచ్చు. 4) m. and pestle, అమాందస్తా, ఱోలురోకల్లు.

**mort'gage, (మా(ర్)(ట్)గేజ్)** ★★ *n.* 1) an agreement by which somebody borrows money from an organization and gives that organization the right to take possession of property given as a security if the loan is not repaid, తాకట్టు, కుదువ, ఆయకము. *–vt.* 2) pledge, తాకట్టుపెట్టు. 3) pawn, కుదువపెట్టు.

**mort'gage-deed', (మా(ర్)(ట్)గేజ్ డీడ్)** *n.* an agreement deed by which somebody borrows money from an organization giving that organisation right to take possession of property given as a security if the loan is not repaid, కుదువ పత్రము, తనఖా పత్రము.

**mort'ga-gee', (మా(ర్)(ట్) గే జీ)** *n.* a person or organization to whom property is mortagaged by a mortgage agreement, ఆస్తి తాకట్టు (కుదువ) పెట్టుకొన్నవాడు.

**mort'gager, mort'gagor, (మా(ర్)(ట్)గేజర్, మా(ర్)(ట్) గేగర్)** *n.* the person who mortgages some property for borrowing money under a mortgage agreement, తాకట్టు పెట్టినవాడు, కుదువ పెట్టినవాడు.

**mor-tifi-ca'tion, (మాటిఫికేషన్)** *n.* 1) the death and decaying of a part of living body, మరణకరమైన. 2) deep shame and humiliation, లజ్జాకరమైనట్టి. 3) something that causes a feeling of shame and humiliatation, సిగ్గుపడునట్లు చేయునది. 4) the use of self-imposed discipline, hardship, abstinence from pleasure in an attempt to control desires and passion for religious purposes, స్వయముగా విధించుకొన్న కఠిన నియమములు.

**mor'tify, (మాటిఫై)** *vt.* 1) to humiliate somebody, chagrin, humble, అవమానపఱచు, చిన్నపుచ్చు, సిగ్గు పఱచు. 2) produce gangrene in, deaden, క్రుళ్లజేయు, చైతన్యము పోగొట్టు. 3) subdue, అణచు, శోషింపజేయు. *–vi.* 4) to decay and die, mortifying, humiliation, క్రుళ్ళు, చచ్చు. 5) humiliation, chagrin, vexation, చిన్నపోవుట, సిగ్గు, ఖిన్నత, వ్యసనము. 6) the death or loss of vitality in some part of the body, gangrene, శరీరమందు మాంసము కుళ్లుట, చైతన్యము పోవుట. 7) subduing the passions by fasting, penance and austerities. Mor-ti'fy'ing, తపస్సు, శరీర శోషణము, ఇంద్రియ నిగ్రహము, దమము. *a.* 8) humiliating, అవమానకరమైన.

**mor-tise', (మాటిస్)** *n.* 1) a hole or slot cut into a piece of wood, stone or other material, for a projecting part to be inserted into it in order to form a tight joint, రెండు పలకలను సంతన చేయునపుడు ఒకదానిలో కోసెడు కోత, కుసి బెజ్జము. 2) to cut a mortise in something; to

join things or parts by means of a mortise and tenon, సంతన చేయుటకు కోత కోయు, *–vt.* సంతనచేత రెండింటిని బిగించు.

**mor'tuary,** (మార్చురి) *n.* 1) a room or building in which dead bodies are kept until a postmortem has been carried out or until they are burried or cremated, చనిపోయినవారిని ఉంచు గది. *–a.* 2) pert. to the dead, death or funerals, చనిపోయినవారి సం.

**mo-sa'ic,** (మొజాయిక్) *a.* 1) something consists of a number of things of different types, forms, colours, variegated, tessellated, చిత్రవర్ణములు గల. *–n.* 2) a picture or design made with small pieces of coloured material such as glass or like stuck onto surface, చిత్రవర్ణపు పని, చిన్న రంగు ముక్కలతో తయారుచేసిన చిత్రము. 3) the art of making mosaics, చిత్రవర్ణ చిత్రములు తయారుచేయు కళ. 4) something consisting of a number of things different forms, or colours, రకరకాల వస్తువులు కలిగినది. 5) a light sensitive surface on a television camera tube consisting of a thin sheet covered by particles that convert incoming light into an electric charge for scanning by an electron beam, టి.వి. కెమేరాలో వర్ణసూక్ష్మతగల ప్రదేశము. 6) a plant disease often caused by a virus, ఒక రకమైన మొక్కల చీడ. 7) a pattern of light green or yellowish mottling on the foliage of a plant caused by viral infection, మొక్కలలో రంగు కోల్పోవుట. *-vt.* 8) to make something into, or decorate something with a mosaic, చిత్రవర్ణములతో అలంకరించు.

**mos'lem,** (మొజ్లమ్) *n.* 1) a Muslim, మహమ్మదీయుడు. 2) Mussulman, ఇస్లాము మతానుసారి.

**mosque,** (మొస్క్) ★ *n.* a building in which Muhammedans make religious worship, మహమ్మదీయుల ప్రార్థనా స్థలము (మసీదు).

**mos-qui'to,** (మొస్కీటో) *n.* a small slender fly found worldwide especially in the tropics, that feeds on the blood of mammals including humans and transmits diseases such as malaria, yellow fever and dengue, దోమ, మశకము.

**moss,** (మొస్) *n.* 1) a simple non flowering plant that has short stems, నాచు. 2) a plant that in some way resembles a true moss, పాచి. 3) an area of marshy ground or moor land, చిత్తడి ప్రాంతము. 4) a kind of water-wood, ప్రాకుడు.

**mossy,** (మొసీ) *a.* 1) covered of overgrown with moss, నాచు పట్టిన, పాచిపెరిగిన. 2) like moss, నాచువంటి. 3) old fashioned or out of date, విధానాలకు చెందిన.

**most,** (మోస్ట్) ★★★ a grammatical word indicating nearly all or the majority of people or things mentioned. *a.* (*superl.* of much) అధికతమమైన, *(superl.* of many) అధికతమ సంఖ్యగల of the greatest number. *–adv.* అధికతమ సంఖ్యగల, to the greatest extent. – మిక్కిలి అధికముగా, the greatest part; అధికము, అత్యంతము, the greatest degree, superlative of 'much' 'చాలా' in a high degree; దాదాపు, అంతా, అన్నీ, nearly but not entirely, at the most; గరిష్ఠంగా, at the maximum; the most = అన్నింటికంటే, the best of all. for the most something = పూర్తిగా వినియోగించుకోగా, to take full advantage of something.

**most'ly,** ★★★(మోస్ట్లీ) *adv.* 1) almost entirely, బహుతరముగా. 2) usually, ప్రాయికముగా. 3) for the most part, తరచుగా.

**mote,** (మోట్) *n.* 1) a tiny speck or particle, అణువు,నలుసు. 2) a small particle, as of dust, మచ్చ, రేణువు. 3) speck, మచ్చ.

**moth,** (మోత్) *n.* an insect resembling a butter fly, typically with a duller colour and differently shaped antennae, active at night, బట్టలు తినెడు చిమ్మట పురుగు, క్రమక్రమముగా తెలియకుండా తినివేయునది.

**moth'-eaten,** (మోత్యీటెన్) *a.* 1) clothes damaged by moth caterpillars, పురుగులు కొట్టిన. 2) eaten by moths. moth'y, పురుగులు తినిన. *a.* 3) infested with moths, motheaten, చిమ్మట పురుగులు పట్టిన, పురుగులు కొట్టిన. 4) old and worn out from use, పాతబడి చిరిగిపోయిన. 5) no longer usable or appropriate, పాతబడిపోయిన.

**moth'er,** (మద(ర్)) ★★★ *n.* 1) a woman who has a child or a female animal that has produced young, తల్లి. 2) a female parent, అమ్మ, మాత. 3) the cause, source or origin of something, మూలము, కారణము. 4) source, origin, ఆదిమము. 5) used as a title of respect for a woman past middle age, గౌరవ చిహ్నమైన పిలుపు. *–a.* 6) originating, ఉత్పత్తి కారణమైన. 7) received by birth, native, పుట్టుక సం. 8) natural, స్వభావమైన. *vt.* 9) to look after somebody with great care and affection sometimes to an excessive degree, జాగ్రత్తగా సంరక్షించు. 9) to give birth to and bring up a baby, బిడ్డకు జన్మనిచ్చు. 10) to give rise to something, ఒకదానిని ఉత్పత్తిచేయు.

**mother-hood,** (మద(ర్)హుడ్) *n.* 1) state of being a mother, మాతృత్వము. 2) maternity, మాతృభావము. 3) the qualities traditionally associated with mothers, తల్లికి అర్హమైన గుణములు.

**moth'er-in-law,** (మద(ర్)ఇన్‌లా) *n.* one's husband's or wife's mother, అత్త, శ్వశ్రువు.

**moth'er-land,** (మద(ర్)లాండ్) *n.* 1) the country that somebody was born and grewup in, స్వదేశము. 2) mother country, మాతృదేశము.

**moth'erless,** (మద(ర్)లెస్) *a.* 1) having lost the mother through bereavement or without a mother, తల్లిలేని. *adv.* 2) completely or thoroughly, నొక్కి చెప్పటానికి వాడేపదం.

**moth'erliness,** (మద(ర్)ల్లీనెస్) *a.* the feeling and idea that of a status of a mother or the state of being a mother, మాతృభావము.

**moth'erly,** (మదర్లీ) *a.* 1) having or showing qualities traditionally considered to be typical of a mother especially kindness and protectiveness, like mother, తల్లివంటి. 2) pert. to mother, తల్లి సం. 3) becoming a mother, తల్లికి తగిన. 4) affectionate, kind, దయగల. –*adv.* 5) like a mother, తల్లివలె.

**moth'er-of-pearl,** (మద(ర్)ఆఫ్ పర్ల్) *n.* the hard pearly internal layer of certain shells of some molluscs such as oysters and clams, used. e.g. as a gemstone and as a decorative in lay, ముత్యపు చిప్ప.

**mother-tongue,** (మద(ర్) టంగ్) *n.* 1) the first language somebody learns as a child at home, స్వభాష. 2) one's native language, మాతృభాష. 3) original language to which other languages owe their origin, ఆదిభాష.

**moth'y,** (మోతీ) *a.* 1) damaged by the action of clothes moth's, చిమ్మట, పురుగులుపట్టిన. 2) moth-eaten, పురుగులు కొట్టిన. 3) fully infested by moths, చిమటలు పూర్తిగా పట్టిన.

**motif',** (మవుటీఫ్) ★*n.* 1) an old form of motive, theme or ground for intellectual action, a leading subject in a drama, బుద్ధిని వినియోగించి చేయుటకు తగిన ఉద్దేశము, కారణభూతమైన విషయము, నాటకమందలి ప్రధాన విషయము. 2) a repeated design, shape or pattern, అనేక మార్లు వాడిన నమూనా. 3) a decoration on a car that serves to identify the manufacturer, కారుకు చేసిన అలంకరణ. 4) a decorative repetitive design sewn into or printed on something such as a piece of clothing or a single example of the pattern, కట్టిన లేక ముద్రించిన చిత్ర నమూనా.

**mo'tion,** (మోషన్) ★★★ *n.* 1) the act or process of moving or the way in which somebody or something moves, చలనము. 2) moving, కదలుట. 3) changing place or positoin, గమనము. 4) moment, గతి. 5) a movement action or gesture movement of the mind, మనోవికారము. 6) impulse, భావము. 7) proposal, suggestion, ప్రేరణము; ఉపాదానము, ఆలోచనకు తేబడినది, చెప్పబడినది. 8) application to a court, అర్జీ, దరఖాస్తు. 9) evacuation of the bowels, భేది, విరేచనము. –*vi* & *vt.* 9) make a significant movement or gesture (to), direct by a m. of the hand or head, చేతితోగాని తలతో గాని సైగచేయు. 10) accelerated m. = వృద్ధిగతి, వర్ధకగతి, వర్ధమానగతి. 11) angular m. = కోణగతి. 12) annual m. = వార్షికగతి. 13) apparent m. = దృశ్యగతి. 14) compound m. = మిశ్రమగతి. 15) curvilinear m. = వక్రరేఖాగతి, వక్రగతి. 16) daily (diurnal) m. = దైనికగతి. 17) newton's first law of m. = న్యూటను ప్రథమగతి సూత్రము. 18) normal m. = కేంద్రాకర్షక గతి, కేంద్రోద్గమము. 19) retrograde m. = వక్రగతి. 20) Tangential m. = కేంద్రోత్సారము, కేంద్రాపగమము.

**NOTE :** Motion and movement mean change of place or position. Motion emphasises only the process of moving in 'we study the laws of motion.' Movement emphasises direction and destination as in movement of the earth.

**mo'tionless,** (మోషన్‌లెస్) *a.* not moving, కదలని, చలనములేని.

**mo'tive,** ★★(మోటివ్) *a.* 1) causing motion, tending to move–*n*, చలింపజేయు శక్తిగల, కదలించెడు. 2) reason, ఉద్దేశము, అభిప్రాయము, కారణము. 3) inducement, భావము. 4) incentive, తలంపు. 5) object, stimulus, spur, cause, తాత్పర్యము.

**mot'ley,** (మొట్లీ) *a.* 1) made up of partly different coloured, variegated, dappled, నానావర్ణములుగల. 2) consisting of people or things that are very different from one another and do not seem to belong together, అనేక విధములుగా తయారైన. 3) the multi coloured clothing worn by medieval jesters, హాస్యగాని రంగు రంగుల దుస్తులు. 4) a group of people or things that are very different from one another and do not seem to become together, రకరకాల జాతులకు చెందినవారు.

**mo'tor,** (మోటా(ర్)) ★★★ *n.* 1) that which imparts motion, చలనహేతువు, చలింపజేయునది. 2) a vehicle especially a car powered by a motor, మోటారుబండి. 3) a source of mechanical

power, యంత్రశక్తి కలిగింపచేయు ఆధారము. –*a.* 4) imparting motion or producing motion, చలనము కలుగజేసెడు. 5) relating to vehicles especially cars powered by a motor, వాహనములకు సంబంధించిన. 6) powered by a motor, మోటారుతో నడుపబడు. 7) relating to muscle activity, especially voluntary muscle activity and the consequent body movements, కండర చలనమునకు సంబంధించిన.

**mot'tle, (మొటెల్)** *vt.* 1) to mark something with an irregular pattern of patches or spots of different colours, spot, నానా విధములైన రంగులు వేయు, మచ్చలుపెట్టు. –*n.* 2) a spotted appearance, an irregular pattern of spot or colour, మచ్చలు మచ్చలుగా కనబడుట.

**mot'tled, (మొటిల్డ్)** *a.* variegated, spotted, having many coloured irregular patches or spots, రంగులు రంగులుగా నున్న.

**mot'to, (మోటొ)** *n.* a pithy phrase or sentence or a short saying, or a word, expressing some guiding principle of rule of life, maxim, బిరుద వాద్యము, పదము, బిరుదు, ప్రతిజ్ఞ, దీక్షా వాక్యము, నీతి వాక్యము.

**mould, mould'er, (మౌల్డ్, మౌల్డర్) =** mold, molder, etc., అచ్చు.

**moult, (మౌల్ట్)** *vt. & vi.* 1) to shed feathers, hair or skin periodically, especially seasonally to allow replacement of what is lost with new growth, cast, shed, (జంతువులు పక్షులు మొ. వాని పొర కొమ్ములు, ఈకలు మొ.) విడుచు, రాల్చు. *n.* 2) changing the skin & c. The process or time during which a bird or animal casts of all or part of its feathers, fur or skin, పొర, మొ. విడుచుట. 3) the material shed during moulting, చర్మము, ఈకలు, బూజు మొదలగునవి రాల్చుకొను.

**mound, (మౌన్డ్)** *n.* 1) knoll, దిబ్బ. 2) an elevation of earth, మంటిదిబ్బ. 3) hillock, embankment, కట్ట. 4) an untidy heap or pile of objects, వస్తువుల కుప్ప. 5) a large amount of something, చాలా ఎక్కువ మొత్తం.

**mount, (మౌన్ట్)** ★★*n.* 1) a highly and often rocky area of a land mass with steep or sloping sides, కొండ. 2) mountain, a high hill, పర్వతము. 3) an elevation of earth, తిప్ప, దిబ్బ, మెట్ట. 4) something such as a stand, support frame or backing on which or with which something can be mounted, తగిన స్థానములో సరియైనవి బిగించి ఉంచుట. 5) an animal e.g. a horse used for riding, స్వారీ గుఱ్ఱము. 6) an envelope or card on which to mount a stamp, స్టాంపు అంటించవలసిన స్థాన భాగం. –*vi.* 7) rise on high, go up, ascend, ఎక్కు, ఎగురు. 8) get on horseback, గుఱ్ఱమెక్కు, ఎక్కు. –*vt.* 9) get upon, ascend, ఎక్కు. 10) cause to get up, ఎక్కించు. 11) put on horseback, గుఱ్ఱమెక్కించు. 12) raise aloft, light on high, పైకెత్తుట. 13) put in a frame, etc, చట్రములో పెట్టు.

**moun'tain, (మౌంటెన్)** ★★★ *n.* 1) a lofty elevation of earth and rock, కొండ, పర్వతము. –*a.* 2) found in a mountain, పర్వతమందలి.

**moun'tain-eer', (మౌంటెనీ(ర్))** *n.* 1) somebody who lives in a mountainous area, కొండవాడు. 2) a climber of mountains, కొండలెక్కువాడు. 3) an inhabitant of a mountain, country, కొండజాతివాడు. 4) somebody who climbs mountains for sport, Mountaineering, పర్వతారోహకుడు. *n.* 5) the sport or past time of climbing mountains, పర్వతారోహణ క్రీడ.

**moun'tainous, (మౌంటెనస్)** *a.* 1) full of or containing or pert. to mountains, కొండలమయమైన. 2) very large in height, shape or size, పర్వతము వంటి.

**mount'e-bank, (మౌంటిబ్యాంక్)** *n.* 1) quack-doctor, in the past, somebody who sold ineffective medicines in public places, బూటకపు వైద్యుడు. 2) a boastful pretender, charlatan, బడాయికోరు, వేషధారి. 3) some body who deceives other people, మోసగాడు.

**mount'-let, (మౌంట్‌లెట్)** *n.* a small mountain, చిన్న కొండ.

**mourn, (మో(ర్)న్)** *vt.* 1) to feel and show sadness because somebody has died, విచారపడు. 2) grieve, sorrow, lament, దుఃఖపడు, శోకించు. 3) to wear mourning clothes or other things that indicate grief over a death, దుఃఖసూచకమైన ఉడుపు వేసికొను. 5) lament, bemoan, bewail to feel and show sadness because some thing has been lost or no longer exists, దుఃఖించు, విచారించు, –*vt.*

**mourn'er, (మోర్నర్)** *n.* lamenter, some body who mourns over the death of a nearest relative, దుఃఖపడువాడు.

**mourn'ful, (మోర్న్‌ఫుల్)** *a.* 1) sad, sorrowful, దుఃఖించుచున్న. 2) expressing or feeling deep sadness, వ్యసనకరమైన. 3) sad, calamitous, grievous, causing or suggesting deep sadness, దుఃఖకరమైన.

**mourn'fully, (మోర్న్‌ఫులీ)** *adv.* in deep sadness, దుఃఖముతో.

**mourn'ing, (మోర్నింగ్)** *n.* 1) the feeling or showing a deep sadness following the death of somebody, దుఃఖము. 2) sorrow, వ్యసనము.

3) the dress or clothing of a particular style, fabric or colour indicative of grief, దుఃఖ సూచకమైన. 4) the period during which the death of somebody is mourned, దుఃఖించు కాలపరిమితి.

**mouse,** (మౌస్) ★★ *n.* 1) a small rodent found all over the earth that has a brown or greyish brown coat and long, mostly hairless tail, చిట్టెలుక. 2) somebody who is thought to be timid or cowardly, చుంచెలుక, పిరికిపంద. 3) a hand held device for controlling a computer, కంప్యూటర్‌ను నియంత్రించు పరికరము. 4) a dark swelling under the eye that is caused by a blow, కంటిక్రింద నల్లగా ఏర్పడు ఉబ్బెత్తువాపు, *vi.* 5) catch mice, ఎలుకలను పట్టు.

**mouse'hole',** (మౌస్‌హోల్) *n.* the hole of a mouse, ఎలుక కన్నము.

**mouse-trap,** (మౌస్ ట్రాప్) *n.* a trap for catching and often killing mice, ఎలుకల బోను.

**mous-tache',** (మస్టాష్)(ముస్‌టాష్) ★ *n.* 1) the part of the beard, or the hair which grows on the upper lip of men, మీసము. 2) hair, bristles or feathers around the mouth or beak of an animal, జంతువుల ముఖముమీది వెంట్రుకలు.

**mouth,** (మౌత్) ★★★ *n.* 1) the opening through which food is received and voice uttered, the buccal cavity, నోరు, మూతి. 2) the part of the mouth visible to others including the lips and the opening between them, ముఖ కవళిక. 3) a place where a stream of water enters a sea or lake, రెండు జల రాశుల లేక ప్రవాహముల కలయిక. 4) an opening to a cave tunnel, mineshaft or volcano, భూమిపైగల పెద్ద సొరంగము. 5) the opening of a container such as a tube, jar or bottle, పాత్ర యొక్క తెరచుకొని ఉండు భాగం. 6) take into the mouth, మాట్లాడు పద్ధతి. *–vt.* నోటితో పట్టుకొను లేక తీసికొను. 7) chew, devour, నమలు, చప్పరించు, తిను. 8) utter loudly, బిగ్గరగా పలుకు లేక మాటలాడు. *–vi.* 9) speak with full voice, ఆటోపముతో మాటలాడు.

**mouth-friend,** (మౌత్ ఫ్రెండ్) *n.* an insincere friend, కపట స్నేహితుడు.

**mouth'ful,** (మౌత్‌ఫుల్) ★ *n.* 1) the amount of food that can comfortably be chewed in the mouth at one time, గుక్కెడు. 2) morsel, only a very little amount to eat, కబళము. 3) a word or phrase that is hard to pronounce because of its unfamiliar sound combinations, ఉచ్చరించటానికి కష్టమైన పదము లేక పదబంధము. 4) something said that is offensive or cheeky, నిషేధ పూర్వక మాటలు.

**mouth-honour,** (మౌత్ ఆనర్) *n.* honour given in words but not felt, కపట గౌరవము.

**mouth'less,** (మౌత్‌లెస్) *a.* having no mouth, నోరులేని.

**mouth'piece,** (మౌత్‌పీస్) *n.* 1) the part of the musical instrument, telephone or other device to which the mouth is applied, సన్నాయి మొ. వాని యొక్క నోరుపెట్టి ఊదెడు భాగము. 2) one who speaks for others or spokesman, ఇతరుల అభిప్రాయములను తెలియ పఱచువాడు.

**mov'a-bil'ity,** (మూవబిలిటి) *n.* mobility, కదలెడు శక్తి.

**mov'able,** (మూవబుల్) *a.* 1) able to move or be moved easily, కదలింపదగిన. 2) capable of being moved, susceptible of moton; mobile, కదలించుటకు సాధ్యమైన, చరమైన. 3) falling on a different data from year to year, ప్రతి సంవత్సరము తేదీ మారిపోవుచుండెడు. *–n.* 4) any article or property that can be moved, కదలించదగిన వస్తువు. 5) m-s. *(Pl.)* = personal property that can be easily moved from place to another as an item of furniture, చరాస్తి.

**move,** (మూవ్) ★★★ *vt.* 1) to change the position or location or to change the position or location of something, కదలించు, జరుపు. 2) to change somebody's place of residence work or study or make somebody change, నివాసమును కదల్చు. 3) to take action or make somebody act, చర్య తీసుకొను. 4) to change a view or opinion or cause somebody to do so, అభిప్రాయములను మార్చుకొను. 5) to associate with a particular group, ఒక వర్గముతో కలిసిపోవు. 6) to make somebody feel something especially tender feelings, ఒకని భావములను ఆలోచనలను కదలబారచేయు. 7) to empty the bowels, మల విసర్జన జరుపు. 8) stir, చలనమిచ్చు. 9) persuade, impel, rouse, induce, incline, మనసు కరగించు, ప్రేరేపించు. 10) submit, మనవిచేసికొను. *– vi.* 11) stir, go, కదలు, ఆడు, నడుచు. 12) change place, remove, జరుగు, స్థలాంతరమునకు పోవు. *–n.* 13) an act or instance of movement, కదలుట లేక కదల్చుట. 14) moving a piece in a game, ఆటలోని యెత్తు. 15) step, ఒకపని, యుక్తి. 16) a change of residence or location, నివాసమును మార్చుట. 17) a manoeuvre or particular way of doing something, శ్రమనైపుణ్యము.

**move'ment,** (మూవ్‌మెంట్) ★★★ *n.* 1) an act of changing position or location; the way in which somebody or something moves, గమనము. 2) motion, advancement, course,

చలనము. 3) gesture, చేష్ట. 4) emotion, మనో వ్యాపారము. 5) an agitation set on foot with an object especially a political or social reform, ఉద్యమము. 6) a change in the prices of traded securities, ధరలలో మార్పు. 7) development in the plot of a literary work, సాహిత్యములోని సంఘటనల మార్పు. 8) a tactical change in the position or location of a military unit, సైనిక వ్యూహపు మార్పు.

**mov'er,** **(మూవర్)** *n.* 1) one who or that causes movement or accomplishes something, కదలించువాడు లేక కదలించునది. 2) proposer, ఒక అంశమును ఆలోచనకు తెచ్చువాడు. 3) a company or individual whose work is to transport the personal property of house-holds or businesses from one location to another, సామానులను, వ్యక్తులను వేరొక ప్రదేశము నకు చేరవేయువాడు. 4) somebody who formally proposes something during a meeting, తీర్మానము తెచ్చువాడు.

**movie** **(మూవి)** ★ *n* : 1) motion picture, చలన చిత్రము. 2) cinema, చలన చిత్రపదర్శన.

**moving,** **(మువింగ్)** *a.* 1) making people feel deep emotions, especially sadness or compassion, మనసు కరగించెడు. 2) touching, జాలి పుట్టించెడు. 3) able to move, కదలగల. 4) in a state of movement, చలనములో. 5) involved in or caused by a change of residence or business location, స్థలములు మారుటచే కలిగిన.

**mov'ingly,** **(మువింగ్లీ)** *adv.* pathetically, in a way that makes people feel deep emotions, especially tender ones, మనసు కరగించునట్లు.

**mow,** **(మో),** *vt.* 1) to cut tall grass, hay or grain, with a scythe or machine, కొడవలి మొ. వానితో కోయు. 2) to cut the grass, hay or grain growing in a particular place and lay in heap, ఒక స్థలము నుండి పచ్చికను కోయు (మౌ) కుప్పవేయు. –(మౌ), *vi.* 3) cut grass, గడ్డికోయు. – (మో) *n.* 4) a heap (of hay or sheaves of grain especially in a farm, వామి,కుప్ప. 5) the part of a barn where hay or grain is stored when it has been harvested, ధాన్యమును నిలువ ఉంచిన స్థలము.

**mow'er,** **(మోఅర్),** *n.* 1) one who mows, కొడవలితో కోయువాడు. 2) a machine for cutting especially grass, గడ్డికోయు యంత్రము.

**mow'ing',** **(మోవింగ్)** *n.* to cut with a scythe or to cut grass with a mower, కొడవలితో లేక యంత్ర సహాయమున కోత కోయుట.

**mo'ya,** **(మోయా)** *n.* volcanic mud, అగ్నిపర్వతమునుండి స్రవించే ముద్ద.

**mr.,** **(మిస్టర్)** ★★★ *n.* Mister. the customary title of courtesy used before the name or names of a man, గారు, వారు.

**m-roof',** **(యంరూఫ్)** *n.* M the roofs of houses so constructed as to represent like the shape of 'M ', అక్షరమువలె ఏర్పడు, ఇంటి కప్పులు.

**mrs.,** **(మిసిస్, మిస్ట్రెస్)** ★★★ *n.* Missis, Mistress. a customary title of courtesy for a married or widowed woman, used before her name or names, అమ్మగారు, అమ్మ.

**ms.,** **(ఎమెస్)** ★★★ *n.* manuscript. *pl.* Mss. a customary title of courtesy used before the name or names of a woman without making a distinction between married and unmarried status, పెళ్ళిగాని స్త్రీ పేరుకు ముందు ఉపయోగించే గౌరవ వాచకం.

**much,** **(మచ్)** ★★★ *a.* 1) used to indicate that something exists or is true to a great extent, intensity or degree, విస్తారమైన. 2) great in quantity or amount, abundant, ample, plentiful, అధికమైన. 3) long, (కాలము). – *adv.* 4) abundantly, విస్తారముగా. 5) largely, అధికముగా. 6) greatly, చాలమట్టుకు. 7) far, మిక్కిలి, నిండా. – *n.* 8) a large quantity, plenty, విస్తారముగా. 9) make m. of = మిక్కిలి విశేషముగా నెంచుకొను. 10) as m. as అంత .... ఇంత ..... 11) as m. as it lies in one's power = శక్తియున్నంత వరకు, యథాశక్తిని. 12) how m. = ఎంత? 13) so m. = అంత. 14) this m. = ఇంత. 15) that much = అంత. 16) m. more = చాలహెచ్చుగ, 17) m. less = చాలతక్కువగ.

**mu'cilage,** **(మ్యూసిలిజ్)** *n.* 1) a thick water based gummy vegetable matter, పలుచని బంక లేక జిగురు. 2) a gummy substance secreted by some plants such as sea weed that contains protein and carbohydrates, జిగురుగా ఉండే వృక్ష సంబంధ పదార్థము.

**mu'ci-lag'inous,** **(మ్యూసిలజీనస్)** *a.* 1) slimy, gummy, పలుచగాను. 2) moist and sticky like glue, జిగటగాను ఉన్న. 3) relating to or producing mucilage, జిగట పదార్థమును ఉత్పత్తిచేయు.

**muck,** **(మక్)** *n.* 1) soft moist dirt or filth; ఎరువు, dung in a moist manure or compost especially when used to fertilize land, తడిపేడ. – *vt.* 2) to manure with dung or compost, పేడ ఎరువువేయు.

**mucker,** **(మక(ర్))** *n.* a friend, స్నేహితుడు.

**muckle,** (మకిల్) *adj.* 1) very big or great, చాలాపెద్ద, ఎక్కువ. *adv.* 2) much or greatly, చాలా.

**muck'worm',** (మక్‌వమ్) *n.* 1) an insect larva that lives in mud or manure, పేడ పురుగు. 2) miser, లుబ్ధుడు.

**mu'cous,** (మ్యూకస్) *a.* 1) slimy, రసివంటి,బంకగా నుండెడు. 2) containing secreting, resembling or covered with mucus, ఆమ్లమును జేసెడు.

**mu'cus,** (ముకస్) *n.* 1) viscid substance secreted in the body, animal mucilage. mu'cilage, ఆమము, దేహద్వారములలో నుండు చీమిడి మొ. రసి, శ్లేష్మము, చీమిడి. *n.* 2) a gummy vegetable matter. mu'cilag'inous, పలుచని బంక లేక జిగురు, తెమడ. *a.* 3) slimy, gummy. mu'cous, పలుచగాను జిగటగాను నున్న. *a.* 4) slimy, రసివంటి. 5) ropy or stringy and lubricious, బంకగా నుండెడు. 6) secreting mucus. m. membrane, ఆమమును చేసెడు, పలుచని చర్మపు పొర. 7) m. monosperma, ఆమత్వచము, పురీషధర కళ. 8) m. prurience, దూలగొండిచెట్టు. ఆత్మ గుప్తచెట్టు.

**mud,** (మడ్) ★★ *n.* 1) earth that is very wet, soft and gummy, బురద. 2) mire, moistened earth, తడినేల. 3) defamatory things said or written about somebody, గౌరవహాని కలిగించే వ్రాసిన లేక ప్రచురించిన విషయాలు.

**mud'dle,** (మడిల్) *n.* 1) a turbid state, మందముగానుండు స్థితి. –*n.* 2) intellectual cloudiness, మైకము. –*vt.* 3) make muddy, బుర దగాజేయు, తేటదనముపోగొట్టు. 4) stupefy, మైకము చేయు, మబ్బు కప్పినట్లు చేయు. 5) make a mess of, తప్పుచేసి చెడగొట్టు.

***synonyms :*** bewilder, jumble, scramble.
***antonyms :*** clear up, order.

**muddled,** (మడిల్డ్) *adj.* being in a condition of disorder or confusion, గందరగోళ పరిస్థితిలో ఉన్న.

**muddle-headed,** (మడిల్ హెడిడ్) *adj.* 1) unable to think clearly, తికమక పరిస్థితిలో ఉన్న. 2) not clearly thought out, అసంగతమైన. 3) dull, మొద్దైన. 4) stupid, తెలివిలేని.

**mud'dy,** (మడీ) ★ *a.* 1) full of, covered in or dirtied with mud, బురదగానున్న. 2) miry, తేటగాలేని. 3) like mud in being cloudy or thick, బురదవంటి. 4) lacking clarity, brightness or transparency, అస్పష్టముగానున్న. 5) hard to understand or lacking in logical reasoning, dull, బుద్ధిమాంద్యముగానున్న. –*vt.* 6) soil with mud, make something dirty, బురదచేయు.

**mud'wall',** (మడ్‌వాల్) *n.* a wall built of mud or clay, మంటిగోడ.

**muff,** (మఫ్) *n.* 1) a stupid fellow, dolt, బుద్ధిహీనుడు, అల్పుడు. 2) a badly performed catch, shot or action, చెడుపని. 3) somebody who is clumsy or bungles something, పని చెఱచినవాడు. 4) an open ended cylinder of fur cloth used for keeping hands warm, one hand going in at each end, రెండు వైపుల తెరచి ఉండే స్థూపము వంటి ఉన్ని దుస్తు. 5) either of the tufts of feaher on each side of the face of some fowl, పక్షుల ఈకల నిర్మాణం. -*vt.* 6) to fail to catch a ball or make a shot, ఒక వస్తువును పట్టుకొనకలేకపోవుట. 7) to do some thing badly or awkwardly, ఒక పనిని పాడుచేయు.

**muf'fin,** (మఫిన్) *n.* 1) a small rounded, thick savoury cake, ఒక విధమైన రొట్టె. 2) a small round cake for one person made from a thick batter and often containing fruit or nuts, చిన్న రొట్టె.

**muf'fle,** (మఫిల్) *vt.* 1) to wrap or pad something with material in order to deaden the sound it makes, కప్పు. 2) wrap up, ముసుగువేయు. 3) to make a sound less loud, శబ్దమును తగ్గించు. 4) to prevent something from being said or written, చెప్పకుండా నిరోధించు. 5) to wrap somebody or a part of somebody's body in a garment or cloth for warmth, కప్పుటచేత వేడిగా ఉంచు.

**muffler,** (మఫ్లర్) *n.* 1) a scarf worn around the neck or head for warmth, ముఖమునకు వేసికొను ముసుగు, చలికి తట్టు కొనటానికి తలకు చెవులకు చుట్టుకొనే పొడుగైన, చాలా తక్కువ వెడల్పుగల వస్త్రము. 2) a device attached to a car's exhaust pipe to reduce the amount of noise made by the engine, కారులోని ఒక పరికరము.

**muf'ti,** (మఫ్టీ) *n.* an expert on Islamic religious law, తురుష్క ధర్మశాస్త్రజ్ఞుడు.

**mug,** (మగ్) ★ *n.* 1) jug, a large round straight sided cup typically made of earthenware and having a handle, పానపాత్రము, చెంబు. 2) what a mug has in it or the amount of liquid it can hold, పానపాత్రలోని ద్రవము. 3) somebody's face or mouth, ఒకని ముఖము. 4) somebody who is unintelligent, మొద్దు వంటి మూర్ఖుడు. -*v.* 5) to attack and rob somebody especially a pedestrian in a public place, దోచుకొను. 6) to make exaggerated facial expression when performing or posing for a camera, ఫోటోకు అతిగా ముఖకవళికలను చూపు.

**mug'gy,** (మగీ) *a.* 1) moldy, బూజెక్కిన. 2) unpleasantly and humid, warm, close, ఉక్కగానున్న, ఉమ్మదముగా నున్న. 3) damp, moist, చెమ్మయైన.

**mug up,** (మగప్) *vti.* to study hard at a particular subject especially in preparation for an exam, కంఠస్థము చేసి తీవ్రముగా చదువు.

**mu-lat'to,** (మ్యులాటో) *n.* somebody who has one black and one white parent, చట్టకారివాడు, రెండు భిన్న జాతుల తల్లి దండ్రులు గలవాడు.

**mul'berry,** (మల్బరీ) *n.* 1) a deciduous tree that grows in temperate regions with purplish edible fruit and leaves that are fed to silk worms, బ్రహ్మదారువు చెట్టు. 2) Indian m, కంబళిచెట్టు, పుట్టుపురుగుండెడు చెట్టు. 3) the fruit of the mulberry, బచ్చులిపండు రంగు. 4) a dark purple colour with a tinge of red or grey, ముదురు బచ్చులిపండు రంగుగల. *adj.* 5) of a dark purple colour tinged with red or grey, ముదురు బచ్చులిపండు రంగుగల.

**mulch,** (మల్చ్) *n.* 1) a protective covering of organic material laid over the soil around plants to prevent erosion, retain moisture and sometimes enrich the soil, సగము క్రుళ్ళిన గడ్డి మొదలైన పదార్థములు. *vti.* 2) to cover soil with mulch, నేలను కుళ్ళిన గడ్డితో కప్పు.

**mulct,** (మల్ట్) *n.* 1) a fine or penalty, forfeit, forfeiture, అపరాధము, జుల్మానా. –*vt.* 2) to fine somebody as a penalty, జుల్మానా వేయు. 3) deprive, లేకుండజేయు.

**mule,** (మ్యూల్) *n.* 1) a hybrid between, as the ass and horse, కంచరగాడిద, వేసడము. 2) a hybrid animal, the sterile offspring of two closely related species of animal or plant, సంకరజాతి జంతువు. 3) somebody who is very stubborn, గడుసు మనిషి. 4) somebdoy who transports illegal drugs for a dealer, మాదక ద్రవ్యాలను దొంగతనముగా సరఫరా చేసేవాడు. 5) a machine that draws and spins cotton fibres into yarn and winds it on to spindles, నూలువేసే యంత్రం.

**mu'le-teer,** (మ్యూలిటీ(ర్)) *n.* a driver of mules somebody whose occupation is driving mules, కంచరగాడిదెలను తోలువాడు.

**muley,** (మ్యూలి) *adj.* 1) having no horns, కొమ్ములులేని. *n.* 2) an animal that does not have horns, కొమ్ములు లేని జంతువు.

**mu'li-eb'rity,** (మ్యూలెబ్రిటి) *n.* 1) womanhood, స్త్రీత్వము. 2) the delicate nature of body traditionally expected of a woman, మార్దవము.

**mul'ish,** (మ్యూలిష్) *a.* 1) like a mule, కంచరగాడిద వంటి. 2) obstinate and unwilling to cooperate or listen to suggestions, మూర్ఖుడైన.

**mull,** (మల్) *vi.* 1) to remove the pungency, కారము పోగొట్టు. 2) powder, పొడిచేయు. 3) to heat, sweeten and flavour wine, beer or cider, కొన్ని పదార్థాలకు రుచి కలిగించు. 4) –*n.* soft cotton muslin used in dresses, సన్నమైన బట్టదినుసు, మఖమలు. 5) non acidic humus on a forest floor that eventually integrates into the soil beneath, అడవులలో నేలపై బూజువంటి పదార్థము. 6) a period of deep thought, సుదీర్ఘ ఆలోచనా కాలము.

**mull'er,** (మలర్) *n.* pestle, pulverizer, a heavy smooth object made of stone, metal, wood or glass used for grinding paints or drugs on a flat surface, నూఱెడు ఱాయి లేక గొడ్డ.

**mul'let,** (మలిట్) *n.* 1) an edible spiny small mouthed fish that lives in fresh or salt water and is found all over the world, మేవచేప. 2) a hair style that is long at the back and short at the front and sides, ఒక రకమైన వెంట్రుకల స్టైల్.

**mul'tian'gular,** (మల్టియాంగుల(ర్)) *a.* polygonal, having many angles, బహుకోణములు గల.

**mul'ti-col'our,** (మల్టికలర్) *a.* of many different colours, అనేక వర్ణములుగల.

**mul'ti-fa'rious,** (మల్టిఫేరియస్) *a.* including parts, things or people of many different kinds, బహురూపమైన, నానాప్రకారమైన.

**mul'tiform,** (మల్టిఫామ్) *a.* many-sided of many shapes and forms, అనేక రూపములు గల.

**mul'ti-formity,** (మల్టీఫామిటి) *n.* variety of appearances in the same thing, బహురూపత్వము.

**multi-lat'eral,** (మల్టిలేటరల్) *a.* 1) having many -sides, పెక్కు ప్రక్కలుగల. 2) involving more than two parties or countries, అనేక వర్గములుగల.

**multi-lin'eal,** (మల్టిలినియల్) *a.* many-lined, having many lines, అనేక రేఖలుగల.

**multi-lingual,** (మల్టిలింగ్వల్) *a.* using or knowing several languages, బహుభాషలు తెలిసిన.

**mul-til'oquent,** (మల్టిలాక్వెంట్) *a.* talkative, అధికముగా మాటలాడెడు.

**mul-tip'arous,** (మల్టిపరస్) *a.* 1) producing several young at a birth, ఒక మారు, ఒకటి కంటె హెచ్చు కనియెడు. 2) used to describe a woman who has borne a child from each of two or more pregnancies, each pregnancy lasting for at least 20 weeks, కనీసం ఇద్దరు పిల్లలను కనిన.

**mul'tiped,** (మల్టిపెడ్) *n.* 1) many-footed animal, బహుపాద జంతువు. –*a.* 2) having many feet, బహుపాదములుగల.

**mul'tiple,** (మల్టిపుల్) ★★ *n.* 1) quantity containing an exact number of times without a remainder, ఒక సంఖ్య కంటె పెక్కు రెట్లు అనగా అనేక గుణములుగల సంఖ్య, గుణిజము, ఆధారము, ఆపవర్త్యము, భాజ్యము. 2) least common m. = కనిష్ఠ సామాన్య గుణిజము. –*a.* 3) repeated many times, అనేక రెట్లయిన. 4) manifold, అనేకముగా కలిగియున్న.

**mul'tipli-cand',** (మల్టిప్లికండ్) *n.* the number to be multiplied by another, గుణ్యము, ఒడ్డు, గుణింపబడు సంఖ్య.

**mul'tipli'cation,** (మల్టిప్లికేషన్) *n.* 1) a mathematical operation, symbolised by '×' that for integers equivalent to adding a number to itself a particular number of times, గుణకము, గుణకారము. 2) a marked increase in the number or amount of something, ఒక రాశి యొక్క అనేక రెట్ల మార్పు. 3) the act or process of reproduction in animals, plants, or people, పునరుత్పత్తి ప్రక్రియ. 4) m. tables = ఎక్కములు.

**mul'tipli-cator,** (మల్టిప్లికేటర్) *n.* a number or quantity that is to be multiplied by another number or quantity, గుణించు సంఖ్య.

**mul'ti-plicity,** (మల్టిప్లిసిటి) *n.* 1) a considerable number of variety, బహుత్వము. 2) the state of being multiple or varied, అనేకత్వము, సంయుక్తత. 3) being many, multitude, అనేకత్వము.

**mul'ti-pli'er,** (మల్టిప్లయర్) *n.* 1) the multiplying number, గుణించు సంఖ్య. 2) somebody who or something that multiplies or increases, గుణించువాడు లేక గుణించునది.

**mul'tiply,** (మల్టిప్లై) ★*vt.* 1) to perform the mathematical operation of multiplication, గుణించు. 2) increase a given number number of times, హెచ్చించు, పెంచు. 3) to increase or make somebody increase by a considerable amount, degree or number, add to, అధికముచేయు. –*vi.* 4) become more numerous, హెచ్చుగు, వృద్ధియగు. 5) to increase in number by breeding, సంతానమును పెంచు.

**mul'ti-pres'ent,** (మల్టిప్రెజంట్) *a.* simultaneously present in more places than one, ఏకకాలమందు అనేక స్థలములందు ఉండెడు.

**multi-ra-diate,** (మల్టిరేడియేట్) *a.* having many rays, బహుకిరణములుగల.

**multi-sonous,** (మల్టిసనోనస్) *a.* having many sounds, బహుధ్వనులుగల.

**mul'titude,** (మల్టిట్యూడ్) *n.* 1) a large crowd of people, సమూహము. 2) a very large number of people or things, గుంపు. 3) crowd, the majority of ordinary people, throng, assembly, host, మంది. 4) numerousness, బహుత్వము. 5) multiplicity, బాహుళ్యము. 6) commonalty, సామాన్య జనము.

**mul'titu'dinous,** (మల్టిట్యూడినస్) *a.* 1) very great in number, బహు. 2) consisting of a multitude, అనేకమైన. 3) in many varieties, అనేక రకములుగల. 4) crowded with people, గుంపైన.

**mum,** (మమ్) ★★ *interj.* 1) hush! be silent! ఊరకుండుము, సద్దుచేయకుము. –*a.* 2) saying nothing especially about a sensitive piece of information, ఊరకున్న. *vi.* 3) to act in a masked folk play or mime, నాటకములో పాత్ర ధరించు. 4) to participate in festivities wearing a mask or disguise, మారువేషముతో ఉత్సవములో పాల్గొను. 5) silent, not speaking, మాటలాడకున్న. *n.* 6) mother, తల్లి. 7) a strong beer of German origin, ఘాటైన బీరు.

**mum'ble,** (మంబల్) ★ *vt. & vi.* 1) to speak or utter something quietly and unclearly without opening the mouth very much, గొణుగు. 2) mutter, నోరుమూసికొని నములు. 3) to chew food with difficulty, చప్పిరించు. 4) chew with closed lips, eat or bite softly, చప్పిరించు. -*n.* 5) an indistinct and quiet utterance, అస్పష్టమైన మాటలు.

**mumm'er,** (మమ(ర్)) *n.* 1) a masked buffoon, వేషము వేసికొనిన హాస్యగాడు. 2) one of a group of actors in a pantomime folk play, or mime show, నటుడు. 3) somebody who participates in festivities wearing a mask or in disguise, మారువేషములో ఉత్సవము జరుపుకొనువాడు. 4) an artist who performs in mimes, మూకాభినయములో పాల్గొనువాడు.

**mum-mery,** (మమరీ) *n.* 1) masquerade, farcical show, వేషముల ఆట, ప్రహసనము. 2) a performance by a group of mummers, మూకాభినయ నాటకము. 3) a showy hypocrytical ceremony, ఆడంబరమైన ఉత్సవము.

**mum'my,** (మమీ) *n.* 1) the body of a person or animal that has been emblamed and wrapped in cloth, especially as was the custom in ancient Egypt, వాసన ద్రవ్యములతో నింపియుంచిన పీనుగు. 2) the body of an organism preserved by natural process. e.g. by burial, సహజముగా చెడిపోకుండా ఉంచిన శరీరము. 3) mother, తల్లి, అమ్మ.

**mump,** (మమ్ప్) *vt. & vi.* 1) muncy, నోరుమూసికొని పెదవులను కదుపు లేక నములు. 2) utter unintelligibly, అస్పష్టముగా మాటలాడు.

**mump'er,** (మమ్ప(ర్)) *n.* beggar, బిచ్చగాడు.

**mump'ish,** (మమ్పిష్) *a.* sullen, చిరచిరలాడెడు.

**mumps,** (మమ్స్) *n.* *(pl.)* an acute contagious disease, usually affecting children. That causes a fever with swelling of the salivary glands caused by virus which can be prevented through vaccination, గాలి బిళ్ళలు లేక గవదబిళ్ళలు అను రోగము.

**munch,** (మన్చ్) *vt.* mumble, mump, to chew or masticate food purposefully with visible movements of the jaw and sometimes audibly or noisily, champ, బొక్కు, నోరు తెరువకుండ నమలు, చప్పుడు చేయుచు నమలు.

**mun'dane,** (మన్డేయిన్) *a.* 1) common place, not unusual and often boring, సాధారణ సంబంధమైన. 2) relating to matters of this world, ఇహలోక సంబంధమైన, లౌకిక సంబంధమైన.

**mun-goose,** (మంగూస్) *n.* ichneumon, ముంగిస.

**munic'ipal,** (మ్యూనిసిపల్)★ *a.* pert. to a town or city or region that has its own local government, ఊరి సం., నగర సం., పురపాలక సంఘ సంబంధమైన.

**mu-nic'i-pal'ity,** (మ్యునిసిపాలిటి) *n.* 1) a self-governing town or city, స్థానిక పరిపాలన సం., హక్కులతో చేరిన నగర ప్రదేశము, పురపాలక సంఘము. 2) the elected or appointed members of a local government, పురపాలక సంఘ సభ్యులు.

**munif'icence,** (మ్యునిఫిసన్స్) *n.* generosity, bounty, ఔదార్యము.

**mu'nif'icent,** (మ్యూనిఫిసెంట్) *a.* 1) very generous in giving bountiful, ఔదార్యముగల. 2) characterized by generosity, సమృద్ధిగా.

**mu'niment,** (మ్యూనిమెంట్) *n.* 1) something providing defence or protection, కోట. 2) stronghold muniments, దుర్గము. *-n.pl.* 3) title deeds etc. record by which a claim to property or right is supported. e.g. the title deeds to land, దస్తావేజులు మొ. ప్రమాణము.

**mu-ni'tion,** (మ్యూనిషన్) *n.* 1) military supplies such as ammunition and weapons, తుపాకి మందు గుండు మొ. యుద్ధ సామాను. *-vt.* 2) to supply somebody or a group with arms and ammunition, ఆయుధములను సరఫరా చేయు.

**mun-jeet',** (మన్జీత్) *n.* మంజిష్ఠవేరు.

**mu'ral,** (మ్యూరల్) *a.* 1) applied to or pert. to or like a wall, గోడ సం., గోడవంటి. *n.* 2) a usually large picture painted directly to an interior or exterior wall, కుడ్య చిత్రము.

**mur'der,** (మాడర్) ★★★ *n.* 1) the crime of killing another person deliberately and not in self defence or with any other extenuating circumstance recognized by law, హత్య. 2) intentional and unlawful homicide, వధ, ఖూనీ. *–vt.* 3) kill, assassinate or slay other person deliberately and not in self defence or with anyother extenuating circumstance recognised by law, చంపు, హత్యచేయు. 4) to put an end or to destroy something, నాశనముచేయు.

**mur'derer,** (మాడరర్) ★ *n.* one guilty of murder, manslayer, చంపినవాడు, హత్యచేసినవాడు.

**murderee,** (మాడరీ) *n.* a victim of murder, హత్యచేయబడినవాడు.

**mur'dress,** (మాడరెస్) *n.* a female murderer, ఖూనీ లేక హత్య చేసిన స్త్రీ.

**mur'derous,** (మాడరస్) *a.* 1) committing murder, capable of guilty of or likely to commit murder, హత్య సం.,హత్య చేసెడు, చంపనుద్దేశముగల. 2) violent and likely to result in bloodshed or murder, హత్యచేయు ఉద్దేశముగల. 3) very difficult, unpleasant and dangerous, చాలా కష్టమైన, ప్రమాదకరమైన.

**mure,** (మ్యూర్) *vt.* immure to enclose somebody or something within walls, చుట్టును గోడకట్టు.

**mu'ri-at'ic,** (మరియాటిక్) *a.* 1) muriatic acid hydrochloric, లవణ సం. 2) m. acid = లవణ ద్రావణము.

**murk,** (మాక్) *n.* gloomy darkness caused by mist, smoke or cloud, murky, రసము తీసిన తర్వాతి పిప్పి. *–a.* చీకటిగా నున్న.

**murk'y,** (మాకీ) *a.* 1) dark and gloomy, చీకటిగానున్న. 2) dark, మబ్బుగానున్న. 3) thick with fog, cloudsome or dust and difficult to understand, ఎదుటి వస్తువులు కనిపించని. 4) involving dishonesty or illegal activity, నిజాయితీలేని.

**murmur,** (మామర్) ★★ *n.* & *vi.* 1) grumble, a continuous low sound that often seems to be coming from some distance away, సణుగు, గొణుగు, మూలుగు. 2) something said that is either very quite or sounds indistinct, చిన్నగా చెప్పినది. 3) a complaint especially one that is not made openly, ఫిర్యాదు, నేరారోపణ. 4) a soft blowing or fluttery sound usually heard via a stethoscope that originates from the heart, lungs or arteries and may indicate disease or structural concerns, గుండెలో ప్రత్యేకముగా వినిపించు ధ్వని. 5) to make a continuous low sound as if from a distance, నిరంతరము చిన్నగా ధ్వనిచేయు.

**mur'murer,** (మామ(ర్)రర్) *n.* grumbler, one who murmurs or somebody who speaks in a low voice, సణుగువాడు.

**mur'm'uringly,** (మమరింగ్లీ) *adv.* complainingly, speaking in a low voice, మూలుగుకొనుచు.

**mur-murous,** (మర్మరస్) *a.* murmuring, మూలుగునట్టి.

**mur'rain,** (మరిన్) *n.* 1) an infectious and fatal disease of cattle such as anthrax, the foot - and - mouth disease, పశువులకు వచ్చెడు ఒక విధమైన అంటురోగము. 2) an infectious and fast spreading, ప్లేగు వ్యాధి.

**mus'ca,** (మస్కా) *n. (astron.)* a small constellation in the Southern hemisphere between the Southern cross and chameleon, భరణి నక్షత్రరాశి.

**mus'cle,** (మజిల్) ★★★ *n.* 1) tissue that is specialised to undergo repeated contraction and relaxation, thereby producing movements of the body parts, maintaining tension or pumping fluids within the body; బలం,physical strength,మాంసపు కండ. 2) power and influence especially in the realm of politics, finance or the military, సంఘంలో ప్రభావము.

**muscular,** (మస్క్యుల) *n.* 1) consisting of, relating to or affecting muscles, స్నాయువు (మాంసపుకండ) సం. 2) vigorous, robust, physically strong and with well developed muscles, బలమైన, దృఢమైన. 3) having considerable power or strength but sometimes lacking subtlety, ప్రకోపిస్తూ ఉండే.

**mus'cu-lar'ity,** (మస్క్యులరిటి) *n.* brawniness, కండపుష్టి.

**muse,** (మ్యూజ్) *n.* 1) the goddess of poetry and learning, సరస్వతి, కావ్యదేవత, విద్యాదేవత. 2) in Greek mythology one of the nine daughters of Zeus. The muses inspired and presided over the different creative arts, గ్రీకుల ఆలోచన అధిష్ఠాన దేవత. 3) contemplation, a state of deep thought, లోతైన ఆలోచన. 4) absence of mind, పరధ్యానము. –*vt.* 5) to say something in a thoughtful or questioning way, think deeply; be absent in mind, లోతుగా చెప్పు. –*vi.* 6) meditate on, to gaze at somebody or something thoughtfully or abstractedly, పరధ్యానముగా నుండు. 7) to think about something in a deep and serious or dreamy and abstracted way, ఏకధ్యానముగా ఆలోచించు.

**muse'ful,** (మ్యూజ్‌ఫుల్) *a.* meditative, ఆలోచనలోనున్న.

**mu-set,** (మ్యూసెట్) *n.* a gap in a fence through which an animal passes, కంచెగుండా పశువులు పోవు మార్గము.

**mu-se'um,** ★★★ (మ్యూజియం) *n.* a repository or collection of curiosities, a building or institution where objects of artistic, historical or scientific importance and value are kept, studied and put on display, చోద్యమైన వస్తువులను గ్రహించి పెట్టియున్న యిల్లు, వస్తు ప్రదర్శనశాల.

**mush'room,** ★(మష్రూమ్) *n.* 1) an edible kind of umbrella shaped fungus, capfungus, toadstool, కుక్కగొడుగు, పుట్టగొడుగు. 2) upstart, చెడి బ్రతికినవాడు, నీచస్థితిలో నుండి గొప్పదశకు వచ్చినవాడు. –*a.* 3) short lived, స్వల్ప కాలముండెడు. 4) upstart, పనికిమాలిన. *vi.* 5) to grow or develop very rapidly, చాలా త్వరగా అభివృద్ధి లోనికి వచ్చు. 6) to swell into a shape like a mushroom, కుక్కగొడుగు ఆకారములోకి మారు. 7) to go mushroom picking, కుక్కగొడుగులు అన్వేషిస్తూ పోవు.

**mu'sic,** ★★★(మ్యూజిక్) *n.* సంగీతము, పాట, గానము. Science of m. = సంగీత శాస్త్రము. Melody of m. = గానమాధుర్యము. Vocal m. = గాత్రము. Instrumental m. = వాయిద్య గానము. Set to m. = స్వరబద్ధ మొనర్చు. M. hall = సంగీతశాల. Fond of m. = సంగీత ప్రియుడైన.

**mu'sical,** ★★(మ్యూజికల్) *a.* 1) relating to or producing music, సంగీత సం. 2) sounding pleasant and melodious, చెవుల కింపైన. 3) having a talent for or a keen interest in music, సంగీతములో విద్వాంసుడైన. 4) set to consisting of or involving music, సంగీతములో. 5) a light-hearted film or play that has music, singing and often dancing in it as important elements, సంగీత భరితమైన ప్రదర్శన. 6) M. entertainment = గాన వినోదము.


musical instruments

**mu-si'cian,** ★★(మ్యూజీషియన్) *n.* somebody who plays, performs, conducts or composes music either as a hobby or as a profession, పాటకుడు, సంగీత విద్వాంసుడు.

**musk,** (మస్క్) *n.* 1) a pungent and greasy secretion from a gland in the male musk deer, used in the manufacture of perfumes, కస్తూరి, మృగనాభి. 2) the smell of musk or a similar smell, కస్తూరి వాసన.

**musk-deer,** (మస్క్‌డీర్) *n.* a small mountain dwelling deer native to central and north eastern Asia. The males lack antlers but possess long amine teeth and secrete musk from an abdominal gland, కస్తూరి మృగము.

**mus'ket,** (మస్కిట్) *n.* a shoulder gun with a long barrel and a smooth bore, తుపాకి.

**mus'ket'eer,** (మస్కిటీర్) *n.* 1) a soldier armed with a musket, తుపాకి పట్టు సిపాయి. 2) a member of a company of musketeers in the French royal household's personal troops in the 17th and 18th centuries, రాజు యొక్క అంగరక్షకుడు.

**mus'ketr'y,** (మస్కిటరీ) *n.* 1) muskets, తుపాకులు. 2) agroup of muskets or muskeeters, సిపాయిలు. 3) the technique or practice of using small arms, చిన్న తుపాకులు పేల్చు విద్య.

**musk'y,** (మస్కీ) *a.* smelling like musk, కస్తూరి వాసనగల.

**mus'lin,** (మజ్లిన్) *n.* a fine soft cotton cloth or fabric, used for curtains, sheets and dresses, mull, సన్ననిబట్ట.

**mus'sulman,** (ముసల్మాన్) *n.* 1) Mahomedan, Moslem, somebody who believes in and practises Islam, మహమ్మదీయుడు. *adj.* 2) relating to the followers of Islam or to areas, cultures or activities in which followers of Islam are involved, మహమ్మదీయులకు చెందిన.

**must,** ★★★(మస్ట్) *aux. v.* 1) a model indicating that somebody is compelled to do something because of a rule or law, or that is necessary or advisable to do something, be obliged to, వలయును. –*n.* 2) the juice of the grape, ద్రాక్ష పండ్లరసము. 3) the condition of being musty or mouldy, mold, పులిసిపోవుట, బూజు పట్టినది. –*vt.* పులియబెట్టు –*vi.* పులియు.

> **NOTE :** *Must* is generally used in the present in the sense of obligation etc., when it is to be used in past tense. *'had to'*, should be used except in indirect speech. (see example in sense 1.) Similarly in the negative *'not leave to'* or 'need not' is to be used. as *you need not go there, or you do not have to go there. 'Must not'* denotes a positive prohibition. You must not smoke means, you are prohibited from smoking.

**mus'tard,** (మస్టర్డ్) *a.* 1) a plant with small yellow flowers and long thin seed pods containing small pungent seeds, ఆవాల చెట్టు. 2) powdered mustard seeds or a hot spicy paste made from powdered or sometimes whole, mustard seeds, water and other ingredients eaten in small quantities as a condiment, ఆవపిండి. 3) enthusiasm or zest, ఉత్సాహంతో కూడిన ఆసక్తి. 4) a dark yellow colour tinged with brown like that of mustard, ముదురు పసుపురంగు. -*adj.* 5) of a dark yellow colour tinged with brown like that of mustard, ఆవరంగు వంటి లేక ముదురు పసుపు రంగువంటి.

**mus'ter,** (మస్టర్) *vi.* 1) to gather people or things together for a particular reason, కూడు. 2) assemble, to bring together a group of soldiers or the members of a crew for a particular reason. e.g. inspection or assemble in this way, ఒక తావున కూర్చు, –*vt.* 3) gathering, –*n.* సేనలు కూడుట, సమూహముగా జేరుట. 4) sample, మాదిరి, మోస్తరు.

**mus'ty,** (మస్టీ) *a.* 1) smelling old, damp and stale because of not having been used or exposed to fresh air for a long time, బూజుపట్టిన, మగ్గిపోయిన, బూజు వాసన కొట్టుచున్న. 2) outdated and uninteresting, పాతదైపోయిన. 3) moldy, fusty, sour and fetid, stale, పులిసిపోయిన, చెడిపోయిన.

**mu'ta-bil'ity,** (మ్యూటబిలిటి) *n.* 1) changeableness, మార్పుజెందు గుణము. 2) tending to undergo change, మార్పు చెందగల.

**mu'table,** (మ్యూటబుల్) *a.* 1) subject to change, changeable, మార్పు జెందునట్టి. 2) inconstant, అస్థిరమైన. 3) variable, చంచలమైన.

**mu-ta'tion,** (మ్యూటేషన్) *n.* 1) change, మారుట. 2) a random change in a gene or chromosome resulting in a new trait or characteristic that can be inherited, జీవకణములలో మార్పు.

**mute,** (మ్యూట్) *a.* 1) unable or unwilling to speak, మౌనముగానున్న. 2) saying nothing or making no sound, మాటాడని. 3) not speaking, silent, speechless, పలుకని. 4) dumb, మూగ. 5) silent, ఉచ్ఛరింపబడని. –*n.* 6) a dumb person, మూగ వాడు.

**mute'ness,** (మ్యూట్‌నెస్) *n.* dumbness, the inability to speak or utter sounds, మూగతనము.

**mu'tilate,** (మ్యూటిలేట్) *vt.* 1) to inflict serious injury on a person or animal or part of somebody or something's body by removing or destroying parts of it, అంగమును ఛేదించు. 2) cut off or remove a limb of, maim, cripple, వికలాంగునిగాజేయు. 3) to damage or spoil something such as a writing or a film by removing important parts of it, hack, ఛిన్నాభిన్నము చేయు. –*a.* 4) mutilated, వికలాంగుడైన.

**mu'ti-la'tion,** (మ్యూటిలేషన్) *n.* 1) an act, the process or the result of inflicting serious injury on a person or animal or part of

somebody or something's body by removing or destroying parts of it, deprivation of a limb, అవయవనష్టము. 2) hacking, ఛిన్నాభిన్నము.

**mu'ti-neer',** (మ్యూటినీర్) *n.* 1) somebody who rebels against the legal authority of others especially a soldier or sailor, తిరుగబడిన బంటు. 2) one guilty of mutiny, a rebel, insurrectionist, insurgent, యజమానిని ఎదిరించినవాడు.

**mu'tinous,** (మ్యూటినస్) *a.* 1) involving, plotting, participating in or typical of a mutiny, తిరుగుబాటు చేయుచున్న. 2) engaged in mutiny, refusing to obey or submit to control especially military control, తిరుగబడెడు.

**mu'tiny,** (మ్యూటిని) *vi.* 1) to take part in a rebellion against legal authority, rebel, అధికారులపై తిరుగబడు. *–n.* 2) a rebellion against legal authority especially by soldiers or sailors refusing to obey orders and often attacking their officers, అల్లరి, తిరుగుబాటు.

**mut'ter,** (మటర్) ★★ *vi. & vt.* 1) to speak or say something quietly and indistinctly, గొణుగు. 2) to say something in a quiet voice especially as a complaint or in annoyance, సణుగు. *–n.* 3) murmur, an act of saying something quietly and indistinctly or something said in the way, గొణుగుట.

**mut'ton,** (మటన్) *n.* 1) the flesh of a fully grown sheep eaten as food. mutton fist, గొఱ్ఱె మాంసము. *n.* 2) a rough hand, మోటుచేయి, మొద్దుచేయి.

**mu'tual,** (మ్యూచుఅల్) ★★ *a.* 1) reciprocal, done, felt or expressed by each towards or with regard to the other, అన్యోన్యమైన. 2) shared by or common to two or more people or groups, రెండు వర్గములవారిచేత, ఇద్దరిచేత పంచుకొనబడు.

**mu'tuality,** (మ్యూచుయాలిటి) *n.* reciprocation, పరస్పరత్వము.

**mu'tually,** (మ్యూచుఅలీ) *adv.* reciprocally, పరస్పసరముగా.

**muz'zle,** (మజిల్) *n.* 1) the projecting mouth and nose of a quadruped, snout, మృగముల మూతి లేక నోరును, ముక్కును, మోర. 2) the mouth of a gun or cannon, the front end of any firearm, ఫిరంగి మొ. వాని నోరు – ద్వారము. 3) a fastening or covering for the mouth of an animal, జంతువుల నోటికి కట్టు, చిక్కము. *–vt.* 4) put a m. on, bind or fasten the mouth of, నోరుకట్టు.

**my,** (మై) ★★★ *a. & poss. pron.* 1) belonging or relating to me (the speaker), నా యొక్క. 2) used to express sudden emotion such as surprises, concern or pleasure, భావోద్వేగమును వ్యక్తీకరించుటకు వాడబడును.

**myalgia,** (మైయల్జియా) *n.* pain or tenderness in a muscle or group of muscles, కండరాల నెప్పి, ఒక కండరంలో గానీ, కండరాల సమూహంలోగానీ పుట్టే నెప్పి లేక సున్నితంగా మారి నెప్పి పుట్టటం.

**'myas'thenia** (మైయస్తీనియ) *n* : abnormal weakness of certain muscles, కొన్ని కండరాలలో కలిగే అసాధారణ బలహీనత.

**'mydri'asis** (మైడ్రియాసిస్) *n* : too much dilation of pupil of the eye, కంటిపాప అసాధారణంగా పెరిగి పెద్దది అగుట.

**mye'litis** (మైయాలిటిస్) *n* : inflammation of the spinal cord, వెన్నుపాములో వాపు ఏర్పడుట.

**my'na,** (మైనా) (h) *n.* an Asiatic starling, a medium sized bird of the starling family, native to South eastern Asia and Australia. They are known for their ability of to mimic human speech, మైనా లేక గోరింక పిట్ట.

**'myo'cardium** (మైయొకా(ర్)డియమ్) *n* : muscular tissue of the heart, గుండెను పట్టిఉంచే కండరాలు.

**'myo'genic** (మైయొజనిక్) *adj* : originating in muscle tissue, కండరాలలో పుట్టిన.

**my-ol'ogy,** (మైయాలజీ) *n.* 1) a description of the muscles of the body, స్నాయువర్ణనము. 2) the study of the structure, function and diseases of muscle, కండరవైద్యశాస్త్రము.

**my'ope,** (మైయోప్) *n.* a short-sighted person, somebody affected by myopia, దూరవస్తువులు తెలియనివాడు.

**my-o'pia,** (మయోపియా) *n.* nearsightedness, a common condition in which light enterning the eye is focussed in front of the retina and distant objects cannot be seen sharply, సమీపదృష్టి. 2) lack of foresight or long term planning, దూరదృష్టి (భవిష్యత్తు లోకి ఆలోచించటం) లేని.

**my'op'ic,** (మయోపిక్) *a.* 1) near sighted, affected by myopia, సమీపదృష్టిగల. 2) showing a lack of foresight or long term planning, భవిష్యదృష్టిలేని.

**my-opy,** (మయోపి) *n.* myopia, visibility of things at the near, *n.* inability to clearly see the things which are far, సమీపదృష్టి.

**myr'iad,** (మిరియడ్) *n.* 1) ten thousand, పదివేలు. 2) an immense number, చాలా పెద్ద సంఖ్య. 3) so many that they cannot be counted, అనేకములు. 4) made up of many different elements, అనేక రకములైనవానితో తయారైనది.

**myr'midon,** (మర్మిడన్) *n.* 1) a cruel-hearted officer, క్రూరుడైన కింకరుడు. 2) a faithful follower who obeys orders unquestioningly, చెప్పినది చెప్పినట్లు చేసేబంటు.

**my-rob'alan,** (మైరోబలన్) *n.* the dried fruit of a tropical shrub that resembles a plum end used in dying and in making ink. Emblic m. = ఉసిరికాయ. Belleric m. = తాండ్రకాయ. Chebulic m. = కరక్కాయ.

**myrrh,** **(మర్)** *n.* an aromatic resinous gum obtained from various trees and shrubs that are native to Africa and Southern Asia used in perfume, incense and medicinal preparations, పరిమళముగల ఒక బంక.

**myr'tle,** **(మార్టెల్)** *n.* an evergreen tree or shrub native to the Mediterranean region and Western Asia with white and pink flowers and edible blue black fruit, కదంబమను పరిమళముగల చెట్టు.

**my-self',** **(మైసెల్ఫ్)** ★★★ *pron.* used to refer to the speaker or writer emphatically to say something, నేనే, నన్నే.

**mys-te'rious,** **(మిస్టీరియస్)** *a.* 1) secret, mystic about whom or which little is known or explained, రహస్యమైన. 2) difficult to understand or explain, అర్థము చేసుకొనుటకు క్లిష్టమైన.

**mys-te'riously,** **(మిస్టీరియస్లీ)** *adv.* 1) in a way that is full of or reminiscent of mystery, గూఢముగా. 2) in a way that is difficult to understand or explain, తికమకపడజేయునట్లుగా.

**mys'tery,** **(మిస్టరీ)** ★★ *n.* 1) a profound secret, రహస్యము. 2) an event or situation that is difficult to understand or explain, తికమక పడచేయు సంఘటన. 3) somebody who or something that is unknown, secret or hidden, తెలియనిది/వారు. 4) the quality of being strange, secret or puzzling, విచిత్రమైనది.

**mys'tic,** **(మిస్టిక్)** *a.* 1) mysterious, unknowable, dark, enigmatical, cabalistic, గూఢమైన, రహస్యమైన. –*n.* 2) somebody who practises or believes in mysticism, గూఢమతవాది.

**mys'tical,** **(మిస్టికల్)** *a.* 1) mysterious, గుప్తమైన, మర్మమైన. 2) with a divine meaning beyond human understanding, దైవపరమైన అర్థముతో అవగాహనకాని. 3) relating to involving or typical of mysticism or mystics, మార్మికత కలిగిన.

**mys'ticism,** **(మిస్టిసిజ్మ్)** *n.* 1) a system of religious belief or practice that people follow to achieve personal communication or union with the divine, గూఢత్వము, గూఢమతము. 2) the belief that personal communication or union with the divine is achieved through intuition, faith, ecstacy, or sudden in sight rather than through rational thought, సహజాత దైవత్వ అవగాహన విశ్వాసము.

**mys'tifi-cation,** **(మిస్టిఫికేషన్)** *n.* 1) putting somebody in a position of being unable to understand or explain something, గూఢము చేయుట. 2) making of something mysterious or unclear, పితలాటకము, మార్మికము, అస్పష్టతచేయుట.

**mystify,** **(మిస్టిఫై)** *vt.* 1) to put somebody in a position of being unable to understand or explain something, తెలియకుండునట్లుచేయు. 2) involve in mystery, మాయచేయు. 3) puzzle, భ్రమింపజేయు.

**myth,** **(మిత్)** ★★ *n.* 1) a traditional story about heroes or supernatural beings often explaining the origin of natural phenomenon or aspects of human behaviour, పురాణము. 2) myths considered as a group or type of story, పురాణకథ. 3) a fable or legend received as historical, కల్పితకథ. 4) a story that has a hidden meaning, especially one that is meant to teach a lesson, మార్మిక కథ.

**myth'ic, myth'ical,** **(మితిక్, మితికల్)** *a.* 1) not true or real but existing only in somebody's imagination, కవి కల్పితమైన. 2) relating to, appearing in, based on, or typical of myth; fabulous, పురాణ సం. 3) like a myth especially in being widely known or considered wonderful, పురాణమువంటి.

**myth'o-log'ic, myth'olog'ical,** **(మిథలాజిక్, మిథలాజికల్)** *a.* 1) not real but existing only in the imagination, కవి కల్పితమైన. 2) mythical, relating to typical of or appearing in myths, పురాణ సం.,

**my-thol'ogist,** **(మిథలజిస్ట్)** *n.* 1) somebody who writes or collects myths, పురాణములు వ్రాసినవాడు. 2) one versed in mythology or a student of mythology, పురాణములు అధ్యయనము చేసినవాడు.

**my'thol'ogy,** **(మిథాలజీ)** *n.* 1) a group of myths that belong to a particular people or culture and tell about their ancestors, heroes, gods, and other supernatural beings and history, myths, పురాణములు. 2) the science which treats of myths, పురాణములను గురించిన శాస్త్రము. 3) a body of stories, ideas that are not necessarily true about a paricular place or individual, కథల సమాహారము. 4) myths considered as a group, పురాణ కథలు.

**mythomania,** **(మితోమానియా)** *n.* a very strong tendency to tell lies or exaggerate, which may be a symptom of a disorder, ఒకమానసిక అవ్యవస్థగా పరిగణింప బడేటంతగా అబద్ధాలు చెప్పడం లేక అతిశయోక్తులు చెప్పే బలమైన మానసిక లోపము.

**myt'ilus,** **(మిటిలస్)** *n.* a genus of bivalved or an individual bivalve belonging to it, నత్తగుల్ల మొ. పురుగుల జాతి, ఆ జాతి పురుగు.

**myxaede'ma,** **(మిక్సడమ)** *n.* 1) a disease caused by an underactive or atrophied thyroid gland, characterized by sluggishness and weight gain, ఒక విధమైన రోగము (మాంద్యమును కలిగించును, చుఱుకుతనము పోగొట్టును, స్త్రీలకు సాధారణముగా కలిగేది.) 2) dry swelling of the skin and subcutaneous tissues, associated with an underactive thyroid gland, చర్మపు వాపు.

**N** **(ఎన్)** *n* : 1) the fourteenth letter of the English alphabet in the higher case, ఆంగ్ల అక్షరమాలలో 14వ పెద్ద అక్షరం, 2) any sound represented by this letter, ఈ అక్షరం యొక్క ధ్వని. 3) symbol for a row in a series, వరుసక్రమంలో Nతో సూచింపబడే వరుస. 4) anything shaped like N, ఎన్ ఆకారంలో ఉండే వస్తువు. 5) symbol for Nitrogen, North etc.

**nab, (నాబ్)** *n.* 1) hill top, కొండశిఖరం. 2) steal, దొంగలించు. అకస్మాత్తుగా గట్టిగా పట్టుకొను, to catch (someone) or take (something) suddenly, దొంగిలించు. 3) to catch and arrest a criminal or fugitive, నేరస్తుని పట్టుకొని బంధించు.

**na'bob, (నబాబ్)** *n.* 1) a governor, నబాబు. 2) a native ruler in India under the Mogul empire; nawab, నవాబు, పాలకుడు. 3) a very rich man, especially one who lives on a lavish scale, అమీరు, జమీందారు. 4) (in the 1700's and 1800's) a person who went to England from India with a fortune acquired there, భారతదేశంలో బాగా ధనం సంపాదించి ఇంగ్లాండుకు చేరినవాడు.

**nacelle, (నెసెల)** *n.* a separate stream-lined enclosure on an aircraft for crew, cargo or engines, విమానంలోని, అందులో పనిచేసే వారికి నిర్దేశించబడిన భాగం.

**nacre, (నెక్రి)** *n.* the hard, smooth, glossy lining of the shell of the pearl oyster and certain other shells of mollusks, ముత్యం.

**na'dir, (నేదిర్)** *n.* 1) the lowest possible point, అధోబిందువు. 2) the point in the heavens directly beneath the place where one stands; point opposite the zenith and directly below the observer, ఆకాశమధ్యమునకు ఎదురైనది. 3) the lowest point; కనిష్ఠ బిందువు. 4) (Figurative) time of greatest misfortune or adversity, అతి దురదృష్టకర స్థితి.

**naff, (నా'ఫ్)** *adj.* lacking real or fashionable stylishness and appearing boring, tasteless or unattractive, ఏమాత్రం అందము, హుందాతనం లేక విసుగు, ఆసక్తి లేకపోవుట.

**nag, (నా'గ్)** *n.* 1) an old horse especially one that is worn out for riding, 2) a small riding horse or pony, చిన్న గుఱ్ఱం, స్వారికి పనికిరాని ముసలి గుఱ్ఱం. 3) a horse especially a race horse, పందెం గుర్రం. –*vt.* 4) to ask or urge somebody persistently and annoying to do something, మాటిమాటికి అడుగు. 5) to complain repeatedly to somebody in an irritating way, ఫిర్యాదు చేయు. 6) to be a persistent cause of discomfort and anxiety, అదేపనిగా పట్టించుకొను.

**na'iad, (నైయాడ్)** *n.* 1) a water nymph, in Greek mythology, a nymph of lakes, rivers, springs and fountains. The naiads were skilled in music and dancing and were supposed to have healing powers, జలదేవత, అప్సరస. 2) a plant that grows under water and has narrow leaves and small white flowers, ఒక నీటి మొక్క.

**naif, (నయిఫ్)** (*pl.* naifs or naif) *n.* a naive person, కపటం లేని వ్యక్తి, సరళమైన వ్యక్తి.

**nail, ★★ (నెయిల్)** *n.* 1) the horny scale growing at the end of a finger or toe, గోరు, నఖం. 2) claw, talon, (కొన్ని జంతువులయు, పక్షులయు) (ముక్కుగోళ్ళు. 3) hoof, (గుఱ్ఱములు మొ. వాని కాలి చివర ఉన్న గట్టి భాగము. 4) a pointed piece of metal, మేకు, చీల. 5) a measurement of $2^1/_4$" length, రెండుంబావు అంగుళముల కొలత. –*vi.* 6) fasten with a nail or nails, secure by nails, మేకు(లు) కొట్టు, బిగించు. 7) a slender piece of metal having a point at one end and usually a flat or rounded head at the other end, మేకు. 8) the hard layer of horn on the upper side of the end of a finger or toe in man or a claw or talon in other vertebrates. Nails are a modified form of epidermis, గోరు. 9) an old measure of length for cloth, equal to $2^1/_4$ inches or $^1/_{16}$ yard, పాతకాలంలో బట్టలు కొలుచుటకు వాడిన కొలత. *n.* Nail'er, a nail-maker, మేకులు చేయువాడు.




**na'ive, (నయీవ్),** *a.* 1) ingenuous, సహజమైన. 2) having or showing an excessively simple and trusting view of the world and human nature, కపటం లేకుండా స్వభావంగా నడచుకొనునట్టి. 3) simple, సరళమైన. 4) simple, artless, ingenuous, open, candid, frank, నటనలేని.

**na'ive'ly, (నయీవ్‌లీ)** *adv.* 1) naivete, స్వాభావికంగా, కారణము లేకుండా. *n.* 2) a naive quality or naive behaviour, కపటం లేక, మంచితనం, నిందలేక, మంచితనం. 3) a naive action or remark, సారళ్యం.

**na'ked, ★★ (నేకిడ్)** *a.* 1) with no clothes on, bare, దిగంబరమైన. 2) unclothed, nude, bare, వస్త్రంలేని, నగ్నమైన. 3) plain, mere, simple, వట్టి. 3) lacking adequate or sufficient clothing, అవసరమైనంతగా వస్త్రాలు లేని. 4) not covered; strip- ped, బట్టలు తీసివేసిన. 5) (figurative) not protected; exposed to attack, injury, or other harmful effect; defenseless; కప్పబడని, 6) exposed and ready for use; unsheathed, పై

ఆచ్ఛాదనలేని, 7) (Figurative) without addition of anything else, ఎట్టి అదనపు కలయిక లేని. 8) unadorned; plain, ఎట్టి అలంకారంలేని. Eg. the naked truth; (of seeds) not enclosed in a case or ovary; having no pericarp, such as the seeds of a pine, పై పెంకులేని. N. eye = the eye unaided by a glass, telescope, or microscope. కళ్లజోడు సహాయంలేని వట్టి కన్ను, స్థూలనేత్రం,

**na'kedly, (నేకిడ్లీ)** *adv.* 1) nudely, దిగంబరంగా. 2) merely, వస్త్రహీనంగా, కేవలం, మాత్రం, ప్రత్యక్షంగా, 3) without any attempt to disguise or concealment, ప్రత్యక్షంగా.

**na'kedness, (నేకిడ్‌నెస్)** *a.* 1) nudity, దిగంబరత్వం. 2) without any natural covering, వస్త్రహీనత, నగ్నత. 3) barrenness, దిసమొల.

**nam'able, (నేమబుల్)** *a.* 1) capable of being given a name, పేరుపెట్టుటకు సాధ్యమైన. 2) that can be named, పేరు పెట్టతగిన. 2) memorable, గుర్తుంచుకొనదగిన.

**nam'by-pam'by, (నా'మ్బిప్యామ్బి)** *n.* 1) silly, sentimental or overly sensitiveness, పిచ్చిమాటలు ఆడుట. 2) silly talking or writing, వ్రాయుట. –*a.* 3) sentimental, అవ్యాజ మనోభావంగల.

**name, ★★★ (నేమ్)** *n.* 1) the word or words by which a person, animal, place, or thing is spoken of or to, పేరు, నామం. 2) a title or term as distinguished from fact. Eg. Liberty had become only a name; title, బిరుదు, పేరుకు మాత్రం. 3) fame, ఖ్యాతి, కీర్తి. call n-s = తిట్టు, –*vt.* 4) give a n. to, పేరుపెట్టు. 5) mention, అను, చెప్పు, ఉదహరించు. By n. = పేరుబెట్టి, పేరుతో, mother's n. = తల్లి పేరు, In one's n. = ఒకని పేరుతో. In the n. of God = భగవంతుని పేరుపై, make n. = పేరు ప్రఖ్యాతులు గడించు. make bad n. = చెడ్డపేరు సంపాదించు.

**name-calling, (నేమ్‌కాలింగ్)** *n*: abusive language, దూషణలతో కూడిన భాష, తిట్లు.

**name-child, (నేమ్ ఛైల్డ్)** *n* : one named after another person, భాష, ఇంకొక వ్యక్తి పేరు పెట్టుకొన్న వ్యక్తి.

**Kinds of names**

| | | |
|---|---|---|
| first name | : | పుట్టగానే పెట్టే పేరు |
| surname / last name | : | ఇంటిపేరు |
| nick name | : | చనువుగా పిలిచే పేరు |
| maiden name | : | వివాహానికి పూర్వం స్త్రీ ఇంటి పేరు |
| pen name | : | కలంపేరు |
| initials | : | పేరులోని మొదటి అక్షరాలు |
| title | : | వ్యక్తి హోదాను తెలిపే పేరు |
| alias | : | మారు పేరు |

**named, (నేమ్డ్)** *a.* called, having a name of, పేరుగల.

**name'less, (నేమ్‌లెస్)** *a.* without a name, పేరులేని. 2) obscure, unknown to fame, అప్రసిద్ధమైన. 3) not marked with a name, పేరు తెలియని. 4) that cannot be named or described, పేరు పెట్టలేని, వర్ణించలేని. 5) not fit to be mentioned or anonymous, పేరు చెప్పుటకు అర్హతలేని. 6) unable to be accurately described or mentioned, సరిపోవునట్లు వర్ణించుటకు గాని, ప్రస్తావించుటకు గాని వీలు లేని. 7) illegitimate or not legally entitled to a name, చట్టప్రకారం పేరుకు అనర్హమైన.

**name'ly, ★★ (నేమ్‌లీ)** *adv.* to wit. *vide licet* (viz.), used to introduce a specific description or explanation of something just referred in a more general way, అనగా.

**name'sake, (నేమ్‌సేక్)** *n.* 1) a person or thing having the same name as another, especially one named after another, పేరిటివాడు. 2) only for the purpose of saying, పేరుకు మాత్రమే.

**nan'cy, (నాన్సీ)** *n.* an effeminate young man, a sissy or a homosexual man, మగతనంలేని యువకుడు లేక స్వలింగ సంపర్కుడు, ఆడంగివాడు.

**nanism, (నానిజమ్)** *n.* (in animals and plants) abnormally small size or stature, dwarfishness, పొట్టితనం.

**nan-keen', (నాన్‌కీన్)** *n.* a firm, yellow or buff cloth originally made at Nanking, China, ఒక విధమైన గట్టిగుడ్డ.

**nan'ny, (న్యాని)** *n.* a female domestic goat, ఆడమేక.

**nanny goat (నా'నిగోట్)** 1) female domestic goat, ఆడమేక. 2) a woman who takes care of the young children of a particular family; child's nurse, చిన్న పిల్లల దాది (ఆయా, దాది).

**'nano, (నా'నొ)** : a prefix in combining forms meaning thousand millionth, వెయ్యి మిలియనవ వంతు. ($1/10^9$) అనే అర్థంలో పదాల ముందు చేర్చే ప్రత్యయం.
**nanometre** - one thousand millionth of a metre.
**nanosecond** - one thousand millionth of a second.
**nanotechnology** - study of dimensions less than 100 nanometres.

**nap, (నాప్)** *n.* 1) a period of short light sleep especially during the day, అల్పనిద్ర, పగటి నిద్ర 2) a brief sleep, esp. during the day, a short sleep, doze, drowse, siesta, కునుకు, కోడికునుకు. 3) the short, small, soft fibres that stick up slightly from the surface of a fabric, నూగు,

సన్నరోగం. –*vi.* 4) take doze, slumber, రవంత నిద్రపోవు. 5) be drowsy, నిద్రమత్తుగానుండు. Nap'py, *a.* sleepy, drowsy, నిద్రవచ్చుచున్న, కునికిపాట్లు పడే.

**'napalm, (నాపామ్)** *n* : 1) a chemical substance that thickens gasoline, పెట్రోల్‌ను చిక్కబరచి ముద్దగా చేసే రసాయన పదార్థం. 2) jellied petrol used in a bomb బాంబుల తయారీలో ఉపయోగించే పెట్రోల్ జెల్లీ.

**nape, (నేప్)** *n.* the back part of the neck, మూంపు, మెడయొక్క వెనుకటి భాగం.

**naph'tha, (న్యాఫ్తా)** *n.* 1) a variety of bitumen, a liquid made by distillation from petroleum, coal tar, or natural gas, used chiefly as fuel and to take spots from clothing; petroleum naphtha, ఒక విధమైన మట్టి తైలం. 2) petroleum, శిలా తైలం, రాతినూనె.

**naph'thaline, (న్యాఫ్తలీన్)** *n.* a white, crystalline hydrocarbon made by distillation from coal tar or petroleum, used in making moth balls, dyes, lubricants, and disinfectants, బొగ్గు, తారు నుండి వచ్చు ఒక పదార్థం.

**nap'kin, (న్యాప్‌కిన్)** *n.* 1) a piece of cloth or paper used at meals to protect anybody's clothes and to clean lips or fingers, a little towel, తువాలు, చవుకపుగుడ్డ, తుళువం. 2) full form of nappy, న్యాపీ యొక్క పూర్తి రూపం.

**na-po'leon, (నపోల్యన్)** *n.* 1) a former French gold coin, worth 20 francs, or about $3.86, ఒక బంగారు నాణెం. 2) a pastry with a custard, cream, or jam filling, usually oblong with the filling in layers, కేకు వంటి తినేపదార్థం.

**nap'py, (న్యాపి)** *n.* 1) having a nap; downy; shaggy, నిద్ర వచ్చుచున్న. 2) a small, round, flat-bottomed dish, often of glass, with sloping sides, గుండ్రని గాజుపాత్ర. 3) a piece of soft absorbent material, usually made of paper or cloth that is wrapped around baby's bottom and between its legs to absorb urine and excrement, చిన్నపిల్లల మొల చుట్టూచుట్టే వస్త్రం.

**nar'cissism, (నా(ర్)సిసిజమ్)** *n* : excessive attention to one's own physical features, తన రూపాన్ని గూర్చిన అతి శ్రద్ధ.

*adj :* narcissistic
*adv :* narcissistically
*n :* narcissist *:* (one who is narcissistic)

**nar-cot'ic, (నార్కొటిక్)** *a.* 1) able to induce drowsiness, sleep, నిద్రను కలుగజేసెడు, నిద్రావహమైన. 2) producing insensation, స్పృహ తెలియకుండా చేయునట్టి. 3) a type of drug that causes sleep and that is used medically to reduce the strength of pain, and that in some forms is also used illegally, soporific, –*n.* నిద్రను కలుగజేయునట్టి మందు. 4) a drug whose use is illegal, whether or not it is an addictive narcotic, చట్ట విరుద్ధమైన మత్తు పదార్థం.

**nar'cot'ical, (నార్కొటికల్)** *a.* 1) soporific, నిద్రను కలుగజేసెడు. 2) creating mental numbness, మానసికంగా మొద్దుతనాన్ని కలుగజేయు.

**nard, (నార్డ్)** *n.* 1) spikenard, a perennial aromatic Himalayan plant of the valeian family that has pinkish purple flowers, జటామాంసి అను ఔషధపు చెట్టు. 2) a fragrant ointment derived from spikenard used in ancient times, ప్రాచీన సువాసనగల పూతమందు.

**nar-rate', (నరేట్)** *vt.* 1) relate, చెప్పు. 2) describe, వివరించు. 3) act as a narrator for (something shown), recount, tell, detail, వివరించు, కథనం చేయు.

**nar-ra'tion, (నరేషన్)** *n.* 1) to relate, చెప్పుట. 2) to describe, వివరించు. 3) work of a narrator, the telling of a story or the recount, tell, detail, కథించుట, కథనం చేయుట. 4) to provide the narration for a film or television programme, ప్రసారం చేయుట.

**next,** (నెక్స్ట్) 1) a grammatical word indicating that something is close to something else eg., inspace or time. *a.* (*superl.* of Night & Near) being the first one after the present one or after the one just mentioned, or being the first after the present moment, దగ్గరి, నడుమ ఏమియులేని. 2) nearest, having nothing intervening, అవ్యవహితమైన. 3) immediately, following, అవతలి, తర్వాతి, రెండవ. 4) adjoining, పొరుగు. *–adv.* 5) in the nearest place, time & c., దగ్గఱగా, అవ్యవహితంగా. 6) immediately afterwards, తర్వాత, అవతల, పిమ్మట.

**nex'us,** (నెక్సస్) *n.* 1) a connection or link associating two or more people or things, a tie, అనుబంధం. 2) the *(Roman law)* a person who had contracted a nexum or obligation that if he failed to pay, his creditor could compel him to serve until the debt was paid, చెల్లించవలసిన ధనం చెల్లించనియెడల దాస్యంచేయుటకు ఒడంబడుట.

**nib,** (నిబ్) *n.* 1) point, మొన. 2) pen, కలం. 3) a shaped detachable metal tip on the end of a pen such as a fountain pen, by means of which the ink is transferred to the paper, పాళీ. 4) the beak of a bird, పక్షిముక్కు. *–vt.* 5) to sharpen the point of, మొనగాచేయు, కలం మొన వాడిచేయు.

**nibbed,** (నిబ్డ్) *a.* having nib, మొనగల.

**nib'ble,** (నిబుల్) *vt.* 1) to eat (something) by taking a lot of small bites, కొంచెం కొంచెంగా కొరికితిను. 2) bite off small pieces of, eat in small bits, పైపైకొనలు మాత్రం కొరుకు. 3) to reduce or wear away something gradually by taking small amount at a time, నెమ్మదిగా తగ్గించివేయు. 4) to slow a tentative interest in something, ఆసక్తి చూపు.

**nice,** ★★★ (నయిస్) *a.* 1) pleasant, enjoyable, or satisfactory, fine, మంచిదైన. 2) pleasant, మనోహరమైన, పసందైన. 3) tasteful, రుచియైన. 4) delicate, సున్నితమైన. 5) small, సూక్ష్మమైన. 6) exact, ఖరారైన, కచ్చితమైన. 7) scrupulous, punctilious, fastidious, సూక్ష్మములను తెలిసికొనెడు, సూక్ష్మములను చూచెడు లేక లక్ష్యపెట్టెడు.

**nice'ly,** (నయిస్‌లీ) *adv.* 1) finely, రమ్యంగా. 2) delicately, నాజూకుగా. 3) exactly, సరిగా.

**nice'ness,** (నయిస్‌నెస్) *n.* 1) fineness, సొగసు, రమ్యత. 2) delicacy, నాజూకు.

**nicety,** (నయిసిటి) *n.* 1) a subtle distinction or point or a small detail especially of proper procedure or social etiquette, సొగసు, రమ్యత. 2) delicacy, సున్నితం. 3) beauty, నాజూకు. 3) precision, ఖచ్చితం. 4) minute distinction, స్వల్పభేదం. 5) a delicate and rare delicacy, సొగసైన వస్తువు, అపురూపమై అనుభవించదగినది.

**niche** (నిచ్), *n.* 1) a cavity in the wall, hollow or recess in the thickness of a wall, గోడలోని గూడు. 2) any recess or hollow, such as in a rock formation, ఒక రాతిలోని గూడువంటి ఖాళీ.

**niched,** (నిచ్‌డ్) *a.* placed in the niche, గోడ గూటిలో పెట్టిన.

**nick,** (నిక్) *n.* 1) a small v- shaped cut in a surface or an edge, నఱకు. 2) notch, గంటు. 3) a critical moment, మంచి సమయం, ముఖ్య సమయం, సరియైన సమయం. 4) a police station, పోలీసుస్టేషను. 5) prison, జైలు, బందిఖానా. *–vt.* 6) notch, గంటుపెట్టు, నరకు. 7) in the nick of time, మంచి సమయము చూచి చేయు.

**nick'el,** (నికిల్) *n.* 1) a hard silver-white, metallic element, that is resistant to corrosion and used in alloys, batteries, electroplating and as a catalyst, ఒక విధమైన లోహం, తెల్లని చుంబక లోహం, నికిలం. 2) a coin worth five cents, కెనడా దేశంలో 5 సెంట్ల విలువగల నాణెం. *–vt.* 3) to plate something with nickel, నికెలు పూతపూయు.

**nick'-name',** ★ (నిక్‌నేమ్) *n.* 1) a familiar name, చనవుపేరు. 2) an informal name for someone or sometimes something, used esp. to show affection, and often based on their name or a characteristic that they have, ఎగతాళి పేరు. 3) a name given in derision, contempt or sportive familiarity, మారుపేరు, తిరస్కారనామం. 4) a shortened or altered form of a name, చిన్నదిచేయబడిన లేక మార్చినపేరు. *–vt.* 5) to give a nick n. to somebody or something, ఎగతాళిపేరు పెట్టు.

**'nicotine,** (నికటీన్) *n* : a poison contained in the leaves, seeds and roots of tobacco, పొగాకు కాడలలో, గింజలలో, వ్రేళ్ళలో ఉండే ఒక విషపదార్థం.

**nic'tate,** (నిక్టేట్) *vi.* 1) wink, to close the eyes and open them again quickly, కనురెప్పవేయు. 2) to blink or wink, రెప్పలు ఆర్చు.

**nic-ta'tion,** (నిక్టేషన్) *n.* winking and blinking, కనురెప్పవేయుట.

**nic'titate (నిక్టిటేట్) =** Nictate, to blink or wink, కనురెప్పలు ఆర్చు.

**nid'ifi-ca'tion, (నిడిఫికేషన్)** *n.* building nests, (పక్షి) గూడుకట్టి పిల్లలను పెంచుట.

**nidify, (నిడిఫై)** *vt.* to build a nest, (పక్షి) గూడు కట్టు.

**'nidus, (నైడస్)** *n* : 1) a place in which an insect deposits its eggs, కీటకం గ్రుడ్లుపెట్టే ప్రదేశం. 2) a place in which something is developed, అభివృద్ధికి మూలస్థానం.

**niece, (నీస్)** *n.* 1) the daughter of a brother or sister, సోదరుని యొక్కగాని సోదరియొక్కగాని కుమార్తె. 2) a man's sister's or a woman's brother's daughter, మేనకోడలు.

**niel'lo, (నీలో)** *n.* 1) a black alloy of silver, lead, copper, and sulfur, with which engraved designs on silver or other metals are filled in, to produce an ornamental effect, వెండి బంగారు పళ్లెరముల మీద లతలు మొ. చెక్కి అవి స్పష్టముగా కనబడుటకు వాటి గీతలలో ఒక రంగు వస్తువు పోసి పని చేయు విధము. –*vt.* 2) to decorate something using niello as an inlay, అట్టిపని చేయు.

**niff, (నిఫ్)** *n* : an unpleasant smell, అప్రియమైన వాసన. *vi* : stink, క్రుళ్లిన, వాసనవేయు.
*adj* : nifty *adv* : niftely

**'nifty, (నిఫ్టి)** *adj* : 1) attractive, stylish, ఆకర్షణీయంగా, ఆడంబరంగా ఉన్న. (eg : *a fresh and nifty person*) 2) splendid, అద్భుతమైన. (eg : *He scored a goal in a nifty kick.*)

**nig'gard, (నిగడ్)** *n.* 1) miser, somebody who is a stingy or parasimonious fellow, లోభి, పిసినారి. –*a.* 2) very reluctant to give or spend anything, లోభియైన. 3) niggardly, పిసినారియైన. 4) very small or inadequate in quantity, చాలని, సరిపోయినంత లేని.

**nig'gardly, (నిగడ్లీ)** *a.* 1) miserly, లోభియైన. –*adv.* 2) in a miserly or stingy way, లోభితనంగా.

**'niggle, (నిగ్ల్)** *vi* : 1) be over-attentive to details, వివరాలపై ఎక్కువ శ్రద్ధ చూపు. 2) find fault in petty way, ప్రతి చిన్న విషయానికి తప్పుపట్టుకొను.
*n* : a trifling complaint, పసలేని ఫిర్యాదు.
*adj* : *also abs. n* : niggling

**nigh, (నయి)** *prep.* 1) near in time or space, దగ్గఱ. 2) near to, సమీపమున. –*adv.* 3) near, దగ్గరగా. 4) nearly, రమారమిగా. –*a.* 5) near, close, సమీపమైన, దగ్గఱి, సన్నిహితమైన.

**night, ★★★ (నయిట్)** *n.* 1) the part of every 24-hour period when it is dark because there is no direct light from the sun, రాత్రి. 2) the time from sunnet to sunrise, మాపు, నిశి. 3) darkness, చీకటి. 4) a period marked by grief, gloom, ignorance or obscurity, చెడుకాలం. A dark n. = చీకటిరాత్రి, Moon light n. = వెన్నెల రాత్రి. By n. = రాత్రి సమయమున. At n. = రాత్రివేళ. Number of n.s. = అనేక రాత్రులు. Beginning of n. = రాత్రి ప్రారంభ సమయం. Day & n. పగలు రాత్రి. N. attack = నిశాసంఘటనం. N. blindness = రాత్రిపూట కనపడక పోవుట. N. dress = రాత్రి దుస్తులు. N. wandering = రాత్రిళ్లు తిరుగుట.

**night'-cap', (నయిట్‌కాప్)** *n.* 1) a cap worn in bed to keep the head warm, పండుకొనునపుడు వేసికొను కుళ్ళాయి. 2) a drink often alcoholic taken before going to bed, రాత్రిపూట త్రాగే సారాయి లేక పానీయం.

**night-fall', (నయిట్‌ఫాల్)** *n.* 1) the time of evening at which it becomes dark and night begins, అస్తమయం. 2) the close of the day, సాయంకాలం.

**night-fire, (నయిట్‌ఫైర్)** *n.* a flitting phosphorescent light seen at night chiefly over marshy ground, రాత్రియందు వేసెడు మంట; కొఱవి దయ్యమనెడి రాత్రి కనుపించు వెలుగు.

**night-hag, (నయిట్‌హ్యాగ్)** *n.* a very ugly old woman, especially one who is vicious or malicious, శూన్యకత్తె.

**night'ingale, (నయిటింగేల్)** *n.* a small, reddish-brown bird of Europe, the male has a sweet song heard at night as well as in the daytime, మధురస్వరంతో రాత్రులందు పాడు ఒక పక్షి.

**night'ly, (నయిట్‌లీ)** *a.* 1) typically happening by night, nocturnal, రాత్రియందు చోటుచేసుకొను. 2) taking place every night, ప్రతి రాత్రియు జరిగెడు. –*adv.* 3) at night, రాత్రి యందు. 4) on or during each and every night, ప్రతిరాత్రి.

**night'-man, (నయిట్‌మన్)** *n.* a scavenger who keeps the toilets clean, పాకీవాడు.

**night'-mare, ★★ (నయిట్‌మేర్)** *n.* 1) a very upsetting or frightening dream, or an extremely unpleasant event or experience; incubus, నిద్రలో గుండె బరువయ్యెడు ఒక విధమైన కష్టము. 2) a frightening or upsetting dream, చెడుకల. 3) a situation or event that somebody particularly fears, భయోత్పాతము కలిగించు సంఘటన. 4) a malign spirit formerly believed to suffocate or haunt people during sleep, పాతకాలంలో భావించబడిన ఊపిరి ఆడనీయని దుష్టశక్తి.

**night'soil (నయిట్‌సాయిల్)** *n.* ordure,contents of a privy or cesspool; human excrement collected at night from toilets or cesspools especially for use as fertiliser, మలం, అశుద్ధం.

**night'time,** **(నయిట్‌టైమ్)** *n.* 1) the time between evening and morning; night, రాత్రివేళ. 2) the period of each day when it is dark or of the time between sunset and sunrise, చీకటి సమయం.

**night-walker,** **(నయిట్‌వాక(ర్))** *n.* 1) a person who goes around at night, especially for a bad purpose, noctambulist, రాత్రులయందు తిరుగువాడు. 2) a person who walks about while asleep; somnambulist, ఒక విధమైన రోగంవలన నిద్రలో నడచువాడు.

**night-walking,** **(నయిట్‌వాకింగ్)** *n.* 1) noctambulism, రాత్రి సంచారం. 2) somnambulism, నిద్రలో నడచురోగం.

**night-watch,** **(నయిట్‌వాచ్)** *n.* 1) a watch or guard kept during the night, రాత్రికావలి. 2) a period or division of the night, రాత్రియందలి ఒక భాగం.

**night watchman,** **(నయిట్ వాచ్‌మన్)** *n.* 1) somebody who keeps watch over or guards a building or a place such as a building site or factory at night, రాత్రియందు కాపలా కాయువాడు. 2) a lower order batsmen who is sent in out of order if a wicket falls near the end of a day's play, to play defensively and prevent the loss of another more important wicket, క్రికెట్ ఆటలో ఆటగాడి నైపుణ్యం ననుసరించి కాక తక్కువ నైపుణ్యంగల క్రీడాకారుని బ్యాటింగ్‌కు పంపుట.

**night-watcher,** **(నయిట్‌వాచ(ర్))** *n.* one who watches by night, రాత్రి కావలివాడు.

**nigres'cence,** **(నిగ్రెసెన్స్)** *n.* 1) the process of becoming black or dark, నల్లపడుచున్న. 2) growing black or dark, somewhat black; having a blackish color, చీకటి పడుచున్న.

**nig'ritude,** **(నిగ్రిట్యూడ్)** *n.* blackness, black color, నల్లరంగు.

**ni'hilism,** **(నైహిలిజ్మ్)** *n.* 1) (philosophy) the denial of all existence; rejection of objective reality or of the possibility of an objective basis for morality, శూన్యవాదం. 2) entire rejection of established beliefs, as in religion, morals, government, and laws, the doctrine that nothing either exists or can be known, విధ్వంసక వాదం.

**nihilist,** **(నియిలిస్ట్)** *n.* an advocate of nihilism, శూన్యమతవాది, విధ్వంసకవాది.

**nihil'ity,** **(నియిలిటి)** *n.* 1) nothingness, శూన్యత. 2) non existence, the condition of being nothing, విధ్వంసకత.

**nil,** **(నిల్)** *n.* 1) nothing or zero, often used in the scores of games or to indicate that something is non existent or at the lowest possible level, సున్న, పూజ్యం. 2) something of no worth or value; nothing, శూన్యం. 3) Nill, *vt.* to refuse; be unwilling, సమ్మతించకపోవు.

**nim'ble,** **(నింబల్)** *a.* 1) agile fast and light in movement, చురుకుగల. 2) quick-moving; active and sure-footed, వేగమైన. 3) quick to understand and to reply; and able to think quickly and cleverly, చుఱుకైన, మేధ, ఆలోచనగల.

**nim'bly,** **(నింబ్లీ)** *adv.* 1) quickly and lightly, actively, చురుకుగా. 2) in a nimble manner, వేగంగా.

**nim'bus,** **(నింబస్)** *n.* 1) a low, dense and dark layer of rain or snow bearing clouds; nimbostratus, వర్షించు మేఘం. 2) the rain cloud, వానకురిపించు మేఘం. 3) a bright cloud surrounding a god, person, or thing; aura, కాంతి వలయం. 4) a bright halo or disk around the head of a deity, saint or sovereign in a painting; icon or model, దేవుడు లేక మహాత్ముల శిరస్సు చుట్టును ఉన్నట్లుగా చూపబడు కాంతి పరివేషం.

**nim'iny-pim'iny,** **(నిమినిపిమిని)** *a.* affectedly delicate or refined; mincing, సున్నితమైన, సుకుమారమైన.

**nin'compoop,** **(నిన్‌కంపూప్)** *n.* a fool; simpleton, జడుడు, మూఢుడు, తెలివిలేనివాడు.

**nine,** **(నయిన్)** *a.* & n. 1) the cardinal number nine, one more than eight dressed to the nines, తొమ్మిది. 2) very elaborately or formally dressed, ఆడంబరంగా దుస్తులు ధరించిన.

**nine'fold',** **(నయిన్‌ఫోల్డ్)** *a.* 1) ninetimes as many or as great, తొమ్మిదింతలైన. 2) made up of nine parts, తొమ్మిది భాగములు అయిన.

**nine'-teen',** **(నయిన్‌టీన్)** *n.* the cardinal number 19, పందొమ్మిది.

**nine'-teenth',** **(నయిన్‌టీన్త్)** *a.* one of 19 equal parts of something, పందొమ్మిదవ.

**nine'-tieth,** **(నయిన్‌టీయత్)** *a.* 1) one of 90 equal parts of something, తొంబదవ. 2) the years in a century from 90 to 99, ఒక శతాబ్దమున తొంభై నుంచి 99 సంవత్సరముల వరకు.

**nine'ty,** **(నయిన్‌టీ)** *a.* & a. the cardinal number 90, తొంబది.

**nin'ny,** **(నిని)** *n.* a fool; simpleton, బుద్ధిలేనివాడు.

**ninth',** **(నయిన్త్)** *a.* తొమ్మిదవ.

**nip,** **(నిప్)** *vt.* 1) to squeeze tight and quickly; pinch, bite, గిల్లు. 2) clip, గిల్లి తీసివేయు, త్రుంచు. 3) to press (something) hard between two

often sharp objects, such as teeth or the nails on fingers, కఱచు. 4) bite, కొఱుకు. 5) destroy or injure the growth of something, పెరుగుదలకు హాని కలిగించు లేక నశింపజేయు. 6) check the growth, పెరుగుటకు ఆపివేయు. N. in the bud –ఆరంభంలోనే అణచివేయు. *–n.* 7) a pinch with the teeth; కాటు, a pinch with the nails, గిల్లు. 8) to sting or chill a person or part of the body painfully with cold, చలిచే కొరికినట్లు బాధ కలిగించు.

**nip-per, (నిపర్)** *n.* 1) a cutting tooth of a horse, గుఱ్ఱంయొక్క ముందరిపళ్ళు. 2) a person or thing that nips, చిన్న దొంగతనములు చేయువాడు.

**nip'pers, (నిపర్స్)** *n.pl.* pincer, pincers, forceps, pliers, or any tool that nips, చిన్న పటకారు, అడకత్తెర, (శ్రావణం.

**nip'ple, (నిపుల్)** *n.* 1) the dark part of the skin that sticks out from the breast, and through which females can supply milk to their young, చన్మొన. 2) teat; pap, చంటిమొన. 3) a small knob on a device that is the outlet for fluid such as oil or grease, ఒక వస్తువు నుండి ద్రవం ప్రవింపచేయు చిన్న బొడిపె.

**nit, (నిట్)** *n.* 1) the egg or larva of a louse or a similar parasitic insect, పేను, మొ॥ వాని యొక్క గ్రుడ్లు. 2) a very young louse or similar insect, ఈరు, ఈపి.

**'nit-picking, (నిట్‌పికింగ్)** *adj* : fault finding in a petty manner, చిన్న చిన్న తప్పులు వెదకునట్టి. *vi :* nitpick, చిన్న చిన్న తప్పులు వెదకు. *n :* nitpicker, చిన్న చిన్న తప్పులు వెదకువాడు.

**ni'trate, (నయిట్రేట్)** *n.* 1) a salt or ester of nitric acid, సూరేకారం. 2) a chemical that is used esp. as a fertilizer (= substance that helps plants grow), నైట్రేట్ అని పిలువబడే రసాయన ఎరువు. N. of silver = కాడికారం.

**ni'tre, (నయిట(ర్))** *n.* 1) potassium nitrate, especially when it occurs naturally as a white salt in the soil and encrusted on rocks, పెట్లుప్పు. 2) saltpeter. It is obtained from potash and is used in making gunpowder, సూరేకారం.

**ni'tric, (నయిట్రిక్)** *a.* 1) pert. to or made from or containing in a high valency state nitrogen, నత్రజని కలిగిఉన్న. 2) pert. to nitre, సూరేకారం సం.

**ni'trogen, ★ (నయిట్రోజెన్)** *n.* a gas, one of the chemical elements, that has no color or taste, is a part of all living things, and forms about 78 percent of the earth's atmosphere (= mixture of gases surrounding it), నత్రజని.

**ni-trog'enous, (నయిట్రోజినస్)** *a.* pert. to nitrogen, నత్రజని సంబంధమైన.

**ni'trous, (నయిట్రస్)** *a.* 1) pert. to or containing nitres, పెట్లుప్పు సం. 2) N. acid = నత్రికామ్లం.

**nit'ty, (నిటీ)** *a.* full of nits, తలలో పేలగ్రుడ్లు పట్టిన.

**nitty-gritty, (నిటీగ్రిటీ)** *n.* the basic and most important details of something, ఒక విషయమును గురించిన ప్రాథమిక, ప్రాముఖ్యతగల అంశములు.

**'nitwit, (నిట్‌విట్)** *n* : a stupid person, మూఢుడు. *adj :* nitwitted

**nix, (నిక్స్)** *n.* to stop, forbid, or refuse to accept (something), nothing, no! stop!, ఏమియులేని.

**no, ★★★ (నో)** an interjection used to indicate a negative response inorder to refuse deny or disagree with something. *adv.* 1) not any; not one; not a, లేదు, కాదు; వద్దు. *–a.* 2) not any, not one, లేని, లేదనుట. *–n.* 3) denial, నిరాకరించు.

**nob, (నాబ్)** *n* : 1) a person of wealth and rank, హోదాగల వ్యక్తి. 2) head, తల. 3) a rounded part, గుండ్రనిభాగం.

**'nobble, (నాబల్)** *vt* : 1) tamper with so as to prevent winning, గెలవకుండా చేయు. (eg : *Some people are nobbling the cocks of the other parties.*) 2) try to bring unfair influence, అన్యాయంగా పలుకుబడిని వినియోగించు. (eg : *He is nobbling the officers to bag a contract.*)

**no-bility, (నొబిలిటి)** *n.* 1) the class or group of people who have a high social rank, esp. from birth, గొప్ప కులమునందు పుట్టుక. 2) high birth, గొప్పవంశమందు పుట్టుక. 3) dignity, ఘనత, గొప్పతనం. 4) magnanimity, ఔదార్యం. 5) the nobles or titled persons, the peerage, ప్రభువులు. 6) impressiveness or manificence, ప్రభావపరచు ఘనత.

**no'ble, ★★ (నోబుల్)** *a.* 1) high and great by birth, rank, or title, high born, గొప్ప వంశస్థుడైన. 2) dignified, exalted, గొప్ప, ఘనమైన, గంభీరమైన. 3) generous, ఔదార్యముగల. 4) possessing high ideals or excellent moral character, ఘన బుద్ధిగల. *–n.* 5) nobleman, somebody who belonged to a titled aristocracy, ప్రభువు, గొప్పవంశస్థుడు.

***synonyms :*** aristocratic, eminent, lofty.
***antonyms :*** base, ignoble, mean.

**noble gas, (నోబుల్ గ్యాస్)** *n.* a chemically inert rare gas belonging to group of 18 of the periodic table including Helium, Neon, Argon, Krypton, Xenon and Radon, ఒక రకమైన రసాయనిక వాయువు.

**no'ble-man,** **(నోబుల్‌మన్)** *n.* 1) lord, noble, ప్రభువు. 2) a man of noble rank, title, or birth; peer, గొప్ప వంశస్థుడు.

**no'ble-mind'ed,** **(నోబుల్ మైన్డిడ్)** *a.* magnanimous, గొప్ప మనస్సుగల.

**no'bleness,** **(నోబుల్‌నెస్)** *n.* 1) high birth, ఘనత, గొప్ప వంశమందు పుట్టుక. 2) magnanimity, ఘనబుద్ధి.

**no-bless', no-blesse',** **(నోబ్లెస్, నోబ్లెసీ)** *n.* 1) aristocratic social position or rank, ప్రభువులు. 2) the members of an aristocracy, especially the French aristocracy, ఘనులు.

**noble-wom'an,** **(నోబుల్ ఉమన్)** *n.* a female of noble rank, peeress, a woman who belongs to a titled aristocracy, గొప్ప వంశస్థురాలు.

**no'bly,** **(నోబ్లీ)** *adv.* 1) in a noble manner, ఘనబుద్ధితో. 2) in a splendid way, as a noble person would do, gallantly, grandly, ఘనంగా. 3) of noble extraction, గొప్ప వంశమందు.

**no'body,** ★★★ **(నోబడీ)** *n.* 1) a person of no importance, no one, not one single person; none, ఎవరును లేరు. 2) an insignificant or unimportant person, అల్పుడు.

**no'cent',** **(నొసెంట్)** *a.* 1) causing, injury or damage, హానిచేసెడు. 2) hurtful; harmful; injurious, హానికరమైన.

**noc-tam'bulist,** **(నొక్టాంబులిస్ట్)** *n.* a person who walks about while asleep; somnambulist, నిద్రలో నడచువాడు.

**noc'tur'nal,** **(నొక్టనల్)** *a.* 1) of the night, pert. to night, రాత్రి సం. 2) occuring at night as opposed to during the day, రాత్రి యందు జరిగిన. 3) closed by day, open by night, రాత్రియందు వికసించి పగలు ముడుచుకొను.

**noc'uous,** **(నొక్యుఅస్)** *a.* 1) noxious; hurtful; poisonous, బాధించునది. 2) likely to cause injury or damage, హాని లేక నష్టకారకమైన.

**nod,** ★★★ **(నాడ్)** *vt. & vi.* 1) to bow (the head) slightly and raise it again quickly, తలకొద్దిగా వంచి లేపు. 2) make a slight bow, తల ఊపు. 3) incline the head, make a slow bow, to move (the head) down and then up again quickly, esp. to show agreement, approval, or greeting, సమ్మతిని తెలుపునట్లు తల ఊపు. 4) to be momentarily careless or negligent, ఏకాగ్రత కోల్పోవు. –*n.* 5) a bending forward of the top, ముందుకు వంచుట. 6) a forward and downward motion of the head in assent or salutation, వందనం తెలుపునట్లు తలవూపుట. 7) a quick lowering and raising of the head inorder to show agreement or recognition, అంగీకారము తెలుపునట్లు తలఊపుట, 8) permission to do something, అనుమతిని ఇచ్చు.

**nod'dle,** **(నోడిల్)** *n.* the human head or brain, తలకాయ.

**nod'dy,** **(నోడి)** *n.* 1) a fool; simpleton, వెర్రిముఖం, తెలివితక్కువవాడు. 2) a dark coloured tern found on the coastal islands of tropical waters in both hemispheres, ఉష్ణదేశపు ఒక సముద్రపక్షి.

**nodding,** **(నోడింగ్)** a short piece of film of a television interviewer nodding as if listening to the person interviewed that is spliced in with the main film of the person interviewed, the technique is used especially when only one camera is available, ఒకటే కెమేరా ఉన్నప్పుడు పరిచయం చేయుచున్న వ్యక్తి చెప్పినది వినుచున్నట్లుగా ఒక వ్యక్తిని టెలివిజన్‌లో చూపించే విధానం.

**node,** ★ **(నోడ్)** *n.* 1) a knot, knob, or swelling, a lump of tissue; that sticks out, ముడి, గ్రంథి. 2) knot, knob, protuberance, చెట్టు యొక్క గుబురు, కణుపు. 3) the joint of a stem where a leaf is attached or has been attached, గుంపు, కణుపు. 4) in physics, a place in a standing wave that has little or no amplitude, భౌతిక శాస్త్రంలో తరంగం పై ఒక బిందువు. 5) in geometry, a place on a curve where it crosses itself, (గణితం) తనను తానే ఖండించుకొను ఒక రేఖ యొక్క ఖండన బిందువు.

**nod'ule,** **(నోడ్యూల్)** *n.* 1) a small knot, knob, or swelling on something, ముద్ద, పిండం. 2) a swelling or knob on the roots of legumes that contains bacteria, వేరు యొక్క ఉపరి భాగమున సూక్ష్మంగ జీవుల స్థానమైన బొడిపె.

**'nodus,** **(నోడస్)** *n* : difficulty, a complicated point, జటిలమయిన, క్లిష్టమయిన అంశము. (eg : *the nodus of the story lies in its triangular love*)

**no-et'ic,** **(నొయిటిక్)** *a.* 1) of or having to do with the mind or intellect, బుద్ధి సంబంధమైన. 2) originating or existing in the mind, మెదడులో మాత్రమే పుట్టి, అచ్చటనే ఉండునట్టి.

**nog, nog'gin,** **(నాగ్, నాగిన్)** *ns.* 1) a small cup or mug, తపేలావంటి చిన్న పాత్ర. 2) eggnog or the like made with alcoholic liquor, సారాయి, కోడిగుడ్డు సొనతో చేసిన పానీయం.

**no'how,** **(నోహౌ)** *adv.* not in any way, ఏలాగునను కాకుండ.

**noise,** **(నోయిజ్)** *n.* 1) a sound that is not musical or pleasant; loud or harsh sound; సందడి, a loud surprising irritating or unwanted sound, చప్పుడు. 2) din, cry, hubbub, శబ్దము, చప్పుడు ధ్వని, సద్దు. 3) idle talk, gossip or rumour, అపవాదు. 4) a din of voices and movements; loud shouting; outcry; clamor, ధ్వనులు, మాటలతో, కూడిన గందర గోళం. –*vt.* 5) to spread by rumour gossip, or report, బైటపెట్టు, రట్టుచేయు, సద్దుచేయు, అల్లరిచేయు. –*vi.* 6) to make loud noise, చప్పుడగు.

**noise'less, (నోయిజ్‌లెస్)** *a.* 1) making no noise; silent, నిశ్శబ్దంగానున్న. 2) making little noise; nearly quiet, శబ్దం చేయని, దాదాపు ప్రశాంతంగా ఉన్న.

**nois'ily, (నోయిజ్‌లీ)** *adv.* 1) making much noise, సద్దుగా, 2) with noise, శబ్దంతో.

**nois'iness, (నోయిజినెస్)** *n.* 1) loud sound, సద్దు. 2) a loud clamour or commotion concerning something, అల్లరి.

**noi'some, (నోయిజమ్)** *a.* 1) extremely, harmful; injurious, unwholesome, ఆరోగ్యమునకు హానికరమైన. 2) so offensive especially to the senses as to arouse feelings of disgust or repulsion, అసహ్యమయిన.

**nois'y, (నోయిజీ)** *a.* 1) making a loud and annoying racket, సందడిగానున్న, శబ్దము చేసెడు. 2) boisterous, uproarious, full of or characterized by bond sounds, అల్లరి చేయుచున్న.

**no'lens vo'lens, (నాలెన్స్‌వోలెన్స్)** *(Lat.)* whether willing or unwilling; willy-nilly, సమ్మతించనీ, సమ్మతించకపోనీ.

**no-li'tion, (నోలిషన్)** *n.* unwillingness; *opp.* to volition, అనిష్టం, ఇష్టపడకపోవుట.

**nom'ad, (నొమాడ్)** *n.* a member of a tribe that moves from place to place to find food or have pasture for its cattle, స్థిరమైన నివాసస్థలం లేకుండ దేశదేశములు తిరుగు తెగకు చెందినవారు. 2) somebody who wanders from one place to another, సంచారి. –*a.* 3) rowing, సంచరించెడు.

**no'mad'ic, (నొమాడిక్)** *a.* 1) roaming, wandering, ఊరూర తిరిగెడు. 2) portable, ఒకచోట నుంచి ఇంకొక చోటుకు కదిలించ గలిగిన.

**'nom de 'plume, (నామ్ డిప్లూమ్)** *n* : 1) an assumed name under which a writer writes stories, poems, novels etc. రచనలు చేయునపుడు రచయిత తనకు తానుగా ఎన్నుకొన్న ఒక పేరు. (eg : *Karunasri is a nom de plume of J. Papayya Sastry.*) 2) a pen name, కలం పేరు.

**no'men-cla'ture, (నొమెన్‌క్లేచ(ర్))** *n.* 1) a set or system of names or terms in a particular science, art, or other subject, ప్రత్యేకంగా ఆయా శాస్త్రములలో వాడుక చేయబడు మాటలు. 2) the assigning of names to organisms in a scientific classification system, taxonomy, నామకరణం చేయుట.

**nomi'c, (నొమిక్)** *a.* customary, applied to the common mode of spelling; (opp. to Glossic and Phonetic.), సాధారణమైన, మామూలు (అక్షర గుణింతమునకు సంబంధించిన మాట.

**nom'inal, ★ (నామినల్)** *a.* 1) pert. to a name, పేరు, సం. 2) existing in name only, but not in reality, పేరుకు మాత్రమున్న. 3) representing very little cost when compared with the actual value received, చాలా తక్కువ ఖరీదైన. 4) relating to a group of words or a noun that functions as a noun, నామవాచకమునకు సంబంధించిన.

***synonyms :*** formal, socalled, trivial.
***antonyms :*** actual, genuine, real.

**nom-inally, (నొమినలీ)** *adv.* in name only, as a matter of form, in a nominal way only, పేరుకుమాత్రం.

**nom'inate, (నొమినేట్)** *vt.* 1) to officially suggest (someone) for a position, an honor, or election or for an honour or reward, నామ నిర్దేశంచేయు. 2) name, propose by name, appoint, నియమించు, నిశ్చయించు, ఒక స్థానమునకు ఏర్పరచు. 3) to fix; specify, స్థిరీకరించు, ప్రత్యేకంగా పేర్కొను.

**nom'ina'tion, ★ (నొమినేషన్)** *n.* 1) a suggestion of somebody for appointment or election to a position or for receiving an honour or award, ప్రతిపాదనం, నియమించుట, ఏర్పరచుట. 2) somebody or something suggested for appointment or election to a position or for receiving an honour or award, ఒక పదవి లేక బహుమతి ఇచ్చుటకు పేరు సూచించుట. 3) the appointment of somebody to a position or assignment of somebody to duty, ఒక పదవి లేక విధిలో నియమించుట.

**nom'inative, (నామినేటివ్)** *a.* 1) subject; (in grammar) having or relating to the case (= form) of a noun, pronoun, or adjective used to show that a word is the subject of a verb, కర్త. (*n. case*) ప్రథమావిభక్తి. –*a.* 2) naming, పేరు పెట్టుట.

**nom'i-nee', (నొమినీ)** *n.* 1) a position or group that holds title to a security or property but is not actually the holder or owner, నియమింపబడినవాడు. 2) one who is nominated to fill a place or office, honour or award, ఏర్పరుపబడినవాడు.

**nomology, (నొమాలజీ)** *n.* 1) the science of law, నియమశాస్త్రం, అనుగమ శాస్త్రం, ఆచారన్యాయం. 2) the formulation of scientific laws, శాస్త్రీయ సూత్రములను తయారుచేయు విధానం తెలుపు శాస్త్రం.

**nomy, (నొమి)** *(suffix)* system of rules, laws or knowledge about a particular field, నియమములు, సూత్రములు ఒక విషయమును గురించిన విజ్ఞానమును తెలుపు శాస్త్రం.

**non,** **(నాన్)** *a. prefix.* used to add the meaning "not" to adjectives and nouns, వ్యతిరేకార్థకమైన ఉపసర్గం.

**non'ac-quaint'ance,** **(నాన్అక్వెయిన్‌టెన్స్)** *n.* want of acquaintance, అపరిచయం.

**non'age,** **(నాన్‌యేజ్)** *n.* 1) minority, బాల్యదశ. 2) the fact or condition of being under the legal age of responsibility, బాధ్యత తెలియని దశ.

**non'ap-pear'ance,** **(నాన్అపియరెన్స్)** *n.* failure to appear or attend especially the failure of an accused person or witness to turn up for a court appearance, హాజరు కాకపోవుట.

**non'ar'riv'al,** **(నాన్ఎరైవల్)** *n.* failure to arrive at a place or reach a place in the stipulated time or place, చేరకపోవుట.

**non'at-tend'ance,** **(నాన్ అటెండెన్స్)** *n.* failure to attend, హాజరు కాకపోవుట.

**non'at-ten'tion,** **(నాన్అటెన్షన్)** *n.* failure or neglect to be present or to be alert, అశ్రద్ధ, సరిగా వినకపోవుట.

**nonce,** **(నౌన్స్)** *n.* 1) the present occasion or purpose, for the nonce, ప్రస్తుతపు సమయం. 2) for the time being, ప్రస్తుత సందర్భంనకు. 3) somebody who has committed a sexual offence against a child especially a prisoner convicted of such an offence, లైంగికంగా నేరంచేసిన వ్యక్తి లేక ఆ నేరంపై శిక్ష పొందినవాడు.

**non'cha'lance',** **(నాన్‌షాలెన్స్)** *n.* 1) calm and unconcerned about things, నిశ్చింతభావం. 2) indifference, carelessness, coolness, బాధ్యత లేకపోవుట

**'nonchalant,** **(నాన్‌షలంట్)** *adj* : calm and casual, indifferent, ప్రశాంతమైన, క్రమపద్ధతిగానే, నిర్లక్ష్యంగా ఉన్న.

***synonyms*** **:** apathetic, careless, offhand.
***antonyms*** **:** anxious, careful, worried.

**non'con-duct'or,** **(నాన్ కండక్ట(ర్))** *n.* 1) a substance that does not readily conduct heat, electricity, or sound, వేడిమి మొ॥ వానిని తనగుండా పోనియ్యని పదార్థం. 2) insulator, బంధన పదార్థం.

**non'-de-liv'ery,** **(నాన్ డెలివరీ)** *n.* omission of delivery, failure to deliver, ఇయ్యకపోవుట.

**non-'descript,** **(నాన్‌డిస్క్రిప్ట్)** *a.* 1) not easily described; not of any one particular kind, ఇదివరకు వివరించి ఉండని. 2) with no interesting or remarkable characteristics, ప్రత్యేక ఆసక్తికరమైన గుణములు లేని. *n.* 3) somebody with no interesting or remarkable characteristics, ప్రత్యేక గుణములులేని వ్యక్తి.

**none,** ★★★ **(నన్)** *pron,* & *a.* 1) nobody, ఎవరును లేరు. 2) not any, ఎవరును కారు. 3) no one, not one, not anything, ఏమియును లేదు.

**non-en'tity,** **(నౌన్ఎంటిటి)** *n.* 1) the state of being non-existent, అభావం, లేనిది. 2) a person or thing of little or no importance, ఎట్టి ప్రాముఖ్యత, ప్రత్యేకత లేని వ్యక్తి లేక వస్తువు. 3) something that does not exist in reality, ఉనికియే లేనిది.

**non'es-sen'tial,** **(నాన్ఎసెన్షియల్)** *a.* 1) not absolutely, essential, అముఖ్యమైన. –*n.* 2) a thing not essential, ముఖ్యంకానిది.

**none'such',** **(నాన్‌సచ్)** *n.* 1) an unparalleled thing, అసాధారణమైనది. 2) a person or thing without equal or parallel, పోలికలేనిది.

**non-ex'e-cu'tion,** **(నాన్ఎక్సిక్యూషన్)** *n.* 1) not performing anything, చేయకపోవుట. 2) non-performance, జరిగింపలేని.

**non-ex-ist'ence,** **(నాన్ ఎక్జిస్టెన్స్)** *n.* 1) not in existence, లేకుండుట. 2) the negation of being nonentity, అభావం.

**non-ex-ist'ent,** ★ **(నాన్ ఎక్జిస్టెంట్)** *a.* not existing, completely absent, శూన్యమైన, లేని.

**non-interference, non-in'terven'tion,** **(నాన్ ఇంటర్‌ఫరెన్స్, నాన్ ఇంటర్‌వెన్షన్)** *n.* 1) not interfering, జోలికి పోకుండుట. 2) the policy and practice of a nation's abstaining from involvement in the affairs of another state or population group, పట్టించుకొనని విధానం.

**non-metal,** **(నాన్‌మెటల్)** *n.* 1) a chemical element, such as carbon or nitrogen, lacking the physical properties of a metal, లోహం కానిది, అలోహం. 2) nonmetallic element, అలోహ మూలకం.

**non-nat'ural,** **(నాన్‌న్యాచురల్)** *a.* not born or made naturally, artificial, అసహజమైన

**non-ne'ces'sity,** **(నాన్ నెసిసిటి)** *n.* not required or not needed, అవసరములేనిది.

**non-pa-reil',** **(నాన్‌పరెల్)** *n.* 1) kind of apple, ఒక విధమైన పండు. 2) somebody who or something that has no equal, అనుపమైనది. 3) a size of type, 6-point, మిక్కిలి చిన్నదైన ఒక రకం అచ్చు అక్షరం. 4) a person or thing having no equal, సాటిలేని(రాని) వ్యక్తి. –*a.* 5) having no equal; peerless, సమానంలేని.

**non-pay'ment,** **(నాన్‌పేమెంట్)** *n.* a refusal or failure to pay money owed, (సొమ్ము) చెల్లింపలేని.

**non'per-form'ance,** **(నాన్‌పర్‌ఫార్‌మెన్స్)** *n.* failure to perform or be performed, చేయలేని.

**non'plus, (నాన్‌ప్లస్)** *n.* 1) a state of confusion and nervousness, ఎటువైపును తోచని స్థితి. 2) to puzzle completely; make unable to say or do anything, inability to proceed, ఏమీ తోచనిస్థితి *–vt.* 3) puzzle, కలవరపెట్టు. 4) to make somebody feel confused and unable to decide what to do, వెనుకముందు తోచకుండజేయు.

**non-res'idence, (నాన్‌రెసిడెన్స్)** *n.* the state of being non-resident or not living at a particular place, గ్రామాంతర మందుండుట.

**non-res'ident, (నాన్‌రెసిడెంట్)** *n.* 1) not living in a particular place; living elsewhere, గైరుహాజరుగానున్న. *–n.* 2) not living where official duties require one to live, ఆ గ్రామస్థుడు కానివాడు.

**non'-resist'ance, (నాన్‌రెసిస్టెన్స్)** *n.* 1) the fact or condition of not resisting; lack of resistance, ఎదిరించకుండుట. 2) passive obedience or submission to authority or force, ఎట్టి నిరోధకత్వము లేకుండా అధికారమునకు లొంగిపోవుట (ఉండుట). 3) unable to withstand something especially a disease, రోగ నిరోధకత లేని.

**non-resist'ant, (నాన్‌రెసిస్టంట్)** *a.* making no resistence, ఎదరించని.

**non'sense, ★★ (నాన్‌సెన్స్)** *n.* 1) words, ideas, or acts or language without meaning; foolish talk or doings; a plan or suggestion that is foolish, అర్థమియ్యని మాటలు, చేష్టలు. 2) words having no sense, నిరర్థక భాషణం. 3) disrespectful, obnoxious or irritating work or behaviour, వెట్టిపని, అసందర్భపుపని లేక నడత.

**non-sen'sical, (నాన్‌సెన్సికల్)** *a.* 1) deserving ridicule, అసందర్భమైన. 2) having no sense or meaning, తెలివిలేని.

**non-spar'ing, (నాన్‌స్పేరింగ్)** *a.* 1) not left without doing something, విడిచిపెట్టని. 2) unkind, దయచూపని.

**non-suit', (నాన్‌స్యూట్)** *n.* 1) a judgment terminating a lawsuit when the plaintiff neglects to prosecute, fails to show a legal case, or fails to bring sufficient evidence, వ్యాజ్యమును విడుచుకొనుట. *–vt.* 2) the dismissal of a suit by a judge when the plaintiff fails to make out a legal case or to produce adequate evidence, వ్యాజ్యమును విడుచుకొనినట్లు తీర్పుచేయు.

**noodle, (న్యూడిల్)** *n.* 1) a very stupid or silly person; fool, simpleton, వెఱ్ఱివెుగం, తెలివిమాలినవాడు. 2) a long, thin strip of pasta made from flour, water, and sometimes eggs, and cooked esp. in boiling water or soup, పొడవుగా సన్నంగా ఉండు సేమియాల సమూహం. 3) the head or mind, తల లేక మస్తిష్కం.

**nook, (నూక్)** *n.* 1) a quite private place, మూల, సందు. 2) a small space that is hidden or partly sheltered, corner, recess, గొంది, ఇరుకు.

**'nooky, (నూకి)** *n* : sexual activity, లైంగిక సంపర్కం.

**nool'ogy, (నూలజి)** *n.* the science of phenomena of the mind, మనశ్శాస్త్రం.

**noon, ★ (నూన్)** *n.* 1) 12 o'clock in the middle of the day; midday, మధ్యాహ్నం. 2) the most improtant period of something, అతి ప్రాముఖ్యమైన కాలం. *a.* మధ్యాహ్నపు. N. of night = మధ్యరాత్రి.

**noon'day', noon'tide', (నూన్‌డే, నూన్‌టైడ్)** *n.* 1) twelve o'clock in the daytime; middle of the day; midday, మిట్ట మధ్యాహ్నం. 2) (Figurative) the highest, finest, or brightest point, అత్యుత్తమమైన స్థానం. *–a.* 3) of or relating to the noon, మధ్యాహ్న సంబంధమైన.

**noose, (నూస్)** *n.* 1) one end of a rope tied to form a circle which can be tightened around something, such as a person's neck to hang them ( kill them), a running knot or loop, slip knot, జారుముడి, ఉరి. *–vt.* 2) catch in a n., ఉరివేసి పట్టు, జారుముడిలో తగిలించు. 3) entrap, మోసపుచ్చు.

**nor, ★★★ (నో(ర్))** *conj.* 1) and not, రెండవదియును కాదు. 2) used before the second or last of a series of negative possibilities that usually begin with "neither", and not, also not, likewise not, అదీ లేదు.

**norm, ★★ (నోమ్)** *n.* 1) a standard for a certain group, type, model, or pattern, a rule, మొస్తరు, మచ్చు. 2) an average, సగటుగా ఉన్న. 3) mean, మధ్యస్తమైన.

**nor'mal, ★★★ (నామల్)** *a.* 1) an accepted standard or a way of being or doing things, ప్రమాణ ప్రకారమున్న. 2) natural, సహజమైన. 3) regular, క్రమమైన. 3) according to an established rule, principle or standard, స్వాభావికమైన, ఎప్పుడు ఉండెడు. n. school = ఇతర పాఠశాలలకు బోధన మార్గములను చూపుటకు ప్రమాణంగా ఉద్దేశింపబడిన పాఠశాల, ఉపాధ్యాయులను తర్ఫీదుచేయు పాఠశాల. n. cost = సాధారణ వెల. n. demand = సాధారణ గిరాకీ, nN. place = నిజ స్థానం, వాస్తవ స్థానం, సాధారణ స్థానం, n. price = సాధారణవెల. n. profit = సాధారణ లాభము. n. ray = లంబకిరణం. n. salt = స్వధర్మయుత లవణం. n. solution = ప్రమిత ద్రావణం. n. supply = సాధారణ సరఫరా, n. temperature = సాధారణ ఉష్ణోగ్రత.

***synonyms :*** average, natural, ordinary.
***antonyms :*** abnormal, irregular, peculiar.

**north,** ★★★ **(నార్త్)** *n.* 1) the direction to which a compass needle points; direction to the right as one faces the setting sun; N (no period), ఉత్తరదిక్కు. 2) the northern region or




country, ఉదీచి, ఉత్తరదేశం. *–a.* 3) northern, ఉత్తరమున నున్న, ఉత్తరపు. N. star = ధ్రువ నక్షత్రం. *–vi.* 4) turn or move toward the north, ఉత్తరమునకు తిరుగు.

**north'east'** ★ **(నార్త్ఈస్ట్)** *n.* 1) halfway between north and east, the point midway between the north and east, పూర్వోత్తరదిక్కు, ఈశాన్య దిక్కు. *–a.* పూర్వోత్తరపు.

**north'-east'erly, (నార్త్ఈస్టర్లీ)** *a.* 1) situated in or towards the north east, పూర్వోత్తరపు. 2) having to do with, or in the Northeast, పూర్వోత్తరపు దిక్కునుండి వచ్చునట్టి. *–adv.* పూర్వోత్తరమునకు, ఈశాన్య దిక్కునకు.

**north'erly, (నోదలీ)** *a.* 1) situated in or towards the north, ఉత్తరపు. *–adv.* 2) toward the north, ఉత్తరంగా. *–n.* 3) a wind flowing from the north, ఉత్తరంనుండి వీచు గాలి.

**north'ern,** ★★★ **(నోదన్)** *a.* 1) pert. to the north, ఉత్తరపు. 2) situated in the north of a region or country, ఉత్తర ప్రాంతమునకు చెందిన. 3) lying north of the equator or north of the equator, భూమధ్యరేఖకు ఉత్తరంగా నున్న. 4) situated on the north side of something or facing north, ఉత్తరం వైపున లేక ఉత్తరానికి ఎదురుగానున్న. *–n.* 5) a native of the north, ఉత్తరదేశస్థుడు.

**north'erner, (నోదన(ర్))** *n.* an inhabitant, of the north, a person born or living in the north, ఉత్తరదేశస్థుడు.

**north'ernmost', north'most', (నోదన్‌మోస్ట్, నోత్‌మోస్ట్)** *a.* situated; farthest north, మిక్కిలి ఉత్తరమందున.

**north'ward, north'wardly, (నోత్‌వర్డ్, నోత్‌వర్డ్‌లీ)** *a.* 1) toward the north; in a northerly direction, ఉత్తరపు వైపుగానున్న. *–adv.* 2) northerly, ఉత్తరంగా.

**north'wards, (నోత్‌వర్డ్స్)** *adv.* to the north, toward the north; in a northerly direction, ఉత్తరంగా.

**north'-west',** ★ **(నోత్‌వెస్ట్)** *n.* 1) the point midway bet. north and west, పశ్చిమోత్తరదిక్కు, వాయవ్య దిక్కు. *–a.* 2) being in the northwest, పశ్చిమోత్తరపు.

**north'-west'erly, (నోత్‌వెస్టర్లీ)** *a.* 1) situated in or towards or coming from the north west, పశ్చిమోత్తరపు. 2) flowing from the north west, వాయవ్యదిశ నుంచి వీచుచున్న.

**north-west'ern, (నోత్‌వెస్టన్)** *a.* 1) being in the northwest, పశ్చిమోత్తరపు, వాయవ్యపు. 2) situated in the north west of a region or country, ఒక ప్రాంతము లేక దేశమునకు వాయవ్యముగా ఉన్న. 3) coming or flowing from, or facing towards the north west, వాయవ్యమునకు అభిముఖంగా. 4) typical of or native to the north west of a region or country, వాయవ్యమునకు చెందిన.

**nose,** ★★★ **(నోజ్)** *n.* 1) the olfactory organ, ముక్కు, నాసిక. 2) the power of smelling, వాసనాశక్తి. 3) beak, spout, ముక్కువలె నుండునది. lead by the n. = తన యిష్టం వచ్చినట్లు నడిపించు. Aquiline n. = శుక నాసికం. *–vt.* 4) smell, scent, వాసనచేత కనిపెట్టు. *vi.* 5) smell, వాసన చూచు. 6) to try to make discoveries by searching or asking question in an inquisitive, impertinent or intensive manner, పసిగట్టు.

**nose'bag', (నోజ్‌బాగ్)** *n.* 1) feed bag, తోపరా. 2) bag to contain food and to be tied over the head of a horse or other animal, బొక్కెన.

**nose'bleed', (నోజ్‌బ్లీడ్)** *n.* a flow of blood from the nose; epistaxis, ముక్కునుండి రక్తం పడుట.

**nose'gay', (నోజ్‌గే)** *n.* posy; a small boquet or bunch of flowers, పూగుత్తి, తురాయి.

**nose-less', (నోజ్‌లెస్)** *a.* without a nose, ముక్కిడి, ముక్కులేని.

**no'sle, (నోజ్‌ల్)** *n.* some thing that is in the shape of a horse, చిన్నముక్కువలెనుండునది.

**no-sol'ogy, (నాసాలజి)** *n.* 1) the branch of medicine concerned with the classification and description of known diseases, వ్యాధి విభజన శాస్త్రం, 2) the special symptoms or characteristics of a disease, comprising the chief basis for diagnosis, తెలిసిన రోగముల లక్షణములను రోగ నిర్ధారణకు ముఖ్య విషయములను తెలుపు శాస్త్రం.

**nostal'gia, (నొస్టాల్‌జియ)** *n.* 1) a painful or wistful yearning for one's home, country, or city; homesickness, ఇంటి లేక స్వదేశంపైని భ్రాంతి, బెంగ 2) something or things intended to

arouse a feeling of nostalgia or to evoke the past nostalgically, ఒకదానిపై భ్రాంతి కలిగించు విషయములు. 3) a mixed feelings of happiness sadness and longing when recalling a person, place or event from the past, or the past in general, పాతకాలం నాటి విషయాలు గుర్తుకు రాగా కలుగు భావపరంపర.

**nos'tril, (నాస్ట్రిల్)** *n.* either of the two apertures or openings at the end of the nose of a person or animal, ముక్కు రంధ్రం, నాసాపుటం.

**nos'trum, (నోస్ట్రమ్)** *n.* a medicine for which great claims are made by the person who makes and sells it; quack remedy; patent medicine, a medicine the composition of which is kept secret, గుప్తౌషధం, చేసెడు విధానం రహస్యంగా నుంచి ఒక్కడే అమ్ముకొను మందు.

**not, ★★★ (నాట్)** *adv.* a word that says "no", a negative adverb used to form structure indicating that something is to no degree or in no way the case or conveying the general notion 'no'. It is often used to express refusal, derived or the negation of a statement just made, కాదు, లేదు.

**Note :** Not is generally used with auxiliaries as *'I cannot say, he does not reply etc.,* Its use with other verbs is limited to literary compositions. (eg : *I say not, he replies not etc.,*) However *not* can be used with participles and infinitives as *'not realising'* the mistake; he decided *not to come etc.*

**not'a-bility, (నోటబిలిటి)** *n.* 1) remarkableness; the importance of somebody or something or the quality that makes somebody or something worth paying attention on, ఘనత, ప్రసిద్ధత. 2) a particularly important or distinguished person, ఘనత జెందినవాడు.

**not'able, ★★ (నోటబల్)** *a.* 1) distinguished, ప్రసిద్ధమైన, దొడ్డ, తగిన. –*n.* 2) a person of distinction, ప్రసిద్ధుడు, ఘనతజెందినవాడు.

**not'ably, ★★ (నోటబ్లీ)** *adv.* extremely or remarkably, in a notable manner; to a notable degree, ప్రసిద్ధంగా.

**notary, (నాటరీ)** *n.* a public officer legally authorized to certify deeds and contracts, to record the fact that a certain person swears that something is true, and to attend to other legal matters, కోర్టులో దస్తావేజులు మొ. కాగితములను ముద్ర వేసి స్థిరపరచు అధికారి.

**no-ta'tion, (నొటేషన్)** *n.* 1) the process of using a system of notaton, సంకేతంగా గుఱుతులను వేయుట. 2) a set of written signs or symbols used to represent numbers, quantities, or other values, (గణితము నందు) అంకెలు వేయుట; సంకేతంగా నుండు గుఱుతు లేక గుఱుతులు. 3) the act of making a note or writing something down, సమాచారంను కాగితంపై వ్రాసుకొనుట.

**notch, (నోచ్)** *n.* 1) a nick or cut shaped like a V, made in an edge or on a curving surface, as for keeping a score or record; indentation, గంటు, నరుకు. –*vt.* 2) make a notch or notches in, గంటు లేక గంట్లుపెట్టు.

**note, ★★★ (నోట్)** *n.* 1) a memorandum, చిన్నజాబు. 2) a condensed or informed record, చీటి. 3) a short sentence, a phrase, or a single word written down to remind one of something, such as what was in a book, a speech, or an agreement, billet, పురోణి. 4) comment, annotation, explanation, టీక, సందర్భవివరణ వ్యాఖ్యానం, వివరణం. 5) memorandum, యాదాస్తుకు వ్రాసినది, జ్ఞాపకమునకు వ్రాసికొనినది. 6) token, అప్పుచీటి, గుఱుతు. 7) renown, పేరు, ప్రసిద్ధి. 8) heed; గమనించుట. 9) tune, స్వరం, రాగం. –*vt.* 10) to pay due attention to, చూచు, తెలిసికొను, ఆలోచనలోనికి తెచ్చుకొను. 11) to notice or observe something, గమనించు. 12) to make a note of something, record in writing, జ్ఞాపకార్థంగా వ్రాసికొను. with n.*s.* = టీకా తాత్పర్యములతో, wrong n. = అపస్వరం. high n. = పై స్వరం. cracked n. = కాకలీస్వరం, key n. = వాదిని స్వరం, Sweet n. = రమ్యస్వరం. deep n. = మందస్వరం. continued n. = ఏకతాళం. of n. = కీర్తివంతం. n. book = యాదాస్తు పుస్తకం. take n. of = స్మరణయందుంచుట. notable guest = అతిథి విశేషుడు, గొప్ప అతిథి.

**note'-book', ★ (నోట్‌బుక్)** *n.* 1) a book in wh. notes are written, యాదాస్తు పుస్తకం. 2) a small size portable personal computer, చిన్న కంప్యూటరు.

**not'ed, (నోటిడ్)** *a.* celebrated, well-known; and especially distinguished by or admired for a particular thing or quality, specially noticed; famous, ప్రసిద్ధమైన, కీర్తిపొందిన.

**note'less, (నోట్‌లెస్)** *a.* without note; undistinguished; unnoticed, సిద్ధముకాని.

**noter, (నోటర్)** *n.* a person who comments or explains on something, వ్యాఖ్యాత.

**note'wor'thy, (నోట్‌వర్దీ)** *a.* remarkable; notable, deserving notice or attention, usually because of particular significance, uniqueness or interest, విశేషమైన.

**nothing, ★★★ (నథింగ్)** an indefinite pronoun. *n.* 1) nothing, ఏమియు లేని. 2) not anything, అభావం, శూన్యం. 3) a trifle, a thing of no significance or consequence, స్వల్పం. 4) denoting something worthless, ఉపయోగంలేనిది.

**noth'ingness,** **(నథింగ్‌నెస్)** *n.* 1) the state of being nothing; nonexistence, non-existence, ఏమియులేని. 2) the absence of life, existence and all discernible qualities, ఏమియు లేకపోవుట. 3) space with nothing in it, ఏమీ ఉండని ఖాళీ. 4) the condition of lacking any apparent meaning, ఎట్టి అర్థమూ లేని.

**notice,** ★★★ **(నోటిస్)** *n.* 1) noting, marking, observing, consideration, heed, congnizance, చూచుట, లక్ష్యముంచుట, గమనించుట, గుర్తించుట. 2) attention, ఆదరణ. 3) news, సమాచారం. 4) a paper making an announcement, ప్రకటన కాగితం. 5) a paper giving information or warning, ఏదేని తెలియపరచు కాగితం. –*vt.* 6) to see or catch sight of something or somebody and register the fact in the mind, చూచు. 7) to become aware of something or somebody and register the fact in the mind, లక్ష్యముంచు. 8) to recognise somebody or indicate that you recognise somebody, see, observe, mark, కనిపెట్టు. 9) show. point out, కనపరచు.

***synonyms :*** detect, heed, note.
***antonyms :*** ignore, overlook.

**no'ticeable,** **(నోటిసబల్)** *a.* 1) important distinctive or worthy of comment, conspicuous, విచారించదగిన. 2) easily seen, noticed, hear, feel or detect, తేలికగా గమనించదగిన లేక కనుగొనదగిన.

**no'tifi-ca'tion,** **(నోటిఫికేషన్)** *n.* 1) a formed notice, especially printed, written, or spoken about something that has happened or will happen or a document containing such information, తెలియజేయుట, ప్రకటన. 2) the act or process of notifying or making known officially, అధికారికంగా సమాచారమును ప్రకటించుట లేక అట్టి పత్రం.

**no'tify,** ★ **(నోటిఫై)** *vt.* 1) to inform or warn somebody officially about somebody or something, ప్రకటనచేయు. 2) make known, declare, publish, announce something officially, తెలియజేయు. 3) give notice to, (ఒకనికి) తెలుపు. Notifica'tion, *n.* 4) giving public or official notice, making known, తెలియచేయుట, ప్రకటన.

**no'tion,** ★★★ **(నోషన్)** *n.* 1) an idea, opinion or concept, తలంపు, భావం. 2) mental apprehension, conception, అభిప్రాయం. 3) a vague understanding or impression, అస్పష్టమైన అవగాహన లేక అభిప్రాయం. 4) a sudden desire or whim, అకస్మాత్తుగా కలిగిన భావం లేక తలంపు.

**no'tional,** **(నోషనల్)** *a.* 1) existing in one's imagination or thought only, మనఃకల్పితమైన. 2) not real, అవాస్తవికమైన.

**no-to'riety,** **(నోటరయిటి)** *n.* 1) discreditable publicity, the fact or condition of being famous for something bad, చెడ్డ విషయమందు ప్రసిద్ధి. 2) ill fame, చెడుకీర్తి, అపకీర్తి.

**no'to'rious,** ★ **(నొటోరియస్)** *a.* 1) widely known, ప్రసిద్ధమైన. 2) well known because of something bad; having a bad reputation, చెడ్డ విషయములో పేరుబడిన.

**no-to'riously,** **(నొటోరియస్‌లీ)** *adv.* well known for some undesirable feature, quality or act, ప్రసిద్ధంగా.

**no-to'riousness,** **(నొటోరియస్‌నెస్)** *n.* ill fame, bad reputation, చెడు ప్రసిద్ధి.

**not'with-stand'ing,** **(నాట్‌విత్‌స్టాండింగ్)** *prep.* & *conj.* 1) in spite of, despite, అయినప్పటికిని. –*adv.* or *conj.* 2) inspite of the fact that, nevertheless, అయినప్పటికిని. 3) in spite of, ఇదికాకుండా.

**nought,** **(నాట్)** *n.* 1) the number zero, సున్న, 2) nothing, పూజ్యం. 3) cipher, శూన్యం. 4) not in the least, ఏమాత్రం లేనట్టిది. 5) worthless in character of behaviour, ఎట్టి ఉపయోగం విలువ లేనిది.

**noun,** ★ **(నవున్)** *n.* 1) a word or group of words used as the name of a person, place, thing, quality, or event. Words like John, table, school, kindness, skill, and party are nouns, నామవాచకం, విశేష్యం. Proper *n.* = వ్యక్తివాచక విశేష్యం. Common n. = జాతి విశేష్యం. Substantive *n.* సౌంజ్ఞవిశేష్యం. Abstract *n.*=గుణవిశేష్యం. Verbal *n.*= క్రియావిశేష్యం. Colllective *n.* = సమూహవాచక విశేష్యం. Material *n.* = గుణవాచక విశేష్యం. Abstract *n.* = భావవాచక విశేష్యం.

**nour'ish,** **(నరిష్)** *vt.* 1) feed, supply with nutriment, పెంచు. 2) to give people, animals or plants the substances they require to live, grow or remain fit and healthy, పోషించు. 3) support, maintain, వృద్ధి పొందించు. 4) foster, cherish, కాపాడు.

**nour'ishable,** **(నరిషబుల్)** *a.* that can be supported to grow and develop, పోషించదగిన.

**nour'isher,** **(నరిష(ర్))** *n.* a person or thing that provides people or animals or plants with a substantial quality of the substances they require to live, grow or remain fit and healthy, పోషించువాడు, పుష్టిచేయునది.

**nour'ishing, (నరిషింగ్)** *pa.* promoting growth, nutritious, providing people, animals or plants with a substantial quantity of the substances they require to live, grow or remain fit and healthy, పెంచెడు, బలకరమైన.

**nour'ishment, (నరిష్‌మెంట్)** *n.* 1) food, nutriment or sustenance that a person, animal or plant requires to live, grow or remain fit and healthy, ఆహారం. 2) the act or process of nourishing, పోషణం.

**nous, (నవుస్)** *n.* good sense or intellect, the mind as the seat of reason, బుద్ధి, విశేషం.

**nov'el, ★★★ (నోవల్)** *a.* 1) of a new kind or nature, నూతనమైన. 2) not known before, అపూర్వమైన. 3) strange, వింతైన. 4) new, క్రొత్త. 5) unfamiliar, అసాధారణమైన. 6) uncommon, కల్పిత కథ. –*n.* 7) romance, tale, story, a fictional prose work with a relatively long and often complex plot, usually divided into chapters in which the story traditionally develops through the thoughts and actions of its characters, నవల.

**nov'el-ette', (నోవలెట్)** *n.* 1) a short romantic novel or very long short story especially one that is considered trite or sentimental, చిన్న కల్పితకథ. 2) a long story or short novel, చిన్న నవల లేక పెద్దకథ. 3) a short piece of music written in a free lyrical style, usually for the piano, సంగీత ప్రధానమైన చిన్న రచన.

**nov'elist, (నొవలిస్ట్)** *n.* somebody who is a writer of novels, కల్పితకథలు వ్రాయువాడు.

**nov'elty, ★ (నొవల్టి)** *n.* 1) the quality of being new, original and different, వింత, అపూర్వత. 2) something new, original and different that is interesting or exciting though often only for a short time, నవీనత. 3) novel character; newness, క్రొత్తదనం. 4) a new or unusual thing or occurrence; innovation, అద్భుతవస్తువు, విచిత్రం. 5) a small inexpensive toy, ornament, piece of jewellery or trinket, చిన్న ఆటవస్తువు లేక ఎక్కువ ఖరీదు కాని ఆభరణం మొదలైనవి,.

**no-vem'ber, ★★★ (నొవెంబ(ర్))** *n.* the eleventh month of the Gregorian calendar year; month just before December. It has 30 days, ఇంగ్లీషు నెలలో పదునొకండవది.

**novena, (నొవెన)** *n.* in the Roman Catholic church, the recitation of prayers for nine consecutive days to achieve a particular purpose, నవాహ్నికం, తొమ్మిదిరోజులు ఆరాధన.

**no-ven'nial, (నొవెనియల్)** *a.* done or performed once in nine years, తొమ్మిదేండ్లకొకసారి చేసెడు.

**nov'ice, no-vi'trate, (నొవిస్, నొవిట్రేట్)** *n.* 1) a person who is new to what he is doing; beginner, క్రొత్తగా ఆరంభించినవాడు. 2) a person who is not yet a monk or a nun, but is in a period of trial and preparation, క్రొత్త శిష్యుడు. 3) a new convert to Christianity, క్రైస్తవ మతం స్వీకరించిన క్రొత్తవ్యక్తి.

**now, ★★★ (నౌ)** *adv.* 1) at the present time often as opposed to in the past or in the future; at this moment or at the exact time, ఇప్పుడు. 2) at once, వెంటనే. 3) a little while ago, కొద్దివేళకు ముందు. 4) under these present circumstances, ఇట్లుండగా ఈ పరిస్థితులలో. –*n.* ఈ నిమిషం. n. and then = అప్పుడప్పుడు, till n. = ఇంతవరకు. From n. = ఇంతటినుండి. 5) just n. = now and again, ఇప్పుడు. 6) occasionally, అప్పుడప్పుడు. 7) at the present moment, ఈ సమయమందున. 8) a short while ago, కొద్ది సమయం క్రిందట.

**now'a-days', ★★ (నవడెయిజ్)** *adv.* 1) at the present day, ఈకాలమందు. 2) in these times in which we are now living usually in contrast to the past, ఇప్పటిలో.

**no-way, no'ways, (నొవె, నొవేస్)** *adv.* 1) in no way, ఎంతమాత్రమును కూడదు. 2) in no way or not at all, used to express emphatic, refused or denial, ఏ విధమునైనను కాదు.

**no'where', ★★ (నోవే(ర్))** *adv.* 1) in no place, ఎక్కడను లేదు. 2) at no place; to no place; not anywhere, ఏ ప్రదేశములోనూ లేదు.

**'no-'win, (నొవిన్)** *adj*: not likely to win, గెలవలేని పరిస్థితిలో ఉన్న.

**no'wise, (నొవైయిజ్)** *adv.* 1) in no way; not at all, ఏ విధమునవైనను కాదు. 2) in no manner or by no means at all, ఎట్టి పరిస్థితులలోను కాదు.

**nox'ious, (నాక్షస్)** *a.* 1) very harmful; poisonous; pernicious, ఉపద్రవకరమైన. 2) hurtful, harmful, injurious, baneful, unwholesome, హానికరమైన, అనారోగ్యకరమైన, చెడ్డ, దుష్టమైన.

**noz'zle, (నొజిల్)** *n.* a tip put on a hose or pipe, forming an outlet; పంది మొ॥వాని ముట్టె, nose snout; ముందుకు వచ్చి యుండునది, కొమ్ము చెంబు మొ॥ వాని గొట్టం, any duct through which a fluid is released in a stream; a socket on a candlestick or sconce, క్రొవ్వు వత్తిపై గొట్టంవలె ఉండి ఆర్పివేయుటకు ఉపయోగపడు సాధనం.

**nuance', (న్యూయన్స్)** *n.* 1) a delicate degree or shade of difference perceived by the senses

or intellect, ఇంద్రియముల యొక్కగాని బుద్ధి యొక్కగాని శక్తి వల్ల గ్రహించెడు అత్యల్పమైన వ్యత్యాసం. 2) a slight difference in the shade of a color or tone, ఛాయలో లేక కంఠస్వరంలో కలుగు కొద్దిభేదం.

**nubble, (నబుల్)** *vt.* a nub or nubbin, గుద్దు.

**nubif'erous, (నబిఫెరస్)** *a.* bringing clouds, మేఘములను తెచ్చు.

**nu'bile, (న్యూబైల్)** *a.* 1) (of a girl) old enough to be married; marriageable, వివాహ యోగ్యమైన. 2) used to describe a young woman who is physically mature enough to have sexual intercourse and there force suitable for marriage, వివాహమునకు సిద్ధంగా ఉన్న. 3) young and sexually desirable, వయసులో ఉండి కామింపతగిన.

**nu'ciferous, (న్యూసిఫరస్)** *adj* : bearing nuts, కాయలు కాయునట్టి. (eg : *a nuciferous coconut tree*)

**'nuclear, (న్యూక్లియ(ర్))** *adj.* 1) relating to a nucleus, కేంద్రకమునకు సంబంధించిన. 2) using nuclear energy, అణుశక్తిని ఉపయోగించుకొనుచున్న.

**Nuclear......**

nuclear bomb, అణుశక్తిని ఉపయోగించుకొని తయారు చేసిన బాంబు – అణుబాంబు; nuclear disarmament, ఒక దేశం యొక్క అణ్వాయుధాలను తగ్గించుట; nuclear energy, కేంద్రక విచ్ఛిత్తి వల్లగాని, వాటి సంలీనం వల్ల గాని విడుదల అయ్యే శక్తి; nuclear family, దంపతులు వారి సంతానంతో కూడిన చిన్న కుటుంబం; nuclear fission, కేంద్రక విచ్ఛిత్తి; nuclear force, పరమాణు కేంద్రకంలోని న్యూక్లియాన్‌ల మధ్య ఉండే ఆకర్షణ బలాలు; nuclear free zone, భూమిపై అణ్వాయుధ రహిత ప్రదేశం; nuclear fuel, కేంద్రక విచ్ఛిత్తిలో శృంఖల చర్యను కలిగించునట్టి ఇంధనం –అణుఇంధనం; nuclear fusion, తక్కువ పరమాణుసంఖ్య గల కేంద్రకాలు విలీనం కావటం వల్ల భారకేంద్రకం ఏర్పడే కేంద్రక రసాయన చర్య; nuclear physics, కేంద్రకాల నిర్మాణం, వాటి విధులను గూర్చిన అధ్యయనశాస్త్రం – కేంద్రక భౌతిక శాస్త్రం; nuclear power, అణు రియాక్టర్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి లేక చలన శక్తి; nuclear weapon, అణ్వాయుధం; nuclear winter, అణుయుద్ధం తర్వాత కలుగుతుందని శాస్త్రజ్ఞులు ఊహించిన అతిశీతల కాంతి రహిత స్థితి.

**nu'cleus, (న్యూక్లియస్)** *n.* 1) a center of growth, బీజం. 2) a central mass about which matter is aggregated or collected, kernel, నాభిస్థానం, ముఖ్యభాగం. 3) a central part or thing around which other parts or things are collected, ముఖ్యభాగం. 4) a beginning to which additions are to be made, ఇంకను అధిక భాగములు చేర్చవలసిన ముఖ్యభాగం.

**nude, (న్యూడ్)** *a.* 1) wearing no clothes, దిగంబరమైన. 2) naked, బట్టలేని. 3) bare, unclothed, నగ్నమైన. 4) (law) not supported or confirmed, made without a consideration, not actionable, as an agreement, ధృవీకరించబడని, బలపరచబడని.

**nudge', (నడ్జ్)** *vt.* 1) touch or poke gently to convey a hint, మెల్లగా కొట్టి సంజ్ఞచేయు. 2) to prod; stimulate, చేతిలో గుచ్చినట్లు అని ప్రోత్సాహ పరచు.

**nu'dity, (న్యూడిటి)** *n.* 1) the state of having no clothes on, nakedness, దిగంబరత్వం. 2) a naked thing or part, దిగంబరంగా నున్నది. 3) a nude figure, especially as represented in painting or sculpture, నగ్న చిత్రం లేక పెయింటింగు, శిల్పం. 4) bareness or plainness with no coverning or decoration, ఏమీలేనితనం.

**nu'gatory, (న్యూగేటరి)** *a.* 1) of no importance what so ever, పనికిమాలిన. 2) futile, నిష్ఫలమైన. 3) of no force, బలంచెడిన. 4) of no value or importance; trifling; worthless, విలువలేని, ప్రాముఖ్యత లేని. 5) with no legal force, ఎట్టి చట్టబద్ధమైన అధికారంలేని.

**'nugget, (నగిట్)** *n* : 1) a lump of gold or other valuable metal as found in the earth, మట్టిలో ముద్దల రూపంలో లభించే బంగారం మొదలైన ఖనిజాలతో కూడిన ఖనిజపు ముద్ద. 2) something valuable for its size, పరిమాణంలో తక్కువైన ఎక్కువ విలువ కలిగినది.

**nui'sance, (న్యూసన్స్)** *n.* 1) annoyance, బాధ, ఉపద్రవం, తొందర. 2) a thing or person that annoys, troubles, offends, or is disagreeable, కష్టకారణము 3) something not allowed by law because it causes harm or offence either to people or in general, చట్టరీత్యా చెల్లని.

**nuke, (న్యూక్)** *n* : 1) a nuclear weapon, అణ్వాయుధం. *vt* : 2) destroy with a nuclear weapon, అణ్వాయుధంతో నాశనం చేయు.

**null, (నల్)** *a.* 1) legally forceless or invalid, చెల్లని. 2) void, నిరర్థకమైన. 3) nugatory, నిష్ఫలమైన. 4) useless, బలంచెడిన.

**nul'lah, (నలా)** *n.*a watercourse in India, especially one which is dry except after a heavy rain, కాలువ.

**nul'lify, (నలిఫై)** *vt.* 1) to make not binding, especially legally; render void, రద్దుచేయు, కొట్టివేయు. 2) make void, or invalid, invalidate, annul, బలం లేకుండచేయు, నిరర్థకంచేయు.

**nul'lity, (నలిటి)** *n.* 1) the state of being legally invalid, వ్యర్థత. 2) want of legal force, నిరర్థకత. 3) nothingness, lack of effectiveness or usefulness, శూన్యత.

**numb** **(నమ్),** *n.* 1) having lost the power of feeling or moving, తిమ్మిరిగానున్న, తిమ్మిరిపట్టిన. 2) deadened, insensible, torpid, destitute of sensation., జడమైన. –*vt.* 3) to take away from the part of the body, the power to feel or have sensations themselves, తిమ్మురు పట్టునట్లు చేయు. 4) be numb, స్థబ్ధతను కలుగజేయు. 5) unable to feel emotions, భావావేశంలేని.

**number,** ★★★ **(నంబ(ర్))** *n.* 1) the concept of calculating quantities of individual things or any of the words, figures or symbols used in doing this, అంకె. 2) a numeral, సంఖ్య. 3) an aggregate of units, assemblage, many. లెక్క. సమూహం, అనేకం, singular n. = ఏక వచనం. plural n. = బహువచనం. –*vt.* 4) count, లెక్కపెట్టు, ఎంచు.

**numberless,** **(నంబర్‌లెస్)** *a.* 1) very numerous, too many to count, లెక్కలేని. 2) without a number; not numbered, లెక్క పెట్టని, లెక్కచేయని.

**numb'ness,** **(నంబ్‌నెస్)** *n.* a lessening or loss of the power of motion or sensation in any part of the body, torpor, తిమ్మురు, తిమ్మిరి.

**'numen,** **(న్యూమన్)** *n* : the presiding deity, ఆలయంలోని దేవతా విగ్రహం, అధిష్ఠాన దేవత.

**'numerable,** **(న్యూమరబల్)** *adj* : that can be counted, లెక్కింపదగిన.
*adv :* numerably

**numeral,** **(న్యూమరల్)** *a.* 1) pert. to number or representing a number or numbers, సంఖ్యా సం. 2) expressing or representing number, సంఖ్యా వాచకమైన. –*n.* 3) a symbol or set of symbols used to represent a number eg. the Arabic numeral, the equivalent Roman numeral ix and the equivalent binary numeral 1001, అంకె. 4) a word expressing a number, సంఖ్య, సంఖ్యావాచకం.

**nu'merally,** **(న్యూమరలి)** *adv.* 1) in number, సంఖ్యయందు. 2) in accordance with the number, సంఖ్య ప్రకారం.

**nu'merary,** **(న్యూమరరి)** *a.* of or having to do with a number or numbers, నియమిత సంఖ్యలో సంఖ్యలేక సంఖ్యలకు సం.

**nu'merate,** **(న్యూమరేట్)** *vt.* 1) to number, count, or enumerate, అంకెలను చదువు, లెక్కించు. –*adj.* 2) able to do arithmetical calculations, గణితంచేయు సామర్థ్యంగల. 3) having a basic understanding of mathematics, కొంత గణిత సామర్థ్యంగల.

**nu'mer-a'tion,** **(న్యూమరేషన్)** *n.* 1) the act or process of numbering, counting, or enumeratin, లెక్క, గణితం, ఎంచుట. 2) reading or expressing in words a number given in figures, అంకెలను చదువుట.

**numer-a'tor,** **(న్యూమరేట(ర్))** *n.* 1) one who performs basic mathematics, లెక్కపెట్టువాడు. 2) a part of a fraction; the part of a common fraction appearing above the line, representing the number of parts of the whole that are being considered, అంశం. 3) multiplier, గుణకం.

**nu-mer'ical,** **(న్యూమరికల్)** *a.* 1) of a number; having something to do with numbers; in numbers; by numbers, సంఖ్యా సం. 2) shown by numbers, not by letters, అక్షరములతో కాక సంఖ్యలచే సూచింపబడిన. 3) (of a mathematical quantity) designating the value in figures without considering the sign, ధన, ఋణ గుర్తులు ఏవి గణనలోనికి తీసుకొనక అంకవిలువను మాత్రమే గ్రహించి.

**nu-mer'ically,** **(న్యూమరికలీ)** *adv.* 1) by numbers, సంఖ్యచేత. 2) in a numerical manner, సంఖ్యయందు. 3) so far as numbers are concerned, సంఖ్యలకు సంబంధించిన ప్రకారం.

**'nume'rology,** **(న్యూమరాలజి)** *n* : practice of foretelling the future by a study of numbers, సంఖ్యాసాముద్రిక శాస్త్రం.
*n :* numerologist (one who practises numerology)

**nu'merous,** **(న్యూమరస్)** *a.* 1) very many, అనేకమైన. 2) of great number, బహు. 3) in great numbers; consisting of many; plentiful, అధిక సంఖ్యలో.

**numfish,** **(నమ్‌ఫిష్)** *n.* torpedo (fish), a fish that can give an electric shock; electric ray, విద్యుత్ చేప.

**nu'mis-mat'ics,** **(న్యూమిజ్‌మాటిక్స్)** *n.sing.* the study or collecting of coins or paper currency, medals, tokens, and the like, నాణెములను ముద్రలను గూర్చిన శాస్త్రం.

**num'skull',** **(నమ్‌స్కల్)** *n.* 1) a stupid person, మూఢుడు. 2) dunce, జడుడు. 3) dolt, a stupid fellow, మందబుద్ధి. 4) blockhead, బుద్ధిహీనుడు.

**nun,** ★ **(నన్)** *n.* 1) a member of a religious community of women, సన్యాసిని. 2) a woman devoted to a religious life under a vow of perpetual chastity, తపస్విని, సన్యాసం పుచ్చుకొనిన స్త్రీ, బ్రహ్మచారిణి. 3) Nun'nery, –*n.* a cloister or convent of nuns, సన్యాసం పుచ్చుకొనిన స్త్రీల మఠం. 4) the fourteenth letter of the Hebrew alphabet represented in the English alphabet as 'n', యూదుల హీబ్రూభాషలో 14వ అక్షరం. ఇంగ్లీషులో 'n' గా చూపబడును.

**nun'cio, (నన్షియో)** *n.* 1) an official representative or ambassador from the Pope to a government దూత, పోపుగారి. 2) somebody sent by a person to act on his or her behalf especially a person regarded as self important or authoritarian, దూత, మధ్యవర్తి.

**nun-cu'patory, (నన్‌కుపేటరీ)** *a.* 1) given or declared orally by somebody making a will and written down later by somebody else, not in writing; oral, వ్రాతమూలంకాని, నోటితో చెప్పబడిన. 2) existing only for name sake and not in reality, పేరుకు మాత్రమున్న.

**nu'phar, (న్యూఫర్)** *n.* any perennial aquatic herb of a group of the water-lily family, with large floating or erect leaves and yellow or purplish flowers; yellow water lily, పసుపుపచ్చని కలువ.

**nup'tial, (నప్షల్)** *a.* 1) pert. to marriage or wedding, వివాహ సం. –*n.* 2) marriage, wedding. *(pl.)*, పెండ్లి, వివాహం. 3) of the mating or breeding season among animals, జంతువులు జతకట్టు కాలం. 4) the first union of married couple, దంపతుల ప్రథమ సంపర్కం.

**nurl, (నర్ల్)** *vt.* to mill on the edge (of coins), అంచుచుట్టును నరదలు చెక్కు (రూపాయి మొదలయిన నాణెంచుట్టును).

**nurse, ★★★ (నర్స్)** *n.* 1) a woman who suckles an infant not her own, బిడ్డకు చంటిపాలనిచ్చు దాది, పెంచునది. 2) a person who takes care of the sick, the injured, or the old, especially under a doctor's supervision, రోగిని సంరక్షణ చేయు పరిచారిక. –*vt.* 3) a woman who cares for and brings up the young children or babies of another person, bring up, చనుపాలిచ్చి పెంచు, పోషించు. 4) take care of, జాగ్రత్త పుచ్చుకొను. 5) the act of controlling the balls for a series of shots in billiards, బిలియర్డ్ ఆటలో బంతులను జాగ్రత్తపరచు ప్రక్రియ.

**nurs'ery, ★★ (నర్సరీ)** *n.* 1) a room set apart for the use of the small children and babies of the household, చిన్న బిడ్డల నుంచు గది. 2) a piece of ground or place where young trees and plants are raised for transplanting or sale, నారుపెంచు అనగా చిన్న మొక్కలను పెంచు స్థలం. 3) a place or condition that helps something to grow and develop, సంరక్షణ కేంద్రం, సంరక్షక గృహం.

**nurs'ling, (నర్స్‌లింగ్)** *n.* 1) a baby that is being nursed, చంటిబిడ్డ. 2) infant, child, babe, శిశువు. 3) any person or thing that is receiving tender care, సంరక్షణ పొందు వ్యక్తి లేక వస్తువు.

**nur'ture, (నర్చ(ర్))** *n.* 1) bringing up, పోషణం. 2) training; the action of rearing; education, పెంచుట, వర్ధనం. 3) teaching, బోధన. 4) training, బాల్యశిక్ష. 5) nourishment; food, ఆహారం. –*vt.* 6) nourish, పెంచు, పోషించు. 7) educate, విద్య చెప్పు.

**nut, ★★ (నట్)** *n.* 1) a dry fruit or seed with a hard, woody or leathery shell and a kernel inside which is often good to eat, పైని పెంకుగల కాయ, గింజ. –*vt.* 2) gather nuts, కాయ లేర్చు, పిక్కలేర్చు. గింజలు ఏరుట



nut

**nu'tant, (న్యూటెంట్)** *a.* 1) bent or curved toward the anterior extremity of the body, nodding, drooping, కొన వంగి ఉన్న. 2) drooping; nodding, వ్రాలిపోయిన.

**nut'crack-er, (నట్‌క్రాక(ర్))** *n.* 1) an instrument for cracking the shells of nuts, వక్కలు కత్తిరించు అడకత్తెర. 2) a bird related to the crow, that feeds on nuts, especially on pine seeds, such as Clark's nutcracker, గట్టికాయలను తిను ఒక జాతి పక్షి.

**nut'-gall', (నట్‌గాల్)** *n.* a lump or ball that swells up, especially on an oak tree, where the tree has been injured by an insect; any one of various galls resembling a nut, an excrescence of the oak, మాచికాయ.

**nut'let, (నట్‌లెట్)** *n.* 1) a small nut or nutlike fruit, చిన్న పిక్క 2) the stone of a drupe, especially a small drupe, పలుచని చర్మం, గట్టిటెంక ఉండు కాయ గల చెట్టు.

**nut'meg, (నట్‌మెగ్)** *n.* a hard, spicy seed about as big as a marble, obtained from the fruit of a tree growing in the East Indies. The seed is grated and used for flavoring food, జాజికాయ.

**nu'trient, (న్యూట్రిఅంట్)** *a.* 1) nutritious, పోషకమైన. –*n.* 2) a nourishing substance, especially as an element or ingredient of a foodstuff, ఆహారం.

**nu'triment, (న్యూట్రిమెంట్)** *n.* that which is required by an organism for life and growth; nourishment; food, ఆహారం, భోజనం, తిండి.

**nu'tri-men'tal, (న్యూట్రిమెంటల్)** *a.* having the qualities of food; nutritious, ఆహారమైన, పుష్టికరమైన, పోషకమైన.

**nu-tri'tion,** ★ **(న్యూట్రిషన్)** *n.* 1) food, జీర్ణం, ఆహారం. 2) the processes by which living things take in food and use it, పోషణం. 3) the study that deals with foods and the way the body uses them, పోషకత్వం.

**nu-tri'tious, nu'tritive, (న్యూట్రిషస్, న్యూట్రిటివ్)** *a.* ఆహారప్రదమైన, పుష్టికరమైన, పోషకమైన, valuable as food; nourishing, nutrimental.

**nut'shell', (నట్‌షెల్)** *n.* 1) the shell of a nut; hard outside covering within which the kernel of a nut is enclosed, కొన్ని కాయలపై నుండు పెంకు, చిప్ప. 2) something extremely small or scanty, అతి చిన్నది లేక పనికిరానిది.

**nux'vom'ica, (నక్స్‌వామిక)** *n.* 1) the poisonous seed from which nux vomica is prepared, ముసిణి పిక్క. 2) a bitter yellowish powder containing strychnine and made from the seed of a tree growing in southern Asia and Northern Australia. It is used as a stomachic and tonic, ముషిణికాయ పొడి.

**nuz'zle, (నజల్)** *vi.* 1) to rub or push with the nose or snout, as a hog, root in the earth, (పంది మొ.వి) ముట్టెతో పొడుచు లేక త్రవ్వు. 2) to burrow or dig (the snout) into, as a horse with grain or a hog with swill, ముట్టెతో త్రవ్వు.

**'nycta'lopia, (నిక్టలోపియ)** *n* : inability to see in dim light or at night, రేచీకటి. [night-blindness]

**nyl'ghau, (నైల్‌గావ్)** *n.* a kind of wild animal, మనుబోతు అను మృగం.

**nymph, (నిమ్ఫ్)** *n.* 1) a lesser Greek and Roman goddess of nature, who lived in seas, rivers, springs, fountains, hills, woods, or trees, అప్సరస, జలదేవత, వనదేవత. 2) a beautiful or graceful young woman, a beautiful maiden or damsel, సౌందర్యవతియైన కన్యక. Nymph'like, *a.* అప్సరసవంటి.

**nymphet, (నిమ్ఫెట్)** *n.* sexually attractive woman, కామోద్రేకం కలిగించే ఆకర్షణీయమైన స్త్రీ.

**nymphoma'nia, (నిమ్ఫోమేనియా)** *n.* 1) abnormal, uncontrollable sexual desire in a woman, అతికామరోగం. 2) uncontrollable sexual desire in animals, especially in cattle, జంతువులలో ముఖ్యంగా గృహపశువులలో నిరోధించరాని కామప్రవృత్తి.

**O,** (ఓ) *n.* 1) the fifteenth letter of the English alphabet in the higher case, ఆంగ్ల అక్షరమాలలో పదిహేనవ పెద్ద అక్షరము. 2) the 15th of a series, వరుసలలో 15వ వరుసను సూచించునది. 3) zero, శూన్యము, సున్న. 4) a thing shaped like the letter O. 5) Inter : Oh! ఓహ్! 6) one of the blood groups, రక్తము యొక్క రకాలలో ఒక రకము. (eg : O group blood is required for him.)

**o,** (ఓ) *interj.* used in expressing surprise or great wonderment, ఓ, ఓయి, ఓరి, ఓసి, ఓహో! (ఇది సంబోధనములను, ఆశ్చర్యాదులను తెలుపును).

**oaf,** (అవుఫ్) *n.* 1) a very stupid child or man, జడుడు, మందమతి. 2) a clumsy person, తలతిక్కమనిషి. 3) a deformed child, అవయవ లోపమున్న బిడ్డ.

**oak,** ★★(ఓక్) *n.* 1) any one of a group of trees or shrubs found in most parts of the world, having nuts called acorns, సింధూర వృక్షము లేక చెట్టు. 2) the hard wood of the oak tree highly valuable by furniture makers, సింధూర వృక్షపు గట్టి కొయ్య. –*adj.* 3) of a rich brown colour similar to the colour of oak wood, ముదురు గోధుమ రంగుగల.

**oaken,** (అవుకన్) *a.* 1) made of oak wood, సింధూరపు మ్రానితో చేసిన. 2) sturdy as an oak, సింధూరపు చెట్టు వలె దృఢమైన. 3) solid, గట్టి.

**oak'lin,** (ఓక్లిన్) *n.* a young or small oak, చిన్న సింధూరపు చెట్టు.

**oak'um,** (ఓకమ్) *n.* 1) a loose fiber obtained by untwisting and picking apart old hemp ropes, used for stopping up the seams or cracks in ships and for packing joints in waste pipes, పాత త్రాళ్ళ పీచు. 2) fibre obtained by untwisting old ropes, పాత త్రాళ్ళ పురి తొలగించగా వచ్చిన పీచు.

**oar,** (ఓ(ర్)) *n.* 1) a long pole with a flat end, used in rowing. Sometimes an oar is used to steer a boat, పడవ నడుపు తెడ్డు, నౌకాదండము. –*vi.* & *vt.* 2) to row (a boat), తెడ్లతో పడవ నడుపు.

**oars'man,** (ఓ(ర్)జ్‌మన్) *n.* a man who rows boat especially in a racing crew, తెడ్లతో పడవ నడుపువాడు.

**oasis,** (ఒయాసిస్) *n.* 1) a fertile spot in the desert where there is water and usually trees and other vegetation, ఎడారి నడుమనుండు, నీరు కలిగిన ఫలవంతమైన ప్రదేశము. a place or period that gives relief from a troubling or chaotic situation, బాధలనుండి విముక్తి లభించిన సమయము లేక స్థలము.

**oat,** (ఓట్) *n.* 1) the seeds or grains of the oat plant, ధాన్య విశేషము. 2) a musical pipe made of an oat straw, ఓటు ధాన్యపు గడ్డి గొట్టముతో చేసిన ఒక వాద్యము.

**oats,** (ఓట్స్) *npl.* the seeds of the oat grown as a cereal crop and used to make foods such as porridge and as a livestock feed, ఓటు ధాన్యపు గింజలు.

**oath,** (ఓత్) *n.* 1) swearing, a formal solemn promise or legally binding pledge to do something such as telling the truth in a court of law, ప్రమాణము, ఒట్టు. 2) the words said when making a formal pledge, వాగ్దానపు మాటలు.

**oath'break'ing,** (ఓత్‌బ్రేకింగ్) *n.* the act or crime of swearing that something is true which one knows to be false, or of withholding testimony while under oath, perjury, సత్యప్రమాణము చేసి అబద్ధమాడుట.

**oat'meal,** (ఓట్‌మీల్) *n.* 1) the meal or flour of oats, oats made into meal; ground or rolled oats, Oats అను బియ్యపు పిండి. 2) a yellowish-grey color, పసుపుతో కూడిన బూడిదరంగు.

**ob'duracy,** (ఓబ్‌జురసి) *n.* 1) stubborn and total refusal to change an opinion or stance, చిత్త కాఠిన్యము. 2) hardness of heart, కఠోర హృదయము. 3) the quality of being obdurate, stubbornness, obstinacy, మూర్ఖపు పట్టు.

**ob'durate,** (ఓబ్‌ద్యురేట్) *a.* 1) not easily persuaded or influenced,కఠినమైన. 2) stubborn or unyielding, మూర్ఖమైన. 3) obstinate, అతి కఠినమైన మనసు గల. 4) physically hard or resistant, శారీరకముగా దృఢమైన, తట్టుకొని నిలువగల.

**o-be'dience,** (ఒబీడియన్స్) *n.* 1) the action or condition of obeying authority, విధేయత. 2) submitting to authority or law, అణకువ. 3) doing what one is told to do, submission to authority, ఆజ్ఞ ప్రకారము చేయుట. 4) the religious authority of a church of a priest or other member of the clergy or the people who are under this authority, చర్చియొక్క అధికారమునకు లోబడి ఉండుట.

**o-be'dient,** ★(ఒబీడియంట్) *a.* doing what one is told to do, particularly by somebody in authority willing to obey, dutiful, చెప్పినట్లు చేసెడు.

**synonyms :** amiable, compliant, respectful.
**antonyms :** disobedient, rebellious, unruly.

**o-be'diently, (ఒబీడియంట్‌లీ)** *adv.* with obedience, అణకువతో, విధేయతతో

**o-bei'sance, (ఒబెయిసెన్స్)** *n.* 1) a movement of the body expressing deep respect or reverence, దండము, వందనము. 2) deep bow or curtsy, నమస్కారము. 3) deference; homage, భక్తి, అణకువ.

**o-bei'sant, (ఒబెయిసెంట్)** *a.* showing obeisance; deferential, విధేయత చూపెడు.

**ob'elisk, (ఒబిలిస్క్)** *n.* 1) a tapering, four-sided shaft of stone with a top shaped like a pyramid, నాలుగు ప్రక్కలు ఎత్తుగా, కూచిగా ఉండు స్తంభము. 2) something resembling such as a shaft, ఒక చివర కూచిగా ఉండు స్తంభము. 3) a mark (often that is now used for a dash or sign of arithmetic divisions) used in old manuscripts to point out a word or passage that is corrupt, doubtful, or not genuine, గణితమందలి ఒక చిహ్నము.

**o'bese', (ఒబీస్)** *a.* 1) extremely fat; corpulent, అమితముగా బలసిన. 2) fleshy, బాగా లావయిన.
**synonyms :** fleshy, outsize, stout.
**antonyms :** slim, slender, thin.

**o-bese'ness, o-bes'ity, (ఒబీస్‌నెస్, ఒబిసిటి)** *n.* 1) extreme fatness, అమితముగా క్రొవ్వు పెరుగుట. 2) corpulence, అతి స్థూలత.

**obesity, (ఒబిసిటి)** *n.* 1) a condition in which somebody's weight is more than 20% higher than is recommended for that person's height, లావయిన శరీరము.

**o'bex, (ఒబెక్స్)** *n.* a barrier, హద్దు, అడ్డు.

**o-bey', ★★(ఒబె)** *vt.* 1) to do what one is told, ఆజ్ఞను మన్నించు, ఆజ్ఞ ప్రకారము చేయు. 2) to follow the orders of, లొంగు, మాటవిను. 3) submit to authority, అణగి నడచుకొను.

**ob-fus'cate, (అబ్‌ఫస్కేట్)** *vt.* 1) to darken or make hard to see obscure, చీకటిచేయు. 2) to confuse, make somebody bewilder, stupefy, to make something obscure or unclear especially by making it unnecessarily complicated, తికమకపెట్టు, అనవసరముగా గందరగోళపరచు.

**obi, (ఒబి)** *n.* 1) a charm, obeah, చిల్లంగి. 2) an object believed to have magical powers, used in practising sorcery, మంత్రము.

**o'bit, (ఆబిట్)** *n.* 1) (informal.) an obituary, మరణము, చావు. 2) a ceremony performed in memory of a dead person on the anniversary of his death, అంత్యక్రియలు, శ్రాద్ధము.

**obiter dictum (ఒబీటర్ డిక్టమ్)** *n* : a judge's expression of an opinion which must be respected though it is not legally binding, చట్టపరమైన ప్రభావం లేకపోయినా తప్పనిసరిగా గౌరవించవలసిన న్యాయాధిపతి అభిప్రాయము. [a Latin phrase]

**o-bit'uary, (ఆబిచుఅరి)** *n.* 1) a notice or announcement of death, often with a brief account of the person's life, చనిపోయిన మనుష్యుని గుఱించిన చరిత్రము. *–a.* 2) of a death, relating or recording a death or deaths, ఒకని చావు సంబంధమైన.

**ob'ject, ★★★(ఆబ్‌జిక్ట్)** *n.* 1) something that can be seen or touched; thing, వస్తువు, పదార్థము, ద్రవ్యము, 2) aim, విషయము, ఉద్దేశము. 3) motive, అభిప్రాయము. 4) purpose, తాత్పర్యము. 4) a noun or pronoun or noun phrase denoting somebody or something that is acted on by a verb or affected by the action of the verb, వాక్యమందలి కర్మ. Visible o. = సుగోచరమైన పదార్థము, o.of confidence = విశ్వాసాస్పద విషయము, sole o. of affection = ప్రేమాస్పద విషయము, o. of dispute = వివాద విషయము, Accomplishment of one's o.= కోరిక తీర్చుకొనుట, Highest o. = పారమార్థిక విషయము, o. of hearing = శ్రవణవిషయము, *–vt.* 5) to be opposed to something or express opposition to it, తప్పుపట్టు, అభ్యంతరము లేక వ్యతిరేకత తెలియచేయు 6) make opposition; usually foll. by *to*, కూడదను. *–vi.* 7) to state something as a reason for being opposed to something, ఆక్షేపణగా చెప్పు.

**ob'jec'tion, ★★(ఆబ్‌జెక్షన్)** *n.* 1) a feeling or expression of opposition, ఆక్షేపణ, వ్యతిరేకత. 2) something said or written in objecting, ఆక్షేపము. 3) reason or argument against something, argument, ప్రతిబంధము, ప్రతివాదన. 4) taking exception, a feeling of disapproval or dislike, ఆక్షేపించుట. 5) a ground or cause of objecting, అడ్డు తెల్పుటకు చెప్పు కారణం.

**ob-jec'tionable, (ఆబ్‌జెక్షనబుల్)** *a.* 1) causing disapproval, offence or opposition, ఆక్షేపగ్రస్తమైన. 2) reprehensible, improper, likely to be objected to, కూడని.

**ob-jec'tive,** ★★★(ఆబ్‌జెక్టివ్) *a.* 1) something aimed at, external, outward, బయటిది అయిన 2) something real and observable, యథార్థముగా కన్పించునట్టి. 3) in or constituting the grammatical case of a noun or pronoun that is the object of a verb, వాక్యమందలి కర్మను తెలిపెడు. –*n.* 4) the objective grammatical case, accusative, ద్వితీయా విభక్తి. 5) being the object of endeavor, పనియొక్క ఫలితమును అనుభవించిన కర్మ. 6) the lens or combination of lenses in an optical instrument nearest to and facing the object being viewed, వస్తువుకు దగ్గరగా ఉండు కటకము, వస్తుకటకము.

**synonyms :** detached, impartial, un biased.

**antonyms :** biased, subjective, unreal.

**ob'jectless,** (ఆబ్‌జిక్ట్‌లెస్) *a.* without an object or end in view; aimless; purposeless, ఉద్దేశములేని.

**ob'ject-lesson,** (ఆబ్‌జిక్ట్‌లెసన్) *n.* 1) a practical illustration of a principle, వస్తు పాఠము. 2) instructions conveyed by means of material objects, యథార్థ వస్తువులతో తెలిపిన ఆదేశములు.

**object'or,** (ఆబ్‌జెక్టర్) *n.* a person who objects, ప్రతిబంధము చెప్పువాడు.

**ob'ju-ra'tion,** (అబ్‌జురేషన్) *n.*binding by oath, swearing on something or on somebody, ఒట్టుపెట్టుట.

**ob'jur'gate,** (అబ్‌జుర్గేట్) *vt.* 1) to reproach vehemently, చీవాట్లు పెట్టు, కోపించు. 2) upbraid violently, berate, chide, చీవాట్లు పెట్టుట.

**ob'jur'-ga'tion,** (అబ్‌జుర్గేషన్) *n.* reproof, an objurgating; vehement reproach, కోపించుట.

**oblate',** (అబ్‌లేట్) *n.* 1) a person devoted to the service of a monastery as a lay brother, బాల్యము నుండియు మతసేవకు నియమింపబడినవాడు. 2) a member of any of various secular societies in the Roman Catholic Church devoted to religious work (geo), మతసేవకై నియుక్తుడైన రోమన్ క్యాథలిక్ వ్యక్తి. 3) shaped like a sphere but with the length of the diameter at the equator greater than the length from pole to pole, అండాకారములో గల.

**ob-la'tion,** (అబ్‌లేషన్) *n.* 1) the act of offering of a gift or sacrifice to God or a god, offering, sacrifice, బలి,ఉపహారము, ఆహుతి. 2) the offering of bread and wine in the Communion service during the christian service, క్రైస్తవులు రొట్టె, ద్రాక్షరసమును దేవునికి ఆరాధన సమయములో అర్పణ చేయుట.

**ob-li-gate,** (ఆబ్లిగేట్) *vt.* 1) to bind or compel somebody to do morally or legally, pledge, బద్ధునిగా చేయు. 2) to compel, oblige, బలవంతపరచు, బద్ధుడు అగునట్లుచేయు. –*adj.* 3) used to describe an organism that can adjust a particular role or under particular environmental conditions, ఒక వాతావరణములో మాత్రమే ఉండకలుగు.

**ob'li-ga'tion,** ★★★(ఆబ్లిగేషన్) *n.* 1) the state or condition of being obligated, బద్ధునిగాజేయుట. 2) a duty under the law; duty due to a promise or contract; duty on account of social relationship or kindness received, a favour bestowed, ఉపకారము. 3) binding, duty, ఉపకారబద్ధత, బద్ధుడై యుండుట. 4) a binding legal agreement, bond, contract, విధి, ధర్మము, బాధ్యత.

**ob'ligatory,** (ఆబ్లిగేటరీ) *a.* 1) necessary, compulsory, rather than optional, చేయవలసిన. 2) binding morally or legally; required, నైతికముగా, చట్టబద్ధముగా చేయవలసిన అనివార్యమైన విధిగల.

**o-blige',** ★★(అబ్లయిజ్) *vt.* 1) accommodate, ఉపకారము చేయు, దయచేయు. 2) compel, force, నిర్బంధించు. 3) to bind by a promise, contract or duty, compel, force, require, నైతికముగా, చట్టబద్ధముగా ఒప్పించు.

**ob'li-gee',** (ఆబ్లిజీ) *n.* 1) one who is obliged, బద్ధుడైనవాడు. 2) (Law) a person to whom another person is legally or morally bound by contract, ఒక వ్యక్తి ఒక వ్యక్తికి చట్టబద్ధముగా బద్ధుడై ఉండుట. 3) person to whom a bond is given, పత్రము వ్రాసి ఇవ్వబడిన వ్యక్తి.

**obliger,** (ఒబ్లయిజ(ర్)) *n.* 1) one who obliges, ఉపకారము చేయువాడు. 2) to bind by a favor or service, do a favor to, చట్టము ప్రకారము కట్టుబడి ఉన్న వ్యక్తి.

**o-bli'ging,** (ఒబ్లయిజింగ్) *a.* 1) willing to be helpful or do favours, ఉపకార బుద్ధిగల. 2) disposed to obliging, దయగల. 3) willing to do favors, helpful, accommodating, సహాయము చేయుటకు అంగీకరించు.

**o-bligingly,** (ఒబ్లయిజింగ్‌లీ) *adv.* binding morally or legally, required, compulsory, దయగా.

**o-bli'gingness,** (ఒబ్లయిజింగ్‌నెస్) *n.* the quality of moral bindedness, దయ.

**ob'li-gor,** (ఒబ్లయిజర్) *n.* (Law) a person who binds himself to another by contract, person who gives a bond, ఉపకారము చేయువాడు.

**ob-lique, (అబ్లీక్)** *a.* 1) not straight up and down, not straight across, slanting, ఏమూలగా నున్న, వంకరైన. 2) not straightforward, indirect, sinister, విపరీతమైన, అక్రమమైన, కుటిలమైన. 3) not straightforward, indirect, ముక్కు సూటిగాపోవు తత్త్వములేని, పరోక్ష.

**ob-lique'ly, (అబ్లీక్‌లీ)** *adv.* 1) not straight up and down, not straight across, slanting, వంకరగా. 2) in a way that is not direct or straight forward, పరోక్షముగా. 3) at an angle that is not a right angle, లంబకోణములో కాకుండ కొంత కోణముగల దిశలో.

**ob'liq'uity, (అబ్లిక్విటి)** *n.* 1) the state or condition of being oblique, వంపు. 2) a deviation from rectitude the horizontal or perpendicular, వంకర, వక్రస్వభావము. 3) a departure from morality or reason, హేతువు నుంచి, నైతికత నుంచి తొలగినట్టిది. 4) a lack of directness or straight forwardness in speech or conduct, ప్రవర్తనలో, మాటలలో సూటిదనము, నిజాయితీ లోపించుట.

**ob-lit'erate, (ఒబ్లిటరేట్)** *vi.* 1) wipe or blot out, తుడుచు. 2) destroy, efface, erase, మాపు. 2) to remove all traces of, చెఱుపు. 3) destroy, పోగొట్టు, నాశనముచేయు.

**ob'lit'er-ation, (ఒబ్లిటరేషన్)** *n.* 1) erasure, తుడిచివేయుట. 2) effacement, మఱుగైపోవుట. 3) the act or process of obliterating or state of being obliterated, చెరిపివేయుట. 4) effacement, మాసిపోవుట.

**ob'lit'erative, (ఒబ్లిటరేటివ్)** *a.* tending to obliterate, చెఱిపెడు.

**obliterate, (ఒబ్లిటరేట్)** *vt.* 1) to destroy something so utterly that nothing is left, సంపూర్తిగా ధ్వంసము చేయుట. 2) to erase or obscure something completely leaving no trace, తుడిచివేయు, రూపుమాపు.

**ob-liv'ion, (ఒబ్లివియాన్)** *n.* 1) the condition or state of being entirely forgotten, మఱపు. 2) a state of forgetting everything or of being unaware of surroundings, మఱచి విడువబడిన స్థితి. 3) the deliberate over looking of past offences, పాతకాలపు నేరములను పట్టించుకొనకపోవుట.

**synonyms :** eclipse, obscurity, void.
**antonyms :** awareness, consciousness.

**ob-liv'ious, (ఒబ్లివియాస్)** *a.* 1) unaware of or paying no attention to somebody or something, మఱచిన. 2) not mindful, forgetful, మఱపుగల. 3) causing forgetfulness or forgetting about somebody, మఱపును కలుగజేసెడు.

**ob'long, (ఒబ్లాంగ్)** *a.* 1) having a shape that is considerably longer than it is wide especially a rectangular a roughly circular shape, నిడుపువాటుగానున్న. -*n.* 2) something with a length greater than its width especially a rectangle or distorted circle,దీర్ఘచతురస్రము, ఆయతము. 3) (Geometry) having the opposite sides parallel and the adjacent sides at right angles but not square, నిడుపువాటుగానున్నది, రాంబసు, లేక సమలంబ సమాంతర చతుర్భుజమువలెనున్న.

**ob'loquy, (అబ్లాక్వి)** *n.* 1) statements that severely criticize or defame somebody, నింద. 2) public reproach or condemnation brought about by being defamed, abuse, blame, అపవాదము. 3) disgrace, shame, అవమానము.

**obmutes'cence (అబ్మూటసెన్స్)** *n.* reproach, odium, censure, blame, calumny, నింద, అపవాదము.

**ob-noxious(అబ్నాక్షస్)** *n.* 1) very disagreeable, offensive and unpleasant hateful, blameworthy, నిందార్హమైన. 2) hateful, చెడ్డ. 3) liable, ఆస్పదమైన. 4) harmful, injurious, హానికరమైన, ప్రమాదభరితమైన.

**obnubila'tion, (అబ్నూబిలేషన్)** *n.* the act of making dark or obscure, నల్లగాకాని కనబడకుండగాని చేయుట.

**ob-scene', (అబ్సీన్)** *a.* 1) indecent, impure, అశ్లీలమైన. 2) filthy, అసహ్యమైన. 3) offending modesty or decency, impure, filthy, vile, సభ్యతను పోగొట్టిన. 4) disgusting and morally offensive especially because of showing totally disregard for other people, విసుగును, విముఖతను కలిగించు.

**synonyms :** dirty, immoral, lewd.
**antonyms :** clean, decent, decorous.

**ob-scen'ity, (అబ్సీనిటి)** *n.* 1) indecency and offensiveness to conventional standards of decency especially as a result of sexual explicitness, lewdness, ribaldry, బూతు. 2) obscene quality, అసభ్య గుణము. 3) a word, phrase or statement that is offensive, especially because of being sexually explicit, అసభ్యమైన వ్యక్తీకరణము. 4) something that is disgusting and morally offensive, అసభ్యమైనది.

**ob'scu-ra'tion, (అబ్స్క్యూరేషన్)** *n.* 1) concealed state, తెలియని స్థితి. 2) the act of obscuring, దాచిపెట్టుట, తెలియకుండా చేయుట.

**ob-scure',** (అబ్స్క్యూర్) *a.* 1) dark, చీకటిగానున్న. 2) dim, మఋుగైన. 3) difficult to understand because of not being fully or clearly expressed, not clear, గూఢమైన, తెలియని. 4) not able to be seen or heard distinctly, unimportant, ఎవరికిని తెలియని, ప్రసిద్ధముకాని. *-vt.* 5) make dim, hide, చీకటిచేయు. 6) not clearly expressed, స్పష్టముగా తెలుపని. 7) hard to understand, అర్థముకాని. 8) unknown to most people because of being hidden or remote, కొద్దిమందికి మాత్రమే తెలిసిన.

**ob-scurely,** (అబ్స్క్యూర్లీ) *adv.* 1) in a way that is not clear, definite or easy to understand, తెలియకుండ. 2) dimly or indistinctly, అస్పష్టముగా. 3) in a place or position that is removed, secluded or not prominent or well - known, ప్రజల దృష్టికి అందకుండా.

**ob-scu'rity,** (అబ్స్క్యూరిటి) *n.* 1) gloom, చీకటి. 2) unintelligibleness, తెలియనితనం, గూఢత. 3) insignificance,అప్రసిద్ధము. 4) lack of clearness, difficulty in being understood, అస్పష్టత.

**ob-secrate,** (అబ్సిక్రేట్) *vt.* 1) to beseech a good or important person to give or do something, బ్రతిమాలుకొను. 2) to beg (a person or thing) solemnly, beseech, అడుగుకొను, ప్రార్థించు. 3) to beg for (a thing), (ఒక వస్తువుకొరకు) విన్నపము చేయు.

**ob'se-cra'tion,** (అబ్సీక్రేషన్) *n.* the act of obsecrating; entreaty, supplication, వేడుకొనుట.

**ob'sequies,** (అబ్సిక్విజ్) *n.pt.* funeral rites or ceremonies carried out at a funeral, stately funeral, చనిపోయినవానికి చేయు కర్మలు.

**ob-se'quious,** (అబ్సీక్వియస్) *a.* 1) servile, cringing, polite or obedient from hope of gain or from fear, servile, fawning, నీచముగ నడచుకొనెడు. 2) excessively eager to please or to obey all instructions, అతిగా లోబడిపోవు.

**synonyms :** flattering, servile, submissive.

**antonyms :** criticising, assertive, independent.

**ob'sequy,** (అబ్సిక్వి) *n.* 1) the funeral rites carried out at a funeral, ఉత్తరక్రియ. 2) obsequious action or conduct, servility, నీచముగా లోబడి చూపు, సేవాభావము.

**ob-ser'vable,** (అబ్జార్వబుల్) *a.* 1) that can be seen or is noticed; కనబడుచున్న, noticeable, easily seen, చూడదగిన. 2) that can be followed or practised, ఆచరింపతగిన, అనుసరింపతగిన. 3) that can be or is observed, ఉన్న లేక కనిపించిన.

**ob-serv'ance,** (అబ్జార్వెన్స్) *n.* 1) the execution of or compliance with laws, instructions or customs, ఆచరణ. 2) the act of observing or keeping laws or customs, adherence to, పాలనము, అనుష్ఠానము అనుసరించి నడుచుట. 3) a rule of religious order, ఆచారము. 4) a practice, rite, custom, వాడుక, మర్యాద. 5) the celebration of a religious occasion or practice of a religious rite, ceremony or action, మతాచారములను పాటించుట.

**ob-serv'ant,** (అబ్జార్వంట్) *a.* 1) paying such careful attention that little or nothing is unnoticed, observing; watchful, శ్రద్ధతో చూచెడు. 2) carrying out rituals or obeying laws especially religious ones, అనుసరించి నడుచుకొనెడు, పాలించెడు.

**ob'ser-va'tion,** ★★★ (అబ్జర్వేషన్) *n.* 1) the act, habit, or power of attentive seeing and noting, of somebody or something, taking notice, చూచుట. 2) remarking, తోచినది చెప్పుట. 3) a remark or comment on something,




చెప్పబడినది. 4) a remark or comment on something that has been noticed, గమనించిన విషయముపై వ్యాఖ్య చేయుట. 5) the act of observing a religious occasion or ritual or of obeying a law or rule, గమనించుట లేక పాటించుట.

**ob'serv-ative,** (అబ్జర్వేటివ్) *a.* looking carefully and attentively of something or somebody, శ్రద్ధతో చూచెడు.

**ob'ser-va'tor,** (అబ్జర్వేట(ర్)) *n.* one who observes or who looks carefully and attentively, శ్రద్ధతో చూచువాఁడు.

**ob-serv'atory,** (అబ్జర్వేటరీ) *n.* 1) a place or building station or artificial satellite with a telescope or other equipment for observing the stars and other heavenly bodies, నక్షత్ర గణితశాల, నక్షత్రాదులను చూచుటకు వలయు సాధనములతో అమర్చబడిన మిద్దె. 2) a place or building that commands an expansive view, దూరమునకు చూచుటకు వీలైన స్థలము.

**ob-serve',** ★★★(అబ్జా(ర్)వ్) *vt.* 1) to see and notice something especially while watching carefully, notice, see, కనుగొను, చూచు. 2) to carry out or comply with something

such as a law or custom, ఆదరించు, అనుసరించి నడచుకొను. 3) to celebrate or keep a religious or traditional festival, follow, heed, పాలించు, పాటించు. 4) remark, చెప్పు, అను. *–vi.* 5) take notice of, తెలిసికొను. 6) make a remark, comment, చెప్పు, అను.

**ob-serv'er,** ★★(అబ్‌జా(ర్)వ(ర్)) *n.* 1) somebody who observes something that is happening, somebody who attends something as a witness often without taking part, చూచువాడు. 2) one who observes a religious caremony or ritual or obeys a rule or law, కనుగొనువాడు, అనుసరించువాడు. 3) somebody who is trained in identifying air craft, ఎగురుచున్న విమానమును గుర్తించువాడు. 4) a soldier who watches enemy movements or directs artillery fire, శత్రువు కదలికలను పరిశీలించువాడు.

**obsess,** (అబ్‌సెస్) *v. t.* to besiege; to beset, ముట్టడించే, చుట్టుప్రక్కల ఆవరించు.

**obsid'ian,** (ఓబ్‌సిడియన్) *n.* 1) a natural glass, సహజముగా ఏర్పడ్డ అద్దము. 2) a hard, dark, glassy rock that is formed when lava cools, అగ్నిపర్వత సంబంధ లావా చల్లారినప్పుడు ఏర్పడు దృఢమైన, నల్లని నున్నని రాయి. 3) volcanic glass, అగ్నిపర్వత శిల.

**ob-ses'sion,** ★(అబ్‌సెషన్) *n.* the act of obsessing or state of being obsessed, influenced of a feeling, idea, or impulse that a person cannot escape, ముట్టడి.

**obsig-na'tion,** (ఓబ్‌సిగ్నేషన్) *n.* ముద్రవేసి స్థిరపఱచుట.

**obso-les'cence,** (ఓబ్‌సోలెసెన్స్) *n.* the act or fact of passing out of use, getting out of date, the state of becoming obsolete by being replaced by something new, వాడుక (వ్యవహారము) నుండి పోవుట, లుప్తత.

**obso-les'cent,** (ఓబ్‌సోల్‌సెన్ట్) *a.* 1) going out of use, becoming obsolete or passing out of use or existence by being replaced by something new, tending to become out of date, becoming obsolete, వాడుక (వ్యవహారము) నుండి పోవుచున్న. 2) (Biology) gradually disappearing, మఱపునకు వచ్చుచున్న, క్రమముగా కనుమరుగు అగుచున్న. 3) imperfectly or slightly developed, పూర్తిగా అభివృద్ధి చెందని, పరిణితి చెందని.

**ob'solete,** (ఓబ్‌సలీట్) *a.* 1) no longer in use, because replaced by something new, ఇప్పటిలో వాడుకలోలేని. 2) superseded by something newer, though possibly still in use, వ్యవహారములో లేని. 3) out of date, old, చెల్లని, పురాతనపు. 4) (Biology) imperfectly developed and of little use, పూర్తిగా అభివృద్ధి చెందకపోవుటచే ఉపయోగములేని. 5) indistinct, especially in comparison with the corresponding character in other individuals or related species, vestigial, స్పష్టముగా మిగిలిన అదే జాతి జీవములవలె ఉండని.

**synonyms :** ancient, discarded, out moded.

**antonyms :** contemporary, modern, uptodate.

**ob'stacle,** ★★ (ఓబ్‌స్టకల్) *n.* 1) something that stands in the way or stops progress, విఘ్నము. 2) something that blocks or impedes a road, passage or somebody's way, ఆటంకము. 3) hindrance, difficulty, అడ్డము. 4) a face or hedge set up for horses to jump over in show jumping, గుఱ్ఱములచేత దుమికించు ప్రదర్శనలో ఉంచు అడ్డంకులు.

**ob-ste'tric, ob-stet'rical,** (ఓబ్‌స్టెట్రిక్, ఓబ్‌స్టెట్రికల్) *a.* 1) having to do with the care of women before, in, and after childbirth, pert. to midwifery, మంత్రసాని పనిని గుఱించిన, ప్రసవ సం., 2) relating to child birth or obstetrics, శిశు జననమునకు సంబంధించిన.

**ob'ste-tri'cian,** (ఓబ్‌స్టట్రీషియన్) *n.* a doctor who specializes in obstetrics, i.e., pregnancy, delivering babies and the care of woman after child birth, accoucheur, మంత్రసాని పని తెలిసిన వ్యక్తి.

**ob-stet'rics,** (ఓబ్‌స్టెట్రిక్స్) *n.* sing. 1) a woman who helps women in childbirth, especially a woman trained by schooling or experience, మంత్రసాని పని. 2) midwifery, the branch of medicine that deals with the care of woman during pregnancy and child birth and for six weeks following delivery, ప్రసవ కర్మమును గురించిన శాస్త్రము.

**ob'stinacy,** (ఓబ్‌స్టినసి) *n.* 1) stubborn nature or behavior, మూర్ఖపు పట్టు. 2) the quality of being obstinate, ఇష్టమును విడువని గుణము. 3) an example of obstinate behaviour, మొండితనము, లొంగని గుణం, మూర్ఖత్వము.

**ob'stinate,** (ఓబ్‌స్టినేట్) *a.* 1) not giving in, stubborn, మూర్ఖపుపట్టుగల. 2) determined not to agree to other people's wishes or accept their suggestions, హఠముగల, పట్టువదలని. 3) unwilling to change or give up something such as an idea or attitude, stubborn, unyielding, మొండియైన, మూర్ఖమైన.

**synonyms :** determined, inflexible, steadfast.
**antonyms :** cooperative, flexible, submissive.

**ob'stinately, (ఓబ్‌స్టినేట్‌లీ)** *adv.* difficult to control, treat, get rid of solve or cure, పట్టువిడువక.

**ob-strep'erous, (ఓబ్‌స్ట్రిపెరస్)** *a.* 1) loud or noisy, boisterous, అరచెడు. 2) clamorous, noisy, బొబ్బలు పెట్టెడు. 3) unruly, disorderly, పద్ధతి లేక క్రమవిధానములేని. 4) nosily and aggressively boisterous, గందరగోళంతో తిరగబడెడు. 5) strongly objecting to something or noisily refusing to be controlled, లొంగక ఉండెడు.

**synonyms :** clamorous, disorderly, unruly.
**antonyms :** calm, disciplined, quiet.

**ob-struct', (అబ్‌స్ట్రక్ట్)** *vt.* 1) to make hard to pass through; block or close up,ఆటంకముచేయు. 2) to block a road, course or passage, అడ్డుకట్టు. 3) to hinder or impede somebody or something, అడ్డుకొను, ప్రతిబంధముచేయు. 4) check, stop, కనపడకుండా అడ్డుగా ఉండు. 5) to be in the way and prevent a rear view, అడ్డుపడు.

**ob-struc'tion, (అబ్‌స్ట్రక్షన్)** *n.* 1) a thing that obstructs; something in the way, ప్రతిబంధకము. 2) obstacle, విఘ్నము. 3) bar, అడ్డము. 4) hindrance, ఆటంకము. 5) the deliberate delaying of the business of something such as a legislative body, కావలయునని ఆలస్యము చేయుట. 6) the unfair impeding of an opposing player or competitor in foot ball and other sports, నియమాలకు విరుద్ధంగా ఆటలో అడ్డుపడుట.

**ob-struct'ive,o-b'struent, (అబ్‌స్ట్రక్టివ్, అబ్‌స్ట్రూయంట్)** *a.* 1) tending or serving to obstruct, blocking or hindering, అడ్డుకొనెడు. 2) hindering; ప్రతిబంధకమైన, impeding, భంగపఱచెడు.

**ob-tain', ★★★(అబ్‌టయిన్)** *vt.* 1) to get or procure through effort or diligence, come to have, acquire, పొందు. 2) get, gain, earn, సంపాదించు. –*vi.* 3) prevail, జరుగుచుండు, వ్యాపించియుండు, వాడుకగానుండు.

**ob-tain'able, (అబ్‌టైనబుల్)** *a.* 1) able to be obtained or reached, పొందదగిన. 2) procurable, సంపాదించదగిన, దొరకగల.

**ob-tain'ment, (అబ్‌టయిన్‌మెంట్)** *n.* 1) to get or procure through effort or diligence, సంపాదించుట. 2) come to have, పొందుట. 3) acquire, ప్రాప్తి. 4) getting, లభించుట.

**ob-tend, (అప్‌టెండ్)** *vt.* 1) to hold out in opposition, ఎదిరించు. 2) to oppose somebody or something deliberately or to allege, ప్రతిఘటించు.

**ob-trude', (అబ్‌ట్రూడ్)** *vt.* 1) to thrust forward upon some one underly or in an unwelcome way, మిక్కిలి బయటికి పెట్టు లేక వెళ్ళబెట్టు. 2) to put forward unasked and unwanted, force, చొరబెట్టు, బలాత్కారముగా ప్రవేశపెట్టు. 3) urge or offer unasked, అడుగబడకయే చెప్పు లేక యిచ్చు. –*vi.* 4) to come unasked and unwanted, force oneself, intrude, బలత్కారముగా ప్రవేశించు.

**ob-tru'sion, (అబ్‌ట్రూజన్)** *n.* 1) the action of obtruding, అమర్యాదగా చొరబడుట. 2) an unwanted thrusting in, forward or upon, బలాత్కారముగా ప్రవేశించుట. 3) thrusting, intrusion, అధిక ప్రసంగము.

**ob-tru'sive, (అబ్‌ట్రూసివ్)** *a.* 1) inclined to obtrude, putting oneself forward, intrusive, పిలువకయే ప్రవేశించెడు. 2) meddlesome, మొండియైన, అధిక ప్రసంగియైన.

**ob-tund', (అబ్‌టన్డ్)** *vt.* 1) to blunt or dull, to deaden, తీక్ష్ణత పోగొట్టు. 2) blunt, deaden, dull, మొద్దుచేయు.

**ob'turate, (అబ్‌చురేట్)** *v.* 1) close, obstruct,మూయు. 2) stop up, ఆపివేయు.

**ob-tuse', (అబ్‌ట్యూస్)** *a.* 1) blunt, వాడిలేని. 2) not pointed or acute, మొద్దైన. 3) dull stupid, మూఢుడైన. 4) greater than the right angle, లంబకోణమున కంటె పెద్దదైన. O. angle = గురుకోణము, having an angle greater than a right angle and less than 180°.

**ob-tuse'ness, (అబ్‌ట్యూస్‌నెస్)** *n.* 1) dullness or bluntness, మూఢత. 2) blunt, మందత. 3) not sharp or acute, మొద్దుతనము.

**obum'brate, (ఓబమ్‌రేట్)** *vt.* 1) to over shadow, నీడ కలుగజేయు. 2) to darken, చీకటిచేయు.

**ob'verse, (ఓబ్‌వార్స్)** *n.* 1) the side of a coin, medal, seal, or the like, that has the principal design on it, నాణెము యొక్క ముఖ భాగము. 2) the face of anything that is meant to be turned toward the observer, front. *opp.* to reverse, ఏదైనా ఒక వస్తువు యొక్క ముఖ భాగం.

**ob-vert',** (అబ్‌వెర్ట్) *vt.* 1) in the direction of or face to face with something to turn towards an object the principal side of, అభిముఖముగా త్రిప్పు. 2) (Logic) to change (a proposition) to the denial of its opposite, ఒక ప్రతిపాదనను వ్యతిరేకముగా భావించి దానిని నిరాకరించు.

**ob'viate,** (ఓబ్‌వియేట్) *nt.* 1) to prevent or dispose of in advance, నివారించు. 2) to clear out of the way, remove, దారినుండి తొలగించు. 3) prevent, clear out of the way, remove, విడిచిపుచ్చు.

**ob'vi-ation,** (ఓబ్‌వియేషన్) *n.* 1) the act or fact of obviating, నివారించుట. 2) disappearance, తొలగించుట, నివారణ, తొలగుట.

**ob'vious,** ★★★(ఓబ్‌వియస్) *a.* 1) easily discovered or understood, స్పష్టమైన. 2) plain, manifest, ప్రత్యక్షమైన. 3) clearly or plainly evident, స్పష్టముగా కనిపించు. 4) not subtle. *adv.* obviously, రహస్యముగా ఉండని.

**obvolvent,** (ఓబ్‌వోల్‌వెంట్) *a.* curved downward or inward, క్రిందికి–లోనికి వంగిన.

**ob'volute,** (ఓబ్‌వొల్యూట్) *a.* 1) rolled in, నులిపడ్డ. 2) arranged so that each leaf of a pair is folded length wise enclosing one half of the other and extend beyond, నిలువుగా రెండుగా మడత వేయబడిన. 3) (of two leaves in a bud) folded together so that one half of each is exterior and the other interior, as in the poppy, రెండు ఆకులును ఒక మొగ్గగల.

**oc-casion,** ★★★ (అకేజన్) *n.* 1) a case, instance or time of something happening; సమయము, a particular time moment or opportunity, సందర్భము. 2) a chance of bringing about something desired, అక్కఱ. 3) cause, కారణము. 4) event, incident, సంగతి, కార్యము. 4) a special event; important time, ప్రత్యేక సందర్భము. –*vt.* 5) cause, produce, కలిగించు, పుట్టించు.

**Different Occasions :**

Birthday celebration – జన్మదిన వేడుక
Engagement party – నిశ్చితార్థం
Wedding celebration – వివాహవేడుక
Wedding anniversary – వివాహ వార్షికోత్సవం
House warming ceremony – గృహప్రవేశం
Inaugural ceremony – ప్రారంభోత్సవం
Cradle ceremony – బారసాల
Thread ceremony – ఉపనయనం
Swear in ceremony – ప్రమాణ స్వీకారోత్సవం
Funeral ceremony – అంత్యక్రియలు
Death ceremony – సంవత్సరీకం
Condolence meet – సంతాప సభ

**oc-ca'sional,** ★★(అకెయిజనల్) *a.* 1) happening or occurring infrequently, happening or coming now and then, or once in a while, occurring now and then, అప్పటప్పటి, అప్పుడప్పుడు కలిగెడు లేక అయ్యెడు. 2) caused by or used for some special time or event, ప్రత్యేక సంఘటన సమయములో జరుగునట్టి.

**occasionalism,** (అకెయిజనలిజమ్) *n.* 1) the cartesian explanation of the apparent inter action of mind and matter by the direct intervention of God on the occasion of certain changes occurring in one or the other, అనియతకారణము, వాదము.

**oc-ca'sionally,** (అకెయిజనలీ) *adv.* 1) now and then, అప్పుడప్పుడు. 2) once in a while, అప్పటప్పటికి. 3) at times, అడపదడప.

**oc'cident,** (ఓక్సిడెంట్) *n.* 1) the west, పశ్చిమదిక్కు. 2) the countries in Europe and America as distinguished from those in Asia, పాశ్చాత్య దేశములు, ప్రాచ్యదేశములు కాని. 3) the West, పశ్చిమము.

**oc'ciden'tal,** (ఓక్సిడెంటల్) *a.* western, of the occident, పడమటి, పశ్చిమపు, పాశ్చాత్య.

**oc-cip-ital,** (ఓక్సిపిటల్) *a.* of, belonging to, or situated in the back part of the head or skull, పెడతల సం., O. bone = తలవెనుక ఎముక.

**oc-ciput,** (ఓక్సిపుట్) *n.* the back part of the head or skull, పెడతల, తలయొక్క వెనుకటి భాగము.

**oc-clude',** (ఓక్లూడ్) *vt.* 1) to absorb, తనలో లీనమగునట్లు చేసికొను. 2) to stop up (as a passage or pores), close, రంధ్రమును లేక దారిని అడ్డగించు, మూసివేయు. 3) to shut in, out, or off, మూసివేయు.

**oc-clusion,** (ఓక్లూజన్) *n.* 1) a closing of an opening, దారిమూయుట. 2) (Medicine) the blocking of a blood vessel, as by thrombosis, embolism, or gradual narrowing, రక్తవాహిక ఒకటి క్రమముగా క్రొవ్వు పేరుకొనుటచేత లేక నెమ్మదిగా సంకోచించి మూసుకొనిపోవుట.

**oc-cult', (అకల్ట్)** *a.* 1) secret, hidden, రహస్యమైన,అగుపడని. 2) beyond the bounds of ordinary knowledge, సామాన్య పరిజ్ఞానమునకు అందని. 3) mysterious, మహిమచే జరుగు.

**oc'cul-tation, (అకల్టేషన్)** *n.* 1) the action or fact of hiding the light of one heavenly body by another passing between it and the observer, ఒక గ్రహమునకు మఱియొక గ్రహము అడ్డముగా వచ్చుట, ఆచ్ఛాదనము. 2) disappearance from view or notice, దృష్టిపథము నుంచి తొలగిపోవుట, గమనించలేకపోవుట. 3) concealment, దాచుట. రహస్యముగా ఉండుట, hiding.

**occultism, (అకల్టిజమ్)** *a.* 1) the doctrine or study of things hidden or mysterious, theosophy etc., గూఢవిద్య. 2) the study or use of occult sciences, రహస్యవిద్య. 3) belief in occult powers, రహస్యవిద్యలందు నమ్మకముగల.

**occultist, (అకల్టిస్ట్)** *n.* a person who believes or is skilled in occultism or occult things, రహస్య జ్ఞానవేత్త.

**oc'cupancy, (ఆక్యుపన్సీ)** *n.* 1) the act or fact of occupying; holding (land, houses, a pew, or other structure or area, or office) by being in possession, taking possession, occupation, ఆక్రమించుట, ఆధీనము చేసుకొనుట. 2) holding, tenure, ఆధీనము, అనుభవము. 3) inhabiting, కాపుర ముండుట. 4) (Law) the act of taking possession of a thing belonging to no one in order to become its owner, ఎవరికి చెందకుండ ఉన్నదానిని తన స్వాధీనములోనికి తెచ్చుకొనుట.

**oc'cupant, ★ (ఆక్యుపంట్)** *n.* 1) a person who occupies, tenant, కాపురమున్నవాఁడు. 2) one who has the use or possession of a thing, అనుభవించుచున్నవాడు. 3) (Law) a person who becomes an owner by occupancy, తన స్వాధీనములోనికి తెచ్చుకొని స్వంతదారుగా వ్యవహరించువాడు.

**oc'cu-pa'tion, ★★(ఆక్యుపేషన్)** *n.* 1) the work a person does regularly or to earn his living; business; employment, trade, use, tenancy, ఆధీనము, అనుభవము, వృత్తి, జీవనయానము కొరకు ఒక వ్యక్తి నిరంతరము అవలంబించు పని. 2) inhabiting, కాపురముండుట. 3) employment, పని, వృత్తి, వ్యాపారము, పని, జీవితము, జీవనము, ఉద్యోగము. 4) something to do, చేయు పని. Daily. o. = నిత్యకృత్యములు, morning o. = కాలకృత్యములు.

**oc'cu-pi'er, (ఆక్యుపైయ(ర్))** *n.* one that occupies; occupant, అనుభవించువాడు, కాపురమున్నవాడు.

**oc'cupy, ★★★(ఆక్యుపయి)** *vt.* 1) to take up to live in or be the established user of a place such as a home or office, fill, ఆక్రమించు. 2) hold, possess, అనుభవించు. 3) inhabit, కాపురముండు. 4) fill, cover, నిండు. 5) to keep busy; engage; employ, తీరిక లేకుండా ఉండు, పనితో ఉండు, వృత్తి నిర్వహించుచుండు. 6) to take possession of, as by invasion, ఆక్రమించు, దండయాత్రద్వారా ఆక్రమించుకొను. 7) to live in, నివసించు, ఉండు.

**oc-cur', ★★★(అక(ర్))** *vi.* 1) to take place; happen or come about, befall, సంభవించు, కలుగు. 2) suggest itself, తోచు, స్ఫురించు. 3) to come to mind; suggest itself, మనస్సునకు తోచు, స్ఫురించు.

**oc-cur'rence, ★★(అకరన్స్)** *n.* 1) the act or fact of occurring, సంభవించినది. 2) any thing that happens, జరిగిన కార్యము. 3) an event; సంగతి, incident, సంఘటన. 4) occurring, happening, సంభవించుట.

**o'cean, ★★(ఓషన్)** *n.* 1) the great body of salt water that covers almost three fourths of the earth's surface; the sea, the main, మహాసముద్రము,సాగరము. 2) a vast expanse or quantity, చాలా ఎక్కువ పరిమాణము లేక విస్తీర్ణము. – *a.* 3) pert. to the great sea or ocean generally, మహాసముద్ర సం.,

✦ **వివిధ 'జలాశయాలు' :**

| | | |
|---|---|---|
| *1. ocean* | : | the mass of salt water that covers most of the earth's surface, మహాసముద్రం. |
| *2. sea* | : | the large area of salt water that covers most of the earth's surface, సముద్రం. |
| *3.river* | : | a natural flow of water that continues in a long line across land to the sea/ocean,నది. |
| *4. riverlet* | : | a very small river, a small stream of water. చిన్న ప్రవాహం. |
| *5. stream* | : | a small narrow river, వాగు, నీటి ప్రవాహము. |

*6. lake* : a large area of water that is surrounded by land, సరస్సు.

*7. pond* : a small area of still water especially one that is arti ficial, చెరువు.

*8. pool* : a small area of still water especially one that is artificial, కొలను.

*9. brook* : small river, సెలయేరు.

*10. tributary:* a river or stream that flows into a large river or lake, ఉపనది.

*11. waterfall:* a place where stream or river falls from high places, జలపాతం.

*12. cascade* : small waterfall,చిన్నజలపాతం.

*13. waterway:* a river or canal along which boats can travel,పడవలు ప్రయాణించే నది లేక కాలువ.

*14. canal* : a small passage used for carrying water into fields,వ్యవసాయ కాలువ.

*15. channel* : a passage of water that connects two areas of water,రెండు సముద్రాలను కలిపే జలమార్గం.

*16. gulf* : a large area of sea that is partly surrounded by land,భూమిలోకి చొచ్చుకొని ఉన్న సముద్ర భాగం.

*17. bay* : a part of the sea or a large lake partly surrounded by land,అఖాతం.

*18. puddle* : a small amount of water or other liquid, especially rain that has collected in one place on the ground, వర్షం నీటితో కూడిన మురికి గుంట.

*19. spring* : a place where water comes out naturally to the surface from the ground,ఊట.

*20. oasis* : an area in a desert where there is water and plants grow, ఎడారి మధ్యలో ఏర్పడే నీటి మడుగు.

*21. fountain:* a structure from which water is sent up into the air by a pump, నీరు చిమ్మే సాధనం.

*22. branch* : smaller less important part or river that leads away from the main part,పాయ.

*23. creek* : a narrow area of water where the sea flows into the land, నీటి కయ్య.

*24. well* : a deep hole in the ground from which people obtain water, బావి లేదా నుయ్యి.

**o'ce-an'ic, (ఓషియానిక్)** *a.* 1) of the ocean, pert. to the ocean, మహాసముద్రము, సాగరము. 2) found or formed in the ocean or the high seas, మహాసముద్రములలో ఉన్న, ఏర్పడిన. 3) living in or by the ocean, మహాసముద్రములలో జీవించుచున్న. 4) like the ocean, మహాసముద్రము వంటి. 5) wide, విశాలమైన. 6) vast, అతి విస్తారమైన.

**o-cel'late, o'cel'lated, (ఓసిలేట్, ఓసిలేటిడ్)** *a.* 1) eyelike, resembling an eye, కన్ను వంటి. 2) having ocelli or eyelike spots, కంటివంటి లేక కన్ను ఆకారములోగల మచ్చలున్న.

**oceanarium, (ఓషనేరియమ్)** *n.* a large saltwater aquarium, or an enclosed part of the sea, in which sea creatures such as dolphins and porpoises, etc., are kept for research purposes or for display to the public, సముద్రజీవ ప్రదర్శిని, పెద్ద ఉప్పు నీటి జల జీవశాల లేక సముద్రంలో కొంతభాగంలో చుట్టూ కంచెతో ఏర్పాటుచేసి అందులో డాల్ఫిన్‌లు, నల్ల డాల్ఫిన్‌ల (పార్‌పాయిస్) మొదలైనవానిని ప్రదర్శన పరిశోధన కోసం ఉంచే స్థలము.

**oceanography, (ఓషనోగ్రఫీ)** *n.* A description of the ocean, సముద్ర విజ్ఞానము, సాగరశాస్త్రము, సముద్రవర్ణన.

**o'cher, ochre, (ఆక(ర్))** *n.* 1) any one of various earthy mixtures containing clay and iron oxide, ranging in coloring from pale yellow to orange, brown, and red, used as pigments, ఎఱ్ఱమట్టి ఇనుము కలిసిన మన్ను. 2) a pale brownish yellow colour, లేత గోధుమ పసుపు రంగు.

**ochle'sis, (అక్లిసిస్)** *n.* an unhealthy condition due to over-crowding, జనసమూహామువల్ల కలిగిన అనారోగ్య స్థితి.

**ochlocracy, (ఆక్లోక్రసీ)** *n.* గుంపులు పాలించే ప్రభుత్వము.

**ochlophobia, (ఆక్లోఫోబియా)** *n.* fear of crowds, జన సమూహాన్ని చూస్తే వచ్చే మహాభీతి.

**octad, (ఆక్టాడ్)** *n.* 1) a group or series of eight, అష్టబంధము, ఎనిమిది వస్తువుల సమూహాము. 2) (Chemistry) an element, atom, or radical with a valence of eight, ఎనిమిది కలయిక శక్తిగల మూలకము, పరమాణువు లేక ర్యాడికల్.

**oc'tagon, (ఓక్టాగన్)** *n.* 1) a plane figure having eight angles and eight sides, అష్టకోణాకృతి, ఎనిమిది భుజములు గల. 2) eight-sided figure, అష్టాస్రము.

**oc-tag'onal, oc-tan'gular, (ఓక్టాగనల్, ఓక్టాంగుల(ర్))** *a.* having eight angles and eight sides, అష్టాస్రమైన, ఎనిమిది కోణములుగల.

**'octahedron (ఆక్టాహెడ్రన్)** *n* : a solid figure with eight planes, అష్టభుజి.

**octahedral** – *adj;*
**octahedrally** – *adv;*

**'octal (ఆక్టల్)** *adj* : reckoning by eights instead of tens, పదులకు బదులుగా ఎనిమిది అంకెలతో లెక్కించునట్టి. (eg : *The octal reckoning implies only eight numbers ÐÊ1, 2, 3, 4, 5, 6, 7 and 10.* In this reckoning 8's and 9's are omitted in each ten. 17 is followed by 20, 27 is followed by 30 etc., Hence 40 in decimal reckoning will be only 32 in octal reckoning)

**octameter, (ఓక్టామీటర్)** *n, poetry* a line of eight metrical feet, ఎనిమిది గణాలు గల ఒక పద్యపాదము.

**'octane (ఆక్టేన్)** *n* : colourless liquid hydrocarbon, inflammable content of petroleum, పెట్రోలియంలో మండే స్వభావం గల రంగులేని హైడ్రోకార్బన్ ద్రవము.

**'octant (ఆక్టన్ట్)** *n* : 1)one eighth of a circle making up a 45° angle arc, 45 డిగ్రీల చాపముతో ఉండే 8వ వంతు వృత్త భాగము. 2)an instrument in the form of a graduated eighth of a circle used as a measuring instrument, ఆకాశంలోను, సముద్రంలోను దూరాలను కొలుచుటకు ఉపయోగించే 45° వృత్తభాగం ఆకారంలో ఉండే పరికరము.

**octatt, (ఓక్టాట్)** *n.* eighth part, అష్టమాంశము.

**oc'tave, (ఓక్టేవ్)** *n.* 1) an eighth note above or below a given tone, having twice or half as many vibrations per second, అష్టమస్వరము. 2) a group of eight lines of poetry, ఎనిమిది పాదములుగల పద్యము, అష్టపాది. –*a.* 3) composed of eight, ఎనిమిదిగల. 4) producing notes one octave higher, అష్టమ స్వరమున కూర్చబడిన.

**oc-ta'vo, (ఓక్టేవో)** *n. & a.* 1) the page size of a book in which each leaf is one eighth of a whole sheet of paper, ఒక కాగితమును ఎనిమిది పత్రములుగా మడచి వేసిన పుస్తక పరిమాణము. 2) a book having pages of octavo size, usually about 6 by 9 inches, ఎనిమిది పుటలున్న పుస్తకము, ఆక్టేవో పరిమాణములోగల పుస్తకము.

**oc-ten'nial, (ఓక్టెనియల్)** *a.* 1) of or for eight years, ఎనిమిదియేండ్ల. 2) happening every eighth year, ఎనిమిదేండ్ల కొకసారియగు. 3) lasting eight years, ఎనిమిది సంవత్సరాలపాటు మన్నికగల.

**octet', octette', (ఓక్టెట్, ఓక్టెటి)** *n.* 1) a piece of music for eight instruments or voices, ఎనమండ్రు గాయకులు కలసి పాడవలసిన పాట. 2) a group of eight singers or players performing together, ఎనిమిది మంది గాయకుల లేక వాయిద్యకారుల బృందగాన విన్యాసము.

**octet, (ఓక్టెట్)** *n.* 1) a composition for eight parts, usually for eight solo instruments or voices, అష్టమ సంగీత వాయిద్య మార్పు, ఎనిమిది భాగాల ఏకీకృత కూర్పు. ఎనిమిది విడివాయిద్యాలు లేక స్వరాలను కలిపి కూర్చిన సంగీతము. 2) a group of eight lines of verse, octave, ఎనిమిది పాదములు గల పాట లేక పద్యం, అష్టపది. 3) the first eight lines of a sonnet, 'సానెట్' అనే ఛందంలోని మొదటి ఎనిమిది పాదములు. 4) a group of eight electrons in the outer atomic shell, బయట అణు కవచంలో ఉండే ఎనిమిది ఎలక్ట్రానుల సమూహం. 5) any group of eight, ఎనిమిది గలది.

**octil'lion, (ఓక్టిలియన్)** *n.* 1) (in the U.S., Canada, and France) 1 followed by 27 zeros, ఒకటి ప్రక్కన 27 సున్నలు చేర్చగా ఏర్పడ్డ సంఖ్య. 2) (in Great Britain and Germany) 1 followed by 48 zeros, ఒకటి ప్రక్కన 48 సున్నలు చేర్చగా ఏర్పడ్డ సంఖ్య.

**oc'to'ber, ★★★(అక్టోబ(ర్))** *n.* the tenth month of the Gregorian calendar year. It has 31 days, ఇంగ్లీషు నెలలలో పదియవది.

**oc-toge-na'rian, (ఓక్టజనారియన్)** *n.* a person who is 80 years old or between 80 and 90 years old, ఎనభై సం॥ల పై వయస్సు గలవాడు, అశీతివయస్కుడు.

**oc-tog'enary, (ఓక్టజనరి)** *a.* having 80 years old or between 80 and 90 years old, ఎనుబదేండ్ల వయస్సుగల.

**octohedron, (ఓక్టోహెడ్రాన్)** *n.* a three dimensional figure that has eight faces, అష్టఫలకము, ఎనిమిది ముఖములుగల మూడు దిశల క్షేత్రము.

**oc'topede,** **(ఆక్టోపీడ్)** *n.* a sea animal having a soft, stout body and eight arms with suckers on them; devil fish. It is a cephalopod mollusk, ఎనిమిది కాళ్ళ జంతువు.

**oc'to-pet'alous,** **(ఆక్టోపెటలస్)** *a.* having eight petals. ఎనిమిది దళములు గల.

**oc'topod,** **(ఆక్టాపాడ్)** *n.* 1) any one of an order of two-gilled cephalopods having eight arms, such as the argonaut and the octopus, అష్టభుజములు ఉండే పెంకులేని నత్తల జాతికి చెందిన సముద్ర జంతువు. *–a.* 2) having eight feet or arms, ఎనిమిది కాళ్లుగల, అష్టపాదియైన.

**oc'tosyl-lab'ic,** **(ఆక్టొసిలబిక్)** *a.* a language unit having eight syllables, usually complete line of verse but occasionally just a word, ఎనిమిది అక్షరములుగల.

**oc'to-syl'lable,** **(ఆక్టొసిలబుల్)** *n.* 1) a word of eight syllables, అష్టాక్షర శబ్దము. 2) a line of verse having eight syllables, ఎనిమిది అక్షరములుగల పద్య పాదము.

**octroi,** **(ఆక్ట్రాయి)** *n.* a local tax levied on certain articles on their admission into a town, వర్తకము ఒక్కరే చేసుకొనుటకు పొందిన అధికారము, గేటువద్ద పుచ్చుకొను పన్ను.

**oc'tuple,** **(ఓక్టుపుల్)** *a.* 1) consisting of eight parts; eightfold, ఎనిమిదింతలైన. 2) consisting of eight parts, ఎనిమిది భాగములుగల. *–n.* 3) a number or amount eight times as great as another, ఒక సంఖ్యకు లేక ధనమునకు ఎనిమిదిరెట్లు ఎక్కువగా గలది. 4) a type of racing scull that seats eight persons, ఎనిమిది మంది కూర్చొనటానికి వీలైన పందెపు సాధనం.

**oc'ular,** **(ఓకుల(ర్))** *a.* 1) relating to, perceived by or performed by the eye, కంటికి సంబంధించిన, కంటితో చూచిన లేక కంటితో చేసిన. 2) of or having to do with the eye, కంటికి సం., 3) received by actual sight; seen, ప్రత్యక్షమైన, కండ్లారచూచిన. 4) like an eye, eyelike, కన్నువంటి, కన్నువలె. *–n.* 5) an eye piece in an optical instrument, చూచుటకు ఉపయోగించు పరికరము (దృగ్యంత్రము)లోని అక్షికటకము.

**oc'ulist,** **(ఓకులిస్ట్)** *n.* 1) a doctor who examines and treats defects and diseases of the eye, నేత్రవైద్యుడు. 2) ophthalmologist, కంటికి సంబంధించిన రోగములను నయముచేయువాడు.

**odd,** ★★ **(ఆడ్)** *a.* 1) being a number such as 1,3, 5, 7..., that when divided by 2 leaves a remainder of 1, బేసియైన విషమమైన. 2) left on its own without the other member or members of its pairs, పిక్కయైన. *(opp.* to Even.) 3) extra, చిల్లరయైన. 4) inconsiderable, fragmentary, స్వల్పపు. 5) being one of a pair or set of which the rest is missing, single, విడి, జతతప్పిన. 6) strange, unusual, వింతైన, వికారమైన. 7) occasional, casual, తరచుగా ఉండని, ఆకస్మికముగా కలుగు. 8) with some extra, కొంత అధికముగా, అదనముగా. 9) leaving a remainder of 1 when divided by 2, రెండుచే భాగించగా ఒకటి శేషము వచ్చు. A hundred and odd years = శతాధిక వత్సరములు, నూటికి పైబడి సంవత్సరములు.

**odd'ity,** **(ఆడిటి)** *n.* 1) somebody or something unique, unusual or unconventional, వింత. 2) peculiarity, strangeness, విచిత్రము. 3) queerness, విపరీతత్వము. 4) a strange, queer, or peculiar person or thing, విచిత్ర వ్యక్తి.

**odd'ly,** ★ **(ఆడ్‌లి)** *adv.* 1) in an odd manner, విచిత్రముగా. 2) queerly, విపరీతంగా. 3) strangely, వింతగా.

**odds,** ★★ **(ఆడ్జ్)** *n. sing & pl.* 1) a difference in favor of one and against another, advantage. In betting, odds of 3 to 1 mean that 3 will be paid if the bet is lost for every 1 that is received if the bet is won, వ్యత్యాసము. 2) an extra allowance given to the weaker player or side in a game, బలహీనమైన ఆటగాడికి లేక పక్షానికి ప్రత్యేకంగా ఇచ్చే మినహాయింపు. 3) difference or the amount of difference, భేదము లేక భేదము యొక్క తారతమ్యము. Fight againt O. = హెచ్చుమందితో పోట్లాడు.

**odds and ends** = మిగత, శేషము, చిల్లర, వస్తువులు.

**ode,** **(ఓడ్)** *n.* 1) a poem intended to be sung, పాడుటకు తగిన కావ్యము. 2) a lyric poem full of noble or enthusiastic feeling expressed with dignity, పాడుటకు వీలుగా ఉండి ఛందము, శైలిలో ఉన్నతముగా ఉండు కథా వస్తువుగల పద్య కావ్యము లేక పద్యము.

**o'dious,** **(ఓడియస్)** *a.* 1) very displeasing, inspiring hatred,contempt or disgust, అప్రియమైన. 2) hateful, ద్వేషము చూపు. 3) offensive, రెచ్చగొట్టు.

**synonyms :** abominable, disgusting, repulsive.
**antonyms :** attractive, pleasing.

**o'dium,** **(ఓడియం)** *n.* 1) hatred, intense dislike, repugnance or contempt for somebody or something; great dislike, ద్వేషము. 2) the condition or state of being unpopular; lack of popularity, సర్వజన విరోధము.

**odom'eter,** **(ఓడోమీట(ర్))** *n.* milometer, a device for measuring distance traveled by a vehicle, by recording the number of revolutions of a wheel, trochometer, చక్రమునకు కట్టిన యెడల బండి పోవు దూరమును తెలుపు యంత్రము.

**odon'toid,** **(ఓడన్‌టాయిడ్)** *a.* 1) resembling a tooth, especially in shape, పళ్ళ ఆకారముగల. 2) of or having to do with a toothlike projection of the second cervical vertebra, upon which the first cervical vertebra rotates, tooth shaped. Odon'tic, పన్నువలె పొడుచుకొని వచ్చిన వెన్నుపూసలోని ఎముకలుగల. *a.* 3) the branch of anatomy dealing with the structure, development, and diseases of the teeth, dentistry, దంత శాస్త్రము.

**odontology,** **(ఓడోన్టోలజీ)** *n.* the science which deals with and diseases. the teeth, their structure development దంతవైద్యము, దంతములు వాని నిర్మాణము అభివృద్ధి మరియు వ్యాధులను గురించి అధ్యయనం చేసే వైద్యశాస్త్రం.

**o'dor,** **(ఓడ(ర్))** *n.* 1) smell, వాసన. 2) odour, గంధము. 3) fragrance, perfume, సువాసన. 3) a taste or quality characteristic or suggestive of something, ఒక విషయమును గుర్తుకు తెచ్చుటకు లేక సూచించు రుచి లేక వాసన. 4) a fragrant substance, flower, or plant, సువాసన ఇచ్చు పుష్పము లేక మొక్క.

**odorant,** **(ఓడోరాంట్)** *a.* yielding odors; fragrant, వాసనలు ఇచ్చు, సువాసన గల.

**o'dor-if'erous, o'dorous,** **(ఓడారిఫిరస్, ఓడోరస్)** *a.* 1) giving forth an odor, especially a pleasant odor; fragrant, వాసనగల, పరిమళముగల. 2) giving forth an unpleasant or foul odor, దుర్వాసన లేక దుర్గంధము వెదజల్లుచున్న.

**'odyssey** **(ఒడిసి)** *n* : a series of wanderings, a long adventure, దీర్ఘకాల యాత్ర.
**odyssean** *Ð adj;*

**oe'dema** **(ఇడీమా)** *n* : a condition of excess watery fluid collecting in the body tissues - dropsy, శరీర భాగాల్లో అతిగా నీరు వంటి ద్రవాల చేరిక, నీరు పట్టుట.

**oedipus complex** **(ఈడిపస్ కాంప్లెక్స్)** *n* : an emotional complex in a growing male child being attracted to the mother sexually, పెరుగుతున్న మగ బిడ్డలో తల్లి ఎడల లైంగికంగా ఆకర్షణ కలిగే భావావేశము. (ఇది అందరికి సహజంగా ఉంటుందని, పెరగటం ద్వారా ఇది సర్దుకుంటుందని మనోజ్ఞానవేత్త ఫ్రాయిడ్ విశ్వాసము. అతి తక్కువ మందిలో ఇది యుక్త వయస్సులోకి కొనసాగి సమస్యలను సృష్టిస్తుంది.)

**oe'sophagus** **(ఇసాఫగస్)** *n* : that part of the alimentary canal from the mouth to the stomach, నోటి నుండి పొట్ట వరకు ఉండే ఆహార నాళము.

**'oestrogen** **(ఈస్ట్రజన్)** *n* : a harmone that developes and maintains female characteristics of the body, శరీరంలో స్త్రీత్వ లక్షణాలను పెంపొందించే హార్మోను.

**of,** ★★★ **(ఒఫ్ (అవ్))** *prep.* 1) used between two nouns, the second providing more information about the first, రెండు నామవాచకముల మధ్య రెండవది మొదటిదానిని గురించిన ఎక్కువ సమాచారము ఇచ్చుటకు వాడు పదము. 2) belonging to, యొక్క. 3) about, గురించి. 4) out of, లో. 5) called, అనెడు. 6) from, నుండి. 7) with, తో. 8) by, వలన. O. late = ఇటీవలి. O. old = పూర్వకాలమందు.

**off,** ★★★ **(ఆఫ్)** *adv.* 1) a grammaticalword used to indicate separation or distance between two points especially movement away from the speaker, from the usual position or condition, రెండు బిందువుల మధ్య వక్త నుంచి దూరముగా ఉన్నట్లు తెలుపుటకు ఉపయోగించు వ్యాకరణ పదము. 2) distant in time or space, అవతలి ప్రక్కనున్న, away; కాలము లేక స్థలమునందు దూరముగా ఉన్న. 3) away, మీద నుంచి, దూరమునకు, అవతలి ప్రక్కకు. 4) utterly, పూర్తిగా. Be o. = ఇక్కడ నిలువకపో. Be well o. = మంచిస్థితిలో నుండు, Be ill or badly o. = దుస్థితిలో నుండు, come o. = తప్పించుకొను, నెగ్గివచ్చు, జరుగు. *–interj.* 5) away, begone, పోపో. *–prep.* 6) away from, not on, from, out of, లేకుండ, విడిచి, దూరమున నుండి. 7) so as to stop or lessen, ఆపివేయుటకు లేక నిలిపివేయుటకు, తగ్గించుటకు వీలుగా. 8) subtracted from, ఒకదాని నుండి తీసివేయుటకు. 9) below the usual or normal standard of performance, మామూలుగా నిర్వహించు పరిస్థితి కంటె తక్కువగా జరుగు. 10) leading out of, దానినుంచి తొలగించు. *–adj.* 11) not connected, సంబంధము లేని. 12) not continued, కొనసాగింపు లేని. 13) stopped, ఆపివేయబడిన. 14) not at work, ఉపయోగములో లేక పనిలో లేనట్లు తెలుపు. 15) in error; wrong, తప్పుగా.

**of'fal,** **(ఒఫల్)** *n.* 1) the waste produced by any of various industrial processes, such as chips in milling wood or scraps of leather in trimming hides, rubbish, పనికిరానిది. 2) the waste parts of an animal, fish, or bird, that has been killed for food, wastemeat, చెడిపోయినమాంసము. 3) leavings, తినగా మిగిలిన లేదా వదిలేసిన ఆహారం.

**of-fence',** **(అఫెన్స్)** *n.* 1) the act of breaking the law; crime or sin, నేరము, తప్పు. 2) hurt, హాని. 3) a cause of wrongdoing, కోపము పుట్టించు కృత్యము. 4) umbrage, నేరము. 5) the act of offending; hurting someone's feelings,

తప్పిదము. 6) the act of attacking; being the one to attack rather than defend, ఎదుర్కొనుట. Give o. = కోపము తెప్పించు. Take o. = కోపము తెచ్చుకొను.

**offence or offense,** ★★★ **(అఫెన్స్)** *n.* 1) the breaking of a rule or law, etc, చట్టవిరుద్ధత, నియమమునకు లేక చట్టమునకు విరుద్ధముగా చేయుట. 2) a crime, నేరము. 3) any cause of anger, annoyance or displeasure, కోపము. 4) displeasure, annoyance or resentment, చిరాకు లేక అసంతోష కారణము. 5) an attack or assault, దాడి లేక దౌర్జన్యము. 6) *sport* those players in a team who take on the attacking role, క్రీడలు, ఒకజట్టుకు చెందిన క్రీడాకారులు. 7) attacking play. *give offence :* to cause displeasure or annoyance, ఎదురుదాడి చేయుట, తామే దాడిచేయు క్రీడా విధానము, అసంతోష కారణము కలిగించు లేక చిరాకు పుట్టించు.

**of-fence'less, (అఫెన్స్‌లెస్)** *a.* inoffensive, హాని చేయని.

**of-fend',** ★ **(అఫెన్డ్)** *vt.* 1) to hurt the feelings of, కోపము పుట్టించు. 2) make angry, displease, or pain, vex, కోపము తెప్పించు, చిరాకు కలిగించు, బాధ కలిగించు, విసిగించు. 3) pain, disturb, బాధించు, చికాకు చేయు. *–vi.* 4) cause dislike, అయిష్టత కలిగించు transgress; కోపము కలిగించు. 5) to sin against, wrong (a person), పాపముచేయు. 6) to violate, transgress (a law), అతిక్రమించి నడుచు, చట్టమును అతిక్రమించు.

**of-fend'er,** ★★ **(అఫెండర్)** *n.* 1) a person who offends, నేరస్థుడు. 2) wrongdoer, criminal, అపరాధి. 3) a person who does wrong or breaks a law, చట్టమును అతిక్రమించిన వ్యక్తి లేక నేరము చేసినవాడు.

**of-fen'sive,** ★ **(అఫెన్సివ్)** *a.* 1) annoying, కోపమును పుట్టించెడు. 2) disagreeable, అసహ్యమైన. 3) hurting; aggressive, హానిచేసెడు, ఉపద్రవకరమైన. 4) ready to attack, attacking, ఎదుర్కొనుటకు సిద్ధముగా ఉన్న, ఎదుర్కొనుచున్న. *–n.* 5) a position or attitude of attack, ఎదుర్కొను స్థితి లేక వైఖరి. O. smell = దుర్వాసన, an o. weapon = కొట్టెడు ఆయుధము. *opp.* to defensive weapon.

**of'fer,** ★★★ **(ఆఫ(ర్))** *vt.* 1) to hold out to be taken or refused, ఇయ్యబోవు. 2) put forward, present, tender, ఇయ్యజూపు. 3) undertake, (with *up*), యత్నపడు, చేయబోవు. 4) to present a sacrifice or offering as an act of worship, immolate, ఇచ్చు, సమర్పించు, బలియిచ్చు. 5) to present for sale, అమ్మకమునకు తయారుగా ఉంచు. *–vi.* 6) to present itself; occur, తటస్థించు, కనబడు, తోచు. 7) to make an offer or proposal, ఇష్టపడు. *–n.* 8) the act of offering, proffer, tender, ఇయ్యబోవుట. 9) a thing that is offered, ఇయ్యవచ్చినది. 10) proposal, ప్రార్థన, కోర్కె. 11) an attempt or show of intention, ప్రయత్నము.

**of'fering, (ఆఫరింగ్)** *n.* 1) that wh. is offered in worship, సమర్పణ, నైవేద్యము. 2) the act of giving something as an act of worship or devotion, బలి, ఉపహారము. 3) the act of one that offers, present, నజరు, కానుక. 4) stocks, bonds, స్టాకులు పత్రములు, ఇతర ధన వ్యవహారములను ప్రజలకు విడుదల చేయుటకు సిద్ధపరచు.

**ogee', (ఒజి)** *n.* 1) an S-shaped curve or line, కెరటమువలె కనబడునట్లు పోసినపోత ఏర్పాటు. 2) a molding with such a curve, cyma, ఈ విధముగా ఏర్పాటు చేసిన అచ్చు. 3) a diagonal rib or pointed arch, ogive, కర్ణము లేక ప్రక్క చార లేక పొడచుకొని వచ్చిన కమాను.

**o'give, (ఓజివ్)** *n.* 1) a pointed arch or window, (architecture), మీదికి కూచిగాపోయే ఆర్చి, కిటికీ. 2) a diagonal rib of a vault, ఐమూల బిగించిన బద్దీ. 3) (Statistics) a distribution curve in which the frequencies are comulative, తరచుదనములు, క్రమవిధానములో ఉన్న తరచుదనపు రేఖ.

**o'gle, (ఓగిల్)** *vt. & vi.* 1) to look at with desire; make eyes at, view with sideglances, దొంగతనముగా చూచు. *–n.* 2) a side-glance or look, ప్రక్కచూపు.

**ogre, (ఓగ(ర్))** *n.* a cruel monster, a hideous giant or monster in folklore and fairy tales that was supposed to eat people, రాక్షసుడు.

**oh, (ఓ)** *interj.* 1) a word used before a person's name in beginning to speak, అయ్యో! ఓహో!. 2) used to express a strong emotional reaction to something like surprise, shock, pain or extreme pleasure, తీవ్ర భావావేశము వ్యక్తీకరించు పదము.

**oil,** ★★★ **(ఆయిల్)** *n.* any one of several kinds of fatty or greasy liquids that are lighter than water, that burn easily, and that will not mix or dissolve in water but will dissolve in alcohol, any unctuous combustible substance, నూనె, చమురు,




తైలము. O. of vitriol = గంధక ద్రావక, *–vt.* smear or rub with oil. నూనెపూయు.

**oil-cake, (ఆయిల్‌కేక్)** *n.* a mass of cottonseed, linseed, coconut meat, or other residue, from which the oil has been pressed, గానుగపిండి.

**oil'cloth', (ఆయిల్‌క్లాత్)** *a.* a cloth made water proof by coating it with paint or oil, used to cover tables, shelves, walls, or floors, painted canvas, ఒక విధమైన రంగుగుడ్డ.

**oil-color, (ఆయిల్ కల(ర్))** *n.* 1) a paint made by mixing pigment with oil, నూనెతో కలిసిన రంగు. 2) oil paint, తైలవర్ణ పదార్థము.

**oil'man, (ఆయిల్‌మాన్)** *n.* an owner, administrator, worker, or other person engaged in the business of producing or selling oil, తైలికలవాడు, గాండ్లవాడు, తైలికుడు, నూనె వ్యాపారి.

**oil-mill, (ఆయిల్‌మిల్)** *n.* a mill for extracting oil, నూనె, గానుగ.

**oil-monger, (ఆయిల్ మాంగ(ర్))** *n.* a dealer in oils, తెలికలవాడు.

**oil-paint, (ఆయిల్ పెయింట్)** *n.* 1) oil-colour, నూనె కలిపిన రంగు. 2) paint made by grinding or mixing a pigment with oil, తైలవర్ణ పదార్థము.

**oil'painter, (ఆయిల్ పెయింటర్)** *n.* somebody who paints pictures with oil colours, నూనె కలిసిన రంగు లతో చిత్తరువులు వ్రాయువాడు, తైలవర్ణ చిత్రకారుడు.

**oil-painting, (ఆయిల్ పెయింటింగ్)** *n.*1) a picture painted with oil colors, usually on canvas, నూనె కలిసిన రంగులతో చిత్తరువులు వ్రాయు విద్య. 2) a painting done in oil-colours, నూనె కలిపిన రంగులతో వ్రాసిన చిత్రము. 3) the art or action of painting with oil colors, నూనె రంగుల చిత్రము.

**oil-press, (ఆయిల్‌ప్రెస్)** *n.* oil-mill, an apparatus for expressing oil, as from fruits or seeds, గానుగ.

**oil-stone, (ఆయిల్ స్టోన్)** *n.* a kind of whetstone, a fine-grained stone which is oiled and used for sharpening tools, (పనిముట్లను) నూతెడి ఱాయి.

**oil-tree, (ఆయిల్ ట్రీ)** *n.* tree giving castor seeds, ఆముదపు చెట్టు.

**oil'y, (ఆయిలి)** *a.* 1) containing oil, జిడ్డుగల. 2) greasy.

**oink (ఆయ్‌న్క్)** *vi* : grunt like a pig, పంది వలె గురగుర శబ్దము చేయు.

**oint'ment, (ఆయింట్‌మెంట్)** *n.*1) unguent, తైలము. 2) a substance made from oil or fat, often containing medicine, used on the skin to heal, soothe, or beautify, or to make it soft, లేపన పదార్థము.

**ok/okay, ★★★ (ఓకే)** *inter.* 1) used to indicate agreement to or approval of what somebody said or did, సరే. 2) used at the end of a statement to inquire whether somebody has understood and argues with or approves of what was said, అంతేనా.

**okra, (ఓక్రా)** *n.* a tall tropical Asian plant cultivated in warmer regions for its edible usually green pods that are about as long as a finger, lady's fingers, బెండకాయ లేక చెట్టు.

**old, ★★★ (ఓల్డ్)** *a.* 1) not young; having been for some time; aged, ముసలి, వృద్ధు. 2) ancient, ప్రాచీనమైన. 3) not new; not recent, పూర్వకాలపు. 4) not new or fresh, weakened by use, ప్రాత, జీర్ణమైన, బలముచెడిన. 5) obsolete, ఇప్పుడు వాడుకలో లేని. 6) experienced, అనుభవముగల. Grow o. = వృద్ధుడయ్యే, o. age = వృద్ధాప్యము, o. lady = వృద్ధ స్త్రీ, o. man = వృద్ధుడు, Eight years o. = ఎనిమిది సంవత్సరములవాడు.

> **Note :** *old*, *elderly* and *aged* mean the same of having lived a long time.
> *old* suggests nearing the end of life.
> *Elderly* suggests having the experience and dignity of age, generally past middle age.
> *Aged* suggests the infirmities of old age.

**old-fash'ioned, ★★ (ఓల్డ్‌ఫ్యాషన్డ్)** *a.* 1) from the remote past, ప్రాచీన కాలమునకు చెందిన. 2) made or produced or originating many years ago and still in existence, ఎప్పుడో పుట్టిన, మొదలైన. 3) elderly and wise, పెద్దవాడైన. 4) antiquated, of an old fashion; out of fashion, పూర్వకాలపు మాదిరిగానున్న. 5) keeping to old ways or ideas, ప్రాచీన, పురాతన. 6) annoying familiar especially as a result of repetition; విసుగు పుట్టించేంతగా అలవాటైన. 7) reduced through erosion and weathering, అరిగిపోయిన.

**oldie, (ఓల్డీ)** *n.* something old, especially an old popular song, పాతది, పాతపాట.

**old'ish, (ఓల్డిష్)** *a.* somewhat old, no longer young, కొంచెము ముసలియైన.

**old'ness, (ఓల్డ్‌నెస్)** *n.* 1) elderly age, ముసలితనము, ముదిమి. 2) old age, పాతదనము.

**old wive's tale, (ఓల్డ్‌వైవ్స్‌టేల్)** *n.* a traditional belief or story, passed down by word of mouth that is now considered untrue or superstitious, పేదరాశి పెద్దమ్మ కథ.

**o'le-ag'inous, (ఓలియాజినస్)** *a.* 1) containing or producing oil, చమురుగల. 2) oily, having the nature or properties of oil, oily, greasy;

నూనెవంటి, similar to oil in nature or consisting, నూనెగల. 3) unpleasantly eager to please, charm or be of service to people, కాస్త పూసు కోమంటే ఒళ్ళంతా పూసుకునే.

**o'le-an'der,** **(ఓలియాండ(ర్))** *n.* a poisonous evergreen shrub with fragrant red, pink, white, or purple flowers, గన్నేరు చెట్టు.

**o'le-if'erous,** **(ఓలిఫెరస్)** *a.* producing oil, నూనె వచ్చెడు.

**o'leograph,** **(ఓలియోగ్రాఫ్)** *n.* a chromolithograph made on canvas with oil colours to look like an oil painting, chromo-lithograph, ఒక విధమైన నూనె కలిసిన రంగులతో వ్రాసిన చిత్రము.

**oleometer,** **(ఓలియోమీట(ర్))** *n.* a hydrometer for testing the purity of an oil by means of its density, తైలశుద్ధతా మాపకము.

**oleoresin,** **(ఒలియెరెజిన్)** *n.* a natural or prepared mixture of resin in oil, such as that obtained from a plant by means of a volatile solvent, సాంబ్రాణి.

**olfaction,** **(ఒల్ఫాక్షన్)** *a.* 1) the sense of smell, ఘ్రాణశక్తి. 2) the smelling of something, వాసన చూచుట.

**olfactometer,** **(ఒల్ఫ్యాక్టోమీట(ర్))** *n.* an instrument for measuring the keenness of somebody's sense of smell, ఘ్రాణశక్తిని కొలుచు మాపకము.

**o'l-fac'tor,** **(ఒల్ఫ్యాక్ట(ర్))** *n.* the smelling organ, వాసన చూచు అవయవము.

**ol-fac'tory,** **(ఒల్ఫ్యాక్టరి)** *a.* 1) pert. to the sense of smell, of smell, having to do with smelling, ఘ్రాణేంద్రియ సం., 2) The nose is an olfactory organ,-*n.* ఘ్రాణేంద్రియము, ముక్కు

**o-lib'anum,** **(ఒలిబానమ్)** *n.* frankincense, a fragrant gum resin from certain Asiatic or African trees of the same family as myrrh. It gives off a sweet, spicy odor when burned, సీమసాంబ్రాణి.

**oligae'mia,** **(ఒలిగ్యామియా)** *n.* abnormal deficiency of blood, పాండురోగము, నెత్తురు అమితముగా క్షీణించి ఉండుట.

**ol-igar'chy,** **(ఒలిగార్కి)** *n.* 1) a form of government in which a few people have the ruling power, కొందఱు పెద్ద మనుష్యులు కూడి చేయు రాజ్యాధిపత్యము. 2) the ruling few, అల్ప సంఖ్యాకుల ప్రభుత్వము. 3) any organization, such as a business or a church, having an administration controlled by a few people, కొద్దిమందికి గల అధికారము.

**o'lic,** **(ఒలిక్)** *n.* 1) a savoury dish of different sorts of meat and vegetables, మాంసము, కూరగాయలు కలిసిన భోజన పదార్థము. 2) a literary miscellany, వివిధ రచనలు కలిసిన గ్రంథములు.

**'oli'gopoly** **(ఆలిగాపలి)** *n* : a state of limited competition between a small number of producers or sellers, కొద్దిమంది ఉత్పత్తిదారులు లేక అమ్మకందారుల మధ్య ఏర్పడే పరిమితమైన పోటీ స్థితి, పరిమిత స్వామ్యం.

**ol'ive,** ★ **(ఆలివ్)** *n.* 1) a kind of evergreen tree with gray-green leaves. It is grown for its fruit and also for its wood, ఒక విధమైన సీమ చెట్టు. O. branch = శాంతి చిహ్నము, a symbol of peace; 2) a yellowish green; olive green, లేత పసుపుఛాయగల ఆకు పచ్చరంగు. 3) a yellowish brown, olive brown, లేత పసుపు ఛాయగల గోధుమరంగు.

**ol'lapo-dri'da,** **(ఒలపోడ్రిడా)** *n.* 1) a stew made from fresh and smoked meats, chicken, chickpeas, onions, garlic, a variety of green vegetables, and seasonings, బహుపదార్థ కదంబము, దప్పళము, అన్ని పదార్థముల పులుసు. 2) a miscellaneous mixture or assortment of things, అన్నింటి మిశ్రమము.

**o'lympia** **(ఒలంపియ)** *n* : the Northeast part of Greece where Mount Olympus is situated, గ్రీసులో ఒలింపస్ పర్వత శిఖరం ఉన్న ఈశాన్య ప్రాంతము. [Mt. Olympus was the originating place of ancient Greek Athletic Meet in which many nations took part. Even now the world olympic games are started with the lighting of the first torch at Mount olympus and then carried to the place where the olympic games are to be held.]

**olympic games** - *n;* (world games meet held every four years in a chosen city of the world)

**olympiad** - *n;* (any international contest like Maths Olympiad, Chess Olympiad etc.,)

**Olympian** - *adj;*

**Olympus** - *n;* (the home of the Gods)

**om, aum,** **(ఓమ్)** *n.* a sacred syllable that is chanted in Hindu and Buddhist prayers and mantras. It is symbolic of creation, destruction and preservation or of the primary trinities of Hinduism or Buddhism, ఓమ్,పవిత్ర మంత్రస్వరము.

**om'elet (or) omelette,** **(ఆమ్లెట్)** *n.* a dish consisting of eggs beaten up with milk or water, fried or baked in a shallow pan, and folded over, గ్రుడ్లతో చేయు ఒక విధమైన ఆహారము (అట్టు).




**ombudsmen,** **(అంబుడ్జ్‌మన్)** *n.* 1) somebody responsible for investigating and resolving complaints from consumers or other members of the public against a company, institution or other organization, ప్రభుత్వమునకు చెందని పరిశోధకుడు. 2) a government official responsible for impartially investigating citizens' complaints against a public authority or institution and trying to bring about a fair settlement, ప్రభుత్వ ఉద్యోగి.

**o'men,** **(ఓమెన్)** *n.* 1) a sign of what is to happen; object or event that is believed to mean good or bad fortunem, శకునము. 2) prophetic meaning. foreboding, చెడు శకునమును నివారించవలెనని ఆశించు వాక్యము. – *vt.* 3) to indicate the future course of events relating to something, ఒకదానిని గురించిన భవిష్యత్తును ఆశించు పలుకు. Good o. = శుభ శకునము, Bad o. = దుశ్శకునము.

**o'mened,** **(ఓమెన్డ్)** *a.* 1) containing an omen, శకునముగల. 2) preceded by or attended with omens, శకునములు ఆశించుచు పలుకబడిన.

**o-men'tum,** **(ఓమెన్టం)** *n.* a fold of the peritoneum connecting the stomach with certain of the other viscera. The great omentum is attached to the stomach and enfolds the transverse colon; the lesser omentum lies between the stomach and the liver, ప్రేగులుండు తిత్తి.

**om'inous,** **(ఒమినస్)** *a.* 1) suggesting or indicating something in the future, prognostic, రాబోవు శుభాశుభములను సూచించెడు. 2) inauspicious, of bad omen; unfavorable; threatening, అశుభ సూచకమైన.

**om'inously,** **(ఒమినస్‌లీ)** *adv.* 1) of bad omen, అశుభ సూచకముగా. 2) unfavorable, threatening, అపశకునముగా.

**o-mis'sible,** **(ఒమిజబుల్)** *a.* 1) that can be omitted, fit to be omitted, విడిచిపెట్టదగిన. 2) able to be left out or left undone, చేయక వదలివేయతగిన.

**o-mis'sion,** ★ **(ఒమిషన్)** *n.* 1) the act or fact of omitting or state of being omitted, neglect or failure to do, విడిచిపెట్టుట, ఆకృతం. 2) a thing omitted or something that has been delibarately or accidentally left out or not done, లోపము, వదలిపెట్టి వేయబడినట్టిది.

**o-mis'sive,** **(ఒమిసివ్)** *a.* that which is left out or left undone, characterized by omission, omitting, విడిచిపెట్టెడు లేక చేయక వదలి వేసిన.

**o-mit',** ★★ **(ఒమిట్)** *vt.* 1) to leave somebody or something out, విడిచిపెట్టు. 2) to fail to include or mention somebody or something either deliberately or accidentally, leave out, వదలివేయు, మాను, తప్పు. 3) to fail to do, పనిని చేయుటలో విఫలమగు. 4) neglect, అలసత్వము వహించు. 5) to let go, పోనిచ్చు. 6) lay aside, ప్రక్కకు నెట్టు.

**synonyms :** drop, eliminate, neglect.
**antonyms :** add, improve, include.

**om'nibus,** **(ఒమ్‌నీబస్)** *n.* 1) a large bus like vehicle with seats inside and sometimes also on the roof, bus, పెద్దబండి. 2) a volume of works by a single author involving the same main character or on the same subject previously published separately, అనేక రకముల పుస్తకములున్న పెద్ద పుస్తకము. 2) a single continuous broadcast containing of several radio or television programmes previously broadcast separately, అనేక కార్యక్రమాలను ఒకటిగా ప్రసారము చేయు. – *adj.* 3) bringing many different things together as a single unit, అనేక విధములైన విషయములు గల.

**omnibus survey,** **(ఒమ్‌నీబస్ సర్వే)** *n.* a survey in which data on a wide variety of subjects is collected during the same interview, ఒకే సర్వేక్షణలో అనేక విషయములపై సమాచారము సేకరించుట.

**omnicompetent,** **(ఒమ్నికాంపిటెంట్)** *adj.* 1) able to deal successfully with any task or situation, అనేక విధములుగా సామర్థ్యముగల. 2) competent to judge or try any kind of case, చట్టబద్ధమైన అన్ని అధికారములతో.

**omnidirectional,** **(ఒమ్నిడైరక్షనల్)** *adj.* able to transmit or receive radio or sound waves

in or from any direction, అన్ని దిశల నుంచి రేడియో తరంగములను గ్రహించు లేక ప్రసారము చేయగల.

**om'ni-fa'rious, (ఒమ్నిఫేరియస్)** *a.* of all varieties, of all forms, varieties, or kinds, నానావిధములుగా ఉన్న.

**om-nif'ic or ominificent, (ఒమ్నిఫిక్, ఒమ్నిఫిసెంట్)** *adj.* 1) creating all things, all creating, సర్వమును సృష్టించెడు. 2) with unlimited power to create, సృష్టించటంలో హద్దులేని శక్తిగల.

**om'niform, (ఒమ్నిఫామ్)** *a.* 1) having every shape, of all forms or shapes, అన్ని ఆకారములు గల. 2) taking any form or shape, ఆకారము, రూపమునైనను పొందగల.

**om'ni-parity, (ఒమ్నిపారిటి)** *n.* general or universal equality, సర్వ సమానత్వము.

**om-nip'otence, om-nipo'tency, (ఒమ్నిపొటెన్స్, ఒమ్నిపొటెన్సీ)** *n.* 1) complete power, unlimited power, సర్వశక్తిత్వము. 2) infinite or unlimited power, అనంతశక్తి. 3) almighty power, almightiness, సర్వశక్తివంతము సర్వశక్తిమయము.

**om-nip'otent, (ఒమ్నిపొటెంట్)** *a.* 1) having all power; almighty, సర్వశక్తిగల. 2) having very great power or influence, సర్వశక్తియుతుడు, ప్రభావశాలియైన. 3) capable of anything, utter, దేనికైనను సమర్థుడైన. The O. = ఈశ్వరుడు.

**om'ni-pres'ence, (ఒమ్నిప్రజెన్స్)** *n.* present every where at the same time, సర్వవ్యాపకత్వము.

**om'ni-pres'ent, (ఒమ్నిప్రెజెంట్)** *n.* 1) present everywhere at the same time, ubiquitous, సర్వవ్యాపియైన. 2) found everywhere, అంతటా నిండిఉన్న.

**om-nis'cience, (ఒమ్నిషియన్స్)** *n.* 1) knowledge of all things whether real or apparent knowlede, సర్వజ్ఞత్వము. 2) complete or infinite knowledge, సర్వజ్ఞానము లేక అనంతజ్ఞానము.

**om-nis'cient, (ఒమ్నిసియంట్)** *n.* 1) knowing or seeming to know everything, సర్వజ్ఞుడైన, సర్వసాక్షి యైన. 2) having complete or infinite knowledge, సర్వజ్ఞానమును, అనంత జ్ఞానమును కలిగియున్న.

**omnivore, (ఒమ్నివో(ర్))** *n.* 1) an animal that will feed on any kind of, many different kinds of food, including both plants and animals, అన్నింటినీ తిను జంతువు. 2) somebody who has very wide interests and will read, study or generally absorb anything that is available, అనేక ఆసక్తులు కలవ్యక్తి.

**om-niv'orous, (ఒమ్నివోరస్)** *a.* 1) eating every kind or many different kinds of food including both plants and animals, సర్వమును భక్షించెడు. 2) eating both animals and vegetable food, శాకాహార మాంసాహారములను భుజించు. taking in everything, fond of all kinds, అన్నింటియందును ఆసక్తిగల.

**om'nium, (ఒమ్నియమ్)** *n.* 1) stock exchange term, for the aggregate value of the different stocks in which a loan is funded. O. gatherum, యావత్తు మూలధనము యొక్క విలువ. (coll) = a miscellaneous collection of things or persons; 2) a miscellaneous collection; confused mixture, అన్ని రకముల వసూళ్ళు.

**om-phal'ic, (ఒమ్ఫాలిక్)** *a.* of or pertaining to the naval, or relating to the centre, నాభి, బొడ్డు సం., లేక శరీరముపైగల మధ్యస్థానము నుంచి.

**on, ★★★ (ఆన్)** used to describe some thing in a position above and in contact with the surface of something else. *prep.* 1) above and supported by, మీద, పై. 2) of, about, గురించి. 3) at, during, అందు, న. 3) close to, near, దగ్గర. 4) against, upon, మీద, పైన. 5) by means of, by the use of, దాని వలన, ఉపయోగముచేత. 6) at the time of, during, ఆ సమయమున, అప్పుడు. 7) for the purpose of, ఆ కారణము చేత. o. high = ఉన్నత స్థలమందు. o. the alert = జాగ్రత్తగా, o. purpose = కావలెనని, o. oath = ఒట్టువేసికొని. –*adv.* ముందుకు, forward; పైగా, further; ఇంకా, మీద, above. And so o. = ఈ ప్రకారము, ఇవి మొ. Go o. = పైన పొమ్ము లేక కానిమ్ము. o. foot = కాలినడకను, o. the left = వామ భాగమున, o. all sides = సర్వదిశలయందు, o. his arrival = వాని ఆగమన సమయమున, o. hearing his speech = అతని ఉపన్యాసము వినినప్పుడు, A work o. morals = నీతి గ్రంథము. o. & o. = అంతకంతకు. Have clothes o. = వస్త్రధారణమొనర్చు.

**o'nanism, (ఒనానిజమ్)** *n.* 1) masturbation, self pollution, హస్తప్రయోగము ద్వారా లైంగిక తృప్తి. 2) sexual intercourse stopped suddenly before ejaculation, మైథున సమయమున స్కలనానికి ముందు హఠాత్తుగా ఆపివేయుట.

**on board, (ఆన్ బోర్డ్)** *adj.* carried or available on an aircraft, ship or other vehicle or vessel, విమానము, బస్సు లేక ఇతర రవాణా వాహనముపై ప్రయాణము ఎక్కు.

**once,** ★★★ **(వన్స్)** used to indicate that something happened or was the case at sometime in the past. *adv.* 1) one time, ఒకసారి. 2) on one occasion only, ఒకమాటు. 3) at one time in the past; formerly, పూర్వమొకప్పుడు. 4) even a single time, ever, ఒకానొకప్పుడు. 5) at some future time, ఒకానొక రాబోవు కాలంలో. 6) happening when or whenever something else has happened, వెంటనే. 7) indicating that a number is multiplied by one, ఒకసారి గుణించు. 8) distant by one place or degree. At o, ఒక దశలో, ఒక స్థాయిలో. 9) immediately, తక్షణమే. 10) at the same time, ఒక్కమాటే. 11) all at once, అంతా ఒక్కసారే.

**once over, (వన్స్ ఓవ(ర్))** *n.* a rapid inspection or examination of somebody or something, త్వరగా చేయు పరీక్ష లేక పరిశీలన.

**on'cology (ఆన్‌కాలజి)** *n* : study and science of tumours, శరీరంలో ఏర్పడే గడ్డలకు సంబంధించిన అధ్యయన శాస్త్రము.

**one,** ★★★ **(వన్)** a grammatical word indicating a single thing or unit and not two or more. *a.* 1) a single person or thing indicated, single, ఒక. 2) united, ఏకమైన. *–n. & indef. pron.* 3) the first and lowest whole number, ఒకటి. the number ఒకడు, *(m)*, ఒకతె, (f), ఒకటి *(new)* o-e's self = తాను,తనను, o. and all = అందఱును. o. another = పరస్పరము, Every o. = ప్రతివాడు. They are at o. = వారు ఒక్క అభిప్రాయము కలిగి ఉన్నారు. o. by o. = ఒకటి తరువాత ఒకటి, Little o.s = బిడ్డలు.

**one act, (వన్‌యాక్ట్)** *n.* a play that consists of only one act, ఏకాంకిక.

**one another,** ★★ **(వన్‌యనద(ర్))** *pron.* each of several members of a group to the others, ఒకరికి ఒకరు.

**one dimensional, (వన్ డయిమెన్షనల్)** *adj.* 1) existing in or possessing only one dimension, ఒక పరిమాణములోనే. 2) presenting or perceiving only the most superficial aspects of something, లోతు లేకపోవుట.

**one-eyed, (వన్ అయిడ్)** *a.* 1) having only one eye, ఏకాక్షియైన. 2) blind in one eye, ఒక కన్నులో అంధత్వము.

**one-hose, (వన్‌హోస్)** *adj.* 1) a small dull and insignificant, చిన్నది, విసుగు పుట్టించేది. 2) fielding only one candidate or competitor who is likely to win, ఒకడే గెలువగలిగిన విజేత గాగల.

**one'ness, (వన్‌నెస్)** *n.* 1) the quality of being one in number or the only one of its kind as opposed to many, singleness, ఏకత్వము, ఒకటిగా ఉండుట. 2) the quality of being the same in kind; sameness, identity, ఒకే రకముగల, ఒకే విధమైనది. 3) the fact of forming one whole, unity, union, ఒకటే మొత్తము ఏర్పడగలిగినది. 4) agreement in mind, feeling, or purpose, harmony, త్రికరణ శుద్ధిగా ఏకరూపతగా ఉండుట.

**onei'romancy, (వనెయిరామన్సీ)** *n.* 1) art of divining dreams, divination by dreams, స్వప్న ఫలము చెప్పే విద్య. 2) the practice of divining the future through the interpretation of dreams, కలల ద్వారా భవిష్యత్తును వివరించే విద్య.

**on-e-rous, (ఓనరస్)** *a.* 1) burdensome, hard to take or carry, oppressive, troublesome, భారమైన, బరువైన. 2) (Law) involving obligations that are more disadvantageous than advantageous, లాభం కంటే నష్టం ఎక్కువ కలిగించే తప్పనిసరి పరిస్థితులుగల.

***synonyms* :** demanding, formidable, laborious.

***antonyms* :** easy, light, mild.

**one'self',** ★ **(వన్‌సెల్ఫ్)** *pron.* 1) one's own self; తనను, used as pronoun, the reflexive form of 'one' meaning a person's ownself, తాను. 2) used to indicate that something is done without help or interference from others, ఇతరుల సహాయము లేకుండా తనకు తానే. 3) your usual self or normal self, తానే.

**one'-sid'ed, (వన్‌సైడిడ్)** *a.* 1) seeing only one side of a question, partial, unfair, prejudiced, ఒక పక్షమైన. 2) partial, unjust, unfair, పక్షపాతము గల. 3) having but one side, ఏక పక్షపాతియైన. 4) having one side larger or more developed than the other,ఇంకొక వైపు కంటే కేవలము ఒక పక్షముననే ఎక్కువగా పెరిగిన. 5) (Law) involving but one side, unilateral, ఏకపక్ష, ఒక పక్షమే వహించిన.

**one-upmanship (వన్‌అప్‌మన్‌షిప్)** *n* : the art and skill of gaining advantage over one's opponent, ప్రత్యర్థిపై కనీసం ఒక పాయింటు అయినా అధికంగా సంపాదించే నేర్పు, నైపుణ్యము.

**on'go'ing, (ఆన్‌గోయింగ్)** *n.* 1) going on, ముందుకు పోవుట. 2) progress, సాగిపోవుట. *–a.* 3) continuous, ముందుకు సాగెడు. 4) uninterrupted, ఆపులేని. 5) having existed or been in progress for sometime and continuing to do so,

ఇంతకు ముందుండి ఇప్పటి వరకు జరుగుతూ, ఇక ముందు ఉండగల.

**on'ion,** ★★ **(అనియన్)** *n.* 1) the bulb of a plant eaten raw or used in cooking. It has a sharp, strong smell and taste. The bulb is formed of concentric layers of modified leaves, నీరుల్లి, ఎఱ్ఱఉల్లిగడ్డ. 2) any plant related to the onion, ఉల్లిజాతికి చెందిన మొక్క ఏదైనా.

**on'-look'er,** **(ఆన్‌లుక(ర్))** *n.*someone who watches and does not take part; an observer, ప్రేక్షకుడు, చూస్తూ ఉండేవాడు, ఎటువంటి జోక్యం కలిగించుకోకుండా కేవలం చూడటం మాత్రం చేసేవాడు, శ్రద్ధగా చూచేవాడు.

**on'ly,** ★★★ **(ఓన్‌లీ)** an adverb used to indicate the one thing or person that solely or exclusively happens or is involved in a situation. *a.* 1) one and no more, ఏకమైన, ఒకటేయైన. 2) by itself or themselves; sole or single, one alone, single (as an o. child), ఒకడేయైన. 3) best, finest, అత్యుత్తమమైన. –*adv.* 4) merely, మాత్రము. 5) just, solely, exclusively, but, కేవలము. 6) used to indicate a surprising or unpleasant event that happens immediately after the one mentioned, వెంటనే జరిగిన ఒక సంఘటనను తెల్పుటకు. –*conj.* 7) except that, but, మాత్రమే, కాని. 8) but then, it must be added that,అయినప్పటికి, అంతే కానప్పటికి.

**onol'ogy,** **(ఒనాలజి)** *n.* foolish talk, తెలివి తక్కువమాట, అవివేక ప్రసంగము.

**on'omat'opae'ia,** **(ఒనమ్యాటాపియా)** *n.* 1) an imitative word, అనుకరణము, ధ్వన్యనుకరణ శబ్దము. 2) the formation of a name or word by imitating the sound associated with the thing designated, or action in question, as in buzz, hum, cuckoo, hiss, slap, splash, శబ్దములన్నియు అనుకరణమువలననే పుట్టినవను సిద్ధాంతము.

**onomatopoeic,** **(ఒనమ్యాటాపోయిక్)** *adj.* imitative of the sound associated with the thing or action denoted by a particular word, ధ్వన్యనుకరణయుత.

**on'set', on-slaught,** ★ **(ఒన్‌సెట్, ఒన్‌స్లాట్)** *a.* 1) attack, assault,పైబడుట, తాకుడల. 2) the beginning or start of something especially of something difficult or unpleasant, అవాంఛనీయమైనది లేక క్లిష్టమైన సంఘటనకు మొదలు. 4) an initial attack or assault in battle, ఆరంభ సైనికచర్య.

**'onto** **(ఆన్‌టు)** *prep* : to a position on or upon, పై భాగం మీదకు. (eg : *Throw the ball onto the roof.*)

> **Note :** *Onto* almost means on to but it is only a single preposition. When on to is used, on is an adverbial and to is prepositional in function.
> eg : *He goes on to the next proposition.* This distinction should be kept in mind in using *onto.*

**ontogenesis,** **(ఒన్‌టోజెనెసిస్)** *n.* (Biology) the development of an individual organism from a fertilized ovum to maturity as against with the development of a group or species, or the history of its development,వ్యక్తి జీవిత పరిణామము, వ్యక్త్యంగజనిత పరిణామము.

**on-tol'ogy,** **(ఆన్‌టాలజి)** *n.* 1) the branch of philosophy that deals with the nature of reality, సత్వ విచారము. 2) the most general branch of metaphysics concerned with the natural of being, ఉనికిని గురించి తెలుపుశాస్త్రము. 3) a particular theory of being, సత్వము లేక ఉనికిని అధ్యయనము చేయు శాస్త్రము.

**on'us,** **(ఓనస్)** *n.* 1) a burden, responsibility or duty; నింద, the blame for something, జవాబుదారి. 2) the burden of proof or responsibility for acting in a legal proceeding, నిదర్శనము లేక కార్యవర్తనములు చూపు బాధ్యత.

**on'ward,** ★★ **(ఆన్‌వడ్)** *adv.* 1) toward the front, further on, on, ముందుకు, forward, ముందటికి, పైగా. 2) at a position in advance, ముందుగా గల ఒక స్థానమునకు. –*a.* 3) moving ahead towards a point or position ahead in spac, time or development, ముందుకు పోయెడు.

**Acronyms** are words of names formed by combining the first letters of words in a phrase. Eg. **SCUBA** comes from **S**elf-**c**ontained **u**nder water **b**reathing **a**pparatus

**Antonyms** are words with opposite meanings. Sweet and **bitter** are antonyms.

**Eponyms** are words based on or derived from a person's name. Eg: the word **diesel** was named after Roudolf **Diesel,** who invented the **diesel** engine.

**Heteronyms** are words with indentical spelling but different meanings and pronunciations. Eg: **bow** and arrow, and to **bow** on stage.

**Homonyms** are words that sound a like (and are sometimes spelled alike) but name different things. **Die** (to stop living) and **dye** (color) are homonyms.

**Pseudonyms** are false names or pen names used by author. The word comes from Greek **pseud** (false) and **onym** (name). Mark Twain is a pseudonym for Samuel Langhorne Clemens.

**Synonyms** are words with the same or similar meanings. **cranky** and **grumpy** are synonyms.

**o'nyx, (ఒనిక్స్)** *n.* a variety of quartz with straight bands of different colors and shades. It is a semiprecious stone used in making cameos, ఒక విధమైన మణి, సులిమాను.

**'oocyte (ఓవసైట్)** *n* : an undeveloped ovum in an ovary, అండాశయములో పరిణితి చెందని అండము.

**oodles, (ఊడిల్స్)** *n.* 1) abundance, సమృద్ధి. 2) large amount or number of something unlimited quantities, heaps, loads, ఎక్కువ సంఖ్యలో ఉండిఉన్న.

**oomph (ఊమ్ఫ్)** *n* : 1) energy, enthusiasm, శక్తి, ఆకర్షణ 2) sexual appeal, లైంగిక ఆకర్షణ.

**oops (ఊప్స్)** *inter* : expressing surprise or apology on making an obvious mistake, తెలిసి కూడా చేసిన తప్పుకు ఆశ్చర్యము, క్షమాపణ చెప్పుకొనే పదము.

**ooze, (ఊజ్)** *vi.* 1) to exude or pass out a liquid substance slowly through small openings; leak out little by little, especially quietly, కాఱు, స్రవించు. 2) to give forth moisture little by little, కొద్దికొద్దిగా చెమ్మ ఉర్లు. —*vt.* 3) to give out slowly, make by oozing, exude, కాఱునట్లు చేయు. –*n.* 4) a liquid used in tanning leather, obtained as an infusion especially from the bark of oak and sumac, soft mud, పలుచని బురద. 5) a gentle flow, something that oozes, కాఱుట.

**oozing, (ఊజింగ్)** *n.*1) exuding of a liquid substance slowly and in small quantity or flowing, leaking out, కాఱుట. 2) leakage, కాఱినది. 3) possessing a quality in abundance or expressing an emotion intensely or over powering way, తీవ్రమైన భావోద్వేగమును వెడలకక్కుట.

**ooz'y, (ఊజి)** *n.* 1) wet and muddy, muddy and soft, slimy, బురదగానున్న. 2) dripping, మెల్లగా కారెడు. –*adj.* 3) leaking moisture, చెమ్మ ఊరు. 4) wet and muddy, బురదగా చెమ్మగా ఉన్న.

**o'pac'ity, (ఒపసిటి)** *n.* 1) the quality or condition of being opaque, వెలుగును చొరనియ్యని గుణము, అస్వచ్ఛత, కాంతి నిరోధకత. 2) being impervious to light, darkness, కాంతిని చొరనివ్వని. 3) the quality or condition of being impervious, as to heat or sound, మబ్బు, కిరణ నిరోధకత.

**o-pal, (ఒపల్)** *n.* 1) a non-crystalline variety of silica that can be almost any colour and contains varying amounts of water, ఒక విధమైన రాయి. 2) a piece of one of the non - crystalline variety of opal used as a gemstone. Opals are somewhat like quartz, ఒక రకమైన విలువగల రాయి.

**o'palescence, (ఒపల్‌సెన్స్)** *n.* a play of colors like that of an opal or display of shimmering milky colours, ఉపలకాంతి.

**o-paque, (ఒపెక్)** *a.* 1) not letting light through so that images can not be seen through; not transparent, వెలుగు చొరనియ్యని. 2) dull and without lustre, మందమైన,అస్వచ్ఛమైన. 3) not conducting energy or radiation, as heat, sound, or electricity, కిరణఅభేద్యమైన. 4) not shining, dark, dull, కాంతివిహీనమైన, చీకటిగానున్న. 5) hard to understand, obscure, అర్థముకాని, అస్పష్ట వివరణగల.

**synonyms :** cloudy, dull, obscure.
**antonyms :** clear, intelligible, transparent.

**opeido'scope, (ఒపిడొస్కోప్)** *a.* especially a device for projecting an enlarged image of an opaque object such as a printed page or a photograph on to a screen using reflected light, కాంతి కిరణముల పరావర్తనం ద్వారా కాంతి నిరోధక పదార్థముల ప్రతిబింబమును చూపు.

**o'pen, ★★★ (ఓపన్)** *a.* 1) not shut; not closed or locked; letting (anything or anyone) in or out, తెఱచియున్న. 2) not secret, బాహాటముగానున్న, బయలుగానున్న, వెల్లడియైన. 3) frank and honest, candid, నిష్కపటియైన. 4) unfold, వికసించిన. An o. question. = వివాదాస్పదమైన విషయము, –*vt.* 5) uncover, తెఱచు, విప్పు. 6) unfastened from a locked or closed position, unlock, బీగము మొ.తీయు. 7) begin, ఆరంభించు. 8) establish, స్థాపించు. 9) reveal, బహిరంగపఱచు. 10) unfold, వికసింపజేయు. –*vi.* 11) expand, unfold, తెఱచుకొను, వికసించు.

12) to move apart or move the lips or eye lids apart, కంటిరెప్పలను లేక పెదవులను విడదీయు. 13) to start something formally, ఒక విధానమును ప్రారంభించు. 14) to start being shown to or perform for the general public for the first time, ప్రజలకు చూపుట ఆరంభించు.

**synonyms :** available, evident, plain.
**antonyms :** closed, indistinct, shut.

**o'pen-eyed, (ఓపన్అయిడ్)** *a.* 1) watchful, జాగ్రత్తగానున్న. 2) having eyes wide open, as in wonder, కళ్ళు విప్పార్చి తెరచి ఉంచు. 3) done or experienced with the eyes open, కళ్ళు తెరచుకొని ఉన్నప్పుడు జరుగు, అనుభవించు. 4) frank and honest, నిజాయితీ, కపటములేక ఉండిన.

**o'pen-hand'ed, (ఓపన్‌హ్యాండిడ్)** *a.* 1) generous with money or other material things, దాతృత్వముగల. 2) generous, liberal, ఔదార్యముగల.

**o'pen-heart'ed, (ఓపన్‌హార్టెడ్)** *a.* 1) free in expressing one's real thoughts, opinions, and feelings, frank; candid, unreserved, నిష్కపటియైన. 2) sincere and generous in spirit towards other people, kindly, generous, ఇతరుల యెడ నిజాయితీగా, నిష్కపటిగా, దయతో ఉండు.

**o'pening, ★★★ (ఓపనింగ్)** *n.* 1) a gap or hole in something through which people or animals can pass, సందు. 2) an open or clear space, gap, hole, or passages, రంధ్రము. 3) beginning, ఆరంభము. 4) a vacant place, ఖాళీ. 5) a place or position that is open or vacant, ఒక ఖాళీగా ఉన్న స్థలము లేక ఉద్యోగము. 6) an area in a wood or forest in which trees do not grow, అడవిలో చెట్లు పెరుగని స్థలము. 7) a favorable chance or opportunity, అనుకూలమైన అవకాశము లేక సౌలభ్యము. 8) (chess) the beginning of a game, distinguished from the moves that follow, చదరంగములో ఆట మొదలు పెట్టుట.

**o'penly, ★★ (ఓపన్లీ)** *adv.* 1) publicly, వెల్లడిగా. 2) candidly, నిష్కపటముగా. 3) without secrecy and without making any attempt at concealment, బహిరంగముగా.

**open minded, (ఓపన్‌మైండెడ్)** *adj.* free from prejudice and receptive to new ideas, కుత్సితపు ఆలోచనలు లేక క్రొత్త భావములను ఆహ్వానించు.

**o'pen-mouthed', (ఓపన్‌మౌత్‌డ్)** *a.* 1) having the mouth wide open, నోరు తెఱచుకొని యున్న. 2) in surprise or wonder gaping with astonishment, ఆతురముగల. 3) having a wide mouth, తెరిచిన నోరుగల. 4) loudly and persistently demanding or complaining, పెద్దగా అరుచుచు నేరమును ఆరోపించెడు.

**open necked, (ఓపన్‌నెక్‌డ్)** *adj.* without top button infested, పై బొత్తము (గుండీ) పెట్టక వదలివేసిన.

**o'penness, ★ (ఓపన్‌నెస్)** *n.* 1) the condition or quality of being open, unclosed state, తెఱచియుండుట. 2) publicity, బాహాటము. 3) candor, నిష్కాపట్యము.

**open-pollinated, (ఓపన్‌పొలినేటిడ్)** *adj.* pollinated naturally, without human intervention, సహజముగా పరాగ సంపర్కము జరిగిన (పుష్పము).

**op'era, ★★ (ఒపేరా)** *n.* 1) a play that is mostly sung, with costumes, scenery, acting, and music to go with the singing, సంగీత నాటకము. 2) a place or building for the performance of musical drama, opera house, సంగీత నాటకశాల. 3) the libretto or the score for an opera, సంగీత నాటకము యొక్క సంగీత విధానపు నిర్దేశకము.

**op'erate, ★★★ (ఆపరేట్)** *vi.* 1) to function or work or make something to function or work, run, పనిచేయు. 2) exert power, అధికారమును లేక శక్తిని ఉపయోగించు 3) use instruments and perform surgery on a person or animal for healing, శస్త్ర చికిత్స చేయు. 4) to produce a desired effect, కోరిన ఫలితమును పుట్టునట్లు చేయు. 5) to produce the required effect in something or somebody, ఫలితమును కలుగునట్లు చేయు. *–vt.* 6) produce, కలిగించు. 7) put in action, నడిపించు. 8) to be active in some illegal or underhand business, చట్టవిరుద్ధ పనులలో నిమగ్నమగు.

**op'er-a-tion, ★★★ (ఆపరేషన్)** *n.* 1) the act or process of operating, క్రియ, కార్యము. 2) keeping something working, action, పని చేయునట్లు చేయుట. 3) an action conducted by military forces or that can range in scope from a reconnaissance mission to an entire campaign, సైనిక చర్య. 4) a mathematical process such as subtraction, multiplication or differentiation in which certain entities are derived from other through the application of certain rules, గణిత ప్రక్రియ. 5) a series of actions preformed by a computer defined by an instruction and forming part of a computer program, ఒక కంప్యూటర్ ప్రోగ్రామ్‌లోని ఒక భాగము. 6) the effect of something, ఫలము. 7) result, గుణము. 8) something that is carried out especially, something difficult or complex, use, ఉపయోగములో పెట్టబడుట. 9) something done to the body, usually with instruments, to improve or restore health, అంగభేదాది చికిత్సా కార్యము. 10) the controlling of something or managing of the

way it works, ఒకదానిని నియంత్రించుట. 11) an organized campaign, manoeuver or other form of action, especially one carried out by a rescue team, the police or diplomats, విధానపరమైన చర్య. Quick in o. = శస్త్రక్రియా సూక్ష్ముడు. Mental o. = మనోవ్యాపారము.

**op'erative,** **(ఆపరేటివ్)** *a.* 1) effective, పనిచేసెడు, గుణము చేసెడు. *–n.* 2) a trained or experienced laborer, worker, పనివాడు. 2) a secret agent or spy, గూఢచారి లేక రహస్య వేగుడు.

**op'er-a'tor,** ★★ **(ఆపరేటర్)** *n.* 1) a person who operates machines an instrument or other equipment, పనిచేయువాఁడు. 2) a skilled worker who operates a machine, telephone switchboard, telegraph, or other device, నిపుణుడైన పనివాడు. 3) a person who runs a factory, mine, or other establishment or concern, కర్మాగారము, గని లేక సంస్థను నడుపు వ్యక్తి. 4) (Mathematics) a symbol indicating or expressing an operation to be carried out, గణితములో చేయవలసిన విధానమును సూచించు చిహ్నము. 5) somebody who owns or runs a business or other commercial enterprise, వ్యాపార స్వంతదారు లేక నిర్వాహకుడు. 6) somebody who deals on the stock exchange or in a money market especially one who makes aggressive or highly speculative money, స్టాకులు, భాగముల వ్యాపారి.

**o'perculum** **(అప(ర్)క్యులమ్)** *n* : 1)a lidlike covering on shell of creatures like snail, ;నత్తల వంటి జంతువులపై ఉండే గుల్లకు మూతవలె ఉండే భాగము. 2) the gill cover of a fish, చేపల మొప్పలపై ఉండే మూతవంటి తొడుగు.

**op'er-ose,** **(ఒపెరోజ్)** *a.* 1) requiring a lot of effort, శ్రమసాధ్యమైన. 2) involving much labor, laborious, శ్రమకరమైన. 3) (of a person) industrious, శ్రమించు స్వభావముగల వ్యక్తి. 4) busy, active or hard working, తీరికలేక చురుకుగా ఉండి శ్రమించు (వ్యక్తి).

**o'phidian** **(అఫీడియన్)** •*n* : 1) a snake, పాము. 2) any reptile resembling a snake, పామువలె ఉండే సరీసృపము.
•*adj* : like snake, పామువలె.

**o'phi-ol'ogy,** **(ఓఫియాలజి)** *n.* 1) the natural history of serpents, సర్పముల సహజ చరిత్ర. 2) the branch of zoology dealing with snakes, సర్పవర్ణన శాస్త్రము.

**o'phite,** **(ఒఫైట్)** *n.* 1) any of several mottled green rocks. e.g. diabase or dolerite that are made up of small long plagioclase crystals surrounded by larger pyroxene crystals, సాలగ్రామశిల. 2) one of the ghostic sects who worshipped the serpent, సర్పములను ఆరాధించు జాతి వారు. 3) a greenish altered diabase, produced by the change of augite into uralite, ఒక విధమైన ఆకుపచ్చని శిల.

**oph'thal'mia,** **(ఒఫ్థ్యాల్మియ)** *n.* disease of the eye, an acute inflammation of the eye or the membrane around the eye, కండ్ల కలక.

**oph'thal'mic,** **(ఒఫ్థ్యాల్మిక్)** *a.* 1) pert. to the eye, of or having to do with the eye, ocular, నేత్ర సం., 2) having to do with or affected with ophthalmia, కండ్ల కలక రోగమునకు సంబంధించిన.

**o'piate,** **(ఒపయిట్)** *n.* 1) a drug that contains opium and so dulls pain or brings sleep, నల్లమందుతో చేసిన ద్రావకము. 2) anything that quiets, మనసును ప్రశాంతము చేయు పదార్థము. 3) a drug, hormone or other substance that has sleep inducing effects similar to those of opium or opium derivatives, నిద్రను కలుగజేయు పదార్థము. *–a.* 4) narcotic, నిద్ర కలుగజేసెడు. 5) containing opium, నల్లమందును కలిగి ఉన్న.

**o-pine',** **(ఒపయిన్)** *vt. & vi.* to hold or express an opinion; think, judge, అభిప్రాయపడు.

**o-pin'ion,** ★★★ **(ఒపినియన్)** *n.* 1) what one thinks; belief not so strong as knowledge, judgement, అభిప్రాయము. 2) view, notion, belief, తలంపు. 3) reputation, జనాభిప్రాయము. 4) a formal judgement by an expert, నిపుణుని యొక్క సలహా లేక తలంపు. 5) professional advice, వృత్తి నిపుణుని సలహా. 6) (Law) a statement by a judge or jury of the reasons for the decision of the court, న్యాయస్థానము వెలువరించిన తీర్పును గురించిన న్యాయాధీశుని యొక్క లేక జ్యూరీ సభ్యుల ప్రకటన.

**o-pin'ionate, o-pin'ion-ated, o-pin'ionative, o-pin'ioned,** **(ఒపినియనేట్, ఒపినియనేటిడ్, ఒపినియనేటివ్, ఒపినియన్డ్)** *a.* 1) obstinate or conceited with regard to one's opinions, dogmatic, మూర్ఖముగా తన అభిప్రాయములనే సరియనెడు. 2) always ready to express opinions and lending to hold to them stubbornly and unreasonably dismissing other people's views, మూర్ఖపు పట్టుగల. 3) persistent in opinion, మూర్ఖుడైన.

**o-pin'ionist,** **(ఒపినియనిస్ట్)** *n.* one unduly attached to one's own opinions, తన అభిప్రాయములందే మూర్ఖమైన పట్టుదల గలవాడు.

**opis'thograph,** **(ఒపిస్తోగ్రాఫ్)** *n.* a manuscript or slab inscribed on the back as well as the front, రెండు వైపులను వ్రాసిన పత్రము, రాతి పలక.

**o'pium,** **(ఒపియమ్)** *n.* 1) a powerful drug that causes sleep and eases pain. Opium is a narcotic made from the milky juice of the opium poppy and is a bitter substance, containing morphine and other alkaloids, నల్లమందు, అభిని. 2) something that has a stupefying, numbing or sleep inducting effect, నొప్పి తెలియనీయక స్తంభింపచేయు పదార్థము.

**opo-del'doc,** **(ఒపొడెల్‌డాక్)** *n.* camphorated soap liniment, కర్పూర తైలముతోను, సబ్బుతోను చేసిన లేపనము.

**o-pos'sum,** **(అపోసమ్)** *n.* 1) a small nocturnal, tree-dwelling marsupial animal that carries its young in a pouch or on its back, అడవి పిల్లివంటి ఒక జంతువు. 2) any one of several marsupials found in Australia and Newzeland mostly notarial, plant-eating tree dwellers and some have prehensile tails, ఆస్ట్రేలియా దేశములో నివసించు తమ చిన్న బిడ్డలను పొట్టక్రింద గల సంచీలో దాచి పోషించు జంతువులు.

**op'po'nent,** ★★ **(అపొనెంట్)** *n.* 1) a person who is on the other side in a fight, game, or discussion, ఎదిరి, శత్రువు. 2) person fighting, struggling, or speaking against another, foe, rival, విరోధి లేక ఎదురు పక్షములోని వ్యక్తి. *–a.* 3) opposing, opposite, శత్రువైన. 4) serving to contradict something, వాదమును ఖండించెడు.

**synonyms :** competitor, enemy, rival.
**antonyms :** ally, companion, proponent.

**op'por-tune',** **(ఒపర్ట్యూన్)** *a.* 1) fortunate or well-chosen, సమయోచితమైన. 2) suitable, తగిన. 3) favorable, అనుకూలమైన. 3) seasonable, welltimed, సమయములో కాదగిన, సరియైన సమయములో గల.

**synonyms :** advantageous, fortunate, lucky.
**antonyms :** ill-chosen, ill-timed, inopportune.

**op'por-tune'ly,** **(ఒపర్ట్యూన్‌లి)** *adv.* 1) a chance that often regarded as the value of the alternative that is for some, మంచి సమయమున. 2) fortunate or well-chosen, suitable, favorable, కాలమునకు తగిన.

**op'por-tu'nity,** ★★★ **(ఒపర్‌చ్యూన్‌టి)** *n.* 1) a good chance especially one that offers some kind of advantage, సరియైన సమయము. 2) a contribution of favourable circumstance or situation, convenient occasion, అనుకూల పరిస్థితుల సమయము, కలసి వచ్చిన. 3) suitable time, తరుణము.

**op-pos'able,** **(అపోజబుల్)** *a.* 1) capable of being opposed or resisted, ఎదిరించదగిన. 2) that can be placed opposite something else. eg. The human thumb is opposable to the fingers, ఒకదానికి వ్యతిరేకముగా ఉంచదగిన.

**op-pose,** ★★★ **(అపవుజ్)** *vt.* 1) to be against, ఎదిరించు. 2) be in the way of, విరోధించు. 3) act, fight, or struggle against, resist, అడ్డుకొను. 4) place against, ఆటంకపఱచు, అడ్డుకొను, ఎదురు గబెట్టు. *–vt.* 5) make objection, విరుద్ధముగా వాదించు.

**synonyms :** confront, defy, resist.
**antonyms :** favour, retreat, support.

**opposed',** **(అపవుజ్‌డ్)** *a.* opposite, antagonistic, విరుద్ధమైన.

**op-pos'er,** **(అపవుజర్)** *n.* opponent, somebody who opposes the statement, action or work of some others who did something, ఎదురించువాడు.

**op-posite,** ★★★ **(ఒపజిట్)** *a.* 1) on the side that faces something or at the furthest distance possible from something, ఎదుటి. 2) placed against; as different in direction as can be; face to face or back to back, ఎదురుగానున్న. 3) in front, అభిముఖమైన. 4) contrary, విరుద్ధమైన. 5) unfavourable, ప్రతికూలమైన. 6) antagonistic, ప్రతిపక్షమైన. *–n.* 7) a thing or person as totally or completely different as can be, విరుద్ధమైనది. 8) that which is opposed or contrary, వ్యతిరేకమైనది.

**opposite sex,** **(ఒపజిట్ సెక్స్)** *n.* women when thought of collectively as opposed to men, or men when thought of collectively as opposed to women, పురుషులు కాక స్త్రీలు లేక స్త్రీలు కాక పురుషులందరును.

**op-positely,** **(ఒపజిట్‌లీ)** *adv.* adversely in the opposite direction, ఎదురుగా.

**op'posi'tion,** ★★★ **(అపొజిషన్)** *n.* 1) action against, resistance, ఎదిరించుట. 2) antagonism; an actively hostile attiude towards something or a resistant stance against something, విరుద్ధము, విరోధము. 3) obstacle, అడ్డము, ఆటం

కము. 4) contrast, వ్యతిరేకము. 5) a person or team that plays against another, క్రీడలో వైరి పక్షపు వ్యక్తి లేక జట్టు. 6) a political party that is not in power,అధికారమున లేని రాజకీయ పార్టీ.

**op'press',** (అప్రెస్) *vt.* 1) to subject a person or a people to a harsh or cruel form of domination, హింసించు. 2) to govern harshly; keep down unjustly or by cruelty, బాధపెట్టు. 3) to be a source of worry, stress or trouble to somebody, పీడించు. 4) treat cruelly, harass, నొక్కు. 5) to weigh down; lie heavily on; burden, అమితమైన బరువు వేయుట. 6) to put down; suppress, అణిచివేయు.

**op'pres'sion,** ★ (అప్రెషన్) *n.* 1) the act or fact of oppressing; burdening,హింస, బాధ. 2) cruelty, ఉపద్రవము. 3) cruelty, tyranny, అక్రమము, క్రౌర్యము. 4) a sense of heaviness or weight, భారము, మందత. 5) cruel or unjust treatment, క్రూరమైన, న్యాయము కాని ప్రవర్తన.

**op-press'ive,** (అప్రెసివ్) *a.* 1) hard to bear, భరించలేని 2) exerting a worrying, troubling or burdensome pressure on some body, burdensome, ఉపద్రవకరమైన, భారమైన. 3) harsh, severe, దౌర్జన్యకరమైన. 4) heavy, బరువైన. 5) imposing a harsh or cruel form of domination, క్రూరముగా లొంగదీసుకొనుట. 6) so hot and humid as to make people feel tired, irritable or sluggish, ఉక్కపోతతో భరించరాని.

**op-press'or,** (అప్రెసర్) *n.* 1) a person who is cruel or unjust to people under him, హింసకుడు. 2) tyrant, బాధించువాడు, క్రూరుడు.

**op'pro'brious,** (అప్రోబ్రియస్) *a.* 1) expressing scorn, reproach, or abuse or severe criticism scurrilous, దూషణకరమైన. 2) abusive, చెడ్డ. 3) infamous or disgraceful that stems from disputable behaviour, అపకీర్తి పొందిన.

**op-pro'brium,** (అప్రోబ్రియం) *n.* 1) scorn, contempt or severe criticism, దూషణ. 2) the disgrace or reproach caused by shameful conduct, infamy, scorn, abuse, reproach, నింద. 3) disgrace.

**op-pugn',** (అపగ్) *vt.* 1) oppose, to call in, question (as rights, merits, or judgement), ఎదిరించు. 2) to dispute (as a statement or belief), విపత్కరము చేయు. 3) to attack in fight or war, యుద్ధమునకు ఎదుర్కొను. 4) to question the validity or truthfulness of something, ధిక్కారము చేయు.

**op-pug'nancy,** (అపగ్నన్సీ) *n.* opposition, ఎదిరింపు.

**'opsimath** (ఆప్సిమత్) *n* : a person who learns or begins to study very late in life, జీవితంలో ఆలస్యంగా చదువు నేర్చుకోవాలనుకొను వ్యక్తి.

**opsim'athy,** (ఒప్సిమతి) *n.* a person who begins to learn or study late in life, learning obtained late in life,వయసు మీతిన తర్వాత నేర్చిన విద్య.

**opt** (ఆప్ట్) *vi* : 1) make a choice, ఎన్నిక చేయు. (eg : *The colonies opted to be merged into the municipality.*) 2) (+ out) choose not to participate, పాల్గొనకుండా విరమించుకొను.

**op'tative,** (ఆప్‌టేటివ్) *a.* 1) relating to the making of choices, ఇచ్ఛాసూచకమైన. 2) expressing a wish. "Oh! that I had wings to fly!" is an optative expression, ఆశీరర్థకమైన. – *n.* 3) a verb in the o. mood, ఆశీరర్థక క్రియ.

**op'tic,** (ఆప్టిక్) *a.* 1) of the eye, of the sense of sight, visual, దృష్టి సం., 2) belonging or relating to the eyes or situated near or in the eye, ocular, కంటి సం., –*n.* 3) an eye, కన్ను. 4) any of the lenses or reflecting parts in an optical instrument, ఒక దృగ్యంత్రము యొక్క పరికరము.

**op'tical,** ★ (ఆప్టికల్) *a.* 1) of the eye or the sense of sight; visual, దృష్టి విషయమైన. 2) pert. to optics, దృష్టి విద్యా సం., 3) of vision and light in relation to each other, దృష్టికాంతులకు పరస్పర సంబంధమునకు చెందిన.

**op'tics,** (ఆప్టిక్స్) *n.*(sing) 1) the branch of physics that deals with light and vision, వెలుతురును గుఱించియు, దృష్టిని గురించియు తెలియజేయు శాస్త్రము. 2) study of the properties and phenomena of those electromagnetic waves with wave lengths greater than X-rays and smaller than microwaves, దృక్శాస్త్రము. 3) instruments used for detecting electromagnetic radiation and for attaining highly accurate long range vision, కటకములు అమర్చిన పరికరములు.

**op'timism,** ★★ (ఆప్టిమిజమ్) *n.* 1) the belief that everything will turn out for the best, సర్వమును మంచికొఱకే ఉద్దేశింపబడినదను వాదము. 2) any doctrine that assumes that good will finally prevail over evil in the universe., ఆశావాదము, ఆశావహ దృక్పథము. *opp.* to Pessimism.

**op'timist,** (ఆప్టిమిస్ట్) *n.* 1) a person who believes in or supports a doctrine of optimism, సర్వమును మేలుకొఅకే ఉద్దేశింపబడినదను భావము గలవాడు. 2) a person who looks on the bright side of things, విషయముల మేలును గురించి దృక్పథముగల వ్యక్తి.

**op'ti-mis'tic,** ★★ (ఆప్టిమిస్టిక్) *a.* 1) characterised by optimism, hoping for the best, సర్వమును మంచికొఅకు ఉన్నదనెడు ఆశతో కూడుకొన్న. 2) having to do with optimism, ఆశావాదమునకు చెందిన లేక సంబంధించిన.

**optimum,** (ఆప్టిమమ్) *n.* 1) the best out of a number of possible options or outcome, అనేకములలో ఉత్తమమైనది. *–adj.* 2) most desirable or favourable, అత్యుత్తమమైన, అభిలషణీయమైన.

**op'tion,** ★★★(ఆప్షన్) *n.* 1) the right or freedom of choice, ఇచ్ఛ, ఇష్టము. 2) the act of choosing; choice, ఎంచుకొనుట. 3) a thing that is or can be chosen, ఎంచుకొను అధికారము. 4) the right to buy or sell something at a certain price within a certain time, నిర్ణీత సమయము లోపల నిర్ణీత ధరకు వస్తువును అమ్ము లేక కొను. 5) (football) a play in which the quarterback has a choice of running or passing, కాలిబంతి ఆటలో వెనుక భాగములో ఉండు ఆటగాడు బంతిని పంపుటకు ఎన్నుకొను విధానము.

**op'tional,** ★ (ఆప్షనల్) *a.* 1) left to individual choice, ఇష్ట ప్రకారమైన. 2) left to one's choice, ఇష్టమునకు విడువబడిన. 3) not required, ఎంచుకొనుటకు విడచిపెట్టబడిన. 4) not compulsory, తప్పనిసరికానిది.

**op-ti'cian,** (ఆప్టిషన్) *n.* 1) one skilled in optics, దృక్శాస్త్రజ్ఞుడు. 2) a maker or seller of eyeglasses and other optical instruments but not to examine eyes or prescribed corrective lenses, సులోచనాది సాధనములు చేయు లేక అమ్మువాడు. 3) somebody who is qualified to examine eyes and prescribe corrective lenses, దృష్టిదోషములను పరీక్షించి, కటకములను సిఫారసు చేయు వ్యక్తి.

**op'ulence, Op'ulency,** (ఒప్యులెన్స్, ఒప్యులెన్సీ) *n.* 1) great wealth or affluence, భాగ్యము. 2) much money or property, ఐశ్వర్యము. 3) wealth, సంపద, ధనము. 4) luxury especially of an extravagant showing or vulgar nature, సంపదల సమృద్ధి.

**op'ulent,** (ఒప్యులెంట్) *a.* 1) characterized by an obvious or lavish display of wealth or affluence, భాగ్యవంతుడైన. 2) rich, ధనవంతుడైన. 3) having wealth, ఐశ్వర్యముగల. 4) showing wealth, costly and luxurious, ధన ఆడంబర ప్రదర్శనచేయు. 5) in richly abundant supply, సమృద్ధిగా ఉన్న, సంపదగల.

**synonyms :** abundant, lavish, wealthy.
**antonyms :** penurious, poor, scanty.

**o-pun'tia,** (ఒపన్షియ) *n.* 1) any cactus of a large group comprising fleshy herbs, shrubby plants, and sometimes trees; prickly pear, నాగదాశి, నాగజెముడు. 2) the fruit of anyone of these plants, నాగ జెముడు జాతి పండు.

**op'us,** (ఒపస్) *n.* 1) a work, a musical composition especially numbered in order of publication by the same writer or poet or composer, వ్యాసములుగాని, పాటలుగాని ప్రకటించిన తేదీలను అనుసరించి వరుసగా వ్రాసిన గ్రంథము. 2) a creative piece of work in any field of arts, సృజనాత్మకతగల కళాగ్రంథము. *pl.* opera. o.magnum, 3) the greatest creative work or book of a writer, poet or artist during his life time, తన జీవిత కాలములో తాను చేసిన గొప్పపని, గ్రంథము.

**or',** (ఆ(ర్)) *conj.* 1) a word used to express a choice or a difference, or to connect words or groups of words of equal importance in the sentence, కాని, ఐన, లేక, అనగా, లేక. 2) else, otherwise, and if not, లేనియెడల. 3) that is, being the same as, అది, అదే.

**or'acle,** (ఒరకల్) *n.* 1) the word of God, దేవవాక్యము. 2) the place where the answers of God are given, భవిష్యత్తు చెప్పు దేవస్థానము. 2) a divine communication, సోదె. 3) prophet, సోదె చెప్పువాఁడు. 4) a wise or prophetic statement, జ్ఞానవాక్యము. 5) the most sacred area in either of the biblical temples often referred as holy of holies, బైబిల్‌లో చెప్పబడిన పవిత్ర దేవాలయము.

**o-rac'ular,** (ఒరకుల(ర్)) *a.* 1) of or like an oracle, pert. to an oracle, దైవవాక్కుగానున్న. 2) authoritative, ప్రమాణముగానున్న. 3) knowing, wise or prophetic, జ్ఞానయుతమైన, భవిష్యత్తును తెలుపు. 4) puzzling, ambiguous or enigmatic, రహస్యమైన.

**oral,** ★★ (ఓరల్) *a.* 1) relating to or belonging to the mouth, నోటి. 2) using speech, spoken, నోటజెప్పిన. 3) existing in spoken form as distinct from written form, వ్రాతమూలకము కాని. 4) of or having to do with instruction of the deaf and dumb by or in lip reading, మూగ, చెవిటి వారికి సంబంధించిన విద్యను గురించి, కేవలము పెదవుల సంజ్ఞలకు చెందిన.

**o'rally,** (ఓరలీ) *adv.* 1) by mouth or by lips, నోటితో లేక పెదవులతో. 2) by spoken words, వాచా. 3) by the mouth, నోటితో, మౌఖికముగా.

**or-ange,** ★★ (ఓరన్జ్) *n.* 1) the bright colour of the skin of an orange, కమలాపండు; నారింజపండు రంగు. 2) a round, reddish-yellow, juicy citrus fruit that is good to eat, కిచ్చిలి. 3) a reddish yellow, కొంచెము ఎఱ్ఱని పచ్చ రంగు. –*a.* 4) of or like an orange, నారింజ సం., 5) reddish yellow, కొంచెము ఎఱుపు కలిసిన పచ్చదనముగల.

**or-angery,** (ఓరన్జరి) *n.* a place, usually a greenhouse, for growing orange trees in cool climates, నారింజతోట.

**o-rang'outang',** (ఒర్యాన్‌గ్యుట్యాంగ్) *n.* a large ape of the forests of Borneo and Sumatra, having long, reddish-brown hair and very long arms, ఒకజాతి కోతి, వాలిడి, తోకలేని కోతి.

**o'rant,** (ఒరంట్) *n.* (in early Christian art) a figure, usually female, standing with arms outspread or raised in prayer, ప్రాచీనయవన క్రైస్తవ శిల్పమందు పూజించు ఆకారమున ఉన్న విగ్రహము.

**ora'rian,** (ఒరేరియన్) *n.* pertaining to the coast, సముద్రతీరమునకు సంబంధించిన.

**o-ra'tion,** (ఒరెషన్) *n.* 1) a formal public speech delivered on a special occasion, address, speech, ప్రసంగము, ఉపన్యాసము. 2) a speech given in an overly formal or affected style, ఆడంబరపూరిత వాక్యములుగల బహిరంగ ఉపన్యాసము.

**or'ator,** (ఒరేటర్) *n.* 1) a person who makes an oration or gives speeches, especially somebody practised and skilled in giving formal, ceremonial or persuasive public address, ప్రాసంగికుడు. 2) an eloquent public speaker or somebody who has a tendency to speak in a pompous or boring way, or who speaks for an inappropriately long time, ఉపన్యాసము చేయువాడు.

**or'ator'ial, or'a-tor'ical,** (ఒరటోరియల్, ఒరటోరికల్) *a.* 1) pert. to oratory or an orator, ప్రాసంగికమైన. 2) displaying oratory, వాక్చాతుర్యము గల.

**or'atory,** (ఒరేటరీ) *n.* 1) skill in public speaking, చాతుర్యముగా ప్రసంగించు శక్తి. 2) fine speaking, eloquence, వాక్శక్తి. 3) a room for prayer, జప మంటపము.

**or'atress, or'atrix,** (ఒరట్రెస్, ఒరట్రిక్స్) *n.* a woman who has powers of public speaking, వాక్శక్తిగల స్త్రీ.

**orato'rio,** (ఒరటోరియో) *n.* a musical composition, usually based on a religious theme, for solo voices, chorus, and orchestra. It is dramatic in character, but performed without action, costumes, or scenery, a sacred story set to music,హరికథవంటి పుణ్యకథ.

**orb,** (ఒబ్) *n.* 1) anything round like a ball; sphere; globe, మండలము. 2) globe, sphere, బింబము. 3) circle, గోళము, వర్తులము. 3) the sun, the moon, a planet, or a star, సూర్యుడు, చంద్రుడు, ఒక గ్రహము లేక నక్షత్రము. 4) the eyeball or eye, కన్నులేక కంటిగ్రుడ్డు. 5) (Astrology) the space within which the influence of a planet, star, or house is supposed to act, అంతరిక్ష యానముగల వస్తువుల శక్తి పరిధి క్షేత్రము. 6) a small sphere usually made from a precious metal set with jewels and with a cross fixed to the top of it that forms apart of a Sovereign's ceremonial regalia, రాజులు, రాణులు నగలు ఉంచు గుండ్రని డబ్బావంటి వస్తువు.

**orbed, or-bic'ular,** (ఒర్‌బిడ్, ఒర్‌బికులర్) *a.* 1) circular, round, గుండ్రని. 2) spherical, గోళాకారమైన.

**or-bic'ulate,** (ఒర్‌బికులేట్) *a.* 1) round in the form like a circle or sphere; rounded, made in the form of an orb, వర్తులాకారముగ చేయబడిన. 2) (Botany) having the shape of a flat body with a nearly circular outline, పళ్ళెమువలె చదరముగా ఉండి గుండ్రమైన ఆకారముగల.

**or'bit,** ★ (ఓర్‌బిట్) *n.* 1) the path of the earth or any one of the planets around the sun, కక్ష్య, మండలము. 2) the path of an artificial satellite about any celestial body, కృత్రిమ ఉపగ్రహ కక్ష్య. 3) the bony cavity or socket in which the eyeball is set, కనుగ్రుడ్లుండెడు పల్లము, కనుగుంట.

**or'bital,** (ఓర్బిటల్) *a.* 1) pert. to an orbit, గ్రహపథ సం., గ్రహ కక్ష్యకు సంబంధించిన. 2) of or having to do with the orbit of the eye, కంటిగుంటకు సంబంధించిన, చెందిన.

**orca,** (ఒర్క) *n.* any one of various marine mammals, such as the grampus or killer whale, a whale, an ogre, తిమింగలము.

**or'chard,** (ఒర్చడ్) *n.* 1) a piece of ground on which fruit trees are grown or nut especially commercially, ఫలవృక్షముల తోట. 2) the trees in an orchard planted for commercial reasons, పండ్లతోటలోని పండ్ల చెట్లు.

**or'chardist,** (ఒర్చడిస్ట్) *n.* a person who owns or manages or grows or cares for an orchard, ఫలవృక్షముల తోటలు వేయువాడు.

**orcheocele',** (ఒర్కియోసెల్) *n.* a tumour, inflammation of the testicle, కంతి, పిచ్చుకాయవాపు.

**or'chester, or'chestra,** ★★ (ఆర్కెస్టర్, ఆర్కెస్ట్ర) *n.* 1) a group of musicians playing together, as at a concert, an opera, or a play, నాటకశాలలో పాటకులుండు స్థలము. 2) a large semicircular

space in front of the stage of an ancient Greek theater, where the chorus sang and danced, రంగస్థల వేదిక ముందు ఉండు అర్ధ చంద్రాకారములోని స్థలము. 3) a similar space in the Roman theater, reserved for the seats of senators and other persons of distinction, రోమన్ రంగస్థలమందుండు వేదిక.

**or'chid, (ఒర్చిడ్)** *n.* 1) the flower of the orchid plant. An orchid has three petallike sepals and three petals, one petal being of special color and shape, often longer than the other two, ఒకజాతి పూలచెట్టు. 2) a light purple, లేత ఎరుపు రంగు.

**orchi'tis, (ఒర్కైటిస్)** *n.* inflammation of one or both testicles usually caused by infection, పిచ్చుకాయవాపు.

**or'dain', (ఒర్డెయిన్)** *vt.* 1) to order or establish something formally especially by law or by another authority, decree, విధించు. 2) appoint, consecrate, నియమించు, నిర్ణయించు. 3) to pass as a law; order; decide, fix, appoint, చట్టమును చేయు. 4) to appoint (a person) to a charge, duty, or office, అధికార పదవిలో నియమించు. 5) to appoint somebody officially as a priest, minister or rabbi, మత సంబంధమైన నియామకముచేయు.

**or'deal, ★ (ఓర్డీల్)** *n.* 1) a severe test or experience, కఠినపరీక్ష. 2) (in early times) an effort to decide the guilt or innocence of an accused person by making him do something dangerous like holding fire or taking poison. It was supposed that God would not let an innocent person be harmed by such danger, అగ్నిపరీక్ష.

**or'der, ★★★ (ఓడర్)** *n.* 1) the way one thing follows another, command, ఆజ్ఞ, సెలవు, ఉత్తరువు. 2) method, వరుస, క్రమము, పద్ధతి, ఏర్పాటు. 3) good condition, సరియైన స్థితి. 4) class, అంతస్తు, తరగతి. 5) the principles and rules by which a meeting is run, సరకులకు ఉత్తరువు, జట్టి, ఒక సమావేశమును నడుపు ముఖ్యమైన నియమాలు, పద్ధతులు. 6) a direction of a court or judge, especially one made in writing and not included in a judgement, వ్రాతపూర్వకముగాగాక నోటిమాటగా న్యాయాధీశుడు పల్కు వాక్యము. In o. to do this = ఇది చేయుటకు, an o. for money = హుండీ, Majesty's o. = రాజాజ్ఞ. Natural o. = స్వభావసిద్ధమైన క్రమము. Inverted or reverse o. = వ్యతిరేక క్రమము. O. of battle = యుద్ధ వ్యూహము. Good o. = సక్రమస్థితి, out of o. = క్రమభగ్నము. Maintain o. = క్రమ పద్ధతిని నెలకొల్పు. Break o. = క్రమభగ్నము చేయు. Lower o. = అంత్యక్రమము, Head of a religious o. = ఆశ్రమ గురువు. *–vt.* 7) to command somebody to do something, ఆజ్ఞాపించు. 8) to give an instruction for something to be done, direct, ఉత్తరువు చేయు. 8) give an order for, సరకులను ఉత్తరువుచేయు, జట్టీచేయు. 9) put in o, క్రమ పఱచు.

**or'derless, (ఓడర్లెస్)** *a.* 1) disorderly, క్రమముగాలేని. 2) without order, arrangement, method, or regularity, వరుసతప్పిన.

**or'derly, (ఓడర్లీ)** *a.* 1) well behaved or peaceful, క్రమ పద్ధతి గల, మంచి నడవడిక గల. 2) neatly arranged or organized, క్రమమైన, పద్ధతిలో ఏర్పరచిన. 3) regular, systematic, తిన్నని. 4) obedient, విధేయతగల, ఆజ్ఞను మన్నించెడు. *–adv.* 5) regularly, క్రమముగా. *–n.* 6) a soldier detailed to attend on a superior officer who carries out a variety of minor duties such as carrying messages, తయినాతి సిపాయి. 7) a hospital worker with no medical treating who is employed to do various ancillary jobs such as transporting patients, వైద్యశాలలో చిన్న చిన్న పనులు చేయు ఉద్యోగి.

**or'dinal, (ఆర్డినల్)** *a.* 1) showing order or position in a series, క్రమమును తెలిపెడు. 2) indicating order of succession, సంఖ్యా-పూరణార్థకమైన. *–n.* 3) a word or number denoting order or succession, వరుసలు తెలిపెడు సంఖ్యావాచకము.

**or'dinance, (ఆర్డినెన్స్)** *n.* a rule or law made by authority, especially one adopted and enforced by a municipal or other local authority, decree, నిర్ణయము, విధి.

> **Note:** *Ordinance* and *ordnance* are likely to be confused by their similarity in pronunciation. *Ordnance* refers to military stores and war materials. Hence caution is necessary in using and interpreting these words.

**or'dinary, ★★★ (ఆర్డినరీ)** *a.* 1) of a common every day kind, సామాన్యమైన. 2) usual; common; normal; regular, సాధారణమైన. 3) according to habit or custom, అలవాటు, ఆచారము ప్రకారముగలది. 4) somewhat below the average, సాధారణమైనదానికంటె తక్కువైన. 5) immediate or original, not delegated, క్రిందనే గల అసలైన అధికారములు, బదలీ జరుగని. Eg. jurisdiction ordinary. *–n.* 6) a religious minister, ఫాదిరి, మతగురువు, 7) hotel, పూటకూళ్ల యిల్లు. 8) a meal served at a fixed price, కొంత నియమిత రుసుముతో ఏర్పాటు చేసిన భోజనము. 9) not re-

markable or special in any way, and therefore uninteresting and unimpressive, ఎట్టి ప్రత్యేకతలేని.

**synonyms :** common, normal, plain.
**antonyms :** extraordinary, special, unusual.

**or'dinate, (ఆర్డినేట్)** *a.* the distance of a point on a graph above or below the horizontal axis, measured along a line parallel to the vertical axis,రెండు దశల గ్రాఫు కాగితముపై సూచించిన క్షితిజ సమాంతర అక్షము (x-అక్షము) నకు ఒక బిందువు యొక్క దూరము.

**or'di-na'tion, (ఆర్డినేషన్)** *n.* 1) appointment, నియమించుట, నియామకము. 2) an official investiture as a Christian priest or minister, or as a rabbi or a ceremony during which somebody is consecrated as a priest, minister or rabbi, ఫాదిరిగా అభిషేకించుట.

**ord'nance, (ఓడ్‌నన్స్)** *n.* 1) cannon or artillery, ఫిరంగులు. 2) military weapons of all kinds, such as guns, combat vehicles, and ammunition, together with the tools for repairing and maintaining them, సైన్యమునకు సంబంధించిన అన్ని రకముల ఆయుధములు, వాని ఉప పరికరములు.

**or'dure, (ఓర్‌జూ(ర్))** *n.* 1) excrement, మలము. 2) dung, filth, పురీషము. 3) obscene or otherwise morally corrupting material or behaviour or an example of it, నైతికముగా చెరచునది ఏదైనా.

**ore, (ఓ(ర్))** *n.* a naturally occurring mineral from which particular constituents especially metals can be profitably extracted, ముతకలోహము, మంటితో మిశ్రమమైన లోహము. Ore dress = ఖనిజ శుద్ధి, the separation of the mineral content of an ore from the unwanted rock or earth.

**organ, ★★ (ఆ(ర్)గన్)** *n.* 1) any part of an animal or plant that is composed of various tissues organized to do certain things in life. The eyes, stomach, heart, and lungs are organs of the body, అంగము, అవయవము, ఇంద్రియము. 2) musical box, సంగీతపు పెట్టె. 3) a news paper or magazine regarded as a news of communication, వార్తా ప్రసార సాధనము. 4) penis, శిశ్నము.

**or-gan'ic, or-gan'ical, ★ (ఆర్గ్యానిక్, ఆర్గ్యానికల్)** *a.* 1) pert. to or consisting of organs, అంగ. సం., 2) relating to things which have life, ఇంద్రియ సం.,

**organic chemistry, (ఆర్గానిక్ కెమిస్ట్రీ)** *n.* the scientific study of carbon based compounds, originally limited to compounds that are natural products of living things, now including the study of synthetic carbon compounds such as plastics, రసాయన శాస్త్రము, సేంద్రియ రసాయనశాస్త్రము.

**or'ganism, ★★ (ఆర్గానిజమ్)** *n.* 1) a living body having organs that work together to carry on the processes of life, individual animal or plant, అంగ క్రమముగల నిర్మాణము. 2) a very tiny animal or plant micro organism, అతి సూక్ష్మ దేహ నిర్మాణముగల జంతువు లేక వృక్షము. 3) a functioning system of inter dependent parts that resembles a living creature, ఒకదానిపై ఒకటి ఆధారపడి పనిచేయు అవయవ నిర్మాణ విధానము.

**or'ganist, (ఆర్గానిస్ట్)** *n.* a musician who plays on the organ, సంగీతపు పెట్టె వాయించువాడు.

**or'gani-za'tion, (ఆర్గనైజేషన్)** *n.* 1) a group of persons united for some purpose, సంస్థ నిర్మాణము, సృష్టి, ఏర్పాటుచేయుట. 2) the way in which a thing's parts are arranged to work together, నిర్మాణవిధానము. 3) the people who manage an organization, as in a political party or business, management, వ్యవహార నిర్వహణ సంస్థ.

**or-ganize, ★★★ (ఆర్గనైజ్)** *vt.* 1) to put into working order; get together and arrange, అంగక్రమముతో నిర్మించు, కుదుర్చు. 2) to bring together into a labor union (the workers of a particular industry), పొందిక పఱచు,ఏర్పాటుచేయు.

**or'ganon, (ఓర్గనాన్)** *n.* 1) an instrument of thought or knowledge; means by which some process, such as reasoning or discovery is carried on, ఒక సాధనము. 2) an instrument, a system of rules for scientific investigation, శాస్త్ర విచారమునకు లేక పరిశోధనకు సంబంధించిన సూత్రపద్ధతి. 3) a system of rules or principles for investigation of a field of knowledge, శాస్త్రీయముగా అధ్యయనము జరుపుటకు ఏర్పరచిన నియమముల, సూత్రముల హారము.

**or'anzine, (ఓరంజైన్)** *n.* 1) a very fine quality of silk thread made of several single threads twisted together, used for the warp in weaving, వడికిన పట్టుదారము. 2) cloth woven out of such silk thread, దానితో నేసిన బట్ట.

**or'gasm,** (ఒర్గాస్మ్) *n.* 1) the highest point of sexual excitement, accompanied by a release of sexual tension, and in the male by ejaculation of semen; climax, భావప్రాప్తి. 2) immoderate excitement, తాపము, అత్యంత వేగము, ఉద్రేకము. 3) a paroxysm of excitement, rage, fury, తృప్తి యొక్క పరాకాష్ట.

**or'geat,** (ఓర్గీట్) *n.* a syrup flavored with almonds (formerly, barley) and water in which orange flowers have been steeped, syrup, షర్బత్తు.

**or'gy,** (ఓర్జీ) *n.* use. in the *pl.* 1) a period of indulgence in a particular activity or emotion especially something that is disapproved of, ఉన్మత్తతాండవము. 2) a wild, drunken revel, అధికముగా త్రాగి త్రుళ్ళుట. 3) in ancient Greece and Rome a secret worshipping of the God of pleasure especially Becchus that involved much dancing, drinking and singing, ప్రాచీన గ్రీకు రోమను నాగరికతలలో జరిపెడు పంచమకార పూజ.

**o'riel,** (ఓరియల్) *n.* 1) a bay window projecting from the outer face of a wall, often supported by a bracket of stone or wood, a small portico built out from a wall, గోడ కిటికీకి వెలుపల అమర్చిన చిన్న తొట్టికట్టు. 2) a recess or small room formed by an oriel, బయటకు చొచ్చుకొని వచ్చిన చిన్న గది.

**o'rient,** (ఓరియంట్) *a.* 1) toward the east, తూర్పు సం., –*n.* 2) the east, తూర్పు సం. (దేశము). 3) the soft, glowing luster or sheen of a pearl of excellent quality, అత్యుత్తమ ముత్యముపై ఉండు కాంతి. –*v.t.* 4) to put so as to face the east, as a church built with the chief altar to the east, తూర్పు వైపుకు ఉండునట్లు చేయు.

**o'ri-en'tal,** (ఓరియంటల్) *a.* 1) Eastern; of the Orient, తూర్పు దేశ సం., 2) (of a gem) of the best or very finest quality; orient, అత్యుత్తమ నాణ్యతగల (వజ్రము). –*n.* 3) a native of the East. Turks, Arabs, Iranians, Indians, Japanese, and Chinese are Orientals, తూర్పు దేశస్థుడు.

**o'ri-en'talism,** (ఓరియంటలిజమ్) *n.* 1) Oriental quality or characteristics typical of the countries, peoples or cultures of eastern Asian countries, an Oriental mode of thought or expression, తూర్పు దేశీయము, తూర్పు దేశస్థుల మతము లేక ఆచారము లేక సంస్కృతి. 2) the study of the civilizations of eastern Asia, ప్రాచ్య ఆసియా దేశముల నాగరికతల అధ్యయనము.

**o'ri-en'talist,** (ఓరియంటాలిస్ట్) *n.* an expert in Oriental languages, literature, history, and culture, తూర్పు దేశపు భాషలు సంస్కృతులను గురించి చదివినవాడు.

**orientation,** (ఓరియంటేషన్) *n.* 1) the act or process of orienting, తెలిపిడి, తెలుపుట. 2) the ability of many birds and other animals to find their way back to their usual habitat after going to another point, distant from it, స్థానము సరిగా తెలిసి ఉండుట. 3) a general point of view toward a topic or object, ఒక విషయము, అంశముపై సాధారణ అభిప్రాయ దృష్టి. 4) the direction in which something. eg. a scheme is developed or focussed, పునశ్చరణ విధాన దిశ.

**or'ifice,** (ఒరిఫిస్) *n.* 1) an opening, especially the mouth, anus, vagina or other opening into a cavity or passage in the body, రంధ్రము. 2) a mouth, opening or hole, కన్నము, ద్వారము.

**or-igin,** ★★★ (అరిజిన్) *n.* 1) starting point, ఉత్పత్తి, ఆరంభము. 2) beginning, the thing from which anything comes; beginning, source, birth, మొదలు. 3) cause, మూలము, హేతువు. 4) the fact of rising or springing from a particular source. derivation, ఒక మూలము నుంచి పైకి ఉబుకు లేక వెలువడు. 5) (Anatomy) the main or more fixed attachment of a muscle, which does not change position during the muscle's contraction, గట్టిగా కండరమును పట్టి ఉంచు. 6) (Mathematics) the intersection of the horizontal axis and the vertical axis in a coordinate system, భూ సమాంతర, భూలంబ అక్షములు ఖండించుకొను బిందువు.

**o-rig'inal,** ★★★ (ఒరిజినల్) *a.* 1) first, మొదటి. 2) earliest, ఆది. 3) belonging to the beginning; primary, మూలమైన. 4) inventive, కల్పనాశక్తి గల. –*n.* 5) new, fresh, novel, మూలము, మొదటిది, అసలు. 6) a new written work, picture, or sculpture that is not a copy or imitation, క్రొత్తగా ఇతరములతో సంబంధము లేక సృష్టించబడినది. 7) a person who acts or thinks in an original way, సహజ విధానముతో ఆలోచించి నటించు నటుడు.

**synonyms :** base, commencement, root.
**antonyms :** end, completion, termination.

**o-rigi'nal'ity,** (ఒరిజనాలిటి) *n.* the ability to do, make, or think up something new, క్రొత్త విధానములో చేయుట, సృష్టించుట, ఆలోచించగల శక్తి, నవీన కల్పనాశక్తి, ఉపజ్ఞ.

**o-rig'inally,** ★★★ **(ఒరిజనలీ)** *adv.* 1) at first or from the beginning, ఆదిని. 2) in the first place; ప్రథమ మందు, at first, మొట్టమొదట. 3) in an original manner, క్రొత్త విధానమున, ఇతరులెవ్వరూ అంతకు ముందు చేయని విధముగా.

**o-rig'inate,** ★★ **(ఒరిజినేట్)** *vt.* 1) to begin or develop somewhere or from something, పుట్టించు. 2) to cause to be; invent, create, produce, ఉత్పత్తిచేయు, కలుగజేయు. *–vi.* 3) to come into being, arise, ఉత్పత్తియగు, begin to exist, పుట్టు, ఆరంభమగు.

**o-rig'i-na-tion, (ఒరిజినేషన్)** *n.* 1) bringing into existence, ఉత్పత్తిచేయుట. 2) first production, ఉత్పత్తియగుట.

**o-rig'inative, (ఒరిజనేటివ్)** *a.* having the ability to think of new ways of doing things, inventive, creative, ఉత్పత్తిచేసెడు, కలుగజేసెడు.

**o-rig'i-na'tor, (ఒరిజినేటర్)** *n.* a person who originates; inventor, ఉత్పత్తికారకుడు, ఆరంభకుడు.

**o-riole, (అరియోల్)** *n.* 1) any one of several American songbirds that build hanging nests and usually have orange- or yellow-and-black feathers, వంగపండు మామిడిపిట్ట. 2) any one of several birds of Europe, Asia, Africa, and Australia that build hanging nests and have rich yellow-and-black feathers, such as the golden oriole, యూరప్ ఖండంలోని అనేక జాతి పక్షులలో ఒక జాతికి చెందినవి.

**o-ri'on, (ఒరైయన్)** *n.* 1) an equatorial constellation near the celestial equator, that contains the extremely bright stars Betelgeuse and Rigel; Great Hunter. To the ancients it suggested a man wearing a belt and a sword, and holding a shield and a club, మృగశిర (నక్షత్రము). 2) in Greek mythology, a giant and hunter, the son of the sea God Poseidon, who was killed by the Goddess Artemis and transformed into a constellation, పురాణ భీకరాకారుడు.

**or'ison, (ఒరైసన్)** *a.* ప్రార్థన, a prayer.

**or'nament,** ★**(ఆర్నమెంట్)** *n.* 1) decoration or decorative quality, భూషణము. 2) a thing that decorates or adds beauty to something else, అలంకారము. 3) a small decorative object displayed for its beauty, adornment, jewel, నగ. 4) something pretty; something to add beauty, ఆకర్షణీయమైనది. *–vi.* 5) to make something richer by adding decorative elements or items to it, అలంకరించు. 6) adorn, శృంగారించు. 7) to add beauty to; make more pleasing or attractive, decorate, adorn, అందమును పెంచు.

**or'na-men'tal, (ఆర్నమెంటల్)** *a.* 1) serving as a decoration as opposed to having any practical use, decorative, శృంగారముగా ఉన్న. 2) embellishing, decorative, adorning, అలంకారమైన. 3) grown for beauty as distinct from food, ఆహారము కొరకుగాక అందమునకు పెంచు. *–n.* 4) a plant that is grown for its beauty, అలంకారపు మొక్క (వృక్షం).

**or'namen-tation, (ఆర్నమెంటేషన్)** *n.* 1) the addition of elements that exchange beauty or visual appeal, especially in the arts, అలంకరించుట. 2) one or more elements added to enhance beauty or visual appeal, అందమును పెంచువాటిని చేర్చుట. 3) decorations, ornaments, శృంగారించుట.

**or-nate', (ఆర్నేట్)** *a.* 1) the addition of elements that enhance beauty or visual appeal, especially in the arts, అలంకరింపబడిన. 2) one or more elements added to enhance beauty or visual appeal, అందమును పెంచువాటిని చేర్చుట. 3) much adorned; much ornamented, శృంగారమైన. 4) using or consisting of elaborate language especially language that is designed to improve its flair or literary quality, ఆడంబర భాషను ఉపయోగించు.

**or'nis, (ఆర్నిస్)** *n.* 1) the birds or bird life of a region or country, avifauna, ఒక ప్రదేశపు పక్షి సమూహము. 2) the birds collectively of a region, ఒక ప్రాంతపు పక్షులు.

**ornith'ic, (ఆర్నిథిక్)** *a.* of or characteristic of birds, ఒక ప్రదేశపు పక్షి సమూహమునకు సంబంధించిన.

**or'nitho'logic, or'nitho-lo'gical, (ఆర్నిథాలజిక్, ఆర్నిథాలజికల్)** *a.* of or having to do with birds of a particular region, పక్షిశాస్త్ర సం., పక్షిశాస్త్రమునకు చెందిన.

**or'ni-thol'ogist, (ఆర్నిథాలజిస్ట్)** *n.* an expert in the study of birds and their habits and other related things of birds,పక్షిశాస్త్రజ్ఞుడు.

**or'ni-thol'ogy, (ఆర్నిథాలజి)** *n.* 1) the branch of zoology dealing with the scientific study of birds, పక్షిశాస్త్రము. 2) book on this subject, పక్షిశాస్త్ర గ్రంథము.

**o'rogeny also 'oro'genesis,** **(ఆరజని, ఆరాజెనిసిస్)** *n* : process of the formation of mountains, పర్వతాల ఉద్భవక్రమము.

**orog'raphy, orol'ogy,** **(ఒరాగ్రఫి, ఒరాలజి)** *ns.* the branch of physical geography that deals with the formation and features of mountains, the science of description of mountains, పర్వత శాస్త్రము.

**or'phan,** **(ఆర్ఫన్)** *n.* 1) a child whose parents are dead, తల్లిదండ్రులు లేని బిడ్డ, అనాథ శిశువు. 2) an infant animal whose mother is dead, తల్లిలేని పిల్ల జంతువు. –*a.* 3) parentless, తల్లిదండ్రులు లేని. –*vt.* 4) to make an orphan of, తల్లిదండ్రులు లేకుండ జేయు.

**or'phanage,** **(ఆర్ఫనేజ్)** *n.* 1) the state of being not having father or mother to take care of child or children, orphanhood, తల్లిదండ్రులులేని స్థితి. 2) a home or other institutional setting for orphans, often operated by a local government or charitable organization, అనాథ శిశు సంరక్షణశాల.

**or'phan-hood,** **(ఆర్ఫన్‌హుడ్)** *n.* the condition of being an orphan, తల్లిదండ్రులు లేని స్థితి.

**orpha'rion,** **(ఆర్ఫారియన్)** *n.* a large lute with six to nine metal strings played by plucking or strumming the strings, ఆఱు మొదలుకొని తొమ్మిది వఱకును ఉక్కుతీగెలు గల ఒక విధమైన సంగీత సం. పరికరము (వీణ వంటిది).

**or-piment,** **(ఓర్పిమెంట్)** *n.* a bright-yellow mineral, arsenic trisulfide, found in soft, foliated masses or prepared synthetically as a yellow powder, తాళకము. Yellow o. = హరిదళము, Red o. = సిందూరము, realgar.

**or'rery,** **(ఓరరీ)** *n.* a mechanical model device with balls representing various planets that are moved by clockwork to illustrate motions of the solar system, planetarium, సూర్యచంద్రాది గ్రహగతిని దృష్టాంతముగ చూపుటకు యుక్తప్రమాణములు గల బంతులును తీగలతో కూర్చిన యంత్రము.

**or-ris,** **(ఓరిస్)** *n.* any one of certain kinds of iris of Europe with a fragrant rootstock, వస.

**ort,** **(ఓర్ట్)** *n.* 1) leftover fragments of food or fodder; scraps; leavings, తునుక. o-s. *pl.* = 2) a fragment, refuse, భోజనముచేయగా మిగిలినది, భుక్త శేషము.

**orthoceph'aly,** **(ఓర్థోసెఫలి)** *n.* the character of a skull in which the ratio between the vertical and transverse diameters is from 14 to 15, having a skull that is of medium height for its breadth or length; intermediate between brachycephalic and dolichocephalic character or structure, అడ్డతల గలిగియుండుట (తల యొక్క నిడుపుకొలత 14 అంగుళములున్న యెడల అడ్డ కొలత 15 అంగుళములు ఉండును).

**or'tho-dox, or-tho-dox'ical,** ★ **(ఆథడోక్స్, ఆథడోక్సికల్)** *a.* 1) generally accepted, especially in religion, ప్రామాణికమైన, శాస్త్రీయమైన. 2) approved by convention; usual; customary, సంప్రదాయము ప్రకారము అంగీకరింపబడిన. – *n.* 3) a person who is orthodox, సంప్రదాయ పరాయణుడు.

**or'tho-doxy,** **(ఆథడక్సి)** *n.* 1) belief established in faith, ప్రామాణికమైన మతము. 2) the holding of correct or generally accepted beliefs, సదాచారము. 3) orthodox practice, especially in religion, సంప్రదాయాచారము గల మతము. 4) being orthodox, సంప్రదాయ ఆచారపరుడుగా ఉండుట.

**or'thoepist,** **(ఆథోపిస్ట్)** *n.* an expert in the pronunciation of words, సరియైన ఉచ్చారణ తెలిసినవాడు.

**or'thoepy,** **(ఆర్థోపి)** *n.* 1) correct, accepted, or customary pronunciation, శబ్దోచ్చారణ. 2) the study of the way that words are pronounced, శబ్దోచ్చారణ తెల్పు విధానము. 3) the usual pronounciation of words, శబ్దముల సాధారణ ఉచ్చారణ.

**ortho'genesis,** **(ఆథోజన్సిస్)** *n.* 1) (Biology) the theory that evolution of new species proceeds along lines predetermined by inherent tendencies and uninfluenced by external forces or natural selection, స్వభావజని. 2) (Anthropology) the theory that social patterns follow an identical, predictable course in every culture, regardless of external pressures, conditions, or other factors, ప్రాగైతిహాసిక మానవ శాస్త్రములో సామాజిక ఆచారములు సమాన ఊహాజనిత సిద్ధాంతములను అనుసరించునను సిద్ధాంతము.

**or'thogon,** **(ఓథగన్)** *n.* a figure with all its angles right angles, అన్నీ సరికోణములే అయి ఉన్న ఆకృతి.

**or'tho-graph'ic, or'tho-graph'ical, or'thography,** **(ఓథగ్రఫిక్, ఓథగ్రఫికల్, ఓథగ్రఫీ)**

1) relating to the study of spelling, అక్షర గుణిత సం., 2) correctly spelled, అక్షర గుణితము సరిగా వ్రాసిన. –*n.* 3) the art of spelling words correctly or the study correct spelling as it has come to be established by usage, అక్షర గుణితము.

**orthopaedic (or) orthopedic,** **(ఆర్థోపెడిక్)** *adj.* 1) relating to or used in orthopedics, శల్య శాస్త్రమునకు సంబంధించిన. 2) relating to or marked by disorders of the bones, joints, ligaments or muscles, ఎముకలు, కీళ్ళకు సంబంధించిన.

**orthopaedics (or) orthopedics,** **(ఆర్థోపెడిక్స్)** *n.* the branch of medicine concerned with the nature and correction of disorders of the bones, joints, ligaments or muscles, శల్యచికిత్సా శాస్త్రము, ఎముకలు విరిగినప్పుడు చేయు చికిత్సా శాస్త్రము.

**or'tolan,** **(ఓర్టలాన్)** *n.* a small bunting of Europe, northern Africa, and western Asia, the meat of which is regarded as a delicacy, ఒక విధమైన పరిగెపిట్ట.

**orvie'tan,** **(ఒరివియటన్)** *n.* 1) an antidote of certain poisonous and toxins. Orvie'to, విషమునకు విరుగుడుమందు. *n.* 2) a light white wine produced in the region of Orvieto, Italy, తెల్లని ద్రాక్షారసము.

**oryc'tics,** **(ఒరిక్‌టెక్స్)** *n.* the branch of geology relating to fossils. Oryctozool'ogy = Palceontology, భూగర్భ శాస్త్రమందు ఒక భాగము, ఖనిజములై ఉన్న ప్రాచీన వృక్ష, జంతు భాగములకు సంబంధించిన శాస్త్రము.

**ory'za,** **(ఒరిజ)** *n.*a kind of cereal plant of the rice genus, వరిజాతి మొక్క.

**os,** **(అస్)** *n.* 1) a bone, ఎముక. 2) a mouth or mouth like opening in an organism, కొన్ని జీవులలో ఉండు నోరు లేక నోటివంటి తెరచుకొని ఉండు ప్రదేశము.

**osche'al,** **(అషియల్)** *a.* 1) pertaining to the scrotum. Oschi'tis, అండకోశము (బుడ్డ)కు సంబంధించిన. *n.* 2) inflammation of the scrotum. Os'cheocele, అండకోశ వ్యాధి. *n.* 3) a scrotal hernia, అండకోశములోనికి పేగు జారుట వల్ల కలిగిన వ్యాధి, గిలక, బుడ్డ.

**os'cillate,** **(ఒసిలేట్)** *vi.* 1) to swing between two points with a rhythmic motion, ఆడు, ఊగు. 2) swing, move from side to side, అల్లాడు. 3) to swing to and fro like a pendulum, లోలకమువలె అటునిటు ఊగుచుండు. 4) move to and fro between two points, రెండు బిందువుల మధ్య అటు నిటు చలనము కలిగి ఉండు. 5) to keep changing one's mind about which is better out of two positions, points of view or courses of action, నిర్ణయములేక ఊగిసలాడు.

**os-cil-lation,** **(ఒసిలేషన్)** *n.* 1) an even rhythmic change in value, position or state around a mean value, ఆందోళనము, డోలనము, అటునిటు ఊగుట. 2) the fact or process of swinging to and fro like a pendulum, swinging, అల్లాడుట. 3) (Physics) the variation of a quantity from one limit to another, such as the voltage of an alternating current, హెచ్చుతగ్గగుట.

**os'cillatory,** **(ఒసిలేటరీ)** *a.* 1) oscillating, ఊగుచున్న. 2) swinging, vibratory, ఆడుచున్న.

**os'citancy,** **(ఒసిటన్సీ)** *n.* 1) the act of yawning, ఆవులింత. 2) a gaping or yawning a state of drowsiness or dullness, సోమరితనం.

**os'citant,** **(ఒసిటంట్)** *a.* 1) yawning, ఆవులించెడు. 2) drowsy or dull, సోమరితనముగా ఉన్న.

**os'citate,** **(ఒసిటేట్)** *vi.* yawn, ఆవులించు.

**os'ci-ta'tion,** **(ఒసిటేషన్)** *n.* 1) the act of gaping or yawning, ఆవులింత. 2) drowsiness, బద్ధకము, నిద్రమత్తు.

**os'culant,** **(ఒస్కులంట్)** *n.* (Biology) intermediate between two or more groups (applied as to genera or families, that connect or link others together), రెండు లేక ఎక్కువ వర్గముల మధ్యస్థ లక్షణములు గల. kissing; ముద్దు పెట్టుకొనుచున్న, os'cule, *n.* mouth, నోరు.

**o'sier,** **(ఔజ)** *n.* a kind of willow tree with tough, flexible branches or shoots, నీటిదగ్గర పెరిగెడు ఒక చెట్టు.

**os'prey,** **(ఒస్ప్రి)** *n.* 1) a large hawk that feeds on fish; fish hawk; fishing eagle, ఒక విధమైన డేగ, క్రౌంచ పక్షి. 2) an ornamental feather, used especially for trimming hats, టోపీలపై అలంకారమునకు పెట్టుకొను ఈక.

**os'seous,** **(ఒసియస్)** *a.* 1) bony, ఎముకగానున్న. 2) of or resembling bone, ఎముక వంటి.

**os'sicle,** **(ఒసికిల్)** *n.* a small bone, especially one of the three bones of the middle ear in humans, చిన్న ఎముక.

**os'sifi-ca'tion,** **(ఒసిఫికేషన్)** *n.* 1) the natural process of forming into bone, ఎముకయగుట. 2) the hardening of soft tissue as a result of impregnation with calcium salts, మెత్తని కణము గట్టిపడుట. 3) a mass or deposit of bony material in the human body, ఎముకవలె గట్టి పదార్థము.

**os'sify,** **(ఒసిఫై)** *vi.* 1) become bone, ఎముకయగు. –*vt.* 2) to form into bone or change or be changed from soft tissue. e.g. cartilage into bone as a result of impregnation with

calcium salts, ఎముకగాజేయు. 3) to become or make somebody become rigidly set in a conventional pattern of behaviour, beliefs and attitudes,దృఢ చిత్తము కలవాడు అగుట.

**os'siv'orous, (ఓసివోరస్)** *a.* consuming bones, ఎముకలు తినెడు.

**os'suary, (ఒసుఅరి)** *n.* a vault, urn, or the like for the bones of the dead, ఎముకలు లేక అస్థికలు ఉంచు పాత్ర.

**os'ten'sible, (ఒస్‌టెన్సిబుల్)** *a.* 1) present as being true or appearing to be true but usually hiding at a different motive or meaning, బయటికి అగుపడెడు. 2) according to appearances, declared as genuine, apparent, pretended, professed, ప్రత్యక్షముగా తెలియుచున్న.

**os'ten-ta'tion, (ఒస్‌టెన్‌టేషన్)** *n.* 1) pomp, display, డంబము, బడాయి, ఆడంబరము. 2) display intended to impress others, ఇతరులపై ప్రభావము చూపుటకు తన గొప్పతనమును డంబముగా చూపు.

**os'ten-ta'tious, (ఒస్‌టెన్‌టేషస్)** *a.* 1) marked by a vulgar display of wealth and success designed to impress people, డంబమైన. 2) done for display; intended to attract notice, ఆడంబరము గల.

**os'te-ol'ogy, (ఒస్‌టియాలజి)** *n.* 1) the branch of anatomy that deals with the study of structure and functions of bones, ఎముకలను గురించిన శాస్త్రము. 2) the bone structure or skeleton of an animal, ఒక జంతువు యొక్క కళేబరము.

**ost'ler, (ఒస్‌ట్ల(ర్))** *n.* a person who takes care of horses at an inn or stable; stableman; groom, గుఱ్ఱపువాడు.

**os'tracism, (ఒస్‌ట్రాసిజమ్)** *n.* 1) banishment from one's native country, దేశమునుండి వెళ్లగొట్టుట. 2) expulsion, exclusion from society, త్రోపుడు, బహిష్కరణ.

**os'tracize, (ఒస్‌ట్రసైజ్)** *vt.* 1) banish, to condemn to leave a country, దేశము నుండి వెళ్లగొట్టు. 2) to banish or exclude some body from society or from a particular group, either formally or informally, ఒక సమాజము నుంచి వెలివేయుట. 2) to banish somebody by a popular vote because that person is regarded as dangerous to society, as was the practice in ancient Greece, ప్రజాభిప్రాయముతో ఒక వ్యక్తిని దేశ బహిష్కారము చేయుట.

**os'trich, (ఒస్ట్రిచ్)** *n.* 1) a large bird of Africa that can run fast but cannot fly. Ostriches have two toes and are the largest of existing birds. In former times it was believed that an ostrich buried its head in the sand to avoid oncoming dangers, నిప్పుదిండి లేక నిప్పుకోడి అనెడి సుమారు ఎనిమిది అడుగుల పొడుగుండెడు పెద్దపక్షి. 2) a person who refuses to face reality or an approaching danger, ప్రమాదములను ఎదుర్కొనకుండా తప్పించుకొను వ్యక్తి.




**otacou'stic, (ఒటకౌస్టిక్)** *n. & a.* a device or small instrument that helps somebody who is deaf to hear the sounds, వినబడునట్లు చేయు యంత్రము.

**oth'er, ★★★ (అద(ర్))** a grammatical word used to show that a thing, person or situation is additional or different. *a.* & pron. 1) different, ఇతరమైన. 2) refers to an additional or further person or thing of the type already mentioned, వేఱైన, మఱియొక. 3) refers to a different thing or things from that or those already specified, అన్యమైన. –*adv.* 4) otherwise, లేనియెడల. The o. day = ఈ మధ్యనొకనాడు, మొన్న, The o. world = పరలోకము, Every o. day = దినము విడిచి దినము. in o. words = అనగా.

**oth'erness, (అదర్‌నెస్)** *n.* 1) difference, అన్యత్వము. 2) the condition of being perceived as strange or diversity, ఇతరత్వము.

**oth'er-wise', ★★★ (అదర్‌వైజ్)** *adv.* 1) if things had been different, వేఱు విధముగా. 2) different from or opposite to something stated in a different manner, differently, మఱియొక లాగున. –*conj.* 3) but for this, కాకపోయిన. 4) if not so, లేకున్న. 5) differently, అట్లుగాకున్న.

**o'tic, (అటిక్)** *a.* 1) of or having to do with the ear, చెవికి సంబంధించిన. 2) relating to a particular condition, action or process, చెవి వద్దగల లేక చెవికి చెందిన. Oti'tis, –*n.* 3) inflammation of the ear, చెవినొప్పి.

**o'tiose, (ఒటియోజ్)** *a.*1) idle, శ్రద్ధ. 2) inactive, అలక్ష్యము. 3) at leisure or rest, lazy, పనిలేక సోమరియైన. 4) with no useful result or practical purpose, ఎట్టి ఫలితము లేక చేసిన. 5) with little or no value, పనికిమాలిన. 6) unwilling or uninterested in working or being active, సోమరియైన.

**o'titis (ఒటైటిస్)** *n* : inflammation of the ear, చెవివాపు లేక చెవిపుండు.

**o'tology** (ఒటాలజి) *n* : study of the structure and diseases of the ear, చెవి నిర్మాణము, దాని వ్యాధులకు సంబంధించిన అధ్యయన శాస్త్రము.

**'otoscope** (ఓటస్కోప్) *n* : an instrument to examine the inner ear and ear drum, కర్ణభేరి మొదలైన చెవి అంతర్భాగములను పరిశీలించుటకు ఉపయోగించే పరికరము.

**ot'ter,** (ఒట(ర్)) *n.* a water animal that eats fish and is related to the minks and weasels. The otter is a mammal and a good swimmer with webbed toes and with claws. It has a thick tapered tail and is hunted for its fur, చేపలను తినెడు ఒక నీటి జంతువు.

**o't'toman,** (ఒటోమన్) *n.* 1) Turk, తురక. 2) a low, cushioned seat without back or arms, ఒక విధమైన సోఫా.

**'oubli'ette** (ఊబ్లిఎట్) *n* : a secret underground room covered with a trapdoor, నేలతో సమానంగా మూతవేసి ఉన్న నేలమాళిగ.

**ouch,** (ఓచ్) *n.* 1) a brooch or buckle worn as an ornament, నగ, ఆభరణము. 2) an exclamation expressing sudden pain, అకస్మాత్తుగా కలిగిన నొప్పిని తెలుపు పదము.

**ought,** ★★★ (ఆట్) a model verb indicating what some body should do. *v. aux.* 1) be obliged, తగును. 2) indicates that somebody has a duty or obligation to do something that is morally right to do something; వలయును, to have a duty, యుక్త మగును. Should you o. to do so = నీవట్లు చేయదగును.

**ounce,** (అవున్స్) *n.* 1) of a pound in avoirdupois or 28.3495 grams, 1/16 పౌను తూనికలో పదియాఱవ భాగము. 2) a large, carnivorous catlike mammal having thick, heavy, whitish or brownish hair with irregular dark spots resembling those of a leopard, సివంగి.

**our,** ★★★ (అవ(ర్)) *poss. pron.* 1) pert. or belonging to or is associated with the speaker or writer and at least one other person, మా, మాయొక్క, మన. 2) indicates that something belongs to or is associatedwith people in general, మన, మనయొక్క.

**ours,** ★★ (అవ(ర్)జ్) *poss. pron.* 1) refers to something or somebody that belongs to or is associated with the speaker that atleast one other person, మాది, మనది. 2) that which belongs or those which belong to us,మావి, మనవి.

**our-selves,** ★★★ (అవసెల్వ్జ్) *pron.* 1) the form of we or us used to make a statement stronger, మేమే, మనమే. 2) refers to the speaker or writer and atleast one other person some times emphatically, మమ్మునే, మనలనే. 3) refers to people in general, అందరికీ వర్తించునట్లుగా.

**oust,** (అవుస్ట్) *vt.* 1) to use force to remove somebody from a place, త్రోసివేయు. 2) drive out, వెళ్ళగొట్టు. 3) (Law) to deprive (a person) of the possession of something, dispossess, ఒకని ఆస్తిని అనుభవించు ఇతరులను లాగివేయు. 4) to remove or force somebody from an office or position, ఉద్యోగము నుంచి లేక పదవి నుంచి తొలగించు.

**oust-er,** (అవుస్ట(ర్)) *n.* 1) an ousting, especially an illegal forcing of a person out of his property, ejection, ఏదేని తీసికొని వెళ్ళగొట్టుట. 2) a person who ousts, వేరొకని తీసివేయు వ్యక్తి లేక వస్తువు. 3) the act of removing or forcing somebody out of a place or position, తొలగించుట, తీసివేయుట.

**out,** ★★★ (అవుట్) a grammatical word indicating that somebody or something is away from a place or removed from somewhere. *–adv.* 1) outside a place rather than inside, away, forth, బైట, బైటికి. 2) in another place usually far away, వేరు ప్రదేశమునకు. 3) outside, వెలుపలికి. 4) loudly, openly, బిగ్గరగా, బహిరంగముగా. 5) completely, తుదివఱకు, పూర్తిగా. 6) not in or at a position or state, ఒక స్థితి యందులేని, ఒక స్థానమందులేని. 7) to or at an end, చివరగా. 8) completely, effectively, పూర్తిగా. 9) into society, ఒక సంస్థ నుంచి. Eg. She came out last year. out of = లో నుండి, the secret is out = రహస్యము బయటపడెను. *–vt.* 10) expel, బయటికి పంపివేయు. *–n.* 11) that which is out, బయటిది. 12) something wrong, తప్పు అయినట్టిది. 13) an answer or solution. *–interj.* పో, begone, జవాబు లేక ఫలితము. *–a.* 14) foreign, బయటి. 15) remote, దూరపు.

**out-act',** (అవుట్యాక్ట్) *vt.* to surpass in acting, మితము మించిచేయు.

**out-and-out,** (అవుట్ అండ్ అవుట్) *a.* 1) complete, పూర్తియైన. 2) open, దాపులేని. 3) thorough, complete; unqualified, సంపూర్తియైన. Eg. an out-and-out lie. *–adv.* 4) completely, openly, పూర్తిగా, దాపులేకుండా. 5) being a thought, run compromising or unapologetic example of something, పూర్తి, మినహా యింపులేని ఉదాహరణ.

**out-ar'gue, (అవుటార్గ్యూ)** *vt.* to outdo or defeat in arguing, అవసరమును మించి వాదించు.

**out-bal'ance, (అవుట్ బ్యాలెన్స్)** *vt.* 1) to weigh more than, తూనికలో మించు. 2) to go beyond something in effect, influence or importance, అవసరమును మించి ప్రభావవంతము చేయు.

**out-bid', (అవుట్‌బిడ్)** *vt.* 1) exceed in bidding, bid more than , పోటీగా హెచ్చు వెలకు అడుగు. 2) to offer to pay more money for something than somebody else, ఒక వస్తువును ఇతరులకంటె ఎక్కువ ధర ఇవ్వజూపు.

**out-bound' (అవుట్ బౌండ్)** = outward bound. travelling away from rather than towards a particular place,ఒక స్థలము నుంచి దూరముగా పోవు.

**out-brave', (అవుట్‌బ్రేవ్)** *vt.* 1) resist boldly, defy, ధైర్యములో మించు. 2) to set oneself openly against (authority), తిరస్కరించు.

**out'-break', ★(అవుట్‌బ్రేక్)** *n.* 1) a breaking out, బ్రద్దలగుట. 2) a sudden bursting forth, eruption, పగిలి బయట పడుట. 3) a sudden occurrence, usually of something unpleasant or dangerous such as illness of fight or explosion, అకస్మాత్తుగా కలుగుట.

**out-breast', (అవుట్‌బ్రెస్ట్)** *vt.* 1) surpass in singing, గానశక్తిలో మించు. 2) surpass in strength of chest or voice, శ్వాసశక్తిలో మించు.

**out'-build'ing, (అవుట్‌బిల్డింగ్)** *n.* a shed or building built against or near a main building, out-house, ఒక పెద్దయింటికి దగ్గరగా ఉండెడు చిన్న యిల్లు.

**out'burst, (అవుట్‌బర్స్ట్)** *n.* 1) the act of bursting forth, బ్రద్దలగుట, పగులుట. 2) a sunspot or stellar explosion, సూర్య మండలములో మచ్చలు, ప్రేలిపోవుట. 3) an outbreak, violent disorder, riot, తీవ్రమైన, ప్రమాదభరితమైన ప్రేలుడు లేక ప్రమాదకరమైన కొట్లాటలు, యుద్ధ భయము మొదలైనవి. Eg. racial outbursts.

**out'cast', (అవుట్‌క్యాస్ట్)** *n.* 1) a person or animal cast out from home and friends, భ్రష్టుడు, చండాలుడు, వెలివేయబడినవాడు. 2) refuse,offal, విసర్జించబడినది. 3) a plant thrown out from a garden, తోట నుంచి పెరికివేయబడిన మొక్క. –*a.* 4) being an outcast, homeless, friendless, వెలివేయబడిన. 5) (of things) rejected, discarded, పారవేయబడిన వస్తువులు మొదలైనవి.

**out'come', ★★★(అవుట్‌కమ్)** *n.* 1) a result, ఫలము. 2) consequence, తుదకు తేలినది. 3) the way that something turns out in the end, చివరకు తేలిన ఫలితము,

**out'cri'er, (అవుట్‌క్రయర్)** *n.* one who cries out, to make known publicly and officially, proclaims, చాటించువాడు.

**out'cry, (అవుట్‌క్రై)** *n.* 1) a crying out, a loud and sudden cry or scream, clamour from a crowd of people, అఱపు, కూత, బొబ్బ, నోరు. 2) a strong and wide spread public reaction against something, అకస్మాత్తుగా, బలంగా ఒక విషయానికి విరుద్ధంగా ప్రజలు పెట్టిన కేకలు లేక నిరసనలు.

**out'do', (అవుట్‌డు)** *vt.* 1) excel, to do more or better than other people or better than previously, మించు. 2) surpass,ఇతరులను అధిగమించు,దాటిపోవు.

**out-door', (అవుట్ డోర్)** *a.* 1) being or done in the open air, abroad, ఇంటి వెలుపలి. 2) designed for the outdoors; open-air, బహిరంగముగా జరుగునట్లు సిద్ధపరచిన.

**out'doors, (అవుట్ డోర్స్)** *adv.* 1) out side or in the open air, ఇంటి వెలుపల. 2) not indoors or in the house especially in the open air or away from populated areas, గృహమునకు బయట లేక దూరముగా.

**out'er, ★★ (అవుట(ర్))** *a.* 1) on the outside; external, బయటి,బాహ్యామైన. 2) farther out from a center, ఒకదాని కేంద్రస్థానము నుంచి దూరముగా. Eg. the sun's outer corona; 3) concerning or belonging to external or worldly things rather than the life of the mind or spirit, మనస్సునకు కాక బాహ్య శరీరమునకు చెందిన.

**out'er-most', (అవుటర్‌మోస్ట్)** *a.* farthest out or away from the centre, most outward, మిక్కిలి బయటి.

**outer planet, (అవుటర్ ప్లానెట్)** *n.* any of the five planets, Jupiter, Saturn, Uranus, Neptune and Pluto that have orbits lying beyond the asteroid belt, గ్రహశకల కంకణానికి బయటగా ఉన్న గ్రహములు ఏవైనా.

**outer space, (అవుటర్ స్పేస్)** *n.* all space in the universe beyond the earth and its atmosphere, especially interplanetary and interstellar space, but including the region where astronauts walk and satellites orbit the earth, భూమికాక చుట్టును ఆకాశమున గల స్థలము.

**out-face', (అవుట్ ఫేస్)** *vt.* 1) to face boldly, defy, ఎదిరించు. 2) frighten into doing something by overbearing looks or words, చూపులతో బెదరించు. 3) brave, ధైర్యముగా నిలుచు.

**out'fit,** ★ **(అవుట్ ఫిట్)** *n.* 1) all the articles necessary for any undertaking or purpose, equipment, సామాను, సజ్జ, సరంజామా. 2) an industrial company or business organization, ఒక పారిశ్రామిక సంస్థ లేక వ్యాపార సంస్థ. 3) a set of clothes worn together, ధరించు దుస్తుల జత. –*vt.* 4) to provide somebody with all the equipment that is needed to do a particular job, అవసరమైన సరంజామా సమకూర్చు. 5) to provide somebody with a set of clothes, దుస్తుల జత సమకూర్చు.

**out'flow', (అవుట్ ఫ్లో)** *n.* a flowing out, efflux, the flow movement or transfer of something such as gas, water or money away from a place, ప్రవించుట.

**out-fly', (అవుట్ ఫ్లై)** *vt.* surpass in flying, ఎగురుటలో మించు.

**out-fool, (అవుట్ ఫూల్)** *vt.* exceed in folly, బుద్ధి తక్కువలో మించు.

**out-give', (అవుట్ గివ్)** *vt.* 1) surpass in giving, దానమునందు మించు. 2) the act of giving out something, దానము ఇచ్చుట.

**out-go', (అవుట్ గో)** *vt.* 1) to exceed or surpass, excel; outstrip, outdo, go beyond, మించిపోవు. 2) deceive, మోసపుచ్చు. –*vi.* 3) come to an end, అంతమగు. –*n.* 4) what goes out, especially what is paid out, amount that is spent, outlay, వ్యయము. 5) expenditure, వెచ్చము.

**out'going, (అవుట్ గోయింగ్)** *n.* 1) the act or fact of going out, బయటికిపోవుట. 2) expenditure, వ్యయము. –*a.* 3) outward bound, going out, departing, పోవుచున్న.

**outgoings, (అవుట్ గోయింగ్స్)** *n. pl.* money paid out especially on a regular basis, చెల్లింపబడు ధనము, క్రమము తప్పక చేయు చెల్లింపులు.

**out-grow', (అవుట్ గ్రో)** *vt.* 1) to grow too large for, surpass in growth, మించి పెరుగు. 2) to change so that old ideas, interests or ways of behaviour are lost in favour of new ones, చాలా త్వరగా, ఎక్కువగా పెరుగు, అంతకు ముందు కంటే అభిరుచులు వంటి వానితో పాతవానిని వదలి క్రొత్తవి ఆకళించుకొను. 3) to grow larger or faster than other things or people, to grow faster, or taller, or bigger than, ఇతరులకంటే చాలా ఎక్కువగా పెరిగిపోవు.

**out'growth', (అవుట్ గ్రోత్)** *n.* 1) something that has grown out, offshoot, excrescence,మించి పెరుగుట, మించి పెరిగినది. 2) the process of growing out or forth, ఎక్కువగా పెరుగుట. 3) result of something, ఫలితము.

**out-her'od, (అవుట్ హెరాడ్)** *vt.* to surpass (anyone) in evil or extravagance, దుర్మార్గతయందు మించు.

**out'house', (అవుట్ హౌస్)** *n.* 1) a separate building used in connection with a main building; outbuilding, ఒక పెద్దయింటికి సంబంధించిన చిన్నయిల్లు. 2) an enclosed outdoor toilet, privy, ఇంటి బయట కట్టిన పాయిఖానా దొడ్డి.

**out-knave', (అవుట్‌నేవ్)** *vt.* surpass in knavery or stealing of something, దొంగతనమందు మించు.

**out-land'ish, (అవుట్ ల్యాండిష్)** *a.* 1) foreign, అన్యదేశపు. 2) not familiar, strange or ridiculous, queer, strange, uncouth, వింతైన, విపరీతమైన, వికారమైన. 3) looking or sounding as if it belonged to a foreign country, పరాయి దేశమునకు చెందినవానిగా అనిపించు.

**out-last, (అవుట్ లాస్ట్)** *vt.* last longer than, somebody or something else, exceed in duration, outlive, అధికకాలముండు, హెచ్చుగా నుండు.

**out'law', (అవుట్ లా)** *n.* 1) a person outside the protection of the law, exile, outcast, దొరతనమువారి న్యాయరక్షణ నుండి బహిష్కరింప బడినవాడు. 2) a lawless person, criminal, చట్ట వ్యతిరేకుడు, నేరస్తుడు. 3) an untamed or untamable horse or other animal, మచ్చిక చేయని గుఱ్ఱము. –*vt.* 4) to make or declare (a person) an outlaw, దొరతనము వారి న్యాయరక్షణ నుండి బహిష్కరించు. 5) to make or declare unlawful, చట్ట విరుద్ధముగా ప్రకటించు.

**out'law'ry, (అవుట్ లోరీ)** *n.* 1) the condition of being condemned as an outlaw, outlawing, దొరతనమువారి న్యాయ రక్షణ నుండి బహిష్కారము. 2) the act of making or declaring illegal, outlawing, చట్టవిరుద్ధమని ప్రకటించుట.

**out'lay', (అవుట్ లే)** *n.* 1) the action of spending or laying out money, వ్యయము. 2) an amount of money spent, expense, expending, చేసిన ఖర్చు. 3) what is laid out, సెలవు చేయబడినది, పెట్టుబడి. –*vt.* 4) lay, or spread out, పఱచు, విప్పు. 5) to expand resources or spending of money, వ్యయముచేయు, మదుపుపెట్టు. 6) to spend money or something, ఒకదానిని గురించి వ్యయముచేయు.

**out-leap', (అవుట్ లీప్)** *vt.* to leap over or beyond, surpass in leaping, మించిదాటు.

**out'let,** ★★ **(అవుట్‌లెట్)** *n.* 1) a means or place of letting out or getting out, బయటికి త్రోవ. 2) way out; opening; exit, a passage out, place of exit, పోవు ద్వారము. 3) a stream that

drains or flows out of a lake or other body of water, ఒక ప్రవాహము లేక సరస్సు నుంచి నీటిని బయటకు వెలువడచేయు మార్గము లేక ఇంకొక జలాశయములోనికి ప్రవహించు మార్గము. 4) a market for a product, ఉత్పత్తులు అమ్ముటకు ఏర్పడిన మార్కెట్టు. 5) a store selling the products of a particular manufacturer, ఒక ప్రత్యేక ఉత్పత్తిని విక్రయించు దుకాణము. –*vt.* 6) let out, బయటికి విడిచిపెట్టు.

**out'line,** ★★ **(అవుట్‌లైన్)** *n.* 1) a line that shows the shape of an object; line that bounds a figure, sketch, ఆకారము, రూపు, చుట్టుగీత. 2) a drawing or style of drawing that gives only outer lines without shading, a brief account, చిత్రరూపముగా సంక్షేపమైన వర్ణన. 3) a general plan, sketch, account, or report, giving only the main features; rough draft, సాధారణ నమూనా, చిత్తు పటము లేక నివేదిక. –*vt.* 3) sketch, to draw a line showing or emphasizing the shape of something, ఆకారము వ్రాయు, వర్ణించు. 4) to give the mainpoints of an argument or plan, ముఖ్య అంశములను వివరించు.

**out-live', (అవుట్ లివ్)** *vt.* 1) to live or last longer than, survive, ఒకడు చచ్చిన తర్వాత బ్రతికియుండు. 2) to continue to exist beyond or last through something, వేరొక వస్తువు కంటె ఎక్కువ కాలము మన్నియుండు.

**out'look',** ★ **(అవుట్‌లుక్)** *n.* 1) what one sees on looking out; view, watch, జాగ్రత్తగా చూచుకొనుట. 2) scope of vision, view, కనబడుచున్నది. 3) prospect, ఉత్తరాపేక్ష. 4) a lookout, వైఖరి. 5) tower or other place to watch from, చుట్టును పరికించి చూచు. 6) a vigilant watching, జాగ్రత్తగా గమనించుట. 7) an attitude or point of view, వైఖరి, దృక్పథము. 8) a view seen from a particular place, దృశ్యము, దృష్టి. –*vt.* 9) outstare, చూపులతో బెదరించు.

**out'ly'ing, (అవుట్ లైయింగ్)** *a.* 1) lying outside the boundary, బైటనున్న. 2) far from the center, కేంద్రము నుంచి దూరముగా ఉన్న. 3) remote, నిర్జనముగా, దూరముగా ఉన్న. 4) lying or situated outside certain limits, కొన్ని హద్దులకు దూరముగా ఉన్న.

**out-man', (అవుట్‌మాన్)** *vt.* 1) to surpass in manly qualities or achievements, మగలక్షణములో మించు. 2) to surpass number of men, మగవారి సంఖ్యలో మించు. 3) to have a larger force of people than opponent has, శత్రుపక్షమున కంటె అధిక సంఖ్యలో తమ పక్షమువారు ఉండు.

**out manoevure, (అవుట్ మా'న్యూవ(ర్))** *vt.* to get the better of somebody by using skill or cunning, నేర్పుతో, కపటముతో, ఇతరుల కంటె ఎక్కువ సాధించు.

**out-march', (అవుట్ మార్చ్)** *vt.* to outstrip or outdo in marching, ముందు మించిపోవు.

**out-match, (అవుట్ మ్యాచ్)** *vt.* to prove stronger or better than somebody else, ఇతరులను బలములో, శక్తిలో మించు.

**out-meas'ure, (అవుట్ మెజ(ర్))** *vt.* to excel somebody or something measurement, పరిమాణములో మించు.

**outmoded, (అవుట్ మోడిడ్)** *adj.* 1) no longer fashionable or widely used, పాత పద్ధతులకు చెందిన. 2) having been superseded by something newer or more efficient, తక్కువ ప్రాధాన్యతగల.

**out'most', (అవుట్ మోస్ట్)** *a.* 1) farthest out from the inside or center; outermost, మిక్కిలి వెలుపటి.

**out'ness, (అవుట్‌నెస్)** *n.* the state of being out or external, externality, బాహ్యత.

**out-num'ber, (అవుట్ నంబ(ర్))** *vt.* 1) to be more than; exceed in number, సంఖ్యలో మించు. 2) to be more numerous than another group or set of things, సంఖ్యలో ఇతరులను అధిగమించు.

**out'-of-door', (అవుట్ ఆఫ్ డో(ర్))** *a.* 1) outside or in the open air, ఇంటి వెలుపలి. 2) done, used, or living outdoors, బయటి.

**out'-of-doors', (అవుట్ ఆఫ్ డోర్స్)** *adv.* out in the open air, not indoors or in the house, వెలుపల.

**out'-of-the-way', (అవుట్ ఆఫ్ ద వే)** *a.* 1) uncommon or unconventional, సాధారణముకాని. 2) seldom visited; remote; unfrequented, secluded, వాడుకమార్గము తప్పిన. 3) unusual, విపరీతమైన. 4) eccentric, singular, odd, అసాధారణమైన, ఏకాంతమైన. 5) far from populated area or difficult to get to, జనావాసములకు దూరముగా, చేరరాని చోట.

**out'-patient, (అవుట్ పేషంట్)** *n.* patient receiving treatment at a hospital but not staying there, వైద్యశాలలో నిలువకుండ మందు మాత్రము పుచ్చుకొని పోవు రోగి.

**out-port', (అవుట్ పోర్ట్)** *n.* 1) a port at some distance from the chief town or seat of trade, an outlying port, గొప్ప వర్తక స్థలమునకు దగ్గఱి రేవు స్థలము. 2) a secondary port near another port but in deeper water used for larger vessels, రెండవ శ్రేణి రేవు కేంద్రము.

**out'post',** **(అవుట్ పోస్ట్)** *n.* 1) a guard, or small number of soldiers, placed at some distance from an army or camp to prevent a surprise attack, ముఖ్యసేనకు స్వల్పదూరమందు కొద్దిమంది సిపాయిలనుంచు తావు. 2) a small military base in a remote area or different country, సైనిక కేంద్రము. 3) a settlement in unfamiliar territory or on a frontier, సరిహద్దులోగానీ, అపరిచిత ప్రాంతములో గానీ ఏర్పడిన నివాసము.

**out-pour',** **(అవుట్ పో(ర్))** *vt.* 1) the action of pouring out, వెళ్లబోయు. 2) to flow out quickly or make something flow out quickly, ధారగా పోయు లేక ఎక్కువగా బయటకు ప్రవహించు. –*n.* 3) something that flows out freely or the act of flowing out, పోతగా పడు ధార.

**outpouring,** **(అవుట్‌పోరింగ్)** *n.* something that pours or floods out. e.g. leave or a strong emotion, ధారగాపడు లేక ప్రవాహముగా వచ్చు.

**output** ★ **(ఔట్‌పుట్)** *n* : 1) the product of a process, ఒక ప్రక్రియ ద్వారా జరిగిన ఉత్పత్తి. 2) print-out of a computer, కంప్యూటర్ ద్వారా ముద్రితమైన ప్రతి.

**out'rage,** ★★★ **(అవుట్ రేజ్)** *vt.* 1) do violence to, దౌర్జన్యముచేయు. 2) to offend greatly; maltreat, అవమానించు. –*n.* 3) an act showing no regard for the rights or feelings of others, బలాత్కారము, దుర్మార్గము. 4) a very offensive act, తీవ్ర అపరాధపు పని. 5) offense, ప్రతీకారము. 6) insult, అవమానము. 7) shocking violence, దిగ్భ్రాంతి పరచు హింస.

**out-ra'geous,** ★ **(అవుట్‌రేజియస్)** *a.* 1) very bad, చెడ్డ. 2) atrocious, దౌర్జన్యమైన. 3) shocking, దారుణమైన. 4) shameless, very bad or insulting, సిగ్గు మాలిన. 5) excessively bold or fierce, తీవ్రమైన మొండితనము, దౌర్జన్యకరమైన.

**out-rance',** **(అవుట్ రాన్స్)** *n.* 1) the last extremity, the end, కడపటి వ్యవస్థ. 2) the utmost extremity, the bitter end, అత్యంత నిష్ఠురము.

**outre',** **(యాట్రి)** *a.* 1) passing the bounds of what is usual and considered proper, మర్యాదనతిక్రమించిన. 2) eccentric, అతి ప్రవర్తన గల. 3) bizarre, మతిపోగొట్టే అతిప్రవర్తన.

**out-reach',** **(అవుట్‌రీచ్)** *vt.* 1) to reach beyond, మించిపోవు. 2) surpass, అధిగమించు, దాటిపోవు.

**out'ride,** **(అవుట్ రైడ్)** *vt.* to ride faster, better, or farther than somebody or something, గుఱ్ఱపు సవారి చేయుటలో మించు.

**out-rid'er,** **(అవుట్ రైడర్)** *n.* 1) a servant or attendant riding on a horse before or beside a carriage, or wagon, బండివెంట వచ్చు గుఱ్ఱపు రౌతు. 2) a person who rides out or forth, బండి వెంట లేక బండికి ముందుగా అనుసరించు వ్యక్తి.

**out'rig'ger,** **(అవుట్ రిగ(ర్))** *n.* 1) a framework ending in a float, extending outward from the side of a light boat or canoe to keep it from turning over, ఓడలో తెరచాప కట్టు దూలము. 2) a projecting frame or spar connecting extended parts of an aircraft, such as the tail unit, with the main structure, విమానము యొక్క తోక భాగమును మిగిలిన శరీర భాగముతో కలుపు చట్రము.

**out'right',** **(అవుట్ రైట్)** *a.* 1) thorough, పరిష్కారమైన,స్పష్టమైన. 2) complete; positive, అడ్డులేని. –*adv.* 3) entirely, బొత్తిగా. 4) openly, బహిరంగముగా. 5) immediately, తక్షణమే. 6) at once, on the spot, వెనువెంటనే, అప్పటికప్పుడే. 7) directly onward, straight ahead, మీదనే, సరిగా ఎదురుగానే.

**out-ri'val,** **(అవుట్ రైవల్)** *vt.* 1) rival, విరోధిత్వముచే మించు. 2) to outdo as a rival, surpass in competition, వైరముచేసి అతిశయించు. 3) defeat, ఓడించు.

**out'-room,** **(అవుట్ రూమ్)** *n.* an outer room, బయటిగది.

**out-root',** **(అవుట్ రూట్)** *vt.* 1) to root out, వేరుతో తీసివేయు. 2) eradicate, నిర్మూలించు. 3) exterminate, సమూలముగా పెకలించు.

**out-run',** **(అవుట్ రన్)** *vt.* 1) to run faster than, somebody else, run beyond, పరుగెత్తుటలో మించు. 2) to escape by or as if by running faster than a pursuer, పారిపోయి తప్పించుకొను. 3) to develop faster or to exceed, అధిగమించు, దాటు.

**out-sell',** **(అవుట్‌సెల్)** *vt.* 1) to outdo in selling, sell more than, surpass in selling goods, హెచ్చుగా అమ్ము, అమ్మకములో మించు. 2) to be sold in greater quantity than, వేరొకరికంటే ఎక్కువ పరిమాణములో అమ్ము.

**out'set',** **(అవుట్‌సెట్)** *n.* 1) start, మొదలు. 2) setting out, ఆరంభము. 3) the beginning or initial stage of an activity, ప్రారంభదశ.

**out shine',** **(అవుట్‌షైన్)** *vt.* 1) to shine more brightly than some thing else, ప్రకాశములో అతిశయించు. 2) to surpass somebody or something else especially in terms of excellencies quality, నాణ్యతలో, ఉత్తమత్వములో వేరొకరిని అధిగమించు. –*v.i.* 3) to shine forth or out, ఎక్కువగా ప్రకాశించు.

**outside'**, ★★★ **(అవుట్‌సైడ్)** *n.* 1) the side or surface that is out; outer part, బయటిస్థలము. 2) exterior, వెలుపలి భాగము. 3) highest degree, అనుకొనగలిగినంత కంటె హెచ్చు. 4) the space or position that is beyond or not inside, దూరముగా లేక బయటగా ఉన్న స్థితి లేక స్థానము. Eg. wait on the outside; 5) a person or group not a member, employee, or officer who makes up part of a company, management, government, or other organization, బయటివారు అనగా. *–a.* 6) external, on the outside; of or nearer the outside, వెలుపలి. 7) reaching the utmost limit, highest or largest, చిట్ట చివరి హద్దును చేరుకొనిన, అన్నింటికన్నా ఎత్తైన లేక పెద్దదైన. *–adv. & prep.* 8) out of, బయట, వెలుపల. 9) with the exception of, మినహాయింపుతో.

**out-sider**, ★★ **(అవుట్‌సైడర్)** *n.* 1) stranger, అన్యుడు. 2) a person not belonging to a particular group, sect, company, party, or district, stranger, బయటి వాడు, ఇతరుడు. 3) a horse, contestant, or team, not favored to win, గుఱ్ఱపు పందాలలో, గెలుస్తుందనే ఆశలేని గుర్రంపై స్వారీ చేయు వాడు.

**out'skirt'**, **(అవుట్‌స్కర్ట్)** *n.* 1) the outer parts or edges of a town or district, or of a subject of discussion, ఊరి బయటి ప్రదేశము. 2) outlying parts, border, region, పొలిమేర.

**out-speak'**, **(అవుట్‌స్పీక్)** *vt.* 1) to outdo or excel in speaking, హెచ్చుగా మాటలాడు. 2) to speak (something) out, utter frankly or boldly, ధైర్యంగా ఉన్న సంగతి వెళ్ళగ్రక్కు.

**out-spoken**,★ **(అవుట్‌స్పోకన్)** *a.* frank, not reserved, candid, నిష్కపటముగా మాటలాడెడు.

**out-spread'**, **(అవుట్ స్ప్రెడ్)** *vt.* 1) extend, వ్యాపింపజేయు. 2) to spread out; stretch out, expand; extend, పఱచు. *– n.* 2) an expanse or expansion, వ్యాపింపచేయబడినది. *–p.a.* 3) extended, చాపబడిన, విప్పబడిన.

**out-stand'**, **(అవుట్‌స్టాండ్)** *vi.* 1) to stand out distinctly or prominently, ముందుకు వచ్చియుండు. 2) stand over, be overdue, యుక్తకాలము నతిక్రమించి నిలుచు. 3) to sail away from land; move from the shore, తీరము నుండి వెలుపలికి దూరముగా (ఓడ) నీటిలోనికి పోవు.

**out-stand'ing**, ★★ **(అవుట్‌స్టాండింగ్)** *a.* 1) overdue, ఇంకను బాకీయున్న. 2) standing out from others, well-known, important, ఇతరుల కంటే వేరుగా ఉండు. 3) unsettled or unpaid, చెల్లింపు జరుపని. 4) projecting, పొడుచుకొని వచ్చిన. Eg. outstanding ears.

**out-stare**, **(అవుట్ స్టేర్)** *vt.* 1) stare out of countenance, చూపులతో జడిపించు. 2) to outdo in staring, చూపులతో నిలిచిపోవునట్లు చేయు.

**out-stay**, **(అవుట్ స్టే)** *vt.* 1) to stay longer than, overstay, మించి నిలుచు. 2) to stay beyond the limit of overstay, నిర్ణయింపబడిన దానికంటే ఎక్కువ కాలము నిలిచిపోవు.

**out'street**, **(అవుట్ స్ట్రీట్)** *n.* a street remote from the centre of a town, పట్టణమధ్యమునకు దూర మందుండు వీధి.

**out-stretch**, **(అవుట్ స్ట్రెచ్)** *vt.* 1) to stretch out or forth, చాపు, చాచు. 2) to extend in area or content, విస్తీర్ణములో లేక విషయమును పెద్దది చేయు. 3) expand, విపులీకరించు.

**out-strip'**, **(అవుట్ స్ట్రిప్)** *vt.* 1) to go faster than, అతిశయించు. 2) leave behind in a race, extend, expand, మించు. 3) to do better than, మెరుగుగా చేయు. 4) excel, అధిగమించు.

**out-talk'**, **(అవుట్ టాక్)** *vt.* 1) to talk better, faster, longer, or louder than, మఱియొకనిని నోరెత్తనియ్యకుండ మాటలాడు. 2) get the better of by talking, overpower by talking, మాటలలో మించిపోవు.

**out-tongue'**, **(అవుట్ టంగ్)** *vt.* 1) to speak louder than, మాటలవలననే అణచివేయు. 2) drown the sound of, శబ్దమును ఇంకొకదానితో కలిసిపోవునట్లు చేయు. 3) to excel in speaking, మాటలలో అధిగమించు.

**out-vie'**, **(అవుట్ వీ)** *vt.* 1) to outdo in competition or rivalry, మించు. 2) surpass, గెలుచు. 3) excel, అతిశయించు.

**out-vote'**, **(అవుట్ వోట్)** *vt.* 1) defeat by a great number of votes, హెచ్చుమంది ఒక పక్షమున పలికి ఓడించు. 2) to defeat in voting, ఓట్ల ఎన్నికలతో ఓడించు. 3) cast more votes than, వేరొకని కంటె ఎక్కువ ఓట్లు పొందు.

**out-walk**, **(అవుట్ వాక్)** *vt.* to walk faster or farther than, excel or leave behind in walking, నడకలో మించు.

**out'wall**, **(అవుట్ వాల్)** *n.* the exterior wall, బయటిగోడ.

**out'ward**, ★ **(అవుట్‌వార్డ్)** *a.* 1) going toward the outside; turned toward the outside, బయటి, బాహ్యమైన. 2) external, బయటికి పోయెడు. 3) that can be seen; plain to see, చూచుటకు వీలైన. 4) on the surface; seeming, పైకి, ఉపరితలమునకు. *– adv.* 5) away, బయటికి. 6) away from the dock, station, or other starting point, ఓడలు నిలుచు స్థలమునకు దూరముగా.

**outward-bound,** **(అవుట్‌వర్డ్ బౌండ్)** *a.* 1) bound in outward direction or to foreign ports, పరదేశమునకు పోయెడు (ఓడ). 2) going out to sea, leaving port, రేవును వదలి దూరముగా పోవు.

**out'wardly, out'wards,** **(అవుట్ వర్డ్లీ, అవుట్‌వార్డ్జ్)** *adv.* on the outside or outer surface, externally, out - ward, బయటికి, చూపునకు.

**out-wear',** **(అవుట్ వేర్)** *vt.* 1) to wear longer than, అధికముగా తాళు. 2) be useful or serviceable for a greater time than, outlast, నిలుచు లేక ఉన్న. 3) to wear out or to an end. Eg. to outwear someone's patience, చివరి వరకు ఉండు.

**out-weigh',** ★ **(అవుట్‌వెయి)** *vt.* 1) to weigh more than, అధికముగా తూగు. 2) exceed in weight, భారమందు అతిశయించు. 3) to exceed in value, importance, or influence, విలువలో ఇంకొకదానిని దాటిపోవు.

**out-wind',** **(అవుట్‌విండ్)** *vt.* 1) unwind, విప్పు. 2) to put out of wind or breath, ఊపిరి ఆడకుండా చేయు.

**out-wing',** **(అవుట్‌వింగ్)** *vt.* outstrip in flying, మించి యెగురు.

**out-wit',** **(అవుట్‌విట్)** *vt.* 1) to get the better of by being more intelligent, యుక్తిలో మించి మోసపుచ్చు. 2) be too clever for, over reach, cheat, యుక్తిలో మించి ప్రతిమోసము చేయు.

**out work',** **(అవుట్‌వర్క్)** *n.* 1) the part of the fortifications of a place lying outside the main ones, కోట బయటి కట్టడము. 2) a less important defense, తక్కువ రక్షణ ప్రాముఖ్యతగల ప్రదేశము. –*vt.* 3) exceed in work, పనిలో మించు. 4) work harder, longer, or faster than, వేరొకటికంటె అధికముగా, ఎక్కువకాలము, వేగముగా శ్రమించు.

**ouv'rage,** **(యూవ్రేజ్)** *n.* work, పని.

**ouv'rier,** **(యూవ్రియ(ర్))** *n.* a working man, పనిచేయువాడు.

**ouv'rie're,** **(యూవ్రియరి)** *n.* a working woman, పనిచేయు స్త్రీ.

**ouzel,** **(ఔజల్)** *n.* any one of certain European birds of the thrush family, such as the blackbird and the ring ouzel, black with a white ring or bar on the breast, పాడెడు పక్షులలో ఒక జాతిపక్షి.

**o'va,** **(ఔవ)** *n. pl.* of ovum, 1) the germ cell produced in the ovary of the female, egg, గ్రుడ్డు. 2) (Architecture) an egg-shaped ornament, అండాకారములో ఉండు అలంకారపు అమరిక.

**o'val,** **(ఔవల్)** *a.* 1) shaped like an egg, అండాకరముగానున్న. 2) shaped like an ellipse; ellipsoidal, దీర్ఘ వృత్తకారముగల. –*n.* 3) ellipse, అండాకృతి. 4) something having an oval shape, such as some athletic fields, a track, or a plane figure, దీర్ఘ వృత్తాకారములో ఉండు.

**o'vary,** **(ఔవరీ)** *n.* 1) the organ of a female animal in which eggs and sex hormones are produced, ఆడజంతువుల కడుపులో గ్రుడ్లు ఉత్పత్తి అయ్యెడు స్థానము, అండాశయము. 2) the part of a flowering plant enclosing the young seeds, పువ్వు నడుమ విత్తనము నిలిచెడు స్థలము. 3) the core or pit of a fleshy fruit, మందమైన పుష్పానికి మధ్యలో ఉండు గుంత లేక నాభి.

**o'vate,** **(ఓవేట్)** *a.* egg-shaped, అండాకారముగానున్న.

**o-va'tion,** **(ఓవేషన్)** *n.* 1) an enthusiastic public welcome, జయోత్సవము. 2) burst of loud clapping or cheering, పెద్ద అరుపులు, చప్పట్లతో ఉత్సాహముగా అభినందించుట.

**oven,** **(ఓవన్)** *n.* 1) a small furnace for heating or drying pottery, kiln, పొయ్యి. 2) an enclosed space, usually in a stove or near a fireplace, for baking food, ఆవము,బట్టీ, కొలిమి.

**o'ver,** ★★★ **(ఔవ(ర్))** a grammatical word used to indicate a position directly above something either resting on the top of something or above the upper surface of something with a space in between. *prep.* 1) above in place or position, పై, మీద. 2) above, as in authority or power, కంటె. Eg. We have a captain over us; 3) above and to the other side of, from side to side of, across, మీదనుండి. 4) on the other side of, ఇంకొకవైపున. 5) out and down from, down from the edge of, అంచు నుంచి క్రిందకు. 6) on; upon, మీద, పైన. 7) at all or various places on, అంతటా, మీదుగా. 8) more than, beyond, అంతకంటె ఎక్కువ. Eg. over sixty miles. It costs over ten dollars; 9) by means of, దానివలన. Eg. to talk over the telephone. – *adj.* 10) at an end, done, past, ఒకచివర, జరిగిన, గడచిన. Eg. The play is over, let's go home. All over the country = దేశమంతటను, – *adv.* ఒక ప్రక్కనుండి మఱియొక ప్రక్కకు, అవతలి ప్రక్కకు, పూర్తిగా, throughout. The work is o. = పనిముగిసెను. o. again = తిరిగి, o. & again - తిరిగి తిరిగి, Oo. & above = పైన, హెచ్చుగా, o. & o. = మఱల మఱల, give o. = నిరాశగా విడిచిపెట్టు, go o.= పైగా పోవు, cross o. = దాటు, hand o. = ఒప్పగించు, read o. = చదువు, –*a.* 11) outer as an over'coat, పై, మీది. 12) completed, ముగిసిన. 13) past, దాటిన.

**Note :** *over* and *above* both mean higher than another. But *over* suggests being directly over. (eg : *The roof is over our heads.*) Above suggests being at a high level. (eg : *The plane is flying above the clouds.*)

**over-act', (ఔవరాక్ట్)** *vt. & vi.* to act to excess, overdo in acting, act (a part) in an exaggerated manner,అమితముగా నటన చేయు.

**o'ver-action, (ఔవ(ర్)యాక్షన్)** *n.* excessive action, action carried to excess, అమితముగా నటన చేయుట.

**o'ver-anxiety, (ఔవ(ర్)యాంగ్జయటి)** *n.* excessive anxiety, అత్యాతురము, వ్యాకులము.

**o-ver-anx-ious, (ఔవ(ర్)యాన్క్షస్)** *a.* 1) excessively anxious, అత్యాతురము గల. 2) too anxious, unnecessarily anxious, అతిగా చింతించుచున్న.

**over-awe, (ఔవ(ర్) ఆ)** *vt.* 1) to make somebody feel subdued or inhibited by inspiring respect బెదరించు. 2) awe exceedingly, to overcome or restrain with awe, భయపఱచు.

**over-aw'ful, (ఔవ(ర్)ఆఫుల్)** *a.* to overcome or restrain with awe, అతి భయవినయములు గల.

**o'ver-bal'ance, (ఔవ(ర్) బ్యాలెన్స్)** *vt.* 1) to be greater than, as in weight, importance, or value; outweigh, మొగ్గు, ఒరుగునట్లు చేయు, భారమందు మించు. 2) to loose balance, or make somebody or something lose balance, పోగొట్టుకొను. 3) to have greater weight or importance than something else, ఇతరులకంటె ఎక్కువ ప్రాముఖ్యత పొందు. –*n.* 4) excess of weight or value, మొగ్గు, హెచ్చు.

**over-bear', (ఔవ(ర్) బేర్)** *vt.* 1) to overcome somebody by having super weight or force, క్రిందికి పడద్రోయు. 2) oppress, master, bear down; లొంగదీయు, overcome, అణచివేయు. 3) to produce too much fruit or too many offspring, అధికముగా ఉత్పత్తిచేయు లేక పిల్లలను కను. 4) to be more important than other considerations, వేరుదానికంటె ప్రాముఖ్యతను పొందు.

**o'ver bear'ing, (ఔవ(ర్)బేరింగ్)** *p.a.* domineering, inclined to dictate, forcing others to one's own will, masterful, domineering, గర్వము గల, అహంకారము గల.

**over-board', (ఔవ(ర్)బోర్డ్)** *adv.* from a ship or boat into the water, ఓడమీదనుండి నీటిలోనికి. To fall o. = ఓడమీదినుండి నీటిలోనికి పడుట.

**o'ver boil', (ఔవ(ర్)బాయిల్)** *vi.* –*vt.* boil too much, చిమిడిపోవు, అధికముగా ఉడికిపోవు, చిముడగొట్టు.

**o'ver-bold', (ఔవ(ర్)బోల్డ్)** *a.* 1) too bold, అతి ధైర్యముగల. 2) impudent, అధిక ప్రసంగియైన.

**o'ver-bur'den, (ఔవ(ర్)బడన్)** *vt.* 1) to load with too great a burden or worry on some body or something, overload, మోయరాని బరువు వేయు. 2) over task, అధికమైన పని పెట్టు. –*n.* 3) an excessive or onerous burden, ఎక్కువ భారము లేక మోయరాని బరువు.

**over-busy, (ఔవ(ర్) బిజీ)** *a.* 1) too busy, అధిక పని ఒత్తిడిలో తీరిక ఉండని. 2) obtrusively officious, కావలెనని ఇతరుల వ్యవహారములో కల్పించుకొను.

**over-care', (ఔవ(ర్)కేర్)** *n.* excessive care or anxiety, అతిచింత,వ్యాకులము.

**o'ver-car'ry, (ఔవ(ర్)క్యారీ)** *vt.* carry too far, హెచ్చు దూరమునకు తీసికొనిపోవు.

**o'ver-cast', (ఔవ(ర్)క్యాస్ట్)** *vi.* 1) to become very cloudy, with no sun showing, చీకటి క్రమ్ము. 2) to become dark or cloudy, become gloomy, మబ్బుక్రమ్ము. – *n.* 3) a sky covered with clouds, మబ్బు కమ్మిన ఆకాశము. 4) an arch in a mine supporting a passage above it, గనిలో ఆర్చివంటి కట్ట. –*adj.* 5) very cloudy with no sun showing, మబ్బు కమ్మిన. 6) sewn along the edge with long loose stitches, దూరంగా వేసిన కుట్లుగల.

**o'ver'cau'tious, (ఔవ(ర్)కాషస్)** *a.* prudent to excess, too cautious, అతి జాగ్రత్తగల.

**o'ver-charge', (ఔవ(ర్) చార్జ్)** *vt.* 1) to charge too high a price, అధికముగ వెలకట్టు. 2) to load too heavily, అమితమైన బరువు వేయు. 3) fill too full, హెచ్చుగా బరువువేయు. –*n.* 4) a charge that is too great, హెచ్చువెల. 5) an excessive load, హెచ్చు బరువు వేయుట.

**o'ver-cloud, (ఔవ(ర్)క్లౌడ్)** *vt.* 1) to cloud over or become clouded over, darken, మబ్బుమూయు. 2) to become or to make something become dim and gloomy, చీకటి అగు.

**o'ver-coat', (ఔవ(ర్)కోట్)** *n.* 1) a heavy coat worn over the regular clothing for warmth in cold weather, top-coat, great coat, పెద్దపైచొక్కా. 2) an outer coating or covering, పై ఆచ్ఛాదన లేక తొడుగు.

**o'ver-come', ★★ (ఔవ(ర్)కమ్)** *vt.* 1) to get the better of, గెలుచు. 2) conquer, defeat, vanquish, defeat, జయించు.

**over-confidence,** **(ఓవ(ర్)కాన్ఫిడెన్స్)** *n.* 1) the quality or condition of being overconfident, అతి ధైర్యము. 2) too much confidence or self-assured, అతి నిబ్బరము గల. 3) too great a trust, అతి నిశ్చయము, అతినమ్మకము.

**o'ver-con'fident,** **(ఓవ(ర్)కాన్ఫిడెంట్)** *a.* 1) too confident, అతి నమ్మకము గల. 2) excessively confident, అతిధైర్యము గల, అతి నిబ్బరము గల.

**o'ver crowd',** **(ఓవ(ర్)క్రౌడ్)** *vt.* 1) to crowd too much, అత్యధికముగా గుమికూడు. 2)put in too much or too many, to crowd in excess, సమూహములో చేరు.

**o'ver-date',** **(ఓవ(ర్)డేట్)** *vi.* 1) to date beyond the proper period, post-date, నిజమైనదాని కంటె తరువాతి తేదీ వేయు. 2) to cause to continue beyond the proper date, నిజమైన తేదీ కొనసాగునట్లు చేయు.

**o'ver-do,** **(ఓవ(ర్)డు)** *vt.* 1) to do too much or attempt to do too much: carry to excess, అధికముగా చేయు. 2) to do excess, overact, అమితముగా చేయు. 3) spoil by doing too far, ఎక్కువగా చేసి చెడగొట్టు. 4) to cook too much, అధికముగా వండు.

**o'ver-dose',** **(ఓవ(ర్)డోస్)** *n.* 1) big dose, పెద్దమాత్ర. 2) too big a dose; more than is needed or wanted, మితముమీరిన మోతాదు. –*vt* .3) to give an overdose of medicine to something, హెచ్చుమందునిచ్చు, మితము మీరిన మోతాదునిచ్చు.

**o'ver-draw',** **(ఓవ(ర్)డ్రా)** *vt.* 1) to draw from (a bank account, allowance, or other fund) more than the amount one has to his credit or at his disposal, ఉన్న మొత్తము కంటె హెచ్చు సొమ్ము పుచ్చుకొను. 2) draw in excess of the proper amount, సరియైన సొమ్ముకంటె ఎక్కువ తన ఖాతా నుంచి తీసుకొను. 3) to draw or strain too much, ఎక్కువగా లాగి బాధపడు.

**o'ver-dress',** **(ఓవ(ర్)డ్రెస్)** *vt.* 1) to dress too elaborately, అధికముగా సింగారించు. 2) dress too much, అమితముగా దుస్తులువేయు. –*n.* 3) a dress worn over the main dress, దుస్తులపైన అధికముగా ధరించు దుస్తులు.

**over-drive',** **(ఓవ(ర్)డ్రైవ్)** *vt.* 1) drive too hard or beyond strength, అధికముగా తఱుము లేక తోలు. –*n.* 2) an arrangement of gears in an automobile that produces greater speed, while using less power, than when the car is in high gear, స్వయం చాలిత యంత్రములో తక్కువ శక్తిని ఉపయోగించి ఎక్కువ వేగముతో పోవునట్లు చేయు అమరిక.

**o'ver-due',** **(ఓవ(ర్)డ్యూ)** *a.* 1) more than due, గడువుమించిన. 2) due some time ago but not yet arrived or paid, కాలము మించి బాకీయున్న. 3) outstanding, మిగిలియున్న బాకీ.

**o'ver-ea'ger,** **(ఓవ(ర్)యీగ(ర్))** *a.* too eager; over anxious, అతి ఆతురముగానున్న.

**o'ver-eat',** **(ఓవ(ర్)యీట్)** *vt.* **&** *vi.* 1) eat to excess, హెచ్చుగా తిను. 2) to eat more than is good for, అనారోగ్యము చేయునంత ఎక్కువగా తిను.

**o'ver-es'timate,** **(ఓవ(ర్)ఎస్టిమేట్)** *vt.* 1) to estimate at too high a value, amount, or rate, హెచ్చువెల కట్టు. 2) over value, హెచ్చుగా తలచు. 3) to think or value at too high a rate than what is available, ఉన్నదానికంటె అధికముగా ఊహించు. –*n.* 4) an estimate that is too high, హెచ్చు మదింపు.

**o'ver-es'tima'tion,** **(ఓవ(ర్)ఎస్టిమేషన్)** *n.* 1) the act of over-estimating, హెచ్చుగా మదింపుచేయుట లేక తలంచుట. 2) the condition of being over-estimated, అధికముగా మదింపు చేయుట లేక అధిక మదింపు.

**o'ver'ex-cite',** **(ఓవ(ర్)ఇక్సైట్)** *vt.* excite too much, అమితోద్రేకము కలిగించు.

**o'verexert',** **(ఓవ(ర్)ఇగ్జర్ట్)** *vt.* exert too much, అధికముగా పనిపెట్టు.

**over-exer'tion,** **(ఓవ(ర్)ఇగ్జర్షన్)** *n.* too much exertion, అతిశ్రమ.

**over-feed',** **(ఓవ(ర్)ఫీడ్)** *vt.* **&** *vi.* feed to excess, అధికముగా తినిపించు లేక తిను.

**o'ver-fill,** **(ఓవ(ర్)ఫిల్)** *vt.* to fill too full, to become or to make something over fill so as to cause overflowing, అమితముగా నింపు.

**o'ver-flow',** **(ఓవ(ర్)ఫ్లో)** *vt.* 1) to flow over the bounds, పైని ప్రవహించు. 2) inundate, ముంచివేయు. 3) flow or run over the brim of, అంచు పైనుండి పొర్లిపోవు. – *vi.* 3) flow over the brim or banks, పొర్లిపోవు, వెల్లువగా ప్రవహించు, హెచ్చుగా నిండిపోవు. 4) to pass from one part to another because of lack of room, ఖాళీ లేనందువలన ఒక భాగము నుంచి ఇంకొక భాగమునకు పోవు. –*n.* 5) inundation, వరద, ప్రవాహము, వెల్లువ. 6) super-abundance, అధికము, అమితము. 7) something that flows or runs over, పొర్లిపోయి పారునది.

**o'ver-flowing,** **(ఓవ(ర్)ఫ్లోయింగ్)** *n.* 1) abundance, విస్తారము, అతిశయము. –*a.* 2) super-abundant, అధికమైన, అమితమైన, విస్తారమైన.

**o'ver-full,** **(ఓవ(ర్)ఫుల్)** *a.* too full, అమితముగా నిండిన.

**o'ver-full'ness,** (ఔవ(ర్)ఫుల్‌నెస్) *n.* excess of fullness, surfeit, అమితముగా నిండియుండుట.

**overfunding,** (ఔవ(ర్)ఫన్డింగ్) *n.* the policy of selling more securities than required to finance government spending, అధిక నిధులు సమకూర్చుట.

**o'ver-glance',** (ఔవ(ర్)గ్లాన్స్) *vt.* glance over, చూచు, చదువు.

**o'ver-grow',** (ఔవ(ర్)గ్రో) *vt & vi.* 1) to grow so large, dense or extensive as to cover the area of ground or container, పైనపెరుగు, కప్పి వేయు. 2) grow beyond, మించి పెరుగు. 3) to outdo in growing, పెరుగుటలో మిగిలిన దానిని మించిపోవు. 4) to grow too fast, చాలా వేగముగా పెరుగు. 5) become too big, పెరిగి చాలా పెద్దదిగా అగు.

**o'ver-grown,** (ఔవ(ర్)గ్రోన్) *p.a.* 1) grown beyond the natural or normal size, అతిస్థూలమైన, మిక్కిలి బలిసిన. 2) grown over, as with vegetation or weeds, అతిగా చెట్లతో లేక పిచ్చి మొక్కలతో పెరుగు. 3) covered with weeds or plants that have been allowed to grow without check, అదుపు లేకుండా మొక్కలతో పెరిగిన. 4) grown to a larger remaining immature, పెద్దదిగా పెరిగి పరిపక్వమునకు రాని.

**o'ver-growth',** (ఔవ(ర్)గ్రౌత్) *n.* 1) too great or too rapid growth, అధికమైన బలుపు. 2) a growth over spreading or covering something, వేరొకదానిని కప్పివేసిన పెరుగుదల.

**o'ver-hand,** (ఔవ(ర్)హ్యాండ్) *n.* 1) overhand throw or stroke; performance, or style of performance, in making overhand plays, as in tennis, advantage, ఆధిక్యత. *–adj. & adv.* 2) with the hand raised above the shoulder and the arm swung downward, overarm, భుజమునకు పైగా ఎత్తి బంతిని క్రిందివైపునకు కొట్టుటకు ఎత్తిన స్థితి.

**o'ver-hang',** (ఔవ(ర్)హ్యాన్గ్) *vt.* & *vi.* 1) impend or hang over, project over, పైని వ్రేలాడు లేక ఉండు, ముందుకు వచ్చియుండు. 2) to drape or decorate with hangings, వ్రేలాడుచూ ఉండు తెరలు కప్పు వస్త్రములతో అలంకరించు.

**o'ver-haste,** (ఔవ(ర్)హేస్ట్) *n.* 1) too great haste, ఎక్కువగు తొందరపాటుతనము. 2) in an overhasty manner, అతిత్వరితము. 3) too great haste, with too much haste, అధికమగు వేగిరపాటు, ఆత్రము.

**o'ver-has'ty,** (ఔవ(ర్)హేస్టీ) *a.* 1) fast, ఆత్రపడెడు. 2) precipitate, అతిత్వరితగతి గల.

**o'ver-haul,** (ఔవ(ర్)హౌల్) *vt.* 1) drag over, ఈడ్చు. 2) examine carefully, తనిఖీచేయు, పరిశోధించు. 3) to examine completely so as to make any repairs or changes that are needed, యాంత్రిక లోపములు పరీక్షచేయు. *–n.*4) a strict examination, పూర్తియైన తనిఖీ. 5) a comprehensive examination and repair of something, పూర్తి తనిఖీతో మరమ్మత్తు చేయుట.

**o'ver-head',** ★ (ఔవ(ర్)హెడ్) *a.* 1) directly above somebody or something especially in the air, placed high up, being, working, or passing overhead, మీది, పైపై ఉంచబడిన. *–adv.* 2) aloft, above one's head, మీదను. 3) on the floor above, just above, నేలకు సరిగా పైగా.

**o'ver-hear,** (ఔవ(ర్)హియర్) *vt.* 1) to hear suddenly without any intention of hearing, అకస్మాత్తుగా విను. 2) to hear when one is not meant to hear, మాటలాడువానికి తెలియకుండ తాను విననుద్దేశింపబడిన దానిని విను.

**o'ver-heat',** (ఔవ(ర్)హీట్) *vt.* 1) to heat or make somebody or something become too hot, అధికముగా వేడిచేయు. 2) (Economics) to cause to be, or to become, excessively stimulated, as by government spending or increased investment, అతిగా ప్రోత్సాహము పొందు, కలత చెందు లేక కోపించు. *–n.* 3) excessive heat, అత్యధికమైన ఉష్ణము.

**o'ver-joy',** (ఔవ(ర్)జాయ్) *n.* 1) feeling of too much joyful, అతి సంతోషము. 2) excessive joy, అత్యానందము. *–vt.* 3) give great or excessive joy, to make very joyful, అతి సంతోషపెట్టు.

**o'verkind,** (ఔవ(ర్)కైండ్) *a.* too kind, అతిదయ చూపెడు.

**o'ver-land',** (ఔవ(ర్)ల్యాండ్) *a.* on land; across land. passing by land, వాటునపోయెడు.

**o'ver-lap',** ★ (ఔవ(ర్)ల్యాప్) *vt.* **&** *vi.* 1) to position things in such a way that the edge of one thing is on top of and extending past the edge of another or to be positioned in this way, lie partly upon, వేఱొక దానిపై కొంచెము పడు లేక ఎక్కియుండు. *–n.* 2) the lapping of one thing over the other, ఒక దానిపై నొకటి కొంచెం యెక్కియుండుట. 3) the amount by which something overlaps something else, ఒకదానిపై మరియొకటి ఎక్కియున్న భాగము. 4) a partial coincidence or correspondence of two things in time, రెండు వస్తువులు ఒకదానిపై ఒకటి కొంత ఎక్కి ఉండుట.

**o'ver-late',** (ఔవ(ర్)లేట్) *a.* too late, అత్యాలస్యమైన.

**o'ver-lay',** (ఓవ(ర్)లే) *vt.* 1) cover, to lay or place (one thing) over or upon another, పైనకప్పు, మూసివేయు. 2) (printing) to place an overlay on, ఒక ప్లేటుపై వేరొక చిన్న కాగితమును ఉంచి సమాన పీడనముతో అచ్చు అగునట్లు చేయు. –*n.* 3) an ornamental layer, layer or decoration of something applied. Eg. an overlay of fine wood, an overlay of gold, ఒక వస్తువు అంచుపై వేరొక వస్తువు లేక పదార్థమును ఎక్కించి అందముగా అలంకరించు.

**o'ver-lie',** (ఓవ(ర్)లై) *vi.* 1) to lie upon the top of somebody or something, పైన ఉండు. 2) to kill a new born baby or animal by accidentally lying on and smothering it, అప్పుడే పుట్టిన బిడ్డను లేక జంతువు పిల్లను పొరపాటున ఎక్కుటచే చంపు.

**o'ver'live',** (ఓవ(ర్)లివ్) *vt.* to live longer than or beyond, outlast, outlive. –*v.i.* to continue to live; survive, హెచ్చుగా జీవించు.

**o'ver-load',** (ఓవ(ర్)లోడ్) *vt.* 1) to load too heavily; overburden, అధికమైన బరువెక్కించు. 2) to use more current than an electrical system can handle. e.g. by using too many electrical appliances at a time; ఎక్కువ విద్యుత్ పరికరములను వాడు. to give sound body too much work, stress or other difficulty, అధికముగా పని చేయించు, –*n.* 3) too great a load or charge, అతి బరువు.

**o'ver-long',** (ఓవ(ర్)లాంగ్) *a.* 1) too long in extent or duration, అతిదీర్ఘమైన, మిక్కిలి పొడవైన. – *adv.* 2) for too long time, చాలాకాలము వరకు.

**over-look',** ★★ (ఓవ(ర్)లుక్) *vt.* 1) to have a view of from above; be higher than, ఉన్నత స్థలము నుండి చూచు. 2) to fail to see, neglect, అలసత్వముచే చూడక వదలివేయు. 3) omit, మఱచి విడుచు. 4) excuse, క్షమించు. 5) to look upon with the evil eye, bewitch, దృష్టి దోషము తగులునట్లు చూచు.

**overman',** (ఓవ(ర్)మన్) *vt.* 1) to supply with too many workers, అనవసరముగా ఎక్కువ మందిని పెట్టు. 2) a man having more than human powers, మానవాతీత శక్తులు గల వ్యక్తి. 3) a man who supervises other workers, ఇతర పనివారిని పర్యవేక్షించు వ్యక్తి. –*n.* 4) a foreman or overseer, especially in a coal mine, గనిలోపలి పనులు చేయించువాడు.

**o'ver-match',** (ఓవ(ర్)మ్యాచ్) *vi.* 1 )to be superior enough to defeat or surpass somebody or something, అణగగొట్టు, జయించు. –*n.* 2) one who is superior in power,బలమందు మించినవాడు. 3) a person or thing that is more than a match,సమానుడు కాకుండా అధికుడైన వ్యక్తి.

**o'ver'mor'row,** (ఓవ(ర్)మారో) *n.* the day after tomorrow, ఎల్లుండి.

**o'ver-much',** (ఓవ(ర్)మచ్) *adv.* & *a.* 1) in an excessive degree, అతివిస్తారముగా. 2 )too much, అమితముగా, అతిగా, అత్యధికముగా. – *n.* 3) an excessive quantity or amount, ఎక్కువ పరిమాణము లేక మొత్తము.

**o'ver-night',** ★★ (ఓవ(ర్)నైట్) *n.* 1) the previous evening, కడచిన సాయంకాలము. –*adv.* 2) during the night; for the duration of the entire night, రాత్రియందు. 3) on the night before, గడచిన రాత్రి. 4) at once, immediately, in a very short time. Eg. change will not come overnight, తక్షణము, వెంటనే.

**o'ver-pass,** (ఓవ(ర్)పాస్) *vi.* 1) to pass over or across something, విడిచిపెట్టు, నిర్లక్ష్యపెట్టు, మించు. –*v.t.* 2) to pass over (as a region or bounds), దాటిపోవు. –*n.* 3) a bridge over a road, railroad, or canal, ఒకరోడ్డుపైనుండి పోవు ఇంకొక రోడ్డు, రైలుమార్గము లేక కాలువ.

**o'verpay,** (ఓవ(ర్)పే) *vt.* 1) to pay somebody at a rate that is too high for the job, ఎక్కువ సొమ్ము చెల్లించు. 2) to pay more than (an amount due), చెల్లించవలసినదాని కన్నా అధికముగా డబ్బు చెల్లించు.

**pal'pitate, (పా'ల్పిటేట్)** *vi.* to beat very rapidly, irregularly, or strongly, beat quickly, throb, ఆడు, కొట్టుకొను, అదరు.

**pal'pi-ta'tion, (పా'ల్పిటేషన్)** *n.* a very rapid beating of the heart; in an irregular manner, అదురుట, నాడి కొట్టుకొనుట, గుండెలు కొట్టుకొను.

**pals'grave, (పాల్స్‌గ్రేవ్)** *n.* a German count palatine, రాజగృహ నిర్వాహకుడు.

**pal'sical,** or **pal'sied, (పాల్‌సికల్, పాల్సీడ్)** *a.* having the palsy or muscular inability to move part or all of the body paralyzed, తిమురు వాయువు రోగంగల.

**pal'sy, (పాల్‌జి)** *n.* 1) lessening or loss of power to feel, to move, or to control motion in some part of the body, paralysis, పార్శ్వవాయురోగం, పక్షవాతం, తిమురు వాయు రోగం. –*vt.* 2) to afflict with palsy, స్తంభింపజేయు. 3) paralyze, చైతన్యం పోగొట్టు.

**palsy-walsy, (పాల్జివాల్సీ)** *adj.* very friendly often in an insincere or unpleasant way, చాలా స్నేహంగా, అక్కర లేనంత అప్యాయతతో.

**pal'ter, (పాల్ట(ర్))** *vi.* to talk or act insincerely or deceitfully, trifle deceitfully, dodge, కపటంతో నడుచుకొను.

**pal'triness, (పాల్ట్రీనెస్)** *n.* the condition of being paltry; very slight value; meanness, నీచత్వం.

**pal'try, (పాల్ట్రీ)** *a.* 1) insignificant or unimportant, పనికిమాలిన. 2) almost worthless, low and contemptible; trifling; petty; mean, తుచ్ఛమైన.

***synonyms :*** beggarly, meagre, petty.
***antonyms :*** liberal, significant, substantial.

**pal'udal, (పాల్యుడల్)** *a.* pertaining to or living in marshes, of or having to do with a marsh or fen; marshy. (P. fever), బురద నేలలకు - బాడువనేలలకు సం.

**pal'ule, (పాల్యూల్)** *n.* a coral stone used as a semi precious stone, పగడపుఱాయి.

**pamper',** (పా'మ్ప(ర్)) *vt.* 1) feed somebody with rich food luxuriously, హెచ్చుతిండి పెట్టు. 2) allow too many privileges to, lavish attention on somebody, indulging his or her taste for luxury, కూరు, క్రొవ్వు బెట్టు.

**pam'phlet,** ★ (పా'మ్ఫ్లెట్) *n.* 1) any printed booklet with few pages, కొద్ది పత్రములుగల చిన్న పుస్తకము. 2) a booklet in paper covers, పుస్తిక. 3) a pamphlet which deals with a question of current interest, పత్రము.

**pam'phlet-eer,** (పా'మ్ఫ్లిటీ(ర్)) *n.* 1) a person who writes pamphlets, especially on controversial subjects, చిన్నపుస్తకములు ప్రచురించువాడు. –*v.i.* 2) to write and issue pamphlets, చిన్న పత్రములను వ్రాయువాడు.

**pan,** ★★ (పా'న్) *n.* 1) a dish for cooking and other household uses, usually broad, shallow, and often with no cover, మూకుడు, పెనము, బాణలి. 2) disk, చట్టి, చిప్ప, బిళ్ల. 3) hard subsoil; hardpan, తుపాకి చెవి యొక్క పల్లము; గట్టిలోపల నేల. 4) a hollow or depression in the ground, especially one in which water stands, నీరు నిలుపగలిగే గొయ్యి, కుంట.

**pan'a-ce'a,** (పా'న్ ఆసియా) *n.* a supposed cure remedy for all diseases or ills; cure-all, అన్ని రోగములను కుదుర్చు ఔషధము.

**panache',** (పాన్యాష్) *n.* 1) a tuft or plume of feathers used ornamentally, especially on a helmet, కిరీటములో ధరించెడు పక్షియీకల కుచ్చు, తురాయి. 2) a sense of display of spirited style and self confidence, ధైర్యమును, ఉత్సాహమును సూచించు భావవ్యక్తీకరణము.

**pana'da,** (పానడ) *n.* a dish made of bread or crackers boiled in water or milk to a pulp and variously seasoned or flavored, మెత్తగ ఉడకబెట్టి తాళింపు పెట్టిన రొట్టెల జావ.

**panaesthe'sia,** (పా'నస్తీషియా) *n.* common sensation as distinct from special sensations or sense perception, సాధారణ స్పర్శజ్ఞానము.

**pan'cake,** (పా'న్కేక్) *n.* a thin, flat cake made of batter and fried or baked in a pan or on a griddle, అట్టు, దోసె.

**pan'creas,** (పా'న్క్రియాస్) *n.* a gland near the stomach that helps digestion, కడుపులోని ఒక భాగము, వృక్వకము, క్లోమగ్రంధి.

**pan'cre-at'ic,** (పా'న్క్రియాటిక్) *a.* 1) of the pancreas, వృక్వక సం. P. artery = స్వాదు పింధమని. P. duct = స్వాదు పిండనాడి, P. juice = మధురసము, P. Duodenal artery = స్వాదు పిండ పోషక ధమని.

**pan'creatitis,** (పా'న్క్రియాటిటిస్) *n.* inflammation of the pancreas, క్లోమగ్రంధి వాపు.

**pan'dal,** (పా'న్డాల్) *n.* a shed or arbor constructed for temporary use, పందిరి, పందిలి.

**pandanus,** (పా'న్డానస్) *n.* any one of a genus of tropical trees and shrubs, of the Malay Archipelago and the Indian; screw pine. A pandanus usually has a palmlike or branched stem, long, narrow leaves, and strong aerial roots that support the stem or the whole plant, మొగలిచెట్టు.

**pan'dect,** (పా'న్డెక్ట్) *n.*1) a complete set of documents containing all the laws of a country or society or code of laws, సంపూర్ణ శాస్త్రసంగ్రహము. 2) a comprehensive digest, సర్వనియమ సంగ్రహము. 3) a comprehensive treatise on a subject, ఒక విషయముపై సర్వ సంగ్రహసారము.

**pan-dem'ic,** (పా'న్డెమిక్) *a.* 1) affecting a whole people, spread over an entire country, సర్వజనులకు వచ్చెడు. 2) of or having to do with all living people; general; universal, జీవించి ఉన్న జనులందరికి చెందిన.

**pan'de-mo'nium,** (పా'న్డిమోనియమ్) *n.* 1) the council of demons, the abode of all the demons; hell, పిశాచ సభ. 2) hell's capital, నరక రాజధాని లేక సాతాను నివాస నగరము.

**pan'der,** (పా'న్డ(ర్)) *n.* 1) a person who helps other people indulge in low desires, passions, or vices, procurer, కుంటెనకాడు, తార్పుడుగాడు. –*vt.* 2) pimp, భడవాతనము చేయు. 3) to act as a pander to, దుర్మార్గమునకు సహాయముచేయు. –*v.t.* 4) to act as a pander; supply material or opportunity for vices, తార్పుడుగాడుగా పనిచేయు.

**pan'derism,** (పా'న్డరిజ్మ్) *n.* the act of procuring sexual favours for somebody, కుంటుతనము, తార్చుట.

**pan-eic'u-la-tion,** (పా'నీకులేషన్) *n.* an acute pain that prevails when somebody becomes a target for certain diseases, కొన్ని రోగముల యందు కలిగెడు ఈడ్పునొప్పి.

**pan-dit,** (పండిట్) *n.* 1) Hindu scholar or learned man; pundit, పండితుడు. 2) title of respect used in India for a pundit, విద్యావంతునికి భారతదేశములో ఇచ్చు బిరుదు.

**pandora's box,** (పా'ండొరస్ బాక్స్) *n* : a source of innumerable difficulties, లెక్కలేనన్ని కష్టాలకు మూలం.

> **NOTE :** This has a reference to the Biblical story of Pandora. She was the first woman created by Gods to punish man for learning to use fire. She was gifted with a box and when she opened it out of curiosity, all the human ills flew out and infested humanity later. Thus she brought ills into the world in her own making. Hence Pandora's box came to mean a source of self made ills.

**pane,** (పేన్) *n.* a single sheet of glass in a division of a window, a door, or a sash, అద్దపుపలక.

**pan'e-gyr'ic,** (పా'నిజిరిక్) *n.* 1) a speech or writing in praise of a person or thing; formal eulogy, praise, స్తోత్రము, స్తవము. –*a.* 2) expressing praise; extolling, laudatory, స్తోత్రమైన.

**pan'e-gyr-ical,** (పా'నిజిరికల్) *a.* 1) of the nature of a panegyric, స్తోత్రమైన. 2) eulogistic, highly laudatory, స్తుతిచేయు.

**pan'e-gyr'ist,** (పా'నిజిరిస్ట్) *n.* a person who praises extravagantly; eulogist, స్తోత్రముచేయువాడు.

**pane'gyrize,** (పా'నిజిరైజ్) *vi.* to praise very highly, సోత్రముచేయు.

**pan'el,** ★★★ (పా'నల్) *n.* 1) a strip or surface that is different in some way from what is around it, చట్రములో పెట్టిన బల్ల. 2) a list of persons called as jurors, జూరీసభవారి పేర్ల జాబితా. 3) one section of a switchboard, స్విచ్‌బోర్డుల ఒక భాగము. 4) a thin wooden board used as a surface for oil painting, sometimes made of several pieces fastened together, ఆయిల్ చిత్రాలకు అడుగున ఉండే పలక. 5) a pad or cushion used as a saddle, మెత్తని మెత్తలేక అట్టను వాడిచేసిన గుఱ్ఱపు జీను. –*vi.* 6) to furnish or decorate with panels; arrange in panels, చవుకపు చగ్రములుగా చేయు.

**pane'less,** (పేన్‌లెస్) *a.* something that is not fixed with any glass, అద్దములు వేయని.

**pang,** (పా'ఙ్గ్) *n.* 1) a short sharp pain, వేదన. 2) agony, బాధ. 3) a sudden short, sharp pain, శూల, అత్యంతమైన నొప్పి. 4) a sudden intense and usually distressing feeling, తీవ్రమైన భావోద్రేకము. *vt.* 5) to cause to suffer pangs, నొప్పిచే బాధపెట్టు.

**pangen'esis,** (పా'న్‌జెనిసిస్) *n.* the theory, now discredited, advanced by Charles Darwin to explain the phenomena of heredity, that every separate unit or cell of an organism reproduces itself by contributing its share to the germ or bud of the offspring, ఒక శరీరమందలి ప్రతి భాగముదానివంటి దానిని పుట్టించుకొనుచుందునన్న సిద్ధాంతము.

**pan'ic,** (పా'నిక్) *n.* 1) a fear affecting an individual or spreading through a whole group of persons or animals so that they lose control of themselves, నిర్నిమిత్తముగా పుట్టిన దిగులు, భయము. 2) unreasoning fear, sudden fright, alarm, కారణము లేని భీతి. 3) a very amusing person or thing, విచిత్రమైన వ్యక్తి లేక వస్తువు. –*a.* 4) sudden fear, అకస్మాత్తుగా కలిగెడు (భయము).

***synonyms :*** agitation, horror, scare.
***antonyms :*** assurance, confidence, relaxation.

**pan'icle,** (పా'నికల్) *n.* (Botany) a loose, diversely branching flower cluster, చుళుకము, తొడిమవెంట ఉండు పువ్వుల గుత్తి.

**paniv'orous,** (పానివోరస్) *a.* subsisting on bread, రొట్టెతిని బ్రతికెడు.

**pan'nel,** (పా'నల్) *n.* a coarse saddle used for wild horses, మోటైన గుఱ్ఱపుజీను.

**pannier,** (పా'నీ(ర్)) *n.* 1) a large basket often one of a pair that is placed on the back of a horse, donkey or other pack animal, బుట్ట, ఫటాదులు గుఱ్ఱముపై తీసికొనిపోవు బుట్ట. 2) of a pair of bags carried on either side of the back or front wheel of a bicycle or motor cycle, సైకిలు వెనుక కట్టి తీసికొనిపోవు బుట్ట.

**pan'nikin,** (పా'నికిన్) *n.* 1) a small pan, ఒక చిన్న పెనము. 2) a metal cup or mug, usually shallow, సాసరు.

**pan'oply,** (పా'నాప్లి) *n.* 1) a complete suit of armor, సర్వాంగ కవచము. 2) any splendid array, ఆకర్షణీయమైన అద్భుత దుస్తులు మొదలగునవి. 3) a covering that protects something, రక్షక తొడుగు.

**pan'o-ra'ma,** (పా'నోరామ) *n.* 1) a picture or photograph that has a wide view especially one that is unrolled gradually, సర్వదిగ్దర్శక చిత్రము. 2) a wide, unbroken view of a surrounding region, పెద్దపటము, సర్వదిగ్దర్శనము. 3) a continuously passing or changing scene, నిరంతరము మారిపోవు దృశ్యము.

**pan'o-ram'ic,** (పా'నోర్యామిక్) *a.* of or like a panorama, నలుదిక్కులు కనపడెడు. P. view. = సర్వదిగ్దర్శక దృశ్యము.

**pan'otitis,** (పా'నోటైటిస్) *n.* the severe pain in the ear, చెవిపోటు.

**panphar'macon,** (పాన్‌ఫార్మకన్) *n.* a sort of medicine believed to have contained curing effect of all sorts of diseases, a universal remedy, అన్ని రోగములకును పనికివచ్చు మందు.

**pan'sophy,** (పా'న్‌సోఫీ) *n.* 1) universal knowledge; all-embracing wisdom, సర్వ విషయక జ్ఞానము. 2) the claim or pretension to universal knowledge, సమస్త విజ్ఞానమును నేర్చినట్లుగా నటించు.

**pan'sy,** (పా'న్జి) *n.* 1) a flower somewhat like a violet but much larger; heartsease, ఒక విధమైన పూవుల మొక్క. 2) a homosexual man or boy, స్వలింగ సంపర్కుడైన మనుష్యుడు, లేక బాలుడు 3) an effeminate man or boy, ఆడంగిరేకులు మనిషి లేక బాలుడు.

**pant,** **(పా'న్ట్)** *vi.* 1) to breathe hard and quickly, as one does when out of breath, gasp, ఎగరోజు, తొందరగా శ్వాసతీయు. 2) throb, గుండె కొట్టుకొను. 3) desire earnestly, ఆతురముచేత కొట్టుకొను. 4) to speak with short, quick breaths, రొప్పుతూ మాట్లాడు. 5) to emit steam or the like in loud puffs, పెద్దగా ఆవిరిని వెడలగ్రక్కు. –*n.* 6) a short, quick breath; catching of the breath; gasp, ఎగరోజుట, తొందరగా ఊపిరితీయుట. 7) a throb or heave of the breast, గుండె కొట్టుకొనుట. 8) a puff or cough of an engine, ఒక యంత్రము యొక్క శబ్దము.

**pantag'amy,** **(పా'న్టగమి)** *n.* a system of communistic marriage, ఉమ్మడి వివాహ పద్ధతి.

**pan'ta-loon',** **(పా'న్టలూన్)** *n.* 1) a clown, buffoon, హాస్యగాడు. 2) a foolish old man, the butt and abettor of the clown, తెలివి తక్కువగా ఉన్న వయసు మళ్ళిన వ్యక్తి. p-s = trousers, షరాయి, ఇజారు.

**pan'theism,** **(పా'న్థీయిజమ్)** *n.* 1) the belief that God and the universe are the same; doctrine that God is an expression of the physical forces of nature, అద్వైతము, విశ్వమే దైవమను మతము. 2) the worship of all the Gods, సర్వదేవతారాధన.

**pan'theist,** **(పా'న్థీస్ట్)** *n.* monist, a believer in pantheism, అద్వైతి.

**pan'the-is'tic,** **(పా'న్థీస్టిక్)** *a.* of or having to do with pantheists or pantheism, విశ్వమే దైవమనెడు.

**pan-the'on,** **(పా'న్థియన్)** *n.* a temple for all the Gods, ఒక తెగవారి సర్వదేవతాగణము, ఎల్ల దేవతలను పెట్టియుండు గుడి.

**pan'ther,** **(పా'న్థ(ర్))** *n.*1) a puma; cougar; mountain lion, ఒక విధమైన చిఱుతపులి. 2) a leopard, especially the black leopard, నల్ల చిఱుతపులి. 3) a fierce animal much like a leopard, but more heavily built, చిఱుతపులివలె ఉండి అంత కంటె పెద్దదైన క్రూర మృగము.

**pan-tile',** **(పా'న్టైల్)** *n.* 1) a roofing tile made in an S-curve, laid with the concave surface of one overlapped by the concave surface of the next; ఇంటి పెంకు, దోనెపెంకు.

**pantingly,** **(పా'న్టింగ్లీ)** *adv.* 1) gasping, తొందరగా ఊపిరి తీయుచు. 2) taking breath very quickly, గుండె కొట్టుకొనుచు.

**pan'tograph,** **(పా'న్టోగ్రాఫ్)** *n.* 1) an instrument for the mechanical copying of plans, drawings, etc., on any scale desired, పటములను పరిమాణము మార్చి గాని, మార్చకగాని ప్రతివాయు సాధనము. 2) an insulated, jointed framework on certain electric locomotives and some other vehicles, for conveying electric current from overhead wires to the motors, విద్యుత్ రైళ్లలో పై నుంచి విద్యుత్ సరఫరా చేయు చట్రము వంటి సాధనము.

**pantometer,** **(పా'న్టోమీటర్)** *n.* an instrument for measuring angles and perpendiculars, కోణములు మొ. కొలుచు యంత్రము.

**pan'tomime,** **(పా'న్టోమయిమ్)** *n.* 1) play without words, in which the actors express themselves by gestures, dumb-show, మాటలు లేని ఆట, మూకాభినయము. –*v.t.* 2) to express by gestures, represent by dumb show, మూకాభినయము చేయుట.

**pan'to-mim'ic,** **(పా'న్టోమిమిక్)** *a.* of, in, or like pantomime, మాటాడక అభినయము మాత్రము చేసెడు, మూకాభినయముచేయు లేక మూకాభినయమునకు చెందిన.

**pan-tonph'agous,** **(పా'న్టోన్ఫాగస్)** *a.* that which consumes all kinds of foods, సమస్తాహారములను తినెడు.

**pan'toscopy,** **(పా'న్టోసోపి)** *n.* a panoramic camera, a very wide angled photographic lense, ఛాయాపటములు తీయు పెద్ద యంత్రము.

**pan'try,** **(పా'న్ట్రీ)** *n.* 1) a small room in which food, dishes, silverware, or table linen are kept, భోజనపు సామాను కొట్టు, భక్ష్యాగారము. 2) butler's pantry a small room between the kitchen and dining room, for use by a butler or serving maid, ఆహారపదార్థములు నిలువఉంచు గది.

**pap',** **(పా'ప్)** *n.* 1) a teat or nipple, చంటి మొన. 2) the nipple of woman's breast, కుచాగ్రము. 3) very soft food for infants or invalids, puly, బిడ్డలకు పోయు జావ, గంజి, గుజురు. –*vt.* 4) to feed with pap, జావ తినిపించు లేక త్రాగించు.

**pa-pa',** **(పపా)** *n.* 1) a parish priest, అయ్య. 2) daddy, అప్ప. 3) father, నాయన.

**pa'pacy,** **(పెపసి)** *n.* 1) the position, rank, or authority of a pope, రోమన్ కాథలిక్కుల మతాధికారిత్వము. 2) the time during which a Pope rules, పోపు అధికారము నెఱపు కాలము.

**pa'pal,** **(పేపల్)** *a.* 1) of or having to do with a Pope, రోమన్ కాథలిక్కుల మతాధికారి సంబంధమైన. 2) of the Roman Catholic Church, రోమన్ కాథలిక్కుల చర్చికి సంబంధించిన.

**pa-pav'erous,** **(పపావరస్)** *a.* like the seeds of poppy, గసగసాలవంటి.

**pa'paw, papaya,** **(పపా, పపాయా)** *n.* a small North American tree having oblong, yellowish fruit with many beanlike seeds; fetid shrub, బొప్పాయ లేక మదన ఆనప చెట్టు, బొప్పాయకాయ.

**pa-per,** ★★★ **(పేప(ర్))** *n.* 1) a material used for writing, printing, drawing, wrapping packages, and covering walls, white paper, కాగితము, పత్రము. 2) newspaper, పత్రిక. 3) document, దస్తావేజు, సాధనము. 4) newspaper, వర్తమాన పత్రిక. 5) an article, essay, వ్యాసము 5) a written examination, వ్రాతపరీక్ష. –*vt.* 6) to paste a paper, కాగిత మంటించు. 7) to cover with wallpaper, గోడలకు అంటించుకాగితముతో కప్పివేయు.

**paper back, (పేపర్ బ్యాక్)** *adj* : having a paper cover, *(n)* book in a cheap edition with a paper cover, కాగితం అట్ట కలిగిన.

**paperboy, (పేప(ర్)బాయ్)** *n* : a boy or girl who sells newspapers and delivers them at houses, వార్తా పత్రికలు అమ్ముతూ, వాటిని ఇంటికి తెచ్చి యిచ్చే వ్యక్తి.

**paperclip, (పేప(ర్)క్లిప్)** *n* : a wire or plastic clip to hold papers together, కాగితాలన్నింటిని కలిపి ఉంచటానికి ఉపయోగించే క్లిప్పు.

**paper-mill, (పేప(ర్)మిల్)** *n.* a mill in which paper is made, కాగితము తయారుచేయు యంత్రము.

**paper money, (పేప(ర్)మని)** *n* : money in the form of currency notes, నోట్ల రూపంలో ఉన్న ద్రవ్యం.

**papertiger, (పేప(ర్)టైగ(ర్))** *n* : a person who threatens in words but unable to do anything, మాటలలో ఆడంబరమే తప్ప పనిచేయలేని వ్యక్తి.

**pa'per-weight, (పేప(ర్)వెయిట్)** *n.* a small, heavy object put on papers to keep them from being blown away or scattered, కాగితాలు ఎగిరి పోకుండ పైన పెట్టు బరువు.

**paperwork, (పేప(ర్)వ(ర్)క్)** *n* : written work of a clerk, గుమాస్తా చేసే వ్రాతపని.
*(n)* routine clerical work, సాదాసీదా మామూలు పని.

**pa'pery, (పేపరి)** *a.* like paper; thin or flimsy, కాగితమువంటి.

**pap'ier-mache', (పా'పయిమ్యాషి)** *n.* a paper pulp mixed with some stiffener such as glue and molded while moist, అట్టపెట్టెలు మున్నగునవి చేయుటకు ఉపయోగించు గడ్డి గుజ్జు.

**pa-pilio-na'ceous, (పా'పిలోనాషియస్)** *a.* having to do with or resembling a butterfly, సీతాకోక పురుగు యొక్క ఆకారము గల.

**pa'pil'la, (పా'పిల)** *n.* (*pl.* papillae) 1) a small, nipplelike projection, చిన్న మొటిమ, బొటిమ, చమటకాయ. 2) a small vascular process at the root of a hair or feather, ఈకకు లేక వెంట్రుక మొదటలో ఉండు చిన్న కణపు ఏర్పాటు, వెంట్రుకకుదురు.

**pap'illary,** or **pap'il'lose, (పా'పిలరి, పాపిలోజ్)** *a.* 1) full of papillae, మొటిమలతో నిండియున్న. 2) resembling papillae, మొటిమల వంటి.

**pa'pist, (పేపిస్ట్)** *n.* Roman Catholicism (used in an unfriendly way), రోమన్ కాథలిక్కు మతస్థుడు.

**pa-pis'tical, (పేపిస్టికల్)** a. of or having to do with the Pope or the papal system, రోమన్ కాథొలిక్కు మత పోపుకు, ఆ విధానానికి సం.

**pappus, (పా'పస్)** *n.* 1) (Botany) an appendage to a seed, often made of down or bristles, which aids in the seed's dispersal by the wind. Dandelion and thistle seeds have pappi. నూగు, నూనూగు మీసము. Pap'pose, *a.* నూగుగల; సన్ననైన వెంట్రుకలవంటి.

**pap'py, (పా'పి)** *a.* 1) like pap; watered down, మెత్తని, జావగానున్న. 2) a father, తండ్రి.

**papy'rus, (పేపీరస్)** *n.* 1) a writing material made from the pith of the papyrus plant, వ్రాసుకొను కాగితము చేయుటకుపయోగించెడి నైలునదీ లోయలలో దొరుకు రెల్లుగడ్డి కాడలలోని గుజ్జు. 2) a tall water plant from which the ancient Egyptians, Greeks, and Romans made a kind of paper to write on, నీటిలో పెరిగే పొడవైన రెల్లు వంటి మొక్క.

**par,** ★ **(పా)** *n.* 1) equality, సరి, ఈడు. 2) equal level, సమత్వము. 3) an average or normal amount, degree, or condition, సమమైన, సరాసరి లేకస్థితి. 4) the value of a bond, a note, a share of stock, or other security, that is printed on it; face value, ఒక పత్రము, కాగితపు ధనము భాగస్వామ్యపత్రములపై అచ్చువేసి ఉండు ముఖ విలువ. At p. = అసలు ఖరీదుకు సమముగా, on p. = సమముగా.

**par'able, (పా'రబల్)** *n.* a brief story used to teach some moral lesson or truth, proverbial saying, కథ, దృష్టాంతరకథ, నీతికథ, సామ్యము, సామెత.

**pa-rab'ola, (పరాబొలా)** *n.* a plane curve formed by the intersection of a cone with a plane parallel to a side of the cone, ఋవ్వినజాయి పోవు (పడు) మార్గపుగీత; పరావలయము.

**par'a'bol'ical, (పరాబొలికల్)** *a.* 1) having the form of a parabola, allegorical, సామ్యమువల్ల తెలియ జేసెడు. 2) having to do with or resembling a parabola, పరావలయమునకు సంబంధించిన లేక పరావలయము వంటి.

**par'achute, (పా'రాషూట్)** *n.* 1) an apparatus somewhat like an umbrella, and used in descending safely through the air from a great height, as from an aircraft, ఆకాశమునుండి

(అత్యున్నత స్థానమునుండి) దెబ్బతగులకుండ బెలూనునుండి దిగుటకుపయోగించు గొడుగు వంటి సాధనము. 2) the expansible fold of skin of a flying mammal or reptile, such as the flying squirrel, ఎగిరే ఉడుత వంటి ఎగుర గలిగిన క్షీరదముల సాగే చర్మపు ముడుత.

**paraclete,** **(పారాక్లిటి)** *n.* in christianity the holy spirit, క్రైస్తవమతములో పవిత్రాత్మ.

**paracolpi'tis,** **(పా'రాకాల్పిటిస్)** *n.* inflammation of the outer coat of the vagina, యోనివెలుపలి భాగమందలి వ్యాధి.

**paracros'tic,** **(పా'రాక్రాస్టిక్)** *n.* a poem with the first verse containing the initial letters of the others, ఒక కావ్యవిశేషము, (మొదటి పద్యమందలి అక్షరములే తక్కిన పద్యముల మొదటి అక్షరములుగా ఉండును.

**pa-rade',** ★ **(పరేడ్)** *n.* 1) a march for display; procession, display, డంబము, ఆడంబరము. 2) parade ground, కవాతుచేయు మైదానము. 3) the orderly arrangement of troops for inspection, సేనలను పరీక్ష (తనిఖీ) కొఱకు నిలుపుట. 4) a group of people walking for display or pleasure, కొందరు మనుష్యులు ఒకే రీతిగా నడచుట. 5) the level, open space within the walls of a fortification, కోటలోపల సమతలముగా ఉన్న ప్రదేశము. *–vt.* 6) to parade one's wealth, exhibit, డంబముగ ప్రదర్శించు 7) marshal, to march through in procession or with display, వరుసలుగా నిలుపు.

**para'adigm,** **(పారడిమ్)** *n.* 1) example, దృష్టాంతము. 2) pattern, model, నమూనా. 3) example of the inflection of a word, క్రియారూపము.

**par'adise,** **(పారడైజ్)** ★ *n.* 1) the abode of God, the angels, and the righteous; heaven, స్వర్గము. 2) the Garden of Eden, దివ్యోద్యానము. 3) a place or condition of great happiness, అనంత సంతోషధామము.

**par'a-dis'ian,** or **par'adi-si'cal,** **(పా'రడీసియన్, పా'రడిసికల్)** *a.* 1) having to do with, దివ్యమైన. 2) of, or belonging to paradise; like that of paradise, స్వర్గ సం.

**par'adox,** **(పా'రడాక్స్)** *n.* 1) a statement or situation that may be true but seems impossible or difficult to understand because it contains two opposite facts or characteristics, విపరీతముగ కనబడు వాక్యము. 2) any inconsistent or contradictory fact, action, or condition, ఏదైనా ఒకదానిని ఒకటి ఖండించు సమత్వములేని చర్య లేక స్థితి.

**par'a-dox'ical,** **(పా'రడాక్సికల్)** *a.* 1) of paradoxes; having to do with a paradox, seemingly absurd, విరుద్ధమైన, విపరీతముగా కనపడెడు, ప్రతికూలమైన. 2) having the habit of using paradoxes, విరుద్ధాంశములను ప్రతిపాదించు అలవాటుగల.

**paraesthe'sia,** **(పా'రస్థీషియ)** *n.* an abnormal sensation of prickling, tingling, or itching of the skin, abnormal sensation, విశేషముగా కలిగే స్పర్శ జ్ఞానము.

**par'affin,** **(పా'రాఫిన్)** *n.* 1) a colorless or white, almost tasteless substance, like wax, used for making candles and for sealing jars of jelly or jam, తారు నుండి తయారుచేసిన మైనాముపంటి ముద్ద. 2) paraffin wax, పారఫిన్‌మైనము. 3) paraffin oil, any one of various oils associated with paraffin, such as oils distilled from bituminous shale, oils obtained from petroleum (especially, heavy or lubricating oils), and oils from which paraffin may be made, పారఫిన్ తైలములు.

**par'agoge,** **(పా'రగోజ్)** *n.* the addition of a letter, sound, or syllable at the end of a word, often for ease in pronunciation, without changing the meaning of the word. Eg. amongst, height- th (substandard), ఉచ్చారణ సౌలభ్యమునకు శబ్దాంతమున జోడింపబడెడు అక్షరము.

**paragogie,** **(పా'రగాజి)** *v.* of or relating to a word or syllable that is added at the end of a word for ease in prnounciation, శబ్దాంతమున జోడింపబడు అక్షర సం.

**par'agon,** **(పా'రగన్)** *n.* 1) a model of perfection, శ్రేష్ఠమైనది. 2) an example or a pattern, ఉత్తమమైనది, దృష్టాంతము, మాదిరి. 3) a flawless diamond weighing 100 carats or more, స్వచ్ఛమైన వజ్రము 4) a size of printing type (20 points) twice as large as long primer, అచ్చు అక్షరముల ఒక పరిమాణము.

**par'agram,** **(పా'రాగ్రామ్)** *n.* pun. Paragram m'atist, శ్లేష, చమత్కారశబ్ద ప్రయోగము. *n.* punster, శ్లేష చేయువాడు.

**par'agraph,** ★★★ **(పా'రగ్రాఫ్)** *n.* 1) a group of sentences that belong together; distinct part of a chapter, letter, or composition, పరిచ్ఛేదము, భాగము, కొన్ని వాక్యముల సముదాయము. 2) a sign used to show where a paragraph begins or should begin, పత్రపు అంచున విషయ భేదముగ తెలుపుటకు వ్రాయు చిన్న శీర్షిక.

**paragraph'ical,** **(పా'రగ్రాఫికల్)** *a.* of, having to do with, or divided into paragraphs; forming a paragraph, పరిచ్ఛేద సం., ప్రకరణ సం.

**'para'language,** **(పా'రలాంగ్వెజ్)** *n* : items ancillary to language, భాషకు అనుబంధ నైపుణ్యాలు.

**'para'legal,** (పా'రలీగల్) *adj* : relating to the auxiliary aspects of law, శాసనానికి అనుబంధంగా ఉన్న.

**paraleip'sis,** (పా'రలీప్సిస్) *n.* a rhetorical device by which a speaker or writer emphasizes something by pretending to ignore it. Eg: "disregarding his other faults," "not to mention his heroism," "to say nothing of his virtues.", అలంకారమును వ్యాఖ్యా నించి చెప్పునపుడు ప్రధానాంశమును విడిచి గావించు వర్ణన.

**paralipsi'a,** (పా'రలీప్సియా) *n.* 1) paraplegia, ఊరుస్తంభరోగము. 2) paralysis of the legs and the lower part of the trunk, శరీరము యొక్క దిగువ భాగములకు కలుగు పక్షవాతము.

**par'allax,** (పా'రలాక్స్) *n.* 1) the apparent change in the position of an object when it is seen or photographed from two different points which are not on a direct line with the object. Parallax is used in surveying to determine distances of objects, అంశాత్మక లంబనము, స్థానభేదాంశము. P. Annual = వార్షిక లంబనము. P. Binocular = యుగ్మదృశ్య లంబనము. P. Geocentric = భూకేంద్రక లంబనము. P. Heliocentric = రవికేంద్రక లంబనము. P. Horizontal = పరిమ దృగ్లంబనము. P. Optical = దృష్టి లంబనము, P. Solar = సూర్య లంబనము. P. Stellar = నక్షత్ర లంబనము.

**par'allel,** ★★ (పా'రలెల్) *a.* 1) at or being the same distance apart everywhere like the two rails of a railroad track, similar, ఎచ్చటజూచినను సమదూరముగా ఉండెడు, సమాంతరమైన, సదృశమైన. 2) a p. line, సమాంతరరేఖ. 3) similarity, సాదృశ్యము, సామ్యము, ఉపమ. 4) a counterpart, పోలునది. P. sphere = నిరక్షగోళము. –*vt.* 5) to be at the same distance from throughout the length, ఉపయానముగా చెప్పు, సమానము చేయు, తుల్యమగు, పోలు. 6) to cause to be or run parallel to, సమాంతరముగాపోవు. –*n.* 7) a parallel line or surface, సమాంతరరేఖ లేక తలము. 8) in geography: any of the imaginary circles around the earth parallel to the equator, marking degrees of latitude, భూమధ్యరేఖా సమాంతర రేఖ వృత్తాలు.

**par'allelism,** (పా'రలెలిజమ్) *n.* 1) a being parallel, equidistance, సమదూరత్వము. 2) resemblance, పోలిక, సామ్యము. 3) parallel statements in writing, expressed in the same grammatical form. Eg: "He was advised to rise early, to work hard, and to eat heartily." , సమాంతర విషయములు.

**paral-lele-pi'ped, parallelopiped,** (పా'రలెలిపిపెడ్,) *ns.* a solid with three pairs of opposite, parallel faces which are parallelograms, సమాంతర ఖాతము, సమాంతరచతుర్భుజ పార్శ్వములు గల ఘనవస్తువు.

**par'al-lel'ogram,** (పా'రలెలొగ్రామ్) *n.* a four-sided plane figure whose opposite sides are parallel and equal, such as a rectangle or rhombus, సమాంతర చతుర్భుజము.

**par'al-lel'o-piped,** (పా'రలెలిలోపిపెడ్) *a.* (Geometry) a solid with three pairs of opposite, parallel faces which are parallelograms, సమాంతర రేఖత సం.

**pa-ral'ogism, or pa-ralogy,** (పా'రలాగిజమ్, పా'రలాగి) *n.* a piece of false or erroneous reasoning, especially one of which the reasoner himself is unconscious, fallacy, కుతర్కం, సరికాని వాదము.

**par'alyse,** (పా'రలైజ్) *vt.* 1) affect or strike with paralysis; palsy, పక్షవాతము తగులు, కలుగజేయు, చైతన్యము పోంగొట్టు, స్తంభింపజేయు. 2) weaken, unnerve, దుర్బలముచేయు.

**pa'ral'ysis,** (పెరాలిసిస్) *n.* a lessening or loss of the power of motion or sensation in any part of the body, palsy, పక్షవాతము, తిమురు వాయువు.

**par'a-lyt'ic,** (పెరాలిటిక్) *a.* 1) paralysis; having paralysis, palsied, తిమురువాయువుగల. 2) weakened, దుర్బలమైన. P. agitans = కంపవాయువు, p. genbal = somebody who is affected with paralysis. –*n.* అతత్వాభినివేశము, పక్షవాతరోగి.

**par'a-lyt'ical,** (పెరాలిటికల్) *a.* = Paralytic, పక్షవాతముగల. 2) affected with paralysis, పక్షవాతమునకు గురి అయిన.

**par'alyze,** (పా'రలైజ్) *vt.* & *vi.* 1) to affect with a lessening or loss of the power of motion or feeling; palsy, strike with paralysis, పక్షవాతము తగులు లేక కలుగజేయు. 2) losing all sensation of the nerves, చైతన్యము పోగొట్టు లేక స్తంభింపజేయు. 3) weaken, దుర్బలముచేయు.

**param'eter,** (పారామీటర్) *n.* 1) (Mathematics) a constant in a particular calculation or case that varies in other cases, especially a constant occurring in the equation of a curve or surface, by the variation of which the equation is made to represent a family of such curves or surfaces, అభీష్ట పరిమాణము,ఒక ప్రత్యేక సందర్భపు గణనలో స్థిరాంకముగా ఉండి ఇతర సందర్భాలలో చలనరాశిగా వ్యవహరించినట్టిది, ప్రత్యేకంగా ఇది ఒక రేఖ లేక తలములో వర్తించును. 2) a measurable factor which helps with other such factors to define a system, నిర్ణయ ప్రమాణము.

**'para'military, (పా'రమిలిటరి)** *adj* : organised on the lines of the military but not part of it, సైనికులు కాకుండా సైనిక శిక్షణ పొందిన (దళాలు).

**par'amount, (పా'రమౌంట్)** *a.* 1) chief in importance, సర్వాధీశ్వరుడైన. 2) above others; supreme, ప్రధానతమమైన, అద్వితీయమైన. –*n.* an overlord; supreme ruler, అధీశ్వరుడు.

**par'amountcy, (పా'రమౌంట్‌సీ)** *n.* 1) the condition or status of being paramount, అధీశ్వరత్వము. 2) supremacy, అద్వితీయత.

**par'amountly, (పా'రమౌంట్లీ)** *adv.* అధీశ్వరత్వముగా, అద్వితీయముగా.

**par'amour, (పా'రమా(ర్))** *n.* one who immorally takes the place of a husband or wife, విటకాడు, ఉపపతి, విటకత్తె, ఉపపత్ని.

**paranoea, (పా'రనోయి)** *n.* a form of psychosis in which a person imagines that he is being persecuted or that he is very great or important, బుద్ధ్యున్మాదము, పరబుద్ధిత, పరధ్యానరోగము.

**par'anymph, (పా'రనిమ్ఫ్)** *n.* 1) a friend who went with the bridegroom to bring home the bride, bridesmaid, తోడిపెండ్లికొడుకు 2) the bridesmaid who escorted the bride to the bridegroom. bridesman, తోడి పెండ్లికూతురు. సహోయి, (సహోయ).

**par'apet, (పా'రాపిట్)** *n.* a low wall or barrier at the edge of a balcony, roof, bridge, or the like, పిట్టగోడ, పిల్లగోడ.

**par'a-pet'ed, (పా'రాపిటిడ్)** *a.* having a parapet or parapets, పిట్టగోడగల.

**par'apher-nailia, (పా'రాపెర్నాలియా)** *n. pl.* 1) the personal belongings of females, స్త్రీధనము, సారె. 2) appendages to other belongings, సామాను, వెంబడిఉండు సామగ్రి, ఉపకరణములు. 3) (Law) the articles of personal property which the law formerly allowed a woman to keep during her marriage, స్త్రీ ఆస్తికి చెందిన అనుబంధ ఉపన్యాయ సూత్రములు.

**paraphimo'sis, (పా'రాఫిమోసిస్)** *n.* anomalous or deviant sexuality, strangulation of the glans penis by constriction of the prepuce, శిశ్నముపై తొక్క వెనుకకు పోవుటవల్ల కలిగెడు వ్యాధి.

**paraphilia, (పా'రాఫిలియా)** *n.* the need for an abnormal stimulus eg. sadistic or masochistic practice in order to achieve sexual arousal or orgasm, కామోద్రేకములు కలుగుటకు కానీ భావప్రాప్తి కలుగుటకుగానీ, అపసవ్య పద్ధతుల ద్వారా ప్రయత్నించవలసిన అవసరము.

**par-aphrase, (పా'రాఫ్రేజ్)** *n.* 1) an expression of the meaning of a passage in other words, అర్థము, టీక. 2) paraphrasing as a manner of literary treatment or educational technique, వ్యాఖ్యానము. –*vt.* 3) to state the meaning of (a passage) in other words, clearly in an understandable manner, స్పష్టముగా అర్థము చెప్పు.

**par'aphrast, (పా'రాఫ్రాస్ట్)** *n.* a person who paraphrases; paraphraser, అర్థము చెప్పువాడు.

**parap'legia, (పా'రాప్లీజా)** *n.* paralysis of the legs and the lower part of the trunk; paralysis from the waist downward, శరీరము యొక్క దిగువభాగపు అంగములకు కలుగు పక్షవాతము, ఊరు స్తంభము. P. spastic = ఖంజవాతము.

**paraphymo'sis, (పా'రాఫైమోసిస్)** *n.* (Botany) any one of the erect, sterile filaments often occurring among the reproductive organs in certain ferns, mosses, fungi, and the like, నివృత్తమణి.

**parasele'ne, (పా'రాసెలీన్)** *n.* a bright moonlike spot on a lunar halo; mock moon, పరివేషము.

**par-asite, (పా'రాసైట్)** *n.* 1) a person who lives on others without making any useful and fitting return, ఇచ్చకములమారి, పరాన్నభోజి. 2) hanger on, sycophant; an animal or plant that lives on or in another from which it gets its food, always at the expense of the host, బదనిక, వేరొక చెట్టుమీద పెరుగు మొక్క, వేరొక జంతువు శరీరమునాశ్రయించి జీవించు పురుగు మొ.వి.

**par'asit'ic,** or **par'a-sitcal, (పా'రాసిటిక్, పా'రాసిటికల్)** *a.* 1) of or like a parasite; living on others, ఇచ్చకములాడెడు, మరొక దానిపైన పెరిగెడు. P.diseases = పరాన్న భుక్జనితములగు వ్యాధులు.

**par'a-sitism, (ప్యారాసిటిజమ్)** *n.* 1) the relationship between two organisms in which one obtains benefits at the expense of the other, often injuring it, పరాన్న భోజనము, వేరొక దానిపైని పెరుగుట. 2) a disease caused by parasites, పరాన్న భుక్కుల వలన కలుగు రోగము.

**par'-asol', (పా'రసోల్)** *n.* a light umbrella sunshade, చిన్న గొడుగు.

**parathyroid glands, (పారాథైరాయిడ్ గ్లాండ్స్)** *n.* small endocrine glands in or near the thyroid gland, కంఠ గ్రంథులు.

**par'boil, (పార్బోయిల్)** *vt.* to boil till partly cooked, అర్థపక్వముచేయు.

**par'cel, ★ (పార్సెల్)** *n.* 1) a bundle of things wrapped or packed together; package, bundle, కట్ట, మూట. 2) group, సముదాయము. 3) portion, భాగము, తునుక. –*vt.* 4) divide, విభజించు, పంచు.

**par-cenary,** **(పార్సెనరీ)** *n.* (Law) joint heirship, co-heirship, ఒక భాగమునకు స్వామ్యము అనగా వారసత్వము.

**parcener,** **(పార్సెన(ర్))** *n.* (Law) a joint heir; co-heir, ఒక భాగమునకు వారసుడు.

**parch,** **(పాచ్)** *vt.* 1) to dry by heating; heat to evaporate the water, especially to store without spoiling; roast slightly, వేపు, కాల్చు. 2) to make hot and dry or thirsty, పొడిగాచేయు, దాహము కలుగునట్లు చేయు. 3) to dry, shrivel, or wither with cold, శీతలముచే పొడిఆరిపోయి వాడిపోవు.

**parch'ment,** **(పాచ్‌మెంట్)** *n.* 1) the skin of sheep, goats or other animals, prepared for use as a writing material, తోలుకాగితము. 2) a manuscript or document written on parchment, తోలు కాగితముపై వ్రాసిన లిఖిత పుస్తక ప్రతి.

**parch'ment paper,** **(పాచ్‌మెంట్‌పేప(ర్))** *n.* a tough, translucent, glossy paper that looks like parchment, vegetable parchment, చర్మముతో చేయబడిన కాగితము.

**pard,** **(పాడ్)** *n.* 1) a leopard or panther, చిరుతపులి. 2) partner, భాగస్తుడు. 3) friend, స్నేహితుడు. 4) companion, సహచరుడు.

**par'dieu,** **(పార్డ్యూ)** *adv.* in truth, a form of oath formerly much used for emphasis, meaning verily, certainly, or assuredly, వాస్తముగా.

**par'don,** **(పాడన్)** *n.* 1) forgive, క్షమించు. 2) passing over an offence without punishment, మన్నించు. 3) excuse or toleration, ఓర్చుకొనుటకు క్షమాపణ. 4) a setting free from punishment, శిక్షనుంచి విడుదలచేయు. 5) a legal document setting a person free from punishment, శిక్ష నుంచి విముక్తునిచేయుచు ఇచ్చిన న్యాయపత్రము. 6) a papal indulgence, మతపరమైన క్షమాపణ. –*v.t.* 7) to forgive; pass over without punishment or blame, శిక్షవేయకుండా క్షమించు లేక నేరారోపణతో వదలివేయు. 8) to remit (as an obligation or debt), చెల్లింపుచేయు.

**par'donable,** **(పాడన్‌బల్)** *a.* that can be pardoned; excusable, క్షమింపదగిన.

**par'doner,** **(పాడ్‌న(ర్))** *n.* a person who pardons or forgives, క్షమించువాడు.

**pare,** **(పేర్)** *v.i.* 1) to cut, trim, or shave off the outer part of; peel, పండ్లు మొ. వానిపై చెక్కుతీయు, చెక్కు తొక్క తీయు. 2) to cut away (an outer part or layer), పై భాగమును ఖండించు. 3) to cut away little by little, కొద్ది కొద్దిగా కోయు. Eg. to pare down expenses.

**paregor'ic,** **(పేర్గోరిక్)** *a.* 1) soothing, relieving pain, బాధను తొలగించెడి. –*n.* 2) a soothing medicine containing camphor, benzoic acid, and glycerin, and a very little opium, anodyne, బాధను తొలగించెడి ఔషధము.

**par'ent,** ★★★ **(పేరంట్)** *n.* 1) father or mother, తండ్రి లేక తల్లి. 2) source, cause, మూలము, కారణము. 3) any animal or plant that produces offspring, పిల్లలను పెట్టు జంతువు లేక మొక్క. 4) a business firm which controls one or more subsidiary firms, చిన్న వ్యాపార సంస్థలను నియంత్రించెడి పెద్ద సంస్థ.

**par'entage,** **(పేరంటేజ్)** *n.* 1) family line, వంశము. 2) descent from parents; ancestry, కులము.

**pa-ren'tal,** ★★ **(పేరంటల్)** *a.* 1) of or having to do with a parent or parents; like a parent's, మాతా పితృ సం., తల్లిదండ్రులకు తగిన. 2) (Genetics) of the generation in which hybrids are produced by crossbreeding, మూల వంగడమునకు చెందిన.

**paren'theses,** **(పరెంతసెస్)** *n. pl.* 1) a word, phrase, or sentence inserted within a sentence to explain or qualify something, ఉపవాక్యములు. 2) either or both of two curved lines used to set off a word, phrase, or sentence that explains or qualifies something within a sentence, ఒక పదమును వేరుగా చూపు రెండు అర్ధ చంద్రాకార రేఖలు, కుండలీకరణములు.

**parenth'esize,** **(పరెంతసైజ్)** *vt.* **( )** to insert as or in a parenthesis, ఇట్టి గురుతుల మధ్య వ్రాయు వ్రాత.

**pa-ren'thesis,** **(పరెంతసిస్)** *n.* 1) a word, phrase, or sentence inserted within a sentence to explain or qualify something, స్పష్టతకొఱకు నడుమ వేయు మాట. 2) bracket, అప్రధాన వచనము, కుండలీకరణము.

**parenthetical,** **(పరెంతెటికల్)** *a.* 1) serving or helping to explain; qualifying; explanatory, అప్రధానమైన, వివరించు లేక సహాయకారకమగు. 2) inserted by parenthesis, కుండలీకరణముచేసియున్న.

**parer,** **(పేర(ర్))** *n.* 1) a person who pares, చెక్కుతీయువాడు, గొఱుగువాడు. 2) an instrument for paring, నరుకుటకు లేక చెక్కుతీయుటకు వాడు సాధనము.

**par'fay,** **(పార్‌ఫే)** *interj.* by or in faith, నిజముగా.

**par'get,** **(పార్‌గెట్)** *n.* 1) a type of rough plaster consisting of lime, animal hair, and cow dung, formerly used in chimney flues, గోడకు పూయు ప్లాస్తరు. 2) plaster, gypsum or other stone for making plaster, సున్నం, సున్నపురాయి లేక ఇతర రాయి, గచ్చు తయారు చేయుటకు వాడునవి.

**parhe'lion,** **(పర్‌హేలియన్)** *n.* a bright circular spot of light, often showing the colors of the spectrum, that is sometimes seen on either side of the sun and level with it on a solar halo; mock sun; sundog, సూర్యుని సమీపమున గాలిలో నుండు అణువుల మీద వెలుగు ప్రకాశించుటవలన కలుగు కాంతి.

**pa'riah,** **(పారియ)** *n.* a member of a low caste in southern India and Burma, మాలవాడు.

**pa-ri'etal,** **(పారియేటల్)** *a.* 1) of the wall of the body or of one of its cavities, గోడవంటి లేక సం. 2) of or having to do with a parietal bone, పుఱ్ఱె యెముకల సం. *–n.* P. bone, సీమంతాస్థి.

**par'ing,** **(పేరింగ్)** *n.* 1) a part pared off; skin; rind, చెక్కు, పేడు. 2) the act of paring, చెక్కుట.

**par'ish,** **(పా'రిష్)** *n.* 1) a district that has its own church and clergyman, ఒక పాదిరి క్రిందనుండు పేట. 2) the congregation of a particular church, పౌరోహిత్య ప్రదేశము.

**pa-rish'ioner,** **(పరిషన(ర్))** *n.* an inhabitant or member of a parish, ఒక గుడికి చెందినవాడు.

**par'ity,** **(పా'రిటి)** *n.* 1) similarity or close correspondence with regard to state, position, condition, value, quality, or degree; equality, analogy, సమానత, తుల్యత, పోలిక. 2) (finance) equivalence in value in the currency of a foreign country, ఇతర దేశములకు చెందిన ధనవిలువతో సమానమైన.

**park,** ★★★ **(పాక్)** *n.* 1) a large area of land with grass and trees which is maintained for the pleasure of the public, ఉపవనము, శృంగారవనము, ఉద్యానవనము. 2) a space where army vehicles, supplies, artillery, and other such equipment are put when an army camps, సైనిక పటాలము ఒకచోట విడిసినప్పుడు వాహనములు, వస్తువులు శతఘ్నులు మొదలగునవి ఉంచుచోటు. 3) the grounds around a fine house, ఒక సుందర భవనము చుట్టు ఉండు నేల. 4) a high plateau like valley among mountains, పర్వత ప్రాంతములలో ఎత్తుగా పీఠభూమివలె ఉండు లోయ. 5) a place set aside for oyster breeding, ముత్యపుచిప్పలు పెంచుటకు.

**park'er,** **(పాక(ర్))** *n.* ఉపవనపాలకుడు.

**par'lanca,** **(పార్లన్కా)** *n.* way of speaking; talk; language, సంభాషణము.

**par'ley,** **(పార్లీ)** *n.* 1) conversation, సంభాషణము. 2) a conference or talk to discuss terms or matters in dispute, సంధి అనగా సఖ్యమును గుణించిన సంభాషణము. 3) an informal discussion with an enemy during a truce, as about terms of surrender, exchange of prisoners, supplies, or medical care, సంధి కాలమున వైరిపక్షముతో చేయు సాధారణ సంభాషణ. *–vi.* 4) to discuss terms, especially with an enemy, సంధిని గురించి మాట లాడు.

**par'liament,** ★★★ **(పార్లమెంట్)** *n.* a council or congress that is the highest law making body in some countries, రాజ్యపాలనమున రాజునకు ఆలోచన చెప్పుటకై సహాయకరముగ నేర్పబడిన ప్రజాప్రతినిధి సభ.

**par'liamen'tary,** ★★ **(పార్లమెంటరి)** *a.* 1) pert. to parliament, ప్రజాప్రతినిధిసభ సం. 2) of a parliament, ప్రజా ప్రతినిధి సభ యొక్క.

**par-lour,** **(పార్ల(ర్))** *n.* 1) a room for receiving or entertaining guests, sitting room, living room, కచ్చేరిగది, చావిడి. 2) a decorated room or suite of rooms used as a shop or for various other commercial purposes, వ్యాపార ప్రయోజనములకు లేక దుకాణముగా ఉపయోగించు అలంకరించబడిన గది.

**pa-ro'chial,** **(పరాకియల్)** *a.* of or in a parish, ఫాదిరి చేతి క్రింది పేటలో సంబంధించిన.

**par'odist,** **(ప్యారడిస్ట్)** *n.* a writer of parodies, వినోదార్థము అనుకరణ కవితా లేఖకుడు (వికట) పేరడీ కవిత్వము వ్రాయువాడు.

**par'ody,** **(ప్యారడి)** *n.* 1) a humorous imitation of a serious writing. A parody follows the form of the original, but often changes its sense to nonsense, thus making fun of the writer's characteristics, వికటకవిత్వము, ఒక కావ్యమునుసరించి వెక్కిరించుటకు వ్రాసిన కావ్యము. 2) a musical composition making fun of another, ఇతరుల సంగీత కావ్యమును వెక్కిరించుచు వ్రాసిన పాట. *–vt.* 3) to make fun of by imitating; make a parody on, travesty, స్వల్ప భేదములతో వేరర్థమిచ్చునట్టు చేసి వెక్కిరించు.

**pa-rol,** **(పారల్)** *n.* word of mouth; oral statement, వాగ్దత్తము, ఖరారు, నోటితోచెప్పిన.

**pa-role',** **(పరౌల్)** *n.* 1) a conditional release from prison or jail before the full term is served, శిక్షను అనుభవించు సమయములో కొంత కాలముపాటు షరతులతో బయటకు పంపుట. 2) conditional freedom allowed in place of imprisonment, బందిఖానాకు బదులుగా షరతులతో స్వాతంత్ర్యమును ఇచ్చుట. 3) (linguistics) language as spoken and understood by people; individual speech (contrasted with language), ప్రజలచే మాట్లాడి అర్థము చేసుకొను ప్రత్యేక భాష.

**par'ono-ma'sia, par'anoma'sy,** **(పా'రనోమేసియ, పా'రనోమసి)** *n.* the act or fact of playing on words that sound alike; punning; pun, ఒకే పదమునకు గల భిన్నార్థములతో మాట్లాడుట, శ్లేష.

**par'onym,** **(పారానిమ్)** *n.* a paronymous word, సమానోచ్చారణము భిన్నార్థమును గల శబ్దము.

**Parakeet** **(పేరాకీట్)** *n.* any one of various small, brightly colored parrots, most of which have slender bodies and long tails, ఒక విధమైన చిన్న చిలుక.

**paros'mia,** **(పారాస్మియ)** *n.* disease or perversion of the sense of smell, వాసన చూచుటయందు దోషము, దేనిని వాసనచూచినను ఒక్క లాగుననే తోచుట.

**pa-rot'id,** **(పారాటిడ్)** *n.* of the parotid glands, one in front of each ear, that supply saliva to the mouth through the parotid ducts, salivary gland, నోటిలో ఉమ్మినీరు పుట్టెడు నాళము.

**'paro'titis,** **(పా'రటైటిస్)** *n* : inflammation of the parotid gland, చెవి గ్రంథి వాపు, పుండు.

**par'oxysm,** **(పా'రాక్సిజ్మ్)** *n.* 1) a sudden outburst of emotion or activity, ముమ్మరము, ఉద్రేకము, ప్రకోపము, ఆవేశము. 2) a sudden, severe attack of the symptoms of a disease, usually recurring periodically, తరచుగా, అకస్మాత్తుగ తీవ్రముగ రోగ లక్షణములు కన్పించుట.

**paroxys'mal,** **(పా'రాక్సిస్మల్)** *a.* of, like, or having paroxysms, ముమ్మరమైన, ఆవేశ మెత్తిన, ప్రకోపించిన.

**parrhe'sia,** **(పరేసియ)** *n.* boldness of speech, మాట్లాడుటయందు చూపు సాహసము(ఉత్తరకుమార ప్రజ్ఞవంటిది).

**par'ri-cidal,** **(పారిసైడాల్)** *a.* of or having to do with parricide or killing of father or mother or both, తండ్రినిగాని తల్లినిగాని చంపిన.

**par'ricide,** **(పారిసైడ్)** *n.* 1) a person who kills his parent or parents, murder or murderer of his father or mother, పితృహత్య, మాతృహత్య, తండ్రినిగాని తల్లినిగాని చంపినవాడు. 2) the crime of killing one's parent or parents, or any person for whom one is supposed to have respect or reverence comparable to that traditionally considered owing to a parent, తల్లిని లేక తండ్రిని చంపిన నేరము.

**par'rot,** ★ **(పా'రట్)** *n.* 1) a bird with a stout, hooked bill, and often with bright-colored feathers, చిలుక, రామచిలుక. –*v.t.* 2) to repeat without understanding or sense, అర్థము తెలుసుకొనకుండా మాటలను తిరిగి పలుకుట.

**par'rotry,** **(పారట్రీ)** *n.* to speak or repeat somebody's words without understanding the meaning, అర్థజ్ఞానము లేకుండ పలుకనేర్చుట.

**par'ry,** **(పారి)** *vt.* to ward off; turn aside; evade (as a thrust, stroke, or weapon), avoid, తప్పించుకొను.

**parse,** **(పార్స్)** *vt.* 1) to analyze (a sentence) grammatically, telling its parts of speech and their uses in the sentence, శబ్దలక్షణాన్వయములను వివరించు, వ్యాకరించు. 2) analyse, వ్యాకరణానుసారము పదములను వింగడించు. – *v.i.* 3) to analyze a sentence grammatically, వ్యాకరణానుసారము వాక్యమును విడదీయు.

**par'si-mo'nious,** **(పార్సిమోనియస్)** *a.* 1) stingy, లోభియైన. 2) miserly, లుబ్ధుడైన. 3) too economical, పిసినారియైన. 4) stingy, కృపణుడైన.

**par-simoniously,** **(పార్సిమోనియస్లీ)** *adv.* 1) stingy, పిసినారిగా. 2) too economical, లోభిగా.

**parsimo'niousness,** **(పార్సిమోనియస్‌నెస్)** *n.* 1) stinginess, పిసినారితనం. 2) miserliness, లోభితనం.

**par'simony,** **(పార్సిమని)** *n.* 1) stinginess, లుబ్ధత్వం. 2) extreme economy, పిసినారితనం.

***synonyms :*** frugality, minginess

***antonyms :*** generosity, liberalness

**par'sing,** **(పార్సింగ్)** *n.* to analyze (a sentence) grammatically, telling its parts of speech and their uses in the sentence, శబ్దలక్షణాన్వయ వివరణం, వ్యాకరించుట.

**par'sely,** **(పార్సిలి)** *n.* a widely cultivated plant of carrot family used in cooking or garnish, కొత్తిమీరవంటి ఒక ఆకుకూర, కూరాకు.

**pars'nip,** **(పార్సినిప్)** *n.* a plant having compound leaves, yellow flowers, and a long, tapering whitish root, its root, which is eaten as a vegetable, తినదగిన ఒక విధమైన గడ్డ, ముల్లంగి వంటి దుంప.

**par'son,** **(పార్సన్)** *n.* a minister in charge of a parish, ఫాదిరి, పురోహితుడు.

**par'sonage,** **(పార్సనేజ్)** *n.* 1) the house provided for a minister by a church, ఫాదిరి ఉండు ఇల్లు. 2) the dwelling of the house of a parson, rectory, ఫాదిరియొక్క మాన్యం.

**par'son-bird',** **(పార్సన్‌బర్డ్)** *n.* a New Zealand bird having dark plumage with white neck feathers, పెడిసెపిట్ట.

**part,** ★★★ **(పార్ట్)** *n.* 1) something less than the whole, not all, భాగం, ఖండం. 2) portion, piece, fraction, తునుక. 3) each of several equal quantities into which a whole may be divided; share, పాలు, వంతు. 4) a thing that helps to make up a whole, organ, ఒక పెద్ద వస్తువు యొక్క భాగం, అంగం. 5) a character in a play or motion picture, role, ఒక నాటకములో లేక సినిమాలోని పాత్ర. 6) a dividing line left in combing one's hair, పాపిట. 7) duty, స్వకృత్యం, ధర్మము. 8) one of the voices or instruments in music. Eg. the violin part. సంగీత కచ్చేరీలోని ఒక అంగం. –*vt.* 8) to divide into two or more pieces, పంచు, భాగించు. 9) to force apart; divide, separate, sunder, దూరంచేయు, ఎడబాపు. 10) be between, విడదీయు, హద్దులుగా విభజించు. 11) to keep apart; form a boundary between, వీడు,ఊడు, భాగములగు. –*vi.* 12) to go apart; separate, be divide, వీడు, ఊడు, భాగములగు. 13) to go away; depart, take leave, ఎడబాయు, వేఱగు, సెలవు పుచ్చుకొను, 14) to die, చనిపోవు,

మరణించు P. with = ఇచ్చివేయు, For my P. = నా వంతుకు. In P. = కొంత మట్టుకు, P. and parcel = వేఱు చేయలేని భాగం.

**par-take',** **(పార్టేక్)** *vi.* 1) to take or have a share; participate, భాగం పుచ్చుకొను. 2) take a share, వంతు పుచ్చుకొను. 3) to eat or drink some; take some, తినుట త్రాగుటలో భాగంపొందు. 4) to partake in nature or qualities, గుణం లేక స్వభావం గలిగియుండు. *–vt.* 5) to take a part in; share in, వంతు పుచ్చుకొను.

**par-tak'er,** **(పార్టేక(ర్))** *n.* a person who partakes, వంతుదారు, భాగస్వామి.

**parterre,** **(పార్టియ(ర్))** *n.* 1) an ornamental arrangement of flower beds, పూలతోట. 2) the part of the main floor of a theater under the balcony, నాటక ప్రదర్శనశాలలో ప్రత్యేక అతిథులు కూర్చొను స్థలమునకు క్రింద ఉండు ముఖ్య భాగం.

**parthanogen'esis,** **(పార్థానోజెనిసిస్)** *n.* produced without fertilization, reproduction without impregnation by a male as in aphids or plant lice, స్త్రీ పురుష సంయోగము లేకుండనే సంతానము కలుగుట.

**par'tial,** ★★ **(పార్షల్)** *a.* 1) inclined to favour one side more than another; favoring unfairly, biased, unfair, పక్షపాతంగల. 2) not complete; not total, incomplete, imperfect, పూర్తికాని కొంతభాగమైన. 3) (Mathematics) (of a function of two or more variables) relative to only one of the variables involved, the rest being for the time supposed constant, (రెండు లేక ఎక్కువ చలన రాశులున్నప్పుడు) ఒకదానినే చలనరాశిగా పరిగణించి మిగిలినవి స్థిరరాశులుగా భావించుట, పాక్షిక చలరాశులుగల. *–n.* 4) (Music) partial tone, పాక్షికస్వరం.

***synonyms :*** biased, onesided
***antonyms :*** fair, unbiased, impartial

**par'ti-al'ity,** **(పార్షియాలిటి)** *n.* 1) a favoring of one more than another or others, favorable prejudice, being partial, పక్షపాతం. 2) favoritism, ఆశ్రితపక్షపాతం. 3) a particular liking; fondness; preference; bent, దయ, కటాక్షం.

**par'tially,** ★★ **(పాషియలీ)** *adv.* 1) in part; not generally or totally; partly, కొంతమట్టుకు, అసంపూర్ణంగా. 2) in a partial manner, with undue bias, పక్షపాతంగా. 3) unjustly, అన్యాయంగా.

**part'ible,** **(పార్టిబల్)** *a.* that can be divided or distributed among a number; divisible, విభాగం చేయదగిన.

**par-tic'ipant,** ★★ **(పార్టిసిపంట్)** *vt.* 1) sharer, భాగం తీసుకొనువాడు. పాల్గొనెడి వ్యక్తి. *–n.* 2) a person who shares or participates; sharer; participator, వంతు అనుభవించువాడు.

**par-tic'ipate,** ★★ **(పార్టిసిపేట్)** *vi.* 1) share in an undertaking, పాల్గొను. 2) to have a share, take part, partake, foll. by of or in, వంతుపుచ్చుకొను. *– v.t.* 3) to possess or enjoy in common with others; share; partake, భాగస్వామ్యంతో అనుభవించు లేక పొందు.

**par-tic'i-pation,** ★★ **(పార్టిసిపేషన్)** *n.* 1) the act or fact of taking part, partaking, పాల్గొనుట, భాగమనుభవించుట. విభాగం.

**par-tic'i-pative,** **(పార్టిసిపేటివ్)** *a.* characterized by participation; capable of participating, భాగమనుభవించగల.

**par'tic'i-pator,** **(పార్టిసిపేటర్)** *n.* a person who participates, sharer, పాల్గొనువాడు, భాగమును పొందినవాడు.

**par'ti-cip'ial,** **(పార్టిసిపియల్)** *a.* 1) of or having to do with a participle. Eg: a masked man, a becoming dress (participial adjectives), the cutting of ice, the fatigue of marching (participial nouns), అసమాపక క్రియ సం. – *n.* 2) a verbal derivative of the nature of, or akin to, a participle, స్వభావం, పోలికలను తెలుపు క్రియా జన్య విశేషం.

**par'ticiple,** ★ **(పార్టిసిపల్)** *n.* a form of a verb used as an adjective or noun, అసమాపక క్రియ.

**particle,** ★★ **(పార్టికల్)** *n.* 1) an atom, అణువు. 2) a very little bit, లేశం. 3) minutest part, a word that cannot be inflected, such as a preposition, conjunction, article, or interjection. In, if, an, and ah are particles, ప్రత్యయం.

**parti-coloured,** **(పార్టికలర్డ్)** *a.* multicolored, colored differently in different parts; variegated in color, అనేక రంగులు గల.

**par-tic'ular,** ★★★ **(పర్టిక్యులర్)** *a.* 1) different from others; unusual; special, విభిన్నమైన, అసాధారణమైన. 2) special, ముఖ్యమైన, విశేషమైన. 3) considered apart from others; taken separately; single, separate, ప్రత్యేకమైన. 4) detailed, వివరములతోనున్న. 5) hard to please; wanting everything to be just right; very careful; exact, వేరైన, ఇతరములవంటివి కాని సంతృప్తి పరచుటకు వీలుకాని. 6) giving details; full of details, వివరములను తెలుపు. 7) (Law) having to do with an estate granted to one person for a number of years or for life but ultimately to be

the property of someone else, కొంత కాలం వరకు లేక జీవిత కాలం అనుభవింపతగిన ఆస్తికి సంబంధించిన. 8) private; personal, వ్యక్తిగతమైన, వ్యక్తులకు సంబంధించిన. –*n.* 1) an individual part; item; point, a detail, వివరం. 2) a special matter, విశేషం. 3) a single instance, ఒక విషయం, అంశం. 4) a particular proposition, ఒక ప్రత్యేక ప్రతిపాదన.

***synonyms*** **:** distinct, precise, specific.

***antonyms*** **:** common, general.

**par-tic'ular'ity, (పర్టిక్యుల్యారిటి)** *n.*1) detailed quality; minuteness, detail, వివరం. 2) special carefulness, peculiarity, విశేషం. 3) attentiveness to details, వివరములపైగల శ్రద్ధ. 4) a particular feature or trait, ఒక ప్రత్యేక గుణం లేక స్వభావం. 5) the quality of being hard to please, సమాధాన పరచలేకపోవుట.

**par-tic'ularize, (పర్టిక్యులరైజ్)** *vt.* 1) to mention particularly or individually; treat in detail; specify, వివరించు, విశదపఱచు. – *v.i.* 2) to mention individuals; give details, ప్రత్యేకంగా వ్యక్తులను పేర్కొను వివరములను సమకూర్చు.

**par-tic'ularly, ★★★ (పర్టిక్యులర్లి)** *adv.* 1) in a high degree; especially, distinctly, ప్రత్యేకంగా. 2) in a particular manner, విశేషంగా. 3) in detail, in all of its parts, minutely, వివరంతో.

**part'ing, (పార్టింగ్)** *n.* 1) the action or fact of departing; going away, separation, ఎడబాయుట, వేఱగుట. 2) taking leave, సెలవు పుచ్చుకొనుట. 3) a division; separation, విభాగం, వేరగుట. 4) something that parts or separates two things, రెండింటిని విడదీయునది లేక భాగములు చేయునది. 5) decease; death, మరణం, చావు.

**par'tisan, partizan (పార్టిజ్యాన్)** *n.* 1) a strong supporter of a person, party, or cause, ఒక పక్షస్థుడు, పక్షపాతి. 2) one whose support is based on feeling rather than on reasoning, adherent, హేతువులపై గాక స్వభావంపై బలపరచు వ్యక్తి. 3) a spear, a lance, a big arrow, పెద్దబల్లెము, నేజా లేక చిల్లకోల. 4) a member of light, irregular troops or armed civilians; guerrilla, సాయుధ దళ సభ్యుడు, గెరిల్లా యుద్ధం చేయువాడు. –*a.* 5) of or like a partisan, ఒక పక్షమున నుండునట్టి, పక్షపాతంగల.

**par-ti'tion, (పార్టిషన్)** *n.* 1) a division into parts, విభజనం, విభాగం. 2) dividing wall, screen, అడ్డం, అడ్డగోడ. 3) a room or partition, అఱ, గది. 4) the dividing of a country into two or more separate states, ఒక దేశమును విభజించుట. –*vt.* 5) divide, separate, cut, భాగించు, విభజించు, పంచు.

**parti'tion coefficient, (పార్టిషన్ కోయెఫిషియంట్)** *n.* వితరణ గుణకము.

**par'titive, (పార్టిటివ్)** *a.* a word or phrase meaning a part of a collective whole. Some, few, and any are partitives, పంచెడు.

**part'ly, ★★★ (పార్ట్లి)** *adv.* 1) to some extent but not completely, కొంతమట్టుకు. 2) in part, in some measure or degree, కొంతవఱకు.

**part'ner, ★★★ (పాట్నర్(ర్))** *n.* 1) one who shares, partaker, పాలివాడు. 2) a wife or husband, భార్య లేక భర్త. 3) a member of a company or firm who shares the risks and profits of the business, భాగస్థుడు. 4) a companion in a dance, నృత్యంలో తనతో పాటు నృత్యము చేయువాడు. 5) a player on the same team or side in a game, ఒక క్రీడలో అదేపక్షమున ఆడువ్యక్తి. – *v.t.* 6) to associate as partners, భాగస్థులుగా కలియు.

**part'nership, ★★★ (పార్ట్నర్‌షిప్)** *n.* 1) the condition of being a partner or partners; joint interest; association, joint ownership, a firm or company, వంతుకలిగి యుండుట, భాగస్థుడై యుండుట, వ్యాపారుల సంఘం. 2) the contract that creates such a relation, భాగస్వామ్యం.

**par-took', (పార్టుక్)** *pt.* of partake.

**par-tridge, (పాట్రిజ్)** *n.* any one of several kinds of game birds of Europe, Asia, and Africa, belonging to the same family as the quail, pheasant, and peacock, కౌజు, తిత్తిరిపిట్ట, చకోరం.

**par-tu'rient, (పార్చురియంట్)** *a.* 1) bringing forth young; about to give birth to young, ప్రసవించుచున్న, కనుచున్న. 2) having to do with childbirth, ప్రసవమునకు సంబంధించిన.

**par'-tu-ri'tion, (పార్చూరిషన్)** *n.* the act of giving birth to young; childbirth, ప్రసవం.

**par'ty, ★★★ (పార్టీ)** *n.* 1) a group of people doing something together, faction, పక్షం, కక్షి, తెగ, ఒక విషయమును గూర్చి చేరిన వారు. 2) group, కొంత సమూహం. 3) a person concerned in a matter, ఒక పక్షమును అవలంబించువాడు, ఒక కార్యంలో చేరియున్నవాడు. 4) a group of people gathered to have a good time together, a select company invited for entertainment, విందుకు వచ్చినవారు. 5) entertainment, విందు. 6) detachment, కొద్దిసైన్యం. 7) a person who takes part in, aids, or knows about, ఒక పనిలో భాగం వహించి, సహాయముచేసి లేక తెలిసి ఉండు వ్యక్తి, కక్షిదారుడు. 8) each of the persons or sides as in a contract or law suit, న్యాయ వ్యాజ్యంలో లేక ఒడంబడికలో ఇరుపక్షములకు చెందినవారు.

**par'ty-ju'ry, (పార్టీజూరి)** *n.* సగముమంది దేశీయులు సగముమంది విదేశీయులు గల న్యాయ పంచాయతి దళము.

**par'ty-col'oured, (పార్టీ కల(ర్)డ్)** *n.* coloured differently in defferent parts, పలు రంగులు గల, variegated in colour, వేరు వేరు రంగులు గల.

**par'ty-man, (పార్టీమన్)** *n.* 1) a man belonging to a party, ఒక దళము లేక మండలి లేక రాజకీయ పక్షంలోని సభ్యుడు. 2) a man who adheres to his party, regardless of any individual opinion, స్వంత అభిప్రాయములకు తావివ్వక రాజకీయ పక్షమునకే అంటి పెట్టుకొని ఉండువాడు.

**party-wall, (పార్టీవాల్)** *n.* (Law) a wall dividing adjoining properties. Each owner has certain rights in it, రెండిండ్లకు నడిమిగోడ, సరిహద్దు.

**pascal's law, (పా'స్కల్ లా)** *n* : the principle that pressure applied to a confined fluid is transmitted equally in all directions, ఒక పాత్రలోని నీటిపై ఒత్తిడిని పెంచినపుడు అది అన్ని దిశలలోను సమానంగా ప్రసరిస్తుందనే సూత్రం.

> **NOTE :** This law was first stated by B. Pascal, a French scientist of the 17th Century. Hence it is called by his name. He was also the first inventor of a calculating machine.

**par've'nu', (పార్వెనూ)** *n.* 1) a person who has risen above his class, especially one who has risen as through the acquisition of wealth or political power, upstart, చెడి బ్రతికిన వాడు. 2) a person who has risen to a higher place than he is fit for, యోగ్యతను, అర్హతను మించి ఉన్నత స్థానమునకు ఎదిగినవాడు.

**pas'chal, (పాస్‌చాల్)** *a.* Easter – of or having to do with Easter; used in Easter celebrations, క్రైస్తవుల పండుగ సంబంధమైన. 2) of or having to do with the Passover, యూదుల విముక్తి పండుగకు సంబంధించిన.

**pas'quin-ade', (పాస్క్వినేడ్)** *n.* a publicly posted satirical writing; lampoon, దూషణపత్రిక.

**pass, ★★★ (పాస్)** *vi.* 1) to go on; move on; make one's way, పోవు, వెళ్లు, నడచు. 2) to go away; depart, disappear, గతించిపోవు. 3) glide, కదుచు, దాటు. 4) occur, సంభవించు. 5) circulate, చెల్లు, అంగీకరింపబడు. 6) to go from person to person, ఒకచోటి నుండి ఇంకొక చోటికి పోవు. 7) to be successful in an examination or a course, పరీక్షలో విజయం పొందు. 8) to be discharged as waste matter from the body, శరీరం నుంచి వ్యర్థ పదార్థములు విసర్జింపబడు. 9) to be approved, as by a court or lawmaking body, be ratified, న్యాయస్థానంచే అంగీకరింపబడు. 10) to come to an end, die, మరణించు, చచ్చు. 11) to take place, happen, జరుగు, అగు, తటస్థించు. 12) to be handed about; be in circulation, అప్పుచెప్పు, అందరికీ తెలియుచుండు. 13) to give a judgment or opinion, అభిప్రాయమును లేక తీర్పును ఇచ్చు. 14) to throw a football or basketball or shoot a hockey puck from one player to another, హాకీ లేక కాలిబంతి ఆటలలో బంతిని ఒక ఆటగాడు ఇంకొకనికి పంపుచేర్చు. He p-es for a wise man = వాడు జ్ఞానవంతుడని అనిపించుకొనుచున్నాడు. Come to p. = సంభవించు. –*vt.* 15) go beyond, దాటు. 16) live through, కదుపు. 17) to cause to go from one to another, hand around, పంపు, ఇచ్చు. 18) to get through or by. Eg. The ship passed the channel; గడిపివేయు, గడచు, దాటు. 18) to move; make (a thing) go in a specific manner or direction, direct, కదలు, ఒక ప్రత్యేక దిశలో పోవునట్లు చేయుచొచ్చుకొను, ప్రవేశించు. 19) penetrate, చొచ్చుకొను, ప్రవేశించు, ప్రవేశింపజేయు, గ్రుచ్చు. 20) to be successful in (an examination or a course), (పరీక్షాదులలో) జయించు, తేఱు. 21) to discharge from the body, discharge, (మలాదులను) విడుచు, విసర్జించు. 22) to be approved by (as a lawmaking body), శాసన సభలచే అనుమతి పొందు. 23) to use or spend. Eg. We passed the days happily; ఖర్చుచేయు, గడుపు. 23) to express, pronounce, అభిప్రాయమును వ్యక్తీకరించు, తెలుపు. 24) to refuse (as a hand or chance to bid) while playing cards, పేకాటలో తను వివరించుకొన్నట్లుగా చెప్పే మాట. –*n.* 25) the act of passing; passage, way, మార్గం. 26) a narrow way, సందు. 27) a narrow defile, కనుమ. 28) condition, స్థితిగతి. 29) a passport, మనుష్యుని కాని, సామానునుగాని పోవిడుచుటకు ఉత్తరువు. 30) success in an examination, test, or the like; passing an examination but without a distinctive grade or honors, పరీక్షాదులలో జయముతేఱుట లేక నెగ్గుట. 31) push, సాములో కత్తి మొ॥ వానితో పొడుచు పోటు. 32) a written note, permission, or license to do something, అనుమతిపత్రము. 33) a free ticket, ఉచితముగా ఇచ్చు ప్రవేశ పత్రము. 34) a motion of the hand or hands, as by a hypnotist, ఇంద్రజాలికుడు చేయు చేతిని ఊపుట. 35) a sleight-of-hand motion, manipulation, trick, ఇంద్రజాలికుడు ఇంద్రజాలమును సూచించు చేతికదలిక. 36) an attempt to kiss or flirt, ముద్దు పెట్టుకొనుటను సూచించు చేతి ఊపు. 37) a sexual overture, రతికార్యమును సూచించు సంజ్ఞ.

**pass'able, (పాసబల్)** *a.* 1) that can be passed, capable of being traversed, దాటదగిన. 2) mediocre, సాధారణమైన. 3) acceptable, current, అంగీకరింపదగిన. 4) fairly good, moderate, కొంతవరకు మంచిది, సరిఅయిన. 5) that may be circulated, current; valid. Eg. passable coin., ఒకరి తరువాత ఒకరికి పంచదగిన, చలామణిలోకి తేదగిన.

**passade', pas-sa'do,** (పాసేడ్, పాసడో) *n.* 1) a forward thrust with the sword in fencing, one foot being advanced at the same time, pass thrust, కత్తి మొ. వాటితో పొడిచిన పోటు. 2) a turn or course of a horse backward or forward on the same ground, గుఱ్ఱం వెనుకకు ముందుకు చేయు చలనం.

**pas'sage,** ★★★ (పా'సిజ్) *n.* 1) way, road, path, మార్గం, దారి, త్రోవ, బాట. 2) a hall or way through a building, passageway, corridor, నడవ. 3) going, పోవుట. 4) the act of passing, going or moving onward, journey, ప్రయాణము. 5) fare, పోవుటకు కూలి. 6) a piece from a speech or writing, paragraph, clause, గ్రంథములలో ఒక భాగము. 7) the right, liberty or leave to pass; హక్కు, స్వేచ్ఛ లేక వెళ్ళుటకు అనుమతి. 8) a phrase or other division of a piece of music. సంగీత కచ్చేరీలోని చిన్నభాగం. 9) a ticket that entitles the holder to transportation, especially by boat; నౌకా ప్రయాణము చేయుటకు యిచ్చు అనుమతి పత్రం. an exchange of blows or a dispute. దెబ్బలాట, వాదము, eg. a passage of arms., నౌకా ప్రయాణము చేయుటకు ఇచ్చు అనుమతి పత్రం. –*v.i.* 2) to make a passage, as in a ship, move across, pass, cross, నౌకా ప్రయాణము చేయు. 3) to carry on a passage or dispute, వాదమునకు దిగు, జగడమాడు.

**pas'sant,** (పా'జంట్) *a.* 1) going, నడచుచున్న. 2) walking and looking to the right side, నడచుచు కుడి ప్రక్కకు చూచు.

**passe',** (పసె) *a.* 1) past its usefulness; out-of-date, ప్రాయం చెల్లిన. 2) past the heyday of life, nearly out of date, ప్రాచీనమైపోయిన.

**pas'senger,** ★★★ (పా'సింజ(ర్)) *n.* 1) a traveller in a train, bus, boat, airplane, or car, usually one that pays a fare, traveller, బాటసారి, ప్రయాణం చేయుచున్నవాడు. 2) a passer-by, దారిన పోవువాడు, ప్రయాణం చేయుచున్నవాడు.

**passepar'tout,** (పాసిపార్ట్యూ) 1) a master key, ఏ తాళాన్నైనా తెరవటానికి వీలైన తాళం చెవి. 2) a picture frame of a piece of glass to which the photograph is fixed with tape, గ్లాసుపై టేపుతో అతికించిన ఫోటోగ్రాఫు గల ఫ్రేము.

**pass'er,** (పాస(ర్)) *n.* 1) a person who passes by, పోవువాడు. 2) a player in sports who passes, క్రీడలలో బంతిని వేరొక క్రీడాకారునికి పంపువాడు.

**pass'er-by',** (పాస(ర్)బై) *n.* a person who passes by, త్రోవను పోవువాడు.

**'passible,** (పాసిబల్) *adj* : capable of feeling pain or suffering, బాధను అనుభవించగల.

**pass'ing,** ★ (పాసింగ్) *a.* that goes by or passes, going, నడచుచున్న. 2) departing, పోవుచున్న. 3) surpassing, exceeding, అధికమైన. 4) done or given in passing; transient; fleeting. Eg. a passing smile., నడచుచు చేసిన లేక ఇచ్చిన, ఒక చోటు నుంచి ఇంకొక చోటుకు పంపిన. 5) that is now happening, ఇప్పుడు జరుగుచున్న. 6) allowing a person to pass an examination, test or course, ఇప్పుడు జరుగుచున్న పరీక్షలో కృతార్థుడగుటకు అంగీకరించు. 7) surpassing; prominent, దాటిపోవు. –*adv.* 8) surpassingly, very, మిక్కిలి. – *n.* 9) the act of one that passes, going by; departure, వెళ్లుట. 10) a means or place of passing, దాటిపోయినది. 11) death, చావు. Eg. The passing of Einstein was a great blow to science.

**pass'ing-bell',** (పాసింగ్‌బెల్) *n.* a bell tolled to announce that a death has just occurred or that a funeral is taking place, చావుగంట.

**pas'sion,** ★★ (పా'షన్) *n.* 1) feeling, మనోభావం, మనోవికారం. 2) a fit or mood of some emotion, especially violent anger; rage, కోపం. 2) a very strong love or desire between a man and a woman, మోహం, కామం. 3) a very strong feeling, emotion, తీవ్రమైన ఆవేశం, భావోద్వేగం. 4) a very strong liking, చాలా ఎక్కువ అభిమానం. 5) a thing for which a strong liking is felt, తీవ్రమోహం కలిగించునట్టిది.

**pas'sionate,** ★ (పాషనేట్) *a.* 1) easily moved to strong feelings, especially to violent anger; irascible, సులభంగా కోపంవచ్చెడు. 2) having or showing strong feelings, ఉద్రేకంగల, ఉగ్రమైన. 3) ardent, intense; having or showing a very strong love or desire, as of a man for a woman., తీవ్రమైన. Eg. a passionate lover.

**pas'sionately,** (పా'సనేట్‌లీ) *adv.* easily moved to strong feelings, especially to violent anger, కోపంగా, ఉగ్రంగా, తీవ్రంగా.

**pas'sion-flow'er,** (పా'షన్ ఫ్లవర్) *n.* any one of a genus of mostly American climbing plants with flowers supposed to suggest the crown of thorns, the nails, and the Cross of Christ's crucifixion, జామికి పువ్వు.

**pas'sionless,** (పా'షన్‌లెస్) *a.* 1) without anger or other emotions, calm, విరక్తిగల, కామక్రోధాదులులేని.

**pas'sive,** ★★ (పా'సివ్) *a.* 1) not acting in return; being acted on without itself acting, inactive; ఊరకయున్న, నిశ్చేష్టితముగానున్న, 2) not resisting; yielding or submitting to the will of another, showing the subject as acted upon. In "The window was broken by John," was broken, is in the passive voice; ఎదిరించని used

to reflect but not amplify energy pulses., Eg. a passive radar, a passive lunar seismograph. p. voice కర్మార్థకం; కర్మణి ప్రయోగం. P. iron = కర్మిణి లోహం, ప్రతిఫలించెడు కానీ, పూర్తి శక్తి రూపములను పంపని.

*synonyms :* docile, inactive, unresisting
*antonyms :* active, involved, lively

**pas'sively, (పా'సివ్‌లి)** *adv.* not acting in return; being acted on without itself acting. inertly, ఊరక, ఏమియుచేయకుండ.

**pass'iveness, (పా'సివ్‌నెస్)** *n.* inactiveness, స్తబ్ధత.

**pas'siv'ity, (పా'సివిటి)** *n.* the quality or condition of being passive; lack of action or resistance, inactivity, inertness, ఊరకుండు స్థితి, స్తబ్ధత.

**pass'over, (పాసోవర్)** *n.* an eight-day, annual Jewish holiday in memory of the escape of the Hebrews from Egypt, యూదులపండుగ.

**pass'port, ★ (పాస్‌పోర్ట్)** *n.* 1) a paper or book giving a citizen official permission to travel in a foreign country, under the protection of his own government and giving him the right to leave and reenter his own country, permission to pass, విదేశములకు నిరాటంకంగా పోవుటకు ఇచ్చు అధికార పత్రిక. 2) a document granting a ship, especially a neutral merchant ship in time of war, permission to enter certain waters freely, or requesting such permission for it, తటస్థ రాజ్యమునకు చెందిన వ్యాపార నౌకపోవుటకు ఇచ్చు పత్రం. 3) (archaic) a safe-conduct, especially one permitting an enemy to leave or pass through a given country or territory, సురక్షిత నిర్గమనం, శత్రుపక్షం, సరిహద్దులను దాటిపోవుటకు ఇచ్చు పత్రం.


Passport

**pass'word', ★ (పాస్‌వర్డ్)** *n.* a secret word that allows a person speaking it to pass a guard, watchword, శత్రువని తెలియునట్లు చెప్పుటకు ఏర్పఱచు కొన్న సంకేతపుమాట.

**past, ★★★ (పాస్ట్)** *a.* 1) gone by; ended; over, పోయిన, కడచిన. 2) just gone by, అప్పుడే అయిపోయిన. 3) having served a term or terms in office but not now in office, కొంతకాలం ఒక హోదాలో పనిచేసి ఇప్పుడు విరమించుకొనిన. 4) indicating time gone by, or former action or state, గడచిపోయిన కాలమును తెలుపు. p. tense = భూతకాలం. *–n.* 5) the time gone by; time before, గతకాలం. 6) a past life or history, ఒక వ్యక్తి యొక్క గత చరిత్ర. 7) a person's past life, especially if hidden or unknown, గతకాలపు జీవితచరిత్ర. *–prep.* 8) after (as, at half p. seven), దాటి. 9) beyond the reach of, లోబడని, అతీతమైన. 10) farther on than; beyond, అంతకంటె ముందు, అవతల. 11) beyond in number, amount, age, or degree; more than, సంఖ్య, పరిమాణం, వయస్సులేక పరిమితికి లోబడని. 12) no longer capable of, ముందు ముందు శక్తి ఉండని. *–adv.* 13) by, ప్రక్క నుండి, దగ్గర నుండి.

**paste, (పేస్ట్)** *n.* 1) any dough, నీళ్లు కలిపిన పిండి. 2) a mixture, such as flour and water boiled together, that will stick paper together and stick it to a wall or to a box, an adhesive preparation of flour, పలుచని ముద్ద లేక అంబలి, తోపు. 3) a soft, doughlike mixture or plastic mass, మెత్తని తడిపిండి వంటి పదార్థం. 4) any one of various cleaning materials in the form of a soft mass, మెత్తగా ఉండు, శుభ్రపరచే పదార్థం. 5) any one of various soft, jellylike confections, మెత్తగా జారుగా ఉండే పదార్థం. *–vt.* 6) to stick with paste, అంటించు.

**paste'board', (పేస్ట్‌బోర్డ్)** *n.* 1) a stiff material made of sheets of paper pasted together or of paper pulp pressed and dried, కాగితపు అట్ట. 2) a ticket of admission to a game, play, circus, or other event, ఆటలకు, సర్కసుకు లేక ఇతరములకు ప్రవేశపత్రం.

**pas'tel, (పా'స్టల్)** *n.* 1) a kind of chalklike crayon used in drawing, made of a dry paste of ground pigments compounded with resin or gum, రంగుసుద్ద, దానితో వ్రాసిన చిత్రం. 2) a short and slight prose sketch, చిన్న వచన గల్పిక.

**pas'tern, (పా'స్టన్)** *n.* the part of a horse's foot between the fetlock and the hoof, గుఱ్ఱం యొక్క కాలిగిట్టకును సీల మండకును మధ్యనుండు భాగం.

**pasteur'ism, (పా'శ్చరిజ్మ్)** *n.* Louis Pasteur the theories and techniques of Louis Pasteur, especially the technique of treating or preventing certain diseases, such as rabies (hydrophobia), వెఱ్ఱికుక్కకాటుకు ప్రతిక్రియగా, Louis Pasteur కనిపెట్టిన చికిత్స.

**'pasteurize, (పా'శ్చరైజ్)** *vt* : partially sterilize by heating so that it can be preserved, నిల్వ ఉంచటం కోసం వేడిచేసి శుద్ధిచేయు.

**pas'til, pas-tille, (పా'స్టిల్ పా'స్టీల్)** 1) a small roll or cone of aromatic paste, burned especially as a disinfectant or incense, సాంబ్రాణివత్తి. 2) a flavored or medicated lozenge; troche, సువాసన ఔషధ గుణములు ఉన్న తినేబిళ్ళ.

**pas-time, (పాస్‌టైమ్)** *n.* pleasant way of passing time; amusement; recreation, as a game or sport, diversion, amusement, ఆట, వినోదం.

**pas'tor, (పాస్టర్)** *n.* 1) a minister in charge of a church or congregation; spiritual guide, minister, క్రైస్తవుల ఉపదేశకుడు, గురువు. 2) a herdsman or shepherd, మేకలుగాచువాఁడు, గొల్లవాఁడు. 3) a starling of Asia and Europe, whose plumage is partly rose-colored, గులాబిరంగు కుచ్చు గల ఒక పక్షి.

**pas'toral, (పాస్టరల్)** *a.* 1) relating to the minister of a church, of a pastor, his office, or his duties, గురువు సం. 2) of shepherds or country life, relating to shepherds, మేకలుగాచువాడు, గొల్లవాడు. 3) simple or naturally beautiful like the country, rural, గ్రామీణమైన. 4) rustic, మోటైన. P. language = గొడ్లుకాచువారి భాష, p. song = గొడ్లుకాచువారి పాట. –*n.* 5) a play, poem, or novel dealing with shepherds or country life, ఒక విధమైన శృంగార కావ్యం.

**pastora'te, (పాస్టరేట్)** *n.* 1) the position or duties of a pastor, ఫాదిరిగారి చేతి క్రింద నుండు ప్రాంతం యొక్క సరిహద్దు. 2) pastors as a group, ఫాదిరిల సమూహం,దళం. 3) a pastor's residence; parsonage, ఫాదిరి (పాస్టరు)గారి నివాసం.

**pas'try, (పాస్ట్రీ)** *n.* 1) any food made of baked flour paste, made rich with lard, butter, or a vegetable shortening, and made of paste, పిండివంట, భక్ష్యం, మిఠాయి.

**pas'try-cook', (పేస్ట్రీకుక్)** *n.* a person who makes pastry or whose business is making or selling pastry, పిండి వంటలు చేయువాడు.

**pas'turage, (పాశ్చరిజ్)** *n.* 1) growing grass and other plants for cattle, sheep, or horses to feed on, grazing ground, పశువులు మేయు పొలం. 2) grassland used or suitable for the grazing of cattle, sheep, or horses; pasturage, green grass, పచ్చిక. 3) grazing cattle, పశువులను మేపుట.

**pas'ture, (పాశ్చర్)** *n.* 1) a grassy field or hillside; grasslands on which cattle, sheep, horses, or other grazing animals can feed. green grass, పచ్చిక, బయలు. 2) grazing ground, పచ్చిక పొలం. –*vt.* 3) to put (cattle, sheep, horses, or other grazing animals) out to pasture, మేపు. –*vi.* 4) (of cattle, sheep, horses, or goats) to graze, మేయు.

**pas'ty, (పేస్టీ)** *a.*1) like paste, especially in texture, ముద్దగానున్న, అంబలివలెనున్న. 2) pale; sallow, పాలిపోయిన. –*n.* 3) a pie filled with meat, game, fish, or the like, పిండివంట.

**pat, (పా'ట్)** *n.* 1) to strike or tap lightly with something flat or with the fingers or hand, a light stroke, తట్టు, మెల్లని దెబ్బ. –*vt.* 2) to tap with the hand as a sign of sympathy, approval, or affection, ప్రేమచేత మెల్లగా తట్టు.

**patagi'um, (పాటాజియం)** *n.*1) a wing membrane, such as of a bat, గబ్బిలము యొక్క తెక్కపొర. 2) the fold of skin between the upper arm and forearm of birds, పక్షుల యొక్క కాలిపొర. 3) a fold of skin extending along the side of the body of certain gliding mammals and reptiles, as the flying squirrel, ఎగిరే ఉడుత వంటి కొన్ని ఎగిరే జంతువులు, పక్షుల శరీరానికి అంటిపెట్టుకొని ఉండే గొడుగు వంటి చర్మపుపొర.

**patch, ★★ (పా'చ్)** *n.* 1) a piece put on to mend a hole or a tear or to strengthen a weak place, a piece of cloth used for mending, అతుకు, మాసిక. 2) a piece of cloth put over a wound or a sore, కట్టుగుడ్డ. 3) a pad over a hurt eye to protect it, దెబ్బతిన్న కంటికి కట్టే గట్టి అట్టముక్క. 4) a scrap or bit of cloth left over, వదలివేయబడిన చిన్నగుడ్డ ముక్క. –*vi.* 5) to mend clothes with patches, piece, అతుకు(లు)వేయు, మాసికవేయు. 6) make up of pieces, చిన్న చిన్న ముక్కలు కూర్చివేయు.




**patch'ed, (పా'చ్ట్)** *a.* అతుకబడిన.

**patch'ery, (పా'చరి)** *n.* the act of patching; rough mending; hasty or clumsy patching together; botchery, అతుకులపని.

**patch'work', (పా'చ్వర్క్)** pieces of cloth of various colors or shapes sewed together by the edges, అతుకులపని.

**patch'y, (పాచి)** *a.* 1) abounding in or characterized by patches, అతుకులతో నిండియున. 2) made up of fragments, usually put together hurriedly, చిన్నముక్కలతో చేయబడిన, అతుకులు, అతుకులుగా చేయబడిన.

**pate, (పేట్)** *n.* 1) the head, తల, నెత్తి. 2) the top of the head, మాడు, తలపై మధ్య భాగం.

**pa-tel'la, (పేటెలా)** *n.* 1) a small pan or shallow vessel, చిప్ప. 2) a small dish, బిళ్ళ. 3) the flat movable bone at the front of the knee; kneepan, knee-cap, మోకాలి ముందుండు ఎముక చిప్ప.

**pa'tency, (పేటన్సీ)** *n.*1) the state of being patent; obviousness, ప్రత్యక్షత. 2) (medicine) (of a passage) the condition of being open or unobstructed, అపు లేక తెరుచుకొని ఉన్న స్థితి. 3) openness in varying degrees of the breath passage, characteristic of all sounds but stops, వివృత దశ. phonetics స్వరపేటిక అన్ని స్థాయిలలో ఉచ్చారణకు వీలుగా తెరచుకొని ఉన్న స్థితి.

**pat'ent,** ★ **(పేటంట్)** *a.*1) having exclusive privilege, తనకొక్కనికే హక్కుగల. 2) given or protected by a patent, పేటెంటు హక్కుచే సురక్షితమైన. 3) open to view or knowledge; evident; plain, చూచుటకు, తెలుసుకొనుటకు వీలుగా ఉంచబడిన. 4) evident, plain, ప్రసిద్ధమైన, స్పష్టమైన, ప్రత్యక్షమైన. –*n.* 5) a government grant which gives a person or company sole rights to make, use, or sell a new invention for a certain number of years, నూతన కల్పనయని స్థిరపఱచు అధికార పత్రిక. 6) an invention that is given a patent, పేటెంట్ పొందిన నూతన ఆవిష్కరణం. 7) an official document from a government giving a right, privilege, or office; letters patent, ప్రభుత్వం నుంచి హక్కు కల్పించుచు ఇవ్వబడిన పత్రిక. –*vt.* 8) to issue or get a patent from a government of some other organization, నూతన కల్పనయని ప్రత్యేకాధికారం ఇచ్చు లేక పొందు.

**pat'ent-ee',** **(పా'టంటీ)** *n.* 1) a person to whom a patent is granted, నూతన కల్పనాధికార పత్రికను పొందినవాడు. 2) a person licensed to use another's patent, వేరొక వ్యక్తి పొందిన పేటెంటును ఉపయోగించుకొను అధికారం పొందిన వ్యక్తి.

**paterfamil'ias,** **(పేటఫమిలియస్)** *n.* 1) the father or head of a family, తండ్రి, ఇంటిపెద్ద, గృహాధికారి. 2) a male citizen who was the head of a family under Roman law, రోమన్ చట్టములను అనుసరించి కుటుంబ పెద్ద అయిన పౌరుడు.

**pa-ter'nal,** **(పటర్నల్)** *a.* 1) of or like a father; fatherly, పైతృకమైన, తండ్రి సంబంధమైన. 2) related on the father's side of the family, తండ్రి వంశం వైపునకు చెందిన. 3) received or inherited from one's father, పైతృకమైన, తండ్రి నుంచి వారసత్వంగా పొందిన. P. estate = పిత్రార్జిత భూమి, పైతృకసంపత్తి.

**pater'nally,** **(పటర్నలి)** *adv.* of or like a father; fatherly, పితృ సం.గా.

**pa-ter'nity,** **(పటార్నిటి)** *n.* the condition of being a father; fatherhood, పితృత్వం.

**pa'ter-noster,** **(పా'టనోస్ట(ర్))** *n.*1) the Lord's Prayer, especially in Latin, ప్రభువు యొక్క ప్రార్థన. 2) an object resembling or strung together like a rosary, especially a fishing line to which hooks and beaded sinkers are attached at regular intervals, జపమాలికవలె ఉన్న వస్తువు, దండ.

**path,** ★★★ **(పాత్)** *n.* 1) a way made by people or animals walking. It is usually too narrow for automobiles or wagons, foot-way, కాలిత్రోవ. 2) a way made to walk upon, way, course, track, దారి, త్రోవ, మార్గం. 3) the line along which a person or thing moves; route; track, త్రోవ, బాట, మార్గం. Ex. The moon has a regular path through the sky. Foot p. = కాలి మార్గం.

**pa-thetic,** ★ **(పాథెటిక్)** *a.* 1) arousing pity; pitiful, మనసు కరిగించెడు. 2) touching, కనికరం పుట్టించెడు, కరుణ పుట్టించెడు. 3) arousing passion or other powerful emotions; stirring, మోహము లేక కరుణను పుట్టించు.

**pathet'ically,** **(పాథెటికలి)** *adv.* arousing pity; pitiful, కరుణ పుట్టునట్లుగా.

**path'ic,** **(పాథిక్)** *a.* 1) a person who suffers or undergoes something,pertaining to disease, రోగమునకు సం. –*n.* 2) a boy kept for unnatural purposes, a catamite, అస్వాభావికపనులు చేయుటకు వినియోగించిన బాలుడు.

**path'less,** **(పాత్‌లెస్)** *a.* having no path through or across it; untrodden; trackless, having no beaten way, త్రోవలేని, మార్గంలేని.

**pathog'nomy,** **(పాథోగ్నోమి)** *n.* 1) the study of the emotions or the indications of emotions, మనోవికారసూచన చిహ్నములను గూర్చిన శాస్త్రం. 2) the science of the signs or symptoms indicating particular diseases, రోగ చిహ్నములతో రోగమును నిర్ధారించు శాస్త్రం.

**pa-thol'ogist,** **(పా'థాలజిస్ట్)** *n.* an expert in pathology, రోగలక్షణ శాస్త్రజ్ఞుడు.

**pa-thol'ogy,** **(పా'థాలజీ)** *n.* 1) the study of the causes and nature of diseases, especially the structural and functional changes brought about by diseases. Human pathology is a branch of medicine, రోగలక్షణశాస్త్రం. 2) the unhealthy conditions and processes caused by a disease, especially changes in the tissues and organs of the body, ఒక రోగం వలన ఏర్పడు అనారోగ్య కారణాలు.

**pathos,** **(పేథస్)** *n.* 1) the quality in speech, writing, music, events, or a scene that arouses a feeling of pity or sadness; power of evoking tender or melancholy emotion, రసం; శోకరసం, కరుణరసం మొదలగునవి. 2) a pathetic expression or utterance, కరుణ రసంతో భావోద్వేగమును తెలుపు భావం లేక మాట.

**path'way,** **(పాత్‌వే)** *n.* a way made by people or animals walking, కాలిత్రోవ.

**pa'tience,** ★ **(పేషన్స్)** *n.* 1) willingness to put up with waiting, pain, or anything that annoys, troubles, or hurts; calm endurance without complaining or losing self-control, endurance, ఓర్పు, క్షమ, తాలిమి, శాంతం. 2) perseverance, ఓపిక. 3) a card game played by one person; solitaire, ఒకని చేతనే ఆడుటకు వీలైన పేకాట.

**patient,** ★★★ **(పేషంట్)** *a.* 1) willing to put up with waiting, pain, or anything that annoys, troubles, or hurts; enduring calmly without complaining or losing self-control, enduring, ఓర్పుగల, సహించెడు, తాలిమిగల. –*n.* 2) a person who is being treated by a doctor, రోగి.

**pa'tiently, (పేషంట్లి)** *adv.* willing to put up with waiting, pain, or anything that annoys, troubles, or hurts; enduring calmly without complaining or losing self-control, ఓర్పుగా, తాలిమిగా, శాంతంగా.

**pat'ina, (పాటిన)** *a.* a film or incrustation, usually green, on the surface of old bronze or copper, formed by oxidation. A patina is often regarded as ornamental on a statue or other object of art, కిలం.

**patois,** *(Pat'waw),* **(పా'ట్వా)** *a.* a dialect spoken by the common people of a particular district, a vulgar or provincial dialect, గ్రామ్యం.

**pa'triarch, (పేట్రియార్క్)** *n.* 1) the father and ruler of a family or tribe, especially one of the ancestral figures in the bible: anchestor, మూలపురుషుడు, గోత్రజనకుడు. 2) a bishop of the highest rank in the early christian church, the chief priest, ప్రధాన గురువు.

**pa'tri-archal, (పేట్రియార్కల్)** *a.* suitable to a patriarch; having to do with a patriarch, పూర్వకాలపు, ప్రధాన గురువు సంబంధమైన.

**pa-tri'cian,(పేట్రిషన్)** *n.* 1) a person of noble birth; aristocrat, nobleman, గొప్ప వంశస్థుడు, కులీనుడు. 2) a hereditary noble of a medieval Italian republic, మధ్యకాలీన ఇటలీదేశమునకు చెందిన, ప్రభువంశీకుడు. –*a.* 3) of high social rank; aristocratic, గొప్ప వంశపు.

**pat'ri-ci'dal, (పా'ట్రిసిడాల్)** *a.* of or having to do with patricide, పితృహత్య సం.

**pat'ricide, (పా'ట్రిసైడ్)** *n.* 1) the crime of killing one's father, పితృహత్య. 2) a person who kills his father, పితృహత్య చేసినవాడు.

**pat'ri-mo'nial, (పా'ట్రిమోనియల్)** *a.* 1) having to do with a patrimony, పిత్రార్జితం. 2) inherited from one's father or ancestors, పూర్వీకుల నుండి వచ్చిన.

**pat'rimony, (పా'ట్రిమొని)** *n.* 1) property inherited from one's father or ancestors, పిత్రార్జితం. 2) property belonging to a church, monastery, or convent, గుడిమాన్యం.

**pa'triot, (పేట్రిఅట్)** *n.* a person who loves his country and gives it loyal support, స్వదేశాభిమాని, దేశభక్తుడు.

**pa'tri-ot'ical, (పేట్రియోటికల్)** *a.* loving one's country, స్వదేశాభిమానము, దేశభక్తి.

**pa'triotism, (పేట్రియాటిజ్మ్)** *n.* love and loyal support of one's country, స్వదేశాభిమానం, దేశభక్తి.

**pa-trol,** ★ **(పట్రోల్)** *n.* 1) a person or persons who patrol, రాత్రియందు కావలి తిరుగువాడు లేక వాండ్రు. 2) a unit of boy scouts or girl scouts, స్కౌట్లు (బాలురు, బాలికలు) దళం. –*vi. & vt.* 3) to go the rounds as a watchman or a policeman does watching, guarding, and checking irregularity or disorder so as to protect life and property, to guard, గస్తీతిరుగు, పారాతిరుగు, కావలి తిరుగు.

**pa-trol'-man, (పట్రోల్‌మన్)** *n.* a policeman who patrols a certain district, గస్తీతిరుగు పోలీసువాడు.

**pa'tron,** ★ **(పేట్రన్)** *n.* 1) supporter, promoter, benefactor, ప్రాపకుడు, ఉపకారి, పోషకుడు, రక్షకుడు. 2) a person who buys regularly at a given store or goes regularly to a certain hotel or restaurant, ఖాతాదారుడు. 3) a person who gives his approval and support to some person, art, cause, or undertaking, పోషకుడు. 4) a person who holds the right to present a clergyman to a benefice, ఒక ప్రత్యేక పనికి మతపురోహితులను నియమించు హక్కుగల వ్యక్తి.

**pat'ronage, (పా'ట్రనిజ్)** *n.* 1) regular business given to a store, hotel, or restaurant by customers, support, aid, ప్రాపకం, పోషకత్వం, సంరక్షకత్వం.

**pa'troness, (పా'ట్రానెస్)** *n.* a woman patron, a female patron or helper, పోషకురాలు, ప్రాపకురాలు.

**pat'ronize, (పా'ట్రనైజ్)** *vt.* to be a regular customer of; give regular business to, support, aid, favour, ప్రాపకమిచ్చు, సంరక్షించు.

**pat'ro-nym'ic, (పా'ట్రోనిమిక్)** *n.* a name derived from the name of a father or paternal ancestor, especially by the addition of a prefix or suffix, తండ్రి లేక పూర్వీకుని పేరువలన కలిగిన పేరు.

**pat'temar, (పా'టమ(ర్))** *n.* a kind of small vessel, ఒక విధమైన పడవ, దోనె.

**pat'ten, (పా'ట్న్)** *n.* a wooden overshoe with a thick sole; clog, కఱ్ఱ చెప్పుల జోడు.

**pat'ter, (పా'ట(ర్))** *vi.* 1) to make rapid taps, పటపటమనిపడు. –*vt.* 2) to read quickly producing sounds, దదదదమని చదువు. 3) pour water producing sounds, చినుకులు చల్లు. 4) to move with a rapid tapping sound, టపటపమనే పెద్ద ధ్వనితో కదలించు, కదలు. –*n.* 5) a series of quick taps or the sound they make, పట పట ధ్వని.

**pa'ttern,** ★★★ **(పా'టన్)** *n.* 1) an arrangement of forms and colours; design, మాదిరి, నమూనా. 2) sample, మోస్తరు, మచ్చు. 3) model, నమూనా. 4) a model or guide for something to be made, ఇంకొకటి తయారు చేయుటకు వాడు నమూనా. 5) form; shape; configuration, ఆకారము, నిర్మాణం, సంఘటనముల వంటి వానిలో రీతి, నిర్మాణశైలి. 6) the structure or design in a work as of literature or music, సంగీత సాహిత్యముల వంటి వానిలో రీతి, నిర్మాణశైలి. 7) any arrangement; the configuration of qualities or traits characterizing a person or group, ఏర్పాటు, వ్యక్తి లేక కొందరి గుణములు, ఆకారముల సంఘటనం.

**pau'city,** **(పాసిటి)** *n.* 1) a small number; fewness, అల్పత్వం, స్వల్పత. 2) fewness, scarcity, తక్కువ, చాలమి. 3) a small amount; scarcity; lack, కొద్దిపాటి పరిమాణం.

**paul'dron,** **(పాల్డ్రాన్)** *n.* a piece of armor for the shoulder, a separable shoulder-plate in medieval armour, కవచమందు భుజములకు సంబంధించిన భాగం.

**paunch,** **(పాన్చ్)** *n.* 1) belly, a large, protruding belly, బొజ్జ, కడుపు. 2) the first and largest stomach of a cud-chewing animal, నెమరువేయు, జంతువులలోని మొదటిది, పెద్దదైన కడుపు.

**pau'per,** **(పాప(ర్))** *n.* 1) a very poor person, దరిద్రుడు, బీదవాడు. 2) a person supported by charity or public welfare, ప్రజా సంక్షేమనిధులు, దానాలమీద ఆధారపడి బ్రతికేవాడు.

**pau'perism,** **(పాపరిజమ్)** *n.*1) the condition of being very poor; poverty, రిక్తత్వం, బీదతికం. 2) paupers as a group, నిరుపేదలు.

**pau'perize,** **(పాపరైజ్)** *vt.* reduce to a pauper, to make a pauper of, ధనహీనునిచేయు.

**pause,** ★★★ **(పాజ్)** *n.* 1) a brief stop or rest, నిలుపు, విరామము. 2) cessation, అవసానం. 3) a brief stop in speaking or reading, చదువునపుడు నిలపుటకు గుఱుతు. 4) a punctuation mark, విరామ చిహ్నం. 5) hesitation, doubt, అనుమానం. 6) (prosody) an interval in a line of verse, caesura, పద్యంలో యతి, విరతి. – *vi.* 7) to stop for a time, రవంత నిలుచు లేక తాళు, నిదానించు. 8) wait, rest; hesitate, delay, సందేహించు, ఆలస్యంచేయు. 9) to dwell; linger, నివసించు, ఉండు, కదలాడు.

**pavan,** **(పేవన్)** *n.* 1) a stately dance dating from the 16th century, 16వ శతాబ్దం కాలంనాటికి చెందిన ఆస్థాన కృత్యం. 2) the music for this dance, ఈ ఆస్థానకృత్యపు సంగీతం.

**pave,** **(పేవ్)** *vt.* 1) to cover (a street, sidewalk, or driveway) with a pavement, ఔళ్లు పఱచి చదును చేయు. 2) make the way smooth, prepare, త్రోవ తయారుచేయు.

**pave'ment,** ★★ **(పేవ్మెంట్)** *n.* 1) a covering or surface for streets, sidewalks, or driveways, made of such material as concrete, asphalt, gravel, stones, bricks, or wood, paving, ఔళ్ళు పఱచుట. 2) a paved road, a paved street, sidewalk, or driveway, ఔళ్ళతో చదునుచేసిన బాట.

**pav'er, pa'vier,** **(పేవర్,పేవియర్)** *n.* one who paves a road.

**pa-vil'lion,** **(పెవిలియన్)** *n.* 1) a light building, usually one somewhat open, used for shelter or pleasure, building without walls for enclosing, మంటపం. 2) a large tent raised on posts, and usually with a peaked top, పెద్దగుడారం, డేరా. 3) canopy, మేలుకట్టు. 4) one of a group of buildings forming a hospital, వైద్యశాల భవన సముదాయములలో ఒకటి. 5) the lower part of a gem cut as a brilliant, especially the sloping surfaces between the girdle and the culet, or base, వజ్రంయొక్క అడుగు, భాగం. – *v.t.* to enclose or shelter in a pavilion, నడక మార్గమును కప్పివేయు.

**pav'ise,** **(పా'వైజ్)** *n.* a large shield used in the middle ages, covering the whole body, నిండుకవచం, తను త్రాణం.

**pavon,** **(పా'వన్)** *n.* బల్లెమున కమర్చెడు త్రికోణాకారమైన జండా.

**pav'onine,** **(పా'వోనైన్)** *a.* 1) pertaining to the peacock, resembling the tail of a peacock, of, having to do with, or like a peacock, నెమలికి సం., నెమలి పింఛము వంటి. 2) resembling the plumage of the neck or tail of the peacock in coloring; having an iridescent greenish-blue color, నెమలి యొక్క మెడను లేక పింఛమును రంగులో పోలిఉన్న, నెమలి పింఛము రంగులో (నీలపు ఆకుపచ్చ) ఉన్న.

**paw,** ★ **(పా)** *n.* 1) the foot of an animal having claws or nails. Cats, dogs, monkeys, and bears have paws, జంతువుయొక్క గోళ్ళుగల పాదం, పంజా. –*vt.* 2) to strike or scrape with the paws or feet, పంజాతో కొట్టు లేక రాచు. –*vi.* 3) to strike or scrape with the paws or feet, కాలుదువ్వు.

**pawn,** **(పాన్)** *n.* 1) one of the sixteen pieces of lowest value in the game of chess, (చదరంగంలో) బంటు. 2) something left as security, pledge, తాకట్టు, కుదువ. 3) a betel leaf, తమలపాకు. P. shop = తాకట్టు దుకాణం. –*vi.* 4) to leave (something) with another person as security that borrowed money will be repaid, pledge, తాకట్టుపెట్టు, కుదువపెట్టు.

**pawn-broker, (పాన్‌బ్రోక(ర్))** *n.* a person who lends money at interest on articles that are left with him as security for the loan, తాకట్టు పెట్టుకొని అప్పిచ్చువాడు.

**pawn-broking, (పాన్‌బ్రోకింగ్)** *n.* the business of a pawnbroker, తాకట్టుపైని అప్పిచ్చు వృత్తి.

**pawnee', (పానీ)** *n.*the person with whom something is deposited as a pawn or security, తాకట్టుమీద అప్పు ఇచ్చినవాడు.

**pawn'er, pawn'or, (పానర్)** *n.* the owner of an article or articles in pawn as security, తాకట్టుమీద అప్పు తీసుకొనిన వాడు.

**pax, (పా'క్స్)** *n.* 1) a kiss of peace given by the celebrant at a Mass, శాంతిని సూచించు ముద్దు. 2) the Roman Goddess of peace, equivalent to the Greek Goddess Irene, రోమన్‌ల శాంతిదేవత. P. vobis, P. vobiscum = నీకు – శాంతి కలుగును గాక !

**pay, ★★★ (పే)** *vt.* 1) to give money to, for things or work, give, చెల్లించు, ఇచ్చు. 2) discharge, తీర్చు. 3) remunerate, ప్రతిఫలమిచ్చు. 4) compensate, ప్రతిక్రియచేయు, పరిహారం ఇచ్చు. p. attention = శ్రద్ధ పెట్టు, p. one's respects to = దర్శనంచేయు, –*vi.* 5) to pay away the debt, అప్పు తీర్చుకొను. 6) to lend, బదులుగా ఇచ్చుకొను. 7) to profit, లాభకరమగు. –*n.* 7) money given for things or work; wages; salary, remuneration, compensation, జీతం, సంబళం, వేతనం, కూలి. 8) a source of payment, చెల్లింపులకు మూలం, నిధి. 9) the act of paying, చెల్లించుట. 10) payment, especially of wages, కూలీ, జీతాల చెల్లింపు.

**pay'able, ★ (పేయబల్)** *a.* 1) due, required to be paid; falling due, చెల్లింపవలసిన. 2) that may be paid, చెల్లింపవలసిన.

**pay'-bill', (పేబిల్)** *n.* a scroll or list or salaries or wages payable, జీతములపట్టీ.

**pay-day, (పేడే)** *n.* the day on which wages are paid, జీతములిచ్చు దినం.

**pay-ee', (పేయీ)** *n.* a person to whom money is paid or is to be paid, especially a person to whom a bill or cheque is made payable, సొమ్ము పుచ్చుకొనవలసిన లేక పుచ్చుకొనినవాడు.

**pay'er, (పేయర్)** *n.* a person who pays; person who is to pay a bill or note, సొమ్మిచ్చువాడు.

**pay'-mas'ter, (పేమాస్ట(ర్))** *n.* a person whose job is to pay wages, జీతములిచ్చు అధికారి.

**pay'ment, ★★★ (పేమెంట్)** *n.* 1) the act of paying, చెల్లించుట. 2) discharge of debt, చెల్లు. 2) the amount paid, పారితోషికం, ప్రతిక్రియ.

**pea, ★ (పీ)** *n.* (*pl.* peas or pease) 1) one of several round seeds in the pod of a plant used as a vegetable, బటాణిచెట్టు, బటాణి గింజ. 2) something small and round like a pea, such as the roe of certain fish, గుండ్రని వస్తువు. 2) a fragment of iron pyrites used in the manufacture of sulfuric acid, పలుకులు, చిన్న ముక్కలు.

**peace, ★★★ (పీస్)** *n.* 1) freedom from strife of any kind, quiet, calm, నెమ్మది, శాంతం. 2) reconciliation, treaty, absence of strife or war, concord, సమాధానం, సంధి, అవిరోధం. 3) silence, ఊరకుండు. 4) an agreement between enemies to end war, యుద్ధవిరమణ, ఒడంబడిక. Hold one's p. = మాటలాడక ఊరకుండు. –*interj.* 5) keep still! stay quiet! be silent! సద్దు, సద్దు !

*synonyms :* accord, ceasefire, order
*antonyms :* discord, disturbance, war

**peace'able, (పీసబల్)** *a.* liking peace; tranquil, quiet; సాధువైన, not quarrelsome, నెమ్మదియైన, శాంతమైన.

**peace'ableness, (పీసబల్‌నెస్)** *n.* liking peace; keeping peace, నెమ్మదిగా, శాంతంగా.

**peace'ably, (పీసబ్లీ)** *adv.* not liking or involving fighting or argument, నెమ్మదిగా నున్న.

**peace'ful', ★★ (పీస్‌ఫుల్)** *a.* 1) full of peace; quiet; calm, నెమ్మదిగా నున్న. 2) quiet, calm, శాంతమైన. 3) gentle, meek, కలహవిముఖుండైన, సాధువైన.

**peace'fully, (పీస్‌ఫులి)** *adv.* liking peace, keeping peace, peaceable, శాంతంగా.

**peace'mak'er, (పీస్‌మేకర్)** *n.* a person who makes peace, సమాధానం చేయువాడు, సంధాత.

**peace'-offering, (పీస్ ఆఫరింగ్)** *n.* an offering made to obtain peace, such as a gift or favor, శాంతి హోమం.

**peach, ★ (పీచ్)** *n.* a juicy, nearly round fruit of a yellowish-pink color, with downy skin, a sweet pulp, and a rough stone or pit. It is good to eat, ఎఱ్ఱని పండు.

**pea'-chick', (పీచిక్)** *n.* a young bird of peacock, నెమలి పిల్ల.

**pea'cock', (పీకాక్)** *n.* a large bird with beautiful green, blue, and gold feathers and a splendid train. The tail coverts of the male have spots like eyes on them and can be spread out and held upright like a fan, మగనెమలి, మయూరం.

**pea'fowl', (పీఫౌల్)** *n.* a peacock or peahen. There are several kinds of peafowl, belonging to the same family as the pheasant, నెమలి, మయూరం.

**pea'hen', (పీహెన్)** the female of the peacock. It is smaller and less showy than the male peacock, ఆడునెమలి.

**peak, ★★ (పీక్)** *n.* 1) the pointed top of a mountain or hill, పర్వతపుకొన. 2) the top of a hill, పర్వత శిఖరం. 3) any pointed end or top, చివర కూచిగా ఉన్నది ఏదైనా. 4) the front part of the brim of a cap that stands out, టోపీ యొక్క అంచుకు ముందుభాగం. 5) the narrow part of a ship's hold at the bow or at the stern, ఓడకు ముందుభాగంలో కూచిగా ఉండే భాగం. 6) the upper rear corner of a sail that is extended by a gaff, such as a spanker, తెరచాపకు పైన గల మధ్య భాగం, దీనిపైనే దానిని బిగించిన కర్ర, గట్టిగా ఉంటుంది. 7) the outer end of a gaff, తెరచాప కట్టిన ముడి యొక్క బైటకట్టిన కర్ర యొక్క చివరి భాగం. *–vi.* 8) to treat in a base manner, నీచంగా చూచు.

**peaked, (పీక్‌ట్)** *a.* pointed, having a peak; pointed, కూచిగానున్న, కొనగల.

**peak'ing, (పీకింగ్)** *a.* sickly, అనారోగ్యమైన.

**peak'ish, (పీకిష్)** *a.* having peaks, కోణములుగల.

**peal, (పర్ల్)** *n.* 1) a loud, long sound, మహాధ్వని, మ్రోత. 2) the loud ringing of bells, a chime of bells, ఘంటానాదం. *–vi.* 3) utter loud sounds, మ్రోగు, వాగు. *– v.t.* to sound out in a peal; ring.

**pear, (పీర్)** *n.* a sweet, juicy fruit rounded at one end and smaller toward the stem end, బేరిపండు.

**pearl, ★ (పర్ల్)** *n.* 1) a hard, smooth, white or nearly white gem that has a soft shine like satin. Pearls are formed inside the shell of a kind of oyster, ముత్యం. 2) thing that looks like a pearl, such as a dew drop or a tear, ముత్యంవలె కనిపించు వస్తువు. 3) a very pale, clear, bluish gray; pearl blue, ముత్యపు నీలం లేక అతి లేక, స్పష్టమైన నీలం. 4) a size of printing type (5 point), అచ్చు అక్షరములలో ఒక కొంత పరిమాణం గలవి. *– adj.* 5) of, like, or made of pearls, ముత్యం వంటి, ముత్యంతో తయారైన. 6) made up of small, round pieces, చిన్న గుండ్రని ముక్కలతో చేసిన. Eg. pearl onions. *– v.i.* 7) to hunt or dive for pearls, నీటి అడుగునకు పోయి ముత్యాలను అన్వేషించు. *– v.t.* 8) to adorn or set with or as if with pearls, or with mother-of-pearl, ముత్యాలతో లేక ముత్యపు చిప్పతో అలంకరించు. 9) to make pearly in color or luster, రంగుతో, కాంతితో ముత్యంవలె కనిపింపచేయు. Round p. = ఆణిముత్యం. Artificial p.= చిప్ప ముత్యం, కృత్రిమ ముత్యం.

**pearl-ash', (పర్ల్‌ఆష్)** *n.* potassium carbonate, usually made by refining potash, యవక్షారం.

**pearl-fish', (పర్ల్‌ఫిష్)** *n.* any one of certain fishes, such as a minnow, whose scales are used in the manufacture of artificial pearls, చేత ముత్యములు చేయుటయందు ఉపయోగించెడు పొలుసు గల చేపజాతి.

**pearl-fishery, pearl-fishing, (పర్ల్‌ఫిషరీ, పర్ల్‌ఫిషింగ్)** *n.* any one of the small fishes that live in the shells of mollusks and in large holothurians, ముత్యపు చిప్ప, శుక్తి, ఆల్చిప్పలలో లేక పెద్ద పెంకు వంటివానిలో ఉండు చిన్న చేపలలో ఒక రకం.

**pearl-oyster, pearl-shell, (పర్ల్‌ఆయిస్టర్, పర్ల్‌షెల్)** *n.* ముత్యం వంటి, a pearl-bearing oyster.

**pearl'y, (పర్ల్)** *a.* 1) like a pearl; having the color or luster of pearls, ముత్యాలతో చేయబడిన. 2) made of pearls; like mother-of-pearl, especially in color and luster; nacreous, కాంతిలో, రంగులో తల్లి ముత్యం వంటి.

**peas, (పీజ్)** *n.* 1) one of several round seeds in the pod of a plant used as a vegetable, బటాణీలు. 2) something small and round like a pea, such as the roe of certain fish, బటాణీవలె గుండ్రంగా చిన్నదిగా చేప గుడ్లవలె ఉన్నట్టిది. 3) a fragment of iron pyrites used in the manufacture of sulfuric acid, ఇనుప ఖనిజం యొక్క చిన్న ముక్క. P. cod = బటాణీకాయ, Split p.= బటాణీపప్పు.

**pea'sant, ★ (పెజంట్)** *n.*1) a farmer of the working class, కాపు, కాపువాడు. 2) a farmer, tiller, cultivator, కృషికుడు. 3) a rustic, పల్లెటూరివాడు. 4) any farm laborer of low social status, రైతుకూలి. 5) an uneducated, uncouth, or boorish person, చదువులేని, సభ్యతతెలియని వ్యక్తి.

**peas'antry, (పెజంట్రీ)** *n.* 1) peasants as a group, కాపువాండ్రు, కాపులు. 2) the conduct or quality of a peasant; rusticity, కాపుతనం, మోటుతనం.

**pease, (పీజ్)** *n. pl.* a pea, బటాణి గింజలు.

**pea'-shell', (పీషెల్)** *n.* outer part of a pea, బటాణీ పొట్టు.

**peat, (పీట్)** *n.* a kind of heavy turf made of partly rotted moss and other plants, especially sphagnum moss. It is used as a fertilizer or especially as fuel, ఎండబెట్టి వంట చెఱకుగ నుపయోగించుటకు తగిన బురదనేలలో పెరుగు ఒక విధమైన గడ్డి.

**peb'ble, (పెబల్)** *n.* 1) a small stone, usually worn smooth and rounded, by being rolled about by water or by glacial action, గులకఱాయి. 2) a small round stone, సన్నఱాయి. 3) a colorless transparent kind of rock crystal sometimes used instead of glass in spectacles, స్ఫటికపు ఱాయి. 4) a substance, especially leather,

with a rough, uneven surface, తోటవలె చదునుగా లేక ఎగుడు దిగుడుగా ఉండు పదార్థం. *–v.t.* 3) to pave with pebbles, గులక రాళ్ళచే పేర్చి చదునుచేయు. 4) to prepare (leather) so that it has a grained surface, తోలును నున్నగా చేసి పదునుచేయు.

**peb'blid, peb'bly, (పెబ్‌లిడ్, పెబ్‌లీ)** *a.* having many pebbles; covered with pebbles, సన్నఱాళ్లతో నిండియున్న.

**peb'rine, (పెబ్రైన్)** *n.* 1) an epidemic protozoan disease of silkworms, in which small black spots appear, పట్టుపురుగులకు పట్టెడు తెగులు. Peb'rinous, పట్టుపురుగుల తెగులుతో సం., per. to Peb'rine.

**pec'ca-bi'lity, (పెకబిలిటి)** *n.* capability of sinning, పాపవశత్వం, అపరాధిత్వం.

**peccable, (పెకబల్)** *a.* liable to sin or err, పాపవశుడైన, అపరాధియైన.

**pec'cadil'lo, (పెకడిలో)** *n.* a slight sin or fault, చిన్న తప్పు.

**pec'cancy, (పెకన్సీ)** *n.* the state or quality of being peccant, దోషం, అపరాధం.

**pec'cant, (పెకంట్)** *a.* 1) guilty of a sin or moral offence, sinning, దోషమైన, పాపమైన, చెడ్డ.2) violating some rule or accepted principle, as of behavior; not correct, అంగీకృతమైన నియమములను, కొన్ని చట్టములను అతిక్రమించెడి, సరికాని.

**peck, (పెక్)** *n.* కొంత విశేషం. *– vt. & vi.* 1) to strike at and pick up with the beak, (పక్షి) ముక్కుతో పొడుచు. 2) to make by striking with the beak or a pointed tool, పొడుచుకొని తిను. 3) strike lightly with the beak, మెల్లిగా పొడుచు. *– v.i.* 4) to strike with or use the beak, ముక్కుతో పొడుచు లేక ముక్కును ఉపయోగించు. 5) to make a pecking motion, aim with the beak, పొడిచినట్లుగా కదలు. 6) to take food with the beak, ముక్కుతో ఆహారమును తిను. *–n.* 7) a measure of capacity for grain, fruit, vegetables, and other dry things equal to eight quarts or one fourth of a bushel or 8.8096 liters, ధాన్యం, పండ్లు కూరగాయలు తూచు మానం. 8) a stroke made with the beak, పక్షి ముక్కుతో పొడుచుట. p. at = చిన్న చిన్న తప్పులు పట్టు, రంధ్రాన్వేషణ చేయు.

**peck'er', (పెక(ర్))** *n.* a person or thing that pecks, ముక్కుతో పొడుచునది.

**peck'sniff, (పెక్‌స్నిఫ్)** *n.* one that talks large about virtue and benevolence while at heart, a selfish and unprincipled hypocrite, కపట ధర్మోపన్యాసి.

**pec'tic, (పెక్‌టిక్)** *a.* of, having to do with, or derived from pectin, ముద్దకట్టెడు. 2) congealing, curding, పేరుకొనియెడు.

**pec'ten, (పెక్‌టెన్)** *n.* a comblike part, especially a membrane in the eyes of most birds and some reptiles and fishes that projects from the choroid coat into the vitreous humor and has parallel folds that suggest the teeth of a comb, ఒకానొక శుక్తిజాతి, కాకి చిప్పజాతి (దీని చిప్పకొనలలో దువ్వెన పండ్లవంటి గఱుకులుండును).

**pec'tineal, (పెక్‌టినీల్)** *a.* 1) like a comb, పన్నువంటి. 2) pert. to a comb, దువ్వెన సం. 3) of or connected to the pubic bone, కటి ఎముకకు సంబంధించిన లేక చెందిన.

**pec'toral, (పెక్టొరల్)** *a.* 1) of, in, or on the breast or chest; thoracic, గుండె సం. *–n.* 2) a medicine for the lungs, గుండెయందలి రోగములకు మందు.

**pec'ulate, (పెక్యులేట్)** *vi.* to steal (money or goods entrusted to one); embezzle. appropriate public property, రాజ్యధనమును అపహరించు.

**pec'u-lation, (పెక్యులేషన్)** *n.* the act of peculating; embezzlement, రాజ్యధనాపహరణం.

**pec'u-lator, (పెక్యులేట(ర్))** *n.* a person who peculates; embezzler, అపహరించువాడు.

**pecul'iar, ★★ (పెక్యూలియ(ర్))** *a.* 1) pert. solely to an individual, ఒకదానియందేగల. 2) out of the ordinary; strange; odd; unusual; special, individual, అసామాన్యమైన, అసాధారణమైన. 3) strange, singular, విచిత్రమైన. 4) belonging to one person, thing, or group and not to another; special, ఒకే వ్యక్తి, సమూహములకేకానీ ఇతరులకు చెందని. *– n.* 5) a property or privilege that is exclusively one's own, ఒకే వ్యక్తికి చెందిన ఆస్తి లేక హక్కు.

**pe-cul'liarity, (పెక్యూలియారిటి)** *n.* 1) the condition of being peculiar; strange or unusual quality; oddness, విశేషం. 2) special characteristic, అసామాన్యగుణం. 3) singularity, అసాధారణత్వం. 4) a peculiar or characteristic quality, విచిత్ర లేక అసాధారణ గుణం. 5) a distinguishing quality or feature, వేరు చేసి చూపు అసాధారణ గుణం.

**pecul'iarise, (పెక్యూలియరైజ్)** *vt.* to make peculiar; to set apart, ప్రత్యేకించియుంచు.

**pe-cul'iarly, (పెక్యూలియర్లి)** *adv.* 1) unusually, out of the ordinary, strange, odd, విశేషంగా, అనన్య సామాన్యంగా. 2) belonging to one person, thing, or group and not to another, special. *–n.* a property or privilege that is exclusively one's own, వ్యక్తి లేక సమూహమునకు మాత్రమే కానీ వేరొకరికి చెందని, ప్రత్యేకమైన ఆస్తి లేక హక్కు.

**pe'cun'iary, (పెక్యూనియరి)** *a.* of or having to do with money, relating to money, monetary, ధన సం., ద్రవ్య సం., P. penalty = ధనహరణ దండనం.

**ped'a-gog'ics,** (పెడగాగిక్స్) *n.* the science, art, or principles of teaching or education; pedagogy, బోధనాశాస్త్రం.

**ped'agogism,** (పెడగాగిజమ్) *n.* the occupation, character, or ways of a pedagogue; system of pedagogy, ఉపాధ్యాయత్వం, చదువు చెప్పుట.

**ped'agogue,** (పెడగాగ్) *n.* 1) a teacher of children; schoolmaster, ఉపాధ్యాయుడు, చదువులయ్యవారు. 2) a dull, narrow-minded teacher; pedant, తెలివి తక్కువ సంకుచిత బుద్ధిగల ఉపాధ్యాయుడు.

**ped'a-go'gy,** (పెడగోజి) *n.* the act or practice of teaching, ఉపాధ్యాయత్వం.

**ped'al,** ★ (పెడల్) *n.* 1) a lever worked by the foot; the part on which the foot is placed to move any kind of machinery, కొన్ని యంత్రములలో కాలితో త్రొక్కెడు భాగం. –*a.* 2) of or relating to the foot or belonging to the foot, పాదసంబంధమైన.

**ped'ant,** (పెడంట్) *n.* 1) a person who displays his knowledge in an unnecessary or tiresome way or who puts great stress on minor points of learning, పండితుని గర్వపడుచు పాండిత్యము చూపించు కొనువాడు, విద్యాగర్వి. 2) a dull, narrow-minded teacher or scholar, తెలివితక్కువ, సంకుచిత బుద్ధిగల ఉపాధ్యాయుడు లేక పండితుడు. 3) a schoolmaster, teacher, ఉపాధ్యాయుడు.

**ped-antic, pe'dan'tical,** (పెడంటిక్, పెడంటికల్) *a.* 1) tediously learned, scholarly in a dull and narrow way, డంబముగ నుండెడు. 2) displaying one's knowledge more than is necessary, అవసరమైన దానికంటే ఎక్కువ పాండిత్య ప్రకర్ష చూపు. పాండిత్యమును కనబఱచుకొనెడు.

**pedant'ically,** (పెడంటికలి) *adv.* to concerning with what are thought to be correct rules and details eg. in language, డంబంగా.

**ped'antry,** (పెండంట్రి) *n.* an unnecessary or tiresome display of knowledge, డంబంగా పాండిత్యం చూపుట.

**ped'dle,** (పెడల్) *vi.* 1) to carry from place to place and sell, hawk, చిల్లర వస్తువులమ్ముకొనుచు తిరుగు. – *vi.* 2) to travel about with things to sell, అమ్మవలసిన వస్తువులతో తిరిగి అమ్ము.

**ped'dler, pedlar, pedler,** (పెడ్ల(ర్)) *n.* hawker, somebody who travels from place to place or from door to door selling goods, somebody who sells something especially illegal drugs, చిల్లరవస్తువులను వీధులలో తిరుగుచు అమ్ముకొను వాడు.

**ped'dlery,** (పెడ్ల(రీ)) *n.* a person who travels about selling things that he carries in a pack or in a truck, wagon, or cart, hawking, చిల్లర వస్తువులమ్ముకొనుట.

**pedd'ling,** (పెడ్లింగ్) *a.* engaged in the trade of a peddler, అముఖ్యమైన వస్తువుల అమ్మకం సంబంధమైన.

**ped'erasty,** (పెడరాస్టీ) *n.* 1) the unnatural sexual union of males with males, especially of a man with a boy, పురుషుడు పురుషునితో సంభోగించుట. 2) Ped'erast, a person who engages in pederasty, పురుషునితో సంభోగించు వ్యసనం గల వాడు.

**pedere'ro,** (పెడరెరో) *n.* an old gun for discharging stones, pieces of iron etc. also firing salutes, రాళ్లు, ఇనుపముక్కలు మొ. విసరు ప్రాచీన కాలపు తుపాకీ.

**ped'estal,** (పెడస్టల్) *n.* 1) the base on which a column or statue stands, విగ్రహం యొక్క గాని, స్తంభం యొక్క గాని పీఠం లేక అడుగు. 2) the base of a tall vase or lamp, పెద్దపాత్ర లేక లాంతరు యొక్క పీఠం. – *vt.* to set on or supply with a pedestal.

**pe-des-trial,** (పెడస్ట్రియల్) *a.* of or relating to the foot, పాద సం.

**pe-des'trian,** ★ (పెడస్ట్రియన్) *n.* 1) a person who goes on foot, walker, పాదచారి, నడచిపోవువాడు. –*a.* 2) going on foot, walking, నడచిపోయెడు.

**pe-des'trianism,** (పెడస్ట్రియనిజమ్) *n.* 1) the practice of travelling on foot, walking, పాదచారిగా ప్రయాణం చేయుట. 2) dull, ordinary unimaginative or uninspired, ఉత్సాహం కలిగించని, ప్రోత్సాహముండని.

**ped'icel, ped'icle,** (పెడిసెల్, పెడికిల్) *n.* 1) a small stalk or stalk like part, చిన్న తొడిమ లేక తొడిమ వంటి భాగం. 2) an ultimate division of a common peduncle, supporting one flower only, ఒక పువ్వుకు మాత్రమే ఆధారంగా నిలిచిన కాడ.

**ped'igree,** (పెడిగ్రీ) *n.* 1) a list of ancestors of a person, animal or plant, వంశం. 2) family tree, descent, వంశపరంపర. 3) genealogy, వంశచరిత్ర. 4) derivation, as from a source, ఒకే మూలంనుంచి ఆవిర్భవించిన. 5) distinguished or noble descent, ప్రత్యేక లేక ఘనమైన పుట్టుక.

**pedim'ent,** (పెడిమెంట్) *n.* 1) the low triangular part on the front of buildings in the Greek style, కిటికీ లేక దర్వాజా మీది త్రికోణ శిఖరాలంకారం. 2) (Geology) a gradual slope at the base of a mountainous region in desert or semiarid areas, ఎడారి లేక పాక్షిక ఎడారిలో పర్వతం మొదట క్రమంగా ఏర్పడు పల్లం.

**pedo-bap'tism,** (పెడోబాప్టిజ్మ్) *n.* infant baptism, క్రైస్తవులయందు శిశువునకు జ్ఞానస్నానం చేయించుట.

**pe-dom'eter,** (పెడోమీట(ర్)) *n.* an instrument for recording the number of steps taken by the person who carries it and thus measuring the distance traveled by a walker by recording the number of steps taken, నడచిన దూరమును తెలుపు యంత్రం.

**pe-duncle,** **(పెడంకల్)** *n.* a stalk; stem; stalk like part (of a flower, fruit, cluster, or animal body), పువ్వుగాని పండుగాని ఉండెడు కాడ, తొడిమ.

**peel,** ★ **(పీల్)** *vt.* 1) to strip skin, rind, or bark from, తోలు ఒలుచు. 2) strip, ఒలుచు. –*vi.* 3) lose the skin &c., తోలు ఊడు. 4) fall off, ఊడు. 5) to loosen rind, bark, skin, or other covering, పై చర్మమును సడలించు. –*v.t.* 6) to strip skin, rind, or bark from, తోలు లేక చర్మం ఒలుచు. –*n.* 7) skin, rind, తోలు పట్ట, తొక్క. 8) the outer covering or rind of certain fruits, especially citrus fruits, కొన్ని పండ్లు ముఖ్యంగా నిమ్మజాతి పండ్లపై తొక్క.

**peel'er,** **(పీలర్)** *n.* 1) a person or thing that peels, strips, or pares, తోలు ఒలుచువాడు, తోలు ఒలుచుటకు వాడు పరికరం. 2) a log of softwood, such as Douglas fir, from which veneer can be taken by cutting around the log, మెత్తని కొయ్య దుంగ.

**peep,** **(పీప్)** *vt.* 1) look slyly, pry, తొంగిచూచు, దాగిచూచు, దొంగతనముగా చూచు. –*vi.* 2) look slyly, peer, pry, కన్నంలోనుండి గాని ఒక దాని వెనుక నుండిగాని కొద్దిగా కనబడు. –*n.* 3) sly look, కొంచెం కనబడుట, తొంగిచూచుట, కొద్దిగా చూచుట. 4) a look through a hole or crack, little look, peek, రంధ్రం నుండి లేక పగులు నుంచి చూచుట. 5) a secret look, రహస్యమైన చూపు. 6) a small hole or crack to look through; peephole, చూచుటకు వాడు చిన్న కంత లేక బీట. 7) a cry of a young bird or chicken or of certain other animals that make a high-pitched noise, sound like a chirp or a squeak, చిన్న పక్షిపిల్ల లేక కోడిపిల్ల యొక్క అరుపు.

**pee-pul-tree',** **(పీపల్ట్రీ)** *n.* a fig tree of India, resembling the banyan but lacking prop roots; bo tree, రావి చెట్టు.

**peer,** ★★ **(పీ(ర్))** *n.* 1) a person of the same rank, ability, or qualities as another, an equal, గుణములు, శక్తి, హోదాలలో సముడు, తుల్యుడు. 2) a match, ఈడు, జోడు. 3) companion, associate, తోటివాడు, సహవాసి. 4) noble-man, a lord, ప్రభువు, జమీందారుడు. 5) anything equal to something else in quality, నాణ్యతలో వేరొక దానితో సమానం. –*vi.* 6) appear, కనబడు, అగపడు. 7) peep, తొంగిచూచు. 8) look closely, సూక్ష్మదృష్టితో చూచు. 9) to look closely to see clearly, as a near-sighted person does, తీక్షణంగా, స్పష్టంగా హ్రస్వ దృష్టికలవానివలె. 10) to come out slightly; peep out; appear, సమాన హోదాపొందు, సమానమైన. Eg. The sun was peering from behind a cloud. – *v.t.* 11) to rank with; equal, కొద్దిగా బైటకు వచ్చు.

**peer'age,** **(పీరేజ్)** *n.* 1) the rank of a peer, సంస్థానాధిపతి అను పట్టం, ప్రభు పట్టం. 2) the peers of a country, సంస్థానాధిపతులు, ప్రభువులు. 3) a book giving a list of the peers of a country and their family histories, ఒకే దేశం యొక్క సంస్థానాధిపతులు, వారి కుటుంబ చరిత్రను తెలుపు పుస్తకం.

**peer'ess,** **(పీరెస్)** *n.* 1) the wife or widow of a peer, సంస్థానాధిపతి భార్య, జమీందారురాలు. 2) a woman having the rank of a peer in her own right, సంస్థానాధికారిణి.

**peer'less,** **(పీ(ర్)లెస్)** *a.* without an equal; matchless, సమానంలేని.

**pee'vish,** **(పీవిష్)** *a.* 1) showing annoyance or irritation, సులభంగా కోపంవచ్చెడు. 2) easily vexed, fretful, cross, చిఱచిఱలాడెడు, అసహ్యాపడెడు.

**peevish'ness,** **(పీవిష్‌నెస్)** *n.* showing annoyance or irritation, చిఱచిఱలాడు లక్షణం, సులభంగా కోపంవచ్చెడు లక్షణం.

**peg,** **(పెగ్)** *n.* 1) a pin or small bolt of wood or metal, used to fasten parts together, to hang things on, to stop a hole, to make fast a rope or string, or to mark the score in a game, a wooden nail, గూటం, కొయ్యలచీల, లేక మేకు. 2) a step; degree, ఒక స్థాయి, స్థితి. 3) a small drink of alcoholic liquor; a tooth, especially a child's tooth, కొద్ది పాటి సారాయి పానీయము. 4) an implement furnished with a pin, claw or hook, చిన్న మొన గల ముల్లువంటి దానితోగల పరికరం. 5) the price at which a commodity, stock, or other security is pegged, వస్తువు, నిల్వ స్టాకు లేక ఇతర పత్రములు అమ్మవలెనను స్థిరధర. –*vt.* 6) fasten with pegs, కొయ్య చీలలతో బిగించు. 7) restrict, హద్దులో బెట్టు.

**pegasi gamma,** **(పెగాసిగామా)** *n.* (astro.) a constellation in the northern sky near Andromeda, ఉత్తరాభాద్ర.

**pegasi sigma,** **(పెగాసి సిగ్మా)** *n.* (astro.) పూర్వాభాద్ర.

**peg'as-us,** **(పెగసస్)** *n.* (astro.) 1) a horse with wings, the steed of the muses, ఉచ్చైశ్రవం. 2) poetic genius; the means by which poets soar in the realms of poetry, కవిత్వంలో శ్రేష్ఠుడు. 3) a constellation in the northern sky near Andromeda, ఆన్‌డ్రోమెడా అను నక్షత్రరాశి.

**peg leg,** **(పెగ్ లెగ్)** *n.* an artificial leg, especially one made of wood. చెక్కతో చేయబడిన కృత్రిమ కాలు.

**pelas'gic,** **(పెలాస్జిక్)** *a.* 1) of, having to do with, or characteristic of the Pelasgians, (గ్రీసు) యవనదేశమందలి ప్రాచీన నివాసులకు సంబంధించిన. 2) pertaining to a race spread over. Greece in prehistoric times, చరిత్రకు పూర్వయుగమందు జరిగిన ఒక పందెమునకు సంబంధించిన. – *n.* 3) one of an ancient people, ఒక ప్రాచీన జాతి ఒకదేశ ప్రజలు.

**pelf,** **(పెల్ఫ్)** *n.* money or riches, thought of as bad or degrading, (అన్యాయార్జిత) తుచ్ఛ ధనం.

**pel'ican,** **(పెలికన్)** *n.* a very large fish-eating water bird having a huge bill and a pouch on the bottom side of the bill for scooping up fish, గూడకొంగ, చీకుబాతు.

**pe-lisse',** **(పెలిస్)** *n.* 1) a long cloak or coat lined or trimmed with fur, పై ఉడుపు. 2) a long cloak, as of silk or velvet, with arm-holes or sleeves, worn by women, పొడవుగా ఉండి పట్టులేక వెల్‌వెట్‌తో చేసిన స్త్రీలు ధరించే చొక్కా.

**pell,** **(పెల్)** *n.* skin or hide, తోలు.

**pell'age,** **(పెలేజ్)** *n.* తోళ్ళ పన్ను.

**pellagra,** **(పెలగ్రా)** *n.* a disease marked by eruption on the skin, digestive disturbances, a nervous condition, and sometimes insanity, పోషక పదార్థముల లోపములచేత కలుగు ఒక వ్యాధి.

**pel'let,** **(పెలిట్)** *n.*1) a little ball, as of mud, paper, hail, snow, or medicine; pill, చిన్న ఉండ. 2) a bullet, especially a spherical bullet intended to be fired by a shotgun or other gun without a rifled barrel, చిన్న గుండ్రని తుపాకి గుండు. 3) a ball, usually of stone, used as a missile in the 1300's and 1400's, వడిసెల రాతి గుండు, మధ్య యుగాలలో యుద్ధములలో ఉపయోగించినట్టిది.

**pel-licle,** **(పెలికల్)** *n.* a very thin skin; external membrane, సన్నపుపొర.

**pell'itory,** **(పెలిటరీ)** *n.* a composite plant growing chiefly in Algeria, పాతగోడలమీదను, పెంట కుప్పల మీదను పెరుగు ఒక విధమైన మొక్క.

**pell'-mell,** **(పెల్‌మెల్)** *adv.* 1) in a rushing, దొమ్మిగా. 2) tumbling mass or crowd, గందర గోళంగా, క్రమం లేకుండ.

**pel-lu-cid,** **(పెల్యూసిడ్)** *a.* 1) transparent, నిర్మలమైన. 2) clear, స్వచ్ఛమైన.

**pel'lu-cid'ity,** **(పెల్యూసిడిటి)** *n.* pellucid quality; pellucidness, clearness, నిర్మలత్వం, ప్రకాశం, స్వచ్ఛత.

**pellu'cidness,** **(పెల్యూసిడ్‌నెస్)** *n.* 1) clearness, నిర్మలత్వం. 2) transparency, స్వచ్ఛందత. 3) something which has the quality of transparency, వెలుగును చొరనిచ్చు లక్షణం గలది.

**pel'ma,** **(పెల్మా)** *n.* the sole of the foot, అశిపాదం

**pelt,** **(పెల్ట్)** *n.* 1) the skin of a sheep, goat, or small fur-bearing animal, before it is tanned, a raw skin; బాగుచేయని తోలు, చర్మం. 2) something likened to the pelt of an animal, సన్నబొచ్చు చర్మంగల జంతువు వంటిది. 3) a garment made of a skin, చర్మంతో చేసిన ఉడుపు. –*vt.* 4) to throw things at; assail, ఱాళ్లు ఉండలు మొ.వి. యేవేని విసరికొట్టు, విసరు, రువ్వు. – *vi.* 5) to beat heavily or continuously, ఆపు లేకుండా కొంత కాలం సేపు కొట్టు.

**pelt'ry,** **(పెల్ట్రి)** *n.* pelts; skins; furs, రోమంతో నున్న చర్మములు.

**pel'vis,** **(పెల్విస్)** *n.* 1) the basin-shaped cavity in human beings formed by the hipbones and the end of the backbone, పొత్తి కడుపు చుట్టు ఉండు అస్థిపంజరం. 2) the expanded upper end of the ureter, forming a basinlike cavity in the kidney, which collects urine before its passage into the ureter, మూత్రకోశమునకు పైన మూత్రపిండములలో ఏర్పడు గుంటవంటి భాగం.

**pen,** ★★ **(పెన్)** *n.* 1) an instrument with a point to use in writing or drawing with ink, such as a ballpoint pen, a fountain pen, or a quill. Some pens hold their own ink; others must be dipped into ink, writing instrument, కలం, లేఖిని, తూలిక. 2) a fold, పశువులదొడ్డి. 3) sty, పందుల దొడ్డి. 4) coop, కోళ్ళ గూడు. 5) a female swan, ఆడహంస. 6) anything similar to or suggesting a feather, such as the midrib of a leaf, ఈకవంటి వస్తువు, ఈకవలె ఉండునది. –*vi.* 7) write, వ్రాయు. 8) coop up, దొడ్డిలోనికి తోలి మూయు.

**pe'nal** **(పీనల్)**, *a.* 1) of, having to do with, or given as punishment, pert. to crime and offences, దండన సం. 2) liable to be punished, criminal, నేరములు సం., శిక్షార్హమైన. 3) enacting punishment, శిక్ష విధించెడు లేక నిర్ణయించెడు. 4) used as a place of punishment, శిక్షా స్థలంగా వాడు. P. provision = దండనాధికారం నొసగు చట్ట నిబంధన, P. code = దండన శాస్త్రం, P. servitude = కఠిన కారాగార శిక్ష.

**penal'ity,** ★★★ **(పెనాలిటి)** *n.* 1) liability to punishment, criminality, శిక్షార్హత, తప్పిదం, దోషం. 2) a disadvantage placed on a side or player for breaking the rules of some game or contest, నియమముల ప్రకారం నడువనందున ఒక పక్షం లేక ఆ పక్ష క్రీడాకారునికి విధించు అసౌకర్యం. 3) something forfeited by a person if an obligation is not fulfilled, నియమమును పాటించకపోయిన క్రీడాకారునికి విధించిన షరతు. P. for murder = హత్యకు విధింపదగిన శిక్ష.

**pen'alty,** **(పెనల్టి)**, *n.* 1) punishment, శిక్ష, దండన. 2) forfeiture, fine, ప్రాయశ్చిత్తం, అపరాధం.

**pen'ance,** **(పెనన్స్)** *n.* punishment borne to show sorrow for sin, to make up for a wrong done, ప్రాయశ్చిత్తం, పాపపరిహారార్థం పడు కాయ క్లేశం, తపస్సు.

**pence,** (పెన్స్) *n. pl.* of Penny, more than one English penny, బ్రిటీష్ ద్రవ్యమానంలో ఒక పెన్నీ కంటె ఎక్కువైన విలువగల నాణెం.

**pen'cil,** ★★ (పెన్సిల్) *n.* 1) pointed instrument to write or draw with, usually with a slender rod of graphite encased in wood or in a metal tube, lead pencil, వ్రాయు సీసపు పుల్ల, పెన్సిల్. 2) a stick of coloring matter, పుల్ల, చిత్రం వ్రాయు తూలిక. 3) an artist's paintbrush, painting brush, లేఖిని. 4) a ray of light, కాంతి కిరణము. 5) a set of lines, light rays, or the like, coming to a point or extending in different directions from a point, ఒక బిందువు నుండి వెలువడు లేక వివిధ దిక్కుల నుండి వచ్చి ఒక బిందువు వద్ద కేంద్రీకృతమగు రేఖలు లేక కిరణములు. *–vt.* 6) to mark or write with a pencil, చిత్రం పుల్లతోవ్రాయు. P. of ray = కాంతి శలాకం.

**pen-cutter,** (పెన్‌కటర్) *n.* a device for sharpening a wooden pencil by shaving it with a blade or series of rotating blades, కలములు చెక్కెడు లేక చెక్కు సాధనం.

**pend'ant,** (పెన్‌డంట్) *n.* 1) a hanging appendage, వ్రేలాడునది. 2) a hanging ornament, such as a locket, ear-ornament, బావిలీ కుండలం, చెవులకు ధరించు వ్రేలాడు ఆభరణం.

**pend'ency,** (పెన్‌డెన్సి) *n.* 1) the state or condition of being pending, తీర్పు కాకయుండుట, వ్రేలాడుచుండుట. 2) continuing undecided or awaiting settlement, ఎటూ నిర్ణయం కాక ఉండిన స్థితి.

**pend'ent,** (పెండెంట్) *a.* 1) hanging, వ్రేలాడెడు, 2) overhanging, . పైన వ్రేలాడుతూ ఉండెడు.

**pending,** (పెండింగ్) *a.* 1) waiting to be decided or settled, జరుగుచున్న. 2) likely to happen soon; threatening; about to occur, త్వరలో జరుగబోవు. *–prep.* 2) while waiting for, జరుగుచున్నప్పుడు. 3) until, during, నడుచుచుండగా, వఱకు.

**pen'driver,** (పెన్‌డ్రైవర్) *n.* a clerk, లేఖకుడు, గుమాస్తా.

**Pen'dulous,** (పెన్డ్యులస్) *a.* 1) hanging loosely, వ్రేలాడెడు. 2) swinging like a pendulum, లోలకం వలె వ్రేలాడుచు అటుయిటు ఊగుచుండు.

**pen'dulum,** (పెన్‌డ్యులమ్) *n.* a weight so hung from a fixed point that it is free to swing to and fro, వ్రేలాడగట్టిన బరువు, లోలకం, ఆందోళకం, గడియారమును నడపు లివరుకు తగిలించు బరువు.

**'pene'plain,** (పెనిప్లెయన్) *n* : a plain formed by the eroded material from the mountains, పర్వతాల నుండి శిథిలాలు కొట్టుకొని వచ్చి నిక్షేపించబడుట వలన ఏర్పడే మైదానం – పర్వతీయ మైదానం.

**pen'etra-bil'ity,** (పెనిట్రబిలిటి) *n.* 1) capability of being penetrating, చొరనిచ్చెడు. 2) explainable, బోధింప సాధ్యమైన.

**pen'etrable,** (పెనిట్రబల్) *a.* 1) capable of being penetrated, భేద్యమైన, చొరనిచ్చెడు, ప్రవేశనీయమైన, బోధింప సాధ్యమైన.

**pen'etrant,** (పెనిట్ర్యాన్ట్) *a.* 1) penetrating, చొరశక్తిగల. *–n.* 2) a person or thing that penetrates; penetrator, చొచ్చుకొని పోగలిగిన వ్యక్తి లేక వస్తువు.

**pen'etrate,** ★★ (పెనిట్రేట్) *vt.* 1) to get into or through, ప్రవేశించు, చొచ్చు. 2) enter, దూరు. 3) pass into the mind, మనసులోపడు. 4) comprehend, గ్రహించు, గూడార్థమును తెలిసికొను. 5) to pierce through, దూసుకొనిపోగలుగు. *–vi.* to pass through; make a way, pierce, ప్రవేశించు, చొరపడు.

**Pen'e-tra'ting,** (పెనిట్రేటింగ్) *a.* చొరగల, సూక్ష్మబుద్ధిగల, sharp; piercing; చురుకైన, discerning.

**pen'e-tration,** (పెనిట్రేషన్) *n.* 1) the act or power of penetrating, ప్రవేశించుట, చొచ్చుట. 2) entering, దూరుట. 3) comprehension, గ్రహణం. 4) acuteness, చొరవ, బుద్ధితీక్షణత. 5) the act of entering a country and gaining influence there, ఒక దేశములోనికి చొరబడి కొంత ప్రభావమును ఆ దేశీయులపై నెరపగలుగుట. 6) the depth to which a projectile will enter a material at a given range, ఒక పదార్థములో విసరబడిన వస్తువు చొచ్చుకొనిపోగలిగిన దూరం. 7) the power in a telescope of making distant objects visible or distinct, considered in relation to their distance, ఒక టెలిస్కోపు స్పష్టమైన ప్రతిబింబమును ఏర్పరచగల దూరపు పరిమాణ సామర్థ్యం. 8) the power in the objective of a microscope to give distinct vision for some distance both beyond and within its exact focus,ఒక సూక్ష్మ దర్శిని యొక్క వస్తుకటకం స్పష్ట ప్రతిబింబమును ఏర్పరచగల సామర్థ్యం.

**pen'etrative,** (పెనిట్రేటివ్) *a.* 1) penetrating, ప్రవేశించెడు, చొచ్చెడు. 2) discerning, తీక్షణ బుద్ధిగల.

**penful,** (పెన్‌ఫుల్) *a.* ఒకసారి సిరాముంచి దానితో వ్రాయ దగినంత వ్రాత వ్రాసెడు.

**pen'guin,** (పెంగ్విన్) *n.* a sea bird with flippers for diving and swimming in place of wings for flying. Penguins are short-legged with webbed feet, and have black and white plumage, అల్లిక పాదములుగల ఒక నీటిపక్షి, పెంగ్విన్ పక్షి.


penguin

**pen-in'sula,** (పెనిన్‌స్యుల) *n.* a piece of land almost surrounded by water, or extending far out into the water, ద్వీపకల్పం, ఒక ప్రక్క తప్ప చుట్టును సముద్రం గల భూభాగం.

**penin'sular,** (పెనిన్స్యులర్) *a.* in or of a peninsula, ద్వీపకల్ప రూపంగల.

**pe'nis,** (పెనిస్) *n.* the male organ of copulation, లింగం, శిశ్నం, మేఢ్రం, మగగురి.

**pen'itence,** (పెనిటన్స్) *n.* sorrow for sinning or doing wrong; repentance, పశ్చాత్తాపం.

**pen'itent,** (పెనిటంట్) *a.* 1) sorry for sinning or doing wrong; repenting, contrite, చేసిన పాపమును గూర్చి పశ్చాత్తాప పడెడు. –*n.* 2) a person who is sorry for sin or wrong doing, అనుతాపం పడువాడు. 3) a person who confesses and does penance for his sins under the direction of the church, చర్చి నిర్దేశములపై తపమును చేసెడు పాపి.

**pen'iten'tial,** (పెనిటెన్షల్) *a.* expressing penitence, of, showing, or having to do with penitence, అనుతాపంగల, పశ్చాత్తాపం తెలిపెడు.

**peni'ten'tiary,** (పెనిటెన్షియరి) *n.* 1) a prison for criminals, especially a state or federal prison, jail, చెఱసాల, ప్రాయశ్చిత విధాయకుడు.

**pen-knife,** (పెన్‌నైఫ్) *n.* a small pocket knife, కలం చెక్కు కత్తి.

**pen'man,** (పెన్‌మన్) *n.* 1) a writer; author, లేఖకుడు, వ్రాతకాడు. 2) composer, గ్రంథం వ్రాయువాడు. 3) a person who has good handwriting, చక్కని చేతివ్రాత గల వ్యక్తి. 4) a person whose work is to copy documents, లిఖిత పత్రములు వ్రాయు వ్యక్తి.

**pen'man-ship,** (పెన్‌మన్‌షిప్) *n.* 1) writing with pen or pencil; handwriting; calligraphy, the art, style or manner of writing, వ్రాయు శక్తి, వ్రాతనేర్పు, దస్తూరి. 2) the manner or style of composing a written work; literary composition, ఒక పుస్తకమును వ్రాయు శైలి, సామర్థ్య విధానం.

**pen'na,** (పెన్నా) *n.* a contour feather of a bird, as distinguished from a down feather or plume, పక్షిఱెక్క.

**pen'name,** (పెన్‌నేమ్) *n.* a name used by a writer instead of his real name; nom de plume; pseudonym, కలంపేరు, గ్రంథకర్త పెట్టుకొనెడు మాఱు పేరు.

**pen'nant,** (పెనంట్) *n.* 1) a flag, usually long and tapering, used on ships for signalling or identification, or as a school banner, చిన్న ధ్వజం లేక టెక్కెం. 2) a flag taken as an emblem of superiority or success, especially in an athletic contest, ఆధిక్యమును లేక విజయమును సూచించు జెండా చిహ్నం. 3) a line at the end of the stem of certain musical notes; hook, కొన్ని సంగీత విధాన నిర్దేశములకు చివర గీచు గీత.

**pen'nate, pen'nated,** (పెనేట్, పెనేటిడ్) *a.* having wings; having feathers, ఱెక్కలు గల.

**pen'ni-form,** (పెనిఫామ్) *a.* a contour feather of a bird, as distinguished from a down feather or plume, ఈకవంటి రూపంగల.

**pen'niless,** (పెనిలెస్) *a.* without a cent of money; very poor, డబ్బులేని, బీదయైన.

**pen'non,** (పెనన్) *n.* 1) a long, usually triangular or swallow-tailed flag originally carried on the lance of a knight, a small flag, చిన్న ధ్వజం, టెక్కెం. 2) wing, ఱెక్క.

**pen'ny,** ★★ (పెని) *n.* 1) a copper coin of the United States and Canada; cent. 100 pennies = 1 dollar, షిల్లింగులో పండ్రెండవ భాగం వెలగల ఒక నాణెం. 2) a bronze coin used in Great Britain, formerly equal to ½ of a shilling and since 1971 equal to $1/100$ of a pound, ½ షిల్లింగు విలువ గల కంచు నాణెం. 3) a unit of measurement of the length of nails, మేకులను కొలచు కొలత ప్రమాణం. Penny wise and pound foolish = దమ్మిడీలకు లోభించి రూపాయలు విరజిమ్ముట.

**pen'ny-roy'al,** (పెని రాయల్) *n.* 1) any one of various plants of the mint family, especially, వాసనగల ఒక విధమైన మూలిక. 2) a fragrant oil made from either plant, ఒక మొక్క నుంచి తీసిన సువాసన తైలం.

**pen'ny-weight,** (పెని వెయిట్) *n.* 24 grains or $1/20$ of an ounce in troy weight, తూనిక విశేషం.

**pen'ny-wise,** (పెని వైజ్) *a.* saving in regard to small sums, (పెద్ద నష్టములను విచారించక) స్వల్పములను గూర్చి జాగ్రత్తపడెడు.

**Pen'ny-worth,** (పెని వర్త్) *n.* 1) as much as can be bought for a penny, a penny's worth. en'sile, ఒక పెన్నీ వెలకు తగినంత. –*a.* 2) hanging, వ్రేలాడెడు.

**penol'ogy,** (పీనాలజి) *n.* 1) the science of the punishment and rehabilitation of criminals, నేరములకు తగిన దండన విధించే శాస్త్రం, శిక్షాస్మృతి. 2) the management of prisons, కారాగారంపై అధికారం, పెత్తనం.

**pense'e,** (పెన్సీ) *n.* a thought or reflection put in literary form, ఆలోచన.

**pensero'so,** (పెన్సరోసో) *a.* low spirits; sadness; tendency to be sad, melancholy, విచారంగల, మనోవ్యాకులం గల.

**pen'sile,** (పెన్సైల్) *a.* 1) hanging down; pendent, వ్రేలాడెడు. 2) building a hanging nest, వ్రేలాడు గూడును కట్టుట.

**pen'sion,** ★★★ (పెన్షన్) *n.* 1) a regular payment to a person of a specified sum of money which is not wages, చాలకాలం ఉద్యోగంచేసి విడిచిన పిమ్మట ఇచ్చు జీతం, భరణం, తౌజీ. –*vi.* 2) to give a pension to, ఉద్యోగం మాన్పించి భరణమిచ్చు.

**pen'sionary,** **(పెన్షనరి)** *a.* 1) consisting or of the nature of a pension, giving as pension, భరణంగా ఇవ్వబడెడు. 2) receiving pension, భరణం పుచ్చు కొనెడు. –*n.* 3) pensioner, భరణమును పొందినవాడు.

**pen'sioner,** ★★ **(పెన్షనర్)** *n.* 1) a person who receives a pension, ఉద్యోగం విడిచి భరణం పుచ్చుకొన్న వాడు. 2) a hireling; dependent, ఆశ్రితుడు, జీతమునకు ఉంచుకొనబడినవాడు. 3) a member of a bodyguard; attendant; retainer, రక్షక దళంలో ఒక సభ్యుడు, వెంట ఉండు సేవకుడు.

**pen'sive,** **(పెన్సివ్)** *a.*1) sad way, చింతగానున్న. 2) thoughtful in a sad way, విచారమును, ఆలోచనయు కూడియున్న. 3) melancholy, చింతను దెలిపెడు.

**pen'stock,** **(పెన్‌స్టాక్)** *n.* a channel for carrying water to a water wheel, నీటి యంత్రంవద్దకు కొనిపోయెడు నీటితో నిండిన తొట్టె.

**pent,** **(పెన్ట్)** *p.p. of p.n.* –*a.* closely confined; penned; shut, లోపలపెట్టి మూయబడిన.

**pentachord,** **(పెన్టాకార్డ్)** *n.*1) an instrument with five strings, పంచతారలు గల ఒక సంగీత జంత్రం. 2) a diatonic series of five tones, ఐదు కంఠ ధ్వనిగల ద్విశ్రేణి.

**pen'tagon,** **(పెంటగాన్)** *n.* a plane figure having five angles and five sides, పంచకోణాకారం, పంచభుజి.

**penta'gonal,** **(పెన్టాగనల్)** *a.* having five sides and five angles, పంచకోణ యుక్తమైన.

**pen'tam'eter,** **(పెన్టమీట(ర్))** *n.* poetry having five metrical feet or measures in each line. Eg: "A lit/tle learn/ing is/ a dan/ g'rous thing.", అయిదుగుణములు గల పాదం.

**pen-tateuch,** **(పెన్టచ్యూక్)** *n.* the first five books of the Old Testament: Genesis, Exodus, Leviticus, Numbers, and Deuteronomy, క్రైస్తవుల బైబిలులో మొదటి ఐదు కాండములు.

**pen'tecost,** **(పెన్టికోస్ట్)** *n.* the seventh Sunday after Easter; Whitsunday. Pentecost is a Christian festival in memory of the descent of the Holy Ghost upon the Apostles (in the Bible, Acts 2), యూదియా దేశస్థుల యొక్క పండుగ.

**pent-house,** **(పెన్ట్‌హౌస్)** *n.* 1) an apartment or house built on the top of a building, lean-to; a small roofed structure over an elevator shaft, in which the motor, pulley wheels, and other mechanisms, are housed, ఒక పంచపాళీ, తాళ్వారము, ఇంటికి చేర్చి కట్టిన సాల. 2) a sloping roof projecting from a building, as to shelter a door, ఒక భవనము నుంచి ఏటవాలుగా వెలువడిన వసారావంటి నిర్మాణం. 3) a shed with a sloping roof, attached to a building, ఏటవాలు కప్పుగల పంచపాళి. 4) any one of various structures like a sloping roof, such as a shed for the protection of besiegers or a covering formed of soldiers' shields held over their heads, ఒక పంచపాళి.

**pent'roof,** **(పెన్ట్‌రూఫ్)** *n.* a roof sloping in one direction only; shed roof, ఒంటి పెణక కప్పు.

**pe'nult, penu-l'tima,** **(పెనల్ట్, పెనల్టిమా)** *n.* the next to the last syllable in a word, ఉపధాక్షరం, ఉపాంత్యం.

**pen-ul'timate,** **(పెనల్టిమేట్)** *a.* next to the last, last but one, కడపటి దానికి ముందటి.

**pe-num'bra,** **(పెనమ్బ్ర)** *n.* 1) the partial shadow outside of the complete shadow formed by the sun or moon during an eclipse, కాంతి కిరణములలో ఒక భాగం మాత్రం పడనందున కలుగు నీడ. 2) the grayish outer part of a sunspot, సూర్యునిలో మచ్చల యొక్క బూడిద రంగులో ఉండు బయటి భాగం.

**pe-nu'rious,** **(పెన్యూరియస్)** *n.* 1) mean about spending or giving money; stingy, indigent, బీదయైన, దరిద్రపు. 2) miserly, లోభియైన, లోభత్వం దెలిపెడు.

**pen'ury,** **(పెన్యురి)** *n.* very great poverty; extreme want; destitution; indigence, extreme poverty, దారిద్ర్యం, లేమి.

**pen'wom'an,** **(పెన్‌ఉమన్)** *n.* a female writer, గ్రంథమును వ్రాయు స్త్రీ.

**pe'on,** **(పీఅన్)** *n.* 1) person doing work that requires little skill; unskilled worker, బంట్రోతు, జవాను, నౌకరు, భటుడు. 2) a native attendant or orderly, ప్రాంతీయుడైన సేవకుడు.

**peo'ple,** ★★★ **(పీపుల్)** *n.* 1) men, women, and children; human beings; persons (generally), జనం, జనులు, ప్రజలు, లోకులు. 2) a body of persons composing a tribe, race, or nation, community, తెగ, జాతి. 3) subjects, ఒకనితో సంబంధించిన జనం, (ఒక రాజు యొక్క) ఏలుబడిలోని జనకోటి, ప్రజ. 4) populace, సామాన్యజనం. 5) persons of a place, class, or group, ఒక స్థలంలో నివసించు ఒకే వర్గమునకు చెందిన ప్రజలు. 6) persons in relation to a superior, ఆధిక్యత కలవారు కాక సామాన్య జనులు. 7) family; relatives, కుటుంబము, బంధువులు. 8) ancestors, వంశపూర్వీకులు. 9) a species or other group of animals, ఒక జాతికి చెందిన ప్రత్యేక జంతువులు. Eg. the monkey people. –*vt.* 10) to fill with people; populate, ప్రజలతో నిండించు, నివాసస్థులతో నింపు. 11) to constitute the population of (a country or other area); inhabit, ఒక జాతి ప్రజలచే నింపు లేక నివాసులను చేయు.

**peot'omy,** (పొయోటొమి) *n.* the amputation of the penis, శిశ్నచ్ఛేదం చేయుట.

**pep'per,** ★ (పెప(ర్)) *n.* 1) a seasoning with a hot, spicy taste used for soups, meats, vegetables, and other foods, మిరియం, మిరియములు. Long p. = పిప్పళ్ళు. –*vt.* 2) to sprinkle with pepper, మిరియపు పొడి చల్లు, మిరియము పెట్టు. 3) to pelt thoroughly, గంట్లుపడునట్లుకొట్టు.

**pep'per-corn',** (పెప(ర్)కార్న్) *n.* 1) one of the dried berries or fruits that are ground up to make pepper, మిరియపు గింజ. 2) a small, tight knob of curled hair, వంకరలు తిరిగిన జుట్టు యొక్క జడగట్టిన కుచ్చు.

**pep'permint,** (పెపర్‌మింట్) *n.* 1) a herb grown for its aromatic, pungent essential oil that is used in medicine and in candy. It belongs to the mint family, వాసనగల ఒక మొక్కయు దాని ద్రావకమును, పుదీనా ద్రావకం. 2) a candy flavored with oil of peppermint, పిప్పరమెంటు (పొదినా) నూనెతో సువాసనపరచబడిన తియ్యని వంట పదార్థం. Indian p = హిందూదేశపు పుదీనా చెట్టు.

**pep'pery,** (పెపరి) *a.*1) full of pepper; like pepper, pungent, hot, మిరియంవంటి, కారమైన, తీక్షణ మైన. 2) hot-tempered, having a hot temper; easily made angry, కోపిష్ఠియైన.

**pep'sin,** (పెప్సిన్) *n.* an enzyme in the gastric juice of the stomach that helps to digest meat, eggs, cheese, and other proteins, కాలకమను మాంసకృత్తులను జీర్ణం చేయు ఎంజైము (జీర్ణరసం).

**pep'tic,** (పెప్టిక్) *a.* 1) having to do with or promoting digestion; digestive, జీర్ణకారియైన. 2) of, having to do with, or secreting pepsin, జీర్ణకారియైన. పెప్సిన్ అను జీర్ణ రసమును స్రవింపచేయు లేక పెప్సిన్ యొక్క, పెప్సిన్‌కు సంబంధించిన. –*n.*3) a substance promoting digestion, జీర్ణకారియైన జీర్ణరసం.

**pep'tics,** (పెప్టిక్స్) *n.* sing. the science or systematic study of digestion of food and digestive enzymes, జీర్ణమును గూర్చిన శాస్త్రం.

**per,** ★★★ (ప(ర్)) prep. 1) through, ద్వారా, గుండా. 2) for, వల్ల. 3) for, కి, కు. to p. annum = సంవత్సర మొకటింటికి, Per cent (centum) = నూటికి.

**per-ad-ven'ture,** (పరడ్వెన్చ(ర్)) *adv.* uncertainty; doubt; chance; question, perhaps, ఒకవేళ, దైవ వశం.

**per-am'bulate,** (పర్యాంబ్యులేట్) *vt.* 1) to walk through, travel over, చుట్టనుతిరుగు. –*vi.*2) stroll, to walk or travel about; stroll, సంచరించు, తిరుగు.

**per-am'bu-la'tion,** (పర్యాంబ్యులేషన్) *n.* walking about, traversing, చుట్టును తిరుగుట.

**per-am'bu-la'tor,** (పర్యాంబులేటర్) *n.* 1) a small carriage in which a baby is pushed about; pram, త్రోపుడుబండి. 2) one who perambulates, త్రోపుడు బండిలో తిరుగువాడు. 3) instrument for measuring distances by clocking the number of revolutions of a wheel rolled over the ground, formerly used in surveying, ఒక చక్రము నేలపై ఎన్ని చుట్లు తిరిగి ప్రయాణం చేసినదో తెలుపుట ద్వారా ప్రయాణం చేసిన దూరమును నిర్ణయించు పరికరం (మీటరు).

**per-ceivable,** (పర్సీవబల్) *a.* that can be perceived; perceptible, కనుగొనదగిన, తెలిసికొనదగిన.

**per'ceive,** ★★ (పర్సీవ్) *vt.* to be aware of through the senses; see, hear, taste, smell, or feel, తెలిసికొను, గ్రహించు, కనుగొను.

**per-cent,** ★★★ (పర్‌సెంట్) *n.* hundredths; parts in each hundred. Five per cent is 5 of each 100, or 5/100 of the whole. Five per cent of 40 is 2, శతవిభాగం, శతాంశం.

**per-cent'age,** ★★ (పర్సెంటేజ్) *n.* 1) a rate or proportion of each hundred; part of each hundred, నూటికింతయని నిర్ణయింపబడు సంఖ్య. నూటికి అయ్యెడు వంతు, డోకడా. 2) a part or proportion, భాగం లేక అనుపాతం. 3) an allowance, commission, discount, rate of interest, or other share, figured by percent, భత్యం, కమీషన్, డిస్కౌంట్, వడ్డీరేటు మొదలగునవి సూచించెడు శాతం అను వర్గీకరణం.

**per-cept,** (పర్సెప్ట్) *n.* 1) that which is perceived, గోచరమైనది. 2) the understanding that is the result of perceiving, చూచుట ద్వారా గ్రహించుట, దృష్టి గ్రహణం.

**per-cep'ti-bil'ity,** (పర్సెప్టిబిలిటి) *n.* the fact, quality, or state of being perceptible, గోచరత్వం.

**per-cep'tible,** (పర్సెప్టిబల్) *a.* cognizable, that can be perceived; observable; appreciable, తెలిపెడు, అగపడెడు.

**per-cep'tibly,** (పర్సెప్టిబ్లీ) *adv.* perceivably, తెలియునట్లుగా, స్పష్టంగా.

**per-cep'tion,** ★★ (పర్సెప్షన్) *n.* 1) the act of perceiving, knowledge, జ్ఞానం, తెలిసికొనుట. 2) the power of perceiving, గ్రహించు సామర్థ్యం. 3) understanding that is the result of perceiving; percept, చూపు ద్వారా విషయగ్రహణం. 4) (Psychology) the study of the complex process by which patterns of environmental energies become known as objects, events, people, and other aspects of the world, పరిసరశక్తుల మనోజ్ఞాన గ్రహణం.

**per-cep'tive,** (పర్సెప్టివ్) *a.* having to do with perception, తెలిసికొనెడు, గ్రహణశక్తిగల.

**perch,** (పాచ్) *vt.* 1) sit, roost, (పక్షి) కూర్చుండు లేక వ్రా(వా)లు. 2) to alight and rest; sit, place, కూర్చుండబెట్టు. 3) to sit rather high, ఎత్తైన ప్రదేశంలో కూర్చుండు. –*n.* 4) a bar, branch, or anything else on which a bird can come to rest, a roost, పక్షులు కూర్చుండుటకు పెట్టియుండుకొయ్య. 5) a rather high place or position, ఎత్తైన ప్రదేశం లేక స్థితి. 6) a pole connecting the front and rear running parts in a wagon, ఒక బండిలో వెనుక ముందు చలించు భాగాలను కలిపే కఱ్ఱ. 7) a measure of length equal to 5½ yards or 5.0292 meters, 5½ గజములకు సమానమైన దూరమును తెలుపు కొలత ప్రమాణం. 8) a genus of fresh water fishes, ఒక జాతి మంచినీటి చేప.

**per-chance',** (పెర్‌చాన్స్) *adv.* 1) perhaps; it may be; by chance, ఒకవేళ కాబోలు, దైవవశమున. 2) by any chance; accidentally, అదృష్టవశమున.

**per-cep'ient,** (పసెపియంట్) *a.* గ్రహించెడు. –*n.* గ్రహణశక్తి కలది లేక కలవాడు.

**perclose',** (పెర్‌క్లోజ్) *n.* an enclosed place, ఆవరణ.

**per'colate,** (పెర్‌కోలేట్) *vt.* 1) to filter through; permeate, strain, వడియగట్టు. 2) to cause (a liquid or particles) to pass through; filter; sift, ఒక ద్రవం సన్నని చిల్లుల గుండా క్రిందకు చేరుకొను. 3) to make (coffee) in a percolator, ఒక చిల్లుల పాత్రద్వారా ఇంకొక పాత్రలోనికి (కాఫీ) దిగు. –*vi.* 4) to drip or drain through small holes or spaces, వడియు, రంధ్రముల ద్వారా పోవు.

**per'co-lation,** (పెర్‌కొలేషన్) *n.* the act or process of percolating, వడియగట్టుట, రంధ్రముల ద్వారా పోవుట.

**per-co-lator,** (పెర్‌కొలేటర్) *n.* a kind of coffeepot in which boiling water drains over and over again through an upper section containing ground coffee, వడియగట్టు సాధనం.

**percur'rent,** (పెర్‌కరెంట్) *n.* running through the entire length, as the midrib of a leaf, అంతపొడువునా ప్రవహించు.

**per-cuss',** (పెర్‌కస్) *vt.* to tap or strike gently with the finger or a small hammer, as in medical diagnosis or treatment, బలంతో తాకు, నెమ్మదిగా వైద్య పరీక్షలోవలె వేలితో లేక చిన్న సుత్తితో తట్టు.

**per-cus'sion,** (పెర్‌కషన్) *n.* 1) the striking of one body against another with force; stroke; blow, దెబ్బ, బలంతో తాకుట. 2) (Music) the striking of percussion instruments to produce tones, కొట్టి శబ్దం తెప్పించు వాయిద్యములచే వివిధ ధ్వనులను ఉత్పత్తిచేయు.

**per'cuss'ive,** (పెర్‌కసివ్) *a.* of, having to do with, or characterized by percussion, బలంతో తాకెడు, దెబ్బకొట్టెడు.

**per-di'tion,** (పడిషన్) *n.* 1) the loss of one's soul or of the joys of heaven; final spiritual ruin; damnation, hell, నరకం, అధోగతి. 2) utter loss or destruction; complete ruin, నాశం, చేటు.

**per-du',** (పడు) *n.* hidden away; out of sight; concealed, దాగియున్నవాడు.

**per-dur'able,** (పెర్‌డ్యూరబల్) *a.* everlasting; imperishable; permanent, శాశ్వతమైన, నిరంతరమైన.

**per'egri-nate,** (పరెగ్రినేట్) *vi.* to travel around; journey, దేశాటనం చేయు, సంచరించు.

**per-egri-na'tion,** (పరెగ్రినేషన్) *n.* the act or fact of peregrinating; journeying, దేశాటనం, దేశం తిరుగుట.

**per-emptorily,** (పరెంప్టరిలి) *adv.* decisively, ఖండితంగా, దృఢంగా.

**per'emptoriness,** (పరెంప్టరినెస్) *n.* leaving no choice; decisive; final; absolute; conclusive, ఖండితం, నిశ్చితత్వం, దృఢత్వం,ఆవశ్యకత.

**per-emptory,** (పరెంప్టరి) *a.* 1) positive, absolute, precluding debate, ఖండితమైన,దృఢంగా చెప్ప బడిన. 2) allowing no denial or refusal, అనంగీకారమును నిరాకరించుటను అనుమతినివ్వకపోవు. 3) imperious; positive; dictatorial, అధికారయుతమైన, ఆజ్ఞా బద్ధమైన.

**per-en'nial,** (పరెన్నియల్) *a.* lasting through the whole year, perpetual, అన్ని ఋతువులలో నుండెడు, శాశ్వతమైన, ఎప్పుడు ఉండెడు.

**per-en'nity,** (పెరెన్నిటి) *n.* శాశ్వతత్వం.

**per'fect,** ★★★ (పర్‌ఫెక్ట్) *a.* 1) having no faults; not spoiled at any point; without defect, complete, faultless, entire, sound, pure, సంపూర్ణమైన, కొఱతలేని, అక్షతమైన. 2) completely skilled, expert, పారంగతుడైన. 3) thoroughly learned or acquired, సంపూర్తిగా నేర్చుకొనిన. 4) entire, utter, total, సంపూర్తి. 5) pure, unmixed, unalloyed, స్వచ్ఛమైన, కల్తీలేని. 6) (Grammar) showing an action or event completed at the time of speaking or at the time spoken of, మాట్లాడు సమయమునకు పనిపూర్తి అయి ఉండిన. 7) (Mathematics) (of a whole number) equal to the sum of its divisors, పూర్ణ సంఖ్యకు చెందిన. –*vt.* 8) to make perfect; remove all faults from; add the finishing touches to; improve, (పఫెక్ట్) పరిపూర్ణత కలుగజేయు. 9) to carry through; complete; finish, కొనసాగించు, పూర్తిచేయు. 10) a verb form or verb phrase in the perfect tense, క్రియాపద సమూహంలో పరిపూర్ణమైన క్రియా రూపం, 'Have eaten' is the perfect tense of eat.

**per'fecter,** **(పెర్‌ఫెక్టర్(ర్))** *n.* somebody who brings or has achieved something to a developed or completed stage, పరిపూర్ణ స్థితికి దెచ్చువాడు.

**per-fecti-bil'ity,** **(పెర్‌ఫెక్టిబిలిటి)** *n.* capability of becoming, or being made, perfect, పరిపూర్ణత పొందగల స్థితి.

**per-fecti'ble,** **(పెర్‌ఫెక్టిబల్)** *a.*capable of becoming or being made perfect, able to attain perfection, బాగుచేయదగిన.

**per-fection,** ★ **(పెర్‌ఫెక్షన్)** *n.* 1) perfect condition; faultless quality; highest excellence. completeness, సంపూర్ణత, లోపరహితత్వం. 2) maturity, పరిపక్వం. 3) completion, సమాప్తి. 4) a perfect person or thing, పరిపూర్ణ వ్యక్తి లేక విషయం. 5) the act or process of making complete or perfect, పరిపూర్ణత, పరిపూర్ణం చేయుట. 6) a quality, trait, or accomplishment, of a high degree of excellence, ఉన్నత శ్రేణికి చెందిన గుణం, చిహ్నం లేక కృత్యం. 7) the highest or most perfect degree of a quality or trait, అత్యుత్త పరిపూర్ణత లేక చిహ్నం.

**per-fect'ive,** **(పెర్‌ఫెక్టివ్)** *a.*1) tending to make perfect or complete, సంపూర్ణస్థితికి దెచ్చెడు, లోపములు పూర్తి చేసెడు. 2) (grammar) (in some languages) designating or having to do with an aspect of the verb that expresses completion or perfectness, action, సంపూర్ణ క్రియ.

**per'fectness,** **(పెర్‌ఫెక్ట్‌నెస్)** *n.* the state or quality of being perfect, completeness, సంపూర్ణత్వం, పరిపూర్ణత్వం.

**per'fectly,** ★★★ **(పెర్‌ఫిక్ట్‌లీ)** *adv.* in a perfect manner or degree, fully or faultlessly, completely or thoroughly, with utmost exactness, entirely, సంపూర్ణంగా లోపంలేకుండ పూర్తిగా, నిశ్శేషంగా.

**per-fer'vid,** **(పాఫెర్విడ్)** *a.* very fervid, very ardent, పట్టుదలగల, మిక్కిలి మనఃపూర్వకమైన.

**per-fid'ious,** **(పెర్ఫిడియస్)** *adj.* deliberately faithless, treacherous, విశ్వాసఘాతకుడైన, వంచనచేసెడు.

**per-fid'iously,** **(పెర్ఫిడియస్‌లి)** *adv.* deliberately faithless, treacherous, విశ్వాసఘాతంగా, ద్రోహచింతతో.

**per-fid'iousness,** **(పార్ఫిడియస్‌నెస్)** *n.* విశ్వాసఘాతుకత్వము, నమ్మక ద్రోహం.

**per'-fidy,** **(పార్ఫిడి)** *n.* 1) a breaking of faith; base treachery; being false to a trust, విశ్వాస ఘాతుకం, వంచన. 2) treachery, నమ్మిన వారిని ద్రోహం చేయుట.

**per'forate,** **(ఫర్ఫరేట్)** *vt.* 1) to make a hole or holes through; bore or punch through, as with a sharp instrument; pierce, bore through, తొలుచు, బెజ్జంచేయు, రంధ్రములుచేయు. 2) to make a hole or holes into; bore into, రంధ్రం లేక రంధ్రములు చేయు. 3) to make a row or rows of holes through, వరుస లేక వరుసలలో రంధ్రములు చేయు.

**per-fo-ra'tion,** **(పర్ఫరేషన్)** *n.* 1) the act of making a hole, a hole bored or punched through or into something, రంధ్రం చేయుట. 2) hole, బెజ్జం, రంధ్రం. 3) the condition of being perforated, రంధ్రం చేయుట.

**per-forative,** **(పర్ఫరేటివ్)** *a.* something which makes a hole, రంధ్రం చేయగల.

**per'fo-ra'tor,** **(ఫర్ఫరేట(ర్))** *n.* an instrument that bores holes or perforates, రంధ్రంచేయు పనిముట్టు.

**per-force',** **(పర్ఫోర్స్)** *adv.* 1) by force, బలాత్కారంగా, నిర్బంధంగా. 2) by necessity, necessarily, అవసరార్థం, తప్పక.

**per-form',** ★★★ **(పర్ఫామ్)** *vt.* 1) to do, go through and finish, accomplish, do, execute, చేయు, నెరవేర్చు, అనుష్ఠించు. 2) to put into effect, carry out, fulfill, నిర్వహించు, నెరవేర్చు. 3) to go through, render, ఒకదాని గుండా వెడలు, ఒక విషయమును చదివి తెలుసుకొను. –*vi.* 4) act in a drama, నాటకమందు వేషంధరించి నటించు. 5) sing, పాడు. 6) to achieve some knowledge or do a thing, ఏదేని విద్య కార్యం మొ.వి. చేయు. 7) to carry out a command, promise, or undertaking, ఆజ్ఞను పాటించు, వాగ్దానం చేయు, పనిని నిర్వహించుటకు తలపెట్టు.

> **NOTE :** The words perform, execute and discharge mean to put something into effect perform suggets carrying out a process. eg : A surgeon perfoms an operation. Execute suggests carrying out of an order or plan. eg : The nurse executed the doctor's orders) Discharge suggests carrying out a duty eg : She gave a party to discharge her social obligations.

**per-form-ance,** ★★★ **(ఫర్ఫామెన్స్)** *n.* 1) the act of carrying out, doing; performing, execution, చేయుట, నెఱవేర్చుట, చేత, అనుష్ఠానం. 2) deed, action, work, పని, కృత్యం, కార్యం, కర్మ. 3) to enact a drama, నాటకమాడుట. 4) feat, అద్భుత కృత్యం. 5) the act or manner of performing on a musical instrument, in a play, or otherwise before an audience, సంగీత వాయిద్యమును వాయించుట. 6) the power or ability to perform, (వాయిద్యమును) వాయించుట, (పనిని) నిర్వహిం చుట.

**per-form'er,** ★ **(ఫర్ఫార్మర్)** *n.* 1) a person who performs, especially one who performs for the entertainment of others, one who performs, చేయువాడు, నెఱవేర్చువాడు. 2) actor, నటుడు, నాటకమాడువాడు. 3) a songster, పాటకుడు. 4) one who exhibits his skill, ఏదేని విద్య చేయువాడు. 5) actor, పాత్ర.

**per'fume,** ★ **(పెర్ఫ్యూమ్)** *n.*1) aroma, సువాసన, పరిమళం. పరిమళ ద్రవ్యము, a liquid having the sweet smell of flowers, fragrant wood, or the like, made from natural or synthetic oils, scent; చక్కని వాసన, a sweet smell. *–vt.* పరిమళింపజేయు, పరిమళ ద్రవ్యము చేర్చు, scent; ఒక దానికి చక్కని వాసన కల్పించు, to give a sweet smell to, fill with sweet odor; చక్కని వాసననిచ్చు ద్రవ్యమును పోయు, to put a sweetsmelling liquid on.

**per-fu'mer, (పెర్ఫ్యూమర్)** *n.* 1) a manufacturer or seller of scents, పరిమళ ద్రవ్యములు చేయు లేక అమ్మువాడు, బుక్కావాడు. 2) a substance which gives scent, సువాసన కలుగజేయునది.

**per-fum'ery, (పెర్ఫ్యూమరి)** *n.* 1) a perfume, scents, పరిమళ ద్రవ్యములు. 2) the business of making or selling perfumes, పరిమళ ద్రవ్యములను చేయుట, సువాసన ద్రవ్యములు తయారుచేయుట, వ్యాపారం చేయుట.

**per-func'torily, (పెర్ఫన్క్టరిలి)** *adv.* 1) without any attentiveness, అశ్రద్ధగా. 2) carelessly, ఉపేక్షతో.

**per-func-tor, (పెర్ఫన్క్ట(ర్))** *a.* 1) half-hearted, శ్రద్ధలేని. 2) careless, indifferent, ఉపేక్షగల.

**per-func'tory, (పెర్ఫన్క్టరి)** *a.* 1) careless, indifferent, half-hearted, done merely to get rid of a duty, వెట్టిపనిగా చేయునట్టి, శ్రద్ధలేని, ఉపేక్షగల, పూచీతీర్చుకొనటకుమాత్రము చేసెడు. 2) acting in a perfunctory way, merely to get rid of a duty or matter, ఒక విధిని ఎగగొట్టుటకై చేయు శ్రద్ధలేని పని.

***synonyms :*** automatic, hurried, routine
***antonyms :*** cordial, earnest, elaborate.

**perfuse, (పెర్ఫ్యూజ్)** *vt.* 1) to sprinkle (water), (నీళ్ళు) చిలకరించు. 2) to pass a substance through, ఒక వస్తువు ద్వారా ద్రవమును వ్యాపింపచేయు. 3) to overspread, as with color or moisture, suffuse, రంగు, చెమ్మలతో మొత్తం వ్యాపించునట్లు చేయు. 4) to introduce a liquid into tissue or an organ by circulating through blood vessels or other channels within the body, శరీరంలోనికి ద్రవమును ఇంజక్షన్ ద్వారా పంపి వ్యాపింపచేయు.

**per-fu'sion, (పెర్ఫ్యూజన్)** *n.* the action of perfusing, చల్లుట, కాఱుట.

**pergame'nous, (పెర్గామెనస్)** *a.* thin, పలుచని.

**per-haps', ★★★ (ఫర్హ్యాప్స్)** *adv.* 1) by chance, కాబోలు. 2) it may be, ఒకవేళ. 3) may be, ఏమో. 4) possibly, బహుశ.

**per'iapt, (పెర్యాప్ట్)** *n.* an amulet, worn to protect the wearer from harm, a charm, తాయెత్తు, కవచం.

**per'iastron, (పెరియాస్ట్రాన్)** *n.* (astro) the point in their orbits at which the two components of a double star come closest to each other, తారానీచం.

**peri-car'dium, (పెరికార్డియం)** *n.* the membranous sac enclosing the heart, హృదయంమీది పొర.

**per'icarp, (పెరికార్ప్)** *n.* 1) the covering of the seed, the walls of a ripened ovary or fruit of a flowering plant, vessel, విత్తనంపై పొర. 2) the seed-vessel, బీజకోశం.

**per'i-cra'nium, (పెరిక్రానియం)** *n.* the membrane covering the bones of the skull; external periosteum of the cranium, కపాలంపై పొర.

**per'igee, (పెరిజీ)** *n.* (astro.) the point closest to the earth in the orbit of the moon or any other earth satellite, భూమినీచం.

**perihe'lion, (పరిహేలియన్)** *n.* (astro.) the point closest to the sun in the orbit of a planet, comet or other heavenly body, రవినీచం.

**per'il, (పెరిల్)** *n.* 1) the chance of harm, loss, or destruction; danger, అపాయం, గండం, ఆపద. *–vt.* 2) risk, అపాయంలో బెట్టు.

***synonyms :*** hazard, menace, risk.
***antonyms :*** advantage, safety, security.

**per'ilous, (పెరిలస్)** *a.* dangerous, risky, full of peril, అపాయమైన, ఆపత్కరమైన.

**per-im'eter, (పెరిమీటర్)** *n.* 1) the outer boundary of a figure or area, చుట్టుకొలత, కైవారం. 2) the outer line or edge of an area or object, బయటి అంచు లేక ప్రదేశం. 3) an instrument for measuring the field of vision and determining visual power at different points on the retina, కంటి రెటీనాపై పడు కాంతి కిరణముల యొక్క దృగ్గోచర సామర్థ్యమును నిర్ణయించుటకు వాడు పరికరం.

**period, ★★★ (పిరియడ్)** *n.* 1) a portion of time having certain features or conditions, time, సమయం, కాలం. 2) age, epoch, అంతరవం, అవధి, యుగం. 3) cycle, కాలచక్రం. 4) proper season, నియమితకాలం. 5) a certain series of years, కొన్ని సంవత్సరముల వరుస. 6) a portion of a game during which there is actual play, క్రీడ యథార్థంగా జరుగు కాలపరిమితి. 7) the time needed for a disease to run its course, జబ్బు పూర్తిగా తగ్గుట కొఱకు తీసుకొను కాలము. 8) an end, termination, final stage, ముగింపు, సమాప్తం. 9) a full stop, వాక్యం యొక్క ముగింపు, పూర్ణ వాక్యం, పూర్ణవాక్యాంత మందు వేయు గుఱుతు, చుక్క. 10) end, అవసానం, తుద. 11) limit, హద్దు. 12) one of the subdivisions of a geological era. A period is divided into epochs, భూమిపై గడచిన కాలం. 13) the time of menstruating; menstruation, స్త్రీ యొక్క రజోకాలమునకు మధ్యగల కాలం. 14) (Physics) the interval of time between the recurrence of

like phases in a vibration or other periodic motion or phenomenon, ఒకే రకమైన ఆవర్తనములు జరుగుటకు పట్టుకాలం. 15) (chemistry) a horizontal row of elements having consecutive atomic numbers in the periodic table, ఆవర్తన పట్టికలో వరుస అణుసంఖ్యలు కలిగిన మూలకముల వరుస. 16) (mathematics) a digit or a group of digits set off by commas, కామాలతో విడదీయబడి ఉన్న పెద్ద సంఖ్య. Eg: In 6,527,308 there are three periods, 6 being the millions period and 527 the thousands period.

**per'i-od'ic, pe'ri-odi'cal, (పీరియోడిక్, పీరియోడికల్)** *a.* 1) occurring, appearing, or done again and again at regular intervals, recurring, నియమిత కాలాలలో వచ్చెడు కాలక్రమం చొప్పున సంభవించెడు. 2) happening every now and then, అప్పుడప్పుడూ జరిగే. 3) of or having to do with a period, ఆవర్తనం యొక్క లేక సంబంధించిన. 4) expressed in formal or complete sentences, పూర్తి లేక ప్రమాణ వాక్యములలో చెప్పబడిన. *–n.* నియమిత కాలంలో ప్రచురింపబడు పత్రిక. p. classification = ఆవర్తక సంవిభాగం. p. time of a heavenly body = పిండ భగణకాలం.

**pe'ri'odically, (పీరియోడికలి)** *adv.* 1) at regular intervals, నియమిత కాలంలో. 2) at stated periods, కొంతకాలమున కొకసారి.

**pe'rio-dic'ity, (పిరియోడిసిటి)** *n.* 1) periodic character; tendency to happen at regular intervals, కొంతకాలమున కొకసారి సంభవించుట, నియమిత కాలములలో జరుగుట. 2) (electricity) frequency of alternation, మార్పు యొక్క ఆవర్తనం. 3) the tendency of elements having similar positions in the periodic table to have similar properties, ఆవర్తన పట్టికలో ఒకే రకమైన స్థానంలోగల మూలకములు ఒకే ధర్మములను చూపు గుణం.

**perio'tic, (పెరియోటిక్)** *a.* 1) surrounding the inner ear, చెవిలోపలిభాగం చుట్టునుగల. 2) of or having to do with certain bones or bony elements of the skull that form a protective capsule for the internal ear, లోపలికి చెవికి సంబంధించి కొన్ని ఎముకలు లేక ఎముకల వంటి ఏర్పాటుతో రక్షణ కవచము ఏర్పాటుకు సంబంధించిన.

**per'i-patet'ic, (పెరిపటెటిక్)** *a.* having to do with the philosophy of Aristotle, Greek philosopher, who taught while walking; Aristotelian, వచ్చుచు, పోవుచున్న.

**pe-riphery, (పెరిఫరి)** *n.* 1) circumference, an outside boundary, కైవారం, మండలపు చుట్టుకొలత. 2) (geometry) the circumference of a circle or other closed curve, వృత్తములే ఇతర మూసుకొను క్షేత్రం యొక్క పరిధి. 3) (anatomy) the region in which nerves end, నాడుల చివరి క్షేత్రం.

**per'i-phrase, pe-riph'rasis, (పరిఫ్రేజ్, పరిఫ్రేసిస్)** *n.*1) a roundabout way of speaking or writing, వాగ్బాహుళ్యం. 2) circumulocution, పెంచి చెప్పుట, డొంకతిరుగుడుగా చెప్పుట.

**per'iphras'tic'-al, (పరిఫ్రాస్టికల్)** *a.*circumlocutory, బాహుళ్యంగా చెప్పెడు, డొంక తిరుగుడుగా చెప్పెడు.

**peri-satur'mum, (పరిశాటర్‌మమ్)** *n.*(astro.)శని నీచం.

**pe'riplus, (పెరిప్లస్)** *n.* circumnavigation, నావయానం.

**per'ish, (పెరిష్)** *vi.* to be destroyed; die, చచ్చు, నశించు, క్షయించు.

**per'ishable, (పెరిషబల్)** *a.* mortal, liable to spoil or decay, నశించెడు, శాశ్వతంకాని, అనిత్యమైన.

**per'ishableness, (పెరిషబల్‌నెస్)** *n.* liable to spoil or decay, వినాశత్వం.

**peristyle, (పెరిస్టైల్)** *n.* a row of columns surrounding a building, court, or the like, ఇంటిచుట్టు ఉండెడు స్తంభముల వరుస.

**per'ito-ne'um, (పెరిటోనియం)** *n.* the thin membrane that lines the walls of the abdomen and covers the organs in it, ఆంత్రవేష్టనం.

**per'iwig, (పెరివిగ్)** *n.* a wig, especially of the kind worn by men in the 1600's and 1700's, periwig, మాఋ వెంట్రుకల కుళ్ళాయి, అబద్ధపుకొప్పు, సవరం.

**per'i-win'kle, (పెరివింకల్)** *n.* 1) a sea snail with a thick, cone-shaped, spiral shell, used for food in Europe, ఒక విధమైన నత్తగుల్ల. 2) a low, trailing evergreen plant with blue, white, or purplish flowers, తక్కువ ఎత్తులో ప్రాకే నీలం, తెలుపు, ఎరుపు రంగుల పూలు గల మొక్క.

**per'jure, (పర్జూర్)** *vt.* 1) (used reflexively) to make (oneself) guilty of perjury, అసత్యం చేయు. 2) for swear, ప్రమాణం చేసి అబద్ధంచెప్పు.

**perjured, (పర్జూర్డ్)** *a.* guilty of perjury, తప్పు సత్యంచేసిన, ప్రమాణంచేసి అబద్ధం చెప్పిన.

**per'jurer, (పరూరర్)** *n.* one guilty of perjury, తప్పుడు సత్యం చేసినవాడు, ప్రమాణం చేసి అబద్ధం చెప్పిన వాడు.

**per-jurious, per'jurous, (పర్జూరస్)** *a.* guilty of perjury, తప్పు సత్యం చేసిన, తప్పు సత్యం సంబంధమైన.

**per'jury, (పర్జురి)** *n.* the act or crime of swearing that something is true which one knows to be false, or of withholding testimony while under oath, అసత్యం, అప్రమాణం, ప్రమాణం చేసి అబద్ధం చెప్పిన నేరం.

**perk, (పర్క్)** *vi.* 1) to raise smartly or briskly, నిక్కు. *–vt.* 2) erect, నిక్క బొడుచు.

**perk'y, (పర్కీ)** *a.* smart; brisk; saucy, pert, హొయలుగానున్న, ఉల్లాసంగల.

**per'manency,** **(పామనెన్సీ)** *n.* 1) a permanent person, thing, or position, durability, lastingness, perpetuity, స్థిరత, స్థిరం, నిలుకడ, శాశ్వతత్వం. 2) the condition of being permanent; lasting quality or condition, శాశ్వతమైన స్థితిగల.

**per'manent,** ★★★ **(పెర్మనెంట్)** *a.* 1) lasting, intended to last, not for a short time only, lasting, changeless, స్థిరమైన, నిలుకడయైన, శాశ్వతమైన, నిత్యమైన. 2) not temporary, పక్కా లేక ఖాయమైన.

**per'manently,** **(పెర్‌మనెంట్‌లి)** *adv.* everlastingly, స్థిరంగా, నిలుకడగా, శాశ్వతంగా.

**per-mea-bil'ity,** **(పెర్‌మియబిలిటి)** *n.* penetrability, చొరనిచ్చెడు గుణం.

**per'meable,** **(పెర్‌మియబల్)** *a.* penetrable, that can be permeated, allowing the passage or diffusion of liquids or gases through it, చొరనిచ్చెడు.

**per'meate,** **(పెర్‌మియేట్)** *vt.* 1) pass through the pores of, దూరుకొనిపోవు, చొరబడిపోవు, రంధ్రముల ద్వారాపోవు. 2) pervade, to spread through the whole of; pass through. – *vi.* to diffuse itself, అంతటను ప్రవేశించి వ్యాపించు.

**per'me-a'tion,** **(పెర్‌మియేషన్)** *n.* the act or fact of permeating, penetration, diffusion through, saturation, రంధ్రముల ద్వారా చొచ్చు కొని పోవుట.

**perme-a'tive,** **(పెర్‌మియేటివ్)** *a.* tending to permeate, చొరనిచ్చెడు.

**per-mis'sible,** **(పెర్మిసిబల్)** *a.* allowable, అనుమతి లేక ఉత్తరువీయ దగిన, ఒప్పదగిన.

**per-mis'sion,** ★★ **(పెర్‌మిషన్)** *n.* 1) a permitting; consent, సెలవు, అనుజ్ఞ. 2) leave, consent, authority, ఉత్తరువు, అనుమతి.

**per-mis'sive,** **(పెర్‌మిసివ్)** *a.* not forbidding; tending to permit; allowing, ఉత్తరువిచ్చెడు, అనుజ్ఞ నిచ్చెడు.

**per-mit,** ★★★ **(పెర్‌మిట్)** *vt.* 1) to allow (a person) to do something, give leave to, సెలవిచ్చు, ఉత్తరువిచ్చు. 2) allow, let, అనుమతి యిచ్చు, విడచు, ఒప్పు. 3) to let (something) be done or occur; authorize, అనుమతియిచ్చు. –*n.* 4) a formal written order giving permission to do something, leave, licence, అనుమతి, అనుజ్ఞ, ఉత్తరువు, సెలవు.

**per-mut'able,** **(పామ్యుటబల్)** *a.* 1) liable to change, changeable, పరస్పరం మార్పదగిన. 2) capable of being used in the place of each other, ఒకదానికి బయులు ఒకటి ఉపయోగించతగిన.

**per-mu-ta'tion,** **(పామ్యుటేషన్)** *n.* 1) interchange; a change from one state, position, order or form, to another, alteration, పరస్పరం మార్పు. 2) (Mathematics.) a changing of the order of a set of things; arranging in different orders, ఒక వరుస వస్తువుల క్రమమును మార్పు.

**per-mute',** **(పామ్యూట్)** *vt.* 1) to change, alter, ఒకటికి మఱియొకటి మార్పు, వరుసమార్పు. 2) (Mathematics) to change the order of (numbers, letters, or other symbols), subject to permutation, అక్షరముల, సంఖ్యల లేక ఇతర గుర్తుల వరుసను మార్పు.

**per-ni'cious,** **(పర్నిషస్)** *a.* 1) injurious, destructive, harmful, చెడ్డ, హానికరమైన, వినాశకరమైన. 2) that will destroy or ruin; causing great harm or damage; injurious, వినాశనం చెందించు నట్టి.

***synonyms :*** baneful, harmful, malicious
***antonyms :*** beneficial, inocuous, wholesome

**pe-ni'ciously,** **(పర్నిషస్‌లి)** *adv.* హానికరంగా, వినాశకరంగా.

**per-ni'ciousness,** **(పర్నిషస్‌నెస్)** *n.* that will destroy or ruin; causing great harm or damage; injurious, హానికరత్వం.

**pernoc-ta'tion,** **(పెర్నోక్టేషన్)** *n.* passing the night, a watch, భగవంతుని గూర్చి రాత్రి జాగరణ చేయుట.

**per'one,** **(పెరాన్)** *n.* a small bone of the leg, కాలి చిన్న యెముక.

**per'orate,** **(పెరొరేట్)** *vi.* 1) to make a formal conclusion to a speech, ప్రసంగం యొక్క ముగింపు వినిపించు. 2) to speak at length; make a speech; harangue, చాలాసేపు మాట్లాడు, ఉపన్యసించు.

**per'o-ration,** **(పెరారేషన్)** *n.* 1) the last part of an oration or discussion. It sums up what has been said and is usually delivered with considerable force, ప్రసంగంయొక్క ముగింపు మాటలు. 2) a rhetorical speech or passage, అలంకారయుక్తమైన ఉపన్యాసం లేక భాషణం.

**per'pen-dic'ular,** **(పెర్‌పెండిక్యుల(ర్))** *a.* 1) standing straight up, నిలువైన, నిలువుగా నున్న. 2) up- right, నీటి మట్టమునకు నిలువుగా నున్న. 3) very steep; precipitous, బాగా నిటారుగా ఉన్న. 4) at right angles. One line is perpendicular to another when it makes a square corner with another. The floor of a room is perpendicular to the side and parallel to the ceiling, లంబకోణంలోగల. –*n.* 5) a perpendicular line or plane, నిలువుగీటు. 6) an upright or erect position, నిటారైన లేక నిగుడుకొన్న స్థితి.

7) a steep or precipitous slope, బాగా నిటారైనవాలు. 8) an instrument or appliance for indicating the vertical line from any point, such as a plumb rule, ఏ బిందువు నుంచైనా నిటారు రేఖను తెలుపు పరికరం.

**per'pen'dic'ular'ity,** **(పెర్‌పెండిక్యులారిటి)** *n.* the position or direction at right angles to a given line, surface or plane, vertical or upright attitude or position, నిలువుగా నుండుట.

**per'pen-dic'u-lar'ly,** **(పెర్‌పెండిక్యులర్లీ)** *adv.* standing straight up; upright, నిలువుగా.

**per'petrate,** **(పెర్‌పిట్రేట్)** *vt.* commit, to do or commit (a crime, fraud, trick, or anything bad or foolish), (దుష్కృత్యం) చేయు, జరిపించు.

**per'pe-tra'tion,** **(పెర్‌పిట్రేషన్)** *n.* to commit (a crime or other harmful act), (నేరం) చేయుట, (నేరం) జరిగించుట.

**per-pe'tra'tor,** **(పెర్‌పిట్రేటర్)** *n.* to do or commit (a crime, fraud, trick, or anything bad or foolish), (నేరం లేక తప్పుపని) చేయువాడు.

**per-pet'ual,** **(పెర్‌పెచుఅల్)** *a.* 1) lasting forever; eternal, external, permanent, శాశ్వతమైన, నిత్యమైన. 2) unceasing, ఎడతెగని, నిరంతరమైన. 3) lasting throughout life, ceasing only at death, జీవిత పర్యంతం ఉండెడు. 4) never ceasing, continuous, అంతులేని, నిరంతర. 5) (horticulture) being in bloom more or less continuously throughout the year or the season, దాదాపు సంవత్సరమంతా పచ్చగా ఉండు.

**per-pet'ually,** **(పెర్‌పెచులీ)** *adv.*1) perpetuate, శాశ్వతంగా, ఎప్పటికిని. *vt.*2) immortalize, శాశ్వతంగా ఉండునట్లు చేయు, స్థిరపఱచు. –*a.* 3) lasting forever; eternal, శాశ్వతమైన.

**per-petu-a'tion,** **(పెర్‌పెచుయేషన్)** *n.* 1) making perpetual, preservation for ever, శాశ్వతమగునట్లు చేయుట. per-pe-tu'ity, *n.* 2) permanence, lastingness, eternity, స్థిరత, నిత్యత్వం, శాశ్వతత్వం. 3) endless time, eternity, శాశ్వతకాలం.

**per'pe-tu'ity,** **(పెర్‌పెచుయిటీ)** *n.* 1) the condition of being perpetual; existence forever, permanence, eternity; శాశ్వతం. 2) endless time, eternity; శాశ్వతానుభవం.

**per-plex',** **(పెర్‌ప్లెక్స్)** *vt.* 1) to trouble with doubt; puzzle; bewilder, కలవరపెట్టు, గందరగోళపెట్టు. 2) puzzle, confuse, సందేహంలో పెట్టు. 3) embarrass, చిక్కుచేయు.

**per-ple'xed,** **(పెర్‌ప్లెక్స్‌ట్)** *p.p.* bewildered; puzzled, కలవరపడిన.

**per-plex'edly,** **(పెర్‌ప్లెక్స్‌ట్‌లి)** *adv.* in a perplexed manner, కలవరంగా.

**per-plex'edness,** **(పెర్‌ప్లెక్సిడ్‌నెస్)** *n.* కలవరం.

**per-plex'ity,** **(పెర్‌ప్లెక్సిటి)** *n.* 1) a perplexed condition; confusion; being puzzled; not knowing what to do or how to act, కలవరం, సంభ్రమం. 2) doubt, puzzle, సంశయం. 3) complication, గందరగోళం,చిక్కు. 4) an entangled or confused state, చిక్కుకొన్న లేక తికమకపరచు సందర్భం.

**per-quisite,** **(పెర్‌క్విజిట్)** *n.* 1) anything received for work besides the regular pay, an extra allowance, జీతంకాక పైసెలవులకిచ్చునది. 2) something advantageous, specially belonging, లాభసాటియైనది, ప్రత్యేకంగా చెందినది. 3) a tip expected as a matter of course for doing one's job, వేరొకరి పనిచేసినందుకు లభించు చిన్న బహుమతి. 4) the income from any job, office, or other position, pay, wages, ఏదైనా ఉద్యోగం నుంచి, పని నుంచి వచ్చు ఆదాయం. 5) casual profits that come to the lord of a manor, in addition to his regular annual revenue, ఒక సంస్థాన ప్రభువుకు మామూళ్ళ ద్వారా లభించు అదనపు ఆదాయం.

**per-ry,** **(పెరి)** *n.* a beverage somewhat resembling hard cider, made from fermented pear juice, బేరికాయలతో చేసిన షరబత్తు లేక మదిరం.

**perse,** **(పెర్స్)** *a.* 1) dark blue; purplish-black, నలుపుతో కలిసిన నీలిశ్యామల వర్ణంగల. 2) blue, bluish, blue-gray, ఆకాశ నీలపు, ఆకాశ నీలం.

**per'secute',** **(పెర్‌సిక్యూట్)** *vt.* 1) to treat badly; do harm to again and again; oppress, హింసించు, విడువకుండ బాధించు. 2) harass or annoy persistently, పీడించు. 3) to treat badly because of one's principles or beliefs, ఒకని అలవాట్లు లేక నియమముల వలన అవమానించు.

**per'se-cu'tion,** **(పెర్‌సిక్యూషన్)** *n.* 1) the act of persecuting, పీడించుట, బాధించుట. 2) a course or period of systematic punishment or oppression, కొంత నియమిత కాలము లేక విధానంగా ఒక వ్యక్తిని అణగద్రొక్కు లేక శిక్షించు.

**per'se-cutive,** **(పెర్‌సిక్యూటివ్)** *a.* of a persecuting character; tending or addicted to persecution, విడువక పీడించెడు.

**per'se-cu-tor,** **(పెర్‌సిక్యూట(ర్))** *n.* a person who persecutes, బాధించువాడు, పీడించువాడు.

**per'se-cu'tris,** **(పెర్‌సిక్యూట్రిస్)** *n.* బాధించు స్త్రీ, హింసించు స్త్రీ.

**perseity,** **(పెర్‌సిటి)** *n.* స్వతస్సిద్ధత, స్వభావం.

**per'se-ver'ance,** **(పెర్‌సివరన్స్)** *n.* 1) the act or fact of sticking to a purpose or an aim; never giving up what one has set out to do, పట్టుదల. 2) indefatigability, persistence, నిలుకడ. 3)(the- ology) continuance in a state of grace leading finally to eternal salvation, నిరంతరం ఒక భక్తి స్థితిలో ఉండి శాశ్వత ముక్తిని పొందు.

**per-server'ant,** **(పెర్‌సివరంట్)** *n.* the act or fact of sticking to a purpose or an aim; never giving up what one has set out to do, గంభీరమైన, పట్టుదలగల.

**per'se-vere',** **(పెర్‌సివర్)** *vi.* persist resolutely, to continue steadily in doing something hard, persist, ఒకేపట్టు పట్టు, పట్టుదల గలిగి యుండు.

**per'se-ver'ing,** **(పెర్‌సివరింగ్)** *a.* that perseveres, stubbornly persistent, పట్టువదలని, పట్టుదలగల.

**per'se-ver'ingly,** **(పెర్‌సివరింగ్‌లి)** *adv.* that perseveres, stubbornly persistent, ప్రయత్నం విడువకుండ, పట్టుదలతో.

**per'sian,** **(పెర్‌సియన్)** *a.* 1) of or having to do with ancient Persia or modern Iran, its people, or their language, పర్షియా సంబంధమైన. –*n.* 2) a native or inhabitant of ancient Persia or modern Iran, పర్షియా దేశపు నివాసస్థుడు. P. wheel = పర్షియా దేశపు నూతి గిలక.

**persi-flage',** **(పెర్‌సిఫ్లాజ్)** *n.* light, joking talk or writing, frivolous and jeering talk, తృణీకరమైన మాటలు.

**per-sist',** ★★ **(పర్సిస్ట్)** *vi.*1) to stick to it; continue firmly; refuse to stop or be changed, పట్టిన పట్టు విడువకుండు. 2) insist, హఠంచేయు. 3) continue, ఇంకను అలాగుననే ఉండు. 4) to say again and again; maintain, మరల మరల చెప్పు, నిర్వహించు.

> **NOTE :** *persevere* and *persist* both mean continue to do a thing. But *persist* sugg ests doing a good thing or a bad thing.
> eg : *He persisted in telling lies. persevere* suggests only a good thing.
> eg : *He persevered in his studies.*

**per-sist'ency,** **(పెర్‌సిస్టన్సీ)** *n.* the act or fact of persisting, obstinacy; continuance.హఠం, మూర్ఖపుపట్టు, పట్టు విడువకుండుట, అలాగుననే ఉండుట,

**per-sist'ent, per-sist'ing, per-sist'ive,** **(పర్సిస్టంట్, పర్సిస్టింగ్, పర్సిస్టివ్)** *a.* having lasting qualities, especially in the face of disapproval, dislike or difficulties, మూర్ఖపు పట్టుగల, persisting, not giving up; హఠం చేసెడు, పట్టు విడువని, tenacious of purpose.

**per'sius,** **(పర్సియస్)** *n.* (astro.) a star constellation.యయాతి,

**per'son,** ★★★ **(పెర్‌సన్)** *n.* a man; మనుష్యుడు, పురుషుడు, human being; లేక స్త్రీ, woman; మనిషి, or child; శరీరం, దేహం the human body, distinct from the mind or soul, body; ఆకారం, రూపం, bodily appearance, outward appearance; (వ్యాకరణ మందు) పురుషం, (grammar) a change in pronouns or verbs used to show the person speaking; ఉత్తమపురుష, (first person) the person spoken to; మధ్యమ పురుష, (second person) or the person or thing spoken of; ప్రథమ పురుష, (third person). I and we are used for the first person; thou and you, for the second person, he, she, it, and they, for the third person; త్రయము, ( Theology) any of the three modes of being in the Trinity ; భగవంతుడు, కుమారుడు, పరిశుద్ధ జీవి, (father, son, and holy Ghost); నాటకమునందలి పాత్ర లేక జీవిత రంగస్థలమున పాత్ర, a character assumed in a drama or in actual life viewed as a drama; part played; వ్యక్తి, మనిషి లేక సంస్థ, (Law) a human being, or an entity such as a corporation, a partnership, or occasionally a collection of property, such as the estate of a dead person, recognized by the law as capable of having legal rights and duties; ప్రాచీనకాలమున ధరించిన ముసుగు, a mask anciently worn by actors; disguise. first, second & third p-s = ఉత్తమ మధ్యమ ప్రథమ పురుషములు. n p. = స్వయంగా, సాక్షాత్తుగా.

**per'sonable,** **(పెర్‌సనబల్)** *a.* having a pleasing appearance or personality; attractive, graceful, అందమైన, సుందరమైన.

**per'sonage,** **(పెర్సనేజ్)** *n.* a person of importance, distinction, or high rank, a notable or distinguished person, పెద్దమనుష్యుడు.

**per'sonal,** ★★★ **(పెర్‌సనల్)** *a.* 1) belonging to a person; individual; private, స్వకీయమైన. 2) done in person, directly by oneself, not through others or by letter, స్వయంగా చేసిన. 3) of the body or bodily appearance, corporeal, శరీర సం. 4) about or against a person or persons, మనుష్యుల సం. 5) inclined to make remarks or ask questions about the private affairs of others, ఇతరుల వ్యక్తిగత విషయములను గురించి ప్రశ్నలు అడుగుటకు కుతూహలం గల. 6) (Grammar) showing person. I, we, thou, you, he, she, it and they are personal pronouns, పురుషమును సూచించు. 7) (Law) of or having to do with property that can be moved, such as furniture and clothing, as contrasted with real property, such as land and buildings, చర ఆస్తికి సంబంధించిన. 8) of or having to do with persons rather than things, వ్యక్తిగతమైన. 9) having the nature of a person; that is a person, not a thing or abstraction, వ్యక్తి స్వభావంగల. – *n.* 10) a short paragraph in a newspaper about a particular person or

persons; స్వకీయ,a personal foul, వార్తాపత్రికలో విచిత్ర స్వభావం గలవ్యక్తిని గురించిన. P. property = జంగమరూపమైన ఆస్తి, P. pronoun = పురుషబోధక సర్వనామం, P. beauty = అంగసౌష్ఠవం, దేహ సౌందర్యం, P. graces = స్త్రీయ లావణ్యాది సౌందర్య విశేషములు. P. attendant = ఆసన్న పరిచారకుడు.

**per'son-ality,** ★★★ **(పెర్‌సనాలిటి)** *n.*1) the personal or individual quality that makes one person be different and act differently from another, individuality, మూర్తిమత్వం, పృథక్త్వం. 2) disparaging and offensive personal remarks, దూషణప్రస్తానం. 3) pleasing or attractive qualities of a person; distinctive personal character, ఒక వ్యక్తి యొక్క సమ్మోహపరచు లేక ఆకర్షణీయ గుణములు. 4) (Law) personal estate or property; personality, వ్యక్తిగత భూములు లేక ఆస్తులు.

**per'sonally,** ★★ **(పెర్‌సనలి)** *adv.* 1) in person, not by the aid of others, స్వయంగా, తానే, ఖద్దున. 2) as far as oneself is concerned, ఒక వ్యక్తికి సంబంధించి నంత వరకు. 3) as being meant for oneself, ఒకనికి సంబంధించిన.

**personate,** **(పెర్‌సనేట్)** *vi.*1) impersonate, ఒకనికి బదులుగా ప్రవర్తించు. 2) to act the part of (a character in a play or in history), to represent as a person in literature or art;personify, మఱియొకని వేషమును వేసికొని నటించు. 3) (Law) to pretend to be (someone else), usually for purposes of fraud, వేరొక వ్యక్తిని అనుకరించు.

**per'son-a'tion,** **(పెర్‌సనేషన్)** *n.* personating, to act the part of (a character in a play or in history), impersonate, వేఱొకని రూపం ధరించుట.

**per'son-a'tor,** **(పెర్‌సనేటర్)** *n.* మఱియొకనికి బదులుగా ప్రవర్తించువాడు.

**per'son'ifi-ca'tion,** **(పెర్‌సోనిఫికేషన్)** *n.* 1) a striking example, చేతనత్వారోపణం, మనుష్య గుణారోపణం. 2) embodiment, మూర్తీభవించినది. 3) a person or creature imagined as representing a thing or idea, ఒక గుణం లేక భావమును వ్యక్తులయందారోపణం. 4) a figure of speech in which a lifeless thing or quality is spoken of as if alive, ప్రాణముండని ఒక వస్తువు లేక గుణమును ప్రాణం కలవానిగా చెప్పు అలంకారం.

**per-sonify,** **(పెర్‌సోనిఫై)** *vt.* 1) represent as a living being, చేతన సత్వమారోపించు. 2) to regard or represent as a person. We often personify the sun and moon, referring to the sun as he and the moon as she. We personify time and nature when we refer to Father Time and Mother Nature, వ్యక్తియందు ఆరోపించు.

**per'son'nel,** ★★ **(పెర్‌సనల్)** *n.* the persons employed in any work, business, or service, staff, ఉద్యోగస్థుల సముదాయం, పనివాండ్రు.

**per'spec'tive,** ★★ **(పెర్‌స్పెక్టివ్)** *n.* 1) the art of picturing objects on a flat surface so as to give the appearance of distance or depth, దూరమందు అగపడు వస్తువులను తద్వత్తుగా వ్రాసెడు చిత్రశాస్త్రం. 2) the effect of distance on the appearance of objects, వస్తువులు దృగ్గోచరించుట యందు దూరప్రభావం. 3) a view of things or facts in which they are in the right relations, ఒకదానికొకటి పరస్పరం సరియైన సంబంధంకల వస్తువులను సంఘటనలు వీక్షించు. 4) an optical glass, such as a magnifying glass, చూచుటకు వాడు అద్దం, భూతద్దం.

> **NOTE :** The words *perspective* and *prospective* mean true estimate of importance of things, *perspective* suggests the impor tance of relationships of any time, past, present and future. eg : a perspective study of history. *prospective* suggests such relationships of the future. eg : prospective of a classless society.

**per'spi-ca'cious,** **(పెర్‌స్పికేషియస్)** *a.* keen in observing and understanding; discerning, సూక్ష్మదృష్టిగల, తీక్షణ దృష్టిగల.

**perspi-ca'ciously,** **(పెర్‌స్పికేషియస్‌లి)** *adv.* keen in observing and understanding; discerning, తీక్షణదృష్టితో.

**perspi-caci'ty,** **(పెర్‌స్పిక్యాసిటి)** *n.* 1) discernment, దృష్టితీక్షణత. 2) wisdom and understanding in dealing with people or with facts; keen per- ception, సంఘటనలు, జనులతో వ్యవహరించునప్పుడు వ్యవహరించు సామంజస్యం లేక సవ్యదృష్టి.

**perspi-cu'ity,** **(పెర్‌స్పిక్యుయిటి)** *n.* 1) clearness in expression, ease in being understood, స్పష్టత, తేటదనం. 2) clearness, విశదత్వం.

**per-spic-uous,** **(పెర్‌స్పిక్యుఅస్)** *a.* easily understood; clear; lucid, విశదమైన, స్పష్టమైన, తేటయైన.

**per'spi-ration,** **(పెర్‌స్పిరేషన్)** *n.* 1) sweat, చెమట, స్వేదం. 2) sweating, చెమటపోయుట.

**per-spir'atory,** **(పెర్‌స్పిరేటరి)** *a.* of sweat, చెమట సం.

**per-spire,** **(పెర్‌స్పైర్)** *vi.* to sweat, చెమటపోయు, చెమటయొక్క, చెమర్చు.

**per-suad'able,** **(పెర్‌స్వేడబల్)** *a.* that can be persuaded; easy to persuade, ఒప్పించదగిన.

**per-suade',** ★★★ **(పెర్‌స్వేడ్)** *vt.* to win over to do or believe; make willing or sure by urging or arguing; convince. induce, బోధించు, బోధించి లోబరచుకొను, లేక సమ్మతింపజేయు.

**per'suader,** **(పెర్‌స్వేడ(ర్))** *n.* someone who are that which persuades, బోధించి లోబరచుకొనువాడు.

**per'sua'sible,** **(పెర్‌స్వేసిబల్)** *a.* open to persuasion; persuadable, బోధపఱచి సమ్మతింప జేయదగిన.

**per-sua'sion,** ★ **(పెర్స్వేజన్)** *n.* 1) the act of persuading, బోధన, బోధించుట, నమ్మకం, మతం. 2) the power of persuading, ఒప్పించు సామర్థ్యం. 3) a firm belief, conviction, దృఢమైన విశ్వాసం. 4) a religious belief, creed, మత విశ్వాసం. 5) a body of persons holding a particular religious belief, sect, denomination, మత విశ్వాసులు.

**per-sua'sive,**★ **(పెర్స్వేసివ్)** *a.* 1) able to persuade; fitted to persuade, convincing, బోధించెడు, సమ్మతింపజేసెడు. –*n.* 2) something adapted or intended to persuade, సమ్మతింపజేయునది.

**per'suasiveness, (పెర్స్వేసివ్‌నెస్)** *n.* able to persuade; fitted to persuade, బోధించి సమ్మతపరచు లక్షణం.

**pert, (పర్ట్)** *a.* 1) too forward or free in speech or action, saucy, bold, impertinent, పొగరుబోతైన, అధిక ప్రసంగియైన, తుంటరియైన. 2) stylish, jaunty, ప్రత్యేక అహంకారశైలిగల. 3) small and attractive, చిన్న, ఆకర్షణీయమైన. Eg. a pert nose. –*n.* 4) pertness, అధిక ప్రసంగం.

**per-tain', (పెర్‌టెయిన్)** *vi.* 1) to belong or be connected as a part or possession, సంబంధించు, చెందు. 2) to have to do with, be related, refer, సంబంధించిన. 3) to be appropriate, సరియైన, సామంజస్యమైన.

**pertaining, (పెర్‌టెయినింగ్)** *a.* belonging, సంబంధించిన, చెందెడు, సంబంధమైన.

**per'ti-na'cious', (పెర్టినేషియస్)** *a.* 1) holding firmly to a purpose, action, or opinion, very persistent, resolute, obstinate, మూర్ఖపుపట్టుగల, హఠముగల, మొండియైన. 2) stubborn to excess; obstinate, మొండి, గట్టిగా పట్టుపట్టు. 3) obstinately or persistently continuing, not yielding to treatment, పట్టుదలతో, నిరంతరం.

**per'ti-nac'ity, (పెర్టిన్యాసిటి)** *n.* great persistence; holding firmly to a purpose, action, or opinion, obstinacy, మూర్ఖపు పట్టు, హఠం, మొండితనం.

**per'tinency, (పెర్‌టినెన్సి)** *n.* the quality of being to the point; fitness; relevance, ప్రస్తుతాంశంతో సంబంధం, ప్రస్తుత విషయమునకు ఉపయుక్తత.

**per'tinent, (పెర్‌టినెన్ట్)** *a.* having to do with what is being considered; relating to the matter in hand; to the point; relevant, యుక్తమైన, సంగతమైన, ప్రస్తుత విషయముతో సంబంధంగల.

**per'tly, (పెర్ట్‌లీ)** *adv.* too forward or free in speech or action; saucy; bold, మోటుతనంగా.

**pert'ness, (పెర్ట్‌నెస్)** *n.* rude behaviour; మోటు నడత.

**per-turb', (పెర్‌టార్బ్)** *vt.* 1) to disturb greatly; make uneasy or troubled; upset, చలింపజేయు. 2) disturb, తొట్రుపాటు కలుగజేయు, ఆందోళన కలుగజేయు. 3) confuse; to cause disorder or irregularity in, agitate, క్రమశిక్షణ లేకుండా, పద్ధతి లేకుండా చేయు. 4) (Astronomy) to cause perturbation in, కదలుబాటు కలిగించు.

**per-turb'ance, (పెర్‌టబెన్స్)** *n.* a perturbed condition, వ్యాకులత్వం, కలవర పెట్టెడు లక్షణం.

**per-turba'tion, (పెర్‌టబేషన్)** *n.* the act or fact of perturbing, కలవర పెట్టుట, కలవరం, తత్తరపాటు, తొట్రుపాటు, ఆందోళనం, స్థానచ్యుతి.

**pertu'sion, (పెర్‌టూజన్)** *n.* a hole made by a sharp instrument, వాడిసూదితో చేసిన చిన్న బెజ్జం.

**per'use (పరూజ్) =** Periwig.

**pe-rus'al, (పరూజల్)** *n.* the act of perusing, especially a reading through or over, చదువుట, పారాయణం.

**peruse', (పరూజ్)** *vt.* 1) to read through carefully, చదువు, చిత్తగించు, పారాయణం చేయు. 2) to read, now often hastily or more or less casually, పఠనం చేయు పద్ధతి లేకుండా గబగబ చదువు. 3) to examine, inspect, or consider in detail, పరీక్షించు లేక వివరంగా పరిశీలించు.

**per-vade', (పెర్‌వేడ్)** *vt.* 1) to go or spread throughout; be throughout, pass through, రంధ్రములద్వారా చొచ్చు. 2) to pass through; traverse, వ్యాపించు, నెఱయు, అంతటను నిండియుండు. 3) to be found throughout (something, such as a literary work, a talk, or a life style, so as to characterize, flavor unmistakably, or otherwise mark), అందరికీ ఇష్టమైనట్లుగా అన్నిచోట్లా కనిపించు.

**per-va'sion, (పెర్‌వేజన్)** *n.* 1) the act of pervading, అంతట వ్యాపించుట. 2) the state of being pervaded, అంతటా వ్యాపించిన స్థితి.

**per-va'sive, (పెర్‌వేసివ్)** *a.* 1) tending to pervade, penetrating, వ్యాపించెడు. 2) having power to pervade, వ్యాపించగలిగిన శక్తి.

**per-verse', (పెర్‌వర్స్)** *a.* 1) contrary and willful; obstinately opposing what is wanted, reasonable, or required, stubborn, వక్రబుద్ధిగల, విపరీత బుద్ధిగల. 2) that is contrary to what is wanted, reasonable, or required, ఆశించినదానికి, తగినదానికి అవసరమైన దానికి విరుద్ధంగా ఉన్న. 3) persistent in wrong, తప్పునే పట్టుకొని వ్రేలాడు. 4) turned away from what is right or good, wicked, morally bad, తప్పు, ఒప్పుని విచక్షణను త్రోసిపుచ్చిన. 5) not correct, wrong, సరికాని, తప్పిదమైన.

**per-verse-ness (పెర్‌వర్స్‌నెస్) =** Perversity; వక్రబుద్ధి.

**per-ver'sion,** (పెర్‌వర్షన్) *n.* 1) the act of turning or condition of being turned to what is wrong, change to what is unnatural, abnormal, or wrong, సరియైన మార్గం నుండి తప్పిపోవుట, అక్రమమైన మార్పు. 2) deviation or abnormality in sexual behavior, కాముక ప్రవర్తనలో అసాధారణమైన విరుద్ధమైన నడతగల.

**per-ver'sity,** (పెర్‌వర్సిటి) *n.* 1) the quality of being perverse, వక్రబుద్ధి, కుటిలస్వభావం, దుష్టతనం, దుశ్శీలం. 2) perverse character or conduct, కుటిలమైన శీలం, నడతగల. 3) a perverse act, వక్రపు చర్య.

**per-vert',** (పెర్‌వర్ట్) *vt.* 1) to lead or turn from the right way or from the truth, lead astray, mislead, మంచి మార్గం నుండి త్రిప్పు, విపరీతమగునట్లు చేయు. 2) to give a wrong meaning to; misconstrue, తప్పు అర్థం చెప్పు. 3) to use for wrong purposes or in a wrong way; misapply, తప్పు విధానముగా అన్వయించు. 4) to change from what is natural or normal, now especially what is generally accepted or defined by law as natural or normal in sexual behavior, సాధారణ స్థితినుంచి మార్చు. —*n.* 5) apostate, మంచి మార్గం నుండి చెడు మార్గమునకు మారినవాడు. 6) a perverted person, now especially one who practises sexual perversion, విపరీత రతి కార్య విధానాలకు పాల్పడే ప్రవర్తనగల వ్యక్తి.

**per-vert'er,** (పెర్‌వర్టర్) *n.* a perverted person, చెఱచువాడు, నిజమును విపరీతంగా త్రిప్పువాడు.

**per-vious,** (పెర్‌వియస్) *a.* 1) giving passage or entrance; permeable, చొరదగిన, దూరదగిన, భేద్యమైన, వ్యాప్యమైన, ప్రవేశ్యమైన. 2) having the quality of penetrating or permeating; pervasive, చొచ్చుకొనిపోదగిన, ఒకదాని గుండా రాగలిగిన గుణం గల.

**per-viousness,** (పెర్‌వియస్‌నెస్) *n.* భేద్యత, వ్యాప్యత.

**pess'ary,** (పెసరి) *n.* 1) a device worn in the vagina to prevent or remedy various displacements of the uterus, గర్భస్థానమును సరిజేయుటకై స్త్రీ యోనిలో నుంచెడు మందుగల ఒక విధమైన సాధనం. 2) a device worn in the vagina or cervical canal to prevent conception, గర్భం రాకుండా యోని మార్గమున ఉంచుకొను మందుకల పరికరం.

**pes'si-mism,** (పెసిమిజమ్) *n.* 1) the belief that things naturally tend to evil, or that life is not worth while, జగత్తు సర్వమును చెడుగాను చెడునకు అనుకూలంగాను ఉన్నదను అభిప్రాయం, నిరాశావాదం. 2) the belief or doctrine that the evil in life outweighs the good, చెడే మంచిని ఎప్పుడు అధిగమించుననే సిద్ధాంతం. 3) the tendency to look on the dark side of things or to see difficulties and disadvantages, విషయములను ఎప్పుడూ వ్యతిరేక భావంతో చెడువైపునకు, అసౌకర్యములను గురించే ఆలోచించుట.

**pes'simist,** (పెసిమిస్ట్) *n.* 1) a person inclined to look on the dark side of things or to see all the difficulties and disadvantages, సర్వము దుర్మార్గమునకును, చేటునకును అనుకూలంగా ఏర్పఱుపబడి నట్లున్నదని దుఃఖించువాడు. 2) a person who believes that things naturally tend to evil, సర్వం దుఃఖకారణమే అని విశ్వసించేవాడు. 3) a believer in the doctrine of pessimism, నిరాశావాది.

**pes'si-mistic,** ★ (పెసిమిస్టిక్) *a.* 1) having a tendency to look on the dark side of things or to see all the difficulties and disadvantages, gloomy, సర్వమును చెడునకే యున్నదనెడు. 2) expecting the worst, ఉపద్రవం ముంచుకొని రానున్నదనే భావన గల. 3) having to do with or characterized by pessimism; believing that life holds more evil than good, and so is not worth while, నిరాశావాదానికి సంబంధించిన, నిరాశా వాదపు.

**pest',** ★ (పెస్ట్) *n.* 1) an insect or small animal that is harmful or damages a crop, తెగులు, మారి. 2) a fatal eqidemic disease, ఉపద్రవం, తొందర. 3) nuisance, బాధ. 4) any person or thing that causes trouble, injuries, or destruction or nuisance, పీడకుడు, వినాశకుడు. 5) a pestilence, especially an outbreak of the plague, అంటురోగ వ్యాప్తి ముఖ్యంగా ప్లేగు ప్రబలుట.

**pes'ter,** (పెస్ట(ర్)) *vt.* to trouble persistently; annoy; vex, disturb, పీడించు, తొందరచేయు.

**pest-house',** (పెస్ట్‌హౌస్) *n.* a hospital for persons ill with very contagious diseases, రోగుల శాల.

**pes-tif'erous,** (పెస్టిఫరస్) *a.* 1) bringing disease or infection, pestilential, అంటుకొనెడు. 2) spreading infection, సోకెడు. 3) unwholesome, రోగజనకమైన. 4) foul, ఉపద్రవకరమైన, నిరాశా కరమైన.

**pes'tilence,** (పెస్టిలెన్స్) *n.* 1) any disease that spreads rapidly causing many deaths. Smallpox, yellow fever, and the plague are pestilences, epidemic, అంటురోగం, మారి. 2) anything, destructive of joy or peace, చీడ, పీడ, తొందర.

**pes'ti-len'tial,** (పెస్టిలెన్షియల్) *a.* 1) like a pestilence; having to do with pestilences, contagious, అంటుకొనెడు, సోకెడు. 2) causing or likely to cause pestilence; carrying infection, hurtful, రోగజనకమైన; దుష్టమైన, చెడ్డయైన, హానికరమైన, ఉపద్రవకరమైన.

**pes'tle,** (పెజిల్) *n.* 1) a tool, usually club-shaped, for pounding or crushing something into a powder in a mortar, రోకలి. 2) any one of various mechanical appliances for

pounding, stamping, or pressing, such as a vertically moving or pounding part in a machine, దంచటానికి, పిండి చేయటానికి ఉపయోగించే యాంత్రిక పరికరం. – *vt.* 3) to pound or crush with a pestle, రోకటితో దంచు, పొడిచేయు.

**pet',** ★★ **(పెట్)** *n.* 1) anger, కొద్ది కోపం, అలుక. 2) any animal kept as a favorite and treated with affection, ముద్దులపట్టి, ముద్దుతో పెంచబడినది. 2) favorite child, ముద్దులపట్టి. 3) any person who is treated with special kindness or favor; a darling or favorite, అల్లారు ముద్దుగా పెంచుకొన్నవాడు. 4) to touch (an animal or person) kindly or lovingly with the hands, ఒక జంతువు లేక మనిషిని ప్రేమగా చేతులతో తట్టు. –*vt.* 5) caress, fondle, ముద్దుగా పెంచు, గారాబముతో పెంచు. 6) to treat as a pet; stroke or pat; touch lovingly and gently, పెంపుడు జంతువుల వలె పరిగణించు. 7) to yield to the wishes of; indulge, కోర్కెలను నెరవేర్చు. –*a.* 8) treated or kept as a pet, పెంపుడు జంతువుగా పెంచుకొనిన. 9) especially cherished; darling or favorite, ఎంతో ప్రేమతో, ఇష్టంతో చూచిన.

**pet'al, (పెటల్)** *n.* one of the parts of a flower that are usually colored; one of the leaves of a corolla, పుష్పదళం, పువ్వుతేకు.

**pet'aled, pet'alous, (పెటల్డ్, పెటలస్)** *a.* having petals, దళములు గల.

**pe-tard, (పెటా(ర్)డ్)** *n.* 1) an explosive device formerly used in warfare to break doors or gates or to breach a wall, ఒక విధమైన చిన్న ఫిరంగి. 2) a kind of firecracker, ఒక విధమైన బాణాసంచా.

**pet'ary, (పెటారి)** *n.* pet-bog, పాచినేల.

**pe'ter, (పీట(ర్))** *vi.* 1) to become exhausted *(in mining)* to lose power or value, వట్టిదైపోవు. 2) to come gradually to an end; give out, fail, క్రమంగా అయిపోవు, వట్టిదిఅగు. 3) a blue flag with a white square in the center, raised as a signal to recall crews and to announce that the ship is about to sail, blue peter, ఓడ బయలుదేరటానికి సూచనగా నీలంపై తెల్లచదరం చిత్రించిన జండా ఎగురవేయు.

**pet'iole, (పెటియోల్)** *n.* 1) (Botany) the slender stalk by which a leaf is attached to the stem, leafstalk, ఆకుయొక్కకాడ. 2) (Zoology) a stalklike part, connecting the abdomen and thorax in wasps or the eyestalk in lobsters, పొట్టను గొంతుతో కలుపు కాడవంటి భాగం.

**pet'it, (పెటిట్)** *a.* (Law) minor; small; petty; trivial, (పెటీ) చిన్న.

**pe-ti'tion,** ★★ **(పిటిషన్)** *n.* 1) a formal request to someone in authority for some privilege, right, or benefit, request, మనవి, విజ్ఞాపనము, విన్నపము, వినతిపత్రము. 2) the document containing such a request, and usually the signatures of the persons making it, అర్జీ. 3) (Law) a written application for an order of court or for some action by a judge, చర్య తీసుకొనవలసినదిగా న్యాయాధీశుని అర్థించుచూ పెట్టుకొన్న అర్జీ. 4) one of the clauses of a prayer, such as of the Lord's Prayer, ప్రార్థనలోని ఒక అంశం. 5) the act of formally asking or humbly requesting, సంప్రదాయం ప్రకారం వినయంగా అడుగుట. –*vt.* 6) to ask earnestly; make a formal request to, solicit, request, beg, మనవిచేసికొను, అర్జీ యిచ్చుకొను, ప్రార్థించు.

**pe-ti'tionary, (పిటిషనరి)** *a.* 1) of a petition, ప్రార్థనారూపమైన, ప్రార్థించెడు. 2) containing a petition, వినతి పత్రంగల.

**pe-ti'tioner, (పిటిషన(ర్))** *n.* someone who petitions, ప్రార్థించువాడు, విజ్ఞాపనం చేసికొనువాడు, అర్థి, అర్జీదారుడు.

**pet'rifi-ca'tion, (పెట్రిఫికేషన్)** *n.* a petrifying or being petrified, ఱాయియైపోవుట, ఱాయిగాజేయుట.

**petrif'ic, (పెట్రిఫిక్)** *a.* ఱాయివంటి, ఱాయివలె.

**pet'rify, (పెట్రిఫై)** *vt.* 1) to turn into stone; change (plant or animal matter) into a substance like stone, శిలగాజేయు. –*vi.* 2) to become stone or a substance like stone, శిలయైపోవు.

**petro chemistry, (పెట్రోకెమెస్ట్రీ)** *n.* 1) the branch of chemistry dealing with petroleum or its products, శిలాతైల రసాయన శాస్త్రం, పెట్రోలియం లేక శిలాతైలం దాని ఉత్పత్తులను గురించి తెలిపే రసాయన శాస్త్ర శాఖ. 2) the chemistry of rocks, శిలల రసాయనశాస్త్రం.

**petrog'lyphy, (పెట్రోగ్లిఫీ)** *n.* the art or process of carving upon rocks, ఱాతిపై నగిషీ పని చెక్కుట.

**petro-graph, (పెట్రోగ్రాఫ్)** *n.* a rock craving, especially prehistoric, ఱాతిపై చెక్కబడిన చిత్రలేఖనం.

**pe'tro'leum, (పెట్రోలియం)** *n.* an oily, dark-colored, flammable liquid found in the earth, consisting mainly of a mixture of various hydrocarbons. Gasoline, kerosene, fuel oil, paraffin, and lubricants are made from petroleum, శిలా తైలం, మంటినూనె.

**pet'ted, (పెటిడ్)** *a.* 1) treated as a pet; indulged, పెంపుడు జంతువులవలె అదరము పొందిన. 2) Pet'tish, *a.* fretful, peevish, సులభంగా కోపంవచ్చెడు, అలిగెడు. 3) moody, sullen, కోపంగా నున్న, అలిగిన.

**pet'ti'-coat,** **(పెటికోట్)** *n.* 1) a skirt worn beneath the dress or outer skirt by women or girls. It hangs from the waist or from the shoulders, పావడ, పరికిణీ. 2) a dressing-table cover reaching down to the floor, అలంకరణ బల్లపై నేలను తగులునట్లు వేయబడిన వస్త్రం. 3) a sheeting hung around a yacht while being launched, to hide its outlines, దాని చివరలు కనబడకుండా చిన్న ఓడకు కప్పిన వస్త్రం. – *a.* 4) of a woman; female or feminine, స్త్రీకి సంబంధించిన, స్త్రీ సంబంధ, 5) womanish (used often in an unfriendly way), ఆడదానికి సంబంధించిన, స్త్రీకి చెందిన. P. government = స్త్రీ పరిపాలన.

**pet'ti-fog',** **(పెటిఫాగ్)** *vi.* 1) to plead or conduct a petty case in a minor court of law, చిన్న న్యాయవాది వలె పనిచేయు. 2) to use petty, mean, or cheating methods in law,చట్టవిధానాలలో నీచ, దుష్ట మోసపూరిత విధానాలను అనుసరించు. 3) to wrangle or quibble about small petty points, చిన్న విలువ అంతగా ఇవ్వనవసరం లేని విషయాలను గురించి వెంపర్లాడు.

**pet'ti-fog'ger,** **(పెటిఫాగ(ర్))** *n.* an inferior lawyer who uses petty, mean, cheating methods, చిన్న వకీలు.

**pet'ti-fog'gery,** **(పెటిఫాగ(రీ))** *a.* the practice of a pettifogger; trickery; chicanery, మోసం, తంత్రం, పితలాటకం.

**pet'ti-fog'ging,** **(పెటిఫాగింగ్)** *a.* 1) shifty, tricky, or quibbling, mean, నీచమైన. –*n.* 2) trickery; chicanery, పితలాటకం.

**pet'tish,** **(పెటిష్)** *a.* 1) peevish; cross; petulant, సులభంగా కోపం వచ్చెడు, అలిగెడు. 2) sullen, కోపంగా నున్న.

**pet'ty,** ★ **(పెటి)** *a.* 1) having little importance or value, small, కొద్దియైన, స్వల్పమైన. 2) mean, narrow-minded, low, నీచమైన. 3) on a small scale, స్వల్పపరిమాణంలో. 4) of lower rank or importance; subordinate, చిన్న తరగతికి తక్కువ ప్రాముఖ్యతగల క్రింది ఉద్యోగి.

**pet'ulance,** **(పెట్యులన్స్)** *n.* bad humor, condition of being irritated by trifles; being peevish, పనికిరాని హాస్యం, చిన్న హాస్య విధానాలతో చిరాకు కల్గు స్థితి.

**pet'ulancy,** **(పెట్యులన్సి)** *n.* bad humor, ముక్కోపం, శీఘ్రకోపం.

**pet'ulant,** **(పెట్యులంట్)** *a.* likely to have little fits of bad temper; irritable over trifles; peevish,ముక్కోపియైన, శీఘ్రకోపియైన, సులభంగా కోపం వచ్చెడు.

**pet'ulantly,** **(పెట్యులంట్‌లి)** *adv.* likely to have little fits of bad temper; irritable over trifles, peevish, ముక్కోపితనంతో.

**pew,** **(ప్యూ)** *n.* a bench in a church for people to sit on, fastened to the floor and provided with a back, ఒక విధమైన కుర్చీ.

**pe'wit** **(పేవిట్)** Lapwing, a plover of Europe, Asia, and northern Africa, the lapwing has a crested head, a slow, irregular flight, and a peculiar wailing cry, pewit, weep, ఒక జాతి పక్షి. 2) a European black-headed gull, ఐరోపా ఖండానికి చెందిన నల్లని తల కలిగిన ఒక పక్షి.

**pew'ter,** **(ప్యూట(ర్))** *n.* an alloy, formerly of tin with lead, copper, or other metals, and now, usually of tin with antimony and copper, సత్తు అను లోహం.

**pha'eton,** **(ఫెయిట్న్)** *n.* 1) a lightweight, four-wheeled carriage with or without a top. It is pulled by one or two horses, and has one or two seats, ఒక విధమైన నాలుగు చక్రముల గుఱ్ఱపు బండి లేక బగ్గి. 2) an open automobile similar to a touring car, ప్రయాణపు కారువంటి తెరచుకొని ఉండే మోటారువాహనం.

**pha-lan'ges,** **(ఫా'ల్యాంజీజ్)** *n.* (*pl.* of Phalanx) 1) a special battle formation of infantry fighting in close ranks with their shields joined and long spears overlapping each other, అంగుళ్యస్థులు. 2) a compact or closely massed body of persons, animals, or things, ఇరుకుగా దగ్గర దగ్గరగా ఉన్న మనుష్యులు, జంతువులు లేక వస్తువులు. 3) (Anatomy) any bone in the fingers or toes, కాలి లేక చేతివ్రేళ్ళలో ఉండే ఎముకలు.

**phal'lic,** **(ఫా'లిక్)** *a.* 1) of or having to do with a phallus or phallicism, లింగ సం. 2) symbolic of male generative power, పురుష ఉత్పత్తి శక్తిని సూచించే.

**phal'lus,** **(ఫా'లస్)** *n.* 1) the penis or clitoris, లింగం. 2) the embryonic structure from which either develops, లింగం లేక భగ్నశిశ్నం పెరిగెడు పిండం యొక్క భాగం. 2) an image or model of the penis, symbolizing the generative power of nature, ప్రకృతి యొక్క సృష్టి చూపు శిశ్నపు నమూనా.

**phan'tasm,** **(ఫా'న్ట్యాజ్మ్)** *n.* 1) a thing seen only in one's imagination, unreal fancy, such as a ghost, phantom, మాయారూపం, భూతం. 2) a supposed appearance of an absent person, living or dead, అచ్చటలేని వ్యక్తి యొక్క రూపం. 3) (Philosophy) a mental image or representation of a real object, నిజవస్తువు యొక్క సహజరూపం. 4) deceptive appearance; illusion, భ్రాంతి వంటి మనోరూపం. –*a.* shadowy appearance; భ్రాంతి, fancy.

**phan-tas'ma-go'ria,** **(ఫా'న్ట్యాజ్‌మాగోరియా)** *n.* 1) a shifting scene of real things, illusions, imaginary fancies, deceptions, and the like, ఇంద్ర జాలం, మాయరూపవిద్య. 2) a show of optical illusions in which figures increase or decrease in size, fade away, and pass into each other, ఆకారం తగ్గు, హెచ్చు వస్తువులు పరిమాణం తగ్గిపోవుట.

**phan'tasy,** **(ఫా'న్టసీ)** *n.* Fancy, a play of the mind; product of the imagination; fancy, మనోభావన, భావ పథంలో ఏర్పడు చిత్రం. 2) a picture existing only in the mind, any strange mental image or illusion, మనసులో మాత్రమే ఉండు. 3) a caprice, whim, ఒక భావన, అస్పష్ట రూపము గల ఆలోచన. 4) a coin of questionable origin or purpose, చెలామణిలో ఉంచుటకు కాక అమ్మకానికి ఉంచిన నాణెం.

**phan'tom,** **(ఫా'న్టం)** *n.*1) a vague, dim or shadowy appearance, ghost, spirit, భూతం, దయ్యం. 2) an image of the mind that seems to be real, మాయ, మనోరథ సృష్టి. 3) a thought or apprehension of anything that haunts the imagination, మనస్సులో వెంటాడు భ్రాంతి.

**phar'i-sa'ic,** **(ఫా'రిసెయిక్)** *a.* of or having to do with the Pharisees, ప్రాచీన యూదులకు చెందిన, మోసము, కపటము, తమదే సరి అనే భ్రాంతికల.

**phar'i-sa'ical,** **(ఫా'రిసెయికల్)** *a.* hypocritical, దొంగభక్తిచేసెడు, నిజ మైన భక్తిలేకుండ వట్టి అనుష్ఠానంగల.

**phar'isee,** **(ఫా'రిసీ)** *n.* a member of a Jewish sect at the time of Christ that was very strict in keeping to tradition and the laws of its religion, యూదులలోఒక తెగవాడు.

**phar'ma-ceutic,** **(ఫార్మస్యూటిక్)** *a.* 1) having to do with pharmacy, మందుల తయారీకి సంబంధించిన. 2) engaged in pharmacy, మందు తయారీలో ఉన్న.

**phar'ma-ceutical,** **(ఫార్మస్యూటికల్)** *a.* 1) engaged in pharmacy, ఔషధములు చేయు పని సంబంధమైన. –*n.* 2) a pharmaceutic preparation; medicinal drug, ఔషదుల తయారీ.

**phara'ma-ceu'tics,** **(ఫార్మాస్యూటిక్స్)** *n.* sing. the science of preparing medicines, ఔషధ యోగం.

**phar'ma-cist,** **(ఫార్మసిస్ట్)** *n.* a person licensed to fill prescriptions; druggist, ఔషధములు చేయు వాడు.

**phar'maco-poe'ia,** **(ఫార్మకోపియియా)** *n.* 1) a book containing an official list and description of drugs and medicines, ఔషధములను చేయుటను గుఱించిన గ్రంథం. 2) a stock or collection of drugs, chemicals, medicines, or remedies, మందు.

**phar-macy,** **(ఫార్మసి)** *n.* 1) the preparation and dispensing of drugs and medicines, pharmaceutics, ఔషధములు తయారుచేయు పని, ఔషధయోగం. 2) a place where drugs and medicines are prepared or sold, drugstore, ఔషధములు, మందులు తయారుచేసి అమ్ము స్థలం. 3) a stock or collection of drugs, chemicals, medicines, or remedies, ఔషధములు, మందులు, రసాయనములు.

**pha'ros,** **(ఫెరోస్)** *n.* a lighthouse, beacon, or other guiding light, దీపస్తంభం.

**phar'ynx,** **(ఫారిన్క్స్)** *n.* the cavity at the back of the mouth where the passages to the nose, lungs, and stomach begin, సప్తపథ.

**phase,** ★★★ **(ఫేజ్)** *n.* 1) one of the changing states or stages of development of a person or thing, దశ. 2) one side, part, or view (of a subject), ఒక భాగం, పార్శ్వం లేక ఒక విషయం యొక్క కొంత భాగం. 2) the shape of the moon or of a planet as it is seen at a particular time, చంద్రునివృద్ధి క్షయకళలు. 3) (Physics) a particular stage or point in a recurring sequence of movements or changes, one of the states, especially of coloration, of fur or plumage, characteristic of certain animals at certain seasons or ages, color phase, కొన్ని ఆవర్తనము చెందు మార్పులలో ఒక దశ. 4) (Biology) one of the distinct stages in meiosis or mitosis. – *v.t.* to carry out or adjust (an action, operation, or program) by stages, ఒకచర్య, కార్యక్రమములను కొనసాగించు.

**phasis,** **(ఫేజస్)** *n.* 1) any one aspect of a thing of varying appearances, appearance, కనబడు భాగం, దర్శనం. 2) a state or stage of change or development, కళ, అవస్థ. 3) phases of the moon = చంద్రకళలు.

**phecada,** **(ఫెకడ)** *n.* (astro.) a star constellation in the sky, పులస్త్యుడు.

**pheas'ant,** **(ఫెజన్ట్)** *n.* large game bird with brilliant feathers in the male, and long pointed tail feathers, that nests on the ground and flies only short distances, నెమలి వంటి యొక పక్షి.

**phelloplas'ties',** **(ఫెలోప్లాస్టీస్)** *n.* modelling in cork, చెక్కతో చేయు పని, జీలుగు పని.

**phenakis'toscope,** **(ఫెనాకిస్టాస్కోప్)** *n.* a scientific toy, వస్తువుల చలనం సైతం కనబఱచు యంత్రం.

**phe'nol,** **(ఫెనాల్)** *n.* 1) a very poisonous, corrosive, white, crystalline substance obtained from coal tar, used in solution as a disinfectant and antiseptic, phenol, కార్బాలిక్ ద్రావకం. 2) any one of a series of aromatic hydroxyl, derivatives of benzene, of which carbolic acid is the first member, ఒక రసాయన పదార్థం.

**phenol'ogy,** **(ఫెనాలజి)** *n.* the study of periodic occurrences in nature, such as the migration of birds and the ripening of fruit, and their relation to climate, శీతోష్ణస్థితిలో సంబంధించిన జీవమును గుఱించిన శాస్త్రం.

**phe-nom'enal,** **(ఫినోమినల్)** *a.* 1) very notable or remarkable, extraordinary, exceptional, కనబడెడు. 2) of or having to do with a phenomenon or phenomena, ప్రత్యేకతగల మార్పులతో కూడిన.

**phe-nom'enalism,** **(ఫినోమినలిజమ్)** *n.* 1) any one of various theories that knowledge is attainable only through careful observation of phenomena, దృగ్విషయత్వం. 2) doctrine that knowledge consists solely in the accumulation and manipulation of observed data, విజ్ఞానం లభ్యమైన, సంపాదితమైన విషయములపై ఆధారపడి యుండునని తెలుపు సిద్ధాంతం.

**phe-nom'enon,** ★★ **(ఫినోమినన్)** *n.* (*pl.* phenomena) 1) a fact, event, or circumstance that can be observed, దృగ్విషయం, గోచరమైనది. 2) anything visible, కనబడునది. 3) an uncommon fact, marvel prodigy, అద్భుతం. 4) any sign, symptom, or manifestation, ఒక చిహ్నం, సూచన లేక రూపదర్శకం. 5) any exceptional fact or occurrence, ఎప్పుడూ జరగని అరుదైన ఘటన. 6) (Philosophy) something that the senses or the mind directly takes note of; an immediate object of perception, as distinguished from a thing-in-itself, కేవలం మనసు మాత్రమే నేరుగా గ్రహించగల భావం.

**phi'al,** **(ఫయల్)** a small bottle, vial, సీసా, చిన్న బుడ్డి.

**philand'er,** **(ఫిలాండ(ర్))** *vt.* 1) to coquet, స్త్రీలను వలచు, ప్రేమించు. –*n.* 2) a name given to a lover in old romance and poetry, ప్రియుడు.

**phil'an-throp'ic,** **(ఫిలాంత్రోపిక్)** *a.* 1) having to do with or characterized by philanthropy, దయాగుణంగల, దాతృత్వ గుణంగల. 2) charitable, benevolent, kindly, దానగుణంగల, దయగల.

**phil'an-throp'ical,** **(ఫిలాంత్రోపికల్)** *a.*benevolent, kind.

**phi-lan'thoropist,** **(ఫిలాంత్రోపిస్ట్)** *n.* a person who loves mankind and works for its welfare, especially by giving sizable donations of money to worthy causes, a lover of mankind, లోకోపకారి, దయాళువు.

**philan'thropy,** **(ఫిలాంత్రోపి)** *n.* 1) love of mankind shown by practical kindness and helpfulness to humanity, సర్వదయాళుత్వం, సకల మానవ కోటి యందు ప్రేమ. 2) a thing that benefits humanity, philanthropic agency, enterprise, gift, or act, మానవ జాతికి ఉపకారం చేయుగుణం, సర్వులకు దయ చూపు చర్య లేక బహుమతి.

**phi-lip'pic,** **(ఫిలిపిక్)** *n.* a bitter attack in words, దూషణప్రసంగం.

**phil'o-log'er,** **(ఫిలోలాజ(ర్))** *n.* a person who studies philology, శబ్దవ్యుత్పత్తి శాస్త్రంనందు నేర్పరి.

**phil'istine,** **(ఫిలిస్టైన్)** *n.* an inhabitant of S.W. Palestine, an uncultured person, ప్రాచీన పాలస్తీను దేశమందలి నైరుతి భాగంలో నివసించిన వాడు, నాగరికతలేనివాడు.

**phil'o-log'ic, phil'o-log'ical,** **(ఫిలోలాజిక్, ఫిలోలాజికల్)** *a.* 1) having to do with philology, భాషాతత్వ సంబంధమైన. 2) concerned with the study of language, భాషాశాస్త్ర సంబంధమైన.

**phi-lol'ogist,** **(ఫిలాలాజిస్ట్)** *n.* a person who studies philology, శబ్ద వ్యుత్పత్తి శాస్త్రం తెలిసినవాడు.

**phi-lol'ogy,** **(ఫిలోలజి)** *n.* 1) an older name for linguistics; the science of language, శబ్ద వ్యుత్పత్తి శాస్త్రం, భాషా తత్త్వం. 2) the study of literary and other records, ప్రాచీన భాషాతత్త్వ గ్రంథముల అధ్యయనం.

**phi'lom'ath,** **(ఫిలోమాత్)** *n.* 1) a lover of learning, విద్వాంసుడు, విద్యాప్రియుడు. 2) a student, especially of mathematics or science, గణితం, శాస్త్రవిజ్ఞానముల అధ్యయనపరుడు.

**phil-omathy,** **(ఫిలోమతి)** *n.* the love of learning, విద్యయందు ప్రేమ.

**phil'omel,** **(ఫిలోమల్)** *n.* the nightingale, రాత్రిపూట ధ్వనిచేయు ఒక పక్షి.

**phil'ome'la,** **(ఫిలోమెలా)** nightingale, రాత్రిపూట కమ్మనిధ్వనిచేయు ఒక పక్షి.

**phil'opro-gen'itive,** **(ఫిలోప్రాజెనిటివ్)** *a.* 1) inclined to produce many offspring; prolific, desirous of children, సంతానేచ్ఛగల. 2) loving one's offspring; having to do with love of offspring, తన బిడ్డలను ప్రేమించెడి, బిడ్డలపై ప్రేమకు సంబంధించిన.

**phi-los'opher,** ★ **(ఫిలోసఫ(ర్))** *n.* 1) a lover of wisdom; person who studies philosophy a great deal, జ్ఞాని, తత్త్వజ్ఞుడు. 2) a person who has a system of philosophy, ఒక తత్త్వం విధానమును అనుసరించువాడు. 2) a person who is calm and reasonable under hard conditions, accepting life and making the best of it, ప్రతికూల పరిస్థితులలోను స్థిరంగా ఉండి జీవితమును గడుపు వ్యక్తి. 3) a person who is guided in his life by principles which relate to man as a rational and social being, కొన్ని నియమములను అనుసరించి సూత్రబద్ధంగా జీవించు వ్యక్తి. P's stone = చింతామణి, స్పర్శవేదిమణి, బంగారు చేయు ఔషధగుళిక.

**phil'o-soph-ic, phil'osophical,** ★★ **(ఫిలసోఫిక్, ఫిలసోఫికల్)** *a.* 1) of philosophy or philosophers, తత్త్వమునకు, తత్త్వశాస్త్రమునకు సంబంధించిన. 2) knowing much about philosophy, తత్త్వ శాస్త్రమును గురించి విస్తృతంగా ఎరిగిన. 3) wise, calm, and reasonable, మేధావంతుడై, ప్రశాంత చిత్తంతో హేతుబద్ధుడై ఉండెడు వ్యక్తి.

**phi-los'ophize, (ఫిలోసఫయిజ్)** *vi.* to think or reason as a philosopher does; try to understand and explain things, తత్త్వం విచారించు.

**phi-los'ophy,** ★★★ **(ఫిలాసఫి)** *n.* 1) the study of the truth or principles of all real knowledge, study of the most general causes and principles of the universe, తత్త్వజ్ఞానం, తత్త్వశాస్త్రం. 2) the knowledge of the ultimate principles, causes and laws, తర్కం, హేతువాదం, శాస్త్రం. 3) calm state of mind, జ్ఞానం, సమభావం. 4) an explanation or theory of the universe, especially the particular explanation or system of a philosopher, విశ్వ విజ్ఞాన తత్త్వం. 5) a system for guiding life, such as a body of principles of conduct, religious beliefs, or traditions, జీవిత గమ్యమును నిర్దేశించు నియమములు, ప్రవర్తన, ధార్మిక, నియమాలు మొదలగునవి. 6) the broad general principles of a particular subject or field of activity, ఒక విషయం యొక్క ముఖ్య సూత్రములు, దృక్పథములు. 7) a calm and reasonable attitude; accepting things as they are and making the best of them; calmness, ప్రశాంతం, హేతుబద్ధమైన దృక్పథం, యథాతథంగా స్వీకరించి తృప్తిపడటం, ప్రశాంతత. Logical P. = తర్కశాస్త్రం. Moral P. = ధర్మశాస్త్రం.

**phil'ter, (ఫిల్ట(ర్))** *n.* 1) a drug or magic potion which is supposed to make a person fall in love, love potion, వశీకరణ ఔషధం. 2) drug or potion to produce some magical effect, విచిత్ర ఫలితాలను పుట్టించగల ఔషధం లేక అనుపానం. –*vt.* 3) to administer a love-potion, వశీకరణ ఔషధం పెట్టు.

**phi-sagittarii, (ఫిసాగిటరీ)** *n.* a star constellation in the sky, ఉత్తరాషాడ.

**phiz, (ఫిజ్)** *n.* the face, countenance, ముఖాకృతి.

**phlebi'tis, (ఫ్లెబైటిస్)** *n.* inflammation of a vein, హృదయమున నల్లరక్తమును గొనిపోవు నాళముల పొరలు వాచుట.

**phlebol'ogy, (ఫ్లెబాలజి)** *n.* the study of veins, సిరలను గుతించిన శాస్త్రం.

**phleb'orrhage, (ఫ్లెబోరాజ్)** *n.* the oozing of blood from blood vessels, సిరల నుండి నెత్తురు కాఱుట.

**phle-bot'omize, (ఫ్లెబోటొమైజ్)** *vt.* to practise phlebotomy, bleed, to make an incision into somebody's vein, formerly often done to release blood from a vein as a therapeutic treatment, శరీరంలో నుండి నెత్తురు తీయు.

**phle-bot'omy, (ఫ్లెబొటమి)** *n.* 1) the transfusion or collection of blood, as at a blood bank, శరీరంలో నుండి నెత్తురు తీయుట. 2) the opening of a vein to let blood; bleeding as a therapeutic device; venesection, రోగ నివారణ అంశంగా రక్తనాళమును కత్తిగాటు ద్వారా తెరచి రక్తం స్రవింపచేయుట.

**phlegm, (ఫ్లెమ్)** *n.* 1) the thick mucous discharge from the nose and throat that accompanies a cold or other respiratory disease, కఫం, శ్లేష్మం. 2) indifference, ఉదాసీనత. 3) coolness, calmness, dullness, మాంద్యం. 4) sluggish disposition or temperament; indifference, తన అయిష్టమును ప్రదర్శించు గుణం.

**phleg-mat'ic, (ఫ్లెగ్మ్యాటిక్)** *a.* sluggish, indifferent, not easily aroused to feeling or action,apathetic, అనాసక్తత గల, తేలికగా చర్య తీసుకొను గుణంలేని.

**phleg-mat'ical, (ఫ్లెగ్మ్యాటికల్)** *a.* dull, sluggish, sluggish; indifferent; not easily aroused to feeling or action; apathetic, కఫంగల, కఫకరమైన, మందుడైన.

**phoenix, phenix, (ఫీనిక్స్)** *n.* a mythical bird, the only one of its kind, said to live 500 or many thousands of years, to burn itself on a funeral pyre of herbs and to rise again from a small worm in the ashes, fresh and beautiful, for another long life. It is often used as a symbol of immortality, సుమారు 500 సంవత్సరముల క్రిందట చితియందు మరణించి తిరిగి పునరుద్భవించిన ఒక విధమైన పక్షి.

**phonate, (ఫొనేట్)** *vt.* to utter (speech sounds); sound vocally, శబ్దోచ్చారణం చేయు.

**pho-net'ic, (ఫొనెటిక్)** *a.* 1) of or having to do with sounds made with the voice. Phonetic exercises are drills in pronunciation, pert. to the voice, స్వర సం. 2) representing sounds made with the voice; indicating pronunciation, ధ్వనులను తెలిపెడి.

**pho-net'ics, (ఫోనెటిక్స్)** *n.* 1) the science dealing with sounds made in speech and the art of pronunciation, ధ్వన్యోచ్చారణశాస్త్రం. 2) the application of the science of speech sounds to the learning of languages, స్వర శాస్త్రమును వినియోగించి, మాట్లాడుటను నేర్పించుట, భాషను నేర్చుకొనుట.

**phon'ics,** (ఫోనిక్స్) *n.* sing. 1) the science of sound; acoustics, స్వరశాస్త్రం. 2) a method of teaching reading by the association of letters and combinations of letters with their appropriate speech sounds, అక్షరముల సంయోగం, అక్షరముల కలయిక చేత ధ్వనులను అనుసరించి చదువుట నేర్పు విధానం.

**phonograph,** (ఫోనోగ్రాఫ్) *n.* an instrument that reproduces the sounds from records, record player, ధ్వనులను గ్రహించి తిరిగి ఉచ్చరించు యంత్రం.

**phonol'ogy** (ఫోనోలజి) Phonetics, the scientific study of the systems or patterns of speech sounds used in a particular language or in languages in general, స్వరశాస్త్రం.

**phos'phate,** (ఫోస్ఫేట్) *n.* a salt or ester of phosphoric acid. Phosphates are necessary for the growth of plants and animals and have extensive use as fertilizers, భాస్వరక్షారం యొక్క లవణం. 2) a fertilizer containing such salts, భాస్వర లవణములను కలిగి ఉన్న రసాయన ఎరువు. 3) a drink of carbonated water flavored with fruit syrup, and containing a little phosphoric acid, పండ్ల రసంతో కార్బన్ డై ఆక్సైడ్ వాయువు కరిగించిన పానీయం.

**phosphat'ic,** (ఫోస్ఫేటిక్) *a.* 1) of or containing phosphoric acid or phosphates, భాస్వర సం. 2) characterized by phosphoric acid or phosphates, ఫాస్ఫారికామ్లం లేక భాస్వర లవణముల గుణములు గల.

**phos'phor-es'cence,** (ఫోస్ఫర్సెన్స్) *n.* 1) the act or process of giving out light without burning or by very slow burning that seems not to give out heat, వేడిమి లేకుండయే ప్రకాశించు గుణము. 2) (Physics) light given out by a substance as a result of the absorption of certain rays, such as X- rays or ultraviolet rays, and continuing for a period of time after the substance has ceased to be exposed to these rays, కొన్ని కిరణములను గ్రహించుట చేత ప్రకాశించు గుణం.

**phos'phor-es'cent,** (ఫోస్ఫరెసెంట్) *a.* showing phosphorescence, వేడిమి లేకుండ ప్రకాశం మాత్రం గల.

**phos'phorus,** (ఫోస్ఫరస్) *n.* a solid nonmetallic chemical element which exists in several forms different in physical and chemical properties but not in kind of atoms. The most common form is a yellow, poisonous, waxy substance, which burns slowly at ordinary temperatures and glows in the dark, గాలిలో ఉంచిన మాత్రమున రగులుకొనెడు, ఒక రసాయన మూలకం, భాస్వరం.

**photo-chemistry,** (ఫోటోకెమిస్ట్రీ) *n.* 1) the branch of chemistry dealing with the chemical action of light, as in photography, ఆలోక రసాయన శాస్త్రం. Photochromy, –*n.* 2) color photography, రంజితాలోక చిత్రణం. Photodrome, *n.* ప్రకాశ పరిపాలకం, Photo-dynamics, *n.* 3) the science dealing with the energy of light, especially in relation to growth or movement in plants, వెలుతురునకు ఆకుమీదగల ప్రోద్బలమును గుఱించిన విజ్ఞానం. 4) Photogenic, *a.* produced or caused by light, వెలుతురును కలిగించే. 5) having characteristics that photograph very well, especially in motion pictures, ఫోటో చక్కగా రాగల ధర్మములున్న.

**photograph,** ★★★ (ఫోటోగ్రాఫ్) *n.* a picture made with a camera. A photograph is made by the action of the light rays from the thing pictured coming through the lens of the camera onto a film or plate, యంత్రం వలన తీయబడిన ఛాయా రూపం, ఛాయాచిత్రం.

**pho-tog'rapher,** ★★ (ఫోటోగ్రాఫర్) *n.* 1) a person who takes photographs, యంత్రం వలన రూపం తీయువాడు, ఫోటోలుతీయువాడు. 2) a person whose business is taking photographs, ఛాయా చిత్రములు తీయు వ్యాపారి.

**pho-tog'raphy,** ★ (ఫోటోగ్రఫి) *n.* the taking of photographs, యంత్రం వలన రూపం తీయుట.

**photo-pho'bia,** (ఫోటోఫోబియా) *n.* 1) an abnormal dread of, or shrinking from, light, వెలుతురు చూడగానే భయం పొందుట, కాంతి భీతి. 2) extreme sensitivity to light, కాంతి కిరణములకు అతిగా స్పందించుట.

**photophone,** (ఫోటోఫోన్) *n.* a telephone in which sound vibrations are conveyed by means of a beam of reflected light, ప్రకాశనాదకారకం.

**photoscope,** (ఫోటోస్కోప్) *n.* ప్రకాశదర్శక యంత్రం.

**pho'tosphere,** (ఫోటోస్ఫియర్) *n.* the brilliant gaseous layer surrounding the sun or other stars, దీప్తిగోళం.

**photo-therapy,** (ఫోటోథెరపి) *n.* 1) therapy in which light rays are used, as in treating certain skin diseases, కాంతి కిరణములచే రోగము కుదుర్చు సాధనం. 2) the use of photographic images to diagnose mental problems and help patients to cope with them, కాంతి కిరణములచే రోగము కుదుర్చు సాధనము. ఫోటోగ్రాఫు చిత్రములను మానసిక రోగముల నిర్ధారణకు ఉపయోగించు.

**phrase,** (ఫ్రేజ్) *n.* 1) a group of words not containing a subject and verb and used as a single word within a sentence, సంపూర్ణ

వాక్యంగాని పద సముదాయం, వాక్యభాగం. 2) style, శైలి. 2) a combination of words, పదముల సముదాయం. 3) a short, striking expression, ప్రత్యేకార్థంగల చిన్న వాక్యాంశం. 4) a series of movements that make up a dance pattern, ఒక నృత్య విధానమును తెలుపు కదలికల సముదాయం. 5) manner or style of expression; diction; phraseology; language, వ్యక్తపరచు శైలి. 6) a group of words spoken as a unit and separated by pauses, కొంత భాగంగా ఉండి వాక్య విరామములతో ఉండు పద సముదాయం. –*vt.* 7) to express in a particular way; find expression for, express in words, మాటలతో చెప్పు, పదములలో పెట్టు. 8) call, style, పేరుపెట్టు. –*vi.* 9) to use a phrase or phrases, వాక్యాంశము(ల)ను ఉపయోగించు.

**phra'se-ol'ogical,** **(ఫ్రేజియోలాజికల్)** *a.* of or having to do with phraseology, భాషాసరణి సంబంధమైన.

**phra'se-ol'ogy',** **(ఫ్రేజియోలజి)** *n.* the selection and arrangement of words; particular way in which thoughts are expressed in language, పాకం, శైలి, భాషాసరణి, వాగ్రీతి, శబ్దసముదాయం.

**phre-net'ic,-cal,** **(ఫ్రెనెటికల్)** a. excessively excited; frenzied; frantic, mad, వెఱ్ఱియెత్తిన.

**phre-nolo'gical,** **(ఫ్రెనొలాజికల్)** *a.* of or having to do with phrenology, కపాలవిద్య సంబంధమైన.

**phre-nol'ogist,** **(ఫ్రెనొలాజిస్ట్)** *n.* a person who professes to tell a person's character from the shape of his skull, craniologist, కపాల పరీక్ష తెలిసినవాడు.

**phre'nol'ogy,** **(ఫ్రెనొలజి)** *n.* 1) the theory that the shape of the skull shows what sort of mind and character a person has, కపాలంయొక్క ఆకారమును బట్టి మనుష్యుని గుణ సామర్థ్యములను నిశ్చయించు శాస్త్రం. 2) the practice of reading character from the shape of the skull, కపాలం యొక్క నిర్మాణమును బట్టి వ్యక్తి గుణములను తెలుపు శాస్త్రం.

**phren'sied,** **(ఫ్రెన్సీడ్)** *a.* mad, వెఱ్ఱియెత్తిన.

**phren'sy,** **(ఫ్రెన్సీ)** *n.* 1) near madness; frantic condition; mental derangement, పిచ్చి, ఉన్మత్తత. 2) a very great excitement. Eg. a frenzy of haste, చాలా ఎక్కువ భావోద్వేగం. –*vt.* 3) to drive (a person) to frenzy; infuriate, వెఱ్ఱియెత్తించు.

**phthis'ic, phthi'sis,** **(థాయిసిక్, థాయిసిస్)** *n.* any progressive, wasting disease of the body or of some part of the body, especially tuberculosis of the lungs, consumption, క్షయరోగం, శ్వాస కృచ్ఛ్రం.

**phthi'sical,** **(థైసికల్)** *a.* having to do with, like, or affected with phthisis, consumptive, క్షయరోగంగల.

**phy-lac'tery,** **(ఫైలాక్‌టెరి)** *n.* 1) a charm worn as a protection, amulet, రక్షరేకు, తాయెత్తు. 2) either of two small leather cases containing texts from the Jewish law, worn by Orthodox Jewish males during weekday morning prayers, to remind them to keep the Law. One is strapped to the forehead, the other to the left arm, యూదుల ధర్మశాస్త్ర సంగ్రహములు రెండింటిని పెట్టి ఉంచిన ఏదో ఒక తోలుపెట్టె.

**phys'ic,** **(ఫిజిక్)** *n.* 1) the art of healing; science and practice of medicine, వైద్యం, చికిత్స. 2) medicine, ఔషధం, మందు. 3) a medicine, especially one that acts as a laxative, cathartic, a purge, భేదిమందు. –*vt.* 4) to give medicine to, dose, treat, cure, చికిత్స చేయు, బాగుచేయు. 5) to give a laxative to, బేదిమందిచ్చు.

**phys'ical,** ★★★ **(ఫిజికల్)** *a.* 1) of the body, bodily, స్థూలద్రవ్య సం., సాకారమైన, ఇంద్రియ గోచరమయ్యేడు, శరీర సం. 2) according to the laws of nature, ప్రాకృతిక సూత్రముల అనుసారం. 3) of the science of physics, భౌతిక శాస్త్రం యొక్క లేక భౌతిక శాస్త్ర సంబంధం. P. geography = ప్రాకృతిక భూగోళం. P. exercise = శారీరక వ్యాయామం. P. labour = శారీరక పరిశ్రమ, P. science = పదార్థ విజ్ఞాన శాస్త్రం.

**phys'ically,** ★★ **(ఫిజికలి)** *adv.* in a physical manner; in physical respects; as regards the body, స్థూల ద్రవ్య సం.గా, సాకారంగా, ఇంద్రియ గోచరంగా.

**phy-si'cian,** **(ఫిజిషియన్)** *n.* 1) a doctor of medicine, వైద్యుడు. 2) any practitioner of the healing art, రోగమును కుదిరించు ఏ విధానమునైనను అవలంబించు వ్యక్తి. 3) a person who cures any one of various maladies or infirmities, as of the soul; healer, అనేక రకముల రోగములకు చికిత్స చేయువాడు.

**phys'ics,** ★★ **(ఫిజిక్స్)** *n.* sing. the science that deals with matter and energy, and the action of different forms of energy, excluding chemical and biological change. Physics studies force, motion, heat, light, sound, electricity, magnetism, radiation, and atomic structure, natural philosophy, పదార్థ విజ్ఞాన శాస్త్రం, ప్రకృతిశాస్త్రం, భౌతికశాస్త్రం.

**physio'cracy,** **(ఫిజియోక్రసి)** *n.* the economic doctrine that land and its products are the only true source of wealth, అంతయు భూమినుండియే వచ్చునన్న సిద్ధాంతం.

**phys'i-og'nomist,** **(ఫిజియోనమిస్ట్)** *n.* a person skilled in physiognomy, ముఖ సాముద్రికుడు.

**phys'io-g'nomy,** **(ఫిజియోనమి)** *n.* 1) the art of estimating character from the features of the face or the form of the body, ముఖసాముద్రికం, ముఖలక్షణ నిరూపణం. 2) the kind of features or type of face one has; one's face, వ్యక్తి యొక్క ముఖ కవళికలు.

**physiog'raphy,** **(ఫిజియోగ్రఫి)** *n.* 1) the branch of geography that deals with the natural features of the earth's surface, Physical geography teaches about the earth's formation, climate, clouds, winds, ocean currents, and all other physical features of the earth, భూగోళశాస్త్రమందు భౌతిక విషయములకు సంబంధించిన భాగం, పృథ్వీవర్ణనం. 2) the study of the arrangement, origin, and changes of the earth's surface features, భూమిపుట్టుక, భూ ఉపరితల మార్పులు తెలుపు శాస్త్రం.

**physiol'atry,** **(ఫిజియోలట్రి)** *n.* the worship of nature, ప్రకృతి పూజ, నిసర్గోపాసన.

**phys'io-logi'cal,** **(ఫిజియోలాజికల్)** *a.* 1) having to do with the normal or healthy functioning of an organism, జంతుదేహ ధర్మముల సంబంధమైన. Eg. food and sleep are physiological needs; 2) having to do with physiology, దేహధర్మ సంబంధమైన.

**phys'i-ol'ogist,** **(ఫిజియోలజిస్ట్)** *n.* a person who studies or is skilled in physiology, జంతుదేహ ధర్మ శాస్త్రజ్ఞుడు.

**phys'i-ol'ogy,** **(ఫిజియోలజి)** *n.* 1) the science dealing with the normal functions of living things or their parts, జంతుదేహ ధర్మశాస్త్రం. 2) a textbook or treatise on this science, జంతుదేహ ధర్మ విజ్ఞానమును తెలుపు పాఠ్యగ్రంథం. 3) all the functions and activities of a living thing or of one of its parts, జీవియొక్క సమస్త దేహ చర్యలు, వాని ధర్మములను లేక ఒక భాగం యొక్క ధర్మములు తెలుపు శాస్త్రం.

**physio-med'calism,** **(ఫిజియోమెడకాలిజమ్)** *n.*curing diseases by means of herbs and natural durgs, ఓషధులు మొ. ప్రకృతి సిద్ధమైన మందుల సాయముననే చికిత్స చేయుట.

**phy-sique',** **(ఫిజిక్)** *n.* bodily structure, organization, or development; physical appearance, body, దేహతత్వం, దేహరీతి లేక గుణం.

**phy'itheism,** **(ఫితీయిజమ్)** *n.* the ascribing of physical form and attributes to deity, భగవంతునికి భౌతిక స్వరూపం ఆరోపించుట.

**phytochem'istry,** **(ఫైటోకెమిస్ట్రీ)** *n.* the chemistry of plants, ఉద్భిజ్జములకు సంబంధించిన రసాయనశాస్త్రం.

**phytol'ogy,** **(ఫైటాలజి)** *n.* the science of plants; Botany, ఉద్భిజ్జశాస్త్రం.

**phytoma,** **(ఫైటొమా)** *n.* ఓషధీసారం.

**pi-al,** **(పియాల్)** *n.* of or having to do with the pia mater, తిన్నె, అరుగు.

**pi-a'no, pi-an'o'for'te,** ★★ **(పియానో, పియానోఫోర్టె)** *n.* a large musical instrument whose tones come from many wires and range over several octaves, సంగీతపు పెట్టె.

**pi-az'za,** **(పియాజ)** *n.* a large porch along one or more sides of a house; veranda, నడిమంటపం, వసారా.

**pi'ca,** **(పికా)** *n.* a size of type (12 point), ఒక తరగతి అచ్చు అక్షరం.

**pic'a-roo'n,** **(పికారూన్)** *n.* 1) a pirate, ఓడ దొంగ. 2) a piratical or privateering ship, ఓడల దోపిడీ చేసే ఓడగల. 3) a rogue, thief, or brigand, నీచుడు, దొంగ, బందిపోటు.

**pice,** **(పైస్)** *n.* a former bronze coin of India and Pakistan equal to 1/4 of an anna, replaced in India in 1957 and in Pakistan in 1961 by the paisa, పైసా, కానీ, కాసు.

**pick,** ★★ **(పిక్)** *vt.* 1) peck at, పొడుచు. 2) to pierce, dig into, or break up with some pointed tool, pluck, to separate by the beak, పొడిచియెత్తు, గ్రుచ్చియెత్తు, ఎత్తుకొను. 3) pluck, gather, (పువ్వులు మొ.వి) త్రుంచి పోగుచేయు, కోయు. 4) to choose out of a number or quantity, select, ఎంచుకొని యెత్తు. 5) to open with a pointed instrument or wire, or by manipulation of the mechanism, సూదియైన పరికరంతో లేక తీగతో తెరచి లోపల ఉన్న వాటిని దొంగిలించు. 6) to steal the contents of, లోపల ఉన్నవాటిని దొంగిలించు. 7) to prepare for use by removing feathers or waste parts, ఈకలు మొదలైన ఉపయోగకరం కాని వాటిని తొలగించి ఉపయోగించునట్లు చేయు. 8) to pull apart, విడిగా లాగివేయు. 9) to use the fingers on (the strings of a musical instrument) with a plucking motion, ఒక సంగీత వాయిద్యం మీద వేళ్ళను ఉపయోగించి ధ్వనిని పుట్టించు. 10) to take up (seeds or other small pieces of food) with the bill or teeth, as a bird or squirrel does, మెతుకులను పక్షి ముక్కుతో లేక గింజలతో తీసివేయు. 11) to eat (food) in small pieces, slowly, or without appetite, ఆహారమును చిన్న ముక్కలుగా తిను. P. a pocket = జేబులోనుండు దానిని దొంగిలించు. P. a quarrel. = జగడం కలుగజేసికొను. P. a hole in one's coat = ఒకనిపైని తప్పు పట్టు. –*vi.* 12) eat slowly, కొంచెం కొంచెం తిను. 13) pilfer, దొంగతనంచేయు. –*n.* 14) a sharp-pointed tool, వాడియైన పనిముట్టు లేక సాధనం. 15) choice, ఇష్టమైనది యెంచుకొనుట. 16) the picked article, ఎంచుకోబడినది. 17) the best, శ్రేష్ఠభాగం.

**pick'axe,** **(పిక్‌యాక్స్)** *n.* 1) a tool with a heavy metal bar, pointed at one or both ends,

attached through the center to a wooden handle; pick, గడ్డపార. – *vt.* 2) to break, clear, or pry up with a pickaxe, పగులగొట్టు, గడ్డపారతో చదునుచేయుట. – *vi.* to work with or use a pickaxe.

**pick'er, (పిక(ర్))** *n.* 1) a tool or machine for picking anything, వాడియైన పనిముట్టు. 2) a person who gathers, picks, or collects, జగడమును కలుగజేసికొనువాడు. 3) a tool or machine for picking anything, త్రవ్వుటకు వాడు ఏదైనా పరికరం లేక యంత్రం.

**pick'et, (పికెట్)** *n.* 1) a pointed stake or peg driven into the ground to make a fence or to tie a horse to, a pole, గ్రాదికొయ్య. 2) a small body of troops, or a single man, posted at some place to watch for the enemy and guard against surprise attacks, అకస్మాత్తు ఎదురుదాడులను ఎదుర్కొనటానికి కొందరినిగాని ఒక వ్యక్తినిగానీ కాపలా ఉంచు. 3) a person who takes part in a public demonstration or boycott to support a cause, demonstrator, ఒక అవసరం కోసం ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తి ఆ విధిని బహిష్కరించు. 4) to fix somebody on a sharp iron or wooden pole as a punishment, కొఱ్ఱువేయు శిక్ష, వాడికొయ్యపై నిలుపు శిక్ష. –*vt.* 5) to enclose with pickets; fence, చుట్టు కొయ్యలను పాతు.

**pick'ing, (పికింగ్)** *n.* 1) the act of a person or thing that picks, selecting, ఏర్చుట, ఎంచుకొనుట. 2) pilfering, దొంగిలించుట.

**pic-kle, (పికిల్)** *n.* 1) preserving liquid, ఊరగాయ వేయు ఊట. 2) preserved food, ఊఱగాయ. 3) a young rascal, పోకిరి. 4) haste, తొందర. –*vt.* 5) preserve in salt, ఉప్పులోవేయు.

**pick'lock, (పిక్‌లోక్)** *n.* 1) a person who picks locks, especially to steal; thief, burglar, a false key, బీగపుచెవి లేకుండ తాళం తెఱచు వాడు. 2) an instrument for picking locks, తాళాలు పగుల గొట్టటానికి వాడే పరికరం. 3) burglar, తాళములను తెఱచి దొంగిలించువాడు.

**pick'pock'et, (పిక్‌పోకిట్)** *n.* a person who steals from people's pockets, జేబులోని వస్తువులను దొంగిలించువాడు, జేబుదొంగ.

**pick-purse', (పిక్‌పర్స్)** *n.* a person who steals purses or their contents, రూకల సంచిని దొంగిలించు వాడు.

**pic'nic, (పిక్‌నిక్)** *n.* 1) pleasure trip or party with a meal in the open air, వనభోజనం. 2) picnic ham, a smoked shoulder of pork, cut to look like a ham, కాల్చిన పంది కాలి మాంసం. – *vt.* 3) to go on or take part in a picnic, వనభోజనం చేయు. 4) to eat in picnic style, వనభోజనంలోవలె తిను.

**pic'otta, (పికోట)** *n.* a country device for drawing water from a well with tub like bucket attached to a long stick and operated by two persons, ఏతం.

**pictor, (పిక్టర్)** *n.* (astro.) a southern constellation near the star Canopus, మయుడు.

**pic-to'rial, (పిక్టోరియల్)** *a.* 1) having something to do with pictures, expressed in pictures, చిత్రసం, చిత్రములు వ్రాసియున్న. 2) illustrated by pictures, చిత్రాలతో చూపించిన. 3) of, belonging to, or produced by a painter, having to do with painting or drawing, ఒక చిత్రకారుని చేత, చిత్రకారునికి చెందిన లేక చిత్రకారుడు వేసిన చిత్రం లేక రంగుల బొమ్మ. – *n.* 4) a magazine or part of a newspaper in which pictures are an important part, ఒక వార్తాపత్రికలో బొమ్మలకు ప్రాముఖ్యతగల భాగం.

**pictural, (పిక్చరల్)** *a.* pert. to pictures, చిత్ర సం.

**pic't'ure, ★★★ (పిక్చర్)** *n.* 1) a drawing, painting, portrait, or photograph, or a print of any of these, image drawing, చిత్రం, చిత్తరువు, ప్రతిమ, బొమ్మ, పటం. 2) a scene, ఒక దృశ్యం. 3) an exact likeness, image, ప్రతిమ. 4) an example, embodiment, ఉదాహరణ, ప్రతిరూపం. 5) a motion picture, చలనచిత్రం. 6) a visible image of something formed by physical means, as by a lens, కటకం వంటి వానితో దృష్టిగోచరం చేయు ప్రతిబింబం. 7) a tableau, as in the theater, నాటకముల స్టేజీపై ఉండునట్టి తెర. –*vt.* 8) to draw or paint; make into a picture, portary, చిత్రం వ్రాయు. 9) to reflect, as a mirror does, depict, వర్ణించు. 10) to form a picture of in the mind; imagine, స్ఫుటంగా రూపును జ్ఞాపకమునకు దెచ్చికొను.

**pic'tur-esque', ★★ (పిక్చరెస్క్)** *a.* 1) like a picture, చిత్రోపమమైన, చిత్రంవంటి. 2) fit for drawing a picture, పటం వ్రాయదగిన. 3) beautiful, సుందరమైన, శృంగారమైన. 4) vivid, స్పష్టంగా వర్ణింపబడిన.

**pid'dle, (పిడిల్)** *vt.* 1) to urinate, లఘుశంకచేయు, మూత్రవిసర్జనచేయు. 2) to do anything in a trifling or ineffective way, ఏదైన ఫలితం లేకుండా చేయు.

**pid'dling, (పిడ్‌లింగ్)** *a.* trifling; petty, అల్పమైన.

**pie, ★ (పై)** *n.* 1) a round layer cake with a filling, as of cream, custard, or jelly, baked food, బూరెలు మొ. పిండి వంట. 2) a coin, . దమ్మిడి, పైసా.

**pie'bald, (పైబాల్డ్)** *a.* 1) spotted or streaked with different colors or shades; dappled; marbled, mottled, నానావర్ణములు (రంగులు) గల.

2) spotted in two colors, especially white and black or another dark color, రెండు రంగుల చారలుగల.

**piece,** ★★★ **(పీస్)** *n.* 1) one of the parts into which a thing is divided or broken; part, bit; బట్టలతాను, a bundle of cloth, తునుక, ముక్క, బద్ద. 2) any article, ఏదేని ఒక వస్తువు. 3) a limited part, కొంతమాత్రమే గల భాగం. 4) a single thing of a set or class, ఒకే వస్తువు. Ex. a piece of furniture; 5) a single composition in an art, కళాఖండంలో ఒక భాగమే. 6) a coin, ఒక పైసా. 7) an example or instance of an action, function, or quality, ఒక చర్యలో కొంత. Eg. a piece of luck; 8) the amount of work done or to be done at any one time, ఒక సమయంలో చేయవలసిన పని యొక్క భాగం. 9) a gun, cannon, ఒక తుపాకి లేక ఫిరంగి. 10) any one of the disks, cubes, figures, or stones, used in playing checkers, chess, and other games, man, ఆటలలో ఉపయోగించు కాయ, పిక్క. 11) a short period of time, while, కొద్ది సమయంపాటు. 12) a short distance, కొద్దిపాటి దూరం. Ex. down the road a piece. –*vt.* 13) to make or repair by adding or joining pieces, patch, join as one, అతుకుపెట్టి పెద్దదిగాచేయు లేక బాగుచేయు, కూర్చు, చేర్చు. –*vi.* కూడు, చేరు, Of a p. = ఒకటేరకమైన. A field-p. = చిన్న ఫిరంగి. A p. of water = కొలను, జలాశయం.

**piece'goods, (పీస్‌గుడ్జ్)** *n. pl.* cloth cut to measure and sold by the yard from bolts; yard goods, తానులుగా అమ్మబడు బట్ట సరకులు.

**piece'less, (పీస్‌లెస్)** *a.* entire, ఒకటియైన, ముక్కలు చేర్చినట్టిది గాని.

**piece-meal, (పీస్‌మీల్)** *adv.* 1) piece by piece, a little at a time, తునకలు, తునకలుగా. 2) piece from piece, to pieces, into fragments, ముక్కలు ముక్కలుగా. –*a.* 3) done piece by piece, fragmentary, ముక్కలు కూర్చి చేసిన. 4) separate, వేరైన. – *v.t.* 5) to divide piecemeal; dismember, ముక్కలుగా విడగొట్టు.

**pied, (పైడ్)** *a.*1) having patches of two or more colors; many-colored; parti-colored, వివిధమైన రంగులు గల. 2) wearing a costume of two or more colors, రెండు అంతకంటె ఎక్కువ రంగులు గల దుస్తులను ధరించిన.

**piend, (పీండ్),** *n.* the sharp point or edge of a hammer, సుత్తి యొక్క మొన.

**piep, (పీప్)** *n.* బాతుపిల్ల అఱపు.

**pier,** ★ **(పియ(ర్))** *n.* 1) one of the solid supports on which the arches of a bridge rest, వారధి స్తంభం. 2) a structure built out over the water, supported on columns or piles, and used as a walk or a landing place for ships, a projecting warf, సముద్రంలో కొంచెం దూరంవఱకు కట్టిన వారధి. 3) a wall or barrier to break the force of waves, especially one to form or protect a harbor; pier, అలల ప్రభావం తగ్గించుటకు కట్టిన గోడ లేక అడ్డుకట్ట.

**pierce,** ★ **(పియర్స్)** *vt.* 1) to make a hole in, bore into or through, పొడుచు, గుచ్చు. 2) stab, prick, దూర్చు. 3) to go into, go through, లోపలికి చొచ్చుకొని పోవు. 4) to force a way through or into; force a way, లోపలికి దారి చేసుకొను. –*vi.* 5) enter, pass through, గ్రుచ్చుకొనిపోవు. 6) penetrate, దూరు, గ్రుచ్చుకొనిపోవు.

**pier'cer, (పియర్సర్)** *n.* to make a hole in; bore into or through, బరం, రంధ్రంచేయు పనిముట్టు.

**pier'cing, (పియర్సింగ్)** *a.* that pierces; penetrating, వాడియైన, తీక్షణమైన, చుఱుకైన.

**pi'etism, (పీటిజమ్)** *n.* 1) strict devotion, భక్తి. 2) a movement, beginning in the late 1600's in Germany, to revive personal piety in the Lutheran Church, వ్యాజభక్తి.

**pi'etist, (పీటిస్ట్)** *n.* one who makes a display of strong religious feeling, వ్యాజభక్తుడు.

**pi'ety, (పయిటి)** *n.* 1) the quality or character of being pious; reverence for God (or the Gods); religious character or conduct; devotion to religion; holiness; goodness, devotion, Godliness, దైవభక్తి, ధర్మనిష్ఠాపరత. 2) respect, భక్తి, విశ్వాసం, గురుత్వం.

**pif'fle, (పిఫల్)** *n.* 1) silly talk or behaviour, పనికిమాలిన మాట. 2) nonsense, worthless talk, పనికిమాలిన సంభాషణం.

**pig,** ★★ **(పిగ్)** *n.* 1) a young swine, పందిపిల్ల. 2) a swine or hog, a four-footed domestic animal with a stout, heavy body, cloven hoofs, and a broad snout, raised for its meat, పంది. 2) an oblong mass of iron, lead, or other metal that has been poured into a mould for storage, ఇనుము మొ. లోహపు దుక్క. –*vt.* 3) bring forth (pigs), (పంది) పిల్లలువేయు. 4) huddle or lie together, పందిపిల్లలవలె పండుకొను.

**pi'geon,** ★ **(పిజియన్)** *n.* any one of a group of birds with a plump body, short tail, and short legs. The rock pigeon, the passenger pigeon (now extinct), and the white-crowned pigeon are three kinds. Pigeons are found throughout the world, పావురం, కపోతం. 2) pidgin English, తక్కువ వ్యాకరణంగల

వ్యావహారిక, ఇంగ్లీషు. 3) any language spoken with a reduced grammar and vocabulary as a trade or communications jargon, తక్కువ వ్యాకరణంతో మాట్లాడుటకు అనుకూలంగా ఉన్న ఏ భాషైనాసరే.

**pi'geon-heart'ed,** **(పిజియన్ హార్టెడ్)** *a.* very timid or cowardly; fainthearted, timid, పిఠికియైన, భీరువైన.

**pi'geon-hole',** **(పిజిన్‌హోల్)** *n.* 1) a small hole in a wall for pigeons to pass in and out, పావురపు గూటిలో త్రోవ కొఱకు యేర్పరచిన కన్నం. 2) one of a set of boxlike compartments for holding papers and other articles, as in a desk or a cabinet, or standing by itself, పెట్టెలో కాగితములుంచుకొను అఱ. *–vt.* 3) to put in a pigeonhole or compartment, డస్క్ అఱలో పెట్టివేయు.

**pig'eon-pea,** **(పిజియన్‌పీ)** *n.* the small, nutritious seed of an East Indian shrub of the pea family, now widely cultivated in tropical areas, కందిగింజ.

**pig'gin,** **(పిగిన్)** *n.* 1) a small wooden or earthen vessel, చిన్న కఱ్ఱ చిప్ప లేక మట్టిపిడత. 2) a small wooden pail with one stave longer than the rest and serving as a handle; pipkin, చిన్న కొయ్య బొచ్చె.

**pig'-head'ed,** **(పిగ్‌హెడిడ్)** *a.* stupidly obstinate or stubborn, perverse, మూర్ఖమైన, మొండియైన.

**pight'le,** **(పిట్లే)** *n.* a small enclosure, a croft, చిన్నయావరణం.

**pig'i'ron,** **(పిగ్అయరన్)** *n.* crude iron as it first comes from the blast furnace or smelter. It was formerly usually cast into oblong masses called pigs, దుక్కయినుము.

**pig'me'an** **(పిగ్మియాన్) =** Pygmean, very small, as in size, ability, or capacity; pygmy, పరిమాణంలో చాలా చిన్న.

**pig'ment,** **(పిగ్మెంట్)** *n.* 1) coloring matter, especially a powder or some easily pulverized dry substance. Paint and dyes are made by mixing pigments with oil, water, or some other liquid, paint, వర్ణం, రంగు, చాయ. తేనె కలిపిన సారాయి.

**pignora'tion,** **(పిగ్నొరేషన్)** *n.* act of giving in pledge, a seizing and detaining of cattle straying and doing damage till the damage be made good, తనఖాగా ఉంచుట; బందె, (నష్టపరిహారం) ఇచ్చునంతవఱకును పశువులను బందెల దొడ్డిలో పెట్టుట.

**pig'nut,** **(పిగ్‌నట్)** *n* a European groundnut, వేరు సెనగకాయ.

**pig'-sty,** **(పిగ్‌స్టై)** *n.* a pen where pigs are kept, పందుల దొడ్డి.

**pike,** **(పైక్)** *n.* a spear with a long wooden handle, which foot soldiers used to carry before the invention of the bayonet, spear. Pikes had an iron or steel head, ఈటె, బల్లెం.

**pike'man,** **(పైక్‌మన్)** *n.* a soldier armed with a pike, బల్లెపు సిపాయి.

**pi-las'ter,** **(పిలాస్ట(ర్))** *n.* a flat, rectangular pillar, especially when not standing alone, but supporting or decorating part of a wall from which it projects somewhat, మూడు వంతుల గోడతో కలిసిపోయినట్లు కట్టిన స్తంభం.

**pilau,** **(పిలావ్)** *n.* an Oriental dish consisting of rice or cracked wheat boiled with mutton, fowl, or fish, and flavored, as with spices and raisins, పలావు.

**pil'chard,** **(పిల్‌చడ్)** *n.* a small European marine food fish, related to the herring, but smaller and rounder. A sardine is a young pilchard, సముద్రపు చేపలలో ఒక జాతిచేప.

**pile,** ★★ **(పైల్)** *n.* 1) many things lying one upon another in a more or less orderly way, heap, కుప్ప, దొంతి. 2) hair, నూగు, వెంట్రుక. 3) a mass like a hill or mound, పెద్దకొండవంటి కుప్ప. 4) a heap of wood on which a dead body or sacrifice is burned, funeral pile, చితి. 5) (Nuclear Physics.) the former name of a reactor, అణురియాక్టరు ఇంతకు ముందటి పేరు. (Electricity) 6) అనేక లోహములతోచేసిన పళ్ళెములో సంతకం చేసినవాడు, a series of plates of different metals, arranged alternately with cloth or paper wet with acid between them, for producing an electric current, galvanic pile; కట్టెలమోపు, వంటచెరకుల మోపు, a bundle of sticks or twigs tied together for fuel. *–vt.* 7) accumulate, కుప్ప వేయు, దొంతిపెట్టు.

**piles,** **(పైల్జ్)** *n. pl.* a swelling of blood vessels at the anus, often painful; hemorrhoids, మూలవ్యాధి. Bleeding p. = నెత్తురుకారెడు మూలశంక రోగము, Blind p. = నెత్తురుకారని మూలశంకరోగము.

**pil'fer,** **(పిల్‌ఫెర్)** *vt.* & *vi.* to steal in small quantities, స్వల్ప దొంగతనముచేయు.

**pil'ferer,** **(ఫిల్‌ఫర(ర్))** *n.* a petty thief, స్వల్ప దొంగతనములు చేయువాడు.

**pil'gar'lick,** **(ఫిల్‌గార్లిక్)** *n.* a bald-headed man, a low fellow, తుచ్ఛుడు.

**pil'grim,** **(పిల్‌గ్రిం)** *n.* 1) a person who goes on a journey to a sacred or holy place, espe-

cially a distant shrine, as an act of religious devotion, యాత్రస్థుడు, పుణ్యస్థలమునకు పోవు వాడు, తీర్థవాసి. 2) a traveller, a person on a journey; traveller; wanderer, ప్రయాణస్థుడు.

**pil'grimage, (పిల్‌గ్రిమేజ్)** *n.* a pilgrim's journey; journey to some sacred place as an act of religious devotion. – *v.i.* to make a pilgrimage; go on a pilgrimage, తీర్థయాత్ర.

**pill,** ★ **(పిల్)** *n.* 1) medicine made up into a small, solid mass to be swallowed whole, now usually round and flattened or in capsule form, మాత్ర, ఉండ, గుళిక. 2) a very small ball or mass of anything; pellet, ఉండ, గుళిక.

**pil'lage, (పిలేజ్)** *n.* 1) to rob with violence, plunder, కొల్ల, దోపిడీ. 2) to take possession of or carry off as booty, spoil, కొల్ల పెట్టబడిన సొత్తు. –*vt.* 3) to take booty; plunder, దోచు, కొల్లపెట్టు.

**pil'lager, (పిలేజ(ర్))** *n.* కొల్లపెట్టువాడు, దోపిడి దొంగ.

**pil'lar, (పిల్లర్)** *n.* 1) a strong, slender, upright structure; column. Pillars are usually made of stone, wood, or metal, and used as supports or ornaments for a building, shaft, post, స్తంభము. 2) support, Prop, ఆధారము.

**pil'lared, (పిలార్డ్)** *a.* having pillars, స్తంభములు గల.

**pilliwinks, (పిలివింక్స్)** *n.pl.* an instrument of torture of tortune for crushing the fingers, వ్రేళ్ళు నలగగొట్టి బాధించు సాధనము.

**pil'lory, (పిలరి)** *n.* 1) a frame of wood erected on a post, with holes through which a person's head and hands were put, ఒక విధమైన శిక్షబల్ల. –*vt.* 2) to punish in the above manner, అట్టి శిక్షవేయు.

**pil'low,** ★ **(పిల్లో)** *n.* 1) a bag or case filled with feathers, cotton foam rubber, or other soft material, used to support the head (or, sometimes, other parts) when resting or sleeping, తలగడ, దిండు. 2) a pad attached behind a saddle, especially for a person to sit on, జీనుకు వెనుక భాగమున కూర్చొనుటకు వీలైన భాగము. 3) a pad on which bobbin (or pillow) lace is made, తలగడ లేక అల్లటానికి వాడే అట్ట. 4) a supporting piece or part, such as the block on which the inner end of a bowsprit rests, ఓడ యొక్క పెద్ద తెరస్తంభం ఆధారంగా ఉండు కొయ్య. –*vt.* 5) to rest or place on or as if on a pillow, తలగడపైని ఉంచు. – *v.i.* 6) to rest the head on or as if on a pillow, తలను దిండుపై లేక అట్లు ఉంచు.

**pil'low-case', (పిల్లోకేస్)** *n.* a cotton or linen cover pulled over a pillow, తలగడ, గలీబు, గవుసెన లేక ఒఱ, గలీబు సంచి.

**pil'-ose', (పిలోజ్)** *a.* covered with hair, especially with fine soft hair; hairy; pilous, వెంట్రుకలతో కప్పబడియున్న.

**pil'os'ity, (పిలోసిటి)** *n.* the state of being pilose or pilous; hairiness, వెంట్రుకలు కలిగియుండుట.

**pi'lot,** ★★★ **(పైలట్)** *n.* 1) a person who steers a ship or boat; steersman, helmsman, ఓడచుక్కాను త్రిప్పువాడు, ఓడను సరియైన మార్గమందు నడుపువాడు. 2) a person who operates the controls of an aircraft in flight, especially one qualified and licensed to do this, విమానమును నడుపువాడు. –*vt.* 3) steer rightly, నడపు, కడపు, సరియైన దారిలో తీసికొనిపోవు.

**pi'lotage, (పైలటేజ్)** *n.* 1) steering the ship in the right direction, ఓడను సరియైన దారిలో నడపుట. 2) the fee paid for the service of a pilot, ఓడను నడుపు కూలి.

**pil'ule, (పిలూల్)** *n.* a pill, especially a small pill, చిన్నమాత్ర.

**pi'lus, (పిలస్)** *n.* (*pl.* pili) a hairlike part or structure, especially on the surface of a cell or micro organism, చెట్లకాడల మీదను ఆకులమీదను ఉండెడు నూగు.

**pi-men'ta, (పిమెంట)** *n.* 1) a kind of sweet red pepper, used as a vegetable, a relish, and a stuffing for green olives, pimiento, ఒక విధమైన మిరియాలు. 2) a spice having a flavor suggesting a mixture of cinnamon, nutmeg, and cloves, జాజికాయ జాపత్రి మొదలగు సుగంధ ద్రవ్యముల పొడి.

**pimp, (పింప్)** *n.* 1) a man who procures prostitutes for others; male bawd; pimp; procurer, కుంటెనకాడు లేక కుంటెనకత్తె. 2) person who helps other people indulge in low desires, passions, or vices, నీచ అలవాట్లను తీర్చువాడు. –*vi.* 3) to act as a pander, supply material or opportunity for vices,కుంటెతెనముచేయు.

**pimple, (పింపల్)** *n.* a small, inflamed swelling on the skin; papule or pustule. It may or may not contain pus, మొటిమ, చెమటకాయ.

**pimpled, (పింపల్డ్)** *a.* having pimples, మొటిమలు లేక పులిపిరులుగల.

**pim'ply, (పింప్లి)** *a.* having pimples, చెమటకాయగల.

**pin, ★★ (పిన్)** *n.* 1) a short, slender piece of wire with a point at one end and a head at the other, for fastening things together, గుండుసూది, అల్పీ. 2) an ornament that has a pin or clasp; brooch, పిన్నీసు, పైటపిన్ను. –*vt.* 3) to fasten with a pin or pins; put a pin through, గుండుసూదితో తగిలించు లేక చేర్చి కట్టు.

**pi'na-cloth, (పీనక్లాత్)** *(పీన్య cloth), n.* a fine, sheer fabric made in the Philippines and elsewhere from the fibers of the leaves of the pineapple plant, అనాసచెట్లనారతో నేసిన చక్కనిబట్ట.

**pince'nez, (పిన్స్‌నెజ్)** *(pongs'na), n.* a pair of eyeglasses kept in place by a spring that clips onto the bridge of the nose, ముక్కుకు తగిలించు కొనే కండ్లజోడు.

**pin'cers, (పిన్సర్జ్)** *n. pl.* 1) a tool for gripping and holding tight, made like scissors but with jaws instead of blades, శ్రావణము, పటకారు. 2) a military operation in which the enemy is surrounded and crushed by the meeting of columns driven around each side of him, వైరి పక్షమువారిని అన్ని దిక్కుల నుంచి ముట్టడించి నొక్కివేయు సైనిక వ్యూహము.

**pinch, (పిన్చ్)** *vt.* 1) to squeeze between the thumb and forefinger, with the teeth or claws, or with any instrument having two jaws or parts between which something may be grasped, nip, గిల్లు, నొక్కు, నులుము, వ్రేళ్ళనడుమ నొక్కు. 2) to press so as to hurt, squeeze, distress, బాధించు. 3) to cause (a plant) to shrivel or wither up, as by frost, మంచుతోవలె మొక్కను వాడిపోవునట్లు చేయు. 4) to put in or add by pinches or small quantities చేతి చిటిక పరిమాణములో కొద్ది కొద్దిగా ఇచ్చు. 5) to sail (a vessel) close to the wind to such a degree that the sails shake, గాలికి అతిదగ్గరగా తెరచాపలు అల్లల్లాడునట్లు నీటిపై ప్రయాణము చేయు. 6) to move (something heavy) by a succession of small heaves with a pinch bar, బరువైన దానిని ఒక్కొక్క ఊపులో కొంచెము కొంచెము కదిలించు. –*n.* 7) a nip, గిల్లుట. 8) as much as can be taken up between finger and thumb, వ్రేళ్ళనడుమ నొక్కితీయునంత, చిటి. 9) distress, సంకటము, కష్టము.

**pinch'beck, (పించ్‌బెక్)** *n.* an alloy of zinc and copper, used in imitation of gold and in cheap jewellery, పదునాలుపాళ్ళ రాగితో మూడు పాళ్ళు తుత్తునాగము చేర్చిన మిశ్రమలోహము.

**pinch'ers, (పిన్చర్స్)** *n. pl.* 1) a tool for gripping and holding tight, made like scissors but with jaws instead of blades, pincers, శ్రావణము. 2) nippers, పటకారు.

**pin-cush'ion, (పిన్‌కుషన్)** *n.* a small cushion to stick pins (and sometimes needles) in until needed, గుండుసూదులు గ్రుచ్చియుండెడు చిన్న దిండువంటి సాధనము.

**pin'der, (పిండ(ర్))** *n.* one who impounds stray cattle, పశువులను బందెలో పెట్టువాడు.

**pine, ★ (పైన్)** *n.* 1) tree bearing woody cones and clusters of evergreen leaves shaped like needles. Many kinds are valuable for lumber, turpentine, resin, and tar, దేవదారు వృక్షము. 2) pain, suffering, or misery, నెప్పి, బాధ, దుఃఖము. –*vi.* 3) languish, దుఃఖము, బెంగ, వ్యాధి మొ. వానిచేత కృశించు, బెంగపెట్టుకొను, శుష్కించు, సన్నగిల్లు. 4) to waste away with pain, hunger, grief, or desire, నొప్పి, ఆకలి, దుఃఖము లేక కోరికచే గడిపివేయు.




**pine-apple, (పైన్‌యాపల్)** *n.* 1) a large, juicy fruit that looks somewhat like a large pine cone and is good to eat, అనాసపండు. 2) plant of the same family, such as the wild pineapple, అనాస చెట్టు.

**pin-fold, (పిన్‌ఫోల్డ్)** *n.* 1) a place where stray animals are kept, pound, పశువుల దొడ్డి. 2) a fold, as for sheep or cattle, గొఱ్ఱెల దొడ్డి.

**ping, (పింగ్)** *n.* 1) a sound like that of a bullet whistling through the air or striking an object, a whistling sound of a bullet, తుపాకిగుండు ప్రేలినపుడు కలిగెడు ధ్వని. –*vt.* అట్టి ధ్వనిని కలుగజేయు, to produce such a sound P. pong = గదిలో బల్లపైన ఆడుకొను బంతియాట, a kind of indoor lawn-tennis.

**pin'ion, (పిన్యన్)** *n.* 1) the last joint of a bird's wing. The flight feathers grow on the pinion, wing, పక్షి ఱెక్క. 2) the wing of a bird, as used for flight, flying feathers, ఎగరటానికి వీలుకలిగించే పక్షిరెక్క. 3) feather, ఈకె, కలము. 4) small gear with teeth that fit into those of a larger gear or rack; planetary gear; bevel gear or spur gear, యంత్రములలో నుండు చిన్న పళ్ళ చక్రము. –*vt.* 5) to cut off or tie the pinions of (a bird) to prevent it from flying, పెడఱెక్కలు విఱిచికట్టు, ఱెక్క లాడకుండ గట్టు. 6) to bind (the arms) to something, shackle, సంకెళ్లు వేయు.

**pink, ★★ (పింక్)** *n.* 1) a garden plant with spicy-smelling flowers of various colors, mostly

white, pink, and red. Pinks are herbs of pinks, ఒక విధమైన పుష్పము. 2) a color obtained by mixing red with white; a light or pale red, often with a slight purple tinge, గులాబిరంగు, పాటలవర్ణము. 3) one who hunts or pursues foxes with hounds, వేట కుక్కలచే తరిమి నక్కలను వేటాడు వ్యక్తి. *–a.* 4) light-red or pale-red, often with a slight purple tinge, గులాబి రంగుగల. *–vt.* 5) to make holes, బెజ్జములు పొడుచు. 6) to turn pink; flush; blush,పాటల వర్ణము వేయు.

**pin'mon'ey, (పిన్‌మని)** *n.* 1) an allowance of money made by a man to his wife or daughter for her own use, ఇష్టమైన సెలవుల (ఖర్చుల) కొరకు భార్య లేక కుమార్తెకు ఇచ్చు రూకలు. 3) a small amount of money used to buy extra things for one's own use and often earned through part time activities, చేతి ఖర్చుల కొరకు అదనపు పనిచేయుట ద్వారా సంపాదించుకొనిన ధనము.

**pin'nace, (పినస్)** *n.* a ship's boat, ఒక విధమైన పడవ.

**pin'nacle, (పినాకిల్)** *n.* a high peak or point of rock, గోపుర శిఖరము, అగ్రము.

**pin'nock, (పిన్‌నాక్)** *n.* the hedge sparrow, the blue tit, కంచెలో పుట్టి పెరిగెడు పిచ్చుక.

**pin'ny-winkle, (పినివింకల్)** *n.* an ancient form of torture for the fingures, ప్రాచీన కాలమందు వ్రేళ్ల తెగనరికెడు దండన.

**pint, ★★ (పింట్)** *n.* unit of measure equal to half a quart or one-eighth of a gallon; two cups,పంద్రెండు ఔన్సులకొలత.

**pin'y, (పిని)** *a.* abounding in, covered with, or consisting of pine trees, దేవదారు వృక్షములతో నిండియున్న.

**pi'o-neer', ★ (పైనీయ(ర్))** *n.* 1) one of a group of soldiers in a unit, especially of military engineers, who make roads, build bridges, dig trenches, and carry out other construction necessary to troop movement, సేనకు ముందు దారి బాగుచేయు సిపాయి లేక త్రోవ తీయువాడు. 2) a person who settles in a part of the country that has not been occupied before except by primitive tribes, ఇంతకు ముందు ఎవరూ చేరని ప్రదేశమునకు మొదటిసారిగా వెళ్ళిన వ్యక్తి. 3) a person who goes first, or does something first, and so prepares a way for others, ఒక పనిచేయుట లేక ప్రదేశమునకు మొదట చేరిన వ్యక్తి, ఇతరులకు దారిచూపిన వ్యక్తి. *–vt. & vi.* 4) to lead, దారి తీయు. 5) to clear the way, ముందు దారి బాగుచేయు. 6) to prepare or open up (a way, road, or area), రోడ్డు లేక దారిని వేయు, తెరచు.

**pi'ous, (పయస్)** *a.* 1) Godly, having or showing reverence for God; active in worship or prayer, religious,దైవభక్తిగల, ధర్మనిష్ఠాపరుడైన. 2) done or used under pretense of religion, మతకర్మ అని నటించి పనిచేసిన లేక ఉపయోగించిన. 3) sacred, as distinguished from secular,పవిత్రమైన, మతాతీతముకాని.

**Note :** *Pious* and *devout* are both words showing reverence to God. But *pious* suggests outward worship and practice of religion. eg: a pious man goes to worship in the church. *Devout* suggests a feeling of religiousness. eg : a devout man goes to pray in the church.

**pip, ★★ (పిప్)** *n.* 1) one of the spots or symbols on playing cards, పేకాట కాగితముల మీది చుక్క. 2) dominoes, or dice, డైమన్. 3) the seed of an apple, orange, or other fleshy fruit, కిచ్చి పండులోని విత్తు లేక గింజ. 4) a contagious disease of poultry and other birds, characterized by the secretion of thick mucus in the mouth and throat, కోళ్లకు వచ్చు ఒక అంటురోగము. 5) one of the diamond-shaped segments of the surface of a pineapple, అనాస పండుపైన వజ్రాకారములో ఉండు భాగము. 6) central part of an artificial flower, కృత్రిమ పుష్పము యొక్క మధ్య భాగము.

**pipe, (పైప్)** *n.* 1) a tube through which a liquid or gas flows, tube, నాళము, గొట్టము. 2) a musical wind instrument with a single tube of reed, straw, or especially wood, into which a player blows. A flute, oboe, or clarinet is a pipe, పిల్లన గ్రోవి. 3) cask, పీపా. 4) a tube of clay, wood, or other material with a bowl at one end, for smoking, పొగత్రాగెడు గొట్టము. 5) a shrill sound, voice, or song, కీచుమని ధ్వని లేక కంఠస్వరము లేక పాట. 6) a cask, varying in size, especially for wine, పరిమాణములో మారుతూ ఉండే పీపా వంటి పరికరం. 7) a tubular organ, passage, canal, or vessel in an animal body, ఒక జంతు శరీరములోని గొట్టము వంటి భాగము, మార్గము కాలువ లేక నాళము. *–vi.* 8) to play on a pipe, పిల్లనగ్రోవి ఊదు. 9) to speak or talk loudly and shrilly, కీచుమని ధ్వనితో అరచు లేక మాట్లాడు. 10) (Mining) to carve so as to form a cylindrical hole, స్థూపకమువంటి రంధ్రము ఏర్పడునట్లు చేసిన చెక్కడము.

**pipe-clay', (పైప్‌క్లే)** *n.* a fine white kind of clay, that forms a ductile paste with water, నాము లేక సుద్ధమన్ను.

**piper, (పైపర్)** *n.* a person who plays on a pipe or bagpipe, especially one who goes about the country playing at different places, పిల్లనగ్రోవి ఊదువాడు.

**pip'ing, (పైపింగ్)** *a.* 1) a shrill sound, బలహీనమైన ధ్వనిగల. 2) ornamental lines of icing, frosting, or meringue, అలంకారం కోసం గీచిన గీతలు.

**pip'kin, (పిప్‌కిన్)** *n.* a small earthenware or metal pot, used chiefly in cookery, చట్టికుండ.

**pip'pin, (పిపిన్)** *n.* any one of several kinds of apple. Pippins ripen in the fall, and have firm flesh of excellent flavor, ఒకవిధమైన పండు.

**pip'ul, (పిపల్)** *n.* a fig tree of India, resembling the banyan but lacking prop roots; bo tree, the sacred fig-tree, పిప్పలవృక్షము, రావిచెట్టు.

**pi'quancy, (పీక్వన్సీ)** *n.* 1) the quality of exciting the mind pleasantly, కారము, తీక్ష్ణత. 2) the quality of exciting the appetite or of being odd or pleasantly sharp to the taste, రుచి పుట్టించు గుణము.

**pi'quant, (పీక్వంట్)** 1) stimulating to the mind or interest, pungent, కారమైన, తీక్ష్ణమైన. 2) pleasantly sharp; stimulating to the taste; appetizing, రుచి పుట్టించు గుణముగల.

**pique' (పిక్), ** *n.* 1) a feeling of anger at being slighted; wounded prid, న్యూనత వలన కలుగు కోపము. 2) spite, చలము, పంతము, కార్పణ్యము. *–vt.* 3) irritate, provoke; (fall, by the reciprocal pron.) గర్వపడు, pride or value (oneself) as, to p. one's self on one's knowledge.

**pi'racy, (పైరసి)** *n.*robbery on high seas; సముద్రముమీద చేయు దొంగతనము, the act of publishing or using a book, play, invention, musical composition, or the like, without permission; ఒక గ్రంథమును గ్రంథకర్తయనుమతి లేకయే దొంగతనముగా ప్రచురించుట. the appropriation or use of anything that belongs to another or that has been assigned to the use of another. Ex. drug piracy, ఇతరునికి చెందిన దానిని అతడు లేక తాను ఉపయోగించుట.

**pi'rate, (పైరేట్)** *n.* 1) person who attacks and robs ships, robber on the seas, buccaneer, freebooter, ఓడ దొంగ. 2) one who publishes a book without the permission of the author, ఒక గ్రంథమును దొంగతనముగా ప్రచురించువాడు. *–vt.* 3) to commit piracy upon, plunder as a pirate, సముద్రము మీద దొంగ తనము చేయు. 4) to publish or use without the author's permission, దొంగతనముగా ప్రచురించు.

**pi-rat'ical, (పిర్యాటికల్)** *a.* engaged in piracy, of pirates, like pirates, సముద్రముపై దొంగలించెడు.

**pir'iform, (పిరిఫామ్)** pear-shaped, బేరిపండువంటి ఆకారముగల.

**pirn, (పిర్న్)** n. 1) anything that revolves or twists a reel, కండెచుట్టను చుట్టుకొని ఉండునది, కండెనుండు నూలు. 2) the amount of thread wound on a reel, కండెపై చుట్టుకొన్న నూలు పరిమాణము. 3) a fishing reel, చేపలు పట్టుగాలపు దారపు ఉండ.

**pirouette', (పిరూట్)** *n.* 1) the act of spinning around on one foot or on the toes in dancing, నాట్యమందు చుట్టు తిరుగుట. *– v.i.* 2) to spin around on the toe, వేలిపై నిలబడి చుట్టును తిరుగు. 3) move with a whirling motion, సుడివలె చుట్టును తిరుగు.

**pis'ca-torial, (పిస్కటోరియల్)** *a.* 1) of or having to do with fishermen or fishing, చేపల లేక బెస్తలకు సం., 2) characteristic of fishermen or fishing, చేపలు పట్టుటకు బెస్తవారికి మాత్రము ప్రత్యేకముగా గల. 3) employed in or addicted to fishing, చేపలుపట్టు ఉద్యోగములో లేక చేపలు పట్టుటకు అలవాటుపడిన.

**pis'ces, (పిసస్)** *n. pl.* 1) the twelfth sign of the zodiac, which the sun enters about February 19; the Fishes, మీనరాశి. 2) a person born under the sign of Pisces, February 19- March 20, మీనరాశిలో అనగా ఫిబ్రవరి 19 నుంచి మార్చి 20 మధ్యలో పుట్టిన వ్యక్తి. 3) a super-class of aquatic vertebrate animals comprising all the fishes. Pisces have gills and fins, two pairs of which are used for movement, వెన్నెముక గల జలచర జంతువుల ప్రత్యేకవర్గము. P. Australia = దక్షిణమత్స్యము.

**pis'ciform, (పిసిఫామ్)** *a.* fish-shaped, మత్స్యాకారమైన.

**pisci'na, (పిసినా)** *n.* 1) a basin or tank for growing fishes, చేపలను పెంచుటకు ఏర్పరచిన నీళ్ళ తొట్టి. 2) a basin with a drain to carry away the water, used in churches in ritual ablutions, చర్చిలలో బాప్తిస్మము చేయుటకు ఉపయోగించి నీరు వదలివేయుటకు తూము కలిగిన తొట్టి.

**pi'scine,** **(పిసైన్)** *a.* 1) of or having to do with a fish or fishes, చేపల సం., 2) characteristic of a fish or fishes, చేపలకు సంబంధించిన.

**pis-civo'rous,** **(పిసివోరస్)** *a.* feeding solely or chiefly on fish; fish-eating, చేపలను తినెడు, పూర్తి చేపల ఆహారముపై ఆధారపడిన.

**pish,** **(పిష్)** *interj.* 1) a sound made to express mild contempt or impatience, ఛీ, ఛీపో. – *vi.* 2) to make such a sound to express mild contempt or impatience, ఛీఅను, ఛీపొమ్మను.

**pis'mire,** **(పిస్మైర్)** ***n.*** a small insect that lives in tunnels burrowed in the ground or in wood, ant, చీమ.

**piss,** **(పిస్)** *n.* 1) urine, మూత్రము. – *vi.* 2) urinate, మూత్ర విసర్జనచేయు, లఘుశంకచేయు. – *v.t.* 3) to discharge as or with the urine, మూత్రములో వదలివేయు, వెలువడచేయు.

**pis'ta-chio,** **(పిస్టాషియో)** *n.* 1) a nut with a greenish kernel having a flavor that suggests almond, green almond, బాదమువంటి ఒక కాయ. 2) the kernel, used for flavoring, బాదంపప్పు. 3) the flavor, పిస్తాపప్పు చెట్టు. 4) the small tree that it grows on, వాసన. 5) a light green with a tinge of yellow, పసుపు రంగు కూడిన లేత ఆకుపచ్చరంగు.

**pis-til,** **(పిస్టిల్)** *n.* the part of a flower that produces seeds. It consists, when complete, of an ovary, a style, and a stigma, పువ్వునందలి నడిమి దిమ్మె, గర్భకేసరము.

**pis'tol,** **(పిస్టల్)** *n.* a small, short gun held and fired with one hand; handgun, a small fire arm, చిన్నతుపాకి.

**pis'to'let',** **(పిస్టలెట్)** *n.* a small pistol, మిక్కిలి చిన్న తుపాకి.

**pis'ton,** **(పిస్టన్)** *n.* 1) a disk or short cylinder of wood or metal, fitting closely inside a tube or hollow cylinder in which it is moved back and forth by some force, such as the pressure of steam, ముషలకము లేక చిమ్మనగొట్టము మొll వానిలో బిగువుగానుండు త్రోసి యీడ్చెడు కడ్డీ. 2) a sliding valve in a brass-wind instrument that moves in a cylinder by finger pressure, వాయులీన వాయిద్యానికి ఉండే మీట.

**pit,** ★ **(పిట్)** *n.* 1) a natural hole in the ground, గొయ్యి, గుంట, పల్లము. 2) a hollow , నొక్కు. 2) a large grave for many bodies, సమాధి. 3) hell, నరకము. 4) an open hole or excavation made in digging for some mineral deposit, such as coal; shaft, గని. 5) a deep place, gulf, abyss, అఖాతము లేక పాతాళము. 6) a small depressed scar, such as one left on the skin after smallpox, pockmark, మశూచికపు మచ్చవంటి గుంట. 7) a covered hole used as a trap for wild animals; pitfall, అడవి జంతువులను మాటువేసి పట్టుకొనటానికి త్రవ్విన గుంట. 8) the area in front of the stage in a theater where the musicians sit, నాటకశాలలో వాయిద్య బృందం కూర్చొనటానికి ఉపయోగించే రంగస్థలం ముందుగల గొయ్యి. –*vt.* 9) to mark with small depressed scars or pits, to form pits, నొక్కి పల్లము చేయు, గుంటలు పడునట్లు చేయు. 10) push into a hole, గోతిలో పడునట్లు వేయు. 11) to set (gamecocks, terriers, or other animals) to fight for sport, కుక్కలను, కోళ్ళను జగడమునకు విడుచు, రేపు. – *v.i.* 12) to become marked with pits or small depressions, చిన్నగుంటలు లేక గోతులు పడు. 13) (Medicine) (of skin or tissue) to retain for a time the mark of pressure made by a finger, or instrument, చేతివ్రేలు లేక పరికరముతో శరీరముపై ఏర్పడిన నొక్కు.

**pit-a-pat,** **(పిటాపట్)** *adv.* 1) with a quick succession of beats or taps, దడదడమని. 2) flutteringly, patteringly, టపటప కొట్టుకొనినట్లు. –*n.* 3) the movement or sound of something going pitapat; palpitation; pattering, దడదడమను శబ్దము.

**pitch,** ★★ **(పిచ్)** *n.* 1) a black, sticky substance made from tar or turpentine, used to fill the seams of wooden ships, to cover roofs, or to make pavements, కీలు, తారు. 2) the resin or crude turpentine from pine and fir trees, ఫర్ చెట్లనుంచి పైన్ చెట్ల నుంచి తీసిన చిక్కని రసములేక కర్పూర తైలము. 3) a throw, fling, hurl, toss, ఒక త్రోపులాట, విసరుట. 4) the degree of highness or lowness of a sound or tone, ఒక శబ్దము యొక్క ఉన్నత లేక అల్ప పరిమాణము. 4) height. Eg. the pitch of an arch, ఎత్తు. 5) the amount of slope, ఏటవాలు యొక్క హెచ్చుతగ్గులు. 6) (cricket) the ground between and around the wickets, క్రికెట్టులోని వికెట్ల మధ్య సమీపమునగల నేల. 7) the extreme point , అగ్రము, శిఖరము, ఉన్నతి. 8) degree, స్థితి, అంతస్తు. 9) limit, పరిమాణము, పరిమాణము, పరిమితి, పర్యంతము. 10) a throw, a cast, a toss, వేత, విసరు. Mineral p. = శిలాజిత్తు. –*vt.* 11) to smear with pitch, కీలుపూయు. 12) throw, వేయు, కొట్టు, విసరు. 13) fix in the ground, నాటు, పాతు. 14) regulate the tone, శృతికూర్చు. 15) to set up as a temporary shelter or abode, తాత్కాలికవసతి సమకూర్చుకొను. 16) to fix firmly, దృఢముగా పాతు, నాటు. Pitched battle = నిలిచిచేయు యుద్ధము.

–*vi* 17) light, settle, వాలు, దిగి కూర్చుండు. 18) fall headlong ; (with on or upon), తలక్రిందుగాపడు. 19) decide, నిశ్చయించుకొను. 20) to slope downward, incline, dip, క్రిందకు ఏటవాలుగా ఉండు.

**pitch'-black',** **(పిచ్‌బ్లాక్)** *a.* very black or dark, pitch-dark, కీలువలె నల్లని.

**pitch dark,** **(పిచ్‌డాక్)** *a.* 1) extremely dark, కీలువలె నల్లని. 2) very dark, గాడాంధకారముగానున్న.

**pitch'er,** **(పిచ(ర్))** *a.* 1) a container with a lip on one side and a handle on the other. Pitchers are used for holding and pouring out water, milk, and other liquids, jug, jar, a wide-mouthed vessel, చెంబు, ముంత, కుండ. 2) a leaf, or a part of one, modified into the form of a pitcher, ascidium, ఆకు లేక కుండవలె పెరిగిన ఆకు. 3) crowbar, గడ్డపాఱ, గునపము. 4) the player on a baseball team who throws the ball for the batter to try and hit, బేస్‌బాల్ జట్టులో బంతి కాయువాడు వేయుటకు బంతిని అందించు క్రీడాకారుడు.

**pitch'fork,** **(పిచ్‌ఫోక్)** *n.* 1) a large fork with a long wooden handle, used in lifting and throwing hay or straw; hayfork, గడ్డి యెత్తి వేయు పంగటికఱ్ఱ. –*vt.* 2) to lift and throw with or as if with a pitchfork, పంగటి కఱ్ఱతో ఎత్తి విసరు.

**pitch'y,** **(పిచీ)** *v.* 1) as black as pitch, pitch-black, కీలువంటి, కాఱునలుపైన. 2) full of pitch; bituminous or resinous, తారుతో నిండిఉన్న. 3) coated, smeared, or sticky with pitch, పూయబడిన, పైపూత పూయబడిన. 4) of the nature or consistency of pitch; sticky, తారు వంటి స్వభావము, ధర్మముగల.

**pit'coal,** **(పిట్‌కోల్)** *n.* mineral coal, గనిలో ఎత్తిన బొగ్గు.

**pit'eous,** **(పిటియస్)** *a.* 1) to be pitied, moving the heart, deserving pity, miserable, sad, వ్యసనకరమైన, దౌర్భాగ్యస్థితిలోనున్న. 2) full of pity; compassionate; merciful, కనికరించెడు.

**pit'eously,** **(పిటియస్‌లి)** *adv.* to be pitied, moving the heart, deserving pity, దుఃఖకరముగా.

**pit'fall',** **(పిట్‌ఫాల్)** *n.* 1) any trap or hidden danger, వంచించుటకుగాను త్రవ్వి మూసిపెట్టబడిన గొయ్యి. 2) a hidden pit to catch animals or men in, అవపాతము, పంగిడి.

**pith,** **(పిత్)** *n.* 1) the central, spongy tissue in the stems and branches of dicotyledonous plants, medulla, దవ్వ బెండు. 2) the soft inner substance of a spinal column, bone, feather, or the like, marrow, మజ్జ, మూలుగ. 3) essential part, సారము,ముఖ్యభాగము. 4) strength; energy, vigor, చేవ బలము.

**pith'less,** **(పిత్‌లెస్)** *a.* feeble, without pith, wanting strength, weak, నిస్సారమైన.

**pith'y,** **(పిథీ)** *a.* 1) full of substance, meaning, force, or vigor, crisply concise and to the point, సారముగల, బలముగల. 2) having much pith, ఎక్కువ సారముగల.

**pit'iable,** **(పిటియబల్)** *a.* 1) moving the heart, deserving pity, కనికరింపదగిన. 2) arousing pity, to be pitied, దౌర్భాగ్యస్థితిలోనున్న. 3) deserving contempt; to be scorned; mean; contemptible; miserable, నిరాకరించదగిన స్థితిలో ఉన్న, నీచ.

**pit'iably,** **(పిటియబ్లి)** *adv.* to be pitied, moving the heart, deserving pity, వ్యసనకరముగా.

**pit'iful,** **(పిటిఫుల్)** *a.* 1) to be pitied, moving the heart, deserving pity, piteous, lamentable, compassionate, kind, కనికరముగల. 2) deserving contempt, to be scorned, mean, pitiable, దీనస్థితిలోనున్న, వ్యసనము పుట్టించెడు.

**pit'iless,** **(పిటిలెస్)** *a.* cruel, without pity or mercy, merciless, కరుణలేని, క్రూరమైన.

**pit'saw,** **(పిట్‌సా)** ***n.*** a large saw with handles for two men, one working on the log and the other beneath it in a sawpit, a large two-handled saw, పెద్దరంపము.

**pit'ta,** **(పిటా)** ***n.*** any one of various plump, short-tailed, brightly colored perching birds, inhabiting forest floors of southeastern Asia, Australia, and Africa, పోసంగిపిట్ట.

**pit'tacal,** **(పిటాకల్)** ***n.*** a blue substance obtained from woodtar oil and used in dyeing, తారునుండి తీసిన నీలిరంగు పదార్థము.

**pit'tance,** **(పిటన్స్)** ***n.*** 1) a small allowance of money, బిచ్చము. 2) very scanty wage or stipend, small charity, స్వల్పబత్తెము. 3) small amount, meagre allowance, a small amount or share, స్వల్పమాత్రము, కొంచెము.

**pi-tu'itary,** **(పిట్యూటరి)** *a.* 1) having to do with the pituitary gland, పీనస సం., 2) designating a type of physique, obese and with large bone structure, thought to be caused by excessive secretion of the pituitary gland.

**pit'y,** ★★ **(పిటి)** *n.* 1) sorrow for another's suffering or distress, కనికరము. 2) feeling for the sorrows of others, అనుకంపము. 3) compassion, sympathy, mercy, కరుణ. –*vi.* 4) to feel pity, కనికరించు, జాలిపడు. 5) be compassionate, కనికరము పుట్టించు.–*vt.* 6) to feel pity for, జాలిపడు. 7) be sorry for, విచారించు.

**pityri'asis,** **(పిటిరియాసిస్)** *n.* 1) any one of various skin conditions characterized by the formation and eventual peeling off of small scales of skin, ఒక విధమైన చర్మరోగము. 2) a dry, scaly skin condition in domestic animals, occurring during the course of certain fungoid or filarial diseases, పొడిగా, పెచ్చులు పెచ్చులుగా ఉన్న శరీర భాగము.

**pit'yroid,** **(పిటిరాయిడ్)** *a.* branlike, పొట్టువంటి.

**piv'ot,** **(పివట్)** *n.* 1) a short shaft, pin, or point on which something turns, కీలు తిరిగెడు చీట, గుడిదె. 2) chief point, ముఖ్యాంశము. –*v.t.* 3) to mount on; పైకిఎక్కు, attach by, or provide with a pivot or pivots, అతికించిన.– *v.i.* 4) to turn on or as if on a pivot, ఇరుసు మీదవలె తిరుగు. 5) to execute a dance figure suggesting pivoting, నృత్యములో ఒక భంగిమను చూపు. 6) to change seats, as at a bridge table, when one player remains in his place, so that the partnerships change, బ్రిడ్జి ఆట టేబుల్ వద్ద సీట్లు పరస్పరము మార్చుకొనుట.

**piv'otal,** **(పివటల్)** *a.* of or having to do with a pivot, కీలు, చీలవంటి, చీల లేక ఇరుసుకు సంబంధించిన.

**pizza,** ★ **(పిజా)** *n.* pizza pie, a spicy Italian dish made by baking a large flat cake of bread dough covered with cheese, tomato sauce, herbs, and often with anchovies, bits of sausage, or the like, రొట్టెవంటి ఒక రకపు మద్య పదార్థము.

**piz'zle,** **(పిజల్)** ***n.*** the penis of an animal, as a bull, ఎద్దు మొ॥ కొన్ని జంతువుల శిశ్నము.

**pla'ca-bil'ity,** **(ప్లాకబిలిటి)** ***n.*** 1) the quality or character of being placable, సమాధాన పరచదగిన గుణము. 2) readiness to be appeased or to forgive, mildness of disposition, క్షమ.

**pla'cable,** **(ప్లాకబల్)** *a.* 1) that may be placated, శాంతింపచేయ సాధ్యమైన. 2) easily quieted, forgiving or mild, willing to forgive, కోపమణచగూడిన.

**pla-card',** **(ప్లాకార్డ్)** *n.* 1) a notice to be posted in a public place, poster, అందరికి తెలియుట కొరకు గోడపై అంటించు ప్రకటన పత్రిక. –*vt.* 2) to put placards on or in, ప్రకటన పత్రికలు అంటించు. 3) to post or display as a placard, ప్రదర్శన చిత్రమువలె వ్రాత ప్రదర్శన.

**pla'cate,** **(ప్లాకేట్)** *vt.* 1) to soothe or satisfy the anger of, make peaceful, సమాధానపరచు. 2) pacify, conciliate, appease, కోపమణగించు.

**place,** ★★★ **(ప్లేస్)** *n.* 1) the part of space occupied by a person or thing, position in space or with reference to other bodies, site, spot, స్థలము, అనువు, చోటు, ప్రదేశము. 2) a particular portion of space, definite position in space, location, స్థానము. 3) a house, house and grounds, dwelling, వాస స్థలము. 4) a city, town, village, district, island, or the like, గ్రామము, ఊరు, పట్టణము. 5) a work, job, employment, post, or office, ఉద్యోగము, పని. 6) occupation, వృత్తి. 7) official function, duty, business, అధికారిక విధి. 8) rank, అంతస్తు, స్థితి. 9) a part or spot in a body or surface, శరీరము మీద ఒక భాగము లేక ప్రదేశమున గల మచ్చ. 10) a particular page or other point in a book or other writing, ఒక పుస్తకములో ఒక చోట. 11) social position, rank in society, station, సంఘములో హోదా. 12) the second position at the end of a horse race, గుఱ్ఱపు పందాలలో రెండవ స్థానము. 13) position in time, part of time occupied by an event, ఒక సంఘటనకు తీసుకొనిన కాలము. 14) space or a seat for a person, as in a theater, train, or coach, నాటకశాల, రైలు, బస్సు మొదలైనవానిలో కూర్చొను స్థలము. 15) (Astronomy) the position of a heavenly body at any instant, ఒక సమయమున ఖగోళము ఉన్న స్థానము. 16) the pitch of a falcon or any other bird, గ్రద్ద లేక ఏదైనా పక్షియొక్క అత్యున్నత స్థానము. Take p. = సంభవించు, 17) happen, జరుగు. –*vt.* 18) to put in a particular place, set in a specified position, station, ఉంచు, పెట్టు. 19) to put in the proper order or position, arrange, dispose, సరియైన క్రమమున లేక స్థానమున నిర్ణయించు. 20) to determine the date of, assign to an age, ఒక వయస్సుకు నిర్ణయించు. *v.i.* 21) to finish among the leaders in a race or competition, ఒక పందెము లేక పోటీలో సాధనము నిర్ణయించు.

**placeman,** **(ప్లేస్‌మన్)** *n.* a person who holds or aspires to an appointment or office, especially public office, without regard to his fitness for it, ఉద్యోగస్థుడు.

**pla-cen'ta,** **(ప్లసెంటా)** *n.* the organ by which the fetus is attached to the inner wall of the uterus and nourished, మావి (కొందరు మాయ అందురు).

**pla-cen'tal,** **(ప్లసెంటల్)** *a.* of or having to do with the placenta, జరాయు సం., మావి సం.,

**pla-centa'lia,** **(ప్లసెంటలియా)** *n.* animals that take birth by a placenta, జరాయుజములు, మావి పడుట వలన, జన్మనెత్తువారు.

**placid,** **(ప్లాసిడ్)** *a.* pleasantly calm or peaceful, quiet, శాంతమైన.

**pla'cid'ity,** **(ప్లాసిడిటి)** *n.* calmness, peace, tranquility, నెమ్మది, శాంతము.

**plack'et,** **(ప్లాకెట్)** *n.* 1) an opening or slit in a garment, especially at the top of a skirt, to make it easy to put on, కోక, పావడ, ఒక దుస్తులో చీలిక లేక తెరుచుకొని ఉన్న భాగము. 2) an apron, పనిచేయునప్పుడు పైన ధరించు ఉడుపు.

**pla'giarism,** **(ప్లేజియారిజమ్)** *n.* 1) the act of plagiarizing, వేరొక గ్రంథము నుండి దొంగిలించుట. 2) something plagiarized; an idea, expression, plot, or the like, taken from another and used as one's own, గ్రంథ చౌర్యము.

**pla'giarist,** **(ప్లెజియారిస్ట్)** *n.* a person who plagiarizes, కావ్యచోరుడు, వేరు గ్రంథముల నుండి దొంగిలించువాడు.

**pla'giarize,** **(ప్లెజియరైజ్)** *vt. & vi.* 1) to take and use as one's own (the thoughts, writings, or inventions of another), especially, to take and use (a passage, plot, or the like) from the work of another writer, వేరు గ్రంథముల నుండి దొంగిలించు. – *v.i.* 2) to take ideas, passages, or the like, and represent them as one's own, గ్రంథ చౌర్యము చేయు.

**pla'giary,** **(ప్లెజియరి)** *n.* an act of taking and using some matter like a passage, plot or the like from other's works and represent them as one's own, కావ్యచౌర్యము.

**plague,** **(ప్లేగ్)** *n.* 1) a very dangerous disease that spreads rapidly and often causes many deaths, అంటురోగము, మారి, తెవులు. 2) any epidemic disease, pestilence, సంక్రామిక రోగము. 3) a calamity, affliction, పీడ, హింస, అనర్థము. –*vt.* 4) to cause or to suffer from a plague, ఉపద్రవముచేయు, ప్లేగు (మహమ్మారి) నుంచి బాధపడు.

**pla'guy,** **(ప్లెగీ)** *a.* tormenting, troublesome, పీడించెడు.

**plaid,** **(ప్లాడ్)** *n.* having a pattern of crisscross stripes, usually of different widths, in various colors, పెద్దరుమాలు.

**plain,** ★★ **(ప్లెయిన్)** *a.* 1) flat, level, smooth, even, సమమైన, చదునైన. 2) easily seen or heard, clear, evident, obvious, manifest, distinct, స్పష్టమైన. 3) frank, honest, sincere, outspoken, candid, open, sincere, నిష్కపటమైన. 4) not rich or highly seasoned, common, సామాన్యమైన, సాధారణమైన. 5) without ornament, decoration, or bright color, simple, not handsome, అలంకారములేని, సుందరముకాని. 6) simple in manner, not distinguished, as by rank, culture, or position, common, ordinary; సాధారణమైన, not pretty, homely, ఆడంబరములేని పద్ధతులలో ఉండు. 7) not very hard, easy, కష్టముకాని. 8) that is clearly what the name expresses, పేరు స్పష్టముగా తెలియచేయునది. 9) unmistakable, తప్పుగాని. 10) downright, absolute, పూర్తిగా. 11) not intricate, కీలకము కాని. 12) uncomplicated, కష్టసాధ్యము కాని. 13) straightforward, సూటియైన. 14) direct, నేరుగా. –*adv.* 15) in a plain manner, clearly, స్పష్టముగా, విరళముగా. –*n.* 16) a flat stretch of land, tract of level or nearly level land, prairie, level land, బయలు, మైదానము. 17) broad, విశాలమైన. 18) level, చదునైన. 19) expanse, such as a lunar sea, వ్యాపించి ఉన్న. –*vt.* 20) to level, సమము చేయు. 21) to make plane, చదును చేయు.

**synonyms :** bare, even, manifest.
**antonyms :** attractive, elaborate, rich.

**plain'-deal'er,** **(ప్లెయిన్‌డీల(ర్))** *n.* a person who deals frankly and honestly with others, నిష్కపటముగా మాటలాడువాడు.

**plain'-deal'ing,** **(ప్లెయిన్‌డీలింగ్)** *n.* frank, honest dealing with others, నిష్కాపట్యము.

**plain'ly,** ★ **(ప్లెయిన్‌లి)** *adv.* 1) clearly, విశదముగా, తేటగా. 2) frankly, నిష్కాపటముగా.

**plain'ness,** **(ప్లెయిన్‌నెస్)** *n.* 1) clearness, స్పష్టత. 2)candor, నిష్కాపట్యము. 3) simplicity, అసౌందర్యము, అవిశేషము.

**plain-speaking,** **(ప్లెయిన్‌స్పీకింగ్)** *n.* plain or frank in speech, andor, ఖండితముగ మాటలాడుట.

**plain-spo'ken,** **(ప్లెయిన్‌స్పోకెన్)** *n. adj.* saying what you think directly and honestly. నిష్కపటముగ మాట లాడెడు లేక చెప్పబడిన.

**plaint,** **(ప్లెయింట్)** *n.* 1) a lament, మొర, ఏడ్పు. 2) the act of complaining; a voicing of dissatisfaction; finding fault, complaint, ఫిర్యాదు, అర్జీ. 3) (Law) an oral or written statement of the cause for an action, ఒక పని చేయుటకు హేతువులను తెలుపు మౌఖిక లేక వ్రాత పూర్వక నిర్ధారణ.

**plain'tiff,** **(ప్లెయిన్‌టిఫ్)** *n.* a person who begins a lawsuit, వాది.

**plain'tive,** **(ప్లెయిన్‌టివ్)** *a.* 1) expressive of sorrow, mournful, sad, దుఃఖసూచకమైన. 2) lamenting, ఏడ్చెడు.

**plain'work',** **(ప్లెయిన్‌వర్క్)** *n.* common stitching or needle work, సాధారణమైన కుట్టుపని.

**plait,** **(ప్లెయిట్)** *n.* 1) a braid of hair, ribbon, and the like, a fold , మడత. 2) braid, జడ. 3) a flat, usually narrow fold made in cloth by doubling it on itself, బట్టను మడచి కుట్టు. –*vt.* 4) to bra, మడచు, పింజెపెట్టు. 5) braid, అల్లు, జడవేయు.

**plan,** ★★★ **(ప్లాన్)** *n.*1) sample, నమూనా. 2) a drawing or diagram to show how a garden, a floor of a house, a park, or the like, is arranged, a drawing, పటం. 3) a way of proceeding; method, design, యుక్తి. 4) a way of making or doing something that has been worked out beforehand, scheme of action, ఏర్పాటు, పద్ధతి, చట్టం. –*vt.* 5) to think out beforehand how (something) is to be made or done, decide on methods and materials, design, scheme, or device, contrive, ఆలోచించు, ఉపాయం పన్ను. 6) to draw a rough sketch for sample, నమూనా వ్రాయు.

**planch,** **(ప్లాన్చ్)** *vt.* a slab or flat piece of metal, stone, or baked clay, పలుకలువేయు, పలకలుతాపు.

**planch'et, Plan'chette,** **(ప్లాన్చెట్, ప్లాన్చెటి)** *n.* a flat piece of metal to be stamped to form a coin, పలక.

**plane,** **(ప్లేన్)** *n.* 1) a flat or level surface, సమతల చదును. 2) a tool for smoothing surfaces of wood, చిత్రిక. 3) a level, grade, సమమైన, నిమ్నోన్నతములులేని. 4) a flying machine that has one or more planes or wings and is driven by one or more propellers or jet engines or a rocket engine, విమానం. 5) a surface such that if any two points on it are joined by a straight line, the line will be contained wholly in the surface, తలం. 6) a mason's tool resembling a large wooden trowel, used to smooth or level the surface of clay, of sand in a mold, or of mortar or plaster in a wall, చదును చేయుటకు వాడు బద్ద. –*vt.* 7) make even, సమం చేయు. P. of angle = సమకోణం, P. of Ecliptic = క్రాంతి వృత్త సమతలం, P. geometry = క్షేత్ర రేఖాగణితం, P. iron =చిత్రిక, గుల్లగాచేయు ఇనుప పరికరం,P. tree = ఒకవిధమైన సాలవృక్షం, P. figure = సమతలాకారం, సమతల చిత్రం.

**plan'et,** ★★ **(ప్లానెట్)** *n.* 1) one of the heavenly bodies (except comets or meteors) that move around the sun in nearly circular paths, గ్రహం. 2) (in Astrology) a heavenly body supposed to influence people's lives and events, ప్రజలదశను నిర్దేశించు గ్రహములు. P-s inferior = అభ్యంతర గ్రహములు, P-s interior = అంతర్గ్రహములు, P-s superior = బాహ్యగ్రహములు.

**plan'etary,** **(ప్లానిటరి)** *a.* of a planet, having something to do with planets, గ్రహ సం.,

**plan'etoid,** **(ప్లానిటాయిడ్)** *n.* 1) a very small planet, చిన్న గ్రహం. 2) asteroid, గ్రహ శకలం.

**plan'et-struck',** **(ప్లానిట్స్ట్రక్)** *a.* stricken by the supposed influence of a planet, blasted, గ్రహచారం పట్టిన.

**plank,** **(ప్లాన్క్)** *n.* 1) a long, flat piece of sawed timber, thicker than a board, especially one more than two inches thick and four inches wide, పలక, బల్ల. –*vt.* 2) to cover or furnish with planks, పలకవేయు, బల్లలకు కూర్చు.

**plan'ner,** ★ **(ప్లాన(ర్))** *n.* a person who plans or makes a plan, arranger, ఉపాయం పన్నువాడు, పద్ధతి ఏర్పరచువాడు.

**plant,** ★★★ **(ప్లాన్ట్)** *n.* 1) a herb or other living thing that has leaves, roots, and a soft stem, a young tree, చిన్నచెట్టు. 2) any living thing




that is not an animal, a vegetable, in the widest sense, చెట్టుజాతి. 3) a young growth ready to be set out in another place, కొద్దిగా మొలిచిన మొక్కలు. 4) stick, కర్ర, కొయ్య. 5) the buildings, machinery, and tools used in manufacturing some article, producing power, or carrying on some other industrial process, ఒక పనికి కావలసిన సాధన యంత్ర సముదాయం. 6) the workmen employed at a plant, ఒక యంత్రాగారమున నియమించిన పనివారు. 7) the complete equipment for any purpose, ఒక పని కోసం వాడిన పూర్తి పరికరములు. –*vt.* 8) to put in the ground to grow, as seeds, young trees, shoots, or cuttings, fix , నాటు, పాతు. 9) sow, విత్తు. 10) set up, to establish (as a colony or city); settle, స్థాపించు, నిలుకడపరచు. 11) to deposit (young fish, spawn, oysters), as in a river or tidal water, చోట ఉంచు.

**planometer,** **(ప్లానోమీటర్)** *n.* a flat plate, usually of iron, used as a standard gauge for plane surfaces, సమతలమాపకం.

**plan'tain,** **(ప్లాన్టెయిన్)** *n.* 1) a treelike, tropical, herbaceous plant closely related to the banana, అరటిచెట్టు, కదళీవృక్షం. 2) p. fruit, అరటి పండు.

**planta'-tion,** **(ప్లాన్‌టేషన్)** *n.* 1) to plant trees , చెట్లు వేయుట. 2) a large farm or estate, especially in a tropical or semitropical climate, field planted with trees, చెట్లు వేసిన భూమి. 3) a grove, చెట్లతోపు. 4) a colony, settlement, క్రొత్తగా పోయి కట్టుకొనిన ఊరు.

**plant'er,** **(ప్లాంటర్)** *n.* 1) a person who owns or runs a plantation, a gardener, చెట్టు లేక విత్తనములు వేయువాడు, తోట గలవాడు. 2) a machine for planting, మొక్కలు నాటు యంత్రం. 3) a box, stand, or other holder, usually decorative, for house plants, మొక్కలు పెంచు తొట్టెలు. 4) an early settler; colonist, అన్యదేశమునకు పోయి చేసినవాడు.

**plan'tigrade,** **(ప్లాంటిగ్రేడ్)** *a.* 1) walking on the whole sole of the foot, as bears, raccoons, and men do, మడమలపై నడిచెడు. –*n.* 2) a plantigrade animal, మడమలపై నడచెడు ఎలుగు వంటి ఒక జంతువు.

**Plan'ting,** **(ప్లాంటింగ్)** *n.* నాటుట, పాతుట, విత్తులు నాటుట, ఉణుపు, ఊడ్పు.

**Planu'ria, Plan'ury,** **(ప్లాన్యూరియా, ప్లాన్యురి)** *ns.* the discharge of urine through an abnormal passage, uroplania, ప్రకృతి విరుద్ధంగా మఱియొక దారిని అగు మూత్ర విసర్జనం.

**plash',** **(ప్లాష్)** *vi.* 1) to splash, నీటిని కదిలించి చప్పుడుచేయు. –*v.t.* 2) to bend and interweave (stems, branches, and twigs, sometimes partly cut) to form a hedge, వంగి ఒక దానికి ఒకటి చుట్టుకొను. –*n.* 3) a splash, నీళ్ళమడుగు. 4) a shallow piece of standing water, puddle, చిన్నమడుగు.

**plashy,** **(ప్లాషి)** *a.* 1) abounding in pools of water, marshy, wet, నీటిమడుగులతో నిండిన. 2) plashing or splashing, నీటిని చిందగొట్టెడి. 3) marked as if splashed with color, రంగునీటితో చెదరగొట్టబడిన.

**plas-mat'ic, -cal,** **(ప్లాస్మాటిక్)** *a.* giving shape, రూపమిచ్చు.

**plas'ter,** ★ **(ప్లాస్టర్)** *n.* 1) a composition of water, sand and lime, గచ్చు, గార, సున్నం. 2) an external application for boils and wounds, పుండు మొదలగునవి వాని మీద అంటించు మందు. –*vt.* గచ్చువేయు, మందు అంటించు.

**plas'terer,** **(ప్లాస్టరర్)** *n.* a person who plasters walls or anything else, గచ్చువేయువాడు,తాపీ పనివాడు.

**plas-tery,** **(ప్లాస్టరి)** *a.* like plaster, resembling plaster, గచ్చువంటి.

**plastic,** ★★★ **(ప్లాస్టిక్)** *a.* 1) giving shape, రూపమిచ్చు శక్తిగల, రూపం సృజించెడు. 2) any one of various substances that can be moulded or shaped when softened, as by heat or pressure, and become hard when cooled, ఆకారమియ్యదగిన. 2) fine, soft, మృదువైన.

**plat,** **(ప్లాట్)** *vt.* 1) braid, plait, అల్లు, జడవేయు. –*n.* 2) braid, అల్లిక, జడ. 3) a small plot of ground, కొంచెం నేల. 4) a map, chart, or plan, especially of a town or other group of buildings proposed to be built, దేశ పటం, చిత్రపటం లేక నమూనా పటం. 5) a dish of food, as served at the table, ఆహారపు పళ్ళెం.

**plate,** ★★★ **(ప్లేట్)** *n.* 1) a dish, usually round, that is almost flat. Our food is served on plates, a flat piece of metal, రేగు, తగడు, బిళ్ళ. 2) something having the shape of a plate, tray, salve, తట్ట, తబుకు, కంచం. 3) the food served to one person at a meal, భోజన సమయమున ఒక వ్యక్తికి వడ్డించిన పదార్థం. 4) shallow vessel in which meals are taken, భోజనపు పాత్ర సామాను. 5) dishes or utensils of silver or gold, వెండి బంగారు పళ్ళెములు, వంట సామగ్రి. 6) a thin, flat sheet or piece of metal, రేకు, కవచము. 7) (Anatomy, Zoology) a platelike part, organ, or structure, such as a lamina, పళ్ళెమువలె వెడల్పుగా గుంటగా ఉన్న శరీర అవయవం. 8) a thin sheet of glass, metal, or plastic, coated with chemicals that are sensitive to light, ఫొటోగ్రాఫిక్ పలకగా వాడు పలుచని అద్దకపు పలక. 9) (Architecture) a beam that supports the ends of rafters, usually running horizontally between corner posts, దంతెల చివరి భాగములకు ఆధారంగా నిలిచే దూలం. 10) a gold or silver cup or other prize given to the winner of a race, especially a horse race, పందెం పోటీలో గెలిచిన వానికి ఇచ్చు వెండి లేక బంగారు గిన్నె, విలువైన లోహం, బంగారం లేక వెండి. 11) (historical) precious metal, bullion, విలువైన లోహం, బంగారం. –*vt.* 12) to cover with a thin layer of gold, silver, or other metal by mechanical, electrical, or chemical means, బంగారు వెండి మొదలగునవి, వానిని మలాం చేయు లేక పూయు. 13) to cover with metal plates for protection, లోహపు రేకులను రక్షణగాకప్పు. 14) to treat (paper) with polished metal plates or rollers to give it a glossy finish, నున్నని నిగారింపు వచ్చుటకు కాగితమును మెరుగుపెట్టిన లోహపు పలకల మధ్యగా పంపు.

**pla-teau',** **(ప్లాటో)** *n.* 1) a plain in the mountains or at a height above the sea; large, high plain, elevated level land, ఎత్తైన మైదానం. 2) (Psychology) a temporary halt in the learning progress of an individual, depicted by a level stretch on the curve or chart showing the rate of learning, ఒక వ్యక్తి యొక్క నేర్చుకొన్న దశలో ఏర్పడు తాత్కాలిక నిలుపుదల.

**plat'form',** ★★ **(ప్లాట్‌ఫామ్)** *n.* 1) a raised level surface or structure formed with planks, boards, or the like, stage, వేదిక, ఎత్తుగాను సమముగాను కట్టబడిన స్థలం. 2) the walk between or beside the tracks of a railroad station, రైలు, రోడ్ల స్టాండులలో నిలబడు స్థలం. 3) a piece of raised flooring, in a hall or in the open air, from which a speaker addresses his audience, ఉపన్యాసకుడు నిలబడి మాట్లాడు ఎత్తైన స్థలం. 4) a place of public expression or discussion; forum, చర్చావేదిక. 5) a slightly raised level area on which a piece of artillery is mounted in a fortification, ఫిరంగులు ఉంచు కొద్ది ఎత్తైనవేదిక.

**platias'mus,** **(ప్లాటియాస్‌మస్)** *n.* imperfect speech, అస్పష్టమైన మాటలు లేక ప్రసంగం.

**plat'ing,** **(ప్లేటింగ్)** *n.* a thin layer of silver, gold, or other metal, లోహపు పూత.

**plat'inum,** **(ప్లాటినమ్)** *n.* a heavy metallic chemical element with a very high melting point. Platinum is a silver-white, precious metal which is resistant to acid and does not tarnish easily. It is ductile and malleable, వెండివంటి ఒక లోహమూలకం.

**plat'itude,** **(ప్లాటిట్యూడ్)** *n.* 1) flatness, triteness, dullness, insipidity (as a quality of speech or writing), triteness, staleness, సాధారణత్వం, చప్పన. 2) a dull or commonplace remark, సర్వసాధారణమైన, చప్పనిమాట.

**platonism,** **(ప్లేటానిజమ్)** *n.* 1) the philosophy or doctrines of Plato or his followers, నిర్లిప్తానందవాదం. 2) the doctrine or practice of Platonic love, అమలిన శృంగార వాదం.

**plat'oon',** **(ప్లటూన్)** *n.* 1) a group of soldiers acting as a unit under a lieutenant, పటాలపు కంపెనీలో సగం. 2) a division of a team, especially in football, that specializes in either offensive or defensive play, కాలిబంతి ఆటలోని ప్రత్యేక జట్టు. 2) a small group or company of people, కొద్దిపాటి ప్రజల సమూహం.

**platter,** **(ప్లాట(ర్))** a large, shallow dish for holding or serving food, especially meat and fish. A platter is usually longer than it is wide, a large plate, తాంబాళం, పళ్ళెం, తట్ట.

**plau'dit,** **(ప్లోడిట్)** *n.* an enthusiastic expression of approval, acclaim, applause , encomium, స్తవం, స్తోత్రవచనం.

**plau'si-bil'ity,** **(ప్లాసిబిలిటి)** *n.* the appearance of being true or reasonable, plausible quality, చూపునకు న్యాయంగా ఉండుట, యుక్తంగా కనబడుట.

**plau'sible,** **(ప్లాసిబల్)** *a.* 1) appearing true, reasonable, or fair, apparently right, చూపునకు న్యాయంగా నున్న, యుక్తంగా కనబడెడు. 2) apparently worthy of confidence but often not really so, న్యాయంగా, యుక్తంగా కనిపించినను అట్లు లేనిది.

**plau'sibly,** **(ప్లాసిబ్లీ)** *adv.* with an appearance of truth or trustworthiness; in a way that seems true or right; with fair show, చూపునకు న్యాయంగా.

**plau'sive,** **(ప్లాసివ్)** *a.*having the quality of applauding; applausive, స్తోత్రమైన.

**play,** ★★★ **(ప్లే)** *n.* 1) something done to amuse oneself, fun, sport. recreation, sport, game, ఆట, కేళి. 2) amusement, diversion ; గంతులాట, frolic, వినోదం, వేడుక. 3) jest, పరిహాసం. 4) drama, నాటకం. 5) gambling, జూదం. 6) practice, చేష్టితం. 7) motion, చలనం. 8) playing on a musical instrument, వాద్యంపై వాయించుట. 9) scope for acting, నటనావకాశం. 10) an act or move in a game, ఆటలో ఒక భాగం లేక కదలిక. 11) a story written for or presented as a dramatic performance, drama, నాటకం, రూపకం. 13) a light, quick movement or change, త్వరగా జరిగే కొద్ది పాటి మార్పు. 14) free or unimpeded movement; the proper motion of a piece of mechanism, or a part of the living body, స్వేచ్ఛగా, అడ్డులేని కదలిక. Fair p. = న్యాయం, Foul p. = అన్యాయం, –*vt.* 15) to take part in a game, ఆడు. 16) sport, ఆటలాడు. 17) to perform (music or a piece of music) on an instrument or instruments, వాద్యంపై వాయించు. 18) to represent or imitate, especially for amusement, వినోదమునకు ప్రాతినిధ్యం వహించు లేక నటించు. 19) to cause to move or pass lightly, కొద్దిగా కదలించు లేదా త్రోయు. P. upon = మోసపుచ్చు, –*vt.* 20) to have fun, do something in sport, amuse or divert oneself, move, ఆడు, ఆడించు. 21) act, నటించు, వేషం కట్టి ఆడు. 22) to make music, perform on a musical instrument, వాయించు. 23) to engage or take part in a

game, ఆటఆడు. 24) to move lightly or quickly, especially with alternating or irregular motion, తేలికగా త్వరగా కదలు. 25) to move or revolve freely, usually within a definite space, గుండ్రంగా నిర్ణీత స్థలములో తిరుగు. 26) to operate or act with continued or repeated action, ఒకే పని అదే పనిగా చేయుచు, పనిచేయించు లేక చేయు.

**play'book'**, **(ప్లేబుక్)** *n.* 1) a book containing a drama or play, నాటక గ్రంథం. 2) a book containing the diagrams of a football team's plays, కాలిబంతి ఆటను బొమ్మలతో వివరించు గ్రంథం.

**play'day**, **(ప్లేడే)** *n.* a day given to pastime or diversion; holiday, ఆటవిడుపు దినం.

**playdebt'**, **(ప్లేడెట్)** *n.* జూదంలో కలిగిన అప్పు.

**play'er**, ★★★ **(ప్లేయ(ర్))** *n.* 1) a person who plays, or is qualified to play, in some game, one who plays games, ఆడెడువాడు. 2) an actor in a theater, నాటకమాడువాడు. 3) a person who plays for stakes, gambler, జూదరి. 4) a musician, వాయిద్యగాడు. 5) a mechanical device enabling a musical instrument, especially a piano, to be played automatically, దానంతట అదే సంగీత ధ్వని కలిగించు యంత్ర సాధనం. 6) a person who plays rather than works, idler, పనిచేయక ఆటలాడువాడు. 7) a person or group that plays an important part in any activity involving several parties, అనేక పక్షములు గల వారిలో ఏదో ఒక పనిలో భాగం తీసుకొనుచు పనిచేయు వ్యక్తి లేక జట్టు.

**play'fel'low**, **(ప్లేఫెలో)** *n.* a person who plays regularly with another, స్నేహితుడు, ఆటలలో సహచరుడు.

**play'ful**, **(ప్లేఫుల్)** *a.* 1) sportive , ఆటలాడెడు. 2) full of fun, fond of playing, frolicsome, merry, ఉల్లాసంగల. 3) humorous, not serious, joking, సరసమైన.

**play'fully**, **(ప్లేఫులీ)** *adv.* full of fun; fond of playing; frolicsome, సరసంగా.

**play'house'**, **(ప్లే హౌస్)** *n.* 1) a theater, నాటకశాల. 2) a small house for a child to play in, పిల్లలు ఆడుకొను చిన్న ఇల్లు. 3) a small building separate from a main building, for the recreation of people of any age, వినోదం కోసం పెద్ద భవంతి విడిగా నిర్మించిన చిన్న భవనం.

**playing-card**, **(ప్లేయింగ్ కార్డ్)** *n.* a card used to play such games as poker, bridge, euchre, rummy, and pinochle, usually being one of a set of 52 cards arranged in four suits (spades, hearts, diamonds, and clubs) of 13 cards each, పేకాటలో వాడు కాగితములు.

**play'mate**, **(ప్లేమేట్)** *n.* a person who plays regularly with another, నేస్తకాడు.

**play'thing**, **(ప్లే థింగ్)** *n.* 1) a thing to play with, toy, ఆటవస్తువు. 2) something or someone treated as a thing to play with, ఒకొక్కప్పుడు, ఎవరో ఒకరు లేక ఏదో ఒకదానిని ఆడుకొనుటకు ఉపయోగించు వస్తువు.

**play'wright**, **Play-writer**, **(ప్లేరైట్, ప్లే రైట(ర్))** *n.* a writer of plays, dramatist, నాటకములు వ్రాయు రచయిత.

**plea**, ★★ **(ప్లీ)** *n.* 1) excuse, నెపం, సాకు. 2) reason, హేతువు. 3) ground, కారణం. 4) an argument or claim in defence, వాదం. 5) a suit, ఫిర్యాదు. 6) a request, especially one made prayerfully or pleadingly, పూర్తి ప్రార్థన పూర్వకంగా చేసిన విన్నపం. 7) asking, అడుగుట. 8) appeal, ప్రార్థన. 9) the answer made by a defendant to a charge against him in a court of law, ప్రతివాది తనకు వ్యతిరేకంగా చేసిన నేరారోపణకు జవాబుగా చేయు మనవి. 10) a plea which alleges some new fact on the basis of which the suit should be dismissed, delayed, or barred, but does not answer the charge, special plea, క్రొత్త విషయమును గురించి ఆరోపించి వ్యాజ్యం కొట్టివేయవలసినదిగా చేయు మనవి.

**pleach**, **(ప్లీచ్)** *vt.* to interweave (as growing branches or vines), intertwine or entwine, తీగలు మొదలైన వానిని అల్లి కంచెను దట్టం చేయు.

**plead**, ★★ **(ప్లీడ్)** *vt. & vi.* 1) to offer reasons for or against, argue, వాదించు. 2) allege in proof, కారణంగా కనపరచు. 3) to speak for or against in a court of law, న్యాయస్థానంలో ఒక విషయమునకు అనుకూలంగానో, ప్రతికూలంగానో వాదించు. 4) to answer to a charge in a law court; make a plea of, న్యాయస్థానంలో ఒక ఆరోపణకు జవాబిచ్చు. P. guilt = నేరం ఒప్పుకొను. –*v.i.* 5) to ask earnestly, make an earnest appeal, beg, implore, నిజాయితీ మనవిచేయు. 6) to conduct a case in a court of law, న్యాయస్థానంలో వ్యాజ్యం నడుపు.

**plead'able**, **(ప్లీడబల్)** *a.* that can be alleged, urged, or claimed on behalf of something, వాదించదగిన.

**plead'er,** (ప్లీడ(ర్)) *n.* 1) a person who pleads, especially in a court of law, advocate, వకీలు, పక్షవాది, పరార్థవాది. 2) a person who entreats or intercedes, ఖండనమండనలు చేయువ్యక్తి.

**pleas'ance,** (ప్లెజన్స్) *n.* a pleasant and secluded place, usually with trees, fountains, and flowers, and maintained as part of the grounds of a country estate, pleasure, గ్రామ ప్రాంతంలో సంతోషంగా గడపటానికి చెట్లతో పెంచిన ప్రత్యేక స్థలము.

**pleas'ant,** ★★ (ప్లెజన్ట్) *a.*1) giving pleasure, సంతోషకరమైన. 2) agreeable, ఇంపైన. 3) that pleases, pleasing, మనోహరమైన. 4) gay, ఉల్లాసమైన. 5) sportive, సరసమైన. 6) easy to get along with, friendly, agreeable, పొందుటకు తేలికైన. 7) fair, not stormy.

***synonyms :*** affable, delightful, nice.
***antonyms :*** distasteful, nasty, repunant.

**pleasantly,** (ప్లెజెంట్లీ) *adv.* 1) joyfully, ఇంపుగా, సంతోషకరముగా. 2) humorously, పరిహాసంగా.

**pleas'antness,** (ప్లెజంట్‌నెస్) *n.* that pleases, giving pleasure, agreeable, ఇంపు, మనోహరత.

**pleas-antry,** (ప్లెజంట్రీ) *n.* 1) gaiety, merriment, ఉల్లాసము. 2) playfulness, హాస్యం. 3) a good-natured joke, jesting action or witty remark, హాస్యపు మాట.

**please,** ★★★ (ప్లీజ్) *vt.* 1) gratify, satisfy, తృప్తిజేయు. 2) to be agreeable to, cause to be happy or glad, ఇష్టంగా ఉండు. 3) to be the will of (used impersonally), కోరిక తీరునట్లు అగు. –*vi.* 4) to be agreeable, make someone happy or glad, consent, ఆమోదించు, ఇష్టపడు. 5) to wish; like; think fit, కోరుకొను, ఆశించు. P. sit = దయచేసి కూర్చుండండి. P. go = దయచేసి వెళ్లుడు. Do as you p. = తమ యిష్టమైన రీతిని చేయుడు.

**pleas'ing,** (ప్లీజింగ్) *a.* 1) that gives pleasure or satisfaction, pleasant, agreeable, రమ్యమైన, మనోహరమైన. 2) gratifying, satisfactory, సంతోషకరమైన.

**pleas'urable,** (ప్లెజరబల్) *a.* pleasant, agreeable, రమ్యమైన, మనోహరమైన.

**pleasure,** ★★★ (ప్లెజ(ర్)) *n.* 1) a feeling of being pleased, enjoyment, delight, joy, ఆనందం, ప్రీతి. 2) delight, joy, satisfaction, ఆహ్లాదం. 3) will, wish, ఇష్టం. 4) something that pleases, cause of joy or delight, సంతోషపరచునది. 5) anything that amuses, sport, play, వినోదపరచునది. 6) worldly or frivolous enjoyment; sensuous gratification, ఐహిక సంతోషం, అనుభవం కలిగించునది. 7) one's will, desire, or choice, కోరిక, ఇచ్ఛ. At. P = ఇష్ట ప్రకారం.

**pleas'ure-ground,** (ప్లెజర్‌గ్రౌండ్) *n.* 1) a park or garden, విహారస్థలం. 2) a piece of ground or land appropriated to pleasure or enjoyment, శృంగారవనం.

**pleasure-house,** (ప్లెజర్ హౌస్) *n.* a house for purposes of pleasure or enjoyment, విలాసగృహం.

**pleat,** (ప్లీట్) *vt.* a flat, usually narrow fold made in cloth by doubling it on itself, సన్నగా అల్లు.

**plebeian,** (ప్లెబియన్) *n.* 1) one of the common people, సామాన్యజనుడు. 2) one of the lower class of citizens in ancient Rome, ప్రాచీన రోమ్ రాజ్యంలో తక్కువ స్థాయికి చెందిన ప్రజలు. 3) a common, vulgar person, సాధారణ అనాగరిక పౌరుడు. *a.* 4) belonging to or having to do with the common people, సామాన్య ప్రజలకు సంబంధించిన. 5) belonging to or having to do with the lower class of citizens in ancient Rome, ప్రాచీన రోమ్ పట్టణంలో తక్కువ స్థాయి పౌరులకు సంబంధించిన.

**pleb'iscite,** (ప్లెబిసైట్) *n.* 1) a direct vote by the qualified voters of a country, state, or other political unit on some important question, జనవాక్యం, ప్రజాసమ్మతి. 2) such a vote by the inhabitants of a territory to choose the country or ruler that will govern them, ఒక ప్రాంత ప్రజలు తమ నాయకునిగా ఎన్నుకొనుటకు తగిన వ్యక్తులను ఎన్నుకొనే ప్రజాభిప్రాయం.

**plectog'nathi,** (ప్లెక్టోగ్నతి) *n.* the order of teleost fishes having powerful jaws and teeth and (typically) bony or spiny scales, such as the triggerfish, puffer, and filefish, ఒక జాతి చేపలు.

**plec'trum,** (ప్లెక్ట్రమ్) *n.* a small piece of ivory, horn, metal, or plastic, used for plucking the strings of a mandolin, lyre, zither, or other stringed instrument played without a bow, pick, వీణ మొ. వాద్యముల యందలి తీగెలు వాయించుటకు వాడుకచేయు కమానువంటి సాధనం.

**pledge,** (ప్లెడ్జ్) *n.* 1) something that secures or makes safe; security, pawn, తాకట్టు, కుదువ, జామీను. 2) promise, ఖరారు. 3) guarantee, నమ్మకం. 4) the condition of being held as security; (Law), తనఖాపెట్టు. 5) the act of handing some-

thing over to another as security for the repayment of a debt or performance of a contract, ఒక షరతుకు లోబడి, అప్పు తీర్చుటకు హామీగా ఒక వస్తువును ఉంచు. 6) the drinking of a health or toast, ఒకరి ఆరోగ్యమును ఆశించుచు త్రాగుటకు ప్రతిపాదించు. 7) a person who has promised to join an organization but is serving a probationary period before membership, ఒక సంస్థలో చేరవలెనని ఉద్దేశంతో శిక్షణ తీసుకొనుచున్న సమయంలో ఉన్న వ్యక్తి. *–vt.* 8) mortgage, to promise solemnly; undertake to give, తాకట్టు(కుదువ) పెట్టు. 9) to give as security, హామీగా ఇచ్చు. 10) to drink in honor of (someone) and wish (him) well, drink a health to, toast, వేరొకరి గౌరవ పురస్కారంగా ఇచ్చు.

**pledg-ee,** (ప్లెడ్జీ) *n.* 1) a person to whom a pledge is made, కుదువ పెట్టుకొనినవాడు. 2) (Law) a person with whom something is deposited as a pledge, హామీగా ఒక వస్తువును ఒక వ్యక్తి ఉంచు.

**pledger, pledg-or,** (ప్లెడ్జ(ర్), ప్లెడ్గ(ర్)) *n.* one who pledges, కుదువ పెట్టినవాడు.

**ple'iades,** (ప్లెయాడ్స్) *n.* 1) a group of several hundred stars in the constellation Taurus. The Pleiades are commonly spoken of as seven, though only six can normally be seen with the naked eye, కృత్తిక. 2) (Greek Mythology) seven of the daughters of Atlas who were transformed by the Gods into this group of stars, అట్లాసు యొక్క ఏడుగురు కుమార్తెలు దేవతలచేత నక్షత్రములుగా చేయబడిరి.

**ple-nary,** (ప్లీనరీ) *a.* 1) not lacking in any way, full, complete, absolute, సంపూర్ణమైన, పూర్ణమైన. 2) attended by all of its qualified members; fully constituted, అర్హతగల సభ్యులందరు హాజరైన.

**plen'icorn,** (ప్లెనికార్న్) *a.* solid-horned, నెమరువేయు జంతువులవలెనే గట్టిగా నుండు కొమ్ములు గల.

**plen'ilunar,** (ప్లెనిలూనర్) *a.* the time of the full moon, సంపూర్ణచంద్రునకు సంబంధించిన.

**ple-nip'otent,** (ప్లెనిపొటెంట్) *a.* 1) invested with or possessing full power or authority, plenipotentiary, సర్వాధికారంగల. *–n.* 2) a plenipotent person, plenipotentiary, సర్వాధికారములుగల వ్యక్తి.

**Plen'ipotentiary,** (ప్లెనిపొటెన్షియరి) *n.* a diplomatic agent having full power or authority, సర్వాధికారమియ్యబడిన రాయబారి.

**plen'ish,** (ప్లెనిష్) *vt.* to fill up, furnish, supply, stock, ఉపకరణములతో అమర్చు.

**plen'itude,** (ప్లెనిట్యూడ్) *n.* 1) fullness, completeness, పూర్ణత, నిండియుండుట. 2) plentifulness, abundance, సమృద్ధి.

**plen'teous, Plen'tiful,** (ప్లెంటియస్, ప్లెంటిఫుల్) 1) present or existing in full supply, plentiful, abundant, copious full, విస్తారమైన, సమృద్ధియైన. 2) bearing or yielding abundantly (of), prolific (in), fertile, విస్తారంగా కలిగివున్న, సారవంతమైన.

**plen'ty,** ★★★ (ప్లెంటి) *n.* 1) a full supply, all that a person needs, large enough number or amount, abundance, sufficiency, విస్తారం, సమృద్ధి యథేష్టం. *–a.*2) enough; plentiful, సమృద్ధియైన. 3) abundant, యథేష్టమైన.

**ple'onasm,** (ప్లియొనస్మ్) *n.* 1) the unnecessary word, phrase, or expression, redundancy of words, అనావశ్యక శబ్దప్రయోగం. 2) the use of more words than are necessary to express an idea. "The two twins" is a pleonasm, అవసరమును మించి పదములను ప్రయోగించి.

**ple'o-nast'ic,** (ప్లియొనస్టిక్) *a.* 1) using more words than are needed; superfluous, అధికమైన. 2) redundant, అనావశ్యకమైన.

**plero'ma,** (ప్లెరోమ) *n.* 1) fullness, సంపూర్ణత. 2) abundance, నిండుదనం.

**pleropho'ria, Pleroph'or,** (ప్లెరోఫోరియ, ప్లెరోఫ(ర్)) *ns.* full conviction, నిండు నమ్మకం.

**pleth'ora,** (ప్లెథర) *n.* 1) an abnormal condition caused by an excess of red corpuscles in the blood or an increase in the quantity of blood in the body, overfullness of blood, రక్తపిత్తం. 2) excess, అతివృద్ధి. 3) excessive fullness, too much, అనావశ్యకమైనంత ఎక్కువ. 4) superabundance, అధికంగా నిండుట.

**ple-thoric,** (ప్లెథోరిక్) *a.* 1) having too much blood or too many red corpuscles in the blood, afflicted with plethora, having excess of blood, రక్తాధిక్యంగల, రక్తపిత్తంగల. 2) superabundant, అధికంగానిండిన.

**pleu'ra,** (ప్లుర) *n.* a thin membrane in the body of a mammal, covering each lung and folded back to make a lining for the thorax or chest cavity, పుపుసవేష్టనం.

**pleu-ral-gia,** (ప్లురల్జియ) *n.* pain near the ribs, పార్శ్వశూల.

**pleu'risy,** (ప్లురిసి) *n.* inflammation of the thin membrane covering the lungs and lining the thorax, పుపుసవేష్టనం యొక్క వాపు.

**pleurodynia,** **(ప్లురోడైనియా)** *n.* a virus infection causing painful inflammation of the muscles of the diaphragm and the chest, ఊపిరికుట్టు నొప్పి.

**plex'ture,** **(ప్లెక్స్‌చ(ర్))** *n.* 1) weaving, నేత. 2) the process of weaving, నేయుట.

**pli'abl'ity,** **(ప్లైయబిలిటి)** *n.* flexibility, వంగునట్టి గుణం, మెత్తదనం.

**pli'able,** **(ప్లైయబల్)** *n.* 1) easily bent, flexible, supple, వంగెడు, వంగదగిన. 2) easily influenced; yielding, తేలికగా లొంగదీయగలిగిన, లొంగెడు.

**pli'ancy,** **(ప్లైయన్సి)** *n.* the fact of being easily bent, pliant condition or quality, వంగెడు గుణం.

**pli'ant,** **(ప్లైయంట్)** *a.* 1) bending easily, flexible, supple, వంగునట్టి, మెత్తని, మృదువైన. 2) docile, easily influenced, yielding, సులభంగా మనసు త్రిప్పదగిన.

**pli'ca'tion,** **(ప్లికేషన్)** *n.* 1) the act or process of folding, మడత. 2) plicate form or condition, మడత కలిగిన స్థితి లేక రూపం.

**pli'ers,** **(ప్లైయర్స్)** *n. pl.* small pincers with long jaws for bending or cutting wire, శ్రావణం.


pliers

**plight,** ★ **(ప్లైయిట్)** *n.* 1) condition, దశ, గతి, స్థితి. 2) distressed situation, దురవస్థ. 2) a condition or situation, now usually bad, that which is in risk, అపాయంలో నున్నది. *–vt.* 3) to promise solemnly; pledge, జామీనుగా ఇచ్చు. 4) promise, settle, ఖరారుచేయు.

**plinth,** **(ప్లిన్త్)** *n.* 1) the lower, square part of the base of a column, స్తంభంయొక్క చదరమైన అడుగుభాగం. 2) a square base of a pedestal, as for a statue, bust, or vase, శిల్పం యొక్క దరమైన అడుగు భాగం. 3) a projecting part of a wall immediately above the ground, often consisting of a course (plinth course) or courses of bricks or stones, గోడకు క్రింది భాగమున అధిక మందంగా కట్టిన భాగం.

**plod,** **(ప్లాడ్)** *n.* 1) to walk heavily or slowly, trudge, మిక్కిలి కష్టంతో నడచు. 2) toil, చాల పాటుపడు. 3) to proceed in a slow or dull way, work patiently with effort, మందంగా ముందుకు శ్రమతో పోవు.

**plod'der,** **(ప్లాడ(ర్))** *n.* the act or course of plodding, పాటుపడువాడు.

**plot,** ★ **(ప్లాట్)** *n.* 1) a secret plan, especially to do something wrong, కుట్ర, తంత్రం, దురాలోచన, కపటోపాయం. 2) the plan or main story of a play, novel, poem, or other literary or theatrical piece, కథయొక్క బందుకట్టు, ఎత్తుగడ. 3) a small piece of ground, ఒక తుండు నేల. 4) a map or diagram, బొమ్మ లేక దేశపటం. 5) (nautical) the course or position, as of a ship or aircraft, drawn on a chart, ఓడ లేక విమానము ప్రయాణం చేయు మార్గం సూచించిన మ్యాపు. *–vi.* 6) to plan secretly with others to do something wrong, contrive a plot, conspire, కుట్రపన్ను. 7) to devise a literary plot, సాహిత్యంలో ఒక కథ యొక్క నిర్మాణమును ఎన్నుకొను. *–vt.* 8) to plan secretly with others, plan, contrive secretly; నమూనావ్రాయు, to make a map, diagram, or chart of, కల్పించు, పన్ను. 9) to divide (land) into plots, భూమిని మడులుగా విడదీయు. 10) (Mathematics) to determine the location of (a point) by means of its coordinates, అక్ష బిందువులను అనుసరించి ఒక బిందువు యొక్క స్థానమును నిర్ణయించు. 11) mark (a point) on graph paper, గ్రాపు కాగితముమీద ఒక బిందువు గురించు. 12) to make (a curve) by connecting points marked out on a graph, గ్రాపు కాగితము మీద చూపిన బిందువులను కలుపుతూ ఒక రేఖను ఏర్పరచు. 13) to represent (an equation or function) by means of a curve drawn through points on a graph, గ్రాపు కాగితముపై బిందువులను గుర్తించి ఒక సమీకరణమును లేక ప్రమేయమును ప్రదర్శించు.

**plot'ter,** **(ప్లాట(ర్))** *n.* a person or thing that plots, conspirator, కుట్రపన్నువాడు, యుక్తిచేయువాడు.

**plough,** ★ **(ప్లవ్)** *n.* 1) plow, an implement for tilling, నాగలి, హలము. *–vt.* 2) till, furrow, దున్ను. P. ing =తేలికగా దున్నుట, ఒక చాలు దుక్కి, Pole of p. =నాగలి కర్ర. Hand of a p. =నాగలి చెయ్యి. Furrow made by a p. = నాగటి చాలు. P. gear = నాగలి సజ్జ.

**plough'able,** **(ప్లవబుల్)** *a.* that can be ploughed, దున్నదగిన.

**plough - boy,** **(ప్లవ్‌బాయ్)** *n.* a boy who guides a plow or the horses drawing it, నాగలి తోలు పిల్లవాడు.

**plough'er,** **(ప్లవ(ర్))** *n.* a man who guides a plow, దున్నువాడు, హాలికుడు.

**plough'-land,** **(ప్లవ్‌లాండ్)** *n.* an old English measure of land, usually 120 acres, considered as the area capable of being tilled with a team of eight oxen; వ్యవసాయయోగ్యమైన భూమి, సాగుబడి నేల, ఎనిమిది ఎద్దులు ఒక రోజు దున్నగలిగినదిగా భావించే 120 ఎకరముల నేలగా పరిగణించు ఒక ఆంగ్ల ప్రమాణం.

**plough'-man, (ప్లవ్‌మాన్)** *n.* a man who guides a plow, దున్నువాడు.

**plough-share, (ప్లవ్‌షేర్)** *a.* the blade of a plow, the part that cuts the soil; share, నాగటికర్రు.

**plough'-tail, (ప్లవ్‌టెయిల్)** మేడి.

**plouter, plowter, (ప్లవ్‌ట(ర్))** *vi.* paddle in water, నీటిలో ఆడు.

**plov'er, (ప్లవ(ర్))** *n.* a small shore bird with a short bill, a tail like that of a pigeon, and long, pointed wings, ఉల్లంకిపిట్ట.

**pluck, ★ (ప్లక్)** *vt.* 1) pick, pull off or out, పెరుకు, పీకు. 2) to pull on (the strings of a musical instrument), తీగలను మీటు. 3) to pull off the feathers or hair from, పక్షిఈకలను పీకివేయు. 4) to reject (a candidate) in an examination, పరీక్షకు అనర్హునిగా త్రోపుదుచేయు. *–n.* 5) courage, ధైర్యం. 6) the act of picking or pulling, ఊడదీయుటకు ఈడ్పు. 7) the heart, liver, and lungs of an animal, used for food, ఆహారముగా ఉపయోగించు జంతువుయొక్క గుండెకాయ, కార్జ్యం, ఊపిరితిత్తులు.

**pluck'less, (ప్లక్‌లెస్)** *a.* lack of courage, ధైర్యంలేని.

**pluck'y, (ప్లకీ)** *a.* having or showing courage, ధైర్యంగల.

**plug, ★ (ప్లగ్)** *n.* 1) a piece of wood or other substance, used to stop up a hole, to fill a gap, or to act as a wedge, stopper, కన్నమును మూయునది, బిరడా. 2) a device to make an electrical connection, విద్యుత్ సంబంధమును కలుపు పరికరం. 3) a place where a hose can be attached, hydrant, ఒక గొట్టమును బిగించగల స్థలం. 4) a cake of pressed tobacco, బత్తి అణచిన పొగాకు బొత్తి. 5) a fishing lure made of wood, metal, or plastic, and imitating the action or appearance of some natural food of a fish, చేపలు పట్టుటకు గాలమునకు పెట్టు ఎర. 6) (Geology) a cylindrical mass of igneous rock formed in the crater of an extinct volcano, చల్లారి పోయిన అగ్ని పర్వతంనందు ఏర్పడిన గుండ్రని మడగల శిలతో ఏర్పడునట్టిది. *–vt.* 7) to stop up or fill with a plug, బిరడా పెట్టు, కన్నం మూయు. 8) to recommend or advertise, especially on a radio or television programme, రేడియో, టెలివిజన్ ద్వారా వ్యాపార ప్రకటనచేయు.

**plum, ★ (ప్లమ్)** *n.* 1) a round, juicy fruit with a smooth skin and a stone or pit, రేగుపండు, రేగుచెట్టు. 2) a dried grape fruit, ఎండిన ద్రాక్షపండు. 3) a person who has a lot of money, a rich person, మంచి ఆస్తి లేక స్థితి గల వ్యక్తి.

**plum'age, (ప్లూమేజ్)** *n.* the feathers of a bird, ఒక పక్షిపై నుండు రెక్కలు లేక ఈకలు.

**plumb(ప్లమ్)** *n.* 1) a small weight on the end of a line used to measure the depth of water or to see if a wall is vertical, plummet, lead, వడంబము, గోడ మొదలగు వాని నిలుపుదనం తెలిసి కొనుటకు త్రాడుకొసను కట్టిన సీసపు గుండు. *–a.* 2) vertical, నిలువుగానున్న. *–vt.* 3) to test or adjust by a plumb line; test; sound, sound the depth of, లోతు గాని తిన్ననగాని చూచు. 4) to close with a lead seal, సీసపు సీలుతో మూసివేయు.

**plum-ba'go (ప్లంబెగో)** -black-led, a soft, black form of carbon with a metallic luster, used for lead in pencils and for lubricating machinery; plumbago, నల్లసీసం.

**plumb bob, (ప్లంబాబ్)** *n.* the weight at the end of a plumb line, వడంబం చివర వ్రేలాడగట్టిన గుండు, గుండుబల్ల యొక్క గుండు.

**plumb'er, ★ (ప్లంబర్),** *n.* 1) a person whose work is putting in and repairing water pipes and fixtures such as toilets and sinks, in buildings, సీసపుపని చేయువాడు, నీటి గొట్టములు ఏర్పాటు చేయువాడు, వాని మరమ్మతు చేయువాడు. 2) a person assigned to stop leaks of secret information, రహస్య సమాచారం బయటికి పొక్కకుండా చేయటానికి నియమించిన వ్యక్తి.

**plumb'ery, plumb'ing, (ప్లమరి, ప్లమింగ్)** *n.* lead works, the shop or workplace of a plumber, సీసపుపని, నీటి గొట్టముల పనివాని కార్ఖానా.

**plumb-line, (ప్లమ్‌లైన్)** *n.* a line with a plumb at the end, used to find the depth of water or to see if a wall is vertical, నిలుపుదనం చూచెడు గుండు బల్ల, వడంబదారం.

**plume, (ప్లూమ్)** *n.* 1) a feather, పక్షియీక. 2) a feather, especially a large, long feather, తురాయి, గౌరవ చిహ్నం, ఒకని యొక్క గర్వహేతువు. 3) a feather, bunch of feathers, or tuft of hair worn as an ornament on a hat or helmet, తలపై లేక కిరీటంపై అలంకారం కొరకు పెట్టుకొను తురాయి, కుచ్చు. 4) any feathered part or formation, such as of an insect, seed, or leaf, క్రిమి, విత్తనం లేక ఆకు మొదలైనవాని పైన ఉండు ఈక వంటి భాగం. 5) the hollow cylinder of spray thrown up by an underwater atomic explosion, భూగర్భమున జరిపిన అణు విచ్ఛేదం వలన పైకి ఎగసిన స్థూపాకార నీరు లేక నురుగు యొక్క ధార. *–vt.* 6) adorn with feathers ; (used reflexively), రెక్కలుపెట్టు, లేక సవరించు.

**plum'met, (ప్లమిట్)** *n.* a weight fastened to a line; plumb, నీటి లోతును కొలుచుటకు సీసపు గుండు (కట్టిన) త్రాడు, నిలుపు చూచు గుండుబల్ల, వడంబపు గుండు.

**plu-mose', pl'umour', (ప్లమోజ్, ప్లూమర్) a.** having feathers or plumes, feathered, రెక్కలు గల, ఈకలు గల.

**plump, (ప్లమ్ప్)** *a.* 1) fat, chubby, పుష్టిగానున్న, బలిసిన. 2) a round, juicy fruit with a smooth skin and a stone or pit. Plums are purple, blue, red, green, or yellow, గుండ్రంగా ఉండి, రసంతో నిగనిగలాడుతూ పిక్క విత్తనంగల పీచ్ పండు. –*vt.* 3) to make hale and healthy, పుష్టిచేయు. 4) to make fat, క్రొవ్వుబెట్టు. –*adv.* 5) heavily, గుభాలున.

**plump'y, (ప్లంపి)** *a.* 1) fat, పుష్టిగల. 2) plump, as in body or form, తుష్టిగా బలంగా ఉన్న శరీరం లేక ఆకారం.

**plu'mule,(ప్లూమ్యూల్)** *n.* 1) the first bud of a plant growing from seed, విత్తునుండి క్రొత్తగా మొలచిన మొలక. 2) the rudimentary terminal bud of the embryo of a seed, sometimes containing immature leaves, విత్తనపు ప్రథమ పత్రం. 3) a small, soft feather, చిన్న, నున్నని ఈక.

**plum'y, (ప్లూమి)** *a.* 1) feathery, రెక్కలు గల. 2) adorned with a plume or plumes, తురాయిలో అలంకరించబడిన. 3) like a plume, feathery, తురాయి కుచ్చుగల, ఈకలు గల.

**plun'der, (ప్లండ(ర్))** *vt.* 1) to rob by force, rob, spoil, దోచుకొను, కొల్లగొట్టు. –*n.* 2) robbery , కొల్ల, దోపిడి. 3) booty, దోచుకొనిన సొత్తు.

**plun'derer, (ప్లందర(ర్))** *n.* pillager, కొల్లగొట్టువాడు.

**plunge, ★★ (ప్లన్జ్)** *vt.* 1) sink, to throw or thrust with force into a liquid, place, or condition, ముంచు. –*vt.* 2) sink, మునుగుట. –*n.* 3) the act of plunging, మునక, మునుగుట. 4) a jump or thrust, dash, దుముకు లేక నొక్కు, ఢీకొను. 4) a dive into the water, నీటిలోనికి వేసిన మునక. 5) a place for diving, నీటిలోనికి పోదగిన స్థలం.

**plu'per'fect, (ప్లూపాఫిక్ట్)** *a.* the verb tense used to show that an event was completed before a given past time. In "He had learned to read before he went to school,' had learned' is the past perfect of 'learn'. Past perfect and pluperfect mean the same, గడచిన ఒక కార్యమునకు ముందుగా జరిగిన పనిని తెలియజేసెదు.

**plu'ral, ★ (ప్లూరల్)** *a.* 1) more than one, బహు, అనేకమైన, ఒకటికంటె అనేకము తెలియజేసెదు. 2) having to do with or involving a plurality of persons or things; being one of such a plurality, ఒకటి కంటె ఎక్కువగల వస్తువులను లేక వ్యక్తులను తెలిపెదు. P. number = బహు వచనం.

**plu'ralist, (ప్లూరలిస్ట్)** *n.* 1) a person who holds two or more offices, especially ecclesiastical benefices, at the same time, ఒకటికంటె హెచ్చు ఉద్యోగములను కలిగి యుండువాడు. 2) (Sociology, Philosophy) an adherent or advocate of pluralism, ద్వైతవాది.

**plu-rality, (ప్లూరాలిటి)** *n.* 1) two or more, అనేకత్వం, బహుత్వం. 2) the difference between the number of votes received by the winner of an election and the number received by the next highest candidate, ఒక ఎన్నికలలో అత్యధిక ఓట్లు సంపాదించినవానికి, అతనికి తరువాత స్థానంలో నిలిచినవానికి గల తేడా. 3) the greater number; the majority, అత్యధికంగా పొందినది. 4) any of the offices held under pluralism, రెండవ స్థానం వచ్చిన వానిగా పొందిన పదవి.

**plu'ralize, (ప్లూరలైజ్)** *vt.* to make or become plural; express in the plural form, బహువచనంగా చేయు.

**plurip'arous, (ప్లూరిపేరస్)** *a.* 1) having several young at a birth, ప్రతి కాన్పునకు-ప్రతి ఈతకు అనేకంగ కను. 2) capable of developing, growing, or producing in a number of ways, అభివృద్ధి చేయగల శక్తి గలిగిన.

**pluripres'ence, (ప్లూరిప్రజెన్స్)** *n.* presence in more places than one, అనేక స్థలములందు కనబడు.

**plu'risy', (ప్లూరిసి)** *n.* a great increase, అతివృద్ధి.

**plus, ★★★ (ప్లస్)** *a.* 1) and more, more than, చేర్చవలసిన, కలుపవలసిన. 2) a plus value, కలుప వలసిన విలువ. P. sign = ధన సంకలనపు (+ ఇట్టి) గురుతు, వృద్ధి. –*n.* 3) the sign meaning that the quantity following it is to be added; plus sign, సంకలన గుర్తు, తరువాత సంఖ్యతో కలుపవలెనను గుర్తు.

**plush, (ప్లష్)** *n.* a fabric, such as silk, cotton, wool, or rayon, like velvet but thicker and softer, రోమంగల మందమైన మఖమలు గుడ్డ.

**plu'to, (ప్లూటో)** *n.* the smallest major planet of the solar system, and the one farthest from the sun, యముడు, కాలుడు; సూర్య కుటుంబంలోని అతి చిన్న గ్రహం, సూర్యునికి అతి దూరంలో ఉన్నట్టిది.

**plutoc'racy, (ప్లూటోక్రసి)** *n.* 1) government by the wealthy ధనవంతుల ప్రభుత్వం. 2) a ruling class of wealthy people, బాగా ధనంగల పాలక జాతి.

**plu'tus, (ప్లూటస్)** *n.* (Greek Mythology) the God of riches and son of Demeter, blinded by Jupiter, కుబేరుడు, సంపదకు అధిపతి (గ్రీకు పురాణం ప్రకారం) డిమెటెర్ యొక్క కుమారుడు.

**plu'vi-om'eter, (ప్లూవియోమీటర్)** *n.* an instrument for measuring the amount of rainfall; rain gauge, వర్షమును కొలుచు సాధనం, వర్షమాపకం.

**plu'vious,** (ప్లూవియస్) *a.* 1) having excess of rain, బహువృష్టిగల. 2) rainy, of rain, అధిక వర్షంగల.

**ply,** (ప్లై) *vt.* 1) work at, పనిచేయు. 2) use or employ, ప్రయోగించు, ఉపయోగించు. 3) to urge again and again, విడువక తొందరచేసి అడుగు. 4) to supply with in a pressing manner, బలవంతంగా సరఫరాచేయు. –*vi.* 5) act, work, ఆడు, కదలు, చలించు, పనిచేయు. 6) to work busily or steadily, విశ్రాంతి లేక ఏకాగ్రతతో పనిచేయు, 7) to go back and forth regularly between certain places, రెండు ప్రదేశముల మధ్య నిరంతరం ప్రయాణం చేయు. 8) to travel; go; move, ప్రయాణం చేయు, కదలు.

**ply'ers,** (ప్లైయర్జ్) *n.pl.* small pincers with long jaws for bending or cutting wire or holding small objects, శ్రావణం.

**pneu-mat'ic'al,** (న్యూమ్యాటికల్) *a.* pert. to air, వాయు సం.

**pneu-mat'ics,** (న్యూమాటిక్స్) *n.* the branch of physics that deals with the pressure, elasticity, weight, and other mechanical properties of air and other gases; pneumo dynamics, వాయుశాస్త్రం.

**pneu-monia,** (న్యూమోనియా) *n.* a disease in which the lung or lungs are inflamed. Pneumonia is caused by a bacterium or virus, often an acute infection of the lung. Pneumonia in both lungs is called double pneumonia, ఊపిరితిత్తుల వాపుతో కూడిన జాడ్యం.

**pnyx,** (నిక్స్) *n.* a place court building of the ancient Greeks, the meeting place of the ancient Athenian assembly, ప్రాచీనకాలమందలి యవనుల సభాస్థలం, సభ.

**poach,** (పోచ్) *vt.* 1) cook, ఉడకబెట్టు. 2) steal, దొంగిలించు. –*vi.* 3) to tresspass on (another's land), especially to hunt or fish, దొంగతనంగా వేటాడు. 4) to take (game or fish) without any right, హక్కు అనుమతి లేకుండా చేపలు పట్టు, వేటాడు. 5) to trample (soft ground) into muddy holes, మెత్తని సున్నని మట్టిలోకి పాడుచేయు. 6) to mix with water and reduce to a uniform consistency, నీళ్ళలో మిశ్రంచేసిన ఏక రూపంగా తయారుచేయు. 7) to mix thoroughly (paper pulp) with the bleach liquor, సంపూర్తిగా కలసిపోవునట్లు చేసి (కాగితపు గుజ్జు) వివర్ణ పదార్థం కలుపు.

**poach'y,** (పోచి) *a.* wet and soft, చెమ్మగాను, మెత్తగాను ఉన్న.

**pock,** (పోక్) *n.* a pimple, mark, or pit on the skin, caused by smallpox and certain other diseases, స్ఫోటకపు బొబ్బ.

**pock'et,** ★★★ (పాకెట్) *n.* 1) a small bag sewed into clothing for carrying money or small articles, pouch, జేబు, చిన్న సంచి. 2) a hollow place; enclosed place, ఖాళీ ప్రదేశం. 3) a small bag or pouch, చిన్న సంచి లేక తిత్తి. 4) a bag at the corner or side of a pool or billiard table, . బిలియర్డ్ టేబులు మూలన ఉంచిన సంచి. 5) a bin in which ore or rock may be stored, ఖనిజ పదార్థం లేక రాళ్ళను నిలువచేయు డబ్బా. 6) any current or condition in the air that causes an aircraft to drop suddenly; air pocket, హఠాత్తుగా విమానమును పడిపోవునట్లు చేయు గాలి. 7) a pouch in an animal body, especially the abdominal pouch of a marsupial or the cheek pouch of a squirrel, chipmunk, etc.;, జంతు శరీరంలో బిడ్డలను దాచుటకు వాడు తిత్తి. 8) (football) a small, heavily protected area in the backfield for the passer, బంతిని పంపువాని నుంచి కాలి బంతి ఆటగాడు ఉండు బాగా రక్షణగల చోటు. –*vt.* 9) to put in one's pocket, జేబులో వేసికొను. Put in p. = అపహరించు.

**pock'etbook,** (పాకెట్‌బుక్) *n.* 1) a paperbound book of such size that it is easily carried in the pocket, చిన్న యాదాస్తు పుస్తకం. 2) a small, flat or folded case for carrying money or papers in a pocket, చిన్న తోలుసంచి, పర్సు. 3) a woman's purse, స్త్రీలు ధనం, వస్తువులు ఉంచుకొను సంచి, పర్సు.

**pocketful,** (పాకెట్‌ఫుల్) *n.* జేబునిండునంత, as much as a pocket will hold.

**pocket-handkerchief,** (పాక్‌ట్ హాండ్‌కచిఫ్) *n.* a handkerchief carried in the pocket, జేబురుమాలు.

**pocket-money,** (పాకెట్‌మని) *n.* money for spending, చిల్లర ఖర్చులకు సొమ్ము.

**pock'hole, pock-mark,** (పాక్‌హోల్, పోక్‌మార్క్) *n.* marked with pocks, మశూచికపు మచ్చ.

**pock'marked,** (పాక్‌మార్క్డ్) *a.* a mark or pit on the skin, pock, pitted, మశూచికపు మచ్చలు లేక పల్లములు గల.

**pock'y,** (పాకీ) *a.* marked with pocks, మశూచికం పడిన.

**pod,** (పోడ్) *n.* a shell or case in which plants such as beans and peas grow their seeds, legume or silique. A pod consists of two parts hinged together, a legume, కాయ.

**pod'der,** (పాడ(ర్)) *n.* a person who collects pods, కాయలేరువాడు.

**pod-rida,** (పోడ్రిడ) *n.* a mixture of something, కదంబం, మిశ్రం.

**po-em,** ★★★ **(పోయమ్)** *n.* 1) any composition in verse, arrangement of words in lines usually with a regularly repeated accent and often with rhyme, కావ్యం. 2) something beautiful often likened to a poem, పద్యంవలె అందంగా ఉండునది.

**po'esy,** **(పోయజీ)** *n.* poetry, కవిత్వం.

**po'et,** ★★ **(పోయట్)** *n.* a person who writes poems. Nannaya and SriSri were poets, కవి, కవిత్వం చేయువాడు.

**poetas'ter,** **(పోయిటస్టర్)** *n.* a writer of rather poor poetry, కుకవి, స్వల్ప కవిత్వం చెప్పువాడు.

**po'etess,** **(పోయిటెస్)** *n.* a woman poet, కవిత్వం చెప్పెడు స్త్రీ.

**po-et'ic, po-eti-cal,** **(పోయెటిక్, పోయెటికల్)** *a.* having to do with poems or poets, కావ్య సం., కావ్యపు శృంగారం గల, ఛందోబద్ధమైన, పద్యాత్మకమైన.

**po'et'ics,** **(పొయటిక్స్)** *n.* 1) the part of literary criticism that deals with the nature and laws of poetry, పద్యశాస్త్రం, అలంకార శాస్త్రం, సాహిత్యం. 2) a formal or systematic study on poetry, అలంకార శాస్త్రం.

**poetry,** ★★ **(పొయిట్రి)** *n.* 1) poems or verses as a form of literature, the writings of a poet or poets, verse, rhyme, పద్యకావ్యం, కవిత్వం. 2) poetic quality; poetic spirit or feeling, పద్య సౌందర్యం.

**poign'ancy,** **(పోయినన్సి)** *n.* the quality or condition of being poignant; piercing quality, sharpness, acuteness, తీక్షణత, కారం.

**poign'ant,** **(పోయినంట్)** *a.* very painful; piercing, cutting, acute, కారమైన, తీక్షణమైన, కఠినమైన.

**point,** ★★★ **(పాయింట్)** *n.* 1) a tiny round mark, dot, చుక్క, బొట్టు. 2) tip, మొన, కొన, శిఖరం. 2) subject-matter, అగ్రం, cape ; సంగతి, విషయం, అంశం, ముఖ్యాంశం. 3) aim, ఉద్దేశ్యం. 4) time, సమయం. 5) instant, నిమిషం. 6) (Mathematics) something that has position without length or width. Two lines meet or cross at a point, బిందువు. 7) any particular or definite position, condition, or time, degree, stage, ఒక ప్రత్యేక స్థితి, కాలం. 8) any idea, argument, or point of view, ఒక దృక్పథం. 9) a particular aim, end, or purpose, లక్ష్యం, గమ్యం. 10) a piece of land with a sharp end sticking out into the water, cape, అగ్రం. 11) a unit of scoring or measuring, కొలతకు ప్రమాణం. 12) lace made with a needle; needlepoint, అల్లిక సూదితో నేసిన లేక లేసు (జాలరి). 13) (in hunting) the attitude, usually with muzzle pointing and one fore-leg raised, assumed by a pointer or setter on finding game, లక్ష్య జంతువు కనిపించిన తరువాత తుపాకి పేల్చుటకు ముందు తీసుకొను స్థితి. 14) a short, musical strain, especially one sounded as a signal, ప్రారంభానికి గుర్తుగా మొదలుపెట్టే చిన్న సంగీతపు ధ్వని. 15) (Phonetics) the tip of the tongue, నాలుక యొక్క చివర. 16) conclusion, culmination, అభిప్రాయమునకు వచ్చు. 17) Gain a p. = ఉద్దేశించినది సాధించు. 18) To the p. of = ప్రకృతం (ప్రస్తుతం)నకు అనుగుణమైన, *–vt.* 19) sharpen, వాడిచేయు, మొన కలుగజేయు. 20) show, చూపు. 21) aim, గురిపెట్టు. గురుతుగా చుక్కలుపెట్టు. 22) P. out = ప్రత్యేకించి కనబరచు. *–vi.* (with at) to indicate position or direction, or direct attention with, or as if with, the finger, వ్రేలు మొ. వానితో చూపు, కనబరుచు. 23) to have a specified direction, వ్రేలు మొ.వానితో చూపు. కనబరచు.

**point'blank',** **(పాయింట్‌బ్లాన్క్)** *n.* 1) the point at which something should be shot in a target, గురిచూచుటకుంచిన మచ్చ. 2) plain, స్పష్టమైన, దాపులేని. 3) aimed straight at the mark, especially without the need to aim carefully because a target is so close, సూటిగా లక్ష్యమునకు గురిపెట్టిన. *–adv.* 4) plainly, స్పష్టంగా. 5) straight at the mark, నేరుగా గుర్తుపైకి.

**point'ed,** ★ **(పాయింటెడ్)** *a.* 1) sharp, మొన గల, సూదియైన. 2) pithy, terse, తీక్షణమైన. 3) having a point or points, మొన లేక మొనలు గల.

**point'er,** **(పాయింటర్)** *n.* 1) the hand of a clock, compass, meter, or the like, a clock-hand, చూపువాడు లేక చూపునది, గడియారము మొ. వాని ముల్లు. 2) short-haired hunting dog with a smooth coat. A pointer is trained to show where game is by standing still with his head and body pointing toward it, a hunting dog, వేటమృగమును చూపెడు కుక్క. 3) a person or thing that points, లక్ష్యమును చూపు వ్యక్తి లేక వస్తువు, దేశపటం. 4) a long, tapering stick used in pointing things out on a map or blackboard, నల్లబల్లపై వ్రాసినదానిని చూపుటకు వాడు సూదిఅయిన చివర గల కఱ్ఱ. 5) a hint; suggestion, సూచన, సలహా,

**point'ing-stock',** **(పాయింటింగ్ స్టాక్)** *n.* someting which is ridiculed, పరిహాసాస్పదం.

**point'less,** **(పాయింట్‌లెస్)** *a.* 1) without a point, blunt, మొనలేని. 2) without meaning or purpose, అర్థం లేక, అవసరంలేని.

**poise,** **(పాయిజ్)** *n.* 1) weight, బరువు. 2) right weight, సరియైన బరువు, సరియైన తూనిక. 3) showing exact weight, సరితూగి యుండు స్థితి. *–vt.* 4) weigh, తూచు. 5) balance, సరితూనికగ చేయు, సమభాగముగునట్లు చేయు.

**poi'son,** ★ **(పాయిజన్)** *n.* 1) a drug or other substance very dangerous to life and health, venom, విషం, గరళం. *–vt.* 2) to kill or harm by poison, kill with poison, విషంపెట్టి చంపు. 3) to poison, to put poison in or on, విషం చేర్చు.

**poison-nut, (పాయిజన్నట్)** *n.* a kind of poisonous seed, విషముష్టి గింజ.

**poi'sonous,** ★ **(పాయిజ్నస్)** *a.* containing poison, very harmful to life and health, venomous, విష సం., విషమైన.

**poi'trel, (పాయిట్రల్)** *n.* a piece of armor for protecting the breast of a horse, అశ్వోరస్త్రాణం, గుఱ్ఱం యొక్క వక్షస్థలంను కాపాడు కవచం.

**poi'trine, (పాయిట్రిన్)** *n.* the breast-plate of a knight, అశ్వభటుని ఉరస్త్రాణం.

**poke,** ★ **(పోక్)** *n.* 1) to push against with something pointed, a thrust, పోటు, గ్రుచ్చుట. 2) a small bag, సంచి, తిత్తి. *–vt.* 3) push, thrust, పొడుచు, గ్రుచ్చు.

**pok'er, (పోక(ర్))** *n.* 1) a metal rod for stirring a fire, నిప్పు కదలించు ఇనుపకోల. 2) a person or thing that pokes, గ్రుచ్చువాడు, తరచుగా ఒక విషయమును గుర్తుకు తెచ్చుచు బాధించువాడు.

**po'lar, (పోలా(ర్))** *a.* 1) of or near the North or South Pole, ధ్రువ సం. 2) (Geometry) having to do with or reciprocal to a pole, ధృవ సంబంధమైన. 3) (Chemistry) ionizing when dissolved or fused, ionic, కరగించినపుడు, ద్రవంగా చేసినపుడు అయనీకరణము చెందు. 4) serving to guide, guiding, పథ ప్రదర్శనంచేయు. 5) Polar type = ధ్రువసంబంధమైన వర్గం. 6) P. axis =ధ్రువాక్షం. 7) P. circle =ధ్రువవృత్తం. 8) P. distance = ధ్రువచాపాంశం.

**polarimeter, (పోలారిమీట(ర్))** *n.* an instrument used to measure the amount of polarized light received from a given source, ధ్రువ తేజోమాపకం.

**polariscope, (పొలారిస్కోప్)** *n.* an instrument for showing the polarization of light, or for examining substances in polarized light, ధ్రువతేజోదర్శకం, ధ్రువ దర్శక యంత్రం.

**polar'ity, (పొలారిటి)** *n.* the possession of two opposed poles. A magnet or battery has polarity, ధ్రువాభిముఖత, ధ్రువానువృత్తి.

**polarization, (పోలరైజేషన్)** *n.* the act or process of polarizing or state of being polarized, production or acquisition of polarity, ధ్రువీకరణం.

**pole,** ★★ **(పోల్)** *n.* a long, slender piece of wood, steel, or the like, post, స్తంభం. 2) a long post, కోల, కొయ్య. 2) $5^1/_2$ a measure of length 5 1/2 yards or 5.0292 meters, అయిదున్నర గజముల కొలత. 3) the extremities of earth's axis, అక్షం యొక్క కొన, భూమి యొక్క ఒక చివరి భాగము, ధ్రువం. 4) the tapered wooden shaft of a vehicle, tongue, కూచిగా ఉండే కొయ్య స్తంభపు చివర, నాలుకచివర. 5) any spar, especially a light spar, ఒక విధమైన స్ఫటిక రాయి. 6) the starting position nearest the inner rail or boundary fence of a race track, పందెపుదారికి మొదట గల లోపలి స్తంభపు హద్దు. 7) P. star = ధ్రువ నక్షత్రం. 8) North P. Star = ఉత్తర ధ్రువ నక్షత్రం. *–v.t.* 9) to make (a boat) go with a pole, తెడ్డు లేక కొయ్య పట్టెలో పడవను నడుపు. 10) to stir (molten metal or glass) with a pole of green wood, so as to reduce the oxygen in the mass by introducing carbon that reacts with the oxygen, ఆకుపచ్చని దుంగలతో ఆక్సీకరణం చెందుట కొరకు కరగిన లోహంను కదలించు. *–vi.* 11) to pole a boat, ఒక పడవను కొయ్యతో నడుపు.

**pole'axe, (పోల్యాక్స్)** *n.* 1) an axe with a long handle and a hook or spike opposite the blade; a kind of battle-axe with a short handle, గండ్రగొడ్డలి, కుఠారం. *–v.t.* 2) to fell with or as if with a pole axe, గండ్ర గొడ్డలితో నరకు.

**polecat, (పోల్క్యాట్)** *n.* 1) a small, dark-brown, European mammal which can emit a very disagreeable odor, fitch. It is a carnivorous animal related to the weasel. The domesticated ferret is closely related to it, మానుపిల్లి, అడవిపిల్లి. 2) the North American skunk, ఉత్తర అమెరికాలోని దుర్వాసన వెదజల్లుతూ నల్లని బొచ్చుతో ఉండే ఒక జంతువు. 3) a mean or contemptible person, హీనుడు, నీచుడు అయిన వ్యక్తి.

**po-lem'ic, (పొలెమిక్)** *n.* 1) a person who takes part in a controversy or argument, తార్కికుడు, వాదం చేయువాడు. 2) a disputing discussion, argument, controversy, వాదం, వాదగ్రంథం. –*a.* 3) of controversy or disagreement, of dispute, వాదాస్పదమైన తర్కమునకవకాశమిచ్చెడు. 4) disputatious, వాదించెడు.

**po-lem'ics, (పొలెమిక్స్)** *n. sing.* 1) the art or practice of disputation or controversy, especially in theology, art of dispuation, వాదం, తర్కం. 2) (Theology) the branch of theology that deals with the history or conduct of ecclesiastical controversy, the art of philosophy, వేదాంతవాదం.

**polemoscope, (పోల్మాస్కోప్)** *n.* something those which a number of coloured images can be seen, వర్ణదుర్భిణి.

**pole-star',** **(పోల్‌స్టా(ర్))** *n.* 1) the North Star, a star that is almost directly above the North Pole, ధ్రువనక్షత్రం. 2) a guiding principle, guide, దారిచూపు సూత్రం. 3) the center of attraction, interest, or attention, ఆసక్తి, ఆకర్షణ, దృష్టికి కేంద్రమైనది.

**po-lice',** ★★★ **(పోలీస్)** *n.* persons whose duty is keeping order and arresting people who break the law, నగర రక్షక సైన్యం, పోలీసు.

**police'man,** ★★ **(పోలీస్‌మన్)** *n.* a member of the police, పోలీసు బంట్రోతు.

**policy,** ★★★ **(పోలసి)** *n.* 1) a plan of action, way of management, stratagem, తంత్రం, యుక్తి, యోచన, కౌశలం. 2) practical wisdom, prudence, వివేకం. 3) system of management, political skill or shrewdness, నీతి, రాజ్యనీతి.

**polish,** ★ **(పాలిష్)** *vt.* 1) to make smooth and shiny, నునుపుచేయు. 2) to remove by smoothing, burnish, మెరుగుపెట్టు. 3) refine, make elegant, పరిష్కృతంచేయు, నాగరికం కలుగజేయు. –*n.* 4) a substance used to give smoothness or shine, gloss, lustre, నునుపు, మెరుగు. 5) the act or process of polishing, మెరుగు పెట్టుపని. 6) culture, elegance, refinement, నాగరికత, సౌజన్యము, సభ్యత. 7) the outer hulls of rice, as removed by the milling process, used as a livestock feed, బియ్యపు తౌడు పొరలు తొలగించుట.

**polite',** ★ **(పొలైట్)** *a.* 1) refined, civil, elegant, నాగరికత గల, సుశీలం గల. 2) having or showing good manners, చక్కని ప్రవర్తనగల. 3) refined; characterized by civilized taste, elegant, నాగరిక లక్షణాలతో సంస్కారం గల.

> **NOTE :** *Polite, Civil and Courteous mean having good manners.*
> Polite is a general term and suggests being good at all times eg : *He has a polite behaviour. Civil suggests absence of rudeness.* eg : *You should be civil in giving the answer. Courteous suggests good manners not only in words but in action also.* eg: *He is courteous towards the guests.*

**polite'ness,** **(పొలైట్‌నెస్)** *n.* courtesy, civility, మర్యాద, నాగరికత, సభ్యత, సౌజన్యం, సుశీలత.

**pol'itic,** **(పొలిటిక్)** *a.* 1) wise in looking out for one's own interests, prudent, రాజ్యపరిపాలన సం., తెలివిగల, యుక్తిగల. 2) prudent, wise, cunning, జాగరూకతగల, ఉపాయమైన. 3) showing wisdom or shrewdness, తెలివితేటలను, దూరదృష్టిని చూపు. 4) scheming, crafty, నైపుణ్యంగల.

**po-lit'ical,** ★★★ **(పొలిటికల్)** *a.* 1) of or concerned with politics, రాజ్యపరిపాలన సం., రాజకీయమైన. 2) having to do with citizens or government, పౌరులు, ప్రభుత్వంనకు సంబంధించిన. 3) of politicians or their methods, రాజకీయులు, రాజకీయాలకు చెందిన. 4) of or having to do with governing or a government, governmental, ప్రభుత్వమునకు, ప్రభుత్వ విధానమునకు సంబంధించిన. 5) having an organized system of government, ఒక సక్రమ విధానం గల పరిపాలన ఉన్న. 6) P. economy = అర్థ(ద్రవ్య)శాస్త్రం. 7) P. geography = రాజకీయ భూగోళం.

**pol'i-ti'cian,** ★★★ **(పొలిటిషియన్)** *n.* a person who gives much time to political affairs, a person who is experienced in politics, రాజనీతి నిపుణుడు. 2) statesman, రాజతంత్రజ్ఞుడు. 3) a person active in politics chiefly for his own profit or that of his party, రాజకీయుడు. 4) an expert in the theory or science of government and the art of governing, రాజకీయవేత్త. 5) person skilled in statecraft, రాజకీయాలలో నిపుణుడు.

**politics,** ★★★ **(పాలిటిక్స్)** *n.* 1) the management of political affairs, రాజనీతి శాస్త్రం. 2) political principles or opinions, రాజకీయ దృక్పథాలు, అభిప్రాయాలు. 3) political methods or maneuvers, రాజకీయ పద్ధతులు, విధానాలు. 4) the science and art of government, concerned with the form, organization, and administration of a state or states and the relationship between states, రాజనీతి శాస్త్రం.

**pol'ity,** **(పోలిటి)** *n.* 1) the ruling of a country, state, district, or other area, direction of the affairs of state, రాజ్య పరిపాలనా పద్ధతి లేక యేర్పాటు. 2) a particular form or system of government, రాజకీయ పరిపాలనా విధానం. 3) a community with a government, state, ప్రభుత్వంగల ప్రజ, దేశం. 4) the condition of having a government or civil organization, ప్రభుత్వం, పౌర పాలన క్రమ విధానం గల స్థితి.

**poll,** ★★ **(పోల్)** *n.* 1) the head, especially the part of it on which the hair grows, తల. 2) a list of persons, especially a list of voters, పేర్ల జాబితా లేక పట్టీ. 3) a survey of public opinion concerning a particular subject, ఒక విషయమును గూర్చిన ప్రజాభిప్రాయం, ఎన్నిక. 4) a collection of votes, voting, ఓట్ల (అనుమతుల) సేకరణ, ఓట్లు వేయుట. 5) the blunt end of a pick, hammer, or other tool, used to pound or crush, సుత్తి లేక ఇతర పరికరాలలో మొద్దుగా ఉన్న వైపు అంచు. –*vt.* 6) to cut off or cut short the hair, wool,

horns, or branches of, చివర తీసివేయు, కత్తిరించు. 7) enrol, పట్టీలో ఎక్కించు. 8) to question or canvass in a poll of public opinion, ఎన్నికలలో ప్రచారం చేయు లేక ప్రశ్నించు. 9) to cast (a vote), vote, చివర తీసివేయు, కత్తిరించు. ఓటును వేయు. 10) to enter in a list or roll, as for the purpose of levying a poll tax, తలపన్ను వసూలు చేయుటకు పట్టికను తయారుచేయు.

**pol'lard, (పోలార్డ్)** *n.* 1) a tree that has had its branches cut back nearly to the trunk, so as to produce a thick, close growth of young branches, తల నరకబడిన చెట్టు. 2) an animal, such as a stag, ox, sheep, or goat without horns, కొమ్ములు పడిపోయిన దుప్పి లేక జింక.

**pol'len, (పోలెన్)** *n.* a fine, yellowish powder formed in the anthers of flowers. Grains of pollen carried to the pistils of flowers fertilize them, పుప్పొడి, పుష్పరజస్సు.

**pol'lock, (పొలాక్)** *n.* any one of several saltwater food fishes related to the haddock and the cod, ఒక జాతి చేప.

**poll'-tax, (పొల్‌టాక్స్)** *n.* a tax levied on every adult citizen, head tax, తల పన్ను.

**pol-lute', (పొల్యూట్)** *vt.* 1) to make physically impure, foul, or dirty, contaminate, అపవిత్రం చేయు, దోషం (కళంకం) కలుగజేయు. 2) taint, soil, desecrate, అంటుచేయు, అశుచిచేయు, చెరుపుచేయు. 3) to make ceremonially or morally impure, defile, sully, నైతికంగా లేక భావంలో కాలుష్యం కలుగజేయు.

**pol-lu'tion, ★★★ (పొల్యూషన్)** *n.* the act or process of polluting; defiling; uncleanness, defilement, అపవిత్రత, అశుచి, మైల.

**polo, (పోలో)** *n.* a game like hockey, played on horseback with long-handled mallets and a wooden ball, గుర్రముల పైనుండి ఆడెదు ఒక విధమైన బంతులాట.

**pol-troon', (పోల్‌ట్రూన్)** *n.* a wretched coward, పిరికివాడు, శౌర్యహీనుడు.

**pol-troon'ery, (పోల్‌ట్రూనరి)** *n.* the behavior of a poltroon, cowardice, పిరికితనం.

**pol-troon-ish, (పోల్‌ట్రూనిష్)** *a.* like a poltroon, cowardly, పిరికియైన.

**pol'y-an'dric, (పోలియాండ్రిక్)** *a.* of or having to do with polyandry, అనేక భర్తలు గల.

**pol'yan'dry, (పోలియాండ్రి)** *n.*1) the practice or condition of having more than one husband at the same time, అనేక భర్తృత్వం. 2) (Botany) the condition of being polyandrous, అనేక పుప్పొడితిత్తుల కాడలుగల.

**polyg-amist, (పోలిగమిస్ట్)** *n.* a person who practises or favors polygamy, *(m.)* అనేక భార్యలు గలవాడు, *(f).* అనేక భర్తలుగలది.

**polyg'amous, (పోలిగమస్)** *a.* 1) having more than one wife at the same time, అనేక భార్యలు గల. 2) (Botany) bearing both unisexual and hermaphrodite flowers on the same plant or on different plants of the same species, ఒక చెట్టుపై లేక అనేక చెట్లపై ఒకే జాతికి చెందిన ఏకలింగ, బహులింగ పుష్పములు గల. 3) (Zoology) having several mates at the same time, ఒకే కాలంలో అనేక సంగమాలు చేసే జంతువులు గల. 4) characterized by polygamy, అనేక భర్తలు కలిగిన.

**po-lygamy, (పోలిగమి)** *n.* 1) *(f).* the practice or condition of having more than one wife at the same time, అనేక భర్తృత్వము. *(m.)* the practice or condition of having more than one husband at the same time, అనేక పత్నీకత. 2) (Zoology) the practice of having several mates at the same time, usually one male with several females, ఒకే సమయంలో అనేక సంగమాలు చేయుట.

**po'lyglot, (పోలిగ్లోట్)** *n.* 1) a book written in several languages, బహుభాషా గ్రంథం. 2) a person who speaks or writes several languages, అనేక భాషలు తెలిసినవాడు. 3) a mixture or confusion of several languages, పలు భాషల సంకరభాష. –*a.* 4) speaking or writing several languages, అనేక భాషలు మాట్లాడగలిగిన, వ్రాయగలిగిన. 5) written in several languages, అనేక భాషలలో వ్రాయబడి ఉన్న.

**pol'ygon, (పోలిగన్)** *n.* a closed plane figure having three or more angles and straight sides, అనేక కోణములుగల ఆకారం.

**po-lyg'onal, (పోలిగనల్)** *a.* having more than three angles and three sides, అనేక కోణములు గల, బహుభుజమైన.

**po-lym'athy, (పోలిమతి)** *n.* great learning, బహుశాస్త్ర జ్ఞానం.

**pol'yp, pol'ype, (పోలిప్, పోలిపే)** *ns.* a rather simple form of water animal, consisting largely of a stomach and a mouth with fingerlike tentacles around the edge to gather in food, నెగడు – తంతు నాగమను జలజంతువు, పెద్ద కడుపు, వ్రేళ్ల వంటి టెంట కిలములు, నోరునుగల ఒక జల జంతువు.

**po'lyp'arous, (పోలిపరస్)** *a.* giving birth to so many offspring at one instance, అనేకమును కనునట్టి.

**po-lype,** **(పోలిపె)** *n.* insects that take birth simultaneously and grow, గుంపుగా పుట్టి పెరుగు పురుగులు.

**po-lyph'onous,** **(పొలిఫోనస్)** *a.* 1) (Music) having two or more voices or parts, each with an independent melody but all harmonizing, contrapuntal, బహుస్వరములు కల. 2) that can produce more than one tone at a time, as a piano or harp can, పియానోవలె ఒకే పర్యాయం అనేక స్వరములు ఉత్పత్తిచేయగల. 3) producing many sounds; many-voiced, అనేక కంఠస్వరములుగల, అనేక ధ్వనులు గల. 4) (Phonetics) representing more than one sound. English 'oo' in 'food', 'good' is polyphonic, అనేక ధ్వనులు వ్యక్తీకరించు.

**po'lyperm,** **(పోలిపెర్మ్)** *n.* a tree whose fruit contains many seeds, ప్రతి పండులో బహుళంగా విత్తులుగల చెట్టు, బహుబీజఫలవృక్షం.

**poly-syl-lab'ic,** **(పోలిసిలబిక్)** *a.* 1) of more than three syllables, బహ్వక్షరమైన, అనేక అచ్చులు గల. 2) having words of more than three syllables, అనేక పదాంశములు గల.

**pol'y-syl'lable,** **(పోలిసిలబుల్)** *n.* a word of more than three syllables. Politician and possibility are polysyllables, అనేకాక్షరశబ్దం.

**pol'y-tech'nic,** **(పోలిటెక్నిక్)** *a.* having to do with or dealing with many crafts or sciences, అనేక విద్యలు నేర్పెడు.

**pol'ytheism,** **(పోలితీయిజమ్)** *n.* the belief in or worship of more than one God, అనేక దైవములను నమ్ము మతం.

**pol'ytheist,** **(పోలిథీయిస్ట్)** *n.* a person who believes in or worships more than one God, అనేక దైవములను నమ్మువాడు.

**po-made', po-ma-tum,** **(పొమేడ్, పొమేటమ్)** *n.* a perfumed ointment for the scalp and hair, సువాసన తైలం.

**pome'gran'ate,** **(పొమెగ్రనెట్)** *n.* (tree) దాడిమ (దాడింబ) చెట్టు, 1) a reddish-yellow fruit with a thick skin and with many seeds enveloped in a juicy red pulp, (fruit) దానిమ్మ పండు. 2) a British immigrant, pommy, ఇంగ్లాండు దేశము నుంచి వలస వచ్చిన వ్యక్తి.

**pomfret,** **(పాంఫ్రెట్)** *n.* a fish of the Indian and Pacific oceans, used as food, చందువాయి చేప.

**pom'mel,** **(పొమ్మెల్)** *n.* 1) rounded knob on the end of the hilt of a sword, dagger, or the like, కత్తి మొ. వాని పిడిపైనుండు దిమ్మ. 2) the part of a saddle that sticks up at the front, గుర్రపుజీను యొక్క ముందరి గుబ్బ. –*vt.* 3) beat with the fists, strike or beat, కొట్టు, చితుకగొట్టు.

**pomp,** **(పాంప్)** *n.* 1) a stately display, splendor, magnificence, splendour, ఆడంబరం, శోభ, వైభవం. 2) a showy display, boastful show, ఆడంబర ప్రదర్శన. 3) a triumphal or ceremonial procession or pageant, విజయమును సూచించు ఊరేగింపు.

**pom-pos'ity,** **(పాంపోసిటి)** *n.* 1) pompous quality, ఆడంబరం. 2) a pompous show of self-importance, . తన ప్రాముఖ్యతను ప్రదర్శించు ఆడంబర ప్రదర్శన.

**pomp'ous,** **(పాంపస్)** 1) trying to seem magnificent or very important; fond of display, acting too proudly, self-important, ఆడంబరమైన, డాంబికమైన. 2) overly flowery or high-flown, inflated, ఆడంబరాలతో ఉబ్బించిన, స్వప్రాముఖ్యత చాటుట. 3) characterized by pomp, splendid, magnificent, stately, ఆడంబరము, దర్పము, చూపు.

**pomp'ously,** **(పాంపస్‌లి)** *adv.* trying to seem magnificent or very important; fond of display, acting too proudly, self-important, ఆడంబరంగా.

**pomp'ousness,** **(పాంపస్‌నెస్)** *n.* overly flowery or high-flown, inflated, ఆడంబరం.

**pond,** ★★ **(పాండ్)** *n.* a body of still water, smaller than a lake, గుంట, కొలను, కోనేరు, తటాకం.


pond

**pon'der,** **(పాండ(ర్))** *vt.* 1) to consider carefully, యోచించు, పర్యాలోచనచేయు. 2) think over, meditate, లోతుగా ఆలోచించు. –*vi.* 3) reflect, to weigh (as a matter or words), meditate upon, లోతుగా ఆలోచించు.

**pon-derable,** **(పాండరబల్)** *a.* that can be weighed or considered, appreciable, having weight, తూచదగిన, భారంగల.

**ponderous,** **(పాండరస్)** *a.* 1) very heavy, weighty, బరువైన, అధిక భారంగల. 2) important, ఆవశ్యకమైన. 3) dull, tiresome, మందమైన, అలుపు, విసుగు కలిగించు.

**pon'iard,** **(పానియార్డ్)** *n.* 1) a short, slender dagger, బాకు, కటారి. –*vt.* 2) to kill or wound by stabbing with a poniard, బాకుతో పొడుచు.

**pons,** **(పాన్స్)** *n.* *(anat.)* 1) a part that connects two parts, as if bridging the space between them, రెండు భాగాలను కలిపెడు వంతెన. 2) a band of nerve fibers in the brain, just above the medulla oblongata, మెదడులో రెండు భాగాలను కలుపు నరముల సేతువు.

**pon'tage,** **(పాంటేజ్)** *n.* a toll paid on bridges, సేతుశుల్కం.

**pon'tiff,** **(పాంటిఫ్)** *n.* 1) the supreme head of the Roman Catholic Church, the pope, ప్రధానగురువు. 2) a person who assumes, or is considered to have, a position or authority like that of a pope, పోప్ వంటి అధికారం ఉన్నట్లు భావించు వ్యక్తి.

**pon-tific, pon-tifical,** **(పాంటిఫిక్, పాంటిఫికల్)** *a.* papal, ప్రధాన గురువు సం.

**pon-tif'icate,** **(పంటిఫికేట్)** *n.* 1) the office or term of office of a pontiff, ప్రధానాచార్యత్వం. – *vi.* 2) to behave or speak pompously; to officiate as a pontiff, especially as a bishop, ఆడంబరంగా ప్రవర్తించు లేక మాట్లాడు.

**pon-ton', pon-toon,** **(పొంటన్, పొంటూన్)** *n.* a low, flat-bottomed boat, or some other floating structure, used as one of the supports of a temporary bridge, చేర్చికట్టి వంతెనవలె చేయుటకు ఉపయోగించు పడవ, బల్లకట్టు.

**pon'y,** **(పోనీ)** *n.* 1) a kind of small horse, such as the Shetland pony, చిన్న గుఱ్ఱం. 2) any notes or help used by a student instead of doing his schoolwork, crib, పాఠశాలలో ఇచ్చిన పనిగాక విద్యార్థి తన సహాయమునకై తయారుచేసుకొను నోట్సు. 3) the sum of 25 pounds sterling, 25 పౌన్ల విలువగల స్టెర్లింగు ధనం.

**pooh,** **(పూ)** *interj,* nonsense !, noun an exclamation of contempt, ఛీ! తూ!

**pooh'-pooh,** **(పూపూ)** *vt.* (collo.) 1) to express contempt for, తృణీకరించు. 2) make light of, sneer at, అలక్ష్యపెట్టు.

**pool,** ★★★ **(పూల్)** *n.* 1) a tank of water, మడుగు, గుంట. 2) a small collection of water, జలాశయం. 3) a small body of still water, small pond, కొద్దిగా నీళ్లు నిలిచిన తావు. 4) a still, deep place in a stream, ప్రవాహంలో కొంతనీరు కదలిక నిలిచిన గుంట. 5) (Medicine) a collection of an abnormal quantity of blood in some part of the circulatory system of the body, శరీరంలోని రక్త ప్రసరణ మండలంలో ఒకచోట విస్తారంగా రక్తం నిలువ ఉండిన చోటు.

**poop,** **(పూప్)** *n.* a deck at the stern above the ordinary deck, often forming the roof of a cabin, ఓడ యొక్క వెనుకటి ఎత్తైన భాగం.

**poor,** ★★★ **(పూర్)** *a.*1) having few things or nothing, lacking money or property, needy, బీద, పేద, దరిద్రుడైన. 2) not good in quality, lacking something needed, weak, నిస్సారమైన, బలంలేని. 3) small in amount, scanty, కొద్దిపాటి డబ్బు. 4) lacking ability, inefficient, సామర్థ్యంలేని. 5) lean, కృశించిన, చిక్కిన. 6) needing pity, unfortunate, pitiable, దీనమైన, కనికరింపదగిన. 7) inferior, తక్కువయైన. 8) not satisfactory, frail, సంతృప్తి కలిగించని. 9) not favorable, అనుకూలంగా లేని. 10) shabby, worn-out, అరిగిపోయిన, స్పష్టంగాలేని. 11) The p. = బీదవాండ్రు, బీదలు.

**poor-house,** **(పూర్‌హౌస్)** *n.* formerly, a house in which paupers lived at public expense; almshouse, workhouse, అనాథాలయం, బీదలయొక్క రక్షణం కొరకైన ధర్మశాల.

**poor-law,** **(పూర్‌లా)** *n.* a law providing for the relief or support of the poor, బీదవాండ్ర రక్షణార్థమైన నిబంధన.

**poor-ly,** ★★ **(పూర్‌లి)** *adv.* 1) in a poor manner, not enough, badly, meanly, in poverty, బీదగా, దరిద్రుడుగా. 2) feebly, badly, దుర్బలంగా, జబ్బుగా. 3) pitiably, దైన్యంగా. 4) indifferently, అసామర్థ్యంతో.

**poor-ness,** **(పూర్‌నెస్)** *n.* 1) poverty, బీదరికం, పేదరికం. 2) weakness, నిస్సారత, జబ్బు.

**poor'-spir'ited,** **(పూర్‌స్పిరిటిడ్)** *a.* having or showing a poor, cowardly, or abject spirit, దీనమైన, ధైర్యంలేని.

**pop,** ★★ **(పాప్)** *n.* 1) a short, quick, explosive sound, టిప్ అను ధ్వని. 2) a shot from a gun or pistol, తుపాకి లేక పిస్తోలు ధ్వని. 3) a bubbling soft drink, బుడగలు వచ్చుచున్న పానీయం. 4) a fly ball in baseball that can easily be caught, pop fly, తేలికగా పట్టుకొనదగిన ఎగురుతూ ఉన్న బేస్‌బాల్. –*vi.* 5) to make sharp sound of explosion, టప్ అను శబ్దంచేయు. 6) to burst open with a pop, dart, దడాలున బయటపడు. –*vt.* 7) to thrust or put suddenly, push forward suddenly, అకస్మాత్తుగా త్రోయు. 8) to put (a question) suddenly, ఒక్కసారిగా ప్రశ్న అడుగు. 9) to heat or roast (popcorn) until it bursts with a pop, తప్పుమనే ధ్వనితో పేలిపోయేంతవరకు వేడిచేయు లేక కాల్చు. –*adv.* 10) suddenly, with a pop, అకస్మాత్తుగా.

**pope,** **(పోప్)** *n.* the supreme head of the Roman Catholic Church, రోమను కాథలిక్కు మతస్థుల ప్రధానగురువు.

**pope'dom,** **(పోప్‌డమ్)** *n.* 1) the office or dignity of a pope, పోపు యొక్క స్థానం. 2) the tenure of office of a pope, పోప్ పదవిలో ఉన్న కాలం. 3) the papal government, papacy, పోప్ యొక్క అధికారము నెఱపుట. 4) a system resembling the papacy, పోప్ పాలన వంటి పాలన.

**pop'ery,** (పోపెరి) *n.* the doctrines, customs, and ceremonies of the Roman Catholic Church, రోమన్ కాథలిక్కు మతం యొక్క సిద్ధాంతాలు, సంప్రదాయాలు, ఉత్సవాలు.

**pop'gun',** (పోప్‌గన్) *n.* a toy gun that shoots a pellet by compressed air, causing a popping sound, బిడ్డలాడుకొనుటకు చిన్న తుపాకి.

**pop'injay,** (పాపిన్జే) *n.* 1) parrot, చిలుక. 2) a vain, overly talkative person, conceited, silly person, పనికిరాని మాటలు మాట్లాడే పోచికోలు వ్యక్తి. 3) the figure of a parrot, formerly used as a mark to shoot at, గురికి గుర్తుగా పాత కాలంలో పెట్టుకొనే చిలక బొమ్మ.

**popish,** (పోపిష్) *a.* of or having to do with the Roman Catholic Church (used in an unfriendly way), ప్రధాన గురువు సం.

**pop'lar,** (పోప్‌ల(ర్)) *n.* a tree that grows very rapidly and produces light, soft wood, బూరుగువంటి ఒక అడవి చెట్టు.

**pop'lin,** (పాప్‌లిన్) *n.* a kind of cloth consisting of a warp of silk and a weft of worsted-the latter, being thicker than the former - giving a corded appearance, పట్టు, ఉన్ని కలిసిన బట్ట.

**popp'y,** (పాపి) *n.* 1) a kind of plant with delicate, showy, red, yellow, or white flowers and roundish capsules containing many small seeds. The juice from the capsule of one variety is used to make opium, పోస్టు లేక గసగసాలకాయ లేక చెట్టు (దీని నుండి నల్లమందు తీయబడును). 2) a bright red, poppy red, బాగా ముదురు ఎరుపు రంగు. 3) an artificial flower resembling a poppy, గసగసాల చెట్లను పోలిన కృత్రిమ పుష్పం. 4) Red p. = ఎర్ర గసగసాల చెట్టు. 5) P. seed = గసగసాలు, 6) P. heads = గసగసాల చెట్టుకొనలు.

**pop'ulace,** (పొప్యులస్) *n.* the common people, the masses, సామాన్య జనులు.

**pop'ular,** ★★★ (పాప్యులర్) *a.* 1) liked by most people, suitable to common people, సామాన్యజన సం., సాధారణ ప్రజలకు తగిన. 2) beloved by the people, జనసమ్మతమైన, జనప్రియుడైన. 3) common, సాధారణమైన. 4) of the people, by the people, representing the people, ప్రజల యొక్క ప్రజలచేత, ప్రజలకు ప్రాతినిధ్యం వహించు.

**pop'ular'ity,** ★★ (పాప్యులారిటి) *n.* the fact or condition of being liked by most of the people, the good will of the people, జనప్రీతి, జన సమ్మతం.

**pop'ularize,** (పాప్యులరైజ్) *vt.* 1) make generally known, సాధారణమగునట్లు చేయు. 2) to make popular, especially by writing about (a subject) in a way that is understandable to most people, జనులకు సమ్మతం (గుణం) అగునట్లు చేయు.

**pop'ulance,** (పాప్యులన్స్) *n.* common people, పామరజనం, ప్రాకృతజనం, సామాన్య జనం.

**pop'ulate,** (పాప్యులేట్) *vt.* to live in, inhabit, ప్రజలతో నింపు, జనులను కాపురం పెట్టు.

**pop'u-la'tion,** ★★★ (పాప్యులేషన్) *n.* 1) the inhabitants of a city, జనం, జనసంఖ్య. 2) populating, జనంతో నింపుట, ప్రజావృద్ధి.

**pop'ulous,** (పాప్యులస్) *a.* 1) full of people, జనంతో నిండియున్న. 2) having many people per square mile, జనసాంద్రత ఎక్కువగాగల. 3) thickly peopled, జనాకీర్ణమైన, బహుప్రజగల.

**porcelain,** (పార్సలిన్) *n.* a very fine earthenware, usually having a translucent white body and a transparent glaze; china, పింగాణి.

**por'celain-basin,** (పార్సలిన్‌బేసిన్) *n.* a dish or other object made of porcelain material, పింగాణిగిన్నె.

**porch,** (పార్చ్) *n.* a covered entrance to a building, portico, తలవాకిటి వసార.

**por'cine,** (పార్సిన్) *a.* 1) of pigs or hogs, పంది సం. 2) like or characteristic of pigs or hogs, swinish, పందులవంటి లేక పందుల గుణాలుగల.

**por-cupine,** (పోర్క్యుపైన్) *n.* an animal covered with quills or spines growing in its coarse hair, ఏదుమంది, ముండ్లపంది.

**pore,** (పోర్) *n.* 1) the interstice between the molecules of a body, సన్న రంధ్రం. 2) a very small opening. Sweat comes through the pores, రోమరంధ్రం, రోమకూపం. 3) (Astronomy) one of many dark spots on the surface of the sun, సూర్యునిపైగల మచ్చలు. –*vi.* 4) to gaze earnestly or steadily, నిదానించి చూచు. 5) to study long and steadily, దీర్ఘకాలం తెంపులేకుండా అధ్యయనం చేయు. 6) to meditate or ponder intently, మధ్యవర్తిత్వం వహించు.

**pork,** ★ (పార్క్) *n.* 1) the meat of a pig or hog, used for food, the flesh of swine, పందిమాంసం. 2) money from Federal or state appropriations, taxes, licenses, or other fees, spent to confer local benefits for political reasons, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు, లైసెన్సులు, పన్నులు, ఇతర శుల్కాలను రాజకీయ కారణాలచే ఖర్చుచేయుట.

**porke'r, (పోర్కర్)** *n.* a pig, especially one fattened to eat, a hog, బాగా బలిసిన పంది.

**pork'et, pork'ling, (పోర్కెట్, పోర్క్‌లింగ్)** *n.* a young hog, పందిపిల్ల.

**pornoc'racy, (పోనోక్రసి)** *n.* the influence of courtezans, వేశ్యాధికారం.

**pornograph, (పోనోగ్రాఫ్)** *n.* an obscence picture, బూతుచిత్రం.

**pornographi'c, (పోనోగ్రఫిక్)** *a.* of or having to do with pornography, obscene, బూతువ్రాతసం.

**por-no'graphy, (పోనోగ్రఫి)** *n.*1) writings or pictures dealing with sexual matters in a manner intended to incite lust, and therefore considered obscene, బూతు చిత్తరువుల లేఖనం. 2) a description or portrayal of any activity regarded as obscene, బూతు అని అనైతికమని భావించిన చర్య యొక్క వర్ణన లేక చిత్రణం.

**po-ros'ity, (పోరొసిటి)** *n.* 1) a porous quality or condition, సూక్ష్మరంధ్రములు గలిగియుండుట. 2) the ratio of the number of pores of a substance to the volume of its mass, ఒక వస్తువు యొక్క ఘన పరిమాణమునకు, దానిపైగల రంధ్రముల సంఖ్యకుగల నిష్పత్తి.

**por'ous, (పోరస్)** *a.* full of pores or tiny holes, permeable, as by water, air, or light, సూక్ష్మ రంధ్రములుగల, రోమకూపమయమైన.

**por'phyry, (పో(ర్)ఫిరి)** *n.* 1) any igneous rock in which coarse crystals are scattered through a mass of finer-grained minerals, ఒక విధమైన చలువరాయి. 2) a hard red or purplish rock of ancient Egypt containing crystals of feldspar, ప్రాచీన ఈజిప్టులో లభించు గట్టి ఎఱ్ఱరాయి.

**por'poise, (పోర్‌పేజ్)** *n.* a sea animal with a blunt, rounded snout, that looks like a small whale, శిశుకం, ఉలూపి.

**por'ridge,(పోరిడ్జ్)** *n.* a food made of oatmeal or other cereal boiled in water or milk until it thickens, pottage, pudding, గంజి, జావ, అంబలి, పాయసం.

**por'ringer, (పారింజర్)** *n.* 1) a small bowl, especially one intended to be used by a child, గిన్నె, కంచం. 2) a small dish from which soup, porridge, bread and milk, or other runny food can be eaten, చిన్న గుంట పళ్లెం.

**port, ★★★ (పోర్ట్)** *n.* 1) a place where ships and boats can be sheltered from storms,harbour, haven, ఓడరేవు. 2) an opening in the side of a ship to let in light and air or for loading and unloading, porthole, passage, way, ద్వారం, మార్గం, తోవ. 3) an opening in the side of a ship, or in a wall, through which to shoot, గోడ యొక్క ప్రక్క భాగమున తెరచుకొని ఉండు భాగం. 4) a gate, especially that of a city, నగరం యొక్క వాకిలి. 5) demeanor, వైఖరి, ఠీవి, హోయలు, చూపట్టు రీతి. 6) a city with a custom house, through which persons or merchandise may enter legally into a country, port, వ్యాపార వస్తువులు ఓడల ద్వారా దిగుమతి, ఎగుమతి అగు నగరం. 7) the position of a weapon when ported, క్రింద పెట్టినప్పుడు ఆయుధం యొక్క స్థితి.

> **NOTE :** *port* and *harbour* appear similar in meaning as the abode for ships. *Port* is a town with a harbour and other facilities for trade. *Harbour* is only a safe place in the sea for ships to halt protected from the storms and waves.

**portability, (పోర్టబిలిటి)** *n.* the state of being portable, portableness, చులకన, సులభంగా ఎత్తుకొని పోదగియుండుట.

**portable', ★ (పోర్టబల్)** *a.* capable of being carried or moved, easily carried, చులకనైన, సులభంగా ఎత్తుకొని పోదగిన.

**port'age, (పోర్టేజ్)** *n.* 1) the action or work of carrying boats, provisions, or goods overland from one river or lake to another or around a falls, rapids, or shallow water, carrying, మోసికొనిపోవుట. 2) the cost of carrying, freight charges, porterage, మోతకూలి.

**por'tal, (పోర్టల్)** *n.* a door, gate, or entrance, usually an imposing one, such as one in a cathedral, a door, a gate, చిన్న ద్వారం.

**port-cul'lis, (పోర్ట్‌కలిస్)** *n.* a strong gate or grating of iron that can be raised or lowered, used to close or open the gateway of an ancient castle or fortress, కోటద్వారంనందు జారవిడుచు పెద్ద తలుపు.

**por-tend', (పోర్టెండ్)** *vi.* to indicate beforehand, give warning of, be a portent of, forebode, presage, betoken, కీడు సూచించు, (రానున్న దానిని) ముందుగా తెలియజేయు.

**por-tent', (పోర్టెంట్)** *n.* 1) a warning, usually of coming evil, sign, omen, రానున్న కీడును సూచించునది. 2) ill-omen, ఉత్పాతం. 3) a prodigy, wonder, marvel, అద్భుతం, గొప్ప తెలివిగలది.

**por-tent'ive, por'tent'ous, (పోర్టెంటివ్, పోర్టెంటస్)** 1) of bad omen, unfavorable, threatening, ఉత్పాతమైన, దుశ్శకునమైన. 2) ominous.

**por'ter, (పోర్ట(ర్))** *n.* 1) a person who guards a door or entrance, doorman, gate keeper; వాకిటి కావలివాడు, ద్వారపాలకుడు. 2) a man em-

ployed to carry loads or baggage, especially at a hotel, railroad station, or airport, a cooly, బరువులు మోయు కూలివాడు. 3) a heavy, dark-brown beer, a kind of wine, ఒక విధమైన సారాయి. 4) a person hired to take care of a building or offices, caretaker, భవనములను, కార్యాలయములను రక్షించు కూలివాడు.

**por'terage,** **(పోర్టరేజ్)** *n.* 1) the charge of porter; carraige, మోతకూలి, మోత. 2) the act of guards a door or entranc, వాకిటి కావలి పని.

**port-fol'io,** ★ **(పోర్ట్‌ఫోలియో)** *n.* 1) a portable case, as for loose papers or drawings; briefcase, విడి కాగితములు ఉంచుకొను దస్త్రం లేక పుస్తకరూపంగా నుండు ఒర. 2) the position and duties of a cabinet member, diplomat, or minister of state, మంత్రి ఉద్యోగం. 3) holdings in the form of stocks, bonds, or other securities, ఆస్తులు, పత్రాలు, ఇతర సెక్యూరిటీల రూపంలోగల ఆస్తులు.

**port-hole,** **(పోర్ట్‌హోల్)** *n.* 1) an opening in a fort, pillbox, side of a tank, ship, or wall, through which to shoot, ఓడలో ఫిరంగి పెట్టెడు కిటికీ. 2) an opening in the side of a ship to let in light and air, ఓడకు ప్రక్క భాగములో వెల్తురు, గాలి వచ్చుటకు ఏర్పాటు చేసిన కంత. 3) a port or opening for passage, as of steam or air, ఆవిరి, గాలి పోవుటకు ఏర్పరచిన రంధ్రం.

**por'tico,** **(పోర్టికో)** *n.* a roof supported by columns, forming a porch or a covered walk, ద్వారమండపం.

**Por'tion,** ★★ **(పోర్షన్)** *n.* 1) a part or share, భాగం. 2) portion; fate, పాలు, వంతు, విధి, గతి. 2) the money or property that a woman brings to her husband when she marries him, (wife's) dowry, స్త్రీ ధనం అరణం. 3) a quantity of food served for one person, ఒక వ్యక్తికి వడ్డించిన భోజనం. 4) the part of an estate that goes to an heir, property inherited, వారసునికి చెందదగిన ఆస్తి యొక్క భాగం. 5) one's lot; fate, ఒకని అదృష్ట దురదృష్టములు. –*vt.* 6) to divide into parts or shares, distribute, విభాగించు, పంచు, వంతులువేయు. 7) to give (a thing to a person) as a share, give a portion, as of an inheritance or dowry, to, endow with a dowry, స్త్రీ ధనమిచ్చు.

**por'tionless,** **(పోర్షన్‌లెస్)** *a.* 1) having no portion or share, వంతులేని. 2) having no dowry, కట్నంలేకుండా.

**port'liness,** **(పోర్ట్‌లినెస్)** *n.* 1) portly condition, bulkiness, స్థూలత్వం. 2) dignity, గంభీరత.

**port'ly,** **(పోర్ట్‌లి)** *a.* having a large body; stout; corpulent, bulky, లావైన, స్థూలమైన. 2) of a dignified appearance, stately, dignified, గంభీరంగా కనబడెడు. –*n.* 3) a stout man, లావు మనిషి.

**portmanteau,** **(పోర్ట్‌మ్యాన్‌టో)** *n.* a stiff, oblong travelling bag with two compartments opening like a book, a bar or case, ప్రయాణం నందు సామానులు పెట్టుకొనిపోవు సంచి.

**portrait,** ★★ **(పోర్ట్రైట్)** *n.* a picture of a person, especially of the face, as in a painting, drawing, or photograph, the likeness of a person, ప్రతిమ, చిత్తరువు, పటం.

**portraiture,** **(పోర్ట్రైచ(ర్))** *n.* 1) the act of portraying, to draw pictures, పటములు వ్రాయుట. 2) drawn picture, పటం, చిత్తరువు. 3) delineation, వర్ణన.

**por-tray',** ★ **(పోర్ట్రే)** *vt.* 1) to make a likeness of in a drawing or painting; make a picture of, to draw portraits, పటం వ్రాయు, చిత్తరువులు వ్రాయు. 2) to picture in words; describe, వర్ణించు. 3) to represent in a play or motion picture, impersonate, act, చలనచిత్రములోను, నాటకములోను పాత్ర పోషించు.

**por'tray'al,** **(పోర్ట్రేయల్)** *n.* 1) a portraying by drawing or in words, portraying, చిత్తరువు వ్రాయుట. 2) the acting of a role in a play, description, వర్ణన.

**por'tress,** **(పోర్ట్రెస్)** *n.* a female porter, woman who acts as a porter, a female porter, ద్వారపాలక స్త్రీ.

**port-wine,** **(పోర్ట్‌వైన్)** *n.* ద్రాక్ష సారాయి.

**pose,** ★★ **(పోజ్)** *n.* 1) a position of the body, way of holding the body, position, నిలుచుతీరు. –*vt.* 2) to put in a certain position, put, ప్రశ్నలువేసి పరిశోధించు, భ్రమపరచు, నిలుపు, ఆపివేయు. 3) to put forward for discussion, state, చర్చకొరకు ప్రతిపాదించు. –*vi.* 4) to hold a position, నటించు, కనబడు. 5) to take a false position or attitude for effect, make a false pretense, నటించు, కనబడు.

**poser,** **(పోజ(ర్))** *n.* 1) one who puzzles, with difficult questions, ప్రశ్నలువేసి కలవరపెట్టువాడు. 2) difficult question, కఠిన ప్రశ్న. 3) a person who poses, especially a poseur, కేవలం ప్రదర్శనకొరకే ఉండువాడు.

**po-sition,** ★★★ **(పొజిషన్)** *n.* 1) the place where a thing or person is, స్థానం. 2) place with respect to another place, స్థలం. 3) situation, స్థితి. 4) condition, అవస్థ, దశ. 5) proposition, అవలంబింపబడిన పక్షం లేక సిద్ధాంతం.

**pos'itive,** ★★★ **(పాజిటివ్)** *a.* 1) permitting no question, without doubt, real, actual, నిజమైన, వాస్తవమైన, ఘనమగు. 2) affirmative, భావార్థకమైన. 3) decisive, certain, sure, నిశ్చయమైన, రూఢియైన.

4) sure, confident, తప్పక, దృఢమైన. 5) too sure, too confident, తప్పని. 6) definite, emphatic, నిశ్చయమైన. 7) that can be thought of as real and present, వాస్తవమైన దానిగా భావించిన. 8) showing that a particular disease, condition, germ, or agent is present, ఒక రోగమునకు సంబంధించిన క్రిములు, పరిస్థితులు, రోగ లక్షణములు గలవని చూపు. 9) tending in the direction thought of as that of increase or progress, అభివృద్ధి చెందు దిశగల. 7) greater than zero, plus, ధనాత్మకమైన, '0' కంటె ఎక్కువైన. 8) of the kind of electricity produced on glass when it is rubbed with silk; lacking electrons, ఎలక్ట్రాన్లు లేని గాజును గుడ్డతో రుద్దగా దానియందు ఉత్పత్తియగు విద్యుత్తు వంటి. 9) of the simple form of an adjective or adverb, విశేషణం, క్రియావిశేషణముల సూక్ష్మ రూపం. 10) (Biology) moving or turning toward light, the earth, or any other stimulus; arbitrarily laid down or imposed; determined by enactment or convention, మొక్క కాంతి, భూమి లేక ఇతర ప్రోత్సాహక శక్తివైపు తిరుగునని సూచించు. 11) (Philosophy) concerned with or based on matters of experience, not speculative or theoretical, empirical, అనుభవం మొదలైన విషయములపైననే గానీ, ఊహలపై కాదు అని సూచించు. 12) of or having to do with commodities which cannot be shipped to other countries without an individual export license, వ్యక్తిగత లైసెన్సు లేకుండా విదేశాలకు ఎగుమతి చేయుటకు వీలుకాని వస్తువులకు సంబంధించి.
13) P. quantity = ధనరాశి. 14) P. ray = ధనకిరణం. 15) P. electricity = ధన విద్యుత్తు. 16) P. action = రూఢియైన పని.

***synonyms :*** affirmative, certain, emphatic.
***antonyms :*** indecisive, indefinite, negative.

**pos'itively,** **(పాజిటివ్‌లీ)** *adv.* 1) certainly, నిశ్చయంగా, నిస్సంశయంగా. 2) confidently, నిశ్చయంతో.

**pos'itiveness,** **(పాజిటివ్‌నెస్)** *n.* 1) certainty, నిశ్చయత్వం. 2) confidence, నమ్మకం.

**positivism,** **(పాజిటివిజమ్)** *n.* a philosophical system founded by Auguste Comte, a French philosopher and sociologist, that deals only with positive facts and phenomena, rejecting abstract speculation, ప్రత్యక్షైకాత్మకదర్శనం, యథార్థ సంఘటనలు, ప్రత్యక్ష విషయములేకానీ భావాత్మక విషయములపై విషయములను నిర్ణయించలేమని ఫ్రెంచి తత్త్వవేత్త అగస్టీ కోమ్టీ చెప్పిన సిద్ధాంతం.

**pos-net,** **(పోస్‌నెట్)** *n.* a metal pot or vessel for use in cooking, a small basin, చిన్నతొట్టె.

**pos'se,** **(పోసీ)** *n.* 1) power, శక్తి, సామర్థ్యం. 2) possibility, సాధ్యత. 3) body (of constables), రక్షకభట దళం.

**pos-sess',** ★★★ **(పొసెస్)** *vt.* 1) to own, have as belonging to one, own, hold, కలిగియుండు. 2) to hold as property, occupy, take, seize, స్వాధీనంచేసికొను. 3) to hold as a tenant, put in possession, స్వాధీనం చేయు. 4) inform, acquaint, తెలియజేయు. 5) to control by an evil spirit, చెడు దయ్యములచే నియంత్రింపబడు. 6) to maintain, keep, నిర్వహించు, ఉంచు. 7) to take, win, విజయమును కలిగించు. 8) to put in possession of; give to, స్వాధీనంలో ఉంచుకొను 9) The devil possessed him = వానికి దయ్యం పట్టినది.

**pos-ses'sion,** ★★ **(పొసెషన్)** *n.* 1) ownership, కలిగియుండుట, స్వాధీనం. 2) occupancy, అనుభవం. 3) the thing possessed, స్వాధీనంలో నున్నది. 4) possessed by evil spirit, దయ్యం పట్టియుండుట. 5) frenzy, వెర్రి. p-s *pl.* 6) property, wealth, ఆస్తిధనం.

**pos-ses'sionary,** **(పొసెషనరీ)** *a.* possible only by possession or experience, స్వాధీనం లేక అనుభవం వలన కలిగెడు.

**pos-sess'ive,** **(పొసెసివ్)** *a.* 1) of possession, స్వాధీనంను తెలియజేసెడు. 2) desirous of ownership, స్వాధీనంగల, సంబంధార్థకమైన, స్వాధీనములో ఉండవలెననుకొను. 3) asserting or claiming ownership, స్వంతం కావలెనని నిర్ధారించగోరు. 4) P. case = షష్టీ విభక్తి,

**pos-session,** **(పొసెషన్)** *n.* 1) owner, proprietor, occupant, master, అధీనంగలవాడు, కర్త, భోక్త, అనుభవించువాడు. 2) the holding or control of a thing as a tenant, దారుగా తన స్వాధీనంలో ఉంచు కొన్న వాడు. 3) a territory under the rule of a country, ఒక దేశం యొక్క నియంత్రణలోగల ప్రాంతము. 4) domination as by a particular feeling, idea, or evil spirit, దయ్యం, భావం, ఆలోచనలచేత ప్రభావితమైనట్టిది. 5) self-control, composure, ఆత్మనిగ్రహం.

**pos'sess'ory,** **(పొసెసరి)** *a.* 1) having to do with a possessor or possession, స్వాధీనం సం. 2) arising from possession, స్వాధీనంవలన కలిగిన. 3) having possession, స్వాధీనంలోగల.

**pos'set,** **(పోసెట్)** *n.* a hot drink made of milk curdled, as by ale or wine, and sweetened and spiced, పాలువిఱిచిచేసిన పథ్యపు ఆహారం.

**pos'si-bil'ity,** ★★★ **(పాసిబిలిటి)** *n.* 1) the condition of being possible, సాధ్యత. 2) compatibility with natural laws, శక్యత, తరం. 3) power of happening or existing, సాధ్యమైనది. 4) a possible thing, circumstance, person, or event, సాధ్యమైనట్టిది.

**pos'sible,** ★★★ **(పాసిబల్)** *a.* 1) that can be,that can be done, that can happen, సాధ్యమైన, తరమైన. 2) that can be true or a fact, యథార్థం, వాస్తవం అయినది. 3) that can be done, chosen, etc., properly, చేయదగినది. *–n.* 4) a possible candidate or winner, విజేతగా లేక అభ్యర్థిగా కలిగిన వ్యక్తి.

***synonyms :*** achievable, feasible, probable.
***antonyms :*** impossible, improbable, unlikely.

**pos'sibly,** ★★★ **(పాసిబ్లి)** *adv.* 1) by any possibility, no matter what happens, by possible means, బహుశః కాదగిన, సాధ్యంగా. 2) perhaps, ఒకవేళ.

**post,** ★★★ **(పోస్ట్)** *n.* 1) a piece of timber, metal, or other solid substance firmly set up, usually as a support, pillar, స్తంభం. 2) place, స్థలం, స్థానం. 3) office, ఉద్యోగం, పని. 4) a system for carrying letters, papers, or packages, the mail, తపాల. 5) a single delivery of mail, ఒకసారే జరుగు ఉత్తరాల బట్వాడా. 6) the place where a soldier, policeman, fireman, or other guardian is stationed, place where one is supposed to be when one is on duty, సంరక్షకుడు, కాపలాదారుడు ఉండదగిన ప్రదేశం. 7) the soldiers occupying a military station, or a policeman occupying a station, often as some special duty,సైనిక స్థావరమును ఆక్రమించుకొనిన ప్రదేశం. 8) a trading station, especially in an uncivilized or unsettled country, trading post, వ్యాపారస్థలం. 9) a place on the floor of a stock exchange for trading in certain securities, కొన్ని సెక్యూరిటీల వ్యాపారం కోసం ఉండదగిన స్టాకు ఎక్ఛేంజిలోని ప్రదేశం. 10) the distance between one post or station and the next stage, ఒక స్థానం నుంచి ఇంకొక స్థానానికి మధ్యగల ప్రదేశం. 11) a size of paper, about 16 20 inches, కాగితం యొక్క ప్రత్యేక కొలతల పరిమాణం. 12) a newspaper or magazine, వార్తాపత్రిక లేక పత్రిక.– *adv.*13) by post-horses, అంచె గుర్రముల పైని. 14) very rapidly, మిక్కిలి వేగంగా. *–vt.* 15) to fasten (a notice) up in a place where it can easily be seen, assign to a position, ఒక స్థానములో ఉంచు, పెట్టు. 16) affix, తగిలించు, అంటించు. 17) to post, తపాలులో వేయు. 17) carry from the journal to the ledger, చిట్టానుండి అవర్జాలో కెక్కించు. 18) to cover (a wall or fence) with notices or bills, ప్రకటన కాగితాలతో నింపు. 19) to put up notices warning people to keep out of, ప్రజలను దూరంగా ఉండవలసినదిగా కోరుచు ప్రకటన వేసిన స్తంభం. 20) P. for securing an elephant = ఏనుగును బంధించు గుంజ.

**post'age,** **(పోస్టేజ్)** *n.* 1) the amount paid on anything sent by mail, తపాలు కూలి. 2) the stamp or stamps used to send a letter or package, ఒక ఉత్తరంనో, బంగీనో పంపుటకు వేసిన తపాలా బిళ్ల లేక బిళ్లలు.

**post'-boy',** **(పోస్ట్‌బాయ్)** *n.* 1) a boy or man who carries mail, జాబులు ఎత్తుకొనిపోవు గుర్రపు సవారు. 2) a man who rides one of the horses drawing a carriage, postilion, గుఱ్ఱపు బండి నడుపు వ్యక్తి.

**post'-chaise',** **(పొస్చెయిజ్)** *n.* a hired four-wheeled carriage that was used for traveling and to carry mail, తపాలు బండి.

**post'date',** **(పోస్ట్‌డేట్)** *vt.* to give a later date than the true date to (a letter, check, document, or publication), నిజమైన తేదీకంటె తరువాతి తేదీ వేయు.

**post'-en'try,(పోస్ట్ఎంట్రీ)** *n.* an entry of something like figures or numbers made after the writing is completed, వెనుక అనగా తర్వాత ఎక్కింపబడిన పద్దు.

**poster,** ★★ **(పోస్ట(ర్))** *n.* 1) a person who posts notices, counter, ప్రకటనలు అంటించువాడు. 2) a large printed sheet or notice put up in some public place, పెద్ద ప్రకటన కాగితం.

× **poste restante,** **(పోస్ట్‌రెస్టాంట్)** *n.* 1) a direction written on mail which is to remain at the post office till called for, చిఱునామాదారు వచ్చి అడుగు వఱకు తపాలు కచేరీలోనే జాబులు మొ. ఉంచియుండు శాఖ. 2) a post-office department in charge of such mail, చిరునామాదారుడు వచ్చి అడుగు వరకు జాబును తపాలా కచ్చేరీలో ఉంచి భద్రపరచుటకు నియమింప బడిన వ్యక్తి.

**post-e'rior,** **(పోస్టీరియర్)** 1) situated behind, back, rear, hind, తరువాతి. 2) later in time, అనంతరపు. 2) behind in time, వెనుకటి. 3) (Botany) situated on the side nearest the axis; superior, అక్షరమునకు అతి దగ్గరగా ఉండిన. *–n.* 4) back part, వెనుకభాగం. P.s. *pl.* పృష్ఠభాగములు, పిరుదులు.

**pos-te'ri-ority,** **(పోస్టీరియారిటి)** *n.* the state or quality of being posterior, అనంతరత్వం, వెనుక.

**pos-ter'ity,** **(పోస్టరిటి)** *n.* 1) generations of the future, సంతానం. 2) anyone's children, and their children, and their children, and so on and on, పుత్రపౌత్రాదులు. 3) all of a person's descendants, వంశీకులు, వారసులు.

**pos'tern,** **(పోస్టెర్న్)** 1) back, వెనుకవైపునందలి. 2) private, కానీ. *–n.* 3) a back door or gate; పెరటి వాకిలి. 4) any small door or gate or private entrance, చిన్నద్వారం, దిడ్డి వాకిలి.

**post-fix**, **(పోస్ట్‌ఫిక్స్)** *vt.* to affix at the end of something, append. suffix, ఒక వస్తువు యొక్క చివరలో తగిలించు, అంటించు.

**post'haste'**, **(పోస్ట్‌హేస్ట్)** *n.* 1) very speedily, in great haste, అతివేగం. –*adv.* 2) done in great haste, very speedy, rapidly, అతివేగంగా. 3) very speedy, మిక్కిలి వేగమైన.

**post'humous**, **(పోస్థ్యుమస్)** *a.*1) born after the death of the father, తండ్రి చనిపోయిన తర్వాత పుట్టిన. 2) taken from the womb of the dead body of the mother, చనిపోయిన తల్లి గర్భం నుండి తీయబడిన. 3) published after the death of the author, గ్రంథకర్త చనిపోయిన తర్వాత ప్రచురమైన. 4) happening after one's death, ఒకడు చనిపోయిన తరువాతి. 5) P. child = తండ్రి చనిపోయిన పిదప పుట్టిన బిడ్డ.

**pos'til**, **(పోస్టిల్)** *n.* the matter or content written at the end of a page as post script, పుస్తకం యొక్క అంచున వ్రాయబడిన వివరం.

**pos-til'ion**, **(పోస్టిల్యన్)** *n.* a person who guides a team of horses drawing a carriage or post chaise by riding the left-hand horse when one pair is used, or the left-hand horse of the leading pair when two or more pairs are used, బండికి కట్టబడిన గుర్రములలో నొకదానిపైని పోవు సవారు.

**post'man**, ★ **(పోస్ట్‌మన్)** *n.* a man who carries or delivers mail, తపాలువాడు.

**post'mark'**, **(పోస్ట్‌మార్క్)** *n.* an official mark stamped on mail to cancel the postage stamp and record the place and date of mailing, –*v.t.* to stamp with a postmark, తపాలు ముద్ర.

**post'master**, **(పోస్ట్‌మాస్టర్)** *n.* a person in charge of a post office, తపాలు అధికారి.

**post'me-rid'ian**, **(పోస్ట్‌మెరిడియన్)** *a.* occurring after noon, of or having to do with the afternoon, మధ్యాహ్నోత్తరమైన.

**post-mor'tem**, **(పోస్ట్‌మోటెమ్)** *a.* 1) after death, మరణోత్తరమైన. 2) of or used in an autopsy or autopsies, మరణం చెందిన తరువాత చేయు శవపరీక్ష.

**post'-na'tal**, **(పోస్ట్‌నేటల్)** after childbirth, subsequent to birth, పుట్టిన తర్వాత చేయబడిన, జన్మోత్తరపు.

**post ob'it**, **(పోస్టొబిట్)** *a.* 1) effective after a person's death, మరణోత్తరమైన, చచ్చినతర్వాతి. –*n.* 2) a written agreement signed by a borrower promising to pay a certain sum of money to the lender on the death of a person whose heir the borrower expects to be, ఒకరి మరణానంతరము తనకు రానున్న ఆస్తిని చూపి తీసికొను అప్పుదస్తావేజు.

**post-office**, ★★ **(పోస్టాఫీస్)** *n.* a place where mail is handled and postage stamps are sold, తపాలుకచ్చేరి.

**post'paid**, **(పోస్ట్‌పెయిడ్)** *a.* with the postage paid for, తపాలుకూలి చెల్లింపబడిన.

**post-pone'**, ★ **(పోస్ట్‌పోన్)** *vt.* 1) to put off till later; put off to a later time, delay, adjourn, నిలిపిపెట్టు, మరియొక కాలమునకు త్రోసిపెట్టు. 2) to place after in order of importance or estimation, subordinate, అంచనా ప్రకారం లేక ప్రాముఖ్యత ప్రకారం నిలిపి ఉంచు, వాయిదావేయు.

**post-pone'ment**, **(పోస్ట్‌పోన్‌మెంట్)** *n.* the act or fact of putting off till later, putting off to a later time, delay, నిలిపిపెట్టుట, త్రోసిపెట్టుట.

**post'position**, **(పోస్ట్‌పొజిషన్)** *n.* 1) placing or being placed after, స్థలము తప్పించి వెనుకకు నెట్టుట లేక పెట్టబడుట. 2) (Grammar) a word or particle placed after or at the end of a word, as a modifier or to show syntactical relationship. Eg. In postmaster general the adjective 'general' is a postposition, suffix, affix, ప్రత్యయం.

**postpran'dial**, **(పోస్ట్‌ప్రాన్‌డియల్)** *a.* after dinner, భోజనమునకు తరువాతి.

**post'script**, **(పోస్ట్‌స్క్రిప్ట్)** *n.* an addition to a letter, written after the writer's name has been signed, జాబు ముగించిన పిమ్మట మరల వ్రాయబడినది, తాజాకలం, పుస్తకాంతమున మరల వ్రాయబడినది.

**pos'tulant**, **(పోస్ట్యులెంట్)** *n.* 1) one who makes a request or demand a candidate, అభ్యర్థి. 2) a candidate, especially for admission to a religious order, మతవిద్య నేర్చుకొనుటకు ఉన్న అభ్యర్థి.

**pos'tulate**, **(పోస్ట్యులేట్)** *n.* 1) something taken for granted or assumed as a basis for reasoning; fundamental principle; necessary condition, a supposition without proof, స్వీకృతపక్షం లేక సిద్ధాంతం. –*vt.* 2) assume, తలచు, అనుకొను, ఒప్పుకొను. 3) to assume without proof as a basis of reasoning, take for granted, require as a fundamental principle or necessary condition, స్వీకృతంచేయు.

**pos'tulation**, **(పోస్ట్యులేషన్)** *n.* assumption, అనుకొనుట, తలచుట.

**postumous** **(పోస్ట్యుమస్)** posthumous, మరణానంతర.

**pos'tural**, **(పోస్చురల్)** *a.* of or having to do with posture, pert. to posture, అంగవిన్యాసమునకు సం.

**pos'ture**, **(పోస్చు(ర్))** *n.* 1) attitude, స్థితి, రీతి, తీరు. 2) the position of the body, way of holding the body, దేహ స్థితి. 3) a pose, as of an artist's model, the attitude of a figure in a painting, etc., చిత్రకారుని నమూనా, వ్యక్తిగా శరీర కదలికలు చూపు. 4) a dancing position, అభినయం. – *vi.* 5) to take a certain posture, ఒక ప్రత్యేక శరీర రూపమును ప్రదర్శించు.

**po'sy,** (పోజి) *n.* 1) a bunch of flowers, bouquet, nosegay, పుష్పగుచ్ఛం. 2) a motto or line of poetry engraved within a ring, బిరుదు వాక్యం.

**pot,** ★★ (పాట్) *n.* 1) a kind of vessel or dish, కుండ, కడవ, బిందె, ఘటము, కుంభము, భాండము. 2) a basket used to catch fish or lobsters, చేపలను లేక పీతలను పట్టు బుట్ట. 3) a large sum of money, చాలా పెద్ద మొత్తంలో ధనం. –*vt.* 4) to put into a pot, కుండలలో వేయు. 5) to cook and preserve in a pot or can, వండి ఒక గిన్నెలో నిలువచేసిన. 6) to cook (meat) thoroughly by simmering or braising in a pot, ఒక గిన్నెలో మాంసమును బాగా వండి నూనెలో వేయించు. 7) to take a potshot at, shoot, ఠాప్‌మని శబ్దంతో కాల్చివేయు, తుపాకితో ప్రేల్చు.

**po'table,** (పోటబల్) *a.* fit for drinking, drinkable, పలుచని, త్రాగదగిన.

**potamic,** (పొటమిక్) *a.* having to do with rivers, నదుల సం.

**potamog'raphy, potamol'ogy,** (పొటమొగ్రఫీ, పొటమాలజి) *n.* a scientific account of rivers, నదీశాస్త్రం.

**potash',** (పొటాష్) *n.* any one of several substances made from various minerals, wood ashes,or the like, and used in making soap, fertilizers, and glass, క్షారం.

**potas'si-um,** (పొటాసియం) *n.* a soft, silver white, metallic chemical element that occurs in nature only in compounds, క్షారం.

**po-ta-'tion,** (పొటేషన్) *n.* 1) a drink, పానకం. 2) a drink, especially of alcoholic liquor, beverage, పానీయం, ముఖ్యంగా ఆల్కహాల్ వంటివి. 3) the act of drinking, త్రాగుట.

**po-ta'to,** ★★ (పొటేటో) *n.* a plant with a starchy tuber used as a vegetable, ఉరలగడ్డ, బంగాళాదుంప.

**pot'bel'lied,** (పాట్‌బెలీడ్) *a.* having a potbelly, పెద్ద కడుపు లేక పొట్టగల.

**pot'bel'ly,**(పాట్‌బెల్లి) *n.* 1) a distended or protuberant belly, a large belly, పెద్ద కడుపు లేక పొట్ట. 2) a person who has such a belly, పెద్ద బొజ్జ గలవాడు.

**pot-boiler,** (పాట్‌బాయిలర్) *n.* 1) an inferior work of literature or art produced merely to make a living, జీవన నిమిత్తం వ్రాసెడు వ్రాత. 2) a book or a poem, గ్రంథం. 3) a writer, one who lives by writing books, లేఖనా జీవి, అట్టి గ్రంథకర్త.

**pot-companion,** (పాట్‌కంప్యానియన్) *n.* a companion in drinking, కలసి త్రాగువాడు.

**po'tency,** (పొటెన్సీ) *n.*1) power, energy, strength, శక్తి, బలం. 2) power to develop, అభివృద్ధి చెందు శక్తి.

**po'tent,** (పొటెంట్) *a.* 1) having great power, powerful, strong, శక్తిగల, బలమైన. 2) exercising great moral influence, గొప్ప నైతిక ప్రభావం నెఱపు. 3) capable of having sexual intercourse, రతి కార్యం చేయు శక్తి గల.

***synonyms :*** convincing, effective, vigorous.

***antonyms :*** impotent, ineffective, weak.

**po'tentate,** (పొటెంటేట్) *n.* 1) a person having great power, అధిపతి. 2) king, ruler, ప్రభువు. 3) a ruler. Kings, queens, and emperors are potentates, పరిపాలకుడు. 4) a powerful city, state, or the like, ప్రభావవంతమైన నగరం, రాజ్యం వంటివి.

**po'ten'tial,** ★★★ (పొటెన్షియల్) *a.* 1) possible as opposed to actual, capable of coming into being or action, సంభవించదగిన, శక్యమైన. 2) latent, సంభవనీయమైన. 3) powerful, శక్తిగల. (Grammar) expressing possibility, as by the use of may, might, can, and could, Eg. the potential subjunctive or potential mood of a verb, అవకాశమును తెలుపు. 4) (Physics) existing in a positional form, not as motion, స్థిరమైన, స్థితినిగాక చలకన స్థితిని తెలుపు. 5) having to do with voltage, ఓల్టేజి (విద్యుత్తు)కు సంబంధించిన. – *n.* 6) something potential, possibility, శక్తిగల, అవకాశం. 7) the amount of electrification of a point with reference to some standard, electromotive force expressed in volts, ఏదో ఒక ప్రమాణమును అనుసరించి ఒక బిందువుకు సంబంధించిన వోల్టులతో తెలిపిన విద్యుదీకరణ. 8) (physics) a function or quantity that expresses force, such as electromotive force, విద్యుచ్ఛాలక బలం వంటి, ఒక ప్రమేయం లేక శక్తి వివరణం.

**poten'ti-al'ity,** (పొటెన్షియాలిటి) *n.* 1) potential condition or quality, possibility as opposed to actuality, possible power or capacity, సాధ్యత, శక్యత, సంభవ నీయత. 2) something potential, possibility, ఏదో ఒకటి, అవకాశం.

**po'tently,** (పొటెంట్‌లి) *adv.* powerfully, బలంగా, బలంతో.

**poth'er,** (పొదర్ (పదర్)) *n.* 1) confusion, disturbance, fuss, తొందర, కలత, సద్దు. 2) a choking cloud of dust or smoke, పూరణంగల మేఘం, దుమ్ము లేక పొగ. 3) mental disturbance, మానసిక అనిశ్చితి. –*vt.* 4) worry, తొందరచేయు.

**pot'herb',** (పాట్‌హెర్బ్) *n.* 1) a culinary plant, తోటకూర, కూరాకు. 2) any plant whose leaves and stems are boiled for use as a vegetable, such as spinach, ఆకుకూర.

**pot'hook',** (పాట్‌హుక్) *n.* 1) a hook for hanging a pot or kettle over an open fire, కుండలు తగిలించు కొక్కి. 2) a rod with a hook for lifting hot pots, or the like, వేడి గిన్నెలను పైకి లేపెడు కొక్కెం.

**pot'house,** (పాట్‌హౌస్) *n.* a tavern or alehouse, సారాయి అంగడి.

**po'tion,** (పోషన్) *n.* 1) a drink, especially one used as a medicine or poison, or in magic, a draft, a liquid medicine, పానం, త్రాగెడు మందు, పేయౌషధం. 2) a kind of drink or beverage, ఒక రకమైన పానీయం.

**pot'lid,** **(పాట్‌లిడ్)** *n.* the cover of a pot, కుండమూకుడు, కుండపైమూత.

**pot'sherd',** **(పాట్‌షెర్డ్)** *n.* a broken piece of earthenware, కుండపెంకు.

**pot-stone,** **(పాట్‌స్టోన్)** *n.* 1) a kind of soapstone formerly used to make household utensils, మరిగెరాయి, బలపపు రాయి.

**pot'tage',** **(పాటేజ్)** *n.* a thick soup of vegetables or of vegetables and meat, అంబలి, గంజి, జావ.

**pot'ter,** **(పాట(ర్))** *n.* 1) a person who makes pots, dishes, or vases out of clay, కుమ్మరివాడు, కులాలుడు. 2) to keep busy in a rather useless way, putter, పనికి రాకపోయినా, తీరకపోక ఉండు.

**pot'tery,** ★ **(పాటరీ)** *n.* 1) pots, dishes, or vases made from clay and hardened by heat, earthen-ware, కుమ్మరి సామాను. 2) a place where such pots, dishes, or vases are made, కుండలు చేయు స్థలం. 3) the manufactory of pottery, కుమ్మరిపని.

**pottle,** **(పొటిల్)** *n.* 1) a former liquid measure equal to two quarts, కొలుచు బుట్ట. 2) a pot or tankard holding two quarts, కొంతకాలం క్రిందట రెండు క్వార్టులకు సమానమైన ద్రవపు కొలత. 3) the liquid in it, రెండు క్వార్టుల ద్రవంపట్టగల పాత్ర లేక ట్యాంకర్ నందుగల ద్రవం.

**pot'val'iant,** **(పాట్‌వాలియంట్)** *a.* brave through drink, త్రాగి వీరావేశమెత్తిన.

**pouch',** **(పవుచ్)** *n.* 1) a bag, sack, సంచి, జోలె, ఒడి. 2) a small bag to hold money, డబ్బులుంచుకొను చిన్న సంచి. 3) a bag for carrying documents, ముఖ్యమైన కాగితాలు ఉంచుకొనే సంచి. 4) a fold of skin that is like a bag, సంచివలెనున్న చర్మం. 5) a baglike cavity or cyst in a plant, silicle, ఒక మొక్కలోని సంచీవంటి తిత్తిలేక బొడిపె. 6) any pocket like space in the body, దేహంలో సంచివలె జాగ గల ప్రదేశం. –*vt.* 7) to put into a pouch or pocket, pocket, సంచిలో పోసికొను. 8) to submit to without protest, ఎట్టి ఆక్షేపణ లేక సమర్పించు, లొంగిపోవు. –*v.i.* 9) to form a pouch or pouchlike cavity, తిత్తివంటి లేక తిత్తి ఏర్పడు.

**poul'terer,** **(పౌల్‌టెర(ర్))** *n.* a dealer in poultry, కోళ్లు అమ్మువాడు.

**poul'tice,** **(పౌల్‌టిస్)** *n.* a soft, moist mass, especially of mustard, herbs, or flax seed, applied hot to the body as a medicine. –*vt.* పిండికట్టు, to put a poultice on, పుండుకు కట్టెడు ఉడుకబెట్టిన పిండి.

**poultry,** **(పవుల్‌ట్రీ)** *n.* birds raised for their meat or eggs, such as chickens, turkeys, geese, or ducks, కోళ్ళు మొ॥ జంతువులు.

**pounce,** **(పవున్స్)** *n.* 1) the claw or talon of a bird, పక్షిగోరు. 2) the sand sprinkled on writing in ink while it is wet, సిరావ్రాత పైని చల్లెడు ఇసుక. 3) a sudden swoop or pouncing, కుదుపుతో ముందుకు దూకు. –*vt.* (with on or upon) to swoop down upon and seize suddenly, పైబడి పట్టుకొను.

**pounced,** **(పవున్స్‌డ్)** *a.* having the claw; గోళ్లుగల.

**poun'cet-box',** **(పవున్సెట్ బాక్స్)** *n.* a small box, with a perforated lid, for holding perfumes, ఇసుకబుడ్డి–డబ్బి, వాసనపొడి బరిణె.

**pound,** ★★★ **(పవున్డ్)** *n.* 1) a weighing weight, పౌను లేక రతి అనబడు తూనిక. 2) a measure of weight, బరువు తూచు ఒక ప్రమాణం. 1 pound avoirdupois = 16 ounces or 453.6 grams. 1 pound troy = 12 ounces or 373.24 grams; 3) the value of a sovereign, బంగారు కాసువెల. 4) twenty shilling, ఇరువది షిల్లింగులు. 5) a unit of money of Great Britain, ధనమునకు ప్రమాణము. 6) a penfold, దొంగ గొడ్లనుపెట్టుదొడ్డి. 7) an enclosure for keeping, confining, or trapping animals, జంతువులను ఉంచుటకు కప్పి ఉంచుటకు, పట్టుకొనుటకు ఉపయోగించు దొడ్డి. 8) a heavy beat or forcible blow, thump, గట్టి దెబ్బ, బలమైన చరువు. 9) the sound of a beat or blow, thud, చరుచునపుడు వచ్చు శబ్దం. 10) P. foolish = పెద్ద మొత్తములను సెలవు (ఖర్చు) చేయుటయందు జాగ్రత్త (లక్ష్యం) లేని. –*vt.* 11) beat, pulverize, powder, దంచు, కొట్టు, పొడిచేయు. 12) to hit hard again and again, hit heavily, మాటిమాటికి బలంగా కొట్టు. 13) to make solid or firm by beating, కొట్టుటచే దృఢంగా గట్టిగా తయారుచేయు.

**pound'age,** **(పౌండేజ్)** *n.* 1) the fee for release from a pound, దొంగగొడ్లకు పుచ్చుకొను జరిమానా రూకలు, బందెలదొడ్డి సుంకం. 2) a tax, commission, or rate, of so much per pound of British money or per pound of weight; బరువు, the weight, as of a person or product, in pounds, పౌండు ఒకటికి (బ్రిటిష్ మానంలో), ఇంత అని చెప్పబడు పన్ను, కమీషను లేక రేటు.

**pound'er,** **(పౌండ(ర్))** *n.* 1) pounds in weight, పొడిచేయు సాధనం, రోకలి, గొడ్డ, pestle; పౌను యెత్తుగలది. 2) a person or thing that pounds, pulverizes, or beats, దంచు, పొడిచేయు లేక కొట్టు వ్యక్తి లేక జంతువు.

**pour,** **(పో(ర్))** *vt.* 1) to cause to flow in a steady stream, పోయు, కుమ్మరించు. ఒలకపోయు. –*vi.* 2) to flow in a steady stream, ప్రవహించు, పారు, కారు.

**pour-boir,** **(పోర్‌బోయిర్)** *n.* a small present of money, tip, gratuity, పారితోషికం, లంచం.

**pous-sette',** **(పూసెట్)** *n.* a dancing round and round with hands joined, as of a couple in a country-dance, నాట్యమందలి చలనములలో ఒకటి.

**pout,** **(పవుట్)** *n.* 1) a kind of sea-fish, ఒక విధమైన సముద్రపు చేప. 2) sullen protrusion of the lips, కోపంచేత పెదవులు విరుచుట. 3) a fit of sullenness, కోపం, అలుక. –*vi.* 4) to thrust or push out the lips, as a displeased or sulky child does, మూతిముడుచుకొను, ముఖం చిన్నపుచ్చుకొను, కోపంచేత పెదవులు ముందుకుపొడుచు. 5) to show displeasure, అసంతోషంను చూపు. 6) to swell out, protrude, వాచు, పొడుచుకొని వచ్చు.

**pout'ing,** **(పవుటింగ్)** *n.* showing of disappointment, anger or resentment usually in silence by children or by elders, బిడ్డల అలుక.

**pout'ingly,** (పవుటింగ్‌లి) *adv.* in a period or fit of sulking, కోపంతో.

**poverty,** ★★ (పావర్టి) *n.* 1) the condition of being poor, distress, need, want, పేదరికం, బీదరికం, లేమిడి. 2) lack of what is needed, poor quality, అవసరమైన నాణ్యత లేకపోవుట, తక్కువ రకమునకు చెందిన. 3) a small amount, fewness, కొద్ది మొత్తం, కొద్ది.

**pow'der,** ★★ (పవుడర్) *n.* 1) a solid reduced to dust by pounding, crushing, or grinding, dust, పొడి, గుండ పిండ, చూర్ణం. 2) gunpowder or any similar explosive, తుపాకిమందు. *–vt.* 3) to make into powder, pulverize, grind, పొడిచేయు, గుండగాకొట్టు. 4) to sprinkle or cover with powder, పైన పొడిచల్లు. 5) to sprinkle, చల్లు. *–vi.* 6) to become powder, పొడియగు. 7) to use powder as a cosmetic, మెత్తని పొడిగా చేసి సౌందర్య పదార్థంగా వాడు.

**pow'der-flask',** (పవుడర్ ఫ్లాస్క్) *n.* a flask or case of horn, metal, or leather for carrying gunpowder, తుపాకిమందు తీసికొనిపోవు బుడ్డి.

**pow'der-horn',** (పవుడర్‌హోర్న్) *n.* a flask made of the horn of an animal, used to carry gunpowder, వేటగాండు తుపాకి మందు పెట్టుకొను కొమ్ము.

**powder-magazine,** (పవుడర్ మాగజైన్) *n.* a place where gunpowder is stored, తుపాకిమందు నిల్వచేయు కొట్టు.

**pow'der-mill,** (పవుడర్ మిల్) *n.* a mill for making gunpowder, తుపాకి మందు తయారు చేయు స్థలం.

**powder'mine,** (పవుడర్‌మైన్) *n.* the hole made to keep gun powder for exploding, పగులగొట్టుటకు తుపాకి మందు పెట్టిన కన్నం లేక సొరంగం.

**powder-monkey,** (పవుడర్ మంకి) *n.* 1) a boy formerly employed on warships or in a fort, to carry powder to the guns, ఓడలో ఫిరంగులు కాల్చునప్పుడు మందుగుండ్లు అందిచ్చువాడు. 2) a person skilled in the use of dynamite and other explosives, డైనమైట్ వంటి ప్రేలుడు పదార్థాలను వాడుటలో నైపుణ్యం సంపాదించిన వ్యక్తి.

**pow'er,** ★★★ (పవ(ర్)) *n.*1) strength or force, might, శక్తి, బలం. 2) energy, capacity, సత్తువ, త్రాణ. 3) influence, authority, control, అధికారం, ప్రభుత్వం. 4) influence, పలుకుబడి, చెల్లుబడి. 5) army, సేవ, రాణువ. 6) the ability to do or act, చేయగల శక్తి.7) a particular ability, ప్రత్యేక సామర్థ్యం. 8) energy or force that can do work, పనిచేయగల సామర్థ్యం లేక శక్తి. 9) the product of a number multiplied by itself one or more times, ఒక సంఖ్య దానిచేతనే ఎన్నిసార్లు హెచ్చించునో తెలుపు సంఖ్య. 10) the exponent indicating how many times a number is multiplied by itself, ఒక సంఖ్య దానిచేతనే ఎన్నిసార్లు హెచ్చింపబడు తుందో తెలుపు అంశం. 11) (Physics) the capacity of an instrument to magnify, సూక్ష్మదర్శిని ద్వారా ఒక వస్తువు ఎన్నిరెట్లు పెద్దదిగా చూపబడునో తెలుపు సామర్థ్యం. *–a.* 12) of electric power, విద్యుత్ శక్తి. 13) worked or driven by motive power, motor-driven, మోటారు (విద్యుజ్జనకం) ద్వారా పనిచేయించిన సామర్థ్యం. 14) of or having to do with the use or exertion of power over others, ఇతరులపై పని చేయుటకు, చేయించుటకు ఉపయోగపడిన శక్తి. 15) involving powerful individuals, సామర్థ్యంగల వ్యక్తులను వినియోగించిన. 16) expressive of power; dynamic, శక్తిని స్పష్టపరచు, శక్తిశాలి అయిన. *–vt.* 17) to provide (something) with power or energy, శక్తి సామర్థ్యమును సమకూర్చు. *– vi.* 18) to move by means of power or force, శక్తితో కదల్చు. 19) (a math term), (బీజ గణితంనందు) ఘాతం. 20) P. of attorney = ప్రతినిధి లేఖ, 21) Native p . = దేశీయ రాజ్యం, 22) Paramount p. = మహారాజ్యాధిపత్యం.

**pow'erful,** ★★★ (పవర్‌ఫుల్) *a.* 1) strong, mightly, శక్తిగల, వీర్యవంతమైన. 2) influential, ప్రబలమైన, చెల్లుబడిగల. 3) intense, తీవ్రమైన, బలమైన.

**pow'erless,** (పవర్‌లెస్) 1) without power; lacking ability to produce an effect; helpless, weak, శక్తిలేని, బలంలేని. 2) having no influence, అధికారంలేని.

**pox,** (పాక్స్) *n.* 1) any disease that covers the body or parts of the body with sores, such as chicken pox or smallpox, అమ్మవారు, మశూచికం. 2) Small p. = పెద్దమ్మవారు.

**prac'ticabil'ity,** (ప్ర్యాక్టికబిలిటి) *n.* the quality of being practicable, feasibility, సాధ్యత, శక్యత.

**prac-ticable,** (ప్ర్యాక్టికబల్) *a.* that can be done; capable of being put into practice, feasible, చేయ సాధ్యమైన.

**prac'tical,** ★★★ (ప్రాక్టికల్) *a.* 1) having to do with action or practice rather than thought or theory, అనుభవంవలన కలిగిన, అభ్యాససిద్ధమైన, అభ్యాసప్రాప్తమైన. 2) experienced, అనుభవంగల. 3) which can be turned into real use, ఉపయోగంలో పెట్టదగిన. 4) fit for actual practice, వాస్తవంగా ఆచరణలో పెట్టుటకు వీలైన. 5) having good sense; using common sense, మంచి అవగాహనగల. 6) inclined toward or fitted for action rather than thought or imagination, matter-of-fact, prosaic, కేవలం ఆలోచనకు భావాలకు ఆచరణాత్మకంగా సామర్థ్యం ఉండు. 7) engaged in actual practice or work, ఆచరణాత్మక కార్యక్రమాలలో వ్యగ్రుడై ఉన్న. 8) being such in effect, virtual, ఫలితమును ఆచరణలో చూపగల. *– n.* 9) an examination of practical knowledge in some subject, ఏదో ఒక విషయంలో ఆచరణాత్మకతను తెలుసుకొను పరీక్ష. 10) a pragmatic or practical person, కార్యశీలియైన వ్యక్తి.

**prac'ti-cal'ity,** ★★ (ప్రాక్టిక్యాలిటి) *n.* the quality of being practical, practical usefulness, practical habit of mind, వాడుకలో పెట్టగలుగుట, ఉపయోగం.

**prac'tically,** (ప్రాక్టికలీ) *adv.* really, so far as the results will be, in effect, అనుభవంవల్ల, అభ్యాసం చేత.

**prac'tice,** ★★★ **(ప్రాక్టీస్)** *n.* 1) habit, అలవాటు, వాడుక. 2) experience, అనుభవం. 3) custom, ఆచారం, సంప్రదాయం. 4) observance, అనుష్ఠానం, ఆచరణం. 5) application of knowledge, ఉపయోగం, ప్రయోగం. 6) an action done many times over for skill, నైపుణ్యం కోసం అనేక మారులు ఒకే పనిచేయుట. 7) the action or process of doing or being something, ఒక పనిని ఆచరించుట. 8) the usual way, custom, సాధారణ పద్ధతి, సంప్రదాయం. 9) the working at or following of a profession or occupation, ఒక వృత్తిని అవలంబించుట. 10) the business of a lawyer or doctor, ఒక న్యాయవాది లేక వైద్యుని వృత్తి. 11) (Law) the established method of conducting legal proceedings, న్యాయ విధానమును అవలంబించుటలో సంప్రదాయంగా వచ్చు పద్ధతి. *–vt.* 12) do customarily, వాడుకగా చేయు. 13) exercise, అభ్యసించు. 14) put in use, ఉపయోగంలో పెట్టు, చేయు. 15) ac custom, అలవాటు కలుగజేయు. 16) to work at or follow as a profession, art, or occupation, fo llow, pursue, (ఏదేని వృత్తి) అవలంబించు, అనుసరించు. 17) to follow, observe, or use day after day, అనుసరించు, అవలంబించు. 18) to take advantage of, అనుకూలం చేసుకొను. – *vi.*19) exercise, అభ్యాసం చేయు, అభ్యసించు. 20) to play mischief, తంత్రాలు చేయు. 21) Does not require p.= అభ్యాసం అవసరం లేని. 22) To bring into p = అభ్యాసమునకు తెచ్చు. 23) Long been in p. = చిర కాలమాచరణయం దున్న. 24) Family p . = కుటుంబ సాంప్రదాయం. 25) Local p . = స్థలాచారం. 26) Good p. = సదాచారం. 27) Bad p. = దురాచారం. 28) P. of medicine = వైద్యవృత్తి. 29) P. of arms = అస్త్రాభ్యాసం. 30) P. of law = న్యాయవాదవృత్తి. 31) P. of archery = శరాభ్యాసం.

**prac'ticer, (ప్రాక్టీస(ర్))** *n.* one who practises, అభ్యసించువాడు, అభ్యాసి.

**prac-titioner, (ప్రాక్టీషన(ర్))** *n.* 1) a person engaged in the practice of a profession, ఒక వృత్తి నవలంబించిన వాడు. 2) a person who makes a practice of anything, అభ్యాసి, ఆలవాటుగా ఆచరించు వాడు.

**praec'ipe,(ప్రేసిపి)** *n.* a writ requiring something to be done, or demanding a reason for its nonperformance, ఆజ్ఞ, ఆజ్ఞాపత్రం.

**praecognita, (ప్రేకాగ్నిట)** *n.pl.* ముందుగా తెలియవలసిన విషయాలు.

**praem'unrie, prem'unire, (ప్రేమ్యూనైరి)** *ns.* a writ of summons on the charge of resorting to a foreign court or authority, such as that of the pope, and so disregarding the supremacy of the sovereign, పైవారి – పోప్ యొక్క – రోముపురి అధికారమును దేశమందు మన్నించుట చేత చేసిన అపరాధం, అందుకు పరిహారం.

**praeno'men, (ప్రీనోమెన్)** *n.* the first or personal name of a Roman citizen, such as Marcus in Marcus Tullius Cicero, Christian name, తన సొంత పేరు.

**prag-mat-ic, prag'mat'ical,** ★ **(ప్రాగ్మ్యాటిక్, ప్రాగ్మ్యాటికల్)** *a.*1) concerned with practical results or values, viewing things in a matter-of-fact way, వ్యవహార సం. ఇతరుల కార్యములలో పిలువ బడకయే ప్రవేశించెడు. 2) of or having to do with pragmatism, ప్రాయోజిత కార్య సంబంధ. 3) having to do with the affairs of a state or community, రాజ్యం, జాతికి సంబంధించిన విషయ సంబంధ. 4) busy, active, తీరికలేని, చురుకైన. 5) treating the facts of history systematically, with special reference to their causes and effects, చారిత్రకాంశములను పద్ధతి ప్రకారం అన్వయించుకొను. *–n.* 6) a person who pries into the affairs of others; meddler, ఇతరుల విషయాలలో అనవసరంగా జోక్యం కల్గించుకొనే వ్యక్తి, అధిక ప్రసంగి.

**prai'rie, (ప్రయిరీ)** *n.* a large area of level or rolling land with grass but few or no trees, పచ్చికబయలు.

**prais'able, (ప్రెయిజబల్)** *a.* laudable, శ్లాఘ్యమైన.

**prais'ably, (ప్రెయిజబ్లీ)** *adv.* శ్లాఘనీయంగా.

**praise,** ★★ **(ప్రెయిజ్)** *n.* 1) the act or fact of saying that a thing or person is good; words that tell the worth or value of a thing or person, స్తుతి, స్తోత్రం, పొగడిన స్తవం. 2) eulogy, ప్రశంసనం,శ్లాఘన. 3) words or song worshiping God, భగవంతుని స్తుతించు వాక్యాలు. *–vt.* 4) to speak well of, applaud, eulogize, స్తుతించు, శ్లాఘించు, పొగడు. *–vi.* 5) to give praise, స్తుతించు, పొగడు.

**praiser, (ప్రెయిజ(ర్))** *n.* somebody who praises others or God, స్తుతించువాడు, ప్రశంసకుడు.

**praise' worthy, (ప్రెయిజ్‌వర్ధీ)** *a.* worthy of praise, deserving approval, commendable, laudable, శ్లాఘ్యమైన, స్తుత్యమైన, స్తుతింపదగిన.

**prance,(ప్రాన్స్)** *vi.* 1) to spring about as if dancing, move with high steps or with leaps from the hind to the front legs, దుముకు. 2) to move gaily or proudly, swagger, గర్వంతో, అహంభావంతో ఉండు.

**pran'dial, (ప్రాన్‌డియల్)** *a.* of or having to do with a meal, especially dinner, భోజన సం.

**prank, (ప్రాన్క్)** *n.*1) a piece of mischief, playful trick, a frolicsome act, కుచేష్ట, పరిహాసకృత్యం. *–vt.* 2) to dress in a showy way, adorn, డంబంగా అలంకరించు. – *vi.* 3) to make a show or display; show off, ఆడంబర ప్రదర్శనచేయు.

**prank'ish, (ప్రాన్కిష్)** full of pranks, fond of pranks, frolicsome, కొంటె చేష్టలు చేసెడు.

**prate', (ప్రేట్)** *vi.* 1) to talk a great deal in a foolish way, వదరు, వాగు, ప్రేలు. 2) babble, అర్థహీనంగా మాటలాడు. *–n.* అర్థంలేని పిచ్చిమాటలు, *–vt.* 5) to say in an empty or foolish way, వ్యర్థమైన విధంగా మూర్ఖంగా మాట్లాడు.

**prater, (ప్రేటర్)** *n.* one who talks a great deal in a foolish way, వదరుబోతు.

**prat'tle,** (ప్రేటల్) *vi.* 1) to talk as a child does; tell freely and carelessly, chatter, వదరు, పిచ్చి మాటలాడు. –*n.* 2) childish or foolish talk, పిచ్చిమాటలు. 3) baby talk, చిన్న పిల్లల మాటలు. 4) the prattle of a brook, ప్రవాహం యొక్క గల గల ధ్వని.

**prav'ity,** (ప్రావిటి) *n.* bad or corrupt state, depravity, corruption, భ్రష్టత్వం, నీతి చెడిపోవుట.

**prawn,** (ప్రాన్) *n.* 1) any one of several shellfish used for food. Prawns are much like shrimp but larger, పెద్ద రొయ్యచేప. – *vi.* 2) to fish for or catch prawns, రొయ్యల కోసం గాలం వేయు.

**praxis,** (ప్రాక్సిస్) *n.* 1) an example or a collection of examples for exercise, సాధకం, ఉద్దేశకం. 2) practice, especially as contrasted with theory, కేవలం విధానం కాకుండా ఆచరణాత్మకం. 3) an example or group of examples for practice, ఆచరణకొరకు ఉదాహరణ లేక అనేక ఉదాహరణలు.

**pray,** ★★ (ప్రే) *vi .& vt.* to speak to God in worship, enter into spiritual communion with God, offer worship, beg, implore, ప్రార్థించు, వేడుకొను, బ్రతిమాలు.

**pray'er,** ★★ (ప్రేయ(ర్)) *n.* 1) the act of praying, ప్రార్థన, విన్నపం. 2) a supplication adressed to God, earnest request, entreaty, దైవప్రార్థన, దైవధ్యానం, దైవస్తోత్రం. 3) the thing prayed for, ప్రార్థన చేసిన విషయం. 4) a form of worship, religious service consisting mainly of prayers, ప్రార్థించే ఒక విధానం. 5) the part of a pleading in a court proceeding or in a petition to a public body that states the action or relief desired, న్యాయస్థానంలో ఒకరి కొరకు చేసే అభ్యర్థన.

**prayer'book',** (ప్రేయర్‌బుక్) *n.* a book of prayers, జప గ్రంథం.

**prayer'ful,** (ప్రేయర్‌ఫుల్) *a.* having the habit of praying often, devout, devotional, భగవద్భజనపరాయణుడైన.

**prayer'less,** (ప్రేయర్‌లెస్) not praying at all, not worshipping, భగవద్ధ్యానంచేయని, ప్రార్థన చేయని.

**preach,** ★ (ప్రీచ్) *vi. &vt.* 1) to speak publicly on a religious subject, ఉపన్యసించు, బోధించు. 2) deliver a sermon, ఉపదేశించు. 3) to give advice earnestly, usually in a meddling or tiresome way, నిజాయితీతో విన్నపంచేయు లేక సలహా ఇచ్చు.

**preacher',** (ప్రీచర్) *n.* a person who preaches, clergyman, minister, pastor, ప్రసంగించువాడు, బోధకుడు.

**preach'ing,** (ప్రీచింగ్) *n.* what is preached, sermon, ధర్మోపదేశం, బోధన.

**pre'ac-quaint',** (ప్రియక్వైంట్) *vt.* acquaint beforehand or previously, ముందుగా తెలియజేయు.

**pre'ac-quaint'ance,** (ప్రియక్వైన్‌టెన్స్) *n.* previous knowledge, knowing somebody previously, ముందుగా తెలిసియుండుట.

**pre-ad'amite,** (ప్రియడమైట్) *n.* 1) a person believed to have lived before Adam, ఆదాముకు పూర్వుడు. 2) a person who holds that there were men in existence before Adam, ఆదాము కంటే ఈ భూమిపై జనులు ఉన్నారనే వాదం చేసే వ్యక్తి.

**pre'ad-mon'ish,** (ప్రియడ్మానిష్) admonish previously, ముందుగా జాగ్రత్త చెప్పు.

**pre'am'ble,** (ప్రియాంబల్) *n.* 1) introduction, preface, prelude, prologue, ఉపోద్ఘాతం, అవతారిక, పీఠిక. 2) a preliminary or introductory fact or circumstance, especially one showing what is to follow, ఒక కార్య విధానం నిర్దేశించటానికి ముందు ఉపోద్ఘాతంగా ఎలా చేయాలో తెలిపే విషయం.

**preb'end,** (ప్రిబెండ్) *n.* 1) a stipend allotted to an ecelesiastic, పౌరోహిత్యమాన్యం. 2) the salary given to a clergyman connected with a cathedral or a collegiate church, మత బోధకునికి ఇచ్చే జీతం.

**preb'endary,** (ప్రిబెండరి) *n.* a clergyman who enjoys a prebend, గుడిమాన్యం అనుభవించెడు పురోహితుడు.

**pre'carious,** (ప్రికేరియస్) *a.* 1) not safe or secure, uncertain, dangerous, risky, doubtful, అనిశ్చయమైన, అస్థిరమైన. 2) depending on another, పరచిత్తాధీనమైన. 3) dependent on chance or circumstance, అవకాశం, అదృష్టం మీద ఆధారపడే.

**pre-ca'riously,** (ప్రికేరియస్‌లీ) *adv.* అనిశ్చయంగా.

**prec'ative, prec'atory,** (ప్రికేటివ్, ప్రికేటరి) *a.* expressing entreaty or desire, supplicatory, వేడుకొనెడు, బ్రతిమాలుకొనెడు.

**pre-cau'tion,** ★ (ప్రికాషన్) *n.* 1) care taken beforehand, thing done beforehand to ward off evil or secure good results, prudence, forethought, ముందు జాగ్రత్త. 2) a taking care beforehand, prudent foresight, పూర్వోపాయం. –*vt.* ముందుజాగ్రత్త చెప్పు.

**pre-cau'tionary,** (ప్రికాషనరి) of or using precaution, ముందు జాగ్రత్తకొరకైన, ముందు జాగ్రత్త చెప్పెడు.

**pre'cede',** ★★ (ప్రిసీడ్) *vt.* 1) to go or come before in order, place, or time, ముందుగా పోవు, ముందుగా జరుగు. 2) go, occur or exist before, ముందు ఉండు.

**pre'ced'ence, pre-ced'ecy,** (ప్రిసీడెన్సీ) *n.*1) the act or fact of preceding, అగ్రగామిత్వం, పురస్సరణం. 2) going or coming before in time or order, priority, అగ్రగామిత్వం, పురస్సరణం. 3) the place of rank, ముందుండుట. 4) the place of honour, అగ్రత్వం, ప్రాధాన్యం, మర్యాద స్థానం.

**pre-ced'ent,** (ప్రిసిడెంట్) *a.* 1) an action that may serve as an example or reason for a later action, ముందు జరిగిన. –*n.* 2) (Law) a judicial decision, case, or proceeding that serves as a guide or pattern in future similar or analogous situations, example, ముందు జరిగినది, ప్రమాణం, దృష్టాంతం.

**prec'eden-tal,** (ప్రిసిడెంటల్) *a.*of being, or like a precedent, ప్రమాణంగా ఉపయోగించదగిన. 2) water mixed, used in plastering, –*vt.* to stop up, fill up, or cover with putty, లప్పంతో అంటించు.

**prec'edented,** (ప్రెసిడెంటిడ్) *a.* similar or like an action or decision that is to be subsequently used as an example for a similarities in or to justify a similar action, ముందు జరిగియుండిన దానివంటి.

**preceden'tial,** (ప్రెసిడెన్షియల్) *a.* 1) serving as a precedent, ప్రమాణంగా ఉపయో గించదగిన. 2) taking precedence over something or somebody else, ఎక్కువగా ప్రాముఖ్యత గల.

**pre-ced'ing,** (ప్రీసీడింగ్) 1) going before, ముందు జరిగిన. 2) previous, ముందరి. 3) foregoing, coming before, ముందుగా పోయిన.

**pre-cen'tor,** (ప్రిసెంట(ర్)) *n.* a person who leads and directs the singing of a church choir or congregation, సంగీతపుమేళ నాయకుడు.

**pre'cept,** (ప్రీసెప్ట్) *n.*1) a rule of action or behavior, maxim, నీతిని గురించిన విధి. 2) a normal, maxim, rule, ధర్మనియమం, ఆజ్ఞ.

**precep'tive,** (ప్రీసెప్టివ్) *a.* of the nature of or expressing a precept, instructive, నీతి సూత్రాలుగల, లేక చెప్పెడు.

**pre'cep'tor,** (ప్రీసెప్ట(ర్))*n.*1) an instructor, teacher, tutor, గురువు, ఉపాధ్యాయుడు. 2) instructor, శిక్షకుడు.

**pre-cep'tress,** (ప్రీసెప్ట్రెస్) *n.* a woman who is principal of a school, a female teacher, ప్రధానోపాధ్యాయిని.

**pre-ces'sion,** (ప్రీసెషన్) *n.* 1) the act or fact of going first, precedence, పురోగమనం. 2) going before, ముందుపోవుట. 3) the rotation of a spinning rigid body that has been tipped from its vertical axis by an external force acting on it, అయనాంశం. 4) P. of the Equinoxes =అయనాంశభాగం. 5) P. planetary = గ్రహాయనాంశం.

**pre'cinct,** (ప్రీసిన్క్ట్) *n.*1) a part or district, especially of a city, limit, సరిహద్దు, పర్యంతం, అవధి. 2) an enclosed space, the space within a boundary, ఆవరణం.

**pre'cious,** ★★ (ప్రెషస్) *a.* 1) having great value, worth much, valuable, of great importance. Gold, silver, and platinum are often called the precious metals, costly, విలువైన, ప్రియమైన. 2) valuable, ఉత్కృష్టమైన, ఘనమైన. 3)much loved; dear, ప్రియమైన. 4) too nice, over refined; very great, బాగా అందంగా ఉన్న, చాలా గొప్ప. 5) of great moral or spiritual worth, గొప్ప నైతిక, ఆధ్యాత్మిక విలువగల. 6) choice, fine, మొత్తం, చక్కని. 7) gross, arrant, మొత్తం, వట్టంలేని. 7) P. stone = రత్నం, మణి.

**preciously,** (ప్రెషస్లి) *adv.* 1) worth a great deal of money, దివ్యంగా, అమూల్యంగా. 2) highly valued, much loved or considered to be of great importance, చాలా విలువతో.

**prec'ipice,** (ప్రెసిపిస్) *n.* 1) a very steep cliff or slope, cliff, crag, or steep mountainside, మిక్కిలి నిట్రమైన స్థలం. 2) a very steep place, అతి ఏటవాలుగా నుండు కొండగట్టు మొ॥ ది.

**pre-cip'itance, pre-cip'itancy,** (ప్రెసిపిటన్స్, ప్రెసిపిటన్సీ) *n.* 1) headlong haste, rashness, అతిత్వర, అతి త్వరితం. 2) haste, అమితవేగం, అవసరం.

**pre-cipi'tant,** (ప్రెసిపిటెంట్) *a.* 1) falling headlong, తలక్రిందుగా పడెడు. 2) hasty, rash, అతిత్వరగ. 3) very sudden or abrupt, అకస్మాత్తైన, అప్పటికప్పుడు జరిగిన. 4) acting in a hasty or rash manner, తొందరపాటుతో ఆలోచించకుండా చేసిన. 5) falling or rushing headlong, directed straight downward, పైనుంచి క్రిందకు సూటిగా పడు. 6) falling to the bottom as a precipitate, అవక్షేపం వలె క్రిందకు దిగిపోవు.

**precip'itantly,** (ప్రెసిపిటంట్లీ) *adv.* 1) very quickly, అతిత్వరలో. 2) without thinking, ఆలోచించకుండా. 3) in haste, ఆతురంగా. 4) being in haste, ఆతురపడి.

**pre-cipitate,** (ప్రెసిపిటేట్) *vt.* 1) to throw down, hurl, or plunge in a violent or sudden manner, throw headlong, cast down, తలక్రిందుగా ఉన్నత స్థలం నుండి త్రోయు, దిగు. 2) to hasten the beginning of; bring about suddenly, hasten, త్వరచేయు. 3) to separate (a substance) out from a solution as a solid, ఒక పదార్థం ద్రవం నుండి ఘనంగా క్రిందకు దిపోవు. 4) to condense (water vapor) from the air in the form of rain, dew, or snow, నీటి ఆవిరి మేఘములు మొదలగువాని నుంచి మంచు, తుషారం వర్షం రూపంలోనికి మారు. –*vi.* 5) fall headlong, క్రిందుగా పడు. 6) hasten, త్వరపడు. 6) falling headlong, తలక్రిందుగా పడెడు. 7) headlong, తలక్రిందైన. 8) over-hasty, rash, అతి త్వరయైన. 8) to be deposited from solution as a solid, ద్రావణం నుండి ఘన పదార్థంగా క్రిందకుజారు. 9) to rush headlong, నిటారుగా క్రిందకు దిగు. –*n.*10) a substance, usually crystalline, separated out from a solution as a solid, ఒక ద్రవంలో కరగియుండి అడుగుకు దిగిన పదార్థం. 11) moisture condensed from vapor by cooling and deposited in drops as rain, dew, or the like, నీటి ఆవిరి చల్లబడి, నీటి తేమ బిందువులుగా నిక్షిప్తం అగు.

**precip'itately,** (ప్రెసిపిటేట్లి) *adv.* 1) in a downward manner, తలక్రిందుగా, అధోముఖంగా. 2) hastily, rashly, headlong, ఆలోచించకుండ, తొందరగా.

**pre-cip'i-ta'tion,** (ప్రెసిపిటేషన్) *n.* 1) throwing or being thrown down headlong, తలక్రిందుగా త్రోయుట లేక త్రోయబడుట. 2) falling down rapidly, వేగంతో దిగువ పడుట. 3) great hurry or haste, the act or fact of bringing on suddenly, అతిత్వర, ఆలోచించక ప్రవర్తించుట, తొందర. 4) unwise or rash rapidity; sudden haste, తెలివితక్కువగల, తొందరపాటు. 5) the process of separating a substance from a solution as a solid, ఒక ద్రావణం నుంచి ఘన రూపంలో పదార్థమును వేరుచేయు పద్ధతి. 6) the substance separated out from a solution as a solid; precipitate, ఒక ద్రావణం నుండి అవక్షేపంగా విడదీసిన పదార్థం. 7) the act or fact of depositing moisture in the form of rain, snow, sleet, ice, or hail, నీటిలోని చెమ్మ వర్షంగా, మంచుగా, వడగళ్ళుగా పేరుకొనుట. 8) something that is precipitated, such as rain, dew, or snow, వర్షం, మంచు, పొగమంచుతో అవక్షేపంగా దిగుట. 9) the amount that is precipitated, అవక్షేపంగా దిగిన పదార్థం.

**pre-cip'itous,** (ప్రెసిపిటస్) *a.* 1) like a precipice; very steep, మిగుల నిట్రమైన. 2) rushing headlong, very rapid, తలక్రిందుగా పడెడు. 3) hasty, rash, అతి త్వరితమైన.

**pre'cis** (ప్రెసీ), *n.* 1) a concise or abridged statement, abstract, summary, సంగ్రహం, సారాంశం.

**pre'cise',** ★★ (ప్రిసయిస్) *a.* 1) exact, accurate, definite, సరియైన, కచ్చితమైన, హెచ్చు తక్కువ లేని. 2) careful, scrupulous, fastidious, జాగ్రత్తయైన, హెచ్చు. 3) strict, particular, దృఢమైన, గట్టి, ప్రత్యేక.
*synonyms :* actual, definite, strict.
*antonyms :* expansive, imprecise, inexact.

**pre-cise'ly,** (ప్రిసయిస్‌లీ) *adv.* exactly, సరిగా, హెచ్చు తక్కువ లేకుండ, ఖండితంగా.

**pre-ci'sion,** (ప్రిసిజన్) *n.* 1) the fact or condition of being precise, accuracy, being exact, definiteness, exactness, సరిగానుండుట, సరి, సున్నితం, కచ్చితం. 2) careful exactness, జాగ్రత్తయైన, కచ్చితం.

**pre-clude',** (ప్రీక్లూడ్) *vt.* 1) to shut out, make impossible, prevent, అడ్డగించు, ఆటంకపరచు. 2) shut out, త్రోపుడు చేయు.
*synonyms :* avoid, debar, restrain.
*antonyms :* include, involve, permit.

**pre-clu'sion,** (ప్రీక్లూజన్) *n.* 1) the act or fact of precluding or condition of being precluded, ఆటంకం, అడ్డం. 2) prevention, shutting out, ప్రతిబంధం, త్రోపుడు.

**pre-clu'sive,** (ప్రీక్లూజివ్) *a.* 1) tending or serving to preclude, ఆటంకపరచెడు, ప్రతిబంధకమైన. 2) precluding, shutting out, త్రోపుడు చేసెడు.

**pre-co'cious,** (ప్రీకోషస్) *a.* 1) developed earlier than usual in knowledge, skill, or the like, అకాలపక్వమైన, ఈడుకు మించిన బుద్ధిగల. 2) developed too early, occurring before the natural time, చాలా త్వరగా పెరిగిన. 3) of, having to do with, or indicating premature development, అకాల పెరుగుదలను సూచించు లేక త్వరగా ఎదిగిన దానికి సంబంధించిన. 4) flowering or fruiting early, as before the appearance of leaves, ఆకులు కనిపించక ముందే పూలు ఆకులు కాసిన.

**pre-co'city,** (ప్రికొసిటి) *n.* precocious development, early maturity, అకాలపక్వం, ఈడుకుమించిన బుద్ధి.

**pre'cog-ni'tion,** (ప్రికాగ్నిషన్) *n.* previous cognition or knowledge, foreknowledge, ముందుగా తెలిసి యుండుట, ముందు ఎరుక.

**pre'con-ceit',** (ప్రీకన్‌సీట్) *n.* to form an idea or opinion of beforehand, మునుపే తోచినది, పూర్వాభిప్రాయం.

**pre'con-ceive',** (ప్రీకన్‌సీవ్) *vt.* form a previous notion or idea of, ముందుగా తలచుకొను, ముందుగా అభిప్రాయపడు.

**pre'con-cep'tion,** (ప్రీకన్‌సెప్షన్) *n.* 1) an idea or opinion formed beforehand, ముందుగా కలిగిన అభిప్రాయం. 2) the act of preconceiving, అభిప్రాయాలు ఏర్పరచుకొనుట.

**pre'con-cert',** (ప్రీకన్‌సర్ట్) *vt.* 1) arrange before hand, ముందుగా ఆలోచించి యేర్పాటు చేసికొను. –*n.* 2) a previous arrangement, preconcerted agreement or action, ముందుగా చేసికొనిన యేర్పాటు.

**pre-cur'sive,** (ప్రీకర్సివ్) *a.* 1) indicative of something to follow, జరుగబోవుదానిని సూచించెడి. 2) introductory, ఉపోద్ఘాతమైన. 3) precursory, జరుగుదానిని సూచించు.

**pre-cur'sor,** (ప్రీకర్సర్) *n.* 1) fore-runner, omen, sign, రానున్న దానిని సూచించువాడు లేక సూచించునది. 2) an early stage or substance which precedes or gives rise to a more important or definitive stage or substance, రాబోవు, జరుగబోవు సంఘటనలకు సూచనగా ముందుగా కనబడు దశ లేక విషయం.

**pre-cur'sory,** (ప్రీకర్స(రీ)) *a.* indicative of something to follow; introductory, రాబోవుదానిని తెలిపెడు.

**preda'ceous,** (ప్రిడాసియస్) *a.* 1) living by prey, వేటవల్ల జీవించెడు. 2) predatory, హింసించి చంపు.

3) Pred'atory, *a.* 4) living by preying upon other animals. Lions and tigers are predatory animals; hawks and owls are predatory birds, కొల్లగొట్టెడు, దోచుకొనెడు. 5) feeding upon and destructive, as to crops, trees, or buildings, తినివేసి పంటలను, చెట్లను నాశనంచేయు. 6) inclined to plundering or robbery, బందిపోటుచేసి కొల్లగొట్టుటకు సిద్ధపడిన. 7) intentionally destructive, కావాలని నాశనంచేసెడు.

**pre-date',** **(ప్రిడేట్)** *vt.* 1) to date before the actual time, నిజమైన తేదీకంటె ముందు తేదీవేయు. 2) to precede in date, antedate, అసలు తేదీ కంటే ముందు తేదీ వేయు.

**pred'atory,** **(ప్రెడే(ట్రి)** *a.* living by preying upon other animals, కొల్లపెట్టెడు.

**predecease,** **(ప్రీడిసీజ్)** *n.* to die before, పూర్వ మరణం. –*vi.* ఒకరికంటె, ఒక కాలమునకంటె ముందుగా మరణించు.

**pred'e-ces'sor,** ★★★ **(ప్రీడిసెస(ర్))** *n.* 1) a person holding a position or office before another, ఉద్యోగం, మొ॥ స్థానమందు ఒకనికి ముందుండినవాడు. 2) a thing that came before another, వేరొక దానికంటె ముందే వచ్చిన.

**pre-des'ti-na'rian,** **(ప్రీడెస్టినేరియన్)** *n.* a person who believes in or upholds the doctrine of predestination, సర్వం పూర్వ నిర్ణీత విధి ప్రకారం జరుగునని వాదించువాడు.

**pre-des'tinate,** **(ప్రీడెస్టినేట్)** *vt.* 1) to decree or ordain beforehand, ముందుగా నియమించు లేక విధించు. 2) to foreordain by divine purpose, విధి వశాత్తుగా ముందే నిర్ణయింపబడి ఉండు.

**pre'des'ti-na-tion,** **(ప్రీడెస్టినేషన్)** *n.*1) the act or fact of ordaining beforehand, destiny, fate, విధి, దైవ సంకల్పం. 2) the action of God in deciding beforehand what shall happen, జరుగబోవునది విధించుచు భగవంతుడు తీసుకొనిన చర్య. 2) the doctrine that by God's decree certain souls will be saved and others lost, భగవంతుని లీలచేత కొందరు మోక్షమునకు పోదురని కొందరు నరకమునకు ప్రాప్తి పొందుదురని సిద్ధాంతం.

**pre-des'tine,** **(ప్రీడెస్టిన్)** *vt.* 1) to determine or settle beforehand, ముందుగా విధించు. 2) foreordain, preordain, పూర్వమే నిశ్చయించు.

**pre'de-ter'mination,** **(ప్రీడిటర్మినేషన్)** *n.* the act or process of predetermining or state of being predetermined, ముందు నిశ్చయం, పూర్వ నిశ్చయం.

**pre'deter'mine,** **(ప్రీడిటర్మిన్)** *vt.* 1) to determine or decide beforehand; foreordain, ముందుగా నిశ్చయించు, లేక నిర్ణయించు. 2) to direct or impel beforehand (to something), ఒక పని జరుగవలెనని ముందే నిర్ణయించిన.

**pred'icable,** **(ప్రెడికబల్)** *a.* 1) that can be predicated or affirmed, assertable, ఒకదానిని గురించి చెప్పబడదగిన. – *n.* 2) a thing that can be predicated, attribute, ముందే ఊహించినది చెప్పదగినది. 3) (Logic) any one of the various kinds of predicate that can be used of a subject, ఒక దానిని వర్ణించదగినట్టి.

**pre-dic'ament,** **(ప్రిడికమెంట్)** *n.* 1) state, అవస్థ, దశ, స్థితి. 2) an unpleasant, difficult, or dangerous situation, difficult position, కష్టావస్థ, ఇబ్బంది. 3) class, kind, వర్గం, జాతి. 4) any condition, state, or situation, స్థితి, సందర్భం లేక స్థితి. 5) that which can be predicated, attribute; (Logic) one of the categories or classes of predication, ముందుగా ఊహించతగినది.

**pred'icate,** **(ప్రెడికేట్)** *n.* 1) (Grammar) the word or words in a sentence that tell what is said about the subject. In "Men work," "The men dug wells," "The men are soldiers," work, dug wells, and are soldiers are all predicates, క్రియ, అఖ్యాతం. – *vt.* 2) assert, చెప్పు. 3) to declare, assert, or affirm to be real or true, స్థిరంగా ప్రకటించు.

**pred-i-ca'tion,** **(ప్రిడికేషన్)** *n.* 1) the act or fact of predicating, affirming, assertion, assertion, చెప్పుట, గుణాదులను నిరూపించుట. 2) (Grammar.) the use of predicates, క్రియ యొక్క ఉపయోగం. 2) something predicated, ఒక విషయమును గురించిన స్థిర ప్రకటన.

**pre-dict',** ★★★ **(ప్రిడిక్ట్)** *vt.* 1) to announce or tell beforehand, forecast, prophesy, foretell, ముందుగా చెప్పు, ముందుగా తెలియజేయు. –*vi.* 2) to utter prediction, prophesy, జ్యోతిష్యం, భవిష్యత్తును సూచించు.

**pre-dic'tion,** ★★ **(ప్రిడిక్షన్)** *n.* 1) a thing predicted, prophecy, భవిష్యత్తును చెప్పుట. 2) foretelling, రాబోవుదానిని తెలియజేయుట. 3) the act of predicting, prophesy, రాబోవునని ముందుగా చెప్ప బడినది.

**pre-dict'ive,** **(ప్రిడిక్టివ్)** *a.* foretelling, prophetic, foretelling, భవిష్యత్తును జెప్పెడు.

**pre-dict'or,** **(ప్రిడిక్ట(ర్))** *n.* 1) a person or thing that predicts or foretells, foreteller, భవిష్యత్తును జెప్పువాడు. 2) an instrument that calculates fire data on moving targets, especially aircraft, ముఖ్యంగా విమానాలు, చలించు వస్తువుల ఇంధన దహన వివరాలు తెలియచేసే పరికరం.

**pre-dilec'tion,** **(ప్రీడిలెక్షన్)** *n.* a previous liking, a living; preference, పక్షపాతం, అభిమానం.

**pre'dis-pose',** **(ప్రీడిస్పోజ్)** *vt.* 1) incline beforehand, ముందుగా ఇష్టమును లేక పక్షపాతమును కలిగించు. 2) make fit beforehand, ఆయత్తపరచు, సిద్ధపరచు.

**pre-dis'po-sition,** **(ప్రీడిస్పొజిషన్)** *n.* 1) previous disposition, పక్షపాతం. 2) inclination, ఇష్టం. 3) propensity, ఆయత్తత. 4) predilection, ఉద్యుక్తత. 4) tendency, సిద్ధత. 5) a being predisposed, previous inclination or tendency, ముందుగా ఏర్పరచుకొన్న అభిప్రాయం.

**pre-dom'inance, pre-dom-inancy,** **(ప్రిడామినెన్స్, ప్రిడామినెన్సీ)** *n.* 1) the state or quality of being predominant, prevalence, ప్రాబల్యం, ప్రబలత, ప్రాధ్యానం, ఆధిక్యం. 2) (Astrology) superior influence, ascendancy, హెచ్చు ప్రభావం.

**pre-dom'inant,** **(ప్రిడామినెంట్)** *a.* 1) having more power, authority, or influence than others; superior, chief, ప్రబలమైన, ప్రధానమైన. 2) most extensive; noticeable; prevailing, చాలా విస్తృతమైన, గమనింపదగిన, ఉండుచున్న.

**pre-dom'i-na'te,** **(ప్రిడామినేట్)** *vi.* 1) prevail, to be greater in power, strength, influence, or numbers, ప్రబలమైయుండు, హెచ్చగు, మించు.– *vt.* 2) to dominate, control, నియంత్రించు, అధికారం చెలాయించు.

**pre-dom'i-na'tion,** **(ప్రిడామినేషన్)** *n.* the fact or condition of predominating, superior power or influence, prevalence, ascendancy, ప్రాబల్యం, ఆధిక్యం, ప్రధానత, అలసిపోయిన, బలముడిగిన.

**pre-done,** **(ప్రీడాన్)** *a.* worn out, extinguished, అలసిపోయిన, బలముడిగిన.

**pred'y,** **(ప్రిడై)** *a.* cleaned for action, పనికి సిద్ధంచేయబడిన, (నావికుల పరిభాష).

**pre-eminence,** **(ప్రీఎమినెన్స్)** *n.* 1) a being outstanding or preeminent, superiority, excellence, శ్రేష్ఠత్వం, అగ్రగణ్యత్వం. 2) superiority, ప్రముఖత, ప్రధానత్వం.

**pre-em'inent,** **(ప్రీ ఎమినెంట్)** *a.* standing out above all others, superior to others, సర్వశ్రేష్ఠుడైన, సర్వోత్తమమైన, సర్వోత్కృష్టమైన.

**pre-em'inently,** **(ప్రీ ఎమినెంట్లీ)** *adv.* in a manner of standing out among all others because of superiority in a particular field or activity, ముఖ్యంగా, సర్వోత్తమంగా.

**pre'en-gage',** **(ప్రీ ఎంగేజ్)** *vt.* to engage oneself beforehand or earlier, ముందుగా ఏర్పాటు లేక ఒడంబడిక చేసికొను.

**pre'en-gage'ment,** **(ప్రీ ఎంగేజ్‌మెంట్)** *n.* ముందుగా చేసికొనిన యేర్పాటు.

**pre-ex-ist',** **(ప్రీ ఎగ్జిస్ట్)** *vt. & vi.* to exist before hand, or before something else, exist before, వేరొకదానికి ముందుండు.

**pre'ex-ist'ence,** **(ప్రీ ఎగ్జిస్టెన్స్)** *n.* previous existence, especially of the soul before its union with the body, ముందరనే ఉండియుండుట.

**pre'ex-ist'ent,** **(ప్రీ ఎగ్జిస్టంట్)** *a.* existing previously, పూర్వముండిన.

**pref'ace,** **(ప్రిఫేస్)** *n.* 1) an introduction to a book, writing, or speech, పీఠిక, ఉపోద్ఘాతం. 2) something preliminary or introductory, ఉపోద్ఘాతం, ముందు మాట.

**pref'atory,** **(ప్రిఫేట్రి)** *a.* of or like a preface, given as a preface, introductory, preliminary, introductory, అవతారిక సం.

**pre'fect,** **(ప్రీఫెక్ట్)** *n.* 1) a chief officer, chief magistrate, or the like, a governor, నగరపాలకుడు. 2) the title of various military and civil officers in ancient Rome, ప్రాచీన రోమ్‌లో అనేక ప్రజా అధికారులు, సైనికాధికారుల బిరుదం. 3) a student monitor in certain schools, especially English schools, కొన్ని పాఠశాలలలో విద్యార్థి నాయకుడు. – *n.* 4) the office, jurisdiction, territory, or official residence of a prefect, నగరపాలకుని పదవి, అధికారం.

**pre-fer',** ★★★ **(ప్రిఫ(ర్))** *vt.* 1) to like better, choose rather, మరియొక దానికంటె మేలుగా తలచు. 2) choose, select, ఏర్పుకొను, ఎంచుకొను, మెచ్చు. 3) exalt, raise, ఉన్నతస్థితిలో ఉంచు. 4) to put forward, present, offer, present, ఇచ్చు, సమర్పించు. 5) lay before one in authority, చెప్పుకొను. 6) to advance, promote, అభివృద్ధి పరచు, పైకితెచ్చు. 7) (Law) to give preference to, as a creditor, ప్రాముఖ్యతను కలిగించు. –*vi.* 8) to have or express a preference, ప్రాముఖ్యత చూపు లేక వ్యక్త పరచు.

**pref'erable,** ★ **(ప్రెఫరబల్)** *a.* to be preferred, more desirable, ఎంచుకొనదగిన, మేలైన.

**pref'erence,** ★★ **(ప్రెఫరెన్స్)** *n.* 1) the act or attitude of liking better, choice, మరియొకదాని కంటె మేలని యేర్చుకొనుట. 2) being chosen, superiority, ఎంచుకొనబడుట, మేలు. 3) a thing preferred; first choice, ఎంచుకొనబడినది. 4) the act or fact of favoring one country or group of countries in international trade by admitting their products at a lower import duty than that levied on others, ఇతర దేశములకంటే ఒక ప్రత్యేక దేశం యొక్క దిగుమతులపై తక్కువ సుంకములను విధించి ప్రాముఖ్యత చూపుట. 5) (Law) priority of payment given to a certain debt or class of debts, కొన్ని రకములైన అప్పులపై చెల్లింపులలో ప్రత్యేకత చూపుట. 6) a type of card game for three players, using a deck of 32 cards, ముగ్గురు ఆడే ఒక రకపు పేకాట.

**pre-fer'ment,** **(ప్రిఫర్‌మెంట్)** *n.* 1) advancement; promotion, హెచ్చు ఉద్యోగ మిచ్చుట. 2) a position or office giving social or financial advancement, especially one in the church, చర్చిలోని

వారికి ఆర్థిక సంబంధమైన లేక సామాజిక సంబంధ అభివృద్ధి కల్పించి ప్రత్యేకత చూపుట. 3) the act of preferring, హెచ్చు ఉద్యోగం కల్పించు చర్య.

**pre-fig-ure,** (ప్రీఫిగ(ర్)) *vt.* 1) to represent beforehand by a figure or type, foreshadow, ఉపమానాదుల వలన స్వరూపమును గాని గుణమును గాని ముందుగా తెలియజేయు. 2) to imagine or picture to oneself beforehand, ముందుగానే ఒకని గురించి ఊహించుకొని భావనా రూపమును ఏర్పరచుకొనుట.

**pre-fix,** (ప్రీఫిక్స్) *vt.*1) put before, ఒకదానికి ముందు అనగా మొదట చేర్చు. –*n.* 2) a syllable, syllables, or word put at the beginning of a word to change its meaning or to make another word. Pre- in prepaid, under- in underline, dis- in disappear, un- in unlike, and re- in reopen are prefixes, ఉపసర్గం. 3) a title put before a person's name, such as Mr., Dr., Sir, Rev., or Hon., ఒక వ్యక్తి పేరుకు ముందు ఉంచు గౌరవ వాచకం. 4) (Logic, Mathematics) a symbol, number, or statement, that is put before a formula or proposition, ఒక ప్రతిపాదన లేక సూత్రమునకు ముందు సూచించు గుర్తు.

**preg'nancy,** ★★ (ప్రెగ్నెన్సీ) *n.* 1) being with child, గర్భం. 2) pregnant quality or condition, గర్భం ధరించుట. 3) the period of being pregnant, గర్భం ధరించిన కాలం.

**pregnant,** ★★ (ప్రెగ్నన్ట్) *a.*1) having conceived, గర్భిణీగా నున్న, గర్భవతియైన, కడుపుతోనున్న. 2) soon to have a baby; having an embryo or embryos developing in the uterus, being with child or young, త్వరలో బిడ్డను ప్రసవింపబోవు. 3) filled, loaded, నిండిన, నింపిన. 4) fertile, rich, abounding, సారవంతమైన, ఫలవంతమైన, ఉబుకుచున్న. 5) filled with meaning, significant, చక్కని అర్థంతో నిండి ఉన్న. 6) disposed, ready, సిద్ధంగాఉన్న.

**pre-hen'sible,** (ప్రీహెన్సిబల్) *a.*పట్టుకొనదగిన, adapted for seizing, grasping, or holding on. Many monkeys have prehensile tails.

**pre-hen'sile,** (ప్రీహెన్సైల్) *a.* పట్టుకొనుటకుదగిన, adapted to seize.

**pre-hen'sion,** (ప్రీహెన్షన్) *n.* 1) seizing, the act of taking hold physically, grasping, seizing, పట్టుకొనుట. 2) grasping with the mind, mental apprehension, మనస్సుతో గ్రహించిన, మానసిక గ్రహణం.

**prehistor'ic,** (ప్రీహిస్టారిక్) *a.* relating to a time before that treated of in history, ఐతిహాసిక యుగమునకు, చరిత్రగల యుగమునకు పూర్వమయిన.

**pre-judge', pre-ju'dicate,** (ప్రిజడ్జ్, ప్రిజుడికేట్) *vt.* to pass judgment on (a person, opinion, action, or condition) beforehand, especially without knowing all the facts, విని విచారించకముందే తీర్పు నిశ్చయించు. – *vi.* to judge beforehand, judge without knowing all the facts.

**prej'udice,** ★★ (ప్రిజుడిస్) *n.* 1) bias, partiality, దురభిమానం, పక్షపాతం. 2) an opinion formed without taking time and care to judge fairly, an adverse opinion or learning without sufficient knowledge or ground, విచారించక ముందు కలిగెడు ప్రతికూలాభిప్రాయం. 3) detriment, హాని, నష్టం. 4) harm or injury as the consequence of some action or judgment, ఒక చర్య లేక తీర్పు వలన ఏర్పడిన హాని లేక ఫలితం. –*vt.* 5) to cause a prejudice in; fill with prejudice, bias; చెరుపచేయు, damage, injure, పక్షపాతం కలిగించు, మనసు త్రిప్పు. 6) to damage, harm or injure, పాడుచేయు, హానిచేయు, గాయపరచు.

**prej'udiced,** (ప్రిజుడిస్డ్) *a.* having prejudiced, biased, పక్షపాతంగల, ముందే ఒక అభిప్రాయం ఏర్పడియున్న.

**prej'u-di'cial,** (ప్రిజుడిషియల్) *a.* 1) causing prejudice or disadvantage, hurtful, ప్రతికూలమైన. 2) hurtful, injurious, చెరుపైన.

**prelacy,** (ప్రిలేసి) *n.* 1) the position or rank of a prelate, క్రైస్తవుల ఒక మతాధికార స్థానం. 2) prelates as a group, క్రైస్తవులశాఖ. 3) church government by prelates, ప్రిలేట్లు అనువారిచే జరుపబడు మత ప్రభుత్వం.

**pre-late,** (ప్రిలేట్) *n.* a clergyman of high rank, such as a bishop, క్రైస్తవుల ఒక మతాధికారి.

**pre-lect',** (ప్రిలెక్ట్) *vt.* 1) to discourse publicly, deliver a lecture, ప్రసంగం చేయు. 2) lecture, ఉపన్యాసంచేయు. 3) Prelec'tion, ఉపన్యాసంచేయు. *n.* 3) lecture, discourse, ప్రసంగం, ఉపన్యాసం.

**prelim'inary,** ★★ (ప్రిలిమినరి) *a.* 1) coming before the main business; leading to something more important, introductory, ఆరంభపు, ముందరి, పీఠికగా చెప్పబడిన. –*n.* 2) a preliminary step, something preparatory, preface, prelude, మొదట చేయవలసినది, ఉపక్రమం. 3) a preliminary examination, ప్రాథమిక పరీక్ష, ముందు చేయు పరీక్ష. 4) an athletic contest or match preceding the main event, especially in boxing or wrestling, ముఖ్యపోటీకి ముందుగా జరుపు క్రీడాపోటీ.

**pre'lude,** (ప్రిల్యూడ్) *n.* 1) preamble, anything serving as an introduction, preliminary performance, పీఠిక, అవతారిక, ప్రారంభం. 2) a piece of music, or part of it, that introduces another piece or part, వేరొక సంగీత భాగమును

వినిపించుటకు దానితో తీయు ఒక సంగీత భాగం. 3) a composition played at the beginning of a church service, especially an organ solo, చర్చిలో జరుగు ప్రార్థనకు ముందుగా వినిపించు సంగీత కూర్పు. – *vt.* & *vi.* 4) introduce, to play as a prelude, అవతారికగా చెప్పు, ఆరంభం చేయు. 5) to give a prelude or introductory performance, ముందుగా ఉపోద్ఘాతంగా చెప్పు. 6) (music) to play a prelude, ముందుగా ఉపోద్ఘాతంగా సంగీత కూర్పును వాయించు.

**pre'ma-ture',** ★ **(ప్రీమెచూర్)** *a.* 1) before the proper time, too soon, mature before time, అకాలపక్వమైన. 2) too early, untimely, అకాలపు. 3) hasty, rash, as in action, పనిలో తొందరపాటుగల, అతివేగమైన.

**pre'ma-ture'ly, (ప్రిమెచూర్లీ)** *adv.* before the proper time, too soon, యుక్త కాలమునకు ముందు, అకాలంగా.

**pre'ma-tu'rity, (ప్రీమెచూరిటి)** *n.* 1) untimeliness , అకాలికత్వం. 2) the quality or state of being not attaining maturity, అకాలపక్వత.

**pre-med'itate, (ప్రీమెడిటేట్)** *vt. & vi.* to consider or plan beforehand, ముందుగా ఆలోచించు, లేక కుట్రచేయు.

**pre-med'itatedly, (ప్రిమెడిటేటెడ్లీ)** *adv.* with thinking in advance, deliberately, ముందుగా ఆలోచించుకొని.

**pre-med'i-ta'tion, (ప్రీమెడిటేషన్)** *n.* previous consideration, previous deliberation or planning, ముందుగా చేసిన ఆలోచన లేక కుట్ర.

**pre'mier,** ★ **(ప్రీమియర్)** *n.* 1) prime minister, chief officer, ప్రధాన మంత్రి. 2) chief, ప్రధానమైన, మొదటియైన, ముఖ్యమైన.

**pre-mise, (ప్రెమైజ్),** *vi & vt.* 1) to set forth as an introduction or explanation, mention beforehand, ముందుగా చెప్పు. 2) to have as a premise; base or imply beforehand; presuppose, postulate, ఉపోద్ఘాతం కలిగి ఉండు. 3) to make a premise, ఉపోద్ఘాతంగా జరుపు. –*n.* 4) a statement assumed to be true and used to draw a conclusion, ముందుగా చెప్పబడినది. 5) any assumption or presupposition, postulate, పూర్వ సిద్ధాంతం.

**pre'mises,** ★★ **(ప్రెమిసెజ్)** *n.*1) a house or building with its grounds, ఇల్లును ఆవరణయును. 2) a piece or tract of land, పరిసరభూమితో సహా కలది. 3) (Law) things mentioned previously, such as the names of the parties concerned, a description of the property, the price, grounds for complaint, etc., చెప్పబడిన విషయం.

**premium,** ★★ **(ప్రీమియమ్)** *n.* 1) a reward, especially given as an incentive to buy, prize, బహుమానం. 2) reward, పారితోషికం. 3) bonus, లాభం, ఫలం. 4) interest, వడ్డీ. 5) something more than the ordinary price or wages, సాధారణ కూలీ లేక ధరలకు మించిన. 6) the amount of money paid for insurance, జీవిత భీమా కొరకు చెల్లించిన కిస్తీ సొమ్ము. 7) the excess value of one form of money over another of the same nominal value, as of gold or silver coins over paper currency, ఒక రకపు ద్రవ్యం కంటె వేరొక రకపు ద్రవ్యమునకు గల అధిక విలువ. 8) an unusual or unfair value, అసాధారణం, హేతుబద్ధంకాని విలువ. 9) a fee paid for instruction in some occupation, కొన్ని వృత్తులలో బోధనకు చెల్లింపవలసిన ధనం. –*a.* 10) of a higher grade or quality, ఉన్నత స్థాయి నాణ్యతగల.

**pre-mon'ish, (ప్రిమానిష్)** *vt.* 1) to advise, caution, forewarn, ముందు జాగ్రత్త చెప్పు. –*vi.* 2) to give warning beforehand, ముందు హెచ్చరిక చేయు.

**pre-mon'ishment,pre'mo-ni'tion, (ప్రిమానిష్ మెంట్, ప్రిమానిషన్)** *n.* a notification or warning of what is to come, forewarning, ముందు జాగ్రత్త చెప్పుట.

**pre-mon'itory, (ప్రిమానిటరీ)** giving warning beforehand, ముందు జాగ్రత్త చెప్పెడు.

**prena'tal, (ప్రినేటల్)** *a.* 1) before childbirth, previous to birth, జన్మమునకు పూర్వమైన. 2) occurring before birth, పుట్టుటకు పూర్వమేయున్న.

**pre-oc'cupancy, pre-oc'cu-p'ation,** ★ **(ప్రిఆక్యు పెన్సీ, ప్రీఆక్యుపేషన్)** *n.* 1) the fact of occupying previously, earlier occupancy, ముందుగా ఆక్రమించుకొనుట. 2) the fact of occupying previously, earlier occupancy, ముందుగానే ఆక్రమించుకొని ఉండుట.

**pre-oc-cupy, (ప్రీఆక్యుపై)** *vt.* 1) to take up all the attention of, absorb, ముందుగా ఆక్రమించు. 2) take possession of before another, ముందుగా స్థానపరచుకొను. 3) prepossess, ముందుగా మనసును గ్రహించు. 4) to occupy beforehand; take possession of before others, ముందుగానే ఆక్రమించి యుండు.

**pre'o-pin'ion, (ప్రిఒపీనియన్)** *n.* prejudice, ముందుగా కలిగిన అభిప్రాయం.

**pre op'tion, (ప్రీఆప్షన్)** *n.*the right of first choice, మొదట ఎంచుకొనుటకుగల అధికారం.

**pre'ordain', (ప్రీఆర్డేన్)** *vt.* foreordain, ముందుగా నిర్ణయించు లేక విధించు.

**pre-or'dinance, pre-or-di-na'tion,** (ప్రీ ఆర్డినెన్స్, ప్రీఆర్డినేషన్) *n.* the act of preordaining or condition of being preordained, ముందుగా నిర్ణయించుట.

**prep'a-ration,** ★★★ (ప్రిపరేషన్) *n.* 1) the act of preparing, making ready, సిద్ధంచేయుట. 2) making ready, తయారుచేయుట. 3) readiness, ప్రయత్నం, సిద్ధం. 4) making, చేయుట. 5) composition, మిశ్రం చేయబడినది. 6) the state of being prepared, సంసిద్ధ స్థితి. 7) a thing done to get ready, సిద్ధపడుటకొరకు చేసిన పని. 8) a medicine, food, or mixture of any kind made by a special process, ప్రత్యేక విధానంలో చేసిన ఔషధం, ఆహార మిశ్రమం ఎట్టిదైనను. 4) an animal body or part of one prepared for dissection, or preserved for examination, ఒక జంతు శరీరంగానీ, ఏదైనా దాని శరీర భాగంగానీ పరీక్షకై కోయుట లేక పరీక్ష చేయుటకై ఉంచుట.

**pre-par'ative,** (ప్రిపరేటివ్) *a.* preparing, సిద్ధపఱచెడు, సన్నాహం చేసెడు, సిద్ధపరచబడిన.

**pre-par'atory,** (ప్రిపరేటరీ) *a.* 1) of or for preparation; preparing; making ready, సిద్ధం చేయునట్టి. 2) preparatory courses fit pupils for college, విద్యార్థులకు కాలేజీ విద్యకొరకు సంసిద్ధం చేయు. 3) as an introduction; preliminary, ఉపోద్ఘాతంగా, ప్రవేశంగా.

**pre-pare',** ★★★ (ప్రిపే(ర్)) *vt.* 1) make ready, put in condition for something; చేయు, make, తయారుచేయు. 2) to make by a special process, ప్రత్యేక విధానంలో తయారుచేయు. –*vi.*3) make ready, get ready, put oneself, or things, in readiness, సిద్ధమగు, కావలసిన ప్రయత్నములు చేయు.

**prepared',** (ప్రిపేర్డ్) *a.* సిద్ధపరచిన, తగిన.

**pre-par'edly,** (ప్రిపేర్డ్‌లీ) *adv.* 1) with suitable preparation, సిద్ధంగా. 2) in a prepared manner, వలయు ప్రయత్నాలతో.

**prepar'edness,** (ప్రిపేర్డ్‌నెస్) *n.* 1) readiness, సిద్ధత, ఆయత్తత, తయారు సంసిద్ధత. 2) the state of being prepared, readiness, సంసిద్ధత. 3) the state of having adequate military forces and defences to meet threats or outbreaks of war, తగినంత సైనిక దళములుగల.

**pre-pay',** (ప్రీపే) *vt.* pay in advance, ముందుగా రూకలు కట్టు.

**pre-payment',** (ప్రీపేమెంట్) *n.* payment in advance, ముందుగా రూకలు కట్టుట.

**pre'pense',** (ప్రీపెన్స్) *a.* planned beforehand, premeditated, deliberate, బుద్ధిపూర్వకమైన.

**pre-pon'derance, pre-pon'-derancy,** (ప్రిపాండరెన్స్, ప్రిపాండిరెన్సీ) *n.*1) a greater number; greater weight; greater power or influence, excess of weight, భారాధిక్యం. 2) superiority, ప్రాబల్యం, ప్రాధాన్యం.

**pre-pon'derant,** (ప్రిపాండరెంట్) *a.* weighing more, being stronger or more, numerous; having more power or influences, భారమందు మించెడు, ప్రబలమైన.

**pre-pon'derate,** (ప్రిపాండరేట్) *vt. & vi.* outweigh, to be greater than something else in weight, power, force, influence, number, or amount, భారమందు మించు, ప్రబలమగు.

**pre-pon'der-ation,** (ప్రిపాండరేషన్) *n.* to be greater than something else in weight, power, force, influence, number, or amount, భారమందు మించుట, ఒకవైపుకు వాలుట లేదా మొగ్గుట.

**prep'o-si'tion,** ★ (ప్రిపోజిషన్) *n.* a word that shows certain relations between other words. With, for, by, and in are prepositions in the sentence "A man with rugs for sale walked by our house in the morning.", విభక్త్యర్థకమైన అవ్యయం.

**prep'o-si'tional,** (ప్రిపోజిషనల్) *a.* 1) having to do with a preposition, అవ్యయార్థకమైన. 2) having the nature or function of a preposition, అవ్యయార్థకములు చేయు పనిచేసెడి. 3) made up of a preposition and its object, అవ్యయార్థకం, దాని కర్మలవలన ఏర్పడిన.

**pre-po'sitive,** (ప్రిపాజిటివ్) *a.* 1) put before, prefixed, ఉపసర్గంగా ముందు చేర్చబడిన. –*n.* prepositive word or particle, ఉపసర్గ పదం లేక అంశం.

**pre-pos-sess',** (ప్రిపొసెస్) *vt.* 1) preoccupy, ముందుగా ఆక్రమించు, ముందుగా స్వాధీనపరచుకొను. 2) bias, పక్షపాతం పుట్టించు. 3) to fill with a favorable feeling or opinion, especially beforehand or at the outset, అనుకూల భావము లేక అభిప్రాయముతో నింపు. 3) to fill with a feeling or opinion, ఒక భావం లేక అభిప్రాయంతో నిండిఉండిన. 4) to take or get possession of beforehand, ముందుగానే తన చేతిలోనికి తీసుకొను.

**pre-pos-sess'ing,** (ప్రీపొసెసింగ్) *a.* attractive, making a favorable first impression, attractive, pleasing, మనోహరమైన, హృదయాకర్షకమైన.

**pre'pos-ses'sion,** (ప్రిపొసెషన్) *n.* 1) a favorable feeling or opinion formed beforehand, prejudice, bias, preoccupation, పూర్వాక్రమణం. 2) prejudice, prior possession or occupancy, పక్షపాతం, అభిమానం.

**pre-pos'terous,** (ప్రిపోస్టరస్) *a.* absurd, against nature, reason, or common sense, absurd, senseless, foolish, విపరీతమైన.

**pre'puce,** **(ప్రిప్యూస్)** *n.* 1) the fold of skin covering the end of the penis; foreskin, the foreskin, శిశ్నాగ్రచర్మం, మేఢ్రం యొక్క ముందోలు. 2) a similar fold of skin covering the end of the clitoris, స్త్రీ యోని యొక్క భగ శిశ్నం వద్దగల చర్మపు ముడుపువంటి మడతగల.

**prereq'uisite,** **(ప్రిరిక్విజిట్)** *a.* 1) required beforehand, ముందుగా కావలసిన. –*n.* 2) something required beforehand, పూర్వాకాంక్షితం.

**prerog'ative,** **(ప్రిరోగేటివ్)** *n.* 1) privilege, right, విశేషాధికారం, ఆధిక్యం. 2) a right or privilege that nobody else has, ఇతరులకెవ్వరికిని లేని ప్రత్యేక హక్కు లేక మినహాయింపు. 3) a special superiority of right or privilege, such as may derive from an official position or office, precedence, అధికారిక హోదాలేక హక్కు వలన సంక్రమించిన ప్రత్యేక హోదా.

**pre'sage,** **(ప్రిసేజ్)** *n.* 1) a sign felt as a warning, omen, token, sign, ముందు సూచన, శకునం. 2) a feeling that something is about to happen; presentiment, foreboding, fore knowledge, ముందుగా మనస్సునకు తెలియుట. –*vt.* 3) to give warning of, predict, ముందుగా సూచించు.

**pre-sage'ment,** **(ప్రిసేజ్‌మెంట్)** *n.* ముందుసూచన.

**presbyo'pia,** **(ప్రెస్‌బైయోపియా)** *n.* a condition of the eye occurring in middle and old age, in which only distant objects may be seen distinctly, unless glasses with corrective lenses are worn, చత్వారం.

**pre-science,** **(ప్రిసైన్స్)** *n.* foresight, knowledge of things before they exist or happen; foreknowledge, foresight, రాబోవు దానిని ముందుగా తెలిసికొనుట.

**pre'scient, pre'scious,** **(ప్రెసియంట్, ప్రెసియస్)** knowing beforehand, foreseeing, భవిష్యదానం గల.

**pre-scribe,** ★★ **(ప్రిస్క్రయిబ్)** *vt. & vi.* 1) to lay down as a rule to be followed, order, direct, ఆజ్ఞాపించు, నియమించు. 2) direct, order, విధించు. 3) to order as medicine or treatment, ముందు నిర్ణయించు, ఔషధం లేక ప్రవర్తనను ఆజ్ఞాపించు. 4) (Law) to make invalid or outlawed because of the passage of time, ముందుగా విలువలేనిదానిగా లేక బహిష్కరించిన దానిగాచేయు. – *vi.* 5) to give medical advice; issue a prescription, వైద్య సలహా ఇచ్చు. 6) (Law) to claim a right or title to something by virtue of long use and enjoyment of it, చాలా కాలం నుంచి ఉపయోగంవలన వైద్య సలహాకోరు. 7) to give medical advice, issue a prescription, వైద్య సలహా ఇచ్చి ఔషధాలను నిర్ణయించు.

**pre'script,** **(ప్రిస్క్రిప్ట్)** *a.* 1) direction, ఆజ్ఞాపింపబడిన. –*n.* 2) order, ఆజ్ఞ. 3) prescribing medicine, ఔషధం నిర్ణయించుట.

**pre-scrip'tion,** ★ **(ప్రిస్క్రిప్షన్)** *n.* 1) the act of prescribing, direction, ఆజ్ఞ, విధి. 2) a written direction or order given by a doctor or dentist for preparing and using a medicine, ఔషధ నిర్ణయం, ఔషధయోగం. 3) the medicine, ఔషధం. 4) (Law) possession or use of a thing long enough to give a right or title to it, ఒక వస్తువును చాలాకాలం వాడి దానికి పేరు ఇచ్చు హక్కును పొందు. 5) the right or title so established, చాలా కాలం వాడుటచేత దానికి ఇచ్చిన పేరు. 6) a limitation of the time within which a claim may be made or an action brought, ఒక పనిని చేయుటకు లేక ఒక హక్కును స్థిరీకరించుకొనుటకు ఉండు కాల వ్యవధి.

**pre-scrip'tive,** **(ప్రిస్క్రిప్టివ్)** *a.* 1) prescribing, చిరకాల భుక్తమైన, చిరకాలానుభవసిద్ధమైన. 2) depending on legal prescription, న్యాయసంబంధ ఆదేశములపై ఆధారపడిన. 3) established by long use or custom, దీర్ఘ కాలం అలవాటువలన ఏర్పడిన.

**pres'ence,** ★★★ **(ప్రెజెన్స్)** *n.* 1) the fact or condition of being present in a place, being at hand, ఉనికి,హాజరు. 2) bearing, mien, సమక్షం, సన్నిధి, సముఖం, ఆస్థానం, కనబడురీతి. 3) the place where a person is, ఉండిన స్థితి. 4) formal attendance upon a person of very high rank, ఉన్నత స్థితిలో ఉన్న వ్యక్తి యొక్క సంప్రదాయ ఉనికి. 5) something present, especially a ghost, spirit, or the like, సంసిద్ధమై ఉన్న దయ్యం, రాక్షసుడు వంటివి. 6) a living person, especially one of very high rank, బ్రతికి ఉన్న వ్యక్తి. 7) an assembly, especially of people of high rank, company, గొప్ప హోదాగల వ్యక్తుల సమూహం. 8) P. of mind = ధైర్యం, సమయస్ఫూర్తి.

**pres'ence-cham'ber,** **(ప్రెజెన్స్‌చాంబర్)** *n.* the room in which a king or some very important person receives guests, గొప్పవారి ఆస్థానం – కొలువు కూటం.

**pres'ent,** ★★★ **(ప్రెజెంట్)** *a.* 1) being within reach, ఉన్న, హాజరుగానున్న, సమక్షమందున్న. 2) current. at this time; being or occurring now; current, ఇప్పటి, వర్తమానపు, ప్రస్తుతపు. 3) (Grammar) of or expressing the present tense, వర్తమాన కాలం. 4) attentive, శ్రద్ధగా ఉన్న. 5) having presence of mind, self-possessed, సమయస్ఫూర్తిగల. 6) prompt to act, ready, వెను వెంటనే. 7) immediate, తీసుకొనుటకు సంసిద్ధునిగా ఉండు. 8) P. tense = వర్తమాన కాలం. –*n.* 9) the present tense, ఇప్పటి కాలం, వర్తమాన కాలం. 10) the time being, ప్రస్తుతం.

11) gift, బహుమతి, ఈనాం, కట్నం. 12) At p. = ఇప్పుడు. *–vt.* 13) show, offer to view, ఎదుట బెట్టు, చూపు. ఇచ్చు, 14) give, submit, సమర్పించు. బహుమానంగా ఇచ్చు.(with the refl.pron). be p., హాజరు. 15) P. arms = గౌరవార్థం తుపాకులను ముందుకు నిలువబెట్టుకొను.

**pres'entation,** ★★★ **(ప్రెజెంటేషన్)** *n.* 1) showing, కనబరచుట. 2) the act of giving; delivering, బహుమాన మిచ్చుట. 3) the gift that is presented, బహుమతి ఇచ్చుట. 4) the act of bringing forward, offering to be considered, ముందుకు తెచ్చి చూపుట. 5) an offering to be seen; exhibition; showing, సమర్పించబోవుట. 6) a formal introduction, అలవాటుగా చేయు పరిచయం. 7) the act or right of presenting a clergyman to the bishop as a candidate for a benefice, మత విధానం కోసం ఒక మత బోధకుడు ఒక వ్యక్తిని బిషప్‌కు సమర్పించుట. 8) the presenting of a bill, draft, note, or other commercial obligation, as for payment or acceptance, ఒక బిల్లు, నోటు లేక ఇతర వ్యాపార సంబంధ కాగితములను అంగీకారం కోసం పంపుట. 9) the position taken by the foetus during labor, ప్రసవవేదన పడునపుడు పిండం తీసుకొను స్థితి. 10) (Psychology) an idea, cognition, ఒక భావం, ఆలోచన.

**pre-sen'timent,** **(ప్రెజెంటిమెంట్)** *n.* a feeling or impression that something, especially something evil, is about to happen; vague sense of approaching misfortune; foreboding, రాబోవు శుభాశుభాలను గురించి మనసుకు తట్టెడు శంక లేక అనుమానం.

**pres'ently,** **(ప్రెజెంట్లీ)** *adv.* 1) before long; soon, తక్షణమే, తోడుతనే. 2) at the present time, at this time, now, at once, ప్రస్తుతం, అప్పుడే, ఆ సమయంలోనే, వెను వెంటనే. 3) before long, కొద్ది సేపులోనే.

**present-ment,** **(ప్రెజెంట్‌మెంట్)** *n.* 1) the action of bringing forward, offering to be considered, giving, కనబరచుట, ఇచ్చుట. 2) a showing, offering to be seen, చూపు, చూపించు. 3) something brought forward or shown, ముందుకు తెచ్చు లేదా చూపు. 4) a representation on the stage or by a portrait, ఒక చిత్రం ద్వారా లేక రంగస్థలంపై వ్యక్తీకరణ. 5) a statement by a grand jury of an offense from their own knowledge, ఒక నేరమును గురించి తమ ఎరుక నుంచి తెలిపిన అభిప్రాయం.

**preserv-able,** **(ప్రిజర్వబల్)** *a.* that can be preserved, జాగ్రత్త పెట్టదగిన, కాపాడదగిన.

**pres'er-vation,** ★ **(ప్రిజర్వేషన్)** *n.* 1) keeping safe, జాగ్రత్తపెట్టుట, భద్రపరచుట, కాపాడుట, రక్షించుట. 2) safety, security, the fact or condition of being preserved, being kept safe, భద్రంగా పెట్టుబడి యుండుట.

**pre-serv'ative, pre-serv'atory,** **(ప్రిజర్వేటివ్)** *a.* 1) that preserves, జాగ్రత్తపెట్టునట్టి, రక్షకమైన. కాపాడునట్టి, రక్షక పదార్థం. *–n.* 2) any substance that will prevent decay or injury, కాపు, రక్షకమైనది, కాపాడునది, రక్షణ సాధనం.

**pre-serve,** ★★★ **(ప్రిజర్వ్)** *vt.* 1) to keep from harm or change, keep safe, protect, జాగ్రత్తపెట్టు, కాపాడు, భద్రపరచు. 2) protect, guard, రక్షించు. 3) to prepare (food) to keep it from spoiling. Boiling with sugar, salting, smoking, and pickling are different ways of preserving food, ఉప్పు, పంచదార మొదలగునవి వేసి చెడిపోకుండ ఉంచు. 4) to keep up, maintain, కాపాడు, అట్టిపెట్టు. 5) to keep from spoiling, చెడిపోకుండా కాపాడు. 6) to protect (game or fish) for personal use, రక్షించు. 7) to keep alive, బ్రతికి ఉండు. *–n.* 8) a place where wild animals, fish, or trees and plants are protected, కుళ్ళిపోకుండ ఉప్పు, పంచదార, తేనె మొ. వానిలో పెట్టబడిన పండ్లు మొ. పదార్థాలు; అడవి జంతువులు, చేపలు లేక చెట్లు రక్షించెడి స్థలం.

**pre-serv'er,** **(ప్రిజర్వ(ర్))** *n.* 1) a person or thing that saves and protects from danger, కాపాడువాడు, రక్షించెడి సాధనం. 2) that which is preserved, రక్షకం. 3) one who makes condiments, ఉరుగాయలు చేయువాడు.

**pre-side',** **(ప్రిసైడ్)** *vt.* 1) exercise superintendence, watch (over), ముఖ్యుడుగా నుండు, పై విమర్శన చేయు. 2) to hold the place of authority, have charge of a meeting, అధికారంలో పర్యవేక్షించు. 3) to have authority; have control, అధికార స్థానం వహించి ఆతిథ్యం ఇచ్చు. 4) to serve as hostess; receive and entertain guests, ఆతిథ్యం ఇచ్చు స్త్రీగా వ్యవహరించు.

**pres'idence, pre's'idency,** ★ **(ప్రెజిడెన్స్,ప్రెజిడెన్సీ)** *n.* 1) the act or function of presiding, అధ్యక్షత. 2) the office of president, అధ్యక్ష పదవి. 3) presidentship, అధిష్ఠానం. 4) control and care, అధికారం, పై విచారణ. రాజ్యభాగం.

**pres'ident,** ★★★ **(ప్రెజిడెన్ట్)** *n.* 1) chairman, అధ్యక్షుడు, అగ్రాసనాధిపతి, ప్రధానాధికారి. 2) the chief officer of a company, corporation, college, society, or club, వ్యాపార సంస్థ యొక్క ముఖ్య పదవి. 3) the highest executive officer of a republic, దేశాధ్యక్షుడు. 4) the chief of state in a republic with a parliamentary government which is headed by a prime minister, ప్రధాని ప్రభుత్వ అధిపతిగా ఉన్న ప్రజాస్వామ్య దేశం యొక్క అధ్యక్షుడు. 5) the presiding officer of a city council or other governmental body, నగర పాలిక సంఘ అధ్యక్షుడు. 6) a person who presides at a

meeting or assembly; chairman, సభాధ్యక్షుడు, సభాధిపతి. 7) the highest executive officer and chief of state of the United States, అమెరికా సంయుక్త రాష్ట్రముల దేశాధ్యక్షుడు.

**pres'iden'tial,** ★★ **(ప్రెజిడెన్షియల్)** *a.* of or having to do with a president or presidency, అధ్యక్షుని సం., అధ్యక్షుడైన.

**pres'identship,** **(ప్రెజిడెన్ట్‌షిప్)** *n.* 1) the office or function of a president, అధ్యక్షత. 2) presidency, అగ్రాసనాధిపత్యం. 3) the term of office of a president, అధ్యక్ష పదవీకాలం.

**pre-sig'nify,** **(ప్రెజిగ్నిఫై)** *vt.* to signify beforehand, foreshow, రాబోవు దానిని తెలుపు.


press

**press,** ★★★ **(ప్రెస్)** *vt.* 1) squeeze, force, అణచు, నొక్కు, అదుము. 2) to use force or weight steadily against; push with steady force; push, ముందుకు త్రోయు. 3) constrain, compel, బలవంతంచేయు, నిర్బంధం చేయు. 4) enforce, అమలులోనికి తెచ్చు. 5) to make smooth, flatten, మెత్తగా చేయు, చదునుచేయు. 6) to clasp, కరచుకొను. 7) hug, కౌగలించుకొను. 8) to move by pushing steadily (up, down, or against), పైకి క్రిందకు ఎదురుగా ఊపు. 8) to give a desired shape, texture, or condition to by pressure, అనుకున్న ఆకారం, రూపం, స్థితిని వత్తుటచే కలిగించు. 9) to urge onward, cause to hurry, బలవంతం చేయు, తొందరపెట్టు. 10) to keep asking (somebody) earnestly, entreat, తరచుగా మనవిచేయుచుండు. 11) to lay stress upon, insist on, ఉంచు. 12) to constrain, compel, force, బలవంతపెట్టు, నొక్కిపెట్టు, అదుము. 13) to urge for acceptance, అంగీకారం కొరకు బలవంతం చేయు. 14) to weigh heavily upon (the mind or conscience of a person), మనస్సు లేక అంతరంగంపై ఒత్తిడి తెచ్చు. 15) (in weight lifting) to lift (a bar) in the press, బరువులు ఎత్తు పందెములో బరువును పైకెత్తు. *–vi.* 16) to use force steadily, bear onward forcibly, బలవంతంగా త్రోవచేసి పోవు. 17) crowd, throng, గుంపుకూడు. 18) to push ahead with eagerness or haste; keep on pushing one's way, urge with importunity, ఆతురపడు, అవసరపడు. 19) act on the brain with moral force, మనసుకు గట్టిగా తగులు. 20) to crowd, throng, గుమికూడు, గుంపు ఏర్పడు. 21) to iron clothes, బట్టలను ఇస్త్రీచేయు. 22) to ask insistently, refer to something often and with emphasis, బలవంతంచేసి అడుగు. 23) to harass, oppress, trouble, పీడించు, అణచి వేయు, బాధపెట్టు. 24) to be urgent, demand prompt attention, తొందర చేయు, తగిన శ్రద్ధకై బలవంతం చేయు. *–n.* 25) a machine for pressing, compressing, squeezing or stamping, నొక్కు యంత్రం. 26) a machine for printing, printing press, అచ్చు యంత్రం. 27) printing, అచ్చు వేయుట. 28) printed publications, ప్రచురింప బడిన గ్రంథాలు. 29) newspapers, వార్తాపత్రికలు. 30) pressure of work, పని ఒత్తిడి. 31) crowd, throng, గుంపు, సమూహం. 32) the act or fact of pressing, pressure, push, force, నొక్కుట. 33) a pressed condition, నొక్కి ఉన్న స్థితి. 34) any one of various instruments or machines for exerting pressure, పీడనం కలిగించు యంత్రాలు. 35) an establishment for printing books, a newspaper, or the like, పుస్తకాలు మొదలగునవి అచ్చువేయు సంస్థ. 36) the process or art of printing, అచ్చువేయుట. 37) the business of printing newspapers and magazines, వార్తాపత్రికలు, పత్రికలు అచ్చువేయు వ్యాపారం. 38) newspapers and magazines and those who write for them, వార్తాపత్రికలు, వారపత్రికలు వాటికి వ్రాయువారు కలసిన పేరు. 39) notice given in newspapers or magazines, వార్తాపత్రికలలో వచ్చు గమనికలు, లేక నోటీసులు. 40) the act of pressing forward or together; crowding, ముందు త్రోసుకొనిపోవుట, గుంపుగూడుట. 41) urgency, hurry, తొందర, ఆత్రుత. 42) the lifting of a bar off the floor to the chest, holding it there a few seconds, and then putting it up over the head, బరువుల నెత్తు పందెంలో పైకెత్తి గుండెల దగ్గర పెట్టుకొని, తరువాత పైకెత్తి దించుట.

**pressing,** **(ప్రెసింగ్)** *a.* 1) requiring immediate action or attention; urgent, అవసరమైన. 2) exacting, బలవంతమైన. *–n.* 3) a phonograph record, ఒక ఫోనోగ్రాపు రికార్డు.

**press'ingly,** **(ప్రెసింగ్లి)** *adv.* 1) requiring immediate action or attention,, urgent, urgently, అవసరంగా, అగత్యంగా. 2) exactingly, బలవంతంగా.

**press'man,** **(ప్రెస్‌మన్)** *n.* a man who operates or has charge of a printing press, అచ్చువేయువాడు.

**pres'sure,** ★★★ **(ప్రెష(ర్))** *n.* 1) the continued action of a weight or force, నొక్కుడు, అదుముడు, బలం, శక్తి. 2) the force per unit of area, అణచుట, ప్రమాణ వైశాల్యమునకుగల పీడనం. 3) pressing, నొక్కుట. 4) urgency, అవసరం. 5) distress, తొందర, బాధ, కష్టం. 6) High p. = అధికపీడనం, 7) Low p. = అల్పపీడనం. 8) Partial p. = అంశికపీడనం. 9) Standard p. = ప్రమాణ పీడనం.

**presti-digita'tion,** **(ప్రెస్టిడిజిటేషన్)** *n.* 1) skill and quickness in moving the hands, హస్తలాఘవం. 2) slaight of hand, చేతిని కట్టు. 3) the tricks or skill of a modern magician, juggling, ఆధునిక ఇంద్రజాలకుని నైపుణ్యం.

**pres'tige,** (ప్రెస్టిజ్) *n.* 1) reputation, influence, or distinction based on what is known of one's abilities, achievements, opportunities, or associations, గొప్పతనం. 2) credit, గౌరవం. 3) name, మానం.

**pres'to,** (ప్రెస్టో) *adv.* 1) very quickly (used especially as a musical direction), శీఘ్రంగా. –*a.* 2) (music) very quick, చాలా వేగవంతంగా, ద్రుతగతి. 3) sudden, అకస్మాత్తైన. 4) quick, త్వరగా.

**pre-sum'able,** (ప్రిజూమబల్) *a.* that can be presumed or taken for granted, probable, likely, అనుకొనదగిన, నమ్మదగిన.

**pre-sume',** (ప్రిజూమ్) ★ *vt.*1) to take for granted without proving; assume, అనుకొను. 2) suppose to be true, తలచు. 3) to take upon oneself, venture, స్వీకరించు. dare. –*vi.* 4) to take something for granted; assume, believe, అనుకొను, తలచుకొను, నమ్ము. 5) behave arrogantly, గర్వంతో నడచుకొను, అహంకరించు. 6) to take an unfair advantage (on, upon), అవాంఛనీయ లాభమును పొందుట. 7) to act with improper boldness, take liberties, సరికాని సాహసంతో ప్రవర్తించు అసమంజసమైన స్వేచ్ఛను తీసుకొను.

**presuming,** (ప్రెజూమింగ్) *a.* arrogant, అహంకారంతో ప్రవర్తించెడు.

**pre-sump'tion,** (ప్రిజమ్షన్) *n.* 1) presuming, బహుశః అవునని నమ్ముట, నమ్మకం, నమ్మబడిన విషయం లేక సంగతి. 2) arrogance, గర్వం, అహంకారం. 3) unpleasant boldness, అవాంఛనీయ ధైర్యం. 4) a thing taken for granted, assumption, supposition, జరిగిపోయినట్లుగా ఊహించుకొను. 5) a cause or reason for presuming, probability, ఒక విషయం అయిందనే భావనకు ఒక హేతువు. 6) the act of presuming, ఊహించుకొనుట.

**pre-sump'tive,** (ప్రిజమ్టివ్) 1) based on likelihood, presumed, probable, ఊహింపబడిన. 2) giving ground for presumption or belief, ఊహకు లేక నమ్మటానికి అవకాశం కల్పించు.

**pre-sump'tuous,** (ప్రిజమ్ష్యుఅస్) 1) acting without permission or right, too bold, forward, daring too much, audacious, గర్వంగల, అహంకారంగల. 2) overconfident, అతిధైర్యం (నమ్మకం) గల.

**pre'sup-pose,** (ప్రీసపోజ్) *vt.*1) to take for granted in advance, assume beforehand, suppose beforehand, ముందుగా ఊహించు లేక తలచు. 2) to require as a condition, imply, ఒక షరతుగా కావాలనుకొను.

**pre-sup'posi'tion,** (ప్రీసపోజిషన్) *n.* 1) the action of presupposing, ముందుగా ఊహించుట, పూర్వభావన. 2) the thing presupposed, ముందుగా ఊహించుకొనిన విషయం.

**pre-tence** (ప్రిటెన్స్) *n.* 1) Pretense, make-believe, pretending, నమ్మించుట. 2) a false appearance; a false claim, కపట ప్రదర్శన. 3) a showing off, display, తప్పుడు హక్కును ప్రకటించుట, ప్రదర్శన. 4) anything done to show off, ప్రదర్శనకోసం చేసినది.

**pre-tend',** ★★ (ప్రిటెండ్) *vt.*& *vi.* 1) to claim falsely, నటించు, కపటంగా ప్రవర్తించు, టక్కుచేయు. 2) feign, affect, వేషంవేసికొను. 3) to claim, తనకుహక్కు కలదని (అబద్ధంగా) వాదించు. 4) to make believe, నమ్మించు. 5) to venture, attempt, presume, ధైర్యంతో చేయు.

**pretend'ed,** (ప్రిటెండెడ్) *a.*1) false, unreal, claimed falsely; asserted falsely, నటింపబడిన, నటింపు, తెచ్చి కోలు. 2) fictitious, కల్పితమైన. 3) counterfeit, నకిలీ. 4) feigned, కల్పించబడిన. 4) P. ascetic = మిథ్యాతాపసి. 5) P. learning = కపటవిజ్ఞానం.

**pretender,** (ప్రిటెండర్) *n.* 1) a person who pretends, నటించువాడు, కపటి. 2) hypocrite, టక్కు చేయువాడు. 3) a person who lays claim, especially falsely, to a title or throne, తనకు హక్కు కలదని అబద్ధంగా వాదించువాడు. 4) P. of religion = ధార్మిక వేషధారి.

**pretending,** (ప్రిటెండింగ్) *a.* మాయవేషం వేసికొనిన, నటించెడు.

**pre-ten'sion,** (ప్రిటెన్షన్) *n.* 1) a claim, false appearance, నటింపు, టక్కు, వ్యాజం. 2) claiming falsely, అబద్ధమైన హక్కు కొరకు వాదం. 3) boast, దంబం, బడాయి. 4) the action of putting forward a claim, laying claim to, demand, ఒక విషయాన్ని హక్కుగా ముందుకు తెచ్చు. 5) a doing things for show or to make a fine appearance, showy display, ఆడంబరం కోసం చేసే ప్రదర్శన. 6) an intention, design, aim, కోరిక, కృత్రిమ ఆలోచన, లక్ష్యం.

**pre-ten'tious,** (ప్రిటెన్షియస్) *a.* 1) making claims to excellence or importance, assuming, conceited, గర్వంగల, అహంకారంగల, దంబములు చెప్పు కొనెడు. 2) doing things for show or to make a fine appearance, show, ostentatious, ఆడంబరం కోసం ప్రదర్శనగాచేయుట.

**pret'erit, pret'erite,** (ప్రెటరైట్) *a.* 1) expressing past time, కడచిన, భూతకాలపు. –*n.* (grammar) a tense (preterit tense) or verb form that expresses occurrence in the past; past tense. Eg. Obeyed is the preterit of obey; spoke, of speak; and saw, of see, భూతకాలం.

**preter-mit',** (ప్రెటర్మిట్) *vt.* 1) to leave out or leave undone, omit, విడిచిపెట్టు, వదలిపెట్టు. 2) to let pass without notice, overlook intentionally, గమనించకుండా దాటిపోనిచ్చు. 3) to leave off for a time; interrupt or suspend, కొద్దిసేపు విడిచిపెట్టు.

**pre'ter-nat'ural,** **(ప్రిటర్‌న్యాచురల్)** *a.* 1) out of the ordinary course of nature, abnormal, exceptional, unusual, uncommon, అస్వాభావికమైన, విపరీతమైన. 2) due to something above or beyond nature, supernatural, స్వాభావికంకాని, అతీంద్రియ శక్తివలన.

**preter-nup'tial,** **(ప్రిటర్‌నప్షల్)** *a.* committing adultery, adulterous, వ్యభిచరించెడు.

**pre'ter-per'fect,** **(ప్రిటర్‌పర్‌ఫెక్ట్)** *a.* అనద్యతనభూతమైన.

**pre'text,** **(ప్రీటెక్స్ట్)** *n.* 1) pretence, excuse, a false reason concealing the real reason, మిష, నెపం, వ్యాజం, వంక, సాకు. 2) misleading excuse, pretense, తప్పుదారి పట్టించే సాకు.

**pret'tily,** **(ప్రెటిలి)** *adv.* 1) in a pretty manner, pleasingly, gracefully, nicely, సొగసుగా, ముచ్చటగా. 2) handsomely, ముద్దుగా, మనోహరంగా.

**pret'tiness',** **(ప్రెటినెస్)** *n.* 1) the condition or quality of being pretty, pleasing appearance, handsomeness, సొగసు, సొంపు, ముద్దు, శృంగారత. 2) a pretty thing or person, generally suggesting triteness, సొగసైన వస్తువు లేక వ్యక్తి.

**pret'ty,** ★★★ **(ప్రెటి)** *a.* 1) pleasing, handsome, elegant, ముచ్చటైన, సొగసైన, ముద్దైన. 2) not at all pleasing, అంతగా ఇంపు కలిగించని. 3) considerable in amount or extent, పరిమాణంలోగానీ, ఆకారంలోగానీ పరిగణింపదగిన. 4) fair, fine, nice, అందమైన, చక్కని. 5) too dainty or delicate, foppish, ఎక్కువ సున్నితం, నాజూకుగల. 6) brave, bold, fine, ధైర్యం గల. *–adv.* 7) moderately, కొంతమట్టుకు, కొంచెం. 8) a pretty person or thing, అందమైన వ్యక్తి లేకవస్తువు.

***synonyms :*** attractive, charming, lovely.
***antonyms :*** repelling, tasteless, ugly.

**pre-vail',** ★ **(ప్రివైల్)** *vi.* 1) to exist in many places, be in general use, be current, వ్యాపించి యుండు. 2) to be the most usual or strongest, obtain, సాధారణంగా ఉండు. 3) triumph, గెలుచు. 4) P. upon = సమ్మతింపజేయు, induce.

**pre-vail'ing,** ★ **(ప్రివైలింగ్)** *a.* 1) in general use, common, current, వ్యాపించియున్న, సాధారణంగా నున్న. 2) powerful, current, ప్రబలమైన, చెల్లెడు. 3) that prevails, having superior force or influence, victorious, జరిగెడు, ఉన్నట్టి.

**prev'alence, prev'alency,** ★ **(ప్రివలెన్స్, ప్రివలెన్సీ)** *n.* 1) widespread occurrence; general use, వ్యాపించియుండుట. 2) current, సాధారణంగా నుండుట. 3) superior strength, ప్రాబల్యత.

**prev'alent,** **(ప్రివలంట్)** *a.* 1) widespread, general, వ్యాపించియున్న, విస్తారంగా నున్న. 2) successful, predominant, ప్రబలమైన, బలంనందు మించెడు.

**pre-var'icate,** **(ప్రెవ్యారికేట్)** *vi.* 1) to turn aside from the truth in speech or action, lie, ముందువెనుక లాడు, సందిగ్ధంగా చెప్పు. 2) evade, equivocate, shuffle, quibble, నిజం చెప్పక తప్పించుకొను, రెండర్థములగునట్లు చెప్పు.

**pre-varica'tion,** **(ప్రెవ్యారికేషన్)** *n.* 1) the act of prevaricating; turning aside from the truth, lie, రెండర్థములగునట్లు చెప్పుట, నిజం చెప్పుటను తప్పించు కొనుట. 2) shuffling, quibbling, evasion, వ్యపదేశం, వక్రోక్తి.

**pre-var'i-cator,** **(ప్రెవ్యారికేటర్)** *n.* a person who turns aside from the truth in speech or action, ఛద్మవాది, సందిగ్ధంగా చెప్పువాడు.

**pre-ven'ient,** **(ప్రివెనియంట్)** *a.* coming before, ముందుగాపోయెడు.

**pre-ven't,** **(ప్రివెంట్)** *vt.* 1) to stop or keep (from), ఆటంకపరచు, అడ్డంచేయు. 2) hinder, stop, ఆవు, నిలుపు. 3) to keep from happening, జరగకుండ అడ్డుకొను. 4) to come before, go before, do before, ముందుగా వచ్చు, ఆపు, నిరోధించు.

**pre-ven'tion,** ★★ **(ప్రివెన్షన్)** *n.* 1) obstruction, ఆటంకపెట్టుట. 2) obstacle, the action of preventing, ఆటంకం, అడ్డం.

**pre-ven'tive,** **(ప్రివెంటివ్)** *a.* 1) that prevents or hinders, ఆటంకపెట్టెడు. 2) obviating, రాకుండజేసెడు. *–n.* 3) something that prevents, ఆటంకహేతువు. 4) medicine which prevents disease, రోగం రాకుండ ముందుగా పుచ్చుకొనెడు ఔషధం. 5) precautionary measure, ఏదేని కలుగకుండ ఆపెడు ముందుజాగ్రత్త కొరకు చేసెడుపని (సాధనం) లేక ఉపాయం.

**pre'vious,** ★★★ **(ప్రీవియస్)** *a.* 1) coming or going before, that came before, earlier, prior, foregoing, ముందరి, పూర్వపు. 2) quick, hasty, premature, త్వరగా, తొందరపాటుతో.

**pre-viously,** ★★★ **(ప్రీవియస్‌లి)** *adv.* at a previous time, before, ముందుగా, ముందర.

**previ'sion,** **(ప్రీవిజన్)** *n.* 1) foresight, foreknowledge, భవిష్యత్‌జ్ఞానం, భావిని రూపణం. 2) a prophetic vision or perception, భవిష్యదృష్టి లేక జ్ఞానం.

**pre-warn',** **(ప్రీవార్న్)** *vt.* to warn somebody in advance than required, ముందుజాగ్రత్త చెప్పు.

**prey,** ★★ **(ప్రే)** *n.* 1) that which is seized to be devoured, బలాత్కారంగా పట్టుకొనబడినది. 2) victim, ఎర. 3) food, ఆహారం. 4) booty, spoil, కొల్లగొట్టబడినది. 5) any animal or animals hunted or seized for food by another animal, ఒక జంతువు చేత వేటాడబడిన ఇంకొక జంతువు. 6) the habit of hunting and killing other animals for food, ఇతర జంతువులకు ఆహారం కొరకు

వేటాడు అలవాటు. 7) a person or thing injured, victim, గాయపబడిన వ్యక్తి లేక ఇతరం. 8) A beast of p. = ఇతర జంతువులను చంపితిను జంతువు. –*vt.* 9) ravage, కొల్లగొట్టు. 10) cause to waste, కృశింప జేయు. 11) to rob, plunder, కొల్లగొట్టు, దోపిడీ చేయు. 12) to do harm, be a strain upon, injure, irritate, హానికలిగించు, గాయపరచు, రెచ్చగొట్టు. 13) P. on or upon = చంపి తిను.

**pria'pus,** **(ప్రియాపస్)** *n.* 1) an ancient deity personifying male generative power, రతిదేవత, ప్రజాపతి. 2) the Greek and Roman God of procreation. He protected gardens, vineyards, and flocks, గ్రీకుల, రోమన్‌ల సృష్టిదేవుడు.

**price,** ★★★ **(ప్రైస్)** *n.* 1) the amount for which a thing is sold or can be bought, cost to the buyer, cost, క్రయం. 2) reward, a reward offered for the capture of a person alive or dead, పారితోషికం. 3) what must be given, done, or undergone to obtain a thing; amount paid for any result, ఒక వస్తువును పొందుటకు చేయవలసినది, ఇవ్వవలసినది అయిన ధర, వెల. 4) value, worth, విలువ, ధర. 5) money or other consideration for which a person's support or consent may be obtained, ఒక వ్యక్తి యొక్క అనుమతి కొరకు చెల్లించవలసిన ధనం లేక ఇతరం. –*vt.* 6) to put a price on, set a price on, వెలకట్టు. 7) to ask the price of; find out the price of, ధర, అడుగు, వెల కనుక్కొను.

> **Note :** *Price, charge, cost* mean the amount asked or paid for.
> *Price* suggests the actual rate at which the exchange takes place. (eg: *I bought it at a price of Rs. 1,000/-*) *Charge* is the amount demanded for a service. (eg : *transport charge*)
> *Cost* suggests the amount spent for the production of a thing and a service. (eg : *On the whole it costs me Rs. 1,500/- considering transport, repair etc.,*)

**priced,** **(ప్రైస్డ్)** *a.* valued, (ఒక) వెలగల.

**price'less,** **(ప్రయిస్‌లెస్)** *a.* 1) beyond price, extremely valuable, అమూల్యమైన, వెలలేని, వెలపెట్ట నలవికాని. 2) useless, పనికిమాలిన. 3) very amusing or absurd, delightful, చాలా వింత కలిగించే, అసంగతమైన లేక సంతోషం కలిగించే.

**prick,** **(ప్రిక్)** *vt.* 1) pierce, a pain like that made with a sharp point, గ్రుచ్చు, పొడుచు. 2) pain, నొప్పించు. 3) puncture, a little hole or mark made by a sharp point; puncture, కన్నం చేయు. 4) erect, నిక్కబొడుచు. 5) spur, సవారి చేయునప్పుడు గుర్రం ప్రక్కలో తన్ను. –*vt.* 6) to ferment, పుల్లనగు. 7) to ride a horse, గుర్రంపై పోవు, 8) to make a little hole in with a sharp point, సూది అయిన వస్తువుతో సన్నని బెజ్జంచేయు. 9) to mark with a sharp point, వాడిమొనతో గుర్తుపెట్టు. 10) to cause sharp pain to, తీవ్ర బాధను కలిగించు. 11) to raise or erect, పైకి లేపు లేక నిగుడుకొను. 12) to transplant (seedlings), తిరిగినాటు (నారును). 13) to shoe (a horse) improperly, by driving a nail into the quick, చెప్పుతో తన్ను (గుఱ్ఱమును). –*n.* 14) a sharp-pointed thing, a thorn, a prickle, వాడియైనది గ్రుచ్చుకొనునది. 15) pain, నొప్పి. 16) remorse, పశ్చాత్తాపం. 17) a mark made by pricking, గంటు. 18) a puncture, రంధ్రం. 19) a little hole or mark made by a sharp point; puncture, చిన్న రంధ్రం లేక వాడిమొనతో చేసినగుర్తు. 20) a pricking; a pain like that made with a sharp point, సూదిమొన గలదానితో గుచ్చి బాధ కలిగించు. గుచ్చుకొను లేక లాగినట్లు బాధకలుగు (ఎద్దులకు ముల్లుకర్రవలె), 21) that which pricks or pierces, such as a goad for oxen; ఒక విషయమును తీవ్రంగా బాధించు. 22) stinging compunction, remorse, మనస్సులో శల్యంవలె బాధపెట్టు.

**prick'er,** **(ప్రిక(ర్))** *n.* 1) a person or thing that pricks, an article to prick, గ్రుచ్చుటకు వాడియైన సాధనం. 2) any sharp-pointed instrument, వాడిమొనగల వస్తువు. 3) riding, గుర్రపుసవారు. 4) a horseman, గుర్రపురౌతు.

**pric'kle,** **(ప్రికల్)** *n.* 1) a small, sharp point, thorn, spine, a thorn, చిన్నముల్లు లేక సూదివంటిది. 2) (Botany) a sharp point growing from the bark of a plant like a thorn but able to be peeled off, చెట్టుయొక్క బెరడు నుండి పెరుగు సూది అయిన భాగం లేక ముల్లు. 3) a prickly or smarting sensation, గ్రుచ్చుకొన్న నెప్పి.

**prick'ly,** **(ప్రిక్లీ)** *a.* 1) having many sharp points or thorns, full of thorns, ముళ్ళుగల. 2) stinging, sharp and stinging, smarting, itching, గ్రుచ్చుకొనెడు, నొచ్చెడు. 3) hard to deal with, నిర్వహించలేని, సహించలేని.

**prickly-heat,** **(ప్రిక్లీహీట్)** *n.* a red, itching rash on the skin, caused by inflammation of the sweat glands, miliaria, చెమటకాయలు.

**prickly'pear,** **(ప్రిక్లీపేర్)** *n.* 1) the round or pear-shaped fruit of a certain kind of cactus. The kinds that are good to eat are called tunas and are raised as food for people and livestock, నాగజెముడు అను చెట్టు. 2) any cactus that it grows on; Indian fig, ముండ్ల మొక్క ఏదైనా.

**pricky,** **(ప్రికీ)** *a.* expensive, prickly, వాడియైన, సూదిగా నున్న.

**pride,** ★★ **(ప్రైయిడ్)** *n.* 1) a high opinion of one's own worth or possessions, conceit, vanity,

గర్వం, అహంకారం, అహంభావం, మదం. 2) cause of being proud, అహంకారకారణం. 3) show, ostentation, ఆడంబరం. 4) a high opinion of one's own worth or possessions,తనను గురించి తాను చాలా గొప్పగా భావించుకొనుట. 5) something that a person is proud of, గర్వంగా భావించు భావన, అహంకారం. 6) too high an opinion of oneself, conceit, గర్వం. 7) an acting as if better than others, scorn of others, haughtiness. the best part; most flourishing period, prime, తనే ఇతరులకంటె గొప్ప వాడను ఆత్మప్రత్యయం. 8) a group of lions living together, కలిసి బ్రతుకు సింహముల సమూహం. 9) splendor, pomp, ఆడంబరం, సంపద ప్రదర్శన. 10) high spirit, mettle, గొప్పగా భావించు గుణం. 11) sexual desire in a female animal, heat, జంతువులలో కలుగు ఎద, ఇతర జంతువులతో సంగమించ వలెననికోరు జంతువు యొక్క కోరిక. –*vt.* (used reflexively) indulge in pride, గర్వపడు.

***synonyms :*** boast, delight, self-respect.
***antonyms :*** humility, ignominy.

**prid'ian,** **(ప్రిడియన్)** *a.* pertaining to yesterday, నిన్నటి.

**priest,** ★★ **(ప్రీస్ట్)** *n.* 1) a clergyman or minister of a Christian church, గురువు, ఆచార్యుడు, పురోహితుడు. 2) priest, అర్చకుడు. 3) a clergyman authorized to administer the sacraments and pronounce absolution, పాపవిముక్తి కలిగించి, దైవసేవలు చేయించు మత ప్రచారకుడు. 4) a special servant of a God, who performs certain public religious acts, భగవంతునికి కొన్ని ప్రత్యేక సేవలు చేయించుట ద్వారా ప్రజల మతతత్త్వములను నిర్వర్తించు వ్యక్తి. 5) a person who has a position of leadership in some field, కొన్ని రంగాలలో నాయకుడైన వ్యక్తి.

**priest'-craft',** **(ప్రీస్ట్‌క్రాఫ్ట్)** *n.* the skills and knowledge of priests, especially when applied to worldly ends, priestly policy, మతాచార్యులు స్వప్రయోజనం కొరకు చేయు బేడిజం.

**priest'ess,** **(ప్రీస్టెస్)** *n.* a woman who serves at an altar or in sacred rites, అర్చకురాలు.

**priest'hood,** **(ప్రీస్ట్‌హుడ్)** *n.* 1) the position or rank of priest, the craft of priesthood, పౌరోహిత్యం. 2) priests, ministers, religious heads, పురోహితులు, గురువులు. 3) priests as a group, పురోహితుల లేక మతగురువుల దళం.

**priest'ly,** **(ప్రీస్ట్లీ)** *a.* 1) of or having to do with a priest, మతాచార్యుల సం. 2) like a priest, suitable for a priest, మత గురువువలె మత గురువునకు తగిన.

**priest'rid'den,** **(ప్రీస్ట్‌రిడెన్)** dominated by priests (used in an unfriendly way), పురోహితాధీనమైన.

**prig,** **(ప్రిగ్)** *n.* a person who is too particular about speech and manners, and prides himself on being better than others, గర్వి, పొగరుపోతు.

**prim,** **(ప్రిమ్)** *a.* 1) precise, neat, proper, or formal in a stiff way, సొగసైన, అతి నీటుగానుండెడు. –*vt.* 2) to form (the face or mouth) into an expression of stiff demureness, సొంపుగా ముస్తాబుచేయు, అందంగా దిద్దు. 3) to make (a person, thing, or place) prim, ఒక వ్యక్తిని అలంకరించు, ముస్తాబుచేయు. – *vi.* to draw up the mouth in an affectedly nice way.

**prima-fa'cie,** **(ప్రైమఫేసీ)** *(Lat).* 1) on the first view, చూసీచూడగానే, బాహ్య దృష్టికి. 2) before investigation, పరీక్ష చేయుటకు ముందుగా.

**primal,** **(ప్రైమల్)** *n.* of early times, first, primeval, chief, మొదటి, ప్రధానమైన.

**pri'marily,** ★★ **(ప్రైమరిలి)** *adv.* 1) originally, మొదట. 2) above all, chiefly, principally, ప్రధానంగా, ముఖ్యంగా.

**primary,** ★★★ **(ప్రైమరి)** *a.* 1) first, as in order, time, or place, original, primitive, మొదటి, ప్రథమ. 2) principal, ప్రధానమైన. 3) first in importance, chief, ముఖ్యమైన. 4) from which others have come, original, fundamental, ప్రధానమైన వ్యక్తి. 5) ( Electricity) denoting or having to do with the inducing circuit, coil, or current in an induction coil or the like, స్థావర విద్యుత్తుకు సంబంధించిన. 6) (Chemistry) characterized by the replacement of a single atom or group, ఒకే ఒక అణువు లేక సమూహమును తొలగించుట వలన కలిగిన. 7) formed by replacing a single atom or group, ఒక పరమాణువును లేక గ్రూపును తొలగించుటచే ఏర్పడిన. 8) (Geology) formed or developed directly from magma, అగ్నిపర్వత లావా వలన ఏర్పడిన లేక పరిణామము చెందిన. 9) (of suffixes) added directly to an unanalyzable root; (of tenses in certain older Indo-European languages) expressing present or future time, ప్రకృతిలోని సహజ ఖనిజములను ఉపయో గించెడి. 10) utilizing the crude products of nature as raw materials, ఒక ప్రత్యేక మూల రూపమునకు కలిగిన ఉపసర్గలు. –*n.* 11) anything that is first in order, rank, or importance, వరుస, హోదా, ప్రాముఖ్యతలో మొట్టమొదటిది. 12) an election in which members of a political party choose candidates for office, primary election, రాజకీయపార్టీ సభ్యులు ఒక అభ్యర్థిని అధికార పదవికై ఎన్నుకొను, మొదటి

ఎన్నిక. 13) a primary coil or circuit, ప్రాథమిక వలయం లేక చుట్ట. 14) a heavenly body around which another revolves, వేరొక గ్రహం తన తన చుట్టు తిరుగు ఖగోళం. 15) primary feather, (పక్షి) మొదటి ఈక.

**pri'mate, (ప్రైమేట్)** *n.* 1) archbishop, an archbishop or bishop ranking above all other bishops in a country or church province, ప్రధానాచార్యుడు. 2) any of the highest order of mammals, including human beings, apes, monkeys, and lemurs, ఏదైనా క్షీరదములలో ప్రాథమిక జాతికి చెందినట్టిది. 3) a person who is first in rank or importance, chief, leader, ముఖ్యుడు, నాయకుడు, గణ్యతలో మొదటివాడు.

**prime, ★★ (ప్రైమ్)** *a.* 1) first in rank or importance, chief, first, original, మొదటి, ప్రథమ, అది. 2) chief, ప్రధానమైన. 3) excellent, శ్రేష్ఠమైన. 4) first in time or order, primary, fundamental, original, ప్రాథమిక, ముఖ్య, అసలైన సమయంలో, వరుసలో మొదటి. 5) first in quality, first-rate, excellent, నాణ్యతలో మొదటి. 6) having no common integral divisor but 1 and the number itself. Eg. 7, 11, and 13 are prime numbers, ప్రధాన సంఖ్య, 1యును అదే సంఖ్య తప్ప వేరు కారణాంకములేని సంఖ్య. 7) having no common integral divisor but 1, ఇతర కారణాంకములేని. 8) ranking high or highest in some scale or rating system, కొలతలో మొదటి స్థానం. 9) of beef and veal, గొడ్డు మాంసమునకు సంబంధించిన. 10) P. cost = కొనుఖరీదు, పెట్టుబడి. *–n.* 11) the first part, beginning, ప్రథమ భాగం, ఆరంభం. 12) youth, నవ యౌవనం. 13) perfection, పరిపూర్ణ దశ. 14) the best part, శ్రేష్ఠ భాగం. 15) the best time, best condition, ఉత్తమ కాలం, పరిస్థితి. 16) springtime, వసంత కాలం. 16) early manhood or womanhood, youth, త్వరగా పురుషుడు లేక స్త్రీ వయసుకు వచ్చుట. 17) prime number, ప్రధాన సంఖ్య. 18) one of the equal parts into which a unit is divided, especially one of the sixty minutes in a degree, ఒకటి అనేక సమాన భాగములుగా చేయబడినప్పుడు వానిలో ఒకటి. 19) the first defensive position in fencing, ఫెన్సింగ్ అను క్రీడలో మొదటిగా కాచుకొనుట. *–vt.* 20) to prepare by putting something in or on, such as gasoline into a carburetor or cylinder, to facilitate starting the engine, తుపాకీ చెవిలో ముందువేయు. 21) to supply (a gun) with powder, especially to set off the main charge, తుపాకికి మందు ఎక్కించు. 22) to cover (a surface) with a first coat of paint, oil, or sizing, so that the finishing coat of paint will not soak in, మొదటిపూత రంగుతో ఒక వస్తువుకు పూతపూయు. 23) to equip (a person) with information, words, arguments, or the like, ఒక వ్యక్తికి సమాచారమిచ్చు. 23) to pour water into (a pump) to start action, పనిని మొదలుపెట్టుటకు ఒక బిందె ద్వారా నీళ్ళు పంపులోపోయుట. *–vi.* 24) to prime a firearm, charge, pump, or the like, (of a boiler or steam engine) to let water pass to the cylinder in the form of spray along with the steam, నీరు స్థూపక ఆకారపాత్ర ద్వారా పారించి ఆవిరి, నురుగులను పోనిచ్చుట.

**prim'er, (ప్రైమ(ర్))** *n.* 1) a first book in reading, ప్రథమ పాఠ్యపుస్తకం. 2) either of two sizes of printing type, great primer, 18-point type, or long primer, 10-point type, ఒక తరగతి అచ్చు అక్షరం. 3) a first book, beginner's book, ప్రాథమిక వాచకపు పుస్తకం. 4) (archaic) a prayer book used to teach children to read, పిల్లలకు చదవటం నేర్పే ప్రార్థన పుస్తకం. 5) a person or thing that primes, గొప్ప వ్యక్తి లేక వస్తువు. 6) a cap or cylinder containing a little gunpowder, used for firing a charge, కొద్దిపాటి తుపాకీ మందును ప్రేల్చటానికి పెట్టే పైటోపీవంటి భాగం. 7) a first coat of paint, oil, or sizing, రంగు మొదలగువాని పైపూత.

**pri-me'val, (ప్రైమీవల్)** *a.* 1) of or having something to do with the first age or ages, especially of the world, original, ఆదిమమైన, మొట్టమొదటి. 2) ancient, ప్రాచీనమైన.

**prim'ing, (ప్రైమింగ్)** *n.* 1) powder or other material used to set fire to an explosive, gun powder to ignite the charge, తుపాకి చెవిలోని మందు. 2) a first coat of paint, oil, or sizing, మొదటి రంగుపూత.

**prim'itive, ★★ (ప్రిమిటివ్)** *a.* 1) of early times; of long ago, original, first, మొదటి, ఆదిమమైన. 2) ancient, ప్రాచీనమైన. 3) first of the kind, మొదటిదైన. 4) very simple, such as people had early in human history, చాలా సాధారణమైన. 5) original, primary, అసలైన, ప్రాథమికమైన. 6) (Biology) primordial, ముందుగా ఉన్న. 7) representing or related to an ancient group or species, ప్రాతిపదిక శబ్దం. *–n.* 8) a word from which another is derived, ప్రాచీనవర్గం, జీవులకు ప్రాతినిధ్యం వహించు. 9) an artist belonging to an early period, especially before the Renaissance, పునరుజ్జీవ శకానికి చెందక అంతకుముందున్న కళాకారుడు. 10) an artist who does not use the techniques of perspective, shading, or the like in painting, ఆధునిక చిత్రకళలో వాడే నీడలు వంటి వానిని ఉపయోగించని కళాకారుడు, 11) any

artist who lacks artistic training or sophistication, చిత్రకళలో కళానైపుణ్యం లేని కళాకారుడు. 12) a work produced by such an artist, కళానైపుణ్యం, ఆధునికతలేని కళాకారుడు చిత్రించిన కళాఖండం. 13) a person living in a primitive society or in primitive times, ప్రాచీనకాలంలో ప్రాచీన జీవిన విధానంతో జీవించిన వ్యక్తి. 14) an algebraic or geometrical expression from which another is derived, ఇంకొక ప్రమేయమును సృష్టించు ఒక బీజీయ లేక రేఖీయ గణిత ప్రమేయం.

**prim'ly,** (ప్రిమ్‌లీ) *adv.* precise, neat, proper, or formal in a stiff way, సొగసుగా, అందంగా.

**prim'ness,** (ప్రిమ్‌నెస్) *n.*formal, neat, and socially correct, సొంపు.

**pri'mo-ge'nial,** (ప్రైమోజనియల్) *n.* first or earlier formed or produced, for the first time, ప్రథమజాతమైన, జ్యేష్ఠుడైన.

**pri'mo-gen'itor,** (ప్రైమోజనిటర్) *n.* an ancestor, forefather, the earliest ancestor, వంశంయొక్క ఆదిపురుషుడు.

**pri'mo-geniture,** (ప్రైమోజనిచర్) *n.* 1) the condition or fact of being the first-born among the children of the same parents, seniority by birth, జ్యేష్ఠత్వం, అగ్రజత్వం.2) the right or rule by which the eldest son inherits his father's land and buildings; inheritance by the first-born, జ్యేష్టపుత్రునికి వారసత్వం.

**pri-mor'dial,** (ప్రయిమోర్డియల్) *a.* 1) first, original, existing at the very beginning, primitive, ఆదిమమైన, సృష్టి యందు మొదటి. 2) original, elementary, ప్రాథమికమైన, అసలైన.

**prim'rose,** (ప్రిమ్‌రోజ్) *n.* 1) any one of a large group of plants with flowers of various colors, growing chiefly in the north temperate regions of Europe and Asia, ఏనుగు పల్లేరువంటి ఒక పువ్వు. 2) a pale yellow, లేత పసుపురంగు. –*a.* 3) pale-yellow, లేత పసుపురంగుగల. 3) of or like a primrose, gay, ఏనుగు పల్లేరువంటి పువ్వు.

**prince,** ★★ (ప్రిన్స్) *n.* 1) a son of a king or queen; son of a king's or queen's son; రాజు, king, sovereign, రాజకుమారుడు. 2) a male member of a royal family, రాజకుటుంబమునకు చెందిన పురుషుడు. 3) the ruler of a small state subordinate to a king or emperor, చక్రవర్తి లేక రాజుకు లోబడి చిన్న రాజ్యాన్ని పాలించే వ్యక్తి. 4) a man of highest rank, the greatest or best of a group, chief, అతి గరిష్ఠ హోదాగల వ్యక్తి.

**prince'dom,** (ప్రిన్స్‌డమ్) *n.* 1) the title, rank, position, or dignity of a prince, రాజకుమారత్వం, లేక రాజత్వం, రాజ్యం. 2) the lands ruled by a prince, రాజకుమారునిచేత పాలించబడే దేశం.

**prince'liness,** (ప్రిన్స్‌లినెస్) *n.* princely quality or condition, రాజకుమారత్వం, రాజ కుమార గుణం.

**princely,** (ప్రిన్స్‌లి) *a.* 1) of a prince or his rank, royal, రాజకుమార సం., రాజయోగ్యమైన. 2) grand, ఘనమైన. 3) munificent, ఔదార్యంగల. 4) like a prince, noble, stately, రాజకుమారునివలె, రాజరికము గల, ఘనుడైన. 5) fit for a prince, పాలకుడు కాదగిన. –*adv.* 6) in the manner of a prince, royally, రాజుకు తగినట్లు.

**princess,** ★★ (ప్రిన్సెస్) *n.* 1) a daughter of a king or queen, daughter of a king's or queen's son, the daughter of a sovereign, రాజకుమార్తె. 2) the wife or widow of a prince, రాజుభార్య, రాణి. 3) a woman having the rank of a prince, a queen, రాణి; రాణి లేక రాజకుమార్తె హోదాగల.

**principal,** ★★★ (ప్రిన్సిపాల్) *a.* 1) most important, chief, main, ముఖ్యమైన, ప్రధానమైన. –*n.* 2) head, ముఖ్యుడు, ప్రధానోద్యోగస్థుడు. 3) the head, or one of the heads, of an elementary or secondary school, the head teacher, ప్రధానోపాధ్యాయుడు. 4) the chief person, one who gives orders, ముఖ్యుడు, ఆజ్ఞలిచ్చువాడు. 5) a sum of money on which interest is paid, అసలు సొమ్ము, మూలధనం. 6) the head of a college, కళాశాలకు ప్రధాన వ్యక్తి. 7) money or property from which income or interest is received, తన బదులుగా వ్యవహరించవలసినదిగా నియమించు లేక పనిచేయవలసినదిగా కోరు వ్యక్తి. 8) a person who hires or authorizes another person to act for him, నేరమునకు సూత్రధారుడైన వ్యక్తి. 9) a person directly responsible for a crime, నేరమునకు సూత్రధారుడైన వ్యక్తి. 10) a person responsible for the payment of a debt that another person has endorsed, వేరొక వ్యక్తి అప్పుచెప్పినఅప్పును తీర్చు బాధ్యతగల వ్యక్తి. 11) anything of chief importance, such as a main truss or rafter in a building, ముఖ్య ప్రాముఖ్యతగలిగిన ఒక వస్తువు. 12) each of the combatants in a duel, ఒక ద్వంద్వ యుద్ధంలో పాల్గొను పోటీదార్లు.

**prin'ci-pal'ity,** (ప్రిన్సిపాలిటి) *n.* 1) supreme power, ఆధిపత్యం, ప్రభుత్వం. 2) the territory of a prince, రాజ్యం. 3) a small state or country ruled by a prince, రాజకుమారుని ఆధిపత్యంగల ప్రదేశం. 4) the country from which a prince gets his title, రాజకుమారుడు ఒక దేశం నుండి బిరుదు పొందిన దేశం. 5) supreme power, అతిగొప్ప అధికారం. 6) chief place or rank, ముఖ్యస్థలం.

**prin'cipally,** ★(ప్రిన్సిపలి) *adv.* for the most part, above all, chiefly, ముఖ్యంగా.

**princip'ia,** (ప్రిన్సిపియా) *n. (pl.)* a principle, especially a first principle or element, ఆది, ప్రథమ, మూల, విధులు, సూత్రములు.

**principle,** ★★★ (ప్రిన్సిపిల్) *n.* 1) ultimate cause, మూలం, మూలకారణం. 2) law, doctrine, ముఖ్యసూత్రం, నీతిసూత్రం, విధి. 3) rule, నియమం, పద్ధతి. 4) essence, సారం. 5) method, way, రీతి, పద్ధతి, మార్గం. 6) a truth that is a foundation for other truths, fundamental, primary, or general truth, ఇతర సత్యాలకు ఆధారంగా నిలిచే ముఖ్య సూత్రం. 7) a fundamental belief, మూలాధార విశ్వాసం. 8) a rule of action or conduct, ప్రవర్తన, చర్యల యొక్క ముఖ్య సూత్రం. 9) the method of operation, of a machine, యంత్రమును పనిచేయించు విధానం. 10) a first cause or force, source, origin, మొదటి కారణం. 11) one of the elements that compose a substance, especially one that gives some special quality or effect, మూల కారణం.

**prin'cipled,** (ప్రిన్సిపల్డ్) *a.* having principles, that is so or such on principle, నీతిగల, ధర్మంగల.

**prink,** (ప్రిన్క్) *vt* : 1) dress for a show, ప్రదర్శనగా దుస్తులు ధరించు. 2) decorate, అలంకరించు.

**print,** ★★★ (ప్రింట్) *vt.* 1) impress, stamp, ముద్రవేయు. 2) take impression from type, to use something, such as type, blocks, or plates, and ink or dye to stamp (words, pictures, or designs) on paper, cloth, or the like, అచ్చు వేయు. 3) to use type or plates and ink to stamp letters, words, or designs on (paper, cloth, or the like), ఫలకములను ఉపయోగించి అక్షరములను వస్త్రం, కాగితములపై అచ్చు వేయించు. 4) to cause to be printed, publish, ముద్రించు, ప్రకటించు. 5) to write (something) in words or letters that are not connected by lines and look like printing type instead of writing with flowing strokes and the letters joined, అచ్చు వరుసలతో సంబంధము లేకుండా, అచ్చువలె కనిపించునట్లు కొన్ని అక్షరములు బొమ్మలు వ్రాయుట. 6) to make (marks) by pressure, stamp, ముద్ర, అచ్చుతో కొన్ని ముద్రలు వేయు. 7) to make marks on; produce marks or figures on by pressure, impress, ఒత్తిడి లేక పీడనముచే కొన్ని గుర్తులు పడునట్లుచేయు. 8) to fix (in the heart, mind, or memory), impress, మనస్సులో హత్తు కొనునట్లుచేయు. 9) to produce a photograph by light through (a negative), ఫోటోగ్రాఫును కాంతి సహాయమున ముద్రపడునట్లు చేయు. –*n.* 10) stamp, mark, words in ink stamped by type, ముద్ర. 11) printed condition, the impression from type, అచ్చు. 12) newspaper, సమాచార పత్రిక. 13) printed with flowers etc., చీటిగుడ్డ. 14) a printed publication, newspaper or magazine, వార్తాపత్రిక, సచిత్ర పత్రిక మొదలైనవి. 15) an edition or impression of a book, newspaper, or magazine, made at one time, ఒకసారి ముద్రణపొందిన పత్రికలు మొదలైనవి. 16) cloth with a pattern printed on it, వస్త్రంపై పూల లతలతో ముద్రింపబడినట్టిది. 17) a dress made of such cloth, ముద్రింపబడిన బొమ్మలుగల వస్త్రములతో చేసిన ఉడుపులు. 18) a printed picture or design, అచ్చువేయబడిన బొమ్మ లేక నమూనా చిత్రం. 19) a mark made by pressing or stamping, అచ్చువేయుట వలన ముద్రింపబడినది. 20) something that prints, stamp. die, అచ్చువేయు ముద్ర. 21) something that has been marked or shaped by pressing or stamping, అచ్చువేసి ఆకారమునకు తెచ్చిన వస్తువు. 22) a photograph produced from a negative, నెగెటివ్ ఫిలిమ్ నుంచి ముద్రించిన ఫోటోగ్రాఫ్.

**printer,** ★★ (ప్రింట(ర్)) *n.* 1) a person whose business or work is printing or setting type, అచ్చువేయువాడు, ముద్రాపకుడు. 2) an instrument or appliance used for printing, పుస్తకముల, కాగితముల ముద్రణ కొరకు ఉపయోగింపబడు పరికరం. 3) a computer printout mechanism, కంప్యూటర్ ద్వారాగల ముద్రణ ఏర్పాటు.

**print'ing,** (ప్రింటింగ్) *n.* 1) the act or process of producing written matter or pictures, such as books, newspapers, or magazines, by stamping in ink or dye from movable type, plates, or blocks, అచ్చువేయుట. 2) printed words or pictures, ముద్రింపబడిన మాటలు, బొమ్మలు. 3) all the copies printed at one time, ఒకసారి ముద్రణ జరుపబడిన ప్రతులన్నీ. 4) letters made like those in print, అచ్చు కొరకు తయారుచేయబడిన అక్షరములవలె ఉండినవి.

**print'ing-press',** (ప్రింటింగ్ప్రెస్) *n.* a machine for printing from types, plates, or blocks, అచ్చు యంత్రం.

**pri'or,** ★★★ (ప్రయ(ర్)) *a.* 1) coming before. previous, earlier, ముందు జరిగిన, ముందరి. –*n.* 2) the head of a priory or monastery for men. Priors usually rank below abbots, సన్యాసుల మఠాధిపతి. 3) the superior of a house of canons regular or of friars, మతసేవలో అంకితమైన సన్యాసుల వసతికి అధిపతి.

**pri'oress,** (ప్రయరెస్) *n.* a woman at the head of a convent or priory for women, సన్యసించిన స్త్రీ, మఠంపై అధికారం గల స్త్రీ.

**pri-or'ity,** (ప్రయారిటి) *n.* 1) the state or fact of being earlier in time, precedence, ముందైయుండుట, పూర్వత. 2) the act or fact of coming before in order or importance or superior in rank, శ్రేష్ఠపదం, అధిక్యం.

**pri'ory,** (ప్రయరి) *n.* 1) a religious house governed by a prior or prioress. A priory is often, but not necessarily, dependent on an abbey, సన్యాసుల మఠం. 2) the office, rank, or time of service of a prior, ప్రయర్ అను మఠాధిపతి యొక్క హోదా, శ్రేణి లేక పదవీ కాలం.

**prism,** (ప్రిజ్మ్) *n.* 1) a solid whose bases or ends have the same size and shape and are parallel to one another, and each of whose sides has two pairs of parallel edges. A six-sided pencil before it is sharpened, has the shape of one kind of prism, చదునైన ప్రక్కలుగల కడ్డీ, పట్టకం. 2) a transparent solid, often of glass, having the shape of a prism, usually with three-sided ends. A prism separates white light passing through it into the colors of the rainbow, 3) a crystal form consisting of three or more planes parallel to the vertical axis of the crystal, త్రిభుజాకార గాజు పట్టకం. స్ఫటికం యొక్క నిలువు అక్షమునకు సమాంతరంగా మూడు లేక నాలుగు తలములుగల స్ఫటికం.

**pris-mat'ic,** (ప్రిజ్‌మాటిక్) *a.* 1) of or like a prism, పిరమిడ్‌వలె చదువైన ప్రక్కలు గల కడ్డీ సం. 2) formed by a transparent prism, పారదర్శక పట్టకముచే ఏర్పడిన. 3) varied in color, brilliant, రంగుల మార్పు గల, కాంతివంతమైన, మెరసెడి.

**pris'on,** ★★★ (ప్రిజ్న్) *n.* 1) a public building in which criminals are confined, jail or penitentiary, చెరసాల, కారాగృహం. 2) any place where a person or animal is shut up against his will, ఒక వ్యక్తి లేక జంతువు యొక్క వ్యక్తిగత యిష్టా యిష్టములు లేకుండా బంధించబడిన ప్రదేశం. 3) captivity or confinement; imprisonment, ఖైదు, చెరసాలలో ఉంచుట. *—vt.* 4) to put in prison, keep in prison, చెరసాలలో పెట్టు.

**pris'oner,** ★★★ (ప్రిజ్నర్(ర్)) *n.* 1) a person who is under arrest or held in a jail or prison, చెరసాలలో పెట్టబడినవాడు, ఖైదీ. 2) a person who is kept shut up against his will or who is not free to move, అతని ఇష్టం లేకుండా ఒకచోట బంధింపబడిన వ్యక్తి లేదా స్వేచ్ఛగా కదులుటకు అవకాశంలేని వ్యక్తి. 3) a person taken by the enemy in war; prisoner of war, విరోధి పక్షంవారిచే యుద్ధంలో బంధింపబడిన వ్యక్తి.

**pris'tine,** (ప్రిస్టీన్) *a.* 1) as it was in its earliest time or state, original, primitive, original, ప్రాచీనపు, పురాతనపు.

**prith'ee,** (ప్రిదీ) *interjection.* 'Pray' thee- a corruption of pray thee, నిన్ను ప్రార్థించుచున్నాను యొక్క మారురూపం. *—vi.* 2) I pray thee, I ask you, నిన్ను ప్రార్థించుచున్నాను.

**privacy,** ★ (ప్రయివసి) *n.*1) the condition of being private, గుప్తత. 2) being away from others, seclusion, concealment, secrecy, రహస్యం, కాని. 3) solitude, the absence of publicity, secrecy, ఏకాంతం. 4) a private matter, వ్యక్తిగత విషయం, అంతరంగిక విషయం.

**private,** ★★★ (ప్రయివేట్) *a.* 1) not for the public, for just a few special people or for one, స్వకీయమైన. 2) lonely, ఏకాంతమైన. 3) secret, రహస్యం. 4) secret, confidential, రహస్యమైన. 5) secluded, వేరుగా ఉంచబడిన. 6) alone, ఒంటరిగా. 6) having no public office, పదుగురికి తెలియలేనట్టి. 7) operating or working independently, వ్యక్తిగతంగా వ్యవహరించునట్టి. 8) In P. = రహస్యంగా. *—n.* 9) soldier, సేనయందలి సిపాయి. 10) a common soldier, not an officer, a soldier or marine of the lowest rank, సైనికాధికారి సామాన్య సేవకుడు. 11) a private citizen, ఒక వ్యక్తి. 12) a private or personal matter, ఆంతరంగికత లేక వ్యక్తిగత విషయం. 13) P. profit = స్వంత లాభం, 14) P. door = రహస్య ద్వారం. 15) P. apartment = రహస్యమైన గది. 16) P. talk = రహస్యాలోచనం. 17) P. parts = గుహ్యాంగములు. 18) P. room = ఏకాంతపు గది.

**priva-teer',** (ప్రయివటీ(ర్)) *n.* 1) an armed ship owned by private persons and holding a government commission to attack and capture enemy ships, శత్రువుల వ్యాపారపు ఓడలను పట్టుకొనుటకు యుద్ధసన్నద్ధంగా పంపబడు ఓడ. 2) the commander of a privateer or one of its crew, శత్రువుల ఓడలను పట్టుకొను ఓడల ముఖ్య నాయకుని ఓడ. *— vi.* to cruise as a privateer, శత్రువుల ఓడలను పట్టుకొను ప్రయాణం చేయు.

**pri'vately,** ★★ (ప్రయివేట్‌లీ) *adv.* for the use of or belonging to one particular person or group only, or not shared or available to other people, రహస్యంగా, ఏకాంతంగా, గుప్తంగా, స్వంతకార్య మందు.

**pri-va'tion,** (ప్రయివేషన్) *n.*1) a lack of the comforts or of the necessities of life, want, అభావం, లేమి. 2) destitution, want, ఆహారాది శూన్యత, కష్టం. 3) (Logic) the loss or absence of a quality; negative quality, (తర్క శాస్త్రం) అపసవ్య ధోరణి, ఒక గుణం లేకపోవుట యొక్క అభావం.

**priv'ative,** (ప్రయివేటివ్) *a.* 1) depriving, లేకుండజేసెడు. 2) negative, అభావ రూపకమైన. 2) (Grammar and Logic) expressing deprivation or denial of something. Un- is a

privative prefix; unwise means not wise. Never is a privative word, అనంగీకారమును లేని తనమును వ్యక్తీకరించు. 3) having the quality of depriving, లేకపోవు గుణం కలిగినట్టి. –*n.* (Grammar) a privative word, prefix, or suffix, అభావార్థక శబ్దం.

**priv'ilege,** ★★ **(ప్రివిలేజ్)** *n.*1) a special right, advantage, or favor, right, విశేషాధికారం. 2) a contract containing an option to buy, sell, or both buy and sell, అమ్ముటకు, కొనుటకు లేక రెంటింటిని చేయుటకుగల అధికారమును తెల్పు అనుమతి. –*vt.* 3) to give a privilege to, authorize, విశేషాధికార మిచ్చు, హక్కు ఇచ్చు.

**priv'ileged, (ప్రివిలేజ్డ్)** *a.* 1) having some privilege or privileges, విశేషాధికార మియ్యబడిన, ఆధిక్యత గల. 2) not subject to court action, as for slander, న్యాయస్థానమునకు అతీతంగా లేక ఉన్న.

**priv'ily, (ప్రివిలీ)** *adv.* in a private manner; secretly, రహస్యంగా.

**privities, (ప్రివిటీస్)** *pl.* 1) private parts, గుహ్యేంద్రియములు. 2) the genitals, జననేంద్రియ ములు.

**privity, (ప్రివిటి)** *n.* 1) secrecy, రహస్యం. 2) private knowledge, joint knowledge, రహస్యమును ఎరిగి యుండుట, సహజ్ఞానం. 3) a secret ; p. ties, రహస్య విషయం, 4) pl. the genitals, గుహ్యేంద్రియములు. 5) a legally recognized relation between two people, such as that of owner and tenant or employer and servant, చట్టబద్ధంగా ఇద్దరు వ్యక్తుల సంబంధమును గుర్తించుట.

**priv'y, (ప్రివి)** *a.* 1) private, personal, స్వకీయమైన. 2) secret, రహస్యమైన, ఏకాంతమైన. 3) secretly aware, రహస్యంగా నెరిగిన. –*n.* 4) a small outhouse used as a toilet, latrine, మరుగు, పెరడు. 5) a person who has a legal interest or part in any action or is directly affected by it, ఒక చట్టబద్ధ చర్యతో సంబంధం ఉండుట లేక అందులో ఆసక్తి ఉండుట లేక ప్రత్యక్షంగా ఆ చర్యకు సంబంధం కలిగి ఉన్న వ్యక్తి.

**prize,** ★★★ **(ప్రైజ్)** *n.* 1) a reward won after trying against other people, reward, బహుమానం, పారితోషికం. 2) any reward worth working for, gain, లాభం. 3) an advantage; privilege, దోపిడుసొత్తు, కొల్ల; అదనపు సౌకర్యము, హక్కు. –*vt.*4) appraise, వెల నిర్ణయించు. 5) esteem, గొప్పగా తలచు.

**prize-fight, (ప్రైజ్‌ఫైట్)** *n.* a boxing match between professional fighters that people pay money to see, పందెపు పోట్లాట.

**prize-fighter, (ప్రైజ్‌ఫైట(ర్))** *n.*1) a professional boxer or pugilist, మల్లుడు. 2) a man who boxes for money, ధనం కొరకు మల్లయుద్ధపోటీలో పాల్గొనువాడు.

**priz-er, (ప్రైజ(ర్))** *n.* a person who competes for a prize, వెలకట్టువాడు.

**prob'abil'ity,** ★★ **(ప్రాబబిలిటి)** *n.* 1) likelihood, the quality or fact of being likely or probable, good chance, సంభావ్యత, ప్రాయశః జరుగునన దగిన స్థితి. 2) something likely to happen, జరుగుటకు అవకాశంగల. 3) the likelihood that an event will occur, estimated as the ratio p/(p + q), where p is the probable number of occurrences and q is the probable number of nonoccurrences, ఒక సంఘటన యొక్క సంభావ్యత. 4) the science or study of probability theory, సంభావ్యత సిద్ధాంతం.

**prob'able, (ప్రాబబల్)** *a.* 1) likely, likely to happen, బహుశః, రాదగిన, నమ్మదగిన, ఉన్ముఖమైన. 2) likely to be true, యథార్థం కాగల. 2) affording ground for belief, నమ్ముటకు తగిన హేతువుగల.

**prob'ably,** ★★★ **(ప్రాబబ్లీ)** *adv.* more likely than not, బహుశ, ప్రాయశః.

**pro'bang, (ప్రొబాంగ్)** *n.* a slender, elastic rod tipped with a sponge, ball, or the like, used to remove foreign bodies, as from the esophagus, గొంతుకలో అడ్డుపడిన దానిని త్రోసివేయు యంత్రం.

**pro'bate, (ప్రొబేట్)** *n.* 1) the official proving of the will of a person who has died as genuine, మరణశాసన ప్రమాణం. 2) a true copy of a will with a certificate that it has been proved genuine, విల్లువ్రాసిన కాగితములలో అది నిజమైనదని తెలిపెడు ధృవీకరణ పత్రం యొక్క నకలు.

**pro'ba'tion,** ★ **(ప్రొబేషన్)** *n.* 1) a trial or testing of conduct, character, or qualifications, trial, పరిశోధనం, పరీక్షణం. 2) period of trial. any act or process of testing, అర్హత నిశ్చయించుటకు కాలం. 3) the system of letting young offenders against the law, or first offenders, go free without receiving the punishment which they are sentenced to, unless there is a further offence, మొదటిసారి నేరము చేసిన వారిని, బాల నేరస్తులను క్షమించి వదలివేయుటకు ముందు కాలం. 4) the status of an offender freed in this way, అట్టివారిని వదలివేయుటకు అట్టేపెట్టుటకు ముందుకాలం. 5) a status or period of trial for students who have failing marks, have broken rules, etc., పరిశీలనా కాలం, నియమములకు విరుద్ధంగా పరీక్షలకు హాజరగుటకు తగిన మార్కులు రానివారిని ఉంచిన కాలం. 6) proof, demonstration, పరిశీలనా కాలం.

**pro-ba'tional, pro-ba'tionary, (ప్రొబేషనల్, ప్రొబేషనరీ)** *a.* 1) of or having to do with probation, పరీక్షచేసెడు, అర్హత నిశ్చయించెడు. 2) on probation, పరిశీలనా కాలంగల.

**pro-ba'tioner,** (ప్రొబేషన(ర్)) *n.* a person who is on probation, నవశిష్యుడు, పరిశీలన కాలముపైగల వాడు.

**pro'bative,** (ప్రొబేటివ్) *a.* 1) intended for trial, అర్హత నిశ్చయించుటకైన. 2) giving proof or evidence, సాక్ష్యం లేక తగిన ఉపపత్తులు చూపు. 3) for a trial or test, పరిశీలన లేక పరీక్ష కొరకు.

**probe,** (ప్రోబ్) *n.* 1) a thorough examination; investigation, పుండ్లు మొదలగువానిలోపల పెట్టి పరిశీలన చేయు లోహపు కడ్డీ. 2) a slender instrument for exploring something, పుండు గాయం మొదలగునవి వానిలోపల శోధించు శలాకం. 3) an investigation, usually by a lawmaking body or a committee of its members in an effort to discover evidences of law violation, చట్టం యొక్క అతిక్రమణను గూర్చిన శోధన, పరీక్ష. 4) a slender instrument for exploring something, దేనివైనను వివరములు కనుగొనుటకు చేయు పరీక్షలో ఉపయోగించు చిన్న పరికరం. 5) a rocket, satellite or other unmanned spacecraft carrying scientific instruments, రోదసిలో పరిశోధనల నిమిత్తము శాస్త్రీయపరికరములను తీసుకొనిపోవు రాకెట్, ఉపగ్రహము మొదలగునవి. 6) the launching of such a spacecraft, రోదసి పరీక్షచేయు అంతరిక్ష నౌక. 7) (military) a testing of the strength or defences of the enemy, ఒక సైనికదళముల పటిష్టతను పరీక్షించు. –*vt.* 8) to make a thorough examination or investigation, శలాకంతో పుండు మొ. వానిని శోధించు (పరీక్షించు). 9) to search into, investigate, examine thoroughly with a probe, పూర్తిగా విమర్శించు, లోతుగా విచారించు. 10) to examine with a probe, శోధనగా పరీక్షించు. 11) (military) to test the strength or defenses of (the enemy), as by a raid, సైనిక పటాలపు పటిష్ఠతను పరిశీలించు. – *vi.* 12) to search, penetrate, పరీక్షించు, చొచ్చుకొనిపోవు.

**prob'ity,** (ప్రొబిటి) *n.* 1) high principle, uprightness, సత్యప్రవర్తన. 2) honesty, virtue, rectitude, integrity, న్యాయబుద్ధి, సత్యం.

**prob'lem,** ★★★ (ప్రాబ్లమ్) *n.* 1) a question, especially a difficult question, ప్రశ్న. 2) a matter of doubt or difficulty, అనుమానాస్పద లేక కష్టమైన విషయం. 3) something to be worked out, కృషి చేయవలసినట్టిది. 4) a question for solution, రుజువు చేయవలసిన విషయం. 5) a doubtful case, కఠిన విషయం, సంశయాంశం.

**prob'lemat'ic, prob'lem-at'ical,** (ప్రాబ్లమ్యాటిక్, ప్రాబ్లమ్యాటికల్) 1) having the nature of a problem, అనిశ్చితమైన. 2) doubtful, సందిగ్ధమైన. 3) uncertain, questionable, వివాదాస్పదమైన.

**'pro'bono,** (ప్రొబొనొ) *adj* : 1. undertaken without demanding fees from a client who cannot pay, ఫీజు చెల్లించలేని అల్పాదాయం గల వ్యక్తుల నుండి ఫీజు లేకుండానే కోర్టులో వాదించునట్టి. (eg: *a pro bono lawyer*)

**pro-bos'cis,** (ప్రొబోసిస్) *n.* 1) an elephant's trunk, తొండం. 2) a long, flexible snout, such as that of the tapir or certain monkeys, ముట్టె. 3) snout, ముక్కు, ముట్టె. 4) the tubelike mouth-parts of some insects developed to great length for piercing or sucking, కొన్ని జంతువుల పొడవైన ముట్టె. 5) an organ of many worms, such as annelids and nemerteans, usually eversible and opening above the mouth, నోటికి పైన తెరచుకొని ఉండి, చాలా కీటకములుండు అవయవం. 6) the tongue of certain gastropods, కొన్ని నత్తజాతి జంతువుల నాలుక. 7) a person's nose, మనిషి యొక్క ముక్కు.

**procac'ity,** (ప్రొకాసిటి) *n.* impudence, petulance, కోపం, అలుక, చీకాకు.

**pro-ce'dure,** ★★★ (ప్రొసీజ(ర్)) *n.* 1) progress, conduct, జరుగుట, జరిగించుట. 2) a proceeding, కార్యం, పని. 3) method, రీతి, క్రమము, పద్ధతి. 4) the customary manners or ways of conducting some business, కొన్ని వ్యవహారముల నిర్వహణలోని విధానాలు లేక సంప్రదాయాలు.

**pro-ceed',** ★★★ (ప్రొసీడ్) *vt.* 1) to go on after having stopped, move forward, జరుగు, నడుచు. 2) go forward or onward, పోవు, వెళ్ళు. 3) issue, బయలువెడలు. 4) begin, ఆరంభించు. 5) to be carried on, take place, నిర్వహించవలసిన. 6) to carry on any activity, ఏ పనియైనను జరిగించు. 7) to advance to a higher status, పై హోదాకు చేరు. 8) to begin and carry on an action at law, చట్ట ప్రకారం చేయవలసిన పనిని ప్రారంభించు. –*n.* 9) (used chiefly in the *pl.*) money obtained from a sale or some other activity or transaction, yield, result, పొలం అమ్ముట మొ. వానివలన వచ్చిన రూకలు. 10) the amount remaining after a discount or changes have been deducted from the face value of a promissory note, an insurance policy, or the like, ఒక పనిని చేయుటచే చెల్లింపవలసిన పట్టం వంటి తరుగులుపోగా మిగిలినది.

**pro-ceed'ing,** (ప్రొసీడింగ్) *n.* 1) what is done, action, conduct, performance, procedure, conduct, ప్రవర్తన, నడత. 2) action, measure, step, manner, వ్యవహారం, కార్యం.

**proceleusma'tic,** (ప్రొసిలూస్మాటిక్) *a.* 1) inciting, encouraging, ప్రేరించెడు, ఉత్సాహం కలిగించెడు. –*n.* 2) in ancient prosody a foot consisting of four short syllables, (ప్రాచీన ఛందస్సులో) నాలుగు లఘువుల గణం, నలం.

**pro'cess,** ★★★ (ప్రాసెస్) *n.* 1) a lawsuit, a trial, వ్యాజ్యం, విచారణ. 2) a set of actions or changes in a special order, ఒక ప్రత్యేక విధానంలో జరుగు చర్యలు లేక మార్పుల వరుస. 2) a course of action, procedure, ఒక విధానం, కార్యక్రమం. 3) a part that grows out or sticks out, పెరుగునట్టి లేక అతుకుకొని యుండునట్టి భాగం. 4) a written command or summons to appear in a law court, న్యాయ స్థానంలో హాజరు కావలసినదిగా పిలుచు వ్రాత మూలక ఉత్తరువు. 5) the proceedings in a legal case or action, చట్ట విధాన చర్యకు ఇచ్చిన కార్యాను వర్తనములు. 6) forward movement; progress; course, పురోగామి చర్య, అభివృద్ధి, కదలిక. *n.* 7) progress, జరుగుట, నడచుట. 8) course, way, క్రమం, పద్ధతి. 9) operation, పని, కార్యం. – *vt.* 10) to treat, prepare, or handle by some special method, ఒక ప్రత్యేక పద్ధతిలో వ్యవహారం నడపు. 11) P. verbale, (Fr.) వాజ్మూలం.

**pro-ces'sion,** ★ (ప్రొసెషన్) *n.* 1) a train of men advancing in order, గుంపుగా (వరుసను) పోవు జనం, జనశ్రేణి. 2) a p. of men proceeding through streets, ఊరేగింపు, ఉత్సవం, మెరవడి. 3) something that moves forward, persons marching or riding, ముందుకు పోవునది. 4) an orderly moving forward, క్రమ పద్ధతిలో ముందుకు పోవుట, ఊరేగింపు ఉత్సవం.

**pro'chein,** (ప్రొషీన్) *a.* next, nearest, తర్వాతి, మిక్కిలి సన్నిహితమైన.

**pro-claim',** (ప్రొక్లెయిమ్) *vt.* 1) to make known publicly and officially, declare publicly, announce, publish, ప్రకటించు, బహిరంగపరచు. 2) to declare (a person) to be an outlaw, denounce, ఒక వ్యక్తి చట్టవిరుద్ధమైనవానిగా నిరాకరించు, తృణీకరించు. 3) to subject (a place) to legal restrictions, ఒక స్థలమును న్యాయ విధానంగా కట్టడి చేయు.

**proc'la-mation,** (ప్రొక్లమేషన్) *n.* 1) an official announcement, public declaration, publication, చాటింపు, ప్రకటన. 2) a published matter, ప్రకటింపబడిన విషయం.

**pro-cliv'ity,** (ప్రొక్లివిటి) *n.* tendency, inclination, predisposition, leaning, propensity, inclination, ఇష్టం, ఇచ్ఛ, బుద్ధి, శీలత.

**pro-cras'tinate,** (ప్రొక్రాస్టినేట్) *vt.* & *vi.* put off delay, to put things off until later, delay, especially repeatedly, ఆలస్యంచేయు, కాల విలంబం చేయు, మరియొకనాటికి త్రోసిపెట్టు.

**pro-cras-ti-na'tion,** (ప్రొక్రాస్టినేషన్) *n.* dilatoriness, the act or habit of putting things off till later, delay, ఆలస్యం, కాలవిలంబం.

**pro'create,** (ప్రొక్రియేట్) *vt.* 1) to become father to, beget, కను, పుట్టించు, ఉత్పత్తిచేయు. 2) to bring into being, produce, పోషణములోనికి తెచ్చు, ఉనికి లోనికి తెచ్చు.

**pro-cre-a'tion,** (ప్రొక్రియేషన్) *n.* the act or process of producing offspring, reproduction, begetting, పిల్లలను కనుట.

**pro'cre-a'tive,** (ప్రొక్రియేటివ్) *a.* producing offspring, begetting, bringing into being, పిల్లలను కను శక్తి గల.

**pro'cre-a-tor,** (ప్రొక్రియేట(ర్)) *n.* a person who begets, parent, కనినవాడు, తండ్రి.

**proc'tor,** (ప్రొక్టర్) *n.* 1) an official in a college, university, or school who keeps order, ప్రతినిధి, అధికారి. 2) a person who supervises students during an examination, విద్యార్థులను పరీక్షలలో పరిశీలించు. 3) a person employed to manage another's case in a law court, వేరొకని వ్యవహారమును న్యాయస్థానంలో నిర్వహించు.

**pro-cum'bent,** (ప్రొకంబెంట్) *a.* 1) lying face down, prone, prostrate, బోరగిలపడిన. 2) lying or trailing along the ground but not sending down roots, నేలపైన లేక వ్రేళ్లను వాప్తి చేయుచు లోపలికి పంపుపని.

**pro-cur'able,** (ప్రొక్యూరబల్) *a.* that can be procured, obtainable, సంపాదింపదగిన.

**proc'u-ra'tion,** (ప్రొక్యూరేషన్) *n.* the act of procuring, obtaining, సంపాదించుట. మరియొకని పనులు చూచుట.

**proc'u-ra'tor,** (ప్రొక్యూరేటర్) *n.* 1) a person employed to manage the affairs of another, person authorized to act for another, agent, మరియొకని కార్యములు చేయువాడు. 2) a financial agent or administrator of an ancient Roman province, ప్రాచీనరోమ్ ప్రాంతమున ఇంకొకనికి ఆర్థిక నిర్వహణ వేత్తగా పనిచేయు వ్యక్తి. 3) an attorney for the government in the former Soviet Union; district attorney; prosecutor, పాత సోవియట్ రష్యాలో ప్రభుత్వానికి ప్రజా ఆర్థిక నిర్వాహకుడు.

**pro-cure',** (ప్రొక్యూ(ర్)) *vt.* 1) to get by care or effort, obtain, secure, get, obtain, సంపాదించు, తెచ్చు. 2) effect, cause, కలుగజేయు, సంభవింపజేయు. 3) to bring about, cause, తెచ్చు. –*vi.* 4) pimp, pander, వ్యభిచారిణులను కుదుర్చు, తార్చు. 5) to act as a procurer or procuress, తార్పుడుగానిగా లేక తార్పుడు కత్తెగా వ్యవహరించు.

**pro-cure'ment,** (ప్రొక్యూర్‌మెంట్) *n.* 1) to get by care or effort, obtain, secure, సంపాదించుట, తెచ్చుట, కలుగజేయుట, సంభవింపజేయుట. 2) to bring about, cause, సాధించు. 3) to obtain (women) for the gratification of lust, ఆశలను తీర్చుకొనుటకు పొందు.

**pro-cur'er, (ప్రొక్యూర(ర్))** *n.(m)*1) one who obtains, సంపాదించువాడు. 2) pimp, pander, వ్యభిచారిణులను కుదుర్చువాడు, కుంటెనకాడు.

**pro'cur'ess, (ప్రొక్యూరెస్)** *n. (f).* a woman procurer, bawd, కుంటెనకత్తె.

**prod, (ప్రాడ్)** *n.* to poke or jab with something pointed, గ్రుచ్చెదు, పొడిచెదు, ఆయుధం.

**prod'igal, (ప్రాడిగల్)** *a.* 1) spending too much; wasting money or other resources, wasteful, అతి వ్యయంచేసెడు. 2) wasteful, lavish, దుబారా ఖర్చులు చేసెడు. 3) abundant; lavish; giving or yielding lavishly or profusely, సమృద్ధితో, అధిక ఖర్చగు లేక విస్తారంగా ప్రతిఫలమును ఇచ్చు. –*n.*4) spendthrift, దుర్వ్యయం చేయువాడు.

**prod'i-gal'ity, (ప్రాడిగ్యాలిటి)** *n.* 1) wasteful or reckless extravagance, lavishness, wastefulness, అతివ్యయం, వ్యర్థపు ఖర్చు. 2) rich abundance, profuseness, అతిగా ఇచ్చు, బాగా ఉండు.

**prod'igally, (ప్రాడిగలీ)** *adv.* spending too much; wasting money or other resources; wasteful, lavishly, wastefully, అమితంగా, దుర్వ్యయం చేయుచు.

**pro-di'gious, (ప్రాడిజియస్)** 1) monstrous, enormous, అద్భుతమైన, విపరీతమైన, ఉత్పాతమైన. 2) huge, very great, huge, vast, మహాపెద్దదియైన, బ్రహ్మాండమైన. 3) out of the ordinary, abnormal, monstrous, సామాన్యం కామి.

**prod'igy, (ప్రాడిజి)** *n.*1) wonder, marvel, a marvel, wonder, surprise. A child prodigy is a child remarkably brilliant in some respect; a marvelous example, అద్భుతం, విపరీతం, అస్వాభావికమైనది. 2) a wonderful sign or omen, అద్భుత దర్శనం లేక శకునం. 3) something out of the ordinary, abnormality, అసాధారణం.

**prod'itor, (ప్రాడిటర్)** *n.* a traitor, ద్రోహి.

**prod'romus, (ప్రాడ్రోమస్)** *n.*1) a sign of approaching disease, రాబోవు రోగమును సూచించునది. 2) a preliminary course or treatise, మొదటి ప్రస్తావన. *pl.* prodromi.

**pro-duce, ★★★ (ప్రొడ్యూస్)** *vt.* 1) to bring into existence by labor or effort, create, bring about, కలుగజేయు, ఉత్పత్తి చేయు, పుట్టించు. 2) grow, పండించు. 3) yield, ఇచ్చు, పండు. 3) bring forth, bear, కను, ప్రసవించు. 4) exhibit, ముందుబెట్టు, కనపరచు, చూపు. 5) extend, పొడిగించు, దీర్ఘంచేయు. 6) to make from raw or other material, manufacture, ముడి వస్తువుల నుంచి ఉత్పత్తిచేయు. 7) to yield, furnish, or supply, ప్రతిఫలం ఇచ్చు, సమకూర్చు లేక సరఫరాచేయు. 8) to cause to grow, raise, పెంచు, పెద్దది చేయు. 9) to bring forth, bear, కను, ప్రసవించు. 10) to bring about, cause, కలిగించు, జరుపు. 11) to bring forward, show, ముందుకు తెచ్చు, చూపు. 12) to bring (a play or other performance) before the public, నాటకము వంటి వానిని ప్రజల ముందు ప్రదర్శించు. 13) to extend (a line or plane) continue, ఒక రేఖనుగానీ, క్షేత్రము నుగానీ పెంచు. –*n.* 14) yield, proceeds, what is produced, yield, ఫలం, పంట, కాపు. 15) offspr- ing, progeny, సంతానం, బిడ్డలు.

**pro-du'cible, (ప్రొడ్యూసిబుల్)** *a.* that can be produced, కనపరచదగిన, కలుగజేయదగిన.

**prod'uct, ★★★ (ప్రొడక్ట్)** *n.*1) that which is produced; result of work or of growth, fruit, produce, result, effect, ఫలం, పంట, ఉత్పత్తి చేయబడినది. 2) product, the result of multiplication, గుణకారలబ్ధం, ఫలితం. 3) a number or quantity resulting from multiplying two or more numbers or quantities together, గుణకార లబ్ధం. 4) (Chemistry) a substance obtained from one or more other substances as a result of chemical reaction, రసాయన ఉత్పత్తి. 5) P. reaction = క్రియాఫలం.

**produc'tion, ★★★ (ప్రొడక్షన్)** *n.* 1) the act of producing; manufacture, creation, ఉత్పత్తిచేయుట చేత, ఉత్పత్తి. 2) fruit result , ఫలం. 3) presentation, రచింపబడినది, గ్రంథం, కనబరచుట. 4) something that is produced, product, ఉత్పత్తి, ఫలం. 5) the amount produced, ఉత్పత్తియైన ఫలం. 6) an artistic work, ఒక కళా కృత్యం. 7) a presentation, as of a play or other artistic performance, నాటకం వంటివాని సమర్పణ.

**pro-duc-tive, ★★★ (ప్రొడక్టివ్)** 1) producing much, fertile, producing, కలుగజేసెడు. 2) yielding, ఉత్పాదకమైన. 3) fertile, ఫలంగల. 4) profitable, లాభకరమైన. 5) producing food or other articles of commerce, ఆహార లేక ఇతర వస్తువులను ఉత్పత్తిచేయు. 6) bringing forth, producing, ఉత్పత్తిచేయు, పెంచు. 7) used in forming new words, కొత్త పదముల ఉత్పత్తికి ఉపయోగించు.

**pro'em, (ప్రొయమ్)** *n.* an introduction, preface, preamble, పీఠిక, అవతారిక.

**prof'a-na'tion, (ప్రొఫనేషన్)** *n.*1) the act of showing contempt or disregard toward something holy, అపవిత్రంచేయుట. 2) treatment of something sacred as it should not be treated, desecration, పావనమైన వానిని అపరిశుద్ధిచేయుట. 3) flash penny, impious, దైవదూషణం, అపచారం.

**pro'fane',** (ప్రొఫేన్) *a.* 1) unholy, అపవిత్రమైన, పావనం గాని. 2) impious, దైవదూషణకరమైన. 3) with contempt or disregard for God or holy things, భగవంతుని పవిత్రములైన వానిని నిరాదరణతో అవమానించెడి. 4) not sacred, worldly, పవిత్రంకాని, లౌకికపు. 5) ritually unclean or polluted, విధి విధానాల ప్రకారం అశౌచము, మైలపడిన. 6) not initiated into religious rites or mysteries, మతకర్మకాండలో ప్రవేశపెట్టబడని. 7) common, vulgar, సామాన్య, గ్రామ్య. –*vt.* 8) to treat (holy things) with contempt or disregard, pollute, అపవిత్రం చేయు. 9) to put to wrong or unworthy use, దూషించు, తృణీకరించు.

**pro-fan'ity,** (ప్రొఫ్యానిటి) *n.* 1) irreverence, దైవనింద, అపచారం. 2) unholiness, అపవిత్రత. 3) the use of profane language, swearing, అపవిత్ర భాషను ఉపయోగించుట, 4) the fact or quality of being profane, lack of reverence, అపవిత్రత, భక్తిరహితం. 5) profane conduct or language, దైవదూషణకర ప్రవర్తన, భాష.

**profecti'tious,** (ప్రొఫెక్టిషస్) *a.* derived from ancestors, పైతృకమైన, పూర్వీకులనుండి వచ్చిన.

**pro-fess',** (ప్రొఫెస్) *vt.* 1) to claim to have, lay claim to, claim, avow, బహిరంగంగా చెప్పుకొను. 2) pretend to know, తనకు తెలియునను. 3) to declare one's belief in, విశ్వాసమును ప్రకటించు. 4) to declare openly, బహిరంగంగా ప్రకటించు. 5) to have as one's profession or business, వృత్తిని పాటించు. 6) to receive or admit into a religious order, ఒక మత విశ్వాసములను గ్రహించు, అంగీకరించు.

**pro-fessed',** (ప్రొఫెస్ట్) *a.* 1) avowed or acknowledged; openly declared, బహిరంగంగా ఒప్పుకొనిన లేక చెప్పుకొనిన. 2) alleged, pretended, నటించు, ఆరోపించు. 3) having taken the vows of, or been received into, a religious order, మత విశ్వాసములను ప్రకటన ద్వారా అంగీకరించి, స్వీకరించి, చేరు.

**pro-fess'edly,** (ప్రొఫెస్డ్లి) *adv.* 1) avowed or acknowledged, openly declared, avowedly declared, బహిరంగంగా చెప్పుకొని. 2) alleged, pretended, నటించిన, ఆరోపించిన. 3) having taken the vows of, or been received into, a religious order, మత విశ్వాసములను ప్రకటన ద్వారా అంగీకరించి, స్వీకరించి, చేరు.

**pro-fes'sion,** ★★★ (ప్రొఫెషన్) *n.* 1) the act of professing; open declaration, public avowal, బహిరంగంగా చెప్పుకొనుట. 2) occupation, calling, employment, వృత్తి, వ్యాపారం, పని. 3) a collection of men who are engaged in a calling, ఒక వృత్తిచేయువారి సముదాయం. 4) an occupation requiring special education, such as law, medicine, teaching, or the ministry, వైద్య, న్యాయ మతబోధన వంటి ప్రత్యేక శిక్షణను కోరు వృత్తి. 5) any calling or occupation by which a person habitually earns his living, వృత్తి, అవసరముల ద్వారా ఒక వ్యక్తి తనజీవన భృతిని సంపాదించు వీలు కల్పించునది. 6) a declaration of belief in a religion, ఒక మతం యెడగల విశ్వాస ప్రకటన. 7) the religion or faith professed, అనుసరించు మతం లేక విశ్వాసం. 8) taking the vows and entering a religious order, మత విశ్వాస ప్రకటన చేసి ప్రవేశించుట.

**pro-fes'sional,** ★★★ (ప్రొఫెషనల్) *a.* 1) appropriate to a profession, వృత్తి లేక వ్యాపార సం. 2) of or having to do with a profession, ఒక వృత్తి యొక్క లేదా ఒక వృత్తికి సంబంధించిన. 3) engaged in a profession, ఒక వృత్తిని అనుసరించెడు. 4) following an occupation as one's profession or career, ఒక పనిని వృత్తిగా స్వీకరించుట. 5) making a business or trade of something that others do for pleasure, ఇతరుల మనో సంతృప్తికి చేయు పనిని వృత్తిగా స్వీకరించుట. 6) undertaken or engaged in by professionals rather than amateurs, ఔత్సాహికంగా గాక వృత్తిదారులచేత స్వీకరింపబడిన. 7) making a profession of something not properly regarded as a profession, వృత్తిగా పరిగణింప బడని దానిని వృత్తిగా స్వీకరించు.

**pro-fess'or,** ★★ (ప్రొఫెసర్) *n.* 1) a teacher of the highest rank in a college or university, a pandit, పండితుడు, శాస్త్రి. 2) teacher, ఉపాధ్యాయుడు. 3) a person who claims special knowledge of or proficiency in any field, ఏ రంగంలోనైనా ప్రత్యేక జ్ఞానం, అనుభవం కలదని చెప్పుకొను వ్యక్తి. 4) a person who professes, తనది చేసుకొనిన వ్యక్తి. 5) a person who declares his belief in a religion, ఒక మతంనందు విశ్వాసంకలదని ప్రకటించిన వ్యక్తి. 6) a piano player in a cheap saloon, theater, or brothel, వ్యభిచార గృహంలో, నాటకశాలలో చౌక ప్రదర్శనలలో పియానో వాయించువాడు.

**pro'fes'so'rial,** (ప్రొఫసోరియల్) *a.* of, having to do with, or characteristic of a professor, పండితుని సం.

**pro-fess'orship,** (ప్రొఫెసర్షిప్) *n.* the position or rank of a professor, పండిత స్థానం.

**prof'fer,** (ప్రొఫెర్) *vt.* 1) to offer for acceptance, present, tender, ఇవ్వబోవు, ఇవ్వజూపు. 2) an offer made, ఇచ్చుటకు సంసిద్ధత. –*n.* 3) offer, tender, ఇవ్వబోవుట, ఇవ్వవచ్చినది.

**pro-fi'cience, pro-fi'ciency,** (ప్రొఫిషియన్స్, ప్రొఫిషియన్సీ) *a.* knowledge, skill, ప్రవీణత, నిపుణత, కౌశలం, పాండిత్యం, జ్ఞానం.

**pro-fi'cient,** (ప్రొఫిషియంట్) *n.* 1) advanced in any art, science, or subject, skilled, expert, well-versed, ప్రవీణతగల, పాండిత్యం గల. *–n.* 2) adept, expert, ప్రవీణుడు, నిపుణుడు, పండితుడు.

**pro'file,** ★★ (ప్రొఫైల్) *n.*1) outline, contour, ఆకారం, ఆకృతి. 2) a side view, especially of the human face, పార్శ్వ ముఖచ్ఛాయ, అర్ధముఖం చూపెడు చిత్రం. 2) a drawing of a transverse vertical section of a building, bridge, or other structure, ఒక భవనం, వంతెన లేక ఇతర నిర్మాణం యొక్క నిలువు కోత పటం. 3) (Psychology) a diagram showing a person's abilities or traits, ఒక వ్యక్తి యొక్క సామర్థ్యములు, లక్షణములను తెలుపు చిత్రం. 4) a diagram of collected data or measurements, as of a natural phenomenon or other scientific data, శాస్త్రీయ దత్తాంశములు, సహజ విధానాలకు సంబంధించిన చిత్రం. 5) sharpness of outline or delineation, clarity of definition, చురుకుతనం, నిర్వచనంలో స్పష్టతలను తెలుపుట – *vt.* 6) to draw a profile of, ఒకదాని లక్షణములను వివరించుట.

**prof'it,** ★★★ (ప్రాఫిట్) *n.* 1) the gain from a business, what is left when the cost of goods and of carrying on the business is subtracted from the amount of money taken in, gain ; benefit, good, లాభం, ఆదాయం. 2) advantage, benefit, any gain resulting in mental or spiritual betterment, ఫలం, ప్రయోజనం, ఉపయోగం. *–vt.* 3) be of profit to, benefit, to make a gain from a business, make a profit, లాభం కలుగజేయు, ప్రయోజనం కలుగజేయు. 4) to get advantage, gain, benefit, సౌకర్యం, లాభం, ప్రయోజనము పొందు. *–vt.* 5) to be an advantage or benefit to, లాభం సౌకర్యంగా మారు.*–vi.* 6) gain, ఫలం పొందు, మేలు లేక లాభమను భవించు. 7) bring benefit, ఫలించు, ఉపయోగమవు.

**prof-itable,** ★★ (ప్రాఫిటబల్) *a.* 1) yielding a financial profit, lucrative, gainful, లాభకరమైన. 2) useful, ఫలప్రదమైన.

**profi'tably,** (ప్రాఫిటబ్లి) *adv.* with profit, లాభకరంగా, సార్థకంగా, ఉపయోగకరంగా.

**prof'itless,** (ప్రాఫిట్‌లెస్) *a.*1) without profit, gain, or advantage, లాభంలేని, నిష్ఫలమైన. 2) unprofitable, ఉపయోగంలేని.

**prof'ligacy,** (ప్రాఫ్లిగసీ) *n.* 1) great wickedness, vice, చెడునడత, పోకిరితనం, దుష్ట ప్రవర్తన. 2) reckless extravagance, లక్ష్యంలేని దుందుడుకుతనం.

**prof'ligate,** (ప్రాఫ్లిగేట్) *a.* 1) very wicked, shamelessly bad, దుష్టప్రవర్తనగల, పోకిరియైన. 2) dissolute, depraved, విషయాసక్తుడైన. *–n.* 3) a person who is very wicked or extravagant, దుష్టుడు, దుర్మార్గుడు, పోకిరి.

**prof'luent,** (ప్రాఫ్లూయంట్) *n.* flowing forth or along, ప్రవహించెడు.

**pro-found',** ★★ (ప్రొఫౌండ్) *a.* 1) very deep, లోతైన, అగాధమైన. 2) deep in meaning, abstruse, గంభీరమైన, గూఢమైన. 3) intense, sound, అధికమైన. 4) thorough, వ్యుత్పన్నుడైన. 5) felt strongly, very great, చాలా గొప్ప,ఎక్కువగా అనుభూతి చెందిన. 6) going far deeper than what is easily understood, having or showing great knowledge or understanding, లోతుకు వెళ్ళి తేలికగా అవగాహనను తెలుపుట, గొప్ప జ్ఞానమును అవగాహనను తెలిపెడి. 7) carried far down, going far down, low, లోతుకు వెళ్ళు, చాలాదూరంగా తీసుకొని పోవు. *–n.* 8) the deep; the sea; the ocean, an abyss, లోతు, అగాధం. 9) the deep sea, సముద్రం.

**profun'dae,** (ప్రొఫండే) *n.* a deep seated artery as of the arm, neck or leg, బాహువు, మెడ, కాలు మొ. వానిలో వలె లోపల నుండునట్టి ధమని, రక్తవాహిని. *pl.* Profundae.

**pro-fun'dity,** (ప్రొఫండిటి) *n.* 1) depth, లోతు, అగాధత. 2) deep knowledge, గంభీరత, లోతైన జ్ఞానం.

**pro-fuse'ly,** (ప్రొఫ్యూస్‌లీ) *adv.* 1) very abundant, అమితంగా. 2) spending or giving freely, lavish, extravagant, ఇచ్చుట, ఖర్చుచేయుటలో వెనుకకు పోని.

**pro-fu'sion,** (ప్రొఫ్యూజన్) *n.*1) lavish supply, అధికం, అపరిమిత, ధారాళం. 2) lavishing, అతివ్యయం. 3)extravagance, lavishness, అతి, అతి దుబారా.

**pro-fuse,** (ప్రొఫ్యూజ్) 1) abundant, విస్తారమైన, అధికమైన. 2) lavish, ధారాళమైన, అమితంగానిచ్చెడు. 3) spending or giving freely, lavish, extravagant, స్వేచ్ఛగా ఖర్చు చేయు, ఇచ్చు.

**prog,** (ప్రొగ్) *vt.* 1) to thrust, గ్రుచ్చు. *vi.* 2) to go about, తిరుగు. 3) to beg, బిచ్చమెత్తుకొను. *–n.* 4) a pointed instrument, వాడిమొనగల యంత్రం. 5) food got by begging, బిచ్చం.

**progen'itor,** (ప్రొజనిట(ర్)) *n.* 1) ancestor, forefather, పూర్వీకుడు, కూటస్థుడు, పెద్ద. 2) Prog'eny, *n.* offspring, children, descendants, సంతానము, సంతతి, వంశం, ప్రత్యక్ష పూర్వీకుడు, an ancestor in the direct line, forefather.

**prog'eny,** (ప్రొజెని) *n.* children or offspring, descendants, offspring, descendants, సంతానం, సంతతి, వంశం.

**prognos'is,** (ప్రొగ్నొసిస్) *n.* 1) foreknowledge, the art of foretelling the course of a disease from the symptoms; the opinion thus formed, పూర్వనిరూపణం, పైసూచనలను బట్టి ముందుగా రోగ నిరూపణం చేయుట. 2) a forecast of the probable course of a disease, ఒక రోగం యొక్క భవిష్యత్స్వరూప వర్ణన. 3) an estimate of what will probably happen, జరుగబోవుదాని అంచనా.

**prog-nos'tic,** **(ప్రోగ్నొస్టిక్)** *a.* 1) foreshowing, an indication, sign, సూచకమైన, చిహ్నమైన, లక్షణమైన. *–n.* 2) omen, శకునం, ముందు సూచన. 3) sign, చిహ్నం, సూచన. 4) a forecast, prediction, భవిష్య ద్దర్శనం, అంచనా.

**prog-nos-ticate,** **(ప్రోగ్నొస్టికేట్)** *vt.* 1) to indicate beforehand, to predict from facts, forecast, forebode, ముందుగా సూచించు. 2) predict, చిహ్నముల బట్టి భవిష్యత్తును చెప్పు.

**prognosti-cation,** **(ప్రోగ్నొస్టికేషన్)** *n.* 1) a forecast, prediction, foretelling, రాబోవుదానిని సూచించుట లేక చెప్పుట. 2) foretoken, ముందు సూచన, చిహ్నం.

**prog-nos'ti-ca'tor,** **(ప్రోగ్నొస్టికేట(ర్))** *n.* a person or thing that prognosticates, foreteller, రాబోవు దానిని చిహ్నములను బట్టి చెప్పువాడు.

**pro'gram, pro'gramme,** ★★★ **(ప్రోగ్రామ్)** *n.* a list of items or events set down in order with a list of the performers, a plan or course of proceedings, జరుగబోవు ఒక కార్యం యొక్క వరుసను తెలుపు వివరం.

**prog'ress,** ★★★ **(ప్రోగ్రెస్)** *n.* 1) an advance, growth, development, improvement, advance, గమనం, గతి. 2) the act or fact of moving forward, going ahead, ముందుకుపోవుట. 3) a journey or official tour, especially by a ruler or a judge, ఒక పాలకుడు లేక న్యాయాధీశుని సందర్శనం, ప్రయాణం. 3) advancement, అభివృద్ధి, అభివర్ధనం. 4) (Sociology) the development of mankind, a group, or an individual toward an objective recognized as desirable, మానవజాతి ప్రస్థానం. 5) (Biology) increasing specialization and adaptation, as to environment or ultimate function, during development or evolution, పరిసరానుగుణ్యంగా పెరిగి అనుకూల పరిస్థితిలో పొందు అభివృద్ధి. *–vt.* 6) go forward, ముందుకునడచు, సాగిపోవు. 7) advance, improve, వృద్ధియగు, అభివృద్ధియగు.

**pro-gres'sion,** ★ **(ప్రోగ్రెషన్)** *n.* 1) the act or process of moving forward; going ahead, forward movement, ముందుకు నడచుట, గతి. 2) improvement, వృద్ధి పొందుట. 3) (Mathematics) a series of numbers in which there is always the same relation between each quantity and the one succeeding it. 2, 4, 6, 8, 10 are in arithmetical progression. 2, 4, 8, 16, 32 are in geometric progression, అనుపాతం, పరంపర, శ్రేణి, శ్రేఢి. 4) the apparent or actual motion of a planet from west to east, ముందుకుపోవు.

**pro-gres'sional,** **(ప్రోగ్రెషనల్)** *a.* having to do with progression, advance, or improvement, వృద్ధిపొందుచున్న, వృద్ధి పొందదగిన.

**pro-gressive,** ★ **(ప్రోగ్రెసివ్)** *a.* 1) making progress, advancing to something better, improving, moving forward, ముందుకుపోయెడు. 2) advancing, వృద్ధిపొందుచున్న. 3) favoring progress, desiring improvement or reform in government, religion, or business, అభివృద్ధిని కోరు. 4) moving forward, going ahead, developing, ముందుకుపోవు. 5) going from one to the next, involving shifts of players or guests from one table to another, ఒకదాని నుంచి తరువాతిదానికి పోవు. 6) of, following, or based on the theories and practices of progressive education, ఆదర్శ విద్య యొక్క సిద్ధాంతాలు, ఆచరణాత్మక విధానాలపై ఆధారపడిన. 7) (Grammar) showing the action as going on. Is reading, was reading, and has been reading are progressive forms of read, ఒక క్రియ జరుగుచున్నట్లు తెలుపు. 8) (Phonetics) (of assimilation) in which a preceding sound influences one that follows, వర్ణ సమీకరణమునందు ముందుకు వచ్చిన ధ్వని రాబోవు ధ్వనిపై ప్రభావం చూపు. 9) increasing in proportion to the increase of something else, ఒకదాని పెరుగుదల వేరొక దానిపై అదే నిష్పత్తిలో చూపు. *–n.* 10) a person who favors improvement and reform in government, religion, or business, అభివృద్ధి కాముకుడు.

**pro-hib-it,** ★ **(ప్రోహిబిట్)** *vt.* 1) to forbid by law or authority, to forbid by law or authority, forbid, కూడదను. 2) preclude, ఆటంకపరచు. 3) to prevent, hinder, నిరోధించు, ఆపు.

**pro'hi-bi'tion,** **(ప్రోహిబిషన్)** *n.* 1) interdiction, నిషేధం. 2) prevention, ఆటంకం. 3) the act of prohibiting or forbidding, నిషేధించుట, నిరోధించుట లేక అడ్డుకొనుట. 4) a law or laws that prohibits, నిషేధ చట్టములు, నిరోధక చట్టములు.

**pre-hib'itive, prohibitory,** **(ప్రోహిబిటివ్, ప్రొహిబిటరి)** *a.* నిషేధించెడు, ఆటంకకరమైన.

**project'** ★★★ **(ప్రాజెక్ట్)** *vi.* 1) throw, వేయు, విసరు. 2) contrive, యోచించు. ఛాయ లేక ఆకారం వ్రాయు. *–vt.* 3) project, ఉబికియుండు, ముందుకు పొడుచుకొని వచ్చియుండు, ముందరికి వచ్చి యుండు. 4) to plan, scheme, ప్రణాళిక ఏర్పరచు. 5) to make a forecast for (something) on the basis of past performance, గత ఆచరణపై భవిష్యత్తును ఊహించు. 6) to throw or cast forward, ముందుకు త్రోయు. 7) to cause to fall on a surface or into space, గాలిలోకి పడిపోవునట్లు చేయు. 8) to cause to stick out or protrude, కర్రబైటకు పొడుచుకొని వచ్చునట్లు చేయు. 9) to draw lines through (a point, line or figure) and reproduce it on a line, plane, or surface, ఒక బిందువు లేక చిత్రం నుంచి రేఖలను గీయు. *–n.* (ప్రోజెక్ట్) 10) design, plan, యోచన, యుక్తి.

**pro-ject'ile,** **(ప్రొజెక్టైల్)** *a.* 1) that can be thrown, hurled, or shot, ముందుకు విసరెడు. 2) forcing forward; impelling, ముందుకు త్రోసెడు. 3) that can be thrust forward, విసరబడిన. *–n.* 4) an object that can be thrown, hurled, or shot, such as a stone, spear, or bullet, విసరబడినది, వేయబడినది, రువ్వబడినది, పతనక్షేత్రం.

**pro-jec'tion,** ★ **(ప్రొజెక్షన్)** *n.* 1) a part that projects or sticks out, throwing forward, ముందుకు విసరుట, రువ్వుట. 2) the act or fact of sticking out, jutting out, ముందరికి పొడుచుకొని వచ్చి యుండుట. 3) a part jutting out, ఉబుకు. 4) contrivance, ఉపాయం పన్నుట. 5) plan, ఆకారం. 6) shape of a pendulum, ప్రలంబాకృతి. 7) the act or fact of throwing or casting forward, ముందుకు త్రోయుట. 8) the representation, upon a flat surface, of all or part of the surface of the earth or the celestial sphere, చదునుతలంపై భూమి లేక ఒక గ్రహగోళంను చూపుట. 9) (Geometry) the act or fact of projecting a figure, upon a line, plane, or surface, ఒక క్షేత్రంను, రేఖతలం, ఉపరితలంపై చూపుట. 10) (figurative) the act or fact of forming projects or plans, ప్రణాళిక, యోజన, ప్రణాళికా కాలం. 11) (figurative) an estimate of what will happen, forecast made especially on the basis of past performance, ప్రణాళికా రచన.

**pro'ject'or,** **(ప్రొజెక్ట(ర్))** *n.* 1) one who forms a scheme, యుక్తిచేసినవాడు. 2) an apparatus for projecting an image on a screen, ప్రక్షేపకం, ప్రొజెక్టరు.

**pro'jec'ture,** **(ప్రొజక్చ(ర్))** *n.* ఉబుకు.

**Pro-lapse', pro-lapsus,** **(ప్రొలాప్స్, ప్రొలాప్సస్)** *n.* the slipping out of an organ of the body from its normal position, ఆంత్రాద్యంగపాతం.

**pro'late,** **(ప్రొలేట్)** *a.* 1) extending lengthwise, పొడవుగా వ్యాపించెడు. 2) Pro'-lated, *a.* ప్లుతమైన (అచ్చు)

**pro'leg,** **(ప్రొలెగ్)** *n.* an abdominal leg of a caterpillar or other larva, పురుగుల కడుపునకు సంబంధించిన ఒక అవయవం.

**prolep'sis,** **(ప్రొలెప్సిస్)** *n.* 1) a figure by which objections are anticipated and answered; the dating of an event before its time, పూర్వగ్రహణం, పూర్వాదానం. 2) the act of anticipating; looking forward to; expectation, ఆశించుట, ఎదురుచూచుట. 3) anticipation of objections in order to answer them in advance, సంజాయిషీ ఇచ్చుటకు ఎదురుచూచుట.

**prole'ta'riat,** **(ప్రొలిటేరియట్)** *n.* 1) the lowest class in economic and social status. The proletariat includes unskilled laborers, casual laborers, and tramps, సామాన్య ప్రజ. 2) the laboring class in Europe, especially as contrasted by the socialists formerly with slaves and serfs, and now with the middle class, కమ్యూనిస్టుల వర్గీకరణ ప్రకారం ఐరోపా ఖండంలోని శ్రామిక వర్గం, మధ్యతరగతి వర్గ ప్రజలు. 3) the proletaries in ancient Rome, ప్రాచీన రోమ్ సామ్రాజ్యంలో బానిసలు, పనివారు.

**prol'icide,** **(ప్రొలిసైడ్)** *n.* infanticide, killing of offspring; the killing of the human race, భ్రూణహత్య, గర్భమందుగాని, పుట్టిన తర్వాతగాని శిశువును చంపుకొనుట.

**pro-lif'ic,** **(ప్రొలిఫిక్)** *a.* 1) producing young, బిడ్డలను కనెడు, అవంధ్యమైన. 2) producing many offspring, productive, విస్తారంగా ఫలించెడు. 3) producing much, ఎక్కువ ఉత్పత్తిగల. 4) characterized by abundant production, విస్తృత ఉత్పత్తి కలిగిన. 5) conducive to growth or fruitfulness, ఎక్కువ ఉత్పత్తి పొందుటకు లేక ఫలవంతమగుటకు అవకాశం గల.

**pro-lification,** **(ప్రొలిఫికేషన్)** *n.* పిల్లలను కనుట.

**pro-lix,** **(ప్రోలిక్స్)** *a.* using too many words, too long, tedious, దీర్ఘమైన, విసుగు పుట్టించెడు.

**pro-li-xity,** **(ప్రోలిక్సిటి)** *n.* great length, verbosity, too great length, tedious length of speech or writing, దీర్ఘత, అతి వాగ్విస్తారత.

**pro-lix'ly,** **(ప్రోలిక్స్లి)** *adv.* using too many words; too long; tedious, దీర్ఘంగా.

**proloc'utor,** **(ప్రొలొక్యూట(ర్))** *n.* a person who speaks for another or others, (మతబోధక సభకు) అగ్రాసనాధిపతి.

**pro'logue,** **(ప్రొలొగ్)** *n.* 1) an introduction to a novel, poem, film, or other literary or dramatic work, preface, నాటకారంభమందలి ప్రస్తావన, పూర్వరంగము, నాంది. 2) a speech or poem addressed to the audience by one of the actors at the beginning of a play, నాటకం యొక్క నాందీ ప్రస్తావన. 3) the actor who speaks the prologue to a play, నాటక ప్రదర్శనలో నాంది పలుకువాడు.

**pro-long',** **(ప్రొలాంగ్)** *vt.* 1) to make longer, extend, stretch, lengthen, పెంచు, పొడిగించు. 2) postpone, మరియొకప్పటికి నిలిపిపెట్టు. 2) to put off in time, postpone, సమయంలోపల ఆపివేసి, వాయిదా వేయు.

**pro'longa'tion,** **(ప్రొలాంగేషన్)** *n.* the action of lengthening in time or space, extension, దీర్ఘంచేయుట, పొడిగించుట.

**prom'e-nade,** **(ప్రామినేడ్)** *n.* 1) a walk for pleasure or for show, విలాసార్థం నడక. 2) a dance or ball, prom, విహారస్థలం, నృత్యం లేక పాశ్చాత్యుల బాల్‌రూమ్ నృత్యం. *–vi.* 3) walk for pleasure, విహరించు, విలాసార్థం తిరుగు.

**prome'thean,** **(ప్రమీథియన్)** *a.*1) Prometheus pertaining to, Prometheus who stole fire from heaven, స్వర్గం నుండి అగ్నిని దొంగిలించిన, అనువానికి సం. *–n.* 2) a kind of lucifer match, ఒక విధమైన అగ్గిపుల్ల.

**prom'inence, prom'inency,** **(ప్రామినెన్స్, ప్రామినెన్సీ)** *n.*1) a protuberance, ఉబ్బినది, ఎత్తైన భాగం. 2) conspicuousness, ఔన్నత్యం, ముఖ్యంగా కనబడుట, ప్రాధాన్యం, ముఖ్యత.

**prom'inent,** **(ప్రామినెంట్)** *a.* 1) jutting, protuberant, ఎత్తైన, ఉబికియున్న, ఉన్నతమైన. 2) conspicuous, సుస్పష్టంగా కాన్పించెడు, ప్రధానమైన.

**prom'inently,** **(ప్రామినెంట్‌లీ)** *adv.* ఇతరమునకంటె ఉన్నతంగా, సుస్పష్టంగా, ప్రధానంగా, ముఖ్యంగా.

**pro'mis-cu'ity,** **(ప్రామిస్క్యూటీ)** *n.* 1) mixing or mingling without order, సంకరత, మిశ్రత్వం, అభేదంగా కలియుట. 2) the fact or condition of being promiscuous, అభేదంగా కలిసిపోవు గుణం.

**pro-misc'uous,** **(ప్రామిస్క్యుఅస్)** *a.*1) mixed, mingled, mixed and in disorder, మిశ్రమైన, అభేదంగా కలసిపోయిన. 2) confused, సంకులమైన. 3) making no distinctions, not discriminating, విభేదములు, తేడాలు లేని. 4) not confining one's sexual relationships to one person, రతి సంబంధాలలో ఒకరికే పరిమితం కాని.

**promi'se',** ★★★ **(ప్రామిస్)** *n.* 1) words said or written, binding a person to do or not to do something, assurance, undertaking, వాగ్దత్తం, ఖరారు, ఇచ్చినమాట. 2) an indication of what may be expected, ఏమి ఆశించవచ్చునో తెలుపు సూచన. 3) an indication of future excellence, something that gives hope of success, విజయం సిద్ధించగలదని సూచించుట. *–vi & vt.* 4) covenant, undertake, వాగ్దత్తంచేయు. ఆశగలిగియుండుటకు ఆస్పద మిచ్చు.

**promise-breaker,** **(ప్రామిస్‌బ్రేక(ర్))** *n.* మాటతప్పువాడు.

**prom'is-ee',** **(ప్రామిసి)** *n.* a person to whom a promise is made, ఎవనికి వాగ్దత్తం చేయబడునో వాడు.

**prom'iser,** **(ప్రామిస(ర్))** *n.* one who promises, వాగ్దత్తం చేయువాడు.

**prom'ising,** ★ **(ప్రామిసింగ్)** *a.* likely to turn out well; hopeful, పురోభివృద్ధికి రాదగిన, కాగల, ముందుకు రాదగిన.

**prom'isor,** **(ప్రామిసర్)** *n.* promiser, a person who makes a promise, ఒడంబడిక, యిచ్చినవాడు.

**prom'issory,** **(ప్రామిసరి)** *a.* containing or implying a promise, ఖరారును దెలిపెడు. P. note = అప్పుపత్రం.

**prom'ontory,** **(ప్రామంటరి)** *n.* a high point of land extending from the coast into the water, headland, సముద్రంలోచొచ్చి యుండు ఉన్నతమైన భూమి యొక్క అగ్రం.

**pro-mote',** ★★★ **(ప్రమోట్)** *vt.* 1) to raise in rank, condition, or importance, advance, పొడిగించు, హెచ్చించు, వృద్ధిచేయు. 2) raise, హెచ్చు, ఉద్యోగమిచ్చు.

**pro-mot'er,** ★ **(ప్రమోట(ర్))** *n.* to help to grow or develop, help to success, వృద్ధిచేయువాడు.

**pro-mo'tion,** ★★★ **(ప్రమోషన్)** *n.*1) advancing, furthering, వృద్ధిచేయుట, హెచ్చుచేయుట, అభివృద్ధి. 2) elevation, ఉన్నతస్థితి కలుగజేయుట. 3) to help to grow or develop, help to success, దోహదరికాయగు. 4) to help to organize, start, ప్రారంభ సహాయకమగు. 5) to further the sale or acceptance of (a product or service) by advertising and publicity, అమ్మకంలో వృద్ధి కలిగించు. 5) (chess) to exchange (a pawn reaching the last rank) for a queen, rook, bishop, or knight of the same color, చదరంగపు ఆటలో ఒక బంటు చివరి వరకు రాగా దానిని మంత్రి, ఏనుగు, శకటం మొదలగు వానిగా మార్చుకొనుట. 6) (Chemistry) to make (a catalyst) more active, ఒక ఉత్ప్రేరకమును ఇంకా ఎక్కువ చురుకుదనం చెందునట్లు చేయు.

**pro-mo'tive,** **(ప్రమోటివ్)** *a.* tending to promote, అభివృద్ధికరమైన.

**prompt,** ★★ **(ప్రాంప్ట్)** *a.* 1) ready and willing, on time, quick, quick to act, చురుకుగల, తక్షణం చేసెడు. 2) immediate, అవిలంబమైన. 3) done at once; made without delay, వెను వెంటనే చేసిన, ఆలస్యం లేకుండా చేసిన. *–vt.* 4) incite, ప్రేరేపించు, పురికొల్పు, ఉత్సాహపరచు. 5) reminding of words forgotten, మరచి పోయిన పదములనందించు. 6) to give rise to, suggest, inspire, ఫలితం కలిగించు, ప్రోత్సహించు. 7) to remind (a learner, speaker, or actor) of the words or actions needed, నటునికి మాటలను అందించు.

***synonyms :*** alert, instant, timely
***antonyms :*** delaying, slow, untimely

**promp'ter,** **(ప్రాంప్ట(ర్))** *n.* 1) a person who tells actors or speakers what to say when they forget, పురికొల్పువాడు, ప్రేరేపకుడు, నటకులకు మరచి పోయిన వాక్యములనందించువాడు. 2) a device for prompting a speaker, such as a Teleprompter, టెలివిజన్‌లో చదువుటకు కావలసిన విషయమును అందించెడి పరికరం.

**prompt'itude,** **(ప్రామ్‌ప్టిట్యూడ్)** *n.* promptness, readiness in acting or deciding, promptness, అవిలంబం, త్వరితం, వేగము, ఉత్సాహం, చురుకు దనం.

**prompt'ly,** ★ **(ప్రామ్ప్ట్‌లీ)** *adv.* 1) at once, తక్షణం, అనాలస్యంగా, శీఘ్రంగా. 2) willingly, ఇష్టంతో.

**pro'mul'gate,** **(ప్రామల్గేట్)** *vt.* to announce officially; proclaim formally, proclaim, publish, ప్రకటనచేయు.

**promul'ga'tion,** (ప్రొమల్గేషన్) *n.* 1) publication, the act or process of promulgating, ప్రసిద్ధ పరచుట, ప్రచారం ప్రకటన,చాటింపు. 2) the state of being promulgated, ప్రసిద్ధ పరచినది. 3) the official publication of a new law or decree, చట్ట ప్రకటన (క్రొత్త చట్టం లేక చట్ట విధానమును ఏర్పరచుట.)

**promul'ga'tor,** (ప్రొమల్గేటర్) *n.* to announce ప్రచారం చేయువాడు, ప్రసిద్ధపరచువాడు.

**promus'cis,** (ప్రొమ్యూసిస్) *n.* a proboscis esp. of hemipters, తొండం, ముక్కు, ముట్టె, (నల్లి మొ. కొన్ని పురుగుల సం.) రక్తం పీల్చుటకైన దీర్ఘమైన అవయవం.

**pro-na'tion,** (ప్రొనేషన్) *n.* 1) the act of rotating the hand or forelimb so that the palm turns down, అఱచేతిని క్రిందివైపు త్రిప్పుట, అధోముఖత. 2) (golf) the act of pronating the wrist, గోల్ఫ్ ఆటలో అరచేతిని బోర్లించుట. 3) the position taken in pronating, అర చేతిని బోర్లించి ఉంచిన స్థితి. 4) a making prone, బోర్లించుట.

**prone,** ★ (ప్రోన్) *a.* 1) inclined, liable, bending forward, ముందుకు వంగిన లేక వాలియున్న. 2) disposed, ఇష్టంగల. 3) lying with the face down, బోరగిలపడియున్న. 4) lying flat, వెల్లకిలపడు. 5) having a downward slope or direction, వాలు కలిగి ఉండు. *opp.* supine.

**prong,** (ప్రాన్గ్) *n.* 1) one of the pointed ends of a fork or antler, ములుకోల,శూలం. 2) a branch or fork of a small stream, ప్రవాహం యొక్క ఒక చీలిన శాఖ. 3) any branch, fork, division, or section,ఏదైనా చీలి రెండు ఎక్కువగా ఉన్న ఒక శాఖాభాగం. – *vt.* 4) to pierce or stab with a prong, చీలి ఉన్న పంగతో పొడుచు. 5) to supply with prongs, చీలిన పంగగల వస్తువునిచ్చు. 6) to turn up the soil with a fork, చీలిన వస్తువుతో నేలను కుదించు.

**pronged,** (ప్రాన్గ్డ్) *a.* having prongs, sections, aspects, branches or divisions, కొనయందు శూలం వలె ముళ్ళుగల.

**pro-nom'inal,** (ప్రోనామినల్) of or having to do with pronouns, having the nature of a pronoun. This, that, any, some, and so forth, are pronominal adjectives, సర్వనామ సం.

**pro-noun,** ★ (ప్రొనవున్) –*n.* a word used to indicate without naming; word used instead of a noun. In "Krishna did not like to go because he was sick," 'he' is a pronoun used in the second part of the sentence to avoid repeating Krishna, సర్వనామం.

**pro-nounce,** ★★ (ప్రొనవున్స్) *vt.* 1) to make the sounds of, speak, utter, ఉచ్చరించు.2) to declare (a person or thing) to be, affirm, తీర్మానంగా జెప్పు, నిశ్చయించియను. 3) to declare solemnly or positively, తీర్మానించు. 4) deliver as a decree, విధించు. – *vi.* 5) to pronounce words,పదములను ఉచ్చరించు. 6) to give an opinion or decision, దృఢంగా అభిప్రాయం చెప్పు.

**pro-nounce-able,** (ప్రొనవున్సిబుల్) *vt.* to make the sounds of, speak, పలుకదగిన, ఉచ్చరింపదగిన.

**pro-nun'ci-a'tion,** ★ (ప్రొనన్సియేషన్) *n.* 1) uttering with articulation, utterance, a way of pronouncing, ఉచ్చారణ, పలుకుబడి. 2) the act of making the sounds of words, speaking, pronouncing; saying a word or words aloud, పదంలోని అక్షరములను ఒకటొకటిగా చెప్పు.

**pro-nun'ciative, pro-nun'ciatory,** (ప్రొనన్సియేటివ్, ప్రొనన్సియేటరీ) *a.* of or having to do with pronunciation, ఉచ్చారణ సం.

**proof,** ★★ (ప్రూఫ్) *n.* 1) the establishment of the truth of anything; demonstration, నిదర్శనం, ప్రమాణం. 2) a way or means of showing beyond doubt the truth of something, evidence, సాక్ష్యం. 3) an act of testing; trial, test, శోధన, పరీక్ష. 4) resisting power, అభేద్యత, చొర శక్యముకాని. 5) that which cannot be overcome, అభేద్యమైనది, లొంగనిది. 6) the condition of having been tested and approved, పరీక్షించి ఆమోదించుట. 7) a trial impression from type. A book is first printed in proof so that errors can be corrected and additions made, ముద్రణలో నమూనా కొరకు ముద్ర ఒత్తు. 8) a trial print of an etching, photographic negative, or the like, చెక్కుట మొదలగువానిపై నమూనా అచ్చు. 9) a proof coin, నమూనా నాణెం. –*a.* 10) firm, impenetrable, దృఢమైన, చొరగూడని. 11) of tested value against something, పరీక్షించిన విలువ యొక్క నమూనా కొరకు. 12) used to test or prove; serving for a trial, నిరూపించు, పరీక్షించు. – *vt.* 13) to render proof against something, make resistant to something, ఒకదానికై ఉపపత్తులను సమకూర్చు. 14) to make a proof of, తప్పులు దిద్దుటకు, సవరణలు చేయుటకు నమూనా ప్రతి తయారు చేయు. 15) P. reader = అచ్చుకూర్పులో తప్పులు దిద్దువాడు.

**proof'less,** (ప్రూఫ్‌లెస్) lacking evidence,సాక్ష్యంలేని, రుజువు లేని.

**proof'sheet,** (ప్రూఫ్‌షీట్) *n.* a printers' proof, అచ్చుకూర్పులో తప్పులు దిద్దుటకై ముందుగా ముద్రించిన అచ్చుకాగితం, అచ్చు, చిత్తు.

**proot'ic,** (ప్రూటిక్) *n.* a bone developed in front of the ear in some vertebrata, వెన్నెముకగల కొన్ని జంతువులలో చెవివద్ద పెరిగెడు ఎముక.

**prop,** **(ప్రాప్)** *vt.* 1) to hold up by placing a support under or against, support, sustain, ఆధారమిచ్చు, ఆసరాయిచ్చు. – *vi.* (of a horse) to stop suddenly. –*n.* 2) support, stay, ఆధారం, ఆశ్రయం, దన్ను. 3) a thing or person used to support another, ఆశ్రయం ఇచ్చువాడు, ఆధారం కల్పించినది.

**prop'agable,** **(ప్రాపగబల్)** *a.* that can be propagated or spread, వృద్ధికాదగిన.

**prop'a-gan'da',** ★ **(ప్రాపగ్యాండ)** *n.*1) systematic efforts to spread opinions or beliefs, any plan or method for spreading opinions or beliefs, ఏదేని మతం మొ. వి. వ్యాపింపజేయుటకు చేయు ఏర్పాటు. 2) the opinions or beliefs thus spread, ప్రచారం వలన ఏర్పడిన అభిప్రాయాలు లేక విశ్వాసాలు.

**prop'a'gan'dism,** **(ప్రాపగ్యాండిజమ్)** *n.* the use of propaganda, మతమును బోధించి వ్యాపింపజేయుట.

**prop'a-gan'dist,** **(ప్రాపగ్యాండిస్ట్)** *n.* a person who gives time or effort to the spreading of some opinion, belief, or principle, మతమును బోధించి వ్యాపింపజేయువాడు.

**prop'agate,** **(ప్రాపగేట్)** *vt.*1) reproduce, పుట్టించు. 2) beget, multiply, కని వృద్ధిచేయు. 3) spread, extend, వ్యాపింపజేయు. 4) to cause to increase in number by the production of young, పిల్లల ఉత్పత్తి ద్వారా సంఖ్య పెంచు. 5) to spread (news or knowledge), వార్తలను, విజ్ఞానమును వ్యాపింపచేయు. 6) to pass on; send further, అందించు. –*vi.* 7) to produce offspring, పిల్లలను కను. 8) have an issue, వృద్ధిపొందు. 9) sp- read, విస్తరించు, వ్యాపించు.

**prop'a-ga'tion,** **(ప్రాపగేషన్)** *n.* 1) increase, వృద్ధి. 2) production, ఉత్పత్తియగుట. 2) spreading, diffusion, the act or process of breeding plants or animals, వ్యాపించుట, ప్రసరణం. 3) the act or process of making more widely known, getting more widely believed, spreading, ప్రచారం చేయుట. 4) the act or fact of passing on, sending further, spreading or extending, అందించుట, ప్రచారం చేయుట. 5) the travel of electromagnetic or sound waves through a medium such as air or water, ఒక యానకం ద్వారా విద్యుత్ అయస్కాంత తరంగాల వ్యాప్తి.

**prop'agative,** **(ప్రాపగేటివ్)** *a.* serving or tending to propagate, వృద్ధిచేసెడు.

**prop'a-ga'tor,** **(ప్రాపగేటర్)** *n.* a person or thing that propagates, వృద్ధిచేయువాడు.

**propel',** **(ప్రొపెల్)** *vt.* 1) to drive or push forward; force ahead, move forward, ముందరికి త్రోయు. 2) to impel or urge onward, ఇంకను ఎక్కువ చేయవలెనని ముందుకు లాగి ప్రయత్నించు.

**propel'ler,** **(ప్రొపెల(ర్))** *n.* 1) a person or thing that propels, ముందరికి త్రోయువాడు. 2) a revolving hub with blades, for propelling boats and aircraft, ముందరికి త్రోయు సాధనం.

**pro pend'ency,** **(ప్రొపెండెన్సీ)** *n.* వాలకం; ఇష్టం.

**pro-pense',** **(ప్రొపెన్స్)** *a.* inclined, disposed, prone, ఇష్టంగల, ఇచ్ఛగల, మనస్సుగల.

**pro-pen-sity,** **(ప్రొపెన్సిటి)** *n.* a natural inclination or bent, inclination, leaning, inclination, tendency, మనసుగలిగియుండుట, ఇష్టం.

**prop'er,** ★★★ **(ప్రాపర్)** *a.* 1) right for the occasion, fitting, correct, fit, right, యుక్తమైన, యోగ్యమైన, తగిన. 2) belonging to oneself, own, స్వకీయమైన, స్వంతమైన. 3) in the strict sense of the word, strictly so called, పదం యొక్క ఖచ్చితమైన అర్థంలో. 4) decent, respectable, గౌరవింపదగిన, యుక్తమైన. 5) (Grammar) belonging to one or a few; not common to all; designating a particular person, place, or thing. France is a proper noun, French is a proper adjective, ఒకరు లేక కొద్దిమందికి చెందిన. 6) designating a liturgical service, psalm, or lesson, appointed for a particular day or season; (complete, thorough, fine, excellent, ఒక ప్రత్యేక సందర్భమునకు ప్రార్థనకు చెందిన గీతం లేక పాఠం. 7) good-looking, handsome, అందమైన, సుందరమైన. 8) belonging exclusively or distinctively, కేవలం ప్రత్యేకంగా చెందిన. 9) represented in its natural colors, సహజ రంగులతో చూపిన. 10) P. noun = నామవాచకం.

**pro'perly,** ★★★ **(ప్రాపర్లీ)** *adv.* 1) in a proper, correct, or fitting manner, తగినట్లు, యుక్తంగా. 2) suitably, rightly, justly, క్రమంగా, సరిగా. 3) strictly, కచ్చితంగా. 4) thoroughly, completely, excellently, సంపూర్తిగా. 5) P. speaking = నిజంగా మాట్లాడినట్లయితే.

**prop'erty,** **(ప్రాపర్టీ)** *n.*1) quality, గుణం, లక్షణం, స్వభావం. 2) a thing or things owned; possession or possessions, estate, ఆస్తి, సొత్తు. 3)ownership, the right of ownership title, స్వామ్యం. 4) a piece of land or real estate, కొద్దిపాటి భూమి లేక వ్యవసాయ సంస్థానం. 5) any object, such as a piece of furniture or a walking stick, ఏదైనా ఒక వస్తువు. 6) a story on which a motion picture is based, సినిమా తీయటానికి వాడిన కథ. 7) an actor, athlete, or employee, under contract, కాంట్రాక్టు క్రింద ఉన్న నటుడు, క్రీడాకారుడు లేక ఉద్యోగి. 8) a quality or power belonging specially to something, ఒక వస్తువు యొక్క నాణ్యత లేక సామర్థ్యం. 9) P. in cattle = గోధనం. 10) Deed of partition of p. = అంశపత్రం. 11) Landed p. = భూవసతి, 12) Movable p. = చరాస్తి, 13) Personal p. = స్వీయవసతి.

**proph'ecy,** **(ప్రాఫెసి)** *n.* 1) the act of telling what will happen, foretelling future events, భవిష్యత్తును చెప్పుట. 2) foretelling, సోదె చెప్పుట. 3) prediction, దూరదృష్టి చేత చెప్పబడినది. 4) something told about the future, indication of something to come, భవిష్యత్తును గురించి చెప్పునది. 5) a divinely inspired utterance, revelation, or writing, భగవత్ప్రేరితంగా చెప్పబడినది. 6) a book of prophecies, భవిష్యత్తులో జరుగబోవు వానిని చెప్పుట.

**proph'e-si'er,** **(ప్రాఫసీయ(ర్))** *n.* one who tells what will happen, భవిష్యత్తు చెప్పువాడు.

**proph'esy,** **(ప్రాఫెసీ)** *vt & vi.* to tell what will happen, foretell, ముందుగా చెప్పు, భవిష్యత్తును చెప్పు, సోదెచెప్పు.

**proph'et,** **(ప్రాఫెట్)** *n.* 1) a person who tells what will happen, దీర్ఘదర్శి. 2) foreteller, సోదెచెప్పువాడు. 3) a person who preaches what he thinks has been revealed to him, especially any of the Biblical figures who taught and preached in the name of God, such as Isaiah and Jeremiah, భగవత్ప్రేరితుడై పలుకువాడు. 3) a spokesman, as of some cause or doctrine, ఒక సిద్ధాంతం లేక హేతువును సమర్థించుచు చెప్పబడినవాడు.

**proph'etess,** **(ప్రాఫెటస్)** *n.* a woman prophet, భవిష్యత్తును చెప్పు స్త్రీ.

**pro-phet'ic, pro-phet'ical,** **(ప్రాఫెటిక్, ప్రాఫెటికల్)** 1) belonging to a prophet, such as a prophet has, భవిష్యత్తును చెప్పెడు లేక తెలిపెడు. 2) containing prophecy, జ్యోతిష్యంగల. 3) giving warning of what is to happen, foretelling, జరుగవలసిన దానిని గురించి హెచ్చరించిన.

**proph'y-lac'tic,** **(ప్రాఫిలాక్టిక్)** *n.* 1) protecting from disease, preventive, రోగంరానియ్యకుండ చేసెడు మందు. 2) protective, preservative, precautionary, రక్షకం, నిలువ ఉంచునది, జాగ్రత్తగా ఉంచునది.

**pro-pin'quity,** **(ప్రాపిన్క్విటి)** *n.*1) nearness in place, especially personal nearness, స్థలమందును, కాల మందును, బంధుత్వమందును సామీప్యం. 2) nearness of blood, kinship, రక్తసంబంధం.

**pro-pitiate,** **(ప్రాపిషియేట్)** *vt.* 1) to prevent or reduce the anger of, win the favor of, appease or conciliate (one who is offended or likely to be), శాంతిచేయు, సంతోషపెట్టు. 2) appease, conciliate, అనుగ్రహం పెట్టునట్లు చేయు.

**pro-pi'tia'tion,** **(ప్రాపిషియేషన్)** *n.* 1) the act of propitiating, conciliating, కోపమణచుట, అనుగ్రహము కలిగించుకొనుట. 2) atonement, శాంతి, ప్రాయశ్చిత్తం. 3) (Theology) Christ, and His life and death, as the means by which reconciliation of God and mankind is attained, క్రీస్తు ఆయన జీవితం, మరణం అనునవి ఎట్లు మనుష్యుని విముక్తి కలిగించునో తెలుపునది.

**pro-pitiatory,** **(ప్రాపిషియేటరీ)** *a.* 1) intended to propitiate, making propitiation, conciliatory, శాంతికరమైన, అనుగ్రహం పుట్టించెడు. 2) expiatory, ప్రాయశ్చిత్త నిమిత్తమైన.

**propi-tious,** **(ప్రాపిషస్)** *a.* 1) favorable, ప్రసన్నమైన. 2) merciful, కృపగల. 3) auspicious, అనుకూలమైన. 4) favorably inclined, gracious, అనుగ్రహమైన.

**pro'plasm,** **(ప్రొప్లాజ్మ్)** *n.* a mould, a matrix, అచ్చు.

**pro-po'nent,** **(ప్రపొనెంట్)** *a. n.* 1) a person who makes a proposal or proposition, యోచన చెప్పువాడు, యోచన చెప్పునట్టి. 2) a person who supports something, advocate, favorer, supporter, ఒకరి తరపున వాదించు వ్యక్తి. 3) (Law) a person who submits a will for probate, అనుసరించుటకు విల్లును సమర్పించు వ్యక్తి.

**propor'tion,** ★★★ **(ప్రపోర్షన్)** *n.* 1) a part, share, పాలు, భాగం. 2) symmetry, భాగముల యొక్క పరస్పర సంబంధం, అవయవ సౌష్ఠవం. 3) ratio, సంబంధం. 4) a proper relation between parts; balance; harmony, equality of ratios, సంబంధ సామ్యం. 5) the relation of two things in size, number, amount, or degree, పరిమాణం, సంఖ్య మొదలగు వానిలో రెండు వస్తువులకు గల పరస్పర సంబంధం. 6) (Mathematics) a statement of equality between two ratios, రెండు నిష్పత్తులకు మధ్యగల సమానత్వం. *–vt.* 7) to adjust in proper proportion or relation, భాగం సరిపుచ్చు, పొందికపరచు. 8) to fit (one thing to another) so that they go together suitably, రెండు వస్తువులను సమానంగా ఉండునట్లు అనుసంధానం చేయుట.

**pro-por'tionable,** **(ప్రపోర్షనబల్)** *a.* being in due proportion; proportional, సరిపుచ్చదగిన.

**pro-por'tional,** ★ **(ప్రపోర్షనల్)** *a.* 1) in the proper proportion, corresponding, తగిన, యుక్తభాగమైన. 2) suitable, అనురూపమైన. 3) proportionate, సంబంధ సామ్యంగల. 4) (Mathematics) having the same or a constant ratio, ఒకే రకమైన నిష్పత్తి గల. *–n.* 5) one of the terms of a proportion in mathematics, సంబంధ సామ్య మందొక రాశి.

**pro-portionally,** **(ప్రపోర్షనలి)** *adv.* in proportion, అనురూపంగా, యుక్తభాగంగా.

**pro-por'tionate,** **(ప్రపోర్షనేట్)** *a.* 1) in the proper proportion, proportioned, proportional, అనురూపమైన, తగిన, యుక్తమైన. *–vt.* 2) to make proportionate, proportion, భాగం సరిపుచ్చు, పాలుసరిచేయు.

**pro-por'tionately,** (ప్రపోర్షనేట్‌లి) *adv.* in proportion, తగినట్లుగా, పాలు, సరియగునట్లు.

**Pro-por'tionless,** (ప్రపోర్షన్‌లెస్) unsymmetrical, భాగములు సరిగాలేని.

**pro-por'tionment,** (ప్రపోర్షన్‌మెంట్) *n.* 1) the act of proportioning, భాగములు వేయుట. 2) the condition of being proportioned, వంతులు వేయుట.

**propos'al,** ★★★ (ప్రపోజల్) *n.*1) what is proposed, plan, scheme, or suggestion, ఆలోచన కెదుటబెట్టిన సంగతి. 2) overture, tender, ఇష్టమును(అభిప్రాయాన్ని) తెలుపుట. 3) scheme, యోచన. 4) an offer of marriage, వివాహం చేసుకొనమని కోరుట. 5) the act of proposing, వివాహం చేసుకొనవలసినదిగా అభ్యర్థించు.

**pro-pose,** ★★ (ప్రపోజ్) *vt.* 1) to put forward for consideration, discussion, acceptance, or trial, suggest, put for consideration, ఉపపాదించు, ప్రస్తావించు. 2) intend, ఉద్దేశించు. 3) express desire, ఇష్టము తెలుపు. 4) to present (the name of someone) for an office or membership, పేరును ప్రతిపాదించు. 5) to present as a toast to be drunk, త్రాగబోయే ముందు ఫలానావారి ఆరోగ్యమునకు అని ప్రతిపాదించు. 6) to intend, plan, కోరు, ఉపాయం పన్ను. – *vi.* 7) to form a design or purpose, ఒక నమూనా లేక ఉపయోగమును ఏర్పాటు చేయు.

**prop'osi'tion,** ★★ (ప్రపోజిషన్) *n.* 1) what is offered to be considered, proposal, ఆలోచించుట కొరకు ఎదుట పెట్టబడిన సంగతి. 2) a complete sentence, వాక్యం.3) statement, ప్రతిజ్ఞ. 4) a statement; assertion. Eg: "All men are created equal." A proposition in logic is a statement to be proved either true or false. Eg. Resolved: that our school should have a store, ప్రకటన, నిర్ధారణ. 5) a problem to be solved, పరిష్కరింపవలసిన సమస్య. 6) a business enterprise, affair to be dealt with, undertaking, ఒక వ్యాపార ప్రతిపాదన. 7) a person or thing to be dealt with, వ్యవహరించవలసిన వ్యక్తి.

**pro-pound',** (ప్రపౌండ్) *vi.* to put forward; propose, యోచనకు తెచ్చు.

**propri'etary,** (ప్రొప్రయిటరి) *a.* 1) belonging to a proprietor, యజమాని సం., ఒక యజమానికి చెందెడు. 2) holding property, ఆస్తిగల.3) owned by a private person or company; belonging to or controlled by a private person or company as property, ఒక వ్యక్తి లేదా వ్యాపార సంస్థచే స్వామ్యము కలిగిన. –*n.* 4) an owner, proprietor, స్వంతదారుడు, యజమానుడు. 5) a group of owners, యజమానులు. 6) the holding of property, ownership, స్వంతంగా పొందుట, యాజమాన్యం. 7) a proprietary medicine or drug, అధీకృత ఔషధం.

**pro-pri'etor,** (ప్రప్రయిట(ర్)) *n.* a person who owns something as his possession or property, owner, స్వంతదారుడు, యజమానుడు.

**pro-pri'etress, pro-pri'etrix,** (ప్రొప్రయిట్రెస్, ప్రొప్రయిట్రిక్స్) *n.* a woman owner or manager, యజమానురాలు.

**propri'ety,** (ప్రొప్రయిటి) *n.*1) the quality or condition of being proper, fitness, యుక్తత, మర్యాద, క్రమము. 2) proper behavior, సక్రమ ప్రవర్తన. 3) proper or peculiar character, సరియైన విచిత్ర ప్రధాన, 4) property, ఆస్తి.

**pro-pug'ner,** (ప్రొపగ్నర్) *n.* ఒక పక్షమున వాదించువాడు.

**pro-pul'sion,** (ప్రొపల్షన్) *n.* 1) the act of driving forward or condition of being driven onward, driving forward, ముందుకు త్రోయుట. 2) a propelling force or impulse, తీసుకొనిపోవు సామర్థ్యం.

**pro-pul'sive,** (ప్రొపల్సివ్) driving forward or onward, propelling, ముందుకు త్రోయునట్టి.

**Pro-ra'ta,** (ప్రొరేటా) *adv.* according to one's share, in proportion, according to the share, interest, etc., of each, వంతు ప్రకారం.

**pro'ro-gation,** (ప్రొరోగేషన్) *n.* the discontinuance of the meetings of a lawmaking body without dissolving it, త్రోసిపెట్టుట.

**pro-rogue',** (ప్రొరోగ్) *vt.* to discontinue the regular meetings of (a lawmaking body) for a time, adjourn, defer, నిలుపు లేక త్రోసిపెట్టు.

**pro-rup'tion,** (ప్రొరప్షన్) *n.* పగులుట, బద్దలగుట.

**pro-sa'ic, pro-sa'ical,** (ప్రొజాయిక్, ప్రొజయికల్) *a.* 1) like prose, matter-of-fact, ordinary, not exciting, వచన రూపకమైన, గద్యాత్మకమైన, పద్యంకాని. 2) of, in, or having to do with prose, గద్యం లేక వచనమునకు సంబంధించిన. 3) dull, prosy, నిస్సారమైన, రసహీనమైన.

**pro'saist,** (ప్రొజాయిస్ట్) *n.* 1) a person who writes in prose; prose author, వచనకావ్యం వ్రాసినవాడు. 2) a prosaic or unpoetic person, వచనం వ్రాసిన పద్యరచన తెలియని వ్యక్తి.

**pro-scribe',** (ప్రొస్క్రయిబ్) *vt.* 1) exile, దేశం నుండి వెళ్ళగొట్టు. 2) interdict, కూడదని విధించు.

**pro'script,** (ప్రొస్క్రిప్ట్) *n.* a proscribed person, నిషేధం, బహిష్కారం, శిక్షింపబడినవాడు.

**pro-scrip'tion,** (ప్రొస్క్రిప్షన్) *n.* prohibition, బహిష్కారం, నిషేధం.

**pro-scrip'tive,** (ప్రొస్క్రిప్టివ్) *a.* proscribing; tending to proscribe, బహిష్కరించెడు.

**prose,** ★ **(ప్రోజ్)** *n.* 1) the ordinary form of spoken or written language, plain language not arranged in verses, especially the literary form, characterized by narration, description, and exposition, used in novels, plays, and articles, వచన కావ్యం, గద్యం. *–a.* 2) of prose, in prose, వచనరూపమైన. *–vt.*3) to compose or write prose, వచనకావ్యం వ్రాయు. 3) to talk or write in a dull, commonplace way, నీరసమైన, సాధారణ విధంగా వ్రాయు వ్యక్తి.

**pros'ecute,** ★ **(ప్రాసిక్యూట్)** *vt.* 1) continue, carry on, విడువకచేయు, నడిపించు. 2) accuse of crime, నేరముమోపు, వ్యాజ్యం లేక ఫిర్యాదు చేయు.

**pros'ecu-tion,** ★ **(ప్రాసిక్యూషన్)** *n.* 1) the act or process of carrying out; following up, జరిగించుట, నడిపించుట, ఫిర్యాదు చేయుట. 2) the act or process of carrying on a lawsuit, వ్యాజ్యం.

**pros'ecutor, (ప్రాసిక్యూటర్)** *n.*1) the lawyer in charge of the government's side of a case against an accused person, ఫిర్యాది, వాది, వ్యాజ్యం వేసినవాడు, జరిపించువాడు, నిర్వాహకుడు. 2) a person who starts legal proceedings against another person, వాది, వేరొకనికి విరుద్ధంగా న్యాయ స్థానంలో న్యాయచర్య ప్రారంభించినవాడు. 3) a person who follows up or carries out any action, project, or business, వ్యాపారమును ప్రారంభించిన వ్యక్తి.

**pros'ecu'trix, (ప్రాజ్‌క్యూట్రిక్స్)** *n.* వ్యాజ్యం వేసిన స్త్రీ, నిర్వాహకురాలు.

**pros'elyte, (ప్రాజ్‌లైట్)** *n.* 1) a person who has changed from one opinion, religious belief, or cause, to another, అన్యమతంలో ప్రవేశించినవాడు. *–vt.* 2) to convert from one opinion, religious belief, or cause, to another, అన్య మతమున ప్రవేశపెట్టు. 3) to induce to join, enlist, solicit, చేరవలెనని ప్రార్థించిన, వ్రాయించుకొనిన.

**pros'elytism, (ప్రాజ్‌లిటిజమ్)** *n.* 1) the act or fact of proselyting, అన్యమతం అవలంబింపజేయుట. 2) the condition of being a proselyte, అన్యమతం అవలంబించుట.

**pros'elytize, (ప్రాజ్‌లిటిటైజ్)** *vt.* to convert; make proselytes, అన్యమతమున ప్రవేశపెట్టు.

**proser, (ప్రోజర్)** *n.* 1) a writer of prose, వచనకావ్యం వ్రాయువాడు. 2) a person who talks or writes in a dull, commonplace way, చదవువారికి విసుగు పుట్టించునట్లు వ్రాయువాడు.

**pros'i-met'rical, (ప్రాజిమెట్రికల్)** *a.* గద్యపద్యాత్మకమైన.

**pro-so'dial', pro-sodical, (ప్రాసోడియల్, ప్రాసోడికల్)** of or having to do with prosody, ఛందశ్శాస్త్ర సం., ఛందస్సుననుసరించిన.

**pro-so'dian, pros'odist, (ప్రాసోడియన్, ప్రాసోడిస్ట్)** *n.* a person skilled in the technique of versification, ఛందశ్శాస్త్రజ్ఞుడు.

**pros'ody, (ప్రాసడి)** *n.* 1) the science of poetic meters and versification, ఛందశ్శాస్త్రం, ఛందస్సు. 2) any system or style of versification, ఏ శైలిలోనైనను పద్యములు వ్రాయు విధానం.

**prospect,** ★★★ **(ప్రాస్పెక్ట్)** *n.* 1) view, scene, దృగ్గోచరప్రదేశం లేక విషయం, దర్శనం. 2) a thing expected or looked forward to, ఆశ, ఉత్తరాపేక్ష. 3) outlook for the future, భవిష్యత్‌పై చూపు. 4) a person who may become a customer, candidate, or associate; prospective customer, ఖాతాదారుడు, అభ్యర్థి కాగలిగిన వ్యక్తి. 5) the direction in which a building, room, window, porch, or the like, faces, exposure, view, భవనం, గది, కిటికీ సమక్రమ పంథాలో అమ్మగలిగిన స్థితి. 6) (mining) an apparent indication of a metal, mineral deposit, etc., లోహము ఖనిజముల లభ్యతను సూచించుట. 7) a spot giving such indications, ఇట్టి సూచనలను ఇచ్చు ప్రదేశం. 8) a mine in an early stage, ప్రాథమిక స్థాయిలోగల గని. *– vi.* 9) to explore a region for oil, gold, or other minerals, search or look, ఒక ప్రదేశంలో ముడి చమురు, బంగారం ఇతర ఖనిజాలకై అన్వేషించు. *–vt.* 10) to search, అన్వేషించు.

**pro'spection, (ప్రాస్పెక్షన్)** *n.* 1) the action of looking forward, foresight, కావలసినదానిని ముందుగా జాగ్రత్త చేసికొనుట. 2) the action of prospecting, as for gold, బంగారం కొరకు వెంపర్లాడుట.

**pro-spec'tive, (ప్రాస్పెక్టివ్)** *a.* 1) that is looked forward to as likely or promised; probable, expected, relating to the future, రాబోవుదానిని గురించిన. 2) expected, సంభవించబోయెడు, నిరీక్షింప బడెడు, దూరదృష్టిగల.

**pro-spe-ctus, (ప్రాస్పెక్టస్)** *n.*1) a printed statement describing and advertising something, especially the description of a proposed enterprise, issued to potential investors, ప్రచురింపబోవు గ్రంథం మొ. గురించిన ప్రకటన. 2) a university or college catalog, ఒక విశ్వ విద్యాలయం లేక కళాశాల గ్రంథసూచి లేక విషయసూచి.

**pros'per, (ప్రాస్ప(ర్))** *vi.* 1) to make successful, cause to flourish, వృద్ధిపొందు. 2) thrive, flourish, వర్ధిల్లు, బాగుపడు. *–vt.* 3) to be successful, have good fortune, thrive, flourish, వర్ధిల్లజేయు, వృద్ధిపొందించు.

**prosper'ity,** ★ **(ప్రాస్పెరిటి)** *n.* 1) thrift, good fortune, welfare, శ్రేయస్సు, అభివృద్ధి, క్షేమం, శుభం. 2) success, సాఫల్యం, సిద్ధి.

**pros'perous (ప్రాస్పెరస్)** *a.* 1) flourishing, వృద్ధిపొందుచున్న, శ్రేయస్సుగా నున్న. 2) auspicious, శుభమైన. 3) successful, జయమైన, సఫలమైన.

**pros'perously,** (ప్రాస్పెరస్‌లి) *adv.* successful, thriving, doing well, fortunate, క్షేమంగా, అభివృద్ధిగా, జయంగా.

**pros'physis,** (ప్రాస్ఫిసిస్) *n.* morbid adhesion of the eyelids to each other or to the eye ball, కండ్లు అంటుకొనిపోయెడు నేత్రవ్యాధి.

**pros'tate,** (ప్రాస్టేట్) *a.* 1) standing in fornt, ఎదుట నిలిచిన. *n.* 2) Prostate gland, ప్రస్థిగ్రంధి. *n.* 3) the gland at the neck of the bladder, శుక్రాశయ పిండం.

**pros'titute,** (ప్రాస్టిట్యూట్) *n.* 1) a woman who has sexual relations with men for money, whore, వేశ్య, వ్యభిచారిణి. 2) a person who does base things for money, a mercenary, నీచుడు, ద్రవ్యంకొరకు నీచకృత్యాలను ఒప్పుకొనువాడు. –*vi.* 3) to put to an unworthy or base use, వేశ్యావృత్తియందు పెట్టు, వ్యభిచారం చేయించు, దుష్ట వినియోగం చేయు. 4) to submit to immoral or unworthy behavior for money, ధనంకోసం అనైతిక, అసమంజస నడతకు లొంగిపోవుట.

**pros'ti-tu'tion,** (ప్రాస్టిట్యూషన్) *n.* 1) the act or practice of a prostitute or prostitutes, వ్యభిచారం, వేశ్యావృత్తి, దుష్టవినియోగం. 2) the use of one's body, honor, talents, or other gifts in a base way, ఒకరి శరీరం, గౌరవం, మేధ లేక ఇతర నైపుణ్యాలను నీచంగా వదలుకోవటం.

**pros'ti-tu'tor,** (ప్రాస్టిట్యూటర్) *n.* a person or thing that prostitutes, నింద్యమైన కార్యాలను చేయువాడు.

**prostrate',** (ప్రాస్ట్రేట్) *vt.* 1) lay flat, సాగిలబడజేయు. 2) to lay down flat, cast down, throw down, క్రింద పడద్రోయు. 3) destroy, ruin, క్రుంగజేయు, నాశనముచేయు. 4) deprive of strength, (used reflexively), బలం పోగొట్టు. 5) bow in adoration, సాష్టాంగ నమస్కారం చేయు. –*a.* 6) wholly overcome, deprived of all strength, సాష్టాంగంగా పడిన, దీనస్థితిలో పడియున్న, పూర్తిగా బలధైర్యములు చెడిన, అన్ని శక్తులను పోగొట్టుకొనిన. 7) lying flat with face downward, బోర్లపడుకొన్న. 8) lying flat, వెల్లకిలపడిన. 9) helpless, overcome, దిక్కులేని. 10) submissive, లొంగిపోయిన. 11) (Botany) lying along the ground, నేలమీద పడిఉండు.

**pros-tra'tion,** (ప్రాస్ట్రేషన్) *n.* 1) bowing in humility, సాష్టాంగ ప్రణామం, సాగిలబడుట. 2) great dejection, విచారంచే మనసు క్రుంగుట.

**pro'style,** (ప్రొస్టైల్) *a.* 1) having a portico in front, standing out from the walls of the building, having a range of detached columns in front, ఎదుట విడబడియున్న స్తంభములు గల. –*n.* 2) a prostyle portico or building, ముందు వంక నాల్గు స్తంభములు గల ద్వారమంటపం.

**pros'y,** (ప్రొజి) *a.* like prose, commonplace, dull, tiresome, prosaic, వచనకావ్యంవంటి, రస హీనమైన.

**prosyl'logism,** (ప్రొజిలాగిజమ్) *n.* a syllogism of which the conclusion is the premise of another, న్యాయప్రక్రియ విశేషం (ఒక న్యాయమందలి సిద్ధాంతం మఱియొక దానికి ఉదాహరణ పక్షమగుట).

**protag'onist,** (ప్రొటగోనిస్ట్) *n.* 1) the main character in a play, story, or novel, ఒక నాటకమందుగాని, కథ యందుగాని ముఖ్యమైన పాత్ర. 2) a person who takes a leading part, active supporter; champion, ఒక ఉద్యమం వంటి వానియందు ముఖ్యపాత్ర వహించు.

**pro-tan'to,** (ప్రొట్యాంటో) *adv.* for so much, to a certain extent, అంతమట్టుకు.

**pro'tean,** (ప్రొటియన్) *a.* 1) readily assuming different forms, కామరూపియైన. 2) of or like Proteus, the Greek sea God who could take on many forms, ఏ ఆకారమునైనను ధరించగల గ్రీకుల సముద్ర దైవం ప్రోటియస్ వంటి.

**pro-tect',** ★★★ (ప్రొటెక్ట్) *vt.* 1) to shield from harm or danger, shelter, defend, guard, రక్షించు, కాపాడు. 2) support, పోషించు. 3) to guard (home industry) against foreign goods by taxing any which are brought into the country, స్వదేశీ పరిశ్రమలను విదేశీ పరిశ్రమల నుంచి రక్షించు. 4) to provide money for the payment of (a draft, bond, or other obligation) when it falls due, డ్రాఫ్టు, బాండులు, ఇతరముల చెల్లింపు చేయుటకు డబ్బు సమకూర్చు.

**pro-tec'tion,** ★★★ (ప్రొటెక్షన్) *n.* 1) the act of protecting, or condition of being kept from harm, defence, రక్షణం, కాపాడుట, పోషణం, ఆధారం. 2) refuge, శరణ్యం. 3) a thing or person that prevents damage, నష్టం కలుగకుండా రక్షించు వ్యక్తి, వస్తువు. 4) the system of taxing foreign goods so that people are more likely to buy goods made in their own country; the opposite of free trade, స్వదేశీ పరిశ్రమలను రక్షించుటకు విదేశీ పరిశ్రమల వస్తువులపై ఎక్కువ పన్ను విధించుట. 5) something that assures safe passage through a region, passport, ఒక ప్రాంతము, దేశం నుంచి అడ్డంకులు లేక దాటిపోవుటకు వీలు కల్పించునది. 6) the payment of money to racketeers or gangsters as a form of tribute in order not to be molested, ఇబ్బందులు పెట్టకుండా కొందరు సంఘ వ్యతి రేకులకు డబ్బు చెల్లింపు. 7) a certificate of nationality issued to seamen who are citizens, సముద్రంపై ఓడలలో తిరుగువారికి వారి స్వదేశమును నిర్ధారించు ధృవీకరణ పత్రం.

**pro-tect'ive,** ★★ **(ప్రొటెక్టివ్)** *a.* 1) being a defence, రక్షకమైన, కాపాడెడు. 2) protecting, రక్షించెడు. 3) preventing injury to those around, సమీపంలోని వారికి దెబ్బలు తగులకుండా కాపాడెడి. 4) guarding against foreign-made goods by putting a high tax or duty on them, విదేశీ పరిశ్రమలకు వ్యతిరేకంగా పన్నులు వేయు. 5) P. action, సంరక్షక క్రియ.

**pro-tect'or,** **(ప్రొటెక్ట(ర్))** *n.*1) a person who protects, defender, supporter, కాపాడువాడు, రక్షకుడు. 2) a thing that protects, రక్షించునట్టివాడు, రక్షకుడు. 3) the head of a kingdom when the king or queen cannot rule, ఒక రాజ్యం యొక్క రాజు, రాణి వంటి అధిపతులు.

**pro-tect'ress,** **(ప్రొటెక్ట్రస్)** *a.* a woman protector, రక్షించు స్త్రీ.

**pro'te'ge** **(ప్రొటెజ్)** *n.* 1) a person or group under the protection or kindly care of a friend or patron, especially of a person of superior position, influence, or skill, one who is under the care of another, ఒకరి సంరక్షణలో నుండువాడు, ఆశ్రితుడు. 2) something under the care and protection of another, ఒకరి సంరక్షణలో ఉన్నవాడు.

**pro'te'gee** **(ప్రొటెజి)** *n.* a woman protege, ఆశ్రితురాలు, సంరక్షణలో ఉండు స్త్రీ.

**pro'teid,** **(ప్రొటీడ్)** *n.*one of the substances containing nitrogen, carbon, hydrogen, and oxygen, that is a necessary part of the cells of animals and plants, మాంసకృత్తు.

**pro-tein,** ★★ **(ప్రొటీన్)** *n.* the first element in any compound, మిశ్రమంలో ఒక అవయవం, మిశ్రిత ద్రవ్యాలలో ప్రధానమైనది, మాంసకృత్తు.

**pro-test',** ★★★ **(ప్రొటెస్ట్)** *vi & vt.* 1) declare, ఖండితంగా అభిప్రాయం తెలుపు. *–n.* 2) a statement that denies or objects strongly, formal declaration of opinion, దృఢంగా చెప్పుట. 3) a declaration of dissent, విరుద్ధాభిప్రాయం. 4) a written statement by a notary public that a bill, note, check, or other commercial obligation has been presented to someone who has refused to pay it or accept it, ఖండన, ప్రకటన. 5) an attested declaration by the master of a ship in regard to some accident, injury, or loss during a voyage, ఓడ ప్రయాణంలో జరిగిన ప్రమాదం, గాయం మొదలైన వానిని గురించి ఓడ యజమాని ఇచ్చిన వ్రాత మూలక ధృవీకరణ 6) (sports) an objection to a player or a play as illegal, క్రీడలలో ఎదుటి పక్షంవారు నియమములను పాటించలేదని ఇచ్చు పత్రం.

**prot'estant,** ★ **(ప్రొటెస్టన్ట్)** *a.* 1) objecting, విరుద్ధాభిప్రాయము చెప్పెడు. రోమను కాథలిక్కు మతమునకు విరుద్ధమైన. *–n.* 2) one who objects, విరుద్ధాభిప్రాయం చెప్పువాడు. 3) a member of any one of certain Christian churches not governed by the Roman Catholic Church who opposed Roman Catholicism, రోమను కాథలిక్కు మతమునకు విరుద్ధమైన మతమును అవలంబించిన వాడు.

**prot'estantism,** **(ప్రొటెస్టెన్టిజమ్)** *n.* 1) the religion of Protestants, their principles and beliefs, రోమను కాథలిక్కు మతమునకు విరుద్ధమైన మతం. 2) Protestants or Protestant churches as a group, మొత్తం ప్రొటెస్టెంటుశాఖ క్రైస్తవులు.

**pro'tes-ta'tion,** **(ప్రొటెస్టేషన్)** *n.*1) a solemn declaration, protesting, దృఢంగా చెప్పుట, విరుద్ధాభిప్రాయం తెలుపుట. 2) a protest, formal dissent or disapproval, ఆక్షేపణ.

**pro'teus,** **(ప్రొట్యూస్)** *n.* 1) a sea God who could assume many different forms, కామరూపియైన ఒక జలదేవత. 2) any person or thing capable of taking on various aspects or characters, చపల ప్రవర్తనగలవాడు.

**pro'tocol,** ★ **(ప్రొటోకోల్)** *n.* 1) a first draft or record from which a document, especially a treaty, is prepared, అసలు ప్రతి లేక నకలు. 2) the rules of etiquette of the diplomatic corps, రాయబారులకు సంబంధించిన ప్రవర్తనా నియమాలు. 3) rules for any procedure, నియమాలు, దేనికైనా ఉండే నియమాలు. 4) set procedures that permit communication between two or more computer systems, రెండు లేక అంతకు ఎక్కువ కంప్యూటర్ల సంబంధాలను తెలిపే సమాచార పద్ధతులు. 5) the order as per grades of the policies of internal government system, ప్రభుత్వ విధానాలలో పాటించ వలసిన విధాన క్రమం.

**proto-mar'tyr,** **(ప్రొటోమార్టైర్)** *n.*1) the first martyr in any cause, మతం కొఱకై మొదట తన ప్రాణం ఇచ్చినవాడు. 2) Stephen, the first Christian martyr, స్టిఫెన్ అను మొదటి క్రైస్తవ మృతవీరుడు.

**pro'toplasm,** **(ప్రొటోప్లాజ్మ్)** *n.* living matter, the living substance of all plant and animal cells, the substance that is the physical basis of life, జీవనాధార పదార్థం.

**pro'totype,** ★ **(ప్రొటోటైప్)** *n.* 1) the first or primary type of anything, original or model, mode, pattern, నమూనా, మోస్తరు, మాదిరి. 2) (Biology) a primitive form, ప్రాథమిక రూపం. 3) archetype, ప్రాచీన రూపం.

**protozoa,** **(ప్రొటోజోవ)** *n.pl.* the first or lowest class of animals, సృష్టిలో ప్రాక్తన జాతి జంతువులు.

**pro-tract',** (ప్రొట్రాక్ట్) *vt.* 1) to draw out, lengthen in time, prolong, lengthen, దీర్ఘంచేయు, పెంచు. 2) delay, to slide out, thrust out, extend, ఆలస్యం చేయు, నిలిపిపెట్టు.

**pro-trac'tion,** (ప్రొట్రాక్షన్) *n.*1) extension, lengthening, (కాలమును) దీర్ఘం చేయుట. 2) delay, the act of drawing out, (పనిని), ఆలస్యం.

**pro-tract'ive,** (ప్రొట్రాక్టివ్) *a.*1) prolonging, (కాలమును) దీర్ఘంచేసెడు. 2) delaying, (పనిని) ఆలస్యం చేసెడు.

**pro-tract'or,** (ప్రొట్రాక్టర్) *n.* 1) person or thing that protracts, such as a muscle that extends a part of the body, ఆలస్యం చేయువాడు, ఆలస్య హేతువు. 2) an instrument in the form of a semicircle for drawing or measuring angles, కోణములను కొలుచు సాధనం.

**pro-trude,** (ప్రొట్ర్యూడ్) *vt.* 1) thrust forward, ముందరికి త్రోయు, ముందు వచ్చునట్లుచేయు. –*vi.* bulge, ముందుకువచ్చు.

**pro-tru'sion',** (ప్రొట్రూజన్) *n.* 1) the action of protruding or condition of being protruded, ముందుకువచ్చి యుండుట, ఉబుకు, పొంగిన బుడిపి. 2) something that sticks out, projection, అతుక్కొని బైటకి వచ్చినది, పొడుచుకొని వచ్చినది.

**pro-tru'sive,** (ప్రొట్రూసివ్) *a.* sticking out, projecting, ముందుకు త్రోసెడు.

**pro-tu'berance, Pro-tu'berancy,** (ప్రొట్యూబరెన్స్, ప్రొట్యూబరన్సీ) *n.* 1) projection, ఉబుకు, ఎత్తుగ నుండు భాగం. 2) a swelling, వాపు, బుడిపి.

**pro-tu'berant,** (ప్రొట్యూబరంట్) *a.* bulging, swelling, ఉబికియున్న, ముందుకు వచ్చియున్న.

**pro-tu'berate,** (ప్రొట్యూబరేట్) *vi.* to swell outward, ఉబుకు, ముందరికి వచ్చి యుండు.

**pro-tu'ber-a'tion,** (ప్రొట్యూబరేషన్) *n.* bulging out, ఉబుకుట.

**proud,** ★★ (ప్రవుడ్) *a.* 1) thinking well of oneself, conceited, presumptuous, గర్వం గల, అహంకారం గల. 2) self-respecting, పరువు గల. 3) magnificent, గొప్పదైయైన,ఘనమైన. 4) feeling or showing great pleasure or satisfaction, చాలా తృప్తిని, సంతోషమును వ్యక్తీకరించు. 5) having a becoming sense of what is due oneself, or one's position or character, తనకు, తన హోదాకు తగినవాటిని సూచించు. 6) thinking too well of oneself; haughty; arrogant, తనను గురించి చాలా ఎక్కువగా ఊహించుకొను. 7) very pleasing to one's feelings or one's pride; very honorable, creditable, or gratifying, తన గౌరవం, గుణాలను గురించి చాలా గౌరవప్రదమని భావించు. 8) proceeding from pride; due to pride, గర్వమును, అహం భావమును ప్రదర్శించునట్టి. 9) grand; magnificent; imposing; stately; majestic, ఘనమైన, ఉజ్జ్వలమైన, అతి గొప్ప అయిన. 10) of exalted rank or station, ఉన్నతమైన హోదా, స్థానం కలిగిన. 11) full of spirit or mettle, పూర్తి ఘనత ఉత్సాహం గల. 12) valiant; brave, పరాక్రమం, ధైర్యం గల.

**proud'ly,** (ప్రవుడ్‌లీ) *adv.* thinking well of oneself, గర్వంగా, ఆడంబరంగా, డాబుగా.

**prov'able,** (ప్రూవబల్) *a.* that can be proved, demonstrable, రుజువుచేయదగిన.

**prove,** ★★★ (ప్రూవ్) *vt.* 1) establish, verify, రుజువుచేయు, నిజపరుచు. 2) test, శోధించు. –*vi.* 3) turn out to be, అయితీరు.

**provec'tion,** (ప్రూవెక్షన్) *n.* a transfer of the final consonant of a word to the beginning of the next as in a nickname (*an ekename*), (Linguistics) the carrying of a terminal letter of a word to the beginning of the succeeding word, as in a newt for an ewt, మొదటిమాట చివరి అక్షరం రెండవ మాటను మొదటి అక్షరంగా నిలుచుట, వర్ణ సంశ్లేషణం.

**prov'ender,** (ప్రొవెండ(ర్)) *n.* dry food for animals, such as hay, ఎండుగడ్డి మొ. పశువుల మేత లేక ఆహారం.

**prov'erb',** (ప్రొవెర్బ్) *n.*1) short wise saying used for a long time by many people. "Haste makes waste" is a proverb, a common saying, సామెత, లోకోక్తి, జనప్రవాదం. 2) a well-known case, ప్రవాదం.

**pro-ver'bial,** (ప్రొవెర్బియల్) *a.* 1) of a proverb, well-known, notorious, లోక ప్రసిద్ధమైన, పేరు పడిన. 2) expressed in a proverb, (చెదుగునందు) సామెతగా చెప్పబడిన. 3) like a proverb, సామెతవలె. 4) that has become a proverb, సామెతగా మారినట్టినది. 5) well-known, ప్రసిద్ధమైన.

**pro-ver'bially,** (ప్రొవెర్బియలి) *adv.* commonly, సామెతరూపంగా, లోకప్రసిద్ధంగా.

**pro-vide',** ★★★ (ప్రొవైడ్) *vt.* 1) get, collect, make ready for future use, జాగ్రతపెట్టు, సిద్ధముచేయు. 2) furnish, ఇచ్చు, అమర్చు. 3) stipulate, షరతుగా ఏర్పాటుచేయు. –*vi.* 4) make measures beforehand, ఏర్పాటు చేసిపెట్టు, షరతు చేసికొను.

**pro'vid'ed,** ★★★ (ప్రొవైడెడ్) *conj.* on condition, అయినను, షరతుపైని.

**prov'idence,** (ప్రొవిడెన్స్) *n.* 1) prudence, ముందు జాగ్రత్త, పూర్వ వివేకం. 2) God, ఈశ్వరుడు. 3) God's care and help, భగవంతుని ప్రసాదం. 4) care for the future, good management, being provident, భవిష్యత్తు జాగ్రత్త.

**prov'ident,** **(ప్రావిడెన్ట్)** *a.* 1) having or showing foresight, careful in providing for the future, prudent, ముందుజాగ్రత్తగల, పూర్వ వివేకంగల. 2) economical, frugal, పొదుపైన, తక్కువగా ఖర్చు చేయు.

**prov'iden'tial,** **(ప్రావిడెన్షియల్)** 1) fortunate, happening by or as if by God's interventions, caused or brought about by divine direction, ఈశ్వరఘటితమైన, దైవకృతమైన. 2) of or proceeding from divine power or influence, దైవిక శక్తుల నుంచి లేక దైవ ప్రభావం వలన వచ్చిన.

**prov'ince,** ★★ **(ప్రావిన్స్)** *n.* 1) district, రాజధానికి దూరంగా ఉండు జిల్లా, దేశభాగం, తాలూకా. 2) the enforcement of law is not within the doctor's province, jurisdiction, ఒకని అధికారానికి లోబడిన ప్రదేశం. 3) office, function, business, department, పని, జోలి. 4) proper work or activity, సరియైన పని లేక చర్య. 5) a division; department, ఒక విభాగం, శాఖ. 6) a large church district governed by an archbishop, ఆర్చి బిషప్‌వారి అధికారమునకు లోబడి ఉండు, పెద్ద చర్చి విభాగ ప్రాంతం.

**pro'vin'cial,** **(ప్రొవిన్షియల్)** *a.*1) belonging or peculiar to some particular province or provinces rather than to the whole country; local, రాజధానికి దూరంగా ఉండు ప్రదేశముల సం. 2) rustic, rude, మోటైన, నాగరికంలేని, గ్రామ్యమైన. 3) of a province, ఒక ప్రాంతమునకు చెందిన. 4) having the manners, speech, dress, or point of view of people living in a province, ఒక ప్రాంతీయమైన ప్రజల భాష, వేషం, దృక్పథాలకు చెందిన. 5) lacking refinement or polish; unsophisticated; countrified, సంస్కృతి, నాగరికతలేని. 6) lacking the broad-mindedness that is learned by experience with many people; narrow, హృదయ వైశాల్యంలేని, సంకుచిత బుద్ధిగల.

**pro-vin'cialism,** **(ప్రవిన్షియలిజమ్)** *n.*1) provincial manners, habit of thought, or the like, గ్రామసాంప్రదాయాలు, (భాష, ఆచారం మొదలగునవి). 2) narrowmindedness, సంకుచిత బుద్ధి. 3) a word, expression, or way of pronunciation peculiar to a district of a country. Reckon for think and br'er for brother are provincialisms, ఒక ప్రాంతమునకు చెందిన ప్రత్యేక భాషా పలుకుబడి, ఉచ్చారణ, మాండలికం.

**pro'vi'sion,** ★★ **(ప్రొవిజన్)** *n.* 1) the act of providing; taking care for the future, preparing previously, ముందుగా జాగ్రతపెట్టుట. 2) care taken for the future; arrangement made beforehand, ముందుగా చేసిన ఏర్పాటు, సిద్ధం చేయబడిన సామగ్రి. 3) (usu in the *pl.*) that which is made ready; supply, stock, especially of food, food, victuals, కూడబెట్టబడిన భోజన పదార్థములు. 4) a statement making a condition, ఒడంబడిక. 5) temporarily arranged or fixed, తత్కాలమునకు మాత్రంచేసిన ఏర్పాటు. –*vt.* 6) to supply with provisions, భోజన సామగ్రి యిచ్చు.

**pro'vi'sional, pro'vi'si'onary,** ★ **(ప్రొవిజనల్, ప్రొవిజనరీ)** *a.* for the time being, temporary, తత్కాలమునకు మాత్రం, ఏర్పాటు చేయబడిన.

**provi'so,** **(ప్రవిజో)** *n.* 1) clause introducing a condition, షరతు, నిబంధన, మినహాయింపు. 2) something that stirs one up; cause of anger, రెచ్చగొట్టునది, కోప కారణం.

**prov'o-ca'tion,** **(ప్రావొకేషన్)** *n.* the act of provoking, కోపం పుట్టించుట, కోప కారణం.

**pro-vo'cative,** **(ప్రొవొకేటివ్)** *a.* 1) irritating, vexing, కోపం పుట్టించునట్టి. 2) tending or serving to call forth action, thought, laughter, anger, etc., తరువాత జరుగబోవు దానిని రెచ్చ గొట్టుట. –*n.* something that rouses or irritates, రేపునట్టిది.

**pro-vo'catory,** **(ప్రొవొకేటరీ)** *a.* irritating; vexing, కోపం పుట్టించెదు.

**pro-voke',** ★★ **(ప్రొవొక్)** *vt.* 1) irritate, exasperate, కోపం పుట్టించు. 2) excite, stir up, కదలించు, రేపు.

**pro-voking,** **(ప్రవోకింగ్)** *a.* irritating, annoying, కోపం పుట్టించునట్టి.

**provok'ingly,** **(ప్రొవోకింగ్‌లీ)** *adv.* that provokes; irritating, కోపం పుట్టించునట్లుగా.

**prov'ost,** **(ప్రావోస్ట్)** *n.* 1) a high-ranking administrator in some colleges and universities, ఒక అధికారి. 2) the head or dean of the clergymen assigned to a cathedral, ఒక పెద్ద చర్చి యొక్క అధిపతి. 3) a sheriff, న్యాయమూర్తి.

**prow,** **(ప్రవ్)** *n.* the fore-part of a ship, ఓడ యొక్క ముఖ భాగం.

**prow'ess,** **(ప్రవుఅస్)** *n.* bravery, valour, పరాక్రమం, వీర్యం, శౌర్యం.

**prowl,** **(ప్రౌల్)** *vt.* & *vi.* 1) to go about slowly and secretly, hunting for something to eat or steal, ఆహారం కొరకు గాని, దొంగతనమునకుగాని సంచరించు. 2) to wander, లక్ష్యం, పనిలేక తిరుగు.

**proximate,** **(ప్రాక్సిమేట్)** *a.* 1) nearest, next, సమీపపు, దగ్గరి. 2) near the exact amount, approximate, దాదాపు.

**prox-im'ity,** **(ప్రాక్సిమిటి)** *n.* nearness; closeness, సామీప్యం, సన్నిహితం, దగ్గర.

**prox'imo,** **(ప్రాక్సిమో)** *adv.* in or of the coming month, వచ్చెడు నెలలో.

**prox'y,** **(ప్రాక్సీ)** *n.* 1) agency to act for another, బదులు. 2) substitute, బదులుగా ఉండు మనుష్యుడు, ప్రతినిధి, బదులుగా ప్రవర్తించుటకు అధికార పత్రిక.

**prude,** (ప్రూడ్) *n.* a person who is too proper or too modest in conduct, dress, or speech, a person who puts on extremely proper or modest airs, అతిబిడియం గలదానివలె నటించు స్త్రీ, నంగనాచి.

**pru'dence,** (ప్రూడెన్స్) *n.* 1) wisdom, foresight, forethought, వివేకం, ఆలోచన గలిగియుండుట. 2) economy, మితవ్యయం.

**pru'dent,** ★ (ప్రూడన్ట్) *a.*1) wise, cautious, careful, వివేకం గల, ఆలోచనపూర్వకమైన. 2) frugal, మితవ్యయం చేసెడు.

**pru-dential,** (ప్రూడెన్షియల్) *a.* 1) prudent, of, marked by, or showing prudence, వివేకంతో చేయబడిన. 2) that may make decisions or give advice, నిర్ణయములు తీసుకొనగలిగిన లేక సలహాలు ఇవ్వగలిగిన.

**pru'dently,** (ప్రూడెన్ట్లి) *adv.* planning carefully ahead of time; sensible; discreet, వివేకంతో, తెలివితో, ఆలోచనతో.

**prud'ery,** (ప్రూడరి) *n.* false modesty, అతిబిడియం గలదానివలె నటించుట, నంగనాచితనం.

**prud'ish,** (ప్రూడిష్) *a.* like a prude, excessively proper or modest; too modest about sex, అతిబిడియం చూపెడు.

**prune,** (ప్రూన్) *vt.* 1) to cut superfluous or undesirable branches or twigs from (a bush, tree, or vine), trim, కొమ్మలు నరుకు, పనికిరాని కొమ్మలు తీసివేయు, దిద్దు, చక్కబెట్టు. 2) to cut off, cut out, ఖండించు, నరుకు. 3) to cut out useless or undesirable parts from, పనికిరాని, అక్కరలేని భాగములను తీసివేయు. –*n.*4) a kind of sweet plum that is dried, ఎండబెట్టిన రేగుపండు. 5) a plum suitable for drying, ఎండబెట్టదగిన రేగిపండ్లు.

**prun'er,** (ప్రూనర్) *n.* a person or thing that prunes, or removes what is superfluous, అనావశ్యకమైనదానిని తీసివేయువాడు.

**pru'ning-hook,** (ప్రూనింగ్‌హుక్) *n.* a long-handled tool with a hooked blade, used for pruning, as of fruit trees or brambles, చెట్లకొమ్మలను నరికెడు కత్తి.

**prunel'la,** (ప్రూనెలా) *n.* 1) sore throat, ఎలుగు రాచుట చేతికలిగిన గొంతుక నొప్పి. 2) woollen stuff, generally black, నల్లని ఉన్ని సరుకు.

**pru'rience, pru'riency,** (ప్రూరియన్స్, ప్రూరియన్సీ) *n.* 1) an itching, కండూతి, దురద. 2) excessive desire, అతివాంఛ, అతికోరిక.

**pru'rient,** (ప్రూరియంట్) *a.* 1) itching, దురద గల. 2) lustful, అతికోరిక గల.

**pry,** (ప్రైయి) *vi.* 1) to look with curiosity, peep, మూయబడియున్న దానిని తొంగిచూచు. –*n.* 2) an inquisitive person, తనకు అనావశ్యకమైన దానిని చూచుట. 3) an inquisitive and rudely personal action, such as a glance or question, తెలుసుకోవాలను కొంటూ మోటుగా ప్రవర్తించే చూపులుగల.

**pry'ing,** (ప్రయింగ్) *a.* 1) inspecting improperly, inquisitive, దగ్గరగా చూచెడు, తెలిసికొన అపేక్ష గల. 2) looking or searching too curiously, unpleasantly inquisitive, చాలా ఆసక్తితో చూచు, వెదకు.

**pry'ingly,** (ప్రైయింగ్‌లీ) *adv.* looking or searching too curiously, unpleasantly inquisitive, దగ్గరగా చూచుచు.

**pryth'ee** (ప్రైదీ) = Prithee, I pray thee, I ask you.

**psalm** (సామ్), *n.* 1) a sacred song or poem, భజనకీర్తన, భక్తిగీతం. –*vt.* 2) to sing or celebrate in psalms, భక్తి, స్తుతిగీతాలను పాడు లేక గానం చేయు.

**psalm'istry, psal'mody,** (సామిస్ట్రీ, సామొడి) *n.* 1) the arrangement of psalms for singing, భజన కీర్తనలు పాడుట. 2) the act, practice, or art of singing psalms or hymns, especially in public worship, స్తుతిగీతాలను పాడులేక నేర్చుకొను.

**psal'ter,** (సాల్టర్(ర్)) *n.* 1) book of the Old Testament consisting of 150 psalms; Psalter. Psalms is a part of the Hagiograph, భక్తికీర్తనల పుస్తకం. 2) a version of the Psalms for liturgical or devotional use, స్తుతి కొరకు భగవద్భక్తి కొరకు కూర్చబడిన కొన్ని గీతాల సంకలనం.

**psel'lim, psellismus,** (సెలిమ్, సెలిస్మస్) *ns.* a defect in articulation, నత్తి, ఉచ్చారణమందలి లోపం (వాగింద్రియముల లోపంచేత కలిగినది).

**pseu'do,** (స్యూడో) *(prep)* 1) false, sham, pretended, అబద్ధమైన, కపటపు. 2) having only the appearance of, రూపం మాత్రమే కలిగిన.

**pseu'donym,** (స్యూడోనిమ్) *n.* a false name, అబద్ధపు పేరు, మారుపేరు.

**pseu-don'ymous,** (స్యూడోనిమస్) *a.*bearing a false name, మారుపేరుతో ప్రచురింపబడిన.

**pshaw, (interj),** (సా) ఛీ! Pooh ! –*vt.* to pooh-pooh, pish, ఛీయను.

**psilan'thropism,** (సిలాంత్రోపిజమ్) *n.* 1) the doctrine of belief of more human existence of Christ; యేసుక్రీస్తు మానవ సామాన్యుడేకాని దేవుడు కాడను మతం. *n.* 2) one who thinks Christ a mere man, పైని చెప్పిన మతమవలంబించినవాడు.

**pso'as,** (సోస్) *n.* a muscle of the loins and pelvis. Psoat'ic, వస్తిస్నాయువు, నడుము పొత్తికడుపుల వంటి ఉన్న మాంసపు కండ. *a.* 2) belonging to psoas, వస్తిస్నాయువునకు సంబంధించి.

**psyche,** **(సైక్)** *n* : 1) soul or spirit, ఆత్మ, మనస్సు. (eg : *People study both the psyche and body of the individuals.*) 2) (*Psyche*) Goddess of the soul in Greek and Roman mythology, గ్రీకు, రోమన్ పురాణాలలో ఆత్మాధి దేవత. (రతీదేవిని పోలినది)

**psychiatry,** **(సైకియాట్రి)** *n.* the branch of medicine dealing with the treatment of mental and emotional disorders, అధికశాస్త్రం, అధివైద్యకం, అధి చికిత్స.

**psy'chical,** **(సైకికల్)** *a.* mental, మనస్సు సం., ఆత్మ సం.

**psychodynamics,** **(సైకొడైనమిక్స్)** *n.* the science, usually classified as a branch of psychology, that deals with psychodynamic phenomena, మనోభివృద్ధి శాస్త్రం, మనోగతి శాస్త్రం.

**psychologism,** **(సైకొలాగిజ్మ్)** *n.* the use, especially the excessive use, of psychological methods or principles, as in history, philosophy, or literature, మనస్స్వాతంత్ర్యవాదం.

**psycho-log'ical,** ★★ **(సైకలాజికల్)** *a.* 1) of the mind, memories and dreams are psychological processes, మనస్సును గురించిన శాస్త్రమునకు సం. 2) of psychology or psychologists, మానసిక తత్త్వశాస్త్రం, మానసిక తత్త్వవేత్తలను సంబంధించిన.

**psy-chol'ogist,** ★★ **(సైకాలాజిస్ట్)** *n.* an expert in psychology, ఆత్మతత్త్వజ్ఞుడు.

**psy-chol'ogy,** ★★ **(సైకోలాజి)** *n.* 1) the science of the mind. Psychology tries to explain why people act, think, and feel as they do, the science of the mind, ఆత్మవిచారణం, మనసును గురించిన శాస్త్రం. 2) the mental states and processes of a person or persons; mental nature and behavior, వ్యక్తుల మానసిక స్థితి, మానసిక స్వభావము, ప్రవర్తన.

**psychopath,** **(సైకోపథ్)** *n* : a person suffering from chronic mental disorder, గాఢమైన మానసిక రుగ్మతలతో బాధపడే వ్యక్తి.

**psychopathy,** **(సైకోపతి)** *n* : abnormal mental behaviour, అసాధారణమైన మానసిక ప్రవర్తన.

**psychrom'eter,** **(సైక్రోమీటర్)** *n.* an instrument for measuring the relative humidity of the air, consisting of two thermometers, a dry-bulb and a wet-bulb thermometer. The difference between their temperature readings is a measure of the relative humidity, గాలిలోని ఆవిరి బిగువు కొలిచెడు యంత్రం.

**pteri'dology,** **(టెరిడాలజి)** *n* : study of ferns, నాచు రకం జాతుల మొక్కలను గూర్చిన అధ్యయన శాస్త్రం.

**'pterido'phyte,** **(టెరిడోఫైట్)** *n* : flowerless plant, పుష్పించని వృక్షజాతికి చెందిన మొక్క.

**'ptole'maic,** **(టాలమీయిక్)** *adj* : relating to Ptolemy, the ancient Greek astronomer of Alexandria of the 1st century A.D., అలెగ్జాండ్రియాలో క్రీ.శ. 1వ శతాబ్దంలో అలెగ్జాండ్రియాలో నివసించిన గ్రీకు ఖగోళ శాస్త్రజ్ఞుడైన టాలమీకి సంబంధించిన.

**ptolemaic system** *n;* (a theory that the Earth is the centre of the universe and all heavenly bodies move around it, విశ్వానికి భూమి కేంద్రం అనే సిద్ధాంతంపై ఆధారపడిన ఖగోళ వ్యవస్థ.)

**pto'sis,** **(టోసిస్)** *n.* a slipping down of an organ, especially the drooping of the upper eyelid, caused by paralysis of the muscle that causes it to open, పైపెదవి (ఱెప్ప) మీదికి ఎత్తలేక పోవుట.

**pty'alin,** **(టైయలిన్)** *n.* an enzyme contained in the saliva of human beings and of certain other animals, శర్కరికం, పిండిని శర్కరగా మార్చు లాలాజల భాగం.

**pub,** **(పబ్)** *n* : 1) abbr. for public house. 2) a wayside hotel, దారి ప్రక్కనున్న చిన్న హోటలు.
- *n :* publican

**pu'beral,** **(ప్యూబరల్)** *a.* of or at the age of puberty, యౌవన సం.

**pu'berty,** **(ప్యూబటీ)** *n.* the age or condition of becoming first able to produce offspring; the physical beginning of manhood and womanhood. Puberty comes at about 14 in boys and about 12 in girls, యౌవనదశ, యౌవనావస్థ.

**pu'bes,** **(ప్యూబిస్),** *n.* 1) the hair appearing on the lower abdomen at puberty, పొత్తికడుపు క్రింద పుట్టెడు నూగు లేక వెంట్రుకలు. 2) the lower part of the hypogastrium, హైపోగ్యాస్ట్రియమ్ అను ఉదర భాగం యొక్క క్రింది భాగం. 3) (Botany) pubescence, నూగు వెంట్రుకలు.

**pu-bes'cence** **(ప్యూబెసెన్స్)** = Puberty, the stage of becoming physiologically capable of sexual reproduction, నూగువెంట్రుకలు వచ్చు వయస్సు.

**pu-bes'cent,** **(ప్యూబెసెంట్)** *a.*1) arriving or arrived at puberty, యౌవనం వచ్చిన. 2) covered with down or fine, short hair, నూగువెంట్రుకలు లేక చిన్న వెంట్రుకలచే కప్పబడిన.

**public,** ★★★ **(పబ్లిక్)** *a.* 1) of or belonging to the people as a whole, pert. to the people, జనుల సం. 2) pert. to the state, రాజకీయమైన. 3) not private, గూఢంకాని, రహస్యంకాని, బహిరంగమైన. 4) by the people, ప్రజలచేత. 5) for the people as a whole, ప్రజల కొరకు. 6) open to all the

people; serving all the people, అందరు ప్రజలకు చెందిన. 7) of the affairs or service of the people, ప్రజా వ్యవహారములకు, సేవలకు సంబంధించిన. 8) known to many or all; not private, బహిరంగమైన, అందరికీ తెలిసిన. 9) international, అంతర్జాతీయమైన. *–n.* 10) all the people, people in general, లోకులు, జనులు. 11) a particular section of the people, ఒక వర్గ ప్రజలు. 12) a public house, ప్రజలకు చెందిన నిలయం. 13) p. opium = జనద్వేషం. 14) p. good = లోకహితైక కార్యం. 15) p. property = ప్రజలసొత్తు, 16) p. road = రాజబాట, 17) p. sale = బహిరంగ విక్రయం. 18) p. house = కల్లు అంగడి. 19) p. spirited = దేశహితైక పరాయణత్వం గల. 20) to give p.-ity= లోక ప్రసిద్ధిని జేయు.

**pub'lican,** (పబ్లికన్) *n.* 1) the keeper of an inn, సత్రం లేక పూటకూళ్ళ యిల్లు పెట్టినవాడు. 2) a tax collector of ancient Rome, ప్రాచీన రోమ్ రాజ్యంలో పన్నులు వసూలుచేయువాడు. 3) any collector of tolls or tribute, కప్పమును లేక శుల్కములను వసూలు చేయువాడు. 4) the owner of an ale house or a liquor shop, సారాయి అంగడి వాడు.

**pub'l'ication,** ★★★ (పబ్లికేషన్) *n.* 1) a book, newspaper, or magazine; anything that is published, ప్రకటన, ప్రచురం, ప్రచురింపబడినది, గ్రంథం. గ్రంథములను ప్రకటించుట, the printing and selling of books, newspapers, or magazines; మొదటిసారిగా పుస్తకములు, పత్రికలు మొదలగు వానిని ప్రకటించుట, the first public sale of a book, magazine, or newspaper; బహిరంగ ప్రకటన చేయుట, the act of making known; public announcement; బహిరంగ పరచుట, the fact or state of being made known.

**public-house,** (పబ్లిక్‌హౌస్) *n.* 1) an inn, hotel, సత్రం. 2) a place where alcoholic liquor is sold to be drunk; saloon or tavern, సారాయి అంగడి.

**pub-lic'ity,** ★★ (పబ్లిసిటి) *n.* 1) openness, బహిరంగత, వెల్లడి. 2) public notice, ప్రజా ప్రకటన. 3) the measures used for getting, or the process of getting, public notice, ప్రజా ప్రకటన చేయుటకు అనుసరించు పద్ధతులు. 4) the articles, films, or devices, used in such measures or process, వస్తువులు, ఫిల్ములు లేక ప్రజలకు తెలియపరచుటకు వాడు విధానములు. 5) the condition of being public, being seen by or known to many, అందరికీ తెలిసి బహిరంగమగు పరిస్థితులు.

**pub-licly,** ★★ (పబ్లిక్‌లీ) *adv.* in a public manner, openly, బహిరంగంగా, రహస్యం కాకుండ.

**pub'lic-spirited,** (పబ్లిక్‌స్పిరిటిడ్) *a.* having or showing an unselfish desire for the public good, లోకోపకారియైన, జనహిత పరాయణుడైన.

**pub'lish,** ★★★ (పబ్లిష్) *vt.* 1) proclaim, ప్రకటించు, చాటించు. 2) disclose, reveal, ప్రచురం చేయు, ప్రచురించు, వెల్లడిచేయు, ప్రకాశపరచు.

**pub'lisher,** ★★ (పబ్లిషర్) *n.* 1) a person or company whose business is to produce and sell books, newspapers, or magazines, పుస్తకము(లు) ప్రచురించువాడు, పుస్తకములమ్ముువాడు, చాటించువాడు, బహిరంగము చేయువాడు. 2) a person who makes something public, బహిరంగ పరచువాడు.

**puce,** (ప్యూస్) *n.* purplish brown, ఒక విధమైన నీలవర్ణం.

**puck'er,** (పక(ర్)) *vt.* 1) gather into folds, మడతలుపెట్టు, కుచ్చెళ్లుపెట్టు. *–n.* 2) a fold, మడత, ముడత.

**pud'ding,** ★★ (పుడింగ్) *n.* 1) a soft cooked food, usually sweet and often made with a milk base, పిండివంట, ఫలహారం. 2) a dessert resembling a cake, flavored and sweetened and usually steamed or baked, ఒక రకమైన కేకు. anything soft like a pudding; 'పుడ్డింగు' వలె మెత్తని. 3) a kind of sausage, ఒకరకమైన భోజన అధరువు.

**pud'dle,** (పడిల్) *n.* 1) a muddy plash, చిన్న పల్లంలలో నిలుచు బురదనీరు. *–vt.* 2) make foul or muddy, బురదచేయు, మడ్డిచేయు.

**pud'dly,** (పుడ్‌లి) *a.* 1) full of puddles, బురదగానున్న, మడ్డిగానున్న. 2) like a puddle, బురదవంటి.

**pu'dency,** (పుడెన్సీ) *n.* 1) modesty, bashfulness, freedom from vanity, being modest or humble, సిగ్గు, బిడియం, లజ్జ, మానం. 2) the quality of being shy or bashful, సిగ్గు, బిడియపు లక్షణం. 3) the quality of being decent or chaste, సిగ్గుగల. 4) not calling attention to one's body, తన శరీరంపై శ్రద్ధలేని.

**pu'denda, pu'dendum,** (పడెండా, పడెండమ్) *n.* the external genitals, especially of the female, యోని, భగం.

**pud'gy,** (పడ్జి) *a.* short and fat or thick, పొట్టిగానున్న.

**pu-dic'ity,** (పడిసిటి) *n.* 1) modesty, బిడియం, వినయం, నమ్రత. 2) chastity, పాతివ్రత్యం.

**pu'erile,** (ప్యూరయిల్) *a.* 1) childish, juvenile, బాల్యపు, పసితనపు. 2) silly, trifling, అవివేకమైన, స్వల్పమైన.

**pu'er-il'ity,** (ప్యూరిలిటి) *n.* 1) childishness, foolishness, silliness, పిల్లతనం, పసితనం, అవివేకం. 2) a foolish act, idea, or statement, మూర్ఖపుపని, భావం లేని మాట.

**pu'er'peral,** (ప్యూర్‌పెరల్) *a.* 1) of or having to do with childbirth, ప్రసవ సం. 2) P. fever = ప్రసవ సం. జ్వరం.

**puff,** **(పఫ్)** *n.* 1) whiff, ఊదుట. 2) anything filled with air, ఊదు, ఉబ్బు, పొంగు, గాలితో నింపబడినది. 3) a short, quick blast, గాలిదెబ్బ. 4) a small quantity (of air, smoke, or other vapor) blown out in a short, quick blast, కొద్దిపాటి గాలి మొదలగునవి. 5) a quick, hard breath, బలమైనగాలి. 6) the act or process of swelling, వాపు. 7) a slightly swollen part, swelling, కొద్దిగా వాచినచోటు. 8) a small pad for putting powder on the skin, చర్మంపై పౌడరు అద్దుకొను చిన్న పుష్పం వంటి సాధనం. 9) a light pastry filled with whipped cream, jam, or the like, ఒక రకమైన రొట్టెబిళ్ళ. 10) extravagant praise, అతిగా చేసిన పొగడ్త. 11) a quilted bed coverlet filled with cotton, wool, down, or similar material, పరుపు. –*vi.* 12) swell with air, ఉబ్బు, పొంగు, ఊదు. 13) to breathe quick and hard, రోజు, నిట్టూర్పు తీయు. 14) to blow with short, quick blasts, ఉఫ్, ఉఫ్ అని ఊదు. 15) to give out puffs, move with puffs, ఊదుటచేయు. 16) to move or come in puffs, ఊదుతూ కదలు. 17) to smoke, పొగత్రాగు. 18) to become swollen or distended, swell, లావుగా అయి వాచు. –*vt.* 19) to blow (air, vapor, or the like) in short, quick blasts; drive by puffing, inflate, ఊది యెగురగొట్టు, ఉబ్బించు, గాలితో నింపు. 20) to praise in exaggerated language, flatter, అతి స్తోత్రంచేయు. 21) to swell with pride or conceit, గర్వం కలిగించు. 22) to put out with a puff of breath, ఊది(దీపమును) ఆర్పివేయు. 23) to smoke (a cigarette, pipe, or cigar), చుట్ట మొదలైనవి త్రాగు. 24) to swell with air, గాలితో ఉబ్బు. 25) to arrange in soft, round masses, arrange softly and loosely, మెత్తని గుండ్రని పదార్థంతో ఉబ్బునట్లు చేయు.

**puff-ery,** **(పఫరి)** *n.* 1) exaggerated praise, అతిస్తోత్రం చేయుట. 2) a puff in a dress or other garment, దుస్తులు, వస్త్రములలో కూర్చి ఉండు మెత్తని భాగం.

**puf'fin,** **(పఫిన్)** *n.* a sea bird of arctic regions that has a thick body, a large head, a high narrow, furrowed bill of several colors, and vermilion feet; sea parrot. There are several kinds, ఒక విధమైన నీటిపక్షి.

**puff'y,** **(పఫీ)** *a.* puffed out, swollen, గాలితో నింపబడిన.

**pug',** **(పగ్)** *n.* 1) a small, heavy-bodied dog with a curly tail and a short, upturned nose on a wide, wrinkled face, చిన్నకుక్క, కోతి. 2) a short, turned-up nose, చిన్నగాపైకి ఉండే ముక్కు. 3) a wild animal related to the dog, కుక్కజాతికి చెందిన అడవి జంతువు.

**pug-faced',** **(పగ్‌ఫేస్ట్)** *a.* monkey-faced, కోతి ముఖంగల.

**pugh,** **(పగ్)** *interj.* ఛీ! ఛీపో.

**pu'gilism,** **(ప్యూజిలిజమ్)** *n.* fighting with the fists, the art or sport of fighting with the fists, boxing, మల్లయుద్ధం, ముష్టియుద్ధం.

**pu'gilist,** **(ప్యూజిలిస్ట్)** *n.* a person who fights with the fists, a boxer, మల్లుడు, ముష్టియుద్ధం చేయు వాడు.

**pu'gil-is'tic,** **(ప్యూజిలిస్టిక్)** *a.* pert. to boxers, మల్లయుద్ధ సం.

**pug-na'cious,** **(పగ్నేషస్)** *a.* quarrelsome, కలహప్రియుడైన, జగడగొండియైన.

**pugnac'ity,** **(పగ్నేసిటీ)** *n.* a fondness for fighting; quarrelsomeness, కలహేచ్ఛ, జగడగొండితనం.

**pu'gnose,** **(పగ్‌నోస్)** *n.* a short, turned-up nose, చప్పిడి ముక్కు.

**puis'ne,** **(ప్యూనీ)** *a.* 1) inferior in rank; younger; junior, చిన్న, క్రింది. –*n.* 2) a junior, క్రింది ఉద్యోగస్థుడు. 3) a junior judge, క్రింది న్యాయాధిపతి.

**pu'issance,** **(ప్యూయిసన్స్)** *n.* power; might; strength; force, బలం, శక్తి, అధికారం.

**pu'issant,** **(ప్యూయిసంట్)** *a.* having great power or strength, powerful, mighty. strong, బలంగల, శక్తిగల, అధికారం గల.

**puke,** **(ప్యూక్)** *vt & vi.* 1) vomit, వాంతిచేయు. –*n.* వాంతి మందు, – *a.* ఒక విధమైన రంగుగల.

**puk'er,** **(ప్యూకర్)** *n.* వాంతి గలుగజేయునది, వాంతి చేయువాడు.

**puk'ka,** **(పక్కా)** *a.* 1) genuine, true, real, గట్టి స్థిరమైన, నిలుకడగల. 2) reliable, good, నమ్మదగిన, మంచి. 3) solid, substantial; శాశ్వతమైన, permanent, దృఢమైన.

**pul'chritude,** **(పల్క్రిట్యూడ్)** *n.* 1) physical beauty, సౌందర్యం, మనక్షహరత్వం. 2) moral excellence, సుగుణం.

**pule,** **(ప్యూల్)** *vi.* to cry in a thin voice, as a sick child does, whimper, whine, మూలుగు, కోడిపిల్లవలె అరచు.

**pull,** ★★★ **(పుల్)** *vi & vt.* 1) draw, drag, ఈడ్చు, లాగు, గుంజు. 2) to move (something), usually with effort or force, pluck, పెరుకు. 3) tear, చించు. 4) to move (something) by grasping it and drawing it toward oneself, పట్టుకొని తనవైపుకు లాగు. 5) to take hold of and tug at (something), పట్టుకొని లాగు. 6) to pick, pluck, లాగివేయు. 7) to take hold of and draw out, extract, చేతులలోనికి తీసుకొని లాగు. 8) to tear, rend, or separate into parts by pulling, rip, చించు, బ్రద్దలుచేయు లాగి విడదీయు. 9) to stretch too far, strain, బాగా పొడుగుగా సాగదీయు. 10) to

draw out (a gun or knife) in a threatening manner; తుపాకి లేక కత్తిని బయటకు లాగు. 11) to be provided or rowed with, ఏర్పాటు చేయవలసిన. 12) to operate (an oar) in rowing or (a paddle) in canoeing, పడవను నడుపుటకు తెడ్డును ఉపయోగించవలసిన. 13) to move (a boat) by rowing or (a canoe) by paddling, తెడ్డుతో లేక పలకతో పడవను నడుపు. 14) to carry through, perform, నిర్వహించు, జరుగునట్లు చేయు. 15) (golf) to hit (a ball) so that it curves to the left, hook, గోల్ఫ్ బంతిని ఎడమవైపునకు తిరుగునట్లు కొట్టు. 16) (cricket) to hit (a ball pitched on the wicket or on the off side) to the on side, క్రికెట్‌లో ఒక వైపు వచ్చు బంతిని ఇంకొక వైపుకు పోవునట్లు కొట్టుట. 17) to hold back, especially to keep from winning, గెలవకుండా నిరోధించు. 18) to take (an impression, proof, or copy) by printing, ఒక ప్రతిని లేక మొదటి ప్రతిని అచ్చువేసి తీసుకొను. 19) to move, usually with effort or force, మిక్కిలి ప్రయత్నముతో కదలు. *–n.* 20) the act of pulling, tug, ఈడ్చుట, ఈడ్పు. 21) an effort of pulling, difficult climb, journey, or other effort, లాగుటకు తీసుకొను శ్రమ. 22) a handle, rope, ring, or other thing to pull by, లాగుటకు అవసరమగు త్రాడు, కొక్కెము మొదలగునవి. 23) a force that attracts, ఆకర్షణ శక్తి. 24) a drink, ఒక పానీయం. 25) a suck, ఒక చప్పరింత. 26) influence, advantage, ప్రభావం, సౌకర్యం. 27) an impression, proof, or copy taken by printing, అచ్చువేసి తీసుకొన్న ప్రతి.

**లాగడం అనే అర్థంతో ఉన్న పదాలు.**

*1. pull to* : to move or draw towards oneself, గట్టిగా పట్టి దగ్గరకు లాగు.

*2. drag* : to pull along heavily on the ground, నేలమీద బరువుగా లాగు.

*3. draw* : to pull towards with force or effort, బలమును, శక్తిని ఉపయోగించి లాగు.

*4. haul* : to pull forcibly, బలవంతంగా లాగు, ఈడ్చు.

*5. tow* : to pull along with a rope or other means, త్రాడుతో గాని, ఇతర పరికరాలతో గాని లాగు.

*6. tug* : to pull with force or effort, బలంగా శక్తి కొద్దీ లాగు.

**pull-back',** **(పుల్‌బ్యాక్)** *n.* a withdrawal, వెనుకకు ఈడ్చునది.

**pul-let,** **(పులెట్)** *n.* a young hen, usually less than a year old, చిన్న కోడిపెట్ట.

**pul-ley,** **(పులీ)** *n.* 1) a wheel with a grooved rim in which a rope can run and so change the direction of the pull. It is a simple machine and is used to lift weights, కప్పీ, గిలక. 2) a set of such wheels, used to increase the power applied, కప్పీ చక్రం. 3) a wheel used to transfer power by driving a belt or being driven by a belt that moves some other part of the machine, శక్తిదిశను మార్చుటానికి వాడేకప్పీ.




**pul'monary, pulmon'ic,** **(పల్‌మనరి, పల్మానిక్)** *a.* 1) pert. to the lungs, శ్వాసకోశ సం. 2) of or having to do with the lungs. Pneumonia is a pulmonary disease, ఊపిరితిత్తులకు సంబంధించిన. 3) having lungs or similar organs, ఊపిరితిత్తులు లేక అట్టి అవయవములుగల. 4) occurring in the lungs, ఊపిరితిత్తులలో జరుగు.

**pulp,** **(పల్ప్)** *n.* 1) any soft moist mass, గుజురు, గిజురు, పలుచని ముద్ద. 2) the soft, fleshy part of any fruit or vegetable, పండు లేక కాయగూరలోని గుజ్జు. 3) the soft residue left when most of the liquid is pressed out of vegetables, fruit, etc., పండు కాయగూర నుంచి రసము తీసిన తరువాత మిగులు పిప్పి. 4) the soft pith in the interior of the stem of a plant, మొక్క కాండమునకు మధ్యన ఉండు మెత్తని బెరడు. 5) the soft inner part of a tooth, containing blood vessels and nerves, పంటిలోపలి భాగంలో నరాలు, రక్తనాడులు ఉండు ఖాళీ. 6) any soft, wet mass. Paper is made from wood or rags ground to pulp and mixed with water, కాగితము తయారుచేయుటకు వాడు కొయ్యగుజ్జు. 7) a magazine printed on cheap paper, and usually containing matter of a cheap, sensational nature, చౌకైన కాగితములపై ముద్రింపబడి ఆసక్తిని కలిగించే చిల్లర విషయములతో ఉన్న పత్రిక. 8) (mining) pulverized ore mixed with water, ముడి ఖనిజము పొడిచేసి నీళ్ళతో కలిపిన ముద్ద. 9) dry pulverized ore, పొడిచేసిన పొడిముడి ఖనిజం. *–vt.* 10) to reduce to pulp, పలుచని ముద్దగా చేయు, గుజ్జుతీయు. 11) to remove the pulp from, గుజ్జును తీసివేయు.

**pul'pit,** **(పల్‌పిట్)** *n.* 1) a platform or raised structure in a church from which the minister preaches, క్రైస్తవుల గుడిలోని బోధకుడు నిలుచుండు ఉన్నత స్థానం. 2) preachers or preachings, మత బోధకులు, వారిబోధనలు. 3) the Christian ministry, క్రైస్తవ మత బోధక వర్గం. 3) a safety rail, usually of iron, lashed to the end of the bowsprit of a whaling vessel to insure the safety of the harpooner, తిమింగలాలు వేటలో వాడు పడవకు అదనపు రక్షణకోసం బిగించే ఇనుపబద్దీ.

**pulp'ous, pulp'y, (పల్పస్, పల్పి)** *a.* 1) fleshy, గుజ్జుగల. 2) soft. గుజ్జువలె మెత్తగా నున్న, గుజ్జువంటి.

**pul'sate, (పల్‌సేట్)** *vi.* throb, beat, (నాడి మొ.వి) ఆడు, కొట్టుకొను.

**pul-sa'tion, (పల్సేషన్)** *n.* 1) throbbing, నాడి మొ.వి. ఆడుట, కొట్టుకొనుట. 2) the pulse, ధాతువు, నాడీ.ధాతువు దెబ్బ. 3) P. of the heart = తీవ్ర హృదయస్పందనం.

**pul'sative, (పల్సేటివ్)** *a.* pulsating, నాడి మొ. వాని సం.

**pul'satory, (పల్సేటరి)** *a.* beating, throbbing, ఆడెడు, కొట్టుకొనెడు.

**pulse, ★★ (పల్స్)** *n.* 1) the beating or a beat of the arteries caused by the changing flow of blood with each contraction of the heart. By feeling the pulse in the artery of the wrist, a person can count the number of times his heart beats each minute, నాడి లేక ధాతువు కొట్టుకొనుట, హృదయమును రక్తనాళములను కొట్టుకొనుట లేక, ఆడుట. 2) (Electronics) an electromagnetic wave, or a modulation of an electromagnetic wave, which lasts a short time, ఎలక్ట్రో విద్యుత్తరంగం. 3) the seed of the beans of peas, కాయధాన్యాలు. – *vi.* 4) to beat; throb, vibrate, కొట్టు, త్రోయు. 5) Quick p. = తీవ్రనాడి, నాడివేగం. 6) Slow p . = మాంద్యనాడి, నాడీ మాంద్యం.

**pul'sim'eter, (పల్సిమీటర్)** *n.*నాడి యొక్క వేగమును తెలుపు సాధనము,an instrument for measuring and recording the strength or quickness of the pulse.

**pul'verable, (పల్వరబల్)** *a.* that can be reduced to dust or powder, చూర్ణం చేయదగిన.

**pul'veri-za'tion, (పల్వరైజేషన్)** *n.* to grind to powder or dust, పొడిచేయుట.

**pul'verize, (పల్వరైజ్)** *vt.* పొడిచేయు, చూర్ణంచేయు, reduce to powder. –*vi.* fall to dust, పొడియగు, పొడిగా రాలిపోవు.

**pul'verous, (పల్వెరస్)** powdery, చూర్ణంగానున్న, పొడియైన.

**pul'war, (పల్వర్)** *n.* a light keelless boat used in the Ganges, చిన్నదోనె, పడవ, డింగీ.

**pu'ma, (ప్యూమా)** *n.* a large, tawny wild cat found in many parts of North and South America, cougar, mountain lion, panther, చారలుగాని చుక్కలుగాని లేని ఒక జాతి పులి.

**pump, ★★ (పంప్)** *n.* 1) a device for raising water, నీళ్ళు మొ. ద్రవములను తోడెడు యంత్రం. –*vt.* 2) to raise water with a p., యంత్రముతో (నీళ్ళు) తోడు. 3) to empty the water by drawing, నీళ్ళు మొ.వి. తోడి ఖాళీ చేయు. 4) to draw out information by artful questions, యుక్తిచేత బయట తీయు.

**pump'ion, pump'kin, (పంపియాన్, పంప్‌కిన్)** *n.* 1) (fruit); గుమ్మడికాయ, కూష్మాండం. 2) (creeper), గుమ్మడిపాదు. White p. = ఆనపకాయ.

**pun, (పన్)** *n.* a play on words, శ్లేష, రెండర్థాలు, గల శబ్ద ప్రయోగం. –*vi.* శ్లేషచేయు.

**punch, ★ (పన్చ్)** *n.*1) buffoon, హాస్యగాడు. 2) a short, fat fellow, లావైన పొట్టివాడు. 3) puncheon, రంధ్రంచేయు ఇనుపసాధనం. 4) a beverage, ఒక విధమైన పానకం. –*vt.* 5) perforate, రంధ్రంచేయు.

**punch'eon, puncher, (పంచ్‌యాన్, పంచ(ర్))** *n.* 1) a large cask for liquor, varying in size from 70 to 120 gallons, రంధ్రాలు చేయు ఉక్కు సాధనం. 2) the amount that it holds, used as a unit of capacity, అది పట్టగలిగినంత ధనం. 2) a slab of timber or a piece of a split log, with a roughly smoothed face, . పెద్దకొయ్య పలక లేక చీల్చిన దుంగ. 3) a short, upright piece of wood in the frame of a building, ఒక భవనంలో బిగించిన, కురుచైన నిటారు కొయ్యబల్ల.

**punc-til'io, (పన్క్‌టిలియో)** *n.* 1) a little point or detail, as of honor, conduct, or ceremony, సూక్ష్మవిషయం, నడతలోగాని, మర్యాదలోగాని స్వల్పాంశం. 2) care in attending to such little points, చిన్న విషయాలను కూడా శ్రద్ధగా గమనించే జాగ్రత్త.

**punc-til'ious, (పన్క్‌టిలియస్)** *a.* 1) exact in the smallest particulars, మర్యాదయందు మిక్కిలి స్వల్పాంశాలను కూడ చూసెడు. 2) very careful and exact, చాలా కచ్చితంగా, జాగ్రత్తగా. 3) paying strict attention to details of conduct and ceremony, ప్రవర్తన మర్యాద విధానాల పాటింపులోఅత్యంత శ్రద్ధ చూపుతూ.

**punctiliously, (పన్క్‌టిలియస్‌లీ)** *adv.* very careful and exact, సూక్ష్మ నిష్ఠతో, సూక్ష్మ నియమానుసారంగా.

**punc'tual, (పన్క్‌చుఅల్)** *a.* prompt, on time, exact to the time, సరిగా నిర్ణీతకాలమందైన. నిర్ణయ కాలమును పాలించెడు, నియమిత సమయం తప్పని.

***synonyms :*** formal, prompt, punctilious.
***antonyms :*** informal, late, unpunctual.

**punc'tuality, (పన్క్‌చుఆలిటి)** *n.* the quality or condition of being on time, promptness, సరిగా నియమిత కాలమందు చేయుట.

**punc'tually, (పన్క్‌చుఆలీ)** *adv.*exactly at the time, నిర్ణీతకాలం తప్పకుండ.

**punc'tuate, (పన్క్‌చుయేట్)** *vt.* to use periods, commas, and other marks in writing or printing to help make the meaning clear, వ్రాతలో విరామ స్థానముల యందు క్రమమైన గురుతులు పెట్టు.

**punc'tu-ation,** **(పన్క్చ్యుయేషన్)** *n.* the use of periods, commas, and other marks to help make the meaning of a sentence clear. Punctuation does for writing and printing what pauses and changes of voice do for speech, వ్రాతలో విరామ స్థానములయందు గురుతులు పెట్టుట.

**punc'ture,** **(పన్క్చ(ర్))** *n.* 1) a small hole, రంధ్రం. 2) perforating, బెజ్జం చేయుట. *–vi.* రంధ్రంచేయు.

**pundit,** **(పండిట్)** *n.* a very learned person, expert, పండితుడు.

**pun'gence, pun'gency,** **(పంజెన్స్, పంజెన్సీ)** *n.* piquancy, acridness, కారం, తీక్షత.

**pun'gent,** **(పంజెంట్)** *a.*1) acrid, sharp, కారమైన, తీక్షణమైన. 2) painful, poignant, నొప్పి కలిగించెడు, మనసు నొప్పించెడు.

**punic,** **(ప్యూనిక్)** *a.* of or having to do with ancient Carthage or its inhabitants, విశ్వాస ఘాతుకమైన.

**pun'ish,** ★★ **(పనిష్)** *vt.* 1) chastise, శిక్షించు, దండించు. 2) to cause pain, loss, or discomfort to for some fault or offence, చేసిన తప్పుకు బాధించు, నష్టం కలిగించు, అసౌకర్యం కలిగించు. 3) deserving punishment, శిక్షార్హుడైన.

**pun'ishable,** **(పనిషబుల్)** *a.* liable to punishment, శిక్షింపదగిన, శిక్షార్హమైన.

**pun'ishment,** ★★ **(పనిష్మెంట్)** *n.* 1) castigation, శిక్ష, దండన. 2) punishing, శిక్షించుట. 3) Capital P. = మరణ దండన. 4) Corporal P. = శరీర దండన.

**pu'nitive, punitory,** **(ప్యూనిటివ్, ప్యూనిటరి)** *a.* pert. to or involving punishment, శిక్ష సం., శిక్ష విధించెడు.

**punk,** **(పంక్)** *n*: 1) a worthless person or thing, nonsense, ఎందుకూ పనికిరాని వ్యక్తి, అర్థంలేనిది. 2) hoodlum, ఒక రౌడీ, దౌర్జన్యకారుడు.

**pun'ka,** **(పున్కా)** *n.* (in India and Indonesia) a fan, especially a large swinging fan hung from the ceiling and kept in motion by a servant or by machinery, now not is use, విసనకర్ర, పంకా.

**pun'ster,** **(పన్స్ట(ర్))** *n.* a person fond of making puns, quibbler, శ్లేష చేయుటయందు నేర్పుగలవాడు.

**punt,** **(పంట్)** *n.* 1) a shallow, flat-bottomed boat having square ends, usually moved by pushing with a pole against the bottom of a pond, river, or stream, చిన్న పడవ లేక తెప్ప. 2) a kick given to a football released from the hands but not allowed to drop to the ground, చేతి నుంచి విసిరిన కాలి బంతిని తన్నిన కాలితాపు.

**pu'ny,** **(ప్యూని)** *a.* small and feeble, of less than usual size and strength; small and weak, చిన్న, అల్పరూపియైన, దుర్బలమైన.

**pup,** **(పప్)** *n.* 1) a young dog, puppy, కుక్కపిల్ల. 2) a young fox, wolf, seal, coyote, beaver, or other animal, నక్క, తోడేలు, బీవరు వంటి కొన్ని రకముల జంతువుల పిల్ల. 2) a silly, conceited young man, అహంకారం, బుద్ధిహీనతగల యువకుడు. *–vt.* 3) bring forth young, (కుక్క) పిల్లలుపెట్టు. 4) to bring forth pups, నక్క, తోడేలు వంటివి పిల్లలను ఈను.

**pu'pil,** ★★★ **(ప్యూపిల్)** *n.* 1) the black of the eye, కనుపాప, తారక. 2) a person who is learning in school or being taught by someone, scholar, శిష్యుడు, విద్యార్థి. 3) (Law) a boy or girl under the care of a guardian, ward, minor, ఒకని సంరక్షణలో ఉండువాడు.

**pu'pilage,** **(ప్యూపిలేజ్)** *n.*1) the state or condition of being a pupil, scholar, or ward, studentship, శిష్యావస్థ, శిష్యత్వం. 2) to be under a warden, ఒకని సంరక్షణలో ఉండుట.

**pupilary,** **(ప్యూపిలరి)** *a.* 1) belonging to a pupil, scholar, or ward, శిష్యుని సం. 2) of or having to do with the pupil of the eye, కనుపాప సం.

**pup'pet,** **(పపెట్)** *n.* 1) doll, కీలుబొమ్మ. 2) a figure made to look like a person or animal, and moved by wires, strings, rods, or the hands, వేరొకని యిష్టం చొప్పున త్రిప్పబడు బుద్ధిహీనుడు, బొమ్మ, మనిషి లేక జంతువు ఆకారంలో చేయబడినట్టి వస్తువు. 3) a person or group whose actions, while seemingly independent, are really manipulated or controlled by another, వేరొకరి మాటల ప్రకారం నడుచుకొను వ్యక్తి. 3) small doll, చిన్న బొమ్మ.

**pup'petish,** **(ఎపెటిష్)** *a.* of or like a puppet, బొమ్మవంటి.

**pup'petry,** **(పపెట్రీ)** *n.* 1) the action of puppets, affectation, బొమ్మలాటవంటిది. 2) artificial action like that of a puppet, కీలుబొమ్మలను తయారుచేయు కళ, కీలుబొమ్మలు ఆడించు కళ, the art or craft of making puppets, putting on puppet shows, and the like; కీలుబొమ్మలు, puppets collectively.

**puppet-show,** **(పపెట్షో)** *n.* a play performed with puppets on a small stage, బొమ్మలాట.

**pup'py,** ★ **(పపి)** *n.* 1) a young dog, usually less than a year old, pup, కుక్కపిల్ల. 2) a young fox, wolf, seal, coyote, beaver, or other animal, పిల్లనక్క, తోడేలు, సీలు మొదలైనవి. 3) a silly, conceited young man, నీచుడు. *–vi.* 4) give birth to puppies, (కుక్క), పిల్లలుపెట్టు.

**pu'ra'na,** (పురాణ) *n.* 1) (in Sanskrit literature) one of a class of sacred writings, of relatively late date, composed almost entirely in the epic couplet, and consisting of partly legendary and partly speculative histories of the universe, together with the genealogy and deeds of Gods and heroes. There are eighteen principal Puranas. It is said that every Purana has one or more of five characteristics, పురాణం.

**pu-ran'ic,** (పురానిక్) *a.* of or relating to or contained in the Puranas, పురాణ సం.

**pur'blind',** (పర్‌బ్లైండ్) *a.* dim-sighted, near sighted, విశదంగా కండ్లు తెలియని, సంపూర్ణ దృష్టి అందని.

**pur'chasable,** (పర్‌చేజబల్) కొనదగిన.

**pur'chase,** ★★ (పర్‌చేజ్) *vt.* 1) buy, కొను. *–n.* 2) P. money = క్రయమూల్యం, కొన్నవెల.

**pur'chaser,** (పర్‌చేజర్) *n.* buyer, కొనువాడు.

**pure,** ★★★ (ప్యూర్) *a.* 1) clean, clear, spotless, శుద్ధమైన,నిర్మలమైన. 2) uncorrupted, chaste, holy, శుద్ధహృదయుడైన. 3) unmixed, simple, real, pure, కేవలమైన, మిశ్రితంకాని. 4) P. language = నిర్దుష్టమగు భాష. 5) P. woman = సాధ్వి, 6) P. heart = పవిత్రహృదయం. 7) Be p. = శుద్ధంగా నుండుము.

**pure'ly,**★★(ప్యూర్‌లి) *adv.*1) cleanly, శుద్ధంగా, నిర్మలంగా. 2) without a mixture , కల్తీ లేకుండా, మిశ్రం లేకుండ. 3) merely, totally, మాత్రం, పూర్తిగా.

**pur-ga'tion,** (పర్‌గేషన్) *n.* 1) the act or process of purging, cleansing. purging, విరేచనం. 2) purifying, నిర్మలం చేయుట.

**purgative,** (పర్‌గేటివ్) *a.* విరేచనకరమైన, *–n.* a medicine that causes emptying of the bowels, Castor oil is a purgative, విరేచనకరమగు మందు, భేది మందు.

**pur'gatory,** (పర్‌గేటరి) *a.*1) expiatory, దోషమును పోగొట్టెడు. *–n.* 2) (in Roman Catholic belief) a temporary condition or place in which the souls of those who have died penitent are purified from sin by punishment, పాప విమోచనకరమగు లోకం. 3) any condition or place of temporary suffering or punishment, తాత్కాలికంగా బాధలనొందెడి స్థితి, శిక్ష అనుభవించెడి స్థితి.

**purge,** (పర్జ్) *vt.* 1) to wash away all that is not clean, make clean, cleanse, purify, పరిశుద్ధంచేయు, కల్మషం పోగొట్టు. 2) to empty (the bowels), evacuate the bowels, విరేచనమగునట్లు చేయు. 3) clear from guilt, దోషం పోగొట్టు. 4) to clear of any undesired thing or person, నిర్దోషియని నిశ్చయించు; అవాంఛిత వ్యక్తి లేక వస్తువును తొలగించు. 5) to clear of defilement or imputed guilt, పాప ప్రక్షాళనగావించు. *–vi.* విరేచనమగు, *–n.* 6) to undergo or cause emptying of the bowels, motion, విరేచనం, భేది. 7) physic, భేదిమందు. 8) to become clean, స్వచ్ఛమగు, పాప రహితుడగు.

**pu'rging,** (పర్జింగ్) *n.* diarrhoea, విరేచనం, భేది.

**pu'rifi-cation,** (ప్యూరిఫికేషన్) *n.* 1) cleansing the act or process of purifying, పరిశుద్ధంచేయుట, పవిత్రం చేయుట. 2) the condition of being purified, పరిశుద్ధ స్థితి.

**pu'rif'icative,** (ప్యూరిఫికేటివ్) *a.* Purificatory, పరిశుద్ధం చేయు.

**pu'rifi-ca'tor,** (ప్యూరిఫికేటర్) *n.* a cloth used at Communion, especially for wiping the chalice, పరిశుద్ధం చేయువాడు, పావనం చేయువాడు.

**purificatory,** (ప్యూరిఫికేటరి) *a.* purifying, serving to purify, పరిశుద్ధం చేయునట్టి, పావనకరమైన.

**pu'ri-fi'er,** (ప్యూరిఫైయర్) *n.* a person or thing that purifies or cleans, పరిశుద్ధం చేయువాడు లేక చేయునది.

**pu'rify,** (ప్యూరిఫై) *vt.* 1) to make pure, cleanse, (పరి) శుద్ధంచేయు. 2) to free from whatever is evil, పావనం చేయు, పవిత్రంచేయు. 3) to make ceremonially clean, చెడును నిర్మూలనంచేయు. 4) to free of objectionable characteristics, ఆక్షేపణీయమైన గుణముల నుంచి విముక్తి కలిగించు. 5) to clear or purge (of or from), నిర్మలంచేయు, స్వచ్ఛం అగునట్లుగా చేయు. *–vt.* 6) become pure or clear, పావనమగు, శుద్ధమగు.

**pu'rism,** (ప్యూరిజమ్) *n.* 1) the doctrine of a purist, great care or nicety in the use of words, వాక్‌శుద్ధి సం.మతం. 2) Pur'ist, *n.* one who aims at excessive purity or nicety, అతి శుద్ధత కోరువాడు.

**pu'ritan,** (ప్యూరిటన్) *n.* a person who wanted simpler forms of worship and stricter morals than others did in the Protestant Church during the 1500's and 1600's. Many Puritans settled in New England, క్రైస్తవ మతంలో ఒక తెగవాడు.

**pu'ritanism,** (ప్యూరిటనిజమ్) *n.* the principles and practices of the Puritans, క్రైస్తవ మతంలో ఒక తెగ.

**pu'rity,** ★ (ప్యూరిటి) *n.* 1) freedom from dirt, నిర్మలత్వం, శుద్ధత. 2) innocence, chastity, పవిత్రత, పావనం.

**purl,** (పర్ల్) *n.* 1) a kind of alcohol, ఒక విధమైన సారాయి. 2) to flow with rippling motions and a murmuring sound; to pass with a sound like this, నీటి యొక్క జలజలధ్వని. 3) a border with loops embroidered with gold or silver thread, పింజె (కుచ్చె) పెట్టికుట్టిన సరిగంచు. –*vt.* 4) to pass with sound like this, జలజలమను ధ్వనిచేయుచు ప్రవహించు. 5) to knit with inverted stitches by changing the yarn from one side of the needle to the other, వేగముగా ప్రవహించు, జల జల ధ్వనిచేయు. 6) to border (material) with small loops, కుచ్చిళ్ళతో అంచును కట్టు. 7) to embroider with gold or silver thread, సరిగంచుతో ఎంబ్రాయిడరీ చేయు, (మేలు కుట్టుచేయు).

**pur'lieu,** (పర్ల్యూ) *n.* a piece of land on the border of a forest, especially one formerly included in the forest and still subject in part to the forest laws, ప్రాంతం, పొలిమేర.

**purl'ing,** (పర్లింగ్) *n.* 1) the flow of water of a stream with a soft murmuring sound, చిన్న సెలయేటి యొక్క జల జల ధ్వని. 2) gentle ripples, చిన్న చిన్న అలలు.

**pur'loin',** (పర్లోయిన్) *vt.* steal, to steal something, దొంగిలించు, అపహరించు.

**pur'ple,** ★ (పర్పల్) *a.* 1) of the color of purple, ఎఱుపును నీలమును కలిసిన రంగుగల. 2) crimson, రక్త వర్ణమైన. 3) regal, రాజసం. 4) imperial, royal, రాజరికమునకు చెందిన, రాజ సంబంధమైన. 5) brilliant, gorgeous, ధగ ధగలాడెడు, ఆడంబరముగా కన్పించు. 6) very ornate in style, శైలిలో ఎక్కువ అలంకరణతో ఆడంబరంగా కన్పించు. –*n.* 7) a dark color made by mixing red and blue, ధూమ్ర వర్ణం. 8) crimson, రక్తవర్ణమైన. 9) purple cloth or clothing, especially as worn by emperors, kings, and princes, to indicate high rank, ముదురు, ఎరుపు, కాషాయరంగు. 10) imperial, royal, or high rank, ఉన్నత పదవిలోగల రాచరిక సంబంధమైన. 11) the rank or position of a cardinal, గొప్ప మతాధికారి యొక్క హోదా, స్థితి. –*vt.* 12) to make or become purple, ఎరుపు చేయు.

**pur-plish,** (పర్ప్లిష్) *a.* somewhat purple, కొంచెం ధూమ్రవర్ణమైన.

**pur'port,** (పర్పోర్ట్) *n.* 1) meaning, ముఖ్యార్థం. 2) to claim or profess, భావం, తాత్పర్యం. – *vt.* ఉద్దేశించు, 3) intend, భావం, తాత్పర్యం. 4) signify, తెలియజేయు.

**pur'portless,** (పర్పోర్ట్లెస్) *a.* without purport or meaning, అర్థంలేని, భావంలేని.

**pur'pose,** ★★★ (పర్పస్) *n.* 1) something one has in mind to get or do, ఉద్దేశం. 2) plan, యోచన. 3) aim, intention, object, aim, intention, సంకల్పం. 4) consequence, use, ఉపయోగం, పని, కార్యం. 5) determination, నిశ్చయం. 6) motive, తలపు, హేతువు. 7) the object or end for which a thing is made, done, or used, ఒక వస్తువును తయారుచేసిన ఉద్దేశ్యం, లక్ష్యం. 8) On p. = intentionally, ఉద్దేశ పూర్వకంగా. 9) To no. p. = in vain, నిరర్థకంగా. – *vt.* & *vi.* 10) intend, resolve, to plan, aim, intend, ఉద్దేశించు, యోచించు.

**pur'posed,** (పర్పోజ్డ్) *a.* a position of the body, way of holding the body, మనఃపూర్వకమైన, ఉద్దేశించిన.

**pur'posedly,** (పర్పోజ్డ్లి) *adv.* designed for a particular use to meet specific needs, ఉద్దేశంతో.

**pur'poseless,** (పర్పస్‌లిస్) *a.* 1) objectless, వ్యర్థమైన. 2) lacking a purpose, కార్యంలేని.

**pur'posely,** (పర్పస్‌లి) *adv.* on purpose, intentionally, designedly, ఉద్దేశపూర్వకంగా, కావలెనని.

**purse,** ★ (ప(ర్)స్) *n.* 1) a small bag or container to hold small change, usually carried in a handbag or a pocket, రూకలసంచి. 2) a woman's handbag, స్త్రీలచేతి సంచి. 3) resources of money; funds; treasury, నిధులు, ధనమునకు ఆధారము. 4) a sum of money, ధనపు మొత్తం. 5) any baglike receptacle, such as an animal's pouch, a seed capsule, or a covering for a golf club, వస్తువులుంచుకొనుటకు వీలైన సంచివంటి వస్తువు. –*vi.* 6) to place rupees in bag, రూకలు సంచిలోవేయు. 7) pucker, ముడతలు పడునట్లు చేయు. – *v.t.* 8) to draw together, press into folds or wrinkles, దగ్గరకు లాగు, ముడుతలు ముడుతలు అగునట్లు లాగు.

**purse'ful,** (పర్స్‌ఫుల్) *a.* as much as a purse contains, రూకల సంచి నిండునంతటి, సంచెడు.

**purse-pride,** (పర్స్‌ప్రైడ్) *n.* proud of being rich, ధనగర్వం.

**purse'proud',** (పర్స్‌ప్రౌడ్) *a.* proud having money, ధనగర్వంగల.

**purs'lain, purslane,** (పర్స్‌లెయిన్) *ns.* a sort of pot herb, a trailing weed sometimes used in salad or cooked and served as a vegetable, బచ్చలి కూర.

**pur-su'able,** (పర్స్యూయబల్) *a.* that can be pursued, వెంబడింపదగిన.

**pur-su'ance,** (పర్స్యూయన్స్) *n.*1) a following, carrying out, pursuit, following out, అనుసరణం, జరిగించుట. 2) In p. of = ప్రకారం, చొప్పున.

**pur-su'ant,** (పర్స్యూయంట్) *a.* 1) following, carrying out; according, అనుసరించునట్టి. -*adv.* 2) conformable, అనుసరించి, చొప్పున, ప్రకారం. 3) P. to the order = ఉత్తర ప్రకారం ఆజ్ఞ చొప్పున.

**pur-su'antly,** **(పర్స్యూయంట్‌లి)** *adv.* Pursuant, pursuant to.

**pur-sue',** ★★ **(పెర్సూ)** *vt.* 1) to follow to catch or kill, వెంబడించు. 2) chase, వెంటతఱుము. 3)hunt, పట్టబోవు. 4) follow, adapt, అనుసరించు. 5)prosecute, జరిగించు, నడిపించు. 6) to proceed along, follow in action, follow, వెంటపడు. 7) to strive for; try to get; seek, శ్రమించు, అనుసరించు. 8) to carry on; keep on with, కొనసాగించు. 9) to follow closely and annoy or trouble; torment, వెంటపడి బాధించు, తఱుము.

**pur'su'er,** **(పెర్స్యూయర్)** *n.* one who pursues, one who follows in haste with the purpose of overtaking, వెంటతఱుమువాడు.

**pur-suit',** ★★ **(పెర్స్యూట్)** *n.* 1) the act of pursuing, chase, వెంటతఱుముట, వెంబడించుట. 2) adaption, అనుసరణం. 3) trial, ప్రయత్నం. 4) an occupation; that which one engages in as a profession, business, or recreation, వ్యాపారం, వృత్తి.

**pur-suivant,** **(పెర్స్వీవంట్)** *n.* 1) an assistant to a herald; officer below a herald in rank, దురహంకార. 2) a follower, attendant, అనుచరుడు, వెంటవచ్చువాడు. 3) a herald or messenger, నౌకరు, వార్తాహరుడు.

**pur'sy,** **(పర్సీ)** *a.* 1) puffy, ఉబ్బిన, పొంగిన. 2) corpulent, short-winded, especially because of fatness, puffy, కుఱుచయు లావునైన.

**pu-rulence,** **(ప్యూరులెన్స్)** *n.* 1) generation of pus, చీము పట్టుట. 2) pus, the condition of forming, containing, or discharging pus, suppuration, చీము.

**pu'rulent,** **(ప్యూరులెంట్)** *a.* 1) forming, containing, or discharging pus, like pus, చీముపట్టిన. 2) of the nature of pus, చీమువంటి.

**pur'vey',** **(పర్వే)** *vi.* 1) to supply (food or provisions), provide, furnish, provide with necessaries, సామగ్రియిచ్చు, ఉపకరణములను (కూర్చి) అమర్చి యిచ్చు. 2) procure, సంగ్రహించు.

**pur-vey'ance,** **(పర్వేయన్స్)** *n.* 1) the act of purveying, food, భోజనసామగ్రి, సంభారం. 2) provisions, supplies, కిరాణా సామాను, భోజన సామాగ్రి.

**purvey'or,** **(పర్వేయ(ర్))** *n.* 1) a person who supplies provisions, victualler, భోజనసామగ్రిని అమర్చువాడు. 2) a person who supplies anything, సమస్త వస్తువులను సమకూర్చువాడు. 3) an officer who provided or exacted food, horses, or personal service, in accordance with the right of purveyance, అవసరమైన భోజన పదార్థాలు, గుఱ్ఱాలు, వ్యక్తిగత సేవలను హక్కు ప్రకారం సమకూర్చు వ్యక్తి.

**pur'view,** **(పర్వ్యూ)** *n.* 1) extent, the range, as of operation, activity, or concern, scope. extent, అవకాశం, ఉద్దేశింపబడిన యావద్విషయం. 2) the range of vision, thought, or understanding, outlook, దృష్టిపథం. 3) the main part of a statute, following the preamble, ఉపోద్ఘాతంతో కూడిన శిలాశాసనం యొక్క ముఖ్య భాగం.

**pus,** **(పస్)** *n.* a thick, yellowish-white fluid found in infected sores in the body. It consists chiefly of white blood cells, bacteria, and serum, purulence, చీము, రసి.

**push,** ★★★ **(పుష్)** *vt.* 1) to move (something) away by pressing against it, drive forward, shove, త్రోయు. 2) to thrust, కొమ్ములు మొ. వానితో పొడుచు, కుమ్ము. 3) to move up, down, back, forward, or in some other way, by pressing, ఒత్తుతూ, ముందుకు, వెనక్కు, క్రిందకు, పైకి కదలించు. 4) to force (one's way), ముందుకు త్రోయు. 5) to make go forward, urge, బలవంతం చేయు. 6) to continue with; follow up, కొనసాగించు. 7) to extend, పొడిగించు. 8) to urge the use, practice, or sale of, ఉపయోగించుట, కొనుట, అమ్ముటకు జరుపవలసినదిగా అర్థించు. 9) to press or bear hard upon, గట్టిగా నొక్కు, ఓర్చుకొనవలసినదిగా బలవంతంచేయు. *–vi.* 10) press onward, to press hard, బలంతో ముందుకు పోవు. 11) to go forward by force, బలవంతంగా చొచ్చుకొనిపోవు. 12) to sit at an oar and row a boat with forward strokes, పడవతెడ్డు ముందు కూర్చుని తెడ్డు వేయు. – *n.* 13) a thrust, త్రోయు, గ్రుచ్చు, గ్రుచ్చుట. 14) shove, పోటు. 15) impulse, త్రోపు. 16) assault, పైబడుట. 17) force, energy, power to succeed,

విజయమును పొందుటకు ముందుకుపోవు. 18) an act of pushing, త్రోయుట. 19) a hard effort; determined advance, గట్టి ప్రయత్నం.

**push'ing,** (పుషింగ్) *a.* 1) enterprising, energetic; that pushe చొరవగల, సాహసంగల. 2) forward, aggressive, pushy, బలంగా త్రోసిన. 3)enterprising, సాహసవంతమైన, చొరవగల.

**pu'silla-nim'ity,** (పుసిల్యానిమిటి) *n.* cowardliness, పిరికితనం.

**pu'sil-lan'imous,** (పుసిల్యానిమస్) *a.* cowardly, fainthearted, mean-spirited, timid, cowardly, పిరికియైన, భీరువైన.

**puss, puss'y,** (పుస్, పుసి) *n.* 1) a small, four-footed, furry mammal, often kept as a pet or for catching mice and rats, cat, చీలి (ఇది పిల్లికి ముద్దు పేరు). 2) a gnawing mammal that has long ears, long hind legs, a short tail, a divided upper lip, and does not burrow.The jack rabbit is a hare, the cottontail is a rabbit, కుందేలు, చెవులపిల్లి. 3) a girl or woman, ఒక స్త్రీ లేక బాలిక. 4) the face, mouth, ముఖం, నోరు.

**pus'tular,** (పస్ట్యుల(ర్)) 1) pustulate *a.* of, like, or having to do with pustules, పొక్కులుగల. 2) characterized by pustules, పొక్కులు కలిగిన గుణములుగల.

**pus'tulate,** (పస్ట్యులేట్) *vt. & vi.* 1) to form pustules, పొక్కులేచు. 2) to form into pustules, బొబ్బయగు. 3) blisters, పొక్కు చేయు, బొబ్బచేయు. –*a.* 4) having pustules, పొక్కులు, బొబ్బలుగల.

**pus'tule,** (పస్ట్యూల్) *n.* 1) a vesicle containing pus, a small bump on the skin filled with pus and inflamed at the base, పొక్కుబొబ్బ2) any swelling like a pimple or blister, such as the pustules of chicken pox, మొటిమ లేక బొబ్బవలె ఉబ్బగా ఉన్నది ఏదైనా.

**pus'tulous,** (పస్ట్యులస్) *a.* of, like, or having to do with pustules, పొక్కులు గల.

**put,** ★★★ (పుట్) *vt.* 1) to cause to be in some place or position, place, lay, set, పెట్టు, ఉంచు, వేయు. 2) to cause to be in some state, condition, position, or relation, ఒక ప్రత్యేక స్థితి, పరిణామం, హోదా, లేక సంబంధంగల. 3) to set (a person or animal) to do something, or upon some course of action, ఒక వ్యక్తి లేక జంతువులు ఒక పనిచేయునట్లు చేయు. 4) to express, వ్యక్తీకరించు. 5) to set at a particular place, point, amount, distance, or other dimension or force, in a scale of estimation; appraise, ఒక ప్రత్యేక స్థలం, స్థితి దూరములలో ఏర్పరచు. 6) to propose or submit for answer, consideration, or deliberation, చర్చకు పరిగణనకు లేక జవాబుకు సిద్ధపరచు. 7) to apply, దరఖాస్తుచేయు. 8) to impose, విధించు. 9) to assign, attribute, నిర్దేశించు, కూర్చు. 10) to throw or cast (an 8-pound, 12-pound, or 16-pound ball) from the hand placed close to the shoulder, విసరి వేయు. –*vi.* 11) to take one's course, go, turn, proceed, విసరివేయు. 12) to make off, be off, దూరంచేయు, దూరంగా ఉంచు. 13) (of a plant) to send forth shoots, చిగుళ్ళు వేయునట్లు చేయు (మొక్క). – *n.* 14) a throw or cast, విసరుట. 15) the privilege of delivering a certain amount of stock or other securities, at a specified price within a certain period of time, కొంత విలువగల స్టాకులను, ఇతర సెక్యూరిటీలను నిర్ణీత సమయంలో అమ్మునట్లు చేయు. 16) P. away = విడిచిపెట్టు. 17) P. by = store up, చేర్చి పెట్టు. 18) P. down = suppress, అణచివేయు. 19) P. to flight = పారగొట్టు. 20) P. forth = చాచు. extend. 21) P. in mind = మనసున నాటు. 22) P. in order = క్రమపద్ధతి నేర్పరచు. 23) P. in writing = వ్రాతమూలమునకు దెచ్చు, 24) P. off మరియొక సమయమునకు నిలిపిపెట్టు, defer. 25) P. on = assume, ధరించుకొను, వేసికొను. 26) P. out = ఆర్పు, పోగొట్టు, నశింపుచేయు. 27) P. to death = P. to sword = చంపు. 28) The ship P. to sea = ఓడ బయలుదేరినది. 29) P. up = lodge, బసచేయు, కాపురముండు. 30) P. up with = endure, ఓర్చియుండు. 31) P. together = జతపరచు, జోడించు,

**pu'tage,** (పుటేజ్) *n.* the profession of prostitution, వేశ్యావృత్తి.

**puta'men,** (పుటమెన్) *n.* 1) a hard or stony endocarp, such as the stone of a peachl, కొన్ని పండ్లలో గట్టిగా ఉండే విత్తు, గింజ. 2) the outer zone of the extraventricular portion of the gray matter of the brain, thought by some to be the area of the brain reacting to sensations of pleasure, మెదడులోని బాహ్య భాగం.

**pu'tative, (ప్యుటేటివ్)** *a.* 1) generally believed or regarded as bring something, ప్రసిద్ధమైన. 2) reputed, supposed, అందరికి తెలిసిన.

**putchock', putchuck, (పుచోక్)** *ns.* పచ్చాకు.

**put' -off, (పుట్ఆఫ్)** *n.* 1) evasion, తప్పించుకొనుట. 2) excuse for delay, ఆలస్యం చేయుటకు, మిష లేక సాకు. 3) the act of putting off or postponing, postponement, వాయిదా వేయుట. 4) the act or process of getting rid of by evasion or the like, పారద్రోలుట, వెళ్లగొట్టుట, తోసివేయు, ఆర్పివేయు.

**pu'tre-faction, (ప్యూట్రిఫ్యాక్షన్)** *n.* 1) the action or process of putrefying, క్రుళ్ళిపోవుట. 2) decay, rotting, ముఱుగుట.

**pu'tre-fac-tive, (ప్యూట్రిఫ్యాక్టివ్)** *a.*1) causing putrefaction, క్రుళ్ళిపోవునట్లు చేసెడు. 2) characterized by or having to do with putrefaction, కుళ్ళుటకు చెందిన, కుళ్ళిన.

**pu'trefy, (ప్యూట్రిఫై)** *vt.* 1) cause to rot, క్రుళ్ళబెట్టు, క్రుళ్ళజేయు.– 2) become fetid, rot, క్రుళ్ళిపోవు, ముఱుగు. 3) to break down by the action of bacteria and fungi, producing bad-smelling gases, rot, decay, decompose, చివికి దుర్వాయువు విడుదలై చెడువాసన కొట్టు.

**pu-tres'cence, (పుట్రసెన్స్)** *n.* 1) a putrescent condition, క్రుళ్లుట, కుళ్ళినస్థితి. 2) putrescent matter, కుళ్ళిన పదార్థం.

**pu-tres'cent, (పుట్రసెంట్)** *a.* 1) rotten, క్రుళ్లెడు. 2) having to do with putrefaction, కుళ్ళుటకు సంబంధించిన లేక కుళ్ళిన.

**pu-trid, (ప్యూట్రిడ్)** *a.* 1) de-composed, క్రుళ్ళిన, ముఱిగిన. 2) decaying, rotten, చివికి పోయిన, కుళ్ళిన. 3) characteristic of putrefying matter, foul, పదార్థము,చివికి పోయిన గుణమును పొందు. 4) thoroughly corrupt or depraved; extremely bad, పూర్తి అవినీతికి పాల్పడు, అవినీచ.

**pu-trid'ity, (ప్యూట్రిడిటి)** *n.* 1) putrid condition, క్రుళ్ళిపోయిన స్థితి. 2) putrid matter, కుళ్ళిపోయిన పదార్థం.

**putty, (పుటి),** *n.* 1) a soft mixture of powdered chalk and linseed oil, used for fastening panes of glass in window frames and for filling cracks and holes in woodwork, అద్దములు మొ॥వానిని చట్రములలో అంటించెడు లప్పము లేక జిగట. 2) a pipe-joint compound, అతుకు సమ్మేళన పదార్థము. 3) a very smooth mortar of lime and water mixed, used in plastering, సున్నపు గచ్చు. –*vt.* 4) to stop up, fill up, or cover with putty, లప్పంతో అంటించు.

**puzzle, ★ (పజిల్)** *vt.* 1) perplex, confuse, సంభ్రమ పఱచు, కలవరపెట్టు. –*vi.* కలవరపడు, సంభ్రమపడు, ఏమియు తోచకుండు. –*n.* 2) something which perplexes, a thing difficult to understand or solve a riddle, problem, చిక్కు. 3) perplexity, confusion, కలవరం, భ్రిగ్భమం. a 4) hard problem, కఠిన సమస్య. 5) a problem or task to be done for fun, సరదాకు విడదీయు చిక్కు సమస్య. 6) a puzzled condition, చిక్కు స్థితి. –*vi.* 7) to be perplexed, తికమకయగు. 8) to exercise one's mind on something hard, కఠినమైన దానిపై మనస్సును లగ్నం చేయు.

**pyal (పైయాల్)** Pial, చిన్నపాత్ర.

**pyeli'tis, (పైలిటిస్)** *n.* 1) inflammation of the pelvis of the kidney, పొత్తికడుపు రోగం, వస్తిరోగం, మూత్ర పిండంలోని వాపు.

**pygarg, (పైగార్గ్)** *n.* a kind of antelope, perhaps the addax, లకుముకిపిట్ట.

**pyg-me'an, (పిగ్మియన్)** *a.* dwarfish, very small, very small, ability or capacity, pygmy, మిక్కిలిచిన్న రూపంగల.

**pyg'my, (పిగ్మి)** *n.* 1) dwarf, వామనుడు, మిక్కిలి చిన్న మనుష్యుడు. 2) one of a group of dark-skinned people native to equatorial Africa who are less than five feet tall, భూమధ్యరేఖా ప్రాంతమున నివసించు ఆఫ్రికా ఖండపు పొట్టి మనుష్యుల జాతి. 3) one of a race of very small humans mentioned in ancient history and legend as inhabiting parts of Ethiopia or India, భారతదేశం, ఇథియోపియాల ప్రాచీన చరిత్రలో చెప్పబడిన అతిచిన్న మనుష్యుల జాతి.

**pyja'mas, ★ (పైజామస్)** *n.* 1) sleeping suit, loose drawers, garments to sleep in, usually consisting of a jacket and loose trousers fastened at the waist, వదులయిన ఇజారు. 2) loose trousers worn especially in Iran and parts of India and southeast, కొన్ని భాగములలో భారతదేశంలోను, ఇరాన్‌లోను వాడు అతిచిన్న వదులైన నిక్కరులు.

**pylon, (పైలాన్)** *n.*1) a post or tower for guiding aviators, especially as a marker for the

course to be flown in an air race, తోరణం, విమాన ప్రయాణాలలో సూచనలు ఇచ్చే ఎత్తైన స్థంభం. 2) a tall steel framework used to carry high-tension wires across country, గ్రామ ప్రాంతం గుండా విద్యుత్ తీగలు పోవటానికి వీలుగా బిగించిన ఎత్తైన ఇనుప స్థంభం. 3) one of a pair of high supporting structures of masonry marking an entrance at either side of a bridge, ఒక వంతెనకు రెండువైపుల ఎత్తుగా నిర్మించబడిన రాతికట్టడములు. 3) a gateway, particularly of an Egyptian temple, usually consisting of two huge towers, ఈజిప్టులోని దేవాలయాలవంటివానికి ద్వారం. 4) a vertical structure attached to an aircraft's wing, fuselage, or other surface to support an engine, fuel tank, etc., విమానపు రెక్కలకు, ఫ్యూసిలేజ్ లేక ఇతర భాగాల ఉపరితలాలపై ఇంజన్, ఇంధన ట్యాంకు లేక ఇంజను రక్షించే పరికరం.

**py-lo'rus,** (పైలోరస్) *n.* the opening that leads from the stomach into the intestine, ఆంత్రముఖం, అన్నావయంలో నుండి ఆహారం పేగులలోనికి పోవు రంధ్రం.

**pyorrhoea,** (పైయోరీయా) *n.* a disease of the gums in which pockets of pus form about the teeth, the gums shrink, and the teeth become loose, దంతస్రావం.

**pyr'amid,** ★ (పిరమిడ్) *n.* 1) a solid having triangular sides meeting in a point. The base of a pyramid is a polygon, కూచిగానుండు దిబ్బ, సూచ్యగ్ర స్తంభం. 2) anything having the form of a pyramid, పిరమిడ్ ఆకారంకలది ఏదైనా. 3) a very large structure built of stone or the like, with sloping sides meeting at a point and, usually, with a square base, పిరమిడ్ వంటి అతి పెద్ద నిర్మాణం. 4) usually, the Pyramids. any one of the huge, massive stone pyramids, serving as royal tombs, built by the ancient Egyptians, చతురస్రాకార భూమి కలిగి వాలుగా ఉండు రెండు తలములు ఒక బిందువు వద్ద ఖండించుకొను పెద్ద ఘనం. 5) a mass of longitudinal nerve fibers on each side of the medulla oblongata, మెదుల్లా అబ్లాంగేటాకు రెండు వైపులా నిటారుగా వ్రేలాడుతూ ఉండే నాడుల సమూహం. 6) one of the conical-shaped masses making up the medullary substance of the kidney, మూత్రపిండంలో శంఖాకారంలో ఉండు పదార్థం.


pyramid

**py-ram'idal,** (పిరమిడల్) Py–ra–mid'ial, *a.* 1) shaped like a pyramid, కూచిగా నుండు దిబ్బ వంటి, పిరమిడ్ ఆకారంలో ఉన్న. 2) colossal, huge, extraordinarily great (a French use), అతిపెద్ద, చాలా పెద్దదైన.

**pyre,** (పైర్) *n.* 1) a funeral pile, చితి, శవదహనం చేయుటకు కట్టెలకుప్ప. 2) a pile of wood for burning a dead body as a funeral rite, శవదహనం చేయుటకు ఏర్పరచిన కట్టె కుప్ప. 3) any large pile or heap of burnable material, కాలదగిన ఏదైన పదార్థముల పెద్ద కుప్ప.

**py-ret'ic,** (పైరటిక్) *a.* 1) of or having to do with fever, febrile, జ్వర సం.–*n.* 2) febrifuge, జ్వరమునకు ఔషధం.

**pyrgoi'dal,** (పైరగోయిడల్) *a.* towershaped, గోపురాకారంగల.

**pyrol'atry,** (పైరోలాత్రి) *n.* fire-worship, the worship of fire, అగ్నిని ఆరాధించుట.

**pyrol'ogy,** (పైరాలజి) *n.* 1) the science of heat, వేడితో సంబంధించిన శాస్త్రం. 2) chemical or mineralogical analysis by the use of fire or the blowpipe, వేడిలేక ఊదుగొట్టం సహాయంతో ఒకపదార్థపు రసాయన లేక ఖనిజ పరీక్ష నిర్వహించుట.

**pyr'o-man'cy,** (పైరోమన్సీ) *n.* divination by fire, or by forms appearing in fire, నిప్పుతో శకునం చూచుట.

**py-rom'eter,** (పైరోమీటర్) *n.* an instrument for measuring very high temperatures, వేడిమికొలిచెడు సాధనం, అతి ఎక్కువ ఉష్ణోగ్రతను కొలుచు పరికరం.

**pyrosis,** (పైరోసిస్) *n.* 1) a burning feeling in the chest and throat; cardialgia. It is caused by a rising up of acid from the stomach, ఆమ్లపిత్తం, అంతర్దాహం. 2) envy, jealousy, విరోధం.

**pyr'o-tech'nical,** (పైరోటెక్నికల్) *a.* 1) pert. to fireworks, బాణాసంచా సం. 2) of or having to do with fireworks, నిప్పు లేక బాణాసంచాకు సంబంధించిన.

**pyr'o-tech'nist,** **(పైరోటెక్నిస్ట్)** *n.* one who makes fireworks, బాణసంచాచేయువాడు.

**pyr'rhonism,** **(పైరోనిజమ్)** *n.* skepticism; the philosophy of the Greek Pyrrho of Elis. Its central doctrine concerns the impossibility of attaining certainty of knowledge, సర్వసంశయ మతం, నాస్తికత.

**pyrrhic,** **(పిరిక్)** *n.* 1) an ancient Greek dance, ప్రాచీనయవసరగు నృత్యం. 2) a unit of poetic rhythm that has two short or unaccented syllables, రెండు లఘువుల గణం. *a.* నృత్య సంబంధమైన, 3) P. victory, a victory won at a such great cost to the victor that it is tantamount to a defeat, పరాభవ ప్రాయమైన లేక అతిహానిపూర్ణమైన జయం.

**py'thogoras ' Theorem,** **(పైథాగరస్ థీరమ్)** *n* : the principle of mathematics formulated by Pythogoras the Greek Mathematecian. (6th century B.C), క్రీ.పూ. 6వ శతాబ్దంలో పైథాగరస్ అనే గణిత శాస్త్రజ్ఞుడు రూపొందించిన సిద్ధాంతం.

**'python,** **(పైథన్)** *n* : a large non venomous snake that kills its prey by squeezing, కొండచిలువ.

**py'uria,** **(పైయూరియా)** *n* : presence of pus in urine, మూత్రంలో చీము పడుట.

**pyx, pyxis, pix,** **(పైక్స్, పైక్సిస్, పిక్స్)** *n.* 1) the vessel in which the consecrated Host is kept, or a small case used to carry it to the sick, క్రైస్తవులు ప్రసాదముంచు సంపుటం, ఒక విధమైన పాత్ర.

**pyxidis,** **(పైక్సిడిస్)** –*n.* genitive of Pyxis; pyxidium, noun, *pl.* -ia; a seed vessel that bursts open transversely into a top and bottom part, the top part acting as a lid, నిటారుగా పగిలిపోవుటకు చక్కని వీలు కలిగిన విత్తనముల పొత్తి (ఇది చెట్ల కాయలలో ఉండును)

**pyxie,** **(పైక్సీ)** *n.* 1) a very small, trailing evergreen shrub that has numerous small, white, star-shaped blossoms, found in pine barrens of the eastern United States; విత్తనముల పొత్తి, (Botany) a pyxidium; pyxis. *pl.* pyxides;

**Q,** **(క్యు)** or q, noun, pl. Q's or Qs, q's or qs; 1) the 17th letter of the English alphabet, ఆధునిక ఆంగ్లభాషలోని 17వ అక్షరము. 2) Q is followed by u in most English words, చాలా పదములలో Q తరు వాత U అక్షరము వచ్చును. 3) (used as a symbol for) the 17th, or more usually the 16th (of an actual or possible series, either I or J being omitted), 17 లేక ఎక్కువగా 16 వరకు ఉండే శ్రేణులు సూచించుటకు ఉపయోగింతురు.

**q. fever,** **(క్యూ.ఫీవ(ర్))** *n.* an infectious disease caused by rickettsial bacteria and characterised by chills, fever and muscle pain, ఒక రకమైన సాంక్రమిక రోగము.

**q.i.d.,** **(క్యూ.ఐ.డి.)** *abbr.* four times per day (used in doctor's prescriptions), రోజుకు నాలుగుసార్లు.

**qiviut,** **(కివిట్)** *n.* the soft wool that grows beneath the long outer coat of the musk ox, used to make yarn, కస్తూరి మృగం పై వెంట్రుకలకు క్రింద పెరిగే మెత్తని బొచ్చు.

**q-ship (q-boat),** **(క్యూషిప్)** *n.* an armed ship disguised as a merchant ship, used to decoy or destroy enemy vessels, వ్యాపార ఓడ ఆకారంలో ఉండే యుద్ధనౌక.

**qua,** **(క్వా)** *prep.* in the capacity or function of manner, అధికారానికి అనుగుణంగా లేక నిర్వహణకు అనుగుణంగా.

**quab,** **(క్వాబ్)** *n.* a flat soft fish, బల్లపరుపుగానుండు మెత్తని చేప.

**quack,** **(క్వాక్)** *n.* 1) ignorant medical practitioner, శాస్త్రము తెలియకుండనే చికిత్సకు పూనుకొనువాడు. 2) an ignorant pretender to knowledge or skill of any sort, pretender, తనకు ప్రవీణత గలదని గొప్పలు చెప్పువాడు. 3) the sound a duck makes, బాతు అఱపు. 4) a sound resembling or imitating this, బాతు అఱుపువంటి అఱుపు. 5) a perennial, coarse, weedy grass which grows wild on sandy or gravelly soil; couch grass, గరుకుగా అన్ని ఋతువులలో పెరిగే గరిక.–*a.* 6) empiric, empirical, శాస్త్రసమ్మతములనుసరింపని. –*vi.* 7) cry like a duck, బాతువలె అరచు. 8) to be a quack, కపటి వైద్యునివలె అగు. 9) to advertise or urge as a quack does, కపట వైద్యుడు చేసినట్లు వ్యాపార ప్రకటనలను కోరు. –*v.t.* 10) to treat by quack methods or medicines, కపట పద్ధతులు, ఔషధములతో రోగ చికిత్సచేయు. 11) to speak loudly and endlessly in an irritating manner, చిరాకు ఎత్తేటట్లు మాట్లాడు.

**quack'ery,** **(క్వాకరి)** *n.* ignorant practice of medicine, the practices or methods of a quack, శాస్త్రము తెలియని బూటకపు చికిత్స.

**quack'ish,** **(క్వాకిష్)** *a.* like a quack or charlatan, dealing in quackery, దొంగవైద్యునివంటి, గొప్పలు చెప్పుకొనెడు.

**quack'ism,** **(క్వాకిజమ్)** *n.* to try to practise medicine without proper training and practice, శాస్త్రజ్ఞానము లేకుండ బూటకముగ వైద్యము చేయుట.

**quack'slaver,** **(క్వాక్స్లేవ(ర్))** *n.* 1) a quack doctor, బూటకపు వైద్యము చేయువాడు. 2) a quack, charlatan, శాస్త్రజ్ఞానము లేకుడ బూటకముగ వైద్యము చేయువాడు.

**quad,** **(క్వాడ్)** *n.* 1) to fill (a line) with quads in typesetting a piece of blank type metal used for spacing, అచ్చు అక్షరముల నడుమ ఎడముకొరకు పెట్టు సీసపు కణికె. 2) the quadrangle of a college, కళాశాలలో ఒక భవనానికి మధ్యలో ఉండే చదరపు ఖాళీ బయలు. 3) a unit of energy equal to one quadrillion British thermal units, ఉష్ణము కొలుచు ఒక ప్రమాణము. 4) a quadruplet, నలుగురు కవలలో ఒకరు.

**quadra,** **(క్వాడ్రా)** *n.* 1) a square frame or border for enclosing a bas-relief, చుట్టునువేయు చతురాకారమైన అంచు వలయము. 2) any frame or border, ఏదైనా చుట్టూ ఏర్పరచిన చట్రము లేక అంచు.

**quad'rage-na'rian,** **(క్వాడ్రజనేరియన్)** *a.* 1) consisting of forty, forty years old, నలభయ్యవ నలభై సంవత్సరముల. 2) between forty and fifty, 40 సంవత్సరముల కంటె ఎక్కువ, యాభై సంవత్సరముల కంటె తక్కువ గల.

**quad rage-na'rious,** **(క్వాడ్రజినేరియస్)** *a.* 1) consisting of forty, నలభై గల. 2) forty years old, ననలభై యేండ్లు వయస్సుగల.

**quadrages'ima,** **(క్వాడ్రాజెసిమ)** *n.* 1) in the Christian liturgical calendar, the first Sunday, ఏసుక్రీస్తు యొక్క నలభై దినముల ఉపవాస వ్రతము. 2) the first Sunday in Lent, ఉపవాస వ్రత దినములు నలభైలో మొదటి ఆదివారము. 3) the forty days of Lent, ఉపవాస వ్రతముచేయు 40 రోజులు.

**quadragesimal,** (క్వాడ్రాజెసిమల్) *a.* of or during Lent, suitable for Lent, Lenten, నలభై దినముల వ్రత సం.,

**quad'ran'gle,** (క్వాడ్ర్యాన్గిల్) *n.* 1) a two dimensional figure that consists of four points connected by straight lines especially a rectangle, చతుర్భుజము. 2) quadrilateral; అంగణము, a quadrangular open space surrounded by buildings on all four sides, చతుష్కోణము. 3) a four-sided space or court wholly or nearly surrounded by buildings, మొత్తం లేక దాదాపు భవనములచే చుట్టబడి ఉన్న స్థలము.

**quad-ran'gular,** (క్వాడ్ర్యాన్గులర్) *a.* like a quadrangle, having four corners or angles, చతుష్కోణమైన, నాలుగు ప్రక్కలుగల.

**quad'rant,** (క్వాడ్రాంట్) *n.* 1) the quarter of a circle, arc of 90 degrees; వృత్త పాదము,a 90° arc representing one fourth of the circumference of a circle, వృత్తంలో నాలుగవ భాగము. 2) the area contained by such an arc and two radii drawn perpendicular to each other, వృత్తములో నాల్గవ భాగముగల చాపరేఖ దీనిని రెండువైపుల లంబకోణము చేయుచు గీయబడిన వ్యాసార్ధములు. 4) a thing or part shaped like a quarter circle, వృత్తపాదము వంటి ఆకారము గలది. 5) an instrument with a scale of 90 degrees, used in astronomy, surveying, and navigation for measuring altitudes, 90 డిగ్రీల స్కేలుతో ఉండి, నావికులు, పర్వతముల ఎత్తులు నిర్ణయించువారు వాడు ఒక పరికరము. 6) (Geometry) one of the four parts into which a plane is divided by two straight lines crossing at right angles. The upper right-hand section is the first quadrant, and, in a counterclockwise direction, the others are the second, third, and fourth quadrants respectively, రెండు సరళరేఖలు లంబముగా ఖండించు కొనుచు ఏర్పరచు క్షేత్రమునందు నాల్గింట ఒక భాగము. 7) (Embryology) one of the four blastomeres in the four-cell stage of the ovum, అండము యొక్క నాలుగు దశలలో ఏర్పడు సంయుక్త బీజ ఖండితములలో ఒకటి.

**quadraphonic,** (క్వాడ్రాఫోనిక్) *adj.* using a four channel system to record and reproduce sound, నాలుగు ఛానళ్లుగల ధ్వని ముద్రణ విధానము.

**quadrate,** (క్వాడ్రేట్) *n.* a small plot of land set aside for plant and animal population studies, పర్యావరణ పరిశీలన నిమిత్తము స్వీకరింపబడిన ప్రదేశము.

**quad'rate,** (క్వాడ్రేట్) *a.* 1) square, చదరమైన. 2) suited, తగిన. 3) square or rectangular, చతురస్రపు, దీర్ఘచతురస్రపు. 4) of or designating the quadrate bone, ప్రలంబాస్థికి సంబంధించిన, చెందిన. 5) (Astrology.) (of two heavenly bodies) 90 degrees distant from each other, ఒకదాని కొకటి 90 డిగ్రీల దూరములో ఉన్న రెండు గ్రహాలు. –*n.*something square or rectangular, చతురస్ర, దీర్ఘచతురస్రములుగా ఉన్న వస్తువులు. 6) quadrate bone, ప్రలంబాస్థి. 7) square, చదరము. – *v.t.* & *v.i.* 8) to square, agree, చదరముచేయు, అంగీకరించు. 8) to conform, సరిపోవు, అనుగుణ్యము అగు. 9) suit, సరిపోవు.

**quad-rat'ic,** (క్వాడ్రాటిక్) *a.* 1) of or like a square, square, సమచతురస్రం, చతురస్రమైన. 2) (Algebra) of or having to do with an equation in which one or more of the terms is squared, but raised to no higher powers, ఒకటి లేక రెండు పదములు వర్గము చేయగా వచ్చిన సమీకరణమునకు సంబంధించిన, చెందిన. q. equation = వర్గసమీకరణము an equation containing one or more terms raised to the power of two.

**quadratics,** (క్వాడ్రాటిక్స్) *n.* the branch of algebra that deals with quadratic equations, వర్గ సమీకరణ గణిత శాస్త్రము.

**quadratrix,** (క్వాడ్రాట్రిక్స్) *n.* a curve used for finding a square equivalent in area to the figure bounded by a given curve, or for finding a straight line equal to a circle, arc, or the like, అపదవక్రము.

**quad'rature,** (క్వాడ్రేచర్) *n.* 1) a square, చదరము. 2) the act of squaring, వర్తులాది వక్రాకారమునకు సమమైన, చదరమును కనిపెట్టుట. 3) finding of a square equal in area to a given surface, especially one bounded by a curve; (Astronomy), ఒక రేఖచేత ఆవరించబడిన క్షేత్రమునకు లేక ఇవ్వబడిన క్షేత్రమునకు సమాన వైశాల్యము గల క్షేత్రమునకు వర్గము కనుగొనుట. 4) the position of a heavenly body that is 90 degrees away from another, 90 డిగ్రీల కంటె ఎక్కువ దూరములో ఉన్న ఒక గ్రహము యొక్క స్థానము. 5) either of the two points in the orbit of a heavenly body halfway between the points of conjunction and opposition, ఒక గ్రహము యొక్క కక్ష్యలో కలయిక, వ్యతిరేకత అను రెండు బిందువులలో ఒకటి.

**quad'rel,** (క్వాడ్రల్) *n.* square stone, brick or tile, a square piece of turf, నలుచదరమైన లేక చవుకముగల రాయి లేక ఇటుక లేక పెంకు.

**quadrennia,** (క్వాడ్రెనియా) *(pl.* of quadrannium) a period of four years, నాలుగు సంవత్సరములు.

**quad-ren'nial,** (క్వాడ్రెనియల్) *a.* 1) recurring once in four years, నాలుగేండ్ల కొకసారియైన, చతుర్వార్షికమైన. 2) of or for four years, నాలుగు సంవత్సరములకు సంబంధించిన.

**quadriennium,** (క్వాడ్రేనియమ్) *n.* a period of 4 years, నాలుగు సంవత్సరముల కాలము.

**quadribasic,** (క్వాడ్రిబేసిక్) *n.* చాతుర్భాస్మికము.

**quadric,** *adj.* **quadratic,** (క్వాడ్రిక్, క్వాడ్రాటిక్) a surface or curve specified by a second degree equation, వర్గ సమీకరణమునకు చెందిన.

**quadri-centen'nial,** (క్వాడ్రిసెంటినియల్) *n.* 1) the 400th anniversary, of or having to do with 400 years or a 400th anniversary, నాలుగు వందల సంవత్సరములకు జరుగు ఉత్సవము. 2) 400 years old, నాలుగు వందల సంవత్సరములు గల.

**quad'riceps,** (క్వాడ్రిసెప్స్) *n.* the large muscle of the front of the thigh, which extends the leg, and has four heads or origins, తొడలోని పెద్ద కండరం, మాంసపుకండ.

**quadrifa'rious,** (క్వాడ్రిఫేరియస్) *a.* 1) set or arranged in four rows or series, నాలుగింతలైన, నాల్గు వరుసలు గల. 2) fourfold, నాలుగింతలు. 3) having four parts, నాలుగు భాగములు గల.

**quad'rifid,** (క్వాడ్రిఫిడ్) *a.* cleft or divided into four parts or lobes, నాల్గుచీలికలైన.

**quadrifo'liate,** (క్వాడ్రిఫోలియేట్) *a.* having four leaves, having leaves in whorls of four, నాలుగాకులుగల, నలురేకులు గల.

**quadriform,** (క్వాడ్రిఫామ్) *a.* having or combining four forms, నలుమడుగులైన, నలు రూపములు లేక దశలు గల.

**quadriga,** (క్వాడ్రిగ) *n.* a two wheeled chariot in ancient Greece or Rome that was drawn by four horses harnessed along side each other, ప్రాచీన గ్రీకు దేశపు రెండు చక్రముల రథము.

**quad'rige-na-rious,** (క్వాడ్రిజనేరియస్) *a.* consisting of four hundred, నాలుగు వందలైన.

**quad'ri-lat'eral,** (క్వాడ్రిల్యాటరల్) *a.* 1) having four sides and four angles, నాలుగు ప్రక్కలుగల. –*n.* 2) four-sided figure, a plane figure having four sides and four angles, చతురస్రము. 3) something having this form, చతురస్రాకారముగల. 4) a figure formed by four straight lines which, if extended, intersect at six points, complete quadrilateral, నాలుగు సరళరేఖలచే ఏర్పడి వానిని పొడిగించగా ఆరుచోట్ల ఖండించుకొనెడి క్షేత్రము. 5) an area lying defended by four fortresses, one at each corner, సంపూర్ణ చతుర్భుజము.

**quadrille',** (క్వాడ్రిల్) *n.* 1) a card game for four persons, popular in the 1700's, ఒకవిధమైన పేకాట. 2) a square dance for four couples that usually has five parts or movements, ఒక విధమైన నాట్యము. 3) the music for such a dance, నలుగురి నృత్యానికి అనుగుణమైన సంగీతము. –*a.* 4) marked with squares; having a pattern composed of small squares, చతురస్రములచే గుర్తింపబడిన.

**quad-ril'lion,** (క్వాడ్రిలియన్) *n.* 1) (in Great Britain and Germany) 1 followed by 24 zeros, ఒకటి తర్వాత ఇరవై నాలుగు సున్నాలు గల సంఖ్య. 2) (in the U.S., Canada, and France) 1 followed by 15 zeros, ఒకటి తర్వాత పదిహేను సున్నాలు గల సంఖ్య.

**quadrinomial,** (క్వాడ్రినోమియల్) *v.* an expression consisting of four terms, (గణిత) నాల్గు పదములు గల. *n.* చతుష్పదసమాసము.

**quad-rip'artite,** (క్వాడ్రిపాటైట్) *a.* 1) divided into or consisting of four parts, నాలుగుగా విభజింపబడియున్న. 2) involving the participation of four individuals or groups, నలుగురు వ్యక్తులు లేక నలుగురేసి జట్లు గల.

**quadriplegia,** (క్వాడ్రిప్లెజియా) *n.* the inability to move all four limbs or the entire body below the neck, మెడ క్రిందగల నాలుగు ఎముకలు లేక మెడక్రిందగల శరీరము కదలించలేని స్థితి.

**quad'ri-syl'lable',** (క్వాడ్రిసిలబుల్) *n.* a word of four syllables, నాలుగు అచ్చులు గల మాట, చతురక్షర శబ్దము.

**quadri-valence,** (క్వాడ్రివాలెన్స్) *n.* 1) the quality of being quadrivalent, చాతుర్ బంధకము. *n.* 2) the quality of being quadrivalent, (రసాయన) చతుష్టయాత్మక సంయోగశక్తి.

**quadrivalent,** (క్వాడ్రివాలెంట్) *adj.* tetravalent, with four different valancies, నాలుగు కలయికలు గల.

**quad-riv'ial,** (క్వాడ్రివియల్) *a.* 1) having four ways meeting in a point, నాలుగు త్రోవలు ఒకచోట కలియునట్టి. 2) (of roads) leading in four directions, .నాలుగు దిక్కులుపోవునట్టి బాటలుగల. 3) belonging to the quadrivium, నాలుగు విద్యలకు సంబంధించిన.

**quadrivium,** (క్వాటివియమ్) *n.* four of the seven liberal arts taught in medieval universities consisting of arithmetic, geometry, music and astronomy. The three lower arts (trivium) were grammar, rhetoric and logic, మధ్యయుగంలో విశ్వవిద్యాలయాలలో నేర్పిన ఏడు విద్యలలో నాలుగు విద్యలు.

**quadrumance,** (క్వాడ్రుమన్స్) *n.* a quadrumanous animal, చేతుల వంటి పాదములు గల కోతిజాతి జంతువు.

**quadrumanous,** (క్వాడ్రుమనస్) *a.* 1) four–handed, using all four feet as hands, as monkeys do, నాలుగు చేతులు గల. 2) of or belonging to a former grouping of animals that include monkeys, apes, and lemurs, నాలుగు చేతులు గల కోతిజాతికి చెందిన.

**quadrumvirate,** (క్వాడ్రమ్‌విరేట్) *n.* a group of four people sharing power especially forming a government, నలుగురు గల జట్టుచే జరుపబడు పరిపాలన.

**quad'ruped,** (క్వాడ్రపెడ్) *a.* 1) an animal that has four feet, నాలుగు కాళ్లు గల. –*n.* 2) four–footed animal, చతుష్పాద జంతువు.

**quadruped-stand,** (క్వాడ్రపెడ్‌స్టాండ్) *n.* a stand made of four legs, చతుష్పాదకమగు చట్రము.

**quad'ruple,** (క్వాడ్రపుల్) *a.* 1) four fold, consisting of four parts, including four parts or parties, fourfold, నాలుగింతలు, నాలుగు రెట్లు. 2) four times, four times as great, నాలుగు రెట్లు. 3) (music) having four beats to each measure, with the first and third beats accented, ప్రతి తాళానికి నాలుగు దెబ్బలు గల.– *n.* 4) a number or amount four times as great as another, నాలుగు రెట్లు ఎక్కువ గల. –*vt. & vi.* 5) to make or become four times as great or numerous, నాలుగుతో గుణించు, నాలుగింతలు చేయు. 6) increase four fold, నాలుగింతలగు.

**quadruplet,** (క్వాడ్రపులెట్) 1) any of the four babies born to the same mother from one pregnancy, నలుగురు కవలపిల్లలలో ఒకరు. 2) a set of four identical or very similar things, ఒకే రకమైన నాలుగు వస్తువులు.

**quadruplicate,** (క్వాడ్రూప్లికేట్) *vt.* 1) to multiply something by four or to be multiplied by four, నాలుగు రెట్లు పెంచు. -*adj.* 2) consisting of four identical or corresponding parts, నాలుగు భాగములు గల. *n.* 3) any of a set of four identical things or copies, నాల్గింటిలో ఒకటి.

**quaery, query,** (క్వెరి) *n.* 1) a query or question *interjec,* ప్రశ్న. 2) used to introduce a query, ప్రశ్నను ప్రవేశపెట్టు.

**quaestor,** (క్వెస్ట(ర్)) *n.* in ancient Rome, a magistrate responsible for financial administration, ప్రాచీన రోమ్‌లో కోశ సంబంధ అధికారి.

**quaff,** (క్వాఫ్) *vt. & vi.* 1) to drink in large swallows, drink deeply and freely, అధికముగా త్రాగు. *n.* 2) a long deep drink, బాగా ఎక్కువగా త్రాగు.

**quaffer,** (క్వాఫ(ర్)) *n.* a person who quaffs or drinks deeply, మిక్కిలి త్రాగువాడు.

**quag,** (క్వాగ్) **n.** a soft wet area of low-lying land that sinks underfoot, చిత్తడినేల, బురదనేల, మెత్తని, కాలు వేయగానే దిగబడే పల్లపు ప్రదేశము.

**quagga,** (క్వాగ) *n.* an extinct mammal of the horse family related to the zebra with yellowish-brown colouring and strips on the head, neck and shoulders, కంచరగాడిద వంటి ఒక అంతరించిపోయిన జంతువు.

**quag'gy,** (క్వాగి) *a.* soft and muddy, boggy, miry, swampy, చిత్తడి నేలగా ఉన్న.

**quag'mire',** (క్వాగ్‌మయి(ర్)) *n.* 1) swamp, marsh, చిత్తడి నేల. 2) soft, muddy ground, boggy or miry place, quag, జారుడుగా బురదతో నిండిఉన్న నేల. 3) a difficult situation, క్లిష్ట సందర్భము.

**quahog,** (క్వాహాగ్) *n.* a thick shelled edible clam of the North Atlantic Coast of the United States. The shells were formerly used as money by Native North Americans, మందంగా ఉండి ఆహారంగా వాడే ఆల్చిప్ప.

**quaich** (also) **quigh,** (క్వెయి) *n.* a shallow drinking vessel with two handles usually made from wood or metal, రెండు వైపులా పట్టుకొనే కొయ్య పానపాత్ర.

**quail,** (క్వెయిల్) *vi.* 1) lose heart, భీతిచెందు. 2) tremble, భయము చేత క్రుంగు. 3) flinch, ధైర్యము కోల్పోవు, చెడు. – *v.t.* 4) 1. to be afraid, lose courage, shrink back in fear, భయపడు, ధైర్యము కోల్పోవు. 5) to bend or shake as if in fear, భయముతో వణికిపోవు, వంగిపోవు. –*n.* 6) any one of various plump game birds belonging to the same family as chickens and pheasants, especially the bobwhite and the Gambel's quail, పూరేడుపిట్ట, పరిఘపిట్ట, కోలంకిపిట్ట, అనేక వేట పక్షులలో కోడిజాతికి చెందిన వానిలో ఏదో ఒకటి. 7) a good-looking young woman, ఆకర్షణీయమైన యువతి. 8) a courtesan, వ్యభిచారిణి, ఉంపుడుగత్తె.

**quaint,** (క్వయింట్) *a.* 1) strange or odd in an interesting, pleasing, or amusing way, queer, curious, వింతయైన, అసాధారణమైన. 2) old-fashioned but picturesque or attractive; తెలివిగల, clever, చమత్కారమైన, పాతకాలపుది అయినా ఆకర్షణీయమైన, అందమైన. 3) wise, నేర్పుగల. 4) skilled, నైపుణ్యముగల. 5) skillfully made, నైపుణ్యముతో చేసిన, అందమైన. 6) pretty, చక్కని. 7) elegant, fine, ఆకర్షణీయమైన. 8) strange, వింతయైన. 9) odd, singular, పాత, ఆధునిక కాలమునకు పనికిరాని.

*synonyms :* odd, queer, strange, peculiar

*antonyms :* common, usual, normal, familiar

**quaintly, (క్వయింట్‌లీ)** *adv.* strange or odd in an interesting, pleasing, or amusing way, చమత్కారపూర్వకముగా విచిత్రమైన.

**quake, (క్వేక్)** *vi.* 1) to shake or tremble, shiver, వణకు. 2) to move convulsively, rock violently, భయముతో కంపించు,ఊగిపోవు. –*n.* 3) quivering, వణకు. a shaking or trembling, an earthquake, భూకంపము.

**quak'er, (క్వేక(ర్))** *n.* 1) a person or thing that quakes, క్రైస్తవులలోఒక తెగవాడు. 2) any one of various plain-colored birds and moths, సాధారణ రంగు గల పక్షులలో ఒకటి. – *a.* 3) of or having to do with a quaker or quaker, క్రైస్తవులలో ఒక తెగవారైన క్వాకర్ తెగకు చెందిన.

**quak'y, (క్వేకీ)** *a.* 1) inclined to quake, ఆడుచున్న. 2) quaking, కదలుచున్న. 3) trembling, shaky, వణకుచున్న.

**qual'ifi'able, (క్వాలిఫైయబల్)** *a.* 1) abatable, ఉపశాంతి చేయదగిన. 2) that can be qualified or modified, అధికముగా తెలుపు.

**qual-ification, ★★★ (క్వాలిఫికేషన్)** *n.* 1) that which makes a person fit for a job, task, office, or function, fitness, competency, యోగ్యత. 2) a quality, acquirement etc. making one fit, తగునట్లు చేయు గుణము, సామర్థ్యము మొ॥ది. 3) restriction, వినాయింపుగా చెప్పబడినది. 4) a modification, limitation, restriction, a limiting statement, చెప్పిన అంశము యొక్క బలము తగ్గించునది. 5) a necessary condition which must be fulfilled or complied with before a certain right can be acquired or exercised or an office held, ఒక హక్కును సంపాదించుకొనుటకు ముందు నెరవేర్చవలసిన షరతులు. 6) that which limits, changes, or makes less free and full, స్వేచ్ఛను వదలునది లేక స్వాతంత్రమును కుదించునది. 7) the process of qualifying, అర్హత పొందుట, అర్హత. 8) the state of being qualified, అర్హత నొందిన స్థితి, అర్హుడు.

**qual'ificative, (క్వాలిఫికేటివ్)** *a.* 1) qualifying term or statement, serving to qualify or limit, గుణపరచునట్టి. –*n.* 2) something serving to qualify, such as a qualifying term or expression, గుణపరచు శబ్దము లేక వాక్యము, అర్హత కలిగించునట్టి, పదము లేక ధ్వని.

**qual'ified, ★★ (క్వాలిఫైయిడ్)** *a.* 1) having the desirable or required qualifications, fitted, competent, తగిన యోగ్యత గల. 2) limited, modified, or restricted in some way, మితపరచబడిన. 3) a euphemism for various oaths, అనేక ప్రతిజ్ఞలను తెలుపు అలంకారము.

**qualify, ★★★ (క్వాలిఫై)** *vt.* 1) fit, make competent, యోగ్యత కలుగజేయు, సమర్థత కలుగజేయు. 2) modify, limit, restrict, మితపరచబడిన. 3) to make less strong, change somewhat, limit, modify, soften, abate, బలము తగ్గించు. 4) attribute a quality to, గుణపరచు. 5) to furnish with legal power, make legally capable, చట్టబద్ధముగా అధికారము కలిగించు. 6) to characterize by attributing some quality to, give a descriptive name to, ఒక గుణమువలన మొత్తం పేరును పెట్టు. 7) (grammar) to limit or modify the meaning of, అర్థమునకు తగినట్లు సమకూర్చు. 8) to modify the strength or flavour of (a liquid), శక్తిని లేక సువాసనను కుదుర్చు. –*vt.* 9) acquire the requisite capacity or fitness, అర్హత కలుగజేసి కొను. 10) to become fit, show oneself fit, అర్హత పొందు, యోగ్యత తెచ్చికొను. 11) to become legally capable, చట్టపరముగా శక్తిని పొందు. 12) to gain the right to compete in a race, contest, or tournament, ఒక క్రీడలో ఆడుటకు లేక పందెములో పాల్గొనుటకు అర్హత పొందు.

*synonyms :* prepare, empower, capacitate, befit.

*antonyms :* disable, disqualify, incapacitate.

**qual-itative, (క్వాలిటేటివ్)** *a.* concerned with quality or qualities, relating to quality, గుణముల సం., గుణమును తెలిపెడు.

**qual'ity, ★★★ (క్వాలిటి)** *n.* 1) something special about an object that makes it what it is, గుణము. 2) essential attribute, ధర్మము. 3) characteristic, virtue, లక్షణము. 4) nature, kind, or character of something, స్వభావము. 5) grade of excellence, నాణ్యము, శ్రేష్ఠత. 6) high rank, ఘనత. 7) fineness, merit, excellence, యోగ్యత. 8) sort, kind, రకము, మచ్చు, తరము. 9) high rank, ఉన్నతశ్రేణి. 10) good or high social position, సామాజికముగా ఉన్నత స్థితి. 11) people of high rank, ఉన్నత శ్రేణి జనులు. 12) character, శీలము. 13) position, హోదా. 14) relation, సంబంధములు. 15) an accomplishment, attainment, సాధన, సమాకూరినవి. 16) (acoustics) the character of sounds aside from pitch and volume or intensity, timbre, స్థాయి పరిమాణము తీవ్రతలే గాక ధ్వని యొక్క ప్రతిపాదన

యొక్క గుణము 17) (logic) the character of a proposition as affirmative or negative, సకారాత్మకము లేదా నకారాత్మకము అగునది. 18) (phonetic) the sound of a vowel as determined by the shape of the oral resonance chamber, especially by the position of the tongue and lips, నాలుక, పెదవుల వలన వెలువడు శబ్దము యొక్క స్థానము కంఠ ధ్వని యొక్క స్థితి. 19) a newspaper or magazine designed to appeal to a sophisticated or specialized group of readers, ఒక ప్రత్యేక వర్గ నాగరిక ప్రజలకు సరిపోవు వార్తాపత్రిక. – *a.* 20) of good or high quality, మంచి ఉన్నత శ్రేణి నాణ్యతకు చెందిన.

**quality circle, (క్వాలిటి సర్కిల్)** a group of workers who meet regularly on behalf of the company to discuss ways to improve production, ఉత్పత్తి మెరుగుదలపై చర్చించుటకుగాను తరచుగా కలియు కార్మికవర్గము.

**quality control, (క్వాలిటి కంట్రోల్)** the inspection of manufactured products from the raw materials that go into them to their finished form to insure that they meet the standards of quality set by the manufacturer, నాణ్యతా నియంత్రణ.

**quality time, (క్వాలిటి టైమ్)** time spent exclusively with a child or as a family, కుటుంబములో పిల్లలతోను లేక కుటుంబముతోను వ్యక్తి గడిపిన సమయము.

**qualm, (క్వామ్)** *n.* 1) a fit of nausea, వమనేచ్ఛ. 2) a sudden, disturbing feeling in the mind, uneasiness, misgiving or doubt, pain, illness, బాధ. 3) compunction, అనుతాపము, పరితాపము. 4) a disturbance or scruple of conscience, మనోవ్యాకులత. 5) a feeling of faintness or sickness, especially of nausea, that lasts for just a moment, స్మృతికోల్పోవునట్లు లేక ఆరోగ్యము బాగులేనట్లు ఒక క్షణములో కలుగు మనోభ్రాంతి. 6) a sudden fit of anything, అకస్మాత్తుగా జరుగునది ఏదైనా.

**qualm'ish, (క్వామిష్)** *a.* 1) inclined to have qualms,having qualms, వమనము వచ్చునట్లున్న. 2) apt to cause qualms, వమనము కలిగించుటకు తగిన హేతువులుకల. 3) inclined to vomit, వమనము కలుగునట్లున్న.

**qualmless, (క్వామ్‌లెస్)** *a.* having or feeling no qualms. వమనము లేని, లేక అట్టి కోరిక కలుగని,

**quan'dary, (క్వాండరి)** *n.*doubt, difficulty, a state of perplexity or uncertainty, dilemma. సందిగ్ధము, ఏమియుతోచని స్థితి,

**quand meme, (క్వాండ్‌మెమ్)** (French.) even though, notwithstanding, come what may. అయినప్పటికి, ఏదైనను సరే,

**quandong or quandang, (క్వాండాంగ్ (లేక) క్వాండ్యాంగ్)** *n.* an Australian tree related to the sandalwood, that has an edible fruit and a nutlike seed with an edible kernel; మంచి గంధపు జాతికి చెందిన ఆస్ట్రేలియా దేశపు చెట్టు, ఈ వృక్షము యొక్క, the fruit of this tree; ఈ వృక్షము యొక్క విత్తనము లేక పప్పు, the seed or kernel; a government body with independent powers, స్వతంత్ర అధికారములుగల ప్రభుత్వ సభ్యుల పాలక సంఘం,

**'quango (క్వాంగో)** : 1. abbr. for Quasi - Non Governmental Organisation (a kind of acronym) 2. a semi-public body getting financial support from the government, ప్రభుత్వము నుంచి ఆర్థిక సహాయాన్ని పొందుతున్న ప్రభుత్వేతర సంస్థ.

**quant, (క్వాంట్)** *n.* 1) quant pole. a pole with a flat board or cap at one end to prevent it from sinking into the mud, used to propel a boat, పడవ, తెడ్డు వంటి పొడవైన పలక. – *v.t., v.i.* 2) to propel (a boat) with a quant, తెడ్డుకఱ్ఱతో పడవను నడుపు.

**quanta, (క్వాంటా)** *n.* 1) plural of quantum; quantal, క్వాంటమ్‌నకు చెందిన. –*a.* 2) having to do with quanta or the quantum theory, క్వాంటమ్ సిద్ధాంతమునకు సంబంధించిన.

**quantal, (క్వాంటాల్)** *adj.* (Physics.) of or pertaining to quanta or quantum mechanics, (భౌతికశాస్త్రం) క్వాంటమ్ (పరిమాణము)కు సంబంధించిన పరిమాణ యాంత్రికగతిశాస్త్రము నకు చెందిన క్వాంటా యొక్క లేక క్వాంటాకు చెందిన.

**quantasome, (క్వాంటాసమ్)** *n.* one of the granules containing chlorophyll found inside the chloroplast of plant cells, పత్రకణములోని హరిత కోణాలలోగల చిన్న చిన్న అంశములు.

**quantic, (క్వాంటిక్)** *n.* (Mathematics) a homogeneous function of two or more variables, రెండు లేక అంతకు ఎక్కువ చరరాశులు గల సమఘాతీయ ప్రమేయము.

**quantifiability, (క్వాంటిఫియబిలిటి)** *n.* the quality or condition of being quantifiable, గుణమును, పరిమాణమును లేక సంఖ్యను లేక స్థితిని నిర్ణయించుట.

**quantifiable, (క్వాంటిఫియబుల్)** *a.* that can be counted or measured, పరిమాణాత్మకత స్థితి.

**quan'tifi-ca'tion, (క్వాంటిఫికేషన్)** *n.* the introduction of the element of quantity, పరిమాణమును గణించుట.

**quantificational, (క్వాంటిఫికేషనల్)** *a.* of or having to do with quantification, పరిమాణాత్మకతకు సంబంధించిన.

**quantifier,** **(క్వాంటిఫైయర్)** *n.* 1) (Logic) a symbol prefixed to a formula or proposition to express a quantity such as "every," "all,"or "some." Quantifiers are studied in functional calculus, ఒక సూత్రమునకు ముందుగా పరిమాణము నిర్ణయించుటకు ఏర్పరచబడిన చిహ్నము. 2) (linguistics) a modifier that indicates quantity, such as eight, ten, few, much, many, పరిమాణాత్మక పదములు. 3) a person who is skilled in quantifying, పరిమాణము నిర్ణయించుటలో నిపుణుడు. 4) a person concerned with the quantification of data, లభ్యమగు సమాచారము యొక్క పరిమాణమును నిర్ణయించు వ్యక్తి.

**quan'tify,** **(క్వాంటిఫై)** *vt.* 1) to determine the quantity of, measure; to express or indicate the quantity of, పరిమాణసహితముగ నిశ్చయించు. 2) (Logic) to make explicit the quantity or extent of, పరిమాణము లేక వైఫల్యమును వివరించగల.

**quantise,** **(క్వాంటైజ్)** *vt.* 1) quantize, పరిమాణమును నిర్ణయించు. –*n.* 2) quantiser, పరిమాణ నిర్ణాయాకము.

**quantitate,** **(క్వాంటిటేట్)** *vt.* to determine the quantity of, measure, పరిమాణమును నిర్ణయించు లేక కొలుచు.

**quan'titative,** **(క్వాంటిటేటివ్)** *a.* 1) relating to quantity, పరిమాణ సం., 2) concerned with quantity or quantities, పరిమాణము లేక పరిమాణములకు సంబంధించిన. 3) that can be measured, పరిమాణము నిర్ణయించతగిన. 4) (of verse) having feet consisting of long and short, rather than stressed and unstressed, syllables, ఊనిక కలవి లేనివి అనిగాక ఛందస్సులో పొట్టి, పొడుగు పాదాలుగల పదాంశములు. 5) of or having to do with the quantity or duration of a speech sound, ఒక ఉచ్చారిత శబ్ద ధ్వనికి తీసుకొను కాలము, పరిమాణము.

**quantitative analysis,** **(క్వాంటిటేటివ్ యనాలసిస్)** *n.* the testing of something to find out what chemical substances are in it, and how much there is of each substance, పరిమాణాత్మక విశ్లేషణ.

**quan'tity,** ⋆⋆ **(క్వాంటిటి)** *n.* 1) amount, extent, పరిమాణము, మొత్తము, రాశి. 2) a large amount, indefinite but usually large number, ఎక్కువ పరిమాణము. 3) the amount of something present, ఒక పదార్థమునందున్న పరిమాణము. 4) something that is measurable, లెక్కింపదగిన. 5) the length of a note, సంగీతములో ఒక శృతియొక్క దీర్ఘత. 6) the length of a sound or syllable in speech or poetry, మాట లేక పద్యంలో ఒక ధ్వని లేక పదాంశపు దీర్ఘత. 7) (mathematics) something having magnitude, or size, extent, amount, etc.; పరిమాణము, దీర్ఘత మొదలైన వానిని సూచించు చిహ్నము. 8) a figure or symbol representing this, పరిమాణము. 9) (Logic) the character of a proposition as universal or particular, సర్వజనీనమూ లేక ప్రత్యేకముగా నిర్ణయించు ఒక ప్రతిపాదన యొక్క గుణము. 10) how far a term or concept in a proposition is supposed to extend, as indicated by words like all, some, or no, కొన్ని పదముల ద్వారా ఒక ప్రతిపాదన వ్యక్తీకరించు గుణము. known q. = వ్యక్తరాశి, unknown q. = అవ్యక్తరాశి, positive q. = ధనరాశి. negative q. = ఋణరాశి.

**quantity surveyor,** **(క్వాంటిటి సర్వేయ(ర్))** a surveyor who estimates or determines the quantities of work and materials needed for a job, ఒక పనికి చేయవలసిన పని, పదార్థముల పరిమాణమును నిర్ణయించు సర్వేక్షకుడు.

**quantity theory,** **(క్వాంటిటి థియరీ)** (Economics) the theory that the general level of prices depends directly on the amount of money in circulation and on the velocity of its circulation, varying inversely with the volume of trade, వస్తువుల ధరలస్థాయి చలామణిలో ఉన్న ద్రవ్యస్థాయిని బట్టి, ద్రవ్యచలామణి లేక స్థాయిని బట్టి అనులోమానుపాతములోను ఉండునని, వ్యాపార స్థాయికి విలోమానుపాతములో ఉండునని వివరించు సిద్ధాంతము.

**quantization,** **(క్వాంటైజేషన్)** *n.* the fact or process of quantizing, పరిమాణ విధానము.

**quantize,** **(క్వాంటైజ్)** *vt,.* 1) to apply quantum mechanics or the quantum theory to measure (energy) in quanta, క్వాంటమ్ యాంత్రిక శాస్త్రమును క్వాంటమ్ సిద్ధాంతమునకు క్వాంటా (శక్తి)ని కొలుచుటయందు అనువర్తింపచేయు. 2) to restrict the magnitude of (an observable quantity) in all or some of its range to a set of distinct values, especially to multiples of a definite unit, పరిమాణమును ప్రతిబంధించుటలో.

**quantizer,** **(క్వాంటైజర్)** *n.* a person or thing that quantizes, క్వాంటమ్‌లలో నిర్ణయించు వ్యక్తి లేదా వస్తువు.

**quan'tum,** **(క్వాంటమ్)** *n.* 1) a quantity or amount of anything, మొత్తము, రాశి. 2) the basic unit of radiant energy, the smallest amount of energy capable of existing independently. Light and heat are given off and absorbed in quanta, వికిరణ శక్తి యొక్క మూల ప్రమాణము. 3) this amount of energy regarded as a unit, ఈ శక్తి మొత్తము ఒక ప్రమాణ రాశిగా నిర్ణయించు. 4) a sum, amount, quantity, share or portion, కొంత పరిమాణము, మొత్తము, రాశి లేక భాగము. –*a.* of sudden, spectacular significance or effect, often representing a major advance, అకస్మాత్తుగా భ్రాంతి కలిగించే ఫలితము.

**quantum chemistry,** (క్వాంటమ్ కెమిస్ట్రి) the quantum theory as applied to the study of chemical systems and processes, క్వాంటం రసాయన శాస్త్రము, రసాయన విధానములు, పద్ధతులను క్వాంటమ్ సిద్ధాంతమునకు అన్వయించు విధాన అధ్యయనము.

**quantum electrodynamics,** (క్వాంటం ఇలెక్ట్రోడైనమిక్స్) the quantum theory as applied to electrodynamics, క్వాంటం విద్యుత్ గతిశాస్త్రము, విద్యుత్ గతివిధానాలకు క్వాంటం సిద్ధాంతమును అన్వయించు విధాన అధ్యయనము.

**quantum electronics,** (క్వాంటమ్ ఇలెక్ట్రానిక్స్) the quantum theory as applied to electronics, క్వాంటం ఎలక్ట్రానిక్స్.

**quantum jump,** (క్వాంటం జంప్) (Physics) the change in the orbit of an electron in an atom accompanying the loss or gain of a quantum of energy, క్వాంటం ఉచ్చాలనము లేక క్వాంటం ప్లుతి– ఒక పరమాణువులో క్వాంటం శక్తిలో తగ్గుదల, హెచ్చుదల వలన ఎలక్ట్రాన్ కక్ష్యలో కలుగు మార్పు.

**quantum leap,** (క్వాంటం లీప్) a very lots change or improvement, చాలా పెద్ద మార్పు లేదా మెరుగుదల.

**quantum mechanics,** (క్వాంటం మెకానిక్స్) the quantum theory as applied to the physical measurement of atomic structures and related phenomena, క్వాంటం యాంత్రికశాస్త్రము.

**quantum number,** (క్వాంటం నంబ(ర్)) one of a set of numbers assigned to an atomic system, specifying the number of quanta or units of energy in the system, క్వాంటం సంఖ్య.

**quantum physics,** (క్వాంటం ఫిజిక్స్) physics according to the quantum theory; modern or contemporary physics, క్వాంటం భౌతికశాస్త్రము.

**quantum sufficit,** (క్వాంటం సఫిసిట్) (Latin) as much as is sufficient, క్వాంటం సంతృప్తత.

**quantum theory,** (క్వాంటం థియరీ) the theory that whenever radiant energy is transferred, the transfer occurs in pulsations rather than continuously, and that the amount transferred during each pulsation is a definite amount or quantum, క్వాంటం సిద్ధాంతము.

**quantum valebat,** (క్వాంటం వేల్‌బాట్) as much as it was worth, క్వాంటం నిర్ణీత విలువ.

**quap,** (క్వాప్) *n.* a hypothetical nuclear particle consisting of an antiproton and a quark, ఊహాజనిత (పరికల్పిత) అణుకణము.

**quaquaversal,** (క్వాక్వావర్సల్) *a.* 1) turned, pointing, or dipping in all directions, త్రిప్పబడిన అన్ని దిశలలోను (పల్లంగా) వాలుగా ఉండు. –*n.* 2) (Geology) a domed structure with the strata dipping away in all directions from a center, కేంద్రం నుంచి అన్ని దిశల లోనికి వాలుగా ఉండే గోపురం లాంటి నిర్మాణం.

**quaquaversally,** (క్వాక్వావర్సలీ) *a.* in all directions from a central point or area, ఒక కేంద్ర స్థానం నుంచి కేంద్ర బిందువు నుంచి అన్ని దిశల లోనికి.

**quarantinable,** (క్వారంటైనబుల్) *a.* 1) subject or liable to quarantine, (ఏకాంత ప్రదేశంలో) క్వారంటైన్‌లో ఉంచదగిన. 2) requiring or giving grounds for quarantine, క్వారంటైన్‌లో (ఏకాంత ప్రదేశం) ఉంచుటకు తగిన హేతువులు గల. 3) that quarantine can prevent from spreading, ఏకాంత ప్రదేశంలో వ్యాప్తి కాకుండా ఉంచుటకు వీలైన.

**quar'antine,** (క్వారంటైన్) *n.* 1) a space of forty days, నలభై దినముల కాలము. 2) to ban a ship to enter a port for containing patients suffering from contagious diseases, a place where, or time for which, people, animals, plants, or ships are held until it is sure that they have no contagious diseases, insect pests, etc. ఒక ఓడయందు సంక్రామిక రోగులున్నారను సంశయముచేత ఆ ఓడను రేవులోనికి రాకపోక సంబంధములు లేకుండ ఆటంకపరచుట. 3) detention, isolation, and other measures taken to prevent the spread of a contagious disease, నిర్బంధము, ఏకాంతము నందు ఉంచుటచే సాంక్రామిక రోగాలు రాకుండా నిరోధించుట. 4) isolation, exclusion, and similar measures taken against an undesirable person or group, ఏకాంతమునందు ఉంచుట, బహిష్కారము మొదలైన వానిచే అవాంఛిత వ్యక్తులు, గుంపులను నిరోధించుట. – *v.t.* 5) to keep (a person, animal, plant, or ship) away from others for a time to prevent the spread of a contagious disease, వ్యక్తి, జంతువు, మొక్కలేక ఓడను సాంక్రామిక రోగముల వ్యాప్తి కాకుండా దూరముగా ఉంచు. quarantine flag = yellow flag, a flag flown by a ship in harbor indicating that the ship is in quarantine because of the presence of an infectious disease aboard, yellow jack, quarantine flag, సాంక్రామిక రోగులు ఉన్నారనుటకు గుర్తుగా ఓడపై పసుపు జెండాను ఎగురవేయుట,

**quare,** (క్వే(ర్)) *a.* 1) not usual or expected, queer, ఊహించని, అసాధారణమైన. 2) condemned, తృణీకరింపబడిన.

**quark,** (క్వార్క్) *n.* (Nuclear Physics) one of a hypothetical group of particles, each with a charge less than that of the electron, regarded as possible constituents of all strongly reacting elementary particles, పరమాణువుకు అంతర్భాగముగా ఉండునని భావించబడు ఒక ఊహాజనిత (పరికల్పిత) కణము.

**quark matter,** (క్వార్క్‌మ్యాటర్) (Nuclear Physics) a hypothetical form of matter consisting entirely of three quarks, ఊహాజనిత (పరికల్పిత) పదార్థ స్వరూపము.

**quarkonium,** (క్వార్కోనియం) *n.* (Nuclear Physics) a hypothetical particle consisting of a quark and its antiparticle, ఊహాజనిత కణము.

**quar'rel,** ★ (క్వారల్) *n.* 1) altercation, brawl, squabble, a falling out, జగడము, కలహము, వివాదము, పోట్లాట. 2)an angry dispute or disagreement, fight with words, breaking off of friendly relations, స్నేహ సంబంధములను చెరచు కోపావేశ సంభాషణ. 3) a cause for a dispute or disagreement, reason for breaking off friendly relations, వివాదానికి, అసమ్మతికి స్నేహబంధాన్ని చెడగొట్టే కారణము. 4) one's cause or side in a dispute or contest, పందెంలో, వివాదంలో ఒక పక్షం. 5) a bolt or arrow with a square head, used with a crossbow, వింటితో ఉపయోగించే చతురస్రములకు గల బాణం. 6) a small, square or diamond-shaped pane of glass, used in latticed windows, కొన్ని రకాల కిటికీలకు వాడే అద్దంలో ఒక రకం. 7) a stone-mason's chisel, రాళ్లపని చేయువాని ఉలి. – *v.i.* 8) to fight with words, dispute or disagree angrily, break off friendly relations, stop being friends, మాటలతో దెబ్బలాడు. 9) to find fault, complain, తప్పులు కనుగొను, నేరము చెప్పు. –*vt.* 10) wrangle, fight, జగడమాడు, పోట్లాడు.

**quar'relsome,** (క్వారల్‌సమ్) *a.* too ready to quarrel, fond of fighting and disputing, contentious, జగడగొండియైన, కలహము చేయు స్వభావముగల.

**synonyms :** testy, peevish, irritable, disputatious

**antonyms :** friendly, peaceful, genial, easy going

**quar'rier** (క్వారియర్) = quarryman, గనుల నుండి రాతిని తీయువాడు.

**quarrier,** (క్వారియర్) *n.* a worker who quarries stone, రాతిపని చేయువాడు, గనులనుంచి రాతిని తీయువాడు.

**quar'ry,** (క్వారి) *n.* 1) a beast hunted, game, వేటజంతువు. 2) an animal chased in a hunt, game, prey, వేటాడి చంపిన జంతువు. 3) anything hunted or eagerly pursued, ఏదైనా వేటాడబడునది లేక వెంటాబడునది. 4) a place where stone is dug, cut, or blasted out for use in building, రాళ్లగని. 5) a source of plentiful supply, mine, విస్తారంగా లభ్యమయ్యే మూలాధారము. 6) a small, square or diamond-shaped pane of glass, used in latticed windows, quarrel, చిన్న చతురస్రపు లేక వజ్రాకృతిలో ఉండే గాజుముక్క. 7) a tile or stone that is square or diamond-shaped, వజ్రాకృతిలో ఉండే పెంకురాయి. –*vt.* 8) to dig out by hard work, రాళ్ళ గనిలోనుండి త్రవ్వి యెత్తు. 9) to obtain from a quarry, రాతిగని నుంచి పొందు. – *v.i.* 10) to dig in a quarry, రాతిగనిలో త్రవ్వు.

**quarry-faced,** (క్వారిఫేస్‌డ్) *a.* (of building stone) rough-faced, as taken from the quarry, అప్పటికప్పుడు గని నుంచి తీసిన రాతివలె గతుకులుగా ఉన్న ముఖంవలె. 2) built of such stone, as masonry, గతుకు ముఖాలుగల రాళ్లతో కట్టిన.

**quarrying,** (క్వారియింగ్) *n.* the work or business of taking large solid blocks or broken masses of limestone, marble, slate, or the like, from the earth and preparing them for building, గనుల నుండి పెద్ద బండరాళ్ళు తీయించు, సున్నపురాయి, పాలరాయి, నాపరాయి మొదలైన వాటి నుంచి నిర్మాణాలకు అవసరమైన పదార్థములను తయారుచేయుట.

**quar'ry-man,** (క్వారిమన్) *n.* quarrier, గనిలో రాళ్ళ నెత్తువాడు.

**quarry water,** (క్వారివాటర్) the moisture contained in newly quarried stone, గని నుండి అప్పుడే తీసిన రాయిలో నుంచి వచ్చు చెమ్మ.

**quart,** (క్వార్ట్) *n.* 1) a measure for liquids, equal to 1/4 of a gallon, 32 fluid ounces or 0.9463 liter, in Britain and Canada, 40 fluid ounces or 1.1364 liters, ఒక కొలత ప్రమాణము. 2) a measure for dry things, equal to 1/8 of a peck, 67.2 cubic inches or 1.1012 liters, in Britain and Canada, 69.35 cubic inches or 1.1364 liters, పొడివస్తువులు తూచు కొలత. 3) a container holding a quart, ఒక క్వార్ట్ ప్రమాణము ద్రవము పట్టు పాత్ర. 4) a sequence of four cards in a suit, ఒక పట్టులో 4 వరుస పేకముక్కలు.

**quartan,** (క్వార్టన్) *a.* 1) recurring every fourth day, by inclusive counting, నాలుగుదినముల కొకసారియైన. –*n.* 2) a fever with two days between attacks, నాలుగు దినముల కొకసారి వచ్చెడు జ్వరము.

**quartan malaria,** (క్వార్టన్ మలేరియా) a mild, persistent form of malaria in which the attacks occur every 72 hours, ప్రతి మూడురోజుల కొకసారి వచ్చు మలేరియా జ్వరము.

**quar'ter,** ★★★ (క్వార్ట(ర్)) *n.*one of four equal parts, half of a half, one fourth, నాలుగవ భాగము, పాతిక, పావు, కాలు. one fourth of a year,

3 months; మూడు మాసముల కాలము, a region, place, locality; ప్రదేశము, స్థలము, lodging; నివసించుచోటు, direction; వైపు, దిక్కు. mercy shown a defeated enemy in sparing his life; శత్రువునకు దయచూపుట, shelter; దిక్కు, ఆశ్రయము, one fourth of a dollar, 25 cents; డాలర్‌లో నాల్గవ వంతు 25 సెంట్లు, a copper and nickel coin of the United States, or a nickel coin of Canada, worth 25 cents; అమెరికా సంయుక్త రాష్ట్రము రాగి నికెల్ నాణెము, విలువ 25 సెంట్లు, one fourth of an hour, 15 minutes; గంటలో నాల్గవవంతు, 15 నిమిషములు, the moment marking this period; పావుగంట, one fourth of a school year; విద్యా సంవత్సరములో నాల్గవవంతు, one of four equal periods of play in certain games, such as football, basketball, soccer, or hockey; కాలిబంతి ఆటవంటి ఆటలలో ఆడవలసిన కాలం మొత్తము సమయములో నాల్గవవంతు, one of the four periods of the moon, lasting about 7 days each; చంద్రుని కళలలో నాల్గవవంతు. ఇందుకు ఒక్కొక్క దానికి 7 రోజులు పట్టును, one fourth of a yard, 9 inches; గజములో నాల్గవవంతు అనగా 9 అంగుళముల పొడవు, one fourth of a mile, 440 yards; దూరమును కొలుచు ఒకానొక కొలత, a section, district; ఒక విభాగము, జిల్లా, ఒక వర్గము, a certain part of a community, group, or the like; శ్రేణిలోని a certain part of a community, group, or the like;వారిలో 4వ వంతు, a point of the compass, direction; దిక్సూచిలో ఒక భాగము, దిశ, one fourth of the distance between any two adjacent points of the 32 marked on a compass, 2 degrees 48 minutes 45 seconds; దిక్సూచిలో 32 భాగములుగా చేసినదానిలో 4వ వంతు, kindly or merciful treatment, indulgence; దయతో, కనికరము చూపిన ప్రవర్తన, one of the four parts into which an animal's carcass is divided in butchering; జంతువులను నరకునప్పుడు చేయబడు నాలుగు భాగములలో ఒకటి, one of the four legs of an animal, with its adjoining parts; ఒక జంతువు యొక్క నాలుగు కాళ్ళ భాగములో ఒకటి, either side of a horse's hoof, between heel and toe; గుఱ్ఱపు గిట్టకు పాదానికి అటూ ఇటూ, the part of a ship's side near the stern; ఓడ యొక్క వెనుక భాగములో భాగం, the part of a boot or shoe above the heel and below the top of either side of the foot from the middle of the back to the vamp; బూటు లేక పాదరక్ష యొక్క మడమకు పైన పై భాగానికి క్రింద మధ్యగల భాగం, (architecture) an upright post in partitions, to which the laths are nailed; Give or show q. to = చంపక విడిచిపెట్టు.నిటారుగా ఉండి భవన నిర్మాణంలో చట్రానికి మేకులు కొట్టబడే భాగం, q. of a rupee = పావలా, కాలురూపాయి. divide into four parts, *–vt.* నాలుగు సమభాగములుగా చేయు, భాగించు, furnish with lodgings, to give a place to live in, station, lodge; *–vi.* చోటిచ్చు, నివసింప స్థలమిచ్చు, lodge; నివసించు, తత్కాలమునకు కాపురముండు, to live or stay in a place; ఒక ప్రదేశములో ఉండు, to enter a new quarter. క్రొత్త వసతి గృహములోనికి చేరు, guardian of a q = దిక్పాలుడు. guardian elephant of the q. = దిగ్గజము. various q.s = నలుదిశలు. every q. = ప్రతిదిశ. head q–s = ముఖ్యస్థానము. close q–s = సమీపము.

**quar'terage,** **(క్వార్టరేజ్)** *n.* 1) a quarterly payment, charge,or allowance, మూడుమాసముల వెచ్చమున కిచ్చెడు రూకలు. 2) the quartering of troops, సైనిక దళములకు వసతిని ఏర్పాటు చేయుట. 3) quarters for troops, సైనిక దళముల వసతి గృహములు.

**quarterback,** **(క్వార్టర్‌బ్యాక్)** *n.* 1) an offensive back who stands directly behind the center in football. The quarterback calls the plays on offense, and usually receives the ball directly from the center, handing it off to a running back or passing it to one of his receivers, కాలి బంతి ఆటలో కేంద్ర స్థానంలో ఉండే వానికి వెనుక ఆటగాడు నిలిచే స్థానం. 2) the position of quarterback, కేంద్రస్థానంలో ఉండే వానికి వెనుకస్థానం. 3) a person who directs any group or activity, ఒక చర్య లేక పనిని వెనుక ఉండి నిర్దేశించేవాడు. *–v.t.* 4) to serve as quarterback of, direct the activities of, కేంద్ర స్థానానికి వెనుక స్థానంలో కాలిబంతి ఆటలో ఉండు, వెనుక నుంచి పనులు చేయించు. *–v.i.* 5) to serve as a quarterback, కాలిబంతి ఆటలో కేంద్ర స్థానం వెనుక స్థానంలోఉండి ఆడు.

**quarter binding,** **(క్వార్టర్ బైండింగ్)** a style of bookbinding in which only the back is made of leather, as distinguished from half binding or three-quarter binding, పుస్తకములను బైండు చేయుటలో ఒక విభాగం.

**quarter boat,** **(క్వార్టర్ బోట్)** any boat hung on davits over a ship's quarter, ఓడకు వెనుకభాగంలో వ్రేలాడగట్టబడిన చిన్న పడవ.

**quarter-bound,** **(క్వార్టర్ బౌండ్)** *a.* (of a book) bound in quarter binding, ఒక పద్ధతిలో పుస్తకమును బైండింగు చేసిన.

**quarter crack,** **(క్వార్టర్ క్ర్యాక్)** a crack in the side wall of a horse's hoof resulting in lameness, గుఱ్ఱపు గిట్టలో చీలిక ఏర్పడి దానిని వికలాంగురాలిగా చేసిన చీలిక.

**quarter day,** **(క్వార్టర్ డే)** a day beginning or ending a quarter of the year, especially for dating rents, salaries, or other arrangements, సంవత్సరములో నాల్గవవంతు ఏర్పడు మొదటి

లేక చివరి దినము. In England, the quarter days are March 25 (Lady Day), June 24 (Midsummer Day), September 29 (Michaelmas), and December 25 (Christmas).

**quar'ter'deck',** (క్వార్టర్ డెక్) *n.* the rear part of the upper deck of a ship where official ceremonies traditionally take place on a vessel, ఓడ తట్టు యొక్క వెనుకటి భాగము.

**quarterdecker,** (క్వార్టర్ డెక(ర్)) *n.* a person, especially a ship's officer, who is looked upon more as a stickler for small points of etiquette and trivial rules than as a thorough master of his job, ఓడపై చిన్న చిన్న విధానాలను పర్యవేక్షించే అధికారి.

**quartered,** (క్వార్టర్డ్) *a.* 1) divided into quarters, పాతికలుగా విభజించిన. 2) furnished with rooms or lodging, వసతి లేక గదులు సమకూర్చబడిన. 3) quartersawed, కొయ్యదుంగలు నాలుగు భాగములుగా కోయబడిన. 4) having quarters as specified, నిర్ణయించిన ప్రకారము వసతి గల.

**quarterfinal,** (క్వార్టర్‌ఫైనల్) *n.* the round just before the semifinals in a tournament, ఆఖరు ఆటకు ముందు ఆటకు ముందు ఆడు ఆట.

**quarterfinalist,** (క్వార్టర్‌ఫైనలిస్ట్) *n.* a contestant or team in a quarterfinal, ఆఖరు ఆటకు ముందు ఆటకు ముందు ఆటలో ఆడు అర్హత పొందిన వ్యక్తి.

**quarter grain,** (క్వార్టర్ గ్రెయిన్) the grain of wood shown when a log is quartered, దుంగను నిలువుగా చీల్చినప్పుడు ఏర్పడు పలక.

**quarter horse,** (క్వార్టర్ హార్స్) a strong horse originally bred for racing on quarter-mile tracks, now used by cowboys for sorting out cattle, in playing polo, and for riding, పాతికమైలు పందాలు పరిగెత్తటానికి శిక్షణనిచ్చిన దృఢమైన గుఱ్ఱము.

**quarter-hour,** (క్వార్టర్ అవ(ర్)) *n.* 1) fifteen minutes, పావుగంట, కాలుగంట. 2) a point one fourth or three fourths of the way in an hour, ఒక గంటలో నాలుగవ వంతుగానీ లేక మూడువంతులు అయిపోయిన కాలము.

**quartering,** (క్వార్టరింగ్) *a.* 1) (of a wind or sea) blowing on a ship's side near the stern, ఓడకు వెనుక వైపు నుంచి వీచునట్టి. 2) that quarters, నాల్గవవంతు అగునట్టి. – *n.* 3) the act of dividing into fourths, నాల్గవ వంతుగా విభజించుట. 4) the act of assigning quarters, as for soldiers, సైనికులకు వసతులను కల్పించుట. 5) the division of a shield into quarters or parts, ఒక డాలును లేక వీర ఫలకమును నాలుగవ వంతు చేయుట. 6) the coat of arms on it, డాలుపై గల వంశవీర చిహ్నములు.

**quarter light,** (క్వార్టర్‌లైట్) 1) a window in the side of a carriage, as distinguished from the windows in the doors, ఒక బండికి ప్రక్క భాగములలో గల కిటికీలు. 2) a small window in the side of an automobile which usually turns on a swivel, as distinguished from the ordinary windows, స్వయం చాలిత మోటారు వాహనానికి ముందు ఉండు చిన్న కిటికీ వంటి ఏర్పాటు.

**quar'terly,** (క్వార్టర్లీ) *a.* 1) happening or done four times a year, పాతికయైన, మూడు మాసముల కొకసారియైన. 2) having to do with or covering a quarter of a year, మూడు మాసములకు సంబంధించిన లేక మూడు మాసములకు జరుగు. –*adv.* 3) once each quarter of a year, మూడు మాసములకొకసారి, పాతికలుగా, పాతికేసి. 4) in the quarters of a shield, ఒక డాలు యొక్క నాల్గవ భాగమున. 5) with division into quarters, నాలుగు భాగములుగా. 6) in or by quarters, నాలుగవ వంతుగా. –*n.* 7) a magazine published every three months, మూడు మాసములకొకసారి భాగములుగా ప్రచురించెడు గ్రంథము.

**quar'ter-mas'ter,** (క్వార్టర్‌మాస్ట(ర్)) *n.* 1) an officer in the army who has charge of providing quarters, clothing, rations, ammunition, fuel, and transportation for troops, సైన్యములో ఒక ఉద్యోగస్తుడు. 2) a petty officer in the navy or merchant marine who has charge of the steering, the compasses, and the signals on a ship, ఓడలో ఒక పనివాడు.

**quarter-miler,** (క్వార్టర్‌మైల(ర్)) *n.* runner or racer who runs a quarter of a mile, పావుమైలు దూరమును పరుగెత్తువాడు లేక పావుమైలు పరుగు పందెములో పాల్గొనువాడు.

**quarter loaf,** (క్వార్టర్ లోఫ్) a large, round loaf of bread weighing about four pounds, నాలుగు పౌన్ల బరువు ఉండు పెద్ద గుండ్రని రొట్టె.

**quarter note,** (క్వార్టర్ నోట్) a musical note played for one fourth as long a time as a whole note; crotchet, ఒక ప్రత్యేక తరగతికి చెందిన సంగీతరాగము.

**quarter-phase,** (క్వార్టర్ ఫేజ్) *a.* combining, producing, or carrying two alternating electric currents which differ in phase by one quarter of a cycle (90 degrees), diphase, ఉత్పత్తి జరుగుచు, సంయుక్తముగా రెండు ఏకాంతర విద్యుత్తు వాహములు ఒక భ్రమణములో నాల్గవ వంతు విభేదించునట్టి భేదము.

**quarter point,** (క్వార్టర్ పాయింట్) one fourth of the angular distance between two adjacent points of the compass, రెండు సమీప బిందువులు కోణీయ దూరము పాతికగా గల దిక్సూచి, 2 degrees 48 minutes 45 seconds.

**quarter racing,** (క్వార్టర్ రేసింగ్) a quarter-mile

horse race along a straight path, సూటిగా గల బాటపై గుఱ్ఱములు పాల్గొనవలసిన పావు మైలు పరుగుపందెం.

**quarter rest, (క్వార్టర్ రెస్ట్)** (Music) a rest as long as a quarter note, ఒక ప్రత్యేక రాగము నందలి విశ్రాంతి.

**quarter round, (క్వార్టర్ రౌండ్)** a moulding whose contour is exactly or approximately a quadrant, ovolo, చివరి అంచులు సరిగా వృత్త పాదమువలె గల ఒక అచ్చు.

**quarter saw, (క్వార్టర్ సా)** *v.t.* to saw (a log) lengthwise into quarters and then into boards, ఒక దుంగను నిలువుగా నాలుగుగా కోసి తరువాత పలుకలుగా కోయు.

**quarter section, (క్వార్టర్ సెక్షన్)** (U.S. and Canada.) a piece of land, usually square, containing 160 acres, 160 ఎకరాల విస్తీర్ణం గల చతురస్రంగా ఉండే భూమి.

**quarter sessions, (క్వార్టర్ సెషన్స్)** 1) an English court, held quarterly, that has limited criminal jurisdiction and certain other powers, మూడు నెలలకు ఒకసారి జరుగు ఆంగ్ల న్యాయస్థానం. 2) any one of various other courts held quarterly, as in some states of the United States and in Scotland, అమెరికా సంయుక్త రాష్ట్రములలో మూడు నెలలకు ఒకసారి జరుగు న్యాయస్థానము.

**quar'ter-staff, (క్వార్టర్ స్టాఫ్)** *n.* 1) a long and stout staff used for fencing in sport, బాణాకర్ర, దుడ్డుకర్ర. 2) an old English weapon consisting of a stout pole, 6 to 8 feet long, tipped with iron, లావుగల కర్రతో ఉండి, పాతకాలంలో ఇంగ్లండులో వాడబడిన ఆయుధం. 3) exercise or fighting with this weapon, కఱ్ఱసాము, కఱ్ఱలతో దొమ్మీ.

**quarter step, (క్వార్టర్ స్టెప్)** a quarter tone in music, సంగీతంలో ఒక రాగం.

**quarter tone, (క్వార్టర్ టోన్)** half of a half-tone in music, సంగీతంలో ఇందొక రాగం.

**quartet or quartette, (క్వార్టెట్ (లేక) క్వార్టెటి)** *n.* 1) a group of four singers or players performing together, నలుగురు పాటకులు లేక వాయిద్యకారుల సంగీత కచ్చేరి. 2) a piece of music for four voices or instruments, నలుగురు కంఠస్వరానికి లేక నాలుగు వాయిద్యాలకు తగిన సంగీత ఏర్పాటు. 3) any group of four, set of four, ఏవైనా సరే నలుగురి దళం లేక నలుగురి జట్టు.

**quar'tic, (క్వార్టిక్)** *a.* (గణిత.) 1) of the fourth degree, నాల్గవ ఘాతముతో సం.,–*n.* 2) an expression or surface of the fourth degree, నాల్గవ ఘాత సమాసము –రేఖ –క్షేత్రము.

**quartic curve, (క్వార్టిక్ కర్వ్)** *n.* an equation whose general form is $ax^4 + bx^3 + cx^2 + dx + e = 0$ relating to the fourth degree, చతురపు వక్రము.

**quartile, (క్వార్టైల్)** *n.* 1) one of the points or marks dividing a frequency distribution into four parts, each having the same frequency. The upper quartile is the point reached or exceeded by 25 per cent of the cases plotted on the frequency scale, పౌనః పున్య వితరణ నాలుగు భాగములుగా విభజించు బిందువు. 2) any one of the four parts thus formed, ఏదైనా నాలుగు భాగములుగా ఏర్పడినది. 3) (Astrology) the aspect of two heavenly bodies when their longitudes differ by 90 degrees, రెండు గ్రహములు వాని రేఖాంశములు 90° ల భేదము ఉన్నప్పటికి కనబడు రీతి. – *a.* 4) of or having to do with quartiles; being a quartile, నాలుగవ భాగమునకు సంబంధించిన.

**quart major, (క్వార్ట్‌మేజ(ర్))** (in cards) a sequence of ace, king, queen, and jack of a suit, పేకాటలో ఆసు, రాజు, రాణి, జాకీల ఒక శ్రేణి.

**quar'to, (క్వార్టో)** *n.* 1) the page size (usually about 9 by 12 inches) of a book in which each leaf is one fourth of a whole sheet of paper, కాగితమును నాలుగుగా మడచి చేసిన పుస్తకము. 2) a book having such pages, అటువంటి కాగితములు గల పుస్తకము.–*a.* 3) of this size, having pages of this size, క్వార్టోసైజు, చతుర్థాంశ పరిమాణము.

**quartz, (క్వార్ట్జ్)** *n.* a very hard mineral composed of silica, found in many different types of rocks, such as sandstone and quartzite, and as an important constituent in granite, gneiss, and other rocks, చాలా గట్టిగా ఉండే ఒక ఖనిజశిల.

**quartz clock, (క్వార్ట్జ్ క్లాక్)** an electric clock in which the frequency of current supplied to the clock motor is controlled by the vibrations of a quartz crystal, క్వార్ట్జ్‌తో తయారైన గడియారము.

**quartz-diorite, (క్వార్ట్జ్ డియొరైట్)** *n.* a variety of diorite having quartz as one of its main components, క్వార్ట్జ్ ముఖ్య పదార్థముగా చేసిన డయోరైటు, దీనిని రోడ్లు నిర్మించుటకు వాడెదరు.

**quartz glass, (క్వార్ట్జ్ గ్లాస్)** a clear, vitreous solid, or glass, produced by fusion of a very pure form of quartz or rock crystal; fused quartz or silica; silica glass, క్వార్ట్జ్‌గాజు.

**quartzite**, (క్వార్ట్‌జైట్) *n.* a granular rock consisting mostly of quartz and formed by the metamorphism of sandstone, ఇసుకరాయి పరివర్తనముచే ఏర్పడు పలుగురాయి.

**quartzitic**, (క్వార్ట్‌జిటిక్) *a.* of the nature of or consisting of quartzite, క్వార్ట్జ్ స్వభావములు (ధర్మములు) గల లేక క్వార్ట్‌జైట్‌ను కలిగి ఉన్న.

**quartz lamp**, (క్వార్ట్‌జ్ లాంప్) a mercury-vapor lamp that has a quartz vacuum tube, పాదరసపు ఆవిరి దీపము.

**quasar**, (క్వాజా(ర్)) *n.* a heavenly object which emits powerful blue light and radio waves, quasi-stellar object. A quasar is larger than a star and smaller than a galaxy, నక్షత్రము కంటె పెద్ద నక్షత్ర రాశి వంటి చిన్నదైన పదార్థము.

**quash**, (క్వాష్) *vt.* 1) to put down completely, crush, చితుకగొట్టు. 2) subdue, అణగగొట్టు, అణచివేయు. 2) to make void, annul, కొట్టివేయు, రద్దుచేయు, త్రోసివేయు.

**quasi**, (క్వాసి) *adv.* 1) so to speak prefix, ఎట్లో అట్లు. 2) seeming, not real, seemingly but not actually the same as, part, halfway; పూర్తిగా కాని, కొంత వరకు, as if, resembling, కృతకము.

**quasiatom**, (క్వాసియాటమ్) *n.* any one of various atomic structures formed by the combination of two or more subatomic particles, అర్థ పరమాణువు.

**quasi contract**, (క్వాసి కాంట్రాక్ట్) a legal obligation similar to a contract, అర్థ ఒప్పందము.

**quasicrystal**, (క్వాసిక్రిస్టల్) *n.* (Physics) a form of solid matter having cells like crystals but lacking the regular repeating pattern of crystalline ions, అర్థ స్ఫటికములు.

**quasifission**, (క్వాసిఫిషన్) *n.* a type of nuclear fission in which a bombarded nucleus, instead of dividing into two new and nearly equal parts, reproduces the original projectile and target particles, అర్థ పరమాణు విచ్ఛిన్నము.

**quasi-judicial**, (క్వాసిజుడీషియల్) *a.* 1) having in some degree, or within a specified area, such authority as belongs to the judiciary, అర్థ న్యాయ సంబంధ. 2) judicial in nature but not under the authority of a judiciary, స్వభావమున న్యాయసంబంధమే అయినను, న్యాయపాలిక క్రిందకు రాని.

**quasi particle**, (క్వాసీ పార్టికిల్) a unit particle or quantum, as of sound, light, or heat, ప్రమాణ కణము లేక క్వాంటమ్.

**quasiperiodic**, (క్వాసి పీరియాడిక్) *a.* occurring at irregular intervals; having varying periods, అర్థ ఆవర్తనక్రమ.

**quasi-public**, (క్వాసి పబ్లిక్) *a.* public in nature, function, or concern, but privately owned or controlled, అర్థ ప్రజాసంబంధ.

**quasi-stellar**, (క్వాసి స్టెల్లా(ర్)) *a.* of, having to do with, or being various types of quasi-stellar objects, అర్థ నక్షత్ర సంబంధ.

**quassia**, (క్వాసియా) *n.* 1) a bitter drug obtained from the wood of various tropical American trees, used as a tonic, a purge, and a substitute for hops, ఒక ఔషధము. 2) the wood of any of these trees, కొన్ని అమెరికా ఖండ చెట్లకు సంబంధించిన. 3) any one of these trees, ఈ అమెరికా ఖండ వృక్షములు.

**quassia family**, (క్వాసియా ఫ్యామిలి) a group of dicotyledonous trees and shrubs of warm regions, having bitter bark and flowers in panicles or racemes, ఒక జాతి వృక్షముల కుటుంబము.

**quat**, (క్వాట్) *n.* కాయ, బొబ్బ, తొందర చేసెడు అల్పుడు.

**qua-ter'nary**, (క్వాటర్నరి) *a.* 1) consisting of four things or parts, నాలుగైన. 2) arranged in fours, నాలుగు నాలుగుగా ఏర్పరచిన. – *n.* 3) a group of four, నాల్గింటి సమూహము. 4) the number four, నాలుగు సంఖ్య.

**quaternate**, (క్వాటర్నేట్) *a.* 1) consisting of four, arranged in fours, నాలుగేసి కల, నాలుగు నాలుగుగా ఏర్పరచిన. 2) (Botany) consisting of four leaflets, నాలుగు ఆకుల దళముగల.

**qua-ter'nion**, (క్వాటర్నియన్) *n.* 1) a set of four things, tetrad, నాలుగు, చతుష్కము. 2) (Mathematics) the quotient of two vectors considered as depending on four geometrical elements and as expressible by an algebraic quadrinomial, hypercomplex number, రెండు సదిశ రాసుల భాగఫలము, నాలుగు జ్యామితీయ మూలములపై ఆధారపడి ఒక బీజీయ చతుర్భుజ అతిసంక్లిష్ట సంఖ్యగా వ్యక్తపరచబడినది.

**quaternity**, (క్వాటర్నిటి) *n, pl.* 1) a group or set of four persons or things, నలుగురు వ్యక్తుల దళము. 2) the state of being four, నలుగురు గలది.

**quaternity**, (క్వాటర్నిటి) *n.* the union of four persons in one godhead, దివ్య చతుష్టయము యొక్క నలు గురి కలయిక.

**quaternize**, (క్వాటర్నైజ్) *vt.* to divide into four parts or components, నాలుగు భాగములుగా లేక అంశములుగా విభజించు.

**quatorzain, (క్వాటోర్‌జైన్)** *n.* a poem of fourteen lines resembling a sonnet but not in strict sonnet form, 14 పాదములు గల సానెట్ అను ఛందము వంటి పద్యము కానీ అన్నివిధములా సానెట్ వలె ఉండదు.

**quatorze, (క్వాటోర్జ్)** *n.* 4 aces, kings, queens, or jacks, counting for 14 points in piquet, పేకాటలో 4 ఆసుల 4 రాజులు, 4 రాణులు, 4 జాకీలు మొత్తం 14 పాయింట్లుగా గణించు.

**quat'rain, (క్వాట్‌రెయిన్)** *n.* a stanza or poem of four lines, usually with alternate rhymes, నాలుగు పాదములు గల పద్యము.

**quatre, (క్వాట్రి)** *n.* a four in cards, dice, dominoes, or the like, పేకాటలో నాలుగు రంగులు.

**quatrefoil, (క్వాట్రఫాయిల్)** *n.* 1) a leaf or flower of four leaflets or petals. The four-leaf clover is a quatrefoil, నాలుగు దళములు లేక రేకులలోని ఆకు లేక పూవు. 2) (Architecture) an ornament having four lobes, నిర్మాణములో ఒక అలంకార నిర్మాణము.

**quattrocentist, (క్వాట్రోసెంటిస్ట్)** *n.* an Italian artist of the 1400's, of the style of art called quattrocento, ఇటలీలో 15వ శతాబ్దంలో ఉన్న క్వాట్రోసెంటో అను చిత్రకారుని కళారీతి.

**quattrocento, (క్వాట్రోసెంటో)** *n.* 1) the 1400's considered as an epoch of art or literature, especially in Italy, క్వాట్రోసెంటో యుగము, 15వ శతాబ్ది ఒక ప్రత్యేక చిత్ర కళాయుగముగా పరిగణింపబడిన కాలము. –*a.* 2) of this epoch, especially in art or architecture, ఈ యుగమునకు సంబంధించిన.

**quattuordecillion,(క్వట్రోర్డిసిలియన్)** *n.* 1) (in the U.S., Canada, and France) 1 followed by 45 zeros, అమెరికా సంయుక్త రాష్ట్రములు, కెనడాలలో ఒకటి తరువాత 45 సున్నాలు చేరిన సంఖ్య. 2) (in Great Britain and Germany) 1 followed by 84 zeros, ఒకటి తరువాత 84 సున్నాలు చేరిన సంఖ్య.

**qua'ver, (క్వేవ(ర్))** *vi. & vt.* 1) tremble, వణకు, ఆడు. 2) shake the voice, tremble, కంపస్వరము చేయు. 3) to trill in singing or in playing on an instrument, పాడుతూ రాయిస్తూ కంపనము కలిగించు. 4) to sing or say in trembling tones, వణికెడు కంఠస్వరముతో పాడు, మాట్లాడు. 5) to sing with trills, వణికే కంఠధ్వనితో పాడు. –*n.* 6) the act of shaking or trembling, especially the voice, వణకు గల ధ్వని. 7) a trill in singing or in playing on an instrument, పాడేటప్పుడు కంఠధ్వనిలో వాయిద్యస్వరంలో ఉండే కంపనము. 8) (British) an eighth note, రాగము.

**quaverer, (క్వేవర(ర్))** *n.* a person or thing that quavers, కంపించు వ్యక్తి లేక వస్తువు.

**quavery, (క్వేవరి)** *a.* that quavers, quavering, trembling, వణికెడు, కంపించు.

**quay (క్వే),** *n.* 1) a solid landing place for ships, often built of stone, wharf, ఘట్టము, ఓడనుండి, సామానులు రేవున దించుటకు రాళ్ళతో కట్టినది. –*v.t.* to furnish with a quay or quays, రాళ్లగట్టు గల.

**quayage, (క్వేయిజ్)** *n.* 1) a fee or charge for use of a quay, గట్టుపన్ను. 2) quays collectively, గట్లు. 3) space on a quay or occupied by a quay, గట్టుపై గల స్థలము లేక గట్టు ఆక్రమించిన స్థలం.

**quayside, (క్వేసైడ్)** *n.* the area immediately adjacent to a quay, రాళ్ళగట్టుకు ప్రక్కన ఉండు స్థలము.

**quean, (క్వీన్)** *n.* 1) a bold, impudent girl or woman, hussy, నీచ స్త్రీ. 2) a girl or young woman, బాలిక లేక యువతి.

**quea'sy, (క్వీజి)** *a.* qualmish, feeling ill in the stomach, as if on the point of vomiting; causing a feeling of nausea, వాంతి వచ్చునట్లు కడుపులో అసహ్యము గల.

**queasily, (క్వీజిలి)** –*a.* in a queasy manner, with squeamishness, కడుపులో త్రిప్పూచూ.

**queasiness, (క్వీజినెస్)** *n.* 1) nausea, వమనము కలుగునను భ్రాంతి. 2) uneasiness or disgust, వినుగుదల, చిరాకు ఏదో తెలియని బాధ. 2) squeamishness, తేలికగా ఆరోగ్యము చెడిన లక్షణములు కనిపించుట.

**queasy, (క్వీజీ)** *a.* 1) inclined to nausea, easily upset, వమనము కలుగునను భ్రాంతి కలుగుట. 2) tending to unsettle the stomach, కడుపులో త్రిప్పుతు న్నట్లుండు బాధ 2) uneasy, uncomfortable, ఏదో తెలియని బాధ వికారము కలిగిన. 3) squeamish, fastidious, ఆరోగ్యము చెడినట్లు అనిపించు చిరాకు. 4) (archaic) uncertain, hazardous, అస్థితికల, ప్రమాదకరమైన.

**quebec, (క్వీబెక్)** *n.* (U.S.) a code name for the letter q, used in transmitting radio messages, రేడియో సమాచారముల సందేశములను పంపుటకు 'Q'కు ఇచ్చిన సంకేతనామము.

**quebecer or quebecker, (క్విబెస(ర్) (ఆర్) క్విబెక(ర్))** *n.* a native or inhabitant of Quebec, a province and city in Canada, కెనడాలోని 'క్విబెక్' నగర నివాసి.

**quebec heater, (క్విబెక్ హీటర్)** (in Canada) a potbelly stove, మధ్యలో కుండ వలె పెద్దగా ఉండే పొయ్యి.

**quebracho,** (క్విబ్రాకో) n. 1) any one of several South American trees with very hard wood, దక్షిణ అమెరికాలో లభ్యమయ్యే బాగా గట్టికొయ్య ఉండే ఒక జాతి చెట్లు. 2) the wood or bark of any of these trees, 'క్విబ్రాకో జాతి' చెట్టు యొక్క కొయ్య లేక బెరడు.

**queen,** ★★★ (క్వీన్) *n.* 1) the wife of a king, రాజు భార్య, రాణి. 2) a woman ruler, female monarch, రాజ్యము చేయు రాణి. 3) a woman who is very important, (చదరంగములో) మంత్రి, ప్రాముఖ్యత గల స్త్రీ. 4) a woman who is very stately or attractive, హుందాగా, ఆకర్షణగా ఉండే స్త్రీ. 5) a fully developed female in a colony of insects, such as bees or ants, that lays eggs. There is usually only one queen in a hive of bees, తేనెటీగలు, చీమలు మొదలైన కీటక జాతులలో బాగా పరిణితి చెందిన ఈగ. 6) a playing card with a picture of a queen, పేకాట కట్టలో రాణీ బొమ్మ గల పేక 7) the most powerful piece in the game of chess. It can move any number of squares in any straight or diagonal direction, చదరంగపు ఆటలో అతిశక్తివంతమైన కాయ. 8) the chief, best, finest, or most, ప్రధాన, అతిప్రశస్తి, చక్కని లేక ఎక్కువ. 9) a male homosexual. (often used in an unfriendly way), స్వలింగ సంపర్కి. –*v.i.* 10) to act like a queen, రాణీ వలె ప్రవర్తించు. 11) to reign as queen, రాణీ వలె పరిపాలించు. 12) to become a queen in chess, చదరంగంలో రాణియగు. – *v.t.* 13) to make a queen of, రాణిగా చేయు. Q. of May = వసంతకాలపు రాణి, a beautiful woman to act as a queen in May celebration; సౌందర్యవతి, Queen regent = రాణికి బదులుగా రాజ్యము చేసెడు స్త్రీ. Q–'s evidence = ప్రభుత్వసాక్షి, Q. craft = రాణితనము చేయు విద్య.

**queen-bee,** (క్వీన్‌బీ) *n.* the fully developed, fertile female in a colony of bees, పెద్ద ఆడ తేనెటీగ.

**queen butterfly,** (క్వీన్ బటర్‌ఫ్లై) a chocolate-brown and black butterfly of the southwestern United States and Mexico, ఒక జాతి సీతాకోక చిలుక.

**queen consort,** (క్వీన్ కన్‌సార్ట్) the wife of a reigning king, పరిపాలనచేయుచున్న రాజు భార్య, పట్టపురాణి.

**queendom,** (క్వీన్‌డమ్) *n.* 1) the realm of a queen, రాణీయొక్క అధికారము, హోదా నడచు ప్రాంతము. 2) the position or dignity of a queen, రాణీ యొక్క అధికారము, హోదా.

**queen dowager,** (క్వీన్ డవేజ(ర్)) the widow of a king, చనిపోయిన రాజు యొక్క విధవరాలైన భార్య.

**queenfish,** (క్వీన్‌ఫిష్) *n*, pl. -fishes or (collectively) -fish. a small food fish with large scales, found on the coast of southern California, ఒక రకమైన తినే చేప.

**queenhood,** (క్వీన్‌హుడ్) *n.* the rank or dignity of a queen, రాణీత్వము, రాణీహోదా.

**queening,** (క్వీనింగ్) *n.* 1) any one of several varieties of apples, అనేక రకాలుగా ఉన్న యాపిల్ పండ్లలో ఒక రకము. 2) (in chess) the promotion of a pawn which has reached the eighth rank to become a queen, చదరంగపు ఆటలో బంటు 'పిక్క' ఎనిమిదవ గడికి చేరి రాణిగా ఆధిక్యత పొందుట.

**queenless,** (క్వీన్‌లెస్) *a.* without a queen, రాణీ లేకుండా.

**queenlet,** (క్వీన్‌లెట్) *n.* a petty queen, చిన్న స్థానపు రాణి.

**queenliness,** (క్వీన్‌లినెస్) *n.* the condition or quality of being queenly, రాణి అగుటకు అర్హతలు లేక రాణీ గుణగణములు.

**queen'ly,** (క్వీన్‌లి) *a.* 1) like a queen, of a queen, fit for a queen, రాణి వంటి, రాణికి తగిన. 2) like a queen, like a queen's, రాణీ వంటి, రాణి యొక్క.

**queen mother,** (క్వీన్ మదర్) the widow of a king who is mother of a reigning king or queen, ఒక రాజు మరణించగా విధవయై తిరిగి కొడుకు లేక కూతురు రాజ్యమును పాలించుచుండగా వారి తల్లి.

**queen of the prairie,** (క్వీన్ ఆఫ్ ప్రయిరి) a tall American perennial of the rose family with large clusters of pink flowers, growing in meadows and prairies, పచ్చికబయళ్ళు, ఆరు బయలు మైదానాల్లో 'గులాబి' పుష్పజాతికి చెందిన ఒక పూలమొక్క.

**queen olive,** (క్వీన్ ఆలివ్) a large olive with a small pit, ఆలివ్ చెట్లలో ఒక జాతిమొక్క.

**queen palm,** (క్వీన్ పామ్) a palm native to Brazil, with feathery, curving leaves on long branches that reach nearly to the ground, బ్రెజిల్ దేశంలోని ఒక రకమైన 'తాడి' జాతి చెట్టు. Queen palms are often planted as specimen trees and along streets.

**queenpin,** (క్వీన్‌పిన్) *n.* the most important woman in a group, కొందరు స్త్రీలసమూహంలో ప్రాముఖ్యత గల స్త్రీ.

**queen post,** (క్వీన్‌పోస్ట్) one of a pair of timbers extending vertically upward from the tie beam of a roof truss or the like, ఇంటి వెన్నుగాడి దూలానికి ఆధారంగా వేసిన స్థంభాలు, one on each side of its center. The queen post supports the rafter or rafters of the truss.

**queen regent,** **(క్వీన్ రిజెంట్)** 1) a queen ruling in place of an absent or unfit king, అసమర్థుడు లేక అదృశ్యుడైన రాజు స్థానంలో పరిపాలన నిర్వహించే రాణి. 2) a queen ruling in her own right, తన హక్కు ప్రకారం రాజ్యం పాలిస్తున్న రాణి.

**queen regnant,** **(క్వీన్ రెగ్నెంట్)** a queen ruling in her own right, పాలక రాణి.

**queenship,** **(క్వీన్‌షిప్)** *n.* the dignity or office of a queen, రాణీతనము, రాణీత్వము.

**queenside,** **(క్వీన్‌సైడ్)** *n.* (chess) the side of the board nearest to the queen's starting position, రాణి స్థానానికి దగ్గరగా ఉన్న చదరంగపుబోర్డు పార్శ్వము.

**queensland hemp,** **(క్వీన్స్‌లాండ్ హెంప్)** a tropical plant of the mallow family, a species of sida, that yields a useful fiber, ఒక రకమైన నారనిచ్చే జనుము.

**queen's root,** **(క్వీన్స్ రూట్)** an herb of the spurge family of the southern United States, having a thick, woody root with alterative, emetic, and purgative properties, విరేచన కారియైన దక్షిణ సంయుక్తరాష్ట్రాల ప్రాంతపు ఓషధి.

**queen truss,** **(క్వీన్ ట్రస్)** the truss within queen posts, వెన్నుగాడికి ఆధారంగా వాడిన చట్రము.

**queer,** **(క్వీ(ర్))** *a.* 1) odd, strange, not usual or normal, strange, odd, peculiar, వింతయైన, విపరీతమైన, వికారమైన. 2) probably bad, causing doubt or suspicion, చెడేమోనని అనుమానం కలిగించే. 3) not well, faint, giddy, బాగా లేకపోయిన, స్మృతి కోల్పోయిన, తలతిరుగుతున్న. 4) homosexual (used in an unfriendly way), స్వలింగ సంపర్కి అయినవాడు. 5) mentally unbalanced, మానసికంగా స్వస్థత లేనివాడు. *–v.t.* 6) to spoil, ruin, చెడగొట్టు, పాడుచేయు. *– n.* 7) an odd or eccentric person, విచిత్రమైన, అతి మనిషి. Q. fish = వింత మత్స్యము.

**queer'ish,** **(క్వీరిష్)** *a.* rather queer, కొంచెము విపరీతమైన.

**queest,** **(క్వీస్ట్)** *n.* the wood pigeon or ringdove, ఒక జాతి పావురము.

**quelea,** **(క్వెలియా)** *n.* a red-billed weaver bird of Africa, ఎఱ్ఱని ముక్కు ఉండే ఆఫ్రికా దేశపు గిజిగాడు పక్షి.

**queer'ly,** **(క్వీర్‌లీ)** *adv.* in a rather odd manner, వికారముగా.

**quell,** **(క్వెల్)** *vt.* 1) subdue, put down, అణచు, వశపరచుకొను. 2) allay, pacify, నెమ్మదిపరచు.

**synonyms :** subdue, pacify, appease, mollify
**antonyms :** incite, encourage, arouse foster.

**queller,** **(క్వెలర్)** *n.* a person or thing that quells or suppresses, అణచివేసే లేక అంతంచేసే వ్యక్తి లేక వస్తువు.

**quemadero,** **(క్వెమాడెరో)** *n.* a place of execution by fire, సజీవ దహన శిక్ష వేసే స్థలం.

**quench,** **(క్వెన్చ్)** *vt.* 1) subdue, ఆర్చు. 2) put out, చల్లార్చు. 3) suppress, అణచు. 3) allay, pacify, శాంతిచేయు, పోగొట్టు. 4) to drown out, put out, ముంచివేయు, పోవునట్లు చేయు. 5) to cool suddenly by plunging into water or other liquid. Hot steel is quenched to harden it, నీరు లేక ఇతర ద్రవంలో ముంచి అకస్మాత్తుగా చల్లార్చు. – *v.i.* 6) to become quenched, be extinguished, చల్లార్చు, ఆర్పివేయు. *–n.* 7) the act of quenching, చల్లార్చుట. 8) the state or fact of being quenched, చల్లార్చిన స్థితిలేక చల్లార్చుట.

**synonyms :** extinguish, suppress, allay, satisfy
**antonyms :** kindle, light, begin, set

**quench'able,** **(క్వెన్చబుల్)** *a.* that can be quenched, చల్లార్చదగిన.

**quencher,** **(క్వెన్చ(ర్))** *n.* a person or thing that quenches, చల్లార్చునది లేక చల్లార్చు వ్యక్తి.

**quench-harden,** **(క్వెన్చ్‌హార్డెన్)** *vt.* to harden (an iron alloy) by heating it to a point above the temperature range where austenite forms and then cooling it, గట్టిపడచేయు (ఇనుమును ఒక్కసారి చల్లార్చుట ద్వారా) .

**quench'less,** **(క్వెన్చ్‌లెస్)** a unquenchable, inextinguishable, ఆర్పశక్యము కాని, అణగని, తీరని.

**quenelle,** **(క్వెనెలి)** *n.* a ball of seasoned, finely-chopped meat or fish cooked in water or stock, బాగా ముక్కలు చేసిన మసాలా పెట్టిన మాంసపు ముద్ద.

**quercertin,** **(క్వెర్‌సర్టిన్)** *n.* a yellow, crystalline dye prepared from quercitrin, నల్లఓకు చెట్టు నుండి తీసిన రంగు పదార్థము.

**quercine,** **(క్వెర్‌సైన్)** *a.* 1) of or having to do with the oak, ఓక్‌కు సంబంధించిన, ఓక్ చెట్టుకు చెందిన. 2) made of oak, oaken, ఒక కొయ్యతో తయారైన.

**quercitrin,** **(క్వెర్‌సెట్రిన్)** *n.* a yellow, crystalline powder extracted from the bark of the black oak, నల్ల ఓక్ చెట్టు బెరడు నుంచి తీసిన పసుపుపచ్చని స్ఫటికముల పొడి.

**quercitron,** **(క్వెర్‌సిట్రాన్)** *n.* its inner bark, used in tanning, which yields a yellow dye; ఈ పేరుగల వర్ణ పదార్థము, the dye itself, నల్లఓక్ చెట్టు యొక్క బెరడు దీనిని తోళ్లు శుభ్రపరచుటలోను, వర్ణ పదార్థ తయారీలోను ఉపయోగింతురు.

**quere'ia,** (క్వెరియా) *n.* complaint preferred in court, దావా, వ్యాజ్యము.

**que'ri-mo'nious,** (క్వెరిమోనియస్) *a.* complaining much, తరచుగా మొరపెట్టు కొనెడు.

**quer'imony,** (క్వెరిమొని) *n.* 1) the act of complaining, దావా, మొర. 2) Querimo'nious,*a.* తఱచుగా మొఱపెట్టుకొనెడు.

**que'rist,** (క్వెరిస్ట్) *n.* questioner, a person who asks or inquires, questioner, ప్రశ్నచేయువాడు, ప్రశ్న అడిగెడువాడు.

**querk,** (క్వెర్క్) *vt.* 1) throttle, గొంతుక పిసికి చంపు. –*vi.* 2) to grunt, పంది వలె గుర్రుమను.

**querr,** (క్వెర్) *n.* a grinding stone, తిరుగలి, పేషణి.

**quer'ulous,** (క్వెరులస్) *a.* 1) quarrelsome, జగడగొండియైన. 2) habitually murmuring, సదాదుఃఖపడెడు, ఊరక మూలుగుచుండెడు. తృప్తి పొందని. 3) complaining; fretful; peevish; fault finding, తప్పులు వెదకెడి, తీవ్రముగా నేరములు చెప్పెడి. 4) producing sounds as if complaining,or sounding as if uttered in complaint, తప్పులు వెదుకునట్లు లేక తప్పులను ఎత్తి చూపుచూ మాట్లాడు.

**que'ry,** ★ (క్వెరి) *n.* 1) a question, inquiry, ప్రశ్న. ('?') 2) the sign put after a question or used to express doubt about something written or printed; question mark, వ్రాతలోను, ముద్రణలోను ప్రశ్నకు_వాడు చిహ్నము. –*vt.* & vi. 3) question, ప్రశ్నలు వేయు, అడుగు. 4) doubt, సంశయించు, సందేహించు. 5) to ask about; inquire into; ask, వివరములు అడుగు. 6) to ask questions of, ప్రశ్నించు, అడుగు. 7) to express doubt about, సందేహమును వెలిబుచ్చు. 8) to mark (a word, letter, or spacing) in a printer's proof with a question mark to indicate doubt of its correctness, ఒక పదము, అక్షరము మొదలగునవి సందేహమును వెలిబుచ్చి అచ్చుట గల వాని విషయమును సందేహించుచున్నట్లు సూచించు గుర్తు.

**quest,** ★ (క్వెస్ట్) *n.* 1) a search or hunt, వెతకుట, అన్వేషణము. 2) an expedition of knights, యోధుల అన్వేషణ యాత్ర. 3) the knights in such an expedition, అన్వేషణ యాత్రలోని యోధులు . 4) the object sought for, అన్వేషిస్తున్న వస్తువు లేక ఉద్దేశము. 5) inquest, వెదకు. 6) a jury of inquest, (సత్యమును) అన్వేషించు. –*vt.* 7) to search or seek for, hunt, వెదకు,అన్వేషించు, జ్యూరీ దళము. – *v.i.* 8) to go about in search of something, search or seek, అన్వేషణలో పోవు. 9) of hunting dogs, వెదకుచుపోవు. 10) to search for game, వేటాడుటకు జంతువును అన్వేషించు. 11) to bark when in sight of game, bay, దూరముగా వేట దొరకగా కుక్కలు మొఱుగు.

**ques'tion** ★★★ (క్వెశ్చన్), *n.* 1) a thing asked in order to find out; a sentence, in interrogative form, addressed to someone to get information, inquiry, inquiry, ప్రశ్న. 2) investigation, విమర్శ, పరీక్ష. 3) a matter of doubt or dispute, controversy, dispute, వాదము. 4) matter, విషయము. 5) doubt, సంశయము,సందేహము. 6) objection, ఆక్షేపణ. 7) a matter to be talked over, investigated, or considered, చర్చించవలసిన, పరిశోధించవలసిన, గణించవలసిన విషయము. 8) a problem, సమస్య. 9) a matter to be debated or voted on, చర్చింపవలసిన లేక ఎన్నిక నిర్వహింపవలసిన అంశము. 10) the taking of a vote on such a proposal, ఒక ప్రతిపాదనపై ఎన్నిక నిర్వహించు. 11) the act of asking, ప్రశ్నించు. 12) a judicial examination or trial, interrogation, న్యాయసంబంధ పరిశీలన, ప్రశ్నించుట. out of q. = నిస్సందేహముగా. out of the q. = ప్రస్తుతముతో సంబంధము(మే) లేని, call in q. = – *vt* 13) to ask in order to find out; seek information from, ask, inquire of, *అడుగు,* ప్రశ్నలు వేయు. సంశయించు. 14) doubt, distrust, సంశయించు. 15) to ask or inquire about, ప్రశ్నించు, సమాచారము విచారించు. 16) to doubt, dispute, అనుమానించు, వివాదపడు. –*vi.* 17) to ask a question or questions, ప్రశ్నలడుగు. 18) inquire; వాదించు.

**ques'tionable,** ★ (క్వెశ్చనబుల్) *a.* 1) open to question or dispute; doubtful, uncertain, open to suspicion, సందేహాస్పదమైన, అనిశ్చయమైన. 2) disputable, వివాదాస్పదమైన. 3) of doubtful propriety, honesty, morality, respectability, or the like, సందేహాస్పదమైన అధికారము గల, నిజాయితీ గల, నీతి గల, గౌరవము గల లేక అట్టి. 4) (of a person) open to questioning, (ఒక వ్యక్తిని) ప్రశ్నించుటకు అవకాశము గల.

**ques'tionless,** (క్వెశ్చన్‌లెస్) *adv.* 1) without question, beyond doubt, –*a.* without question; beyond doubt, నిస్సందేహముగా. 2) unquestioning, ప్రశ్నింపరాని.

**que'ue** ★ (క్యూ), *n.* 1) a braid of hair hanging down from the back of the head, జుట్టు, పిలక. 2) a file of persons waiting in the order of arrival, a number of persons, automobiles, or trucks arranged in a line waiting their turn, వచ్చిన క్రమమున కనిపెట్టుకొని ఉన్నవారి వరుస. 3) a group of messages, data, or other items waiting to be processed by a computer, కంప్యూటర్ ద్వారా విశ్లేషీకరింపవలసిన సమాచారము లేక సందేశములు. 4) a container for wine, సారాయిపాత్ర. –*v.i.* , 5) to form or stand in a

long line, take one's place in a queue, పొడవైన వరుసలో నిలబడు లేక అట్టి వరుసను కూరు. – *v.t.* 6) to arrange (persons) in or as if in a queue or queues, వరుస(ల)లో ఏర్పాటుచేయు. 7) to arrange (messages, data, or other items) into a sequence, సమాచారము, సందేశములు, ఇతర విషయములను ఒక వరుసలో కూర్చు.

**quib, (క్విబ్)** *n.* to speak in a sneering way, jeer, scoff, sneer, gibe, ఎగతాళి మాట, ఎత్తిపొడుపు మాట.

**quib'ble, (క్విబల్)** *n.* 1) evasion, ప్రకృత విషయమును తప్పించుకొనుట. 2) pun, రెండర్థములగునట్లు చెప్పుట, శ్లేష. 3) an unfair and petty evasion of the point or truth by using words with a double meaning, శ్లేషార్థ పదముల ద్వారా అసలు విషయమును మరుగుపరుచు. 4) a play upon words, pun, మాటలతో వేరర్థములు స్ఫురింపచేయు, శ్లేషవ్యంగ్యము. – *v.i* 5) to evade the point or the truth by twisting the meaning of words, మాటలను కూర్చి అసలు అర్థమును సత్యమును రాకుండా చేయు. –*vt.* 6) evade the point in question, ప్రకృత విషయమును తప్పించుకొను, శ్లేషచేయు.

**quib'bler, (క్విబ్లర్)** *n.* a person who evades plain truth by twisting the meaning of words, punster, శ్లేషగా మాటలాడువాడు.

**quib'blingly, (క్విబ్లింగ్‌లీ)** *adv.* evasively, ప్రస్తుత విషయమును తప్పించుకొనునట్లు.

**quick, ★★★ (క్విక్)** *a.* 1) fast and sudden, swift, rapid, fast, శీఘ్రమైన, వడియైన, త్వరితము గల. 2) brisk, lively, చురుకైన. 3) alive, జీవము గల. 4) begun and ended in a very short time, కొద్దికాలంలోనే మొదలు పెట్టటం, పూర్తిచేయటం కూడా జరిగిన. 5) coming soon, prompt, immediate, వెనువెంటనే, కొద్దిసేపులో వచ్చు. 6) (of movement) rapid, speedy, త్వరితమైన, వేగవంతమైన. 7) not patient, hasty, సహనముగా ఉండలేని, ఆత్రుత గల. 8) acting quickly, ready, lively, active, చురుకుగా, వెంటనే, సిద్ధముగాచేయు. 9) keen in perception, అర్థము చేసుకొనుటలో వేగవంతమైన అప్పటికప్పుడే. 10) understanding or learning fast, త్వరగా నేర్చుకొను. 11) brisk, అప్పటికప్పుడే . 12) sharp, తీక్షణమైన. 13) productive, ఉత్పత్తిగల. 14) readily convertible into cash, వెంటనే ధన రూపములోనికి మార్చుకొనగల్గిన. 15) having some quality or feature suggesting a living thing, జీవించి ఉన్నదని తెలుపు లక్షణములు గల. 16) living; alive, బ్రతికిఉన్న, ప్రాణమున్న. –*adv.* 17) quickly, fast, వేగముగా. –*n.* 18) that which has life, జీవముగలది. 19) vital part, నొప్పి గలది లేక పొందదగినది. 20) the tender, sensitive flesh under a finger nail or toe nail, ఒక వ్యక్తి యొక్క చేతి లేక కాలివ్రేళ్ళ గోళ్ళక్రింద ఉండు సున్నిత చర్మము. 21) the tender, sensitive part of one's feelings, ఒక వ్యక్తియొక్క సున్నిత భావములు. 22) living persons, ప్రాణులు. 23) quickset, కాలి గోళ్ళు లేక చేతిగోళ్ళ కింద ముడి. Be touched to the q. = మిక్కిలి మనసు నొప్పిజెందు.

**synonyms :** rapid, hasty, shrewd, swift

**antynonms :** slow, unaware, dull, sluggish

**quick'en, (క్వికెన్)** *vt.* 1) to cause to move more quickly, hasten, త్వరచేయు, వేగమగునట్లుచేయు. 2) stimulate, చురుకుదనము పుట్టించు. 3) revivel, to stir up, make alive, జీవమిచ్చు, బ్రతికించు. 4) to give or restore life to, (ఒకరికి) ప్రాణము ఇచ్చు లేక పునరుద్ధరించు. –*vi.* 5) to move more quickly, become faster, వేగముతో చలించు. 6) come to life, to become more active or alive, బ్రతుకు. 7) to become living, జీవించు. 8) to grow bright or brighter, కాంతి వంతముగా ప్రకాశించు, ప్రకాశము ఎక్కువగు. 9) (of a child in the womb) to show life by movements, భ్రూణ శిశువు తల్లి కడుపులో కదిలి ప్రాణమును తెలుపు. 10) (of the mother) to enter that stage of pregnancy in which the movements of the child are felt, కడుపులోని శిశువు కదలుచు ప్రాణమున్న స్థితిని తెలుపు.

**quick'ening, (క్విక్‌నింగ్)** *n.* the first motion of the fetus in the womb felt by the mother, గర్భమునందలి పిండము లేక శిశువు మొదట కదలుట.

**quick-lime', (క్విక్‌లైమ్)** *n.* a white, alkaline substance obtained by burning limestone and used especially for making mortar, glass, and insecticides, lime, calcium oxide, unslaked lime, కాల్చి ఆర్పని సున్నము.

**quick'ly, ★★★ (క్విక్‌లీ)** *adv.* soon, rapidly, with haste, very soon, వడిగా, వేగముగా, త్వరగా.

**quick'ness, (క్విక్‌నెస్)** *n.* 1) speed, haste, వేగము, త్వర, వడి. 2) agility, చురుకుదనము. 3) keenness of mind, సూక్ష్మబుద్ధి. 4) briskness, promptness, మేధయొక్క తీక్ష్ణత. 5) acuteness, keenness, ఖచ్చితము, సునిశితము. 6) sharpness, pungency, పదును, ఘాటు.

**quick'sand', (క్విక్‌శాండ్)** *n.* a very deep, soft, wet sand that will not hold up a person's weight, దొంగ యిసుక (అనగా పైని మనుష్యులు నిలుచుటకు చాలినంత దృఢత్వము లేనిది), ఊబి.

**quicksandy, (క్విక్‌శాండి)** *a.* 1) of, గల. 2) like, or containing quicksand, దొంగ ఇసుక, ఊబి వంటి గుణములు.

**quick'set',** (క్విక్‌సెట్) *n.* 1) a plant or cutting, especially of hawthorn, set to grow in a hedge, వెలుగు (కంచె)గా పెరిగెడు చెట్టు. 2) a hedge of such plants, ఇట్టి మొక్కలతో ఏర్పరచిన కంచె.

**quick' -sight'ed,** (క్విక్‌సైటిడ్) *a.* 1) having quick or keen sight or discernment, తీక్ష్ణదృష్టి గల, శీఘ్రముగా గ్రహించెడు. 2) quick to see or discern, చూచుటలోను గ్రహించుటలోను త్వర, తీక్ష్ణత గల.

**quick'sil'ver,** (క్విక్‌సిల్వర్) *n.* 1) a heavy, silver-white, metallic chemical element that is liquid at ordinary temperatures, quicksilver, mercury, పాదరసము. 2) (figurative) something as shining, quick-moving, and elusive as mercury, మెరయుచున్న. – *v.t.* to coat, treat, or mix with mercury. –*adj.* 7) bright and quick-moving, quicksilvery, కాంతివంతముగా, త్వరగా కదలు, పాదరసము వంటి.

**quick'sil'vered,** (క్విక్‌సిల్వర్డ్) *a.* overlaid with quicksilver, పాదరసము పూయబడిన.

**quick tempered,** (క్విక్‌టెంపర్డ్) *adj.* easily angered, ముక్కోపము గల శీఘ్రకోపము గల.

**'quicktime** (క్విక్ టైమ్) *n* : marching at the speed of 120 paces per minute, నిమిషానికి 120 అంగల వేగముతో నడుచుట.

**quick' -wit'ted,** (క్విక్ విటిడ్) *a.* having a ready wit, mentally alert, clever, sharp–witted.తీక్షణ బుద్ధిగల,

**quid,** (క్విడ్) *n.* 1) a cud, నమలుటకు తగినంతగా పశువులు నెమరుకు తెచ్చుకొను అహారము. 2) a bite of chewing tobacco, పొగాకుముక్క. 3) a piece to be chewed, నమలుటకు తగిన ముక్క.

**quid'dity,** (క్విడ్డిటి) *n.* 1) that which makes a thing what it is, essence, ముఖ్యగుణము లేక స్వభావము. 2) a distinction of no importance, quibble, ప్రాముఖ్యత లేని ప్రత్యేకత.

**quid'dle,** (క్విడిల్) *vi.* 1) dawdle, స్వల్పమైన పనులయందు కాలము వ్యర్థము చేయు. 2) to trifle, fiddle, fuss, కొద్దిగా చేయు, అనవసర గందర గోళము చేయు.

**quid pro quo** (క్విడ్ ప్రొకొ) • *n* : 1) a thing given in compensation, ప్రతిఫలంగా ఇచ్చేది. 2) an exchange of a gift, favour etc., కానుక, బహుమతి మొదలైనవాటిని పరస్పరం ఇచ్చుకొనుట.

•*adj* : done in exchange for, ప్రతిచర్యగా చేయబడిన.

**qui-es'ence, qui–es'ency,** (క్విజెన్స్, క్విజన్సీ) *n.* 1) rest, నిశ్చలత, కదలకుండుట, నిశ్చేష్టత. 2) quietness, calmness, శాంతము, నెమ్మది. 3) absence of activity, ఎట్టి చర్యలేకపోవుట. 4) quiet state, ప్రశాంతస్థితి. 5) stillness, motionlessness, కదలిక లేకపోవుట.

**qui-es'cent,** (క్వియిజంట్) *a.* 1) not moving, నిశ్చలముగానున్న, కదలకయున్న. 2) quiet, శాంతముగానున్న. 3) quiet, inactive, still, motionless, ప్రశాంతమైన, మందమైన.

**qui'et** ★★★ (క్వయిట్), *a.* 1) still, చలనములేని. 2) making no sound; with little or no noise, silent, hushed, ఊరకయున్న, నిశ్శబ్దమైన. 3) calm, tranquil, నెమ్మదిగానున్న కలత లేని. 4) gentle, meek, తొందర చేయని, సాధువైన. 5) moving very little, still, calm, కొద్దిగా కదలుచున్న. 6) saying little, ఏమీ మాట్లాడని, చెప్పని. 7) peaceful, gentle, not offending others, ప్రశాంతమైన, మందమైన ఇతరులను బాధించని. 8) not showy or bright, ఆడంబర ప్రదర్శనలేని, ప్రకాశించని. 9) at rest, not busy, not active, ప్రశాంతమైన, విశ్రాంతిగా ఉన్న, చురుకుదనము లేని. –*n.* 10) rest, repose, నెమ్మది, శాంతము. –*vt.* 11) bring to rest, చల్లము నిలుపు. 12) allay, to make quiet, శాంతపరచు. –*vi.* 13) to become calm, నెమ్మదిపడు, ఉద్రేకమణగు.

**synonynms :** meek, calm, peaceful, modest

**antonyms :** disturbed, noisy, anxious, boisterous

**qui'etism,** (క్వయిటిజ్మ్) *n.* 1) peace, శమము, వైరాగ్యమతము. 2) apathy, తూష్ణీ భావము. 3) a form of religious mysticism requiring abandonment of the will, withdrawal from worldly interests, and passive meditation on God and divine things, వైరాగ్యము, నివృత్తి, సర్వసంగ పరిత్యాగము. 4) quietness of mind or life, మానసిక ప్రశాంతత లేక జీవనము.

**qui'etist,** (క్వయిటిస్ట్) *n.* a person who believes in or practices quietism, విరాగి.

**quiet-is'tic,** (క్వయిటిస్టిక్) *a.* of or having to do with quietists or quietism, వైరాగ్యమత సం.,

**qui'etly,** ★★★ (క్వయట్‌లీ) *adv.* 1) without motion, చలనము లేకుండ, కదలకుండ. 2) noiselessly, silently, ఊరక,నిశ్శబ్దముగా. 3) patiently, in a quiet manner, peacefully, calmly, నెమ్మదిగా.

**qui'etness, qui'etude,** (క్వయట్‌నెస్, క్వయట్యూడ్) *n.* 1) stillness, నిశ్చలత్వము. 2) calmness, peace, శాంతము, నెమ్మది.

**'quietus** (క్వైయిటస్) *n* : 1) final ending, పూర్తిగా అంతము చేయుట. 2) death, deathblow, మరణము అంతిమ దాడి.

**quiff** (క్విఫ్) *n* : a tuft of man's hair braided or combed up in the front, పురుషులలో ముందు భాగములోని జుత్తును ముఖంపైకి కొద్దిగా దువ్వుకొనుట, ఎగదువ్విన జుత్తు.

**quill,** (క్విల్) *n.* 1) a large, strong flight feather, feather of a bird, పక్షిఈక. 2) a pen made from a feather, వ్రాయు కలము. 3) the hollow stem of a feather, ఈక కలము. 4) anything made from the hollow stem of a feather, such as a pen, a toothpick, or an instrument used for plucking the strings of a musical instrument, ఈక యొక్క కాడతో చేసినది. 5) a stiff, sharp hair or spine like the end of a feather. A porcupine or hedgehog having quills on its back, నిగుడుకున్న జుట్టు. 6) a spool, bobbin, or spindle, దారంచుట్టే కండె వంటి లోహపరికరం. 7) a piece of cinnamon or cinchona bark curled up in the form of a tube, చుట్టగా గొట్టం వలె చుట్టిన దాల్చిన చెక్క. – *v.t.* 8) to pleat (as fabric or garments) into small, cylindrical folds resembling quills, ఒక దుస్తుపై వస్త్రమును మడిచి కుచ్చు వలె వచ్చునట్లు కుట్టు. –*v.i.* 9) to wind thread or yarn on a quill, ఈక మీద దారమును చుట్టు.

**quill** of a bird



**quill** of a procupine

**quill-driver,** (క్విల్‌డ్రైవర్) *n.* a writer or clerk (used contemptuously), వ్రాయువాడు.

**quill driving,** (క్విల్ డ్రైవింగ్) working with a pen, writing (used in a contemptuous way), కలముతో పనిచేయుట, వ్రాయుట.

**quilled,** (క్విల్డ్) *a.* 1) having quills, ఈకలు గల. 2) having the form of a quill, ఈక ఆకారములో గల.

**quillet,** (క్విలెట్) *n.* a nicety, subtlety, quibble, పైకి కనుపించని గుణము, అణగి ఉన్న ధర్మము.

**quill feather,** (క్విల్‌ఫెద(ర్)) one of the large feathers of the wing or tail of a bird, పక్షియొక్క రెక్క ఈక లేక తోకకుండు ఈక.

**quilling,** (క్విలింగ్) *n.* quilled strip of silk, lace, etc.; a fluted or pleated edging, ఒక పట్టు వస్త్రం లేక చీలికలుగా చీలిన లేసు.

**quillwork,** (క్విల్‌వర్క్) *n.* articles made with porcupine quills, ముళ్ళపంది ఈకలతో చేసిన వస్తువు.

**quillwort,** (క్విల్‌వర్ట్) *n.* any one of a group of grasslike pteridophytic plants with quill-like leaves, growing especially in or near water, గడ్డివంటి ఒక జాతి మొక్కలు.

**quilt,** (క్విల్ట్) *n.* 1) a cover for a bed, usually made of two pieces of cloth with a soft pad between, held in place by stitching, బొంత, పక్కమీద వేసుకొనే ఆచ్ఛాదన. –*v.i.* 2) to make quilts; do quilted work, బొంతలుకుట్టు. –*v.t.* 3) to stitch together with a soft lining, లోపల దూది పెట్టి కుట్టు. 4) to sew in lines or patterns, ఒక వరుసలలో లేక నమూనాలలో ఉండునట్లు కుట్టు. 5) to sew up between pieces of material, ఒక రకపు వస్తువుల మధ్య కుట్లు వేయు.

**quilter,** (క్విల్ట(ర్)) *n.* 1) a person who quilts, బొంతలు తయారుచేయువాడు. 2) a sewing-machine attachment for quilting fabrics, బొంతల వంటి కుట్టు చేయుటకు వీలైన కుట్టుమిషను.

**quim** (క్విమ్) *n* : the genital organ of a female, స్త్రీ జననాంగము.

**quina'rian,** (క్వినేరియన్) *a.* classified in sets of five, అయిదయిదుగా ఏర్పరచిన.

**quinary,** (క్వినరి) *n.* పంచకము. –*a.* 1) consisting of five, పంచరూపమైన. 2) having to do with the number five, అయిదు సంఖ్యకు సంబంధించిన. 3) based on the number five, అయిదు సంఖ్యపై ఆధారపడిన. 4) consisting of five (things or parts), 5 (భాగములు లేక వస్తువులు) కలిగి ఉన్న.

**quince,** (క్విన్స్) *n.* 1) a hard, yellowish, acid, pear-shaped fruit, used for preserves and jelly, సీమదానిమ్మ లేక బేదానా ఆను మందు గింజల చెట్టు. 2) any one of certain similar shrubs or trees grown for their blossoms, such as the Japanese quince, సీమదానిమ్మ చెట్టు, పూలమొక్కలుగా పెంచు ఒక జాతిచెట్టు.

**quin-deca'gon,** (క్విన్‌డెకాగన్) *n.* (Geometry) a plane figure with 15 angles and 15 sides, పంచదశభుజాకృతి.

**qui'nine** (క్వినీన్ లేక క్వైనైన్) *n.* 1) a bitter drug made from the bark of a cinchona tree, used especially in treating malaria and fevers and as a muscle relaxant. alkaloid, బారకుసత్తు, జ్వరమునకు మందైన బారక్కు అనబడు చెట్టు పట్టయొక్క సత్తు, క్వైనెను అను ఔషధము తయారగు మందు. 2) any one of various salts of quinine used as medicine, ఔషధముగా ఉపయోగింపబడు క్వైనెను యొక్క ఏదైనా లవణము.

**quinquagena'rian,** (క్విన్‌క్వాజనేరియన్) *n.* a person 50 years old or between 50 and 60, one who is bet. fifty & sixty years old, యాభై మొదలు, అరవై వత్సరముల వయస్సు గలవాడు.

**quinquages'ima,** (క్విన్‌క్వాజెసిమ) *n.* 1) a period of fifty days, యాభై దినముల కాలపరిమితి. 2) the Sunday before the beginning of lent; shrove Sunday, 'లెంట్' ఉపవాసములు 40 రోజులకు ముందు వచ్చు ఆదివారము.

**quin-quan'gular,** (క్విన్‌క్వాన్‌గ్యుల(ర్)) *a.* having five angles, అయిదు మూలలు గల.

**quin-quen'nial, (క్విన్‌క్వెనియల్)** *a.* 1) occurring every five years, happening once in 5 years, అయిదేండ్ల కొక మారు. 2) lasting for 5 years, అయిదేండ్లుండెడు. 3) of or for five years, అయిదు సంవత్సరములు లేక అయిదు సంవత్సరములకు చెందిన.

**quin-quen'nium, (క్విన్‌క్వెనియం)** *n.* a space of five years, అయిదేండ్లు, పంచవర్షము.

**quin'sy, (క్విన్సీ)** *n.* tonsillitis with pus, very sore throat with an abscess in the tonsils, peritonsillar abscess, గొంతులోపల వాపు కలిగెడు ఒక రోగము, అంగటి ముల్లు.

**quint, (క్వింట్)** *n.* 1) a quintuplet, ఒకే కాన్పులో పుట్టిన అయిదుగురిలో ఒకరు. 2) a set or sequence of five, such as in piquet, 5 యొక్క వరుస లేక 5 యొక్క సెట్టు. 3) (Music) a fifth, అయిదవ శ్రుతి.

**quintain, (క్వింటెయిన్)** *n.* 1) in the Middle Ages, a post set up as a mark to be tilted at, మధ్య యుగములలో యోధుని శిక్షణకు ఆకారముగా పాతిన స్తంభం. 2) the exercise of tilting as a target, ఒక స్తంభమును ఊపునట్టి శిక్షణ.

**quintal, (క్వింటాల్)** *n.* 1) a hundredweight. In the United States, a quintal equals 100 pounds, in Great Britain, 112 pounds, బరువునకు ఒక ప్రమాణము. 2) a unit of mass in the metric system equal to 100 kilograms, or 220.46 pounds avoirdupois, మెట్రిక్ పద్ధతిలో బరువునకు ఒక ప్రమాణము.

**quintan, (క్విన్‌టన్)** *a.* 1)recurring every fifth day by inclusive count, తనతోబాటు ప్రతి అయిదు రోజులకు ప్రయోగింపబడు. *n.* 2) a fever or ague with three days between attacks, 3 రోజుల వంతు ప్రకారము వచ్చు జ్వరము.

**quinte, (క్విన్‌టె)** *n.* the fifth in a series of eight standard positions used to teach fee fencing, కత్తి యుద్ధంలో ఎనిమిది ప్రామాణిక పద్ధతులలో ప్రతి అయిదవ స్థితి.

**quin-tes'sence, (క్విన్‌టెసెన్స్)** *n.* 1) the purest form of some quality; pure essence, essence or extract, సారము, నిగ్గు, సత్తు, ద్రావకము. 2) the purest part of a thing, శ్రేష్ఠభావము. 3) the most perfect example of something, ఒక విషయము యొక్క అత్యుత్తమ ఉదాహరణ. 4) (in medieval philosophy) the ether of Aristotle, a fifth element (added to earth, water, fire, and air) permeating all things and forming the substance of the heavenly bodies, మధ్య యుగాల తత్త్వశాస్త్రంలో అరిస్టాటిల్ చేర్చిన 'ఈథర్' .

**quintes-sen'tial, (క్విన్‌టెసెన్షియల్)** *a.* 1) purest, concentrated, సారమైన, శ్రేష్ఠమైన. 2) having the nature of a quintessence, of the purest or most perfect kind, అత్యంత స్వచ్ఛమైన, పరిపూర్ణ స్వభావము గల.

**quintessentialize, (క్విన్‌టెసెన్షియలైజ్)** *vt.* to make quintessential, reduce or refine to a quintessence, అతిస్వచ్ఛముగా మార్చు.

**quintessentially, (క్విన్‌టెసెన్షియల్లీ)** *a.* in a quintessential manner, స్వచ్ఛమైన విధముగా, పరిపూర్ణముగా.

**quintet, (క్విన్‌టెట్)** *n.* 1) a group of five singers or players performing together, (గాయక లేక వాద్య) పంచకము. 2) a piece of music for five voices or instruments, అయిదు వాయిద్యములకు లేక కంఠస్వరములకు సరిపోవు సంగీతము. 3) any group of five, set of five, అయిదు సంఖ్య గల సమూహము. 4) a men's basketball team, పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు.

**quintic, (క్విన్‌టిక్)** *a.* 1) of the fifth degree, గణిత సమీకరణము లేక సమాసములో అయిదవ ఘాతము వరకు గలది. – *n.* 2) a quantity, equation, or function, of the fifth degree, అయిదవ ఘాతమునకు చెందిన, గల.

**quintile, (క్విన్‌టైల్)** *n.* 1) one of the points or marks dividing a frequency distribution into five parts, each having the same frequency, ఒకే పౌనఃపున్యము కలిగి అయిదు భాగముల గల పౌనఃపున్యము గల వానిలో ఒకటి. 2) any one of the five parts thus formed, ఇట్లు ఏర్పడిన అయిదు భాగములలో ఒకటి. 3) (Astrology) the aspect of two heavenly bodies when their longitudes differ by 72 degrees, రేఖాంశములు 72 డిగ్రీల భేదముగల రెండు గ్రహముల స్థితి. –*a.* 4)of or having to do with quintiles, being a quintile, అయిదు భాగములకు సంబంధించిన.

**quin'til'lion, (క్విన్‌టిలియన్)** *n.* 1) (in Great Britain and Germany) 1 followed by 30 zeros, సాగరము, ఒకటియు ముప్పది సున్నలు గల సంఖ్య. 2) (in the U.S., Canada, and France) 1 followed by 18 zeros, 1 తరువాత 18 సున్నాలు గల సంఖ్య.

**quintillionth, (క్విన్‌టిలియన్త్)** *a.* 1) last in a series of a quintillion, సాగరము అను సంఖ్యలో చివరిదిగా ఉన్న. – *n.* 2) the last in a series of a quintillion, సాగరము అను సంఖ్యలో చివరిది. 3)one of a quintillion equal parts, సాగరము అను సంఖ్యకు సమానమైన విభాగములు గల వానిలో ఒకటి.

**quintroon, (క్విన్‌ట్రూన్)** *n.* a person having one sixteenth Negro ancestry, 16వ వంతు నీగ్రోజాతి వారసత్వము గల వ్యక్తి.

**quin-tuple, (క్విన్‌టపుల్)** *a.* 1) consisting of five parts, fivefold, అయిదంతలైన, అయిదు చేత గుణింపబడిన. 2) five times, five times as great, అయిదు రెట్లు, అయిదు రెట్లు తక్కువ. – *n.* 3) a number or amount five times as great as another, ఒక సంఖ్య కంటే అయిదురెట్లు పెద్దదైన వేరొక సంఖ్య. – *v.t.,*

*v.i.* 4) to make or become five times as great or as numerous, ఒక సంఖ్య కంటే వేరొక సంఖ్యను అయిదు రెట్లు పెద్దది చేయు.

**quintuplet,** (క్విన్‌ట్యూప్లెట్) *n.* 1) one of five children born at the same time of the same mother, పంచ కవలలు. 2) any group or combination of five, set of five, అయిదుల జట్టు, అయిదుగురున్న దళము.

**quintuplicate,** (క్విన్‌టూప్లికేట్) *a.* 1) fivefold, quintuple, అయిదు రెట్లు, అయిదవది. – *v.t.* 2) to make five fold, quintuple, అయిదురెట్లు పెంచు. –*n.* 3) one of five things, especially five copies of a document, exactly alike, అన్నీ ఒకేరకముగా ఉన్న అయిదు ప్రతుల పత్రములలో ఒకటి.

**quinze,** (క్విన్జ్) *n.* 1) a card game, చీట్లాట, పేకాట. 2) a card game somewhat similar to twenty-one, in which the object is to score fifteen, or as near as possible to that number, without exceeding it, పదిహేను లేక అంతకంటే తక్కువ పాయింట్లు అంతకంటే ఎక్కువ కాకుండా సాధించవలసిన ఒక రకపు పేకాట.

**quip,** (క్విప్) *n.* 1) a clever or witty saying, ఎగతాళి మాట, ఎత్తిపొడుపు మాట. 2) a sharp, cutting remark, నిశితమైన ఖండన వ్యాఖ్య. 3) something odd or strange, విచిత్రమైన లేక విరసమైన. – *vi.* 4) taunt, to make quips, పరిహాసము చేయు. – *v.t.* 5) to sneer at, తృణీకారంతో ఎగాదిగా చూచు.

**quippish,** (క్విపిష్) *a.* 1) clever, witty, తెలివైన, హాస్యస్ఫోరకమైన. 2) sarcastic, cutting, వ్యంగ్యం, ఖండించు.

**quipster,** (క్విప్‌స్ట(ర్)) *n.* a person who often makes quips, తరచుగా హాస్యస్ఫోరకమైన వ్యంగ్య వ్యాఖ్యలు చేసే వ్యక్తి.

**quire,** (క్వయిర్) *n.* 1) twenty–four sheets of paper, ఇరువది నాలుగు కాగితముల దొంతి, దస్తా. 2) 24 or 25 sheets of paper of the same size and quality, ఒకే పరిమాణము, ఆకారము గల 24 లేక 25 కాగితములు. 3) (book binding) a set of four sheets folded to make eight leaves, నాలుగు కాగితాలను మడిచి 8 పేజీలు చేయు. 4) to make eight leaves, 8 పేజీలు చేయు. 5) any similar set of sheets in proper order, but before binding, బైండింగు చేయటానికి ముందు బొత్తుగా ఉంచిన కాగితాల బొత్తు.

**quirinal,** (క్విరినల్) *n.* 1) one of the seven hills upon which Rome was built, రోమ్ నగరం నిర్మింపబడిన ఏడు కొండలలో ఒకటి. 2) a palace built there, formerly the royal palace, now the official residence of the president of Italy, ఆ కొండలపై నిర్మింపబడిన ప్రాచీన రాజు సౌధములలో ఒకటి. 3) the Italian government, as distinguished from the Vatican (representing the papacy), పోప్ అధికార పాలనకంటే వేరైన ఇటలీ ప్రభుత్వము. – *a.*4) of or having to do with the Quirinal hill, the palace on it, or the Italian government, క్విరినల్ కొండకు సంబంధించిన, ఇటలీ ప్రభుత్వమునకు సంబధించిన, ఇటలీ ప్రభుత్వమునకు సంబంధించిన. 5) of, relating to, or like Quirinus, క్విరినస్ వంటి.

**quirinus,** (క్విరినస్) *n.* (Roman Mythology) a god of war. Romulus was identified with him in early mythology. Later, Quirinus was viewed as the son of Mars, రోమన్ పురాణాల ప్రకారం యుద్ధ దేవుడు.

**quirites,** (క్విరైట్స్) *n.* the citizens of ancient Rome considered in their civil capacity, ప్రాచీన రోమ్ నగర పౌరులు.

**quirk,** (క్వ(ర్)క్) *n.* 1) a clever or witty saying, quip, రెండర్థములుగా చెప్పి తప్పించుకొనుట, తెలివైన లేక హాస్యయుతమైన మాటలు. 2) a peculiar way of acting, ఒక విచిత్ర నటనాపద్ధతి. 3) the action of quibbling, equivocation, విచిత్ర నటన. 4) a sudden twist or turn, ఒక్కసారి వచ్చిన మలుపు లేక మార్పు. 5) a flourish in writing, వ్రాతలో అభివృద్ధి. 6) a sudden turn or flourish in a musical air, అకస్మాత్తుగా సంగీతములో కలిగిన మార్పు. – *a.* 5) having a quirk, quirked, హాస్య ప్రసంగము గల. – *v.t.*– *v.i.* 6) to move with sudden twists or turns, అకస్మాత్తు మార్పులు చేర్పులలో మెలగు.

**quirked,** (క్వ(ర్)క్డ్) *a.* formed with a quirk or channel, అకస్మాత్తు మార్పు వలన కలిగిన.

**quirkily,** (క్వ(ర్)కిలీ) *a.* in a quirky manner, ప్రత్యేకంగా, హాస్యంగా.

**quirkiness,** (క్వ(ర్)కినెస్) *n.* the state or quality of being quirky, ప్రత్యేక హాస్యయుత ప్రవర్తన.

**quirkish,** (క్వ(ర్)కిష్) *a.* having the character of a quirk; full of quirks, quibbles, or artful evasions, హాస్య ప్రసంగాలు మాటలు గల.

**quirky,** (క్వ(ర్)కి) *a.* full of quirks, twists, or shifts, పూర్తిగా హాస్య ప్రసంగాలు గల, మలుపులు గల.

**quirly,** (క్వ(ర్)లి) *n.* a handrolled cigarette, చేతిలో చుట్టి చేయబడిన పొగచుట్ట.

**quirt,** (క్వ(ర్)ట్) *n,* 1) a riding whip with a short, stout handle and a lash of braided leather, చెర్నాకోల, చెలకోల. – *v.t.* 2) to strike with a quirt, చెర్నాకోలతో కొట్టు.

**quisling,** (క్విజ్‌లింగ్) *n.* 1) a person who treacherously helps to prepare the way for enemy occupation of his own country, traitor, దేశద్రోహి, విరోధికి ఆక్రమించుకోటానికి స్వదేశంలో నిరభ్యంతర దారి ఏర్పరచువాడు,

**quit,** ★ **(క్విట్)** *vt.* 1) leave, give up, to stop, విడిచిపెట్టు. 2) discontinue, మానివేయు. 2) discharge, చెల్లించు, తీర్చు. 3) to go away from, leave, నేరవేర్చు, వదలివేయు, విడుచు. 4) to give up, let go, వదలి వేయు, త్యజించు. 5) to pay back, pay off (a debt), తిరిగి చెల్లించి, తీర్చివేయు. 6) to free, clear, rid, (తొలగించు, పారద్రోలు. 7) to behave or conduct (oneself), acquit, విడుదలచేయు. – *n.* 8) any one of various small perching birds especially of the West Indies, such as the banana quit, వెస్ట్ఇండీస్‌కు చెందిన ఒక జాతి పక్షి. 9) the act of leaving a position, job, or assignment; a quitting, ఒక స్థితిని, స్థానాన్ని ఉద్యోగాన్ని వదలివేయు. – *v.i.* 10) to stop working, పనిచేయుట ఆపివేయు. 11) to leave, వదలివేయు. 12) to leave a position, job or assignment, resign, రాజీనామా చేయు. –*a.* 13) free, clear, rid, స్వేచ్ఛగా, స్పష్టమైన పారద్రోలు.

**synonyms :** leave, withdraw, abandon, discontinue

**antonyms :** preserve, remain, persist, endure

**quitch,** *n,* **quitch grass, (క్విచ్, క్విచ్‌గ్రాస్)** couch grass, a kind of spreading grass that is a common weed in gardens, ఒక రకమైన ప్రత్యేక గరిక.

**quit'claim', (క్విట్‌క్లెయిమ్)** *n.* 1) a deed of release, విడుదల పత్రము. 2) the act of giving up a claim or right of action, ఒక హక్కును లేక చర్య తీసుకొనే హక్కును వదలివేయు.

**quite** ★★★ **(క్వైట్),** *adv.* 1) totally, completely, wholly, entirely, బొత్తిగా, పూర్తిగా, నిశ్శేషముగా. 2) actually, really, truly, positively, నిజముగా, యదార్థముగా. 3) very, rather, somewhat, to a considerable extent or degree, ఎలాగైనా, దాదాపుగా పరిగణించదగినంత. 4) absolutely; definitely (as an answer to a question or remark), ఖచ్చితంగా తప్పిన.

**quit-rent', (క్విట్‌రెన్ట్)** *n.* a fixed rent paid in money, instead of services rendered under a feudal system, నేలపన్ను.

**quit-tance, (క్విటన్స్)** *n.* 1) a release from debt or obligation, అప్పు నుండి విడుదల, చెల్లు. 2) the paper certifying this, receipt, అప్పుతీర్చినట్లు ఇచ్చెడి ధృవీకరణ పత్రం. 3) the act of getting back at somebody, repayment, reprisal, తిరిగి చెల్లింపు.

**quitter, (క్విట(ర్))** *n.* 1) a person who shirks or gives up too easily, చాలా తేలికగా మానివేసే, సందేహించే వ్యక్తి. 2) a person who gives up too easily, coward, పిరికివాడు, తేలికగా వదులుకొనేవాడు.

**quittor, (క్విట(ర్))** *n.* an infectious disease that affects the feet of horses and donkeys causing inflammation, గుఱ్ఱపు కాలిపై సెలపుండు.

**quiv'er, (క్వివ(ర్))** *n.* 1) a case for arrows, అమ్ములపొది, తూణీరము. 2) the supply of arrows in such a case, 3) an act of quivering, tremble, వణకుట, చలించుట. అమ్ములపొదిలో బాణములను కూర్చు. –*vi.* 4) shake tremble, to shake with a slight but rapid motion, shiver, tremble, వణుకు, కంపించు, చలించు. – *v.t.* 5) to cause to quiver, వణికిపోవునట్లు చేయు.

**quivered, (క్వివర్డ్)** *a.* 1) furnished with a quiver, అమ్ములపొది సమకూర్చు. 2) held in a quiver, అమ్ములపొదిలో పెట్టిన.

**quiverful, (క్వివర్‌ఫుల్)** *n.* 1) as much or as many as a quiver can hold, అమ్ములపొదిలో పట్టినన్ని. 2) a sizable number or quantity, గణింపదగినంత పొడవు సంఖ్య గల.

**quivery, (క్వివరి)** *a.* shivery, tremulous, వణకెడి, కదలెడు.

**quivive, (క్వైవ్)** Fr. who goes there?, ఎవరక్కడ పోవువారు?

**quix-ot'ic, (క్విక్సోటిక్)** *a.* 1) romantic, విపరీతములైన సాహస ప్రయత్నములు చేసెడు. 2) resembling Don Quixote, extravagantly chivalrous or romantic, డాన్ క్విక్జోట్ వంటి. 3) visionary, not practical, ఊహాజీవి, ప్రయోగాత్మకతను గురించి ఆలోచించనివాడు.

> **NOTE :** The word *quixotic* is derived from the name of a romantic hero of a ro mantic novel THE ADVENTURES OF DON QUIXOTE by Carvantes. Don Quixote's name has become proverbial for extravagantly romantic people who pretend to be heroes. The so called ad ventures are nothing but misadventures. He tries to fight with a "wind mill". He tries to frighten a lion in the cage etc.,

**quix'otism, quixotry, (క్విక్సోటిజమ్, క్విక్సోట్రి)** *n.* quixotic character or behavior, విపరీత సాహస ప్రయత్నములు.

**quiz,** ★ **(క్విజ్)** *n.* 1) riddle, enigma, విడికథ. 2) a short, informal test, చిన్న తెలియని పరీక్ష. 3) an act of quizzing or questioning, ప్రశ్నించుట. 4) a person who makes fun of others, ఇతరులను ఎకసక్కెము చేయువాడు. 5) an odd or eccentric person, విపరీత ప్రవర్తన గలవాడు. –*vt.* 6) to make fun of, mock, వెక్కిరించు. 7) to give a short, informal test to; test the knowledge of, చెప్పకుండానే పరీక్ష నిర్వహించు. 8) to examine informally by questions, question, interrogate, తెలియని ప్రశ్నల ద్వారా పరీక్షించు.

**quizzer, (క్విజర్)** *n.* a person who quizzes, ప్రశ్నించు వ్యక్తి.

**quizzical, (క్విజికల్)** *a.* 1) that suggests making fun of others, teasing, ఇతరులను ఎగతాళి చేసేటట్లు ఉండే . 2) questioning, baffled, ప్రశ్నించేయు, భంగపడిన. 3) odd, queer, comical, వింతైన, విచిత్రమైన, హాస్యస్ఫోరకమైన.

**quod, (క్వోడ్)** *n.* 1) prison, కారాగృహము. *vt.* 2) to keep somebody in prison on the charge of theft, murder or some other thing, ఖైదుచేయు.

**quod'libet,** **(క్వోడ్‌లిబెట్)** *n.* a scholastic argumentation upon a subject chosen at will, but almost always theological, సూక్ష్మప్రశ్న–విచారము.

**quoif, quoif'fure,** **(క్వోయిఫ్, క్వోయిఫ్యూర్)** *n.* a kind of hat, ఒక విధమైన టోపీ.

**quoin,** **(క్వోయిన్)** *n.* 1) (printing) a short edge used to lock up a form, కదలకుండ చేయుటకు పెట్టెడు కర్ర మొ.వాని ముక్క. 2) an outside angle or corner of a wall or building, ఒక గోడ యొక్క లేక భవనం యొక్క గోడ మూల. 3) a stone forming an outside angle of a wall, cornerstone, మూలరాయి.

**quoit,** **(కోయిట్)** *n.* 1) a heavy, flattish, iron or rope ring thrown to encircle a peg stuck in the ground or to come as close to it as possible, ఒకవిధమైన ఆటయందలి ఇనుపచక్రము. – *v.t.* 2) to toss like a quoit, క్వాయిటి వలె పైకి ఎగుర వేయు.

**quoiter,** **(కొయిట(ర్))** *n.* a person who plays at quoits, a quoit thrower, గిర్రున తిరుగునట్లు ఎగురవేయు వ్యక్తి.

**quoits,** **(కొయిట్స్)** *n.* a game in which players attempt to throw rings over or near a small post, పాతిన చిన్న గుంజలపై పడునట్లు కంకణముల వంటి వానిని విసరు క్రీడ.

**quokka,** **(కొక)** *n.* a wallaby with a short tail, found in Western Australia, ఆస్ట్రేలియాలో ఉండు చిన్న కంగారూ వంటి ఒక జంతువు.

**quomodo,** **(క్వొమొడో)** *n.* the manner, way, or means, విధానం, పద్ధతి లేక ఆకరాలు.

**quon'dam,** **(క్వొన్‌డ్యామ్)** *a.* former, of an earlier time; belonging to the previous days or years or times, మునుపటి, పూర్వపు, ముందుండిన.

**quorate,** **(క్వొరేట్)** *a.* used to describe a meeting attending by atleast the minimum number of members that the rules state or needed in order for business to be conducted, సభకు తగిన సభ్యుల సంఖ్యాబలం గల.

**quo'rum,** **(కోరమ్)** *n.* the necessary number of members that must be present, సభయందు హాజరు కావలసిన సభ్యుల సంఖ్య.

**quo'ta,** **(కోట)** *n.* 1) share, వంతు. 2) the share of a total due from or to a particular district, state, or person, ఒక ప్రాంతం నుంచి మొత్తంలో ఉండవలసిన వారి సంఖ్య. 3) a set number, amount, or portion, కొంత జట్టు, సంఖ్య లేక భాగం. 4) the number of immigrants of any specific nationality who are legally allowed to enter the United States in any year, ఏ సంవత్సరంలోనైనా అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ప్రవేశించతగిన విదేశీయుల భాగము. – *v.t.* 5) to assign or divide in shares, allot, భాగములుగా విభజించు, పంచు.

**quot'able,** **(కోటబల్)** *a.* 1) citable, that can be quoted, ఉదాహరణముగా జెప్పదగిన. 2) that can be quoted with propriety, అధికారికముగా చెప్పదగిన.

**quo-ta'tion,** ★ **(కొటేషన్)** *n.* 1) the words or passages the act of quoting, practice of citing, quoted or cited, ఒక గ్రంథమునుండి యెత్తి వ్రాయబడినది, అనువాదము, అనుకరణము. 2) citing, ఉదాహరణముగా చెప్పుట. 3) quoting a price, ధర తెలియ జేయుట. 4) the price quoted, తెలియజేయబడిన ధర. 5) current price, బజారు ధర. 6) somebody's words repeated exactly by another person, ఒక వ్యక్తిచేత ఇంకొక వ్యక్తియొక్క మాటలను యధాతథముగా పేర్కొనుట. 7) the price stated, నిర్ణయింపబడిన ధరను తెలుపు.

**quotation mark,** **(కొటేషన్ మార్క్)** one of a pair of marks used to indicate the beginning and end of a quotation, ఒకరి వాక్యములను ఉద్ధరించినప్పుడు ప్రత్యేకముగా సూచించు ఇట్టి ("...") గుర్తులు.

**quote,** ★★★ **(కోట్)** *vt.* 1) cite, repeat by way of illustration, దృష్టాంతముగా, చెప్పు. 2) mention as a price, ధర చెప్పు. 3) quote the prevailing price, బజారుధర చెప్పు. 4) to repeat the exact words of, give words or passages from, ఉద్ధరించు.

**quoth,** **(కోత్)** *vt.* said, spoke, uttered, said, when used with direct speech, అంటిని, అనెను.

**quotha,** **(కోతా)** *interj.* used ironically or sarcastically or surprisingly used after quoting another person's talk, వ్యంగ్యము, ఆశ్చర్యము, చిరాకును తెలుపుచు ఒక వ్యక్తి మాట్లాడిన మాటలను యథాతథముగా చెప్పుటకు వాడు పదము.

**quo'tid'ian,** **(కొటీడియన్)** *n.* 1) a fever especially malaria in which attacks of the illness recur daily; a fever or ague that occurs daily, ప్రతి దినము వచ్చెడు జ్వరము. – *a.* 2) recovering or flaring up every day, ప్రతిరోజూ కనిపించెడి లేక వచ్చెడి. 3) of the most ordinary every day kind, అతి సాధారణమైన. 4) done or experienced on a daily basis, ప్రతిరోజు జరుగు.

**quo'tient,** **(కోషంట్)** *n.* 1) the result obtained by division, భాగింపగా వచ్చు సంఖ్య, భాగహార లబ్ధము. 2) the number that results from the division of one number by another; a number obtained by dividing one number by another, భాగఫలము. 3) a ratio of two numbers or quantities, నిష్పత్తి. 4) a scale or a point on a scale indicating the amount, degree or level of something, గుణాత్మక పరిమాణము.

**quo'tum,** **(క్వోటమ్)** *n.* part, వంతు.

**quo'warran'to,** **(కొవారంటో)** *n.* 1) to be asked to prove one's right to the title of a particular office or estate by means of evidence, ఒకరికి గల స్వత్వములను (హక్కులను) రుజువు చేయవలసినదని కోరుట. 2) a document issued by the court of law formally requiring somebody to stay by what authority he or she has acted or as held a position, న్యాయస్థానము చేత ఒకని హక్కును గురించి ప్రశ్నించుచు జారీ చేయబడిన పత్రము.

**quran,** **(కురాన్)** *n.* the sacred book of the Moslems having 114 chapters, మహమ్మదీయుల వేదగ్రంథము.

**R,** **(ఆర్)** *n.* the 18th letter of the English alphabet; పదునెనిమిదవ అక్షరం, డాక్టర్లు రోగులకు మందుచీట్లు వ్రాసి యిచ్చునప్పుడు ఈ అక్షరంతో ప్రారంభింతురు. దీని అర్థమేమనగా, "ఔ – అను ఔషధ పోషకుని యొక్క ఆధిపత్యమున ఈ దిగువ ఉదహరించిన ఓషధులను సేవింపుము". The three 'R's = the basic skills or reading, writing and arithmetic. ప్రాథమిక నైపుణ్యములైన చదువుట, వ్రాయుట, ప్రాథమిక గణితం అనునవి,

**rab'bet,** **(రాబెట్)** *n.* 1) a cut, groove, or slot made on the edge or surface of a board or the like, to receive the end or edge of another piece of wood shaped to fit it, ఒకదానితో మరియొకటి అతుకుటకు ఉపయోగించు మరియొక పలక, అంచున కోయు కోత. 2) a joint so made, చివర కోతకోసి పలకను అతుకు వేయుట. –*vt.* 3) to cut or form a rabbet in, అతుకు వేయుట. 4) to join with a rabbet, వేరొక పలకతో అతుకువేయు. – *vi.* to form a joint or bring pieces together with a rabbet, అతుకు వేసి రెండు ముక్కలను అతుకు ద్వారా చేర్చుట.

**rab'bi, rab'bin,** **(రబి, రాబిన్)** *n.* 1) a teacher of the Jewish religion, leader of a Jewish congregation, Jewish clergyman, యూదియా దేశస్థుల గురువు. 2) a Jewish title for a doctor or expounder of the law, యూదు మతస్తుల చట్టములలో నిష్ణాతులకిచ్చు బిరుదు.

**rabbinate,** **(రబినేట్)** *n.* 1) the post or term of office of a rabbi, యూదుల మతనాయకుని స్థానం. 2) rabbis considered as a group, రబ్బీల (యూదు మత నాయకుల జట్టు) సామూహికదళం.

**rab'bit,** **(రా'బిట్)** ★★ *n.* 1) a burrowing animal with soft fur, a short, fluffy tail, long hind legs, and long ears, సీమకుందేలు. 2) the fur of a rabbit or hare, కుందేలు, బొచ్చుగల చర్మం. 3) a mechanical lure often shaped like a rabbit, used in dog races, కుందేలు ఆకారంలో చేసి కుక్కల పందెములలో వాడు ఎర. 4) a pacesetter in a race, పరుగు పందెములో ముందుండువాడు. 5) a player in golf, chess, etc., who must participate in preliminary rounds to qualify for each event in a tournament, గోల్ఫ్, చదరంగం పందెములలో ప్రతివరుస ఆటలలోను భాగం తీసుకొనవలసిన ఆటగాడు. 6) (British) a poor tennis player or cricket batsman, క్రికెట్, టెన్నిస్‌లలో తక్కువ నైపుణ్యం గలవాడు. –*vi.* 7) to hunt or catch rabbits, కుందేళ్ళను వేటాడు లేక పట్టుకొను.

**rabbit ball,** **(రా'బిట్ బాల్)** a very lively or bouncy baseball, ఆసక్తికరమైన బేస్‌బాల్ ఆట.

**rabbit brush or bush,** **(రా'బిట్ బ్రష్)** a desert plant of the aster family, common in western North America, ఉత్తర అమెరికాలో గల ఒక జాతి ఎడారిమొక్క.

**rabbit ears,** **(రా'బిట్ ఇయర్‌జ్)** 1) too much attention by an umpire, referee, or player to the reactions or attitudes of the spectators at a sporting event, క్రీడా పందెములలో ప్రేక్షకులు చూపు భావములు, దృక్పథాల గురించి ఎక్కువగా స్పందించు మధ్యవర్తి (అంపైర్). 2) the umpire, referee, or player at a sporting event characterized by this, ప్రేక్షకుల అభిప్రాయాలకు ఎక్కువగా స్పందించు క్రీడామధ్యవర్తి.

**rabbit fever,** **(రా'బిట్ ఫీవర్)** a disease of rodents and some other animals, communicable to people and transmitted chiefly by insects, tularaemia, ఎలుకల జాతి జంతువులకు వచ్చే అంటు రోగము ఇది మనుష్యులకు ప్రాకే అంటు రోగం.

**rabbitfish,** **(రా'బిట్ ఫిష్)** *n.* 1) a chimaera or ratfish of the Atlantic Ocean, అట్లాంటిక్ మహాసముద్రంలో ఉండే ఒక జాతి చేప. 2) an inedible, plant-eating fish of the Indian and Pacific oceans having a rabbitlike mouth and rounded nose, తినటానికి పనికిరాని, హిందుమహా సముద్రం పసిఫిక్ మహాసముద్రాలలో కుందేలు వంటి మూతి, గుండ్రని ముక్కుగల చేప.

**rabbit food,** **(రా'బిట్ ఫుడ్)** green salads or raw vegetables, పచ్చి కూరగాయలు, ఆకు కూరలు.

**rabbit punch,** **(రా'బిట్ పంచ్)** a sharp blow on the back of the neck, at or near the base of the skull, ముచ్చిలిగుంత మెడవెనుక ఉండే సన్నని గుంటవంటి భాగం.

**rabbitry,** **(రా'బిట్రి)** *n.* 1) a place where rabbits are kept, కుందేళ్ళు ఉంచే ప్రాంతం. 2) a collection of rabbits, వివిధ రకాల కుందేళ్ళ సేకరణ.

**rabbit's foot,** **(రా'బిట్స్ ఫుట్)** 1) the hind foot of a rabbit or hare, kept as a token of good luck, కుందేలు వెనుకకాలు ఇది అదృష్టానికి గుర్తుగా ఉంచుకొనబడును. 2) a common species of clover, ఒక జాతి మూడు ఆకుల దళము గల మొక్క.

**rabbitwood,** **(రా'బిట్ ఉడ్)** *n.* a parasitic North American shrub related to the sandalwood, with oblong leaves, greenish-white flowers, and drupaceous fruit; buffalo nut, ఒక జాతి పరాన్నభుక్కు గుల్మవృక్షం. ఇది గంధపు చెట్టుజాతికి చెందినది.

**rab'ble,** (రా'బల్) *n.* 1) a noisy and unruly crowd of people, అల్లరిమూక. 2) mob, a disorderly crowd, నీచజనం. -*vt.* 3) to attack (a person or his property) as a rabble does, mob, అల్లరి మూకవలె ఒక వ్యక్తిని లేక అతని ఆస్తిపై బడి ధ్వంసంచేయు.

**rabi,** (రబి) *n.* the spring crop, sown in autumn, వసంతకాలపు ధాన్యం.

**rab'id,** (రా'బిడ్) *a.* 1) infected with rabies, వెర్రి, పిచ్చిపట్టిన. 2) mad,unreasonably extreme, fanatical. violent, పిచ్చిరేగిన. 3) furious, raging, రెచ్చిపోయెడు గుణాలుగల. 4) having rabies, mad, కుక్క వెర్రెక్కిన, పిచ్చివానిగా మారిన. 5) of rabies, కుక్కవెర్రికి సంబంధించిన.

**rabidity,** (రా'బిడిటి) *n.* unreasonably extreme, fanatical, violent, పిచ్చియెక్కుట.

**rabidness,** (రా'బిడ్నెస్) *n.* serious disease of the nervous system, కుక్క కాటువలన కలుగు వెర్రితనం, పిచ్చి.

**ra'bies,** (రా'బిస్) *n.* 1) canine madness, కుక్క వెర్రి. 2) a virus disease that attacks the central nervous system of warm-blooded animals, causing mental disturbance, muscular spasms, and paralysis, hydrophobia. It is transmitted by the bite of a rabid animal, such as a mad dog or fox, వెర్రికుక్క కాటు వలన కలుగురోగం.

**race,** ★★ (రేస్) *n.* 1) tribe, వంశం, జాతి, కులం. 2) offspring, సంతతి. 3) a peculiar or characteristic flavour or taste, స్వభావమైన రుచి. 3) movement, గమనం, చలనం. 4) any contest of speed, as in running, driving, riding, or sailing, a contest for speed in running etc., పందెమునకు పరుగెత్తుట, మొ. ది. 5) any contest that suggests a race, పందెం, పోటీ. 6) onward movement, course, ముందుకు కదలుట. 7) a strong or fast current of water, బాగా వేగంగా కదలుతున్న నీటి ప్రవాహము. 8) the channel of a stream, ప్రవాహపు కాలువ. 9) a channel leading water to or from a place where its energy is utilized, ప్రవాహం నుంచి వచ్చు కాలువ నీటిని దానిశక్తి ఉపయోగించు కొను ప్రదేశమునకు చేర్చుట. 10) a track, groove, or the like, for a sliding or rolling part of a machine, such as a channel for ball bearings, ఒకగాడి, దొర్లుటకు వీలైన యంత్రం యొక్క ఖాళీభాగం బాల్‌బేరింగులు ఉంచుటకు వీలైన ఖాళీ. 11) the current of air driven back by a propeller of an aircraft, విమానంలో ప్రొపెల్లర్ వలన వెనుకకు వచ్చు గాలిప్రవాహం. 12) the act of running, run, పరుగెత్తుట, పారిపోవుట. –*vi.* 13) to run to see who will win; engage in a contest of speed, ఎవరు గెలుస్తారో చూడాలనుకొని పరుగెత్తు. 14) to run, move, or go swiftly, వేగంగా పరుగెత్తు. 15) (of a motor, wheel, propeller, or the like) to run faster than necessary when load or resistance is lessened or when the transmission is not engaged, తిరిగెడువాని పైగల ఒత్తిడిని తగ్గించగా అవసరమైన దానికంటె ఎక్కువ వేగంగా తిరుగు. – *vt.* 16) to try to beat in a contest of speed; run a race with, తిరిగెడువాని పైగల ఒత్తిడిని తగ్గించగా అవసరమైన దానికంటె ఎక్కువ వేగంగా తిరుగు. 17) to cause to run in a race, వేగముగా పరుగెత్తించు. 18) to cause to run, move, or go swiftly, పరుగెత్తు, చలించు లేక మెత్తగా పోవునట్లు చేయు. 19) to make go faster than necessary; cause (a motor, wheel, propeller, or the like) to run too fast with reduced load or when the transmission is not engaged, వేగవంతంగా పోవునట్లు చేయు.

**race-course,** (రేస్‌కోర్స్) *n.*1) the ground or track on which a race is run, పందెపు నేల. 2) ground laid out for racing; race track, పందెపుబాట.

**race'-gin'ger,** (రేస్‌జింజర్) *n.* a kind of root stock of ginger, దుంప అల్లం.

**race-ground ,** (రేస్‌గ్రౌండ్) *n.* ground appropriated to races, పందెపు భూమి.

**race'-hatred,** (రేస్‌హేట్రిడ్) *n.* the enmity between two races or nations exposing their hatred for the other race, జాతిద్వేషం.

**race-horse,** (రేస్‌హార్స్) *n.* a horse bred or kept for running races, racer, పందెపు గుర్రం.

**raceme,** (రాసీమ్) *n.* 1) a bunch, an indefinite formation in which stalked flowers are borne in acropetal succession; గెల, పువ్వులగుత్తిగల రెమ్మ, 2) a flower cluster in which the flowers are borne on short stalks along a long main stem; గెల, రెమ్మ.

**rac'emose, rac'emous,** (రేస్‌మేజ్, రేస్‌మస్) *a.* 1) in the form of a raceme, characteristic of racemes, ద్రాక్ష పండ్ల గుత్తివంటి, పూవుగుత్తులు గల. 2) arranged in racemes, రెమ్మలుగా ఏర్పడిన.

**ra'cer,** (రేస(ర్)) *n.*1) a person, animal, boat, automobile, airplane, or bicycle that takes part in races, పందెమునకు పరుగెత్తువాడు లేక పరుగెత్తు గుర్రం, పడవ మొ॥నవి. 2) any one of various harmless North American snakes that are able to move very rapidly, such as the blacksnake and the blue racer, చాలా త్వరగా కదలెడి హానికరంకాని, ఉత్తర అమెరికా ఖండపు పాములు.

**rachifo'rm,** (రేకిఫోమ్) *a.* in the shape of spine, వెన్నెముక ఆకారంగల.

**ra'chis,** **(రేకిస్)** *n.* 1) a stem, such as those of grasses, a stalk, as of a pinnately compound leaf or frond, పుష్పగుచ్ఛకాండం, వెన్నెముక, కశేరుక, తొడిమ, కాడ. 2) the shaft of a feather, ఈకయొక్క మధ్యఉండు ఈనె. 3) the spinal column, వెన్నుపాము.

**rachitis,** **(రేచిటిస్)** *n.* 1) the disease rickets, బాలాస్థిరోగం. 2) a disease of childhood, caused by lack of vitamin D, బాలగ్రహం.

**ra'cial,** ★★ **(రేషియల్)** *a.*1) pert. to a race or family of men, జాతి సం. 2) existing or taking place between different races, జాతులమధ్య జరుగుచున్న లేక ఉన్న. 3) having to do with a race of persons, animals, or plants, characteristic of a race, మొక్కలకు, జంతువులకు, ఒకజాతి వ్యక్తులకు సంబంధించిన. 4) of or involving races, జాతులకు చెందిన, సంబంధించిన.

**racialism,** **(రేషియలిజ్మ్)** *n.* 1) the attitude that skin, colour distinguish the people interms of positive attributes but not in terms of the negative attributes of worth or value of a race, జాతివివక్ష, వివిధ జాతుల భేదం. 2) Racism, hatred, rivalry or bad feeling between races, జాతివైరం. 3) belief in the inherent superiority of some races over others, కొన్ని జాతులు మిగిలినవాని కంటె గొప్ప వనెడు భావన.

**raciness,** **(రేసినిస్)** *n.* 1) piquant flavour, pungency, రుచి, కారం. 2) the quality or condition of being racy, కారంగా లేక ఘాటుగా ఉండు గుణం. 3) vigor, తొణికిసలాడు ఉత్సాహం. 4) liveliness, చురుకుదనం.

**rack,** ★ **(రా'క్)** *vt.* 1) extend by force, బలంతో సాగదీయు. 2) torture, to hurt very much, మిక్కిలి నొప్పించు. 3) to stretch, strain, లాగు, నొప్పించు. 4) to torture on the rack, ఒక పరికరములతో చిత్రహింస పెట్టు. 5) to put (a thing) in or on a rack, ఒక చట్రముపై వస్తువును ఉంచు. 6) to raise (rent) above a fair or normal amount, అద్దెను హేతు బద్ధమైన సొమ్ముకంటే ఎక్కువచేయు. 7) to oppress (a person) with high rents or other demands for money, ఎక్కువ అద్దె, శిస్తులతో ఒక వ్యక్తిని సాధించు, బాధించు. –*n.* 8) a frame for stretching, సాగదీయు సాధనం. 9) an instrument of torture, చిత్రవధ చేయు సాధనం. 10) torture, చిత్రహింస. 11) a frame-work on which articles are kept, పలువిధములైన వస్తువులుంచుకొను కొయ్య చట్రము. 12) a frame with bars, shelves, or pegs to hold, arrange, or keep things on, వస్తువులు ఉంచుకొనుటకు కొయ్య చీలలు ఉండి తగిలించుకొనుటకు వీలైన పరికరం. 13) a framework set on a wagon for carrying hay or straw, ఒక బండి లేక వ్యాగన్‌పై గడ్డిగాదములను తీసుకొనిపోవుటకు వీలైన చట్రపు ఏర్పాటు. 14) a cause or condition of great suffering in body or mind, దైహికముగా లేక మానసికంగా ఎక్కువగా బాధించు కారణం. 15) a stretch, strain, లాగుట, ఒత్తిడి కలిగించుట. 16) the antlers of a deer, elk, or the like, especially when large and spreading, దుప్పి మొదలైనవాని కొమ్ముల చిలవలు, పలవలు.

**rack'et,** ★ **(రా'కిట్)** *n.* 1) an oval, wooden or metal frame with a network of strings and a handle. It is used for games like tennis, badminton, or racquetball, tennis-racket etc., బంతి తట్టెడు అల్లిక చట్రం. 2) a small wooden implement with a short handle, used to strike the ball in table tennis and paddle tennis; paddle, టేబుల్ టెన్నిస్ బంతిని తట్టెడు చిన్న పలక. 3) a snowshoe that resembles a tennis racket, టెన్నిస్ బ్యాట్‌వంటి మంచుతో చేసిన ఆకారం. 4) a loud and confused noise or loud talk, din, సద్దు, అల్లరి. 5) a time of gay parties and social excitement, స్వలింగ సంపర్క విందులు సామాజిక త్రుళ్ళింతగల వినోదాలు. 6) a dishonest scheme for getting money from people, often by threatening to hurt them or what belongs to them, ప్రజలను మోసగించి, బెదిరించి ధనం సంపాదించు విధానం. 7) any dishonest scheme, మోసపూరిత విధానం. 8) an occupation, ఒకవృత్తి. 9) strain or other adverse consequences, బాధ లేక ఇతర ఇబ్బందికర పరిణామాలు. – *vi.* 10) to make a racket, move about in a noisy way, మోసపూరిత విధానమున ప్రవర్తించు, గందరగోళంగా కదలు, తిరుగు. 11) to live a gay life, take part in social excitement, స్వలింగ సంపర్కిగా జీవించు.

**rack'ing,** **(రాకింగ్)** *a.* to cause somebody a great pain or stress, మిక్కిలి నొప్పి కలుగజేసెడు.

**rack-railway,** **(రా'క్ రైల్వే)** *n* : a railway with cogged rail between the usual rails, మామూలుగా పట్టాలతో బాటు మధ్యన పళ్ళున్న పట్టాగల రైలు మార్గం.

**rack'-rent',** **(రా'క్రెంట్)** *n.* 1) an unreasonably high rent, nearly equal to the value of the holding, హింసించి పుచ్చుకొను అధికమైన పన్ను. –*vt.* 2) to charge tenants an unreasonably high rent, చాలా అధిక అద్దెను వసూలు చేయు.

**'racon,** **(రేకన్)** *n* : a radar beacon that can be located by its response to a radar signal from a ship, ఒక ఓడ నుండి పంపే రాడార్ సంకేతాలకు ప్రతిస్పందించుట రాడార్ కిరణం. (radar + beacon = RACON)

**raconteur,** **(రేకన్‌ట(ర్)** *n.* a person who is clever at telling stories, anecdotes, and the like in an interesting or entertaining way, కథకుడు, కథలు చెప్పువాడు.

**ra'cy', (రేసీ)** *a.* 1) piquant, రుచిగల. 2) fresh, unspoiled, pure, క్రొత్తదైన. 3) spicy, spirited, lively, vigorous, మంచి అభిరుచి పుట్టించెడు, మిక్కిలి ఇంపైన. 4) having an agreeably peculiar taste or flavor, ప్రత్యేకమైన రుచి, వాసనగల. 5) suggestive of indecency, somewhat improper, risque, కొంతవరకు అనైతిక, అసభ్య విషయాలను సూచించే. 6) designed for, or as if for, racing, streamlined, పందెములలో భాగం పంచుకొనుటకు వీలుగా నిర్మాణ విధానంగల.

**radar, (రాడార్)** *n.* 1) a device or system for finding the position or speed of objects, such as aircraft, that cannot be seen, రాడారు, స్థాననిర్ణయమున కుపయోగించు రేడియో సాధనం. 2) a process by which the reflection of radio waves is measured, రేడియో తరంగముల పరావర్తన మును కొలిచెడి విధానం.

**radarscope, (రాడార్‌స్కోప్)** *n.* the viewing screen of radar equipment, రాడార్ తెర, రాడార్ పరికరముల సహాయంతో చూడటానికి వీలైన తెర.

**raddle, (రాడల్)** *v.* (used with object), -dled, -dling. to interweave; wattle, ఒకదానితో ఒకదానిని అల్లు, కలిపి వేయి, జోడించు, లోనేత నేయు అడ్డగించు, ఆపు.

**ra'dial, (రేడియల్)** *a.*1) extending from the centre, వర్తుల మధ్యమునుండి పోయెడు. 2) pert. to a ray, of or like radii or rays, కిరణము సం. 3) arranged like or in radii or rays, వ్యాసార్థము నుండి లేక కిరణముల మధ్యగా ఏర్పాటు చేసిన. 4) of the radius of a circle, ఒక వృత్త వ్యాసార్థమునకు చెందిన. 5) of or near the radius (a bone of the forearm), రత్నిఅను ముంజేతి ఎముకకు దగ్గరగల. 6) of or having to do with the arm of a starfish or other echinoderm, నక్షత్రపు చేప యొక్క భుజమునకు సంబంధించిన. – *n.* 7) (biology) a radial nerve, artery, or organ, రేడియల్ నాడుల, ధమనులు లేక అంగం.

**radian, (రేడియన్)** *n.* mathematics. the measure of a central angle subtending an arc equal in length to the radius: equal to 57.2958°, (గణితం) రేడియన్ ఒక వ్యాసార్థమునకు సమాన పొడవుగల చాపం కేంద్రంవద్ద చేయు కోణం, అది 57.2958° సమానం. దీనినే రేడియన్ అంటారు.

**ra'diance, ra'diancy, (రేడియన్స్, రేడియన్సీ)** *n.* 1) lustre, vivid brightness, brilliance, ప్రకాశం, కాంతి. 2) the act or process of giving out light, heat, electricity, or other radiant energy, కాంతి, ఉష్ణం, విద్యుత్తు లేక ఇతర వికిరణశీల ఉష్ణ జనక విధానం.

**ra'diant, (రేడియంట్)** *a.* 1) shining, bright, ప్రకాశంగల, దేదీప్యమానమైన. 2) sending out rays of light or heat, కాంతి, ఉష్ణకిరణములను వెదజల్లు. 3) bright with light, కాంతి తేజోజనక. 4) sent off in rays from some source, radiated, కిరణ రూపశక్తి దానం. 5) strikingly fine or splendid, as looks or beauty, or the person, కొట్టవచ్చి నట్లుగా చక్కని, అద్భుత సుందర వ్యక్తి. – *n.* 6) (physics) a point or object from which light or heat radiates, కాంతి, ఉష్ణ జనక వస్తువు లేక బంధువు. 7) the point in the heavens from which the meteors in a shower seem to have come, ఖగోళం నుంచి ఉల్కలు ధారాపాతంవలె వెలువడు స్థానం.

**ra'diate, (రేడియేట్)** *vi.* 1) issue in rays, ప్రసరించు, కిరణంలవలె వ్యాపించు. 2) to give out rays, shine, ప్రకాశించు. 3) to spread out from a center, కేంద్రస్థానం నుండి వెలువడు. –*vt.* 4) send out in rays, కిరణములుగా పంపు. 5) to give out, send forth, వెదజల్లు, బయటకు పంపు. –*a.* 6) having rays, ఒక కేంద్రం నుంచి వికిరణం చెందు. 7) radiating from a center, కిరణములు కలిగిన, కిరణములు కలిగిన. 8) of an animal with a radial structure, రేడియల్ నిర్మాణముగల జంతువు యొక్క.

**ra'di-ation', ★★ (రేడియేషన్)** *n.* 1) emission and diffusion of rays of light, ప్రకాశం, కాంతి యొక్క ఉద్గారము, విసరణం. 2) the act or process of giving out light, heat, electricity, or other radiant energy, కాంతి ఉష్ణం, విద్యుత్తు లేక ఇతర వికిరణశీల శక్తి రూపములను ఇచ్చు విధానం. 3) the energy radiated, శక్తి వికిరణం. 4) the action or process of giving forth radioactive rays by molecules and atoms of a radioactive substance, as a result of the disintegration of atomic nucleii, అణువిచ్ఛేద ఫలితంగా రేడియో ధార్మిక పదార్థముల అణువులు, పరమాణువుల విసర్జనం. 5) divergence from a central point, radial arrangement or structure, కేంద్రబిందువు నుంచి అపసరణం చెందు, రేడియల్ ఏర్పాటు లేక విధానం. 6) the radiators of a central heating system referred to collectively, or their capacity, కేంద్ర ఉష్ణీకరణ ఏర్పాటుకు చెందిన వికిరణాలు కానిసామర్థ్యం.

**rad'ical, ★★ (రా'డికల్)** *a.* 1) pert. to or proceeding from the root or origin, fundamental, ఉత్పత్తి సం., మూలమైన, మొదటి, ఆదిమ, మూలము వరకు పోయెడు. 2) going to the root, fundamental, basic, మూల విధాన, ప్రాథమిక. 3) favoring extreme changes or reforms, extreme, సంపూర్తి, మూలమట్టు విధాన సంస్కరణశీల. 4) having to do with or forming the root of a number or quantity, ఒక సంఖ్య లేక పరిమాణము యొక్క మూల నిర్మాణమునకు సంబంధించిన. 5) of or from the root or roots, మూలం లేక మూలముల యొక్క. 6) (botany) arising from the root or the base of the stem, basal, వేరు లేక కాండం యొక్క మొదటి నుండి

వెలువడిన. *–n.* 7) a person who favors extreme changes or reforms, especially in politics, ప్రాతిపదిక శబ్దం, రాజ్యకార్యాదులయందు సమూలముగా మార్పులు చేయవలె ననువాడు. 8) person with extreme opinions, తీవ్ర భావములు కల వ్యక్తి. 9) an atom or group of atoms acting as a unit in chemical reactions, రసాయన చర్యలలో పాల్గొను ఒక పరమాణువుల వర్గం. 10) (mathematics) an expression indicating the root of a quantity, ఒక రాశియొక్క మూలమును తెలుపు సమీకరణం. 11) the mathematical sign put before an expression to show that some root of it is to be extracted, radical sign, ఒక మూలమును కనుగొనవలెనని తెలుపు సమాసమునకు ముందు గుర్తించు ఒక గణిత చిహ్నం. 12) (linguistics, grammar) a word or a part of a word serving as a root on which other words are formed. eg: play is the radical of playful, playfulness, and playing, కొన్ని కొత్త పదములు ఏర్పడుటకు హేతువైన పదము లేక పదాంశం. 13) anything fundamental or basic, ప్రాథమికమైనట్టి, మూలమైనట్టి.

**rad'icalism, (రా'డికలిజ్మ్)** *n.* 1) the principles or practices of radicals, support or advocacy of extreme changes or reforms, especially in politics, మూలమునుండి సంస్కారము చేయవలసిన దనుట. 2) the state or condition of being radical, మూలమార్పు.

**rad'ically, ★ (రా'డికలి)** *adv.* 1) by root or origin, primitively, originally, naturally, మూలంనుండి, వేరుతో, స్వభావంగా. 2) in a radical manner, at the origin or root, fundamentally, essentially, మూలవిధానం నుండి ప్రాథమిక స్థాయి నుంచి.

**rad'icate, (రా'డికేట్)** *vt.* 1) to take root, produce roots, లోతుగానాటు, వ్రేళ్లు పాతుకొని స్థిరమగునట్లు చేయు. *–vt.* 2) to cause to take root, plant firmly, వేళ్ళుపాతుకొనునట్లు. *–a.* 3) (biology) rooted, లోతుగా వేరుపారిన.

**rad'i-ca'tion, (రా'డికేషన్)** *vi.* 1) to take root, మూలం ఏర్పడు. 2) produce roots, వేళ్ళను లేక మూలములను ఏర్పరచు.

**'radicle, (రా'డికల్)** *n* : the part of the seed that develops as the main root, మొలకెత్తే గింజలో వేరుగా ఎదిగే భాగం.

**rad'i-i, (రేడియై)** *n.* pl. of Radius, వ్యాసార్ధములు (బహువచనం).

**ra'dio,★★★ (రేడియో)** *n.* 1) the way of sending and receiving words, music, and other sounds by electric waves, without wires, ఆకాశవాణి, అశరీరవాణి, నిస్తంత్రీవర్తమాన పద్ధతి. 2) a device for receiving and making it possible to hear sounds so sent, తీగలు లేకుండా ధ్వనిని ఒకచోటు నుండి వేరొక చోటుకు వెళ్ళునట్లు చేయు. 3) receiver, గ్రాహకం. 4) the business of broadcasting by radio, నిస్తంత్రీ విధానం ద్వారా ప్రసారం చేయుట. 5) the branch of physics dealing with electromagnetic waves as used in communication, సమాచార వితరణయందు ఉపయోగించు విద్యుదయస్కాంత తరంగములను గురించిన భౌతికశాస్త్ర విజ్ఞానము నిస్తంత్రీ భౌతికశాస్త్రం. *–vt.* 6) to transmit or send out by radio, రేడియో ప్రసారంచేయు. 7) to communicate with by radio, రేడియో ద్వారా సమాచారమును పంపు. *–vi.* 8) to transmit or send out a message, news, music, and other sounds, by radio, వార్తలు, సంగీతం, ఇతర ధ్వనులను ప్రసారంచేయు. 9) Radioactive, *a.* రదశక్తిగల రశ్మ్యుదారత, 10) Radioactivi'ty, *n.* రేడియోధార్మికత 'క్ష' కిరణ విసర్జనం, స్వయముగనే విభజన నొందుశక్తి, తననుతాను వేరు చేసుకొను శక్తి రశ్మ్యుద్గారక శక్తి. 11) R. change = రదశక్తి వికారం. 12) R. equilibrium, రదశక్తి నమస్థితి, రేడియోధార్మిక నమతాస్థితి. 13) Ra'diograph, *n.* కిరణ భారలేఖనం. 14) Radiog'raphy, *n.* రేడియోరేఖా చిత్రణం, కిరణ లేఖనం. 15) Radiom'eter, *n.* కిరణభార మాపకం. 16) Ra'diophone, *n.* ఉష్ణతాధ్వని యంత్రం. 17) Radiopho'nics, *n.* ఉష్ణతాధ్వనిశాస్త్రం.

**'radio'activity, (రేడియో ఆక్టివిటి)** *n* : disintegration of atomic nuclei which results in emission of rays or particles, పరమాణు కేంద్రకముల విచ్ఛిత్తి మూలంగా వెలువడే కిరణ ప్రసారాలు లేక ధూళి కణాలు.

**'radiobi'ology, (రేడియో బయాలజి)** *n* : biology concerned with the effects of radiation on organisms, జీవరాశిపై రేడియేషన్ ప్రభావాలను గూర్చి అధ్యయనం చేసే శాస్త్రం.

**'radio'chemistry, (రేడియో కెమిస్ట్రి)** *n* : study of the chemical characteristics of radioactive materials, రేడియో ఆక్టివ్ పదార్థాల రసాయనిక లక్షణాలను అధ్యయనం చేసే శాస్త్రం.

**'radio'frequency, (రేడియో ఫ్రీక్వెన్సి)** *n* : a frequency of the electromagnetic waves suitable for radio transmission, రేడియో ప్రసారాలకు అనుకూలమైన రేడియో తరంగాల పౌనఃపున్యం.

**'radi'ology, (రేడియాలజి)** *n* : Scientific study of x-rays as a part of medicine, వైద్యశాస్త్రంలో భాగంగా ఎక్స్‌రేల ప్రభావాన్ని అధ్యయనం చేసే శాస్త్రం.

**'radio'meter, (రేడియో మిటర్)** *n* : an instrument for measuring the force of radiation, రేడియేషన్ బలాన్ని కొలిచే పరికరం.

**'radio'paque, (రేడియోపేక్)** *adj* : opaque to x-rays or other radiation, ఎక్స్‌రేలు, ఇతర రేడియేషన్‌లకు నిరోధకమైన.

**'radi'oscopy, (రేడియోస్కోపి)** *n* : clinical examination of opaque objects with the help of x-rays, కాంతి నిరోధక పదార్థాలను ఎక్స్‌రేల ద్వారా వైద్యపరమైన పరిశీలన చేయుట.

**'radio'therapy, (రేడియోథెరపి)** *n* : treatment of diseases like cancer by radiation process, రేడియేషన్ ప్రక్రియ ద్వారా కేన్సరు వంటి వ్యాధులకు చేసే చికిత్సా విధానం.

**rad'ish, (ర్యాడిష్)** *n.* 1) a small, crisp root with a red, white, or blackish skin, used as a relish and in salads, ముల్లంగి గడ్డ, మూలకం. 2) the plant, ముల్లంగి చెట్టు.

**ra'dium, (రేడియం)** *n.* a radioactive metallic chemical element found in very small amounts in uranium ores such as pitch-blende, రేడియం అను ఒకానొక అపూర్వలోహ మూలకము, (దీనినుండి వెడలు కాంతి కిరణములకు రాంట్జన్ కిరణములకు గల శక్తి కలదు.)

**rad'ius,★ (రేడియస్)** *n.* 1) any line going straight from the center to the outside of a circle or sphere, వర్తుల కేంద్రంనుండి క్షైవారంవరకు గీయబడు గీత. 2) a circular area measured by the length of its radius, వృత్త వైశాల్యం. 3) the distance an airplane, ship, or other vehicle can travel and still have enough fuel to return, కొంత ఇంధనంతో విమానం లేక ఇతర వాహనం ప్రయాణించ గల దూరం. 4) the field of operation or range of influence of anything, నిర్వహణ చేయగల ప్రదేశం లేక ప్రభావితం చేయగల క్షేత్రం. 5) that one of the two bones of the forearm, which is on the thumb side, రత్ని, ముంజేతి యందు ఉండు రెండు ముఖ్యమైన ఎముకలలో ఒకటి. 6) a corresponding bone in the forelimb of other vertebrates, ఇతర వెన్నెముకగల జంతువులలో ముందుండు భాగములోని ఎముక. 7) the distance between the center and the axis of rotation in an eccentric, eccentricity, ఉత్కేంద్ర విధానమునందు కేంద్రం, అక్షములకు మధ్యగల దూరం.

**radius rod, (రేడియస్ రాడ్)** a rod flexibly connected, at one end to the chassis or underframe of an automobile, and at the other end to an axle, మోటారు వాహనమునకు అడుగు చట్రం క్రింద ఒక ఇరుసు ఛాసిస్‌కు కలిపి చలించుటకు వీలుగా బిగించిన దండం.

**ra'dix, (రా'డిక్స్)** 1) root, radical, source or origin, మూలశబ్దం. 2) (mathematics) a number taken as the base of a system of numbers, logarithms, or the like, సంఖ్యలు లాగరిదములువంటి వానికి ఆధారముగా తీసుకొనబడిన సంఖ్య. 3) (linguistics) a root or etymon, మూలధాతువు, మూల శబ్దం. 4) the root of a plant, especially a plant used in the preparation of a medicine, ఔషధ తయారీలో ఉపయోగించు మొక్క యొక్క వేరు.

**radome, (రా'డోమ్)** *n.* a domelike structure, usually a hemisphere of plastic, used to shelter a radar antenna that might otherwise suffer damage from the elements, as on an aircraft or in an arctic installation, అర్ధగోళాకారంలో ప్లాస్టిక్కుతో నిర్మించబడిన రాడార్ యాంటెన్నాకు రక్షణగా నిర్మించబడిన కట్టడం.

**radon, (రేడన్)** *n.* a heavy, inert, radioactive gas formed by the radioactive decay of radium. Traces of it are found in the air in various amounts, భారవంతమైన మందకొడి రశ్మ్యుద్గారక వాయు మూలకం.

**radon daughter, (రేడన్ డాట(ర్))** a daughter element of radon that clings to airborne dust particles, forming a health hazard when the particles are inhaled, గాలిలోని ధూళి కణాలలో పేరుకొని ఉండి రేడాను నుంచి వెలువడిన రేడాన్ వాయు ఉత్పన్నాలు.

**radula, (రేడుల)** *n,* a horny band in the mouth of a mollusk, set with tiny teeth, నత్తజాతి జంతువుల నోట్లో ఏర్పడే గట్టి చిన్న పండ్లవంటి ఏర్పాటు.

**radwaste, (రాడ్‌వేస్ట్)** *n.* radioactive waste material from industrial and medical processes, పారిశ్రామిక, వైద్య విధానాల వలన ఏర్పడే రశ్మ్యుద్గార వ్యర్థ పదార్థములు.

**'raffish, (రా'ఫిష్)** *adj* :1) showy and cheap, ఆడంబరం మరియు చౌకయైన. 2) rowdyish, దౌర్జన్య కరమైన.

**raff, (రా'ఫ్)** 1) (Middle English *raf*) rubbish, చెత్త, దుమ్ము, దుగరం. 2) the lower class rabble, తక్కువ వర్గానికి చెందినవారు. 3) a disorderly crowd, క్రమశిక్షణలేని గుంపు. 4) rough or turbulent kind of persons assemblege, మోటైన దుండగులైన వ్యక్తుల సమూహం.

**raf'fle, (రా'ఫల్)** *n.* 1) a form of lottery, ఒక విధమైన చీట్లు వేసెదు అమ్మకం. 2) a sale in which people each pay a small sum for a chance to win a prize, ఒక వస్తువును లాటరీ ద్వారా అమ్ముట. – *vi.* 3) engage or take part in a raffle, చీట్లువేయు, చీట్లలో వంతుచేరు. 4) to hold a raffle, లాటరీని నిర్వహించు. –*vt.* 5) to sell (an article) by a raffle, sell or dispose of by a raffle; often foll. by off, చీట్లువేసి అమ్ము.

**raft, (రాఫ్ట్)** *n.* 1) a float, logs or boards fastened together to make a floating platform, బల్లలు చేర్చి కట్టిన తెప్ప. 2) any floating platform, ఏదైనా బల్లకట్టు. – *vt.* 3) to send by raft, carry on a raft, బల్లకట్టును ఏర్పరచు. 4) to make into a raft, బల్లకట్టు వంటి దానిని ఏర్పాటుచేయు. – *vi.* to use a raft, work on or guide a raft, బల్లకట్టును వాడు, మంచుక్షేత్రంలో పెద్దమంచు పలక.

**rafted floe,** (రాఫ్టిడ్ ఫ్లో) a floe in an ice field of the arctic regions that buckles and slides over another floe, మంచు క్షేత్రంలో పెద్ద మంచు పలక.

**raf'ter,** (రాఫ్ట(ర్)) *n.* 1) a person who rafts timber, ఇంటి వాసం. *–vt.* 2) a slanting beam of a roof, furnish with raftes, ఇంటికి వాసములు వేయు.

**raftered,** (రాఫ్టర్డ్) *a.*built with rafters, left exposed on a ceiling, వాసములతో కనిపించేటట్లు నిర్మించిన.

**rafting,** (రాఫ్టింగ్) *n.* the outdoor sport of traveling on a river on a raft or rafts, నది మీద తెప్పలవంటి వానిపై ప్రయాణం చేయునప్పుడు బాహ్య ఆధారం.

**rafts'man,** (రాఫ్ట్స్‌మన్) *n.* a man who manages, or works on, a raft, తెప్పనడుపువాడు.

**rag,** ★ (రా'గ్) *n.* 1) a torn or waste piece of cloth, a tatter, చింపిగుడ్డ. 2) wornout dress, చింపిబట్టలు లేక దుస్తులు. 3) a small piece of cloth, చిన్న గుడ్డతుంపు. 4) a small piece of anything of no value, విలువలేని ఏదైనా చిన్నముక్క. 5) a shred, scrap, or fragmentary bit of anything, పనికిరానిది, విడిపోయినది అయిన ఒక వస్తువు యొక్క ముక్క. 6) a contemptuous or humorous term, such as for some article of clothing, a flag, a theater curtain, or a piece of paper money, పీలిక లేక ఏదైనా విలువ లేని వస్తువును నిర్లక్ష్యంగా అనేమాట. 7) a beggarly, worthless, or wretched person, హీన, పనికిరాని, నీచ వ్యక్తి. 8) a rough projection, jag, గరకు ఉపరితలంతో పైకి పొడుచుకొని వచ్చిన వస్తువు. 9) the white, stingy core, as of an orange, నారింజవంటి పళ్లలో ఉండే తెల్లని జిగురైన తొనభాగం. 10) a piece of ragtime music, ఒక విధమైన సంగీతం. 11) a newspaper or magazine, వార్తాపత్రిక లేక పత్రిక. *–a.* 12) made from rags, పాత చింకి గుడ్డలతో చేసిన. *–vt.*13) to make ragged, చిరిగిపోయేటట్లు చేయటం.*–vi.*14) to become ragged, చిరిగిపోవు. 15) to dress in fine clothes, మంచి దుస్తులను ధరించు.

**raga,** (రాగ) *n.* a traditional Hindu melodic form, consisting of certain prescribed combinations of notes with regular ascending and descending patterns, రాగం, హిందువుల సంగీతమును పాడు విధానం.

**raga'muf'fin,** (రాగమఫిన్) *n.* 1) a mean wretch, అల్పుడు, నీచుడు. 2) a ragged, disreputable fellow, మోటైన గౌరవహీన వ్యక్తి. 3) a ragged child, అలసిపోయిన బిడ్డ.

**rag'ba'by,** (రాగ్‌బేబి) *n.* a doll made of rags, గుడ్డబొమ్మ.

**rage,** ★ (రేజ్) *n.* 1) violent anger, fury, passion, ప్రకోపం, అధికకోపం. 2) vehement desire, తీవ్రమైన కోరిక. 3) extreme violence, తీవ్ర ఉగ్రత. 4) a fit of violent anger, తీవ్ర ప్రకోప స్థితి. 5) violence, హింస. 6) great enthusiasm, గొప్ప ఆసక్తి. 6) a violent feeling, appetite, or passion, frenzy, తీవ్ర భ్రమ కలిగిన స్థితి. 7) madness, insanity, పిచ్చితనం, ఒళ్లు తెలియని తనం. *–vi.* 8) to be furious with anger, కోపపడు. 9) be violent, ఉగ్రమగు, ప్రకోపించు. 10) to talk or move with furious anger, విపరీత కోపంతో ప్రవర్తించు లేక ఉండు. 11) to act violently, move, proceed, or continue with great violence, తీవ్ర హింసాయుతంగా తిరుగు లేక హింసను కొనసాగించు.

> **NOTE :** *Rage* and *fury* mean violent anger. But *rage* suggests loss of control on oneself due to anger. *Fury* suggests violent destruction also eg: *He was full of rage but did not become furious*)

**rag'ee,** (రాగీ) *n.* 1) a cereal grass cultivated for its edible grain in Southern Asia and parts of Africa, రాగులు చోడి, చోళ్లు. 2) the grain of ragee used as food, ఆహారంగావాడే రాగులు.

**rag'ged,** (రా'గ్డ్) *a.* 1) worn or torn into rags, tattered, చినిగిన, చింపిన, జీర్ణమైన. 2) rough, uneven, కరుకుగానున్న, వాడియైన కొనలు లేక అంచులు గల. 3) wearing torn or badly worn-out clothing, చింపి గుడ్డలు కట్టుకొనిన. 4) not smooth and tidy, rough, శుభ్రంగా నున్నగాలేని, గరుకైన. 5) having loose shreds or bits, విడిపోయిన చిన్న ముక్కలుగల. 6) having rough or sharp points, uneven, jagged, సూదియైన, గరుకు స్థలములు గల. 7) harsh, కఠినమైన. 8) faulty, imperfect, irregular, తప్పైన, సరికాని. 9) r. school = ధర్మపాఠశాల.

**raging,** (రా'గింగ్) *a.* that rages, violent, as a tempest, or as disease or pain, furious, ప్రచండమైన, మహావేగమైన, సరభసమైన.

**ra'gingly,** (రా'గింగ్‌లీ) *adv.* that rages, violent, as a tempest, or as disease or pain, furious, తీవ్రంగా, ఉగ్రంతో.

**rag'man, rag-picker,** (రా'గ్‌మన్, రా'గ్‌పిక(ర్)) *n.* a man who gathers, buys, or sells rags, old newspapers, and magazines, (కాగితములు చేయుట మొ. పనులకు) పాత ప్రేలికలు చేర్చి అమ్మువాడు.

**ragnarok,** (రాగ్నారాక్) *n.* 1) (Norse Mythology) the destruction of the world in the war between the Gods and the forces of evil led by Loki, నార్స్ పురాణ కథల ప్రకారం దేవతలకు దుష్ట శక్తులకు మధ్య జరుగు యుద్ధంలో జరుగు వినాశనం. 2) twilight of the Gods, దేవతల సంధ్యాకాలం.

**rag-tag and bob-tail,** **(రా'గ్‌టాగ్ అండ్ బాబ్‌టెయిల్)** *n.* the riffraff, a rabble, జనుల మూక.

**ragtime,** **(రాగ్‌టైమ్)** *n.* 1) a musical rhythm with regular beat in the bass and accents falling at unusual places in the treble, ఒక విధమైన వాయిద్య శబ్దం. 2) music with such a configuration of rhythm. It is generally considered a form of jazz, శ్రుతి పూర్వకమైన సంగీతం, ఒక విధమైన జాజ్.

**ragworm,** **(రాగ్‌వమ్)** *n.* any one of various nereid worms of the European coast, much used as bait, ఎక్కువగా ఎరలుగా ఉపయోగపడే (ఐరోపా తీర ప్రాంతాలలో ఉండే ఒక సముద్రజీవి.)

**ragwort,** **(రాగ్‌వర్ట్)** *n.* any one of various composite flowers of the plant with clusters of yellow flowers, ఒక రకమైన పసుపురంగు పూలు ఉండే మొక్క.

**raid,** ★★ **(రెయిడ్)** *n.* 1) a predatory incursion, foray, దోపిడికొరకు దేశము పైబడుట. 2) an attack, దండయాత్ర. 3) sudden attack, ఆకస్మిక దండయాత్ర. 3) a sudden attack, usually by a small force having no intention of holding the territory invaded, దండెత్తిన ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలనే కోరిక లేక దోపిడి కోసం చేసిన దండయాత్ర. 4) an entering and seizing what is inside, లోనికి ప్రవేశించి ఉన్నది దోపిడీ చేయటం. 5) a predatory, often unscrupulous incursion into the domain of another for the purpose of securing something, ఏదో దొరికినది ఎత్తుకొని పోవటానికి చేసిన దాడి. 6) a deliberate attempt by speculators to force down prices on stock exchanges, స్టాక్‌ఎక్ఛేంజిల ధరలను తగ్గించటానికి కొందరు చేసే బహిరంగ ప్రయత్నం. –*vt.* 7) make a raid upon or into, దోపిడు కొరకు దేశముపైబడు. 8) to attack suddenly, హఠాత్తుగా దాడిచేయు. 9) to force a way into, enter and seize what is in, బలవంతంగా ప్రవేశించి ఎత్తుకొనిపోవు. 10) to make a raid upon, దండయాత్ర చేయు.– *vi.* 11) to engage in a raid, దండయాత్రలో పాల్గొను.

**rail,** ★★★ **(రెయిల్)** *n.* 1) a bar extending from one post to another, కంచె, గ్రాది, కమ్మీ. 2) the track on which the wheels of a railway carriage roll, బండ్ల చక్రములు పోవు ఇనుప కమ్మి. 3) a bar of wood or of metal, కొయ్య లేక లోహపు కమ్మీ. 4) a fence enclosing a race track, పందెపు బాటచుట్టూ ఉండే అడ్డు ఏర్పాటు. 5) the upper part of the bulwarks of a ship, ఓడ యొక్క గోడకు పైభాగం. 6) a horizontal board or piece in a framework or paneling, ఒక చట్రానికి బిగించిన అడ్డుపలక. –*vt.* 7) inclose with R–s, చుట్టును గ్రాదిపెట్టు. –*vi.* 8) (foll. by at or against) scoff, scold, reproach, తిట్టు, దూషించు.

**rail'er,** **(రెయిల(ర్))** *n.* one who denounces or attacks somebody or something in bitter or abuse language, తిట్టువాడు.

**rail'ing,** **(రెయిలింగ్)** *n.* 1) a fence made of rails; కంచె. rails and supports, or the like, గ్రాది. 2) material for rails, కంచె నిర్మాణానికి వాడు సామాను. 3) rails, కమ్మీలు. –*a.* 4) reproachful, తిట్టునట్టి.

**raill'ery,** **(రెయిలరి)** *n.*1) jesting language, పరిహాసం, ఎగతాళి. 2) good-humored ridicule, హాస్యం కలిగిన హేళన. 3) teasing, ఏడిపించటం. 4) joking, హాస్యం ఆడటం. 5) a bantering remark, ఎత్తిపొడుపు హాస్యపు మాటలు.

**railman,** **(రెయిల్‌మాన్)** *n.*1) an owner or executive of a railroad company, ఒక రైలుమార్గపు సంస్థ యొక్క స్వంతదారు, నిర్వాహకుడు. 2) a person who works on a railroad railroader, రైలు మార్గం పై పనిచేయువాడు.

**rail'road', rail'way',** ★★★ **(రెయిల్‌రోడ్, రెయిల్‌వే)** *n.* 1) a road or track with parallel steel rails on which the wheels of the cars go, ఇనుపకమ్మీలు వేసిన బాట. 2) the tracks, stations, trains, and other property of a system of transportation that uses rails, together with the people who manage them, రైలు మార్గ నిర్వాహణ సంస్థ. 3) the people, such as a company or corporation, who manage a railroad, రైలు మార్గం నిర్వాహణ సంస్థ. –*vi.* 4) to work on a railroad, రైలుమార్గ సంస్థలో పనిచేయు. 5) to send by railroad, carry on a railroad, రైలు మార్గం ద్వారా పంపు. 6) to send along quickly or too quickly to be fair, చాలా త్వరగా పంపు.

**railroader,** **(రెయిల్‌రోడ(ర్))** *n.* 1) a person who works on a railroad, రైలుమార్గ నిర్వహణలో పనిచేయు వ్యక్తి. 2) a person who owns or operates a railroad, రైలుమార్గ నిర్వహణ చేయువాడు లేక రైలుమార్గ స్వంతదారు.

**rai'ment,** **(రెయిమెంట్)** *n.* 1) clothing, బట్టలు. 2) garments, దుస్తులు, వస్త్రాలు.

**rain,** ★★★ **(రెయిన్)** *n.* 1) water falling in drops from the clouds, వాన. 2) the fall of such drops, shower or rainstorm, వర్షపు నీటిధార. 3) a thick, fast fall of anything, చిక్కగా వేగంగా పడేది. –*vi.* 4) fall in drops from clouds, వాన కురియు, వర్షించు. 5) to fall in drops of water, చుక్కలుగా నీరుపడు. 6) to fall like rain, వర్షమువలె పడు. 7) to pour down rain, వర్షంధారగాపడు. –*vt.* 8) to send down (rain), కురిపించు, కురియు. 9) Heavy r. = గొప్ప వర్షం. 10) Shower of r. = ధారాపాతం. 11) r. water = వర్షపునీరు. 12) Drizzling r. = మంచు.

**rainbow,** ★ **(రెయిన్‌బో)** *n.* 1) a bow or arch of seven colors seen sometimes in the sky, or in mist or spray when the sun shines on it from behind the observer, iris, ఇంద్రధనుస్సు. 2) violet, indigo, blue, green, yellow, orange, and red, a bow or arch of light, ఇంద్రధనుస్సులోని రంగులు. 3) anything similar, such as a lunar rainbow or moonbow, ఇంద్రధనుస్సు వంటి ఏదైనా.

**rain'fall',** **(రెయిన్‌ఫాల్)** *n.* 1) a fall of rain, వర్షపాతం. 2) a shower of rain, వానపడుట. 3) rain water, వాన నీరు. 4) the amount of water in the form of rain, sleet, or snow that falls within a given time and area, వాన రూపంలో ఉన్ననీటి పరిమాణువు.

**rain forest,** ★ **(రెయిన్ ఫారిస్ట్)** a large, very dense forest in a region where rain is very heavy throughout the year, వర్షాధార అడవులు.

**rain-gage, rain-guage** **(రేన్‌గేజ్)** *n.* an instrument for measuring rainfall, pluviometer, వాననీటిని కొలుచు సాధనం.

**rain'y,** **(రెయిని)** *a.* 1) having rain, having much rain, వర్షంగల, వానగల. 2) bringing rain, వర్షమును తెచ్చునట్టి. 3) wet with rain, వర్షంలో తడిగా ఉండునట్టి.

**rainshadow,** **(రెయిన్‌షాడో)** *n* : a place protected by a mountain etc., from the rain, వర్షం పడకుండా ఆచ్ఛాదన కలిగించే ప్రదేశం – వర్షచ్ఛాయా ప్రదేశం.

**rainy day,** **(రెయిని డే)** a possible time of greater need in the future, వర్షపు రోజు, భవిష్యత్తులో ఎక్కువ అవసరమయ్యే రోజు.

**raise,** ★★★ **(రెయిజ్)** *vt.* 1) lift up, ఎత్తు. 2) to put up, పైకెత్తు. 3) move to a higher place, lift, elevate, ఉన్నత స్థానమును పొందించు. 4) set up, లేవనెత్తు, నిలువబెట్టు. 5) promote, హెచ్చు స్థానమునకు తెచ్చు. 6) increase, హెచ్చువేయు. 7) excite, రేపు, పురికొల్పు. 8) create, పుట్టించు, కలుగజేయు. 9) grow, పండించు. 10) rear, పెంచు. 11) collect, కూడబెట్టు; సేకరించు. 12) procure, సంపాదించు, జాగ్రత్తచేయు. 13) erect, కట్టు, నిర్మించు. 14) to set upright, నిటారుగా నిలబెట్టు. 15) to cause to rise, పైకిలేచునట్లు చేయు. 16) to put or take into a higher position, make higher or nobler, elevate, ఉన్నత పదవిలోనికి పంపు. 17) to increase in amount, price, or pay, ధనము, ధర, లేక జీతమును పెంచు. 18) to increase in degree, intensity, or force, తీవ్రత, శక్తులను హెచ్చించు. 19) to make of higher pitch, గొంతు తీవ్రతను పెంచు. 20) to bet or bid more than (another player or another bet or bid, as in poker or bridge or at an auction), బ్రిడ్జి, పోకర్ వంటి పేకాటలలో తన పాటతీవ్రతను పెంచు. 21) to make of higher pitch, వేలంపాటలో స్థాయిని పెంచు. 22) to bring together, get together, gather together, collect, manage to get, దగ్గరకు తెచ్చు. 23) to make grow, help to grow, breed, పెంచు, పెరుగుటకు సహాయపడు, పెరుగునట్లు చేయు. 24) to bring into being, ఉనికిలోనికి తెచ్చు. 25) to cause to appear, కనిపించునట్లు చేయు. 26) to bring about, cause, అగునట్లుచేయు. 27) to utter (as a cry), produce (a noise), పెద్దగా అరచు, ధ్వని పుట్టించు. 28) to build, build up, set up, create, produce, start, నిర్మించు, ఉత్పత్తి చేయు, మొదలుపెట్టు. 29) to rouse, stir up, రెచ్చగొట్టు, కలతబెట్టు. 30) to bring back to life, పునర్జీవనం కలుగునట్లు చేయు. 31) to put an end to, ఆపివేయు, ఆగిపోవునట్లుచేయు. 32) to break up and remove, విరగ గొట్టు, తీసివేయు. 33) to come in sight of, దృష్టిలోనికి వచ్చు. 34) to falsify the value of (as a check or note) by making the sum larger, చెక్కు లేక నోటుపైగల విలువను హెచ్చించి చెడగొట్టు. – *n.* 35) a raised place, ఎత్తైన స్థలం. 36) an increase in amount, price, or pay, విలువ, ధర లేక జీతం పెంపుదల. 37) the amount of such an increase, పెంపుదల అయిన మొత్తం. R. the dead = చచ్చినవారిని బ్రతికించు.

> **NOTE :** *Raise*, lift and *elevate* mean move a thing to a higher position. But *raise* suggests moving high or to a vertical position. *Lift* suggests moving from the low to a higher level. *Elevate* suggests a more formal increase of level and importance.

**rai'sin,** **(రెయిజ్న్)** *n.* 1) sweet, dried grape, ఎండిన ద్రాక్షపండు. 2) a dark-purple color with a bluish tinge, ముదురు ఎఱుపు రంగుతో నీలచ్ఛాయగల.

**raison-d'etre, (rez-ong-detr'),** **(రెయిజాడెయిటర్)** *n.* 1) reason for being, justification. reason for being. Raison'ne (rezona), స్థితికి కారణం, కారణం, సరిఅయినది. *a.* 2) reasoned out, అన్ని విషయాలను చర్చించిన. 3) something that gives meaning or purpose to somebody's life, or the justification of somethings existence, ఒకరి ఉనికిని హేతువుకు వివరణ ఇచ్చునది.

**ra'ja,** **(రాజా)** *n.* 1) a ruler or chief in India, Indonesia, and some other Eastern countries, రాజు. 2) a title given to important Hindus in India, ప్రముఖులను భారతదేశంలో పిలుచు పదం.

**raj'poot', raj'put,** **(రాజ్‌పుట్)** *n.* a member of a Hindu military, landowning, and ruling caste, క్షత్రియుడు.

**rake,** **(రెయిక్)** *n.* 1) implement for collecting hay, ఊడ్చిన చెత్తను పోగుచేయు సాధనం. 2) an instrument to cover the seedling with earth, నేలను చదును చేయుటకును చల్లిన విత్తనముపైన మన్ను కప్పుటకును ఉపయోగించు పండ్లకోల. 3) a person of dissolute character, దుర్మార్గుడు, పోకిరి. 4) a longhandled tool having a bar at one end with teeth in it. a rake is used for smoothing the soil or gathering together loose leaves, hay, or straw, పంట్రకోల. 5) any one of various tools or instruments similar to a rake, పంట్రకోల వంటి పరికరము. –*vt.* 6) to move with a rake, collect, కూడదీయు. 7) to make clear, clean, or smooth with a rake, smooth, చదునుచేయు. 8) search through, వెదకు కొనిపోవు. 9) to gather, gather together, ప్రోగుచేయు. 10) to search carefully, జాగ్రత్తగా అన్వేషించు, వెదకు. 11) to fire guns along the length of (a ship or a line of soldiers), ఓడలో వరుసగాగల రంగులను పేల్చు. 12) to bring up (something) forgotten or unknown, మరచిపోయిన దానిని గుర్తు తెచ్చుకొను. –*vi.* 13) lead a dissolute life, పోకిరిగా తిరుగు. 14) to use a rake, పంట్రకోలను ఉపయోగించు. 15) to search with a rake, పంట్రకోలను ఉపయోగించి వెదకు. 16) to scrape or sweep, దోకు, చిమ్ము.

**rak'ish,** **(రేకిష్)** *a.* 1) lewd, debauched, దుర్మార్గపు, పోకిరియైన. 2) smart, jaunty, dashing, చొరవగల. 3) suggesting dash and speed, చొరవ, వేగమును ప్రోత్సహించు.

**ral'liance,** **(రా'లియన్స్)** *n.* rallying, మరల కూడుకొనుట.

**ral'ly,** ★★ **(రా'లి)** *vt.* 1) to bring together, bring together again, get in order again, gather again, reunite, మరల కూడదీయు. 2) mock, పరిహాసంచేయు, ఎగతాళిచేయు. 3) to pull together; revive, దగ్గరకులాగు, పునరుద్ధరించు. –*vi.* 4) to come together again; reassemble, assemble, unite, మరల కూడుకొను. 5) regain health, కుదుటబడు, నిమ్మళించు, బలం తెచ్చుకొను. 6) to come together for a common purpose or action, సమిష్టి పనికొరకు ఒకటిగా అగు. 7) to come to help a person, party, or cause, ఒక వ్యక్తి, జట్టు లేక ఆదర్శమునకు ఒకటిగా అగు. 8) to recover health and strength, ఆరోగ్యం, బలమును పుంజుకొను. 9) to take part in a rally in tennis and similar games, టెన్నిస్ వంటి ఆటలలో పాల్గొను. –*n.* 10) the act of rallying; recovery, చెదరిపోయిన సేనను కూడదీయుట. 11) recovering, స్వస్థపడుట. 12) mocking, హాస్యమాడుట. 13) the act of coming together, meeting of many people, ఒకచోట చేరుట, చాలామందిని కలుసుకొనుట. 14) the act of hitting the ball back and forth several times in tennis and similar games, టెన్నిస్ వంటి ఆటలలో బంతిని ఆటూ ఇటూ అనేక మార్లు కొట్టుట. 15) an exchange or flurry of blows in a boxing match, ముష్టి యుద్ధంలో దెబ్బలు కొట్టుకొనుట. 16) a rise following a drop in prices, ధరలు తగ్గిన తరువాత తిరిగి పెరుగుట. 17) an automobile race, మోటారు పందెం.

**rallying cry,** **(రా'లియింగ్ క్రై)** a battle cry, war cry, యుద్ధపుకేక.

**ram,** **(రా'మ్)** *n.* 1) the male of the sheep (and allied animals), పొట్టేలు, గొర్రెపోతు, మేక. 2) Aries, మేషరాశి. 3) battering ram, a machine or part of a machine that strikes heavy blows, such as the plunger of a force pump, the weight of a pile driver, or the piston of a hydraulic press, కోట గోడలను పడగొట్టు యంత్రం. 4) a beak at the bow of a warship, used to break through the sides of enemy ships, యుద్ధపు ఓడ ఒక చివర ఏర్పడిన కూచివంటి ఏర్పాటు. 5) a ship with such a beak, కూచి భాగంగల యుద్ధనౌక. 6) a heavy beam used in ancient and medieval warfare for battering down walls and gates, ప్రాచీన కాలంలో కోటగోడలు పగులకొట్టుటకు వాడు పెద్ద దూలం. –*vt.* 7) to butt against, strike head-on, strike violently, strike against, పడగొట్టు. 8) force in, నింపు, దట్టించు, దిగగొట్టు. 9) to push hard, drive down or in by heavy blows, గట్టిగాత్రోయు, గట్టిదెబ్బలతో క్రిందకు దిగగొట్టునట్లు చేయు, నొక్కు, అదుము. 10) to cram, stuff, or thrust, దిగునట్లు చేయు, నొక్కుఅదుము. 11) to push or force, బలంగాత్రోయు.

**ramate,** **(రా'మేట్)** *a.* 1) ramose. divided into many branches, రెమ్మలుగా చీలిన. 2) having many branches, చాలా రెమ్మలుగల.

**ram'bade,** **(రా'మ్బేడ్)** *n.* the elevated platform built across the prow of a vessel for boarding, ఓడలోనికి సామాను లెక్కించుటకు ఎత్తుగా కట్టిన తిన్నె.

**ram'ble,** **(రా'ంబల్)** *n.* 1) roaming, about, తిరుగుట, సంచారం. 2) a walk for pleasure, not to go to any special place, షికారుపోవుట. –*vi.* 3) rove, wander, to wander about, తిరుగు, సంచరించు. 4) to talk or write about first one thing and then another with no useful connections, ఒక విషయాన్ని గురించి వ్రాసి లేక చెప్పి తిరిగి సంబంధంలేని రెండవ విషయాన్ని గురించి చెప్పుట లేక వ్రాయుట. 5) to spread irregularly in various directions, అన్ని దిశలలో నిరంతరం వ్యాపించు చుండుట. – *vt.* 6) to wander over, లక్ష్యం లేకుండా తిరుగు.

**ram'bler,** (రా'ంబ్లర్) *n.* 1) a person or thing that rambles, తిరుగువాడు, సంచారి. 2) any one of various climbing roses having clusters of small, red, yellow, or white flowers, తీగ గులాబీజాతి చెట్లలో ఒక రకం. 3) a bungalow or ranch house, పెద్ద భవంతి.

**rambling,** (రా'ంబ్లింగ్) *a.* 1) that rambles, wandering about, లక్ష్యం లేక తిరుగు. 2) going from one subject to another without clear connections, ఒక దానికొకటి సంబంధం లేనివానిని గురించి తడుము. 3) extending in irregular ways in various directions; not planned in an orderly way, పద్ధతి పాడులేని, అన్నిదిశలలోనికి క్రమం లేకుండా వ్యాపించు. 4) that is a ramble, లక్ష్యం లేక తిరిగెడు.

**rambo,** (రా'ంబో) *n.* 1) an extremely aggressive male, చాలా తీవ్రస్వభావంగల పురుషుడు. – *vi.* 2) to act in an extremely aggressive manner, తీవ్ర స్వభావంతో ప్రవర్తించు.

**rambunctious,** (రా'మ్బన్క్షస్) *(adj)* boisterous ఉదృత, కల్లోలపెట్టే, turbulent అల్లకల్లోలంతో ఉన్న, noisy గందరగోళంగా ఉన్న, un ruly, అదుపులో లేని.

**ram'i-fication,** (రా'మిఫికేషన్) *n.*1) branching out, శాఖలగుట. 2) a branch, కొమ్మ. 3) a dividing or spreading out into branches or parts, శాఖోప శాఖలుగా చీలుట. 4) the manner or result of branching, offshoot, branch, part, subdivision, consequence, శాఖలుగా అగు పద్ధతి.

**ram'iform,** (రా'మిఫామ్) *a.*1) branchlike, కొమ్మవంటి. 2) branched, చీలిన.

**ram'ify,** (రా'మిఫై) *vi.* 1) to divide or spread out into parts resembling branches, కొమ్మలుగా విడు. –*vt.* 2) divide into branches, to cause to branch out, విభజించు.

**ramiparous,** (రా'మిప్యారస్) *a.* dividing or spreading into parts resembling branches, శాఖలను పుట్టించే.

**ramjet,** (రామ్జెట్) *n.* a type of jet engine in which the fuel is fed into air compressed by the speed of the airplane, guided missile, etc., that contains it, ఒకవిధమైన జెట్ యంత్రం.

**ram'mel,** (రామెల్) *n.* refuse wood, పనికిమాలిన కలప.

**ram'mer,** (రామ(ర్)) *n.* 1) one who uses a ram, దిగగొట్టువాడు. 2) an instrument for ramming, నింపెడు సాధనం. 3) ramrod, తుపాకిగజం. 4) one who or that which rams or drives, దిమ్మెస.

**ram'mish, ram'my,** (రామిష్, రామి) *a.* 1) like a ram, rank in smell or taste, గొర్రెవంటి. 2) strong scented, ఘాటుగల వాసనవేసెడు. 3) full of lust or desire, desiring indulgence of sex, sensual, lewd, పూర్తిగా రతిసుఖం కోరెడి లాలసగల. – *n.* 4) a noisy argument or fight, పెద్దగా అరుస్తూ వాదించుకొనుట.

**ra-mose, ra'mous,** (రామోజ్) *a.* having many branches or divided into many branches, కొమ్మలుగల.

**ramp,** (రా'ంప్) *vi.* 1) climb, ప్రాకు. 2) leap, గంతు, గంతులాడు. 3) to rush wildly about, behave violently, తీవ్రంగా ప్రవర్తించు. 4) to jump or rush with fury, కంగారుగా దూకు, పరుగెత్తు. 5) to take a threatening posture, బెదిరించినట్లుగా కనిపించు. –*n.* 6) leap, గంతు, దుముకు. 7) a sloping way connecting two different levels, especially of a building or road, slope, ఎత్తు పల్లాలుగా ఉన్న రెండు ప్రాంతాలను, రోడ్లను కలిపే వాలు మార్గం. 8) an act of ramping, తీవ్రంగా ప్రవర్తించుట.


ramp

**rampage,** (రా'ంపిజ్) *n.* (*pl.* rampages) an outburst of uncontrolled violent or riotous behavior, or a series of violent or riotous actions, నియంత్రణలోని హింసాయుత దౌర్జన్యం పూరిత ప్రవర్తన బయటపడటం లేక హింసాయుత దౌర్జన్యపూరిత చర్యలు వరుసగా జరగటం.

**ramp'ancy,** (రా'ంపన్సీ) *n.* the fact or condition of being rampant, ప్రబలుట, మించి లేక అతిశ యించి యుండుట.

**ramp'ant,** (రా'ంపంట్) *a.* 1) leaping, గెంతుచున్న, దుమికెడు. 2) wild, వెనుకటి కాళ్లపై నిలుచున్న, హద్దు మించి రేగుచున్న. 3) happening in an unrestrained manner, ప్రబలముగా నున్న, అతిశయిల్లెడు. 4) growing without any check, అడ్డూఆపు లేక పెరిగెడి. 5) passing beyond restraint or usual limits, unchecked, హద్దూ లేకుండా సాధారణ హద్దు లను దాటి పోయిన. 6) angry, excited, violent, హింసాపూరిత, ఉద్విగ్నభరిత, కోపము గల. 7) standing up on the hind legs, వెనుకకాళ్ల మీద నిలబడిన. 8) (of animals) rearing, పిల్లలను పెట్టు.

**ram'part, ram'pire,** (రా'ంపాట్, రా'ంపై(ర్)) *n.* 1) a wide bank of earth, often with a wall on top, built around a fort to help defend it, defensive mound of earth, ప్రాకారం, ప్రహరీ. 2) defence, bulwark, రక్షకమైనది. – *vt.* 3) to fortify or surround with, or as if with a rampart, రక్షణగా గోడకట్టి రక్షించు.

**ram'rod',** (రా'మ్రాడ్) *n.* 1) a rod for ramming down the charge in a gun that is loaded from the muzzle, (తుపాకి) గజం. 2) a rod for cleaning the barrel of a gun, తుపాకి గొట్టమును శుభ్రపరచు కడ్డీ.

**ram'shack'le, (రా'మ్‌ష్యాకల్)** *a.* 1) tumble down out of repair, తలక్రిందులైన, బాగుపడుటకు వీలు లేకుండపోయిన. 2) loose and shaky, likely to come apart, వదలుగా, ఊగులాడుతున్న. 3) weak, feeble, బలహీనమైన. 4) decadent, శిథిలమైన.

**ram'ulose', ram'ulous, (రా'ములోజ్, రా'ములస్)** *a.* having many small branches, అనేక చిన్న కొమ్మలు గల.

**ra'mus, (రామస్)** *n.* 1) a small twig, చిన్నకొమ్మ. 2) ram'ify, *vi.* కొమ్మలుగావిడు, శాఖలగు. –*vt.* విభజించు, divide into branches or subdivisions, branch out, ramifi-ca'tion. –*n.* శాఖలగుట, శాఖోపశాఖలుగా చీలుట, branching out; కొమ్మ, a branch or offshoot, ram'iform, *a.* resembling a branch, branch-like, కొమ్మవంటి.

**ran, (రా'న్)** p.t. of *run.* పరుగెత్తెను.

**ranch, (రాన్చ్)** *n.* 1) a stock farm. Ranch'ing; a very large farm and its buildings, గోష్ఠం, పశువులను పెంచేక్షేత్రం (అమెరికా దేశం లోనిది), అశ్వనర్ధన స్థానం, గుఱ్ఱాలశాల. 2) many ranches are for raising cattle, sheep, or horses, పశువులను పెంచే పెద్దదైన వ్యవసాయ క్షేత్రం. 3) cattle-breeding, పశువుల సంరక్షక క్షేత్రం. 4) any farm, especially one used to raise one kind of animal or crop, పశుశాల. 5) the persons working or living on a ranch, పశుక్షేత్రంలో పనిచేసేవారు. – *vi.* 6) to work on a ranch or manage a ranch, పశుక్షేత్రంలో పనిచేయు లేక పశుక్షేత్రం నిర్వహించు.

**ran'cid, (రాన్‌సిడ్)** *a.* 1) having a rank smell or taste, stale, spoiled, క్రుళ్లు కంపు కొట్టెడు, పులిసి పోయిన, బూజెక్కిన. 2) tasting or smelling like stale fat or butter, మురిగిన నూనె లేక వెన్నవలె వాసన వచ్చెడు. 3) nasty, disagreeable, odious, పనికిరాని, ఇష్టపడని కంపుగొట్టే.

**ran-cid'ity, ran'cidnes', (రాన్‌సిడిటి,రాన్‌సిడ్‌నస్)** *n.* rancid quality or condition, క్రుళ్లు కంపు, పులుపుకంపు.

**ran'corous, (రా'న్కొరస్)** *a.* spiteful, bitterly malicious, malicious, అతిధైర్యంగల, మిక్కిలి పగగల.

**ran'cour, (రా'న్కర్)** *n.* hatred, ill–will, పగ, ద్వేషం.

**ran'dom, ★★★ (రా'న్డమ్)** *n.* 1) a roving motion, hazard, chance, నియమంలేని చలనం, ఆకస్మికం. 2) by chance, with no plan, method, or purpose, casual, క్రమములేమి, పద్ధతి లేమి. 3) a random course or movement, నియమం లేని మార్గం, చలనం. 4) at r.= అకస్మాత్తుగా, ఆలోచించకుండ, గురిలేకుండ, –*a.* 5) having no definite aim or purpose, అకస్మాతైన, అనాలోచితమైన, ఉద్దేశ పూర్వకం కాని.

**rang, (ర్యాంగ్)** p.t of ring, మ్రోగించెను.

**range, (రేన్జ్)** *n.*1) row, line, వరుస, పంక్తి, శ్రేణి. 2) class, తరగతి. 3) a step in a ladder, నిచ్చెనమెట్టు. 4) rambling, సంచారం, తిరుగుట. 5) scope and room to ramble, తిరుగుటకు అధికారం (అవకాశం)గల ప్రదేశం. 6) extent and compass of knowledge, జ్ఞానం లోనగు వాని విస్తృతి. 7) the range of a shot, గుండు మొ.వి పోవుదూరం, లేక ప్రాప్తి. 8) the distance between certain limits; extent, కొన్ని సీమల మధ్య దూరం. 9) the distance a gun can shoot or a projectile, laser, radio, or other apparatus can operate, పరిమాణం, తుపాకి పోగల దూరం. 10) the distance from a gun, launching pad, radio transmitter, or other place or device, of an object aimed at or used, తుపాకి, వానిని నిలుపు స్థలం, రేడియో ప్రేషకం మొదలగునవి ప్రభావం చూపగల దూరం. 11) the greatest distance an aircraft, rocket, or the like, can travel on a single load of fuel, ఒకసారి నింపుకొనిన ఇంధనంతో విమానం, రాకెట్ మొదలగునవి పోగలిగిన దూరం. 12) a place to practice shooting, తుపాకిగురిని నేర్చుకొను క్షేత్రం. 13) the act of wandering or moving about, ఇటూ అటూ లక్ష్యంలేకుండా తిరగటం. 13) a row or line of mountains, పర్వతముల శ్రేణి లేక వరుస. 14) a row, line, or series, వరుస, శ్రేణి. 15) a line of direction, నిర్దేశిత వరుస. 16) a rank, class, or order, ఒక వర్గం, హోదా, క్రమం. 17) the district in which certain plants or animals live or naturally occur, కొన్ని మొక్కలు, జంతువులు సహజంగా నివసించు ప్రాంతం. 18) a stove for cooking, వంటపొయ్యి. 19) (mathematics) the set of all the values a given function may take on, నిర్దేశిత ప్రమేయమునకు ఇవ్వదగిన అన్ని విలువల సమితి. 20) (Canadian) a subdivision of a township, concession, ఒకపేట. 21) (surveying) a line extended so as to intersect a transit line, మధ్యగల ఒక రేఖను ఖండించునట్లు పొడిగించబడిన రేఖ. 22) the part of an animal hide near the tail, జంతు చర్మంలో తోక దగ్గరి భాగం. –*vt.* 23) to put in a row or rows, set, array, వరస(లు)గా ఏర్పరచు, క్రమంగా నుంచు. 24) to wander over, తిరుగు. 25) to put in groups or classes, classify, వర్గీకరణం చేయు, సమూహాలుగా చేయు. 26) to put in a line on someone's side, ఎవరో ఒకరివైపు వరుసలో ఉంచు. 27) to make straight or even, సరిగా లేక నిటారుగా చేయు. 28) to find the proper elevation for (a gun), తుపాకికి సరియైన ఎత్తును సమకూర్చు. 29) to direct (a telescope) upon an object; train, దూరదర్శినిని ఒక వస్తువుపై కేంద్రీకరించు. –*vi.* 30) to wander, rove, roam, stroll, సంచరించు. 31) to extend between certain limits, vary within limits, రెండు హద్దులకు నడుమ మారుచుండు, వ్యాప్తించు.

32) be placed in a row, వరుసలుతీరు, వరుసగా నుండు. 33) to run in a line; extend, ఒక వరుసలో పరుగెత్తు. 34) to be found; occur, లభ్యమగు,లభించు. 35) (of a gun, radio, laser, or other device) to have a particular range, తుపాకి, రేడియో, లేజరు కిరణములు ఒక నిర్దేశిత స్థానమున కలుగ చేయు. 36) to find the distance or direction of something, ఒక వస్తువుయొక్క దూరం దిశ కనుగొను. 37) to take up or have a position in a line or other arrangement, ఒక వరుస లేక ఇతర విధానంలో ఒక స్థానమును ఏర్పాటు చేయు. 38) to search an area, ఒక ప్రదేశంలో అన్వేషించు.

**ran'ger, (రేన్జ(ర్))** *n.* 1) a kind of hunting dog, ఒక విధమైన వేటకుక్క. 2) a person employed to guard a tract of forest, అడవుల పై అధికారి. 3) one of a body of armed men employed in ranging over a region to police it, ఒక ప్రదేశమును కాపలాకాచుటకు ఏర్పాటు చేసిన సాయుధుల దళం. 4) a soldier in the United States Army trained for raids and surprise attacks, commando, సంయుక్త రాష్ట్రాలలో ఆకస్మిక దాడులు చేయుటకు నిర్దేశింపబడిన సిపాయిదళంలో ఒకడు. 5) a member of the girl guides from the ages of fourteen to eighteen, బాలికల స్కాట్‌దళ సభ్యురాలు. 6) the official title of the keeper of a royal park or forest, ప్రభుత్వ ఉద్యానవనాన్ని లేక అడవిని కాచే అధికారి.

**rangia', (రేన్జియ)** *n.* a family of sivalves, ఆలిచిప్పలు మొదలయిన వాటిలో పుట్టి పెరుగు ఒక జాతి జలజంతువులు.

**rank, ★★(రా'ంక్)** *n.* 1) row, order, శ్రేణి, వరుస,బారు. 2) position, grade, class, degree, తరగతి, హోదా, స్థానం. 3) high position, ఉన్నతస్థితి. 4) a row or line, usually of soldiers, placed side by side, సిపాయిల బారు. 5) orderly arrangement or array, పద్ధతిలో ఏర్పరచిన విధానం. 6) one of the lines of squares extending left and right across a chess or checkerboard, చదరపు బల్లపై చదరములుగా వరుసగా వ్యాపించి ఉన్న గళ్ళు. –*vt.* 7) to arrange in a row or line, వరుసగా నిలుపు, క్రమంగా ఏర్పరుచు. 8) class, ఒక తరగతిలో చేర్చు. 9) to put in some special order in a list, classify, తరగతులుగా ఏర్పరచు. 10) to be more important than, outrank, అసలుకంటే చాలా ప్రాముఖ్యతగల. –*vi.* 11) be arranged in a particular class or order, ఒక వరుసలో నుండు. 12) to have a certain place or position in relation to other persons or things, ఇతరముల కంటే ప్రత్యేక స్థానంలో ఉండు. 13) to form a rank or ranks, stand in rank; (U.S.) to be the highest in rank or standing, ఒక హోదాలో ఉండు. –*a.* 14) growing thickly and in a coarse way, విస్తారంగా పెరిగిన. 15) extreme, అధికమైన. 16) strong to the taste, తీక్షణమైన రుచిగల. 17) having a strong, bad smell or taste, rancid, చెడ్డవాసనగల. 18) large and coarse, పెద్దది ముతుకగాఉన్న. 19) producing a dense but coarse growth, దట్టంగా గుబురుగా పెరిగిన. 20) strongly marked, extreme, తీవ్రంగా గుర్తించిన. 21) coarse, indecent, అతిమోటుగా, ఇంపుగాలేని. 22) inferior, poor, bad, తక్కువ శ్రేణికి చెందిన, చెడు. 23)(especially law) high or excessive in amount, ధనంలో చాలా తక్కువగా ఉన్న.

**ran'kle, (రా'ంకల్)** *vi.* 1) grow strong, హెచ్చుగు. 2) to be sore, cause soreness, continue to give pain, be inflamed, fester, cause a sore, మండు, రగులు మెర మెరలాడు. –*vt.* 3) to cause pain or soreness in or to, బాధ లేక మంట పట్టించు.

**rank'ly, (రా'ంక్లి)** *adv.* 1) luxuriantly, అధికంగా, హెచ్చుగా. 2) coarsely, ముతుకగా.

**ran'sack, (రా'న్‌శాక్)** *vt.* 1) search thoroughly, to search thoroughly through, మూలమూలలంతట వెతకు. 2) plunder completely, to rob, plunder, పూర్తిగా దోచుకొను.

**ran'som, (రా'న్‌సమ్)** *n.* 1) release, చెరనుండి విడుదల. 2) the price paid or demanded before a captive is set free, విడుదలచేయుట కొరకు ఇచ్చెడు సొమ్ము. 3) a ransoming, redemption, as of a prisoner, slave, or captured goods, for a price, నష్టం, పరిహారం విడుదల చేయుటకు చెల్లించు ధనం. a means of delivering or rescuing, as from sin or its consequences, పరిహార విధానం. –*vt.* 4) to obtain the release of (a captive) by paying a price, సొమ్మిచ్చి విడిపించు. 5) to redeem or deliver, especially from sin or ignorance, పాపం అజ్ఞానాల నుంచి విముక్తి కలిగించు. 6) to release upon payment, ధనం కట్టించుకొని వదలివేయు. 7) to hold for ransom, demand a ransom for, పరిహారం కోసం బంధించి అట్టిపెట్టుకొను, పరిహారంకోరు.

**rant, (రా'న్ట్)** *n.* 1) bombast, extravagant, violent, or noisy speech, నిరర్థకశబ్ద పాండిత్యం, వట్టి పెద్దమాటలు. 2) ranting words, డబడబలాడే మాటలు. 3) a noisy spree, పెద్దగా సద్దుతో కూడిన వివాదం. –*vi.*4) bluster, to speak wildly, extravagantly, violently, or noisily, అర్థగాంభీర్యంలేని పెద్దమాటలాడు. 5) to lead a dissolute life, లాలస జీవితం గడుపు.

**rantipole, (రా'న్టిపోల్)** *n.* 1) a rude, romping boy or girl, కర్కశుడు, చండి. 2) a boisterous, wild fellow, ఉప్పొంగుతూ పిచ్చిగా కనపడేవాడు. 3) a deity, supposed in medieval Europe to have been worshiped by the Moslems, appearing in morality plays as a violent, ranting, overbearing personage, మధ్యయుగాలనాటి ఐరోపా ఖండంలో పూజలందుకొన్న ఒక దేవుడు.

**ran'ula, (రా'నుల)** *n.* (medicine) a cystic tumor under the tongue, caused by the obstruction of the salivary ducts or glands, పశువుల నాలుక మీద పుట్టు కంతి.

**ran'ty, (రా'న్టీ)** *a.* 1) noisy, సద్దుచేసెడు. 2) raving or wild, as with passion, anger, or pain,బాధతో, కోపంతో, కోరికతో, తీవ్రంగా కంగారుపెట్టు. 3) lively, boisterous, or riotous, ఉత్సాహంగా, ఉప్పొంగుతూ, విచ్చలవిడిగా.

**rap, (రా'ప్)** *n.* 1) a smart blow, దెబ్బ, తట్టు. 2) a quick, light blow, ఒక్కసారి, కొట్టిన చిన్న దెబ్బ. 3) a light, sharp knock, తేలికగా తట్టుట. 4) a sound, as of knocking, ascribed to spirits, దయ్యాలని చెప్పే తలపు. 5) blame, rebuke, నింద, దూషణ. 6) conviction, prison sentence, జైలుశిక్ష, శిక్షించుట. *–vi.* 7) knock, to knock sharply, tap, తట్టు. *–vt.* 8) knock on, hit, తట్టు. 9) snatch away, తీసికొనిపోవు. 10) to strike sharply on, ఆకర్షించు, మనసు నపహరించు, పరమానందం లేక పరవశత కలుగ జేయు. 11) to rebuke, criticize, condemn, నిందించు, విమర్శించు, తప్పులుపట్టు. 12) to answer (a spiritual medium) by raps, ఒక ఆధి భౌతిక విధానం ద్వారా. 13) to affect with joy, సంతోషంతో తబ్బిబ్బగు.

**ra-pa'cious, (రెపాసియస్)** *a.* 1) given to plunder and rapine, కొల్లపెట్టెడు, దోచుకొనెడు, బలాత్కారముగా అపహరించెడు. 2) subsisting on prey, బలాత్కారంగా ఇతర జంతువులను చంపి తినెడు, క్రూరమైన. 3) avaricious, greedy, అత్యాశగల.

**ra-pac-ity, (రెపాసిటి)** *n.* a rapacious spirit, action, or practice greed, బలాత్కారమైన అపహరణం, క్రూరంగా తీసికొనుట, కొల్లగొట్టుట, క్రూరత్వం.

**rape, ★★ (రేప్)** *n.* 1) the crime of having sexual intercourse especially with a woman or girl forcibly or without consent, స్త్రీని చెరపట్టుట. 2) the act of seizing and carrying off by force, లాగికొని తీసుకొని పోవుట. 3) any violent seizure or hostile action against a weaker opponent, బలవంతంగా లాగుకొని పోవుట. 4) a small European plant, ఒక చిన్న ఐరోపాఖండపు మొక్క. 5) the refuse of grapes after the juice has been pressed out, ద్రాక్షపండ్ల నుంచి రసం తీసిన తరువాత వచ్చుపిట్టు. *–vt. & vi.* 6) ravish, to seize and carry off by force, చెరపట్టు. 7) to force (especially a woman or girl) to have sexual intercourse, తమతో కామ సుఖం కొరకు బలవంతం చేయు. 8) commit rape on, మానభంగం చేయు. 9) to rob or plunder, దోచుకొను, కొల్లగొట్టు.

**rape oil, (రేప్ ఆయిల్)** a brownish-yellow oil obtained from the rapeseed; colza oil, కుసుమనూనె.

**rap'id, ★★★ (రా'పిడ్)** *a.* 1) quick, fast, moving, acting, or doing with speed, very quick, swift, వేగమైన, వడిగల. 2) going on or forward at a fast rate, వేగంగా ముందుకుపోవు. 3) fairly steep, బాగా ఏటవాలు ఎత్తుగాఉన్న. 4) arranged for, or sensitive to, brief exposures to light, కొద్దిగా వెలుతురు తగులునట్లు ఏర్పాటుచేసిన. *–n.* 5) a part of a river's course where the water rushes quickly, often over rocks near the surface, ఏటియందు నీరు వేగంగా పారు స్థలం.

**ra-pidity, rap'idness, (రా'పిడిటి, రా'పిడ్‌నెస్)** *n.* quickness, swiftness, speed, వేగం, వడి, త్వర.

**rapidly, (రా'పిడ్లీ)** *adv.* moving, acting, or doing with speed, very quick, swift, వేగంగా.

**ra'pier, (రా'పియర్)** *n.* 1) a light long narrow sword, చిన్న పట్టాకత్తి. 2) a long and light two-edged sword with a narrow, pointed blade, used for thrusting, తేలికైన పొడుగాటి సన్నమైన ఖడ్గం.

**rap'ine, (రా'పైన్)** *n.* 1) a robbing by force and carrying off, plundering, pillage, spoliation, కొల్ల, దోపిడు. *–vt.* 2) plunder, కొల్లగొట్టు.

**rapist, (రేపిస్ట్)** *n.* a person who commits rape, మానభంగం చేసినవాడు.

**rapper, (రా'పర్)** *n.* somebody who performs rap music, ర్యాప్ సంగీతాన్ని పాడేవ్యక్తి.

**rapport, (రాపోర్ట్)** *n.* 1) relation, connection, ఐకమత్యం, సంవాదం. 2) agreement, harmony, సామరస్యం, ఒప్పందం.

**rapproch'ment, (రా'ప్రోచ్‌మెంట్)** *n.* 1) (ra-prosh'ment) a coming or bringing closer together again, reconciliation, మరల పొందిక సమాధానం. 2) the establishment or renewal of friendly relations, సంధి, స్నేహం కుదురుట, స్నేహ బంధములను పునరుద్ధరించుకొనుట.

**rapscallion, (రా'ప్‌స్కాలియన్)** *n.* 1) a rascal, ధూర్తుడు. 2) rogue, మోసగాడు. 3) scamp, నీచుడు.

**rapt, (రా'ప్ట్)** *a.* 1) enraptured, lost in delight, ఆనందపరవశుడైన. 2) so busy thinking of or enjoying one thing that one does not know what else is happening, సంతోషంలో ఏం జరుగుతున్నదో కూడా తెలుసుకోలేని ఆనందస్థితి. 3) carried away in body or spirit from earth, life, or ordinary affairs, దైహికంగా శారీరికంగా జీవితం నుంచి సాధారణ పనుల నుంచి విముక్తుడైనట్లు భావించటం. 4) showing a rapt condition, caused by a rapt condition, ఆనందహేతువు వలన కలిగిన పరమానంద స్థితి.

**rapto'res,** **(రా'ప్టోరిజ్)** *n.pl.* a fierce predatory dinosaur, గ్రద్ద, రాబందు మొదలయిన ఘాతుకపక్షులు. rap'tatory, *a.* ఆహారం తినే. rapto'rial, rap to'rius, *as.* seizing by violence as a bird of prey, ఘాతుకపక్షివలె బలాత్కారంగా పట్టుకొనెడు.

**rapture,** **(రా'ప్చ(ర్))** *n.*1) very great joy, ఆనందపరవశత. 2) a strong feeling that absorbs the mind, extreme joy, పరమానందం. –*vt.* 3) to move to rapture, fill with great delight, entrance, ఆనందంచేత మైమరుచునట్లు చేయు.

**rap'turous,** **(రా'ప్చరస్)** *a.* 1) full of rapture, పరవశత కలుగచేయునట్టి. 2) expressing or feeling rapture, అత్యానందకరమైన.

**ra'ra-a'vis,** **(రారావిస్)** *n.* 1) a rare bird, అపురూపమైన, పక్షి. 2) a person or thing seldom met, rarity, a remarkable person, అసాధారణమైన ప్రఖ్యాత పురుషుడు.

**rare,** ★★★ **(రే(ర్))** *a.* 1) seldom seen or found, అరుదైన, వింతైన. 2) extraordinary, అపూర్వమైన, అపురూపమైన. 3) not happening often, unusual, infrequent, తరచుగా సంభవించని. 4) scarce, తరచుగా దొరకని. 5) not thick, పలుచని, దట్టం కాని. 6) not cooked much, పూర్తిగా ఉడుకని, సగం పచ్చిగా నున్న. 7) unusually good or great, అసాధారణమైన. 8) not dense, thin, దట్టంకాని, మందంలేని, పలుచని.

***synonyms*** : exceptional, precious, scarce.

***antonyms*** : abundant, common, usual.

**rar'efaction,** **(రేర్ఫ్యాక్షన్)** *n.* 1) the action of rarefying, పలుచనచేయుట, పలుచనగుట. 2) the pr ocess of being rarefied, పలుచన. 3) (physics)a decrease in density, సాంద్రతలో క్షీణత. 4) the region in which this occurs, సాంద్రతలో క్షీణత కలుగు ప్రాంతం.

**rare'fy,** **(రా'రిఫై)** *vt.*1) make less dense, పలుచనచేయు. 2) to refine, purify, శుద్ధిచేయు. 3) to make (an idea) subtle, ఒక భావం అణగి పోవునట్లు చేయు. –*vi.* to become less dense.

**rare'ly,** ★★★ **(రేర్లీ)** *adv.* 1) not often or commonly, seldom, infrequently, అరుదుగా, అపూర్వముగా. 2) unusually, unusually well, అసాధారణంగా.

**rare'ness,** **(రేర్నెస్)** *n.* seldom seen or found, అరుదుదనం, అపూర్వత్వం, పలుచదనం.

**rar'ee-show,** **(రేరీషో)** *n.* 1) a show carried about in a box, peep show, కాశిరామేశ్వరముల బొమ్మలపెట్టె. 2) any show or spectacle, ఏదైనా విచిత్రంగా ఉండి కన్పించునది.

**rarefaction,** **(రేర్ఫాక్షన్)** *n.*1) the action of rarefying, పలుచబడునట్టు చేయుట. 2) the process of being rarefied, పల్చబడునట్లు చేయుట. 3) a decrease in density and pressure in a medium, such as air, due to the passing of a sound wave or other compression wave, ఒక యానకంలో సాంద్రతలోను, పీడనములోను తగ్గుదల. 4) the region in which this occurs, పలుచదనం జరుగుప్రదేశం.

**rar'ity,** **(రేరిటి)** *n.* 1) something rare, అరుదు. 2) infrequency, అపూర్వత, తరచుకామి. 3) curiosity, అపురూపమైన పదార్థం. 4) thinness, పలుచదనం. 5) fewness, scarcity, అభావం, లేకపోవుట. 6) rare or thin condition, lack of density, thinness, పలుచని, సాంద్రతలేని.

**ras,** **(రాస్)** *n.* 1) a headland, promontory, or cape (used in many place names on the Arabian and African coasts), అగ్రం, ముఖ్యభాగం. 2) any one of a group of genes that are normally present in human, animal, and yeast cells but can cause cancer under certain conditions, మానవశరీరంలో ఉండి, కొన్ని పరిస్థితులలో కాన్సర్‌కు దారితీసే కణములు.

**rasbora,** **(రాస్‌బొర)** *n.* any one of a group of Asian minnows, especially a Malayan species having a black triangle on the posterior part of the body and often kept in aquariums, ఒకజాతి చేపలు.

**ras'cal,** **(రాస్కల్)** *n.* 1) a bad, dishonest person, అతి దుర్మార్గుడు. 2) a mischievous person, child, or animal; scamp, an unprincipled fellow, దుష్టుడు, పోకిరి. 3) a game animal which is not suitable for agrow, వేటకు తగని (పనికిమాలిన) జంతువు. 4) one of the rabble, పదిమందిలో అవేశకావేషాలను రెచ్చగొట్టువాడు. –*a.* 5) low, mean, dishonest, నీచ, నికృష్ట, అవినీతిపరుడు. 6) of low birth, baseborn, base, హీనజాతివాడు, ఛండాలుడు.

**ras'caldom,** **(రాస్క్యాల్డమ్)** *n.* the class of rascals, దుర్మార్గవర్గం.

**ras-cal'ity,** **(రాస్క్యాలిటి)** *n.* 1) wickedness, rascally character or conduct, దుర్మార్గం, దౌష్ట్యం. 2) a rascally act or practice, దుర్మార్గపుపని. 3) rascals as a group, దుర్మార్గుల గుంపు, దుష్టుల గుంపు.

**ras'cally,** **(రాస్కలి)** *a.* 1) base, wicked, trickish; of or like a rascal, mean or dishonest, bad, అతి దుర్మార్గుడైన, అత్యక్రమమైన నడతగల. –*adv.* 2) in a rascally manner, దుర్మార్గ పద్ధతిలో.

**rase,** **(రేస్)** *vt.* 1) to tear down, erase, గీచి లేక గోకియెత్తి వేయు. 2) destroy completely, demolish, నాశనంచేయు.

**rash,** **(రా'ష్)** *a.* hasty, precipitate, too hasty and careless, reckless, ఆలోచించని, సావధానంలేని. 2) taking too much risk, ఎక్కువ ప్రమాదాన్ని పైకెత్తుకొని సిద్ధపడుతూ. 3) characterized by undue haste, అవసరమైన తొందరకలిగిన. 4) quick and strong in action, పనులలో తొందరపాటు, దృఢమైన సంకల్పం గల. – *n.* 5) a group of spots or a raised area on the skin resulting from illness or from touching a harmful substance, చర్మం మీద దద్దుర్లు, మచ్చలు, ప్రమాదకర పదార్థాన్ని ముట్టుకున్నందువలన ఏర్పడు మచ్చలు. 6) a large number, esp. of something happening in a short period of time, చాలా విపరిణామాలు కొద్దిసేపట్లో జరుగునవి, rush (the plant). చిత్తడి నేలలో పెరిగే ఒక మొక్క

***synonyms*** **:** adventurous, impulsive.
***antonyms*** **:** careful, cautious, wary.

**rash'er,** **(రా'షర్)** *n.* a thin slice of bacon or ham for frying or broiling, పందిమాంసపు ముక్క.

**rash'ly,** **(రా'ష్లీ)** *adv.* without thought for what might happen or result, careless or unwise, ఆలోచించకుండ.

**rash'ness,** **(రా'ష్నెస్)** *n.* hastiness, తొందర, దుడుకు, ఆలోచన లేని.

**raso'rial,** **(రాసోరియల్)** *a.* of or having to do with birds that scratch the ground for food, such as the chicken, నేలపై మన్ను కెలికి ఆహారమును వెదకికొను కోడి మొదలయిన పక్షులకు సంబంధించిన.

**rasp,** **(రాస్ప్)** *n.* 1) a coarse file, పెద్ద ఆకురాయి. 2) a harsh, grating sound, కఠినమైన రాపిడి శబ్దం. 3) a coarse file with pointlike teeth, పండ్లలాంటి అంచులతో ఉండే గరుకు ఆకురాయి. 4) the act of rasping, or rubbing with something like a rasp, గరుకు ఆకురాయితో రుద్దుట. –*vt.* 5) to scrape with a rough instrument, ఆకురాయితో రాచు. 6) to utter with a grating sound, కఠిన కంఠ ధ్వనితోమాట్లాడు. 7) to have a harsh, grating effect on, శరీరం పై గీచిన ఫలితంకల, మండు. 8) irritate, దురదపెట్టు. – *vi.* 9) to make a harsh, grating sound, దేనిలోనైనా రాచిన శబ్దం వచ్చే. 10) to produce a harsh effect, కఠిన ఫలితం కలిగించు. 11) grate, రాచు.

**rasp'berry,** **(రాజ్‌బెరి)** *n.* 1) small fruit that grows on bushes, కోరిందకాయ. 2) the raspberry is a species of bramble and belongs to the rose family, కోరిందచెట్టు. 3) a reddish purple, ముదురు ఎరుపురంగు. 4) a sound of disapproval or derision made with the tongue and lips, ప్పు... ప్పు అని పెదవులు నాలుకతో అనంగీకార సూచకంగా చేయు శబ్దం.

**rass'e,** **(రాస)**, *n.* a small civet cat, చిన్నజాతి పునుగు పిల్లి.

**ra'sure,** **(రసూ(ర్))** *n.* erasure, obliteration, effacement, గీచి లేక గోకి తీసివేయుట.

**rat,** ★★ **(రాట్)** *n.* 1) a long-tailed rodent like a mouse but larger, ఎలుక, మూషికం. 2) a low, mean, disloyal person who abandons his party or associates, especially in time of trouble, ద్రోహంగా తన కక్షి వారిని విడిచి పెట్టువాడు. 3) any member of several groups of similar rodents, ఎలుక జాతికి చెందిన జంతువు. 4) any one of various other mammals, such as the muskrat, కలుపు ఎలుకవంటి జంతువు ఏదైనా. 5) a scab, పనివాడు. 6) a roll of hair or other material worn to puff out a woman's hair, వెంట్రుకలచుట్ట. –*vi.* 7) to hunt for rats; catch rats, ఎలుకలను పట్టు లేక చంపు. 8) to behave in a low, mean, disloyal way, అవిశ్వాసంగా ప్రవర్తించు. 9) to act as a rat or scab, ఎలుకలవలె ప్రవర్తించు. 10) to turn informer against one's associates, ఒకని సహచరుల గురించి చాడీలు చెప్పువానిగా మారు. 11) to puff out (hair), (వెండ్రుకలను) ఊదు.

**rata,** **(రాట)** *n.* a large forest tree of New Zealand with dark red flowers and a hard, red wood, న్యూజిల్యాండులో పెరిగే పెద్ద అడవిచెట్టు.

**rat'able,** **(రేటబల్)** *a.* 1) that which can be fixed a rate, వెలకట్టదగిన. 2) in the proper proportion; corresponding, సరియైన అనుపాతంలో. 3) taxable, పన్ను వేయబడెడు.

**ratafi'a,** **(రాటాఫియా)** *n.* 1) a cordial flavored with fruit kernels or almonds, బాదంపప్పుల సారంతో చేసిన రసం. 2) a sweet biscuit similarly flavored, బాదముపప్పుల కుడుము.

**ra-tan'** **(రా'ట్యాన్)** Rattan. 1) a kind of palm with very long, thin, jointed stems, పేముచెట్టు. 2) a cane, switch, or stick, especially a walking stick, made from a piece of such a stem, పేము బెత్తము.

**rataplan,** **(రాటప్లాన్)** *n.* 1) the sound or the military drum, (యుద్ధ) దుందుభి నాదం. 2) the sound of a drum, tattoo, పెద్ద రాంఢోలు శబ్దం.

**rat'atat,** **(రాటాట్)** *n.* sound of repeated knocks, as of a drumstick, కఱ్ఱతో మాటిమాటికిడోలు మొ. వాటి మీద కొట్టుటవల్ల కలిగిన ధ్వని.

**rate,** ★★★ **(రేట్)** *n.* 1) price, ధర, వెల. 2) a quantity, amount, or degree measured in proportion to something else, fixed portion, నిర్ణయింపబడిన వంతు. 2) tax, పన్ను. 3) the degree of speed, progress, accumulation, or other measure, వేగం, అభివృద్ధి, సంచయం లేక ఇతరముల

పరిమాణం. 4) a price, ధర. 5) class, తరగతి. 6) grade, వర్గం. 7) rating, పరిమాణం. 8) a tax on property for some local purpose, స్థానిక ఉపయోగానికి వేసే ఆస్తిపన్ను పరిమాణం. 9) a style of living, జీవన విధానం, స్థాయి. 10) at the r. of = వంతున, చొప్పున. 11) At any r. = ఏవిధము నసైనను.—*vt.* 12) to put a value on, estimate, వెలకట్టు. 13) to consider, regard, ఎంచు, తలచు. 14) scold, తిట్టు, చీవాట్లు పెట్టు. 15) fix tax on, పన్నువేయు. 16) to put in a certain class or grade, ఒక ప్రత్యేక తరగతి లేక వర్గములో చేర్చు. 17) to be worthy of, తగినట్లుగా అగు. 18) to subject to a certain tax, ఒక పన్నుకు గురియగు. 19) to fix at a certain rate, కొంత పరిమాణమును నిర్ణయించు. 20) to arrange for transporting (goods) at a certain rate, ఒక పరిమాణంలో సామానులను చేర వేయుటకు నిర్ణయించు. 21) to design for a certain speed, కొంత వేగము కొరకు నమూనా తయారుచేయు. 22) to determine the speed of, వేగమును ప్రమాణీకరించు. – *vi.*23) to be ranked, be considered, పరిగణించు.

**rate meter, (రేట్‌మీటర్)** a device in a radiation counter which indicates the rate at which ions are absorbed, అయానులను ఏ పరిమాణంలో స్వీకరించిందో తెలిపే మీటరు.

**rate'-pay'er, (రేట్‌పేయర్)** *n.*పన్ను ఇచ్చువాడు, a tax-payer.

**rathe, (రేథ్)** *adj* : blooming early in the day or in the year, త్వరగా పుష్పించునట్టి. (eg : *the rathe flower*)

**rath'er, ★★★ (రా'దర్)** *adv.* 1) preferably better, మఱియొకదానికంటె మేలుగా. 2) some what, కొంచెం, ఏమాత్రం. 3) more willingly, more readily, by preference, ఎక్కువ అనుకూలంగా, ఎక్కువ సంసిద్ధంగా. 4) more properly, with better reason, హేతుబద్ధంగా సరిగా. 5) more truly or correctly, సత్యంగా. 6) to some extent, more than a little, somewhat, కొంతవరకు, కొద్దిపాటి కంటే ఎక్కువగా. 7) (with verbs) in some degree, కొంత పరిమాణంలో. 8) on the contrary, అందుకు విరుద్ధంగా. 9) earlier, sooner, వెనువెంటనే, త్వరగా.

**rat-ifi-cation, (రా'టిఫికేషన్)** *n.* confirmation; approval, స్థిరపఱచుట, నిశ్చయపఱచుట.

**rat'ify, (రాటిఫై)** *vt.* to confirm, approve, ఆమోదించు, గట్టిచేయు.

**ra'tio (రేషియో),** *n.* 1) the relation between two numbers or quantities expressed as a quotient; relative magnitude, రెండు సంఖ్యలకు గల సంబంధం, నిష్పత్తి. 2) a quotient expressing this relation, నిష్పత్తిని తెలుపు గుణకం. 3) proportional relation or rate, especially of gold to silver, అనుపాత పరిమాణ సంబంధం.

**rati-oc'inate, (రా'టియోసినేట్)** *vi.* to carry on a process of reasoning, reason, హేతువులవలన ఉపపాదించు, తర్కించు.

**ratio-c'ina'tion, (రాటియోసినేషన్)** *n.* 1) reasoning, process of reasoning, తర్కం, హేతువుల వల్ల ఉపపాదించుట. 2) a conclusion arrived at by reasoning, హేతువు వలన ఉపపాదింపబడిన అంతిమ విషయం.

**ra'tion, (రా'షన్)** *n.* 1) a fixed allowance of food, సిపాయికిచ్చు దినబత్తెం. 2) daily allowance of food for a person or animal, ఒక వ్యక్తి లేక జంతువుకై వాడు దినబత్తెపు ఖర్చు. –*vt.* 3) to allow only certain amounts to, కొన్ని విధములైన పద్దులచే అనుమతించు. 4) to distribute in limited amounts, నియంత్రిత పరిమాణంలోనే పంచుట. 5) to supply with rations, దినబత్తెమును అనుమతించుట.

**ra'tional, ★★★ (రా'షనల్)** *a.* 1) reasonable, బుద్ధిగల. 2) sensible, reasoned out, జ్ఞానంగల. 3) reasoning, వివేక విశిష్టమైన. 4) reasonable, సయుక్తికమైన. 5) able to think and reason clearly, హేతుబద్ధంగా ఆలోచించగల. 5) of reason, based on reasoning, తర్కంపై ఆధారపడిన కారణాలకు చెందిన. 6) (mathematics) of or having to do with a rational number; involving no root that cannot be extracted, అకరణీయ సంఖ్యలకు చెందిన, సాధింపరాని వర్గమూలములు లేని. –*n.* 7) that which is rational or reasonable, హేతుబద్ధంలేక తర్కబద్ధమైన.

**ra'tion-a'le (రేషనాలి),** *n.* 1) the reasons, కారణములు. 2) the explanation of principles, కారణములు కనబఱచుట. 3) the fundamental reason; the whys and wherefores, మూలకారణం. 4) a statement of reasons, reasoned principles, కారణముల పట్టిక.

**rationalise, (రా'షనలైజ్)** *vt.* 1) to make rational or conformable to reason, హేతుమాత్రంచే వివరించు. 2) to treat or explain in a rational manner, హేతుబద్ధంగా ప్రవర్తించు లేక వివరించు. 3) to find (often unconsciously) an explanation or excuse for, కారణం లేక సాకు వెదకు. 4) to explain (myth, legend, or other belief) in terms of contemporary scientific knowledge, కట్టుకథలు, నమ్మకాలు, విశ్వాసాలను ఆధునిక శాస్త్రీయ దృక్పథంలో వివరించు. 5) to organize or run (a business, industry, operation, or institution) on economically sound or proven methods of administration and production, వ్యాపారం, పరిశ్రమ, కార్య నిర్వాహణలను లేక సంస్థాగత నిర్వాహణను సరియైన విధానములలో నిర్వహించి నడుపు. 6) (mathematics) to clear from irrational quantities, కరణీయ విలువల నుంచి మార్చు. –*vi.* 7) to find excuses (often unconsciously) for one's desires, ఒకని కోరికలకు సాకులు వెదకు.

**ra'tionalism, (రా'షనలిజ్మ్)** *n.* 1) the principle or habit of accepting reason as the supreme authority in matters of opinion, belief, or conduct, కారణవాదం. 2) the philosophical doctrine that reason is in itself a source of knowledge, independent of the senses, కారణమే దానంతట అది జ్ఞానమునకు మూలము కాగలదని, అది ఇంద్రియముల పై ఆధారపడదను తత్త్వ సిద్ధాంతం. 3) (theology) the examination of dogma or the explanation of the supernatural by reason, మూఢవిశ్వాసమును పరీక్షించి అతీంద్రియ శక్తులకు హేతువు ద్వారా వివరించుట.

**ra'tionalist, (రా'షనలిస్ట్)** *n.*1) a person who accepts reason as the supreme authority in matters of opinion, belief, or conduct, హేతువాది,తార్కికుడు. 2) an adherent of the philosophical theory of rationalism, హేతువాద సిద్ధాంతమును అనుసరించువాడు. 3) a believer in the theological doctrine of rationalism, హేతువాద తత్త్వ సిద్ధాంత విశ్వాసి.

**ra'tion-al'ity, (రా'షనాలిటి)** *n.* 1) possession of reason, జ్ఞానవిశిష్టత, వివేకం, తెలివి. 2) the possession of reason; reasonableness, యుక్తత. 3) a rational or reasonable view, హేతువాద, సామంజస దృష్టి. 4) practice, ఆచరణ. 5) reason, or doctrine, హేతువు లేక సిద్ధాంతం.

**ratoon, (రా'టూన్)** *n.* 1) a new shoot from the root of a sugar-cane, చెఱకువేరునుండి పుట్టిన క్రొత్తమొలక. 2) a shoot springing up from the root of a plant after it has been cropped, నాటిన తరువాత పైకి వచ్చు మొలక, అంకుర మూలాలు. –*vi.,& vt.* 3) to send up or cause to send up new shoots after being cropped, నాటిన తరువాత పైకి అంకురములు వచ్చుట లేక పైకి వచ్చునట్లు చేయుట.

**rat race, (రా'ట్రేస్)** a frantic confusion or scramble, especially as applied to senseless competition, tiring but inescapable routine, గందరగోళం, పిచ్చిపోటీ.

**rats'bane, (రా'ట్స్‌బేన్)** *n.* any poison for rats, ఎలుక పాషాణం.

**rat snake, (రా'ట్స్నేక్)** any one of various snakes, such as the corn snake that kill rats and other rodents, ఒక రకమైన పాము.

**rat-tan', (రా'ట్యాన్)** *n.* 1) cane, బెత్తం, పేము. 2) a walking stick, వేత్రం, చేతిబెత్తం. 3)a kind of palm with very long, thin, jointed stems, పేము చెట్టు. 4) the stems of such palm trees, పేముచెట్టు యొక్క మొలకలు. 5) a cane, switch, or stick, especially a walking stick, made from a piece of such a stem, బెత్తం.–*vt.* 6) beat with a r., బెత్తంతో కొట్టు. 7) construct with r, బెత్తంతో చేయు, బెత్తం నేయు లేక అల్లు.

**rat-tat, (రా'ట్యాట్)** *n.* a sound as of rapping, ఒక వస్తువుపై తట్టుటవలన కలుగు శబ్దం.

**rat'tle, (రా'టల్)** *vi & vt.* గలగల శబ్దంచేయు, clatter; చిన్న చిన్న ధ్వనులు చేయు, to make a number of short, sharp sounds; చిన్న తీక్షణమైన ధ్వనులతో కదులు, to move with short, sharp sounds; అర్థవంతముగాని మాటలు హడావిడిగా మాట్లాడు, to talk quickly, on and on, in a lively but rather pointless manner; డబడబ లాడు, to cause to rattle; త్వరగా చెప్పుట లేక చేయుట, to say or do quickly; చెడగొట్టు, తికమక పరచు, confuse; కంగారుచేయు, upset; అస్తవ్యస్తము చేయు, to disturb, కలతపెట్టు, to stir up; రెచ్చగొట్టు, rouse; తీవ్రముగా వెంటాడు, to chase (game) vigorously. –*n.* గలగల ధ్వని, clatter ; బిడ్డలు ఆడుకొనుగిలక, a toy or instrument that makes a noise when it is shaken; చాలాచిన్న, తీక్షణమైన శబ్దాలు, a number of short, sharp sounds.

**rat'tle-head'ed, (రా'టిల్‌హెడెడ్)** *a.* స్థిరబుద్ధి లేని, unsteady, like a rattlebrain, giddy, whimsical, foolish.

**rat'tle-mouse, (రా'టల్‌మౌస్)** *n.* గబ్బిలము.

**rat'tle-snake', (రా'టల్‌స్నేక్)** *n.* ఒకజాతి పాము, a poisonous American snake.

**rat'tling, (రా'ట్‌లింగ్)** *n.* గడగడ ధ్వని, గడగడధ్వనిచేయు, that rattles; చురుకైన, ఉత్సాహవంతమైన, fast and lively, brisk; చాలామంచి, చక్కని, గొప్పైన, ప్రాముఖ్యతగల, very fine, great, important.

**rat'trap', (రా'ట్రాప్)** *n.* ఎలుకబోను, a trap for rats; శిథిలభవనము, a dilapidated building, as where rats are thought to abound; నిరాశాపూరితస్థితి, a hopeless situation.

**rau'city, (రాసిటి)** *n.* గద్గదస్వరము, దగ్గుత్తిక, గొంతుజూసిన ధ్వని, hoarseness, harshness.

**rau'cous, (రాకస్)** *a.* గద్గదమైన, గొంతురాసిన, hoarse, harsh-sounding.

**rav'age, (రా'విజ్)** *n.* ధ్వంసము, destruction, devastation; నాశము, violent destruction; పాడు, ruin; హతము, despointment, ruin; కొల్ల, plunder. –*vt.* పాడుచేయు, ధ్వంసముచేయు, destroy; కొల్లగొట్టు, plunder; నాశనము చేయు, ధ్వంసముచేయు, to lay waste, damage greatly, destroy. –*v.i.* నాశనముచేయు, to work destruction.

**ra'vager, (రా'విజర్)** *n.* ధ్వంసము చేయువాడు, కొల్లగొట్టు వాడు, one who ravages.

**rave, (రేవ్)** *vi.* బుద్ధిభ్రమజెందు, వెఱ్ఱిగా మాటలాడు, పలవరించు, be delirious, అసంబంధముగా మాటలాడు, talk excitedly; తీవ్ర ఆవేశంతో మాట్లాడు, to talk wildly; చాలా ఆసక్తితో ఉత్సాహంతో మాట్లాడు, to talk

with very great or too much enthusiasm; పెద్దగా అరచు, కేకలు వేయు, to howl, roar, rage; నౌకా, దీపస్తంభం, lighthouse. –*v.t.* తీవ్రంగా ఆవేశంతో మాట్లాడు, to express in a frenzied or wild manner.

**rav'el, (రా'వెల్)** *vt.* చిక్కు తీయు, disentangle; చిక్కుతీయు లేక మరింత పీకి చిక్కుచేయు, entangle; to separate the threads of, fray; స్పష్టము చేయు, రహస్యము విప్పు, to make plain or clear, unravel; తికమకపరచు, ఇరికించు, to tangle, involve, confuse.

**ra'ven, (రేవ్న్)** *n.* మాలకాకి, a large, black bird like a crow but larger. – *a.* నున్నని, దట్టమైన నలుపు, deep, glossy black.

**rav'enous, (రే'వనస్)** *a.* తినెడికోరిక గల, voraciously hungry; తీక్షణమైన, ఆకలిగల, furiously hungry; ఆకలి వలన క్రూరమైన, extremely greedy.

**ra-vine', (రవీన్)** *n* కనుమ, కొండలసందు,లోయ, a mountain cleft; పారేనీటితో కోసివేసిన లోతు, ఇరుకైన పొడవైన లోయ, a long, deep, narrow valley eroded by running water.

**rav'ish, (రా'విష్)** *vt.* బలత్కారముగా పట్టుకొనిపోవు, to carry off by force, seize and carry away by violence; అత్యానందము కలిగించు, సంతోష పరవశత కలుగ జేయు, transport or delight with joy ; చెఱపట్టు, చెఱచు, rape; కొల్లపెట్టు, చెడగొట్టు, to plunder, despoil.

**rav'isher, (రా'విషర్)** *n.* చెఱపట్టువాడు, చెఱచువాడు, to carry off by force, seize and carry away by violence.

**rav'ishing, (రా'విషింగ్)** *a.* మనోహరమైన, ఆనందముచే పారవశ్యము కలుగజేసెడు, very delightful, enchanting, rapturous.

**rav'ishment, (రా'విష్మెంట్)** *n.* బలత్కారముగా ఎత్తుకొని పోవుట, abduction; చెఱపట్టుట, rape; పరమానందము, ecstasy.

**raw, ★★ (రా)** *a.* పచ్చి, పండని, అపక్వమైన, not cooked ; పండని, unripe; ఇంకను పనిచేసి వస్తువులుగా తయారు చేయని, in the natural state; not manufactured, treated, or prepared, unprepared for use ; అనుభవము లేని, not experienced, not trained; మిక్కిలి చలిగావున్న, damp and cold, bleak; చర్మము తీసిన, ఎర్రని, with the skin off, sore; నాగరికతలేని,మోటైన, uncivilized; brutal; మోటైన, నాణ్యతలేని, having a crude quality, not refined in taste; కఠినమైన, సాత్వికతలేని, harsh, unfair. – *n.* పచ్చిమాంసము,the raw flesh; శరీరముపై ఎఱ్ఱని మచ్చ లేక దద్దురు, a raw or sore spot on the body.

***synonyms*** **:** crude, green, sore
***antonyms*** **:** cooked, experienced, ripe

**ray, ★ (రే)** *n.* 1) a line of light, beam, కిరణం. 2) a line passing through the navel, నాభినుండి పోవుగీత. 3) a line or stream of heat, electricity, or other radiant energy, వ్యాపించు శక్తి రూపములైన కాంతి, విద్యుత్‌వంటి కిరణం. 3) any stream of particles moving in the same line, ఒక సరళరేఖలో ప్రయాణించు కణప్రవాహం. 4) a thin line like a ray, coming out from a center, కేంద్రంనుండి వెలువడు అతిపలుచని రేఖవంటి కిరణం. 5) the marginal portion of the flower head of certain composite plants, composed of ray flowers or petals, పుష్పం యొక్క శీర్ష భాగం. 6) one of the vertical bands of tissue between the pith and the bark of a tree or other plant, చెట్టు యొక్క బెండు, బెరడులకు మధ్యగల కణముల నిటారు బంధం. 7) a slight trace, faint gleam, కనిపించీ కనిపించని కాంతి. 8) a glance of the eye, కంటిచూపు. 9) any one of various fishes that have broad, flat bodies with very broad fins, దృష్టి, టేకిచేప. – *vi.* 10) to extend in lines from the center, కేంద్రం నుండి రేఖలుగా వెలువడు. 11) to issue as rays, కిరణమువలె వెలువడు. 12) to shine, ప్రకాశించు. –*vt.* 13) to send forth in rays, radiate, కిరణములుగా బైటకు వెదజల్లు. 14) to treat with rays, as with X rays, క్ష-కిరణముల వలె ప్రవర్తించు. 15) to throw rays upon, కాంతి కిరణములను వెలువరించు.

**ray-finned, (రేఫిన్డ్)** *a.* having fins consisting of soft or spiny rays with a web of skin around them, మెత్తని మోపులుగల.

**ray flower or floret, (రేఫ్లా(ర్) ఆర్ రేఫ్లోరెట్)** one of the marginal flowers or florets of a daisy, aster, or other composite flower, ఒకరకమైన పుష్పజాతి.

**ray gun, (రేగన్)** 1) a gun or other instrument that is supposed to shoot radioactive rays, కాంతులను చిమ్ము కిరణములను వెలువరించు పరికరం. 2) anything resembling such a gun, as a scientific instrument producing a form of radiation, ఒకరకమైన రశ్మ్యుద్గారతను వెలువరచు శాస్త్రీయ పరికరం.

**ray hair, (రేహెయిర్)** one of the slender filaments in the finfold of an embryo fish, ఒక రకమైన చేపలోని మొప్పమడతలలో ఉండు ఒకానొక సన్నని దారంవంటి పదార్థం.

**raying, (రేయింగ్)** *n.* exposure to radioactivity, రశ్మ్యుద్గారత ప్రసరించుట.

**rayleigh wave, (రేలైవేవ్)** a vertical, ripple-like wave on or just below the surface of the earth, caused by seismic disturbances, భూగర్భాంతర్గత కలతల వలన ఏర్పడు అలవంటి కిరణాలు.

**ray'less,** (రేలెస్) *a.* 1) dark, చీకటియైన. 2) without rays, కిరణములు లేకుండా. 3) sending out no rays, కాంతికిరణములు వెలువపరచని. 3) dark, gloomy, కాంతిహీనమైన, చీకటియైన.

**raynaud's disease,** (రెనాడ్స్‌డిసీజ్) a primary disorder of the vascular system, especially in the fingers and toes, due to the obstruction of blood supply, నాడీ సంబంధ ప్రాథమిక రోగం.

**raynaud's phenomenon,** (రానాడ్స్ ఫెనామినన్) a condition in which the hand or fingers turn white or blue, especially as a symptom of Raynaud's disease, నాడి సంబంధ జబ్బుకు గుర్తుగా చేతులు, వ్రేళ్ళు తెల్లగా, నీలంగా మారుట.

**rayon,** (రేయాన్) *n.* 1) ray, కిరణం. 2) radius, వ్యాసార్థం. 3) synthetic textile fibre, a fiber or fabric made from cellulose treated with chemicals, మాయపట్టు. 4) cloth made of this fiber, కృత్రిమ వస్త్రం. – *a.* 5) made of rayon, కృత్రిమ పట్టుతో చేయబడిన.

**ra'yonnant,** (రేయనాన్ట్) *a.* 1) sending out rays, కిరణాలను ప్రసరింపజేసెడు. 2) having radiating lines, as some architectural or other decoration, కొన్ని నిర్మాణ అలంకరణలలో వికిరణ రేఖలుగల.

**raze,** (రేజ్) *vt.* 1) efface, చెఱుపు. 2) level with the ground, పడద్రోసి నేలతో సమం చేయు. 3) to tear down, destroy completely, demolish, నాశం, చేయు. 4) to scrape off, erase, తుడిచివేయు.

**razon,** (రేజాన్) *n.* a bomb with movable control surfaces in the tail that can be adjusted by radio signals from a plane to control the bomb in range and azimuth, విమానం నుండి పేల్చగలిగిన ఒక రకమైన బాంబు.

**ra'zor,** ★ (రేజర్) *n.* a tool with a sharp blade to shave with, మంగలికత్తి, క్షురం.

**razor-billed auk,** (రేజర్ బిల్డ్ ఆక్) an auk of the North Atlantic resembling the great auk but smaller, మంగలికత్తివంటి ముక్కుగల ఒకజాతి సముద్రపు పక్షి.

**razor clam or fish,** (రేజర్‌కామ్ ఆర్ ఫిష్) any one of various bivalve mollusks with a long, narrow shell, రెండు చిప్పలుండే పొడవైన చిన్న నత్త జాతి గుల్లచేప.

**razor edge,** (రేజర్ ఎడ్జ్) 1) a keen, razorlike edge, పదునైన కత్తివంటి అంచుగల. 2) razor's edge, కత్తిఅంచు.

**ra'zure** (రాజూర్) = rasure. the act of scraping or shaving, erasure, obliteration, రాచుట, రుద్దుటలేక గొరుగుట.

**RDX** (Research Department Explosive), (ఆర్.డి. ఎక్స్) 1) a powerful and highly sensitive crystalline explosive used in combination with other explosive substances in bombs, depth charges, etc., అతి ప్రమాదకరమైన ప్రేలుడు పదార్థం. 2) another name cyclonite, దీనికిగల ఇంకొకపేరు 'సైక్లొనైట్.

**re,** (రి) *pref.* as re-admit, etc., తిరిగి, మళ్ళీ, పునః ప్రతి, బదులు మొ. అర్థములిచ్చెడు ఉపసర్గం.

**re,** (రి) 1) in the matter of, ఆ విషయమునకు చెందిన. 2) with reference to, ఒక విషయమునకు సంబంధించిన.

**reach,** ★★★ (రీచ్) *vt.* 1) extend, stretch, చాచు. 2) deliver, అందుకొను, అందిచ్చు. 3) arrive at, చేరు. 4) attain to, పొందు. 5) to get to, arrive at, come to, పొందు, చేరు, వచ్చు. 6) to stretch out, hold out, extend, వ్యాపించు, చాచు, పట్టుకొను. 7) to extend to, వ్యాపించు. 8) to get in touch with (someone), అందుబాటులో ఉండు. 9) to move to touch or seize (something), try to get, లాగుకొనుటకు, తగులుటకు కదలు. 10) to get at; influence, ప్రభావవంతముచేయు. 11) to take and pass with the hand, తీసుకొని చేతితో తగులు. –*vi.* 12) to stretch, చేయిచాచు, అందుకొన ప్రయత్నించు. 13) to extend, as in space, time, or influence, వ్యాపించు. 14) to get or come, function, carry, చేయు, వచ్చు, పొందు. 15) to make a stretch in a certain direction, move as if to touch or seize something, ఒక దిశలో చాచు. 16) to succeed in coming, as to a place, point, or person, వచ్చుటలో సఫలీకృతుడగు. 17) to sail on a course with the wind forward of the beam, ఒక మార్గంలో ఓడ ప్రయాణం చేయు. –*n.* 18) he act of stretching out, extension, చాచుట. 19) power of reaching, అదుకొను శక్తి, అందుబాటు, అందిక, ప్రాప్తి. 20) the extent or distance of reaching, చేరవలసిన దూరం. 21) range, పరిమాణం. 22) power, శక్తి. 23) capacity, సామర్థ్యం. 24) the part of a river, channel, or lake between bends, వంపులలో నది, కొలను లేక సరస్సులభాగం. 25) the part of a canal between locks, రెండు లాకుల మధ్య గల భాగం. 26) a pole from the rear axle of a wagon or carriage to the bar above the front axle, మోటారు వాహనాలలో వెనుక ఇరుసుకు ముందు ఇరుసుకు పైన ఉండు కడ్డీకి మధ్యన ఉండు ఇనుపకడ్డీ.

**re-act',** ★★ (రియాక్ట్) *vt.* 1) respond by taking action, ప్రతిస్పందించు. 2) respond emotionally, తిరిగిచేయు. 3) to cause (a substance) to form a chemical reaction, రసాయనిక చర్య జరుపు. –*vi.* 4) to act back, have an effect on the one that is acting, ప్రతిఘాతంచేయు. 5) to act in re-

sponse, ప్రతీకారం చేయు. 6) to respond in some manner, have an opinion of some proposal, ఏదో ఒకవిధంగా తిరిగిచేయు, ఒక ప్రతిపాదన పై అభిప్రాయం కలుగు. 7) to act chemically. Acids react on metals, రసాయనికంగా చర్య జరుపు. 8) to return, as to a previous state or level, పునఃయథాస్థితికి వచ్చు.

**re-act,** **(రియాక్ట్)** *trans. verb.* to act over again, మరల చర్య జరుపు.

**re-ac'tion,** ★★★ **(రియాక్షన్)** *n.*1) an action in response to some influence or force, ప్రతీకారం. 2) the response of the body to a test for immunization or the like, రోగ నిరోధక పరీక్షకు శరీరపు ప్రతిచర్య. 3) the response of a nerve, muscle, or organ to a stimulus, ఒక చర్యకు నాడి, కండరం లేక శరీరావయవం జరుపు ప్రతిచర్య. 4) a response, such as to an idea or plan, attitude, feeling, opinion, ఒక భావం, ఉపాయం, దృక్పథం. 5) an action in the opposite direction, ఒక చర్యకు ప్రతిదిశలో జరుగుచర్య. 6) a chemical action of two substances on each other which results in the formation of one or more additional substances, రెండు రసాయన పదార్థాలు ఒకదానిపై ఒకటి చర్య జరిపి వేరొక లేక కొన్ని అదనపు రసాయన పదార్థములను ఉత్పత్తిచేయుట. 7) the change resulting from such chemical action, ఇట్టి చర్యలవలన వచ్చు లేక జరుగుమార్పు. 8) a political tendency toward a previous, usually more conservative, state of affairs, తనపూర్వ పరిస్థితులపై రాజకీయ దృక్పథం. 9) a drop in prices following a rise in prices, as on a stock market, స్టాక్ మార్కెట్‌పై ధరలు, వస్తువుల సేవలు పెరుగుటచే ధరలు తగ్గుటవంటిది. 10) an equal and opposite force which a body exerts against a force that acts upon it, తనపై పని చేయు ఒక బలమునకు సమాన ప్రతిచర్య జరుగుట.

**re-ac'tionary,** **(రియాక్షనరి)** *a.* 1) having to do with or favoring a return to a previous, usually more conservative, state of affairs, ప్రతిఘాతమైన. – *n.* 2) a person who favors a return to a previous, usually more conservative, state of affairs, especially in politics, extreme conservative, యథాపూర్వ స్థితికి చేరవలెనని రాజకీయ భావన.

**reactionism,** **(రియాక్షనిజమ్)** *n.* reactionary principles and ideas, inclination toward a previous state of affairs, especially in politics, ప్రతిక్రియాత్మకత.

**reaction key,** **(రియాక్షన్ కీ)** 1) (psychology) an instrument to record movement of response in a reaction experiment, ప్రతి క్రియాత్మక ప్రయోగంలో ప్రతిక్రియను నమోదుచేయు పరికరం.

**reaction time,** **(రియాక్షన్ టైమ్)** the interval of time between a stimulus or signal and the response to it, ఒక ఉద్దేపనకు లేక అట్టి చిహ్నానికి దానికి వచ్చు ప్రతిక్రియకు మధ్యగల కాలం.

**reaction turbine,** **(రియాక్షన్ టర్బైన్)** a turbine whose wheels are turned by the weight or pressure of water or steam as well as by its speed of flow, చర్యాటర్బైన్ లేక ప్రతిక్రియాత్మక దహన యంత్రం.

**reactive circuit,** **(రియాక్టివ్ సర్క్యూట్)** a circuit with impedence from inductance or capacity or to both, చర్యాత్మక వలయం.

**reactive coil,** **(రియాక్టివ్ కాయిల్)** a wire coil, often with an iron core, to produce reactance, చర్యాత్మక సర్పిలం.

**reactive drop,** **(రియాక్టివ్ డ్రాప్)** the fall of potential in a circuit from reactance, చర్యాత్మక క్షీణత.

**reactive power,** **(రియాక్టివ్ పవర్)** (electricity) the product of the effective current in amperes, the effective voltage in volts, and the sine of the angular phase difference between them. The unit of reactive power is the var, చర్యాత్మక శక్తి.

**reactor,** ★ **(రియాక్టర్)** *n.*1) a device for splitting atoms to produce atomic energy without causing an explosion, రియాక్టర్. 2) a person or animal that reacts positively to a medical test, వ్యక్తి లేక జంతువు కొన్ని వైద్య పరీక్షలకు సకారాత్మక ప్రతిచర్యను చూపువాడు. 3) a person or animal that reacts, ప్రతిచర్య చూపు వ్యక్తి లేక జంతువు.

**read,** ★★★ **(రీడ్),** *vt.* 1) peruse, చదువు, పఠించు. 2) comprehend, అర్థం చేసికొను, గ్రహించు, తెలిసికొను. 3) learned, (రెడ్), చదివిన, పాండిత్యంగల. 4) to get the meaning of (writing or printing), అర్థం తెలుసుకొను. 5) to find out from writing or print, అచ్చునుంచో వ్రాతనుంచో గ్రహించు. 6) to speak out loud (printed or written words) say aloud, పెద్దగా చెప్పు. 7) to show by letters, figures, or signs, అక్షరాలు, అంకెలు, గుర్తులతో చూపు. 8) to study (a subject), ఒక విషయమును అధ్యయనం చేయు. 9) to get the meaning of, understand, అర్థాలు తెలుసుకొని గ్రహించు. 10) to receive and understand (a person's voice transmitting over radio), రేడియోలో వినబడే గొంతును గుర్తించు. 11) to give the meaning of, interpret, అర్థం, చెప్పు, వ్యాఖ్యానించు. 12) to introduce (something not expressed or directly indicated) by one's manner of understanding or interpreting, వ్యక్తి యొక్క అలవాటు మొదలైన వానిచే పరిచయం చేయు. 13) to give (a lecture or

lesson) as a reprimand, విమర్శించుచు ఉపన్యాసం నిచ్చు. 14) to absorb information from (a punch card, magnetic tape, or other input device), ఒకదాని నుండి సమాచారం గ్రహించు. 15) to decode (a genetic message), జన్యు సందేశమును డీకోడ్ చేయు. – *vi.* 16) to get the meaning of something written or printed, వ్రాతలో, అచ్చులో ఉన్నదాని అర్థం తెలుసుకొను. 17) to learn from writing or print, వ్రాత, అచ్చు నుంచి తెలుసుకొను. 18) to say aloud the words one sees or touches, చూచుచున్న స్పృశించుచున్న పదములను పెద్దగా చెప్పు. 19) to convey a statement when read, చదివి ప్రకటనను తెలుపు. 20) to admit of being read or interpreted, చదివినట్లు వ్యాఖ్యానించినట్లు అంగీకరించు. – *n.* 21) an act or spell of reading, చదువుట లేక ఉచ్చరించు. 22) a thing to read, matter for reading, చదువ వలసిన. 23) r.out = చదివి వినిపించు. 24) r.to himself = తనకుతాను చదువుకొను. 25) r.through = విశేషంగా చదువు, 26) well r. = విజ్ఞానుడైన.

**read'able,** **(రీడబల్)** *a.* 1) easy or pleasant to read, interesting, fit to be read, legible, చదువదగిన, స్పష్టంగానున్న. 2) interesting, మనోహరమైన, ఆసక్తిగొలుపు. 3) capable of being read, legible, స్పష్టమైన, చదువుటకు తగిన.

**read'er,** ★★★ **(రీడ(ర్))** *n.* 1) a person who reads, చదువువాడు. 2) a book for learning and practicing reading, బాలుర పాఠ్యపుస్తకం. 3) a person employed to read manuscripts and estimate their fitness for publication, వ్రాత ప్రతులను చదివి వానిని ప్రకటన అర్హతను నిర్ణయించుటకు నియమించిన వ్యక్తి. 4) proofreader, అచ్చుగాలీ ప్రూఫులను సరిచేయువాడు. 5) an instructor in certain universities, కొన్ని విశ్వవిద్యాలయములలో అధ్యాపకుడు. 6) an assistant who grades and corrects examinations and reads papers for a professor, ప్రొఫెసర్‌కు బదులుగా ప్రశ్నాపత్రములు దిద్ది కాగితములు చదువు సహాయకుడు. 7) a person who reads or recites to entertain an audience, కొన్నింటిని చదివి, కంఠస్థము చేసిన అప్పగించు వాడు, పాఠములు, ఇతరములు కొందరు సభాసదులకు చదివి వినిపించువాడు. 8) an electronic device that absorbs information from punch cards, magnetic tape, or other input devices, పంచ్ కార్డుల నుంచి, అయస్కాంత టేపుల నుంచి సమాచారమును రాబట్టు యంత్రం. 9) a device for reading microfilm, మైక్రోఫిలిమ్ మొదలైనవానిని చదువుటకు ఉపయోగపడు పరికరం. 10) microfilm or other printed material reduced in size, మైక్రో ఫిలిం ఇంకా ఇతరములను చదవటానికి వీలైన సూక్ష్మపరికరాలు.

**readership,** **(రీడర్‌షిప్)** *n.* the group or number of people who read a particular publication, పాఠక సంఖ్య, పాఠకత, ఒక ప్రచురణకు చదివే సమూహం లేక చదువరుల సంఖ్య.

**read'ily,** ★★ **(రెడిలీ)** *adv.* 1) quickly; promptly, without delay, తక్షణమే, లాలస్యంచేయక. 2) willingly, ఇష్టంతో. 3) easily, without difficulty, తేలికగా.

**read'iness,** **(రెడినెస్)** *n.* 1) the condition of being ready, preparedness, సిద్ధంగా నుండుట, సిద్ధం 2) willingness, ఆలస్యము చేయక, ఉద్యుక్తత, ఇష్టం. 3) skill, dexterity, సమయస్ఫూర్తి, నేర్పు. 4) quickness, promptness, సంసిద్ధత. 5) ease, facility, సౌలభ్యత. 6) willingness, ఇష్టపూర్తి.

**read'ing,** ★★★ **(రీడింగ్)** *n.* 1) the act or process of getting the meaning of written or printed words, perusal, చదువుట. 2) scholarship, చదువు, పాండిత్యం. 3) the study of books or other written material, పుస్తకాలు లేక ఇతర వ్రాతలను చదువుట. 4) the amount shown by letters, figures, or signs on the scale of an instrument, అక్షరాలు, గుర్తులు, అంకెలచే లేక ఒక వస్తువుపైగల గుర్తులచే సూచించినవానిని తెలుసుకొనుట. 5) the form of a given word or passage in a particular copy or edition of a book, ఒక పదం లేక కొంత భాగమును వ్రాసిన విధానం పాఠాంతరం. 6) interpretation, వివరణ. 7) formal recital of a bill, or part of it, before a legislature, ఒక చట్టం యొక్క చిత్తు ప్రతి పరిశీలన. – *a.* 8) that reads, చదివిన. 9) used in or for reading, చదువుటకు ఉపయోగించిన. 10) of or for reading, చదువుటకు సంబంధించిన.

**re'-ad-just',** **(రీఆడ్జస్ట్)** *vt. & vi.* rearrange, to adjust again, arrange again, తిరిగి అమర్చు, దిద్దు.

**re'ad-just'ment,** **(రీఆడ్జస్ట్‌మెంట్)** *n.* to change the way or behave to fit a new or different situation, తిరిగి సరిచేయుట.

**re'ad-miss'ion,** **(రీఅడ్మిషన్)** *n.* admission again or anew, మఱల ప్రవేశం, పునఃప్రవేశం.

**re'-ad-mit',** **(రీఅడ్మిట్)** *vt.* admit again, తిరిగి చేర్చుకొను.

**read'y,** ★★★ **(రెడీ)** *a.* 1) prepared for action or use at once, prepared, సిద్ధంగానున్న, సన్నద్ధమైన. 2) willing, ఉద్యుక్తమైన; ఇష్టంగల. 3) prompt, speedy, అనాలస్యమైన, తక్షణమైన. 4) skilful, dexterous, చురుకైన, సమయస్ఫూర్తి గల, నేర్పుగల. 5) on the point, about (adv), ఎదురుగా ఉన్న. 6) r. money = సిద్ధంగా ఉన్న డబ్బు. 7) willing, ఉన్ముఖంగానున్న. 8) quick, prompt, సిద్ధపడిఉన్న. 9) quick in thought or action, dexterous, ప్రావీణ్యంగల. 10) likely, liable, apt, జరుపదగు, సరియగు. 11) easy to get at, very easy to reach, immediately available, అందుకొనుటకు తెలివైన. –*vt.* 12) to make ready, prepare, సిద్ధపరచు. –*n.* 13) the condition or position of being prepared for action, చర్యలై సిద్ధంగా ఉన్న

స్థితి. *adv.* సిద్ధంగా. 14) r. at. hand = సమీపమున సంసిద్ధంగ నుండు. 15) r. food = సిద్ధాన్నం. 16) r.to drop down = పడుటకు సిద్ధంగా సున్న. 17) r. to go = వెళ్లుటకు సిద్ధంగానున్న. 18) r. to burst forth = కష్ట సుఖముల చేత గుండె బ్రద్దలగుటకు సిద్ధంగా నున్న. 19) r. wit = సమయస్ఫూర్తి కరమగు హాస్యం.

**ready-made', (రెడీమేడ్)** *a.* 1) made already, ready for immediate use, made for anybody who will buy, not made to order, చేయబడి తయారుగానున్న. 2) having little or no individuality, as if made by mass production, and kept in readiness for any use or occasion, ప్రత్యేకత, అనేకములో ఒకటి అయిన. – *n.* 3) a ready-made object, సిద్ధపరచబడిన వస్తువు.

**ready-mix, (రెడీమిక్స్)** *a.* 1) that contains the proper inactive ingredients and is ready for use after mixing with water, milk, or other, usually liquid, substance, అప్పటికప్పుడు పదార్థములను కలిపి తయారుచేసిన. –*n.* 2) a preparation that is ready for use after mixing with a liquid solution, ద్రవంతో కలిపి ఉపయోగించు మందు.

**ready room, (రెడీరూమ్)** a room where members of an aircrew meet to receive a briefing or a call to fly, వైమానిక సిబ్బంది బయలుదేరబోవు ముందు ఆదేశములు అందుకొను సమావేశమందిరం.

**read'y-witted, (రెడీవిటిడ్)** *a.* quick of apprehension, mentally alert, చురుకైన, బుద్ధిగల.

**re-a'gent, (రీయేజంట్)** *n.* a substance used to detect the presence of other substances by the chemical reactions it causes, చర్యాకారక పదార్థం, ఇతర పదార్థముల చేరికను తెలిసికొనుటకు సాధ్యమైన పదార్థం, సాధక ద్రవ్యం.

**reagin, (రియజిన్)** *n.* 1) one of a group of antibodies that reacts with the allergens, as of hay fever, ఒక వర్గ ప్రతి జీవకములు. 2) a substance in serum and cerebrospinal fluid that behaves like an antibody, వెన్నెముకలోను, రక్తరసి (సీరమ్)లోను ఉండు పదార్థం.

**real, ★★★ (రియల్)** *a.* 1) existing as a fact, not imagined or made up, actual, true, నిజమైన,వాస్తవమైన, యథార్థమైన. 2) (things) fixed, as real estate; not artificial, స్థావరమైన. 3) (law) of or having to do with immovable property. Land and houses are called real property, స్థిరాస్థులకు సంబంధించిన. 4) of or having to do with things, యథార్థ. 5) (mathematics) either rational or irrational, not imaginary, కరణీయలేక ఆకరణీయరాసి అయిన కల్పితం కాని. 6) of or having to do with an image formed by actual convergence of rays, కాంతికిరణములు కేంద్రీకృతమగుటచే ఏర్పడిన ప్రతిబింబమునకు సంబంధించిన 7) (economics) measured by reference to useful goods rather than money, ధనముతో కాకుండా ఉపయోగకర వస్తువుల ప్రమాణముతో లెక్కించిన 8) (philosophy) existing in or having to do with things, and not words or thought merely, వాస్తవ వస్తువులు విషయములకు సంబంధించిన భావనలకు కాని. –*n.* 9) something real or having a real existence, యథార్థమైన, యథార్థ రూపంగల.

***synonyms*** : absolute, genuine, tangible
***antonyms*** : imaginary, unreal

**re-al'gar, (రియల్‌గా(ర్))** *n.* a lustrous orange-red mineral, a sulfide of arsenic, used in fireworks, సింధూరం.

**real'ity, ★★★ (రియాలిటి)** *n.* actual existence, true state of affairs, నిజం, వాస్తవం, యథార్థం. 2) a real thing, యథార్థవస్తువు. 3) actual fact, యథార్థ విషయం.

**real-izable, (రియలైజబుల్)** *a.* that can be realized, అనుభవసిద్ధం కాదగిన.

**re'al-iza'tion, (రియలైజేషన్)** *n.* 1) the action of realizing or result of being realized, నిజమగుట, నెఱవేరుట, అనుభవమునకు తెచ్చుకొనుట. 2) a clear understanding, full awareness, perception, స్పష్టఅవగాహన, పూర్తి జ్ఞానం, గ్రహింపు. 3) the exchange of property for its money value, ధనవిలువకు ఆస్తిని మార్పిడి చేసుకొనుట. 4) the obtaining or acquiring (of money, a fortune, or property), ధనం, సంపద, ఆస్తిని సంపాదించుట.

**re'alize, ★★★ (రియలైజ్)** *vt.* 1) to make real; bring into actual existence, నిజపఱచు, వాస్తవంచేయు. 2) accomplish, సాధించు, నెఱవేర్చు. 3) feel vividly, పొందు, సాక్షాత్తుగా అనుభవించు. 4) to understand clearly, be fully aware of, స్పష్టంగా అవగాహన చేసుకొను. 5) to cause to seem real, యథార్థంగా కనిపించునట్లు చేయు. 6) to change (property) into money, ఆస్థిని ధన రూపంలోనికి మార్చు. 7) to obtain as a return or profit, బదులుగానో లేక లాభముగానో పొందు. 8) to bring as a return or profit, ప్రతిఫలంగానో లేక లాభముగానో తెచ్చు. –*vi.* 9) to convert property into money, ఆస్తిని ధన రూపంలోనికి మార్చు. 10) to make a profit, లాభంపొందు. 11) to change an asset, right, or property into money or other real property, ఆస్తి, వస్తువులు, హక్కు మొదలైనవానిని స్థిరాస్థిగా లేక ధనరూపం లోనికి మార్చు.

**re'ally, ★★★ (రియలీ)** *adv.* 1) actually, truly, in fact, నిజంగా, వాస్తవంగా. 2) indeed. Eg. Oh, really?, నిజంగా, యథార్థంగా.

**realm,** ★ **(రెల్మ్)** *n.* 1) a kingdom, రాజ్యం, రాష్ట్రం. 2) dominion, ఒకనికి అధీనమైన ప్రదేశం. 3) province, బాపతు, ఇలాకా. 4) a region or sphere in which something rules or prevails, range, extent, ఒక విధమైన నియమములు, చట్టములు వర్తించు ప్రాంతం. 5) a prime division of the earth's surface, containing one or more regions, భూమియందలి ప్రత్యేక విభాగం.

**ream, (రీమ్)** *n.* 1) sheets of paper of the same size and quality, 480 or 500 టావుల కాగితముల దొంతి. 2) a very large quantity, చాలా ఎక్కువ పరిమాణ వస్తువులు. – *vt.* 3) to enlarge or shape (a hole), ఒక ఆకారమును (రంధ్రమును) పెద్దది చేయు. 4) to remove with a reamer, బెజ్జములను పెద్దదిచేయు పరికరంతో తీసివేయు.

**re-an'imate, (రీయానిమేట్)** *vt.* 1) revive, తిరిగి జీవమిచ్చు, బ్రతికించు. 2) encourage, ధైర్యం కలుగ జేయు. 3) to restore to life, give fresh spirit, vigor, or activity, to, పునర్జీవం పొందు.

**re-an 'imation, (రీయానిమేషన్)** *n.* 1) revival, తిరిగి బ్రతుకుట. 2) the act or operation of reanimating, తిరిగి బ్రతికించు చర్య. 3) a reanimated state, తిరిగిచైతన్య స్థితిని తెచ్చుకొనుట.

**reap, (రీప్)** *vt. & vi.* 1) to cut (grain), cut and gather, కొడవలితో కోయు. 2) to reap a crop, పొలం నుండి పంటకోయు. 3) receive as a reward, పొందు, ఫలమనుభవించు. 4) to gather (a crop), పోగుచేయు. 5) the invention of machinery, యంత్రమును కనుగొనుట. 6) to cut grain or gather a crop from, ధాన్యమును కోసి పంటను పోగుచేయుట. 7) to get as a return or reward, తిరిగిపొందు లేక బహుమతి పొందుట.

**reap'er', (రీప(ర్))** *n.* a machine that cuts and collects crops, or a person who cuts and collects crops by hand, కోతకోయు యంత్రం లేక పంట కోయువాడు.

**reap'ing, (రీపింగ్)** *n.* to cut and gather a crop, especially a grain crop from the land when it is growing, కోయుట, కోత.

**reaping-hook, (రీపింగ్ హుక్)** *n.* a tool with a short, curved blade on a short handle, used for cutting grass, reaping grain, and the like, sickle, కొడవలి.

**re'ap-pear, (రీఅపియ(ర్))** *vi.* appear again, to come into sight again, తిరిగి కనబడు.

**re'ap-pear'ance, (రీఅపియరన్స్)** *n.* the act or fact of reappearing, మరల కనబడుట, పునర్దర్శనం.

**rear,** ★★ **(రియ(ర్))** *n.* 1) the back or hind part, the back part, back, వెనుక, వెనుకటిభాగం. 2) the last part of an army, fleet, or other group engaged in a struggle, యుద్ధంలో వెనుకభాగంలో ఉండే సైన్యం. 3) the space or position behind, or at the back of, anything, వెనుక, వెనుకగలది. – *a.* 4) hindmost, at the back, in the back, వెనుకటి. –*vt.* 5) raise, ఎత్తు, పైకెత్తు. 6) cause to rise, నిలువబెట్టు. 7) build, కట్టు. 8) to make grow, help to grow, bring up, పెంచు, పోషించు. 9) breed, (జంతువులను) సాకు. 10) to breed (livestock), పిల్లలనుపెట్టు. 11) to set up, build, స్థాపించు, నిర్మించు, ఏర్పరచు. 12) to lift up, raise, పైకెత్తు, లేపు. 13) to set upright, నిటారుగా నిలుచునట్లు చేయు. 14) to exalt, అభివృద్ధిపరచు. –*vi.* 15) to rise on the hind legs, rise, (గుర్రం మొ.నవి) కాళ్ళపై నిలుచు.

**rear-driven, (రియర్ డ్రివెన్)** *a.* driven by power transmitted to the rear wheels, వెనుక చక్రములకు శక్తిని కలిగించునట్టి.

**rearguard, (రియర్‌గార్డ్)** *a.* designed or carried out to prevent, delay, or evade, diverting or delaying as a defensive measure, ఆలస్యం, ఎగవేత, తలాయింపులు లేకుండా చేయుటకు, పద్ధతి ప్రకారం నిరోధక చర్యగా ఏర్పాటుచేసిన.

**rearhorse, (రియర్‌హోర్స్)** a large insect that holds its forelegs, ముందుకాళ్లను పైకెత్తు, పెద్ద పక్షి.

**rear'mouse', (రియర్ మౌస్)** *n.* a bat, ఒక జాతి గబ్బిలం.

**rear sight, (రియర్ సైట్)** the sight closer to the eye of the user in a weapon that has a pair of sights, రెండు దృష్ట విధానాలుగల ఆయుధమునకు దగ్గరగల దృష్టి.

**rear-view mirror, (రియర్ వ్యూ మిర్ర(ర్))** a movable mirror inside an automobile or truck that gives the driver a view of what is behind him, మోటారు కారులోని కదిలే అద్దం.

**rear'ward', (రియర్‌వర్డ్)** *n.* 1) the rear, especially of an army or fleet, సైన్యమందు వెనుక రక్షణార్థం ఉండు భాగం, వెనుకటిది. – *a & adv.* 2) toward or in the rear, వెనుకటి, వెనుకవైపునకు.

**re-as-cen'sion, (రియసెన్షన్)** *n.* the act of reascending, తిరిగి యెక్కుట.

**reascent, (రియసెంట్)** *n.* 1) the act of reascending, తిరిగి ఎక్కువ పని. 2) a rise, such as of ground, following a descent, పైకి ఎగురుట.

**rea'son,** ★★★ **(రీజన్)** *n.* 1) cause or motive, as for an action or feeling, ground of argument, కారణం, హేతువు, సబబు. 2) object, motive, నిమిత్తం. 3) understanding, వివేకం, జ్ఞానం. 4) an explanation, justification, న్యాయం, క్రమం. 5) the ability or power to think and draw conclusions, intelligence, ఆలోచించి, పర్యవసాన

ములను కనుగొనుశక్తి. 6) a reasonable or sensible view of a matter, right thinking, common sense, హేతుబద్ధమైన, స్పష్టమైన దృక్పథం. 7) sanity, ఆరోగ్య దృక్పథం. 8) justice, satisfaction, న్యాయం, సంతృప్తి. – *vi.* 9) to think things out, think logically, solve new problems, హేతుబద్ధంగా ఆలోచించు, కొత్త సమస్యలను పరిష్కరించు. 10) to draw conclusions or inferences from facts or premise, యథార్థ విషయముల నుంచి నిర్ణయించు. 12) to consider, discuss, argue, తర్కించు, వాదించు.– *vt.* 13) to persuade by reasoning, హేతువులను చూపి చర్చించు. 14) to argue, conclude, or infer, వాదించు, తర్కించు. 15) to support with reasons, కారణాలతో బలపరచు. 16) to reason about or discuss (what, why, or how), హేతువాదంతో ఒప్పించు ప్రయత్నం చేయు.

**rea'sonable, ★★★ (రీజనబల్)** *a.*1) according to reason, sensible, not foolish, rational, జ్ఞానంగల,తెలివిగల. 2) logical, సబబైన. 3) proper, క్రమమైన. 4) moderate, మితమైన. 5) not asking too much, fair, just, సాధారణమైన. 6) not high in price, inexpensive, ఎక్కువ ధరకాని. 7) able to reason, హేతుబద్ధంగా వాదించతగిన.

**rea'sonableness, (రీజనబల్‌నెస్)** *n.* based on or using good judgment, and therefore fair and practical, యుక్తత, న్యాయం, ఆనతిక్రమం.

**rea'sonably, ★★ (రీజనబ్లి)** *adv.* in a reasonable manner, with reason, న్యాయంగా.

**rea'soner, (రీజనర్)** *n.* వాదించువాడు.

**rea'soning, (రీజనింగ్)** *n.* 1) argument, logic, తర్కించుట,హేతువాదం. 2) the process of drawing conclusions from facts, యదార్థ విషయములనుంచి కిరణములను కనుగొను పద్ధతి.

**rea'sonless, (రీజన్‌లెస్)** *a.* 1) irrational, వివేచనం లేని. 2) lacking the power to reason, కారణం లేని, సబబులేని. 3) lacking good judgment or sense, తగిన నిర్ణయంలేమి. 4) without reason, unreasonable, కారణం లేక, హేతుబద్ధం కాని.

**re'as-sem'ble, (రీఅసెంబల్)** *vt. & vi.* to bring or come together again, మరల కూర్చు.

**re'as-sert', (రీఅసార్ట్)** *vt.* to assert again, తిరిగి చెప్పు.

**re'as-sertion, (రీఅసర్షన్)** *n.* a repeated assertion of the samething, the act of asserting again, మరల అదియే చెప్పుట.

**re'-as-sume', (రీఅజ్యూమ్)** *vt.* to assume again or anew, resume, తిరిగి తీసుకొను.

**re'as-sumption, (రీఅజంప్షన్)** *n.* a second assumption, తిరిగి తీసికొనుట.

**re'-as-sur'ance, ★★ (రిఅష్యూరెన్స్)** *n.* 1) new or fresh assurance, మరల స్థిరంగా జెప్పుట, తిరిగి హామీ ఇచ్చుట. 2) the restoration of courage or confidence, తిరిగి కలిగింపబడిన నమ్మకం. 3) reinsurance, పునః విశ్వాసం.

**re'-as-sure', (రి అష్యూ(ర్))** *vt.* 1) restore confidence to, తిరిగి స్థిరంగా జెప్పు. 2) to assure again or anew, క్రొత్తగా హామీ ఇచ్చు. 3) to insure again, తిరిగి హామీ ఇచ్చు.

**re'at-tempt', (రిఅటెంప్ట్)** *vt.* to attempt again, మరల ప్రయత్నించు.

**rebate, (రీబేట్)** *vt.* 1) to beat down, తగ్గించు. 2) to return part of money paid, చెల్లించిన కొంతధనమును తిరిగి ఇచ్చివేయు. 3) to make dull, blunt, మందంగా, మొద్దుగా తయారుచేయు. –*n.* 4) a return of part of money paid, partial refund, discount, తగ్గింపు, తగ్గింపబడినది.

**re-bate'ment, (రీబేట్‌మెంట్)** *n.* తక్కువ.

**reb'el, ★★ (రెబల్)** *vi.* 1) revolt, to resist or fight against law or authority, తిరుగబడు, రాజును గాని అధికారులు మొ. వారిని ఎదిరించు. 2) to feel a great dislike or opposition, తీవ్ర వ్యతిరేకత లేక అసంతృప్తి కలుగు. –*n.* 3) a person who resists or fights against authority instead of obeying, insurgent, తిరగబడువాడు, ఎదిరించువాడు.

***synonyms*** **:** defy, dissent, resist.

***antonyms*** **:** acquiesce, obey.

**re-bel'lion, (రిబెలియన్)** *n.* 1) resistance to authority, తిరుగుబాటు, ఎదిరింపు. 2) a fight against one's government, ప్రభుత్వమునకు వ్యతిరేకంగా అగుట. 3) resistance against any power or restriction, ఏ పాలననైనా నిరోధించుట. 4) the act or condition of rebelling, revolt, తిరుగుబాటు చేయుట, ఎదిరించుట.

**re-bel'lious, (రిబెలియస్)** *a.* 1) insubordinate, refractory, తిరుగబడెడు, లొంగని రాజు నెదిరించెడు. 2) defying authority, acting like a rebel, rebelling, అధికారం లేక ప్రభుత్వమును ఎదురించుట. 3) hard to manage, hard to treat, సమాధాన పరచుటకు వీలుకాని.

**re-birth, (రీబర్త్)** *n.* 1) a new birth, being born again, పునర్జన్మం. 2) the act or process of reviving, coming back into existence or into a former condition, as of strength or power, పునరుద్ధరణ, తిరిగి ఉనికిలోనికి తెచ్చి యధా పూర్వస్థితి కల్పించుట.

**re-born', (రీబార్న్)** *a.* born again, తిరిగి పుట్టిన.

**re-bound', (రిబౌండ్)** *vi.* 1) spring back, ఎగయు. 2) to get back to a good condition, bounce

back, recover, మంచి స్థితికి తిరిగిమారు. 3) to leap, spring, గెంతు, దుముకు. –*vt.*4) to cause to spring back, వెనుకకు దుముకునట్లు చేయు. 5) to echo back, ప్రతిధ్వించు. –*n.*6) the act or process of springing back, rebounding, బలమైన తాకుడు వల్ల వెనుకకు తుళ్ళుట. 7) (basketbal) a ball that bounds back off the backboard or the rim of the basket after a shot has been made, బాస్కెట్‌బాల్ క్రీడలో బంతినివేయగా బోర్డు వెనుక తగిలి లేక ఇనుపచువ్వకు తగిలి వెనుకకు వచ్చుట.

**re'-buff', (రిబఫ్)** *n.* 1) driving back, వెనుకకు కొట్టి వేయుట. 2) defeat, repulse, అపజయం, నిరాకరణం. 3) a blunt or sudden check to a person who makes advances, offers help, or makes a request, snub, ముందుకు పోవు వ్యక్తికి అకస్మాత్తుగా ఏర్పడిన అడ్డు. –*vt.* 4) beat back, వెనుకకు కొట్టివేయు. 5) repel, నిరాకరించు, గద్దించు.

**re-build', ★★ (రీబిల్డ్)** *vt. & vi.* to build again or anew, మరల కట్టు.

**re-buke', (రిబ్యూక్)** *vi. & vt.* 1) check, గద్దించు. 2) to express disapproval of, reprove, అనంగీకారం తెలుపు. 3) to repress, check, అడ్డుకొను, ఆపు. –*n.* 4) an expression of disapproval; scolding, reproof, గద్దింపు.

**re'bus, (రీబస్)** *n.* a representation of a word or phrase by pictures, letters, numbers, or combinations of these to suggest the syllables or words, అక్షరములకు మారుగా బొమ్మలు మొ. వాని ద్వారా ఒకరిపేరు గాని ఒక విషయంగాని తెలియజేయు పద్ధతి, శబ్దచిత్రం.

**re-but', (రిబట్)** *vt.* 1) drive back, వెనుకకు కొట్టివేయు. 2) repel, refute, to oppose by evidence on the other side or by argument, try to disprove, ఎదురు వాదముచెప్పు. 3) to repel, repulse, వెనుకకు కొట్టు, తిప్పికొట్టివేయు.

**rebuttal, (రిబటల్)** *n.* the act or process of rebutting, కాదనటం, నిరాకరణం.

**re-but'ter, (రిబటర్)** *n.*1) an argument that rebuts, ఎదురువాదం. 2) a person who rebuts, తిప్పి కొట్టు వ్యక్తి.

**re-cal'citrance, (రిక్యాల్‌సిట్రాన్స్)** *n.* a refusal to submit, conform, or comply, నిరాకరణం, మూర్ఖత.

**re-cal'citrant, (రిక్యాల్‌సిట్రాన్ట్)** *a.* 1) kicking back, తన్నివేసెడు. 2) refractory, తిరుగుబాటు చేసెడు. 3) resisting authority or control, disobedient, ప్రభుత్వమును, నియంత్రణను నిరోధించు ఎదిరించు, ఎదురు తిరుగు.

**re-cal'citrate, (రిక్యాల్‌సిట్రేట్)** *vt. & vi.* 1) kick back, తన్నివేయు. 2) to show strong objections, opposition, or resistance, నిరాకరించు.

**recal'esce, (రికాలెసి)** *vt.* to show a new a state of glowing heat, ప్రకాశమానమైన వేడిగలస్థితిని మరలచూపు.

**re-call',★★★ (రికాల్)** *vt.*1) withdraw, మళ్ళించు, వెనుకకు త్రిప్పు. 2) annul, రద్దుపఱచు. 3) recollect, to call back to mind, remember, జ్ఞాపకమునకు దెచ్చుకొను. 4) to call back, మళ్ళించు. 5) order back, త్రిప్పిరమ్మను. 6) to bring back, restore, revive, వెనుకకు తీసుకొని రమ్మను. 7) to take back, withdraw, ఉపసంహరించు కొను, వెనుకకు తీసుకొను.

**re-cant', (రిక్యాంట్)** *vt.&vi.* 1) retract, to take back formally or publicly, withdraw or renounce (as a statement, opinion, or purpose), తానుచెప్పిన దానిని మఱల కాదను, రద్దుపఱచు. 2) to retract (as a promise or oath), వాగ్దానమును వెనుకకు తీసుకొను. 3) to give up (a purpose), వదలివేయు, త్యజించు. –*vi.* 4) to renounce an opinion or allegiance, ఒక అభిప్రాయమును లేక విధేయతను వదలుకొను.

**re'can-ta'tion, (రిక్యాంటేషన్)** *n.* the act of recanting, public or formal renouncing, చెప్పినదానిని మరల కాదనుట.

**re'ca'pit'ulate, (రిక్యాపిచ్యులేట్)** *vt. & vi.*1) to repeat or recite the main points of, tell briefly, sum up, చెప్పిన దంతయు మరల సంక్షేపంగా చెప్పు. 2) (biology) to repeat or reenact successive steps in a process, ఒక విధానంలోని విషయముల న్నింటిని తిరిగి విధించు.

**re'ca-pit'u-lation, (రికాపిచ్యులేషన్)** *n.*1) a brief statement of the main points, summary, చెప్పిన విషయమునకు సంగ్రహం. 2) (biology) the repetition in the development of an embryo of stages in the evolution of the species, ప్రాణులజీవ పరిమాణమున పిండదశలు అన్ని తిరిగి జరుగుట.

**re'ca-pit'ulatory, (రికాపిచ్యులేటరీ)** *a.* having to do with or characterized by recapitulation, giving a summary of the chief parts or points, చెప్పిన దానిని మరల సంక్షేపంగా చెప్పునట్టి.

**re-cap'tion, (రిక్యాప్షన్)** *n.* taking back by peaceble means goods, children, etc. from someone who has no right to detain them, తిరిగి తీసికొనుట.

**re-cap'ture, (రిక్యాప్చ(ర్))** *n.* 1) retaking, తిరిగి పట్టుకొనుట. – *vt.* 2) retake, to capture again, have again, తిరిగి పట్టుకొనుట. 3) to recall, వెనుకకు పిలుచు. 4) (of the government) to take (a company's excess profits), ఒక సంస్థ యొక్క అధిక లాభాలను ప్రభుత్వం తీసుకొను.

**re-cast', (రిక్యాస్ట్)** *vt.* 1) throw again, తిరిగివేయు. 2) to cast again or anew, mould anew, తిరిగి పోయు. 3) repeat in a new form, వేఱు విధమున చెప్పు. 4) to make over, remodel, క్రొత్త నమూనా తయారుచేయు, నమూనా.

**re-ce'de, ★ (రిసీడ్)** *vi.* 1) to go backward, move backward, move back, వెనుకకుబోవు. 2) to slope backward, నెమ్మదిగా వెనుకకుపోవు. 3) to withdraw, ఉపసంహరించుకొను. 4) to go or fall back, decline in character or value, తగ్గు, వెనుకకుపోవు, విలువలో వ్యక్తిత్వంలో తరుగుదల. –*vt.* తిరిగి ఇచ్చివేయు.

**re-ceipt', ★★ (రిసీట్)** *n.* 1) a written statement that money, a package, or a letter has been received, acknowledgment, పుచ్చుకొనుట, పుచ్చుకొనినట్లు వ్రాసి యిచ్చు చీటి, చెల్లు చీటి. (usu. in the *pl.*) 2) the act of receiving or fact of being received, పుచ్చుకొనునది. 3) a recipe, చేయు విధానం. – *vt. & vi.* 3) to write on (a bill or invoice) that something has been received or paid for, అందినదని పైన వ్రాయు. 4) to acknowledge in writing the receipt of (money or goods), రశీదు ముట్టినట్లుగా అంగీకరించు. 5) to give a receipt, ముట్టిన రశీదు ఇచ్చు.

**re-ceiv'able, (రిసీవబల్)** *a.* 1) fit for acceptance, పుచ్చుకొనదగిన, అంగీకరింపదగిన. 2) on which payment is to be received, చెల్లింపులు స్వీకరించదగిన. 3) which is to be received, స్వీకరించవలసిన.

**re-ceive',★★★ (రిసీవ్)** *vt.* 1) to take (something offered or sent); take into one's hands or possession, పుచ్చుకొను. 2) accept, అంగీకరించు. 3) admit, ప్రవేశమిచ్చు. 4) hold, పట్టు. 5) to have (something) bestowed, conferred, or granted, ఇవ్వదగిన, సమర్పించదగిన లేక మంజూరు చేయదగిన. 6) to be given, get, ఇవ్వదగిన, 7) to take in, support, bear, hold, బలపరచునట్లు తీసుకొనతగిన. 8) to take or let into the mind, మనసులోనికి చొరనిచ్చు. 9) to accept as true or valid, నిజమైనదిగా, విలువైనదిగా అంగీకరించు. 10) to experience, suffer, endure, అనుభవమునకు తెచ్చుకొను, బాధపడు, సహించు. 11) to meet (guests, visitors, or officials) greet upon arrival, సందర్శకులు రాగా కలిసి వారిని ఆహ్వానించు. 12) to admit to a place, give shelter to, ఒక స్థలమునకు ప్రవేశము అనుమతించి ఆశ్రయము కల్పించు. 13) to agree to listen to, వినుటకు అంగీకరించు. 14) to admit to a state or condition, ఒక ప్రత్యేక స్థితికి లేక షరతుకు లోబడునట్లు చేయు. –*vi.* 15) to be at home to friends and visitors, స్నేహితులను, బంధువులను ఆదరించు. 16) (radio, television) to change electrical waves broadcast through the air into sound or picture signals, విద్యుత్ తరంగములను స్వీకరించి ధ్వని కాంతితరంగములుగా మార్చు. 17) to take, accept, admit, or get something, దేనినైనను స్వీకరించు, అంగీకరించు, అనుసరించు, అనుమతించు. 18) to return a served ball, as in tennis, టెన్నీస్‌లో సర్వీసు బాలును స్వీకరించు.

*synonyms* : acquire, entertain, meet.
*antonyms* : donate, give, offer.

> **USAGE :** *Receive* and *accept* denote a thing which is taken.
> *Receive* does not suggest a positive action but means simply taking.
> *Accept* suggests a willingness and appreciation on the part of the person who receives.
> Thus we say, *she received the gift but could not accept it and put it aside.*

**re-ceiv-er, (రిసీవ(ర్))** *n.* 1) a person who receives, పుచ్చుకొనువాడు. 2) a thing that receives, పుచ్చుకొనునది. 3) a person appointed by law to take charge of the property of others, వివాదంలో నుండు ఆస్తిని పాలించుటకు కోర్టువారి వల్ల అప్పగింత పెట్టబడ్డ మధ్యస్తుడు. 4) the part of the telephone held to the ear; telephone receiver, బట్టీలో దిగువ పదార్థం పడెడు పాత్ర, గ్రాహకం, టెలిఫోన్‌లో చెవి వద్ద ఉంచుకొను పరికరం. 5) television receiver, టెలివిజన్ గ్రాహకం. 6) a treasurer, కోశాధికారి. 7) (chemistry) a vessel for receiving and condensing the product of distillation, స్వేదన క్రియలో ఆవిరి రూపంలోని ద్రవమును స్వీకరించు పాత్ర. 8) a vessel for receiving and containing gases, వాయువులను స్వీకరించు ఉంచుకొను వాయుసంగ్రహణ పాత్ర.

**re'cency, (రీసెన్సీ)** *n.* the condition of being recent, క్రొత్తదనం.

**re-cen'sion, (రీసెన్షన్)** *n.* 1) the revision of a text, especially when critical, పరిష్కరించుట. 2) a revised version of a text, ఒక పుస్తకం యొక్క దిద్దబడిన ప్రతి.

**re-cent, ★★★ (రీసెంట్)** *a.* 1) done or made not long ago, of later origin, new, fresh, క్రొత్త, ఇటీవలి, నూతనమైన. 2) not long past, modern, చాలాకాలం క్రిందదికాని, ఆధునికమైన.

***synonyms*** **:** fresh, late, modern.
***antonyms*** **:** nearpast, old, out-of-date.

**re-cently, ★★★ (రీసెంట్‌లీ)** *adv,* 1) lately, క్రొత్తగా కొద్దికాలం క్రిందట. 2) newly, ఈమధ్యను, ఇటీవల.

**re'centness, (రీసెంట్‌నెస్)** *n.* newness, freshness, క్రొత్తదనం.

**re-cep'tacle,** **(రిసెప్టకల్)** *n.* 1) any container or place used to put things in to keep them conveniently; Bags, baskets, and vaults are all receptacles, ఆధారం, ఆశ్రయం, ఒక పదార్థం చేరియుండు స్థలం. 2) the stalklike part of a flower that bears the sepals, petals, stamens, and pistils, ఒక పుష్పం యొక్క కాడవంటి భాగం. 2) a socket or outlet into which a plug can be inserted to make an electrical connection, విద్యుత్ సంబంధం కలిగించుటకు వేరొక దానిలోనికి ఉంచుటకు వీలైన వస్తువు.

**re-cep'tion,** ★★ **(రిసెప్షన్)** *n.* 1) the act of receiving, receipt, పుచ్చుకొనుట, స్వీకరించుట. 2) acceptance, సమ్మతం. 3) welcome, ఆదరణం, ప్రవేశమిచ్చుట, ఆతిథ్యం. 4) the fact of being received, ఎదుర్కొనుట, ఆహ్వానించుట. 5) the manner of receiving, ఆహ్వానించు పద్ధతి. 6) a gathering to receive and welcome people; party; entertainment, ఆహ్వానించి స్వాగతం చెప్పుటకు ఏర్పడిన సమూహం. 7) (radio, television) the quality of the sound or picture reproduced in a receiving set, ఒక గ్రాహకంలో రేడియో, టెలివిజన్‌లలో ధ్వని, దృశ్యముల నాణ్యత. 8) the act or process of receiving radio waves, రేడియో తరంగములను స్వీకరించుట.

**re-cep'tive,** **(రిసెప్టివ్)** *a.* able, quick, or ready to receive ideas, suggestions, impressions, or stimuli, గ్రహించునట్టి, తనలో పట్టునట్టి.

**rec'ep-tiv'ity,** **(రిసెప్టివిటి )** *n.* the ability or readiness to receive, గ్రహించెడు గుణం, తన లోపల పట్టునట్టి శక్తి.

**re-cess',** **(రిసెస్)** *n.* 1) a quiet spot, ఏకాంతస్థలం. 2) corner, మూల. 3) a part in a wall, set back from the rest, alcove, niche, గోడలోని గూడు. 4) a time during which work stops, suspension of business, విశ్రాంతి. 5) seclusion, ఏకాంత స్థితి. 6) retiring, వెనుకకు పోవుట. 7) an inner place or part, quiet, secluded place, లోపలి ప్రాంతం, భాగం ఆహ్వానించి స్వాగతం చెప్పుట. – *vi.* 8) to take a recess, విశ్రాంతి తీసుకొను. –*vt.* 9) to put in a recess, set back, ఖాళీ స్థలంలో ఉంచు. 10) to make a recess in, ఖాళీస్థలమును ఏర్పాటుచేయు.

**re-ces'sion,** ★★ **(రిసెషన్)** *n.* 1) the action or fact of going backward, moving backward, retreat, వెనుకకుపోవుట. 2) restoration, తిరిగి యిచ్చి వేయుట. 3) the action or fact of sloping backward, వెనుకకు వంగుట. 4) withdrawal, as of the minister and choir after the service in some churches, విరమించుకొనుట. 5) a period of temporary business reduction, shorter and less extreme than a depression, కొద్దికాలం పాటు వ్యాపారాన్ని తగ్గించుట. 6) the act of ceding back to a former owner, పాత యాజమాని దగ్గరకే తిరిగి చేరుట.

**re'-ces'sive,** **(రిసెసివ్)** *a.* likely to go back, receding, వెనుకకుబోయెడు.

**rechauffe'** **(రిషఫె)** *n.* 1) a warmed-up dish of food, మరల వెచ్చచేసిన ఆహారపదార్థం. 2) a fresh concoction of old literary material, ప్రాత గ్రంథములలోని విషయముల నెత్తుకొని క్రొత్త కల్పన చేయుట. 3) a rehash, as of literary material, తిరిగి కొన్ని కొత్త మార్పులు చేయుట.

**reche'rche** **(రిషెర్షే)**, *a.* 1) select, refined, rare, ఎంచిన, నాజూకైన, అపురూపమైన. 2) sought after; in great demand, rare,బాగా కోరుకొనే. 3) too studied, far-fetched, హెచ్చుగా చదివిన.

**rec'ipe,** ★★ **(రెసిపి)** *n.* 1) prescription, receipt, ఔషధయోగం. 2) a set of directions for preparing something to eat, తినటానికి తయారుచేసే పదార్థాన్ని తయారీకి చేసే ఆదేశాలు. 3) a set of directions for doing or preparing anything, ఒకదానిని తయారుచేయటానికి ఇచ్చే బోలెడు ఆదేశాలు. 4) a medical prescription, వైద్య సలహా చీటి. 5) a written statement that money, a package, or a letter has been received, ధనం ఒక బంగీ లేక ఒక ఉత్తరం వచ్చినట్లుగా ఇచ్చిన రసీదు.

**re-cip'iency,** **(రెసెపియన్సీ)** *n.* reception, a receptiveness, పుచ్చుకొనుట, పట్టుట.

**re-cip'ient,** **(రెసిపియంట్)** *a.* 1) willing to receive, receiving, పుచ్చుకొనునట్టి, గ్రహించునట్టి. –*n.* 2) a person or thing that receives something, పుచ్చుకొనువాడు, గ్రహీత, గ్రహించు వస్తువు.

**re-cip'rocal,** **(రిసిప్రోకల్)** *a.* 1) existing on both sides, mutual, అన్యోన్యమైన, పరస్పరమైన. 2) in return, పరస్పరం మార్చగూడిన, బదులుగా, ప్రతిగా. 3) inversely proportional, inverse, విలోమాను పాతం, విలోమంగా.–*n.* 4) a number so related to another that when multiplied together they give one, విలోమరాశి. 5) a thing that is reciprocal to something else, counterpart, ఒక వస్తువుకు విలోమంగా ఉన్న వేరొక వస్తువు.

**re-cip'rocate,** **(రిసిప్రొకేట్)** *vt.* 1) interchange, పరస్పరం ఇచ్చిపుచ్చు కొనుట. 2) give in return, తిరిగి యిచ్చు. 3) to give, do, feel, or show in return, ప్రతిగా ఇచ్చు, చేయు లేక భావించు. 4) to cause to move with an alternating backward and forward motion, వెనుకకు ముందుకు ఊగుతూ చేసే ప్రయాణం. –*vi.* 5) (of mechanical parts) to move with an alternate backward and forward motion, move to & fro, పరస్పరం మారు, ముందు వెనుకకు ఆడు.

**re-cip'ro-ca'tion, (రిసిప్రొకేషన్)** *n.* 1) the act of reciprocating; return, పరస్పరం ఇచ్చి పుచ్చుకొనుట, విడిచి విడిచి జరుగుట. 2) the state of being in a reciprocal or harmonious relation, వ్యతిరేక లేక హరాత్మక సంబంధం. 3) the backward and forward motion of mechanical parts, యంత్రభాగముల యొక్క ముందువెనుకలకుగల చలనం.

**rec'iproc'ity, (రెసిప్రోసిటి)** *n.* 1) reciprocal state, mutual action, పరస్పరత, పరస్పరం జరిగించుట. 2) a mutual exchange, పరస్పర మార్పిడి.

**re-ci'sion, (రిసిషన్)** *n.* a cutting back or away, కోసివేయుట, ఛేదనం.

**re'cit'al, (రిసైటల్)** *n.*1) narration, వివరమంతయు చెప్పుట. 2) repetition, పఠనం, అప్పగింత. 3) the act of reciting, telling facts in detail, విషయములను అప్పచెప్పుట లేక చెప్పుట. 4) a story, account, ఒక కథ, వృత్తాంతం. 5) a musical entertainment, usually given by a single performer, సంగీత వినోద ప్రదర్శనం. 6) a public performance given by a group of dancers (often dance pupils), నాట్యకత్తెల దళం ఇచ్చిన నాట్య ప్రదర్శన. 7) (formerly) a concert consisting of selections from one composer, ఒక వ్యక్తి సంగీత నిర్దేశకత్వం నుంచి స్వీకరించిన భాగాలు గల సంగీత కచ్చేరి.

**rec'ita'tion, (రెసిటేషన్)** *n.* 1) rehearsal, పఠనం, కంఠస్థం చేసిన పాఠం అప్పగించుట. 2) the act of reciting, telling of facts in detail, కథనం. 3) the act of reciting a prepared lesson by pupils before a teacher, నిర్దేశింపబడిన పాఠమును ఉపాధ్యాయుని ముందు కంఠస్థం చేయుట. 4) the act of repeating something from memory before an audience, ప్రదర్శకుల ముందర ఒక విషయమును అప్ప చెప్పుట. 5) a piece repeated from memory, ఒక విషయమును అప్పచెప్పుట.

**rec'ita-tive', (రెసిటేటివ్)** *a.* 1) of or resembling recitative, అప్పగించుట సం. – *n.* 2) a passage, part, or piece of music which is sung with the rhythm and phrasing of ordinary speech, సంగీతాంశమును పాడుట. 3) this style of singing, రాగంతో సరిగా పాడుట.

**re-c'ite', (రిసైట్)** *vt. & vi.* 1) to say over, repeat, కంఠస్థం చేసిన దానిని చదువు లేక అప్పగించు. 2) relate, narrate, చెప్పు, వివరించు. 3) to give an account of in detail, ఒక సంఘటన పూర్తి వివరములను తెలుపు. 4) to repeat (as a poem or speech) to entertain an audience, సభికులను వినోదపరచుటకు ఒక పద్యమునో ఉపన్యాసమునో చదువు. 5) to repeat something, say part of a lesson, ఒకదానిని తిరిగిచెప్పు, పాఠంలోని భాగమును చెప్పు. 6) to relate, rehearse, or declare, చెప్పవలసిన దానిని అప్పచెప్పు.

**reck, (రెక్)** *vi.* 1) for, regard, to care, heed, లక్ష్యపెట్టు. 2) to be important or interesting, matter, ప్రాముఖ్యమైన ఆసక్తిగల విషయము అగు. –*vt.* 3) to have regard for, గౌరవభావం కలిగి ఉండు. 4) to matter, to concern, పట్టించుకొను.

**reck'less, (రెక్‌లెస్)** *a.* careless, rash, heedless, లక్ష్యంలేని, జాగ్రత్తలేని, ఆలోచనలేని.

**reck'on, ★★★ (రెకన్)** *vt.* 1) to find the number or value of, count up, calculate, లెక్కపెట్టు, లెక్కించు. 2) consider, suppose, to consider, judge, account, to think; suppose, ఎంచు, తలచు, భావించు. –*vi.* 3) settle accounts, లెక్కచేయు లెక్కలు పరిష్కరించుకొను. 4) to count, make a calculation, లెక్కగట్టు, లెక్కించు. 5) to depend, rely, ఆధార పడు, విశ్వసించు. 6) r.on or upon = నమ్మియుండు.

**re-claim, (రిక్లెయిమ్)** *vt.* 1) reform, మంచిత్రోవకు త్రిప్పి బాగుచేయు. 2) bring under cultivation, కృషి యోగ్యంచేయు. 3) tame, మచ్చిక చేయు. 4) to bring back to a useful, good condition, తిరిగి ఉపయోగకరమైన స్థితికి తెచ్చు. 5) to get from discarded things, వదలివేసిన వస్తువుల నుంచి తెచ్చు. 6) to demand the return of, తిరిగి ఇవ్వమని కోరు. 7) to make tame, subdue, లొంగునట్లు చేయు, మచ్చిక చేసుకొను.

**re-claim'able, (రిక్లయిమబల్)** *a.* that can be reclaimed, బాగుచేయదగిన, మచ్చిక చేయదగిన, కృషి యోగ్యంగా చేయదగిన.

**re-claim'less, (రిక్లయిమ్‌లెస్)** *a.* that cannot be reclaimed, ఇక ఏమాత్రం బాగుచేయరాని.

**rec'la-mation, (రిక్లమేషన్)** *n.*1) the act or process of reclaiming or state of being reclaimed, తిరిగి తీసుకొనుట. 2) restoration to a useful, good condition, పాపమార్గం నుండిమళ్ళుట, పనికివచ్చే మంచి స్థితికి తిరిగి తెచ్చుట. 3) the act of protesting, protest, అసమ్మతిని తెల్పు, అసంగతమని తెలుపు. 4) the act of converting unusable suitable for farming or other uses, పనికిరాని పొలమును వ్యవసాయయోగ్యం చేయుట.

**rec'li-na'tion, (రిక్లినేషన్)** *n.* 1) leaning, ఆనుకొనుట, ఒఱగుట. 2) to lean back into a support slopping or horizontal position inorder to rest or relax, ఆనుకొని పడుకొనుట.

**re-cline', (రిక్లైన్)** *vt.* 1) cause to lean, వాలించు, ఆనించు. 2) cause to rest, పండుకొనబెట్టు. –*vi.* 3) bend down, వాలు, అనుకొను, ఒఱగు. 4) lie down, పండుకొను.

**re-close', (రిక్లోస్)** *vt.* to close something again, తిరిగిమూయు.

**re-cluse', (రిక్లూజ్)** *a.* 1) retired from the world, ఏకాంతంగానున్న. –*n.* hermit, monk, nun, a person who lives shut up or withdrawn from the world, ముని, సన్యాసి.

**re-clu'sion,** **(రిక్లూజన్)** *n.* 1) seclusion, ఏకాంతస్థలమునకు బోవుట. 2)the act of shutting up or condition of being shut up in seclusion, ఇతరులతో సంబంధం లేక తనకుతాను సమాధి చెందిన స్థితి. 3) solitary confinement, ఏకాంత వాసమును విధించుకొనుట. 4) the condition or life of a recluse, సర్వసంగ పరిత్యాగి స్థితి.

**recognise (రికగ్‌నైజ్)** = recognize. 1) to identify a thing or person because of having perceived him, her or it before, గుర్తించు. 2) to show appreciation of or give credit to another's achievements, ఒకని గొప్పతనమును గుర్తించు.

**recog-ni'tion, re-cog'nizance, re-cog'nization,** ★★★ **(రికగ్నిషన్, రికగ్నిజన్స్, రికగ్నైజుషన్)** *n.* 1) identification, ముందెరిగినదేయని తెలిసికొనుట. 2) avowal, తెలియుననీ సమ్మతించుట.

**rec'cognize,** ★★★ **(రికగ్‌నైజ్)** *vt.* 1) identify, ఎరిగినదానిగా తెలిసికొను. 2) own, ఒప్పుకొను.

**re-coil',** **(రికోయిల్)** *vi.* 1) spring back, వెనుకకుబోవు. 2) shrink, భయపడు. 3) to draw back, shrink back, వెనుకకుపోవు. 4) to spring back, వెనుకకు దుముకు. 5) to react, ప్రతిచర్య చూపు. –*n.* 6) falling back, వెనుకకు బోవుట లేక త్రుళ్ళుట. 7) shrinking, జంకుట, భయపడుట. 8) a drawing or springing back, recoiling, వెనుకకు చేర్చుట. 8) a state of having recoiled, వెనుకకు తోసివేసిన స్థితి, వెనుకకు అకస్మాత్తుగా పోయిన స్థితి. 9) the distance or force with which a gun, spring, or other mechanism, springs back, ఒక ఫిరంగి, స్ప్రింగు లేక ఇతర యాంత్రికత వెనుకకు లాగుకొను దూరం లేక శక్తి.

**re-coil'ment,** **(రికోయిల్‌మెంట్)** *n.* వెనుకకుబోవుట.

**re-coin',** **(రికోయిన్)** *vt.* to coin again or anew, నాణెములను తిరిగి ముద్రవేయు.

**re-coin'age,** **(రికోయినిజ్)** *n.* 1) coinage anew, నాణెములను తిరిగి ముద్ర వేయుట. 2) a new coinage, తిరిగి ముద్రవేసినది, తిరిగి ముద్రించిన నాణెం.

**rec'ol-lect,** **(రికలెక్ట్)** *vi.*1) to call back to mind, remember, జ్ఞప్తికి దెచ్చుకొను, స్మరించు. –*vt.*2) gather again, మరల కూడదీయు. 3) to recall (oneself) to something temporarily forgotten, కొద్దికాలం తాత్కాలికంగా మరచిపోయిన దానిని గుర్తుకు తెచ్చుకొను.

**rec'ol-lec'tion,** **(రికలెక్షన్)** *n.* 1) the act or power of recalling to mind, memory, జ్ఞాపకం, స్మరణం. 2) reminiscence, జ్ఞప్తికి వచ్చినది. 3) memory, జ్ఞాపకశక్తి. 3) memory; remembrance, స్మరణం, జ్ఞాపకం. 4) a thing remembered, గుర్తుంచుకొనిన విషయం.

**rec'ol-lective,** **(రికలెక్టివ్)** *a.*having recollection, characterized by recollection, జ్ఞాపకం తెచ్చుకొనెడి శక్తి గల.

**re'com-bine,** **(రికంబైన్)** *vt.* to combine again or anew, తిరిగి కూడదీయు.

**re-com'fort,** **(రికంఫర్ట్)** *vt.* to comfort again, cheer, console, ఓదార్చు, ఊరడించు.

**re'commence',** **(రికమెన్స్)** *vt.* 1) to begin again to be, begin anew, మఱల నారంభించు. –*vt.* 2) to cause to begin again to be, begin again, తిరిగి మొదలుపెట్టి చేయు.

**re'com-mence'ment,** **(రికమెన్స్‌మెంట్)** *n.* the act or fact of beginning anew, పునరారంభం.

**rec'om-mend',** ★★★ **(రికమెండ్)** *vt.* 1) commend to the favour of another, సిఫారసుచేయు. 2) point out as advisable, మంచిదను.

**recommend'able,** **(రికమెండబల్)** *adj.* worthy of being recommended, ప్రశంసనార్హమైన, గౌరవింప దగిన

**rec'ommen-da'tion,** ★★ **(రికమండేషన్)** *n.* 1) the act of recommending, శ్లాఘన, సిఫారసు, అనుగ్రహ కారణం, సిఫారసు చేయుట. 2) anything that recommends a person or thing, ఒక వ్యక్తిని లేక వస్తువును సిఫారసు చేసేందుకు. 3) words of advice or praise, సలహా ఇచ్చే లేక పొగిడే మాటలు. 4) a person or thing recommended, సిఫారసు చేసిన వ్యక్తి.

**rec'om-mend'atory,** **(రికమెండేటరీ)** *a.* serving to recommend, recommending, సిఫారసు చేసెడు, పొగడెడు.

**re-compact,** **(రికంప్యాక్ట్)** *vt.* to join a new, మరల సంధానంచేయు.

**rec'ompense,** **(రికంపెన్స్)** *vt.* 1) repay, reward, ప్రతిఫలమిచ్చు. 2) to pay back, reward, pay (a person), చెల్లించు. 3) to atone for, ప్రతి ఫలంగా ఇచ్చు. 4) to give in return, బదులుగా ఇచ్చు. – *n.* 5) remuneration, వేతనం, ప్రతిఫలం. 6) a payment, reward, చెల్లింపు, బహుమతి. 7) return, amends, ప్రతిఫలం.

**re'com-pose',** **(రికంపోజ్)** *vi.* 1) compose again, తిరిగికూర్చు. 2) tranquillize, మరల మనసు కుదురు కొనునట్లు చేయు. 3) to restore to composure, మనసు కుదుటపడునట్లు చేయు.

**rec'on-ci'lable',** **(రికన్‌సిలబల్)** *a.* 1) capable of renewing friendship, సమాధానపరచదగిన, సరిపుచ్చ దగిన.

**rec'on-cile',** **(రికన్‌సయిల్)** *vt.* 1) make friendly again, సమాధానంచేయు, తిరిగి స్నేహం కలుగజేయు. 2) harmonize, adjust, సరిపుచ్చు, అనుగుణమగునట్లు చేయు. 3) enable to bear, సమ్మతించునట్లు, ఓర్చునట్లు చేయు.

***synonyms*** **:** accommodate, conciliate, settle.
***antonyms*** **:** disagree, estrange.

**rec'-on-cile'ment, rec'-on-cil'ia'tion, (రికన్‌సయిల్ మెంట్, రికన్‌సిలియేషన్)** *n.* 1) reunion, సమాధానం. 2) pacification, రాజీ. 3) harmony, పొందిక, ఒద్దిక, అనుకూల్యం. 4) the act of reconciling; bringing together again in friendship, సమాధానపడుట. 5) the fact of being reconciled, settlement or adjustment of disagreements or differences, సరిపెట్టుకొనుట.

**rec-on-cil'iatory, (రికన్‌సిలియేటరి)** *a.* 1) reconciling, సమాధాన పరచెడు. 2) tending to reconcile, సమాధానపడునట్లు చేయు.

**rec'ondite, (రికండయిట్)** *a.* 1) secret, గూఢమైన. 2) hidden, hard to understand, రహస్యమైన, గుప్తమైన. 3) profound, మర్మమైన. 4) little known, తెలియని. 5) obscure, అస్పష్టమైన. 6) hidden from view, concealed, దాచిపెట్టిన, కనపడకుండా చేసిన.

**re-con-naissance, re-con-noissance, (రికనిసెన్స్)** *n.* an examination or survey, especially for military purposes, ముందుగా పోయి నేల స్వభావమును తెలిసికొనుట.

**rec'onnor'ter, rec'on-noi'tre, (రికనోయిట(ర్))** *vt.* 1) examine beforehand, ముందు పోయి నేల స్వభావమును చూచు. 2) to approach and examine or observe in order to learn something, make a survey of (the enemy, the enemy's strength or position, a region, or objective) in order to gain information for military purposes, ఒక విషయాన్ని నేర్చుకోవటం కోసం పరీక్షించి, పరిశీలనచేయు, విరోధి బలాబలాలను పరీక్షించు,వారి బలంను అంచనా వేయు. 3) to survey (a tract or region) for engineering or geological purposes, ఇంజనీరింగు లేక భూగర్భ అధ్యయన అవసరాల కొరకు పరిశీలన జరుపు.

**re-con'quer, (రికాంక(ర్))** *vt.* conquer back, to conquer again, recover by conquest, మరల గెలుచుకొను, తిరిగి జయించు.

**re-con'sider, (రికన్సిడ(ర్))** *vt.* consider again, మరల విచారించు, తిరిగి ఆలోచించు.

**re'con-sid'er-ation, (రికన్సిడరేషన్)** *n.* 1) the act of reconsidering, పునరాలోచించిన. 2) the state of being reconsidered, పునరాలోచన స్థితి.

**reconstruct, (రికన్‌స్ట్రక్ట్)** *vt.* 1) to construct again, rebuild, make over, restore. Reconstruction, మరలకట్టు, ఊహలో రచించు, ఊహించు. *n.* 2) the act of constructing again, మరల ఘటింప జేయుట, నూతన ప్రకారమున ఘటింపజేయుట. 3) the state of being constructed again, పునర్ నియమించిన స్థితి. 4) something reconstructed, పునర్ నిర్మించినట్టిది.

**reconvert', (రికన్‌వర్ట్)** *vt.* 1) to convert back to a previous state or belief, మతాంతరం నుండి పూర్వ మతమునకు మరల్చు. 2) to convert again, తిరిగి మతాంతరం చెందు.

**reconvey', (రికన్వే)** *vt.* 1) to convey again or back to a previous place or position, (ద్రవ్యమను) పూర్వ యజమానునికి అందజేయు. 2) (law) to make over again or restore to a former owner, పాత స్వంతదారుకు చేర్చు.

**record', ★★★ (రికార్డ్)** *vt.* 1) register, write down, పుస్తకంలో నెక్కించు, వ్రాసిపెట్టు. 2) to set down in writing so as to keep for future use, భవిష్యత్తు ఉపయోగముకొరకు వ్రాసిపెట్టుట. 3) to put in some permanent form, keep for remembrance, ఏదో ఒక విధమైన శాశ్వత రూపంలో గుర్తు కొరకు ఏర్పాటు చేయు. 4) to register, especially in permanent form, శాశ్వత ప్రాతిపదికపై నమోదు చేయు. 5) to put (music, words, or sounds) on a phonograph disk or on specially treated tape or wire, ఫోనోగ్రాఫు ప్లేటుపై సంగీతం, మాటలు ధ్వనులను నమోదు చేయు. – *vi.* –*n.* 6) a written document, వ్రాసిపెట్టినది. 7) an official written account, అధికారిక విభాత వృత్తాంతం. 8) an official copy of a document, ఒక పత్రం యొక్క అధికారిక ప్రతి. 9) a disk or cylinder used on a phonograph, ఫోనోగ్రాఫు పైవాడు పళ్లెం వంటి వస్తువు (డిస్క్). 10) the known facts about what a person, animal, or thing has done, మనిషి, జంతువు లేక వస్తువును గురించి తెలిసిన విషయములను వ్రాసిపెట్టినట్టిది. 11) a criminal's recorded history of offenses, arrests, convictions, and other activity under legal supervision, ఒక నేరస్తుని నేరములు, అరెస్టులు, శిక్షలు ఇతర విషయములను న్యాయపర్యవేక్షణలో వ్రాసిపెట్టిన విషయములు. 12) the best yet done; best or greatest amount, rate, or speed yet attained, చేయవలసిన అత్యుత్తమ విషయం. 13) a recording or being recorded, నమోదు చేయబడి నట్టిది లేక చేసినది.

**re-cord'er, ★ (రికాడ(ర్))** *n.* 1) a person whose business is to make and keep records, జ్ఞాపకార్థం వ్రాసి పెట్టువాడు. 2) a machine, or part of a machine, that records, నమోదుచేయు యంత్రం లేక యంత్రభాగం. 3) a wooden musical wind instrument with a mouthpiece shaped like a whistle, eight finger holes, and soft, mellow tones, ఒక కొయ్య వాయులీన వాద్యం. 4) a person who records sounds or sound effects for motion pictures or phonograph records, ధ్వనులను, ప్రభావిత ధ్వని మార్పులను నమోదు చేయు వ్యక్తి.

**re-count, ★ (రికౌంట్)** *vt.* 1) relate, recite, చెప్పు, వివరించు. 2) count again, తిరిగి లెక్కపెట్టు. 3) to tell in detail, give an account of, వివరంగా చెప్పు. 4) to tell one by one, enumerate, ఒకటి తరువాత ఒకటి తెలుపు.

**re-coup,** **(రీకూప్)** *vt.* 1) to make up for, నష్టపరిహారంపొందు. 2) to make good, పోయినది మరల తెచ్చుకొను. 3) (law.) to deduct, తీసివేయు, తగ్గించు. *–vi.* 4) to make up for a loss, నష్టపూర్తి చేయు. *–n.* 5) the act of recouping, deduction, నష్టపరిహారం చెల్లించుట.

**re-course',** **(రికోస్)** *n.*1) resort, the act of turning for help or protection, appealing, సహాయం కోరుట, ఆశ్రయం. 2) a person or thing appealed to or turned to for help or protection, రక్షణ కొరకు శరణు లేక సహాయంకోరిన వ్యక్తి. 3) the right to demand compensation from someone, పరిహారం చెల్లింపునకు కోరు హక్కు. 4) access, admission, అనుమతి, ప్రవేశం.

**re-cov'er,** ★★★ **(రికవ(ర్))** *vt.* 1) regain, win back, తిరిగి స్వాధీనపరచుకొను, మరల సంపాదించు లేక పొందు. 2) cure, heal, చికిత్సచేసి బాగుచేయు. 3) to get back (something lost, taken away, or stolen), regain, పోయిన, దొంగిలించిన దానిని తిరిగి పొందు. 4) to make up for (something lost or damaged), నష్టమైనది తిరిగివచ్చు. 5) to bring back to life, health, one's senses, or normal condition, ప్రాణం, ఆరోగ్యం లేక ఇంద్రియశక్తి సాధారణ స్థితికి వచ్చు. 6) to get back to the proper position or condition, యథాస్థితి లేక పరిస్థితికి వచ్చు. 7) to obtain by judgment in a law court, న్యాయస్థానంలో న్యాయం పొందు. 8) to rescue, deliver, ఆపదనుంచి తప్పించు, బట్వాడాచేయు. 9) to return (a bayonet, sword, or the like) to a certain position, as after use, ఉపయోగించిన తరువాత యథాస్థానమునకు తిరిగి చేర్చు. 10) to get to; reach, చేరు. *–vi.* 11) be cured, to get well, get back to a normal condition, స్వస్థత చెందు, కుదురు, బాగగు, నిమ్మళించు. 12) to obtain judgment in one's favor in a law court, తన పక్షమున న్యాయస్థానమున తీర్పుపొందు. 13) (sports) to make a recovery, (ఆటలలో) తిరిగిపొందు.

***synonyms*** **:** heal, improve, restore.

***antonyms*** **:** forfeit, lose, worsen.

**re-cov'erable,** **(రికవరబుల్)** *a.*1) that can be recovered, మరల సంపాదింప సాధ్యమైన. 2) capable of being cured, కుదర్చదగిన.

**re-cov'ery,** ★★★ **(రికవరి)** *n.* 1) regaining, తిరిగి స్వాధీనం చేసికొనుట. 2) the act of recovering, పునరారోగ్యప్రాప్తి. 3) the process or fact of coming back to health or normal condition, ఆరోగ్యం కుదుటబడి యథాస్థితికివచ్చుట. 4) the fact or process of getting back something that was lost, taken away, stolen, or sent out, పోయిన, ఎత్తుకొని పోయిన దొంగిలించిన, పంపివేయబడినది తిరిగి పొందుట. 5) the act or fact of getting back to a proper position or condition, సరియైన స్థితికి తిరిగిచేరు. 6) the act of locating and repossessing a missile, nose cone, or package of scientific instruments, after a flight in space or balloon ascent in the upper atmosphere, ఆకాశంలోని వాతావరణమున ఎగిరిన తరువాత క్షిపణి విమానం లేక బెలూన్‌ల భాగాలు తిరిగి దొరుకుట. 7) the act or fact of obtaining some property or right by the judgment of a law court, న్యాయస్థానమున ఇవ్వబడిన తీర్పువలన ఆస్తి, హక్కులు తిరిగి పొందగలుగుట; కోర్టు నుండి ఆస్తిని లేక హక్కుని పొందు.

**rec'reant,** **(రిక్రియంట్)** *a.* 1) cowardly, పిరికియైన, పందయైన. 2) lacking courage, cowardly, ధైర్యం లేని పిరికియైన. 3) unfaithful, as to duty, false, disloyal, traitorous, విధిని నెరవేర్చుటలో అవిశ్వాసి, ద్రోహియైన. *–n.* 4) a person who lacks courage or is easily made afraid; one who runs from danger, trouble, or other difficulties, coward, పిరికి, యుద్ధమందు ఓడి రక్షించుమని బ్రతిమాలు కొనువాడు. 5) a person who betrays his country or ruler, దేశద్రోహి, రాజద్రోహి.

**rec'reate,** **(రిక్రియేట్)** *vt.* 1) refresh, విశ్రాంతి యిచ్చు, అలసటదీర్చు, సేదతీర్చు. 2) cheer, amuse, ఉల్లాసపరచు. 3) recreate, తిరిగి సృష్టించు. *– vi.*4) to take recreation, వినోదం పొందు.

**rec'rea'tion,** ★ **(రిక్రియేషన్)** *n.* 1) amusement, diversion, మనోరంజనం. 2) play or amusement. Walking, gardening, and reading are quiet forms of recreation, విలాసార్థకమగు ఆట, ఉల్లాసం.

**rec-rea'tive,** **(రిక్రియేటివ్)** *a.* refreshing, restoring, ఆయాసం పోగొట్టునట్టి, ఉల్లాసకరమైన.

**rec'rement,** **(రిక్రిమెంట్)** *n.* 1) the useless part of a substance, మలినం. 2) dross, చిట్టెం. 3) scoria, మురికి.

**re-crim'inate,** **(రిక్రిమినేట్)** *vt. & vi.* to accuse (someone) in return, నేరంమోపిన వానిపై ప్రత్యారోపణం మోపు.

**re-crim'i-nation,** **(రిక్రిమినేషన్)** *n.* the act of accusing in return, counter accusation, నేరం మోపుట.

**re-crim'inative, re-crim'inatory,** **(రిక్రిమినేటివ్, రిక్రిమినేటరి)** *a.* involving recrimination, recriminatory, దోషారోపణ చేసిన, వానిపై ప్రత్యారోపణ చేసెడు.

**re'cru'dency, re-crudes'cence'-cy,** **(రిక్రూడెన్సీ, రిక్రూడ్‌సెన్స్)** *n.* growing sore or painful again, తిరిగి పుండగుట లేక రేగుట.

**recrudesce,** **(రిక్రూడెసి)** *vi.* to come to renewed vigour, to revive; to break out again, మరల ఆరోగ్యంను పొందు, తిరిగిరేగు.

**re'crudescence,** (రిక్రూడ్‌సెన్స్) *n.* a breaking out afresh, renewed activity, మళ్లీ పుట్టుట / మళ్లీ పెరుగుట.

**re'cru-des'cent,** (రిక్రూడ్‌సెంట్) *a.* breaking out afresh or again, తిరిగి పుండయ్యెడు.

**re-cruit',** ★★ (రిక్రూట్) *vt.* 1) replenish, పోయిన బలమును పూర్తిచేయు. 2) reinvigorate, repair, మరల అనారోగ్యమును శక్తిని ఇచ్చు. 3) to get (men and women) to join an army, navy, air force, or other branch of the armed forces, క్రొత్త సిపాయిలను చేర్చు. 4) to strengthen or supply (any branch of the armed forces) with new personnel, క్రొత్తవారితో పోయిన బలములను తిరిగిపొందు. 5) to increase or maintain the number of, సంఖ్యను అభివృద్ధిచేయు లేక సంఖ్యను యథాస్థితిగా ఉంచు. 6) to get a sufficient number or amount of, renew, పోయిన దానిని భర్తీచేయు. 7) to renew the health, strength, or spirits of, refresh, ఆరోగ్యం, బలం లేక ఉత్సాహంను తిరిగి పొంది పునరుత్సాహవంతుడగు. –*vi.* 8) recuperate, enlist fresh troops, మరల బలపడు, స్వస్థత పొందు, తేఱుకొను. 9) to get new men and women for an army, navy, air force, or other branch of the armed forces, సైనికదళం లను క్రొత్తవారిని తెచ్చుకొను. 10) to gain new supplies of anything lost or wasted, పోయిన లేక ఖర్చైనవానిని తిరిగి సంపాదించు. –*n.* 11) supply of anything wasted or exhausted, పూర్తికొఱకైనది. 12) a newly enlisted soldier, sailor, or other member of the armed forces, క్రొత్తసిపాయి. 13) a fresh supply of something, సమకూర్చిన క్రొత్త నిల్వలు.

**re-cruit'ment ,** ★ (రిక్రూట్‌మెంట్) *n.* 1) the act or business of recruiting, క్రొత్త సిపాయిలను సంపాదించుట, తిరిగి నియమించుకొనుట. 2) the condition of being recruited, తిరిగి నియామకం చేయుపని.

**rec'tan'gle,** (రెక్టాంగిల్) *n.* a four-sided figure with four right angles, సమకోణ దీర్ఘ చతురస్రం.

**rec-tan'gular,** ★ (రెక్టాంగ్యులర్) *a.* 1) shaped like a rectangle, సమకోణాలుగల. 2) having one or more right angles, ఒకటి లేక అంతకు ఎక్కువ లంబకోణాలుగల. 3) placed at right angles, లంబకోణాలో ఉంచిన.

**rec'ti'fiable,** (రెక్టిఫైయబల్) *a.* that can be rectified, బాగుచేయదగిన.

**rectifi-ca'tion,** (రెక్టిఫికేషన్) *n.* 1) setting right, దిద్దుట, బాగుచేయుట, సవరించుట, చక్కబెట్టుట. 2) to purify, బట్టీలో వుండి శుద్ధిచేయుట.

**rectiform,** (రెక్టిఫామ్) *a.* త్రాటి ఆకారంగల.

**rec'tify,** (రెక్టిఫై) *vt.* 1) set right, correct, దిద్దు, బాగుచేయు, చక్కజేయు, సవరించు. 2) refine by distillation, బట్టీలో వండి శుద్ధిచేయు. 3) to make right, put right, adjust, remedy, సరిచేయు, దిద్దుబాటుచేయు. 4) to change (an alternating current) into a direct current, ఏకాంతర విద్యుత్ప్రవాహమును ఏకముఖ ప్రవాహంగా మార్చు. 5) to purify or refine, శుద్ధిచేయు. 6) (geometry) to determine the length of (a curve, arc, or the like), ఒక వృత్తరేఖ, చాపం వంటి వాటిని నిశ్చయించు.

**rec'tigrade,** (రెక్టిగ్రేడ్) *a.* walking straight forward, తిన్నగా నడచెడు, సరళమైన మార్గమునబోయెడు.

**rec'ti-lin'eal, rec'ti-lin'ear,** (రెక్టిలీనియల్, రెక్టిలీనియ(ర్)) *a.*1) in a straight line, సరళమైన. 2) moving in a straight line, straight, వంకరలేని. 3) bounded by straight lines, సరళ రేఖా విశిష్టమైన. 4) forming a straight line, సరళరేఖలతో ఏర్పడిన. 5) bounded or formed by straight lines, సరళరేఖను ఏర్పరచెడు. 6) characterized by straight lines, సరళరేఖలు కలిగిన.

**rec'tinerved,** (రెక్టినెర్వ్‌డ్) *a.* straight or parallel nerved, తిన్నని – సమాంతరములయిన నరములు – ఈనెలు గల.

**rec'tion,** (రెక్షన్) *n.* the influence of a word in regard to the person, number and case of another word in a sentence, వాక్యమందు ఒక పదం యొక్క పురుష వచన విభక్తులవల్ల మరియొక పదం యొక్క పురుష వచన విభక్తులు మాఱుట, అన్వయం.

**rec'titude,** (రెక్టిట్యూడ్) *n.*1) upright conduct or character, honesty, righteousness, సత్యమైన నడవడి. 2) uprightness, నీతి, శుద్ధత. 3) correctness, సరియైన విధానం; ఖచ్చితత్త్వం. 4) direction in a straight line, straightness, సరళరేఖలోని దిశ ఋజుత్వం.

**rec'tor,** (రెక్ట(ర్)) *n.* 1) a clergyman, గ్రామపురోహితుడు. 2) the head of a school, college, or university, పాత కాలమున కళాశాల, పాఠశాల లేక విశ్వవిద్యాలయ అధిపతి. 3) the person in control, director, నిర్దేశకుడు, అధికారంగల వ్యక్తి.

**rec'torate,** (రెక్టోరేట్) *n.* the position, rank, or term of a rector, గ్రామపౌరోహిత్యం.

**recto'rial,** (రెక్టోరియల్) *as.* pert. to a rector, of a rector or a rectory, గ్రామపురోహితుని సం.

**rectory,** (రెక్టరి) *n.* a rector's house; parsonage, గ్రామపురోహితుని ప్రదేశం, ఇల్లు.

**rec'tum,** (రెక్టమ్) *n.* the lowest part of the large intestine, extending from the last curve of the colon to the anus, మలాశయం, పురీషనాళం.

**'rectus,** (రెక్టస్) *n* : a straight muscle, నిడుపుగా ఉండే పరికరం.

**rec'umbant,** (రికంబ్యాంట్) *a.* reclining, వాలి–ఒరగి–చేరబడి యుండెడు.

**recumba'tion,** **(రికంబేషన్)** *n.* వాలి-ఒఱగి-చేరబడి యుండుట.

**re-cum'bence, re-cum'bency,** **(రికంబన్స్, రికంబెన్సీ)** *n.* leaning, చేరబడియున్న స్థితి, ఒఱుసుకొనియుండుట, పండుకొని యుండుట.

**re-cum'bent,** **(రికంబెంట్)** *a.*1) lying down, reclining, leaning, reclining, resting, ఒఱుగుకొనియున్న, పండుకొనియున్న. 2) inactive; idle, listless, పనిలేకయున్న, సోమరిగా నున్న. 3) (biology) leaning or resting on anything, దేనిమీదనైనా వాలిఉన్న లేక పడి ఉన్న.

**re-cu'perate,** **(రికూపరేట్)** *vt.* 1) to restore, as to health or strength, తిరిగి పొందు. 2) to get back, recover, regain, తిరిగిపొందు. *vi.* 3) over, recover, మరల సంపాదించు. 4) to recover, as from sickness, exhaustion, or loss, తిరిగి ఆరోగ్యమును పొందు.

**re-cu'per-a 'tion,** **(రికూపరేషన్)** *n.* recovery, such as from sickness or loss, తిరిగి చిక్కుట లేక లభించుట, పునరారోగ్య ప్రాప్తి.

**re-cu'per-ative-tory,** **(రికూపరేటివ్‌టరీ)** *a.* tending to recovery, తిరిగి బలం మొ.వి పొందెడు.

**re-cur',** ★ **(రిక(ర్))** *vi.* 1) to come up again, occur again, be repeated, occur repeatedly, మరలవచ్చు, తిరిగి తిరిగి సంభవించు. 2) to have recourse, resort, తిరిగి జ్ఞప్తికి వచ్చు, లేక స్ఫురించు. 3) to return in thought or speech, ఆలోచన లేక మాటలు తిరిగి స్ఫురించు.

**re-cur'rence, re-cur'rency,** **(రికరెన్స్, రికరెన్సీ)** *n.* return, an occurrence again, repetition, return, మరలవచ్చుట, తిరిగి సంభవించుట.

**re-cur'rent,** **(రికరంట్)** *a.*1) occurring again, repeated, recurring, మరల మరల వచ్చెడు, తిరిగి తిరిగి సంభవించెడు. 2) turned back so as to run in the opposite direction, వ్యతిరేక దిశలో పరుగెత్తుటకు వెనుకకు తిరిగిన.

**re-cur'ring,** **(రికరింగ్)** *p. a.* occurring repeatedly, తిరిగి తిరిగి వచ్చెడు.

**re-cur-va'tion,** **(రికర్వేషన్)** *n.* the fact or process of turning back upon a previous direction, usually from a westward path to an eastward one, వెనుకకు వంచుట.

**re-curve',** **(రికర్వ్)** *vt.* to curve back, bend back, వెనుకకు వంచు.

**re-cu'sant,** **(రెకుసంట్)** *a.* 1) refusing to attend the services of the Church of England or to acknowledge the ecclesiastical supremacy of the Crown, చట్టం ప్రకారమైన ఆజ్ఞలను మన్నించని. 2) refusing to submit, లొంగి ఉండుటకు అంగీకరించని. *–n.* 3) a Roman Catholic who refused to attend the services of the Church of England, విరుద్ధాభిప్రాయం అవలంబించి విడువని వాడు. 4) a person who refuses to submit, లొంగని వ్యక్తి.

**recusation,** **(రెక్యుజేషన్)** *n.* an objection or appeal, (న్యాయ.) ఆక్షేపణ, విన్నపం.

**recycle,** ★ **(రీసైకిల్)** *vt.* 1) to cause to undergo processes or treatment in order to be used again, పునః చక్రీకరణంచేయుట.– *vi.* 2) to go through a cycle again, go through a new cycle, జరిగినదే తిరిగి జరుగుచు ఉండు. 3) to put wastes, garbage, or the like, through a cycle of purification and conversion to useful products, వ్యర్థపదార్థాలను తిరిగి తిరిగి శుద్ధిచేసి ఉపయోగకర వస్తువులుగా మార్చుట. – *n.* 4) the act or process of recycling, పునః చక్రీకరణం.

**red,** ★★★ **(రెడ్)** *a.* 1) having the color of blood or of a ruby, ఎర్రని, రక్తవర్ణమైన. 2) being like or suggesting the color of blood, రక్తంవలె ఉండు, రక్తపు రంగులో ఉండు. 2) sore, inflamed, పుండైన. 3) red-hot, glowing, ఎర్రని వేడిగా, వెలుగుచున్న. 4) of or having to do with the north pole of a magnet, అయస్కాంత ఉత్తర ధ్రువమునకు సంబంధించిన. *–n.* 5) any shade of that color, ఎరుపు, రక్తవర్ణం, రక్తఛాయ. 6) a red pigment or dye, ఎర్రరంగు పదార్థం. 7) red cloth or clothing, ఎర్రగుడ్డ లేక వస్త్రము. 8) a red or reddish person, animal, or thing, ఎర్రని వ్యక్తి, జంతువు లేక వస్తువు. 9) a person with extremely radical political ideas, Red, అతి తీవ్ర భావజాలంగల వ్యక్తి.

**redact',** **(రిడ్యాక్ట్)** *vt.* 1) to prepare (material) for publication, put into proper literary form, revise, edit, పరిష్కరించు, శోధించు, సంస్కరించు. 2) to draw up or frame, ఒక చుట్టుగీతగీయు లేక చట్రమును ఉంచు.

**redaction,** **(రిడ్యాక్షన్)** *n.* 1) the preparation of another person's writings for publication, redacting, revising, editing, పరిశోధనం, సంశోధనం, పరిష్కరణం, సంస్కరణం. 2) a redacted form or version of a work, edition, పరిశోధిత ప్రతి.

**redactor,** **(రిడ్యాక్టర్)** *n.* a person who redacts, editor, సంస్కర్త, పరిశోధకుడు.

**red'breast',** **(రెడ్‌బ్రెస్ట్)** *n.* a small shore bird with a reddish breast in its spring plumage, knot, నల్లంచిగాడు అను పిట్టవంటి పిట్ట.

**red'coat',** **(రెడ్‌కోట్)** *n.* a British soldier, (ఇంగ్లీషువారి) సైన్యము, సిపాయి.

**red'den,** **(రెడెన్)** *vt.* 1) make red, ఎరుపుచేయు. *–vi.* 2) become red, ఎరుపగు, ఎర్రపారు. 3) blush, సిగ్గుపడు.

**red'dish,** **(రెడిష్)** *a.* somewhat red, కొంచెం ఎర్రని.

**red'dle,** **(రెడిల్)** *n.* 1) red chalk, ఎర్రసుద్ద, కావిరాయి. 2) one of the many slender sticks fastened to or woven between upright stakes, as to form a fence, ఎర్రని నిటారైన కర్రలతో కట్టిన కంచె. 3) such sticks, ఎర్రని కట్టెలు. 4) a fence made of them, ఎర్ర కర్రలతో కట్టిన కంచె.

**re-deem',** **(రిడీమ్)** *vt.* 1) rescue from liability, ఒప్పుకొనిన సొమ్మిచ్చి విడిపించుకొను, విడుదల చేయించు, విమోచనంచేయు. 2) fulfil, వాగ్దత్తం నెరవేర్చు. 3) to buy back, డబ్బు చెల్లించి తీసుకొను. 4) to pay off, అప్పుతీర్చు. 5) to make up for, balance, బాకీని జమ కట్టు. 6) to carry out, make good, కొనసాగించు. 7) fulfill, నెరవేర్చు. 8) to set free, rescue, save, స్వేచ్ఛగా వదలివేయు. 9) to reclaim (land), భూమిపై తిరిగి హక్కు పొందు.

**re'deem'er,** **(రిడీమ(ర్))** *n.* a person who redeems, రక్షకుడు.

**re-demp-tion,** **(రిడెమ్షన్)** *n.* 1) release, deliverance, విడుదల, విమోచనం. 2) the act of redeeming or state of being redeemed, buying back, paying off, విమోచనం, విముక్తి. 3) ransom, కప్పం. 4) deliverance, rescue, విడుదల. 4) deliverance from sin, salvation, పాప పరిహారం, పాపవిముక్తి, ముక్తి.

**re-demp'tive,** **(రిడెమ్ప్టివ్)** *a.* serving to redeem, విడుదలచేసెడు.

**red-hand, red-handed,** **(రెడ్హాండ్, రెడ్హాండిడ్)** *a.* 1) taken with red hands in the act of homicide, అప్పుడే ఖూనీ చేసిన చేతుల తోటి (ఉండగా). 2) fresh from the perpetration of crime, అప్పుడే నేరం చేసిన.

**red'hot',** **(రెడ్హాట్)** *a.* 1) red with heat, red with heat, very hot, ఎర్రగా కాలిన. 2) excited, violent, ఆవేశంతో ఉప్పొంగిన, హింసా పూరిత. 3) enthusiastic, spirited, తీవ్ర ఆవేశంగల. 4) fresh from the source, అప్పుడే వెలువడిన, పుట్టిన.

**red-in'te-gration,** **(రెడ్ఇంటిగ్రేషన్)** *n.* restoration, renewal, restablishment, సంపూర్ణస్థితి పొందించుట.

**red'ness,** **(రెడ్నెస్)** *n.* the quality of being red, red color, ఎరుపు, రక్తం.

**red'olence,** **(రెడలన్స్)** *n.* 1) pleasant odour, సువాసన, సుగంధం. 2) redolent condition or quality, సువాసనగల స్థితి.

**red'olent,** **(రెడలంట్)** *a.* 1) having a pleasant smell, fragrant, సువాసనగల, పరిమళంగల. 2) smelling strongly, giving off an odour, మంచి సువాసన వచ్చుచున్న. 3) suggesting thoughts or feelings, ఆలోచనలను భావాలను రెచ్చగొట్టెడు.

**redondi'lla,** **(రిడోండిలా)** *n.* a kind of verse in which the first and the third and the second and fourth lines have rhyming, ఒక జాతిపద్యం(ఇందు మొదటి చరణం మూడవ చరణం, రెండవ చరణం నాలుగవ చరణం అంత్య ప్రాస నియమం గలవి).

**re-dou-ble,** **(రిడబల్)** *vt.* 1) double repeatedly, తిరిగి తిరిగి రెట్టించు. 2) increase greatly, మిక్కిలి అధికంచేయు. 3) to double again, తిరిగి రెట్టింపు చేయు. 4) to increase greatly, double, ఎక్కువగా పెంచు, రెట్టింపుచేయు. 5) to repeat, echo, తిరిగిచేయు. 6) (in games) to double (an opponent's double), క్రీడలలో రెట్టింపు చేయు (పాయింట్లు). —*vi.* 7) to double back, మిక్కిలి అధికమగు. 8) to be doubled, become twice as great, రెట్టింపు అగుట. 9) to resound, ప్రతిధ్వనించు.

**re-doubt',** **(రిడౌట్)** *n.* 1) a small, usually temporary fort standing alone, especially on a ridge, as above or near a pass or river, కోటలో ఒక భాగం. 2) a fortified enclosure in front or on the flanks of a permanent fortification, చుట్టూ రక్షక గోడలుగల, చుట్టు గోడకోట.

**re-doubt'able,** **(రిడౌటబల్)** *a.* 1) that should be feared or dreaded, భయమును పుట్టించెడు. 2) terrible to foes, శత్రువులకు భయంకరమైన. 3) valiant, పరాక్రమంగల. 4) commanding respect, గౌరవమును ధిక్కారంతో అడుగు.

**re-dound',** **(రిడౌండ్)** *vi.* 1) to come back as a result; contribute, వెనుకకు చుట్టబడు. 2) roll or flow back, తిరుగ గొట్టబడు, మరలి వచ్చు. 3) conduce, contribute, ప్రతిఫలంగా నేర్పడు, ఫలించు. 4) to come back, recoil, వెనుకకు తిరిగివచ్చు. 5) to proceed, arise, issue, ముందుకుపోవు, కొనసాగు. —*n.* 6) the fact of redounding or resulting, ప్రతిఫలం.

**re-dress',** **(రిడ్రెస్)** *vt.* 1) repair, make amends for to set right, remedy, పరిహారంచేయు, బాధ నివారణ చేయు. 2) to adjust evenly again, సమానంగా తిరిగి సరిచేయు. —*n.* 3) remedy, relief, సంకటనివారణం, జాడ్య విమోచనం, రోగ పరిహారం. 4) the act or process of setting right, relief, reparation, సరిచేయుట. 5) the means of a remedy, నివారణ విధానం.

**re-dress'ible,** **(రిడ్రెసిబల్)** *a.* that to be compensated or reparated for a loss or wrong somebody has experienced, నివారణ చేయదగిన, తీర్చదగిన.

**re-dress'ive,** **(రిడ్రెసివ్)** *a.* 1) giving relief, కష్ట నివారణం చేసెడు. 2) providing compensation or reparation for a loss or experience, ఒక విషయమును తీర్చివేసెడు.

**red-tape',** (రెడ్‌టేప్) *n.* 1) tape having a red color, formerly used for tying up official papers, కార్యాలయాల వాడుక లేక రివాజు. 2) too much attention to details and forms, విధానాలకు వివరాలకు అత్యధిక శ్రద్ధ చూపుట. 3) bureaucratic routine, కార్యాలయ ఉద్యోగుల విధి విధానాలు. –*a.* 4) relating to an office, కార్యాలయ సం.

**red'tap'ism,** (రెడ్‌టేపిజ్మ్) *n.* too much attention to details and form, కచ్చేరి నియమములకు సరిగా నడచుకొను.

**re-duce',** ★★★ (రిడ్యూస్) *vt.* 1) to make less, make smaller, decrease, diminish, lessen, తగ్గించు, తక్కువ చేయు. 2) make lean, క్షీణింపజేయు, కృశింపజేయు. 3) degrade, తక్కువ స్థానమునకు దెచ్చు. 4) convert, మార్చు. 5) subdue, అణచు, జయించు. 6) to make lower, as in degree or intensity, weaken, dilute, (బెణకిన కీలు మొ. వానిని) సరిపుచ్చు లేక కుదటబెట్టు; తీవ్రత, హెచ్చుతనములను తగ్గించు, బలహీనపరచు, పలుచన చేయు. 7) to bring down, lower, తగ్గించు, క్రిందకు తెచ్చు. 8) to bring to a different condition, change, మార్చు, వేరు స్థితికి తెచ్చు. 9) to change to another form without altering basic substance or value, మౌళిక విషయాలను విలువలను తగ్గించక ఇంకొక రూపంలోనికి మార్చు. 10) to bring under control, conquer, subdue, లొంగదీయు, జయించు యథాస్థితికితెచ్చు. 11) to restore to its proper place or normal condition, set, యథాస్థితికి తెచ్చు. 12) (chemistry) to combine with hydrogen, హైడ్రోజన్‌తో సంయోగం చెందు. 13) to remove oxygen from, ఆక్సిజన్‌ను తొలగించు. 14) to change (atoms or ions) to a lower valence by the gain of electrons, ఎలక్ట్రానులను పొందినందువలన పరమాణువులు లేక ఆయానులు మారి తక్కువ కలయిక శక్తిని పొందు. 15) (mathematics) to simplify (an expression, fraction, formula, or function), ఒక భిన్నం, సమీకరణం, సమాసం, సూత్రం, ప్రమేయాలను సూక్ష్మీకరించు. 16) (biology) to bring about meiosis in (a cell), ఒక కణంలో క్షీణ విభజన జరుగునట్లు చేయు. 17) to thin (paint) with oil or turpentine, రంగును నూనె, టర్పెంటైన్లు కలిపిపలుచన చేయుట. 18) to treat (a photographic negative) to make less dense, ఫొటోగ్రాఫిక్ నెగెటివ్ ఫలకాన్ని తక్కువ సాంద్రత కలదానిగా చేయు. 19) (astronomy.) to correct (observations) by making allowances, కొన్ని సవరణలు చేసి పరిశీలనలను సరిచేయు (తప్పుదిద్దు). – *vi.* 20) to become less, be made less, become less in weight, తగ్గు, తగ్గించు, బరువులో తక్కువ అగు.

**re-duced,** (రిడ్యూస్‌ట్) *a.* 1) lean, తగ్గిపోయిన, చిక్కిపోయిన. 2) impoverished, బీదరికమునకు వచ్చిన. 3) diminished in number, quantity, amount, or size, సంఖ్య పరిమాణాలలో తగ్గు. 4) weakened, impaired, బలహీనపరుచు. 5) impoverished, బీదవానిగా చేయు.

**re-du'cible,** (రిడ్యూసిబల్) *a.*1) capable of being diminished, తగ్గించదగిన. 2) convertible, మార్చదగిన.

**re-duc'tion,** ★★★ (రిడక్షన్) *n.* 1) the action or process of reducing or state of being reduced, decreasing, తగ్గించుట. 2) diminution, తగ్గుట. 3) change, మార్చుట, మార్పు. 3) conquest, అణచుట. 4) the amount by which a thing is reduced, ఒక వస్తువును తగ్గించిన పరిమాణం. 5) the form of something produced by reducing, copy of something on a smaller scale, తగ్గించినందువలన ఏర్పడిన రూపం, చిన్న పరిమాణమునకు తగ్గిన ప్రతి. 6) (biology) meiosis, క్షీణ విభజన. 7) (chemistry) any reaction in which oxygen is removed from a compound, ఒక సంయోగ పదార్థం నుంచి ఆక్సిజన్ తొలగించబడిన రసాయనచర్య. 8) a reaction in which an atom or group of atoms gains one or more electrons. The atom or group of atoms that lose electrons become oxidized, ఒక పరిమాణువు గానీ లేక పరమాణువుల వర్గంగానీ ఒకటి లేక అంతకంటే ఎక్కువ ఎలక్ట్రానులను పొందిన రసాయన చర్య.

**re-duc'tive,** (రిడక్టివ్) *a.*1) tending to reduce, reducing, తక్కువ చేయునట్టి. 2) of or having to do with minimal art, minimal, కనీస, కనీస సంబంధమైన.

**redun'dance, re-dun'dancy,** ★★ (రిడన్‌డన్స్, రిడన్‌డన్సీ) *n.* 1) more than is neede, the fact or state of not being or no longer being needed or wanted, చాలునంత కంటె హెచ్చు. 2) excess, అక్కరలేనంత అతిశయం లేక అధికం. 3) the use of a word whose meaning is already conveyed else where in a passage without a rhetorical purpose, అతి శబ్ద ప్రయోగం.

**re-dun'dant,** ★★ (రిడన్‌డన్ట్) *a.* 1) superfluous, extra, not needed, చాలునంతకంటె హెచ్చైన, అక్కర లేనంత, అధికమైన, అతిశయించిన. 2) using too many words for the same idea, that says the same thing again, wordy, అతి శబ్ద ప్రయోగం చేయబడిన. 3) having some unneeded or unusual part, as a verb that has more than one form for a tense, అనవసరమైన క్రియా భాగంకల. 4) (British) dismissed or facing dismissal from work because unneeded or superfluous, అధికం అగుటచే ఉద్యోగం నుంచి తీసివేసిన.

**re-du'plicate, (రిడూప్లికేట్)** *vt.* 1) to double, repeat, multipy, తిరిగి రెట్టించు. 2) to repeat (a letter or syllable) in forming a word, ఒక పద నిర్మాణంలో అక్షరమో, పదాంశమును ఎక్కువగా చేర్చు. –*a.* 3) doubled or repeated, రెట్టింపబడిన. 4) (Botany) valvate, with the edges folded back to project outward, పత్రాలు వెనుకకు మడతపడి బైటకు పొడుచుకొని వచ్చు.

**re-du'pli-ca'tion, (రిడూప్లికేషన్)** *n.* 1) doubling, రెట్టింపు, ద్విగుణం. 2) the act of reduplicating or fact of being reduplicated, doubling, repetition, పునరుక్తి, ఆమ్రేడితం. 3) something resulting from repeating, duplicate, copy, పునరుక్తిచే కలుగు. 4) repetition, as of a syllable or the initial part of a syllable, పునరుక్తి. 5) a syllable so formed, పునరుక్తిచే ఏర్పడిన పదాంశం. 6) a word containing such a syllable, పునరుక్తి పదాంశంగల ఒక పదం.

**re-echo', (రీఎకో)** *vt.* to echo back, తిరిగి ప్రతిధ్వనినిచ్చు. – *vi.* 2) return back, తిరిగి ప్రతిధ్వనిగా వచ్చు. –*n.* 3) echo of an echo, a second echo, ప్రతిధ్వని యొక్క ప్రతిధ్వని.

**reech'y, (రీచి)** *a.* 1) tarnished with smoke, పొగచూరిన. 2) damp with sweat, చెమట యెక్కిన.

**reed, (రీడ్)** *n.* 1) a kind of tall grass with a hollow, jointed stalk that grows in wet places, రెల్లు, వెదురుజాతి. 2) such a stalk, రెల్లుకోడ. 3) anything or anyone like a reed, such as a person or thing that is frail, weak, or delicate, సన్నని రెల్లువంటి మనిషి. 4) anything made from the stalk of a reed or anything like it, రెల్లుతో చేసినది ఏదైనా. 5) a thin piece of wood, metal, or plastic in a musical instrument that produces sound, సంగీత వాద్యంలో బిగించిన సన్నని కొయ్య ప్లాస్టిక్కు లేక లోహపు ముక్క 6) reed instrument, రెల్లు పరికరం. 7) a weaver's instrument for separating the threads of the warp and beating up the woof, పడుగులోని దారాలను విడదీయటానికి వాడే నేతగాని పరికరం. 8) straw prepared for thatching, ఇల్లు కప్పటానికివాడే గడ్డి. 9) (in the Bible) a Hebrew unit of length, six cubits, బైబిల్ ప్రకారం హీబ్రూ జాతివారి ఆరుమూరల పొడుగుకు ప్రమాణం.

**reed'ed, (రీడిడ్)** *a.* covered with reed, రెల్లుతో కప్పబడిన.

**reed'y, (రీడి)** *a.* 1) abounding with reeds, full of reeds, రెల్లుతో నిండియున్న. 2) made of a reed or reeds, రెల్లుతోచేసిన. 3) like a reed or reeds, రెల్లువంటి. 4) sounding like a reed instrument, రెల్లు వాయిద్యం వలె ధ్వని చేయు.

**reef, ★ (రీఫ్)** *n.* 1) a range of rocks near the surface of water, నీటిలోనుండు రాతిగట్టు. 2) a narrow ridge of rocks, sand, or coral at or near the surface of the water, నీటి ఉపరితలానికి దగ్గరగా ఉన్న ఇసుక, శిలలేక పగడపు సన్నని గట్టు.

**reef'y, (రీఫి)** *a.* 1) full of reefs, రాతిగట్టులతో నిండియున్న. 2) marked by reefs or rocks, శిలలు లేక గట్లతో గల. 3) characterized by reefs, గట్లతో నిండిన.

**reek, (రీక్)** *n.* 1) a strong, unpleasant smell, disagreeable fumes or odor, vapor, vapour, ఆవిరి. 2) the condition of reeking, ఆవిరులుగల స్థితి. 3) smoke, పొగ. –*vi.* 4) smoke, ఆవిరి విడుచు, పొగయు. 4) to send out vapor or a strong, unpleasant smell, ఆవిరినిగానీ లేక ఘాటైన భరించరాని వాసనను బయటకు పంపు. 5) to be wet with sweat or blood, రక్తం లేక చెమటచే తడితడిగా అగు. – *vt.* 6) to dry or coat by smoking, పొగతో నింపి పొడిగా చేయుట. 7) to give out strongly or unmistakably, దట్టంగా వెలువడు.

**reek'y, (రీకి)** *a.* 1) smoky, పొగపట్టిన. 2) reeking, పొగయుచున్న.

**reel, (రీల్)** *n.* 1) a frame like a spool turning on an axis, for winding thread, yarn, a fish line, rope, wire, string, or anything that can be wound, (సాలెవాడు) నూలు చుట్టెడు పంటెకోల. 2) a spool, roller, దారంచుట్టు గిలక. 3) something wound on a reel, గిలకమీద చుట్టినట్టిది. 4) a length of motion-picture film on a reel, ఒక గిలక పై చుట్టబడిన చలన చిత్రపు ఫిలిమ్. 5) a lively dance, ఆకర్షణీయమైన నృత్యం. –*vt.* 6) to wind on a reel, పంటె పై చుట్టు. 7) to draw with a reel or by winding, గిలకపై గల నూలును చుట్టు. –*vi* 8) stagger, తూలుచు నడచు, వణుకుచు నడుచు. 9) to sway, swing, or rock under a blow or shock, దెబ్బచేత లేక తీవ్ర అఘాతంచే ఊగుచు. 10) to be in a whirl, be dizzy, తలతిరుగుచు ఉండు.

**re'e'lect', (రీ ఇలెక్ట్)** *vt.* to elect again for the same office, మరల ఎన్నిక అగు.

**re-e-lec-tion, (రీ ఇలెక్షన్)** *n.* a repeated election, మరల ఎన్నిక జరుపుట.

**re'-el'igible, (రీ ఎలిజబుల్)** *a.* 1) qualified to be elected again to the same office, మరల అదే స్థానమునకు ఎన్నుకొనబడదగిన. 2) once again eligible, as for parole or athletic competition, ఇంకొకసారిపెరోల్‌కు, క్రీడాపోటీకి అర్హుడు.

**re'em-bark', (రి ఎంబార్క్)** *vt.* 1) to embark again, తిరిగి ఓడ యెక్కించు.–*vi.* తిరిగి ఓడయెక్కు.

**re-en-force', (రి ఎన్‌ఫోర్స్)** *vt.* 1) strengthen with new force, సైన్యమును బలపరచు, సైన్యమును సహాయమిచ్చు. 2) strengthen with additional

troops, మరికొంత సేననిచ్చు. 3) to strengthen with new force or materials, కొత్త సరఫరాలు, బలాలతో బలవంతమైన దానిగా చేయు.

**re'enforce'ment,** (రి ఎన్ఫోర్స్మెంట్) *n.*1) increase of force, సహాయంగా సేననిచ్చుట. 2) additional troops, పైగా పంపబడిన సైన్యము. 3) the act of reinforcing or state of being reinforced, బలపరచిన స్థితి, బలపరచు. 4) the act of strengthening or increasing in any way, especially as in learning or behavior processes, నేర్చు కొనుట లేక ప్రవర్తనా విధానములచేత ఏదో ఒక విధంగా బలపరచుట, అభివృద్ధిపరచుట. 5) something that reinforces, బలపరచునట్టిది.

**re'enter,** (రి ఎంటర్) *vi. & vt.* enter again, go in again, తిరిగి ప్రవేశించు.

**re-en'trance,** (రి ఎంట్రాన్స్) *n.* 1) the act of entering a second time, తిరిగి ప్రవేశం. 2) the act of coming back in after going out, పునః ప్రవేశం.

**re-entrant,** (రి ఎన్ట్రన్ట్) *a.* that reenters, లోపలి వైపుననున్న, లోపలి ప్రవేశించియున్న.

**reeve,** (రీవ్) *n.* 1) an officer, అధికారి. 2) the chief official of a town or district in England, ఇంగ్లండులోని పట్టణమునకు ముఖ్య అధికారి. *vt.* 3) to pass (a rope) through a hole, ring, etc., ఇంగ్లండులోని పట్టణమునకు ముఖ్య అధికారి. 4) to fasten by placing through or around something, ఒక వస్తువు చుట్టూనో దాని గుండానో తాడుచుట్టు. 5) to pass a rope through (a block, ring, etc.), ఒక వస్తువుగుండా త్రాటిని పోనిచ్చు.

**re-fec'tion,** (రిఫెక్షన్) *n.* 1) refreshment by food or drink, ఫలహారం. 2) a meal, repast, భోజనం, ఆధరువు.

**re-fec-tory,** (రిఫెక్టరి) *n.* a room for meals, especially in a monastery, convent, or school, ఫలహారపు ఇల్లు.

**refer',★★★** (రిఫ(ర్)) *vt.* 1) to send or direct for information, help, or action, send to another for decision or disposal, మరియొకని ఆలోచనకు అభిప్రాయమునకు లేక పరిష్కారమునకు పంపు. 2) attribute, ఆరోపించు, సంబంధం చూపు. 3) to direct the attention of, వేరొకరి సావధానతను కోరు. 3) to hand over, submit, అప్పుచెప్పు, సమర్పించు. 4) to assign to or think of as caused by, assign, పనిని నిర్దేశించు. 5) to defer, విభేదించు.–*vi.* 6) relate, allude, సంబంధం కలిగి యుండు. 7) have recourse, అడుగు. 8) to direct attention, సావధానతనుకోరు. 9) to turn for information or help, సహాయం లేక సమాచారమునుకోరు.

**ref-erable,** (రిఫరబల్) *a.* attributable, సంబంధం చూపదగిన.

**ref-er-ee,** (రిఫరి) *n.* 1) umpire, a judge of play in games and sports, మధ్యస్థుడు. 2) a person to whom something is referred for decision or settlement, నిర్ణయమునకు తీర్పుకు అభ్యర్థింపబడిన వాడు. 3) a person who evaluates a scientific, technical, or scholarly work to decide whether it is suitable for publication, శాస్త్రీయ, సాంకేతిక లేక పాండిత్య స్ఫోరక కృత్యములను మూల్యాంకనం చేయు వ్యక్తి.

**reference,** ★★★ (రిఫరెన్స్) *n.* 1) relation, సంబంధం, అన్వయం. 2) allusion, ఉదాహరించుట. 3) a person who can give information about another person's character or ability, మఱియొకని ఆలోచనకు బంపుట, ఒకని యోగ్యతాయోగ్యతలను గుఱించి చెప్పగలవాడు. 4) direction of the attention, as by a footnote, పుస్తకంలోని అధోజ్ఞాపిక ద్వారా ఒక విషయమును గురించిన సమాచారమును ఇచ్చు. 5) a statement or book referred to, ఒక ప్రకటనగానీ పుస్తకమునుగానీ సూచించు. 6) something used for information or help, సహాయమునకో, సమాచారమునకో ఉపయోగించునది. 7) a statement about someone's character or ability, ఒక వ్యక్తి యొక్క శీలమును గురించిన వివరణ. 8) relation, respect, regard, సంబంధం, గౌరవం. 9) the act of referring or fact of being referred, సూచన లేక సూచిక.

**reference beam,** (రిఫరెన్స్ బీమ్) beam of laser light aimed at the photographic plate or film in holography, హోలోగ్రఫీలో ఉపయోగించు లేక జరుగు కిరణముల పుంజం.

**reference book,** (రిఫరెన్స్ బుక్) 1) a book referred to for information on a special or general subject, often having the subject headings in alphabetical order. Dictionaries, encyclopedias, and almanacs are reference books, ప్రత్యేక సమాచారం కోసం సూచించిన పుస్తకం. 2) a book held for consultation, but not available for loan from a library, పరామర్శ గ్రంథం.

**reference group,** (రిఫరెన్స్ గ్రూప్) (sociology.) a group of people whose standards and values are admired by an individual and have a greater influence on him than the standards and values of his own group or other groups, పరామర్శ సమూహం, ఆదర్శంగా తీసుకొనదగిన వ్యక్తి లేక వ్యక్తుల సమూహం.

**reference library,** (రిఫరెన్స్ లైబ్రరి) a library consisting largely of reference books which are consulted only in the library, పరామర్శ గ్రంథ భాండారం.

**reference mark,** **(రిఫరెన్స్ మార్క్)** a number, letter, star, dagger, or other printing device, used to refer a reader from the text to a footnote, an appendix, or other reference, విషయంనుంచి పాఠకునికి మరికొంత అదనపు సమాచారం కోసం దృష్టి మరపింపచేసే సంఖ్య, నక్షత్రం గుర్తు, అక్షరం వంటి అచ్చు చిహ్నం.

**referend,** **(రిఫరెండ్)** *n.* a person or thing referred to, referent, పేర్కొనబడిన వ్యక్తి, ఫలనా వ్యక్తి.

**re-fill,** **(రిఫిల్)** *vt. & vi.* 1) fill again, మరల నింపు లేక నిండు. –*n.* 2) something to refill with, మరల నింపునది. 3) the action of filling again, మరల నింపుట.

**refine',** **(రిఫైన్)** *vt.* 1) to make pure, free from impurities, శుద్ధిచేయు, శుభ్రంచేయు. 2) purify, సంస్కారంచేయు. 3) civilize, నాగరికత కలుగజేయు. 4) to make fine, polished, or cultivated, సంస్కారంచేయు. 5) to change or remove, as by polishing or purifying, మెరుగుపెట్టుట తీసివేయుట వంటివాని ద్వారా మార్చు. 6) to make very fine, subtle, or exact, ఉత్కృష్టంగా, కచ్చితమైనదానిగా చేయు. –*vi.* 7) to become pure; become free from impurities, నిర్మలమగు. 8) to become fine, polished, or cultivated, సంస్కరణ కలది అగు. 9) to use nicety or subtlety of thought or language, make fine distinctions, సునిశిత భాష, భావములను వినియోగించి ప్రత్యేకంగా మార్చు.

**refined',** **(రిఫైన్డ్)** *a.* 1) purified, శుద్ధి చేయబడిన. 2) cultured, నాగరికమైన, నాజూకైన. 3) freed from impurities, made pure, స్వచ్ఛంగా చేయబడిన. 4) freed or free from grossness, coarseness, crudeness, or vulgarity, మొద్దుతనం, మోటుతనం లేకుండా చేయబడిన. 5) having or showing nice feeling, taste, manners, or language, cultivated, well-bred, చక్కని భావాలు, భాష అభిరుచులు ఉండుట. 6) fine, subtle, సునిశితమైన, ఉత్తమమైన. 7) minutely precise, చాలా.

**re-fine'ment,** **(రిఫైన్‌మెంట్)** *n.*1) purification, శుద్ధిచేయుట. 2) purity, శుద్ధత, మలినం లేమి. 3) polish, culture, నాగరికత. 4) fineness of feeling, taste, manners, or language, అభిరుచులు, భావాలు, అలవాట్లు లేక భాషను సంస్కరించుట. 5) the act or result of refining, సంస్కరణ. 6) improvement, advance, అభివృద్ధి. 7) a fine point, subtle distinction, సునిశిత విభేదం. 8) an improved, higher, or extreme form of something, అభివృద్ధిపరచబడిన, ఉన్నత శ్రేష్ఠ రూపం.

**refin'ery,** **(రిఫైనరి)** *n.* a building and machinery for purifying metal or sugar, distilling petroleum, or other such processes, లోహములు, పంచదార మొ.వి (శుద్ధి) నిర్మలినం చేయు స్థలం.

**refit,** **(రిఫిట్)** *vt.* 1) readjust, repair, to fit, prepare, or equip for use again, తిరిగి బాగుచేయు, మళ్ళల అమర్చు. – *vi.* 2) to get fresh supplies, క్రొత్తవాటిని పొందు.

**re-flect',** ★★★ **(రిఫ్లెక్ట్)** *vt.* 1) to turn back or throw back (light, heat, sound, or the like), ప్రతిఫలింపజేయు, ప్రతిబింబింపజేయు. 2) to give back an image or likeness of, ప్రతిబింబం కల్పించు. – *vi.* 3) to cast back light, heat, sound, etc., ponder, think, కాంతి కిరణములను మళ్ళగొట్టు, ప్రతిఫలింపజేయు, తలపోయు, చింతించు, పర్యాలోకన చేయు. 4) bring reproach; నిందవేయు, అపకీర్తిదెచ్చు. 5) be dri- ven back, వెనుకకుబోవు, 6) to give back an image, ప్రతిబింబమును ఏర్పరచు. 7) to think, think carefully, జాగ్రత్తగా ఆలోచించు. 8) to cast blame, reproach, or discredit, నింద, విమర్శ లేక అపకీర్తి కలుగునట్లు చేయు.

**re-flec'tion,** ★★ **(రిఫ్లెక్షన్)** *n.* 1) the act of reflecting or the condition of being reflected, ప్రతిబింబం, ప్రతిఫలం, (కిరణముల) వర్తనం. 2) continued meditatio, చింత, ఆలోచన. 3) censure, ఆక్షేపణ, నింద, అభిశంసన. 4) something reflected, ప్రతిఫలించినది. 5) likeness, image, పోలిక, ప్రతిబింబం. 6) thinking, especially careful thinking, జాగ్రత్తగా చేసిన ఆలోచన. 7) an idea or remark resulting from careful thinking, idea, remark, దీర్ఘ ఆలోచనతో ఇచ్చిన అభిప్రాయాలు, 8) a remark or action that casts blame or discredit, అపకీర్తి నిందలు కలిగలసిన అభిప్రాయం, వ్యాఖ్య. 9) blame, discredit, నింద, అపకీర్తి. 10) (anatomy) the bending of a part back upon itself, ఒక శరీర భాగం వంగుట. 11) the part bent back, వంగిపోయిన అవయవం.

**re-flective,** **(రిఫ్లెక్టివ్)** *a.* 1) that reflects, reflecting, ప్రతిఫలింపజేసెడు. 2) thoughtful; contemplative, ఆలోచనగల. 3) reflected, ఆలోచనాత్మక ప్రతిఫలనాత్మక.

**reflect'or,** **(రిఫ్లెక్టర్)** *n.* mirror, any thing, surface, or device that reflects light, heat, sound, or the like, ప్రతిఫలింపజేయునది, అద్దం.

**re'flex,** **(రిఫ్లెక్స్)** *a.* 1) directed back, మరలగొట్టబడిన. -*n.* 2) an involuntary action in direct response to a stimulation of some nerve cells, ఒక అసంకల్పిత ఉద్దీపన చర్యకు బదులు శరీరంనందు ఏర్పడు ప్రత్యక్ష ప్రతిచర్య. 3) something reflected, image, reflection, ప్రతిఫలించినది, ప్రతిబింబం, పరావర్తనం. 4) a copy, ప్రతి, నకలు. 5) a reflex rec eiving set, ప్రతిబింబమును స్వీకరించు.

**re-flex'ion,** **(రిఫ్లక్షన్)** reflection, పరావర్తనం, ప్రతిఫలనం.

**reflex'ive,** **(రిఫ్లెక్సివ్)** *a.* 1) bending backward, వెనుకకు వంగిన. 2) (grammar) expressing an action that refers to the subject, కదచిన దానితో సంబంధంగల, కర్తపై ప్రతిఫలించు క్రియను వ్యక్తీకరించునట్టి. 3) occurring in reaction, ప్రతిచర్యగా జరుగు. 4) reflective instrument, ప్రతిఫలించెడి పరికరం. 5) r. verb= ఆత్మనే పదార్థక క్రియ.

**refloat,** **(రిఫ్లోట్)** *n.* 1) ebb, పోటు. *vt.* 2) to float, or set afloat, again, మరలతేలు.

**reflores'cence,** **(రిఫ్లోరసెన్స్)** *n.* 1) a blossoming again, నవవికాసం. – *vi.* 2) blossoming anew, reflourish, మరల వికసించుట.

**reflow',** **(రిఫ్లో)** *vi.* 1) to flow back, ebb, వెనుకకు ప్రవహించు. 2) to flow again, తిరిగికారు, స్రవించు, ప్రవహించు.

**ref'luent,** **(రిఫ్లూయంట్)** *a.* flowing back, ebbing, వెనుకకు పారెడు.

**ref'lux',** **(రిఫ్లక్స్)** *a.* 1) flowing back, మళ్ళిపోవునట్టి. –*n.* 2) ebb, ప్రవాహం మళ్లిపోవుట, పాటు. 2) the action or process of flowing back (as of water, air, or blood), reflow, ప్రవాహం వెనుకకు మరలుట. 3) the act or process of refluxing, వెనుకకు ప్రవహించుట. – *vt.* 4) to boil (liquid) so that the vapor condenses and flows back to its source, ద్రవమును ఆవిరి చేయగా ఆవిరులు ఘనీభవించి అవివచ్చిన మూలాధారమునకే చేరుట.

**re-form',** ★★★ **(రిఫామ్)** *vt.* 1) to make better, చక్కబెట్టు, బాగుచేయు. 2) mend, correct, reclaim, సంస్కారంచేయు, దిద్దు. 3) to improve by removing faults or abuses, క్రొత్తరూపమిచ్చు. 4) to crack and refine (petroleum or gas), విడదీసి శుద్ధిచేయు.–*vi.* 5) to become better, బాగుపడు. 6) improve, సన్మార్గమునకు వచ్చు. –*n.* 7) an improvement, especially one made by removing faults or abuses, దిద్దుపాటు, సవరింపు, సవరణ, సంస్కారం. 8) change intended to be an improvement, అభివృద్ధికొరకు మార్పు.

**ref'or-mation,** **(రిఫామేషన్)** *n.* 1) amendment, దోషాలు తీర్చుట. 2) improvement, బాగుపడుట. 3) the act or process of reforming or condition of being reformed, సంస్కరణ, శుద్ధి. 4) change for the better; improvement, మంచి కొరకు మార్పు.

**re-form'ative,** **(రీఫోమేటివ్)** *a.* reforming, that reforms, tending toward or inducing reform, చక్కజేయునట్టి.

**re'form'atory,** **(రీఫోమేటరి)** *a.* 1) serving to reform, intended to reform, చక్కజేయునట్టి, బాగు పరచెడు.–*n.* 2) an institution for reforming young offenders against the laws, prison for young criminals, నేరస్థులను సంస్కరించుటకు ఏర్పరచిన పాఠశాల. 3) reform school, సంస్కరణ పాఠశాల.

**re-formed',** **(రిఫోమ్డ్)** *a.* 1) improved, చక్కజేయబడిన. 2) amended, సన్మార్గమునకు తేబడిన.

**reform'er,** **(రిఫామ(ర్))** *n.* 1) a person who reforms, or tries to reform, సంస్కర్త, దిద్దుబాట్లు చేయువాడు, చక్కజేయువాడు, సంస్కారకుడు. 2) a device used especially to reform petroleum and natural gas, సహజవాయువును పెట్రోలియంను శుద్ధిచేయు పరికరం.

**re-fract',** **(రిఫ్రాక్ట్)** *vt.* to bend (a ray of light, sound waves, or a stream of electrons) from a straight course, వక్రంచేయు, వక్రీభవనం చెందించు, వంచు.

**re-frac'tion,** **(రిఫ్రాక్షన్)** *n.* 1) the process of turning or bending a ray of light when it passes at an angle from one medium into another of different density, (కిరణ) వక్రీభవనం, కాంతి వక్రీభవనం. 2) the process of turning or bending sound waves, a stream of electrons, etc., when passing from one medium to another of different density, ధ్వనితరంగ వక్రీభవనం. 3) the process of measuring refraction of the eye, a lens, or the like, కన్ను, కటకం వంటి పారదర్శక వస్తువులు వక్రీ భవన గుణకమును కనుగొనుట.

**re-fract'ive,** **(రిఫ్రాక్టివ్)** *a.* refracting, having power to refract, కిరణాలను వక్రంగా త్రిప్పెడు, కిరణ వక్రీభవనం జరిపెడు. 2) having to do with or caused by refraction, వక్రీభవనం వలన ఏర్పడిన దానికి సంబంధించిన.

**re-fract'ory,** **(రిఫ్రాక్టరి)** *a.* 1) unruly, disobedient, hard to manage, stubborn, obstinate, అవిధేయమైన, పెడసరమైన మొండియైన. 2) not yielding readily to treatment, కొంత ఉపచారమునకు లొంగని. 3) hard to melt, reduce, or work, కరుగుట కష్టమైన. 4) (of a muscle, nerve, or other organ or organism) that responds less readily to stimulation after a response, ఒక చర్యకు వెంటనే ప్రతి చర్యకు సిద్ధపడని.

**re-frain,** **(రిఫ్రెయిన్)** *vt.* 1) to hold oneself back, especially from satisfying a momentary impulse, abstain, restrain, వెనుకకు పట్టి నిలుపు, ఆపు, హద్దులో నుంచు. –*vi.* 2) to hold back, మానియుండు. 3) restrain, ఆగు. 4) abstain, విడిచియోర్చు. –*n.* 5) a phrase or verse repeated regularly in a song or poem, especially at the end of each stanza, chorus, పాటయందలి పల్లవి.

**re-fran'gible,** **(రిఫ్రాంజిబల్)** *a.* that can be refracted, వంచదగిన.

**re-fresh',** (రిఫ్రెష్) *vt.* 1) restore strength to, to make fresh again, renew, సేదదేర్చు, మరల బలమిచ్చు. 2) to restore to a certain condition by furnishing a fresh supply, replenish, క్రొత్తవి సరఫరాచేయుటచే యథాస్థితికి చేరిన పరిస్థితి.

**re-fresh'ing,** ★ (రిఫ్రెషింగ్) *p. a.* 1) reviving, that refreshes, సేదదేర్చునట్టి, అలసట దీర్చెడు. 2) welcome as a pleasing change, ఆనందమును కలిగించు మార్పును ఆహ్వానించు.

**re-fresh'ment,** (రిఫ్రెష్‌మెంట్) *n.* 1) refreshing, అలసటదీర్చుట. the act of refreshing or fact of being refreshed; విశ్రామం, restoration of strength ; తాజాపడుట, an article of food or drink, a thing that refreshes, ఫలహారం, ఉపహారం.

**re-frig'erant,** (రిఫ్రిజిరంట్) *a.*1) refrigerating, cooling, వేడిమి పోగొట్టునట్టి, శీతలీకరించునట్టి. 2) reducing bodily heat or fever, శరీర ఉష్ణమును, జ్వరమును తగ్గించునట్టి. *–n.* 3) something that cools, refrigerating agent. Ice is a refrigerant, వేడిమి పోగొట్టునట్టిది. 4) a liquid or gas such as ammonia, used in mechanical refrigerators, freezers, శీతలీకరణ యంత్రాలలో శీతలీకరణ పదార్థంగా వాడు ద్రవం లేక వాయువు. 2) a medicine for reducing fever, జ్వరం తగ్గించు ఔషధం.

**re-frig-erate,** (రిఫ్రిజిరేట్) *vt.* to make or keep (food, drinks, laboratory supplies, or scientific specimens) cold or cool, వేడిమి పోగొట్టు, చల్లార్చు.

**re-frig'-er-a'tion,** (రిఫ్రిజిరేషన్) *n.* 1) cooling, వేడిమి పోగొట్టుట. 2) the act or process of cooling or keeping cold, చలువ చేయుట.

**re-frig'erative,** (రిఫ్రిజిరేటివ్) *a.* 1) that refrigerates, శీతలకారియైన. *–n.* 2) something that refrigerates, శీతలకారియైన ఔషధం.

**re-frig'er-ator,** (రిఫ్రిజిరేటర్) *n.* 1) a box, room, or other enclosed area for keeping foods and other items cool, పదార్థాలను చల్లగా ఉంచు యంత్రం, శీతలీకరణి. 2) something that cools, శీతలీకరణి.

**reft,** (రెఫ్ట్) *n.* bereft, బీట, పగులు.

**ref-uge,** (రెఫ్యూజ్) *n.* 1) shelter, శరణం,రక్షణం. 2) asylum, shelter or protection from danger or trouble, safety, security, రక్షకం, ఆశ్రయం, అభయస్థానం. 3) a place of safety or security, రక్షణ స్థావరం. 4) a resort, shift, or expedient in any emergency, అత్యవసర పరిస్థితులలో మార్పు, యాత్ర. *–vt.* 5) to give refuge to, ఆశ్రయమిచ్చు, రక్షించు. 6) to give refuge, రక్షణనిచ్చు. 7) take refuge, శరణంకోరు.

**ref'u-gee',** ★★(రెఫ్యూజీ) *n.* 1) a person who flees for refuge or safety, especially to a foreign country, in time of war, persecution, or disaster, శరణాగతుడు, శరణుజొచ్చినవాడు, ఒక ఆశ్రయం పొందువాడు. *–vi.* to become a refugee, కాందిశీకుడు లేక శరణాగతుడు అగు.

**re-ful'gence, re-ful'gency,** (రిఫల్‌జెన్స్) *n.* brilliancy, a shining brightly, radiance, splendor, ప్రకాశం, తేజస్సు, ప్రభ.

**re-ful'gent,** (రిఫల్‌జెంట్) *a.*shining. brilliant, resplendent, దేదీప్యమానమైన, ప్రకాశమానమైన.

**re-fund',** (రిఫండ్) *vt.* 1) to pay back; repay; make restitution of (money received or taken), return, తిరిగి చెల్లించివేయు లేక సొమ్మిచ్చి వేయు. 2) to pour in or out again, మొత్తం తిరగబోయు చెల్లింపు జరుపు. *–vi.* 3) to make repayment, చెల్లింపు చేయు. *–n.* 4) a return of money paid, ముజరా. 5) the money paid back, చెల్లింపబడిన ధనం.

**re-fur'bish,** (రిఫర్‌బిష్) *vt.* to polish, furbish again, do up anew, brighten, renovate, మరల మెరుగుపెట్టు.

**re-furnish,** (రిఫర్‌నిష్) *vt.* to supply or provide anew, to furnish over again, క్రొత్తగా సమర్చు.

**re-fus'al,** ★★ (రిఫ్యూజల్) *n.* 1) the act of refusing, rejection, వద్దనుట, నిరసనం. 2) declining, నిరాకరణం. 3) denial, ఇయ్యకపోవుట. 4) non-compliance, సమ్మతింపని. 5) the right to refuse or take a thing before it is offered to others, ఇతరులకు ఇవ్వబడక ముందే అదికాదను హక్కు.

**re-fuse,** ★★★ (రిఫ్యూజ్), *vt.* 1) to say no to, decline to accept, reject, వద్దను, నిరసించు, తిరస్కరించు. 2) to deny (a request, demand, or invitation), decline to give or grant, ఇయ్యకపోవు, సమ్మతించక పోవు. 3) to say one will not do, give, or allow something; decline (to do something), చేయనని చెప్పు. 4) to decline to jump over, దూకుటకు అంగీకరించని. 5) to hold or move (troops) back from the regular alignment, when about to meet the enemy, పైకి ఎగురుటకు అనుమతి నిరాకరించు. 6) to give up, abandon, renounce, వదలివేయు, పరిత్యజించు. *–vi.* 7) to say no, decline to accept or consent, కాదనిచెప్పు, నిరాకరించు. *–a.* 8) rejected as worthless or of little value, useless, త్రోసివేయబడిన, పనికిరాని, ఉపయోగం లేని. *–n.* 9) useless stuff, waste, rubbish, త్రోసివేయబడిన, పనికిరానిది, ఉపయోగంలేనిది. 10) the scum, dregs, or outcast portions of something, మస్టు. 11) remnant of food, వదిలి వేసిన ఆహారం.

> **NOTE :** *Refuse*, *decline* and *reject* mean not to accept anything. *refuse* suggests direct denial *decline* suggests a polite denial. *Reject* suggests an emphatic denial.
> eg : *1) she refused to go with me, 2) she declined my invitation, 3) she rejected my offer and decided to go without it.*

**re-fut'able, (రెఫ్యూటబుల్)** *a.* that can be refuted, ఖండింపదగిన.

**re-fut'al, ref'uta'tion, (రిఫ్యూటల్, రెఫ్యుటేషన్)** *n.* the disproof of a claim, opinion, or argument, వాదమును ఖండించుట, ఖండన.

**re-fute', (రిఫ్యూట్)** *vt.* 1) to show (a claim, opinion, or argument), ఖండించు, ప్రతివాదంచేత, పడగొట్టు, యుక్తి విరుద్ధమని చూపు లేక సాధించు. 2) to be false or incorrect, prove wrong, disprove, సరికాని తప్పైన. 3) to prove (a person) to be in error, confute, వ్యక్తియొక్క తప్పులను.

**re-gain', ★★ (రీగెయిన్)** *vt.* 1) to get again, recover, get back, మరలపొందు, తిరిగి తీసికొను లేక స్వాధీనపరచుకొను. 2) to get back to, reach again, వెనుకకుపోవు, తిరిగిచేర్చుకొను. –*n.* 3) the act or process of regaining, recovery, తిరిగిపొందుట పోయినది, మరలవచ్చుట. 4) an amount regained or recovered, తిరిగి సంపాదించు.

**regal, (రీగల్)** *a.* 1) royal, belonging to a king, royal, రాజసం., రాజకీయమైన, రాజార్హమైన. 2) fit for a king, kinglike, stately, splendid, magnificent, రాజుకుతగిన.

**regale', (రిగేల్)** *n.* 1) a banquet, a feast, ఘనమైన విందు. 2) choice food or drink, ప్రత్యేక భోజనం, పానీయాలు. 3) regalement, వినోద భోజనం. –*vt.* 4) to give a sumptuous repast, ఘనంగా విందుచేయు, 5) gratify; delight, feast, to entertain very well; delight with something pleasing, ఆహ్లాదం కలుగజేయు, ఆనందపరచు. 6) to entertain or refresh with achoice meal, మద్యంతో విందువినోదం చేయు. –*vi.* to feast, రాజ భోజనంచేయు.

**re-gale'ment, (రిగేల్‌మెంట్)** *n.* gratification, to entertain very well, delight with something pleasing, విందు, తృప్తి.

**re-ga'lia, (రిగేలియ)** *n.pl.* 1) symbols of royalty, the emblems of royalty. Crowns and scepters are regalia, రాజచిహ్నములు. 2) the emblems or decorations of any society or order, ఒక సమాజానికి చెందిన చిహ్నాలు, అలంకరణలు. 3) clothes, especially fine clothes, ఖరీదైన ఉడుపులు, వస్త్రాలు. 4) the rights and privileges of a king, రాజుయొక్క అధికారాలు, ప్రత్యేక హక్కులు.

**re-gal'ity, (రిగాలిటి)** *n.* 1) royalty, sovereignty, kingship, రాజత్వం, ప్రభుత్వం. 2) a right or privilege having to do with a king, రాజుకు సంబంధించిన హక్కులు అదనపు అధికారాలు. 3) a kingdom, రాజ్యం.

**re-gard', ★★★ (రిగార్డ్)** *vt.* 1) look upon, చూచు. 2) to think of, consider or look on, think, తలచు, విచారించు. 3) heed, mind, లక్ష్యపెట్టు, శ్రద్ధపెట్టు, పాటించు. 4) respect, గౌరవించు. 5) relate to, సంబంధం కలిగియుండు. 6) to show thought or consideration for, care for, respect, గౌరవం, పోషణలకు తగినట్లుగా శ్రద్ధచూపు. 7) to take notice of, pay attention to, heed, శ్రద్ధవహించు, పట్టించుకొను, గమనించు. 8) to look at, look closely at, watch, చూచు, గమనించు. 9) to concern, relate to, పట్టించుకొను, సంబంధించిన.– *vi.* 10) to look closely, పరిశీలించు. 11) to pay attention, శ్రద్ధవహించు. –*n.* 12) look, చూపు. 13) care, లక్ష్యం. 14) respect, esteem, గౌరవం. 15) concern, అక్కర. 16) connection, సంబంధం. 16) thoughtfulness of others and their feelings, care, ఇతరుల ఆలోచనలు, భావాలను గురించి. 17) a look, steady look, gaze, తీక్షణంగాచూచు. 18) favor, good opinion, esteem, సదభిప్రాయం, సద్భావం. 19) a particular matter, point, ప్రత్యేక విషయం. 20) importance to others, ఇతరుల యెడ ప్రాముఖ్యత. 21) with r. to = సంబంధమైన.

**re-gard'ful, (రిగార్డ్‌ఫుల్)** *a.* 1) heedful or observant, mindful, జాగ్రత్తగల, లక్ష్యంగల, పాటించెడు. 2) considerate, respectful, చెప్పుకొన తగిన.

**re-gard'ing, ★★ (రిగార్డింగ్)** *prep.* 1) concerning, with respect to, గురించి. 2) with regard to, concerning, about, సంబంధించి, గురించి.

**re-gard'less, ★★ (రిగార్డ్‌లెస్)** *a.* careless, heedless, with no heed, లక్ష్యంలేని, జాగ్రత్తలేని, పాటించని.

**re-gat'ta, (రిగ్యాట)** *n.*1) a boat race, పడవల పందెం. 2) a series of boat races, పడవ పందెముల వరుస. 3) a gondola race originally held in Venice, వెనిస్ నగరపు పడవల పందెం.

**regency, (రిజెన్సీ)** *n.* 1) a body of regents, రాజ ప్రతినిధి సభ. 2) the government of a regent, రాజుకు బదులుగా వేరొకనివలన చేయబడు ఏలుబడి లేక రాజ్యపరిపాలనం. 3) the position, office, or function of a regent or group of regents, రాజ ప్రతినిధి యొక్క పదవి, అధికారం. 4) a body of regents, రాజప్రతినిధులు. 5) government consisting of regents, రాజప్రతినిధిలు గల ప్రభుత్వం. 6) the time during which there is a regency, రాజప్రతినిధి పదవీకాలం.

**regen'erate,** **(రీజనరేట్)** *vi.* 1) to give a new and better spiritual life to, give new life, పునర్జన్మమిచ్చు. 2) reform, మరల ఉత్తమస్థితిని పొందించు. 3) to improve the moral condition of, put new life and spirit into, reform completely, పునఃస్థితిని పొందించు. 4) to grow again, form (new tissue, a new part, etc.) to replace what is lost, రూపంలో కొత్తదనం వహించు. 5) (electronics) to increase the amplification of, by transferring a portion of the power from the output circuit to the input circuit, కొంతశక్తిలోని భాగమును ఉత్పత్తి వలయంనుంచి ఉత్పాదక వలయమునకు మార్చి ధ్వని విస్తరణ కలిగించు. 6) (physics) to cause (a substance) to return intermittently to its original state or condition, ఒక పదార్థమును దాని మొదటి స్థితికి వచ్చునట్లు తాత్కాలికంగా చేయు. 7) to make use of (pressure, heat, energy, force, or some material) that would normally be unused, సాధారణంగా ఉపయోగించని పీడనం, ఉష్ణం, శక్తి, బలాలను ఉపయోగించుట. – *vi.* 8) to reform, be regenerated, సంస్కరించు.–*a.* 9) reborn, పునర్జన్మ మెత్తిన. 10) improved, మరల ఉత్తమస్థితికి వచ్చిన. 11) born again spiritually, అధ్యాత్మికంగా పునర్జన్మం పొందు. 12) made over in better form, especially as formed anew morally, ఉన్నత రూపమును పొందించిన. –*n.* 13) (biology) a regenerated part, organ, or organism, పునఃసృష్టింపబడిన భాగం, అవయవం, అంగక్రమం.

**re-gen'era'tion,** **(రీజనరేషన్)** *n.* 1) rebirth, పునర్జన్మం, పునరుత్పత్తి. 2) moral improvement, ఉత్తమస్థితిని బొదుట; దుర్మార్గ త్యాగం. 3) the action of regenerating or process or fact of being regenerated, పునర్జన్మం చెందించు. 4) the rebirth of the spirit, ఆత్మయొక్క పునర్జన్మం. 5) the formation of new animal tissue to repair the waste of the body or to replace worn-out tissue, జంతువు యొక్క క్రొత్త జీవకణపు ఏర్పాటు. 6) the reproduction of lost parts or organs, పోయిన భాగముల అవయవముల పునరుత్పత్తి. 7) (electronics) the amplification of the strength of a radio signal by transferring a portion of the power from the output circuit to the input circuit, రేడియో తరంగముల శక్తిని పెంచుట.

**re-gen'erative,** **(రీజనరేటివ్)** *a.* tending to regenerate, regenerating, పుట్టించెడు.

**re-gen'er-a'tor,** **(రీజనరేటర్)** *n.* 1) a person or thing that regenerates, పునరుద్ధారకుడు. 2) a device in a furnace, engine, or other mechanism, for heating incoming air, ఒక కొలిమిలో లోనికి వచ్చు గాలిని వేడిచేయు విధానం.

**re-gen-eratory** **(రీజనరేటరి)** = Regenerative. పునరుత్పత్తిచెందు, చెందించెడి.

**regenesis,** **(రీజనిసిస్)** *n.* the act of reproduction, పునర్జన్మం, పునరుత్పత్తి.

**re'gent,** **(రీజెంట్)** *a.* 1) governing, ఏలెడు. 2) acting as a regent, రాజప్రతినిధిగా పరిపాలించెడు. 3) ruling, governing, పరిపాలించు, ప్రభుత్వంచేయు. –*n.* 4) ruler, రాజ్యం చేయువాడు. 5) a person who rules when the regular ruler is absent, unfit, too young, or temporarily disqualified, రాజు బాలుడగుటవల్ల గాని అశక్తుడగుటవల్లగాని అతనికి బదులుగా రాజ్యపాలన చేయువాడు. 6) a member of a governing board, పాలక సంఘం యొక్క సభ్యుడు. 7) a ruler, governor, పాలకుడు.

**reg'icide,** **(రెజిసైడ్)** *n.* 1) the crime of killing a king, రాజహత్య. 2) a person who kills a king, రాజహత్య చేసినవాడు. 3) one of the judges who sentenced Charles I to death, ఇంగ్లండు, రాజు ఛార్లెస్–I కు మరణదండన విధించిన న్యాయమూర్తులలో ఒకడు.

**regifu'gium,** **(రెజిఫ్యూజియం)** *n.* an ancient Roman festival commemorating the expulsion of the Tarquins, క్రూరరాజభ్రంశోత్సవం, (రోము నగరమందు క్రూర రాజులను తొలగించిన దినమును, స్మరించుచు ప్రతి సంవత్సరం జరుగుచుండిన ఉత్సవం.

**regime'** ★★ **(రెజీమ్)** *a.* 1) the system of government or rule, prevailing system, పరిపాలనాక్రమం, లేక విధం. 2) any prevailing political or social system, ఆచరణలో ఉన్న రాజకీయ సామాజిక విధానం. 3) the period or length of a regime, ఒక రాజ పరిపాలనా కాలం.

**reg'imen,** **(రెజిమెన్)** *n.* 1) the act of governing, government, rule, క్రమ పరిపాలనం, క్రమపద్ధతి. 2) a set of rules or habits make something better or achieve some goal, పథ్యం, ఆహార నియమం. 3) (grammar) the influence of one word in determining the case or mood of another, వేరొక పదం యొక్క విభక్తి, తద్ధిత మొదలగు వానిని తెలుపుటకు ఒక పదం నెఱపు ప్రభావం. 4) government, ప్రభుత్వం.

**regi'ment,** ★ **(రెజిమెంట్)** *n.* 1) a unit of an army made up of several battalions or squadrons of soldiers organized into one large group, usually commanded by a colonel. It is smaller than a brigade, సైన్యంలో రమారమి (వేయిమంది) గల భాగం. 2) a large number, చాలా ఎక్కువ సంఖ్య. 3) rule or authority, ప్రభుత్వం లేక అధికారం. – *vt.* 4) to form into a regiment or organized group, ఒక పటాలంగా లేక క్రమబద్ధంగా ఏర్పడు. 5) to treat in a strict or uniform manner, అందరికి సమాన పద్ధతిలో వ్యవహారం నెరపు. 6) to put in order or organize into some system, ఒక విధానంలో లేక పద్ధతిలో క్రమబద్ధీకరించు.

**reg'i'mental, (రెజిమెంటల్)** *a.* of or having to do with a regiment, పటాలం సం.

**reg'i-men'tals, (రెజిమెంటల్జ్)** *n. pl.* a military uniform, గణవేషం, సైనిక దుస్తులు.

**re-gion, ★★★ (రీజన్)** ,*n.* 1) a place, space, or area, country, tract, దేశం, ప్రదేశం, రాష్ట్రం, మండలం. 2) any large part of the earth's surface, ప్రాంతం, భూమిపైగల పెద్ద ప్రదేశం. 3) a part of the body, శరీరంలోని కొంతభాగం. 4) a field of thought or action, sphere, domain, ఒక భావన యొక్క పరిమిత. 5) an administrative division, పరిపాలన విభాగం. 6) a division of the sea according to depth, లోతును బట్టి సముద్రంలోని కొంత ప్రాంతం. 7) a division of the atmosphere according to height, ఎత్తునిబట్టి వాతావరణ విభాగం. 8) a division of the earth according to plant or animal life, జంతు వృక్షములను బట్టి భూమిపై కొంత భాగం. 9) upper region = స్వర్గలోకం. regionalism = ప్రాంతీయ వాదం.

**reg'ister, ★★★ (రెజిస్ట(ర్))** *n.* 1) list' roll, పట్టి, జాబితా, పట్టి, పుస్తకం. 2) a written or printed list or record, వ్రాత లేక ముద్రించిన పట్టి. 3) the book in which a list or record is kept, పట్టిక లేక రికార్డుఉంచిన పుస్తకం. 4) a thing that records, నమోదు చేయునది, కంఠధ్వని లేక వాద్య ధ్వని యొక్క పరిమాణం. 5) registration or registry, నమోదుచేయుట లేక నమోదు. 6) the set of pipes of an organ stop, వాయిద్యం యొక్క మాటలు. 7) the exact fit or correspondence of lines, columns, colors, or other presswork, in printing, సరిగా సరిపోవు రేఖలు, స్తంభములు, రంగులు ఇతర ముద్రణ పనులు మొదలైన అచ్చుపనులు. 8) the exact adjustment of the focus in a camera, కెమేరాలో నాభిస్థానమును సరిగా అమర్చుట. 9) a customs document declaring the nationality of a ship, ఓడయొక్క జాతీయతను నిర్ధారించు కస్టమ్స్ వారి పత్రం. –*vt.* 11) record; to write in a list or record, పుస్తకంలో వ్రాసికొను. 12) to have (a letter, package, or other mail) recorded in a post office, paying extra postage for special care in delivering, పోస్టోఫీస్‌లో ప్రత్యేక శ్రద్ధకు ఎక్కువ ధనం చెల్లించుట. 13) to show (surprise, joy, anger, or other emotion) by the expression on one's face or by actions, ముఖకవళికలతో వివిధ భంగిమలను చూపు. –*vi.* 14) to write or have one's name written in a list or record, ఒకనిపేరు వ్రాతపట్టీలో వ్రాయునట్లు చూచు. 15) to show surprise, joy, anger, or other emotion, by one's expression or actions, చర్యలు ముఖకవళికల ద్వారా ఆశ్చర్యం, సంతోషం మొదలైనవి చూపు. 16) (of lines, columns, colors, or other presswork) to fit or correspond exactly in printing, అచ్చుపనిలో సరిగా సరిపోవునట్లు చేయు.

**reg'istrar, (రెజిస్ట్రా(ర్))** *n.* an official who keeps a register, official recorder, పుస్తకంలో వ్రాసిపెట్టువాడు.

**reg'istra'tion, ★★ (రెజిస్ట్రేషన్)** *n.* 1) recording, the act of registering, పుస్తకంలో వ్రాసికొనుట. 2) an entry in a register, the number of people registered, ఒక పుస్తకంలో నమోదుచేయు. 3) a legal document showing that some person or thing has been registered, ఒక న్యాయ వ్యవహార పత్రం. 4) the adjustment of lines, columns, colors, or other presswork, in printing, register, అచ్చుపనిలో వరుసలు రంగులు మొదలైన సరిగా సరిపోవు.

**reg'istry, (రెజిస్ట్రి)** *n.* 1) registration, పుస్తకంలో వ్రాసిపెట్టుట. 2) entry, the act of registering, registration, వ్రాసిపెట్టబడిన విషయం. 3) (of a ship) the fact of being registered as the property of an individual or corporation of a particular country, under the flag of which it sails, ఓడ ఏ దేశంవారి ఆస్తిగా వ్యవహరించు చున్నదో నమోదు చేయుట. 4) a place where a register is kept, office of registration, రిజిస్టర్లు ఉంచు ప్రదేశం లేక రిజిస్ట్రేషన్ కార్యాలయం. 5) a book in which a list or record is kept; register, వివరములను నమోదుచేయు పుస్తకం–రిజిస్టరు.

**reg'let, (రెగ్‌లెట్)** *n.* a. 1) a thin strip of wood used in place of leading to space lines of type, a fillet, బొద్దు, రెంటిని వేరుపరచుచు నడుమ నుండే బొద్దు. 2) r. plane, a plane for making printer's reglets, అచ్చుబొద్దులు చేయుటకు ఉపయోగించెడు సాధనం.

**regnal, (రెగ్నల్)** *a.* of or having to do with a reigning sovereignty, or a reign, రాజ్య విషయకమైన.

**reg'nant, (రెగ్నన్ట్)** *a.* 1) ruling, reigning, ఏలుచున్న ప్రభుత్వం చేయుచున్న, ప్రబలంగా నున్న. 2) exercising sway or influence, predominant, ప్రభావం నెరపు, అధికారము చలాయించు. 3) prevalent, widespread, ప్రచారంగానున్న, బాగా వ్యాపించిన.

**re'gress, (రీగ్రెస్)** *n.* 1) a going back, backward movement or course, return, మళ్ళిపోవుట, వెనుకకు పోవుట. –*vi.* 2) to go back, move in a backward direction, మరలిపోవు. 3) to return to an earlier or less advanced state, మొదట ఉన్న లేక మొదటి కంటె తక్కువ స్థాయిలోనికి చేరు. –*vt.* 4) (psychology) to cause regression in (a person), ఒక వ్యక్తిలో వెనుకబాటుతనం కలిగించు.

**reg-res'sion, (రిగ్రెషన్)** *n.* 1) the act of going back, backward movement, వెనుకకు పోవుట. 2) (psychology) the reversion of a person to an earlier stage or way of thinking, feeling, or acting, as a way of trying to

escape difficult problems by assuming the characteristics of childhood, తిరోగామి మనస్తత్వమునకు పోవుట. 3) (biology) the reversion of offspring to a less developed state or form or to an average type, such as a tendency of children of tall parents to be shorter than their parents, జీవులలో తిరోగామి లక్షణాలు ఎక్కువగు.

**re-gress'ive,** **(రిగ్రెసివ్)** *a.* 1) showing regression, going back, backward, వెనుకకుపోవునట్టి. 2) showing regression, going back, backward, తిరోగామిత్వము ప్రదర్శించు. 3) decreasing in proportion to the increase of something else, ఎక్కువగుటకు బదులుగా తక్కువ అగుట. 4) (phonetics) changing its sound by assimilation under the influence of the sound that follows, సమీకరణం వలన ధ్వనులు మారి అవి సంశ్లేషణ చెంది మార్పునొందుట. 5) decreasing in proportion to the increase of something else,తగ్గిన దాని నిష్పత్తిలో తిరిగి ఇంకొకటి పెరుగుట. 6) (phonetics) changing its sound by assimilation under the influence of the sound that follows, తరువాతి పదాన్ని బట్టి మారు ధ్వని.

**re-gret,** ★★ **(రిగ్రెట్)** *vt.* 1) be sorry for, lament, to feel sorry for or about, విచారించు, వ్యసనపడు. –*vi.* 2) to feel sorry, mourn, విచారమును వ్యక్త పరచు. –*n.*3) grief, వ్యసనం, దుఃఖం. 4) remorse, పశ్చాత్తాపం. 4) the feeling of being sorry, sorrow, sense of loss, విచారం, దుఃఖం మొదలైనవాని భావాలు.

**re-gret-ful,** **(రిగ్రెట్‌ఫుల్)** *a.* 1) full of regret, sorry, వ్యసనంగల, పశ్చాత్తాప పడుచున్న. 2) feeling or expressing regret, sorry, sorrowful, బాధపడుచున్న, దుఃఖ భావనలు చెప్పలేని.

**re-gret'-table,** **(రిగ్రెటబల్)** *a.*1) that should be or is regretted, వ్యసనకరమైన. 2) deserving regret, పశ్చాత్తాప పడవలసిన.

**reg'ular,** ★★★ **(రెగ్యుల(ర్))** *a.*1) orderly, methodical, fixed by custom or rule, usual, normal, క్రమమైన, వరుసగానున్న, పద్ధతి ప్రకారమున్న. 2) of the normal grade, quality, or value, not premium, ప్రత్యేకం కాకుండానే ప్రత్యేకత లేని. 3) following some rule or principle, according to rule, చట్టం ప్రకారం నియమం చేసిన. 4) coming, acting, or done again and again at the same time, అదే సమయాలలో మాటిమాటికి వచ్చుచు సమయమునందు చేయుచున్న. 5) steady, habitual, అలవాటు ప్రకారం జరుగు. 6) even in size, spacing, or speed, well-balanced, ఆకారం, పరిమాణం, వేగం, సమానంగానున్న. 7) having all its angles equal and all its sides equal, అన్ని కోణములు భుజములు సమానంగా ఉన్న. 8) having all the same parts alike in shape and size, ఆకారం పరిమాణంలో అన్ని భాగంగా సమానంగా ఉన్న. 9) orderly, methodical, క్రమశిక్షణగల, పద్ధతి ప్రకారం. 10) properly fitted or trained, సరిగాసరిపోవునట్లు, అట్లుగాను. 11) thorough, complete, దాదాపు పూర్తి, సంపూర్ణమైన, శాశ్వతంగా నిర్వహించిన. 12) (sports) first, varsity, best, ప్రథమ, సర్వ ప్రథమ మొదటి, అత్యుత్తమ. – *n.* 13) a member of the permanent armed forces of a country, ఒక దేశపు శాశ్వత సైన్య విభాగపు సైనికుడు. 14) (sports) a player who plays in all or most of a team's games, అన్ని ఆటల జట్లలోను ఆడు క్రీడాకారుడు.

**regu-lar'ity,** **(రెగ్యులారిటి)** *n.* 1) system, క్రమం, నియతత్వం. 2) a uniform order, ఏకరూపత.

**reg'ularly,** ★★★ **(రెగ్యులర్లి)** *adv.* 1) systematically, క్రమంగా. 2) in a regular manner, క్రమపద్ధతిలో. 3) at regular times, నియమిత కాలంలో.

**reg'ulate,** **(రెగ్యులేట్)** *vt.* 1) arrange, methodize, to control by rule, principle, or system, క్రమపరచు, ఒక నియమమునకు లేక పద్ధతికి తెచ్చు. 2) to put in condition to work properly, సరిగా చేయునట్లు పద్ధతిలో ఉంచు. 3) to keep at some standard, కొంత ప్రమాణీకంగా ఉంచు. 4) to put in good condition, సరియైన స్థితిలో ఉంచు.

**reg'u-la'tion,** ★★★ **(రెగ్యులేషన్)** *n.* 1) order, system, క్రమపరచుట, నియమం. 2) direction; control by rule, principle, or system, విధి, శాసనం, చట్టం. 3) a rule, law, నియమం, చట్టం.

**reg'ulative,** **(రెగ్యులేటివ్)** *a.* regulating, క్రమపరచునట్టి.

**re'gu-la'tor,** **(రెగ్యులేటర్)** *n.* 1) a person or thing that regulates, క్రమమేర్పరచువాడు. 2) a device in a clock or watch to make it go faster or slower, యంత్రముల గతిని సరి చేయుచుండు సాధనం. 3) a very accurate clock used as a standard of time, ప్రమాణ కాలమును తెలుపు అతి కచ్చితమైన గడియారం. 4) a valve to regulate passage, as of air, gas, steam, or water, క్రమకారకం, నియంత్రకం. 5) (electricity) a device to control the current, speed, voltage, or the like, as of a machine or transformer, విద్యుత్తు, గాలి, ఆవిరిల విడుదలను క్రమబద్ధీకరించు కవాటం. 6) a member of any of various vigilance committees, అనేక నిఘా వ్యవస్థలలోని ఒక సభ్యుడు.

**reg'ulus,** **(రెగ్యులస్)** *n.* 1) *(astro.)* a white star of the first magnitude in the constellation Leo, మఖ (నక్షత్రం). 2) a product of the smelting of various ores, such as copper, lead, and silver, consisting of an impure metallic mass, అనేక ముడి ఖనిజముల మలిన పదార్థములుగల ఉత్పన్నం.

**re'gur, regar,** **(రిగ(ర్))** *ns.* the rich black cotton soil of India, full of organic matter, రేగటిమన్ను.

**re'ha-bil'itate,** **(రీహాబిలిటేట్)** *vt.* 1) to restore to a good condition, make over in a new form, యథాస్థితి లేక స్థానమిచ్చు, మంచి స్థితికి తిరిగి చేరి కొత్త రూపం పొందు. 2) to restore, as to a former standing, rank, rights, privileges, or reputation, యథా పూర్వక, హక్కులు, గౌరవమును పొందు. 3) to restore to a condition of good health, or to a level of useful activity, by means of medical treatment and therapy, యథారోగ స్థితికి, ఉపయోగకర పరిస్థితికి చేరు. – *vi.* 4) to be or become rehabilitated; undergo rehabilitation, పునరావాసం కల్పించు పునరావాసం పొందు.

**re-hear,** **(రిహియ(ర్))** *vt.* to hear over again; తిరిగి విను, పునర్విమర్శచేయు.

**rehearing,** **(రిహియరింగ్)** *n.* 1) a second hearing, రెండవసారి వినుట. 2) reconsiderational, పునః పరిశీలన. 3) (law) a second hearing or trial; a new trial in chancery, or a second argument of a motion or an appeal, రెండవసారి వాద ప్రతివాదముల విచారణ.

**re-hears'al,** ★ **(రిహేసల్)** *n.* 1) recital, the act of rehearsing, చదువుట, పఠనం. 2) performance beforehand for practice or drill, నాటకమును సర్వజనుల యెదుట నాడుటకు ముందు ప్రత్యేకంగా ఆడి చూచుకొనుట.

**re-hearse',** ★ **(రిహేర్స్)** *vt.* 1) repeat, తిరిగిచెప్పు. 2) to practice (a play, part, music, or reading) for a public performance, (నాటకమును) సర్వజనుల యెదుట ఆడుటకుముందు వేరుగా ఆడిచూచు. (కొను). 3) to drill or train (as a person or group) by repetition, తిరిగి తిరిగి చేయించి శిక్షణ నిచ్చు. 4) to tell in detail, repeat, అభ్యసించు, వివరంగా తెలుపు. 5) to tell one by one, enumerate, ఒకటి తరువాత ఒకటి చెప్పు. – *vi.* 6) to recite, rehearse a play, part, music, or reading, ఒక నాటకమును పునరభ్యాసం చేయు.

**reign,** ★★ **(రేన్)** *n.* 1) the period of power of a ruler, రాజ్యపాలనం, ఏలుబడి. 2) the act of ruling; royal power, rule, sway, ప్రభుత్వం. 3) influence, ప్రాబల్యం, ప్రభావం. 4) existence everywhere; prevalence, ప్రతిచోట ఉండుట, దొరుకుట. 5) a kingdom, realm, domain, రాజ్యం, అధినివేశం. ఒక రాజు ఏలుకాలం. 6) r.–s of government = రాజ్యపాలనా సూత్రాలు. *vi.* 7) rule, govern, ఏలు, పరిపాలనచేయు, ప్రభుత్వంచేయు. 8) to be a ruler, rule, పాలకుడు అగు, పరిపాలించు. 9) to exist everywhere; prevail, అన్నిచోట్ల ఉండు.

**reign of terror,** **(రేన్ ఆఫ్ టెర(ర్))** a period of the French Revolution from about June, 1793, to July, 1794, during which many persons considered undesirable by the ruling group were ruthlessly executed, భయోత్పాత కాలం. 2) a period or situation in which a community lives in fear of death or violence because of the extremist methods used by a political group to win or keep power, సమాజం భయంతో బ్రతుకుకాలం.

**reillusion,** **(రిఇల్యూజన్)** *vt.* to restore one's faith or illusion, విశ్వాసమును, భ్రాంతిని పునరుద్ధరించు.

**re'im-burse',** **(రిఇంబర్స్)** *vt.* 1) pay back, నష్టం కట్టి యిచ్చు. 2) refund, బదులుగా ఇచ్చు.

**re-im-burse-ment,** **(రిఇంబర్స్‌మెంట్)** *n.* a paying back, repayment (as for expenses or loss), తిరిగి చెల్లించుట.

**rein,** **(రేన్)** *n.* 1) the strap of a bridle, కళ్ళెపువారు లేక పగ్గం. 2) a means of control and direction, అదుపు ఆజ్ఞలకు లోబరచి ఉంచుకొను మూలం. ఆపు, లొంగ దీయు లేక ఆపుదలలోనుంచు సాధనం. 3) Draw the reins = కళ్ళెములు బిగబట్టు. *vt.* 4) check, కళ్ళెం పట్టు, అణచు, ఆపు. 5) to check or pull with reins, కళ్ళెంతో పూర్తిగా ఆపు. 6) to guide and control, నియంత్రించి మార్గనిర్దేశం చేయు. 7) to equip with reins, కళ్ళెం సమకూర్చు. – *vi.* 8) to bring, turn, draw, or pull something by means of reins, పగ్గముల సహాయమున తెచ్చు, తిప్పు, లాగు. 9) to rein a horse, కళ్ళెంతో గుర్రమును నడుపు.

**re-in'car-nation,** **(రిఇన్‌కార్నేషన్)** *n.* 1) the rebirth of the soul in a new body, తిరిగి అవతార మెత్తుట. 2) a new incarnation or embodiment, అవతారం.

**rein'deer',** **(రెయిన్‌డీ(ర్))** *n.* a kind of large deer with branching antlers, living in northern regions of Europe, Asia, and North America, కణితివంటి ఒక జంతువు.


reindeer

**re-in-force'** **(రిఇన్‌ఫోర్స్)** = Re–enforce, తిరిగి ప్రవేశపెట్టు.

**re'in-force'ment** **(రిఇన్‌ఫోర్స్‌మెంట్)** = Re-enforcement. తిరిగి ప్రవేశపెట్టుట.

**rein'less,** **(రేన్‌లెస్)** *a.* 1) without reins, unrestrained, కళ్ళెం లేని, ఆపులేని. 2) without a rein or reins, కళ్ళెంలేని. 3) unchecked, unrestrained, అడ్డులేని, ఆపులేని.

**reins,** **(రేన్జ్)** *n. pl.* 1) the loins, నడుముక్రింద. 2) the kidneys, లంఖం, మూత్ర పిండాలు. 3) the lower part of the back, వీపుయొక్క క్రిందిభాగం. 3) the feelings, భావాలు.

**re'in-stall',** **(రిఇన్‌స్టాల్)** *vt.* instal again, మరల స్థానమందు పెట్టు.

**re'in-state',** **(రిఇన్‌స్టేట్)** *vt.* to put back in a former position or condition; establish again, పూర్వస్థితియందు పెట్టు.

**re'it'erate,** **(రిఇటరేట్)** *vt.* 1) to say or do several times, తిరిగి తిరిగి చెప్పు లేక చేయు. 2) repeat again and again, మరల మరల చెప్పు

**re-it'er-a'tion,** **(రిఇటరేషన్)** *n.* 1) a saying again, repetition, ఆమ్రేడితం, మరల మరల చెప్పుట లేకచేయుట. 2) something repeated, మరల తిరిగి చెప్పుట.

**re-it'erative,** **(రిఇటరేటివ్)** *n.* 1) full of repetitions, ఆమ్రేడిత పదం, ద్విరుక్తం. 2) repeating in a tiresome way, విసుగుపుట్టేటట్టు తిరిగి తిరిగి అను.

**re-ject',** ★★★ **(రిజెక్ట్)** *vt.* 1) decline, to refuse to take, use, believe, consider, or grant, త్రోసివేయు, నిరాకరించు, వద్దను. 2) to throw away as useless or unsatisfactory, పనికిరానిదిగా పారవేయు. 3) (of the body) to resist the introduction of (foreign tissue or other matter) by the mechanism of immunity, ప్రవేశపెట్టుటను ఆపు. 4) to repulse or rebuff (a person or appeal), తిప్పికొట్టు, ఖండించు. 5) to vomit, వాంతి చేసుకొను. – *n.* 6) a rejected person or thing, తృణీకరించబడిన వ్యక్తిలేక వస్తువు.

**re-ject'ion,** ★★ **(రిజెక్షన్)** *n.* 1) the act of rejecting, refusal, త్రోసివేయుట, నిరాకరణం. 2) the state of being rejected, నిరాకరించుట. 3) a thing rejected, నిరాకరింపబడిన వస్తువు. 4) (biology) immunological resistance of an organism to the grafting or implantation of foreign tissue, వేరు ఇతర కణమును అంటుకట్టుట లేక చీల్చి కట్టుటకు విముఖత చూపు గుణం. –*a.* 5) rejecting, త్రోసివేయునట్టి, వద్దనెడు.

**re-ject'ive,** **(రిజెక్టివ్)** *a.* rejecting, that rejects, త్రోసివేయునట్టి, వద్దనెడు.

**re-joice,** **(రిజోయిస్)** *vi.* 1) to be glad, be filled with joy, feel glad, సంతోషించు, ఆనందించు. –*vt.* 2) gladden, to make glad; fill with joy, సంతోషపెట్టు. 3) to be joyful at, ఒక విషయమును గూర్చి సంతోషించెడి.

**re-joi'cing,** **(రీజోయిసింగ్)** *n.* 1) joy, the feeling or expression of joy, సంతోషం, ఆనందించు. 2) an occasion for joy, సంతోష సందర్భం. 3) a cause of joy, సంతోష కారణం.

**re-joi'cingly,** **(రీజోయిసింగ్లీ)** *adv.* in a very happy mood or in great happiness about something, సంతోషంతో.

**re-join',** **(రీజోయిన్)** *vt.* 1) return to, తిరిగికలియు. 2) reunite, మఱల చేర్చు. 3) say in reply, జవాబుగా చెప్పు. 4) to join again, unite again, తిరిగి కలిసి పోవు. 5) to join the company of again, జట్టులో లేక వ్యాపార సంస్థలో తిరిగిచేరు. –*vi.* 6) to come together again, be reunited, ఉత్తరమునకు బదులు ఇచ్చు.

**re-join'der,** **(రీజోయిండ(ర్))** *n.* 1) answer to a reply, an answer to a reply, response, ఉత్తరమునకు ఉత్తరం, ఉత్తరం. 2) (law) a defendant's answer to the plaintiff's reply to the defendant's plea, వాది యొక్క ఆరోపణకు ప్రతివాది యొక్క సంజాయిషీ లేక జవాబు.

**re-joint',** **(రిజోయింట్)** *vt.* joint anew, తిరిగి కీళ్ళు చేర్చు.

**re-lapse',** **(రిల్యాప్స్)** *vi.* 1) return to a former condition, to fall or slip back into a former state or way of acting, మరల పూర్వస్థితిలో పడు, మొదటి గుణం తిరిగివచ్చు. 2) to fall back into wrongdoing, backslide, చెడు పనులలో పడిపోవు. 3) to have a return of the symptoms of an illness following convalescence, రోగ లక్షణములలో తిరిగి పడిపోయి జబ్బుపడు. –*n.* 4) a falling back from an improved condition, మునుపటి చెడ్డస్థితికి మఱల వచ్చుట. 5) the return of a disease, రోగం తిరిగి ముమ్మరించుట. 6) the state or process of falling or slipping back into a former state, or way of acting, పునఃప్రకోపం, ఇంతకు ముందు ఉన్న స్థితిలేక విధానంలోనికి పడిన స్థితి.

**re-late',** ★★★ **(రిలేట్)** *vt.* 1) narrate, చెప్పు, వివరించు, కథనంచేయు. 2) connect, సంబంధం కనబరచు. 3) to give an account of, tell, సంఘటన గురించి వివరించు. 4) to connect in thought or meaning, ఆలోచనలలోను లేక భావములకు సంబంధం కలుపు. –*vi.* 5) be connected or have relation, సంబంధించు, సంబంధం కలిగియుండు.

**re-lated,** ★★ **(రిలేటిడ్)** *p.a.* 1) allied akin, సంబంధంగల. 2) connected in any way, ఏదో విధంగా సంబంధంగల. 3) belonging to the same family; connected by a common origin, ఒకే కుటుంబమునకు చెందిన. 4) (music) relative, సాపేక్ష. 5) narrated, వివరించిన.

**re-later',** **(రిలేటర్)** *n.* narrator, చెప్పు (కథించు) వాడు.

**re-la'tion,** ★★★ **(రిలేషన్)** *n.* 1) narration, scription, కథనం, వివరం, చెప్పుట. 2) kindred, kinship, సంబంధం, బంధుత్వం. 3) relative kinsman or kinswoman, బంధువు, చుట్టం. 4) a connection in thought or meaning, భావాలలో, అర్థంలోగల సంబంధం. 5) connection or dealings between persons, groups, or countries, వ్యక్తులు, సమూహాలు, దేశాల మధ్యగల సంబంధం లేక లావాదేవీలు. 6) a

person who belongs to the same family as another, such as a father, brother, aunt, or relative, చుట్టం, బంధువు. 7) reference, regard, నిర్దేశం, సంబంధం. 8) the act of telling, account, చెప్పుట. 9) a narrative, వివరణ, వృత్తాంతం. 10) (law) a reference to an earlier date, పాత తేదీకి సంబంధం. 11) the charge of the person who brings a lawsuit, న్యాయ వివాదం తెచ్చిన వ్యక్తి యొక్క ఆరోపణ.

**re-la'tional,** (రిలేషనల్) *a.* 1) having to do with relations, సంబంధమును తెలిపెడు. 2) that relates, సంబంధించిన. 3) showing relation between elements in grammar, వ్యాకరణంలో అంశములందలి సంబంధమును చూపు.

**re-la'tionship,** ★★★ (రిలేషన్‌షిప్) *n.* 1) kinship, a connection, సంబంధం. 2) the condition of belonging to the same family, బాంధవ్యం. 3) the state or condition that exists between people or groups that deal with one another, సహజీవన సంబంధం.

**rel-ative,** ★★★ (రెలటివ్) *a.* 1) having reference, pertaining, సంబంధంగల, సాన్వయమైన, సాపేక్షమైన. 2) indicating or expressing relation, సంబంధార్థకమైన. –*n.* 3) a relation, a person who belongs to the same family as another, such as a father, brother, aunt, nephew, or cousin, బంధువు, చుట్టం. 4) a relative pronoun, who, what, and that సంబంధ బోధక సర్వనామం.

**rel-a-tively,** (రెలటివ్‌లి) *adv.*1) comparatively, తారతమ్యమును బట్టి, సాపేక్షంగా. 2) in relation to something else, comparatively, వేరొకదానితో సాపేక్షం. 3) in relation or with reference (to), సంబంధించి. 4) in proportion (to), అనుపాతంలో, నిష్పత్తిలో.

**rel'a-tiv'ity,** (రెలటివిటి) *n.* 1) dependence, comparison, తేడా సాపేక్షత. 2) the condition of being relative, సాపేక్షస్థితి. 3) existence only in relation to the human mind, మానవమేధకు సంబంధించే ఉండిన. 4) (physics) the character of being relative rather than absolute, as ascribed to motion or velocity, చలనం లేక వేగవృద్ధి సాపేక్షమేగానీ నిరాపేక్షం కాదనుట. 5) a theory dealing with the physical laws which govern time, space, mass, motion, and gravitation, expressed in certain equations by Albert Einstein; special theory of relativity, సాపేక్షతా సిద్ధాంతం.

**relativity of knowledge,** (రిలటివిటి ఆఫ్ నాలెడ్జ్) 1) (philosophy) the doctrine that all human knowledge is relative to the human mind. The mind can know only the effects which things produce upon it and not what the things themselves are, జ్ఞాన సాపేక్షతా సిద్ధాంతం. 2) (psychology) the theory that the consciousness of objects comes only from their relations to one another, చైతన్య లక్ష్యములు అనునవి ఒకరికి ఒకరితో ఉన్న సంబంధం వలననే వచ్చునని తెలుపు సిద్ధాంతం.

**relativize,** (రెలటివైజ్) *vt.* to make relative, సంబంధం కూర్చు, బంధువుగా చేయు.

**re-lat'or** (రిలేటర్) 1) Relater. a person who relates or narrates, సంబంధంగల వ్యక్తి, బంధుత్వంగల వ్యక్తి. 2) (law) an individual who brings a charge that causes the state to initiate legal action, ప్రభుత్వం న్యాయపరిచర్యకు ఏర్పాట్లుచేయు.

**re-lax',** ★★★ (రిలాక్స్) *vt.* 1) slacken, వదులుచేయు. 2) make less severe, mitigate, నిర్బంధం, తక్కువ చేయు, కఠినత్వం తగ్గించు, పట్టుదల తగ్గించు. 3) to make less stiff or firm, loosen, తక్కువైనవిగా, గట్టివిగా దృఢమైనవిగా చేయు. 4) to make less strict or severe, lessen in force, తక్కువ గట్టిగా ఉండునట్లు. 5) to relieve from work or effort, give recreation or amusement, పనినుంచి విముక్తి కలిగించు. 6) to weaken, slacken; lessen in force or intensity, బలహీనం చేయు. –*vi.*7) become lax, వదులగు, సడలు, బిగువు తగ్గు. 8) become less rigorous, పట్టుదల విడుచు, కఠినత తక్కువయగు లేక తగ్గు. 9) to become less tense or firm, loosen up, కఠినత్వం తక్కువగా అగు, బిగువు సడలు. 10) to become less strict or severe, grow milder, ఎక్కువ కాఠిన్యం వహించకుండా ఉండవలసినది.

**re-laxa'tion,** ★★ (రిలాక్సేషన్) *n.*1) the act or process of loosening, వదులుచేయుట. 2) relaxing, సడలించుట. 3) being relaxed, సడలుట. 4) diversion, నిర్బంధ నివారణం, విశ్రామం. 5) the act or fact of lessening strictness, severity, or force, కాఠిన్యం, గట్టితనం లేక బలమును సడలించుట. 6) relief from work or effort; recreation; amusement, పని లేక శ్రమనుంచి విరామం, వినోదం, పరిహాసం. 7) the condition of being relaxed, సడలింపు స్థితి. 8) pardon; remission, క్షమాపణ, ఉపశమనం.

**relaxation time,** (రిలాక్సేషన్ టయిమ్)the time required, in many physical phenomena involving change or disturbance, for the elements of the process to recover equilibrium, or to effect some desired or expected result, ఉపశమనకాలం.

**re-lax'ative,** (రిలాక్సెటివ్) *a.* 1) tending to relax, వదులుచేయునట్టి, సడలించెడు. 2) of the nature of relaxation, సడలింపు స్వభావమునకు చెందిన.

**relaxed,** (రిలాక్స్‌ట్) *a.*1) free from restraint or restrictions; not strict or precise, నిర్బంధం, నిగ్రహములు లేని స్థితి. 2) loose-fitting; roomy and comfortable, వదులు ఉడుపులు, శాశ్వతంగా.

**relaxedly,** (రిలాక్స్‌డ్‌లీ) *a.* in a relaxed manner, సేదతీరుతున్న విధంగా ఉన్న.

**re-lay',** (రిలే) *n.*1) a fresh supply, గుర్రములు, బండ్లు మొ. వాని అంచె లేక టపాలు, తిరిగి చేర్చిన సైన్యం. 2) one part of a relay race, అంచెల పరుగుపోతాయి. 3) an electromagnetic device in which a weak current acts as a switch for a stronger current. A relay is used in transmitting telegraph or telephone messages over long distances, బలహీన ప్రవాహం బలమైన ప్రవాహమునకు మీటువలె పనిచేయు ఎలక్ట్రో మాగ్నటిక్ పరికరం. 4) a group of persons taking turns in any work or activity, shift, పనిలోగానీ వేరొక దానిలోగానీ వంతుల ప్రకారం పనిచేయు కొందరు వ్యక్తులు. 5) the act of passing on a ball, puck, or stick from one player to another, ఆటలో ఒకరు రెండవ వారికి బంతిని పంపుట. – *vt.* 6) to take and carry or send farther, దూరంగా పంపు. 7) to provide or replace with a fresh supply, అదనపు బలగాలను పంపు.

**re-lease',** ★★★ (రిలీజ్) *vt.*1) set at liberty, నిర్బంధం లేక చెరనుండి విడిచిపెట్టు, విడుదలచేయు. 2) deliverance, చెరనుండి విడుదుల. 3) to let go, వదలివేయు. 4) to let loose, set free, తేలికగా వదులు, స్వేచ్ఛగా. 5) to relieve, వదులు. 6) to give up (as a right or claim), వదలుకొను. 7) to make over to another (property or interest), ఇతరులకు ఆస్తి, వడ్డీలవంటి వానిని వదలుకొను. 8) to permit to be published, shown, sold, or otherwise distributed, అమ్ముటకు, ప్రకటించుటకు అనుమతిచ్చు. 9) to pardon, క్షమించు.

**rel'egate,** (రెలిగేట్) *vt.* 1) send away, పంపివేయు. 2) banish, దేశభ్రష్టునిగా జేయు. – *n.* 2) the act of letting go, setting free, స్వేచ్ఛగా వదలివేయుట. 3) freedom, relief, స్వాతంత్ర్యం, విముక్తి. 4) a part of a machine that sets other parts free to move, ఇతర భాగాలను కదిలించునది. 5) the legal surrender, such as of a right or estate, to another, న్యాయపర హక్కులను వదలు. 6) the document that does this, న్యాయపరమైన హక్కుల విముక్తి పత్రం. 7) permission for publication, exhibition, sale, or other form of distribution, ప్రకటన, ప్రదర్శన అమ్మకములకు అనుమతినిచ్చు పత్రం. 8) an article, statement, or the like, distributed for publication, ప్రకటన కొరకు ఇచ్చిన వ్యాసం. 9) a pardon, క్షమాపణ.

**rel'e-gation,** (రెలిగేషన్) *n.* the act of relegating or state of being relegated, త్రోసివేయుట, దేశ భ్రష్టత్వం.

**re-lent',** (రెలెంట్) *vi.*1) be more tender and merciful, కనికరపడు. 2) soften, yield, మనసు కరగు, దయవచ్చు. 3) to become less harsh or cruel, తక్కువ కాఠిన్యం వహించు. 4) to melt, కరిగిపోవు.

**re-lent'less,** (రిలెంట్‌లెస్) *a.*1) merciless, కనికరంలేని, నిర్దయుడైన. 2) without pity, not relenting, unyielding, harsh, జాలి, దయలేని, లొంగని.

**rel'evance,** ★★ (రెలవెన్స్) *n.* the quality or state of being relevant, సంబంధం.

**rel'evancy,** (రెలవన్సీ) *n.* connection, సంగతం, ప్రస్తుతాన్వయం.

**rel'evant,** ★★★ (రెలవెంట్) *a.* applicable, సంగతమైన, ప్రస్తుతంతో సంబంధం గల.

*synonyms* : applicable, apt, suitable.
*antonyms* : irrelevant, unsuitable.

**re-li'a'bil'ity,** (రిలయిబిలిటి) *n.* the quality or state of being reliable; trustworthiness; dependability, నమ్మదగియుండుట.

**re-li'able,** ★★ (రిలయబల్) *a.* 1) worthy of confidence, నమ్మదగిన, విశ్వసనీయమైన. 2) worthy of trust; that can be depended on, నమ్మదగిన, ఆధారపడు తగిన.

**re'liance,** (రిలయన్స్) *n.* 1) trust or dependence, నమ్ముట, నమ్మకం, విశ్వాసం. 2) confidence, నమ్మకం. 3) a thing on which one depends, ఆధారపడునది.

**re'li'ant,** (రిలయన్ట్) *a.*relying, trusting or depending; relying, నమ్మెడు, నమ్మియుండునట్టి, నమ్మికగల.

**relic,** (రెలిక్) *n.* 1) remnant, మిగిలినది, శేషం. 2) a corpse, శవం. 3) memento, జ్ఞాపకమందుండునది. 4) a thing, custom, or other remains, left from the past, ప్రాచీనకాలం నుంచి మిగిలిఉన్న వస్తువు ఆచారం. 5) something belonging to a holy person, kept as a sacred memorial, పవిత్ర వ్యక్తికి సంబంధించిన. 6) an object having interest because of its age or its associations with the past, keepsake, souvenir, ప్రాచీన కాలమునకు చెందినదగుటచే ఆసక్తిని పెంచునది.

**rel–ict,** (రెలిక్ట్) *n.* 1) a man's widow, విధవ. 2) a plant or animal surviving from an earlier period, ప్రాచీన కాలం నుంచి ఉన్న మొక్క లేక జంతువు. 3) (geology) a rock, feature, or structure which survives or persists after others have been replaced, ఇతరములు ఎత్తుకెళ్ళినా, ఒకేచోట నిలిచిఉన్న పెద్దశిల లేక ఇతరం.

**re-lief',** ★★★ **(రిలీఫ్)** *n.* 1) alleviation, (ఉప) శమనం, భారం, నొప్పి, దుఃఖం మొ. వానినుండి విమోచనం. 2) aid, help, సహాయం. 3) the fact or state of lessening or freeing from a pain, burden, or difficulty, ఉబికియుండునట్లు చెక్కబడిన చిత్రపు పని; ఉపశమనం. 4) something that lessens or frees from pain, burden, or difficulty; aid; help, ఉపశమనం కలిగించునది. 5) help given to poor people, పేదవారికి ఇచ్చిన సహాయం. 6) something that makes a pleasing change or lessens strain, ఇంపైన మార్పును కలిగించునది. 7) freedom from a post of duty, often by the coming of a substitute, ఒక విధి నుంచి లభ్యమగు స్వేచ్ఛ. 8) a person or persons who relieve others from duty, ఇతరులను విధి నిర్వహణ నుంచి తప్పించు వ్యక్తి. 9) the projection of figures or designs from a surface in sculpture or carving, శిల్పం లేక చెక్కడం నుంచి బొమ్మలు, నమూనాలు చెక్కిన ఉబ్బెత్తు.

**re-lieve,** ★★ **(రిలీవ్)** *vt.* 1) assuage, (ఉప) శమనంచేయు, శ్రమ నివారణ చేయు, దుఃఖం, నొప్పి మొ. వానిని తగ్గించు. 2) free, నివారణ చేయు. 3) assist, help, సహాయం చేయు. 4) to make less; make easier; reduce the pain or trouble of, విధి నిర్వహణ నుంచి విముక్తుని చేయు. 5) to set free, స్వేచ్ఛ కలిగించు. 6) to bring aid to, help, సహాయం చేయు. 7) to free (a person on duty) by taking his place, విధి నిర్వహణ నుంచి విముక్తుని చేయు. 8) to remove or release from a job or position, ఒక ఉద్యోగము స్థితి నుంచి విముక్తి కల్పించు. 9) to deprive by theft, rob, దొంగతనం, దోపిడితో లేకుండా చేయు. 10) to empty the bladder or bowels of, మలమూత్ర విసర్జనచేయు. 11) to substitute for (another player, such as a pitcher in a baseball game), వేరొకనికి బదులుగా ఆటలోచేరు. – *vi.* 12) (sports) to substitute for another player, especially as a relief pitcher, ఇతరులకు ప్రతిగా ఆటలో చేరి ఆడు.

***synonyms*** **:** abate, discharge, palliate
***antonyms*** **:** aggravate, intensify

**re-lievo',** **(రిలీవో)** *n.* relief, in painting, in sculpture, and other art forms, ఉబికియున్నట్లు చెక్కిన చిత్రపు పని.

**re-light',** **(రిలైట్)** *vt.* light anew, to light again or anew, తిరిగి రగులబెట్టు లేక వెలిగించు.

**re-li'gion,** ★★★ **(రిలిజియన్)** *n.* 1) faith, creed, మతం. 2) piety, godliness, belief in God or gods, దైవభక్తి. 3) worship of God or gods, భగవదారాధన. 4) a particular system of religious belief and worship, భగవద్భక్తి ఆరాధన విధానం. 5) anything done or followed with reverence or devotion, భక్తితో గౌరవంతో చేసినది.

**reli'gionist,** **(రిలిజియనిస్ట్)** *n.* 1) a person devoted to religion, ఒక మతమందు గట్టి నమ్మకం గలవాడు. 2) a religious zealot or bigot, మత మూఢవిశ్వాసి.

**re-li'gious,** ★★★ **(రిలిజియస్)** *a.* 1) pert to religion, మత సం. 2) devout, దైవభక్తిగల. 3) of religion, connected with religion, మతమునకు సంబంధించిన. 3) much interested in religion, devoted to the worship of God or gods, మత సంబంధ విషయాలలో భగవదారాధనలో ఎక్కువ ఆసక్తి గల. 4) belonging to an order of monks, nuns, friars, or the like, సన్యాసులు, సాధువులు, గురువులు ఏర్పాటు వంటి ఒక ప్రత్యేక విధానమునకు చెందిన. 5) strict, done with care, very careful, చాల జాగ్రత్తగా చేసిన.

**relin'quish,** **(రెలింక్విష్)** *vt.* 1) quit, abandon, వదలు, విడిచిపెట్టు. 2) surrender, to give up, let go, release, హక్కు విడుచుకొను. 3) to abandon, పరిత్యజించు. 4) to renounce, resign, విసర్జించు. 5) to withdraw from, leave, విరమించుకొను, సెలవుతీసుకొను.

***synonyms*** **:** abandon, discard, forsake.
***antonyms*** **:** keep, occupy, retain.

**re-lin'quishment,** **(రెలింక్విష్‌మెంట్)** *n.* 1) abandonment, వదలివేయుట. 2) giving up a claim, హక్కు విడుచుకొనుట.

**rel'iquary,** **(రెలిక్వరి)** *n.* 1) a small chest or casket for holding relics, ప్రాచీన వస్తువుల పెట్టె. – *a.* of or having to do with a relic or relics, ప్రాచీన వస్తువుల పెట్టెకు సంబంధించిన.

**rel'ish,** **(రెలిష్)** *n.* 1) a pleasant taste; good flavor, మంచిరుచి. 2) liking , fondness, ఇష్టం, అభిరుచి. 3) something to add flavor to food, ఆహారమునకు సువాసన ఇచ్చునది. 4) olives, pickles, and peppers are relishes, ఆహారమునకు సువాసన ఇచ్చునది. 5) chopped pickles, peppers, and other pickled fruit or vegetables, with slightly sweet seasoning, కొద్ది తియ్యని పదార్థాల కలయికతో చేసిన ఊరగాయలు, కారపు వస్తువులు ఇతర కాయగూర పదార్థములు. –*vt.* 6) be pleased with, ఇష్టపడు. 7) know the taste of, రుచి చూచు. 8) to take pleasure or delight in, like the taste of, enjoy, రుచి కలుగజేయు. 9) to care for or be pleased with; approve of or like, సంతోషపడు, ఇష్టపడు రుచి. 10) to give flavor to; make pleasing, సువాసన కలిగించు. –*vi.* 11) have a pleasing taste, రుచిగానుండు, ఇంపుగానుండు.

**re-lu'cent,** **(రెల్యూసెంట్)** *a.* 1) shining, bright, ప్రకాశంగల. 2) casting back light, కాంతి పరివేషం కలిగించు.

**re-luct,** (రిలక్ట్) *vt.* 1) to offer resistance or opposition, అడ్డు, నిరోధించు. 2) to be reluctant, విముఖుడుగా ఉండు.

**re-luc'tance, re-luc'tancy,** (రిలక్టన్స్, రిలక్ట్న్సి) *n.* 1) dislike, a reluctant feeling or action; unwillingness, అనిష్టం, అసమ్మతి. 2) (physics) the resistance offered to the passage of magnetic lines of force. It is equivalent to the ratio of the magnetomotive force to the magnetic flux, అయస్కాంత శక్తి రేఖా విముఖత.

**re-luc'tant,** ★★ (రిలక్టంట్) *a.* 1) disinclined, showing unwillingness; unwilling, ఇష్టంలేని, సమ్మతంలేని, మనసులేని, అనిష్టంతో చేయబడిన. 2) slow to act because unwilling, ఇష్టం లేనందున నెమ్మదిగా చర్య జరుపు. 3) (archaic.) resisting; opposing, నిరోధించు, వ్యతిరేకించు.

*synonyms* : averse, backward, hesitant.
*antonyms* : eager, forward, willing.

**reluc'tate,** (రిలక్టేట్) *vt. & vi.* 1) to show dislike, to be reluctant, అనిష్టం చూపు, ఇష్టపడకుండు. 2) to offer resistance, show reluctance, విముఖతను చూపు.

**re-lu'me', re-lu'mine,** (రెల్యూమ్, రెల్యూమిన్) *vt.* to relight or rekindle, తిరిగి వెలిగించు.

**re-ly',** (రిలై) *vt.* depend, trust, నమ్ము, విశ్వసించు.

**re-main',** ★★★ (రిమెయిన్) *vi.* 1) stay, ఉండు, నిలుచు. 2) stay behind, మిగులు. 3) to continue in a place, stay, నిలిచిన ప్రదేశములోనే ఉండిపోవు. 3) to continue, keep on, last, కొనసాగించు. 4) to be left, నిలిచిపోవు.

*synonyms* : continue, cling, persist.
*antonyms* : depart, go, leave.

**re-main'der,** ★★ (రిమెయిండ(ర్)) *n.* 1) balance, rest, మిగులు, నిలువ శేషం, పోగా నిలిచినది. 2) the part left over, the rest, in arithmetic, శేష భాగం. 3) the number left over after dividing one number by another, భాగశేషం. 4) one of the copies of a book left in the publisher's hands after the sale has practically ceased, అమ్మకం నిలిపివేసిన తరువాత ప్రకటన కర్తచేతులలో శేషించిన ప్రతులు. - *adj.* 5) remaining, left over, ఇంకను ఉన్న, వదలివేయ బడిన.

**remaining,** ★★ (రిమెయినింగ్) *a.* that remains or remain, మిగిలిన, తక్కిన.

**remains,** ★★ (రిమెయిన్జ్) *n.* 1) remainder, మిగిలినది. 2) the body of a deceased person, శవం. 3) to continue in a place, stay, ఒకచోట కొనసాగుట.

**re-mand,** (రిమాండ్) *vt.* 1) recommit, to send back, తిరిగి పంపివేయు. 2) to send back (a prisoner or an accused person) into custody, వెనుకకు పంపివేయు. 3) to send (a case) back to the court it came from for further action there, ఒక వ్యాజ్యమును వచ్చిన న్యాయస్థానమునకు న్యాయ చర్య నిమిత్తం పంపివేయు. 4) to recall, revoke, వెనుకకు పిలిపించు. –*n.* 5) recommittal, a remanding, తిరిగి పంపివేయుట.

**re-mark',** ★★ (రిమార్క్) *n.* 1) observation, విశేషంగా ఎత్తి చెప్పబడినది. 2) something said in a few words, short statement, చిన్న ప్రకటన. 3) comment, వ్యాఖ్య. 4) the act of noticing, observation, గమనించుట, పరిశీలన. –*vt.* 5) to say in a few words, state, speak, comment, కొద్ది మాటలలో చెప్పు. 6) to notice, observe, గమనించు, పరిశీలించు. 7) to distinguish, ప్రత్యేకించు. –*vi.* 8) notice, to make a remark, comment, గురితో చూచు, లక్ష్యం పెట్టు.

**re-mark'able,** (రిమార్కబల్) *a.* 1) rare, extraordinary, విశేషమయిన, అసాధారణమైన, వింతయైన. 2) worthy of notice, unusual, గమనించదగిన.

**re-mark'ably,** (రిమార్కబ్లి) *adv.* 1) surprisingly, ఆశ్చర్యకరంగా. 2) notably, unusually, గమనించ గలిగిన.

**re-mar'riage,** (రిమ్యారిజ్) *n.* 1) a second marriage, రెండవ పెళ్ళి. 2) any marriage after one's first one, మరల పెళ్ళి. 3) second or subsequent marriage, రెండవ లేక అంతకంటె ఇతర వివాహం.

**re-mar'ry,** (రిమ్యారీ) *vt.* 1) to marry somebody, తిరిగి పెండ్లిచేయు. –*vi.* 2) marry again, తిరిగి పెండ్లియాడు.

**remblai,** (రెంబ్లయ్) *n.* the mass of earth brought to form a railway embankment, గట్టుపోయుటకు తెచ్చినమన్ను.

**re-me'diable,** (రెమిడియబల్) *a.* that can be remedied or cured, బాగుచేయదగిన, కుదర్చదగిన.

**reme'dial,** (రెమిడియల్) *a.*1) affording or intended for a remedy, curative, బాగుచేయునట్టి, కుదిర్చెడు స్వస్థత కలుగజేయు సాధనమైన. 3) tending to relieve or cure, remedying, curing, helping, relieving, తొలగించు, మాన్పు ప్రతిక్రియ చేయు. 4) intended to improve related study habits and skills, సంబంధిత చదువు, అలవాట్లు నైపుణ్యములను అభివృద్ధిచేయగల.

**re-med'iless,** (రెమిడిలెస్) *a.* 1) incurable, బాగుపడని కుదరని. 2) without remedy, incurable, irreparable, ప్రతిక్రియ లేని.

**rem'edy,** ★★ **(రెమిడి)** *n.* 1) medicine, cure, మందు, ఔషధం. 2) a means of removing or relieving diseases or any bad condition, cure, పోగొట్టు, రోగాలను తొలగించి తీసివేయగలిగినది. 3) a legal redress, legal means of enforcing a right or redressing a wrong, న్యాయపరమైన నివారణ. *–vt.* 4) cure, heal, కుదుర్చు, బాగుచేయు. 5) to put right, make right, cure, సరిచేయు, సరిగాఉంచు, నయంచేయు.

**re-member,** ★★★ **(రిమెంబ(ర్))** *vt.* 1) have or keep in mind, జ్ఞాపకముంచుకొను, మనస్సులో నుంచు. 2) recollect, to call back to mind, recall, జ్ఞప్తికి దెచ్చుకొను. 3) to have (something) come into the mind again, తిరిగి జ్ఞాపకములోనికి వచ్చిన. 4) to keep in mind; take care not to forget, మరచిపోకుండా మనస్సులో ఉంచుకొను. 5) to keep in mind as deserving a reward or gift, make a gift to, reward, tip, తగిన బహుమతిగా మనస్సులో అట్టిపెట్టుకొను. 6) to mention (a person) as sending friendly greetings, recall to the mind of another, ఒక వ్యక్తికి శుభాకాంక్షలు పంపు. 7) to remind, జ్ఞప్తికితెచ్చు. *–vi.* 8) to have memory, జ్ఞాపకశక్తి కలిగియుండు. 9) to recall something, జ్ఞప్తికి తెచ్చుకొను. 10) to have recollection, తిరిగి మనస్సులోనికి తెచ్చుకొను.

**remem'brance, (రిమెంబ్రాన్స్)** *n.* 1) recollection, జ్ఞాపకం, జ్ఞాపకముంచుకొనుట. 2) the power to remember or act of remembering, memory, జ్ఞాపకముంచుకొను శక్తి. 3) the condition of being remembered, గుర్తుంచుకొనుట. 4) any thing or action that makes one remember a person; keepsake; souvenir, ఒక వ్యక్తికి జ్ఞాపకం ఉండునట్లు చేయునది.

**re-mem'brancer, (రిమెంబ్రాన్స(ర్))** *n.* 1) memento reminder, memorial, keepsake, souvenir, జ్ఞాపకార్థమైనది. 2) a person or thing that reminds one; reminder, జ్ఞాపకం చేయు వ్యక్తి లేక వస్తువు.

**rem'ex, (రెమెక్స్)** *n.* (*pl.* remiges) the feathers of a bird's wing that enable it to fly, flight feathers, ఎగురుటకు పనికి వచ్చెడు రెక్కలలో ఒక రెక్క ఎగురునట్లు చేయగల పక్షి.

**re-mind,** ★★★ **(రిమైన్డ్)** *vt.* 1) cause to remember, జ్ఞాపకం చేయు. 2) to make (one) think (of something); cause to remember; bring to mind, ఒకదానిని గురించి ఆలోచింపచేయు. *vi.* 3) to bring something to mind, జ్ఞాపకం చేయు.

**re-mind'er,** ★★ **(రిమైండర్)** *n.* something to help one remember, జ్ఞాపకం చేయునది లేక చేయువాడు.

**remi-nis'cence, (రెమెనిసెన్స్)** *n.* 1) memory, the act or fact of remembering, recalling past persons or events or places where one has been, జ్ఞాపకం, స్మృతి, జ్ఞాపకమున్న విషయం. 2) an account of something remembered; recollection, గుర్తుంచుకొన్న సంఘటన. 3) a thing that makes one remember or think of something else, ఒకదానిని గుర్తుచేయునది.

**re-miss', (రెమిస్)** *a.* careless or slack in doing what one has to do, neglectful, negligent, అజాగ్రత్తగానున్న, నిర్లక్ష్యముగానున్న, అప్రధానంగా నున్న.

*synonyms* : delinquent, forgetful, slack.

*antonyms* : careful, diligent, scrupulous.

**re-mis'sion, (రెమిషన్)** *n.* 1) pardon, విమోచనం, క్షమాపణ. 2) abatement, ఉపశమనం. 3) the action of letting off (as from debt or punishment), వదలివేయుట. 4) pardon, forgiveness, క్షమించుట. 5) a decrease by lowering or lessening (as of pain, force, or labor), నెప్పి, బలం, బాధ తగ్గుట. 6) relaxation, సడలింపు.

**re-miss'ly, (రెమిస్‌లీ)** *adv.* negligently, careless or slack in doing what one has to do; neglectful; negligent, అజాగ్రత్తగా, మందంగా.

**re-missness, (రెమిస్‌నెస్)** *n.* careless and not doing a duty well enough, అజాగ్రత్త.

**re-mit, (రెమిట్)** *vt.* 1) send back, తిరిగి పంపివేయు. 2) give up, ఇచ్చివేయు. 3) abate, తీవ్రత తగ్గించు. 4) pardon, క్షమించు. 5) to send (money due), సొమ్ము దూరమునకు పంపు. 6) to refrain from carrying out, refrain from exacting, cancel, కొనసాగించుట నుంచి నిరోధము కలుగు. 7) to pardon, forgive, క్షమించు. 8) to make less; decrease, తగ్గించు. 9) to send back (a case) to a lower court for further action, వెనుకకు తిప్పివేయు, ఒక కేసును క్రింది కోర్టుకు తిరిగి పంపివేయు. 10) (British.) to refer (a topic, problem, or other matter) for consideration or information, ఒక విషయమును తిరిగి పరామర్శించు. 11) to put back, త్రోసివేయు. 12) to postpone, వాయిదావేయు. 13) to send back, especially to prison, జైలుకు తిరిగి పంపు. *–vi.* 14) abate, తీవ్రత తగ్గు. 15) to send money to a person or place, ఒక వ్యక్తికి డబ్బును పంపు. 16) to become less, తగ్గు.

**remit'ment, (రెమిట్‌మెంట్)** *n.* 1) remission, విడిచిపెట్టుట, క్షమాపణ. 2) the act of sending of money to someone at a distance, దూరంలో ఉన్నవానికి డబ్బు పంపుట. 3) the money that is sent, పంపించిన ధనం.

**re-mit'tal,** (రెమిటల్) *n.* 1) giving up, surrender, ఇచ్చివేయుట, అప్పగించివేయుట. 2) remittance, సొమ్ముపంపుట. చెల్లించుట. 3) the action of letting off (as from debt or punishment), శిక్ష లేక అప్పుల నుంచి విముక్తి కలిగించుట. 4) pardon, forgiveness, క్షమించుట. 5) relaxation, సడలింపు, విశ్రాంతి.

**re'mit'tance,** (రెమిటన్స్) *n.* 1) the act of sending of money to someone at a distance, దూరమున ఉన్న వ్యక్తికి పంపుటకు కట్టిన సొమ్ము, సొమ్ము పంపుట, పంపిన సొమ్ము, దూరములో ఉన్నవ్యక్తికి సొమ్ముపంపుట. 2) the money that is sent, దూరపు వ్యక్తికి పంపినసొమ్ము.

**re-mit'tent,** (రెమిటెంట్) *a.* lessening for a time; lessening at intervals, నడుమనడుమ తగ్గుచు హెచ్చు చుండెడు.

**remit'ter,** (రెమిట(ర్)) *n.* 1) a person or thing that remits, సొమ్ము పంపినవాడు. 2) (law) the remitting of a case to another court for decision, ఒక వ్యాజ్యమును న్యాయనిర్ణయము కొరకు వేరొక న్యాయస్థానమునకు పంపుట. 3) restoration, as to a former right or condition, అంతకు ముందున్న హక్కు, పరిస్థితిని తిరిగి పునరుద్ధరించుట.

**rem'nant,** (రెమ్నన్ట్) *a.* 1) yet left, remaining, మిగిలిన. –*n.* 2) remainder, residue, a small part left, మిగత, శేషము, నిలువ. 3) a piece of cloth, ribbon, lace, or other material, left after the rest has been used or sold, అన్నీ అమ్మగా చివరకు మిగిలిన చిన్న వస్త్రం ముక్క.

**re-mon'strance,** (రిమాన్స్ట్రాన్స్) *n.* 1) the act of remonstrating; protest; complaint, ఆక్షేపణం చెప్పుట, ఆక్షేపణం. 2) (historical) a formal statement in protest to a ruler, government, or the like, నిరసన ప్రకటన. 3) demonstration; manifestation, ప్రదర్శన.

**re-mon'strant,** (రిమాన్స్ట్రాన్ట్) *a.* 1) a forceful argument in favour or against something or the act of making such an argument, ఆక్షేపణం చెప్పెడు, కూడదని కారణములు చూపునట్టి. 2) a formal protest usually in the form of a document or petition, నిరసన. -*n.* 3) somebody who remonstrates, నిరసన తెలుపువాడు. -*adj.* involved in or used for a protest.

**re-mon-strate,** (రిమాన్స్ట్రేట్) *vi.* to object; protest; speak, reason, or plead in complaint or protest, ఒక కార్యమునకు గాని ఉద్దేశమునకు గాని విరుద్ధముగా బలమైన కారణములు చెప్పు.

**re'mon-stra'tion,** (రిమాన్స్ట్రేషన్) *n.* the act of remonstrating, తప్పు ఎత్తిచూపుట నిరసన.

**rem'ora,** (రిమోర) *n.* 1) the sucking fish, an obstacle, a stoppage; (in heraldry) a serpent, పీల్చుగల చేప, నిరోధం, అడ్డు, (ధ్వజంమీద నుండెడు) పాము. 2) any one of certain fishes, ఒకజాతి చేప. 3) an obstacle, obstruction, నిరోధం, నిరోధకం.

**re-morse',** (రిమోర్స్) *n.* 1) regret, repentance, పశ్చాత్తాపం, అనుతాపం. 2) pity, కనికరం. 3) a deep, painful regret for having done wrong, తప్పు చేసినందుకు గాఢ పశ్చాత్తాపం. 4) sorrow, pity, compassion, విచారం, కనికరం, దయ.

**re-morse'ful,** (రిమోర్స్ఫుల్) *a.* repentant, feeling or expressing remorse, పశ్చాత్తాపంగల.

**re-morse'less,** (రిమోర్స్లెస్) *a.*pitiless, cruel, without remorse, క్రూరమైన, కనికరంలేని.

**re-mote,** ★★ (రిమోట్) *a.* 1) far away, remotus (Latin) to remove, దూరంగానున్న, దూరపు. 2) out of the way, secluded, దూరంగా, ఏకాంతంగా. 3) distant, దూరంలో ఉన్న. 4) slight, faint, కొద్ది. 4) foreign or alien (to), విదేశీ, పరాయి.

***synonyms*** **:** detached, irrelevant, secluded
***antonyms*** **:** adjacent, nearby, significant

**remote control,** (రిమోట్ కంట్రోల్) *n.*1) a handheld device used to operate a television set, video cas-sette recorder, or other electronic device from a distance,అదృశ్య నియంత్రణ, సుదూర నియంత్రణ, కొంతదూరం నుంచి దూరదర్శన పేటిక దృశ్యచిత్రిత పేటిక (రేడియో క్యాసెట్టు రికార్డరు) ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను చేతితో వినియోగించేసే పరికరం. 2) the control of a device, system, or activity from a distance, usually by radio signals, సాధారణంగా రేడియో సంకేతాల ద్వారా ఒక పరికరం, విధానం లేక పనిని కొంతదూరంనుంచి నియంత్రించే విధానం.

**re-motely,** (రిమోట్లీ) *adv.* 1) slightly, దూరంగా, కొంచెంగా. 2) in a remote manner, distantly, వేరే పద్ధతిలో, ఎవరికీ తెలియని విధంగా.

**re-mov'able,** (రిమూవబల్) *a.* that can be removed, మరియొక స్థలమునకు మార్చదగిన, నివారింప సాధ్యమైన.

**re-mov'al,** ★★★ (రిమూవల్)*n.*1) destruction, స్థలంనుండి దూకివేయుట లేక ఎత్తివేయుట, వేరుస్థలమునకు బోవుట, నివృత్తి, నివారణం. 2) the act of removing; taking away, తీసివేయుట, తొలగించుట. 3) change of place, స్థాన చలనం. 4) dismissal from an office or position, పదవి నుంచి తొలగించుట, స్థానం నుంచి తొలగించుట.

**remove',** ★★★ (రిమూవ్) *vt.*1) take away; to move from a place or position, take off, take away, స్థలం నుండి తీసివేయు, స్థలము తప్పించు, తొలగించు, నివారణంచేయు, తప్పించు. 2) to get rid of, put an end to, తొలగించు, వెళ్లగొట్టు. 3) to kill, చంపు. 4) to dismiss from an office or position, పదవి లేక స్థానమునుంచి తొలగించు. –*vi.* 5) change place,

స్థలాంతరమునకు బోవు, వేరుచోటికి బోవు. –*n.*6) removing, the act of moving away, వేరు చోటికి బోవుట. 7) a step or degree of distance, కొద్దిపాటి దూరం. 8) one course of a meal, ఒకసారి తినే ఆహారం.

**re-mu'nerable, (రిమ్యూనరబల్)** *a.* payable for goods or services or compensatable for losses sustained or inconvenience caused in money, వేతనమియ్యదగిన, పరిహారం ఇవ్వతగిన.

**re-m'unerate, (రిమ్యూనరేట్)** *vt.* 1) recompense, compensate, pay, చేసిన పని మొ. వానికి వేతనమిచ్చు, బహుమానమిచ్చు. 2) to pay, as for work, services, or rouble; reward, చెల్లించు పరిహారం.

**re-mu'ner-ation, (రిమ్యూనరేషన్)** *n.* 1) compensation, payment, వేతనమిచ్చుట, వేతనం, ప్రతి ఫలం, పారితోషికం. 2) reward, pay, payment, చెల్లించు, బహుమతి, పారితోషికం.

**re-mu'nerative, re-mu'neratory, (రిమ్యూనరేటివ్, రిమ్యూనరేటరీ)** *a.* 1) lucrative, తగిన ప్రతిఫలం గల. 2) paying; profitable, చెల్లింపుతెచ్చు, లాభసాటియైన.

**re-nais'sance, ★ (రినైజన్స్)** *n.* 1) a new birth or revival, పునరుద్ధరణం. 2) the great revival of art and learning in Europe during the 1300's, 1400's, to 1500's, సాంస్కృతిక పునరుజ్జీవం. 3) the period of time when this revival occurred, సాంస్కృతిక పునరుజ్జీవన యుగం. 4) the style especially of art and architecture of this period, పునరుజ్జీవ శైలి. –*adj.* 5) of or having to do with the Renaissance, పునరుజ్జీవమునకు సంబంధించిన.

**re'nal, (రీనల్)** *a.* 1) pert. to the kidneys, మూత్రపిండముల సం. 2) of the kidneys; having to do with or located near the kidneys, మూత్రపిండముల యొక్క.

**ren'ard, (రినార్డ్)** *n.* a fox, the name for the fox in stories and poems. Reynard, the fox is the main character in a group of medieval fables about animals, నక్క.

**re-nas'cent, (రిన్యాసంట్)** *a.* being born again, reviving; springing again into being or vigor, మరల పుట్టెడు, తిరిగి ఉద్భవించెడు.

**ren-coun'ter, ren-con'tre, (రెన్‌కవుంట(ర్) రెన్‌కోంట్రి)** *n.* 1) collision, clash, ఘర్షణ అకస్మాత్తుగా ఉరవడితోడి తాకుడు. 2) combat, fight, conflict, action engagement, యుద్ధం. 3) a hostile meeting, conflict, battle, duel, విరోధుల సమావేశం, ఘర్షణ, యుద్ధం. *vt. & vi.* 4) meet unexpectedly, అకస్మాత్తుగా ఎదుర్కొను. 5) come in collision, బలంతో తాకు. 6) skirmish, encounter in a hostile manner, యుద్ధం చేయు. 7) to come upon, పైబడు, మీదపడి కలియబడు.

**rend, (రెండ్)** *vt.* 1) tear, చించు, చింపివేయు, చీల్చు, పగులగొట్టు, బ్రద్దలుచేయు. 2) to pull apart violently, tear, తీవ్రంగా చించివేయు. 3) to split, విడదీయు. 4) to disturb violently, హింసాత్మకంగా కలతబెట్టు. 5) to remove with force or violence, బలవంతంగా తొలగించు. –*vi.* 6) be torn, split, చీలు పగులు.

**render, ★ (రెండ(ర్))** *vt.* 1) cause to be, చేయు. 2) return, తిరిగి ఇచ్చివేయు, అప్పగించు. 3) give, ఇచ్చు. 4) translate, భాషాంతరము చేయు. 5) interpret, అర్థం వివరించు. 6) to give, do, ఇచ్చు, చేయు. 7) to offer for consideration, approval, payment, or fulfillment, hand in, report, పరిగణనకు, అనుమతికి చెల్లింపులకు అవకాశం ఇచ్చు. 8) to give in return, బదులుగా ఇచ్చు. 9) to pay as due, అప్పువలె తీర్చు. 10) to bring out the meaning of, represent, అర్థమును తెలియపరచు. 11) to play or sing (music), గానంచేయు. వాయిద్యం వాయించు. 12) to change from one language to another, translate, అనువదించు. 13) to give up, surrender, వదలివేయు, లొంగిపోవు, లోబడు.

**ren'dering, (రెండరింగ్)** *n.* 1) the act of yielding, giving, offering, or paying, అప్పగించుట, భాషాంతరము చేయుట, లొంగిపోవుట, లోబడుట. 2) that which is rendered or given, భాషాంతరీ కరణం చేయబడినది, ఇవ్వబడినది. 3) translation, interpretation, భాషాంతరీకరణ. 4) reproduction, representation, పునరుత్పత్తి. 5) performance, ప్రాతినిధ్యం.

**ren'dezvous (రెండెవూ)** *n.* 1) an appointment or engagement to meet at a fixed place or time; meeting by agreement, కూడుటకు, ఏర్పరచుకొనిన సాంకేతిక స్థలం, నిశ్చయించుకొని ఒక తావున కలియుట. 2) a meeting place, gathering place, సమావేశ స్థలం. 3) a place agreed on for a meeting at a certain time, especially of troops or ships, ప్రత్యేక సమయంలో కలుసు కొందమని ఒప్పందం చేసుకొన్న స్థలం. 4) a meeting at a fixed place or time, నిర్ణీత స్థలంలో, కాలంలో జరుగు సమావేశం. – *vi.* 5) to meet at a rendezvous, అంగీకరింపబడిన స్థలంలో కలియుట. – *vt.* 6) to bring together (as troops, ships, or space capsules) at a fixed place, సైన్యం, ఓడలు లేక అంతరిక్ష నౌకల వంటివి నిర్ణీత స్థలంలో కలియుట.

**ren'egade, (రెనిగేడ్)** *n.*1) deserter, తన పక్షపువారిని గాని, మతమును గాని విడిచినవాడు. 2) a wicked fellow. (L. re, back +negar, to deny.), a deserter, such as from a religious faith or a political party; traitor; one who abandons his principles or his people, దుర్మార్గుడు.

**re-new',** ★★ **(రిన్యూ)** *vt.*1) begin again, తిరిగి ఆరంభించు, మరల చేయు. 2) renovate, to make new again, make like new, restore, క్రొత్తదియగునట్లు చేయు, ఎప్పటి బలమిచ్చు. 3) to make spiritually new, ఆధ్యాత్మికంగా క్రొత్తదానిగా చేయు. 4) to begin again, get again, say, do, or give again, తిరిగి ప్రారంభించు, మరల చెప్పు, చేయు, ఇచ్చు. 5) to replace by new material or a new thing of the same sort, fill again, క్రొత్త పదార్థములతో, వస్తువులతో నింపు. 6) to give or get for a new period, కొత్తగా రాబోయే కాలమునకు ఇచ్చు లేక పొందు. –*vi.* 7) begin again, తిరిగి ఆరంభమగు. 8) to become new again, క్రొత్తదియగు. 9) to renew a lease, note, or other obligation or agreement, ఒక కౌలును, పత్రమును లేక ఇతరమును పునరుద్ధరించు.

**re-new'al,** ★ **(రిన్యువల్)** *n.* 1) renovation, తిరిగిచేయుట, పునఃసృష్టి, పునఃప్రారంభం. the act of renewing or fact of being renewed. పునః ప్రారంభం చేయుట.

**ren'iform, (రెనిఫామ్)** *a.* kidneyshaped, ఉలవ కాయవలెనున్న, మూత్ర పిండాకారం గల.

**ren'itence, re-ni'tency, (రెనిటెన్స్, రెనిటెన్సీ)** *n.* 1) resistance, recalcitrance, అయిష్టం, ఎదిరింపు. 2) re-ni'tent, *a.* resisting pressure, resistant, ఎదిరించునట్టి.

**rennet stomach, (రెనిట్‌స్టమక్)** the abomasum of a ruminant, నెమరువేసే జంతువు యొక్క కడుపులో ఒక తిత్తి.

**rennin, (రెనిన్)** *n.* an enzyme in the gastric juice that coagulates or curdles milk, ఒక రకమైన జీర్ణరసం.

**renography, (రినోగ్రఫీ)** *n.* the study of the kidneys by means of radiography, రేడియోగ్రాపు ఫోటోల ద్వారా మూత్రపిండములను అధ్యయనం చేయుట.

**renominate, (రినామినేట్)** *v.t.* to nominate again, తిరిగి నామకరణంచేయు, తిరిగిపేరును ప్రతిపాదించు.

**re-nounce', (రినవున్స్)** *vt.* 1) to declare that one gives up, give up entirely, give up, పరిత్యాగం. 2) to cast off, refuse to recognize as one's own, వదలివేయు. 3) to give up, surrender, or resign by a greater or lesser sacrifice of one's own wishes or feelings, త్యజించు, త్యాగంతో కోరికలను వదలివేయు. 4) to play (a suit of cards) different from that led, having no card of the suit led, ఒకరకపు పేకాట. –*vi.* 5) give up, abandon, వదులుకొను, పరిత్యజించు. 6) to make formal surrender, సంప్రదాయబద్ధంగా పరిత్యాగం చేయు. 7) to play a card of a different suit from that led. (L. re, back +nuntiare, to announce.), ఒకరకపు పేకాటాడు.

**re-nounce'ment, (రినవున్స్‌మెంట్)** *n.* to declare that one gives up; give up entirely; give up, విడిచిపెట్టుట, పరి త్యాగం.

**ren'ovate, (రినోవేట్)** *vt.* 1) renew, క్రొత్తది అగునట్లు చేయు. 2) to make like new; make new again, ఆధునీకరించు. 3) make over; restore to good condition, నవీకరణమొనర్చు. 4) to restore to vigor; invigorate; refresh, యథాశక్తి పొందునట్లు చేయు. 5) make over in a new or better form; regenerate. (L.re, again + novere, to make new; for novus, new), కొత్తరూపంలోనికి మార్చు.

**ren'ova'tion, (రినోవేషన్)** *n.*1) renewal, క్రొత్తదిగా జేయుట, పునస్సృష్టి. 2) the process of restoration to good condition; renewal, తిరిగి బలపడుట.

**re-nown', (రినౌవున్)** *n.*1) fame, celebrity, ప్రఖ్యాతి, కీర్తి, యశము, విశ్రుతి. 2) fame, being widely celebrated or held in high repute, గౌరవంతో కూడిన కీర్తి. 3) report, rumor, ఫిర్యాదు, వదంతి. 4) reputation, గౌరవం. – *vt.* 5) to make famous, పేరు ప్రఖ్యాతులు వచ్చునట్లుచేయు. –*vi.* 5) to brag, swagger, గొప్పలు చెప్పుకొను.

***synonyms*** : acclaim, honour, repute.
***antonyms*** : anonymity, disrepute, obscurity

**re-nowned', (రినౌన్డ్)** *a.*famous, famed, ప్రఖ్యాతికెక్కిన, కీర్తిపొందిన.

**re-nown'less, (రినౌన్‌లెస్)** *a.* not having any name or fame or reputation, పేరులేని.

**rent,** ★★★ **(రెంట్)** *n.* 1) tax, పన్ను, రాజస్వం. 2) lease, అద్దె, బాడుగ. 3) tear, పగులు, బీట. 4) schism, గుద్ద, మొ. వాని చిరుగు. 5) separation, ఛిద్రం, జగడం. 6) a regular payment for the use of property, ఆస్తి ఉపయోగించుకొన్నందుకు చెల్లించు ధనం. 7) what is paid for the use of natural resources, సహజవనరుల ఉపయోగం కొరకు కట్టు రుసుం. 8) a house or other property for which rent is received, అద్దెవచ్చు, ఇల్లు మొదలగు ఆస్తి. 9) a revenue, income, ఆదాయం, శిస్తు. –*vt.* 10) lease, బాడుగకిచ్చు. 11) take lease, బాడుగకు పుచ్చుకొను. 12) to pay at regular times for the use of (property), క్రమ సమయాలలో ఆస్తిని ఉపయోగించుకొన్నందుకు చెల్లించు. 13) to receive regular pay for the use of (property), ఆస్తిని వినియోగించుకొన్నందుకు క్రమ సమయంలో వచ్చు ఆదాయం. – *vi.* 14) to be rented, అద్దెకు ఇవ్వవలసిన.

**rent'al,** ★ **(రెంటల్)** *n.* 1) rent-roll, కాపుల (రైతుల) యొక్కయు, పన్నుల యొక్కయు పట్టీ. 2) rent, పన్ను మొత్తం. 3) an amount received or paid as rent, శిస్తుల ద్వారా వచ్చిన ధనం. 4) a list of tena- nts and of rents received or due, పొలం చేయువారు చెల్లింపవలసిన లేక చెల్లించిన వివరాల పట్టీ. 5) something rented, especially an apartment or house offered for rent, శిస్తుకు లేక అద్దెకు ఇచ్చినది.

**rent'er, (రెంట(ర్))** *n.* lessee; a person who pays rent for using another's property, అద్దెకు పుచ్చుకొనినవాడు, గుత్తకాడు, ఇజారాదారుడు.

**rent-roll, (రెంట్‌రోల్)** *n.* 1) list of rents, పన్నులపట్టీ. 2) a list of rents received or due, వచ్చిన లేక రావలసిన శిస్తుల పట్టిక.

**re-nun'ci-ation, (రినన్సియేషన్)** *n.* 1) abandonment, పరిత్యాగం, విడిచి పెట్టుట. 2) the act of giving up a right, title, or possession; renouncing, హక్కును, బిరుదును లేక ఆస్తిని త్యజించుట.

**re-ordain, (రి ఆర్డేయన్)** *vt.* to ordain, appoint, or establish again, తిరిగి నియమించు.

**re-organi-za'tion, (రి ఆర్గనైజేషన్)** *n.* 1) the act or process of reorganizing, మరల వేరు ఏర్పాటు చేయుట. 2) the reconstruction or rehabilitation of a business that is in the hands of a receiver, క్రొత్తగా నిర్మించిన వ్యాపారమును పునర్వ్యవస్థీకరించుట. 3) the condition of being reorganized, పునర్వ్యవస్థీకరణం.

**re-organize', (రి ఆర్గనైజ్)** *vt.* 1) organize anew, మరల ఏర్పాటుచేయు. 2) to organize anew, form again, arrange in a new way, క్రొత్తగా నిర్వహించు, ఏర్పరచు, క్రొత్త విధానం సమకూర్చు.

**re-pace', (రిపేస్)** *vt.* to go back, recede, వెనుకకుబోవు.

**re-pair', ★★ (రిపేర్)** *n.* 1) amendment, బాగుచేయుట, మరమ్మతు. 2) resort to a place, ఒకచోటికి వెళ్ళుట. 3) resort, వెళ్ళెడుచోటు. 4) the act or work of repairing, మరమ్మతులు చేయుట. 5) Often, repairs, an instance or piece of repairing, ఉపయోగించుటకు తగిన స్థితి. 6) condition fit to be used, ఉపయోగించుటకు తగిన స్థితి. 7) condition for use with respect to repairing, మరమ్మతుల తరువాత ఉపయోగించవలసిన స్థితి. –*vt.* 8) mend, మరమ్మతు చేయు. –*vi.* 9) go, వెళ్ళు, పోవు. 10) to put in good condition again, mend, తిరిగి మంచి స్థితిలోనికి తెచ్చు. 10) to make up for, remedy, నష్టమును భర్తీచేయు, ప్రతిచర్య చేయు.

**re-pair'able, rep'arable, (రిపైరబల్, రిపేరబల్)** *a.* the act or work of repairing, బాగుచేయ శక్యమైన, పూర్తి చేయదగిన.

**rep'a-ra'tion, (రెపరేషన్)** *n.* 1) repair, బాగుచేయుట. 2) repaired state, మరల బాగుపడుట. 3) indemnity, నష్టపూర్తి. 4) compensation for wrong or injury done, తప్పుకు, నష్టాన్ని పరిహారం కల్పించు. 5) the act or fact of giving satisfaction or compensation for wrong or injury done, నష్టానికి, తప్పుకు చెల్లించిన పరిహారం. 6) the act of repairing or state of being repaired, మరమ్మతు చేయుట. 7) restoration to good condition, మంచి స్థితికి తిరిగి తెచ్చుట.

**repar'ative, (రెపరేటివ్)** *a.* 1) repairing, tending to repair, మరల బాగుచేయునట్టి. 2) having to do with or involving reparation, మరలబాగు చేయుటకు సంబంధించిన.

**rep'ar-tee', (రెపాటీ)** *n.* 1) a ready reply retort, చతురతతో తక్షణం చెప్పబడిన ప్రత్యుత్తరం. 2) a witty reply or replies, హాస్యపూరిత జబాబు. 3) talk characterized by clever and witty replies, జవాబులిచ్చుటలో తెలివి, హాస్య జవాబులిచ్చుటలో తెలివి, హాస్యం, cleverness and wit in making replies, –*vi.* చతురమైన ప్రత్యుత్తరం ఇచ్చు.

**re-pass (రిపాస్)** –*vt. & vi.* pass again, to pass back, తిరిగిపోవులేకదాటు.

**re-past', (రిపాస్ట్)** *n.* 1) a meal, food; a meal, attractive meal, food, భోజనం ఆహారం. 2) a taking of food, eating, ఆహారం తీసుకొనుట. 3) mealtime, భోజన సమయం.

**repat'riate, (రిప్యాట్రియేట్)** *vt.* 1) to send back to one's own country, మరలస్వదేశమునకు చేర్చు. 2) to restore to citizenship, పౌరసత్వం పునరుద్ధరించు. –*vi.* 3) to go back to one's own country, స్వదేశమునకు తిరిగివెళ్ళు.

**repatria'tion, (రిప్యాట్రియేషన్)** *n.* restoration to one's country, మరల స్వదేశమునకు చేర్చుట.

**re-pay ', ★ (రిపే)** *vt.* 1) pay back, తిరిగి చెల్లించు. 2) requite, ప్రతిఫల మిచ్చు. 3) to pay back, చెల్లించు. 4) to give back, return, ఇచ్చివేయు, తిరిగి ఇచ్చు. 5) to make return for, పరిహారం కల్పించు. 6) to make return to, పరిహారం తీసుకొను.

**re-pay' ment, (రిపేమెంట్)** *n.* తిరిగి చెల్లించి, వేయుట, లేక చెల్లించినది.

**re-peal, (రిపీల్)** *vt.* 1) cancel, revoke, కొట్టివేయు. 2) to take back; do away with; withdraw, వెనుకకు తీసుకొను. 3) to call back, వెనుకకు పిలిపించు. –*n.* 4) rescission, annulment, cancellation, కొట్టివేయుట. 5) the act of repealing, withdrawal, abolition, ఉపసంహరించుకొనుట, రద్దుచేయుట.

***synonyms*** : abolish, cancel, revoke.
***antonyms*** : enact, establish, invoke.

**re-peat', ★★★ (రిపీట్)** *vt.* 1) do or say again, తిరిగిచేయు, లేక చెప్పు. 2) recite, కథనం చేయు. 3) to do or make again, తిరిగి చేయు. 4) to say again, తిరిగిచెప్పు. 5) to say over, recite, అప్పచెప్పు, కంఠస్థము చేయు. 6) to say after another says, ఒకరు చెప్పిన తరువాత తిరిగి మాట్లాడు. 7) to tell to another or others, ఇతరులకు చెప్పు. –*n.* 8) the action of repeatingl, మరలచేయుట. 9) a thing repeated, తిరిగి చెప్పిన విషయం. 10) (music) a passage to be repeated, పల్లవి. 11) (commerce) a reorder for goods, వస్తువుల కొరకు తిరిగి ఆర్డరు పెట్టు.

**re-peatedly,** ★★ **(రిపీటిడ్లి)** *adv.* again and again, అనేక పర్యాయాలు.

**repeat'er, (రిపీట(ర్))** *n.* 1) a type of gun that can be fired several times without reloading. A lever, bolt, or the like, must be moved after each shot, revolver, బిసను తాకగా మరల మునుపటి గంటలు కొట్టు గడియారం; అనేక గుండ్లు వెంటవెంటనే కాల్చుదగిన తుపాకి. 2) a person who votes more than once in an election, ఎన్నికలో అనేక మార్లు ఓటు వేసిన వ్యక్తి. 3) a student who takes a course again or fails to pass on to the next grade, పరీక్షలో తప్పిన విద్యార్థి. 4) a person who is repeatedly sent to prison or a reformatory, habitual criminal, అనేకమార్లు జైలుకు వెళ్ళిన వ్యక్తి. 5) a device that amplifies voice sounds in telephonic communication, టెలిఫోన్ ధ్వనిని పెంచునట్లు చేయు పరికరం.

**repeating decimal, (రీపీటింగ్ డెసిమల్)** a decimal in which the same figure or series of figures is repeated infinitely. (examples:) *.3333* +, *.2323* +, ఆవర్తన దశాంశం.

**re-pel', (రిపెల్)** *vt.* 1) drive back, మళ్ళగొట్టు, వెనుకకు గొట్టు. 2) resist, oppose, ఎదరించు. 2) to force back, drive back, drive away, వెనుకకు తోసివేయు. 3) to keep off or out, fail to mix with, తొలగించు. 4) to force apart or away by some inherent force, దూరంగా ఉంచు. 5) to be displeasing to, cause disgust in, చిరాకుపుట్టించు, అసంతృప్తిని కలిగించు. 6) to reject, నిరాకరించు.

*synonyms* **:** check, oppose, reject.
*antonyms* **:** attract, conciliate, support.

**re'pel'lent, (రిపెలంట్)** *a.* 1) driving back, repulsive, మళ్ళగొట్టునట్టి. 2) disagreeable or distasteful; unattractive, అంగీకారంకాని. 3) repelling, driving back, వెనుకకు నెట్టు.

**re-pent', (రిపెంట్)** *vi. & vt.* 1) be penitent, regret, చేసినదానికి పశ్చాత్తాపం నొందు, చేసినదానికి బాధపడు. 2) to feel sorry for having done wrong and seek forgiveness, విచారపడు. 3) to feel sorry; regret something done in the past, పాతకాలంలో జరిగిన దానికి విచారించు. 4) to feel sorrow for (wrongdoing) and ask forgiveness, తప్పుచేసినందుకు విచారించి క్షమించమని అడుగు. 5) to feel sorry for; regret, విచారించు. – *a.* 6) (of a plant) growing along the ground, or horizontally beneath the surface, and taking root as it grows, (ఒక మొక్క) నేలబారుగా పెరుగు. 7) (of an animal) creeping, crawling, (జంతువు) ప్రాకు.

**re-pent'ance, (రిపెంటన్స్)** *n.* 1) regret, penitence, పశ్చాత్తాపం, అనుతాపం. 2) sorrow for doing wrong, తప్పుచేసినందుకు విచారం. 3) sorrow, regret, విచారం.

**re-pent'ant (రిపెంటంట్)** *a.* sorrowfull, repenting; feeling regret; sorry for doing wrong, పశ్చాత్తాపంగల. –*n.* పశ్చాత్తాపం పొందువాడు.

**reper-cus'sion, (రీపర్కషన్)** *n.* 1) an indirect influence or reaction from an event, ప్రతిఘాతం, మళ్ల గొట్టుట, ఒక సంఘటన యొక్క పరోక్ష ప్రభావం. 2) a sound flung back, echo, ప్రతిధ్వని. 3) the action of springing back, rebound, recoil, వెనుకకు త్రోసివేయు. 4) the action of driving back, వెనుకకు త్రోసివేయుట. 5) the repetition of a tone or chord, కంఠధ్వని తిరిగివచ్చు. 6) (medicine.) a method of diagnosing pregnancy, ballottement, గర్భం వచ్చినది లేనిది పరిశీలించు ఒక విధానం.

**re-p'ertoire,** ★ **(రెపట్వా)** *n.* the list of plays, operas, parts, or pieces, that a company, an actor, a musician, or a singer is prepared to perform, (సర్కస్ మొ. వాటిలో) ప్రదర్శించువారు, తాము ప్రదర్శింపదలచినవి ముందుగా తెలియ జేయుచు ఇచ్చెడు పట్టిక.

**rep'ertory, (రిపటరి)** *n.* 1) store-house, వస్తువులు ఒక క్రమమున ఏర్పఱచి పెట్టి యుండు స్థలం. 2) any store or stock of things ready for use, ఉపయోగానికి సిద్ధంగా అమర్చిపెట్టిన వస్తువుల శాల.

**rep'-ti'tion,** ★ **(రిపిటిషన్)** *n.* doing or saying again; మరలచేయుట, మరల చెప్పుట. కంఠస్థమైనదానిని చదువుట.

**re-pine', (రిపయిన్)** *vi.* 1) be envious, దుఃఖం చేత కృశించు, చింత కలిగియుండు, అసూయపడు. 2) to be discontented, fret, complain, అతృప్తి కలిగి యుండు.

**re-pin'ingly, (రిపయినింగ్లి)** *adv.* వ్యసనం చేత కృశించుచు, దుఃఖంతో.

**re-place',** ★★★ **(రిప్లేస్)** *vt.* 1) restore to former place, తిరిగి మునుపటి స్థలమందు బెట్టు. 2) put as a substitute, బదులుగా పెట్టు. 3) to fill or take the place of, మరియొక దాని స్థానమును పుచ్చుకొను, స్థానమును నింపు, ఆక్రమించు. 4) to get another in place of, వేరొక స్థలమును పొందు. 5) to put back, put in place again, తిరిగి యథాస్థానంలో ఉంచు.

**re-place'ment,** ★★ **(రిప్లేస్‌మెంట్)** *n.* 1) replacing, యథాస్థానమున బెట్టుట. 2) substitution, మరియొకదానికి బదులుగా పెట్టుట. 3) the act of replacing, వేరొక దాని స్థానంలో ఉంచు. 4) the condition of being replaced, ప్రతిక్షేపం. 5) something or someone that replaces, such as a

person who replaces another of similar training or skill, అట్టిదే శిక్షణ లేక నైపుణ్యం గల వేరొక వ్యక్తి ఒక వ్యక్తి స్థానమున ఉంచుట. 6) (geology) the process by which one mineral replaces another in a crystalline form, ఒక వానిస్థానంలో మరియొకటి.

**re-plant',** (రిప్లాన్ట్) *vt.* 1) plant again, తిరిగి చెట్టు పెట్టు, లేక నాటు, 2) to reinstate, తిరిగి నియమించు. 3) to attach (a severed member of the body) surgically, అనేక అవయవాలను (శస్త్ర చికిత్సతో) కలుపు.

**re-plen'ish,** (రిప్లెనిష్) *vt.* 1) fill again, తిరిగి నింపు, మళల సంపూర్ణం చేయు. 2) fill completely, పూర్తిగా నింపు. 3) to fill again; provide a new supply for, తిరిగి నింపు.

**re-plen'ishment,** (రిప్లెనిష్‌మెంట్) *n.* replenishing, తిరిగి సంపూర్ణం చేయుట, పునఃపూరణం.

**re-plete',** (రిప్లీట్) *a.* 1) filled again, తిరుగ నింపబడిన. 2) full, పూర్తిగా నిండియున్న పరిపూరితమైన. 3) abundantly supplied, filled, సమృద్ధిగా. 4) sated (with food or drink), gorged, ఎక్కువగాతిను, నోట్లో కుక్కుకొను.

**re-ple'-tion,** (రిప్లీషన్) *n.* 1) fullness, సంపూర్ణంగా నిండిన స్థితి, పరిపూరిత్వం. 2) the state of being replete, fullness, పూర్తినిండిన స్థితి. 3) excessive fullness, అతిగా నిండినట్టిది. 4) (medicine) a disease caused by excess of red corpuscles in the blood or an increase in the quantity of blood in the body; plethora, రక్తపిత్తం.

**re-ple'tive,** (రిప్లీటివ్) *a.* the state of being replete, fullness, నింపునట్టి.

**rep'li-ca'tion,** (రెప్లికేషన్) *n.* 1) answer, reply, ప్రత్యుత్తరం. 2) the act or process of reproducing or duplicating, నకళ్లు తయారుచేయుట. 3) an exact copy, reproduction, duplication, సరియైన నకలు. 4) a reply, rejoinder, ప్రత్యుత్తరం, జవాబు. 5) reverberation, echo, ప్రతిధ్వని. 6) a plaintiff's reply to the defendant's plea, వాది ఆరోపణకు ప్రతివాది జవాబు.

**re-ply,** ★★★ (రిప్లై) *vi.* 1) answer, ప్రత్యుత్తర మిచ్చు. 2) to answer by words or action, answer, respond, చర్యలచే లేక మాటలచే జవాబు ఇచ్చు. 3) (law) (of a plaintiff) to answer a defendant's plea, వాది ప్రశ్నలకు ప్రతివాది జవాబిచ్చుట. –*vt.* 4) return for an answer, ప్రత్యుత్తరంగా చెప్పు. –*n.* 5) the act of replying, response, ఉత్తరం, ప్రతివచనం. 6) something replied, answer, జవాబివ్వబడినట్టిది.

**re'pone',** (రిపోన్) *vt.* to replace, reply, మునుపటి స్థలమందు మరలపెట్టు, ప్రత్యుత్తరమిచ్చు.

**re'ponse,** (రిపాన్స్) Silvous plait, or R. S.V.P. (Fr) = reply if you please, an answer will oblige, దయచేసి జవాబు ఇవ్వండి.

**re-port',** ★★★ (రిపోర్ట్) *vt.* 1) relate, తెలియజేయు, ఎరుకచేయు, చెప్పు, కథనం చేయు. 2) to make a report of; announce or state, నివేదిక ఇచ్చు. 3) to give or bring an account of, state officially, అధికారికంగా వివరాలను తెలుపు. 4) to take down in writing, write an account of, వ్రాతపూర్వకంగా నమోదు చేసుకొను. 5) to repeat (what one has heard or seen), bring back an account of, describe, tell, విన్నదిలేక చూచినదానిని, చూచినదానిని తిరిగిచెప్పు. 6) to present (oneself), సమర్పించు. 7) to announce as a wrongdoer; denounce, తప్పు చేసినవానిగా తెలుపు, నివేదించు. 8) it is r-ed = అట్లు వదంతిగా ఉన్నది.– *vi.* 9) to make a report, give an account of something, వివరాలు తెలుపు. 10) to act as a reporter, నివేదకునిగా పనిచేయు. 11) to relate, tell, తెలుపుటకు సంబంధించిన. 12) to present oneself, appear, సుముఖంలో ఉండు. –*n.* 13) statement, account, వృత్తాంతం, సమాచారం. 14) rumour, వదంతి. 15) sound, ధ్వని, శబ్దం. 16) an account of something seen, heard, read, done, or considered, చూచినదాని వృత్తాంతం. 17) anything formally or officially expressed, generally in writing, పద్ధతి ప్రకారం, అధికారికంగా వ్రాతపూర్వకంగా చెప్పబడినది. 18) the sound of a shot or an explosion, తుపాకి గుండు పేలిన ధ్వని. 19) common talk, rumor, సాధారణ మాటలు, వదంతి. 20) reputation, కీర్తి.

**re-port'er,** ★ (రిపోటర్) *n.* 1) a person who reports, సమాచారం చెప్పువాడు. 2) a person who gathers news for a newspaper, magazine, or radio or television station, వార్తా నివేదకుడు, విలేఖరి. 3) a person who takes down reports of law cases, చట్టపరమైన వ్యాజ్యములను నివేదికలు నమోదుచేయువాడు.

**re-pos'al,** (రిపోజల్) *n.* the act of reposing, ఉంచుట.

**repose',** (రిపోజ్) *vt.* 1) place, put, set, ఉంచు, పెట్టు. 2) to lay to rest, విశ్రాంతి యిచ్చు, నెమ్మదిపరచు. 3) to refresh by rest, విశ్రాంతిలో నూతన ఉత్సాహం పొందు. –*vi.* 3) lie at rest, ఉండు, పడియుండు. 4) sleep, పండుకొను. 5) to depend, rely (on), చింత లేకుండు, నమ్మియుండు. 6) to lie in a grave, సమాధిలో పడి ఉండు. 7) to rest from work or toil; take a rest, శ్రమ నుంచి పని నుంచి విశ్రాంతి పొందు. 8) to be supported, బలపరచదగిన. –*n.* 9) lying at rest, పండుకొనియుండుట, శయనం. 10) sleep or rest, నిద్ర, విశ్రాంతి. 11) quiet, నెమ్మది. 12) quietness, ease, ప్రశాంతత, సుఖం. 13) peace, calmness, శాంతి, ప్రశాంతత. 14) a restful quality, విశ్రాంతి.

***synonyms*** **:** calm, ease, respite.

***antonyms*** **:** activity, smartness, strain.

**re-pos'it, (రిపోజిట్)** 1) *vi.* to lay up, store, పదిలంగా దాచిపెట్టు, నిల్వఉంచు. 2) to put back, యథాస్థానంలో ఉంచు.

**reposi'tion, (రిపోజిషన్)** *n.* 1) the act of depositing, జాగ్రత్తగా పెట్టుట. 2) restoration to office or possession, పదవికి లేక ఆస్తుల పునరుద్ధరణ.

**re'pos'itory, (రిపాజిటరి)** *n.* 1) store house, వస్తువులు పదిలంగా నుంచు స్థలం. 2) a place or container where things are stored or kept, వస్తువులు దాచే స్థలం. 3) a person to whom something is confided or entrusted, ఒక విషయం అప్పగింపబడిన వ్యక్తి.

**re-pot', (రిపాట్)** 1) *vt.* to shift plants from pot to pot, మొక్కలను ఒక కుండ నుండి మరియొక కుండకు మార్చు. 2) to replace in pots, కుండలలో మార్చు.

**re-pou'sse, (రిపౌస్)** *a.* 1) raised in relief by hammering on the reverse side, పైకి ఉబ్బెత్తుగా ఉన్న. 2) ornamented or made in this manner, ఉబ్బెత్తుగా అలంకారం కూర్చిన లేక ఈ విధానంలో తయారుచేసిన.

**rep're hend', (రిప్రహెన్డ్)** *vt.* censure, blame; to reprove or blame; rebuke, గద్దించు, కోపగించు.

**rep're-hen'sible, (రిప్రహెన్సిబల్)** *a.* blamable, deserving reproof, blame, or rebuke, నింద్యమైన.

**rep're hen'sion, (రిప్రహెన్షన్)** *n.* reprimand, censure, reproof, rebuke, or blame, కోపగించి బుద్ధి చెప్పుట.

**rep're-hen'sive, rep're-hen'sory, (రిప్రహెన్సివ్, రిప్రహెన్సరి)** *a.* containing reprehension, reproving, కోపించి బుద్ధిచెప్పు.

**rep're-sent', ★★★ (రిప్రజంట్)** 1) *vt.* set forth, state, తెలియజేయు, చెప్పు, వర్ణించు. 2) portray, చిత్రం వ్రాయు. 3) personate, (నాటకమందు ఒక) వేషం వేయు. 4) serve as a sign typify, to stand for; be a sign or symbol of, చిహ్నం లేక సూచకంగా నుండు. 5) to express by signs or symbols, సంజ్ఞలతో గుర్తులతో వ్యక్తీకరించు. 6) to act in place of, speak and act for, ఒకరికి బదులుగా వ్యవహరించు. 7) to act the part of, ఒకరి పాత్రను నటించు. 8) to be a type of, be an example of, ఉదాహరణగా ఉండు. 9) to be the equivalent of, correspond to, సమానమైనది అగు. 10) to describe, set forth, వర్ణించు, ఏర్పరచు. 11) to bring before the mind; make one think of, మనసులోనికి ఆలోచనకు తెచ్చు.

**rep'resen-ta'tion, ★★ (రిప్రజంటేషన్)** *n.* 1) statement, తెలియజేయుట, వర్ణనం, చెప్పబడినది. 2) show, కనబరచుట, చూపుట. 3) likeness, బదులుగా నుండుట, ప్రతిమ, పోలిక. 4) the act of representing, నాటకమాడుట, ప్రాతినిధ్యం వహించు. 5) the condition or fact of being represented, ప్రాతినిధ్యం. 6) representatives considered as a group, ప్రతినిధులు. 7) a likeness, picture, or model, పోలిక, బొమ్మనమునా. 8) the performance of a play, presentation, నాటకమును సమర్పించుట. 9) the process or faculty of forming mental images or ideas, మనోచిత్రమును సమర్పించుట. 10) an account, statement, వృత్తాంతం, ప్రకటన. 11) a protest, complaint, నిరసన, ఫిర్యాదు.

**rep're-sent'ative, ★★★ (రిప్రజెన్టేటివ్)** *a.* 1) having its citizens represented by chosen persons, పోలునట్టి. 2) representing, ప్రతినిధి వంటి వానివలె వ్యవహరించు. 3) –*n.* substitute, ఒకనికి బదులుగా నున్నవాడు. 4) a person appointed or elected to act or speak for others, ఇతరుల తరుపున వ్యవహరించుటకు మాట్లాడుటకు నియమింపబడిన లేక ఎన్నుకొనబడిన వ్యక్తి. 5) an example; type, ఉదాహరణ.

**re-press', (రిప్రెస్)** *vt.* 1) quell, keep back, అణగగొట్టు, అణచు. 2) to prevent from acting, check, నటించకుండా అడ్డుకొను, అడ్డుపెట్టు. 3) to keep down; put down; suppress, అణచివేయు.

**re-pres'sion, (రిప్రెషన్)** *n.* 1) check, restraint, the act of repressing; అణచుట, అణచివేయు.

**re-press'ive, (రిప్రెసివ్)** *a.* tending to repress, having power to repress, అణచునట్టి.

**re'prieve', (రిప్రీవ్)** *vt.* 1) to delay the punishment of (a person), especially the execution of (a person condemned to death), విధింపబడిన శిక్షను కొద్ది కాలం వరకు నిలిపివేయు. 2) to give relief from any evil or trouble, చెడునుంచి, బాధల నుంచి విముక్తి కలిగించు. 3) –*n.* a delay in carrying out a punishment, especially of the death penalty, శిక్షను నిలుపుచేయుట. 4) the order giving authority for such delay, మరణశిక్షను కొంతకాలం నిలుపవలసినదిగా తెలుపు అధికార పత్రిక. 5) temporary relief from any evil or trouble, చెడు లేక బాధనుంచి తాత్కాలిక విముక్తి.

**rep'rimand, (రెప్రిమాండ్)** *vt.* 1) reprove, chide, censure, చీవాట్లుపెట్టు, గద్దించు. 2) –*n.* reproof, a severe or formal reproof, గద్దింపు, చీవాట్లు.

**re'print, (రీప్రింట్)** 1) *vt.* to print again, print a new impression of, తిరిగి యిచ్చివేయు. 2) –*n.* the act or process of reprinting; new impression of a printed work without alteration, రెండవసారి యిచ్చు, పునర్ముద్రణం. 3) anything reprinted, such as a book or article, రెండవసారి ముద్రింపబడినది.

**re-pris'al, (రిప్రయిజల్)** *n.* 1) the seizure or taking of anything from an enemy by way of retaliation, or anything so taken, పగతీర్చుకొనుటకు శత్రువుల వద్దనుండి ఏదేని తీసికొనుట. తీసికొనబడినది, 2) any act done in retaliation, ప్రత్యుప కారం.

**re-prise',** **(రిప్రైజ్)** *vt.* 1) to perform or present a reprise of, repeat, తిరిగి తీసికొను, ప్రతీకారంచేయు. 2) – *vt.* to act in reprisal, pay back in kind, retaliate, ప్రతీకారంచేయు. 3) –*n.* a renewal or resumption of an action; repetition, ఒకచర్యను రెండవసారి చేయుట.

**re-proach,** **(రిప్రోచ్)** 1) *vt.* rebuke, condemn, to blame or censure, upbraid, నిందించు, దూషించు, తిట్టు. 2) to disgrace; shame, అవమానించు. 3)–*n.* censure, దూషణ, నింద, తిట్టు. 4) dishonour, blame or censure, అపవాదం. 5) a cause of blame or disgrace, అవమానపరచి, నిందమోపిన కారణం. 6) an object of blame, censure, or disapproval, నిందమోపుటకు, గర్హించుటకు కారణం. 7) words of blame, expression of blame, censure, or disapproval, నిందాపూర్వక మాటలు.

**re-proach'able,** **(రిప్రోచబల్)** *a.* censurable, blame or censure, నిందార్హమైన, తిట్టదగిన, తప్పిదమైన.

**re-proach'ful',** **(రిప్రోచ్‌ఫుల్)** *a.*1) abusive, దూషణయైన, నిందించెడు. 2) dishonourable, full of reproach; expressing reproach, నింద్యమైన, అపఖ్యాతికరమైన. 3) disgraceful, అవమానకరమైన. 4) blameworthy, నిందింపదగిన.

**re-proach'less,** **(రిప్రోచ్‌లెస్)** *a.* not containing any sort of blame or mistake, నిష్కళంకమైన.

**rep-robate,** **(రిప్రొబేట్)** 1) *vt.* disapprove strongly, దూషించు, నిందించు, తప్పిదం నెంచు, గర్హించు. 2) to disapprove, condemn, censure; to reject, refuse, అంగీకరించకపోవు. 3) (theology) to exclude from the number of elect or from salvation, predestine to eternal punishment, ముక్తి పొందుట నుంచి మినహాయించు. 4)–*a.* depraved, very wicked, unprincipled, చెడిపోయిన, దుర్మార్గము నందు పడిపోయిన. 5) condemned as worthless or inferior, నీచునిగా, పనికిరానివానిగా నిందించు. 6) –*n.* a very wicked or unprincipled person; scoundrel, దుర్మార్గుడు, దుష్టుడు.

**rep'ro-ba'tion,** **(రిప్రొబేషన్)** *n.*1) strong disapproval, నిందించుట, అసహ్యించుట, తప్పిదంగా ఎంచుట. 2) depravity, దుష్టత్వం.

**re'pro-duce,** ★★ **(రిప్రొడ్యూస్)** 1) *vt.* to produce again, మరల కలుగజేయు, పునరుత్పత్తిచేయు. 2) to produce (offspring), (బిడ్డలను) కను. 3) to make a copy of, నకలు ప్రతి తయారుచేయు. 4) –*vi.* to produce offspring, బిడ్డలను కను. 5) to be reproduced, make a copy, take copying, పునరుత్పత్తి చేయు.

**re'pro-duc'tion,** ★★ **(రిప్రొడక్షన్)** *n.*1) a reproducing or being reproduced, తిరిగిచేయుట, పునరుత్పత్తి. 2) a copy, పునరుత్పత్తి జరుపుట, నకలు. 3) the process by which animals and plants produce individuals like themselves, వృక్షములు, జంతువులు తమ సంతానాభివృద్ధి చేయు విధానం.

**re'pro-duc'tive,** **(రిప్రొడక్టివ్)** *a.*1) yielding a return, ప్రత్యుత్పత్తికరమైన, ప్రతి ఫలముల ని(తె) చ్చెడు. 2) that reproduces, ప్రతిఫలము నిచ్చెడి. 3) for or concerned with reproduction, పునరుత్పత్తికి సంబంధించిన.

**re-proof',** **(రిప్రూఫ్)** *n.* censure, words of blame or disapproval, blame, rebuke, గద్దింపు, కోపగింపు, చీవాట్లు.

**re'prov'able,** **(రిప్రూవబుల్)** *a.* censurable, blameworthy, deserving reproof, తప్పిదమైన, నింద్యమైన.

**re-prove',** **(రిప్రూవ్)** 1) *vt.* scold, censure, గద్దించు, కోపపడు. 2) to show disapproval of, find fault with, blame, scold, అనంగీకారం ప్రదర్శించు లోపములు వెదుకు, నిందించు.

***synonyms*** **:** abuse, blame, chide.
***antonyms*** **:** extol, praise, recommend.

**rep'tant,** **(రెప్టాంట్)** *a.* 1) crawling, ప్రాకెడు. 2) (of a plant) growing along the ground, or horizontally beneath the surface, and taking root as it grows, నేలపై ప్రాకెడి లేక ఉపరితలం కంటె క్రింద వ్యాపించు వేళ్లుగల. 3) (of an animal) creeping; crawling, నేలపై ప్రాకు, నేలపై దేకెడి.

**rep'tile,** ★ **(రెప్టయిల్)** *a.* 1) crawling on the belly, ప్రాకెడు. 2)–*n.* any one of a class of cold-blooded animals with a backbone which breathe by means of lungs and usually have skin covered with horny plates or scales. Reptiles creep or crawl. Snakes, turtles, lizards, alligators, and crocodiles are reptiles, ప్రాకెడు జంతువు, సర్పీసృపం, పాము మొ. 3) any creeping or crawling animal, ప్రాకేనేలపై జరిగే జంతువు. 4) an amphibian, ఉభయచరం. 5) a low, mean, despicable person, నీచ హీన దౌర్భాగ్య వ్యక్తి. 6)– *a.* of or like a reptile, crawling, creeping, సరీ సృపం వంటి. 7) low, mean, venal, హీన, నీచ, అమ్ముడుపోయే.

**re-pub'lic,** ★★★ **(రిపబ్లిక్)** *n.* 1) a commonwealth, ప్రజా ప్రభుత్వం గల దేశం. 2) a nation or state in which the citizens elect representatives to manage the government, which is usually headed by a president rather than a monarch, గణతంత్ర రాజ్యం. 3) the form of government existing in such a state, గణతంత్ర ప్రభుత్వం. 4) any body of persons or things, వ్యక్తుల, వస్తువుల సమాఖ్య.

**re-pub'lican,** ★ **(రిపబ్లికన్)** *a.* 1) of a republic, like that of a republic, ప్రజాప్రభుత్వ సం.2) favoring a republic,గణతంత్రమును బలపరచు.3) (of birds) living in communities, సమూహాలుగా బ్రతుకు (పక్షుల). 4) –*n.* a person who favors a republic, ప్రజాప్రభుత్వవాది.

**re-pub-licanism, (రిపబ్లికనిజ్మ్)** *n.*1) republican government, ప్రజాప్రభుత్వ ధర్మం. 2) republican principles, adherence to republican principles, గణతంత్ర నియమాలు, గణ తంత్ర నియమాలకు లోబడి ఉండు.

**re-pub'li-cation, (రిపబ్లికేషన్)** *n.* 1) publication anew,మరల ప్రచురించుట, తిరిగి ప్రచురింపబడిన గ్రంథం, మరల అచ్చువేసినది, 2) a book or the like published again, పునః ప్రచురించబడినట్టి పుస్తకంవంటివి.

**re-pub'lish, (రిపబ్లిష్)** *vt.* published or printed again, తిరుగ ప్రచురించు.

**repu-diate, (రిప్యుడియేట్)** *vt.* disown, నాది కాదను.

*synonyms* **:** abandon, deny, retract.
*antonyms* **:** admit, affirm, own up.

**re'pu'di-ation, (రిప్యూడియేషన్)** *n.* the act of repudiating, or fact or condition of being repudiated, నిరాకరణం, తనది కాదనుట.

**repugn, (రిపగ్న్)** 1) *vt.*to fight against, to oppose, కలహించు, ఎదిరించు, నిరోధించు.2) disagreeable or offensive, distasteful, అంగీకారంకాని లేక రుచించని. 3) objecting, averse, opposed, విరోధమైన, నిరోధించెడు. 4) inconsistent, contrary (to), పరస్పర విరుద్ధ, వ్యతిరేకంగా.

**re'pug'nance, re'pug'nancy, (రిపగ్నన్స్, రిపగ్నన్సీ)** 1) *n.* aversion, dislike, అనిచ్ఛ, అనిష్టం, అసహ్యం, విరోధం, ప్రతికూలత. 2) a strong dislike, distaste, or aversion, తీవ్రఅప్రీతికరమైన. 3) a contradiction; inconsistency, వ్యతిరేకత, పరస్పర విరుద్ధమైన.

**re-pug'nant, (రిపగ్నంట్)** 1) *a.* adverse, వ్యతిరేకమైన. 2) hostile, సమ్మతంలేని, ఇష్టంలేని. 3) offensive, అసహ్యమైన. 4) disagreeable or offensive, distasteful, అరుచికరమైన, అనంగీకారమైన. 5) objecting, అడ్డుచెప్పు. 6) averse, opposed, పరస్పర విరుద్ధ. 7) contrary (to), వ్యతిరేకమైన. 8) inconsistent, పరస్పర విరుద్ధ.

*synonyms* **:** disgusting, inimical.
*antonyms* **:** acceptable, consistent, pleasant.

**repulse, (రిపల్స్)** *n.* 1)driving back,వెనుకకుగొట్టుట. 2) rejection, denial, నిరాకరణం. 3) defeating, ఓడించుట. 4) the action of driving back or condition of being driven back, మళ్లగొట్టబడుట, అపజయం. 5) refusal or rejection, నిరాకరణ లేక ఒప్పుకొనకపోవుట. 6) –*vt.* drive back, మళ్ళ గొట్టు. 7) defeat, ఓడగొట్టు. 8) reject, నిరాకరించు. 9) to drive back, repel, వెనుకకు పంపు, త్రిప్పివేయు. 10) to refuse to accept, reject, అంగీకరించపోవు, నిరాకరించు.

*synonyms* **:** check, defeat, throw off,
*antonyms* **:** attract, please.

**re'pul'sion, (రిపల్షన్)** 1) *n.* disgust,వికర్షణం వెనుకకు కొట్టుట, అసహ్యం, అనిష్టం. 2) rejection, నిరాకరణం. 3) failure, defeat, అపజయం. 4) strong dislike or aversion, తీవ్ర అసహ్యం. 5) the action of repelling or condition of being repelled; repulse, వ్యతిరేకత, తీవ్రవ్యతిరేకం. 6) (physics) the tendency of particles or forces to increase their distance from one another, కణాలు లేక శక్తులు ఒకదాని నుంచి మరొకటి దూరంగాపోవు స్వభావం.

**re-pul'sive, (రిపల్సివ్)** 1) *a.*offensive,వెనుకకుగొట్టెడు, అసహ్యమైన, అప్రియమైన, అసంతోషకరమైన. 2) causing disgust, strong dislike, or aversion, అరుచి కలిగించు. 3) tending to drive back or repel, వెనుకకు తిరుగగొట్టు, వికర్షించు. 4) (Physics.) of the nature of or characterized by repulsion, వికర్షణ వలన కలుగు సహజధర్మం.

**rep'utable, (రిప్యూటబుల్)** *a.* 1) having good repute, honourable, కీర్తిగల, మెచ్చదగిన.2) having a good reputation; well thought of, in good repute, respectable, మంచికీర్తిగల. 3) (of words) having acceptable usage, అంగీకృతమైన ఉపయోగముల (మాటలు).

**rep'-uta'tion,** ★★★ **(రెప్యుటేషన్)** 1)*n.* good name, fame, పేరు, వాడుక, జనాభిప్రాయం, మంచిపేరు, కీర్తి. 2) what people think and say the character of a person or thing is, character in the opinion of others, name, repute, ఒక వ్యక్తి లేక వస్తువును గురించి జనులు చెప్పుకొను విషయం, ఇతరుల దృష్టిలో ఒకని శీలం పేరు, కీర్తి. 3) a good name, good reputation, మంచి పేరు ప్రతిష్టలు. 4) fame, ప్రసిద్ధి.

**re-pute', (రెప్యూట్)** 1) *vt.* think, reckon, ఎంచు, తలచు. 2) to suppose to be; consider; suppose, విచారించు. 3) –*n.* reputation (good or bad), జనాభిప్రాయం, ప్రసిద్ధి. 4) good character, reputation, కీర్తి, పేరు. 5) good reputation; credit, ప్రసిద్ధి.

*synonyms* **:** credit, distinction, honour.
*antonyms* **:** discredit, dishonour, infamy.

**re'quest',** ★★★ **(రిక్వెస్ట్)** *n.* 1) prayer, మనవి, ప్రార్థన. 2) desire, కోరిక. 3) the act of asking, అడుగుట. 4) what is asked for, కోరబడినది. 5) the condition of being asked for or sought after, అడుగబడినది, ప్రార్థన, వినతి. 6) –*vt.* ask, beseech,

అడుగు, ప్రార్థించు, వేడుకొను, కోరు. 7) to ask for, ask as a favor; (వస్తువును) ఆపేక్షించు, కోరు, అడుగు, to ask, కోరు.

**req'uiem, (రెక్వీయం)** 1) *a.* a hymn or mass sung for the rest of the soul of the dead, చనిపోయినవారి ఆత్మశాంతికై పాడెడు పాట. 2) a Mass for the dead; musical church service for the dead, చనిపోయినవారి స్మృతి గీతం. 3) the music for it, స్మృతిగీత సంగీతం. 4) any musical service or hymn for the dead, చనిపోయినవారి కొరకు చేసే సంగీత ప్రార్థన.

**re-quire', ★★★ (రిక్వైర్)** 1) *vt.* request ask, కోరు, అపేక్షించు, అడుగు. 2) to have need for, need, want, అవసరం అగు, కోరు. 3) to demand, order, command, అర్థించు, ఆజ్ఞయిచ్చు. 4) to put under an obligation or necessity, అవసరం లేక బద్ధునిగా చేయు. 5) to ask for, seek, అర్థించు. 6) –*vi.* need, want, కావలసియుండు. 7) to make necessary, అవసరమగునట్లు చేయు.

**re-quire'ment, ★★★ (రిక్వైర్‌మెంట్)** 1) *n.* asking, కోరుట, అడుగుట. 2) need, అగత్యం, (అవసరం) కలిగియుండుట. 3) something needed or necessary, want, కావలసినది. 4) a need, thing needed, అవసరం, అవసరవస్తువు. 5) a demand; thing demanded, తప్పక, ఆవశ్యంగా కోరినది.

**req'uisite, (రిక్విజిట్)** 1) *a.* necessary, కావలసిన, ఆవశ్యకమైన, అవసరమైన. 2) required by circumstances, needed, necessary, essential, indispensable, పరిస్థితులవల్ల అవసరమైన. 3) –*n.* needful, a thing needed, requirement, కావలసినది, ఆవశ్యకమైనది.

***synonyms*** **:** essential, imperative, obligatory.
***antonyms*** **:** inessential, unrequired.

**req'ui-sition, (రిక్విజిషన్)** 1) *n.* requiring, కోరుట, అడుగుట. 2) demand, అధికారంతో అడుగుట. 3) the act of requiring, కోరుట, అవసరమగుట. 4) a demand made, especially a formal written demand, అవసరమని కోరుట, వ్రాతమూలకంగా అడుగుట. 5) the condition of being required for use or called into service, సేవార్థం కోరుట. 6) an essential condition; requirement, ఆవశ్యక పరిస్థితి, ఆవశ్యకత.

**re-quit'al, (రిక్వయిటల్)** 1) *n.* recompense, reward, repayment, payment; return, ప్రతీకారం, బదులుగా చేయబడినది, చెల్లు. 2) the act of requiting, ప్రతిగా ఇవ్వవలసినట్టిది.

**re-quite', (రిక్వయిట్)** 1) *vt.* repay, compensate, to pay back; make return for, ప్రతీకారం చేయు, బదులుగా చేయు, చెల్లుగాఇచ్చు. 2) to make return to, reward, తిరిగి ఇచ్చు. 3) to make retaliation for, ప్రతీకారంచేయు. 4) avenge, పగతీర్చుకొను.

**rerail, (రిరెయిల్)** *vt.* to replace on the rails, మరల రైలు కమ్మీల పైనిపెట్టు.

**rere'-brace, (రిరెబ్రేస్)** *n.* an armour of the upper arm from the shoulder to the elbow, బాహుకవచం.

**rere'mouse, (రిరిమౌస్)** *n.* a bat, గబ్బిలం.

**rere'-supper, (రిరిసపర్)** *n.* a late supper, ఆలస్యంగా చేసిన భోజనం.

**re-sale', (రీసేల్)** 1) *n.* the act or practice of selling again, తిరుగ విక్రయించుట. 2) the act or practice of selling at retail, చిల్లరగా విక్రయించుట.

**re-scind', (రిసిండ్)** 1) *vt.* repeal, annul, reverse, as to rescind a law or judgement, కొట్టివేయుట, రద్దుపరచు. 2) to deprive of force, repeal, cancel, శక్తి లేకుండాచేయు బలగములు లేకుండా చేయు.

**re-scis'sion, (రిసిషన్)** *n.* annulment, the act of rescinding, కొట్టివేయుట, రద్దుపరచుట.

**re-scis'sory, (రిసిసరీ)** *a.* rescinding, కొట్టివేయునట్టి, మాజీచేసెడు.

**rescript, (రిస్క్రిప్ట్)** 1) *n.* a written answer to a question or petition, ప్రశ్నకు వ్రాతపూర్వక జవాబు. 2) an official announcement, edict, decree, అధికారిక ప్రకటన. 3) the act or process of rewriting, మరల వ్రాయుట.

**res'cue, ★★ (రెస్క్యూ)** 1) *vt.* 1) save, వదలించు, విడిపించు, హాని మొ. వానినుండి తప్పించు. 2) to save from danger, ప్రమాదం నుండి రక్షించు. 3) capture, or harm; free, deliver, లోగొను, బందీచేయు. 4) to take (property) from legal custody, చట్టబద్ధ నిర్బంధం నుంచి ఆస్తిని స్వీకరించు. 5) – *n.* deliverance, వదలించుట, విడిపించుట, నిర్బంధం, (హాని), మొ. వాని నుండి తప్పించుట, రక్షణం. 6) the act or fact of saving or freeing from danger, capture, or harm, రక్షించుట, ఆపద నుంచి కాపాడుట. 7) (law) the forcible or unlawful taking of a person or thing from the care of the law, చట్టసంరక్షణ నుంచి బలవంతంగా, చట్ట విరుద్ధంగా వ్యక్తిని తీసుకొనిపోవు.

***synonyms*** **:** deliver, liberate, redeem.
***antonyms*** **:** capture, entangle.

**research', ★★★ (రిసాచ్)** 1) *n.* inquiry, scrutiny, పరిశోధన, విమర్శన, వెదుకుట. 2) hunting for facts or truth about a subject, inquiry, investigation, వాస్తవాల కొరకు అన్వేషించు. 3) organized scientific investigation to solve problems, test hypotheses, or develop or invent new products, శాస్త్రీయంగా విషయమును పరిశోధించి సమస్యల పరిష్కారం కనుగొనుట. 4) –*vi.* search with care,

బాగుగా వెదకు,పరిశోధించు. 5) to make researches, do research, పరిశోధనలు చేయు. 6) –*vt.* to search into, investigate carefully, అన్వేషించు.

**re-sell'**, **(రీసెల్)** *vt.* sell again on retail, కొని తిరిగి అమ్ము, మారు అమ్ము.

**re'sem'blance**, ★ **(రిజంబ్లెన్స్)** 1) *n.* likeness, పోలిక పోలియుండుట. 2) an image, a likeness, పోలినది. 3) likeness, similar appearance, ఆకారంలో పోలిక. 4) appearance, ఆకారం. 5) a copy, నకలు. 6) image, ప్రతిబింబం.

**resem'ble**, ★★ **(రిజెంబల్)** 1) *vt.* to be like, పోలు. 2) be similar to, పోలిక కలిగియుండు. 3) have likeness to inform, figure, or qualities, పోల్చు, పోలికచూపు. 3) to liken, పోలు. 4) compare. [F. re+tsimbler, to seem, fr. semilis, like], పోల్చు.

**re-sent'**, **(రిజంట్)** *vt.* & *vi.* 1) be angry at, కోపించు, అవమానంగా తలచు. 2) to feel injured and angry at, feel indignation at, గాయపడి కోపం తెచ్చుకొను. 3) to show such feeling by action or speech, గాయపడిన భావాలను, మాటలు చర్యలలో చూపు.

***synonyms*** **:** dislike, grudge, object to.
***antonyms*** **:** accept, complywith, like

**re-sent-ful**, **(రిజంట్‌ఫుల్)** 1) *a.* irritable, సులభంగా కోపం గలిగెడు, రోషంగల. 2) feeling resentment, injured and angry, గాయపడినట్లు బాధపడు. 3) showing resentment, రోషమును ప్రదర్శించు.

**re-sent'ment**, **(రిజంట్‌మెంట్)** 1) *n.* displeasure, కోపం, దోషం, ఆగ్రహం. 2) the feeling that one has at being injured or insulted, indignation, అవమానపరచినట్లు, గాయపడినట్లుగా కలిగిన భావాలు. 3) the act of showing this feeling by action or speech, మాటలు చర్యల ద్వారా అవమానమును గాయపడినట్లుగాను ప్రదర్శించు.

**res-er-vation**, ★★ **(రిజర్వేషన్)** 1) *n.* keeping back, వెనుకకు పెట్టి ఉంచుట, దాచిపెట్టుట. 2) concealment, రహస్యంగా పెట్టుట. 3) a limiting condition, దాచుట. 4) land set aside for a special purpose, ఒక ప్రత్యేక కారణమునకై విడిగా పెట్టిన భూమి. 5) an arrangement to keep a thing for a person; securing of accommodations in advance, ప్రత్యేకంగా ఏర్పరచిన వసతి. 6) something reserved, ప్రత్యేకంగా ఉంచినట్టిది.

**re-serv'atory**, **(రిజర్వేటరీ)** *n.* a place or building where certain kinds of things are kept separate for special purposes, పదార్థాలు సంగ్రహించి పెట్టు స్థలం.

**re'serve'**, ★★ **(రిజర్వ్)** 1) *vt.* to keep back; hold back for the present, keep in store for fu- ture use, దాచిపెట్టు, ఎత్తిపెట్టు, భవిష్యదుపయోగమునకుంచు. 2) except, వినాయింపు. 3) to set apart, విడదీయు. 4) to save for use later, తరువాత ఉపయోగమునకై తీసిపెట్టు. 5) to set aside for the use of a particular person or persons, ఒక ప్రత్యేక వ్యక్తి ఉపయోగమునకై విడిగా ఉంచు. 6) –*n.* reserving, వెనుకకు పెట్టుట. 7) anything kept back for future use, store, దాచి పెట్టినది. 8) a store, వినాయింపు. 9) exception, అల్ప భాషణం, మాటలయందు ధారాళం లేమి. 10) restraint in words, అల్ప భాషణము, మాటలయందు ధారాళం లేమి. 11) reticence, మనసులో నుంచుకొనుట. 12) modesty, లజ్జ, బిడియం. 13) the actual cash in a bank or assets that can be turned into cash quickly, బ్యాంకులో ధన రూపంలో వెంటనే మార్చుకొనుటకు వీలైన డబ్బు లేక ఇతర ఆస్తులు. 14) a body of soldiers, sailors, ships, aircraft, or other military or police forces, kept ready to help the main force in battle, యుద్ధంలో ఉన్న ప్రధాన సేవకు సహాయం కోసం ఏర్పరచిన ఉపబలములు. 15) public land set apart for a special purpose; ప్రత్యేక ఉపయోగముల కోసం కేటాయించిన ప్రత్యేక భూమి. వేరుగా ఉంచు, the act of keeping back or holding back, reservation. 16) the act of keeping back orholding back, reservation, వేరుగా ఉంచు. 17) the fact or condition of being kept, set apart, or saved for use later, ప్రత్యేకంగా ఉంచుట. 18) the act of keeping one's thoughts, feelings, and affairs to oneself, self-restraint in action or speech, భావాలు, అభిప్రాయములు వేరుగా ఉంచుట. 19) a silent manner that keeps people from making friends easily, స్నేహితులుగా మారకుండా చుట్టుపట్ల వారిని దూరంగా ఉంచు పద్ధతి, అంతర్ముఖుడగుట. 20) an avoidance of excess, fads, or the like, in literary or artistic work, సాహిత్య కళారూపాలలో కొన్నింటిని మినహాయించుట.

**re-served'**, **(రిజర్వ్‌డ్)** 1) *a.* reticent, ధారాళంగా మాటలాడని. 2) modest, సిగ్గుగల. 3) unsociable, కలుపుగోలుతనంలేని. 4) kept in reserve; kept by special arrangement, ప్రత్యేకించియుంచబడిన. 5) set apart, విడిగా ఉంచిన. 6) having or showing self-restraint, ఆత్మనిగ్రహంగల. 7) disposed to keep to oneself, తనకుతానే ఏకాగ్రతగా ఉండే.

**res'er-voir**, ★ **(రిజర్వాయ(ర్))** *n.* 1) a place of storage, ఒక పదార్థం సంగ్రహించి పెట్టిన స్థలం. 2) a place where water is collected and stored for use, especially an artificial basin created by the damming of a river, an artificial pond, జలాశయం, జలాధారం. 3) anything to hold a liquid, నీటిని నిల్వ చేయునది. 4) a place where anything is collected and stored, దేనినైనను నిలువ చేయు స్థలం. 5) a great supply, చాలా ఎక్కువ. 6) a part of an animal or plant in which some fluid or secretion is collected or retained,

ద్రవం లేక స్రావాలలో కొంత నిలవ ఉంచిన, జంతు, వృక్ష పదార్థములలో భాగం తెలియని రూపం. 7) an organism that carries a disease germ or virus to which it is immune, రోగక్రిములు లేక విషక్రిములు శరీర భాగమునకు చేరవేయు పదార్థములు.

**re-side',** **(రిసైడ్)** 1) *vi.* dwell, నివసించు, కాపురముండు. 2) to live (in or at a place) for a long time, చాలాకాలం ఒక చోట నివసించు. 3) dwell; to be (in), exist (in), ఉండు.

**res'idence, res'idency,** ★ **(రెజిడన్స్, రెజిడన్సీ)** 1) *n.* residing, నివసించుట. 2) a house or home; place where a person lives; abode, a dwelling, habitation, home, నివాసం, కాపురముండు స్థలం, ఇల్లు. 3) an official sent to live in a foreign land to represent his country, ఒక రాజ్యమందు వేరొకరాజ్యపు ఉద్యోగి యుండు స్థలం. 4) the act or fact of residing, living, dwelling, నివసించుట. 5) the period of residing in a place, నివసించు కాలం. 6) the fact of living or staying regularly at or in some place for the discharge of special duties, or to comply with some regulation, ఒక స్థలంలో క్రమంగా నివసించుట.

**res'ident,** ★★★ **(రెజిడంట్)** *a.* 1) dwelling in a place, residing, staying, నివసించి ఉన్న, కాపురమున్న. 2) living in a place while on duty or doing active work, ఒక వృత్తి నిర్వహణలో ఒకచోట నుండు. 3) not migratory, వలసపోకుండు. 4) present, inherent, or established, స్థిరంగా ఉండెడు. 5) –*n.* in-habitant, నివాసి. 6) an official sent to live in a foreign land to represent his country, ఒక రాజ్యములో వేరొక రాజ్యపక్షమున నుండు మంత్రి. 7) a person living in a place permanently, not a visitor, dweller, ఒక ప్రదేశంలో శాశ్వతంగా ఉండు వ్యక్తి, నివాసి. 8) a representative of the British governor general of India at a native court, భారత న్యాయస్థానాలలో బ్రిటీష్ ప్రభుత్వ ప్రతినిధి.

**re-sid'ual, re-sid'uary,** **(రెజిజ్యువల్, రెసిజ్యూఅరి)** *a.* 1) of or forming a residue, remaining, left over, మిగిలిన, అవశిష్టమైన అడుగున మిగుల్చి, వదలివేసిన, మిగిలిన. 2) left after subtraction, తీసివేయగా మిగిలిన. 3) (geology.) resulting from the weathering of rock, పొడైపోగా మిగిలిన.

**res'idue, re-sid'uum,** **(రెజిడ్యూ, రెజిడ్యూమ్)** 1) *n.* remainder, rest, what remains after a part is taken; remainder, మిగిలినది, మిగత. 2) the part of an estate that is left after all debts, charges, and particular devises and bequests have been satisfied, ఒక సంస్థానపు అప్పులు, పన్నులు అన్నీ తీర్చిన తరువాత మిగులునది. 3) (chemistry) an atom or group of atoms considered as a radical or part of a molecule, పరమాణువు లేక పరమాణువుల సముదాయం, ఒక అణువుగా మారినట్టిది.

**re-sign,** ★★★ **(రిజయిన్)** 1) *vt.* quit, to give up (as an office, position, or right), వదలుకొను, విడిచిపెట్టుకొను. 2) – *vi.* to give up a job, office, or position, ఉద్యోగం వదలివేయు. 3) to yield, submit, లొంగు, లోబడు.

**res'ig-nation,** ★★ **(రెజిగ్నేషన్)** 1) *n.* the act of resigning, విడిచిపెట్టుకొనుట, వదలుకొనుట, రాజీనామా చేయుట. 2) a written statement giving notice that one resigns, రాజీనామా చేసినవానికి ఇచ్చు గమనిక పత్రం. 3) patient acceptance, quiet submission, ప్రశాంతంగా జరిగిన లొంగుబాటు.

**re-signed',** **(రిజయిన్డ్)** 1) *p.a.*patient, ఓర్చుకొనెడు. 2) accepting what comes without complaint, ఓర్పు కలిగిన, వచ్చిన దానిని ఎట్టి అసంతృప్తి లేక స్వీకరించు. 3) characterized by or showing resignation, రాజీనామా చేయుటచే కలిగిన.

**resile',** **(రిజైల్)** 1) *vt.* to spring back, as an elastic body does, వెనుకకు గెంతు, మరల చుట్టు కొనిపోవు, మరలిపోవు. 2) to draw back, as from an agreement or purpose, ఒప్పదం నుంచి వెనుకకు పోవు. 3) to shrink back, as in fear or disgust, భయం, అసహ్యంతో వెనుకకు పోవు.

**re-sil'ience', -cy,** **(రిజిలియన్స్, –సి)** 1) *cy, n.* rebounding, వెనుకకు ఎగురుట. 2) the power of springing back; resilient quality or nature, elasticity, వెనుకకుపోవుశక్తి. 3) the power of recovering readily, buoyancy, cheerfulness, త్వరగా కోలుకొనుట.

**res'in,** **(రెజిన్)** *n.* a sticky, yellow or brown substance that flows from certain plants and trees, especially the pine and fir, గుగ్గిలం, సర్జరసం.

**resin cyst,** **(రెజిన్‌సిస్ట్)** a cyst or sac, in wood, containing resin, కొయ్యలో ఏర్పడు కణితి.

**resin duct,** **(రెజిన్‌డక్ట్)** a canal in the wood of trees, especially conifers, through which resin is secreted and conducted, రసనాళం.

**resi-pis'cence,** **(రెజిపిసెన్స్)** 1) *n.* a change to a better frame of mind, గట్టి అనుభవం వల్ల కలిగిన వివేకం. 2) repentence, పశ్చాత్తాపం.

**re-sist',** ★★★ **(రిజిస్ట్)** *vt. & vi.* 1) obstruct, to act against, strive against, oppose, నిరోధించు, ఎదిరించు, అడ్డగించు. 2) to strive successfully against, keep from, వ్యతిరేకంగా ప్రయత్నించు. 3) to withstand the action or effect of (as an acid or storm), తుఫానుకు, ఆమ్లములవంటి వారి చర్యకు తట్టుకొను.

***synonyms*** **:** check, defy, repel.

***antonyms*** **:** accept, obey, submit.

**re-sist'ance,** ★★★ (రిజిస్టన్స్) *n.* a thing that obstructs; something in the way, నిరోధత్వం, ఎదిరించుట, అడ్డగించుట.

**re'-sist'ant,** (రిజిస్టన్ట్) 1) *a.* a person or thing that resists, ఎదిరించినట్టి, అడ్డగించెడు. 2) to strive successfully against, keep from, నిరోధించుటలో సఫలమగు.

**resist'ible,** (రిజిస్టిబుల్) *a.* that can be resisted, అడ్డుకొన శక్యమైన.

**re-sist'ive,** (రిజిస్టివ్) 1) *a.* resisting, అడ్డుకొనుటకు శక్తిగల. 2) resisting, capable of resisting or inclined to resist, నిరోధించుటలో కృతకృత్యమగు.

**re-sist'less,** (రిజిస్ట్‌లెస్) *a.* that cannot be resisted, అడ్డశక్యంకాని, ఆపరాని, ఎదరించగూడని, నిరోధింప లేని, నిరోధకత్వం లేని.

**res'oluble,** (రిజాల్యుబల్) 1) *a.* soluble, resolvable, కరిగించదగిన. 2) that can be dissolved again, తిరిగి కరిగించగల.

**res'olute,** (రెజల్యూట్) 1) *a.* determined, having a fixed resolve, determined, firm, నిశ్చలబుద్ధిగల, స్థిరమైన. 2) constant in pursuing a purpose, bold, సాధించుటలో స్థిరమైన, దృఢమైన. 3) indicating or suggesting firmness and determination, దృఢత్వమును, స్థిరనిర్ణయమును సూచించు.

**res'o-lu'tion,** ★ (రెజల్యూషన్) 1) *n.* a thing decided on; thing determined, నిశ్చయం. 2) firmness, స్థిరమతి. 3) settled purpose, determination, నిశ్చయించుకొనిన ఉద్దేశ్యం. 4) analysis, separation, విడదీయుట, విభాగించుట. 5) the act of resolving or determining, దృఢంగా నిలుచుట, దృఢనిర్ణయము తీసుకొనుట. 6) the power of holding firmly to a purpose, determination, ఒకే దానిపై స్థిరంగా నిలుచుట. 7) a formal expression of opinion, తీర్మానం. 8) the act of breaking into parts, భాగాలుగా చేయుట. 9) the act or result of solving, solution, ఫలితములు తెచ్చుట, పరిష్కరించుట. 10) (medicine.) the reduction or disappearance of inflammation without the formation of pus, చీము పట్టకుండా నెప్పి, బాధపోవుట. 11) (optic) the ability of a lens to produce separate images of objects that are very close together; resolving power, కటకముచే అనేక ప్రతిబింబములు ఏర్పడ జేయు శక్తి.

**re-solv'able,** (రిజోల్వబల్) *a.* that can be resolved, విభజింపగూడిన, విడదీయదగిన.

**re-solve',** ★ (రిజాల్వ్) 1) *vt.* analyze, విభజించు, విడదీయు. 2) decide, to make up one's mind, determine, decide, నిశ్చయపరచు. 3) to decide by vote, adopt or pass a resolution, ఓటువేసి నిర్ణయించు తీర్మానము చేయు. 4) to clear away, dispel, పోగొట్టు, తొలగించు. 5) to clear up, answer and explain, solve, స్పష్టంచేయు, జవాబిచ్చు, వివరించు. 6) to break into parts, break up, ముక్కలుగా అగు, విడిపోవు. 7) to change, మారు. 8) to produce separate images of; make distinguishable, as by optical instruments or radar, ప్రత్యేక ప్రతిబింబాలుగా ఏర్పడు, విడివిడిగా ఉండు. 9) –*vi.* to come to a decision; decide (on), determine, నిశ్చయించుకొను. 10) melt, కరగిపోవు. 11) to break into parts, విభాగమగు, వీడు. -*n.* 12) resolution, a thing determined on, నిశ్చయం. 13) firmness in carrying out a purpose, determination, ఒక పనిని చేయుటలో దృఢత్వం, నిశ్చయం.

**res'onance,** (రెజనన్స్) 1) –*n.* a resounding quality; being resonant, ప్రతిధ్వని. 2) the condition of an electrical circuit adjusted to allow the greatest flow of current at a certain frequency, కొంత పౌనః పున్యంలో విద్యుత్ వలయం సర్దుబాటుచే ఎక్కువ విద్యుత్ ప్రవహించుట.

**res'onant,** (రెజనన్ట్) 1) *a.* echoing back, ప్రతిధ్వని నిచ్చెడు. 2) continuing to sound, resounding, echoing, ధ్వని వెలువడుట కొనసాగు. 3) tending to increase or prolong sounds, క్రమంగా ధ్వనులు కొనసాగినట్లుండు. 4) of or in resonance, ప్రతిధ్వని, వెలువడు.

**resorb,** (రిజార్బ్) *vt.* to absorb again, మ్రింగివేయు, లోనికి తీసికొను.

**re'-sorb'ent,** (రిజార్బెన్ట్) *a.* absorbing again, మ్రింగివేయునట్టి.

**re-sorp'tion,** (రిజార్ప్షన్) *n.* the action or fact of resorbing, మ్రింగివేయుట, the state of being resorbed అగ్ని శిలలు ఏర్పడుట యందు కరిగిన శిలాద్రవము చేత స్ఫటికములు కరిగి స్వీకరించబడుట.

4) the remelting and reabsorbing of a crystal by the molten magma in the formation of igneous rocks,

**re-sort',** ★ (రిజార్ట్) 1) *vi.* go, betake one's self, పోవు. 2) have recourse, అనుసరించు. 3) take refuge, ఆశ్రయము పొందు. 4) to go, go often, పోవు. 5) to turn for help; have recourse (to), సహాయంపొందు. 6) –*n.* going, పోవుట. 7) frequenting, తరచుగా పోవుచుండుట. 8) a haunt, వాడుకగా (ఒకడు), పోవుస్థలం. 9) a refuge, ఆశ్రయం. 10) resource, ఉపాయం, సాధనం. 11) an assembling, going to (a place, etc.) often, కలియుట. 12) a place people go to, usually for recreation, జనులు కలియుచోటు. 13) the act of turning for help, recourse, సహాయం కొరకు అర్థించుట. 14) a person or thing turned to for help, సహాయం కోరిన వ్యక్తి.

**re-sound',** (రిసౌండ్) *vt. & vi.* 1) to give back sound, echo, ప్రతిధ్వని నిచ్చు. 2) sound loudly, మ్రోగు. 3) to sound loudly, పెద్దగా ధ్వనివచ్చు. 3) to be filled with sound, పెద్దగా ధ్వనివచ్చు. 4) to be much talked about, ఎక్కువగా చెప్పబడిన. 5) to give back (sound); echo, ఇచ్చివేయు, ప్రతిధ్వని. 6) to repeat loudly, celebrate, పెద్దగా తిరిగి అను.

**re-source',** ★★★ **(రిసోర్స్)** 1) *n.* means. expedient, మూలం, ఉత్పత్తి స్థానం. 2) any supply that will meet a need, అవసరం తీర్చు మూలం ఏదైనా. 3) any means of getting success or getting out of trouble, విజయమును, ఇబ్బందులను దాటించగలుగునది ఏదైనా. 4) skill in meeting difficulties or getting out of trouble, కష్టములను ఎదుర్కొను నేర్పు, కష్టముల నుంచి బయటపడు నేర్పు. 5) a possibility of aid or assistance, సహాయంలేక, సహకారం. 6) resources *(pl.)* = pecuniary means, ద్రవ్యసాధనములు.

**resourceful, (రిసోర్స్‌ఫుల్)** 1) *a.* full of ready contrivances, తెలివికలిగిన 2) good at thinking of ways to do things, quick-witted, పనులను చేయు మార్గములను అన్వేషించుటలో సమర్థుడైన సమయస్ఫూర్తిగల. 3) abounding in resources; rich, ఆధారములు బాగా ఉన్న.

**re-sourceless, (రిసోర్స్‌లెస్)** *a.* without resource; lacking resources, ఏమియు ఆధారంలేని, గతిలేని.

**re-spect',** ★★★ **(రెస్పెక్ట్)** 1) *n.* high regard, honour, esteem, గౌరవం, మర్యాద. 2) point of view, లక్ష్యముంచబడిన అంశం లేక భాగం, గురి, దృష్టి. 3) relation, సంబంధం. 4) the condition of being esteemed or honored, గౌరవించబడిన స్థితి. 5) care, consideration, or regard, శ్రద్ధ, పరిగణన లేక గౌరవం. 6) relation, reference, సంబంధం. 7) unfair consideration, partiality, అసంగతమైన పరిగణన పక్షపాతం. 8) –*vt.* honour, revere, గౌరవించు. 9) care for, లక్ష్యపెట్టు. 10) have refrence to, సంబంధించు, గురియుంచు. 11) to feel or show honor or esteem for, గౌరవం చూపు. 12) to relate to, refer to; be connected with, సూచించు, సంబంధం తెలుపు. 13) r.s = regards, వందనములు, దండములు. 14) in this r. = ఈ విషయమందు, 15) with r. to = గురించి.

**re-spect'ability, (రిస్పెక్టబిలిటి)** *n.* 1) the quality or condition of being respectable, గౌరవార్హత. 2) respectable social standing, గౌరవింపదగిన సంఘగౌరవం. 3) respectable people, as a group, గౌరవింప దగినవారు.

**re-spect'able,** ★ **(రిస్పెక్టబల్)** 1) *a.* worthy of respect, having a good reputation, honest and decent, గౌరవింపదగిన, మర్యాద చేయదగిన, పూజ్యమైన. 2) fairly good; moderate in size or quality, మంచి, పరిమాణం, నాణ్యతలో షుమారైన. 3) good enough to use, fit to be seen, ఉపయోగించుటకు తగిన.

**re'spect'ful, (రిస్పెక్ట్‌ఫుల్)** *a.* showing respect, considerate and polite, మర్యాదగల, గౌరవం దెలిపెడు.

**re-spect'fully, (రిస్పెక్టఫులి)** *adv.* with respect, వినయపూర్వకంగా.

**re-spect'fulness, (రిస్పెక్ట్‌ఫుల్‌నెస్)** *n.* reverence, మర్యాద, అణకువ.

**re-spect'ing, (రిస్పెక్టింగ్)** *prep.* concerning, with regard to, గురించి విషయమై.

**re-spec'tive,** ★ **(రిస్పెక్టివ్)** 1) *a.* pert. to several, each to each, వారివారి, దాని దాని. 2) belonging to each; particular; individual, అందరికీ చెందిన.

**re-spec'tively,** ★ **(రిస్పెక్టివ్‌లి)** *adv.* in order, as regards each one in his turn or in the order mentioned, క్రమంగా వరుస ప్రకారం.

**res'pi-ration, (రెస్పిరేషన్)** 1) *n.* breathing, the act of inhaling and exhaling, breathing, ఊపిరితీయుట, శ్వాసం. 2) (biology.) the process by which an animal, plant, or living cell secures oxygen, జంతువులు, వృక్షములు, ఇతర ప్రాణులు ప్రాణవాయువును గ్రహించు విధానం.

**re-spir'atory, (రెస్పిరేటరీ)** *a.* having something to do with breathing or used for breathing, శ్వాస సం.

**res-pire', (రెస్పైయ(ర్))** 1) *vi. & vt.* to inhale and exhale, breath, ఊపిరితీయు, శ్వాస విడుచు. 2) take rest, విశ్రమించు. 3) to breathe freely again, as after anxiety or trouble, స్వేచ్ఛగా శ్వాసించు. 4) – *vt.* to breathe in and out, inhale and exhale (as air or gas), ఉచ్ఛ్వాస నిశ్వాసములు నెరపు.

**res'pite, (రిస్పయిట్)** 1) *n.* pause, interval, విరామం, విశ్రామం. 2) postponement, a time of relief and rest, lull, నిలుపు, నిలుపుదల. 3) the act of putting off, delay, especially in carrying out a sentence of death, reprieve, తీసివేయుట. 4) –*vt.* to give a respite to, విశ్రాంతి యిచ్చు. 5) give relief, తెరిపియిచ్చు. 6) delay, to put off, postpone, నిలిపిపెట్టు.

**re-splen'dence, re-splen'dency, (రిస్‌ప్లెన్‌డన్స్, రిస్‌ప్లెన్‌డన్సీ)** *n.* great brightness; gorgeous appearance; splendor, ప్రకాశమానత్వం, తేజస్సు.

**re-splen'dent, (రిస్ప్లెన్‌డన్ట్)** *a.* very bright; shining; splendid, మిగుల ప్రకాశం గల.

**re-spond',** ★★★ **(రిస్పోన్డ్)** 1) *vi.* to answer; reply in words, ప్రత్యుత్తరమిచ్చు. 2) accord, correspond, suit, సరిపడు, తగు, చేరు. 3) to act in answer, react, జవాబుగా చేయు. 4) to give legal satisfaction, చట్టబద్ధమైన తృప్తిని కలిగించు.

**re-spon'dence, (రిస్పోన్‌డన్స్)** 1) –cy, *n.* an answer by word or act, ఉత్తరమిచ్చుట. 2) an agreement, వాదవివాదం.

**re-spond'ent, (రిస్పోన్‌డన్ట్)** 1) *a.* answering; responding, జవాబిచ్చెడు. 2) agreeing, సరిపడెడు. 3) –*n.* (law) a defendant, especially in a divorce case, ప్రతివాది. 4) a person who responds, జవాబిచ్చు వ్యక్తి.

**re-sponse',** ★★★ **(రిస్పోన్స్)** 1) *n.* an answer by word or act, reply, ప్రత్యుత్తరం. 2) a workdone on desire, కోరబడి చేసినపని, జవాబు. 3) the words said or sung by the congregation or choir in answer to the minister, ప్రార్థనయందు చెప్పబడిన, కోరబడిన మాటలు. 4) the reaction of body or mind to a stimulus, ఒక ఉత్తేజిత చర్యకు శరీరము లేక మనస్సు యొక్క ప్రతిచర్య.

**re-spon'-si-bil'ity,** ★★★ **(రిస్పోన్సిబిలిటి)** 1) *n.* accountability, ఉత్తరవాదం. 2) duty, trust, the quality or condition of being responsible, obligation, విధి, ధర్మం. 3) the quality or condition of being reliable, trustworthiness, నమ్మకం. 4) a person or thing for which one is responsible, బాధ్యుడైన వ్యక్తి.

**re-spon'sible,** ★★★ **(రిస్పోన్సిబల్)** 1) *a.* obliged or expected to account (for, to), accountable, answerable, ఉత్తరవాదియైన, బాధ్య తను మోయవలసిన వాడు. 2) deserving credit or blame, నిందగాని గౌరవమును గానీ, పొందదగు వ్యక్తి. 3) trustworthy, reliable, విశ్వాసపాత్రుడైన, నమ్మకస్థుడైన. 4) involving obligation or duties, నిర్వర్తించవలసిన పనులు గలవాడు. 5) able to tell right from wrong, able to think and act reasonably, తప్పొప్పులు చెప్పి ఆలోచించి తగిన విధముగా చేయవలసిన తెలికగా చలించెడు. 6) able to discharge obligations or pay debts, నిర్వర్తించవలసినవి, చేసిన అప్పులు తీర్చ వలసిన.

**re-sponsive,** **(రిస్పోన్సివ్)** 1) *a.* making answer, responding, ప్రత్యుత్తరమిచ్చునట్టి, సరిపడెడు. 2) suitable, తగిన. 3) easily moved, responding readily, తేలికగా చలించెడు. 4) using or containing responses, జవాబులు గల. 5) corresponding, సంబంధిత.

**respon'sivist,** **(రిస్పోన్‌సివిస్ట్)** *n.* one who is responsive, తటస్థుడు గాక, ప్రత్యుత్తరమిచ్చువాడు, దురం ధరుడు.

**ressaut,** **(రిసవుట్)** *n.* a projection of one part from another, (శిల్పమందు) ముందుకు కట్టిన భాగం, శాఖ.

**rest,** ★★★ **(రెస్ట్)** 1) *n.* a state of quiet and ease, sleep, pause, విశ్రామం, విరామం. 2) peace, నెమ్మది. 3) sleep, నిద్ర. 4) support, ఆధారం, ఆశ్రయం. 5) remainder, మిగత, శేషం. 6) the others, తక్కినవి లేక తక్కినవారు. 7) ease after work or effort; freedom from activity, పని లేక శ్రమ తరువాతి సుఖం. 8) freedom from anything that tires, troubles, disturbs, or pains, respite, విసిగించే దానినుంచి స్వేచ్ఛ. 9) an absence of motion, stillness, చలనం నుంచి విముక్తి. 10) inactivity of growth or development, dormant state or condition, పెరుగుట యందు చురుకుదనం లేకపోవుట. 11) a support; something to lean on, ఆధారము, ఆధారపడుటకు మూలం. 12) a place for resting, నిరోద్ధక స్థలం. 13) a short pause in reading, caesura, చదువుటలో కొద్ది పాటి విరామం. 14) death, the grave, చావు, సమాధి. 15) –*vt.* place at rest, నెమ్మదిపరచు. 16) cause to lean support, lay, ఆనించు. 17) to give rest to, refresh by rest, విశ్రాంతి నిచ్చు, విశ్రాంతిచే తిరిగి ఉత్సాహవంతుడగు. 18) to cause to stop moving, చలనం కలుగుటను ఏర్పరచు. 19) to let remain inactive, మందకొడిగా ఉండునట్లు చేయు. 20) to place for support, lay, lean, ఆలంబన కొరకు కోరు, ఆధారపడు. 21) to cause to rely or depend, base, ఆధారపడునట్లు చేయు, నీచమైన. 22) – *vi.* pause, విశ్రమించు. 23) repose, పండుకొను. 24) sleep, నిద్రపోవు. 25) lean, ఆనుకొని యుండు. 26) trust, నమ్మియుండు. 27) to be still or quiet, sleep, నిశ్శబ్దంగా ప్రశాంతతలో ఉండు, పని లేకుండా ఉండు. 28) to lie, recline, sit, or lean, for rest or ease, కదలుట ఆపు, పడులు కొను. 29) to be at ease, విశ్రాంతిగా ఉండు. 30) to be or become inactive, హుషారుగా లేకుండా, ఉత్సాహము లేనివానిగా ఆగు. 31) to depend (on), rely (on), trust (in), be based, ఆధారపడు. 32) to be found, be present, lie, కనుగొనుటకు వీలగు. 33) to be dead, lie in the grave, చచ్చు. 34) (of agricultural land) to be unused for crops, especially in order to restore fertility, పంటకు, ముఖ్యంగా భూసారమును పెంచుటకు.

***synonyms*** **:** break, interlude, peace.
***antonyms*** **:** action, restlessness, work.

**res'tant,** **(రెస్టాంట్)** 1) *a.* remaining persistent, పంతం పట్టియుండెడు. 2) to start again, recommence, తిరిగి ప్రారంభించు.

**res'taurant,** ★★★ **(రెస్టారంట్)** *n.* a house for the sale of refreshments, అల్పాహారములను అమ్మెడు ఇల్లు.

**restau'rateur,** **(రెస్టోరటా(ర్))** *n. (f)* a keeper of a restaurant, అల్పాహారశాల యజమాని.

**restaur',** **(రెస్టో)** *n.* the remedy which assurers have against each other, the remedy which a person has against his guarantor, జామీనుదారుపై చేయగలచర్య, ప్రతిక్రియ.

**rest'ful,** **(రెస్ట్‌ఫుల్)** 1) *a.* at rest, quiet, విశ్రాంతిగల, విశ్రాంతిగా నున్న. 2) giving rest, విశ్రాంతి నిచ్చునట్టి. 3) full of rest; giving rest, పూర్తి విశ్రాంతి గల.

**rest-house',** **(రెస్ట్‌హౌస్)** 1) *n.* a boarding house or inn for persons requiring rest and recreation, బాటసారులు నిలుచుటకు ఇల్లు, పూటకూళ్ల ఇల్లు. 2) (in India) a building in which travellers can obtain rest and shelter, యాత్రికులకు విశ్రాంతి, కలిగించు ఇల్లు.

**res'titute,** **(రెస్టిట్యూట్)** 1) *vt.* to give back (something lost or taken), యథాస్థితిని బెట్టు. 2) to make good (loss, damage, or injury), నష్టమును పూడ్చు.

**res'ti-tution,** **(రెస్టిట్యూషన్)** 1) *n.* return, తిరిగి ఇచ్చివేయుట. 2) the giving back of what has been lost or taken away, తీసుకొని పోయిన లేక పోయినవానిని తిరిగి పొందు. 3) the act of making good any loss, damage, or injury, నష్టమును పూడ్చు. 4) (physics) the return of an elastic body to its original form or position when released from strain, వత్తిడి తీసివేయగా స్థితిస్థాపక ధర్మంచే వచ్చిన స్థితి.

**resti've,** **(రెస్టివ్)** 1) *a.* unwilling to go on stubborn, ముందుకుపోవుటకు ఇష్టంలేని, మొండియైన. 2) restless, uneasy, విశ్రాంతి లేక అసౌఖ్యంగా ఉన్న. 3) hard to manage, నిర్వహణకు కష్టమైన. 4) refusing to go ahead; balky, ముందుకు పోవుటకు నిరాకరించు.

**rest'less,** ★ **(రెస్ట్‌లెస్)** *a.*1) uneasy, agitated, విరామంలేని, నెమ్మదిలేని, వ్యాకులంగల, కలతజెందిన. 2) sleepless, నిద్రలేని. 3) wandering, కదలు చుండెడు. 4) contented, తృప్తిలేని.

**re-stor'able,** **(రిస్టోరబల్)** *a.* that can be restored, ఎప్పటి స్థితికి తేదగిన.

**re-sto-ration,** ★★ **(రిస్టోరేషన్)** *n.* 1) restoring to former state, పూర్వస్థితికి దెచ్చుట. 2) giving back, తిరిగి యిచ్చుట, లేక కలుగజేయుట. 3) the act or process of restoring, bringing back to a former or normal condition, యథాస్థితి, స్వస్థత, పూర్వస్థితికి తీసుకొనుట, ఇచ్చుట. 4) the fact or condition of being restored, recovery, పూర్వస్థితి. 5) something restored, such as a representation of the original form of an ancient structure or extinct animal, పూర్వస్థితిని పొందినది.

**re-stor'ative,** **(రిస్టోరేటివ్)** 1) *a.* capable of restoring; tending to restore health or strength, మరల కలుగజేయునట్టి, తిరిగి బలం నిచ్చునట్టి. 2) –*n.* something that restores health, strength, or consciousness, తిరిగి బలం కలిగించు, మందు.

**re-store',** **(రిస్టో(ర్))** 1) *vt.* return back to the former state, పూర్వస్థితికి దెచ్చు, తిరిగి ఇచ్చులేక కలుగ జేయు. 2) repair, బాగుచేయు, కుదుర్చు. 3) to bring back, establish again, పునరుద్ధరించు, తిరిగి స్థాపించు. 4) to bring back to a former condition or to a normal condition, మొదటి స్థితికి లేక సాధారణ స్థితికి తెచ్చు. 5) to give back, put back, ఇచ్చివేయు. 6) to compensate for, నష్టపూర్తి చేయు.

**restrain',** ★ **(రిస్ట్రెయిన్)** 1) *vt.* check, hinder, to hold back, keep down, keep in check, keep within limits, అడ్డగించు, ఆపు, నిలుపు. 2) to keep in prison; confine, జైలులో ఉంచు.

*synonyms* : arrest, confine, hinder.
*antonyms* : encourage, liberate.

**re-strain'ment,** **(రిస్ట్రెయిన్‌మెంట్)** *n.* the act of restraining, ఆపుట, మేరలో నుంచుట, హద్దులలో ఉంచుట.

**re-straint,** ★ **(రిస్ట్రెయింట్)** 1) *n.* holding back or hindering from action or motion, నిర్బంధము. 2) the condition of being restrained, confinement, నిర్బంధములో పెట్టుట. 3) a means of restraining, నిర్బంధ విధానం. 4) a tendency to restrain natural feeling, reserve, సహజ భావములను నిలబెట్టుకొను స్వభావం.

**restraint of trade,** **(రిస్ట్రెయింట్ ఆఫ్ ట్రేడ్)** any limitation or prevention of free competition in business, as by creating a monopoly, fixing prices, or limiting markets, స్వేచ్ఛా వ్యాపారం చేయక కొన్ని షరతులతో వ్యాపారం చేయనిచ్చుట.

**re-stri'ct',** ★★ **(రిస్ట్రిక్ట్)** *vt.* 1) to keep within limits; confine, మేరలో బెట్టు, మితము నియమించు, నిబంధనలో నుంచు. 2) to put limitations on, హద్దులలో పెట్టు.

***synonyms*** **:** confine, demarcate, hamper.
***antonyms*** **:** broaden, extend, set free.

**re-stric'tion,** ★ **(రిస్ట్రిక్షన్)** *n.* 1) limitation, something that restricts; limiting condition or rule, నిర్బంధం, నియమం, కట్టు, మితం. 2) the act or fact of restricting or the condition of being restricted, నిర్బంధం చేయుట.

**re-strict'ive,** **(రిస్ట్రిక్టివ్)** *a.* limiting, confining, నిర్బంధకమైన, మితంలో నుంచెడు.

**re-sult',** ★★★ **(రిజల్ట్)** *n.* 1) effect, consequence, ఫలం, ప్రయోజనం. 2) that which happens because of something, what is caused, outcome, ఒక పనివలన వచ్చినది. 3) a good or useful result, మంచి ఫలితం. 4) a quantity or value obtained by calculation, ఫలితం, విలువ. 5) –*vi.* occur, ensue, ఫలించు, ఫలంగా ఏర్పడు. 6) terminate, ముగియు, తుదముట్టు. 7) to be a result, follow as a consequence, ఫలితం కలుగు. 8) to have as a result; end, ఫలితంగా అగు. 9) Good r. శుభ ఫలితం. 10) Bad r = దుష్ఫలితం. 11) NO. r. = నిష్ఫలమగు. 12) To r. in nothing = నాశనమగు. 13) To r. in destruction = నాశనమగు. 14) Producing no r. = ఫలితం నొసగమి, ఫలితం నివ్వని.

**re-sult'ant,** (**రిజల్టంట్**) *a.* following as a consequence, అనేక కారణముల చేరిక వల్లనైన, ఫలంగా ఏర్పడిన.

**re-sume',** (**రెజ్యూమ్**) 1) *vt.* take back, మరల తీసికొను. 2) begin again, మరల ఆరంభించు. 3) to get or take again, తిరిగి తీసుకొను. 4) to take back, వెనుక తీసుకొను.

**re-sump'tion,** (**రిజంప్షన్**) *n.* the act of resuming, తిరుగతీసికొనుట.

**re-sump'tive,** (**రిజంప్టివ్**) 1) *a.* tending to resume, తీరుగ దీసికొనెడు. 2) that summarizes, సంక్షిప్తముగా ఏర్పడిన.

**resurgent,** (**రిజర్జెన్ట్**) *adj.* rising or becoming stronger again, తిరిగి పుంచుకొన్న, మరల పుంజుకొని ఇంకా బలంగా మారిన.

**res'ur-rec'tion,** (**రెజారెక్షన్**) 1) *n.* the act or fact of coming to life again, rising from the dead, మరలలేచుట, పునరుత్థానము. 2) rising again from the dead, చచ్చిన వారు లేచుట. 3) the state of being alive again after death, పునరుత్థానము, చనిపోయిన తరువాత తిరిగి జీవించుట. 4) a restoration, as from decay or disuse, జీర్ణస్థితి లేక జీర్ణావస్థ నుంచి తిరిగి బాగగుట. 5) revival, పునరుద్ధరణ.

**re-sus'citate,** (**రిససియేట్**) 1)*vt.* revivify, తిరిగి బ్రతికించు. 2)—*vi.* come to life again, తిగిరిబ్రతుకు. 3) to bring back to life or consciousness, revive, తిరిగి ప్రాణమును లేక స్మృతని తెచ్చు. 4) to renew or restore (a thing), పునరుద్ధరించు. 5) – *vi.* to come to life or consciousness again; revive, తిరిగి ప్రాణమువచ్చు లేక స్మృతిలోనికి వచ్చు.

**re-sus'cit'tation,** (**రిససిటియేషన్**) 1) *n.* revival, a device used to treat asphyxiation by forcing oxygen into the lungs, పోయిన ప్రాణం వచ్చుట. 2) a person who resuscitates, తిరిగి బ్రతికిన వ్యక్తి.

**re-sus'citative,** (**రిససిటేటివ్**) *a.* reviving, revivifying, తిరిగి బ్రతికించెడు.

**ret,** (**రెట్**) 1) *vt.* to expose (as flax or hemp) to moisture or soak in water, in order to soften by partial rotting, గోగునార జనపనార మొ. మంచులోపెట్టు. 2) to expose to moisture, నానబెట్టు. 3) to explain or say again, తిరిగిచెప్పు.

**re'tail,** ★ (**రీటెయిల్**) 1) *vt.* to sell in small quantities, చిల్లరగా అమ్ము, మారు ధరకు అమ్ము. 2) to tell over again, repeat the particulars of to others, తిరిగి చెప్పు. 2) – *vi.* to be sold in small quantities or at retail, చిన్నచిన్న మొత్తాలలో అమ్ము. 3) –*n.* the sale of goods in small quantities at a time, directly to the consumer, చిల్లర అమ్మకం, మారు అమ్మకం. 4) –*a.* selling in small quantities, చిల్లరగా అమ్మెడు. 2) in small lots or quantities, చిన్న మొత్తాలలో లేక పరిమాణములలో.

**re-tail'er,** ★ (**రీటెయిల(ర్)**) *n.* a retail merchant or dealer, చిల్లర దుకాణపువాడు.

**re-tail-ment,** (**రిటెయిల్‌మెంట్**) *n.* selling of goods or be sold to customers in small amounts rather than in bulk, చిల్లరగా అమ్ముట.

**re-tain',** ★★ (**రిటెయిన్**) 1) *vt.* to continue to have or hold, keep, ఉంచుకొను. 2) to keep in mind, remember, మనసులో ఉంచుకొను, జ్ఞాపకం ఉంచుకొను. 3) to employ by payment of a fee, రుసుము చెల్లించి ఉద్యోగంలో వేసుకొను. 4) secure the services of by payment of a retainer, రుసుము చెల్లించి సేవలను ఒక వ్యక్తి వలన పొందు.

**re-tain'er,** (**రిటెయిన(ర్)**) 1) *n.* attendant, సేవకుడు, భృత్యుడు అనుచరుడు, ఆశ్రితుడు. 2) a person who serves someone of rank, vassal, attendant, follower, పై హోదాగలవానికి సేవచేయు వ్యక్తి. 3) a person kept in service, attendant, సేవకొరకు ఉంచుకొనబడినవాడు, సహాయకుడు. 4) a person who retains, రుసుము చెల్లించి పనిచేయించుకొనబడినవాడు. 5) a fee paid to secure services, on a continuing basis or when necessary, డబ్బు చెల్లించి సేవలను అవసరమైనప్పుడు లేక ఎప్పటికప్పుడు లేక ఎప్పటికొరకు ఉంచుకొనబడినవాడు, సేవకుడు. 6) a retaining of a person's service, సేవలను చెల్లింపు ద్వారా కొనుక్కొనుట.

**re-tain'ment,** (**రిటెయిన్‌మెంట్**) *n.* retention, the act of retaining, ఉంచుకొనుట.

**re -take',** (**రీటేక్**) 1) *vt.* take or receive again, తిరిగి తీసికొను. 2) recapture, మరల పట్టుకొను. 3) to take again, తిరిగి తీసుకొను. 4) to take back, వెనుకకు తీసుకొను. 5) to make (a film sequence) over again, చలన చిత్రంలో ఒక దృశ్యమును అదే విధముగా మరల తీసుకొనుట.

**re-tal'iate,** (**రిటాలియేట్**) 1) *vt. & vi.* return like for like, ప్రతీకారంచేయు. 2) to pay back a wrong or injury, usually to return evil for evil, నష్టమునకు చెల్లించు దెబ్బకు దెబ్బగా తిరిగిచేయు. 3) to return in kind, వస్తు రూపంలో తిరిగి ఇచ్చు.

***synonyms*** **:** reciprocate, revenge.
***antonyms*** **:** acquire, submit.

**re-tal-iation,** (**రిటాలియేషన్**) 1) *n.* a paying back of a wrong or injury, return of evil for evil, ప్రతీకారం, మేలుకు మారు మేలు. 2) an act of reprisal, ప్రతీకారం తీర్చుకొనుట.

**re-tal'iative, re-tal'iatory,** (**రిటాలియేటివ్, రిటాలియేటరీ**) 1) *a.* returning evil for evil, ప్రతీకారం చేయునట్టి, ప్రతిగా చేయబడిన. 2) disposed to retaliate, retaliatory, దెబ్బకు దెబ్బ చెల్లించు ప్రతీకారం.

**reta'ma,** **(రెటామా)** 1) *n.* a group of yellow flowered shrubs, పసుపుపచ్చని పువ్వులు పూచే మొక్కల సముదాయం. 2) delay, retardation, ఆలస్యం, జాగు. 3) a retarded person, retardate, మందంగా ఉండు వ్యక్తి. – *vt.* 3) to make slow; delay the progress of, keep back, hinder, నెమ్మదిగా పని చేయు, అభివృద్ధిని మందగింపచేయు. 4) to defer, postpone, పనిని తొక్కిపట్టి, వాయిదావేయు. 5) to adjust (the ignition system of a gasoline engine) so that the spark occurs at a later point in the cycle of movement of the piston, సర్దుకొను, సవరించు. 6) to be delayed or hindered, అడ్డగించు, ఆలస్యంచేయు.

**re-tard',** **(రిటార్డ్)** 1) *vt.* impede, ఆలస్యమగునట్లు చేయు. 2) hinder, వేగం తగ్గించు.

**re-tar'dation,** **(రిటార్డేషన్)** 1) *n.* lessening of velocity, వేగం తగ్గించుట. 2) obstacle, ప్రతిబంధకం. 3) the act of retarding, తగ్గించుట. 4) the condition of being retarded, తగ్గింపు. 5) a condition in which intelligence does not develop normally because of some anomaly during pregnancy, genetic defect, disease, or physical injury, మానసిక మాంద్యం. 6) mental retardation, మానసిక మాంద్యం. 7) that which retards, hindrance, అడ్డగించెడి, ఆపెడి. 8) a decrease in velocity, negative acceleration, వేగ వృద్ధిక్రమంలో తగ్గింపు.

**retch,** **(రెచ్)** 1) *vi.* make an effort to vomit, to make efforts to vomit, make straining movements like those of vomiting, ఓకరించు, డోకు. 2) –*vt.* to throw up in retching, vomit, వెలువరుచు, బయటకు పంపు.

**retec'tion,** **(రిటెక్షన్)** *n.* the act of disclosing something concealed, detection, బయటపెట్టుట, రహస్యము తెలిసి కొనుట – తెలియజేయుట.

**re-ten'tion,** **(రిటెన్షన్)** 1) *n.* keeping, ఉంచివేయుట. 2) remembrance, మనస్సు నందుంచుకొనుట. 3) a retaining, నిలబెట్టుకొనుట. 4) a being retained, నిలబెట్టిన. 5) the power to retain, ఆపుకొను శక్తి. 6) the ability to remember, జ్ఞాపకశక్తి.

**re-ten'tive,** **(రిటెన్టివ్)** 1) *a.* retaining, పట్టుకొనెడు. 2) able to hold or keep, ఉంచుకొనగల, ధారణాశక్తిగల. 3) able to remember easily, తేలికగా జ్ఞాపక ముంచు కొనదగిన.

**re-ten'tiveness,** **(రిటెన్టివ్‌నెస్)** *n.* memory, ధారణాశక్తి.

**retex',** **(రిటెక్స్)** *vt.* annul, రద్దుచేయు.

**ret'icence, ret'icency,** **(రెటసెన్స్,రెటసెన్సి)** 1) *n.* reserve in speech, మౌనం. 2) the tendency to be silent or say little; reserve in speech, మాటలాడ కుండుట.

**ret'icent,** **(రెటిసెంట్)** 1) *a.* reserved, ధారళంగా మాటలాడని. 2) disposed to keep silent or say little, not speaking freely, reserved in speech, స్వేచ్ఛగా మాట్లాడని, నిశ్శబ్దంగా ఉండుట.

**ret'icle,** **(రిటికల్)** 1) *n.* a small net, చిన్నవల. 2) a line, or a network of fine lines, wires, or the like, placed in the focus of the objective of a telescope or other optical instrument to make accurate observation easier, వరుస లేక తీగలు, వరుసలుగా అనేకము ఉంచి స్పష్టంగా చూడగలిగిన పరికరములతో కూడిన ఏర్పాటు.

**re-tic'ular, re-tic'u-late,-d,** **(రెటిక్యూల(ర్), రెటి క్యూలేటిడ్)** 1) *n.* having the form of a net, netlike, వలవలెనున్న. 2) intricate, ఇరుక్కొన్న. 3) entangled, చిక్కుకొన్న.

**re-tic'u'la'tion,** **(రెటిక్యులేషన్)** 1) *n.* network, వలవలె అల్లుట, అల్లిక పని. 2) a reticulated formation, arrangement, or appearance, network, అల్లిక ఏర్పాటు. 3) one of the meshes of a network, అల్లికజాలంలో ఒక జల్లెడ తీగవల.

**ret'icule,** **(రెటిక్యూల్)** 1) *n.* a little bag of network, చిన్న వలసంచి, జోలె. 2) a woman's small handbag, especially one with a drawstring, స్త్రీల చిన్న చేతి సంచి.

**ret'iform,** **(రెటిఫామ్)** *a.* netlike; reticulate, వలవలె చేయబడిన.

**ret'ina,** **(రెటీన)** *n.* a layer of cells at the back of the eyeball which is sensitive to light and receives the images of things looked at, కంటి లోపలిపొర, నేత్రాంతః పటలం.

**ret'inal,** **(రెటినల్)** *a.* fr. retina, కంటిరెటీనాకు సంబంధించిన,

**ret'inol,** **(రెటినల్)** *n.* an oil from resin, a yellowish oil obtained by the distillation of resin, used especially in printing inks and lubricants, గుగ్గిలతైలం.

**ret'inue,** **(రెటిన్యూ)** 1) *n.* a train of attendants, escort, పరిజనం, పరివారం. 2) a group of attendants or followers, following, పరిజన సమూహం.

**re-tire',** ★★ **(రిటైర్)** 1) *vi.* keep aloof, retreat, వెనుకకుపోవు. 2) go into seclusion, చాలించుకొని పోవు, ఉద్యోగ వ్యవహారాదులు చాలించుకొను, ఏకాంతమునకు పోవు. 3) go to bed, పడకకుపోవు. 4) to give up an office or occupation, especially because of approaching old age, వృత్తిని లేక పదవిని వదలుకొను. 5) to go away, especially to a place which is more quiet, వెళ్ళిపోవు. 6) to go back, retreat, వెనుకకు పోవు. 7) to recede or appear to recede, వెనుకకు చేరు. 8) –*vt.* to remove from an office or occupation, ఉద్యోగాదులనుండి

నిలిపివేయు లేక చాలింపజేయు, ఉద్యోగం లేక వృత్తి నుంచి తీసివేయు. 9) to withdraw, draw back, send back, విరమించుకొను, వెనుకకు పంపు. 10) to withdraw from circulation and pay off (bonds, loans, or other securities), పంపకం నుంచి తొలగించు. 11) to put out (a batter or side) in baseball and cricket, ఆపివేయు.

**re-tired',** ★ **(రిటైర్(ర్)డ్)** 1) *a.* retiring to bed, ఏకాంతమునకు బోయిన. 2) secluded, విజంగానున్న. 3) withdrawn from one's occupation, ఉద్యోగం, వ్యాపారం మొ॥ చాలించుకొనిన. 4) reserved, retiring, ప్రత్యేకంగా ఉంచబడిన. 5) secluded, shut off, hidden, మూసివేయబడిన,దాచిన.

**re-tired'ly, (రిటైర్డ్‌లీ)** *adv.* withdrawn from one's occupation, ఏకాంతంగా.

**re-tire'ment,** ★ **(రిటైర్‌మెంట్)** 1) *n.* retiring from service, ఉద్యోగం మొ.వి., చాలించుకొనిపోవుట. 2) the act of retiring or state of being retired, withdrawal, పదవీ విరమణ. 3) going into seclusion, ఏకాంతమునకు పోవుట. 4) solitude, ఏకాంతస్థం. 5) seclusion, ఏకాంతంగానుండుట.

**re-tir'ing, (రిటైరింగ్)** 1) *a.*shy, బిడియంగల. 2) bashful, reserved, కలుపుగోలు తనంలేని. 3) shri nking from society or publicity, reserved, సమూహంలో కలవలేని ప్రచారానికి విముఖుడైన.

**re-tort', (రిటార్ట్)** 1) *vt.* curve back, వెనుకకు వంచు. 2) throw back, తిరిగివేయు. 3) say in sharp spiteful rejoinder, to return in kind, turn back on, బదులు నింద లేక వాదం, మొ. వేయు. 4) –*vi.* make a severe reply, ప్రత్యాక్షేపంగా చెప్పు. 5) to reply quickly or sharply, మాటకు మాటగా జవాబిచ్చు. 6) –*n.* a keen or sharp rejoinder, బదులు నింద, ప్రతిగా చేసిన పని లేక అవమానం. 7) a retort of glass with a long snout used to distill liquids, బట్టీ, వంకరమెడ గల బుడ్డి, లేక సీసా. 8) the act of retorting, ప్రత్యాక్షేపం చేయుట. 9) a sharp or witty reply, especially one that turns the first speaker's statement or argument against him, దెబ్బకు దెబ్బగా జవాబిచ్చు.

**re-tor'tion, (రిటార్షన్)** 1) *n.* a bending, turning, or twisting back, మళ్లగొట్టుట–త్రిప్పుట. 2) the act of turning or bending back, వెనుకకు వంగగొట్టుట. 3) (International Law.) a retaliation in kind by one state upon the citizens of another by imposing equivalent restrictions to those originally imposed on the citizens of the other state, ఒక దేశం వేరొక దేశం పై ఒక చర్య తీసుకొనిన అదేరకమైన చర్య బాధిత దేశం తీసుకొను.

**re-touch', (రిటచ్)** *vt.* to improve (as a photographic negative, painting, or composition) by new touches or slight changes, దిద్దు, సవరించు. 2) –*vi.* to give retouches, మరి కొన్ని మెరుగులుదిద్దు. 3) revise, పునఃపరిశీలన చేయు. 4) –*n.* co-rrection, దిద్దుబాటు. 5) a second or further touch given, as to a picture or composition, to improve it, సవరణ.

**re-trace', (రిట్రేస్)** 1) *vt.* to go or trace back over, వచ్చిన త్రోవను మళ్ళీ తీసికొనిపోవు. 2) to trace again in memory, recall, మనస్సులో జ్ఞాపకము తెచ్చుకొను. 3) to go over again with the sight or attention, మరల మరల దృష్టి పెట్టు.

**re'tract', (రిట్రాక్ట్)** 1) *vt.* to withdraw; take back', వెనుకకు త్రిప్పుకొను. 2) to draw back or in, మళ్ళించుకొను, ముందు తాను చెప్పిన దానినే కాదని విడిచిపెట్టు.

**re-trac'tion, (రిట్రాక్షన్)** 1) *n.* recalling, recantation, వెనుకకు తీసికొనుట, ముందు చెప్పినదానినే కాదని విడిచిపెట్టుట, ఉక్తత్యాగం. 2) the act of taking back, withdrawal of a promise, statement, or the like, వాగ్దానం ప్రకటనవంటి వానిని వెనుకకు తీసుకొనుట. 3) retractile power, వెనుకకు తీసుకొను.

**re-treat',** ★ **(రిట్రీట్)** 1) *n.* the act of going back or withdrawing, వెనుకకు పోవుట, పారిపోవుట, పలాయనం. 2) shelter, పారిపోయి దాగెడు స్థలం. 3) seclusion, ఏకాంత స్థలం. 4) a signal for retreat, వెనుకకు పోవు చిహ్నం. 5) the ceremony at sunset during the lowering of the flag, జెండాను సూర్యాస్తమయమప్పుడు దించుతూ చేయు సంప్రదాయ ఉత్సవం. 6)a signal on a bugle or drum during this ceremony, ఈ జెండా దించు సమయమున ఊదుబాకా. 7) a safe, quiet place; place of rest or refuge, ప్రశాంతంగా రక్షణగా ఉండే స్థలం. 8) an asylum for insane people and for habitual drunkards, మానసిక వికలాంగులకు త్రాగుడుకు బానిసైన వారికి ఆవాసం. 8)–*vi.* to draw back; take away; remove, వెనుకకుపోవు, పారిపోవు.

**retrench', (రిట్రెన్చ్)** 1) *vt.* lessen, curtail, తగ్గించు. 2) cut off, to cut down or reduce (expenses), తక్కువ చేయు. 3) (Military.) to protect by a retrenchment, తగ్గింపుతో రక్షణ కల్పించు.

**re-trench'ment, (రిట్రెంచ్‌మెంట్)** 1) *n.* a cutting down or reduction of expenses, తగ్గింపు, తక్కువ చేయుట. 2) a cutting down, cutting off, తగ్గింపు. 3) a second defense within an outer line of fortification, కోటలో బయటి ప్రాకారం వద్ద ఏర్పాటు చేసిన రక్షణ వలయం.

**ret'ri-bu'tion, (రిట్రిబ్యూషన్)** *n.* a deserved punishment; return for evil done, or sometimes for good done, ప్రతిఫలం (దండనగాని, బహుమానం గాని).

**re-trib'utive, re-trib'utory, (రిట్రిబ్యూటివ్, రిట్రి బ్యూటరీ)** *a.* paying back, bringing or inflicting punishment in return for some evil, wrong, etc., ప్రతిఫలం ఇచ్చెడు, శిక్ష చేసెడు.

**re-triev'able, (రిట్రీవబల్)** *a.* to get again; recover, తిరిగి పొందదగిన, మరల సంపాదించదగిన.

**re-triev'al, (రిట్రీవల్)** *n.* recovery, restoration, మరల సంపాదించుట.

**re-trieve', ★ (రిట్రీవ్)** 1) *vt.* recover, మరల సంపాదించు. 2) regain, restore, తిరిగి తెచ్చుకొను. 3) repair, బాగుచేయు.

**re'trocede, (రిట్రొసీడ్)** 1) *vt.* cede or yield back, తిరిగి ఇచ్చివేయు. 2) to cede back (territory or privilege), వెనుకకుపోవు. 3) –*vi.* go back, recede, వెనుకకు బోవు.

**re'tro-ces'sion, (రెట్రసెషన్)** 1) *n.* the act of going back, తిరిగి ఇచ్చివేయుట. 2) the act of ceding back, వెనుకకుపోవుట.

**retrograda'tion, (రెట్రగ్రడేషన్)** 1) *n.* a backward movement, retreat, decline, deterioration, వక్రీభవనం, తిరోగమనం. 2) (astronomy.) an apparent backward motion of a planet or asteroid from east to west, ఒక గ్రహం యొక్క దృశ్యమాన తిర్యక్చలనం. 3) r. of arc, చాపవక్రత్వం. 4) r. of planet, గ్రహం వక్రించుట, వక్రగతి.

**re'trograde, (రెట్రగ్రేడ్)** 1) *vi.* recede, వెనుకకుపోవు లేక నడచు. 2) deteriorate, తక్కువ స్థితికిబోవు, చెడు. 3) to move or go backward, వెనుతిరుగు, వెనుకకుపోవు. 4) to fall back toward a worse condition, grow worse, decline, deteriorate, హీనస్థితికి పడిపోవు. 5) (astronomy.) (of a planet or asteroid) to appear to move backward from east to west, తూర్పు నుంచి పశ్చిమంగా వెనుతిరుగు. 6) –*a.* moving backward, వెనుకకు బోయెడు, వెనుకవైపైన. 7) becoming worse, declining, deteriorating, హీనస్థితికి జారు, 8) inverse or reversed, తలక్రిందైన, వ్యతిరేకించిన. 9) opposed, contrary, వ్యతిరేకమైన, వ్యతిరేకించిన.

**re'tro'gres'sion, (రెట్రాగ్రెషన్)** 1) *n.* back ward movement, వెనుకకు పోవుట, ప్రతీపగమనం. 2) the process of becoming worse, falling off, decline,deterioration, degeneration, చెడిపోవుట, హీనత చెందుట, తగ్గిపోవుట, క్షీణించుట.

**re'trogressive, (రెట్రాగ్రెసివ్)** 1) *a.* moving backward, వెనుకకు నడచెడు, క్షీణదశ నొందుచున్న. 2) becoming worse, declining, deteriorating, హీనత చెందు.

**retro-lingual, (రెట్రొలింగ్వల్)** *a.* having a tongue which is bent backwards, వెనుకకు మడచిన నాలుక గల.

**re'trospect, (రెట్రొస్పెక్ట్)** 1) *n.* view of some thing past, గతావలోకనం. 2) a survey, as of past time or events, thinking about the past, వెనుకకుచూచుట, గడిచినదాని ఆలోచించుట. 3) – *vi.* to look back in thought, వెనుకకు చూచు. 4) to refer (to), సూచించు.

**re'tro-spec'tion, (రెట్రొస్పెక్షన్)** 1) *n.* the act or fact of looking back on things past; survey of past events or experiences, గడచిన దానిని తిరిగి ఆలోచించుట. 2) a reference to something, ఒకదానికి ఏర్పరచిన సూచన.

**re'tro-spec'tive, ★ (రెట్రొస్పెక్టివ్)** 1) *a.* looking backward, contemplating things past, surveying past events or experiences, వెనుకకు చూచెడు, గడచిన దానిని తిరిగి ఆలోచించెడు, గడచినదానిని గుఱించి. 2) looking or directed backward, వెనుకకు చూచెడు. 3) applying to the past; retroactive, గతకాలమునకు చెందిన.

**retund, (రిటన్డ్)** 1) *vt.* blunt, అంచుమడచి వాడిమి పోగొట్టు, మొద్దు చేయు. 2) to tune (a musical instrument) again, సంగీత వాయిద్యమును మరల శృతిచేయు.

**re-turn', ★ (రిటాన్)** 1) *vi.* come back, తిరిగివచ్చు. 2) to go or come back, తిరిగిపోవు, మళ్ళు. 3) reply, సమాధానమిచ్చు. 4) to make an answer or reply, జవాబిచ్చు. 5) –*vt.* repay, తిరిగి యిచ్చివేయు. 6) requite, బదులుగా చేయు. 7) to reply, ఉత్తరం చెప్పు. 8) to bring back, బదులుగా చేయు. 9) give back, ఇచ్చివేయు. 10) send back, hit back, put back, or pay back, వెనుకకు పంపు. 11) to yield, లొంగు, లోబడు. 12) to report or announce officially, అధికారంగా ప్రకటించు. 13) to reply, answer, జవాబిచ్చు, జవాబుచెప్పు. 14) to elect or reelect to a lawmaking body, ఒక శాసనసభకు ఎన్నికగు లేక తిరిగి ఎన్నుకొనబడు. 15) to lead (the suit led by one's partner in a card game), పేకాటలో పందెమువేయు. 16) to continue (as a wall or molding), turn at an angle, కొనసాగించు. 17) to reflect (as light or sound), కాంతి, శబ్దంవలె వెనుకకుమరలు 18) –*n.* the act of going or coming back; happening again, తిరిగివచ్చుట, లేకపోవుట. 19) giving back, తిరిగి యిచ్చివేయుట. 20) repayment, చెల్లింపు, చెల్లు. 21) re-quital, ప్రతీకారం. 22) profit, ఫలం, లాభం. 23) a bringing back, giving back, sending back, hitting back, putting back, paying back, వెనుకకు వచ్చుట. 24) a thing returned, తిరిగి ఇచ్చివేయబడిన వస్తువు. 25) often, returns. profit, amount received, తరచుగా నివేదికలు, లాభం, సొమ్మువచ్చినట్టిది. 26) a report, account, నివేదిక, జరిగిన విషయము. 27) a reply, answer, జవాబు, సమాధానం. 28) the

ratio of the yield on a unit of a product to the cost of the unit, ఒక ప్రమాణ ఉత్పత్తికి, ప్రమాణ ఉత్పత్తి ఖర్చుకు గల నిష్పత్తి. 29)(sports) the act of hitting or striking back the ball in play, ఆటలో బంతిని వెనుకకుపోవునట్లు తిరిగికట్టు లేక తన్ను. 30) never to r. = ఎన్నటికిని తిరిగిరాకుండా. 31) to r. to life = సజీవియగు. 32) r. good for good = మంచికి మంచి ప్రతిగా చేయు. 33) to. r. an injury = ప్రత్యపకారమొనర్చు. 34) on your r. = మీ పునరాగమమున. 35) in r. = ప్రతిఫలంగా ప్రతీకార ంగా, 36) injury in r. అప్రకారం. చేయుటయే ప్రతిఫలంగా. 37) benefit in r. = ప్రత్యుపకారంగా.

**re-un'ion,** (రీ యూనియన్) *n.* 1) reuniting, the act or process of coming together again, తిరిగి కలయిక. 2) the fact or state of being reunited, తిరిగి కలుసుకొనుట. 3) a social gathering of persons who have been separated or who have interests in common, ఒకే ఆసక్తులు కలవారు లేక విడిపోయిన వారు తిరిగి కలుసుకొనిన సమావేశం.

**re'u-nite,** (రీ యునైట్) 1) *vt.* to bring together again, తిరిగికూర్చు, మరల కలుపు. 2) –*vi.* to come together again, తిరిగి కలియు, మళ్ళీ చేరుకొను.

**revanche,** (రివాంచె) 1) *n.* revenge, a return match; retaliation, పగ, మారుపందెపు ఆట. 2) harm done in return for a wrong; returning evil for evil; vengeance, ప్రతీకారం. 3) a desire for vengeance, ప్రతీకారేచ్ఛ. 4) a chance to win in a return game after losing a game, ఒకసారి ఓడిన తరువాత తిరిగి రెండవసారి ఆటలో గెలుచు అవ కాశం.

**re-veal,** ★★★ (రివీల్) 1) *vt.* make known, తెలియజేయు, బహిరంగంచేయు. 2) to make known, divulge, తెలియచేయు, తెలియచెప్పు. 3) to display, show, ప్రదర్శించు, చూపు.

**rev'el,** (రెవెల్) 1) *n.* riotous merry-making, carouse, త్రాగి త్రుళ్ళుట. 2) a noisy good time, merrymaking, సంతోషంతో త్రుళ్ళింతలాడు. 3) –*vi.* make merry, త్రాగి అరచుచు త్రుళ్ళు. 4) to take very great pleasure (in), చాలా ఆనందము పొందు. 5) to make merry, కేరింతలు కొట్టు.

**rev'elat'tion,** (రెవెలేషన్) *n.* 1) disclosing, బహిరంగంచేయుట, గూఢమును తెలియచేయుట. 2) disclosure, బయలుపడిన విషయం. 3) divine truth, శ్రుతి, శ్రుతిప్రకాశం,ఆవిష్కరణం.

**rev'eler, rev'eller,** (రెవెలర్) *n.* a person who revels or takes part in a revel, త్రాగి త్రుళ్ళేడు, వాడు.

**rev'el-rout',** (రెవెల్‌రూట్) *n.* త్రాగి త్రుళ్ళుట.

**rev'elry,** (రెవెల్రి) 1) *n.* engaging in a riotous festivity, అతిభోగం. 2) boisterous reveling or festivity, అతిపాన విలాసం. 3) wild merrymaking, తుములపాన మహోత్సవం, చాలామంది కలసి త్రాగి, తిని త్రుళ్లుట.

**re-venge',** ★ (రివెంజ్) 1) *vt.* revenge, పగదీర్చుకొను, ప్రతిగా కీడుచేయు. 2)–*n.* retaliation, పగదీర్చు కొనుట, ప్రత్యపకారం. 3) vindictiveness, ద్వేషం. 4) harm done in return for a wrong; returning evil for evil; vengeance, ఒక తప్పుకు ప్రతిగా ప్రతీకారం చేయుట. 5) a desire for vengeance, ప్రతీకారేచ్ఛ. 6) a chance to win in a return game after losing a game, ఒకసారి ఆటలో ఓడిన తరువాత తిరిగి గెల్చుకొను అవకాశం.

> **NOTE :** i) *Revenge* and *avenge* mean to punish someone in return for a wrong. *Revenge* suggests getting even with the opponent. *Avenge* suggests only a just punishment. So we say, the gangster revenged the murder of one of his men; I am fighting to avenge the wrong done to my family.
> ii) *Revenge* is usually used in passive with a reflexive pronoun. eg : *They revenged themselves on their creditors. Avenge* is generally used in the sense of punishing on behalf of the wrong done to another. eg : *He avenged the death of his friend.*

**re-venge'ful,** (రివెన్జ్‌ఫుల్) 1) *a.* resentful, పగపట్టిన, ద్వేషంగల. 2) feeling or showing a strong desire for revenge, తీవ్రమైన ప్రతీకారేచ్ఛ గల. 3) vengeful, vindictive, ద్వేషంగల.

**rev'enue,** ★★ (రెవెన్యూ) 1) *n.* money coming in; income, రాబడి,ఆదాయం. 2) the government department that collects taxes, పన్ను, రాజ్యస్వం. 3) a particular item of income, ఒక ప్రత్యేక తరహా ఆదాయం. 4) a source of income, ఆదాయవనరు.

**re-ver'berant,** (రివార్బరంట్) *a.* reverberating, ప్రతిధ్వని యిచ్చెడు.

**re-ver'be-rate,** (రివార్బరేట్) 1) *vt.* & *vi.* to echo back, ప్రతిధ్వనించు. 2) to be cast back; be reflected a number of times, as light or heat, వెనకకు మరలు. 3) to be deflected, as flame in a reverberatory furnace, మంట వెనుకకు తిరుగు. 4) to cast back; reflect (light or heat), ఉష్ణం వెలుగును వెనుకకు మరల్చు.

**re-ver'ber-ation,** (రివార్బరేషన్) 1) *n.*echo, ప్రతిధ్వని. 2) the act or fact of echoing back sound, ప్రతిఫలింపజేయుట. 3) the reflection of light or heat, కాంతి లేక ఉష్ణం వెనుకకు మరలుట. 4) the fact

of being reflected, పరావర్తనం చెందుట. 5) that which is reverberated, వెనుకకు మళ్ళినది. 6) reechoed sound, ప్రతిధ్వని యిచ్చిన.

**re-ver'berative, (రివార్బరేటివ్)** *a.* reverberating, ప్రతిధ్వని యిచ్చెడు, ప్రతిఫలింపజేసెడు.

**re-vere', (రివీ)** 1) *vt.* worship, భక్తి కలిగి ఉండు. 2) reverence, adore, వందించు. 3) to love and respect deeply; honor greatly; show reverence for, ప్రేమతో బాగుగా గౌరవించు.

**rev'erence, (రెవరన్స్)** 1) *n.*worship, భక్తి, వందనం. 2) veneration, భయభక్తులతో గూడిన గౌరవం. 3) a feeling of deep respect, mixed with wonder, fear, and love, గాఢభక్తి గౌరవం. 4) a deep bow, లోతైన భక్తి. 5) the condition of being greatly respected or venerated, బాగా గౌరవించుట లేక అభిమానించుట. 6) deference, ఇతరుల యెడల గౌరవం. 7) –*vi.* to regard with reverence, revere, భక్తితో చూచు.

**rev'erend, (రెవరండ్)** *a.* 1) worthy of great respect, పూజ్యుడైన. 2) venerable, పూజార్హుడైన. 3) having to do with or characteristic of clergymen, మత పూజారులకు మాత్రమే చెందిన.

**re'verent, rev'er'en'tial, (రెవరంట్, రెవరన్షల్)** *a.* respectful, feeling reverence; showing reverence, భక్తిగల, వినయంగల.

> **NOTE :** *Reverend* and *reverent* appear to mean the same and are commonly confused. The difference should be noted clearly. *Reverend* suggests that the person deserves respect. *Reverent* suggests that the person shows respect to others.

**rev'erie, (రెవరీ)** 1) *n.* inattention, పరధ్యానం. 2) a waking dream, dreamy thoughts; dreamy thinking of pleasant things, మనఃపరిభ్రమం. 3) the condition of being lost in dreamy thoughts, పరధ్యాన్నంలో మునిగి పోవుట. 4) a fantastic idea, ridiculous fancy, మంచి ఆలోచన కానీ పనికిరాని. 5) (music) a composition suggesting a dreamy or musing mood, స్వప్నావస్థలోకి తీసుకొనిపోవు సంగీతపు కూర్పు.

**re-ver'sal, (రివాసల్)** 1) *n.* setting aside, తప్పించుట. 2) a change to the opposite, ముందు వెనుకగా త్రిప్పివేయుట. 3) reversing or being reversed, వేయుట, త్రోసివేయుట. 4) (photography) a method of converting negatives into positives and positives into negatives by bleaching and redeveloping, ఫొటోగ్రాఫిక్ పాజిటివ్‌లను నెగిటివ్‌లుగా నెగెటివ్‌లను పాజిటివ్‌గా మార్చు ప్రకియ.

**re-verse', ★★ (రివర్స్)** 1) *vt.* turn upside down, త్రిప్పివేయు, తలక్రిందుచేయు. 2) set aside, తప్పించు, పడగొట్టు. 3) to turn the other way, turn inside out or upside down, వేరు విధంగా త్రిప్పు. 4) to work or revolve in the opposite direction, వ్యతిరేక దిశలో తిరుగు. 5) to change to the opposite, repeal, వ్యతిరేకంగా మారు. 6) to use or do in a way opposite to the usual method, మామూలు పద్ధతి కంటే వ్యతిరేక పద్ధతిచేయు, ఉపయోగించు. –*n.*7) rear, వెనుకప్రక్క. 8) the opposite or contrary, విపరీతం, వ్యత్యయం, విరుద్ధపక్షం. 9) reversal, మార్చివేయుట, మార్పు. 10) misfortune, విపరీతం, వ్యత్యయం, విరుద్ధపక్షం. 11) defeat, మార్చివేయుట, మార్పు. 12) the back, వెనుక. 13) an opposite or contrary motion or direction, వ్యతిరేక, తలక్రిందు దిశ. 14) the gear or gears that reverse the movement of machinery, వ్యతిరేక దిశలో తిరుగు యంత్రము యొక్క గేరు లేక గేరులు. 15) the arrangement of such a gear or gears, ఇట్టి గేరుల అమరిక. 16) a change to bad fortune; check or defeat, దురదృష్ట దశకు చేరు. 17) –*a.* turned backward; opposite or contrary in position or direction, తలక్రిందుగా త్రిప్పబడిన. 18) contrary, విరుద్ధమైన. 19) acting in a manner opposite or contrary to that which is usual, మామూలుగా ఉన్న విషయాలకంటే పూర్తిగా వ్యతిరేక దిశలో పనిచేయు. 20) causing an opposite or backward movement, వ్యతిరేక వెనుకవైపు దిశకు చలనం చెందు వ్యతిరేక, వెనుక దిశకు చెందిన చలనమును కలిగించెడు. 21) (printing) with black and white reversed, నలుపు, తెలుపుల తిరగబడిన విధానం వెనుకవైపుకు తిరుగు. 22) (military) connected with or facing towards the rear, వ్యతిరేక చలనమునకు సంబంధించిన. 23) r–s of fortune = దైవిక దుర్విపాతములు, భాగ్యపరిణామ నిర్నిమిత్తములు. 24) R. order = వ్యతిరేక పరిక్రమం.

**re-ver'sible, (రివార్సిబల్)** 1) *a.* that can be reversed; that can reverse, త్రిప్పివేయదగిన. 2) finished on both sides so that it can be worn with either side showing, రెండువైపుల మెరుగు పెట్టబడిన.

**rever'sion, (రివార్షన్)** 1) *n.*the return of an estate to the person who makes the grant or his heirs after the grant expires, ఇచ్చినవానికిగాని వాని వారసులకుగాని ఆస్తి తిరిగిపోవుట, ఉత్తరాధికారం, పరావృత్తి, పూర్వస్థితికి మరల వచ్చుట – తెచ్చుట. 2) a return, as to a former condition, practice, or belief, పూర్వపుస్థితి, ఆచారము లేక నమ్మకమునకు తిరిగి వచ్చుట. 3) an estate returning to the person who granted it or his heirs, ఇవ్వబడిన ఆస్తిని ఇచ్చిన వ్యక్తికిగానీ ఆయన వారసులకు తిరిగి ఇచ్చి వేయుట. 4) (biology) a return to an earlier type, atavism, the act or fact of turning or being turned the reverse way, reversal, పాత తరగతికి తిరిగివచ్చు. 5) a remainder, జ్ఞప్తికి తెచ్చునది.

**reversionary,** **(రివార్షనరీ)** 1) *a.* of, having to do with, or involving a reversion, ఉత్తర భోగ్యమైన, వెనుక అనుభవింపదగిన. 2) r. estate = వెనుక వారసత్వపు ఆస్తి. 3) r. heir = సర్వాధికారి. 4) r. right = వారసత్వపు హక్కు, ఉత్తరాధికారం, శేష భోగాధికారం.

**re-ver'sioner,** **(రివార్షన(ర్))** *n.* (law) a person who possesses the reversion to an estate, office, or the like, ఉత్తరాధికారి.

**re-vert',** **(రివాట్)** 1) *vt.* reverse, వెనుకముందుగా త్రిప్పు. 2) *–vi.* to go back, return, మరలవచ్చు, లేకపోవు. 3) to go back to a former possessor or his heirs, ఇంతకు ముందు గల అనుభవ భోక్తం లేక వారి వారసులకు చెందు. 4) (biology) to go back to an earlier stage of development, పాత అభివృద్ధిస్థాయికి చేరు.

**rev'ery,** **(రివరీ)** 1) reverie, పరధ్యానం. 2) inattention, మనఃపరిభ్రమం.

**re-vest',** **(రివెస్ట్)** *vt.* to vest (a person) again, as with ownership, office, or power, తిరిగి దుస్తువేయు.

**re-view',** ★★★ **(రివ్యూ)** 1) *n.* revision, పునర్వ్యమర్శనం, పునశ్చరణం. 2) criticism, పరీక్ష, గుణదోష వివేచనం (కృతి), విమర్శనం. 3) the act or process of studying again, తిరిగి చదువుట. 4) the act or process of looking back, survey, సింహావలోకనం. 5) reexamination, పునః పరీక్ష. 6) (law) an examination or revision of the decision or proceedings of a lower court by a higher one, క్రింది కోర్టువారు విచారించిన దానిపై పై కోర్టువారు పునర్విచారణ చేయుట. 7) an examination, inspection, పరిరక్షణ, తనిఖీ. 8) an account of a book, play, motion picture, concert, ballet, or exhibition, giving its merits and faults, ఒక సినిమా సంగీతకచ్చేరీ, బాలే నృత్యం, వస్తు ప్రదర్శనలయందలి తప్పొప్పులను విచారించిన వివరం. 9) a magazine containing articles on subjects of current interest, including accounts of books, సమీక్ష. 10) revue, విమర్శ. *–vt.* 11) to study again; look at again, తిరిగిచూచు, తిరిగి పరీక్షచేయు. 12) to look back on, to look at with care, examine again, examine, గుణదోష నిరూపణం చేయు. 13) (law) to subject (a decision or proceedings) to examination or revision, జాగ్రత్తగా చూచు, పరీక్షించు. 14) to inspect formally, ఒక నిర్ణయమును లేక అధికారాజ్ఞను పరీక్షచేసి. 15) to examine to give an account of, పునర్విచారణచేయు.

**re-view'er,** **(రివ్యూయర్)** 1) *n.* a person who reviews, (గ్రంథ) విమర్శకుడు. 2) a person who writes articles discussing books, plays, motion pictures, concerts, ballets, or exhibitions, గ్రంథ విమర్శ, కార్యక్రమముల సమీక్ష.

**re-vile,** **(రివైల్)** 1) *vt.* abuse; తిట్టు, నిందించు. 2) vilify, నిందించు. 2) to call bad names, నిందించు. 3) abuses with words, తిట్టు,

**re'vil'er,** **(రివైల(ర్))** *n.* a person who calls, bad names; abuse with words, దూషకుడు.

**re-vil'ing,** **(రివైలింగ్)** *n.* to criticize (someone) strongly, దూషణ, తిట్టు.

**re-vis'al** **(రివిసల్)** revision; పునర్విమర్శ, పునసమీక్ష.

**re-vise',** ★ **(రివైజ్)** 1) *vt.* re-examine, మరలచూచు, తప్పులు దిద్దుటకు మరియొకసారి చూచు. 2) to read carefully in order to correct or make improvements, look over and change, examine and improve, పునఃపరీక్ష చేయు. 3) to change, alter, మార్చు.

**re-vi'sion,** ★★ **(రివిజన్)** 1) *n.* revisal, the act or work of revising, పునర్విమర్శ, తప్పులు దిద్దుటకు మరల చూచుట. 2) a revised form or version, మేలుప్రతి. 3) a careful scrutiny or review of work, సమీక్ష.

**re-vi'sory,** **(రివైజరి)** *a.* revising, of or having to do with revision, పునర్విమర్శ చేసెడు.

**re-viv'al,** **(రివైవల్)** 1) *n.* the act or process of bringing or coming back to life or consciousness, resusitation, తిరిగి బ్రతుకుట లేక బ్రతికించుట. 2) renewed activity, పునరుద్ధారణ. 3) a restoration to vigor or health, పునరారోగ్యం లేక పునశ్శక్తి వంతుడగుట. 4) something revived, పునసమీక్ష చేయబడినట్టిది. 5) an awakening or increase of interest in religion, మత విషయ ములలో జాగృతపరచుట లేక ఆసక్తిని అభివృద్ధి చేయుట. 6) special services or efforts made to awaken or increase interest in religion, మత జాగృతికి చేయు ప్రత్యేక ప్రయత్నాలు.

**re-vive',** ★★ **(రివైవ్)** 1) *vt.* to bring back to life or consciousness, తిరిగి బ్రతికించు. 2) reanimate, మరల ప్రాణం కలుగజేయు. 3) to bring back to a fresh, lively condition, మరల వృద్ధిపొందించు, ఉద్ధరించు, తిరిగి ప్రాణము గల స్థితికి తెచ్చు. 4) to make fresh, restore, పునరుద్ధరించు. 5) to bring back to notice, use, fashion, memory, or activity, తిరిగి ఉపయోగమునకు, గుర్తింపుకు, జ్ఞాపకమునకు తెచ్చు. 6) (chemistry) to restore to its natural form, reduce to its uncombined state, సహజ స్థితికి తెచ్చు. 7) *–vi.* return to life, తిరిగి బ్రతుకు. 8) become popular, మరల వృద్ధిపొందు. 9) to come back to life or consciousness, సహజ స్థితికి తెచ్చు, సంయోగం చెందని స్థితికి తెచ్చు. 10) to come back to a fresh, lively condition, జీవం పొంది స్మృతికి వచ్చు.

**reviv'ify,** **(రివివిఫై)** *vt.* recall to life, to restore to life, give new life to, మరల ప్రాణం వచ్చునట్లు చేయు.

**rev'i-vis'cent,** **(రివివిసెంట్)** *a.* able to revive, returning to life or vigor, తిరిగి బ్రతుకునట్టి.

**rev-ocable,** **(రివకబల్)** *a.* 1) that can be repealed, త్రిప్పివేయదగిన. 2)cancelled, or withdrawn, కొట్టివేయదగిన.

**rev'o-ca'tion,** **(రివకేషన్)** 1) *n.* repeal, కొట్టివేయుట. 2) recall, వెనుకకు పిలుచుకొనుట. 3) the act of revoking; repeal; cancelling; withdrawal, కొట్టివేయుట, రద్దుచేయుట, ఉపసంహరించుకొనుట.

**rev'ocatory,** **(రివకేటరి)** *a.* revoking, recalling, repealing, కొట్టివేయునట్టి, రద్దుచేయునట్టి, ఉపసంహ రించుకొనునట్టి.

**re-voke',** **(రివోక్)** 1) *vt.* cancel, reverse, కొట్టివేయు, త్రోసివేయు, తప్పించు. 2) to take back, repeal, వెనుకకు తీసుకొను. 3) cancel, రద్దుచేయు. 4) with-draw, ఉపసంహరించు. 5) to call back, వెనుకకు పిలుచు.

**re'volt',** **(రివోల్ట్)** 1) *n.* the act or state of rebel-ling, తిరుగుబాటు, ఎదిరింపు. 2)–*vi.* rebel, తిరుగబడు, ఎదిరించు. 3) be disgusted, అసహ్యపడు, విముఖత కలుగజేయు. 4)–*vt.* shock, repel, అసహ్యం పుట్టించు, విముఖత కలుగజేయు. 5) to turn away from and fight against a leader, వెళ్లిపోయి నాయకునికి వ్యతిరేకముగా పోరాడు. 6) rise against the gov-ernment's authority, ప్రభుత్వ అధికారమునకు విరుద్ధంగా పోరాడు. 7) to turn away with dis-gust, అసహ్యంతో తిరిగిపోవు.

**re-volt'ing,** **(రివోల్టింగ్)** *a.* disgusting, repulsive; అసహ్యమైన. having rebel against authority or tradition, తిరుగుబాటుగల.

**rev'o-lu'tion,** ★★★ **(రెవల్యూషన్)** 1) *n.* rotation, భ్రమణం చేయుట, తిరుగుట, చుట్టివచ్చుట. 2) a cycle of successive changes or events, కాలచక్రం. 3) a complete overthrow of an established government or political system, రాజ్యమందు సకలమును మారుట; విద్రోహం, విప్లవం. 4) a com-plete change, విప్లవం, సంపూర్ణమార్పు. 5) move-ment around some point in a circle or curve, ఒక బిందువు లేక వృత్తం లేక వక్రరేఖ వద్ద భ్రమణం. 6) the act or fact of turning around a center or axis, rotation, భ్రమణం. 7) the time or distance of one revolution, భ్రమణకాలం. 8) a complete cycle or series of events, ఒక భ్రమణం లేక సంఘటనల వరుస క్రమం.

**rev-o-lu'tionary,** ★★ **(రెవల్యూషనరి)** 1) *a.* causing a revolution, మూలం నుండి మార్పు చేయునట్టి. 2) of a revolution, connected with a revolution, విప్లవమునకు సంబంధించిన. 3) bringing or caus-ing great changes, గొప్ప మార్పులను తీసుకొనివచ్చు.

**rev'o-lutionize,** **(రెవల్యూషనైజ్)** 1) *vt.* to change completely, produce a very great change in, సకలమును తలక్రిందుచేయు, వేరుతో పెకలించు. 2) to cause a revolution in the government of, ప్రభుత్వంలో విప్లవం తెచ్చు. 3) to indoctrinate with revolutionary ideas, విప్లవ భావాలతో మనసుమార్చు.

**re-volve',** ★ **(రివాల్వ్)** 1) *vi.* rotate, to move in a circle; move in a curve around a point, ప్రవర్తించు, చుట్టివచ్చు, గుండ్రంగా చక్రం వలె తిరుగు. 2) to turn around a center or axis, rotate, అక్షం చుట్టు పరిభ్రమించు, తిరుగు. 3)to move in a com-plete cycle or series of events, అనేక సంఘటనల వెంట తిరుగు. 4) to be turned over in the mind, మనస్సులో తిరుగు. 5) –*vt.* rotate, to cause to move around, చక్రంవలె త్రిప్పు. 6) meditate on, to turn over in the mind, consider from many points of view, మళ్ళి మళ్ళి ఆలోచించు, తలపోయు. 7) to cause to move about a central point, ఒక కేంద్రబిందువు చుట్టూ తిరుగునట్లు చేయు.

**re-volv'er,** **(రివాల్వ(ర్))** 1) *n.* a pistol that can be fired several times without reloading, రివాల్వరు అనేక గుండ్లు వెంట వెంటనే కాల్చదగిన తుపాకి. 2) a person or thing that revolves, భ్రమణం చేయు వ్యక్తి.

**re-vul'sion,** **(రివల్షన్)** 1) *n.* a sudden, violent change or reaction, especially of disgust, అసహ్యం, విరక్తి, విరాగం, అకస్మాత్తుగా, తీవ్రంగా ఏర్పడిన ఏహ్యభావం. 2) a feeling of strong distaste or aversion created by such a change, repug-nance, అసహ్యం, ప్రతికూలత శరీరంలోని ఒక భాగం నుంచి రక్తమును తీయుట. 3) a drawing or being drawn back or away, especially suddenly or violently, అకస్మాత్తుగా, తీవ్రంగా వెనక్కులాగు. 4) the fact of being withdrawn, ఉపసంహ రించుకొనుట. 5) a sudden reverse tendency, as in busi-ness, వ్యాపారం మొదలైన వానితో అకస్మాత్తుగా వ్యతిరేక సూచన.

**re-ward',** ★★ **(రివార్డ్)** 1) *vt.* remunerate, ప్రతిఫలమిచ్చు, బహుమానమిచ్చు. 2)–*n.* recompense, a return made for something done, ప్రతిఫలం, వేతనం. 3) money given or offered, బహుమతి, ఈనాం.

**re-write',** ★ **(రీరైట్)** 1) *vt.* to write again, తిరిగి వ్రాయు. 2) write in a different form, వేరు పద్ధతిలో వ్రాయు. 3) revise, సంస్కరించు. 4) to write (a news story) from material supplied over the telephone or in a form that cannot be used as copy, ఒక విధంలో ఉన్నదానిని అట్లేగాక వేరు విధంగా వ్రాయు. 5) – *n.* the act or process of rewriting, సంస్కరణ. 6) a new story that is rewritten, సంస్కరించిన, క్రొత్త కథ.

**rex,** (రెక్స్) *n.* a king, రాజు.

**rex cat,** (రెక్స్‌క్యాట్) any one of a breed of short-haired cats with soft, closely curled coats and curly whiskers, ఒక రకమైన పిల్లి.

**rey'nard,** (రెనాడ్) *n.* a fox, the name for the fox in stories and poems. Reynard, the fox is the main character in a group of medieval fables about animals, నక్క, అనేక పాశ్చాత్య కథలలో నక్కకు ఇవ్వబడిన పేరు.

**rhadaman'thine,** (ర్యాదామన్‌థైన్) 1) *n.* a final judgement, తుది తీర్పు. *a.* 2) of or having to do with rhadamanthus, తుది తీర్పుకు సంబంధించిన. 3) very strict, బాగా కఠినమైన.

**rham'phoid,** (ర్యామ్‌ఫోయిడ్) *a.* beak-shaped, (పక్షి) ముక్కువంటి ఆకారంగల.

**rhap-sod'ical,** (ర్యాప్‌సాడికల్) 1) *a.* unco-nnected, సంబంధంలేని, అసంబద్ధమైన. 2) of, having to do with, or characteristic of rhapsody, అననిత్వంగా ఒకదానికి ఒకటి సంబంధం లేని. 3) extravagantly enthusiastic, అతితనంతో కూడిన ఆసక్తి గల. 4) ecstatic, పారవశ్యత కలిగిన.

**rhap'sodist,** (ర్యాప్‌సాడిస్ట్) 1) *n.* a person who talks or writes with extravagant enthusiasm, అసంబద్ధ కావ్యం వ్రాయువాడు. 2) a professional reciter of epic poetry in ancient Greece, ప్రాచీన గ్రీసుదేశంలో పురాణ కవితను వృత్తిరీత్యా కంఠస్థం చేసి చెప్పెడువాడు. 3) any professional reciter or singer of poems, పద్యములను వృత్తిరీత్యా కంఠస్థం చేసి అప్పచెప్పు వ్యక్తి.

**rhap'sody,** (ర్యాప్‌సాడి) 1) *n.* rambling composition, సందర్భాలు సరిగా లేని కావ్యం. 2) an utterance or writing marked by extravagant enthusiasm, అత్యాసక్తితో కూడిన మాటలు లేక వ్రాతలు. 3) an epic poem, or a part of such a poem, suitable for recitation at one time, ఒకసారి చదివి తిరిగి అప్ప చెప్పుటకు వీలైన పురాణ కవిత.

**rheometer, reometer,** (రియోమీటర్) 1) *ns.* an instrument for measuring electric currents, ప్రవాహ విద్యుత్ మాపకం. 2) an instrument for measuring the flow of blood, ప్రసరణ మాపకం.

**rheophare,** (రియోఫేర్) *n.* a wire through which electricity passes, విద్యుద్వాహక తీగ.

**rheoscope,** (రియోస్కోప్) *n.* an instrument that indicates the presence of an electric current, ప్రవాహదర్శకం, విద్యుద్వలయంలోనికి వేరువేరు విద్యున్నిరోధకములను పంపి విద్యుత్ప్రవాహం యొక్క బలమును నియంత్రించు పరికరం.

**rheostat,** (రియోశ్టాట్) *n.* an instrument for regulating the strength of an electric current by introducing different amounts of resistance into the circuit, తటిన్ని యమమాపకం.

**rheotome,** (రియోటోమ్) *n.* తటిత్ప్రవాహరోధకం.

**rheotrope,** (రెయోట్రోప్) *n.* a device for reversing the direction of an electric current, తటిత్ప్రవాహ పరివర్తకం.

**rhet'oric,** ★ (రెటరిక్) 1) *n.* the art of composition, సాహిత్య శాస్త్రం, అలంకార శాస్త్రం. 2) the art of using words in speaking or writing so as to persuade or influence others, వాక్చాతుర్యం. 3) the language used, అలంకారయుక్త భాష. 4) a book on rhetoric, అలంకార శాస్త్ర పుస్తకం. 5) mere display in language, భాషా ఆడంబరం.

**rhe-tor'ical,** (రెటొరికల్) 1) *a.* pert. to rhetoric, అలంకారశాస్త్ర సం. 2) figurative, వాక్యాలంకారమైన. 3) oratorical, వాక్చాతుర్యం గల. 4) of or having to do with rhetoric, అలంకారశాస్త్రమునకు సంబంధించిన. 5) using rhetoric, అలంకారమును ఉపయోగించు. 6) intended especially for display; artificial, కృతకమైన, కేవలం ఆడంబర ప్రదర్శనకే ఉద్దేశించిన.

**rhet'ori'cian,** (రెటరిషియన్) *n.* 1) one versed in rhetoric, అలంకార శాస్త్రజ్ఞుడు. 2) orator, a person skilled in rhetoric, వాగ్మి, మిక్కిలి చతురముగ మాటలాడువాడు. 3) a person given to display in language, అలంకార, ఆడంబర భాషను ఉపయోగించు వ్యక్తి. 4) a teacher of the art of rhetoric, అలంకారశాస్త్రమును బోధించు ఉపాధ్యాయుడు.

**rheum,** (రూమ్) 1) *n.* a mucous discharge, a watery discharge, such as mucus, tears, or saliva, శ్లేష్మం, కఫం, తెమడ. 2) a cold, catarrh, జలుబు, పడిసెం.

**rheu-mat'ic,** (రూమ్యాటిక్) 1) *a.* of or having to do with rheumatism, వాతరోగ సం. కీళ్ళవాతమునకు సంబంధించిన. 2) having or liable to have rheumatism, కీళ్ళవాతంగల లేక వచ్చెడు. 3) causing rheumatism, కీళ్ళవాతం కలిగించు. 4) –*n.* a person who has or is liable to have rheumatism, వాతరోగి.

**rheu'matism,** (రూమాటిజ్మ్) *n.* a disease with inflammation, swelling, and stiffness of the joints, కీళ్ళవాతరోగం, సంధివాతం, తిమురువాయువు.

**rheum'y,** (రూమి) 1) *a.* full of rheum, కఫ సం., కఫకరమైన, కఫంతో కూడుకున్న. 2) causing rheum, కీళ్ళవాతం కలిగించు. 3) damp and cold, చెమ్మ, తడిగల.

**rhinaesthe'sia,** (రినస్థీషియ) *n.* the power of something by nore, వాసనచూచు వ్యక్తి.

**rhi'nal,** (రినల్) *n.* of or having to do with the nose; nasal, నాసికకు–ముక్కునకు సం.

**rhinas'ter,** (రినాస్ట(ర్)) *n.* two-horned rhinoceros, రెండు కొమ్ములుగల ఖడ్గమృగం.

**rhini'tis,** **(రినిటిస్)** 1) *n.* inflammation of the nose, నాసికయందలి మంట-వ్యాధి. 2) inflammation of the mucous membrane of the nose, ముక్కునందలి పలుచని పొరయొక్క మంట.

**rhino,** **(రయినో)** *prefix.* nose, nasal, ముక్కు, ముక్కు సంబంధమైన.

**rhi-noc'eros,** **(రయినోసారస్)** *n.* a large animal with thick skin and one or two upright horns on the snout, ఖడ్గమృగం, గండకం, గాండామృగం.


rhinoceros

**rhinoclei'sis,** **(రయినోక్లీసిస్)** *n.*nasal obstruction, నాసికాపుటములందు వ్యాధివల్ల కలిగిన శ్వాసనిరోధం.

**rhinoplas'tic,** **(రైనోప్లాస్టిక్)** 1) *a.* noting a surgical operation for affixing an artificial nose, ముక్కుపోయిన వారికి కృత్రిమ ముక్కు తగిలించి కుట్టెడు శస్త్రవైద్యక్రియా సం. 2) of or having to do with rhinoplasty, కృత్రిమముక్కు అమర్చుటకు సంబంధించిన శస్త్రవైద్య క్రియా సంబంధ.

**rhi'nescope,** **(రైనోస్కోప్)** *n.* an instrument for examining the nose, ముక్కును పరీక్ష చేయుట కుపయోగించెడు యంత్ర సాధనం.

**rhizome,** **(రైజోమ్)** *n.* a rootlike stem lying on or underneath the ground, which usually sends out roots below and leafy shoots above; rootstock, అడ్డంగా పెరిగిన వేరు.

**rhu'-barb,** **(రూబాబ్)** 1) *n.* a garden plant with very large leaves, whose thick, sour stalks are used for making sauce or pies, రేవల్చిన్ని (మూలిక). 2) its stalks, ఆ మూలిక యొక్క కాండములు. 3) the sauce made of them, రేవల్చిన్ని మూలికయొక్క కషాయం. 4) a purgative medicine made from a kind of dried rhubarb, విరేచనకారి ఔషధం. 5) (slang) a violent argument or protest, usually marked by scornful comment, తీవ్రవాద వివాదం.

**rhyme,** ★ **(రైమ్)** 1) *n.* consonance of sound in the terminating words of the lines of verses, చరణాంతములందలి పదముల ఉచ్చారణ పోలిక, అంత్యనియమం, అంత్యప్రాసం, యమకం. 2) poetry, పద్య కావ్యం. 3) *–vi.* versify, పద్య కావ్యంచేయు. 4) to sound alike, especially in the last part, ఉచ్చారణయందు పోలియుండు. 5) to make rhymes, అంత్యప్రాసంగల గేయములు వ్రాయుట. 6) – *vt.* to put or make into rhyme, అంత్య ప్రాసంగా చేయు. 7) to use (a word) with another that rhymes with it, వేరొక పదాలతో అంత్య ప్రాస కలియునట్లు పద ప్రయోగం చేయుట.

**rhyme'less,** **(రైమ్‌లెస్)** *a.* without any rhyme, not pleasant to the eye or to hear, అంత్యప్రాసం లేని, యమకం లేని, చెవికింపు కాని.

**rhyme'r, rhyme'ster, rhym'ist,** **(రైమ(ర్), రైమ్‌స్ట(ర్), రైమిస్ట్)** *n.* poor versifier; స్వల్పంగ పద్యములు చేయువాడు, కుకవి, a person who makes rhymes. పద్యములు వ్రాయువాడు,

**rhythm,** ★★ **(రిదమ్)** *n.* measured beat; తాళం, లయ, movement with a regular repetition of a beat, accent, rise and fall, or the like; తారమంద్ర స్థాయిలు గల తాళం, లయ. a repetition of musical beats. సంగీత తాళముల పునరావృత్తి,

**rhyth'mic, - cal,** **(రిద్మిక్, రిద్మికల్)** 1) *a.* having rhythm, లయ సం., తాళ బద్ధమైన. 2) of or having to do with rhythm, లయకు తాళమునకు సంబంధించిన.

**rib'** ★ **(రిబ్)** 1) *n.* one of the curved bones extending around the chest from the backbone to the front of the body, ప్రక్క యెముక, పర్శువు. 2) a thick vein of a leaf, ఆకు యొక్క దళమైన ఈనె. 3) a joke, హాస్య ప్రసంగం. 4) – *vt.* to furnish or strengthen with ribs, ప్రక్కటెముకలు కూర్చు లేక ప్రక్క ఎముకలను బలంగా చేయు. 5) to tease, బాధపెట్టి ఏడిపించు, ఇబ్బందిపెట్టు.

**rib'ald,** **(రిబల్డ్)** 1) *n.* a low vulgar fellow, తుంటరి, దుష్టుడు, పోకిరి బండడు. 2) a person who is ribald or given to ribaldry, దుష్టుడైన వ్యక్తి. 3) *–a.* low, filthy, offensive in speech, coarsely mocking, irreverent, indecent, obscene, పోకిరియైన, ఆకతాయ, బూతైన.

**rib'aldry,** **(రిబల్‌డ్రి, రైబల్‌డ్రి)** 1) *n.* vulgar language, బూతు, బండమాటలు. 2) ribald quality or character, పోకిరి గుణములుగల. 3) ribald language, బూతుభాషవాడెడు.

**rib'and, rib'bon,** **(రిబ్ అండ్ రిబన్)** 1) *n.* fillet, a narrow strip of silk etc., నాడా, నవారు, సన్నపుదట్టి. 2) a lengthwise timber or the like used to secure a ship's ribs in position, పొడవుగా ఉండి ఓడ ప్రక్క బద్దీలను స్థానంలో ఉండునట్లు చేయుకొయ్య బద్దీలు.

**rice,** ★★ **(రయిస్)** 1) *n.* the starchy seeds or grain of a plant grown in warm climates, బియ్యం. 2) broken rice, బియ్యం. 3) grain, నూకలు, ధాన్యం. 4) cooked rice, అన్నం. 5) the plant itself, వరియొక్క. 6) *–vt.* to reduce to a form like rice, అన్నంవండు. 7) malted r. = ఉప్పుడు బియ్యం. 8) rice-milk, పాయసం, పరమాన్నం, తిమ్మనం.

**ricebird,** **(రయిస్‌బర్డ్)** 1) *n.* the bobolink, ఒకజాతి పక్షి. 2) Java sparrow, జావాపిచ్చుక.

**rice bowl,** **(రయిస్‌బవుల్)** an area where rice is grown extensively, బియ్యం విస్తారంగా పండు ప్రాంతం.

**rice bran,** **(రయిస్‌బ్ర్యాన్)** the separated cuticle of the rice grain, తవుడు, బియ్యంపై ఉండు పై పొర.

**rice flour,** (రయిస్‌ఫ్లోర్) ground rice, used especially in making puddings, cakes, and face powder, బియ్యపు పిండి.

**rice paper,** (రయిస్‌పేప(ర్)) 1) a thin paper made from the straw of rice, ఎండు వరిగడ్డితో తయారగు కాగితం. 2) a paper made from the pith of the rice-paper plant or of certain other plants, ఎండు గడ్డితో కొన్ని ఇతర మొక్కలతో తయారగు కాగితం.

**ricer,** (రైస(ర్)) *n.* a utensil for ricing cooked potatoes and other foods, by pressing them through small holes, వంటలో వాడు ఒక పాత్ర.

**rice rat,** (రయిస్‌ర్యాట్) a gray or brownish rat found especially in wet, grassy areas, వరిపొలాలలో ఉండు ఎలుక.

**rice weevil,** (రయిస్‌వీవిల్) a beetle which feeds on rice and other grains, ఒక విధమైన బిళ్ళపురుగు.

**rice wine,** (రయిస్ వయిన్) an alcoholic beverage made from fermented rice, popular in Japan; sake, బియ్యపు కడుగుతో తయారయ్యే మద్యసారం.

**rich,** ★★★ (రిచ్) 1) *a.* having much money, land, goods, or other property, wealthy, ధనవంతుడైన, ధనికుడైన, భాగ్యవంతుడైన. 2) copious, సమృద్ధికల, సమృద్ధియైన. 3) fertile, ఫలవంతమైన. 4) costly, విలువగల, ఘనమైన. 5) well supplied, abounding, సమృద్ధిగల. 6) abundant, ఎక్కువగా. 7) producing or yielding much, fertile, ఎక్కువగా ఉత్పత్తి ఫలితమును ఇచ్చు, సారవంతమైన. 8) having great worth, valuable, చాలా విలువగల. 9) costly, elegant, ఖరీదైన, ఘనమైన. 10) containing plenty of butter, eggs, flavoring, sugar, and the like, సమృద్ధిగా వెన్న, గుడ్లు, సువాసన పదార్థాలు, పంచదారవంటివిగల. 11) having many desirable elements or qualities, కోరదగిన అనేక లక్షణములున్న. 12) deep, full, vivid, లోతైన సంపూర్తి, విస్తృత. 13) strong and finely flavored, ఘాటుగా బాగా సమకూర్చిన. 14) containing more fuel and less air than is normally required, ఎక్కువ ఇంధనం, అవసరమైన దానికన్నా తక్కువగాలి గల. 15) great, thorough, or fine, గొప్ప, పూర్తి, చక్కని. 16) –*n.* rich people, ధనవంతులు.

✦ 'ఐశ్వర్యవంతమైన' అనే అర్థాన్నిచ్చే పదాలు :

| | | |
|---|---|---|
| *1. rich* | : | having much money, and property, ధనం, ఆస్తి గల |
| *2. wealthy* | : | having wealth, rich, ధనవంతుడైన, ఐశ్వర్యవంతుడైన |
| *3. prosperous* | : | flourishing, వృద్ధి పొందుతున్న |
| *4. affluent* | : | having a lot of money and good standard of living, rich, సమృద్ధియైన. |
| *5. well-to-do* | : | having a lot of money, ఐశ్వర్యవంతుడైన |

**rich'es,** (రిచెజ్) 1) *n. pl.* affluence, opulence, abundance, ధనం, కలిమి, సంపద. 2) wealth, abundance of property, much money, land, or goods, సంపద, ఆస్తి, సమృద్ధి, అధిక ధనం.

**rich'ly,** (రిచ్‌లి) *adv.* abundantly, సమృద్ధిగా, నిండుగా, అధికంగా.

**rich'ness,** (రిచ్‌నెస్) 1) *n.* weal-thiness, ధనికత్వం, ఐశ్వర్యం, సంపద. 2) abundance, సమృద్ధి. 3) fertility, ఫలవత్వం.

**rick,** (రిక్) *n.* an outdoor stack, such as of hay or straw, గడ్డికుప్ప, వామి.

**rick'ets,** (రికెట్స్) *n.pl.* a disease of childhood, caused by lack of vitamin D, rickets causes softening, and sometimes bending, of the bones, బిడ్డలకు వచ్చు ఒక విధమైన ఎముకలు వంకరపోవు రోగం.

**rick'ety,** (రికెటి) 1) *a.* affected with rickets, రోగంగల, నొప్పి గొంటి. 2) weak, దుర్బలమైన. 3) liable to fall or break down, shaky or weak, విరిగెడు లేక పడిపోవు. 4) having rickets, suffering from rickets, రికెట్సు రోగంగల. 5) feeble in the joints, కీళ్ళబలహీనతగల.

**rick'shaw,** (రిక్షా) *n.* a small, three-wheeled carriage, రిక్షాబండి.

**rid,** ★★★ (రిడ్) 1) *vt.* free, deliver, to make free (of) to expel, తప్పించు, విముక్తి చేయు. 2) to rescue, విడిపించు.

**rid-dance,** (రిడన్స్) 1) *n.* ridding, తప్పించుట. 2) the act or fact of clearing away or out, removal, విమోచనం. 3) deliverance or rescue (from something), విడిపించుట.

**rid'den,** (రిడెన్) *p.p. of rid.*

**rid'dle,** (రిడిల్) 1) *n.* a coarse sieve, to make many holes in, జల్లెడ. 2) an enigma, విడికథ. 3) a puzzling question, కఠిన ప్రశ్న. 4) statement, or problem, usually presented as a game or pastime, ఉపకథ. 5) a person or thing that is hard to understand, explain, or predict, అర్థం కానిది. 6) –*vt.* separate with a riddle, జల్లించి వేరు చేయు. 7) explain, తెలిసికొను. 8) – *vi.* to speak in riddles, గూఢంగా మాటలాడు. 9) to ask riddles, చిక్కు ప్రశ్నలను అడుగు.

**ride,** ★★★ (రైడ్) 1) *vt.* to ride over, along, or through, సవారిచేయు. 2) to sit on and manage, మీదకెక్కి నడుపు. 3) to do or perform, చేయు, నిర్వహించు. 4) to be mounted on, be carried on, ఎక్కు, మ్రోత. 5) to move on, float along, పోవు, తేలికపోవు. 6) to extend or project over, overlap (something), పూర్తి, ఆక్రమించు. 7) to

cause to ride or be carried, స్వారిచేయు మోసుకొనిపోవు. 8) to control, dominate, or tyrannize over, నియంత్రించు, అధికారం చెలాయించు, బాధించు. 9) to make fun of, tease, harass, nag, ఎగతాళిచేయు. 10) to keep (a ship) moored, ఓడను నడుపు. 11) –*vi.* to sit on a horse and make it go, పైని కూర్చుండు. 12) to sit on a camel, bicycle, or other animal or mechanical device and make it go, ఒంటెపై కూర్చుని నడుపు. 13) to be carried along as if on horseback, be carried along by anything, గుర్రంపైన కూర్చొని ప్రయాణం చేయు. 14) to be capable of being ridden, to be carried along in any way, మోసుకొనిపోవుటకు వీలైన. 15) to lie at anchor, లంగరుతో ఆగిఉండు. 16) to rest or turn on something, such as a pivot or axle, ఇరుసు, లేక అక్షంపై వలె ఆధారపడు లేక తిరుగు. 17) to extend or project; overlap, వ్యాపించు, పైకి పొడుచుకొని వచ్చు, కప్పు. 18) –*n.* a trip on horseback, in a carriage, car, train, or boat, or on any other thing that carries, గుర్రం పై గాని బండిమీద గాని పోవుట, సవారి. 19) a path, trail, or road, made for riding, స్వారి చేయుటకు దారి లేక ఇతర రోడ్లు.

✦ **'వాహనాన్ని నడిపించు' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| *1. ride* | : | to sit on animals like horse, camel, etc., or two wheelers and control it as it moves, జంతువులపై స్వారీ చేయు లేక ద్విచక్ర వాహనం నడుపు |
| *2. cycle* | : | to ride a bicycle, సైకిలు నడుపు |
| *3. drive* | : | to operate a four wheelers so that it moves in a particular direction, వాహనాన్ని నడుపు |
| *4. steer* | : | to control the direction in which a boat, car etc., moves, వాహనాలను అదుపులో ఉంచుతూ నడుపు |
| *5. sail* | : | to manage a ship or a boat, ఓడను లేక పడవను నడుపు |
| *6. fly* | : | to control an aircraft or a spacecraft, విమానాన్ని లేక అంతరిక్ష వాహనాన్ని నడుపు |

**rid'er,** ★★ **(రైడ(ర్))** 1) *n.* one who rides, రౌతు, సవారిచేయువాడు, సవారు. 2) an addition to a writing, ఉపగ్రంథం. 3) anything added to a record, document, legislative bill, or statement after it was supposed to be complete, ఉప సిద్ధాంతం, ఉపప్రశ్న, పూర్తి అయిన తరువాత చేర్చబడిన భాగం. 4) an object resting on another, usually with one part hanging down on each side, ఒకదానిపై ఆధారపడిన వేరొక వస్తువు.

**ridge,** ★★★ **(రిడ్జ్)** 1) *n.* a long, narrow chain of hills or mountains, కొండలవరుస. 2) raised earth, గట్టు, కట్ట. 3) the long and narrow upper part of something, ఇంటికప్పు యొక్క వెన్ను. 4) a line where two sloping surfaces meet, రెండు వాలుతలములు కలుసుకొను ప్రదేశం. 5) a long, narrow elevation on the ocean floor, సముద్రపు అడుగున ఇరుకైన గట్టువంటి భాగం. 6) any raised narrow strip, ఇరుకుగా ఎత్తుగా గల చిన్న భూభాగం. 7) (meteorology) a trough of high barometric pressure, బాగా ఎక్కువ భారమితి పీడనపు లోతు పళ్లెం. 8)–*vt.* to form or make into ridges, గట్టుగా చేయు. 9) to mark with ridges; cover with ridges, గట్లతో నిండిన.

**rid'gel, (రిడ్జల్)** *n.* a male animal with but one testicle, ఒక్క వృషణం మాత్రమే కల జంతువు, ఏకాండాశయ జంతువు.

**ridg'y, (రిడ్జీ)** *a.* 1) rising in ridges, గట్టు వలె నున్న. 2) having ridges, కొండల వరుసలు గల.

**rid'icule, (రిడిక్యూల్)** 1) *n.* derision, ఎగతాళి, పరిహాసం. 2) laughter in mockery; words or actions that make fun of somebody or something, ఎగతాళిగా నవ్వు. 3) ridiculous quality, పరిహాస భాజకమైన. 4) something ridiculous, హేళన పూర్వక. 4) –*vt.* mock, scoff at, ఎగతాళిచేయు. 5) to laugh at, make fun of, mock, వెక్కిరించు.

**ri-dic'ulous,** ★★ **(రిడిక్యులస్)** *a.* 1) deserving ridicule, పరిహాసాస్పదమైన. 2) laughable, నవ్వదగిన. 3) absurd, గేలి చేయదగిన.

**rife, (రైఫ్** 1) *a.* widespread, అంతటనున్న. 2) happening often, common, numerous, prevailing, వ్యాపించి యున్న. 3) full, నింపబడియున్న. 3) well supplied, full, abounding, బాగుగా వ్యాపించిఉన్న, పూర్తి, ఎక్కువగా ఉన్న.

**riff'raff, (రిప్‌ర్యాఫ్)** *n.* rabble, worthless people, చెత్త, మూక (ప్రజ), అధమ ప్రజ.

**ri'fle,** ★ **(రైఫిల్)** 1) *n.* a gun with spiral grooves, ఒక మాదిరి తుపాకి. 2) one of the spiral grooves in the bore of a rifle, తుపాకిలోపల సర్పిలగాడులలో ఒకటి. 3) a wooden block covered with emery to sharpen tools, గరుకు కాగితం కప్పిఉన్న కొయ్యముక్క. 4) –*vt.* seize and bear away by force, బలాత్కారంగ పట్టుకొనిపోవు. 5) plunder, దోచుకొను. 6) to cut spiral grooves in (a gun barrel), తుపాకి గొట్టంలో సర్పిల గాడులు చేయు. 7) to shoot or drive (a ball) with great force or speed, తుపాకితో పేల్చుట. 8) to shoot with a rifle, ఒక గుండును బాగా బలంగా పేల్చుట.

**rift,** **(రిఫ్ట్)** *n.*1) an opening, పగులు, బీట.2) a shallow place in a stream, ఏటిలో లోతు తక్కువైన స్థలం, రేవు. 3) a cleft, break, crack, చీలిక, బీట. 4) –*vt.* split, to cause or form a rift, split, cleave, పగులగొట్టు, చీల్చు.

**rig,** ★ **(రిగ్)** 1) *n.* a set of clothes; costume, దుస్తు, వింతైన ఉడుపు. 2) the arrangement of masts, sails, and ropes on a ship. A schooner has a fore-and-aft rig, that is, the sails are set lengthwise on the ship, ఓడపై తెరచాపలు, స్తంభాలు, తాళ్ళు ఏర్పాటు చేయుట. 3) outfit, equipment, పరికరాలు, సరంజామా. 4) heavy machinery, or elaborate tools, such as those required to drill a well, బావి త్రవ్వటకు అవసరమైన పెద్ద యంత్రాలు, బలమైన పరికరాలు. 5) an automobile or truck, ఒక ట్రక్కు లేక స్వయంచాలిత వాహనం. 6) –*vt.* to dress, దుస్తువేయు. 7) to equip, fit out, అమర్చు. 8) to fit (a ship) with masts, sails, and ropes, ఓడకు స్తంభాలు, తెరచాపలు త్రాళ్ళతో బిగించు. 9) to get ready for use, ఉపయోగమునకు సిద్ధపడు. 10) to put together in a hurry or by using odds and ends, తొందరలో చిల్లరమల్లర వస్తువులను ఒకచోట ఉంచు.

**rig'ging,** **(రిగింగ్)** 1) *n.* fitting with clothes, దుస్తు, సజ్జు. 2) the ropes, chains, and cables used to support and work the masts, yards, and sails on a ship, ఓడ స్తంభాలకు కట్టు లావు మోకులు మొ.వి. 3) tackle, equipment, పరికరాలు. 4) the roof of a house, ఇంటికప్పు. 5) the ridge of a roof, కప్పుయొక్క వెన్నుగాడి.

**right,** ★★★ **(రైట్)** 1) *a.* straight, తిన్నని, సరళమైన. 2) that is as it ought to be; agreeing with what is good, just, or lawful, క్రమమైన, న్యాయమైన, యుక్తమైన. 3) fit, తగిన. 4) correct; true, నిజమైన, సరియైన, తప్పు కాని. 5) fitting; suitable, proper, కుడి, సవ్యమైన, వలసలి, సరిపోవు, తగిన, సరియైన. 6) favorable, అనుకూలమైన. 7) healthy, normal, సామాన్యమైన, ఆరోగ్యమైన. 8) meant to be seen, most important, చూచుటకు అవసరమగు, చాలా ప్రాముఖ్యతగల. 9) the opposite of left, ఎడమకు వ్యతిరేకమైన కుడి. 10) on this side when viewed from the front, కుడిప్రక్కగా. 11) toward this side, కుడివైపు. 12) straight, నిటారైన, బూజు. 13) having a line or axis perpendicular to another line or surface, లంబకోణంగల. 14) often, right. having conservative or reactionary ideas in politics, తరచుగా రాజకీయాలలో సంప్రదాయ భావాలుగల. 15)–*adv.* properly, well, straight, తిన్నగా, సరిగా. 16) in a way that is good, just, or lawful, న్యాయంగా. 17) in a great degree, మిక్కిలి. 18) correctly, truly, సరిగా, వాస్తవంగా. 19) favorably, అనుకూలంగా. 20) in a good or suitable condition, మంచి, తగిన పరిస్థితి. 21) on or to the right side, కుడివైపు. 22) exactly, just, precisely, సరిగా, సరిపోవు, ఖచ్చితంగా. 23) at once, immediately, వెంటనే, అప్పటికప్పుడే. 24) very (used in some titles) extremely, సరళరేఖలో, సూటిగా, పూర్తిగా. 25) in a straight line, directly, completely, సరళరేఖలో, నేరుగా అదే పూర్తిగా. 26) –*n.* that which is just, good, or true, justice, propriety, న్యాయం, క్రమం. 27) correctness, సరి, తప్పులు లేమి. 28) authority, అధికారం. 29) title, ownership, స్వత్వం, స్వామ్యం, హక్కు. 30) a just claim, title, or privilege; something that is due a person, కుడి, వలపల, న్యాయమైన అభ్యర్థన. 31) fair treatment, justice payment as a matter of simple right, న్యాయ ప్రవర్తన. 32) a blow struck with the right hand, కుడిచేతితో కొట్టిన దెబ్బ. 33) often, right, తరచుగా, కుడి. 34) the persons or parties holding conservative or reactionary views, సంప్రదాయ భావాలు గల వ్యక్తులు. 35)–*vt.* correct, తిన్నన చేయు, సరిచేయు. 36) do justice to, న్యాయమిచ్చు. 37) to make correct, put in order, set right, సరిచేయు, క్రమంలో ఉంచు. 38) to do justice to, న్యాయం చేయు. 39) to put in the proper position, సరియైన స్థానమున ఉంచు. 40) to inform (a person) correctly, సరిగా తెలియజేయు. 41) –*vi* to get into proper position, తిన్నపడు. 42) r. angle = సమకోణం, లంబకోణము 43) R. side = దక్షిణ భాగం. 44) r. hand = దక్షిణ హస్తం. 45) R. path - సన్మార్గం. 46) no r = హక్కులేమి. 47) Act r-ly = రుజువర్తనతో నడచు.

**right'eous,** **(రయిచస్)** 1) *a.*virtuous, goldy, న్యాయబుద్ధిగల సత్యవంతుడైన. 2) doing right; virtuous, behaving justly, సరియైన దానినిచేయు. 3) proper, just, or right, especially morally right or justifiable, సరియైన, న్యాయమైన.

***synonyms*** **:** moral, pure, saintly.
***antonyms*** **:** immoral, unethical.

**right'eousness,** **(రయిచస్‌నెస్)** 1) *n.* godliness, ధర్మం, న్యాయం, నీతి. 2) upright conduct, virtue, నిజాయితీ ప్రవర్తన. 3) the quality or condition of being right and just, న్యాయం, నీతి, ధర్మంగా ఉండుట.

**right'ful,** **(రయిట్‌ఫుల్)** 1) *a.* just, lawful, proper, న్యాయమైన,క్రమమైన, స్వత్వం గల. 2) according to law, by rights, legal, చట్ట ప్రకారం చట్టానుసారం. 3) just and right, proper, fair, సరియైన, న్యాయమైన, క్రమమైన.

**right'hand, (రయిట్ హ్యాండ్)** 1) *a.* the hand on the right side of the body, కుడి (చేయి) వైపు. 2) a person of great usefulness to someone, ఒకరికి బాగా ఉపయోగకరమైన వ్యక్తి. 3) very efficient or indispensable helper, చాలా సమర్థుడైన, ప్రాముఖ్యత గల వ్యక్తి.

**right-handed, (రయిట్ హ్యాండిడ్)** 1) *a.* using the right hand more easily and readily than the left, కుడిచేయి వాడుక గల. 2) done with the right hand, కుడిచేతితో చేసిన. 3) made to be used with the right hand, కుడిచేతిని ఉపయోగమునకు తెచ్చిన. 4) turning from left to right, ఎడమ నుంచి కుడికి తిరుగు. 5) having a spiral that winds from left to right, ఎడమ నుంచి కుడికి తిరుగు సర్పిలం గల.

**right'ly, ★★ (రయిట్‌లీ)** 1) *adv.*correctly, సరిగా. 2) justly, fairly, న్యాయంగా. 3) suitably, యుక్తంగా. 3) properly, in a suitable manner, సరిగా, సరియైన విధంగా.

**right-mind-ed, (రయిట్‌మైండిడ్)** *a.* having right opinions or principles, న్యాయబుద్ధిగల.

**right-ward, (రయిట్ వ(ర్)డ్)** *adv.*toward the right, కుడివైపునకు.

**rig'id, ★★ (రిజిడ్)** 1) *a.* stiff, firm, not bending, stiff, గట్టి, కఠినమైన, వంగని. 2) strict, rigorous, కఠినమైన మనస్సుగల, పరుషమైన. 3) strict; not changing, కఠినమైన, మారని. 4) severely exact, rigorous, తీవ్రంగా, సరిగా కఠినంగా. 5) having a framework within the envelope to maintain its shape, ఒకదాని యందు ఆకారము నిలబెట్టగల అంతర ఏర్పాటు గల.

*synonyms* **:** fixed, rigorous, stony.
*antonyms* **:** flexible, soft, yielding.

**ri-gid'ity, (రిజిడిటి)** 1) *n.* stiffness, కఠినత, కాఠిన్యం, గట్టితనం. 2) stiffness, firmness, కాఠిన్యత, దృఢత. 3) strictness, severity, గట్టితనం, తీవ్రత.

**rig'marol, (రిగ్‌మరోల్)** 1) *n.* foolish talk, nonsense, అర్థహీనమైన మాటలు, బుద్ధిలేని మాటలు. 2) foolish talk or activity, అసందర్భపు మాటలు లేక చర్యలు. 3) words or action without meaning; nonsense, అర్థం పద్ధతి లేని మాటలు.

**rigolette, (రిగోలెట్)** 1) *n.* a light head-warp, చిన్న తలపాగా, తలకు చుట్టుకొనెదు చిన్నగుడ్డ. 2) a kind of knitted wool scarf, worn as a headcovering by women, ఒకరకమైన అల్లికతో నేసిన తలకు చుట్టుకొనే వస్త్రం.

**rig'or, rigour, (రిగ(ర్))** 1) *n.* severity, sternness, severity, కఠినత్వం, నిష్ఠురత, కనికరంలేమి. 2) harshness, కాఠిన్యం. 3) logical exactness, హేతుబద్ధమైన. 4) a chill caused by illness, అనారోగ్యం వలన ఏర్పడిన చలి.

*synonyms* **:** austerity, firmness, rigidity,
*antonyms* **:** flexibility, leniency, mildness.

**rigorism, (రిగోరిజ్మ్)** *n.* extreme strictness, తపోవాదం, అతి కఠినత్వం.

**rigor'mortis, (రిగోర్‌మార్టిస్)** *n.* the stiffening of the muscles after death, శవం కట్టెపారుట.

**rig'orous, ★ (రిగరస్)** 1) *a.* very severe, strict, కఠినమైన, క్రూరమైన. 2) accurate, కచ్చితమైన. 3) harsh, కఠినమైన, గట్టి. 4) thoroughly logical and scientific, exact, పూర్తిగా హేతుబద్ధం శాస్త్రీయం అయిన, సరిగా సరిపోవు.

**rill, (రిల్)** 1) *n.* a tiny stream, కుల్య. 2) little brook, చిన్నయేరు.

**rill'et, (రిలెట్)** 1) *n.* కాలువ, a little rill. 2) brooklet, చిన్న కాలువ. 3) streamlet, చిన్నప్రవాహం. 4) rivulet, చిన్ననది.

**rim, ★ (రిమ్)** 1) *n.* edge, margin, border, or margin on or around anything, అంచు, ఓర. 2) –*vt.* furnish with a r., border, అంచుపెట్టు. 3) to form a rim around, చుట్టును అంచువలె ఏర్పరచు. 4) put a rim around, అంచును కలిగించు. 5) to roll around the rim of, అంచుచుట్టను తిరుగు.

**rime, (రయిమ్)** 1) *n.*white frost, hoarfrost, especially from the freezing of vapor in drifting fog, white frost, గడ్డకట్టిన మంచు. 2) the step of a ladder, నిచ్చెనమెట్టు. 3) –*vt.* to cover something with a thin frost or with something resembling it, మంచుతో కప్పు.

**rimore, (రిమో(ర్))** 1) *a.* full of chinks or cracks, లొత్తలు (గుంతలు) పడిన.

**rim'ple, (రింపల్)** 1) *n.* a fold, wrinkle, ripple, ముడుత. 2) –*vt.* to wrinkle, rumple or cease something, ముడుతపడు.

**rind, (రిన్డ్)** 1) *n.* external covering of a fruit, కాయ, పండు మొ. వాని తొక్క. 2) shell, చెట్టుపట్ట. 3) peel, skin, పై పెంకు. 4) the firm outer covering of fruits such as oranges and melons, పండ్లపై దృఢమైన పై తొడుగు. 5) the bark of a tree or plant, చెట్లపై బెరడు.

**rin'derpest, (రిండర్‌పెస్ట్)** 1) *n.* an acute and usually fatal, infectious virus disease especially of cattle and sheep, పశువులకు వచ్చెడు అంటు వ్యాధి.

**ring, ★★★ (రింగ్)** 1) *n.* circle, వర్తులం, వలయం. 2) a thin circle of metal, usually gold or silver, or other material, ఉంగరం మొ. ఆభరణం. 3) the sound of a bell, గంట యొక్క ధ్వని. 4) a circle of metal, wood, plastic, or other material, ధ్వని, నాదం, లోహం, కొయ్య ప్లాస్టిక్కులతో చేసిన కంకణం. 5) persons or things arranged

in a circle, ఒక వృత్తంలో నిలబడిన వ్యక్తులు లేక వస్తువులు. 6) the outer edge or border of a coin, plate, wheel, or anything round, నాణెం, పళ్ళెం లేక గుండ్రని వస్తువు యొక్క చివరి అంచు. 7) the space between two circles having the same center, రెండు ఏక కేంద్ర వృత్తముల పరిధులకు మధ్యగల స్థలం. 8) a circular object, line, or bend, గుండ్రని వస్తువు, రేఖ లేక వంపు. 9) an enclosed space for races, games, circus performances, or similar activities, పరుగు పందెములు, సర్కసు వంటి వాని కొరకు ఆవరించబడిన స్థలం. 10) competition, rivalry, contest, పందెములు, పోటీ, స్పర్థ. 11) a group of people combined for a selfish or bad purpose, దుష్ట కార్యముల కోసం కలిసిన వ్యక్తులు. 12) a circular layer of wood produced yearly in a tree trunk; annual ring, చెట్టు బోదెలో ప్రతి సంవత్సరం ఏర్పడు ప్రత్యేక క్షైవారం. 13) (chemistry) a closed chain of atoms linked by bonds that may be represented graphically in circular form, బంధముల ద్వారా కలుపబడిన పరమాణువుల శృంఖల. 14) –*vt.*encircle, చుట్టుకొను. 15) to put a ring around; enclose; form a circle around, ఉంగరము(లు) పెట్టు. 16) to provide with a ring, వాయించు, కంకణం వలె ఏర్పరచు. 16) to put a ring in the nose of (an animal), ఒక జంతువు ముక్కులో ఉంగరంవంటి దానిని ఉంచు. 17) –*vi.*to move in a ring, వాగు, మ్రోగు, ధ్వనించు. 18) (of a hawk or other bird that soars on air currents) to rise in circular flight, గ్రద్దవంటివి గాలిలో గిలికీలు కొట్టు. 19) to form a ring or rings, ఉంగరము(ల) వంటివి ఏర్పరచు. 20) r. the bell = గంట మ్రోగించు. 21) signet r. = అంగుళి ముద్ర. సిఖా ఉంగరం. 22) dance in a r. = మండలనృత్యం గావించు. 23) r. leader = కుట్రకు నాయకుడు. 24) r. worm = తామర, దద్రురోగం.

**ring'dove'** (రింగ్‌డవ్) wood-pigeon. a domesticated variety of the collared dove that has a semicircular black collar, మెడచుట్టూ నల్లని చారగల పావురం.

**ring-finger,** (రింగ్‌ఫింగ(ర్)) *n.* the finger next to the little finger, especially on the left hand, ఎడమచేతి యొక్క అనామిక అను వ్రేలు, ఉంపుటుంగర ముంచెడు వ్రేలు, పవిత్రపు వ్రేలు.

**ring'lead'er,** (రింగ్‌లీడ(ర్)) 1) *n.* the leader in an illegal enterprise, మొనగాడు, కలహకారులలో మొనగాడు. 2) a person who leads others in opposition to authority or law, రాజద్రోహాది దుష్కృత్యాలలో ప్రధానుడు.

**ring'let,** (రింగ్‌లెట్) 1) *n.* a little ring or circle, చుట్ట. 2) a curl of hair, ఉంగరపు వెంట్రుక, చుట్టకొనిన వెంట్రుక.

**ring'worm,** (రింగ్‌వమ్) 1) *n.* any one of several contagious skin diseases caused by fungi, తామర అను చర్మవ్యాధి. 2) athlete's foot = Ringworm of the feet, కాలికివచ్చు తామర.

**rinse,** (రిన్స్) 1) *vt.* to wash with clean water, కడిగి శుభ్రం చేయు. 2) to give a quick washing to, నీళ్లుపోసి కుదిలించి కడుగు. 3) to wash lightly, నీళ్ళలో జాడించు.

**ri'ot,** ★★ (రయట్) 1) *n.* a disturbance, అల్లరి. 2) confusion, కలత. 3) tumult, దొమ్ములాట. 4) disorder, సంక్షోభం. 5) violent public disturbance, కోలాహలం. 6) a loud outburst, పెద్ద కోలాహలం. 7) a very amusing person or performance, చాలా విచిత్ర వ్యక్తి లేక ప్రదర్శన. 8) –*vt.* raise an uproar, అల్లరిచేయు, దొమ్ములాడు, కలహం చేయు. 9) revel, తిని త్రాగి త్రుళ్ళు. 10) be in an excited state, ఉద్రేకించు. 11) to waste (money, time, or health) in loose living, ధనమును దుబారాచేయు.

**ri'oter,** (రయటర్) 1) *n.* a person who indulges in riots and violet public disturbances, దొమ్మి లేక అల్లరిలో చేరినవాడు.

**ri'otous,** (రయటస్) 1) *a.* tumultuous, అల్లరి చేయునట్టి. 2) boisterous, disorderly, కలకలం చేసెడు. 3) taking part in a riot, కలతయైన.

**rip,** ★★ (రిప్) 1) *vt.* to cut roughly, చీల్చు. 2) tear off, కోయు. 3) tear apart, చింపు. 4) to cut or pull out (the threads in the seams of a garment); take apart (a garment) by opening the seams, కోసి బయటకు లాగు. 4) to saw (wood) along the grain, not across the grain, కొయ్యను కోయు. 5) to speak or say with violence, హింసతో తెలుపు లేక మాట్లాడు.

**ri-pa'rian,** (రైప్యారియన్) 1) *a.* of or on the bank of a river or other waterway, or sometimes, a lake, ఏటిఒడ్డు సం.

**rip'e,** ★ (రయిప్) 1) *a.* full-grown and ready to be gathered and eaten; mature, పండిన, పరిపక్వమైన. 2) mature, ఫలోన్ముఖంగా నున్న, పరిణతి బొందిన, ముదిరిన. 3) perfected, పరి పూర్ణమైన. 4) resembling ripe fruit in ruddiness and fullness, పండుటలో, పక్వమునకు వచ్చినట్లున్న. 5) fully developed, పూర్తిగా అభివృద్ధిచెందిన. 6) ready to break or be lanced, పగులుటకు సిద్ధమైయున్న. 7) ready, fully prepared, సిద్ధంగా ఉన్న. 8) far enough along, sufficiently advanced, బాగా ముందుగా ఉన్న. 9) advanced in years, వయస్సులో బాగా పెద్దైన. 10) r. in years = వయోవృద్ధుడు. 11) r. to meet one's own doom = వినాశోన్ముఖుడు. 12) r.ned into hatred = ద్వేష పరాయణమైన.

**rip'en,** (రయిపన్) 1) *vi.* mature, పండు. 2) fully grown, ముదురు. 3) grow ripe, పరిపక్వమగు. 4) –*vt.* make ripe, to become ripe, పండించు, పరిపాకమునకు దెచ్చు.

**ripe'ness,** (రయిప్‌నెస్) *n.* maturity, full-grown and ready to be gathered and eaten, పరిపాకం, పరిణతి, పక్వదశ.

**rip'ple,** (రిపల్) 1) *n.* a very little wave, చిన్న అల. 2) wavelet, anything that seems like a tiny wave, పొరెడు, నీళ్లపై తొణుకు. 3) a sound that reminds one of little waves, చిన్న అలవంటి అలల ధ్వనిని పోలు ధ్వని. 4) –*vi.* become slightly agitated on the surface, చిన్న అలలు గలుగు. 5) to make a sound like rippling water, తొణకు. 6) to form or have ripples, చిన్న అలలు గలిగిన. 7) to flow with ripples on the surface, చిన్న అలలతో ప్రవహించు.

**rip'pling,** (రిప్లింగ్) 1) *n.*that ripples, చిన్న అలలు. 2) flowing in ripples, తొణకు.

**rip'rap,** (రిప్‌ర్యాప్) 1) *n.* broken stones used for walls, గోడలు పెట్టుట కుపయోగించెడు రాతిముక్కలు. 2) a wall or foundation of broken stones thrown together irregularly, చిన్న రాతిముక్కలతో కట్టిన గోడ లేక పునాది. 3) – *vt.* to build or strengthen with loose, broken stones, చిన్న రాతి ముక్కలతో నిర్మించు.

**ris'ban,** (రిస్‌బన్) *n.* a piece of ground upon which a fort is constructed for defence of a post, కోట కట్టి ఉన్న నేల, స్థలం.

**rise,** ★★★ (రయిజ్) 1) *vi.* to get up from a lying, sitting, or kneeling position, stand up, get up, లేచు. 2) ascend, mount up, ఎక్కు. 3) to get up from sleep or rest, awake, నిద్రలేచు 4) appear above the horizon, ఉదయించు. 5) come into existence, పుట్టు, ఉద్భవించు. 6) thrive, prosper, ఎదురు, పెరుగు వర్ధిల్లు, అతిశయించు. 7) to extend upward, increase, హెచ్చు. 8) to go up, ఉద్రేకించు, లేచిపోవు. 9) adjourn, చాలించు. 10) to slope upward, పై వైపుకు వాలు పెరుగు. 11) to go higher, increase, పైకిపోవు, అభివృద్ధిచెందు. 12) to advance, as in importance or rank, హోదాలో వృద్ధిపొందు. 13) to become louder or of higher pitch, ధ్వని స్థాయి పెరుగు. 14) to come to the surface of the water or ground, భూమి లేక నీటి ఉపరి తల మునకు వచ్చు. 15) to come to the surface of the skin, develop on the skin, చర్మము మీదకు చేరు, చర్మముపై పెరుగు. 16) to come above the horizon, ఉదయించు. 17) to come into view, కనబడు. 18) to start, begin, ప్రారంభించు, మొదలుపెట్టు. 19) to come into being or action, ఉనికిపొందు, పనిలోనికి వచ్చు. 20) to be built up, erected, or constructed, నిర్మించు. 21) to become more cheerful or more animated, ఎక్కువ సంతోషం పొందు. 22) to revolt, rebel, నిర్మించు. 23) to grow larger and lighter, తేలికగా పెద్దగాఅగు. 24) to come to life again, పునర్జీవితం అగు. 25) to end a meeting or session, సమావేశమును లేక సమయ కార్యక్రమమును ముగించు. 26) –*n.* getting up, లేచుట. 27) an upward movement; ascent, ఎక్కుట. 28) increasing, ఉదయించుట, హెచ్చుట. 29) increase, అధికం. 30) improvement, అభివృద్ధి. 31) place of ascent, ఎక్కుడు స్థలం. 32) commencement, ఆరంభం. 33) source, ఉత్పత్తిస్థలం. 34) an upward slope, పైవాలు. 35) an increase, పెరుగుదల. 36) an increase in wages or salary, కూలి లేక జీతంలో పెంపు. 37) an advance, as in rank, power, or position, హోదా, ఉద్యోగం అధికారాలలో పెంపుదల. 38) an increase in loudness or to a higher pitch, ధ్వని యొక్క స్థాయిలో పెంపుదల. 39) a coming above the horizon, ఉదయించుట. 40) origin, beginning, start, ప్రారంభం, పుట్టుక, ఆరంభం. 41) an emotional response or reaction, especially of anger, భావ ప్రతిస్పందన, కోపం. 42) r.ing enemy = తిరుగబడెడు శత్రువు. 43) r. and fall = పాతోత్పాతం పడి లేచుట. 44) r.ing ground = ఎత్తు పెరిగెడు భూమి.

**ris'ing,** (రయిజింగ్) 1) *a.* that rises, ఉదయించుచున్న, వృద్ధిపొందుచున్న, పెరుగుచున్న. 2) having an upward slope, పైవాలు గల. 3) mounting, ఎక్కిన. 4) appearing above the horizon, ఉదయించిన. 5) increasing, అభివృద్ధిపొందుచున్న. 6) advancing in power, influence, etc., అధికారం, ప్రభావాలలో ఎక్కువైన. 7) growing, పెరుగుచున్న. 8) –*n.* the act of a person or thing that rises, లేచుట, వృద్ధి. 9) a fight against the government, rebellion, revolt, తిరుగుబాటు. 10) a quantity of dough set to rise, పిండి పెరుగుట. 11) the time dough is let rise before baking, రొట్టె చెయ్యకముందు తీసుకొనిన సమయం. 12) an abnormal swelling, such as a boil, tumor, or abscess, అతిపెద్దవాపు, బొబ్బ, కణితి లేక ఉబ్బు వంటిది.

**risk,** ★★★ (రిస్క్) 1) *n.* danger, jeopardy, హాని, గండం, నష్టం, జోక్యం, అపాయం, భయం, సంశయం. 2) achance of harm or loss, danger, ఆపద, నష్టం, అపాయముల అవకాశం. 3) a person or thing with reference to the chance of loss from insuring him or it, భీమా నష్ట ప్రమాదం. 4) the amount of possible loss, ఎదుర్కొనగల నష్టం. 5)–*vt.* endanger, imperil, అపాయంలోజొచ్చు, సాహసం చేయు. 6) to expose to the chance of harm or loss, నష్టం లేక ఆపదను ఎదుర్కొనవలసిన అవకాశం. 7) to take the risk of, ఇబ్బందిని ఎదుర్కొనుట. 8) to bet, hazard, పందెం కాయు, అడ్డంకి.

**risky', ★ (రిస్కి)** 1) *a.* hazardous, perilous, full of risk, dangerous, అపాయమైన, సంశయమైన. 2) somewhat improper, risque, సరికాని.

**riso'rial, (రయిజోరియల్)** *a.* causing laughter, నవ్వు పుట్టించెడు.

**rite, (రయిట్)** 1) *n.* ceremony, ఆచారకర్మ, క్రియ. 2) a solemn ceremony, భక్తి పూర్వక కర్మకాండ. 3) formal procedure or act in a religious or other observance, సంప్రదాయ మత కర్మ విధానం. 4) a particular form or system of ceremonies, కర్మకాండ ఆచరించే విధానాలు. 5) any customary ceremony or observance, ఆచార విధి. 6) scriptural r. = శాస్త్ర కర్మ.

**rit'ual, ★★ (రిచ్యుల్)** 1) *a.* of or having to do with rites or rituals, done as a rite, ఆచారకర్మ సం., ఆచార క్రియలు నియమించెడు. 2) –*n.* ceremonial, ఆచారకాండ. 3) a form or system of rites, కర్మకాండ. 4) a book containing rites or ceremonies, ఆచార విహిత కర్మలను తెలిపే గ్రంథం. 5) the carrying out of rites, ఆచారకర్మల నిర్వహణ.

**rit'ualism, (రిచ్యుఅలిజ్మ్)** 1) *n.* fondness for ritual, insistence upon ritual, ఆచారకర్మ ప్రధానమను నమ్మకం, ఆచారకర్మకాండయందలి ప్రీతి, నమ్మకం. 2) the study of ritual practices or religious rites, మతాచార కర్మలను అధ్యయనం చేసిన వ్యక్తి వానిని గురించి బాగా తెలిసినవాడు.

**rit'ualist, (రిచ్యుఅలిస్ట్)** 1) *n.* a person who practices or advocates observance of ritual, ఆచారకర్మమును ముఖ్యంగా అనుసరించువాడు. 2) a person who studies or knows much about ritual practices or religious rites, మతాచార కర్మలను అధ్యయనం చేసిన వ్యక్తి, వానిని గురించి బాగా తెలిసినవాడు.

**rit'ual-is'tic, (రిచ్యుఅలిస్టిక్)** 1) *a.* having to do with ritual or ritualism, ఆచారవిధి ప్రకారమైన. 2) fond of ritual, ఆచారవిధులపై అభిమానం కల.

**ri'val, ★★ (రయివల్)** 1) *n.* competitor, antagonist, a person who wants and tries to get the same thing as another, or who tries to equal or do better than another, పోటీపడువాడు, ప్రతిస్పర్ధి, స్పర్ధగలవాడు. 2) a thing that will bear comparison with something else, equal, match, వేరొక దానితో పోలిక గలది, సమానం, సరిపోలు. 3) a colleague; associate, సహోద్యోగి, సహచరుడు. 4) r. combatant = ప్రతియోధుడు. 5) r. army = ప్రతి బలము. 6) r. woman = ప్రతిపత్ని. 7) – *a.* standing in competition, wanting the same thing as another; trying to outdo or equal another, being a rival, పోటీగానున్న. 8) –*vt.* vie with, పోటీచేయు, మించుటకు ప్రయత్నించు. 9) to try to equal or outdo, compete with, సమానమగుటకు లేక మించిపోవుటకు ప్రయత్నించు. 10) to equal, match, సమానమగు.

**rivalry, (రయివల్రి)** 1) *n.* competition, పోటీ, స్పర్ధ, నేను నేననుట, గెలువవలెననెడు కోరిక, గెలువనిచ్ఛ. 2) emulation, సమమగుటకు గాని, మించుటకు గాని కోరుట. 3) an effort to obtain something another person wants, action, position, or relation of a rival or rivals, competition, స్థితి, సంబంధం, విరోధం, పోటీ మొదలైన ఇతరుడు కోరినదానినే తానుకోరు.

**rive, (రయివ్)** 1) *vt.* split, cleave, to tear apart, చీల్చు బ్రద్దలుచేయు. 2) –*vi.* be split or rent, asunder, బ్రద్దలగు.

**riv'er, ★★ (రివ(ర్))** 1) *n.* a large stream of water, ఏరు, నది. 2) a large natural stream of water that flows into a lake, an ocean, or another river, సముద్రంలోనికి, పెద్ద సరస్సులోనికో పారు సహజ ప్రవాహం. 3) a person or thing that rives, పగులగొట్టు లేక బ్రద్దలు చేయు వ్యక్తి. 4) Small r. = చిన్న నది. 5) confluence of r. s = సింధు సంగమం.

**riv'et, (రివిట్)** 1) *n.* a pin or bolt, a metal bolt with a head at one end, the other end being hammered into a head after insertion, ఇనుపమేకు, ఇనుపచీల, ఉట్టిచీల. 2) Rivets fasten heavy steel beams together, ఇనుపమేకు, ఇనుప చీల, ఉట్టిచీల. 3) –*vt.* to fasten with a rivet or rivets, చీల(లు) కొట్టి బిగించు మేకువేసి కొనవంచు. 4) make firm, తాచు, గట్టిచేయు. 4) to flatten (the end of a bolt) so as to form a head, మేకు ఒక చివరను అణగ గొట్టి తలవలె చేయు. 5) to fasten firmly, fix firmly, దృఢంగా బిగించు. 6) to engross the attention of, దృష్టిని లగ్నం చేయు.

**riv'ulet, (రివ్యూలిట్)** 1) *n.* a small stream, brook, చిన్న యేరు. 2) a very small stream, చిన్న ప్రవాహం.

**roach, (రోచ్)** *n.* a silvery European freshwater fish with a greenish back, related to the carp, ఒకవిధమైన చేప.

**road, ★★★ (రోడ్)** 1) *n.* way, highway, street (often in the *pl.*), బాట, త్రోవ, దారి. 2) anchorage, సముద్రంలో ఓడలు లంగరువేయు స్థలం. 3) a way between places, way made for automobiles, trucks, wagons, or other vehicles to travel on, రెండు స్థలముల మధ్య ఉండు పెద్దబాట. 4) a way or course, మార్గం, బాట. 5) a railroad, రైలుమార్గం. 6) a place near the shore where ships can ride at anchor; roadstead, సముద్రప్రాంతమున ఓడలు నిలబెట్టతగిన స్థలం. 7) high r. = రాజమార్గం. 8) common r. = ఉమ్మడిత్రోవ. 9) difficult r. = దుర్గమ మార్గం. 10) dreary r. = శూన్యమార్గం. 11) lonely r. = జనరహితమగు మార్గం. 12) cross r. = వేరొక మార్గమును దాటు మార్గం.

**road-metal,** (రోడ్‌మెటల్) *n.* broken stone, cinders, or the like, used to build and repair roads and roadbeds, బాటలు గట్టన చేయుటకు వేసెడు రాతి తునకలు.

**road'stead,** (రోడ్‌స్టెడ్) 1) *n.* anchorage, ఓడ లంగరువేయు స్థలం. 2) a protected place near the shore where ships can anchor, road, సముద్ర తీరంలో ఓడలు నిలబెట్టుకొనుటకు వీలైన రక్షిత స్థలం.

**road'ster,** (రోడ్‌స్టర్(ర్)) 1) *n.* a horse for riding or driving on the roads, లంగరు వేసిన ఓడ, ప్రయాణపు గుర్రం. 2) an automobile having either no top or a collapsible fabric top, a single wide seat, and, often, a rumble seat, కప్పులేని, కప్పును వేసి తీయగలిగిన 20వ శతాబ్దపు ఆటోమోబైలు వాహనం. 3) a bicycle for road use, దూరం పోవుటకు వాడు బైసైకిలు. 4) the driver of a coach, గుర్రపు బండి నడుపువాడు. 5) a person accustomed to traveling on the roads, రోడ్లపై ప్రయాణం చేయుటకు అలవాటు పడినవాడు.

**road'way,** (రోడ్‌వే) 1) *n.* a way between places; way made for vehicles to travel on, బాటయందు బండ్లు పోవు భాగం. 2) the part of a road used by wheeled vehicles, చక్రములుగల వాహనములు నడిచెడి బాట.

**roam,** (రోమ్) 1) *vi.* wander, ఊరక తిరుగు. 2) to go about with no special plan or aim; wander, సంచరించు. 3) a. about = ఇటునటు తిరుగు. 4) –*vt.* to wander over, లక్ష్యం లేక తిరుగు. 5) –*n.* ramble, సంచారం. 6) a walk or trip with no special aim, wandering, ఒక గమ్యము లేని ప్రయాణం.

**roan,** (రోన్) 1) *a.* yellowish- or reddish-brown sprinkled with gray or white, ఒక విధమైన రంగుగల. 2) made of roan leather, గోధుమ ఎరుపుగల. 3) – *n.* a roan horse or another animal of roan color, గోధుమ ఎరుపు రంగుగల, గుఱ్ఱము లేక ఇతర జంతువులు. 4) a soft, flexible leather made from sheepskin, used in book binding, పుస్తకాల బైండింగు పనిలో వాడు మెత్తని గొర్రె చర్మం. 5) a roan color, గోధుమ ఎరుపురంగు.

**roar,** ★ (రోర్(ర్)) 1) *vi.* make a loud confused sound, to make a loud, deep sound, అరచు, బొబ్బరించు, గర్జించు, ఘోషించు. 2) to laugh loudly or without restraint, ఆపు లేక పెద్దగా నవ్వు. 3) to move with a roar, అరుస్తూ చలించు. 4) (of a horse) to make a loud sound in breathing, శ్వాస పీలుస్తూ పెద్దగా సకలించు (గుర్రం). 5) – *vt.* to utter loudly, to make or put by roaring, పెద్దగా అరచు. 6) –*n.* a loud sound, howl, about, shriek, a loud, deep sound, అరపు, బొబ్బ, బొబ్బరింత, గర్జనం. 7) R. ing river = ఘర్ఘరప్రవాహిని.

**roar'ing,** (రోరింగ్) 1) *n.* the act of a person or thing that roars, అరపు, బొబ్బ, గర్జించుట. 2) a loud cry or sound, పెద్దఅరపు లేక శబ్దం. 3) a disease of horses that causes them to breathe loudly, పెద్దగా శ్వాసించేటప్పుడు శబ్దం కలిగించే ఒక విధమైన గుర్రానికి వచ్చే జబ్బు.

**roast,** (రోస్ట్) 1) *vt.* to cook by dry heat, కాల్చి పక్వం చేయు. 2) cook before a fire or in an oven, bake, వేచు. 3) to prepare by heating, కాల్చి తయారుచేయు. 4) to make very hot, చాలా వేడిగాచేయు. 5) to make fun of, ridicule, ఎగతాళిచేయు. 6) to reprove; criticize severely, గద్దించు, విమర్శించు. 7) –*vi.* to be cooked by dry heat, be baked, వేగు, 8) to be prepared by heating, వేడిచేసి తయారగు. 9) –*n.* a piece of roasted meat, or a piece of meat to be roasted, వేచిన పదార్థం. 10) the act or proce- ss of roasting, కాల్చి పక్వం చేయుట. 11) an informal outdoor meal, at which some food is cooked over an open fire, ఆరుబయలులో నిప్పుమీద కాల్చిచేసే వంట. 12) –*a.* roasted, వేపబడిన.

**rob,** ★★ (రోబ్) 1) *vt.* plunder, to take away from by force or threats; steal from; plunder; pillage, బలాత్కారంగా దొంగిలించు. 2) to steal, దోచుకొను.

**robber,** (రోబ(ర్)) 1) *a.* thief, దొంగ. 2) plunderer, దోపిడి కాడు. 3) a person who robs, బందిపోటు దొంగ.

**robbery,** (రాబరి) 1) *n.* theft, plumber, దోపిడి, దొంగతనం. 2) the act of robbing, theft, stealing, దారికాచి దోచుకొనుట.

**robe',** (రోబ్) 1) *n.* a long, loose outer garment, అంగీ. 2) a dress of rank, ఘనమైన దుస్తు, గౌరవ సూచకమైన దుస్తు. 3) a garment that shows a rank or office, హోదాను, స్థితిని తెల్పు దుస్తులు. 4) a covering or wrap, ఆచ్ఛాదన. 5) the dressed skin of a buffalo or other animal, used especially for protection against moisture and cold, చలి, తేమల నుంచి కాపాడటానికి వాడే శుభ్రం చేయబడిన దున్నపోతు చర్మంతో చేసిన దుస్తులు. 6) a bathrobe or dressing gown, స్నాన వస్త్రాలు. 7) –*vt., vi.* to put a robe on; dress, దుస్తులు ధరించు, దుస్తులువేయు.

**rob'orant,** (రోబరంట్) 1) *a.* giving strength, బలం కలుగజేసెడు. 2) -*n.* a roborant medicine; tonic, బలం కలుగజేసెడు మందు.

**robust',** (రోబస్ట్) 1) *a.* strong, vigorous, and healthy, sturdy, బలంగల, బలమయిన శరీరంగల 2) suited to or requiring bodily strength, robust exercises, బలం, శరీరదారుఢ్యమునకు తగిన, దారుఢ్యపు కసరత్తులు. 3) rough, rude, మోటైన, నాగరికత లేని.

**roc,** **(రోక్)** *n.* a legendary bird having such enormous size and strength that it could seize and carry off an elephant, famous in such Arabian tales as Sindbad, పురాణములందు పేర్కొనబడిన ఏనుగునెత్తుకొనిపోగల పెద్దపక్షి.

**rock,** ★★★ **(రాక్)** 1) *n.* a large mass of stone, పెద్దఱాయి, బండ, పాషాణం. 2) any piece of stone, a stone, రాయి. 3) the mass of mineral matter of which the earth's crust is made up, భూగోళం ఏర్పడిన శిలా పదార్థం. 4) something firm like a rock, support, defense, రాయివలె దృఢమైనది. 5) something dangerous, as rocks are to ships, ఓడలకు సముద్ర శిలలవలె ప్రమాదకరమైనవి. 6) anything that suggests a rock, శిలను తలపించునవి. 7) something hard and uneven, గట్టిగా చదునుగాలేని. 8) a precious stone, especially a diamond, విలువైనరాయి, వజ్రం. 9) a wild pigeon native to Europe and Asia, rock pigeon, అడవి పావురం. 10) –*vt.* swing, ఊచు, ఊగించు. 11) put to sleep, ఊచి నిద్రపుచ్చు. 12) –*vi.* swing, ఊగు.

**rocket,** ★ **(రాకిట్)** 1) *n.* a fire work that ascends to a height, రాకెట్, ఆకాశబాణం లేక చువ్వ, తారాజువ్వ. 2) a device consisting of a tube open at one end and filled with some substance that burns very rapidly as fuel, గొట్టంవంటి పరికరంలోనికి ఇంధనం నింపి మండించి అతివేగముగా చలించునట్లు చేసెడి పరికరం. 3) an instrument used to carry fireworks, signals, weapons, satellites and space capsules, and aerial targets, అంతరిక్షంలోనికి మందుగుండు, వార్తలు, ఆయుధాలు, ఉపగ్రహాలు తీసుకొనిపోవుపరికరం. 4) a space craft, missile, firework, or distress signal, propelled by such a device, అంతరిక్ష నౌక, క్షిపణి మందుగుండు సామాను, ఆపద సూచక చిహ్నం. 5) a garden plant of the mustard family with fragrant white or purplish flowers, ఒకరకమైన పూలమొక్క. 6) a European plant of the mustard family used as a salad; rocket salad, పచ్చికాయగూరగా తినెడి ఐరోపా ఖండపు మొక్క. 7) – *vi.* to go like a rocket, move very, very fast, రాకెట్‌వలె దూసుకొనిపోవు, చాలా వేగంగా పోవు. 8) to rise very fast, skyrocket, చాలా వేగముగా పైకి లేచు. 9) to fly straight up rapidly, వేగంగా నిటారుగా పైకిలేచు. 10) to be put into orbit with a rocket, రాకెట్ సహాయంతో కక్ష్యలో ఉండునట్లు చేయు. 11)–*vt.* to send or launch with a rocket, put into orbit with a rocket, రాకెట్ సహాయమున పంపు, కక్ష్యలో ప్రవేశించునట్లు చేయు. 12) to attack with rockets, రాకెట్లతో దండెత్తు. 13) to cause to rise very fast, cause to skyrocket, ఆకాశంలోనికి చొచ్చుకొనిపోవునట్లు చేయు.


rocket

**rocket astronomy,** **(రాకిట్ ఆస్ట్రానమీ)** the collection and study of astronomical data through instruments carried in a rocket, రాకెట్ అంతరిక్ష యాన శాస్త్రం.

**rocket belt,** **(రాకిట్ బెల్ట్)** a portable, rocket-powered device equipped with controls, used experimentally to propel a person through the air, ఒక వ్యక్తిని మాత్రం పైకి తీసుకొని వెళ్లగలిగిన తేలికపాటి రాకెట్.

**rocket bomb,** **(రాకిట్ బాంబ్)** a bomb propelled by a rocket, రాకెట్‌తో తీసుకొనిపోబడే బాంబు.

**rocket booster,** **(రాకిట్ బూస్టర్)** a rocket engine used as a booster, రాకెట్ వృద్ధిజనకం.

**rocketdrome,** **(రాకిట్‌డ్రోమ్)** *n.* a place for launching rockets or rocket ships, రాకెట్ స్థావరం.

**rocketeer,** **(రాకిటీ(ర్))** *n.* a person who works with rockets, especially an expert in rocketry, రాకెట్ల నిర్మాణ శాస్త్రజ్ఞుడు.

**rock'ing-chair,** **(రాకింగ్ చెయి(ర్))** 1) *n.* chair mounted on rockers, or on springs, so that it can rock back and forth, ఊగెడు కుర్చీ. 2) rocker, ఊగునట్లు చేయునది.

**rock-oil** **(రాక్ ఆయిల్)** Petroleum = an oily, dark-colored, flammable liquid found in the earth, శిలాతైలం, మడ్డితైలం.

**rock-pigeon,** **(రాక్‌పిజిన్)** *n.* నల్లపావురం, a wild pigeon native to Europe and Asia, rock pigeon.

**rock-salt,** **(రాక్‌సాల్ట్)** *n.* common salt as it occurs in the earth in large crystals, halite, రాతిఉప్పు, గనిఉప్పు, సైంధవ లవణం.

**rock'y,** ★ **(రాకి)** 1) *a.* consisting of rocks, రాతి, రాళ్లుగల, శిలామయమైన. 2) like a rock, hard, full of rocks, రాతివంటి కఠినమైన. 3) made of rock, రాతివంటి కఠినమైన. 4) like rock, hard, firm, unyielding, శిలవంటి, కఠినమైన. 5) likely to rock, shaky, ఊగెడి, కదలెడి. 6) unpleasantly uncertain, స్థిరంకాని. 7) sickish, weak, dizzy, బలహీనమైన రోగంకల.

**rod,** ★★ **(రాడ్)** 1) *n.* a thin, straight stick, either growing or cut off, కర్ర, కొయ్య, దండం. 2) a stick used to beat or punish, cane, దెబ్బలు కొట్టుటకు బెత్తం. 3) a thin, straight bar of metal or wood, అధికార చిహ్నం. 4) anything like a rod in shape, దండం వంటి ఆకారంగల. 5) punishment, శిక్ష. 6) a long, light pole, fishing rod,

చేపలుపట్టు పొడవైన కర్ర. 7) a measure of length, 5 $^1/_2$ yards or 16 $^1/_2$ feet or 5.0292 meters, perch, కొంత ప్రమాణపొడవు, కొంత ప్రమాణ వైశాల్యం. 8) a stick used to measure with, కొలవటానికి వాడే దండం. 9) a pistol, పిస్తోలు. 10) a branch of a family or tribe, వంశం లేక కుటుంబంలోని ఒక శాఖ. 11) a staff or wand carried as a symbol of one's position, హోదాకు చిహ్నంగా ధరించే దండం. 12) power, authority, tyranny, అధికారం, హోదా, దార్ఢ్యం. 13) divining rod, మంత్రదండం. 14) one of the microscopic sense organs in the retina of the eye that are sensitive to dim light, కంటిలో మసక చీకటికి ప్రతిస్పందించే దృష్టి అవయవం. 15) a cylindrical or rod-shaped bacterium; bacillus, స్థూపకం లేక దండాకారంలో ఉండే సూక్ష్మాంగ జీవులు.

**rode, (రోడ్)** *a past tense of ride.*

**rodent, (రోడన్ట్)** 1) *a.* gnawing, ఎలుకలవలె కొరికి తినునట్టి, కొరికితిను. 2) of or like a rodent, మూషకజాతికి చెందిన. 3) –*n.* a low, mean person, హీనుడు, నీచుడు. 4) an animal that gnaws, కొరికి తినే జాతి, జంతువు, ఎలుక జాతి.

**rod'omel, (రోడోమెల్)** *n.* the juice of roses mixed with honey, గులాబీ షర్బత్తు, తేనె కలిపిన పన్నీరు.

**rod'omont, (రోడోమాంట్)** 1) *a.*bragging, డంబములు చెప్పుకొనెడు. –*n.* braggart, vain boaster, డంబములు చెప్పుకొనెడువాడు.

**rod'ymon-tade', (రోడీమాంటేడ్)** *n.* vain boasting, డంబములు.

**roe, (రో)** 1) *n.* female deer, a small, agile deer of Europe and Asia, with forked antlers, ఆడుదుప్పి. 2) back, rear, posterior, వెనుక, వెనుక గలది. 2) fish eggs, especially when contained in the ovarian membrane of the female fish, చేపగ్రుడ్డు.

**roe'buck, (రోబక్)** *n.* a male roe deer, ఒకజాతి లేడి.

**rogue, (రోగ్)** 1) *n.* vagabond, a tricky, dishonest, or worthless person, rascal, మోసగాడు, వంచకుడు. 2) a mischievous person, కుతంత్రములు చేయువాడు. 3) an animal with a savage nature that lives apart from the herd, మంద నుంచి విడివడి తీవ్రగుణంకలిగిన జంతువు. 4) (biology) an individual, usually a plant, that varies from the standard, ప్రమాణాల ప్రకారం ఉండక వేరుగా ఉండే మొక్క. 5) a vagrant, vagabond, సంచారి, తిరుగుబోతు.

***synonyms*** **:** cheat, miscreant, scoundrel.
***antonyms*** **:** gentleman, saint.

**rogu'ery, (రోగరి)** 1) *n.* cheating, fraud, మోసం, వంచన. 2) the conduct of rogues, dishonest trickery, మోసగాడి కుతంత్రం. 3) playful mischief, వంచకుడు.

**rogu'ish, (రోగిష్)** *a.* 1) fraudulent, మోసపుచ్చెడు, వంచనమైన. 2) having to do with rogues, dishonest, rascally, మోసగాళ్లకు సంబంధించిన. 3) playfully mischievous, మోసపూరిత, కుట్రగల.

**roil, (రొయిల్)** 1) *vt.* to make (water or other liquid) muddy by stirring up sediment, అడుగుమస్టు కలిపివేయు. 2) to disturb; irritate; vex; rile, కలతచెందించు, రెచ్చగొట్టు, విసుగుపుట్టించు.

**roist, rois'ter, (రొయిస్ట్, రొయిస్టర్)** 1) *vi.* swagger, to be boisterous, revel noisily, swagger, డంబములు చెప్పుకొను. 2) roist'erer, –*n.* a blustering fellow, డంబములు చెప్పుకొనువాడు.

**roi'telet, (రొయిట్‌లెట్)** *n.* a petty king, చిన్నరాజు.

**roke, (రోక్)** *n.* mist, smoke, పొగమంచు.

**role, ★★★ (రోల్)** 1) *n.* an actor's part, as in a play, motion picture, or opera, నాటకాలలో ఒక్కొక్క వేషం యొక్క పాత్ర, చర్య. 2) a part played in real life, part or function assumed by any person or thing, నిజజీవితంలో వ్యక్తి యొక్క పాత్ర లేక భాగం. 3) (sociology) the actions or behavior expected from an individual because of his position in a group, సామాజికంగా వ్యక్తి నిర్వహించ వలసిన పనులు, ప్రవర్తన.

**role model, ★ (రోల్‌మోడల్)** a person who is regarded as somebody to look upto and often as an example to emulate, model or standard for another person to follow, ఆదర్శ వ్యక్తి.

**role-playing, (రోల్‌ప్లేయింగ్)** *n.* a method of instruction or rehabili-tation in which the students or subjects act out real-life situations and discuss and study them. It is used in training people to handle problems or in rehabilitating mental patients, సమాజంలోని కొన్ని పాత్రలను పోషించి విద్యార్థులు స్వయంగా సమస్యలను ఆకళింపు చేసుకొను విద్యా విధానం.

**rolfing, (రోల్ఫింగ్)** *n.* using vigorous massage to alleviate physical or psychological tension, తీవ్ర మర్దనం చేత దైహిక మానసిక రుగ్మతలను పోగొట్టు వైద్య విధానం.

**roll, ★★★ (రోల్)** 1) *vt.* cause to revolve, గుండ్రంగా త్రిప్పు. 2) to cause to move along by turning over and over, దొర్లించు, పొర్లించు, చుట్టబెట్టు, చుట్టగా చేయు. 3) to turn around and around on itself or on something else, wrap, చుట్టును తిప్పు. 4) to move along on wheels or rollers, చక్రముల మీద లేక రోలర్లమీద కదలు. 5) to sweep along, రాచుకొంటూ పోవు. 6) to cause to turn around, rotate, తిరుగునట్లుచేయు, తిప్పు. 7) to cause to sway from side to side, ఒక ప్రక్కనుంచి

ఇంకొక ప్రక్కకు కదలునట్లుచేయు. 8) to make flat or smooth with a roller, a rolling pin, or other device, రుద్దు, చక్రములతో చదునుగా చేయు, అప్పడాల కర్రతో చదునుగా చేయు. 9) to spread (out), spread (out) with something, such as a rolling pin, వ్యాపించు, పరచుకొను, అప్పడాల కర్రతో పరచుకొనునట్లు చేయు. 10) (printing.) to put ink on (type, an engraving, or other plate) with a roller, అచ్చు సిరాను చెక్కిన ఫలకముపై వ్యాపించునట్లు చేయు. 11) to beat (a drum) with rapid, continuous strokes, ఒక వాయిద్యమును గట్టి వేగవంతమైన దెబ్బలతో వాయించు. 12) to utter with full, flowing sound, గట్టిగా పూర్తి శబ్దంతో చెప్పుట. 13) to cast (dice), జూదపు పందెము వేయు. 14) to turn up (a number) on dice, జూదపు కాయలపై ఒక సంఖ్య వేయు. 15) to rob (a person who is drunk or helpless), especially by turning him over to search through his pockets, ఆసరాలేని త్రాగిన వ్యక్తిని పొర్లించి దోచుకొను. 16) –*vi.* move circularly, గుండ్రంగా తిరుగు, చుట్టు తిరిగివచ్చు. 17) to move along by turning over and over, move along a surface by revolving, దొర్లిపోవు. 18) move on wheels, చక్రములపై పోవు. 19) incline first to one side & then to the other, ఓడవలె ఊగు లేక ఆడు. 20) wallow, పొర్లు. 21) be formed into a ball, చుట్టుకొను. 22) to become wrapped around itself or some other thing, తన చుట్టుచుట్టుకొను. 23) to move or be moved on wheels, చక్రములపై చలించు లేక ఇతరముల వలన కదలు. 24) to turn around, revolve, తన చుట్టు తిరుగు, భ్రమణము చెందు. 25) to perform a periodical revolution in an orbit, ఒక కక్ష్యలో నిర్ణీత కాలములో పరిభ్రమించు. 26) to move with a side-to-side motion, ప్రక్క ప్రక్కగా తిరుగు. 27) to turn over, or over and over, దొర్లు, దొర్లుతూ తిరుగు. 28) to rise and fall again and again, మాటిమాటికీ పడిలేచు. 29) (of a bird) to warble or trill in song, పాటతో రొదచేయు. 30) to travel, wander, roam, ప్రయాణించు, తిరుగు. 31) eyes r. ing about = ఘూర్ణ లోచనములతో, విలోల దృష్టులతో. 32) as days r. ed on = దినములు గడుచుచుండ. 33) a cloud r.s. on through the air = మేఘము గాలిలో దొర్లును. 34) –*n.* rolling, చుట్టుట. 35) rocking, ఆడుట. 36) a roll, చుట్ట. 37) list, register, పట్టీ, జాబితా. 38) something rolled up, cylinder formed by rolling scroll, తిరుగునట్టిది, తిరిగెడి స్థూపకం. 39) a rounded or rolled-up mass, దొర్లెడి పదార్థం. 40) motion up and down, or from side to side, పైకి క్రిందకు లేక ఒక ప్రక్క నుంచి వేరొక ప్రక్కకు జరుగు కదలిక. 41) a rapid, continuous beating on a drum, ఆపకుండా భేరీవాద్యం. 42) a deep, loud sound, పెద్ద, గంభీర శబ్దం. 43) the act of rolling, దొర్లుట. 44) motion like that of waves, undulation, అలవంటి చలనం. 45) a list of names, record, list, పేర్లుగలపట్టీ, పట్టిక. 46) a small piece of dough which is cut, shaped, and often doubled or rolled over and then baked, చుట్టుచుట్టిన తియ్యని తినుబండారం. 47) a cake rolled up after being spread with something, పూరీవలె చేసిన ఖాద్యం. 48) any food prepared by being rolled up, such as meat, చుట్టచుట్టి చేసిన మాంసం వంటి ఖాద్య పదార్థం. 49) a cylindrical piece of wood or metal used to help move something, స్థూపాకారపు కొయ్యపరికరం. 50) a trill or warbling sound, especially of certain birds, కొన్ని పక్షుల కంఠధ్వని.

**roll-call, (రోల్‌కాల్)** 1) *n.* the calling of a list of names, as of soldiers, students, or members of a legislature, to find out who is present, పట్టీ ప్రకారం పేర్లు పెట్టి పిలుచుట. 2) the time of day of such a calling, హాజరు తీసుకొని సమయం. 3) a signal for such a calling, as by ringing a bell or sounding a bugle, హాజరు తీసుకొనుటకు చేసిన ఏర్పాటు.

**roll-er, ★ (రోల(ర్))** 1) *n.* cylinder, గుండ్రంగా తిరుగునట్టి రాతి గొద్ద, పొత్తరం. 2) a kind of tumbler pigeon, పాలపిట్ట. 3) a thing that rolls;, cylinder on which something is rolled along or rolled up, దొర్లునట్టిది. 4) a cylinder of metal, stone, wood, or plastic, used for smoothing, pressing, or crushing, రాయి, లోహం లేక కొయ్యతో ఒత్తుటకు చదునుగా చేయటా నికి వాడే పరికరం. 5) a long rolled bandage, కట్టుగుడ్డచుట్ట. 6) a long, swelling wave, పెద్ద అల. 7) a person who rolls something, చుట్టచుట్టే వ్యక్తి, ఒకరకమైన పక్షి. 8) a kind of canary that has a trilling voice, ఒకరకమైన పక్షి.

**roll'ing-pin', (రోలింగ్‌పిన్)** *n.* a cylinder of wood, plastic, or glass with a handle at each end, for rolling out dough, అప్పడాల కర్ర, అప్పడములు మొ.వి. చేయు కొయ్య.

**rolling stock, (రోలింగ్‌స్టాక్)** the locomotives and cars of a railroad; wheeled vehicles generally, పట్టాలమీద ప్రయాణంచేసే ఇంజన్లు పెట్టెలు మొదలైనవి.

**roll-neck, (రోల్‌నెక్)** *a.* having a long turtleneck collar made to be rolled over, చుట్టలుగా చుట్టుకోవటానికి వీలుగా ఉండే చొక్కాకాలరు.

**ro'man, (రోమన్)** 1) *a.* of or having to do with ancient or modern Rome or its people, రోముదేశపు. 2) of or having to do with the Roman Catholic Church, రోమన్ క్యాథలిక్ చర్చికి సంబంధించిన. 3) of or having to do with a

style of architecture developed by the ancient Romans, ప్రాచీన రోమ్‌లో వెలసిన నిర్మాణ రీతులకు సంబంధించిన. 4) the style of type most used in printing and typewriting, ఎక్కువగా అచ్చులో టైపు రైటింగులో వాడబడే వ్రాత విధానం గురించిన. 5) a novel, ఒక నవల. 6) –*n.* a person born or living in Rome, రోమ్ పట్టణవాసి. 7) a citizen of ancient Rome, ప్రాచీనరోమ్ నగరవాసి. 8) roman type, రోమన్ విధానమునకు చెందిన. 9) a Roman Catholic (used in an unfriendly way), రోమన్ క్యాథలిక్ క్రైస్తవుడు. 10) the Italian dialect of modern Rome, ఆధునిక రోమ్‌కు చెందిన ఇటలీ మాండలీకం. 11) the language of the ancient Romans, Latin, ప్రాచీన రోమన్‌ల భాష, ల్యాటిన్.

**ro-mance', ★ (రొమ్యాన్స్)** 1) *n.* novel, అద్భుతములు గల కల్పిత కథ. 2) a love story, ప్రేమకథ. 3) a story of adventure, సాహసగాథ. 4) a medieval story or poem telling of heroes, వీరుల గురించి తెలిపే మధ్యయుగ కథ లేక పద్యకావ్యం. 5) real happenings that are like stories of heroes and are full of love, excitement, or noble deeds, సాహసం అద్భుతాలతో ఉండే యథార్థగాథలు. 6) the character or quality of such events or conditions, ఇట్టి కథలలోని పాత్రలు, సంఘటనలు, గుణములు. 7) interest in adventure and love, సాహసం ప్రేమలలో ఆసక్తి. 8) a love affair, ప్రేమ వ్యవహారం. 9) a made-up story, extravagant or wild exaggeration, అతిగా కల్పించిన కథ. 10) adventure stories, poems and stories of heroes, noble deeds, and the like, as a class of literature, romantic literature, సాహిత్యంలో ఒక భాగంగా సాహసాలు, ప్రేమలు వంటి అతిలోక వృత్తాంతాలతో గల కథలు. 11) – *vi.* to make up romances, కాల్పనిక అద్భుత కథలను వ్రాయు. 12) to think or talk in a romantic way, కాల్పనిక అద్భుత వృత్తాంత విధానంలో ఆలోచించు, మాట్లాడు. 13) to exaggerate, అతిశయోక్తులుగా చెప్పు. 14) lie, అబద్ధమాడు. 15) –*vt.* to court as a lover; woo, ప్రేమికునిగా ప్రియురాలిని అనునయించు, ప్రేమ వ్యవహారము నడుపు.

**romance languages , (రొమ్యాన్స్ ల్యాంగ్విజిజ్)** French, Italian, Spanish, Portuguese, Romanian, Provencal, and other languages that came from Latin, the language of the Romans, రోమన్‌ల భాష అయిన ల్యాటిన్ నుంచి వచ్చిన ఫ్రెంచి, ఇటాలియన్ మొదలైన భాషలు.

**ro-man'cer, (రొమ్యాన్స(ర్))** 1) *n.* novelist, a writer of romance, అద్భుత కథలు వ్రాయు వాడు. 2) a person who makes up false or extravagant stories, పనికిరాని అతి శయోక్తులతో నిండిన కథలు వ్రాసేవాడు.

**ro-man'tic,★★ (రొమ్యాన్‌టిక్)** 1)*a.* fictitious, కల్పితమైన. 2) wonderful, fanciful, అద్భుతమైన, ఆశ్చర్యకరమైన. 3) characteristic of romances or romance, appealing to fancy and the imagination, కాల్పానిక సాహసప్రేమ వృత్తాంతాలుగల. 4) having ideas or feelings suited to romance, interested in adventure and love, కాల్పనిక, శృంగార వృత్తాంతాలకు తగిన భావాలుగల. 5) suited to a romance, కాల్పనిక శృంగార అద్భుతాలకు తగిన. 6) fond of making up fanciful stories, అతి శయోక్తుల కథలను వ్రాయటం ఇష్టంగాగల. 7) of or having to do with romanticism, కాల్పనిక శృంగార యుగానికి సంబంధించిన. 8) not based on fact, fanciful, imaginary, unreal, యథార్థంపై ఆధారపడని కల్పిత. 9) not customary or practical, fantastic, extravagant, quixotic, సంప్రదాయ విహితం, ఆచరణాత్మకంకాని. 10) of or having to do with romanticism, కాల్పనిక శృంగార యుగానికి సంబంధించిన. 11) of or having to do with a group of english poets of the late 1700's and early 1800's, 18వ శతాబ్దానికి చెందిన ఇంగ్లీషు కవులకు సంబంధించిన.

**ro'mic, (రోమిక్)** *n.* a phonetic notaion devised by Henry Sweet based on the original Roman values of the letters, రోమువర్ణమాలను అనుసరించి స్వీట్ దొరగారు కల్పించిన వర్ణాలు.

**rom'ish, (రోమిష్)** 1) *a.* of, having to do with, or belonging to the christian church that recognizes the pope as the supreme head, రోము పట్టణ సం., రోమను కాథలిక్కు మత సం. 2) a member of this church, రోమన్ క్యాథలిక్ చర్చికి సంబంధించిన.

**romp, (రోమ్ప్)** 1) *n.* frolic, rough, lively play or frolic, అల్లరి ఆట. 2) a girl or boy who likes to romp, అల్లరి ఆట ఆడెడు పడుచు. 3) a swift but effortless victory in which all others are left behind, as in racing, కష్టపడక తేలికగా లభించిన విజయం. 4) –*vi.* to play in a rough, boisterous way, rush, tumble, and punch in play, అల్లరిగా ఆడు. 5) to win easily, తేలికగా విజయం పొందు.

**ron'deau, (రాన్‌డ్యూ)** *n.* a short poem with thirteen (or ten) lines; roundel, పదమూడు పంక్తులుగల పద్యం.

**rood, (రూడ్)** 1) *n.* 40 square rods; 1/4 of an acre or 10.117 ares, ఎకరాలో నాల్గవ భాగం. 2) the cross on which Christ suffered and died, క్రీస్తు మరణించిన శిలువ. 3) a representation of it, crucifix, శిలువ యొక్క చిహ్నం, శిలువ.

**roof, ★★★ (రూఫ్)** 1) *n.* the top covering of a building, ఇంటి పై కప్పు. 2) –*vt.* to cover with a roof, form a roof over, ఇంటిపై కప్పు వేయు.

**roof'ing, (రూఫింగ్)** 1) *n.* covering with a roof, ఇంటికి పైకప్పువేయుట. 2) roof, ఇంటి పై కప్పు. 3) material used for roofs, ఇంటి పైకప్పుగా వేసెదు చొప్ప గడ్డి.

**roof'less, (రూఫ్‌లెస్)** 1) *a.* without roof, పై కప్పులేని. 2) shelterless, having no home or shelter, ఇల్లు లేని.

**rook, (రుక్)** 1) *n.* a common European bird like a crow, that often nests in large flocks in trees near buildings, కాకివంటి ఒక పక్షి. 2) one of the pieces in the game of chess, castle, చదరంగంలో ఏనుగు. 3) –*vt.* & *vi.* to cheat, మోసపుచ్చు.

**rook'ery, (రుకరి)** 1) *n.* a breeding place of rooks, colony of rooks, కాకులు గూళ్ళు పెట్టుకొను స్థలం. 2) a crowded, dirty, mean, and poor tenement house or group of such houses, చవుకబారు, ఇరుకు, పేదల నివాసములు.

**room, ★★★ (రూమ్)** 1) *n.* a part of a house, or other building, with walls separating it from the rest of the building of which it is a part, an apartment in a house, గది. అర, కొట్టు. 2) place, తావు, చోటు. 3) scope, వాటం, అవకాశం. 4) opportunity, సమయం. 5) the people in a room, గదిలోని జనులు. 6) space occupied by, or available for, something, ఖాళీ, ఆవరించు స్థలం. 7) opportunity, అవకాశం. 8) place, stead, స్థలం. 9) a position, post, office, స్థితి, హోదా, కార్యాలయం.

**room'y, (రూమి)** *a.* spacious, having plenty of room; large, విశాలమైన.

**roost, (రూస్ట్)** 1) *n.* a bar, pole, or perch on which birds rest or sleep, పక్షులు నిద్రపోవుదండెము అనగా కొయ్య. 2) fowls roosting, నిద్రపోవుచున్న పక్షుల గుంపు. 3) a place for birds to roost in, పక్షులు నిద్రపోవు దండెం. 4) –*vi.* roost on a pole, perch, దండెం చెట్టు మొ. వానిపై వాలి కూర్చుండు లేక నిద్రపోవు. 5) lodge, నివసించు. 6) to sit as birds do on a roost, పక్షులవలె కూర్చుండు. 7) to settle for the night, రాత్రికి సర్దుకొను.

**root, ★★★ (రూట్)** 1) *n.* the part of a plant that grows downward, usually into the soil, వేరు, మూలం, వేరుదుంప. 2) the element, మూలపదం, ప్రాతిపదిక శబ్దం, ధాతువు. cause; కారణం, foundation; అడుగు భాగం, (mathe.) 3) any underground part of a plant, especially when fleshy, మూలం, మొక్క యొక్క అడుగున భూమిలో ఉండే భాగం. 4) something like a root in shape, position, or use, వేరువంటిది. 5) the bottom of anything, దేనికైనా అడుగు భాగం. 6) a part from which other things grow and develop, cause, source, మూలం, మూల కారణం, ఇతరములు పుట్టి పెరిగి అభివృద్ధిచెంద నిచ్చునది. 7) the essential part, base, ముఖ్యమైన భాగం, ఆధారం. 8) an ancestor, మూలమైన పూర్వీకుడు. 9) an offspring, ఒక బిడ్డ, పిల్ల, (చెట్టు) పిలక. 10) a quantity that produces another quantity when multiplied by itself a certain number of times, ఒక రాశిని అదే రాశిచే గుణించగా ఏర్పడు లబ్ధమునకు ఆ రాశి. 11) a quantity that satisfies an equation when substituted for an unknown quantity, సమీకరణమునందు ప్రతిక్షేపించగా సరిగా నిలువజేయు రాశి. 12) a word from which other words are made, కొన్ని పదముల ఉత్పత్తికి మూలమైన పదం. 13) the supposed ultimate element of language, భాష యొక్క మూలమైన పదం. 14) take r. = వేరుపారు, స్థిరపడు. 15) –*vi.* to become firmly fixed, వేరుపారు, పాదుకొను. 16) to become fixed in the ground; send out roots and begin to grow, భూమిలో స్థిరంగా నిలిచి వ్రేళ్లను భూమిలోనికి పంపి పెరుగు. 17) –*vt.* to fix by the root, plant deeply, లోతుగా నాటు, పాతు. 18) (with *up, out, or away*), స్థిరం చేయు. 19) eradicate, నిర్మూలముచేయు, వేరుతో తీసివేయు, దుంపనాశనము చేయు. 20) to fix firmly, స్థిరముగా నిలుపు. 21) to pull, tear, or dig (up or out) by the roots, get rid of completely, వేళ్ళతో సహా లాగి, పీకి, త్రవ్వు, సంపూర్తిగా తొలగించు.

**rope, ★★ (రోప్)** 1) *n.* a strong, thick line or cord, made by twisting smaller cords together, లావుత్రాడు. 2) a lasso, జారెడి ఉచ్చుగల త్రాడు. 3) a number of things twisted or strung together, అనేకములు మెలిచుట్టబడినది. 4) a cord or noose for hanging a person, ఉరి తీయుటకు వాడు త్రాడు లేక తీగ. 5) death by being hanged, ఉరితీసి చంపుట. 6) a sticky, stringy, mass, జిగటగా ఉండే పదార్థం. 7) –*vt.* to tie, bind, or fasten with a rope, త్రాడుతో కట్టు, బంధించు లేక వ్రేలాడతీయు. 8) to enclose or mark off with a rope, త్రాటితో చుట్టు లేక విడదీయు. 9) to catch (a horse, calf, or other animal) with a lasso, lasso, ఉచ్చుత్రాడు, ఉచ్చుతో జంతువును బంధించు. 10) to attach (persons) to each other by a rope in mountaineering, పర్వతారోహణలో ఒకరిని ఒకరు త్రాడుతో కట్టుకొను. 11) – *vi.* to form a sticky, stringy mass, become ropy, బందగా జిగురుగా ఉండే పదార్థంగా ఏర్పడు, తక్కువ రకంగా మారు.

**rope'dan'cer, (రోప్‌డాన్సర్)** *n.* a person who dances or balances on a rope stretched high above the floor or ground, రెండు స్తంభములకు త్రాడు కట్టి దానిపై నడచు వ్యక్తి.

**rope-ladder, (రోప్ల్యాడ(ర్))** *n.* a ladder made of ropes, త్రాటి నిచ్చెన.

**rop'ery, rope'walk', (రోపరి, రోప్వాక్)** 1) *n.* a place where ropes are made, త్రాళ్లు చేయు స్థలం. 2) trickery, knavery, roguery, కుతంత్రం, వంచన, కపటం. *-n.* 3) rope'-walk'er, ropedancer, an acrobat who performs on a rope stretched above the ground, త్రాటిమీద నడచువాడు, సూత్రాయణుడు.

**rop'ish, ropy, (రోపిష్, రోపి)** 1) *as.* that may be drawn into a thread, త్రాడుగా ఈడ్వదగిన. 2) stringly, బంకగానున్న. 3) viscous, glutinous, జిగటగల.

**roquet', (రాకిట్)** 1) *n.* rocket, బంతినికొట్టు పలక. 2) a game of croquet, ఒక విధమైన బంతి ఆట (ఇందు నియత మార్గముల గుండా బంతిని కఱ్ఱ దిమ్మతో కొట్టుచు తీసికొని పోవలెను). 3) – *vt.* to strike (another player's ball) with the ball being played, ఒకడు కొట్టిన బంతిని తిరిగి కొట్టు. 4) (of a ball) to make contact with (another ball), వేరొక బంతితో కలుపు. 5) –*vi.* to strike another ball with one's own ball in play, తన బంతితో వేరొకని బంతిని కొట్టుట.

**ro'sary, (రోజరి)** 1) *n.* a string of beads for keeping count in saying a series of prayers, జపమాల. 2) a garden of roses, bed of roses, గులాబి చెట్ల తోట. 3) a series of prayers consisting of a specified number of aves (salutations to the Virgin Mary), కన్నెమేరీకి చేయు ప్రార్థనల పరంపర. 4) a string of beads of various sizes representing the same number of aves, అక్షమాల.

**rosary pea, (రాజరి పీ)** a tropical climbing shrub of the pea family, బటానీ జాతికి చెందిన తీగచెట్టు.

**rose, ★★★ (రోజ్)** 1) *n.* a flower that grows on a bush usually with thorny stems. Roses are red, pink, white, or yellow and usually smell very sweet, గులాబిచెట్టు, గులాబి పువ్వు. 2) the bush itself, any one of a genus belonging to the rose family, గులాబీపొద. 3) a pinkish-red color, గులాబిరంగు, పాటలవర్ణం. 4) a perfume made from roses, గులాబీ అత్తరు. 5) something shaped like a rose or suggesting a rose, గులాబీవంటి, గులాబీని గుర్తుకు తెచ్చు. 6) a woman of great beauty, loveliness, or excellence, గొప్ప అందమైన స్త్రీ. 7) the compass card or the thirty-two-pointed figure on it showing the points of the compass, 32 దిక్కుల గుర్తులతో ఉన్న దిక్సూచీ ముఖపటం. 8) a thirty-two- or three-hundred-and-sixty-pointed figure printed on a map showing compass directions, ఒక దేశపటం పైకి 2 దిక్కులు, 360 డిగ్రీలు చూపు దిశల గుర్తుల పటం. 9) – *vt.* to make rosy, గులాబివలె చేయు. 10) to scent or perfume with rose, గులాబీతో సువాసన వచ్చునట్లు చేయు.

**ro'seate, (రోజియట్)** 1) *a.* rose-colored, rosy, గులాబిరంగుగల, పాటల వర్ణమైన. 2) cheerful, ఉల్లాసమైన. 3) bright, optimistic, తేజోవంతమైన, ఆశావాది.

**rose'bay, (రోజ్బే)** 1) *n.* a poisonous evergreen shrub with fragrant red, pink, white, or purple flowers, పాలకొడిస చెట్టు. 2) a shrub or tree with leathery leaves and beautiful large, pink, purple, or white flowers, కుటజము, కొండమల్లె.

**rose'-cut', (రోజ్కట్)** *a. & n.* away of cutting gem stones that gives them a flat base and a hemispherical crown with facets rising to a low point, పలుకలు తీర్చకుండ నున్నగా సానపెట్ట బడిన(రత్నము)*n.* ఒక విధంగా వజ్రమును కోయుట.

**rose'mary, (రోజ్మేరి)** *n.* a fragrant, ever green shrub native to southern Europe, whose leaves yield an oil used in making perfume, దవనంవంటి చెట్టు.

**rose moss, (రోజ్మాస్)** a portulaca with broad leaves, మందమైన ఆకులు, పూవులు ఉండే ఒక చెట్టు.

**rose noble, (రోజ్నోబుల్)** an English gold coin bearing an imprint of a rose on its face, first issued by Edward IV and then worth ten shillings, పాతకాలమున వాడుకలో ఉన్న ఒక ఇంగ్లీషు బంగారు నాణెం.

**rose oil, (రోజ్ఆయిల్)** a fragrant essential oil made from rose petals, attar of roses, గులాబీ అత్తరు.

**ro-sette', (రోజెట్)** 1) *n.* an ornament, object, or arrangement shaped like a rose, గులాబి పువ్వు రూపంగా చేసినది. 2) the colour of a rose, ఎరుపురంగు, గులాబీరంగు.

**rose'water, (రోజ్వాటర్)** *n.* water made fragrant with oil of roses, used as a perfume and in some Oriental cooking, పన్నీరు.

**rose'wood', (రోజ్వుడ్)** *n.* a beautiful dark reddish wood used in fine furniture, నూకమాను, ఇరుగుడుచేవ.

**ros'in, (రోజిన్)** *n.* a hard, yellow, brown, or black substance that remains when turpentine is evaporated from pine resin, గుగ్గిలం.

**ros'signol, (రోజిగ్నల్)** *n.* a nightingale, మధురంగా రాత్రివేళ పాడెడు ఒక పక్షి.

**ros'ter, (రోస్టర్)** 1) *n.* a list giving each person's name and duties, (సైన్యం) దండులోని ఉద్యోగస్థుల పేర్ల పట్టీ. 2) any list of persons or things, ఏదైనా మనుష్యుల వస్తువుల పేర్ల పట్టిక.

**ros'trum, (రోస్ట్రమ్)** 1) *n.* the beak of an ancient war galley, పక్షి ముక్కు. 2) a platform for public speaking, ఉపన్యాసం చెప్పునప్పుడు ముందు ఉండు పీఠిక. 3) the platform in the forum in ancient Rome from which public speakers delivered orations, ప్రాచీన రోమ్ నగరంలో ఉపన్యాసకులు తమ ముందు ఉంచుకొను బల్లవంటిది. 4) a portable stage platform, usually one that folds up, తేలికగా ఒక చోట నుంచి వేరొక చోటుకు తరలించగల వేదిక. 5) (biology) a part or structure resembling a beak, such as a snout, ముట్టె, పక్షి ముక్కువంటి శరీర నిర్మాణంలో ఒక భాగం.

**ros'y, (రోజీ)** 1) *a.* like a rose, గులాబిపువ్వు వంటి. 2) pinkish-red, పాటల వర్ణంగల. 3) rose-red, ఎర్రని, సుందరమైన. 4) blooming, blushing, నవ యౌవనపు. 5) decorated with roses, గులాబి పువ్వులతో అలంకరింపబడిన. 6) made of roses, గులాబీ పువ్వులతో చేసిన. 7) bright, cheerful, కాంతివంతమైన, ఉత్సాహవంతమైన.

**rot, ★ (రాట్)** 1) *vi.* decay, to become rotten, spoil, క్రుళ్లు, మురుగు, (కర్ర మొ.) పుచ్చిపోవు. 2) to lose vigor, శక్తిని కోల్పోవు. నైతికంగా, 3) to decay morally or mentally, become corrupt, degenerate, మానసికంగా చితికిపోవు. 4) *–vt.* make putrid, క్రుళ్ళబెట్టు, చివుకబెట్టు. 5) to cause to decay, చివికిపోవునట్లు చేయు. 6) to moisten or soak (as flax) in order to soften; ret, మెత్తపడుటకు నానబెట్టు. 7) *-n.* rotting, decay, the process of rotting, క్రుళ్లుట, పుచ్చుట. 8) rotten matter, కుళ్లిపోయిన పదార్థం. 9) a liver disease of animals, especially of sheep, caused by a liver fluke and marked by anemia, weakness, and swollen jaws, గొర్రెలలో కలుగు ఒక వ్యాధి. 10) any one of various diseases of plants marked by decay and caused by bacteria or fungi, such as crown rot, చలికి చనిపోవునట్లు చేయు, మొక్కలలో వచ్చు ఒక జబ్బు. 11) any wasting disease, ఏదైనా క్షీణింపచేయు రోగం. 12) nonsense, rubbish, అర్థం పర్థం లేని, శుష్కమైన.

**ro'ta, (రోట)** 1) *n.* a wheel, a course, a round; routine; rotation, చక్రం. 2) an ecclesiastical tribunal of the Roman Curia forming a court of final appeal; Sacred Roman Rota, మార్గం, రోమ్‌దేశంలో చిట్టచివర న్యాయస్థానం. 3) a list giving each person's name and duties, ప్రతివ్యక్తి యొక్క పేర్లు విధులను తెలుపు సూచిక.

**rotameter, (రోటమీటర్)** *n.* an instrument for measuring the distance covered by a wheel, especially for measuring curved lines, వక్రరేఖల పొడవు కొలుచు పరికరం.

**ro'tary, (రోటరీ)** 1) *a.* turning round, turning like a top or a wheel, rotating, చక్రంవలె తిరిగెడు. 2) (of motion) circular, వృత్తాకార మార్గంగల. 3) having parts that rotate, తిరిగెడు భాగములు గల. 4) of or having to do with a rotary engine, వృత్తాకారంలో తిరిగెడి యంత్రమునకు చెందిన.

**ro-tate, ★ (రొటేట్)** 1) *vi.* to move around a center or axis, turn in a circle, revolve, చక్రంవలె తిరుగు. 2) to change in a regular order, take turns, alternate, క్రమపద్ధతిలో మార్పునొందు. 3) *–vt.* to cause to turn around, చక్రంవలె త్రిప్పు. 4) to cause to take turns, భ్రమణములు చేయించు.

**ro-ta-tion, ★ (రొటేషన్)** 1) *n.* the act or process of turning around a center or axis, turning in a circle, revolving, rotating, చక్రంవలె తిరుగుట, భ్రమణం, చక్రగతి. 2) the time required for one such movement, ఒక భ్రమణమునకు పట్టు కాలం. 3) one such movement, ఒకని తర్వాత నొకడు వచ్చుట. 4) change in a regular order, క్రమ పద్ధతిలో వచ్చు మార్గం.

**ro'tatory, (రొటేటరి)** 1) *a.* turning like a top or wheel, rotating, rotary, చక్రగతిగల. 2) causing rotation, భ్రమణం కలుగచేయు. 3) passing or following from one to another in succession, ఒకదాని నుంచి ఒకటి వరుసగా దాటి పోవు, అనుసరించు.

**rote, (రోట్)** *n.* a set, mechanical way of doing things, అర్థజ్ఞానంలేని వల్లె, వల్లించుట, సంత, ఆవృత్తి.

**ro'tiform, (రోటిఫామ్)** *a.* wheel-shaped, చక్రంవంటి రూపంగల.

**rot'ten, ★ (రాటెన్)** 1) *a.* putrid, decayed, decayed or spoiled, decomposed, క్రుళ్ళిన, చెడిపోయిన. 2) bad-smelling, foul, disgusting, దుర్వాసన వెలువడు 3) not in good condition, unsound, weak, . మంచి స్థితిలో లేని. 4) corrupt, dishonest; చెడు, bad, nasty, అవినీతికర, నిజాయితీ లేని.

***synonyms* :** (rotten) bad, decomposed, tainted.

***antonyms* :** good, intact, pure.

**ro-tund', (రొటన్డ్)** 1) *a.* round or plump, గుండ్రని, వర్తులమైన. 2) sounding rich and full, full-toned, గోళాకారమైన.

**ro-tund'ity, (రోడన్టటి)** 1) *n.* roundness, గుండ్రన. 2) roundness or plumpness, గోళాకారం. 3) something round, గుండ్రనిది.

**rou'e, (రుయి)** 1) *n.* a fashionable profligate, స్వైరిణి. 2) a dissipated man, rake, a man who regularly engages in drinking, gambling and womanizing, చెడు మార్గములు పట్టిన వ్యక్తి, త్రాగుడు, జూదం, స్త్రీ వ్యసనములుగల వ్యక్తి.

**rouge, (రూజ్)** 1) *n.* a red powder, paste, or liquid for coloring the cheeks or lips, చెక్కిళ్లకు పెదవులకు రాసుకొనే రంగుగుండ. 2) a red powder, chiefly an oxide of iron, used especially for polishing metal, jewels, and glass, లోహపు వస్తువులు మొదలగునవి మెరుగు పెట్టటానికి వాడే పదార్థం. 3) –*vt.* to color with rouge, ఎర్ర రంగుపొడితో రంగువేయు. 4) –*vi.* to use rouge on the face, ఎర్రరంగు పొడిని ముఖానికి పూసుకొను.

**rough, ★★★ (రఫ్)** 1) *a.* not smooth; not level; not even, కఱకైన. 2) uneven, మెఱక పల్లములు గల. 2) coarse, ముదుగైన, ముతక. 3) likely to hurt others; not gentle, harsh, rude, uncivil, మోటు, నాగరికతలేని. 3) harsh, severe, కఠినమైన, క్రూరమైన. 4) harsh, విన నింపు కాని. 5) not completed or perfected; done as a first try, without details, incomplete, పూర్తి లేక సిసలు చేయబడని, చిత్తుగా వ్రాసిన. 6) boisterous, పెద్ద అలలు కొట్టుచున్న. 7) stormy, తుపానుగానున్న. 8) without luxury and ease, సుఖం, సౌఖ్యంలేని. 9) without culture or refinement, సంస్కృతి సభ్యతలులేని. 10) without polish or fine finish, మెరుగు, చక్కని పైపూత లేని. 11) coarse and tangled, మోటైన, సంఘర్షణ పూరిత. 12) unpleasant, hard, severe, ఇంపుగా ఉండని, కఠినమైన. 13) disorderly, riotous, క్రమశిక్షణ లేని, దెబ్బలాడు గుణంగల. 14) requiring merely strength rather than intelligence or skill, కేవలం కండబలమే గానీ మేధనైపుణ్యం అవసరం లేని. 15) harsh, sharp, or dry to the taste, కఠినమైన, రుచించని. 16) harsh to the ear, grating, jarring, చెవికి మృదువుగా ఉండని, కఱకు ధ్వనిగల. 17) (phonetics) pronounced with an aspirate; having the sound of h, పరుషం (క,చ,ట,త,ప)ల ధ్వని ఉచ్చారణగల. 18) uneven in pulse or sound and operating improperly, as an internal-combustion engine that is misfiring, ధ్వనిలో సమమైన నాదం లేని అంతర్దహన యంత్రములో సరిగా మెరుపు రాకపోవుట. 19) A r. estimate = కొంచెం ఇంచుమించైన మదింపు. 20) –*n.* a coarse, violent person, మోటువాడు, జగడగొండి. 21) ground that is rocky, filled with ravines and covered with underbrush and other natural debris, రాళ్లు, ముళ్లు, ఇతర సహజ చెత్త, చెదారంతో నిండి ఉన్న నేల. 22) a rough thing or condition, hard or unpleasant side or part, మోటుగా ఉన్న వస్తువు, స్థితి. 23) ground where there is long grass, etc., on a golf course, adjoining the fairways on either side, పొదవుగడ్డి మొదలగునవి గల నేల. 24) r. in disposition = అసౌమ్యత్వం. 25) r. in manners = అసభ్య చేష్టలు. 26) r. measurement = చిత్తుకొలత. స్థూల మానము. 27) r-cast = చిత్తుముద్రిక. 28) r. drawing = చిత్తు రూపలేఖనం.

***synonyms*** **:** approximate, bumpy, uncultured.

***antonyms*** **:** calm, polite, smooth.

**rough'cast', (రఫ్కాస్ట్)** 1) *vt.* mold roughly, కొంచెం ఇంచుమించుగా ఆకారము ఏర్పరచు. 2) –*n.* a rude model, a coarse plaster for outside surfaces, రమారమియైన ఆకారం. 3) a rough form or model, షుమారైన ఆకారముగల నమూనా.

**rough draw', (రఫ్డ్రా)** *vt.* draw or delineate hastily and roughly, or by way of a first sketch, ఇంచుమించుగావ్రాయు.

**rough'en, (రఫెన్)** 1) *vt.* give the first form or shape to form rudely or approximately, roughcast, రమారమి ఆకార మేర్పఱచు, స్థూల ముగ రూపకల్పనచేయు. 2) make rough, కరకుచేయు, మోటుతనము కలుగజేయు. 3) – *vi.*to become rough, గరకుగా అగు.

**rough'ly', ★★ (రఫ్లి)** 1) *adv.* in a rough manner, కరకుగా, ముతుకుగా, మోటుగా. 2) approximately, కొంచెం ఇంచుమించుగా.

**rough'ness, (రఫ్నెస్)** 1) *n.* ruggedness, కరకు, మెరకపల్లములు. 2) rough condition, coarseness, ముతుకదనం. 3) rudeness, మోటుతనం. 4) the quality of being rough, ముతకదనంతో ఉండు.

**rough'rider, (రఫ్రైడ(ర్))** 1) *n.* a person used to rough, hard riding, అశ్వశిక్షకుడు, అతి సాహసముగ సవారి చేయువాడు. 2) a person who breaks in and rides rough, wild horses, సవారీకి లొంగని గుఱ్ఱములను మచ్చిక చేయువాడు, మోటుగా స్వారి చేయువాడు.

**rough'shod', (రఫ్షాడ్)** *a.* having horseshoes with calks to prevent slipping, ముండ్లలాడములు వేయబడిన.

**rou'leau, (రోలూ)** *n.* a roll of paper containing a certain number of coins, రూకల పొట్లం.

**round, ★★★ (రౌండ్)** 1) *a.* circular, గుండ్రని. 2) globular, వర్తులమైన. 3) full, complete, shaped like a ball, a ring, బంతివలె గుండ్రంగా ఉన్న, నిండుగానున్న. 4) the trunk of a tree, or the like, having a circular or curved outline or sur-

face, స్తంభరూపమైన. 5) plump, బొద్దుగా. 6) by, with, or involving a circular movement, వృత్తాకార చలనం కలుగుటవలన, చేత. 7) full, complete, entire, పూర్తిమొత్తం, అంతా. 8) plain-spoken, plainly expressed, frank, స్పష్టంగా చెప్పిన, స్పష్టంగా వ్యక్తీకరించిన. 9) with a full tone, పూర్తి స్వరంతో. 10) full-bodied, పూర్తి అంగాలతోను. 11) vigorous, brisk, quick, ఉత్సాహంగా, చురుకుగా, త్వరగా. 12) (phonetics) spoken with the lips rounded, పెదవులు గుండ్రంగా చేసి మాట్లాడిన, 13) stated in round numbers, పూర్ణ సంఖ్యలో తెల్పిన. 14) rough, approxi-mate, సుమారు, దాదాపు. 15) –*n.* anything shaped like a ball, circle, tree trunk, or the like. The rungs of a ladder are sometimes called rounds, గుండ్రనిది, వర్తులం, నిచ్చెన మెట్టు, సోపానం. 16) circular motion, చుట్టును కావలి తిరుగుట, పరిభ్రమణము, గుండ్రముగా తిరుగుట, చక్రగతి. 17) a series (as of duties, events, or drinks); routine, మామూలు, నియమిత చర్య. 18) a fixed course ending where it begins, పలువురు వంతు ప్రకారం ఒకని తరువాత నొకడు చేయుపని, మొదలు పెట్టినచోటనే పూర్తియగు స్థిరమార్గం. 19) movement in a circle or about an axis, వృత్తాకార చలనము లేక ఒక ఇరుసు చుట్టుచేయు చట్రం. 20) a roundabout way or course, చుట్టుతిరుగుడు త్రోవ. 21) the distance between any limits, range, circuit, ఏ హద్దుల మధ్యనైననుగల త్రోవ. 22) a section of a game or sport, such as in a boxing match or a number of shots in archery at specified distances allowed each archer, బాక్సింగు వంటి ఆటలో కొన్ని దెబ్బలకు ఏర్పాటుచేయు నిలుపుదల భాగము అని చెప్పు భాగం. 23) a complete game or unit, పూర్తి క్రీడ లేక భాగం. 24) a discharge, as of firearms or artillery, especially by a group of soldiers at the same time, సైన్యములో ఇన్నిసార్లు గుండ్లు పేల్చవలెనను ఒక వరస. 25) an act that a number of people do together, అనేకులు ఒకసారి కలిసిచేయు పనిభాగం. 26) a dance in which the dancers move in a circle, round dance, నాట్యం చేయువారు గుండ్రంగా తిరుగుచు చేయు ఒక నృత్యభాగం. 27) a short song, sung by several persons or groups beginning one after the other, చాలా మంది గుంపుగా పాడేపాట. 28) –*adv.* on all sides, in every direction, around, అన్ని ప్రక్కలను, చుట్టును. 29) in a circle, with a whirling motion, గుండ్రముగా, చుట్టు తిరుగు. 30) in circumference, in distance around, గుండ్రంగా, పరిధిలో. 31) by a longer road or way, చుట్టుదారిలో. 32) from one to another, ఒక దాని నుంచి ఇంకొకదానికి. 33) through a round of time, ఒక చుట్టు సమయంలో. 34) here and there, అక్కడక్కడా. 35) for all, అందరికీ. 36) in the opposite direction or course, వ్యతిరేక దిశలో. 37) to the opposite opinion, అభిప్రాయానికి విరుద్ధంగా, చుట్టుకొను. 38) –*prep.* so as to make a turn to the other side of, చుట్టును. 39) so as to surround or encircle, చుట్టుకొను. 40) in all directions from, to all parts of, అన్నిదిశల నుంచి అన్ని భాగములకు. 41) about, around, గురించి, చుట్టూ. 42) on all sides of, అన్ని దిక్కులలో. 43) here and there in, అక్కడక్కడ. 44) throughout (a period of time), కొంత కాల పరిమాణం. 45) so as to revolve or rotate about, పరిభ్రమిం చునట్లుగా, తిరుగునట్లుగా. 46) –*vt.* to make round, గుండ్రనచేయు. 47) to go wholly or partly around, మొత్తం లేక భాగాలుగా తిరుగు. 48) to take a circular course about, make a complete or partial circuit of, ముగించు. 49) to fill, complete, నింపు, భర్తీచేయు. 50) to surround; encircle, చుట్టుకొను. 51) to cause to turn round or move in a circle, గుండ్రంగా వర్తులాకారంలో తిరుగునట్లుచేయు. 52) (phonetics) to utter (a vowel) with a small circular opening of the lips, పెదవులను గుండ్రంగా ఉంచి పలుకు. 53) –*vi.* growfull, పెరుగు, పుష్టియగు. 54) to turn around, wheel about, గిర్రున తిరుగు. 55) to become round, గుండ్రన అగు. 56) to take a circular or winding course, make a complete or partial circuit, వృత్తాకారపు లేక తిరుగుచుట్లుగల మార్గంలోపోవు. 57) to become finished or complete, పూర్తియగు, పూర్తిచేయు, 58) turn'r. = తిరుగబడు. 59) Get r. = బాగుపడు. 60) well r.ded = సువృత్తాకారంగా నున్న. 61) round about = చుట్టు, తిరుగుడు.

**round'about', (రౌండ్ అబౌట్)** 1) *a.* circuitous, సరళమైన. 2) not straight, indirect, తిన్నగా లేని. 3) that surrounds or encircles, చుట్టు. 4) cut round at the bottom, క్రింద గుండ్రంగా చేసిన.

**round'house, (రౌండ్ హౌస్)** 1) *n.* a jail, న్యాయాధిపతివద్దకు తీసికొనిపోవు వఱకు తప్పిదం చేసిన వానిని పెట్టు చిన్న కారాగృహం, ఠాణా. 2) a cabin on the after part of a ship's quarter deck, చావడి, నౌకా తలమున వెనుక ప్రక్కగా నుండు చిన్న గది; చావడి. 3) a circular building for storing or repairing locomotives, రైలు ఇంజనులకు బాగు చేయుటకు ఉంచు గుండ్రని భవనం.

**round'ish, (రౌండిష్)** *a.* somewhat round, కొంచెం ఇంచుమించుగా గుండ్రనైన.

**round'let, (రౌండ్‌లెట్)** 1) *n.* a little circle, a small circle, చిన్నవర్తులం. 2) a small circular object, వర్తులం ఆకారంలోగల వస్తువు.

**round'ly,** **(రౌండ్‌లీ)** 1) *adv.* in a round manner; in a circle, curve, globe, or the like, గుండ్రంగా, పూర్తిగా, స్పష్టంగా. 2) plainly, bluntly, severely, అలంకారములు లేకుండా, సాధారణంగా, కఠినంగా.

**round'ness,** **(రౌండ్‌నెస్)** *n.* the quality of being round, completeness, clearness, గుండ్రదనం, నిండుతనం, స్పష్టత.

**round'-ta'ble con'ference,** **(రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్)** a meeting of parties who are in disagreement, to seek some basis of agreement, గుండ్రని బల్ల సమావేశం, భిన్న పక్షములవారందరను చేరి ఐక్యం కొరకు సమకూర్చుకొన్న సభ.

**rouse,** **(రవుజ్)** 1) *vt.* to wake up, నిద్రలేపు, మేలుకొలుపు. 2) to stir up, కదలిక పుట్టించు. 3) excite, కదల్చు, రేపు. 4) provoke, పురికొల్పు. 5) to excite; arouse, ఉత్తేజితులను చేయు, రెచ్చగొట్టు. 6) (nautical) to haul with great force, చాలా బలవంతంగా కదిలించు. 7) –*vi.* awake, నిద్రలేచు. 8) be excited, to become active; rise; wake, కదలు.

**roust,** **(రవుస్ట్)** 1) *vt.* to rout, బలవంతంగా లేచునట్లు చేయు. 2) to move, stir, కదలు, చలించు. 3) to get, fetch, పొందు, వెదకు.

**roustabout,** **(రవుస్ట్ అబౌట్)** *n.* an unskilled laborer, as on wharves, ships, ranches, or in circuses or oil fields, నైపుణ్యం లేని కార్మికుడు.

**rout,** **(రవుట్)** 1) *n.* the flight of a defeated army in disorder, (సేన) ఓడ గొట్టబడి దొమ్మిగా పారిపోవుట. 2) a disorderly crowd, mob, rabble, అల్లరిమూక. 3) a noisy, అల్లరి. 4) a complete defeat accompanied by disorderly retreat, పూర్తి ఓడి వెనుదిరిగి పారిపోవు. 5) a riot, disturbance, దొమ్మి కలహం. 6) a group of followers, train, retinue, అనుయాయులు, దండు. 7) a crowd, band, మూక, గుంపు. 8) a large evening party, పెద్ద సాయంకాలపువిందు. 9) –*vt.* to put to flight in disorder, ఓడగొట్టు, ఓడించి, పారద్రోలు. 10) to defeat completely, పూర్తిగా ఓడించు. 11) to dig (out); get by searching, త్రవ్వు, వెదకి సంపాదించు. 12) to root with the snout as pigs do, పందిముట్టెతో కుళ్ళగించినట్లు కుళ్ళగించు. 14) to hollow out; scoop out; gouge, ఖాళీచేయు, తొలుచు.

**route,** ★★★ **(రూట్)** 1) *n.* a way to go, road, పోయిన మార్గం, పోయెడుత్రోవ. 2) march, పోవుట. 3) a fixed, regular course or area, as of a person making deliveries or sales, అమ్మకం, పంచుటలో స్థిర మైన విధాన పద్ధతి. 4) an order for soldiers to move from one place to another, సైనికులను ఒకచోటు నుంచి ఇంకొకచోటుకు వెళ్ళవలసినదిగా ఇచ్చు తాఖీదు. 5) – *vt.* to arrange the route for, మార్గమును ఏర్పరచు. 6) to send by a certain route, ఒక ప్రత్యేక మార్గంలో పంపు.

**rou-tine',** ★★ **(రూటీన్)** 1) *n.* a fixed, regular method of doing things, habitual doing of the same things in the same way, వాడుక, క్రమం, నియమిత చర్య. 2) an act or skit that is part of some entertainment, ఒక పెద్ద వినోద ప్రదర్శనలోని ఉప అంశం. 3) a set of coded instructions arranged in proper sequence to direct a computer to perform a sequence of operations, కంప్యూటర్‌ను కొన్ని వరుస చర్యలు జరుప వలసినదిగా ఇచ్చు ఆదేశముల క్రమం. 4) the sequence of operations performed by a computer, కంప్యూటర్‌చేయు కృత్యముల వరుస.

**rove,** **(రోవ్)** 1) *vt. & vi.* roam, to wander, wander about, roam, తిరుగు, సంచరించు. 2) to wander over or through, cross, traverse, సంచారం చేయు.

**rov'er,** **(రోవర్)** 1) *n.* a person who roves; wanderer, rambler, సంచరించువాడు. 2) a fickle person, చపలబుద్ధి గలవాడు. 3) a mark selected at random in archery, విలువిద్యలో అప్పటికప్పుడు ఏర్పాటు చేసుకొన్న లక్ష్యం. 4) a senior boy scout, 18 years or older, స్కౌట్ పిల్లవాడు. 5) lunar rover - a vehicle for exploratory travel on the moon's surface; moon rover, చంద్రమండల యాత్రకు వాడు శకటం.

**row,** ★★★ **(రో)** 1) *n.* brawl, అల్లరి, రచ్చ, కలకలం. 2) a line of people or things, especially a straight line, series, file, (రో)వరుస, పంక్తి, శ్రేణి. 3) a garland, మాల, దండ. 4) a trip in a rowboat, పడవలో పోవుట. 5) the act of using oars, తెడ్లు ఉపయోగించుట. 6) a street with a line of buildings on either side, రెండువైపులా భవనాలున్న వీధి. 7) a line of type displayed on a computer screen, కంప్యూటర్ తెరమీద కనపడు వరుస. 8) a noisy quarrel or disturbance, clamor, noise, శబ్దంతో కూడిన దెబ్బలాట. 9) a squabble, చిన్న విషయంపై పెద్ద కలహం. 10) – *vt.* to cause (a boat) to move by the use of oars, తెడ్లతో నడుపు. 11) to arrange in a row, place in rows, తెడ్లతో పడవ నడుపు. 12) to perform (a race) by rowing, పడవ పందెంలో భాగం తీసుకొను. 13) to row against in a race, తెడ్లతో ఉండు. 14) to use (oars) for rowing, పడవను నడపటానికి తెడ్లను ఉపయోగించు. 15) to have (oars), తెడ్లతో ఉండు. 16) to scold, తిట్టు. 17) – *vi.* to quarrel noisily, make noise, squabble, పెద్ద గొంతుతో కలహించు. 18) to use oars to move a boat, పడవనడపడానికి తెడ్డును ఉపయోగించు.

**row'dy,** **(రవ్‌డి)** 1) *n.* a rough, disorderly, quarrelsome person, జగడగొండి, కలహాశీలుడు. 2) –*a.* turbulent, rough, disorderly, quarrelsome, తగాదాల మారియైన, అల్లరికోరైన.

**row'dyish,** **(రవ్‌డిష్)** *a.* quarrelsome, like a rowdy, rough and disorderly, జగడగొండియైన.

**row'dyism',** **(రవ్‌డిజ్మ్)** *n.* disorderly, quarrelsome conduct; rough, noisy behavior, జగడగొండితనం.

**rower,** **(రోవర్)** *n.* oarsman, boatsman, తెడ్లతో పడవ నడుపువాడు.

**rowl'ock,** **(రలక్),** *n.* (*also rollock, rullock.*) a notch, metal support, or wooden pegs in which the oar rests in rowing; oarlock, పడవలో తెడ్డు తిరిగెడు ఊత సాధనం.

**roy'al,** ★★★ **(రాయల్)** 1) *a.* belonging to a king or queen, రాజు సం. 2) belonging to the family of a king or queen, రాజవంశ సంబంధమైన. 3) kingly, regal, రాజకీయమైన. 4) of kings and queens, worthy of a king, రాజార్హమైన, రాజయోగ్యమైన. 5) magnanimous, ఔదార్యంగల. 6)serving a king or queen, రాజు లేక రాణికి సేవచేయు. 7) founded by, or under the patronage of, a king or queen, రాజు లేక రాణిచే స్థాపింపబడిన లేక పోషణలోఉన్న. 8) from or by a king or queen, రాజు నుండి లేక రాణి నుండి. 9) of a kingdom, రాజ్యమునకు సంబంధించిన. 10) appropriate for a king or queen, splendid, రాజు లేక రాణికి తగిన. 11) like a king, noble, majestic, ఘనమైన, అతియోగ్యమైన, రాజువంటి. 12) fine; excellent, అత్యుత్తమ, చక్కని. 13) rich and bright, తేజోవంతంగా ఉన్న. 14) chemically inert, noble, రసాయనిక ముగా మందకొడియైన, ఘనమైన. 15) –*n.* a small mast, sail, or yard, set above the topgallant, చిన్న తెరకొయ్య, తెరచాప లేక పెద్దతెరచాప కొయ్యపై కట్టిన చిన్న తెరప. 16) a size of writing paper (19 ×24 inches), వ్రాతకాగితపు19×24 అంగుళాల పరిమాణం. 17) a size of printing paper (20 × 25 inches), అచ్చు కాగితాల 20×25 అంగుళాల పరిమాణం.18) a member of a royal family, royal personage, రాజవంశ సభ్యుడు, రాజవంశ వ్యక్తి. 19) any one of various former coins, such as the royal, పాతకాలపు నాణెములలో ఒకటి.

**roy'alist,** **(రాయలిస్ట్)** *n.* a supporter of a king or of a royal government, రాజపక్షావలంబి.

**roy'ally,** **(రాయలీ)** 1) *adv.* of kings and queens, రాజువలె. 2) like a king; noble; majestic, రాజయోగ్యంగా, ఘనంగా.

**roy'al-road',** **(రాయల్‌రోడ్)** 1) *n.* the route or method by which progress or a particular result is guaranteed by virtue of special privileges, రాజమార్గం. 2) an easy way of getting over difficulties, తప్పించుకొనెడు సులభమైన మార్గం.

**roy'alty,** ★ **(రాయల్‌టి)** 1) *n.* kingly nature, royal quality, nobility, రాజత్వం. 2) regal authority, ప్రభుత్వం. 3) a tax, పన్ను, కప్పం. 4) a share of the receipts or profits paid to an owner of a patent, copyright, or mineral right for the use of it, గ్రంథకర్తకు ఇచ్చు లాభభాగం. 5) a royal person or royal persons, రాచరికపు వ్యక్తి. 6) Kings, queens, princes, and princesses are royalty, రాచరికపు వ్యక్తి. 7) the rank or dignity of a king or queen, royal power, రాజు యొక్క లేక రాణీయొక్క హోదా, అధికారం. 8) a royal right or privilege, రాజరిక అధికారం లేక హక్కు. 9) a royal domain, realm, రాజ్య అధికార పరిధి. 10) a payment for the use of any one of various rights, ఏదైనా హక్కులను ఉపయోగించుకొన్నప్పుడు చెల్లించు ధనం.

**roy'sterer, roist'erer,** **(రాయిస్టర(ర్))** 1) *ns.* bluster, bally, డాంబికుడు. 2) rude fellow, మోటువాడు.

**rub,** ★★ **(రబ్)** *1) vt.* apply friction, రాచు, రుద్దు, తోము, అఱుగదీయు. 2) smear, పైనపూయు. 3) to move (one thing) back and forth (against another), move (two things) together, ఒకదానితో ఒకటి రాచుకొనునట్లు వెనుకకు ముందుకు ఊపు. 4) to push and press along the surface of, move one's hand or an object over the surface of, ఒకదానిపై నొక్కిరాచు. 5) to clean, smooth, or polish by moving one thing firmly against another, శుభ్రపరచు, నున్నగా చేయు, మెరుగు పెట్టు. 6) to irritate or make sore by rubbing, రాచుటచే మంటపుట్టునట్లు చేయు. 7) to annoy, make angry, చిరాకెత్తించు, బాధించు. 8) R. out = తుడిచివేయు. 9) –*vi.* to press as it moves, రాచుకొను. 10) to be capable of being rubbed, admit of rubbing, రుద్దించుకొనునట్లు చేయు. 11) to keep going with difficulty, కష్టంతో పోవునట్లుచేయు. 12) –*n.* the act of rubbing, friction, రాపిడి. 13) a difficulty, impediment, ఆటంకం, సంకటం, తొందర. 14) something that hurts the feelings, మనోభావాలను కించపరచు. 15) a rough spot due to rubbing, రుద్దుటచే కమిరిన మచ్చ. 16) a difficulty, కష్టం, ఇబ్బంది.

**rub'ber,** ★★ **(రబ(ర్))** 1) *n.* one who or that which rubs, రాచువాడు, రాచునది. 2) eraser, వ్రాత మొ.వి. తుడుచు సాధనం. 3) an elastic substance obtained from the milky juice of certain tropical plants, or made synthetically by chemical processes, తుడుపురబ్బరు. 4) any one of various synthetic products resembling rubber, రబ్బరు వంటి అనేక పదార్థములలో ఒకటి. 5) something made from rubber, రబ్బరు బ్యాండు వంటిది ఏదో ఒకటి.

**rub'bish,** ★★ **(రబిష్)** 1) *n.* waste matter, చెత్త, తుక్కు. 2) trash, waste stuff of no use, పనికి రానిది. 3) silly words and thoughts; non-sense, పనికిరాని మాటలు, ఆలోచనలు అర్థంపర్థం లేనిది.

**'rubble, (రబ్ల్)** *n* : rough broken pieces of stone or brick, రాతిముక్కలు, ఇటుకముక్కలు.

**rubel'la, (రుబెల)** *a.* a contagious disease like measles, but less serious, లేత ఎరుపురంగు బొబ్బలు పుట్టెడు ఒక అంటు రోగం.

**rubes'cent, ru'bicund, (రూబిసెంట్, రూబికండ్)** 1) *a.* ruddy, becoming red; ఎరుపగుచున్న. 2) blushing, కొంచెం ఎర్రగా నున్న.

**ru'ble, (రూబుల్)** *n.* the unit of money of Russia and of the former Soviet Union, a coin or note equal to 100 kopecks, ఒక నాణెం.

**ru'bric, (రూబ్రిక్)** 1) *n.* the title or heading, as of a chapter or a law, written or printed in red or in special lettering, కొన్ని పుస్తకాలలో ఎర్రని అక్షరాలతో వ్రాయబడి ఉండు భాగం, నిశ్చయంగా విధింపబడినది. 2) red ocher, ఎర్రమన్ను. 3) a red color, ఎర్రంగు.

**rub'stone', (రబ్స్టోన్)** *n.* a coarse-grained standstone used for shrpening instruments, whetstone, కత్తులు మొ. వానిని వాడిచేయు సానరాయి.

**ru'by, (రుబి)** 1) *n.* gem of a red colour, మాణిక్యం. 2) red, ఎరుపు. 3) a clear, hard, red precious stone, కెంపు. 4) its color, a deep, glowing red, కెంపు రంగు, ముదురు ఎరుపురంగు. 5) something made of ruby, కెంపుచే చేయబడినది. 6) red wine, ఎర్రసారాయి. 7) –*a.* red, ఎర్రని.

**ruck'sack, (రుక్శాక్)** *n.* a bag carried on the back by tourists usually of canvas with two shoulder straps, ప్రయాణికులు వీపుపై వేసికొని పోయెడు సంచి, భుజానికి తగిలించుకొనే సంచి.

**rud'der, (రడ(ర్))** 1) *n.* a movable flat piece of wood or metal at the rear end of a boat or ship, by which it is steered, ఓడ, పడవ మొ. వాని చుక్కాని. 2) a similar piece on an aircraft (for right-and-left steering), విమానంలో ఉండు చుక్కాని. 3) a person or thing that guides, directs, or controls, నిర్దేశనం, నియంత్రణంతో మార్గమును చూపు వ్యక్తి.




**rud'diness, (రడినెస్)** *n.* freshly red, ఎరుపు, రక్తిమ, రక్త పుష్టి.

**rud'dle, (రడల్)** *n.* a species of red earth, red ochre, an earthy, reddish hematite, raddle, ఎర్రమన్ను.

**rud'dy, (రడి)** *a.* red; reddish, ఎర్రని, రక్తపుష్టిని దెలిపెడు వర్ణంగల.

**rude,** ★★ **(రూడ్)** 1) *a.* not courteous, impolite, uncivilized, rough, vulgar, మోటైన, మూర్ఖుడైన, నాగరికతలేని. 2) severe, క్రూరమైన. 3) roughly made or done; without finish or polish, coarse, rough, ఎట్టి మెరుపు, నాణ్యత లేకుండా మోటుగా చేసిన. 4) rough in manner or behavior, violent, harsh, మోటు పద్ధతులు గల కఠినుడైన. 5) harsh to the ear; unmusical, చెవికి ఇంపుగొల్పని, వినరాని. 6) not having learned much, rather wild, barbarous, అనాగరిక. 7) belonging to the poor or to uncultured people, without luxury or elegance, simple, పేద, సభ్యత సంస్కృతి లేని వారికి చెందిన. 8) not fully or properly developed, పూర్తిగా సరిగా పెరుగని. 9) robust, sturdy, vigorous, మోటైన, దృఢమైన. 10) inexpert, unskilled, నైపుణ్యం లేని.

***synonyms*** **:** blunt, crude, primitive.

***antonyms*** **:** graceful, polished, smooth.

**rude'ly, (రూడ్లీ)** *adv.* not courteous, impolite, మోటుగా.

**rude'ness, (రూడ్నెస్)** *n.* behaving in a way that hurts other people's feelings; not polite, మోటుతనం.

**ru'diment, (రూడిమెంట్)** 1) *n.* a part to be learned first, beginning, మూలాంగం, బీజం, మూలం, ప్రథమ రూపం. 2) first principle or element, శాస్త్రం యొక్క మూలసూత్రం. 3) something in an early stage, undeveloped or imperfect form, ప్రాథమిక స్థితిలో ఉన్నది. 4) an organ or part incompletely developed in size or structure, సంపూర్తిగా పెరుగుదలలేని ఒక అంగం లేక శరీరభాగం.

**ru'di-men'tal, ru'di-men'tary, (రూడిమెంటల్, రూడిమెంటరి)** 1) *a.* elementary, మొదటి, బీజమైన, ప్రథమరూప సం. 2) that is to be learned or studied first; elementary, మూలసూత్రములను వివరించెడు. 3) in an early stage of development, పెరుగుదలలో ప్రాథమిక స్థితిగల. 4) undeveloped, అభివృద్ధిచెందని పెరుగని.

**rue, (రూ)** 1) *vt.* lament, దుఃఖించు, అనుతపించు, తలంచి యేడ్చు, శోకించు. 2) to be sorry for, regret, repent, విచారించు, దుఃఖించు, పశ్చాత్తాపడు. 3) – *vi.* to feel sorrow, lament, దుఃఖపడు, విచారము పొందు. 4) – *n.* sorrow, regret, repentance, విచారం, పశ్చాత్తాపం, బాధ. 5) street, వీధి.

**rue'ful, (రూఫుల్)** 1) *a.* woeful, sorrowful, దుఃఖకరమైన, దుఃఖించుచున్న. 2) sorrowful, unhappy, mournful, విచారంగల, సంతోషంలేని దుఃఖం గల. 3) causing sorrow or pity, జాలి, దుఃఖం కలిగించు.

**ruelle',** **(రూలి)** *1) n.* the space between a bed and the wall, గోడకు మంచమునకు మధ్యనుండు స్థలం. 2) a narrow lane, ఇరుకువీధి.

**ruff,** **(రఫ్)** 1) *n.* a deep frill, stiff enough to stand out, worn around the neck by men and women in the 1500's and 1600's, కుచ్చెళ్లుపెట్టి కుట్టినది, ముడుతలుగా చేయబడినది. 2) a collar of specially marked feathers or hairs on the neck of a bird or other animal, కొన్ని జంతువులు పక్షులకు ప్రత్యేక ఈకలతో మెడచుట్టు ఉండే కుచ్చువంటి ఏర్పాటు. 3) a sandpiper of Europe and Asia, ఒకపక్షి.

**ruf'fian,** **(రఫియన్)** 1) *n.* a brutal fellow, a rough, brutal, or cruel person; hoodlum, దుష్టుడు, పాతకుడు, ఆకతాయి. 2) *–a.* brutal, cruel, rough, అతి క్రూరమైన,అతిదుష్టమైన.

**ruf'fianism,** **(రఫియనిజ్మ్)** *n.* the conduct or character of a ruffian, అతిదుష్టప్రవర్తన, ఘాతుకత్వం.

**ruf'fianly,** **(రఫియన్‌లీ)** *a.* like a ruffian; rough, lawless, and violent, అతిదుష్టుడైన, అతిక్రూరమైన.

**ruf'fle,** **(రఫిల్)** 1) *n.* frill, ముడుతలపడినది, కుచ్చె. 2) agitation, వ్యాకులము, కలత. 3) roughness or unevenness in some surface, wrinkling, గతుకులుగా, ఎగుడుదిగుడుగా గల నేల, ముడుతలుపడినది. 4) disturbance; annoyance, చెదరగొట్టుట, చిరాకు. 5) disorder; confusion, క్రమరాహిత్యం, సందిగ్ధం. 6) *–vt.*plait, fold, ముడుతలుపెట్టు, కుచ్చెపెట్టు. 7) agitate, కలతజెందించు, కలవరపెట్టు. 8) disturb the surface of, తొణకించు. 9) to make rough or uneven, destroy the smoothness of, wrinkle, rumple, నునుపుపోగొట్టు, ఎత్తుపల్లాలు చేయు, గరుకుగా చేయు. 10) to cause to rise in anger or fear, కోపంతో రెచ్చగొట్టు. 11) to gather into a ruffle, కుచ్చులు పడునట్లుచేయు. 12) to trim with ruffles, ఏకాగ్రత చెడగొట్టి చిరాకెత్తించు. 13) to disturb, annoy, ఏకాగ్రత చెడగొట్టి చిరాకెత్తించు. 14) to shuffle (playing cards), పేకాటలో పేకదస్తాలను కుసిలించు. 15) to turn over (the pages of a book) rapidly, riffle, పుస్తకంలోని పేజీలను త్వరగా కదిలించు.

**rug,** ★★ **(రగ్)** 1) *n.* a heavy floor covering usually covering only part of a room's floor, కంబళి, గొంగళి. 2) a thick, warm cloth used as covering, దుప్పటి, మందమైన వెచ్చని కప్పుకొనేవస్త్రం.

**rug'ged,** **(రగ్‌డ్)** 1) *a.* cragged, మెరక పల్లములుగల. 2) surly, harsh, hard, పెడసరమైన. 2) covered with rough edges, rough and uneven, ఎగుడుదిగుడు అంచులతో ఉన్న. 3) sturdy and vigorous, able to do and endure much, hardy, దృఢంగా, ఉత్సాహంగా. 4) strong and irregular, బలమైన క్రమ పద్ధతిలేని. 5) harsh, stern, severe, కఠినుడైన, దృఢమైన. 6) rude, unpolished, unrefined, మోటైన, నాగరికతలేని. 7) stormy, తుఫానులో ఉన్న. 8) harsh to the ear, చెవికి ఇంపుగా లేని.

***synonyms*** **:** blunt, crude, rough.
***antonyms*** **:** easy, refined, smooth.

**ru-gose',** **(రగోజ్)** *a.* having rugae or wrinkles, wrinkled, ridged, ముడుతలుపడిన.

**ru'in,** ★★ **(రూయిన్)** 1) *n.* destruction, పాడు, నాశం. 2) wreck; ruins, పాడు పడినది. 3) something left after destruction, decay, or downfall, especially a building or wall that has fallen to pieces, పాడుపడిన ఇల్లు మొ.ది. 4) very great damage, destruction; decay, overthrow, గొప్ప శైథిల్యము, నాశనం. 5) a fallen or decayed condition, పడిపోయిన శిథిలమైన స్థితి. 6) a cause of destruction, decay, or downfall, శైథిల్యానికి కారణం. 7) bankruptcy, దివాలా. 8) the act or process of falling or tumbling down, as of a building, కూలిపోయి పడిపోవుట. 9) the dishonor of a woman, స్త్రీ యొక్క చెడుపేరు. 10) *–vt.* destroy, demolish, పాడుచేయు, చెరచు. 11) to bring to ruin; destroy; spoil, శైథిల్యముచేయు, నాశనవం చేయు, పాడుచేయు. 12) to make bankrupt, దివాలాతీయించు. 13) in r. = నశించినది, శిథిలమైనది. 14) r-ed man = హీనస్థితిలోఉన్నవాడు. 15) r-ed army = శిథిలావస్థలోనున్న సైనికదళం. 16) to go to r. = నాశనమొందు.

**ru'inous,** **(రూయినస్)** 1) *a.* destructive, వినాశకరమైన, నాశముదెచ్చెడు. 2) decayed, పాడుపడిన. 3) bringing ruin, causing destruction, శిథిలమగునట్లు చేయు, నాశనం అగునట్లు చేయు. 4) fallen into ruins, in ruins, ruined, శిథిలాలుగా పడిఉన్న. 5) of ruins, శిథిలాల యొక్క. 6) made of ruins, శిథిలాలుగా ఏర్పడిన.

**rule,** ★★★ **(రూల్)** 1) *n.* direction, maxim, సూత్రం, నిబంధనం, నియమం. 2) government, reign, అధికారం, ప్రభుత్వం. 3) draw lines by a r, తిన్నని గీతలు గీచునపుడు వాడు కొయ్య. 4) a statement of what to do and not to do; principle governing conduct, action,or arrangement, law, కొలత కొయ్య, ఏమిచేయవలయునో నిర్దేశించు సూత్రం. 5) an order by a law court, based upon a principle of law, న్యాయసూత్రముననుసరించి న్యాయ స్థానం ఇచ్చిన ఆదేశం. 6) control, government, నియంత్రణ, ప్రభుత్వం. 7) the period of power of a ruler, reign, పాలకుని యొక్క అధికారకాల పరిమితి, పాలన. 8) a regular method, thing that usually happens or is done, what is usually true, సాధారణంగా వాస్తవమైన. 9) a straight strip used to measure or as a guide to drawing, ruler, దాని ఏర్పాటు లేక చేత నిటారుగా గీయబడిన గీత

ప్రవర్తన, నడవడిక. 10) conduct, behavior, ప్రవర్తన, నడవడిక. 11) –*vt.* govern, తిన్నని గీతలు వేయు, అధికారము చేయు, ఏలు. 12) to declare (a rule), decide (something), నియమమును ప్రకటించు. 13) to decide formally, విధానపరంగా నిర్ణయించు. 14) to exercise highest authority over, govern, control, పూర్తి అధికారమును వహించు. 15) to prevail in, dominate, అధికారమును నెరపు. 16) to mark with lines, గీతలుగాగీయు. 17) –*vi.* exercise authority, reign, అధికారం చేయు, ఏలు. 18) lay down a rule or order, to make a rule, decide, నిబంధనచేయు, చట్టం ఏర్పాటుచేయు. 19) to make a formal decision, సంప్రదాయ సిద్ధమైన నిర్ణయము తీసుకొను. 20) to exercise highest authority, control, govern, manage, అత్యుత్తమ అధికారమును నెరపు, పరిపాలించు, నిర్వహించు. 21) general r. = సామాన్య విధి. 22) r. of action = క్రియానిధి. 23) r. of judicature = వ్యవహార విధి. 24) according to r.= శాస్త్రవిధుల ననుసరించి. 25) r. of three (math.) = త్రైరాశికం. 26) under one r. = ఏకస్వామికం. 27) r-ing deity = అధిదేవత.

**rul'er,** ★★ **(రూలర్)** 1) *n.* a straight strip of wood, metal, or plastic used in drawing lines or in measuring, తిన్నని గీతలు గీచునపుడు వాడు కొయ్యబద్ద. 2) a person who rules or governs, such as a king, sovereign, governor, ప్రభువు, పాలకుడు, అధికారి. 3) a person or machine that makes lines on paper, గీతలు గీచు వ్యక్తి లేక యంత్రం.

**rul'ing,** ★★ **(రూలింగ్)** 1) *a.* that rules, governing, controlling, ఏలుచున్న. 2) predominating, prevalent, chief, ముఖ్యమైన. 3) used for marking lines, గీతలు గీచుటకు వాడు.

**rullocks, (రులాక్స్)** *(Nav.) n.* row looks, పిలోతులు.

**rum, (రమ్)** 1) *n.* an alcoholic liquor made from sugar cane or molasses, బెల్లపు సారాయి. 2) any alcoholic liquor, ఘాటైన మద్యసారం ఏదైనా.

**rum'ble, (రంబల్)** 1) *n.* a confused noise, దూరపు ఉరుంవంటి శబ్దం. 2) a deep, heavy, continuous sound, గట్టి, గంభీరమైన నిరంతర ధ్వని. 3) a teenage gang fight, కిశోరప్రాయంలో ఉన్నవారి దెబ్బలాట. 4) tumbling box - a revolving box or barrel, used for polishing small objects, especially of metal, by shaking them about with abrasives, చిన్న చిన్న లోహపు వస్తువుల మెరుగు పెట్టటానికి వాడే తిరుగుతూ ఉండే చిన్నపెట్టె. 5) –*vi.* make a low heavy sound, మెల్లగా ఉరుము లేక గర్జించు. 6) to make a deep, heavy, continuous sound, గట్టి, గంభీరమైన ధ్వనిచేయు. 7) to move with such a sound, అట్టి ధ్వనితో చలించు.

**rumgump'tion, (రమ్‌గంప్షన్)** rough and homely commonsense, shrewdness of intellect, మెలుకువలేని సహజ సిద్ధమైన తెలివి.

**ru'minant, (రూమినంట్)** 1) *a.* chewing the cud, నెమరువేయునట్టి. 2) belonging to the group of ruminants, నెమరువేయు జాతి జంతువులకు చెందిన. 3) chewing the cud, ruminating, నెమరువేయుట. 4) meditative, reflective, ధ్యానంలో ఉండు. 5) –*n.* an animal that chews the cud. Cows, sheep, and camels are ruminants, నెమరువేయు జంతువు.

**ru'minate, (రూమినేట్)** 1) – *vi.* to chew the cud, నెమరువేయు, నెమర్చు. 2) to think or ponder, meditate, reflect, పర్యాలోచించు, మరలమరల ఆలోచించు. 3) –*vt.* to chew again, తిరిగి నమలు. 4) to turn over in the mind, meditate on, మనసులో ఏదో ఏదో తిరుగు, ధ్యానించు.

**ru'mi-na'tion, (రూమినేషన్)** 1) *n.*chewing cud, నెమరువేయుట, నెమరు. 2) meditation, ధ్యానము, చింతన.

**rum'mage, (రమిజ్)** 1) *n.* a thorough search in which things are moved about, బాగుగా వెదకుట, అన్వేషణము. 2) rummage sale - a sale of odds and ends, or old clothing, usually held to raise money for charity, చిల్లర వస్తువుల అమ్మకం. 3) odds and ends, విభిన్న వస్తువులు, చిల్లరమల్లర వస్తువులు. 4) a disturbance, ఏకాగ్రతను చెడగొట్టుట. 5) –*vt.* to search thoroughly by moving things about, చక్కగావెతకు. 6) to pull from among other things; bring to light, ఇతర వస్తువుల నుంచి లాగి వేయు. 7) – *vi.* to search in a disorderly way, పద్ధతి లేకుండావెతకు.

**ru'mor, ru'mour, (రూమర్)** 1) *n.* the common talk, a story or statement talked of as news without any proof that it is true, లోకాపవాదం, లోక వార్త. 2) vague, general talk, not based on definite knowledge, అస్పష్ట సాధారణ సంభాషణ, ఖచ్చితమైన సమాచారం లేకుండ మాట్లాడునది. 2) reputation, fame, కీర్తి, గౌరవం. 3) confused noise, din, కంగారుపెట్టే ధ్వని. 4) – *vt.* to tell or spread by rumor, వార్తగా చెప్పు.

**rump, (రంప్)** 1) *n.* the hind part of the body of an animal, where the legs join the back; పిరుదు(లు) నితంబం. the corresponding part of the human body, buttocks, పిరుదులు, 2) an unimportant or inferior part, remnant, ముఖ్యంగాని, తక్కువ విలువగల భాగం.

**rum'ple, (రంపల్)** 1) *n.* a wrinkle. crease, మడత. 2) –*vt.* crumple, wrinkle, crush, మడతలు పడునట్లు వేయు నలగగొట్టు. 3) to tousle, disorder, చిందరవందర చేయు.

**rum'pus, (రంపస్)** 1) *n.* disturbance, a noisy disturbance, row, అల్లరి, కేకలు. 2) noise, uproar, అల్లరి, కేకలు.

**run,** ★★★ **(రన్)** 1) *vi.* to go by moving the legs quickly; go faster than walking, go swiftly, పరుగెత్తు. 2) to escape, flee, పారిపోవు. 3) flow, పారు, ప్రవహించు. 4) be in motion, పోవు, చలించు, నడచు పనిచేయు. 5) to go in a hurry, hasten, త్వరగా పోవు, తొందరపడు. 6) to make a quick trip, వేగవంతమైన ప్రయాణం చేయు. 7) to keep going, go, move, పోతూఉండు, కదలు. 8) to sail or be driven, నౌకలో పోవు లేక నౌకను నడుపు. 9) to turn, revolve, తిరుగు, భ్రమణం చేయు. 10) to go on, proceed, పోవు, ప్రయాణంచేయు. 11) to creep, trail, climb, ప్రాకు, ఎక్కు, దాటు. 12) to pass quickly, త్వరగా ప్రయాణంచేయు. 13) to stretch, extend, చాచుకొను, పొడిగించు. 14) to flow, ప్రవహించు. 15) to discharge fluid, mucus, or pus, ద్రవములను వెలువరచు. 16) to get, become, అగు, ఏర్పడు. 17) to have a specified character, quality, form, or size, ప్రత్యేక గుణము, ఆకారము పరిమాణము పొందు. 18) to spread, వ్యాపించు. 19) to continue, last, కొనసాగించు. 20) to have currency or be current; occur, అప్పుడు ఉండు, కొనసాగు. 21) to have legal force, న్యాయపరమైన బలము ఉండు. 22) to take part in a race or contest, పోటీ పందెములో భాగము పొందు. 23) to finish a race, contest, or project in a certain way, ఒక విధానంలో పందెం, పోటీలు పూర్తిచేయు. 24) to be a candidate for election, ఎన్నికకు అభ్యర్థి అగు. 25) to move easily, freely, or smoothly, keep operating, తేలికగా, స్వేచ్ఛగా చలించు చేయుచూ ఉండు. 26) to go about without restraint, అడ్డంకులు లేకుండాపోవు. 27) to drop stitches, ravel, కుట్లువేయు. 28) to soften, become liquid, melt, మెత్తబడు, ద్రావము అగు, కరుగు. 29) to make many and urgent demands for money or payment, డబ్బుకో చెల్లింపుకో అనేక కోరికలు కోరు. 30) to collect, accumulate, or become payable in due course, as interest on a loan, దాచు, చెల్లించు. 31) r. away with = ఎత్తుకొనిపోవు. 32) r. riot = మితం మీరు, అతిక్రమించి చేయు. 33) r. to waste = వ్యర్థం చెందు. 34) r. about = అటునిటు పరుగిడు. 35) r. at = r. against = r. towards = ఎదురుగా పరుగిడు. 36) r. down = నాశనముచేయు. 37) r. into debt = అప్పులో పడు. 38) r. on = ప్రవహించు. 39) R. over = పొరలిపారు. 40) r. out = పూర్ణముగ పారు. 41) in the longer r. = మున్ముందు. 42) in the r. of things = సాధారణ విషయప్రణాళికలో సంభవించెడు. 43) –*vt.* to cause to run, cause to move, పరుగెత్తించు. 44) thrust, దూర్చు, గ్రుచ్చు. 45) risk, తెగించు. 46) to go by, or as if by, running, పరుగెత్తినట్లు పోవు. 47) to go along (as a way or path), దారివెంటపోవు. 48) to pursue, chase (game), వెంటబడు, వెంబడించు. 49) to cause to pass quickly, త్వరగా దాటించు. 50) to drive, force, thrust, నడుపు, అదుము, బలవంతంచేయు. 51) to flow with, వేరొకదానితో ప్రవహించు. 52) to lead or force into some state or action, ఒక స్థితి లేక పనిలోనికి బలవంతముగా ప్రవేశపెట్టు. 53) to cause to move easily, freely, or smoothly, cause to keep operating, తేలికగా కదిలించు, నిర్వహించు. 54) to conduct, manage, నిర్వహించు, జరుపు. 55) to sew temporarily and quickly by pushing a needle in and out with even stitches in a line, baste, కుట్టులో టాకా పోగులు వేయు. 56) to smuggle, దొంగతనంగా దాటించు. 57) to publish (as an adverti-sement, story, column, or picture) in a newspaper, magazine, or other publication, ప్రకటించు, ప్రకటన అగునట్లు చేయు. 58) to shape by melting, కరిగించి ఆకారం తీర్చు. 59) to carry, take, transport, మోయు. 60) to discharge, be able to carry, పనిని చేయగలుగు. 61) to put up as a candidate, అభ్యర్థిగా చేయు. 62) to enter (a horse or other contestant) in a race, గుర్రపు పందెములు వంటి వానిలో ప్రవేశించు. 63) to run off (a play), పారిప్రోవు. 64) to contend with in a race, పందెంలో పాల్గొను. 65) to draw or trace (as a line) on a surface, ఒక దానిపై గీయు 66) –*n.* running, పరుగు, పరుగెత్తుట. 67) motion, గతి, చలనం. 68) flow, ప్రవాహం. 69) brook, చిన్నయేరు. 70) the generality, సాధారణమైనది. 71) the act of running, పరుగెత్తుట. 72) a spell or period of causing a machine, device, or operation to work, యంత్రం, పరికరం. 73) the amount of anything produced in such a period, పనిచేయించు కాలం, అట్టికాలంలో ఉత్పత్తిచేసిన పరిమాణం. 74) a spell of causing something liquid to run or flow, or the amount that runs, ఒక ద్రవం పారెడి కాలం లేక ప్రవహించిన ద్రవ పరిమాణం. 75) a trip, ఒక చుట్టు. 76) a quick trip, త్వరగా చేసిన ఒక చుట్టు. In the long run, తుదకు. 77) in the end, అంతమున.

**run'agate, (రనగేట్)** 1) *n.* apostate, స్వపక్షత్యాగి. 2) fugitive, a runaway, పలాయితుడు. 3) a vagabond, wanderer, తిరుగుబోతు, లక్ష్యం లేక తిరుగువాడు.

**run'a-way', (రన్అవే)** 1) *n.* a person or animal that runs away, పలాయితుడు, పారిపోయినవాడు. 2) the act of running away, పారిపోవుట. 3) eloping, లేచిపోవుట. 4) – *adj.* running with nobody to guide or stop it, out of control, ఆపుదలలేని, నియంత్రణలో లేని. 5) done by runaways, పారి పోవుటచే చేసిన. 6) easily won, one-sided, తేలికగా గెలిచిన, ఏకపక్షీయ. 7) escaped, fugitive, తప్పించు కొనిన.

**run'dle, (రండల్)** 1) *n.* a step of a ladder, నిచ్చెన మెట్టు. 2) a bar of a kind of pinion, పొడుచుకొని వచ్చిన చక్రము యొక్క భాగం. 3) a wheel, rotating part, చక్రం, తిరుగుభాగం.

**rund'let, (రండ్‌లెట్)** 1) *n.* a cask; small barrel, runlet, చిన్నపీపా. 2) an old measure of liquid equal to about 18 gallons, 18 గ్యాలన్లకు సమానమైన పాతకాలపు ద్రవకొలత ప్రమాణం.

**rune, (రూన్)** 1) *n.* a verse or sentence that has a magic meaning, రహస్య బీజాక్షరములు. 2) mystic alphabet, any song mystically expressed, గూఢార్థం గల పాట. 3) any letter of the Germanic alphabet used from about the 200's A.D. to about the 1200's, ఒకానొక కాలంలో ఉన్న జర్మన్ భాష అక్షరాలు. 4) a mark that looks like a rune and has some mysterious, magic meaning, జర్మన్ అక్షరంవలె ఆకారం ఉండి మార్మిక అర్థంగల చిహ్నం. 5) an old Scandinavian poem or song, స్కాండినేవియన్ జాతివారి పద్యం, పాట. 6) a poem, song, verse, పద్యం, పాట, గీతం.

**rung, (రంగ్)** 1) *p.t. & p p.* of ring. *n.* a round rod or bar used as a step of a ladder, నిచ్చెనమెట్టు, సోపానం, పావంచ. 2) a crosspiece set between the legs of a chair or stool or as part of the back or arm of a chair, కుర్చీ రెండు కాళ్లకు మధ్యన బిగించిన బద్దీ. 3) a spoke of a wheel, చక్రం యొక్క ఊచ. 4) a bar of wood having a similar shape and use, చక్రం యొక్క కొయ్య ఆకు. 5) a stout staff, cudgel, లావుగా ఉన్న కర్ర.

**run'let, (రన్‌లెట్)** 1) *n.* a small stream, streamlet, చిన్న నీటి ప్రవాహం. 2) a cask, small barrel, చిన్నపీపా.

**run'nel, (రనెల్)** *n.* a small stream or brook, rivulet, runlet, చిన్న యేరు.

**run'ner, ★★ (రన(ర్))** *n.* one who runs, పరుగెత్తువాడు.

**run'net, (రనిట్, రెనిట్) =** rennet. 1) *n.* the inner living of the fourth stomach or abomasum of calves and other young ruminants, ఆవుదూడల కడుపులోని లోపలిపొర. 2) a preparation made from rennet that contains the enzyme renin and is used to curdle milk in making cheese, పాలను గడ్డకట్టించు పదార్థం.

**run'ning, ★★(రనింగ్)** 1) *a.* successive, continuous, discharging matter, ఎడతెగని, ధారాళమైన. 2) flowing, ప్రవహించు. 3) liquid, fluid, ద్రవం. 4) going or carried on continuously, నిరంతరం జరుగుచున్న. 5) current, ప్రస్తుతపు. 6) repeated continuously, నిరంతరం తిరిగి తిరిగి జరుగు. 7) following in succession, వరుసగా జరుగు. 8) cursive, సాగుచున్న. 9) prevalent, ఇప్పుడు జరుగుచున్న. 10) moving or proceeding easily or smoothly, తేలికగా, మెత్తగా సాగిపోవుచున్న. 11) moving when pulled or hauled, లాగినప్పుడు కదలుచున్న. 12) slipping or sliding easily, తేలికగా జరుగుచున్న, కదలుచున్న. 13) (of plants) creeping or climbing, sending out runners, (మొక్కలు) పైకి, ప్రక్కలకు వేళ్ళు వ్యాపింపచేస్తూ ప్రాకుతున్న. 14) that is measured in a straight line, సరళరేఖలో కొలవబడిన. 15) of the run of a train, bus, or other conveyance, బస్సు, రైలు మొదలైన వాహనముల కదలికగల. 16) performed with or during a run, ప్రయాణంలో చేసిన. 17) operating, as a machine, going, working, యంత్రంవలె పనిచేయుచున్న, వెళ్ళుచున్న. 18) of a horse, గుర్రపు పరుగుకు చెందిన. 19) trained to travel at a run, పరుగెత్తుటకు శిక్షణ నిచ్చిన. 20) traveling with speed at a run, పరుగుతో కొంత వేగంగా ప్రయాణించు.

**running board, (రనింగ్ బోర్డ్)** a metal or wood step or footboard attached below the door on some cars and trucks, కొన్ని వాహనములకు అమర్చబడిన.

**running bond, (రనింగ్ బాండ్)** a method of bricklaying in which all layers of bricks are stretchers, stretcher bond, గోడకట్టే ఒక విధానంలో అన్ని ఇటుకలు పొడుగులోనే ఏర్పరచే విధానం.

**running bowline, (రనింగ్ బౌలిన్)** a bowline knot made round a part of the same rope to form a noose, త్రాడుకు ఉచ్చు వేయ టానికి వాడే ఒకరకమైన ముడి.

**running gear, (రనింగ్ గేర్)** 1) the wheels and axles of an automobile, locomotive, or other vehicle, ఒక మోటారు వాహనం యొక్క ఇరుసులు చక్రములు. 2) ropes used to adjust a vessel's sails, ఓడ తెరచాపలు సరిచేయటానికి ఉపయోగించే త్రాళ్లు.

**running hand, (రనింగ్ హాండ్)** handwriting in which each word is formed without lifting the pen or pencil from the paper, గొలుసుకట్టు వ్రాత, కలిపి వ్రాత.

**running head, (రనింగ్ హెడ్)** a heading printed at the top of each page of a book or other publication, ఒక పుస్తకం లేక పత్రికలో ప్రతిపుటకు పైన ఉపయోగించే శీర్షిక.

**running noose, (రనింగ్ నూజ్)** a noose with a running knot, జారుముడి ఉచ్చు.

**running part, (రనింగ్ పాట్)** part of a tackle that is free to slide, as between sheaves or pulleys, కప్పీలతో బిగించిన వదిలే త్రాళ్ళు.

**running rigging, (రనింగ్ రిగింగ్)** the ropes, chains, and other lines used to adjust the sails and movable spars, ఓడ తెరచాపలు సరిగా ఉంచటానికి వాడే త్రాళ్లు, గొలుసు ఇతరములు.

**running shed,** **(రనింగ్ షెడ్)** a roundhouse for locomotives, లోకో మోటివ్ యంత్రాలు ఉంచే పాకవంటి నిర్మాణం.

**runt,** **(రన్ట్)** 1) *n.* an animal, person, or plant that is smaller than the usual size, పొట్టివాడు, మఱుగుజ్జు, కోడెదూడ, పెయ్య దూడ, పెంపుడు పావురము, పొట్టిగా ఉండే మనుష్యులు మొక్కలు మొదలైనవి. 2) the smallest animal of a litter, an ox or cow of a small breed, మరుగుజ్జుగా ఉండే ఆవులు, ఎద్దులు, కోళ్ళు మొదలైనవి. 3) an old or decayed stump of a tree, చివికిపోయిన చెట్టు మొద్దు. 4) the stalk or stem of a plant, మొక్క యొక్క మాను.

**ru'pee',** **(రూపీ)** 1) *n.* the unit of money of India, Pakistan, Bhutan, and Nepal, equal to 100 paise, రూపాయి. 2) the unit of money of Sri Lanka (Ceylon) and Mauritius, equal to 100 cents, శ్రీలంక, మారిషస్‌లలో 100 సెంట్లకు సమానమైన ద్రవ్య ప్రమాణం. 3) a nickel or cupronickel coin or piece of paper, money worth one rupee, రూపాయి విలువకు సంబం ధించిన నాణెము లేక కాగితపు నోటు.

**ru'pia,** **(రుపియ)** *n.* a severe form of skin disease, ఒక విధమైన చర్మరోగం.

**rup'tion,** **(రప్షన్)** *n.* breaking a part of something, పగులుట, బ్రద్దలగుట.

**rupture,** **(రప్చర్)** 1) *n.* the act of breaking or state of being broken, burst, breach, పగులుట, బ్రద్దలగుట. 2) quarrel, జగడం, కలహం. 3) the sticking out of some tissue or organ of the body through the wall of the cavity that should hold it in, hernia, బృహత్, బుడ్డ, ఆంత్రవృద్ధి. 4) the act of breaking off friendly relations, స్నేహసంబంధాలు దెబ్బతినుట. 5) –*vt.* fracture, to break, burst, break off, పగులగొట్టు, బ్రద్దలు చేయు. 6) to affect with hernia, బుడ్డదిగు, ఆంత్రవృద్ధి కలుగు. 7) – *vi.* to suffer a break, పగులు. 8) to suffer a hernia, బుడ్డదిగుటచే బాధపడు.

**ru'ral,** ★★★ **(రూరల్)** 1) *a.* in the country, belonging to the country, like that of the country, rustic, నాటుపరుపు, పల్లెటూరి, గ్రామీయమైన. 2) of or having to do with agriculture, వ్యవసాయ సం.

**ru'ralist,** **(రూరలిస్ట్)** 1) *n.* a person who leads or advocates a rural life, నాటుపురమందుండు వాడు. 2) a person who lives or works in the country, గ్రామీణుడు, పల్లెయందుండు వ్యక్తి. 3) a person skilled in the management of rural affairs or the cultivation or development of country regions, పల్లెటూరి వ్యవహారములందు నిపుణుడై, వ్యవసాయం గ్రామీణ అభివృద్ధిలో నిపుణుడు.

**ruse,** **(రూజ్)** *n.* stratagem. artifice, a trick, scheme or device to mislead others, stratagem, యుక్తి, తంత్రం, మోసం.

**rush,** ★★ **(రష్)** 1) *vi.* move with eagerness, to move with speed or force, వేగంతోపోవు. 2) to run forward to make an attack, కలియబడటానికి తీవ్రంగా మీదకు పోవు. 3) to come, go, pass, or act with speed or haste, తొందరతో వచ్చిపోవు లేక పనిచేయు. 4) – *vt.* to send, push, force, or carry with speed or haste, తొందరపాటుతో పంపు. 5) to urge to hurry, నెట్టు, త్రోయు లేక మ్రోయు తొందరకోసం అడుగు. 6) –*n.* violent onwards motion, త్వరగా పోవుట, వేగగతి, చొరబడుట. 7) tumultuous entrance, దొమ్మిగా ప్రవేశించుట. 8) a kind of grass, జమ్ము, రెల్లు, తుంగ. 9) the act of rushing, dash, దూసుకొనిపోవుట. 10) busy haste, hurry, ఆత్రము, త్వర, తొందర. 11) the great or sudden effort of many people to go somewhere or get something, చాలామంది ఒకచోటికి చేరాలనే ఆదుర్దా, అనవసర త్వర. 12) eager demand, pressure, ఆసక్తిలోని ఆత్రుత. 13) an attack, దాడి.

**rushes,** **(రషిజ్)** (*pl.n.*) the first unedited prints of scene or scenes shot for a film, సరిగా కూర్పుచేయని సినిమా ఫిల్ము.

**rush'light',** **(రష్లైట్)** *n.* a candle with a wick made from a rush, చిన్న వెలుగు.

**rushy,** **(రషి)** 1) *a.* abounding with rushes, covered with rushes, రెల్లుతో నిండియున్న, రెల్లుతో చేయబడిన, రెల్లు పుష్కలంగా ఉన్న, రెల్లుతో కప్పబడిన. 2) made of rushes, రెల్లుతో చేయబడిన. 3) like rushes, రెల్లువంటి.

**rusk,** **(రస్క్)** 1) *n.* a piece of bread or cake toasted in the oven, ఒక విధమైన రొట్టె. 2) a kind of light, soft, sweet biscuit, తేలికపాటి మృదువైన తియ్య బిస్కత్తు.

**rus'set,** **(రసెట్)** 1) *a.* yellowish-brown or reddish-brown, రెండుపాళ్ళు ఎరుపును ఒక పాలు నీలమును పసుపును గలిపిన రంగుగల. 2) rustic, homely, simple, సాధారణమైన. 3) made of russet (cloth), ఒక రకమైన వస్త్రముతో చేసిన. 4) made of leather that has not been blackened, నలుపు చేయబడని తోలుతో చేసిన. 5) – *n.* a coarse, russet-colored cloth, ముతక గుడ్డ. 6) a kind of winter apple with a rough, brownish skin, శీతాకాలంలో వచ్చే ఒకరకపు యాపిల్‌పండు. 7) leather that is finished but not polished, శుభ్రం చేసిన మెరుగుపెట్టిన తోలు.

**rust,** **(రస్ట్)** 1) *n.* the reddish-brown or orange coating that forms on iron or steel when exposed to air or moisture, త్రుప్పు, చిలుం. 2) any film or coating on any other metal, లోహంమీద పట్టే చిలుము. 3) a harmful effect or influence, as on character or abilities, శక్తియుక్తులు, శీలం, గుణముల మీద దెబ్బతీసే దుష్ట ప్రభావం. 4) rust fungus, ఒకరకమైన బూజు. 5) a plant disease that spots leaves and stems, మొక్కలకు వచ్చే త్రుప్పు తెగులు. 6) a reddish brown or orange, రాగి ఎరుపు లేక నారింజ పండురంగు. 7) *vi.* get r.;త్రుప్పుపట్టు. 8) be impaired by inaction, చెడిపోవు. 9) to become covered with rust, తుప్పుతో నిండిపోవు. 10) to become spoiled by not being used, వాడకం లేనందువలన చెడు.

11) to have the disease rust, తుప్పురోగం కలుగు. 12) to become rust-colored, తుప్పు రంగులోనికి మారు. 13) –*vt.* to coat with rust, త్రుప్పు పట్టునట్లు చేయు. 14) to spoil by not using, ఉపయోగించ నందుచేత పాడగు. 15) to cause to have the disease rust, త్రుప్పురోగం పట్టునట్లు చేయు.

**rus'tic, (రస్టిక్)** 1) *a.* belonging to the country, పల్లెటూరి, నాటుపురపు. 2) suitable for the country, rural, గ్రామీయమైన, గ్రామ్యమైన. 3) rude, మోటు, నాగరికతలేని, అసభ్యమైన. 4) simple, plain, like that or those of common people, సాధారణమైన, ప్రజలకు చెందిన. 5) rough, awkward, మోటైన. 6) made of branches with the bark still on them, బెరడు కొమ్మలు ఉండగానే తయారు చేసిన. 7) having the surface rough or the joints deeply sunk or chamfered, గరుకు ఉపరితలం, అతుకులు, లోపలికిపోయి ఉన్న. 8) -*n.* peasant boor, a country person, పల్లెటూరివాడు. 9) a crude or boorish person considered as coming from the country, నాగరికతలేని పల్లెటూరి వ్యక్తి.

**rus'ticate, (రస్టికేట్)** 1) *vi.* to go to the country, stay in the country, నాటుపురంలో వాసం చేయు. 2) – *vt.* to send to the country, పట్టణములకు దూర ప్రదేశమున నివసింపజేయు. 3) to suspend (a student) from a university or college as a punishment, కొంతకాలం పరీక్షలకు రాకుండ నిర్బంధించు. 4) to make (masonry) with a rough surface or sunken joints, గోడను గరుకుగా ఉండేటట్లుగా అతుకులు సరిగా కలవకుండాచేయు.

**rus'tica'tion, (రస్టికేషన్)** 1) *n.* the act of rusticating, నాటుపురమందు నివాసం. 2) the temporary dismissal of a student from a college or university as a punishment, కొంతకాలం పరీక్షలకు రాకుండ నిర్బంధించుచు విధించు శిక్ష. 3) the condition of being rusticated, బహిష్కరణం. 4) residence in the country, గ్రామీణ నివాసం.

**rus-ticity, (రస్టిసిటి)** 1) *n.* rudeness, మోటుతనం, చెడు, అసభ్యత. 2) a rustic quality, characteristic, or peculiarity, మోటుతనం. 3) rural life, గ్రామీణ జీవితం. 4) awkwardness, ignorance, అజ్ఞానం, వికారం.

**rus'tle, (రజిల్)** 1) *vi.* to make a light, soft sound of things gently rubbing together, మర్మరధ్వని చేయు. 2) to move or stir, making such a sound, పెళపెళమను, కదలెదు, ఆకులు శబ్దంచేయు. 3) to move, work, or act with energy or speed, వేగంగా కదలు, పనిచేయు. 4) to steal cattle, horses, or sheep, be a rustler, పశువు లను దొంగతనం చేయు. 5) *vt.* to cause to make a light, soft sound of things gently rubbing together, చిన్నమృదువైన ధ్వని కలిగించు. 6) to do or get with energy or speed, వేగంగా బలంగాచేయు. 7) to steal (cattle, horses, etc.), దొంగతనం చేయు. 8) –*n.* జలజలమను ఆకులు మొ॥ వాని చప్పుడు. a light, soft sound of things gently rubbing together, such as the sound that leaves make when moved by the wind, కొద్దిపాటి ధ్వని hustle.

**rustling, (రజ్‌లింగ్)** 1) *n.* to make a light, soft sound of things gently rubbing together, మర్మరధ్వని, ఆకులు మొ॥వి కదులు ధ్వని.

**rust'y, ★ (రస్టి)** 1) *a.* covered with rust; rusted, త్రుప్పుపట్టిన. 2) damaged by lack of use, వాడుక చేయనందున చెడిన. 3) made by rust, త్రుప్పు వలన ఏర్పడిన. 4) colored like rust, త్రుప్పురంగుగల. 5) faded, shabby, వెలిసిపోయిన. 6) out of practice, అల వాటులేని. 7) affected with the disease rust, తుప్పురోగం చేత ప్రభావితం అయిన.

**rut, (రట్)** 1) *n.* a track made in the ground by wheels, బండిచక్రమార్గము లేక జాడ, చక్రము పోవునపుడు కలుగు, గాడి. 2) any furrow or track, గాడి, గాడిపడిన మార్గం. 3) a fixed or established way of acting, especially one that is boring or monotonous, ఒక విధమైన విసుగు పుట్టించే నటన. 4) sexual excitement of male deer, and, sometimes, of other male animals, జంతువులలో కలిగే కామేచ్ఛ, యెద. 5) the period during which it lasts, రతి ఇచ్ఛ కలుగు కాలం. 6) *vt.* to make a rut or ruts in, చాలు లేక చాళ్ళు పడినట్లు చేయు. 7) An elephant in rut. = మదపుటేనుగు.

**rutaceae, (రటాసియ)** *n.* a type of European tree of the peach family, కిత్తలి కుటుంబపు చెట్టు.

**ruth, (రూత్)** 1) *n.* pity, tenderness, దయ, 2) compassion, sorrow, grief; కనికరం, remorse, విచారం, దుఃఖం,

**ruth'ful, (రూత్‌ఫుల్)** 1) *a.* wishing to help those that suffer, బాధలలో ఉన్నవారిని ఆదుకొను కోరికగల. 2) pitying, sympathetic, కనికరం గల.

**ruth'less, (రూత్‌లెస్)** 1) *a.* pitiless, having no pity, కనికరం లేని. 2) showing no mercy; cruel, నిర్దయుడైన.

**rut'tish, (రూటిష్)** *a.* lustful, lascivious, మదమెక్కిన.

**rut'ty, (రూటీ)** 1) *a.* full of ruts, బండిచక్రపు చాళ్ళతో నిండియున్న. 2) lascivious, మదమెక్కిన.

**ru'vid, (రూవిడ్)** 1) *a.* rough, మోటయిన. 2) uncivi lised, నాగరికతలేని.

**rye, (రయి)** 1) *n.* a hardy, annual plant widely grown in cold regions for its grain, and also to protect or improve the soil, ఒక విధమైన కాయధాన్యం. 2) its seeds or grain, రైధాన్యం. 3) the dark flour made from the grain of rye, రై ధాన్యపు పిండి. 4) rye whiskey - whiskey distilled partly or entirely from rye, రై ధాన్యంతో చేసే విస్కీ అనే సారాయి.

**rynd, (రైన్డ్)** *n.* a piece of iron fastened across the hole of an upper millstone, and serving to support the stone, తిరుగటి నడిమి కొయ్య.

**ryot, (రైయట్)** 1) *n.* cultivator, సేద్యకాడు. 2) a small farmer or peasant in India, రైతు.

**S.** **(ఎస్)** 1) *n.* the 19th letter of the modern English alphabet, ఆధునిక ఆంగ్లభాష యొక్క అక్షరమాలలోని 19వ అక్షరం. 2) the sign of chemical element sulphur, గంధకం మూలకం యొక్క సంకేతం.

**sab,** **(సాబ్)** 1) *vt.* to obstruct a fox hunt because of opposition to blood sports, నక్కల వేటను అడ్డుకొను. 2) *–n.*somebody who obstructs a fox hunt because of opposition to blood sports, నక్కల వేటను అడ్డుకొను వ్యక్తి.

**sa'bal,** **(సాబల్)** *n.* a genus of fan palms, విసనకర్రలవంటి ఆకులుగల తాడిజాతి.

**sab'bath,** **(శాబత్)** *n.* the day of rest, Sunday, the holy day of the week that is used for resting and worshipping God, క్రైస్తవులకు నియమింపబడిన వారంలో ఒక విశ్రామ దినం, ఆదివారం.

**sab'bathless,** **(శాబత్‌లెస్)** *a.* having or observing no Sabbath, or day of rest, విరామంలేని, విశ్రామ దినం పాటించని.

**sab'bat'ical,** **(సబాటికల్)** *a.* a period of time when somebody, especially a teacher at a university, is allowed to stop their normal work in order to study or travel, విశ్రామదిన సం.

**sabayon,** **(సబయాన్)** *n.* a light frothy dessert sauce made by whisking together egg yolks, sugar and wine over a gentle heat, చిక్కగా ఉండి నురుగులు తేలుతూ ఉన్న గ్రుడ్డు సొనలు, పంచదార, ద్రాక్షసారాయితో కాచిన తినెడి పదార్థం.

**sa'ber,** **(సెయిబ(ర్))** 1) *n.* sabre; a heavy sword with a slightly curved blade that is sharp on one edge (also) sabre, పెద్దకత్తి,పట్టాకత్తి. 2) *–vt.* to jab, injure or kill somebody with a saber, కత్తితో నరికి చంపు.

**sa'ble,** **(సెయిబల్)** 1) *n.* a small animal from northern Asia with dark yellowish-brown fur, ఒక జంతువు. 2) the skin and fur of the sable, శాబుల్ యొక్క తోలు, బొచ్చుతోలు. 2) *–a.* black, నలుపు, నల్లని. 3) the color black, నల్లని రంగు. 4) black clothing, especially as a symbol of mourning, విచారమునకు గుర్తుగా ధరించు నల్లని ఉడుపులు.

**'sabotage,** **(శాబటేజ్)** 1) *n* : damage done deliberately, కావాలని చేసే విధ్వంసం. (eg: *The removal of rails from a railway track is an act of sabotage*) 2) damage done by enemy agents, శత్రుచారులు కలిగించే విధ్వంసచర్య. 3) working secretly against a cause instead of cooperating, మంచి ఉద్యమానికి సహకరించే బదులు రహస్యంగా చెడగొట్టడానికి చేసే ప్రయత్నం. *vt* : 4) damage in a secret way, రహస్యంగా ధ్వంసం చేయు. 5) make useless, పనికిరాకుండా చేయు. (eg : *You have sabotaged all my plans of saving and investment.*) **saboteur** – *n :* (one who commits sabotage)

**sa'bre,** **(సెయిబ(ర్))** 1) *n.* saber a heavy sword, usually slightly curved, having a single cutting edge, పెద్దకత్తి, పట్టాకత్తి. 2) a soldier armed with a saber, కత్తిని ధరించిన సైనికుడు. 3) a sword used in fencing, similar to the foil but with two cutting edges, కత్తియుద్ధంలో ధరించు ఒక రకమైన కత్తి. 4) the sport or skill of fencing with a sword similar to the foil but with two cutting edges, రెండు వైపుల పదునుగల ఖడ్గ విద్యాప్రదర్శన. 5) – *vt.* to strike, cut, wound, or kill with a saber, పెద్ద కత్తితో నరుకు, కోయు గాయపరచు లేక చంపు.

**sab'ulous,** **(శాబ్యులస్)** 1) *a.* abounding in sand, consisting of sand, ఇసుకగానున్న. 2) full of sand, ఇసుకతో నిండి ఉన్న. 3) sandy, ఇసుకగా ఉన్న. 4) gritty, ధైర్యవంతమైన.

**sac,** **(శాక్)** 1) *n.* bag, సంచి. 2) a part like a bag in an animal or plant, often containing a liquid, జంతువులలో, వృక్షములలో ద్రవంతో ఉండే తిత్తి.

**sac'char'ify,** **(శాకరిఫై)** *vt.* to change (as starch) into sugar; saccharize, పంచదారగా చేయు.

**sac'charine,** **(శాకరిన్)** 1) *a.* sugary, చక్కెర సం. 2) sweet, very sweet, of or like sugar, చక్కెర స్వభావంగల.

**sac'charin,** **(శాకరిన్)** *n.* a very sweet substance used as a substitute for sugar, శాక్రిన్, అతిమధురంగా ఉండి చక్కెర యొక్క ఇతర స్వభావములు లేనట్టి ఒక మందు దినుసు.

**sac'ciform,** **(శాక్సిఫామ్)** 1) *n.* sac-shaped, సంచి ఆకారంగల. 2) sac-like, సంచివంటి.

**sac-cule,** **(శాక్యూల్)** 1) *n.* a little sac, చిన్నసంచి. 2) the smaller of the two membranous sacs in the labyrinth of the internal ear, లోపలి చెవిలోని రెండు తిత్తుల వంటి వానిలో చిన్నతిత్తి.

**sac'er- dotal,** **(శాసడోటల్)** 1) *a.* of priests or the priesthood, priestly, మతాచార్యుల సం. 2) of, based on, or having to do with the doctrine that the priesthood is invested by ordination with supernatural powers, మతాచార్యత్వం, ఉపదేశం, అలౌకిక శక్తులమీద ఆధారపడి ఉంటుందనే సిద్ధాంతం మీద ఆధారపడిన లేక సంబంధించిన.

**sach'el,** **(శాషల్)** *n.* a small hand bag to keep papers etc., కాగితములు మొ.వి. పెట్టుకొను చిన్న సంచి.

**sachet,** **(శాషే)** 1) *n.* a small bag or pad containing perfumed powder, పరిమళద్రవ్యములు గల సంచి. 2) perfumed powder, సువాసన గల పొడి.

**sack,** ★★★ **(శాక్)** 1) *n.* large bag, usually made of coarse cloth, సంచి, గోనె. 2) such a bag with what is in it, గోనె సంచీలో పట్టగలిగిన పదార్థపు పరిమాణం. 3) the amount that a sack will hold, దానిలోగల వస్తువులతో గల గోనెసంచి, బస్తా. 4) dry white wine from Spain or Portugal, ఒక విధమైన ద్రాక్షసారాయి. 5) destroy a captured town or city and plunder its goods and valuables, పట్టణములు దోచుకొనుట, కొల్ల గొట్టుట. 6) a bed, పరుపు, పక్క. 7) dismissal from employment or office, ఉద్యోగం నుంచి తొలగింపు. 8) –*vt.* put in.s., సంచిలో వేయు. 9) plunder, దోచుకొను. 10) to put into a sack or sacks, సంచీలో ఉంచు, తిత్తిలో పెట్టు. 11) to dismiss from employment or office, fire, ఉద్యోగమును నుంచి తీసివేయు.

**sack'but,** **(శాక్‌బట్)** 1) *n.* a bass trumpet with a slide like that of a trombone for altering the pitch, ఒకవాయిద్యం. 2) an ancient stringed instrument mentioned in the Bible, బైబిల్‌లో చెప్పబడిన ప్రాచీన తంత్రీవాద్యం.

**sack'cloth,** **(శాక్‌క్లాత్)** 1) *n.* a coarse cloth for making sacks, sacking, coarse cloth, గోనెగుడ్డ, ముతకబట్ట, నారచీర. 2) sugary, a coarse fabric worn as a sign of mourning or penitence, దుఃఖసూచకంగా ధరించు వస్త్రం.

**sack'ful,** **(శాక్‌ఫుల్)** 1) *a.* as much as a sack holds, enough to fill a sack, సంచెడు, గోనెడు. 2) a great quantity; large amount, ఎక్కువ పరిమాణం.

**sac'rament,** **(శాక్రమెంట్)** 1) *n.* ceremony, rite, సంస్కారం. 2) a solemn religious ceremony of the Christian church, క్రైస్తవ మత సంస్కారం.

**sac'ra-mental,** **(శాక్రమెంటల్)** 1) *a.* of or having to do with a sacrament, used in a sacrament, సంస్కార సం., సంస్కారమునందు ఉపయోగించు. 2) especially sacred, పవిత్రమైన.

**sacred,** ★★ **(సేక్రెడ్)** 1) *a.* holy, పవిత్రమైన, పావనమైన. 2) divine, దైవ సం. 3) not secular, అలౌకికమైన. 4) religious, ఈ లోకమునకు చెందని 5) inviolable, అతిక్రమించ రాని. 6) belonging to or dedicated to God or a god, holy, పవిత్ర ఆత్మకు చెందిన, భగవంతునికి సంబంధించిన. 7) connected with religion, religious, సమర్పించిన, మతసంబంధమైన. 8) worthy of reverence, గౌరవించదగిన. 9) set apart for or dedicated to some person, object, or purpose, ఒక వ్యక్తికి లేక కారణమునకు అంకితంచేయుటకై ప్రత్యేకంగా ఉంచు. 10) that must not be violated or disregarded, అగౌరవ పరచరాని, అతిక్రమించరాని. 11) properly immune, as from violence or interference, sacrosanct, inviolable, హింస, అనావశ్యక జోక్యాల నుంచి దూరంగా, ఉంచిన, పవిత్రమైన, అతిక్రమించరాని. 12) accursed, శాపమునకు అతీతమైన. 13) s. cloth = పుణ్యవస్త్రం. మడిబట్ట. 14) s. grove = పుణ్యవనం. 15) s. knowledge = ప్రతిబోధ, దైవవిజ్ఞానం. 16) s. person = పుణ్యపురుషుడు. 17) s. spot = పుణ్యప్రదేశం. 18) S. writings = వేదములు, భగవత్కథలు.

***synonyms :*** blessed, dedicated, saintly
***antonyms :*** mundane, profane, temporal

**sac'rifice',**★ **(శాక్రిఫైస్)** 1) *n.* oblation, యజ్ఞం. 2) the act of offering to a god, especially for the purpose of propitiation or homage, హోమం, బలి. 3) the animal or other thing offe-ed, పరిత్యాగం, నష్టం, వినియోగం, బలిపశువు. 4) the act of giving up one thing for another, destruction or surrender of something valued or desired for the sake of a higher object or more pressing claim, ఒక వరం కొరకై వేరొక దానిని సమర్పణం చేయుట, విలువైన దానిని సమర్పించి లేక నాశనం చేసి (చంపి) కోరుకొన్నదానిని పొందుట. 5) the thing so given up or destroyed, బలి ఇవ్వబడినది లేక సమర్పింపబడినది. 6) a loss brought about in selling something below its value, అసలు విలువకంటే తక్కువ విలువకు అమ్మగా వచ్చిన నష్టం. 7) something that is sold below its value, అసలు వెలకంటె తక్కువగా అమ్మబడిన వస్తువు. 8) a sacrifice hit, బలిఇచ్చుట. 9) –*vt.* to give or offer to a god, బలియిచ్చు. 10) to give up (something) for some higher advantage or dearer object, చంపు, సమర్పణచేయు, పరిత్యజించు, నష్టపోవు, విడుచు కొను. 11) to permit injury or disadvantage to, for the sake of something else, కోరుకొన్నది సాధించుటకు గాయపడుట, అహితమైన దానిని ఎదుర్కొను. 12) to sell at a loss, నష్టమునకు అమ్ము. 13) to advance or score (a runner) by a sacrifice hit, ముందుగా పోవు. 14) fit for s. = బలిఇచ్చుటకు. 15) s-cing one's own interests = స్వార్థపరి త్యాగమును గావించు. 16) horse s. = అశ్వమేధం. 17) human s. = నరమేధం. 18) imperial s. = రాజసూయం.

**sac'rfi'cial,** **(శాక్రిఫిషియల్)** 1) *a.* relating to, used in or offered as a sacrifice, యజ్ఞ సం. 2) s. work = యాజకర్మం. 3) s. fire = హోమాగ్ని. 4) s. priest = ఋత్విజుడు. 5) s. session = యజ్ఞ నిర్వహణకాలం.

**sac'rilege,** (శాక్రిలేజ్) 1) *n.* the violation, desecration or theft of something considered holy or saved, దేవతాదూషణం, పుణ్యవస్తు దూషణం. 2) an intentional injury to anything sacred or held sacred, profanation, పవిత్రమైన దానిని ఉల్లంఘనం జేయుట. 3) disrespectful treatment of any one or anything sacred, దైవత్వమును దుర్వినియోగంచేయుట లేక అపహరించుట.

*synonyms :* desecration, outrage, profanity.
*antonyms :* piety, respect, reverence.

**sac'rileg'ious,** (శాక్రిలేజియస్) 1) *a.* injurious or insulting to sacred persons or things, దైవోల్లంఘనం చేసెడు. 2) impious, పవిత్రమైన వానిని దూషించెడు. 3) involving sacrilege, దైవ ద్రోహియైన. 4) committing sacrilege, దైవదూషణ చేయు. 5) guilty of sacrilege, దైవద్రోహం అను తప్పుచేసిన.

**sac'ri-le'gist,** (శాక్రిలెజిస్ట్) *n.* a person guilty of sacrilege, దైవద్రోహి.

**sa'crist, sac'ristan,** (శాక్రిస్ట్, శాక్రిస్టన్) 1) *n.* a person in charge of the sacred vessels, robes, and other property used in ceremonies of a church or monastery, గుడి యొక్క పాత్రాది సామగ్రులను జాగ్రత్తపెట్టువాడు. 2) some body who takes care of a church and its grave yard, a sexton, చర్చిసామానును, ఆస్తిని భద్రపరచువాడు. 3) Sexton beetle = జంతువులను తినుక్రిమి.

**sac- ristry,** (శాక్రిస్ట్రి) *n.* the place where the sacred vessels, robes, and other property used in ceremonies of a church or monastery are kept, గుడిలో పాత్రాది సామగ్రి ఉంచు గది.

**sac'rosanct,** (శాక్రొశాన్క్ట్) 1) *a.*very sacred or inviolable, very holy, very sacred, చాలా పవిత్రమైన. 2) set apart as sacred; consecrated, పవిత్రమైనవిగా భావించబడిన.

**sa'crum,** (శాక్రమ్) *n.* a compound, triangular bone at the lower end of the spine, made by the joining of several vertebrae and forming the back of the pelvis, త్రికాస్థి.

**sad,** ★★★ (శాడ్) 1) *a.* not happy, దుఃఖంతోనున్న. 2) full of sorrow; grieving, విచారం గల. 3)sorrowful, melancholy, వ్యసనం గల. 4) causing sorrow, calamitous, దుఃఖకరమైన. 5) in low spirits, నిరుత్సాహభావాలతో. 6) characterized by sorrow, sorrowful, దుఃఖంతో నిండిన. 7) causing sorrow, distressing, దుఃఖపూర్వక. 8) expressing sorrow, gloomy, downcast, విచారము తెలుపు, హీనభావాలు గల. 9) dull in color, not cheerful looking, dark, రంగులో కాంతిహీనమైన. 10) extremely bad, shocking, చాలా చెడు, తీవ్రమైన ఆఘాతం గల.

*synonyms :* dejected, melancholy, pitiable.
*antonyms :* cheerful, fortunate, happy.

**sad'den,** (శాడెన్) 1) *vt.* grieve; to make sad or sorrowful; depress in spirits, దుఃఖపెట్టు. 2) –*vi.* to become sad or gloomy, become sad, దుఃఖం పొందు.

**sad'dle,** ★ (శాడిల్) 1) *n.* a seat for a rider on a horse's back, on a bicycle, or on other things, గుఱ్ఱపుజీను. 2) something like a saddle in shape, position, or use, జీనువంటి ఆకారము, స్థానము లేక ఉపయోగము గల. 3) a ridge between two hills, రెండు కొండల మధ్యనుండు గాడి. 4) a cut of mutton, venison, or lamb consisting of both loins and the back portion between them, used as food, మేక, జంతువు మొదలైనవాని రెండు గజ్జలు, వీపు భాగముతో తినటా నికి వీలైన మాంసము ముక్క. 5) the rear part of the back of a male fowl, extending to the tail, కోడిపుంజు యొక్క వెనుక భాగమున తోక వరకు ఉండు మాంసం. 6) the bearing on the axle of a railroad car, రైలు కారుకు ఇరుసుపైన ఉండు బేరింగు. 7) (Bookbinding) the center portion of the back of the binding; outer part of the spine, బైండింగుకు వెనుక నుండు మధ్యభాగం, వెన్ను యొక్క బయటిభాగం. 8) –*vt.* load, to put a saddle on, జీనువేయు, భారం మోపు. 9) to load with (something) as a burden, burden, బరువు మోపు. to put as a burden on, 10) to train (a race horse), గుర్రపు పందెమునకు శిక్షణ ఇచ్చు.

**sad'dle-bow,** (శాడిల్ బొ) *n.* the arched front part of a saddle or saddletree, గుర్రపు జీను యొక్క ఎదుటి భాగం.

**saddle-horse,** (శాడిల్ హోర్స్) *n.* a horse for riding, ఎక్కుడు గుర్రం.

**sad-dler,** (శాడ్ల(ర్)) *n.* a person who makes, mends, or sells saddles and harness, గుర్రపు జీనులు చేయువాడు.

**sad'dlery,** (శాడ్లరి) 1) *n.* the trade of saddler, the work of a saddler, గుర్రపు జీనును చేయు పని. 2) the shop of a saddler, గుర్రపు జీనుల దుకాణం. 3) saddles, harness, and other equipment for horses, జీనులు, కళ్లెములు గుర్రాలకు సంబంధించిన ఇతర పరికరాలు.

**saddle shell,** (శాడిల్షెల్) 1) a shell suggesting a saddle in shape, as that of a bivalve mollusc of East Indian seas, జీను ఆకారంలో ఉండు ఆల్చిప్ప. 2) a molluc with such a shell, ఒక రకమైన జీను ఆకారంగల నత్తగుల్ల.

**saddle shoe,** (శాడిల్ షూ) a low shoe, usually white, with the instep crossed by a band of leather of a different color, తెల్లని రెండు పట్టీలుగల పాద రక్షలు.

**saddle soap, (శాడిల్ సోప్)** a substance, now usually consisting chiefly of a mild soap and neat's-foot oil, used for cleaning and conditioning saddles, harnesses, boots, and the like, ప్రస్తుతం జీన్లు, కళ్ళాలు, బూట్లు మొదలైనవి శుభ్రం చేయటానికి వాడే సబ్బు.

**saddlesore, (శాడిల్ సో(ర్))** *a.* sore or stiff from riding horseback, గుర్రపు స్వారీవలన వచ్చే వీపు నెప్పి.

**sad'dle-tree', (శాడిల్ ట్రీ)** 1) *n.* the frame of a saddle, గుర్రపు జీనులో పెట్టి ఉండెడు చట్రం. 2) the tulip tree, గిన్నె ఆకారంలోగల పూలు పూయు ఒక వృక్షం.

**sadism, (శాడిజమ్)** 1) *n.* the practice of a person who gets pleasure from hurting someone else, పరహింసా ప్రకోపిత ఆనందం, ఇతరులను బాధించి ఆనందించు మనస్తత్వము 2) an unnatural love of cruelty, పరహింసా ప్రకోపిత కామేచ్ఛ.

**sadist, (శాడిస్ట్)** 1) *n.* a person who gets pleasure from hurting someone else, పరహింసా ప్రకోపిత ఆనందం పొందేవాడు. 2) a person having an unnatural love of cruelty, ఇతరులను హింసించి వారు బాధపడుతుండగా ఆనందించు వ్యక్తి.

**sadistic, (శాడిస్టిక్)** *a.* of or relating to sadism or to sadists, పరహింసా ప్రకోపిత ఆనందమునకు లేక అట్టి వ్యక్తికి సంబంధించిన.

**sad'ly, ★★ (శాడ్లి)** 1) *adv.* deplorably, దుఃఖంతో. 2) sorrowfully, దుఃఖంగా. 3) mournfully, విచారంగా. 4) in a manner to cause sadness, lamentably, దుఃఖం కలిగించునట్లుగా.

**sad'ness, ★ (శాడ్నెస్)** *n.* grief, dejection, the feeling of being sad, దుఃఖం, విచారం.

**safe, ★★★ (సేఫ్)** 1) *a.* protected from any danger or harm, సురక్షితంగా ఉన్న. 2) having been kept from or escaped injury, damage, or danger, not harmed, uninjured, ప్రమాదంనుంచి, గాయాలనుంచి తప్పించుకొనుట. 3) out of danger, secure, నిర్భయమైన. 4) not causing harm or danger, అపాయం పొందని. 5) put beyond the power of doing harm, హానిచేయు వారినుంచి దూరముగా ఉంచటం. 6) not taking risks, careful, cautious, ఎటువంటి ప్రమాద హేతువులను స్వీకరించక పోవటం. 7) that can be depended on, ఆధార పడదగిన. 8) reliable, trustworthy, నమ్మదగిన. 9) not likely to be lost to an opposing party in an election, ప్రత్యర్థిపై ఎన్నికలో ఓడెడి అవకాశం లేని. 10) –*n.* a steel or iron box for money, jewels, papers, or other valuable things, సొమ్మును విలువైన కాగితములు మొ. వానిని భద్రంగా ఉంచు అగ్నిభయంలేని పెట్టె. 11) a place made to keep things safe, భద్రత ఏర్పాటు చేయబడిన స్థలం. 12) S. and sound = కుశలముగ.

**safe'con'duct, (సేఫ్కాన్డక్ట్)** 1) *n.* the privilege of passing safely through a region, especially in time of war, అన్యరాజ్యంలో నిర్భయంగా పోనిచ్చుటకు ఇయ్యబడిన అనుమతి పత్రం, తోడు మనుష్యుడు. 2) a paper granting this privilege, ఇతర ప్రాంతంలో సంచరించటానికి ఇచ్చే అనుమతి పత్రం. 3) the act of conducting or convoying in safety, ఇతర ప్రాంతంలో స్వేచ్ఛగా సంచరించటం.

**safecracker, (సేఫ్క్రాక(ర్))** *n.* a person who opens or is skilled at opening safes for purposes of robbery, దొంగతనం కోసం ఇనుప పెట్టెలను తెరిచే నైపుణ్యంగల వ్యక్తి.

**safecracking, (సేఫ్క్రాకింగ్)** *n.* the work or skill of a safecracker, ఇనుపపెట్టెను దొంగతనం కొరకు తెరచు నైపుణ్యం.

**safe deposit, (సేఫ్ డిపాజిట్)** *n.* a place in which valuables may be stored in safety, విలువైన వస్తువులు భద్రపరచుట.

**safe-deposit box, (సేఫ్ డిపాజిట్ బాక్స్)** a box for storing valuables, especially in the vault of a bank, విలువైన వస్తువులను దాచే భోషాణపుపెట్టె, బ్యాంకులలో ఉండే గట్టి మందసం.

**safe'guard', (సేఫ్గార్డ్)** 1) *n.* protection, రక్షణ. 2) defence, కాపు. 3) a guard, convoy, రక్షకుడు. 4) –*vt.* guard, కాపాడు, రక్షించు.

**safe'-keep'ing, (సేఫ్ కీపింగ్)** 1) *n.* custody, care; the act of keeping or condition of being kept safe, భద్రంగా ఉంచుట. 2) protection, రక్షణం. 3) care, జాగ్రత్త. 4) preservation, జాగ్రత్తగా ఉంచుట.

**safe'ly, ★★ (సేఫ్లి)** 1) *adv.* without risk; securely, భద్రంగా, నిరపాయంగా. 2) securely, పారిపోనియ్య కుండా. 3) without hurt or injury, దెబ్బలు, గాయాలు లేకుండా. 4) without risk of error, తప్పు జరిగే ప్రమాదం లేకుండా. 5) in close custody, భద్రమైన జాగ్రత్తలో.

**safe'ty, ★★ (సేఫ్టి)** 1) *n.* the quality or condition of being safe, నిర్భయత్వం, క్షేమం. 2) freedom from harm or danger, పదిలం, సురక్షితం. 3) freedom from risk or possible damage or hurt, safeness, ప్రమాదం లేక నష్టముల నుంచి భద్రత. 4) a device to prevent injury or accident, గాయాలు, ప్రమాదం నుంచి నిరోధించే విధానం. 5) a device that controls part of the firing mechanism and prevents a gun from being fired, తుపాకిని ప్రేల్చే యంత్రములను నియంత్రించి, ప్రేలకుండా చేసే ఏర్పాటు.

**safety belt, (సేఫ్టి బెల్ట్)** *n.* a belt attached to the seat of an airplane, used to hold the passenger or pilot in the seat and so protect him from bumps, seat belt, రక్షణపట్టీ, విమానాలలో ప్రయాణించేవారు నడుముకు కట్టుకొనే పట్టీ.

**safety bicycle,** (సేఫ్టి బైసికిల్) the early name for a bicycle with two low wheels, as distinguished from the older type with one high and one small wheel and no gears or clutch, రక్షక ద్విచక్రశకటం, ఒకటి ఎత్తు, ఒకటి పొట్టి చక్రాల సైకిలుగాక రెండూ ఒక పరిమాణం గల చక్రాలున్న సైకిలు.

**safety catch,** (సేఫ్టి క్యాచ్) *n.* a catch or stop attached to a mechanical contrivance, used as a safeguard, as in firearms and hoisting apparatus, ప్రమాద నిరోధిని, రక్షక మీట.

**safety factor,** (సేఫ్టి ఫ్యాక్టర్) 1) *n.* the proportion of the ultimate strength of a material to the maximum strains that can be brought upon it, ప్రమాద నిరోధక గరిష్ఠ శక్తి. 2) an element, condition, quality, or other factor that helps to bring about safety, రక్షణ కల్పించే మూలకము, పరిస్థితి, లేక ఇతరం.

**safety fuse,** (సేఫ్టి ఫ్యూజ్) 1) *n.* a fuse filled or saturated with a slow-burning composition, రక్షక వత్తి. 2) (electricity) a fuse, (విద్యుత్తు) ఫ్యూజు.

**safety glass,** (సేఫ్టి గ్లాస్) *n.* glass that resists shattering, made of two or more layers of glass joined together by a layer of transparent plastic, రక్షక కాచం (అద్దం)

**safety harness,** (సేఫ్టి హార్‌నెస్) 1) *n.* a combination of straps and belt attached to the frame of an automobile or other vehicle, used to hold a person in the seat while travelling, రక్షక కళ్ళెపు పట్టీ. 2) any one of various other combinations of straps worn by a person to keep him from falling, ఇతర రక్షక కళ్ళెపు పట్టీ.

**safety lamp,** (సేఫ్టి ల్యాంప్) 1) *n.* a miner's lamp in which the flame is kept from setting fire to explosive gases by a piece of wire gauze, రక్షక దీపం. 2) an electric lamp similarly protected, రక్షక విద్యుద్దీపం.

**safety man,** (సేఫ్టిమ్యాన్) *n.* (football) a defensive back who usually lines up closest to his team's goal line, రక్షక క్రీడాకారుడు.

**safety match,** (సేఫ్టి మ్యాచ్) a match that will ignite only when rubbed on a specially prepared surface, రక్షక అగ్గిపెట్టె.

**saf'flow'er,** (శాఫ్ఫ్లవ(ర్)) 1) *n.* a herb like a thistle, with large, white to brilliant red flower heads, కుసుంభ పుష్పం, కుసుమ పువ్వు. 2) its dried petals, కుసుంభ పుష్పపు రేకులు. 3) the red dyestuff, ఎర్రని రంగు పదార్థం.

**saf'fron,** (శాఫ్రన్) 1) *n.* an autumn crocus with purple flowers having orange-yellow stigmas, కుంకుమ పువ్వు,కేసరం. 2) an orange-yellow coloring matter consisting of the dried stigmas of this crocus, ఎండిన కుంకుమ పువ్వుగల కేసర వర్ణపు రంగు పదార్థం. 3) an orange yellow, కేసర వర్ణం. 4) – *a.* orange yellow, గాఢమైన, పచ్చని రంగుగల.

**saf'frony,** (శాఫ్రొని) *a.* orange yellow, కుంకుమ పువ్వువర్ణం గల.

**sag,** (శాగ్) 1) *vi.* to sink under weight or pressure, బరువు చేత వంగు. 2) bend or curve down in the middle, as a rope, beam, cable, or plank, వాలు. 3) to hang down unevenly, ఎగుడు దిగుడుగా వ్రేలాడు. 4) to become less firm or elastic, దృఢంగా ఉండక, స్థితి స్థాపకంగా ఉండు. 5) to decline in price or value, విలువ, ధరలో తగ్గి పోవు. 6) to drift from her course, మార్గం నుంచి వీడి పోవు. 7) –*vt.* to cause,to sag, బరువు చేత వంగిపోవు. 8) –*n.* the act, condition, or degree of sagging, వాలిపోవుట యొక్క పరిమాణం, పరిస్థితి. 9) a place where anything sags, ప్రతిదీ వాలిపోయే స్థలం. 10) a decline in price, ధర తగ్గిపోవుట. 11) the drift of a ship from her course, ఓడ తనదారి నుంచి ప్రక్కకు తప్పిపోవు.

**saga,** (సాగ) 1) *n.* a medieval Icelandic story of heroic deeds, especially one embodying the traditional history of Icelandic families or of the kings of Norway, మధ్యకాలపు ఐస్ల్యాండు దేశపు వీరగాథ. 2) any story of heroic deeds, narrative having the characteristics of such sagas, వీరుల వృత్తాంతాలను తెలిపే కథ.

**sa-ga'cious,** (సగేషస్) 1) *a.* judicious, far-sighted, సూక్ష్మమతియైన. 2) wise in a keen, practical way, shrewd, వివేకంగల. 3) resulting from or showing wisdom or sagacit, బుద్ధి కుశలతను, వివేకమును ప్రదర్శించుటచే కలిగిన. 4) (of animals) intelligent, (జంతువుల) బుద్ధిసూక్ష్మతగల.

**sa-gac'ity,** (సెగ్యాసిటి) 1) *n.* keen, తీక్షణబుద్ధి. 2) sound judgement, చక్కని వివేకం. 3) mental acuteness, మనోకుశులత. 4) shrewdness, చొరవ.

**sage,** (సేజ్) 1) *a.* wise, judicious, వివేకంగల. 2) showing wisdom or good judgment, జ్ఞానంగల. 3) wise, able to give good advice, తెలివిగల, మంచి సలహా ఇవ్వగల. 4) wise-looking, grave, solemn, తెలివితేటలు కనిపించు. 5) –*n.* a very wise man, వివేకి, జ్ఞాని, పండితుడు. 6) a plant whose grayish-green leaves are used as seasoning and in medicine, సువాసనగల ఆకులున్న ఒక మొక్క.

**sagitta,** (సగిట) *n.* a northern constellation south of Cygnus, the Arrow, బాణం, ఒక నక్షత్రరాశి.

**sag'ittal,** **(సగిటల్)** 1) *a.* of, like, or having to do with an arrow or arrowhead, బాణంవంటి. 2) Sagittate, *a.* resembling an arrow shaped like an arrowhead, తిత్తులుగా క్రిందికి సాగిన, బాణపుములుకువంటి ఆకారంగల. 3) Sagitta'rius, *n.* 9th sign of the zodiac, the Archer, ధనూరాశి. 4) a person born under the influence of this sign, that is between 22 November and 21 December, approximately, ధనూరాశి జాతకుడు, నవంబరు 22నుంచి డిసెంబర్ 21 వరకు జన్మించిన వ్యక్తి.

**Sagittarii Delta,** **(సగిటారి డెల్టా)** -*n.* a star constellation, పూర్వాషాఢ, ఒక నక్షత్రరాశి.

**Sagittarii Phi,** **(సగిటారి ఫి)** *n.* a star constellation, ఉత్తరాషాఢ, ఒక నక్షత్రరాశి.

**Sag'ittarius,** **(శాజిటేరియస్)** 1) *n.* a large zodiacal constellation in the sky of the southern hemisphere between Scorpius and capricornus, ధనుస్సు, ధనూ నక్షత్రరాశి. 2) the ninth sign of the zodiac represented by the archer and lasting from approximately 22nd November to 21 December,నక్షత్రరాశిలో తొమ్మిదవ రాశి.

**sago,** **(సేగో)** *n.* hard white grains made from the soft inside of a type of palm tree, often cooked with milk to make a dessert,సగ్గుబియ్యం.

**said,** **(సెడ్)** *p.t. & p.p.* of Say.1) -*a.* previously mentioned, పైజెప్పబడిన. 2) before-mentioned, సదరు.

**saiga,** **(సెగ)** *n.* an antelope of central Asia with a thick tawny coat and enlarged snout, considered a genetic link between the antelope and the sheep, కొండగొర్రె లేడి జాతి ఒక జంతువు.

**sail,** ★★ **(సెయిల్)** 1) *n.* a sheet of strong cloth which the wind blows against to make a boat or ship travel through the water: s. of a ship, ఓడచాప, తెరచాప. 2) a ship, ఓడ. 3) a passage in a ship, సముద్రయానం.4) the sails of a boat or ship considered collectively, తెరచాపలు. 5) something like a sail, such as the part of an arm of a windmill that catches the wind, తెరచాపవంటి ఒక వస్తువు.6) a ship having sails, తెరచాపలుగల ఓడ. 7) such ships as a group, తెరచాపలు గల ఓడల సమూహం. 8) a bird's wing, పక్షి యొక్క రెక్క. 9) –*vi.* begin a voyage, to travel or go on water in a boat by the action of wind on sails,గాలిబలం వలన నీటిపై పోవు, ఓడలోపువ, (ఓడ) బయలుదేరు. 10) to travel or go in a boat propelled by any means, such as a steamship, పడవ లేక ఓడలో పోవు. 11) to travel through the air, as in an airplane, balloon, or glider, విమానం, బెలూను లేక గ్లైడర్‌ల సహాయంతో గాలిలో ప్రయాణం చేయు. 12) to move on or through the water, నీటిపై లేక నీటిలో ప్రయాణము చేయు. 13) to move smoothly like a ship with sails, ఓడ తెరచాపలతో వెళ్లినట్లుగా మెత్తగా పోవు. 14) to manage a ship or boat, ఓడ లేక పడవను నిర్వహించు. 15) to begin a trip by water, set sail, ప్రయాణం మొదలుపెట్టు, బయలుదేరు. 16) –*vt.* navigate, to sail upon, over, or through, గడపు, నడిపించు, ఓడ ఎక్కి దాటు. 17) to manage or navigate (a ship or boat), ఓడ లేక పడవను ప్రయాణం చేయించు, నిర్వహించు.




**sail'er,** **(సెయిలర్)** 1) *n.* a ship with reference to its sailing power,ఓడ.2) a ship, ఓడలో పోవువాడు, నావికుడు. 3) a sailing vessel, నీటిపై లేక గాలిలోపోవు యానకం. 4) a fast s. = వేగంగా పోవు ఓడ.

**sail-ing,** **(సెయిలింగ్)** 1) *n.* navigation,ఓడ ప్రయాణం, ఓడ నడుపుట. 2) the sport or activity of travelling in a boat with sails, తెరచాపలు గల ఓడలో ప్రయాణము లేక క్రీడ. 3) the act of a person or thing that sails, ఓడలో ప్రయాణించుట. 4) the art of managing and maneuvering a ship, navigation, seamanship, పడవను నడుపు, నిర్వహించుట, నావికత్వం. 5) the departure of a ship from port, ఓడరేవును వదలి, నౌకా ప్రయాణం. 6) its occupancy or load, నౌకలో ఉండువారు, వస్తువులు.

**sail'or,** ★ **(సెయిలర్)** 1) *n.* navigator, నావికుడు. 2) mariner, ఓడవాడు. 3) a person whose work is handling a sailboat or other vessel, నౌకా నిర్వాహకుడు. 4) a member of a ship's crew, ఓడపై పనిచేయు నావికులలో ఒకడు.

**sail-yard,** **(సెయిల్‌యార్డ్)** *n.* the yard or beam on which sails are extended, ఓడ చాపకట్టు దూలం.

**saint,** **(సెయింట్)** 1) *n.* a very holy person, one who is pure in heart and upright in life, ఉత్కృష్టమైన భక్తిగల పురుషుడు. 2) a person who is very humble, patient, or like a saint in other ways, వినయవంతుడై సాధు జీవనం గడుపు వ్యక్తి. 3) a person who has gone to heaven, స్వర్గమునకు చేరిన వ్యక్తి. 4) a person declared to be a saint by the Roman Catholic Church and certain other churches, రోమన్ క్యాథలిక్ చర్చి లేక ఇతర చర్చిలచే ప్రకటించబడిన వ్యక్తి. 5) an angel, దేవదూత. 6) a person belonging to any religious body whose members are called Saints, ఏ మత విశ్వాసమునకు చెందినను మహాత్ములుగా చెప్పబడువారు. 6) (in the New Testament) a member of any Christian church, ఏ క్రైస్తవ చర్చికి సంబంధించిన వాడైనా. 7) –*vt.* a saint, పావన పురుషుడు. 8) canonize, to make a saint of, పావన పురుషులలో

జేర్చు. 9) to give the name of saint to, call or consider a saint, పావన పురుషుడని పిలువబడు. 10) *–vi.* to live or act like a saint, పావన పురుషునివలె జీవించి చరించుట.

**saint'ed, (సెయిన్టెడ్)** 1) *a.* holy, sacred, pious, పావనుడైన. 2) declared to be a saint, పావనుడని ప్రకటింపబడిన, 3) thought of as a saint, gone to heaven, dead (an occasional euphemism), పావనుడిగా భావించబడిన, స్వర్గమును చేరిన, స్వర్గస్థుడైన (మరణించిన). 4) sacred, very holy, పవిత్రమైన. 5) saintly, పావనుడైన, పావనుని వంటి.

**saint'hood, (సెయిన్ట్‌హుడ్)** 1) *n.* the character, status, or dignity of a saint, పవిత్రత. 2) saints collectively, పరమ పవిత్రులు అందరూ.

**saintly, (సెయింట్‌లి)** 1) *a.* like a saint, very holy, పవిత్రమైన. 2) very good, patient, humble, or possessing other qualities thought of as belonging to saints, గొప్ప, సహనంగల, వినయశీలులైన లేక యోగులకు ఉండవలసిన లక్షణాలుగల.

**sake, ★★ (సేక్)** 1) *n.* account, నిమిత్తం. 2) interest, కారణం. 3) purpose; concern (used chiefly, in such phrases as 'for the s. of' = హేతువు, కోసము) 4) purpose, end, హేతువు. 5) cause, account, interest, కారణం. 5) For his s. అతని కోసం. an alcoholic beverage made from a fermented mash of rice, popular in Japan, జపానులో త్రాగే బియ్యపు కడుగు నుంచి తయారగు మద్యసారం.

**sal, (సాల్)** 1) *n.* salt, salt (used especially in druggists' terms such as sal ammoniac), ఉప్పు, లవణం. 2) S. ammoniac = నవాసారం.

**sal'able, saleable, (సేలబల్)** 1) *a.* finding a ready market; that can be sold, అమ్ముడుపోవునట్టి. అమ్ముటకు వీలగునట్టి, 2) fit to be sold, అమ్ముడు పోవునట్టి. 3) easily sold, సులభంగా అమ్మకమయ్యేదు.

**sa-la'cious, (సలేషియస్)** 1) *a.* lustful, కామాతురంగల. 2) obscene, బూతైన. 3) indecent, smutty, lustful, lewd, సభ్యతకాని.

**sa-lac'ity, (సలసిటి)** *n.* lust, salacious quality, కామాతురత.

**sal'ad, ★★ (శాలడ్)** 1) *n.* raw green vegetables, such as lettuce, cabbage, and celery, served with a dressing, పచ్చికాయ, కూరలతోనే చేసిన ఒక పచ్చడి వంటిది. 2) any green vegetable that can be eaten raw, పచ్చిదిగా తినదగిన ఏ ఆకు లేక కాయగూరైనను. 3) lettuce, ఒకరకమైన క్యాబేజి వంటి ఆకుకూర. 4) a mixture, ఒక మిశ్రమం.

**sa-laam', (సలామ్)** *n.* the greeting of Moselims, సలాం.

**sal'a-man'der, (శా'లమ్యాండర్)** 1) *n.* a coldblooded animal shaped like a lizard but belonging to the same class as frogs and toads, నల్లికండ్లపాము. 2) a legendary lizard or reptile supposed to live in or be able to endure fire, నిప్పును మింగెడిదిగా భావించు ఊహాకల్పితజీవి. 3) a person who likes or can stand a great deal of heat, వేడికి ఇష్టపడి, ఎక్కువ వేడికి తట్టుకోగలిగిన వ్యక్తి. 4) a spirit or imaginary being supposed to live in fire, నిప్పులో జీవించెడిదిగా భావించే ఊహా కల్పిత జీవి.

**sal'aried, (శాలరీడ్)** 1) *a.* receiving a salary, జీతంగల, జీతమేర్పరచబడిన. 2) having a salary attached to it, జీతం పొందెడి.

**sal'ary, ★★ (శాలరి)** 1) *n.* pay, stipend, జీతం. 2) wages, fixed periodical pay for regular work, వేతనం. 3) monthly s. = మాస వేతనం. 4) annual s. = వార్షిక వేతనం,వార్షికం. 5) *–vt.* జీతమునకు ఉంచు.

**sale, (సేల్)** 1) *n.* selling, the act of selling, అమ్ముట. 2) exchange of goods or property for money or some other valuable consideration, అమ్మకం, అమ్ముడు, విక్రయం. 3) an amount sold, అమ్మిన పరిమాణం. 4) a chance to sell, demand, market, అమ్ముటకు అవకాశం. 5) the act of selling at lower prices than usual, చౌకగా అమ్ముట. 6) the act or fact of putting up goods to be sold at auction, especially a public auction; auction, వేలంపాటలో, బహిరంగ వేలంలో అమ్ముట.

**sal'ep, (సాలెప్)** *n.* a starchy foodstuff consisting of the dried tubers of certain orchids, formerly also used as a drug, a medicine, సాలామిరు అను మందు దినుసు.

**sales'man, (సేల్స్‌మన్)** 1) *n.* seller, అమ్మువాడు. 2) a man whose work is selling, వర్తకుడు.

**sale'work', (సేల్‌వర్క్)** *n.* work that is made for sale rather than for home use; బూటకపు పని, work or things made in a perfunctory manner, and usually of inferior quality, అమ్మకమునకు చేయబడిన వస్తువు.

**sa'lience', (సేలియన్స్)** 1) *n.* protrusion, ముందుకు ఉబికిఉండుట. 2) the fact or condition of being salient, ముఖ్యుడుగా ఉండుట లేక ముఖ్యమైన స్థితి. 3) a salient or projecting object, part, or feature, బాగా కనిపించే లేక పొడుచు కొని వచ్చిన వస్తువు యొక్క భాగం లేక కొట్టవచ్చినట్లు ఉండే గుణం.

**sa'lient, (శాలియంట్)** 1) *a.* leaping; jumping, గంతుచున్న, గంతులు వేయుచున్న. 2) conspicuous, ప్రధానమైన. 3) standing out; easily seen or noticed, prominent, striking, ప్రత్యేకంగా

కనిపించు, తేలికగా చూడదగిన, గమనించదగిన. 4) (of animals) saltatorial, ఎగిరేజాతికి చెందిన (జంతువులు). *5) –n.* a salient angle or part, projection, ప్రముఖమైన మూల లేక భాగం, ఉబ్బెత్తు భాగం. 6) a part of a fortification or line of trenches that projects toward the enemy, శత్రువు వైపు ఉన్న రక్షణకు కట్టిన కోటగోడలో భాగం లేక కందకం.

**salif'erous, (సాలిఫెరస్)** *a.* bearing salt, containing salt; producing salt, ఉప్పుగల, ఉప్పు భరించిన.

**sa'line (-line'), (సెలయిన్)** 1) *a.* consisting of or containing salt, salty, of salt, ఉప్పుగల. 2) like salt, ఉప్పుగుణంగల. 3) consisting of or constituting common salt, సామాన్య ఉప్పుగల లేక ఉప్పును కలిగి ఉన్న. 4) containing common salt or any other salts, సామాన్య ఉప్పు లేక ఏ లవణమునైనను కలిగిఉన్న. 5) of or having to do with chemical salts, రసాయన లవణముల యొక్క లేక కలిగిఉన్న. 6) (of medicines) consisting of or based on salts of the alkaline metals or magnesium, (మందుల) క్షార లోహములు లేక మెగ్నీషియం యొక్క లవణములు కలిగిఉన్న లేక వాటిపై ఆధారపడిన. 7) – *n.* a salt spring, well, or marsh; salina, ఉప్పు ఊట లేక సముద్రపు నీటికయ్య. 8) a salt of an alkali or magnesium, used as a cathartic, విరేచనకారిగా వాడు క్షారపదార్థపు లేక మెగ్నీషియపు లవణం. 8) a solution with a high concentration of salt, చాలా ఎక్కువ సాంద్రతగల ద్రావణం.

**salique', (శాలిక్వి)** *a.* pertaining to a tribe of Franks on the lower. The law relating to succession to property with-holding the right to women, స్త్రీకి ఆస్తియందుగాని రాజ్యమందుగాని హక్కు లేదనెడి ధర్మమునకు సం.

**sa-li'va, (సలైవ)** *n.* the liquid produced by glands in the mouth and cheeks to keep the mouth moist, help in chewing and swallowing food, and start digestion of starch, spittle, నోటిలో ఊరెడు ఉమ్మి, చొంగ, జొల్లు, లాల.

**sal'ivary, (సలైవరి)** 1) *a.* pert. to or producing saliva, ఉమ్మి ఊరెడు. 2) Sal'ivate, *vt.* produce an abnormal flow of saliva in, అధికంగా ఉమ్మి ఊరునట్లు చేయు.

**saliva'tion, (శ్యాలివేషన్)** *n.* excessive secretion of saliva, అధికంగా ఉమ్మిఊరుట.

**salk vaccine, (సాల్క్ వాక్సీన్)** *n* : a vaccine developed for prevention of polio, పోలియో నివారణకు కనిపెట్టబడిన సూదిమందు. [Named after J.E. Salk American Scientist born in 1914.]

**sal'low, (శాలో)** *a.* unnaturally pale and yellowish in color, having a sickly body, కొంచెం పచ్చపారిన, పాలిపోయిన.

**sal'ly, (శాలి)** 1) *n.* a leaping forth, దుమికి బయటపడుట. 2) a sudden or quick issue, sortie, a sudden attack on an enemy made from a defensive position, ఆకస్మికదాడి 3) any sudden rushing forth, అకస్మాత్తుగ బయటపడుట. 4) the act of going forth, trip, excursion, ముందుకు దూకుట. 5) a sudden start into activity, ఒక్కసారిగా చర్యలోనికి దూకుట. 6) an outburst, as of anger, delight, or wit, కోపం, సంతోషం, హేళన వంటివి అకస్మాత్తుగా చేయటం. 7) a witty remark, witticism, quip, హాస్యప్రసంగం. 8) –*vt.* leap or rush out, issue suddenly, దుమికి బయటపడు. 9) make as, to go suddenly from a defensive position to attack an enemy, అకస్మాత్తుగా బయటపడు. 10) to set out briskly or boldly, అకస్మాత్తుగా మొదలుపెట్టటం. 11) to go on an excursion or trip, విహారయాత్రకు బయలుదేరు. 12) to issue forth, especially suddenly, అకస్మాత్తుగా ముందుకు వెలువడు. 13) Sal'lyport, *n.* నిర్గమద్వారం, దిడ్డివాకిలి, a postern gate.

**salm'on, (శాల్మన్)** *n.* a large marine and freshwater fish with silvery scales and yellowish-pink flesh, ఒక జాతి చేప.

**'salon, (శాలన్)** 1) *n* : 1) reception room of a large house, పెద్ద భవనంలో ఉండే అతిథి ఆహ్వానస్థలం. 2) room of a hairdresser, beautician etc., క్షౌరం, అలంకరణ మొదలగు పనులను నిర్వహించే వారి శాల. (eg : *hair cutting salon, beauty salon etc.,*)

**sa-loon, (సలూన్)** 1) *n.* a spacious and elegant apartment or hall, అలంకరింపబడిన విశాలమైన చావడి –కూటం. 2) a large room on a ship or, formerly, a carriage on a train where passengers can sit and relax, గొప్పవారి కొఱకు ఏర్పరచిన ఘనమైన రైలు పెట్టె. 3) a place where alcoholic drinks are sold and drunk, tavern, సారాయి వంటి మాదకద్రవ్యాలు అమ్మి త్రాగేచోటు. 4) a large room for general or public use, జనులు ఉపయోగించే పెద్దగది.

**salpingi'ti, (శాల్పింజిటి)** *n.* inflammation of the Fallopian or the Eustachian tubes, గర్భకోశ నాళమందలి వ్యాధి–మంట.

**salt, ★★ (సాల్ట్)** 1) *n.* a white substance found in the earth and in seawater, sodium chloride, table salt, ఉప్పు. 2) chloride of sodium, ఉప్పు. 3) flavour, taste, రుచి. 4) A chemical salt, formed when an acid and a base neutralize each other, రసాయనిక లవణం. 5) anything that gives liveliness, freshness, piquancy, or pungency to anything, ఉత్సాహకారి. 6) –*a.* containing salt, లవణం కల. 7) tasting like salt, salty, saline, ఉప్పువంటి రుచిగల, ఉప్పని,

ఉప్పైన. 8) flooded with or growing in salt water, ఉప్పునీటిలో విశేషంగా పెరుగు. 9) cured or preserved with salt, ఉప్పుతో కడిగిన లేక ఉప్పులో నిలువ చేసిన. 10) sharp, pungent, to the point, lively, కారంగల, ఘాటైన, అంశానికి సంబంధించిన.

**sal-ta'tion,** **(శాల్టేషన్)** 1) *n.* the act of leaping, bounding, or jumping, దూకుట. 2) an abrupt movement, change, or transition, ఒక్కసారిగా చేసిన దూకుడు, చలనము, మార్పు. 3) (Biology) a mutation, ఉత్పరివర్తనం. 4) the process by which material too heavy to remain in suspension is moved along by a current of water or air in a series of jumping movements, అవలంబన ద్రవాల శుద్ధికి ఉపయోగించు పద్ధతి.

**salt'-cellar,** **(సాల్ట్ సెల(ర్))** 1) *n.* a small container for salt, usually with one hole in the top, that is used at the table, ఉప్పు పెట్టెడు చిన్న గిన్నె. 2) a small open dish containing salt, ఉప్పు ఉంచెడు చిన్న బొచ్చె వంటి పాత్ర.

**salt-ern,** **(సాల్టెర్న్)** *n.* salt-works, ఉప్పుచేసెడు స్థలం.

**salt'ish,** **(సాల్టిష్)** *a.* somewhat salty, కొంచెం ఉప్పని.

**salt'ness,** **(సాల్ట్‌నెస్)** *n.* salty condition, ఉప్పదనం.

**salt-pan,** **(సాల్ట్‌పాన్)** *n.* an area of low land where sea water was evaporated to leave salt, ఉప్పుమడి.

**salt'pe'ter, salt'pe'tre,** **(సాల్ట్‌పీటర్)** *n.* a salty, white mineral, used in making gunpowder, in preserving meat, and in medicine, naturally occurring potassium nitrate, niter, సూరేకారము, పెట్లుప్పు.

**salt'pet'rous,** **(సాల్ట్‌పీట్రస్)** *a.* containing salt petre, సూరేకారం చేరియున్న.

**salt-pit, salt-work,** **(సాల్ట్‌పిట్, సాల్ట్‌వర్క్)** *n.* a place or factory where salt is produced commercially, a pit where salt is mined, ఉప్పుమడి.

**salt'y,** **(సాల్టీ)** 1) *a.* containing salt, saltish, brackish, కొంచెం ఉప్పని. 2) containing salt, ఉప్పు కలిగిఉన్న. 3) tasting of salt, ఉప్పని రుచిగల. 4) to the point, terse, witty, and a bit improper, సూటిగా, కఠినంగా, వ్యంగ్యంగా. 5) that manifests itself in salty language, కొద్ది సహేతుకం కాని. 6) of or suggestive of the sea or life at sea, సముద్రజీవితపు, సముద్రజీవితాన్ని సూచించే.

**sa-lu'brious,** **(సల్యూబ్రియస్)** 1) *a.* conducive to health, ఆరోగ్యకరమైన. 2) favorable or conducive to good health; healthful, మంచి ఆరోగ్యమునకు అను కూలమైన.

**sa-lu'brity,** **(సల్యూబ్రిటి)** *n.* salubrious quality or condition; healthfulness, ఆరోగ్యకరత్వం.

**sal'utary,** **(శాల్యూటరీ)** 1) *a.* wholesome, salubrious, ఆరోగ్యకరమైన. 2) beneficial, advantageous, హితమైన, శ్రేయస్కరమైన. 3) promoting or contributing to a more satisfactory condition, beneficial, అనుకూలమైన. 4) good for the health; wholesome, ఆరోగ్యమునకు లాభకరమైన.

**sal'u-ta'tion,** **(శాల్యుటేషన్)** 1) *n.* greeting, salute, something that you say to welcome or say hello to some body, దండం, నమస్కారం, అభివందనం. 2) the words that are used in a letter to address the person you are writing to, for example 'Dear Sir', లేఖకు ముందు అభివందనం చేయుచు వ్రాయువ్రాత.

**sa-lute',** **(శాల్యూట్)** 1) *vt.* to touch the side of head with the fingers of right hand to show respect, especially in the armed forces, వందనంచేయు, దండం పెట్టు. 2) to greet, welcome or acknowledge somebody either with a gesture or in words, ఫిరంగులు కాల్చుట మొ. కార్యములచేత మర్యాద చేయు, అభివందనముచేయు. 3) –*n.* the action of raising right hand to the side of head as a sign of respect, especially between soldiers and officers, salutation, నమస్కారం, అభివందనం. 4) an official occasion when guns are fired into the air to show respect for an important person, a 21-gun salute, a salute of guns, ఒకనిని గౌరవించుటకు ఫిరంగులు కాల్చుట మొ. ది.

**sal'vage,** **(శాల్విజ్)** 1) *n.* the rescue of a ship its cargo, or crew from loss at sea, మునిగిపోవుచున్న ఓడకు సహాయం చేయుట. 2) the act of saving things that have been, or are likely to be, damaged or lost, especially in a disaster or an accident, ప్రమాదం నుండి ఆపదలలో రక్షించు. 3) something such as a ship or goods that have been saved from destruction or loss, రక్షించిన సామాను. 4) payment made to volunteers who help in the rescue of ships, property or goods from destruction or loss, రక్షించిన వారికి ఇవ్వబడు బహుమానం.

**sal-va'tion,** **(శాల్వేషన్)** 1) *n.* the act of saving or state of being saved, రక్షణ, మోక్షం, ముక్తి. 2) preservation from destruction, ruin, loss, or calamity, వినాశం నుండి, నష్టముల నుండి, ఆపద నుండి కాపాడుట. 3) a person or thing that saves, రక్షకుడు, రక్షించిన వ్యక్తి. 4) the act of saving the soul, deliverance from sin and from punishment for sin, ఆత్మలను రక్షించుట, పాపవిముక్తిచేయుట, పాపమునకు శిక్ష నుంచి విముక్తి కలిగించుట.

**salve,** (శాల్వ్) *n.* a soft, greasy substance put on wounds and sores; గాయములకు పూయు మందు, healing ointment. –*vt.* కురుపులకు పూయు మందు, to put salve on, మందు పూయు.

**salv'er,** (శాల్వ(ర్)) *n.* a tray, especially one for food or drinks or a small one, such as for letters or calling cards. తట్ట, పళ్ళెము, తబుకు, తాంబాళము,

**sal'vo,** (శాల్వో) *n.* 1) exception ;మినహాయింపు, 2) something that is used to save a reputation or soothe somebody's conscience or wounded pride; సాకు, నెపము, 3) the discharge of several guns at the same time as a broadside or as a salute; అనేక ఫిరంగులు గౌరవ సూచకంగా ఒకేసారి ప్రేల్చుట, 4) the dropping by an aircraft of a complete rack of bombs at the same time over a target; లక్ష్యము పై విమానునుంచి అనేక బాంబులను ఒకేసారి వేయుట, 5) the launching at the same time of every rocket in a group of rockets; రాకెట్ల సమూహము ఉన్నప్పుడు అన్ని రాకెట్లను ఒకేసారి ప్రయోగించుట, 6) a sudden burst of applause or cheering. ఒక్కసారిగా అభినందించుచు వెలువడిన హర్షధ్వానాలు 7) a vigorous written or spoken attack. కఠినమైన మాటలతో ఎదుర్కొనుట,

**sam'bur,** (శాంబర్) *n.* any one of certain large, maned deer of Asia, especially a kind with massive, rusine antlers, హిందూదేశపు కణుజు.

**same,** ★★ (సేమ్) *n.* 1) a word indicating that one thing or person is involved rather than two or more different things or people.అదే, అవియే, వారే, ఒకటే, ఇతరముకాని, 2) identical; –*a.* అనన్యమైన, 3) similar, not another, identical; సమానమైన, తుల్యమైన, 4) just alike, not different; వానివంటివే, వేరైనవి కాని, 5) not changed; మార్పులేని, 6) just spoken of, aforesaid, చెప్పబడినట్టివే, ముందు చెప్పినవే.

***synonyms :*** identical, matching, twin.
***antonyms :*** different, incompatible, variable.

**same'ness,** (సేమ్‌నెస్) 1) *n.* similarity, ఏకత్వం. 2) the condition or quality of being the same, అభేదతత్వం. 3) oneness, exact likeness, సమానత, తుల్యత్వం. 4) lack of variety, వివిధములు కాని. 5) tiresomeness, విసుగుపుట్టుట.

**sa'mite,** (శామైట్) *n.* a heavy, rich silk fabric, sometimes interwoven with gold or silver, worn in the middle ages, ఒక విధమైన పట్టుబట్ట.

**sam'phire,** (శామ్‌ఫైర్) *n.* a European plant that grows on rocks by the sea, whose leaves are used as a herb, కొత్తిమీరవంటి మొక్క.

**sa'mple,** ★★★ (శాంపిల్) 1) *n.* specimen, మచ్చు, రకము, మాదిరి, మోస్తరు. 2) a number of people or things taken from a larger group and used in tests to provide information, చాలా వస్తువులు లేక మనుష్యుల నుంచి కొన్నింటిని తీసుకొని పరిశీలించి వివరములు తెలుపు మచ్చు. 3) a small amount of a substance taken from a larger amount and tested in order to obtain information about the substance, కొద్దిపాటి పదార్థమును ఎక్కువ పదార్థము నుంచి తీసుకొనుట, మాదిరి. 4) a small amount or example of sth that can be looked at or tried to see what it is like, కొద్ది పరిమాణములో లేక ఉదాహరణగా తీసుకొని దాని వివరములు తెలుసుకొనుట. 5) (technical) a piece of recorded music or sound that is used in a new piece of music, కొద్ది అంశమును ఒక సంగీత విధానం నుంచి తీసుకొని క్రొత్తదానిలో వినియోగించుట.

**sam'-pler,** (శాంప్లర్) 1) *n.* a thing made for samples, మాదిరికొరకు చేయబడినవి. 2) a piece of cloth embroidered to show skill in needlework, కొద్ది వస్త్రంపై కుట్టుపని నైపుణ్య ప్రదర్శనకు కుట్టుట. 3) something containing typical samples, ప్రత్యేక మాదిరిని చూపునది. 4) a mechanism for collecting samplings, నమూనాలను తీసుకొను యాంత్రికత.

**san'able,** (శానబల్) *a.* curable, able to restore health, కుదుర్చుటకు సాధ్యమైన.

**san'ative,** (శానటివ్) 1) *a.* healing, ఆరోగ్యకరమైన. 2) having the power to cure or heal; healing; curative, నయం చేయుటకు వీలైన.

**san'a-to'rium,** (శానటోరియమ్) 1) *n.* sanitarium; a health resort, especially one in the hills or mountains of hot countries, for summer use, ఆరోగ్య కేంద్రం. 2) a medical facility where people affected by long term illness can receive treatment and those recovering from severe illness can recuperate, దీర్ఘకాల చికిత్సకు వైద్య సౌకర్యం.

**san'atory,** (శానటరి) 1) *a.* sanative; favorable to health, healing, curing, ఆరోగ్యానుకూలమైన. 2) of or having to do with healing, రోగచికిత్సకు సంబంధించిన.

**sanc-tifi-ca'tion,** (శాన్క్టిఫికేషన్) 1) *n.* the act of sanctifying or state of being sanctified, consecration, పావనం చేయుట, పవిత్రం చేయుట. 2) purification from sin, పాపం నుండి విముక్తులను చేయుట.

**sanc'tify,** (శాన్క్టిఫై) 1) *vt.* to make something holy, పావనత్వం కలుగజేయు. 2) purify, పరిశుద్ధి చేయు. 3) to make holy, make legitimate or

binding by a religious sanction, పవిత్రం చేయు. 4) to set apart as sacred, observe as holy, consecrate, పవిత్రత కలుగచేయు. 5) to make (a person) free from sin, ఒక వ్యక్తిని పాపవిముక్తునిచేయు. 6) to make right, justify or sanction, సరిచేయు, న్యాయవంతుని చేయు లేక అనుమతి కలుగ జేయు. 7) to make something a means of achieving holiness or a source of grace, అధికారికముగ అనుమతించు.

**sanc'ti-mo'nious, (శాన్క్టిమోనియస్)** 1) *a.* making an exaggerated show of holiness, putting on airs of saintly, పావనుడైన. 2) hypocritically devout, సద్భక్తిగల వానివలె నటించెడు.

**sanc'timony, (శాన్క్టిమొని)** 1) *n.* holiness, sanctity, పావనత్వం. 2) a show of holiness, affected or hypocritical devoutness, airs of sanctity, నిజంకాని భక్తి. 3) holiness, sanctity, పవిత్రత, పావనత్వము.

**sanc'tion, ★★ (శాంక్షన్)** 1) *n.* confirmation, approval, అనుజ్ఞ. 2) permission with authority; support; approval, అనుమతి. 3) encouragement given to an opinion or practice, as by an influential person or by custom or public opinion, ప్రజాభిప్రాయం, సంప్రదాయం లేక ప్రభావ శీలియైన వ్యక్తిచే ఒక అభిప్రాయమునకు, ఆచరణకు ఆమోద మిప్పించుట. 4) the act of making legally authoritative or binding, solemn ratification or confirma- tion, చట్టపరమైన అధికారం, ఏకీకృత అంగీకారం. 5) a provision of a law stating a penalty for disobedience to it or a reward for obedience, ధిక్కారమునకు శిక్ష పాటించినందుకు బహుమానం, ప్రకటించు న్యాయపరమైన అవకాశం. 6) the penalty or reward, శిక్ష, జరిమానా లేక బహుమతి. 7) an action by several nations toward another nation, such as a blockade, restrictions on trade, or withholding loans, intended to force it to obey international law, అంతర్జాతీయ న్యాయమును అంగీకరింపచేయుటకు ఒక దేశముపై ఇతర దేశములు విధించు ఆంక్షలు, నిలుపుదలలు, అప్పుల ఆపుదలలు మొదలైనవి. 8) a consideration that leads one to obey a rule of conduct, ఒక నియమమును అంగీకరింపచేయుటకు ఇచ్చు ప్రత్యేక అనుమతి. 9) binding force, లోబడునట్లు చేయు బలం. 10) –*vt.* ratify, confirm, స్థిరపరచు, రూఢిచేయు, ఆజ్ఞయిచ్చు.

**sanc'titude, sanc'tity, (శాంక్టిట్యూడ్, శాంక్టిటి)** 1) *n.* holiness, పావనత్వం. 2) sanctity, పవిత్రత. 3) purity, పరిశుభ్రత. 4) piety, holiness, భక్తి.

**sanc'tuary, (శాంక్చుఅరి)** 1) *n.* a consecrated spot, పుణ్యస్థానం. 2) a sacred place, holy spot, place where sacred things are kept, గుడిలో దైవ పీఠముందు స్థలం, గర్భ గృహం, శరణస్థానం. 3) the part of a church around the altar, చర్చిలోని బలిపీఠం. 4) the most sacred part of any place of worship, దైవస్థలంలోని అతిపవిత్ర స్థానం. 5) a place of refuge or protection, శరణుస్థానం, రక్షణస్థానం. 6) refuge or protection, శరణు లేక రక్షణ.

**'sanctum, (శాన్క్టమ్)** 1) *n.* a sacred place, పవిత్రస్థలం. 2) a room where a person can stay undisturbed, ఏకాంతమును ఎవరు భంగపరచని ప్రదేశం.

**'sanctum sanc'torum, (శాన్క్టమ్ శాంక్టొరమ్)** 1) *n.* the most sacred part of a temple where the diety is installed, గర్భగుడి. దేవతా విగ్రహం ప్రతిష్ఠించిన ఆలయ భాగం. 2) the innermost part, అంతరాంతర భాగం.

**sand, ★★★ (శాండ్)** 1) *n.* tiny grains of worn down or disintegrated rock, mainly siliceous, finer than gravel, ఇసుక. 2) the sand in an hourglass, ఇసుక గడియారంలోని ఇసుక. 3) a grain of this, ఇసుక రేణువు. 4) courage, pluck, grit, ధైర్యం, నిర్భీతి. 5) a yellowish red, ఇసుకరంగు. 6) –*vt.* to cover or sprinkle something such an icy road with sand, ఇసుకచల్లు.

**san'dal, (శాండల్)** 1) *n.* a kind of shoe, a kind of shoe made of a sole fastened to the foot by straps, పాదుక, పావుకోడు, ఒకరకపు పాదరక్ష. 2) any one of various kinds of low-cut shoes or slippers, పాదములకు అంటుకొని ఉండు ఒక రకపు పాదరక్ష. 3) a light, low, rubber overshoe that has no heel, మడమ లేకుండా తేలికైన రబ్బరు పాదరక్షకలు. 4) Sandal wood = a tropical ever green tree native to Southern Asia and Australia that has a fragrant wood, గంధపు చెక్క, చందనం. 5) Red s. = రక్త చందనం, కుచందనం.

**san-dalled, (శాండల్డ్)** *a.* wearing sandals, పావుకోళ్లు తొడుగుకొనిన.

**san'dal-wood', (శాండల్‌ఉడ్)** 1) *n.* the fragrant heart wood of certain trees of Asia, especially the white sandalwood, గంధపు చెక్క. 2) any one of several other trees or their similar wood, especially the red sandalwood, ఎర్రచందనం వంటి గంధపు జాతికి చెందిన చెట్టు ఏదైనా.

**san'darac, (శాండరక్)** *n.* a brittle, pale-yellow, translucent, slightly aromatic resin yielded by the bark of the sandarac tree, సుగంధ ద్రవ్యంగా వాడే ఒక చెట్టు బంక.

**sand-bank, (శాండ్‌బ్యాంక్)** *n.* a mound of sand forming a shoal or hillside or one that is submerged at most states of the tide, ఇసుకదిబ్బ, ఇసుకగట్టు.

**sand-blind',** **(శాండ్‌బ్లైండ్)** 1) *a.* partially blind, half-blind, dim-sighted, purblind, కొంచెం కండ్లు కనబడని. 2) having reduced ability to see, తగ్గిపోయిన కంటిచూపుగల, చూపుతగ్గిన.

**sand'box',** **(శాండ్‌బాక్స్)** 1) *n.* a box for holding sand, especially for children to play in, ఇసుక డబ్బి. 2) a place in a locomotive to hold sand for use when the wheels slip, లోకోమోటివ్ (రైలు) వాహనంలో రైలు మార్గంపై ఇసుకపోసి ఘర్షణ తగ్గించుటకు ఇసుక నిలువచేయు పెట్టె.

**sandboy,** **(శాండ్‌బాయ్)** 1) *n.* (British Informal.) as happy ( jolly, merry, or the like) as a sandboy, ఇసుక బాలుని అంత సంతోషంగాఉన్నవాడు. 2) completely happy, very glad or cheerful, సంపూర్తిగా, సంతోషంగా, ఆనందంగా ఉన్న.

**sandbur or sandburr,** **(శాండ్‌బర్)** *n.* any one of various weeds growing in sandy or waste places and bearing a small, burlike fruit, గడ్డి రకాలలో ఒకటి, కామంచి చెట్టు.

**sand-casting,** **(శాండ్‌క్యాస్టింగ్)** 1) *n.* the process of making a casting by pouring metal in a sand mold, ఇసుకతో చేసిన మూసలోనికి కరిగిన లోహంపోయుట. 2) the casting so made, ఇసుకమూస.

**sand crab,** **(శాండ్‌క్రాబ్)** *n.* any terrestrial American crab of a group living in burrows high up on sandy beaches; beach crab, ఇసుకపీత, తీరప్రాంతపు ఎండ్రకాయ.

**Sand crack,** **(శాండ్‌క్రాక్)** *n.* a disease that causes cracks in the wall of a horse's hoof, often resulting in lameness, గుర్రపు గిట్టప్రక్క భాగంలో ఏర్పడే పగుళ్ళ రోగం.

**sandculture,** **(శాండ్‌కల్చర్)** *n.* a method of growing plants in wet sand, nutrients and moisture being supplied by means of regular feeding with a weak solution of the necessary chemicals, ఇసుక సేద్యం, తడి ఇసుక ప్రాంతాలలో మొక్కల పెంపకం.

**sandek,** **(శాండెక్)** *n.* the person who holds a Jewish infant during the ceremony of circumcision and acts the part of a godfather, సున్తీచేసేటప్పుడు రక్షక తండ్రిగా వ్యవహరించే యూదు వ్యక్తి.

**sand'glass,** **(శాండ్‌గ్లాస్)** *n.* a device for measuring time by the flow of sand from one glass enclosure to another, especially an hourglass, ఇసుక గడియారం.

**sand'hill',** **(శాండ్‌హిల్)** *n.* a hill or bank of sand; dune, ఇసుక దిబ్బ, సైకతం.

**sand'pa'per,** **(శాండ్‌పేప(ర్))** *n.* glass paper, a strong paper with a layer of sand or similar substance that rubs and scrapes glued on one side, used for smoothing, cleaning, or polishing, especially wood, నునుపు చేయుటకు ఉపయోగించెదు కాగితం, గాజు కాగితం, హంస కాగితం, గరుకు కాగితం.

**sand'piper,** **(శాండ్‌పైప(ర్))** *n.* a small shore bird with a long bill, living on sandy shores, ఏటి గట్టు పిట్ట.

**sand-stone',** **(శాండ్‌స్టోన్)** *n.* a kind of sedimentary rock formed mostly of sand, ఇసుకరాయి, పొడిరాయి, వాలుకా శిల.

**san'dwich,** ★★ **(శాండ్‌విచ్)** *n.* two or more slices of bread with meat, jelly, cheese, or some other filling between them, మాంసాదులు నడుమను పెట్టిన రెండు రొట్టె బిళ్ళలు, పోళివంటి పిండివంట.

**sandy,** ★ **(శాండి)** 1) *a.* containing sand, consisting of sand, ఇసుక సం.,ఇసుకగా నున్న, ఇసుకవంటి. 2) covered with sand, ఇసుకతో నిండిన. 3) yellowish-red, ఇసుక రంగుగల. 4) having such hair, ఇసుకవలె కదలిపోవు. 5) shifting like sand, not stable, ఇసుక రంగు వెంట్రుకలు గల.

**sane,** **(సేన్)** 1) *a.* healthy, ఆరోగ్యంగానున్న. 2) having a healthy mind, బుద్ధి స్థిరతగల. 3) ment ally sound, not crazy, sound, వెర్రిలేని. 4) not diseased or disordered, వ్యాధి లేని, సక్రమ మైన. 5) having or showing good sense or sound judgment, sensible, చక్కని మనోస్థిరత్వం, ఇంద్రియజ్ఞానం, వివేకం గల. 6) regulated by reason, rational, హేతుబద్ధమైన.

***synonyms :*** balanced, moderate, stable
***antonyms :*** imbalanced, insane, unstable

**'sanforised,** **(శాన్‌ఫరైజ్‌డ్)** *adj* : preshrunk by a special process, వస్త్రాల తయారీ సమయంలోనేవాటిని తడిపి సంకోచింపజేసిన.

**sang,** **(శాంగ్)** *p.t. of sing*, the past tense of sing. గానం చేసిన, పాడిన.

**san-guif'erous,** **(శాంగ్విఫెరస్)** *a.* bearing or conveying blood, as a vein, రక్తవాహియైన.

**san-guify,** **(శాంగ్విఫై)** *vt.* to make blood, రక్తముచేయు.

**san'guinary,** **(శాంగ్వినరి)** 1) *a.* blood thirsty or eager to kill, రక్తప్రీతిగల. 2) cruel, క్రూర చిత్తం గల. 3) involving bloodshed or death, రక్తస్రావ యుతమైన. 4) bloody, murderous, with much blood or bloodshed, అనేకుల చావుతో గూడిన. 5) delighting in bloodshed, bloodthirsty, రక్తపాతంనందు ఆనందం పొందు, రక్త పిపాసగల. 6) imposing the death penalty freely, sanguinary laws, అదుపు లేకుండా మరణశిక్ష వేయు, 7) of blood, రక్తమునకు సంబంధించిన.

**san'guine,** (శాంగ్విన్) 1) *a.* bloodred, రక్తవర్ణంగల. 2) having abundance of blood, రక్తపుష్టి గల. 3) naturally cheerful and hopeful, ఆశగల, ధైర్యం గల, నమ్మకంగల, ఉల్లాసంగల. 4) confident, hopeful, ఆశాపూరిత, దృఢచిత్తంగల. 5) having a healthy red color, ruddy, చక్కని ఆరోగ్యమును తెలుపు ఎర్రని రంగుగల. 6) having blood as the predominant humour, indicated by a ruddy complexion and a cheerful and ardent disposition, ముఖ్య రసం రక్తంగా ఉండి ఉల్లాసకరమైన ముఖంతో ఎర్రగాఉన్న.

**san-guin'eous,** (శాంగ్విన్‌స్) 1) *a.* of blood, like blood, bloody, రక్తసం., రక్తంగల. 2) red like blood, రక్తమువలె ఎర్రనైన. 3) abounding with blood, full-blooded, పూర్తి రక్తంతో నవనవలాడుచున్న. 4) sanguine, hopeful, ఆశావహమైన. 5) bloodthirsty; sanguinary, రక్తపిపాసగల.

**san'hedrim (n),** (శాన్‌హెడ్రిమ్, శాన్‌హెడ్రిన్) 1) *n.* the supreme ecclesiastical tribunal of the Jews, యూదులలో ప్రధాన ధర్మాధికారి. 2) the supreme council and highest religious and legal authority of the ancient Jewish nation, ప్రాచీన యూదుదేశపు అతిపెద్ద ధార్మిక న్యాయాధికారి. 3) a lower court of justice, of 23 members, with lesser or local jurisdiction, 23 మంది సభ్యులతో తక్కువ న్యాయాధికార పరిధిగల క్రింది న్యాయస్థానం.

**sa'nies,** (శానీస్) *n.* a thin, greenish fluid containing pus mixed with serum or blood, discharged, as from ulcers or wounds, కురుపునుండి కారు ఎర్రని రసి.

**san'i'ta'rium,** (శానిటేరియం) 1) *n.* resort for invalids, sanatorium, ఆరోగ్యకరమైన ఊరు, ఆరోగ్యాశ్రమం. 2) a place, especially in a good climate, for treatment of the sick or those recovering from illness, ఆరోగ్య కేంద్రం, ఆరోగ్య పునరా వాస కేంద్రం.

**san'itary,** (శానిటరి) 1) *a.* hygienic, ఆరోగ్యరక్షణ సం. 2) of or having to do with health, ఆరోగ్యకరమైన, ఆరోగ్యమునకు సంబంధించిన, ఆరోగ్యమునకు చెందిన. 3) favorable to health, preventing disease, healthful, ఆరోగ్యానుకూలమైన రోగనిరోధక. 4) free from dirt and filth, మురికి, కుళ్ళులేని.

***synonyms :*** clean, pure, wholesome
***antonyms :*** foolish, insanitary

**san'i-tation,** (శానిటేషన్) 1) *n.* the act, fact, or process of working out ways to improve health conditions, ఆరోగ్యరక్షణ. 2) practical application of sanitary measures, ఆరోగ్యరక్షణ విధానములు.

**san'ity,** (శానిటి) 1) *n.* soundness of mind; mental health, బుద్ధి స్థిరత, ఆరోగ్యం. 2) soundness of judgment, నిర్ణయ సామంజస్యం. 3) sensibleness, వివేకశీలత. 4) reasonableness, హేతుబద్ధత.

**sank,** (శాంక్) *p.t. of Sink*, the past tense of sink. మునిగిపోయిన, కృంగిపోయిన.

**san'nup, sannop,** (శానప్) 1) *ns.* the white man who is husband of an American Indian woman, ఉత్తర అమెరికా ఆదిమజాతి స్త్రీతో వివాహమైన పురుషుడు. 2) a married man among North American Indians, ఉత్తర అమెరికా ఆదిమ పురుషుడు.

**San'skrit,** (శాన్‌స్క్రిట్) 1) *n.* the ancient sacred and literary language of India, సంస్కృతభాష. 2) the classical literary form of this language, as distinguished from the earlier Vedic, వేదేతరమైన సంస్కృత సాహిత్యరూపం.

**Santa Claus,** (శాంటాక్లాజ్) *n.* a famous nursery hero, a fat rosy old fellow who brings presents to children on the Christmas Eve, క్రిస్మసు పండుగ నాడు చిన్న పిల్లలకు బహుమానములు తెచ్చెడు వాడని ప్రసిద్ధిచెందినవాడు.

**san'-tonine,** (శాన్‌టొనైన్) *n.* a bitter, colorless, crystalline compound, obtained from santonica and used to destroy or expel intestinal worms, కడుపులోని పురుగులను చంపి పోగొట్టెడు ఒక మందు.

**sap,** (శాప్) 1) *n.* the juice of plants; the liquid that circulates through a plant, consisting of water and food, as blood does in animals, చెట్టురసం లేక నీరు. 2) a silly, stupid person, fool, మూర్ఖుడు. 3) a short club or blackjack, billy, చిన్న గదవంటి పరికరం. 4) –*vt.* undermine, క్రింద త్రవ్వి పడద్రోయు, సొరంగం చేసి పడగొట్టు. 5) to remove sap from (wood or a tree), (చెట్టునుండి) రసము స్రవింపచేయు, శక్తిహీనునిగా చేయు. 6) to strike or knock out with a sap, గదవంటి ఆయుధంతో కొట్టు.

**sap'ful,** (శాప్‌ఫుల్) *a.* having full of sap, రసముగల, పసరుగల.

**saph'ire,** (సెఫైర్)) sapphire. 1) *n.* a clear hard precious stone that is a variety of mineral corundum and is usually deep blue in colour, నీలము అను విలువైనరాయి. 2) a brilliant blue colour like that of a sapphire, ముదురు నీలంరంగు.

**sap-id,** (శాపిడ్) 1) *a.* tasteful, having taste or flavor, రుచిగల. 2) having a pleasant taste or flavor, savory, సువాసనగల. 3) palatable, ఇంపైన రుచిగల. 4) pleasing to the mind or mental taste, agreeable, మనస్సుకు హాయి గొలుపు.

**sa'pid-ity,** (శాపిడిటి) 1) *n.* taste, రుచి. 2) sapid quality; tastefulness; savour; relish, రుచిగల గుణం.

**sa'pience,** **(సేపియన్స్)** *n.*1)wisdom, వివేకం. 2) knowledge, జ్ఞానం. 3) insight and judgment such as are gained from much experience or study; sagacity, అధిక విద్యచేత కలిగిన దూరదృష్టి, నిర్ణయత.

**sa'pient,** **(సేపియంట్)** 1) *a.* wise, జ్ఞానంగల. 2) sagacious, having or showing sapience, wise, sage, వివేకంగల. 3) – *n.* an early member of the species Homo sapiens, a prehistoric man, చరిత్ర పూర్వపు మొదటి మానవులుగా భావించబడు తున్న మనుష్యులలో మొదటి వర్గంవాడు. 4) a wise person, తెలివైన వ్యక్తి.

**sa-pin'dus,** **(సేపిండస్)** *n.* a tree of the order of trees and shrubs that includes the soapberry, కుంకుడుచెట్టు.

**sap'less,** **(శాప్‌లెస్)** 1) *a.* dry, withered; without sap, రసంలేని, పసరులేని. 2) without energy or vigor, శక్తి, ఉత్తేజం లేని. 3) insipid, trivial, రుచిలేని.

**sap-ling,** **(శాప్లింగ్)** 1) *n.* a young tree, especially a young forest tree with a trunk from one to four inches in diameter, లేత చెట్టు, నారుమొక్క. 2) a young or inexperienced person, అనుభవం లేని యువకుడు.

**sap'o-na'ceous,** **(శాపొనెసియస్)** *a.* of the nature of or like soap, soapy, సబ్బుగుణంగల.

**saporif'ic,** **(శాపొరిఫిక్)** *a.* giving a taste, producing or imparting taste or flavor, రుచి కలిగించెడు.

**sap'per,** **(శాప(ర్))** 1) *n.* a soldier employed in the construction of trenches, fortifications, and the like, సొరంగం త్రవ్వువాడు. 2) a person employed to detect and disarm mines, bombs, and other explosive device, భూమిలో పాతిపెట్టిన ప్రేలుడు పదార్థాలను, బాంబులను కనిపెట్టి పేలకుండా చేసే వ్యక్తి, తీసే వ్యక్తి. 3) a person or thing that saps or undermines, నేలలో పెట్టిన ప్రేలుడు పదార్థాలను త్రవ్వితీసే వ్యక్తి.

**sap'phire,** **(శాఫయి(ర్))** 1) *n.* a bright-blue precious stone that is hard and clear like a diamond, నీలం, ఇంద్రనీలం. 2) the color of the sapphire, bright blue, ఇంద్రనీలపు రంగు, ముదురు నీలం. 3) a gem-quality corundum of any other color except red (commonly prefixed by the color), ఏదైనా రంగు పేరుతో పిలిచే విలువైన రాయి. 4) –*adj.* bright-blue, ముదురునీలపు రంగు. 5) made or consisting of a sapphire or sapphires, ఇంద్రనీల మణులు కూర్చబడిన లేక ఇంద్రనీల మణులు గల.

**sap'phirine,** **(శాఫయిరిన్)** *a.* of or like sapphire, ఇంద్రనీలమువంటి.

**sap'py,** **(శాపి)** 1) *a.* juicy, రసంగల. 2) full of sap, పసరుగల. 3) vigorous, energetic, శక్తి ఉల్లాసంగల. 4) silly, foolish, మూర్ఖుడైన, పనికిరాని.

**saproph'agous,** **(శాప్రొఫాగస్)** 1) *a.* feeding on decaying matter, living on decomposing matter; saprophytic, చివికిపోతున్న పదార్థములపై జీవించెడు.

**sar'acen,** **(శారస్న్)** 1) *n.* an Arab, అరబ్బీ దేశస్థుడు. 2) a Moslem at the time of the Crusades, మత యుద్ధాల కాలంలోని మహమ్మదీయుడు. 3) a member of the nomadic peoples of the Syrian and Arabian deserts, సిరియా, అరేబియా దేశాలకు చెందిన సంచారజీవన వ్యక్తి.

**sar'casm',** **(శార్కాజ్మ్)** 1) *n.* harsh or bitter irony, అపహాస్యం. 2) ridicule, taunt, ఎత్తిపొడుపు, వెక్కిరింత. 3) the act of making fun of a person to hurt his feelings, ఆక్షేపం. 4) a sneering or cutting remark, వ్యంగ్య ఆక్షేపణలోని విషయం. 5) ironical taunt, ఎత్తిపొడిచే లేక విమర్శించే వ్యాఖ్య. 6) the substance of such a remark or remarks, వ్యంగ్యమైన ఆక్షేపణ.

**sar-cast'ic, sar-cas'tical,** **(శార్‌క్యాస్టిక్, శార్‌క్యాస్టికల్)** 1) *a.* taunting derisive, ఎత్తి పొడిచెడు. 2) bitterly cutting, నిందతో గూడిన. 3) using sarcasm, sneering, ironical, taunting, caustic, అపహాస్యం చేయునట్టి.

**sarce'net',** **(సార్‌సనెట్)** *n.* a soft, thin silk fabric, either plain or twilled, used especially for linings, ఒకవిధమైన పట్టుబట్ట.

**sarcol'ogy,** **(సర్కోలాజి)** *n.*the division of Anatomy dealing with the soft parts of the body, మెత్తని అవయవములకు సంబంధించిన శారీరక శాస్త్రము.

**sar-coph'agous,** **(సార్కొఫాగస్)** 1) *a.* flesh-eating, మాంసము భక్షించెడు. 2) carnivorous, మాంసాహారియైన.

**sar-coph'agy,** **(సార్కొఫాగీ)** 1) *n.* eating flesh, మాంసభక్షణం. 2) a stone coffin, especially one ornamented with sculptures or bearing inscriptions, శాసనం, శిల్పంతో అలంకరింపబడిన రాతి శవ పేటిక. 3) a kind of limestone that the ancient Greeks used for coffins, ప్రాచీన గ్రీకులు ఉపయోగించిన, శవపేటికలకు వాడిన సున్నపురాయి.

**sar-coph'agus,** **(సార్కోఫాగస్)** 1) *n.* a stone coffin, especially one ornamented with sculptures or bearing inscriptions, శాసనం శిల్పంతో అలంకరింపబడిన, రాతి పీనుగు పెట్టె. 2) a kind of limestone that the ancient Greeks used for coffins, ప్రాచీన గ్రీకులు శవపేటికల నిర్మాణానికి వాడిన సున్నపురాయి.

**sarcos-is, (సార్కోసిస్)** *n.* a fleshy formation, tumour, నెత్తురు గడ్డ, కంతి.

**sacrot'ic, (సార్కోటిక్)** *a.* causing flesh to grow, మాంసవర్ధకమైన, మాంసమును పెరుగజేయు.

**sar'don'ic, (సార్డొనిక్)** 1) *a.*derisive, mocking, అపహాస్యకరమైన. 2) bitterly contemptuous, వికృతమైన. 3) unnatural, coldly scornful, mocking, అస్వాభావికమైన.

**sar'donyx, (సార్డొనిక్స్)** *n.* a variety of onyx containing layers of sard, గోమేధికం.

**sa'ros, (సరాస్)** 1) *n.* Babylonian numerial to denote 3600; బాబిలోనియా 3600ను తెలియజేసెడు సంఖ్యావాచక పదం. cycle of 6585 days and 8 hours, 6585 దినముల 8 గంటలకాల కాల పరిమాణంగల యుగం, 2) a cycle of 18 years and 11 1/3 days, in which solar and lunar eclipses repeat themselves. If the interval contains five leap years instead of four, it is 18 years and 10 1/3 days. It was discovered by the ancient Chaldeans, సూర్యచంద్ర గ్రహణముల చక్రం తిరిగి సంభవించు 18 సంవ త్సరాల 11 1/3 రోజుల కాలం.

**sar'sapa-ril'la, (సారసపరిల)** 1) *n.* a tropical climbing or trailing plant of the lily family, సుగంధిపాల (చెట్టు). 2) its dried root, used for flavoring and formerly used in medicine, ఎండబెట్టిన సుగంధి పాలవేరు. 2) a cool drink flavored with this root, సుగంధి పాలవేరు శీతల పానీయం.

**sar'torial, (సా(ర్)టోరియల్)** *adj* : relating to tailoring, కుట్టుపనికి సంబంధించిన.
*adv : sartorially*

**sash, (శాష్)** 1) *n.* a long, broad strip of cloth or ribbon, worn as an ornament or belt around the waist, especially by women and children, belt, girdle, దట్టీ, నడికట్టు. 2) a similar ornamental strip, often fringed, worn over one shoulder or around the waist as part of a uniform or as an emblem of rank, హోదాను తెలుపు భుజము పై ధరించు దట్టీ. 3) a frame of wood in wh. the glass of a window is set, అద్దపు కిటికీ తలుపు చట్రం.

**sat, (శాట్)** *p.t.* of sit, కూర్చొనిన.

**sa'tan, (శాటన్)** 1) *n.* the chief of the fallen angels, the evil spirit; the enemy of goodness, the Devil, పిశాచాధిపతి. 2) Satan is the great adversary of God and mankind, especially in Christian theology, శాటన్ (సైతాను) క్రైస్తవ ధర్మశాస్త్రం ప్రకారం భగవంతునికి అతిముఖ్య విరోధి.

**sa-tan'ic, sa-tan'ical, (శాటనిక్, శాటనికల్)** 1) *a.* of Satan, పిశాచంవంటి. 2) like that of Satan, అతి పాపిష్ఠమైన. 3) very wicked, అతి దుష్టమైన.

**satch'el, (శాచల్)** 1) *n.* a small bag, especially one for carrying clothes or books, చిన్న సంచి, భుజపు సంచి, జోలె. 2) handbag, చేతి సంచి.

**sate, (సేట్)** 1) *vt.* satisfy, satiate, తృప్తిచేయు, తృప్తికలిగించు. 2) to satisfy fully (any appetite or desire), అతి తుష్టిచేయు, వెగటు పుట్టించు, ముఖం మొత్తు. 3) to supply with more than enough, so as to disgust or weary; glut, ముఖము మొత్తువరకు అవసరమైన దానికంటె ఎక్కువ సమకూర్చు.
***synonyms :*** glut, overfill, surfeit.
***antonyms :*** deprive, dissatisfy, starve.

**sat'ellite, ★★ (శాటిలైట్)** 1) *n.* a heavenly body that revolves around a planet, especially around one of the nine major planets of the solar system. The moon is a satellite of the earth,

ఉపగ్రహం, నవగ్రహముల చుట్టూ పరిభ్రమించు ఖగోళం. చంద్రుడు భూమికి ఉపగ్రహం. 2) artificial satellite, a man-made object launched by rocket into an orbit around the earth or other heavenly body, కృత్రిమ ఉపగ్రహం. 3) a follower or attendant upon a person of importance, ముఖ్యవ్యక్తికి అనుచరుడుగా చేయు సహాయకుడు. 4) a subservient follower, లొంగిఉండే అనుచరుడు. 5) a country that claims to be independent but is actually under the control of another, especially such a country under the control of the former Soviet Union, స్వతంత్రదేశంగా చెప్పుకొన్నా, ఇంకొకదేశపు ఆధీనంలో ఉండే దేశం. 6) –*adj.* of, having to do with, or of the nature of a satellite, ఉపగ్రహ సంబంధ, ఉపగ్రహం యొక్క, ఉపగ్రహ సంబంధంగల. 7) secondary, minor, అప్రధాన, గౌణ. 8) allied, సంబంధంగల. 9) associated, సహకారి.

**sa'tiate, (సేషియేట్)** 1) *vt.* satisfy fully, సంపూర్ణంగ తృప్తిపరచు. 2) to feed fully; gratify to the utmost, తనివితీర్చు. 3) over fill, to weary or disgust with too much, మిక్కుటముగ తుష్టి చేయు. 4) supply with too much, glut, cloy, ఎక్కువగా సమకూర్చు. 5)–*a.* filled to satiety, satiated, తుష్టి పొందిన.

**sa'ti-a'tion, (సేషియేషన్)** 1) *n.* the act of satiating, తృప్తి, సంతుష్టి, తృప్తి. 2) the state of being satiated, సంతృప్తి.

**sati'ety, (సేటయిటి)** 1) *n.* the feeling of having had too much, disgust or weariness caused by excess, సంతుష్టిని మితముమీరి అనుభవించుట, ముఖముమొత్తుట. 2) satiated condition, మొగచాటు.

**sat'in, (శాటిన్)** 1) *n.* a fabric woven of silk, rayon, nylon, or cotton cloth with one very smooth, glossy side and a dull back, ఒకవిధమైన పట్టుబట్ట. 2) *–adj.* made of satin fabric, శాటిన్ వస్త్రమునకు చెందిన. 3) smooth and glossy like satin, శాటిన్‌వలె నున్నగా ఉన్న.

**satin bowerbird, (శాటిన్‌బవర్ బ(ర్)డ్)** a bowerbird of Australia having a glossy, blue-black color and china-blue eyes, ఒక విధమైన ఆస్ట్రేలియా ఖండపుపక్షి.

**satinet or satinette, (శాటినెట్ ఆర్ శాటినెటి)** 1) *n.* a cloth woven with a cotton warp and woolen woof and having a satiny surface, (చౌక బారు) మాయశాటిన్ వస్త్రం. 2) a thin satin, పట్టు నూలు కలిసిన అనుకరణ శాటిన్‌వస్త్రం. 3) an imitation satin cloth, especially of silk mixed with cotton, పలుచని శాటిన్ వస్త్రం.

**satin glass, (శాటిన్‌గ్లాస్)** *n.*white opaque glass flashed with a color and treated with hydrofluoric acid to produce a satiny finish, నునుపుదనం గలిగి కిరణ నిరో ధకమైన గాజు.

**satin spar, (శాటిన్‌స్పార్)** *n.* a fibrous variety of calcite or gypsum, తంతులుగా సాగే సున్నపురాయి.

**satin stitch, (శాటిన్‌స్టిచ్)** *n.* an embroidery stitch made by filling in a design with straight or slanting, parallel stitches, ఎంబ్రాయిడరీ (కుట్టుపని) తో ఒకవిధమైన అలంకరణకుట్టు.

**satin-straw, (శాటిన్‌స్ట్రా)** *n.* a kind of hay used for making hats, టోపీలకు ఉపయోగించు మృదువైన గడ్డి.

**satin weave, (శాటిన్‌వీవ్)** *n.* a basic weave in which the threads of the warp are caught and looped by the weft only at certain intervals, శాటిన్‌నేత, మృదువైన వస్త్రాన్ని నేయటానికి వాడే నేతవిధానం.

**sat'in-wood', (శాటిన్‌ఉడ్)** 1) *n.* the smooth, yellowish-brown wood of an East Indian tree, ఖిల్లుడుమాను. 2) the tree itself, ఖిల్లుడు చెట్టు.

**sat-ire, (శాటయి(ర్))** 1) *n.* a sarcastic writing, the use of mockery, irony, or wit to attack or ridicule something, such as a habit, idea, or custom that is, or is considered to be, foolish or wrong, అపహాస్యంతో కూడిన దూషణ కావ్యము, వ్యంగ్య కావ్యం. 2) a poem, essay, story, or other literary or artistic form, that attacks or ridicules in this way, వ్యంగ్యంతో వ్రాయబడిన పద్య, గద్య, కథాకావ్యం లేక ఇతర కళాత్మక విధానం.

**sa-tir'ic, sa-tir'ical, (సటైరిక్, సటైరికల్)** 1) *a.* of or containing satire, నిందయును, అపహాస్యమును చేసెడు, వ్యంగ్యాత్మక. 2) fond of using satire, వ్యంగ్యమును ఉపయోగించుటకు ఇష్టపడెడు.

**sa-tirist, (శాటరిస్ట్)** *n.* a person who uses satire, especially a writer of satires, దూషణ కావ్యం చెప్పువాడు, వ్యంగ్య రచన చేయువాడు.

**sat'irize, (శాటరైజ్)** 1) *vt.* to attack with satire, criticize with mockery, ఎగతాళియు నిందయును చేయు. 2) seek to improve by ridicule, హాస్యం చేయుచు దూషించు.

**sat'is-fac'tion,★★ (శాటిస్‌ఫ్యాక్షన్)** 1) *n.* the act of satisfying; fully supplying or gratifying wants or wishes; fulfillment of conditions or desires, contentment, content, తృప్తిచేయుట, ఇచ్ఛాపూర్తి, తృప్తి. 2) compensation, నష్ట పూర్తి, పరిహారం. 3) the condition of being satisfied, or pleased and contented, ప్రతిఫలం, ప్రతిక్రియ, సమాధానం, సందేహనివృత్తి, సంతృప్తి. 4) anything that makes a person feel pleased or contented, సంతృప్తి కలిగించునది. 5) a response, such as information, that fully meets doubts, objections, or demands, సంతృప్తికర సమాధానం. 6) the payment of debt; discharge of an obligation or claim; making up for a wrong or injury done, సంతృప్తికర చెల్లింపు.

**sat'is-fac'tory, ★★ (శాటిస్‌ఫ్యాక్టరి)** 1) *a.* satisfying, తృప్తికరమైన. 2) pleasing or adequate, యుక్తమైన. 3) good enough to satisfy, సమాధానకరమైన. 4) sufficient, సంశయము పోగొట్టెడు. 5) gratifying, sufficient, నష్టపూర్తి చేసెడు. 6) expiatory; making reparation, పాపపరిహార సంతృప్తిచేయు.

**sat'isfy, ★★★ (శాటిస్‌ఫై)** 1) *vt.* to give enough to (a person); meet or fulfill (as desires, hopes, or demands), తృప్తిచేయు. 2) put an end to (needs or wants), content, ఇచ్ఛా పూర్తిచేయు. 3) give what is due, ఇయ్యనున్నది యిచ్చు,తీర్చు. 4) to make contented, సంశయము పోగొట్టు. 5) please, సంతోషపరచు 6) to pay, make right, చెల్లించు, సరిచేయు. 7) to set free from doubt or uncertainty, convince, సందేహములనుంచి అస్థిరత్వం నుంచి విముక్తి కలిగించు, అంగీకరింపచేయు. 8) to fulfill the conditions of, షరతులను సంపూర్తి చేయు.

***synonyms :*** appease, convince, satiate
***antonyms :*** disappoint, dissatisfy, thwart

**sa'trap, (శాట్రప్)** 1) *n.* a ruler, often a tyrant, who is subordinate to a higher ruler, రాజ్యమందొక భాగముపై అధిపతి. 2) a governor of a province under the ancient Persian monarchy, ప్రాచీన పర్షియన్ రాజరికంలో ఒక ప్రాంత రాజప్రతినిధి, పాలకుడు.

**sat'urate, (శాచ్యురేట్)** 1) *vt.* fill fully; to soak thoroughly, fill full, పూర్ణముగ నింపు. 2) to

cause (a substance) to unite with the greatest possible amount of another substance, సంతృప్తపరచు ఒక పదార్థంతో వేరొక పదార్థమును గరిష్ఠంగా కలసిపోవచ్చు. 3) (Physics) to magnetize (a substance) so that the intensity of its magnetization reaches its maximum value, ఒక అయస్కాంత పదార్థమును ఇక ఏ మాత్రం అయస్కాంతీ కరణం చెందలేనంతగా చేయు. 4) to cover with or concentrate bombs on (a target) so as to destroy completely, ఒక ప్రదేశంపై పూర్తిగా దానిని నాశనం చేయగలన్ని బాంబులను ఉపయోగించు. 5) *–a.* intense; deep, మరి పట్టని యంతవరకు నిండిన.

**sat'u-ra'tion,** **(శాచ్యురేషన్)** 1) *n.* the act or process of saturating, పూర్ణంగ నిండి ఉండుట. 2) the fact of being saturated, సంతృప్తివహించుట. 3) saturated condition, సంతృప్త స్థితి.

**Sat'urday,** ★★★ **(శాటర్‌డే)** *n.* the seventh day of the week; day after Friday, శనివారం, స్థిరవారం.

**sat'urn,** **(శాటర్న్)** 1) *n.* the second largest planet in the solar system, and the sixth in distance from the sun, శనిగ్రహం. 2) the ancient Roman god of agriculture and the harvest, వ్యవసాయం పంటలకు అధిదేవతగా పరిగణింపబడిన ప్రాచీన రోమన్ దేవుడు.

**saturnicentric,** **(శాటనిసెంట్రిక్)** *n.* the theory that suggests that the planet Saturn is the centre of the whole Universe, శని కేంద్రకం, విశ్వమున కంతకు శనికేంద్రంగా భావించుట.

**sat'urnine,** **(శాటనయిన్)** 1) *a.* (Astrology) born under or affected by the influence of the planet Saturn, శనిగ్రహ సం., శనిగ్రహ ప్రభావమున జన్మించిన లేక శని గ్రహ ప్రభావంగల. 2) dull, gloomy, మంద ప్రకృతిగల. 3) grave, taciturn, జడ స్వభావంగల. 4) suffering from or caused by lead poisoning, సీసపు విష ప్రయోగం చేత బాధపడుచున్న. 5) of, having to do with, or like lead (in old chemistry), సీసమునకు సంబంధించిన లేక సీసం వంటి.

**sa'tyr,** **(శా'ట(ర్))** 1) *n.* an ancient Greek deity of the woods, who was part man and part goat or horse, వన దేవత, సగం మానవ ఆకారం సగం మేక లేక గుర్రం ఆకారంగల దేవత. 2) a man having satyriasis, విపరీతమైన, ఆపరాని కామేచ్ఛగల పురుషుడు. 3) any one of a family of brown or greyish butterflies that have eyespots on the wings, మచ్చలున్న రెక్కలతో ఉండే గోధుమరంగు, లేక బూడిదవర్ణంలో ఉండే సీతాకోకచిలుకలు.

**sauce,** ★★ **(సాస్)** 1) *n.* something, usually a liquid, served with a food to make it taste better, నంజుకొను పులుసుకూర మొ. ఉపదంశం, పచ్చడి, కూర. 2) something that adds interest or relish, ఆసక్తిని, ఇష్టాన్ని కలిగించేది. 3) sauciness, చిక్కగా ఉండటం. 4) impertinence, అమర్యాదకరంగా ఉండటం. 5) alcoholic liquor, సారాయి ద్రవం. 6) *–vt.* season, flavour, నంజుకొనబెట్టు.

**sauce'pan',** ★★ **(సాస్‌పాన్)** 1) *n.* a cooking pot with a handle used on top of a cooker; for boiling, stewing, and other like things, పులుసు వండు గిన్నె, ఒక తపేలా. 2) a small skillet with a long handle, పొడవుకాడ ఉండే చిన్న బాణలి (బూరెలమూకుడు).


saucepan

**sau'cer,** ★ **(సాస(ర్))** 1) *n.* a small, shallow dish to set a cup on, మూకుడు, సిబ్బి. 2) a small, round dish with its edge curved up, అంచువంచ బడిన చిన్న గుండ్రని పళ్లెం. 3) something round and shallow like a saucer, (సాసర్) పళ్ళెం వంటి గుండ్రని మధ్యలో లోతుగా ఉండేపాత్ర.

**saucer eye,** **(సాసర్ ఐ)** a large, round eye, పెద్ద గుండ్రని కన్నులు.

**saucerman,** **(సాసర్‌మన్)** *n.* a creature from outer space; someone who travels by flying saucer, విశాల విశ్వంలో భూమికాక ఇతర గ్రహాలు, ఖగోళాల నుంచి వచ్చిన జీవి.

**sauce supreme,** **(సాస్ సుప్రీమ్)** a veloutemade from chicken stock; supreme, కోడిమాంసం, వెన్నులతో చేసిన పులుసు వంటి పదార్థం.

**sau'ciness,** **(సాసినస్)** 1) *n.* pertness, అవినయం. 2) impudence, అణకువ లేమి. 3) rudeness, అవినీతితత్వం, అధికప్రసంగం.

**sau'cy,** **(సాసి)** 1) *a.* showing lack of respect, అణకువలేని. 2) rude, impudent, తన పైవారిని తృణీక రించెడు లేక అలక్ష్యం చేసెడు. 3) pert, తుంటరియైన. 4) smart, చురుకైన. 5) scornful, తృణీకరించు. 6) disdainful, ఏవగించుకొను.

**sauerbraten,** **(సాసర్‌బ్రాటన్)** *n.* a pot roast marinated in vinegar and herbs before cooking, గొడ్డుమాంసపు వేపుడు కూర.

**sauerkraut,** **(సవుర్ క్రవుట్)** *n.* cabbage cut fine, salted, and allowed to sour or ferment, క్యాబేజీని చిన్న ముక్కలు చేసి దాని రసంలోనే పులవబెట్టి చేసిన శాకం.

**sauger,** **(సాగ(ర్))** *n.* a North American pike perch smaller than a walleye, ఉత్తర అమెరికా ఖండపు మంచినీటి చేప.

**saul,** **(సాల్)** *n.* a kind of South Indian tree of hard wood, అశ్వకర్ణక వృక్షం, నల్లమద్దిచెట్టు.

**saun'ter,** **(సాన్ట(ర్))** 1) *vi.* to walk along leisurely, బద్ధకంగా తిరుగు లేక సంచరించు. 2) careless ramble, విహారించు. 3) to walk along slowly, పచారుచేయు. 4) happily, and aimlessly, stroll, తచ్చాడు.

**saun'terer, (సాన్టర(ర్))** 1) *n.* somebody who walks at an easy unhurried pace, ఊరక తిరుగుచున్నవాడు. 2) one who has a slow aimless leisurely walk to a place, పనిలేక తిరుగువాడు.

**sauropod, (సారోపాడ్)** 1) *n.* any one of a suborder of herbivorous dinosaurs with a small head, long neck and tail, and limbs with five toes, comprising the largest land animals known, అతి ప్రాచీనకాలంలో ఉన్నవిగా భావించబడిన అతిపెద్ద శాకాహార జంతువు. 2) *–adj.* Sauropodous, of or relating to the sauropoda, సారోపాడ్‌కు సంబంధించిన.

**sauroph'agous, (సారోఫాగస్)** *a.* feeding on reptiles, సరీసృపములను తిని జీవించెడు.

**sau'sage, ★ (సాసేజ్)** *n.* chopped pork, beef, or other meats, seasoned and usually stuffed into a thin tube, ఒకవిధమైన మాంసపు కూర.

**savage, ★ (శావిజ్)** 1) *a.* of or relating to forest, అడవి సం. 2) living in forests, అడవిలో ఉండెడు. 3) not civilized, barbarous, నాగరికములేని. 4) cruel, brutal, క్రూరుడైన, క్రూరమైన. 5) fierce, ready to fight, భయంకరమైన. 6) wild or rugged, uncultivated; undomesticated, untamed, మోటు, క్రూరమైన. 7) furiously angry, enraged, భయంకరకోపముగల, రెచ్చిపోయే. 8) rough or unsparing in speech, మోటుగా ఉండి మాటలలో సంయమనం లేని. 9) (of a plant) uncultivated, దానంతట అదే మొలిచి పెరిగిన (మొక్క). 10) rude, unpolished, సంస్కారహీనమైన. 11) *–n.* barbarian, అడవి మనుష్యుడు. 12) a member of a people in the lowest stage of development or civilization, uncivilized person, చెంచువాడు, క్రూరుడు. 13) a fierce, brutal, or cruel person, భయంగొలిపే క్రూరమైన మనిషి. 14) a person ignorant or neglectful of the rules of good manners, సభ్యతా సంస్కార నియమాలు పట్టించుకొనని, తెలియని వ్యక్తి. 15) a wild animal, అడవి జంతువు.

***synonyms :*** beastly, inhuman, merciless
***antonyms :*** benign, civilised, humane

**sav'ageness, sav'agery, (శావిజ్‌నెస్, శావిజరి)** 1) *n.* barbarity, cruelty, మృగ ప్రాయత్వం. 2) fierceness, cruelty, brutality, కిరాతకత్వం. 3) wildness, ఆట వికతనం. 4) an uncivilized condition, అనాగరిక స్థితి. 5) savage persons or beasts as a group, క్రూర వ్యక్తులు లేక మృగాల గుంపు.

**sa-van'na, -nah, (సవానా)** 1) *n.* a grassy plain with few or no trees, especially one in the southeastern United States or near the tropics, (సంయుక్త రాష్ట్రాలలోని) పెద్ద పచ్చిక బయలు. 2) a region of grassland with scattered trees lying between the equatorial forest and the hot deserts in either hemisphere, పూర్వార్థ పశ్చిమార్థ గోళాలలోని భూమధ్య రేఖా ప్రాంత అడవులు, ఉష్ణ ఎడారుల మధ్య గల గడ్డి మైదానాలు.

**sa'vant, (శావన్ట్)** *v.* a man of learning; a wise or scholarly person, పండితుడు, విద్వాంసుడు.

**savete, (శావేట్)** *n.* a form of boxing in which kicking as well as hitting is allowed, తన్నటం, గుద్దటం కూడా అనుమతించే ఒక రకమైన ముష్టి ఘాతాల క్రీడ.

**save, ★★★ (సేవ్)** 1) *vt.* protect; రక్షించు, కాపాడు. 2) to make safe from harm, danger, hurt, or loss, rescue, prevent, హాని కలుగకుండజేయు. 3) keep, from being spent, సెలవు (ఖర్చు) చేయక మిగుల్చు. 4) to keep safe from harm, danger, hurt, or loss, protect, హానికలుగకుండా సురక్షితముగా ఉంచు. 5) to lay aside, store up, నిలువచేయు. 6) to keep from spending or wasting, దుర్వి నియోగము ఖర్చుచేయక ఉంచు. 7) to prevent; make less, ఆపు, తగ్గించు. 8) to treat carefully to lessen wear or weariness, జాగ్రత్తగా వ్యవహరించి బాధను తగ్గించు. 9) to prevent the loss of, నష్టమును నివారించు. 10) to set free from sin and its results, పాపము, పాపఫలితముల నుంచి విముక్తి చేయు. 11) to avoid missing, తప్పిపోవుటను నిరోధించు. 12) *–prep.* except, తప్ప, విడిచి, వినా. 13) *–conj.* unless, కానున్న (న్), లేనియెడల.

**✦ 'కాపాడు' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| *1. save* | : | to keep somebody or something safe from death, loss etc., మరణం, నష్టం మొ॥గు వాటి నుండి కాపాడటం. |
| *2. rescue* | : | to save somebody or some thing from dangerous situation, ముప్పు నుండి కాపాడు. |
| *3. deliver* | : | to save somebody or some thing from bad/evil, చెడు నుండి కాపాడు. |
| *4. redeem* | : | to save somebody from the evil, చెడు నుండి కాపాడు, విమోచనం చేయు |
| *5. salvage* | : | to save something especially a ship from getting damaged, ఒక వస్తువును ముఖ్యంగా ఓడను ధ్వంసం కాకుండా కాపాడు. |
| *6. safeguard* | : | to save something or some body from loss, harm or damage, ఒక వ్యక్తిని లేదా వస్తువును నష్టం, హాని నుండి కాపాడు. |

*7. spare* : to save somebody from having to go through pain or trouble, ఒక వ్యక్తిని బాధనుండి లేదా నొప్పి నుండి కాపాడు.

*8. cure* : to save somebody from an illness and make him better, ఒక వ్యక్తిని అనారోగ్యం నుండి కాపాడి మంచి స్థితికి తెచ్చు.

*9. conserve* : to save something especially natural resources so that it lasts a long time, సహజ వనరులను కాపాడుకొను.

**save'-all, (సేవ్ఆల్)** *n.* a means for preventing loss or waste, especially a receptacle for collecting things that would otherwise be lost or not used, కొంచెమైనను వ్యర్థం కాకుండ ఏది గాని నిశ్శేషంగ ఉపయోగమగునట్లు చేయు సాధనం.

**sav'ing, ★★★ (సేవింగ్)** 1) *a.* frugal, మితవ్యయం చేసెడు. 2) *-n.* saved, మిగిలినది, సంచితం. 3) *–prep. pr p.*, or *conj.* excepting, తప్ప, విడిచి, వినా, వినాయించి.

**sa'vior, sa'viour, (సేవియర్)** *n.* redeemer, a person who saves or rescues, రక్షకుడు, ఉద్ధారకుడు.

**sa'vor, (సేవర్)** 1) *n.* taste and odour, రుచి, చవి. 2) flavour, smell, సువాసన, గంధం. 3) a taste or smell, flavor, గుణం, స్వభావం. 4) a distinctive quality, noticeable trace, ప్రత్యేక గుణం. 5) a pleasing flavor, interesting quality, ఇష్టం కలిగించు వాసన, ఆసక్తి కలిగించు గుణం. 6) repute, estimation, గౌరవం. 7) *–vi.* (with *of*) have a particular taste or smell, రుచి కలిగియుండు. 8) *-vt.* like, ఇష్టపడు.

**sa'vorless, (సేవర్‌లెస్)** 1) *a.* without flavor, రుచియు వాసనయు లేని. 2) insipid, రుచిగా ఉండని.

**sa'vory, (సేవరి)** 1) *a.* pleasing in taste or smell, ఇంపైన, రుచియు, వాసనయును గల. 2) giving a relish, salty or piquant and not sweet, రుచిని కలిగించు, ఉప్పని లేక వగరైన, తియ్యనిది కాని.

**sa'vour (సేవర్)** Savor, taste or smell; flavor, రుచిలేక వాసన, సువాసన.

**saw, ★ (సా)** *p.t. of see.* 1) *–n.* a tool for cutting, made of a thin blade with sharp teeth on the edge, రంపం, క్రకచం. 2) a machine with such a tool for cutting, కోయు పరికరం గల యంత్రం. 2) a tool without teeth that wears its way, as through stone, పళ్ళు లేకుండా రాతిని కోయు పరికరం. 3) proverb, a wise saying, సామెత, లోకోక్తి. 4) *–vt.* to cut with a saw, రంపంతో కోయు. 5) to make with a saw, రంపంతో తయారుచేయు. 6) to work (something) from side to side like a saw, అటువైపు నుంచి ఇటువైపునకు రంపమువలె పనిచేయు (వస్తువు).

**saw'dust, (సా డస్ట్)** *n.* tiny particles of wood produced by sawing, రంపపుపొడి, రంపపుపొట్టు.

**sa'wer (సాయ(ర్))** sawyer. 1) *n.* somebody who saws wood for a living, కోయువాడు. 2) a horned beetle whose larvae bore into coniferous trees, కొమ్ముల బిళ్ళ పురుగు. 3) a wingless horned grasshopper whose larvae bore into trees, కొమ్ముల మిడత.

**sawn, (సాన్)** *p.p. of saw.*

**saw-pit, (సాపిట్)** *n.* a pit over which a log is sawed into planks by two men, the pit allowing room for the blade and for the bottom sawyer to work, రంపకాండ్రు రంపం క్రిందకు మీదకు ఆడుటకై క్రింద త్రవ్వుకొను పల్లం.

**saw set, (సాసెట్)** an instrument used to set the teeth of a saw, రంపపు ఆకురాయి.

**saw shark, (సాషార్క్)** any one of a family of small sharks that resemble sawfish but have their gill openings on the side of the neck, రంపపు షార్కుచేప.

**sawtimber, (సాటింబర్)** *n.* trees large enough to be cut for lumber, దుంగలుగా కోయటానికి వీలైన పెద్ద చెట్టు.

**saw'ter, (సాటె(ర్))** *n.* who saws, sawer, రంపకాడు. కోయవాడు.

**sax, (శాక్స్)** 1) *n.* a knife, a dagger, కత్తి, బాకు. 2) a tool for trimming slate roof tiles and for making nail holes in them, పెంకులలో బెజ్జాలు వేయటానికి, సరియైన పరిమాణంలో కోయటానికివాడే పరికరం.

**sax'atile, (శాక్సటైల్)** 1) *a.* rock-inhabiting, రాళ్లలో నివసించే. 2) growing on or living in rocks, రాళ్లలో పెరిగే.

**saxe blue, (శాక్స్ బ్లూ)** 1) *n* : light blue colour with a greyish tinge, లేత గోధుమ వర్ణంతో కూడిన లేత నీలంరంగు. 2) *adj* : of this colour, ఈ రంగుగల.

**saxe, (శాక్సె)** *n.* a German albuminised paper used in photographic work, ఫోటోగ్రాఫు పనులకు పనికివచ్చే ఒక కాగితం.

**'saxhorn, (శాక్‌షాన్)** *n* :a brass wind instrument of a brass band, బ్యాండుమేళంలో ఉపయోగించే ఇత్తడి బూర.

**'saxophone, (శాక్సఫోన్)** *n* : a brass musical wind instrument with a curved mouthpiece and curved end shaped like a bell, సన్నాయివలె ఉండి నోటి దగ్గర వంకర పీకతోను, రెండవవైపున వంగిఉన్న గంట ఆకారపు భాగంతోను ఉండే ఒక బ్యాండు మేళ వాద్యం.

**say, ★★★ (సే)** 1) *vt.* speak, tell, అను, పలుకు. 2) to put into words, declare, express, state, pronounce, పలుకు, ఉచ్చరించు. 3) to recite,

repeat, పాఠం మొ. అప్పగించు. 4) to take as an estimate, suppose or guess, భావించు. 5) to express an opinion, అభిప్రాయముచెప్పు. 6) they s. = It is said = జనులు అనుకొనుచున్నవారు. 7) that is to s. = అనగా. 8) *–vi.* express an opinion, to say words; talk, అభిప్రాయమిచ్చు. 9) *–n.* what a person says or has to say, చెప్పబడినది, అభిప్రాయం. 10) a turn or chance to say something, మాట్లాడుటకు అవకాశం లేక వంతు. 11) the right, power, or authority to make or help to make a decision, చేయుటకు, సహాయ పడుటకు లేక నిర్ణయించుటకు గల హక్కు, అధికారం.

**say'ing,** ★★ **(సేయింగ్)** 1) *n.* maxim, proverb, లోకోక్తి. 2) something said, statement, వాక్యం, చెప్పబడినది. 3) a proverb, సూక్తి. 4) making a statement, అభిప్రాయం. 5) a frequently offered piece of advice or information or frequently heard reflection on the way things are, సామెత.

**scab, (స్కాబ్)** 1) *n.* crust that forms over a sore or wound as it heals, కురుపుపై ఎండిన పొక్కు. 2) a skin disease in animals, especially sheep, scabies or mange, గొర్రెల, పశువుల గజ్జి. 3) any one of several fungous or bacterial diseases of plants, usually producing dark, crustlike spots, చెట్లకు వచ్చే మచ్చల జబ్బు. 4) a despicable or dislikable person, దగ్గరకు చేరనీయ రాని వ్యక్తి. 5) somebody who continues to work during a strike or who does a striker's job during a strike, సమ్మె సమయంలో పనిచేసేవాడు.

**scabbard, (స్కాబడ్)** 1) *n.* a sheath or case for the blade of a sword, dagger, or bayonet or knife, పట్టాకత్తి మొ॥ దాని ఒర, ఖడ్గకోశం. 2) *–vt.* to put a sword, dagger or bayonet into a scabbard, sheathe, ఒరలో బెట్టు.

**scab'by, (స్కాబి)** 1) *–a.* having scabs, పొక్కు కట్టిన. 2) covered with scabs, గజ్జిపట్టిన. 3) consisting of scabs, పొక్కులుగల. 4) having the skin disease scab, పొక్కులుగట్టు చర్మరోగంగల.

**sca'bies, (స్కాబీస్)** *n.* a disease of the skin caused by mites that live as parasites under the skin and cause itching; దురద, the itch, గజ్జి, దురదలు.

**scad, (స్కాడ్)** *n.* a fish that has a long body and sharp bony plates on either side of the narrow point of the tail, శరీరం చాలా పొడవుండే చేపలు.

**scads, (స్కాడ్జ్)** *n.pl.* large numbers or quantities, చాలా ఎక్కువ సంఖ్యలో, ఎక్కువ పరిమాణంలో (గలవి).

**scad'dle, (స్కాడిల్)** 1) *a.* mischievous, hurtful, హానికరమైన. 2) *–n.* hurt, హాని.

**scaf'fold, (స్కాఫల్డ్)** 1) *n.* a temporary structure for holding workmen and materials during the construction, repair, or decoration of a building, పరంజా, ఇండ్లు కట్టునప్పుడు పని వాండ్రు ఎక్కి పనిచేయుటకు పొడవుగా కర్రలతో కట్టినది; సారువ, పరువంజా. 2) a raised platform on which criminals are put to death, especially by hanging, ఉరిమాను ఉండు పరవంజా. 3) a platform, stage, or stand for exhibiting shows, seating spectators, or the like, ప్రదర్శనలకు ఏర్పాటుచేయు వేదిక. 4) any raised framework, ఎత్తుగాకట్టిన చట్రం వంటి నిర్మాణం. 5) scaffolding material, పరంజా నిర్మించే సరంజామా.

**scaf'folding, (స్కాఫల్డింగ్)** 1) *n.* a scaffold or a sys tem of scaffolds, సారువా, పరవంజా. 2) materials for scaffolds, పరంజా నిర్మించే సరంజామా.

**scald, (స్కాల్డ్)** 1) *vt.* to burn with hot liquid or steam, మసలకాగిన నీళ్ళు మొ. వానిచేత కాల్చు, కాల్చు, ఉడుకబెట్టు. 2) to pour boiling liquid over, use boiling liquid on, మరుగుతున్న నీళ్ళు మీద పోయి. 3) to heat almost to the boiling point but not quite, దాదాపు మరిగేంతవరకు వేడియగు. 4) *–n.* to be heated almost to boiling, but not quite, దాదాపు మరిగేంతవరకు వేడిచేయబడు. 5) to become burned by hot liquid or steam, వేడి ద్రవము లేక ఆవిరి వలన కాలుట.

**scald'-head', (స్కాల్డ్‌హెడ్)** *n.* any of various diseases or condition that produce a kind of burns on the head, తలపైని పుండ్లు లేచెడు మాద అను ఒక రోగం.

**scale,** ★★ **(స్కేల్)** 1) *n.* the platform of a balance, త్రాసుసిబ్బి లేక కుడుక. 2) a balance, త్రాసు. 3) layer, leaf, పొర. 4) one of the thin, flat, hard plates forming the outer covering of many fishes, snakes, and lizards, చేపలు మొ. వానిపై పొలుసు. 5) a part like this in other animals, such as one of the very small plates covering the wings of moths and butterflies or one of the plates covering the tails of certain mammals, కొన్ని రకాలైన పురుగుల శరీరంపై పెరుగు బొచ్చెవంటి గట్టిపెంకు. 6) ladder, నిచ్చెన. 7) a series of steps or degrees; scheme of graded amounts, especially from the lowest to the highest, శ్రేణి, వరుస, పరంపర, పరిమాణం, కొలత గీతలు పెట్టబడి యుండు బద్ద. 8) a thin piece of metal or other material, లోహం లేక ఇతరములతో చేయబడిన పలుచని ముక్క. 9) a mineral coating formed on the inside of something, such as a boiler or kettle, by water during heating, బాయిలర్ కెటిల్ మొదలైన కాగబెట్టే పాత్రల లోపలిపొరలపై ఏర్పడే ఖనిజపు పొర. 10) an oxide formed on metals

when heated, వేడిచేసినప్పుడు లోహాలపై ఏర్పడే ఆక్సైడు పొర. 11) one of the parts that unite to cover a bud in winter, శీతాకాలంలో మొగ్గపై ఏర్పడే కలిసిపోయే భాగం. 12) a part like those of the leaf bud, such as one of the layers of an onion bulb, మొగ్గ ఆకుపై ఏర్పడే పొర ఉల్లిపాయ గడ్డమీద ఏర్పడే భాగం. 13) an insect that has a shield like covering under which it hides and feeds; scale insect, ఒక కీటకానికి రక్షక పొరగా దాగుకొనే వీలుకల్పించే భాగం. 14) –*vt.* to go up wards in stages or steps, నిచ్చెన వేసికొని యెక్కు, లగ్గపట్టు, పైకి ప్రాకు. 15) peal, to remove scales from, పొలుసు తీయు, పొరతీయు, ఒలుచు. 16) to remove in thin layers, పొరలుగా ఊడతీయు. 17) to cover with scales, పొరలతో రక్షించుకొను. 18) to throw (a thin flat object) so that it moves edgewise, సన్నని పలుచని వస్తువును అంచుమీద తిరుగునట్లు చేయు. 19) –*vi.* to come off in scales, పొరలుగా లేక పొట్టుగా రాలిపోవు. 20) to become coated with scale, పొరలుగా ఏర్పడు.

**sca-lene',** **(స్కేలీన్)** 1) *a.* (of a triangle) having three unequal sides, విషమ భుజత్రిభుజమైన, ఐమూలగా నున్న, ఏటవాలుగా నున్న. 2) (of a cone or other solid figure) having the axis inclined to the base, (శంఖం మొదలైన ఘనవస్తువుల) అక్షం భూమికి కొంతకోణంలో ఉన్న.

**scales,** **(స్కేల్స్)** 1) *n. pl.* a balance; instrument for weighing, త్రాసు, తక్కెడ, కాటా. 2) a small constellation in the southern hemisphere between Virgo and Scorpio, తులారాశి, 3) the seventh sign of the zodiac represented by a pair of scales and lasting from approximately 23 Septmber to 22 October, తుల అను పదవరాశి.

**scall,** **(స్కాల్)** *n.* a scabby eruption, especially on the scalp, కుష్టువ్యాధి.

**scal'lion,** **(స్కాలియన్)** *n.* a kind of onion that does not form a large, distinct bulb, ఉల్లివంటి ఒక మొక్క.

**scal'lop,** **(స్కాలప్)** 1) *n.* a shellfish some what like a clam, కాకిచిప్పయను గుల్లచేప. 2) one of a series of curves on an edge of anything, ఒక వస్తువు యొక్క అంచుపై వరుసగా చారలు.

**scalp,** **(స్కాల్ప్)** 1) *n.* the skin and hair on the top and back of the head, నెత్తి చర్మం. 2) a part of this skin and hair cut off as a token of victory, జయానికి సూచనగా ఓడినవారి నెత్తిపై గల వెంట్రుకలతో కూడిన చర్మాన్ని కోసి భద్రపరచుట. 3) a small profit made by quickly buying and selling, వెంటవెంటనే జరిగే కొనుగోళ్లు అమ్మకాల వలన వచ్చిన కొద్దిపాటి లాభం. 4) –*vt.* to cut or tear the scalp from, తలపై చర్మము ఒలుచు. 5) to buy and sell to make small, quick profits, త్వరగా లాభం చేసుకోటానికి అమ్మకాలు, కొనుగోళ్లు జరుపు. 6) to trade in (as theater tickets or stocks), especially buying at face value and selling at higher prices, షేర్లు సినిమా టిక్కెటు అసలు విలువకు కొని ఎక్కువ ధరలకు అమ్ము.

**scal'pel,** **(స్కాల్పల్)** *n.* a small, straight knife used in surgery and in dissections, శస్త్రవైద్యుని కత్తి.

**scal'y,** **(స్కేలి)** 1) *a.* covered with scales, పొలుసులు గల. 2) of a like scales, పొలుసువంటి. 3) having scales like a fish, చేపవలె పొలుసులుగల. 4) suggesting scales, పొలుసుల వలె కనిపించే. 5) consisting of scales or scale, పొలుసులు ఉన్న.

**scam,** **(స్కామ్)** 1) *n.* a scheme for making money by dishonest means, అవినీతికరమైన పని. 2) –*vt.* to obtain money from somebody by dishonest means, ఇతరులను మోసగించి ధనాన్ని సంపాదించు.

**scam'ble,** **(స్కాంబల్)** *vt.* scramble, to make haste, తొందరచేయు.

**scam'mony,** **(స్కామని)** 1) *n.* a twining Asiatic plant of the morning-glory family, శకమునియా – మామూదా చెట్టు, ఇతర చెట్లమీద చుట్టుకొని ప్రాకే. 2) a gum resin obtained from its root, used as a purgative, విరేచనకారిగా ఉపయోగించే దాని వేళ్ళజిగురు.

**scammy,** **(స్కామి)** 1) *n.* rascal, పోకిరి. 2) rogue, తుంటరి. 3) blackguard, ఆకతాయి. 4) swindler, మోసగాడు.

**scam'per,** **(స్కాంప(ర్))** 1) *vi.* hasten away, to run quickly, go hastily, వేగంగా పరుగెత్తు. 2) to run away or decamp, తప్పించుకొని పారిపోవు. 3) –*n.* తొందర తొందరగా పారిపోవుట, a hasty flight, a quick run.

**scamp'ish',** **(స్కాంపిష్)** *a.* like a scamp, rascally, పోకిరియైన, తుంటరియైన.

**scan,** ★★ **(స్కాన్)** 1) *vt.* to mark off (lines of poetry) into feet, పద్యంయొక్క గణములు విభజించు. 2) scrutinize, విడివిడిగా పరీక్షించు. 3) to look at closely; examine with care, సూక్ష్మంగా పరిశోధించు. 4) to glance at, look over hastily, ఒకసారి పరికించు, ఒక తొందర చూపు చూచు. 5) to read or recite (poetry), marking off the lines into feet, పద్య పాదములను గణములుగా విభజించు పద్యమును చదువు, కంఠస్థం చేయు. 6) to expose (bits of a surface) in rapid succession to beams of electrons in order to transmit a picture by television, ఒక వస్తువు ఉపరితలమును ముక్కలు ముక్కలుగా ఒకదాని తరువాత ఒకటిని దూరదర్శినిలో

చూపునట్లుచేయు, 7) to search (an area) with radar, రాడారుతో ఒక ప్రదేశ మును పరిశీలించు. 8) to examine (a part of the body) for abnormalities by tracing or recording the distribution of an administered radioactive substance, ఒక రశ్మ్యుద్గార పదార్థంతో శరీరంలోని లోపాలను ఏరి పరీక్షించు. 9) *–vi.* to conform to rules for marking off lines of poetry into feet, పద్య పాదాలను ఛందస్సు ప్రకారం పరిశీలించు. 10) to scan verse, పద్యాన్ని గణవిభజన చేయు. 11) to scan a surface in transmitting a picture by television, ఒక వస్తువును దూరదర్శన్‌తో ప్రసారం చేయటానికి పరిశీలనకు పెట్టు. 12) *–n.* the act or fact of scanning, పరిశీలనకు పెట్టు. 13) the area of vision in television or radar, టెలివిజన్ లేక రాడార్‌లో కనిపించే భాగం. 14) a picture of the distribution of a radioactive substance in the body, శరీరంలో రశ్మ్యుద్గారక పదార్థం వలన ఏర్పడిన బొమ్మ.

**scan'dal,** ★★ **(శ్కాండల్)** 1) *n.* a shameful action, condition, సిగ్గుపోయెడు సంగతి, అవమానకరమైన 2) disgrace or shocks of public opinion, పరువుపోక. 3) repr- oach, అపవాదం. 4) slander, అపకీర్తికరమైన మాటలు. 5) damage to reputation, disgrace, పరువు నష్టము, అపకీర్తి. 6) public talk about a person that will hurt his reputation, evil gossip, slander, defamation, అప్రతిష్ఠ, ఒక వ్యక్తి పరువుపోయే జనవాక్కు. 7) discredit to religion caused by irreligious conduct or moral lapse, అవినీతికరమైన తప్పులు, మత వ్యతిరేక పనులతో మతానికి తెచ్చే అపకీర్తి.

**scan'dalize, (శ్కాండలైజ్)** *vt.* to offend or horrify by doing something thought to be wrong or improper, shock, దూషించు, అపకీర్తి కలిగించు, పరువుదీయు, defame; చెడ్డపని చేసి కోపం పుట్టించు లేక మనసు నొప్పించు.

**scan'dalous, (శ్కాండలస్)** 1) *a.* shameful, అపకీర్తికరమైన, సిగ్గు కలుగ జేసెడు. 2) disgraceful, పరువు పోగొట్టెడు, తప్పిదమైన.

**scan'ning, scan'sion, (శ్కానింగ్, శ్కాన్షన్)** *n.* the marking off of lines of poetry into feet; scanning, పద్యం యొక్క గణవిభాగం.

**scansionist, (శ్కాన్షనిస్ట్)** *n.* a person skilled in scansion, పద్యం యొక్క గణవిభజనలో నేర్పరియైన వ్యక్తి.

**scant, (శ్కాంట్)** 1) *a.* not full, కొంచెం. 2) not enough in size or quantity, తక్కువైన. 3) meager, poor, చాలని. 4) barely enough, barely full, bare, చాలీచాలని. 5) *–vt.* limit, curtail, తక్కువచేయు. 6) to make scant or small, మట్టుచేయు. 7) cut down in amount, stint, ధనములో కోత. 9) to limit the supply of, సమకూర్చుటను తగ్గించు. 10) withhold, నిలిపి వేయు.

***synonyms :*** bare, limited, sparse.
***antonyms :*** adequate, simple, sufficient.

**scant'ily, (శ్కాంటిలి)** 1) *adv.* insufficiently, inadequately, తక్కువగా. 2) sparingly, in a scanty manner, చాలకుండ.

**scant'iness, (శ్కాంటినెస్)** *n.* too small an amount; scanty quality or condition, తక్కువ, చాలని.

**scant'y, (శ్కాంటి)** 1) *a.* small, తక్కువైన. 2) insufficient, చాలని. 3) existing or present in small or insufficient quantity, స్వల్పమైన. 4) not enough, not abundant, విస్తారంకాని. 5) not ample or copious, barely enough, meager, సమృద్ధిలేని, సరిపోని. 6) deficient in extent, compass, or size, పరిమాణంలో తక్కువైన.

**scape, (స్కేప్)** *–vi.* to escape, తప్పించుకొను.

**scape'goat', (స్కేప్‌గోట్)** 1) *n.* a goat on which the sins of the people were laid by the ancient Jewish high priests on the Day of Atonement. The goat was then driven into the wilderness, బలిమేక. 2) a person or thing made to bear the blame for the mistakes or sins of others, ఇతరుల తప్పులు పాపముల నిందను తనపై వేసుకొను వ్యక్తి. 3) somebody who is made to take the blame for others, ఇతరుల తప్పు తన నెత్తిన వేసుకొనువాడు.

**scape'grace, (స్కేప్‌గ్రేస్)** *n.* a reckless, good-for-nothing person; scamp, అతిదుర్మార్గుడు, పనికి రానివాడు.

**scaph'ism, (శ్కాఫిజ్మ్)** *n.* a Persian punishment by which the victim was fastened to a hollow tree, and smeared over with honey to attract wasps, పారసీక దేశమందు పెద్ద నేరం చేసినవారికి విధించెడు దండనలలో ఒక విధమైన దండన (నేరము చేసినవాని దేహమునకు తేనె పట్టించి కందిరీగలు చేరెడు చెట్టుకు కట్టివేయుట).

**scaphosephalus, (శ్కాఫోసెఫలస్)** 1) *n.* scaphacephalic', పడవరూపంగల. 2) *a.* boatlike, noting the deformed skull, పడవ ఆకారంగల, వికారంగా ఏర్పడిన కపాలమునకు సం.

**scap'hoid, (శ్కాఫాయిడ్)** *a.* boat-like, relating to two bones one in the wrist and the other in the foot, పడవవలె ఉండెడు, మణికట్టులోను పాదమందుగల ఎముకలకు సం.

**scap'ula, (శ్కాపుల)** 1) *n.* the flat, triangular bone of either shoulder, in the upper back; scapula, రెక్క ఎముక. 2) the shoulder-blade, అంసఫలకం.

**scap'ular, (శ్కాపుల(ర్))** 1) *a.* of the shoulder or shoulder blade, భుజసంబంధమైన. 2) *–n.* a loose, sleeveless garment hanging from the shoulders, worn by members of certain

religious orders in the Roman Catholic Church, భుజముల నుండి వ్రేలాడుతూ బాగా వదులుగా ఉండి చేతులు ఉండని రోమన్ క్యాథలిక్ సన్యాసులు కొందరు ధరించే ఉడుపు. 2) a bird's feather growing in the shoulder region where the wing joins the body, పక్షియొక్క భుజ ప్రాంతంలో పెరిగే రెక్క భాగం. 3) a bandage that goes over the shoulder, భుజం మీదనుంచి పోయేటట్లు కట్టిన కట్టు.

**scar, ★ (శ్కార్(ర్))** 1) *a.* a mark left on the skin after the healing of a sore, కురుపుమచ్చ, గాయపు మచ్చ. –*vt.* మచ్చలు కలుగజేయు.

**scar'ab, (శ్కారబ్)** 1) *n.* a beetle, especially the sacred beetle of the ancient Egyptians; a broad, black dung beetle, పేడపురుగు. 2) an image of this beetle, పేడపురుగు యొక్క చిత్రం. 3) a gem cut in the form of a beetle, పేడపురుగు ఆకారంలో చెక్కిన వజ్రం.

**scarce, ★ (స్కేర్స్)** 1) *a.* uncommon, అరుదైన, అపూర్వమైన. 2) hard to get; rare, లభించని, కష్టంగా లభ్యం అయ్యే. 3)–*adv.* =Scarcely, అరుదుగా,

***synonyms :*** deficient, scanty, wanting
***antonyms :*** common, copious, plentiful

**scarce'ly, (స్కేర్స్‌లి)** 1) *adv.* hardly, barely, not quite, చాలీచాలకుండ, తక్కువగా. 2) decidedly not, తప్పకుండా కాని. 3) very probably not, దాదాపు కాకుండా ఉండే.

**scarce'ness, scar'city, (స్కేర్స్‌నెస్, స్కేర్‌సిటి)** 1) *n.* rareness, rarity, అపురూపం, అరుదు, దుర్లభత్వం. 2) deficiency, want, తక్కువ, చాలని. 3) famine, కరువు, క్షామం.

**scare, (స్కే(ర్))** 1) *vt.* frighten, alarm; to frighten, make afraid, strike with sudden fear or terror, తటాలున భయపెట్టు, బెదరించు. 2) to frighten (away), బెదిరించు, భయపెట్టు. 3) drive off, తోలివేయు. 4) S. away = బెదరించి పారదోలు. 5) –*n.* a fright, especially sudden fright, భయం. 6) a frightened condition, భయావహస్థితి.

**scare'crow', (స్కేర్‌క్రో)** 1) *n.* a figure dressed in old clothes, set in a field to frighten birds away from crops, దిష్టిబొమ్మ, కాకులు మొ॥వి భయపడి పొలమునకు రాకుండునట్లు పెట్టు వెరబొమ్మ. 2) a cause of false alarm, వట్టి లేక అకారణ భయమును కలిగించునది. 3) a person, usually skinny, dressed in ragged clothes, చినిగిపోయిన దుస్తులు ధరించిన బక్కపలచని వ్యక్తి. 4) anything that fools people into being frightened, ప్రజలను హేళనగా భయపెట్టేది. 5) bugbear, కారణం లేని భయం. 6) bugaboo, భయం కలిగించునది.


scare-

**scarf, ★ (స్కాఫ్)** 1) *n.* a long, broad strip of silk, lace, or other material, worn about the neck, shoulders, head, or waist, ఉత్తరీయం, అంగవస్త్రం, భుజాలపై వేసుకొను రుమాలు, శాలువ. 2) a long strip of linen, etc., used as a cover for a bureau, table, piano, etc., కొన్నింటిపైన కప్పే పొడవైన వస్త్రపుపట్టీ. 3) a necktie with hanging ends, వ్రేలాడుతూ ఉండే చివరలు గల మెడపట్టీ. 4) a sash worn across the chest to indicate member- ship in some ceremonial order, కొన్ని సంప్రదాయ విధానాలలో వక్షస్థలంపై అడ్డంగా వేసుకొనేపట్టీ. 5) –*vt.* to clothe, cover, or wrap with, or as if with, a scarf, రుమాలువలె పైని కప్పు. 6) to wrap about or around a person in the manner of a scarf, ఉత్తరీయంవలె ఒకని భుజముల చుట్టూ కప్పు. 7) to deck with flags, జండాలతో అలంకరించు.

**scarf'skin', (స్కాఫ్‌స్కిన్)** *n.* the outer layer of skin; epidermis, చర్మపు పై పొర.

**scar'ify, (శ్కారిఫై)** 1) *vt.* to make scratches or cuts in the surface of (as the skin), గంట్లు పెట్టి ఒక విధంగా నెత్తురు తీయు. 2) to cover with scratches, గంట్లతోనింపు. 3) to criticize severely, గాఢంగా విమర్శించు. 4) hurt the feelings of, wound, harrow, భావాలను గాయపరచు. 5) to loosen (soil) without turning it over, తిరగవేయకుండా నేలను వదలుగాచేయు, 6) to slit the coats of (seeds) to hasten sprouting, విత్తనాలు తొందరగా మొలకెత్తటానికి పై పొట్టును తీసివేయు. 7) to make cuts in the bark of (a tree) as a treatment or to tap the sap, (చెట్టుయొక్క) పాలు తీయటానికి బెరడులో గాట్లుపెట్టు.

**scar'let, ★ (స్కార్లెట్)** 1) *n.*a very bright red, much lighter than crimson, సింధూరవర్ణం. 2) cloth or clothing having this color, సింధూరవర్ణపు వస్త్రం, కాషాయ వస్త్రం. –*a.* సింధూరవర్ణంగల.

**scath, (శ్కాథ్)** 1) *vt.* skath. to make loss of, చెరుపుచేయు. 2) to damage, హానిచేయు. 3) to injure or destroy, నాశనంచేయు.

**scathe (స్కేద్)** = skathe. 1) –*vt.* to subject somebody to severe criticism, పరుషంగా విమర్శించు. 2) to damage something by blasting or scorching it, పేల్చివేయటంతో నష్టం కలుగజేయు. 3) –*n.* injury or harm, హాని, చెరుపు.

**scathful, (స్కేద్‌ఫుల్)** 1) *a.* injurious, హానికరమైన. 2) harmful, వినాశకరమైన.

**scath'less, (స్కేద్‌లెస్)** 1) *a.* not injured, హాని కలుగకుండనున్న. 2) unharmed, చెరుపు పొందకుండ ఉన్న.

**scatol'ogy, (శ్కాటాలజి)** 1) *n.* the scientific study or knowledge of fossil excrementor coprolites, శిలాజముల, మూత్ర పురీషాదులకు సం. విద్య. 2) the scientific study of excrement especially for diagnostic purposes, మూత్ర పురీషాదుల పరీక్షద్వారా రోగ నిర్ణయ విద్య.

**scat'ter,** ★★ **(స్కాట(ర్))** 1) *vt.* strew, sprinkle around, చల్లు, వెదజల్లు. 2) disperse; భంగముచేయు, disappoint, పారదోలు. 3) to throw here and there, sprinkle,ఇటుఅటు వెదజల్లు. 4) to distribute here and there, ఇటూఅటూ పంచిపెట్టు. 5) to separate and drive off in different directions, విడదీసి అన్నివైపులకు పంపు. 6) (physics) to throw back or deflect (as rays of light or radioactive particles) in all directions, వెనుకకు వెదజల్లుటచే అన్ని దిక్కులలోనికి పరావర్తనమగు, మార్గమును మార్చు 7) –*vi.* be dispersed, చెదరి పోవు.

***synonyms :*** break up, disband, propagate.
***antonyms :*** collect, concentrate, gather.

**scav'enge, (స్కావిన్జ్)** 1) *vi.* remove filth, ఊడ్చు. 2) to pick over (discarded objects) for things to use or sell, పాతవస్తువులు, పారవేసిన వస్తువులు అమ్ముటకు సేకరించు. 3) to remove dirt and rubbish from (a street, surface of a river, etc), చెత్త చెదారములను తొలగించు.4) to expel burned gases from (the cylinder of an internal-combustion engine), మండించిన వాయువులను అంతర్దహన యంత్రము నుండి తొలగించు. 5) to clean (molten metal) by chemically removing its impurities, కరిగిఉన్న లోహమును రసాయనికంగా మలినములు తొలగించి శుభ్రపరచు.

**scav'enger, (స్కావింజ(ర్))** 1) *n.* a person who cleans streets or other public areas of dirt and filth, వీధులను, దొడ్లను ఊడ్చువాడు, పాకీవాడు. 2) an animal that feeds on decaying matter. vultures, jackals, and some snails and beetles are scavengers, కుళ్ళిపోతున్న పదార్థాలను తిని బ్రతికే జంతువు. 3) a person who searches through discarded objects for something of value, విలువైన వస్తువుల కొరకు పారవేసిన వస్తువులను వెదకు వ్యక్తి.

**scene,** ★★★ **(సీన్)** 1) *n.* stage, నాటకశాల, రంగం. 2) decorations and fitting of a stage, నాటకశాల యొక్క తెర లేక యవనిక మొ॥ అలంకారములు, రంగసజ్జ. 3) an act, నాటకాంకములోనొక భాగము, రంగం. 4) landscape, అందంగా కనపడు ప్రదేశం. 5) spectacle, దృష్టము, చూడబడినది. 5) the time, place, and circumstances of a play or story, ఒక కార్యం జరిగిన స్థలం, నలుగురి యెదుట చర్చ లేక చావిడి. 6) the place where anything is carried on or takes place, ఏదైనా జరిగిన లేక జరుపబడిన స్థలం. 7) the painted screens or hangings used on the stage to represent places, రంగస్థలముపై వివిధ స్థలమును చూపుటకు ఉపయోగించు చిత్రములు గల తెరలు. 8) a part of an act of a play, నాటకంలోని అంకమున గల ఒక భాగం, దృశ్యం. 9) a particular incident of a play or story, నాటకం లేక కథలోని ఒక ప్రత్యేక సందర్భం. 10) an action, incident, or situation occurring in reality or represented in literature or art, ఒక సంఘటన, వృత్తాంతము, నిజ జీవితంలో లేక సాహిత్యంలో జరిగిన స్థలం. 11) a view, picture, ఒక చిత్రం, దృశ్యం. 12) a show of str- ong feeling in front of others, exhibition, display, బలమైన భావాలను పదుగురి ముందు ప్రదర్శించటం, ప్రదర్శన. 13) any place or area of activity, ఒక కార్యక్రమం జరిగిన ఏ స్థలం లేక ప్రాంతమైనా.

**scen'ery,** ★ **(సీనరి)** 1) *n.* the general aspect of a place, view, the general appearance of a place, కనబడుచున్న ప్రదేశం. 2) natural features of a landscape, భూప్రాంతము యొక్క సహజ రూపురేఖలు. 3) the painted hangings or screens used in a theater to represent places, స్థలాల నిర్దేశం కోసం రంగస్థలం మీద చిత్రీకరింపబడిన తెరలు,చిత్రాలు.

**scen'ic, scen'ical, (సీనిక్, సీనికల్)** 1) *a.* pert. to the stage, రంగ సం., నాటక సం. 2) pert. landscape, దృగ్గోచర ప్రదేశ సం.

**scent,** ★ **(సెంట్)** 1) *n.* a distinctive odour especially a pleasant one, వాసన, సుగంధం. 2) the sense of smell, వాసనశక్తి, ముక్కు. 3) perfume, వాసన ద్రవ్యం. 4) a smell left behind by a person or animal and is used espicially for tracking, a keen power of tracing by the sense of smell, ఒక జంతువు పోవుదారిని కలిగెడు వాసన, వాసనవల్ల జాడపట్టుట, పసి. 5)–*vt.* fill with odour; to perceive something or somebody by smelling, వాసన చేత జాడ తెలిసికొను, పసిగట్టు, పరిమళము కలుగజేయు. 6) to sense that something is likely to happen, కొద్దికాలంలో జరుగబోవునది తెలుసుకొను. 7) to fill something with a distinctive odour, especially a pleasant one, సువాసనతో నింపు.

**scep'ter, scep'tre, (సెప్ట(ర్))** 1) *n.* the badge of sovereignty, the ceremonial staff, rod or wand used as an emblem of a monarch's authority, రాజదండం. 2) kingly office or power, రాజాధికారం. 3) –*vt.* to endow somebody with royal power or authority, రాజాధికారమిచ్చు.

**scep'tic, (సెప్టిక్)** 1) *n.* one who doubts, సందేహించువాడు. 2) a member or adherent of an ancient Greek school of philosophy that maintained that real knowledge of things is impossible, ఈశ్వరుడు ఉన్నాడని నిశ్చయములేనివాడు. 3) an attitude marked by a tendency to doubt what others accept to be true, సందేహించు స్వభావం. 4) –*a.* incredulous, సందేహించెడు.

**scep'tical,** ★ **(సెప్టికల్)** *a.* sceptic, having a doubt what others accept to be true, సందేహించెడి.

**scep'ticism,** (సెప్టిసిజమ్) 1) *n.* incredulity, సందేహము, సంశయం. 2) sceptical attitude, doubt, unbelief, ఈశ్వరుని నమ్మకము లేనివాడు. 3) doubt or disbelief with regard to religion, మతముపై అపనమ్మకము లేక అనుమానం. 4) the philosophical doctrine that nothing can be proved absolutely, and thus real knowledge of any kind is impossible, విజ్ఞానమంతయు నమ్మదగినదేకాదు అనుతత్వ సిద్ధాంతమున సంబంధించిన సూత్రం.

**sched'ule,** ★★ (షెడ్యూల్) 1) *n.* list, inventory; a written or printed statement of details, list, పట్టీ, జాబితా. 2) the time fixed as for the doing of something or arrival at a place, ఒక కార్యక్రమ నిర్వహణకు నిర్ణయించిన కొలసూచి. 3) a blank form on which to fill out particulars under several headings, అనేక వివరములు నింపవలసిన ఖాళీలతో కూడిన శీర్షికా పత్రం. 4)an official statement arranged under prescribed headings, such as assets and liabilities, particulars liable to income tax, or the like, ప్రత్యేక శీర్షికలతో అనేక వివరములు ఇవ్వబడిన అధికార సూచిక. 5) an appendix to a legislative act or a legal document containing a statement of details not included in the body of the main document, శాసనసభా చట్టము లేక న్యాయ సంబంధ పత్రమునందు ప్రధాన భాగమున ఇవ్వబడక ప్రత్యేక సూచిగా పొందుపరచబడిన అనేక వివరములు గల పత్రం. 6) –*vt.* to make a schedule of, enter in a schedule, పట్టీగా వ్రాయు, లేక పట్టీలో చేర్చు. 7) to plan or arrange (something) for a definite time or date, ప్రత్యేక సమయం, తేదీలకు ఏర్పాటు చేయవలసిన విషయములు తెలుపు ప్రణాళిక.

**schelm,** (షెల్మ్) *n.* a rascal, దుష్టుడు, పోకిరి.

**sche'ma,** (స్కీమ) 1) *n.* a diagram or plan showing the basic out lines of something, ఒక విషయమును గ్రహించుటకు సహాయంగా ఉండెడు వస్తు రూపము, సంక్షిప్త నిరూపణం, ఉపాయం, యుక్తి, కల్పన. 2) an organizational or conceptual pattern in the mind, a diagram, plan, or scheme, చిత్రం, ప్రణాళిక లేక విధానం మానసిక ఆకృతి నమూనా. 3)–*n.* an arrangement, as by diagrams or outlines, అనుసంధానవాదం. 4) a schematic presentation, మానసిక ఆకృతి నమూనా. 5) an arrangement; structure, ఒక ఏర్పాటు, విధాన రూపం.

**scheme,** ★★★ (స్కీమ్) 1) *n.* a program of action, plan, design, ఉపాయం, యోచన, ఎత్తుగడ యుక్తి. 2) plot, కుట్ర. 3) a self-seeking or underhanded project, plot, రహస్యమైన స్వలాభ ప్రణాళిక. 4) a system of connected things, parts, or thoughts, పరస్పర సంబంధంగల వస్తువులు భాగాలు లేక భావనల సమన్వయ విధానం. 5) a diagram, outline, table, చిత్రం, బాహ్యాకృతి చిత్ర పట్టిక. 6) a visionary plan, foolish project, స్వప్న ప్రణాళిక, మూర్ఖమైన ప్రణాళిక. 7) –*vt.* contrive, design, ఉపాయంచేయు, పన్ను. 8) plot, to devise (a plan or scheme), plan, plot, కుట్రచేయు.

**schem'ing,** (స్కీమింగ్) *p.a.* intriguing, designing, making tricky schemes, crafty, ఎల్లప్పుడు చెడ్డ ఆలోచనలు చేయుచుండెడు.

**schero'ma,** (స్కెరోమ) *n.* inflammation of the eye without discharge, పుసికట్టని కంటిరోగం.

**sche'sis,** (స్కెసిస్) *n.* habitude, నివాసం.

**schism,** (సిజ్మ్) 1) *n.* breach of unity, విభేదం, అంతఃకలహం. 2) division in a religion or church, మతభేదం. 3) the division of a group into mutually antagonistic factions, పరస్పర విరోధ వర్గాలుగా ఉన్న భాగాలు. 4) a division into hostile groups, విరోధి వర్గాలుగా విభజన. 5) a discord or breach between persons or things, వ్యక్తులు లేక వస్తువుల తృణీకరణ విభాగం. 6) the division, either of the whole Church or of some portion of it, into separate and hostile organizations, because of some difference of opinion about religion, మతాన్ని గురించిన పరస్పర భేదాభిప్రాయాల వలన మొత్తం చర్చి లేక కొన్ని భాగాల విభజన. 7) the offenee of causing or trying to cause such a schism, వైరి వర్గాలుగా విడిపోవుట ఈ విధంగా చేయటానికి కారణమైన నేరం. 8) a sect or group formed by a schism within a church, చర్చిలో విభేదాల వలన ఈవిధంగా ఏర్పడిన ఒక వర్గం.

**schis–mati'c,** (సిజ్మ్యాటిక్) 1) *a.* causing or likely to cause schism, అంతఃకలహ సం. అంతశ్ఛిద్ర కారణమైన. 2) inclined toward, or guilty of, schism, విభేదం వైపు మొగ్గిన. 3) of, having to do with, or of the nature of a schism, విభేదానికి చెందిన లేక దాని స్వభావానికి చెందిన. 4) –*n.* a person who tries to cause a schism or takes part in a schism, అభిప్రాయభేదంచేత మతం నుండి వేరగువాడు.

**schis-mat'ical,** (సిజ్మ్యాటికల్) *a.* Schismatic, relating to, involved in or causing schism, విభేదానికి కారణమైన, సంబంధించిన.

**schist,** (సిస్ట్) *n.* a kind of crystalline metamorphic rock that splits easily into layers, పలకలు పలకలుగా చీలు అభ్రకంవంటి రాయి.

**schmelze,** (ష్మెల్జ్) *n.* glass used in decorative work, చిత్రములతో అలంకరించుటకు ఉపయోగించెడు అద్దం.

**schol'ar,** ★★ (స్కాల(ర్)) 1) *n.* a pupil at school; student; learner, disciple, విద్యార్థి. 2) a learned person, person having much knowledge,

పండితుడు, విద్వాంసుడు. 3) a student who is given a scholarship, వేతనమియ్యబడు విద్యార్థి. 4) a person who is able to read and write (usually in illiterate use), చదువుట, వ్రాయుట తెలిసిన వ్యక్తి. 5) Schol'arly –*a.* of a scholar, like that of a scholar, పాండిత్యమును తెలిపెడు, పండితుడైన. 6) fit for a scholar, పండితునికి తగిన. 7) having much knowledge, గొప్ప విజ్ఞానంగల వ్యక్తి, చదివినవాడు. 8) learned, erudite, పండితుడు.

**schol'arship,** ★ **(స్కాలర్‌షిప్)** 1) *n.* the possession of knowledge gained by study, పాండిత్యం. 2) quality of learning and knowledge, విద్య. 3) learning, చదువు. 4) money or other aid given to help a student continue his studies, విద్యార్థికి ఇచ్చు ఉపకార వేతనం. 5) a fund to provide this money, విద్యార్థి వేతన నిధి. 6) the collective attainments of scholars; sphere of learning, పాండిత్యం. 7) the position or status of a student thus aided, సహాయం పొందిన విద్యార్థి యొక్క స్థితి.

**scho-lastic, scho-lastical, (స్కొల్యాస్టిక్, స్కొల్యాస్టికల్)** 1) *a.* pert. to school, పాఠశాల సం. 2) pert. to knowledge, పాండిత్య సం. 3) of schools, scholars, or education; academic, పాఠశాల, విద్యార్థులు లేక విద్యకు చెందిన, విద్యా సంబంధ. 4) of or like scholasticism, పాఠశాల సంబంధమైన. 5) pedantic or formal, సాధారణ.

**scho'larch, (స్కొలార్క్)** *n.* the head of a school, especially of a school of philosophy in ancient Athens, సిద్ధాంతపాఠశాలాధ్యక్షుడు.

**scho'lion, scholium, (స్కొలియన్, స్కొలియం)** *n.* note added to a mathematical proposition often in *pl. (pl.* scholia), టిప్పణి; గణిత సిద్ధాంత ములతో చేర్చిన జ్ఞాపిక.

**scho'liast, (స్కొలియస్ట్)** 1) *n.* commentator, annotator, a commentator upon the ancient classics, వ్యాఖ్యాత, భాష్యకారుడు. 2) a medieval scholar who wrote commentaries on ancient Greek and Latin, ప్రాచీన గ్రీకు, లాటిన్ గ్రంథాలకు భాష్యాలు వ్రాసిన మధ్యయుగ పండితుడు. Scho'lium, *n.* an annotation, వ్యాఖ్యానం, భాష్యం, టీక.

**school,** ★★★ **(స్కూల్)** 1) *n.* a place for teaching and learning, an institution for instruction, పాఠశాల, బడి, పల్లె కూటం. 2) a body of pupils, శిష్యబృందం. 3) learning in school, education received at school, instruction, విద్యాభ్యాసం. 4) regular meetings of teachers and pupiils for teaching and learning, అధ్యయనం, అధ్యాపన ములకు తరచుగా జరుగు ఉపాధ్యాయ సమావేశములు. 5) the time or period of such meetings, ఇట్టి సమావేశముల సమయం, కాలం. 6) pupils who are taught and their teachers, నేర్చుకొను విద్యార్థులు, నేర్పెడి ఉపాధ్యాయులు. 7) any place, situation, or experience, as a source of instruction or training, శిక్షణ, అధ్యాపనం జరుగు సందర్భం, స్థలం లేక కార్యక్రమం. 8) a place of training or discipline, శిక్షణా స్థలం. 9) a group of people holding the same beliefs or opinions, ఒకే అభిప్రాయములు, నమ్మక ములు గలవారి సమూహం. 10) a group of people taught by the same person or united by a general similarity of principles and methods, ఒక వ్యక్తిచేత నేర్పించబడ్డ అనేకుల వర్గం లేక సామాన్య విశ్వాసముల, సూత్రముల ఆచరణ గలవారు. 11) a particular department or group in a university, specializing in a particular branch of learning, ఒక ప్రత్యేక విద్యాశాఖను అధ్యయనం చేయు విశ్వవిద్యాలయంలోని ప్రత్యేక విభాగం. 12) a room, rooms, building, or group of buildings in a university, set apart for the use of one department, గదులు, భవనములు, భవన సముదాయములు,ఒక విశ్వవిద్యాలయములో ప్రత్యేకంగా ఒక శాఖవారి కొరకు నిర్దేశించబడినవి. 13) special drill regulations or drill applying as to the individual, squad, or other unit, ప్రత్యేక శిక్షణ పొందు శాఖ. 14) the performance of a drill in accordance with such regulations,ఇట్టి నియమాల శిక్షణ పొందు వారి అధ్యయనం. 15) a place where lectures were given in Logic, Meta-Physics, and Theology, తర్కం, ఆధ్యాత్మిక, దైవశాస్త్ర ఉపన్యాసములు ఇచ్చు చోటు. 16) a large group of the same kind of fish or water animals swimming together, ఎక్కువ సంఖ్యలో ఒకచోట ఉండు చేపలు, జల జంతువులు. 17) –*vt.* educate in a school, teach, పాఠశాలలో చదువునేర్పు. 18)chide and admonish; to teach, బుద్ధిచెప్పు, కోపించు, గద్దించు. 19) to train, discipline, శిక్షణ నిచ్చు. 20) to instruct (a person) how to act, నటనను బోధించు.

**school age, (స్కూలేజ్)** 1) the age at which a child begins to go to school, పాఠశాల ప్రవేశ వయస్సు. 2) the years during which going to school is compulsory or customary, పాఠశాలలో చేరి నేర్చుకొనవలసిన అనివార్య వయోపరిమితి.

**schoolbag, (స్కూల్‌బ్యాగ్)** *n.* briefcase, knapsack, or other bag used to carry books and papers to and from school, పుస్తకములు, కాగితములు ఉంచుకొని పాఠశాలకు తీసుకొని వెళ్ళు పెట్టె, సంచి లేక ఇతరం.

**school board, (స్కూల్‌బోర్డ్)** a local board or committee managing the public schools, ప్రజాపాఠశాలలను నిర్వహించు స్థానిక సంస్థ లేక సంఘం.

**schoolbook, (స్కూల్‌బుక్)** 1) *n.* a book for study in schools, పాఠ్యపుస్తకం. 2) –*a.*characteristic of school books,పాఠ్యపుస్తక లక్షణాలుగల. 3)over-simplified, అతిగా సంక్షిప్తపరచిన.

**school-boy', (స్కూల్‌బోయ్)** *n.* a boy attending school, బడిపిల్లవాడు.

**school'fel'low, (స్కూల్‌ఫెలో)** *n.* a companion at school, కూడా చదువుకొనినవాడు, సహాధ్యాయి.

**school'girl', (స్కూల్‌గర్ల్)** *n.* a girl attending school, బడిలో చదువుకొను బాలిక.

**school'house', (స్కూల్‌హౌస్)** *n.* a building used as a school, బడి, సమావేశపు ఇల్లు.

**school'ing, (స్కూలింగ్)** 1) *n.* instruction in school; education received at school, tuition, చదువు చెప్పుట, శిక్షణ. 2) reproof, చీవాట్లు. 3) the periodical payment made to a teacher for his profession, ఉపాధ్యాయునకిచ్చు జీతం. 4) training, శిక్షణ. 5) the cost of instruction, బోధన వ్యయం. 6) a reprimand, గద్దింపు.

**school'mas'ter, (స్కూల్‌మాస్టర్)** 1) *n.* a teacher of a school, ఉపాధ్యాయుడు. 2) a man who teaches in a school, or its principal, పాఠశాలలో బోధించు అధ్యాపకుడు లేక ఆచార్యుడు. 3) any person or thing that teaches or disciplines, బోధన చేయు వ్యక్తి.

**school'mate', (స్కూల్‌మేట్)** *n.* a companion at school, తాను చదివెడి బడిలోనే చదువుచున్నవాడు.

**school'mis'tress, (స్కూల్‌మిస్ట్రెస్)** 1) *n.* a female teacher, ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయిని. 2) a woman who teaches in a school, or its principal, పాఠశాలలో బోధనచేయు స్త్రీ లేక ఉపాధ్యాయులపై పెద్ద.

**schoon'er, (స్కూన(ర్))** 1) *n.* a ship with two or more masts and fore-and-aft sails, చిన్న రెండు స్తంభములఓడ. 2) a large glass for beer, బీరు పోయుటకు వాడు పెద్ద లోటా. 3) a customary measure of beer, సంప్రదాయికంగా బీరు కొలతకు వాడు ప్రమాణం.

**schorl, (షార్ల్)** *n.* a black opaque form of the mineral tourmaline, often occurring in needle shaped radiating crystals, ఋణ, ధన విద్యుత్తులను ప్రతిఫలింప జేయుచు, వివిధ వర్ణ కిరణములను వక్రీకరింపజేయు శక్తిగల తోరమిల్లి అను నల్లని మణి విశేషం.

**sciag'raphy, (సైయాగ్రఫి)** *n.* the art of casting and delineating shadows as they fall in nature, వస్తువులనీడలు సహజంగా పడునట్లు కనబరచు నేర్పు, కళ. 2) the vertical section of a building to show its inner strucutre, గృహ నిర్మాణం ఎట్లున్నదో పటంలో చూపుటకు నిలువుగా చేసిన గృహ విభాగం.

**sciam'etry, (సైయామెట్రి)** *n.* the doctrine of eclipses, సూర్యచంద్ర గ్రహణములకు సంబంధించిన సిద్ధాంతం.

**sci-at'ic, (సైయాటిక్)** 1) *a.* pert. to the hip, కటి ప్రదేశ సం. 2) of or in the region of the hip, కటి ప్రదేశం యొక్క. 3) affecting the sciatic nerve, కటి ప్రదేశ నరమును ప్రభావితమొనర్చు.

**sci-at-ica, (సైయాటికా)** 1) *n.* pain in a sciatic nerve and its branches, felt in the hip, thigh, and leg, తుంటిలో నొప్పి. 2) neuralgia of the hip, తుంటికి సంబంధించిన నరముల రోగం.

**science, ★★★ (సైన్స్)** 1) *n.* knowledge based on observed facts and tested truths arranged in an orderly system, శాస్త్రం, విద్య. 2) a branch of such knowledge. biology, chemistry, physics, and astronomy are natural sciences. economics and sociology are Social sciences. agriculture and engineering are applied sciences, సామాన్య విజ్ఞానం. 3) a branch of such knowledge dealing with the phenomena of the universe and their laws, a physical or natural science, భౌతిక, ప్రకృతి శాస్త్రం. 4) skill based on training and practice, technique, శాస్త్రీయత. 5) a particular branch of knowledge or study, especially as distinguished from art, ఒక ప్రత్యేక విషయంపైన గల విజ్ఞానం లేక అధ్యయనం. 6) the search for truth, సత్యాన్వేషణ.

**sci'en'tif'ic, sci'en'tif'ical, ★★★ (సైన్టిఫిక్, సైన్టిఫికల్)** 1) *a.* based on, regulated by, or done according to the facts and laws of science, systematic, logical, reasonable, శాస్త్ర సం., శాస్త్రోక్తమైన సహేతుకమైన, యుక్తి సిద్ధమైన. 2) using the facts and laws of science, శాస్త్రజ్ఞుడైన, సత్యములు, శాస్త్ర సూత్రములపై ఆధారపడిన. 3) of or having to do with science, used in science, శాస్త్రజ్ఞానమునకు సంబంధించిన, శాస్త్రమునందు ఉపయోగించెడి. 4) trained in skill or technique, నైపుణ్యములు, విధానములలో శిక్షణ పొందిన.

**sci'entist, ★★★ (సైన్టిస్ట్)** 1) *n.* a person who has expert knowledge of some branch of science, శాస్త్రకోవిదుడు. 2) one learned in science, శాస్త్రమును అధ్యయనం చేసినవాడు.

**scim'iter, scim-itre, (సిమిటర్)** *n.* a short, curved sword, మిక్కిలి వెనుకకు వంగిన కొనగల పట్టా కత్తి.

**scin'tillant, (సిన్టిలాంట్)** 1) *a.* emitting sparks, అగ్ని కణములు రాల్చుచున్న. 2) sparkling, తళతళమనెడు.

**scin'tillate, (సిన్టిలేట్)** 1) *vi.* emit fire neous particles, to sparkle; flash; twinkle, అగ్ని కణములు రాల్చు.

**scin-til-lation, (సిన్టిలేషన్)** 1) *n.* sparkling, తళతళమను ప్రకాశం. 2) emitting sparks, మిణుగురులు రాల్చుట. 3) – *vt.* to flash with, shower like sparks, తళతళమని ప్రకాశించు, మిణుగురులను రాల్చు.

**sci'olism, (సయాలిజమ్)** 1) *n.* displays sham learning designed to deceive or impress, అల్పజ్ఞానం, తెలిసీ తెలియని, అల్పజ్ఞతవలన గర్వం. 2) superficial knowledge, పైపై జ్ఞానము.

**sci'olist, (సయాలిస్ట్)** *n.* a person who pretends to have more knowledge than he really has, to deceive or impress on other people, అల్పజ్ఞానగర్వి, అల్పజ్ఞానము గల వాడు, తెలిసీ తెలియనివాడు, జ్ఞాని వలె నటించువాడు.

**sciol'to, (సయాల్‌టో)** *a.(musical term)* free, unrestrained, (సంగీతశాస్త్ర పరిభాష) స్వేచ్ఛగల, ఆటంకంలేని.

**sci'oma'achy, (సయామాకి)** *n.* a fighting with a shadow, a futile combat, నీడతో పోట్లాట, వ్యర్థమైన పోరాటం.

**sci'omancy, (సయామన్సి)** *n.*divination by means of the shades of the dead, పితృదేవతల ఛాయను బట్టి భవిష్యత్తును చెప్పుట.

**sci'on, (సయన్)** 1) *n.* a bud or branch cut for grafting or planting, cutting, slip, a shoot or sprout of a plant, చిగురు. 2) a cutting, అంటుకట్టుటకు కోసిన చిన్న కొమ్మ. 3) a child or descendant of a family especially a rich, famous or important family, వంశజుడు. 4) a descendant, heir, వంశమందు పుట్టినవాడు, వారసుడు.

**sciophyte, (సయాఫైట్)** *n.* a plant that prefers shady conditions, నీడలో పెరిగే మొక్క.

**scissile, (సిసిల్)** *adj.* capable of being easily and smoothly cut, separated or divided, తేలికగా, మెత్తగా విడదీయుట, కత్తిరించుటకు వీలైన.

**scis-sion, (సిషన్)** *n.* the act or process of cutting, dividing, or splitting; division; separation, కోయుట, కోత, కత్తిరింపు.

**scis'sor, (సిజ(ర్))** 1) *vt.* to cut with scissors, కత్తిరించు, కత్తెరతో కత్తిరించు. 2) to move (the legs) in vaulting, swimming, or other sports, like the movements of scissor blades, ఈదుట, దూకుట లేక ఇతర క్రీడలలో కత్తెర వాదరలవలె కాళ్ళను కదిలించుట.

**scis'sors, (సిజర్జ్)** 1) *n. pl.* a tool or instrument for cutting that has two sharp blades with handles, so fastened that their edges slide against each other, కత్తెర. 2) a wrestling hold with the legs clasped around an opponent, ప్రత్యర్థి శరీరం చుట్టురెండుకాళ్ళు పెనవేసి బిగించు, కుస్తీపట్టు, కత్తెరపట్టు.

**scis'sure, (సిస్యూ(ర్))** 1) *n.* a longitudinal opening cut in a body, కోత, బీట. 2) a division or schism; split, విభాగము లేక చీలిక. 3) (Anatomy) a natural opening in an organ or part, శరీర అంగము లేక అవయవంలోని సహజ రంధ్రం.

**scle'ra, (స్క్లెరా)** *n.* the tough, white outer membrane which covers the eyeball, except for the part covered by the cornea, sclera; sclerotic, కంటిగ్రుడ్డుపై ఉండు తెల్లని పొర.

**sclerosis, (స్క్లెరోసిస్)** 1) *n.* a hardening of a tissue or part of the body by an increase of connective tissue or the deposition of salts at the expense of more active tissue, నాడీరోగవిశేషం, శిరాకాఠిన్యం. 2) a hardening of a tissue or cell wall of a plant by thickening or the formation of wood, వృక్షములలో కొయ్య ఏర్పడుటచే వృక్ష కణం యొక్క గోడగట్టిపడుట.

**scle-rot'ic, (స్క్లెరోటిక్)** 1) *a.* hard, firm, గట్టి, దృఢమైన. 2) –*n.* the white of the eye, దృఢమైన, తెల్లని కంటి పైపొర.

**scobs, (స్కాబ్స్)** *n.* sawdust, రంపపుపొట్టు.

**scoff, (స్కాఫ్)** 1) *vi. & vt.* to express decision or scorn about somebody or something, తిరస్కరించు. 2) mock, అపహసించు. 3) to make fun to show one does not believe something, దూషించు, వెక్కిరించు. 4) to jeer at, deride, sneer, mock, ఏడిపించు, వెక్కిరించు. 5) to eat food quickly and hungrily or greadily, ఆబగా ఆహారాన్ని నోటిలో క్రుక్కుకొను, అత్యాశతోతిను. 6) –*n.* ridicule, derision, తిరస్కారం, దూషణ, వెక్కి రించుట. 7) mocking words or acts, వెక్కిరించే మాటలు, పనులు. 8) food. ఆహారం. 9) something ridiculed or mocked, ఎగతాళి చేయబడినది, వెక్కిరించబడినది.

**scoff'er, (స్కాఫర్)** *n.* somebody who expresses decision or scorn about somebody or something, తిరస్కరించువాడు, దూషకుడు, వెక్కి రించువాడు.

**scoff'ery, (స్కాఫరి)** 1) *n.* scoffing, తిరస్కారం. 2) ridicule, ఎగతాళి. 3) mockery, దూషణ.

**scoff'ingly, (స్కాఫింగ్‌లి)** *adv.* in a mocking manner, తిరస్కారంతో, derisively, ఎగతాళిగా.

**scold, (స్కోల్డ్)** 1) *vi.* (with at) *& vt.* chide, to find fault with; blame with angry words, గద్దించు, చీవాట్లు పెట్టు, తిట్టు, కోపగించి అదలించు, కసరు. 2) to find fault, talk angrily, తప్పులు పట్టు, కోపంతో గద్దించు. 3) to quarrel noisily, brawl, పెద్దగా అరిచి పోట్లాడు. 4) –*n.* a person who scolds, especially a noisy, scolding woman, గద్దింపు, చీవాట్లు, తిట్టిపోత, తిట్టిపోయు వ్యక్తి.

**scolio'sis, (స్కోలియాసిస్)** *n.* the lateral curvature of the spinal column, వెన్నెముక యొక్క ప్రక్క వంపు.

**scol'lop, (స్కాలాప్)** 1) *n.* a shellfish somewhat like a clam, అంచున పండ్లవలె ఉండు ఒక గుల్ల చేప. 2) one of the two rounded, fanlike, ribbed parts of the shell, గుల్లచేప యొక్క పెంకు భాగములు. 3) a small dish or scallop shell, in which fish or other food is baked and served, చేపలు లేక ఆహారము ఉంచు చిన్న పాత్ర లేక పెంకు. 4) one of a series of curves on an edge of anything, ఒక వస్తువు యొక్క అంచుపై ఉండు గీతల శ్రేణి.

**scolo-pen'dra,** (స్కొలాపెండ్రా) *n.* any one of a group of chilopods including many large and poisonous centipedes, జెర్రిజాతి, ఒక శతపాద కీటకం.

**sconce,** (స్కాన్స్) 1) *n.* fortification, కోట, రక్షణస్థలం. 2) a bracket projecting from a wall, used to hold a candle or other light, often with a reflector, గోడ మూలమీద దీపం ఉంచటానికి వీలుగా ఏర్పాటు చేసిన పలక. 3) the head, especially, the top of the head, తల, మాడు భాగం. 4) sense, wit, తెలివి, గ్రహింపు.

**scoop,** (స్కూప్) 1) *n.* a large ladle, a tool like a shovel, but having a short handle and a deep hollow part for dipping out or shoveling up and carrying loose materials, పెద్దగరిటె లేక గుంట గంటె, తెడ్డు. 2) a hollow, పల్లం. 3) a kitchen utensil to take up flour, sugar, and the like, గరిటె, తెడ్డు. 4) a large ladle, పెద్ద గరిటె. 5) the part of a dredge or power shovel that takes up the coal, sand, or other like things, పెద్ద త్రవ్వ యంత్రమునందు కుళ్లగించి బొగ్గు, మట్టివంటి వాటిని పైకి తీసే భాగం. 6) the act of taking up with, or as if with, a scoop, త్రవ్వయంత్రంలో కుళ్లగించి బొగ్గు, మట్టివంటివాటిని పైకి తీసేభాగం. 7) a big haul, as of money made in speculation, లాటరీ వంటి వానిలో వచ్చిన పెద్ద మొత్తం. 8) a place scooped or hollowed out, hollow, కుళ్లగించి ఖాళీచేసిన నేలభాగం. 9) the publishing of a piece of news before a rival newspaper does, ప్రత్యర్థి వార్తాపత్రిక ప్రకటించకముందే ఒక సంచలనాత్మక వార్తను ప్రకటించటం. 10) the piece of news, అట్లు ప్రకటించిన వార్త. 11) –*vi.* excavate, to take up or out with a scoop, or as a scoop does, గరిటెతో తీయు, తోడివేయు, పల్లం పడునట్లుచేయు, త్రవ్వు. 12) to gather up or in as if with a scoop, త్రవ్వు సాధనంవలె పోగుచేయు. 13) to hollow out, dig out, make by scooping, త్రవ్వు, ఖాళీగాచేయు. 14) to empty with a scoop, ఒక త్రవ్వు సాధనంతో ఖాళీచేయు. 15) to publish a piece of news before (a rival newspaper), ప్రత్యర్థుల పత్రిక ప్రకటించక ముందే తాము ప్రకటించిన సంచలన వార్త.

**scoot,** (స్కూట్) 1) *vi.* to go quickly, dart, అపసరిల్లు, పలాయనం చేయు, జారి పోవు. 2) – *n.* the act of scooting, పలాయనం చేయుట, జారిపోవుట.

**sco'pa,** (స్కోప) *n.* a brush like tuft of hairs on the hind legs of bees, used for collecting pollen, (కుంచెలో వలె) వెంట్రుకల కుచ్చు.

**scopate,** (స్కోపేట్) *a.* tufted, ఈకలకుంచె గల.

**scope,** ★★ (స్కోప్) 1) *n.* object, aim, ఉద్దేశం, అభిప్రాయం. 2) the distance the mind can reach; extent of view, దృష్టిపథం, మనస్సు పోగల దూరం. 3) the area over which any activity operates or is effective, range of application, కార్యఫలితం చేర గలిగినంత దూరం. 4) the range or length of flight of an arrow or other missile, ఒక బాణం లేక విక్షేపకం ఎగిరిపోగలిగినంతమేర. 5) extent, length, sweep, విస్తృతి, పొడవు. 6) the length of cable at which a ship rides when at anchor,లంగరువేసి ఉన్నప్పుడు ఓడపోగలిగిన దూరాన్ని తెలిపే లంగరు తీగ పొడవు. 7) an aim, purpose, లక్ష్యం, ఉద్దేశము. 8) ultimate object, అంతిమ లక్ష్యం. 9) range, reach, ఎడం, ధారాళంగా ఉండుటకు చోటు, ప్రభావిత ప్రాంతం లేక పరిధి. 10) an instrument for viewing, such as a microscope, telescope, or radarscope, దూర దర్శిని, సూక్ష్మదర్శిని వంటి చూచి పరిశీలించే దృశ్య పరికరాలు. 11) a telescopic sight for a rifle, దూరదర్శిని నుంచి తుపాకి కొరకు లక్ష్యం పెట్టుకొను. 12) opportunity, అవకాశము.

**scopiform,** (స్కోపిఫామ్) *a.* in the shape of a tuft, బ్రష్షు (కుంచె) ఆకారంగల.

**scop'tic,** (స్కోప్టిక్) *a.* jesting, mocking, హాస్యం చేసెడు.

**scopulate,** (స్కాప్యులేట్) *a.* shaped like a broom or brush, brushlike, కుంచెవంటి.

**scopulous,** (స్కాప్యులస్) *a.* full of rocks, శిలామయమైన.

**scorbutic,** (స్కార్బటిక్) 1) *a.* relating to, affected with or causing scurvy, స్కర్వీవ్యాధికి సంబంధించిన లేక కలిగించెడి శీతాదగ్రస్తం. 2) affected with scurvy, స్కర్వీ వ్యాధి వచ్చిన.

**scorch,** (స్కార్చ్) 1) *vt.* burn, కందునట్లు కాల్చు. 2) to burn slightly, కమలునట్లు. 3) burn on the outside, వేడిచేయు, దహించు, తగులబెట్టు. 4) to dry up, wither, ఎండిపోవుట, వాడిపోవు. 5) to criticize with burning words, ఘాటైన మాటలతో విమర్శించు. 6) –*vi.* to be or become scorched, కాలు, కమలు, కందు.

**scorcher,** (స్కా(ర్)చర్) 1) *n.* a person or thing that scorches; , కాల్చువాడు, దహించువాడు. 2) a very hot day, మిడియెండకాయు దినం. 3) a person who drives or rides very fast,(గుర్రాన్ని, వాహనాన్ని) చాలా వేగంగా తోలే వ్యక్తి. 4) a scathing rebuke, గట్టిగా చేసిన విమర్శ.

**scorda'to,** (స్కార్డటో) 1) *a.* put out of tune, అపస్వరమున. 2) tuned in an unusual manner for the purpose of producing particular effects, కొన్ని ప్రత్యేక విధానాల కోసం అసాధారణ విధానంలో వరుస కట్టిన.

**score,** ★★★ **(స్కోర్)** 1) *n.* incision, గంటు. 2) a tally mark, గురుతు, గీటు, పాటా గురుతు. 3) account, ఇచ్చి పుచ్చుకొనిన లెక్క. 4) an amount owed, debt, account, account of dues, అప్పు, బాకీ. 5) reason, ground, కారణం, నిమిత్తం, హేతువు. 6) twenty, ఇరువది, కోర్జము, కోడి. 7) the record of points made in a game, contest, or test, క్రీడ, పోటీపరిక్ష వంటి వానిలో పొందిన గుణములు (పాయింట్లు). 8) a record of this kept by notches or marks, గంట్లు గుర్తుల ద్వారా నమోదు చేసిన ఇట్టి గుణములు. 9) a group or set of twenty, twenty, ఇరువది లేక ఇరువది సమూహం. 10) a cut, scratch, stroke, mark, line, గంటు, కాటు, దెబ్బ, గుర్తు లేక గీత. 11) (sports) a line to show the beginning or end as of a course or range, such as the line at which a marksman stands to shoot, (క్రీడలు) నిర్ణీత పరిధిని తెలుపుటకు గీయుగీత. 12) the act of making or winning a point, successful stroke, rejoinder, or the like, ఒక గుణమును గెలుచు, విజయమునిచ్చిన దెబ్బవంటివి. 13) an account, reason, ground, వృత్తాంతం, కారణం. 14) –*vt.* to mark with notches, గంట్లు పెట్టు. 15) to mark with lines, గురుతు గీతలు గీయు. 16) to write accounts, లెక్కవ్రాయు. 17) to make points in a game, గెలుచుకొను. 18) get credit for, సంపాదించు. 19) obliterate, remove, మీద గీచివేయు, కొట్టివేయు, రద్దుచేయు, చిత్తుపెట్టు. 20) to make as points in a game, contest, or test, క్రీడలు, పోటీ పరీక్షలలో గుణములను పొందు. 21) to keep a record of (the number of points made in a game, contest, or test), పొందిన గుణముల నమోదు. 22) to be counted as in the score, గుణములకు వలె గణన చేయు. 23) to make as an addition to the score, గుణములకు అదనంగా చేయు. 24) to gain, సంపాదించు. 25) win, గెలుపు. 26) achieve, సాధించు. 27) to record, set down, mark, నమోదు చేయు, గుర్తించు. 28) to cut, scratch, stroke, mark, line, గుర్తించు, ఖండించు, రుద్దు, గీతగీయు. 29) to make long cuts in the surface of, before cooking, వండుటకు ముందు పొడవైన గంట్లు పెట్టు.

**sco'ria, (స్కోరియా)** 1) *n.* the slag or refuse left from ore after the metal has been melted out, లోహపుచిట్టెం. 2) slag, recrement, dross, ధాతుమండలం. 3) porous, cinderlike fragments of lava, slag, సచ్ఛిద్ర, సూక్ష్మరంధ్ర (ములుగల), చిట్టెం వంటి ముక్కలు. 4) –*vt.* scerify, లోహమును కరగించు.

**scorn, (స్కార్న్)** 1) *n.* a feeling that a person, animal, or act is mean or low, contempt, తిరస్కారం, నిరసనం. 2) a person, animal, or thing that is scorned or despised, అవమానించ బడిన వ్యక్తి, జంతువు లేక వస్తువు. 3) mockery, ఋకాయింపు. 4) derision, హేళన. 5) an expression of contempt; taunt; insult, తిరస్కార ప్రదర్శన. 6) –*vt.* to look down upon, తిరస్కరించు. 7) despise, నిరసించు. 8) think of as mean or low, అతినీచంగా నెంచు. 9) to reject or refuse as low or wrong, నీచంగా లేక తప్పుగా నిరాకరించు.

***synonyms :*** contempt, derision, sneer
***antonyms :*** admiration, respect, veneration

**scorn'ful, (స్కార్న్‌ఫుల్)** *a.* disdainful, showing contempt; mocking; full of scorn, తిరస్కరించెడు, నిరసనం చూపెడు.

**scorn'fully, (స్కార్న్‌ఫులీ)** *adv.* showing contempt, తిరస్కారంగా.

**scorpio, scorpion, (స్కార్పియో, స్కార్పియన్)** 1) *n.* a small animal having a poisonous sting at the end of its tail, తేలు, వృశ్చికం, పొట్టి మండ్రగబ్బ. 2) a southern constellation between Libra and Sagittarius; Scorpius, వృశ్చికరాశి. 3) the eighth sign of the zodiac; Scorpion. The sun enters Scorpio about October 23, రాశులలో ఎనిమిదవ వృశ్చికరాశి. 4) a person born under this sign, వృశ్చికరాశి యందు జన్మించిన వ్యక్తి. 5) S.n's heart = వృశ్చికమధ్యతార.

**scorpionis alpha, (స్కార్పియనిస్ ఆల్ఫా)** *n.* జ్యేష్ఠ, S. Delta = అనూరాధ. S. Lambda = మూల.

**scor'tetary, (స్కార్టేటరి)** *a.* pertaining to lewdness, నగ్నతకు సంబంధించిన.

**scot', (స్కాట్)** 1) *n.*tax, పన్ను. 2) contribution, చందా. 2) mulct, fine, జరిమానా అపరాధం. 3) one's share of a payment, payment, tax, చెల్లింపులో ఒకని భాగం. 4) a person born or living in Scotland, Scotchman, స్కాట్లండు దేశస్థుడు.

**scotch, (స్కాచ్)** 1) *a.* of or having to do with Scotland, its people, or their language, Scottish, స్కాట్లండు దేశ సం. 2) to make (something thought of as dangerous) harmless for a time, కొంతకాలం ప్రమాదరహితంగా చేయు. 3) to stamp on or stamp out (something dangerous), crush, ప్రమాదకరమైన దానిని అణచి వేయు, నొక్కు. 4) to cut or gash, score, గంటుపెట్టు, నరకు. 5) to block or wedge (a wheel, log, or other round object) so as to prevent moving or slipping, కీలకంచే కదలకుండా చేయు.

**scot'-free', (స్కాట్‌ఫ్రీ)** 1) *a.* free from payment of tax, రూకలు ఇయ్యనక్కరలేని, పన్నులేని, దండుగ తగలని. 2) unhurt, హాని తప్పిన, నిరుపద్రవంగా తప్పిపోయిన.

**scot'omy, scotoma,** (స్కాటోమి, స్కాటోమా) *n.* in its obsolete sense of dizziness accompanied by dimness of vision, తల తిరుగుట.

**scotoscope,** (స్కాటోస్కోప్) *n.* an apparatus to aid in discerning objects in the dark, a night-glass, చీకటిలో వస్తువులు చూచుటకు సహాయపడు యంత్రం.

**scoundrel,** (స్కవుంద్రల్) 1) *n.* a very bad person without honor or good principles, villain, rascal, దుష్టుడు, పోకిరి. 2) –*a.*low, base, mean, దుర్మార్గమైన, దుష్టమైన. 3) scoundrelly, villainous, unprincipled, base, క్రూరుడైన, హీనుడైన, నియమము నీతిలేని.

**scoun'drelism,** (స్కవుంద్రలిజమ్) 1) *n.* the character or conduct of a scoundrel, దుర్మార్గం, పోకిరితనం. 2) a scoundrelly action, దుర్మార్గచర్య.

**scour',** (స్కవు(ర్)) 1) *vt. & vi.* to clean or polish by hard rubbing, రాచు, తుడుచు, తోము, శుభ్రం చేయు. 2) to remove dirt or grease from (anything) by rubbing, తుడిచివేయు, పోగొట్టు, లేకుండజేయు. 3) to run swiftly, వేగంతో పరుగెత్తిపోవు. 4) traverse thoroughly, అంతటను తిరుగు. 5) to make clear by flowing through or over, (వస్తువుమీదుగా) ప్రవహించి శుభ్రంచేయు. 6) to clean, cleanse, purge, as an animal, శుభ్రపరచు, వెడల చేయు.

**scourge,** (స్కార్జ్) 1) *n.* a whip; lash, జాటీ, కొరడా, చబుకు. 2) any means of punishment, శిక్ష. 3) something or person that causes great trouble or misfortune, such as an outbreak of disease or a war, బాధ, ఉపద్రవం. 4) –*vt.* to punish severely, whip, flog,chastise, punish, జాటితో కొట్టు, శిక్షించు. 5) harass, బాధించు.

**scout,** (స్కవుట్) 1) *n.* a person sent to find out what the enemy is doing, వేగుచూచువాడు, చారుడు. 2) a warship, airplane, or other thing used to find out what the enemy is doing, గూఢచర్య విమానం, ఓడ లేక ఇతరం. 3) a person who is sent out to get information, గూఢచారి. 4) a person sent out to get information about athletes or athletic teams, క్రీడలు, క్రీడాకారుల గురించిన వివరములు సేకరించు వ్యక్తి. 5) to search severely, the act of scouting, బాలభటుడుగా పని చేయుట, తీవ్రంగా శోధించు. 6) a fellow person, తోటివాడు. 7) a college servant at Oxford University, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయములో ఒక కళాశాల బంట్రోతు. 8) –*vt.* watch or observe carefully, వేగుచూచు. 9) to observe or examine to get information; reconnoiter, రహస్యముగ శత్రువుల సమాచారములను తెలిసికొనుటకు తిరుగు. 10) treat with contempt, చులకనగా చూచు, హేళన చేయు.

**scove,** (స్కోవ్) *vt.* to cover with clay so as to prevent the escape of heat in burning, వేడిపోకుండజేయుటకు మట్టితో కప్పు.

**scow,** (స్కవ్) 1) *n.* a flat bottomed boat, ferry boat, దోనె, తెప్ప. 2) a large, rectangular boat with a flat bottom, used to carry freight, coal, sand, or other like things, అడుగున చదరంగా ఉండే దీర్ఘచతురస్రాకారపు పడవ.

**scowl,** (స్కవుల్) 1) *n.* an angry, sullen look, frown, బొమముడి, భ్రుకుటి, కోపముఖం. 2) a gloomy or threatening aspect, బెదిరించు ధోరణి. 3) –*vi.* to look angry or sullen by lowering the eyebrows, frown, కనుబొమ ముడిచేయు, కోపంతో చూచు. 4) look gloomy and threatening, భయంకరముగ ఉండు.

**scrab'ble,** (స్క్రాబల్) 1) *vi.* to scratch or scrape about, as with hands or claws, scramble, చిత్తుగా వ్రాయు. 2) to struggle or scramble feverishly or desperately, తొక్కిసలాటతో తెగించి పెనుగులాడు. 3) –*n.* a scribbling, scraping, scramble, వంకరటింకర గీతలు. 4) a scrawling character, writing, etc., కొక్కిరి బిక్కిరిగా వ్రాయు.

**scrag'ged, scrag'gy,** (స్క్రాగ్‌డ్, స్క్రాగి) 1) *a.* rough, rugged, గరుకైన. 2) lean, సన్నమైన.

**scram'ble,** ★ (స్క్రాంబుల్) 1) *vi.* to make one's way by climbing, crawling, or jumping, ప్రాకులాడు, పెనగులాడు, పీకులాడు, ప్రాకులాడి పట్టుకొన బోవు. 2) to struggle with others for something, ఏదో ఒకదానికోసం ఇతరులతో పెనగులాడు. 3) to get an aircraft into the air quickly to intercept unidentified aircraft, గుర్తుతెలియని విమానాన్ని అడ్డగించటం కోసం ఒక్కసారి అకస్మాత్తుగా విమానంపైకి లేచు. 4) to run with the ball without the protection of blockers, నిరోధించే వారి రక్షణ లేకుండానే బంతివెంట పరుగెత్తు. 5) –*n.* a climb or walk over rough ground ఎగప్రాకుట. 6) scrambling, పెనగులాట. 7) a struggle to possess, నాకు నాకని దొమ్ములాట. 8) any disorderly struggle or activity, క్రమపద్ధతి లేని పని లేక పెనగులాట.

**scrap,** ★ (స్క్రాప్) 1) *n.* bit; a small piece, ముక్క. 2) little bit, తునక. 3) small part left over, పిసరు. 3) a bit of something written or printed, short extract, వ్రాసిన లేక అచ్చువేసిన విషయముగల చిన్న కాగితపు ముక్క. old or discarded metal fit only to be melted and used again, పనికిరాని పాత లోహపుముక్క. –*vt.* 4) to make into scraps, break up, ముక్కలుగాచేయు, పగులగొట్టు. 5) to throw aside as useless or worn out; discard, పనికిరాదని ప్రక్కకు పారవేయు, వదలించుకొను.

**scrape,** ★ **(స్క్రేప్)** 1) *vt.*to rub with something sharp or rough, గోకు. 2) erase, తుడుచు. 3) make smooth or clean by doing this, గోకి తీసివేయు. 4) collect by scraping, కొంచెం కొంచెముగ కూడబెట్టు. 5) to remove by rubbing with something sharp or rough, పదునైన దానితో లేక గరుకైన దానితో రుద్ది తీసివేయు. 6) to scratch or graze by rubbing against something rough, గరుకుగా ఉన్న దానితో రుద్దు. 7) to rub with a harsh sound, కఠిన శబ్దముతో రాచు. 8) to dig, త్రవ్వు. 9) to collect by scraping or with difficulty, గోకుట చేత లేక అతికష్టంగా సేకరించు. 10) to smooth the surface of (an unpaved road), as with a bulldozer, బుల్‌డోజర్ వలె చదును చేయని రోడ్డును చదును చేయు. *–n.* to rub with something sharp, గోకుట, తురుముట. 11) perplexity, తొందర, సంకటం. 12) the act of scraping, గోకుట, చదునుచేయుట. 13) a scraped place, తప్పించుకొనరాని కఠినస్థితి. 14) a harsh, grating sound, కఠినమైన రాపిడి ధ్వని. 15) a position hard to get out of, difficulty, predicament, గీచిన స్థలం, బయట పడుటకు వీలుకాని స్థితి.

**scrape'pen'ny,** **(స్క్రేప్‌పెన్నీ)** *n.* miser, కొంచెం కొంచెంగా ధనం పోగు చేయువాడు, లుబ్ధుడు.

**scrap'er,** **(స్క్రేప(ర్))** 1) *n.* scraping instrument, an instrument or tool for scraping, తురుం, సాధనం, కోరం. 2) a person who scrapes, తురిమెడి వ్యక్తి. 3) a fiddler, as a person who scrapes the strings (used in an unfriendly way), వచ్చీ రాని ఫిడేలు వాద్యకాడు. 4) a barber, as a person who scrapes the skin in shaving, చర్మాన్ని కూడా గోకే మంగలి. 5) a two-wheeled, tractor-drawn machine for excavation and hauling, used especially on fairly dry ground and in wide areas that are not too hilly, రెండు చక్రాలు కలిగి ట్రాక్టర్లతో లాగబడే త్రవ్వుడు యంత్రం. 6) miser, లోభి.

**scrap'ing,** **(స్క్రేపింగ్)** 1) *n.* the act of a person or thing that scrapes, గోకితీసినది, తురిమినది. 2) the sound produced by this, గోకుడు శబ్దం.

**scrat,** **(స్క్రాట్)** *n.* the devil, దయ్యం, భూతం.

**scratch,** ★ **(స్క్రాచ్)** 1) *vt.* erase, obliterate, to break, mark, or cut slightly with something sharp or rough, గోకు, గీచు, కొట్టివేయు, రద్దుచేయు. 2) to tear or dig with the claws or nails, పగులగొట్టు లేక వాడియైన గోళ్ళు, పంజాలతో త్రవ్వు. 3) to rub or scrape to relieve itching, to give pleasure, or from force of habitదురదపోవటానికి గోకు. 4) to rub with a harsh noise; rub, గట్టిశబ్దంతో రుద్దు. 5) to write or draw in a hurry or carelessly, scribble, (కాగితంమీద) బరుకు, పిచ్చిపిచ్చిగా వ్రాయు. 6) to scrape out, strike out, draw a line through, గీచివేయు, కొట్టివేయు, ఒక గీతగీయు. 7) to withdraw (as a horse or candidate) from a race or contest, (గుర్రం లేక వ్యక్తి) పందెం నుంచి తొలగిపోవు. 8) to split (one's ballot) but still support most of the members of one's party, ఒకని జట్టు చీల్చినా ఇంకా ఎక్కువ మంది ఒకరి పక్షాన్నే బలపరచు. 9) *–n.* a mark made by scratching, గీర, రక్కు. 10) a very slight cut, చిన్నకోత (గాయం). 11) a rough mark made as by a pencil or pen, hasty scrawl, scribble, పెనిసిలు, కలంచేత బరికిన గీతగీయు. 12) the sound of scratching, గీచిన ధ్వని. 13) any act of scratching, గీచే, గోకే పనిఏదైన. 14) the line marking the starting place of a race or contest, ఒక పరుగు పందెపు బయలుదేరే స్థలంలో గీచిన గీత. 15) a line at which boxers met and began to fight, ముష్టియుద్ధం చేసేవారు మొదలు పెట్టటానికి గుర్తుగా గీచినగీత.

**scrawl,** **(స్క్రోల్)** 1) *vt.& vi.* to write or draw poorly or carelessly, వంకర టింకరగా వ్రాయు, అశ్ర ద్ధగా వ్రాయు. 2) *–n.* scribble, poor, careless handwriting, వంకర టింకర వ్రాత. 3) something scrawled, such as a hastily or badly written letter or note, తొందరతొందరగా వ్రాయబడిన ఉత్తరం, విషయం.

**scream,** ★★ **(స్క్రీమ్)** 1) *vi.* shriek; to make a loud, sharp, piercing cry, ఆర్తనాదం చేయు, అఱచు, కేకవేయు, పెద్దకూత. 2) to give forth a characteristic shrill cry, as certain birds and animals do or a whistle does, ఈలవలె, కొన్ని పక్షులు, జంతువులవలె ప్రత్యేకమైన కేకవేయు. 3) to laugh loudly, పెద్దగా నవ్వు. 4) to speak loudly, పెద్దగా మాట్లాడు. 5) to write excitedly, ఆవేశంతో వ్రాయు. 6) to produce a vivid impression or startling effect, స్పష్టమైన అభిప్రాయం. 5) *–v.t.* to utter loudly, పెద్దగా చెప్పు. 6) to bring about by screaming, పెద్దగా ఆర్తనాదంచేయు. 7) *– n.* a loud, sharp, piercing cry, as of fright, anger, or sudden pain, పెద్ద, చెవులు దద్దరిల్లే ఆర్తనాదం. 8) a shrill sound like a scream, ఆర్తనాదం వంటి పెద్దకేక. 9) something extremely funny, చాలా హాస్యస్ఫోరకంగా ఉండేది.

**screech -owl,** **(స్క్రీచ్ అవుల్)** 1) *n.* a small, usually gray or reddish-brown owl with hornlike tufts of feathers and a long, wavering cry rather than a hoot, ఒకజాతి గుడ్లగూబ. 2) any owl that screeches, కీచుమని పెద్దగా అరిచే గుడ్లగూబ. 3) the barn owl, గోదాము గుడ్లగూబ. That has a very shrill, explosive cry.

**screen,** ★★★ (స్క్రీన్) 1) *n.* a covered frame that hides, protects, or separates, curtain, తెర, మరుగు, చాటు. 2) protection, shield, రక్షకం, హానిని తొలగించునది. 3) (a sieve for sifting sand, gravel, coal, seed, or other like things, పెద్దజల్లెడ. 4) wires woven together with small openings in between, used as a protection, జల్లెడవల. 5) an ornamental partition, అలంకారమైన, అడ్డు తెర. 6) a surface on which motion pictures, television or radar images, or slides appear or are shown, చలన చిత్రములు, దూరదర్శన చిత్రములు, రాడార్ ప్రతిబింబములు లేక స్లైడు చిత్రములు చూపు తెర. 7) motion-picture films, motion-picture industry, films, చలన చిత్ర ఫిలిమ్‌లు, చలనచిత్ర పరిశ్రమ, ఫిలిములు. 8) a body of soldiers detached toward the enemy to protect an army, కొంత సైన్యపు రక్షణకోసం మొత్తం సైన్యం నుంచి విడదీసిన సైనిక పటాల విభాగం. 9) an escort of destroyers, or other attack ships, to protect battleships, aircraft carriers, or merchant convoys, as against submarine attack, యుద్ధనౌకలు, విమానాలు లేక వ్యాపార నౌకలు జలాంతర్గామి దాడి నుంచి తప్పించుకొనటానికి ఏర్పాటు చేసిన విభాగం. 10) (Physics) a barrier against some special form of energy, ప్రత్యేక శక్తి రూపానికి అడ్డు లేక నిరోధకం. 11) a transparent plate with fine lines that cross at right angles, used in photoengraving to produce the minute dots in half-tones, ఫొటోలలోను, లోహపు ఫలకాలపై చెక్కడం వంటి పరిశ్రమలో వాడే పారదర్శక ఫలకాలు. 12) –*vt.* hide, మరుగుచేయు, మూయు. 13) to shelter, protect, or hide with or as if a screen, protect, కాచు, రక్షించు. 14) to save from danger, punishment, or exposure, shield, జల్లించు, రక్షించు, శిక్ష, అపాయాల నుంచి రక్షించుట. 15) to show (a motion picture) on a screen, చలన చిత్రాన్ని ప్రదర్శించడం. 16) to photograph with a motion-picture camera, చలన చిత్ర కెమేరాతో చిత్రాలు తీయుట. 17) to sift with a screen, పెద్ద జల్లెడతో జల్లించు. 18) to print with a screen or in the silk-screen process, కీ తెరతో లేక పట్టుతెర విధానంలో ముద్రించు.

**screen'ings,** (స్క్రీనింగ్‌జ్) *n.pl.* the refuse left after sifting, జల్లించగా మిగిలిన తుక్కు.

**screw,** ★ (స్క్రూ) 1) *n.* a kind of nail, with a ridge twisted evenly around its length and usually a groove across the head, తిరుగుడు మేకు లేక చీల, మరమేకు. 2) a cylinder with a ridge winding around it,




external screw, చుట్టూ మర కలిగిన స్థూపాకార జట్టుతో బోల్టు. 3) the part, a threaded cylindrical hole, into which this cylinder fits and advances, internal screw, నట్టు, మరకలిగిన స్థూపాకార జట్టుతో బోల్టు బిగువగలిగినట్టి వస్తువు. 4) a twist or turn such as that applied to a screw, మరచుట్టు. 5) a propeller that moves a boat or ship, screw propeller, ఓడను నడిపే ప్రొపెల్లరు. 6) a very stingy person, miser, పరమలోభి. 7) a person who drives a sharp bargain, మహాబేరగాడు. 8) an odd or crazy person, స్థిరబుద్ధి లేని వాడు. 9) a small amount, as of tobacco, snuff, or salt, wrapped up in a twist of paper, పొగాకు, నశ్యము, ఉప్పువంటి కాగితంలో చుట్టబడినవి. 10) –*vt.* to turn as one turns a screw, twist, తిరుగుడు చీల(ల)తో బిగించు. 11) squeeze, నొక్కు అణచు. 12) extort, బాధించి పుచ్చుకొను. 13) to fasten or tighten with a screw or screws, మర లేక మరలతో బిగించు. 14) to work (a screw) by turning, త్రిప్పుటచే మరను పనిచేయించు. 15) to force, press, or stretch tight by using screws, pegs, or the like, ఒత్తటం, నొక్కడం, సాగదీయటం, మొదలైనవి మరలతోచేయు. 16) to force to do something, పనిచేయవలసినదిగా బలవంతంచేయు. 17) to force (a seller) to lower his price, అమ్మేవాడిని ధర తగ్గించవలసిందిగా బలవంతం చేయు. 18) to take advantage of, cheat, అనుకూలంగా మార్చుకొను.

**scrib'ble,** (స్క్రిబల్) 1) *vt. & vi.* to write or draw carelessly or hastily, తొందరగా వ్రాయు, గిలికి వ్రాయు, వంకరటింకరగా వ్రాయు. 2) to write in an untidy or illegible hand, చిక్కైన అర్థంకాని వ్రాతవ్రాయు. 3) to cover or fill with meaningless scrawls, sloppy writing, worthless matter, or the like, అర్థంలేని వంపులు, వాలు వ్రాతలు పనికిరాని విషయంవంటి వానితో నింపు. 4) to write or draw carelessly or hastily, తొందర తొందరగా అశ్రద్ధతో వ్రాయు. 5) to make marks that do not mean anything, ఏ అర్థమూ ఇవ్వని గుర్తులు వ్రాయు. 6) –*n.* hurried or irregular marks, తొందర వ్రాత. 7) something scribbled, గిలుకుట.

**scribbler,** (స్క్రిబ్ల(ర్)) 1) *n.* a person who scribbles, గిలికి వ్రాయువాడు. 2) a petty author, an author who has little or no importance, స్వల్పగ్రంథకర్త, కూలికి గ్రంథం వ్రాయువాడు.

**scripto'rium,** (స్క్రిప్టోరియమ్) *n.* a writing room, especially a room in a monastery set apart for writing or copying manuscripts, మఠమందలి వ్రాతగది, వ్రాత ప్రతులకు ప్రతులు వ్రాయుగది.

**scribe,** (స్క్రైబ్) 1) *n.* a writer, a copyist, వ్రాతకాడు, లేఖకుడు. 2) a person whose occupation is writing, especially copying manuscripts, లేఖరి. 3) a teacher of the Jewish law, యూదుల న్యాయ చట్టముల ఉపాధ్యాయుడు. 4) a writer, author (often used humorously), గ్రంథకర్త, రచయిత. 5) any one of various officials of ancient or

former times who performed clerical or secretarial duties, ప్రాచీనకాలంలో వ్రాతపని లేక గుమాస్తాపని చేసిన వ్యక్తి. 6) a marking tool, scriber, గుర్తించుపరికరం.

**scrip,** (స్క్రిప్) 1) *n.* a small scrap of writing; writing, contents of a.s., వ్రాసిన చిన్న కాగితం. 2) a small bag, wallet, or satchel, చిన్న సంచి. 3) a pilgrim's satchel, జోలె. 4) paper money in denominations of less than a dollar, formerly issued in the United States, ఒకడాలరు కంటె విలువ తక్కువగల కాగితపు ధనం. 5) a receipt, certificate, or other document showing a right to something, especially a certificate entitling the holder to a fraction of a share of stock, రశీదు, యోగ్యతాపత్రం లేక ఇతర పత్రం.

**script,** (స్క్రిప్ట్) 1) *n.* written letters, figures, signs, or characters, handwriting, చేతివ్రాతవలె ఉండు అచ్చక్షరములు. 2) a style of printing that looks like handwriting, చేతివ్రాతవలె ఉండు అచ్చు అక్షరాలు. 3) the manuscript of a play or actor's part, ఒక నాటకం యొక్క వ్రాత ప్రతిలేక ఒక పాత్ర యొక్క భాగం. 4) a manuscript used in making a motion picture, screenplay, చలన చిత్రం తయారు చేయుటకు వాడు వ్రాతప్రతి. 5) a manuscript used in broadcasting, ప్రసారం చేయుటకు ఉపయోగించు వ్రాతప్రతి. 6) (Law) an original or principal document, as distinguished from a copy or duplicate, నకలుకాక అసలైన పత్రం. 7) something written, a piece of writing, వ్రాయబడినది, కొద్దివ్రాతగల కాగితపు ముక్క.

**scrip'tural,** (స్క్రిప్చరల్) 1) *a.* biblical, of, in, or from the scriptures, శ్రుతివిహితమైన, వేదముల ననుసరించిన. 2) according to the scriptures, based on the scriptures, శృతులను అనుసరించి. 3) of or having to do with writing, వ్రాతకు సంబంధించిన.

**scripture,** (స్క్రిప్చ(ర్)) 1) *n.* a sacred writing, వేదం, శ్రుతి. 2) a writing, వ్రాలు, లిఖితం.

**scrive'ner,** (స్క్రివన(ర్)) 1) *n.* any professional writer (used in an unfriendly way), copyist, లేఖకుడు. 2) a public writer of letters or documents for others, clerk, ప్రజా విలేఖరి, లేఖరి. 3) a notary, గుమస్తా. 4) money - lender, లేఖ్య ప్రమాణీ కర్త, నోటరీ, వడ్డికి అప్పిచ్చువాడు, వార్ధుషికుడు.

**scrof'ula,** (స్క్రాఫ్యుల) *n.* king's evil, tuber culosis of the lymph glands especially of the neck, గండమాలతో కూడిన యొక వ్యాధి.

**scrof'ulous,** (స్క్రాఫ్యులస్) 1) *a.* of or having to do with scrofula, గండమాల వ్యాధిగల లేక సంబంధమైన. 2) like scrofula, గండమాల వ్యాధివంటి. 3) having scrofula, గండమాల వ్యాధిగల.

**scroll,** (స్క్రోల్) 1) *n.* a roll of parchment, paper or other material, especially one with writing on it, కాగితం మొ. వాని చుట్ట. 2) a list, as of names or events, roll, schedule, పట్టీ. 3) an ornament resembling a partly unrolled sheet of paper, or having a spiral or coiled form, ఒక ఆభరణం. 4) a piece of writing, such as a letter, లేఖవంటి వ్రాత కాగితం. 5) a draft or copy, as of a letter, లేఖవంటి వ్రాతగల ప్రతి. 6) – *vt.* to write down on a scroll, inscribe, కాగితంపై వ్రాయు, చెక్కు. 7) to form into a scroll, కాగితపు చుట్టవలె ఏర్పడు. 8) to ornament with scrolls, చుట్టలతో అలంకరించు. 9) to make (electronic images, especially words of text or diagrams) move across a television or computer screen, పదములు, వ్రాతకలిగిన ఎలక్ట్రానిక్ సందేశములను వ్రాతలను తయారుచేయు. 10) – *vi.* to roll up or out or look as if it is rolling in such a way over a computer as a television screen, చుట్టవలె చుట్టి కంప్యూటర్ లేక దూరదర్శిని తెరపై చుట్టుకొంటున్నట్లు కనిపించ చేయు.

**scro'tum,** (స్క్రోటమ్) *n.* the pouch that contains the testicles, అండకోశం.

**scrub,** (స్క్రబ్) 1) *vt.* to rub hard; wash or clean by rubbing, తోము, రాచు. 2) to remove impurities from (a gas), వాయువు నుండి మలినములు తొలగించు. 3) to cancel, రద్దుపరచు. 4) –*n.* a mean, insignificant person, నీచుడు. 5) low, stunted trees or shrubs, నేలబారుగా గిడసబారిన పొదలు. 5) land overgrown with stunted trees or shrubs, చిన్న మొక్కలు, పొదలతో నిండిన భూమి. 6) anything small, or below the usual size, చిన్నదిగా ఉండి సాధారణ పరిమాణం లేనివి. 7) a steer, horse, or other animal, of mixed stock, often inferior in size, సంకరజాతికి చెందిన చిన్న పరిమాణంలో ఉన్న గుర్రం మొదలైన జంతువులు. 8) a person who has to work hard or do menial work to make a living, drudge, నౌకరు పనిచేసి కష్టపడే వ్యక్తి. 9) the act of scrubbing, తోముట, రుద్దుట. 10) –*a.* dirty, మురికియైన. 11) mean, నీచమైన. 12) small, poor, inferior, చిన్న, తక్కువ తరగతికి చెందిన.

**scru'ple,** (స్క్రూపుల్) 1) *n.* a feeling of doubt about what one ought to do; hesitation to do something, న్యాయాన్యాయసంశయం. 2) reluctance to decide from motives of conscience, శంక, సందేహం. 3) a very small quantity, ఇరువది ధాన్యపు గింజల యెత్తు. 4) a feeling of uneasiness that keeps a person from doing something, uneasiness affecting the conscience, ఒకపని చేయుటయందు సంశయభావం. 5) an ancient Roman weight equal to an ounce, ఒక ఔన్సుకు

సమానమైన ప్రాచీన రోము దేశపు తూకపు ప్రమాణం. 6) an ancient Roman coin, ప్రాచీన రోమన్ నాణెం. 7) –*vi.* to hesitate or be unwilling (to do something), సందేహించు, అన్యాయమని జంకు. 8) – *vt.* to have or make scruples about, సంశయం కలుగు.

**scrupu-los'ity,** (స్క్రుపులసిటి) 1) *n.* conscientiousness, సంశయం. 2) the fact or condition of being scrupulous, strict regard for what is right, శంక. 3) scrupulous care, న్యాయాన్యాయ నిశ్చయమందు మిక్కిలి సందేహించు గుణం.

**scru'pulous,** (స్క్రుపులస్) 1) *a.* very careful to do what is right, సున్నితమైన. 2) conscientious, న్యాయబుద్ధిగల. 3) nice, exact, సూక్ష్మములను లక్ష్య పెట్టెడు. 4) attending thoroughly to details, చిన్న విషయములను పట్టించుకొను. 5) very careful, చాలా జాగ్రత్త గల.

**scru'pulously,** (స్క్రుపులస్‌లి) 1) *adv.* conscientiously, సున్నితంగా, న్యాయ బుద్ధితో. 2) with precision, సరిగా, కచ్చితంగా.

**scru'ti-neer,** (స్క్రూటినీర్) *n.* a person who inspects and counts election ballots or accounts or any other accounts etc., పరిశోధించువాడు.

**scrutinise,** (స్క్రూటినైజ్) 1) *vt.* to examine closely, పరిశోధించు, దగ్గరగా చూచు. 2) inspect carefully, సూక్ష్మంగా పరీక్షించు.

**scrutinous,** (స్క్రూటినస్) *a.* scrutinizing; searching; critical, చిన్న చిన్న అంశముల పరిశోధించెడు.

**scrutiny,** (స్క్రూటిని) 1) *n.* critical inspection, పరిశోధన. 2) a close examination, సూక్ష్మపరీక్ష. 3) careful inspection, శోధించునట్లుగా చూచుట. 4) a looking searchingly at something or someone, searching gaze, అన్వేషణాదృక్కులు పరిశోధించే చూపులు. 5) an official examination of the votes cast at an election, ఒక ఎన్నికలో వేయబడిన ఓట్లను అధికారికముగా పరిశీలించు.

**scud,** (స్కడ్) 1) *vi.* to run or move swiftly, వడిగా పారిపోవు. 2) (nautical.) to run before a storm with little or no sail set, తుఫానుకు ముందు తెరచాపను ఎత్తకుండా గబగబా దాటిపోవు. 3) –*n.* running swiftly; the act of scudding, పారిపోవుట. 4) clouds or spray driven by the wind, as in a storm at sea, సముద్రం మీది తుఫాను వచ్చినప్పుడు గాలిచే తరుమబడిన నురుగు, మేఘములు. 5) a brief, driving shower of rain or fall of snow, కొద్దిపాటి వర్షం లేక మంచుజల్లు. 6) a sudden gust of wind, అకస్మాత్తుగా వచ్చిన పెనుగాలి. 7) a slap, చెంపదెబ్బ.

**scuffle,** (స్కఫ్) 1) *n.* a confused, rough struggle or fight, ద్వంద్వయుద్ధం, ఇద్దరు కలియబడిచేయు పోట్లాట, కుస్తీ, దొమ్మియుద్ధం. 2) tussle, scrimmage, పోరాటం, జగడం. 3) the act of shuffling, యుక్తితో తప్పించుకొనుట. 4) –*vi.* to struggle or fight in a rough, confused manner, కలియబడి పోట్లాడు, దొమ్మలాడు. 5) to go or move in hurried confusion, హడావుడిపాటులో కదలు, పోవు.

**scuf'fy,** (స్కఫి) 1) *a.* having lost the original freshness, సహజ తాజాదనం పోయిన. 2) shabby, వికృతమైన, జీర్ణవస్త్రములు ధరించెడు.

**scull,** (స్కల్) 1) *n.* a small boat, చిన్న పడవ. 2) a short oar, చిన్నపడవ తెడ్డు. 3) one of a pair of oars used, one on each side, by a single rower, ఒకే వ్యక్తి రెండు తెడ్లు అటూ ఇటూ వేయునప్పుడు వానిలో ఒక తెడ్డు. 4) the act of propelling by sculls, చిన్న పడవలను నడుపుట. 5) a light racing boat for one or more rowers, ఒకరు లేక ఎక్కువ మంది నడిపే పందెపు పడవ. 6) a large, shallow basket, పెద్దఖాళీబుట్ట. 7) – *vi.* & *vt.* to make (a boat) go by a scull or sculls, to scull a boat, తెడ్లతో నడిపే పడవను నడుపు.

**scul'lery,** (స్కలరి) 1) *n.* a small room where the dirty, rough work of a kitchen is done, పాత్రలు కడుగుట మొ॥ పనిచేయుటకు వంట యింటితో చేరినగది. 2) –*adj.* of or having to do with a scullery, వంటయింటి ముందు గదికి సంబంధించిన.

**scul'lion,** (స్కలియన్) 1) *n.* a servant who does the dirty, rough work in a kitchen, పాత్రలు తోమువాడు. 2) a low, contemptible person, హీనవ్యక్తి.

**sculp'tor,** (స్కల్ప్‌ట(ర్)) *n.* a person who makes figures, as by carving, modeling, or casting; artist in sculpture, విగ్రహాదులు చెక్కు శిల్పి, తక్షకుడు.

**sculp'tress,** (స్కల్ప్‌ట్రెస్) *n.* a female sculptor, విగ్రహాదులు చెక్కు శిల్పవిద్య నేర్చిన స్త్రీ.

**sculp-tural,** (స్కల్ప్‌చరల్) 1) *a.* of or having to do with sculpture, విగ్రహాదులు చెక్కు శిల్ప విద్య సంబంధమైన. 2) like sculpture, శిల్పం వంటి.

**sculpt'ure,** ★★ (స్కల్ప్‌చ(ర్)) 1) *n.* the art of carving or modelling figures, విగ్రహాదులు చెక్కు, శిల్ప విద్య, చెక్కుట, ప్రతిమ, విగ్రహం. 2) sculptured work, చెక్కడం. 3) a piece of such work, చెక్కిన శిల్పం. 3) –*vt.* to make (figures) by carving, modelling, welding, or casting, రాతిపై మలచు లేక చెక్కు. 4) to cover or ornament with sculpture, శిల్పంచే అలంకరించునింపు. 5) (Geology) to alter the contour of by erosion, కోత (వికోషీకరణము) వలన ఎత్తుపల్లములు మార్చు.

**scum,** (స్కమ్) 1) *n.* a thin layer that rises to the top of a liquid, పైన తేలెడు మస్తు, మైల. 2) refuse, dross, మురికి. 3) the refuse that rises to the surface of metals in a molten state, కరిగిన

లోహంపై తెట్టుకట్టిన మలినములు. 4) undesirable or disreputable people; dregs, అవాంఛిత, గౌరవ హీనులైన వ్యక్తులు, ద్రవములలో తేలు ఘనపదార్థం కణములు. 5) –*vt.* to remove scum from, skim, మస్తుతీయు. 6) to form scum on, మురికి ఎత్తివేయు, తెట్టుకట్టు. 7) cover with scum, తెట్టుతో కప్పివేయు.

**scum'mer, (స్కమ(ర్))** *n.* a laddle like thing that removes the scum or filmy layer of extraneous matter or impurities that rises to or is formed on the surface of a liquid, మస్టు తీసివేయు గరిటె.

**scurf, (స్కర్ఫ్)** 1) *n.*small scales of dead skin, శరీరముపై రాలిపోవు పొరలు. 2) dandruff which is a kind of scurf, తలమీది చుండ్రు. 3) any scaly matter on a surface, ఒక ఉపరితలం నుంచి రాలు పదార్థం. 4) something no longer useful or essential, ఏమాత్రం ఉపయోగపడనిది. 5) that can be sloughed off, ప్రాముఖ్యతలేనిది.

**scurfy', (స్కర్ఫి)** *a.* covered with scurf, of or like scurf, చుండ్రుపట్టిన.

**scur'rile (స్కరిల్)** = scurrilous. 1) *adj.* containing abusive language or defamatory allegations, దుర్భాషలు, పరువు తీసే భాష, నిందలుగల. 2) using or containing coarse, vulgar or obscene language, అసభ్యమైన ముతకభాషను వాడెడి. 3) behaving in ways thought to be evil or immoral, అవినీతికరమైన, క్రూరమైన.

**scur-ril'ity, (స్కరిలిటి)** 1) *n.* coarse joking, దూషణ. 2) foul language, బండ బూతు మాటలు. 3) use of obscene words, indecent abuse, దుర్భాషలాడుట. 4) an indecent or coarse remark, ముతకభాషలో అసభ్యమైన మాటలు మాట్లాడు.

**scur'rilous, (స్కరిలస్)** 1) *a.* using abusive language, దూషణ చేసెడు, బూతులాడెడు. 2) obscene, దుర్భాషయైన. 3) abusive, బూతగు.

**scur'vy, (స్కర్వి)** 1) *n.* a disease caused by lack of vitamin C in the diet, శీతాదం లేక లవణరక్తం అను వ్యాధి. 2) –*a.* vile, mean, నీచమైన. 3) contemptible; base, క్షుద్రమైన.

**scut, (స్కట్)** 1) *n.* an erect, short tail, especially that of a hare, rabbit, or deer, చిన్నతోకగల జంతువుల తోక. 2) a mean fellow, నీచ మనుష్యుడు.

**scu'tage, (స్కటేజ్)** *n.*a tax in the place of personal service which a vassal owes to his lord, ప్రభువునకు చేయవలసిన సేవకు మారుగా ఇచ్చెడు పన్ను.

**scutch'eon, (స్కచెన్)** 1) *n.* a shield on which a coat of arms is put, డాలు, వంశముద్ర చెక్కియున్న డాలు. 2) a protective metal plate around a keyhole, రంధ్రమునకు రక్షణగా దానిచుట్టూ కూర్చబడిన లోహపురేకు. 3) the panel on a ship's stern bearing her name, ఓడపై దానిపేరు చెక్కియున్న రేకు.

**scu'tiform, (స్కటిఫామ్)** *a.* like a shield in shape, డాలు ఆకారంగల.

**scut'tle, (స్కటల్)** 1) *n.* a broad, shallow basket, పెద్ద మేదరితట్ట. 2) a small door in the deck of a ship, ఓడ తట్టులోని దొడ్డితలుపు. 3) to run with haste, గునగున నడక. 4) a kind of bucket for holding or carrying coal, బొగ్గుమోయుటకు వాడు ఒకరకమైన బొక్కెన. 5) an opening in the deck or side of a ship, with a lid or cover, ఓడకు ప్రక్కగా మూతతో ఉన్న ద్వారం. 6) an opening in a wall or roof, with a lid or cover, కప్పు మీద లేక గోడలో మూతతో ఉన్న ద్వారం. 7) –*vi.* to run with quick, hurried steps; scamper; scurry, గునగున నడచు లేక పరుగెత్తు. 8) to cut a hole or holes through the bottom or sides of (a ship) to sink it, ముంచివేయుటకై ఓడ అడుగున లేక ప్రక్కన చేసెడి రంధ్రం. 9) to open the seacocks or valves of (a ship) to sink it, ఓడను ముంచివేయుటకు అడుగున కవాటములను తెరచుట. 10) to undermine; destroy, నాశనం చేయు. 11) –*vi.* cut holes in the bottom or sides of a ship, ఓడకు పెద్ద రంధ్రములు చేయు.

**scythe, (సైత్)** *n.* a long, slightly curved blade on a long handle, కొడవలివంటి వంకర కోతకత్తి.

**scythe'man, (సయిథ్‌మన్)** *n.* a man who uses a scythe, కోతగాడు.

**sea, ★★★ (సీ)** 1) *n.* the great body of salt water that covers almost three fourths of the earth's surface, సముద్రం. 2) the ocean, సాగరం. 3) any large body of salt water, smaller than an ocean, partly or wholly enclosed by land, మహా సముద్రమునకంటె చిన్నదైన మొత్తం లేక కొంతభాగం నేలచే చుట్టబడి ఉండు ఉప్పునీటి భాగం.




4) a large lake of fresh water, మంచినీటి పెద్దసరస్సు. 5) a large, heavy wave, పెద్దబరువైన అల. 6) the swell of the ocean, మహా సముద్రం యొక్క పాయ. 7) an overwhelming amount or number, పొంగి వచ్చే సంఖ్య లేక పరిమాణం. 8) one of the dark, flat plains on the moon once thought to be seas; mare, చల్లని, చదునైన చంద్రుని ఉపరితలం. 9) – *adj.* of, on, or from the sea, marine, సముద్రం నుంచి, సముద్ర సంబంధ.

**sea anchor, (సీ యాన్కు(ర్))** a drag used in a gale to prevent a ship from drifting and to keep its head to the wind, హోరుగాలుల నుంచి రక్షణ కల్పించుటకై ఏర్పాటుచేసిన పెద్ద కాన్వాస్ సంచి.

**sea anemone,** (సీ అనేమన్) a flowerlike polyp with a fleshy, cylindrical body and a mouth surrounded by many brightly colored tentacles, పూవువంటి సముద్రపు జంతువు.

**sea arrow,** (సీ యారో) any one of various fast-swimming squids that dart in the water to catch fish, వేగంగా ఈది చేపలను తినే సముద్ర జంతువు.

**sea bag,** (సీ బ్యాగ్) a large canvas bag that seamen use to carry clothing and other articles to and from a ship, నావికులు ఉపయోగించే పెద్ద సంచీ.

**sea'-beach',** (సీ బీచ్) *n.* the land at the edge of a sea; shore; coast, సముద్రతీరం.

**seabed,** (సీ బెడ్) *n.* the bottom of the sea; ocean bed; sea-bottom, సముద్రగర్భం, సముద్రపు అడుగు భాగం.

**sea bird,** (సీబ(ర్)డ్) any bird that lives on or near the sea, సముద్రపక్షి, జలపక్షి.

**sea biscuit,** (సీ బిస్కిట్) a hard biscuit prepared for long keeping; hardtack; ship biscuit, చాలాకాలం నిల్వ ఉండే గట్టి బిసికత్తులు.

**sea'-board,** (సీ బోర్డ్) *a.* bordering upon the sea, సముద్రతీరపు.

**sea'-born',** (సీ బోర్న్) 1) *a.* born in or of the sea, సముద్రమందు పుట్టిన. 2) produced in or by the sea, సముద్రమునందు ఉత్పత్తియైన.

**sea'boy',** (సీ బాయ్) *n.* somebody who works on a ship, ఓడయందలి పనివాడు.

**sea'breeze',** (సీ బ్రీజ్) *n.* a breeze blowing from the sea toward the land, సముద్రపు గాలి.

**sea'coast',** (సీ కోస్ట్) 1) *n.* the land along the sea; coast, సముద్రతీరం. –*a.* సముద్రతీరపు.

**seacopter,** (సీకాప్ట(ర్)) *n.* a helicopter with a floating hull, that can operate from land or water, నీటిలో తేలగలిగిన హెలికాప్టర్.

**sea cow,** (సీ కౌ) any one of several large, fishlike, plant-eating mammals living in the sea, సముద్రపు ఆవు.

**sea cucumber,** (సీక్యూకంబర్) any one of a group of small, spiny sea animals related to the starfishes, most of which have flexible bodies that look somewhat like cucumbers; holothurian, గుమ్మడికాయవలె కనిపించే ఒక సముద్ర జంతువు.

**sea devil,** (సీ డెవిల్) 1) a large fish related to the shark, devilfish, షార్క్ జాతికి చెందిన పెద్దచేప. 2) a shark having large, winglike fins, angel shark, పెద్ద రెక్కల లాంటి మొప్పలు కలిగిన షార్కుచేప. 3) devil fish, భూతపుచేప.

**sea dog,** (సీ డాగ్) 1) a sailor, especially one who has had long experience, చాలాకాలం అనుభవం గల నావికుడు. 2) a privateer or pirate, సముద్రపు దొంగ. 3) the common or harbor seal, సాధారణ సీలు చేప.

**seadrome,** (సీడ్రోమ్) *n.* a large floating structure providing a landing place at sea for aircraft (such as was projected during the 1920's for transoceanic flights), సముద్రంమీద నుంచి విమానాలు ఎగరటానికి, దిగటానికి వీలైన స్థలంగల తేలే తెప్పవంటి ఏర్పాటు.

**sea duck,** (సీ డక్) any duck, members of which dive for their food, have a lobate hind toe and are found chiefly on salt water, సముద్రపు బాతు.

**sea dust,** (సీ డస్ట్) (Geology) dust of deserts, borne away by the wind and descending at a long distance, ఎడారుల మీద నుంచి వచ్చే ఇసుక దుమ్ము.

**sea'far'er,** (సీఫేర(ర్)) 1) *n.* a sailor, నావికుడు. 2) a traveller on the sea, సముద్ర సంచారి.

**sea'far'ing,** (సీ ఫేరింగ్) *n.* going, travelling, or working on the sea, నావికుని వృత్తి.

**sea'fight',** (సీ ఫైట్) *n.* a fight between ships at sea; naval battle, నౌకాయుద్ధం.

**sea'fowl,** (సీ ఫౌల్) *n.* sea-bird,any bird that lives on or near the sea, సముద్రపు పక్షి.

**sea'girt',** (సీ గర్ట్) *a.* surrounded by the sea, సముద్రం చేత చుట్టబడిన, సముద్రావృతమైన.

**sea'god,** (సీ గాడ్) *n.* a god of the sea, such as Neptune or Nereus, సముద్ర దేవత.

**sea'-green',** (సీగ్రీన్) *n.* & *a.* a light bluish green, సముద్రపు పచ్చ వర్ణం.

**sea'gull',** (సీగల్) *n.* any gull, especially one living on or near the sea, సముద్రపుకాకి, నీటికాకి.

**sea hare,** (సీహేర్) any one of a group of gastropod mollusks with a vestigial shell and four tentacles, the front pair of which resemble somewhat the ears of a hare, సముద్రపు కుందేలు.

**sea heath,** (సీ హీత్) a heathlike shrub of European coasts, ఒక రకమైన సముద్రపు మొక్క.

**sea holly,** (సీ హోలి) a perennial plant of the carrot family with spiny leaves found on European sea shores, సముద్రపు ముల్లంగి.

**sea horizon,** (సీ హరైజన్) the circle which bounds the view of the observer at sea, సముద్ర దిక్చక్రం.

**sea horse,** (సీ హార్స్) a kind of small fish with a head suggesting that of a horse, and a prehensile tail, నీటిగుఱ్ఱం.

**seal,** ★★ (సీల్) 1) *n.* a steel engraved stamp, ముద్ర. 2) a seal of authentication, సికా. 3) a carnivorous marine mammal with a sleek body living in cold regions, సముద్రమందుండు ఒక మాంసాహార జంతువు. 4) a design stamped on a piece of wax or other soft material, used to show ownership or authenticity, అధికార ముద్ర. 5) a thing that fastens or closes something tightly, గట్టిగా బంధించి ఉంచునది. 6) something that secures, pledge, భద్రంగా ఉంచునది. 7) something that settles or determines, నిర్ణయాత్మకంగా చేయు. 8) a mark, sign, గుర్తు, చిహ్నం. 9) a special kind of stamp, ప్రత్యేక తరహాముద్ర. 10) a small quantity of water left in a trap to prevent the escape of foul air from a sewer or drain, దుర్వాసన వాయువులు బయటకు రాకుండా ఒక గొట్టంలో మరుగుదొడ్డిలో నిల్వ ఉంచిన కొద్దిపాటి నీరు. 11) – *vt.* to fasten with a s., ముద్రవేయు, సీలువేయు. 12) confirm, స్థిరపరచు. 13) close tightly, గట్టిగామూయు. 14) to mark (a document) with a seal; make binding by affixing seals, ఒక పత్రముపై ముద్రవేయు. అధికారికంచేయు, authenticate; to stamp as an evidence of standard measure or quality or legal size; ప్రమాణకొలత, బరువులకు సరిపోయినట్లుగా తెలుపు సాక్ష్యంగా వేయుముద్ర, to close tightly, fasten, shut; గట్టిగా మూతవేయు, మూయు, to close up the cracks of; పగుళ్ళను మూసివేయు, to fix firmly; దృఢముగా స్థిరపరచు, to settle, determine నిర్ధారణచేయు, నిర్ణయించు, to give a sign that (a thing) is true; ఒక విషయం యథార్థమని సంతకం చేయు, to set apart, decide beyond recall, destine. వేరుగా ఉంచు,

**sea'lan'guage,** (సీల్యాన్విజ్) *n.* sailors, cant, నావికుల మాటలు.

**sea'legs,** (సీలెగ్జ్) *n.pl* . legs accustomed to walking steadily on a rolling or pitching ship, కదలుచుండు ఓడపై తిన్నగ నిలువ అలవాటుపడిన కాళ్లు, ఓడపై తిన్నగ నడుచుటకుగల శక్తి.

**sea'lev'el,** (సీలెవెల్) *n.* the surface of the sea, especially when halfway between mean high and low water, సముద్రపు మట్టం.

**sea'ling-wax,** *n.* **seal-wax,** (సీలింగ్‌వాక్స్) lac, సీలులక్క.

**seam,** (సీమ్) 1) *n.* the line formed by sewing together the edges of two pieces of cloth, canvas, leather, or the like, కుట్టు, అతుకు. 2) any line where edges join, అంచులు కలుసుకొను రేఖ. 3) (Geology) a layer or stratum, especially of a mineral, bed, వరుసకట్టువలె కనిపించు గుర్తు; ఖనిజం కలిగిన భూగర్భమున రేఖ. 4) –*vt.* unite, to sew the seam or seams of, చేర్చి కుట్టు. 5) join with a seam or seams, కుట్టుతో కలుపు. 6) to mark (a surface, such as the face) with lines or indentations; furrow, scar, or wrinkle, ముఖ్యమైన మచ్చ, చార లేక ముడుతవలెపడు.

**sea-man,** (సీమన్) *n.* a sailor, mariner, నావికుడు.

**sea'mark,** (సీమార్క్) 1) *n.* a line on the shore that shows the upper limit of the tide, ఓడలకు తెలియునట్లు ఒడ్డున ఉండు ఉన్నతమైన గురుతు స్థలం. 2) a lighthouse, beacon, or other landmark that can be seen from the sea, used as a guide for a ship's course, ఓడకు మార్గదర్శకంగా ఉండు ప్రత్యేకంగా గమనించదగిన లైట్‌హౌస్, దీపపుకాంతి లేక ఇతర ప్రత్యేక గుర్తు.

**seam'less,** (సీమ్‌లెస్) *a.* without a seam or seams, కుట్టులేని.

**seam'ster,** (సీమ్‌స్టర్) *n.* a person whose occupation is sewing ; tailor, కుట్టుపనివాడు.

**seam'stress,** (సీమ్‌స్ట్రెస్) 1) *n.* a woman whose work is sewing, కుట్టుపనిచేయు స్త్రీ. 2) a girl or woman who sews; needlewoman, కుట్టుపనిచేయు స్త్రీ లేక బాలిక.

**seam'y,** (సీమి) 1) *a.* having or showing a seam or seams, కుట్లుగల, లోపములుగల. 2) least pleasant; worst, పాడైన, ఏమాత్రం ఇష్టం కలిగించని.

**sean,** (సీన్) *n.* a drag net, గాలం, నీటమునిగిన వస్తువును బయటకు తీయుటకు ఉపయోగించెదు సాధన విశేషం.

**se'ance',** (సెయాంస్) 1) *n.* a sitting for consideration esp. in consultation with the spirits, ఆలోచన చేయుటకు (ముఖ్యంగా పితృదేవతలతో) కూర్చుండుట, ఆవేశం. 2) a meeting of people trying to communicate with spirits of the dead by the help of a medium, దయ్యములతో మాట్లాడుటకు ప్రయత్నం చేయు.

**seaport',** (సీపోర్ట్) *n.* a port or harbor on the seacoast, ఓడరేవు.

**sea'poy,** (సీపాయ్) *n.* a foot soldier, పదాతి, కాలిబంటు.

**sear,** (సీ(ర్)) 1) *vt.* to burn or char the surface of; మాడ్చు, to brown (meat) very quickly in a hot oven or pan, కాల్చు. 2) to make hard and unfeeling, గట్టిగా అయ్యేటట్లు చేయు. 3) to cause to dry up, wither; blight, ఎండిపోవునట్లు చేయు. 4) – *a.* withered, ఎండిపోయిన.

**search,** ★★★ **(సాచ్)** 1) *vt.* to go over carefully in trying to find something, వెదకు. 2) to examine, especially for something concealed, పరీక్షించు. 3) to look through (as writings or records) in order to discover if certain things are there, అన్వేషించు. 4) to examine by probing, శోధించు. 5) to pierce, penetrate, as of wind, cold, or firearms, గుచ్చుకొను, చొచ్చుకొనిపోవు. 6) to look for, try to find, పరిశీలించు. 7) *vi.* seek (after), దేనికొరకైన వెతకు. 8) S. out = వెతికి కనిపెట్టు. 9) –*n.* quest, pursuit, వెతుకుట, అన్వేషణ 10) scrutiny, శోధన, తనిఖీ, పరీక్ష. 11) the act of searching, examination, పరీక్ష, అన్వేషణ. 12) the act of stopping and examining a neutral vessel on the high seas in time of war to discover if it is violating neutrality, నడి సముద్రంలో ప్రయాణించే ఓడను ఆపి తాటస్థ్యాన్ని అతిక్రమిస్తున్నదేమోనని చూచు.

**search'less, (సాచ్‌లెస్)** *a.* not possible to search or examine, పరిశీలింప శక్యంకాని.

**sea-'salt', (సీ సాల్ట్)** *n.* salt (sodium chloride) obtained by the evaporation of seawater, సముద్రపు ఉప్పు.

**sea'-shore, (సీ షో(ర్))** 1) *n.* the land at the edge of a sea, shore, coast, సముద్రతీరం. 2) the area between the lines of ordinary high tide and ordinary low tide, సాధారణ ఆటుపోట్లకు మధ్యన ఉండే ప్రాంతం.

**sea'sick, (సీసిక్)** *a.* sick because of a ship's motion, ఓడ అల్లాటమువలన డోకు (కడుపు త్రిప్పు)

**sea'sickness, (సీ సిక్‌నెస్)** *n.* sickness caused by a ship's motion, ఓడలో కలుగు కడుపు ద్రిప్పు.

**sea-side',** ★ **(సీసైడ్)** 1) *n.* seashore, seacoast, సముద్రతీర ప్రదేశం. 2) the land along the sea, సముద్రతీరం వెంబడిగలనేల.

**sea-son,** ★★★ **(సీజన్)** 1) *n.* any one of the periods marked by particular weather conditions into which the year is traditionally divided, ఋతువు. 2) a time or period of the year during which a particular activity actually takes place in the human world or among plants and animals, కాలం. 3) the period during which a female animal is sexually receptive and ready to be mated, యుక్తసమయం. 4) a fit or appropriate time for something, or to do something, suitable time, తరుణం. 5) a while, కొంతకాలం, లేక సేపు. 6) Auspicious s. = శుభకాలం. 7) in due s. = యుక్త కాలమున. 8) Ins. = యుక్తకాలమందు. 9) out of s. = అకాలమున. 10) pertaining to s = యుక్తకాలసంబంధమైన. 11) wrong s. = అకాలం. 12) prepare, fit, ఉపయుక్తమగునట్లు చేయు. 13) –*vi.* to add flavourings such as salt, spices or herbs to food, తాలించు, తాలింపువేయు. 14) to liven up something such as a speech or piece or writing by inserting or amusing material, ఆకర్షణీయంగా చేసి తిరిగి ఆదరణ కలిగించు. 15) to allow wood to dry out fully before use or to become fully died out before being used, వాడకానికి ముందు ఎండబెట్టు, ఎండించు ఆరునట్లుచేయు. 16) to prepare a new frying pan or work for use by rubbing vegetable oil into the heated cooking surface, నూనెవేసి కాలేపెనాన్ని శుభ్రంచేయు. 17) to cause or enable somebody to gain experience and become skilled or to gain toughness and strength, అనుభవం కలిగించు. 18) to temper something such as a strong emotion, ఆధునీకరించు.

**sea'sonable, (సీజనబల్)** 1) *a.* done, given or occuring at a time when needed or appropriate, సమయోచితమైన. 2) suitable to the season, కాలానురూపమైన, యుక్తకాలమందైన. 3) coming at the right or proper time, సరియైన కాలమునందు వచ్చు, కలుగు. 4) a good season; early, తరుణమునందు.

**sea'sonal, (సీజనల్)** 1) *a.* having to do with the seasons, ఋతువు సం. 2) depending on a season, ఋతువుపై ఆధారపడియున్న. 3) employed only during a certain season, నిర్ణీతమైన కొంతకాలముపాటే ఉద్యోగము లభించు. 4) happening at regular intervals; periodical, నిర్ణీతకాలములలో మాత్రము జరిగెడి.

**seasoning, (సీజనింగ్)** 1) *n.*something that gives a better and additional flavor to food. Salt, pepper, spices, and herbs are seasonings, సంబారములు వేసి రుచిపుట్టించుట, తాలింపు, తిరుగబోత, సంబారం, రుచికొరకు వేయు వాసనపదార్థములు. 2) something that gives interest or character, ఆసక్తి కలిగించి, ఉత్సాహపరచునది.

**seat,** ★★★ **(సీట్)** 1) *n.* something to sit on, పీఠం. 2) chairs, stools, benches, and sofas are seats, ఆసనం, ఉండుచోటు, స్థానం, ఇరువు. 2) a place to sit, కూర్చుండు స్థలం. 3) a place in which one has the right to sit, అర్హతగల స్థానం. 3) a right to sit as a member, or the position of being a member, సభ్యునిగా కూర్చొనుహక్కు. 4) that part of a chair, stool, bench, or the like, on which one sits, కుర్చీ మొదలగు ఆసనములపై కూర్చొనుటకు వీలైన స్థానం. 5) that part of the body on which one sits, or the clothing covering it, పిర్రల భాగం, మనుష్యుడు కూర్చొనుటకు వీలైన స్థానం లేక

వస్త్రాచ్ఛాదితమైన ఆప్రదేశం. 6) manner of sitting on horseback, గుర్రంపై కూర్చొను విధానం. 7) that on which anything rests or appears to rest, base. ఆధారం ఏదైనా ఉండుటకు వీలైన ఆధారభాగం. 8) to take a s. = ఆసన పరిగ్రహణమొనర్చు. 9) cane s. = పేము పీఠం. 10) raised seat = ఉన్న తాసనం. 11) capital s. = రాజధాని నగరం. 12) S. of justice = ధర్మాసనం. 13) s. of blood = రక్తస్థానం. 14) s. ed on throne = సింహాసన మధిష్ఠించి. 15) s. d at ease = సుఖాసీనుడైన. 16) be s.ed = దయచేసి కూర్చుండుడు. 17) s.ed in the heart = హృదయఫలకమున నిలిపి. 18) –*vt.* locate, కూర్చుండ బెట్టు, ఉంచు, పెట్టు. 19) fix, స్థిరపరచు. 20) to set or place on a seat or seats; cause to sit down, కూర్చొనబెట్టు, కూర్చుండజేయు. 21) to have seats for (a specified number), ప్రత్యేక సభ్యులకు స్థానమును ఏర్పరచు. 22) to provide with a seat or seats, ఆసనములను అమర్చు. 23) to establish or give the right to sit, కూర్చొను హక్కును కలిగించు, స్థాపించు. 24) to put a seat on (as a chair or trousers), కుర్చీ, షరాయి (ప్యాంటు) మొదలైన వానిని కూర్చొను భాగం ఏర్పాటుచేయు.

**sea'ward,** **(సీవ(ర్)డ్)** 1) *adv.* in a direction toward the sea, సముద్రపు వైపు. 2) –*adj.* situated towards the sea, సముద్రం వైపున ఉన్న. 3) used to describe wind that blows in towards the shore from the sea, సముద్రం మీద నుండి వీచుచున్న.

**sea'weed,** **(సీవీడ్)** *n.* any plant or plants growing in the sea, సముద్రపు పాచి, నాచు.

**seaworthy,** **(సీవర్థీ)** 1) *a.* fit for sailing on the sea, సముద్రయాత్ర చేయుటకు తగిన స్థితిలోనున్న. 2) able to stand storms at sea, సముద్రపు తుఫానులను తట్టుకొనగలిగిన.

**se-ba'ceous,** **(సిబేషస్)** 1) *a.* pert. to fat; having to do with fat; fatty; greasy, క్రొవ్వు సం. 2) relating to or producing a waxy yellowish body secretion, స్నేహోత్పాదకమైన, శరీరం నుండి స్రవించు పసుపు పచ్చని మైనం వంటి స్రావమునకు సంబంధించిన.

**se-bos'ten,** **(సీబోస్టన్)** *n.* of or having to do with seborrhea, నక్కెర, నక్కేరు బొటుకుచెట్టు.

**secent,** **(సీకెన్ట్)** 1) *n.* a straight line that intersects with a curve in two or more places, వక్రరేఖను ఖండించు సరళరేఖ, స్పర్శరేఖ. 2) the ratio of the hypotenuse to the side adjacent to a given angle in a right angled triangle, త్రిగుణిత మితిరాశి, జీవ, ఓకెంటు, ఒక లంబకోణ త్రిభుజంలో దత్తకోణపు కర్ణానికి ప్రక్క భుజానికి గల నిష్పత్తి.

**se-cede',** **(సిసీడ్)** 1) *vi.* separate (one's self), వేరగు, విడిచిపోవు, పాయు, దూరమగు. 2) to withdraw formally from an organization, ఒక సంస్థనుంచి లాంఛనపరమైన వేర్పాటు.

**se-ces'sion,** **(సిసెషన్)** 1) *n.* separation, వేరగుట, విడిచిపోవుట. 2) the act of formally withdrawing from an organization; seceding, ఒక సంస్థనుంచి లాంఛనపరంగా ఉపసంహరించుకొనుట, విడిపోవుట.

**se-clude',** **(సెక్లూడ్)** 1) *vt.* place in solitude, ఇతరులనుండి వేరుచేయు, ప్రత్యేక పరచు, ఏకాంతమున ఉంచు. 2) to keep apart from company, shut off from others, సమూహమునుంచి విడిగా ఉంచు, ఇతరుల నుంచి వేరుచేయు.

**se-clu'sion,** **(సెక్లూజన్)** 1) *n.* the act of secluding, వేరుగానుండుట, ఏకాంతంగ ఉండుట. 2) the state of being secluded, వేరైన స్థితి. 3) retirement, (పదవీ) విరమణ. 4) a secluded place, ఏకాంత స్థలం.

**sec'ond,** ★★★ **(సెకండ్)** 1) *a.* next after the first, రెండవ, ద్వితీయమైన. 2) inferior, క్రిందిదైన, తక్కువైన. 3) following, తరువాతి, పిమ్మటి. 4) another, other, మరియొక. 5) below the first, మొదటిదానికి క్రిందది. 6) subordinate, లోబడి. 7) inferior to the first, మొదటి దానికంటె తక్కువది. 8) next to the best, సర్వోత్తమమైనదాని తరువాతది. 9) another, other, వేరు, ఇంకొక. 10) (music) lower in pitch, మంద్రస్థాయిలో. 11) –*n.* a second person, రెండవవాడు, తరువాతివాడు. 12) a person or thing that is second, తరువాతిది. 13) a supporter, సహాయి. 14) 1/60 part of a minute, క్షణం, నిమిషంలో అరువదవ భాగం. 15) a person who supports or aids another, backer, వేరొక వ్యక్తిని బలపరచు వ్యక్తి లేక సహాయపడువాడు. 16) a person who attends a boxer or duelist, ముష్టియుద్ధ క్రీడాకారునికి సహాయపడు వాడు. 17) (music) a tone on the next degree from a given tone, సంగీతంలో ఒక స్థాయికి ప్రమాణస్థాయి తక్కువ గల కంఠ స్వరం. 18) the forward gear or speed of an automobile or similar machine, having a ratio to the engine speed between that of low and high, మోటారు యంత్రంలో లేక అటువంటి వేరే యంత్రంలో వేగపు గేరు. 19) –*vt.* support, సహాయంచేయు, బలపరచు. 20) S. to none = without a s. = అద్వితీయం, సాటిలేనిది. 21) S. in rank - ద్వితీయస్థానం ఆక్రమించినట్టి. 22) S. hand information = ఇతరులవలన వినిన వర్తమానం. 23) S. hand witness = అశ్రుతసాక్షి, ఇతర విధముల వర్త మానమును వినిన సాక్షి. 24) S. sight - దివ్యదృష్టి. 25) S. of arc- వికల. 26) S. of time = లిప్త.

**sec'ondary,** ★★★ **(సెకండరి)** 1) *a.* subordinate; రెండవ, next after the first in order, place, time, or importance, క్రింది. 2) having less importance; not main or chief, ముఖ్యంకాని. 3) S. Planet = ఉపగ్రహం. 4) S. rank = రెండవస్థానం.

**sec'ond-hand,** ★ **(సెకండ్‌హ్యాండ్)** 1) *a.* not original; not new, వాడుకచేయబడిన. 2) obtained from another, వేరొకనిద్వారా వచ్చిన. 3) not new, used or worn already by someone else, క్రొత్తదికాని. 4) dealing in used goods, వాడిన వస్తువుల వ్యాపారం చేయు. 5)–*n.* the hand on a clock or watch pointing to the seconds, గడియారంలో క్షణములు చూపు ముల్లు.

**secondhand smoke, (సెకండ్‌హ్యాండ్ స్మోక్)** smoke inhaled unintentionally by nonsmokers, ఇతరులు పొగపీల్చునప్పుడు వారి నుంచి వచ్చు పొగను తెలియకనే పీల్చువాడు.

**secondly,** ★★ **(సెకండ్లీ)** 1) *adv.* next or second in rank, తరువాత, పిమ్మట, రెండవస్థానమందు. 2) in the second place, రెండవసారి.

**sec'ond-rate, (సెకండ్‌రేట్)** 1) *a.* inferior, రెండవ రకమైన, మధ్యమమైన, శ్రేష్ఠంకాని. 2) rated as second-class, రెండవ రకంగా పరిగణింపబడిన. 3) –*n.* second generation, రెండవ తరం.

**sec'ond-sight, (సెకండ్‌సైట్)** 1) *n.* prophetic vision, జ్ఞానదృష్టి. 2) the supposed power of seeing distant objects or future events as if they were present, దివ్యదృష్టి.

**se'crecy, (సీక్రెసి)** 1) *n.* the ability to keep things secret, రహస్యం. 2) the condition of being secret or of being kept secret, గుప్తత, రహస్య ముంచుట. 3) solitude, రహస్య లేక ఏకాంతవాసం 4) a tend-ency to conceal, దాచిపెట్టు స్వభావం. 5) lack of frankness, స్పష్టంగా ప్రకటించు గుణం లేని.

**se'cret,** ★★★ **(సీక్రెట్)** 1) *a.* kept from the knowledge of others, రహస్యమైన. 2) private, అంతరంగమైన. 3) retired, నిర్జనమైన. 3) keeping to oneself what one knows, తెలిసిన విషయమును తనలోతానే ఉంచుకొను. 4) known only to a few, కొద్దిమందికి మాత్రమే తెలిసిన. 5) kept from sight, hidden, కనిపించకుండా దాచు. 6) retired, secluded, నిర్జనమైన, వేరుగా ఉన్న. 7) working or acting without the knowledge of others, ఇతరులకు తెలియకుండా చేయు లేక నిర్వహించు. 8) very hard to understand or discover, అర్థం చేసుకొనుటకు చాలా కష్టమైన. 9) –*n.* something secret or hidden; mystery, something concealed, రహస్యం, మర్మం. 10) mystery, రహస్యము 11) a thing known only to a few, కొద్దిమందికే తెలిసిన విషయం. 12) a hidden cause or reason, రహస్యం. 13) to keep s. = రహస్యమును కాపాడుట. 14) s. door = రహస్యద్వారం. 15) s. of one's power = స్వీయశక్తి రహస్యం. 16) s. of good men = సాధువుల రహస్యం. 17) in s. = రహస్యంగా. 18) s. counsel = గూఢాలోచనం. 19) no longer a s. = రహస్యంగలేనిది. 20) the s-s of others = ఇతరుల రహస్యములు.

**secreta'riat, (సక్రటేరియట్)** –*ate* 1) *n.* the office or position of secretary or secretary-general', కార్యదర్శి యొక్క కచ్చేరి. 2) the department, including staff, buildings, etc., controlled by a secretary or secretary-general, కార్యదర్శి లేక మహాకార్యదర్శిచేత నియంత్రించబడు సచివాలయం, భవనములు, ఉద్యోగులు. 3) a group of secretaries, as within a government or department, ప్రభుత్వములోగానీ, ఒక ప్రభుత్వశాఖలోగానీ ఉండు కార్యదర్శుల వర్గం. 4) the place where a secretary transacts business, కార్యదర్శి తన కార్యాలయ నిర్వహణ బాధ్యతలు నిర్వర్తించు స్థలం.

**secretary,** ★★★ **(సక్రటీ)** 1) *n.* a person who writes letters and keeps records for a person, company, club, committee, or the like, కార్యదర్శి. 2) an official who has charge of a department of the government or similar organization, ప్రభుత్వములోను, ప్రభుత్వ విభాగమునకు పనిచేయు అధికారి. 3) a diplomatic agent, usually of a lower rank in an embassy or legation, often designated as first secretary, second secretary, and so on, రాయబార కార్యాలయములో క్రింది స్థాయి ఉద్యోగి. 4) a writing desk with a set of drawers and often with shelves for books,కొన్ని సొరుగులతో పుస్తకాల అరలతో కూడిన వ్రాతబల్ల.

**secretary bird, (సెక్రటీ బ(ర్)డ్)** *n.* a large, long-legged African bird of prey, ఆఫ్రికాదేశపు గ్రద్ద వంటి పెద్ద మాంసాహార పక్షి.

**se-crete, (సిక్రీట్)** 1) *vt.* to keep secret; hide, conceal, దాచు, మరుగుచేయు. 2) to remove secretly; appropriate in a secret manner, రహస్యంగా తొలగించు, రహస్య పద్ధతికి సరిపోయిన. 3) to produce and discharge a secretion, రక్తంనుండి ప్రత్యేకించి స్రవింపజేయు. 4) make, prepare, తయారు చేయు, సిద్ధంచేయు.

**se-cre'tion, (సిక్రీషన్)** 1) *n.* a substance that is secreted by some part of an animal or plant, స్రవించుట, స్రావం, దాచివేయుట. 2) the act or process of producing and discharging such a substance, స్రావమును ఉత్పత్తిచేసి స్రవింప చేయుట. 3) the act of concealing; hiding, రహస్యంగా ఉంచుట, దాచిపెట్టుట.

**secretist, (సీక్రెటిస్ట్)** *n.* a dealer in secrets, రహస్యముల వ్యవహారములను నడుపు వాడు, చారుడు.

**se-cret'ive, (సీక్రెటివ్)** 1) *a.* tending to keep information secret, రహస్యంగా ఉంచెడు. 2) producing a substance from the cells within a gland or organ and discharging స్రవింపజేసెడు.

**se'cretly, (సీక్రెట్‌లి)** 1) *adv.* in a secret manner, రహస్యంగా. 2) privately, మరుగుగా.

**se-cre'tory, (సిక్రీటరి)** 1) *a.* of or causing secretion; secreting, స్రవించెడు. 2) – *n.* an organ of the body that secretes, స్రావగ్రంథి.

**sect, (సెక్ట్)** 1) *n.* a denomination, తెగ,శాఖ,పక్షం. 2) a group of persons having the same principles, beliefs, or opinions, మతాంతర్భేదం. 2) a religious group separated from an established church, ప్రముఖ క్రైస్తవశాఖ నుంచి వేరుపడిన వర్గం. 3) a class or kind (of persons), ఒక వర్గపు లేక తెగకు చెందిన (ప్రజలు).

**sec-ta'rian, (సెక్టేరియన్)** 1) *a.*of or having to do with a sect, denominational, మతభేద సం., ఒక మతమందు వేర్వేరు తెగలను గురించి పోరాడెడు. 2) characteristic of one sect only, strongly prejudiced in favor of a certain sect, ఒకే తెగకు చెందిన లక్షణములుగల, ఒకే తెగకు అనుగుణంగా బలమైన పక్షపాత భావములుగల. 3) –*n.* a member of a sect, ఒక తెగవాడు. 4) a devoted member of a sect, especially a narrow-minded or strongly prejudiced member, బలమైన పక్షపాతంతో ఉండి ఒక తెగనే అభిమానించే వ్యక్తి. 5) a member of a religious group separated from an established church, ప్రముఖ క్రైస్తవ తెగ నుంచి విడివడిన వర్గం వారి సభ్యుడు. 6) non conformist, ప్రముఖ వర్గానికి చెందిన వ్యక్తి.

**sec'ta'rianism, (సెక్టేరియనిజమ్)** *n.* adherence or too great devotion to a particular sect, especially a religious sect and disputes in between them, ఒక మతమందు వేర్వేరు తెగల పోరాటం.

**sec'tary, (సెక్టారి)** *n.* a member of a particular sect, especially a member of a religious group separated from an established church, ఒక మతమందొక తెగ.

**sec'tion, ★★★ (సెక్షన్)** 1) *n.* a part cut off, part, division, slice, భాగం. 2) a division of a book, a law, or the like, chapter, భాగించుట 3) dividing, కోయుట, భాగించుట. 4) a division of an orchestra, band, or chorus, వాయిద్య బృందములోని భాగం. 5) any division of an organization, department, ఒక సంస్థలోని విభాగం, శాఖ. 6) a specialized military unit or subdivision, ప్రత్యేక సైనిక వర్గం లేక ఉపశాఖ. 7) a region or district, part of a country, city, community, or group, ఒక దేశంలోని ప్రాంతం, జిల్లా, దేశ విభాగం లేక నగరం, పేట లేక సమూహం. 8) one of the parts of something that is built of a number of similar parts, ఒకే రకంగా నిర్మించిన అనేక నిర్మాణాలలోని ఒక భాగం. 9) the act of cutting or dividing, విభజించుట, ఖండించుట. 10) a representation of a thing as it would appear if cut straight through, అడ్డంగాగానీ, నిలువుగా గానీ కోసి అట్లే దానిని చిత్రించిన విధం. 11) a thin slice of a tissue, mineral, or the like, cut off for microscopic examination, కణం, ఖనిజముల యొక్క చిన్న ముక్క సూక్ష్మదర్శిని పరీక్షకై ఖండించబడినది. 12) the part of a railroad line maintained by one group of workmen, ఒక వర్గం పనివారిచే నిర్వహింబపడు రైలు మార్గం. 13) a part of a sleeping car containing an upper and a lower berth, రెండుపడకలు ఉండి నిద్రించటానికి వీలుగా ఉన్న శయనాగార రైలుపట్టె.

**sec'tional, (సెక్షనల్)** 1) *a.* of or having to do with a particular section, regional or local, ఏకదేశీయమైన. 2) made of sections or parts, భాగములు విభాగములతో తయారైన.

**sector, ★★★ (సెక్ట(ర్))** 1) *n.* the part of a circle, ellipse, or the like, between two radii and the included arc, వృత్తఖండం. 2) a clearly defined military area which a given military unit protects or covers with fire, part of a front held by a unit, స్పష్టంగా ఏర్పాటుచేసి దాని రక్షణ ఒక సైనికదళం చేతిలో ఉన్న ప్రాంతం. 3) any clearly defined section or division, segment, ఏదైనా స్పష్టంగా సరిహద్దులు ఏర్పాటుచేసిన ప్రాంతం. 4) an instrument consisting of two rulers connected by a joint, used in measuring or drawing angles, రెండు గీతలు గీసే ఏర్పాట్లున్న కోణాలు గీయటానికి, కొలవటానికి ఉపయోగించే పరికరం.

**sec'ular,★ (సెక్యుల(ర్))** 1) *a.* worldly, temporal, ఐహికపు, లౌకికపు, ప్రాపంచికమైన. 2) connected with the world and its affairs, of things not religious or sacred, worldly, యుగ సం. 3) living in the world; not belonging to a religious order, మతాతీత, మత రహిత. 4) occurring once in an age or century, ఒక యుగంలో లేక కాలంలో ఉండిన. 5) lasting through long ages, కొన్ని యుగాలపాటు ఉండే. 6) going on from age to age, ఒక కాలం నుంచి కొన్ని కాలాలపాటు జరుగుతూ ఉండే.

**sec'ularism, sec'u-lar'ity. (సెక్యులరిజమ్, సెక్యులారిటి)** 1) *n.*secular spirit, ఈ లోకమునకు చెందిన ప్రపంచానురాగం. 2) skepticism in regard to religion; the ignoring or exclusion of reli-

gious duties, instruction, or considerations, మతమును గురించిన సందేహం, మత విధులను, బోధలను, ఆభరణాలను పరిగణించకపోవుట. 3) opposition to the introduction of religion into public schools and other public affairs, ప్రజా పాఠశాలలు, ఇతర ప్రజా వ్యవహారాలలో మత ప్రమేయమును నిరసించుట.

**sec'ularize,** (సెక్యులరైజ్) 1) *vt.* to make secular or worldly, లౌకికోపయోగంచేయు. 2) separate from religious connection or influence, మత సంబంధాలు, ప్రభావం నుంచి విడదీయు. 3) to transfer (property) from the possession of the church to that of the government, మత సంస్థల (చర్చి) నుంచి ఆస్తులను విడదీసి ప్రభుత్వపరంచేయటం. 4) to transfer (clergy) from regular or monastic to secular, మత ఉద్యోగులను మత కార్యకలాపాల నుండి మతాతీత విధానాల వైపుకు మళ్ళించు.

**se-cure',** ★★★ (సెక్యూ(ర్)) 1) *vt.* protect, జాగ్రత్తపరచు. 2) make safe, భద్రం చేయు. 3) acquire, పారిపోకుండ జేయు, సంపాదించు. to make (something) sure or certain, భద్రం చేయు. 3) to make firm or fast, దృఢం, వేగవంతంచేయు. 4) to get by effort, obtain, పొందు, శ్రమతో గ్రహించు. 5) –*a.* free from fear, నిర్భయంగానున్న. 6) safe against loss, attack, escape, or danger, భద్రంగా నున్న, పదిలంగా నున్న, సురక్షితంగానున్న. 7) that can be counted on, sure, certain; free from care, fear, or worry, గణన చేయగలిగిన, తప్పని. 8) firmly fastened, not liable to break or fall, దృఢంగా కట్టిన, పడిపోవని.

*synonyms :* assured, firm, safe.
*antonyms :* insecure, loose, uncertain.

**se-cure'ly,** (సెక్యూర్‌లి) 1) *adv.* without fear, నిర్భయంగా. 2) safely, పదిలంగా.

**se-cu'rity,** ★★★ (సెక్యూరిటి) 1) *n.* freedom from danger, or fear, care; feeling or condition of being safe, assurance, నిర్భయత్వం, భయమేమియు లేకుండుట. 2) safety, పదిలం, రక్షణం. 3) pledge, తాకట్టు. 4) surety, పూట, జామీను. 5) bond, అప్పుపత్రం. 6) freedom from doubt, certainty, అనుమాన లేమి. 7) overconfidence, carelessness, మితిమీరిన విశ్వాసం, అజాగ్రత్త. 8) something that secures or makes safe, భద్రం చేయునది. 9) a person who agrees to be responsible for another; surety, బాధ్యత వహిస్తానని వ్యక్తి వేరొక దానికి పూచీపడుట. 10) – *a.* of or having to do with the securty, as of a country or business, ఒక దేశపు లేక వ్యాపారపు భద్రతకు సంబంధించిన.

**security analyst,** (సెక్యూరిటి యనలిస్ట్) *n.* a person who analyzes and evaluates stock and bonds, స్టాక్‌లు, బాండు పత్రములను విశ్లేషించు వ్యక్తి.

**security blanket,** (సెక్యూరిటి బ్లాంకిట్) 1) *n.* a blanket or similar cloth which a child carries for a feeling of security, భద్రత దుప్పటి. 2) the censoring of information in order to protect some person or thing, ఒక వ్యక్తిని లేక వస్తువును రక్షించటానికి ఏర్పాటు చేసిన వివరాలను ముందు పరీక్షచేయు.

**security clearance,** (సెక్యూరిటి క్లియరెన్స్) 1) permission given to a person or group, after official investigation, to enter or work in classified areas, deal with confidential or secret material, or meet with high government officials, అధికారిక పరిశీలనచేసిన తరువాత ప్రత్యేక ప్రాంతాలలో భద్రతా కారణాల దృష్ట్యా విమోచనం కలిగించుటకు ఇచ్చు అనుమతి. 2) the investigation conducted before giving such clearance or permission, భద్రతా విమోచనం ఇవ్వటానికి ముందు చేయు పరిశీలన.

**se-dan',** (సిడాన్) *n.* a type of closed automobile having a front and a rear seat, ముందు, వెనుక వరుసలలో ఆసనములు కలిగిన మోటారు వాహనము.

**sedate',** (సిడేట్) 1) *a.* calm, tranquil, శాంతమైన. 2) quiet, నెమ్మదిగల. 3) calm, and composed, చెదరని. 4) serious, undisturbed by passion or excitement, వ్యాకులపాటు లేని. 5) to treat or calm with sedatives, మత్తు కలిగించే పదార్థాలతో వైద్యంచేయు లేక శాంతం చేయు.

*synonyms :* dignified, serious, tranquil.
*antonyms :* flippant, hasty, undignified.

**sed'ative,** (సెడటివ్) 1) *a.* lessening nervousness, pain, or excitement. lowering functional activity, calmative, శాంతపరచెడు, నెమ్మదిపరచెడు. 2) – *n.* assuaging pain, బాధను పోగొట్టునది. 3) a medicine that lessens nervousness, pain, or excitement, బాధ, నరాల బలహీనత లేక ఉద్రేకమును తగ్గించు మందు. 4) anything soothing or calming, శమనకరమైన మందు.

**sedefenden'do,** (సెడిఫెన్‌డండో) *n.* the plea of a person charged with slaying another that it was in his own defence, ఆత్మ సంరక్షణార్థం హత్యచేయవలసి వచ్చినదని చెప్పుకొనెడు కారణం – నెపం.

**sed'entary,** (సెడంటరి) 1) *a.* used to sitting still much of the time, ఎల్లప్పుడును కూర్చుండెడు, చాలాసేపు కూర్చుండియే పనిచేసెడు, చాలాసేపు కూర్చుండి చేయవలసిన. 2) inactive, చురుకుదనంలేని. 3) that keeps one sitting still much of the time, దాదాపు సమయమంతా కూర్చుండే. 3) moving little and rarely, ఎప్పుడో కానీ కదలని, అసలు కదలని. 4) living in one place, as English sparrows do, not migrate or moving far, ఒకచోటనే జీవించు

వలసపోవునని కాని, పోనీ. 5) attached to one spot, not moving, ఒక స్థలానికే అంటిపెట్టుకొని ఉండే. 6) spinning a web and lying in wait, గూడు అల్లుకొని ఎదురు చూస్తూ ఉండు.

**sedge,** (సెడ్జ్) 1) *n.* a grasslike plant that grows in wet places, తుంగ, జమ్ము. 2) any one of various coarse, grassy, rushlike or flaglike plants growing in wet places, చిత్తడి ప్రాంతాలలో పెరిగే తుంగవంటి గడ్డిజాతి మొక్కలు.

**sed'iment,** (సెడిమెంట్) 1) *n.* settlings, dregs, any matter that settles to the bottom of a liquid, dregs, నీరు మొ. వానిలో అడుగున చేరు మురికి, మస్టు. 2) (geology) earth, stones, or other matter suspended in or deposited by water, wind, or ice, అడుగున చేరే మడ్డి నీరు, గాలి, మంచుల ప్రభావంచేత మట్టి, రాళ్ళు లేక ఇతర పదార్థాలు నీటి అడుగుకు చేరినవి.

**sed'imen'tary,** (సెడిమెంటరి) 1) *a.*formed by sediment, మస్టుగా నిలిచిన. 2) of sediment; having to do with sediment, మడ్డికి చెందిన. 3) (geology) formed from sediment, మడ్డివలన ఏర్పడిన.

**sedi'tion,** (సెడిషన్) 1) *n.* speech or action causing discontent or rebellion against the government, offence against king or state, రాజద్రోహం. 2) rebellion, క్రమమైన అధికారులపై తిరుగుబాటును పురికొల్పుట. 3) turbulency in people, incitement to discontent or rebellion, ప్రజాసంక్షోభం, కలహం, అల్లరి.

**se-di'tionary,** (సెడిషనరీ) *n.* a person who promotes or is guilty of sedition, తిరుగుబాటు పురికొల్పువాడు.

**se-di'tious,** (సెడిషస్) 1) *a.* stirring up discontent or rebellion, దొరతనంపై ప్రజలు తిరుగబడునట్లు చేయునట్టి. 2) taking part in sedition, guilty of sedition, తిరుగుబాటుకు రెచ్చగొట్టే ప్రయత్నం చేసిన. 3) having to do with sedition, arising from sedition, ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటుకు సంబంధించిన.

**se-duce,** (సెడ్యూస్) 1) *vt.* tempt, allure, to tempt to wrongdoing, persuade to do wrong, దుర్మార్గమునకు త్రిప్పు. 2) to lead away from virtue, lead astray, మంచి గుణాలనుంచి త్రిప్పు. గెల్చు 3) to win over, beguile, entice, మార్చివేయు. 4) to persuade or entice to have sexual intercourse, cause to surrender chastity, రతి కలయిక కోసం అర్థించు, కన్యత్వం పోగొట్టు కొనునట్లుచేయు, మానభంగంచేయు. (L *se,* side; +*ducers,* to lead.)

**se-duce'ment,** (సెడ్యూస్‌మెంట్) 1) *n.* the act of seducing, దుర్మార్గమునకు త్రిప్పుట, దుర్బోధనం. 2) the condition of being seduced, దుర్బుద్ధి పుట్టించుట. 3) something that seduces; temptation; attraction, దుర్మార్గమునకు చేర్చునది, ప్రలోభం, ఆకర్షణ.

**se-du'cer,** (సెడ్యూస(ర్)) *n.* a person, especially a man, who seduces, దుర్బోధకుడు, మరులు కొలుపువాడు.

**se-duc'tion,** (సెడక్షన్) 1) *n.* the act of seducing, దుర్మార్గమున ప్రవేశింపజేయుట. 2) the condition of being seduced, చెరచుట. 3) something that seduces, temptation, attraction, దుర్బుద్ధి పుట్టించుట.

**se-duc'tive,** (సెడక్టివ్) 1) *a.* tempting, enticing, దుర్బుద్ధి పుట్టించెడు. 2) that tempts or entices, alluring, మనసును లోబరచుకొనెడు. 3) captivating, charming, మనస్సును పట్టివేయునట్టి. 4) arousing physical desire, కామేచ్ఛ ప్రేరేపించు.

**sedu'lity,** (సెడ్యూలిటి) 1) *n.* constant attention, sedulous quality, శ్రద్ధతో పాటుపడుట. 2) sedulous application or care, నిరంతరం జాగ్రత్తగా కాపాడుటకు శ్రమించే.

**sed-ulous,** (సెడ్యులస్) *a.* diligent, persevering, విడువక పనిచేసెడు.

***synonyms*** **:** busy, constant, industrious.
***antonyms*** **:** lazy, half-hearted.

**see,** ★★★ (సీ) 1) *vt.* to look at; be aware of by using the eyes, చూచు. 2) to use the eyes to see (things), దృష్టిజ్ఞానమునకు కళ్లను ఉపయోగించు. 3) to be aware of with the mind, understand, తెలిసికొను, గ్రహించు. 4) to find out, learn, కనుగొను, తెలుసుకొను. 5) to take care, make sure, జాగ్రత్త తీసుకొని, నిర్ధారణ చేసుకొను. 6) to think, consider, ఆలోచించు, అంగీకరించు. 7) to like or find likeable, useful, valuable, or worthy, ఇష్టపడు, ఉపయోగకరమైనవి ఇష్టపడే విలువైన వానినికనుగొను. 8) to foresee, anticipate, ముందుగా ఊహించు, ఆశించు. 9) to have knowledge or experience of, అనుభవం వల్ల తెలిసికొను. 10) – *vt.* to perceive objects with the eyes, కన్నులతో వస్తువును చూచు, అర్థము చేసుకొను. 11) to have the power of sight, దృష్టి శక్తివంతంగా ఉండు. 12) to find out, కనుగొను. 13) to look, behold, చూచు. 14) to perceive as if by sight, దృష్టికివలె స్పృశించు. 15) –*n.* the position or authority of a bishop, క్రైస్తవుల బిషపు యొక్క గాని, పోపు యొక్క గాని స్థానం. 16) the seat of a bishop in his diocese, ఆయనకు చెందిన చర్చిలో బిషప్ సీటు.

**✦ 'చూడటం' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| *1. see* | : | to become aware of some thing by using your eyes, చూచు. |
| *2. look* | : | (tat) to turn your eyes towards someone or some thing, ఇంకొకరివైపు చూచు. |

| | | |
|---|---|---|
| *3. notice* | : | to see and become aware of something, మరొకరిని లేదా ఒక పరిస్థితిని గమనించు. |
| *4. note* | : | to notice or pay attention to something, ఒకరు ఒక విషయాన్ని గమనించు. |
| *5. preceive* | : | to notice something గమనించు, observe and find, చూచి తెలుసుకొను. |
| *6. gaze* | : | to look fixedly with eyes fully opened, తదేకంగా చూచు. ఈ పదాన్ని ఆశ్చర్యంతో లేదా ప్రేమతో చూడడానికి వాడతారు. |
| *7. stare* | : | to look fixedly with eyes fully opened, కళ్ళు బాగా తెరచి తేరిపార చూచు. ఈ పదాన్ని ఆశ్చర్యంతో లేదా భయంతో చూడటానికి వాడతారు. |
| *8. glare* | : | to look at somebody angrily or fiercely, కోపంగా లేదా భయం కలిగినట్లు చూచు. |
| *9. peep* | : | to look at something quickly, తొంగిచూచు. |
| *10. glance* | : | to look at something quickly, ఒకరు ఇంకొకర్ని లేదా వస్తువును అలా పైపైన చూచు. |
| *11. behold* | : | to see or observe, చూచు, పరిశీలించు. |
| *12. view* | : | to look at something carefully, జాగ్రత్తగా శ్రద్ధతో చూచు. |
| *13. watch* | : | to look at something for sometime attentively, కొంత సమయంపాటు శ్రద్ధగా పరిశీలించు. |
| *14. peer* | : | to look keenly into,సూక్ష్మంగా పరిశీలించి చూచు. |
| *15. gape* | : | to look at something with your mouth open surprisingly, ఆశ్చర్యంతో నోరు తెరచి చూచు. |
| *16. observe* | : | to see or notice something, ఒకరు ఒక వ్యక్తిని లేదా ఒక పరిస్థితిని గమనించు. |

**seed,** ★★★ **(సీడ్)** 1) *n.* source, విత్తు, విత్తనం, గింజ, బీజం, మూలం, ఆది. 2) semen, రేతస్సు. 3) progeny, సంతానం. 3) s. corn = బీజధాన్యం, విత్తనములు. 4) s. vessel = బీజకోశం. 5) growing from s. = బీజములనుండి పెరిగిన. 6) –*vi.* to ripen and become seeds, ముదిరి విత్తనం పట్టు. 7) –*vt.* sow, విత్తనములు చల్లు.

**seed'ling, (సీడ్‌లింగ్)** 1) *n.* a young developing plant that is grown from a seed, మొక్కనారు. 2) a young tree less than three feet high, మూడు అడుగల కంటే తక్కువ ఎత్తున్న మొక్క.

**seed'plant, seed'plot, (సీడ్‌ప్లాన్ట్, సీడ్‌ప్లాట్)** 1) *n.* a plot of ground in wh. seeds are sown, nursery, hot-bed, విత్తనములు చల్లుబడి, నారు పోయుమడి. 2) any plant that bears seeds, విత్తనములు పుట్టే ఏమొక్కైనా.

**seed's man, (సీడ్జ్‌మన్)** 1) *n.* a dealer in seeds, విత్తనములమ్మువాడు. 2) a sower of seeds, విత్తనములు నాటువాడు.

**seed'time', (సీడ్‌టయిమ్)** *n.* the season for sowing seeds, విత్తనములు విత్తు కాలం.

**seed'y, (సీడీ)** 1) *a.*full of seed, ముదిరి గింజపట్టిన, విత్తనములు గల. 2) exhausted, అసహ్యంగా కనబడెడు, డీలాపడిపోయిన, క్షీణంగానున్న. 3) gone to seed, గింజపట్టిన.

**see'ing, (సీయింగ్)** 1) *adv.* considering, since, because, taking into account, ఆలోచింపగా. 2) – *n.* the act of a person or thing that sees, చూచుట. 3) ability to see, sight, vision, చూచు సామర్థ్యం.

**seek,** ★★★ **(సీక్)** 1) *vt.* to try to find; look for; search for; hunt, వెతకు. 2) beseach, కోరు, ఆపేక్షించు, అడుగు. 3) try to gain, strive after, పడవేయుటకు లేక ప్రాప్తించుటకు ప్రయత్నించు. 4) to try to get, పొందుటకు ప్రయత్నించు. 5) to go to, ఒక చోటకు వెళ్ళు. 6) –*vi.* endeavour, to make a search, వెతకు, ప్రయత్నించు. 7) to go, వెళ్ళు.

**seel, (సీల్)** 1) *vt.* to stitch together the eyelids of (a hawk while being trained), (డేగ మొ. వాటికి) కంటి రెప్పలు కుట్టివేయు. 2) to stitch up (a bird's eyes), పక్షి కంటి రెక్కలు కుట్టివేయుట.

**seem,** ★★★ **(సీమ్)** 1) *vi.* appear to be; to look like, కనబడు, అగపడు. 2) to appear to exist, ఉన్నట్లుకనబడు. 3) to appear to be true or to be the case, నిజాయితీ గల వానివలె సంతసించు.

**seem'ing, (సీమింగ్)** 1) *a.* appearing, బయటికి అగపడెడు లేక తోచెడు. 2) false, unreal, యుక్తంగా కనబడెడు, నిజం కాని, కపటం.–*n.* semblance, కాన్పించురీతి, అగపడుట.

**seem'ingly,** ★★★ **(సీమింగ్‌లి)** *adv.* in appearance, బయటికి, చూపునకు.

**seem'ly, (సీమ్‌లి)** 1) *a.* fitting or becoming with respect to good taste; suitable; properly, comely, యుక్తమైన, తగిన, ఇంపైన. 2) proper, becoming, మర్యాదయైన. –*adv.*యుక్తంగా, మర్యాదగా.

**seen, (సీన్)** *p.p. of see.*

**se'er,** **(సియ(ర్))** 1) *n.* a person who foresees or foretells future events, prophet, చూచువాడు, దీర్ఘదర్శి. 2) somebody who claims to have super natural powers, అతీంద్రియశక్తులున్నట్లు చెప్పుకొనువాడు. 3) a weight of India, officially about 2 pounds but varying according to locality, (సేర్) సేరు అను కొలతయు తూనికయును.

**seer'fish',** **(సియ(ర్)ఫిష్)** *n.* a scombroid fish, బింజిరం (చేప).

**see'saw,** **(సీసా)** 1) *n.* a plank resting on a support near its middle so that the ends can move up and down, teeter-totter, ఊగులాడు ఆట లేక అట్లు ఆడెదు పలక దూలము మొ. 2) a children's game in which the children sit at opposite ends of such a plank and move alternately up and down or back and forth, క్రిందకు మీదకు బల్ల సహాయమున ఆడు పిల్లల ఆట. 3) a movement up and down or back and forth, క్రిందకు మీదకు, వెనుకకు ముందుకు, జరుగు కదలిక. 4) – *vi., vt.* to move up and down on a balanced plank, మీదికి క్రిందికి ఊగు. 5) to move up and down or back and forth, క్రిందకు మీదకు, వెనుకకు ముందుకు ఊగుట. 6) – *a.* moving up and down or back and forth, మీదికి క్రిందికి ఆడెదు.

**seethe,** **(సీద్)** 1) *vt.* to soak; steep, ఉడికించు, పండు. 2) –*vi.* boil, ఉడుకు. 3) to bubble and foam, ఉడికి బుడగలు, నురుగు వచ్చు.

**seeth'er,** **(సీదర్)** *n.* a boiler, ఉడుకబెట్టు కుండ, బాన.

**seg,** **(సెగ్)** *n.* a castrated bull, విత్తులుకొట్టిన యెద్దు.

**seg'ment,** ★★ **(సెగ్మెంట్)** 1) *n.* a piece or part cut off, marked off, or broken off, division, section, a part cut off, ఖండం, భాగం, తునక. 2) a part of a circle cut off by a line, especially a part bounded by an arc and its chord, వృత్త ఖండం. 3) a part of a sphere cut off by two parallel planes, రెండు సమాంతర సమతులములచే ఖండింపబడిన గోళం. 4) any finite section between two points on a line, ఒక రేఖపై రెండు బిందువుల మధ్య గల భాగం.

**seg'regate,** **(సెగ్రిగేట్)** 1) *vt.* isolate, to separate from others, set apart, isolate, వేరుచేయు, ప్రత్యేకపరచు. 2) to separate or keep apart (one racial group) from another or from the rest of society by maintaining separate schools, separate public facilities, etc., విడదీయు, విడివిడిగా ఉంచు.

**seg're-gation,** **(సెగ్రిగేషన్)** 1) *n.* a separation from others, setting apart, isolation, వేరుచేయుట, ప్రత్యేకమగుట. 2) the separation of one racial group from another or from the rest of society, ఒకజాతి వారి నుంచి వేరొక జాతివారిని విడివిడిగా ఉంచు. 3) a thing separated or set apart; isolated part, group, etc., విడదీసిన, వేరుగా ఉంచిన భాగం.

**seign'ior,** **(సెనియ(ర్))** 1) *n.* a lord, a feudal lord; nobleman who held his lands by feudal grant, ప్రభువు, దొర. 2) any lord (holder) of a manor, gentleman, ఒక ప్రభువు. 3) a title of respect, formerly corresponding (especially in France) approximately to Sir, గౌరవబిరుదు.

**seign'iorage,** **(సెనియరేజ్)** 1) *n.* royalty, పన్ను, లాభభాగం. 2) something claimed by a sovereign or superior as a prerogative, ప్రభువు లేక ఇంకొక పెద్ద. 3) a charge for coining gold or silver, వెండి బంగారముల పోతపోయుటకు పాలకులు వసూలుచేయు పన్ను. 4) the difference between the face value of a coin and the cost of the bullion and the minting of it, నాణెం యొక్క ముఖ విలువ, బంగారం యొక్క ఖరీదు పోతపోసిన ఖర్చుల భేదం.

**seine,** **(సెయిన్)** 1) *n.* a large net, పెద్దవల. 2) a fishing net that hangs straight down in the water, నీటిలో నిలువుగా వ్రేలాడు చేపల వల, నిలువు వల. 3) to fish or catch fish with a seine, నిలువు వలతో చేపలు పట్టు.

**sei-smograph,** **(సిస్మోగ్రాఫ్)** *n.* an instrument for recording the direction, intensity, and duration of earthquakes or other movements of the earth's crust, భూకంపపు వేగం తీవ్రత, కంపన కాలం, మొ.వి. తెలుపు యంత్రం.

**seis-mology,** **(సిజ్మాలజి)** *n.* the scientific study of earthquakes and other movements of the earth's crust, భూకంప విజ్ఞానం, భూకంప ములను గురించిన శాస్త్రం.

**seize,** ★★ **(సీజ్)** 1) *vt.* to take hold of suddenly; clutch, బలత్కారంగా పట్టుకొను. 2) grasp, clutch, పైబడి పట్టుకొను. 3) hold firmly, బలత్కారముగా ఆక్రమించుకొను, గట్టిగా పట్టుకొను. 4) to grasp with the mind, apprehend, బుద్ధితో గ్రహించు, నిర్బంధించు. 5) to take possession of by force, capture, బలవంతంగా అదుపులోనికి తీసుకొను. 6) to take prisoner; arrest, catch, ఖైదీని అరెస్టుచేయు, నిర్బంధించు. 7) to take possession of or come upon suddenly, అకస్మాత్తుగా చేతిలోనికి తీసుకొను, మీదపడు. 8) to take possession of (goods) by legal authority, న్యాయానుసారం వస్తువులను స్వాధీనం చేసుకొను. 9) (#aw) to put in legal possession of (as a feudal holding or property), establish in (an office or dignity), ఆస్తి మొదలైనవానిని అధికారి స్వాధీనంచేసుకొను. 10) (nautical) to bind, lash, or join by winding around with a cord, wire, etc., చుట్టూ తీగ, త్రాడువంటివి చుట్టి కట్టివేయు, కలుపు, కట్టు.

**sei'zin, (సీజిన్)** 1) *n.* possession, స్వాధీనం. 2) the possession of a freehold estate, ఆస్తి స్వాధీనం. 2) possession of land under rightful title, సరియైన, న్యాయమైన హక్కుచేత భూమిని స్వాధీనం చేసుకొనుట.

**sei'zure, (సీజ(ర్))** 1) *n.* the act of seizing, sudden grasp, బలాత్కారంగా పట్టుకొనుట. 2) hold, grip, ఆక్రమణం, స్వాధీనం చేసికొనుట, పట్టుకొనుట. 3) the condition of being seized, స్వాధీనత. 4) a sudden attack of disease, అకస్మాత్తుగా రోగం తగులుట.

**sel'dom, ★★ (సెల్‌డమ్)** *adv.* rarely, not often, అరుదుగా, అపురూపంగా.

**se-lect', ★★★ (సెలెక్ట్)** 1) *vt.* pickout, ఏర్చు, ఎంచు. 2) choose, ఏర్చి ఎత్తుకొను, వరించు, కోరుకొను. 3) to pick out from a number, అనేకముల నుంచి ఒకదానిని ఏర్చుకొను. 4) –*a.* picked as best, chosen specially, ఏర్చి తీసిన, ఎంపుడుచేసిన, శ్రేష్ఠమైన, నికరమైన, మేలైన. 5) choice, superior, ఎంపికచేయుట, అత్యున్నతమైన. 6) careful in choosing, ఎన్నుకొనుటలో జాగ్రత్త గల.

**se-lec'tion, ★★★ (సెలెక్షన్)** 1) *n.* the act of choosing; choice, picking out, ఏర్చియెత్తుట. 2) choosing, choice, మేలైన దానిని ఏరుకొనుట, ఎంపిక, వరించుట, కోరుకొనుట. 3) the condition of being chosen, ఏర్చితీయబడినది, బడినవి, ఎంపికచేసుకొనుట. 2) a person, thing, or group chosen, ఎంపిక చేయబడిన వ్యక్తి వర్గం లేక వస్తువు. 3) a quantity or variety to choose from, ఎంపిక చేయబడిన వ్యక్తి వర్గము లేక వస్తువు. 3) any process by which certain animals or plants survive and reproduce their kind, while other less suitable ones die or are prevented from breeding, వరణం, ప్రకృతిలో కొన్నే మొక్కలు, జంతువులు దీర్ఘకాలం ఉండి జాతిని పెంచుకొనగా కొన్ని కొంత కాలానికి నశిస్తాయి. ప్రకృతివరణం.

**sele'ne, (సెలిని)** *n.* the Goddess of the moon, చంద్రదేవత.

**sel'enite, (సెలినైట్)** 1) *n.* a salt of selenious acid, చంద్రకాంతం. 2) a transparent colourless variety of gypsum that cleans in a particular way, the lustrous crystal faces, చంద్రకాంతశిల, మణి.

**seleno-centric, (సెలినోసెంట్రిక్)** 1) *n.* having to do with the center of the moon, చంద్రకేంద్రకం. 2) with the moon as center, సర్వ విశ్వమునకు చంద్రుడే కేంద్రమనెడి భావన.

**self, ★★★ (సెల్ఫ్)** 1) *n.* one's own person, తాను, ఆత్మ, స్వప్రయోజనం. 2) one's own welfare or interests, స్వార్థం, స్వక్షేమం. 3) the character of a person, ఒక వ్యక్తి యొక్క శీలం. 4) nature of a thing, వస్తు స్వభావం. 5) (Philosophy) the individual consciousness of a being in its relationship to its own self, అంతరాత్మ. 6) a flower that is the same color throughout, అంతటా ఒకే రంగులో ఉండే పుష్పం.

**self'-act'ing, (సెల్ఫ్ యాక్టింగ్)** 1) *a.* automatic, working of itself, తనకుతానే తిరిగెడు లేక ఆడెడు, స్వతశ్చలనం గల. 2) acting automatically without the manipulation or mechanism which would otherwise be required, స్వయం చలనముగల, ఇతరములైన వాని జోక్యము, యాంత్రికత అక్కరలేని.

**self'accomplished, (సెల్ఫ్ అకాంప్లిష్డ్)** *a.* to be in full possession of energies and capabilities by which somebody could develop mentally and in all respects, ఆత్మోపార్జితుడగు, స్వశక్తితో వృద్ధినొందిన.

**self-ad-just'ing, (సెల్ఫ్ అడ్జస్టింగ్)** *a.* adjusting itself; requiring no external adjustment, తనంతటతానే మరల సవరణ పొందెడు.

**self-admiration, (సెల్ఫ్ అడ్మిరేషన్)** 1) *n.* admiration of oneself, ఆత్మప్రశంస. 2) self-conceit, ఆత్మస్తుతి.

**self-admiring, (సెల్ఫ్ అడ్మైరింగ్)** *a.* full of admiration for one'self, తనకు తాను ప్రశంసించుకొను.

**self-admitted, (సెల్ఫ్ అడ్మిటిడ్)** 1) *a.* admitted by one'self, తనకు తానే అంగీకరించిన. 2) self-confessed, తానే ఒప్పుకొనిన.

**self-advancement, (సెల్ఫ్ అడ్వాన్స్‌మెంట్)** *n.* advancement of oneself by one's own effort, స్వావలంబనచే అభివృద్ధి.

**self-advantage, (సెల్ఫ్ అడ్వాంటేజ్)** *n.* one's own advantage, స్వలాభం, స్వసౌకర్యం.

**self-advantageous, (సెల్ఫ్ అడ్వాంటేజియస్)** *a.* advantageous to or for one'self, స్వలాభకరమైన, స్వసౌకర్యవంతమైన.

**self-advertisement, (సెల్ఫ్ అడ్వర్‌టైజ్‌మెంట్)** *n.* advertisement of one'self; showing off one'self in a deliberate manner, తనను గురించి తాను ప్రకటించుకొను.

**self-aggrandizement, (సెల్ఫ్ అగ్రన్‌డైజ్‌మెంట్)** *n.* aggrandizement or the ambitions or ruthless pursuit of increased personal importance of wealth, reputation or power of one'self, సంపద, కీర్తి, అధికారాలకు ఆత్మాన్వేషణ.

**self-betrayal, (సెల్ఫ్ బిట్రెయల్)** *n.* betraying of one'self, self-deception, తనను తాను మోసం చేసుకోటం, ఆత్మద్రోహం.

**self-binder,** (సెల్ఫ్ బైండర్) 1) *n.* a machine that gathers cut grain and ties it into sheaves, కోసిన గడ్డిని పోగుచేసి కట్టలు కట్టే యంత్రం. 2) a reaper or harvester with such an attachment; binder, పంటలు కోసి నూర్చేయంత్రం.

**self-born,** (సెల్ఫ్ బార్న్) *a.* originating from one'self or itself తననుంచే తాను ఉద్భవించు.

**self-bow,** (సెల్ఫ్ బౌ) *n.* (archery) a bow made of a single piece of wood, or of two pieces spliced endwise at the handle, ఒకే ముక్కతోగానీ రెండు చివరల చీలి ఉండేటట్లు చేసిన విల్లు.

**self-cancelling,** (సెల్ఫ్ కాన్‌సెలింగ్) *a.* cancelling itself out, తనకుతానే రద్దుపరచుకొను.

**self-care,** (సెల్ఫ్ కే(ర్)) *n.* care of one'self, స్వీయ జాగ్రత్తగల.

**self'com-mand',** (సెల్ఫ్ కమ్యాండ్) *n.* control of one's actions or feelings; self-control, దమము, ఇంద్రియ నిగ్రహం.

**self-con-ceit',** (సెల్ఫ్ కన్‌సీట్) 1) *n.* vanity, too much pride in oneself or one's ability, అహంకారం. 2) conceit, గర్వం.

**self-con-ceit'ed,** (సెల్ఫ్ కన్‌సీటిడ్) *a.* having or showing self-conceit, గర్వియైన.

**self-confidence,** (సెల్ఫ్ కాన్ఫిడెన్స్) *n.* belief in one's own ability, power, or judgment; confidence in one'self, ధైర్యం, తన సామర్థ్యమునందు నమ్మకం, ఆత్మ విశ్వాసము.

**self-con'fident,** (సెల్ఫ్ కాన్ఫిడన్ట్) *a.* self-reliant, ఆత్మ విశ్వాసంగల, ఆత్మస్థైర్యంగల, తనకుతోచినది సరియని దృఢమైన నమ్మకము గల.

**self'-con'tra-dic'tion,** (సెల్ఫ్ కాన్ట్రడిక్షన్) 1) *n.* contradiction of oneself or itself, తననుతానే ఖండించుకొనుట, ఆత్మవిరోధం, స్వవిరుద్ధత, కువాదము. 2) a statement containing elements that are contradictory, తనకు తానే ఖండన చేసుకొను సిద్ధాంతం.

**self-con'tra-dict'ory,** (సెల్ఫ్ కాంట్రడిక్టరి) *a.* contradicting oneself or itself, తనను తానే ఖండించుకొను, స్వమతవిరుద్ధమైన.

**self'-con'trol',** (సెల్ఫ్ కంట్రోల్) *n.* self-command, control of one's actions or feelings, దమము, ఇంద్రియ నిగ్రహం, జితేంద్రియత్వం.

**self-culture,** (సెల్ఫ్ కల్చ(ర్)) *n.* the cultivation or development by one's own efforts, of one's mind, faculties, manners, and the like, ఆత్మ సంస్కృతి.

**self'-deceit', self'-deception,** (సెల్ఫ్ డిసీట్, సెల్ఫ్ డిసెప్షన్) *n.* the act or fact of deceiving oneself; self-delusion; self-deceit, ఆత్మద్రోహం, భ్రమ.

**self-def'ence,** (సెల్ఫ్ డిఫెన్స్) 1) *n.* the use of reasonable force to defend oneself or the right to do it, family or property against physical attack, ఆత్మరక్షణం. 2) fighting techniques used to defend oneself against physical attack especially unarmed combat techniques such as any of the martial arts, ఆత్మరక్షణ యుద్ధోపాయాలు.

**self-delu'sion,** (సెల్ఫ్ డెల్యూజన్) *n.* the delusion of one's self, భ్రమ, ఆత్మభ్రమ.

**self'-de-nial,** (సెల్ఫ్ డినయల్) *n.* sacrifice of one's own desires and interests, going without things one wants, austerity, వైరాగ్యం.

**self'-de-nying,** (సెల్ఫ్ డినైయింగ్) *a.* denying one's self, వైరాగ్యం గల.

**self'-de-vo'tion,** (సెల్ఫ్ డివోషన్) *n.* sacrifice of one's own interests and desires for the sake of one's duty or the welfare of others, ఆత్మార్పణం, ఆత్మ సుఖత్యాగం.

**self'-evi'dent,** (సెల్ఫ్ ఎవిడెంట్) 1) *a.*obvious without explanation or proof, స్వతస్సిద్ధమైన. 2) evident by itself, needing no proof, axiomatic, ప్రత్యక్షమైన.

**selfex-ist'ence,** (సెల్ఫ్ ఎగ్జిస్టెన్స్) *n.* the property or fact of being self-existent, స్వయంభువత్వం, తనకుతానే ఉద్భవించుట.

**self'-ex-ist'ent,** (సెల్ఫ్ ఎగ్జిస్టెంట్) 1) *a.* existing independently of any other cause, స్వయంభువైన. 2) having an independent existence, తనకుతానే పుట్టిన.

**self-feed,** (సెల్ఫ్ ఫీడ్) *vt.* (agriculture) to supply (animals) with enough food so that they may eat whenever and as much as they want to, జంతువులకు వానికి ఇష్టం వచ్చినప్పుడు ఇష్టం వచ్చినంత తినగలిగినంత తినటానికి వీలుగా సమకూర్చిన.

**self-feeder,** (సెల్ఫ్ ఫీడర్) 1) *n.* a machine that feeds itself automatically, such as a printing press, అవసరమైన వాటిని తనకుతానే సమకూర్చు కోగలిగిన ముద్రణాయంత్రము వంటిది. 2) a machine that supplies food to animals automatically, జంతువులకు తనంతటతానే ఆహారము సమకూర్చగల యంత్రము.

**self-feeding,** (సెల్ఫ్ ఫీడింగ్) *a.* that feeds itself automatically, తనకుతాను సమకూర్చుకొనగల.

**self-feeling,** (సెల్ఫ్ ఫీలింగ్) *n.* (psychology) selfish feeling or emotion, స్వార్థపూర్వక భావనలు లేక ఉద్వేగములు గల.

**self-filling,** (సెల్ఫ్ ఫిలింగ్) *a.* that can fill itself, తనకుతాను నింపుకొనగలిగిన.

**self-financed,** (సెల్ఫ్ ఫైనాన్స్డ్) *a.* financed by oneself or itself, తనకుతానే ధనము సమకూర్చు కొనగలిగిన.

**self-flagellation,** (సెల్ఫ్ ఫ్లాజిలేషన్) 1) *n.* flagellation of oneself, అతిఘాటైన ఆత్మ విమర్శ లేక ఆత్మనింద. 2) punishment of oneself, ఒకని శిక్ష.

**self-flattering,** (సెల్ఫ్ ఫ్లాటరింగ్) 1) *a.* too favorable to oneself, ఆత్మస్తుతి చేసుకొను. 2) involving too high an idea of one's own qualities or achievements, తనకుతాను అతిగా పొగడుకొను.

**self-flattery,** (సెల్ఫ్ ఫ్లాటరి) 1) *n.* flattery of oneself, ఆత్మస్తుతి. 2) indulgence in self-flattering ideas, తనను తాను పొగడుకోవటంలో మునిగి పోవటం.

**self-government,** (సెల్ఫ్గవన్మెంట్) 1) *n.*self-command, దమము, జితేంద్రియత్వం. 2) democracy, ప్రజాప్రభుత్వం.

**self-guided,** (సెల్ఫ్గైడెడ్) *a.* directed along a course by self-contained devices, such as a homing mechanism, తనకుతానే మార్గదర్శకత్వం పొందిన.

**self'help,** (సెల్ఫ్ హెల్ప్) *n.* helping oneself, getting along without assistance from others, స్వప్రయత్నం.

**selfhood,** (సెల్ఫ్ హుడ్) 1) *n.* the quality by virtue of which one is oneself, personal individuality, ఆత్మప్రత్యయం. 2) devotion to self, self-centeredness, తనమీద తనకుగల భక్తి, ఆత్మాభిమానం. 3) one's personal interests or character, స్వార్థపరత్వం. 4) one's personality, స్వీయవ్యక్తిత్వం.

**self-hypnosis,** (సెల్ఫ్ హిప్నోసిస్) *n.* self-induced hypnosis, స్వీయ సమ్మోహనం, తనకుతాను ప్రయోగించుకొన్న మూర్ఛ. 2) autohypnosis, స్వయం సమ్మోహనం.

**self'-import'ance,** (సెల్ఫ్ ఇంపాటెన్స్) *n.* a having or showing too high an opinion of one's own importance; conceit, or behavior showing conceit, గర్వం.

**self'-im-por'tant,** (సెల్ఫ్ ఇంపాటెంట్) *a.* having or showing too high an opinion of one's own importance, గర్వియైన.

**self-imposed',** (సెల్ఫ్ ఇంపోజ్డ్) *a.* imposed on oneself by oneself, తనపైన తానే వేసికొనిన.

**self'-in'terest,** (సెల్ఫ్ ఇన్టరెస్ట్) 1) *n.* interest in one's own welfare or advantage with too little care for the welfare of others, స్వప్రయోజనం. 2) selfishness, స్వార్థం.

**self'interested, self-ish,** ★ (సెల్ఫ్ ఇన్టరెస్టెడ్, సెల్ఫిష్) *a.* caring too much for oneself and too little for others, స్వార్థపరాయణుడైన, స్వప్రయోజనపరుడైన.

**self'ishness,** (సెల్ఫిష్నెస్) *n.* showing care solely or chiefly for oneself, స్వప్రయోజనపరత్వం.

**self-justification,** (సెల్ఫ్ జస్టిఫికేషన్) *n.* justification of oneself, స్వీయసమర్థనం, తననుతానే సమర్థించుకొనుట.

**self-justifying,** (సెల్ఫ్ జస్టిఫయింగ్) *a.* justifying oneself, స్వీయసమర్థనం చేసుకొను.

**self-knowing,** (సెల్ఫ్ నోయింగ్) 1) *a.* knowing oneself, స్వీయజ్ఞానవంతుడైన. 2) having self-knowledge, స్వీయజ్ఞానంగల.

**self-knowledge,** (సెల్ఫ్ నాలెజ్) *n.* knowledge of one's own character, ability, or the like, స్వీయజ్ఞానం.

**self'love',** (సెల్ఫ్ లవ్) *n.* love of oneself; selfishness, స్వక్షేమేచ్ఛ.

**self-luminous,** (సెల్ఫ్ లూమినస్) *a.* having in itself the property of giving off light, as the sun or flames, ఆత్మ ప్రకాశంగల, స్వయంప్రకాశమైన.

**self-made,** (సెల్ఫ్ మేడ్) 1) *a.* made by oneself, ఇతరుల సహాయము లేకుండ స్వబుద్ధివల్లనే వృద్ధికి వచ్చిన. 2) successful through one's own efforts, especially without material aid from one's family, తన శ్రమ ప్రయత్నముల చేత కుటుంబం నుంచి ఎట్టి సహాయం లేక పైకివచ్చిన.

**self-murderer,** (సెల్ఫ్ మర్డర(ర్)) *n.* a person who kills himself, a person who commits suicide, ఆత్మహత్య చేసుకొనువాడు.

**self-mutilation,** (సెల్ఫ్ మ్యూటిలేషన్) *n.* injury inflicted upon oneself, స్వయం నాశనం చేసుకొనువాడు.

**self-neglect,** (సెల్ఫ్ నిగ్లెక్ట్) *n.* neglect of oneself, తననుతానే నిర్లక్ష్యం చేసుకొనువాడు.

**self-noise,** (సెల్ఫ్ నాయిజ్) *n.* noise produced by a ship itself as it passes through water, నీటిలో పోవుచూ ఓడచేయు శబ్దం.

**self'opin'ion,** (సెల్ఫ్ ఒపీనియన్) *n.*opinion of oneself, అహంకారం, గర్వం.

**self' o-pin'ioned,** (సెల్ఫ్ ఒపీనియన్డ్) *a.* conceited, having an exaggerated opinion of oneself; conceited, అహంకారం గల, గర్వియైన.

**self'-pos-ses'sion,** (సెల్ఫ్ పజెషన్) *n.* control of one's feelings and actions; self-command; composure; calmness, ధైర్యం, అసంభ్రమం, మనసు నిలుకడ, స్థైర్యం.

**self-praise',** (సెల్ఫ్ ప్రయిజ్) *n.* self-applause, praise of oneself by oneself, ఆత్మస్తుతి.

**self're-li'ance',** (సెల్ఫ్ రిలయన్స్) *n.* self-trust, reliance on one's own acts, or the like, స్వశక్తినే నమ్ముకొనుట.

**self-re-spect',** (సెల్ఫ్ రెస్పెక్ట్) 1) *n.* respect for one's self, అభిమానం, తనయందు తనకుండవలసిన గౌరవం. 2) respect for oneself, proper regard for the dignity of one's character or position, స్వీయగౌరవం, తన శీలం, స్థితి మొదలైన వానికి హుందాగల గౌరవం.

**self-respecting,** (సెల్ఫ్ రెస్పెక్టింగ్) *a.* having self-respect, properly proud, స్వీయ గౌరవం గల.

**self-right'eous,** (సెల్ఫ్ రైచ్యస్) 1) *a.* thinking that one is more moral than others, నీతిపరుడనని తలచుకొనెడు. 2) thinking that one is very good and pleasing to God, తననుతానే చాలామంచి వాడనని, భగవంతుని సంతోషపెట్టుచున్నానని భావనగల.

**self'sacrifice,** (సెల్ఫ్ శాక్రిఫైస్) *n.* self-devotion, sacrifice of one's own interests and desires for the sake of one's duty or the welfare of others, ఆత్మ సుఖ త్యాగం, స్వయంత్యాగం.

**self-same',** (సెల్ఫ్ సేమ్) 1) *a.* very same, identical, అదే, వాడే విభిన్నమైన. 2) precisely the same, అనన్యమై, ఎంతమాత్రమును ఇతరం కాని, వేరుకాని.

**self'-seeker,** (సెల్ఫ్ సీకర్) *n.* a selfish person, స్వప్రయోజనపరుడు.

**self-'star'ter,** (సెల్ఫ్ స్టార్టర్) *n.* an automatic contrivance for starting a motor, a car so fitted, మోటారుబండిని చలింపజేయు యంత్రం, అట్టి యంత్రంగల బండి, స్వయం చోదకం, స్వయం చోదక యంత్రం.

**self-suf-fi'ciency,** (సెల్ఫ్ సఫిషియన్సీ) *n.* the ability to supply one's own needs, స్వయం సమృద్ధి కలిగియుండిన.

**self-suf-fi'cient,** (సెల్ఫ్ సఫిషియంట్) 1) *a.* asking or needing no help, independent, అతిగర్వంగల. 2) having too much confidence in one's own resources, powers, or the like, conceited, తనకుగల వనరులు, అధికారం, శక్తులు వంటివి తలచుకొని గర్వం పొందు.

**self'-taught,** (సెల్ఫ్ టాట్) *a.* self-educated, తనకు తానే నేర్చుకొనిన.

**self-will',** (సెల్ఫ్ విల్) *n.* one's own will, an insistence on having one's own way, obstinacy, పట్టుదల, మొండితనం, స్వేచ్ఛ.

**self'-will'ed',** (సెల్ఫ్ విల్డ్) 1) *a.* having stubborn determination to hold to personal views and behaviour, పట్టుదలగల. 2) wilful, హఠంగల.

**sell,** ★★★ (సెల్) *vt.* 1) vend, అమ్ము, విక్రయించు. 2) to exchange for money or other payment, ధనమునకు, యితరములకు మార్పిడిపై తీసుకొను. 3) to keep regularly for sale, deal in, అమ్మకమును క్రమం తప్పక నిర్వహించు, వ్యాపారంచేయు. 4) to give up or betray, వదలివేయు, మోసంచేయు. 5) to take money or a reward for, or make profit or gain of, డబ్బు లేక బహుమతులను ఇటువంటి చర్యకు ఆస్కారం లేకపోయినా స్వీకరించు. 6) to cause to be accepted, approved, or adopted by representations and methods characteristic of salesmanship, అమ్మకం కొరకు ఉండవలసిన లక్షణాలతో ఒప్పించు, అంగీకరింపచేయు లేక అనుసరింపచేయు. 7) to promote the sale of, అమ్మకమును అభివృద్ధి చేయు. 8) to cheat, trick, hoax, మోసంచేయు, అబద్ధాలాడు. 9) –*vi.* be sold, అమ్మకం చేయు, అమ్ముడుపోవు, వెలపోవు. 10) to dispose of something for money or other payment, ధనమునకు లేక ఇతర మునకు వస్తువును అమ్మివేయు. 11) engage in selling, అమ్మకములో ఉండిపోవు. 12) to win acceptance, approval, or adoption, అనుమతి, అనుసరణ, అంగీకారమును సాధించు.

**sell'er,** ★★ (సెల(ర్)) 1) *n.* a person who sells, అమ్మెడువాడు. 2) vendor, వర్తకుడు, వ్యాపారం చేయువాడు. 3) a thing considered with reference to its sale, అమ్మకపు వస్తువు, దాని అమ్మకంచేత పరిగణింపబడిన వస్తువు.

**sel'vage, sel'vedge,** (సెల్‌విజ్) 1) *n.* the edge of a woven fabric finished off to prevent raveling, బట్టయంచుబద్దె. 2) any similar strip or surplus section of material, especially wallpaper, వస్త్రపు చివరగల పట్టీవంటిది. 3) the edge plate of a lock, through which the bolt shoots, తాళం యొక్క చిలుకు కడ్డీ చేరుటకు వీలైన రంధ్రం గల లోహపు బద్దె.

**seman'tic,** ★ (సిమ్యాన్టిక్) 1) *a.* relating to the meaning of words, పదముల అర్థమునకు సం. 2) –*n.* (*sing* or *pl.*) having to do with meanings of words and other linguistic forms and expressions, శబ్దార్థముల వృద్ధ్యుత్పత్తులు తెల్పు శాస్త్రం. 3) having to do with semantics, అర్థ విపరిణామమునకు సంబంధించిన.

**sem'blance,** (సెంబ్లన్స్) 1) *n.* outward appearance, ఆకారం. 2) show, రూపం. 3) likeness, పోలిక. 4) an assumed or unreal appearance of something, mere show, ఆభాసం, వేసుకొన్న లేక యథార్థంకాని రూపం. 5) a likeness, image or copy of something, పోలిక, ప్రతిబింబం లేక వేరొకదాని నకలు.

**se'men,** (సీమెన్) *n.* the fluid containing the male reproductive cells (spermatozoa), రేతస్సు, వీర్యం.

**sem'i,** (సెమి) 1) *prep.* half, partial, సగం అను అర్థమిచ్చు ఉపసర్గం. 2) partly, కొంత. 3) some what, కొంతవరకు. 4) resembling, having some characteristics of something, వలె ఉండు. 5) occuring twice during a particular period, ఒక ప్రత్యేక కాలంలో రెండుసార్లు జరుగు.

**semi-an'nual,** *a.* **(సెమియాన్యుఅల్) semi-an'nually,** 1) *adv.* occurring every half year, ఆరు మాసముల కొకసారి(యైన). 2) lasting a half year, ఆరునెలలపాటు జరుగు.

**sem'i-cir'cle, (సెమి సర్కిల్)** 1) *n.* the half of a circle, అర్ధవర్తులం, అర్ధవృత్తం. 2) either of the two identical figures formed by bisection of a circle, వృత్తమును రెండు సమాన భాగములుగా ఖండించగా ఏర్పడు ఒకేరకమైన రెండు భాగములలో ఒకటి. 3) the arc formed by half the circumference of a circle, వృత్తం యొక్క పరిధి వలన ఏర్పరచిన సగం చాపం. 4) anything having, or arranged in the form of half a circle, అర్ధవృత్తాకారంలో ఏర్పాటు చేసినది.

**sem'i-cir'cular, (సెమి సర్క్యుల(ర్))** *a.* having the form of half a circle, అర్ధవర్తులాకారమైన.

**sem'i-co'lon, (సెమికోలన్)** *n.* a mark of punctuation that shows a separation not so complete as that shown by a period but more so than that shown by a comma. A semicolon is used in ordinary prose, especially, between coordinate clauses not connected by a coordinating conjunction and for clarity, between sentence elements that are rather long or are subdivided by commas, చదువుటలో నిలుపుటకు అచ్చులోగానీ, వ్రాతలోగానీ వేయు (;) ఇట్టి గురుతు.

**semi-form, (సెమిఫార్మ్)** *n.* partly or moderately formal, అర్ధాకృతి.

**sem'i-flu'id, sem'i-liq'uid, (సెమిఫ్ల్యూయిడ్, సెమి లిక్విడ్)** 1) –*a.* partly fluid, సగం ద్రవంగా నున్న. 2) extremely viscous, బాగా చిక్కగా ఉన్న. 3) –*n.* a substance that flows but is very thick, partly liquid substance, ప్రవహించునదే కానీ బాగా చిక్కని పదార్థం. 4) sem'i-liquid'ity, సగం ద్రవస్థితి. –*n.* the state of being semifluid, గట్టియును ద్రవమును కాని స్థితి.

**sem'ilu'nar, (సెమిలూనార్)** 1) *a.* shaped like a half moon, crescent-shaped, అర్ధచంద్రాకారమైన. 2) – *n.* something of semilunar shape, అర్ధచంద్రాకారం గలది.

**sem'inal, (సెమినల్)** 1) *a.* pert. to semen, శుక్ల సం. 2) of or having to do with the semen of men and animals, మనుష్యుల, జంతువుల వీర్యమునకు సంబంధించిన. 3) of seed or of the nature of seed, విత్తనమునకు లేక విత్తన స్వభావంగల. 4) containing or conveying semen or seed, వీర్యం లేక విత్తనమును కలిగిఉన్న. 5) having to do with reproduction, పునరుత్పత్తికి సంబంధించిన. 6) like seed, having the possibility of future development, విత్తనంవంటి రాబోవు కాలంలో అభివృద్ధి చెందగలిగిన.

**sem'inary, (సెమినరి)** 1) *n.* a place of education, బడి, పాఠశాల. 2) a school or college for training students to be priests, ministers, or rabbis, మతసంబంధ బోధకులు, పురోహితులకు శిక్షణ నిచ్చు పాఠశాల లేక కళాశాల. 3) an academy or boarding school, especially for young women, యువతులకు వసతి పాఠశాల. 4) a school, especially one beyond high school, ఉన్నత పాఠ శాలకు పై పాఠశాల. 5) a place for instruction, training, or development, బోధన, శిక్షణ లేక అభివృద్ధిని నేర్పు స్థలం.

**sem-i-na'tion, (సెమినేషన్)** *n.* the act or process of sowing, propagation, dissemination, విత్తుట.

**semitone, (సెమిటోన్)** 1) *n.* (music) an interval equal to half a tone on the scale, half step; half tone, కోమలస్వరం, అర్ధస్వరం. 2) a tone at such an interval from another tone, వేరొక కంఠధ్వని నుంచి వేరైన కొంత విరామం గల ఇంకొక కంఠధ్వని.

**sem-i'vow'el, (సెమివోవెల్)** 1) *n.* a sound that is acoustically like a vowel but functions like a consonant, such as the English sounds represented by 'y' in 'yes' and 'w' in 'well', అంతస్థం, ధ్వని రూపంలో అచ్చువలె ఉండి హల్లువలె వ్యవహరింపబడే ధ్వని. 2) a letter or character representing such a sound, 'w' in 'win' and now or 'y' in 'yes' and 'boy' are semivowels, అట్టి స్వభావంగల అక్షరం లేక ధ్వని.

**sem'pi'ter'nal, (సెమ్పిటర్నల్)** 1) *a.* everlasting, eternal, ఆదిరహితమును అంతరహితమునైన. 2) lasting for even, శాశ్వతంగా ఉండు.

**sem'pi-ter'nity, (సెమ్పిటర్నిటి)** *n.* semeternal quality or condition; everlasting duration, అనంతత్వం.

**semp'ster, semp'stress, (సెమ్‌స్టర్, సెమ్స్ట్రెస్)** *n.* 1) seamster, కుట్టుపని చేయువాడు. 2) seamstress, కుట్టుపని చేయు స్త్రీ.

**sen'ary, (సెనరి)** 1) *a.* of or having to do with the number six, ఆరు గల, ఆరుకు సంబంధించిన. 2) (mathematics) having six for the base, భూమి ఆరుగా గల.

**sen'ate,** ★★ **(సెనట్)** 1) *n.* the governing body of a university, శిష్టసభ, సర్వకళాశాల యొక్క సభ. 2) a governing or lawmaking assembly of a state or nation, ఒక దేశం లేక రాష్ట్రం యొక్క పరిపాలించే న్యాయచట్టాలు చేసే వ్యవస్థ. 3) the upper and smaller branch of an assembly that makes laws, శాసనసభ యొక్క పై సభ క్రింది సభలు. 4) the highest council of state in ancient

Rome, ప్రాచీన రోమ్‌లో అత్యుత్తమ పాలక వ్యవస్థ. 5) an assembly or council of citizens having the highest deliberative functions in the government of a state, అత్యుత్తమ అధికారములుగల ఎగువసభ, దిగువసభలు. 6) a governing or disciplinary body in certain universities, కొన్ని విశ్వవిద్యాలయాల్లో పాలనా, క్రమశిక్షణా సంస్థలు.

**sen'ator,** ★ **(సెనట(ర్))** *n.* a member of a senate, శిష్టసభ సభ్యుడు.

**sench,** **(సెన్చ్)** *vt.* to cause to sink, మునుగజేయు, ముంచు.

**send,** ★★★ **(సెండ్)** 1) *vi.* to send a message or messenger, పంపు. 2) cause to go, dispatch, పంపించు. 3) to throw, hurl, of a ship, విసరు, వేయు. 4) to lurch forward into the trough of a wave, అలయొక్క పల్లంలోనికి ఓడ జారిపోవు, దూసుకొని పోవు. 5) –*vt.* to send a message, to send a massenger with a message, వర్తమానం పంపు, చెప్పిపంపు, వర్తమానంతో మనుష్యుని పంపు. 6) to cause to go from one place to another, ఒకచోటు నుండి ఇంకొక చోటుకు పోవునట్లు చేయు. 7) to cause to be carried, తీసుకొనిపోవునట్లుచేయు. 8) to cause to come, occur, or be, వచ్చునట్లు, జరుగునట్లు లేక ఉండునట్లు చేయు. 8) to compel or force to go, drive, impel, or throw, వెళ్ళునట్లుగా బలవంతం చేయు, నెట్టివేయు. 9) to cause (a person) to live in a certain place, engage in certain employment, or the like, for a period of time, కొంతకాలం పాటు ఒక వ్యక్తి ఒకచోట ఉండటం, ఏదో ఒక ఉద్యోగం చేయునట్లు చేయు. 10) to refer (a reader) to some author or authority, ఒక చదువరి గూర్చి ఒక అధికారితో పేర్కొను.. 11) to transmit (as radio signals), రేడియో తరంగములను వేరొకచోటికి పంపు. 12) to excite greatly or inspire, especially by jazz, జాజ్ సంగీతం చేత మైమరపించు. 13) s. for = పిలువనంపు, ఒక వస్తువు కొరకు చెప్పి పంపు.

**se-nes'cence,** **(సెనెసన్స్)** *n.* the fact or condition of growing old, ముసలితనం, ప్రాతగిల్లుట, క్షీణించుట, జీర్ణం.

**senescent,** **(సెనిసెంట్)** *adj.* approaching an advanced age, వయసు మీరుచున్న, ముసలితనం వచ్చుచున్న.

**sen'eschal,** **(సీనిషల్)** *n.* a steward in charge of a royal palace or a nobleman's estate in the middle ages, రాజభవనంలో కార్యనిర్వాహకుడు.

**se'nile,** **(సీనయిల్)** 1) *a.* of or belonging to old age, వార్ధక్యం సం., వార్ధక్యం వల్లనైన. 2) showing the weakness often characteristic of old age, characterized by senility, వృద్ధాప్య లక్షణమైన బలహీనతను చూపు. 3) caused by old age, వృద్ధాప్య లక్షణాలు గల, ముసలితనం వలన కలిగిన. 4) (geology) having reached an advanced stage of erosion,వికోశీకరణమునందు పై స్థాయికి చేరిన. 5) made flat or level, as by the action of water or wind, నీరు, గాలుల చర్యవలన చదునుగా, సమతలంగా అగు.

**se'ni-lity,** **(సినిలిటి)** 1) *n.* old age, the mental and physical weakness often characteristic of old age, వార్ధక్యం, ముసలితనం. 2) dotage, బుద్ధిమాంద్యం, మనోదౌర్భల్యం.

**sen'ior,** ★★★ **(సీనియర్)** 1) *a.*older or elder, జ్యేష్ఠుడైన. 2) higher in rank or longer in service, వయస్సు, అంతస్తు, అధికారం మొ. వానిలో పెద్దయైన. 3) of or having to do with the students of a graduating class, పట్టభద్ర తరగతికి చెందిన విద్యార్థులకు సంబంధించిన. 3) –*n.* elder, జ్యేష్ఠుడు. 4) an older person, పెద్దవాడు. 5) superior, పైవాడు. 6) a person of higher rank or longer service, ఉన్నత హోదా లేక దీర్ఘకాల అనుభవంగల వ్యక్తి. 7) a student who is a member of the graduating class of a high school or college, పట్టభద్ర తరగతికి చెందిన ఉన్నత పాఠశాల లేక కళాశాల విద్యార్థి.

**sen-iority,** **(సీనియారిటి)** 1) *n.* the condition or fact of being older, superiority in age or standing, వయస్సు, ఉద్యోగం మొ. వానియందు పెద్దతనం, జ్యేష్ఠత. 2) priority or precedence in office or service, ప్రాముఖ్యత, హోదాలో, అనుభవంలో ముందుగా గౌరవింపబడెడు.

**sen'na,** **(సెనా)** *n. (Indian-)* నేలతంగేడు, *(Alexan drian–)* a laxative extracted from the dried leaves or pods of any of several cassia plants, సూరత్తుతంగేడు; సునాముఖి. 2) the dried leaves of any of these plants, ఎండబెట్టిన సునాముఖి ఆకు.

**sen'night,** **(సెన్‌నైట్)** *n.* seven nights and days; week, వారం, ఏడుదినములు, సప్తరాత్రములు.

**senor (se-nyor'),** **(సెనర్)** *n.* a spanish title used in addressing a gentleman, Mr., ఒకరి పేరు ముందర గౌరవసూచకముగా చేర్చెడు మాట.

**sen-sa'tion,** ★★ **(సెన్‌సేషన్)** 1) *n.* the action of the senses, power to see, hear, feel, taste, or smell, perception by the senses; క్షోభం, excitement, ఇంద్రియజ్ఞానం, ఇంద్రియ బోధం. 2) a particular mental condition produced by the stimulation of a sense organ or nerves, feelings, సంచలనం, పంచేంద్రియములను ప్రేరేపించుటచే ఏర్పడిన ప్రత్యేక మానసిక స్థితి. 3) a vague, generalized feeling, సాధారణంగా సామాన్యీకరింపబడిన భావం. 4) a state of strong or excited feeling, సంచలనం. 5) a cause of such feeling, సంచలన కారణం. 6) experience received directly through the sense organs, నేరుగా పంచేంద్రియములతో పొందిన అనుభవం.

**sen-sa'tional,** (సెన్‌సేషనల్) 1) *a.* producing a sensation, arousing strong or excited feeling, మిగుల క్షోభమును పుట్టించెడు. 2) trying to arouse strong or excited feeling, తీవ్రమైన ఉత్తేజిత భావాలను కలిగించ ప్రయత్నించే. 3) of the senses, having to do with sensation, ఇంద్రియములకు సంబంధించిన.

**sense,** ★★★ (సెన్స్) 1) *n.* the power of the mind to know what happens outside itself. Sight, hearing, touch, taste, and smell are the five senses, feeling, ఇంద్రియం, ఇంద్రియ బోధం, అనుభవం. 2) reason, జ్ఞానం, తెలివి, బుద్ధి. 3) meaning, అర్థం, తాత్పర్యం. 4) a feeling, భావం. 5) a faculty, perception, or sensation not based on the five senses, ఐదు ఇంద్రియములపై ఆధారపడిన భావం, శక్తి. 6) the five senses viewed collectively as a faculty, ఐదు ఇంద్రియముల సమాహారం. 7) the exercise or function of this faculty, sensation, ఈశక్తుల యొక్క అనుభవం. 8) (mathematics) either of two opposite directions in which motion takes place, రెండు వ్యతిరేక దిశలలోను చలనము కలిగెడి ఒక దిశ 9) – *vt.* to be aware of, feel, జాగ్రత్తగా ఉండు. 10) to experience sensations, ఇంద్రియ శక్తుల అనుభవము కలుగు. 11) out of s-s = జ్ఞానంతప్పిన. 12) common s. = సామాన్య జ్ఞానము. 13) s-s of knowledge = జ్ఞానేంద్రియములు. 14) s-s. of action = కర్మేంద్రియములు. 15) evident to the s-s = ఇంద్రియ గోచరములు. 16) pleasures of S-s = ఇంద్రియ సుఖములు. 17) objects of s-s = భోగేంద్రియములు. 18) come to s-s or recover s-s = పోయిన జ్ఞానమును తిరిగి పొందుట. 19) loss of s-s = మతిభ్రంశం. 20) common s. = సహజ జ్ఞానం, సహజవివేకం. 21) good s. = సుజ్ఞానం. 22) out of s-s = నృప్పహ తప్పినవాడు. 23) literal s = శబ్దార్థ జ్ఞానం. 24) true s. = నిజార్థం. 25) no s. = జ్ఞానశూన్యం. 26) s-ible of objection = సేవాభిజ్ఞత్వం. 27) s-ible of objection = చేత నోపపన్నత్వం. 28) s-ual pleasures = విషయ సౌఖ్యములు. 29) great s-ation = గొప్ప సంక్షోభం.

**sense'less,** (సెన్స్‌లెస్) *a.* unconscious; ఇంద్రియ జ్ఞానంలేని, foolish, stupid; తెలివిలేని, meaningless; వివేకంలేని, lacking mental perception or appreciation. బుద్ధిహీనమైన.

**sen'si-bil'ity,** (సెన్సిబిలిటి) 1) *n.* the ability to feel or perceive, ఇంద్రియజ్ఞానం. 2) touch, ఇంద్రియ గోచరత్వం, స్పర్శ శక్తి. 3) intelligence sensitivity, తెలివి. 4) the quality of being easily and strongly affected by emotional influences, sensitiveness, భావావేశముల వలన బలంగా తేలికగా ప్రభావితమగు స్థితి. 5) a tendency to feel hurt or offended too easily, susceptibility, తేలికగా గాయపడినట్లుగా కోపం తెచ్చుకొను స్వభావం.

**sen'sible,** ★★★ (సెన్సిబల్) 1) *a.* intelligent, తెలివిగల, వివేకంగల. 2) marked by sense; సున్నితమైన. 3) delicate, చైతన్యంగల. 4) aware, ఇంద్రియ గ్రాహ్యమైన, తెలిసెడు. 5) cognizant, తెలిసికొనిన.

**sen'sitive,** ★★★ (సెన్సిటివ్) 1) *a.* sensible. ఇంద్రియజ్ఞానం గల. 2) easily affected, శీఘ్ర గ్రాహియైన. 3) irritable, మృదు హృదయంగల. 4) easily susceptible to irritation, వేగంగా నొప్పి మొ.వి. పొందెడు, సున్నితమైన. 5) s. plant = అత్తిపత్తి చెట్టు, సోకుముడుగు చెట్టు.

**sensitize,** (సెన్సిటైజ్) *vt.* to make sensitive, శీఘ్రగ్రాహకం చేయు.

**sensorium,** (సెన్సోరియమ్) 1) *n.* the supposed seat of sensation in the brain, usually taken as the cortex or gray matter, విషయ గ్రహణస్థానం. 2) the whole sensory apparatus of the body, మొత్తం శరీరం యొక్క ఇంద్రియ విభాగం. 3) the brain or mind (an unscientific use of the word), మెదడు.

**sen'sual,** (సెన్సువల్) 1) *a.* carnal, ఇంద్రియ సం. 2) fleshly, ఇంద్రియ సుఖ సం. 3) lewd, విషయాసక్తుడై.

**sen'sualist,** (సెన్సువలిస్ట్) *n.* a person who likes, pursues, or indulges too much in the pleasures of the senses, ఇంద్రియ సుఖపరాయణుడు.

**sen'su-ality,** (సెన్సుఆలిటి) 1) *n.* carnality, sensual nature, విషయాసక్తి, భోగాసక్తి, ఇంద్రియసుఖ నిరతత్వం. 2) a liking for the pleasures of the senses, విషయ భోగ పరాయణత. 3) excessive indulgence in the pleasures of the senses, lewdness, lasciviousness, విషయ సుఖములలోనే ఎక్కువభాగం మునిగిపోవుట.

**sen'suous,** (సెన్సుఅస్) *a.* of or derived from the senses, ఇంద్రియ సం.

**sent',** (సెంట్) *p.t. & p.p. of send.* పంపిన.

**sen'tence,** ★★★ (సెంటెన్స్) 1) *n.* a group of words (or sometimes a single word) that is grammatically complete and expresses a statement, request, command, question, or exclamation, వాక్యం. 2) a short, wise saying; proverb, maxim, వచనం, ఉక్తి, నీతిసూత్రం. 3) decision, నిశ్చయం. 4) a decision by a judge or court, especially on the punishment of a criminal, తీర్పు, విధి, శిక్ష, నిర్ణయం. 5) an opinion pronounced on some particular question, అభిప్రాయం. 6) decision, నిర్ణయం. 7) the punishment itself, శిక్ష. 8) –*vt.* to pronounce punishment on, శిక్షవిధించు.

> **NOTE :** *Verdict, Sentence :* The decision of the Judge at the end of a trial is called the judgement. It is divided into two parts-verdict and sentence.
> The *verdict* decides whether the accused is guilty of the crime or not.
> The *sentence* pronounces whether the accused should be acquitted or punished appropriately.

**sen-ten'tious, (సెన్‌టన్‌షస్)** 1) *a.* full of meaning, నీతిసూత్రమయమైన, గంభీరమైన, విస్తార అర్థంగల. 2) saying much in few words, అల్పాక్షరములలో అనల్పార్థం తెలుపు. 3) speaking as if one were a judge settling a question, సమస్య పరిష్కరించు న్యాయాధిపతి వలె మాట్లాడు. 4) inclined to make wise sayings, సూక్తులను చెప్పెడి. 5) abounding in proverbs, సామెతలతో నిండిన.

**sen'tience, sen'tiency, (సెన్షియన్స్, సెన్షియన్సీ)** 1) *n.* capacity for feeling, చైతన్యం. 2) mere responsiveness to sensory stimuli, ఇంద్రియ ప్రేరణలకు కేవలం ప్రతిచర్య. 3) sensory capacity, as of the skin to pain, చర్మమునకు బాధవలె ప్రతి చర్యాశక్తి.

**sen'tient, (సెన్షియంట్)** *a.* that can feel; having feeling, చైతన్యంగల, సచేతనమైన.

**sen'timent, ★ (సెంటిమెంట్)** 1) *n.* a mixture of thought and feeling, అభిప్రాయం, భావం ప్రతిచర్యల సమాహారం. 2) often, sentiments. a mental attitude or personal opinion, భావము, మతి, సంకల్పం. 3) feeling, especially tender feeling, రాగం, రసం, సున్నితమైన, భావనలు. 4) emotional regard to ideal considerations as a principle of action or judgment, చర్య లేక వివేచనల వలన కలిగిన ఆదర్శ నిర్ణయాలకు సంబంధించిన మానసిక ప్రతిఫలం. 5) a thought or saying that expresses feeling, మనస్సులో ప్రతిబింబిత భావాలను వ్యక్తపరచే ఆలోచనలు.

**sent-imental, (సెంటిమెంటల్)** 1) *a.*having or showing much tender feeling, శృంగార కరుణాది రస సం., రసమయమైన. 2) likely to act from feelings rather than from logical thinking, భావగర్భితమైన. 3) of sentiment; dependent on sentiment, సున్నిత భావాలకు సంబంధించిన. 4) having too much sentiment, చాలా ఎక్కువ స్థాయిలో సున్నితభావాలుగల.

**sen'tinel, (సెంటినల్)** 1) *n.* a soldier on watch, a person stationed to keep watch and guard against surprises; sentry, కావలివాడు (-కాడు), పహరావాడు. 2) *–vt.* to keep watch, కావలియుండు. 3) to arrange a watch, to stand guard over, watch as a sentinel, కావలిపెట్టు. 4) to furnish with or as if with a sentinel or sentinels, కాపలావానిని ఏర్పాటుచేయు. 5) to post as a sentinel, కాపలావానిగా నియమించు.

**sen'try, (సెంట్రీ)** 1) *n.* a watch, కావలి, పహరా. 2) a sentinel, కావలివాడు.

**sep'al, (సెపల్)** *n.* one of the leaflike divisions of the calyx, or outer covering, of a flower, రక్షకపత్రం.

**separable, (సెపరబల్)** *a.* that can be disjoined, వేరుచేయు లేక ప్రత్యేకింప సాధ్యమైన.

**sep'arate, ★★★ (సెపరేట్)** 1) *vt.* disconnect, to be between, keep apart, divide, వేరుచేయు, ప్రత్యేకించు, వియోగం చేయు, ఎడబాటుచేయు. 2) to take apart, విడదీయు. 3) part, disjoin, వేరుచేయు. 4) to cause to live apart, వేరుగా నివసించునట్లు చేయు. 5) to divide into parts or groups, divide or part (a mass, compound, or whole) into elements, sizes, or kinds, భాగములుగా విడదీయు. 6) to put apart, take away, వేరుగా ఉంచు. 7) *–vt.* part, to go, draw, or come apart, become disconnected or disunited, వేరగు, ప్రత్యేకమగు, ఎడబాయు. 8) to part company, సాహచర్యం విడదీయు. 9) to live apart, వేరుగా జీవించు. 10) *–a.* not united, apart from others, without access, shut off from others, వేరైన, ప్రత్యేకమైన, భిన్నమైన. 11) divided, not joined; individual, single, కలిసిలేని, వేరుగాఉన్న. 12) belonging to one, ఒకరికి మాత్రమే చెందిన.

**sep'arated-milk, (సెపరేటిడ్ మిల్క్)** *n.* milk from which the cream has been extracted by a separator, వెన్న తీసిన పాలు.

**separately, (సెపరేట్‌లీ)** *adv.* in a separate manner, one by one, one at a time, వేరుగా, ప్రత్యేకంగా.

**sep'a-ra-tion,★★ (సెపరేషన్)** 1) *n.* partition, వేరు చేయుట, వేరగుట. 2) separating, వియోగం, విభాగం.

**sep'arative, (సెపరేటివ్)** *a.* tending to separate; causing separation, ప్రత్యేకపరచెడు.

**sep'arator, (సెపరేటర్)** *n.* a machine for separating cream from milk, కవ్వం, వెన్నతీయు యంత్రం.

**se'pia, (సీపియ)** 1) *n.* fine brown pigment used as a water - colour, గోధుమరంగు ముద్ద. 2) a dark-brown paint or ink prepared from the inky secretion of cuttlefish, ఒకరకమైన చేప స్రావం నుండి తీసిన పదార్థంతో తయారుచేసిన ముదురు గోధుమ రంగు పదార్థం. 3) a dark brown, ముదురు గోధుమరంగు. 4) a drawing, photograph, lithograph, or the like, in tones of brown, గోధుమవర్ణ ఛాయ గల చిత్రం, ఫొటోగ్రాఫు, లిథోగ్రాఫువంటివి.

**sep'iment,** (సెపిమెంట్) *n.* hedge or fence, కంచె, వెలుగు.

**sepose,** (సెపోజ్) *vi.* to go apart, ఎడబడు, విడిపోవు.

**se'poy,** (సీపోయి) *n.* a native of India serving as a soldier in one of the European military forces of colonial India or in the Indian army at present, పదాతి, కాలిబంటు,సిపాయి.

**sep'sis,** (సెప్సిస్) *n.* rot, putrefaction; invasion by pathogenic bacteria, క్రుళ్లునట్టిది, విషసర్పణం.

**sept,** (సెప్ట్) 1) *n.* subdivision of a tribe, జాతిలో ఒక తెగ. 2) a clan, especially of descendants of a common ancestor, ఒక వర్గం. 3) an ancient Irish clan, ప్రాచీన ఐర్లాండు తెగ.

**sep'tangle,** (సెప్ట్యాంగిల్) *n.* something that is having seven angles, సప్తకోణాకృతి.

**sep'tem'ber,** ★★★ (సెప్టెంబ(ర్)) *n.* the ninth month of the year. It has 30 days, ఇంగ్లీషు నెలలలో తొమ్మిదవది.

**sep'tenary,** (సెప్టనరి) 1) *a.* of or having to do with the number seven, సప్తమైన, ఏడు సంవత్సరము లుండును. 2) forming a group of seven, వర్గమును ఏర్పరచు.

**sep'ten'nial,** (సెప్టెనియల్) 1) *a.* lasting seven years, ఏడేండ్లుండెడు. 2) occurring every seven years, ఏడేండ్లకు ఒకసారి అయ్యెడు.

**sep'tic,** (సెప్టిక్) *a. & n.* causing infection or putrefaction; caused by infection or putrefaction, పదార్థములను క్రుళ్ళుజేయునది.

**sep'tila'teral,** (సెప్టిలేటరల్) *a.* having seven sides, సప్తభుజమైన.

**sep'tuag'e-narial,** (సెప్టూజినేరియల్) *n.* a person who is 70 years old or between 70 and 80 years old, డెబ్బదేండ్లవాడు.

**sep'tum,** (సెప్టం) *n.* a dividing wall, as of membrane, bone, or cartilage; partition, రెండు రంధ్రములను (నాళములను) ఎడబరచి నడుమ ఉండునది, ముక్కు రంధ్రముల నడిమి గోడ.

**sep'ulcher, sep'ulchre,** (సెపల్క(ర్)) 1) *n.* a place for putting the bodies of persons who have died, tomb, grave, సమాధి, శవమును పూడ్చు గొయ్యి. 2) a structure or recess in old churches in which sacred relics were deposited, ప్రాచీన కాలంలో చర్చిలలో పవిత్ర అవశేషాలను ఉంచే నిర్మాణం.

**sepul'chral,** (సెపల్క్రల్) 1) *a.* of sepulchers or tombs, సమాధి లేక పూడ్చుట సం. 2) of burial, శవఖననమునకు సంబంధించిన. 3) deep and gloomy, dismal, లోతుగా, చీకటిగాఉన్న. 4) suggesting a tomb, సమాధిని తెలుపు.

**sep'ulture,** (సెపల్చ(ర్)) 1) *n.* burial, the act of putting a dead body in a grave, in a tomb, or in the sea, శవమును పూడ్చుట. 2) burying, శవమును ఖననంచేయుట. 3) funeral, అంత్యక్రియలు.

**se'quel,** (సీక్వల్) 1) *n.* that which follows, continuation, కథాశేషం, ఉత్తర కథ. 2) continuation, పైన జరుగబోవునది. 3) result, తుది, అంతం, ఉత్తర ఫలం. 4) something that follows as a result of some earlier happening, result of something, outcome, ముందు జరిగినదాని ఫలితంగా వచ్చునది. 5) a complete story continuing an earlier one about the same people, అంతకుముందు చెప్పినవారి గురించే చెప్తూ కొనసాగించే కథ.

**se-quence,** ★★★ (సీక్వన్స్) 1) *n.* the act or fact of coming one after another, succession, క్రమం, అనుక్రమం, పరంపర, వరుస. 2) order of succession, అనుక్రమ వరుస. 3) a connected series, సంబంధంగల వరుస. 4) something that follows, result, అనుసరించి వచ్చునది, ఫలితం. 5) a set of three or more playing cards of the same suit following one after another in order of value, పేకాటలో వరుస సంఖ్యలలో ఉండే మూడు ముక్కలు. 6) part of a motion picture consisting of an episode without breaks, ఎట్టి ఖండనలు లేకుండా ఒక భాగం కథతో గల చలనచిత్రం. 7) any group of scenes of a motion picture taken as a unit, ఒకే అంశంగా తీసిన చలనచిత్రంలోని అనేక దృశ్యాలు. 8) (mathematics) a set of quantities or elements whose order corresponds to the natural order of whole numbers. Eg. 1/2, 1/4, 1/8, 1/16, సహజ వరుసలలో ఉండే ఒక జట్టురాశులు.

**se-quen'tial,** (సీక్వన్షయల్) *a.* forming a sequence or connected series, వెనుకటి, తరువాతి, అనుక్రమ మును ఏర్పరచుచున్న.

**se-ques'ter, se-qes'trate,** (సీక్వెస్ట(ర్), సీక్వెస్ట్రేట్) 1) *vt.* separate, వేరుచేయు, ప్రత్యేకపరచు. 2) confiscate, జప్తుచేయు.

**se-ques'tered,** (సీక్వెస్టర్డ్) *a.* retired, secluded, ఏకాంతమైన, నిర్జనమైన.

**seq'ues-tra'tion,** (సీక్వెస్ట్రేషన్) 1) *n.* separation, వేరు, ప్రత్యేకం. 2) seclusion, ఏకాంతవాసం. 3) the act or process of legally confiscating somebody's property temporarily until a debt that person owes is paid, a dispute is settled or a court order obeyed, జప్తు.

**se-ragl'io,** (సెరాలియో) 1) *n.* harem, the women's quarters of a moslem house or palace, అంతఃపురం, రాణివాసం. 2) a Turkish palace, తురుష్కుల పెద్ద భవనం.

**ser'aph,** **(సెరాఫ్)** 1) *n.* one of the highest order of angels, of a warm, loving nature, గొప్ప దేవదూత. 2) one of the six-winged celestial beings seen hovering above the throne of God, దేవుని సింహాసనమునకు పైన ఉండే ఆరు రెక్కలున్న దేవదూతలు.

**se-raph-ic,** **(సెర్యాఫిక్)** *a.* of seraphs of or relating to the angels of the highest rank in the traditional medieval heirarchy of nine categories of angs having six wings, దేవదూత సం.

**ser'aphim,** **(సెరాఫిమ్)** *n. pl of Seraph.*

**sere,** **(సియ)** *a.* dried up, withered, sear, ఎండిపోయిన, శుష్కించిన.

**sere'na,** **(సెరిన)** *n.* the damp unwholesome air of the evening, సాయంకాలపు అనారోగ్యపు చెమ్మగాలి.

**ser-e-nade',** **(సెరినెయిడ్)** 1) *n.* music played or sung outdoors at night, especially by a lover under his sweetheart's window, రాత్రియందు బహిరంగ స్థలమందు వాయించు సంగీత వాద్యము. 2) a piece of music suitable for such a performance, తన ప్రియురాలికి ప్రేమను వ్యక్తీకరించు పాట. 3) –*vt.* to sing or play a serenade to, రాత్రియందు సంగీతం పాడు. 4) –*vi.* to sing or play a serenade, ప్రేమ గీతం పాడు.

**serendip'ity,** **(సెరిన్‌డిపిటి)** 1) *n.* (*no pl.*) the ability to make fortunate discoveries by accident, such as finding interesting items of information or unexpected proof of one's theories, while looking for something else, ప్రాచీనగ్రంథాది వస్తుప్రీతి. 2) discovery of things not sought, అనుకొనకుండా వస్తువులను కనుగొనుట.

**se-rene,** **(సెరీన్)** 1) *n.* calm, tranquil, నెమ్మదిగల, స్థిమితమైన, శాంతమైన, కలత లేని, క్షోభంలేని. 2) clear, bright, నిర్మలమైన, స్వచ్ఛమైన. 3) an expanse of clear sky or calm sea, స్వచ్ఛమైన ఆకాశప్రాంతం లేక ప్రశాంత సముద్రం. 4) serene condition, serenity, ప్రశాంతస్థితి, ప్రశాంతత.

**se-rene'ly,** **(సెరీన్‌లి)** *adv.* peaceful; calm; tranquil, శాంతంగా.

**se-rene'ness, se-ren'ity,** **(సెరినన్స్, సెరినిటి)** 1) *n.* coolness, composure, స్థిమితం, నెమ్మది, ప్రశాంతి. 2) clearness, నిర్మలత.

**serf,** **(సెర్ఫ్)** 1) *n.* a peasant in the feudal system midway between a freeman and a slave, దాసుడు, వెలకుగొన్న పనివాడు. 2) a person treated almost like a slave, దాదాపు బానిసవలే చూడబడే వ్యక్తి. 3) person who is mistreated or underpaid, తక్కువ జీతం ఇస్తూ సరిగా చూడబడని వ్యక్తి. 4) a slave, బానిస.

**serf'dom,** **(సెర్ఫ్‌డమ్)** 1) *n.* the condition of a serf, దాస్యం, దాసత్వం. 2) the custom of having serfs or people treated almost like slaves, దాదాపు బానిసలవలె చూడబడే దాసత్వ విధానం.

**serge,** **(సాజ్)** *n.* a kind of cloth woven with slanting lines or ridges in it, ఒకరకపు రోమపు గుడ్డ.

**ser'geant,** ★★ **(సార్జంట్)** 1) *n.* a non- commissioned military officer of a grade higher than corporal or an equivalent rank, especially, సేనలోని హవల్దారు. 2) officer of police force, ఒక పోలీసు ఉద్యోగస్థుడు. 3) a bailiff, మేజిస్ట్రేట్. 4) an attendant; servant, as of a soldier, సేవకుడు. 5) an officer of the court who arrested offenders, issued summonses, and enforced court orders, నేరస్థులను అరెస్టు చేయటం, వారికి సమ్మన్లను ఇవ్వటం, న్యాయస్థాన ఆజ్ఞలను పాటించటానికి నియమించిన కోర్టు ఉద్యోగి. 6) a person below a knight, and holding land in return for military service, యోధుని (knight) హోదాకంటె తక్కువ హోదాతో సైనిక పటాలంలో చేసిన సేవలకు భూమిని పొందిన వ్యక్తి.

**se'rial,** ★ **(సీరియల్)** 1) *a.* of a series; arranged in a series; making a series, క్రమంగానున్న, వరుసగానున్న. 2) published, broadcast, or televised one part at a time, (ధారావాహికగా) భాగాలు భాగాలుగా ప్రకటించిన ప్రసారం. 3) of serials; having to do with a serial, ధారావాహికలకు సంబంధించిన. 4) –*n.* a story published, broadcast, or televised one part at a time, భాగములుగా ప్రచురణ చేయబడు గ్రంథం. 5) a report published like a serial, especially at long intervals; periodical, ధారావాహికవలె ప్రకటించబడిన.

**se-ries,** ★★★ **(సీరీస్)** 1) *n.* a number of things alike in a row, వరుస, క్రమం. 2) a connected succession; a number of things placed one after another, సరణి, పరంపర, పంక్తి. 3) a number of things or events coming one after the other; succession, అనేకములు, సంఘటనలు ఒకదాని తరువాత ఒకటి వరుసగా వచ్చునట్టివి. 4) written or artistic works that are produced one after another, usually having a common subject or purpose, and often by a single author, artist, or composer, రచనలు, కళాత్మక రూపాలు ఒకటి తరువాత ఒకటి ప్రచురింపబడుచున్న. 5) an electrical arrangement in which a number of batteries, capacitors, or other devices are connected so that a current flows in turn through each one, బ్యాటరీలకు, కెపాసిటరీలకు ఇంకా ఇతరాలకు విద్యుత్ ఒకే విధంగా ప్రసారం అయ్యేటట్లుగా కలిగించిన ఏర్పాటు. 6) (mathematics) a succes-

sion of terms related by some law, and consequently predictable. 2 + 4 + 6 + 8 + 10 is an arithmetic series; each term of the series is formed by adding 2 to the preceding term, ఒక నియమం ప్రకారం ఏర్పాటు చేసిన రాసులు. 7) (chemistry) a number of elements or compounds having common properties or relations, సమాన ధర్మాలు, సంబంధాలు కలిగిన మూలకాల వరుస.

**se'rious,** ★★★ **(సీరియస్)** 1) *a.* grave, solemn, గంభీరమైన, గంభీర స్వభావంగల. 2) earnest, real, ఉపేక్షింపరాని, నిజమైన. 3) dangerous, అపాయంగా ఉన్న. 4) showing deep thought or purpose; thoughtful; grave, లోతైన ఆలోచన అవసరములను ప్రదర్శించు. 5) thought-provoking; not superficial, ఆలోచనలను రేకెత్తించు. 6) needing thought; important, ఆలోచన అవసరమైన, ముఖ్యమైన. 7) significant; large; considerable, గుర్తింప తగిన, పెద్ద. 8) important because it may do much harm; dangerous, ఎక్కువ ఆలోచన చేయగలదు కాబట్టి ముఖ్యమైనది, హానికరమైన.

**se'riously,** ★★★ **(సీరియస్‌లి)** *adv.* showing deep thought or purpose; thoughtful; grave, గంభీరంగా, నిజంగా.

**se'riousness, (సీరియస్‌నెస్)** *n.* earnestness, quite thoughtful or thought provoking way, గంభీరత, అనుపేక్ష్యత, హాస్యం కాని.

**ser'jeant, (సార్జన్ట్)** sergeant.

**sermocina'tion, (సర్మొసినేషన్)** *n.* a form of prosopoaeia in which one answers a question he has himself asked, ఉపన్యాసమందు ఆకాంక్ష, ప్రశ్నోత్తర పద్ధతి.

**ser'mon, (సర్మన్)** 1) *n.* a public talk on religion or something connected with religion, మతధర్మాది విషయకమైన ఉపన్యాసం. 2) a serious talk about morals, conduct, or duty, నైతిక ప్రవర్తన, విధికి సంబంధించిన గంభీర చర్చ విషయాల గురించి. 3) a long, tiresome speech; harangue, సుదీర్ఘ విసుగు పుట్టించే ఉపన్యాసం.

**se'rous, (సెరస్)** 1) *a.* of or having to do with serum, పలుచని. 2) like serum; watery, రసివంటి. 3) producing or carrying serum, రసివంటి పదార్థాన్ని ఉత్పత్తిచేయు.

**ser'pent, (సర్పన్ట్)** 1) *n.* a snake, especially a big snake, పాము, సర్పము. 2) fire-work, బాణాసంచా. 3) any one of various animals in legend supposed to be like a snake in shape but usually of enormous size and often living in the sea or a lake, పురాణ గాథలలో చెప్పబడిన పామువంటి అతిపెద్ద జంతువులలో ఒకటి. 4) a sly, treacherous person, సిగ్గు కలిగిన వ్యక్తి. 5) a bass woodwind instrument with three U-shaped turns, ఒక వాయిద్యము. 6) any one of various animals thought of as creeping and dangerous, ప్రాకుతూ చాలా ప్రమాదకారియైన మొసళ్ల జాతికి చెందినవానిలో ఒకటి.

**ser'pentarius, (సర్పన్‌టేరియస్)** *n.* somebody who wears a serpent, భుజంగధారి.

**ser'pentine, (సర్పన్‌టెయిన్)** 1) *a.* of or like a serpent, పామువంటి వంకరలు గల. 2) twisting; winding, చుట్టలుగా చుట్టుకొను. 3) cunning; sly, treacherous, మోసకారియైన. 4) diabolical; satanic, దయ్యంవలె క్రూరుడైన.

**ser-pi'go, (సర్పిగో)** *n.* herpes; ringworm or a similar spreading skin disease, తామర అను వ్యాధి.

**ser'rate, ser'rated, (సెరేట్, సెరేటిడ్)** *a.* notched like the edge of a saw; toothed, రంపంవంటి అంచుగల.

**serration, (సెరేషన్)** 1) *n.* a serrate edge or formation, రంపంవలె ఏర్పడుట. 2) one of its series of notches, రంపపు పండ్ల గీతలలో ఒక వరుస. 3) a serrate condition, రంపపు పండ్లవలె ఎగుడు దిగుడుగా ఉన్న స్థితి.

**serrature, (సెరేచర్)** *n.* a serrate edge or formation, రంపపుపల్లువంటిది, రెండు రంపపు పండ్ల మధ్యభాగం.

**serriform, (సెరిఫామ్)** *a.* toothed like a saw; serrate, రంపపు ఆకారంగల.

**ser'ried, (సెరిడ్)** 1) *a.* crowded closely together, దట్టమైన. 2) crowded, compact, గుంపు కూడిన, దగ్గరగా వరుసలు తీరిన. 3) jagged or notched like a saw; serrate, రంపంవలె గాట్లు గాట్లుగా ఉన్న.

**se'rum, (సీరమ్)** 1) *n.* the clear, pale-yellow liquid of the blood that separates from the clot when blood coagulates, రసి, పస. 2) a liquid used to prevent or cure a disease, usually obtained from the blood of an animal that has been made immune to the disease. Polio vaccine and diphtheria antitoxins are serums, రోగ నివారణిగా ఒక జంతువు రక్తం నుంచి తీసి ఆ రోగమునకు నిరోధక శక్తి కలిగించునదిగా ఉండునది. 3) any watery liquid in animals. lymph is a serum, జంతువులో ఉండు నీటివంటి ద్రవం ఏదైనా. 4) the watery substance of plants, మొక్కలలోని ద్రవ పదార్థం. 5) whey, పాల విరుగుడు లేక తేట.

**servant,** ★★★ **(సావన్ట్)** 1) *n.* a person employed in a household, సేవకుడు, పనివాడు. 2) a person employed by another or others, వేరువారిచేత ఉద్యోగమునందు పెట్టుకొనబడిన వ్యక్తి. 3) a person devoted to any service, ఏ సేవకైనా నియమితుడైన వ్యక్తి. 4) a slave, బానిస.

**serve,** ★★★ (సర్వ్) 1) *vt.* to honor and obey; worship, సేవించు, కొలుచు. 2) to be a servant of; give service to; work for or in, work, labour, పరిచర్యచేయు,ఊడిగం చేయు. 3) aid, help, సహాయముచేయు. 4) be of use to, ఉపయోగించు, ఒదవు. 5) to wait on at table; bring food or drink to, ఇచ్చు, వడ్డించు, భోజనబల్ల దగ్గర ఉండి, భోజనం తీసుకొని వచ్చి వడ్డించు. 6) to put (food or drink) on the table, భోజనం, పానీయములు బల్లపై అమర్చు. 7) to supply enough for, సరిపోయినంత సమకూర్చు. 8) to help; aid, సహాయం చేయు. 9) to be favorable or suitable to; satisfy; answer the requirements of, అనుకూలంగా, ఇష్టంగా ఉండు. 10) to be useful to; fulfill, ఉపయోగంగా ఉండు. 11) to treat; reward, ఆదరించు, బహూకరించు. 12) to pass; spend; go through, దాటించు, ఖర్చుచేయు, పూర్తిచేయు. 13) to deliver (an order from a court, a writ, or the like), న్యాయస్థానం వారి తాఖీదును బట్వాడా చేయు. 14) to present (with an order, as from a court), న్యాయస్థానం నుంచి సమర్పించు. 15) to put (the ball) in play by hitting it in tennis and similar games, అవతలి పక్షమువారి క్రీడాస్థలంలో పడేటట్లు బంతిని (టెన్నిస్ వంటి క్రీడలలో) కొట్టు. 16) to operate or be a member of the crew that operates (a cannon, machine gun, or other such mechanism), ఫిరంగి, మర తుపాకి వంటి వానిని పనిచేయించు వారిలో ఒకడగు లేక పేల్చు. 17) (nautical) to bind or wind (a rope or cable) with small cord to strengthen or protect it, తెరచాప త్రాళ్ళను వేరొక చిన్నత్రాటికి కట్టిబిగించు. 18) to mate with (a female animal); cover, ఒక జంతువు ఆడజంతువుతో కలియు. 19) s. out = పంచిపెట్టు. 20) s. up a meal = అన్నం మొ.వి. వడ్డించు. 21) s. one out = పగతీర్చుకొను. మారుచేత చేయు. 22) –*vi.* to be a servant; give service; work; perform duties, render service, సేవచేయు, వేరొకరికి పనిచేయు. 23) be of use, పనికివచ్చు. 24) to perform official or public duties, అధికారిక ప్రజా పనులు చేయు. 25) to wait at table; bring food or drink to guests, భోజనబల్ల వద్ద ఉండి భోజనం, పానీయం తెచ్చి యిచ్చు. 26) to be useful; be what is needed; be of use, ఉపయోగపడు, అవసరమైనవి ఇచ్చు, ఉపయోగం సమకూర్చు. 27) to be favorable or suitable, as wind, weather, or an occasion, గాలి, వాతావరణం, సందర్భం అనుకూలంగా ఉండు. 28) to start play by hitting the ball in tennis and similar games, టెన్నిస్ మరియు అటువంటి ఆటను బంతి కొట్టి ప్రారంభించు.

**serv'ice,** ★★★ (సర్విస్) 1) *n.* serving, performance of labour at another's command, సేవ, నౌకరి, ఊడిగం, పరిచారికం. 2) occupation or employment as a servant, employment, employ, కొలువు, నౌకరి, ఉద్యోగం. 3) use, ఉపయోగం, ప్రయోజనం. 4) assistance, ఉపకారం, సహాయం. 5) worship, పూజ, అర్చన. 6) a religious meeting, ritual, or ceremony, especially as worship in a prescribed form, మంత్రపూర్వకమైన వైదిక కర్మం. 7) a set of vessels for the table, భోజనపాత్ర సామాగ్రి. 8) a helpful act or acts; aid; being useful to others, సహాయచర్య లేక చర్యలు. 9) arrangements for supplying something useful or necessary, ఉపయోగకరమైనవి, అవసరమైనవానిని సమకూర్చు చర్యలు. 10) usual services, సామాన్య సేవలు. 11) performance of duties, విధుల నిర్వహణ. 12) work in the service of others, ఇతరుల సేవలో పని. 13) useful labor, ఉపయోగకరశ్రమ. 14) advantage, benefit; use, ఉపయోగము, లాభము, సౌకర్యము. 15) a department of government or public employment, ప్రజోపయోగ విభాగము లేక ప్రభుత్వ శాఖ. 16) the persons working in it, ప్రభుత్వములో పనిచేయువారు. 17) the armed forces, సైనిక దళము. 18) duty in the armed forces, సైనిక పటాలములో విధి నిర్వహణ. 19) regard; respect; devotion, శ్రద్ధ, గౌరవము, భక్తి. 20) the manner of serving food, ఆహారము సమకూర్చు విధానము. 21) the food served, సమకూర్చబడిన ఆహారము. 22) a number of things to be used together at the table, భోజన బల్ల దగ్గర ఉపయోగించే అనేక వస్తువులు. 23) (law) the serving of a process or writ upon a person, ఒక వ్యక్తికి వ్యాజ్యమునకు సంబంధించిన పత్రములుఇచ్చు. 24) in tennis and similar games the act or manner of putting the ball, shuttlecock, or other object in play, టెన్నిస్ మొదలైన ఆటలలో బంతిని ఆటలో ప్రవేశపెట్టు 25) a turn at starting the ball in play, బంతిని ఆటలో ప్రవేశపెట్టు ఒక వంతు. 26) (nautical) a small cord wound about a rope or cable, to strengthen or protect it, తెరచాపతాడుకు అతుకుగా చిన్న తాడునో, తీగనో కట్టు. 27) the loading and firing of a cannon, machine gun, or other weapon, by a gun crew, ఫిరంగి దళంవారు ఫిరంగి, మర తుపాకులతో మందుగుండు దట్టించు. 28) (archaic) the devotion of a lover, ప్రియురాలిపై ప్రేమికుని ఆరాధన. 28)– *a.* for use as by household servants or tradespeople, వ్యాపారులు లేక ఇంటి పనివారికి ఉపయోగపడు. 29) of or belonging to a branch of the armed forces, సైనిక దళాల ఒక శాఖవారికి చెందిన. 30) used for ordinary occasions, సాధారణ సందర్భములతో ఉపయోగమగు. 31) burial s. = అంత్యక్రియలు.

**serv'iceable, (సావిసబుల్)** 1) *a.* useful for a long time; able to stand much use, ఉపయుక్తమైన, ఒదవెదు, పనికివచ్చెడు, లాభకరమైన. 2) capable of giving good service; useful, బాగా సేవచేయు సమర్థుడైన, ఉపయోగకరమైన. 3) willing to be useful, ఉపయోగపడుటకు అంగీకరించు.

**serv'ile, (సావయిల్)** 1) *a.* pertaining or befitting a servant, సేవకుని సం., సేవకునికి తగిన. 2) mean, cringing, నీచమైన, ఒకని దయ కొరకు నీచంగా నడచు కొనెడు.

**serv'ilely, (సావిలిలి)** 1) *adv.* like that of slaves; mean; base, నీచంగా. 2) of slaves; having to do with slaves, బానిసల యొక్క, బానిసలకు సంబంధించిన. 3) fit for a slave, బానిసకు తగిన. 4) yielding, as through fear or lack of spirit, భయంచేత, తగిన ఉత్సాహలేమిచేత లొంగిపోవు. 5) (of a people or state) politically enslaved, ఒకదేశం (ప్రజలు) రాజకీయంగా బానిసలైన.

**ser-vi'lity, (సావిలిటి)** *n.* attitude or behavior fit for a slave; servile yielding, దాసత్వం, దాస్యవృత్తి.

**serv'itor, (సావిటర్)** *n.* సేవకుడు, a servant; attendant.

**serv'itude, (సావిట్యూడ్)** 1) *n.* the condition of being a slave; slavery, దాస్యం, భృత్యత్వం, సేవ. 2) bondage, వెట్టిచాకిరి. 3) forced labor as a punishment, శిక్షగా బలవంతపు బానిసత్వం. 4) (law) the condition of property subject to a right of enjoyment possessed by some person other than its owner, or attaching to some other property, ఆస్తిని స్వంతదారుకానివానికి అనుభవించెడి హక్కు లేక ఇంకొక ఆస్తికి కలిపివేయు. 5) such a right of enjoyment, ఇట్లు అనుభవించు హక్కు.

**ses'ame, (సెసమి)** 1) *n.* gingili; the small seeds of an East Indian plant, used to flavor bread, candy, and other foods, and in making an oil used in cooking, నువ్వులు, తిలలు. 2) the plant that produces these seeds, నువ్వుచెట్టు. 3) a magic password; open sesame, ఆలీబాబా నలభై దొంగల కథలో లోపల ప్రవేశించటానికి వాడే శబ్దం (మంత్రం).

**ses'sion, ★★★ (సెష్న్)** 1) *n.* a sitting or meeting of a court, council, or legislature, a sitting of court or the like for transacting business, కూర్చుండుట, సభ గూడుట. 2) a series of such sittings, వరుస సమావేశములు. 3) the term or period of such sittings, కార్య నిర్వాహక కాలం. 4) any meeting, ఏదైనా సమావేశం, సభ. 5) a single, continuous course or period of lessons and study into which a school day or year is divided, ఏక బిగిన జరిగే నిరంతర అధ్యయనం లేక అధ్యయన తరగతులు లేక విద్యా సంవత్సరం. 6) any sitting or being seated, సమావేశం లేక కూడిక.

**set, ★★★ (సెట్)** 1) *n.* a number of things belonging together; outfit, జత, జోడు, వరుస, ఏర్పాటు సమూహం. 2) group, series, వర్గం, సంఘం. 3) setting, అస్తమయం. 4) a set of furniture, గృహోపకరణ కొయ్యసామానుల సమూహం. 5) a number of books by the same author, or covering the same subject, or of the same kind, ఒకే రచయితకు పుస్తకములు లేక ఒకే విషయమునకు చెందిన పుస్తకములు 6) a number of people with similar habits, interests, or occupations; group, ఒకే అలవాట్లు, వ్యాసంగాలు, వృత్తులున్న జనుల సమూహం. 7) the scenery of a play or scene; setting, ఒక నాటకంలోని దృశ్యం ఏర్పాటు. 8) the scenery for a motion picture, చలన చిత్రం లోని దృశ్యంఏర్పాటు. 9) a device for receiving or sending by radio, telephone, telegraph, or television, రేడియో, టెలిఫోన్, టెలిగ్రాఫు, టెలివిజన్ వంటి సమాచార స్వీకరణకు, ప్రసారానికి ఉపయోగించు పరికరము. 10) the way a thing or person is put or placed; form; shape, ఒక వ్యక్తి యొక్క ఆకారం మొదలైన ఏర్పాటు. 11) a direction; tendency; course; drift, దిశ, దృక్పథం, విధానం మొదలైనవాని జత. 12) the arrangement of the hair after it has been dampened, తడిపిన తరువాత వెంట్రుకల ఏర్పాటు. 13) a warp, మెలిక. 14) bend, వంపు. 15) displacement, స్థానభ్రంశం. 15) a slip or shoot for planting, మొలక నాటటం. 16) a bulb, tuber, or part of a tuber for planting, గడ్డ, దుంప లేక నాటటానికి దుంపలోని భాగం. 17) a young fruit just formed from a blossom, అప్పుడే పుష్పాన్నుంచి ఏర్పడిన చిన్నకాయ. 18) the act or manner of setting, ఏర్పాటు చేయుట. 19) a group of games in tennis. One side must win six games and at least two more than the other side, టెన్నిస్ ఆటభాగాలలో కొన్ని చిన్న ఆటల సమూహం. 20) the direction in which a current flows or a wind blows, ప్రవాహం కారే లేక గాలివీచే దిశ. 21) a clutch of eggs, గ్రుడ్ల సమూహం. 22) the lateral bending of the teeth of a saw, ఒకవైపుకు వంగిన రంపపు పళ్లజోడు. 23) —*vt.* to put in some place; put; place, fix, ఉంచు, పెట్టు, నిలపు. 24) determine, నిశ్చయించు. 25) mounting up of gems on gold jewels, (రత్నం మొ. వానిని) చెక్కు లేక పొదుగు. 26) curdle, పేరబెట్టు, గడ్డకట్టునట్లు చేయు. 27) adjust, ఏర్పరచు, క్రమపరచు, దిద్దు, సరిపుచ్చు. 28) replace, తప్పిన కీలు మొ. వానిని మరల ఎప్పటివలె పెట్టు. 29) stake at play, పందెంగా ఒడ్డు. 30) to put in the right place, position, or condition for use; put in proper order; arrange, సరియైన స్థలం, స్థితి లేక విధానంలో ఉంచు. 31) to arrange (the hair) when damp to make it wave or take a certain position, జుట్టును తడిపి ఊగేటట్లు గానో లేక ఒక స్థితిలో ఉండేటట్లుగానో ఏర్పాటుచేయు.

32) to raise or adjust (sails) to catch the wind to adjust according to a standard, తెరచాపను ఎత్తి గాలినిబట్టి ఒక ప్రమాణ విధంగా ఉండేటట్లు చేయు. 33) to put in some condition or relation; cause to be, ఒక పరిస్థితిలో ఉండేటట్లు చేయు. 34) to put (a price); fix the value of at a certain amount or rate, ధర నిర్ణయించు. 35) to put (a sum) down as a stake; bet, పందెంలో కొంతధరను కాయు. 36) to put as the measure of esteem of a person or thing, ఒక వ్యక్తి లేక వస్తువుకు కొంత విలువ ఆపాదించు. 38) to post, appoint, or station for the purpose of performing some duty, ఒక పనిని చేయటానికి నియామకం చేసి, స్థలంలో ఉంచు 39) to fix; arrange; appoint, నిర్ణయించి నియామకం చేయు. 40) to allot or assign, పనియిచ్చి కేటాయించు. 41) to provide for others to follow, అనుసరించ వలసినది ఇతరులకు ఏర్పరచు. 42) to make firm or hard, కష్టము, దృఢంచేయు. 43) to put in a fixed, rigid, or settled state; fix, స్థిరమైన, గట్టి, ఏర్పడిన స్థితిలో పాతు. 44) to put in a frame or other thing that holds, చట్రం లేక బిగించి ఉండే ఇతర వస్తువులలో ఉంచు. 45) to adorn; ornament, అలంకరించి ఆభరణములను పెట్టు. 46) to put (a hen) to sit on eggs to hatch them, కోడిపెట్టను పొదగటానికి ఏర్పాటుచేయు. 47) to place (eggs) under a hen or in an incubator, to be hatched, గ్రుడ్లను కోడిపెట్టక్రిందనో లేక పొదిగే యంత్రంలోనో పెట్టు. 48) to encourage to attack; cause to be hostile, మీదదాడిచేయటానికి విరోధిగా మారటానికి ప్రోత్సహించు. 49) to turn in a particular direction; direct, ఒక ప్రత్యేక దిశకు తిరగటానికి నిర్దేశించు. 50) to adapt; fit, అనుసరించు, బిగించు. 51) to arrange (music) for certain voices or instruments, కొన్ని కంఠస్వరాలకు సంగీత వాయిద్యములను ఏర్పరచు. 52) to put (type) in the order required, అవసరమైన క్రమములో ఏర్పాటుచేయు. 53) to make (a color, as of a fabric) fast, ఒక రంగును చెడిపోకుండా చేయు. 54) to adjust (a machine, instrument, or one of the parts) to work properly or maintain a certain position, ఒక యంత్రమును పనిచేయునట్లు ఏర్పరచు. 55) to give a sharp edge to (a blade), బ్లేడుకు పదునైన అంచును కూర్చు. 56) to change into curd; curdle, పెరుగువలె గడ్డకట్టునట్లు చేయు. 57) to mix (batter or dough containing yeast) and leave it to rise, పిండిని పులియునట్లు ఏర్పరచు. 58) to remove the wrinkles from (an animal hide or leather) by pressing, జంతు చర్మమును నొక్కుటచే ముడుతలు పోవునట్లు చేయుట. 59) to put down or defeat (a contract in cards), పేకాటలో క్రిందపడవేయు, ఓడించు. 60) s. aside = నిర్లక్ష్యం చేయు, అతిక్రమించు, ప్రక్కనపెట్టు. 61) s. at naught = slight. తృణీకరించు అలక్ష్యం చేయు. 62) s. forth = చూపు, వర్ణించు, వివరించు, ప్రసిద్ధపరచు. 63) s. off = adorn, అందమిచ్చు, అలంకరించు, బదులుగా ఇచ్చు, ప్రారంభించు, బయలుదేరు. 64) s. on foot = start. మొదలుపెట్టు. 66) s the teeth on edge = పండ్లు పులియునట్లు చేయు. 67) s. up = establish, found, స్థాపించు, నిలువబెట్టు, 68) raise, erect, వ్యాపారమందు బెట్టు; అచ్చుక్షరములు కూర్చు. 59) *–vi.* decline; అస్తమించు, క్రుంకు. 60) strike root, వేరుపారు. 61) congeal, గట్టిపడు, పేరుకొను, ఘనీభవించు. 62) undertake, పూను, ఉద్యమించు. 63) s. about = మొదలుపెట్టు. 64) s. off = బయలుదేరిపోవు. 65) s. out = బయలుదేరు, ఆరంభం చేయు. 66) *–a.*fixed, ఉంచబడిన. 67) firm, స్థిరమైన. 68) established, నియమింపబడిన, ఏర్పరుపబడిన. 69) regular, క్రమమైన.

**seta,** (సెటా) *n.* నిక్కబొడుచుకొన్న జుట్టు, వెంట్రుకలు, a bristle, stiff hair. Se-ta'ceous, *a.* నిక్కబొడుచుకొను వెంట్రుకలుగల. Setiform, *a.* ముల్లు ఆకారముగల. Setose, *–a.* ముండ్లుగల, having thorns, thorny

**se-ta'ceous,** (సెటాసియస్) 1) *a.*bristlelike; bristle-shaped, నిక్కపొడుచుకొను వెంట్రుకలు గల. 2) furnished with bristles; bristly, నిక్కబొడుచుకొనిన వెంట్రుకలను ఏర్పరచునట్టి, నిక్కబొడుచుకొన్నట్లు.

**set'off,** (సెటాఫ్) 1) *n.* that which is set off against another thing, equivalent, బదులు, చెల్లు, ప్రతి, మారు. 2) counter claim or demand, తిరుగు బాకీ లేక అప్పు. 3) an ornament, అలంకారం.

**set'square,** (సెట్‌స్క్వే(ర్)) *n.* a flat triangular instrument, with one right angle and the other angles of either 60 degrees and 30 degrees or both of 45 degrees, used in mechanical or architectural drawing, గణిత శాస్త్రములో ఉపయోగించు త్రిభుజాకార పరికరము.

**set-tee,** (సెటీ) 1) *n.* a long seat with a back, ఆనుకొని కూర్చొనుటకు వీలుగా ఉండే పొడవు బల్ల. 2) a sofa or long bench with a back and, usually, arms, మంచె; ఆనుకొని కూర్చొనుటకు వీలుగా ఉండే సోఫా లేక చేతులుండే పొడవు బల్ల.

**set'ter,** (సెటర్) 1) *n.*a person or thing that sets, ఒక జాతి వేట కుక్క. 2) a long-haired hunting dog, often trained to stand motionless and point its nose toward the game that it scents, శిక్షణ తీసుకొన్న, పొడవైన వెంట్రుకలు గల వేట కుక్క

**set'ting,** ★★★ (సెటింగ్) 1) *n.* a frame or other thing in which something is set. the mounting of a jewel is its setting, ఉంచుట; గచ్చు మొదలైనవి గట్టిపడుట, సందర్భం, ప్రకరణం, చట్రం లేక అటువంటి వస్తువు. 2) the scenery of a play, including the lighting and other things that

contribute to the play, దీపాలు ఇతర వస్తువులతో కలిసి ఉన్న నాటక దృశ్య రంగస్థల వస్తువులు. 3) a single scene or set, రంగస్థలముపై ఒక దృశ్యపు సామాను. 4) the place and time of a play or story, నాటకంలో కథ యొక్క స్థలం, కాలం. 5) surroundings; background, పరిసరాలు, నేపథ్యం. 6) music composed to go with certain words, కొన్ని పదాలతో కూర్చిన సంగీతం. 7) music composed or arranged for particular instruments, ఒక ప్రత్యేక వాయిద్యానికి ఏర్పాటు చేసిన సంగీతం. 8) the eggs that a hen sits on for hatching, ఒక కోడి పొదిగెడు గ్రుడ్లు. 9) the act of a person or thing that sets, సరిపోయే విధంగా ఉన్న ఒకని వస్తువులు, అభిప్రాయములు. 10) dishes or cutlery required to set one place at a table, భోజనబల్లపై ఒక జతగా ఉంచటానికి అవసరమైన భోజనపు పాత్రల జత. sun s., సూర్యుడు అస్తమించుట.

**set'tle,** ★★★ **(సెటిల్)** 1) *vt.* fix, స్థిరపరచు. 2) decide, నిశ్చయించు, పరిష్కరించు, సంశయం తీర్చు, తీర్పుచేయు. 3) arrange, ఏర్పరచు, నిర్ణయించు. 4) calm, నెమ్మది పరచు. 5) *–vi.* become permanent, స్థిరపడు, కుదురుకొను. 6) establish home, కాపురమేర్పరచుకొను. 7) become clear, తేరు. 8) subside, (మస్టు) అడుగునకు దిగు, అణగు. 9) alight, పడు, వాలు. 10) become calm, నెమ్మదిపడు.

**set'tlement,** ★★ **(సెటిల్‌మెంట్)** 1) *n.*decision, తీర్పు, పరిష్కారం, నిర్ణయం. 2) adjustment, సర్దుబాటు చేయు 3) colony, స్థిరపడుట, క్రొత్తగా జనులు పోయి నివాసం ఏర్పరచుకొనిన చోటు, క్రొత్త గ్రామం. 4) colonization, క్రొత్తగ్రామం ఏర్పరచుకొనుట. 5) jointure granted to a wife, స్త్రీ ధనం.

**set'tler,** ★★ **(సెట్ల(ర్))** 1) *n.* a person who settles in a new country, క్రొత్తగా ఒక ప్రదేశమందు పోయి కాపురమేర్పరచుకొనినవాడు. 2) a person who settles, colonist, planter, పరిష్కరించువాడు.

**set'tlings, (సెట్లింగ్స్)** *n.* things in a liquid which settle to the bottom; sediment; dregs, మడ్డి, మస్టు.

**sev'en, (సెవ్న్)** 1) *a.* figure seven, ఏడు, సప్తకం, ఏడుగురు. 2) *–n.* one more than six; 7, ఆరుకంటే ఒకటి ఎక్కువ. 3) a playing card, throw of the dice, domino, billiard ball, or other part of a game with seven spots or a "7" on it, ఏడు లేక ఏడు చుక్కలుగల పందెపు కాయ, బిలియర్డు బంతి వంటి ఏడు చుక్కలుగల వస్తువు.

**sev'enfold', (సెవ్న్‌ఫోల్డ్)** 1) *n. & adv.* seven times as much or as many, ఏడింతలు. 2) in the proportion of seven to one, ఏడు అనుపాతంలో ఒకటి కి పదు.

**sev'en-teen', (సెవ్న్‌టీన్)** 1) *a. & n.* figure seventeen, పదునేడు. 2) seventeen persons, పదు నేడుగురు.

**sev'en'teenth, (సెవ్న్‌టీన్త్)** 1) *a.* next after the 16th; last in a series of 17, పదునేడవ. 2) *–n.* 1/17 one, or being one, of 17 equal parts, పదునేడవ భాగం. 3) seventeenth place, పదునేడవ స్థానముది.

**sev'enth, (సెవెన్త్)** *a.* $\frac{1}{7}$ part; seventh place, ఏడవ, సప్తమ,*–n.* ఏడవభాగం. 1) next after the sixth; 2) being one of 7 equal parts, ఏడు సమాన భాగాలలో ఒకటి.

**sev'entieth, (సెవ్న్‌టీయత్)** *a.* 1) *–n.* seventieth place, డెబ్బదవది. 2) $\frac{1}{70}$ part, డెబ్బదియవ భాగం.

**sev'enty, (సెవ్న్‌టీ)** 1) *a. & n.* figure seventy, డెబ్బది. 2) seventy people, డెబ్బంద్రు, డెబ్బది మంది.

**sev'er, (సెవ(ర్))** 1) *vt.* to cut apart; cut off, వేరుచేయు, తెగద్రెంచు, ఛేదించివేయు. 2) to break off, disunite, విడదీయు. 3) *–vi* to part; divide; separate, వేరుగ, తెగిపోవు.

**several,** ★★★ **(సెవరల్)** 1) *a.* being more than two or three but not many; some; a few, pert. to more than two, కొన్ని. 2) different individuals; respective, diverse, sundry, కొందరు, వేర్వేరు, పలు. 3) distinct, considered separately as distinct or single, తమ తమ, ఆయా. 4) (law) binding or bound separately or distinctly, ప్రత్యేకంగా, విడిగా బద్ధులైన లేక బద్ధులను చేయుచున్న. 5) *–n.* more than two or three but not many; some; a few, కొందరు, కొన్ని.

**sev'erally, (సెవరలి)** 1) *adv.* variously, in a separate or in individual way, వేర్వేరుగా. 2) separately, ప్రత్యేకంగా. 3) in turn or respectively, వరుసగా.

**sev'eralty, (సెవరల్టి)** *n.* separation from the rest, వేరు, ప్రత్యేకత.

**sev'erance, (సెవరన్స్)** *a.* separation; the act of severing or state of being severed; separation; division, వేరుచేయుట, తెగత్రెంపు.

**se-vere',** ★★★ **(సివియ(ర్))** 1) *a.* very harsh or strict, stern, కఠినమైన. 2) cruel, క్రూరమైన. 3) austere, నిష్ఠురమైన. 4) intense, ఉగ్రమైన, తీవ్రమైన. 4) extremely bad or dangerous, చాలా దుర్మార్గమైన. 5) causing great discomfort by being extreme, ఇష్టం కలిగించని.

**se-vere'ly,** ★★ **(సివియర్లీ)** 1) *adv.* rigorously, కఠినంగా. 2) violently, ఉగ్రంగా. 3) cruelly, క్రూరంగా. 4) painfully, నొప్పి కలుగునట్లు.

**se-ver'ity,** (సివెరిటి) 1) *n.* the state of being very strict or stern; strictness, కఠినత. 2) cruelty, క్రూరత. 3) intensity, ఉగ్రత, తీవ్రత, తీక్షణత, ముమ్మరం. 4) the state of being very bad or the extent to which something is bad, చాలా చెడుస్థితి.

**sew,** ★ (స్యూ) 1) *vt.* to fasten with stitches, కుట్టు, చేర్చికుట్టు. 2) to use a needle and thread to make or mend, సూది దారములను ఉపయోగించి బాగుచేయు, తయారుచేయు. 3) S. up = లోపల బెట్టి కుట్టు, కుట్టి మూసివేయు. 4) –*vi.* to work with a needle and thread, కుట్టు, కుట్టు పనిచేయు.

**sew'age,** (స్యూయిజ్) 1) *n.* the waste matter carried off in sewers and drains, కాలువలోని మురికి నీళ్లు బురద మొ. ది. 2) drainage, ఊరిలోని మురికి నీళ్ళకు కాలువల యేర్పాటు. 3) human and domestic waste matter from buildings, especially houses that is carried away through sewers, మానవ, గృహ సంబంధ వ్యర్థములు.

**sew'er,** (స్యూయ(ర్)) 1) *n.* drain, an underground drain to carry off waste water and refuse, మురికినీళ్ళ కాలువ. 2) a person or thing that sews, పాకీవాడు. 3) a head servant in charge of arranging the table and serving the meals, భోజనపు బల్ల ఏర్పాట్లు చూచు పెద్ద సేవకుడు. 4) somebody or something that sews, వస్త్రములు కుట్టువాడు.

**sew'erage** (స్యూయరిజ్) sewage. 1) *n.* a human and domestic waste matter from buildings, especially houses that is carried away through sewers, మానవ, గృహ సంబంధ వ్యర్థములు. 2) a system of sewers, మురికినీళ్ళ బహిష్కరణ ఏర్పాటు. 3) the removal of waste by means of sewers, వ్యర్థాల తొలగింపు.

**sewing,** ★ (సూయింగ్) 1) *n.* the act of working using a needle and a thread to joint or repair material, దారం, సూదులు ఉపయోగించుట. 2) a piece of material that somebody is sewing, కుట్టిన వస్తువులు.

**sewing machine,** (సూయింగ్ మషీన్) *n.* a machine, for sewing material, కుట్టు యంత్రం, కుట్టుమిషను.

**sewn,** (సూన్) *n. past. participle* of sew.

**sex,** ★★★ (సెక్స్) 1) *n.* one of the two divisions of human beings and animals. men, bulls, and roosters are of the male sex; women, cows, and hens are of the female sex, స్త్రీ, పురుష భేదం, స్త్రీ, పురుష జాతులలో ఒకటి. 2) the character of being male or female, స్త్రీ, లేక పురుష వ్యక్తులు. 3) the physical quality in plants of having male or female functions, వృక్షములలో స్త్రీ, పురుష ధర్మములు గలవి. 4) the differences in structure and function between male and female, స్త్రీ పురుషులలో నిర్మాణం, సహజ ధర్మములలో వేరైన లక్షణములు. 5) the attraction of one sex for the other, లైంగికంగా ఒక జాతివారికి, ఇంకొక జాతివారికి మధ్యగల సహజ ఆకర్షణ. 6) behavior between the sexes; sexual matters, రెండు జాతుల మధ్యగల ప్రవర్తన, లైంగిక విషయములు. 7) –*a.* of sex; having to do with sex, లైంగికత్వమునకు సంబంధించిన. 8) –*vt.* to determine the sex of, లింగ భేదములను నిర్ణయించుట. 9) sex up; to make sexy; give sex appeal to, లైంగికంగా ఆకర్షణగా తయారుచేయు.

**sex,** (సెక్స్) *prefix.* six, ఆరు.

**sex'age-narian,** (సెక్సజినేరియన్) *n.* a person who is 60 years old or between 60 and 70 years old, షష్టిపూర్తియైనవాడు, అరువది డెబ్బదేండ్లకు నడిమి (వయసు) వాడు.

**sex-ag'enary,** (సెక్సజినరి) *a.* consisting of sixty; అరువదియైన, of or having to do with the number 60. అరవై సంఖ్యకు సంబంధించిన.

**sexagesimal,** (సెక్సజెసిమల్) 1) *a.* relating to or based on the number 60, 60 మీద ఆధారపడిన. 2) a fraction in which the denominator is a power of 60, అరవై హారములుగా గల భిన్నం.

**sexdig'itate,** (సెక్స్‌డిజిటేట్) *a.* having six fingers or six toes, చేతిలోగాని కాలిలో గాని ఆరు వ్రేళ్లుగల.

**sexdigi'tist,** (సెక్స్‌డిజిటిస్ట్) *n.* one who has six fingers or six toes, చేతికిగాని కాళ్లకుగాని ఆరు వ్రేళ్లుగలవాడు.

**sex-en'nial,** (సెక్సెనియల్) 1) *a.* lasting six years, of or for six years, ఆరేండ్లుండెడు. 2) occurring every six years, ప్రతి ఆరు సంవత్సరములకు జరుగు.

**sexism,** (సెక్సిజమ్) 1) *n.* discrimination against women or men because of their sex, లింగ వివక్ష. 2) the tendency to treat people as cultural stereo types of their sex, లింగ ఏకీకృత విధానం.

**sexist,** (సెక్సిస్ట్) 1) *a.* believing that one sex is inferior to the other in a variety of attributes, ఒక లింగమునకు చెందినవారు అధికులని వేరొకరు అల్పులని భావించు. 2) resulting from or relating to the belief that one sex is inferior to the other in a variety of attributes, ఒక లింగమునకు చెందినవారు అధికులనే భావన నుంచి వెలువడిన. 3) – *n.* somebody who believes that one sex is weaker to the other in a variety of attributes, ఒక లింగమునకు చెందిన వ్యక్తులు వేరొకరికంటె అధికులనే భావన కల వ్యక్తి.

**sex'less,** (సెక్స్‌లెస్) 1) *a.* without sex or the characteristics of sex; asexual, స్త్రీ, పురుష భేదరహితమైన. 2) sexually unattractive, లైంగిక ఆకర్షణ లేని. 3) living without sexual intercourse or interest in sex, లైంగిక క్రియ లేక భావనలు లేని. 4) used to describe an animal or plant that has no obvious sexual characteristics, లైంగిక ధర్మములు, లక్షణములు లేని.

**sextant,** (సెక్స్టంట్) 1) *n.* an instrument used especially by navigators and surveyors for measuring the angular distance between two objects, రెండు వస్తువుల మధ్యగల కోణీయ దూరమును కొలుచు పరికరం. దీనిని ఒక ప్రదేశం యొక్క అక్షాంశ రేఖాంశములను కనుగొనుటకు వాడుదురు. 2) one sixth of a circle, వృత్తంలో ఆరవ భాగం.

**sextile,** (సెక్స్టైల్) *n.* 1) – *a.* of or having to do with the aspect of two heavenly bodies 60 degrees distant from each other, రెండు గ్రహాల మధ్య కోణీయ దూరం 60 డిగ్రీలు ఉన్న వానికి సంబంధించిన. 2) any of the six equal groups into which a statistical sample can be divided, (గణి) ఒక్కొక్క వర్గంలో ఆరుగురు గల ఏదైనా సాంఖ్యకశాస్త్రీయ నమూనా.

**sex-til-lion,** (సెక్స్‌టిలియన్) 1) *n.* (in the U.S., Canada, and France) 1 followed by 21 zeroes; 1,000 to the seventh power, పది మహాభూరుల సంఖ్య, ఒకటి తరువాత 21 సున్నాలు చేర్చగా వచ్చు సంఖ్య లేక $1000^7$. 2) (in Great Britain and Germany) 1 followed by 36 zeroes; 1,000,000 to the sixth power, ఒకటి తరువాత 36 సున్నాలు చేర్చగా ఏర్పడు సంఖ్య లేక $1,000,000^6$.

**sex'ton,** (సెక్స్‌టన్) 1) *n.* a man who takes care of a church. whose duties are acting as janitor, ringing the bell and digging graves, క్రైస్తవుల గుడిలో ఒక పనివాడు. 2) the caretaker of a synagogue or Jewish temple, యూదుల దేవాలయపు సంరక్షకుడు.

**sex'tuple,** (సెక్స్‌ట్యూపల్) 1) *a.* consisting of six parts; sixfold, ఆరింతలైన. 2) six times as great, ఆరురెట్లు ఎక్కువ. 2) (music) characterized by six beats to the measure, ఆరు దెబ్బల తాళం కలిగిన.

**sex'ual,** ★★★ (సెక్స్యుఅల్) 1) *a.* of or having to do with sex, స్త్రీ, పురుష భేద సం. 2) of or between the sexes, స్త్రీ, పుంలింగములకు సంబంధించిన. 3) having to do with the relations between the sexes, లింగ సంబంధములకు చెందిన. 4) having sex, లింగ సం గల. 5) separated into two sexes, రెండు లింగభేదములు గల.

**shab'bily,** (ష్యాబిలి) *adv.* in a shabby manner, meanly, హీనంగా, నీచంగా, చింకి గుడ్డలు వేసికొని.

**shab'by,** (ష్యాబి) 1) *a.* wearing old or much worn clothes; poorly dressed, clothed with ragged or soiled clothes, చింకిగుడ్డలు వేసికొనిన. 2) mean, paltry, హీనమైన, నీచమైన. 3) much worn, బాగా చినిగిపోయిన. 4) poor or neglected; run-down, పేద లేక ఆదరణలేని, చిక్కిపోయిన. 5) not generous; mean; unfair, ఉదారతలేని, హీన.

**shac'kle,** (ష్యాకల్) 1) *n.* fetter, సంకెల. 2) a metal band fastened around the ankle or wrist of a prisoner or slave, బంధనం, పాశం, అడ్డంకి, నిర్బంధం. 3) the link fastening together the two rings for the ankles and wrists of a prisoner, రెండు కంకణములను కలిపే ఆధారం. 4) shackles - anything that prevents freedom of action or thought, భావములు లేక స్వాతంత్ర్యమును అడ్డుకొనునది. 5) a thing for fastening or coupling, leaving some freedom of movement, బంధించుటకు లేక రెంటిని కలుపుటకు ఉపయోగించునది.–*vt.* chain, సంకెళ్ళు వేయు. 6) obstruct, impede; to put shackles on, నిర్బంధం చేయు, అడ్డంకి కలుగజేయు. 7) to restrain; hamper, మదింపచేయు, తగ్గించు. 8) to fasten or couple with a shackle, సంకెలతో బంధించు.

**shad'dock,** (ష్యాడాక్) 1) *n.* the pear-shaped citrus fruit of a tree of the rue family, like a coarse, dry, inferior grape fruit, పంపరపనస. 2) the tree that it grows on, పంపరపనస చెట్టు.

**shade,** ★★ (షేడ్) 1) *n.* a partly dark place, not in the sunshine, ఛాయ, నీడ. 2) shelter from the rays of the sun, ఎండలేమి. 3) darkness, చీకటి. 4) a concealed place, చాటు, మరుగు. 5) cover, మూత కప్పు. 6) screen, తెర. 7) protection, రక్షణం. 8) a minute difference, సూక్ష్మభేదం. 9) host, పిశాచం. 10) a slight darkness or coolness given by something that cuts off light, కాంతిని తొలగించగా కొద్ది చీకటిని, చల్లదనాన్ని కలిగించునది. 11) a place or condition of comparative obscurity or seclusion, మొత్తంమీద తక్కువ వెలుతురుగల స్థలం లేక స్థితి. 12) something that shuts out light, కాంతిని నిరోధించునది. 13) lightness or darkness of color, లేత లేక ముదురు వర్ణపుఛాయ. 14) the dark part of a picture, చిత్రంపై నీడగల భాగం. 15) a very small difference, amount, or degree; little bit, పరిమాణం, మొత్తములలో కొద్దిపాటి భేదం, సూక్ష్మం. 16) a darkening look, feeling, or the like; shadow; cloud, నీడ కలుగ జేయు, చీకటిచేయు. 17) a ghost; spirit, దయ్యం, భూతం. 18) –*vt.* to keep light from; darken, నీడ కలుగజేయు, చీకటిచేయు. 19) to make darker than the rest, especially to use black or color to give the effect of shade in a picture, చాటుచేయు, మరుగుచేయు. 20) conceal,

దాచు. 21) protect, రక్షించు. 22) to make dark or gloomy, నల్లగా, చీకటిగా చేయు. 23) to lessen slightly, కొద్దిగా తగ్గించు.

**shad'ow,** ★★★ **(షాడో)** 1) *n.* shade made by some person, animal, or thing; darkness which something casts on a surface by intercepting direct rays of light, shade, ఛాయ, నీడ. 2) a reflected image, reflection, ప్రతిచ్ఛాయ, ప్రతిబింబం. 3) indistinct image, జాడ. 4) shelter, శరణం, ఆశ్రయం. 5) vanity, అభాసం, కల్ల, మిథ్య, ఉత్తది. 6) shade, darkness, or partial shade, నీడ, చీకటి లేక పాక్షిక నీడ. 7) the dark part of a place or picture, బొమ్మ లేక స్థలములలో చీకటి భాగం. 8) a little bit; small degree; slight suggestion, కొద్ది పరిమాణం, కొద్ది, చిన్న సలహా. 9) a ghost; specter, దయ్యం, భూతం. 10) faint image, అస్పష్ట ప్రతిరూపం. 11) anything that is unreal or imaginary even though it seems real, యథార్థంగా కనిపించినను, యథార్థంకాని, ఊహాజనితం. 12) protection; shelter, రక్షణ, శరణు. 13) a person who follows another closely and secretly, such as a detective, ఇంకొక వ్యక్తిని అపరాధ పరిశోధకుని వలె కనిపెట్టి ఉండువాడు. 14) a constant companion; follower, ఎల్లప్పుడు వెంట సంచరించువాడు, అనుచరుడు. 15) sadness; gloom, విచారం, దుఃఖం. 16) something that causes gloom, విచారం కలిగించునది. 17) a gloomy or troubled look or expression, విచారం లేక బాధపడిన చూపులు లేక ముఖకవళికలు. 18) a temporary interruption, తాత్కాలిక అడ్డంకి. 19) something that obscures, such as the luster of fame or glory, పేరు, ప్రతిష్ఠల కాంతిని అడ్డగించునది. 20) obscurity, చీకటి. 21) *–vt.* cut off rays from, నీడకలుగజేయు, చీకటిచేయు, చాటు చేయు. 22) protect, రక్షించు, ఆశ్రయమిచ్చు. 23) represent faintly, జాడగా కనబరచు, చూచాయగా తెలుపు. 24) to cast a shadow on, నీడను ఏర్పరచు. 25) to represent faintly, అస్పష్టంగా ప్రాతినిధ్యం వహించు, ప్రతిఫలించు. 26) to follow closely and secretly, రహస్యంగా, బాగాదగ్గరగా వెంబడించు. 27) to make sad or gloomy, విచారం, దుఃఖం చేయు. 28) to represent in a prophetic way, భవిష్యదృష్టితో వ్యవహరించు.


shadow

**shad'owy,** **(ష్యాడోయి)** 1) *a.* producing shadow, నీడగల, నీడనిచ్చెడు. 2) obscure, వెలుగులేని. 3) dim, మందకాంతిగల, మసకమసకగా నున్న. 4) unreal, కల్ల, మిథ్యయైన.

**shad'y,** **(షేడీ)** 1) *a.* sheltered from heat, నీడన, ఎండలేని. 2) casting or causing shade, నీడ నిచ్చెడు.

**shaft,** ★★ **(షాఫ్ట్)** 1) *n.* an arrow, spear, or lance, బాణం, అమ్ము, కోల. 2) the hand of a spear, ఈటె మొ. వాని పిడి. 3) the cylindrical, part of a pillar, స్తంభం మొ. దాని తిన్నని నిడుపాటి భాగం. 4) the trunk of a tree, బోదె. 5) the pit of a mine, గనిగొయ్యి. 6) a bar to support parts of a machine that turn, or to help move parts such as gears or pulleys, or to transmit power from one part of a machine to another, such as the drive shaft of an automobile, బండి గుర్రమునకు ఇరుప్రక్కల గట్టు ఏరుకాలు అను కర్ర. 7) a deep passage sunk in the earth. The entrance to a mine is called a shaft, భూగర్భంలోనికి పోవు లోతైన మార్గం. 8) a passage that is like a well; long, narrow space, బావివంటి మార్గం, పొడవైన, ఇరుకైన స్థలం. 9) the long, slender stem of an arrow, spear, or lance, బాణం, బల్లెం, ఈటె వంటి వాని పొడవైన కాడ భాగం. 10) something aimed at a person like an arrow or spear, బాణం, బల్లెం వంటివి ఒకనికి గురిపెట్టబడిన పొడవైన దండం. 11) a ray or beam of light, కాంతి కిరణం లేక కాంతి రేఖ. 12) one of the two wooden poles between which a horse is harnessed to a carriage or other vehicle, బండి లేక ఇతర వాహనములకు గుర్రమును కట్టుటకు వాడు, రెండు కొయ్యల దండం. 13) the main part of a column or pillar, స్థంభం యొక్క పొడవైన భాగం లేక ముఖ్యమైన భాగం. 14) a column or obelisk erected as a memorial, చిహ్నంగా నిర్మించిన ఎత్తైన స్థంభం లేక పలకల స్థంభం.

**shag,** **(ష్యాగ్)** 1) *n.* rough, matted hair, wool, or the like, బొచ్చు, చింపిరి వెంట్రుకలు; చిందరవందరగా ఉన్న ఉన్ని లేక అలాంటిది ఏదైనా. 2) a mass of this, వెంట్రుకల పెద్ద తుట్టె. 3) the long, rough nap of some kinds of cloth, especially a layer of woven loops, longer and coarser than pile, పొడవైన, మోటైన గుడ్డపీలిక. 4) a tangled mass, such as of shrubs, trees, or foliage, చెత్తగా పడి ఉన్న చెట్లు, గుల్మముల ఎండిన అవశేషములు. 5) a coarse tobacco cut into shreds, పీలికలుగా ముక్కలుగా కత్తిరించిన నాటు పొగాకు. 6) *– vt.* to make rough or shaggy (with a growth of trees or the like), ఎగుడు దిగుడుగా చేయుట. 7) to catch or retrieve and throw back (a ball), పట్టుకొని బంతిని వెనుకకు విసరు. 8) to run after; chase, వెంటపడు, అనుసరించు. 9) *–vi.* to catch or retrieve balls for a player, పట్టుకొని ఒక ఆటగానికి తిరిగి ఇచ్చు. 10) to go away; leave at once; get out, వెళ్ళిపోవు, వెంటనే వదలిపోవు.

**shag'ged, shag'gy,** (షాగ్‌డ్, షాగీ) 1) *a.* covered with shaggy hair; like shaggy hair, బొచ్చుగల, వెంట్రుకలమయంగా ఉన్న. 2) covered with a rough growth of vegetation, అడ్డదిడ్డాలుగా పెరిగిన చెట్లు చేమలు. 3) having a jagged or broken surface, ఎగుడు దిగుడైన లేక విరిగిన ఉపరితలం గల.

**shagreen,** (షాగ్రీన్) 1) *n.* a kind of untanned leather with a granular surface made from the skin of the horse, ass, shark, seal, or other animals, గుర్రం మొ. జంతువుల చర్మం నుండి వెంట్రుకలు, మాంసం మొ. తీసివేసి శుభ్రపరచిన తోలు. 2) the rough skin of certain sharks and rays, used especially for polishing, మెరుగు పెట్టటానికి వాడే షార్కులు, రే చేపల చర్మం.

**shake,** ★★★ (షేక్) 1) *vt.* to cause to move quickly backwards and forwards, up and down, or from side to side, cause to shiver, కదల్చు, ఆడించు, వణకించు. 2) remove by agitating, దులుపు, విదుల్చు, రాల్చు. 3) cause to waver, నిశ్చయం పోగొట్టు, ధైర్యం చెడగొట్టు. 4) to bring, throw, force, rouse, or scatter by or as if by movement, తెచ్చు, విసరు, నొక్కు, లేపు, వెదజల్లు. 5) to clasp (a hand or hands) in greeting or congratulating another, ఇతరులను అభినందించుచు చేతిలో చేయివేసి ఒత్తు. 6) to make tremble, ఊగునట్లు చేయు. 7) to cause to totter or waver, చలించునట్లు చేయు. 8) to disturb; make less firm or sure; upset, దృఢత్వం తగ్గించు, తలక్రిందులు చేయు, అభ్యంతర పరచు. 9) to get rid of (a person); give up (a habit), ఒక వ్యక్తిని పారద్రోలు, ఒక అలవాటును వదలివేయు. 10) to mix (dice) before throwing, జూదపు పందెపు కాయలను విసరుటకు ముందు బాగా కదలించు. 11) s. off = దులిపివేయు, తొలగించుకొను. 12) s. the head = కాదనిగాని, వద్దనిగాని తెలుపునట్లు తల ఆడించు. 13) –*vi.* quake, shiver; to move quickly backwards and forwards, up and down, or from side to side, కదలు, ఆడు, కంపించు, వణకు. 14) to be shaken; వణకు, to tremble, కదలు. 15) to become weakened or unsteady; totter; waver, బలహీనమై స్థిరత్వమును కోల్పోవు. 16) to clasp hands, చప్పట్లు చరచు. 17) –*n.* shaking, trembling; the act or fact of shaking, కదలిక, వణకు, వణకుట, ఊపుట. 18) an earthquake, భూకంపం. 19) a drink made by shaking ingredients together, పదార్థములను ఊపి, పానీయం తయారుచేయు. 20) a moment, కదలిక. 21) (music) a rapid alternation of a note with the note above it or below it; trill, ఒక రాగానికి పైనగాని క్రిందగాని ఉన్న ప్రస్తారముతో త్వరగా రాగమును మార్చుట. 22) a crack in a growing tree; fissure, పెరిగే చెట్టులోని పగులు, కణితి వంటి ఉబ్బు. 23) such cracks as a group, అట్టి పగుళ్ళ సమూహం. 24) a fissure, as in rock or mineral strata, పగులు, బీటిచ్చు. 25) a rough shingle used to cover cabins, barns, and the like, గరుకైన నాపరాళ్ళు.

**shak'y,** (షేకీ) 1) *a.* shaking, వణకుచున్న, ఆడుచున్న. 2) liable to break down or give way; not firm or solid; weak, దృఢం కాని, గట్టిగా ఉండని, విరిగి పడదగిన, బలహీనపడిన..

**shale,** (షేల్) *n.* a fine-grained rock, formed from hardened clay or mud, that splits easily into thin layers, సన్నగా ముక్కలగు రాయి.

**shale oil,** (షేల్ ఆయిల్) petroleum obtained by the destructive distillation of shale, శిలాజ తైలం, మడ్డి తైలం.

**shall,** ★★★ (షల్) 1) *aux. v.* shall is used to express future time, determination, command, obligation, necessity, or uncertainty; in general, shall in the first person expresses simple futurity, in the second and third persons determination or obligation, విధి, ఆజ్ఞ, భవిష్యత్కాలము మొ.వి. తెలిపెడు ఒక సహాయక్రియ. eg. we shall come soon. I shall miss you. 2) in questions, shall is used for all persons, if shall is expected in the answer, ప్రశ్నలోని టెన్సులను తెలుపుటకు ఉపయోగించబడును. eg. Shall I drink the milk?.

**shal-loon,** (షా'లూన్) *n.* a twilled woolen cloth used chiefly for linings, ఒక రకపు రోమపుగుడ్డ.

**shal'lop,** (షా'లప్) 1) *n.* any one of various small, light, open boats with sail or oars, or both, often like a dinghy, దోనె, చిన్నఓడ. 2) any one of various small, vessels of war, యుద్ధనావలుగా ఉపయోగించే చిన్న ఓడలు. 3) a large boat with two masts, రెండు స్తంభములు గల పెద్దపడవ.

**shal'low,** (షా'లో) 1) *a.* not deep, లోతులేని. 2) lacking depth, such as of thought, knowledge, or feeling; superficial, పైపైజ్ఞానముగల, లోతు బుద్ధిలేని. 3) –*n.* shoal, a shallow place., నీటియందు లోతులేని స్థలం.

**sham,** (షా'మ్) 1) *n.* fraud, మోసము, మాయ. 2) pretense, వట్టిది. 3) counterfeit; imitation; a person who is not what he pretends to be, నకిలీ, మారురూపుగలది. 3) a cover or the like to give a thing a different outward appearance, పైకి వేరుగా కనిపించేటట్లు చేసే తొడుగు. 4) a hoax, ఎగతాళికి చేసిన మోసం. 5) – *a.* feigned, మాయమైన, మోసమైన. 6) false; pretended; feigned, వట్టి. 7) counterfeit; imitation, నకిలీ, అనుకరణ. 8) –*vt.* & *vi.* cheat, మోసపుచ్చు. 9) imitate; to

assume the appearance of; feign: pretend, వేషము వేసికొని అనుకరించు, నటించు. 9) to create a false imitation of, మాయరూపు ధరించి అనుకరించు. 10) to trick, మోసంచేయు. 11) to make false pretenses; pretend, నటనచేయు.

**sham'ble, (షా'మ్బుల్)** *vi.* to walk awkwardly or unsteadily, వికారంగా ఊగుచూ నడుచు.

**sham'bles, (షా'మ్బుల్జ్)** 1) *n.* a butcher's shop, కటికవాని అంగడి, కసాయి దుకాణము, మాంసమును అమ్మె స్థలం. 2) slaughterhouse, జంతువులను కోయుస్థలం. 3) a confusion; mess; general disorder, అస్తవ్యస్థం, గందరగోళం. 4) a place of butchery or of great bloodshed, వధ్యస్థలం, రక్తపాతం. 5) tables or stalls for the sale of meat, especially in a public market, మాంసం అమ్మువాని బల్లలు, దుకాణాలు. 6) tables or counters for displaying goods, etc., వస్తువుల ప్రదర్శనకు బల్లలు, వస్తువులుంచే తావు.

**shambling, (షా'ంబ్లింగ్)** *a.* characterized by an awkward, irregular gait or motion; ungainly, వక్రమైన,విరూపమైనవి.

**shame, ★★ (షేమ్)** 1) *n.* a painful feeling of having done something wrong, improper, or silly, disgrace, సిగ్గు, లజ్జ, అవమానం. 2) a loss of reputation; disgrace; dishonor, మానం లేమి. 3) a fact to be sorry about; circumstance that brings disgrace, dishonor, or regret; pity, పశ్చాత్తాపపడవలసిన విషయం. 4) a person or thing to be ashamed of; cause of disgrace, అవమానం కలిగించు సంఘటనలు. 5) a sense of what is decent or proper, సరియైనవాని గురించిన జ్ఞానం. 6) –*vt.* to cause to feel shame; make ashamed, సిగ్గుపరచు, అవమానంచేయు. 7) to drive or force by shame or fear of shame, సిగ్గు లేక అవమానపు భయంచేత పోవు. 8) to bring disgrace upon, అవమానం కలిగించు, అపకీర్తి తెచ్చుకొను. 9) to surpass; make dim by comparison; outshine, దాటిపోవు, పోలికచే కాంతిని హీనంచేయు.

**shame'faced', (షేమ్ ఫేస్డ్)** *a.* bashful, బిడియంగల, సిగ్గుపడెడు.

**shame'ful, (షేమ్ఫుల్)** *a.* causing shame; bringing disgrace, అపకీర్తికరమైన, నలుగురిలో సిగ్గు కలుగ జేసెడు.

**shame'less, (షేమ్లెస్)** 1) *a.* immodest, సిగ్గుమాలిన, సిగ్గు చెడిన, మానం లేని. 2) without shame; improper, బూతు. 3) not modest, వినయంలేని.

**sham-poo', (షాంపూ)** 1) *vt.* massage, ఒడలుపట్టి లేక పిసికి మెటికలు విరుచు, అంగమర్దనం చేయు. 2) to wash the hair or scalp of (a person), rub the head, తల రుద్దు. 3) to wash (the hair, the scalp, or a rug) with a soapy or other cleansing preparation, తలంటిపోయు. 4) to massage, నలుగు పెట్టు. 5) –*n.* massage, ఒడలుపట్టుట. 6) the act of washing the hair, the scalp, or a rug, with a soapy or other cleansing preparation, తలంటి పోయుట. 7) a preparation used for shampooing, తలంటిపోయుటకు తయారుచేసిన పదార్థములు 8) a massage, నలుగు, ఒళ్ళు పిసుకు.

**sham-poo'er, (షాంపూయ(ర్))** *n.* the act of washing the hair, the scalp, or a rug, with a soapy or other cleansing preparation, అంగమర్దకుడు, ఒడలు పట్టి తలంటెడు వాడు.

**sham'rock, (షామ్రాక్)** 1) *n.* a bright-green leaf composed of three parts like clover, త్రిపత్రకమను ఒక జాతి గరిక. 2) any one of various plants that have leaves like this, త్రిపత్రకం వంటి ఆకులు గల మొక్క.

**shank, (షాంక్)** 1) *n.* the shin; the part of the leg between the knee and the ankle, పాదమునకు మోకాటికి నడిమి భాగము, జంఘ, పిక్క. 2) the corresponding part in animals, జంతువులలో పాదమునకు మోకాటికి నడుమ భాగం. 3) a cut of meat from the upper part of the leg of an animal; the whole leg, జంతువు కాలి యొక్క పై భాగమునుంచి ఖండించిన మాంసము, కాలు. 4) any part like a leg, stem, or shaft, కాలు, దండము వంటి ఏ భాగమైనా. 5) the body of a printing type, అచ్చువేసే అచ్చుల మధ్య భాగం. 6) that part of an instrument, tool, or other device, which connects the acting part with the handle, ఒక పరికరము యొక్క పనికి ఉపయోగించే భాగమును పిడికి తలుపు భాగం. 7) the narrow part of a shoe, connecting the broad part of the sole with the heel, పాదరక్ష యొక్క మధ్య ఇరుకుగా ఉండే భాగం. 8) the piece of metal, fiber, or other material, used to shape this part, ఈ పాదరక్ష మధ్య భాగానికి ఆకారం తెచ్చే లోహపు ముక్క. 9) the eye or loop of a button, గుండీ యొక్క దారపు ఉగ్గు. 10) the latter end or part of anything, ఒక వస్తువు యొక్క చివర ఉండే భాగం.

**shanker, (షాంకర్)** *n.* ulcer arising from the direct application of syphilitic poison, సంకటపు – చిట్ల ఫిరంగి – పుండు.

**shape, ★★★ (షేప్)** 1) *n.* form, figure, the outward contour or outline, రూపం, ఆకారం, మూర్తి.



2) an assumed appearance; guise; disguise, మారువేషం, మారు రూపం. 3) condition, పరిస్థితి. 4) a definite form; proper arrangement; order, స్థిరమైనరూపం. 5) a kind; sort, ఒక రకమైన, ఒక విధమైన. 5) a mold or pattern for giving shape to something, ఒక వస్తువుకు ఆకారం ఇవ్వటానికి వాడే అచ్చు. 6) –*vt.* make into a form, రూపమేర్పరచు. 7) mould, ఆకారమేర్పరచు. 8) to adapt in form, ఆకారంలో ఒక రూపాన్ని వహించు. 9) to give definite form or character to, స్థిర ఆకారం, గుణాలు ఇచ్చు. 10) to plan; devise; direct; aim, యోచించి తయారుచేయు. 11) to express in words, మాటలలో వ్యక్తీకరించు. 12) to mold; pattern, అచ్చులోపోయు, నమూనా తయారుచేయు. 13) to appoint; decree; determine, నియమించు, నిర్ణయించు. 14) –*vi.* to take shape, develop, ఆకారమును పొందు, అభివృద్ధి చెందు.

**shape'less, (షేప్‌లెస్)** 1) *a.* mis-shaped, without definite shape, వంకరటింకరగా ఉన్న, కుదురైన ఆకారం లేని. 2) having a shape which is not attractive; not shapely, ఆకర్షణీయమైన రూపంలేని.

**shape'ly, (షేప్‌లీ)** *a.* well-formed, having a pleasing shape, కుదురైన ఆకారంగల, చక్కని, మంచి రూపం గల.

**shaps, (షేప్స్)** *n.pl.* leather riding leggings, గుర్రపు స్వారీ చేసెడు వారు తొడుగుకొనే పక్క తొడుగుల జోడు.

**shard, (షార్డ్)** 1) *n.* piece; a piece of broken earthenware or pottery, పెంకు ముక్క, తునుక. 2) a broken piece; fragment, విరిగిన చిన్న ముక్క తునుక. 3) the hard case that covers a beetle's wing; elytron, బిళ్ళపురుగు రెక్కపై ఉండే పెంకుభాగం.

**share, ★★ (షేర్)** 1) *n.* allotment, వంతు, పాలు, భాగం. 2) the part belonging to one person; part; portion, కొంత. 3) ploughshare - the blade of a plow, the part that cuts the soil; share, నాగటికర్రు. 4) a part of anything owned in common with others, ఇతరులతో సమష్టిగా ఉన్న ఒక వస్తువు భాగం. 5) each of the equal parts into which the ownership of a company or corporation is divided. Shares are usually in the form of transferable certificates of stock, భాగం, షేరు. 6) –*vt.* divide, apportion, పంచియిచ్చు, విభాగించు, పాళ్ళిచ్చు. 7) to use together; enjoy together; have in common, పాలనుభవించు. 8) to divide into parts, each taking a part, భాగములుగా విడదీయు. 9) to divide, భాగములుచేయు. 10) –*vi.* partake, to have a share; take part, వంతు పుచ్చుకొను, పంచుకొను.

**share'holder, ★★ (షేర్‌హోల్డ(ర్))** *n.* a person owning shares of stock; stockholder, భాగస్థుడు, పాలికాపు.

**shar'er, (షేర(ర్))** *n.* participator, partaker, a person or thing that shares, వంతు అనుభవించు వాడు.

**shark, ★ (షార్క్)** 1) *n.* any one of a group of fishes, mostly marine, certain kinds of which are large and ferocious and eat other fishes, సొరచేప, సొజ్జమీను, చొర్రచేప. 2) a person unusually good at something; expert, కొన్ని విషయాలలో అనుకోనంత మంచి వ్యక్తి, నిపుణుడు.

**shark-liver oil, (షార్క్‌లివర్ ఆయిల్)** oil extracted from the liver of sharks, షార్క్ లివర్ నూనె.

**sharkproof, (షార్క్‌ప్రూఫ్)** 1) *a.* able to withstand an attack by a shark, షార్కుచేప ఎదుర్కొనిన ఎదురొడ్డగల. 2) protected against sharks, షార్క్ చేపల నుంచి రక్షణగల.

**shark repellent, (షార్క్ రెపలెంట్)** a chemical substance that repels sharks, షార్క్ చేపలను పారద్రోలే రసాయనం.

**sharkskin, (షార్క్‌స్కిన్)** 1) *n.* a fabric made from fine threads of wool, rayon, or cotton, used in suits, సూట్లను కుట్టించుకొనే ఒక ప్రత్యేక మైన వస్త్రం. 2) the skin of a shark, షార్కుచేప చర్మం. 3) leather made from the skin of a shark, షార్క్ చేప తోలుతో తయారుచేసిన చర్మం.

**shark sucker, (షార్క్‌సక(ర్))** a fish, widely distributed over warm seas, ఒక రకమైన షార్క్ చేప.

**sharp, ★★★ (షార్ప్)** 1) *a.* keen, pointed, having a thin cutting edge or a fine point, వాడిగల, పదునుగల, తీక్షణమైన. 2) shrewd, sagacious, చురుకైన, సూక్ష్మబుద్ధిగల. 3) pungent, కారమైన, ఘాటైన. 4) severe, నొప్పి కలిగించెడు, కఠినమైన. 5) having or coming to a point; not rounded, అకస్మాత్తుగా ఒక నిర్ణయమునకు వచ్చు. 6) with a sudden change of direction; abrupt, అకస్మాత్తుగా దిశమార్పుతో. 7) very cold; nippy, చాల శీతలమైన. 8) severe; biting, కొరికెడి, కఠినమైన. 9) feeling somewhat like a cut or prick; acting keenly on the senses, కోతవలె అనుభవం కల్గు. 9) clear; distinct, స్పష్టమైన, ప్రత్యేకమైన. 10) quick in movement; brisk, చాలా వేగముగల చలనంతో. 11) fierce; violent, భయంకరమైన, ఉగ్రమైన. 12) keen; eager, ఆసక్తిగల, శ్రద్ధగల. 13) being aware of things quickly, త్వరగా గ్రహించగల. 14) wide-awake; watchful; vigilant, ఎక్కువ అవగాహనగల, కనిపెట్టి ఉండెడి. 15) quick in mind; shrewd; clever, తెలివిగల, చురుకైన. 16) dishonest; unscrupulous, నిజాయితీలేని, విలువలేని. 17) high in pitch; shrill, స్థాయిలో ఎక్కువైన, కీచుగొంతుగల. 18) having sharps in the signature, సంతకంలో నొక్కులుగల. 19) (Phonetics) pronounced with breath and not with voice; voiceless, ఉచ్చారణలో కంఠంతో కాకుండా శ్వాసతో ఉచ్చరించు.

20) s. descending arrows = నిశిత నిపాత శరములు. 21) s. persons = తెలివయినవారు. 22) s. action = తీవ్ర కృత్యం. 23) s. pain = తీవ్రవేదన. 24) s. language = పరుష భాష. 25) s. sound = తీవ్ర ధ్వని. 26) s. edged = నిశితధారాయుతమగు, పదునైన అంచులుగల 27) s. pointed = తీక్షణాగ్రం గల. 28) S. shooter = లక్ష్యవేధి. 29) S. sighted = తీక్షణదృష్టిగల.

**sharp'en,** ★ **(షార్పెన్)** 1) *vt.* make sharp, వాడిచేయు, పదునుపెట్టు, తీక్షణత కలుగజేయు. 2) quicken perception, చురుకుదనం పుట్టించు.

**sharp'er, (షార్ప(ర్))** *n.* swindler, మోసకాడు, పచ్చెపు దొంగ, టక్కరి.

**sharp'ly, (షార్ప్‌లి)** 1) *adv.* keenly, వాడిగా, తీక్షణంగా. 2) acutely, చురుకుగా. 3) cleverly, చమత్కారంగా.

**sharp'ness, (షార్ప్‌నెస్)** 1) *n.* keenness, వాడిమి, పదను, తీక్షణత. 2) acuteness, సూక్ష్మబుద్ధి.

**sharp'-set, (షార్ప్‌సెట్)** *n.* hungry, ravenous, తీక్షణమైన, ఆకలిగల, ఆతురమైన.

**sharp'-sight'ed, (షార్ప్‌సైటిడ్)** 1) *a.* having sharp sight, సూక్ష్మదృష్టిగల, సూక్ష్మబుద్ధిగల. 2) sharp-witted, తీక్షణబుద్ధిగల.

**shat'ter,** ★ **(ష్యాటర్)** 1) *vt.* break into pieces, పగులగొట్టు, బ్రద్దలుచేయు. 2) destroy, ధ్వంసంచేయు, చిందరవందరచేయు. 3)—*n.* fragment, తునుక, ముక్క 4) Into s-s = తునుక తునుకలుగా, ముక్క ముక్కలుగా.

**shave,** ★ **(షేవ్)** 1) *vt.* to cut hair from (the face, chin, or other part of the body) with a razor, గొరుగు, క్షౌరం చేయు. 2) pass close to; to cut off (hair) with a razor, చెక్కు, రాచుకొనిపోవు. 3) to cut off in thin slices; cut in thin slices, సన్నని చీలికలుగా చేయు. 4) to cut very close, చాలా దగ్గరగా కోయు. 5) to come very close to; graze, చాలా దగ్గరగా వచ్చు. 6) to discount (a promissory note) at a very high rate of interest, ప్రామిసరీ నోట్లలో తగ్గించు. 7) to reduce, తగ్గించు. 8)—*n.* the act of cutting off hair with a razor, క్షౌరం. 9) any one of various tools for shaving, scraping, or removing thin slices, చెక్కడానికి, కోయడానికి, సన్న చీలికలుగా చేయడానికి ఉపయోగించే పరికరాలలో ఒకటి. 10) a thin slice; shaving, కోసిన సన్నని చీలిక,చెక్కి తీసినది. 11) a narrow miss or escape, కొద్దిలో తప్పిన ప్రమాదం.

**shav'er, (షేవ(ర్))** 1) *n.* barber, a person who shaves, మంగలి. 2) an instrument for shaving, గొరిగెడి పరికరం.

**shav'ing, (షేవింగ్)** 1) *n.* a very thin piece or slice taken off a surface, క్షౌరం, చెక్కు. 2) the act or process of cutting hair from the face, chin, or some other part of the body with a razor, కత్తితో గడ్డం, ఇతర శరీర భాగం లేక ముఖం నుంచి వెంట్రుకలు తొలగించుట. 3) the act of scraping or cutting a thin slice off a surface, ఒక వస్తువు నుంచి సన్నని చీలికను కోసి తీయుట.

**shawl, (షాల్)** *n.* a square or oblong piece of cloth to be worn about the shoulders or head, శాలువ, ఉత్తరీయం.

**she,** ★★★ **(షి)** 1) *pron.* the girl, woman, or female animal spoken about or mentioned before, అది, ఆమె, ఆవిడ, ఇది, ఈమె, ఈవిడ, తాను. 2)—*n.* a girl; woman; female animal, బాలిక, స్త్రీ, ఆడ జంతువు. 3) anything thought of as female and spoken about or mentioned before, ఆడదిగా భావించి చెప్పునది ఏదైనా.

**sheaf, (షీఫ్)** 1) *n.* a bundle of the stalks and ears of grain, ధాన్యపు వెన్నుల కట్ట, ఓదె లేక పన. 2) a bundle of straw, గడ్డికట్ట. 3) a bundle, కట్ట, గుచ్ఛం. 3) – *vt* & *vi.* make into sheaves, కట్టలుకట్టు.

**shear, (షియ(ర్))** *vt.* cut or clip with shears, (గొర్రెబొచ్చు మొ॥ వానిని) కత్తిరించు.

**shears, (షీఅర్జ్)** 1) *n.* large scissors, పెద్దకత్తెర. 2) any cutting instrument resembling scissors, కత్తెరవంటి కోత సాధనం. 3) an apparatus for hoisting heavy weights, పెద్ద బరువులను పైకి లేపటానికి ఉపయోగించే పరికరం.

**sheath, (షీత్)** 1) *n.* a case or covering for the blade of a sword, dagger, or knife, scabbard, కత్తి మొ॥ వాని ఒర, కోశం. 2) any similar covering, especially on an animal or plant, వరి మొ॥ వాని యొక్క వెన్ను; జంతువు లేక వృక్షం యొక్క ఇటువంటి కోశం. 3) (botany) the part of an organ rolled around a stem or other body to form a tube, ఒక కొమ్ము చుట్టు పొర ఏర్పడి గొట్టం వలె ఏర్పడిన భాగం. 4) a narrow, tight-fitting dress with straight lines, నిలువుచారలతో ఉన్న బిగుతైన వస్త్రములు.

**sheathe, (షీద్)** 1) *vt.* cover, ఒరలో వేయు, కప్పు, మూయు. 2) to put (a sword or other instrument or tool) into a sheath or scabbard, కత్తి మొదలైన వానిలో ఒరలో ఉంచు. 3) to enclose in a case or covering, ఒక సంచి లేక పైతొడుగు. 4) to retract (claws), (పంజాగోళ్ళను) లోపలికి లాగుకొను.

**sheave, (షీవ్)** 1) *n.* a wheel with a grooved rim, such as the wheel of a pulley; to gather and tie into a sheaf or sheaves, గిలక లేక కప్పీయొక్క నడిమి చక్రం. 2) –*vt.* to bind into bundles, కట్ట (లు) కట్టు.

**shed',** ★★ **(షెడ్)** 1) *vt.* cast off, రాల్చు. 2) cause to flow off, కారజేయు. 3) flow off, కార్చు. 4) sprinkle, కార్చు. 5) – *n.* hut, గుడిసె, పందిరి.

**sheep,** ★★★ **(షీప్)** 1) *n. sing.* (*pl.*) an animal raised for wool, meat, or skin, గొర్రె, మేషం, గొర్రెలు. 2) a person who is weak, timid, or stupid,




బలహీనమైన, పిరికియైన, బుద్ధిహీనుడైన వ్యక్తి. 3) leather made from the skin of sheep; sheepskin, గొర్రె చర్మం.

**sheep'fold',** **(షీప్‌ఫోల్డ్)** *n.* a fold or pen for sheep, గొర్రెల దొడ్డి.

**sheep'hook,** **(షీప్‌హుక్)** *n.* a shepherd's crook, గొల్లవాని దోటీకర్ర.

**sheep'ish,** **(షీపిష్)** 1) *a.* bashful, over -modest, అతిసిగ్గుపడెడు, సిగ్గరియైన. 2) timorous to extreme, ఆడంగియైన, ధైర్యంలేని.

**sheep'run, sheep'-walk,** **(షీప్‌రన్, షీప్‌వాక్)** *ns.* a pasture for sheep, గొర్రెలుమేయు స్థలం, పచ్చిక పొలం.

**sheep'y,** **(షీపీ)** *a.* characteristic of or resembling sheep; sheeplike; sheepish, గొర్రెల సం.

**sheer,** ★★ **(షీయ(ర్))** 1) *a.* unmixed with anything else; complete, mere, downright, కేవలమైన, మిశ్రమంలేని. 2) very thin; almost transparent, చాలా సన్నగా ఉండి దాదాపు పారదర్శకంగా ఉన్న. 3) straight up and down; very steep, నిటారుగా, చాలా ఏటవాలుగా ఉన్న. 4) the act of turning a ship from its course, ఓడను దారి మళ్ళించు. 5) – *n.* the upward curve of a ship's deck or lines from the middle toward each end, ఓడ పై భాగంపై ఉండే రేఖ లేక మధ్య నుంచి చివరకు గీయబడిన గీతలు. 6) the position in which a vessel at anchor is placed to keep her clear of the anchor, లంగరు వేసినప్పుడు నౌక లంగరు తీసివేయటానికి ఉంచే స్థితి. 7) a thin, fine, almost transparent cloth, సన్నని, పల్చని, దాదాపు పారదర్శకమైన వస్త్రం. 8) a dress made of this, ఇలాంటి వస్త్రంతో చేసిన ఉడుపులు. 9) A s. falsehood = వట్టి అబద్ధం. 10) a s. impossibility = బొత్తిగా అసాధ్యం. 11) – *vi.* దారి తప్పిపోవు.

**sheer'ly,** **(షీర్లీ)** *adv.* absolutely; thoroughly; quite, బొత్తిగా, కేవలంగా.

**sheet,** ★★★ **(షీట్)** 1) *n.* paper sheet, కాగితపు పత్రం. 2) bed-sheet, దుప్పటి. 3) plate, రేకు, తగడు. 4) a large piece of anything, విస్తృతమైనదేదేనియు. 5) an expanded surface, విశాలమైన ఉపరితలభాగం. 6) a large piece of cloth, usually of linen or cotton, used to sleep on or under, దుప్పటి, పడుకొనే ప్రక్కపై పరచే పెద్ద వస్త్రం. 7) a broad, thin piece of anything, పలుచని, వెడల్పైన పొరవంటి వస్తువు. 8) a single piece of paper, ఒకే కాగితం. 9) a piece of paper printed and folded to page size; unbound page of a book, ముద్రణ వేసి ముడిచిన కాగితపు ముక్క. 10) a piece of paper printed with rows of postage stamps, తపాలా బిళ్ళలు అచ్చు వేసిన కాగితం. 11) a newspaper, వార్తాపత్రిక. 12) a broad, flat surface, వెడల్పుగా, చదరంగా ఉండే ఉపరితలం కలది. 13) a nearly horizontal, thin layer of rock or gravel, దాదాపు ఏకతలంగా పలుచగా ఉండే రాయి లేక నాపరాయి. 14) – *vt.* to furnish or cover with a sheet or layer, దుప్పటి వలె కప్పు. 15) – *vi.* to spread or flow in a sheet or layer, ఒక పత్రంవలె పరచుకొను లేక వ్యాపించు.

**sheet'an'chor,** **(షీట్ యాంక(ర్))** 1) *n.* a large anchor that is dropped only in emergencies, ఆపద సమయంలో వేసే పెద్దలంగరు. 2) somebody who or something that is relied on for help in a time of crisis or danger, ఆపద సమయంలో సహాయం.

**sheet'ing,** **(షీటింగ్)** 1) *n.* a cotton or linen cloth, as for bedsheets, దుప్పట్ల బట్ట. 2) a lining or covering of timber or metal, used to protect a surface, ఉపరితలాన్ని భద్రపరచటానికి వేసిన లోహపు లేక చెక్క తాపడం. 3) the act or process of making into or covering with sheets, ఉపరితలమును కాపాడుటకు పొరగా ఆచ్ఛాదించుట.

**shelf,** ★★ **(షెల్ఫ్)** 1) *n.* a thin, flat piece of wood, metal, stone, or other material, fastened to a wall or frame to hold things, such as books or dishes, బీరువా మొ॥ వానిలోని అంతస్తు. 2) the contents of a shelf, అరలోని వస్తువులు. 3) anything like a shelf, such as a ledge of land or rock, especially a submerged ledge or bedrock, నేల, శిల, నీటిలో మునిగిఉన్న భూగర్భం వంటి అరవంటి భాగం. 4) the part of the hand that the arrow rests on as the bow is drawn, వింటిని లాగినప్పుడు చేతిలోనికి వచ్చి ఉండు బాణం యొక్క భాగం.

**shell,** ★★ **(షెల్)** 1) *n.* the hard outer covering of fruits, worms, eggs, etc., కొన్ని కాయలు, పురుగులు, గ్రుడ్లు మొ॥ వానిపై పెంకు. 2) the outer covering of a sea-worm, గవ్వ, గోకురు, ఆలుచిప్ప.

**shell - fish'** **(షెల్‌ఫిష్)** *n.* a water animal with a shell, especially a mollusk or a crustacean that is used for food, గుల్లలోనుండు జల జంతువు.

**shell'-gland,** **(షెల్‌గ్లాండ్)** *n.* కర్పరనిర్మాణ గ్రంథి.

**shell - lime,** **(షెల్‌లైమ్)** *n.* గుల్లసున్నం.

**shell - tooth,** **(షెల్‌టూత్)** *n.* పిలియమంకెన చెట్టు.

**shell'y,** **(షెలీ)** 1) *a.* abounding in shells, గుల్ల(ల)మయంగా నున్న. 2) consisting of a shell or shells, గుల్లతో ఉన్న. 3) shell-like, గుల్లవంటి.

**shel'ter,** ★★ **(షెల్టర్)** 1) *n.* cover, కప్పు, మరుగు. 2) protection, రక్షణ. 3) defence, కాపు. 4) a place of safety, refuge, కాచునది, అండ, ఆశ్రయం, శరణం. 5) lodging, నివాసం, చోటు, నీడపట్టు. 6) –*vt.* provide with shelter, మరుగు లేక అండ యిచ్చు, ఆశ్రయమిచ్చు, ఆదరవిచ్చు, చోటిచ్చు. 7) protect, కాచు, రక్షించు.

**shelve, (షెల్వ్)** 1) *vt.* place on a shelf, బీరువాలో పెట్టు. 2) put aside, వెనుకకు పెట్టివేయు. 3) –*vi.* slope gently, ఏటవాలుగా ఉండు, వాటంగా ఉండు.

**shelves, (షెల్వ్‌జ్)** *n.pl.* of *shelf.*

**shelv'y, (షెల్వీ)** *a.* shelving, having a gradual incline, sloping, ఏటవాలుగా ఉన్న.

**shep'herd, (షెపడ్)** 1) *n.* a man who takes care of sheep, గొల్లవాడు, గొర్రెల కాపరి. 2) a person who cares for and protects, జాగ్రత్త వహించి రక్షించువాడు. 3) a spiritual guide; pastor, ఆధ్యాత్మిక మార్గదర్శి.

**shep'herdess, (షెపడెస్)** *n.* a woman who takes care of sheep, గొల్లది.

**sher'bet, (షాబట్)** 1) *n.* a frozen dessert made of fruit juice, sugar, and water, milk, or whites of eggs, షర్బతు, పానకం. 2) a cooling drink made of fruit juice, sugar, and water, popular in the Orient, పండ్ల రసం.

**sherd, (షెర్డ్)** 1) *n.* fragment, shard, తునక, ముక్క. 2) a piece of broken earthenware or pottery, కుండ పెంకు.

**sheri'ff, (షెరిఫ్)** 1) *n.* a species of wine, ఒక రకమైన ద్రాక్షసారాయి. 2) the most important law-enforcing officer of a county, ఒక దేశం యొక్క ముఖ్య న్యాయ సంరక్షకుడు.

**sher'ry, (షెరి)** 1) *n.* a species of wine, ఒక ద్రాక్షసారాయి, దినుసు. 2) any similar wine, ద్రాక్షాసారాయి వంటి పానీయం.

**shew, shewn (షు, షూన్)** show, shown.

**shibbo'leth, (షిబొలెత్)** *n.* a test word, a watchword of a party, సంకేతపదం, ఒక కూటం వారి మతమును తెలియజేయు పదం.

**shield,** ★★ **(షీల్డ్)** 1) *n.* large buckler, డాలు, కేడెం. 2) shelter, కాపు, రక్షణ. 4) –*vt.* defend, కాచు, రక్షించు.

**shift,** ★★ **(షిఫ్ట్)** 1) *vt.* move from one place to another, వేరొక స్థలమునకు మార్చు. 2) change, మార్చు. 3) to move or change (something) from one place, position, person, or sound to another, ఒక వస్తువును ఒక స్థానం నుంచి వేరొక స్థానమునకు కదలించు. 4) to remove and replace with another or others; change, వేరొక దానిని అమర్చి మొదటిది తీసివేయు. 5) to change the position of (the gears of an automobile, truck, or mechanism), స్వయం చాలక యంత్రములలో గేర్లను ఒకదాని నుంచి ఇంకొకటికి మార్చు. 6) to change the clothes of, దుస్తులను మార్చుకొను. 7) to get rid of, తొలగించు. 8) to divide; distribute, విభజించు, పంచు. –*vi.* change place; తిరుగు, to move from one place, position, person, or sound to another, veer, వేరొక స్థలమునకు పోవు. 9) change one's dress, దుస్తులు మొ. మార్చుకొను. 10) change, మారు. 11) manage, సంబాళించుకొను, సర్దుకొను. 12) to manage to get along; contrive, దాటిపోవునట్లు చేయు. 13) to be rather dishonest; scheme, నిజాయితీ లేకపోవు, యుక్తిపన్ను. 14) to change one's clothing, దుస్తులు మార్చుకొను. 15) to connect the motor to a different set of gears in an automobile, స్వయంచాలిత మోటారు కారులో గేరులను కలుపు. 16) to make a distribution, పంచు. 17) –*n.* a change of position, direction, or attitude; a substituting in the place of another person or thing; change, మారుట. 18) turn, తిరుగుట. 19) artifice, ఉపాయం. 20) trick, మోసం, జిత్తు. 21) a group of workmen who work during the same period of time; group, అనేక మంది పనివారు ఒక ప్రత్యేక సమయంలో పనిచేయగా తిరిగి కొందరు అదే పనిని చేయు వేరొక కాలం. 22) the time during which such a group works, ఇట్లు పనిచేయు కాలం. 23) a way of getting on; scheme; trick; artifice, గడిపివేయగల పద్ధతి, ఉపాయం. 24) a change in the arrangement of players before a football is put into play, కాలిబంతి ఆటలో ఆట మొదట క్రీడాకారులను మార్చు పద్ధతి. 25) a slight fault or dislocation in a seam or stratum, నరములలో లేక పొరలలో ఏర్పడిన కొద్దిపాటి స్థానభ్రంశం. 26) (Linguistics) sound change that affects the phonetic and phonemic system of a language or language group, ఒక భాషలో గానీ భాషా వర్ణంలో కానీ ధ్వని ఉచ్చారణలో కలిగిన రెండవ మార్పు. 27) a woman's chemise, స్త్రీలు ధరించే లోదుస్తులు. 28) a loosely fitting dress like a chemise, but with straighter lines, వదులుగా ఉండే ఉడుపుల వంటి లోదుస్తులు, నిలువుచారలు గలవి. 29) (music) a change of the hand's position on the finger board of a string instrument, తంత్రీ వాయిద్యం మీదుండే మీటలపై చేతులు మార్చుకొన్న స్థితి.

**shillandry, (షిల్యాండ్రి)** *n.* a kind of treelike pipal, ఎర్రని జువ్విచెట్టు.

**shil'ling, (షిలింగ్)** *n.* a former British unit of money equal to 12 pence or 1/20 of a pound sterling, ఇంగ్లండు దేశపు ఒక వెండి నాణెం. 2) a former silver or cupronickel coin equal to one shilling, గతకాలపు ఒక నాణెం.

**shil'ly-shal'ly, (షిలిష్యాలి)** 1) *n.* foolish vacillation, ఛాందసం, చాదస్తం. 2) irresolution, అనిశ్చయం. 3) *–vt.* be irresolute, చాదస్తం చేయు. *–adv.* అనుమానంతో, అనిశ్చయంగా, చాదస్తంగా.

**shi-ly, (షిలి)** 1) shyly. in a reserved, different and uncomfortable in the company of others, సిగ్గుతో, సిగ్గుపడుతూ. 2) in an easily frightened manner, పిరికిగా.

**shim'mer, (షిమ(ర్))** *vi.* gleam, కొద్దిగా మెరయు లేక ప్రకాశించు.

**shin', (షిన్)** 1) *n.* the front part of the leg from the knee to the ankle, కాలి పిక్క యొక్క ఎదుటి భాగం. 2) the lower part of the leg in beef cattle, మాంసం కోసం పెంచే జంతువుల కాలిక్రింది భాగం.

**shine', ★★ (షైన్)** 1) *vi.* to give out light, ప్రకాశించు. 2) glow, మెరయు. 3) to be bright or reflect light, కాంతివంతంగా ఉండు. 4) to direct the light emitted by something, కాంతిని మరల్చు. 5) to be very good at or do very well in some form of activity, అధిగమించు. 6) to appear clearly, స్పష్టంగా కనపడు. 7) to appear to have a specially bright or radiant quality as a result of good health or a strong positive emotion, మెరిసెడి గుణం కలిగి ఉండు. 8) to make something bright and gleaming by polishing it, ఒక వస్తువును మెరయునట్లు చేయు. 9) *–n.* lustre, brightness or radiance emitted by a source of light, ప్రకాశం. 10) bright gleaming surface of something, మెరిసేతలం. 11) an act of polishing something to make it shining, మెరుపు పెట్టటం. 12) moonshine, చంద్రకాంతి.

**shi'ness (షైనెస్)** shyness. a reserved, diffident and uncomfortable nature in the company of others; timidity, సిగ్గు, లజ్జ. 2) the nature of being easily frightened, పిరికితనం.

**shin'gle, (షింగల్)** 1) *n.* a thin piece of wood or other material,used to cover roofs, walls, or the like, ఇంటికప్పు లేక గోడలను మూసే పెంకు. 2) a small signboard, especially one outside a doctor's or lawyer's office, పేరుగల చిన్న ఫలకం. 3) a woman's short haircut, ఒక విధమైన స్త్రీల జుట్టు కత్తిరింపు.

**shin'ing, (షైనింగ్)** *n.* ప్రకాశించుట, ప్రకాశం. 1) *–a.* that shines; bright, ప్రకాశించెడు, ప్రకాశంగానున్న. 2) brilliant; outstanding, తేజోవంతమైన. 3) conspicuously excellent and admirable, బాగా కనిపించే ప్రత్యేకమైన, ప్రత్యేకంగా కనిపించేటట్లు ఉన్న ప్రశంసించదగిన.

**shin'y, (షైనీ)** *a.* bright, ప్రకాశంగల.

**ship, (షిప్)** 1) *n.* a large vessel for traveling on water, propelled by engines or sails, ఓడ, నావ. 2) a large sailing vessel, నీటిమీద కదిలే పెద్ద రవాణా సాధనం. 3) a large vessel for traveling in air or in space, such as an airship, airplane, or spacecraft, గాలిలో కాని అంతరిక్షంలోగానీ ప్రయాణానికి ఉపకరించే సాధనం. 4) the officers and crew of a vessel, ఓడ సిబ్బంది, నౌకా సిబ్బంది. 5) *–vt.* put on board; to put, take, or receive (persons or goods) on board a ship, ఓడమీద నెక్కించు. 6) to send or carry from one place to another by a ship, train, truck, or airplane, ఒక చోటు నుండి ఇంకొక చోటకు ఓడ, రైలు, ట్రక్కు, విమానాల ద్వారా వస్తువులను పంపు. 7) to send off; get rid of, పంపించివేయుట, తొలగించుకొనుట. 8) to engage for service on a ship, సేవలకోసం ఓడపై పనిలో ఉండు. 8) to fix in a ship or boat in its proper place for use, ఉపయోగం కోసం సరియైన స్థలంలో ఓడ లేక పడవపై ఉండు. 9) *–aff.* రికము, తనము, త్వము మొ. ప్రత్యయము. e.g., lordship, mastership.

**ship'board, (షిప్‌బోర్డ్)** 1) *n.* the deck or side of a ship, ఓడ యొక్క తట్టు అనగా ఉపరితల భాగం, ప్రక్క. 2) ship, ఓడ. 3) *– a.* aboard ship; at sea, ఓడపై, సముద్రంమీద.

**ship'ment, ★ (షిప్‌మెంట్)** 1) *n.* shipping, ఎగుమతి. 2) the act of shipping goods, సరుకు ఎగుమతి చేయు 3) the goods sent at one time to a person or company, ఒకసారి ఓడపై ఒక సంస్థకో, వ్యక్తికో పంపబడిన సరకులు.

**ship'ping, ★ (షిపింగ్)** 1) *n.* the act or business of sending goods by water, rail, truck, or air, ఓడల ద్వారా, రైలుద్వారా, ట్రక్కు లేక విమానం ద్వారా సరకులను పంపుట. 2) ships collectively, ఓడల సముదాయం. 3) the ships of a nation, city, or business, ఒకదేశం, పట్టణం లేక వ్యాపార సంస్థ యొక్క ఓడలు. 4) their total tonnage, టన్నులలో వాటి మొత్తం బరువు. 5) a voyage, ఓడ ప్రయాణం.

**ship'shape, (షిప్‌షేప్)** 1) *a.* in good order; trim, చక్కగా ఉన్న. 2) neat, tidy, శుభ్రముగా ఉన్న. 3) *– adv.* neatly, tidily, neat manner, చక్కగా, అమరికగా, వైనంగా, క్రమంగా.

**ship'wreck', (షిప్‌రెక్)** 1) *n.* the destruction or loss of a ship by foundering, by striking a rock or shoal, etc., the breaking of a ship, ఓడ పగిలిపోవుట, నౌకా ప్రమాదం. 2) ruin, నాశం. 3) a wrecked ship or what remains of it; wreckage, ప్రమాదంలో చిక్కుకొన్న నౌక, దాని అవశేషాలు. 4) *–vt.* wreck, destroy, ధ్వంసం చేయు. 5) to cause (a person) to suffer shipwreck, ఓడ ప్రమాదంలో చిక్కుకొనేటట్లుచేయు. 6) to cause the

loss of (goods) by shipwreck, నౌకాప్రమాదం వలన సరుకు నష్టం చేయు, నాశనం చేయు. 7) to wreck, ruin, or destroy, ధ్వంసం చేయు.

**ship'wright,** (షిప్‌రైట్) *n.* a person who builds or repairs ships, ఓడలుగట్టు పనివాడు.

**shire,** (షైర్)) 1) *n.* county, జిల్లావంటి దేశభాగం. 2) one of the counties into which Great Britain is divided, గ్రేట్ బ్రిటన్‌లోని ఒక భాగం. 2) one of the larger divisions of a state local administration in Australia, ఆస్ట్రేలియాలో స్థానిక స్వపరిపాలన గల పెద్ద విభాగం. 3) a province; district; region, ఒక ప్రాంతం, జిల్లా, భాగం.

**shirk,** (షర్క్) 1) *vt.* avoid, to avoid or get out of doing (work or a duty), తప్పించుకొను. 2) – *n.* a person who shirks or does not do his share, తన వంతు పని చేయక తప్పించుకొనువాడు. 3) person who avoids work, duty, obligations, or the like, పని తప్పించుకొని, విధి నిర్వహణ మొదలగునవి చేయని వ్యక్తి.

**shirt,** ★★★ (షర్ట్) 1) *n.* a garment for the upper part of a man's or boy's body, చొక్కా. 2) any one of various women's or girls' garments patterned on this, చొక్కావలె కుట్టిన ఆడపిల్లల లేక స్త్రీల ఉడుపు. 3) an undergarment for the upper part of the body, శరీర పైభాగమును కప్పు లోదుస్తులు. 4) undershirt, లోపలి చొక్కా.

**shiv'er,** ★ (షివ(ర్)) 1) *vi.* shake, tremble, వణకు. 2) be shattered, చిన్న ముక్కలయిపోవు. 3) –*vt.* dash to pieces, పగులగొట్టు, తునకలు చేయు. 4) –*n.* fragment, చిన్నతునక. 5) trembling, వణకు.

**shoal,** (షోల్) 1) *n.* crowd, గుంపు. 2) a large number of fishes moving together, ఒకటిగా పోయెడు పెద్ద చేపలగుంపు. 3) a place in a sea, lake, or stream where the water is shallow, నీటిలో లోతులేని చోటు, గాధము, మెరక. 4) a sandbank, sand bar, or ledge of rock, coral, or the like, that makes the water shallow, ఇసుకపర్ర, రాతిచట్టు. 5) (nautical) a bank, mound, or ridge, of sand or muck, ఇసుక గట్టు, దిబ్బ, మేట. 6) –*vi.* to become shallow or more shallow, గుంపుకూడు, లోతుతగ్గు. 7) – *vt.* to cause (a piece of water) to become shallow, లోతు లేకుండా కొంతమేర చేయు. 8) to obstruct by shoals, చేపల గుంపుచే అడ్డగించు. 9) to proceed from a greater to a lesser depth of (water), ఎక్కువనీటి లోతు నుంచి తక్కువ నీటి లోతుకు వచ్చుట. 8) –*a.* shallow, లోతులేని.

**shoal'y,** (షోలి) *a.* అ, full of shoals or shallow places, లోతులేని ప్రదేశాలు.

**shock,** ★★★ (షాక్) 1) *n.* blow, దెబ్బ, తాకు. 2) a quivering caused by a blow, దెబ్బవలన అదురు. 3) a sudden agitation of the mind, విస్మయం, దిగులు, బెంగ. 4) disgust, అసహ్యం. 5) –*vt.* strike against suddenly, వేగంతో తాకు, అదరగొట్టు. 6) strike with surprise and terror, ఆశ్చర్యంతో గూడిన భయం పుట్టించు. 7) disgust, అసహ్యం కలిగించు.

**shock'ing,** ★ (షాకింగ్) 1) *a.* disgusting, భయం, అసహ్యం, మొ. వి కలిగించెడు. 2) causing intense and painful surprise, తీవ్రమైన, బాధాకరమైన ఆశ్చర్యము కలిగించు. 3) offensive; disgusting; revolting, ఎదురు తిరిగేటట్టు, అసహ్యంగా. 4) very bad, చాలా చెడ్డగా. 5) that shocks, తీవ్ర ఆఘాతం కలిగించే.

**shod,** (షాడ్) *p.t.& p.p.* of *Shoe.*

**shoe,** ★★★ (షూ) 1) *n.* an outer covering for a person's foot, చెప్పు, జోడు. 2) a plate of iron nailed to the hooves of oxen and horses, నాళము, లాడం, నాడా. 3) something like a shoe in shape, position, or use, చెప్పువంటి వస్తువు. 4) a metal rim, ferrule, band, or casing to protect the end of a staff, cane, spear, or other pole, పొన్ను, కర్ర మొదలగు వానికి రక్షణగా ఒక చివర తొడుగు లోహపు తొడుగు. 5) the part of a brake that presses on a wheel or brake drum to slow down or stop a vehicle, బ్రేకులోని ఒక భాగం. 6) the outer casing of a pneumatic tire, enclosing the inner tube or air chamber, గాలి టైరులోని బయట ఉండే రక్షక లోహపు చట్రం. 7) a metal plate upon which a moving part of a mechanism bears, చలించే భాగపు యాంత్రికత, పనిచేసే లోహపు రేకు. 8) a sliding plate or contact by which an electric locomotive or car takes current from the third rail, మూడో పట్టా నుంచి విద్యుత్ రైలుబండి విద్యుత్‌ను స్వీకరించటానికి వీలుగా కదలే రేకు. 9) Wooden s.s = పావులు, పావకోళ్ళు. 10) –*vt.* to put shoes or boots on; furnish with a shoe or shoes, నాళములు (నాళ్ళు) వేయు. 11) to protect or arm at the point; edge or face with metal, ఒక ప్రదేశంలో రక్షణ కలిగించేందుకు పైన లేక అంచులో బిగించే లోహపు రేకు.

**shoe-mak'er,** (షూ మేక(ర్)) *n.* చెప్పులు కుట్టువాడు.

**shoe'-making,** (షూ మేకింగ్) *n.* the business of making or mending shoes, చెప్పులు కుట్టుట.

**shog,** (షాగ్) *vi.* to shake, jog, move on, be gone, కుదుపు, జాడించు, కదలు.

**shone,** (షాన్) *p. t. & p.p.* of *shine.*

**shook,** (షుక్) *p. t.* of *shake.*

**shoot,** ★★★ (షూట్) 1) *vt.* to hit, wound, or kill with a bullet, arrow, or other missile, let fly (బాణం మొ. దానిని) వేయి, విసరు, వైచు, విక్షేపించు. 2) to send forth or let fly (a bullet, arrow, or other missile) from a firearm, bow, or the like, fire, ప్రేలించు, కాల్చు. 3) send forth, ప్రసరింపజేయు. 4) hit, wound or kill with a missile, గుండు మొ.వి. వేసి కొట్టు లేక చంపు. 5) to s. with a gun, తుపాకితో కాల్చు. 6) to send forth like a shot or an arrow; send swiftly, తుపాకి గుండు లేక బాణము వలె పోవునట్లు చేయు. 7) to fire or use (a gun or other shooting weapon); discharge (a bow, catapult, or other device), తుపాకిపేల్చు లేక ఇతర ఆయుధములను ప్రయోగించు. 8) to kill game in or on (an area), ఒక ఆటలో ప్రత్యేక హక్కు ద్వారా ముగియునట్లు చేయుట. 9) to move suddenly and swiftly, అకస్మా త్తుగా, వడిగా పోవునట్లు చేయు. 10) to pass quickly along, through, under, or over, వేగంగా వెళ్ళిపోవు. 11) to send out (rays, flames, or the like) swiftly and forcibly; dart, కిరణములు, మంటలు వంటివానిని పంపు. 12) to put forth (buds, leaves, branches, or flowers), మొక్కలు, ఆకులు, కొమ్మలు లేక పూవులు వెలువడు. 13) to send (a ball, puck, or other playing piece) toward the goal, pocket, or basket in attempting to score, బంతి వంటి క్రీడా వస్తువులను వేగంగా పోయేటట్లు చేయు. 14) to score (a goal or points) by doing this, క్రీడా వస్తువును వేగంగా పంపి గుణములు వచ్చేటట్లు చేయు. 15) to propel (a marble), as from the thumb and forefinger, గోలీని ఆటలో దూరంగా పంపు. 16) to cast or toss (the dice) in playing craps, జూదంలో పాచికలు వేయు. 17) to take (a picture or pictures) with a camera, కెమేరాతో చిత్రాలను తీయు. 18) to measure the altitude of, ఒకదాని ఎత్తుకొలుచు. 19) to vary, as with some different color, వేరే రంగుతో మార్చు. 20) to dump; empty out, ఖాళీచేయు. 21) to open, loosen, or remove by setting off a charge of an explosive, తెరచు, వదలు చేయు లేక ప్రేలుడు పదార్థం వాడి తీసివేయు. 22) to pull (one's cuffs) out so that they project beyond the sleeves of one's coat, ముంజేతులవద్ద గల గుండీలను తొలగించు. 23) to inject into the vein, నరములోనికి సూదిమందు ఇచ్చు. 24) –*vi.* to send a bullet; go off; fire, తుపాకి కాల్చు. 25) to send forth a bullet, arrow, or other missile from a firearm, bow, or the like, తుపాకి గుండు, బాణం లేక ఇతర విక్షేపకమును పంపు. 26) to discharge arrows, బాణములు వేయు. 27) go forth, వేగంతో పోవు, ప్రసరించు. 28) sprout, అంకురించు, మొలచు. 29) to move suddenly and swiftly; go, అకస్మాత్తుగా వడిగాపోవు. 30) to go sharply through part of the body, especially from time to time, శరీర అవయవములోంచి సూటిగా దూసుకొని పోవు. 31) to come forth from the ground; grow rapidly, భూమి నుంచి బైటకు పొడుచుకొని వచ్చు. 32) to put forth buds or shoots, as a plant does; germinate, మొక్క చేసినట్లుగా మొగ్గల చిగుళ్ళు వెలువడు, మొలకెత్తు. 33) to project sharply; jut out, సూటిగా పొడుచుకొని వచ్చు. 34) to take a photograph or film a motion picture, చలన చిత్రం తీయు లేక ఫోటోలు తీయు. 35) to begin photographing a scene, ఒక దృశ్యం ఫోటో తీయు. 36) to follow or practice the sport of hunting or killing game with a gun, వేట తుపాకి పేల్చి మొదలుపెట్టు. 37) to propel a ball, puck, or marble, toward the goal, pocket, or basket, in an effort to score, గోలీని, బంతిని గోలువైపు కొట్టు. 38) to produce or form crystals, as a solution, or a salt, స్ఫటికములను, ద్రావణమును లేక లవణమును ఏర్పరచు. 39) –*n.* a young branch, లేతకొమ్మ. 40) a trip, party, or contest for shooting; shooting match or contest, మొలక, అంకురము, చిగురు; తుపాకి పేల్చటంలో పోటీ. 41) a shooting practice, తుపాకి పేల్చటంలో శిక్షణ. 42) a game-shooting expedition, వేటకోసం యాత్ర. 43) a new part growing out, such as a young bud or stem; offshoot, కొత్తభాగం, మొగ్గ, చిగురు వంటివి వెలువడుట. 44) the act of sprouting or growing, మొలవటం లేక పెరగటం. 45) the amount of growth in a certain period, కొంతకాలంలో పెరుగుదల పరిమాణం. 46) a sloping trough, as for conveying coal, grain, or water to a lower level; chute, బొగ్గు, ధాన్యం, నీరు రవాణా కోసం వాలుగా ఉండే తొట్టి. 47) a swift or sudden movement of something as though shooting or being shot in a particular direction, ఒకదిశలో వేగంగా, మెత్తగా ఒక వస్తువు యొక్క చలనం. 48) the launching of a missile or rocket, రాకెట్ లేక క్షిపణిని పంపటం. 49) one movement of the shuttle between the threads of the warp in weaving, or a thread so placed; cast or throw, నేతలో పడుగు నుంచి గిలక ఒకసారి కదలటం.

**shoot'ing,** ★ (షూటింగ్) 1) *n.* the act of a person or thing that shoots, తుపాకి కాల్చుట, బాణం వేయుట, పోటు, నొప్పి. 2) a shoot or sprout, చిగురుకొమ్మ, మొలక. 3) the exclusive right to kill game on a particular tract, ఒక క్రీడలో ఆటను ముగింపుకు తెచ్చే ఏకైకహక్కు. 4) s. star = ఉల్క.

**shop,** ★★★ (షాప్) 1) *n.* warehouse, అంగడి, దుకాణం. 2) a place where artisans work, ఆయా పనివాండ్రు పనిచేయు స్థలం. 3) –*vi.* make purchases in s-s, 4) visit shops for purchasing goods, సరుకులు కొను.

**shop'keeper',** ★ **(షాప్‌కీపర్)** 1) *n.* tradesman, చిల్లర అంగడివాడు. 2) somebody who owns or manages a shop, దుకాణపు యజమాని.

**shore,** ★★ **(షో(ర్))** 1) *n.* coast, the land that runs along the edge of a sea or lake, తీరం, దరి, ఒడ్డు. 2) dryland as opposed to water, నీరులేని భూమి. 3) a land or country, దేశం.

**shore'less, (షోర్‌లెస్)** 1) *a.* having no shore; having no low land adjacent to the water, అపారమైన, దరిలేని. 2) boundless, అంతులేని, దరిలేని.

**shorn, (షార్న్)** *p.p. of shear.*

**short,** ★★★ **(షా(ర్)ట్)** 1) *a.* not tall, పొట్టి, కురుచ. 2) not long, నిడుపు కాని. 3) brief, కొద్ది కాలముండెడు. 4) deficient, కొంచెం, చాలని, తక్కువ, కొరతయైన, కొద్ది, చిన్న. 5) cut s. = తక్కువ చేయు. 6) –*n.* సంక్షేపం, సంగ్రహం. 7) In s. = మెట్టుకు, వేయి మాటలేల, సంగ్రహముగా సంక్షిప్తముగా. 8) In a s. time = కొద్ది కాలంలో. 9) for a.s. time = కొద్దికాలం వరకు. 10) nothing s. of = అంతకు తక్కువ కాని. 11) a s. cut = దగ్గరదారి. 12) stop s. = ఆగిపోవు. 13) s. comings = లోపములు. 14) –*adv.* briefly, కొంచెంగా, తక్కువగా.

**short'com'ing, (షాట్‌కమింగ్)** 1) *n.* a flaw in one's character or conduct, అపరాధం. 2) fault, లోపం. 3) failure in duty, తప్పిదం.

**short'en, (షార్‌టెన్)** 1) *vt.* lessen, నిడివి తగ్గించు, పొట్టిచేయు, కురుచచేయు, హ్రస్వంచేయు, తక్కువచేయు. 2) –*vi.* become short, నిడివి తగ్గు, హ్రస్వమగు, తక్కువగు.

**short'hand, (షాట్‌హ్యాండ్)** *n.* stenography, సంక్షిప్తలిపి, వేగముగా వ్రాయుట.

**short'-lived', (షాట్‌లివ్‌డ్)** *a.* not lasting long, స్వల్పకాలముండెడు, క్షణ భంగురమైన, దీర్ఘకాలం బ్రతుకని.

**short'-ly,** ★★★ **(షాట్‌లి)** 1) *adv.* soon, స్వల్ప కాలంలో, కొంచెంసేపులో. 2) briefly, సంక్షేపంగా, సంక్షిప్తంగా.

**short'-sight, (షాట్‌సైట్)** 1) *n.* not able to see far; near-sighted; myopic, దూరపు వస్తువులు కనపడని, హ్రస్వదృష్టి. 2) lacking in foresight; not prudent, దూరపు ఆలోచన లేమి. 3) characterized by or proceeding from lack of foresight, దూరదృష్టిలేని లేక దూరదృష్టి లేనందుచేత జరిగినది.

**short'sight'ed, (షాట్‌సైటిడ్)** 1) *a.* myopic, దూరదృష్టి లేని, దూరపు ఆలోచన లేని.

**shot,** ★★★ **(షాట్)** *p.t. & p. p.* of *shoot.* 1) –*n.* shooting, వేటు. 2) bullet, గుండు. 2) bullets, గుండ్లు, రవలు. –*vt.* గుండువేసి దట్టించు.

**should,**★★★ **(షుడ్)** *p.t. of shall & aux. v.* వలెను, వలయును మొ॥.

**shoulder,** ★★★ **(షోల్డ(ర్))** 1) *n.* the part of the body to which an arm, foreleg, or wing is attached, భుజం, స్కంధం, మూపు, భుజ శిరస్సు. 2) the joint by which the arm or the foreleg is connected to the trunk, శరీర మొండమునకు చేయి లేక ముంగాలు కలుపబడిన భాగం. 3) the part of a garment that covers a shoulder, భుజమును కప్పియుంచు దుస్తుయొక్క భాగం. 4) the cut of meat consisting of the upper foreleg and its adjoining parts of a slaughtered animal, కోసిన జంతువు యొక్క పైముంగాలు దానికి కలుపబడిన భాగములు. 5) something that sticks out like a shoulder, భుజంవలె అతుక్కొని ఉండునది. 6) the edge of a road, often unpaved, చదును చేయబడని రోడ్డు యొక్క అంచు. 7) the calm portion of a wave breaking on the beach, ఒడ్డుకు వచ్చి విరిగిపడే అల యొక్క నిశ్శబ్ద భాగం. 8) –*vt.* jostle, భుజంతో త్రోయు. 9) bear, భుజంపై పెట్టుకొను.

**shoul'der-belt, (షోల్డర్ బెల్ట్)** *n.* a belt worn over the shoulder and across the breast, బంట్రోతు భుజంపై వేసికొను పట్ట, దవాలీ.

**shoul'der-blade', (షోల్డర్‌బ్లేడ్)** *n.* the flat, triangular bone of either shoulder, in the upper back; scapula, రెక్కయెముక.

**shout,** ★★★ **(షౌట్)** 1) *n.* a loud cry, అరపు, కేక. (జయము మొ, సమయములందలి) కలకలం. –*vi.* అరచు, కేకలువేయు.

**shove',** ★ **(షోవ్)** *vt.* push, బలంతో త్రోయు, గెంటు. –*n.* త్రోపు, గెంటు.

**shov'el, (షోవెల్)** 1) *n.* a tool with a broad blade or scoop attached to a handle, used to lift and throw loose matter, పార, పెద్ద గరిటె వంటి సాధనం. 2) –*vt.* to lift and throw with a shovel, పారతో లేక గరిటెతో ఎత్తివేయు.

**show,** ★★★ **(షో)** 1) *vt.* display, చూపు, అగపరచు, కనబరచు. 2) reveal, తెలుపు. 3) guide, దారిచూపు. 4) teach, నేర్పు. 5) prove, నిరూపించు, తార్కాణం చూపు. 6) –*vi.* seem, అగపడు. 7) –*n.* appearance, చూపుట, రూపం. 8) pomp, డంబం. 9) a public exhibition, pageant, వేడుక, ఆట. 10) false semblance, deceitful appearance, కల, మాయ, బూటకం.

> **Note :** *Show* and *display* mean exhibiting to view. However, *show* suggests a general exposition with unfavourable meanings. (eg : *a show of strength.*) *Display* suggests an organised exhibition of things calling attention. (eg : *a display of products.*)

**show'er,** ★★ (షవ(ర్)) 1) *n.* a short fall of rain, కొంచెం సేపు కురియు వాన, జల్లు, చినుకులు. 2) a short fall of moisture in any form, ఏ రూపంలో పడినను కొద్దిపాటి జల్లు. 3) a party for giving presents to a woman about to be married or have a baby, or on some other special occasion, especially presents of a similar kind, కొద్ది కాలంలో పెళ్ళికాబోవు లేదా బిడ్డను కనబోవు స్త్రీకి బహుమతులతో ఇచ్చు విందు. 4) a bath in which water pours down on the body from above in small jets, తుంపరులతో స్నానం చేయటానికి వీలుగా నీరు తుంపరలుగా పండేటట్లు చేసే సాధనం. 5) an enclosure containing such an apparatus, తుంపరలుగా నీరుపడే సాధనానికి చుట్టూ ఉండే రక్షకం. 6) *–vt. & vi.* pour down copiously, కురియు, వర్షించు. 7) bestow liberally, ధారాళముగా ఇచ్చు. 8) to rain for a short time, కొద్దిసేపు వర్షంపడు. 9) to come in a shower, తుంపరులుగా వచ్చు. 10) to take a bath in which water pours on the body from above in small jets, తుంపరులుగా నీళ్ళు పడుతున్నప్పుడు స్నానం చేయు. 11) to wet with a shower; spray; sprinkle, నీళ్ళు చల్లుటచే తుంపరలచేత తడిసిపోవు. 12) to send in a shower or showers; pour down, తుంపరులుగా నీటిని పంపు, పోయు. 13) to heap lavishly upon, ఆబగా ప్రోగుచేయు.

**show'ery,** (షవరి) 1) *a.* raining or falling in showers, వర్షించెడు. 2) having many showers, చాలా తుంపరుల ధారలుగల. 3) like a shower, తుంపరుల ధారవంటి.

**show'man,** (షోమన్) 1) *n.* a man who manages a show, చిత్రములు, వేడుకలు మొ॥వి. చూపువాడు. 2) a person skilled in presenting things in a dramatic and exciting way, నాటకీయంగా, ఉత్తేజితంగా విషయాలను ప్రదర్శించగలిగిన నేర్పుగల వ్యక్తి.

**shown,** (షోన్) *p. p.* of *show.*

**show'room',** (షోరూం) 1) *n.* a room used for the display of goods or merchandise, వర్తకుడు సామానులన్నిటిని కనబఱచెడు ముందటి కొట్టు, అంగడి. 2) a room in which goods for sale, especially cars or electrical appliances are displayed, ప్రదర్శన నిలయం.

**show'y,** (షోయి) 1) *a.* making an attractive or impressive display, డంబంగానున్న. 2) gorgeous; appearing tasteless and ostentatious, పటాటోపంగల.

**shred,** (ష్రెడ్) 1) *n.* a ragged scrap or string cut or torn from something, చీలిక. 2) strip, పేలిక, చింపిన ముక్క. 3) a very small amount for fragment of something, ముక్క. 4) piece, తునక. 5) *–vt.* to cut or tear something into pieces, చింపు. 6) to reduce a document to unreadable strips in a sludder; cut into strips, చీలికలు చేయు. 7) to ride a wave on a surfboard or descend a slope on a snow board with expert skill, బల్లతో అలపై పయనించు, వాలుపై జాఱు.

**shrew,** (ష్రూ) 1) *n.*vixen; a bad-tempered, quarrelsome woman, గయ్యాళి, దుస్స్వభావముగల స్త్రీ. 2) a small mammal like a mouse, that has a long snout, tiny eyes and ears, and brownish fur. Shrews eat insects and worms, ఎలుకజాతికి చెందిన చిన్న జంతువు.

**shrewd,** ★ (ష్రూడ్) 1) *a.* keen, astate; having a sharp mind; showing a keen wit; clever, చతురతగల, సూక్ష్మబుద్ధిగల, వివేకము గల. 2) effective; sharp; hard, సఫలమైన, కఠినమైన, తీవ్రమైన. 3) keen; piercing, తీక్షణమైన చొచ్చుకొనిపోవు. 4) malicious; mischievous, ద్వేషపూరిత, అల్లరియైన. 5) cunning; artful, మోసగుణంగల, బోల్తాకొట్టించే. 6) dangerous; injurious, ప్రమాదకరమైన, హానికరమైన. 7) shrewish, గయ్యాళియైన, దుస్స్వభావంగల.

**shrewd'ly,** (ష్రూడ్లి) *adv.* having a sharp mind; showing a keen wit; clever, సూక్ష్మబుద్ధితో, వివేకంతో, యుక్తిగా.

**shrew'ish,** (ష్రూయిష్) *a.* that is, resembles, or is characteristic of a shrew; scolding or bad-tempered, గయ్యాళియైన, దుస్స్వభావంగల.

**shrew'mouse,** (ష్రూమౌస్) *n.* shrew, a small mammal like a mouse, that has a long snout, tiny eyes and ears, and brownish fur. Shrews eat insects and worms, చుంచు.

**shriek,** (ష్రీక్) 1) *vi.* to make a loud, sharp, shrill sound. People sometimes shriek because of terror, anger, pain, or amusement, కీచుమని అరచు లేక కేకవేయు, బొబ్బరించు. 2) *–n.* scream; a loud, sharp, shrill sound, కీచుమను అరుపు, లేక బొబ్బ. 3) a loud, shrill laugh, పెద్ద కీచుమనే నవ్వు.

**shrift,** (ష్రిఫ్ట్) *n* : 1) confession to a priest, మతగురువు వద్ద చేసిన పాపాలను ఒప్పుకొనుట. 2) penance and absolution on confessing, పాపాలను ఒప్పుకొని వాటికి తగిన పశ్చాత్తాపం, శిక్ష అనుభవించుట.

**shrike,** (ష్రైక్) 1) *n.* a brown or grey song bird with a secreting call and a hooked bill, దూదేకులపిట్ట. 2) fork-tailed bird, a butcher bird, పెద్దకిరితి పిట్ట; ధూమ్రాటం, భృంగ రాజపక్షి.

**shrill,** (ష్రిల్) 1) *a.* sharp, acute, piercing, having a high pitch; high and sharp in sound; piercing, కీచుమనెడు. 2) full of shrill sounds,

కీచుమనెడి ధ్వనులతో నిండిన. 3) characterized or accompanied by sharp, high-pitched sounds, కీచుమనెడి అరుపుతో నిండి ఉండి పెద్ద అరపులు గల. 4) pungent; poignant, తీక్షణమైన, చురుకైన.

**shrimp,** (ష్రింప్) 1) *n.* somebody or something very smaller, considered insignificant, మరుగుజ్జువాడు. 2) a small shellfish with a long tail, long feelers, and five pairs of delicate legs.There are various kinds; రొయ్య, చాల రకముల రొయ్య చేపలు, a small or insignificant person or thing, అల్పుడు, లెక్కలోనికి రానివాడు.

**shrine,** (ష్రైన్) 1) *n.* altar, దైవపీఠం. 2) a sacred place, గర్భగృహం, పుణ్యస్థానం, పుణ్యస్థలము.

**shrink,** ★ (ష్రింక్) 1) *vi.* contract, మడుగు, ముడుచుకొనిపోవు, ముకుళించు, చిన్నదగు, తగ్గు. 2) wrinkle, ముడుతలుపడు. 3) withdraw;to draw back; recoil, భయాదులచే వెనుకకుబోవు, వెనుకదీయు. 3) to become smaller, చిన్నదియగు, సంకోచించు. 4) to become less, తగ్గిపోవు, క్షీణించు.

**shriv'el,** (ష్రివల్) 1) *vi.* shrink; to dry up; wither, ముడతలు పడు, ముడుచుకొనిపోవు. 2) to shrink and wrinkle, వాడి ముడుతలు పడిపోవు. 3) to make helpless or useless, నిస్సహాయునిగా లేక పనికిరానివానిగా చేయు. 4) –*vt.* to become contracted and wrinkled or curled (up), as from heat, cold, or age; wither, ముడతలు పడజేయు.

**shroff,** (ష్రాఫ్) 1) *n.* banker or moneychanger, షరాబు. 2) (in China and other countries of the far east) a native expert employed to test coins, దూరప్రాచ్యదేశాలలో నాణాల పరీక్షకుడు.

**shroud,** (ష్రవుడ్) 1) *n.* a cloth in which a dead body is wrapped before burial, something that covers or cancels somebody or something, garment, కప్పిన బట్ట. 2) a winding sheet, పీనుగుపై కప్పు బట్ట. 3) a set of ropes serving as stays to support the masts, ఓడ స్తంభములకు కట్టు త్రాళ్ళు. 4) something that covers, conceals, or veils, కప్పునది, దాచునది లేక మూయునది. 5) usually, shrouds. any one of a series of ropes, from a masthead to the side of a ship or a lower masthead, that help support the mast, ఓడ తెరచుటకు, ఓడ ప్రక్కలకు కట్టి ఉంచు త్రాళ్లు. 6) one of the lines attached to the canopy of a parachute, ప్యారాచూట్ (గాలిగుమ్మటము)నకు కట్టి ఉంచిన త్రాళ్ల వరుస. 7) –*vt.* cover, కప్పు, మూయు, దాచు.

**shrub,** (ష్రబ్) *n.* a woody plant smaller than a tree, usually with many separate stems starting from or near the ground; bush, పొద, గుల్మం, చిన్న చెట్టు.

**shrub'bery,** (ష్రబరి) 1) *n.* shrub collectively or in a mass, పొదల సముదాయం. 2) a place planted with shrubs, గుల్మములు నాటిన ప్రదేశం, గుల్మవాటిక.

**shrub'by,** (ష్రబి) 1) *a.* like shrubs, పొదవంటి. 2) covered with shrubs, పొదలతో నిండియున్న. 3) consisting of shrubs, పొదలను కలిగి ఉన్న.

**shrug,** ★★ (ష్రగ్) 1) *n. vt. & vi.* an indication to show dislike by drawing up shoulders; అట్లు భుజములు ఎగురవేయు, draw up the shoulders.

**shrunk,** (ష్రన్క్) *p.t. & p.p.* of *shrink*.

**shrunk'en,** (ష్రన్కెన్) 1) *a.* grown smaller, ముడుచుకొని పోయిన. 2) shriveled, సంకోచించుకొన్న.

**shud'der,** ★ (షడర్) 1) *vi.* quake, భయాదులచే వణకు, కంపించు. 2) shiver with cold, చలిచే వణకు. 3) –*n.* shiver, the act or state of trembling; quivering, వణకు, కంపం.

**shuf'fle,** ★ (షఫల్) 1) *vt.* shove or push rapidly, ఇటునటు త్రోయు. 2) mix together, (ఆట కాగితములు మొ.వి) పేకాటలో పేకలు కలుపు. 3) to perform (a dance or dance step) with such motions, నృత్యము చేయు లేక నృత్య అడుగులు వేయు. 4) to mix (a deck of cards) so as to change the order, పేకలను కలుపు. 5) to put or throw (together) in a mass indiscriminately, incongruously, or without order; huddle or jumble together, వస్తువులను పెద్ద సంఖ్యలో ఉంచి పద్ధతి లేకుండా కలిపివేసి అటూ ఇటూ కలగాపులగం చేయు. 6) to push about; thrust or throw with clumsy haste; అటూఇటూ కదిలించు, to move about this way and that; shift about, హడావిడిగా నెట్టివేయు. 7) s. off = తప్పించుకొను. –*vi.* 8) mix the cards; పేకాట (ఆట) కాగిత ములు కలుపు. 9) quibble; ద్వంద్వార్థముగ పలుకు.. 10) to walk without lifting the feet, పాదములు ఎత్తకుండా నడచు 11) to dance with scraping motions of the feet, అడ్డదిడ్డగా కాళ్ళను కదుపుతూ నృత్యం చేయు. 12) to act or answer in a tricky way, మాయచేస్తూ ప్రవర్తించు, జవాబిచ్చు. 13) to get (through) somehow; do hurriedly or perfunctorily, ఏదోరకంగా దాటవేయు, హడావిడిగా గందర గోళంగా చేయు. 14) to get (into clothing) in a clumsy or fumbling manner, బట్టలను అస్తవ్యస్తంగా వేసికొను. 15) to divide a deck of cards and, by distributing one half into the other, to mix them into random order, పేకాట కాగితాలను సగం సగం రెండు చేతులలోనికి తీసుకొని కలుపు. 16) –*n.* shuffling, వరుస తప్పిపోవునట్లు కలిపి వేయుట. 17) evasion or trick, artifice, మోసము, కుయుక్తి, తప్పించుకొనుట. 18) a scraping or dragging movement of the feet, గోకినట్లు, లాగినట్లు పాదాలు కదలుట. 19) a dance or dance step with a shuffle, నృత్యం లేక

నృత్యపు అడుగులు అడ్డదిడ్డాలుగా వేయు. 20) a shuffling of a deck of cards, పేకలదస్తా బొత్తి కలుపుట. 21) the right or turn to shuffle (cards), పేకలను కలిపే హక్కు లేక వంతు. 22) a movement this way and that, అటూ ఇటూ కదలుట. 23) an unfair act; trick; evasion, సరికానిపని, మోసం, ఎగగొట్టడం.

**shun, (షన్)** *vt.* to keep away from because of dislike; avoid, విసర్జించు, వర్జించు (కు) దూరంగాపోవు, తప్పించుకొను.

**shunt, (షన్ట్)** 1) *vt.* turn off to one side, ప్రక్క తోవకు లేక కమ్ములపైకి తప్పించుకొను. 2) to switch (a train) from one track to another, రైలును ఒక మార్గం మీద నుంచి ఇంకొక మార్గానికి మార్చు. 3) to switch (anything) to another route or place, దేనినైనా ఒక మార్గం నుంచి ఇంకో మార్గానికి మళ్ళించు. 4) to push aside or out of the way; sidetrack, ప్రక్కకుత్రోయు లేక సరికాని దారిలోనికి మళ్ళించు. 5) to get rid of, తొలగించుకొను. 6) (electricity) to carry (a part of a current) by means of a shunt, (విద్యుత్తు) కొంతభాగాన్ని నెట్టడం వలన దారి మళ్ళించు. 7) (medicine) to divert (blood) by using a shunt, రక్త ప్రసరణాన్ని మార్గం తప్పించు. 8)—*n.* the act of turning aside; shift, (పొగబండిని) పెద్దదారినుండి ప్రక్కనుండు చిన్న కమ్ములపైకి తప్పించు, ప్రక్కకు తప్పించుట. 9) a railroad switch, రైలు మార్గపు మీట. 10) a wire or other conductor, joining two points in an electric circuit and forming a path through which a part of the current may pass; bypass, తీగ లేక ఇతర వాహకం. 11) (medicine) communication between blood vessels; anastomosis, రక్తకణాల మధ్య సంబంధం. 12) an artificial pathway or connection formed to divert the blood from its normal channels, రక్తప్రసరణ దారి మళ్ళించటానికి ఏర్పరచిన కృత్రిమ ఏర్పాటు. 13) a crash between cars in an automobile race, మోటారు వాహనాల పందెంలో రెండు కార్లు ఒకదానికి ఒకటి ఢీకొనటం.

**shut, ★★★ (షట్)** 1) *vt.* close, మూయు, కప్పు. మడచు, ముడుచు. 2) —*vi.* become closed, మూసికొను, ముకుళించు, ముడుచుకొని పోవు.

**shut'ter, ★ (షటర్)** 1) *n.* a movable cover, usually one of a pair, for a window; blind, కిటికీ మొ. వాని తలుపు. 2) a movable cover or slide for closing any opening, కదిలించ


shutter

గలిగిన లేక జరిగేమూత. 3) a device that opens and closes in front of the film in a camera in order to regulate the length of an exposure, ఫోటో కెమేరాలో కాంతి వికిరణాలు ప్రవేశించే కాలాన్ని నిర్దేశించే తెరచుకొని మూసుకొనగలిగిన మూత. 4) a person or thing that shuts, మూతమూయు వాడు.

**shut'tle, (షటిల్)** 1) *n.* the device that carries the thread from one side of the web to the other in weaving, నాడె. 2) the sliding holder for the lower thread in a sewing machine, which moves back and forth once for each stitch, బాబిన్ అనే కుట్టు మిషన్‌లో ఉండే పరికరం. 3) any one of various things, not connected with weaving or sewing, characterized by a back-and-forth motion, నేతకు, కుట్టుపనికి సంబంధం లేకుండా ముందుకు వెనక్కు కదలేది ఏదైనా పరికరం. 4) a bus, train, or airplane that runs back and forth regularly over a short distance, కొద్ది దూరం వరకు వెళ్ళి తిరిగి వెనక్కు వచ్చే రైలు, బస్సు మొదలైన ప్రయాణ సాధనాలు.

**shut'tle-cock', (షటిల్‌కాక్)** 1) *n.* a cork or piece of rubber with feathers or a plastic webbing stuck in one end, used in the game of badminton; bird, బ్యాట్‌తో కొట్టే ఆటలో ఈకలు కట్టబడిన సాధనము, బంతివలె కొట్టబడు పరికరం. 2) a cork with feathers stuck in one end, that is hit back and forth by a small racket, called a battledore, in the old game of battledore and shuttlecock, పాతకాలమున ఐరోపా ఖండమున ఆడబడిన ఒక ఆట. 3) somebody who often changes his opinions, చపలచిత్తుడు. 4) something that is continually argued about by two opposing teams or parties, నిరంతరం చేసే వాదన.

**shy, ★ (షై)** 1) *a.* bashful, బిడియంగల, సిగ్గుపడెడు. 2) timid, జంకుగల, పిరికియైన. 3) hesitating, సంకోచముగల. 4) timid, సులభంగా బెదరెడు. 5) —*vi.* to move suddenly in fright or alarm, (గుర్రం) బెదరి ఓరకు త్రుళ్ళు లేక ఎగిరిపడు.

**shy'ly, (షైలీ)** *adv.* in a shy manner, బిడియంగా, పిరికిగా.

**shy'ness, (షైనెస్)** 1) *n.* shyness, బిడియం. 2) bashfulness, సిగ్గు. 3) timidity, జంకు, పిరికితనం.

**sial'ogogue, (సైలగోగ్)** *n.* the drug which increases the secretion of saliva, ఉమ్మి ఎక్కువగా ఊరునట్లు చేయు మందు.

**sialoid, (సైలాయిడ్)** *a.* resembling saliva, ఉమ్మివంటి.

**sialorrhe'a, (సైలారియా)** *n.* excessive flow of saliva, ఉమ్మి ఎక్కువగా ఊరుట.

**sib, (సిబ్)** *n.* blood relation, close ally, రక్తబంధువు, సన్నిహితుడు.

**sib'ilant, (సిబిలాంట్)** *a.* & *n.* (phonetics) articulated by forcing the breath stream through a very narrow passage, so that it makes a hissing sound, as English ch in machine, s in so, z in zero, sh in show, and z in azure, ఊష్మములు (శషసహలు) శ్వాసను కంఠంలో ఇరుకైన మార్గం గుండా వెలువడగా వచ్చే శబ్దాలు. 2) hissing, స్... అనే ధ్వని వెలువడుట.

**sib'yl,** **(సిబైల్)** 1) *n.* any one of several prophetesses that the ancient Greeks and Romans consulted about the future, సోదెకత్తె. 2) a prophetess; fortuneteller, భవిష్యత్తు తెలుపు స్త్రీ.

**sick,** ★★★ **(సిక్)** 1) *a.* ill, ailing, వ్యాధిగల, రోగియైన, జబ్బుగానున్న, వ్యాధిగ్రస్తుడుగా ఉన్న. 2) inclined to vomit, వమనముగల, వాంతి వచ్చునట్లు ఉండు. 3) disgusted, అసహ్యంగల, వెగటు (విసుగు) పుట్టిన.

**sick-bed,** **(సిక్‌బెడ్)** *n.* the bed of a sick person, రోగియొక్క పక్క.

**sick'en,** **(సికెన్)** 1) *vt.* disgust, అసహ్యం పుట్టించు. 2) nauseate, వమనం కలుగజేయు. 3) to make sick, రోగము కలుగజేయు. 4) –*vi.* be disgusted, అసహ్యుడు. 5) fall ill, వ్యాధితుడగు. 6) languish, క్షీణించు. 7) to feel horror or nausea; experience revulsion (at something), ఇబ్బందిగా బాధపడి వమనము కలిగినట్లుండు. 8) to grow weary or tired (of a thing), అలసి చిరాకుతో ఉండు. 9) to long eagerly, ఆత్రుతతో కోరు.

**sick'ish,** **(సికిష్)** 1) *a.* somewhat sick, వాంతివచ్చునట్లున్న. 2) indisposed, కొంచెం ఖాయిలాగా నున్న. 3) somewhat sickening, కొంచెం అస్వస్థతను కలిగించెడు.

**sickle,** **(సికల్)** 1) *n.* a tool with a short, curved blade on a short handle, used for cutting grass, reaping grain, and the like, కొడవలి. 2)–*vt.* to cut something using a sickle, కొడవలితో కోయు. 3) to change a red blood cell into a sickle cell or become a sickle cell, ఎర్రరక్త కణం స్వరూపం కోల్పోవునట్లు చేయు. 4) s. moon = విదియచంద్రుడు, చంద్రవంక.

**sick'ly,** **(సిక్‌లీ)** 1) *a.* diseased; infirm; often sick, వ్యాధిగ్రస్తుడైన. 2) not strong and healthy, అశక్తుడైన. 3) of or having to do with sickness; suggesting sickness, వ్యాధికి సంబంధించిన. 4) causing sickness, వ్యాధిని తెలెపెడి. 5) marked by the presence of sickness, వ్యాధి ఉన్నట్లుగా చిహ్నములను చూపు. 6) faint, weak; pale, అస్పష్టమైన, బలహీనమైన, పాలిపోయిన. 7) weak; mawkish, బలహీనమైన, రోగకారక. 8) – *vt.* to cover with a sickly hue, జబ్బును తెలుపు రంగుతో నిండి పోవు. 9) to make sickly or pale, జబ్బుగా ఉన్నట్లుగా లేక పాలిపోయిన.

**sick'ness,** **(సిక్‌నెస్)** 1) *n.* illness ; the condition of being sick, వ్యాధి, కాయిలా. 2) poor health; illness; disease, అనారోగ్యం. 3) a particular disease as the cause of this, దీనివలన కలుగు ప్రత్యేక రోగం. 4) ailment; malady, నలత. 5) nausea; vomiting, వమనేచ్ఛ.

**side,** ★★★ **(సైడ్)** 1) *n.* flank, ప్రక్క. 2) border, ఓర. 3) behalf, వైపు, భాగం, పక్షం. 4) party, కక్షి. 5) a surface or line bounding a thing, one of the two surfaces of an object that are not the front, back, top, or bottom, ఒక వస్తువుకు సరిహద్దుగా ఉన్నవైపు, ఒక వస్తువు యొక్క వెనుక, ముందు క్రింద, మీద కాక మిగిలిన రెండు తలములు అనగా ప్రక్కలు. 6) one of the two surfaces, as of paper, cloth, or a phonograph record, కాగితం, వస్త్రం లేక ఫోనోగ్రాఫు రికార్డు యొక్క రెండువైపు తలములు. 7) a particular surface, ఒక ప్రత్యేక తలం. 8) an aspect or view of someone or something, దృక్పథం లేక దృష్టి. 9) the slope of a hill or bank, especially one extending for a considerable distance, కొండ లేక గట్టు యొక్క ఏటవాలు భాగం. 10) the bank or shore of a river or water, or the land bordering a river or water, ఏటి యొక్క ఒడ్డు, తీరం. 11) either the right or left part of a thing; either part or region beyond a central line, or extending in any direction from a certain place or point, కుడిభాగం. 12) a region on both sides of a river, the east side of a city, our side of the street, to turn to one side, నదికి రెండుతీరాలలోనుగల ప్రాంతం. 13) either the right or left part of the body of a person or animal, జంతువు, మనిషి శరీరం యొక్క ఎడమ కుడి భాగములు. 14) a group of persons who stand up for their beliefs, opinions, or ways of doing things against another group, వేరు భావములు గల వైరి పక్షం కంటె ప్రత్యేక అభిప్రాయములు, దృక్పథములుగల పక్షం. 15) relations on the mother's s. = తల్లివంక బంధువులు. 16) side by side = వరుసగా. 17) –*a.* lateral, ప్రక్కనున్న. 18) indirect, అడ్డమైన, అప్రధానమైన. 19) at one side; on one side, ఒకవైపు, ఒక పక్షమున. 20) from one side, ఒక వైపునుండి. 21) toward one side; indirect, ఒక పక్షంవైపు, పరోక్షంగా. 22) less important; subsidiary, అంతగా ప్రాముఖ్యంలేని, రెండవ రకమునకు చెందిన. 23) – *vi.* range on one side, ఒక పక్షమగు. 24) left s.= వామభాగం. 25) opposite s. = ఎదుటి పక్షం. 26) first s.= ప్రథమ పక్షం. 27) one's s. = స్వీయ పక్షం. 28) mountain s. = పర్వత తీరం. 29) outer. s = బాహ్యాభాగం. 30) both s-s = ఇరుభాగములు. 31) all s-s = సర్వపక్షములు. 32) S. by s. = ఒకదాని ప్రక్కనొకటి. 33) Same s. = ఏకపక్షం. 34) s-long look = నయనోపాంత విలోకనము, ఓరచూపు. 35) s. ways = ప్రక్కదారులు, s. wise = ఓరగా. 36) s. breeze = ఓరగా వీచు గాలి.

**side'board',** **(సైడ్‌బోర్డ్)** 1) *n.* a cabinet with drawers and shelves, especially for holding silver or linen, and usually a flat top for dishes; buffet, భోజనపాత్రాదులుంచు అర, మేజా.

2) an additional and removable board placed on the side of a truck, wagon, or the like, as in slotted uprights, so as to increase the height of, or form, a side, ట్రక్కు వాహనమునకు ఒకవైపు అధికంగా ఉండి తొలగించుటకు వీలైన పలక.

**side'glance,** **(సైడ్‌గ్లాన్స్)** 1) *n.* a glance directed sideways, ఓరచూపు, కడకంటి చూపు. 2) sidelong glance, కటాక్ష వీక్షణం.

**sidelock,** **(సైడ్‌లాక్)** 1) *n.* a lock of hair worn next to either ear, జుల(న)పం, చెవులకు ప్రక్కగా, బుగ్గపై పెంచు జుట్టు. 2) a lock of hair near the ear, చెవు దగ్గర పెంచిన జుట్టు.

**side'long',** **(సైడ్‌లాంగ్)** 1) *a.* to one side, ఓర. 2) toward the side, పార్శ్వపు. 3) –*adv.* ఓరగా, అడ్డముగా.

**side-look,** **(సైడ్‌లుక్)** *n.* directed or pointing sideways, ప్రక్కచూపు.

**side-ral, si-de'real,** **(సైడరల్, సైడియరియల్)** 1) *a.* relating to the stars, నక్షత్ర సం. 2) of or having to do with the stars or constellations, నక్షత్ర ముల యొక్క లేక నక్షత్ర రాశుల యొక్క. 3) due to the stars, నక్షత్రాలవలన.

**sidereal day,** **(సైడియరియల్‌డే)** *n.* the time it takes for the earth to make one complete revolution in relation to a given star equal to 23 hours, 56 minutes 4.1 seconds, పార్శ్వికదినం.

**sidereal hour,** **(సైడిరియల్ అవర్)** *n.* a 24th part of a sidereal day, పార్శ్విక గంట.

**sidereal month,** **(సైడియరియల్ మన్త్)** *n.* the time it takes for the moon to make one revolution around the earth in relation to a given start, equal to 27 days 7 hours, 43 minutes 4.5 seconds, పార్శ్విక మాసం (నెల).

**sidereal time,** **(సైడియరియల్ టయిమ్)** *n.* time measured by the daily rotation of the earth in relation to a given star, పార్శ్విక కాలం.

**sidereal year,** **(సైడియరియల్ ఇయర్)** *n.* the time it takes for the earth to move one evolution around the sun with reference to fixed stars, equal to 365 days, 6 hours, 9 minutes 9.5 seconds, పార్శ్విక సంవత్సరం.

**side'-sad'dle,** **(సైడ్ శాడిల్)** 1) *n.* a woman's saddle so made that both of the rider's legs are on the same side of a horse, గుఱ్ఱంపైని స్త్రీలు కూర్చుండెడు జీను లేక పల్లెం. 2) – *adv.* seated with both legs on the same side of a horse side show, ఒక వైపే కాళ్ళుగల. 3) –*n.* a minor attraction offered in addition to the main entertainment at a circus or show, అదనపు చిన్న ప్రదర్శన. 8) a subordinate event or spectacle, చిన్న సంఘటన.

**side-view,** **(సైడ్ వ్యూ)** 1) *n.* a view on or from one side, పార్శ్వ దర్శనం. 2) –*adv.* side wise, ఒక ప్రక్కకు అడ్డంగా.

**side'-wind,** **(సైడ్ విండ్)** *n.* a wind blowing from or on a side of an aircraft or ship, ప్రక్కగాలి.

**side'wise',** **(సైడ్‌వైజ్)** 1) *adv.* on one side, అడ్డంగా. 2) to one side, ఒక ప్రక్కకు. 3) toward one side, ఒక దిశలో. 4) from one side, ఒక ప్రక్క నుండి. 5) with one side toward the front; with a side other than the usual side facing upward or outward, ఒక ప్రక్క ముందునుండి. 6) at one side of a place, ఒక ప్రదేశమునకు ఒక వైపునకు.

**siege,** **(సీజ్)** 1) *n.* the act of surrounding a fortified place by an army trying to capture it; besieging or being besieged, కోట చుట్టు ముట్టడి. 2) any long or persistent effort to overcome resistance; any long-continued attack, నిరోధమును తొలగించుటకు చేయు దీర్ఘకాలపు ప్రయత్నము, దీర్ఘకాలపు ముట్టడి. 3) a seat, especially one used by a person of rank or distinction, ఉన్నత హోదా పదవిలోఉండు వ్యక్తి ఉపయోగించు పీఠం. 4) a place in which one has his seat or residence; seat of rule, empire, etc., ఒక వ్యక్తి ఉండు పీఠం, నివాసం, పరిపాలన స్థానం, సామ్రాజ్యంగల స్థలం.

**sien'na,** **(సైయనా)** 1) *n.* a fine orange-red pigment, కిచ్చిలిరంగు ముద్ద. 2) any one of various mixtures of clay and oxides of iron and manganese, used as a pigment, బంకమట్టి, ఇనుము, మాంగనీసుల ఆక్సైడుల మిశ్రములో ఏదైనా. 3) a yellowish brown or reddish brown, పసుపు, గోధుమరంగు లేక ఎరుపు – గోధుమ వర్ణం.

**sierra,** **(సియరా)** 1) *n.* a chain of hills or mountains whose peaks suggest the teeth of a saw, రంపపు పళ్లవలె ఉండు పర్వతపంక్తి. 2) any one of certain Spanish mackerels, such as the cero, ఒకజాతి చేప.

**si'es'ta,** **(సియస్టా)** *n.* a nap or rest taken at noon or in the afternoon, అల్పనిద్ర.

**sieve,** **(సివ్)** *n.* a utensil shaped like a bowl or cup and having holes that let liquids and smaller pieces pass through, but not the larger pieces, జల్లెడ.

**sift,** **(సిఫ్ట్)** 1) *vt.* to put through a sieve, జల్లించు. 2) separate, గాలించు, చెరుగు, నేము. 3) scrutinize, పరిశోధించు. 4) to separate large pieces from small by shaking in a sieve, వేరు చేయు. 5) to examine very carefully, చాలా జాగ్రత్తగా పరిశీలించు. 6) to subject (a person) to close questioning, సూక్ష్మప్రశ్నలతో ఒక వ్యక్తిని గురిచేయు.

**sigh,** ★★ (సై) 1) *n.* the act or sound of sighing, దీర్ఘశ్వాసం. 2) –*vt.* grieve, దుఃఖించు. 3) to say or express with a sigh, నిట్టూర్పుతీయు. 4) to lament (an event or circumstance) with sighing, నిట్టూర్పుతో విచారించు.

**sight,** ★★★ **(సైట్)** 1) *n.* the power of seeing, చూపు. 2) eyesight; vision; view, దృష్టి. 3) mental or spiritual vision, చూచుశక్తి. 4) spectacle, దర్శనం. 5) a show, వేడుక, వింత. 6) the act or fact of seeing; look, చూచుట, చూపు. 7) examination; inspection; scrutiny, పరీక్ష, పరిశీలన, సరిచూచుట. 8) the range of seeing, దృష్టి అందినంతదూరం. 9) a thing seen; view; glimpse (of something), చూపబడినది, ఒక శీఘ్రగతి చూపు. 10) something worth seeing, చూడతగినది. 11) something that looks bad or odd, విచిత్రంగా, అసహ్యంగా కనిపించేది. 12) a way of looking or thinking; regard; estimation; judgment; opinion, దృక్పథం. 13) a great number of quantity, గొప్ప పరిమాణం. 14) an observation taken with a telescope or other instrument, దూరదర్శిని లేక ఇతర దృశ్య పరికరములతో పరిశీలన. 15) a device, as on a gun or surveying instrument, to guide the eye in taking aim or observing, పరిశీలన కొరకు కంటికి సౌలభ్యము కలిగించు పరికరం. 16) the aim or observation taken by such devices, ఇట్టి పరికరములతో పరిశీలన జరుపు గమ్యం, లక్ష్యం. 17) – *vi.* see; to take aim or observation by means of a sight or sights, చూచు. 18) – *vt.* take aim, గురిచూచు. 19) to see, చూచు. 20) to look at through sights; point to; aim at, గురిపెట్టు, దృష్టికేంద్రీకరించు. 21) to adjust the sight or align the sights of (a gun or instrument), దృష్టిపథమును సరిచేయు. 22) to provide with a sight or sights, దృశ్యములను సమకూర్చు. 23) Within s.= దృష్టిపథమున, కనుచూపుమేర. 24) out of s. = దృష్ట్యంతమున. 25) in s. = దృక్పథమున. 26) first s. = ప్రథమదృశ్యం.

**sighting,** **(సైటింగ్)** 1) *n.* an act or instance of seeing, కంటిచూపు, దృష్టిరేఖ. 2) the act of adjusting the sight or aligning the sights of a gun or instrument, తుపాకివంటి దృశ్య పరికరములుగల వానికి కనిపించే లక్ష్యముల చూపును సరిచేయు.

**sight'less,** **(సైట్‌లెస్)** 1) *a.* unable to see; blind, గ్రుడ్డి. 2) unable to be seen; invisible, కనపడని, చూడలేని.

**sight'ly,** **(సైట్‌లి)** 1) *a.* comely, good- looking, అందమైన, కంటికింపైన. 2) pleasing to the sight, చూచుటకు ఇంపుగా ఉండు. 3) affording a fine view, చక్కని చూపును కలిగించు. 4) that can be seen from a distance, దూరంనుండి చూడగలిగిన.

**sight'seeing,** **(సైట్‌సీయింగ్)** 1) *a.* that goes around to see or show objects or places of interest, చక్కని ప్రదేశములు వినోదములు చూడనిచ్చుగల. 2) –*n.* the action of going around to see objects or places of interest, వినోదములు చూచుట.

**sight-se'er,** **(సైట్ సీర్)** *n.* a person who goes around to see objects or places of interest, వినోదములు, చక్కని ప్రదేశముల సందర్శకుడు.

**sig'il,** **(సిగిల్)** 1) *n.* signature, సంతకం. 2) an occult or magical mark, an occult mark or sign, as in astrology or magic, మార్మిక చిహ్నం. 3) a seal or signet, ముద్ర లేక చిన్న ముద్రిక.

**sigma hypenon,** **(సిగ్మాహైపెనాన్)** *n.* an unstable elementary particle having a mass approximately 2400 times that of the electron, మూడు అస్థిర ప్రాథమిక కణములు.

**Sigma Pegasus,** **(సిగ్మాపెగాసస్)** *n.* a star constellation, పూర్వాభాద్ర, నక్షత్రరాశి.

**Sigma Scorpii,** **(సిగ్మాస్కార్పి)** *n.* a group of stars, జైమిని.

**sigmoid colour,** **(సిగ్మాయిడ్ కలర్)** *n.* a particular colour, రంగు, డింబము.

**sign,** ★★★ **(సైన్)** 1) *n.* something that indicates or expresses the existence of something else not immediately apparent, సంజ్ఞ. 2) an action or gesture used to convey an idea, information, a wish or command, ఒక భావమును సూచించునది. 3) mark, token, చిహ్నం. 4) gesture, సైగ. 5) omen, శకునం. 6) an inscribed board, plate, or space serving for advertisement, guidance, or information, మేషాదిరాశి; ప్రకటన ఫలకం. 7) an indication, సూచన. 8) an indication of a disease, రోగ సూచిక. 9) an indication of a coming event, రాబోయే సంఘటనను సూచించే చిహ్నం. 10) a trace, సంజ్ఞ, కొద్దిపాటి సూచిక. 11) any mark or thing used to mean, represent, or point out something, అర్థసూచిక నిర్దేశన చిహ్నం. 12) (mathematics) a mark or symbol used especially to indicate an operation to be performed on a quantity or number or a relation of quantities or numbers. Eg. The four signs of the arithmetic operations are addition (+), subtraction (–), multiplication (∞), division (/ ). The sign (=) means "equals." The signs (+) and (–) in algebra and higher mathematics define positive and negative numbers, నిర్దేశిత కృత్యం చేయవలసినదిగా సూచించే చిహ్నం. 13) – *vt.* to fix signature, సంతకంచేయు, చేవ్రాలు చేయు. 14) signify by s, సంజ్ఞమూలంగా తెలుపు.

15) to put one's name on, పేరును తెలుపు. 16) to write, వ్రాయు. 17) to designate (oneself) in a signature or signatures, సంతకముచే వ్యక్తియొక్క నిర్దేశమును తెలుపు. 18) to hire by a written agreement, వ్రాతపూర్వక ఒప్పందం ద్వారా అద్దెకు తీసుకొను. 19) to mark with a sign, సంతకం చేయటానికి. 20) to give a signal to; communicate by gesture, ఒక నిర్దేశాన్ని ఇచ్చు. 21) to indicate; signify; betoken, సూచించు. 22) – *vi.* సంజ్ఞచేయు, సైగచేయు, s. of the zenith = ఉచ్ఛలగ్నం. 23) s.s of zodiac = రాశులు.

**sig'nal,** ★★★ **(సిగ్నల్)** 1) *n.* a sign, object, light, sound, or the like, giving notice, warning, or pointing out something, దూరమున ఉండువారికి సమాచారము తెలుపుటకు సంజ్ఞ లేక గురుతు, సంకేతము, సూచకము, చిహ్నం. 2) a sign agreed upon or understood as the occasion of concerted action, ఒప్పందం ద్వారా ఒక ప్రత్యేక సందర్భానికి తగినదిగా అంగీకరించిన చిహ్నం. 3) an inciting action or movement; exciting cause; occasion, ప్రేరేపించే చర్య, చలనం. 4) a token; indication, సంజ్ఞ, సూచకం. 5) a wave, current, impulse, or picture component, serving to convey sound and images in communications, as by radio or television, ప్రేరణ లేక చిత్రదర్శనముల ద్వారా ధ్వని లేక చిత్రములను ప్రసారం జరుపు రేడియో టెలివిజన్ గుర్తులు, సంకేతములు. 6) the communication or effect thus conveyed, ఇట్లు చేయుటచే జరుపబడు సమాచార ప్రసారణం. 7) a bid or play in card games that gives certain information to one's partner, పేకాటలో జరుపు పందెం ఒడ్డుట లేక ఆట ద్వారా తన భాగస్వామికి సమాచారం పంపుట. 8) –*a.* remarkable, విశేషమైన, అసాధారణమైన. 9) used as a signal or in signaling, చిహ్నముల ద్వారా సూచకములను పంపుట. 10) designating a place or thing from which signals are given or worked, సంకేతములను, చిహ్నములను పంపెడి స్థలము, వస్తువుల నుంచి నిర్దేశించుట. 11) of or having to do with signaling, సంకేతములకు సంబం ధించిన. 12) remarkable; striking; notable, అసాధారణమైన, స్ఫుటంగా కనిపించే, గుర్తింపదగిన. – 13) *vt.&vi.* to give notice, warning, or information, by signal, సంకేతము(ల) చేత హెచ్చరికలను, సమాచారం తెలియజేయు. 14) to make a signal or signals to (as a person or ship); summon, direct, or invite by signal, ఓడ లేక వ్యక్తులకు సంకే తములను పంపు. 15) to make known by a signal or signals, సంకేతము చేత పిలుచు, నిర్దేశించు లేక ఆహ్వానించు, సంకేతములచేత తెలియునట్లు చేయు.

**sig'nalist, signaller, (సిగ్నలిస్ట్, సిగ్నల(ర్))** *n.* somebody who communicates a message to somebody using a signal of some kind, సంకేతం చేత తెలియజేయువాడు.

**sig'nalize, (సిగ్నలైజ్)** 1) *vt.* distinguish, కీర్తికలుగచేయు. 2) to make stand out; make notable, తెలియునట్లు చేయు, ప్రత్యేకత కలిగించు. 3) to point out; mention specially; draw attention to, విడిగా సూచించు, ప్రత్యేకముగా పేర్కొను, దృష్టిని నిర్దేశించునట్లు చేయు. 4) to make signals to; communicate with by signal, సంకేతములను పంపు, సంకేతములుచేయు, సంకేతములచే సమాచారము పంపు.

**sig'natory, (సిగ్నేటరి)** 1) *n.* any one of the signers of a document, సంతకం చేసినవాడు. 2) a country, company, or other institution or group, on whose behalf a person signs a document, దేశం, వ్యాపార సంస్థ లేక ఇతర సంస్థల తరపున సంతకం చేసిన వ్యక్తి. 3) –*a.* signing, సంతకం చేసెడు.

**sig'nature,** ★★ **(సిగ్నేచర్)** 1) *n.* a person's name written by himself, సంతకం, చేవ్రాలు. 2) the act of writing one's name, especially authenticating a document by doing so, సంతకంచేసి ఒక పత్రమునకు అధికారం కల్గించుట. 3) (printing, bookbinding) a sheet folded together to form a unit of a book; section, పుస్తకంలో భాగంగా ఒక ఫారమును మడచుట. 4) a letter or number on such a sheet to show how it is to be folded; signature mark, అట్టి ఫారమ్ మీద సూచించిన సంఖ్య. 5) music, sound effects, or announcement, used to identify a particular radio or television program; theme, ఒక ప్రత్యేక రేడియో టెలివిజన్ కార్యక్రమం నిర్దేశించుటకు వాడు ప్రకటన. 6) (Pharmacy) the part of a prescription that is to be copied on the label, giving directions for taking the medicine, వైద్య నిర్దేశపత్రం యొక్క ప్రతి.

**sign'-board, (సైన్‌బోర్డ్)** *n.* a board having a sign, notice, or advertisement on it; billboard, అంగళ్ళు మొ॥ వానియెదుట కట్టు పేరు పలక.

**sig'net, (సిగ్‌నెట్)** 1) *n.* seal, ముద్ర, సికా. 2) a small seal, usually one fixed in a finger ring, రాజముద్ర. 2) a small seal of this kind in formal or official use to give authority to a document, ఒక పత్రమును అధికారిక స్వభావం కలిగించుటకు వాడు ఒక చిన్న ముద్ర. 3) the stamp or impression made by a signet, as in soft sealing wax, లక్క పైవేయు చిన్న ముద్ర.

**sig'net-ring', (సిగ్‌నిటరింగ్)** *n.* a finger ring set with a signet or seal, సికా ఉంగరం.

**sig'-nif'icance, sig–nif'icancy,** ★★ **(సిగ్నిఫికన్స్, సిగ్నిఫికన్సీ)** 1) *n.* meaning, అర్థం, భావం, తాత్పర్యం. 2) expressiveness, అర్థత్వం, అర్థం కలిగి ఉండుట. 3) importance, ఆవశ్యకత.

**sig-nif'icant',** ★★★ **(సిగ్నిఫికంట్)** 1) *a.* having a meaning, అర్థంగల, భావంగల, భావగర్భితమైన, తాత్ప ర్యమును తెలిపెడు. 2) important, ముఖ్యమైన, ఆవశ్యకమైన. 3) full of meaning; important; of consequence, అర్థభరితమైన, ప్రాముఖ్యంగల, విలువకలిగిన. 4) having a meaning; expressive, అర్థంగల, వివరించగల. 5) having or expressing a hidden meaning, మరుగునగల అర్థమును ప్రకటించు.

**sig'nifi-cation, (సిగ్నిఫికేషన్)** 1) *n.* sense, import, making known, అర్థం, భావం, తాత్పర్యం. తెలుపుట. 2) meaning; sense; import, అర్థం. 3) the act or process of signifying, అర్థం తెలుపుట.

**sig'nifi'cative, (సిగ్నిఫికేటివ్)** 1) *a.* serving to signify; having a meaning, అర్థం తెలిపెడు, అర్థం గల. 2) significant or suggestive, ప్రాముఖ్య తగల లేక సూచించెడు.

**sig'nify' (సిగ్నిఫై)** 1) *vi.* to have importance; be of consequence, (గురుతువలన) తెలుపు, సూచించు, తెలియజేయు, అర్థమిచ్చు, ప్రాముఖ్యతను పొందు. 2) have significance; matter, ప్రాముఖ్యత పొందు.

**sign-man'ual, (సైన్‌మాన్యుఅల్)** 1) *n.* to have importance, సంతకం, రాజుయొక్క సంతకం, ప్రాముఖ్యత పొందు. 2) be of consequence; have significance; matter, ఫల నిర్దేశకంగా మారు, ప్రత్యేకత పొందు.

**sign'post, (సైన్‌పోస్ట్)** 1) *n.* guide-post; a post having signs, notices, or directions on it; guidepost, త్రోవలు మొ.వి. తెలుపు గురుతు స్తంభం. 2) anything that marks, points, guides, or from which bearings may be taken or conclusions drawn, గురుతుగా, సూచకంగా, నిర్దేశంగా ఉపయోగించు నది. 3) *–vt.* to equip or provide with sign-posts, ప్రకటనల ఫలకములను ఏర్పాటుచేయు.



signpost

**sike, (సైక్)** 1) *n.* a small stream of water; rill; streamlet, సెలయేరు, చిన్న ప్రవాహం. 2) a ditch or channel through which such a stream flows, కందకం లేక గొయ్యి ద్వారా సెలయేరు పారు.

**sil, (సిల్)** *a.* a yellowish pigment of ancient painters, ప్రాచీన చిత్రకారుల వాడుచుండిన పసుపుపచ్చని రంగు ముద్ద.

**si'lence,** ★★★ **(సైలెన్స్)** 1) *n.* an absence of all sound or noise, నిశ్శబ్దత. 2) stillness, సద్దులేమి, చప్పుడులేమి. 3) muteness, మౌనం. 4) noiselessness, ఊరుకుండుట, తూష్ణీభావం. 5) calmness, నెమ్మది, శబ్దములేని. 6) the state of being or keeping silent; not talking, నిశ్శబ్దత. 7) a failure to mention, చెప్పుటలో అసమర్థత. 8) omission of mention or notice in a narrative, or omission or neglect to write, communicate, or reply(about something); secrecy, వృత్తాంతములో చెప్పుట లేక గమనికను వదలివేయు, వ్రాయుట, తెలుపుట, జవాబిచ్చుట అందు జారుపాటు లేక సమర్థత. 9) *–vt.* hush, to stop the speech or noise of, సద్దు, అణుచు. 10) make silent; quiet, ఊరుకుండునట్లు చేయు. 11) to make silent by restraint or prohibition; repress, అణిచివేయు. 12) to put at rest; stop the activity of, విరామమిచ్చి కార్యక్రమం ఆపు. 13) to stop (enemy guns) from firing by destroying or disabling them, విరోధి ఫిరంగులను నిర్మూలనం చేసి లేక పనికిరానివిగా చేసి ఆపివేయుట.

**silen'us, (సైలీనస్)** 1) *n.* a drunken pot-bellied baldheaded old man, త్రాగుబోతు తంబన్న. 2) a minor woodland deity, సాధారణ వనదేవత.

**silhoutte, (సైలుయట్)** *n.* a maker of silhouettes, ప్రతిప్రకాశ చిత్రం. నీడచేత ఏర్పడిన నల్లని చిత్రం, చీకటి చిత్రం.

**sil'ica, (సిలికా)** 1) *n.* fling, sandstone, opal, ఇసుకరాయి, వాలుకాశిల. 2) a common mineral, silicon dioxide, a hard, white or colorless substance, ఇసుక.

**si'lent,** ★★★ **(సైలెంట్)** 1) *a.* still, quiet; still, చప్పుడులేని. 2) noiseless, ఊరకున్న. 3) mute, మౌనంగానున్న. 4) not speaking; saying little or nothing, మాట్లాడని, ఏమీచెప్పని. 5) performed, made, suffered, or otherwise done or endured, in silence or without speaking; not spoken; not said out loud, మాటలు లేకుండా చేసిన, బాధపడిన ఇతర విధంగా సహించని, మాట్లాడని, పెద్దగా పలకని. 6) not active or operative; quiescent, చురుకుదునం, పనిచేయు గుణములేని, స్తబ్ధమైన. 7) omitting mention of something, as in a narrative, చెప్పుటలో కొంత వదలి వేసిన. 8) (of a letter in spelling) not representing a sound, చదువుటలో కొన్ని అక్షరములు లేక అక్షరమును వదలుట, పలుకకుండుట.

**silk,** ★★ **(సిల్క్)** 1) *n.* the lustrous, fine, soft, strong fiber spun by silkworms to form their cocoons, పట్టు, పట్టుబట్ట. 2) a thread made of this, పట్టుదారం. 3) a cloth made of silk fiber, పట్టు దారంతో నేసిన వస్త్రం. 4) a garment of such material, ఇటువంటి వస్త్రంతో చేసిన దుస్తు. 5) a fiber like silk, produced especially by spiders and moths, or made artificially, పీచువంటి, సాలెపురుగులు, చిమటలు వెలువరుచు లేక కృత్రిమంగా తయారగు దారం. 6) anything like silk, పట్టువంటిది. 7) the gown of silk which a king's or queen's counsel is entitled to wear, రాజరికపు సేనలో ఉన్న వ్యక్తి ధరించు పట్టు.

**silk'en,** (సిల్కెన్) 1) *a.* pertaining to silk, పట్టు సం. 2) made of silk, పట్టుతో చేసిన. 3) soft, మెత్తని, మృదువైన. 4) of or having to do with silk stuffs or goods, పట్టుకు సంబంధించిన వస్తువులు. 5) like silk, పట్టువంటి. 6) resembling silk in being soft and smooth; silky, మెత్తని, మృదువైన, సన్నని. 7) balmy; gentle, మనోహరమైన, నిదానమైన. 8) wearing silk clothes, పట్టువస్త్రములు ధరించు. 9) elegant; luxurious, ఘనమైన, విలాసవంతమైన.

**silk'worm',** (సిల్క్‌వ(ర్)మ్) *n.* any caterpillar that spins silk to form a cocoon, పట్టుపురుగు.

**silky,** (సిల్కీ) 1) *a.* silken, పట్టుతోచేసిన. 2) silk-like, పట్టువంటి. 3) soft, మృదువైన.

**sill,** (సిల్) 1) *n.* threshold, గడప. 2) foundation, పునాది. 2) a piece of wood, stone, or metal across the bottom of a door, window, or house frame, ద్వార బంధమునకు, కిటికీకి ఉండు క్రిందిపట్టె. 3) a large beam, as of wood or metal, or an equivalent structure of masonry, on which an outside wall of a building rests, ఒక భవనపు బైట గోడకు ఆధారమైన పెద్ద దూలం లేక అట్టి నిర్మాణం. 4) any one of various beams, blocks, or combinations of these serving a purpose similar to this, such as one at the base of an arch of a bridge, ఒక వంతెన పునాది లేక ఆర్చీ పునాదిగా ఉండే పెద్ద లోహపు, కొయ్యదూలం. 5) (Geology) an intrusive sheet of igneous rock of approximately horizontal attitude, found between older rock beds, ప్రాచీన శిలావశేషముల క్రింద ఏర్పడిన సమతల అగ్నిశిలా ఖండం.

**sil'liness,** (సిలినెస్) 1) *n.* foolishness, అవివేకం, తెలివితక్కువ, వెంగలితనం, పిల్లతనం. 2) the quality of being silly; foolishness; senselessness, అవివేకత్వం, తెలివిమాలినతనం, సిగ్గులేనితనం. 3) any instance of this, తెలివితక్కువ పని. 4) silly act or thing, అవివేకపుపని లేక విషయం.

**sil'lograph,** (సిలోగ్రాఫ్) *n.* somebody who writes or had written farces or comic plays and dramas, హాస్య కావ్యకర్త.

**sil'ly,** ★★ (సిలి) 1) *a.* foolish; without sense or reason; ridiculous, అవివేకియైన, బుద్ధిహీనుడైన. 2) of or characteristic of a silly person, అవివేకపు వ్యక్తికి సంబంధించిన. 3) stunned; daze, నిశ్చేష్టుడైన, విభ్రాంతుడైన. 4) harmless; simple; innocent, హానిలేని, సాధారణ, అమాయకుడైన. 5) feeble-minded; imbecile, బల హీన మనస్తత్త్వం గల, అశక్తుడైన, దుర్బలుడైన. 6) weak, feeble, or frail; sickly; ailing, బలహీనమైన, అల్పమైన, జబ్బుగల, వ్యాధితో బాధపడుచున్న. 7) unsophisticated; rustic, నాగరికతలేని, మోటైన.

**silt,** (సిల్ట్) 1) *n.* very fine particles of earth, sand, clay, or similar matter, carried by moving water, నీటి అడుగు బురద. 2) such particles deposited as sediment, ఒండ్రుమట్టి. 3) a deposit of sediment occurring as a stratum in soil, పూడిక, ఒండ్రుమేట.

**sil'van,** (సిల్‌వన్) 1) *a.* of or in the woods, వన సం. 2) consisting of woods; having woods, woody, అడవులుగల. 3) rustic, నాటుపురపు. 4) rural; rustic, గ్రామీణ, మోటైన. 5) – *n.* a denizen of the woods; sylvan being, అడవులలో నివసించువాడు. 6) a person living or working in a woodland region; forester, అటవీప్రాంతంలో నివసించువాడు లేక పనిచేయువాడు, ఆటవికుడు.

**sil'ver,** ★★ (సిల్‌వర్) 1) *n.* a whitish shining precious, metallic chemical element that can be hammered into very thin sheets or drawn into very fine wire, వెండి. 2) this metal considered as a valuable possession or commodity, విలువైనది. 3) coins made from this or a similar metal, వెండి నాణెములు. 4) silverware; utensils or dishes made from silver or plated with it, వెండితో చేసిన పాత్రలు, వస్తువులు. 5) something like silver, as in luster or color, వెండివలె కాంతి, రంగుకలది, తెల్లని వెండి రంగు. 6) – *a.* made of silver or covered with a layer of silver, వెండితో చేసిన, వెండిపూత వేసిన. 7) white, తెల్లని. 8) of or having to do with silver, వెండికి సంబంధించిన. 9) producing, yielding, or selling silver, వెండిని ఉత్పత్తిచేయు, అమ్ము. 10) having the color of silver, వెండిరంగుగల. 11) having a clear, ringing sound like that of silver dropped on a hard surface, వెండివలె ఖంగుమను. 12) melodious, శ్రావ్యమైన ధ్వనిగల. 13) eloquent, persuasive, వాగ్ధాటిగల, పట్టువిడువని. 14) of or advocating the use of silver as a standard of money, వెండి, ధనమునకు ప్రమాణంగా ఉన్న. 15) having to do with the 25th anniversary of an event, ఒక సంఘటనం యొక్క 25వ వార్షికోత్సవ సంబంధ. 16) –*vt.* coat with silver, వెండిపూయు, వెండి మలామువేయు. 17) to cover or coat with silver, కళాయివేయు లేక పూయు.18) whiten, తెలుపుచేయు. 18) to coat at the back with something like silver, వెనుక వెండివంటి పదార్థపు పూతపూయు. 19) to make the color of silver, వెండియొక్క రంగు తెచ్చు.

**silvering,** (సిల్వరింగ్) 1) *n.* the act of a person or thing that silvers, కళాయి. 2) silver plating, వెండిపూత కళాయివేయుట.

**silver'smith,** (సిల్వర్‌స్మిత్) *n.* a person who makes articles of silver, వెండిపనివాడు.

**sil'very,** **(సిల్వరి)** *a.*like silver; వెండివంటి, white; తెల్లని, like that of silver; వెండివలె ఉన్న, having a clear, gentle resonance, somewhat like that of pieces of silver dropped on a hard surface; గట్టినేలపై పడవేయగా వెండివలె స్పష్టమైన, సాధారణ ధ్వనిగల, melodious; ఇంపైన ధ్వనికల, producing silver; వెండిని ఉత్పత్తిచేయు, containing silver, వెండిని కలిగి ఉన్న.

**sim'ilar,** ★★★ **(సిమిలర్)** *a.* like, resembling; much the same; alike; like; పోలికగల, పోలిన, సదృశమైన, (Geometry) having the same shape but varying in size or position or both; ఒకే ఆకారము ఉండి, పరిమాణము, స్థితులలో వేరువేరుగా ఉన్న, having corresponding angles equal and corresponding sides proportional. అనురూప కోణములు, భుజములు సమానముగా గల.

***synonyms*** **:** alike, congruous, resembling
***antonyms*** **:** different, dissimilar

**sim-i-lar'ity,** **(సిమిల్యారిటి)** *n.* resemblance; the condition of being similar; likeness; resemblance, పోలిక, ఉపమానం.

**sim'ile,** **(సిమిలి)** *n.* a statement that one thing is like another, especially as a figure of speech for some effect, ఉపమానం, ఉపమాలంకారం.

**si-mil'itude,** **(సిమిలిట్యూడ్)** 1) *n.* a being similar; likeness; resemblance, పోలిక, ఉపమానం. 2) a comparison drawn between two things or facts, రెండు విషయములు లేక గుణములకు గల పోలికలను కనుగొనుట. 3) a copy; image, ప్రతి, బొమ్మ. 4) a parable or allegory (chiefly in Biblical use), దృష్టాంతం లేక రూపకం.

**sim'mer,** **(సిమ్మ(ర్))** 1) *vi.* boil gently, నెమ్మదిగా ఉడుకు. 2) to make a murmuring sound while boiling gently, కుతకుతమని ఉడుకు. 3) to be at or just below the boiling point, boil gently, ఉడుకనారంభించు. 4) to be on the point of just breaking out, పగిలిపోవుటకు సిద్ధంగా ఉండు.

**sim'per,** **(సింప(ర్))** 1) *vi.* to smile in a silly, affected way, నటింపుతో వికారంగా నవ్వు. 2) smirk, పండ్లికిలించు. 3) – *n.* a silly, affected smile, వెర్రిబాగుల వానివలె పండ్లికిలించుట, బలవంతపు లేక తెచ్చికోలు నవ్వు.

**sim'ple,** ★★ **(సింపుల్)** 1) *a.* unmingled, అమిశ్రమైన. 2) unadorned, plain, అలంకృతంకాని. 3) ordinary, సామాన్యమైన. 4) legible, సూక్ష్మమైన. 5) easy, సులభమైన. 6) bare, వట్టి, ఉత్త, మాత్రమైన. 7) frank, కపటములేని. 8) open, సరళమైన. 9) harmless, సాధువైన. 8) unassuming, డాంబికంలేని. అవివేకియైన. 9) – *n.* something that has no mixed ingredients, అమిశ్రపదార్థం.

**sim'pleton,** **(సింపల్‌టన్)** 1) *n.* a silly person; fool, అవివేకి. 2) a foolish person, తెలివిలేనివాడు.

**sim-plic'ity,** ★ **(సింప్లిసిటి)** 1) *n.* plain and frankness, కపటంలేని 2) simpliciy, సరళత. 3) innocence, straight forwardness, అమాయికత్వం. 4) foolishness, వెర్రిబాగులతనం, బేలతనం. 5) commonness, సాధారణత్వం. 6) plainness, అలంకృతం కామి. 7) clearness, స్పష్టత.

**sim'plifi-ca'tion,** **(సింప్లిఫికేషన్)** 1) *n.* the act of simplifying, విశదపరచుట. 2) the condition of being simplified, స్పష్టత. 3) a change to a simpler form or condition, స్పష్టతకు చేసినమార్పు.

**sim'plify,** ★ **(సింప్లిఫై)** 1) *vt.* make easy, సూక్ష్మంచేయు. 2) simplify, చిక్కు లేక మెలితీసివేయు. 3) make clear, విశదంచేయు, తేటపరచు.

**sim'ply,** ★★★ **(సింప్లి)** 1) *adv.*frankly, నిష్కపటంగా. 2) solely, కేవలం, మాత్రం.

**sim'ulate,** **(సిమ్యులేట్)** 1) *vt.* imitate, నటించు. 2) to put on a false appearance of; pretend; feign, టెక్కుచేయు. 3) to act like, వేరొకనివలె నటనచేయు. 4) look like, (వేరొకని)వలె కనిపించు. 5) imitate, అనుకరించు. 6) to imitate or represent (a physical or social system or its activity); make a simulation of, ప్రాతినిధ్యం వహించు. 7) – *a.* feigned, కపటపు. 8) pretended, నిజంకాని.

**sim'u-lation,** ★ **(సిమ్యులేషన్)** 1) *n.* the act or practice of simulating, లేనిది ఉన్నట్లు నటించుట. 2) pretense, నటన. 2) feigning, కపటం చూపుట. 3) imitation, అనుకరణ. 4) the representation or imitation of a physical or social system or its activity by a computer for the purpose of predicting the behavior of that system under certain conditions, సామాజిక విధానానికి ప్రాతినిధ్యం వహిస్తూ అనుకరించుట. 5) one such representation or model, అటువంటి ఒక నమూనా లేక ప్రాతినిధ్యం.

**si'multa-neity,** **(సిమల్టేనియటి)** 1) *n.* the quality or fact of being simultaneous, ఏకకాలీనత. 2) occurrence at the same time, ఏకకాలమందు సంభవించుట.

**si'multa'neous,** **(సిమల్టేనియస్)** *a.* done, existing, operating, or happening at the same time, సమకాలికమైన, ఏక కాలమందైన.

**simulta'neously,** ★ **(సిమల్టేనియస్‌లి)** 1) –*adv.* at the same time, ఏకకాలమందు. 2) at once; toge ther, ఒక్కమారు.

**sin,** ★★ **(సిన్)** 1) *n.* wrong, a breaking of the law of God on purpose; పాపము, the state or condition resulting from this, పాతకం, తప్పు, నేరం. 2) wrongdoing of any kind, అపరాధం.

3) immoral act, అనైతిక చర్య. 4) a violation of any rule or standard, as of taste or propriety, ఏ విషయమునకైనను ప్రమాణమును అధిగమించుట. 5) – *vi.* do wrong, పాపంచేయు, అపరాధంచేయు. 6) to break the law of God, పాపంచేయు. 7) be a sinner, పాపియగు. 8) to offend (against some principle, standard, person, or group), మూలసూత్రం, ప్రమాణం, వ్యక్తి లేక సమాజమునకు విరుద్ధంగా ప్రవర్తించు. 9) do wrong or be wrong, తప్పుచేయు లేక తప్పు చేసినవాడగు.

**since,** ★★★ **(సిన్స్)** 1) *adv.* ago, ముందు, క్రిందట. 2) –*prep.* from, అప్పటినుండి, ఉండి (నుండి), మొదలుకొని. 3) from a past time till now, ఎప్పటినుంచో మొదలై ఇప్పటి వరకు. 4) at any time between (some past time or event and the present), ఏ కాలముననైనా కొంతకాలం క్రిందటి నుంచి ఇప్పటి వరకు. 5) *conj.* from the time that, అప్పటి నుండి (నుండి). 6) because, కనుక. 7) after the time that, ఆ కాలము తరువాత. 8) from the time when, ఎప్పటినుంచో. 8) after, తరువాత. 9) because; seeing that; in as much as, ఎందుకనగా, అందుచేత, అందువలన.

**sin-cere',** ★ **(సిన్సియ(ర్))** 1) *a.* real, true, genuine, free from pretense or deceit; honest, నిష్కపటమైన, నిజమైన. 2) free from adulterants; pure; unadulterated, కల్తీలేని, స్వచ్ఛమైన, కల్తీల నుంచి విముక్తిగల. 3) free from hurt; uninjured, దెబ్బలులేని, గాయపడని.

**sin-cere'ly,** ★ **(సిన్సియర్లి)** *adv.* heartily, free from pretense or deceit; genuine; real; honest, నిష్కపటంగా, నిజంగా, మనఃపూర్వకంగ.

**sin-cere'ness, sincer'ity, (సిన్సియర్‌నెస్, సిన్సియారిటి)** 1) *n.* truthfulness, నిష్కాపట్యం. 2) cordiality, అకృతిమం, హృదయపూర్వకంగా.

**sine, (సైన్)** 1) *n.* the length of the side opposite an acute angle in a right triangle divided by the length of the hypotenuse.The sine cosant, and tangent are the three fundamental trigonometric functions, కేంద్రభుజ్యా, ఒక లంబకోణ త్రిభుజంలో ఒక కోణం యొక్క ఎదుటి భుజపు పొడవునకు, కర్ణం పొడవునకు గల నిష్పత్తి. 2) a perpendicular drawn from one extremity of an arc of a circle to the diameter which intersects its other extremity, ఒక వృత్తచాపం యొక్క చివర నుంచి రెండవవైపును ఖండించు వ్యాసం మీదకు గీసిన లంబరేఖ.

**sine-qua-non, (L.), (సైనిక్వానన్)** 1) *n.* something essential, అత్యావశ్యకమైనది. 2) indispensable condition, (ఆవశ్యక) నిరాకరించలేని పరిస్థితి.

**si'necure, (సైనిక్యూ(ర్))** 1) *a.* & *n.* an extremely easy job; position requiring little or no work and usually paying well, పనిలేకుండ జీతం దొరకెడు, లేక అట్టి ఉద్యోగం. 2) an ecclesiastical benefice without parish duties, (ధార్మిక) మత బాధ్యతలు లేకుండా మత సంబంధ ప్రయోజనం పొందేవాడు.

**sin'ew, (సిన్యూ)** 1) *n.* tendon, స్నాయువు. 2) strength; a tough, strong band or cord that joins muscle to bone; tendon, బలం, శక్తి, కండరమును ఎముకకు కలిపి ఉంచు అవయవము. 3) strength; energy; force, శక్తి, బలం. 4) a means of strength; source of power, బలమునకు ఆధారం, అధికార మూలం. 5) a nerve, నరం.

**sin'ewy, (సిన్యూయి)** 1) *a.* strong; having strong or well-developed sinews; powerful, నరములు గల, కండపుష్టి గల, దృఢగాత్రుడైన, బలం గల. 2) vigorous; forcible, మంచి ఉత్తేజితశక్తిగల,బలంగల. 3) like sinews; tough; stringy, స్నాయువుల వంటి దృఢమైన,గట్టి. 4) furnished with or full of sinews, పూర్తి స్నాయువులు కలిగిన.

**sin'ful, (సిన్‌ఫుల్)** *a.* unrighteous; full of sin or sins; wicked; wrong; immoral; evil, పాపమైన, పాపిష్ఠయైన.

**sing,** ★★★ **(సింగ్)** 1) *vi.*& *vt.* melodiously, పాడు, గానంచేయు. 2) praise in songs, కొనియాడు, కీర్తనలతో స్తుతించు.

**singe, (సింజ్)** 1) *vt.* burn slightly; to burn a little, కొంచెం కాల్చు, కమలజేయు. 2) to burn the ends or edges of, అంచులు కాల్చు. 3) to remove by slight burning, కొద్దిగా కాల్చి తొలగించు. 4) to injure slightly; harm, కొద్దిగా గాయపరచు,అపకారం చేయు.

**sin'ger,** ★★ **(సింగ(ర్))** 1) *n.* a person who sings, గాయకుడు, పాటపాడువాడు. 2) a bird that sings, పాడే పక్షి. 3) songbird, పాట పక్షి.

**sing'ing, (సింగింగ్)** 1) *n.* the sound made by one that sings, పాడుట, పాట. 2) a ringing in the ears, పాట పక్షి.

**sin'gle,** ★★★ **(సింగల్)** 1) *a.* one and no more; only one, ఒక, ఒకటే, ఒంటరి. 2) unmarried, పెండ్లికాని. 3) of or for only one; individual, పక్షపాతంలేని, నిష్కపటమైన. 4) without others; alone, ఒకని యొక్క లేక ఒకని కొరకే. ఇతరులు లేని, ఒకడే. 5) not married, పెండ్లికాని. 6) of or in the unmarried state, అవివాహిత స్థితిలో. 7) having only one on each side; between two persons, ఇద్దరి మధ్య, ఒక్కొక్కరే, ఒక్కొక్క పక్షముగల. 8) having only one set of petals, ఒక సమితి దళములే గల. 9) consisting of one part, element, or member; not double; not multiple, ఒక భాగం, మూలకం, సభ్యుడు మాత్రమేగల, రెండుకాని,

అనేకము కాని 10) sincere; honest; genuine, నిష్కపటమైన, మనఃపూర్వకమైన, నిజమైన. s. combat = ద్వంద్వ యుద్ధం. 11) –*vt.* select; to pick from among others, అనేకంనుండి ఒకటి వేర్పరచు, ప్రత్యేకపరచు. 12) – *n.* a single thing or person; individual, ఏకైక వ్యక్తి, వ్యక్తిగత. 13) an unmarried person, అవివాహితుడు. 14) a single performer; soloist, ఒంటరి కళాకారుడు. 15) a hit in cricket for which one run is scored, క్రికెట్ ఆటలో ఒక రన్ మాత్రమే వచ్చిన దెబ్బ. 16) a game for two people only, ఇద్దరికి మాత్రమే ఆడే అవకాశం. 17) a form of change in bell ringing, గంటకొట్టుటలో ఒక విధానం.

**single-hand'ed,** (సింగిల్ హ్యాండిడ్) 1) *a.* alone, ఒక్కడేయైన. 2) without help from others, ఇతరుల సహాయంలేని. 3) working alone, ఒకడే పనిచేయు చున్న. 4) unassisted, సహాయంలేని. 5) unaided, సహకారంలేని. 6) using, requiring, or managed by only one hand or only one person, ఒకే ఒక వ్యక్తిచేత అవసరమైన, ఉపయోగించిన లేక నిర్వహించ బడిన.

**sin-gle-heart'ed,** (సింగిల్ హార్టిడ్) 1) *a.* free from deceit; sincere, కపటంలేని. 2) straightforward, సూటియైన ప్రవర్తన గల, చిత్తశుద్ధి గల. 3) having only one purpose, ఒకే కారణం గల.

**sin'gly,** (సింగ్లీ) 1) *adv.* by one's self, ఒంటరిగా. 2) one by one, ఒక్కొక్కడే (రే). 3) separately, విడివిడిగా.

**sing'-song,** (సింగ్ సాంగ్) 1) *n.* a monotonous, up-and-down rhythm, అతిదీర్ఘములతో లేక కూని రాగముతో మాటలాడుట లేక చదువుట. 2) a monotonous tone or sound in speaking, మాట్లాడుటలో ఏకరీతి కంఠస్వరం లేక ధ్వని రీతిగల. 3) a monotonous or jingling verse, ఏకరీతి లేక గల్లుగల్లుమనే శబ్దంగల పద్యం. 4) an informal gathering for singing; gathering for community singing, సంప్రదాయేతర గానసభ, సమిష్ఠి లేక బృందగాన సమావేశం. 5)–*a.* in drawling tone, దీర్ఘములు తీసెడు, కూని రాగమైన. 6) monotonous in tone or rhythm, ఏకరీతి గల కంఠస్వరం,లయ.

**sing'spiel,** (సింగ్‌స్పీల్) 1) *n.*a semi dramatic work or performance presenting a story in song, with instrumental accompaniment to the vocal parts, వాయిద్య సంగీత సహిత నాటకం. 2) (literally) a song play, గేయ నాటకం, పద్యనాటకం.

**sin-gular,★** (సింగ్యుల(ర్)) 1) *a.* unique, uncommon, ఒకటిని తెలిపెడు, వింతైన, అట్టిది మఱియొకటి లేని,ఏకైక, అసాధారణ. 2) extraordinary, అసాధార ణమైన. 3) unusual, మామూలు కాని. 4) strange; queer; odd; peculiar, క్రొత్త, వింతైన, విలక్షణమైన, విచిత్రమైన. 5) being the only one of the kind, అట్టిది ఒకటే గల. 6) signifying or implying only one person or thing, ఒకే వ్యక్తి లేక వస్తువును సూచించు. 7) one in number. boy is singular; boys is plural, సంఖ్యలలో ఒకటి, ఏకవచన రూపమైన. 8) separate; individual; private, విడియైన, వ్యక్తిగతమైన, వైయక్తికమైన. 9) the singular number, ఏకవచనం, ఏకవచనంలోగల పదం. 10) ox is the singular of oxen, ఏక వచనం, ఏకవచనంలోగల పదం. s. number = ఏకవచనం.

**sin'gu-lar'ity,** (సింగ్యులారిటి) 1) *n.* uncommonness, అసాధారణత్వం. 2) the condition or quality of being singular, ఏకత్వం. 3) peculiarity, విచిత్రం. 4) oddness; strangeness; unusualness, వింత. 5) something singular, ఒకే ఒకటి గలది. 6) peculiarity, విచిత్రమైన. 7) oddity, విలక్షణత. 8) individual character or property; individuality, వ్యక్తిగత శీలము లేక ఆస్తి. 9) distinctiveness, ప్రత్యేకత. 10) (Astronomy) a hypothetical point in space at which an object becomes compressed to infinite density and infinitesimal volume, అంతరిక్షంలో ఒక వస్తువు అనంత సాంద్రతకు అనంతమైన ఘనపరిమాణం కలదిగా ఆ వస్తువు అయ్యేడి ఊహాబిందు స్థానం.

**singularly,** (సింగ్యులర్లీ) *adv.* strangely, విచిత్రంగా.

**sin-ister,**(సినిస్ట(ర్)) 1) *a.* left, ఎడమ. 2) inauspecious, అమంగళమైన. 3) unlucky,అశుభమైన. 4) wrong, dishonest; showing ill will; threatening, వక్రమైన, చెడ్డ, దుష్ట. 5) bad, చెడు. 6) evil, దుష్ట. 7) dishonest, నిజాయితీలేని. 8) bringing evil; disastrous; unfortunate, చెడును తెచ్చు. 9) on the left, ఎడమవైపు. 10) left, ఎడమ.

**sink,** ★★ (సిన్క్) 1) *vi.*fall or descend by the force of gravity, subside, మునుగు, అణుగు, దిగు, ఇంకు. 2) decay, క్షీణించు, కృశించు, బలముడుగు, తగ్గు. 3) –*vt.* decay, ముంచు, క్రుంగజేయు, అణచివేయు, తగ్గించు. 4) s. a well = బావి లేక నుయ్యి త్రవ్వు. 5) –*n.* cesspool, మురికినీళ్ళ కాలువ.

**sin'less,** (సిన్‌లెస్) *a.* without sin, పాపరహితుడైన, పాపములేనివాడు, నిర్దోషియైన.

**sin'ner,** (సిన(ర్)) 1) *n.* offender, a person who sins; person who disobeys divine law; తప్పు చేసిన వాడు. 2) a person who does wrong, fails in any duty, or violates some rule or custom, అన్నింటిలోనూ విఫలుడై కొన్ని నియమాలను విధానాలను మరిచిపోయినవాడు, అతిక్రమించినవాడు.

**sin'uate,** (సిన్యుయేట్) 1) *a.* curved; bent in and out; winding; sinuous, వంగిన. 2) –*vt.* to bend in and out, ఇటునటువంచు.

**sin'u-os'ity,** (సిన్యువోసిటి) *n.* sinuous form or character; winding; a curve; bend; turn, వంకరటింకర, పాముపంపులు.

**sin'uous, (సిన్యుఅస్)** 1) *a.* winding, crooked, వంకరటింకర గల, పామువంపు గల. 2) having many curves or turns; winding; పరోక్షంగా, indirect; డొంక తిరుగుడుగా, devious; వక్రమార్గంగా, roundabout.

**sinus, (సైనస్)** 1) *n.* a bending, వంపు. 2) a fold, ముడుత. 3) an opening, కంత. 4) a bay of the sea, సముద్రపు అఖాతం. 5) a cavity in a bone, ఎముకలో గల రంధ్రం. 6) a long, narrow abscess with a small opening, పొడవైన, వెడల్పు తక్కువయిన కొద్దిపాటి రంధ్రం గల. 7) a reservoir or channel for venous blood, సిరల నుంచి వచ్చే రక్తపు కాలువ లేక రక్తాశయం. 8) a curved hollow; cavity, వంపుతిరిగిన ఖాళీ రంధ్రం. 9) a curve or bend, especially a curve between two projecting lobes of a leaf, ఆకు యొక్క రెండు ముందుకు వచ్చిన భాగాలపై ఏర్పడు వంపులేక వక్రమైన గీత.

**sip, ★ (సిప్)** 1) *vt.* & *vi.* take in with the lips, పెదవులతో పీల్చు. 2) to drink little by little, కొంచెం కొంచెంగా త్రాగు. 3) – *n.* taking in with lips, పెదవులతో పీల్చుట.

**si'phon, (సైఫన్)** 1) *n.* a bent tube through which liquid can be drawn over the edge of one container into another at a lower level by air pressure, నీళ్లుపీల్చు వంపుగొట్టం. 2) a bottle for soda water with a tube through which the liquid is forced out by the pressure of the gas in the bottle, సోడానీరు బైటకు తెచ్చే సీసా. 3) a tube-shaped organ of a clam, oyster, or certain other shellfish for drawing in and expelling water, జల జంతువులు, కొన్ని రకాల చేపలు లోపలికి నీటిని తీసుకొనటానికి వీలుగా ఉండే గొట్టం ఆకారంలోని అవయవం.

**sir, ★ (స(ర్) (సార్))** 1) *n.* a title of respect or honor used to a man, అయ్య, పెద్దమనుష్యుడు, గౌరవబిరుదు 2) a title of respect formerly used before a man's name or a noun designating his profession, గౌరవంగా పిలవటానికి పాతకాలంలో పురుషుని పేరుకు లేదా హోదా తెలిపే నామానికి ముందు ఉపయోగించిన పదం. ఉదా. అయ్య, అయ్యగారు, పంతులుగారు మొ. 3) a lord or gentleman. In olden times, 'sir' was equivalent to sire, ప్రభువు లేక పెద్దమనిషి. 4) – *vt.* & *vi.* to address as sir, అయ్య అనే సంబోధన.

**sir-car, (సర్కా(ర్))** 1) *n.* the government, సర్కారు. 2) the state, దివాణం, జిల్లా, ప్రభుత్వం.

**sire, (సైయ(ర్))** 1) *n.* father, తండ్రి. 2) a male ancestor, పూర్వీకుడు. 3) forefather, వంశస్థుడు. 4) a male parent; father, తండ్రి. 5) a title of respect used formerly to a great noble and now to a king, పాతకాలంలో గొప్ప వంశీకునికి, ఇప్పుడు రాజుకు వాడబడే గౌరవపదం. 6) a lord; master, ప్రభువు, యజమాని.

**siren, ★ (సైరన్)** 1) *n.* any woman who lures, tempts, or entices, మోహిని, మరులుగొలుపు స్త్రీ. 2) a kind of whistle that makes a loud, piercing sound, కీచుమని ధ్వని కలిగించే ఈల. 3) (Greek and Roman Legend) any one of a group of nymphs who, by their sweet singing, lured sailors to destruction upon the rocks, గ్రీకు రోమన్ కల్పిత కథల ప్రకారం కమ్మగా పాడి ఓడలు సముద్ర శిలలకు తగిలి బ్రద్దలైమునిగిపోయేటట్లు చేసే యక్షకాంతలు. 4) any one of a genus of aquatic, eellike amphibians with small forelimbs, no hindlimbs, ఈల్ వంటి జలచర, ఉభయచరముల జాతులలో ఒకజాతి. 5) –*a.* enticing, మోహింపజేసెడు, మరులు కొలిపెడు. 6) of or like a siren; tempting; char- ming, కీచుధ్వనివంటి.

**sir-ius, (సైరియస్)** *n.* the brightest (fixed) star in the sky, in the constellation Canis Major; Dog Star, మృగవ్యాధుడు.

**sir'loin, (సాలోయిన్)** 1) *n.* the loin or upper part of loin of beef, గొడ్డుయొక్క కటిప్రదేశ మందలి మాంసము. 2) a cut of beef from the part of the loin in front of the rump and round, కటి ప్రదేశం నుండి కోసిన గొడ్డుమాంసపు ముక్క.

**sir-rah, (సిర)** *n.* fellow, used to address men and boys when speaking contemptuously, angrily, or impatiently, ఓరి.

**sir'up, (సిరప్)** 1) *n.* sherbet, sugar boiled in water or fruit juice, పానకం. 2) a solution of sugar in a medicated liquid, ఔషధ భరిత ద్రవములతో కూడిన పంచదార ద్రావణం. 3) a sweet, thick liquid obtained especially in the manufacture of sugar, glucose, cornstarch, and sorghum, such as molasses, corn syrup, and maple syrup, పంచదార మొదలైనవాని తయారీలో లభ్యమగు తియ్యని, చక్కని ద్రవం. 4) excessive sweet ness or sentimentality, అతిఅయిన తియ్యదనం లేక మానసిక భావన.

**sir'upy, (సిరపి)** *a.* like syrup in consistency or sweetness, షర్బతువంటి.

**sis'ter, ★★★ (సిస్ట(ర్))** 1) a daughter of the same parents or parent*n.* సహోదరి, తోబుట్టువు. 2) అక్క 3) . (younger) చెల్లెలు. A girl is a sister to the other children of her parents or parent, చెల్లెలు. 4) a half sister or stepsister, సవతి సోదరి. 5) a close friend or companion, గాఢ లేక స్నేహితురాలు లేక సహచరి. 6) a person or thing resembling or closely connected with another, బాగా ఎక్కువ పోలికలున్న ఇద్దరు వ్యక్తులు లేక రెండు విషయములు. 7) a member of a religious sisterhood or order of women, మతసంబంధ సహోదరీత్వము లేక ఒకే మత సంబంధ విధానంగల సభ్యురాలు. 8) a head nurse, ముఖ్యనర్సు. 9) a nurse, నర్సు.

**sis'terhood,** **(సిస్టర్(ర్) హుడ్)** 1) *n.* the bond between sisters; feeling of sister for sister, సహోదరీత్వము, స్త్రీ సమాజం. 2) an association of women with some common aim or characteristic, సాధారణ లక్ష్యం లేక విధానపరమైన భావ సారూప్యంగల స్త్రీల కలయిక. 3) the members of such an association, అట్టి సమాజపు సభ్యులు. 4) persons joined as sisters, సహోదరీ భావంతో చేరిన వ్యక్తులు.

**sis'ter-in-law',** **(సిస్టర్(ర్)ఇన్‌లా)** 1) *n.* the sister of one's husband or wife, వదినె, మరదలు, ఒక వ్యక్తియొక్క భార్య లేక భర్త యొక్క సోదరి. 2) the wife of one's brother, సోదరుని భార్య. 3) the wife of one's brother-in-law, ఒక వ్యక్తియొక్క బావమరిది భార్య.

**sis-terly,** **(సిస్టర్లీ)** 1) *a.* like a sister affectionate; of or suitable for a sister, సహోదరివంటి ప్రేమగల. 2) like a sister's; kindly, సోదరి వలె ప్రేమగల, దయగల. 3) of or having to do with a (religious) sisterhood, (క్రైస్తవమత, సోదరీత్వమునకు సంబంధించిన.

**sit,** ★★★ **(సిట్)** 1) *vi.* to take a seat, కూర్చుండు. 2) perch, ఎత్తైన స్థలములో కూర్చొను. 3) rest, విశ్రమించు 4) to rest on the lower part of the body, with the weight off the feet, కాళ్ళమీద బరువు పడకుండా శరీరపు క్రింది భాగముతో కూర్చొను. కాళ్ళ మీద బరువు మోపి ఉండు. 5) to do this in a certain way, ఒక పద్ధతిలో శరీరపు బరువును కాళ్లపై మోపు. 6) to be placed; be; have place or position, ఉంచు, ఉండు. 7) to have a seat in an assembly; be a member of a council, సమావేశములో స్థలముపొందు, ఒక సభ యొక్క సభ్యునిగా అగు. 8) to hold a session, ఒక సమావేశమును నిర్వహించు. 9) to place oneself in a position for having one's picture made; pose, చిత్రపటము కొరకు ఒక ప్రత్యేకతీరులో కూర్చొను, తగిన విధానపు తీరు (పోజు)ను ప్రదర్శించు. 10) to be in a state of rest; remain inactive, విశ్రాంత స్థితిలో ఉండు, ఎట్టి పనిలేకుండా ఉండిపోవు. 11) to press or weigh, నొక్కు, బరువుగా ఉండు. 12) to perch; roost, పక్షివలె కూర్చొను. 13) to cover eggs so that they will hatch; brood, గ్రుడ్లపై కూర్చొని పొదుగు. 14) –*vt.* to cause to sit; seat, కూర్చొనచేయు, కూర్చొను. 15) to seat (oneself), కూర్చొను. 16) to sit on, ఒకదానిపై కూర్చొను. 17) to take (an examination), (పరీక్షలో) కూర్చొను. 18) –*n.* the way in which an article of clothing fits, ఉడుపు (వస్త్రం) పట్టి సరిపోవుట. 19) the act of stopping at a place for a short while; sojourn; stay, ఒక ప్రదేశంలో కొద్దిసేపు ఆగుట, కొంతసేపు నిలిచిపోవుట.

**site,** ★★ **(సైట్)** 1) *n.* a place chosen for some specific use, ఏదేని ఒక పని కొఱకు ఎంచుకొనిన స్థలము, తావు. 2) the position or place (of a building, town, or the like), ఇల్లు మొ. ఉండుచోటు, భవనము, పట్టణం వంటివి ఉన్న స్థలం. 3) the ground or area upon which something has been, is being, may be, or will be built, done, or made to happen, ఏదో ఒకటి నిర్మాణంచేయబడిన, చేయబడుచున్న, చేయబడు లేక సంఘటన జరుగునో ఆ స్థలం. 4) a location for particular information on a computer network, ఒక నియమిత సమాచారం స్థానం కంప్యూటర్ నెట్‌వర్క్ నందు గలది. 5) –*vt.* to place in a site; locate; situate, ఒక స్థలంలో జరుగు, ఉండు, నిర్ధారించు.

**sit'ting,** **(సిటింగ్)** 1) *a.* that sits; seated, కూర్చుండియున్న. 2) that sets; setting, నిశ్చయింపబడు, పరిస్థితి. 3) that has a seat, as in a legislative body or on a committee, ఒక శాసనసభలోనో లేక సంఘంలోనో స్థానం కలిగి ఉండు. 4) of or having to do with sitting, కూర్చుండుటకు సంబంధించిన. 5) used for sitting; in which one sits or may sit, కూర్చొనుటకు ఉపయోగించు. 6) –*n.* a meeting or session of a court, legislature, commission, or anything like it, ఒక న్యాయస్థానం, శాసన సభ, లేక అటువంటివి జరుపు సమావేశము. 7) the period of time occupied by this, సమావేశం, ఒక న్యాయస్థాన సభాకాలం. 8) a period of posing, చక్కని రూపం ప్రదర్శించు కాలం. 9) the act of one that sits, చక్కని ప్రదర్శనకు కూర్చొనుట. 10) the act of a bird, especially a hen, in sitting; brooding, గ్రుడ్లను పొదుగుటకు పక్షి వాటిపై కూర్చుండుట. 11) the number of eggs on which a bird sits; clutch, పక్షి కూర్చొనిన గుడ్ల యొక్క సంఖ్య. 12) a seat for one person in a church or other place of worship, చర్చిలో లేక గుడిలో (ఆరాధనస్థలంలో) ఒకరు కూర్చుండు స్థలం లేక ఆసనం.

**sitol'ogy,** **(సిటాలజి)** *n.* the science of food or diet; dietetics, భోజనాదులసంబంధమైన శాస్త్రం.

**sitophob'ia,** **(సిటోఫోబియా)** 1) *n.* morbid aversion to food, అన్నద్వేషం. 2) an abnormal dislike for food, ఆహారమనిన కలుగు పరమ అయిష్టత.

**sit'uate, sit'u-a'ted,** **(సిచ్యుయేట్,సిచ్యుయేటిడ్)** *a.* to place or locate, ఉన్న, స్థావరమైన, స్థానమైన.

**sit'u-a'tion,** ★★★ **(సిచ్యుయేషన్)** 1) *n.* position, స్థలం, చోటు. 2) a combination of circumstances; case; condition, స్థితి, అవస్థ. 3) office, ఉద్యోగము, పని. 4) position with regard to circumstances, పరిస్థితులననుసరించి స్థాయి. 5) a place to work; job or position, పనిచేయు స్థలం, ఉద్యోగం, స్థితి. 6) a site; location; place, స్థలం, స్థానం. 7) a state of affairs, series of events, or circumstance, in a play, novel, or other literary or dramatic work, నాటకము, నవల లేక ఇతర సాహిత్య రూపంనందు సంఘటనల క్రమం, పరిస్థితి లేక వ్యవహార విధానం.

**situation comedy,** (సిచ్యుయేషన్ కామడి) *n.* comedy which depends for its humor upon contrived situations built around a character or group of characters, as in a radio or television series, సందర్భోచిత హాస్యం.

**situation ethics,** (సిచ్యుయేషన్ ఎథిక్స్) *n.* a theory of ethics that rejects moral absolutes and maintains that ethical decisions must arise spontaneously from the demands of specific situations and contexts, సందర్భోచిత నీతివర్తన.

**situationism,** (సిచ్యుయేషనిజమ్) *n.* a psychological theory which emphasizes the influence of a person's present situation in determining his behavior, పరిస్థితి వాదం.

**situationist,** (సిచ్యుయేషనిస్ట్) *n.* a person who favors or advocates situationism, పరిస్థితి వాదానుకూలుడు.

**situation room,** (సిచ్యుయేషన్ రూమ్) *n.* a room, usually at a military headquarters, where reports are given on the current status of any action or operation, సైనిక ప్రధాన కేంద్రం వద్ద ఎప్పటికప్పుడు సమాచారమును తెలియజేయు భవనం లేక నిలయం.

**six,** (సిక్స్) 1) *a.* & *n.* figure six, ఆరు. 2) six persons, ఆరుగురు. 3) one more than five, అయిదు కంటె ఒకటి ఎక్కువ సంఖ్య. 4) a set of six persons or things, ఆరుగురు వ్యక్తుల లేక వస్తువుల సమితి. 5) the number six, ఆరు సంఖ్య. 6) a playing card or dice with six spots, ఆరు సంఖ్యగల పేకముక్క లేక ఆరు చుక్కలుగల పాచిక. 7) anything identified as being or having six units, especially a six-cylinder automobile, ఆరు భాగములు గల ఏదైనా. ఉదాహరణకు ఆరు సిలిండర్లు గల ఆటోమొబైల్ వాహనం.

**six'fold,** (సిక్స్‌ఫోల్డ్) 1) *a.* six times as much or as many, ఆరింతలైన. 2) sextuple, ఆరింతలు. 3) having six parts, ఆరు భాగములు గల.

**six'teen',** (సిక్స్టీన్) 1) *a.* & *n.* the number sixteen, పదహారు, పదునారు. the sixteenth, పదునారవ. 2) 1/16 part, పదునారవ భాగం. 3) the sixteenth article, పదునారవది, పదహారవ వస్తువు.

**sixth,** (సిక్స్త్) 1) *a.* next after the fifth, ఆరవ. 2) last in a series of 6, ఆరు సముదాయంగా గల వానిలో చివరిది. 3) being one of 6 equal parts, ఆరు సమభాగాలలో ఒకటి. 3) –*n.* the next after the fifth; last in a series of 6, ఆరవభాగం, ఆరవది. 7) one of 6 equal parts; ఆరు సమాన భాగాలలో ఒకటి. the sixth note or tone of a scale, ఒక రాగం యొక్క ఆరవ శ్రుతి.

**sixty,** (సిక్స్టి) 1) *a.* six times ten; 60, ఆరువదవ, షష్టి. 2) –*n.* sixty people, ఆరువది మంది.

**siz'able,** (సైజబల్) 1) *a.* fairly large, యుక్తపరిమాణముగల. 2) of suitable or convenient size, తగిన లేక సరిపోవు పరిమాణం.

**size,** ★★★ (సైజ్) 1) *n.* extent, కొలత, పరిమాణం. 2) the amount of surface or space a thing takes up, ఒక వస్తువు తీసుకొను స్థలం, వైశాల్యం. 3) extent; amount; magnitude, పరిమాణం, ధనం, పరిమితి. 4) one of a series of measures, కొలతల శ్రేణులలో ఒకటి. 5) the actual condition; true description, యథార్థస్థితి, నిజవర్ణన. 6) a ration, allowance, or standard of food or drink, దినబత్తెం, బత్తెం, ప్రామాణిక భోజన పానీయములు. 7) –*vt.* to arrange or classify according to size or in sizes, కొలత సరి పుచ్చు, పరిమాణమును బట్టి ఏర్పాటుచేయు లేక వర్గీకరించు. 8) to make of a certain size, కొంత పరిమాణమునకు తయారుచేయు.

**sjam'bok,** (షాంబక్) 1) *n.* a strong, heavy whip made from thick, tough hide, such as that of the rhinoceros or hippopotamus, used in South Africa for driving cattle. – *v.t.* నీటి ఏనుగు లేక ఖడ్గమృగం తోలుతో చేసిన కొరడా, అట్టి కొరడాతో పశువుల మందను నడపు, to strike or drive with a sjambok, అట్టి కొరడాతో కొట్టు లేక బండిని నడుపు.

**skat,** (స్కాట్) 1) *n.* a card game for three players, ముగ్గురు ఆడే పేకాట. 2) cards won in tricks are counted for points, ఇందులో లభించే పట్లు పాయింట్లుగా లెక్కించ బడతాయి. 3) the widow dealt in this game, ఈ ఆటలో ఓడినవారిని 'విధవ'గా పరిగణిస్తారు.

**skate,** ★ (స్కేట్) 1) *n.* a frame with a blade fixed to a shoe so that a person can glide over ice; ice skate, పేరిన మంచుపైన పోవుటకు చెప్పుక్రింద కట్టుకొనెడు ఇనుప సాధనం. 2) a similar frame or shoe with small wheels for use on any smooth, hard surface; roller skate, చక్రాల పాదరక్ష, గట్టి, నున్నని నేలపై పోవటానికి ఉపయోగించే చక్రాలు గల పొదవు తొడుగులు. 3) any one of several broad, flat fishes, usually having a pointed snout. A skate is a kind of ray fish, సూటియైన మూతి ఉండే టేకి చేప. 4) a term of contempt for an old, worn-out horse, ముసలి, పాతబడిన గుర్రాన్ని పిలిచేపేరు. 5) a fellow, ఒక వ్యక్తి. 6) – *vi.* to glide or move along on skates, ఒక ప్రదేశంపై జారు లేక చలించు. 7) to slide or glide along, స్కేట్లు మీద జారినట్లు పోవు. 8) –*vt.* to glide or move over (a surface) on skates, ఒక ప్రదేశంపై జారు లేక చలించు. 9) to take part in (a contest or the like) by ska- ting, స్కేట్సు ద్వారా పందెంలో పాల్గొను.

**skatebarrow,** (స్కేట్‌బారో) *n.* the egg case of a skate, ray, or other elasmobranch fish, often called a mermaid's purse, టేకి చేపయొక్క గుడ్డుపై పెంకు.

**skateboard,** (స్కేట్‌బోర్డ్) *n.* a narrow board resembling a surfboard, with roller-skate wheels attached to each end, used for gliding or moving on any hard surface, గట్టి తలముపై జారుటకు వాడు మంచుపై జారే బోర్డు వంటి వెడల్పు తక్కువ బోర్డు.

**skateboarding,** (స్కేట్‌బోడింగ్) *n.* the act or sport of riding a skateboard, ఒక జారుడుబోర్డు సహాయంతో జారుడు క్రీడలో పాల్గొను.

**skater,** (స్కేటర్) 1) *n.* a person who skates, జారుటలో బోర్డు సహాయమున పాల్గొను వ్యక్తి. 2) any one of various long-legged insects that glide over water, పొడవైన కాళ్లు ఉండి, నీటిపై జారి ప్రయాణించే ఒకరకపు కీటకం.

**skating rink,** (స్కేటింగ్ రింక్) 1) a smooth sheet of ice for skating, మంచుపై జారే క్రియలో పాల్గొనటానికి ఉన్న సన్నని మంచుపొర. 2) a smooth floor for roller skating, చక్రాల బోర్డుపై తిరగటానికి వీలైన నున్నని ఉపరితలం.

**skee'ter,** (స్కీట(ర్)) 1) *n.* a mosquito, దోమ. 2) a small sailboat for riding on ice, మంచుపై జారటానికి వాడే చిన్న పడవ. 3) iceboat, మంచుపడవ.

**skeetshoot,** (స్కీట్‌షూట్) 1) *vi.* to shoot at clay pigeons in the sport of skeet, బంకమట్టితో చేసిన పావురాలను తుపాకీతో పేల్చే స్కీటు అనే ఆట. 2) engage in skeet, స్కీటు ఆటలో నిమగ్నమగు.

**skeezicks or skeesicks,** (స్కీజిక్స్) 1) *n.* a worthless fellow; chap, ఉపయోగం మాలినవాడు. 2) a mischievous child (usually applied playfully), అల్లరిబాలుడు (సాధారణంగా సరదాకు అంటారు.

**skeg,** (స్కెగ్) 1) *n.* the part of a ship's keel nearest the stern, ఓడ యొక్క అడుగు భాగం నుంచి చివరి వరకు. 2) a projection of the afterpart of a ship's keel for the support of a rudder, చుక్కానికి బలంగా ఉండటానికి అడుగు భాగంలో పైకి వచ్చిన ఓడభాగం.

**skegger,** (స్కెగ(ర్)) 1) *n.* a salmon of the first year, ఒక సంవత్సరం వయస్సున్న ఒక రకపు (సాల్మన్) చేప. 2) a smolt, సముద్ర జలాలలోనికి చేరకముందలి సాల్మన్‌చేప.

**skeigh,** (స్కెయి) *adj.* (of persons) not easily approached or mastered; disdainful or proud, తేలికగా దరిచేరరాని, స్పందించని, గర్వమైన స్వభావంగల (వ్యక్తి).

**skein,** (స్కెయిన్) 1) *n.* a small, coiled bundle of yarn or thread, నూలుకండ, బుడుత. 2) a confused tangle, చిక్కుగా కలిసిపోయిన వస్తువులు. 3) a small cluster or arrangement like a skein, నూలు కండెలుగా ఏర్పడిన వస్తువుల సముదాయము లేక ఏర్పాటు. 4) a flight or group of wild geese or ducks, అడవిబాతుల గుంపులయాత్ర. 5) an unbroken string or series, మధ్యలో తెగకుండా ఉన్న తీగ లేక వరుస.

**skel'eton,** ★ (స్కెలిటన్) 1) *n.* the rigid frame work of interconnected bones and cartilage that protects and supports the internal organs and provides attachment for muscles in humans and other vertebrate animals, అస్థిపంజరం. 2) the bones of a body, fitted together in their natural places, జంతువుల శరీరం యొక్క ఎముకల గూడు, డొక్క.



human skeleton

skeleton

3) the hard supporting or covering part of an invertebrate animal, such as the shell of a mollusk or crustacean, వెన్నెముక లేని జంతువుల గట్టి ఆధారమైన పెంకువంటి భాగం. 4) a very thin person or animal, చాలా సన్నగా ఉండే వ్యక్తి లేక జంతువు. 5) the basic features or elements; outline, ఒక ఏర్పాటు యొక్క మూల లక్షణాలు, ఆధార విషయాలు. 6) – *a.* of, like, or consisting of a skeleton, అస్థి పంజరానికి చెందిన. 7) greatly reduced in numbers, సంఖ్యామొత్తంలో బాగా తగ్గిపోయిన. 8) fractional, విభాజితమైన.

**sketch,** ★ (స్కెచ్) 1) *n.* a rough, quickly done drawing, painting, clay model, or design, చూచాయగా వ్రాసిన పటం, లేక వర్ణన. 2) outline, రమారమియైన ఆకారం. 3) an outline; plan, రేఖాకార లేక స్థూలాకార ప్రణాళికా రూపం. 4) a short description, story, or account, కొద్దిపాటి వర్ణన, కథ లేక వృత్తాంతం. 5) a short play or performance, usually of light or comic nature, హాస్య లఘునాటిక లేక ప్రదర్శన. 6) –*vt.* to make a sketch of, చూచాయగా పటంవ్రాయు. 7) describe briefly; draw roughly, సంక్షేపంగా వర్ణించు. 8) to describe briefly, generally, or in outline, సంక్షిప్తంగా, సాధారణంగా, రేఖామాత్రంగా వర్ణించు.

**sketch-y,** (స్కెచీ) 1) *a.* having or giving only outlines or main features, చూచాయగానున్న. 2) like a sketch, ఇంచుమించైన. 3) incomplete, అసంపూర్తి. 4) done very roughly, చిత్తుగా తయారు చేసిన. 5) slight, కొద్దపాటి. 6) imperfect, పూర్ణంగా లేని.

**skew',** (స్క్యూ) 1) *adv.* twisted to one side, వంకగా. 2) slanting, వాలుగా. 3) (Geometry) not included in the same plane, అదే సమతలంలోలేని. 4) having a part that deviates from a straight line, right angle, or the like, సరళరేఖ, లంబకోణం మొదలైనవాని నుంచి విక్షేపం చెందుచున్న భాగంగల. 5) not symmetrical, సౌష్ఠవంగాలేని.

**ski'ascopy,** (స్కియాస్కోపి) 1) *n.* the shadow test for measuring the refraction of an eye, నీడను బట్టి వక్రీభవన కోణమును కొలిచి పరిశోధించుట. 2) a method of testing the refractive condition of the eye, కంటియొక్క వక్రీభవన పరిస్థితులను పరీక్షించెడి విధానం. 3) retinoscopy, నేత్రాంత పటల అధ్యయనం.

**ski bob,** (స్కీబాబ్) a vehicle for sliding downhill on snow, మంచుపై జారుదు చట్రం ,మంచు మీది నుంచి జారుటకు ఏర్పరచిన వాహనం.

**ski bobber,** (స్కీబాబ(ర్)) a person who rides a skibob, మంచుపై జారుదు చట్రం ఉపయోగించే వ్యక్తి.

**ski bobbing,** (స్కీబాబింగ్) the act or sport of riding a skibob, మంచు జారుదు చట్రంతో మంచు మీద జారే క్రీడ.

**ski boot,** (స్కీబూట్) a leather or plastic boot, specially made for protecting the feet, worn for skiing, మంచుమీద జారే క్రీడా సమయంలో ధరించే పాదరక్షలు.

**ski bum,** (స్కీబమ్) a skiing enthusiast, మంచుమీద జారే క్రీడ యెడల ఆసక్తిపరుడు.

**skice,** (స్కిసి) 1) *vi.* to run fast; move quickly, వేగంగా పరుగెత్తు, త్వరగా చలించు. 2) scurry, అతివేగంగా కదలు.

**skid,** (స్కిడ్) 1) *n.* a piece of wood or metal to prevent a wheel from turning, as when going down a hill, a piece of wood attached to an aeroplane's carriage, విమానము నేలకు దిగునప్పుడు చక్రము ప్రక్కకు తిరగకుండా క్రింది భాగమునకు అమర్చిన కర్రచీల. 2) a sideways slip or slide while moving, వాహనం పోవునప్పుడు ప్రక్కకు జారి ఒరుగు. 3) a timber, frame, or the like, on which something rests, or on which something heavy may slide, బరువైన వాహనాలు నిలపటానికి కొయ్య చట్రం వంటి వానిని ఉంచు పరికరం. 4) a runner on the bottom of an airplane to enable the airplane to slide along the ground when landing, విమానం క్రింద సురక్షితంగా దిగటానికి ఏర్పాటుచేసిన పరికరం. 5) a slightly raised wooden platform for carrying loads, బరువులను ఉంచటానికి వీలుగా కొద్దిగా పైకి ఉండే కొయ్య ఆధార ఫలకం. 6) – *vi.* to slip or slide sideways while moving, చలించేటప్పుడు ప్రక్కకు కొద్దిగా వంగు. 7) to slide along without turning, as a wheel does when held by a skid or brake, బ్రేకు వేసినప్పుడుగాని, ప్రక్కకు వంగినప్పుడు గాని ప్రక్కకు తిరగకుండా వాలు. 8) (of an aircraft) to slide or be carried sideways, as when not banked enough while turning, విమానానికి జారుదు కలిగినప్పుడు ప్రక్కకువాలు. 9) – *vt.* to prevent (a wheel) from turning by means of a skid, జారుపాటుచే ప్రక్కకు తిరగకుండా నిరోధించు. 10) to cause (a vehicle or its wheels) to slide sideways while moving, ఒక వాహనం లేక దాని చక్రాలు చలించేటప్పుడు ప్రక్కకు చలించునట్లు చేయు. 11) to haul (logs) from the cutting area to the landing or mill, దుంగలను కోసినచోట నుంచి మిల్లువరకు దొర్లించుకొంటూ తీసుకొనిపోవు.

**skiff,** (స్కిఫ్) 1) *n.* a small, light rowboat with a rounded bottom and flat stern, చిన్నదైన తేలికపడవ. 2) a small, light boat with a mast for a single triangular sail, త్రిభుజాకారంలో ఉండే ఒకే తెరచాప గలిగిన ఒకే తేలికపాటి పడవ. 3) a small, open motorboat, చిన్నపాటి కప్పులేని మోటారు పడవ.

**skil'ful,★** (స్కిల్‌ఫుల్) skillful. 1) *adj.* with a special ability and dexterity in a particular type of work or activity, ప్రత్యేక నైపుణ్యంగల. 2) requiring or done with specialized techniques and ability developed over a period of time, ప్రత్యేక నైపుణ్యం అవసరమైన.

**skill, ★★★** (స్కిల్) 1) *n.* dexterity, ability gained by practice or knowledge; expertness, నేర్పు, కౌశలం, నిపుణత, ప్రవీణత. 2) ability to do things well with one's body or with tools, పరికరాలతోగానీ శరీరంతోగానీ చక్కగా పనులను చేయగల నేర్పు. 2) work that requires expert ability; art or craft, ప్రత్యేక నైపుణ్యం అవసరమైనపని, కళ లేక వృత్తి. 3) cause; reason, కారణం, హేతువు. 3) – *vi.* to make a difference; matter, ప్రత్యేకతను చూపించు, పట్టించుకొను. 4) to avail; help, సహాయం చేయు, అనుభవించు.

**skilled, ★★** (స్కిల్డ్) 1) *a.* proficient, ప్రవీణతగల. 2) trained, నేర్చిన. 3) having skill; trained; experienced, నిపుణుడైన, ఉపాయశాలియైన, ఉపరిమతియైన, కుశలతగల, అనుభవం గల. 4) showing skill, నైపుణ్యం ప్రదర్శించు. 5) requiring skill, నైపుణ్యము అవసరమగు.

**skilless** (స్కిలెస్) = skill-less, నైపుణ్యంలేని.

**skil'let,** (స్కిలెట్) 1) *n.* a shallow pan with a long handle, used for frying, చేపిడిగల లోహపాత్ర. 2) a saucepan with a long handle, పొడవుకాడగల బాణలి.

**skill'less,** (స్కిల్‌లెస్) 1) *a.* untrained, శిక్షణలేని. 2) lacking skill; unskilled, నైపుణ్యంలేని. 3) unskillful, నిపుణుడుకాని.

**skim,** (స్కిమ్) 1) *vt.* & *vi.* to remove skim from the surface of liquids, to remove from the top, ద్రవ పదార్థముమీద తేలుదానిని పైపైన ఊడ్చి తీయు. 2) graze, రాచుకొనిపోవు, తాకుకొనిపోవు. 3) to take something from the top of, పైపైన చూచుకొనిపోవు, పైభాగం నుంచి తీయు. 4) to move lightly over, పైన కొద్దిగా కదలించు. 5) to cause to fly lightly;

send skimming, కొద్దిగా ఎగురునట్లు చేయు, పైన తేలునట్లు చేయు. 6) to read hastily, గబగబా కొంత కొంతవరకు చదువు. 7) read with omissions, కొంత వదలివేస్తూ చదువు. 8) to cover with a thin layer such as of ice or scum, పైన పలుచని పొరగా కప్పివేయు. 9) to move lightly (over or through), పైన మధ్యలో కొద్దిగా కదలించు. 10) to glide along, ఎగురుతూ పోవు. 11) to become covered as with a thin layer of ice or scum, పల్చని పొరతో కప్పబడు. 12) –*n.* something which is skimmed off, పైపైన తీసివేయబడినది. 13) a skimming or moving lightly, పైపైన తీసివేయుట లేక తేలికగా కదలించుట.

**skim'ble, skam'ble,** **(స్కింబల్, శ్కాంబల్)** 1) *a.* wandering, తిరిగెడు, పర్యటనం చేసెడు. 2) wild, క్రమంలేని. 3) incoherent, అసంగతమైన. 4) –*adv.* in a confused manner, అవ్యక్తంగా, క్రమం లేక.

**skim'milk',** **(స్కిమ్‌మిల్క్)** *n.* milk from which the cream has been removed, మీగడ తీసివేసిన పాలు.

**skimming,** **(స్కిమింగ్)** 1) *n.* the act of one that skims, పైపైన తీసివేయుట. 2) that which is skimmed off, పైపైన తీసివేయబడిన పదార్థం. 3) the practice of concealing a part of the winnings of a gambling casino to avoid paying taxes, జూదంలో పన్ను ఎగవేయు నిమిత్తం కొంత భాగందాచి పెట్టు.

**skimming dish,** **(స్కిమింగ్ డిష్)** 1) *n.* a shallow dish used in skimming liquids; skimmer, ద్రవములమీద పైపైన తొలగించిన పదార్థం ఉంచు పళ్లెం. 2) a kind of shallow sailboat or speedboat, మధ్య పళ్ళెంవలె గుండ్రంగా ఉండే పడవ.

**skimo,** **(స్కిమో)** *n.* an Eskimo (used in an unfriendly way), ఎస్కిమో జాతీయుడు (ఎగతాళిగా అనే మాట).

**skimobile,** **(స్కిమొబైల్)** *n.* a small automobile running on tracks, for carrying skiers to the top of a slope, క్రీడాకారులను పరికరములను పైకి తీసికొని వెళ్ళుటకు ఏర్పాటు చేసిన మోటారు వాహనము.

**skin,** ★★★ **(స్కిన్)** 1) *n.* the covering of the body in persons, animals, and plants, especially when soft and flexible, చర్మం. 2) the covering of an animal when stripped from the body to be dressed or tanned; hide; pelt, తోలు, తొక్కు, తొక్క, పట్ట. జంతువు తోలు. 3) a container made of the hide of an animal for holding liquids, ద్రవములు పట్టే తోలు తిత్తి. 4) the planking or iron plating covering the ribs or frame of a ship, ఓడ యొక్క లోహపు తొడుగు రేకులు, ప్రక్కలను కప్పుతూ తొడిగే రేకు. 5) the outside covering or casing of an aircraft, rocket, or spacecraft, విమానం, అంతరిక్ష నౌక, రాకెట్టు మొదలైన వాటిపై లోహపు రక్షక తొడుగు. 6) an outside covering, especially a metal covering, as of a trailer truck, freight container, or quonset hut, ట్రక్కు ట్రైలర్, బరువులను తీసుకువెళ్ళే వాహనాల లేక అర్ధ స్థూపాకార షెడ్, పై తొడుగు. 7) a curtain wall, especially of lightweight metal or glass, అడ్డుగా నిర్మించిన తేలిక లోహంతో చేసిన తెరవంటి గోడ లేక అడ్డు. 8) a cheat; swindler, మోసగాడు, దగాకోరు. 9) a dollar, ఒక డాలరు. 10) –*vt.* flay, to strip, rub, or scrape the skin off, తోలు ఒలుచు. 11) to cover with or as if with skin, తోలుతో కప్పు. 12) to swindle, especially of money; cheat; defraud, ధన విషయాలలో మోసంచేయు. 13) to skin-pop, మాదక ద్రవ్యాలను ఉపయోగించు. 14) –*vi.* to become covered with skin; form a new skin, చర్మంకట్టు, కొత్తచర్మం ఏర్పడు. 15) to pass barely; slip by narrowly, కొద్దిలో తప్పిపోవు.

**skin'deep',** **(స్కిన్ డీప్)** 1) *a.* not deep, no deeper than the skin; shallow; slight, పైపై, మీదిమీది. 2) – *adv.* in a superficial manner; slightly, పైపైన జరిగిన, కొద్దిగా.

**skin disease,** **(స్కిన్ డిసీజ్)** a disease affecting the skin, చర్మరోగం.

**skin-dive,** **(స్కిన్ డైవ్)** *vi.* to engage in skin diving, నీటి అడుగున జరిపే క్రీడలలో పాల్గొను.

**skin diver,** **(స్కిన్ డైవర్)** 1) a person engaged in skin diving as his work or as a sport, నీటి అడుగున జరిగే పని, క్రీడలలో పాల్గొనేవాడు. 2) free diver, నీటి అడుగుకు మునిగేవాడు.

**skin diving,** **(స్కిన్ డైవింగ్)** swimming about underwater, sometimes at considerable depth and for long periods of time, చాలాకాలంపాటు నీటి అడుగున లోతులో ఈదుట.

**skin effect,** **(స్కిన్ ఎఫెక్ట్)** (electricity) a concentration of current density at the surface of a conductor, increasing with frequency and producing an increase in resistance, విద్యుత్ప్రవాహ సాంద్రతను వాహకపు ఉపరితలంపై కేంద్రీకరించి, పౌనఃపున్యంతో పెంచి నిరోధకతను పెంచుట.

**skin'flint',** **(స్కిన్ ఫ్లింట్)** 1) *n.* miser, niggard, అతిలోభి. 2) a mean, stingy person; miser, రాతిపై నారతీయువాడు, చట్రా(ట్టా)ల నారన్న.

**skin friction,** **(స్కిన్ ఫ్రిక్షన్)** the friction developed between a solid and a fluid, especially the friction that occurs in the thin layer of air (boundary layer) over the surface of an aircraft moving at very high speeds, causing a sharp rise in temperature, ఒక ఘన పదార్థమునకు, ద్రవ పదార్థమునకు మధ్య ఏర్పడు ఘర్షణ శక్తి.

**skinful,** **(స్కిన్‌ఫుల్)** 1) *n.* as much as a skin for liquids can hold, ద్రవ పదార్థములను చర్మం ఇనుమడించుకొనగలిగినంత. 2) as much as a person or animal can hold or drink, ఒక వ్యక్తి లేక జంతువు త్రాగగలిగినంత ద్రవము 3) as much as, or more than, one should drink at one time of alcoholic liquor, ఒక మనిషి సారావంటి ద్రవాలను ఒకసారి త్రాగగలిగినంత.

**skin game,** **(స్కిన్ గేమ్)** a game or proceeding in which one is fleeced, cheated, or swindled, ఒకరిని మోసగించి, చిత్తుచేసి కట్టుచేసే ఆట.

**skin graft,** **(స్కిన్ గ్రాఫ్ట్)** 1) a portion of skin surgically transferred from one part of a body to another or from one person to another person, శరీరంలోని ఒక ప్రదేశమునగల చర్మమును వేరొక ప్రదేశమున లేక ఇంకొక వ్యక్తి శరీరంపై అతుకుట. 2) the act or fact of making such a graft, చర్మమును అంటుకట్టుట లేక వేరొకరి చర్మమునకు బదులుగా అతుకు ప్రక్రియ.

**skinhead,** **(స్కిన్ హెడ్)** 1) *n.* a type of young British working-class tough who wears closely cropped hair, work clothes, and hobnailed boots, and engages in street fighting, వీధి గలాటాలు మొదలైన వానిలో తరచుగా జోక్యం చేసుకొనే బ్రిటిష్ కార్మికులలో ఒక వర్గం. 2) a type of young American tough, usually the member of a gang, who wears closely cropped hair and follows ideas and practices derived from the Nazis, అమెరికాలోని అసాంఘిక శక్తులుగా ఉండే యువకులలో ఒక వర్గం.

**skinheadism,** **(స్కిన్ హెడీజమ్)** *n.* the practices of skinheads, especially the use of violence against members of minority groups, అల్ప సంఖ్యాక వర్గాల మీద హింసాపూరిత విధానాలు అవలంబించే విధానతత్త్వం.

**skink,** **(స్కిన్క్)** 1) *n.* any one of a family of small, smooth-scaled lizards, with no legs or with short, weak legs, చిన్న, మెత్తని పొలుసులున్న సరీసృప వర్గం. 2) –*vt.* to pour out or draw (liquor), (ద్రవాన్ని) బయటకుపోయి, తీయు.

**skin'ner,** **(స్కినర్)** 1) *n.* a dealer in skins, తోళ్ళవర్తకుడు. 2) a person who skins animals, జంతువుల తోలు వలచువాడు. 3) a person who prepares or deals in skins and furs, తోళ్ళను, చర్మాలను తయారుచేసి అమ్మకం చేసేవాడు.

**skinner box,** **(స్కినర్(ర్) బాక్స్)** *n.* a box or cage, used in experiments with animal conditioning, in which an animal must learn to operate correctly a lever or other mechanism in order to escape punishment or obtain a reward, శిక్షణనిచ్చే జంతువులను ఉంచేబోను.

**skin'ny,** **(స్కినీ)** 1) *a.* lean, బక్కపలుచని. 2) very thin; very lean, మాంసంలేని. 3) like skin, చర్మంవంటి.

**skip,** ★ **(స్కిప్)** 1) *vi.* to leap lightly; spring; jump; దుముకు, గెంతు, ఎగురు. 2) to go along with light, springing movements, తేలికపాటి గెంతులతో నడచు. 3) to go bounding along a surface,గంతులేస్తూ పోవు. 4) to omit parts; pass from one thing to another, disregarding what is between, మధ్యలో భాగాలను వదలివేసి, ఒకదాని నుంచి ఇంకొక దానిని దాటించు. 5) to change quickly, as from one task, pleasure, or subject, to another, ఒక విషయం, సంతోషం, కష్టాల నుంచి ఇంకొక దానికి త్వరగా చేయు. 6) to leave in a hurry, హడావిడిగా ఒక ప్రదేశాన్ని వదలివేయు. 7) to advance in school by being promoted past the next regular grade or grades, తరువాతి తరగతులకు వెంటవెంటనే పోవు. 8) –*vt.* to leap, గంతు, దుముకు. 9) over-look, omit, విడిచిపెట్టిపోవు. 10) to spring or leap lightly over, కొద్దిగా దుముకు. 11) to send bounding along a surface, దాటిపోవు, గమనించలేకపోవు. 12) to advance past in being promoted in school, పాఠశాలలో పై తరగతికి సమయము కంటే ముందే పంపు. 13) to dodge, avoid, or stay away from, ఆలస్యంచేయు, తప్పించుకొను లేకదాని నుంచి దూరంగా ఉండు. 14) to leave (a place) in a hurry; flee, ఒక ప్రదేశమును త్వరగా వదలి వెళ్ళుట. 15) –*n.* a light leap, spring, or jump, గంతు, తాటు. 16) a gait, especially of children, in which hops and steps are alternated, ఒక గంతు. 17) the act or fact of passing over; omission, దాటిపోవు, వదలుట. 18) that which is or may be skipped, దాటివేయదగిన. 19) (music) a passing from one note to another more than one step away, ఒక రాగమునుంచి ఇంకొకదానికి జారిపోవు. 20) the captain of a team at curling or bowling, బౌలింగు లేక బ్యాటింగ్ చేయు జట్టుకు నాయకునిగా వ్యవహరించు. 21) a bucket, box, basket, cage, or wagon in which mining or quarrying materials or men are drawn up or let down, గనిలోనికి తీసుకొనిపోవు లేక పైకితెచ్చు ఒక బొక్కెన, పెట్టె, బుట్ట లేక బోను లేక వ్యాగను.

**skip'per,** **(స్కిప(ర్))** 1) *n.* the captain of a ship, especially of a yacht or a small trading or fishing boat, చిన్నవర్తకపు ఓడ యజమాని. 2) any captain or leader, జట్టు నాయకుడు లేక కెప్టెన్.

**skir'mish,** **(స్కా(ర్)మిష్)** 1) *n.* a brief fight between small groups, స్వల్ప యుద్ధం. 2) any slight conflict, argument, or contest, చిన్న వివాదం, వాగ్యుద్ధం లేక పోటీ. 3) –*vi.* to take part in a skirmish, స్వల్ప యుద్ధంచేయు.

**skirt,** ★★★ **(స్కర్ట్)** 1) *n.* the loose part of a coat under the waist, నడుమునకు క్రింద ధరించు వదులు దుస్తులు, 2) edge, అంచు, పొలిమేర,ప్రాంతం. 2) a woman's or girl's outer garment that hangs from the waist, నడుం నుంచి క్రిందకు వ్రేలాడుతూ ఉండే స్త్రీ లేక బాలిక యొక్క వస్త్రం. 3) the part of a dress that hangs from the waist, నడుం క్రింద నుండి వేలాడే ఉడుపు 4)something like a skirt, స్కర్టు వంటిది. 5) a woman or girl, స్త్రీ లేక బాలిక. 6) a border; edge, అంచు, చివరి భాగం. 7) the outer part of a place, group of people, or anything like it; outskirts, ప్రజల నివాసం, స్థలం లేక అట్టిది ఏదైనా చివరగల భాగం, ఒక చివరి భాగం. 8) one of the flaps hanging from the sides of a saddle, గుర్రపు జీనుకు ప్రక్కల నుండి వ్రేలాడుతూ ఉండే పట్టీలలో ఒకటి. 9) –*vi.* to border; edge, అంచు, చివరకి చేరు. 10) to pass along the border, edge, or side of, ప్రక్కగా, అంచుకు లేక చివరగా దాటు. 11) to be, lie, or live, along the border of, ఒకదాని అంచువెంబడి ఉండు, ఆగు, జీవించు. 12) –*vi.* to pass along the border or edge, అంచున ఉండు, పొలిమేరనుండు. 13) to be, lie, or live, along the border, as of a place, ఒక స్థలం యొక్క సరిహద్దున నివసించు, ఉండు.

**skit'tish, (స్కిటిష్)** 1) *a.* apt to start, jump, or run; easily frightened, బెదరెడు, చపలమైన. 2) fickle; changeable, చపలచిత్తముగల, మారెడి. 3) difficult to manage; tricky, నియంత్రణలో ఉంచుకొనుటకు కష్టమైన, జిత్తులు గల. 4) shy and timid; coy, సిగ్గు, పిరికియైన.

**skulk, (స్కల్క్)** 1) *vi.* to keep out of sight to avoid danger, work, or duty; hide for a bad purpose; lurk in a cowardly way, sneak, దొంగతనంగా తప్పించుకొనిపోవు, దాగు, నక్కు. 2) to move in a stealthy, sneaking way, నక్కుతూ, దాగుతూ పోవు. 3) –*n.* a person who skulks, దాక్కొంటూ ఉండే వ్యక్తి. 4) a group or collection of animals which skulk, నక్కుతూ, దాగుతూ ఉన్న జంతువుల సమూహం. 5) a group of other animals or persons, ఇతర జంతువుల, మనుష్యుల సమూహము.

**skull,** ★★ **(స్కల్)** 1) *n.* cranium, పుర్రె, కపాలం. 2) the bony framework of the head, face, and lower jaw in man and other animals with backbones; bones of the head; cranium.The skull encloses and protects the brain, ఎముకలతో కూడిన శిరస్సు, ముఖం, క్రింది దౌడల చట్రం. 2) the head; brain, శిరస్సు, మెదడు. 3) a crust which is formed by the cooling of molten metal on the sides of a ladle or other vessel, కరిగిన లోహాలు తీసే పాత్రకు పైన ప్రక్కల ఏర్పడే పైపొర.

**sky,** ★★★ **(స్కై)** 1) *n.* firmament, ఆకాశం, గగనం. 2) often, skies. the covering over the world; the region of the clouds or the upper air; the heavens, అంతరిక్షం. 3) the place where many people believe God and his angels live; heaven, స్వర్గం. 4) the heavenly power; the Deity, స్వర్గశక్తి, భగవంతుడు. 5) weather or climate, వాతావరణం, శీతోష్ణస్థితి. 6) a cloud, మేఘం.

**sky'ey, (స్కయి)** 1) *a.* of or from the sky, ఆకాశంవంటి. 2) very high; lofty, చాలా ఎత్తైన, ఉన్నతమైన. 3) like the sky in color; sky-blue; azure, రంగులో ఆకాశం వంటి, ఆకాశనీలం.

**sky'lark', (స్కైలార్క్)** *n.* a small bird of Europe and Asia that sings very sweetly as it flies toward the sky, భరద్వాజపక్షి.

**sky'light', (స్కైలైట్)** *n.* a window in a roof or ceiling, ఇంటి కప్పులోని (అద్దపు) కిటికి.

**sky'rock'et, (స్కైరాకిట్)** *n.* a firework that goes up high into the air and (usually) bursts into a shower of stars and sparks; rocket, ఆకాశబాణం, అవ్వాయిచువ్వ.

**sky'ward, (స్కైవాడ్)** *a.* & *adv.* toward the sky, ఆకాశం వైపైన.

**slab, (శ్లాబ్)** 1) *n.* a broad, flat, relatively thick piece (of stone, wood, meat, or anything solid), చట్టు, చాపరాయి, పలక, బల్ల. 2) a rough, outside piece cut lengthwise from a log, నిలువుగా కోసిన చదునుగా లేని బయటి వైపు చీలిక.

**slab'ber, (శ్లాబ(ర్))** 1) *n.* saliva or other liquid running out from the mouth; slaver, చొంగ, జొల్లు. 2) silly, sentimental talk or emotion, పనికిరాని భావోద్వేగపు మాటలు. 3) –*vi.* slaver, చొంగ కార్చుకొను. 4) to let saliva or other liquid run out from the mouth; slaver; drivel; drool, చొంగకార్చుట. 5) to speak in a silly, పనికిరాని భావోద్వేగపు మాటలు మాట్లాడుట. 6) sentimental way, భావోద్వేగంగా.

**slack, (శ్లాక్)** 1) *a.* loose, వదులైన, బిగువుకాని, సడలిన. 2) weak, బలంలేని. 3) careless, శ్రద్ధలేని. 4) dull, మెల్లని, మందమైన. 4) –*vt.* loosen, వదులుచేయు. 5) mitigate, abate, తీవ్రత తగ్గించు, మట్టపరచు. 6) relax, మెల్లనచేయు. 7) –*vt.* abate, వదులగు, సడలు, తీక్షణత తగ్గు. 8) become slow, lose rapidity, వేగంతగ్గు, మందగించు.

**slack'en, (శ్లాక్న్)** *vt.* & *vi.* = slack. 1) not tight or stretched taut, but hanging loosely or having a good deal of give, వదులైన, బిగువుకాని. 2) not showing enough care, attention or rigour, శ్రద్ధలేని. 3) not busy or active or less busy than usual, తొందరలేని. 4) moving slowly, మందంగా.

**slack'ness,** (**శ్లాక్‌నెస్**) 1) *n.* looseness, వదులు. 2) slowness, మెల్లన, మందత. 3) neglect, carelessness, అశ్రద్ధ.

**slag,** (**శ్లాగ్**) *n.* dross, చిట్టెం, లోహపుమురికి. 2) the rough, hard waste left after metal is separated from ore by melting, ఖనిజం నుంచి వేరుచేసి కరిగించిన తరువాత కరిగిన లోహంపై భాగమున ఏర్పడు పనికిరాని, గట్టి చిట్టెంవంటి మురికి. 3) a light, spongy lava; the scoria from a volcano, తేలికైన మెత్తని అగ్నిపర్వతం నుండి కరిగి వెలువడు లావా.

**slake,** (**స్లేక్**) 1) *vt.* allay, ఆర్చు, చల్లార్చు. 2) to satisfy (as thirst, revenge, or wrath), (దాహం, పగ, కోపం) తృప్తిపరచుకొను. 3) to put out (a fire), (నిప్పును) ఆర్చు. 4) to change (lime) to slaked lime by leaving it in the moist air or putting water on it, సున్నమును తడిగా గాలిలో ఉంచి తడి సున్నంగా మార్చు. 5) to make less painful, బాధను ఉపశమింపచేయు. 6) s. lime = పైన నీళ్లు చల్లబడి కాల్చిన సున్నపురాయి, తడి సున్నం. 7) –*vi.* to become slaked lime, ఆరిపోవు. 8) to become less active, vigorous, or intense, చురుకుదనం, తీవ్రత లేక ఉద్రేకం తగ్గు.

**slan'der,** (**స్లాండ(ర్)**) 1) *n.* defamation, ఒకనికి అపకీర్తి కలుగునట్లు చెప్పు అబద్ధం, అపనింద, అపవాదం, దూరుట. 2) a false report meant to do harm to the good name and reputation of another, వేరొకరిపేరు చెడగొట్టి గౌరవం పోవునట్లు చేయు తప్పుడు ప్రచారం. 3) (Law) a spoken statement tending to damage a person's reputation, ఒక వ్యక్తి యొక్క మంచి పేరు చెడగొట్టు మౌఖిక ప్రకటన. 4) the spreading of false reports about persons, వ్యక్తులను గురించిన చెడు ప్రచారం. 5) –*vt.* calumniate, దూషించు, తిట్టు.

**slan'derous,** (**స్లాండరస్**) 1) *a.* calumnious, దూషణ మైన. 2) of, containing, or involving slander or a slander, దూషించెడు, తిట్టెడు. 3) speaking or spreading slanders, నిందలను, అపవాదులను చెప్పు, ప్రచారంచేయు.

**slang,** (**శ్లాన్గ్**) 1) *n.* words, phrases, or meanings that are new, flashy, and popular, usually for only a short time, గ్రామ్యభాష. 2) the special talk or language of a particular class of people, ఒక ప్రత్యేకవర్గం వారు ఉపయోగించు భాష. 3) the special language of tramps or thieves, or of some sport or, sometimes, an occupation; cant, దొంగలు, కొన్ని వృత్తులవారు మాట్లాడు భాష. 2) –*vt.* to attack with abusive language; rail at; scold, దుర్భాషలతో, అశ్లీలపు మాటలతో ఎదుర్కొను, తిట్టు. 3) to address in slang, ముతక మాటలతో పిలుచు. 4)–*vi.* to use abusive language, తిట్లను ఉపయోగించి మాట్లాడు. 5) to use slang, దుర్భాషను ఉపయోగించు.

**slangs,** (**శ్లాన్గ్జ్**) *n.* (*pl.*) convicts' leg-irons, ఖైదీల కాళ్లకు తగిలించు సంకెళ్లు.

**slant,** (**శ్లాంట్**) 1) *a.* sloping; oblique, ఏటవాలైన. 2) –*n.* a slanting direction or position; slope, ఏటవాలు. 3) a way of regarding something, ఒక రీతి విషయం. 4) mental attitude; point of view, మనో దృక్పథం. 5) an Asian; oriental (used in an unfriendly way), ఆసియా ఖండమువాడు, ప్రాచ్యుడు. 6) (Bacteriology) a culture medium placed in a test tube slanted at a 30 degrees angle to give larger growing area for a mold, ముప్పై డిగ్రీల కోణంలో ఉంచి పరీక్ష నాళికలో ఎక్కువమేర సూక్ష్మజీవుల పెరుగుదలకు అవకాశం కల్పించిన (కల్చరు) వర్ధన మాధ్యమం. 7) –*vt.* incline, ఏటవాలుగా చేయు. 8) to cause to slant; slope, వంగునట్లు చేయు, వంగు. 9) to make (a story, news account, or report) biased by choosing or emphasizing certain facts, కొన్ని పాక్షిక విషయములను మాత్రమే పేర్కొని కథను, వార్తా కథనాన్ని, నివేదికను పాక్షికం చేయు. 10) –*vi.* to slope; go off at an angle, ఏటవాలుగా నుండు. 11) have or take an oblique direction or position, వాలు స్థితిని, దిశను గ్రహించు.

**slanting,** (**శ్లాంటింగ్**) *a.* that slants; sloping; oblique, at an angle to something else, ఏటవాలైన.

**slant'ingly,** (**శ్లాంటింగ్‌లి**) *adv.* that slants; sloping; oblique; in a slanting position, ఏటవాలుగా.

**slap,** ★ (**శ్లాప్**) 1) *n.* a blow with the open hand or with something flat; smack, అరచేతి దెబ్బ,చరపు. 2) a sound made by slapping, అరచేతి దెబ్బచే ధ్వనికలుగునట్లు చేయు. 3) sharp words of blame, తీవ్రమైన నిందాపూర్వక మాటలు. 4) direct insult or rebuff, ఎదురొడ్డి మాట్లాడి సూటిగా అవమానించు. 5) –*vt.* to strike with the open hand or with something flat; smack; to put or throw with force, అరచేత కొట్టు లేక తట్టు, చరచు. 6) to hit by issuing (a restraint, summons, or the like), (నిరోధకం, బలవంతపు పిలుపు వంటివానిచే) ఎదురుదెబ్బ కొట్టు. 7) to put flatly; exact or require, నేరుగా కొట్టు.

**slash,** ★ (**శ్లాష్**) 1) *vt.* to cut with a sweeping stroke of a sword, knife, ax, or whip; gash, నరకు. 2) to cut or slit (a garment) to let a different cloth or color show through, వేరుగుడ్డ లేక రంగు దాని ద్వారా కనపడునట్లు వస్త్రమును చించు లేక కత్తిరించు. 2) to whip severely; lash, కొరడాతో తీవ్రంగా కొట్టు. 3) to criticize sharply, severely, or unkindly, విచక్షణారహితంగా తిట్టు. 4) to cut down severely; reduce a great deal, ఎక్కువగా ఖండించు, ఎక్కువ పరిమాణంలో తగ్గించు. 5) to cut out

parts of (as a book); change greatly (a book, article, motion picture, scene, or other written or motion-picture piece), భాగములను తీసివేయు (పుస్తకం), పుస్తకం, వ్యాసం, చలన చిత్రం, దృశ్యం లేక ఇతర వ్రాతలను లేక చలనచిత్రమును ఎక్కువగా మార్చివేయు. 6) –*vi.* to make a sweeping stroke or strokes, యథాలాపంగాకొట్టు. 7) to criticize sharply, severely, or unkindly, తీవ్రంగా, కఠినంగా, దయారహితంగా విమర్శించు. 8) –*n.* a sweeping, slashing stroke, యథాలాపంగా కొట్టిన గట్టి చరుపు. 9) an ornamental slit in a garment that lets a different cloth or color show through, వేరే రంగు లేక వస్త్రం కనబడటానికి ఒక వస్త్రంలో అలంకారం కోసం ఏర్పరచిన చీలిక. 10) a clearing in a forest, usually littered with felled trees, broken branches and the like, allowed to lie as they fell, as a result of storm, fire, or logging, అడవిలో కొంతమేర గాలివాన మొదలైన వానిచే పడిపోగా, అలాగే కొమ్మలు, ఆకులు మొదలైన వానిని ఉంచివేసిన ప్రాంతం. 11) the tangle of fallen trees or branches, పడిపోయిన చెట్లు, కొమ్మలు పడిఉన్న స్థితి. 12) the act or fact of cutting down sharply; great reduction, ఎక్కువగా కోసివేయటం, చాలా తగ్గింపు. 13) the slanting line used in writing and printing; virgule, వ్రాతలో అచ్చులో వాలుగా ఉన్న విధానం. 14) wet or swampy ground overgrown with bushes or trees, తడిగా, చిత్తడిగా చెట్లు చేమలతో నిండి ఉన్న స్థలం.

**slat,** (శ్లాట్) 1) *n.* a long, thin, narrow piece of wood or metal, (తలుపుయొక్క) ఆకు, ఆకురెక్క. 2) a hinged airfoil on the leading edge of an airplane's wing tip, విమానపు రెక్కలో తెరచుకొనగలిగిన గాలిరేకు. 3) – *vt.* to provide or build with slats, ఆకురెక్కలు ఏర్పాటుచేయు. 4) to strike or beat; knock, కొట్టు లేక తట్టు. 5) –*vi.* to flap violently, బలంగా వెనుకకు ముందుకు కొట్టుకొను.

**slate,** (స్లేట్) 1) *n.* a fine-grained, usually bluish-gray rock that splits easily into thin, smooth layers, బలపపురాయి, బలపపుపలక. 2) a thin piece of this rock, పలుచని బలపపురాయి, పలక. 3) a dark, bluish gray, ముదురు నీలంతో కలసిన బూడిదరంగు. 4) a list of candidates, officers, or others, to be considered, as for appointment, nomination, or election, ఉద్యోగ నియామకానికి, నామ్నీకరణానికి లేక ఎంపికకు పరిశీలించ వలసిన అభ్యర్థుల పేర్లు. 5) – *vt.* to cover with slate, బలపపుపలక(ల)తో కప్పు. 6) to list on or as if on a slate, అభ్యర్థుల పట్టిక తయారుచేయు.

**slate black,** (స్లేట్ బ్లాక్) *n.* a slate color having less than one tenth the luminosity of white, నల్లని పలకరంగు, (దీనికి తెలుపు రంగుకు గల వర్ణ ప్రకాశంలో పదవవంతు మాత్రమే ఉండును).

**slate blue,** (స్లేట్ బ్లూ) *n.* a dull blue with a grayish tinge, బూడిదరంగు ఛాయ కలసిన ముదురునీలం రంగు.

**slate-colored junco,** (స్లేట్ కలర్డ్ జుంకో) *n.* a grayish North American junco with white belly and outer tail feathers; snowbird, బూడిద రంగులో ఉండే ఒక పక్షి.

**slate gray,** (స్లేట్ గ్రే) a relatively luminous slate color, కొద్దిపాటి ప్రకాశంగల, పలకరంగు.

**slate-pencil,** (స్లేట్ పెన్సిల్) *n.*a pencil of soft slate or similar material, used for writing on a slate, బలపపుపుల్ల లేక కణిక, బలపము.

**slate'y,** (స్లేటీ) *a.* of or like a slate rock, బలపపురాయి వంటి.

**slaugh'ter,** ★ (స్లాట(ర్)) 1) *n.* killing, సంహారం, వధ, చంపుట. 2) butchery; the killing of an animal or animals for food; butchering, కసాయిపని, కటికపని. 3) brutal killing; much or needless killing, ఘోర మారణకాండ. 4) –*vt.* kill, slay, సంహారంచేయు, చంపు, (జంతువును) కోయు, చంపు.

**slaugh'terer,** (స్లాటర(ర్)) *n.* somebody who is employed to kill and cut up animals in a slaughter house, చంపువాడు, కసాయి.

**slaugh'ter-house',** (స్లాట(ర్) హౌస్) *n.*a place where animals are killed for food and other products, abattoir, కసాయివాడు గొడ్లను చంపు (కోయు) ఇల్లు, కబేళా.

**slaugh'terous,** (స్లాటరస్) *a.*murderous; destructive, చంపెడు.

**slave,** ★★ (స్లేవ్) 1) *n.*a person who is the property of another, వెలకు కొనబడినవాడు, దాసుడు, బానిసవాడు. 2) a person who is controlled or ruled by some desire, habit, or influence, కోరిక, అలవాటు లేక ప్రభావంచే నియంత్రించబడినవ్యక్తి. 3) a person who submits to or follows another, వేరొకనికి లొంగిపోయిన లేక అనుసరించే వ్యక్తి. 4) a person who works like a slave, బానిసవలె పనిచేసే వ్యక్తి. 5) an electronic device that receives and relays radio signals transmitted by a master control, మాస్టరు కంట్రోలు నుంచి రేడియో సంకేతాలను గ్రహించి ప్రసారం చేయు ఎలక్ట్రానిక్ పరికరం. 6) a mechanical or electric device, usually a kind of mechanism, for manipulating objects by remote control, as in handling radioactive materials from outside a closed system, రశ్మ్యుద్గారక పదార్థములను ఒక అంతర్గత విధానం ద్వారా నియంత్రించు యాంత్రిక లేక విద్యుత్ పరికరం. 7) –*vi.* drudge, బానిసవలె పాటుపడు. 8) to work like a slave, బానిసవలె శ్రమించు. 9) work hard and long, సుదీర్ఘ కాలం కఠినంగా పాటుపడు.

**slav'er,** (స్లేవ(ర్)) 1) *n.* a dealer in slaves, బానిసలను క్రయవిక్రయములు చేయువాడు. 2) a ship used in the slave trade, అమ్మకమునకు మనుష్యులను తీసికొనుపోవు ఓడ. 2) saliva running from the mouth, చొంగ, జొల్లు. 3) drivel, ఉమ్మి. 4) nonsense, అర్థంపర్థంలేనిది. 5) gross flattery, అసంబద్ధమైన పొగడ్త. 6) –*vi.* to wet with saliva; slobber, చొంగ కార్చుకొను.

**slav'ery,** (స్లేవరి) 1) *n.* the condition or fact of being a slave, బానిసత్వం. 2) the custom of owning slaves, బానిసలను కొని తమవద్ద ఉంచుకొను ఆచారం. 3) a condition like that of a slave, బానిస స్థితి. 4) hard work like that of a slave; drudgery, బానిసత్వం వంటి కఠిన స్థితి.

**slave'-trade',** (స్లేవ్‌ట్రేడ్) *n.* the business of procuring, transporting, and selling slaves, బానిసల క్రయవిక్రయం, బానిసల వ్యాపారం, మనుష్యులను కొని అమ్ముట.

**slave-trader,** (స్లేవ్ ట్రేడ(ర్)) *n.* a person who buys and sells slaves as a business; slaver, బానిసలను కొని, అమ్మి వ్యాపారం చేయువాడు.

**slav'ish,** (స్లేవిష్) 1) *a.* servile, mean; base, ignoble, వెలకు కొనబడినవానికి ఉచితమైన, నీచమైన. 2) of or having something to do with a slave or slaves, బానిసలకు, బానిసత్వమునకు సంబంధించిన. 3) like a slave; mean; base, బానిసలవలె నీచమైన, హీనమైన. 4) weakly submitting, బలహీనంగా లొంగిపోయే. 5) like that of slaves, బానిసలవలె. 6) fit for slaves, బానిసలకు తగిన. 7) lacking originality and independence, మౌలికత, స్వతంత్రత లేని.

**slay,** (స్లే) *vt.* kill, put to death; to kill with violence, చంపు, వధించు.

**slay-er,** (స్లేయ(ర్)) 1) *n.* a person who kills somebody or something, చంపువాడు. 2) somebody who amuses, somebody very much, చాలా ఎక్కువగా వినోదపరచే వాడు.

**sleazy,** (స్లీజీ) 1) *a.* thin and flimsy, పలుచగాను, బలహీనముగాను ఉన్న. 2) flimsy and poor; shoddy, బలహీనమైన, తక్కువ నాణ్యతగల. 3) disreputable, గౌరవహీనమైన.

**sledge,** (స్లెజ్) 1) *n.* a heavy sled or sleigh, usually pulled by horses, ఒకవిధమైన మోటుబండి, సరుగుడు. 2) a sleigh, మంచుమీద పోవటానికి వీలుగా చక్రాలులేని గుర్రాలతో లాగబడే బండి.

**sledge'ham'mer,** (స్లెజ్ హ్యామ(ర్)) *n.* a large, heavy hammer, usually swung with both hands, పెద్ద సమ్మెట.

**sleek,** (స్లీక్) 1) *a.* soft and glossy; smooth, నున్నని, నునుపైన. 2) having smooth, soft skin, hair, or fur; నున్నని, మెత్తని చర్మం, వెంట్రుకలు లేక బొచ్చుగల. smooth of speech and manners, మాటలు, పద్ధతులు మృధువుగా ఉండే. 3) having clean lines; trim; smooth, పరిశుభ్రమైన గీతలుగల. 4) –*vt.* make smooth, నునుపుచేయు, సమంచేయు. 5) to smooth; remove roughness from, నునుపుచేయు, గరుకుతనమును పోగొట్టు. 6) to make smooth and glossy, నున్నగా జారిపోయేటట్టు చేయు. 7) to make tidy, శుభ్రంగా చేయు.

**sleep,** ★★★ (స్లీప్) 1) *n.* nap, నిద్ర. 2) rest of body and mind occurring naturally and regularly in animals, జంతువులలో శరీర మానసిక విశ్రాంతి కొరకు సహజంగా ఏర్పడిన విశ్రాంతి విధానం. 2) a period of sleep, నిద్రాకాలం. 3) a condition like sleep, నిద్రవంటి స్థితి. 4) (Botany) a movement of plants in which they assume at nightfall positions unlike those which they have maintained during the day, మొక్కలలో రాత్రిపడిపోవు స్థితిని పొందెదు స్థితి. 5) nyctitropism, వృక్షనిద్ర. 6) –*vi.* slumber, నిద్రించు, నిద్రపోవు, శయనించు, పరుండు, పండుకొను. 7) to rest body and mind; be without ordinary thought or movement, మెదడు, శరీరము విశ్రాంతి తీసుకొను. 8) to be in a condition like sleep, నిద్రవంటి స్థితిలో ఉండు. 9) to rest, as in the grave, సమాధిలోవలె విశ్రాంతి తీసుకొను అనగా చచ్చు. 10) lie buried, పూడ్చిపెట్టబడు, మరణించు. 11) to sleep with, to have sexual relations (with), లైంగిక సంబంధం పొందు. 12) to give sleep, నిద్రపోనిచ్చు. 13) (Botany) to close petals or leaves, especially at night, రాత్రివేళలలో దళములను, ఆకులను ముడుచుకొనునట్లు చేయు.

**sleep'er,** (స్లీప(ర్)) 1) *n.* one who sleeps, నిద్రపోవువాడు. 2) a person or thing that sleeps, నిద్రపోవు వ్యక్తి. 3) a horizontal beam supporting a weight or rails, ఇనుప దారిలో కమ్ముల క్రింద పరుపబడు పలక, రాయి మొ. ది. 4) a railroad car with berths for passengers to sleep in; sleeping car, నిద్రపోవుటకు అరలు అరలుగా ఏర్పాటు–లుండు రైలుపెట్టె. 5) a heavy horizontal beam used as a support, ఆధారంగా ఉంచిన బలమైన దూలం. 6) one of the substantial strips of wood laid over concrete to enable wood floors to be nailed to it, కాంక్రీటు వేసి చెక్కతలం ఏర్పాటు చేయుటకు వాడు కొయ్య పలక. 7) a person or thing that makes an unexpected success, such as an athletic team, a motion picture, or a book, క్రీడలో, చలన చిత్రం మొదలగువానిలో అనుకోని విజయం సాధించిన వ్యక్తి. 8) a sleeping pill, నిద్రమాత్ర.

**sleep'ish,** (స్లీపిష్) *a.* drowsy, to be in a sleepy state, నిద్రమత్తుగానున్న.

**sleep'less,** **(స్లీప్‌లెస్)** 1) *a.* restless, నిద్రలేని. 2) without sleep; not sleeping; restless, నిద్రలేని, నిద్ర పోని, విశ్రాంతిలేని. 3) watchful, జాగ్రత్తగా ఉన్న. 4) wide-awake, బాగా మెలకువతో ఉన్న.

**sleep'walk'er,** **(స్లీప్‌వాక(ర్))** *n.* a person who walks about while asleep; somnambulist, నిద్రలో నడుచువాడు.

**sleep'walk'ing,** **(స్లీప్ వాకింగ్)** *n.* the act of walking while asleep; somnambulism, నిద్రలో నడచుట.

**sleep'y,** ★ **(స్లీపి)** 1)*a.* drowsy, నిద్రవచ్చుచున్న, బద్ధకంగానున్న. 2) dull, మందమైన, సోమరియైన. 3) ready to go to sleep; inclined to sleep, నిద్ర కలుగజేసెడు. 4) not active; quiet, చురుకుగాలేని. 5) inducing sleep, నిద్ర కలిగించుచున్న. 6) soporific, నిద్రమత్తుగా ఉన్న.

**sleet,** **(స్లీట్)** 1) *n.* rain mingled with snow or hail, మంచు లేక వడగండ్లతో గూడిన వాన, తుషారం. 2) partly frozen rain; snow or hail mixed with rain, కొంత మంచు రూపంతో ఉన్న వర్షం, మంచుతో కలసి ఉన్న వర్షం. 3) a thin coating of ice formed when , అతి చల్లని ప్రదేశంలో వర్షం పడినప్పుడు పలుచని మంచు పొర ఏర్పడుట. 4) –*vi.* to come down in sleet, వడగండ్ల వాన కురియు. 5) to send down like sleet, వడగళ్ళవలె క్రిందకు పడు. 6) to beat or cover with sleet, వడగళ్ళతో కప్పు లేక కొట్టు.

**sleeve,** ★★ **(స్లీవ్)** 1) *n.* the part of a garment that covers the arm or the upper part of the arm, చొక్కాచేయి. 2) a tube into which a rod or another tube fits, ఒక కడ్డీ లేక ఇంకొక గొట్టం పట్టగలిగిన గొట్టం. 3) the cover or jacket enclosing a phonograph record, ఒక ఫోనోగ్రాపు రికార్డుకు పైన ఉండే ఆచ్ఛాదన. 3) – *vt.* to fix, fasten, or couple by means of a sleeve or tube, గొట్టంలో బిగించు, కట్టు లేక కలిపికట్టు. 4) to provide (a garment) with sleeves, ఒక ఉడుపుకు చేతులు వేయు.

**sleight,** **(స్లయిట్)** 1) *n.* an artful trick, మాయ, మోసం. 2) skill, చమత్కారం. 3) skill; dexterity, నేర్పు, నైపుణ్యం. 4) a clever trick, తెలివైన హస్తలాఘవం. 5) craft or cunning, used to deceive, మోసం చేయు, జిత్తు. 6) s. of hand, హస్తలాఘవం.

**slen'der,** ★ **(స్లెండ(ర్))** 1) *a.* long and thin; not big around; slim, సన్నమైన. 2) weak, దుర్బలమైన. 3) small, కొంచెం. 4) slight; small; scanty, కొద్ది, కొంచెం,అతి తక్కువ. 5) (Phonetics) (of vowels) high, (అచ్చులు) దీర్ఘములు.

**slept,** **(స్లెప్ట్)** *p. t.* & *p. p.* of *sleep.*

**slew,** **(స్లూ)** *p. t.* of *slay,* killed somebody, చంపెను.

**slice,** ★★ **(స్లయిస్)** 1) *n.* a thin, flat, broad piece cut from something, బద్ద, చెక్క, ముక్క, పలుచని తునక. 2) a part; share, భాగం. 3) a knife or spatula with a thin, broad blade, as for serving food or turning meat while frying, కత్తి లేక చిన్న గరిట. 4) a small spade-shaped tool used for taking up printing ink, పారవంటి ఆకారముగల పరికరం. 5) –*vt.* to cut into slices, పలుచని తునుకలుగాకోయు, భాగములు చేయు. 6) to cut (off) as a slice or slices, బద్దలు బద్దలుగా కోయు. 7) to divide into parts or shares, భాగములుగా, ముక్కలుగా కోయు. 8) to remove or take up, with a slice or slice bar, పలక బద్ద, లేక బద్దతో తొలగించు. 9) to hit (a ball) so that it curves or spins to one's right if hit righthanded, కుడివైపు కొట్టగా కుడివైపుకు మెలికలు తిరునట్లు బంతిని కొట్టు.

**slick,** **(స్లిక్)** 1) *a.* smooth, smooth - tongued, dexterous; soft and glossy; sleek, మృదువైన, సౌమ్యవచనంగల, నేర్పుగల, నేర్పరియైన, చతురమైన. 2) slippery; greasy, నున్నని, జారిపోయెడు. 3) clever; ingenious; skillful; deft, తెలివైన, నైపుణ్యముగల. 4) sly; tricky, నేర్పుగల, జిత్తులు ఉన్న. 5) smooth of speech or manners but superficial; glib, పైకి మాత్రం ప్రదర్శించు మృదువైన మాటలు లేక పద్ధతులు. 6) of or like that of a smooth, tricky person; cunningly made up, మృదు స్వభావంగల, జిత్తులున్న వానివలె జిత్తులతో తయారైన.

**slid,** **(స్లిడ్)** *p. t.* & *p. p.* of *slide.* moved or made some thing move smoothly across a surface, జారినది.

**slide,** ★★ **(స్లైడ్)** 1) *vi.* slip; to move smoothly along on a surface or in a groove, as a sled moves on snow or ice, జారు, జరుగు. 2) to glide over the surface of ice or snow on the feet, or on a sled, toboggan, or the like, కాళ్ళు, చక్రాలు లేని బండి మొదలైన వాని మీద మంచుగల ఉపరితలం మీద జారు. 3) to move or go easily, quietly, or secretly, తేలికగా, నిశ్శబ్దంగా, రహస్యంగా చలించు లేక కదలు. 4) to slip as when losing one's foothold, నడిచేటప్పుడు జారిపోవు. 5) to pass by degrees; slip, అంచలంచెలుగా దాటిపోవు, జారు. 6) to pass quietly and secretly;go unre- garded, రహస్యంగా, నిశ్శబ్దంగా తెలియకుండా పోవు. 7) –*vt.* slip, to cause to move smoothly along on a surface or in a groove, జారవిడుచు, జరిగించు. 8) to put quietly or secretly, రహస్యంగా, నిశ్శబ్దంగా ఉంచు. 9) –*n.* the act of sliding, జారు, జారునట్టిది. 10) a smooth surface for sliding on, జారటానికి వీలుగా ఉన్న నున్నని ఉపరితలం. 11) a kind of sloping surface or chute down which children slide, పిల్లలు జారే వాలుప్రదేశం.

11) a track, rail, groove, or smooth channel on or in which something slides, పట్టాలు, రైలుగాడి లేక మెత్తని మార్గం. 12) something that slides or that works by sliding, జారుడు వలన పనిచేయునది. 13) sliding seat, వెనుకకు ముందుకు కదలు ఆసనం. 14) a mass of snow and ice or dirt and rocks sliding down; landslide; avalanche, క్రిందకు జారిపడే మంచు, చెత్త, రాళ్ళు, మొదలైనవి. 15) the sliding down of such a mass, కొండచరియలు ముక్కలై క్రిందపడుట. 16) a downward movement; downswing; decline, అథోచలనము, క్రిందికిపడటం. 17) a small thin sheet of glass on which objects are placed in order to look at them under the microscope, వస్తువులనుంచి సూక్ష్మదర్శిని క్రింద పరిశీలించ టానికి వీలైన గాజుముక్క. 18) a small transparent photograph made of glass or film, గాజు లేక ఫిల్ముతో చేసిన పారదర్శకమైన ముక్క. 19) a framed opening in a wall between two rooms for passing things through, రెండు గదులకు మధ్య గోడలో చేసిన ఖాళీ.

**slid'er,** (స్లైడర్) 1) *n.* a sliding part of an instrument or machine, లాగిన ముందుకువచ్చెడు, గొట్టం మొ. యంత్రముల భాగం. 2) a person who slides, జారే మనిషి. 3) a sliding thing or part, ముందుకు వెనుకలకు జారే భాగం లేక వస్తువు. 4) the toothed portion of a zipper, జిప్పుకు పండ్లు ఉండే భాగం.

**slight,** ★★★ (స్లైట్) 1) *a.* small, little, స్వల్పమైన, కొంచెం, చిన్న, కొద్ది. 2) not much; not important; small, అవశ్యకంకాని, ముఖ్యంకాని. 3) not big around; slender; slim, పెద్దదికాని, సన్నని. 4) –*n.* neglect, అలక్ష్యం, ఉపేక్ష, అసడ్డ. 5) contempt, తృణీకరణం. 6) indignity, అగౌరవం. 7) an act showing neglect or lack of respect, శ్రద్ధలేని, అగౌరపరిచే. 8) slighting treatment shown to one who expects courtesy and friendliness, మర్యాద, స్నేహం, ఆశించే వ్యక్తిని అగౌరవపరచే ప్రవర్తన. 9) –*vt.* disregard, to pay too little attention to; treat as of little value or importance; neglect, అలక్ష్యం చేయు.

***synonyms :*** delicate, meagre, scanty.
***antonyms :*** considerable, large, significant.

**slight'ingly,** (స్లైటింగ్‌లి) *adv.* that slights; contemptuous; disdainful, అలక్ష్యంగా, తిరస్కారంతో.

**slight'ly,** ★★★ (స్లైట్‌లి) 1) *adv.* in a small degree; in a slight manner, స్వల్పంగా, అల్పంగా, కొంచెంగా. 2) to a slight degree; a little; somewhat, కొద్ది పరిమాణంలో, కొద్ది, కొంత.

**slim,** (స్లిమ్) 1) *a.* thin, slender; సన్నమైన, బక్కపలుచని. 2) small or slight; weak, కొద్ది, కొంత, బలహీనమైన. 3) meagre; scanty, తక్కువ, దాదాపు లేనట్లుగా.

***synonyms :*** faint, lean, trim.
***antonyms :*** chubby, strong.

**slime,** (స్లయిమ్) 1) *n.* soft earth, బంకమన్ను. 2) soft, sticky mud or something like it, మెత్తని, జిగురైన లేక అటువంటి. 3) a sticky, slippery, substance given off by certain animals, such as snails, slugs, and fish, నత్తలు, చేపలు మొదలైనవి విసర్జించే జిగురైన, జారిపోయే పదార్థం. 4) disgusting filth, అసహ్యం కలిగించే, మురికియైన.

**slim'y,** (స్లయిమి) 1) *a.* resembling slime, బంకమన్నుగల, బంకమన్నువంటి. 2) covered with slime, బంకగానున్న. 3) of slime; like slime, బంకమన్ను యొక్క, బంకమన్నువంటి. 4) disgusting; vile; filthy, అసహ్యం కలిగించే మురికి.

**sli'ness** (స్లినెస్) slyness. 1) – *n.* cleverness skilfulness and cunningness, తెలివి, నైపుణ్యము, జిత్తుల మారి. 2) something lacking honesty or straightforwardness, నిజాయితీ లేక సూటిదనం లేనిది.

**sling,** (స్లింగ్) 1) *n.* a strap or pocket with a string attached to each end for hurling a stone, ఒడిసెల, ఒడిసె. 2) a throw, విసరు. 3) a stroke, వ్రేత. 3) a throw; hurling or casting, విసరుట లేక త్రోయుట. 4) a hanging loop of cloth, usually fastened around the neck, to support an injured arm or hand, విరిగిన చేయికి ఆధారముగా ఉంచి మెడ నుంచి వ్రేలాడునట్లు చేసి ఉంచిన వస్త్రము. 5) a loop of rope, band, or chain by which heavy objects are lifted, carried, or held, బరువైన వస్తువులు పైకెత్తుటకు, మోయుటకు లేక ఎత్తి ఉంచుటకు ఏర్పాటుగా ఉంచిన త్రాడు, పట్టీ లేక గొలుసు. 6) –*vt.* throw with a sling, ఒడిసెలతో విసరు, వేయు. 7) to throw; cast; hurl; fling, నెట్టు, విసరు, వ్రేలాడదీయు. 8) to raise, lower, or move, with a sling or slings, పట్టీతో పైకెత్తు, దించు. 9) to hang in a sling; hang so as to swing loosely, పట్టీతో వ్రేలాడు, వదులుగా వ్రేలాడునట్లు వ్రేలాడదీయు. 10) to hang up or suspend (as a hammock), from one part to another, ఒక భాగం నుంచి ఇంకొక భాగానికి వ్రేలాడదీయు. 11) to mix; serve, కలుపు, వడ్డించు.

**slink,** (స్లిన్క్) *vi.* to move in a secret, guilty manner; sneak, దొంగతనంగా దాగిపోవు, మెల్లగా జారి పోవు.

**slip,** ★★★ (స్లిప్) 1) *vi.* slide, జారు, జరుగు. 2) to go or move smoothly, quietly, easily, or quickly; escape unnoticed, err, తెలియకుండ వెళ్లిపోవు. 3) to move out of place; slide, స్థానము నుండి తప్పిపోవు. 4) to slide suddenly without wanting to, తెలియకుండా అకస్మాత్తుగా జరుగు. 5) to

make a mistake or error, తప్పు లేక తప్పిదం చేయు. 6) to pass without notice; pass through neglect; escape, తెలియకుండా జారిపోవు, అశ్రద్ధతో జారిపోవు, తప్పించుకొనిపోవు. 7) to fall off; decline; deteriorate, పడిపోవు, పతనం చెందు, క్షీణత పొందు. 8) –*vt.* omit; to cause to slip; put, push, or draw with a smooth or sliding motion, జారవిడచు, పొరపాటున విడిచిపెట్టు. 9) to put (on) or take (off) quickly and easily, వేసుకొనుట, తీసివేయుట తేలికగా చేయుట. 10) to get loose from; getting away from; escape from, జారిపోవు, దాటిపోవు, తప్పిపోవు. 11) to allow (especially an anchor cable) to run out entirely, frequently with a buoy attached, often leaving an anchorage hastily, లంగరుతీగ పూర్తిగా పోవునట్లు చేయు. 12) to untie (a knot); undo, ముడివిప్పు. 13) (of animals) to bear (young) prematurely; slink, (జంతువులు) ముందుగానే పిల్లలను పెట్టు. 14) to let pass; neglect, దాటిపోనిచ్చు, అశ్రద్ధచేయు. 15) –*n.* act of slipping, జారుట. 16) escape, పొరపాటు, తప్పించుకొని పోవుట. 17) strip, చీలిక, ముక్క. 18) the act or fact of slipping, తప్పించుకొని పోవుట. 19) a thing that covers and can be slipped on or off; covering, మూతగా ఉండి తిరిగి తీయుటకు వేయుటకు వీలుగా ఉండు. 20) a sleeveless garment worn under a dress or gown, ఒక దుస్తుల జతకు లేక గౌనుకు లోనవేసుకొను చేతులులేని ఉడుపు. 21) a space for ships between two wharves or in a dock, నౌకాశ్రయంలో గానీ రెండు నౌకల వార్ఫులోగానీ గలస్థలం. 22) an inclined platform alongside of the water, on which ships are built or repaired, నీటిని సమాంతరంగా ఓడల నిర్మాణం లేక మరమ్మతుల కోసం నిర్మించిన కాలువల వేదిక. 23) a leash for one or two dogs, designed for quick release, రెండు మూడు కుక్కలు మాత్రం పట్టటానికి వీలుగా చేసిన నిర్మాణం. 24) (cricket) a position behind and to the side of the wicketkeeper, వికెట్ రక్షకునికి వెనుకగా ప్రక్కగా ఏర్పాటు చేసిన స్థానం. 25) a player in this position, ఈ స్థానంలో ఉండే క్రికెట్ ఆటగాడు. 26) a fault in rock due to the sinking of one section, పెద్ద శిలలో ఒక భాగం క్రుంగుటచే ఏర్పడిన చీలిక. 27) a movement producing such a fault, చీలికను ఏర్పరచిన శిలా ఫలకం. 28) a small, narrow piece of paper on which a record is made, కొంత సమాచారం వ్రాసిన చిన్న వెడల్పులేని కాగితం. 29) a narrow strip, such as of wood or land, కొయ్య లేక నేల యొక్క సన్నని ముక్క. 30) a small branch or twig cut from a plant, used to grow a new plant, కొత్త మొక్కగా పెరిగే చిన్న కొమ్మ నుంచి ఖండించిన పుల్ల. 31) a galley proof, ముద్రణలో వాడు చిత్తు ప్రూఫ్ కాగితములు.

**slip'knot',** (స్లిప్‌నాట్) 1) *n.* a knot made to slip along the rope or cord around which it is made; running knot, జారుముడి. 2) a knot that can be undone by pulling the end, దూముడి, ఉచ్చు.

**slip noose,** (స్లిప్‌నూజ్) a noose with a slipknot, ఉచ్చు జారుముడి.

**slip'per',** ★ (స్లిపర్(ర్)) 1) *n.* one who slips, జారువాడు. 2) that wh. slips away, జారునది. 3) a loose shoe that slips, చెప్పు, ముచ్చె, పైజారు. 4) a light, low shoe that is slipped on easily, తేలికైన ఎత్తుండని పాదరక్ష. 5) a person or thing that slips, జారిపడు వ్యక్తి.

**slip'pery,** (స్లిపరి) 1) *a.* glib, జారెడు, జారైన, నున్నని. 2) unstable, దిటవు కాని, నమ్మరాని, అనిశ్చయమైన, చపలమైన. 3) causing or likely to cause slipping, జారునట్లు లేక జారెడి విధముగా. 4) slipping away easily, తేలికగా జారు. 5) difficult to catch or hold, పట్టుకొనుటకు కష్టమైన. 6) not to be depended on; shifty; tricky, ఆధారపడతగని. 7) licentious, అనుమతిగల. 8) wanton; unchaste, శీలంలేని.

**slip'shod',** (స్లిప్‌షాడ్) 1) *a.* careless, slovenly, అశ్రద్ధయైన. 2) careless as in dress, habits, or speech, అజాగ్రత్తయైన. 3) untidy; slovenly, అశుభ్రమైన. 4) shuffling, శ్రద్ధలేని. 5) wearing slippers or shoes worn down at the heel, స్లిప్పర్లు లేక మడమలపై ధరించే పాదరక్షలు.

**slip'shoe,** (స్లిప్‌షూ) *n.* an outer covering for the foot not reaching above the ankle, చెప్పు, పైజారు.

**slit,** (స్లిట్) 1) *n.* a long cut, బీట. 2) a straight, narrow cut, tear, or opening, నిడుపుకోత. 3) –*vi.* to cut or tear in a straight line, కోయు, చీల్చు, చీలికలు చేయు, పగులు. 4) to make a long, straight cut or tear in, పొడవైన నిలువుకోతకోయు. 5) to cut off, కోయు. 6) sever, చిట్లునట్లుచేయు.

**slith'er,** (స్లిదర్(ర్)) 1) *a.* slippery, జారెడు, జారుగానున్న. 2) –*vi.* slide, జారిపోవు.

**sliv'er,** (స్లివర్(ర్)) 1) *n.* a long piece cut off, నిడుపుబద్ద, చీలిక. 2) a long, thin piece that has been split off, broken off, or cut off; splinter, చీల్చిన, పగులగొట్టిన లేక కోసిన పొడవైన సన్నని ముక్క, చీలిక ముక్క. 3) a loose fiber, such as of wool, cotton, or flax, ఉన్ని, లేక నారయొక్క సన్నని పీచు. 4) a tall and very narrow building, ఎత్తైన చాలా వెడల్పు తక్కువగల భవనం. 5) –*vt.* slit, చీలికలుచేయు, చీల్చు, నిడుపైన బద్దలు చేయు. 6) to split or break into slivers, చీలికలుగా విభజించు లేక చీల్చు.

**'slogan,** ★ **(స్లోగన్)** 1) *n* : a short catchy phrase for advertising or propagation, ప్రదర్శనకోసం, ప్రచారంకోసం ఉద్దేశించిన ఒక ఆకర్షణీయ పదబంధం – నినాదం. 2) a party cry or motto, రాజకీయ పార్టీల నినాదం. 3) a war cry or battle cry, యుద్ధనినాదం.

**slog'ness, (స్లాగ్‌నెస్)** *n.* want of speed, tardiness, want of readiness or promptness, dilatoriness, dullness, sluggishness, మెల్లన, ఆలస్యం, మందత.

**sloop, (స్లూప్)** *n.* a sailboat having one mast, a mainsail, a jib, and sometimes other sails. A sloop has fore-and-aft rigging, ఒంటిస్తంభపు ఓడ.

**slop, (స్లాప్)** 1) *n.* liquid carelessly spilled or splashed about, చిందిననీళ్లు, మురికి నీళ్లు. 2) a thin, liquid mud or slush, పలుచని బురద. 3) weak sentiment; gush, బలహీన ప్రవృత్తి. 4) –*vt.* to spill (liquid); splash, చిందబోయు, ఒలుకబోయు. 5) to give slop or slops to, మురికి నీటిని ఇచ్చు. 6) – *vi.* to run over in spilling, చిందటంతో పొర్లిపారు. 7) to splash through mud, slush, or water, బురదను చిందగొట్టుట.

**slope,** ★★ **(స్లోప్)** 1) *n.* & *a.* slant, incline (*n.*), inclined (*a.*), ఏటవాలు, దిగుడు, ఎగుడు. 2) –*vt.* & *vi.* slant, ఏటవాలుగాచేయు. 3) incline, ఏటవాలుగా నుండు.

> **NOTE :** *Slope* and *slant* mean going at an angle. But *slope* suggests an angle more nearly horizontal and *slant* suggests an angle more nearly vertical. eg : *a slope on the road, a slant of the valley.*)

**slop'ing, (స్లోపింగ్)** *p.a.* that slopes, ఏటవాలైన.

**slop'ingly, (స్లోపింగ్‌లి)** *adv.* in a sloping manner, ఏటవాలుగా.

**slop'y, (స్లోపి)** *a.* sloping; inclined; oblique, ఏటవాలైన.

**slot,** ★ **(స్లాట్)** 1) *n.* a small, narrow opening or depression, especially a groove or notch into which something can be pushed or fitted, నిడుపాటికోత లేక కన్నం. 2) a narrow opening on the leading edge of an airplane wing, విమానం రెక్క యొక్క ముందు భాగంలో ఉండే సన్నని చీలిక. 2) a place or position in a schedule, list, or series, ఒక పట్టిక, లేక వరుసలలో స్థలం.

**sloth, (స్లాత్)** 1) *n.* laziness, బద్ధకం, సోమరితనం, ప్రాలుమాలిక. 2) slowness, మందత, మెల్లన. 2) a very slow-moving mammal, దేవాంగిపిల్లి. 3) unwillingness to work or exert oneself, పనిచేయుటకు, కష్టపడుటకు అంగీకరించని. 4) laziness; idleness, బద్ధకము, 5) slowness, మందత.

**sloth-bear, (స్లాత్‌బేర్)** *n.* a long-haired bear of India and Ceylon (Sri Lanka), ఎలుగుబంటిలో ఒకజాతి.

**sloth'ful, (స్లాత్‌ఫుల్)** 1) *a.* sluggish, lazy, సోమరియైన, బద్ధకముగల, మందతగల. 2) unwilling to work or exert oneself; lazy; sluggish; idle, పనిచేయుటకు శ్రమించుటకు అంగీకరించని. 3) characterized by sloth, సోమరితనం గుణంగాగల.

**slouch, (స్లవుచ్)** 1) *n.* to stand, sit, walk, or move in an awkward, drooping manner, తల వ్రేలవేసికొనుట. 2) to droop or bend downward, క్రిందకు వంచుకొను.

**slough, (స్లవ్)** 1) *n.* a soft, deep, muddy place; mud hole, mire, లోతుగల బురద, అడుసు. 2) the cast-off skin of a serpent or a similar animal, (స్లఫ్) పాము మొ. వాని పొర లేక కుబుసం. 3) scab, పుండుమీద ఎండి రాలిపోవు పక్కు. 4) a swam- py place; marshy inlet; slew; slue, చిత్తడి స్థలం. 5) hopeless, discouragement; degradation; decline, నిరాశాపూరిత నిరుత్సాహం, క్షీణత, పడిపోవుట. 6) –*vt.* peel or be cast off, పక్కుకట్టి రాలిపోవు. 7) to swallow up in a slough, బురదనేలలో తినివేయు.

**slough'y, (స్లవీ)** *a.* soft and muddy; full of soft, deep mud; miry, బురదగల.

**slov'en, (స్లావన్)** *n.* a person who is untidy, dirty, or careless in dress, appearance, habits, or work, శుభ్రం లేనివాడు, మురికిగా ఉండు వాడు.

**slov'enly, (స్లవెన్లీ)** 1) *a.* untidy; dirty, or careless in dress, appearance, habits, or work, శుభ్రంలేని. 2) –*adv.* in a slovenly manner, అశుభ్రంగా.

**slow,** ★★★ **(స్లో)** 1) *a.*not quick, dull, మెల్లని,ఆలస్యమైన, చురుకులేని. 2) taking a long time; taking longer than usual; not fast or quick, మాములు కంటే ఎక్కువ సమయము తీసుకొను వేగం. 3) behind time; running at less than proper speed, వెనుకపడు సరియైన వేగం కంటే తక్కువ. 4) showing a time earlier than the correct time, సరియైన కాలం కంటే ముందుకాలం చూపు. 5) causing a low or lower rate of speed; retarding, తక్కువ వేగ ప్రమాణము చూపుచున్న. 6) burning or heating slowly or gently, నెమ్మదిగా వేడి అగుచున్న, మండుచున్న. 7) not quick to understand; dull, త్వరగా అర్థం చేసుకొనలేని. 8) not fast or hurried; leisurely, మందమైన, అవసరమైనంతగా వేగంలేని. 9) not readily stirred or moved; not hasty, వెంట వెంట కలియబెట్టని,

కదలించని, తొందఱలేని. 10) not ready or willing, సిద్ధముగాలేని, ఇష్టంగా లేని. 11) *–a.* in a slow manner or way; slowly, నెమ్మదిగా, నెమ్మది అయిన పద్ధతిలో 12) *–vt.* to make slow or slower; reduce the speed of, క్రమంగా, నెమ్మదిగా ఇంకా వేగమును తగ్గించు. 13) *–vi.* to become slow, వేగమును తగ్గించు. 14) go slower, నెమ్మదిగాపోవు.

**slow'ly,** ★★★ **(స్లోలి)** *adv.* tardily, మెల్లగా.

**slow'ness, (స్లోనెస్)** *n.* taking a long time; taking longer than usual; not fast or quick, మెల్లన, ఆలస్యం, మందత.

**sludge, (స్లజ్)** 1) *n.* soft mud; mire; ooze; slush, బురద, అడుసు, రొంపి. 2) a soft, thick, muddy mixture, deposit, or sediment, మెత్తని, గట్టిగా ఉన్న బురద మిశ్రమం. 3) small broken pieces of floating ice, చిన్న చిన్న మంచు ముక్కలు.

**slue, slew, (స్లూ)** 1) *vi. & vt.* to turn round, తిరుగు. 2) twist, త్రిప్పు. 3) *–n.* a swampy place, బురదగల చోటు. 4) marshy inlet, చిత్తడి ప్రవేశ స్థలం. 5) a large number of amount; lot, ఎక్కువ మొత్తం.

**slug, (స్లగ్)** 1) *n.* sluggard, సోమరి. 2) a slow-moving, slimy animal like a snail, without a shell or with only a very small shell, ఒకజాతి పురుగు, మెట్ట నత్త. 3) a caterpillar or other insect larva that looks like a slug, మెట్టనత్తవలె కనిపించు, గొంగళిపురుగు యొక్క డింభకం. 4) anything slow-moving or sluggish, such as a person, animal, or wagon, నెమ్మదిగా మెట్ట నత్తవలె కదిలే వ్యక్తి, జంతువు లేక వ్యాగను. 5) a piece of lead or other metal for firing from a gun, తుపాకీలో వేయు ఒక విధమైన గుండు. 6) a round metal piece or counterfeit coin inserted in a coin-operated machine instead of a genuine coin, నాణెంతో పనిచేసే యంత్రంలో వేసిన చెల్లని నాణెం వంటి వస్తువు. 7) a strip of metal used to space lines of type, అక్షరాల వరుస ఏర్పరచటానికి వాడే సన్నని లోహపు బద్ద. 8) (Physics.) a unit of mass, equal to about 32.17 pounds, which has an acceleration of one foot per second when acted upon by a force of one pound, ద్రవ్యరాశి ప్రమాణం. 9) a drink; shot, ఒక పానీయం. 10) a hard blow, especially with the fist, గట్టి ముష్టి ఘాతం. 11) *– vt.* (printing) to insert slugs between lines of (type), అక్షరములు అచ్చు కూర్చుటలో చిన్న చిన్న ముక్కలు ఉంచి ఖాళీలను ఏర్పరచు. 12) to load (a gun) with slugs, తుపాకి చిన్న రవ్వలతో కూర్చు. 13) *–vi.* to be inactive or slothful, మందంగా చురుకుతనం లేకుండా ఉండు. 14) to move slowly, నెమ్మదిగా కదలు, చరించు.


slug

**slug'gard, (స్లగర్డ్)** 1) *n.* a lazy, idle person, సోమరి. 2) a drone, పాటుపడనివాడు.

**slug-gish, (స్లగిష్)** 1) *a.* indolent, సోమరియైన, పాటుపడని. 2) slow, dull; not active; slow-moving; lacking energy or vigor, వేగములేని, చురుకులేని. 3) lazy; idle, సోమరియైన. 4) moving very slowly; having little motion, నెమ్మదిగా కదలే. 5) slow; tardy, నెమ్మదియైన.

**sluice, (స్లూస్)** 1) *n.* a flood-gate, నీళ్లు బయటికి విడుచుటకును, నిలుపుటకును ద్వారమేర్పరచిన తూము. 2) channel, కాలువ. 3) a structure with a gate or gates for holding back or controlling the water of a canal, river, or lake, నీళ్లకాలువ నుంచి నీరు బయటకు పంపటానికి, నిలిపి వేయటానికి వీలుగల నిర్మాణం. 3) a gate that holds back or controls the flow of water, నీటిప్రవాహాన్ని నిరోధించగలిగే తలుపు. 4) the water held back or controlled by such a gate, ఈ తలుపు వెనుక ఆపివేయబడిన నీరు. 5) a valve, pipe, or other device that regulates the flow of water into or out of some receptacle, కవాటము, గొట్టము లేక నీటిని నియంత్రించే ఇతర పరికరం. 16) a long, sloping trough through which water flows, used to wash gold from sand, dirt, or gravel, పొడవుగా ఉండి, ఇసుక, చెత్త, రాళ్ళనుంచి బంగారం వేరుచేయటానికి ఉపయోగించే తొట్టె. 17) a channel for carrying off overflow or surplus water, అధికమైన లేక పొంగి పొరలే నీటిని బయటకు పంపే కాలువ. 18) *–vt.* to let out or draw off (water or other fluid) by opening a sluice, తూము విడిచి నీళ్లు పారించు. 19) to flush or cleanse with a rush of water; pour or throw water over; slush, నీటితో కొట్టివేయు లేక శుభ్రపరచు. 20) to wash (gold) from sand, dirt, or gravel in a sluice, ఇసుక, చెత్త లేక రాళ్ళు మొదలైన వాటి నుంచి తూము ద్వారా బంగారమును కడుగు. 21) to carry or send (logs) along a channel of water, ఒక కాలువ ద్వారా దుంగలను పంపు. 22) *– vi.* to flow or pour in a stream; rush, ప్రవాహంలోపోయు, పారించు.

**slum'ber, (స్లంబ(ర్))** 1) *n.* a sleep; light sleep; doze, అల్పనిద్ర, కునుకు. 2) *–vt.* doze, కొంచెము నిద్రపోవు, కునుకు. 3) to sleep; sleep lightly; doze, నిద్రించు, నిద్రలో తూగు. 4) to be like a person asleep; be inactive, నిద్రించుచున్న వానివలె. 5) to be negligently inactive, అశ్రద్ధతో చురుకుదనం లేక ఉండు. 6) *–vt.* to pass in slumber, అల్పనిద్రతో గడిపివేయు.

**slur, (స్ల(ర్))** 1) *n.* a stain, mark, మచ్చ, కళంకం. 2) a slight reproach, నింద, దూషణ. 3) stigma, disgrace, అపకీర్తి. 4) to pass lightly over; go through hurriedly or in a careless way,

కొద్దిగా దాటిపోవు. 5) to pronounce in an incomplete or indistinct way, అస్పష్టమైన, అసంపూర్తి విధానంలో ప్రకటించు. 6) to mark with a slur; to harm the reputation of; insult; slight, మచ్చ కలిగించు, వేరొకరి గౌరవమునకు హానిచేయు, అవమానించు, తక్కువచేయు. 7) to smear; stain; sully, పూసి మరకలు చేయు. 8) *–vt.* soil, మచ్చలు కలుగజేయు, కళంకంచేయు. 9) to insult or to utter demeaning statement about somebody, disgrace, అపకీర్తి కలుగజేయు. 10) disparage, తక్కువపరచు, తక్కువగా చెప్పు. 11) to pronounce sounds or words so that they can not be distinguished, దాటిపోవు, అస్పష్టంగా పలుకు.

**slush,** (స్లష్) 1) *n.* partly melted snow; snow and water mixed, మురికినీళ్ళు, కొంత కరిగిన మంచు, మంచు నీరుల మిశ్రమం. 2) soft mud; mire, మెత్తని బురద. 3) silly, sentimental talk, writing, or other expression; drivel, అర్థంలేని, భావోద్వేగపు మాటలు. 4) a mixture of grease and other materials for lubricating, కందెన, గ్రీజు ఇతర పదార్థాల మిశ్రమం. 5) a mixture of white lead and lime, used for painting parts of machinery to prevent them from rusting, తుప్పు పట్టకుండా యంత్ర భాగాలకు వేయు తెల్లసీసం, సున్నముల మిశ్రమం. 6) used or spoiled fat from a ship's galley, ఓడలో వాడివేసిన లేక చెడిపోయిన కొవ్వు. 7) *–vt.* to splash or soak with slush or mud, బురదలో నాన్చు లేక చిమ్ము. 8) to grease, polish, or cover with slush, గ్రీజుపూసి మెరుగుపెట్టు లేక మడ్డిపూయు. 9) to fill up or cover with mortar or cement, గచ్చులేక సిమెంటుతో నింపివేయు. 10) to wash with much water, ఎక్కువనీటితో కడుగు. 11) *–vi.* to go or walk through slush or mud, బురదలోనుంచి నడుచు. 12) to move with a splashing sound, తపతప., నీళ్లు చిందగొట్టిన శబ్దం చేసుకొంటు నడుచు.

**slush fund,** (స్లష్‌ఫన్డ్) 1) money collected or set aside for dishonest purposes, such as bribery, or for political campaigning or the like, అవినీతికర కార్యనిధి, అవినీతికరంగా లంచం ఇవ్వటానికి, రాజకీయ ఉద్యమాలకోసం ప్రత్యేకించిన నిధి. 2) a fund of money obtained from the sale of waste fat on ship or in camp, ఓడ మీదగల పనికిరాని కొవ్వు లేక ఒక చోటుగలదానిని అమ్ముటచే వచ్చిన ధనం.

**slut,** (స్లట్) 1) *n.* a dirty, untidy woman or girl; slattern, a slovenly woman, అశుభ్రమైన ఆడుది. 2) bitch, ఆడకుక్క. 3) a woman or girl of loose morals, నీతిలేని స్త్రీ. 4) a female dog; bitch, ఆడకుక్క.

**slut'tish,** (స్లటిష్) 1) *a.* dirty; untidy, అశుభ్రమైన ఆడుది. 2) loose in morals, నీతిలేని.

**sly,** (స్లై) 1) *a.* shrewd, చమత్కారమైన, నేర్పైన. 2) cunning; able to fool, trick, or deceive; cunning; crafty; tricky; wily, కుత్సితమైన, కపటమైన. 3) such as a sly person would use, చమత్కార పురుషుడు ఉపయోగించునట్టి. 4) playfully mischievous or knowing; roguish, సరదాకు అల్లరిపట్టించే. 5) acting secretly or stealthily, రహస్యంగా పనిచేయు. 6) skilled; wise, నైపుణ్యం గల, తెలివిగల.

**sly'ness,** (స్లైనెస్) *n.* cunningness, craftiness, జిత్తులమారితనం, కుయుక్తి, కపటం.

**smack,** ★ (స్మాక్) 1) *n.* a blow, slap, దెబ్బ, చరపు. 2) a loud kiss, చప్పుడు అగునట్లు పెట్టుకొను ముద్దు. 3) a slight taste, రుచి, కొద్దిరుచి. 4) a quick sharp noise of the lips, పెదవుల చప్పుడు. 5) the noise of a whip, కొరడా (జాటీ) చప్పుడు. 6) a trace; touch; suggestion, కొద్ది, లేశం, స్పర్శ, సలహా. 7) a small quantity; taste; mouthful, లేశ మాత్రము, నోటి నిండా. 8) a smacking movement of the lips, ప్ అనే శబ్దం వచ్చే పెదవుల చప్పుడు 9) the sharp sound made in this way, ఈ రకంగా చేసిన ధ్వని. 10) a loud kiss, పెద్దగా పెట్టుకొన్న ముద్దు. 11) a slap, చెంపదెబ్బ. 12) a crack (as of a whip), కొరడాతో చేసిన శబ్దం. 13) *–vi.* make noise by the separation of lips, పెదవులతో చప్పుడు చేయు. 14) have a taste or flavour, రుచి కలిగియుండు. 15) have any character, ఏదేని గుణం కలిగియుండు. 16) to have a taste, trace, or touch (of), రుచి, స్పర్శ, గుర్తుకలిగి యుండుట. 17) *–vt.* make a sharp noise by striking, కొట్టి లేక విసరి చప్పుడుచేయు.

**small,** ★★★ (స్మాల్) 1) *a.* little, చిన్న. 2) tiny, స్వల్పమైన. 3) puny, కొంచెం, కొద్ది. 4) trivial, అనావశ్యకమైన. 5) not large or great, చిన్నదైన, పెద్దదికాని. 6) little in size; not large as compared with other things of the same kind, అదే రకమైనవానితో పోల్చితే పెద్దదికాని. 7) not fully grown or developed; young, పూర్తిగా పెరిగి పెద్దదికాని. 8) not great in amount, degree, extent, duration, value, or strength, ఎక్కువ మొత్తం కాని, సమయం, విలువ, బలం, పరిమాణంలేని. 9) having low value or rank; low, తక్కువ విలువ లేక స్థాయి కలిగిన. 10) not important, ప్రాముఖ్యతలేని. 11) of little interest, ప్రత్యేకతలేని. 12) not prominent; humble; modest, ప్రాముఖ్యతలేని, సాధారణ వినయంగల. 13) having little land or capital; doing business on a limited scale, భూమి, పెట్టుబడిలేని. 14) having or showing littleness of mind or character; mean; ungenerous, హీనబుద్ధిగల, ఉదారతలేని. 15) having little strength; gentle; soft; low, బలంలేని, నెమ్మదైన, మెత్తని. 16) diluted; weak, సజలం చేసిన, బలహీనమైన.

**small'clothes,** (స్మాల్‌క్లోద్స్) *n.* knee breeches, especially close-fitting ones, చెడ్డీ, పొట్టిలాగు.

**small'pox,** (స్మాల్‌పాక్స్) *n.* a very contagious disease with fever and blisters on the skin that often leave permanent scars shaped like little pits; variola, మశూచి(రి)కం, స్ఫోటకం, అమ్మవారు.

**smalt,** (స్మాల్ట్) 1) *n.* glass melted and tinged blue, కరగబెట్టి నీలిరంగు కలిపి చేసిన అద్దం. 2) common glass colored a deep-blue, ముదురునీలిరంగు వేసిన సాధారణ అద్దం.

**smart,** ★★ (స్మార్ట్) 1) *n.* a sharp pain, especially a local pain, pricking pain, చురుకుమను నొప్పి. 2) severe pain in mind; keen mental suffering; grief; sorrow; remorse, మనసు నొప్పి, దుఃఖం. 3) –*a.* sharp, తీక్షణమైన. 4) poignant, కారమైన. 5) shrewd, నొప్పించెడు, చుఱుకుమనెడు, చుఱుకైన, సూక్ష్మబుద్ధిగల. 6) spruce, సొగసైన, నీటైన. 7) sharp and severe; stinging, చురుకుదనంగల, గట్టి. 8) keen; active; lively, తీక్షణమైన, ఉత్సాహవంతమైన. 9) quick at learning; clever; bright, నేర్చుకొనుటలో చురుకైన, తెలివైన, చురుకుదనంగల. 10) fresh and neat in appearance, తాజాగా శుభ్రంగా కనిపించు. 11) in good order, సరియైన పద్ధతిలో. 12) stylish; fashionable, చక్కని విధానంలో ఆధునికంగా ఉండే. 13) fairly large; considerable, బాగా పెద్దగా, తగినంత. 14) operated or guided by computer, కంప్యూటర్‌చేత నిర్దేశింపబడునట్టి. 15) causing sharp pain, చురుకుమనే నొప్పి పుట్టించునట్టి. 16) –*vi.* to feel sharp pain, నొప్పిజెందు, నొచ్చు, దుఃఖించు. 17) to cause sharp pain; to feel distress or irritation, చురుకుమనే నొప్పి పుట్టించు. 18) to suffer severely, తీవ్రంగా బాధపడు.

***synonyms :*** bright, clever, elegant.
***antonyms :*** dumb, slow, stupid.

**smart'ness,** (స్మార్ట్‌నెస్) 1) *n.* sharpness, చురుకుదనం. 2) a neat and well cared for appearance, నీటు, సొగసు.

**smash,** ★ (శ్మాష్) 1) *vt.* crush; to break into pieces with violence and noise; shatter, పగులగొట్టు, బ్రద్దలుచేయు. 2) to flatten by a crushing force, నొక్కి చదునుచేయు. 3) to break, beat, or dash with violence, బలంగా పగులకొట్టి ముక్కలుచేసి బ్రద్దలుచేయు. 4) to destroy; ruin, నాశనముచేయు, శిథిలము చేయు. 5) to cause to fail financially; bankrupt, ఆర్థికముగా దెబ్బతీయు, దివాలా తీయించు. 6) to hit (a tennis ball) with a hard, fast overhand stroke; kill, గట్టి దెబ్బతో టెన్నిస్ బంతిని కొట్టు. 7) to hit (a person or thing) with a hard blow, వ్యక్తి లేక వస్తువును గట్టిగా కొట్టు. 8) –*n.* a violent breaking; shattering; crash, పగిలిపోవుట, బ్రద్దలవుట, వినాశం. 9) the sound of a smash or crash, గొప్ప ఓటమి. 10) a crushing defeat, గొప్ప ఓటమి. 11) disaster, ఆపద. 12) overthrow, పరాజయం. 13) a business failure, వ్యాపారంలో ఓటమి. 14) bankruptcy, దివాలా. 15) a hard blow, గట్టి దెబ్బ. 16) a drink made of water, mint, sugar, and brandy or other alcoholic liquor, served with ice, ఒక రకమైన సారాయితో చేసిన పానీయం.

**smat'ter,** (శ్మాట(ర్)) 1) *vi.* to have a slight or superficial knowledge, అల్పజ్ఞానం కలిగియుండు. 2) talk superficially or ignorantly, ఏ విషయమును గూర్చియైన పైపైన లేక తెలియక మాటలాడు. 3) –*vt.* to speak (a language) with only slight knowledge of it, కొద్దిపాటి జ్ఞానంతోనే ఒక భాషను మాట్లాడు. 4) to study or learn superficially, పైపైన అధ్యయనముచేయు. 5) –*n.* superficial knowledge, slight knowledge; smattering, అల్పజ్ఞానం.

**smat'terer,** (శ్మాటర(ర్)) *n.* a person who smatters; dabbler, అల్పజ్ఞానం గలవాడు.

**smat'tering,** (శ్మాటరింగ్) 1) *n.* slight or superficial knowledge, అల్పజ్ఞానం. 2) a small amount or number, కొద్దిసంఖ్య లేక మొత్తం.

**smear,** (స్మీ(ర్)) 1) *vt.* daub; to cover or stain with anything sticky, greasy, or dirty, చరుము, పూయు, అలదు, అలుకు, రాచు. 2) to rub or spread (oil, grease, or paint), పూయు. 3) to rub or wipe (a brush, hand, or cloth) so as to make a mark or stain, పూయు, తుడుచు. 4) to mark; soil; spoil, గుర్తుపెట్టు, పాడుచేయు. 5) to defeat or rout decisively; overwhelm, ఓడించు, గట్టిగా లొంగదీయు. 6) –*n.* a mark or stain left by smearing; daub or blotch, పూత, మరక, మచ్చ. 7) a small amount of something spread on a slide for microscopic examination, or on the surface of a culture medium, సూక్ష్మదర్శినితో పరీక్షించుటకు ఏదో ఒకదానిని స్లైడుపై పూయుట. 8) a mixture for glazing pottery by evaporating salt or other substances, పింగాణీని మెరుగు పెట్టుటకు ఉప్పు మొదలైన ఇతర పదార్థములను బాష్పీభవనం చెందించుట. 9) the act of smearing someone's reputation; slander, వేరొకరి గౌరవమునకు భంగం కలిగించుట.

**smell,** ★★ (స్మెల్) 1) *vt.* scent; to detect or recognize by breathing in through the nose, వాసనచూచు. 2) to sniff at; use the sense of smell on (something), వాసన పసిగట్టు. 3) to find a trace or suggestion of, కొద్దిగా సలహాలను గ్రహించు. 4) detect or discover by shrewd-

ness or instinct; suspect, తెలివితో నేర్పరితనంతో కనుగొను. 5) –*vi.* have or emit an odour, వాసన కొట్టు, పరిమళించు. 6) sniff; to use the sense of smelling; perceive or be able to perceive odors, వాసనచూచు. 7) to give out a smell; have a scent, మంచి వాసన వెలువడచేయు. 8) to give out a bad smell; have a bad smell; stink, దుర్వాసన వెలువడచేయు. 9) to have the smell (of); have the trace (of); show a touch or suggestion (of), వాసన పొందు. 10) –*n.* odour, వాసన, గంధం. 11) perfume, పరిమళం, సుగంధం. 12) stench, దుర్వాసన, కంపు. 13) the sense of smelling, ముక్కు 14) the quality in a thing that affects the sense of smell; odor, వాసనను ప్రేరేపించు. 15) a trace, tinge, or suggestion (of), కొద్దిపాటి సలహా. 16) an act of smelling; sniff, వాసన చూచుట, పసిగట్టుట.

**smell'ing, (స్మెలింగ్)** 1) *n.* to detect or recognize by breathing in through the nose, ఘ్రాణశక్తి. 2) perceive (an odor or scent) with the nose by means of the olfactory nerves, ముక్కులోని ఘ్రాణనాడుల సహాయమున వాసనను పసిగట్టుట.

**smelt, (స్మెల్ట్)** *p. t.* & *p. p.* of *smell.* 1) –*vt.* to melt (ore) in order to get the metal out of it, లోహమును ఉత్పత్తి చేయుటకు ముడిఖనిజమునందలి మన్ను మొ. వి. వేరుచేసి శుభ్రపరచుటకు కరగించు. 2) to obtain (metal) from ore by melting, కరగించుటచేత ఖనిజము నుంచి లోహమును వేరుచేయు, ప్రగలనంచేయు. 3) to refine (impure metal) by melting, మలినములున్న లోహమును కరిగించుటచేత శుభ్రపరచు.

**smelt'ery, (స్మెల్టరి)** *n.* a place or a factory where ore of a metal is smelted either for extraction or for purification of the metal, మట్టితో కలసియుండు ముతక లోహములను కరగించు స్థలం.

**smidg'en, (స్మిజన్)** *n.* trifle, a tiny bit; a small piece or quantity, అల్పం, స్వల్పం.

**smile, ★★★ (స్మైల్)** 1) *n.* incipient, చిరునవ్వు. 2) gentle or silent laugh, మందహాసం. 3) an act of smiling, చిరునవ్వు. 3) favour, అనుగ్రహం. 4) gay appearance, ఉల్లాసముగా కనబడుట. 5) a favoring look or regard; pleasant look or aspect, ఇష్టమును తెలుపు, చూపు, అనుగ్రహము వ్యక్తీకరించు చూపు లేక దృష్టి. 6) –*vt.* to have or make an expression with corners of the mouth raised usually expressing amusement, pleasure or approval, laugh silently, చిరునవ్వు నవ్వు. 7) be favourable, అనుగ్రహించు. 8) sneer, అపహాస్యం తెలుపు. 8) to give (a smile), (చిరునవ్వు) నవ్వు. 9) to express by a smile, మందస్మితంతో తెలుపు. 10) – *vi.* to look pleased or amused; show pleasure, సంతుష్టి చెందినట్లు లేక సంతోషించినట్లు కనిపించు, సంతోషం చూపు. 11) be agreeable, అనుకూలంగా కనిపించు. 12) look (upon) or regard with favor, అభీష్టంతో గౌరవించునట్లు కనిపించు. 13) to show scorn or disdain by a curve of the mouth, తీవ్ర అసంతృప్తి లేక నిరాకరణమును మూతివంకరచే తెలుపు.

**smil'ingly, (స్మైలింగ్‌లి)** *adv.* that smiles; bright; cheerful; pleasant, సంతోషంతో, చిరునవ్వుతో

**smirch, (స్మాచ్)** 1) *vt.* soil, sully, to make dirty; soil as with soot, dirt, or dust, మాపు, మురికిచేయు. 2) –*n.* a dirty mark; blot; stain, మాపినందుకు గుర్తు. 3) a blot on a person's reputation, ఒక వ్యక్తియొక్క గౌరవంపై పడిన మచ్చ.

**smirk, (స్మాక్)** 1) *n.* an affected, silly, or self-satisfied smile, వికారపు నవ్వు, బలవంతపు నవ్వు. 2) –*vi.* to smile in an affected, silly, or self-satisfied way, వికారముగా నవ్వు.

**smit, (స్మిట్)** 1) *vt.* infect, (అంటురోగం మొ.వి) అంటించు, తగిలించు. 2) –*n.* infection, stain, అంటురోగం, మాలిన్యం, మచ్చ, మైల. *pt. & pp. of smite.*

**smite, (స్మయిట్)** 1) *vt.* to strike; strike hard; hit hard, కొట్టు, మొత్తు, తాకు. 2) kill, చంపు, హతంచేయు. 3) punish, శిక్షించు. 4) to give or strike (as a blow or stroke), దెబ్బకొట్టు. 5) to strike as with a weapon, so as to cause serious injury or death, బలమైన ఆయుధంతో తీవ్రం అగునట్లు లేక చచ్చునట్లు కొట్టు. 6) to affect, as with a sudden pain, disease, or remorse, తీవ్రమైన నొప్పి, రోగము లేక బాధ కలుగు. 7) to impress suddenly, as with a strong feeling or sentiment, అకస్మాత్తుగా బలమైన మనోభావంతో గానీ, నమ్మక ప్రభావంతో గానీ ప్రభావితమగు. 8) to strike down; punish severely; chasten or destroy, క్రిందపడునట్లు కొట్టి, శిక్షించి, నిరోధించి నాశనంచేయు. 9) –*vi.* to deliver, as a blow or blows or a stroke, with a stick or other weapon; strike, ఒక బెత్తంతో లేక కర్రతో లేక ఆయుధంతో దెబ్బలు కొట్టు. 10) to come or be overcome, as with pain or disease, రోగంతో లేక నొప్పితో బాధపడు. 11) to come (together) forcibly or in conflict; strike or dash (on or against something), తీవ్రంగా మీదకు వచ్చి తీవ్రంగా కొట్టు, తీవ్రంగా పైనబడు.

**smith, (స్మిత్)** *n.* a person who makes or shapes things out of metal, especially iron, కంసాలివాడు, లోహకారుడు, అగసాలెవాడు.

**smith'ery, smith'y, (స్మిదరి, స్మిది)** 1) *n.* work done by a smith, కంసాలి పని. 2) a smith's workshop, కంసాలివాని అంగడి.

**smock,** **(స్మాక్)** 1) *n.* a loose outer garment worn to protect clothing; వదులుగా వ్రేలాడే స్త్రీ యొక్క పైదుస్తులు, a woman's shift or chemise. –*vt.* దుస్తులను లేక వస్త్రములను షడ్భుజి ఆకారపు కుట్టుతో అలంకరించు, to ornament (a dress or other clothing) with a honeycomb pattern made of lines of stitches crossing each other diagonally; వదులుగా ఉండి వక్షస్థలం దగ్గర ఎక్కువ వస్త్రం చేర్చి కుట్టు, to clothe in a smock.

**smock'-faced',** **(స్మాక్‌ఫేస్‌ట్)** 1) *a.* a woman faced male or body having feminine qualities, ఆడ ముఖముగల, ఆడంగి. a smock reaching to the middle of the leg, worn especially by laborers in Europe, వదులుగా ఉండి పైకి వేసుకొనే స్త్రీ దుస్తులు.

**smoke,** ★★ **(స్మోక్)** 1) *n.* fume; a mixture of gases and carbon that can be seen rising in a cloud from anything burning, పొగ. 2) a mass, cloud, or column caused by anything burning, especially one serving as a signal, sign of encampment, or the like, పొగ. 3) something like this, such as a mist or fog, పొగమంచు, మసకమంచు. 4) something unsubstantial, quickly passing, or without value or result, సారం లేకుండా, త్వరగా కనపడకుండా పోయి విలువ, ఫలితంలేనిది. 5) something that clouds or is meant to confuse or hide an issue, మరుగునపెట్టి తికమక పెట్టే అంశం. 6) that which is smoked, పొగగా పీల్చబడినది. 7) cigar, cigarette, or pipe, చుట్ట, సిగరెట్టు, బీడీ మొదలైనవి. 8) an act or period of smoking tobacco, పొగాకును ఏదో ఒక రూపంలో పొగ పీల్చటం. 8) (Physics and Chemistry.) a dispersion of solid particles in a gas, వాయువులో ఘన కణాలు అదృశ్యం అగుట, చెల్లాచెదరు అగుట. 9) – *vi.* reek, పొగయు. 10) burn, తగుల బడు, రాజుకొను. 11) to give off smoke or steam, or something like it, పొగ లేక ఆవిరిని విడుచు 12) to move with great speed, చాలావేగంతో చలించు. 13) to draw in and puff out the smoke of burning tobacco, కాలిన పొగాకు పొగను లోపలకు పీల్చి 14) – *vt.* to draw the smoke from (a pipe, cigar, or cigarette) into the mouth and puff it out again, హుక్కా, సిగరెట్టు, చుట్టల పొగను లోపలికి పీల్చి బయటకు వదులుట. 15) to expose to the action of smoke, పొగయొక్క చర్యకు గురియగు. 16) to cure (as meat or fish) by exposing to smoke, ఆవిరిలో పెట్టి చేపలు, మాంసమును వండుట. 17) to color, darken, or stain with smoke, పొగతో రంగమార్చుట, రంగు పడునట్లు చేయుట. 18) to find out; suspect; notice, కనుగొను, అనుమానించు, గమనించు. 19) to make fun of; ridicule, అపహాస్యం చేయు, ఎగతాళి చేయు. 20) apply smoke to, పొగవేయు, పొగబారించు. పొగచుట్ట, గంజాయి మొ.వి త్రాగు.

**smoker,** ★ **(స్మోకర్)** 1) *n.* a person who smokes tobacco, పొగచుట్ట మొ.వి త్రాగువాడు. 2) a railroad car or a part of it where smoking is allowed, పొగ త్రాగుటను అనుమతించే రైలుపెట్టె. 3) a similar area in a building, ఒక భవంతిలో పొగత్రాగుటను అనుమతించే ప్రాంతం. 4) an informal gathering of people for smoking, conversation, and entertainment, సంభాషణకు, వినోదానికి పొగ త్రాగటానికి కలిసే సమావేశం. 5) a person who smokes meat, fish, or other foods, మాంసం, చేపలను పొగబెట్టి నిల్వచేయు. 6) something which throws out much smoke, such as a smoky locomotive or a device for smoking out bees, ఎక్కువ పొగను వెలువరించునది, తేనెటీగలను పొగతో వెళ్ళగొట్టే పరికరం.

**smok'y,** **(స్మోకీ)** 1) *a.* resembling smoke, పొగవంటి. 2) fumid, పొగయుచున్న. 3) filled with smoke, giving off much smoke, పొగతో నిండిన. 4) sooty, పొగచూరిన, పొగబారిన. 5) tending to send smoke out into the room, గదిలోనికి పొగపంపెడి. 6) darkened or stained with smoke, పొగచూరిన. 7) like smoke or suggesting smoke, పొగవంటి లేక పొగను తెలుపు.

**smol'der,** **(స్మోల్డ(ర్))** smoul'der, 1) *vi.* to burn slowly and gently, usually with some smoke but without a flame, నెమ్మదిగా కాల్చు. 2) thick smoke from a slow burning fire, గాఢమైన పొగ.

**smooth,** ★★ **(స్మూద్)** 1) *a.* having an even surface, like glass, silk, or still water; చదునైన, flat; level, not tough, నున్నని. 2) mild, మృదువైన, పరుషంకాని. 3) free from unevenness or roughness, సమమైన. 4) proceeding evenly, calmly, or gently, నెమ్మదిగా, నిశ్శబ్దంగా ముందుకుపోవు. 5) without lumps, కుదుపులు లేకుండా. 6) without hair, వెంట్రుకలు లేక నున్నగా. 7) without trouble or difficulty; easy, కష్టము, ఇబ్బందులు లేకుండా తేలికగా. 8) calm; serene, ప్రశాంతంగా. 9) pleasant, ఇంపైన. 10) polite, మర్యాదైన. 11) polished, సంస్కారంగల. 12) not harsh in sound or taste, అభిరుచులలో, ధ్వనిలో కాఠిన్యములేని. 13) –*n.* something smooth; a smooth part or place, నున్నని భాగం. 14) an act of smoothing, నునుపు చేయుచర్య. 15) –*vt.* to make smooth or smoother; give a flat, even, level, or glossy surface to, నునుపుచేయు. 16) to make easy; free from difficulty, సులభం చేయు. 17) to make less harsh or crude, కాఠిన్యత, అసభ్యతలేని. 18) polish or refine (writing, manners, or other expression or behavior), సంస్కారం, సభ్యతగల (వ్రాత విధానం లేక ప్రవర్తనా శీలం. 19) to make calm or tranquil; soothe, నిశ్శబ్దం, ప్రశాంతత కలుగజేయు.

***synonyms*** **:** calm, easy, plain.
***antonyms*** **:** coarse, harsh, rough.

**smooth'en,** (స్మూదెన్) 1) *vt.* to make smooth or smoother, నునుపుచేయు. 2) *–vi.* to become smooth or smoother, నున్నగా అగు.

**smooth'ly,** (స్మూద్‌లీ) 1) *adv.* having an even surface, like glass, silk, or still water, నున్నగా, మృదువుగా. 2) flat; level; in straight forward and pleasant words, సమంగా. సరళంగా, మంచి మాటలతో.

**smooth'ness,** (స్మూద్‌నెస్) 1) *n.* the quality of being smooth, నునుపు, నున్నన. 2) the action of flatness, చదును. 3) the quality of being straight forwardness and pleasantness, మృదుత్వం, సరళత.

**smote,** (స్మోట్) *p. t.* of *smite.* 1) hit somebody or something hard, గట్టిగా కొట్టెను. 2) filled somebody with love or longing, ప్రేమ చూపించెను.

**smoth'er,** (స్మద(ర్)) 1) *vt.* to make unable to get air; kill by depriving of air; suffocate, ఊపిరి తిరుగనియ్యకుండజేసి చంపు. 2) stifle, అణచివేయు. 3) to cover thickly, దట్టముగా కప్పివేయు. 4) to deaden or put out by covering thickly, దట్టముగా కప్పుటచే తగ్గించు లేక ఆర్పివేయు. 5) to keep back; check; suppress, రహస్యముగా ఉంచు, అణచివేయు. 6) to cover up; conceal, ఆచ్ఛాదించు, మరుగుపరచు. 7) to cook in a covered pot or baking dish, మూతవేసిన పాత్రలో వండు. 8) *–vi.* to be unable to breathe freely, పూర్తిగా గాలి పీల్చలేక పోవు. 9) suffocate, ఊపిరి సలపక పోవు. 10) to be suppressed, concealed, or stifled, అణచివేతకు గురియగు, దాచిపెట్టు. 11) to smolder; burn slowly, నెమ్మదిగా కాల్చు. 12) *–n.* a cloud of dust, smoke, spray, or the like, దుమ్ముకణం, నురుగువంటి పదార్థములు గల మేఘం. 13) anything that smothers or appears to smother, కప్పివేయునది, ఊపిరాడకుండా చేయునది 14) an excess of disorder; confusion, గందరగోళం, క్రమపద్ధతిలేని.

**smoul'der,** (స్మోల్డర్) 1) *vi.* burn, to burn and smoke without flame, లోపలనే కాలు, మంట లేకుండ రగులు. 2) to exist or continue in a suppressed condition, అణచివేయబడిన స్థితిలో నుండు. 3) to show suppressed feeling, అణచివేత భావములు చూపు. 4) *–n.* a slow, smoky burning without flame; smoldering fire, మంటలేకుండా లోపలనే రగులుతూ పొగతోనుండు.

**smudge,** (స్మజ్) 1) *n.* a dirty mark, especially one caused by smearing or by trying to rub out a previous mark; smear, మచ్చ, మరక. 2) a smoky fire made to drive away insects or to protect fruit and plants from frost, కీటకములను తోలివేయటానికి వేసిన పొగ, 3) any suffocating smoke, ఊపిరి సలపనీయని పొగ. 4) a dirty or smeared condition, మురికిగా, మురికిపూయుట. 5) *–vt.* to mark with dirty streaks; smear, మురికి మరకలు పూయు. 6) to smoke (an orchard) with a smudge or smudges to fumigate or protect from frost, (పండ్లతోటలను) సన్నని మంటపై పొగవేసి పొగమంచునుంచి రక్షణచేయు. 7) *–vi.* to make or leave a stain, మరకపూయు, వదలివేయు. 8) to be smudged, మరక ఏర్పడు.

**smug,** (స్మగ్) 1) *a.* neat, నీటైన, సొగసైన, సొంపైన. 2) too pleased with one's own goodness, cleverness, respectability, or accomplishments; self-satisfied; complacent, తన మంచితనం, తెలివి తేటలు, గౌరవభావంతో తానే తృప్తిపడు, ఆత్మసంతృప్తి చెందు. 3) sleek; neat; trim, పరిశుభ్రంగా, చక్కగా.

**smug'gle,** (స్మగల్) 1) *vt.* to bring into or take out of a country secretly and against the law, especially without the payment of legal duties, చట్టవిరుద్ధంగా, చట్టం ప్రకారం కూడని సరుకులను దొంగతనముగ ఎగుమతి దిగుమతి చేయు. 2) to bring, take, or put secretly, రహస్యంగా తెచ్చు, గ్రహించు లేక ఉంచు. 3) *–vi.* to engage in smuggling, చట్టవిరుద్ధ రవాణాలో పాల్గొను.

**smut,** (స్మట్) 1) *n.* indecent, obscene talk or writing, మురికి, బూజు, మసి, బూతు. 2) a plant disease, especially of cereals, in which the ears of grain are replaced by black, dustlike spores, మసితెగులు, బూడిదతెగులు అను పంటల చీడ. 3) any parasitic fungus producing this disease, ఈ చీడను కలిగించే పరాన్నభుక్క బూజు. 4) soot, dirt, or the like, మసి, మురికి వంటివి. 5) a dirty mark; smudge, మురికి, మరక. 6) *–vt.* to soil with smut; smudge; blacken, మలినంచేయు. 7) to affect (a plant) with the disease smut, చీడతో మొక్కకు రోగం కలుగు. 8) *–vi.* to be soiled with smut, మసితో పాడగు. 9) (of a plant) to become affected by smut, మసి తెగులు.

**smut'ty,** (స్మటీ) 1) *a.* indecent; nasty; obscene, మురికియైన, బూతుఅయిన. 2) having the plant disease smut, మసి తెగులు ఉన్న. 3) soiled with smut, soot, or the like, మసి, బూజు మురికితో పాడైన. 4) dirty or sooty, మురికిగా మసిగా ఉన్న. 5) of the color of smut; dusky; dark, బూడిదరంగులో ఉన్న.

**snabble,** (శ్నాబిల్) 1) *vt.* to plunder, దోచుకొను. 2) to kill, చంపు. 3) *–vt.* to gobble up, to gulp, మ్రింగివేయు.

**snack,** (శ్నాక్) *n* : 1) a light meal or refreshment, అల్పాహారం. 2) a hurried meal, తొందరలో ముగించే భోజనం.

**snack - bar** - *n :* a place where snacks are sold. ఫలహారములు అమ్మె అంగడి.

**snaf'fle, (స్నాఫల్)** 1) *n.* a slender, jointed bit used on a bridle; snaffle bit, చిన్నకళ్లెం. 2) *–vt.* to control or manage by a snaffle, కళ్ళెంతో నియంత్రించు. 3) to put a snaffle on, కళ్ళెం తగిలించు.

**snag, (స్నాగ్)** 1) *n.* a tree or branch held fast in a river or lake, especially below the surface, చిన్నకొమ్మ, గుంపు, గుబురు. 2) the stump of a burned or dead tree, చనిపోయిన, కాల్చిన చెట్టుబోదె. 3) any sharp or rough projecting point, such as the broken end of a branch or the point of a nail, మేకుమొన, విరిగిన కొమ్మచివర వంటిది, సూదిగా పొడుచుకొని వచ్చినది. 4) the stump of a tooth; projecting tooth, బైటికి వచ్చిన పన్ను లేక విరిగిన పంటిముక్క. 5) a tear made by snagging, చిన్నకొమ్మ కలిగించిన గాయం. 6) a hidden or unexpected obstacle, అనుకోని, దాగి ఉన్న అవాంతరం. 7) an imperfectly developed branch of an antler, బాగా పెరగకుండా ఉన్న దుప్పి యొక్క కొమ్ముశాఖ.

**snag'gy, (స్నాగీ)** 1) *a.* having snags, గుంపులుగల. 2) projecting sharply or roughly, సూదిగా, అడ్డ దిడ్డంగా పొడుచుకొనివచ్చిన.

**snail, (స్నెయిల్)** 1) *n.* a small, soft-bodied mollusk that crawls very slowly, నత్త. 2) a lazy, slow-moving person, సోమరితనం ఉండి చురుకుతనం లేని వ్యక్తి.

**snail'like', (స్నెల్‌లైక్)** 1) *a.* slow, మెల్లని. 2) *–adv.* slowly, మెల్లగా. 3) like a snail, నత్తవంటి.

**snake, (స్నేక్)** 1) *n.* a long, slender, crawling reptile without limbs and with a scaly skin and narrow, forked tongue, పాము, సర్పం. 2) a sly, treacherous person, నిగూఢంగా ఉండే భయంకర వ్యక్తి. 3) anything resembling a snake in form or movement, ఆకారంలో, కదలికలోను పామువంటిది ఏదైనా. 4) a long, flexible, metal tool used by plumbers to clean out a drain, మురుగు గొట్టాన్ని శుభ్రం చేయటానికి వాడే పొడవైన వంగే లోహపు పరికరం. 5) (military) a long pipe filled with explosives, used for blowing up all the mines in a field, ఒక ప్రాంతంలో ఉండే మందుపాతరలను అన్నింటిని పేల్చి వేయ టానికి వాడే ప్రేలుడు పదార్థాలతో నింపిన పొడవైన గొట్టం. 6) *– vi.* to move, wind, or curve like a snake, పామువలె కదలుతూ, మెలికలు తిరుగు. 7) to creep along stealthily like a snake, తెలియకుండా పాములాగా పోయే. 8) *–vt.* to drag; haul, especially along the ground with chains or ropes, త్రాళ్లతో గొలుసులతో నేలమీద లాగు. 9) to clean out (a drain) with a plumber's snake, ఒక మురుగుగొట్టాన్ని పొడవైన, వంగే లోహపు గొట్టంతో శుభ్రం చేయు.

**snake'bird', (స్నేక్‌బర్డ్)** *n.* any one of certain swimming birds with a long, snaky neck, such as the water turkey, darter, ఒక విధమైన చెరువు కాకి.

**snake-gourd, (స్నేక్‌గోర్డ్)** 1) *n.* any plant of a group of perennial herbs of the figwort family; snakehead, పొట్లకాయ, పొట్లతీగ. 2) any one of a group of elongated labyrinth fish, ఒకరకమైన చేప.

**snak'ish, snak'y, (స్నేకిష్, స్నేకి)** 1) *a.* pertaining to snakes, పాము సం. 2) of a snake or snakes, పామువంటి, పాముగుణంగల. 3) serpentine; winding, వంకరలుగల. 4) deceitful, మోసంచేసెడు. 5) like a snake, పామువలె. 6) like the curving and turning of a snake, పాము మెలికలవంటి. 7) twisting; winding, మెలికలు తిరుగుతూ. 8) having many snakes, చాలా పాములుగల. 9) sly, గూఢమనస్తత్వం గల. 10) venomous, విషపూరితమైన. 11) treacherous, భయంకరమైన. 12) formed with or composed of snakes, పాములతో ఏర్పడిన, పాములుగల.

**snap, ★★ (స్నాప్)** 1) *vt.* break suddenly, చటుక్కున త్రెంచు లేక విరుచు. 2) hit with a sharp sound, టప్ అను ధ్వనితో కొట్టు. 3) to cause to make a sudden, sharp sound, అకస్మాత్తుగా పెద్ద ధ్వని కలిగించు. 4) to crack (a whip), ప్రేలు (కొరడా). 5) to cause to move, close, catch, or otherwise come together, with a snap; కదులునట్లు చేయు లేక దగ్గరికి వచ్చు. to break (something) suddenly or sharply, విరుగు, 6) to snatch quickly with the mouth; bite suddenly, నోటితో చటుక్కున కొరకు. 7) to seize suddenly, ఒక్కసారి లాగివేయు. 8) to say quickly and sharply, ఒక్కసారి తీక్షణంగా అను. 9) to move quickly and sharply, అకస్మాత్తుగా త్వరగా కదలు. 10) to take a snapshot of, ఒకసారి దృశ్యమును తీయు. 11) *–vi.* break at once, చటుక్కున విరుగు లేక తెగిపోవు. 12) to make a sudden, sharp sound, crack, టప్పుమని ధ్వనిచేయు. 13) make a sudden effort, దడాలున పట్టుకొనబోవు. 14) utter sharp and angry words, కోపముతో మాటలాడు. 15) to move, shut, catch, or otherwise come together, with a snap, కదలు, మూయు, పట్టుకొను లేక దగ్గరకు వచ్చు. 16) to break suddenly or sharply, especially with a snapping sound, తీవ్రంగా విరగగొట్టు, తెంపు. 17) to become suddenly unable to endure a strain, బాధను భరించలేకపోవు. 18) to make a sudden, quick bite or snatch, అకస్మాత్తుగా, ఒక్కసారే కొరుకు. 19) to seize suddenly, అకస్మాత్తుగా లాక్కొను. 20) to speak quickly and sharply, కఠినంగా, తీవ్రంగా మాటాడు. 21) to

move quickly and sharply, తీవ్రంగా వేగంగా కదలు. 22) to take snapshots, (ఫోటో) అకస్మాత్తు దృశ్యాలను తీసుకొను. 23) –*n.* a sudden reaking, అకస్మాత్తుగా తెగి లేక విరిగిపోవుట. 24) a sudden eager bite, చటుక్కున నోటితో పట్టుకొనుట. 25) a sudden abrupt sound as of a whip; a quick, sharp sound, కొరడా మొ. వాటివలన కలిగిన చప్పుడు. 26) a sudden, sharp breaking or the sound of breaking, అకస్మాత్తుగా తీవ్రంగా వెలువడిన (తెగిన, విరిగిన) ధ్వని. 27) a quick, sudden bite or snatch, అకస్మాత్తుగా కొరికినగాటు. 28) a quick, sharp speech, తీవ్రంగా వేగంగా వెలువడిన మాట. 29) liveliness or crispness in writing, వ్రాతలోని ఆకర్షణీయత లేక స్పష్టత. 30) a short spell of cold weather, కొద్దికాలం ఉన్న చల్లని వాతావరణం. 31) the act of snapping the fingers, especially as a sign of disregard or contempt, అగౌరవం లేక నిరసనగా వేళ్ళను చూపుట. 32) a thin, crisp cookie, కరకరలాడే సన్నని వంటకం.

**snap'pish, (స్నాపిష్)** 1) *a.* eager to bite, కరచునట్టి. peevish, కర్కశమైన లేక కోపస్వభావం గల.

**snap'shot, (స్నాప్‌షాట్)** 1) *n.* a hasty shot, instantaneous photograph, చటుక్కున తీయు ఛాయాపటం. 2) a photograph taken in an instant with a small camera, చిన్న కెమేరాతో చటుక్కున తీసిన ఫోటో. 3) a quick shot taken without time for careful aim, usually at game that has just been flushed, జాగ్రత్తగా లక్ష్యానికి గురిపెట్టి తీయటానికి వీలుకాని క్రీడలు వంటివానిని చటుక్కున తీసిన ఛాయాచిత్రం.

**snare, (స్నే(ర్))** 1) *n.* a noose for catching small animals and birds, ఉచ్చు, బోను. 2) a trap; anything that entraps, వల, బంధించేది. 3) a loop of wire used especially to remove tonsils or tumors, గొంతులోని గళగుటికలను (టాన్సిల్స్) తొలగించటానికి వాడే తీగ ఉగ్గు. 4) –*vt.* to catch with a snare, వలలో చిక్కించుకొను. 5) to trap, వలలో బంధించు.

**snash, (స్నాష్)** 1) *n.* insolence, abusive language, తిరస్కారం, అవజ్ఞ, నింద. 2) – *vt.* to talk impudently, మొండిగా, తులువగా మాట్లాడు.

**snarl, (స్నార్ల్)** 1) *vi.* to growl sharply and show one's teeth, (కుక్క) గుర్రుమను, గుర్రుమని పండ్లను బయటపెట్టు. 2) to speak harshly in a sharp, angry tone, కోపపూరిత గొంతుతో కఠినంగా మాట్లాడు. 3) – *vt.* to say or express with a snarl, గుర్రుమని కోపంగా మాట్లాడు. 4) –*n.* a sharp, angry, growl, కఠినమైన, కోపం నిండిన కంఠధ్వని. 5) sharp, angry words, కఠినమైన, కోపం నిండిన మాటలు.

**snatch, ★(స్నాచ్)** 1) *vt.* pluck; to seize suddenly, eagerly, or violently; grasp hastily; grab, దడాలున తీసికొను, పెరికికొను, లాగుకొను. 2) to pull or take (off) suddenly, అకస్మాత్తుగా లాక్కొను. 3) to take or get hastily, suddenly, or improperly, అకస్మాత్తుగా తొందరపాటుతో తీసుకొను. 4) to save or attain by quick action, తొందరపాటుచర్యతో పొందు. 5) to kidnap, ఎత్తుకొనిపోవు. 6) –*vi.* a hasty catching, హఠాత్తుగా పట్టుకొనబోవు. –*n.* హఠాత్తుగా పట్టుకొనుట. 7) a catching at; the act of snatching; sudden grab, పట్టుకొనబోవుట. 8) a short time, కొద్దిపాటి సమయం. 9) a small amount; bit; scrap, కొద్దిమొత్తం, లేశం. 10) an exercise in weight lifting in which the weight is raised from the floor to above the head in one continuous motion, బరువులు మోసే క్రీడలో బరువులను ఒక్కసారి అధాటుగా నెత్తి పైకి ఎత్తుట. 11) the act of kidnapping, బలాత్కారముగా అపహరించుకొనిపోవుట.

**sneak, (స్నీక్)** 1) *vi.* slink, దొంగతనంగా జారిపోవు, తెలియకుండ బయటికి పోవు. 2) behave meanly, నీచంగా నడుచుకొను. 3) to move in a stealthy, sly way, రహస్యంగా కదలు. 4) to act like a thief or a person who is ashamed to be seen, దొంగవలె లేక కనబడటానికి సిగ్గుపడినవానివలె నటించు. 5) – *vt.* to get, put, or pass in a stealthy, sly way, గూఢంగా, రహస్యపద్ధతిలో పొందు, ఉంచు లేక దాటించు. 6) to steal, దొంగిలించు. 7) –*n.* a person who sneaks; sneaking, cowardly, or contemptible person, నీచస్వభావం గలవాడు, కాపురుషుడు. 8) the act of sneaking, దొంగతనంగా జారుకొనుట. 9) going quietly away; departure, నిశ్శబ్దంగా వెళ్ళిపోవటం, వెళ్లిపోవుట.

**sneak'ing, (స్నీకింగ్)** 1) *p.a.* meanly or deceitfully underhand, నీచస్వభావంగల. 2) cowardly or contemptible; concealed, పిరికివాడైన, అవమానకరమైన. 3) that one cannot justify or does not like to confess, సమర్థించుకొనలేని లేక చెప్పుకొన ఇష్టపడని.

**sneap, (స్నీప్)** 1) *vt.* rebuke, reprimand, taunt, తిట్టు, చీవాట్లు పెట్టు, ఆక్షేపించు. 2) to nip or pinch, గిల్లు లేక తెంచు. 3) to check, reprove, or snub, గద్దించు, నిరోధించు, తిట్టు. 4) –*n.* a check; reproof; snub, తిట్టు, చీవాట్లు, ఆక్షేపం.

**snee, (స్నీ)** *n.* a large knife, పెద్దకత్తి.

**sneer, (స్నీ(ర్))** 1) *vi.* to show scorn or contempt by looks or words, అపహాస్యంచేయు, హేళనచేయు, అవమానించు. 2) – *vt.* to say or write with scorn or contempt; to bring, put, force, or otherwise move by sneering, హేళన లేక అపహాస్యముతో చెప్పు లేక వ్రాయు. 3) –*n.* an

act of sneering; look or words expressing scorn or contempt, అపహాస్యం, హేళన, వెక్కిరింత, తిరస్కారం.

**sneeze,** (స్నీజ్) 1) *vi.* to expel air suddenly and violently through the nose and mouth, by an involuntary spasm, తుమ్ము. 2) – *n.* తుమ్ము, a sudden, violent expelling of air through the nose and mouth, తుమ్ము.

**snick,** (స్నిక్) *-rt.* cut, కోయు –*n.* cut, కోత, s. and snee, a fight with knives = కత్తులతో యుద్ధము,

**sniff,** ★ (స్నిఫ్) 1) *vi.* to draw air through the nose in short, quick breaths that can be heard, ముక్కులతో గట్టిగా పీల్చు, 2) to smell with sniffs, పీల్చుట చేత వాసన తెలుసుకొను. 3) to show scorn or express contempt by sniffing, ముక్కు ఎగవేత ద్వారా విముఖతను తెలుపు. 4) –*vt.* to try the smell of; test by sniffing, వాసన చూచుటకు ప్రయత్నము చేయు, వాసనతో పరీక్షించు. 5) to draw in through the nose with the breath, detect, ముక్కు ద్వారా లోపలికి పీల్చు 6) to suspect; అనుమానించు, రహస్యంగా తెలుసుకొను. 7) –*n.* the act or sound of sniffing, వాసన పట్టుట, వాసన పీల్చిన శబ్దము. 8) a single breathing in of something; breath, శ్వాస. 9) a smell; odor, వాసన చూచు, వాసన.

**snip,** (స్నిప్) 1) *vt.* to cut with a small, quick stroke or series of strokes with scissors or something similar, కొన కత్తిరించు. 2) – *vi.* to make a cut or cuts with scissors or as if with scissors, కత్తెరతో ఒకసారి కత్తిరించు లేక కత్తెరతోవలె కత్తిరించు. 3) an act of snipping, కొన కత్తిరించుట. 4) –*n.* a small piece cut off, పిసరు, కత్తిరించివేసిన చిన్నముక్క. 5) a small cut made by scissors, కత్తెరతో కోసిన చిన్నకోత. 6) any small piece; bit; fragment, ఏదైనా చిన్నముక్క, లేశము, భాగం. 7) a small or unimportant person, చిన్న, అంతగా ప్రాముఖ్యత లేని వ్యక్తి. 8) a white or light mark, spot, or patch near the muzzle of a horse, గుర్రం మూతి దగ్గరగల తెల్లని గుర్తు, మచ్చలేక మాసిక.

**snipe,** (స్నైప్) 1) *n.* a marsh bird with a long bill, frequently hunted as game, ఉల్లాంపిట్ట. 2) any one of certain similar shore birds, ఉల్లాముపిట్టవంటి పక్షులు. 3) a shot made by or as if by a sniper, ఉల్లాముపిట్ట చేత చేయబడిన శబ్దం. 4) a cigarette or cigar butt, కాల్చివేసిన సిగరెట్టు లేక చుట్ట యొక్క చివరి భాగం. 5) –*vi.* to shoot from a hidden place at an enemy one at a time, usually at long range, దూరంగా ఉన్న విరోధిపై రహస్య స్థలం నుంచి ఒక్కొక్కటిగా తుపాకి పేల్చు. 6) to hunt snipe, ఉల్లాముపిట్టలను వేటాడు. 7) – *vt.* to shoot at (soldiers) one at a time as a sportsman shoots at game, ఒకటొకటిగా వేటగానివలె సిపాయిలపై తుపాకి పేల్చు. 8) shoot from a concealed place, రహస్య స్థలం నుంచి తుపాకి పేల్చు.

**sniv'el,** (స్నివెల్) 1) *n.* running from the nose; snot, చీమిడి. 2) pretended grief or crying; whining, దొంగ ఏడుపు, దుఃఖపు. 3) –*vi.* sniffling, చీమిడి కార్చుకొను. 4) to cry with sniffling; whimper, చీమడి కారునట్లు ఏడ్చు. 5) to put on 6) a show of grief; whine, దొంగ ఏడుపుతో నటనచేయు. 7) to run at the nose, ముక్కు నుంచి చీమిడికారు. sniffle.

**snore,** (స్నో(ర్)) 1) *vi.* to breathe during sleep with a harsh, rough sound, నిద్రలో గురకపెట్టు. 2) –*vt.* to pass in sleeping, especially while snoring, గుర్రు పెట్టుచు నిద్రపోవు. 3) –*n.* the sound made in snoring, గురక, గుర్రు.

**snort,** (స్నోట్) 1) *vi.* to force the breath violently through the nose with a loud, harsh sound, బుసకొట్టు. 2) to make a sound like this, బుసకొట్టిన ధ్వనిచేయు. 3) to show contempt, defiance, anger, or other feeling by snorting, అయిష్టత, కోపం, నిరోధక ఇతర గుణాలను బుసచేత ప్రదర్శించు. 4) to laugh loudly or roughly in contempt, అయిష్టంగా, పెద్దగా, గోలగా నవ్వు. 5) to snuff or inhale a narcotic, మాదక ద్రవ్యాన్ని ముక్కులోనికి పీల్చులేక లోపలికి పీల్చు. 6) –*n.* an act of snorting, బుస. 7) the sound made by snorting, గురకచే కలుగు ధ్వని. 8) a drink (of liquor), especially one taken in a gulp, ఒక గ్రుక్కలో మింగిన మద్య పానీయం. 9) the act or practice of snigging or inhaling cocaine, కొకెయిన్ అను మాదక ద్రవ్యమును తీసుకొనటానికి లోపలికి పీల్చుట.

**snot,** (స్నాట్) 1) *n.* nasal mucus, చీమిడి. 2) a snotty person or remark, చీమిడి కార్చుకొనే వ్యక్తి లేక అటువంటి వ్యాఖ్య.

**snot'ty,** (స్నాటీ) 1) *a.* saucy; impudent; conceited; snooty, చీమిడికారెడు, మురికి. 2) foul with snot, చీమిడితో మురికిగా ఉన్న.

**snout,** (స్నవుట్) 1) *n.* the part of an animal's head that extends forward and contains the nose, mouth, and jaws, పంది మొ. జంతువుల ముట్టె. 2) a similar projection in certain insects; rostrum, కొన్ని కీటకములలో మూతి పొడుచుకొని వచ్చుట. 3) anything like an animal's snout, such as a nozzle, జంతువు ముట్టెవలె పొడుచుకొని వచ్చిన భాగం. 4) a large or ugly nose, పెద్ద, వికారంగా ఉన్న బుర్రముక్కు. 5) any nose, ముక్కు.

**snow,** ★★★ (స్నో) 1) *n.* frozen water vapor in the form of crystals that fall to earth in soft, white flakes and usually spread upon it as a white layer. Snow falls in winter, మంచు,

హిమము. 2) a fall of snow, హిమపాతం. 3) pure whiteness, స్వచ్ఛమైన తెల్లదనం. 4) something resembling or suggesting snow, such as the white hair of old age, మంచువంటి తెల్లగా ఉన్నట్లు తెలుపునది. 5) (Chemistry) any one of various substances having a snowlike appearance, అనేక పదార్థాలలో మంచు వంటి రూపము గలది. 6) a pattern of dots on a television screen caused by atmospheric interference with the signal, దూరదర్శన్ తెరమీద ప్రసారం సరిగాలేనందున వాతావరణ జోక్యంచే చుక్కలుగా ఏర్పడుట. 7) cocaine or heroin, కొకెయిన్, హెరాయిన్‌లు అనే మాదక ద్రవ్యాలకు ముద్దుపేర్లు. 8) *–vi.* to fall as snow, మంచుకురియు. 9) to come down like snow, మంచువలె రాలు.

**snowy, (స్నోయి)** 1) *a.* white as snow, మంచువలె తెల్లని. 2) covered with snow, మంచుతో కప్పబడిన. 3) pure, నిర్మలమైన. 4) having snow, మంచుతోఉన్న. 5) covered with snow, మంచుతో నిండిన. 6) like snow; white as snow, మంచువలె తెల్లగా ఉన్న. 7) having a blurred and dotted pattern, అస్పష్టంగా అలికినట్లు చుక్కచుక్కలుగా ఉన్న.

**snub, (స్నబ్)** 1) *n.* cold, scornful, or disdainful treatment; affront, గద్దింపు, చీవాట్లు, బెదరింపు, అధిక్షేపం. 2) a sharp rebuke, తీవ్రమైన విమర్శ. 3) a sudden check or stop, అకస్మాత్తైన విరోధం. *–vt.* to treat coldly, scornfully, or with contempt, గద్దించు, చీవాట్లుపెట్టు, కోపించు. 4) to rebuke or reprove in a sharp or cutting manner, తీవ్రంగా చివాట్లు పెట్టు, గద్దించు. 5) to check or stop (as a boat or horse) suddenly, ఒక పడవలేక గుర్రాన్ని ఒక్కసారిగా నిలుపు.

**snub'nose', (స్నబ్‌నోజ్)** *n.* having a snub nose; pug-nosed, చప్పిడిముక్కు.

**snuff, (స్నఫ్)** 1) *n.* powdered tobacco, often scented, taken into the nose, chewed, or placed against the gums to be sucked, నస్యం, పొడుం; ముక్కుపొడి. 2) a pinch of this, taken at one time, నశ్యపు చిటిక, చిటికెడు నశ్యం. 3) the charred portion of the wick of a lamp, దీపపు వత్తియొక్క బొగ్గయి పోయినకొన, రొయ్యి. 4) the act of snuffing, నశ్యం పీల్చుట. 5) a smell, వాసన. 6) odor, గంధం. 7) scent, సుగంధం. 8) the burned part of a candle wick, కొవ్వువత్తిలో కాలిన భాగం. 9) anything that is faint, feeble, or of no value, సన్నగా విలువలేనిది. 10) *–vi.* inhale, ముక్కుతో పీల్చు. 11) smell, scent, వాసనచూచు, వాసనపట్టు. 12) crop the s. of, దీపపు వత్తికొన కత్తిరించు. 13) to draw air or other vapor up or in through the nose, ముక్కు ద్వారా గాలి లేక ఇతర ఆవిరిని పీల్చు. 14) to sniff, especially curiously as a dog would, కుక్కవలె ఆసక్తితో ముక్కుతో వాసనపట్టు. 15) to take powdered tobacco into the nose by snuffing; use snuff, నశ్యమును ముక్కులోనికి తీసుకొను. 16) to express scorn, disdain, or contempt by snuffing, ముక్కు ఎగబీల్చటం ద్వారా అయిష్టత, నిరాకరణ మొదలైన వానిని తెలుపు. 17) *–vt.* to draw in through the nose; draw up into the nose, బుసకొట్టు. 18) to smell at; examine by smelling, వాసనపట్టు, వాసనచే పరీక్షించు.

**snuff bottle, (స్నఫ్‌బాటల్)** a bottle designed or used to contain snuff, నశ్యపు బుడ్డి.

**snuff'box', (స్నఫ్‌బాక్స్)** *n.* a very small box for holding snuff, పొడుము డబ్బీ.

**snuff color, (స్నఫ్ కల(ర్))** a dark yellowish brown, ముదురు పసుపుతో కూడిన గోధుమ రంగు, నశ్యం రంగు.

**snuffcolored, (స్నఫ్‌కలర్డ్)** *adj.* dark yellowish-brown, ముదురు పసుపుతో కూడిన గోధుమ రంగుగల, నశ్యం రంగుగల.

**snuffers, (స్నఫర్స్)** *n. pl.* small tongs for taking off burned wick or putting out the light of a candle, దీపపువత్తి కొనను కత్తిరించు కత్తెర.

**snuf'fes, (స్నఫెస్)** *(collo.) n.* ముక్కు దిమ్మవేయుట, ముక్కు దిబ్బడవేయుట.

**snuf'fine, (స్నఫైన్)** *vt.* speak through the nose or with a nasal twang, ముక్కుతో మాట్లాడు.

**snuff'le, (స్నఫల్)** 1) *vi.* to speak or sing, through the nose or with a nasal tone, ముక్కుతో మాట్లాడు. 2) to breathe nosily through the nose like a person with a cold in the head, జలుబు చేసిన వానికివలె శబ్దంతో శ్వాసపీల్చు. 3) to snuff or smell; sniff, తరచుగా ముక్కుతో గట్టిగా పీల్చు. 4) to speak

or act like a hypocrite, మోసగానివలె మాట్లాడు లేక ప్రవర్తించు.

**snug,** **(స్నగ్)** 1) *a.*comfortable and warm; sheltered, వెచ్చగాను, సుఖంగాను ఉండు, చలినుంచి కప్పుకొను, 2) compact, neat, and trim, దగ్గరగా ఉన్న, శుభ్రంగా ఉన్న. 3) well-built; seaworthy, చక్కగా చేసిన, సముద్రంలో ప్రయాణించదగిన. 4) fitting closely, సరిగా సరిపోయెడి. 5) small but sufficient, చిన్నది అయినా సరిపోయెడి. 6) agreeable, especially because of the absence of unpleasant persons or things, అప్రీతికరమైన వ్యక్తులు, వస్తువులు లేనందున అంగీకారమైన. 7) –*vi.* to nestle; snuggle, ముడుచుకొని హాయిగా పడుకొను.

**snug'gle,** **(స్నగల్)** *vi.* snug.

**snug'ly,** **(స్నగ్లీ)** *adv.* in a close and comfortable manner, వెచ్చగా, సుఖంగా.

**so,** ★★★ **(సో)** *adv.& conj.* a conjunction indicating the reason for an action or situation or its result; 1) in order that, ఆ విధముగ. 2) in that manner, ఆప్రకారము(గ). 3) in that degree, అంత. 4) very, మిక్కిలి. 5) therefore, కాబట్టి, కనుక. 6) in this way, ఈ విధంగా. 7) in that way; in the same way or degree, ఆ విధంగా. 8) as shown, చూపబడిన విధంగా. 9) as stated, చెప్పబడిన విధంగా. 10) to this degree; to that degree, ఈ అంశం వరకు. 11) in such a way; to such a degree, ఈ విధంగా. 12) very, చాలా. 13) very much, చాలా ఎక్కువగా. 14) for this reason; for that reason; accordingly; therefore,ఈ కారణం చేత. 15) likewise; also, అలాగుననే,ఆ విధముగా. 16) so forth = మొదలైనవి. ఇత్యాది. 17) s. and s. = ఇట్టివాడు, ఫలానివాడు, ఇట్టిది. 18) s. s = ఒకలాగున. 19) s. called = అని పిలువబడు. 20) s. far = అంతవరకు. 21) s. long = అంతపర్యంతం. 22) s. many = అంతమంది. 23) s. much = అంత. 24) s. that = అందుచేత. 25) s. then = అందుచే.

**soak,** ★ **(సోక్)** 1) *vt.* to let remain in water or other liquid until wet clear through, నానబెట్టు, నానవేయు. 2) drench; to make very wet; wet through, బాగుగా తడుపు. 3) to take in by absorption; suck, నీరు పీల్చుకొను, పీల్చు. 4) to draw or suck (out), బైటకు వెలువడచేయు. 15) to punish severely; strike hard, కఠినంగా శిక్షించుట, గట్టిగా కొట్టు. 16) to make pay too much; charge or tax heavily; ఎక్కువగా త్రాగు, to drink too much, ఎక్కువగ చెల్లించునట్లుచేయు, అధికంగా పన్నువేయు. 17) –*vi.* lie steeped in water, నాను. 18) enter by pores, నీరు మొ.వి. ఇంకు. 19) to become very wet; remain until wet clear through, చాలా ఎక్కువగా తడియు. 20) to make its way; enter; go, వెలువడచేయు. 21) to drink heavily, విపరీతంగా త్రాగు.

**soap,** ★★ **(సోప్)** 1) *n.* a substance used for washing, usually made of a fat and lye, సబ్బు. 2) (Chemistry) any metallic salt of an acid derived from a fat, క్రొవ్వునుంచి లభ్యం అయ్యే ఏ లోహ లవణపు ఆమ్లమైనను. 3) money, especially money for bribery, డబ్బు, లంచానికి ఉపయోగించు డబ్బు.

**soapbark,** **(సోప్‌బా(ర్)క్)** 1) *n.* a bark that can be used like soap, especially that of a tree of chile, సబ్బు బెరడు. 2) soapbark tree. any tree or shrub bearing this bark, సబ్బు బెరడు చెట్టు.

**soapberry,** **(సోప్‌బెరి)** *n.* a fruit or nut that can be used like soap, కుంకుడుకాయ. 2) soapberry tree. any of the tropical or subtropical trees bearing such fruit, such as the chinaberry, కుంకుడు చెట్టు. 3) the product resulting from multiplying a number or term by itself, కుంకుడు చెట్టు. 4) harmone, పొందిక, సమత్వం. 5) –*a.* having the shape of a square, with four more or less equal sides and angles, నాలుగు సమమైన కోణములను, ప్రక్కలునుగల చదరము. 6) exactly suitably, పొసగియున్న, అమరిన. 7) just, న్యాయమైన. 8) –*vt.* adjust, చదరముగా జేయు, ఒక సంఖ్యను దానితోనే గుణించు, దిద్ది సరిపుచ్చు, వ్యత్యాసం లేకుండజేయు. 9) –*vt.* suit, తగు, సరిపడు.

**soapberry family,** (సోప్‌బెరిఫ్యామిలి) a group of tropical, dicotyledonous trees and shrubs, కుంకుడుజాతి చెట్టు.

**soapbox,** (సోప్‌బాక్స్) 1) *n.* a box, especially of wood, in which soap is or used to be packed, సబ్బుపెట్టె. 2) an empty box used as a temporary platform by speakers addressing gatherings on the streets, వక్తలు బజార్లో నిలబడి ఉపన్యాసాలు ఇవ్వటానికి వేదికగా ఉపయోగించే ఖాళీ చెక్కపెట్టె.

**soap bubble,** (సోప్‌బబల్) *n.* a bubble formed of a thin film of soapy water, పలుచని గోడలచే ఏర్పడే సబ్బు బుడగ.

**soaper,** (సోప(ర్)) *n.* a soap opera, a serial on television or radio that deals with the lives of a group of characters especially in a melodramatic or sentimental way, ఒక రకమైన టెలివిజన్, రేడియో కార్యక్రమాలు.

**soapery,** (సోపెరి) *n.* a place where soap is made, సబ్బు తయారుచేసే స్థలం.

**soap flakes,** (సోప్‌ఫ్లేక్స్) *n.* soap manufactured and sold in the form of fine flakes for use in washing machines, సబ్బు ముక్కలు.

**soapless,** (సోప్‌లెస్) 1) *adj.* lacking soap; free from soap, సబ్బులేని, సబ్బు ఉండని. 2) unwashed; dirty, ఉతకని, మురికైన.

**soapmaker,** (సోప్‌మేక(ర్)) *n.* a soap manufacturer, సబ్బుల తయారీదారుడు.

**soapmaking,** (సోప్‌మేకింగ్) *n.* the manufacture of soap, సబ్బుల తయారీ, సబ్బుల ఉత్పత్తి.

**soap'nut,** (సోప్‌నట్) *n.* a nut that can be used like soap, కుంకుడు కాయ.

**soap pad,** (సోప్‌ప్యాడ్) *n.* a pad of steel wool with a filling of soap, used for scouring pots and pans, and for other things that are difficult to clean, ఇనుప అల్లిక జల్లెడతో తయారుచేసి సబ్బు నింపినట్టిది, దీనితో పాత్రలను శుభ్రపరచెదరు.

**soap plant,** (సోప్‌ప్లాంట్) *n.* any one of various plants, some part or parts of which can be used like soap, కొన్ని భాగాలు, సబ్బులవలె ఉపయోగించ దగిన మొక్కలు.

**soap'suds',** (సోప్ సడ్స్) *n.pl.* bubbles and foam made with soap and water; suds, సబ్బునీళ్ళ నురుగు.

**soap'y,** (సోపీ) 1) *a.* resembling soap, సబ్బువంటి. 2) soft and smooth, మెత్తనైన, నునుపునైన.

**soar,** ★ (సో(ర్)) 1) *vi.* fly aloft, ఆకాశమందు ఎగురు. 2) to fly at a great height; fly upward, పైకెగురు. 3) to rise up to a great height; tower above that which is near, చాలాపైకి ఎగురు. 4) to rise beyond what is common and ordinary, మామూలు కంటే ఎక్కువ ఎగురు. 7) to aspire, కోరు, ఆశించు. 8) to fly or move through the air by means of rising air currents, పెరిగే గాలిప్రవాహం సహాయంతో పైకి ఎగిరి కదలు.

**sob,** ★ (సాబ్) 1) *vi.* to cry or sigh with short, quick breaths, ఎక్కి ఎక్కి యేడ్చు, వెక్కు. 2) to make a sound like a sob, ఎక్కిళ్ళవంటి ధ్వనిచేయు. 3) –*vt.* to put, send, or become, by sobbing, ఎక్కిళ్లతో అగు, ఉంచు, పంపు. 4) to utter with sobs, ఎక్కిళ్ళతో చెప్పు. 5) – *n.* the act of catching short, quick breaths because of grief or some other emotion; act of sobbing, దుఃఖం లేక ఇతర భావోద్వేగమున ఎక్కిళ్లు పట్టు. 6) the sound of sobbing or a sound like a sob, ఎక్కిళ్ళ వంటి శబ్దము.

**so-ber,** ★ (సాబ(ర్)) 1) *a.* not drunk, మైకంలేని, మత్తులేని. 2) abstemious, మద్యపానం చేయని. 3) steady, calm, స్థిరబుద్ధిగల, నెమ్మదిగల. 4) solemn, గంభీరమైన. 5) moderate; temperate, ఉగ్రంకాని. 5) avoiding the use of alcoholic liquor altogether, పూర్తిగా మద్యపానం దూరం చేసిన. 6) quiet; serious; solemn; dignified, ప్రశాంతం, గంభీరం, పవిత్రం, హుందాయైన. 7) calm; sensible, ప్రశాంతమైన, వివేకమైన. 8) free from exaggeration or distortion, అతిశయోక్తుల నుంచి, వికృతీకరణాల నుంచి విముక్తమైన. 9) quiet in color; plain or simple; sober, రంగులేని, సాధారణమైన, మామూలు, గట్టి, దృఢమైన. 10) –*vt.* make, మైకం పోగొట్టు, నెమ్మదిపరచు, తీవ్రత నణచు. 11) to make sober, దృఢంగా చేయు, శాంతింపజేయు. 12) –*vi.* become sober, నెమ్మదిపడు, శాంతించు.

***synonyms :*** calm, grave, peaceful.
***antonyms :*** drunk, excited, irrational.

**so-briety',** (సోబ్రయిటి) 1) *n.* temperance, కల్లుత్రాగని. 2) not inclined to go into the influence of alcohol, మైకంలేమి. 3) freedom from the influence of strong drink, మద్యపానీయాల ప్రభావంలేని. 4) coolness, శాంతం. 5) gravity, గంభీరత.

**so'-bri'quet'** (సాబ్రికె) 1) *n.* an assumed name, పెట్టుకొనిన పేరు. 2) a nickname, మారుపేరు.

**soc'age,** (సాకేజ్) *n.* the tenure of lands by service fixed and determinate in quality - as for services rendered in temples, చాకిరి (సర్వీస్) ఇనాము భూమి, మిరాసి.

**so'-called',** ★★ (సొకాల్డ్) 1) *a.* so named, nominal, అట్లు అనబడెడు. 2) called so, పిలువబడు, అనబడు. 3) but really not so, వాస్తవంగా కాని. 4) called so improperly or incorrectly, ఈ విధంగా, అసంగతంగా, తప్పుగా పిలవబడు. 5) called thus, ఈ విధంగా పిలుచు.

**so'ciabil'ity,** **(సొషియబిలిటి)** 1) *n.* social disposition, కలుపుగోలుతనం. 2) friendly behavior, స్నేహబుద్ధి. 3) sociableness, సహవాసేచ్ఛ.

**so'ciable,** **(సోషియబల్)** 1) *a.* friendly, స్నేహబుద్ధిగల. 2) liking company, పరివారములను ఇష్టపడు. 3) friendly, స్నేహభావం గల. 4) marked by conversation and companionship, సహచరత్వం, సంభాషణ కలిగి ఉన్న. 5) naturally inclined to be in company with others of the same species, సహచరులతో కలిసి ఉండుటకు ఇష్టపడు. 6) social, సాంఘిక.

***synonyms :*** affable, familiar, genial
***antonyms :*** unfriendly, unsociable.

**so'cial,** ★★★ **(సోషల్)** 1) *a.* companionable, సహవాసేచ్ఛగల. 2) relating to men, socialism and society, సర్వజన సం., సంఘ సం., సాంఘికమైన. 3) concerned with human beings in their relations to each other, మానవులు ఒకరికొకరు పరస్పర సంబంధం కలిగి యుండుట గూర్చి 4) of or dealing with the living conditions, health, or other aspects of the lives of human beings, మానవుల జీవన పరిస్థితులు ఆరోగ్యము, ఇతర విషయములకు సం. 5) living or liking to live with others, ఇతరులతో కలసి జీవించుటకు అంగీకరించుట. 6) for companionship or friendliness; having to do with companionship or friendliness, సహచరిత్వమునకు స్నేహమును లేక వానికి సంబంధించిన. 7) liking company, సమూహమును ఇష్టపడు. 8) connected with fashionable society, ఆధునిక సమాజంతో సంబంధంగల. 9) living together in organized communities, వ్యవస్థిత సమాజంలో కలసి బ్రతుకుట. 10) growing in patches or clumps, మళ్ళలోను, సమూహములోను పెరుగు.

***synonyms :*** collective, communal, sociable.
***antonyms :*** individual, unsocial.

**so'cialism,** ★★ **(సోషలిజమ్)** 1) *n.* a theory or system of social organization by which the major means of production and distribution are owned, managed, or controlled by the government, సామ్యవాదం, సర్వజనులకు ధనం సమానంగా ఉండునట్లు చేయవలెనను వాదం. 2) state socialism, ప్రభుత్వ సామ్యవాదం. 3) by associations of workers (guild socialism), or by the community as a whole, కార్మిక సంఘాల సామ్య వాదం. 4) a political movement advocating or associated with this system, సామ్యవాద ఉద్యమం. 5) the practice of such a system, సామ్యవాద ఆచరణ.

**so-ci'ety,** ★★★ **(సొసైటీ)** 1) *n.* an associtaion, సంఘం, సమాజం, సభ. 2) community, సంఘం, జనులు, ప్రజలు. 3) company, సహవాసం. 4) a group of persons joined together for a common purpose or by a common interest, ఒక సామాన్య అవసరం లేక ఉద్దేశ్యముల కొరకు కలిసిన వారి సమూహం. 5) all the people; human beings living together as a group, జనులందరు, మానవులందరు కలసి జీవించు సమాజం. 6) those people thought of as a group because of common economic position, similar interest or vocation, or other form of similarity in identification, సామాన్య, ఆర్థిక స్థితి, సమాన ఆసక్తులు లేక ఇతర విధముల ఏకరీతిగా ఉన్నవారు. 7) their activities and customs, వారి కార్యక్రమాలు, ఆచరణలు. 8) company; companionship, సమూహం, సహచరిత్వం.

**so'ci-ol'ogy,** ★★ **(సోషియాలజి)** 1) *n.* social science, జనసంఘములను గురించిన శాస్త్రం. 2) the study of the nature, origin, and development of human society and community life, సామాజిక శాస్త్రం. 3) science of society that deals with the facts of crime, poverty, marriage, divorce, the church, the school, and other human institutions, సామాజిక శాస్త్రం లేక సాంఘిక శాస్త్రం.

**socionomic,** **(సోషియోనోమిక్)** 1) *a.* appointed or arranged by society, సంఘ నియామకమైన. 2) – *n.* a person who lacks any sense of social or moral responsibility because of mental illness, మానసిక వైకల్యం చేత ఎట్టి సాంఘిక బాధ్యతను నెరవేర్చని వ్యక్తి. 3) antisocial person, సంఘ విద్రోహ వ్యక్తి.

**sock,** ★ **(సాక్)** 1) *n.* a short, close-fitting, knitted covering of wool, cotton, or other fabric for the foot and leg, especially one that reaches about halfway to the knee, చిన్న మేజోడు. 2) any article or covering similar to this, మేజోడువలె కప్పి ఉంచునది ఏదైనా. 3) a light, low shoe worn by actors in comedy in ancient Greece and Rome, ప్రాచీన రోము, గ్రీకుల హాస్య నాటకములలో నటులు ధరించిన తేలిక పాటి ఎత్తులేని పాదరక్షలు. 4) comedy, హాస్యనాటకం, సుఖాంత నాటకం. 5) the comic muse, హాస్య రూపకం.

**sock'et,** ★ **(సాకిట్)** 1) *n.* a hollow part or piece for receiving and holding something, ఏదేని నిలిచియుండు గూడు లేక పల్లం లేక ఖాళీప్రదేశం. 2) a connecting place for electric wires and plugs, విద్యుత్ తీగలు ప్లగ్ కలుపు పరికరం. 3) a hollow place in some part of the body in which another part moves, శరీరంలో ఒక భాగంలోని ఖాళీలో వేరొక అవయవం పట్టెడు ఏర్పాటు.

**so'cratic, (సక్రాటిక్ also సొక్రాటిక్)** *adj* : relating to Socrates or his method of teaching by way of a series of questions, సోక్రటీస్‌కు లేక అతడు అనుసరించిన ప్రశ్నోత్తర బోధనా విధానానికి సంబంధించిన.

> **Note :** *Socrates* was the greatest philosopher of Greece about 300 B.C. He was noted for his simplicity and always roamed about. His method consisted of pretending ignorance first and put a series of questions to the other. Finally proving that his belief was wrong and then he would bring him round to his principles. Thus he used his reasoning against blind belief.

**sod, (సాడ్)** 1) *n.* turf, sward; పచ్చికతో కూడుకొన్న భూమి పైపొర. a piece or layer of this containing the grass and its roots, గడ్డి దాని వేళ్లు ఉండెడి భూమిలోని భాగం.

**so'da, (సోడ)** 1) *n.* any one of several chemical substances containing sodium, such as sodium carbonate (washing soda or sal soda), sodium bicarbonate (baking soda), and sodium hydroxide (caustic soda), క్షారం, కారం, స్వర్ణక. 2) soda water flavored with fruit juice or syrup, and usually containing ice cream, సోడానీరు.

**sod'den, (సోడెన్)** 1) *a.* soaked through; saturated, ఉడికిన, మెత్తగా నానిన. 2) heavy and moist; soggy, బరువుగా తడిసిన, పూర్తితడితో నిండిన. 3) dull-looking; stupid, మూర్ఖుడు, తెలివిలేనివాడు. 4) boiled; seethed, ఉడికిన, కళపెళ ఉడికిన.

**so'domy, (సాడోమి)** 1) *n.* the unnatural sexuality, పురుషులలో గల పరస్పర మైథునం, సహజ విరుద్ధమైన, మైథునం. 2) unnatural sexual intercourse, especially of one man with another or of a human being with an animal, ఒక పురుషుడు, వేరొక పురుషునితో లేక ఒక పురుషుడు, జంతువుతో జరుపు అసహజ మైథునం. 3) sexual intercourse through one's anus, గుద మైథునం.

**so-ev'er, (సో ఎవ(ర్))** 1) *adv.* in any case; in any way; in any degree, ఏదైన, ఏమైన, ఎవడైన. 2) of any kind; at all, ఏరకమైనను, ఏదైనను.

**so'fa, ★ (సోఫా)** *n.* a long, upholstered seat or couch having a back and arms, సోఫా అనబడు మెత్తతో కూడిన, నిడుపాటి కుర్చీ వంటిది.

**sofa bed, (సోఫాబెడ్)** *n.* a sofa that can be made into a bed, usually by pulling the seat forward, సోఫా పరుపు.

**sofar, (సోఫార్)** *n.* a method of locating the position of an underwater explosion by measuring the difference in the time the vibrations of the sound reach three or more distant points, నీటి అడుగున జరిగిన ప్రేలుడును, జరిగిన స్థలమును గుర్తించు ఒక విధానం.

**sofa table, (సోఫాటేబల్)** a table designed to be placed near the side, back, or front of a sofa, ఒక సోఫాకు ప్రక్కగా, వెనుక లేక ముందుగా ఏర్పాటు చేయగలిగిన మేజాబల్ల.

**soffioni, (సోఫియోని)** *n.* vents from which steam, sulfurous fumes, and other exhalations issue in the dying stages of volcanic action, అగ్నిపర్వత చర్యలో నీటి ఆవిరి, సల్ఫ్యూరికామ్ల ఆవిరులు, ఇతర విసర్జితములు బైటకు వెడలగ్రక్కెడు రంధ్రం.

**soffit, (సోఫిట్)** *n.* the undersurface or face of an architrave, arch, or the like, ఆర్చి, భవనపు మొదలైన ఒక నిర్మాణం యొక్క ఉపరితలం.

**soft, ★★★ (సాఫ్ట్)** 1) *a.* easily yielding to pressure, మెత్తని, మృదువైన. 2) pliable, వంగెడు, సాగెడు, మెత్తని. 3) smooth, నున్నని, స్నిగ్ధమైన. 3) fine, సుకుమారమైన, కోమలమైన. 4) pleasing, ఇంపైన, మంచి, కఠినముకాని, కర్కశముకాని. 5) kind, దయగల, కనికరముగల. 6) not manly, ధైర్యములేని. 7) not hard; yielding readily to touch or pressure, కఠినముకాని, స్పర్శకు పీడనమునకు వెంటనే లోబడెడి. 8) easily bent without breaking; not stiff; flexible, విరగకుండా వంగెడు, గట్టిగాలేని. 9) capable of being hammered or pressed into various shapes without being broken; malleable, సుత్తితో సాగకొట్టి విరుగకుండా వివిధ ఆకారములలోనికి మార్చతగిన. 10) not hard compared with other things of the same kind, అదేరకమైన ఇతరముల పోల్చగా కఠినముకాని. 11) not hard or sharp; graceful, పదను కఠినంలేని, సుకుమారమైన. 12) fine in texture; pleasant to the touch; not rough or coarse; smooth, తయారీలో మెత్తని, స్పర్శకు ఇంపైన, ముతకగా లేని, గరుకులులేని, మృదువైన. 13) not loud; quiet; subdued, పెద్దగాలేని,శాంతమైన, లొంగెడి. 14) comparatively free from certain mineral salts that prevent soap from forming suds, సబ్బునురగ ఇవ్వని, కొన్ని ఖనిజ లవణములు లేని. 15) having a more or less hissing sound; pronounced as a fricative or an affricate, rather than as a stop, ఇష్ అనే శబ్దంగల, విరామం కంటే ఊష్మంవలె, స్పష్టోష్మంవలె పలుకు సరళముగా పలుకు. 16) palatalized, తాలవ్యీకరణము జరిగిన. 17) (Physics) of or having to do with radiation that has low powers of penetration, such as X rays, X- కిరణములవంటి తక్కువ చొచ్చుకొనిపోగలిగిన శక్తిగల పదార్థములకు సంబంధించిన. 18) of or having to do with soft goods, మెత్తని వస్తువులకు సంబంధించిన. 19) having little contrast between light and shade, కాంతి నీడలకు మధ్య చాలా కొద్దిపాటి తేడాగల. 20) (military) not protected against missiles or bombs, క్షిపణులు, బాంబుల నుండి రక్షలేని. 21) s water = మంచి నీళ్లు, ఉప్పులేని నీరు. 22) –*interj.* hush! stop!, తాళుతాళు, నిలునిలు, మెల్లగ.

**sof'ten,** ★ **(సోఫ్న్)** 1) *vt.* to make soft or softer, మెత్తన కలుగజేయు. 2) mollify, మృదువుచేయు. 3) assuage, శమనంచేయు, కఠినత తగ్గించు. 4) –*vi.* become soft, మెత్తబడు. 5) to become soft or softer, బాగా మెత్తబడు. 6) to decrease; decline, తగ్గించు, తగ్గు.

**soft'-heart'ed, (సాఫ్ట్‌హార్టిడ్)** *a.* hearted, gentle; kind; tender, కనికరంగల, మెత్తని మనసుగల.

**sof'tly, (సాఫ్ట్‌లి)** *adv.* not hard; yielding readily to touch or pressure, మెత్తగా, మెల్లగా, మృదువుగా.

**soft'ness, (సాఫ్ట్‌నెస్)** 1) *n.* the condition or quality of being soft, మెత్తన, మార్దవం. 2) gentleness, సాధుత్వం. 3) weakness of character or disposition, వ్యక్తిత్వ బలహీనత, లేక స్వభావ బలహీనత. 4) ease, సౌలభ్యం. 5) comfort, సౌకర్యం. 6) luxury, సౌఖ్యం.

**soft palate, (సాఫ్ట్‌ప్యాలట్)** the fleshy back part of the roof of the mouth, అంగిలి.

**soft-paste porcelain, (సాఫ్ట్ పేస్ట్ పోర్స్‌లెయిన్)** a creamy white, translucent porcelain made from a white firing clay combined with a fusible silicate or mass of glass, sand, broken china, or the like, ఒకరకమైన పింగాణీ.

**soft pedal, (సాఫ్ట్ పెడల్)** *n.* a pedal for softening the tone of a piano, పియానో ధ్వనితగ్గించి మృదువుగా మార్చే త్రొక్కుడు సాధనం.

**soft-pedal, (సాఫ్ట్ పెడల్)** 1) *v.t.* to soften the sound of means of the soft pedal, మృదుతొక్కుడుతో ధ్వనిని మృదువు చేయు. 2) to tone down; play down, ధ్వని తగ్గించు, వాయించుటను తగ్గించు. 3) –*vi.* to use a pedal on a piano, or organ to soften musical tones, సంగీత ధ్వనులను తగ్గించటానికి పియానో యొక్క పెడల్లను వాడు, ఉపయోగించు. 4) to tone down, ధ్వని తగ్గించు.

**soft rays, (సాఫ్ట్‌రేస్)** *n.* radiation of low penetrating power, such as is obtained from tubes of low vacuum, తక్కువ శూన్య ప్రదేశములలో నుంచి వలె రశ్ముద్గార కిరణాలు తక్కువ చొచ్చుకొనిపోయే శక్తి.

**soft rock, (సాఫ్ట్ రాక్)** *n.* a low-keyed, rhythmically free, sophisticated form of rock'n'roll, ఒక విధమైన రాక్ 'అండ్' రోల్ నృత్యం.

**soft rot, (సాఫ్ట్‌రాట్)** *n.* a plant disease caused by bacteria or fungi that dissolve the substance cementing the cell walls together. The result is a general decay, or rot, of fleshy tissues, ఒక పంట తెగులు.

**soft science, (సాఫ్ట్ సైన్స్)** *n.* any of the social or behavioral sciences, such as Political Science, Economics, Sociology, and Psychology, సామాజిక ప్రవర్తనా శాస్త్రములు.

**soft sculpture, (సాఫ్ట్‌స్కల్ప్‌చ(ర్))** a sculpture made out of cloth, plastic, foam rubber, or other soft, pliable material, మెత్తని వస్తువులైన వస్త్రం, ప్లాస్టిక్, ఫోమ్ రబ్బరు మొదలైన వస్తువులతో తయారుచేసిన శిల్పం.

**soft sell, (సాఫ్ట్ సెల్)** a relaxed way of selling, by suggestion and persuasion rather than by pressure or aggressiveness, ప్రశాంతంగా సలహా, అనునయముల ద్వారా అమ్మకాలు జరిపించటం.

**soft shoe, (సాఫ్ట్ షూ)** 1) a form of tap dancing in which the dancers wear shoes that have no metal taps, మెత్తని పాదరక్షలు, నాట్యముచేయు వాడు, ఒక ప్రత్యేక పాదరక్షలు ధరించిచేయు నాట్యం. 2) the type of shoe used for this, ఈ నాట్యమునకు వాడు ప్రత్యేక పాదరక్షలు.

**soft soap, (సాఫ్ట్ సోప్)** 1) a liquid or semiliquid soap, మెత్తని సబ్బు, ద్రవ లేక అర్ధ ద్రవ రూపపు సబ్బు. 2) flattery, ఉబ్బవేయుట, పొగడ్త.

**soft top, (సాఫ్ట్ టాప్)** the folding canvas top of a convertible automobile, కొన్ని కార్లవంటి వాహనాలకు ఉండే మడవకలిగిన కప్పు.

**soft touch, (సాఫ్ట్ టచ్)** a person from whom money can easily be obtained for a loan, contribution, or the like, చందాలు, దానములు, అప్పు మొదలగునవి తేలికగా ఇచ్చే వ్యక్తి.

**software,** ★★★ **(సాఫ్ట్‌వే(ర్)** 1) *n.* the designs, instructions, routines, and other printed matter, required for the operation of a computer or other automatic machine, కంప్యూటర్, ఇతర స్వయంచాలిత యంత్రములకు అవసరమైన నిర్మాణ నమూనాలు, ఆదేశములు, విధానాలు, ఇతర అచ్చు విషయములు మొదలైనవి. 2) the plans, fuel, and other related material, of a rocket, missile, or other space vehicle, రాకెట్లు, క్షిపణులు మొదలైన అంతరిక్ష నౌకలకు అవసరమైన ప్రణాళికలు, ఇంధనము ఇతర సంబధిత పదార్థాలు. 3) anything thought of as not directly related to some operation, principal function, or objective, such as the non-mechanized elements of a system, ఒక యంత్రం యొక్క విధానాలకు అవసరమయ్యే యాంత్రిక మూలకములు కాకుండా నిర్వహణ, పనిచేయు విధానం సూత్రములకు సంబంధించిన విషయములు.

**soft wheat, (సాఫ్ట్ వీట్)** wheat having a soft kernel, used especially for making cakes, and breakfast foods, మెత్తని గోధుమలు, మెత్తని లోపలి భాగంగల గోధుమలు.

**soil,** ★★★ **(సాయిల్)** 1) *n.* the ground or earth, నేల, భూమి. 2) the top layer of the earth's surface, composed of rock and mineral particles mixed with animal and vegetable matter; dirt, earth, జంతు, వృక్ష సంబంధ

పదార్థములతో కూడిన శిలలు, ఖనిజములు, దుమ్ము మొదలైనవిగల భూమి ఉపరితలము. 3) earth, మన్ను. 4) dung, ఎరువు. 5) stain, మురికి. 6) something thought of as a place for growth or development, పెరుగుదలకు, అభివృద్ధికి వీలైనదిగా భావించే పదార్థం. 7) a land; country; region, నేల, దేశం, ప్రాంతం. 8) a spot; stain, మరక, మచ్చ. 8) the act of soiling, పాడు చేయుట. 9) the condition of being soiled, పాడుస్థితి. 10) dirty or foul matter; filth; sewage; ordure, మురికి పదార్థం. 11) manure or compost, ఎరువు, చివికిన ఎరువు. 12) *–vt.* make dirty, stain, మురికిచేయు, మాపు. 13) to make dirty, మురికిగా చేయు. 14) to spot; stain, అవమానించు, అగౌరవపరచు. 15) native s. = జన్మభూమి. 16) fertile s. = ఫలప్రదమగు భూమి, సారవంతమగు భూమి. 17) dry s.= మెరక భూమి. 18) barren & salty s. = బంజరుభూమి, చవిటినేల. 19) stony s.= రాతినేల.

**so'journ, (సోజార్న్)** 1) *n.* a brief stay; stay that is not permanent, స్వల్పకాలమువరకు నివాసం. 2) *–vi.* reside for a time, స్వల్పకాలమువరకు నివసించు.

**so'journer, (సోజార్న(ర్))** *n.* to dwell for a time, అన్యదేశమందు స్వల్పకాలం వరకు ఉన్నవాడు.

**so'journment, (సోజర్న్‌మెంట్)** *n.* the stay at some foreign place or at some other place for sometime, స్వల్పకాలం వరకు నివసించు, విదేశ వాసం.

**sol'ace, (సొలేస్)** 1) *n.* consolation; comfort or relief, దుఃఖోపశమనం. 2) something that gives comfort or consolation, ఉపశమనం కల్గించునది. 3) *–vt.* comfort, దుఃఖోపశమనం చేయు. 4) to comfort; cheer; relieve; soothe, ఓదార్చు, సంతోషపరచు, విముక్తి కలిగించు, ఓదార్పు కలిగించు. 5) to make (a place) cheerful or pleasant, ఒక ప్రదేశమును సంతోషకరంగా, ఇంపుగా చేయు. 6) to entertain, వినోదపరచు.

**sol'acement, (సొలేస్‌మెంట్)** *n.* comfort or relief, ఓదార్చుట, దుఃఖోపశమనం చేయుట.

**so'lar, ★★ (సోలా(ర్))** 1) *a.* pert.to the sun, సూర్య సం. 2) of the sun, సూర్యుని యొక్క. 3) having to do with the sun, సూర్యునికి సంబంధించిన. 4) coming from the sun, సూర్యుని నుండి వెలువడుచున్న. 5) measured or determined by the earth's motion in relation to the sun, సూర్యుని



solar

సంబంధంతో భూమి చలనమును లెక్కించిన. 6) working by means of the sun's light or heat. a solar telegraph uses mirrors to reflect flashes of sunlight, సూర్యుని వేడిమి, వెలుతురుతో పనిచేయు. 7) S. day = సౌరదినం. 8) s. system = సూర్యకుటుంబం.

**NOTE :** The most important bodies in the solar system are the planets. There are at present nine planets deciphered in order of distance from the sun - 1) Mercury, 2) Venus, 3) Earth, 4) Mars (the Asteroid zone), 5) Jupiter, 6) Saturn, 7) Uranus, 8) Neptune and 9) Pluto

**sold, (సోల్డ్)** *p. t.* & *p. p.* of *sell.* అమ్మితిని, అమ్మితిమి, అమ్మెను, మొ.వి.

**sol'der, (సోల్డ(ర్))** 1) *n.* any metal or alloy that can be melted and used for joining or mending metal surfaces or parts, లోహములను అతుకునపుడు పెట్టెడు పొడి, టంకపుపొడి. 2) anything that unites firmly or joins closely, దృఢంగాకలిపేది, గట్టిగా అతికే పదార్థం. 3) – *vt.* to fasten, mend, or join with solder, (పొడితో లోహములను) బంధించు, కలుపు, మరమ్మత్తు చేయు. 4) to unite firmly; join closely; to mend, దృఢముగా కలుపు. 5) repair, మరమ్మతుచేయు. 6) patch, అతుకుచేయు. 7) *–vi.* to become soldered, అతికిపోవు.8) to become united by soldering, అతుకువలన కలసిపోవు. 9) *n.* to unite by soldering, పొడిపెట్టి అతుకు.

**sol'dier, ★★★ (సోల్జ(ర్))** 1) *n.* a brave warrior, వీరుడు. 2) a person who serves in an army, దండు సిపాయి. 3) an enlisted man in the army, not a commissioned officer, సైన్యంలో నమోదైన సిపాయి, అధికారేతరుడు. 4) a man having skill or experience in war, యుద్ధ నైపుణ్యం, యుద్ధంలో పాల్గొన్న అనుభవంగల వ్యక్తి. 5) a person who serves in any cause, ఏదైనా గొప్ప పనిలో పాల్గొను వ్యక్తి. 6) one of a type of workers with a large head and powerful jaws in a colony of certain kinds of ants, పెద్ద తలకాయ, శక్తివంతమైన దవడలు ఉండే చీమల దండులోని ఒక రకపు చీమలు. 7) one of a kind of large-headed individuals in a colony of termites, చెద పురుగులలో ప్రత్యేక రకమైన పెద్దతలగల చెదపురుగులు.

**sol'dierly, (సోల్జర్లీ)** 1) *a.* martial, heroic, శూరత్వముగల, పరాక్రమముగల. 2) like a soldier; like that of a soldier; suitable for a soldier, సైనికునివంటి, సిపాయికి తగిన.

**sol'diery, (సోల్జరి)** 1) *n.* soldiers as a group, సైన్యము, సిపాయిలు. 2) all military personnel as a group, సైనికదళములలోని అందరూ. 3) a body of soldiers, సైనికుల వర్గం. 4) military training or knowledge, సైనిక శిక్షణ, సైనిక విజ్ఞానం.

**sole,** ★★ **(సోల్)** 1) *a.* single solitary, ఒకడే, ఒకటియే, కేవలం. 2) one and only; single, ఒక్కటే, ఒక్కటి. 3) of matchless quality; unique; singular, సాటిలేని నాణ్యత. 4) only, మాత్రమే. 5) of or for only one person or group and not others; exclusive, ఒక వ్యక్తికీ లేక ఒక సమూహమునకు, ఇతరులకు కానిది, ప్రత్యేకించు. 6) without help; alone, సహాయము లేకుండా, ఒంటరిగా 7) (Law) unmarried, అవివాహితుడైన. 8) –*n.* the bottom or undersurface of the foot; the bottom of a shoe, slipper, or boot; a piece of leather or rubber cut in the same shape; the undersurface; underpart; bottom, అరికాలు, చెప్పు యొక్క క్రింద అట్ట. 9) a kind of flatfish much used for food, వాలుకచేప, జెర్రిచేప. 10) –*vt.* to put a sole on, చెప్పునకు క్రింది అట్టవేయు.

**sol'ecism, (సోలిసిజమ్)** 1) *n.* a mistake in using words, పద ప్రయోగంలో దోషం లేక పొరపాటు. 2) violation of the grammatical or other accepted usages of a language, భాషలోని వ్యాకరణం లేక అంగీకృత ప్రయోగాలను అనుసరించకపోవుట. 3) eg. "I done it" is a solecism, భాషలోని వ్యాకరణ లేక అంగీకృత ప్రయోగాలను అనుసరించకపోవుట. 4) a mistake in social behavior, సామాజిక ప్రవర్తనలో ఒక దోషం. 5) breach of good manners or etiquette, సభ్యతా నియమములు, మర్యాదల అతిక్రమణం.

**sole'ly,** ★★ **(సోల్‌లి)** 1) *adv.* only, మాత్రం. 2) as the only one or ones, కేవలం. 3) alone, ఒకటియే.

**sol'emn, (సోలెమ్)** 1) *a.*grave, గంభీరమైన. 2) sacred, పవిత్రమైన. భయావహమైన. 3) s. occasions = పవిత్రోత్సవ సమయములు. 4) s. procession = పవిత్రోత్సవం. 5) s. promise = పవిత్ర ప్రతిజ్ఞ.

**so-lem'nity, (సొలెమ్‌నిటి)** 1) *n.* gravity, seriousness, solemn feeling; seriousness; impressiveness, గంభీరత. 2) a religious rite or ceremony, సంస్కారము, కర్మ, క్రియ. 3) awe-inspiring character or nature, భయావహమైయుండుట. 4) a solemn, formal ceremony, పవిత్ర సంప్రదాయ ఉత్సవం. 5) (Law) a formality necessary to make an act or document valid, ఒక చట్టంగానీ లేక పత్రంగానీ విలువైనదిగా పరిగణించటానికి అవసరమైన సంప్రదాయ తతంగం.

**sol'emni-za'tion, (సొలమ్నైజేషన్)** 1) *n.* the act of solemnizing, యథావిధిగా చేయుట, లేక జరిగించుట. 2) the condition of being solemnized, యథావిధిగా చేసిన స్థితి.

**sol'emnize, (సొలమ్నైజ్)** 1) *vt.* celebrate; to observe with ceremonies, యథావిధిగాచేయు లేక జరిగించు. 2) to hold or perform (a ceremony or service), ఒక ఉత్సవమును లేక కర్మకాండను చేయించు, నిర్వహించు. 3) to make serious or grave, గంభీరంగా లేక భయంకరంగా చేయు. 4) –*vi.* to speak or meditate solemnly, గంభీరంగా మాట్లాడు, ధ్యానం చేయు.

**sol'emnly, (సొలెమ్‌లీ)** *adv.* gravely, formally, serious, grave, or earnest, గంభీరంగా, యథావిధిగ.

**sole'noid, (సోలినాయిడ్)** 1) *n.* a helix of copper wound in the form of a cylinder, రాగితీగచుట్ట. 2) a spiral or cylindrical coil of wire that acts like a magnet when an electric current passes through it, సర్పిల ఆకారంలో లేక స్థూపాకారం లోగల తీగ చుట్ట, ఆ చుట్ట ద్వారా విద్యుత్తును పంపిన అయస్కాంతమగును.

**sol-fa', (సోల్‌ఫా)** *n.* to sing the notes of the scale in their proper pitch using the syllables do, re, mi, fa, sol, la, si, డో, రీ, మిఫా, సో, లా, సీ అను స్వర వర్గం. –*vt & vi.* స్వరాలాపనం చేయు.

**so-lic'it, (సలిసిట్)** 1) *vt.* beg, crave, request, ప్రార్థించు, వేడుకొను. 2) to ask earnestly; try to get, వినయంతో అడుగు. 3) to influence to do wrong; tempt; entice, పొందుటకు ప్రయత్నించు. 4) to accost with immoral offers, అవినీతికర వాగ్దానాలతో ప్రార్థించు. 5) to act as a solicitor for; be a solicitor in, ఒకపనిలో అభ్యర్థకునిగా పనిచేయు.

**so-lic'itant, (సలిసిటన్ట్)** *n.* a person who solicits, ప్రార్థించువాడు.

**so-lic'i-ta-tion, (సలిసిటేషన్)** 1) *n.* an earnest request; entreaty, ప్రార్థించుట. 2) an urging to do wrong; temptation; enticement, తప్పుచేయవలసినదిగా అభ్యర్థన, ప్రలోభం. 3) the act of soliciting for immoral purposes, అవినీతికర పనులకు అభ్యర్థించుట.

**so-lic'itor,** ★★ **(సలిసిటర్)** 1) *n.* advocate; a person who entreats or requests, ప్రార్థించువాడు, వకీలు. 2) a person who seeks trade or business, వ్యాపారం లేక వర్తకం కొరకు ప్రార్థించువాడు. 3) a lawyer, న్యాయవాది. 4) a lawyer as for a town, city, or state, ఒక పట్టణం, నగరం లేక రాష్ట్రంలోని న్యాయవాది.

**so-lic-itous, (సలిసిటస్)** 1) *a.* anxious, full of concern, అక్కరగల, చింతగల. 2) eager, కోరికగల. 3) showing care or concern; anxious, శ్రద్ధ, పట్టింపుగల. 4) desirous; eager, కోరెడి, ఆసక్తిగల. 5) very careful or attentive; particular, చాలా జాగ్రత్తగా సంసిద్ధంగా ఉండు, ఫలానా.

**so-lic'itude, (సలిసిట్యూడ్)** 1) *n.* anxiety, concern, విచారం, వ్యాకులం, అక్కర. 2) anxious care; anxiety; concern, ఆసక్తితో కూడిన శ్రద్ధ, ఆదుర్దా, పట్టింపు.

**sol'id,** ★★★ **(సాలిడ్)** 1) *a.* not hollow, గట్టి. 2) not liquid, ద్రవంకాని. 2) firm, strong; substantial, దృఢమైన, బలమైన. –*n.* ద్రవంకాని పదార్థం, ఘనపదార్థం.

**sol'idar'ity, (సోలిడ్యారిటి)** *n.* unity or fellowship arising from common responsibilities and interests, ఏకత్వం, సంఘీభావము.

**so-lid'ify, (సొలిడిఫై)** 1) *vt.* to make solid; harden, గట్టిదిగా జేయు, ద్రవత్వం పోగొట్టు. 2) to unite firmly, గట్టిగా కలుపు. 3) to crystallize, స్ఫటిక పదార్థం అగు. 4) –*vi.* harden, గట్టిపడు. 5) to become solid, ఘన పదార్థం అగు, ఘనీభవించు. 6) be converted from a liquid to a solid, ద్రవ పదార్థం నుండి ఘన పదార్థం అగు. 7) to become firmly united, దృఢంగా అగు. 8) to become crystallized, స్ఫటిక పదార్థం అగు.

**so-lid'ity, (సొలిడిటి)** 1) *n.* the condition or quality of being solid; firmness or hardness; density, దృఢత్వం, ఘనపరిమాణం. 2) substantial quality, as of a person's learning, judgment, or character, ఒక వ్యక్తి యొక్క జ్ఞానం, గుణమువలె దృఢమైన జ్ఞానం. 3) (Geometry) volume; cubic content, ఘనపరిమాణం, ఘనపరిమితి.

**so-lil'oquize, (సొలిలాక్వయిజ్)** 1) *vi.* talk to one's self, తనలోతాను మాట్లాడుకొను. 2) to talk to oneself, స్వగతం. 3) to speak a soliloquy, స్వగతంగా మాట్లాడు.

**so-lil'oquy, (సొలిలాక్వి)** 1) *n.* monologue; a talking to oneself, స్వగతం, తనలోతాను అనుకొను మాటలు. 2) a speech made by an actor to himself, especially when alone on the stage, రంగస్థలముమీద ఒకడే ఉన్నప్పుడు నటుడు పలుకు మాట. 3) a similar speech by a character in a book, poem, or other literary work, పుస్తకం, పద్యకావ్యం లేక సాహిత్య ప్రక్రియలో అట్టిదే ఒక ఉపన్యాసం.

**sol'ipsism, (సొలిప్సిజమ్)** 1) *n.* the theory that self-existence is the only certainty, ఆత్మ సంరక్షణమే అన్నిటికంటె ఎక్కువ అభిమానాస్పదమైనదను మతము. 2) (Philosophy) the theory that self is the only object of real knowledge or that nothing but self exists, తనకు సంబంధించిన విషయం, ఒక్కటే అన్నింటికీ ఆత్మ విజ్ఞానమే ముఖ్యమైనదీ, తానే ముఖ్యమైన వాడననేదాన్ని తెలుపు తత్త్వం.

**sol'itary, (సోలిటరి)** 1) *a.*alone, ఏకాంతమందున్న. 2) lonely, ఏకాంతమైన. 3) sole; alone or single; only, ఒకటే. 4) being the only one; standing by itself; unparalleled, ఒకటేగల, ఒకటిగా ఉన్న, పోటీలేని. 5) without companions; lonely, సహచరులులేని, ఏకాకియైన. 6) away from people; remote; secluded, ప్రజలకు దూరంగా, ఒంటరిగా, నిర్జనంగా. 7) (Zoology) living alone, rather than in colonies, గుంపులుగా గాక ఒకటిగా నివసించు. 8) (Botany) growing separately; not forming clusters, గుంపులలో కాక విడివిడిగా పెరుగు. 9) –*n.* recluse, ముని. 7) a person living alone, away from people, ప్రజల నుంచి దూరంగా ఏకాకిగా బ్రతుకు వ్యక్తి. 8) a person who is left alone, ఒంటరిగా వదలివేయబడిన వ్యక్తి.

**sol'itude, (సోలిట్యూడ్)** 1) *n.* seclusion, ఏకాంతవాసం. ఏకాంతస్థలం, a being alone; ఒంటరితనం, a lonely place; ఏకాంత స్థలం, loneliness.

**so'lo, ★ (సోలో)** 1) *n.* a piece of music for one voice or instrument, ఒక్కడు లేక ఒక్కవాద్యముతో పాడవలసిన రాగం. 2) anything done without a partner, companion, teacher, or aid, such as a flight made alone in an airplane, ఏదైనా సహచరుడు, బాధ్యుడు, ఉపాధ్యాయునితో కలసి చేసిన. 3) a bid to play without discarding, క్రిందపడవేయకుండా ఆడే పేకాట. 4) –*adj.* arranged for and performed by one voice or instrument, ఒకే కంఠస్వరము లేక వాయిద్యముతో నడిపించే సంగీత కచ్చేరి. 5) playing the solo part, ఒకరి భాగమే నటించు. 6) without a partner, companion, teacher, or aid; alone, భాగస్వామి, సహచరుడు, ఉపాధ్యాయుడు, సహాయం లేకుండా ఒకడే. 7) –*vi.* to make a solo flight in an airplane, విమానంలో ఒకే ఒకడు వైమానిక యాత్రచేయు.

**sol'stice, (సోల్స్టిస్)** *n.* either of the times when the sun is furthest from the equator on or about 21 June or 21 December of the belonging to solstice, ఆయనం, అతిదీర్ఘదినం, summer s. = ఉత్తరాయణం, winter s. = the అతి కురచదినం, దక్షిణాయణం.

**solstitial, (సోల్స్టిషల్)** *a.* అయన సం. s. points = సంపాత బిందువులు.

**sol-u'bil'ity, (సాల్యుబిలిటి)** *n.*the quality that substances have of dissolving or being dissolved easily, ద్రావణీయత, నీరు మొ. వానిలో వేసిన యెడల కరగెడు గుణం.

**sol'uble, (సాల్యుబల్)** 1) *a.* dissolvable, నీరు మొ. వానిలో వేసినయెడల కరిగెడు. 2) that can be dissolved or made into liquid, ద్రావణీయంగాచేయు. 3) that can be solved; solvable, సాధించదగ, సాధించుటకు వీలైన.

**so-lu'tion, ★★★ (సొల్యూషన్)** 1) *n.* dissolving, ద్రవ పదార్థంలో కరిగిపోవుట. 2) a liquid combination of a liquid and a solid substance, వేరొక ఘన పదార్థము కలిపిన ద్రవద్రవ్యం. 3) the act or process of solving a problem, లెక్క మొ.ది. చేయుట. 4) clearing up, చిక్కుతీయుట. 5) an explanation or answer, సమాధానం లేక వివరణ. 6) the process of dissolving, కరగించుట. 7) the changing of a solid or gas to a liquid by mixing with a liquid, ద్రవముతో కలుపుటచే ఘన పదార్థం, వాయుపదార్థం ద్రవపదార్థంగా మారు. 8) the uniform mixing of a solid, liquid, or gas with another solid, liquid, or gas, ఘన, ద్రవ లేక వాయు పదార్థం వేరొక ఘన ద్రవ వాయు పదార్థంతో ఏకరీతిగా కలియుట. 9) a liquid or homogeneous mixture formed by

dissolving, ఏకరీతిగా కలుపుట చేత ఏర్పడిన మిశ్రమ ద్రావణం. 10) the condition of being dissolved, కరుగుట. 11) a separating into parts; dissolving, అనుఘటకములుగా విడిపోవుట. 12) (Medicine) the termination of a disease, రోగ నివారణ జరుగుట. 13) the crisis of a disease, రోగం చేత సంక్షోభం.

**solvable, (సాల్వబల్)** 1) *a.*capable of being solved, విడదీయదగిన. 2) capable of being dissolved; soluble, కరిగిపోదగిన.

**solve, ★★★ (సాల్వ్)** 1) *vt.* unfold, clear up; to find the answer to; clear up; explain, విడదీయు, వేరుచేయు, తేటపరచు, విశదపరచు, జవాబు కనుగొను, పరిష్కరించు. 2) to pay, చెల్లించు. 3) to melt, కరిగించు.

**sol'vency, (సాల్వన్సి)** *n.* the ability to pay all one owes, అప్పులు తీర్చుకొను శక్తి.

**sol'vent, (సాల్వెంట్)** 1) *a.* able to dissolve, వేరొక పదార్థమును కరిగించు శక్తి గల. 2) able to pay all debts; able to pay all one owes, అప్పులు తీర్చుకొను శక్తిగల. 3) –*n.* a substance, usually a liquid, that can dissolve other substances, వేరొక వస్తువును కరిగించు ద్రవం. 4) a thing that solves, explains, or settles, విడదీయదగినది, ఎదిరించతగినది లేక స్థిరీకరించతగినది.

**so'matist', (సోమటిస్ట్)** *n.* one who admits the existence of corporeal beings only, దేహము మినహా ఆత్మలేదనువాడు, లోకాయతికుడు.

**somatic, (సోమాటిక్)** 1) *n.* of or having to do with the body, శరీరసంబంధమైన. 2) having to do with the cavity of the body, or its walls, శరీరములోని ఖాళీ భాగాలకు లేక వాని గోడలకు సంబంధించిన. 3) having to do with the soma, especially as contrasted with the mind or nervous system, ముఖ్యంగా మెదడు, నాడీవ్యవస్థ కాక శరీర సంబంధమైన.

**somatol'ogy, (సోమటాలజి)** 1) *n.* the science of the human body, especially as a branch of Anthropology, మనుష్య శరీర శాస్త్రము. 2) the science of material bodies or substances; Physics, ద్రవ్య గుణ విజ్ఞానం.

**som'ber, som'bre, (సోమ్బ(ర్))** 1) *a.* dark; gloomy; having deep shadows, మసక మసక లాడెడు, ప్రకాశంలేని, మందంగానున్న. 2) sad, విచారంగానున్న. 3) melancholy, విచారకరమైన. 4) dismal, నిరుత్సాహ పూరిత మైన.

**some, ★★★ (సమ్)** 1) *a.* certain or particular, but not known or named, ఒకానొక, కానీ నిశ్చయంగా ఫలాని అని తెలియని. 2) a quantity of, ఒక పరిమాణం. 3) a; any, ఒక. 4) about, గురించి, అసాధారణంగా పెద్దదైన, మంచిదైన, చెడ్డదైన 5) uncommonly big, good, bad, etc., 6) remarkable, గమనించదగిన. 7) –*pron.* (*m.* & *f.*), certain unnamed persons or things, కొన్ని, కొందరు. 2) a certain number or quantity, కొంత పరిమాణ సంఖ్య. 2) –*adv.* to some degree or extent; somewhat, కొంత స్థానం వరకు. 3) to a great degree or extent, చాలా ఎక్కువ స్థాయికి.

**some'body, (సమ్‌బడి)** *n.* a person not known or named; some person; someone, ఎవడో (రో) ఒకడు (రు).

**some'how, ★★★ (సమ్‌హౌ)** *adv.*one way or other, in a way not known or not stated; in one way or another, ఏదైన ఒక విధమున, ఏలాగున నైనను.

**som'ersault, som'erset, (సోమర్‌సాల్ట్, సోమర్‌సెట్)** 1) *n.* & *vi.* turn one's heels over his head & alight on his legs, తలక్రిందుగా ఎగిరి కాళ్ళపై వ్రాలు మొగ్గ. 2) to make as, అట్టి మొగ్గవేయు.

**some'thing, ★★★ (సమ్‌థింగ్)** 1) *n.* an undetermined thing, ఒకానొకటి, ఏదైన ఒకటి. 2) a part, కొంత. 3) –*adv.* somewhat, కొంత మట్టుకు.

**some'time', ★★ (సమ్‌టైమ్)** 1) *adv.* formerly, పూర్వం. 2) at an indefinite time, ఎప్పుడో ఒకప్పుడు. 3) at one time or another, ఎప్పుడో ఒకానొకప్పుడు. 4) sometimes, కొన్నిసార్లు. 5) formerly, ఒకప్పటిలా 6) –*a.*former, ఒకప్పుడు ఉండిన. 7) irregular; occasional, క్రమపద్ధతిలో లేని.

**some'times', ★★★ (సమ్‌టయిమ్జ్)** 1) *adv.*not always, అప్పుడప్పుడు, అడప దడప. 2) now and then; at times, అప్పుడప్పుడు.

**some'what', ★★★ (సమ్‌వాట్)** 1) *n.*some part; some amount, కొంత, కొంచెం. 2) a little, కొద్ది. 3) a thing or person of value or importance, విలువ లేక ప్రాముఖ్యత కలిగిన వ్యక్తి లేక వస్తువు. 4) –*adv.* a little,to some extent or degree; slightly, కొంతమట్టుకు.

**some'where', ★★★ (సమ్‌వేర్)** 1) *adv.* in or to some place; in or to one place or another, ఎక్కడనైన, ఎక్కడనో ఒక చోట. 2) at some time, ఒకానొకప్పుడు. 3) approximately, దాదాపు, సుమారుగా.

**som-nam'balism, (సామ్‌న్యాంబులిజమ్)** *n.* the act of walking while asleep, నిద్రలో నడచుట.

**som-nam'bulist, (సామ్‌నాంబ్యులిస్ట్)** *n.* a person who walks about while asleep, స్వప్నచారి, నిద్రలో నడచువాడు.

**som'nif'erous, som-nif'ic, (సామ్నిఫెరస్, సామ్నిఫిక్)** *a.* causing sleep, నిద్రకలుగజేసెడు.

**som'nil'oquence, som'nil'oquy, (సామ్నిలాక్వెన్స్, సామ్నిలాక్వి)** *n.* the act or habit of talking in one's sleep, నిద్రలో మాటలాడుట.

**som'nip'athy,** (సొమ్నిపతి) *n.* ఆకర్షణవల్ల కలుగు నిద్ర.

**som'nolence,** (సోమ్నొలన్స్) 1) *n.* sleepiness, నిద్రమబ్బు. 2) drowsiness, నిద్రమత్తు.

**som'nolent,** (సోమ్నలన్ట్) 1) *a.* sleepy; drowsy, నిద్ర వచ్చుచున్న. 2) tending to produce sleep, నిద్ర వచ్చునట్లుచేయు.

**son,** ★★★ (సన్) 1) *n.*a male child, కొడుకు, కుమారుడు. a kindly term of address to a boy, as from an older person, priest, or the like, పెద్ద వారు, మత పెద్దలు చిన్నవారిని వాత్సల్యముతో పిలుచు పదము. 2) a male descendant, పురుషవారసుడు. 3) anything thought of as a son in relation to its origin, పుట్టుకచేత కుమారునిగా భావించు వారు ఎవరైనా.

**so'nant,** (సొనాంట్) 1) *a.* pert. to sound, ధ్వని సం. 2) sounding, ధ్వనించెడు. 3) of sound, ధ్వనియొక్క. 4) having sound; sounding, ధ్వనిగల. 5) pronounced with the vocal cords vibrating; voiced, స్వరతంత్రుల కంపనము చేత ధ్వనించు. 6) –*n.* a sound pronounced with the vocal cords vibrating; voiced sound. z and v are sonants; s and f are not, నాదధ్వని, నాదములు.

**so'nata,** (సొనాట) 1) *n.* a musical composition usually of three or more movements or divisions designed chiefly for a solo instrument, ఒక వాద్యంతో పాడుటకు అనుకూలంగా మూడుగతుల బోవుపాట,గీతం. 2) a piece of music, for one or two instruments, having three or four movements in contrasted rhythms and keys, ఒకటి రెండు వాయిద్యములకు సరిపోవు సంగీతం. 3) any instrumental composition, as contrasted with a vocal composition or cantata, ఏదైనా వాయిద్య కూర్పు.

**song,** ★★★ (సాన్గ్) 1) *n.* a vocal melody, పాట, కీర్తన. 2) something to sing; short poem set to music, గానం, సంగీతం. 3) poetry that has a musical sound, సంగీత ధ్వనిగల పద్యం. 4) music to fit a poem that is to be sung, పాడవలసిన పద్యమునకు సరిపోవు సంగీతం. 5) the act or practice of singing, సంగీత సాధన లేక సంగీతం పాడుట. 6) any sound like singing, పాటవంటి ధ్వని. 7) a mere trifle; low price, చిన్న వ్యవహారం, తక్కువధర.

**song'ster,** (సాంగ్స్ట(ర్)) *n.* singer, vocalist, గాయకుడు, సంగీతం పాడువాడు.

**songbird,** (సాంగ్‌బ(ర్)డ్) 1) *n.* a bird that sings, పాటలపక్షి. 2) a woman singer, సంగీతపాటకురాలు, గాయకురాలు.

**songbook,** (సాంగ్‌బుక్) 1) *n.* a book containing a collection of songs, పాటల సంకలన పుస్తకం. 2) hymnbook, ప్రార్థనా గీతాల పుస్తకం.

**songcraft,** (సాంగ్‌క్రాఫ్ట్) *n.* the art of composing songs; skill in versification, పాటలకు సంగీతం కూర్చుకళ, పద్యములు వ్రాయు శక్తి.

**song cycle,** (సాంగ్‌సైకిల్) a group of art songs related in style or subject, usually written by one composer, and intended to be performed in a series, ఒకే కూర్పుగా చేయబడిన కళాత్మక పాటలు.

**song'stress,** (సాంగ్‌స్ట్రెస్) 1) *n.* a woman singer, గాయకురాలు, సంగీతము పాడు స్త్రీ. 2) a woman writer of songs or poems, పాటలు, పద్యములు వ్రాయు స్త్రీ. 3) poetess, కవయిత్రి. 4) a female songbird, పాటపాడే ఆడపక్షి

**sonif'erous,** (సొనిఫెరస్) *a.* giving or conveying sound, ధ్వని కలుగజేయు, ధ్వని ప్రసరింపజేయు.

**son'in-law',** (సన్–ఇన్–లా) *n.* the husband of one's daughter, అల్లుడు.

**son'net,** (సొనిట్) *n.* a poem having 14 lines, usually in iambic pentameter, and a formal arrangement of rhymes, ఇంగ్లీషు కావ్యంలో పదునాలుగు చరణములు గల ఒక విధమైన పద్యం.

**sonneteer',** (సొనిటియ(ర్)) *n.* a composer of sonnets, చిన్న పద్యములు చెప్పువాడు.

**sonom'eter,** (సొనోమీట(ర్)) 1) *n.* an instrument used in measuring the pitch of musical tones or for experimenting with vibrating strings, ధ్వనుల తీవ్రతను కొలిచెడు యంత్రం – సాధనం. 2) an instrument used for testing a person's hearing; audiometer, ఒకని వినికిడిశక్తిని కొలిచెడి పరికరం.

**son-o-rific,** (సొనోరిఫిక్) *a.* producing sound or noise, as the organs that a cricket rubs together to make its chirping sound, ధ్వని కలుగజేసెడు.

**so-no-rous,** (సొనోరస్) 1) *a.* loud-sounding, మ్రోగెడు. 2) giving out or having a deep, loud sound, గాఢమైన పెద్ద ధ్వనిగల లేక అట్టి ధ్వనిని ఇచ్చెడి. 3) full and rich in sound, శబ్దంలో బాగా ఎక్కువైన ఇంపైన శబ్దంగల. 4) having an impressive sound; high-sounding, పెద్దగా ధ్వనించు.

**soon,** ★★★ (సూన్) 1) *adv.* quickly, వేగముగ, శీఘ్రముగ. 2) early; in a short time; before long, పెందల కడ. 3) before the usual or expected time; early, మామూలు లేక అనుకొన్న సమయంకంటే ముందరే. 4) promptly; quickly, వేగంగా, సత్వరం. 5) forthwith; straightaway, వెంటనే, సూటిగా.

**soot,** (సూట్) 1) *n.* a black substance in the smoke from burning coal, wood, oil, or other fuel, కరధూపం, పొగమసి. 2) –*vt.* to cover or blacken with soot, మసిచేత నల్లగా కప్పువేయు.

**sooth, (సూత్)** 1) *n.* truth, నిజం, యథార్థం. 2) –*a.* true, యథార్థం. 3) soothing; soft, మెత్తని, మానునట్లు చేయు. 4) smooth, ఒప్పుకొనుటచే బాధను మరచునట్లు చేయు.

**soothe, (సూద్)** 1) *vt.* assuage, ఉపశమనం చేయు. 2) pacify; to quiet; calm; comfort, ఓదార్చు, ఊరడించు. 3) to make less painful; ease; relieve, బాధను, నొప్పిని తగ్గించు. 4) to cajole by consenting, అంగీకరించుటచే బాధను మరచునట్లు చేయు.

**sooth'say', (సూత్‌సే)** *vi.* foretell, predict, సోదెచెప్పు, భవిష్యత్తునుచెప్పు.

**sooth'say'er, (సూత్‌సేయ(ర్))** *n.* a person who claims to tell what will happen; person who makes prophecies or predictions, సోదెచెప్పువాడు.

**soot'ish, soot'y, (సూటిష్, సూటి)** 1) *a.* covered or blackened with soot, కరధూపంవంటి, కరధూపం పట్టిన. 2) –*vt.* to black or foul with soot, మసిచే నల్లగా లేక మురికిగా అగు.

**sop, (సోప్)** 1) *n.* anything steeped in liquid, నానవేయబడినది. 2) bribe, లంచం. 3) a piece of food dipped or soaked in milk, broth, or the like, పాలు మొదలైనవానిలో నానవేయబడిన ఆహారపు ముక్క. 4) something given to soothe or quiet; bribe, శాంతింప చేయుటకు ఓదార్చుటకు ఒక వస్తువునిచ్చు, లంచమిచ్చు. 5) a person or thing that is thoroughly soaked, బాగా నానిపోయిన వ్యక్తి లేక వస్తువు. 6) an accumulation of some liquid, ఒక ద్రవ పదార్థం పేరుకొనిపోవుట. 7) –*vt.* to dip or soak, నానవేయు. 8) to take up (water or other liquid); wipe; mop, నీరు లేక నీళ్ళవంటి ఇతరములను తీసుకొను. 9) to soak thoroughly; drench, బాగా నానవేయు. 10) –*vi.* to be drenched, తడిసిపోయిన, నానిపోయిన. 11) to soak in or through, పూర్తిగా నానబెట్టబడిన.

**soph'ism, (సోఫిజమ్)** *n.* a clever but misleading argument; argument based on false or unsound reasoning, కుతర్కం.

**soph'ist, (సాఫిస్ట్)** 1) *n.* a person who makes use of a sophism or sophisms, especially intentionally or habitually; a clever but misleading reasoner, కుతర్కం చేయువాడు. 2) often, Sophist. one of a class of teachers especially of rhetoric, philosophy, or ethics, in ancient Greece, ప్రాచీన గ్రీసు దేశంలో తరచుగా, కుతర్కం చేయువారు, ఉపాధ్యాయులు, అలంకారశాస్త్రజ్ఞులు, తత్త్వవేత్తలు, నీతిశాస్త్రవేత్తలు. 3) a man of learning, పండితుడు.

**so'phis'tical, (సఫిస్టికల్)** 1) *a.* clever but misleading; based on false or unsound reasoning, కుతర్కమైన. 2) using clever but misleading arguments; reasoning falsely or unsoundly, తెలివైనవేకానీ తప్పుకుదారితీసే తర్కాన్ని ఉపయోగించు. 3) of or having to do with sophists or sophistry, కుతర్కవాదులకు సంబంధించిన లేక కుతర్కవాదులకు చెందిన.

**so-phis'ticate, (సఫిస్టికేట్)** 1) *vt.* to spoil, చెరచు. 2) to make experienced in worldly ways; cause to lose one's natural simplicity and frankness; make worldly-wise, లౌకిక విధానాలలో అనుభవజ్ఞులను తయారుచేయు. 3) to make more advanced, ఇంకా పురోగామిగా చేయు. 4) make complex, సంక్లిష్టంగా చేయు. 5) to mislead, తప్పుదారి పట్టించు. 6) to involve in sophistry; misstate, తప్పుదారులలో పడునట్లు చేయు. 7) to adulterate; debase, కల్తీచేయు. 8) –*n.* a sophisticated person, అభివృద్ధిచెందిన పురుషుడు.

**soph'istry, (సాఫిస్ట్రీ)** 1) *n.* fallacious reasoning, కుతర్కం. 2) unsound reasoning, పనికిరాని తర్కం. 3) a clever but misleading argument, తెలివైనదే గాని తప్పుదారి పట్టించే వాదం. 4) the art, practice, or learning of the ancient Greek sophists, especially of their type of argument, ప్రాచీనగ్రీకు లౌకిక వాదాలను, ప్రత్యేకంగా వారి వాదనా విధానాలను నేర్చుకొను.

**sop'o-rif'erous, sop'o-rif'ic, (సొపరిఫెరస్, సొపరిఫిక్)** 1) *a.* bringing sleep, నిద్రవచ్చునట్లు చేయు. causing sleep, నిద్రకలుగ జేసెడు.

**sorbefa'cient, (సొర్బఫ్యాసియంట్)** 1) *a.* producing absorption, జీర్ణమగునట్లు చేయు. 2) promoting absorption, జీర్ణశక్తిని ఎక్కువచేయు.

**sor'cerer, (సోసర(ర్))** *n.* magician; a person who practices magic with the supposed aid of evil spirits; wizard; magician, మంత్రకాడు, మాంత్రికుడు.

**sor'ceress, (సోసరెస్)** 1) *n.* a woman who practices magic with the supposed aid of evil spirits, మంత్రవిద్య తెలిసిన స్త్రీ. 2) witch, మాంత్రికురాలు.

**sor'cerous, (సోసరస్)** *a.* using, involving, or resembling sorcery, మంత్రవాదమునకు సంబంధమైన.

**sor'cery, (సొసరి)** *n.* magic, magic performed with the supposed aid of evil spirits; witchcraft, మంత్రవిద్య.

**sor'did, (సోర్‌డిడ్)** 1) *a.* base, vile; dirty; filthy, నీచమైన. 2) caring too much for money; meanly selfish, డబ్బుకోసం వెంపర్లాడు, నీచంగా, స్వార్థంగా. 3) mean; low; base, నీచమైన, హీనమైన, తక్కువ రకానికి చెందిన. 4) of a dull or dirty color, as some birds and fishes, కొన్ని పక్షులు, చేపల వలె బాగా కాంతిలేని రంగుకు చెందిన.

**sore,** ★ **(సో(ర్))** 1) *n.* a boil, ulcer, పుండు, వ్రణం. 2) *–a.* painful, నొప్పిగల, నొచ్చెడు. 3) causing sharp or continuous pain; painful; aching; smarting; tender, ఎక్కువసేపు వచ్చే, చాలా నొప్పి. 4) sad, విచారకరమైన. 5) sorrowful or grieving, బాధాకరమైన. 6) distressed, నొప్పి పుట్టెడు. 7) easily angered or offended; irritable; touchy, తేలికగా అంగీకరించి. 8) offended; angered; vexed, తేలికగా కోపం తెచ్చుకొను, కోపబడిన, మనసులో గాయపడిన. 9) causing pain, misery, anger, or offence; vexing, బాధ, ఇబ్బంది,లోభిత్వం. 10) severe; distressing, కోపం లేక విసుగును కలిగించు. 11) *–adv.* in a sore manner, నొప్పిగా, దుఃఖంగా. 12) *–n.* a painful place on the body where the skin or flesh is infected, broken, or bruised, తీవ్రంగా ఇబ్బంది పెట్టేట్లు చేసిన స్థలంలో గల చర్మం లేక కండ. 13) a cause of pain, sorrow, sadness, anger, or offence, నొప్పికి కారణం, విచారం, కోపం లేక ఎదురు తిరుగు.

**sore'ly, (సోర్లీ)** *adv.* causing sharp or continuous pain; painful; aching, నొప్పి కలుగునట్లు, దుఃఖకరంగా.

**sori'tes, (సొరిటస్)** *n.* .a form of argument having several premises and one conclusion. A sorites can be resolved into a number of syllogisms, the conclusion of each being the premise of the next, న్యాయశాస్త్రమందు ఒక విధమైన వాదపద్ధతి – తొలివాక్యమందలి క్రియాపదం పరవాక్యమందు కర్తగా వచ్చునట్లు కూర్చిన అనేక వాక్యములలో తొలి వాక్యమందలి కర్త తదుపరి వాక్యమందలి క్రియాపదంతో అన్వయించిన.

**sor'rel, (సొరల్)** 1) *n.* a reddish brown, ఎరుపుకలిసిన ఒక రంగు. 2) a horse of this color, ఈ రంగులో ఉన్న ఒక గుర్రం. 3) a three-year-old buck (deer), మూడు సంవత్సరాల వయసుగల దుప్పి. 4) a plant with sour leaves, సీమగోంగూర, ఎర్రగోంగూర. 5) any one of various plants resembling this, ఇటువంటి అనేక మొక్కలలో ఏదైనా. 6) any one of a group of plants with acid juice, usually having leaves composed of three heart-shaped leaflets, హృదయం ఆకారంలో మూడు ఆకుల గుచ్ఛం, పుల్లని రసంగల ఈ జాతి చెట్లలో ఒకటి.

**sor'row, (సారో)** 1) *n.* grief, sadness, regret, దుఃఖం, విచారం. 2) a cause of grief, sadness, or regret; trouble; suffering; misfortune, దుఃఖహేతువు, బాధ, కష్టం, దురదృష్టం. 3) *–vi.* to feel or show grief, దుఃఖించు. 4) be sad, విచారంగా ఉండు. 5) feel sorry; grieve, దుఃఖం పొందు.

***synonyms*** **:** anguish, mourning, woe.
***antonyms*** **:** happiness, joy, rejoicing.

**sor'rowful, (సారోఫుల్)** 1) *a.* sad, distressed, దుఃఖించుచున్న, విచారంగా (తో) నున్న. 2) distressing, దుఃఖకరమైన. 3) full of sorrow; feeling sorrow; sad, ఖేదమును తెలిపెడు. 4) showing sorrow, దుఃఖమును చూపు. 5) causing sorrow, విచారమును కలిగించు.

**sor'ry,** ★★★ **(సారి)** 1) *a.* feeling pity, regret, or sympathy; sad, విచారంగల, దుఃఖంగల. 2) wretched; poor; pitiful, నీచమైన, హీనమైన. 3) painful, బాధకరమైన. 4) distressing, దుఃఖస్థితి కలిగించు. 5) worthless, పనికిమాలిన.

***synonyms*** **:** dismal, grieved, repentant.
***antonyms*** **:** bright, glad.

**sort,** ★★★ **(సా(ర్)ట్)** 1) *n.* kind, విధం. 2) species, variety, దినుసు, తరము. 3) a group of things having common or similar characteristics; kind or class, ఒకేజాతి వర్గమునకుచెంది ఒకే రకమైన ధర్మములు కలిగిన వస్తువులు, సమూహం. 4) a certain class, ఒక రకమైన విధం. 5) order, వర్గం. 6) or rank of people, తరగతి. 7) a person or thing of a certain kind or quality, హోదా కలవారు, ఒక రకమైన గుణముగల వ్యక్తి. 8) character; quality; nature, శీలము, రకం, స్వభావం. 9) manner; method; fashion; way, విధానం, పద్ధతి, రూపమునకు చెందిన. 10) *–vt.* classify, తరగతులుగా ఏర్పరచు. 11) to arrange by kinds or classes; arrange in order, సరిపడునట్లు కూర్చు. 12) to separate from others, ఇతరుల నుంచి విడదీయు. put; (scottish) to arrange or put in order; put to rights, ఒక పద్ధతిలో ఏర్పరచు. 13) *–vi.* to be in harmony; agree; accord (with), సజాతితోకూడు, సరిపడు, ఒప్పియుండు. 14) to associate, కలియు, సహవాసంచేయు.

**sor'tie, (సా(ర్)టి)** 1) *n.* a sudden rushing forth of troops from a besieged fort, town, castle, or other structure or specifically-held area, to attack the besiegers; sally, కోటలోని దండు ముట్టడి వేసిన దండు పైబడుట. 2) the group that makes a sortie, దండు ముట్టడిలో పాల్గొను దళం. 3) a single round trip of an aircraft against the enemy; combat mission, విరోధికి వ్యతిరేకంగా ఒకసారి తిరిగి వచ్చుట.

**so'-so', (సొసొ)** 1) *a.* neither very good nor very bad, but inclining toward bad; fairly good; mediocre, మిక్కిలి మంచిదియును మిక్కిలి చెడ్డది యునుకాని, నడిమిరకమైన, *–adv.* in a passable or indifferent manner or degree; tolerably, ఒకలాగున.

**soss, (సొస్)** 1) *n.* a mess, fall, తొట్రుపాటు, పతనం. 2) *–vi.* కుర్చీలో చతికిలబడు. *–vt.* మురికిచేయు, అశ్రద్ధగా, పారవేయు.

**sot',** **(సాట్)** *n.* drunkard, a person made stupid and foolish by drinking too much alcoholic liquor; one who habitually drinks too much; drunkard, త్రాగుబోతుదనమువలన బుద్ధి చెడినవాడు.

**sot'tish,** **(సాటిష్)** 1) *a.* drunken, త్రాగి మత్తెక్కిన. 2) stupid, తెలివిలేని. 2) stupid and foolish from drinking too much alcoholic liquor; drunken, త్రాగుబోతై ఎక్కువ త్రాగుటచే మూర్ఖుడు, బుద్ధిహీనుడు. 3) of or like a sot; stupid and coarse, మూర్ఖునివంటి, బుద్ధిహీనుడు, మోటువాడు.

**sought,** **(సాట్)** *p. t.* & *p. p.* of *seek.*

**soul,** ★★★ **(సోల్)** 1) *n.* the part of the human being that thinks, feels, and makes the body act; the spiritual part of a person as distinct from the physical. Many religions believe that in death the soul and the body are separated and that the soul lives forever, ఆత్మ, ముఖ్యాధారం. 2) energy or power of mind or feelings; spirit; fervor, మెదడుయొక్క శక్తి, జీవము, మనోశక్తి. 3) the cause of inspiration and energy; leading spirit; prime mover, ఉత్సాహము,శక్తుల హేతువు. 4) the essential part, ముఖ్యమైన అంశము. 5) a person; individual, వ్యక్తి, మనుష్యుడు. 6) the embodiment of some quality; personification, ఒక గుణము యొక్క రూపము. 7) the spirit of a dead person, చనిపోయినవాని ప్రేతాత్మ. 8) soul, God (in the belief of Christian Scientists), ఆత్మ, దైవం (క్రైస్తవ ధర్మం). 8) a soul brother or soul sister, నీగ్రో పురుషుడు, బాలుడు లేక నీగ్రో స్త్రీ, బాలిక. 9) – *adj.* stirring the emotion or sentiment, నమ్మకపు ఉద్వేగాన్ని కలిగించు.

**soulful,** **(సోల్‌ఫుల్)** 1) *a.* full of feeling; deeply emotional, పూర్తి నమ్మకము, విశ్వాసముగల. 2) expressing or suggesting deep feeling, గాఢ ఉద్రేకముగల, గాఢ ఉద్రేకమును, లోతైన భావములను తెలుపు.

**soul mate,** **(సోల్‌మేట్)** 1) *n.* an intimate associate or companion, బాగా సన్నితుడైన సహచరుడు, మిత్రుడు. 2) lover, ప్రేమికుడు.

**soul music,** **(సోల్‌మ్యూజిక్)** 1) *n.* a blend of music based on elements of jazz, rhythm and blues, and gospel music, developed and popularized by Negro singers, జాజ్, లయ, బ్లూస్, బైబిల్ సంగీతంపై ఆధారపడి నీగ్రో సంగీతకారులచే మిశ్రమంగా అభివృద్ధి పరచబడిన సంగీతం. 2) a composition of such music, అట్టి సంగీతం యొక్క కూర్పు.

**soul rock,** **(సోల్‌రాక్)** rock'n'roll music influenced by soul music, ఆత్మ సంగీతంచేత ప్రభావితమైన రాక్ యన్ రోల్ సంగీతం.

**soul-sick,** **(సోల్‌సిక్)** 1) *a.* spiritually depressed, ఆధ్యాత్మికముగా క్రుంగిపోయిన. 2) sick at heart, హృదయములో గాయపడిన. 3) deeply dejected, గాఢముగా క్రుంగిపోయిన.

**soul sister,** **(సోల్‌సిస్టర్(ర్))** *n.* a Negro woman or girl, నీగ్రో స్త్రీ లేక బాలిక.

**sound,** ★★★ **(సౌండ్)** 1) *a.* in good condition, గట్టి, దృఢమైన, పట్టుత్వంగల. 2) free from disease; healthy, ఆరోగ్యంగా నున్న. 3) deep, గాఢమైన. 4) right, valid, న్యాయమైన, క్రమమైన. 5) profound, లోతైన, సరియైన (జ్ఞానాది). 6) free from injury, decay, or defect, దెబ్బలు, క్షీణత లేక లోపములు లేని. 7) in good condition, సరియైన స్థితిలో, మంచి స్థితిలో. 8) financially strong; safe; secure, ఆర్థికంగా రక్షితం. 9) substantial, ample, or thorough, పూర్తి, సరిపోయినంత, పదార్థంగల. 10) in accord with or based on fact, reason, or good sense; correct; right; reasonable; good, హేతువు, యథార్థత లేక మంచి భావములమీద ఆధారపడిన. 11) morally good; honest; upright, నైతికంగా మంచి, నిజాయితీ గల, సరియైన. 12) loyal; true; trusty, విశ్వాసపాత్రమైన, నిజమైన, నమ్మకముగల. 13) free from error or logical defect, తప్పు లేక తార్కిక పొరపాటులేని. 14) without any legal defects, ఎట్టి చట్టబద్ధమైన లొసుగులులేని. 15) having conventional or orthodox ideas or views, సంప్రదాయ, ఆచార అభిప్రాయములు, దృక్పథములుగల. 16) theologically correct, దైవశాస్త్రం ప్రకారం సరియైన. 17) orthodox, సంప్రదాయబద్ధమైన. 18) deep, గాఢమైన. 19) heavy; profound, భారమైన, గంభీరమైన. 20) –*adv.* soundly, deeply; profoundly, బాగుగా, గాఢంగా. 21) –*n.* that which is or can be heard; sensation perceived in the organs of hearing by vibrations transmitted through the air or some other medium, noise, ధ్వని, శబ్దం. 22) long, narrow strip of water joining two larger bodies of water, or between the mainland and an island, రెండు పెద్ద సముద్రములను కలుపు సన్నమైన సముద్రభాగం, జలసంధి, శలాక. 23) the energy in the form of vibrations causing this sensation, ఈ స్పర్శను కలిగించు తరంగాల రూపంలోని శక్తి రూపం. 24) a noise, note, or tone, whose quality indicates its source or nature, దాని ఉత్పత్తి స్థానమును తెలుపు శబ్దం, కంఠధ్వని. 25) one of the simple elements that make up speech, produced by a single position, movement, or set of movements of the vocal organs of the speaker, కంఠ తంత్రీనాళములలో ధ్వనిని ప్రేరేపించు. 26) the effect produced on the mind by what is heard, ధ్వని. 27) mere noise, without meaning or importance, అర్థం, ప్రాముఖ్యతలేని కేవలం

ధ్వని 28) a report or rumor; news; tidings, వార్త, వివరము లేక పుకారు. 29) a sac in fishes, containing air or gas, that helps them in floating; air bladder, చేపలు శరీరంలో తేలటానికి ఉపయోగించే గాలి సంచి. 30)—*vt.* examine, పరీక్షించు. 31) ascertain the thoughts, అభిప్రాయములను తెలిసికొను. 32) play on, వాయించు, ఊదు,పాడు. 33)—*vi.* to make a sound or noise, శబ్దము చేయు 34) to be pronounced, పలుకు. 35) to be heard, as a sound, ధ్వనిగా విను. 36) to be filled with sound; resound, ధ్వనిచే నిండు, ప్రతిధ్వనించు. 37) to summon, పిలుచు. 38) to make a sound, as on an instrument, ఒక పరికరముపై ధ్వని పుట్టించు. 39) to use a sounding device, such as a line and weight, to determine depth or the nature of the bottom of the sea, సముద్ర గర్భపు స్వభావమును తెలుసుకొనుటకు, లోతు నిర్ణయించుటకు ధ్వని పుట్టించు ఒక పరికరమును ఉపయోగించు.

**sound barrier, (సౌండ్‌బ్యారియ(ర్))** *n.* a point near the speed of sound (about 1,100 feet or 335 meters per second in air at sea level) at which an aircraft or projectile meets a sudden increase in air resistance and creates a shock wave; sonic barrier, ధ్వని హద్దు.

**sound bite, (సౌండ్ బైట్)** *n.* a small piece of film or videotape that captures the highlight of a speech, scene, or event, ఒక ఉపన్యాస దృశ్యం, సంఘటన యొక్క ముఖ్య భాగంగా ఏర్పాటు చేసిన చిన్న ఫిలిమ్ లేక వీడియో టేపు.

**soundboard, (సౌండ్ బో(ర్)డ్)** *n.* a thin, resonant piece of wood forming part of a musical instrument such as a violin or piano, to increase the fullness of its tone, సంగీత వాయిద్య పరికరంలో ఒక భాగంగా ఉండిపోయే పలుచని, కొయ్యముక్క.

**sound bow, (సౌండ్ బౌ)** *n.* the thickest part of a bell, against which the clapper strikes, గంటకు నాలుక తగిలి ధ్వని ఉత్పత్తి చేసే మందమైన భాగం.

**soundbox,** or **sound box, (సౌండ్ బాక్స్)** *n.* a hollow part of a musical instrument, as of a violin or harp, వయోలిన్ మొదలైన వానికి ఉండే కొయ్య పెట్టెవంటి భాగం.

**sound effects, (సౌండ్ ఎఫెక్ట్స్)** sounds, as of thunder, blows, animals, or traffic, imitated by various devices or reproduced by recordings as part of the background of a play, motion picture, radio or television production, or the like, ధ్వని ఫలితం.

**sound'er, (సౌండ(ర్))** 1) *n.* a person or thing that measures the depth of water, సముద్రపు లోతు తెలుసుకొనుటకు ఉపకరించు యంత్రము, లేక వ్యక్తి 2) a person or thing that makes a sound or causes something to sound, ధ్వనిని చేయు లేక ధ్వని కలుగునట్లు చేయు ఒక వ్యక్తి లేక వస్తువు. 3) an electromagnetic receiving instrument that converts a telegraphic message into sound, టెలిగ్రాఫిక్ ధ్వనులను మార్చి ధ్వని తరంగాలుగా మార్చే ఎలక్ట్రానిక్ గ్రాహకం.

**sound'ing, (సౌండింగ్)** 1) *n.* the act or process of measuring the depth of water with a sounding line, fathometer, sonar, or other means, నీటి లోతును పరీక్షించి కొలుచు కార్యము లేక పద్ధతి. 2) the depth of water found by this means, ఈ విధానంలో నీటి లోతును కనుగొను. 3) an investigation, ఒక పరిశోధన. 4) an examining with sound or probe, ధ్వని పరీక్షతో పరీక్షించు.

**sound'less, (సౌండ్‌లెస్)** 1) *a.* so deep that the bottom cannot be reached with a sounding line; unfathomable, లోతు అందని. 2) silent; without sound; making no sound; quiet or silent; noiseless or still, నిశ్శబ్దమైన.

**sound'ly, (సౌండ్‌లీ)** 1) *adv.* in a sound manner; deeply; heavily; profoundly, బాగుగా, చక్కగా, సరిగా, గట్టిగా. 2) vigorously; strongly; severely, గాఢముగా. 3) thoroughly; completely; properly, సంపూర్తిగా, సరిగా. 4) with good judgement or common sense, మంచి నిర్ణయముతో లేక తెలివితో.

**sound'ness, (సౌండ్‌నెస్)** 1) *n.* sound condition, గట్టి, బలం. 2) good health, healthiness, ఆరోగ్యం, 3) firmness, స్థిరత. 4) correctness, న్యాయం. 5) freedom from weakness or defect, బలహీనత లేక లోపాలు లేని. 5) good judgement; correctness and reliability, సరి అయిన నిర్ణయం, సరియైన విధానం, విశ్వాసపాత్రత.

**soup, ★ (సూప్)** 1) *n.* a liquid food made by boiling meat, fish, or vegetables in water, milk, or the like, ఏదైనవేసి కాచిన చారు, రసం. 2) broth; anything resembling this, పులుసు లేక చారు వంటిది. 3) a heavy, wet fog or cloud formation, బలమైన పొగమంచు వలన కలిగిన మేఘముల ఏర్పాటు. 4) power; horsepower, శక్తి, అశ్విక శక్తి. 5) the foam or froth formed by a wave breaking on the beach, ఒడ్డుకువచ్చి కొట్టుకొనే అల ఏర్పరిచే నురుగు.

**sour, ★ (సో(ర్))** 1) *a.* having a taste like that of vinegar or lemon juice; sharp and biting, acid, పుల్లని, పులిసిపోయిన. 2) unpleasant, ఇంపుకాని.

3) peevish, కోపస్వభావంగల. 4) fermented, పులిసిన. 4) acid as a result of fermentation, పులియుటచే పుల్లగా అయిన. 5) spoiled, చెడిపోయిన. 6) having a foul or rank smell, మురిగి దుర్వాసన కలగించు. 7) disagreeable, bad-tempered, or peevish, ఇష్టంగా ఉండని, చెడు స్వభావం గల, చిరచిరలాడే గుణం గల. 8) unusually acid, పుల్లగా ఉండే. 9) cold and wet; damp, చల్లని, చెమ్మగా ఉన్న. 10) possessing contaminating amounts of sulfur, చెడగొట్టే స్థాయిలో గంధకం ఉన్న. 11) –*vt.* acidulate, పులియబెట్టు. 12) make unkind, కఠినత్వం కలుగజేయు. 13) make morose, కోపిగాజేయు. 14) make sad, విచారం కలుగజేయు. 15) –*vi.* to become or make sour; turn sour, పులియు. 16) –*n.* something sour, distasteful, or disagreeable, పుల్లగా రుచిలేకుండా, బాగాలేని. 17) a sour alcoholic drink, such as whiskey and lemon juice, విస్కీ, నిమ్మరసం వంటి పుల్లని ఆల్కహాలు పానీయం.

**source,** ★★★ **(సోర్స్)** 1) *n.* fountain, beginning, మూలం, ఉత్పత్తి స్థానం, మూలాధారం, ఊట, ప్రారంభం. 2) the place from which anything comes or is obtained; origin, ఏదైనా ఉత్పత్తి కాగలిగిన స్థానం, మూలాధారం. 3) a person, book, document, statement, or any other thing, that supplies information or evidence, సాక్ష్యమును, సమాచారమును సరఫరా చేసే వ్యక్తి, పుస్తకం, పత్రం, పట్టిక లేక వేరే ఏదైనా. 4) the beginning of a brook or river; spring; fountain, సెలయేరు లేక నది, ఊట, నీటి చెలమల యొక్క ఆరంభ స్థానం.

**sour'dough,** **(సోర్(ర్)డొ)** 1) *n.* leaven; a piece of dough reserved to leaven a new batch, పులియజేయుటకుపయోగించు పులిసిన పిండి మొ. వస్తువు. 2) fermented dough saved from one baking to start fermentation in the next, తరువాత పిండిని పులవ చేయటానికి ఉంచిన పులిసిన పిండి.

**sour'ish,** **(సౌరిష్)** *a.* somewhat sour, కొంచెం పుల్లని.

**sour'ness,** **(సోర్నెస్)** 1) *n.* acidity, పుల్లనిదనం. 2) moroseness, చిరాకు.

**souse,** **(సౌస్)** 1) *n.* a liquid used for pickling, ఉప్పులో ఊరవేసినది. 2) the act of plunging into a liquid; drenching, ద్రవంలో ఊరబెట్టినది. 3) a drunkard, త్రాగుబోతు. 4) the swooping down of a hawk upon a bird, ఒక పక్షిపై పడే గ్రద్ద. 5) –*vt.* immerse, ముంచు. 6) drench, బాగుగా తడిపి వేయు. 7) pickle, ఊరవేయు. 8) to plunge into liquid, ద్రవంలో పడవేయు. 9) to throw liquid over; soak in a liquid; drench with water or other liquid, ద్రవమును పదార్థంపైపోయు, నీరులేక ఇతర ద్రవంతో తడుపు. 10) to dash or pour (a quantity of water or other liquid), నీరు లేక ఇతర ద్రవమును పోయు. 11 )to soak, as in vinegar or brine; pickle, వెనిగారులో తడిపి పెట్టు. 12) to make drunk, సారాయి త్రాగబోయు. 13) –*vi.* to be or become soaked or drenched; plunge into water or other liquid; soak, నీరు లేక ఇతర ద్రవంలో నానబెట్టు. 14) to become drunk, బాగా సారాయి త్రాగు.

**south,** ★★★ **(సౌత్)** 1) *n.* the direction to the right as one faces the rising sun, దక్షిణం. 2) direction just opposite to north. South is one of the four cardinal points of the compass, ఉత్తరమునకు ఎదురు దిశ. 3) the part of any country or region toward or at the south, ఏ దేశం, ప్రాంతంలోనిదైనా దక్షిణ దిశవైపు. 4) –*a.* southern, దక్షిణపు. 5) toward the south; farther toward the south, దక్షిణదిశవైపు. 6) from the south, దక్షిణదిశ నుండి. 7) in the south, దక్షిణంలో. 8) facing the south, దక్షిణదిశకు దూరంగా. 8) in the southern part, దక్షిణభాగంలో. 9) southern, దక్షిణపు. 10) –*adv.* toward the south; southward, దక్షిణమునకు. 11) –*vi.* to move or turn toward the south; blow more from the south, దక్షిణమునకు తిరుగు.

**south'east',** ★ **(సౌత్ఈస్ట్)** 1) *n.* & *a.* halfway between south and east, ఆగ్నేయ దిక్కు. 2) coming from the southeast, ఆగ్నేయం నుండి వచ్చు. 3) lying toward or situated in the southeast, ఆగ్నేయ దిశలో ఉన్న. 4) facing the southeast, ఆగ్నేయ దిశ ఎదురుగా ఉన్న.

**south'erly,** **(సౌదర్లి)** 1) *a.* pert. to the south, దక్షిణపు. 2) toward the south, దక్షిణపు వైపు. 3) coming from the south, దక్షిణం నుంచి వచ్చే. 4) of the south, దక్షిణంయొక్క.

**southern,** ★★★ **(సద(ర్)న్)** *a.* దక్షిణపు. 1) s. Cross = దక్షిణ నాలుగు రోడ్ల కూడలి. 2) s. fish = దక్షిణమత్స్యం. 3) s. zone = దక్షిణ ప్రాంతం.

**south'erner,** **(సదర్న(ర్))** *a.* a person born or living in the south, దక్షిణదేశస్థుడు.

**south'ern-most',** **(సదర్న్మోస్ట్)** *a.* most southerly, మిక్కిలి దక్షిణమందుండెడు.

**southing,** **(సౌతింగ్)** 1) *n.* the distance of latitude reckoned southward from the last point of reckoning, దక్షిణాయనం. 2) the distance southward covered by a ship on any southerly course, దక్షిణ దిశలో ప్రయాణం చేస్తున్న ఓడ దక్షిణ దిక్కుగా ప్రయాణం చేసిన దూరం. 3) declination measured southward, దక్షిణ దిశగా కొలచిన అవపాతం. 4) a crossing or approaching of the meridian by a heavenly body, ఒక ఖగోళం ఆకాంక్ష రేఖాంశమునకు దగ్గరగా వచ్చు లేక దాటు.

**south'ward, (సౌత్‌వడ్)** 1) *adv.* toward, facing, or at the south; southerly; south, దక్షిణమునకు. 2) –*a.* toward the south; in a southerly direction, దక్షిణపు వైపైన.

**southwardly, south'wards, (సౌత్‌వడ్‌లీ, సౌత్‌వడ్స్)** 1) *adv.*toward the south, దక్షిణపు వైపునకు. 2) coming from the south, దక్షిణం నుంచి వచ్చు చున్న.

**south'west', ★ (సౌత్‌వెస్ట్)** 1) *n.* halfway between south and west, నైరుతిదిక్కు. 2) coming from the southwest, నైరుతి దిక్కునుంచి వచ్చుచున్న. 3) lying toward or situated in the southwest, నైరుతిదిశవైపు ఉన్న లేక నైరుతి దిశలో ఉన్న.

**sou've-nir', ★ (సావనీయ(ర్))** *n.* keepsake, memento, జ్ఞాపకార్థమైన వస్తువు.

**sov'ereign, (సావ్రిన్)** 1) *n.* the supreme ruler; king or queen; monarch, రాజు లేక రాణి. 2) a person, group, or nation having supreme control or dominion; ruler; governor; lord; master, సంపూర్ణ అధికారం గల వ్యక్తి (పాలకుడు, పాలకు రాలు), సమూహం లేక జాతి. 3) a British gold coin, worth one pound or formerly 20 shillings, ఒక బంగారు నాణెం. 4) –*a.* having the rank or power of a sovereign, రాజ్యాధికారంగల. 5) preeminent, శ్రేష్ఠమైన. 6) greatest in rank, authority, or power, గణనలో అన్నింటికంటే ఆధిక్యతలో ఉన్న అధికారం లేక శక్తి. 7) independent of the control of another government or governments, వేరు ప్రభుత్వముల నుంచి స్వతంత్ర స్థితిలో ఉన్న. 8) above all others; supreme; greatest, అందరిపైన, అతిగొప్ప. 9) greatest in degree; utmost; extreme, పరిగణనలో అతిగొప్ప. 10) of, belonging to, or characteristic of a sovereign or sovereignty, ప్రభువు లేక ప్రభుత్వమునకు చెందిన.

**sov'ereignty, ★ (సావ్రిన్టి)** 1) *n.* rule, ప్రభుత్వం. 2) supreme power or authority; supremacy, అత్యధిక అధికారంగల. 3) freedom from outside control, బాహ్య నియంత్రణలేని. 4) independence in exercising power or authority, అధికార మును, శక్తిని ప్రయోగించు స్వతంత్రుడు. 5) a state, territory, community, or other political area, that is independent or sovereign, పాలకుని ప్రమేయం లేకుండా స్వతంత్రమైన ప్రాంతం, సరిహద్దు, సమాజం లేక ఇతర రాజకీయ ప్రదేశం (స్వతంత్ర మైన). 6) the rank, power, or jurisdiction of a sovereign, పాలకుని హోదా, దేశ పరిమితి అధికారం మొదలైనవి. 7) royal authority or dominion, రాజరిక అధికారం లేక ప్రతిపత్తి.

**Sov'iet, (సొవియట్)** *n.* a council, a despotic revolutionary council of workmen and soldiers in Russia, రష్యాదేశమందు కార్మికులు, సిపాయిలు కలిసి ఏర్పరచుకొన్న రాజ్యపాలన సమితి.

**sow, ★ (సో)** 1) *n.* a fully grown female pig, ఆడుపంది. 2) –*vt.* & *vi.* plant, విత్తు. 3) scatter seed upon, పైన విత్తనములు చల్లు. 4) propagate, వ్యాపింపజేయు. 5) to plant seed in, విత్తనములు నాటు. 6) to scatter (anything); spread abroad, దేనినైనా వెదజల్లు. 7) disseminate, ప్రసారణచేయు. 8) to implant, నాటు.

**sowar, (సోవ(ర్))** 1) *n.* a horse soldier in the British Indian army, స్వారీభటుడు, అశ్వభటుడు. 2) a native soldier in India in the British service, either as a member of a cavalry unit or as a mounted orderly, భారతదేశంలోని బ్రిటిష్ సైన్యంలో ఉద్యోగి లేక అశ్వికదళ గుర్రపు రౌతు.

**sow'er, (సొయ(ర్))** *n.* a person who sows seeds, విత్తనములు చల్లువాడు లేక చల్లునది.

**sowing, (సోయింగ్)** 1) *n.* planting seed in, విత్తుట. 2) scattering seed upon, విత్తులు చల్లుట.

**sozz'le, (సొజిల్)** 1) *vt.* to make wet or muddy, మురికిచేయు, తడిసిపోవునట్లు చేయు. 2) intoxicated, త్రాగుటచే మత్తెక్కి ఉన్న. 3) drunk, త్రాగి ఉన్న.

**spa, (స్పా)** 1) *n.* a mineral spring, ఆరోగ్యకరమైన జలంగల బావి, ఔషధప్రాయ జలం. 2) a town, locality, or resort where there is a mineral spring, ఆరోగ్య స్నానస్థలం.

**space, ★★★ (స్పేస్)** 1) *n.* place , స్థలం. 2) interval, ఆకాశం, అంతరం. 2) the unlimited room or place extending in all directions and in which all things exist, మన చుట్టూ ఉన్న అంతులేని స్థలము, అంతరిక్షం. 3) a part of this in a given instance, ఒక సందర్భంలో ఇందులో చెప్పబడిన భాగం. 4) area, విస్తీర్ణం. 5) room, ఖాళీస్థలం. 6) a limited place or area, కొంత నియమిత స్థలం లేక ప్రాంతం. 7) an extent or area, as of ground, surface, or sky; expanse, భూమి, స్థలం లేక ఆకాశములలో. 8) a distance between two or more points or objects, రెండు బిందువుల లేక వస్తువుల మధ్య దూరం. 9) length of time; duration, కాలం, కాల అవధి, గడువు. 10) an interval of time; a while, మధ్య విరామం, కొద్ది కాలం. 11) a blank between words or lines in written or printed matter, వ్రాతలేక ముద్రణలో పదముల మధ్య, వరుసల మధ్యగల ఖాళీ. 12) (printing) one of the small pieces of blank type used to separate words, or other matter, or to justify a line, ముద్రణలో పదాల మధ్య ఖాళీ రావటానికి లేక పంక్తుల మధ్య ఖాళీ రావటానికి ఉంచే ఖాళీ సీసపు దిమ్మలు. 13) extent or room in a periodical, book, letter, or other printed or written matter, available for, or occupied by, written or printed matter, పత్రిక, పుస్తకం, లేఖ లేక ఇతర ముద్రింపబడిన లేక వ్రాయబడినది కాని ప్రదేశం. 14) accommodations such as on a train,

airplane, or ship, విమానం, రైలు లేక ఓడ మొదలైనవానిలో ప్రయాణ వసతి. 15) (Telegraphy) an interval in the transmission of a message in Morse code or a similar system when the key is not in contact and no signal is transmitted, మోర్స్‌కోడ్ ప్రకారము టెలిగ్రామ్ ద్వారా వార్త పంపునపుడు పదముల మధ్య ఇచ్చు ఖాళీ. 16) (Mathematics) a set of points or elements that usually fulfills certain necessary conditions, బిందువులు లేక మూలం, సమితి. 17) –*vt.* to fix the space or spaces of, నడుమను స్థలము(లు)ంచు. 18) divide into spaces, ఖాళీలుగా విభజించు, ఖాళీలగు వేరు చేయు. 19) to separate by spaces, ఖాళీలుగా విభజించు, ఖాళీలతో వేరుచేయు.

**spa'cious, (స్పేషస్)** 1) *a.* capacious, roomy, విశాలమైన, విస్తీర్ణమైన. 2) containing much space; with plenty of room; large; roomy, చాలా ఖాళీస్థలముగల. 3) of great extent or area, చాలామేర. 4) extensive; vast, విశాలమైన. 5) broad in scope or range, అవధిలోను, దృక్పథంలోను విశాలమైన.

**spadassin, (స్పాడాసిన్)** *n.*somebody who is wearing a sword in hand, a killer, ఖడ్గధారి, ఘాతుకుడు, చంపువాడు.

**spade, (స్పేడ్)** 1) *n.* a tool for digging, having an iron blade, which can be pressed into the ground with the foot, and a long handle with a grip or crosspiece at the top, పార. 2) any one of various spade like knives used by whalers, తిమింగలాలు వేటాడేవారు ఉపయోగించే పారవంటి కత్తి. 3) the sharp end of a gun trail sunk into the ground to hold the carriage in place, నేలలో గుచ్చుటానికి వీలుగా ఉన్న తుపాకి యొక్క పదునైన చివర. 4) a black figure shaped somewhat like the blade of a leaf, used on playing cards, పేకాటకాగితములో ఒక రంగు, ఇస్పేట్. 5) a card bearing such figures, ఇస్పేటు బొమ్మలు ఉన్న పేక కాగితము. 6) –*vt.* to dig, cut, or remove with a spade, పారతో త్రవ్వు.

**spade-work, (స్పేడ్‌వాక్)** 1) *n.* work generally of a hard and toilsome nature, done preparatory to some undertaking, call a spade a spade, కష్టమైనపని, సాధించుటకు త్రోవచూపేపని, ప్రారంభ కార్యం. స్పష్టంగా మనసు విప్పి చెప్పు.

**spado (**also **spade), (స్పాడో)** *n.* a person without manly qualities, eunuch, a castrated bull, నపుంసకుడు, విత్తులుకొట్టిన యెద్దు.

**spae (స్పే)** *vt.* to foretell; prophesy, భవిష్యత్తును చెప్పు.

**spalpeen', (స్పాల్‌పీన్)** 1) *n.* a scamp, దుష్టుడు. 2) rascal, ధూర్తుడు.

**span, (శ్పాన్)** 1) *n.* the distance between the tip of a man's thumb and the tip of his little finger when the hand is spread out; about 9 inches, జేన. 2) the part between two supports, రెండు ఆధారాల మధ్యభాగం. 3) the distance between two supports, రెండు ఆధారాల మధ్య దూరం. 4) a space of time, కొంత సమయం. 5) something of the length of a span; very small extent, జాన పొడవు కలది, చాలా కొద్దిపాటి పొడవు మాత్రం. 6) the span of memory, జ్ఞాపక పరిధి. 7) the lateral distance of an airplane, or of a wing, from wing tip to wing tip, విమానంలో ఒక రెక్క చివరి నుంచి రెండవ రెక్క చివరి వరకు ఉండే దూరము. 8) a pair of horses, mules, or other draft animals harnessed and driven together, గుర్రాలు, గాడిదలు లేక ఇతర బరువులాగే జంతువులు. 9) –*vt.* to measure by a span, జానతో కొలుచు. 10) to extend over or across, ఈ ఒడ్డునుండి ఆ ఒడ్డు వరకు. 11) to measure by the hand spread out, చేయిసాచి కొలుచు. 12) to encircle or encompass (as the waist or wrist) with the hand or hands, చేయిలేక చేతులతో చుట్టు. 13) to reach or extend over, వ్యాపించు, చేరు.

**span'gle, (శ్పాన్గల్)** *n.* any sparkling object, తళతళమని మెరయునది, మినుకు మినుకుమని ప్రకాశించునది.

**spaniel, (శ్పానియల్)** 1) *n.* any one of various breeds of dogs, usually of small or medium size, with long, silky hair and drooping ears, ఒక జాతి కుక్క 2) a person who yields too easily to others, ఇతరులకు తేలికగా లొంగిపోవు వ్యక్తి.

**spank, (శ్పాన్క్)** 1) *vt.* slap, to strike, especially on the buttocks, with the open hand, a slipper, or something flat, చరచు. 2) –*vi.* to go quickly and vigorously; move at a speedy rate, వేగముగ గాని చురుకుగ గాని చలించు. 3) –*n.* a blow with the open hand, a slipper, or something flat; slap; smack, చరపు.

**span'-long, (శ్పాన్‌లాంగ్)** *a.* a distance of one span length, జానెడు.

**spanner, (శ్పాన(ర్))** 1) *n.* a person or thing that spans, కీలకయంత్రం లేక కీలకవ్యక్తి. 2) a wrench of fixed size, especially for a special purpose, కొంత పొడవు, పరిమాణం ఉండి ప్రత్యేక ఉపయోగానికి పనికివచ్చే రెంచ్. 3) any wrench other than a monkey wrench, మంకీ రెంచ్ తప్ప మరేదైనా రెంచ్.

**spar, (స్పా(ర్))** 1) *n.* beam; a stout pole used to support or extend one of the sails of a ship; mast, yard, gaff, or boom, స్ఫటిక, మృత్తిక, దూలం. 2) the main horizontal support of an airplane wing, to which the ribs are attached,

విమాన రెక్కకు అడ్డంగా ఉండే ప్రధాన ఆధారం. 3) a boxing match, ముష్టి యుద్ధపోటీ. 4) a dispute, కలహం. 5) any one of various crystalline, shiny minerals that split into flakes easily, such as calcspar and fluorspar, స్ఫటిక రూపంలో ఉండి ముక్కలుగా అయిపోయే పదార్థం. 6) *–vi.* to dispute or argue cautiously, as if to test one's opponent, జగడమాడు. 7) bandy words, త్రిప్పి అనే మాటలు. 8) to make motions of attack and defence with the arms and fists; box, చేతులతో, పిడికిళ్ళతో పోరాడు, ముష్టిఘాత యుద్ధం చేయు.

**spare,** **(స్పే(ర్))** 1) *vt.* use frugally, మిగిలించు, మితంగా ఉపయోగించు. 2) to show mercy to; refrain from harming or destroying, forbear, విడిచిపెట్టు, క్షమించు. 3) to use in small quantities or not at all; be saving of; stint, కొద్ది మోతాదులలో వినియోగించు (మిగిలించి) ఇచ్చు. 4) to show consideration for; save, as from labor or pain, పరిగణనలోనికి తీసుకొను, బాధనుంచి, శ్రమనుంచి తప్పించు. 5) to get along without; do without, లేకుండా కొనసాగించు, లేకుండాచేయు. 6) to make (a person) free from (something); relieve or exempt (a person) from (something), ఒక వ్యక్తిని మినహాయించు. 7) to refrain from using; forego, omit; forbear, ఉపయోగించకుండా వదలు, వదలివేయు. 8) to set aside; keep in reserve for a particular use or purpose; have free, ప్రక్కనబెట్టు, ఒక ప్రత్యేక ఉపయోగం కోసం విడిగా ఉంచు. 9)*–vi.* be frugal, మిత వ్యయంచేయు. 10) forbear; to show mercy; refrain from doing harm, క్షమించు. 11) to be saving, economical, or frugal, పొదుపుగా, తక్కువ ఖర్చుచేయు. 12)*–a.* scanty, ధారాళము కాని, మితమైన. 13) superfluous, అనావశ్యకమైన. 14) thin, చిక్కిన, బక్కపలుచని. 15) free for other use; surplus, ఇతర ఉపయోగం నుంచి తప్పించు, అధికమగు. 16) not in actual or regular use; in reserve; extra, రోజూ ఉపయోగంలో లేని, అధికమైన. 17) not fat or plump; thin; lean, లావుగా లేని, సన్నని. 18) small in quantity; meagre; scanty, మొత్తంలో తక్కువగా ఉన్న. 19) frugal or economical, especially in regard to food, పొదుపుచేయు, తక్కువ ఖర్చుచేయు. 20) *– n.* a spare thing, such as a part, tire, విడిగా ఉంచబడిన వస్తువు. 21) *vt*: keep away without doing any harm, హాని చేయకుండా వదిలిపెట్టు. 22) show consideration for, దయాదాక్షిణ్యాలు చూపు. 23) be prepared to go without, వదలుకోటానికి సిద్ధపడు. 24) stop from using, ఉపయోగించకుండా ఉండు. 25) set aside, కేటాయించు, ప్రత్యేకించు. 26) *adj*: surplus, అదనంగా ఉన్న. 27) not in regular use, నిత్య ఉపయోగంలో లేని. 28) thin, lean, పల్చగా, బక్కగా ఉన్న. 29) *n*: spare thing, అదనపు విడివస్తువు.

**spar'able,** **(స్పారబల్)** *n.* a small, headless, wedge-shaped iron nail used in shoemaking, చెప్పులు కుట్టువాడు చెప్పులు కుట్టుటలో ఉపయోగించు తలలేని చీల.

**spar'ing,** **(స్పారింగ్)** 1) *a.* scanty, that spares, మితమైన. 2) avoiding waste; economical; frugal, వృధాను అరికట్టు, పొదుపైన.

**spark,** ★ **(స్పా(ర్)క్)** 1) *n.* a small bit of fire, అగ్నికణం. 2) fire-particle, మిణుగురు. 3) transient light, మినుకుమినుకుమను వెలుతురు. 4) a little, రవంత. 5) feeble cause, స్వల్పకారణం. 6) the flash given off when electricity jumps across an open space, విద్యుత్ బయటకు వచ్చినప్పుడు వెలువడు మెరుపు. 7) the discharge itself, విద్యుత్‌స్రావం. 8) the discharge in a spark plug, స్పార్క్ ప్లగ్‌లోని విద్యుత్ స్రావం. 8) a bright flash; gleam; sparkle, తేజోవంతమైన మెరుపు. 9) a small amount; trace; indication, కొద్ది మొత్తం, లేశమాత్రం, సూచన. 10) a glittering bit, ప్రకాశించే బిందువు ముక్క. 11) a gay and showy young man, ప్రత్యేకంగా కనిపించే యువకుడు. 12) a beau; lover, యువకుడు, ప్రేమికుడు. 13)*–vi.* to send out small bits of fire; produce sparks, చిన్నకణాలలో అగ్నిని వెలువరించు. 14) to flash; gleam; sparkle, మెరియు, ప్రకాశించు, తళుక్కుమను. 15)*–vt.* to stir to activity; stimulate, కార్యాచరణకు కదలు, ప్రోత్సహించు. 16) to make (one's friends, teammates, or associates) enthusiastic or determined, (ఒకని జట్టులోనివారు స్నేహితులు మొదలైనవారిని) ఉత్సాహ వంతులుగా చేయు.

**spar'kle,** ★ **(స్పాకిల్)** 1) *n.* a little spark, చిన్న అగ్నికణం. 2) gleam, చిన్న వెలుతురు. 3) a shine; glitter; flash; gleam, ప్రకాశం, మెరుపు, కాంతి. 4) brilliance; liveliness, ఉత్సుకత, ప్రకాశం. 5) *–vi.* twinkle, మినుకుమినుకుమని ప్రకాశించు. 6) emit sparks, అగ్నికణములు రాల్చు. 7) to shine as if giving out sparks; shine; glitter; flash; gleam, ప్రకాశించు, మెరయు, అగ్ని కణములు ఇచ్చుచున్నట్లు ప్రకాశించు. 8) to send out little sparks, చిన్న మెరుపులను పంపించెడి. 9) to bubble, పొంగు.

**spar'row,** **(స్పారో)** *n.* any one of various small, usually brownish birds common in the whole world, such as the chipping sparrow, పిచ్చుక, ఊరపిచ్చుక.

**spar'ry,** **(స్పారి)** *a.* full of spar; like spar (the mineral), స్ఫటికంవంటి.

**sparse,** **(స్పాస్)** 1) *a.* not dense; thinly scattered; occurring here and there, అక్కడక్కడ చల్లినట్లున్న. 2) scanty; meagre, అల్పం, దాదాపులేని.

***synonyms*** **:** infrequent, meagre, scanty.
***antonyms*** **:** dense, lush, thick.

**sparse'ness, spars'ity, (స్పార్స్‌నెస్, స్పార్సిటి)** *ns.* thinly scattered; occurring here and there, విరళత, ఎడమైనది.

**spasm, (స్పాజ్మ్)** *n.* a sudden, abnormal, involuntary contraction of a muscle or muscles, రోగంవల్ల దేహమందు గలుగు ఈడుపు.

**spas-mod'ic, spas-mod'ical, (స్పాజ్‌మొడిక్, స్పాజ్‌మొడికల్)** 1) *a.* convulsive; having to do with spasms; resembling a spasm, రోగము వల్ల కలుగు దేహమందలి యీడ్పు సం. లేక యీడ్పువంటి. 2) sudden and violent, but brief, అకస్మాత్తుగా, తీవ్రంగా కలిగిన ఈడ్పు. 3) occurring very irregularly; intermittent, ఏ మాత్రం పద్ధతిలేకుండా వచ్చు. 4) having or showing bursts of excitement, ఒక్కసారి కలిగే భావోద్వేగాలు కనిపించు.

**spat', (స్పాట్)** *p. t.*of *spit.*

**spate, (స్పేట్)** 1) *n.* a sudden outburst; violent outpouring, వెల్లువ, ఉద్రేకం. 2) a large number; great quantity, చాలా ఎక్కువ సంఖ్యలోగలవి, ఎక్కువ పరిమాణంలోగలవి. 3) a sudden flood; freshet, అకస్మాత్తుగా వచ్చిన వరద. 4) a sudden, heavy downpour of rain, అకస్మాత్తుగా వచ్చిన వర్షం.

**spatial, (స్పేషల్)** 1) *a.* of or having to do with space, అంతరిక్ష సం., ఆకాశ విషయకమైన. 2) existing in space, ఆకాశములో జరుగు. 3) occupying or taking up space. అంతరిక్షాన్ని ఆక్రమించు.

**spat'ter, (స్పాట(ర్))** 1) *vt.* defame, పైని నీళ్లు, బురద మొ॥వి. చల్లు, అపకీర్తి గలుగజేయు. 2) *–vi.* to spit in spray, తుంపరలుగా ఉమియు.

**spat'ula, (స్పాచుల)** *n.* a tool with a broad, flat, flexible blade, used for mixing, spreading, scraping, or stirring soft substances, such as plaster or frosting, and for mixing powders, గరిటె.

**spav'in, (స్పావిన్)** 1) *n.* a disease of horses in which a bony swelling forms at the hock, causing lameness, గుర్రములకు కీళ్లలో వాపు కలుగు ఒక రోగం, సంధి రోగం. 2) a less serious disease of horses in which the capsule of tissue at the hock fills with fluid, గుర్రమునకు కలుగు అంతగాహాని కలగని జబ్బు.

**spawl, (స్పాల్)** 1) *n.* spittle, to spit; expectorate, ఉమ్మి. 2) *–vt.* spit, ఉమియు.

**spawn, (స్పాన్)** 1) *n.* the eggs of fish, frogs, shellfish, and other animals growing or living in water, చేపలు మొ. వాని గ్రుడ్లు. 2) the young that are newly hatched from such eggs, గ్రుడ్లనుంచి పొదిగిన అప్పుడే వెలువడిన పిల్లలు. 3) offspring, especially a large number of offspring; swarming brood, బిడ్డ, ఎక్కువ సంఖ్యలోగల బిడ్డలు. 4) a product, result, or effect, ఒక ఉత్పత్తి ఫలితము లేదా దానివలన కలిగిన ఫలం. 5) the mass of white, threadlike fibers (mycelium) from which mushrooms grow, దాదాపు దారంవలె ఉండే తంతువుల నుండి పుట్టకొక్కులు పెరుగు. 6) *–vt.* & *vi.* (of fish, frogs, shellfish, and other animals growing or living in water) to produce eggs, గ్రుడ్లుపెట్టు. 7) to increase or develop like spawn; become reproductive, చేపల గ్రుడ్లవలె చాలా పెరుగు. 8) to produce (spawn), (గుడ్లను) మందలో ఉత్పత్తి చేయు. 9) to bring forth; give birth to, పుట్టించు, జన్మనిచ్చు.

**spawn'er, (స్పాన(ర్))** *n.* a mature female fish, ఆడుచేప.

**speak, ★★★ (స్పీక్)** 1) *vi.* & *vt.* talk, మాటలాడు. 2) utter, వచించు, అను, పలుకు. 3) discourse, సభలో ఉపన్యసించు. 4) converse, సంభాషించు. 5) s. of = మాట్లాడు. 6) s. out = స్పష్టంగా పలుకు. 7) s. well of = ప్రశంసించు. 8) s. together = కలిసి మాట్లాడు.

**speak'er, ★★★ (స్పీక(ర్))** 1) *n.* one who speaks, మాటలాడువాడు. 2) a person who speaks, especially one who speaks formally or skillfully before an audience, ఉపన్యసించువాడు, orator; ఉపన్యాసకుడు. 3) a person who presides over a legislative assembly, శాసనసభాధ్యక్షుడు. 4) any one of various devices for reproducing sound, as in a radio, phonograph, or television set; loudspeaker, ధ్వనిని పునరుత్పత్తి చేయగలిగిన పరికరం ఏదైనా. 5) a book containing pieces for recitation or reading aloud, కంఠస్థం చేయవలసిన విషయంగల పుస్తకం.

**speaking, (స్పీకింగ్)** 1) *n.* the act of a person who speaks; talking, మాటలాడుట. 2) speech; talk; discourse, మాట్లాడు, భాషించు. 3) the making of speeches, ఉపన్యాసమిచ్చు. 4) *–a.* life-like, మాటలాడెడు, సాక్షాత్తు ప్రాణంతో ఉన్నట్లున్న. 5) used in, suited to, or involving speech, ఉపన్యాసములలో ఉపయోగించిన, తగిన లేక ఉపన్యాసంకల. 6) that speaks; giving information as if by speech, మాట్లాడుట, ఉపన్యాసం ఇచ్చినట్లుగా సమాచారం సమకూర్చు. 7) permitting conversation, సంభాషణను అనుమతించు. 8) highly expressive,బాగా వివరించగల. 9) eloquent, వాగ్ధాటిగల. 10) lifelike, ప్రాణం ఉన్న వానివలె.

**spear, ★ (స్పియ(ర్))** 1) *n.* lance, a weapon with a long shaft and a sharp-pointed head, sometimes barbed, బల్లెం, ఈటె. 2) *–vt.* to pierce with a spear, బల్లెంతో పొడుచు. 3) to pierce or stab with anything sharp, పొడుచు, గ్రుచ్చు.



Spear

**spear'man,** (స్పియమన్) *n.* lancer, a soldier or hunter armed with a spear, బల్లెపు బంటు.

**spear'-side,** (స్పియసైడ్) *n.* male side, తండ్రివంకవారు. (*opp. spindleside.*)

**spe'cial,** ★★★ (స్పెషల్) 1) *a.* of a particular kind; distinct from others; not general; certain., extraordinary, విశేషమైన, అసాధారణమైన. 2) more than ordinary; unusual; exceptional, ఒకందుకు ప్రత్యేకంగ ఉద్దేశింపబడిన. 3) having a particular purpose, function, or use, ప్రత్యేక ఉపయోగం, అవసరంగల. 4) belonging exclusively as to a person or thing, ప్రత్యేకంగా ఒక వ్యక్తికి లేక విషయమునకు చెందిన. 5) held in high regard; great; chief, గొప్ప గౌరవం ఉంచబడిన, ముఖ్యమైన. 6) specific, ప్రత్యేకించబడిన. 7) *–n.* a special train, car, bus, or the like, ప్రత్యేకమైన రైలు, కారు, బస్సువంటివి. 8) any special person or thing, ప్రత్యేక వ్యక్తి లేక వస్తువు ఎవరైనా, ఏదైనా. 9) a special edition of a newspaper, వార్తాపత్రిక యొక్క ప్రత్యేక సంచిక. 10) a special article in or communication to a newspaper, ప్రత్యేక వ్యాసము లేక వార్తా పత్రికకు సమాచారము. 11) a specially featured product or service; sale, ప్రత్యేక పద్ధతులు ఉన్న ఉత్పత్తి లేక సేవలు. 12) a television show, produced especially for a single broadcast, usually out of the pattern of regular daily or weekly programmmes, సాధారణ విధానంలో కాకుండా ప్రతిరోజూ ఉండే వంటి వానివలె కాకుండా ఒకసారి మాత్రమే ప్రసారానికి ఉద్దేశించిన టెలివిజన్ కార్యక్రమం.

***synonyms :*** distinctive, exclusive, individual.
***antonyms :*** common, ordinary, usual.

**spe'cialism,** (స్పెషలిజమ్) 1) *n.* devotion or restriction to one particular branch, as of study, research, or business, ప్రత్యేకం ఒక విద్యయందు పరిశ్రమ చేయుట. 2) a special field of study, ప్రత్యేక అధ్యయనరంగం. 3) specialty, ప్రత్యేకత.

**spe'cialist,** ★★ (స్పెషలిస్ట్) 1) *n.* a person who devotes or restricts himself to one particular branch of study, research, business, or organization, ప్రత్యేకముగ ఒక విద్య మొ. దానియందు పరిశ్రమ చేయువాడు. 2) a physician or surgeon who limits his practice to the study or treatment of particular diseases or a part of the body, వైద్యుడు, శస్త్రవైద్యుడు, ఒక వైద్య విభాగంలో నిపుణుడు.

**spe'ci-al'ity,** ★★ (స్పెషియాలిటి) 1) *n.* peculiarity, విశేషధర్మము లేక గుణము. 2) a distinguished speciality absent in others, ఇతరులకు లేని సామర్థ్యం. 3) a rarity, అపురూపమైనది.

**spe'ciality** (స్పెషియాలిటి) specialty.

**spe'cially,** ★★ (స్పెషలి) *adv.* particularly, ప్రత్యేకంగ, ముఖ్యంగ.

**spe'cie,** (స్పీషి) *n.* money in the form of coins; metal money. Silver dollars are specie, నాణెములు, రొక్కం.

**spe'cies,** ★★★ (స్పీషీజ్) *n. sing.* & *pl.* 1) class, జాతి. 2) kind, a group of animals or plants that have certain permanent characteristics in common and are able to interbreed, ఒకే రకమైన లేక ఒకే వర్గమునకు చెందిన జంతువులు లేక మొక్కలు. 3) a distinct kind or sort; kind; sort; a number of individuals having certain common characteristics or essential qualities and a common name, సమలక్షణములు, ముఖ్యమైన ధర్మాలను ఒక పేరును కలిగి ఉండు కొన్ని ప్రత్యేక వ్యక్తులు లేక జీవులు. 4) the individuals belonging to one species, ఒకే జాతికి చెందిన ప్రత్యేక వ్యక్తులు, జీవులు.

**spe'cif'ic,** ★★★ (స్పెసిఫిక్) 1) *a.* definite; precise; particular, special, విశేషమైన. 2) distinct; specially belonging to a thing or group of things; characteristic (of); peculiar (to), ప్రత్యేకంగ ఒకదాని గురించియైన. 3) preventing or curing a particular disease, ప్రత్యేక రోగమును నివారించు లేక నయంచేయు. 4) produced by a special cause or infection, ప్రత్యేక కారణంచేత లేక సంక్రామికంగా పుట్టిన. 5) of, having to do with, or characteristic of a species, ఒక ప్రత్యేక జాతియొక్క, జాతికి చెందిన. 6) *–n.* any specific statement, quality, or subject, ఏదేని ప్రత్యేక ప్రకటన, గుణం లేదా విషయం. 7) a cure for some particular disease; specific remedy, ప్రత్యేకంగ ఒక రోగమునకు మందు.

***synonyms :*** exact, explicit, precise.
***antonyms :*** general, unlimited, vague.

**spe-cif'ical,** (స్పెసిఫికల్) *a.* 1) Specific, particular and detailed, avoiding vagueness, ప్రత్యేకమైన. 2) acting on or relating to a particular thing, ప్రత్యేకమైనదానికి సంబంధించిన. 3) with individual quality that allow a distinction to be made or make a distinction necessary, విశిష్టమైన.

**spec'ifi-cation,** ★★ (స్పెసిఫికేషన్) 1) *n.* a minute description, వివరణ, వివరముగ చెప్పుట. 2) the act of specifying; definite mention; detailed statement of particulars, ప్రత్యేకముగా పేర్కొనుట, విశిష్టముగా వర్ణించుట, వివరములను సంపూర్తిగా ఇచ్చుట. 3) often, specifications, తరచుగా, ప్రత్యేకతలు. 4) a detailed description of the dimensions, materials, or quantities, for a building, road,

dam, boat, or like thing to be made or constructed, కొలతలు, పదార్థములు, పరిమాణములు మొదలైన భవనం, రోడ్డు, ఆనకట్ట వంటి వాటి నిర్మాణమునకు సంబంధించిన పూర్తి వివరణ. 5) the document containing this, ఇట్టి వివరములు గల పత్రము. 6) something specified; particular article, item, or the like, ప్రత్యేక వ్యాసం, వస్తువులు. 7) a description or definition according to specific or particular characters, ప్రత్యేక ధర్మాలను అనుసరించి తెలిపే వర్ణన లేక నిర్వచనం.

**spec'ify,** ★★ **(స్పెసిఫై)** *vt.* state in full terms, వివరించు, వైనముగ తెలియజేయు.

**specil'lum,** **(స్పెసిలమ్)** *n.* a surgical probe, a lens, eye - glass, రోగముచేత చెడిపోయిన భాగమును పరిశోధించుటకు శస్త్ర వైద్యులు ఉపయోగించెదు అద్దపుబిళ్ల, కంటి అద్దము.

**spec'imen,** ★★ **(స్పెసిమిన్ ,(స్పెసిమన్))** 1) *n.* sample, one of a group or class taken to show what the others are like, మాదిరి,ఒక వర్గంలోని మిగిలిన వారు ఎట్లుందురో(దునో) తెలుపుటకు ఒకరి(టి)ని చూపి చేసిన వర్ణన. 2) single part or thing regarded as an example of its kind, ఒక రకమునకు ఉదాహరణముగా తీసికొనబడినది. 3) a human being, person, మానవుడు, వ్యక్తి.

**spe'cious,** **(స్పీషస్)** 1) *a.* appearing right at first sight, బయటికి యుక్తంగ తోచెడు. 2) seeming desirable, reasonable, or probable, but not really so, కోరదగినది, హేతుబద్ధమైనది, కాదగినదిగా కనిపించి అసలైనదికాని. 3) apparently good or right, but without real merit, నిజమైన ఆధిక్యత, మేలు గుణములు లేకుండా సరియైనదిగా, మంచిదిగా అనిపించు. 4) making a good outward appearance in order to deceive, మోసం చేయటం కోసం మంచి బాహ్య ఆకారం కనిపింపచేయు.

***synonyms :*** deceptive, misleading.
***antonyms :*** genuine, valid.

**speck,** **(స్పెక్)** 1) *n.* a small spot or mark; stain, మచ్చ, మరక. 2) atom, అణువు. 3) a tiny bit; particle, లేశమాత్రం, కణం. –*vt.* spot, to mark with or as if with specks, మచ్చలుపెట్టు.

**spec'kle,** **(స్పెకిల్)** 1) *n.* a small spot or mark; speck, చిన్నమచ్చ. 2) –*vt.* to mark with or as if with speckles, చిన్నమచ్చలు పెట్టు.

**specs.** **(స్పెక్స్)** *n.pl.* spectacles or eye glasses specifications, అను మాటకు సంక్షేప రూపము.

**spec'tacle,** ★★ **(స్పెక్టకిల్)** 1) *n.* that wh. is in view, కండ్లయెదుటనున్నది. 2) show, వింత, వేడుక. 3) s. s = eyeglasses; a pair of glasses or plastic lenses worn in a frame infront of the eyes to help correct imperfect vision, సులోచనములు, కళ్ళజోడు. 4) object, phenomenon or event that is seen or witnessed, especially one that is impressive, unusual or disturbing, చూడతగినది, ప్రత్యేకంగా కనిపించునదియు.

**spec-ta'tor,** ★★ **(స్పెక్టేట(ర్))** 1) *n.* a person who looks on without taking part, looker-on, చూచుచున్నవాడు. 2) s. s = చూపరులు, చూచువారలు, ప్రేక్షకులు, వీక్షకులు.

**spec'ter,** **(స్పెక్ట(ర్))** 1) *n.* ghost, దయ్యం, పిశాచం. 2) a phantom or ghost, especially one of a terrifying nature or appearance, భూతం లేక దయ్యం. 3) a thing that causes terror or dread, భీతి లేక ఎక్కువ భయాన్ని కలిగించే రూపం.

**spec'tral,** **(స్పెక్ట్రల్)** 1) *a.* of or like a specter; ghostly, పిశాచ సం. 2) of or produced by the spectrum, పిశాచం చేత కల్పించబడిన, పిశాచము యొక్క కల్పన. 3) carried out or performed by means of the spectrum, పిశాచం చేత జరుపబడిన.

**spec'tre** **(స్పెక్ట్రి)** = specter.

**spectro-he-liograph,** **(స్పెక్ట్రోహిలియోగ్రాఫ్)** 1) *n.* an apparatus for photographing the sun with light of a single wave length, in order to show the details of various solar phenomena, such as sun spots, as they would appear if only one kind of light were emitted, వర్ణపట లేఖిని, ఒకేరంగు గల వెలుతురు (కాంతి) ప్రసరింపజేసి సూర్యుని ఛాయాపటం తీయుటకు ఉపయోగించెదు సాధన విశేషం. 2) –*n.* a spectroheliogram; an image of the sun taken by using a spectro heliogram, పై విధమున తీసిన ఛాయా పటం, వర్ణపట చిత్రం.

**spectroscope,** **(స్పెక్ట్రొస్కోప్)** *n.* an instrument for producing and examining the spectrum of a ray from any source, విచ్ఛిన్న కిరణ దర్శకం, వర్ణపట దర్శిని.

**spec'trum,** ★★ **(స్పెక్ట్రమ్)** *n.* the band of colors formed when a beam of white light is broken up by being passed through a prism or by some other means, వర్ణపటం.

**spec'ular,** **(స్పెక్యులర్)** 1) *a.* of or like a mirror or having the characteristics of a mirror; reflecting, అద్దంవంటి. 2) of, having to do with, or like a speculum, అద్దమునకు సంబంధించిన. 3) (Medicine) by means of a speculum, అద్దం సహాయంతో.

**spec'ulate,** ★ **(స్పెక్యులేట్)** 1) *vi.* think carefully, యోచించు. 2) to reflect, విచారించు. 3) meditate; consider, ఆలోచించు. 4) to guess; conjecture, ఊహించు. 5) to buy or sell when there is a large risk, with the hope of making a profit

from future price changes, అధిక లాభాపేక్షతో తెగించి నిశ్చయంలేని వ్యాపారంచేయు. 6) to take part or invest in a risky business enterprise or transaction in the hope of making large profits, ప్రమాదములుగల వ్యాపారంలో పెట్టుబడిపెట్టి భాగం తీసుకొను, ఎక్కువ లాభాపేక్షచే అట్టి వ్యాపారంలో పాల్గొను.

**spec'u-lation,** ★★ **(స్పెక్యులేషన్)** 1) *n.* careful thought; reflection, meditation, contemplation, యోచన, ఆలోచన. 2) the act or practice of buying or selling when there is a large risk, with the hope of making a profit from future price changes, అతి లాభాపేక్ష చేత సాహసంతో చేయు వ్యాపారం. 3) the action or process of guessing; conjecture, యోచించుట, ఆశాజనకంగా ఆలోచించుట. 4) the act or fact of taking part in any risky enterprise or transaction, ప్రమాదభరితమైన వ్యాపారం లేక వ్యవహారంలో పాల్గొను,.

**spec'ulative,** **(స్పెక్యులేటివ్)** 1) *a.* contemplative, ధ్యానశీలుడైన. 2) given to forming conclusions or opinions that are not based on facts, నిశ్చయం కాని. 3) risky in nature but potentially profitable investments, సాహసముతో చేసెడు, లాభదాయకమైన పెట్టుబడులు. 4) carefully thoughtful; reflective, జాగ్రత్తగా ఆలోచించెడి. 5) theoretical rather than practical, కేవలం సిద్ధాంతరీత్యానేకానీ ప్రయోగాత్మకం కాని. 6) of or involving buying or selling land, stocks, or commodities at a large risk, చాలా పెద్ద నష్టపోయే ప్రమాదం ఉన్నా భూములు, భాగస్వామ్యాలు, వస్తువులను కొనుటకు లేదా అమ్ముటకు సంబంధించిన.

**spec'ula'tor,** **(స్పెక్యులేట(ర్))** 1) *n.* theorist; ఆలోచన చేయువాడు. a person who buys tickets, as for shows or games, hoping to sell them later at a higher price, లాభాపేక్ష చేత సాహసించి నిశ్చయము లేని వ్యాపారములు చేయువాడు. 2) a person who speculates, usually in business or financial enterprises, సాధారణంగా వ్యాపారంలో ఊహలచేత పాల్గొనేవాడు.

**spec'ulum,** **(స్పెక్యులమ్)** 1) *n.* mirror, అద్దం. 2) a mirror or reflector of polished metal, అద్దం లేక మెరుగు పెట్టిన లోహపురేకు. 3) a surgical instrument for enlarging an opening in order to examine a cavity, ఒక శరీర కుహరాన్ని పెద్దదిచేసి పరీక్ష చేయటానికి వాడే శస్త్ర చికిత్సా పరికరం. 3) a patch of color on the wings of many ducks and certain other birds, బాతులు, కొన్ని ఇతర పక్షుల రెక్కల మీద ఉండే రంగుమచ్చ.

**sped,** **(స్పెడ్)** *p. t.*& *p. p.* of *speed.*

**speech,** ★★★ **(స్పీచ్)** *n.* 1)the act of speaking; uttering of words or sentences; talk, భాషణం, మాటలు. 2) power of speaking, మాటలాడుశక్తి. 3) language, భాష. 4) discourse, ప్రసంగం. 5) the power of speaking, మాట్లాడు శక్తి, భాషణశక్తి. 6) manner of speaking; dialect, language, or tongue, మాట్లాడే విధానం, మాండలికం, భాష. 7) what is said; the words spoken, చెప్పబడినది, చెప్పిన మాటలు. 8) a public, usually formal, talk or address, బహిరంగమైన, సామాన్యంగా సంప్రదాయ పరమైన. 9) a number of lines spoken by an actor in a single sequence, ఒకే సందర్భంలో బహిరంగంగా నాటకంలో మాట్లాడిన మాటలు. 10) the study and practice of the spoken language, ఒక రచయిత చేత చేయబడే వ్యావహారిక భాష, అధ్యయనం, ప్రయోగం. 11) rumor; mention; report, పుకారు, చెప్పుట, నివేదిక.

**speech area,** **(స్పీచ్ఏరియా)** *n.* the area in which a particular language or dialect is spoken, ఒక ప్రత్యేకమైన భాష లేక మాండలికం మాట్లాడు ప్రాంతం.

**speech clinic,** **(స్పీచ్క్లినిక్)** *n.* a clinic where speech disorders, such as lisping and stuttering, are treated, భాషా వైద్యశాల, మాట్లాడుటలో లోపాలను సరిచేసే వైద్యశాల.

**speech community,** **(స్పీచ్ కమ్యూనిటి)** *n.* a group of people who speak the same language or dialect, ఒకే రకమైన భాషను లేక మాండలికాన్ని మాట్లాడేవారు.

**speech'ify,** **(స్పీచిఫై)** *vi.* to make a speech or speeches; orate, ప్రసంగించేయు (ఇది అపహాస్యంగా చెప్పు మాట).

**speech less,** **(స్పీచ్లెస్)** 1) *a.* not able to speak for a time, మూగ, నోరాడని, మాటలాడక ఊరకున్న. 2) not able to speak; mute or dumb, మూగయైన, మాటలురాని, మాట్లాడలేని. 3) not expressed in speech or words; silent, మాటలలో వ్యక్తపరచరాని, నిశ్శబ్దమైన.

**speed,** ★★★ **(స్పీడ్)** 1) *n.*quickness, వేగం. 2) velocity, త్వరితము. 3) success, జయం. 4) swift or rapid movement; quickness in moving from one place to another or in doing something, ఒక పని చేయుటకు ఒక చోటు నుంచి, ఇంకొక చోటుకు వేగంగా ప్రయాణం చేయుట. 5) rate of movement, నియమిత కాలంలో జరుగు చలనం. 6) luck; success; prosperity, అదృష్టం, జయం, అభివృద్ధి. 7) –*vi.* to go fast, make haste, వేగంతో పోవు. 8) to be successful in achieving something, జయించు, కార్యసిద్ధిపొందు. 9) to go faster than is safe or lawful, చట్టప్రకారం లేక భద్రత అవసరం కంటే వేగంగా పోవు. 10) to succeed; prosper; thrive, జయించు, అభివృద్ధి పొందు. 11) –*vt.* to make go fast;

hasten, త్వరపెట్టు. 12) help, సహాయంచేయు. 13) kill, చంపు. 14) ruin, నాశంచేయు. 15) to send fast, వేగంగా పంపు. 16) to give a certain speed to (a machine or other mechanism), వేగము కలిగించు.

**speed'ily, (స్పీడిలి)** 1) *adv.* with speed, త్వరగా. 2) quickly, వేగంగా. 3) soon, వెంటనే. 4) rapidly, అతి త్వరగా.

**speed'y, (స్పీడి)** 1) *a.* quick, accomplished or achieved quickly, వేగమైన, త్వరగల. 2) capable of moving very fast, వేగముగా కదులు, చలించు.

**spelae'an, spele'an, (స్పెలేయన్)** 1) *as.* having to do with or like a cave, గుహలందు నివసించెడు. 2) living in or frequenting caves, గుహలలో నివసించు, గుహలకు తరచుగా వెళ్ళు.

**spell, ★★ (స్పెల్)** 1) *vt.* to say, write, or signal the letters of (a word or syllable) in order, శబ్దములఅక్షరక్రమం చెప్పు లేక వ్రాయు, లేక వర్ణక్రమంచెప్పు. 2) charm, be-witch, మంత్రించి వశం చేసికొను. 3) to make up or form (a word or syllable) Eg. "K" "e" double "n" "e" "d" "y" spells Kennedy, ఒక అక్షరమునో, ధ్వనినో ఏర్పరచు. 4) to amount to; mean, అర్థం. 5) often, spell out. to read very slowly or with difficulty; read letter by letter, కష్టంగా, తరచుగా పైకి చెప్పు, చదువు, అక్షరము, అక్షరము కూడబలుక్కొని చదువు. 6) –*vi.* to write or say the letters of a word or syllable in order, అక్షరక్రమం చొప్పున వ్రాయు లేక చదువు. 7) –*n.* a word or set of words supposed to have magical powers; charm; incantation, మంత్రం. 8) a magic influence; power of charming or attracting; fascination, మాయ ప్రభావం, వశీకరణ శక్తి లేక ఆకర్షించు, ప్రలోభం.

**spell'bound, (స్పెల్‌బౌండ్)** 1) *a.* too interested to move; bound by or as if by a spell, మంత్రబద్ధమైన లేక బద్ధుడైన. 2) fascinated, ప్రలోభపడిన. 3) enchanted, పాతుకొనిపోవు. 4) entranced, సమాధిలోవలె కదలలేకపోయిన.

**spell'ing, (స్పెలింగ్)** *n.* orthography, అక్షరగుణింతం, వర్ణక్రమం.

**spel'ter, (స్పెల్టర్)** *n.* zinc, usually in the form of small bars, తుత్తనాగం, జింకు.

**spen'cer, (స్పెన్సర్)** 1) *n.* a short coat or jacket for men or women, usually knitted, ఒక మోస్తరు అల్లకపు చొక్కా. 2) a small triangular or four-sided sail attached to a gaff, on the foremast, mainmast, or a small extra mast, ప్రధాన నౌకా స్తంభమునకు గాని, రెండవదానికి గాని కట్టు తెరచాప.

**spend, ★★★ (స్పెండ్)** *vi.* to pay out, expend, సెలవు (ఖర్చు) చేయు, వెచ్చించు. 2) use, ఉపయోగపరచు. 3) pass, పుచ్చు, గడుపు. 4) waste, వృథాచేయు. 5) to use (labor, material, thought, or some other resource) to some purpose; use, శ్రమ, వస్తువులు, ఆలోచన లేక కొన్ని ఇతరములను ఒక పనికి ఉపయోగించు. 6) to pass (as time or one's life) in a particular manner, occupation, or place, కాలమును ఒక ప్రత్యేక విధానంలో, వృత్తిలో లేక స్థలంనందు గడుపు. 7) to use up; exhaust or consume by use; wear out, ఉపయోగించు, అయిపోగొట్టు లేక వినియోగించు. 8) to waste; squander, నిరుపయోగం చేయు, దుబారాచేయు. 9) to lose, as for a cause, పోగొట్టుకొను (ఒక కారణమునకు). 10) –*vi.* to pay out money, సెలవుచేయు, ముగియు, తీరిపోవు, చెల్లించు 11) to be exhausted, consumed, or used up, ఒక కారణమునకై అయిపోగొట్టు, ఉపయోగించి వేయు, వినియోగించిన.

**spend'thrift', (స్పెండ్‌థ్రిఫ్ట్)** *n.* a person who spends wastefully or extravagantly; prodigal, దూబర లేక అతివ్యయం చేయువాడు, సొమ్ము వ్యర్థంగ సెలవు చేయువాడు.

**spent, (స్పెంట్)** *p. t.* & *p. p.* of *spend.* 1) –*a.* expended, ఖర్చు పెట్టబడిన. 2) exhausted, అలసిపోయిన.

**sperm, (స్పెరమ్)** 1) *n.* the fluid of a male that fertilizes the eggs of the female; semen, రేతస్సు, ఇంద్రియం. 2) one of the sperm cells in the semen; spermatozoon, వీర్యంలో ఉండు ఒకానొక కణము. 3) a pale or whitish, waxy substance obtained from the oil in the head of the sperm whale and used in making fine candles, ointments, and cosmetics, తిమింగలం తలలో ఉండు నూనె నుంచి తీయు చిక్కని ద్రవం.

**sper-mat'ic, (స్పెమ్యాటిక్)** *a.* pert. to sperm or semen, వీర్యసంబంధమైన.

**spew, (స్ప్యూ)** *vt.* & *vi.* to throw out; cast forth; vomit, డోకు

**sphere, ★★ (స్ఫియర్)** 1) *n.* globe, గోళం, మండలం. 2) compass, అధికారం మొ. వానికి లోబడిన ప్రదేశం. 3) position, స్థితి, అవస్థ.

**spher'ical, (స్ఫెరికల్)** 1) *a.* shaped like a sphere; globular, గోళాకారంగల. 2) formed in or on a sphere, గోళముతో ఏర్పడిన. 3) of or having to do with a sphere or spheres; dealing with the properties of the sphere or spherical figures, గోళములకు సంబంధించిన. 4) of or having to do with the heavenly spheres, గోళములు, ధర్మములకు సంబంధించిన. 5) (Astrology) planetary, ఖగోళములకు సంబంధించిన.

**sphe'ric'ity,** **(స్ఫెరిసిటి)** *n.* spherical form or quality; roundness, గోళాకారం.

**sphe'roid,** **(స్ఫెరాయిడ్)** *n.* a body shaped somewhat like a sphere, but not perfectly round, especially one formed by the revolution of an ellipse about one of its axes, అండాకృతి.

**spher'ule,** **(స్ఫెరూల్)** *n.* a small sphere or spherical body, గోళకం.

**sphinx,** **(స్ఫిన్క్స్)** 1) *n.* (Greek Mythology.) a monster with the head of a woman, the body of a lion, and wings, స్త్రీ ముఖమును, సింహశరీరమును గల కవి కల్పితమైన రాక్షసి. 2) a huge stone statue with a man's head and a lion's body, near Cairo, Egypt, మనుష్యుని శిరస్సు, సింహం శరీరాకృతిలోని పెద్ద రాతి శిల్పం.

**sphyg'mograph,** **(స్ఫిగ్మోగ్రాఫ్)** *n.* an instrument that records characteristics of a pulse, such as the rate and strength, by means of tractings; pulsimeter, నాడి పరీక్షించు యంత్రం.

**spica,** **(స్పిక)** 1) *n.* (Botany) a spike, చిత్త. 2) (Surgery) a spiral bandage with reversed turns, స్ప్రింగువలె చుట్టిన వస్త్రం.

**spi'cate,** **(స్పికేట్)** 1) *a.* (Botany) having spikes, బల్లెములవంటి, బల్లెములుగల, శూలాకృతిగల. 2) arranged in spikes, శూలములవలె ఏర్పాటు చేసిన. 3) (Zoology) having the form of a spike; pointed, శూలము ఆకారముగల, సూదిగా ఉన్న.

**spice,** ★ **(స్పయిస్)** 1) *n.* any one of various seasonings obtained from plants, used to flavor or preserve food, వంటలోవేయు వాసన ద్రవ్యము, సంభారం. 2) cardamon, pepper, cinnamon, cloves, ginger, and nutmeg are common spices; such substances considered collectively or as a material, ఏలకులు, లవంగాలు, అల్లము, దాల్చిన చెక్కవంటి సుగంధ ద్రవ్యములు. 3) a spicy, fragrant odor, సుగంధ ద్రవ్యముల మంచి వాసన. 4) something that adds flavor or interest, ఉత్సాహమును లేక సువాసనను పెంచునది. 5) *–vt.* season, flavour; to put a spice or spices in, తిరుగమోత పెట్టు, తాలింపువేయు, సంబారం చేర్చు. 6) to add flavor or interest to, సువాసనను లేదా ఆసక్తిని చేర్చు.

**spi'cer,** **(స్పయిస(ర్))** *n.* a dealer in spices, వాసన ద్రవ్యములు అనగా సంబారు వస్తువులు అమ్మువాడు.

**spi'cery,** **(స్పయిసరి)** *n.* spices, వాసన ద్రవ్యములు, సంబారు సామాను.

**spi'cy,** **(స్పయిసి)** *a.* fragrant, aromatic, వాసన ద్రవ్యం సం., సంబారుపెట్టి రుచి కలుగజేయబడిన.

**spider,** **(స్పయిడ(ర్)** *n.* a small animal with eight legs and no wings, సాలెపురుగు. 2) a kind of frying pan, originally one with short legs, పొట్టికాళ్లుగల ఒకరకమైన బాణలి. 3) a frame with three legs to support a pot or pan over a fire, త్రిపాదిబల్ల, ముక్కాలిపీట.

**spiderline,** **(స్పయిడ(ర్)లైన్)** *n.* one of the threads of a spider's web used in forming the cross hairs of a telescope or the like, సూక్ష్మదర్శిని యంత్రంలో చూచునప్పుడు వస్తు స్థానం కనిపెట్టుటకు ఉంచెడు సాలె పురుగు దారం, గీత.

**spig'ot,** **(స్పిగాట్)** 1) *n.* a valve for controlling the flow of water or other liquid, as from a pipe, tank, or barrel, పీపా మొ. వాటికి పెట్టు నిరోధిని, బిరడా. 2) a faucet, పంపు. 3) a peg, బిరడా. 4) plug used to stop the small hole of a cask, barrel, or keg; bung; spile, నిరోధిని.

**spike,** **(స్పయిక్)** 1) *n.* a large, strong nail or pin usually of iron, used for fastening rails to the ties or heavy timbers in place, పెద్ద మేకువంటిది, వాడియైన యినుప కొయ్య, చీల. 2) one of the metal points or sharp cleats, or a plate of them, attached to the sole of a shoe to prevent slipping, జారకుండా పాదరక్షల అడుగునకొట్టే పదునైన లోహపు పట్టీలు. 3) the antler of a young deer, when straight and without snag or tine, వయసులో ఉన్న జింక యొక్క కొమ్ము. 4) a young mackerel six or seven inches long, ఆరు లేక ఏడంగుళాల పొడవు ఉండే ఒక రకపు చేప. 5) (aerospace) a projection in front of a ramjet engine, used to control shock waves, విమాన ఇంజన్ చివర షాక్ తరంగాలను నిరోధించే ఒక రకపు ఉబ్బెత్తు. 6) a sharp downward striking of a volleyball over the net into the opponents' court, వాలీబాల్ ఆటలో నేరుగా నేలమీదకు కొట్టే దెబ్బ. 7) *–vt.* to fasten with spikes, చీలలుకొట్టి బిగించు. 8) to provide or fit with or as if with spikes, చీలలతో సమకూర్చు. 9) to pierce with or as if with a spike, చీలలతో గుచ్చు లేక బిగించు. 10) to injure (an opponent or other player) with the spikes of one's shoes, ఆటగాడు చెప్పుల క్రిందగల మేకులతో ఎదుటి పక్షం ఆటగానిని గాయపరచు. 11) to make (a cannon) useless by driving a spike into the opening where the powder is set off, ఫిరంగిలోనికి మందున్న చోట మేకుకొట్టి పనికిరానిదిగా చేయు. 12) to put an end or stop to, నిలిపివేయు, ఆపివేయు. 13) to hit (a volleyball) sharply downward over the net into the opponents' court, నేరుగా క్రిందకు వాలీబాల్‌లో బంతిని కొట్టు. 14) to add alcoholic liquor to (a drink or punch), సారాయి ద్రవాన్ని వేరొక ద్రవంతో కలుపు.

**spike'nard,** (స్పయిక్‌నాడ్) 1) *n.* a tall American herb of the ginseng family, having greenish flowers and a fragrant root, జటామాంసి అను చెట్టు. 2) a sweet-smelling ointment used by the ancients, ప్రాచీనులు ఉపయోగించే జటామాంసి అను చెట్టు యొక్క చక్కని వాసనగల లేపనం.

**spik'y,** (స్పయికి) 1) *a.* having spikes; set with sharp, projecting points, వాడిమొనగల మేకులకు సం. 2) having the shape of a spike, వాడి ఇనుపకొయ్య ఆకారం గల. 3) sharp; cutting, సూదియైన, కోసుగల. 4) irritable, కోపం తెప్పించే.

**spile,** (స్పైల్) 1) *n.* a wooden pin, కర్రచీల. 2) a peg or plug of wood used to stop the small hole of a cask or barrel; spigot, పీపాకు గల చిన్న ఖాళీని మూసివేసే చిన్న బిరడా.

**spill,** ★★ (స్పిల్) 1) *vt.* to let (liquid or any matter in loose pieces) run or fall, ఒలకబోయు, చింద బోయు. 2) to scatter; disperse, చిందగొట్టు. 3) to shed (blood), as in killing or wounding, కార్చుగొట్టు, కారిపోవునట్లు చేయు. 4) to cause to fall from a horse, cart, boat, or the like, గుర్రం బండి, పడవ వంటి వాని నుండి పడిపోవునట్లు చేయు. 5) to let wind out of (a sail), తెరచాపకు గాలి ఆవల వీచు. 6) to make known; tell, తెలియచేయు, చెప్పు. 7) –*n.* the act of spilling, ఒలుకు, చిందు. 8) the quantity spilled, చిందిపోయిన పరిమాణం. 9) a downpour (of rain), ధారగా కారు (వర్షం).

**spin,** ★★ (స్పిన్) 1) *vt.* draw out thread, నూలుగా వడుకు, ఈడ్చు. 2) lengthen, దీర్ఘంచేయు. 3) whirl, బొంగరం మొ. వానికి త్రాడుచుట్టి త్రిప్పు. 4) –*vi.* make yarn, నూలువడుకు. 5) revolve, గిరగిర తిరుగు.

**spi'nal,** (స్పైనల్) 1) *a.* of or having to do with the spine or backbone, వెన్నెముక సం. 2) in the region of the spine, వెన్నెముక ప్రాంతంలో. 3) resembling a spine in form or function, పనిచేయటంలో వెన్నెముక వంటి. 4) – *n.* a spinal anesthetic, వెన్నుకు ఇచ్చు మత్తుమందు.

**spin'dle,** (స్పిండల్) 1) *n.* a rod or pin used in spinning to twist, wind, and hold thread, నూలువడికెడు కదురు. 2) any rod or pin that turns around or on which something turns, గుండ్రంగా తిరిగెడు ఏదైనా వస్తువు యొక్క నడిమి యిరుసు. 3) something shaped like a spindle, కుదురువంటి ఆకారంగల. 4) one of the turned or circular, supporting parts of a baluster or stair rail, మెట్లవరుస ప్రక్కగల స్తంభం లేక పైన ఉండే చెక్క కూర్చు తిరిగి ఉన్న లేక గుండ్రంగా ఉన్న ఒకానొక భాగం. 5) an iron rod or post fixed to a rock, reef, or the like, to warn navigators, నావికులను హెచ్చరించటానికి పెద్ద రాయితోగాని కొండచరియకు గానీ గుచ్చిన ఇనుపకడ్డీ లేక సువ్వ లేక స్తంభం.

**spine,** ★★ (స్పయిన్) 1) *n.* thorn, ముల్లు. 2) the series of small bones down the middle of the back in man and other vertebrates; backbone; spinal column, వెన్నెముక. 3) anything like a backbone; long, narrow ridge or support, వెన్నెముక వంటిది ఏదైనా. 4) courage or determination, such as that by which a person is supported in the face of danger or adversity, ధైర్యంగా, కష్టాలను, ప్రమాదాలను ఎదుర్కొనే నైజం, స్థిత ప్రజ్ఞ. 5) (Botany) a stiff, sharp-pointed growth of woody tissue, గట్టిగాను, సూదిగాను అధికంగా ఉన్న కణంగా పెరిగిన. 6) (Zoology) a stiff, pointed, thornlike part or projection, గట్టి సూదియైన ముట్టెవంటి పొడుచుకొని వచ్చిన భాగం. 7) the supporting back portion of a book cover, పుస్తకానికి ఆధారంగా నిలిచిన అట్ట యొక్క వెనుక భాగం.

**spin'ner,** (స్పినర్) 1) *n.* a person who spins thread, (నూలు) వడికెడువాడు. 2) a person, animal, or thing that spins, మెలితిరుగు వ్యక్తి లేక జంతువు. 3) a cricket ball bowled with a spin, మెలితిరిగేటట్లు వేసిన క్రికెట్ బంతి. 4) a cricket player who bowls balls with spin, మెలితిరిగేటట్లు బంతులు వేసే క్రికెట్ ఆటగాడు.

**spin'ning-wheel,** (స్పినింగ్‌వీల్) *n.* a machine for spinning yarn or thread, నూలు వడికెడు రాట్నం.

**spi'nous,** (స్పైనస్) *a.* thorny, ముల్లువంటి.

**spin'ster,** (స్పిన్‌స్ట(ర్)) 1) *n.* a woman whose occupation is spinning, నూలువడుకు స్త్రీ. 2) an unmarried girl, పెండ్లికాని స్త్రీ. 3) single girl, బ్రహ్మచారిణి.

**spin'y,** (స్పైని) *a.* thorny, ముండ్లుగల.

**spi'ral,** ★ (స్పయిరల్) 1) *a.* winding or coiling around a fixed center while moving away or toward it; coiled; helical, మరచుట్టువలె తిరుగుడుగా పైకి పోయెడు. 2) having to do with or like a spiral or coil, సర్పిలం లేక చుట్టకు సంబంధించిన. 3) –*n.* a winding and gradually widening curve or coil, సుడివలె చుట్టుచుట్టి పైకిపోవునట్టి రేఖ. 4) one of the separate circles or coils of a spiral object, సర్పిలం యొక్క వేరుగా ఉన్న వృత్తాలు లేక చుట్టలు. 5) a continuous and expanding increase or decrease, as in prices, wages, or employment, ధరలు, జీతాలు, ఉద్యోగాల అవకాశాలు మొదలైన వానిలో నిరంతరం ఎగుడుదిగుడుగా ఉన్న ధరలు. 6) the descent of an aircraft in a spiral path, సర్పిల ఆకారంలో క్రిందకు దిగే విమానపు సర్పిలమార్గం. 7) a kick or pass in which the ball spins through the air on its longer axis, పోయే దూరంలో బంతి తిరుగుతూ పోయేటట్లు తన్నిన తన్ను లేక పంపించుట.


spiral

**spire,** (స్పయ(ర్)) 1) *n.* the top part of a tower or steeple that narrows to a point, సుడివలె చుట్టుచుట్టి పైకి పోవునది, కూచిగానున్నది, కొన, శిఖరం. 2) a tall structure rising from a tower, roof, or other structure, and ending in a slender point; steeple, శిఖరం, కప్పు లేక ఇతర నిర్మాణం నుంచి పైకి లేచి ఎత్తుగా, సన్నగా ఉండేటట్లు నిర్మించిన ఎత్తైన నిర్మాణం. 3) anything tapering or pointed, పోనుపోను సన్నగా అయి చివర కూచిగా ఉండేది ఏదైనా. 4) of a sword, కత్తియొక్క (మొన). 5) the highest point of something; peak; summit, ఏదైని అతి ఎత్తైన శిఖరాగ్రము. 6) a young or tender shoot or sprout, లేత మొలక. 7) a blade or shoot of grass, etc., గడ్డి మొలక. 8) spear, బల్లెం.

**spir'it,** ★★★ (స్పిరిట్) 1) *n.* the immaterial part of man; soul, ఆత్మ. 2) life, జీవం, ప్రాణం, ఉసురు, ఊపిరి. 3) ghost, పిశాచం, దయ్యం. 4) courage; ardour, ధైర్యం, ఉత్సాహం. 5) energy, శక్తి, వీర్యం. 6) true meaning; intent, ఉద్దేశింపబడిన అర్థం. 7) man's moral, religious, or emotional nature, వ్యక్తి యొక్క నైతిక, ధార్మిక లేక భావనాత్మక స్వభావం. 8) a supernatural being, లోకాతీతజీవి. 9) a person; personality, వ్యక్తి, వ్యక్తిత్వం. 10) an influence that stirs up and rouses, ఉత్సాహం కల్పించి ప్రోత్సహించే ప్రభావం. 11) courage; vigor; liveliness, ధైర్యం, ఉత్సాహం, చురుకుదనం. 12) enthusiasm and loyalty, ఆసక్తి, నిజాయితీ. 13) what is really meant as opposed to what is said or written, చెప్పబడిన, వ్రాయబడినదిగాక నిజంగా ఉద్దేశింపబడినది. 14) the prevailing character, quality, or tendency, వ్యక్తియొక్క శీలం, గుణం లేక దృక్పథం లేక ఉద్దేశ్యం. 15) any one of various mordant solutions used in dyeing, usually prepared from tin salts, సాధారణంగా తగరం రసాయనాలతో అద్దకంలో వాడే ద్రావణాలు. 16) (Chemistry) a liquid essence or extract of a substance, especially one obtained by distillation, ఒక రసాయన పదార్థం యొక్క స్వేదన క్రియతో తయారుచేసిన సారం. 17) –*vt.* to carry (away or off) secretly, రహస్యంగా ఎత్తుకొనిపోవు. 18) to stir or cheer up; encourage, ధైర్యం తెచ్చుకొను, ప్రోత్సాహం పొందు. cheer. 18) S-s = సారాయి, మద్యం.

**spir'ited,** (స్పిరిటిడ్) *a.* lively, animated, చురుకుగల, ధైర్యంగల.

**spir'itless,** (స్పిరిట్‌లెస్) 1) *a.* wanting courage, చురుకులేని, ఉత్సాహంలేని. 2) lifeless, ప్రాణంలేని.

**spir'itual,** ★★ (స్పిరిచ్యువల్) *a.* incorporeal, ఆత్మ సం., ఐహికంకాని, అశరీరియైన.

***synonyms :*** divine, etherieal, other-worldly.

***antonyms :*** material, physical, worldly.

**spir'itualism,** (స్పిరిచ్యువలిజమ్) 1) *n.* the belief that the spirits of the dead can communicate with the living, especially through persons called mediums; spiritism, దయ్యములున్నవను వాదము. 2) (Philosophy) the doctrine or belief that spirit alone is real, ఆత్మ ఒకటే యథార్థమైనదను సిద్ధాంతం. 3) spiritual quality; emphasis or insistence on the spiritual, ఆధ్యాత్మికగుణం.

**spr'itualist,** (స్పిరిచ్యువలిస్ట్) *n.* దయ్యములున్నవని నమ్మువాడు.

**spir'ituous,** (స్పిరుచ్యువస్) 1) *a.* alcoholic, having to do with, containing, or like alcohol, సారాయి సం., మైకం కలుగ జేసెడు. 2) distilled, not fermented, స్వేదనంచేసిన, పులియబెట్టినది కాని.

**spirt** (స్పొట్) spurt.

**spirometer,** (స్పైరోమీటర్) 1) *n.* an instrument for measuring the capacity of the lungs, by the amount of air that can be breathed out after the lungs have been filled as full as possible, ఉచ్ఛ్వాస బలమును కొలుచు సాధనం. 2) Spirograph, *n.* an instrument for recording respiratory movements, శ్వాసమాపకం.

**spir'y,** (స్పైరి) 1) *a.* tapering, కూచియైన. 2) spiral, మరచుట్టువలె తిరుగుచు పైకిపోయెడు.

**spis'situde,** (స్పిసిట్యూడ్) *n.* thickness; density; compactness, చిక్కన, ముద్దగానుండుట, పలుచనకామి, సాంద్రత.

**spit,** (స్పిట్) 1) *n.* the liquid produced in the mouth; saliva, ఉమ్మి. 2) the sound or act of spitting, ఉమ్మివేయుట లేక ఉమ్మివేయు ధ్వని. 3) the frothy secretion given off by some insects, నురుగులాంటి కొన్ని కీటకాల స్రావం. 4) any one of these insects; spittle of the insect, నోటి స్రావాలు వెలువర్చే కీటకాలు. 5) a light rain or snow, తేలికపాటి వర్షం. 6) to pierce to an iron rod, ఇనుప పుల్లకు గ్రుచ్చు. 7) a sharp-pointed, slender rod or bar on which meat is roasted or broiled, మాంసమును కాల్చుటకు వాడు సూదియైన ఇనుప చువ్వ. 8) a narrow point of land running into the water, అగ్రము, సముద్రములోనికి చొచ్చుకొని పోయిన కూచి అయిన భాగము. 9) a long, narrow reef, shoal, or sandbank extending from the shore, పొడవైన సన్నని చరియ, ఇసుక ఒడ్డు. 10) –*vi.* to throw out something from the mouth, ఉమియు. 11) to spit (at or on) a person or thing to express hatred or contempt, ఉమ్మివేయు లేక ఒక వ్యక్తిపై ఏహ్యాభావమును చూపు. 12) to make a spitting or hissing sound, ఇస్సు అనిగాని, ఉమ్మివేసినట్లుగాగానీ శబ్దంచేయు. 13) to rain or snow suddenly or lightly, as in a brief

flurry, కొద్దిపాటి జల్లుతో వర్షం లేక మంచు కురియు. 14) –*vt.* to throw out (something) from the mouth; expectorate, నోటి నుంచి బయటకు త్రోయు. 15) to throw out as if by spitting, ఉమ్మివలె విసర్జించు. 16) to pierce or stab with a sharp-pointed weapon, సూదిమొనగల దానితో గ్రుచ్చు లేక పొడుచు. 17) impale on something sharp, పదునైన పరికరముతో గ్రుచ్చు.

**spite,** ★★ **(స్పైట్)** *n.* ill-will, పగ, ద్వేషం, విరోధం. –*vt.* పగ తీర్చుకొను.

**spite'ful, (స్పైట్‌ఫుల్)** *a.* full of spite; eager to annoy; behaving with ill will and malice, పగగల, పగపట్టిన, హానిచేయగోరెడు.

**spit'tle, (స్పిటల్)** 1) *n.* saliva; spit, ఉమ్మి. 2) the secretion produced by a spittle insect, స్రావాలు వెలికి పంపే కీటకాల నోటిస్రావం.

**spit'toon', (స్పిటూన్)** *n.* a container to spit into; cuspidor, తమ్మపడిగ, ఉమ్మివేసెడి పాత్ర.

**splash,** ★ **(శ్ప్లాష్)** 1) *n.* a spot of liquid splashed upon a thing, త్రుళ్ళి మీద పడిన బురదనీళ్లు మొ. 2) the act, result, or sound of splashing, నీళ్ళు త్రుళ్ళిన శబ్దం. 3) a large or uneven patch or spot, పెద్దగా, ఎగదుదిగుడుగా ఉన్న పొలంలోని భాగం. 4) the moving of logs by splashing, త్రుళ్ళుడుతో దుంగలను కదిలించు. 5) the water released from a dam in order to splash logs, త్రుళ్లుడుతో దుంగలను కదిలేటట్లు చేయటానికి ఒక ఆనకట్ట నుంచి నీటిని విడుదల చేయుట. 6) – *vt.* to cause (water, mud, or the like) to fly about so as to wet or soil, బురదనీళ్లు మొ॥వి చెదరి మీదపడునట్లు చేయు. 7) to cause to scatter a liquid about, ద్రవం చిందునట్లు చేయు. 8) to wet, splatter or soil, తడుపు, చిందగొట్టు, మురికి చేయు. 9) to make (one's way) with splashing, నీటిని చింద గొట్టటంతో మార్గంచేయు. 10) to mark with spots or patches, మచ్చలు మాసికలతో గుర్తులు పెట్టు. 11) to move (logs) by opening a dam and releasing a flood of water, ఆనకట్టలోని నీళ్లను విడుదల చేసి దుంగలను కదిలించు. 12) –*vi.* to dash water, mud, or the like, about, నీళ్లు మొ.వి త్రుళ్లునట్లు కొట్టు.

**splash'board', (శ్ప్లాష్‌బోర్డ్)** 1) *n.* a guard in front of the driver's seat, or one over or beside a wheel, to prevent mud or water, from splashing into the vehicle; dashboard; mudguard, నేలపై బురద నీళ్లు లోపలి వారిపై పడకుండ బండి ప్రక్కన యుండు పలక. 2) a plank for closing the sluice or spillway of a dam, ఆనకట్ట తూమును మూయటానికి వాడే పలక (తలుపు).

**splash'y, (శ్ప్లాషి)** 1) *a.* making a splash, బురదనీళ్లుగల. 2) full of irregular spots or streaks; done in splashes, పూర్తిగా ఎగుడుదిగుడైన, మచ్చలు, చారికలతో నిండిన. 3) attracting attention; causing excitement or comment, దృష్టిని ఆకర్షించు, ఆత్రుత కలిగించు లేక విమర్శించు. 4) showy, ఆడంబరమైన.

**splatt'er dash, (శ్ప్లాటర్‌డాష్)** *n.* an uproar, commotion, అల్లరి, గందరగోళం.

**spleen, (స్ప్లీన్)** 1) *n.* the milt, గుల్మం. 2) anger, కోపం, క్రోధం.

**splen'did,** ★★ **(స్ప్లెన్‌డిడ్)** 1) *a.* brilliant, ప్రకాశించుచున్న. 2) gorgeous, దివ్యమైన, ఘనమైన.

**splen'dor, (స్ప్లెండ(ర్))** –our, *n.* brightness; lustre, ప్రకాశము, కాంతి, శోభ.

**splen'etic, (స్ప్లెనిటిక్)** 1) *a.* bad-tempered; irritable; peevish; irascible, కోపియైన. 2) of or having to do with the spleen, కోపానికి సంబంధించిన ప్లీహ సంబంధమైన.

**splen'ic, (స్ప్లెనిక్)** *a.* of, having to do with, or in the region of the spleen, ప్లీహ సం.

**splice, (స్ప్లైస్)** 1) *vt.* to join together (ropes or cables) by weaving together ends that have been pulled out into separate strands, ఒక త్రాటితో మరియొక త్రాటిని పెనచు. 2) to join together (two pieces of timber) by overlapping, ఒకదానిపై ఒకటి బిగించి రెండు దుంగలను కలుపు. 3) to join together (film, tape, wire, or the like) by gluing or cementing the ends, ఫిల్ము, బద్దీ, తీగవంటి వానిని కలుపు. 4) (Molecular Biology.) to join (a gene or DNA fragment of one organism) to that of another, ఒకదాని జన్యు డి.ఎన్.ఏ. కణాలను ఇంకొక దానితో కలుపు. 5) to marry, వివాహం చేసుకొను. 6) –*n.* the act or process of joining ropes, timbers, film, or the like, by splicing, పెన, మెలి, అతుకు. 7) the joint so formed, అట్లు ఏర్పడిన కలయికలు. 8) a marriage; wedding, వివాహం.

**splint, splinter, (స్ప్లింట్, స్ప్లింటర్)** 1) *n.* a flat piece of wood, sliver, వెండి బద్ద, కొయ్యబద్ద, చీలిక. 2) –*vt.* split, బ్రద్దలుచేయు, చీల్చు. 3) confine with s-s, బ్రద్దలు పెట్టి కట్టు.

**split,** ★★ **(స్ప్లిట్)** 1) *vt.* tear, asunder, బ్రద్దలుచేయు, చీల్చు. 2) to break or cut from end to end, or in layers; cleave, పొరలు పొరలుగా ఒక చివర నుంచి ఇంకొక చివర వరకు చీల్చివేయు. 3) to rip violently; tear; to separate into parts; divide, తీవ్రంగా విడదీయు, విరగగొట్టు. 4) to divide into different groups, parties, or factions, వేరువేరు దళాలు, సమూహాలు, భాగాలుగా విడదీయు. 5) to divide (a molecule) into two or more individual atoms or atomic groups, అణువును రెండు లేక

ఎక్కువ వేఱువేఱు పరమాణువులుగా విడదీయు. 6) to remove by such a process, ఇట్టి విధానంతో తొలగించు. 7) to divide (an atomic nucleus) into two portions of approximately equal mass by forcing the absorption of a neutron, అణువిచ్ఛేదనం జరుపు. 8) to issue a certain number of new shares of (stock) for each share currently held, కొన్ని కొత్త షేర్లను విడుదల చేయు. 9) *–vi.* be rent; to come apart or break open by or as if by being split, బ్రద్దలవు, ప్రక్కలవు. 10) to be capable of being split, విడదీయుటకు వీలైన. 11) to separate into parts; divide, భాగములుచేయు, విభజించు. 12) to divide into different groups, parties, or factions, వేరువేరు వర్గాలు, దళాలుగావిడదీయు. 13) to leave a place; go away, ఒక స్థలాన్ని వదలి వెళ్ళిపోవు. 14) to run away; desert, పారిపోవు, వదలి వెళ్ళిపోవు. 15) to become separated or divorced; break up, విడిపోవు, విడాకులిచ్చు. 16) to turn informer; peach, ఇన్‌ఫార్మర్‌గా మారు, సమాచారాన్ని అందించేవానిగా మారు. 17) *–n.* crack; an act or instance of splitting; break; crack; fissure, పగులు, బీట. 18) a division in a group, party, or faction, ఒక వర్గం, పక్షం, భాగంలో ఉప భాగం. 19) the act or process of issuing a certain number of new shares of stock for each currently held, ప్రస్తుతం ఉన్న షేర్లకు కొన్ని క్రొత్త షేర్లు ఇచ్చు. 20) a sweet dish made of ice cream, sliced fruit, syrup, and nuts, ఒక రకమైన తియ్యని ఖాద్య పదార్థం. 21) often, splits. an acrobatic trick of sinking to the floor with the legs spread far apart in opposite directions, విన్యాసాలుచేసే వారి ఒక విన్యాసం. 22) one of the thin sheets of leather into which a skin is sometimes sliced before or during tanning, శుభ్రపరచబోయే ముందు చర్మాన్ని పొరలుగా విడదీయు.

**splotch, (స్ప్లాచ్)** *n.* a large spot, a stain, a large, irregular spot, పెద్ద మచ్చ.

**splurge, (స్ప్లా(ర్)జ్)** *n.* any boisterous display, అట్టహాసంచేసి ప్రదర్శించుట.

**splutter, (స్ప్లట(ర్))** 1) *vt.* to eject drops of saliva while speaking, నోటి తుప్పరలు విడుచు. 2) to scatter ink upon a paper, సిరా మొ. చిందునట్లు చేయు.

**spo'gel, (స్పొజల్)** *n.* ఇసప్‌గోర్ అను విత్తులు.

**spoil, ★★ (స్పాయిల్)** 1) *vt.* render useless, చెరచు. 2) plunder, చెడగొట్టు. కొల్లపెట్టు. 3) take by force, బలత్కారముగా తీసికొను. 4) to damage or injure (something) so as to make it unfit or useless; destroy, నష్టంచేయు, గాయపరచు. 5) to strip (as a person, country, or house) of goods, possessions, or valuables by force; plunder; despoil; sack, లేనివానినిగా జేయు, దోచుకొను. 6) to seize (goods) by force; carry off as plunder; rob; steal, బలవంతంగా లాగుకొను, దోపిడీచేయు. 7) *–vi.* decay, to be damaged or injured; become bad or unfit for use; deteriorate; decay, చెడిపోవు, క్రుళ్ళిపోవు. 8) to plunder; ravage; rob, దోపిడీ చేయు. 9) *–n.* robbery, దోపిడి. 10) things taken by force, దోచుకొనబడినది. 11) things won; booty; loot, గెలిచిన, దోచుకున్న, కొల్లగొట్టిన వస్తువులు. 12) objects of art, books, or the like, which have been acquired by special effort, ప్రత్యేక చర్యల లేక కృషి ద్వారా, కళాత్మక వస్తువులు, పుస్తకాల వంటివాటిని వశం చేసుకొనుట. 13) an object of plundering; prey, దోచుకొనిన వస్తువు. 14) the act or practice of plundering; spoilation, దోచుకొనుట, దోపిడీ. 15) earth or refuse matter from excavating, mining, or dredging, మట్టి, త్రవ్వుటచే వచ్చు విసర్జితం. గనులతో వ్యర్థ పదార్థము.

**spoilt, (స్పాయిల్ట్)** *p. p.* of *spoil.*

**spoke, (స్పోక్)** *p. t.* of *speak. n.* 1) one of the set of bars from the center of a wheel to the rim, బండిచక్రం యొక్క ఆకు అనగా నడిమినుండి నలుప్రక్కలకు పోయెడు కొయ్యలలో ఒకటి. 2) any one of various sets of radially projecting pieces similar to either of these in appearance or function, చువ్వలవలె ఒక బిందువు నుంచి వచ్చు ఆధారములు. 3) a thing that prevents or hinders; hindrance; obstruction, అడ్డుపడునది, అడ్డు, నిరోధకం.

**spo'ken, ★ (స్పోకెన్)** *p. p.*of *speak.*

**spokes'man, ★★★ (స్పోక్స్‌మన్)** *n.* a person who speaks for another or others, వేరొకనికి బదులుగ మాట్లాడువాడు.

**spole, (స్పోల్)** *n.* the small wheel near the distaff in the spinning wheel, రాట్నంలో కదురువద్దనుండు చిన్న చక్రం.

**spo'liate, (స్పోలియేట్)** *vt.* & *vi.* to spoil, plunder, or despoil, దోచుకొను, కొల్లగొట్టు.

**spo'li-a'tion, (స్పోలియేషన్)** 1) *n.* the act of plundering or pillaging; robbery; despoliation, దోపిడి, కొల్ల. 2) the authorized plundering of neutrals at sea in time of war, యుద్ధ సమయంలో తటస్థులను కూడా దోచుకొనే అధికారిక దోపిడీ. 3) the act of destroying a document, or of tampering with it so as to destroy its value as evidence, ఒక పత్రమును పాడుచేయుట లేక మార్చి వేయుటచేత దాని విలువ పోగొట్టుట. 4) the destruction of a ship's papers, as to conceal an illegal act, చట్ట వ్యతిరేక చర్యను బయటకు రాకుండా చేయటానికి ఓడకు సంబంధించిన కాగితాలు విధ్వంసం చేయుట.

**sponge, (స్పాన్జ్)** 1) *n.* any one of a group of water animals having a tough, elastic skeleton or framework of interlaced fibers; poriferan, ఒక దినుసు సముద్రపు పాచి. 2) a similar article made artificially of rubber or plastic, కృత్రిమ రబ్బరు లేక ప్లాస్టిక్‌తో చేసిన స్పాంజ్. 3) the act of sponging, స్పాంజ్‌ని తయారుచేయు. 4) the act of bathing with a sponge, especially in a small amount of water, స్పాంజ్‌తో స్నానం చేయటం. 5) a person who drinks heavily, బాగా త్రాగేవాడు. 6) a person who continually lives at the expense of others, నిరంతరం ఇతరుల మీద ఆధారపడి బ్రతికే వ్యక్తి. 7) parasite, పరాన్నభుక్కు. 8) something like a sponge, స్పాంజ్‌వంటి. 9) *–vt.* to wipe or rub with a wet sponge; make clean or damp in this way; తుడిచి శుభ్రంచేయు, to remove or wipe (away or off) with a sponge; తొలగించు, తుడిచివేయు, to absorb or take (up) with a sponge స్పాంజ్‌తో పీల్చుకొనునట్లు చేయు, to get from another or at another's expense in a mean or parasitic way; cadge; ఇతరుల నుంచి పొందు లేక పరాన్న జీవి వలె ఇతరులపై ఆధారపడి బ్రతుకు, to preshrink (cloth) before making it into clothing. *–vi.* (వస్త్రము) క్రుంగిపోవు, to absorb or take up, as a sponge does; పీల్చు, to live or profit at the expense of another in a mean way; ఇచ్చకము లాడి సంపాదించు, to gather sponges, స్పాంజ్‌ని సంపాదించు.

**spon'ger, (స్పాన్జ(ర్))** 1) *n.* a person who sponges, ఇచ్చకములమారి. 2) a machine for sponging cloth, గుడ్డను క్రుంగజేసే యంత్రం. 3) a person who sponges cloth, గుడ్డను క్రుంగునట్లు చేయు వ్యక్తి 4) a person or vessel engaged in gathering sponges, స్పాంజ్‌లను ప్రోగుచేసే పడవ లేకవ్యక్తి. 5) a person who gets on at the expense of others, ఇతరుల మీద ఆధారపడి బ్రతికే వ్యక్తి.

**spon'gy, (స్పాన్జీ)** 1) *a.* soft and full of cavities, మెత్తనైన కన్నములతో నిండియున్న. 2) imbibing liquids, ద్రవములను పీల్చు గుణంగల.

**spon'sor, ★★ (స్పాన్స(ర్))** 1) *n.* a person who makes a formal promise or pledge on behalf of another; surety, వేరొకడు తప్పిదము చేయకుండ పూచీ పడువాడు. 2) a person who stands with the parents at an infant's baptism, agreeing to assist in the child's religious upbringing if necessary, క్రైస్తవులలో శిశువునకు జ్ఞాన స్నానమునునది చేయించునప్పుడు శిశువు తరపున నిలబడు వ్యక్తి. 3) godfather or godmother, దైవపిత లేక దైవమాత. 4) a person or group of persons responsible for a person or thing, ఒక వ్యక్తికి పూచీపడు వేరొక వ్యక్తి. 5) a company, store, or other business firm that pays the costs of a radio or television program during which its products or services are advertised, తమ వ్యాపార ప్రకటనలను ప్రదర్శించుచు, ఒక కార్యక్రమమును నిర్వహించి అందుకు అగు ఖర్చు భరించు సంస్థ లేక వ్యక్తి. 6) a person or group that arranges or promotes an organization, meeting, or the like, ఒక సంస్థను, సమావేశమును ప్రాయోజిత కార్యక్రమంగా నిర్వహించు వ్యక్తి లేక సంఘం. 7) a person who pledges or gives a certain amount of financial assistance to an organization, ఒక సంస్థకు ఆర్థిక సహాయం చేయు వేరొక వ్యక్తి.

**spon'ta-ne'ity, (స్పాంటనీటీ)** 1) *n.* the quality, condition, or fact of being spontaneous', తనకుతానే అగుట. 2) internal impulse, స్వయంగా జరుగుట, అయత్నకృతమైనది. 3) a spontaneous action or movement on the part of a living organism, especially activity of physical organs in the absence of any external stimulus, బాహ్యశక్తి ప్రేరణచేగాక అసంకల్పితంగా ప్రతీకారం జరుగుట.

**spon-ta'neous, (స్పాంటేనియస్)** 1) *a.* caused by natural impulse or desire; of one's own choice; not forced or compelled; not planned beforehand, స్వయంగా అనగా తనకుతానే అయ్యెడు. 2) taking place without external cause or help; caused entirely by inner forces; of itself, అయత్నకృతమైన. 3) voluntary, తనంతటతానే జరిగెడు, స్వేచ్ఛా పూర్వకమైన. 4) growing or produced naturally without cultivation or labor; not planted or cultivated, సహజంగా, తనంత తానే పుట్టి పెరుగు శ్రమలేకుండా ఎదిగెడి.

**spon-ta'neously, (స్పాంటేనియస్‌లి)** 1) *adv.* caused by natural impulse or desire; of one's own choice, తనకుతానే, స్వేచ్ఛగా, స్వయంగా, స్వతహాగా జరిగిన. 2) not forced or compelled, బలవంతం లేకుండా. 3) not planned beforehand, ముందుగా ఎటువంటి యోజన లేకుండా.

**spool, (స్పూల్)** 1) *n.* a small cylinder of wood or metal on which thread, wire, cord, tape, or yarn is wound; bobbin; quill; reel, నూలుచుట్టెడు పుడక. 2) something like a spool in shape or use, ఉపయోగంలో, ఆకారంలో నూలు చుట్టెడు రీలువంటి పరికరం. 3) *–vt.* to wind on a spool, కండెకు చుట్టు. 4) *–vi.* to wind spools, కండెలను చుట్టు.

**spoon, ★ (స్పూన్)** 1) *n.* a utensil consisting of a small, shallow bowl at the end of a handle. Spoons are used to take up or stir food or drink, గరిటె, గంటె, చెంచా. 2) something shaped like a spoon or the bowl of a spoon, గరిటెవంటి ఆకారంగల, గరిటెవలె గుంటగల.

**spoon'ful,** (స్పూన్‌ఫుల్) *n.* as much as a spoon contains, గరిటెడు.

**spoon'erism,** (స్పూనరిజమ్) *n.* a ludicrous involuntary transposition of initial sounds or letters of spoken words. Eg. Shoving leopard for loving shepherd, పదముల మొదటి వర్ణములు తారుమారు చేసి ఉచ్చరించుట, ధ్వని వ్యత్యయం.

**spo-rad'ic,** (స్పొర్యాడిక్) 1) *a.* isolated, ఒక్కటిగా సంభవించెడు. 2) appearing now and then or at intervals in time; occasional, అప్పుడప్పుడు కనిపించే, అప్పుడప్పుడు జరిగే. 3) being or occurring apart from others; isolated, ఇతరులతో కాక వేరుగా జరిగే. 4) occurring in scattered instances; not epidemic, వేరు వేరు సందర్భాలలో జరిగే. 5) occurring singly or widely apart in locality; scattered; dispersed, ఒక్కటే జరుగు, చెల్లాచెదరైన.

**spore,** (స్పో(ర్)) 1) *n.* a single cell which becomes free and is capable of developing into a new plant or animal, కొన్ని చెట్లు లేక జంతువుల యొక్క అతి సూక్ష్మమైన గ్రుడ్డు. 2) a germ; seed, క్రిమి, విత్తనం.

**sport,** ★★★ (స్పోర్ట్) 1) *n.* a game, contest, or other pastime requiring some skill and usually a certain amount of physical exercise, ఆట, వినోదం. 2) hunting and the like, వేటాడుట మొ॥వి. 3) mockery, పరిహాసం, ఎగతాళి, నవ్వులాట. 4) toy, ఆటవస్తువు. 5) any pastime or amusement; diversion, ఏదైనా వినోదం. 6) playful joking; fun, హాస్య ప్రసంగం, సరదా. 7) ridicule, ఎగతాళి. 8) an object of joking or ridicule, హాస్యానికి పాత్రమైనది. 9) laughingstock, పరిహాస పాత్రమైనట్టిది. 10) something driven or whirled about, especially by the wind or waves, as in sport; plaything, గాలికి కొట్టుకొనిపోయినది. 11) a person who follows or participates in sports or a particular sport, క్రీడలలో లేక ఒక ప్రత్యేక క్రీడలో పాల్గొను వ్యక్తి. 12) sportsman, క్రీడాకారుడు. 13) a young man; fellow, యువకుడు, వ్యక్తి. 14) a good fellow, మంచి మనిషి. 15) one who behaves in a sportsmanlike manner, క్రీడాకారునివలె ప్రవర్తించు వ్యక్తి. 16) a betting man; gambler, జూదగాడు, పందెం కాయువాడు. 17) an animal, plant, or part of a plant that varies suddenly or in a marked manner from the normal type or stock, జంతువు యొక్క లేక మొక్కలోని భాగం, సాధారణ విధానం కంటే గుర్తింపదగిన మార్పుతో కనపడటం. 18) –*vi.* to amuse or entertain oneself; frolic; gambol; play, ఆటలాడు. 19) to s. in hunting, వేటాడుట మొ.వి. చేయు. 20) trifle, నిర్లక్ష్యం చేయు. 21) to participate in or follow a sport or sports, especially an open-air sport, ఒక క్రీడలో పాల్గొను లేక బహిరంగ క్రీడను అనుసరించు. 22) to deal (with) in a light or trifling way; jest; dally, వ్యవహరించు. 23) (Biology) to vary markedly from the normal type, సాధారణ పద్ధతికంటె వేరుగా ఉండు. 24) (Botany) to show bud variation, మొగ్గలో మార్పుచూపు.

**sport'ful,** (స్పోర్ట్‌ఫుల్) *a.* playful; sportive, మొగ్గలో మార్పుచూపు.

**sport'ive,** (స్పోర్టివ్) 1) *a.* gay, playful; frolicsome; merry, ఉల్లాసంగల. 2) not earnest or serious, చిత్తశుద్ధిలేని. 3) jesting, పరిహాసంకోసం. 4) smart or flashy in dress; sporty, దుస్తులలో చురుకుగా కనుపించు. 5) sporting, క్రీడా పూర్వక. 6) amorous; wanton, కాముక ప్రవృత్తిగల.

**sports'man,** (స్పోర్ట్స్‌మన్) 1) *n.* a person who takes part in sports, especially hunting, fishing, riding, or racing, వేటకాడు. 2) a person who likes sports, వేటను, క్రీడలను ఇష్టపడెడు వ్యక్తి. 3) a person who plays fair, నీతిగా ఆడెడి. 3) a person who is willing to take a chance, అవకాశాలను పరీక్షించటానికి ఇష్టపడే వ్యక్తి.

**spot,** ★★★ (స్పాట్) 1) *n.* a small mark or stain that discolors or disfigures; stain; speck, మచ్చ, మరక, చుక్క. 2) place, చోటు, స్థలం. 3) a definite place, ఒకానొక చోటు. 4) disgrace, అపకీర్తి. 5) a blemish or flaw in character or reputation; moral defect; fault, శీలము లేక ప్రతిష్ఠకు మచ్చగల. 6) a small part unlike the rest in color, material, or finish; dot, మిగిలినవానివలెకాక రంగు, పదార్థము, నాణ్యతలో మార్పుగల. 7) a small extent of space; place; site; locality, కొద్దిపాటి స్థలం. 8) a small amount or quantity; little bit, కొద్దిపాటి పరిమాణం. 9) a spotlight, ఒక ప్రదేశంలో కేంద్రీకరించబడే దీపం. 10) a figure or dot on a playing card, domino, or die to show its kind or value, పేకలమీద ఉండే బొమ్మ లేక సంఖ్య. 11) a variety of domestic pigeon, having white plumage with a spot of another color above the beak, ఒక రకమైన పావురం. 12) ( Botany) leaf spot, ఆకుపై ఏర్పడే మచ్చ. 13) a piece of paper money; bill, కాగితపు ధనం. 14) –*vt.* to make spots on; stain,dot, చుక్కలు పెట్టు. 15) stain, sully, అపకీర్తి కలుగజేయు. 16) to mark, cover, or decorate with spots, మచ్చలతో నింపి అలంకరించు. 17) to pick out; find out; recognize or detect, ఎన్నుకొను, కనుగొను, గుర్తించు, పరిశోధించు. 18) to place in a certain spot or area; scatter in various spots, ఒక ప్రదేశమునందు ఉంచు అనేక చోట్లకు వెదజల్లు. 19) to locate (as an enemy position or weapon) exactly on the ground or a map, మ్యాపులోనో లేక అసలు స్థలంలోనో సరియైన చోట గుర్తించు.

**spot'less, (స్పాట్‌లెస్)** 1) *a.* without a spot; absolutely clean; immaculate, మచ్చలేని, నిష్కళంకమైన, అనింద్యమైన. 2) without a stain or blot; unblemished, మచ్చ, మరకలేకుండా.

**spot'ted, spot'ty, (స్పాటిడ్, స్పాటీ)** *a.* marked with spots, మచ్చలుగల, పొడలు గల.

**spous'al, (స్పౌజల్)** *a.* వివాహ సం. 1) –*n.* marriage, వివాహం. 2) the ceremony of marriage; nuptials, వివాహ ఉత్సవం, శోభనం.

**spouse, (స్పౌజ్)** 1) *n.* wife, భార్య. 2) husband, భర్త. 3) a husband or wife, భార్య లేక భర్త. 4) married person, వివాహమైన వ్యక్తి.

**spout, (స్పౌట్)** 1) *n.* tube, నీళ్లుపోవు గొట్టం. ఎగిరెడు లేక బయటపడెడు నీళ్లు మొ.వి. 2) –*vt.* pour out forcibly and copiously, నీళ్లు మొ.వి. చిమ్ము, బలంతో అధికంగా పోయు. 3) –*vi.* gush out, (నీళ్లు మొ.వి) వేగంతో పడు లేక సన్నని కన్నం నుండి చిమ్ము.

**sprag, (శ్రాగ్)** *n.* a piece of wood used to lock a wheel, చక్రం కదలకుండా చేసెడు కర్రచీల.

**sprain, (స్ప్రెయిన్)** 1) *n.* an injury caused by such a sudden twist or wrench, ఇలుకు, బెణకు. 2) –*vt.* to injure (the ligaments or muscles of a joint) by a sudden twist or wrench, ఇలుకు కలుగజేయు, బెణికించు.

**sprang', (స్ప్రాఙ్గ)** *p. t.* of *spring.*

**sprat, (స్ప్రాట్)** 1) *n.* a small herring of the Atlantic and Mediterranean coasts of Europe, ఒక జాతి చిన్న చేప, చందమామపక్కెలు, నెత్తాళ్లు, మట్టలు, మసిచేపలు, మెత్తడి చేపలు మొదలగు చేపల జాతి. 2) sprat'-weath'er, –*n.* నవంబరు, డిసెంబరు నెలలలో (మబ్బు క్రమ్మిన) దుర్దినములు.

**sprawl, (స్ప్రోల్)** 1) *vi.* to toss or spread the limbs about, like an infant or an animal lying on its back, కాళ్లుచేతులు పాఅజాపుకొని పడియుండు. 2) to lie or sit with the limbs spread out, especially ungracefully, పారజాపుకొని పడుకొను, కూర్చొను. 3) to spread out in an irregular or awkward manner; straggle, అసహ్య పద్ధతిలో చాచుకొను. 4) to crawl in a struggling or ungraceful manner; move awkwardly; scramble, అసహ్యంగా ప్రాకుతూ, అసహ్యంగా కదలు.

**spray, (స్ప్రే)** 1) *n.* twig, sprig, చిన్నకొమ్మ, రెమ్మ. 2) small drops, as of medicine, insecticide, disinfectant, cosmetic, paint, or starch, blown on something by compressed air or gas; liquid going through the air in small drops, మందులు, క్రిమి సంహారకములు, అలంకరణ సామాగ్రి, రంగు పదార్థం పీడనం కలిగించే పంపుద్వారా తుంపరలుగా చల్లు. 3) an instrument that sends a liquid out as spray, ద్రవాన్ని సన్న తుంపరలుగా పంపు. 4) – *vt.* to throw in the form of spray; scatter in small drops, తుంపరలుగా ద్రవాన్ని పంపు. 5) to sprinkle with spray; wet with small drops or particles, చిన్న తుంపురులుగా పంపు. 6) to direct numerous small missiles upon, అనేక చిన్న క్షిపణులను పంపు. 7) to distribute or scatter here and there; sprinkle, అక్కడక్కడ వ్యాపించేటట్లు వెదజల్లు. 8) – *vi.* to throw up or scatter spray, తుంపరలను చల్లు. 9) to issue or rise as spray, తుంపరలవలె వ్యాపింపచేయు.

**spread, ★★★ (స్ప్రెడ్)** 1) *vt.* extend, stretch, పరచు, చాపు, విప్పు. 2) scatter, చల్లు, నెరపు. 3) diffuse, వ్యాపింపజేయు, విస్తరింపజేయు. 4) –*vi.* expand, వ్యాపించు, విస్తరించు, క్రమ్ముకొను. 5) be extended, సాగు. 6) be made known, ప్రసిద్ధమగు. 7) be diffused, అనేకులకు వ్యాపించు (తగులు) లేక అంటు. 7) –*n.* expansion, వ్యాపించుట. 8) propagation, ప్రవర్ధనము. 9) extent, విరివి, విస్తీర్ణం.

**spree, (స్ప్రీ)** 1) *n.* a lively frolic; gay time, త్రాగుబోతుల కోలాహలం. 2) a long spell of drinking intoxicating liquor; drunken carousal, మత్తుపానీయాలను చాలాసేపు త్రాగటం.

**sprig, (స్ప్రిగ్)** *n.* twig, shoot, చిన్నకొమ్మ, రెమ్మ.

**spright, (స్ప్రైట్)** *n.* spirit, దయ్యం, పిశాచం.

**spright'ly, (స్ప్రైట్‌లి)** *a.* lively, brisk, ఉల్లాసంగల, ఉత్సాహంగల.

**spring, ★★ (స్ప్రింగ్)** 1) *n.* a leap or jump; bound, గంతు, దుముకు. 2) an elastic contrivance, విల్లు, బిస. 3) an elastic device that returns to its original shape after being pulled or held out of shape, విల్లువలె వంచి విడిచిన తిరిగి యెగయుట లేక యెగయు శక్తి, విల్లువలె వెనుకకు ఎగయుట. 4) a natural fountain, ఏఱు మొ. వాని ఉత్పత్తి స్థానం. 5) origin, cause, ఊట, బుగ్గ, చెలమ. 6) the distance covered or that can be covered by a spring, ఒక స్ప్రింగుచేత ఆక్రమింపబడే దూరం. 7) elastic quality or capacity; elasticity, స్థితిస్థాపకత. 8) a flying back or recoil from a forced position, వెనుకకు పోవుట లేక వెనుకకు లాగుట. 9) the season of the year after winter, వసంతఋతువు. 10) (Astronomy) the three months between the vernal equinox and the summer solstice, గ్రీష్మ విషువత్తుకు, వసంత విషువత్తుకు మధ్యగల మూడు నెలల కాలం. 11) the first and freshest or most vigorous stage of anything, especially of life; period of youth, దేనికైనా క్రొత్త ఉత్సాహవంతమైన దశ. 12) a stream of water flowing naturally from the earth, నీటి ఊట, నీటి ప్రవాహం. 13) a source of anything; origin; cause; wellspring, దేనికైనా మూలం, జన్మస్థానం.

14) a crack, split, warp, bend, strain, or break, especially a vertical split or transverse crack as in a mast or spar of a ship or other vessel, పగులు, బీటిక, ముఖ్యంగా ఓడ యొక్క నిలువుగా వచ్చిన చీలిక. 15) a quick or lively tune, త్వరగా, ఉత్సాహవంతంగా ఉండే రాగం. 16) *–vi.* to rise or move suddenly and lightly; leap or jump, గెంతు, దుముకు. 17) dart, shoot, వేగంగా బయటపడు, దడాలున ఉరికిపడు. 18) fly back, విల్లువలో వెనుకకు ఎగురు. 19) emerge, లేచు, మొలచు, అంకురించు. 20) result, పుట్టు, ఉద్భవించు, కలుగు. 21) to fly back or away as if by elastic force, స్థితిస్థాపక శక్తితో వెనుకకు, ముందుకు కదులు. 22) to be flexible, resilient, or elastic; be able to spring, సారళ్యత, స్థితిస్థాపకత. 23) to come from some source; arise; grow, ఒక మూలం నుంచి వచ్చు, లేచు, పెరుగు. 24) to derive by birth or parentage; be descended; be the issue of, జన్మచేత, వారసత్వంగాను పొందు. 25) to begin to move, act, or grow suddenly; burst forth, ఒక్కసారి ముందుకు దూకు, చలించు, పనిచేయు లేక పెరుగు. 26) to crack, split, warp, bend, strain, or break, పగులు, చీలు, బీటిక ఇచ్చు, వంగు, విరుగు, పైకిలేచు. 27) to extend upward; rise; tower, పైకిలేచు.

**springe,** **(స్ప్రింజ్)** 1) *n.* noose, ఉరి, ఉచ్చు. 2) a snare for catching small game, especially a noose attached to a twig bent over and released by a trigger, ప్రత్యేకంగా జంతువులను పట్టుకోటానికి చేసిన ఉచ్చు.

**spring'y,** **(స్ప్రింగీ)** *a.* elastic, విల్లువంటి గుణములు గల.

**sprin'kle,** ★ **(స్ప్రింకల్)** 1) *vt.& vi.* strew, చల్లు, చిలుకరించు. 2) scatter on, పైనజల్లు. 3) *–n.* the act of sprinkling, చిలుకరింపు 4) sprinkling; small number or quantity, కొంచెంగా చిలుకరింపడినది. 5) a light rain, చినుకులు.

**sprinkling,** **(స్ప్రింక్‌లింగ్)** 1) *n.* scattering, చల్లుట, చిలుకరించుట. 2) showers, చినుకులు. 3) a small quantity, కొంచెం.

**sprint,** ★ **(స్ప్రింట్)** 1) *n.* a short-distance race at full speed, స్వల్పదూరం పూర్తివేగంతో పరుగెత్తవలెనన్న పందెం. 2) *–vt.* to run at full speed, నిండు వేగంతో పరుగెత్తు.

**sprit,** **(స్ప్రిట్)** 1) *n.* a pole that crosses a fore and after diagonally, చిన్న దూలం. 2) the immaterial part of man; soul, మానవుని భౌతికేతర పదార్థము, ఆత్మ. 3) man's moral, religious, or emotional nature, మనిషియొక్క నైతిక, ధార్మిక, భావాత్మక స్వభావం. 4) a supernatural being, లోకాతీత వ్యక్తి, భగవంతుడు. 5) a person; personality, వ్యక్తి, వ్యక్తిత్వం. 6) an influence that stirs up and rouses, ఉత్సాహవంతునిచేసి ఉత్తేజితునిజేయు శక్తి. 7) courage, ధైర్యం. 8) vigor, శక్తి. 9) liveliness, ఉత్సాహం. 10) enthusiasm and loyalty, ఆసక్తి, విశ్వాసపాత్రత. 11) what is really meant as opposed to what is said or written, చెప్పిన, వ్రాసిన దానికి భిన్నంగా యధార్థంగా ఉద్దేశించినట్టిది. 12) the prevailing character, quality, or tendency, ఉండే వ్యక్తిత్వం, గుణం, దృక్పథం.

**sprite,** **(స్ప్రైట్)** *n.* an elf; fairy; goblin, in folk lore, a small supernatural being like an elf or a fairy especially one associated with water, దయ్యం.

**sprout,** **(స్ప్రౌట్)** 1) *n.* a shoot from a branch, root, or stump of a tree, shrub, or other plant, మొలక, అంకురం. 2) the young shoot, such as from a germinating seed or from a rhizome or tuber, మొలకెత్తే విత్తనం నుంచి వచ్చే ప్రథమ శాఖ. 3) something like a sprout in appearance, formation, or growth, చూడటానికి నిర్మాణంలో పెరుగుదలలో మొలకెత్తే మొక్కవంటి. 4) *–vi.* shoot; to begin to grow; shoot forth; bud; germinate, మొలచు, అంకురించు. 5) to bring forth or produce shoots or shootlike growths, మొలకలు రప్పించు లేక మొలక వంటి పెరుగుదల రప్పించు. 6) to shoot forth or develop rapidly or naturally, పొడుచుకొని పైకివచ్చు లేక సహజంగా, వేగంగా పెరుగు.

**spruce,** **(స్ప్రూస్)** 1) *a.* neat, trim, నీటైన, అలంకరించుకొనిన, సొగసైన. 2) any one of a group of evergreen trees with cones and with needle-shaped leaves arranged spirally around the branches, శంఖు ఆకారంలో సూది వంటి ఆకులు ఉండి సర్పిలమువలె కొమ్మల చుట్టూ ఉండే సతతహరిత చెట్లు. 3) any one of various other coniferous trees, సూదులవంటి ఆకులు గల చెట్లు ఏవైనా. 4) the wood of any of these trees, ఈ చెట్ల అడవి.

**sprung,** **(స్ప్రన్గ్)** *p. t.* & *p. p.*of *spring.*

**spud,** **(స్పడ్)** 1) *n.* a spadelike tool with a narrow blade for digging up weeds or cutting their roots, కలుపుతీయు గసిక, తొల్లిక. 2) a tool something like a wide chisel, used for removing bark, చెట్ల బెరడు తీయటానికి వాడే వెడల్పుగా ఉండే ఉలి వంటి పరికరం. 3) a potato, బంగాళాదుంప. 4) a leg or support for a dredging or oil-drilling platform, నూనె కోసం త్రవ్వే లేక త్రవ్వకం జరిపే యంత్రానికి ఆధారంగా ఉండే కాలు లేక ఆధారం. 5) a spadelike surgical instrument for removing foreign bodies especially from the eye and ear, కన్ను లేదా చెవిలో పడిన వస్తువులను తీయటానికి వాడే పారవంటి శస్త్ర పరికరం.

**spume,** (స్ప్యూమ్) 1) *n.* frothy matter, such as that on the crest of a wave; foam; froth, నురుగు. 2) –*vi.* to foam or froth, నురుగు కట్టు.

**spumy,** (స్ప్యూమి) *a.* foamy, covered with foam; foamy; frothy, నురుగుతో కప్పబడిన.

**spun,** (స్పన్) *p. t.*& *p. p.* of spin.

**spunk,** (స్పన్క్) 1) *n.* touchwood; punk, తటాలున నిప్పంటుకొనెడు కఱ్ఱదినుసు. 2) courage; pluck; spirit; mettle, ధైర్యం. 3) a spark, మిణుగురు.

**spur,** ★ (స్ప(ర్)) 1) *n.* a goading instrument for making the horses run, గుఱ్ఱం సవారి చేయునపుడు గుఱ్ఱం ప్రక్కను తన్నెడు ముల్లు. 2) the spine, a cock's deck, కోడి కాలియొక్క ఆరెబొట్టె. 3) incentive, ఉత్సాహహేతువు, ప్రోత్సాహం. 4) –*vt.* goad, urge, ముల్లుతో పొడిచి వేగంగా తోలు. 5) stimulate, ప్రోత్సాహం చేయు.

**spurge,** (స్పర్జ్) *n.* (Triangular-) బొంతజెముడు; (Indian-) ఆకుజెముడు

**spu'rious,** (స్ప్యూరియస్) *a.* fictitious, కృత్రిమమైన, కపటమైన.

**spurn,** (స్పర్న్) 1) *vt.* kick, తన్నివేయు. 2) reject, నిరాకరించు. 2) to refuse with scorn; reject contemptuously; scorn, తిరస్కారముతో త్రోసివేయు లేక వద్దను. 3) to strike with the foot or feet; kick away; trample, కాలితో తన్ను. 4) –*n.* disdainful rejection; contemptuous treatment, తన్నివేయుట, నిరాకరణ.

**spurt,** (స్ప(ర్)ట్) 1) *vt.* force out in a stream; to cause to gush out; squirt, గొట్టము మొ. వానినుండి నీళ్లు మొ.వి వేగంతో చిమ్ము లేక ధారగా ఎగురునట్లు చేయు. 2) –*vi.* to flow suddenly in a stream or jet; gush out; squirt, ధారగా ఎగురు, ఝల్లున చిమ్ము లేక ఎగురు. 3) to come forth as if by spurting; spring, చిమ్మినట్లుగా పైకి ఎగయు. 4) to put forth great effort for a short time, కొద్దికాలం పాటు చాలా శక్తిని ఉపయోగించు. 5) show great activity for a short time, చాలా పనితనమును చూపు. 6) –*n.* a sudden rushing forth; jet, వేగముతో బయటకువచ్చు ధార. 7) a great increase of effort or activity for a short time, కొద్దిసేపు చేసిన గొప్పశ్రమ. 8) a sudden outburst as of feeling, ఒక్కసారి తీవ్రభావావేశం కలుగు. 9) a sudden rise in prices, improvement in business, or the like, అకస్మాత్తుగా ధరలు పెరుగు, వ్యాపారంలో అభివృద్ధి అగు. 10) the period of this, ధరలు పెరిగి, వ్యాపారం అభివృద్ధి జరిగిన సమయం.

**sput'ter,** (స్పటర్) 1) *vi.* & *vt.* emit saliva in speaking, (వేగంగ) మాటలాడుటలో నోటినుండి తుంపరలు రాల్చు. 2) speak fast so as to emit saliva, తుంపరలు రాలునట్లు (తొందరగ) మాటలాడు. 3) jabber, అస్పష్టంగ మాటలాడు. 4) –*n.* matter ejected in or by sputtering, తుంపరలు. 5) confused talk; splutter, తిక్కిరి బిక్కిరి మాటలు. 6) the act of sputtering; sputtering noise, నంగి నంగిగా మాట్లాడుట.

**sput'um,** (స్ప్యూటమ్) *n.* *pl.* sputa, ఎంగిలి, ఉమ్మి.

**spy,** ★ (స్పై) 1) *n.* scout; a person who keeps secret watch upon the actions of others, వేగువాడు, చారుడు, శత్రువుల స్థితిని రహస్యంగ చూచి వచ్చుటకు పంపబడిన వాడు. 2) a person who tries to get secret information, especially about the enemy in time of war, usually by entering the enemy's territory in disguise, మారు వేషములో విరోధి సరిహద్దులలో ప్రవేశించు, ముఖ్యంగా యుద్ధ సమయములలో ఇతరుల విషయాలను రహస్యంగా కనుగొని వార్తలు చేరవేయు వ్యక్తి. 3) the act of spying; secret observation or watching, గూఢచర్యము నెరుపుట. 4)–*vi.* to keep secret watch, రహస్యముగా గమనించుట లేక చూచుట. 5) to act as a spy; be a spy, గూఢచర్యం నెరుపుట, గూఢ చారుడు అగుట. 6) to be on the lookout; keep watch, especially with a telescope, పరిశీలించుచునే ఉండుట, ముఖ్యంగా దూరదర్శినితో పరిశీలించుచూ ఉండుట. 7) to examine or inspect something carefully, జాగ్రత్తగా దేనినైనను పరీక్షించుట. 8) –*vt.* to catch sight of; descry; discover; see, దృష్టిని ఆకర్షించు, పరిశీలించు, చూచు. 9) to watch (someone) in a secret or stealthy manner; keep under constant observation, రహస్యంగా పరిశీలించు, నిరంతర పరిశీలన క్రింద ఉంచుట. 10) to look at or examine closely or carefully, as with a telescope, దూరదర్శినితో తీక్షణంగా, జాగ్రత్తగా పరిశీలించుట.

**spy'glass',** (స్పైగ్లాస్) *n.* a small telescope, especially one not requiring a tripod or other mount in order to be used, చిన్న దుర్భీను (దుర్భిణీ).

**squab,** (స్క్వాబ్) 1) *a.* (of persons) short and stout, లావైన, బలమైన. 2) newly hatched; still unfledged, క్రొత్తగా పొదగిన, ఇంకనూ పూర్తిగా ఎదగని. 3) –*n.* a short, stout person, లావైన పొట్టివాడు. 4) a very young pigeon, such as is preferred for eating, చాలా లేత పావురం. 5) any very young bird; fledgling, ఏదైనా చిన్నపక్షి. 6) a thick or soft cushion, మెత్తని, మందమైన మెత్త. 7) a sofa or couch, సోఫామెత్త.

**squab'ble,** (స్క్వాబల్) 1) *n.* a petty, noisy quarrel, జగడం, దొమ్ములాట, కొట్లాట. 2) –*vi.* scuffle, to take part in a petty, noisy quarrel; wrangle or argue disagreeably, జగడమాడు, కొట్లాడు, దొమ్ములాడు.

**squad,** ★★ (స్క్వాడ్) 1) *n.* a military unit usually made up of eleven men and a squad leader, and composing the basic unit for drill, inspection, or work, కొందరు సిపాయిల గుంపు. 2) any small group of persons working, training, or acting together, కలసిచేయు పనిలోను, శిక్షణలోను కలసి ఉండు చిన్న దళం. 3) – *vt.* to form into a squad or squads, చిన్న దళం లేక దళములుగా ఏర్పడు.

**squad'ron,** ★ (స్క్వాడ్రన్) 1) *n.* troops drawn in a square, చదరముగ నిలువబడిన సేన. 2) a cavalry troop of 200 cavaliers, సుమారు ఇన్నూరు గుర్రపు రౌతుల దళం. 3) vessels employed in a particular service, ఒకపనికి పంపబడు ఓడల సమూహం.

**squail,** (స్క్వాయిల్) *vt.* to polt with stones, రాయి మొ. వానితో కాయలు మొ.వి పడగొట్టు.

**squali'd,** (స్క్వాలిడ్) *a.* filthy, అశుభ్రమైన మిక్కిలి మురికిగా నున్న.

**squa-lid'ity,** (స్క్వాలిడిటి) *n.* very dirty; filthy, అశుభ్రత, మురికిగా నుండుట.

**squall,** (స్క్వాల్) 1) *n.* a loud scream, పెద్ద అరపు, కేక. 2) a sudden gust of wind fall.by showers, వానతో గూడిన గాలి. 3) –*vi.* cry out, కేకవేయు, బొబ్బరించు.

**squaller,** (స్క్వాల(ర్)) *n.* a sudden, violent gust of wind, often with rain, snow, or hail, వానతోకూడిన పెనుగాలి.

**squa'ma,** (స్క్వామ) *a.* irregularly woven, అతుకులుగల, నేత సరిగా లేని.

**squan'der,** (స్క్వానడ(ర్)) 1) *vt.* to make extravagant spending, అమిత వ్యయముచేయు. 2) to spend or use something or precious in a wasteful or extravagant way, దుర్వ్యయము చేయు. 3) waste, వ్యర్థంచేయు.

**square,** ★★★ (స్క్వే(ర్)) 1) *n.* equilateral rectangle of equal length & breadth, చదరం, చౌకం. 2) a row of houses built in squares, చదరంగ ఏర్పరుపబడిన యిండ్ల సమూహం. 3) an instrument made of plastic wood or metal usedfor drawing or measuring right angles, మూలమట్టం అను సమకోణములు కొలుచు సాధనం. 4) squadron, చదరంగ నిలుపబడిన సేన. 5) the product resulting from multiplying a number or term by itself, వర్గం, ఒక సంఖ్యను దానిచేతనే గుణింపగా వచ్చు సంఖ్య. 6) harmone, పొందిక, సమత్వం. 7) –*a.* having the shape of a square, with four more or less equal sides and angles, నాలుగు సమమైన కోణములను, ప్రక్కలునుగల సరిపోయిన. 8) exactly suitably, పొసగియున్న, అమరిన. 9) just, న్యాయమైన. 10) –*vt.* adjust, చదరంగా జేయు, ఒక సంఖ్యను దానితోనే గుణించు, దిద్ది సరిపుచ్చు, వ్యత్యాసం లేకుండజేయు. 11) –*vt.* suit, తగు, సరిపడు.

**squash,** (స్క్వాష్) 1) *n.* something soft, మెత్తనిది. 2) something squashed; crushed mass, నొక్కివేయ బడినది. 3) the act, fact, or sound of squashing or crushing, నొక్కుట లేక అదిమెడి పని, మాట లేక ధ్వని. 4) the impact of a soft, heavy body falling on a surface, మెత్తని, బరువైన వస్తువు నేలపై పడుటచే కలుగు ఫలం. 5) the sound produced by this, వస్తువు పడుటచే కలుగు శబ్దం. 6) –*vt.* to squeeze or press into a flat mass or pulp; crush, ముద్దగాజేయు. 7) to put an end to; stop by force; suppress; quash, నిలిపివేయు, బలవంతముగా ఆపు, అణచు, తొక్కివేయు. 8) to silence or disconcert (a person) with a crushing argument, reply, or sarcastic remark, తీక్షణమైన వాదముచే మాట్లాడకుండా చేయు, జవాబు చెప్పు లేక వ్యంగ్య వాఖ్యచేయు, 9) a kind of ball game played with rackets, రాకెట్లతో ఆడే ఒక బంతి ఆట.

**squat,** ★ (స్క్వాట్) 1) *vi.* sit close to the ground, నేలపైగూర్చుండు. 2) to sit on the heels; crouch, మడమలపై కూర్చొను. 3) to sit on the ground or floor, with the legs closely drawn up beneath or in front of the body, శరీరానికి ముందు కాళ్ళు దగ్గరకు చేర్చి నేలపై కూర్చొను, బాసినపట్లు వేసుకొని కూర్చొను. 4) to crouch close to the ground to avoid observation or capture, as a hare does, నేలపై కుందేలు వలె ప్రాకు. 5) to occupy temporarily or settle on land without title or right, భూమిపై ఎట్టి హక్కు, అధికారము లేకుండా తాత్కాలికముగా ఆక్రమించుకొను. 6) to occupy illegally an abandoned building, వదలివేసిన భవనమును చట్ట విరుద్ధముగా ఆక్రమించు. 7) to settle on public land to acquire ownership of it under government regulation, ప్రభుత్వ నియమాల ప్రకారం, ప్రభుత్వ స్థలాన్ని స్వంతం చేసుకొనుటకై ఆక్రమించు. 8) –*n.* the act of squatting or sitting close to the ground, కూర్చుండుట. 9) crouching, బాసినపట్లతో కూర్చొను. 10) a squatting posture, బాసినపట్లు వేసి కూర్చొన్న స్థితి. 11) the illegal occupation of land or of an uninhabited building, as by a squatter, ఖాళీగా ఉన్న భవనము లేక ప్రభుత్వ స్థలమును చట్టవిరుద్ధముగా ఆక్రమించుట. 12) a place, especially a building, occupied illegally, చట్ట విరుద్ధముగా స్థలము లేక భవనమును ఆక్రమించుకొన్న 13) a person who occupies a place illegally, often as a form of protest, నిరసనవలె ఒక స్థలమును ఆక్రమించు వ్యక్తి. 14) –*a.* seated in a squatting position, బాసినపట్లతో కూర్చున్న. 15) crouching, నేలపై ప్రాకెడి. 16) short and thick, like the figure of an animal squatting, జంతువు కాళ్ళపై ఒదిగి కూర్చొన్నట్లుగా పొట్టిగా, గట్టిగా కూర్చొను. 17) low and broad, క్రిందుగా, వెడల్పుగా. 18) flattened, చదును చేయబడిన.

**squeak,** (స్క్వీక్) 1) *vi.* to make a short, sharp, shrill sound, కీచని అరచు. 2) to get or pass with, దాటిపోనిచ్చుట. 3) difficulty, కష్టంగా. 4) to turn informer; squeal, రహస్యములు చేరవేయువానిగా మారుట. 5) to confess, తప్పును చెప్పివేయుట. 6) *–n.* creak; a short, sharp, shrill sound, కీచుమను అరపు లేక చప్పుడు. 7) a chance to get by or through, దాటిపోవు అవకాశం. 8) chance of escape, తప్పించుకొను అవకాశం.

**squeal,** (స్క్వీల్) 1) *vi.* to make a long, sharp, shrill cry, కీచుమని దీర్ఘంగా అరచు. 2) to inform on another, వేరేవాడిని గురించి తెలుపు. 3) to complain loudly; squawk, పెద్దగా నేరారోపణచేయు. 4) *–n.* a long, sharp cry; shrill scream or sound, కీచుమను దీర్ఘమైన అరపు. 5) an act of informing against another, ఇతరుడికి వ్యతిరేకంగా మాట్లాడుట, తెలుపుట. 6) an act of complaining loudly, పెద్దగా ఫిర్యాదు చేయుట.

**squeam'ish,** (స్క్వీమిష్) 1) *a.* qualmish, అసహ్యపడెదు, సులభంగా డోకు వచ్చెడు. 2) fastidious, overnice, సున్నితమైన ఇష్టములుగల. 3) too proper, modest, or decent; easily shocked; prudish, అతిగా వినయముచూపు. 4) excessively fastidious or punctilious; too particular; too scrupulous, ఎక్కువగా మెచ్చుకొనెడి. 5) slightly sick at one's stomach; nauseated; sickish, కడుపులో వికారంగా ఉన్న. 6) readily affected with nausea; easily turned sick or faint; queasy, కడుపులో వికారంతో బాధపడుచున్న.

**squeeze,** ★★ (స్క్వీజ్) 1) *vt.* press together, నొక్కు, అణచు, అదుము. 2) grasp closely, గట్టిగా పట్టుకొను, పిసుకు. 3) press, పిండు. 4) *–vi.* గుంపు లేక మూకలో త్రోసికొనిపోవు.

**squelch,** (స్క్వెల్చ్) 1) *n.* a heavy blow or a heavy fall, పెద్దదెబ్బ, పెద్దపాటు. 2) *–vt.* to crush down, నలగగొట్టు, పడగొట్టు.

**squib,** (స్క్విబ్) 1) *n.* a fire cracker, టపాసు, పటాసు. 2) a short, witty or satirical attack in speech or writing, పరిహాసం. 3) a brief item in a newspaper used mainly to fill space, ఖాళీని నింపటానికి వార్తాపత్రికలో వేసిన చిన్న అంశం. 4) a broken firecracker, విరిగిపోయిన టపాసు. 5) a small firework that burns with a hissing noise and finally explodes, తుస్ అనే శబ్దంతో వెలుగుతూ, చివరలో పేలే చిన్న టపాకాయ. 6) a mean, paltry, or cowardly person, నీచ, పిరికి మనుష్యుడు.

**squid,** (స్క్విడ్) 1) *n.* a lure used in trolling for fish, చేపలు పట్టుటకు ఎర. 2) *vt.* to fish with a squid, చేపలుపట్టు.

**squill,** (స్క్విల్) 1) *n.* (Indian) a plant of the lily family, whose onionlike bulb is sliced and dried for medicinal use, especially as an expectorant; sea onion, నక్క ఉల్లిగడ్డ. 2) often, squills. its bulb, నక్కఉల్లి, దాని పాయ.

**squ'int,** (స్క్విన్ట్) 1) *a.* crosseyed, మెల్లకన్నుగల, ప్రక్కకు చూచునట్లు చూచెడు. 2) looking sideways or obliquely; looking askance, మెల్లగా చూచెడు, ప్రక్కలకు చూచెడు. 3) cross-eyed or affected with strabismus, వంకర కన్నులుగల, మెల్లకన్నుగల. 4) *–vi.* to look or gaze with the eyes partly closed, ఓరగా చూచునట్లు చూచు. 5) to look sideways; glance obliquely or in other than the direct line of vision, సూటిగా చూడక ప్రక్కగా చూచు. 6) to glance hastily; peep, హడావిడిగా చూచు. 7) to modify either a preceding or a following word or phrase. eg. in "A man who runs swiftly tires," the modifier swiftly squints, ముందరి లేక రాబోవు పదబంధమును సరిచేయు. 8) to move, run, or go obliquely, వంకరగా, అడ్డంగా నడచు, పరుగెత్తు లేక పోవు. 9) *–vt.* to hold (the eyes) partly closed, as in a bright light, (కంటిని) మెల్ల చూపువలె చేయు. 10) *–n.* the act or fact of looking with partly closed eyes, మెల్లకన్ను, మెల్ల (కంటి) చూపు. 11) a sidelong look, దీర్ఘపు, ప్రక్క చూపు. 12) a hasty or casual glance; peep, హడావిడి లేక ఆదుర్దా చూపు. 13) a tendency to look sideways, ప్రక్కకు చూచేగుణం. 14) an inclination or tendency; drift; leaning, వంగి, జారే గుణం. 15) a cross-eyed or wall-eyed condition; strabismus, వంకరచూపు పరిస్థితి, మెల్ల.

**squint'-eyed',** (స్క్వింట్ఐడ్) *a.*cross-eyed, affected with strabismus, మెల్లకండ్లుగల, ఓరగా చూచెడు.

**squire,** (స్క్వయి(ర్)) 1) *n.* a young man of noble family who attended a knight until he himself was made a knight, ఒక శూరుని వద్ద అతని డాలును కవచమును పట్టుకొని ఉండెడు బంటు. 2) a country gentleman in Great Britain, especially the chief landowner in a village or district, బ్రిటన్‌లో గ్రామీణ భూస్వామి. 3) a male personal attendant, especially of a sovereign or noble personage, రాజు యొక్క లేక గ్రామీణ భూస్వామికి పురుష వ్యక్తిగత సహాయకుడు. 4) a woman's escort; gallant, స్త్రీకి సహాయకుడు. 5) lover, ప్రేమికుడు.

**squirl,** (స్క్వి(ర్)ళ్) *n* : a flourish in handwriting, చేతివ్రాతలో అక్షరాలకు వచ్చే ప్రక్కగీతలు.

**squirm,** (స్క్వా(ర్)మ్) *vi* : 1) turn and twist, మెలికలు తిరుగు, పెనుగులాడు 2) show embarrassment, ఇబ్బందిని ప్రదర్శించు.

**squir'rel,** (స్క్విరల్) *n.* a small, slender, agile rodent with a long, bushy tail, that usually lives in trees and eats nuts, shoots, and bark, ఉడుత. 2) a reckless driver, జాగ్రత్తలేని వాహన డ్రైవరు.


squirrel

**squirt,** (స్క్వర్ట్) 1) *vt.* to force out (liquid) through a narrow opening, నీళ్ళు చిమ్ము. 2) to wet or soak (something) by shooting liquid in a stream, తడుపు, నానబెట్టు. 3) –*n.* syringe, చిమ్మన గొట్టము. 4) a thin quick stream, చిన్న నీటిధార. 5) the act of squirting, నీటిని చిమ్ముట. 6) a jet of liquid, or something like a liquid, ద్రవపుధార. 7) a small pump, syringe, or other device that squirts, నీటిని చిమ్మించే పంపు, చిమ్మన గొట్టం లేక ఇతర పరికరం. 8) a small person, చిన్న వ్యక్తి. 9) an insignificant person who is impudent or conceited; whipper-snapper, ప్రాముఖ్యం లేని వ్యక్తి.

**stab,** ★ (స్టాబ్) 1) *vt.* pierce with a pointed weapon; వాడియైన ఆయుధముతో పొడుచు, to pierce or wound with a pointed weapon, chiefly with a short weapon, such as a dagger, వాడియైన పిడి బాకువంటి ఆయుధముతో పొడిచి గాయపరచు. 2) to thrust (a weapon) into a person, వ్యక్తి శరీరములోనికి ఆయుధముతో గుచ్చు. 3) to wound sharply or deeply in the feelings, భావాలను తీవ్రంగా, గాఢంగా గాయపరచు. 4) –*n.* an act of stabbing; thrust or blow made with a pointed weapon, పోటు. 5) any thrust or sudden, sharp blow, అకస్మాత్తుగా, తీవ్రంగా పొడిచిన పోటు. 6) a wound made by stabbing, కత్తితో పొడవగా ఏర్పడిన గాయం. 7) an injury to the feelings, భావాలు గాయపడటం. 8) an attempt at something; try, ఒకదానిపై పొడిచే యత్నం, ప్రయత్నంచేయు.

**sta-bil'ity,** ★★ (స్టెబిలిటి) 1) *n.*steadiness, నిలుకడ, స్థిరత్వం. 2) constancy, అచాంచల్యం.

**sta'ble,** ★★ (స్టేబుల్) 1) *a.* firm, నిలుకడైన, స్థిరమైన. 2) steady, నిశ్చలమైన. 3) –*n.* గుర్రములు, పశువులు మొ. వానిని బెట్టు లాయము లేక దొడ్డి. 4)–*vt.* put into a s., lodge in as, లాయములో బెట్టు.

**stacca'to,** (స్టకాటో) *a.* marked by abrupt emphasis, స్వరతీవ్రత, తటాలున ఎక్కువ చేయుచు పాడెడు.

**stack,** ★ (స్టాక్) 1) *n.* a large pile of hay, straw, or grain in the sheaf, గడ్డిమొ. వాని కుప్ప, వామి. 2) an orderly pile, heap, or group of anything, చక్కగా పేర్చిన కుప్ప. 3) a number of chimneys, flues, or pipes standing together in one group, ఒకే వరుసలో నిలబెట్టబడిన పొగ గొట్టాలు, పంపులు మొదలైనవాని సమూహం. 4) a number of rifles arranged to support each other on the ground in a cone or pyramid with their muzzles together, శంఖు లేక పిరమిడ్ ఆకారంలో తుపాకులన్నింటినీ ఉంచివేసిన ఏర్పాటు. 5) a rack with shelves for books, పుస్తకాలకు అరలతో ఏర్పాటు చేసిన తలుపులు లేని బీరువా. 6) a tall pillar of rock, detached from the main part of a cliff, and rising out of the sea, సముద్రంలో పైకివచ్చే పెద్ద శిలా స్తంభము. 7) an arrangement of airplanes at different altitudes above an airport, awaiting landing instructions; a large number or quantity, దిగటానికి ఆదేశాలకోసం ఎదురుచూస్తూ వివిధ ఎత్తులలో విమానాలు ఎగురుతూ విమానాశ్రయంమీద ఉండే ఏర్పాటు. 8) –*vt.* to pile, arrange, or build in a stack, కుప్పచేయు. 9) to fill or load with stacks of something, ఒకదానిని కుప్పలతో బరువు నింపు. 10) to arrange (playing cards) unfairly, దొంగగా పేకలను ఆడటం కోసం ఏర్పాటుచేయు.

**stactom'eter,** (స్టాక్టోమీట(ర్)) *n.* a tube with a small hole at the bottom for measuring a liquid in drops, అడుగున రంధ్రం గల గొట్టం బిందు రూపంగా స్రవించెడు ద్రవ పదార్థమును కొలుచుట కుపయోగించెడు సాధనం.

**stad'da,** (స్టాడ) *n.* a hand-saw for cutting the teeth of combs, దువ్వెన పండ్లు కోయుటకుపయోగించెడు చిన్న రంపం.

**sta'ddle,** (స్టాడిల్) 1) *n.* a supporting base to keep stored hay off the ground, ఊతవేదిక. 2) the lower part of a stack of hay, straw, or the like, గడ్డివామికి క్రింది భాగం. 3) the platform on which this stands, గడ్డివామిని నేలకు తగులకుండా ఉంచటానికి వాడే ఆధారంగా ఉంచే కొయ్య వేదిక. 4) a supporting framework, దేనికైనా ఆధారంగా ఉండే చట్రం.

**'stadium,** ★ (స్టేడియం) 1) *n* : an athletic ground shaped like an oval with tiers of seats on all sides for spectators, ప్రేక్షకులు కూర్చోటానికి అన్నివైపుల ఆసనాల వరుసలు కలిగిన క్రీడాస్థలం. 2) a course for footrace, పరుగు పోటీలు నిర్వహించుటకు నిర్ణయించే మార్గం..

**staff,** ★★★ (స్టాఫ్) 1) *n.* a badge of office, అధికార చిహ్నమైన కొయ్య. 2) people who are employed in a company or individual, కచ్చేరి, మొ. వానియందలి ఉద్యోగస్థుల సముదాయం. 3) a stick, pole, or rod, కఱ్ఱ, కొయ్య. 4) a stick carried in the hand as a support in walking or climbing, చేతికర్ర. 5) a stick or club used as a weapon; cudgel, ఆయుధంగా ఉపయోగించే దుడ్డుకర్ర లేక గడ వంటి పరికరం. 6) a pole from which a flag is flown, జండాకొయ్య. 7) a rod or wand as an emblem of office, such as the crosier of

episcopal authority, అధికార చిహ్నంగా ఉపయోగిస్తూ చేతిలో ఉంచుకొనే కర్ర లేక దండం (రాజదండం). 8) a rod used in surveying for measuring distances and heights, సర్వేక్షణలో ఎత్తులు, దూరాలు కొలవటానికి వాడే కర్ర. 9) something or someone that supports or sustains, పోషణకు ఉపయోగించే వ్యక్తి లేక విషయం. 10) a group of people assisting a chief; group of employees, ఒక పెద్దకు సహాయంగా పనిచేసే వ్యక్తుల సమూహం, ఉద్యోగుల వర్గం. 11) (military) a group of officers that assists a commanding officer with administration and planning but does no fighting, నిర్వహణాధికారికి ప్రణాళికలు ఏర్పరచటంలోను, పాలన విషయాలలోను సహాయం చేసే అధికారుల వర్గం (కానీ వారు యుద్ధాలలో పాలుపంచుకొనరు. 12) a similar group assisting or attending a governor, president, or other executive, గవర్నరు (రాజ్యపాల్), రాష్ట్రపతి మొదలైనవారికి పరిపాలనలో సహాయపడే అధికారుల వర్గం.

**stag,** (శ్టాగ్) 1) *n.* a full-grown male deer, hart, మగ కణితి. 2) the male of many other large animals of the group including deer, హరిణజాతికి చెందిన చాలా జంతువులలో మగ జంతువు. 3) the male of various other animals, చాలా ఇతర జంతువులలో మగజాతిది. 4) an animal, especially a hog, castrated when full-grown, బాగా పెరిగిన తరువాత బుడ్డకొట్టిన (విత్తులు తీసిన) పెంపుడుపంది. 5) a person, especially a man, who goes to a dance, party, or other social function unaccompanied by a person of the opposite sex, నృత్యవిందుకు తోడు స్త్రీ లేకుండా ఒంటరిగా వెళ్ళే పురుషుడు. 6) a dinner or party attended by men only, కేవలం మగవారికి మాత్రమే ఏర్పాటైన భోజన విందు. 7) a person who seeks to buy stocks in a corporation to sell them immediately at a profit, ఒక వ్యాపార సంస్థలో భాగ పత్రాలు కొని, వెంటనే లాభానికి అమ్మాలనుకొనే వ్యక్తి.

**stage,★★★** (స్టేజ్) 1) *n.* theatre, రంగం, నాటకశాల. 2) scaffold, ఎత్తుగాను, సమంగాను పలకలతో కట్టబడినది; పరంజా. 3) a station, ప్రయాణంలో దిగి నిలుచుటకు వసతియగు స్థలం, మజిలీ. 4) one step or degree in a process; period of development, దశ, తరగతి, ఒక విధానంలో ఒక దశ, అభివృద్ధి కాలం. 5) the raised platform in a theater on which actors perform, రంగస్థలం, నాటక వేదిక. 6) the scene of action, నటించే దృశ్యం. 7) a section of a rocket or missile having its own engine and fuel and other component parts, తన ఇంజను, ఇంధనం ఇతర సహభాగములు కలిగిన రాకెట్. 8) a stagecoach or bus, తపాలా బండి లేక బస్సు. 9) a place of rest on a journey, ప్రయాణంలో ఒక విశ్రాంత మజిలీ.

**stage' coach',** (స్టేజ్‌కోచ్) *n.* a horse-drawn coach carrying passengers and parcels over a regular route, తపాల బండి.

**stage'play,** (స్టేజ్‌ప్లే) 1) *n.* a dramatic performance, నాటకం. 2) a play adapted for representation on the stage, రంగస్థలంపై ప్రదర్శనకు అనువుగా మలచుకొనబడ్డ నాటకం. 3) dramatic acting, నాటకంలో నటన.

**stage'play'er,** (స్టేజ్‌ప్లేయర్) *n.* a person who acts in plays or dramas as a profession or as an amateur, నాటకంలోని వేషగాడు.

**sta'ger,** (స్టేజ(ర్)) 1) *n.* a person of long experience or employment in an office, a profession, etc., దీర్ఘానుభవం గలవాడు. 2) old hand, అనుభవజ్ఞుడు. 3) veteran, చిరకాల అనుభవజ్ఞుడు.

**stag'ger,** ★ (శ్టాగ(ర్)) 1) *vi.* to move or walk unsteadily, almost but not quite falling over, reel, నడచుటలోగాని, నిలుచునపుడు గాని తూలు లేక ఆడు, ఊగు, వణకు. 2) waver, hesitate, ధైర్యము తప్పు, సంశయించు, తడబడు. 3) –*vt.* to make a person or animal stumble or nearly fall, especially by a blow, totter, ఊగునట్లు చేయు. 4) cause to totter or waver, ధైర్యం పోగొట్టు, సంశయింపజేయు. 5) to completely astonish or amaze somebody, ఆశ్చర్యపరచు. 6) to keep going or operating in a defective or incompetent way, అసంపూర్తిగా, అస్తవ్యస్తంగా కొనసాగించు.

**stag'geringly,** (శ్టాగరింగ్‌లి) *adv.* causing to stagger; confounding; in a way having the effect of shocking or astounding people, తడబాటుతో.

**stag'nancy,** (శ్టాగ్‌నన్సీ) *n.* dullness, stagnant condition, పారకుండ, ఉన్న (ప్రవహించకుండ) ఉనికి, చలనములేని, మందస్థితి.

**stag'nant,** (శ్టాగ్‌నంట్) 1) *a.* not running or flowing, పారకుండ ఉన్న. 2) lacking motion or current, ప్రవహించకుండ ఉన్న. 3) still, చలనములేని, నిలుకడయైన. 4) dull; not active; sluggish; dull, మందముగానున్న. 5) foul from standing still, నిలకడచేత మురికిగా ఉన్న.

**stag'nate,** (శ్టాగ్నేట్) 1) *vi.* be still; to be or become stagnant, ప్రవహించకుండ నిలుచు. 2) –*vt.* to make stagnant, ప్రవహించకుండా నిలిపివేయు, కదలకుండా చేయు.

**stag-na'tion,** (శ్టాగ్నేషన్) *n.* a condition of no movement, activity, development or progress or the process of becoming like this, ప్రవహించకుండ నిలిచిపోవుట, అభివృద్ధి లేకుండుట.

**staid,** (స్టేయిడ్) *pt.* & *p. p.* of stay. 1) – *a.* sedate and settled in habits or temperament, sometimes to the point of dullness, steady, having a settled, quiet character; sober; sedate, శాంతమైన, నెమ్మదియైన. 2) settled; unchanging; fixed, స్థిరపడిన, మార్పులేని, స్థిరమైన.

**staig,** (స్టెయిగ్) *n.* a young horse; stag, గుర్రపుపిల్ల, మావిగుర్రం.

**stain,** ★ (స్టెయిన్) 1) *n.* blot, taint, మచ్చ, మరక, మాలిన్యం. 2) reproach, అపకీర్తి. 3) –*vt.* to make a discoloured mark made by something such as blood or ink, soil, మచ్చ పెట్టు, మరకచేయు. 4) a liquid that is applied to something to darken it to change its colour without hiding its texture or grain, dye, రంగు మొ. వి. అద్దు. 5) tarnish, అపకీర్తి లేక పాపం కలుగజేయు.

**stain'less,** (స్టెయిన్‌లెస్) *a.* free from any blot, taint or tarnish, మచ్చలేని, నిష్కళంకమైన, పాపరహితమైన.

**stair,** ★★★ (స్టెయి(ర్)) 1) *n.* a step; in a series of steps leading from one floor or level to another, పావంచ, సోపానము, మెట్టు. 2) a series of steps, మెట్లు.

**stair'case',** ★ (స్టెయిర్‌కేస్) *n.* a flight, or a series of flights, of stairs with their supporting framework, and balusters; stairs, మెట్లు, పడికట్లు.

**stake,** ★★ (స్టేక్) 1) *n.* a thin wooden or metal post that is driven into the ground to mark or support something, నేలనాటెడు వాడికొయ్య. 2) a sharpened stick set in the ground, గ్రాదికొయ్య. 3) a wooden post used in an old form of exemption to which the person was tied, ప్రాణంతో కాల్చివేయుటకు మనుష్యుని కట్టు స్తంభం. 4) an amount of money risked in a bet or game; a wager, pledge, పందెంగా ఒడ్డబడినది. 5) –*vt.* to fix s. in the ground to mark out, confine or fence off an area using stakes driven into the ground round the boundary, కొయ్యలు నాటు. 6) bet, పందెంగా ఒడ్డు. 7) risk, అపాయంలో బెట్టు.

**stale,** ★ (స్టేల్) 1) *a.* having become old and tasteless from age, పాతగా మారి రుచి, బలం మొ.వి చెడిన. 2) not longer fresh, పాసిన. 3) not fresh, క్రొత్తకాని, తాజాకాని. 4) in effective, enervated, or bored because of doing too much of the same thing, పాతబడిన. 5) common, వింతకాని, చప్పని.

**stalk,** (శ్టాక్) 1) *n.* pedicle, peduncle, కాడ,తొడిమ. 2) stem, దంటు, బోదె. 3) the stem or main axis of a plant, which rises directly from the root, and which usually supports the leaves, flowers, and fruit, మొక్క యొక్క ముఖ్యకాండ భాగము. 4) any slender, supporting, or connecting part of a plant, సన్నగా, ఆధారంగా కలుపుతూ ఉండే మొక్క యొక్క భాగం, తొడిమ. 5) any similar slender connecting or supporting part of an animal, జంతువుకు సన్నగా కలుపుతూ లేక ఆధారంగా ఉన్న భాగం. 6) a slender, upright support, సన్నని, నిటారైన ఆధారము. 7) a quill, ఈక. 8) –*vi.* to walk with slow, stiff, or haughty strides, గర్వంగా అడుగులు మీదికి ఎత్తివేయుచు నడచు. 9) to hunt or come up to something or someone stealthily, వేటాడు లేక గమనించకుండా నెమ్మదిగా, రహస్యముగా దగ్గరకు చేరు. 10) to spread silently and steadily, స్థిరంగా, నిశ్శబ్దంగా వ్యాపించు. 11) to walk softly, cautiously, or stealthily, ఇతరులకు తెలియకుండా జాగ్రత్తగా మెత్తగా నడచు.

**stall,** ★★ (స్టాల్) 1) *n.* an apartment for one animal in a stable, కొట్టంలో ఒక్కొక్క జంతువును కట్టు చోటు. 2) stable, a place in a stable for one animal, లాయం, కొట్టం. 3) a small place for selling things or in which some business is conducted, కొట్టు, దుకాణం. 4) a seat for the use of the clergy in the choir of a church, చర్చి ప్రార్థనలలో మత పెద్దలకు ఏర్పాటు చేసిన స్థలం. 5) a pew in a church, చర్చిలో చుట్టూ ఆచ్ఛాదనగల గది. 6) a seat in the front part of a theater; orchestra seat, రంగశాలలో ముందు భాగంలోని ఒక ఆసనము. 7) one of the sheaths for the fingers in a glove, చేతి తొడుగుల వేళ్ల సంచులలో ఒకటి. 8) a parking space for a vehicle, వాహనాన్ని నిలిపి ఉంచే స్థలం. 9) the condition resulting from stalling; failure to remain in operation, నిలుపుదల, కార్యక్రమం కొనసాగించటంలోని వైఫల్యం. 10) –*vt.* to put, keep, or confine (an animal) in a stall, కొట్టంలో బెట్టు. 11) to stop or bring to a standstill, usually against one's wish, కొందరి ఉద్దేశ్యాలకు భిన్నంగా ఆపివేయు, నిలుపు చేయు. 12) to cause to become stuck, as in mud or snow, బురదలోనో, మంచులోనో కూరుకొనిపోవునట్లు చేయు.

**stal'lion,** (శ్టాలియన్) *n.* a male horse that can be used for breeding purposes, an uncastrated bull, విత్తులు కొట్టబడని గుర్రం.

**stal'wart,** (స్టాల్‌వట్) 1) *a.* strongly and stoutly built; sturdy; robust, బలిష్ఠుడును, సాహసియునైన. 2) strong and brave; valiant, బలంగా, ధైర్యంగా; వీరుడుగా ఉన్న. 3) firm; steadfast; resolute; determined, దృఢమైన, పట్టుదలగల, నిశ్చయంగల, స్థిరచిత్తంగల.

**sta'men,** (స్టెయిమెన్) 1) *n.* the male organ of flowers which furnishes pollen, పుష్పరజస్సుయ్యేదు (పువ్వు నడుమ నుండెడు) కాడవంటిది, పుప్పొడికాడ, దిమ్మె. 2) pedicle, peduncle, కాడ, తొడిమ. ఆధారం, ప్రాపు.

**stam'mel,** (శ్టామల్) *n.* a red woolen cloth, ఎర్రని ఉన్నిగుడ్డ.

**stam'mer,** (**స్టామ(ర్)**) 1) *vi.* & *vt.* to repeat the same sound in an effort to speak; hesitate in speaking; speak haltingly, as from nervousness or embarrassment, (మాటలయందు) నత్తి నత్తిగా మాటలాడు. 2) – *vt.* to utter in this way, నత్తిగా మాటలాడు. 3) – *n.* a stammering; stuttering, నత్తిమాటలు.

**stamp,** ★★ (**స్టాంప్**) 1) *n.* dye, ముద్ర, నకా. 2) mark, గురుతు. 3) impressing, ముద్ర వేయుట, అద్దుట, అచ్చువేయుట. 4) a stamped paper, ముద్ర కాగితం. 5) nature, స్వభావం, గుణం, రకం.



stamp

6) a small piece of paper with a sticky back, that is put on letters, papers, or parcels to show that a charge for mailing has been paid; postage stamp, తపాలాబిళ్ల. 7) a similar piece of paper given to customers as a bonus for patronizing a merchant, to be exchanged for goods or sometimes for cash; trading stamp, వ్యాపార ప్రచార బిళ్ల. 8) any official mark or label required by law to be affixed to a paper or other item to show that a fee, duty, or tax has been paid, రుసుము, పన్ను మొదలైనవి కట్టినట్లుగా చట్ట ప్రకారం కాగితంపై అధికారికంగా వేసే ముద్ర. 9) an official mark certifying quality, genuineness, validity, or other condition, నాణ్యత, చలామణీ కాలం, స్వచ్ఛతవంటి షరతులకు హామీగా వేసే అధికారిక ముద్ర. 10) the act of bringing down (the foot) with force, బలంగా త్రొక్కుట, త్రొక్కివేయుట. 11) an instrument that cuts, shapes, or impresses a design, characters, or words on paper, wax, or metal; thing that puts a mark on, ఆకారం, నమూనా, అక్షరాలు మొదలైనవి ఒక వస్తువు, రేకుపై గుర్తించటానికి ముద్రవేసే పరికరం. 12) a distinguishing or distinctive mark; impression; imprint, ప్రత్యేక, స్పష్టమైన ముద్ర. 13) character; kind; type; make; cast, రకం, గుణం, విధం, తయారీ. 14) a mill or machine that crushes rock, or the like, రాళ్లను పిండిగొట్టే. 15) –*vt.* to put postage on, ఒత్తు, అద్దు. 16) to make a mark on; impress with an official stamp or mark, ముద్రవేయు, గురుతు వేయు. 17) to bring down (one's foot) with force on the ground, a floor, or the like, (నేలను) తన్ను, నేలపైని బలంతో (పాదములు) కొట్టు. 18) to strike or beat (something) by bringing down one's foot forcibly, బలంగా కాలితో తన్ను. 19) to pound, crush, trample, drive, or otherwise affect by stamping, పొడిచేయు, నొక్కివేయు, త్రొక్కి వేయు, నడుపు లేక ఇతర విధంగా ప్రభావితం చేయు. 20) to mark (paper, fabric, leather, wax, metal, or other material) with an instrument that cuts, shapes, or impresses a design, characters, or words, కాగితములపైన, వస్త్రములపైన, తోళ్ళు మొ. వస్తువుల మీద వస్తువును ముద్రతో ప్రత్యేకంగా చేయుట. 21) to impress, mark, or cut out (a design, characters, or words) on something, as to indicate genuineness, quality, inspection, ownership, or the like, నాణ్యత, రకం మొదలైనవి తెలియచేయుటకై ముద్రతో గుర్తింపువేయుట. –*vt.* నేలతన్ను.

**stampede,** (**స్టాంపీడ్**) 1) *n.* a sudden scattering, confused rush, or headlong flight of a frightened herd, as of cattle or horses, మందలో ఉండెడు గుర్రములకు కలిగిన భయం, బెదరుతో చెల్లా చెదురగుట. 2) any headlong flight of a large group, అనేకులలో ఉన్నప్పుడు కలిగే భీతి, బెదరు. 3) a general rush, చాలా మందితో ఉన్న సమూహం. 4) a sudden, apparently unconcerted rush of the delegates at a political convention to support a particular candidate, ఒక రాజకీయ పార్టీవారు ఒక అభ్యర్థిని ప్రోత్సహించటానికి అప్పటికప్పుడు ఏర్పరచిన సభలో త్రొక్కిసలాట.

**stance,** (**స్టాన్స్**) *n* : 1) manner of standing, posture, నిలబడే విధానం. (eg : *He has taken an erect stance; humble stance etc.,*) 2) stand point, attitude, ముఖ్య భావం, దృక్పథం. (eg : *He is particular on his stance as the mouth piece of the poor and the needy.*)

**stanch,** (**స్టాన్చ్**) 1) *vt.* to stop or check the flow of (blood or other fluid); from (a wound), కారుచుండు (నెత్తురు మొ.) దానిని నిలుపు. 2) to satisfy (thirst or hunger), ఆకలి, దప్పికలను తీర్చుట. 3) to put an end to (strife, rebellion, or other commotion); quell, తిరుగుబాటు, కలకలం లేక ఇతర అశాంతిని నిలిపివేయు.

**stan'chion,** (**స్టాన్షన్**) 1) *n.* an iron bar, ఇనుపకడ్డీ. 2) an upright bar, post, నిటారుగా ఉండే స్తంభం, దూలం. 3) pillar used as a support, as for a window, a roof, or the deck of a ship, కిటికీకి, ఇంటికప్పు లేక ఓడ పైభాగానికి ఆధారంగా నిలిపిన స్తంభము. 4) a framework of two vertical bars which fasten loosely around the neck of a cow to hold her in place while in a stall, ఆవు పశువులశాలలో ఉన్నప్పుడు దాని మెడచుట్టూ ఉంచి నిలబడటానికి వీలుగా ఏర్పరచిన రెండు నిటారుదుంగల చట్రం.

**stand,** ★★★ (**స్టాండ్**) 1) *vi.* to be in an upright position or put something in an upright position, be at rest, నిలుచు లేక నిలిచి ఉండునట్లు చేయు. 2) to be situated or positioned in a ఒక స్థలంలో particular place, ఉంచు, పోకుండ లేక చలించకుండ ఒక స్థలంలో నిలుచు. 3) to get up into an upright position from a sitting or lying

position, కాళ్ళపై నిటారుగా నిలబడు. 4) last, endure, తాళు, చెడకుండ ఉండు, అధిక కాలముండు లేక మన్ను. 5) remain unyielding or unfailing, ఈగిపోకుండ నిలుచు. 6) *–vt.* endure, సహించు, ఓర్చు, ఆగు, తాళు. 7) resist, లొంగకుండు. 8) *–n.* halt, stop, నిలుపు, ఆపు. 9) stand firmly in oppositon, ఎదిరించుటకు అడ్డగించి, స్థిరముగా నిలుచుట. 10) a place where carriages stand, బండ్లు మొ.వి నిలుచు స్థలం. 11) a convenient place, వసతియగు స్థలం. 12) a frame to support any article, ఏదేని ఉంచు చట్రం. 13) S. long= చిరకాలం మన్ను. 14) S. to test = పరీక్షకు నిలుచు. 15) S. by=S. near= సహాయార్థము సమీపమున నుండు. 16) S. off = దూరముననుండు. 17) S. on = సామర్థ్యముతో నిలుచు. 18) S. up = లేచి నిలుచు. 19) Ink s. = సిరాబుడ్డి. 20) S. of a lamp లాంతరుపెట్టు చట్రం. 21) To come to a s.= నిలిచిపోవు. 22) Bring to a. s. = నిలుపుదలకు దెచ్చు. 23) Make a s. against = నిరోధించు. 24) Of long s-ing = చిరస్థాయిగ నున్న. 25) High s-ing = ఉచ్చ దశయందున్న. 25) Obtain a s. ing = ప్రతిష్ఠను పొందిన.

**stand'ard, (శ్టాండడ్)** 1) *n.* flag, ensign, ధ్వజం, టెక్కెం. 2) any measure established by law, దొరతనంవారు నిర్ణయించిన పరిమాణం. 3) test, ప్రమాణం, మానం, నియమం. 4) model, మచ్చు, మాదిరి. 5) class, తరగతి, అంతస్తు. 6) anything taken as a basis of comparison; level or degree of excellence considered as a goal or as adequate; model, నియమిత ప్రమాణంగా తీసుకొనుట, నమూనా. 7) a rule, test, or requirement; criterion, నియమం, పరీక్ష లేక అవసరం, గీటురాయి. 8) anything established, familiar, or common, స్థిరంగా ఏర్పడినది, సాధారణమైన లేక అందరికీ తెలిసిన. 9) an authorized weight or measure by which the accuracy of all others is determined, నిర్దుష్టతను, ఇతరములన్నింటినీ నిర్ణయించటానికి పరిగణించిన అధికారిక భార ప్రమాణం. 10) a commodity that is given a fixed value in order to serve in a monetary system as a measure of value for all other commodities, such as a metal (monometallic standard), usually gold (gold standard) or silver (silver standard), or gold and silver, in a fixed relationship (bimetallic standard), మిగిలినవాని నిర్దుష్టత కొలుచుటకు ప్రమాణంగా నిర్ణయింపబడిన వస్తువు. 11) the legally prescribed proportion of metal and alloy to be used in coins, చట్టం ప్రకారం నాణెముల తయారీలో నిర్ణయించబడిన వివిధ లోహాల నిష్పత్తి. 12) the prescribed degree of fineness for gold or silver, వెండి, బంగారాలకు నిర్ణయించబడిన స్వచ్ఛత ప్రమాణం. 13) a flag, emblem, or symbol, జెండా జాతీయ చిహ్నం లేక గుర్తు. 14) *–a.* serving as or conforming to the prescribed weight, measure, or value, ప్రమాణమైన, స్థిరమైన, శాశ్వతమైన, అంగీకరింపబడిన కొలత లేక విలువ. 15) of the accepted or normal size, amount, power, or quality, అంగీకరింబపడిన మొత్తం, నాణ్యత లేక శక్తి. 16) serving as or fitted to serve as a standard of comparison or judgment, ప్రమాణంగా నిలుచునది లేక వర్తించునది. 17) having recognized excellence or authority, అత్యుత్తమ శ్రేణిగా లేక అధికారిక ప్రమాణంగా గుర్తింపబడి నది. 18) usual, regular, or established, అందరికీ తెలిసిన, నిరంతరం వాడబడే లేక స్థిరీకరించబడినది.

**standard-bear'er, (శ్టాండడ్‌బేర(ర్))** 1) *n.* an officer or soldier who carries a flag or standard; colorbearer, ధ్వజధరుడు. 2) a person who carries a banner in a procession, ఊరేగింపులో జెండాపట్టుకొని నడుచువాడు. 3) a conspicuous leader, as of a movement, political party, or any cause, రాజకీయపక్షం, ఉద్యమం లేక ఇతరములలో ప్రత్యేక గుర్తింపుగల నాయకుడు.

**standard of living, (శ్టాండడ్ ఆఫ్ లివింగ్)** *n.* the level of material comforts enjoyed by a person, ground or society, జీవన ప్రమాణం.

**standard time, (శ్టాండడ్ టయిమ్)** *n.* a system of measuring time in relation to the natural day usually based on the mean solar time at the central meridian of a particular time zone, ప్రామాణిక కాలం.

**stand'er, (శ్టాండ(ర్))** 1) *n.* a spectator, ప్రేక్షకుడు. 2) somebody who stands. eg. on a bus usually because there are no seats available, నిలుచున్నవాడు.

**stand'er-by, (శ్టాండ(ర్) బై)** *n.* by stander, సమీపమున నిలుచుండి చూచుచున్న వాడు.

**stand-by, (శ్టాండ్‌బై)** 1) *n.* something or somebody that can always be radical on to be available and useful, especially if needed as a substitute or in an emergency, అప్పటికప్పుడు అందుబాటులో ఉండే వ్యక్తి లేక వస్తువు. 2) an unreserved ticket or a passenger having no prior reservation on a mode of public transport such as airline, ఆరక్షణం చేయని టిక్కెట్టుగల ప్రయాణీకుడు లేక ఆరక్షణంలేనివాడు. 3) *–adj.* able to be used as a replacement, అప్పటికప్పుడు ఉపయోగించుకొనగలిగిన. 4) made available usually at a lower price, shortly before the departure of a flight when there are seats remaining unsold or using a ticket made available in this way, ఆరక్షణంలేని లేక లభ్యమైన యెడల. 5) *–adv.* on the basis of standby, ప్రత్యామ్నాయ పద్ధతిపై.

**stand'ing,** (**శ్టాండింగ్**) 1) *a.* remaining permanently in existence or inforce, నిలకడగానున్న, స్థిరమైన, స్థాయియైన. 2) lasting, సనాతనమైన. 3) performed while standing rather than sitting or moving, నిలబడేటట్లుచేయుట. 4) stagnant, చలనము లేకయున్న. 5) remaining upright, నిటారుగా నిలుచున్న. 5) –*n.* the period over which something has been in existence, remaining erect, కాలపరిమితి, నిలుచుట. 6) lasting, ఉండుట. 7) place to stand in, నిలుచుండు స్థలం. 8) permanence, శాశ్వతత్వం. 9) somebody's position or reputation in society or business, స్థానము, స్థితి, పేరు.

**stan'dish,** (**శ్టాండిష్**) *n.* a stand or case for pen, bottle and other writing equipment ink, కలమును, మసి (సిరా)యు నుంచుకొను, తొట్టి – తట్ట, కలందాను.

**stand' point',** (**శ్టాండ్‌పోయింట్**) 1) *n.* a position from wh. an object is regarded, ఒక వస్తువును చూచుటకు నిలుచుండు స్థానము. 2) the view from wh. a subject is considered, ఒక విషయమును లక్షించు విధము. 3) the particular way an individual or group thinks about or is affected by an event or an issue usually as opposed to the way others view the something, ఒక విషయముపై దృక్పథము.

**stand'sitll,** (**శ్టాండ్‌స్టిల్**) 1) *n.* a complete stop; halt; pause, నిలుపు,చలనములేమి. 2) a state of being unable to proceed, owing to exhaustion, ముందుకు పోలేని స్థితి. 3) a situation in which all movement or activity is prevented, ఎటూ ఏమీ చేయలేని.

**stang,** (**శ్టాంగ్**) *n.* a wooden bar, a pole, నిడుపాటికోల, గడ.

**stan'nary,** (**శ్టానరి**) *a.* తగరపు గనులకు సంబంధించిన. – *n.* a district with tin mines, తగరపు గనులు గల ప్రాంతం.

**stan'za,** (**శ్టాన్జా**) 1) *n.* a group of lines of poetry, usually four or more, arranged according to a fixed plan; verse of a poem, పద్యం, శ్లోకం. 2) (sports) any period of time in, or division of, a game, such as an inning in baseball or a quarter in football, క్రీడలో కొంత సమయం గల భాగం.

**sta'pes,** (**స్టేపిజ్**) *n.* the innermost of the three small bones of the tympanum or middle ear of mammals; stirrup bone, చెవియందలి అంకవన్నె యెముక.

**sta'ple,** ★(**స్టేపల్**) 1) *n.* the principal production of a district, ఒక దేశమందు ముఖ్యముగా చేయబడెడు సరకు. 2) a well established article of commerce, ప్రధానమైన వర్తకపు వస్తువు. 3) a metal piece fixed in doorways to fasten doors, ఇనుపకొక్కి లేక నాగవాసం. 4) a small thin piece of metal wire bent into the shape of a fluttering 'U' with square corners used to fasten things together especially sheets of paper, కాగితములను కలిపి ఉంచు వంచిన ఇనుప ముక్క. 5) –*a.* principal, ముఖ్యమైన, ప్రధానమైన.

**star,** ★★★ (**స్టా**) 1) *n.* a celestial body visible as a small bright point of light in the night sky, planet, నక్షత్రము, చుక్క. 2) asterisk, నక్షత్రాకారమైన గురుతు. 3) planetary influence on one's destinies, ఒకని గ్రహస్థితి. 4) any one of the heavenly bodies appearing as bright points in the sky at night, రాత్రిళ్లు ఆకాశంలో కాంతివంతంగా కనిపించే ఖగోళాలు. 5) any heavenly body that is not a planet, moon, comet, meteor, or nebula. Stars are hot, luminous, gaseous bodies varying in size from those slightly larger than the earth to those several million times as large as the sun, సూర్యచంద్రులు, ఉల్కలు, తోకచుక్కలు, గ్రహములు, ఆకాశగంగకాని ఖగోళములు. 6) any heavenly body; నక్షత్రరాశి, (Astrology) a planet or constellation of the zodiac, considered as influencing people and events, ఖగోళము ఏదైనా ప్రజల జీవితాలమీద ఫలితం చూపే. 7) one's fortune, rank, destiny, or temperament, viewed as determined by the stars; fate, నక్షత్రరాశుల ననుసరించి ఒక వ్యక్తి యొక్క అదృష్టం, హోదా, భవిష్యత్తు లేక గుణగణాలు. 8) a person having brilliant qualities or talents in some art, science, or other field, కళ, శాస్త్ర విజ్ఞానం లేక ఇతర రంగాలలో అత్యద్భుత మేధ కలిగి ప్రతిభావంతుడైన వ్యక్తి. 9) an actor, singer, or other entertainer who is exceptionally well known or prominently advertised, or who has the leading part in a particular production; lead, బాగా ప్రచారం పొంది, బహుళ వ్యాపార ప్రకటనలలో పాల్గొని ప్రత్యేక విషయాలలో అగ్రస్థానం కలిగిన నటుడు, గాయకుడు లేక వినోద కార్యక్రమాలలో పాల్గొనే వ్యక్తి. 10) – *vt.* to set, adorn, or ornament with stars; bespangle, నక్షత్రాలతో ఏర్పరచు, అలంకరించు. 11) to mark with an asterisk, నక్షత్రం (హంస పాదు)తో చూపు. 12) to single out for special notice or recommendation, ప్రత్యేక గమనిక లేక బలపరచటం కోసం ఎన్నుకొను. 13) to give a leading part to (an actor or actress); present to the public as a star, ప్రజలకు ముఖ్యునిగా చూపటం కోసం నటి లేక నటునిగా ప్రధాన భూమిక ఇచ్చు. 14) – *vi.* to be a leading performer; perform the leading part, ముఖ్య పాత్రధారి అగు, ముఖ్యపాత్ర

ధరించు. 15) to shine above others; be brilliant or outstanding; excel, ఇతరములపై కంటె అధికంగా ప్రకాశించు, ప్రత్యేకంగా పేరు పొందు, అధిగమించు. 16) s. cluster = నక్షత్రగుచ్ఛం. 17) s. principal= యోగతార. 18) s. variable = పరివర్తక నక్షత్రం.

**star'-board', (స్టాబో(ర్)డ్)** *n.* opp, to larboard, ఓడయొక్క కుడివైపు.

**starch, (స్టాచ్)** 1) *n.* a white, odorless, tasteless food substance, గంజి. 2) a preparation of this substance used to stiffen clothes, బట్టలకు మడతలు పడకుండా ఉపయోగించే గంజి పదార్థం. 3) a stiff, formal manner; stiffness, గట్టిగా నలగకుండా ఉంచు. 4) vigor; energy; zest, ఉత్సాహము, శక్తి. 5) –*vt.* to stiffen with starch; apply starch to, గంజిపెట్టు.

**stare, (స్టే(ర్))** 1) *vi.* & *vt.* to look directly at somebody or something for a long time without moving the eyes away usually as a result of curiosity, surprise or to express rudeness or defiance, gaze at, look earnestly at, తేరిచూచు, నిలకడగా దృష్టిపెట్టు, నివ్వెరపోయి చూచు. 2) –*n.* a fixed look, రెప్పవేయని చూపు.

**stark, (స్టాక్)** 1) *a.* stiff, గట్టి, వంగని. 2) forbidding in its bareness and lack of any ornament real thing feature or pleasant prospect, mere, sheer, ఉత్త, వట్టి. 3) –*adv.* entirely, కేవలం, బొత్తిగా. 4) having reached the fullest extent or degree of something, సంపూర్తియైన. 5) completely unclothed and uncovered, నగ్నంగా, బట్టలులేకుండా. 6) showing or affected by rigor mortis, బిగిసికొనిపోయిన (శవం).

**star'less, (స్టాలెస్)** *a.* without stars or starlight; having no stars visible, నక్షత్రములు లేని (కనబడని).

**star'light', (స్టాలైట్)** 1) *n.* light from the stars, నక్షత్ర(ముల)కాంతి. 2) –*a.* lighted by the stars; starlit, నక్షత్రముల వెలుతురుగల. 3) done by starlight, నక్షత్రకాంతితో తయారైన.

**star'ling, (స్టాలింగ్)** 1) *n.* a common European and American perching bird with a short tail and glossy greenish-black or brownish-black feathers that are speckled with buff in the winter, పెడిసెవంటి ఒక పక్షి. 2) any one of certain North American blackbirds, such as the redwing, ఉత్తర అమెరికా ఖండపు నల్ల పక్షులలో ఏదైనా ఒకటి. 3) a projecting outwork of piles to protect a pier of a bridge, సేతు (వారధి, వంతెన) స్తంభములకు చుట్టు ఏర్పఱచిన ఆధారం.

**star'lit', (స్టాలిట్)** *a.* lighted by the stars, lit by light from the stars, నక్షత్రకాంతిగల.

**star'ry, (స్టారి)** 1) *a.* bright with many shining stars, నక్షత్రమయమైన. 2) covered or decorated with stars, నక్షత్రములతో కప్పబడిన, లేక అలంకరించ బడిన, 3) stellar, నక్షత్ర సం. 4) relating to or similar in shape or brightness to a star, నక్షత్రముల వంటి.

**start, ★★★ (స్టాట్)** 1) *vi.* set out, బయలుదేఱు, ప్రయాణమగు. 2) begin; to begin doing something or begin something, to move, go, or act, ఆరంభించు. 3) to begin or commence, as a process, performance, or the like, మొదలుపెట్టు, ఆరంభించు. 4) to give a sudden, involuntary jerk or twitch; move suddenly, తృళ్ళిపడుట, అకస్మాత్తుగా కదలుట. 5) to come, rise, or spring suddenly, వచ్చు, లేచు లేక అకస్మాత్తుగా దుముకు. 6) to burst out, వెళ్ళగ్రక్కు. 7) to be displaced, as, స్థానభ్రంశం చెందించు, క్రుంగిపోవు, వదులుగా అగు. 8) –*vt.* cause to move, బయలువెడలజేయు. 9) set going, కదలించు. 10) startle, ఉలికిపడజేయు. 11) begin; to begin; commence, ఆరంభించు. 12) to cause to begin moving, going, acting, operating, or otherwise functioning; set going; put into action, కదలుట, వెడలుట, నటించుట, నిర్వహించుట లేక ఇతర విధముగా పనిచేయుట, తగిన విధముగా ఆగి పని మొదలుపెట్టు. 13) to cause or enable (a person) to begin some course of action or career, ఒక పని విధానమును లేక వృత్తిని మొదలుపెట్టునట్లుచేయు. 14) to induce (a person) to begin to talk on some subject, ఒక వ్యక్తిని ఒక విషయంపై మాట్లాడునట్లు చేయు. 15) to begin the flow of (a liquid) from a container; empty (a vessel); tap, ఒక పాత్ర నుంచి ద్రవమును కారునట్లు చేయు, ఖాళీచేయు. 16) to enter in a race, especially a horse race, పందెంలో ముఖ్యంగా గుర్రపు పందాలలో పాల్గొను. 17) to startle, త్రుళ్ళిపడు. 18) –*n.* sudden motion caused by surprise, ఉలికిపాటు, అదరు, బెదరు. 19) setting out, బయటకు వెడలుట, నిర్గమనం. 20) beginning, ఆరంభం. 21) an act of setting in motion, చలనం చెందునట్లు చేయుచర్య. 22) a sudden, involuntary movement of the body, as from surprise or terror; jerk, శరీరం యొక్క అసంకల్పిత ప్రతీకార చర్య, తత్తరపాటు. 23) the act or fact of beginning ahead of others, ఇతరులకంటే ముందే మొదలుపెట్టు. 24) advantage, సౌకర్యము. 25) a chance or assistance given for entering on a career or course of action, వృత్తిలోగానీ, కార్యక్రమములలోగానీ పాలుపంచుకొనుటకు తగిన అవకాశం. 26) an outburst, sally, or flight, as of wit, humor, passion, or grief, ఆవేశం, తెలివి, హాస్యం, గాఢకోరిక, దుఃఖం మొదలైనవానిని ఒక్కసారిగా కలిగిన

బయటిపోత. 27) the place or line at which a race begins, పందెం మొదలయే స్థలం. 28) a part that has started; displaced or loosened part, వదలిపోయినది లేక స్థానభ్రంశం చెందిన భాగం. 29) a break, opening, or other condition resulting from this, దీని వలన ఏర్పడిన పగులు, చీలిక లేక ఇతర పరిస్థితులు.

**star'tle,** (స్టాటిల్) 1) *vi.* move suddenly from surprise, ఉలికిపడు, బెదరు. 2) –*vt.* alarm, frighten, బెదరించు, భయపెట్టు. 3) –*n.* an experience of being startled, ఉలికిపాటు, బెదరు. 4) a sudden start or shock of surprise or fright, ఉలికిపడు నట్లుచేయుట.

**star-va'tion,** (స్టావేషన్) 1) *n.* the action or process of starving, తిండిలేమి. 2) the condition of being starved, పస్తుండు స్థితి. 3) suffering from extreme hunger, తీవ్ర ఆకలిచే బాధపొందుట.

**starve,** ★ (స్టావ్) 1) *vi.* suffer from severe hunger, పస్తుండు. 2) perish with hunger, ఆకలితో నశించు. 3) to die because of hunger, ఆకలిచే మరణించు. 4) perish from lack or insufficiency of food, తగినంత ఆహారము లేక కృశించి చచ్చు. 5) to suffer because of hunger; famish, తీవ్ర ఆకలి, కరువుచే బాధపడు. 6) to feel very hungry, చాలా ఆకలిని అనుభవించు. 7) to suffer extreme poverty and need, తీవ్ర పేదరికము, లేమిచే బాధపడు. 8) to die or suffer from exposure to extreme cold, అతిశీతల బాధకు గురియై మరణించు. 9) to die, చచ్చు, మరణించు. 10) –*vt.* deprive of food, పస్తువేయు, ఆహారం లేకుండజేయు. 11) kill with hunger, పస్తువేసి చంపు. 12) to weaken or kill with hunger, పస్తువేసి లొంగదీయు. 13) to force or subdue by lack of food, ఆహారం పెట్టకుండా బలవంతం చేయు, లొంగదీసుకొను. 14) to weaken or destroy through lack of something needed, అవసరాల కొరతచే బలహీనమై నశించు. 15) to cause to die or suffer from cold, శీతలబాధచే మరణించునట్లు చేయు.

**starve'ling,** (స్టావ్లింగ్) 1) *a.* starving, hungry, ఆహారములేక కృశించుచున్న. 2) –*n.* a person or animal that is suffering from lack of food, ఆకలిచేత కృశించుచున్న వ్యక్తి లేక జంతువు.

**sta'simon,** (స్టాసిమన్) *n.* a chorus song sung by all, అందరును కలిసి పాడెదు పాట. *pl.* stas'ima.

**state,** ★★★ (స్టేట్) 1) *n.* the condition that something or somebody is in at a particular time a very form for dignified or grand way of doing something స్థితి. 2) condition, అవస్థ. 3) ceremonies observed, అంతస్తు, మర్యాద. 4) a country or nation with its own sovereign independent government, country, రాజ్యం, రాష్ట్రం, సర్వసత్తాక గణతంత్ర రాజ్యం. 5) a country's government and those government controlled institution that are responsible for its international administration and its relationship with other countries, దొరతనం, ప్రభుత్వం. 6) pomp, ఆడంబరం, వైభవం. 7) estate, ఆస్తి. 8) –*vt.* say, relate, to express something in spoken or written words especially to announce something publicly in a deliberate formed way, చెప్పు, వివరించు.

**stated,** (స్టేటిడ్) 1) *a.* settled, laid down by an official agreement or in a legal document, నిర్ణీతమైన, నియమితమైన. 2) announced previously, especially in a public medium, ఇంతకుముందు చెప్పిన, తెలిపిన.

**state'ly,** (స్టేట్లి) 1) *a.* characterized by an impressively weighty and dignified but graceful manner, ఘనమైన, వైభవమైన. 2) grand and imposing in appeared majestic, గంభీరమైన.

**state'ment,** ★★★ (స్టేట్మెంట్) 1) *n.* the expression in spoken or written words of something such as a fact, intention or policy or an instance of this, చెప్పబడినది, ప్రకటన. 2) something stated; account; report, that which is stated, వివరం. 3) declaration, చెప్పుట, తెలియజేయుట, కథనం. 4) the act of stating or manner of stating something, తెలియజేయు లేక చెప్పు విధానం. 5) a summary of an account, showing the amount owed, due, or on hand, ఒక వృత్తాంతం యొక్క సంక్షిప్త వివరణ. 6) a song, painting, design, or the like, that expresses a point of view, concept, or theme, ఒక దృక్పథాన్ని తెలిపే పాట, చిత్రం నమూనా వంటివి. 7) (Mathematics.) an idea expressed by a closed sentence. eg. 5 =2+3 is a statement expressing the true idea that 5 is the sum of 2 and 3, పూర్తి అయిన వాక్యం ద్వారా వ్యక్తపరిచే భావం.

**states'man,** (స్టేట్స్మన్) *n.* politician, a person skilled in the management of public or national affairs, రాజకార్యధురంధరుడు.

**stat'ic (al),** (శ్టాటిక్) 1) *a.* not moving or changing or fixed position, స్థావరమైన. 2) s. electricity, స్థిరవిద్యుత్తు. 3) S. energy, స్థిరశక్తి. 4) s. sensation, శరీరసంస్థితి సంవేదనం. 5) stat'ics, *n.* the branch of mechanics that deals with bodies at rest or forces that balance each other and systems in equilibrium, నిశ్చలతాశాస్త్రం, స్థితిశాస్త్రం.

***synonyms :*** constant, immobile, still
***antonyms :*** active, dynamic, mobile.

**sta'tion,** ★★★ **(స్టేషన్)** 1) *n.* a place to stand in; place or spot that a person is appointed to occupy in the performance of some duty; assigned post, నిలుచుండు స్థానం, స్థలం. 2) position, స్థితి, అంతస్తు. 3) tollhouse, చౌకీ, ఘట్టం, మెట్టు. 4) headquarters of police force, (పోలీసు) ఠాణా. 5) a halting place in a route, బస, విడిది, ప్రయాణంలో నిలుచు తావు. 6) office, employment, ఉద్యోగం, పని, వృత్తి. 7) a locality or post assigned for military duty to a person or unit, సైనిక విధి నిర్దేశింపబడిన స్థలం, కేంద్రం. 8) a place or region to which a naval vessel or fleet is assigned for duty, నౌకలు, విమానాలు తరచుగావెళ్ళే ప్రదేశం, కేంద్రం. 9) a place at which naval vessels or aircraft are regularly located, నౌకలు, విమానాలు తరచుగా నిలబెట్టి ఉంచే స్థలం. 10) (formerly, in India) the place of residence of the British officials of a district or officers of a garrison, జిల్లా కేంద్రం లేక ముఖ్య పట్టణం. 11) a place to which people are assigned and where equipment is set up for some particular kind of work, research, or the like, ఒక ప్రత్యేక స్థలములో పని చేయవలసినదిగా కొందరికి నిర్దేశింపబడిన పని కేంద్రం. 12) the police headquarters of a district, జిల్లా పోలీసు కేంద్రం. 13) the place or equipment for sending out or receiving programs or messages by radio or television, రేడియో లేక దూరదర్శన్ కేంద్రం. 14) a regular stopping place, స్థిర వ్యాపార స్థలం. 15) the building or buildings erected at such a place, వ్యాపార స్థలాలలో ఉన్న భవనం / భవనములు. 16) depot, దుకాణం. 17) situation or position, as in a class, scale of estimation, or the like, సామాజిక స్థితి. 18) each of the selected points at which observations are taken, పరిశీలనలను నమోదుచేయుటకు ఎన్నుకొన్న స్థానాలు. 19) a fixed uniform distance into which a survey line is divided, సర్వేక్షణత్రాడు విభజించిన సమాన దూరములో ఉన్న స్థానములు. 20) (Biology) the condition or position of an animal or plant in its habitat, or its relation to its environment, పర్యావరణానికి సంబంధించి ఒక వృక్షం లేక జంతువు యొక్క స్థితి లేక స్థానం. 21) the act or posture of standing on the feet, నిలబడుట. 22) the condition or fact of standing still, కదలకుండ నిలబడిన పరిస్థితి. 23) –*vt.* appoint to a place, to assign a station to; place, ఒక స్థానమందు నియమించి ఉంచు, పెట్టు.

**sta'tionary, (స్టేషనరి)** 1) *a.* not moving especially at a stand still after being in motion, స్థిరమైన. 2) fixed in position and not able to be moved, నిలకడగానున్న, చలనంలేని, ముందుకు పోకుండ ఉన్న. 3) not changing, మార్పులేని. 4) showing a tendency to remain in the same place, ఒకే స్థలంలో ఉండు.

**sta'tioner, (స్టేషన(ర్))** 1) *n.* a person who sells paper, pens, pencils, and other writing materials, and now, often, newspapers, magazines, some books, tobacco, and trinkets, కాగితములు కలములు మొ. వ్రాతసాధనములు అమ్మువాడు. 2) a bookseller, especially one dealing primarily in books published by himself, పుస్తకముల వ్యాపారి. 3) a publisher, ప్రకటనకర్త.

**sta'tionery, (స్టేషనరి)** 1) *n.* white paper, కాగితములు. 2) pens, కలములు. 3) ink, సిరా. 4) writing materials, వ్రాతసాధనములు.

**sta-tis'tical,** ★★ **(శ్టాటిస్టికల్)** *a.*fr. Statistics. of or relating to statistics, సాంఖ్యక శాస్త్రమునకు సంబంధించిన.

**sta-tis'tics, (శ్టాటిస్టిక్స్)** 1) *n.* numerical facts, such as those about people, the weather, or business conditions. Statistics are collected and classified systematically, జనులయొక్కసంఖ్య, వృత్తి మొ.వి గాని ఇతరములైన విషయములుగాని పట్టీ రూపంగా కనబరచు వివరం. 2) the science of collecting and using such facts or a branch of Mathematics that deals with the analysis and interpretation of numerical data in terms of samples and populations, సాంఖ్యక శాస్త్రం.

**stat'uary, (శ్టాచువరి)** 1) *n.* a collection of statues or statues considered collectively, విగ్రహసముదాయం. 2) the art and techniques of making or carving statues, శిల్పవిద్య, విగ్రహములు చెక్కుపని. 3) sculptor, విగ్రహములు చెక్కువాడు.

**stat'ue,** ★★ **(శ్టాచ్యూ)** *n.* a three dimensional image of a person or animal carved in stone or wood, cast in metal, or molded in clay, wax, or other material, ఒకని రూపంగా చేయబడిన విగ్రహం, ప్రతిమ.

**statues, (శ్టాచ్యూస్)** *adj.* like a statue especially in having classical beauty, elegance or proportion, విగ్రహంవంటి, శిల్పంవంటి.

**stat'u-ette', (శ్టాచ్యూట్)** *n.* a small usually portable statue; figurine, చిన్న విగ్రహం.

**stat'ure, (శ్టాచ(ర్))** 1) *n.* the height of a person or thing; tallness, మనుష్యుని పొడవు. 2) mental or moral growth, మానసిక, నైతిక అభివృద్ధి. 3) distinguished development or achievement, ప్రత్యేక వ్యక్తిత్వ అభివృద్ధి.

**sta'tus,** (స్టేటస్) *n.* condition; social or professional standing; position; rank, అంతస్తు. ఉండవలసిన అంతస్తు, గౌరవము లేక హోదా, standing, position, or rank considered to be desirable; దశ, పరిస్థితి, condition; state; legal position of a person as determined by his membership in some class of persons with certain rights or limitations, కొందరు వ్యక్తుల వర్గములో కొన్ని హక్కులు, హద్దుల పరిధిలో ఒక వ్యక్తి యొక్క చట్టబద్ధ స్థితి,

**stat'ute,** (శ్టాచ్యూట్) 1) *n.* a law enacted by a legislative body of a state or nation and recorded in a formal document, చట్టము, శాసనము. 2) the document recording such a law, ఇట్టి చట్టాన్ని నమోదు చేసే పత్రము. 3) a formally established rule, సంప్రదాయపరంగా స్థాపించబడిన నియమము. 4) law; decree, చట్టము, అధికార ప్రకటన. 5) (International Law) an instrument annexed or subsidiary to an international agreement such as a treaty, రాజీ ఒప్పందం వంటి అంతర్జాతీయ ఒప్పందానికి అనుబంధంగా ఉన్న పరిచ్ఛేదం.

**stat'utory,** ★ (శ్టాచ్యూటరి) 1) *a.* having to do with or consisting of statutes, చట్టంలో చెప్పబడిన. 2) fixed by statute: a statutory copyright, చట్టం ప్రకారం నియమింపబడిన, చట్టబద్ధ కాపీరైట్. 3) punishable by statute, చట్టం ప్రకారం శిక్షింపదగిన. 4) conforming to the provisions of a statute, చట్టంలోని నిర్దేశాల ప్రకారం అంగీకరింపబడిన.

**staunch,** (శ్టాన్చ్) 1) *a.* showing loyalty, dependability and enthusiasm, విశ్వసనీయమైన, ఆధారపడతగిన, దృఢమైన, స్థిరమైన. 2) strong, firm, బిగువైన. 3) solidly built or substantial, తన పక్షమును విడువని. 4) steadfast, పట్టుదలగల.

**stave,** (స్టేవ్) 1) *n.* one of the thin, narrow, curved pieces of wood which form the sides of a barrel, cask, tub, or the like, పీపాలు, తొట్టెలు మొ॥వి. చేయు మ్రానుచెక్క లేక బద్ద. 2) a stick, staff, rod, bar, or pole, కఱ్ఱ, దండము, కడ్డీ, పొడవైన కఱ్ఱ. 3) a rung of a ladder or a crossbar between the legs of a chair, నిచ్చెనమెట్టు లేక కుర్చీ రెండు కాళ్ల క్రింద కలిపి ఉంచే బద్దీ. 4) a verse or stanza of a poem or song, పాట లేక పద్యం లోని ఒక పద్యం. 5) *–vt.* (with off), బద్దలు చేయు. 6) drive away, త్రోసిపెట్టు. 7) to break a hole in (a barrel, cask, or other such container), పీపా లేక అటువంటి ద్రవ పాత్రలో కన్నం పొడుచు. 8) to break up (as a barrel, cask, or boat), పడవ, పీపావంటి వాటిని పగలగొట్టు. 9) to furnish with staves, చెక్కతో పీపాను బాగుచేయు. 10) to drive off or beat with a staff or stave, పారద్రోలు లేక బద్దీతో కొట్టు.

**stay,** ★★★ (స్టే) 1) *vi.* stop, ఉండు, నిలుచు. 2) wait, తాళు, కాచుకొనియుండు. 3) *–vt.* stop, restrain, hold back, నిలుపు, ఆపు, అణచు, ఆటంకపరచు. 4) support, ఆధారమిచ్చు. 5) *n.* sojourn, ఊడుట, ఆగుట, ఒక స్థలమందు కొంతకాలంవరకు నిలచుట. 6) stand, నిలుపు. 7) hindrance, అడ్డం. 8) prop, ఆధారము, ప్రాపు. 9) s. s = ఒక విధమైన, స్త్రీల ఉడుపు.

**stead,** (స్టెడ్) 1) *n.* the place or function (of a person or thing) as held by a substitute or a successor, ఒకడు (టి) ఉండిన స్థలం. 2) a tract or property in land, పొలం లేక ఆస్తిలో కొంతభాగం. 3) a farm; homestead, వ్యవసాయ క్షేత్రం, ఇల్లు. 4) standing s.=సహాయమగు, ఉపయోగమవు.

**stead'fast,** (స్టెడ్‌ఫాస్ట్) 1) *a.* firm, దృఢమైన, స్థిరమైన, గట్టి. 2) steady; loyal; unwavering; not changing; firm of purpose, నిలకడైన, నిశ్చలబుద్ధిగల. 3) firmly fixed; not moving, స్థిరంగా పాతిన, కదలిక లేని. 4) (of a law or condition of things) firmly settled; unchangeable; established, బాగా స్థిరపడిన, మారని, స్థిరమైన.

**steadily,** (స్టెడిలి) 1) *adv.* in a steady manner, నిలకడగా. 2) with regularity in habits, నిబ్బరంగా, తగ్గకుండ, మార్గం తప్పకుండ. 3) firmly; evenly; uniformly; unwaveringly; steadfastly, మార్పులేకుండ, నిశ్చలంగా.

**stead'iness,** (స్టెడినెస్) *n.* steady character, quality, or condition; firmness, నిశ్చలత, నిలకడ, నిబ్బరం.

**stead'y,** ★★ (స్టెడి) 1) *a.*not shaking, నిశ్చలమైన, ఆడని. 2) not fickle, స్థిరమైన,అచపలమైన. 3) uniform, హెచ్చు తగ్గులేని. 4) *–vt.* support, to make or keep steady; keep from shaking or swaying, కదలకుండజేయు, ఆధారమిచ్చు. 5) to make regular in character and conduct, శీలంలోను, నడతలోను, హెచ్చు తగ్గులు లేని. 6) *–vi.* to become steady; regain or maintain an upright or stable position or condition, కదలకుండు. 7) to become regular in conduct or stable in character, నడతలో సవ్యముగను, శీలంలో స్థిరముగను ఉండు.

**steak,** ★ (స్టీక్) *n.* a slice of boiled meat, వండిన మాంసం ముక్క

**steal,** ★★★ (స్టీల్) 1) *vt.* pilfer, దొంగిలించు, అపహరించు. 2) to take (something) that does not belong to one; take dishonestly, దొంగతనంగా తనకు చెందని దానిని తీసుకొను 3) to take or appropriate (another's work, words, or ideas) without permission or acknowledgment; pass off as one's own, తెలియజేయకుండా అనుమతి లేకుండా ఇతరుని మాటలు, భావాలు లేక పనులను తనవిగా చెప్పుకొను.

4) to take, get, or do secretly, రహస్యంగా తీసుకొను, పొందు లేక చేయు. 5) to take, get, or win by art, charm, or gradual means, మాయతో, మంత్రంతో లేక నెమ్మదిగా తీసుకొను, పొందు లేక గెలుచు. 6) to place, move, or pass slowly, gently, or imperceptibly, తెలియకుండా నెమ్మదిగా ఉంచు, కదలు లేక దాటు. 7) to make (as a play or point) unexpectedly, అనుకోకుండా ఆటలో ఒక పాయింటు వచ్చేటట్లు చేయు. 8) –*vi.* to commit or practice theft, దొంగతనం చేయు. 9) to move, come, or leave secretly or quietly; slip, slink, sneak, రహస్యంగా జారిపోవు, ఎవరికిని తెలియకుండ వచ్చు.

**steal'ing, (స్టీలింగ్)** 1) *n.* theft, an act of stealing, దొంగతనం. 2) something that does not cost much or that costs a lot less than would be expected, బేరం.

**stealth, (స్టెల్త్)** 1) *n.* the action of doing something slowly, quietly and correctly in order to avoid detection, రహస్యంగా పనిని జరిగించుట. 2) secret or sly action, ఎవరికిని తెలియకుండజేయుట. 3) (obsolete) the act of stealing or going furtively into or out of a place, ఒకచోట నుంచి దొంగతనముగా లేక రహస్యంగా వేరొకచోటకు వెళ్ళి పోవుట. 4) – *adj.* designed or constructed in such a way and using requisite technology and materials so as to be invisible to enemy radar, పూర్తిగా రాడార్ సహాయంతో కూడా తెలుసుకొనలేని.

**stealth'ily, (స్టెల్తిలి)** *adv.* done in a secret manner; secret; sly, తెలియకుండ, రహస్యముగా.

**stealth'y, (స్టెల్తీ)** 1) *a.* done in a secret manner; secret; sly; clandestine, ఎవరికిని తెలియకుండ జరిగించిన, రహస్యంగా చేయబడిన. 2) done in a deliberately slow, careful and quite way, జాగ్రత్తగా చేసిన.

**steam, ★★ (స్టీమ్)** 1) *n.* water in the form of vapor or gas. Boiling water gives off steam, ఆవిరి. 2) the white cloud or mist formed by the condensation, when cooled, of the invisible vapor from boiling water, చల్లబరచినప్పుడు తెల్లని పొగమంచు ఘనీభవించుటచే ఏర్పడుట. 3) the power thus generated, ఆవిరిశక్తి. 4) power; energy; force, శక్తి, బలం. 5) a vapor or fume; exhalation, ఆవిరి. 6) –*vi.* to give off steam or vapor, ఆవిరిగాపోవు, ఆవిరివిడుచు. 7) to become covered with condensed vapor, ఘనీభవించిన ఆవిరితో నిండిపోవు. 8) to rise or issue in the form of steam, ఆవిరి రూపంలో ఎగయు, వెలువడు. 9) (of an engine, boiler, or other device) to generate or produce steam, ఆవిరిని ఉత్పత్తిచేయు, యంత్రం, బాయిలర్ లేక ఇతర సాధనం. 10) to move by steam, ఆవిరితో కదిలించు. 11) to run or go quickly, as if powered by steam; move with speed and vigor, ఆవిరితో నడిపించినదానివలె వేగంగా, త్వరగా కదలు. 12) to show anger or irritation; fume, కోపమును, చిరచిరలాడుటను ప్రదర్శించు. 13) –*vt.* to cook, remove, soften, freshen, or disinfect by steam, ఆవిరిచేత పచనంచేయు లేక వండు, ఆవిరిబెట్టు. 14) to give off or emit (steam or vapor), ఆవిరిని వెలువరచు. 15) send out in the form of vapor, ఆవిరి రూపంలో బయటకు పంపు. 16) to transport or cause to move by steam, ఆవిరిచేత కదిలింపజేయు లేక రవాణాచేయు. 17) to make angry or agitated, కోపపడునట్లు, కలత చెందునట్లు చేయు.

**steam-boat, (స్టీమ్‌బోట్)** *n.* a boat moved by steam, పొగపడవ, ఆవిరి ఓడ.

**steam boiler, (స్టీమ్‌బోయిల(ర్))** a boiler in which water is heated to make steam, as for working a steam engine or a steam turbine, ఆవిరి తయారు చేయు బాయిలర్.

**steamcar, (స్టీమ్‌కా(ర్))** 1) *n.* an automobile driven by steam, ఆవిరిచే నడచు స్వయంచాలిత వాహనము. 2) steamer, పొగ ఓడ. 3) a railroad car, రైలుబండి. 4) the chamber through which the steam of an engine passes from the boiler to the cylinder, ఆవిరియంత్రంలో ఆవిరి ఉత్పాదకం (బాయిలర్) నుంచి సిలిండర్‌కు ఆవిరి చేరటానికి ఉపయోగపడే గది.

**steam cylinder, (స్టీమ్ సిలిండ(ర్))** the cylinder of a steam engine, ఆవిరియంత్రం యొక్క స్థూపాకార ముషలకం.

**steam'-engine, (స్టీమ్‌ఇఞ్జిన్)** *n.* an engine operated by steam, ఆవిరి(బలంవలన నడచు) యంత్రం, పొగ యంత్రం.

**steam'er, steam'ship', (స్టీమర్, స్టీమ్‌షిప్)** 1) *n.* a steamboat; steamship, ఆవిరి బలమువలన పోవు ఓడ, పొగ ఓడ. 2) an engine run by steam, ఆవిరి యంత్రము. 3) a container in which something is steamed or kept warm, as for sterilization or cooking, క్రిమిరాహిత్యకరణానికి, వంటకు ఆవిరిని నిలువ ఉంచే పాత్ర. 4) a boiler or other vessel for generating steam, ఆవిరిని ఉత్పత్తి చేయటానికి ఉపయోగించే ఆవిరి ఉత్పాదకం (బ్రాయిలర్) లేక ఇతర పాత్ర.

**steaning, (స్టీనింగ్)** *n.* a lining of stones for a well, బావిలోపలి రాతికట్టు.

**sted, (స్టెడ్)** Sted'fast = stead, steadfast.

**steed, (స్టీడ్)** 1) *n.* a horse, especially a riding horse, అశ్వం, గుర్రం. 2) a high-spirited horse, ఉత్సాహవంతమైన గుర్రం. 3) a war horse, యుద్ధ గుర్రం. 4) anything, such as a person or vehicle, likened to either of these, గుర్రమును ఇష్టపడే వ్యక్తి లేక వాహనం.

**steel,** ★★ **(స్టీల్)** 1) *n.* an alloy of iron and carbon, ఉక్కు. 2) something made from steel, ఉక్కుతో తయారైన. 3) a sword or knife of steel, ఖడ్గము, కత్తి. 4) a piece of steel for striking sparks from flint, చెకుముకి రాయినుంచి నిప్పురవ్వలు వెలువడచేసే ఉక్కుముక్క. 5) a rod of steel for sharpening knives, కత్తులు నూరే ఉక్కు కడ్డీ. 6) steellike hardness or strength, ఉక్కువంటి బలం, గట్టితనంగల. 7) –*vt.* to make hard or strong like steel, ఉక్కువలె కఠినముగను, బలముగను చేయు 8) harden, గట్టిచేయు. 9) to point, edge, or cover with steel, ఉక్కు మొనకు అంచుపెట్టు.

**steel'y, (స్టీలీ)** 1) *a.* made of steel, ఉక్కుతో చేసిన. 2) resembling steel, ఉక్కువంటి. 3) like steel in strength, hardness, ఉక్కువలె దృఢమైన.

**steel'yard, (స్టీల్‌యార్డ్)** *n.* a type of scale for weighing, having arms of unequal length, ఒకవిధమైన తూనిక కోల, తుని కోల, తునకాలకర్ర.

**steep,** ★★ **(స్టీప్)** 1) *a.* precipitous; having a sharp slope, నిట్రమైన, రమారమి నిలువుగానున్న. 2) almost straight up and down, నిటారుగా పైకి కిందకు ఉన్న. 3) unreasonably high; exorbitant, కారణం లేకుండా ఎక్కువగా అయిన. 4) sharply rising or falling, తీవ్రంగా పెరగటం, తగ్గటం జరుగుతున్న. 4) exaggerated; incredible, బాగా పెంచివేసిన. 5) headlong, తల ఎత్తుగల. 6) elevated; lofty, బాగా ఉన్నతమైన. 7) –*n.* precipice, a steep slope; precipitous place, ఎక్కను దిగను కష్టమై, నిట్రమైయున్న కొండ మొ. స్థలం. –*vt.* macerate, to undergo soaking; soak, నానవేయు.

*synonyms :* abrupt, extreme, stiff.
*antonyms :* gentle, moderate.

**stee'ple, (స్టీపుల్)** *n.* a tall ornamental structure, usually a tapering tower with a spine on top of it,found on the roofs of churches and temples, spire, turret, tower, గోపురాదులపై కూచియై, ఉన్నతమై ఉండు శిఖరం.

**steer,** ★ **(స్టీ(ర్))** 1) *n.* a male of the cattle family that has been castrated before reaching sexual maturity and is raised for beef especially a young bull, a young ox; an idea or a suggested course of action; tip, కోడె, ఎద్దు. 2) –*vt.* guide; to guide something such as a motor vehicle or ship in a direction using a steering wheel, rudder or other device, నడిపించు, త్రోవలో తీసికొని పోవు, చుక్కానిత్రిప్పు. 3) to guide the course of, మార్గం చూపు. 4) to guide; lead; conduct; pilot, దారిచూపు, ముందుగాపోవు, నిర్వహించు, వాహనము నడుపు. 5) to set and follow (a certain course), బయలుదేరి అనుసరించు. 6) –*vi.* to guide the course of a ship, automobile, bicycle, horse, or other conveyance or animal, నడచు, త్రోవలో పోవు, చుక్కాని త్రిప్పు, ఓడ, కారు, మోటరు సైకిల్, గుఱ్ఱం లేక ఇతర రవాణా సాధనాలను జంతువులను సరియైన దారిలో పోవునట్లు చేయు. 7) to admit of being steered; be guided, దారిచూపుటకు అంగీకరించు. 8) to direct one's way or course, దారిని నిర్దేశించి, మార్గం చూపు.

**steer'age, (స్టీరిజ్)** 1) *n.* the act or process of steering a boat, చుక్కాని త్రిప్పి నడపుట. 2) steering, మాలిమి.

**steers'man, (స్టీర్జ్‌మన్)** *n.* helmsman, a person who steers a boat or ship, చుక్కాని త్రిప్పువాడు, మాలిమి, మాలిమికాడు.

**steganog'raphy, (స్టెగనోగ్రఫీ)** *n.* the art of a hand writing either in secret language or secret script or both, రహస్య భాషలోగాని, రహస్య లిపిలో గాని వ్రాయు విద్య, రహస్య లేఖనం.

**stegocephalian, (స్టెగాసెఫాలియన్)** *adj.* of or having to do with a group of extinct tailless amphibians whose skulls were protected by bony plates, అంతరించి పోయిన తోకలేని ఉభయ చరముల వర్గానికి చెందిన గట్టి ఎముకల పలకలచే నిర్మించబడిన కపాలాలకు సంబంధించిన.

**stegno'sis, (స్టెగ్నోసిస్)** 1) *n.* constriction of pores, రంధ్రములు మూసికొని పోవువ్యాధి. 2) constipation, మలబద్ధకం.

**stel'lar, (స్టెలర్)** 1) *a.* relating to, consisting of or like a star or stars, astral, నక్షత్ర సం. 2) starry, నక్షత్రమయమైన. 3) exceptionally good, అరుదైన మంచితనం. 4) about, involving, typical of or full of famous people especially, those in the film or entertainment industries, ప్రఖ్యాతి వహించిన వారిని ప్రత్యేకంగా సినిమా లేక వినోద పరిశ్రమలో కీర్తి పొందిన వారిని గురించి వినియోగించు.

**stel'late, stel'lated, (స్టెలేట్, స్టెలేటిడ్)** *a.* having a central part with smaller parts radiating out from it like a starfish, some flower heads and some crystal formation, star-shaped, నక్షత్రాకారమైన. కేంద్రం నుంచి ప్రకాశించే భాగాలుగల.

**stem,** ★★ **(స్టెమ్)** 1) *n.* the main part of a tree, shrub, or other plant, usually above the ground, బోదె, చెట్టు మొ. లేక ఇతర గుల్మజాతి చెట్టు యొక్క మొదటి భాగము, కాడ, దంటు. 2) peduncle, తొడిమ, చిన్నకొమ్మ. 3) ancestry, lineage, వంశ మూలం. 4) the prow, ఓడ యొక్క ముందరిభాగం. 5) the ascending axis (whether above or below ground) of a plant, bearing the remaining aerial parts of the plant (distinguished from the root or descending axis),

పైకిగాని, క్రిందకుగాని పెరిగే మొక్క యొక్క ఆధార భాగం. 6) the part of a flower, leaf, or fruit that joins it to the plant or tree, తొడిమ, కాడ. 7) the peduncle of the fructification, కాయకుగల తొడిమ. 8) the pedicel of a flower, పూవుకాడ. 9) the petiole or stalk of a leaf, ఆకు తొడిమ. 10) anything like the stem of a plant, such as, తొడిమ లేక కాడవంటిది ఏదైనా. 11) the tube of a tobacco pipe, పొగాకు చిలుముయొక్క గొట్టపు భాగం. 12) the upright, cylindrical support of a goblet or wineglass, సారాయి పాత్రను పైకప్పు (గిన్నె) భాగానికి కలిపే స్థూపాకార భాగం. 13) the cylindrical rod in certain locks, about which the key fits and turns, తాళం బొడ్డు. 14) (prin ting) the upright stroke of a letter, అక్షరపు నిలువుగీత భాగం. 15) ancestry; pedigree, వంశీకత. 16) the part of a word to which endings are added and in which changes occur, run is the stem of running, runner, and ran, పదం యొక్క మూలరూపం. 17) –*vt.* oppose with the s. of a vessel, (ప్రవాహం మొ. వానికి) ఎదురుగా పోవు. 18) check, ఎదిరించు, అడ్డగించు. 19) to remove the stem from (a leaf or fruit), కాడను తొలగించు. 20) to provide with a stem, కాడను ఏర్పాటుచేయు.

**stench, (స్టెన్చ్)** 1) *n.* a really disgusting smell, especially a strong lingering one, కంపు. 2) bad or foul smell, చెడువాసన.

**sten'cil, (స్టెన్సిల్)** 1) *n.* a thin sheet of metal, paper, cardboard, or other material, having letters or designs cut through it, పెట్టెలు బస్తాలు మొ. వానిపైని విలాసం వేయుటకు అక్షరముల రూపంగా రంధ్రములు చేయబడిన తగడు లేక రేకు. 2) the letters or designs so made, స్టెన్సిల్ నమూనాలు లేక అక్షరాలు.

**stenog'raph, (స్టెనోగ్రాఫ్)** 1) *n.* a writing in shorthand, సాంకేతిక లిపి, హ్రస్వ లేఖనం. 2) any one of various keyboard machines, somewhat resembling a typewriter, used for writing in shorthand, హ్రస్వ లేఖనం వ్రాసే మాటల బోర్డు ఉన్న యంత్రం.

**ste-nog'raphy, (స్టెనోగ్రఫి)** 1) *n.* shorthand and typing, as the primary skills of the modern stenographer, సాంకేతికలిపి, హ్రస్వలేఖన లిపి. 2) a method of rapid writing that uses symbols and abbreviations; shorthand, కొన్ని గుర్తులు, గుర్తులు ఉపయోగించి వేగంగా వ్రాసే విద్య. 3) the act of writing in shorthand, హ్రస్వలిపిలో వ్రాయుట.

**sten-tor, (స్టెన్టర్)** *n.* (Greek legend) a Greek herald in the Trojan War, whose voice (as described in the Iliad) was as loud as the voices of fifty men, మిక్కిలి బిగ్గరగొంతు గలవాడు.

**sten-to'rian, (స్టెన్టోరియన్)** *a.* very loud or powerful in sound, మిక్కిలి బిగ్గరయైన, బలమైన శబ్దము.

**step, ★★★ (స్టెప్)** 1) *n.* a movement made by lifting the foot and putting it down again in a new position, అడుగు, అంగ. 2) one motion of the leg in walking, running, or dancing, pace, నడచుట, పరుగెత్తుట, నృత్యము చేయుటలో కాలి యొక్క ఒకసారి చలనము, అంగ. 3) the distance covered by one such movement, ఒకసారి ఇట్లు కాలు కదుపుటలో చేయు దూరం. 4) footprint, అడుగు పడిన గురుతు. 5) gait, అడుగుచప్పుడు, నడకరీతి. 6) a stair, మెట్టు, పడికట్టు. 7) grade, తరగతి. 8) advance, అభివృద్ధి. 9) measure, కార్యసాధనం, ఉపాయం. 10) a short distance; little way, కొద్దిపాటి దూరం, కొంచెంపాటి మార్గం. 11) a way of walking, dancing, or running; gait; stride, నడక, నాట్యం చేయుట. 12) a pace uniform with that of another or others or in time with music, ఇతరులతో కలిసి ఏకరీతిగాలేక సంగీతమునకు అనుకూలంగా అడుగువేయుట. 13) a particular marching pace, ఒక ప్రత్యేకమైన నడకతో కూడిన అంగ. 14) a place for the foot in going up or coming down, పైకిపోవుట, క్రిందకు వచ్చుటలో పాదం వేయు ఒక అంగ. 15) the sound made by putting the foot down; footstep, పాదమును క్రింద పెట్టుటలో అగు ధ్వని. 16) a footprint, పాదపు ముద్ర. 17) a degree in a scale; a grade in rank; stage, హోదాలో ఒక మెట్టు, దశ. 18) (popularly) a whole step, పూర్తిపాదం. 19) S. by s. = By s-s = క్రమక్రమంగా. 20) gradually, పూర్తిపాదం. 21) –*vi.* move the step, అడుగువేయు. 22) walk a little distance, కొంచెము దూరం నడుచు. 23) to move the legs as in walking, running, or dancing, నడక, పరుగెత్తుట లేక నాట్యం చేయుటలో కాళ్ళను కదిలించు. 24) to walk a short distance, కొద్ది దూరం నడచు. 25) to put the foot down; tread (on, upon), అడుగువేయు. 26) to go fast; move quickly, వేగంగా వెళ్ళు, వేగంగా కదలు.

**step-broth'er, (స్టెప్‌బ్రదర్)** *n.* a stepfather's or stepmother's son by a former marriage, మారుతల్లి యొక్కగాని, మారుతండ్రి యొక్కగాని కుమారుడు.

**step-daughter, (స్టెప్‌డాటర్)** *n.* a daughter of one's husband or wife by a former marriage, సవతికూతురు, భార్యకు గాని, భర్తకుగాని వేరు వివాహమువలన కలిగిన కుమార్తె.

**step'fa'ther, (స్టెప్‌ఫాదర్)** *n.* a man who has married one's mother after the death or divorce of one's real father, మారుతండ్రి.

**step fault, (స్టెఫ్‌ఫాల్ట్)** *n.* one of a series of small, nearly parallel faults by which strata have been dislocated so as to occupy a position

resembling a series of steps or stairs, భూ ఉపరితంలోని చిన్న తేడాలకు వరుసమెట్లవలె ఏర్పడిన సమాంతరంగా, చిన్నచిన్న క్రమంలో జరిగిన భూమిలోని మార్పులు. 2) the compound fault comprising such a series, ఇట్లు మెట్ల వరుసలను ఏర్పరచిన సంయుక్త తేడాలు.

**stephanite,** (స్టెఫనైట్) 1) *n.* (Mineralogy) a soft, brittle, black mineral with a metallic luster, మెత్తని, పెళుసైన నల్లని లోహపు కాంతి కలిగిన ఖనిజం. 2) an ore of silver, వెండి యొక్క ఖనిజం.

**stephanos,** (స్టెఫనస్) *n.* (Greek antiquity) a wreath or crown serving as a prize or a mark of honor, గౌరవ సూచకంగా లేక బహుమతిగా ప్రాచీన గ్రీసుదేశంలో ఇవ్వబడే పుష్పగుచ్ఛం లేక కిరీటం.

**step-mother,** (స్టెప్‌మద(ర్)) *n.* a woman who has married one's father after the death or divorce of one's real mother, సవతితల్లి, మారుతల్లి, విమాత.

**steppe,** (స్టెపీ) 1) *n.* one of the vast, level, treeless plains in southeastern Europe and in Asia, ఐరోపా ఖండంలోని చెట్లులేని పచ్చికబయలు. 2) any vast, treeless plain, పచ్చిక బయలు.

**step'ping -stone,** (స్టెపింగ్‌స్టోన్) 1) *n.* a stone or one of a line of stones in shallow water, a marshy place, or the like, used in crossing, బురదనీటిలో కాలువేసి దాటిపోవుటకు పెట్టు రాయి. 2) a stone for use in mounting or ascending, పైకి అధిరోహించటానికో, పైకి పోవటానికో ఉపయోగపడే రాయి. 3) anything serving as a means of advancing or rising, అభివృద్ధి మార్గం లేక సాధనం.

**step'sister,** (స్టెప్‌సిస్ట(ర్)) *n.* one's stepfather's or stepmother's daughter by a former marriage, మారుతల్లి యొక్కగాని, తండ్రి యొక్క గాని కూతురు.

**step'son,** (స్టెప్‌సన్) *n.* a son of one's husband or wife by a former marriage, సవతికుమారుడు, భార్యకుగాని, భర్తకు గాని వేరు వివాహంవలన కలిగిన కుమారుడు.

**step'stone',** (స్టెప్‌స్టోన్) *n.* the first step infront of a door or gate used while entering into or coming out, ద్వారమునకు ఎదుటి మెట్టు లేక పావంచా.

**ster,** (స్ట(ర్)) 1) (suffix) somebody who is associated with or does or makes a particular thing, వేరొకదానితో కలసి ఉన్న లేక ఫలానా పని చేయు వ్యక్తిని సూచించును. Eg. gangster, panster etc.; 2) somebody who has a particular characteristic, ప్రత్యేక గుణాలు, లక్షణాలు కల వ్యక్తిని సూచించును. Eg. youngster.

**stercoraceous,** (స్టెర్కొరేసియస్) *adj.* consisting of or resembling dung or faeces, పేడ లేక మలం కలిగి ఉన్న లేక పేడ లేక మలంవలె ఉన్న.

**ster'coral,** (స్టెర్కొరల్) *a.* belonging to the excrement, మూత్ర పురీషాదులకు సం.

**stereo,** ★ (స్టీరియో) *-prefix.* 1) three dimensional, మూడు దిశలుగల. 2) solid, ఘన రూపంగల.

**stereometer,** (స్టీరియోమీటర్) *a.* ఘనత్వాధేయ మాపకం, ద్రవములయు, ఘనములయు సాంద్రతను నిశ్చయించు సాధనం.

**ste'reoscope,** (స్టీరియోస్కోప్) *n.* an instrument through which two pictures (usually photographs) of the same object or scene, taken from slightly different angles, are viewed, one by each eye. The object or scene thus viewed appears to have three dimensions, చిత్తరువులను పోల్చుటకై స్థూలాకారం గలవిగా కనబడజేయు ఒక విధమైన జంట దుర్భిను.

**stereotoxy,** (స్టీరియోటాక్సీ) *n.* ఘనపదార్థ స్థిర సహవాస పరిణామము.

**ste'reotype,** ★ (స్టీరియోటైప్) 1) *n.* a method or process of printing in which a solid plate, usually of type metal, is cast from a mold of composed type; stereotypy, విడదీయను వల్లగాకుండ కూర్చి గట్టిచేసి వేయబడిన అక్షరముల తగడు. 2) a printing plate cast from a mold, మూస నుంచి తయారైన అచ్చు పలక నమూనా. 3) a fixed form, expression, character, or image; something stereotyped; conventional type, అదే నమూనా, ఒకరు చేసిన పద్ధతిలోనే ఇంకొకరు ఉండు, సంప్రదాయక విధానం. 4) *–vt.* to make a stereotype of, ఒకదానివలె ఇంకొక దానిని తయారుచేయు. 5) to give a fixed or settled form to, ఒక స్థిరమైన రూపము కల్పించు.

**ste'reotyped,** (స్టీరియోటైప్డ్) 1) *a.* fixed, స్థిరమైన. 2) unchangeable, మారని, మార్పులేని. 3) cast in the form of, or printed from, a stereotype, ముద్రితరూపంలోని అచ్చు. 4) fixed or settled in form; conventional, రూపంలో స్థిరమైనది, సంప్రదాయ బద్ధమైన.

**ster'ile,** ★ (స్టెరైల్) 1) *a.* barren, unfruitful, గొడ్డు, వంధ్య, ఫలించని, పండని. 2) free from living germs or micro organisms, ప్రాణంగల జీవులు, సూక్ష్మాంగ జీవులులేని. 3) not producing seed, offspring, or crops; not fertile; barren; unproductive, విత్తనాలు, బిడ్డలు లేక పంటలు పండని, సంతానం కలిగించ లేని, గొడ్డుమోతైన. 4) not bearing fruit or spores, పండ్లుగానీ, బీజాలు కానీ ఉండని. 5) not producing results, ఫలితములుచూపని. 6) mentally or spiritually barren, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఫలించని.

***synonyms :*** bare, unproductive.
***antonyms :*** fruitful, fertile

**ste-rility,** (స్టెరిలిటి) *n.* sterile condition or character; barrenness, గొడ్డుతనం, వంధ్యత్వం, పంట లేమి,నిష్ఫలత్వం.

**ster'ling,** (స్టెర్లింగ్) 1) *n.* standard of money unit of England, ఇంగ్లీషురాజ్యపు నాణెము, శ్రేష్ఠమైన. 2) made of sterling silver, ప్రామాణికమైన వెండితో తయారైన. 3) genuine, అచ్చమైన. 4) reliable, నమ్మకమైన. 5) excellent, అద్భుతమైన. 5) dependable, ఆధారపడదగిన. 6) of British money; payable in British money, బ్రిటన్‌కు చెందిన ధనరూపం, బ్రిటిష్ వారి ద్రవ్య వ్యవస్థగల.

**stern,** (స్టెర్న్) 1) *a.* hard, severe; strict; harsh, కఠినమైన, పరుషమైన. 2) not yielding; firm, ఫలితం ఉండని, లొంగని, దృఢమైన. 3) forbidding in nature or aspect; grim, దృక్పథంలోను, స్వభావంలోను నిరోధించే. 4) cruel, క్రూరమైన. 5) –*n.* the rear part of a ship or boat, beginning where the sides curve inward, ఓడ లేక పడవ వెనుకటి భాగం. 6) the rear part of an aircraft, విమానం వెనుకభాగం. 7) the buttocks, పిరుదులు. 8) the hinder part of any creature, ఏ జీవికైనా వెనుక భాగం.

*synonyms :* austere, grim, harsh.
*antonyms :* mild, soft, yielding.

**stern'most,** (స్టెర్న్‌మోస్ట్) 1) *a.* nearest the stern, మిక్కిలి వెనుకనున్న. 2) farthest in the rear, వెనుకవైపు చివరగా.

**ster-num,** (స్టెర్నమ్) 1) *n.* a long bone or series of bones, occurring in most vertebrates extending along the middle line of the front or ventral aspect of the trunk, రొమ్మెముక, ఉరోస్థి. 2) breastbone, వక్షస్థలపు ఎముక.

**sternu-ta'tion,** (స్టెర్న్యుటేషన్) 1) *n.* sneezing, తుమ్ముట. 2) –*a.* Ster-nu'tatory,తుమ్ములు పుట్టించెడు. 3) *n.* a substance provoking sneezing, తుమ్ము కలుగజేయు మందు.

**sterope,** (స్టెరోప్) 1) *n.* one of the Pleiades, చుపుణిక, నక్షత్రరాశి, ఈ నక్షత్రరాశిలో ఒకటి. 2) an open cluster of more than 300 starts in the constellation Taurus, దాదాపు 300 పైగా నక్షత్రాల రాశిలోని నక్షత్రం.

**steth'oscope,** (స్టెతస్కోప్) 1) *n.* an instrument used by doctors when listening to sounds in the heart, lungs, or other parts of the body, రొమ్ములోని హృదయం మొ. వాని ధ్వనులను పరీక్షించు సాధనం. 2) – *vt.* to examine with a stethoscope, స్టెతస్కోపుతో పరీక్షించు.

**stew,** (స్ట్యూ) 1) *vt.* to cook by slow boiling in a closed vessel, మూసి ఉంచిన పాత్రలో నెమ్మదిగా ఉడికించు 2) –*vi.* seethe, to be or be able to be stewed, కొంచెం ఉడుకు. 3) to worry; fret, కలత చెందు, బాధపడు. 4) –*n.* food cooked by slow boiling, నిదానముగా ఉడుక బెట్టినది. 5) a state of worry; fret, ఆందోళన స్థితి.

**stew'ard,** (స్ట్యూర్డ్) *(m.)*, **stew'ardess,** (స్ట్యూడెస్) *(f.)* 1) *n.* a man who has charge of the food and table service for a club, ship, railroad train, or airplane, గొప్ప యిండ్లయందు, క్లబ్బు, నౌక, రైలు, విమానములందు, ఆహారము భోజన బల్ల వద్ద సేవలను అజమాయిషీ చేయువాడు లేక అట్టి స్త్రీ. 2) a servant on a ship, ఓడపై నౌకరు. 3) a man who manages another's property, ఇతరుల ఆస్తిని నిర్వాహణ చేయువాడు. 4) a person appointed to manage a dinner, ball, race meeting, or other public event, సమావేశము, పందెము, విందు వంటి వాటిని నిర్వహించుటకు నియమింపబడిన వ్యక్తి. 5) – *vi.* to be a steward; serve as steward, నిర్వాహకుడుగా చేయు, నిర్వాహకుడు అగు. 6) – *v.t.* to be a steward for; manage as a steward, ఒక కార్యక్రమాన్ని నిర్వహించు.

**sthen'ic,** (స్థెనిక్) 1) *a.* attended with increased action of heart, ఉద్రేకించిన గుండెగల, దృఢమైన. 2) strong, బలమైన. 3) vigorous, inspiring, ఉద్రేకంగల. 4) robust, పుష్టిగల.

**stich,** (స్టిక్) 1) *n.* a verse or line of poetry of whatever measure, పద్యం, పద్యచరణం. 2) a row of trees, వృక్షరాజి, చెట్లవరుస.

**stichomyth'ia,** (స్టిచోమిథియా) *n.* dialogue, in alternate lines of poetry, పద్యచరణములలో ఒక రొకటి, మఱొకరు మఱొకటి చొప్పున చెప్పుచు చేసిన సంభాషణ.

**stick,** ★★★ (స్టిక్) 1) *n.* rod; a long, thin piece of wood, కర్ర, కొయ్య, పుల్ల. 2) such a piece of wood shaped for a special use, ప్రత్యేక ఉపయోగం కోసం చేసిన కొయ్య బద్ద. 3) such a piece used as a weapon, ఆయుధంగా ఉపయోగించిన కర్రముక్క. 4) club, గద. 5) cudgel, బడిత. 6) a slender branch or twig of a tree or shrub, especially when cut or broken off, చెట్టులేక మొక్క యొక్క లేత కొమ్మ, ఎండిన కొమ్మ. 7) something like a stick in shape, పుల్లవంటి ఆకారముగలది. 8) a stiff, awkward, or stupid person, కురూపియైన మూర్ఖవ్యక్తి. 9) the device by which the ailerons, elevator, and rudder of an airplane are manipulated, విమానపు చుక్కానిని, ఎలివేటరులను నియంత్రించే ఏర్పాటుగల పరికరము. 10) a mast or a section of a mast, తెరచాప స్థంభము లేక అందులో కొంతభాగం. 11) a portion of alcoholic liquor added to a drink, especially of tea or coffee, టీకిగానీ కాఫీకిగానీ కలిపిన సారా పానీయంలో కొంతభాగం. 12) (printing) a small metal tray in which type is set by hand, చేతితో కూర్చిన అచ్చు పుల్లలను

ఉంచే లోహపు పళ్ళెం. 13) a number of bombs capable of being released from an aircraft so as to strike the target in a line, నిర్దేశిత లక్ష్యాన్ని ఛేదించే నియమిత సంఖ్యలోని విమాన బాంబులు. 14) –*vt.* paste, అంటించు, అతికించు. 15) to furnish with a stick or sticks to support or prop, గ్రుచ్చు, దోపు. 16) (printing) to arrange (type) in a composing stick, ముద్రణకు కూర్పుచేయు 17) –*vi.* cling, త్రోయు, నొక్కు, పొడిగించు. 18) be thrust in, గ్రుచ్చుకొను. 19) hesitate, ముందుకు పోకుండ నిలిచిపోవు, సంశయించు. 20) to be thrust; extend, త్రోయు, నొక్కు, పొడిగించు. 21) to keep close, దగ్గరగా ఉంచు. 22) to be or become fastened; become fixed, స్థిరంగా బంధించు. 23) to come to or be at a standstill, స్థిరంగా నిలిచిపోవు. 24) to hold one's position; keep on; hold fast; cling, ఉన్న స్థానాన్నే అంటిపెట్టుకొని ఉండు, గట్టిగా పట్టుకొను. 25) to remain; stand; last, ఉండిపోవు, నిలిచిపోవు. 26) to hesitate; be puzzled, తటపటాయించు, తడబిడపడు.

**stic'kle, (స్టికల్)** 1) *vi.* to make objections about trifles, పీకులాడు, పోరాడు, చిక్కు విషయాల గురించి అభ్యంతరాలు చెప్పు. 2) contend or insist stubbornly, గట్టిగా నిలబడి అడుగు. 3) to feel difficulties about trifles, చిక్కుల గురించి బాధలు అనుభవించు. 4) have objections; scruple, అభ్యంతరములు కలుగు.

**stic'kler, (స్టిక్ల(ర్))** *n.* a person who contends or insists stubbornly, sometimes over trifles, స్వల్పమునకు పీకులాడువాడు.

**stick'y, ★ (స్టికి)** 1) *a.* having adhesive qualities, అంటుకొనెడు. 2) tenacious, బంకయైన, జిగటయైన. 3) uncomfortably warm and humid, తేమగా, వెచ్చగా ఉన్న.

**stiff, ★★ (స్టిఫ్)** 1) *a.* rigid, బిర్రుగల. 2) not liquid, ద్రవంకాని. 3) obstinate, లొంగని, పెడసరమైన. 4) hard, కఠినమైన. 5) not easily bent; fixed, వంగని. 6) rigid, గట్టి. 7) hard to move, కదలని. 8) not able to move easily, తేలికగా కదలలేని. 9) drawn tight; tense; taut, బిర్రుగా, గట్టిగా ఉన్న. 10) not fluid; firm, ద్రవం కాదని, దృఢంగా ఉన్న. 11) dense; compact, సాంద్రంగా ఉన్న. 12) not easy or natural in manner; formal, పద్ధతిలో సహజం, తేలికగా ఉండని. 13) resolute; steadfast; unyielding, నిశ్చయంగల, లొంగని. 14) strong and steady in motion, కదలికలో దృఢంగాను, మార్పు లేకుండా ఉండు. 15) harsh or severe, కఠినం, తీవ్రం అయిన. 16) very strong; potent, చాలా దృఢం, శక్తిగల. 17) drunk, త్రాగి ఉన్న. 18) hard to deal with; hard; laborious, వ్యవహారం జరపటానికి కష్టమైన. 19) strongly built; stalwart; sturdy, దృఢంగా ఏర్పడిన.

***synonyms :*** austere, difficult, tough.
***antonyms :*** flexible, graceful, mild.

**stiff'en, (స్టిఫెన్)** 1) *vt.* to make stiff or stiffer, బిరుసుచేయు, కఠినత్వం కలుగజేయు. 2) –*vi.* harden, to become stiff or stiffer, బిరుసగు, గట్టిపడు, నిగుడు.

**stiff-heart'ed, stiff-necked, (స్టిఫ్‌హార్టిడ్, స్టిఫ్‌నెక్‌డ్)** *a.* stubborn; contumacious, హఠంగల, మూర్ఖమైన.

**stiff'ness, (స్టిఫ్‌నెస్)** *n.* not easily bent; fixed; rigid, బిరుసు, కఠినత్వం, హఠం, పెడసరం.

**sti'fle, (స్టిఫల్)** 1) *vt.* choke, ఊపిరి తిరుగకుండజేయు. 2) to stop the breath of; smother; suffocate, శ్వాసను అడ్డగించి చంపు. 3) quench, ఆర్పివేయు. 4) suppress, అణచివేయు, దాచివేయు, బయటపడకుండ జేయు. 5) to choke to death, ఊపిరి ఆడకుండా చేసి చంపు. 6) to keep back or down; stop; suppress, వెనుకపెట్టు, ఆపు, అణచివేయు. 7) to smother or extinguish, ఆర్పివేయు.

***synonyms :*** choke, muffle, strangle.
***antonyms :*** ease, encourage.

**stig'ma, (స్టిగ్మా)** 1) *n.* a brand, చురక, వాత, ముద్ర 2) reproach, మచ్చ, కళంకము, నింద. 3) a mark of disgrace or shame; stain or reproach on one's reputation, అవమానకరమైన గుర్తు, ఒకని గౌరవమునకు మచ్చ 4) a distinguishing mark or sign, ప్రత్యేక గుర్తు లేక చిహ్నం. 5) an abnormal spot or mark in the skin, especially one that bleeds or turns red during hysteria, శరీరం మీద గుర్తుంచుకోదగిన అసాధారణ గుర్తు. 6) an indication of a particular condition, such as hysteria, కాకిసొమ్మ (హిస్టీరియా) వంటి ప్రత్యేక పరిస్థితులను సూచించే గుర్తు. 7) the part of the pistil in flowering plants that receives the pollen, పూలుపూయు మొక్కల్లో అండకోశ భాగం. 8) a spiracle of an insect, ఒక క్రిమి యొక్క శ్వాస రంధ్రం. 9) a special mark burned on a slave or criminal; brand, బానిసలు, నేరస్తులకు గుర్తుగా వేసే చిహ్నం.

**stig'matize, (స్టిగ్‌మటైజ్)** 1) *vt.* to set some mark of disgrace on, వాతవేయు, గుర్తుపెట్టు, అపకీర్తి కలుగ జేయు, నిందమోపు. 2) reproach, తీవ్రంగా విమర్శించు. 3) to brand, నిందవేయు. 4) to produce stigmas or stigmata on, అపకీర్తి కలిగించు, నిందించు.

**stile, (స్టైల్)** 1) *n.* a step or steps for getting over a fence or wall, గోడయెక్కి దిగుటకు మెట్టు లేక మెట్లు. 2) a vertical piece in a panelled wall, the side of a door, or the like, అరలుగా ఉన్న గోడలో నిటారైన చెక్కముక్క. 3) an iron piece used as a pen to write on leaves in olden days, ఆకులపైన వ్రాయు గంటం.

**sti-let-to, (స్టిలెటో)** 1) *n.* a type of dagger with a narrow, pointed blade, కటారి, బాకు, ఒక విధమైన పిడిబాకు. 2) a small, sharp-pointed instrument for making eyelet holes in embroidery, కుట్టుపనిలో పదునైన మొన ఉండి కన్నాలను తెరవటానికి వాడే పరికరం.

**still,** ★★ (స్టిల్) 1) *a.* silent, నిశ్శబ్దంగానున్న. 2) motionless, కదలకుండ ఉన్న, నిశ్చలంగానున్న. 3) calm, నెమ్మదిగా నున్న. 4) staying in the same position or at rest; without motion; stationary, ఒకే స్థిరత్వం లేక నిశ్చలనంగా ఉన్న స్థితి, నిశ్చలన స్థితి. 5) without noise; quiet; tranquil, శబ్దం లేకుండా, శాంతంగా, నిశ్శబ్దంగా ఉన్న. 6) unruffled or undisturbed; free from waves, violent current, winds, or the like, ఎట్టి గలగల ధ్వని లేకుండా అలలు, తీవ్రమైన ప్రవాహాలు, గాలులవంటివి లేకుండా. 7) making no sound; silent, శబ్దం చేయని, నిశ్శబ్దమైన. 8) not loud; soft; low; subdued, పెద్దగా కాకుండా మందంగా. 9) not sparkling or bubbling, పొంగుతూ కాక, బుడగలతో కాక. 10) having to do with or designating a single photograph or an individual frame of a motion picture, చలన చిత్రంలో ఒక్క దృశ్యానికి, ఫోటోగ్రాఫుకు సంబంధించిన. 11) taking or showing single photographs as distinguished from a motion picture, చలనచిత్రాలలో నిశ్చలంగా ఉండే దృశ్యాలను తీసుకొనటం. 12) *–adv.* nevertheless, ఇప్పటికిని, ఇంకను, అప్పటికిని. 13) yet; ఇంకను, అయినను, అప్పటికిని. 14) ever, ఎప్పుడును. 15) even; yet, మరియును, మరికొంత. 16) in spite of some event, circumstance, or statement; nevertheless, సంఘటనలు, పరిస్థితులు లేక నివేదికలు ఉన్నా లేకపోయినా. 17) at this time; at that time, ఈ సమయంలో, ఆ సమయంలో. 18) in the future as in the past, భూతకాలంలో ఎలాగో అలాగే భవిష్యత్తులో కూడా. 19) without moving; quietly, కదలకుండా, శాంతంగా. 21) steadily; constantly; always; ever, స్థిరంగా, ఎల్లప్పుడు. 22)*–vt.* silence, శబ్దమణచు. 23) allay, pacify, నెమ్మదిపరచు. 24) to make calm or quiet, ప్రశాంత, నిశబ్దత 25)*–n.* a single photograph, as distinguished from a motion picture; photograph of a person or object at rest, విశ్రాంత స్థితిలోనున్న వస్తువు, చలనచిత్రం కాకుండా చలనంలేని ఒక ఛాయాచిత్రం దిగటం. 26) a still-life picture, ఒక నిశ్చలన జీవిత దృశ్యం. 27) stillness; silence; hush; calm, నిశ్చలనం, నిశ్శబ్దం.

**still'birth',** (స్టిల్‌బర్త్) 1) *n.* the birth of a dead child, జీవం లేకుండ పుట్టుక. 2) a child dead at birth, చచ్చిపుట్టిన బిడ్డ.

**still'born',** (స్టిల్‌బార్న్) 1) *a.* dead when born, జీవం లేకుండ పుట్టిన. 2) destined never to be realized, ఎప్పుడూ గ్రహించలేకుండా జరుగు. 3) that fails utterly to attract an audience, ప్రేక్షకులను ఆకర్షించటంలో విఫలమైన.

**still'ness,** (స్టిల్‌నెస్) 1) *n.* silence, నిశ్శబ్దత. 2) motionlessness, కదలమి. 3) quietness, నెమ్మది. 3)calmness, శాంతం.

**stilt,** (స్టిల్ట్) 1) *n.* crutch; one of a pair of poles, each with a support for the foot at some distance above the ground, మరకాలు, ఊతకోల, ఆనుకర్ర. 2) a long post or pole used to support a house, shed, or other building, above water or swampland, ఊతం, ఊతం పెట్టిన కర్రలు. 3) a wading bird with very long, slender legs and a slender, sharp bill, that lives in marshes, చిత్తడి నేలలో నివసించే ఒక పక్షి. 4) *–vt.* to raise on or as if on stilts, మరకాళ్ళపై నిలుపు.

**stim'ulant,** (స్టిమ్యులంట్) 1) *a.* rousing to (mental or physical) action; stirring; inspiring, ఉత్సాహం కలిగించే, రేపెడు, ప్రోత్సాహకమైన. 2) *–n.* a food, drug, or medicine, that temporarily increases the activity of the body or some part of the body, ప్రేరేపకం, ఉత్తేజకం. 3) something that excites, stirs, or stimulates, ఉత్తేజితము చేయునది. 4) motive or influence that rouses one to action, ఒక వ్యక్తి చర్యలను ప్రేరేపించే ఉత్సాహకారకం.

**stimu-lat'e,** ★★ (స్టిమ్యులేట్) 1) *vt.* excite, రేపు, చుఱుకు పుట్టించు. 2) to spur on; stir up; rouse to action, ఉసికొల్పు, పనిచేయునట్లు ప్రేరేపించు. 3) to increase temporarily the functional activity of (the body or some part of the body, especially a nerve), తాత్కాలికంగా శరీర క్రియలను ప్రేరేపించు. 4) to excite with alcoholic liquor; intoxicate, సారాయి ద్రవాలతో శరీరమును ఉత్తే జితము చేయు.

***synonyms :*** animate, foment, provoke.
***antonyms :*** discourage, pacify.

**stimu-lat'ion,** (స్టిమ్యులేషన్) 1) *n.* stimulating, రేపుట, ప్రేరేపించుట. 2) excitement, irritation, కొన్ని మందుల వలన పుట్టు చురుకు.

**stim'ulative** (స్టిమ్యులేటివ్) = Stimulant.

**stim'ulus,** ★★ (స్టిమ్యులస్) *n.*(*pl. stimuli*) = stimulant.

**sting,** ★ (స్టింగ్) 1) *n.* the sharp-pointed portion of a poisonous insect, తేలు మొ. వాని కొండి. 2) pierce with a s., the thrust of a s, పోటు, కుట్టుట. 3) the act of stinging, కుట్టుట. 4) a wound caused by stinging; prick; wound, కుట్టిన గాయం. 4) the pain or smart of such a wound, కుట్టిన గాయమువలన బాధ, నొప్పి. 5) the sharp-pointed part of an insect, animal, or plant that pricks or wounds and often poisons, కుట్టు, గాయపరచు, జంతువు లేక వృక్షము యొక్క సూదిమొన. 6) (botany) a stiff, sharp-pointed, glandular hair that emits an irritating fluid when touched, as on the nettle; stinging hair,

కొన్ని చెట్లలో గ్రంధులు కలిగి, గట్టిగా తాకినచో సూదుల వలె నుండి ద్రవమును చిలికెడి వెంట్రుకలవంటి భాగములు. 7) a sharp pain or wound, తీవ్రమైన నొప్పి లేక గాయం. 8) something that causes a sharp pain, తీవ్రమైన నొప్పి కలిగించు. 9) stinging quality; capacity to sting or hurt, కుట్టు గుణం, కుట్టి గాయపరచు సామర్థ్యం 10) an illegal scheme, such as a swindle, theft, or confidence game, ధైర్యంగా, మోసగించదగిన, దొంగతనం చేయగలిగిన అనైతిక ప్రణాళిక. 11) –*vt.* to pierce or wound with a sharp-pointed organ (often) bearing a poisonous fluid, కొండితో కుట్టు, పొడుచు, మిక్కిలి నొప్పించు 12) (of certain plants or substances) to produce irritation, rash, or inflammation in (a person's skin) by contact, దద్దుర్లు, మంట కలిగించే కొన్ని మొక్కలు.. 13) to affect with a tingling pain, burning sensation, sharp hurt, or the like, సుర సురలాడే నొప్పి, మంట, గాయాలతో బాధవంటివి కలిగించు. 14) to affect with a sudden, sharp mental pain; cause to suffer mentally, అకస్మాత్తుగా కలిగిన ఒక మానసిక అస్వస్థత.

**sting'iness, (స్టిన్జినెస్)** *n.* mean about spending or giving money; not generous, లోభితనం.

**stin'gy (స్టిన్జి)** 1) *a.* mean about spending or giving money; not generous; miserly, లోభియైన, పిసినారియైన. 2) having a sting; stinging, (స్టింగీ) కుట్టెడు, నొప్పించెడు. 3) poor in quantity or amount; scanty; meagre, పరిమాణంలో, ధనంలో తక్కువతనం.

**stink, (స్టిన్క్)** 1) *n.* stench; a very bad smell, కంపు, దుర్గంధం. 2) loud complaint or criticism; public clamor, పదుగురి విమర్శ. 3) –*vi.* to have a very bad smell, కంపుకొట్టు. 4) to have a very bad reputation; be in great disfavor, చాలా చెడుపేరు ఉన్న. 5) to be poor in quality, ఏమాత్రం ఇష్టం లేకపోవు. 6) be inferior, తక్కువ రకమునకు చెందు.

**stint, (స్టిన్ట్)** 1) *n.* limit; limitation, మితం, మట్టు. 2) an amount or share set aside, కొంత సొమ్ము లేక భాగం విడిగా పెట్టు. 3) an allotted portion of work; task assigned, పనిలో నిర్దేశింపబడిన భాగం. 4) a stop, ఆపుదల. 5) –*vt.* restrain; restrict, మితములో పెట్టు, మట్టుపరచు. 6) stop, నిలుపు. 7) to keep on short allowance; be saving or careful in using or spending; limit, ఖర్చుచేయుట, ఉపయోగించుటలో జాగ్రత్త. 8) to stop, ఆపు, నిలుపు. cease. 9) –*vi.* to be saving; get along on very little, పొదుపు చేయు, కొద్ది మొత్తంలో సర్దుకుపోవు. 10) to cease action; desist, పనిని ఆపివేయు.

**sti'pend, (స్టైపెన్డ్)** 1) *n.* pay, fixed or regular pay; salary, జీతం, సంబళం. 2) a fixed, periodic allowance, as to a student holding a scholarship, విద్యార్థికి ఉపకార వేతనం నిర్ణీత సమయానికి చెల్లించే నిర్దేశిత భత్యం.

**sti'pen'diary, (స్టైపన్డియరి)** 1) *a.* receiving a stipend, జీతం పుచ్చుకొనెడు. 2) paid for by a stipend, నిర్ణీత వేతనం కొరకు చెల్లించే. 3) of or having to do with a stipend, నిర్ణీతవేతనానికి సంబంధించిన. 4) performing services for regular pay, నిర్ణీత వేతనం కొరకు సేవ చేయు. 5) –*n.* a person who receives a stipend; salaried clergyman, official, or the like, జీతం పుచ్చుకొనువాడు.

**stip'ple, (స్టిపల్)** *vt.* to engrave by means of dots, చుక్కలతో చెక్కు.

**stip'ulate, (స్టిప్యులేట్)** 1) *vi.* contract, to make an express demand or arrangement (for), ఒడంబడిక చేసికొను, నిర్దేశించు. 2) to make a bargain or contract; covenant, కాంట్రాక్టు లేక ఒడంబడిక.

**stip'u-la'tion, (స్టిప్యులేషన్)** 1) *n.* agreement; a definite arrangement, ఒడంబడిక, పరస్పర సమ్మతంతో చేసికొనిన ఏర్పాటు. 2) agreement; bargain, ఒప్పందం. 3) a condition in an agreement or bargain, ఒప్పందంలోని నిబంధన. 4) the act of stipulating, ఒప్పందం కుదుర్చుకొనుట.

**stir, ★★ (స్టి(ర్))** 1) *vt.* to set in motion; move; shake, కదలించు, ఆడించు. 2) agitate, కలియబెట్టు. 3) rouse, excite, పురికొలుపు, రేపు. 4) to change the position or situation of; move, especially slightly, పరిస్థితిని కొద్దిగా మార్చు. 5) to mix by moving around with a spoon, fork, stick, or some other implement or device; or with the hand, గరిటె, చెంచా మొదలైన వానితో లేక చేతితో కలియబెట్టు. 6) to excite to feeling, emotion, or passion; affect strongly; move, ఒక భావాన్ని, ఉద్రేకాన్ని లేక ఉద్వేగాన్ని రేపటానికి ప్రయత్నంచేయు. 7) to move to action; incite; instigate, పనిలోనికి దిగు, ప్రేరేపించు. 8) to bring into notice or debate, గమనికలోనికో, చర్చలోనికో తీసుకొని వచ్చు. 9) –*vi.* to move about; be active, కదలు, మెదలు. 10) to pass from rest or inaction to motion or action; begin to move, especially slightly; budge, విశ్రాంతి నుంచి పనిచేయుటలోకి మారు. 11) to become active, much affected, or excited, చురుకుగా తయారగు లేక ఉద్రేకమును పొందు. 12) to be in circulation; be current, ప్రచారంలో ఉండు, అధునాతనంగా ఉండు. 13) to be mixed with a spoon, fork, or some other implement, or with the hand, గరిట, చెంచా మొదలగు వానితో లేక చేతితో కలియబెట్టబడు. 14) –*n.* movement; action, కదలిక. 15) a state of motion, activity, briskness, or bustle, చలన స్థితి, కార్యము, అల్లరి, కలత, సద్దు, సందడి. 16) excitement, ఉద్వేగం. 17) emotion; impulse; feeling, ఆక్రోశం. 18) the act of stirring, కలతపెట్టుట కలియబెట్టుట.

**stir'rup,** (స్టరప్) 1) *n.* a support for a rider's foot, that hangs from the side of a saddle, రికాబు, కాలుపెట్టుకొను బద్ద అంకవెన్నె. 2) something shaped like a stirrup, especially a U-shaped clamp or support, రికాబువలెనుండు.

**stitch,** ★★ (స్టిచ్) 1) *vt.* sew, to make stitches in, కుట్టు. 2) fasten or ornament with stitches, కుట్లతో అలంక రించు. 3) to fasten (cartons or the like) by stapling, పెట్టెలవంటి వానిని కలిపి బిగించు 4)–*n.* one complete movement of a threaded needle through cloth in sewing or embroidery, or through skin, or flesh, in surgery, కుట్టు. 5) one complete movement of the needle or other implement, as in knitting, crocheting, tatting, or lacemaking, సూది లేక ఇతర పరికరములతో అల్లిక, లేసులు చేయుటలో ఒక వరుస పూర్తిచేయు. 6) a particular method of taking stitches, or the kind of work thus produced, కుట్టు వేయుటలో ప్రత్యేక విధానం. 7) a loop or portion, as of thread or yarn, made by a stitch, కుట్టుతో ఏర్పరచిన ఉగ్గు, దారం లేక నూలు. 8) a piece of cloth or clothing, వస్త్రపు ముక్క. 9) a small bit, చిన్న ముక్క. 10) a sudden, sharp, stabbing pain, అకస్మాత్తుగా కలిగిన పొడిచిన బాధ.

**stith'y,** (స్టిథీ) *n.* an iron or steel block on which metals are hammered and shaped, కంసాలివాని దాగలి.

**stoat,** (స్టోట్) *n.* an ermine in its summer coat of brown, (శీతకాలమందు బొచ్చు దట్టంగా పెరిగియున్న) అడవి పిల్లి.

**stoc-ca'de,** (స్టొకేడ్) *n.*a straight thrust in fencing, కత్తిపోటు; కత్తియుద్ధ క్రీడలో నేరుగా పొడుచునట్టి ఒక విన్యాసం.

**stock,** ★★★ (స్టాక్) 1) *n.* trunk, చెట్టుబోదె. 2) pillar, ముఖ్యభాగం, స్తంభం. 2) race, వంశం. 3) fund, మూలధనము. 3) accumulation, చేర్చి పెట్టబడినది. 4) things for use or for sale; supply used as it is needed, ఉపయోగమునకు గానీ, అమ్మకమునకు గానీ ఉంచిన వస్తువులు. 5) cattle or other farm or ranch animals; livestock, పశువులు. 6) the capital of a company or corporation, divided into portions or shares of uniform amount, ఒక వ్యాపార సంస్థ యొక్క భాగములుగా చేయబడిన మూలధనం. 7) a debt owed, especially by a nation, city, or other government, to individuals who receive a fixed rate of interest, దేశము, నగరం లేక ఇతర ప్రభుత్వం వ్యక్తులకు చెల్లించవలసిన అప్పు. 8) the descendants of a common ancestor or ethnic group; family or race; lineage, వంశమూల పురుషుడు. 9) an original ancestor of a family, tribe, or race, వంశమూల పురుషుడు. 10) a race or other group of closely related animals or plants in a breed or species, ఒక వర్గంలోని మొక్కల, జంతువుల జాతి. 11) a group of related languages, సజాతీయ భాషల వర్గం. 12) the main upright part of anything; vertical beam, నిటారుగాఉన్న దానిలో ప్రధాన భాగం, ప్రధాన స్తంభం. 13) a part used as a support or handle; part in which other parts are inserted or to which they are attached, especially, మూలంగా లేక చేతిపిడిగా ఉపయోగించే భాగం. 14) the handle of a whip, fishing rod, or the like, కొరడా, చేపలగాలం, కర్ర వంటివాని చేతిపిడి. 15) an adjustable wrench for holding screw-cutting dies, మార్చగలిగిన రెంచి. 16) a carpenter's boring tool; brace, వడ్రంగి బరమ. 17) the body of a carpenter's plane, consisting of the frame or block which holds the blade, వడ్రంగి చిత్రిక యొక్క శరీరం. 18) the raw material from which anything is made, ముడి పదార్థం. 19) water in which meat, fish, or vegetables have been cooked, used as a base for soups, sauces, and gravies, మాంసం, చేపలు, కూరగాయలు మొదలైన వానిని ఉడికించిన నీరు. 20) the lower part of a tree trunk left standing; stump, నిటారుగా ఉన్న చెట్టు బోదె యొక్క భాగం. 21) the main stem of a plant or tree, as distinguished from the root and branches, వేళ్ళు కొమ్మలుగాక మిగిలిన మ్రానుభాగం. 22) a block of wood: log, దుంగముక్క. 23) something lifeless, motionless, or void of sensation, ప్రాణంలేని, చలనంలేని, స్పర్శలేని 24) a person who is senseless and lifeless like a block or log; stupid person, ప్రాణము, జ్ఞానం లేక దుంగవలె ఉండు వ్యక్తి, మూర్ఖుడు. 25) an old-fashioned stiff neckcloth, used in place of the modern collar and tie, పాత రోజులలో కాలరు, టైకి బదులుగా వాడుతూ ఉండే వస్త్రం. 26) cabbage or colewort, క్యాబేజీ లేక దాని ఇతర రకములు, నూల్‌కోల్. 27) s-s = బొండకొయ్య అనెడు దండన సాధనం. 28) take s. of = ఉండజూచుకొను, ఋజువు చూచుకొను, నిలువ సరకు లెక్క చూచుకొను. 29) –*vt.* store; to lay in a supply of; supply, ప్రోగుచేయు, చేర్చిపెట్టు. 30) to keep regularly for use or sale, అమ్మకానికో, ఉపయోగానికో ఉంచు. 31) to furnish with horses, cattle, or other livestock, గుర్రాలతో, పశువులతో సమకూర్చు. 32) to sow (land) with grass, clover, or the like, నేలపై గడ్డి, చెత్తవంటివానితో శుభ్రం చేయు.

**stock-ade',** ★ **(స్టాకేడ్)** 1) *n.* a defensive wall or fence of large, strong posts fixed upright in the ground, (శత్రువులు చొరకుండ) దట్టంగా కొయ్యలు నాటి రక్షణార్థం కట్టిన దడి, కాట్రగడ. 2) a pen or other place of confinement for human beings or animals, now especially one enclosed by a wire fence, పశువులను, మనుష్యులను ఉంచే దొడ్డి. 3) a place of confinement on a military post for soldiers awaiting court-martial or sentenced to short terms, కొద్దిపాటి శిక్ష లేక సైనిక దళాల శిక్ష (కోర్ట్‌మార్షల్) కోసం సైనిక కేంద్రంలో ఎదురు చూస్తున్న వారికోసం ఏర్పాటు చేసిన రక్షకస్థలం. 4) *–vt.* to protect, fortify, or surround with a stockade, రక్షించు, కాపాడు, చుట్టుముట్టిన భద్రతాస్థలం.

**stock'ing,** ★ **(స్టాకింగ్)** 1) *n.* a close-fitting, usually knitted covering of wool, cotton, nylon, silk, or other fabric, for the foot and leg, మేజోడు. 2) anything suggesting a stocking, such as a patch of color on an animal's leg, మేజోడు వంటి, జంతువు కాలిపై ఉండే మచ్చ.

**stock'still',** **(స్టాక్‌స్టిల్)** *a.* perfectly still, కదలక మెదలకయున్న.

**sto-ic,** **(స్టోయిక్)** 1) *n.* a severe ascetic, విరాగి, సుఖదుఃఖములకతీతుడు. 2) a member of the ancient school of philosophy founded at Athens by Zeno, ప్రాచీనకాలంలో గ్రీసు మొదలైన చోట్ల ఉన్న తత్త్వవేత్తల సంఘం వంటిదాని సభ్యుడు. 3) *–a.* having to do with or belonging to the school of the Stoics or its system of philosophy, అటువంటి తత్త్వవేత్తల వర్గమునకు చెందినవాడు.

**sto'ical,** **(స్టోయికల్)** *a.* = stoic; tending to remain, unemotional especially showing admirable patience and endurance in the face of adversity, ఆవేశమునకు అతీతుడై, ప్రశంసింప దగిన ఓర్పు చూపు.

**stoicism,** **(స్టోయిసిజమ్)** *n.* the philosophy of the stoics, వైరాగ్యం, సుఖదుఃఖములవలన వికారం పొందని తత్త్వము.

**stoke,** **(స్టోక్)** 1) *vi.* to stir or, tend a fire, (నిప్పు) రాజుకొను.

**stok'er,** **(స్టోకర్)** 1) *n.* a worker who tends the fires of a furnace or boiler, పొగయంత్రములో బొగ్గువేసి నిప్పు కదల్చువాడు. 2) a mechanical device for putting coal in a furnace automatically, తనంతట తానే కొలిమిలో బొగ్గు వేయగలిగిన యాంత్రిక ఏర్పాటు.

**stole,** **(స్టోల్)** *p. t.*of *steal.* 1) *n.* a narrow strip of silk or other material worn over the shoulders by a clergyman during certain church functions, చర్చిలో గురువు పూజా కార్యక్రమములో భుజములపై ధరించు పట్టీ. 2) a woman's scarf or similar garment of fur or cloth, worn usually with the ends hanging down in front, స్త్రీల ఒక ప్రత్యేక దుస్తు. 3) a long robe, పొడవైన దుస్తు.

**stol'en,** **(స్టోలెన్)** *p. p.*of *steal.– p. a.* to take (something) that does not belong to one; take dishonestly, దొంగిలింపబడిన.

**stol'id,** **(స్టొలిడ్)** *a.* stupid, dull, మిక్కిలి మొద్దైన, జడుడైన, అతిమందబుద్ధి గల.

**sto-lid'ity,** **(స్టొలిడిటి)** *n.* stolid quality or condition, అతిమందబుద్ధి, జడత్వం.

**sto'ma,** **(స్టోమ)** *n.* one of the breathing holes belonging to the leaves of plants, చెట్ల ఆకులందు గాలి పీల్చు రంధ్రములలో ఒక రంధ్రం.

**stom'ach,** ★★ **(స్టమక్)** 1) *n.* the large muscular bag in the body which first receives the food and digests some of it before passing it on to the intestines, అన్నాశయం, అన్నకోశం, ఆమాశం, జీర్ణాశయం, కడుపు. 2) appetite, ఆకలి. 3) inclination, ఇష్టం. 4) any portion of the body of an invertebrate capable of digesting food, వెన్నెముకలేని జంతువులలో ఆహారమును జీర్ణంచేయు శరీరభాగం. 5) the part of the body containing the stomach, abdomen; belly, శరీరంలోని పొట్ట, ఉదరంగల భాగం. 6) appetite for food, ఆహారం కొరకు కలుగు ఆకలి. 7) desire; liking, ఇష్టం, కోరిక. 8) disposition, స్వభావం, చిత్తవృత్తి. 9) spirit; temper; heart, భావం, నిగ్రహం, హృదయం. 10) pride; haughtiness, గర్వం, అహంకారం. 11) anger; irritation, కోపం, క్రోధం. 12) *–vt.* brook; to put up with; bear; endure, సహించు. 13) to be able to eat or keep in one's stomach, తినగలుగు, కడుపులో ఉంచుకొనగలుగు.

**sto-mach'ic,** **(స్టమకిక్)** 1) *a.* of or having to do with the stomach; gastric, ఆమాశయ సం., ఆకలి పుట్టించెడు. 2) beneficial to the stomach, digestion, or appetite, ఆకలికి, ఉదరానికి, జీర్ణక్రియకు ఉపయోగకరమైన. 3) *–n.* a medicine for the stomach, జీర్ణశక్తి వృద్ధిచేసెడి మందు.

**stomatitis,** **(స్టమాటిటిస్)** *n.* inflammation of the interior of the mouth, ముఖపాకం, ఆస్యపాకం (నోటిలోపలి వాపు).

**stone,** ★★★ **(స్టోన్)** 1) *n.* the hard, compact mineral material of which rocks are made up, రాయి,శిల. 2) hard matter that is not metal, లోహం కాని కఠిన పదార్థం. 3) a precious stone; gem; jewel, రత్నం. 4) a stone in the kidneys, మూత్రపిండాలలో రాయి. 5) testicle, వృషణం. 6) weight in carats, పదునాలుగు రతుల తూనిక. 7) nut, కొన్ని కాయలలోని టెంక, గింజ లేక ముట్టె, పిక్క. 8) a particular kind of rock or hard mineral matter, ఒక రకమైన శిల లేక కఠిన పదార్థం. 9) a piece of rock, especially


stone

one of a small or moderate size, ఒక చిన్న శిల. 10) a piece of rock of definite size or shape, used for a particular purpose, such as building or paving, ప్రత్యేక పరిమాణం, ఆకారం కలిగిన ప్రత్యేక పనులకు ఉపయోగించు రాయి. 11) a block, slab, or pillar set up as a monument, boundary mark, or the like, పలక, స్థంభము లేక శిలాఫలకము, జ్ఞాపకార్థముగా, సరిహద్దు గుర్తుగా వాడబడినది. 12) a shaped piece of rock for grinding or sharpening something; grindstone, millstone, or whetstone, నూరుడు రాయి, తిరగలి, విసుర్రాయి. 13) a small, hard, rounded object resembling a stone or pebble, such as a hailstone, వడగండ్లవలె చిన్నదిగా, గట్టిగా, గుండ్రంగా ఉండే రాయి వంటి వస్తువు. 14) any impure material, such as sand particles, embedded in glass, గాజులో కూర్చిన ఇసుక రేణువులవంటి మలిన పదార్థము. 15) the hard covering of a seed, especially that of a soft, pulpy fruit, విత్తనంపైగల గట్టి పెంకు. 16) (medicine) something hard and rounded like a stone, that sometimes forms in the kidney, urinary bladder, or gall bladder, causing sickness and pain; calculus, మూత్రవిసర్జన బాధ, మూత్రపిండములలో ఏర్పడిన రాళ్ళు. 17) a disease characterized by the presence of such a formation, మూత్రపిండములలో రాళ్ళు ఏర్పడిన జబ్బు. 18) a British measure of weight, equal to 14 pounds or 6.35 kilograms for man and large animals, బ్రిటీష్ పద్ధతిలో బరువుకు ప్రమాణం. 19) (printing) a flat table with a top of stone or (now usually) metal on which type is imposed; imposing stone or table, అచ్చుపనిలో రాతి చాప ఏర్పాటుచేయు చదునైన బల్ల. 20) *–vt.* to throw stones at; drive by throwing stones, to pelt with stones, రాళ్ళతో కొట్టు. 21) to kill by throwing stones, kill by hurling stones, రాళ్లు రువ్వి చంపు. 22) to remove seeds, గింజలు లేక పిక్కలు తీసివేయు. 23) to put stones on; pave, build, line, or support with stone, రాళ్ళువేయు. 24) to rub or polish with a stone; sharpen on a stone, రాయిలో రుద్దు లేక మెరుగుపెట్టు. 25) to take the stones or seeds out of, టెంకను, విత్తనములను బయటకు తీయు.

**stone'-blind, (స్టోన్‌బ్లైన్డ్)** *a.* completely blind, బొత్తిగా గ్రుడ్డియైన.

**stoneboat, (స్టోన్‌బోట్)** *n.* 1) a flat-bottomed sled without runners for hauling stones or other heavy objects over short distances, రాళ్ళు విసిరే యంత్రం. 2) a platform hung below the axles of a wagon, used for similar purposes, ఒక బండియొక్క క్రింది భాగంలో కొద్ది దూరానికి రాళ్ళు విసరటానికి ఏర్పాటు చేసిన వేదికవంటి ఏర్పాటు.

**stone-broke, (స్టోన్‌బ్రోక్)** *a.* 1) totally without funds, సంపూర్తిగా ధనంలేని. 2) penniless, బికారియైన. 3) ruined, శిథిలమై పోయిన. 4) stony, బిఱ్ఱ బిగిసి పోయిన.

**stone bruise, (స్టోన్‌బ్రూయిజ్)** a bruise caused by a stone or other hard object, especially one on the sole of the foot or the side of a tire, రాయి వలన కములినదెబ్బ.

**stone canal, (స్టోన్‌కెనాల్)** a duct in the water-vascular system leading from the madreporite to a vessel around the mouth, మానవ శరీరంలోని ఒక నాళము.

**stonecat, (స్టోన్‌క్యాట్)** *n.* a yellowish-brown, freshwater catfish that reaches a length of about one foot, దాదాపు ఒక అడుగు పొడవు ఉండే ఒక జాతి చేప.

**stone cell, (స్టోన్‌సెల్)** (botany) a short, hardened cell that serves to support other tissues, found especially in seeds and fruit; sclereid, శిలాకణము, పండ్లలో, విత్తనాలలో ఉండే గట్టిభాగం.

**stonechat, (స్టోన్‌ఛాట్)** *n.* a small European songbird, whose alarm note sounds like pebbles striking together, గులకరాళ్ళ గలగల వంటి కూతగల ఐరోపా ఖండపు ఒకజాతి పక్షి.

**stone coal, (స్టోన్‌కోల్)** 1) mineral coal, or coal dug up from the earth, as distinguished from charcoal, రాక్షసి బొగ్గు, భూమి నుంచి త్రవ్వితీసే బొగ్గు. 2) a hard variety of such coal; anthracite, ఈ రాక్షసి బొగ్గులో గట్టి రకము.

**stone-cold, (స్టోన్‌కోల్డ్)** *a.*1) cold as stone, అతిశీతలము, గడ్డకట్టి పోయేటట్లు చేసే శీతలము. 2) quite cold, అతి శీతలము.

**stone color, (స్టోన్ కలర్)** 1) a dark, dull bluish gray, తక్కువ కాంతిగల ముదురు నీలంతో కూడిన బూడిదరంగు. 2) a brownish gray, గోధుమ ఛాయ బూడిదరంగు.

**stone crab, (స్టోన్‌క్ర్యాబ్)** an edible crab of the Atlantic coast, తినేపీత.

**stone'dead, (స్టోన్‌డెడ్)** *a.* quite dead; dead as stone; lifeless, పూర్తిగా ప్రాణము పోయిన.

**stone'deaf', (స్టోన్‌డెఫ్)** *a.* totally deaf, అతిచెవుడైన, బండ చెవుడు ఉన్న.

**stone'fruit, (స్టోన్‌ఫ్రూట్)** *n.* a fruit having a stone, drupe, టెంక పిక్కగలపండు.

**stone-pit, (స్టోన్‌పిట్)** *n.* a mine or a place where stones are available in plenty, ఱాళ్ళగని.

**stone'-still, (స్టోన్‌స్టిల్)** *a.* perfectly motionless, కదలక మెదలక ఉన్న.

**stone's-throw,** **(స్టోన్‌థ్రో)** *n.* a short distance, ఋవ్వినఱాయి పోవునంత దూరము.

**ston'y,** **(స్టోని)** *a.* 1) having many stones or out croppings of rock, ఱాతి సం., ఱాతితో చేసిన, రాతివంటి; రాళ్ళతో నిండిన, రాళ్లు బయటకు వెలువడే. 2) hard like stone; very hard, చాలా గట్టియైన, రాతి అంత గట్టిదనం గల. 3) cold and unfeeling, గడ్డకట్టి పోయేటట్లు. 4) without expression or feeling, ఎటువంటి భావాలు, భావ ప్రకటన ముఖంలో లేక బిగిసి పోయిన. 5) petrifying; stupefying, నిర్ఘాంతపడిపోయిన. 6) stone-broke, రాయివలె నిలిచిన. 6) made of stones or stone, రాళ్ళతో చేసిన. 7) (of a fruit) having a stone, టెంక కలిగిన (పండు). 8) having no money at all, అసలు ధనములేని.

**stood,** **(స్టుడ్)** *pt.* & *p.p.*of *stand.* to be upright on one's feet, నిలిచితిని, నిలుచుంటిని, నిలిచితిమి, నిలిచెను మొ॥వి.

**stool,** ★ **(స్టూల్)** *n.* 1) a backless seat with legs, మూడుకానీ నాలుగుకానీ కాళ్లుగల ఎత్తుపీట. 2) commode, మఱుగుదొడ్డిలో నుండు బల్ల. 3) faeces, విరోచనము, మలము.

**stoop,** **(స్టూప్)** *vt.* 1) to lower by bending forward; bow, bend forward, ముందుకువంగు. 2) submit, లొంగు, అణగు. 3) condescend, నీచకార్యము చేయుటకు సమ్మతించు. 4) alight, క్రిందవాలు. 5) swoop, పైనబడు. 6) to humble; subdue; subject, లొంగిపోవు, లోబడు. 7) –*vi.* to bend forward, ముందుకు వచ్చు. 8) to carry the head and shoulders bent forward, ముందుకు వంగు. 9) (of trees, precipices, or other natural outgrowths) to bend forward and downward; slope, (చెట్లు మొదలగునవి) ముందుకు లేక క్రిందకు వంగు. 10) to lower oneself; descend, క్రిందకు దిగిపోవు. 11) to submit; yield, లొంగు, లోబడు. 12) to descend from a height, పై నుంచి క్రిందకు దిగు. 13) –*n.* an act of stooping; bending forward, ముందుకు వంగుట, వంపు, గూను.

**stoor, stour,** **(స్టూర్)** *ns.* dust in motion, hence commotion, bustle, రేగి ఎగిరెడు ధూళి, యుద్ధము, అల్లరి, గల్లంతు.

**stop,** ★★★ **(స్టాప్)** *vt.* 1) to keep from moving, acting, doing, being, or working, discontinue, నిలుపు, చాలించు. 2) to hold back; restrain; prevent, అడ్డగించు, ఆటంకపఱచు. 3) render impassable, త్రోవలేకుండజేయు. 4) close up, (రంధ్రము మొ. వానిని) మూయు. 5) stanch, స్రవించకుండ జేయు, కట్టివేయు. 6) to cut off; withhold, ఖండించు, ఆపివేయు. 7) to put an end to; interrupt; check, నిలిపివేయు, అడ్డుపడు, ఆపు. 8) to close (a hole or opening) by filling (it);fill holes in; close, రంధ్రమును పూడ్చివేయు, రంధ్రములు పూడ్చు. 9) to close (a vessel) with a cork, plug, or the like; shut up (something) in a closed vessel or place, పాత్రను, బిరడా లేక మూతతో మూసివేయు. 10) to block (a way); obstruct, నిరోధము ఏర్పరచు. 11) to defeat by a knockout in boxing, ముష్టి ఘాతములతో ఓడించు. 12) to bring down or kill by the action of a weapon, ఓడించుట లేక ఆయుధముతో చంపు. 13) to instruct a bank not to honor (a check, bill, or other negotiable form) when presented, బ్యాంకుకు చెక్కు లేక బిల్లును మంజూరు చేయకుండా ఆజ్ఞ ఇచ్చు. 14) – *vi.* to cease to move; stay; halt, నిలుచు, ఆగు. 15) to halt and remain; stay on, నిలిచిపోవు, ఉండిపోవు. 16) to leave off acting, doing, or being; come to an end; discontinue; cease, చేయుట, ఉండుటను వదలివేయు, కొనసాగించకుండా ఆపు. 17) –*n.* the act of coming to a halt; cessation of onward movement, నిలుపు. 18) hindrance, ఆటంకము, అడ్డగింత. 18) a mark of punctuation, వ్రాతలో విరామము తెలుపు గుఱుతు. 19) a stay or halt in the course of a journey, ప్రయాణం మధ్యలో ఆగిపోవు. 20) the fact or condition of being stopped, ఆపుట. 21) a place where a stop is made, నిలుపుదల జరిగిన స్థలము. 22) a thing that stops; obstacle, అడ్డంకి, అవరోధము. 23) a plug or cork; stopper, మూత, బిరడా. 24) a punctuation mark that normally indicates some kind of pause, such as a comma, semicolon, colon, question mark, exclamation point, and dash, విరామ చిహ్నము. 25) a full stop; period, పూర్ణ విరామ చిహ్నము. 26) a word used in telegrams and cables, instead of a period, టెలిగ్రాములలో వాడు పదము. 27) (photography) the aperture of a lens, or the focal number indicating this, కటకము యొక్క రంధ్రము, ద్వారము. 28) p, b, t, d, k, and g (as in go ) are stops, పరుషములు.

✦ **'ఆపుచేయు' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| *1. stop* | : | to prevent movement, action etc., కదలిక, పని మొ॥ వాటిని నిరోధించు, ఆపుచేయు |
| *2. hinder* | : | to hold back, get in the way of, వెనుకకు నెట్టు, ఆటంకపరచు. |
| *3. halt* | : | to stop for a time, కొద్దిసేపు ఆగు. |
| *5. impede* | : | to obstruct, stand in the way of, అవరోధం కలిగించు. |
| *6. detain* | : | to stop for a time, కొంతకాలం ఆపివుంచు. |
| *7. debar* | : | to officially prevent some one from doing something, పనిచేయకుండా అధికారికంగా ఆపు. |

8. *obstruct* : to prevent someone from doing something, పనిచేయ కుండా అడ్డగించు.

9. *block* : to stop something from moving or flowing, ఒక వస్తువు కదలకుండా లేదా ద్రవం ప్రవహించ కుండా నిలిపివేయు.

10. *hamper* : to get in the way of, దారికడ్డంగా ఉండు, ఆటంకంగా ఉండు.

11. *interrupt* : to stop something for a short time, కొంతసేపటి వరకు అంతరాయం కలిగించు.

11. *intercept* : to attack on the way from one place to anonther, మార్గమధ్యంలో అడ్డగించు.

12. *prevent* : to stop from doing, అడ్డుకొను, నిరోధించు.

13. *forbid* : to order someone not to do something, ఒకరిని పనిచేయకూడ దని ఆదేశించు.

14. *clog* : to block something, అవరోధం కలిగించు.

**stop bath, (స్టాప్‌బాత్)** an acid solution used to halt the developing process in photography; shortstop, ఫోటోగ్రఫీలో ఫిలిమ్ డెవలప్‌మెంట్‌ను ఆపివేయటానికి ఉపయోగించే ఆమ్లము.

**stop'cock', (స్టాప్‌కాక్)** *n.* a device for turning the flow of a liquid or gas on or off; faucet; valve, నీళ్లు మొ.వి. పో విడుచుటకును, నిలుపుటకును వీలుగా నేర్పఋపబడిన మఱగొట్టము.

**stope, (స్టోప్)** *vt.* 1) excavate, to mine in stopes, త్రవ్వు, తొలుచు. 2) –*n.* excavation, a steplike excavation in a mine to take out the ore after shafts have been sunk, సొరంగము, మెట్లు తొలుచుట.

**stop'page, (స్టాపిజ్)** *n.* 1) stopping, నిలుపుట. 2) standing still, నిలిచిపోవుట. 3) obstructing, అడ్డగింత, అడ్డము.

**stop'per, stop'ple, (స్టాప(ర్), స్టాపుల్)** *n.* 1) a plug or cork for closing the opening of a bottle, tube, or other container, సీసాగొట్టం లేక ఇతర పాత్రలను మూసే బిరడ (డా). 2) a person or thing that stops, దేనినైనా నిలిపివేసే వ్యక్తి లేక వస్తువు 3) a picture, slogan, or other advertising device, designed to catch the attention and arouse interest, ఇతరుల దృష్టిని ఆకర్షించటానికి చిత్రము లేక కుతూహలం రేకెత్తించే నినాదము లేక ఇతర వ్యాపార ప్రకటన. 4) –*vt.* to close or secure (a bottle, tube, or other container) with a stopper, ఒక సీసా, గొట్టము లేక పాత్రకు బిరడా పెట్టు. 5) to fit with a stopper, బిరడావేసి బిగించు.

**stor'age, ★★ (స్టోరిజ్)** *n.*1) the act or fact of storing goods, చేర్చిపెట్టుట, కొట్టు, (గిడ్డంగి)లో సరకులు వేసి పెట్టుట. 2) the price for storing, especially rent paid for warehousing, కొట్టుయొక్క అద్దె లేక బాడుగ. 3) the condition of being stored, నిలువ ఉంచుట, చేర్చి పెట్టుట. 4) a place for storing, నిలువ ఉంచే కొట్టు. 5) the production by electric energy of chemical reactions that can be reversed to produce electricity, especially that occurring in and exemplified by the charging of a storage battery, రసాయన మార్పుతో విద్యుత్ ఉత్పత్తిచేయుట, తిరిగి విద్యుత్‌ను రసాయనిక మార్పు చేయుట. 6) a device for storing information in a computer; memory, కంప్యూటర్‌లో సమాచారం నిక్షేప్తంచేసే ఒక విధానము. 7) the amount of information stored, ఇట్లు నిక్షిప్తం చేసిన సమాచారపు పరిమాణం.

**sto'rax, (స్టొర్యాక్స్)** *n.* a resin resembling benzoin, శిలారసము, శిలాపుష్పము.

**store, ★★★ (స్టోర్)** *n.* 1) accumulation, stock, కూడబెట్టినది, సంగ్రహించి, పెట్టబడినది. 2) warehouse, కొట్టు, గిడ్డంగి, ఉగ్రాణము. 3) shop, అంగడి. S. s = supplies, సామగ్రి, సంభారము. 4) –*vt.* stock, lay up, కూడబెట్టు, సంగ్రహించిపెట్టు. 5) supply, సామగ్రి యిచ్చు, కొట్టులో వేయు.

**store'house', (స్టోర్‌హౌస్)** *n.* repository, కొట్టు, గిడ్డంగి.

**sto'rey, ★ (స్టోరీ)** *n.* one of the structural divisions in the height of a building; floor or the space between two floors, మేడ అంతస్తు, మిద్దె.

**sto'ried, (స్టోరీడ్)** *a.* 1) celebrated in story or history, కథలో చెప్పబడిన. 2) having stories or floors, అంతస్తుగల, మేడయైన.

**stork, (స్టాక్)** *n.* a large wading bird with long legs, a long neck, and a long, stout bill. , ఒకజాతికొంగ, సంకుబద్ధ కొంగ.

**storm, ★★ (స్టామ్)** *n.* 1) a strong wind with rain, snow, hail, or thunder and lightning, tempest, గాలివాన, తుపాను. 2) agitation, commotion, కలత, అల్లకల్లోలము. 3) a violent assault on a fortification, తీవ్రమైన ముట్టడి. 4) a heavy fall of rain, hail, or snow, or a violent outbreak of thunder and lightning, wihtout strong wind, చాలా ఎక్కువ వర్షం, వడగండ్లు లేక మంచు. 5) anything like a storm, గాలివాన వంటిది. 6) a violent attack, తీవ్రమైన ముట్టడి. 7) a violent outburst or disturbance, తీవ్రమైన వర్షపు తాకిడి లేక గందరగోళం. 8) –*vt.* attack and attempt to

take, ముట్టడించు, లగ్గపెట్టు. 9) to attack violently, తీవ్రంగా ముట్టడించు. 10) to attack or trouble violently, as if with a storm, ఎదుర్కొను లేక తీవ్రంగా ముట్టడించు. 11) to address loudly and angrily, కోపంతో పెద్దగా పిలుచు. 12) to affect as if with a storm, తుఫానువలె ఇబ్బంది పెట్టు. 13) –*vi.* cause a storm, తుఫాను కొట్టు. 14) rage, రేగు, కోపించు. 15) to be violent; rage, ముందుకుపోవు. 15) to rush to an assault or attack, ఎదుర్కొనటానికి వేగంగా ముందుకుపోవు. 16) to rush violently, తీవ్రంగా రెచ్చిపోవు.

**తుపానులలో రకాలు :**

| | | |
|---|---|---|
| *1. storm* | : | strong wind with rain and thunder, వర్షం, ఉరుములతో కూడిన పెనుగాలి, తుపాను. |
| *2. hurricane* | : | a violent storm with strong winds, తీవ్రమైన గాలులతో కూడిన తుపాను. |
| *3. tempest* | : | a violent windstorm, చాలా తీవ్రమైన తుపాను. |
| *4. tornado* | : | a violent whirlwind storm moving in a narrow path, పరిమితమైన సన్నని మార్గాన వీచే తీవ్రమైన సుడిగాలులతో కూడిన తుపాను. |
| *5. cyclone* | : | a violent windstorm, తీవ్రమైన గాలి తుపాను. |
| *6. typhoon* | : | a violent storm with strong winds, భారీనష్టం కలుగజేసే తుపాను. |
| *7. thunderstorm* | : | a storm with thunder and lightning usually with heavy rain, ఉరుములు, మెరుపులతో కూడిన తుపాను. |
| *8. hailstorm* | : | a storm in which hail falls, వడగళ్ళతో కూడిన తుపాను. |
| *9. blizzard* | : | a severe snow storm, తీవ్రమైన మంచు తుపాను. |

**storm'y, (స్టామి)** 1) *a.* violent; having a storm or storms; likely to have storms; troubled by storms, తుపానుగానున్న, ఉద్రేకించిన, ప్రకోపించిన. 2) rough and disturbed; violent, తీవ్రంగా, హింసాయుతంగా, అల్లకల్లోలంగా, గందరగోళంగా.

**sto'ry, ★★★ (స్టోరి)** 1) *n.* an account of some happening or group of happenings, narrative, కథ, వృత్తాంతము, చరిత్రము. 2) a short romance; such an account, either true or made-up, intended to interest the reader or hearer; tale, చిన్న కల్పిత కథ. 3) a falsehood, అసత్యము. 4) stories as a branch of literature, కథాసాహిత్యము. 5) the plot or succession of incidents as of a play or novel, కథా వృత్తాంతము, సంఘటనల క్రమము. 6) a newspaper article, వార్తాపత్రిక కథనము. 7) the subject or material for this, వార్తాపత్రిక వృత్తాంత కథన విషయము. 8) history, చరిత్ర. 9) –*vt.* to tell the history or story of; relate, కథావిషయముగా జేయు, కథగా జెప్పు. 10) to ornament with sculptured or painted scenes from history or legend, శిల్పముతో, రంగులతో చిత్రించిన చిత్రములతో చరిత్ర వృత్తాంతముల చిత్రములను అలంకరించు.

**stot, (స్టాట్)** 1) *n.* a bullock, చిన్నఎద్దు. *2) –vt.* to bounce or make something bounce, దుముకు, దుమికించు. 3) to stagger or walk unsteadily, ఊగుతూ నడచు.

**stound, (స్టౌండ్)** 1) *n.* a sharp pain; a pang, సమయము, సంకటసమయము. 2) a fierce attack; a shock, తీవ్రమైన, దాడి, ఘాతము. 3) a thrill of delight, గగుర్పాటు లేక సంతోషము. 4) a time; while, సమయం, కాలం. 5) a short time; moment, కొద్దిపాటి సమయం.

**stour, (స్టూర్)** 1) *n.* tumult; uproar, పోరు, యుద్ధము. 2) a storm, తుఫాను. 3) flying dust or spray, ధూళి, నురుగు. 4) a deposit of dust, పేరుకొనిన దుమ్ము. 5) a fight, యుద్ధము, కోట్లాట. 6) –*a.* coarse in texture, నేతలో ముతక. 7) harsh; rough, కఠినమైన. 8) stern; surly, పరుషమైన, తప్పక. 9) strong; sturdy, బలమైన, దృఢమైన.

**stout, ★ (స్టౌట్)** 1) *a.* fat, స్థూలమైన, లావుగా నున్న. 2) bulky, లావాటి (వస్తువు). 3) robust, strong, పుష్టియు, బలమునుగల. 4) bold, resolute, ధైర్యము గల. 5) fat and large, పెద్దది, స్థూలమైనది. 6) strongly built; firm; strong, దృఢమైన నిర్మాణం కలది, గట్టి. 7) brave; bold, ధైర్యమైన. 8) not yielding; stubborn; resolute; uncompromising, లొంగని, మాట మీద నిలబడే నిశ్చయించుకొనిన, రాజీలేని. 9) characterized by endurance or staying power, ఓర్పు, సహించే శక్తితో ఉన్న. 10) –*n.* a strong, heavy, dark-brown beer, ఒక రకమైన ఘాటైన బీరు పానీయము. 11) a stout person, లావుపాటి వ్యక్తి. 12) a garment designed for such a person, లావుపాటి వ్యక్తి కొఱకు తయారుచేసిన దుస్తు.

***synonyms :*** brave, muscular, robust.
***antonyms :*** lean, slim, timid.

**stout'ly, (స్టౌట్‌లి)** *adv.* boldly; ధైర్యముతో, పట్టు విడువకుండ.

**stove, ★ (స్టవ్)** *n.* an apparatus for cooking food and heating, ఇనుప కుంపటి, ఇనుప పొయ్యి.

**stow** **(స్టో)** 1) *vt.* to put away to be stored; pack, దొంతిపెట్టు, పేర్చు. 2) to pack things closely in; fill by packing, ఇమిడికగా సరకులతో నింపు. 3) to stop, ఆపు. 4) to have room for; hold, ఖాళీ ఉండు, పట్టుకొను.

**stow'age,** **(స్టొయిజ్)** 1) *n.* the act of stowing, ఇమిడికగా పేర్చుట, దొంతులుగా ఏర్పఱచుట. 2) a room or place for stowing, సరకులకొట్టు లేక గిడ్డంగి. 3) the state or manner of being stowed, పేర్చుట. 4) what is stowed, పేర్చబడిన వస్తువులు. 5) a charge for stowing something, వస్తువులను మార్చునట్టి స్థితి.

**strad'dle,** **(స్ట్రాడల్)** 1) *vi.* to spread (the legs) wide apart, కాళ్లు పంగటించుకొని నిలుచు లేక నడచు. 2) to have a leg on each side of (a horse, bicycle, chair, ditch, or the like); bestride, గుఱ్ఱము, సైకిలు వంటి వానిపై అటొకకాలు, ఇటొక కాలు వేయు. 3) to stand or lie across; be on both sides of, అడ్డంగా నిల్చొని ఉండు, రెండువైపులా ఉండు. 4) *–n.* the act of straddling, రెండువైపులా నిలబడు. 5) an attempt to favor both sides of a question, especially in politics, రాజకీయాలలో రెండు వైపులా ప్రశ్నను సమర్థించు.

**strafe,** **(స్ట్రేఫ్)** *vt.* to punish, beat in retribution, దండించు, తప్పుచేసిన వానిని కొట్టు.

**strag'gle,** **(స్ట్రాగల్)** 1) *vi.* stray, త్రోవ విడిచిపోవు. 2) spread widely apart, చెదరిపోవు. 3) rove, ఊరక తిరుగు లేక సంచరించు.

**strag'gler,** **(స్ట్రాగ్లర్)** *n.* to wander in a scattered fashion, ఊరక తిరుగువాడు.

**straight,** ★★★ **(స్ట్రెయిట్)** 1) *a.* without a bend or curve, తిన్నని, సరళమైన. 2) not curved, వంపులేని. 3) just, న్యాయమైన. 4) narrow, ఇఱుకైన. 5) evenly formed or set; not crooked, సరిగా ఏర్పాటుచేసిన, వంపులేని. 6) not curly or wavy, వంపులు, హెచ్చు తగ్గులు లేని. 7) going in a line; direct, ఒకే వరుసలో పోవు. 8) frank; honest; upright, నిజాయితీగల, సూటియైన, సరి అయిన. 9) right; correct, సరియైన. 10) in proper order or condition, వరుస తప్పని క్రమములో. 11) without interruption or break; continuous, ఆటకంము, ఆపుదల లేక, నిరంతరమైన. 12) in an unbroken series, వరుస తప్పని, క్రమములో. 13) supporting the candidates of one party only, ఒక రాజకీయపక్షము వారినే బలపరచు. 14) without reservations or exceptions; thorough-going or unreserved; unmixed; undiluted, ఎట్టి మినహాయింపులు, ప్రత్యేకతలు లేకుండా, సూటిగాపోవు, ఆకర్షణలులేని, ప్రత్యేకతలు లేని, కలవని, సవరణలేని. 15) without qualification; unmodified, అర్హతలు లేకుండా, సరిచేయ బడని. 16) showing no emotion or humor, ఎట్టి ఉద్రేకము లేక హాస్యములేని. 17) serious rather than comic; natural rather than eccentric, గంభీరముగా, హాస్యము కొరకు కాని అసాధారణత్వం కాని లేని సహజమైన. 18) reliable; sure, నమ్మదగిన, తప్పక. 19) authoritative, అధికారయుతముగా. 20) behaving in a conventional manner; holding orthodox views; square, సంప్రదాయబద్ధమైన పద్ధతిలో ప్రవర్తించు, సంప్రదాయ దృక్పథములు, ఆలోచనలుగల. 21) not homosexual; heterosexual, స్వలింగ సంపర్కుడు కాని, బహులింగ సంపర్కుడైన. 22) conventional; standard; normal, సంప్రదాయబద్ధమైన పద్ధతిలో ప్రవర్తించు, సంప్రదాయ దృక్పథములు, ఆలోచనలు గల. 23) made up of a sequence of five cards, ఐదు పేకల వరుసతో కూర్చిన. 24) s. line = సరళరేఖ. 25) *–adv.* in a line; directly, తిన్నగా. 26) immediately, forthwith, directly, తక్షణము, వెంటనే, అప్పుడే. 27) not crookedly, వంపుకాని. 28) in an erect position; upright, సూటియైన స్థితిలో, నిటారుగా ఉన్న. 29) honorably; uprightly; honestly, గౌరవంగా, నిజాయితీగా. 30) continuously to the end; all the way, చివరి వరకు, అంతటా. 31) with- out delay; immediately; straightway, ఆలస్యం లేకుండా, వెనువెంటనే. 32) without qualification or reservation; frankly; outspokenly, ప్రత్యేకత, అర్హతలేకుండా నిజాయితీగా, బహిరంగంగా. 33) selling at a fixed price regardless of quantity, నిశ్చిత ధరకు అమ్ము.

***synonyms :*** aligned, plain, traditional.
***antonyms :*** crooked, dishonest, indirect.

**straight'en,** ★ **(స్ట్రెయిటన్)** 1) *vt.* to make straight, తిన్నచేయు, వంకరతీర్చు. 2) to put in the proper order or condition, సరియైన పద్ధతిలో లేక స్థితిలో ఉంచు. 3) *–vi.* to mend one's ways; reform, పద్ధతులను సరిచేయు, సంస్కరించు.

**straight'for'ward,** ★★ **(స్ట్రెయిట్‌ఫావడ్)** *a.* honest, frank, సరళప్రవర్తనముగల, న్యాయచింతగల, తిన్నని నడతగల, నిష్కపటమైన.

**straight'way',** **(స్ట్రెయిట్‌వే)** *adv.* immediately, తక్షణమే, అప్పుడే వెంటనే.

**strain,** ★★ **(స్ట్రెయిన్)** 1) *vt.* to draw tight; stretch, సహజమునకంటె మించి ప్రయాసపెట్టు, మిక్కిలి యీడ్చు. 2) to stretch as much as possible or beyond the proper or reasonable limit, extend, సాగదీయు, బిగించు. 3) sprain, అతిశ్రమ, లేక ప్రయత్నము వల్ల ఇలుకు కలుగుజేయు, బెణుకు. 4) filter, వడియగట్టు. 5) to use to the utmost, పూర్తిగా వినియోగించు. 6) to injure by too much effort or by stretching, ఎక్కువ శ్రమ చేత గాయపరచు. 7) to damage or weaken by too much tension, pressure, or

force, ఎక్కువ ఆందోళన, ఒత్తిడితో నష్టపరచు. 8) to press or pour through a strainer, వడపోత ద్వారా పోయు. 10) to make excessive demands upon; tax severely, ఎక్కువ ధర అడుగు, ఎక్కువ పన్నువేయు. 11) to press closely; squeeze; hug, దగ్గరగా అదుముకొను, పిండు, కౌగలించుకొను. 12) (physics) to cause alteration of form, shape, or volume in (a solid), ఆకారము, నిర్మాణము లేక పరిమాణమును మార్చించు. 13) *–vi.* make violent efforts, exert one's self too much, మితముమించి శ్రమపడు, అత్యాయాసపడు, యావచ్ఛక్తి నుపయోగించు, ముక్కు. 14) percolate, నీళ్లు మొ॥వి. వడియు, ఇంకు, లేక రంధ్రముల గుండా దిగు. 15) to pull hard, విపరీతముగా శ్రమచేయు. 16) to make a very great effort, ఎక్కువగా శ్రమపెట్టు. 17) to be injured or damaged by too much effort, tension, or pressure, ఎక్కువ శ్రమచేత దెబ్బతిన్న. 18) to drip through, బొట్లు బొట్లుగా దిగు. 19) *–n.* violent effort, అత్యాయాసపడుట, మితముమీఱిన శ్రమ. 20) sprain, ఇలుకు, బెణకు. 21) manner, style, ధోరణి, రీతి. 22) tune, note song, రాగము, పాట. 23) any force or weight that stretches, pulls apart, or drags from a position, లాగే, విడదీసే శక్తి లేక బరువు. 24) a great muscular or physical effort, గొప్ప శారీరక శ్రమ. 25) too much effort, ఎక్కువ శ్రమ. 26) an injury caused by too much effort or by stretching; sprain, బెణుకు, ఎక్కువ శ్రమచేత కలిగిన గాయం. 27) any severe, trying, or wearing pressure, కఠినమైన, ఇబ్బందిపెట్టే శ్రమ, ఒత్తిడి. 28) a manner or style of doing or speaking, మాట్లాడుట లేక చేయటంలో ప్రత్యేకమైన శైలి. 29) a passage of poetry, పద్యంలోని కొంత భాగం. 30) a flow or burst of language, or eloquence, వాగ్ధాటి. 31) (physics) alteration of form, shape, or volume caused by external forces; deformation, రూపము, ఆకారము, పరిమాణంలో బాహ్యశక్తుల వలన కలిగిన మార్పు, ఆకారమార్పిడి. 32) stress, పీడనం.

**strain'er,** **(స్ట్రెయినర్)** 1) *n.* a thing that strains, like filter, a sieve, and a colander are strainers, వడియకట్టు సాధనము. 2) a device for stretching or tightening, సాగదీయుటకు, బిగించుటకు ఉపయోగించు పరికరము.

**strait,** **(స్ట్రెయిట్)** 1) *a.* narrow, ఇఱుకైన, సన్నమైన. 2) tight, బిగువై(త్రై)న. 3) distrussed, difficult or trying, కష్టమైన. 4) difficult, సంకటమైన. 5) *–n.* a narrow pass, ఇఱుకుత్రోవ. 6) a strait; (often in the pl.), సన్నమైన సముద్రమార్గము, జలసంధి. 7) a situation that is difficult or involving hardship, ఇబ్బంది, కష్టదశ. 8) distress, సంకటము.

**strait'en,** **(స్ట్రెయిటన్)** 1) *vt.* make narrow, ఇఱుకుచేయు. 2) tighten, బిగించు. 3) made very difficult, restricted or narrow, ఇబ్బందిలోబెట్టు, కష్టదశ కలుగజేయు.

**strait'ly,** **(స్ట్రెయిట్‌లీ)** 1) *adv.* narrowly, ఇఱుకుగా, బిగువుగా, కఠినముగా.

**stram'mel,** **(స్ట్రామెల్)** 1) *n.* straw. stramin'eous, ఎండుగడ్డి. 2) *–a.* light like straw, ఎండుగడ్డివలె తేలికయైన, బరువులేని.

**stra-mo'nium,** **(స్ట్రామోనియం)** *n.* thorn apple tree; a preparation of dried leaves and flowers of the thorn apple containing alkaloids and formerly used as a medicine, ఉమ్మెత్తచెట్టు.

**strand,** ★★ **(స్ట్రాండ్)** 1) *n.* land bordering a sea, lake, or river, shore, సముద్రము మొ.వాని తీరము లేక ఒడ్డు. 2) one of the threads, strings, or wires that are twisted together to form a rope, cord, line, cable, or electric conductor, పేనిన త్రాడులోని ఒక పురి లేక పోగు. 3) one of the threads or strips of a woven or braided material, పేనినదారములో ఒక పన. 4) a string, thread, or tress, తీగ, దారము, పన. 5) a fiber in animal or plant tissue, జంతు, వృక్ష కణములోని ఒక పోగు. 6) a channel or gutter, మురికి కాలువ. 7) *–vt.* to run aground; drive on the shore, (ఓడను) దరితట్టించు లేక గట్టెక్కించు. 8) to break one or more of the strands of (a rope), త్రాడులోని పురి త్రెంపు. 9) to form (a rope) by the twisting of strands, పనలను పురిపెట్టి త్రాడు తయారుచేయు. 10) *–vi.* to run aground, దరితట్టు, గట్టెక్కు. 11) drive on the shore, ఓడ (గట్టెక్కు).

**strange,** ★★★ **(స్ట్రేంజ్)** 1) *a.* foreign, అన్యదేశపు. 2) not one's own, అన్యమైన. 3) new, novel, క్రొత్త. 3) extraordinary, unusual, వింతైన, విపరీతమైన, అసాధారణమైన.

**strange'ly,** ★ **(స్ట్రేంజ్‌లి)** 1) *adv.* in a wonderful way, అద్భుతముగా. 2) queerly, unusually, విపరీతముగా. 3) like a stranger, పరాయివానివలె. 4) reservedly, ఎఱుగనట్లు.

**strange'ness,** **(స్ట్రేంజ్‌నెస్)** 1) *n.* peculiarity, oddness, అపూర్వత, అద్భుతత్వము. 2) to behave like a stranger, పరాయివానివలె నడచుకొనుట.

**stran'ger,** ★★ **(స్ట్రేంజ(ర్))** 1) *n.* foreigner, పరదేశస్థుడు. 2) an unknown person, అన్యుడు, పరాయివాడు, పరిచయములేనివాడు. 3) visitor, అతిథి.

**stran'gle,** **(స్ట్రాంగల్)** 1) *vt.* to kill by squeezing the throat to stop the breath, throttle, choke, శ్వాస ఆడకుండజేసి చంపు, గొంతుక పిసికి చంపు. 2) to choke; suffocate, ఊపిరి ఆడకుండాజేయు. 3) to choke down; suppress; keep back, అణచివేయు.

**stran'gu-la'tion,** (స్ట్రాన్గులేషన్) *n.*throttling, గొంతుకపిసికి చంపుట.

**stran'gury,** (స్ట్రాన్గ్యురి) *n.* a slow, painful emission of urine, drop by drop, నీరుకట్టు, మూత్రకృచ్ఛ్రము.

**strap,** ★ (స్ట్రాప్) 1) *n.* band; a narrow strip of leather or other material that bends easily, తోలువాఱు, దట్టి,నాడా. 2) a narrow, flat band or strip of cloth, గుడ్డపట్టీ. 3) a narrow strip for fastening things together or in position, or for holding together timbers, parts of machinery, or the like, పట్టీ. 4) a narrow strip of leather to sharpen razors on; strop, కత్తులను నూరే తోలుపట్టీ. 5) a looped band suspended from a bar, as in a bus, train, or car, for passengers to hold on to, to steady themselves, బస్సులు, రైళ్ళలో పట్టుకొని తూలకుండా నిలబడటానికి ఏర్పాటు చేసే పట్టీ. 6) –*vt.* to fasten, bind, or secure with a strap or straps, తోలువాఱుతో కట్టు. 7) to beat with a strap, పట్టీతోకొట్టు. 8) to sharpen (a razor or knife) on a strap or strop, కత్తినిపదును పెట్టు. 9) to dress and bandage, కట్టుకట్టు.

**stra'ta,** (స్ట్రెయిట) *n. pl. of stratum.*

**strat'agem,** (స్ట్రాటజమ్) 1) *n.* an artifice or trick in war, యుద్ధమందు చేయు కపటోపాయము. 2) plan, scheme, deceptive scheme, కుట్రి, యుక్తి, ఉపాయము.

**stra-te'gic'**★★ (స్ట్రటజిక్) (ical), 1) *a.* affected by artifice, కపటోపాయముచేతనైన. 2) pert. to strategy, వ్యూహరచనా విద్య సం.

**strat'egist,** (స్ట్రాటజిస్ట్) *n.* a person trained or skilled in strategy, వ్యూహరచనాది నిపుణత గలవాడు.

**strat'egy,** ★★★ (స్ట్రాటజి) 1) *n.* the planning and directing of military movements and operations; science or art of war, వ్యూహరచనావిద్య, యుద్ధమందు సేనలను త్రిప్పునట్టి నేర్పు. 2) the skillful planning and management of anything, నేర్పుగా ప్రణాళిక వేసుకొని నిర్వహించుట. 3) a plan based on or involving strategy, ఊహరచనకు అవసరమైన ప్రణాళిక.

**strat'ify,** (స్ట్రాటిఫై) 1) *vt.* to arrange in layers or strata, పొరలు లేక అంతస్తులుగా జేయు. 2) form into layers or strata, పొరలుగా లేక అంతస్తులుగా ఏర్పరుచు. 3) (geology) to deposit (sediment) in strata; form strata in, అవక్షేపం పొరలుగా ఏర్పడు, పొరలుగా ఏర్పరచు. 4) to preserve (seeds) by putting them between alternate layers of earth or sand, విత్తనాలను మట్టి, ఇసుక పొరలలో ఒకటి తరువాత ఒకటి ఏర్పరచి నిలువ ఉంచు.

**stra'tum,** (స్ట్రాటమ్) *n.* layer, bed, course, పొర, అంతస్తు.

**stra'tus,** (స్ట్రేటస్) *n.* a low, uniform, horizontal layer of gray cloud that spreads over a large area, మేఘపటలము.

**straw,** (స్ట్రా) 1) *n.* the stalk or stem of a grass plant, తృణము, గడ్డిపరక, కసవు. 2) a mere trifle, తృణసమానమైనది.

**straw'berry,** ★ (స్ట్రాబెరి) *n.* a small, juicy, red fruit that is good to eat, ఒకజాతి ఫలవృక్షము.

**straw'y,** (స్ట్రాయి) 1) *a.* of, containing, or like straw, గడ్డివంటి. 2) strewn or thatched with straw, గడ్డితో నేసిన లేక కప్పిన.

**stray,** ★ (స్ట్రే) 1) *vi.* wander away from the path, త్రోవ విడచిపోవు. 2) err, అక్రమముగా ప్రవర్తించు. 3) –*n.* a domestic animal that has strayed away, దొడ్డిలోనుండి తప్పిపోయి తిరుగుచున్న గొడ్డు. 4) –*a.* an animal that has wandered away from its flock, home, or owner; lost animal; wanderer, నివాసము, స్నేహితులు లేని వ్యక్తి లేక జంతువు. 5) any homeless or friendless person or animal, నివాసము, స్నేహితులు లేని వ్యక్తి లేక జంతువు. 6) something that has wandered from its usual or proper place, తన అసలు స్థానం నుంచి కదలి పోయినది.

**streak,** ★ (స్ట్రీక్) 1) *n.* a long, thin mark or line, చాఱ, రేఖ, గీత. 2) a layer, ఒకతలం. 3) a stratum or vein of ore, ముడి ఖనిజపు పొర లేక చార. 4) a vein; strain; element, నరము, మూల పదార్థము. 5) a brief period; spell, కొద్దికాలము, కాలపరిమితి. 6) (bacteriology) the distribution of material to be inoculated over the surface of a medium in a line or stripe, ఒక మాధ్యమం ఉపరితలం మీద చారగా లేక వరుసగా ఏర్పాటు చేయుట. 7) an act or instance of streaking, చారగా ఏర్పాటు చేయుట. 8) –*vt.* to put long, thin marks or lines on, చాఱలు లేక నిడుపు మచ్చలుపెట్టు.

**streaked, streak'y,** (స్ట్రీక్డ్, స్ట్రీకి) 1) *a.* marked or diversified with streaks, చాఱలుగల. 2) streaky, చాఱలున్న. 3) perturbed; uneasy, ఆందోళన కలిగించు, వ్యాకులపాటుగల. 4) alarmed, హెచ్చరిక చేసిన.

**stream,** (స్ట్రీమ్) 1) *n.* brook, ప్రవాహము, నది, ఏఱు. 2) flow, gush, ధార. 3) –*vi.* flow, ప్రవహించు, పాఱు. 4) gush, ధారగా వెడలు. 5) –*vt.* to cause to flow; pour out, ప్రవహింపజేయు. 6) to cause to stream, ప్రవాహముగా ఏర్పడునట్లుచేయు. 7) to divide (students) into separate classes according to level of ability or aptitude, విద్యార్థులను వారి వారి మేధోశక్తి అనుసరించి ప్రత్యేక వర్గములుగా చేయు.

**stream'er,** (స్ట్రీమర్) 1) *n.* a long, narrow, pointed flag or pennon, గాలికి ఎగురుచున్న నిడుపైన జెండా లేక ధ్వజము. 2) any long, narrow, flowing thing, పతాకము. 3) a newspaper headline that runs all the way across a page, వార్తాపత్రికలలో పేజీ అంతటా వ్యాపించిన శీర్షిక. 4) a ribbonlike column of light shooting across the heavens in the aurora borealis, ఆకాశంలో చారవలె ఏర్పడి వెలువడే ఉత్తరధ్రువ ప్రకాశం.

**stream'let,** (స్ట్రీమ్‌లెట్) *n.* rivulet, చిన్నయేఱు.

**street,** ★★★ (స్ట్రీట్) 1) *n.* a public road in a city or town, usually with buildings on both sides, and including the sidewalks or paths as well as the roadway, వీధి, బాట, త్రోవ. 2) a place or way for automobiles, wagons, or other vehicles to go, స్వయంచాలిత వాహనము, వ్యాగన్లు ఇతర వాహనముల దారి లేక స్థలం. 3) the people who live in the buildings on a street, ఒక వీధిలోని భవనములలో ఉండే ప్రజలు. 4) – *a.* of a street, వీధి యొక్క. 5) in a street or streets, వీధిలో. 6) level with the street, వీధికి సమానంగా. 7) for use on the street, వీధియొక్క ఉపయోగం కోసం. 8) showing the location of streets, వీధుల స్థానమును చూపు.

**street-door,** (స్ట్రీట్‌డోర్) *n.* తలవాకిలి, వీధి ద్వారము, సింహద్వారము.

**streetside,** (స్ట్రీట్‌సైడ్) 1) *n.* the side of a street, వీధిప్రక్క. 2) –*a.* beside a street, వీధిప్రక్కన.

**street-smarts,** (స్ట్రీట్‌స్మార్ట్స్) *n.* practical knowledge and understanding about the people and ways of city streets, ప్రజలువారి జీవన విధానాలు, నగర వీధుల మార్గాలను గురించిన ప్రత్యక్ష జ్ఞానము.

**street theater,** (స్ట్రీట్‌థియేటర్) a theater performance on the street, వీధిరంగస్థలము.

**street value,** (స్ట్రీట్ వాల్యూ) the cost of a product in illegal trafficking or on the black market, దొంగ రవాణా ద్వారా తెచ్చిన లేక నల్ల బజారులో వస్తువు యొక్క ధర.

**street virus,** (స్ట్రీట్ వైరస్) a virus directly isolated from a rabid animal, పిచ్చిపట్టిన జంతువుల నుంచి వేరుచేసిన సూక్ష్మ రోగక్రిములు.

**street'walk'er,** (స్ట్రీట్ వాక(ర్)) *n.* a prostitute who frequents the streets or public places in search of customers, వీధిగాచు వేశ్య.

**strength,** ★★★ (స్ట్రెన్త్) 1) *n.* ability, power, energy, బలము, శక్తి, దార్ఢ్యము, సత్తువ, పటుత్వము, త్రాణ. 2) intensity, సారము, నిగ్గు. 3) numerical force, (సేన మొ. వాని) సంఖ్యాబలము. 4) support, ఆధారము, ఆశ్రయము. 5) binding force, validity, బలమునకు కారణమైనది, పట్టు, బలము.

**strength'en,** ★★ (స్ట్రెన్తెన్) 1) *vt.* invigorate, బలపఱచు, దృఢపఱచు. 2) encourage, ధైర్యము కలుగజేయు. 3) –*vi.* become strong, బలమగు.

**stren'uous,** (స్ట్రెన్యుఅస్) *a.* zealous, పూర్ణప్రయత్నము చేసెడు.

**strep'ent,** (స్ట్రెపెన్ట్) *a.* loud, noisy, గల్లంతు, అల్లరి, ధ్వని చేసెడు.

**strep'itant,** (స్ట్రెపిటంట్) *a.* loud, noisy, ధ్వనిగల, బిగ్గరయైన.

**stress,** ★★★ (స్ట్రెస్) 1) *n.* great pressure or force; strain, ఒత్తు, నొక్కు, బరువు, బలము. 2) emphasis; importance, ముఖ్యత, ఆవశ్యకత, లక్ష్యము, గురుత్వము. 3) great effort, గొప్ప ప్రయత్నము. 4) (physics) the internal forces interacting between contiguous parts of a body, caused by the external forces, such as tension or shear, which produce the strain; ఒత్తిడి, తీవ్రత, the intensity of these forces, generally measured in pounds per square inch, ఒత్తిడి. 5) a force or system of forces causing strain, ఒత్తిడి కలిగించే శక్తి లేక శక్తుల వ్యవస్థ. 6) the greater or lesser force given to certain syllables or words; accent. In hero, the stress is on the first syllable, కొన్ని శబ్దముల ఉచ్చారణలో కలిగించు ఎక్కువ, తక్కువలైన ఊనిక. 7) a stressed syllable, ఊనికగల పదాంశం.

**stretch,** ★★★ (స్ట్రెచ్) 1) *vt.* extend, చాచు, పఱచు. 2) draw out, సాగదీయు, ఈడ్చు. 3) –*vi.* spread, సాగు, విస్తరించియుండు, వ్యాపించి యుండు. 4) extend one's body or limbs, ఒడలు, విఱుచుకొను. 5) –*n.* extending, చాచుట. 6) drawing out, సాగదీయుట. 7) being drawn out, సాగుట. 8) strain; effort, పూర్ణప్రయత్నము. 9) extent, విస్తీర్ణము, విశాలత.

**strew,** (స్ట్రూ) 1) *vt.* spread, చల్లు, పఱచు. 2) cover by scattering upon, పైనచల్లు.

**stri'ated,** (స్ట్రియేటిడ్) *a.* grooved, చాఱులుగల.

**stricken,** (స్ట్రిక్న్) *p. p.* of *strick.* 1) –*p. a.* smitten, కొట్టబడిన, హతుడైన. 2) well s. in age = మిక్కిలి ముసలియైన.

**strict,** ★★ (స్ట్రిక్ట్) 1) *a.* precise, exact, కచ్చితమైన, ఖండితమైన. 2) severe, కఠినమైన, నిష్ఠురమైన.

**strict'ly,** ★★ (స్ట్రిక్ట్‌లి) 1) *adv.* very careful in following a rule or in making others follow it, కచ్చితముగా, ఖండితముగా. 2) harsh, కఠినమైన. 3) severe, గడ్డు. 4) stern, క్రూరమైన. 5) exact; precise; accurate, సరియైన, ఖచ్చితమైన. 6) complete, పూర్తి. 7) perfect, సంపూర్ణ. 8) absolute, పరమ. 9) (Botany) close or narrow and upright, ఇరుకైన, బిగువైన, తిన్నని. 10) tight, బిగుతైన. 11) close, దగ్గరగా ఉన్న.

**strict'ness,** (స్ట్రిక్ట్‌నెస్) 1) *n.* precision, అనుల్లంఘ్యత. 2) rigor, నిష్ఠురాచరణము.

**stric'ture,** (స్ట్రిక్చ(ర్)) 1) *n.* an unfavorable criticism; critical remark, ఆక్షేపణము, నింద. 2) censure, ఖండన. 3) an unhealthy narrowing of some canal, duct, or tube of the body, as of the urethra, esophagus, or intestine, మూత్రగ్రంథి మొ॥ వాని యొక్క స్రావారోధక వ్యాధి. 4) a binding or tightening; binding restriction; constriction, బిగించుట లేక కట్టుట. 5) strictness, కఠినత.

**stride,** ★★ (స్ట్రయిడ్) 1) *n.* a striding; long step, దూరముగా వేయు అడుగు, పెద్ద అడుగు. 2) the progressive movement of a horse or certain other animals, గుర్రమువంటి కొన్ని జంతువుల పెద్ద అంగలు. 3) the distance covered by a stride, అంగలతో పోయిన దూరము. 4) –*vi.* to walk with long steps, దూరముగా అడుగులు వేయుచు నడచు, అంగవేయు. 5) to take a long step; pass (over or across) with a long step, పెద్ద అంగలు వేయు, పెద్ద అంగలతో దాటిపోవు.

**stri'dent,** (స్ట్రెయిడెన్ట్) 1) *a.* grating, కర్ణకటువుగా నుండెడు. 2) harsh, పరుషమైన.

**strife,** (స్ట్రైఫ్) 1) *n.* the act of quarreling, జగడము. 2) fighting, పోరాటము. 3) a quarrel; fight, పోట్లాట, యుద్ధము. 4) rivalry, స్పర్ధ, విరోధము. 5) competition, పోటీ. 6) emulation, అనుసరణ. 6) a strong effort, గట్టి ప్రయత్నం. 7) endeavor, ప్రయాస.

**strike,** ★★★ (స్ట్రైక్) 1) *n.* smite, కొట్టు, దెబ్బవేయు. 2) impress, మనస్సునకు తట్టు, తోచు. 3) the act or fact of finding rich ore in mining or oil in boring, ముడి చమురు లేక ముడి ఖనిజ అన్వేషణలో విలువైన ఆధారమును కనిపెట్టు. 4) a sudden success, ఒక్కసారిగా లభించిన విజయము. 5) the act of stopping work in order to get better pay or shorter hours, or to force an employer to meet some other demand, సమ్మె, హర్తాళ్. 6) any stoppage of normal activity to protest some action or condition, ఒక చర్యకు షరతుకు నిరసనగా సాధారణ కార్యక్రమాలను నిలిపివేయు. 7) the action of striking, సమ్మెచేయుట, హర్తాల్ చేయుట. 8) an attack upon a target, లక్ష్యంమీద దాడి. 9) the number of coins minted at one time, టంకశాలలో ఒక చుట్టుకు అచ్చువేయబడిన నాణాలు. 10) a metal piece in a doorjamb, into which the latch of a lock fits when the door closes, తలుపు వేయటంలో గడియ పడటానికి వాడే లోహపు బద్దీ. 11) the degree of strength of ale or beer, సారాయి లేక బీరు యొక్క గాఢత. 12) the unit proportion of malt in ale or beer, సారాయి లేక బీరులో పిండి యొక్క నిష్పత్తి ప్రమాణం. 13) s. off = కొట్టివేయు, త్రోసివేయు, అచ్చువేయు. 14) –*vt.* to deal a blow to; hit, దెబ్బవేయు, కొట్టు, తట్టు. 15) hit, తాకు, తగులు. 16) to wound with fangs or sting, కొండీలేక కోరల గాయపరచు. 17) to deal out or forth; give, వ్యవహారము జరుపు, ఇచ్చు. 18) to cause to hit; dash; knock, కొట్టించు, గుద్దుకొను, పడగొట్టు. 19) to make as by stamping or printing, ముద్రణతోటి లేక ముద్రతో తయారుచేయు. 20) to set on fire by hitting or rubbing, కొట్టుటచేత (చెకుముకి రాయి), రుద్దుట చేత అగ్నిని పుట్టించు. 21) to have a strong effect on the mind or feelings of; impress, మనసులోని భావాలపై గాఢ ప్రభావము చూపు, ప్రభావితముచేయు. 22) to sound, శబ్దము చేయు, తట్టు. 23) to overcome by death, disease, or suffering, మరణము, రోగము లేక బాధచే జయించు. 24) to attack, ఎదుర్కొను. 25) to occur to, లభించు, సంభవించు. 26) to come upon, sometimes suddenly; find, అకస్మాత్తుగా మీదకు వచ్చి కనుగొను. 27) to cross, దాటు. 28) rub, రుద్దు. 29) cancel, రద్దుచేయు. 30) expunge, కొట్టివేయు. 31) to take away by a blow, ఒక దెబ్బతో తీసివేయు. 32) to assume, ఊహించు, భావించు. 33) to send (a root) down or out, (వేరును) లోపలికి లేక బయటకు పంపు. 34) to get by figuring, సమంచేసే చెక్కతో సమానమట్టం చేయు. 35) to balance, సమభారంచేయు, తటస్థీకరణము చేయు. 36) to enter upon, ప్రవేశించు, 37) make; decide, చేయు, నిశ్చయించు. 38) to lower (as a flag or sail) in a salute or sign of surrender, వందనమునకు లేక లొంగిపోవుటకు గుర్తుగా జెండా లేక తెర చాపలను దించు. 39) to lower (an object) into a ship's hold with a rope and tackle, ఓడలోనికి త్రాడు సహాయముతో ఒక వస్తువును దించు 40) to remove the tents of; break (camp), గుడారములను ఎత్తివేయు, మకామును ఎత్తివేయు. 41) to remove (a scene) from the stage; to remove the scenery of (a play), రంగస్థలంమీద నుంచి దృశ్యాన్ని తీసివేయు. 42) to make level with the top edge of a measure, కొలత యొక్క పై అంచుతో సమానము చేయు. 43) to level with a strickle, సమంచేసే చెక్కతో సమానమట్టం చేయు. 44) to cause to enter; penetrate, ప్రవేశింపచేయు, చొచ్చుకొనిపోవు. 45) reach, చేరుకొను. 46) touch, స్పృశించు, తాకు. 47) to go on strike against (an employer), పనివాండ్రు హెచ్చుకూలి కావలెను మొ॥ ఉద్దేశ్యములతో అందరును సమ్మెకట్టి పనిచేయకుండు.

**strik'ing,** ★ (స్ట్రైకింగ్) 1) *p.a.* that strikes, ఆశ్చర్యమైన. 2) attracting attention, దృష్టిని ఆకర్షించు. 3) very noticeable, ప్రత్యేకంగా గమనించదగిన.

**string,** ★★★ (స్ట్రింగ్) 1) *n.* thread, దారము, సన్నపుత్రాడు. 2) a thread or cord on wh. a number of things are strung, సరము, దండ. 3) chain,

వరుస. 4) a chord of a musical instrument, prepared wire, catgut, వాద్యముయొక్క తీగె లేక తంతి, నరము. 5) the cord of a bow, వింటినారి. 6) –*vt.* put on a s., file, thread, దండగా గ్రుచ్చు. 7) fit with a s, వాద్య సాధనమునకు తంతులు వేయు.

**stringed,** **(స్ట్రింగ్డ్)** *a.* furnished with strings, తంతులు (తీగలు) గల.

**strin'gency,** **(స్ట్రిన్‌జన్సీ)** 1) *n.* strictness, ఖండితము. 2) rigidity, కాఠిన్యము, కర్కశము, నిష్ఠురత్వము. 3) bindingness, అనుల్లంఘ్యత.

**strin'gent,** **(స్ట్రిన్‌జంట్)** *a.* strict, severe, ఖండితమైన, కఠినమైన.

**string'y,** **(స్ట్రింజి)** 1) *a.* fibrous, పీచుగల. 2) ropy, దారములుగా ఈడ్వదగిన. 3) gluey, జిగటయైన.

**strip,** ★★ **(స్ట్రిప్)** 1) *vt.* to take off the covering of, ఒలుచుచు. 2) pull of the covering from, పైపొర, పట్ట మొ॥వి. తీసివేయు. 3) to make bare or naked; undress (as a person or thing), దిగంబరము చేయు. 4) deprive, రిక్తుని లేక శూన్యునిగా జేయు. 5) pull off, ఒఆలోనుండి తీయు. 6) to remove, తీసివేయు. 7) tear off, చించివేయు. 8) to make bare; clear out; empty, ఏమీలేని వానిగా చేయు. 9) to take away the equipment of; dismantle; disassemble, పరికరములు తొలగించు, తీసివేయు, విడదీయు. 10) to rob; plunder, దోపిడీచేయు, బందిపోటు చేయు. 11) to take away the titles, rights, office, reputation, or self-respect of (a person or thing), బిరుదులు, హక్కులు, కార్యాలయము, గౌరవము, ఆత్మగౌరవమును తీసివేయు. 12) to tear off the teeth of (a gear), పండ్ల చక్రము యొక్క పండ్లను విరగగొట్టు. 13) to break the thread of (a bolt, nut, or pipe), బోల్టు, నట్టు, గొట్టముల మరను తీసివేయు. 14) to separate the leaves from the stalks of (tobacco) after curing, పొగాకు శుద్ధి తరువాత కాడల నుంచి ఆకులు వేరుచేయు. 15) to remove the midrib and large veins from (tobacco leaves) after curing, పొగాకు శుద్ధి తరువాత ఆకు మధ్య కాడను, ఇతర సన్న కాడలను తొలగించుట. 16) to milk (a cow) thoroughly; draw the last milk from (a cow), పూర్తిగా ఆవుపాలను తీయు, చివరిబొట్టువరకు పాలు పిండు. 17) –*vi.* undress, to take off the clothes or covering; undress; uncover; become undressed or uncovered, దిగంబరమగు. 18) to perform a striptease, నాట్యం చేస్తూ క్రమంగా బట్టలు తీయు. 19) to be stripped; peel, పొరలుగా తీసివేయు (బట్టలు) విప్పివేయు. 20) –*n.* a narrow piece of cloth, a long, narrow, flat piece (of cloth, paper, bark, metal, wood, or the like), పేలిక, చీలిక, సన్నపుతునక లేక తుండు. 21) a flat piece of rolled steel less than 24 inches wide, రోల్డు ఉక్కు యొక్క 24 అంగుళాల వెడల్పు ఉన్న బద్దీ. 22) a long, narrow tract, as of land, territory, or forest, పొడవైన సన్నని దారిలేక అడవి సరిహద్దు. 23) a long, narrow runway for aircraft to take off from and land on; landing strip; airstrip, విమానాలు దిగటానికి, ఎగరటానికి వీలైన సన్నని, పొడవైన నేల (రన్‌వే). 24) a horizontal or vertical row of three or more stamps, అడ్డంగానో, నిలువుగానో కలిసి ఉన్న మూడు అంత కంటే ఎక్కువ స్టాంపుల ముక్క. 25) a continuous series of pictures in a newspaper or magazine, వార్తాపత్రిక లేక పత్రికలలో వరుసగా వేసిన ఫోటోల బొమ్మలు.

**stripe,** ★ **(స్ట్రైప్)** 1) *n.* a long, narrow band, as of a different color, material, or weave from the rest of a surface or thing, streak, చాఱ, నిడుపుమచ్చ, పట్టె, గీత. 2) a stroke with a whip, దెబ్బ, కొరడాదెబ్బ. 3) a striped material or cloth, చారలున్న వస్త్రము. 4) a strip or narrow piece, వెడల్పు తక్కువ ముక్క. 5) sort; type; class, రకము, విధము, వర్గము. 6) a narrow line painted or marked as a line of demarcation, ప్రత్యేకంగా సూచించే సన్న రంగుగల గీత. 7) –*vt.* to mark or ornament with a stripe or stripes, చాఱలు లేక పట్టెలు పెట్టు.

**strip'ling,** **(స్ట్రిప్లింగ్)** *n.* a youth, చిన్నవాడు, యౌవనదశలో ఉన్న వాడు.

**strive,** ★ **(స్ట్రైవ్)** 1) *vi.* endeavour, aim, గట్టిగా ప్రయత్నించు, ఉద్యమించు, శ్రమపడు, కష్టపడు. 2) contend, struggle, పోరాడు, తగాదాపడు

**stroke,** ★★ **(స్ట్రోక్)** 1) *n.* blow, దెబ్బ, తట్టు, పెట్టు. 2) gentle rubbing, మృదువుగా రుద్దుట. 3) affliction, ఆపద. 4) a dash in writing, వ్రాతలో కలముయొక్క విసరు. 5) an unexpected masterly feat, నేర్పుగల ఆకస్మిక కృత్యము లేక యుక్తి. 6) –*vt.* caress, మెల్లగా చేతితో దువ్వు. 7) make smooth, నునుపుచేయు. 8) soothe, ఓదార్చు.

**stroll,** ★ **(స్ట్రోల్)** 1) *n.* leisurely walk, విహారము. 2) –*vt.* roam, విహరించు, ఊరక తిరుగు.

**stromatol'ogy,** **(స్ట్రొమటాలజి)** *n.* history of the formation of the stratified rocks, పొరలు కట్టి పెరిగిన (శిలలు) ఱాళ్ల చరిత్ర.

**strong,** ★★★ **(స్ట్రాన్గ్)** 1) *a.* having much force or power, బలమైన, శక్తిగల, సత్తువగల. 2) firm, hardy, దృఢమైన, గట్టి. 3) consisting of a large number, అధిక సంఖ్యగల. 4) having force or velocity, శక్తి లేక వడిగల. 5) capable, సమర్థతగల. 6) vehement, తీవ్రమైన శక్తి కలిగిన తీక్షణమైన. 7) deep, గాఢమైన. 8) energetic, ప్రబలమైన, వీర్యవత్తైన, శక్తి కలిగిన. 9) ardent, మిగుల పట్టుదలగల, మనస్ఫూర్తియైన. 10) highly intoxicating, చాలమత్తు కలుగజేసెడు. 11) strengthening, సత్తువనిచ్చెడు. 12) vigorous;

healthy; hale, ఉత్సాహ వంతమైన, ఆరోగ్యవంతమైన. 13) having or showing moral or mental force, నైతిక మానసిక శక్తులను కలిగి ఉన్న. 14) able to last, endure, or resist, సహించు, నిరోధించు, కొనసాగించగల సమర్థత ఉన్న. 15) not easily influenced or changed; firm, తేలికగా ప్రభావితముకాని, మారని, దృఢమైన. 16) of great force or effectiveness, . గొప్ప శక్తి లేక ప్రభావశాలియైన. 17) having a certain number, ఒక సంఖ్యను కలిగి ఉన్న. 18) having much of the quality expected, ఆశించిన నాణ్యత గల. 19) containing much alcohol, ఎక్కువ సారాయిగల. 20) having much flavor or odor, ఎక్కువ సువాసన గల. 21) having an unpleasant taste or smell, అసహ్యకర రుచి, వాసన ఉన్న. 22) vivid or intense, విపులమైన, తీవ్రమైన. 23) marked; definite, గుర్తింపబడిన, నిశ్చయమైన. 24) powerful in working effect, పని ఫలితములో శక్తిమంతమైన. 25) vigorous; forceful; emphatic, చైతన్యవంతమైన, శక్తివంతమైన, దృఢమైన. 26) hearty; zealous; ardent, ఆసక్తిగల, తీవ్ర అభినివేశములుగల, తీవ్ర ఆసక్తి గల. 27) well-skilled; well-versed; proficient, నైపుణ్యముగల, క్షుణ్ణంగా తెలిసిన, జ్ఞానము గల. 28) steadily good or advancing; firm; active, చొచ్చుకొని పోవు, దృఢమైన, చొరవగల. 29) (grammar) inflected for tense by a vowel change within the stem rather than by adding endings; irregular. Eg: find, found; give, gave, given, కాల వాచక ధాతు రూపమునకు అచ్చు మార్పును చేర్చుట, అంత్య ప్రత్యయములను చేర్చకుండుట. 30) belonging to the vocalic declensions; having a stem originally ending with a vowel, కంఠధ్వనికి సంబంధించిన, అచ్చు ధ్వనితో ముగింపబడు ధాతు రూపముగల.

***synonyms :*** brawny, firm, muscular
***antonyms :*** dilute, mild, weak.

**strong'hold',** **(స్ట్రాన్గ్‌హోల్డ్)** *n.* fortress, కోట, దుర్గము, రక్షకస్థలము.

**strop,** **(స్ట్రోప్)** 1) *n.* a leather strap used for sharpening razors, మంగలికత్తి రాచి వాడిచేయు తోలు పట్టీ. 2) any band, strip, or thong of leather; strap, బద్దీ, పటకా లేక తోలుపట్టి. *3) –vt.* to sharpen on a strop, తోలుపై రాచి వాడిచేయు.

**stro'phe,** **(స్ట్రోఫీ)** *n.* in ancient drama, the song sung by the chorus while dancing to one side of the orchestra to which its reverse the antisrophe answers, ప్రాచీన కాలమందు కొందఱు ఒకవైపు మఱికొందరు మఱియొకవైపు చేరి ఒకరికొకరు బదులు చెప్పుకొనునట్లు పాడినపాట.

**strove,** **(స్ట్రోవ్)** *p. t.* of *strive.*

**struck,** **(స్ట్రక్)** *p. t.* & *p. p.* of *strike.*

**struc'tural,** ★★ **(స్ట్రక్చరల్)** 1) *a.* of, having to do with, or used in building; constructional, కట్టడము సం. 2) of or having to do with structure or structures, కట్టడమునకు సంబంధించిన. 3) the structural unity of a novel, నవల యొక్క ఇతివృత్త నిర్మాణ ఐక్యత. 4) (biology) of or having to do with the organic structure of an animal or plant; morphological, జంతువు లేక వృక్షముల జీవన నిర్మాణ సంబంధమైన. 5) (geology) having to do with the structure of rock, the earth's crust, or the structure of some heavenly body; tectonic, శిలా నిర్మాణము, భూ ఉపరితల స్వరూపము, ఖగోళము యొక్క స్వరూపమును గురించిన భూస్వరూపము. 6) (chemistry) of or showing the placement or manner of attachment of the atoms that make up a particular molecule, అణువు యొక్క రూప నిర్మాణంలో పరమాణువుల కలయిక విధానం, స్థాన ఏర్పాటుకు సంబంధించిన. 7) (economics) caused by the economic structure, ఆర్థిక స్వరూపం వలన జరిగిన.

**struc'ture,** ★★★ **(స్ట్రక్చ(ర్))** 1) *n.* building, కట్టడము, ఇల్లు. 2) construction, చేత, పని, ఏర్పాటు, నిర్మాణము. 3) form, కట్టడపు రీతి, ఆకారము.

**strug'gle,** ★★ **(స్ట్రగల్)** 1) *n.* contest, strife, పోరాటము, పెనగులాట. 2) strenuous endeavour, శ్రమ, ప్రయాసము. 3) suffering agony, వ్యథనొందు. 4) convulsion, ఈడ్పు. 5) *–vi.* contend, పోరాడు, కొట్లాడు. 6) labour hard, కఠినప్రయత్నము చేయు, అతిశ్రమపడు. 7) to contest (a point) persistently, వదలక వాదించు. 8) to bring, put, do, or otherwise achieve by struggling, తెచ్చు, ఉంచు, చేయు లేక వేరువిధంగా కష్టంతో సాధించు.

**strum,** **(స్ట్రమ్)** 1) *vt.* to play on a musical instrument in a coarse noisy manner, (చేతకానివాడు వీణ మొ. వాటిపై) వినుటకు కటువుగా వాయించు.

**stu'ma,** **(స్టుమ)** *n.* a form of tuberculosis characterized by the enlargement of the lymphatic glands, especially those in the neck, and inflammation of the joints, scrofula, గండమాల, ఒక రకమైన క్షయవ్యాధి.

**strum'pet,** **(స్ట్రంపిట్)** *n.* a woman who has sexual relations with men for money, వ్యభిచారిణి.

**strung,** **(స్ట్రన్గ్)** *p. t.* & *p. p.* of string .

**strut,** **(స్ట్రట్)** *vi.* అతిగర్వము తెలుపునట్లు నడచు. 1) *–n.* a proud walk, గర్వమైన నడక. 2) a brace, చేతికర్ర.

**strych'nine,** **(స్ట్రిక్‌నీన్)** *n.* a highly poisonous drug consisting of colorless crystals, ముసిడిసత్తు, ముషణిసత్తు.

**stub,** **(స్టబ్)** 1) *n.* a short piece that is left,

చెట్లుకొట్టగా నేలను మిగిలిన మొద్దు. 2) the short piece of each leaf, as in a checkbook, kept as a record, ఆకు తొడిమ. 3) a similar part of a motion-picture or theater ticket, సినిమా టిక్కెట్టులో చించిన ముక్కకు ముందు భాగం. 4) a pen having a short, blunt point, చివర చిన్న మొద్దుగా ఉన్న కలము. 5) the stump of a tree, చెట్లను కొట్టగా మిగిలిన మొద్దు. 6) a broken tooth, or lost limb, విరిగిన పన్ను లేక పోయిన శరీరాంగము.

**stub'ble, (స్టబల్)** *n.* the lower ends of stalks of grain left in the ground after the grain is cut, వరి మొ॥వి. కోసిన తరువాత మిగిలి యుండు దుబ్బు.

**stub'born, ★ (స్టబర్న్)** 1) *a.* obstinate, హఠముగల, మూర్ఖపు పట్టుగల. 2) difficult to remove or deal with, తొలగించలేని. 3) unreasonably and obstructively determined to persevereor prevail, హేతువులేని మూర్ఖపు పట్టుదల. 4) carried out in a determined, persistent way, విపరీత పట్టుదలగల.

***synonyms :*** difficult, intransigent.
***antonyms :*** compliant, flexible, soft.

**stubbornness, (స్టబ(ర్)న్‌నెస్)** *n.* obstinacy, పంతము, హఠము, మూర్ఖపుపట్టు.

**stub'by, (స్టబి)** *a.* stumpy, short and stout in build short and thick, broad or blunt, కుఱుచయు లావునైన.

**stuc'co, (స్టకో)** 1) *n.* fine plaster used for, surfacing interior or exterior walls often used in associative with classical mouldings, గోడలకు పూయు గచ్చు లేక గార. 2) decorative work moulded from stucco, అలంకారమైన పూతపని.

**stuck, (స్టక్)** *p. p.* & *p. p.* of *stick.*

**stud, ★ (స్టడ్)** 1) *n.* a head of a nail, or a knob, or boss sticking out from a surface, used for ornament or protection, గుబ్బటేకు. 2) a kind of small button that fits through eyelets or buttonholes, used as a collar fastener on men's shirts or as an ornament, చొక్కాకు పెట్టుకొను గుండీ లేక బొత్తాము. 3) a breeding place for horses and mares, మగ గుఱ్ఱములను, ఆడ గుఱ్ఱములను ఉంచు స్థలము. 4) an upright post to which boards, laths, or panels are nailed in making walls in houses, మేకుకొట్టి గదుల గోడల ఏర్పాటుకు పాతిన నిటారు స్తంభం. 5) a projecting pin or socket on a machine, such as one in which the end of an axle or pin fits or one that serves as a support, axis, or stop, యంత్రంలో పొడుచుకొని వచ్చిన చిన్న ముల్లు వంటిది లేక గిన్నెవంటి భాగం. 6) a crosspiece put in each link of a chain cable to strengthen it, గొలుసులోని ప్రతి కొక్కానికి ఉండే అడ్డుముక్క. 7) –*vt.* adorn with knobs; to set or ornament with studs or something like studs, గుబ్బలుపెట్టి అలంకరించు. 8) to be set or scattered over, వెదజల్లు. 9) to set like studs; scatter at intervals, గుబ్బటేకు వంటివి ఉంచు, అప్పుడప్పుడూ వెదజల్లు. 10) to provide, frame, or support (a wall, ceiling, or floor) with studs, ఒక గోడ లేక కప్పుకు గుబ్బటేకులను సమకూర్చు.

**stu'dent, ★★★ (స్ట్యూడెంట్)** 1) *n.* pupil, scholar, a person who studies, విద్యార్థి, చదువుకొనువాడు. 2) a person who is studying at a school, college, or university, పాఠశాల, కళాశాల లేక విశ్వ విద్యాలయంలో చదువు బాలుడు లేక వ్యక్తి.

**చదువరులకు రకాలు :**

| | | |
|---|---|---|
| *1. student* | : | a person who is studying at a school, college or univer sity, పాఠశాల, కళాశాల లేక విశ్వవిద్యాలయంలో చదువు బాలుడు లేక వ్యక్తి. |
| *2. pupil* | : | a person who is learning in school or being taught by someone, విద్యార్థి, శిష్యుడు. |
| *3. scholar* | : | a student who has been given a scholarship to study at a school, పాఠశాలలో చదువుకొనుటకు వేతనమివ్వబడు విద్యార్థి. |
| *4. learner* | : | a person who is finding out about a subject or how to do something, అభ్యాసకుడు. |
| *5. apprentice* | : | a person learning a trade who agrees to work for a fixed period in return for learning, వృత్తి పనిని నేర్చుకోవడానికి నిపుణుల వద్ద కొంతకాలం పని చేయడానికి నియమింపబడిన వ్యక్తి. |

**stu'dentry, (స్ట్యూడెంట్రి)** *n.* a group of students, విద్యార్థి బృందము.

**stu'dentship, (స్టూడెంట్‌షిప్)** 1) *n.* the fact or condition of being a student, శిష్యదశ. 2) a scholarship or fellowship granted to a student in a college or university, కళాశాలలో చదువు విద్యార్థులకిచ్చెడు ఉచితవేతనము.

**stud'ied, (స్టడీడ్)** 1) *p.a.* learned, బాగుగా చదివిన. 2) resulting from or characterized by deliberate effort; carefully planned, చక్కగా విచారింప బడిన, జాగ్రత్తగా ఆలోచించి చేసిన. 3) done on purpose, కావలెనని చేసిన.

**stu'dio,** ★★★ **(స్టూడియో)** 1) *n.* the workroom of a painter, sculptor, photographer, or other artist, చిత్రములు వ్రాయుట మొ. పనులు చేయు స్థలము. 2) a room in which a music teacher, dramatic coach, or other artist gives lessons, సంగీత ఉపాధ్యాయుడు, నాటక నటనను నేర్పువాడు లేక ఇతర కళాకారుడు బోధించు స్థలము. 3) a place where motion pictures are made, చలన చిత్రముల నిర్మాణ స్థలము. 4) a place where a radio or television program originates, రేడియో లేక దూరదర్శన్ కార్యక్రమాల నిర్మాణ స్థలము, ప్రసార స్థలము.

**stu'dious,** **(స్టడియస్)** 1) *a.* fond of study, విద్యాసక్తిగల. 2) diligent in learning, శ్రద్ధతో చదివెడు. 3) showing careful attention or consideration; careful; thoughtful, ఏదేని చేయ నుద్దేశము లేక కోరికగల. 4) studied; deliberate, పండితుడైన. 5) used for or suited to study, ఉపయోగము, విద్యకొరకు లేక విద్యకు సరిపోవు.

**stud'y,** ★★★ **(స్టడి)** 1) *n.* meditation, చింతన, ఆలోచన, ధ్యానము. 2) to s. any subject, విద్యాభ్యాసము, చదువు. 3) a study, చదువుకొను ఇల్లు లేక గది. 4) –*vi.* & *vt.* making studies, చదువుకొను, విద్యాభ్యాసము చేయు, అభ్యసించు. 5) consider attentively, చింతనచేయు, చక్కగ విచారించు, ఆలోచించు. 6) endeavour, diligently, ప్రయత్నించు.

**చదవడంలోని రకాలు :**

| | | |
|---|---|---|
| *1. study* | : | to spend time learning about a subject by reading, going to school, college etc., పాఠశాల, కళాశాల వంటి వాటికి వెళ్ళి, విద్యాభ్యాసం చేయు. |
| *2. read* | : | to get the meaning of written or printed words, వ్రాత లేక ముద్రిత అక్షరాల నుండి విషయమును అర్థం చేసుకొను, చదువు |
| *3. learn* | : | to gain knowledge, skill etc., జ్ఞానం, నైపుణ్యం సాధించు, నేర్చుకొను |
| *4. cram* | : | to learn a lot of things in a short time in preparation for an exam, కొద్ది సమయంలో ఎక్కువ విషయాలు నేర్చుకోవడానికి ఆరాటపడు. |
| *5. memorize* | : | to spend time learning about a subject *byheart* by reading, going to school, college etc., *learn by rote* బట్టీ పట్టు. |

**stuff,** ★★★ **(స్టఫ్)** 1) *n.* what a thing is made of; material, వస్తువు, పదార్థము. 2) trash, పనికిరానిది. 3) nonsense, వ్యర్థపు మాటలు. 4) any woven fabric, especially a woolen or worsted one, నేత నేసినట్టి వస్త్రము, ఉన్ని వస్త్రము లేక అల్లిన వస్త్రము. 5) a thing or things; substance, వస్తువు లేక వస్తువులు, పదార్థము. 6) goods; belongings; possessions, వస్తువులు, సంబంధించిన వస్తువులు, ఆస్తి. 7) worthless material; useless objects; refuse, పనికిరాని వస్తువులు, ఉపయోగములేనిది, చెత్త. 8) silly words and thoughts, అర్థంలేని మాటలు, ఆలోచనలు. 9) –*vt.* fill; to pack full; fill, నింపు, కూరు, క్రుక్కు. 10) to stop (up); block; choke (up), ఆపివేయు, కదలకుండా పట్టివేయు. 11) to fill the skin of (a dead animal) to make it look as it did when alive, చనిపోయిన జంతువు చర్మములో ఇతర పదార్థములను క్రుక్కి బ్రతికి ఉన్నప్పుడు ఉన్నట్లుగా కనిపింపజేయు. 12) to fill (a chicken, turkey, fish, or piece of another animal, such as lamb or pork) with breadcrumbs, meat, chestnuts, and seasoning, before cooking, కోడి, చేప మొదలైన జంతువుల ముక్కలు, మాంసము మొదలైనవి పెట్టి ఉండటం. 13) to force; push; thrust, త్రోయు, నెట్టు. 14) to put more votes in (a ballot box) than there are rightful voters, ఎన్నికల పెట్టెలో పట్టదగినవాటి కంటె ఎక్కువ ఓట్లు కుక్కు. 15) to fill with food, information, or rubbish, ఆహారము, సమాచారము లేక చెత్తతో నింపు. 16) to fill or pack together tightly, బిఱ్ఱుగా నింపు. 17) to treat (a hide) with a compound of tallow and other substances to soften, waterproof, and preserve it, చర్మమును రసాయనాలచే శుద్ధిచేసి, మెత్తగా జల నిరోధకము చేసి భద్ర పరచుట. 18) –*vi.* to eat too much; gorge oneself with food, మిక్కుటముగ తిను.

**stuffing,** **(స్టఫింగ్)** 1) *n.* stuffed or to stuff meterial, (తలగడ మొ.) దేనితోగాని నింద పెట్టునది లేక నింపునది. 2) a seasoned mixture of bread crumbs with sausage or oysters, chestnuts, or some other food, used to stuff a chicken, turkey, or other animal, before cooking, భక్ష్యములో పెట్టు పూరణము. 3) the act of a person or thing that stuffs, లోపలబెట్టి నింపుట.

**stul'tify,** **(స్టల్టిఫై)** 1) *vt.* to make worthless, useless, weak, or futile; frustrate, తెలివి తక్కువవానిగా జేయు, బుద్ధిహీనత దెలుపు. 2) to cause to appear foolish or absurd; reduce to foolishness or absurdity, తెలివిలేనివలె కనిపించునట్లు చేయు, అసంబద్ధము చేయు. 3) (law) to allege (a person or oneself) to be of unsound mind, ఒక వ్యక్తిని లేక తనకుతాను పిచ్చివానివలె నిందించుకొను.

**stum,** **(స్టమ్)** 1) *n.* unfermented or partly fer-

mented grape juice, often used for toning up flat wines, పులియని ద్రాక్షరసము. 2) wine toned up with must, మడ్డితో కూడిన ద్రాక్షసారాయి.

**stum'ble,** ★ **(స్టంబల్)** 1) *vi.* stagger, నడచుటలో తడబడు, తొట్రుపడు. 2) trip in walking, కాలు తప్పిపడు. 3) err; (with *on* or *upon*), పొరపడు. meet by accident. అకస్మాత్తుగా చూచులేక ఎదుర్కొను, cause to trip; –*vt.* తొట్రుపడజేయు, confound. –*n.* కలవరపెట్టు, `staggering; నడకలో తడబాటు, tripping కాలుతప్పి పడుట, blunder, పొరపాటు,

**stum'bling-block',** **(స్టంబ్లింగ్ బ్లాక్)** 1) *n.* an obstacle; hindrance; impediment, తప్పిపడుటకు లేక పొరపాటుకు కారణము, అడ్డంకి. 2) something that makes a person stumble, అడ్డగించునది.

**stump,** **(స్టంప్)** 1) *n.* the lower end of a tree or plant, left after the main part is broken or cut off, చెట్టు కొట్టగా నేలను నిలుచు మొద్దు. 2) a standing tree trunk from which the upper part and the branches have been removed, కొమ్మలు కొట్టివేసిన చెట్టుమోదు. 3) anything left after the main or important part has been removed or used up; stub; butt, ముఖ్యమైనది తీసివేయగా మిగిలినది, మొండెం, మోడు. 4) a place where a political speech is made, రాజకీయ ఉపన్యాసం జరిగిన చోటు. 5) public speaking around the country as a candidate or in support of a cause, ఒక అభ్యర్థిని లేక సమస్యను సమర్థిస్తూ, ఉపన్యసించినచోట. 6) a person with a short, thick build, పొట్టిగా, లావుగా ఉండేవాడు. 7) a heavy step or gait, as of a lame or wooden-legged person, కుంటివాడు, చెక్కకాలువాడు వేసినట్లుగా ఉండే బలమైన పాద ధ్వని. 8) a sound made by stiff walking or heavy steps; clump, గట్టిగా నడపటం వలన అయ్యే ధ్వని. 9) a wooden leg, కొయ్యకాలు. 10) a leg, కాలు. 11) a dare; challenge, సవాలు. 11) a tight roll of paper, soft leather, rubber, or other soft material, pointed at the ends and used to soften or blend pencil, charcoal, or crayon marks in drawing, కాగితం, మెత్తని తోలు, రబ్బరు మొదలైన వాని గట్టి చుట్ట. 12) –*vt.* to remove stumps from (land), పొలములో మిగిలిన మొక్కల మొదళ్ళను తీసివేయు 13) to reduce to a stump; cut off; lop, మొద్దుగా మార్చు. 14) to make political speeches in, రాజకీయ ఉపన్యాసము చెప్పు. 15) to make unable to do or answer; cause to be at a loss; nonplus; baffle, చేయుటకు, జవాబు చెప్పుటకు, నష్టము కలిగించుటకు వీలు కాని. 16) to dare or challenge (a person) to do something, ధైర్యంగా ఒక సవాలును చేయుట. 17) (cricket) (of the wicketkeeper) to put (a batsman) out by dislodging a bail, or knocking down a stump, with the ball held in the hand, when the batsman is out of the area within which he may bat, క్రికెట్‌లో నిలువు కఱ్ఱలపై ఉండు బెయిల్సును తీసివేసి ఆటగానిని ఔటు చేయుట.


stump

**stump'y,** **(స్టంపి)** *a.* short and thick, like a stump, కుఱుచయు లావునైన.

**stun,** ★ **(స్టన్)** 1) *vt.* stupefy, తలమీద కొట్టి మూర్ఛ కలుగజేయు, దిమ్ము పట్టునట్లు చేయు. 2) deafen, చెవుడు కలుగజేయు.

**stung,** **(స్టన్గ్)** *p. t.& p. p.* of *sting.*

**stunt,** **(స్టన్ట్)** 1) *vt.* prevent the growth of; to check in growth or development, పెరుగనియ్యకుండజేయు, ఎదుగకుండజేయు. 2) –*n.* a stunting, గిడసదనము.

**stunt'ed,** **(స్టన్టిడ్)** *a.*checked in growth or development; undeveloped; dwarfed, గిడసపాఱిన.

**stu'pe-fac'tion,** **(స్ట్యూపిఫ్యాక్షన్)** 1) *n.* dazed or senseless condition; stupor, మూర్ఛ, సొమ్మసిల్లుట, దిమ్ము, మైకము. 2) overwhelming amazement, shock, or consternation, అమితాశ్చర్యము, తీవ్రఘాతము. 3) the action of stupefying or state of being stupefied, నిర్ఘాంతపడిపోయే దశ, నిర్ఘాంతపడు.

**stu'pefy,** **(స్ట్యూపిఫై)** 1) *vt.* stun, to make stupid, dull, or senseless, మూర్ఛిల్లజేయు, సొమ్మసిల్లజేయు, స్మృతితప్పించు, మ్రాన్పడజేయు. 2) to overwhelm with shock or amazement; astound, ఆశ్చర్యంతో, ఘాతంతో పొంగిపోవు, క్రుంగిపోవు.

**stu-pen'dous,** **(స్ట్యుపెన్డస్)** 1) *a.* astonishing, అత్యద్భుతకరమైన. 2) of prodigious size, బ్రహ్మాండమైన పరిమాణముగల.

**stu'pid,** ★★ **(స్ట్యూపిడ్)** 1) *a.* dull, senseless, తెలివిలేమి, మందబుద్ధియైన, వివేకములేని, మూఢుడైన. 2) silly, బుద్ధిహీనమైన. 3) –*n.* (collo.) blockhead, తెలివితక్కువవాడు.

**stu-pid'ity,** **(స్టూపిడిటి)** 1) *n.* lack of intelligence; dullness, తెలివిలేమి, మందమతి, బుద్ధి మాంద్యము. 2) a foolish act or idea, పనికిరాని, పనిలేని ఆలోచన.

**stu-pify** **(స్టుపిఫై)** stupefy.

**stu'por,** **(స్ట్యూప(ర్))** *n.* a dazed condition; loss or lessening of the power to feel, మైకము, మత్తు, మూర్ఛ, జడత్వము.

**stur'dy,** **(స్టాడి)** *a.* stout, strong, బలిష్ఠమైన, దృఢగాత్రుడైన, దేహపుష్టియు, బలమునుగల.

**sturt,** **(స్టర్ట్)** *n.* strife, wrath, vexation, contention; quarreling, కలహము, కోపము, చికాకు.

**stut'ter,** **(స్టట(ర్))** *n.* నత్తి, –*vi.& vt.* stammer, నత్తిగా మాటలాడు, లేక పలుకు.

**sty,** (స్టై) 1) *n.* a small, painful swelling on the edge of the eyelid. A sty is like a small boil, కంటి రెప్పయంచునయ్యేడు కాయ. 2) an enclosure for pigs, పందుల దొడ్డి. 3) –*vt.* to keep or lodge in or as if in a sty, దొడ్డిలో పెట్టు.

**styg'ian,** (స్టైజియన్) *a.* infernal, వైతరణీ సం., నరక సం.,

**style,** ★★★ (స్టయిల్) 1) *n.* diction, శైలి, పాకము. 2) manner, రీతి, విధము, ఫక్కి. గుంటమువంటి వ్రాయు సాధనము, 3) –*vt.* name, పేరుపెట్టు, పిలుచు, అను.

**styl'ish,** ★ (స్టయిలిష్) 1) *a.* showy; having style; in the current fashion; fashionable, డంబముగల. 2) graceful and polished; skillful and smooth, ఆధునికతలో, ఫ్యాషన్‌లోను గల సంస్కృతి, నాజూకుగల నైపుణ్యము, మెత్తదనము గల.

**sty-log'raphy,** (స్టైలోగ్రఫి) *n.* writing, drawing, or engraving with a stylus, గంటమువంటి యొక సాధనముతో వ్రాత.

**styp'tic,** (స్టిప్‌టిక్) *n.* abstringent, రక్తస్రావమును ఆపు మందు.

**styx,** (స్టిక్స్) *n.* (Greek mythology) a river in the lower world. The souls of the dead were ferried across it into Hades by Charon, అధోలోకమందలి ముఖ్య నది.

**sua'sion',** (స్వెయిజన్) *n.* persuasion, బోధన, సమ్మతింపజేయుట.

**suasive,** (సాసివ్) *a.* advising or urging; persuasive, సమ్మతింపజేసెడు.

**suave,** (స్వేవ్) *a.* smoothly agreeable or polite, రమ్యమైన, మనోజ్ఞమైన, సరసమైన.

**suav'ity,** (శ్వావిటి) *n.* smoothly agreeable quality or behavior; smooth politeness; blandness, gentleness, రమ్యత, మనోజ్ఞత, మంచితనము, సరసత, మృదుత్వము, మాధుర్యము.

**sub,** (సబ్) 1) *pref.* a prefix giving a meaning of the next, secondary, అధికారము, ఆవశ్యకత, మొ. వానియందు తక్కువైన లేక రెండవయను అర్థమిచ్చు ఉపసర్గము. 2) –*n.* an advance of money, especially on account of wages due at the end of a certain period, నిర్ణీత కాలములో చెల్లింపవలసిన వేతనము లేక ముందుగా చెల్లించిన ధనము. 3) – *vt.* & *vi.* to pay or receive an advance of money, ముందుగా కొంత సొమ్మును చెల్లించు.

**sub-al'tern,** (సబల్‌టన్) 1) *a.* subordinate, అధికారమందు. 2) inferior, క్రింది.

**sub-cuta'nous,** (సబ్‌క్యుటేనియస్) *a.* under the skin, చర్మము క్రింది.

**sub'di-vide,** (సబ్‌డివైడ్) 1) *vt.* to divide again; divide into smaller parts, భాగములను మఱల భాగించు. 2) –*vi.* to divide (land) into lots for houses, buildings, or other development, భాగములలో భాగములగు, అంతర్భాగములగు.

**sub'di-vi'sion,** (సబ్‌డివిజన్) 1) *n.* subdividing, భాగములను మరల భాగించుట. 2) a part of a larger part, భాగములో ఒక భాగము, అంతర్భాగము, ఉపశాఖ.

**sub-due',** (సబ్‌డ్యూ) 1) *vi.* subjugate, అణచు, లోబరచుకొను, స్వాధీనము చేసికొను, లొంగదీయు. 2) conquer, గెలుచు, జయించు. 3) melt, మనసుకరగించు. 4) tone down, తగ్గించు.

**sub-glos-'sal,** (సబ్‌గ్లోజల్) *a.* existing or formed beneath a glacier, నాలుక క్రింది.

**sub'ja'cent,** (సబ్జాసెంట్) 1) *a.* situated underneath or below; underlying, క్రిందనుండెడు. 2) forming the basis or substratum, ఆధారమును లేక మూలమును ఏర్పరచు. 3) being in a lower situation, though not directly beneath; at or near the base, as of a mountain, నేరుగా క్రింద లేకపోయినను క్రింద ఉన్న.

**sub'ject',** ★★★ (సబ్‌జెక్ట్) 1) *a.* placed under the power of another, క్రింది, లోబడిన, అధీనమైన, వశమైన. 2) liable, పాత్రమైన, ఆస్పదమైన. 3) –*n.* one who is under the influence of some other, లోబడినది. 4) a subject of a state, ఒక ప్రభుత్వమునకు లోబడిన వాడు, కాపు. 5) topic theme, కథావిషయము, ఆలోచింపబడు విషయము. 6) hero, నాయకుడు, కథాపురుషుడు. 7) nominative, వాక్యమందలి కర్త. 8) substance, గుణి, గుణము గలది, గుణాస్పదము. 8) the mind, మనస్సు, అంతఃకరణము, ఆత్మ. 9) s.s.= ఏలుబడికి లోబడిన జనము, పాలితులు 10) –*vt.* subdue, స్వాధీనము చేసికొను. 11) expose, ఆస్పదముగా జేయు, పొందించు.

**sub-jec'tion,** (సబ్జక్షన్) 1) *n.* subduing, లోబఱచు కొనుట. 2) submission, స్వాధీనము, లోకువ, లొంగుట.

**subjec'tist,** (సబ్జక్టిస్ట్) *n.* అహంవాది, విషయి విజ్ఞాన వాది.

**sub-jec'tive,** ★ (సబ్జక్టివ్) 1) *a.* pert. to mind & conscience, అంతఃకరణము లేక మనస్సు సం. 2) pert, to people owing allegiance to the state, బాహ్యము కాని. 3) pert. to a subject, కర్త సం.

**sub'join',** (సబ్‌జాయిన్) 1) *vt.* to add at the end of something spoken or written; append, అనుబంధముచేయు. 2) to place in immediate sequence or juxtaposition to something else, వేరొక దానికి అదే వరుసలో ఉంచు, అనుబంధముగా ఉండు.

**sub-ju'dice,** (సబ్‌జుడిస్) 1) *a.* still before the court; under consideration, ఆలోచన లేక విచారణ లోనున్న. 2) not yet decided, ఇంకను తీర్పుకాని.

**sub'jugate,** (సబ్‌జుగేట్) 1) *vt.* overcome; to subdue; conquer, లోబఱచుకొను, స్వాధీనము చేసికొను. 2) to bring under complete control; make subservient or submissive, పూర్తి నియంత్రణలోనికి తెచ్చుకొను, లోబరచుకొను.

**sub'ju-ga'tion,** **(సబ్‌జుగేషన్)** 1) *n.* subjugating, లోబఱచుకొనుట, స్వాధీనము చేసికొనుట. 2) subjection, లోబడిన స్థితి.

**sub-junc'tion,** **(సబ్‌జన్‌క్షన్)** *n.* sub-joining, వెనుకచేర్చుట.

**sub'junc'tive,** **(సబ్‌జన్‌క్టివ్)** 1) *a.* having to do with a verb form which expresses a state, act, or event as possible, conditional, or dependent, rather than as actual, ముందు చెప్పబడిన దానితో చేర్చబడెడు. 2) s. mood = చేదర్థక ప్రయోగము.

**sub'limate,** **(సబ్‌లిమేట్)** 1) *vt.* convert into powder by means of heating, పుటమువేయు, భస్మముచేయు. 2) refine, శుద్ధిచేయు. 3) elevate, ఉన్నతమైనదిగా జేయు 4) exalt, ఉన్నతపఱచు. 5) *–n.* product of sublimation, పుటముచేసి శుద్ధిచేసినది, భస్మము. 6) *–a.* sublimated, పుటము వేయబడిన, ఆవిరిగా జేయబడి, మఱల గట్టిపడిన.

**sub'li-mation,** **(సబ్‌లిమేషన్)** 1) *n.* the act or process of sublimating or subliming; purification, ఉత్పతనము చేయుట, భస్మము చేయుట, ఉత్కృష్ట పఱచుట. 2) the resulting product or state, especially, mental elevation or exaltation, మిగిలిన పదార్థము లేక స్థితి, ఆత్మోన్నతి లేక ఆత్మోద్ధరణము. 3) the highest stage or purest form of a thing, ఒక పదార్థము యొక్క పరమశుద్ధ స్థితి. 4) a chemical sublimate, రసాయన ఉత్పతన పదార్థము.

**sub'lime',** **(సబ్‌లైమ్)** 1) *a.* noble, lofty, గంభీరమైన. 2) *–vt.* sublimate, భస్మము చేయు, శుద్ధిచేయు. 3) heighten, ఉన్నతపఱచు. 4) ennoble, ఉత్కృష్టముజేయు.

***synonyms :*** elevated, glorious.
***antonyms :*** earthly, ignoble, lowly.

**sub-lim'ity,** **(సబ్లిమిటి)** 1) *n.* grandeur, ఔన్నత్యము. 2) loftiness, మహనీయత.

**sub-lin'gual,** **(సబ్‌లింగ్వల్)** *a.* situated under or on the under side of the tongue, నాలుక క్రింది.

**sub'-lunar, sub'lunary,** **(సబ్‌లూనా(ర్), సబ్‌లూనరి)** *a.* beneath the moon, earthly, చంద్రుని క్రింది, ఐహికమైన.

**sub-magistrate,** **(సబ్‌మ్యాజిస్ట్రేట్)** *n.* a subordinate magistrate, ఉప న్యాయాధిపతి.

**sub'marine',** ★ **(సబ్‌మరీన్)** 1) *a.* under the sea, సముద్రము లోపలి. 2) *–n.* a boat that can go under water, జలాంతర్గామి.


submarine

3) an organism that lives under water, నీటిగర్భమున జీవించు జీవము. 3) anything designed to be used under water, such as a mine or other explosive device, నీటి అడుగున ఉపయోగించుటకు ఉద్దేశించిన వస్తువు.

**sub'merge,** **(సబ్‌మాజ్)** 1) *vt.* plunge, నీటిలో పెట్టు, ముంచు. 2) flood, drown, వెల్లువతో కప్పు. 3) *–vi.* plunge, మునిగిపోవు.

**submer-gence, sub-mer'sion,** **(సబ్‌మర్‌జన్స్, సబ్‌మర్‌షన్)** 1) *n.* the act of submerging, నీటిలో ముంచివేయుట. 2) the condition of being submerged, మునిగి ఉండుట.

**sub'mis'sion,** ★★ **(సబ్‌మిషన్)** 1) *n.* obedience, లొంగుట, లోకువ, ఆధీనము. 2) humility, అణకువ, నమ్రత.

**sub-mis'sive,** **(సబ్‌మిసివ్)** 1) *a.* obedient, విధేయుడైన, లొంగెడు. 2) docile, అణకువగల.

**sub-mit',** ★★★ **(సబ్‌మిట్)** 1) *vt.* yield, ఆధీనముచేయు. 2) surrender, ఒప్పగించు. 3) present, offer, వినయముతో యిచ్చుకొను, దాఖలుచేయు. 4) *–vi.* surrender, yield, లోబడు, లొంగు, అణగు. 5) be resigned, ఓర్చి యుండు. 6) represent, మనవి చేసికొను, విన్నవించు.

**sub-or'dinate,** ★ **(సబార్డినేట్)** 1) *a.* lower. inferior; lower in rank, అధికారము ఆవశ్యకత మొ. వానియందు క్రింది లేక తక్కువైన. 2) having less importance; secondary; minor, తక్కువ ప్రాముఖ్యత గల, రెండవ, అంతగా ప్రాముఖ్యతలేని. 3) under the control or influence of something else; dependent, వేరొక దాని ప్రభావము, నియంత్రణలోగల. 4) (grammar) dependent, ఆధారపడిన. 5) subordinating. Because, since, if, as, and whether are subordinate conjunctions, రెండవ ప్రాముఖ్యతగల. 6) submissive, లొంగిఉండు. 7) s. sentence = ఉపవాక్యము, 8) *–n.* inferior, junior, a subordinate person or thing, క్రింది ఉద్యోగస్థుడు, తాబేదారు. 9) *–vt.* to place in a lower order or rank; make subordinate or dependent, క్రింది అంతస్తున పెట్టు, అప్రధానముగ జేయు.

**sub-or'di-na-tion,** **(సబార్డినేషన్)** 1) *n.* the act of subordinating, ఉద్యోగమందు లేక అధికారమందు లోబడి ఉండుట, విధేయత, అధీనత, వశత. 2) the condition of being subordinated, లోకువ. 3) subordinate position or importance, వేఱొకనికి క్రిందై యుండుట. 4) submission to authority, అధికారమునకు లోబడి ఉండుట, విధేయత. 5) willingness to obey, ఆధీనములో ఉండుటకు అనుకూలత. 6) obedience, లొంగియుండుట, వినయము.

**sub-or'dinative,** **(సబార్డినేటివ్)** *a.* tending to subordinate; involving or expressing subordination or dependence, అప్రధానముగా జేసెడు.

**sub-orn',** **(సబొర్న్)** 1) *vt.* to persuade (a person) to do an illegal or evil deed, ఒకరిని చట్ట విరుద్ధమైన లేక చెడు పనిచేయుటకు ఒత్తిడి చేయు. 2) to make disloyal; corrupt, నమ్మక ద్రోహముచేయుట. 3) to persuade or cause (a witness) to give

false testimony in court, తప్పుసాక్ష్యము చెప్పించు. 4) to get by bribery or other unlawful means, లంచమిచ్చుట చేత లేక ఇతర చట్ట విరుద్ధ పనులచే పొందు.

**sub'or-na'tion,** **(సబొర్నేషన్)** *n.* to persuade(a person) to do an illegal or evil deed, తప్పుడు పనులను చేయించెడు, నేరము.

**sub-poe'na,** **(సబ్‌పీన)** 1) *n.* an official written order commanding a person to appear in court or before another legal body, రానియెడల శిక్ష నిర్ణయముతోగూడ సాక్షిని రమ్మని పంపు ఉత్తరువు. 2) –*vt.* to summon with such an order; serve a subpoena on, అట్లు ఉత్తరువు పంపు.

**subrep'tion,** **(సబ్రెప్షన్)** 1) *n.* the suppression of facts in order to obtain something, లాభం పొందుటకు నిజాలను తొక్కిపెట్టుట 2) a fallacious or deceptive representation or an inference derived from it, బుద్ధి పూర్వకముగా లేక వంచనచే విషయములను తెల్పుట లేక దాని నుంచి గ్రహించుట. 3) the deliberate concealment or dislocation of the truth in order to gain some benefit or the benefit gained by doing this, బుద్ధిపూర్వకముగా యథార్థమును దాచుట లేక దానివలన లాభము పొందుట.

**sub-scribe',** ★ **(సబ్‌స్క్రైబ్)** 1) *vt.*write at the bottom of a document, ఒక కాగితమునందు క్రింద వ్రాయు. 2) sign, సంతకము లేక చేవ్రాలు చేయు. 3) attest one's signature, సంతకముచేసి ధ్రువపఱచు. 4) consent by signing, అంగీకరించు, ఆమోదించు, ఒడంబడిక మొ.దానికి సమ్మతించు. 5) make contribution, చందా చెల్లించు. 6) –*vi.* to sign, సంతకము చేయు. 7) give consent by signing, ఒక అభిప్రాయము మొ. దానికి అనుమతి యిచ్చు, ఏకీభావము తెలుపుటకు చేవ్రాలు చేయు. 8) sign agreeing to make a contribution, సంతకముచేసి చందా చెల్లించు. 9) subscribe for newspaper, దినపత్రిక మొ. వానికి చందా చెల్లించు.

**sub-scrib'er,** **(సబ్‌స్క్రైబ(ర్))** 1) *n.* signer, చేవ్రాలు చేసినవాడు. 2) contributor, చందా చెల్లించినవాడు. 3) one giving his name to enlist him as a subscriber, దినపత్రిక మొ. వాని చందాదారుడు.

**sub-scription,** **(సబ్‌స్క్రిప్షన్)** 1) *n.* subscribing, చేవ్రాలుచేయుట. 2) signature, సంతకము. 3) consent, సమ్మతి. 4) contribution, చందా.

**sub'sequence,** **(సబ్‌సిక్వన్స్)** –cy, 1) *n.* the fact or condition of being subsequent, తరువాత జరుగుట, పిమ్మట అగుట. 2) a subsequent event or circumstance; sequel, తరువాత జరిగిన సంఘటన లేక వృత్తాంతము.

**sub'sequent,** ★★ **(సబ్‌సిక్వంట్)** *a.* succeeding, coming after; following; later, తరువాతి, అనంతరపు, పిమ్మటి, వెనుకటి.

**sub'sequently,** ★★ **(సబ్‌సిక్వంట్‌లి)** *adv.* after towards, later (on), అటు తరువాత, ఆవెనుక, పిమ్మట.

**sub-serve',** **(సబ్‌స(ర్)వ్)** *vi.*& *vt.* assist, help, ఒదవు, ఉపయుక్తమగు.

**sub'serv'ience,** **(సబ్‌స(ర్)వియన్స్)** –cy, 1) *n.* slavish politeness and obedience; tame submission; servility, ఉపయుక్తత, సహాయము, పనికివచ్చుట. 2) the condition or quality of being of use or service, సేవల నిమిత్తము లేక ఉపయోగముగా ఉండుట.

**sub-serv'ient,** **(సబ్‌స(ర్)వియంట్)** 1) *a.* slavishly polite and obedient; tamely submissive; servile, ఉపయుక్తమైన, ఒదవెడు, సహాయకరమయిన. 2) useful as a means to help a purpose or end, ఒక పనికి లేక లక్ష్యమునకు ఉపయోగకరముగా ఉండు. 3) serviceable (to), సేవచేయు. 4) subordinate or subject (to), లోబడి ఉండు, విధేయునిగా ఉండు.

**sub'side',** **(సబ్‌సైడ్)** 1) *vi.* settle, అణగు. 2) abate, be calmed, తగ్గు, తీసిపోవు.

**sub'sid'ence,** **(సబ్‌సిడన్స్)** 1) *n.* subsiding, అణగుట, అడుగునకు దిగి పోవుట. 2) abatement, తగ్గుట, తీసిపోవుట.

**sub-sid'iary,** ★★ **(సబ్‌సిడియరి)** 1) *a.* auxiliary, సహాయకరమైన, సహకారియైన. 2) –*n.* aid, సహాయము. 3) assistant, సహాయి.

**sub'sidize,** **(సబ్‌సిడయిజ్)** 1) *vt.* purchasing assistance by means of money, ధనమిచ్చి సహాయము గొను. 2) render pecuniary assistance, సహాయార్థము ధనమునిచ్చు.

**sub'sidy,** ★★ **(సబ్‌సిడి)** 1) *n.* a grant or contribution of money, especially one made by a government in support of an undertaking or the upkeep of a thing, సహాయము, సహాయధనము. 2) tribute, సైన్యసహాయము నిమిత్తము వేఱొక రాజునకిచ్చు ధనము. 3) money formerly granted to the sovereign by the British Parliament to meet special needs, కొన్ని ప్రత్యేక అవసరముల నిమిత్తము బ్రిటన్ రాజుగారికి పార్లమెంటు ఇచ్చు ధనము.

**sub-sist',** **(సబ్‌సిస్ట్)** 1) *vi.* live, జీవనముచేయు. 2) be, exist; to keep alive; live, ఉండు. 3) to continue to be; exist, బ్రతుకు, జీవించు. 4) (philosophy) to stand as fact or truth; hold true, యథార్థముగా లేక సత్యముగా నిలిచిపోవు. 5) to be logically necessary, ఆవశ్యకమైన. 6) probable, or conceivable, జరుగగదగిన లేక గ్రహింపగలిగిన.

**sub'sistence,** **(సబ్‌సిస్టన్స్)** 1) *n.* livelihood, జీవనము, జీవనోపాయము, జీవనాధారము. 2) existence, ఉనికి. 3) the condition or fact of keeping alive; living, జీవించి ఉండుట, జీవము. 4) a means of

keeping alive, జీవముతో ఉండుటకు సాధనము. 5) continued existence; continuance, జీవముతో ఉండుట, కొనసాగింపు. 6) the condition or quality of inhering or residing (in something), జీవన విధాన స్థితి.

**sub'sist'ent, (సబ్‌సిస్టన్ట్)** *a.* existing of or by itself; existing; subsisting, ఉన్న, కల.

**sub'soil, (సబ్‌సాయిల్)** *n.* the layer of earth that lies just under the surface soil, undersoil, భూమిలోని రెండవ పొర.

**sub-stance, ★★★ (సబ్‌స్టన్స్)** 1) *n.* material, ద్రవ్యము, పదార్థము, వస్తువు. 2) reality, వాస్తవమైనది, సత్యము, సారము. 3) purport, భావార్థము, సారాంశము. 4) estate, ఆస్తి.

**sub-stan'tial, ★★★ (సబ్‌శ్టాన్షల్)** 1) *a.* real, వాస్తవమైన, నిజమైన. 2) strong, solid, బలమైన, గట్టి, దృఢమైన, సారవంతమైన.

**sub-stan'ti-al'ity, (సబ్‌శ్టాన్షియాలిటి)** 1) *n.* real existence, సారవత్త్వము. 2) solidity; firmness, దృఢత్వము, గట్టిదనము. 3) real worth or value, నిజమైన విలువ, ఉపయోగము. 4) something substantial, వాస్తవమైనది. 5) substantial article of food, సారవంతమైన ఆహారము లేక విలువైన వస్తువు.

**sub-stan'tiate, (సబ్‌శ్టాన్షియేట్)** 1) *vt.* to establish by evidence, ఋజువుచేయు. 2) prove, నిరూపించు. 3) verify, నిదర్శనములు చూపి సాధించు. 4) to give concrete or substantial form to; embody, గట్టి, వాస్తవమైన రూపమును ఇచ్చు. 5) to give substantial existence to, యథార్థమైన ఉనికిని కల్పించు. 6) make physically real, భౌతికముగా సత్యమైనదానిగా చేయు.

**sub-stan'ti-a'tion, (సబ్‌శ్టాన్షియేషన్)** *n.* evidence, నిజపఱచుట, నిదర్శనమువలన స్థాపించుట.

**sub-stantive, ★ (సబ్‌శ్టాన్టివ్)** 1) *n.* a noun or a word or group of words used like a noun, name, నామవాచకము, విశేషణము. 2) –*a.* firm, used to describe a rank or appointment that is permanent, స్థిరమైన. 3) with practical importance, value or effect, ఆచరణాత్మక ప్రాముఖ్యతతో. 4) relating to the substance of something, ముఖ్యమైన. 5) relating to or used like a noun, నామవాచకమువలె ఉపయోగించు. 6) expressing existence, ఉనికిని తెల్పు. Eg. the verb 'to be; 7) containing independently, స్వతంత్రముగా కొనసాగు, ఉండు. 8) substantial in amount or quantity, స్థిరముగా ఉండు. 9) relating to the essential principles that a court applying in its work, not to the rules of procedure and practice, న్యాయసూత్రములకు గానీ, న్యాయపద్ధతులకు కానీ సం.

**sub'stitute, ★★ (సబ్‌స్టిట్యూట్)** 1) *vt.* to put in place of another, బదులుగా పెట్టు, ప్రత్యామ్నాయముగా ఉంచు. 2) to cause to take the place of, వేరొకరి స్థానమును పొందజేయు. 3) –*n.* a thing used instead of another; person taking the place of another, బదులు లేక మాఱుగా నుంచబడినవాడు లేక ఉంచబడినది. 4) (grammar) a word or other linguistic form which under certain circumstances replaces any one of a class of other words or linguistic forms, ఒక పదము లేక భాషా రూపము కొన్ని పరిస్థితులలో వేరొక పదముల సమూహమును లేక భాషా రూపములను తొలగించుట.

**sub'sti-tution, ★ (సబ్‌స్టిట్యూషన్)** 1) *n.* the use of one thing for another, బదులుగా పెట్టుట, మాఱుగా ఉంచుట. 2) putting (one person or thing) in place of another, ఒక వ్యక్తి స్థానములో వేరొకనిని ఉంచుట. 3) taking the place of another, వేరొకని స్థానమును తాను గ్రహించు. 4) (chemistry) the replacing of one or more elements or radicals in a compound by other elements or radicals, ఒకటి లేక అంతకు ఎక్కువ మూలకములను లేక మూలాంకురములను వేరొక మూలకములు లేక మూలాంకుర ములచే స్థానభ్రంశము చెందించుట.

**sub-stra'tum, (సబ్‌స్ట్రాటమ్)** 1) *n.* substance; a layer lying under another, మూలము, అడుగు, ఆధారము. 2) a layer of earth lying just under the surface soil; subsoil, క్రిందిపొర అంతస్తు లేక వరుస. 3) basis; foundation, మూలము, పునాది. 4) (biology) the medium or matter on which an organism grows, ఒక జీవము పెరుగగల మాధ్య మము లేక పదార్థము. 5) a thin layer of gelatinous material placed on a film or plate to help hold the emulsion; subbing, ఎమల్షన్‌ను పట్టు కొనుటకు ఫొటో ఫిల్మ్ లేక ప్లేటుపై జిగురుగా ఉండే పొర.

**subsump'tion, (సబ్‌సంప్షన్)** 1) *n.* the act or process of subsuming, అంతర్గణన, సమావేశము. 2) the state of being subsumed, ఉపనయము. 3) (logic) a proposition subsumed under another, వేరొకదానిలో విలీనమైన ప్రతిపాదన. 4) minor premise, ఉప ప్రతిపాదన. 5) an assumption, ఒక ఊహాభావన.

**sub-ten'ant, (సబ్‌టెనంట్)** *n.* a tenant of a tenant; person who rents land, a house, or other building, or a right, from a tenant, రైతుక్రింది రైతు, అద్దెకు పుచ్చుకొన్న వారివద్ద అద్దెకు పుచ్చుకొన్నవాడు.

**sub-tend', (సబ్‌టెండ్)** 1) *vt.* to extend under; stretch across; be opposite to, ఎదురుగానుండు. 2) (botany) to enclose in the angle between a leaf or branch and its stem, ఆకు దాని కాడల మధ్యగల కోణములో ఉంచు.

**sub-terfuge,** **(సబ్‌టెఫ్యూజ్)** *n.* pretense, a trick, excuse, or expedient used to escape something unpleasant, మిష, నెపము.

**sub'ter'ra'nean, sub'ter'ra'neous,** **(సబ్‌టెరేనియన్, సబ్‌టెరేనియస్)** *a.* underground. [L. *sub*, under, *terra*, earth.], భూమి లోపలి, భూమిక్రింది.

**sub'tle,** **(సటల్)** 1) *a.* extremely thin, అతిసూక్ష్మమైన, అణురూపమైన. 2) acute, సూక్ష్మబుద్ధిగల. 3) cunning, కపటియైన.

**sub'tility,** **(సలిటి)** 1) *n.* extreme fineness, అతిసూక్ష్మత. 2) extreme acuteness, అత్యంత సూక్ష్మబుద్ధి. 3) artifice, యుక్తి, చమత్కారము.

**sub'tle,** ★★ **(సటిల్)** 1) *a.* cunning, చమత్కారముగల, నేర్పుగల, యుక్తిగల. 2) very fine; thin; delicate, చాలా చక్కని, పలుచని, లలితమైన. 3) so fine or delicate as to elude observation or analysis, పరిశీలనకుగాని, విశ్లేషణకుగానీ అందనంత సన్నిహితంగా బాగా ఉన్న. 3) faint; mysterious, మార్మికమైన. 4) having a keen, quick mind; discerning; acute, చురుకైన, వేగవంతమైన, వివేకముగల, ఉదాత్తమైన. 5) sly; crafty; tricky, ధూర్త, మోసముతో కూడిన జిత్తుగల. 6) skillful; clever; expert, నైపుణ్యముగల, తెలివైన, నిపుణుడైన.

**sub'tlety,** **(సట్లిటి)** 1) *n.* nicety of discrimination, సూక్ష్మబుద్ధి. 2) artfulness, యుక్తి, చమత్కారము, నేర్పు, తంత్రము.

**sub-tract,** **(సబ్‌ట్రాక్ట్)** *vt.* deduct, వ్యవకలనముచేయు, త్రోయు, తీసివేయు, తక్కువచేయు.

**sub-trac'tion,** **(సబ్‌ట్రాక్షన్)** 1) *n.* the act or process of taking one number or quantity from another, వ్యవకలనము, ఒక సంఖ్యలో వేఱొక సంఖ్య తీయుట. 2) finding the difference between two numbers or quantities, రెండు సంఖ్యలకుగల భేదమును తెలుసుకొనుట. 3) the act or process of taking away, తీసివేయు. 4) the fact or state of being taken away, తీసివేసినట్టిది.

**sub-tra-hend',** **(సబ్‌ట్రహెండ్)** *n.* that wh. is to be subtracted, వ్యవకలనము, త్రోయబడు సంఖ్య, భేదము.

**subucu'la,** **(సబ్యూక్యుల)** *n.* man's undergarment or shirt, ఇంగ్లీషు చర్చివారి దుస్తులలో లోపలనుండు చొక్కా

**sub'urb,** **(సబార్బ్)** 1) *n.* outlying district, ఒక పట్టణపు పొలిమేర నుండు ప్రదేశము. 2) part of a city, ఒక పట్టణముతో చేరినపేట. 3) a village adjacent to a city, ఉపనగరము, మధుర. 4) s-s *pl.* outskirt, చుట్టు ప్రదేశము, పరిసర ప్రదేశము.

**sub-ur'ban,** **(సబార్బన్)** 1) *a.* of, having to do with, or in a suburb, పట్టణపు సమీపమందలి పేటలో నుండెడు. 2) characteristic of a suburb or its inhabitants, పట్టణ సమీపపేట లక్షణములుగల లేక అచ్చటి నివాసితులకు సంబంధించిన. 3) —*n.* a person who lives in a suburb, నగర పరిసర ప్రదేశమందు నివసించువాడు.

**sub-ver'sion,** **(సబ్‌వార్షన్)** 1) *n.* destruction, పదద్రోయుట, వినాశము. 2) the destruction or ruining of something, ధ్వంసము. 3) defeat, అపజయము, భంగము. 4) an action, plan or activity intended to undermine or over throw a government or other institution, ప్రభుత్వమును కూలద్రోయు చర్యలు.

**sub-ver'sive,** **(సబ్‌వార్సివ్)** 1) *a.* intended or likely to undermine or overthrow a government or other institution, పదద్రోసెడు. 2) destructive, వినాశకరమైన. 3) somebody involved inactivates intended to undermine or over throw a government or other institution, పదద్రోసే కార్యక్రమంలో నిమగ్నమైన వ్యక్తి.

**sub-vert',** **(సబ్‌వార్ట్)** 1) *vt.* to overthrow (something established or existing), పదద్రోయు, వినాశనముజేయు. 2) cause the downfall or destruction of, ధ్వంసము చేయు. 3) ruin; destroy, చెఱచు. 4) to undermine the principles of, నియమాలను ధ్వంసము చేయు. 5) corrupt, అవినీతికి పాల్పడు.

**suc'ceed,** ★★★ **(సక్సీడ్)** 1) *vt.* to be the next person to occupy a post or position after somebody to come after some thing in time; వెంటవచ్చు, తరువాత వచ్చు. 2) —*vi.* follow, తరువాత వచ్చు. 3) come to another's place, మఱియొకని స్థానమునకు వచ్చు. 4) be successful, to realize a goal especially to gain fame, weather or power, సింహాసనమునకు వచ్చు, సాధించు, జయించు. 5) to thrive or prosper, సఫలమగు. 6) be successful, సిద్ధించు, నెగ్గు, నెఱవేఱు.

**suc-ceed'ing,** **(సక్సీడింగ్)** *a.* following, వెనుకటి, తరువాతి, పిమ్మటి.

**suc-cess',** ★★★ **(సక్సెస్)** 1) *n.* a favorable result; wished-for ending; good fortune, జయము, కార్యసిద్ధి. 2) the gaining of wealth, position, or other advantage, సంపద, పదవి మొదలైనవి పొందు. 3) a person or thing that succeeds, విజయము పొందిన వ్యక్తి. 4) result; outcome; fortune, ఫలితము, అదృష్టము.

**suc-cess'ful,** ★★★ **(సక్సెస్‌ఫుల్)** 1) *a.* having achieved or gained much, especially weather, fame or power, జయప్రదమైన, అనేక విషయములలో విజయుడైన. 2) having the intended result, సఫలమైన, సిద్ధించిన. 3) resulting in success, నెఱవేఱిన. 4) victorious, జయించిన.

**suc'ces'sion,** ★★ **(సక్సెషన్)** 1) *n.* succeeding, తరువాత లేక వెనుకవచ్చుట. 2) a sequence of people or things coming one after the other in time, వరుస, క్రమము. 3) the following on of one thing after another, series, పరంపర.

4) lineage, descent, వంశము. 5) the assumption of a position or title, the right to take it up or the order in which it is taken up, right of succession to another's office, ఒక స్థానమునకు ఉత్తరాధికారము. 6) the right of heirship, దాయాధికారము, వారసత్వము.

**suc-ces'sive,** ★★ **(సక్సెసివ్)** 1) *a.* consecutive, coming one after another, వెంటవెంట వచ్చెడు. 2) following in order, పరంపరగా వచ్చెడు. 3) characterized by or involving succession, వరుసగ వచ్చెడు ధర్మము కలిగిన.

**suc-ces'sor,** ★★ **(సక్సెస(ర్))** 1) *n.* a person who follows or succeeds another in office, position, or ownership of property, తరువాత వచ్చినవాడు; వెనుకటివాడు. 2) a person or thing that comes next after another in a series, సర్వాధికారి.

**suc-cinct',** **(సక్సిన్క్ట్)** 1) *a.* showing or expressed with brevity and clarity with no wasted words, సంక్షేపమైన. 2) confined tightly by something such as a belt or girdle, గట్టిగా బిగించిన, లోపలపెట్టి ఉంచిన. 3) short, brief, సంగ్రహమైన.

**succiv'orous,** **(సక్సివోరస్)** 1) *a.* feeding on the sap of plants, వృక్షసారము ఆహారముగా గల. 2) suc'cose, *a.* full of juice, సారముగల, రసముగల.

**suc'cor,** **(సక(ర్))** –our, 1) *n.* help or relief for somebody or something, సహాయము. 2) assistance, relief, somebody or something that provides help or relief, ఉపకారము. 3) –*vt.* to provide help or relief to somebody or something, సహాయముచేయు. 4) assist, తోడ్పడు.

**suc'culence,** **(సక్యులన్స్)** –cy, *n.* juiciness, రసము కలిగియుండుట.

**suc'culent,** **(సక్యులంట్)** 1) *a.* with thick fleshy leaves and stems that can store water, లావు ఆకులు నీటిని నిలువ ఉంచుకొనే భాగాలుగల. 2) full of juice; juicy and pleasant to the taste, రసముగల. 3) exciting and interesting, ఉత్తేజపరిచి కుతూహలం కలిగించే. 4) not dull; to somebody or something powerful, చప్పగాలేని.

**suc'cumb',** **(సక్యూమ్)** 1) *vi.* to yield, లొంగిపోవు. 2) sink, క్రుంగిపోవు, దిగబడిపోవు. 3) to die from an illness or injury, ఒకదానిచే మరణించు.

**suc'cus,** **(సకస్)** 1) *n.* a fluid especially a secretion of plant or animal origin, expressed juice, కారిన, పిడవగా వచ్చిన రసము. 2) Suc'cuss, *vt.* to shake suddenly, హఠాత్తుగా కదల్చు, వణికించు.

**succussi've,** **(సకసివ్)** *a.* characterised by a shaking, as that of an earth-quake, (భూకంపము వలె) కంపరమెత్తిన.

**such,** ★★★ **(సచ్)** 1) *a.* of a particular kind, అట్టి. 2) of that or this kind, అటువంటి; ఇట్టి, ఇటువంటి. 3) to so great and an extent or degree, అంతటి. 4) extremely to a great degree on, చాలా. 5) this or some thing of this kind, ఇది, వీడు.

**such and such,** **(సచ్ అండ్ సచ్)** 1) *adj.* not specified or named, ఇట్టిది. 2) *pron.* something that is not specified or named, ఇంత అని చెప్పని.

**such like,** **(సచ్‌లైక్)** 1) *pron.* others of the same kind as those just mentioned, అదే రకమునకు చెందిన ఇతరములు. 2) similar to the kind just mentioned, అంతకుముందు చెప్పినట్టిదే.

**suchness,** **(సచ్‌నెస్)** *n.* an essential quality or condition, ఆవశ్యకమైన గుణము లేక స్థితి.

**suck,** ★★ **(సక్)** 1) *vt.* & *vi.* to draw the liquid out of something with the mouth, imbibe, (ద్రవమును) పీల్చు, పీల్చు. 2) draw the juice from with the mouth, (పండ్లు మొ. వాని ద్రవములు), పీల్చు. 3) suck milk, చంటిపాలు త్రాగు. 4) –*n.* sucking, పీల్చుట. 5) mother's milk, చనుపాలు, స్తన్యము.

**suc'kle,** **(సకల్)** *vt.* nurse at the breast, చనుపాలిచ్చు, స్తన్యమిచ్చు.

**suck'ling,** **(సక్‌లింగ్)** *n.* an unweaned child, చంటిబిడ్డ.

**suc'rose,** **(సూక్రోజ్)** *n.* ordinary sugar obtained as from sugar cane or sugar beets; cane sugar; beet sugar; saccharose, శర్కర, చక్కెర.

**suc'tion,** **(సక్షన్)** 1) *n.* the process of drawing liquids or gases into a space or of causing surfaces to stick together by producing a vacuum, పీల్పు. 2) the force caused by suction, పీల్చుటచేత కలిగిన పీడనశక్తి. 3) the act or process of sucking, పీల్చుట. 4) any part or device, such as a pipe, which effects, or operates by, suction, or by pressures less than that of the atmosphere, పీల్చు పరికరము.

**su'datory,** **(సుడేటరి)** *a.* sweating, చెమట పోయుచున్న.

**sud'den,** ★★★ **(సడన్)** 1) *a.* done or happening quickly unexpectedly and other without warning, అకస్మాత్తైన, ఆకస్మికమైన. 2) unforeseen, ఉన్నట్టుండి లేక తటాలుననైన. 3) –*n.* a surprise. (on or of) all of a s. = ఆకస్మికము, హఠాత్తు. 4) suddenly, హఠాత్తుగా.

**sudden death,** **(సడన్ డెత్)** *n.* the continuation of play in a trial sports, contest until one team or player scores, that team or player being declared the winner, క్రీడలలో సమానముగా పాయింట్లు ఉన్నప్పుడు ఏదో ఒక జట్టు గెలుచు వరకు ఆట కొనసాగింపు.

**sud'denly,** ★★★ (సడన్లి) *adv.* unexpectedly, all at once, త(చ)టుక్కున, తటాలున, హఠాత్తుగా.

**sudor-if'ic,** (సడారిఫిక్) 1) *a.* causing the production of sweat, causing or promoting sweat, చెమట కలుగజేసెడు. 2) secreting sweat, చెమట కార్చుచున్న. 3) – *n.* a drug or other agent that causes sweating, చెమట కలిగించునది.

**su'dra,** (సూద్ర) 1) *n.* a member of the lowest of the four major Hindu castes traditionally composing artisans, labourers and their families, some bring land owners, శూద్రుడు. –*a.* of or related to a Sudra community, శూద్రుడైన, శూద్ర సం.

**suds,** (సడ్జ్) 1) *n.pl.* soapy water, సబ్బు కలిసిన నీళ్ళు, నురగ. 2) bubbles and foam on soapy water; soapsuds, సబ్బునీటిపై వచ్చు బుడగలు, నురుగు, సబ్బు బుడగలు. 3) any froth or foam, నురుగు. 4) –*vt.* to wash with soapy water, సబ్బునీటితో కడుగు, ఉతుకు. 5) –*vi.* to make suds; form foam on soapy water, సబ్బు బుడగలు తయారుచేయు, సబ్బు నీటిపై నురగ కట్టునట్టు చేయు.

**sue,** ★★ (స్యూ) , 1) *vt.* & *vi.* to take legal action against somebody in order to obtain some thing usually compensation for a wrong, prosecute judicially, వ్యాజ్యమువేయు, దావాచేయు. 2) to make a humble, earn most or begging request for something, beg, pray, కోరు, ప్రార్థించు, వేడుకొను. 3) seek in marriage, పెండ్లియాడుమని కోరు.

**su'et,** (స్యుయిట్) *n.* the hard fat around the kidneys and loins of certain animals, especially cattle and sheep, క్రొవ్వు.

**suf'fer,** ★★★ (సఫ(ర్)) 1) *vt.* to feel pain or great discomfort in body or mind, బాధ అనుభవించు. 2) to experience or undergo something unpleasant or undesirable, అప్రీతికరమైన దానిని అనుభవించు. 3) undergo, పడు, పొందు. 4) to endure or put up with something painful or unpleasant, సహించు, ఓర్చు. 5) permit, not to hinder, tolerate, సమ్మతించు, అడ్డగించక విడుచు. 6) –*vi.* to have a desire or a psychological or physical condition, feel pain, నొప్పిపొందు. 7) undergo punishment, శాస్తి లేక శిక్ష పొందు. 8) sustain loss or damage, నష్టపడు, హాని పొందు. 9) to allow somebody to do something, అనుమతించు. 10) to be adversely affected by something, ఇబ్బందికరంగా ప్రభావితమగు.

**suf'ference,** (సఫరెన్స్) 1) *n.* tacit permission for or tolerance of something because of no action is taken to prevent it, సహించుట. 2) the fact of enduring hardship patiently, నొప్పి ఓర్చుట. 3) capacity to withstand difficulty or pain, క్షమ. 4) endurance, సహిష్ణుత. 5) leave, అనుమతి.

**suf'fering,** ★ (సఫరింగ్) 1) *n.* the bearing of pain, నొప్పిపొందుట. 2) physical or psychological pain and distress, నొప్పి, బాధ.

**suf-fice',** (సఫైస్) 1) *vi.* to be enough for somebody or something, చాలు. 2) be enough, చాలి లేక తగియుండు, ఒదవు. 3) –*vt.* satisfy, తృప్తిజేయు.

**suf'fi'cience, suf-fi'ciency,** (సఫిషన్స్, సఫిషన్సీ) *1) n.* the fact or state of being enough, adequacy, చాలుట. 2) an amount of something that is enough for somebody or something, చాలినంత. 3) enough, కావలసినంత. 4) adequate means, చాలినంత ద్రవ్య సంపత్తి. 5) qualification, యోగ్యత, తగి యుండుట.

**suf-fi'cient,** ★★★ (సఫిషన్ట్) 1) *a.* as much as is needed, చాలెడు. 2) enough, ample, తగిన. 3) competent, సమర్థవంతమైన, సరిపోయెడు. 4) capable, చేయగలిగిన. 5) able, సమర్థుడైన.

**suf-ficiently,** (సఫిషంట్లి) 1) *adv.* as much as is needed, చాలినంతవఱకు. 2) enough, చాలినంత, కావలసినంతమట్టుకు.

**suf-fix,** (సఫిక్స్) 1) *n.* a syllable or syllables put at the end of a word to change its meaning or to make another word, such as -ly in badly, -ness in goodness, -ful in spoon ful, and -ment in amazement, అంత్యప్రత్యయము, వర్ణకము. 2) an inflectional ending, which adapts a word to indicate person, number, or tense, or to show its grammatical relationship to other words, such as -s in believes (third-person singular), -s in cats (plural), or -ed in jumped (past tense), పదము చివర చేరు ప్రత్యయము. 3) (mathematics) a sub-index, ఉప ఘాతాంకము. 4) –*vt.* to add something as a suffix, అంత్య ప్రత్యయము చేర్చు.

**suf'focate,** (సఫకేట్) 1) *vi.* to deprive somebody of air or prevent somebody from breathing or to be unable to breath, ఊపిరి తిరుగకుండజేసి చంపు. 2) to gasp for breath; choke, శ్వాస ఆడకుండజేయు. 3) to die for lack of air, ఊపిరి ఆడకుండజేయు. 4) be suffocated, ఊపిరి తీయలేకపోవు.

**suf'foca'tion,** (సఫకేషన్) 1) *n.* making or preventing somebody from breathing; choking, ఊపిరి ఆడకుండజేయుట. 2) choking from breathing, ఊపిరితీతులేకపోవుట. 3) being chocked, ఉక్కిరిబిక్కిరి.

**suf'focative,** (సఫకేటివ్) *a.* that stifles; suffocating; oppressively close, శ్వాసావరోధకరమైన.

**suff'ragan,** **(సఫ్రగన్)** 1) *a.* assisting, తోడపడెడు, సహాయుడైన. 2) –*n.* a bishop appointed to assist the main bishop in diocese, సహాయ బిషప్. 3) the bishop of a diocese who is an assistant to the arch bishop of the province to which the diocese belongs, ఆర్చిబిషప్‌కు సహాయకుడు.

**suff'rage,** **(సఫ్రిజ్)** 1) *n.*the right to vote, especially the right to vote as a citizen in national or local elections, referendums, and the like; franchise, ఓటుహక్కు. 2) the exercise of this right; casting of votes; voting, ఓటు హక్కు వినియోగము, ఓట్లు వేయుట. 3) a vote, usually in support of a proposal or candidate, ప్రతిపాదన. 4) ballot cast in an election, referendum, or the like, ఎన్నికలలో వేసిన ఓటు. 5) a short prayer or supplication, ప్రార్థన కార్యక్రమము. 6) (archaic) approval; assent; sanction; consent, సమ్మతి, సమర్థన, అనుమతి మంజూరు.

**suf'fuse',** **(సఫ్యూజ్)** 1) *vt.* to spread over or through something, పైన కప్పు. 2) overspread, to overspread (as with a color, liquid, or dye), పైన వ్యాపింపజేయు, నింపు.

**suf'fu'sion,** **(సఫ్యూజన్)** 1) *n.* the action of suffusing, పైనకప్పుట. 2) the condition of being suffused, వ్యాపింపజేయుట. 3) that with which anything is overspread, నింపుట. 4) a flush of color, రంగును చిమ్ముట.

**su'fism,** **(సూఫిజమ్)** *n.* a form of pantheistic mysticism within Islam, సూఫీమతము, (ప్రకృతినే దైవత్యముగా భావించిన మతము, (మహ్మదీయులలో ఒక శాఖ. 2) –*n.* a muslim mystic, మహమ్మదీయ మర్మయోగి.

**sug'ar,** ★★★ **(షుగ(ర్))** 1) *n.* a sweet, white or brown, usually crystalline substance, obtained chiefly from sugar cane or sugar beets and used commonly in food products; sucrose; saccharose, పంచదార, చక్కెర. 2) a lump or piece of this substance, పంచదార గడ్డ, పట్టిక బెల్లము, కలకండ. 3) (Chemistry) any one of the class of carbohydrates to which this substance belongs, పంచదార వర్గానికి చెందిన పిండి పదార్థాలు. 4) something resembling sugar in form or taste, ఆకారంలో, రుచిలో పంచదారవంటి పదార్థాలు. 5) sweet or honeyed words; flattery, తియ్యని పలుకులు. 6) darling; dear, ఉబ్బించే మాటలు. 7) –*vt.* sweeten, చక్కెరవేయు, తీపిచేయు. 8) to put sugar in; sweeten with sugar, పంచదారవేయు, పంచదారతో తియ్యగా చేయు. 9) to cover with sugar; sprinkle with sugar, పంచదారతో పై పూత కప్పు. 10) to cause to seem pleasant or agreeable; sugarcoat, పంచదారపూత పూయు.

**sug'ar-can-dy,** **(షుగ(ర్)క్యాండి)** 1) *n.* candy made by boiling pure sugar and allowing it to crystallize, పటికపంచదార, కలకండ, కండచక్కెర. 2) anything like sugar candy, కలకండ వంటిది ఏదైనా. 3) something sweet, pleasant, or delicious, తియ్యనిది, ఇంపైనది లేక రుచికరమైనది.

**sug'ar-cane,** **(షుగ(ర్)కేన్)** *n.* a very tall grass, with a strong, jointed stem and long, flat leaves, growing in warm regions, చెఱకు, ఇక్షువు.

**sug'ar-loaf,** **(షుగర్‌లోఫ్)** 1) *n.* a solid, cone-shaped mass of hard, refined sugar, పంచదార చక్కీ. 2) something shaped like a sugar loaf, పంచదార, చక్కెర వంటి. 3) a high, cone-shaped hill, శంఖాకారపు కొండ. 4) a tall, cone-shaped hat, పొడవైన శంఖాకారపు టోపి.

**sug'ar-plum',** **(షుగ(ర్)ప్లమ్)** *n.* a small piece of candy; bonbon, ఒక దినుసు మిఠాయి, రస్కూరా.

**sug-ary,** **(షుగరి)** 1) *a.* consisting of or containing much sugar, చక్కెరవంటి, చక్కెరగల, తియ్యని. 2) like sugar; sweet, తియ్యని, పంచదారవంటి. 3) outwardly, but not sincerely, pleasant or agreeable; deceitfully or flatteringly pleasant, బైటకేగాని నిజాయితీతో ఇంపుగా, సరిగా ఉండని, మోసకారి అయిన పొగడ్తలతో ఇంపు కలిగించు. 4) excessively or offensively sweet, చాలా ఎక్కువగా అక్కరలేనంత తియ్యని.

**sug-gest,** ★★★ **(సజెస్ట్)** 1) *vt.* to bring to mind; call up the thought of, సూచించు, జాడచూపు, లోపించు, వినయముతో ఆలోచనచెప్పు. 2) to put forward; propose, ప్రతిపాదించు, సూచించు. 3) to provide the motive for; prompt, ఆధారం కల్పించు, వెనుక నుంచి సూచించు. 4) to show in an indirect way; hint; intimate, పరోక్ష పద్ధతిలో చూపు.

**sug-ges'tion,** ★★★ **(సజెషన్)** 1) *n.* the act of suggesting; the putting into the mind of an idea, course of action, or the like, సూచించుట, సూచన. 2) a thing suggested; proposal, మృదువుగా ఆలోచన చెప్పుట. 3) the action of calling up one idea by another because they are connected or associated in some way, ఏదో ఒక విధంగా సంబంధం ఉండటం వలన ఒక ఆలోచన తరువాత ఇంకొకటి చెప్పు. 4) a very small amount; slight trace; hint; inkling, చాలా చిన్న మొత్తం, కొద్దిమాత్రం సూచన.

**sug-gest'ive,** **(సజెస్టివ్)** 1) *a.* tending to suggest ideas, acts, or feelings, సూచకమగు, సూచించెడు. 2) conveying a suggestion or hint (of something), ఒక సూచనగా తెలిపే. 3) tending to suggest something improper or indecent, సరికానిదానినో లేక అనుచితమైనదానినో సలహా ఇచ్చిన.

**su'i-ci'dal,** **(సుయిసైడల్)** 1) *a.* self-destructive, స్వవినాశకరమైన. 2) intending or wishing to commit suicide, ఆత్మహత్య చేసుకోవాలనే. 3) likely to lead to death, destruction or ruin or very much against to somebody's own interests, చాలా ప్రమాదకరమైన.

**su'icide,** ★★ **(సూయిసైడ్)** 1) *n.* the act of killing oneself on purpose, ఆత్మహత్య. 2) selfmurder తనకు తాను చంపుకొను 3) the destruction of one's own interests or prospects, తన అవకాశాలను, ఆసక్తులను పాడుచేసుకొనేవాడు.

**suit,** ★★★ **(సూట్)** 1) *n.* petition, మనవి. 2) legal application to a court, వ్యాజ్యము, దావా, వ్యవహారము. 3) a set, జత, జోడు, సజ్జు. (స్వీట్) 4) suite. A s. of clothes = ఒక దుస్తు బట్టలు. 5) –*vt.* fit, adapt, తగునట్లు చేయు.



suit

6) be fitted to, తగు, సరిపడు, యుక్తమగు. 7) be fit, become, పొసగు. 8) –*vi.* agree, accord, తగియుండు, సరిపడు.

**suit'a-bil'ity,** **(సూటబిలిటి)** 1) *n.* the right type or quality for a particular purpose or occasion, యుక్తత, అనుగుణ్యము. 2) fitness, పొందిక, తగియుండుట.

**suit'able,** ★★★ **(సూటబల్)** *a.* fit, proper, right for the occasion; fitting; proper; appropriate, తగిన, అనురూపమైన, యుక్తమైన, ఒప్పిదమైన.

**suite,** ★★ **(స్యూట్)** 1) *n.* retinue, పరిజనము, పరివారము. 2) series; a set of rooms at some place, వరుస, పంక్తి, గదుల వరుస. 3) a set of matching furniture, సరిపోయే కుర్చీలవంటి గృహోప కరణముల సముదాయం.

**suitor,** **(స్యూట(ర్))** 1) *n.* petitioner, ప్రార్థించువాడు, మనవిచేసుకొనువాడు. 2) one who solicits a woman, wooer, lover, ఒక స్త్రీని తన్ను పెండ్లాడమని కోరు, లేక ఉపసర్పించువాడు. 3) plaintiff, దావాదారు. 4) a party to a law suit, వ్యాజ్యెగాడు, ఒక తగవులో కక్షిదారుడు.

**suivez',** **(స్వీవె)** 1) *n.* a word given by the musician to follow him, ప్రధాన గాయకుడు అనుస రించిన శ్రుతి తాళములకు అనుకూలముగా వెనుక పాడెడు వాడు. తన పాటతో మేళవించవలసినదని సూచించెడు మాట.

**sulk'y, sul'len,** **(సల్కి, సలన్)** 1) *a.* in a bad mood and refusing to communicate because of resentment for a real or imagined grievance, చిటచిటలాడెడు. 2) morose, కోపముగానున్న. 3) dismal, భయంకరమైన.

**sul'ly,** **(సలి)** 1) *vt.* to soil, stain, or tarnish, ముటికిచేయు, మలినముచేయు, మాపు, ప్రకాశము పోగొట్టు. 2) –*vi.* to become sullied, మాయు, ముటికియగు.

**sulphate,** **(సల్ఫేట్)** *n.* any salt or ester of sulfuric acid, గంధక ద్రావకము చేరికవల్లనైన లవణము.

**sul'phide** **(సల్ఫైడ్)** Sulphuret; a chemical compound containing sulphur and one or more other elements, గంధకము, ఒకటి రెండు ఇతర మూలక పదార్థముల సంయోగ రసాయన పదార్థము.

**sul'phur,** **(సల్ఫ(ర్))** *n.*brimstone, a light-yellow, nonmetallic chemical element that burns in the air with a blue flame and a stifling odor, గంధకము.

**sul'phu'reous,** **(సల్ఫ్యూరియస్)** *a.* having to do with sulfur, గంధక సం., గంధకము చేరిన.

**sul'phuret,** **(సల్ఫ్యూరట్)** *n.* something mixed with sulphur, గంధక మిశ్రమమైనది.

**sul'phu'ric,** **(సల్ఫ్యూరిక్)** 1) *a.* of or having to do with sulfur, గందక సం., గంధకమునుండి తీసిన. 2) containing sulfur, especially with a valence of six, గంధకముగల.

**sul'phurous,** **(సల్ఫ్యూరస్)** *a.* like sulfur in color; sulphurous, గంధక సం., గంధకము చేరిన.

**sul-tan,** **(సల్తన్)** 1) *n.* the ruler of any one of certain Mohammedan countries, తురుష్క చక్రవర్తి. 2) an absolute ruler, నిరంకుశ చక్రవర్తి.

**sul-ta'na,** **(సల్తాన)** 1) *n.* a sultan's wife, the wife or concubine of a sultan, తురుష్క చక్రవర్తి భార్య. 2) the mother, sister, or daughter of a sultan, సుల్తాన్ యొక్క తల్లి, సోదరి లేక కూతురు. 3) a small, seedless raisin produced in the neighborhood of Smyrna (Izmir), ఒకరకమైన ద్రాక్షపండు.

**sul'triness,** **(సల్ట్రినెస్)** *n.* sultry condition or quality; heat with moist or close air, ఉక్క, ఉమ్మదము.

**sul'try,** **(సల్ట్రి)** *a.* hot and moist, oppressive, ఉక్కగానున్న, ఉష్ణముగానున్న.

**sum,** ★★★ **(సమ్)** 1) *n.* the total amount resulting when two or more numbers or quantities are added together, కూడిక. 2) total, a mathematical problem involving adding, subtracting multiplying or dividing number, మొత్తము, వెరసి. 2) an amount, కొంతసొమ్ము. 3) essence, సారాంశము, సంక్షేపము, ఫలితార్థము. లెక్క గణిత ప్రశ్న. 4) –*vt.* condense, కూర్చు, వెరసిచేయు, సంక్షేపముచేయు. [F. L. *summa*, fr. *summus*, highest.]

**su'mac, su'mach,** **(సమక్)** 1) *n.* a shrub or small tree having divided leaves, ఒకజాతి చెట్టు. 2) the dried and powdered leaves and shoots of certain species, used in tanning and dyeing, తోళ్ళు శుభ్రపరిచే పరిశ్రమలో వాడే కొన్ని జాతుల చెట్లవేళ్లు, ఆవాలపొడి. 3) the wood of any of these plants, ఈ చెట్టు యొక్క కొయ్య.

**sum'marily,** **(సమరిలి)** 1) *adv.* briefly, టూకీగా. 2) quickly, without delay, శీఘ్రముగా, ఆలస్యము లేకుండ.

**sum'marize,** ★ **(సమరైజ్)** *vt.* express in a concise form, abridge, సంగ్రహముగా చెప్పు, టూకీ చేయు.

**sum'mary,** ★★ **(సమరి)** 1) *a.* containing or comprising the chief points; concise and comprehensive; brief; short, condensed, succinct, సంక్షేపమైన, సంగ్రహమైన, టూకీగా చెప్పబడిన. 2) quickly executed, శీఘ్రముగ చేయబడిన, అనాలస్యమైన. 3) –*n.* abstract, a brief statement giving the main points or substance of a matter; epitome; abstract; abridgment, సంగ్రహము, సంక్షేపము.

**sum-ma'tion,** **(సమేషన్)** 1) *n.* the process of finding the sum or total; కూడిక, addition, వెరసిచేయుట, మొత్తము చేయుట. 2) the total, మొత్తము. 3) (Law) the final presentation of facts and arguments by the counsel for each side, వాది ప్రతివాది తరపు న్యాయవాదులు తమ వాదములోని మొత్తము అంశములను చివరగా ఏకరువు పెట్టుట.

**sum'mer,** ★★★ **(సమ(ర్))** 1) *n.* the warmest season of the year, ఎండాకాలము, వేసవి. 2) season of the year between spring and autumn, వసంత కాలమునకు, ఆకులు రాలే కాలానికి మధ్యగల కాలము. 3) anything considered like summer in its warmth, full beauty, healthy maturity, or the like, వేడిలో ఎండాకాలమువలె ఉన్నది ఏదైనా. 4) a horizontal bearing beam in a building, ఒక భవనములో బరువు మోస్తూ ఉండే క్షితిజ సమాంతర దూలము. 5) – *a.* of summer; in summer, ఎండాకాలపు, ఎండాకాలంలో. 6) used in summer; for summer, ఎండాకాలంలో ఉపయోగించు. 7) held in or during the summer, ఎండాకాలములో ఉండు. 8) – *vi.* to spend the summer, ఎండాకాలమును గడుపు. 9) –*vt.* to keep or feed during the summer; arrange or manage during the summer, ఎండాకాలములో ఉంచు, మేపు.

**sum'mit,** ★★ **(సమిట్)** 1) *n.* the highest point, as of a mountain or hill, శిఖరము. 2) topmost peak or ridge, కొమ్ము / కొన 3) top, కొన. 4) maximum, ముమ్మరము. 5) the topmost part of anything; apex, అత్యున్నత దశ. 6) the highest point of ambition, hope, skill, energy, or other accomplishment; acme, అభ్యుదయ వాంఛలో పరాకాష్ఠ, ఆశ, నైపుణ్యం, శక్తి లేక ఇతర సాఫల్యాల అత్యున్నతస్థానం, పరాకాష్ఠ. 7) the highest level of authority, especially the leaders of individual governments, as dealing in international affairs, అంతర్జాతీయ వ్యవహారాలలో ఏకవ్యక్తి ప్రభుత్వాల అధికారుల అధికార ఉన్నతి. 8) a conference at the highest level; summit meeting, అత్యున్నత స్థాయిలో జరుగు సమావేశం, శిఖరాగ్ర సభ. 9) – *a.* of or having to do with a summit meeting, శిఖరాగ్ర సభకు సంబంధించిన.

**sum'mon,** **(సమన్)** 1) *vt.* call, పిలుచు, పిలువనంపు. 2) command to appear in court, న్యాయ స్థానము, మొ. వానికి రమ్మని ఆజ్ఞాపించు. 2) to call with authority; order to come; send for, అధికార పూర్వకంగా పిలుచు, రావలసిందిగా ఆజ్ఞ ఇచ్చు, పంపించు. 3) to call together by authority for action or deliberation; convoke, అధికారపూర్వకంగా చర్యకోసం గానీ చర్చకోసంగానీ రమ్మను, సమావేశపరచు. 4) to order or notify formally to appear before a court or judge, especially to answer a charge, నేర ఆరోపణపై సంజాయిషీ ఇచ్చుటకు న్యాయస్థానం లేక న్యాయాధీశుడు రావలసినదిగా ప్రకటనచేయు. 5) to call upon to do something, కార్యాచరణకు పిలువపంపు. 6) to call upon (a fort, army, or other group or installation) to surrender, కోట, సైన్యం లేక ఇతరములను లొంగి పోవలసినదిగా తెలియజేయు.

**sum'mons,** **(సమన్స్)** *n.*(*pl.* summ oness), న్యాయస్థానములకు రమ్మని ఆజ్ఞ.

**summum bonum** (*L*), **(సమమ్‌బోనమ్)** 1) the highest or ultimate good, ప్రధానమైన మేలు. 2) the chief good, పరమార్థము.

**sump,** **(సంప్)** 1) *n.* a pit of stone at the lowest point of a mine, గని అడుగున కట్టిన రాతికుండీ. 2) a pit or reservoir for collecting water, sewage, factory wastes, or other liquid, such as a cesspool or septic tank, నీరు, మురుగు, ఫ్యాక్టరీ వ్యర్థము లేక ఇతర ద్రవములను నిలువ చేయుటకు కట్టిన బురదగుంట, కలుషితాల, వ్యర్థాల తొట్టి. 3) a reservoir for oil or other lubricating fluid at the lowest point in a lubricating system, especially that beneath the crankcase of an internal-combustion engine, అంతర్దహన యంత్రంలో క్రాంక్ కేస్‌కు క్రింద కందెన నూనెలకై ఉంచబడిన తొట్టి. 4) the bottom of a mine shaft, where water collects and from which it is pumped, గని సొరంగానికి అడుగున నీరుచేరే స్థానము. 5) a shaft or tunnel excavated in front of the main shaft or tunnel of a mine or boring, గనియొక్క ప్రధాన సొరంగానికి ముందు త్రవ్వే ఇంకొక సొరంగం.

**sump'ter,** **(సమ్‌ట(ర్))** *n.* an animal that carries burdens, pack - animal, బరువులు మోయు జంతువు.

**sump'tuary,** **(సమ్‌చుఅరి)** 1) *a.* having to do with the spending of money, వ్యయ సం. 2) regulating expenses, especially to control extravagance or waste, ఖర్చులను క్రమబద్ధము చేయుట.

**sump'tuous, (సమ్‌చుఅస్)** 1) *a.* expensive, luxurious, costly; magnificent; rich, విలువైన, మిక్కిలి ఖర్చుతో చేయబడిన. 2) splendid or magnificent in appearance, చూడటానికి అద్భుతంగా, ఆడంబరంగా ఉన్న.

**sun, ★★★ (సన్)** 1) *n.* the brightest heavenly body in the sky, సూర్యుడు. 2) star around which the earth and other planets revolve and which supplies them with light and heat, భూమి, ఇతర గ్రహాలు మొదలైనవి చుట్టు తిరిగే ఒక నక్షత్రం. 3) the sun, as with reference to its position in the sky, its aspect, visibility, heat, or other attribute, స్థానము, ఆకృతి, కనపడటం, ఉష్ణం, ఇతర ధర్మాలను అనుసరించి సూర్యుడు. 4) the light and warmth of the sun, ఎండ. 5) sunshine, సూర్య ప్రకాశం. 6) sunlight, సూర్యకాంతి. 7) any heavenly body like the sun, సూర్యునివంటి ఖగోళమేదైనా. 8) a figure, image,or ornament made to resemble the sun, సూర్యునివలె ఉన్న, చేసిన బొమ్మ, చిత్రం లేక ఆభరణం. 9) a day, as being determined by the rising of the sun, సౌరదినం. 10) a year; revolution of the earth around the sun, సూర్యుని చుట్టూ ఒక ప్రదక్షిణము భూమి చేయగా ఏర్పడు సౌర సంవత్సరము. 11) –*vt.* to expose to the sun's rays to warm, dry, or air, ఎండబెట్టు, ఎండలో కాచు. 12) put in the light and warmth of the sun, సూర్యుని కాంతిలో, ఉష్ణంలో పెట్టు. 13) to bring or get into a specified condition by exposure to the sun, సూర్యుని ఎదురుగా ఉంచి ఒక ప్రత్యేక స్థితికి తెచ్చు. 14) –*vi.* to expose oneself to the sun's rays, సూర్యుని కిరణముల తాకిడికి గురి అగు. 15) bask in the sun, సూర్యకిరణములలో ఉండు.

**sun-baked, (సన్‌బేక్‌డ్)** 1) *a.* baked by exposure to the sun, as bricks or pottery, సూర్య కిరణములలో ఇటుకలు, కుండలను కాల్చు. 2) excessively heated by the sun; dried up, parched, or hardened by heat of the sun, సూర్యునివలన అధికముగా వేడెక్కు, పొడియగు, వాలు, లేక సూర్యుని కిరణములచే గట్టిపడు.

**sun bath, (సన్‌బాత్)** 1) *n.* the exposure of the body to the direct rays of the sun; basking in the sun, సూర్యుని కిరణముల తాకిడికి శరీరమును గురిచేయుట, సూర్యుని ఎదురుగా శరీరమును ఉంచు. 2) the exposure of the body to a sun lamp, సూర్యదీపము ఎదురుగా శరీరమును గురిచేయు.

**sun'beam', (సన్‌బీమ్)** *n.* a ray of sunlight, సూర్యకిరణము.

**sun bear, (సన్‌బే(ర్))** 1) a small bear of southern Asia, black with white or yellowish markings on the chest, ఎలుగుబంటి. 2) Malayan bear, మలయా ఎలుగుబంటి.

**sunbelt, (సన్‌బెల్ట్)** *n.* the southern rim of the United States, extending from Virginia to southern California, వర్జీనియా నుంచి దక్షిణ కాలిఫోర్నియా వరకు ఉండు సంయుక్త రాష్ట్రాల దక్షిణ అంచు భాగం.

**sun'bird, (సన్‌బడ్)** *n.* any one of a family of small birds with brilliant and variegated plumage of Asia, and Australia, తేనెపిట్ట.

**sun bittern, (సన్‌బిటన్)** a long-legged, long-necked, tropical American bird, related to the cranes and rails, కొంగవంటి ఒక జాతి అమెరికా పక్షి.

**sun block, (సన్‌బ్లాక్)** a chemical substance that prevents sunburn, ఎండలో ఉండుటచే బొబ్బ లేకుండా నిరోధించు ఒక రసాయన పదార్థము.

**sunbonnet, (సన్‌బానెట్)** *n.* a large bonnet that shades the face and neck from the sun, సూర్యుని నుంచి ముఖాన్ని మెడను కాచే ముఖ తొడుగు.

**sunbonneted, (సన్‌బానిటిడ్)** *a.* wearing a sun bonnet, ఎండనుంచి కాచే ముఖ తొడుగు.

**sunbow, (సన్‌బో)** *n.* an arch of prismatic colors like a rainbow, formed by refraction of sunlight in spray or vapor, ఇంద్రచాపము, ఇంద్ర ధనస్సు వంటి వర్ణ విశ్లేషక కటకము.

**sunbreak, (సన్‌బ్రేక్)** *n.* a burst of sunshine; sunburst, ఎండ బాగా వచ్చుట.

**sunbreaker, (సన్‌బ్రేక(ర్))** *n.* a louvered structure of wood or other material over a window or other opening to keep out direct sunlight, ఎండ తగలకుండా ద్వారం మీద కిటికీ మీద ఏర్పాటు చేసే కొయ్య లేక ఇతర పదార్థంతో చేసిన చట్రం.

**sun'burn', (సన్‌బర్న్)** 1) *n.* a burning condition of the skin caused by the sun's rays or by a sun lamp, ఎండవేడిమి వలన చర్మము కమలుట. 2) the color of red or tan resulting from sunburn, ఎండచే చర్మము కమలినప్పుడు కలుగు రంగు. 3) –*vt.* to burn (the skin) by exposure to the sun, ఎండచేత మాడ్చు లేక కమలజేయు. 4) to affect with sunburn, ఎండ బొబ్బలచే కాలు.

**sun compass, (సన్‌కంపాస్)** a compass that uses the sun to indicate true north, formerly used in air navigation, సూర్య దిక్సూచి.

**sun-cured, (సన్‌క్యూర్డ్)** *a.* dried and prepared by direct exposure to sunlight, నేరుగా సూర్యకిరణములతో ఎండబెట్టి చేసిన.

**Sunday, ★★★ (సన్‌డే)** *n.* the first day of the week, ఆదివారము, భానువారము. 2) the day of rest and worship for most Christians, క్రైస్తవులకు విశ్రాంతి, ఆరాధనాదినము. 3) –*a.* of, taking place on, or characteristic of Sunday, ఆదివారంనాడు జరుగు లేక ఆదివారం నాటి. 4) not everyday or regular; off-and-on, ప్రతిరోజూ కాక అప్పుడప్పుడు. 5) occasional, సకృత్తుగా.

**sun'der,** **(సన్డ(ర్))** 1) *vt.* separate, వేఱుచేయు. 2) sever, ఖండించు. 3) to put asunder, రెండుజేయు. 3) part, ఎడబాపు. 4) split, చీల్చు.

**sun'-di'al,** **(సన్డయల్)** *n.* an instrument for telling the time of day by the position of a shadow cast by the sun; dial, నీడ గడియారము ఎండలోబెట్టిన ముల్లు నీడవలన వేళ తెలిసికొను గడియారము.

**sun disk,** **(సన్డిస్క్)** 1) the disk of the sun, సూర్యబింబము. 2) a figure of the sun, used in religious symbolism, especially as an attribute of the Egyptian Sun God Ra, మత ప్రతీకలతో చూపు సూర్యుని చిత్రము.

**sun'down',** **(సన్డౌన్)** 1) *n.* sunset, evening, the time when the sun goes down, సూర్యాస్తమయము, సాయంకాలము. 2) close of day, పగటి చివరి కాలము.

**sun'dries,** **(సన్డ్రీస్)** *n. pl.* sundry things; items not named; odds and ends, పలువస్తువులు, నానావిధములైన చిల్లర వస్తువులు.

**sun'dry,** **(సన్డ్రి)** 1) *a.* various, a number of; several, నానావిధమైన, అనేకమైన,పలు. 2) composed of diverse elements or items; miscellaneous, అనేకములైన, మూలకములతో ఏర్పడిన, చిల్లర మల్లరగా.

**sun'flower,** **(సన్ఫ్లవ(ర్))** *n.* a tall plant having yellow or reddish flowers with yellow, purplish, or brown centers, సూర్యానువర్తిని లేక ప్రొద్దు తిరుగుడు చెట్టు.

**sung** **(సంగ్)** *p. t.* & *p. p.* of *sing.*

**sunk,** **(సంక్)** *p. t.* & *p. p.*of *sink.*

**sunk'en,** **(సంకెన్)** 1) *a.* fallen in; that has sunk in water; submerged; under water, ఏఱు మొ॥వాని అడుగుననున్న, మునిగియున్న, గుంటలుపడిన. 2) situated below the general level, సాధారణ స్థాయి కన్న క్రింద ఉన్న. 3) fallen in; hollow, పడిపోయిన, డొల్లగా ఉన్న.

**sun'less,** **(సన్లెస్)** *a.* without sun; without sunlight, సూర్యరశ్మిలేని.

**sun'light',** ★★ **(సన్లైట్)** *n.* the light of the sun, సూర్యప్రకాశము.

**sun'lit',** **(సన్లిట్)** *a.*lighted by the sun, సూర్య ప్రకాశితమైన.

**sun'ny,** ★ **(సని)** 1) *a.* having much sunshine, bright, సూర్య సం., ఎండగల. 2) cheerful, ఉల్లాసముగల. 3) exposed to, lighted by, or warmed by the direct rays of the sun, సూర్యకాంతికి గురి అయిన, వేడెక్కిన, కాంతి పొందిన. 4) like the sun, especially in color; bright yellow or golden, పసుపు పచ్చగా బంగారము రంగులో సూర్యునివలె ఉన్న. 5) bright; cheerful; happy, తేజోవంతమైన, సంతోషదాయకమైన. 6) of or proceeding from the sun, సూర్యుని నుండి వచ్చుచున్న, సూర్యుని యొక్క.

**sun'rise', sun-ris'ing,** **(సన్రైజ్, సన్రైజింగ్)** 1) *n.* morning, the coming up of the sun; first appearance of the sun in the morning, సూర్యోదయము, ప్రాతఃకాలము. 2) the time when the sun comes up; beginning of day, సూర్యుడు వెలువడు సమయము, రోజులో మొదటి భాగము. 3) the display of light or color in the sky at this time, ఉషోదయ కాంతి.

**sun-set, sun'set'ting,** ★ **(సన్సెట్, సన్సెటింగ్)** 1) *n.* evening, sundown, సూర్యాస్తమయము, అస్తమయము సాయంకాలము. 2) the going down of the sun, సూర్యుడు అస్తమించుట, కనుపించకపోవుట. 3) last appearance of the sun in the evening, రోజులో చివరిసారిగా సూర్యుడు కనిపించుట. 4) the time when the sun goes down; close of day, సూర్యుడు అస్తమించునప్పటి కాలము, రోజులో చివరి భాగము. 5) the display of light and color in the sky at this time, సంధ్యాకాలపు వెలుగు. 6) decline or close, especially of a period of prosperity or the like, సంపదవంటివి పోవునప్పటి క్షీణకాలము.

**sun'shade',** **(సన్షేడ్)** 1) *n.* a light umbrella used especially as a protection against the sun; parasol, చిన్నగొడుగు. 2) awning, మేలుకట్టు. 3) protection against the sun, సూర్యుని నుంచి రక్షణ.

**sun'shine,** ★★ **(సన్షైన్)** 1) *n.* the shining of the sun, సూర్యరశ్మి, ఎండ. 2) light of the sun, సూర్యకాంతి. 3) the warmth, light, and beneficial effects deriving from the rays of the sun, సూర్యకాంతి వలన కలుగు వెచ్చదనం, కాంతి, ఇతర ఉత్తమ గుణాలు. 4) brightness; cheerfulness; happiness, తేజోగుణము, ఉత్సుకత, సంతోషము.

**sun'shiny,** **(సన్షైనీ)** *a.* bright with the rays of the sun, sunlit, సూర్యరశ్మిగల, ఎండకాయుచున్న.

**sun'stroke',** **(సన్స్ట్రోక్)** *n.* a sudden illness caused by too long exposure to the sun's rays, ఎండదెబ్బ, ఎండపెట్టు, వడదెబ్బ.

**sun'-struck',** **(సన్స్ట్రక్)** 1) *a.* overcome by the heat of the sun, ఎండదెబ్బపడిన. 2) affected with sunstroke, ఎండచే ప్రభావితమగు.

**sup,** **(సప్)** 1) *vt.* sip, పెదవులతో పీల్చు లేక తీసికొని తాగు. 2) to give a supper to or for, రాత్రి భోజనము పెట్టు. ,రాత్రి భోజనము చేయు. 3)–*n.* a very small drink, చిన్నగ్రుక్కెడు, లేక బుక్కెడు. 4) the act of sipping, గుక్కతో త్రాగు. 5) a mere taste, కొద్దిపాటి రుచి.

**su'per,** ★★ **(సూపర్)** *prep.* high, over, పై, మించిన, హెచ్చైన అను అర్థములిచ్చు ఉపసర్గము.

**su'perable,** **(స్యూపరబల్)** *a.* that can be overcome or vanquished; surmountable, సాధింపశక్యమైన.

**su'per-a-bound', (సూపరబౌండ్)** *vi.* be very abundant, అపరిమితముగా కలిగి యుండు.

**su'per-abun'dance, (సూపర్ అబండన్స్)** *n.*excess, redundancy, అధికము, అపరిమితము.

**su'per-abundant, (సూపర్ అబండంట్)** *a.* redundant, అధికమైన, అపరిమితమైన.

**su'per-add, (సూపర్ యాడ్)** *vt.* add over and above, annex, పైగా చేర్చు, చేర్చినదానికి మఱల చేర్చు.

**su'per-an-nuated, (సూపర్‌యాన్యుయేటిడ్)** 1) *a.* disabled by old age, వృద్ధాప్యముచేత అశక్తుడైన. 2) retired on a pension; pensioned off, పించనుతో పదవి నుంచి విశ్రాంతి పొందిన. 3) too old for work or service; old and infirm, సేవలకు పనికిరానంత వయసుగల. 4) old-fashioned; out-of-date, పాత పద్ధతికి చెందిన, ఈ కాలమునకు పాతదైపోయిన.

**su'per-an'nua'tion, (సూపర్‌యాన్యుయేషన్)** 1) *n.* decrepitude, వృద్ధాప్యమువలని అశక్తత. 2) to retire or be retired on a pension because of age or infirmity, వృద్ధాప్యము వలన ఉద్యోగమునకు అనర్హత.

**supera'tion, (సూపరేషన్)** *n.* the apparent passing of one planet by another in longitude, the act of surmounting, గ్రహసంక్రమణము, దాటుట.

**su-perb, ★★ (సూపాబ్)** *a.* grand, grand and stately; majestic; magnificent; splendid, ఘనమైన, గొప్ప, మహనీయమైన, దివ్యమైన. 2) grandly and sumptuously equipped, arrayed, or decorated; rich, గొప్పగా సమకూర్చిన. 3) very fine; excellent; first-rate, చాలా అందమైన.

**su'per-car'go, (సూపర్‌కార్గో)** *n.* an officer on a merchant ship, వర్తకపు ఓడ యందు ఒక ఉద్యోగస్థుడు.

**su'per-cil'ious, (సూపర్‌సిలియస్)** *a.* showing scorn or indifference, గర్విష్ఠియైన, అహంకారముగల.

**su'per-em'inent, (సూపర్‌ఎమినంట్)** 1) *a.* of superior eminence, rank, or dignity, సర్వశ్రేష్ఠమైన. 2) standing out or rising above others, ఇతరులను మించిపోయిన.

**su'per-er'o'ga'tion, (సూపరెరోగేషన్)** *n.* the action of doing more than duty or circumstances require, తనకు విధియైన దానికంటే హెచ్చుగా మంచి ధర్మము లేక సత్కార్యము చేయుట.

**su-per-e'r-og'atory, (సూపరెరోగేటరి)** 1) *a.* doing more than duty requires; of the nature of supererogation, విధింపబడిన దానికంటే హెచ్చైన, అత్యాజ్యము కాని, అధికమైన. 2) unnecessary; superfluous, అవసరమైన, అవసరమైనదాని కంటె ఎక్కువైన.

**su-per-excellence, su'per-ex'cellent, (సూపరెక్సలన్స్, సూపరెక్సలంట్)** *n.* & *a.* of superior or surpassing excellence, సర్వోత్కృష్టమైన.

**su'perficial, ★ (సూపఫిషల్)** 1) *a.* pert. to the surface, ఉపరిభాగ సం. 2) of the surface, ఉపరిభాగము యొక్క. 3) on the surface; at the surface, పై, పైపై, మీదిమీది. 4) concerned with or understanding only what is on the surface; not thorough; shallow, బాహ్యమైన, లోతుగా చొరని. 5) not real or genuine, అల్పజ్ఞానముగల.

**su'per-ficially, (సూపఫిషలి)** 1) *adv.* in a superficial manner, పైపైని. 2) on the surface; not thoroughly, లోతుగా చొరకుండ.

**su'per-fi-cies, (సూపఫిషీస్)** 1) *n.* surface, ఉపరిభాగము, మీదు క్షేత్రము. 2) the surface area, ఉపరితల వైశాల్యము. 3) the outward appearance as distinct from the inner or real nature or condition, లోపలి రూపము లేక నిజస్వరూపము లేక నిజస్వభావము, పరిస్థితులు గాక కేవలము బాహ్య స్వరూపము.

**su'perfine, (సూపర్‌ఫైన్)** 1) *a.* of the highest quality or grade, మిక్కిలి మేలైన. 2) very fine, of extremely fine grain or texture, సర్వశ్రేష్ఠమైన. 3) excessively refined in manner, పద్ధతులలో చాలా సంస్కారముగల.

**su'per'flu'ity, (సూపప్లూయిటి)** 1) *n.* an excessive or over abundant supply of something, అధికము. 2) redundancy, something beyond what is necessary, అమితము.

**su-per'flous, (స్యూపప్లూయస్)** *a.* more than necessary; unnecessary, that is in excess of what is needed, extravagant in living or spending, అధికమైన, అమితమైన, అనావశ్యకమైన.

**su-per-hu'man, (సూపహ్యూమన్)** 1) *a.* above or beyond what is human, అమానుషమైన, మానవాతీతమైన 2) above or beyond ordinary human power, experience, or ability, మనుష్య శక్తికి మించిన.

**su'perin-cum'bent, (సూపరిన్‌కంబెంట్)** 1) *a.* lying or resting on something else; overlying (chiefly in scientific use), మఱియొక దానిపై నున్న, ఉపరిస్థితమైన. 2) situated or suspended above; overhanging, పైన ఉన్న లేక ఉంచిన, పైన వ్రేలాడగట్టిన. 3) exerted from above, పైనుంచి నొక్కుచున్న.

**su'perin-duce', (సూపరిన్‌డ్యూస్)** *vt.* to bring in or develop as an addition; introduce in addition, పైగాచేర్చు.

**su'perin-tend', (సూపరిన్‌టెండ్)** *vt.* supervise, oversee, పైవిచారణముచేయు.

**su'perin'tend'ence-cy, (సూపరిన్‌టెన్‌డన్సి)** *n.* పై విచారణ చేయుట, పై విచారణ.

**su'perin-tendent, ★ (సూపరిన్‌టెన్‌డెంట్)** 1) *a.* a person who oversees, directs, or manages; supervisor, పై విచారణ చేసెడు. 2) –*n.* director, manager, పై విచారణచేయు అధికారి.

**su-per'ior,** ★★ **(సుపీరియ(ర్))** 1) *a.* above the average; very good; excellent, మేలైన, శ్రేష్ఠమైన. 2) higher in position, rank, or importance; more exalted in official or social status, ఉద్యోగము, అధికారము మొ. వానియందు హెచ్చైన. 3) higher in degree, amount, or quality; better; greater, నాణ్యత, ధనము, స్థాయిలో ఉన్నతమైన. 4) showing a feeling of being above others; proud, supercilious, or dictatorial, మిగిలిన వానికంటె ఉత్తమ స్థాయిలో ఉండుటను తెలుపును. 5) more elevated in place; higher, upper, అధిక స్థానముగల, ఉన్నతమైన, పైనగల. 6) (Botany) growing above some other part or organ, అధిక స్థానముగల, ఉన్నతమైన, పైనగల. ఒక భాగము, అంగముకంటె పైన పెరుగు. 7) (printing) set above the main line of type, and often smaller than the body type, as symbols for footnotes, numerals or letters in chemical formulas, or other characters, అచ్చులో ముఖ్య పంక్తి కంటె పైన సన్నని అక్షరములు అధోజ్ఞాపికలవంటివి మార్చు. 8) –*n.* the head of a monastery, convent or abbey, పై అధికారి. 9) a person who is higher or greater than another in position, rank, dignity, ability, or the like, వయస్సు, సమర్థత, యోగ్యత మొ. వానియందు పెద్దవాడు, జ్యేష్ఠుడు. 10) (printing) a superior letter or figure, పెద్ద అక్షరము లేక అంకె.

**su-pe'ri-or'ity,** **(సుపీరియారిటి)** *n.* superior condition or quality, ఆధిక్యము, హెచ్చు, శ్రేష్ఠత, జ్యేష్ఠత.

**super-ja'cent,** **(సూపజాసెన్ట్)** *a.* lying closely above or upon, మీద నుండెడు, మీదను దగ్గఱగా చేరియుండు.

**su-per-lative,** **(సూపలేటివ్)** 1) *a.* of the highest kind; above all others; supreme; super-eminent, సర్వోత్కృష్టమైన, ఉత్తమమైన, శ్రేష్ఠమైన. 2) ex- aggerated; excessive; hyperbolic, అతిశయించిన, అధికమైన, అతిశయోక్తి అయిన. 3) showing the highest degree of comparison of an adjective or adverb. fairest, best, and most slowly are the superlative forms of fair, good, and slowly, విశేషణము, క్రియా విశేషణ పదముల అత్యున్నత స్థాయిని తెలుపు పదము. 4) S. degree = తమ ప్రత్యయార్థకము. 5) –*n.* a person or thing above all others; supreme example, మిగిలిన అన్నింటికంటె లేక అందరికంటె ఎక్కువైన, శ్రేష్ఠమైన ఉదాహరణ. 6) the highest or utmost degree of something; height, దేనికైనా అత్యున్నత, అతిగొప్ప స్థాయి. 7) acme, గరిష్ఠస్థితి.

**super-lu'nar,** **(సూపలూనా(ర్))** 1) *a.* above the moon, చంద్రునికి పైని. 2) of or having to do with the heavens beyond the orbit of the moon, చంద్రకక్ష్యకు ఆవలగల అంతరిక్షములకు సంబంధించిన. 3) situated beyond the moon, చంద్రునికి ఆవలగా ఉన్న. 4) belonging to a higher world, పైలోకమునకు సంబంధించిన. 5) celestial, అలౌకికమైన, ఖగోళ లోకమునకు సంబంధించిన.

**su'per-man,** **(సూపమాన్)** *n.* a man having more than human powers, మానవునికంటె అధికుడు.

**super-me'dial,** **(సూపమీడియల్)** *a.* above the middle, అతిమధ్యమమైన, మధ్యభాగమునకు పైగా నుండెడు.

**super-mun'dane,** **(సూపమండేన్)** *a.* above the world, అతిలోకమైన, ఈలోకమునకు పైగా నుండెడు, లోకాతీతమైన.

**su-per'nal,** **(సూపానల్)** 1) *a.* existing in or deriving from the realm above or beyond life on earth, మీది, పైపైనున్న. 2) heavenly, పైలోకములకు సంబంధించిన. 3) divine, దివ్యమైన. 4) of lofty status; very high in rank or dignity, అత్యున్నత స్థాయికి సంబంధించిన. 5) elevated; exalted, ఉన్నతమైన, అద్భుతమైన. 6) situated in or belonging to the sky; celestial, ఆకాశములో ఉన్న లేక ఆకాశమునకు చెందిన, ఖగోళ లోకమునకు చెందిన.

**su-per-na'tant,** **(సూపనాటెంట్)** *a.* floating above or on the surface, పైని తేలెడు.

**su'per-nat'ural,** **(సూపన్యాచురల్)** *a.* above or beyond what is natural, miraculous, ప్రకృతి బాహ్యమైన, అస్వాభావికమైన, అమానుషమైన.

**supernaturalism,** **(సూపన్యాచురలిజమ్)** 1) *n.* supernatural character or quality, లోకాతీత వాదము, అలౌకికత్వవాదము, మానవనిర్మితము కాదను వాదము 2) a system or collection of supernatural agencies or events, అలౌకిక పాత్రలు లేక గుణాలను గురించిన సంఘటనలు. 3) the belief in the supernatural, అలౌకికత్వంపై నమ్మకం. 4) a theory or doctrine that supernatural forces are at work in the universe, లోకాతీత శక్తులు ఉన్నాయనే విశ్వాసం.

**su'per-nu'merary,** **(సూపన్యూమరరి)** 1) *a.* beyond the usual or necessary number; additional, extra, నియమిత సంఖ్యను మించిన, పైగా లేక అధికముగా నున్న. 2) beyond the number needed or desired; superfluous, అవసరమైన లేక అనుకొనిన సంఖ్యకంటె అధికమైన, అవసరమైనదాని కంటె ఎక్కువైన.

**super-pose',** **(సూపపోజ్)** *vt.* lay over or upon something else, వేఱొక దానిపైన వేయు.

**superpo-si'tion,** **(సూపపొజిషన్)** *n.* superposing or being superposed, అతిదేవము, వేఱొక దానిపైన వేయుట, వేయబడుట.

**supersalt,** **(సూపసాల్ట్)** *n.* (Chemistry) an acid salt, ఆమ్లమయలవణము.

**super-satura'tion,** **(సూపశాచురేషన్)** 1) *n.* the act or process of saturating to excess, or of adding to beyond saturation, అతిసంతృప్త. 2) the state or condition of being supersaturated, అతి సంతృప్త స్థితి.

**su'per-scribe', (సూపస్క్రైబ్)** 1) *vt.* to write (words, letters, or one's name) above, on, or outside of something, మీదవ్రాయు, పై విలాసము వ్రాయు. 2) to address (a letter or parcel), లేఖ లేక బంగీపై చిరునామా వ్రాయు.

**su'per-scrip'tion, (సూపస్క్రిప్షన్)** 1) *n.* a writing above, on, or outside of something, చిరునామా, పై విలాసము. 2) something written above or on the outside, such as the address on a letter or parcel, లేఖ, పార్శిలు వంటివాని బయట లేక పైభాగంలోని వ్రాత.

**su'per-sede', (స్యూపసీడ్)** 1) *vt.* replace, వేఱొకని స్థానమునకు వచ్చు, వేఱొకదానికి బదులుగా వచ్చు. 2) set aside, రద్దుచేయు, మాజీ చేయు, కొట్టివేయు.

**su'per-ses'sion, (స్యూపసెషన్)** 1) *n.* the act of superseding, కొట్టివేయుట, మాజీ పఱచుట, అధిగమించుట. 2) the condition of being superseded, అధిగమించుట.

**super-so'lar, (సూపసోలా(ర్))** *a.* above the sun, సూర్యునికి పైగా.

**su'per-sti'tion, (సూపస్టిషన్)** 1) *n.* an unreasoning fear of what is unknown, mysterious, or imaginary, especially in connection with religion, మూఢభక్తి, మూఢ విశ్వాసము లేక నమ్మిక. 2) worship based on fear or ignorance; unreasoning expectation, మూఢభక్తి, భయము తెలియనితనము, ఆశించుట అనేవానిపై నమ్మకము.

**su'per-stitious, (సూపస్టిషస్)** *a.* full of superstition; likely to believe superstitions; caused by superstition, మూఢభక్తిగల, మూఢ నమ్మికగల.

**su'per-struc'ture, (సూపస్ట్రక్చ(ర్))** 1) *n.* a structure built on something else as a foundation, పైకట్టడము, పునాది పైన గాని మఱి దేనిపైన గాని కట్టిన ఇల్లు మొ. ది. 2) all of a building above the foundation, పునాదికిపైన గల. 3) the parts of a ship, especially a naval vessel, above the main deck, ముఖ్యతలం పైభాగాన ఉన్న ఓడ యొక్క భాగం అంతా. 4) the part of a bridge supported by the piers and abutments, ఒక వంతెన యొక్క స్థంభాలు మినహా మిగిలినది అంతా. 5) the ties and rails of a railroad line, supported by ballast, రైలు మార్గం యొక్క పట్టాలు, క్రింద ఉండే చెక్కలు తప్ప మిగిలిన భాగమంతా.

**su'per-vene', (సూపవీన్)** 1) *vi.* to come as something additional or interrupting, immediately after something, పైగా సంభవించు లేక కలుగు. 2) come directly or shortly after something else, either as a consequence of it or in contrast with it, ఒకదాని తరువాత అను కొనకుండా ఇంకొకటి వచ్చు.

**su'per-ven'ient, (సూపవీనియన్ట్)** *a.* supervening; following immediately after something, పైగా కలిగిన లేక సంభవించిన.

**su'per-ven'tion, (సూపవెన్షన్)** *n.* a supervening, సంభవించుట.

**su'per-vise', ★★ (సూపవైజ్)** 1) *vt.* oversee, పైవిచారణ చేయు. 2) to look after and direct (work, workers, or a process); oversee, పర్యవేక్షిస్తూ నిర్దేశించు. 3) manage, superintend, నిర్వహించు, పర్యవేక్షించు.

**su'per-vision, ★★ (సూపవిజన్)** *n.* superintendence, పైవిచారణ.

**su'per-vis-or, ★ (సూపవైజ(ర్))** 1) *n.* overseer, a person who supervises, పై విచారణ చేయువాడు. 2) an official whose duties are to supervise and assist the teachers of a particular subject, in a public school or school system, పాఠశాలలో పర్యవేక్షణ చేస్తూ ఒక ప్రత్యేక విషయాలలో ఉపాధ్యాయులకు సహకరించే వాడు. 3) an official who is the elected administrative head of a town or other division of a county and who is a member of the governing board of the county, ఒక దేశపు పాలనా విధానంలో సభ్యునిగా ఉండేవాడు లేక ఎన్నుకొన్న పాలక మండలి సభ్యుడు, అధికారి.

**su'pi-na'tion, (సూపినేషన్)** 1) *n.* a rotation of the hand or forelimb so that the palm faces up or forward, వెలకిల పరుండుట, అఱచేయి మీదుగా నుంచుట. 2) a similar movement of the foot, hindlimb, shoulder, or the like, పాదం, వెనుకభాగం, భుజాలు వంటివిపైకి ఉంచు. 3) the position which results from this rotation, ఈ పద్ధతి వలన ఉండే స్థితి అనగా వెల్లకిల పడుకొన్న స్థితి.

**su-pine', (సూపైన్)** 1) *a.* lying flat on the back, recumbent with the face or front upward, వెల్లకిలబడియున్న. 2) negligent, అశ్రద్ధగానున్న, సోమరిగానున్న. 3) lazily inactive; listless, especially morally or mentally, సోమరితనంతో చురుకుదనంలేని, ముఖ్యంగా నైతికంగా, మానసికంగా శక్తిలేని. 4) not active; passive, చురుకుగాలేని, మందకొడి అయిన. 5) sloping or inclining backwards, వెనుకవైపుకు వాలుగా ఉన్న. 6) supinated, వెల్లకిలా ఉన్నట్టి.

**supped'itate, (స్యూపెడిటేట్)** 1) *vt.* to supply, సరఫరాచేయు. 2) furnish, సమకూర్చు.

**sup'per, ★★ (సప(ర్))** 1) *n.* the evening meal; meal eaten early in the evening if dinner is near noon, or late in the evening if dinner is at six or later, రాత్రి లేక సాయంకాలపు భోజనము. 2) the hour at which this is eaten; suppertime, రాత్రి భోజనం చేసే సమయం. 3) such a meal made the occasion of a social or festive gathering, రాత్రిపూట చేసే పండుగ భోజనం.

**sup-plant',** **(సప్లాంట్)** 1) *vt.* to take the place of, (కపటోపాయముచే) వెళ్ళగొట్టి స్థానము పుచ్చుకొను. 2) displace or set aside; supersede, స్థానభ్రష్టునిగా జేయు. 3) displace, స్థానభ్రంశము చెందించు. 4) supersede, రద్దుచేయు. 5) overthrow, పడగొట్టు. 6) to take the place of by unfair methods, కపటముచేత స్థానభ్రంశము చెందించు. 7) to remove from its position, దాని స్థానము నుంచి తొలగించు. 8) get rid of, వెళ్లగొట్టు. (ఉద్యోగము నుంచి) తొలగించు. oust.

**sup'ple,** **(సపల్)** 1) *a.* bending or folding easily, without breaking or cracking; pliant, సులభముగా వంగెడు. 2) capable of bending easily, మెత్తని, మృదువైన. 3) moving easily or nimbly, తేలికగా కదలెడు. 4) not obstinate, మొండిగా లేని, లొంగెడు, చెప్పినట్లు వినెడు. 5) readily adaptable to different ideas, circumstances, or people, వేరువేరు ఉద్దేశ్యాలు, పరిస్థితులు లేక జనులను అనుసరించు. 6) flexible; elastic, మెత్తగా ఉండు స్థితిస్థాపకత గల. 7) yielding readily to persuasion or influence; compliant, అనునయము, ప్రభావితము, ఫిర్యాదు ద్వారా తేలికగా లొంగతీసుకొను. 8) artfully or servilely complaisant or obsequious, కపటంగా, సేవద్వారా, ఫిర్యాదు ద్వారా విచారకరమైన. 9) –*vt.* to make supple, మెత్తనచేయు.

**sup'plement,** ★★ **(సప్లిమెంట్)** 1) *n.* something added to complete a thing, or to make it larger or better, లోపములను పూర్తిచేయుటకు వెనుక చేర్చబడినది, పరిపూరణార్థము చేర్చబడినది, శేషపూరణము, అనుబంధము. 2) something added to supply a deficiency, లోపాన్ని భర్తీ చేయటానికి కలిపినది. 3) the amount needed to make an angle or arc equal to 180 degrees, కోణాన్ని లేక చాపాన్ని 180 డిగ్రీలకు సమానంగా చేయాలంటే కలుపవలసిన పరిమాణం, పరిపూరకం. 3) –*vt.* to supply what is lacking in, పరిపూర్తి కొరకు చేర్చు. 4) add to, కలుపు. 5) complete, సంపూర్తిచేయు.

**sup'ple-men'tal, sup'plemen'tary,** **(సప్లిమెంటల్, సప్లిమెంటరీ)** 1) *a.* additional, పరిపూర్తి కొఱకు చేర్చబడిన. 2) added to supply what is lacking, లోపంగా ఉన్నదానిని పూర్తి చేయటానికి కలుపబడిన, పరిపూరక.

**sup'pliant, sup'plicant,** **(సప్లియంట్, సప్లికంట్)** 1) *a.* asking or praying humbly and earnestly; supplicating, వేడుకొనెడు, బ్రతిమాలుకొనెడు. 2) –*n.* a person who asks humbly and earnestly, వేడుకొనువాడు, బ్రతిమాలుకొనువాడు.

**sup'plicate,** **(సప్లికేట్)** 1) *vt.& vi.* beseech, వేడుకొను, ప్రార్థించు, బ్రతిమాలు కొను, విన్నపము చేసికొను. 2) crave, అడుగుకొను.

**sup'pli-ca'tion,** **(సప్లికేషన్)** 1) *n.* the action of supplicating, ప్రార్థన, వేడుకొనుట. 2) a humble and earnest request or prayer, వినయపూర్వక, చిత్తశుద్ధిగల, ప్రార్థన లేక విన్నపం.

**sup'plicatory,** **(సప్లికేటరి)** *a.* humble, supplicating, బ్రతిమాలుకొనెడు, విన్నపము చేసికొనెడు, వినయ పూర్వకమైన.

**sup-plier,** ★★ **(సప్లయ(ర్))** 1) *n.* one who supplies, ఇచ్చువాడు, సామాగ్రి యిచ్చువాడు. 2) a person or thing that supplies, సమకూర్చువాడు. 3) provider; purveyor, ఇచ్చువాడు, సరఫరా చేయువాడు.

**sup-ply',** ★★★ **(సప్లై)** 1) *vt.* to provide (what is wanted or needed); furnish, లోపము పూర్తిచేయు, కావలసినది యిచ్చు. 2) give; furnish, ఇచ్చు సరఫరాచేయు. 3) to furnish or provide (a person or persons) with what is wanted or needed, అవసరమైనది సమ కూర్చు (వ్యక్తి లేక వ్యక్తులకు). 4) to furnish (a thing) with something needed, అవసరమైనది (వస్తువు) సరఫరా చేయు. 5) to make up for (a loss, lack, or absence); compensate for, నష్టము, లోపము లేక ఉండకపోవుటను భర్తీ చేయు, పరిహారమునిచ్చు. 6) to satisfy (a need or want), తృప్తి చెందించు. 7) to fill (a place, vacancy, pulpit, or other position) as a substitute, ఒకరికి బదులు నింపు. 8) to fill, నింపు. 9) –*n.*(used chiefly in the *pl.*) ఇచ్చుట, ఒక మొత్తము, సంగ్రహము. 10) a quantity ready for use; stock; store, వలయు సామాగ్రి లేక సరుకులు. 11) the act of supplying a need, desire, want, loss, lack, or vacancy, అవసరం, కోరిక, ఇచ్చ, నష్టములేకపోవుట లేక ఖాళీని నింపి సమకూర్చుట. 12) a quantity or amount supplied or provided, కొంత మొత్తం, పరిమాణం సరఫరా చేయు లేక సమకూర్చినట్టిది. 13) (Economics) the quantity of any commodity in the market ready for purchase, especially at a given price, ఏ వస్తువునైనా కొంత పరిమాణం విపణిలో ఒక ధరలో అమ్మకమునకు సిద్ధముగా ఉంచు. 14) a sum of money appropriated by a national legislature to meet the expenses of government, జాతీయ ప్రభుత్వము కొన్ని ఖర్చులను నిర్వహించుటకు శాసనసభ కొంత సొమ్మును సమకూర్చు. 15) a person who fills a place, vacancy, pulpit, or other position as a substitute for another, స్థానము, ఖాళీ, ఇతర స్థానమును ఒక వ్యక్తికి బదులుగా వేరొకరితో నింపుట. 16) reinforcements, భర్తీచేయుట. 17) assistance; aid, సహాయము, సాయము.

**sup-port',** ★★★ **(సపోర్ట్)** 1) *vt.* to keep from falling or sinking; bear the weight of; hold up; sustain, bear, sustain, మోయు, వహించు, పడిపోకుండ నిలుపు, ఆధారమిచ్చు. 2) to give strength,

courage, or confidence to; keep up; help, ఆశ్రయమిచ్చు, పోషించు, కాపాడు. 3) endure, భరించు, సహించు, ఓర్చు. 4) aid, back up, బలపఱచు, సహాయముచేయు. 5) to supply with the necessities of life; provide for, జీవితావసరములను సమకూర్చు, సమకూర్చు. 6) to supply funds or means for, నిధులు, ఆవశ్యకతలను సమకూర్చు. 7) to maintain, keep up, or keep going, కొనసాగించు లేక జరుగునట్లు చేయు. 8) to be in favor of (a person, party, cause, or course of action), ఒక వ్యక్తికి, పక్షమునకు, ఒక హేతువు కొఱకు అనుకూలముగా ఉండు. 9) back, ప్రోత్సహించు. 10) second, బలపరచు. 11) to help prove; bear out, సహాయము చేయు, ఋజువు చేయు. 12) to put up with; bear; endure; tolerate, సహించు, భరించు, ఓర్చుకొను, సర్దుకొనిపోవుట. 13) to provide a military unit with supplies, transportation, reserves, or protection, సైనిక దళానికి అవసరమైన రవాణా, సామాగ్రి రక్షణ సమకూర్చు. 14) –*n.* the act of supporting, ఆధారము, ఊత. 15) prop, stay, ఆశ్రయము, అవలంబము. 16) aid, help, ప్రాపు, సహాయము. 17) subsistence, పోషణము, జీవనము. 18) the condition of being supported, బలపరచుట. 19) help or assistance; aid, సహాయము లేక సాయము. 20) maintenance; means of livelihood, నిర్వహణ, జీవన సౌకర్యములు. 21) a person or thing that supports; prop; stay, పోషించు వ్యక్తి లేక విషయము, ఆధారము. 22) the assistance or protection given to one unit or element by another, ఒకరు ఇంకొకరికి ఇచ్చు సహాయము, రక్షణ. 23) the part of any unit held in reserve during the initial phase of an attack, ఒక ముట్టడికి మొదటి స్థాయిలో ఒక దళంలో కొంత భాగాన్ని మూల బలంగా నుంచుట 24) the material used as a foundation for a painting, such as a canvas, a wooden panel, or a sheet of paper, రంగులతో చిత్రించటానికి, మూలముగా వాడు కాన్వాస్, కొయ్యపలక లేక కాగితపు చదరము మొదలగు పరికరములు.

**sup-port'able,** (సపోటబల్) 1) *a.*that can be supported, భరింప (వహింపశక్యమైన). 2) bearable or endurable, సహింపతగిన లేక ఓర్చుకొనగలిగిన.

**sup-port'er,** ★★★ (సపోట(ర్)) 1) *n.* a person who supports, especially one who sides with, backs up, or assists a person or cause; adherent; partisan, పోషకుడు, రక్షకుడు. 2) adherent, భరించువాడు, ఒక పక్షమున ఉండు వాడు. 3) a thing that supports, especially something worn to hold up a garment, such as a garter, ఒక దుస్తును తొడుక్కున్నప్పుడు పట్టి ఉంచటానికి ఉంటే పట్టీ వంటి ఆధారము. 4) either of two figures, as of animals or human beings, standing one on each side of an escutcheon, and often depicted as holding it, వీరడాలు మీద రెండువైపులా నిలబడి ఉన్నట్లుగా చిత్రించిన జంతువులు లేక మనుష్యుల రెండు బొమ్మలు.

**sup-pose',** ★★★ (సపోజ్) 1) *vt.* to consider as possible; take for granted; assume, ఊహించు, తలంచు, అనుకొను, భావించు. 2) to consider as true or probably true; incline to think or believe, యథార్థముగా తలచు, భావించు. 3) to believe, think, or imagine; presume, నమ్ము, అనుకొను. 4) to presume the existence or presence of, ఊహించు, భావించు. 5) to require as a condition; involve as necessary; imply; presuppose, ఒక షరతుగా కోరు, అవసరముగా పాల్గొను, అనుకొను. 6) to expect (used in the passive), ఆశించు. 7) – *vi.* to conjecture; think; imagine, భావించు, ఆలోచించు, ఊహించు.

**sup'po-si'tion,** (సపజిషన్) 1) *n.* the act of supposing, ఊహించుట, అనుకొనుట, ఊహ. 2) hypothesis, భావన, ఊహింపబడినది. 3) a thing supposed; belief; opinion, ఊహించబడినది, నమ్మకము, అభిప్రాయము.

**sup-po-si'tional,** (సపజిషనల్) *a.* supposed, of or based on supposition; hypothetical; supposed, అనుకొనబడిన.

**sup-pos'iti'ous,** (సపజిషస్) 1) *a.* spurious, of or based on supposition; hypothetical; supposed, వాస్తవముకాని, కల్పితమైన. 2) not genuine; spurious; false, వాస్తవముకాని, నకిలీ, యదార్థముకాని.

**sup-pos'itive,** (సపజిటివ్) 1) *a.* of the nature of, implying, or grounded on supposition; supposed, ఊహింపబడిన. 2) (Grammar) expressing a supposition, సంభావనను వ్యక్తపరచు. 3) conditional, షరతులను వ్యక్తపరచు. 4) – *n.* (Grammar) a suppositive word, సంభావనను వ్యక్తీకరించు మాటలు.

**sup-press',** ★★ (సప్రెస్) 1) *vt.* repress, అణచివేయు, ప్రబలకుండజేయు. 2) conceal, hide, దాచివేయు, బయటపడకుండజేయు. 3) prevent, నిలుపు, ఆపు.

**sup'pres'sion,** (సప్రెషన్) 1) *n.* repression, అణచి వేయుట, ప్రబలకుండ జేయుట. 2) the act of putting down by force or authority; putting an end to, బహిరంగము కాకుండజేయుట, నిలుపుట, ఆపుట. 3) the act of keeping in; holding back, దాచి పెట్టుట. 4) (psychoanalysis) the conscious controlling or inhibiting of a desire or impulse, కోరికలను, నియంత్రించెడి, ప్రేరేపించెడి అంతర్భావన.

**sup'pres'sive,** (సప్రెసివ్) *a.* tending to suppress; causing suppression, అణచివేయునట్టి.

**sup'purate,** **(సప్యురేట్)** 1) *vi.* to form or discharge pus; fester; maturate, చీముపట్టు, చీముపోయు. –*vt.* చీముపట్టించు.

**sup'pu-ra'tion,** **(సప్యురేషన్)** *n.* pus, matter, the formation or discharge of pus; festering, maturation, చీముపట్టుట, చీము.

**sup'purative,** **(సప్యురేటివ్)** 1) *a.* promoting suppuration, చీముపట్టెడు, చీముపట్టునట్లు చేసెడు. 2) attended or characterized by suppuration, చీము పట్టుట కలిగిన. 3) suppurating, చీముపట్టు. 4) –*n.* an agent or remedy that promotes suppuration, చీముపట్టునట్లు చేయు మందు.

**supra,** **(సూప్ర)** *adv.* & *prep*, above, మీద.

**supra-cil'iary,** **(సూప్రసిలియరి)** *a.* above the eyebrow, కనుబొమలకు పైగా నుండెడు.

**supra-con'scious,** **(సూప్రకాన్షస్)** *a.* అసవతీర్ణమైన, అధిసంవిత్తయిన.

**su-prem'acy,** **(సూప్రమసి)** 1) *n.* the condition or quality of being supreme, ఆధిపత్యము, ప్రభుత్వము, అధికారము, ప్రాధాన్యము. 2) supreme authority or power, సర్వసహాధికారి లేక శక్తి. 3) supreme position in achievement, character, or estimation, సాధించుటలోను, శీలంలోను, అంచనాలలోను సర్వోన్నత స్థితి.

**su-preme',** ★★ **(సుప్రీమ్)** 1) *a.* of or belonging to a person or thing that is supreme, అధీశ్వరుడైన, అందరికంటె గొప్పవాడైన. 2) highest in rank or authority, పరమశ్రేష్ఠమైన, పరమశ్రేష్ఠుడైన, ప్రధానమైన. 3) highest in degree; greatest; utmost; extreme, పరిమాణంలో అత్యున్నత స్థానంలో ఉన్న, అతిగొప్ప, అత్యున్నత, అత్యధికమైన. 4) highest in quality, నాణ్యతలో సర్వోత్కృష్టమైన. 5) last; final, చివరి, చిట్టచివరి.

**sur-charge',** **(సార్ఛార్జ్)** 1) *vt.* overload; to charge extra; to overcharge, అమితభారము వేయు, మితము మించిన బరువు వేయు. 2) to overload; overburden, మితము మించిన బరువు వేయు. 3) oppress; overwhelm, అణచివేయు, ఉద్రేకమును అణచు. 4) to put an additional and usually excessive physical burden or weight upon; weigh down, అదనపు, అధిక భారమును ఒకరిపై వేయు, భారముతో క్రిందకు క్రుంగు. 5) to print a surcharge on (a postage stamp), పోస్టేజీ స్టాంపుపై అదనపు ధరను అచ్చువేయు. 6) to show an omission in (an account) which the accounting party should have charged himself with, ఖాతాలో, తనే తనపై విధించుకొనవలసిన ఖాతా తప్పును చూపుట. 7) –*n.* an additional charge; extra charge, అమితభారము. 8) an additional mark printed on a postage stamp as to change its value or date, తేదీని, విలువను మార్చటానికి అచ్చుకొట్టు. 9) a stamp bearing such a mark, ఇట్టి మార్పును కలిగి ఉన్న. 10) an additional or excessive load, burden, or supply, అదనపు భారము, బరువు. 11) the act of showing an ommission in an account, ఖాతాలో తప్పును చూపించు. 12) a statement showing such an omission, ఇటువంటి తప్పును తెలుపు పట్టిక.

**sur'cin'gle,** **(సాసింగిల్)** 1) *n.* a heavy strap or belt around a horse's body to keep a saddle, blanket, or pack in place, జంతువుపైని జీని మొ॥వి వేసి కట్టు తోలు వాఱు. 2) a girdle or belt for fastening a cassock, మత సంబంధమైన దుస్తులను కట్టుకొని వానిని బిగించుటకు ఉండు తోలు పటకా. [Of *sur*, upon+*singular*, a belt]

**sur'coat',** **(సాకోట్)** *n.* an outer coat, పైచొక్కా.

**surd,** **(సర్డ్)** 1) *a. & n. (mathe.)* an irrational number, such as 2, irrational number or qunatity, కరణి. 2) a sound uttered without vibration of the vocal cords, నాదము లేక ఉచ్చరించెడు క్, ట్, ప్ మొదలయిన పరుష వర్ణములలో ఒకటి. 3) voiceless sound. The sounds of f, k, p, s (as in s it), and t are surds, తంత్రీనాదుల కంపనము లేక ఉచ్చరింపబడు అక్షరములో సరళములు గ, జ, డ, ద, బ అను అక్షరముల ధ్వని.

**sure,** ★★★ **(ష్యూ(ర్))** 1) *a.* positive, నిశ్చయముగల, నమ్మకముగల. 2) beyond doubt; free from doubt; certain; having ample reason for belief; confident; positive, నిశ్చయమైన, నమ్మదగిన, తప్పని. 3) to be trusted; safe; reliable, నమ్మవలసిన, క్షేమమైన. 4) never missing, slipping, or failing; unerring, ఎప్పుడూ తప్పిపోని, జారిపోని అనురూపం. 5) admitting of no doubt or question, తప్పు, అనురూపం లేదని చెప్పు. 6) firm, దృఢమైన. 7) certain to come or happen; inevitable, జరుగుట రూఢియైన, తప్పని. 8) destined; bound, వచ్చుట, జరుగుట, ఖాయమైన. 9) secure or safe, క్షేమమైన. 10) –*adv.* certainly; undoubtedly; of course, నిశ్చయముగా, నిస్సందేహముగా. 11) without fail; for certain, తప్పక, నిశ్చయముగా.

**sure'ly,** ★★★ **(ష్యూ(ర్)లి)** 1) *adv.* certainly; undoubtedly; assuredly; truly, నిశ్చయముగా, నిస్సందేహముగా, రూఢిగా. 2) as may be confidently supposed; as must be the case, ధైర్యముగా చెప్పదగిన. 3) without mistake; without missing, slipping, or failing; firmly; unerringly, తప్పులేకుండా, తప్పిపోకుండా, జారకుండా. 4) without fail, తప్పిపోకుండా.

**sure'ty,** **(ష్యూరిటి)** 1) *n.* certainty, నిశ్చయత్వము, నిస్సందేహత్వము. 2) a person who agrees to be legally responsible for the debt, default, or conduct of another, bail, ఒకనికి మద్దతుగా

నుండువాడు. 3) security against loss, damage, or failure to do something, పూట, జామీను. 4) a ground of certainty or safety; guarantee, కొంత రక్షణకు ఆధారము. 5) a sure thing; certainty, తప్పక జరుగునది. 6) the condition of being sure; certain knowledge; sureness, నిశ్చయము, తప్పనితనము. 7) a sponsor at baptism, బాప్తిస్మమును ప్రతిపాదించువాడు.

**surf,** ★ **(సాఫ్)** 1) *n.* the waves or swell of the sea breaking in a foaming mass on the shore, or over a shoal, reef, or the like, ఒడ్డున విఱిగెడు సముద్రపు అల.




2) the deep pounding or thundering sound of this, దీనివలన కలిగెడి గట్టి ధ్వని.

**'surface,** ★★★ **(స(ర్)ఫేస్)** 1) *n* : the outside part, పైభాగం, ఉపరితలం. 2) any face or side, ఒక తలం. 3) the outward appearance, బాహ్య రూపం. 4) something that has length and breadth but no thickness, మందం లేకుండా పొడవు, వెడల్పులు మాత్రమే కలిగి ఉన్నది. 5) *adj* : having to do with the surface, ఉపరితలమునకు సంబంధించిన. 6) external, బైటకు కనిపిస్తున్న. 6) *vt* : make a surface smooth, తలమును నునుపు చేయు. 7) bring to the surface, పైకి తెచ్చు, బహిరంగపరచు. 8) *vi* : come out into the open, బైటికి వచ్చు, బహిరంగంగా కన్పించు.

**sur'feit,** **(సాఫిట్)** 1) *vt.* overfeed, మిక్కుటముగ కడుపు నింపు, అమితముగ తిండిబెట్టు. 2) to feed or supply to excess; force down or on (a person) in such quantity as to cause nausea or disgust, వెక్కసము కలుగజేయు. 3) –*vi.* to eat, drink, or indulge in something to excess; take one's fill and more (of); feast gluttonously (upon), అధికముగా తిను. 4) –*n.* an excessive amount of something; too much; excess, అమితభోజనము, వెక్కసముగ తినుట, ముఖము మొత్తునట్లు తినుట. 5) disgust or nausea caused by this; painful satiety, వెక్కసముగా తినుటచే కలుగు. 6) gluttonous indulgence, especially gluttonous eating or drinking, విసుగు లేక వికారము, తిండిపోతుతనము. 7) an abnormal condition caused by gluttony, తిండిపోతుతనమువలన కలిగిన అసాధారణ స్థితి.

**surfic'ial,** **(సాఫిషియల్)** *a.* formed on the surface, (as opposed to *subterranean.*), నేలపై నేర్పడిన.

**surfu'sion,** **(సాఫ్యూజన్)** *n.* the condition of being liquid below fusing point, కరిగిన వెంటనే ద్రవమై ఉండెడు స్థితి.

**surge,** **(సాజ్)** 1) *n.* a high, rolling swell of water; swelling wave; billow, పెద్ద అల, తరంగము. 2) a sweep or rush of waves; the swelling and rolling of the sea, అలల తాకిడి. 3) something like a wave; a swelling or sweeping forward like that of waves, అలలవలె ముందుకు వచ్చి వెనుకకు పోవుట. 4) a violent or excited rising or swelling up as of feelings or thoughts, తీవ్రంగా ఆలోచనలు, వస్తూ వెనక్కు తగ్గుతూ ఉండుట. 5) (Physics) a sudden or violent rush or oscillation of electrical current in a circuit, ఒక విద్యుత్ క్షేత్రములో అకస్మాత్తుగా తీవ్రంగా వచ్చిన విద్యుత్ప్రవాహపు డోలనము. 6) a wave of pressure in a liquid system caused by a sudden stoppage of flow, అప్పటి కప్పుడు ప్రవాహాన్ని నిలిపివేయుటచే ప్రవాహములో కలిగిన పీడన తరంగము. 7) –*vi.* swell, to rise and fall, as a ship does on the waves; ride at anchor or over the waves, అలలుగాలేచు, ఉప్పొంగు. 8) to rise or swell with great force, గొప్ప శక్తితో పైకి లేచు, పొంగు. 9) to sweep forward as waves do; move like waves, అలలవలె ముందుకు చొచ్చుకొని వచ్చు, అలలవలె కదలు. 10) to rise (up) violently or excitedly, as feelings or thoughts, మనోభావాలవలె తీవ్రంగా పొంగివచ్చు. 11) to increase or oscillate suddenly or violently, as an electrical current, విద్యుత్ప్రవాహమువలె పెరుగు లేక తీవ్రంగా కంపనం కలుగు.

**sur'geon,** ★★ **(సాజెన్)** *n.* a doctor who performs operations; medical practitioner whose specialty is surgery, శస్త్రవైద్యుడు, వైద్యుడు.

**sur'gery,** ★★ **(సాజరి)** 1) *n.* the art and science of treating diseases, injuries, or deformities by operations and instruments, శస్త్రవైద్యము, వ్రణచికిత్స. 2) the operating room or other area where surgical operations are performed, శస్త్రచికిత్సలు నిర్వహించు గది లేక ఇతర ప్రాంతము. 3) the work performed by a surgeon, శస్త్ర వైద్యుడు చేయు పని. 4) the office of a doctor or dentist, వైద్యుని లేక దంతవైద్యుని కార్యాలయము.

**surg'ical,** ★ **(సాజికల్)** 1) *a.* of surgery; having something to do with surgery, శస్త్రవైద్య సం. 2) used in surgery, శస్త్రవైద్యములో ఉపయోగించు. 3) performed by a surgeon, శస్త్రవైద్యునిచే నిర్వహింపబడిన. 4) following or resulting from an operation or other treatment by a surgeon, ఒక శస్త్రవైద్యుడు నిర్వహించిన శస్త్రచికిత్స లేక వైద్యమును అనుసరించు.

**sur'liness,** **(సాలినెస్)** *n.* moroseness, sulleness, surly condition or character; gloomy moroseness; crabbed ill-nature, చిఱ్ఱ, ముక్కోపము.

**sur'ly,** **(సాలి)** *a.* sullen, morose, చిఱచిఱలాడెడు, ముక్కోపియైన, దుస్స్వభావముగల.

**sur-mise',** **(సామయిజ్)** 1) *vt.* suppose, imagine, ఊహించు, ఉజ్జాయించు, భావించు, అనుకొను. 2) –*n.* supposition, ఊహ; ఉజ్జాయింపు, ఉజ్జా, భావన.

**sur-mount',** (సొమౌంట్) 1) *vi.* to rise above; surpass in height; be higher than; overtop, దాటు, కడచు, మించి పొడుగు గలిగి యుండు. 2) overcome, గెలుచు, జయించు. 3) to be situated above, పైన ఏర్పడు. 4) rest on top of, పై భాగమున ఉండు. 5) top, పై భాగము. 6) crown, కిరీటము, పైభాగము. 7) to go up and across; get over, పైకి, అడ్డముగా చేరుకొను. 8) to prevail over, జరుగు. 9) get the better of, తప్పించుకొని పోవు. 10) overcome, జయించు.

**sur'name',** ★ (సొనేమ్) 1) *n.* a last name; family name, ఇంటిపేరు, వంశనామము. 2) a name added to a person's real name, especially one derived from the place of birth or from some outstanding quality, achievement, or other distinguishing feature, అసలు పేరుకు చేర్చబడిన పేరు. 3) epithet, ఉపకారము. 4) –*vt.* to give a surname to; call or identify by a surname, విశేషనామమిచ్చు, విశేషనామముతో పిలుచు లేక గుర్తించు.

**sur-pass',** (సపాస్) 1) *vt.* exceed, to do more or better than, మించు, అతిశయించు. 2) be greater than, గొప్పగా అగు. 3) excel, అధిగమించు. 4) to be too much or too great for, చాలా ఎక్కువ అధిగమించు. 5) go beyond, దాటిపోవు. 6) transcend, అతీతమగు. 7) exceed, మించిపోవు.

**sur-pass'ing,** (సపాసింగ్) *a.* excelling others, మించిన, అతిశయించిన, అధికమైన, ఉత్కృష్టమైన.

**sur'plice,** (సొప్లిస్) 1) *n.* a broad-sleeved, white gown worn by clergymen and choir singers over their other clothes, క్రైస్తవమత గురువులు తాము ధరించెడు దుస్తులలో నల్ల అంగీ పైని వేసికొనెడు తెల్లబట్ట. 2) an arrangement of folds on a blouse or the bodice of a dress that cross one another from the waist up to the opposite shoulder, పైన తొడుక్కొనే దుస్తులకు నడుము నుంచి రెండవ వైపు భుజమునకు, అట్లే రెండవవైపు ముడుతలు ఏర్పాటుగల దుస్తు.

**sur'plus, sur'plusages,** ★★ (సొప్లస్, సొప్లసేజస్) 1) *n.* an amount over and above what is needed; extra quantity left over; excess, మిగత, మిగులు, శేషము. 2) an excess of assets over liabilities, ఆస్తులు కంటే అప్పులు తక్కువగా గలవి. 3) an excess of assets over dividends, interest, and other fixed charges within some given period of time, ఒక నిర్ణీతకాలములో డివిడెండ్లు, వడ్డీలు ఇతర స్థిర చెల్లింపుల కంటె సొత్తు ఎక్కువగా ఉండుట.

**sur-pris'al,** (సప్రైజల్) 1) *n.* the act of surprising or state of being surprised, అకస్మాత్తుగ పట్టుకొనుట, ఆశ్చర్యము లేక విస్మయము కలుగజేయుట. 2) surprise, ఆశ్చర్యము.

**sur-prise',** ★★ (సప్రైజ్) 1) *vt.* to cause to feel surprise; astonish, అకస్మాత్తుగ పట్టుకొను, ఆశ్చర్యము లేక విస్మయము కలుగజేయు. 2) to come upon suddenly; take unawares; take or catch in the act, అద్భుతము కలిగించు, సంభ్రమపఱచు. 3) to attack suddenly and without warning, ఎట్టిముందు హెచ్చరికలేక ఎదుర్కొను. 4) catch unprepared, సిద్ధపడక ముందే పట్టుకొను. 5) make an unexpected assault upon, ఊహించని దాడిచేయు. 6) to betray (into doing something not intended), అనుకొననిది చేసి ద్రోహము చేయు. 7) to find or discover (something) by a sudden or unexpected question, అకస్మాత్తుగా ఊహించని ప్రశ్నద్వారా కొత్తదానిని కనుగొను. 8) attack, or other maneuver, ఎదుర్కొను లేక ఇతర కృషిచేయు. 9) detect or elicit, కనుగొను. 10) to capture by an unexpected assault or attack, ఊహించని దాడితో పట్టుకొను. 11) –*n.* amazement, the feeling caused by something happening suddenly or unexpectedly; astonishment; wonder; amazement, అకస్మాత్తుగా (అనగా ఏమఱుపాటున) పట్టుకొనుట, ఆశ్చర్యము, విస్మయము, అద్భుతము. 12) the act of coming upon suddenly and without warning, హెచ్చరిక లేకుండా మీదకు దూకుట. 13) catching unprepared, సిద్ధపడకుండా ఉండగా పట్టుకొనుట.

**sur-pris'ing,** ★★★ (సప్రైజింగ్) 1) *pa.* astonishing, ఆశ్చర్యకరమైన, అసాధారణమైన. 2) unforeseen, అనిరీక్షితమైన, అనుకొనని.

**sur-rebound',** (సరెబౌండ్) *vi.* to rebound again and again, to give back echoes, మాటిమాటికి వెనుకకు ఎగురు, ప్రతిధ్వని ఇచ్చు.

**sur-rebut',** (సరెబట్) *vt.* to reply to a defendant's rebutter, ప్రతివాదిచేసిన ఆక్షేపములకు బదులు చెప్పు.

**sur-rende'r,** ★ (సరెండ(ర్)) 1) *vt.* yield, ఇచ్చివేయు, అప్పగించివేయు. 2) to give up (something) to the possession or power of another; లొంగిపోవు, yield (to), వేరొకరి ఆధీనములోనికి ఇచ్చివేయు, వదలివేయుట. 3) to give up or abandon (as hope, joy, or comfort), (ఆశ, సంతోషము, సుఖములను వదులుకొను). 4) to give (oneself or itself) up to a dominating thing or influence, అధికారం నెరిపే శక్తికి లేక ప్రభావానికి లొంగిపోవు. 5) to give back or return (thanks, etc.), తిరిగి ఇచ్చివేయు. 6) –*vi.* yield, to yield to the power of another; submit, లోబడిపోవు, అధీనుడై (లేక వశుడై) పోవు. 7) –*n.* the act of surrendering; the giving up of something or of oneself into the possession or power of another, ఇచ్చివేయుట, అప్పగించి వేయుట.

**sur-rep-ti'tious,** (సరెప్టిషస్) 1) *a.* acting by stealth or secretly; stealthy, దొంగతనముగాచేసిన, మోసపుచ్చిచేసిన. 2) taken, obtained, used, or done by stealth, రహస్యంగా, మోసంతో తీసుకొనిన, పొందిన, ఉపయోగించిన లేక చేసిన. 3) secret and unauthorized; clandestine, రహస్యంగా, అనధి కారంగా, ప్రచ్ఛన్నంగా.

**sur-round',** ★★★ (సరౌండ్) 1) *vt.* to shut in on all sides, చుట్టుకొను, పరివేష్టించు. 2) enclose; encompass, చుట్టు ముట్టు. 3) to be around; extend around, చుట్టూచేరు. 4) encircle, చుట్టూ చేర్చు. 5) to make available to in abundance; provide unstintingly, సమృద్ధిగా సమకూర్చు. 6) to encompass and beset on all sides with hostile military force, especially so as to cut off from supplies, reinforcements, or retreat, అన్ని వైపులా చేరి విరోధి సైనిక దళాలు వచ్చే ఆహార పదార్థాలను, ఇతరాలను నిరోధించు, వెనుకకు పంపు.

**sur-round'ing,** ★★ (సరౌండింగ్) 1) *a.* encircling, surrounding things or conditions; environment, చుట్టుచున్న, చుట్టుకొని యున్న. 2) *n.* చుట్టు కొనుట, s-s; *pl.* చుట్టునున్నవి.

**sur-tout',** (సర్‌టౌట్) *n.* a kind of single-breasted frock coat, పై అంగీ.

**sur-veil'lance,** ★ (సావిలన్స్) 1) *n.* watch or guard kept over a person or thing, especially over a suspected person, a prisoner, or the like, కావలి, కాపు. అనుమానితుని కదలికలను గమనించు. 2) supervision, పర్యవేక్షణ, కాపలా.

**sur-veil'lant,** (సావిలంట్) *n.* a person who keeps watch over another or others, దేనిపైనైన గాని మఱియొకనిపై గాని కాపులేక కావలియున్న వాడు.

**sur-vey',** ★★★ (స(ర్)వే) 1) *vt.* to look over; view, examine, consider, or contemplate as a whole, view, చూచు, ఆవలోకించు. 2) examine before recommending action, పరీక్షించు, విమర్శించు. 3) to measure for size, shape, position, or boundaries; use linear and angular measurements and apply geometric and trigonometric principles so as to construct a map, plan, or detailed description, ఒక భూమియొక్క కొలత, సరిహద్దు మొ.వి. కనిపెట్టు, పూర్తి వివరములు సేకరించుట. 4) –*n.* a general view, ఆద్యంతముగా చూచుట, అవలోకనము. 5) close inspection, పరీక్షణము, విమర్శనగా చూచుట. 6) the process of measuring for size, shape, position, or boundaries, ఒక భూభాగము యొక్క పరి మాణాదులు తెలిసికొనుట.

**sur-vey'ing,** (సవేయింగ్) 1) *n.* the process, act, or business of making surveys of land, భూములు కొలుచు విద్య. 2) mathematical instruction in the principles and art of making surveys, సర్వేక్షణ సూత్రాలు, సర్వేక్షణ చేయు విద్య.

**sur-vey'or,** (సవేయర్) 1) *n.* overseer, inspector, పై విచారణముచేయువాడు. 2) one who measures land, భూములు కొలుచువాడు.

**sur-viv'al,** ★★ (సవైవల్) 1) *n.* the act or fact of surviving, చావక మిగిలియుండుట. 2) continuance of life, జీవితపు కొనసాగింపు. 3) living or lasting longer than others, remaining alive, ఇతరులకంటే ఎక్కువ కాలం జీవించుట, బ్రతికి ఉండుట. 4) outliving, మఱియొకని తరువాత బ్రతికియుండుట. 5) something that continues to exist after the cessation of something else, or of other things of the kind, వేరొకటి పూర్తి అయిన తరువాత కూడా ఉండుట లేక అదే జాతికి చెందిన దానికంటే ఎక్కువ కాలము మిగులుట. 6) a person, thing, custom, or belief that has lasted from an earlier time, వ్యక్తి, వస్తువు, ఆచారము లేక విశ్వాసము పాతకాలము క్రింద నుండి మిగులుట.

**sur-vive',** ★★★ (సవైవ్) 1) *vt.* to live longer than; outlive, మఱియొకని అనంతరము జీవించు. 2) to remain alive after; not die during, వేరొకరి తరువాత బ్రతికి ఉండు. 3) to sustain the effects of and continue to live; outlast, అప్పుడు మరణించని, పరిస్థితులను తట్టుకొని జీవించు, నిలబడు. 4) –*vi.* to continue to live, బ్రతికియుండు, చావకనిలుచు. 5) live on, జీవించి ఉండు. 6) to continue to exist, ఉండిపోవు. 7) remain, నిలిచిపోవు. 8) last on, కొనసాగు.

**sur-viv'er,** ★ (సవైవ(ర్)) *n.* a person or thing who manages to stay alive or continue to exist even after somebody dies or ceases to exist, మఱియొకని తరువాత బ్రతికియున్నవాడు.

**sur-viv'ing,** (సవైవింగ్) 1) *a.* that survives, బ్రతికియున్న, చావక నిలిచిన. 2) still living after another's death, వేరొకరు మరణించిన తరువాత కూడా బ్రతికి ఉన్న. 3) still remaining after the cessation of something else, వేరొకటి సమాప్తి అయిన తరువాత కూడా నిలిచి ఉండిన.

**surviv'or** (సవైవర్) = surviver. 1) *n.* ఆ విధముగా నిలిచి ఉన్న వ్యక్తి.

**sus-cep'ti-bil'ity,** (ససెప్టిబిలిటి) 1) *n.* the quality or condition of being susceptible, మనసున నాటనిచ్చెడు గుణము. 2) sensitiveness, ఇంద్రియ గ్రాహ్యత. 3) sensibility, ఇంద్రియ జ్ఞానం. 4) the likelihood of being affected by something, ఒక దాని ప్రభావమునకు లోనగు అవకాశము 5) (Physics) the capacity of a substance to be magnetized, measured by the ratio of the magnetization to the magnetizing force, అయస్కాంతీకరణకు, అయస్కాంతీకరణ శక్తికిగల నిష్పత్తితో కొలిచెడి ఒక పదార్థము యొక్క అయస్కాంతీకరణ కాగల పరిమాణము.

**sus-cep'tible, sus-cep'tive,** **(ససెప్టిబల్, ససెప్టివ్)** 1) *a.* easily influenced by feelings or emotions; very sensitive; impressionable, sensitive, సులభముగా మనోవికారము పొందెడు, మనసున నాటనిచ్చెడు. 2) subject to some physical affection, such as infection, మార్పునకు ఎడమిచ్చెడు.

**sus-pect,** ★★★ **(సస్పెక్ట్)** 1) *vt.* to think (something) likely; imagine to be so; surmise, సంశయించు, దోషి లేక నేరస్థుడని అనుమానపడు. 2) doubt, ఉన్నదనియనుకొను లేక తలచు, నమ్మకపోవు. 3) to believe (a person or thing) guilty, false, or bad without enough proof or knowledge, తప్పు, దోషము లేక చెడు అని అవసరమైనంత సాక్ష్యము లేకుండా (వ్యక్తి లేక విషయమును) అనుమానించు. 4) to feel no confidence in, నమ్మకములేని. 5) be very skeptical of, అపనమ్మకముగల. 6) doubt, అనుమానము.

**sus-pect'able,** **(సస్పెక్టబల్)** *a.* that may be suspected; open to suspicion, అనుమానింపదగిన.

**sus-pend',** ★★ **(సస్పెండ్)** 1) *vt.* to hang down by attaching to something above, especially so as to allow movement about the point of attachment, వ్రేలాడగట్టు, వ్రేలదీయు. 2) delay, hold back temporarily, కొంతకాలము వఱకు నిలిపిపెట్టు లేక త్రోసిపెట్టు. 3) to remove or exclude for a time from some office, privilege, or job; debar temporarily, అనిశ్చితముగనుంచు, ఉద్యోగము మొ. వానినుండి కొంతకాలము వఱకు తప్పించు, తాత్కాలికముగా తొలగించు, తీసివేయు. 4) to hold in place as if by hanging, వ్రేలాడుచున్నట్లుగ ఉంచు. 5) cause to be held up by gravity, buoyancy, or other force, భూమ్యాకర్షణ శక్తిచే ఉండునట్లుచేయు. 6) to stop for a time, కొద్దికాలముపాటు నిలుపు దల చేయు. 7) to defer temporarily (sentence on a convicted person), (శిక్ష పడిన వ్యక్తి యొక్క) శిక్షను తాత్కాలికముగా నిలుపుదలచేయు. 8) to cause (a law or rule) to be for a time no longer in force, ఒక నియమములేక చట్టమును కొంతకాలముపాటు అమలులో లేకుండా చేయు. 9) abrogate or make inoperative temporarily, తాత్కాలికముగా పనిచేయించకుండా చేయు. 10) to keep undecided or undetermined; put off, నిర్ణయము లేకుండా ఉంచు, ప్రక్కకు పెట్టు.

**sus-pense',** **(సస్పెన్స్)** 1) *n.* the condition of being mentally uncertain, సందేహము, అనిశ్చయము. 2) such a condition induced by art or craft in order to hold the attention of a reader or audience, కొంతవఱకు నిలుపుదల. 3) anxious uncertainty; anxiety, ఆత్రుతతో కూడిన అనిశ్చయత, ఆత్రుత. 4) the condition of being undecided or undetermined; suspending of judgment, నిర్ణయము చేయకుండా, నిశ్చయించకుండా తీర్పును ఉంచివేసిన స్థితి. 5) suspending of action, చర్యను నిలుపుచేయు. 6) suspension, చర్య నిలుపుదల.

**sus-pen'sion,** ★★ **(సస్పెన్షన్)** 1) *n.* temporary delay, నిలిపిపెట్టుట, త్రోసిపెట్టుట. 2) hanging, వ్రేలాడగట్టుట. 3) hanging, వ్రేలాడుట.

**sus-pen'sive,** **(సస్పెన్సివ్)** 1) *a.* uncertain, doubtful, అనిశ్చయముగా ఉంచెడు. 2) inclined to suspend judgement; undecided in mind, తీర్పును అనిశ్చయముగా ఉంచతలచిన, మనస్సులో నిర్ణయించుకొనని. 3) having to do with or characterized by suspense, uncertainty, or apprehension, అనిశ్చయతకు, అనిర్ణయానికి సంబంధించిన. 4) having the power or effect of suspending, deferring, or temporarily stopping the operation of something, నిలుపుదలకు, నిరాకరణకు, తాత్కాలికముగా అమలు నుంచి తొలగించుటకు అధికారము ఉన్న.

**sus-pen'sory,** **(సస్పెన్సరి)** *a.* hanging, వ్రేలాడెడు, వ్రేలాడజేసెడు.

**sus-pi'cion,** ★★ **(సస్పిషన్)** 1) *n.* the state of mind of one who suspects; act of suspecting, అనుమానము, శంక, సంశయము, అపనమ్మకము. 2) an instance of this, అనుమాన పరిస్థితి. 3) the condition of being suspected, అనుమానించిన స్థితి. 4) a very small amount; slight trace; suggestion, చిన్న మొత్తము, సూక్ష్మఅంశము, సలహా. 5) a slight belief or idea; faint notion; inkling, కొద్దిపాటి నమ్మకము లేక ఆలోచన.

**sus-pi-cious,** ★★ **(సస్పిషస్)** 1) *a.* mistrustful, అనుమానపడెడు, సంశయము గల. 2) questionable, అనుమానింపదగిన. 3) suspectable, సందేహాస్పదమైన.

**suspire',** **(సస్పై(ర్))** *vi.* to sigh, నిట్టూర్పు విడుచు.

**sus-tain',** ★★ **(సస్టెయిన్)** 1) *vt.* to keep up; keep going; maintain; prolong. support, మోయు, భరించు, వహించు, పడకుండ నిలుపు. 2) endure, సహించు, ఓర్చు. 3) experience, అనుభవించు, పొందు. 4) maintain, కాపాడు, పోషించు. 5) to supply as with food or provisions, పోషించు. 6) to hold up; support, భరించు, మ్రోయు. 7) to bear; endure, సహించు. 8) to suffer; experience, బాధపడు, అనుభవించు. 9) to allow; admit; favor, అనుమతించు, సమ్మతించు. 10) to agree with; confirm, అంగీకరించు, నిశ్చయించు.

**sus'tenance,** **(సస్టనన్స్)** 1) *n.* means of sustaining life; food or provisions; nourishment, ఆధారము, జీవనము, భృతి. 2) means of living or subsistence; support, జీవనాధారములు, పోషణ. 3) the act or process of sustaining, పోషణ విధానము. 4) the condition of being sustained, పోషణ, భరించుట.

**susur'rant,** **(ససురంట్)** *a.* murmuring, సణుగు చుండెడు.

**su'tile,** (సటైల్) *a.* done by stitching, కుట్టుటవల్ల అయిన.

**sut'ler,** (సట్ల(ర్)) *n.* a camp-hawker, a merchant who follows or camps near an army and sells provisions to the soldiers, సేనతో గూడపోవు అంగడివాడు.

**sut'tee',** (సటీ) 1) *n.* the Hindu custom, now forbidden by law but still occasionally practised, of burning a widow alive with the body of her husband, సహగమనము; సహగమనము చేయు స్త్రీ, సహగామి. 2) a woman who dies by suttee; widow who throws herself, or is thrown, on the funeral pyre of her husband and is burned alive, సతీ సహగమనము చేసిన స్త్రీ, సతి.

**suture,** (స్యూచ) 1) *n.* the sewing together or joining of two surfaces, especially the edges of a cut or wound, గాయమైనచోట చర్మమును చేర్చి కుట్టుట. 2) a seam formed in sewing up a wound, the ends of a severed tendon or nerve, or the like, నరము, చర్మము మొదలైనవానిని కుట్టుటచే ఏర్పడిన కుట్టు. 3) one of the stitches or fastenings used, కుట్టుటకు వాడిన దారము. 4) the material used, such as catgut, linen, or silk, నరము, సిల్కు లేక లైనిన్ వంటి కుట్టుటకు వాడు పదార్థములు. 5) the act of sewing together or joining as if by sewing, దగ్గరకు చేర్చి కుట్టువేయుట. 6) a stitch or seam, కుట్టు. 7) the immovable joint itself, కదలని కుట్టు.

**suzerain,** (స్యూజరెయిన్) 1) *n.* a feudal lord, ప్రభువు. 2) a ruler, state, or government exercising political control over a dependent state, పాలకుడు, లోబడిన రాజ్యమునకు లేక ప్రభుత్వముపై రాజకీయ అధికారము నెరపెడి పాలకుడు.

**su'zesainty,** (సూజసేన్టి) 1) *n.* government, ప్రభుత్వము. 2) paramount authority, ఆధిపత్యము.

**swab,** (శ్వాబ్) 1) *n.* a long-handled mop for cleaning decks, floors, and the like, నట్టిల్లుకడుగు గుడ్డచుట్ట, పీచు, మొ. ది. 2) a bit of sponge, cloth, or cotton for cleansing some part of the body or for applying medicine to it, కొన్ని శరీరాంగములకు మందుపూయుటకు వాడే స్పాంజ్ ముక్క, గుడ్డ లేక దూది. 3) a specimen taken with such a bit of sponge, cloth, or cotton, స్పాంజ్, గుడ్డ లేక దూదితో పాటు తీసుకొన్న నమూనా. 4) a patch of cloth for cleaning the bore of a firearm, తుపాకి రంధ్రమును శుభ్రపరచటానికి తీసికొనే చిన్న గుడ్డముక్క. 5) –*vi.* to clean with a swab; apply a swab to, అలుకుచుట్టతో కడిగి శుభ్రముచేయు.

**swad'dle,** (శ్వాడల్) 1) *vt.* to bind (anything) tightly with clothes, bandages, or other wrapping; envelop; swathe, బట్టలుచుట్టి గట్టిగా కట్టు. 2) to wrap (a baby) with long, narrow strips of cloth, చిన్న పొడవైన గుడ్డలతో చిన్న బిడ్డనుచుట్టు. 3) to restrict the action of (any person or thing); halt or hinder the movement of by or as if by binding or enfolding, కట్టివేయుట చేత చుట్టుట చేత ఒక వ్యక్తి యొక్క కదలికలను నిరోధించు.

**swag,** (శ్వాగ్) 1) *vi.* to move unsteadily or heavily from side to side or up and down; sway without control; lurch, బరువుచే వ్రేలాడు. 2) to hang loosely or heavily; sag, బాగా వదలుగా, బరువుగా వ్రేలాడు.

**swag'ger,** (శ్వాగ(ర్)) *vi.* bully, డంబములు చెప్పుకొను, బడాయిలు పలుకు.

**swain,** (స్వేయిన్) 1) *n.* a young man who lives in the country; rustic, పల్లెటూరివాడు. 2) a lover, wooer, or sweetheart, especially in pastoral poetry, ప్రేమికుడు, ప్రేమలో పడినవాడు, ప్రేమికురాలు. 3) a country gallant or lover, పల్లెటూరి వీరుడు లేక ప్రేమికుడు.

**swale,** (స్వేల్) *n.* a shady spot, నీడపట్టు, నీడగల చోటు.

**swal'low,** ★★ (శ్వాలో) 1) *vt.* to take into the stomach through the throat, gulp, మ్రింగు, కబళించు. 2) absorb, లోనికిదీసికొను. 3) appropriate, ఆక్రమించుకొను, హరించు. 4) to take in completely, పూర్తిగా పీల్చుకొను. 5) absorb, గ్రహించివేయు. 6) to make away with; cause to disappear completely; engulf, వీడిపోవు, పూర్తిగా మాయము చేయించు, మ్రింగివేయు, తేలికగా నమ్ము. 7) to believe too easily; accept without question or suspicion; drink in, తేలికగా నమ్ము. 8) to put up with; take meekly; accept without opposing or resisting; bear, అనుమానం లేకుండా, ప్రశ్నించకుండా అంగీకరించు. 9) to keep from expressing; keep back; repress, చెప్పకుండా ఉండిపోవు, వెనుకబడు, అణగిపోవు. 10) to take back; retract; recant, వెనుకకుపోవు. 11) –*n.* an act of swallowing; gulp, మ్రింగుట; గ్రుక్కెడు, 12) *n.* a small bird, వాన కోవెల. 13) an amount swallowed at one time; mouthful, నోటినిండా, ఒక్కసారి మ్రింగగలిగినంత పరిమాణం. 14) the capacity for swallowing; appetite, మ్రింగగలిగిన శక్తి, ఆకలి.

**swam,** (శ్వామ్) *pt.* of *`Çwim.*

**swamp,** (శ్వామ్ప్) 1) *n.* wet, soft land; mire; bog; marsh, చిత్తడినేల. 2) –*vt.* to plunge or sink in or as if in a swamp, బురదలో దిగబడవేయు. 3) to fill (a boat) with water and sink, (పడవను) నీటితో నింపి ముంచివేయు. 3) to flood, submerge, or soak, as with water, వరద వచ్చు, మునిగిపోవు, నీటిలో నానబెట్టు.

**swamp'y,** **(శ్వామ్పి)** 1) *a.* marshy, boggy; like a swamp; soft and wet, చిత్తడిగానున్న, తడిగాను బురదగాను ఉన్న. 2) containing swamps, చిత్తడి నేలలుగల. 3) of swamps, చిత్తడినేలల యొక్క.

**swan,** ★ **(శ్వాన్)** 1) *n.* a large, graceful water bird with a long, slender, curving neck, హంసవిశేషము. 2) a person or thing that is considered faultless and has purity, great beauty, or other similar physical attribute thought of in relation to the swan, దోషములు లేకుండా స్వచ్ఛమైన, అందమైన, ఇంకా ఇటువంటివే ఇతర గుర్తులున్న మనిషి. 3) a sweet singer, చక్కగా పాడువాడు. 4) poet, కవి. 5) bard, వంది.




**swap,** ★ **(శ్వాప్)** 1) *vt.* to exchange, barter, or trade, వినిమయించు, మార్చుకొను. 2) –*n.* barter, an exchange, barter, or trade, వినిమయము, మార్పు, భాండ ప్రతిభాండము.

**swape,** **(స్వేప్)** *n.* ఏతము.

**sward,** **(శ్వాడ్)** *n.* a grassy surface; turf, an area of grass or turf, పచ్చికయొక్క వ్రేళ్ళతో నిండియున్న భూమి యొక్క మీది భాగము.

**swarm,** **(స్వోమ్)** 1) *n.* mass of insects, చీమలు మొ. వాని గుంపు. 2) a large group of honeybees, తేనెటీగల గుంపు. 3) a large group of insects flying or moving about together, కలసి ఎగురుతూ తిరుగుతూ ఉండే కీటకముల గుంపు. 4) a great number or multitude, especially one moving about together; crowd; throng, చాలామంది కలిసి ఉండు గుంపు, మంద. 5) (Biology) a cluster of free-swimming or free-floating cells or one-celled organisms, such as zoospores, moving in company, సమూహంగా, స్వేచ్ఛగా తేలుతూ ఉండే కణాలు లేక ఏకకణ జీవుల మంద. 6) –*vi.* to fly off together to start a new colony, గుంపుకూడు. 7) to fly or move about in great numbers, ఎక్కువ సంఖ్యలో ఉన్న. 8) to be in very great numbers; come together in a dense crowd; collect, assemble, or congregate thickly and confusedly; crowd; throng, దట్టమైన మందగా వచ్చు, ఒకచోట చేరి, కలసి దట్టంగా ఎక్కువ సంఖ్యలో చేరు. 8) (Biology) to escape from the parent organism in a swarm, with characteristic movement, ఒక సమూహము నుంచి పితృజీవి నుంచి విడిపోయి, గణనీయముగా ఉద్యమించు.

**swarth'y,** **(స్వార్దీ)** *a.* having a dark skin; dark in color; dusky (used especially of the skin or complexion), నల్లని.

**swash,** **(స్వాష్)** *n.* a swashing action or sound, డంబములు చెప్పుకొనువాడు. 2) a channel of water through or behind a sandbank, ఇసుక తిన్నెకు వెనుకగా ఉన్న నీటి కాలువ.

**swath,** **(స్వాత్)** 1) *n.* the space covered by a single cut of a scythe or by one cut of a mowing machine, ఒక మునుంకొడవలితో కోసిన లేక ఒక వరుస గడ్డికోసే యంత్రంతో కోసిన స్థలం వరుస. 2) the grass, hay, or standing grain within such a space, ఇలాంటి వరుసలో ఉన్న గడ్డి, ఎండుగడ్డి లేక రాలిన గింజలు. 3) a strip, belt, or lengthwise extent (of something), (ఒక వస్తువు యొక్క) పట్టీ, పటకా లేక పొడవైన పరిమాణం.

**swathe,** **(స్వేథ్)** 1) *vt.* swaddle; to wrap up closely or fully, గుడ్డలు చుట్టి కట్టు. 2) to bind, wrap, or bandage, కట్టు, కట్టుకట్టు, లేక చుట్టు. 3) –*n.* bandage, గుడ్డకట్టు.

**sway,** ★ **(స్వే)** 1) *n.* rule, అధికారము. 2) control, వశము, ఆధీనత. 3) the action of swaying; swinging back and forth or from side to side, ఆయుధము మొ.వి ఆడించుట, లేక ఝుళిపించుట. 4) influence, control, or rule, ప్రభావము, నియంత్రణ లేక నియమము. 5) –*vt.* swing, ఆడించు, ఝుళించు, త్రిప్పు. 6) govern, అధికారము చేయు. 7) bend, turn, మార్పు జెందించు. 8) to make move; cause to sway, కదిలించు, పోవునట్లు చేయు. 9) to cause to incline or bend down on one side, ఒక వైపు వంగునట్లు చేయు. 10) to cause to change in opinion or feeling, అభిప్రాయములను, భావములను మార్చుకొనునట్లు చేయు. 11) to have control of; direct; govern, నియంత్రణ కలిగి ఉండు, పరిపాలించు, నిర్దేశించు. 12) to rule, as a sovereign, ప్రభువువలె పరిపాలించు. 13) –*vi.* move, to swing back and forth; swing from side to side or to one side, ఆడు, ఊగు.

**swear,** **(స్వే(ర్))** 1) *vi.* make a solemn affirmation, ప్రమాణముచేయు, ఒట్టువేసికొను, సత్యము చేసి చెప్పు. 2) curse, తిట్లు తిట్టు, శపించు. 3) –*vt.* affirm or utter on oath, ప్రమాణముచేసి చెప్పు. 4) promise on oath, ప్రమాణముచేసి ఖరారుచేయు. 5) cause to take oath, ప్రమాణముచేయించు, ఒట్టుపెట్టు.

**sweat,** **(స్వెట్)** 1) *n.* moisture coming through the pores of the skin, usually as a result of heat, exertion, or emotion; perspiration, శరీరముపైగల సూక్ష్మ ఖాళీలద్వారా చెమ్మను బయటకు వెలువడజేయుట, చెమట. 2) labor, drudgery 3) a fit or condition of giving out moisture through the pores of the skin, శరీరముపైగల సూక్ష్మఖాళీల ద్వారా చెమ్మను బయటకు వెలువడజేయుట. 4) such a condition induced for a purpose, especially a therapeutic purpose, చెమ్మవచ్చునట్లు వైద్య విధానములో చేయుట. 5) a condition of anxi-

ety, impatience, or anything that might make a person sweat, ఆతృత, ఆందోళన, ఓర్పులేమి లేక ఏ పరిస్థితి అయినా చెమట పట్టించేది. 6) the act of exuding moisture from something, or the process of producing an exudation, as part of certain industrial processes such as tanning, చెమ్మ ఒక వస్తువుపై నుంచి ఊరునట్లు చేయుట. 7) a run given to a horse as part of his training for a race, గుర్రానికి శిక్షణనిస్తూ పరుగెత్తించుట. 8) anything that causes sweat, చెమట పుట్టించేది ఏదైనా. 9) hard work or strenuous exertion; labor, శరీర శ్రమ,ఎక్కువ భారము లేక శ్రమ. 10) the sweating sickness, చెమట అధికముగా పోయు జబ్బు. 11) –*vi.* to give out moisture through the pores of the skin; perspire, చెమర్చు, చెమటపోయు. 12) work hard, కష్టపడి చెమట ఊడ్చు. 13) to gather moisture from the air by condensation, so that it appears in drops on the surface, ఆవిరిని ద్రవీభవింపచేసి, తేమను పోగుచేయు. 14) to come out in drops; ooze, బొట్లు బొట్లుగా రాలు, బొట్లు ఊరు. 15) to work very hard, చాలా కష్టపడి పనిచేయు. 16) to be annoyed or vexed; fume, విసుగుచెందు, చిరాకుపడు. 17) –*vt.* cause to perspire, to give out through the pores of the skin, చెమట పట్టునట్లు చేయు. 18) to cause (a person or animal) to sweat, వ్యక్తి లేక జంతువుకు చెమట పట్టించు. 19) to send out (moisture) in drops or small particles like sweat, తేమను బొట్లు బొట్లుగా బయటకు పంపు లేక సన్నబొట్లుగా చెమటవలె పడు. 20) to wet, soak, or stain with sweat, చెమటచేత తడియు, నాను, లేక చెమటతో శ్రమపొందు. 21) to ferment (tobacco) by removing moisture, పొగాకు తేమను బయటకు పంపి పులియబెట్టటం. 22) to cause to work hard and under bad conditions, హీన పరిస్థితుల క్రింద పనిచేయు. 23) to heat (solder) until it melts, అతుకు లోహాన్ని కరిగేంతవరకు వేడిచేయు. 24) to be anxious or worry about (something), ఆందోళనగా ఆరుర్దాపడు.

**sweat'y,** **(స్వెటీ)** 1) *a.* covered or wet with sweat; sweating, చెమటపట్టిన, చెమటతో తడిసిన; చెమట సం., చెమట యెక్కించెడు. 2) laborious; toilsome, కష్టమైన. 3) causing sweat, చెమట పట్టించు.

**sweep,** **(స్వీప్)** 1) *vt.* to clean or clear (a floor, deck, or the like) with a broom or brush; use a broom or something like one to remove dirt; brush, ఊడ్చు, తుడుచు (తొక్కును) ఊడ్చివేయు. 2) to move, drive, or take away with a broom or brush, తీసికొని, కొట్టుకొనిపోవు. 3) to make safe or passable, వెళ్ళుటకు వీలుగా శుభ్రము చేయు. 4) to remove with a sweeping motion; carrying along, ఊడ్చే వేగంతో తీయు. 5) to win a complete victory in, పూర్తి విజయము పొందు. 6) –*vi.* to use a broom or something like one to remove dirt; clean a room or surface by sweeping, వేగముతో పోవు, ఊడ్చుకొని పోవు. 7) clean rooms etc, ఇల్లు మొ.వి. ఊడ్చు. 8) to move swiftly; pass swiftly, నెమ్మదిగా చలించు, నెమ్మదిగా పోవు. 9) to move with dignity, హుందాగా పోవు. 10) –*n.* an act of sweeping; clearing away; removing, ఊడ్చుట. 11) range, area, విస్తీర్ణము, విరివి. 12) field, reach, అందిక, అందుబాటు. 13) motion of a long stroke, విసరు. 14) a steady, driving motion or swift onward course of something, నెమ్మదిగా ఏకరీతిగా పోవుట. 15) a winning of all the games in a series, match, or contest; complete victory, ఒక క్రమంలో అన్ని ఆటలను ఒకరే గెలుచుకొనుట. 16) a person who sweeps, especially chimneys, streets, and floors, పొగ గొట్టాలు, వీధులు, నేలలను చిమ్మే వ్యక్తి.

**sweep'ing,** **(స్వీపింగ్)** *a.* passing over a wide space; having a wide range, అనేకులను లేక అనేకమును గూర్చి సముదాయముగా లేక మొత్తముగా చెప్పబడిన.

**sweep'ings,** **(స్వీపింగ్స్)** *n. pl.* dust, scraps, or rubbish swept out or up, ఊడ్చిన చెత్త లేక తుక్కు.

**sweep'stake',** **(స్వీప్‌స్టేక్)** 1) *n.* a person who wins all the stakes in a game, అన్ని పందెములు గెలుచుకొనుట. 2) a person who takes all or everything, అన్నింటిని లేక ప్రతిదానిని తీసుకొను వ్యక్తి.

**sweet,** **(స్వీట్)** 1) *a.* having a taste like sugar or honey, తియ్యని, మధురమైన. 2) sugary, కమ్మని. 3) not saltish, ఉప్పులేని. 4) having a pleasant taste or smell, fragrant, సువాసనగల. 5) pleasing to the ear; having or giving a pleasant sound; musical; melodious; harmonious, వినుటకు బాగున్న 6) beautiful; pleasant, అందమైన, మనోహరమైన. 7) pleasing to the eye; of charming appearance; lovely, కంటికి ఇంపైన, మనోహర రూపముగల, ఇంపైన. 8) free from disagreeable taste or smell, అయిష్టమైన రుచిగాని వాసనగాని లేని 9) not sour or spoiled; fresh, చేదుకాని లేక చెడిపోని తాజా. 10) not salted or salty, ఉప్పుకలవని, కలపని. 11) having a sweet taste; not bitter, చేదుగాక తియ్యని రుచిగల. 12) fertile, సారవంతమైన. 13) not acid or sour; good for farming, పుల్లగా ఉండని, వ్యవసాయోగ్యమైన. 14) easily managed, handled, or dealt with, తేలికగా నిర్వహించగల. 15) (Metallurgy) free from corrosive salt, sulfur, and acid, తినివేసే లక్షణాలులేని, గంధకము, ఆమ్లములేని. 16) (Chemistry) lacking any sulfur compounds, as gasoline, గంధక సమ్మేళనములేని.

17) –*n.* something sweet; తీపి తినెడి పదార్థము,a sweet dessert, తీపి, మాధుర్యము, మిఠాయి వస్తువు. ప్రియమైన, ప్రియమైన వ్యక్తి, 18) a dear; darling; sweetness of taste or smell, తియ్యని రుచి లేక వాసన.

**sweet'en, (స్వీటెన్)** *vt.* to make sweet or sweeter, తీపిచేయు, రుచి పుట్టించు, రుచి కలుగజేయు.

**sweet'flag', (స్వీట్‌ఫ్లాగ్)** *n.* a water plant with long, sword-shaped leaves and a thick, creeping rootstock; calamus; sweetroot, వస.

**sweet'heart, (స్వీట్‌హాట్)** 1) *n.* lover; a loved one; lover, ప్రియుడు, ప్రియురాలు. 2) a girl or woman loved, ప్రియురాలు. 3) darling, అతి ప్రియమైనది. 4) dear, ప్రియమైన.

**sweet'ish, (స్వీటిష్)** 1) *a.* somewhat sweet, కొంచెము తియ్యని. 2) too sweet, ఎక్కువ తియ్యగా ఉన్న. 3) cloying, తియ్యదనముతో వెగటుపుట్టు.

**sweetmeat', (స్వీట్‌మీట్)** *n.* candied fruits, sugar-covered nuts, or the like; candy; bonbons, కొంచెము తియ్యని, తీపి ఫలహారము.

**sweet'ness, (స్వీట్‌నెస్)** *n.* agree-ableness, pleasantness, a sweet quality, ఆహ్లాదకరమైన, అంగీకరించదగిన తీపి లేక మంచి గుణము.

**sweet'-sop, (స్వీట్‌సాప్)** 1) *n.* the sweet, edible, pulpy fruit of the custard-apple family; sugar apple, సీతాఫలము. 2) the tree itself, సీతాఫలపు చెట్టు.

**sweet' wood, (స్వీట్‌ఉడ్)** 1) *n.* any one of various trees and shrubs, వివిధ చెట్లు, పొదలు. 2) the wood of such a tree or shrub, అతి మధురం చెట్టు యొక్క కొయ్య.

**sweet'-yam, (స్వీట్‌యామ్)** *n.* the large root of a tropical plant that is cooked as a vegetable, పెండలము.

**swell, (స్వెల్)** 1) *vi.* to grow bigger, increase in size, ఉబ్బు, పొంగు, అధికమగు. 2) heave, వాచు, ఉప్పొంగు, అలలుగా లేచు. 3) be elated, గర్వించు, విఱ్ఱవీగు. 4) to be larger or thicker in a particular place; stick out, ఒక స్థలములో పెద్దగా, మందంగా ఉండు, పైకి పొడుచుకొని వచ్చు. 5) to increase in amount, degree, or force, మొత్తం, పరిమాణం లేక శక్తులు ఎక్కువగు. 6) to rise above the usual or general level, as a river, సాధారణ స్థితి కంటే పైకి వచ్చు, నది వంటివి. 7) to grow louder or more intense, as sound or music, పెద్దగా ఇంకా ఎక్కువ తీవ్రంగా పెరుగు ధ్వని లేక సంగీతం పెరుగు. 8) to become filled with emotion, ఆవేశంతో నిండిపోవు. 9) to behave proudly, arrogantly, or pompously, గర్వంగా, నిర్లక్ష్యంగా, అహంకారంతో ప్రవర్తించు. 10) –*vt.* distend, ఉబ్బించు. 11) to make bigger; increase in size, increase, పెద్దదిగాజేయు, అధికము చేయు. 12) elate, గర్వము పుట్టించు. 13) to cause to bulge out or protrude, పొడుచుకొని వచ్చేటట్లు, లావుగా అగునట్లు చేయు. 14) to cause to rise above the usual level, సాధారణ స్థితి కంటె పైకి పొంగివచ్చునట్లు చేయు. 15) to make louder, పెద్దదిగా చేయు. 16) to fill with emotion, ఆవేశంతో నిండిపోవు. 17) to make proud or conceited, గర్వంగా, అహంభావంతో పొంగిపోవు. 18) –*n.* the act of swelling; increase in amount, degree, or force, ఉబ్బు, వాపు, పొంగు. 19) a wave, అల. increase; అధికమగుట, పెంపు, వృద్ధి, 20) the condition of being swollen or increased in size, వాచి పరిమాణంలో పెద్దఅగుట. 21) a part that rises or swells out, పైకి ఉబ్బిన, వాచిన భాగము. 22) a piece of higher ground; rounded hill, ఎత్తుగా ఉన్న కొద్దిపాటి నేల, గుండ్రనికొండ. 23) a fashionable, stylishly dressed, or distinguished person, ఆడంబరముగా ప్రత్యేక విధంగా బట్టలు ధరించి, ప్రత్యేకంగా కనిపించే వ్యక్తి. 24) a tin can with swelled or bulging ends; springer, చివరలు లావుగా ఉబ్బినట్లుండే తగరపు డబ్బా.

**swell'ing, (స్వెలింగ్)** 1) *n.* an increase in size, వాపు, ఉబ్బు. 2) a swollen part, వాచిన భాగము.

**swel'ter, (స్వెల్ట(ర్))** 1) *vi.* to suffer from heat, ఉష్ణాధిక్యముచేత సొమ్మసిల్లు. 2) to perspire freely; sweat, బాగా చెమటపట్టు, చెమటవచ్చు.

**swept, (స్వెప్ట్)** *p. t.* & *p. p.* of *sweep.*

**swerve, (స్వా(ర్)వ్)** 1) *vi.* to turn aside, మార్గమునుండి తప్పు. 2) deviate, చెదురు, చెల్లించు. 3) depart from a rule, ధర్మము మొ. వానినుండి తొలగు.

**swift, ★ (స్విఫ్ట్)** 1) *a.* quick, rapid; moving very fast; able to move very fast, వేగమైన, వడిగల. 2) made or done at high speed; quick, చాలావేగంగా చేసిన, వేగవంతమెన. 3) coming, happening, or performed quickly; prompt, రావడం, జరగడం, చేయటం. 4) passing quickly, వేగంగా పోవు. 5) –*n.* a small bird with long, strong wings, noted for its rapidity of flight, ఒక జాతి వానకోకిల. 6) any one of certain small lizards that run quickly, వేగంగా కదిలే కొన్ని చిన్న బల్లిజాతి జంతువులు. 7) any one of a family of large moths distinguished by their rapid flight; ghost moth, వేగంగా ఎగిరే ఒకజాతి చిమ్మెటలు. 8) a kind of reel, usually adjustable in diameter, used for winding skeins of yarn, silk, and thread, దారం, పట్టుదారం, నూలు చుట్టే ఒక రకపు చుట్ట.

**swift'ly, (స్విఫ్ట్‌లి)** *adv.* moving very fast; able to move very fast, వేగముగా కదులు, వేగముగా కదలగలిగిన.

**swig,** (స్విగ్) 1) *n.* a large draught; one who drinks deep, పెద్దగుక్క, అధికముగా త్రాగెడువాడు. 2) –*vt.* to drink heartily or greedily, పెద్ద గుక్కలు వేయుచు త్రాగు.

**swill,** (స్విల్) 1) *vt. & vi.* to drink greedily, ఆబగా త్రాగు. 2) – *n.* a large draught of liquor, ఒక పెద్ద గుక్కకు తగిన సారాయి.

**swim,** ★★ (స్విమ్) 1) *vi.* to float or seem to float, తేలు. 2) to move on or in the water by using arms, legs, or fins, ఈదు. 3) be dizzy, తలతిరుగు. 4) glide, జాఱుట. 5) to be overflowed or flooded (with or in), పొంగిపొరలి వరదగా పారు. 6) to go smoothly; glide, as if on water, జారినట్లుగా పోవు. 7) to be dizzy or feel giddy; whirl or seem to whirl, సుస్తీగా ఉండు లేక తల తిరిగినట్లుండు. 8) –*vt.* to go or do by swimming, ఈది దాటు, ఈదించు. 9) to move in, on, or over by swimming; swim across, ఈతతో కదలు. 10) to make swim or float, ఈదు, తేలు. 11) to provide with enough water for (something) to swim in or float on, ఈదుటకు లేక తేలుటకు తగినంత నీరు ఏర్పాటుచేయు. 12) –*n.* an act, time, motion, or distance of swimming, ఈదుట, ఈత. 13) a smooth gliding motion or movement, especially of the body, శరీరము మృదువుగా జారిపోవునట్లు ఉండే చలనము.

**swim'mer,** (స్విమ(ర్)) *n.* a person or animal that swims, ఈదువాడు, ఈతకాడు.

**swim'ming,** ★ (స్విమింగ్) 1) *n.* the practice or sport of moving along or in water by using arms, legs, or fins, ఈత. 2) the act of moving this way, ఈదుట. 3) a state of dizziness or giddiness; vertigo, సుస్తీగా ఉండుట, కళ్ళు తిరుగుట.

**swim'mingly,** (స్విమింగ్లి) 1) *adv.* with great ease or success, సులభముగా, సునాయాసముగా, జాఱుచున్నట్లు.

**swin'dle,** (స్విన్‌డల్) 1) *vt.* to cheat; defraud, మోసపుచ్చు, వంచించు. 2) –*n.* an act of swindling, మోసము, వంచన.

**swin'dler,** (స్విన్‌డ్ల(ర్)) *n.* a person who cheats or defrauds, మోసకాడు.

**swine,** (స్వయిన్) 1) *n. sing,* & *pl.* hog, pig, పంది, సూకరము. 2) hogs or pigs, పందులు. 3) a coarse or beastly person, మొరటు జంతువులాంటి వ్యక్తి.

**swine'-herd',** (స్వయిన్‌హె(ర్)డ్) *n.* a keeper of swine, పందులు కాచువాడు.

**swing,** ★★★ (స్వింగ్) 1) *vt.* oscillate; to move (something) back and forth, especially with a regular motion, ఊగు, ఊగించు, ఆడించు. 2) to hang or suspend so as to turn freely, స్వేచ్ఛగా తిరగటానికి వీలుగా వ్రేలాడు. 3) to cause to turn in alternate directions or in either direction, on or as if on an axle or pivot, వెనుకకు ముందుకు ఊగు. 4) to cause to move in a curve, గుండ్రంగా తిప్పు. 5) –*vi.* cause to s., ఊగు, ఆడు, అల్లాడు. 6) whirl, గిఱ్ఱున త్రిప్పు. 7) to move freely or regularly back and forth, as an object suspended from above; oscillate, as a pendulum does, స్వేచ్ఛగా వెనుకకు ముందుకు వ్రేలాడదీసినట్లుగా చలించు. 8) to move back and forth through the air on a suspended rope or ropes as a sport, వ్రేలాడదీసిన తాళ్ళమీద ఉయ్యాలలూగు. 9) to hang, వ్రేలాడు. 10) wheel, గిఱ్ఱున తిరుగు. 11) to move in a curve; sweep, గుండ్రంగా తిరుగు. 12) to move with a free, swaying motion, స్వేచ్ఛగా, అటు ప్రక్కకు, ఇటు ప్రక్కకు ఊగు. 13) –*n.* the act or manner of swinging, ఊగుట, ఆడుట. 14) something that swings or is swung, especially a seat hung from ropes, chains, or rods, on which one may sit and swing, ఊయెలలూగు. 15) a swinging movement or gait, ఊపిన చలనము. 16) a trip around a country or region, tour, ఒక దేశం లేక ప్రాంతం చుట్టూ చేసే యాత్ర ఒక యాత్ర.

**swinge,** (స్వింజ్) *vt.* to beat; flog; whip, గట్టిగకొట్టు, కొరడాతో కొట్టు.

**swin'ish,** (స్వైనిష్) 1) *a.* having to do with or fit for swine, పందివంటి. 2) very selfish; greedy, చాలా స్వార్థపరుడైన, దురాశగల. 3) dirty; filthy; beastly, మురికియైన.

**swire,** (స్వైర్) *n.* a hollow between two hills, రెండుకొండలనడుమ ఏర్పడిన లోయ.

**swirl,** (స్వా(ర్)ల్) 1) *vi.* to move or drive along with a twisting motion; whirl, సుడులేర్పడునట్లు వడిగా వీచు, ప్రవహించు. 2) to twist or curl, మెలిత్రిప్పు, వంచు.

**switch,** ★★★ (స్విచ్) 1) *n.* a slender stick used in whipping or beating, especially a riding whip, వంగెడు చువ్వ లేక చిన్నకొయ్య, ఇనుప దారియొక్క కమ్ములలో కదలునట్లు ఏర్పఱచిన భాగము. 2) a thin, flexible shoot cut from a tree, చెట్టు నుంచి నరికిన సన్నని కొమ్మ. 3) a blow with or as if with a switch; stroke; lash, చిన్న కొమ్మతో కొట్టినట్లుగా దెబ్బ. 4) a bunch or coil of long hair, often of false hair, worn by a woman in addition to her own hair, పొడవు జుట్టు యొక్క సవరము, కుచ్చు. 5) a lever, plug, or other device for making or breaking a connection in an electric circuit or for altering the connections in a circuit, దండము, మీట, విద్యుత్‌వలయాన్ని కలపటానికి వాడే బంధకము. 6) a pair of movable rails,

pivoted at one end, by which a train can shift from one track to another, రైలు ఒక మార్గం నుంచి ఇంకొక మార్గానికి మారటానికి వీలు కల్పించే కదిలే పట్టాలు. 7) the act of operating any of these devices, ఈ విధంగా రైలు పట్టాలు మార్చే చర్య. 8) a change; turn; shift, మార్పు, వంతు, నిర్ణీత కాలపుపని. 9) a hold that enables a wrestler to change from defence to offence through arm leverage, కుస్తీపట్టు. 10) –*vt.* to shift (a train or railroad car) from one track to another by a switch; shunt; to whip with or as if with a switch; strike, రైలు బండ్లను ఒకదారిపై నుంచి మఱియొక దారిపైకి తప్పించు, కఱ్ఱముక్కతో బాదు, కొట్టు. 11) to connect or disconnect with an electric current by using a switch; turn (an electric light, current, or the like, on or off), విద్యుత్ ప్రవాహాన్ని కలుపు. 12) to shift to another circuit, ఇంకొక విద్యుత్ వలయానికి మార్చు. 13) to form (a train) by joining or removing cars; join or remove (cars), రైలు పెట్టెలను కలపటం, తీసివేయటంలో రైలును మార్చు.

**swiv'el, (స్వివల్)** 1) *n.* a simple fastening or coupling device that allows the thing fastened to turn around freely upon it, ఒక విధమైన తిరుగుడు చీల. 2) a support on which a chair can turn around, కుర్చీ చుట్టూ తిరగటానికి వీలైన ఆధారం. 3) the flexible support of a swivel gun, by which the weapon is permitted to be elevated or depressed, or to range to right or left, తుపాకీకి ఆధారంగాఉండి, పైకి కిందకు కదిలించటానికి ప్రక్కలకు మార్చటానికి వీలైన ఏర్పాటు. 4) a gun that turns on such a support; swivel gun, తిరుగుడు చీల మీద తిరిగే తుపాకి.

**swizz'le, (స్విజల్)** 1) *vi.* to drink excessively, అధికముగా త్రాగు. 2) –*n.* a mixed drink, అనేక వస్తువులు కలిసిన పానీయము, మిశ్రమ పానీయము.

**swoll'en, ★ (స్వోలెన్)** *p. p.* of *swell.*

**swoon, (స్వూన్)** 1) *vi.* faint, మూర్ఛిల్లు, మూర్ఛపోవు. 2) –*n.* a fainting fit, మూర్ఛ, సొమ్ము.

**swoop, (స్వూప్)** 1) *vt.* to snatch, అకస్మాత్తుగ, పైబడి పట్టుకొనిపోవు, (డేగ మొ. పక్షులు నేలనుండు దానిని) తన్నుకొనిపోవు. 2) –*vi.* to come down with a rush; sweep rapidly down (upon) in a sudden attack, తెక్కలాడించకుండ దిగి యెరపైని పడు. 3) to make a rapid sweeping descent through the air, as a bird of prey does, in order to seize, kill, or destroy, అకస్మాత్తుగా దిగి వచ్చు. 4) –*n.* a rapid downward sweep; sudden, swift descent or attack, అకస్మాత్తుగా పైబడి తన్నుకొని పోవుట.

**sword , ★★★ (సో(ర్)డ్)** *n.* a weapon, usually metal, with a long, sharp blade fixed in a handle or hilt, ఖడ్గము, పట్టాకత్తి.

**sword'ed, (సో(ర్)డిడ్)** *a.* armed with a sword, కత్తిగల.

**sword'fish, (సోడ్‌ఫిష్)** *n.* a very large saltwater food fish with a long, swordlike bone sticking out from its upper jaw, కొమ్ముసొట్ట, బొంతచేప.

**sword'law, (సోడ్‌లా)** *n.* violence, క్రూరపరిపాలనము, దౌర్జన్యము, బలాత్కారము.

**sword'play, (సోడ్‌ప్లే)** *n.* the action, practice, or art of wielding a sword; fencing, కత్తిసాము.

**sword'play'er, (సోడ్‌ప్లేయ(ర్))** *n.* fencer, gladiator, కత్తిసాముచేయువాడు.

**swords'man, (సోడ్జ్‌మన్)** *n.*soldier, సిపాయి, ఖడ్గధరుడు, కత్తిసాము నేర్చినవాడు.

**swords' manship, (సోడ్జ్‌మన్‌షిప్)** *n.* the act of a swordsman; skill in using a sword, కత్తిసాములో నైపుణ్యము.

**swore, (స్వో(ర్))** *pt.* of *swear.*

**sworn, (స్వోన్)** *pp. of swear. p.a.* bound by oath, ప్రమాణము చేసిన; ప్రమాణము చేసిచెప్పిన. sworn enemies = బద్ధ శత్రువులు.

**swot, (స్వోట్)** 1) *vi.* to work hard at one's studies, (దున్నవలె) కష్టపడి చదువు. 2) –*n.* hard study at school or college, కష్టపడి చదువువాడు (నిందార్థమున వ్యవహరించెడువారి మాట. 3) labor; toll, శ్రమపడు, కష్టించు. 4) a person who studies hard, కష్టపడి చదువు వ్యక్తి.

**swum, (స్వమ్)** *pt. & p.p.* of swim.

**swung, (స్వన్గ్) pt. & p.p.** of *swing.*

**sybot'ic, (సిబోటిక్)** *a.* pertaining to a swineherd, పందుల కాపరికి సంబంధించిన.

**syc'amore, (సికమో(ర్))** *n.* a tall, North American shade tree with large leaves, small, round fruit, and bark that peels off in thin scales; buttonwood; plane tree, అత్తిజాతిచెట్టు.

**syce, (సిసి)** *n.* groom, a servant who attends to horses, గుఱ్ఱపువాడు.

**syc'ophancy, (సికాఫన్సి)** *n.* servile flattery; self-seeking flattery, నీచముగా పొగడుట.

**syc'ophant, (సికాఫ్యన్ట్)** *n.* a servile or self-seeking flatterer; parasite; toady; lickspittle, ఇచ్చకములాడువాడు.

**syc'o-phan'tic, (సిక్యాఫన్టిక్)** *a.* having to do with, characteristic of, or acting as a sycophant, దయకొఱకు స్తోత్రము చేసెడు, పొగడెడు.

**syc'-ophantry, (సిక్యాఫన్ట్రి)** *n.* servile flattery; self-seeking flattery, ఇచ్చకములాడుట.

**syco'sis,** **(సికొసిస్)** *n.* a pustulous eruption on the scalp or bearded part of the face, తలపైనిగాని, గడ్డము మీదను గాని పొక్కులు పుట్టెడు తెగులు.

**syl'lable,** ★ **(సిలబుల్)** 1) *n.* a word or part of a word pronounced as a unit, usually consisting of a vowel alone or a vowel with one or more consonants, ఒక అచ్చుగల (పలుకదగిన) అక్షర సముదాయము. 2) the slightest bit, చిన్న పదభాగము. 3) word, పదము.

**syl'labus,** **(సిలబస్)** 1) *n.* a brief statement of the main point, as of a speech, a book, or a course of study, ఒక గ్రంథము యొక్క ముఖ్య విషయముల పట్టీ. 2) (Law) a brief summary, at the beginning of the report of a case, of the rulings of a court, on the legal points involved, ఒక వాజ్యమునకు సంబంధించి ముందు కోర్టు వారిచ్చిన నిర్ణయాలు, న్యాయ సంబంధ విషయములను తెలిపే సంక్షిప్త పాఠము.

**syl'logism,** **(సిలజిజమ్)** 1) *n.* a form of argument or reasoning, consisting of two statements (the major premise and the minor premise) and a third statement (the conclusion) drawn necessarily from them. eg: All trees have roots; an oak is a tree; therefore, an oak has roots, న్యాయము, వాదము. 2) reasoning or argumentations in this form; deduction, తర్కము ప్రకారము చేయువాదము, నిగమనము.

**syl'lo-gis'tic, syl'logis'tical,** **(సిలాజిస్టిక్, సిలాజిస్టికల్)** *a.* of, having to do with, of the nature of, or consisting of a syllogism or syllogisms; using syllogisms, న్యాయ సం., వాద సం.

**sylph,** **(సిల్ఫ్)** *n.* a slender, graceful girl or woman, fairy, గంధర్వుడు లేక గంధర్వ స్త్రీ.

**syl'van,** **(సిల్వన్)** 1) *a.* of or in the woods; consisting of woods; having woods, rural, వనము లేక అడవి సం., గ్రామీయమైన. 2) –*n.* a person living or working in a woodland region; forester, వనదేవత, అడవివాడు, చెంచువాడు.

**symbiosis,** **(సిమ్బయోసిస్)** 1) *n.* (Biology) the association or living together of two unlike organisms for the benefit of each other. Symbiosis is the opposite of parasitism, in which one organism feeds on the body of the other, పరస్పర సహకార జీవనము. 2) any association or living together of two unlike organisms, as in commensalism or parasitism, రెండు వేరు వేరు జీవముల కలసి జీవించుట. 3) a mutually beneficial relationship, పరస్పర లాభము కల్పించు సంబంధము.

**sym-bol,** ★★ **(సిమ్బల్)** 1) *n.* something that stands for or represents something else, especially an idea, quality, or condition, చిహ్నము, గురుతు. 2) a letter, figure, or sign conventionally standing for some object, process, or other thing, such as the figures denoting the signs of the zodiac, or the letters and other characters denoting chemical elements or mathematical quantities, operations, etc., సంప్రదాయంగా ఒక వస్తువుకు, విధానానికి లేక వేరొక దానిని సూచించు అక్షరము, చిత్రము లేక చిహ్నము.

**sym-bol'ic, sym'bol'ical,** ★★ **(సిమ్బాలిక్, సిమ్బాలికల్)** 1) *a.* used as a symbol, ప్రతీకాత్మకమైన, సాంకేతికమైన, చిహ్నమైన. 2) of a symbol, సాంకేతిక చిహ్నము యొక్క. 3) expressed by a symbol or set of symbols, చిహ్నములతో, వ్యక్తీకరించిన, 4) using symbols, చిహ్నములను ఉపయోగించిన. 5) (in art and literature) having the characteristics of symbolism, ప్రతీకాత్మక లక్షణములు గల. 6) (semantics) expressing a mere relation, కేవలము సంబంధమును తెలుపు.

**sym'bolize,** **(సిమ్బలైజ్)** 1) *vt. & vi.* to be a symbol of; stand for; represent, గుఱుతు లేక సంజ్ఞగా నుండు, పోలు. 2) to represent by a symbol or symbols, సాంకేతికముగ లేక చిహ్నమువల్ల తెలియజేయు.

**sym-met'rical,** **(సిమెట్రికల్)** 1) *a.* having symmetry; regular in form; well-proportioned, భాగములు లేక అవయవములు ఒకటికొకటి అనురూపముగా నున్న, అంతటను ఒకటికొకటి పోటీయైన రెండేసి భాగములు లేక అవయవములుగల. 2) (Botany) (of a flower) having the same number of parts (sepals, petals, stamens, and carpels) in each whorl; isomerous, ఒక పూవునందు సమ సంఖ్యగల భాగములు (ఆకర్షణ పత్రాలు, కేసరములు మొదలైనవి). 3) (Chemistry) having a structural formula characterized by symmetry, సౌష్ఠవ రూపంలో అణునిర్మాణంగల.

**sym-metry,** ★ **(సిమట్రి)** *n.* pleasing proportions between the parts of a whole; well-balanced arrangement of parts; harmony, అవయవములకు తగిన రూపము.

**sym'pa-thet'ic, sym'pa-thet'ical,** **(సిమ్పథెటిక్, సిమ్పథెటికల్)** 1) *a.* soft-hearted, ఇతరుల సుఖదుఃఖములను తాను పొందెడు, దయగల. 2) congenial, ఏక స్వభావము గల.

**sym'pa'thize,** **(సిమ్పతైజ్)** 1) *vi.* to enjoy the same things and get along well together, సానుభూతి, ఇతరుల సుఖదుఃఖములను తాను పొందు, కనికరించు, కూడ సంతోషించు లేక దుఃఖించు. 2) to feel or show sympathy, సానుభూతి చూపు. 3) to share in or agree with a feeling or opinion, ఇతరుల భావాలు,అభిప్రాయాలతో ఏకీభవించు., పంచు కొను.

**sym'pathizer,** **(సింపథైజర్)** 1) *n.* a person who sympathizes with another, ఒక కార్యము యొక్క జయమును కోరువాడు. 2) person who is favorably inclined toward a particular belief or person, ఒకరి అభిప్రాయంతో ఏకీభవించి సానుభూతి చూపించే వాడు. 3) person who feels sympathy, friend, సానుభూతి చూపేవాడు, స్నేహితుడు.

**sympathy,** ★★ **(సింపతి)** 1) *n.* fellow-feeling, సహానుభవము, సమసుఖత్వము. 2) pity, కనికరము, కరుణ, ఆర్ద్రహృదయము. 3) condolence, సమదుఃఖత, సానుభూతి 4) the condition or fact of having the same feeling; agreement in feeling, స్వభావతుల్యత.

**sym-phon'ic, sym-pho'nious,** **(సింఫోనిక్, సింఫోనియస్)** 1) *a.* of, having to do with, or like a symphony, స్వరమేళనముగల, ఏకతాళమైన, వినుటకింపైన. 2) of or having to do with symphony or harmony of sounds, ధ్వనుల, స్వరముల మేళనముగల. 3) similar in sound, ఒకే రకమైన ధ్వని వెలువడు.

**sym-phony,** ★ **(సింఫని)** *n.* harmony, స్వరమేళనము, ఏకతాళత్వము.

**sym-po'sium,** **(సింపోజియం)** 1) *n.* a convivial meeting for drinking, conversation, and intellectual entertainment among the ancient Greeks, కలిసి త్రాగుట; చర్చించుట, మేథో అతిథ్య మొనర్చుట. 2) a collection of the opinions of several persons on some subject, ఒక విషయమును గూర్చి పలువురి అభిప్రాయాల సేకరణ.

**symp'tom,** **(సిమ్ప్టమ్)** *n.* indication, లక్షణము, చిహ్నము.

**symp'tom-at'ic, -cal,** **(సింటమ్యాటిక్, సింటమ్యాటికల్)** *a.* indicative, లక్షణమైన, సూచకమైన.

**symp'toma-tol'ogy,** **(సింటమటాలజి)** *n.* the branch of medicine dealing with symptoms; semeiology, రోగ లక్షణ శాస్త్రము.

**syn'agogue,** **(సినగోగ్)** *n.* a building or place used by Jews for worship and religious instruction; temple, యూదియా దేశస్థుల ఆరాధన కొఱకైన సమాజము.

**synarthros is,** **(సినార్థ్రోసిస్)** *n.* a kind of articulation admitting of no movement, as in the sockets of the teeth, స్థిరసంధులు.

**syn'chronal, syn-chron'ical,** **(సిన్క్రనల్, సిన్క్రానికల్)** *a.* simultaneous, సమకాలీకమైన, ఏకకాలమందు జరిగెడు.

**syn'chronism,** **(సిన్క్రానిజమ్)** *n.* simultaneousness, సమకాలీనత్వము, ఏక కాలమందు జరుగుట.

**syn'chronize,** **(సిన్క్రానైజ్)** *vi.* to occur at the same time; agree in time, ఏకకాలమందు జరుగు.

**synclas'tic,** **(సిన్క్లాస్టిక్)** *a.* (Mathematics, Physics.) of or having to do with a surface, as that of a ball or egg, which is curved similarly (either convexly or concavely) in all directions, అంతటా వక్రతగల.

**syn'copate,** **(సిన్కాపేట్)** 1) *vt.* to contract a word by taking letters from the middle, పదమధ్యమందు అక్షరములు లోపింపజేయుట. 2) syn'cope, సంయోగీకరణము. (సింకొపి) 3) *n.* an elision of letters from the middle of a word, పదమధ్యమందలి అక్షరలోపము. 4) fainting, swooning, మూర్ఛ.

**syn'cope** **(సింకొపి)** 1) *n.* (Grammar) contraction of a word by omitting sounds or letters from the middle, as in ne'er for never, పదమధ్యమందలి అక్షర లోపము. 2) fainting, మూర్ఛ.

**syn'cretism,** **(సిన్క్రటిజమ్)** *n.* attempted union or reconciliation of diverse or opposite tenets or practices, సర్వాంగీకారము, సర్వపక్షత.

**syn'dic,** **(సిన్డిక్)** *n.* a government official, such as the chief official of certain cities or other communities, especially in Europe; magistrate, ఒక అధికారి.

**syn'dicate,** **(సిన్డికేట్)** 1) *n.* a combination of persons or companies formed to carry out some commercial undertaking, especially one requiring a large capital investment, such as the underwriting of an issue of securities, అధికారుల సభ. 2) a combination of persons formed for the promotion or continuation of any enterprise, ఏ సంస్థనైనా లేక వ్యవస్థనైనా, అభివృద్ధి పరచటానికి చేరిన వ్యక్తుల సమూహము. 3) an agency that sells special articles, photographs, comic strips, and news stories to a large number of newspapers or magazines for publication at the same time, వార్తా పత్రికలకు ఇతర ప్రచురణలకు, ప్రత్యేక వస్తువులు, ఫొటోగ్రాఫులు వంటివి అమ్మటానికి ఏర్పడిన ఏజెన్సీ. 4) a council or body of syndics, అనేకుల సభ లేక సమాజము.

**'syndrome,** ★ **(సిండ్రోమ్)** *n* : a group of concurrent symptoms of a disease, ఒక వ్యాధికి సంబంధించిన అనేక లక్షణాల సమూహం. (eg : *rheumatoid syndrome*)

**syn-ec'doche, (సినెకడకి)** *n.* a figure of speech by which a part is put for the whole, or the whole for a part, the special for the general, or the general for the special, or the like, ఉపలక్షణమును పోలు ఒక అలంకారము.

**synecology, (సినకాలజి)** *n.* the branch of ecology dealing with communities as distinguished from individual species, విడివిడి జాతుల గురించికాక మొత్తం వర్గముల గురించి తెలుపు పర్యావరణ విభాగము.

**synectics, (సినక్‌టిక్స్)** *n.*the free and unrestrained exchange of ideas among a group of people, used as a method of developing new ideas, solving problems, and making discoveries, ఒక వర్గం ప్రజలు నూతన భావాలను ఎటువంటి నిరోధము లేకుండా ఇతరులతో మార్పిడి చేసుకొనే విధానం.

**synergamy, (సినర్గమి)** *n.* a form of marriage in which three or more people live together as husbands and wives to each other, భార్యాభర్తలుగా ఒకేచోట ముగ్గురు లేక అంతకంటే ఎక్కువమంది కలసి జీవించే వివాహ విధానం.

**syner'gism, (సినా(ర్)జిజమ్)** 1) *n.* synergy, ఈశ్వరప్రణిధానయోగ వాదము. 2) the combined action of different agents or organs, producing a greater effect than the sum of the various individual actions, as in a medicine composed of several drugs; synergy, తృతి సమాహారము.

**synesis, (సినెసిస్)** *n.* (Grammar) a construction according to sense, not strictly grammatical, వ్యాకరణాన్ని బట్టిగాక అర్థాన్ని బట్టి నిర్మాణం చేసే విధానం.

**syngas, (సిన్‌గ్యాస్)** *n.* synthetic gas made especially from low-grade coal, తక్కువ నాణ్యతగల కర్బనం నుంచి తయారు చేసిన కృత్రిమ వాయువు.

**syngenetic, (సిన్‌జెనెటిక్)** *a.* (Biology) reproduced by means of both parents; of or having to do with syngenesis, ఇద్దరు తల్లిదండ్రులవలన ఉత్పత్తియైన, ఇద్దరు తల్లిదండ్రుల ఉత్పత్తికి సంబంధించిన.

**syn'od, (సినాడ్)** 1) *n.* an assembly called together to discuss and decide church affairs; church council, మతవిషయక సభ. 2) an assembly, convention, or council of any kind, ఏదైనా సభ, సమావేశము లేక సంఘము.

**syn-od'ic, syn-od'ical, (సినాడిక్, సినాడికల్)** 1) *v.* having to do with the conjunction of two heavenly bodies, especially with respect to the sun. The synodical period of the moon is the time between one new moon and the next, సంగ్రహ సంయోగ సం. సభ. 2) synodical year = యుత సంవత్సరము.

**sy'noecious , (సినీషస్)** *adj* : having male and female organs in the same flower, ఒకే పుష్పంలో స్త్రీ పురుషాంగములు గల.

**synon'ym, (సినానిమ్)** *n.* an equivalent word, పర్యాయపదము, ప్రతిపదము.

**syn-on'ymous, (సినానిమస్)** *a.* equivalent, ఏకార్థకముగల, సమానార్థకమైన.

**syn-op'sis, (సినోప్సిస్)** *n.* (*pl. Synopses*) abstract, సారసంగ్రహము, ముఖ్య విషయముల పట్టీ.

**syn'tac'tical, (సిన్‌టాక్టికల్)** *a.*f. of *syntax.*

**syn-tax, (సిన్‌ట్యాక్స్)** *n.* the way in which the words and phrases of a sentence are arranged to show how they relate to each other, వ్యాకరణమునందలి వాక్య పరిచ్ఛేదము. 2) sentence structure, వాక్య నిర్మాణము. 3) the patterns of such arrangement in a given language, ఒక భాషలో వాక్య నిర్మాణ పద్ధతులు. 4) the use or function of a word, phrase, or clause in a sentence, ఒక పదము, వాక్యములోని పద సమూహము పదాంశముల ఉపయోగము లేక విధి. 5) the part of grammar dealing with the construction and function of phrases, clauses, and sentences, వ్యాకరణములో పదబంధములు, వాక్యముల యొక్క వ్యాకరణములోని భాగము.

**syn-thesis,** ★ **(సిన్థసిస్)** 1) *n.* the combination of parts or elements into a whole, సంయోగము, సంకలనము. 2) a body of things put together thus, వివిధ విషయములను ఒకచోట చేర్చిన సంకలనము. 3) the formation of a compound or a complex substance by the chemical union of various elements or by the combination of simpler compounds, రసాయన సంశ్లేషణం, కొన్ని రసాయనిక పదార్థాలు కలిపి రసాయనిక చర్య జరిపి సంయోగములను లేక సంయోజిత పదార్థాలను ఏర్పరచుట.

**syn-thet'ic, syn-thet'ical, (సిన్థెటిక్, సిన్థెటికల్)** *a.* fr. of *synthesis.*

**syph'ilis, (సిఫిలిస్)** *n.* a sexually transmitted disease, కొఱుకు రోగము, కొఱుకుడు, సవాయి అను సుఖవ్యాధి.

**syph'i-lit'ic, (సిఫిలిటిక్)** *a.* affected with syphilis, కొఱుకురోగముగల.

**sy'phon (సైఫన్)** = siphon, నీళ్ళు తోడే గొట్టం.

**sy'ren (సైరన్)** = siren, హెచ్చరిక కూత.

**syr'inge, (సిరిన్జ్)** 1) *n.* a narrow tube fitted with a piston or rubber bulb for drawing in a quantity of fluid and then forcing it out in a stream, చిమ్మనగొట్టము, పిచికారు. 2) –*vt.* to clean, wash, or inject by means of a syringe, చిమ్మన గొట్టముతో చిమ్ము.

**syr'up (సిరప్)** = sirup, అరకు, చిక్కని ద్రావణము.

**sys'tem,** ★★★ **(సిస్టమ్)** 1) *n.* method, పద్ధతి, క్రమము, సరణి. 2) manner, విధము. 3) the creation, సృష్టి.

**sys'tem-at'ic, sys'tem-at'ical,** ★★ **(సిస్టమ్యాటిక్, సిస్టమ్యాటికల్)** *a.* methodical, regular, క్రమ ప్రకారమైన, ఒక పద్ధతిచొప్పునసైన.

**sys'tematize, (సిస్టమటైజ్)** *vt.* reduce to a system, ఒక పద్ధతిగా ఏర్పఱచు, ఒక పద్ధతికిదెచ్చు.

**systemwide, (సిస్టమ్‌వైడ్)** *a.* covering the entire system, మొత్తం విధానమును సమీక్షించు.

**sys'tole, (సిస్టోల్)** *n.* the normal, rhythmical contraction of the heart, especially that of the ventricles, when blood is pumped from the heart into the arteries, గుండెకాయ లేక హృదయము ముకుళించుట లేక ముడుచుకొనుట.

**syzygy, (సిజిగీ)** *n.* (Astronomy) the conjunction or opposition of two heavenly bodies, or either of the points at which these occur, especially with respect to the sun and the moon, గ్రహయుతి.

**T,** **(టి)** *n.* 1) the 20th letter of the modern English alphabet, ఆధునిక ఆంగ్లభాషలోని వర్ణమాలలో 20వ అక్షరము. 2) something shaped like a 'T', T వంటి ఆకారముగలది.

**ta,** **(టా)** *n.* thank you, వందనములు.

**tab,** **(టా'బ్)** *n.*1) a small strip, loop or other attachment to something, used for lifting, moving, hanging, opening or closing, వస్తువు చివర పట్టుకొనటానికి వీలుగా ఉండే భాగం. 2) a small strip or square of fabric attached to a garment for decoration, ఉడుపు చివర అందానికి కుట్టిన గుడ్డ ముక్క. 3) a small piece of paper, cloth or plastic attached to something containing information about the object, పట్టీ ముక్క, ధరల చీటీ. 4) the insignia on a staff officers collar, సైనిక అధికారి చొక్కా కాలర్‌పైన ఉండే హోదా చిహ్నం. 5) a key on a computer key board or a device or key on a type writer, that advances the next character to a pre-determined position used to align lines or columns, కంప్యూటర్ కీ బోర్డు (మీటల చట్రం) మీది ఒక మీట. 6) a tablet or piece of paper containing a drug especially one that is illegal. –*vt.* ఒక బిళ్ళ లేక బిళ్ళతో ఉన్న కాగితపు ముక్క. 7) to attach a tab to something, కాగితపు లేక వస్త్రపు చీటీ ముక్కకు అంటించు.

**tabanca,** **(టా'బాన్కా)** *n.* a state of sadness resulting from unrequited or lost love, తన ప్రేమను ఎదుటి వ్యక్తి నిరాకరించుటచే కలిగిన దుఃఖము.

**tabanid,** **(టా'బనిడ్)** *n.* a stout-bodied blood sucking fly such as housefly, పెద్ద గోమారు, రక్తం పీల్చే గుణము గల పెద్ద ఈగ వంటి కీటకం,

**tab'ard,** **(టా'బడ్)** *n.*1) a short, loose coat worn by heralds, emblazoned with the arms of their sovereign, యోధునియొక్క అంగీ. 2) a mantle worn by knights over their armour, generally embroidered with the arms of the wearer, మధ్య యుగాలలో యోధులు ధరించిన పై ఉడుపు. 3) coarse outer garment worn by the poor during the middle ages, మధ్య యుగాలలో పేదవారు ధరించిన ముతక పై అంగీ.

**tab'a-sheer, tabashir,** **(టా'బషీర్)** *n.* a siliceous concretion formed in the joints of the bamboo, used in the East as a medicine, వెదురుప్పు, తవా క్షీరి,

**tab'by,** **(టా'బీ)** 1) *n.* a brown, gray or tawny cat with darker streaks and spots, మచ్చలపిల్లి 2) a female cat, ఆడపిల్లి. 3) an old maid, వృద్ధకన్య. 4) spinster, బ్రహ్మచారిణి. 5) a spiteful female gossip, స్త్రీల చిరాకెత్తించే మాట. 6) a woman or girl, స్త్రీ లేక బాలిక,

**tabefac'tion,** **(టేబ్‌ఫ్యాక్షన్)** 1) *n.* the fact or process of wasting away or consumption of the body by disease, రోగము వల్ల కృశించిపోవుట. 2) emaciation; tabes. tab'efy, –*vt. & vi,* చిక్కిపోవుట, చిక్కిపోవునట్లు చేయుట. 3) waste away from disease, రోగమువల్ల కృశించిపోవు.

**tab'ernacle,** **(టా'బన్యాకిల్)** 1) *n.* tent, గుడారము, డేరా. 2) temple, అర్చన స్థలము. 3) the covered wooden framework carried by the Jews for use as a piece of worship during their journey from Egypt to Palestine, యూదులు ఈజిప్టు నుంచి పాలస్తీనాకు వెళ్లునప్పుడు ఆరాధన కొరకు ఉపయోగించిన కొయ్య రథము వంటి ఆరాధన చట్రము. 4) a canopied recess or niche for an icon. –*vi,* విగ్రహము కొరకైన గూడు ఏర్పాటు. 5) to live at one place for a short duration, స్వల్పకాలము నివసించు.

**tab'lature,** **(టా'బ్‌లేచర్)** 1) *n.* something tabular, చదునైనది. 2) a painting on a wall, గోడమీద చిత్రించిన బొమ్మ. 3) a tabular formation or structure having an inscription or design, శాసనముగల వేదికవంటి ఏర్పాటు. 4) a painting; picture, రంగుల చిత్రం, చిత్రము.

**table,** ★★★ **(టేబల్)** 1) *n.* a piece of furniture having a smooth, flat top on legs, బల్ల, మేజా. 2) a table upon which food is served, భోజనపు బల్ల. 3) list, పలక, చట్టు, చాపఉాయి, వరుసగ వ్రాసిన పేరు లెక్కలు మొ. వానిపట్టి, సూచి. 4) food put on a table to be eaten, బల్లపై ఉంచిన భోజనము. 5) fare, కుటుంబము లేక అతిథులకు బల్లపై ఏర్పరచిన ఆతిథ్యము. 6) the entertainment of a family or guests at a table; eating; feasting, విందు భోజనము. 7) the persons seated at a table, especially at a dinner or for discussion, భోజనము చేస్తూ చర్చించటానికి కూర్చొను అతిథులు. 8) an arrangement of numbers, words or other items in columns and lines to show some relation distinctly; tabulated form, పట్టికలలో సంఖ్యలు, పదములు ఇతర విషయములను సంబంధము చూపుటకు చేసిన ఏర్పాటు. 9) information in a very brief form; list, పట్టిక, సంక్షిప్త రూపంలో ఉన్న సమాచారము. 10) a flat or plane surface like that of a table; level area, చదునైన బల్లవంటి సమతల ప్రదేశము. 11) (architecture) a horizontal molding, especially a cornice, గోడపై కట్టిన క్షితిజ సమాంతర అంచు. 12) a panel (of a wall), గోడయొక్క తలము. 13) the flat surface at the top of a jewel, ఆభరణానికి పైభాగంలో ఉండే చదునైన భాగం. 14)(anatomy)

either of the two large bones of the skull separated by the diploe, పుర్రెలోని చదునైన రెండు ఎముకలలో ఏదైనా ఒకటి. 15) a thin, flat piece of wood, stone, metal, or other material; tablet, ఫలకము, పలుచని చదునైన, కొయ్య, రాయి, లోహపు ఫలకము. 16) matter inscribed or written on tables, పట్టికలో వ్రాసిన, చెక్కిన విషయము. 17) either of the two leaves of a backgammon board. జూదం ఆడే పలక యొక్క రెండు పలకలలో ఏదైనా. 18) – *vt.* to make a list or statement in tabulated form, పట్టీగా వ్రాయు. 19) tabulate, నమోదుచేయు. 20) catalog, పట్టీగా వ్రాయు. 21) to put (a card, money or token) on a table, బల్లమీద కార్డు, డబ్బు లేక గుర్తును ఉంచు. 22) to put off discussing (a bill or motion) until a future time by voting to leave it on the table of the presiding officer, ఒక విషయాన్ని నిర్ణయం తీసుకోకుండా ప్రస్తుతానికి వాయిదా వేయు. 23) (British) to submit (a bill or motion) for discussion or consideration; bring forward, ఒక బిల్లు ముసాయిదాను చర్చకొరకు సమర్పించు లేక తిరిగి తెచ్చు. 24) to provide with meals. భోజనము సమకూర్చు. 25) t. of contents = విషయసూచిక, సూచీపత్రము. t. of numbers = అంకములను తెలుపపట్టీ. 26) Be at T. = భోజనమునకు వచ్చు. 27) keep good T. = భోజన పదార్థములు చక్కగా వడ్డించు, 28) t. land = పీఠభూమి. 29) t. talk = ఇష్టాగోష్ఠి.

**tab'leau, (టా'బ్లూ)** 1) *n.* a picture, a vivid representation, బొమ్మ, ప్రతిమ, వేషధారణము. 2) a striking scene, కొట్టవచ్చినట్లు కనబడే ప్రకృతి దృశ్యం. picture, చిత్రం. 3) a representation of a person, statue, picture, scene or incident, by a person or group posing in appropriate costume, వ్యక్తి, శిల్పం, చిత్రం, దృశ్యం లేక సంఘటన తగిన దుస్తులతో ప్రతిబింబించిన చిత్రము. 4) a picturesque or graphic description, చిత్రము లేక వ్రాతలో వర్ణన. 5) *pl.* tableaux (టాబ్లోజ్).

**table chair, (టేబల్ ఛైయి(ర్))** a piece of furniture used either as a table or chair, the top turning back to a vertical position on the hinge, బల్లగా, కుర్చీగా రెండింటి గాను ఉపయోగించే గృహోపకరణము.

**tablecloth, (టేబల్‌క్లాత్)** *n.* a cloth covering for a table, మేజాబల్ల యొక్క వస్త్ర ఆచ్ఛాదన.

**table cut, (టేబల్ కట్)** a form of ornamentation in diamond cutting in which a usually flat stone is cut with long facets and bordered by beveled edges or smaller facets, వజ్రమును ఒక ప్రత్యేక పద్ధతిలో కోయుట, సానబట్టుట.

**table d'hote, (టేబల్ డోట్)** a meal served at a fixed time and price. In meals table d'hote, there is one price for the whole meal, ఒక ప్రత్యేక సమయములో ప్రత్యేక ధరకు సమకూర్చే భోజనం.

**tableful, (టేబల్‌ఫుల్)** 1) *n.* as many persons as can be seated at a table, ఒక బల్లముందు కూర్చొనగలిగినంత మంది కూర్చొనుట. 2) as many things as a table will hold, బల్లపట్టినన్ని పదార్థాలతో నింపు.

**table-hop, (టేబల్ హాప్)** *v.t.* to move from one table to another making brief visits, as in a restaurant or a night club, ఫలహారశాల, రాత్రి క్లబ్‌లలో ఒక బల్ల దగ్గర నుంచి ఇంకొక బల్ల దగ్గరకు పోవు.

**table knife, (టేబల్ నైఫ్)** a knife used while eating, especially to cut meat, భోజనం చేసేటప్పుడు మాంసాన్ని కోయటానికి ఉపయోగపడే కత్తి,

**table lamp, (టేబల్ ల్యాంప్)** a lamp to light the surface of a table, usually placed on the table, కాంతిని ఇచ్చుటకు బల్లపై ఉంచే దీపము,

**ta'ble'land', (టేబల్ ల్యాండ్)** *n.* a large, high plain; plateau, ఉన్నతమును సమమునైన భూమి.

**table linen, (టేబల్ లెనిన్)** tablecloths, napkins, doilies, and place mats, మేజాబల్ల వస్త్ర ఆచ్ఛాదనలు, చిన్న చేతిగుడ్డలు, భోజన పదార్థాల పళ్ళాల క్రింది అల్లిక ఆచ్ఛాదనలు, పళ్లాల క్రింద ఉంచే చాపలవంటి వస్త్రాలు.

**table mat, (టేబల్ మేట్)** a table covering, made of fabric, plastic, or wood, for an individual place setting; place mat, వస్త్రం, ప్లాస్టిక్ కొయ్య మొదలైన వానితో చేసే భోజనపు మేజాబల్ల మీద వేసే వస్త్రాలు.

**tablemate, (టేబల్ మేట్)** *n.* a person sitting next to one at a table or sharing at table with one, బల్ల సహచరుడు, ఒక బల్ల వద్ద తనకు ప్రక్కగా కూర్చొనువాడు.

**table money, (టేబల్ మనీ)** an extra allowance to higher officers of the British Army and Navy for expenses of official hospitality, సైన్యంలో పై అధికారులకు, వచ్చిన అతిథులకు ఆతిథ్యమివ్వటానికి ఇచ్చే ప్రత్యేక భత్యము.

**table napkin, (టేబల్ న్యాప్‌కిన్)** a napkin used at meals, భోజన సమయంలో వాడే చిన్న తుండు గుడ్డ.

**table of organization, (టేబల్ ఆఫ్ ఆర్గనైజేషన్)** a table or publication that prescribes the organizational structure and personnel for a military unit, సైనిక విభాగ దళానికి సంబంధించిన వ్యక్తుల నిర్మాణ ఏర్పాటును వివరించే పట్టిక లేక పుస్తకము.

**table rapping,** **(టేబల్ ర్యాపింగ్)** the production of raps or knocking sounds on a table without apparent physical means, used by spiritualists as a supposed means of communicating with departed spirits, బల్లతట్టుడు, తగిన భౌతిక విధానాలు లేకుండానే ప్రేతాత్మలతో మాట్లాడటానికి కొందరు బల్లపై చేసే చిన్న ధ్వనులు లేక తట్టిన శబ్దములు.

**table rock,** **(టేబల్ రాక్)** a flat-topped rock, చదునైన ఉపరితలంగల శిలా ఖండం.

**table salt,** **(టేబల్ సాల్ట్)** 1) ordinary salt for use at the table, భోజన బల్లవద్ద, భోజనములోకి ఉపయోగించే సాధారణ ఉప్పు. 2) sodium chloride, సోడియం క్లోరైడు.

**tab'let,** ★★★ **(టాబ్లెట్)** 1) *n.* a number of sheets of writing paper fastened together at one edge, often with a stiff back and a cover; pad, వ్రాయుటకు చిన్నపలక, అత్తడము పుస్త కము మొ.వి. 2) a small, flat piece of medicine or candy; pill; lozenge, (మందు) బిళ్ళ లేక గుళిక. 3) a cake of soap, సబ్బుబిళ్ళ. 3) a small, flat surface with an inscription or bas-relief, శిలా శాసనంలో ఉన్న నునుపైన ఉపరితలముగల ఉబ్బెత్తు అక్షరాలు. 4) a small, smooth place of stone, wood, ivory, or other material, used in ancient times to write or draw on; sheet or slab, అత్తడపు పలక (ప్రాచీనకాలంలో వ్రాయటానికి ఉపయోగించిన) రాయి, కొయ్య, దంతం లేక ఇతర సమతల పలక. 5) – *v.t.* to make into a tablet or tablets, పలకలు పలకలుగా తయారుచేయు. 6) to furnish with a tablet or tablets, పలక లేక ఫలకాన్ని ఏర్పరచు.

**table-talk,** **(టేబల్ టాక్)** 1) *n.* conversation at meals, భోజనకాలమందు సంభాషణ. 2) the social conversation of famous men or intellectual circles, especially as reproduced in literary form, ప్రముఖులు, మేధావులు సాహిత్య రూపములుగా తరువాత వెలువడి చేసిన సంభాషణ. 3) a subject for table talk, భోజనకాల సంభాషణా విషయము.

**ta-boo',** **(టబూ)** 1) *n.* any ban on a practice or on the use of something; prohibition, నిషేధము. 2) a ban on association with someone, వెలి, ఒక రితో కలియుటపై విధించిన నిషేధము. 3) exclusion from social relations, సామాజిక సంబంధముల నుంచి దూరముగా ఉంచుట. 4) ostracism, వెలి, బహిష్కారము. 5) the system or act of setting things apart as forbidden, నిషేధించిన వానిగా కొన్నింటిని వేరుగా ఉంచు విధానము. 6) the prohibition or interdict itself, బహిష్కరణ, నిషేధించు, బహిష్కరించు. 7) –*vt.* to make taboo, నిషేధించు. 8) forbid; ban; prohibit, నిషేధించు. 9) to forbid social contact with, వెలివేయు, సామాజికసంబంధములను ఆపివేయు. 10) ostracize, బహిష్కరణముచేయు. 11) boycott, వెలివేయు.

***synonyms :*** forbidden, outlawed
***antonyms :*** bully, force

**ta'bor, tab'orine,** **(టాబర్, టెబ్రైన్)** 1) *n.* a small drum, used especially by a person playing a pipe or fife to accompany himself, కంజరీవంటి చర్మ వాద్యము. 2) – *v.i.* to beat or play on a tabor, కంజరీ మ్రోగించు, కంజరీ వ్రాయించు.

**tab'ular,** **(టా'బ్యుల(ర్))** 1) *a.* broad and flat, చదునైన, సమమైన. 2) of tables or lists, పట్టీ రూపముగా వరుసలుగా దొంతులుగాను ఏర్పఅచి వ్రాయబడిన. 3) entered in a table or arranged in lists, printed in columns, పట్టీగానింపి, పట్టికలుగా వ్రాసిన. 4) written or (of a quantity), read from or calculated by means of tables, పట్టీలకు సహాయముగా గణించిన లేక చదివిన. 5) flat like a table, బల్లవలె చదునుగా ఉన్న. 6) having the form of a tablet, slab or tablature; flat and usually thin, బల్లవలె, పలకవలె లేక ఫలకము ఆకారములో గల పలుచగా, సమతలముగా ఉండు. 7) tending to split into flat, thin pieces, as a rock, చదునుగా పలుచని ముక్కలుగా అగు, రాయివంటిది.

**tab'ulate,** **(టా'బ్యులేట్)** *vt. & vi.* to arrange (facts or figures) in tables or lists, పట్టీ రూపముగా వ్రాయు.

**tab'u'-la'tion,** **(టా'బ్యులేషన్)** 1) *n.* the process of arranging in tables or lists, పట్టీలుగా వ్రాయుట. 2) the fact or condition of being arranged in tables or lists, పట్టికలుగా లేక సూచికలుగా వ్రాసినట్టిది.

**tabut',** **(టా'బట్)** *n.* a Moslem architectural construction of a semi-spherical dome of some places of worship, మహమ్మదీయుల గుమ్మటము.

**ta'ce',** **(టేసి)** 1) *vt.* be silent, ఊరుకో. 2) tace is Latin for a candle, ఊరుకో అని వేడుకొనుటకుగాని ఊరుకొందునని తెలియజేయుటకుగాని అన్యాపదేశముగా చెప్పెడు మాట.

**ta'chometer** **(టాకొమిట(ర్))** *n* : an instrument used to locate points rapidly used in surveying, సర్వే చేయుటలో ఉపయోగించే బిందువులను గుర్తించే ఒక పరికరము.

***synonyms :*** implicit, understood.
***antonyms :*** explicit, spoken.

**tac'it,** **(ట్యా'సిట్)** 1) *a.* implied or understood without being openly expressed, మౌనముచేత తెలియదగిన, ప్రత్యేకముగ చెప్పబడిన. 2) saying nothing; still; silent, ఏమీ మాట్లాడని, నిశ్చలమైన, నిశ్శబ్దమైన. 3) unspoken; silent, మాట్లాడని. 4) (law) existing out of custom or from silent consent but not expressly stated, ఆచార విరుద్ధముగా ఉన్న లేక ఏమీ చెప్పకపోయినను మౌనముగా ఉన్నందువలన జరుగుచున్న.

**tac'itly,** **(టా'సిట్‌లి)** *adv.* implied or understood without being openly expressed, మౌనము చేత ఊరకుండి, ప్రత్యే కించి చెప్పకుండ.

**tac'iturn,** **(టా'సిటాన్)** 1) *adj.* reserved, saying very little, ధారాళముగ సంభాషించని. 2) not fond of talking; inclined to silence, మౌనశీలుడైన, మితభాషియైన.

***synonyms :*** quiet, reticent

***antonyms :*** communicative, talkative

**tac'i-tur'nity,** **(టా'సిటానిటి)** 1) *n.* reticence, the habit of keeping silent, మౌనశీలత, భాషణ విరక్తి. 2) disinclination to talk much, ఎక్కువ మాట్లాడుటకు ఇష్టపడకపోవు.

**tack,** ★ **(టాక్)** 1) *vt.* to join together, often artificially or clumsily, fasten (or) fatten, అంటించు, తగిలించు, చేర్చు, జంటచేయు. 2) to attach (something separate); add (a supplement); append; annex, కలుపు, అనుబంధముచేయు. 3) connect, సంబంధము కలుగజేయు. 4) to sail (a ship) in a zig zag course against the wind, (ఓడను) త్రిప్పు. 5) to fasten with tacks (short nails), చిన్న మేకులచే బిగించబడు. 6) to sew with temporary stitches, తాత్కాలిక కుట్లువేయు. 7) –*vi.* change the direction of a ship, ఓడపోవు, దిక్కు మార్చు. 8) to sail in a zig zag course into the wind, ఓడను త్రిప్పు, ఓడ దిశను మార్చటానికి గాలిలోనికి అడ్డదిడ్డంగా ఓడను తీసుకొనిపోవు. 9) change one's course, ప్రవర్తన మార్చుకొను. 10) of sailors or ships, ఓడలకు, నావికులకు సంబంధించిన. 11) to turn and sail at the same angle to the wind on the other side, వ్యతిరేకముగా తిరిగి అదే కోణములో నౌక ప్రయాణము చేయుట. 12) to move along any zigzag route, వంకర టింకరుగా ఉన్న మార్గములో పోవు. 13) to change one's attitude, conduct, or course of action, దృక్పథము, ప్రవర్తనను లేక మార్గమును మార్చుకొను. 14) to use indirect methods, పరోక్ష పద్ధతులు ప్రయోగించు. 15) –*n.* a short, sharp-pointed nail or pin with a flat, broad head, చిన్నమేకు. 16) supplement, చేర్చబడినది. 17) the direction in which a ship moves in regard to the direction of the wind and the position of her sails, ఓడ యొక్క మార్గము. 18) any very slight, loose fastening, ఏదైనా కొద్దిపాటి వదులైన కట్టు. 19) the act of fastening lightly or temporarily, తేలికగా, తాత్కాలికముగా కట్టుట. 20) the condition of being fastened this way, తేలికగా కట్టిన విధానము. 21) adhesiveness; tackiness, అతుకుకొనుట, కొద్దిగాఅంటుకొనుట. 22) a slanting or zig zag course against the wind, గాలికి ఎదురుగా ఉండు వంకర టింకర మార్గము. 23) any zig zag movement, ఒంకర టింకర చలనము. 24) a course of action or conduct, చర్య లేక ప్రవర్తనా మార్గము.

**tackin'g,** **(టా'కింగ్)** 1) *n.* to turn (a ship) to sail at the same angle to the wind on the other side, గాలికి వాటముగా తెరచాపలను త్రిప్పు కొనుచు ఓడను గాని పడవను గాని నడపుట. 2) change from one leg of a zigzag course to the next, వంకర టింకర మార్గంలో ఒక వంపు నుంచి ఇంకొక వంపులోనికి మారుట.

**tac'kle, tac'kling,** ★ **(టా'కిల్, టా'క్లింగ్)** 1) *n.* any equipment; apparatus; gear, ఉపకరణములు, పనిముట్లు, సాధనములు. 2) fishing tackle means the rod, line, hooks or other equipment used in catching fish, చేపలు పట్టు ఉపకరణము అనగా గాలం కఱ్ఱ, దారము, గాలము వంటివి. 3) a device consisting of a set of ropes and pulleys for lifting, lowering, or moving heavy things, ఓడ స్తంభములు మొ. వానిని కట్టు త్రాళ్ళు; తోలు, వాఱు మొ.వి. 4) (nautical) the rigging of a ship, especially the ropes and blocks by which the sails are raised and lowered, బరువులు ఎత్తిదించు యంత్రము; తెరచాపలు పైకి ఎత్తటానికి క్రిందకు దించటానికి వాడే త్రాళ్ళు, కప్పీలు మొద లైనవి. 5) a purchase consisting of a rope passed over sheaves or pulleys in two or more blocks, కప్పీల గాడులలో రెండు లేక మూడు విధములగానే త్రాడును ఏర్పాటుచేసి కదిలించు విధానము. 6) any arrangement of rope passed through or over several blocks on sheaves, చాలా మడతలుగా త్రాడు పంపించు ఏర్పాటు ఏదైనా. 7) any act of tackling, సాధించునది ఏదైనా.

**tact,** **(టాక్ట్)** 1) *n.* feeling, స్పర్శము. 2) the ability to say and do the right things; skill in dealing with people or handling difficult situations without giving offense; delicacy; diplomacy, వివేకము, చాతుర్యము, ఉపాయము, కార్యము నిర్వహించు కౌశలము లేక నేర్పు. 3) the practice of not giving offense, వ్యతిరేకత లేక విరోధము రాకుండు విధానము. 4) the sense of touch; touch, స్పర్శజ్ఞానము, స్పర్శ. 5) good judgment; sense. చక్కని వివేక శీలత, జ్ఞానము.

***synonyms :*** diplomacy, discretion, prudence.

***antonyms :*** clumsiness, indiscretion.

**tac'tic, tac'tical',** ★★ **(టాక్టిక్, టాక్టికల్)** 1) *a.* having to do with arrangement or order, వ్యూహరచనాది కార్య సం. 2) (biology) having to do with taxis, characteristic of taxis, జీవకణము యొక్క అనుచలనమునకు సంబంధించిన, అను చలన ధర్మము గల.

**tac'ti'cian, (టాక్టీషియన్)** 1) *n.* an expert in tactics, one versed in tactics, వ్యూహరచనాది కార్యములందు నిపుణుడు. 2) an adroit manager, నేర్పు లేక యుక్తితో కార్యము సాధించువాడు, ఉపాయము గలవాడు, ఉపాయశాలి, నేర్పరి.

**tac'tics, (టాక్టిక్స్)** 1) *n.* the art or science of directing military or naval forces in battle, వ్యూహరచనాది విద్య, ఉపాయము, యుక్తి, నేర్పు, ఎత్తు లేక ఎత్తుగడ. 2) science of disposition and maneuver, సైనిక దళ వ్యూహము పన్నుట, దాన్ని ఆచరణలో పెట్టుట అను శాస్త్రము. 3) a method or process of doing this, వ్యూహముపన్ని ఆచరణలో పెట్టు విధానము. 4) the operations themselves, వ్యూహములు. 5) procedures to gain advantages or success; methods, విజయము పొందుట లేక పొందు పద్ధతులు.

**tac'tile, (టాక్టైల్)** 1) *a.* of or having to do with the sense of touch, స్పర్శేంద్రియ సం., స్పర్శశక్తి గల. 2) having the sense of touch, స్పర్శవల్ల తెలిసెడు. 3) that can be felt by touch, స్పర్శవలన గ్రహించగలిగిన. 4) tangible, స్పర్శ వేద్యమైన, స్పర్శనీయమైన.

**tac-til'ity, (టాక్టిలిటి)** *n.* the quality or condition of being tactile, స్పర్శనము.

**tac'tual, (టాక్చుఅల్)** 1) *a.* of or having to do with touch; tactile, స్పర్శశక్తి లేక స్పర్శేంద్రియ సం. 2) caused by or due to touch, స్పర్శవలన లేక స్పర్శను గురించి జరిగిన. 3) causing touch; giving sensations of touch, స్పర్శ కలిగించు, స్పర్శజ్ఞానము ఇచ్చు.

**tad'pole', (టాడ్‌పోల్)** *n.* a very young frog or toad in the larval stage, అప్పుడే గ్రుడ్డులో నుండి వచ్చిన కప్ప మొ. వాని పిల్ల, తోక కప్ప.


tadpole

**tae'dium, (టెడియం)** 1) *n.* weariness of life, విసుగు. 2) a feeling of unbearable weariness and dissatisfaction with life, జీవితంలో తీవ్రమైన అసంతృప్తి కారణంగా కలిగిన చికాకు.

**tae kwan do (టైక్వాండొ)** *n* : a marshal art of Korea similar to karate, కరాటేవలెనే కొరియాలో అమలులోకి వచ్చిన ఒక యుద్ధ విద్య.

**taenia, (టెనియా)** 1) *n.* a headband, కండరపట్టిక. 2) fillet; hair ribbon, నాడీ పట్టిక. 3) (architrave) a band separating the doric architrave from the frieze, గోడ వెంబడి ఉండే అంచు పట్టీని వేరుపరిచే శృంగార పట్టీ. 5) (anatom) a ribbonlike structure, as the longitudinal muscles of the colon, పెద్ద ప్రేవు లందలి నిలువు కండరమువంటి పొడవైన నిర్మాణము. 6) (zoology) a tapeworm, బద్దె పురుగు, ఏలికపాము.

**taf'feta, (టాఫిటా)** *n.* thin glossy silk stuff, సన్నని పట్టుగుడ్డ.

**tag,** ★ **(టాగ్)** 1) *vt.* attach, చేర్చు. join, కలుపు. 3) to add for ornament or emphasis, అలంకారానికి లేక స్పష్టతకు కలుపు. 4) to furnish (a speech or composition) with tags, such as quotations, ఉపన్యాసమును లేక రచనను సూక్తులను ఉటంకింపులను చేర్చు. 5) to add on as an afterthought; fasten or tack on, చేర్చు, తరువాత చేర్చు, కలియు నట్లు చేర్చు. 6) to mark, label, or identify with a tag or tags, గుర్తించు, పేరుపెట్టు లేక అధికముగా చేర్చిన వానిని కనుగొను. 7) to follow closely, తీక్షణముగా అనుసరించు. 8) to cut off tags from (a sheep), గొఱ్ఱె తోక చివరలను కత్తిరించు. 9) –*vi.* to trail along, దగ్గఅగా వెంటబోవు. 10) follow. –*n.* a card or small piece of paper, leather, or other material, to be tied or fastened to something, especially as a label, దేని కొననైన వ్రేలాడగట్టిన చిన్నవస్తువు. 11) a small hanging piece; loosely attached piece; loose end; tatter, త్రాటికొనకు పెట్టిన సూదివంటిది. 12) a tab or loop by which a coat is hung up, కోటును వ్రేలాడదీసే చిన్న పట్టీ లేక కొక్కెం వంటి సాధనం. 13) a metal point on the end of a shoelace or string, to make it pass easily through eyelets, బూటు త్రాడు (లేక) చివర బిగించిన లోహపు ముక్క. 14) a quotation, moral or other phrase added for ornament or emphasis, అందానికి చేర్చిన ఒక సూక్తి, నీతి లేక ఇతర పదబంధము. 15) the last words of an actor's speech or the last lines of a play, ఒక నటుని ఉపన్యాస చివరి మాటలు లేక ఒక నాటకము యొక్క చివరి పంక్తులు. 16) the last lines of a song, పాటలోని చివరి చరణాలు. 17) the end of anything, especially a flourish added to a letter, దేనికైనా చివరిభాగం. 18) the tip of an animal's tail, especially when distinct in colour, ఒక జంతువు యొక్క తోక చివరి భాగం. 19) a small piece of bright material such as tinsel, wrapped around the shank of a fishhook near the tail of an artificial fly, చేపల గాలం చివర ఉండే కృత్రిమ పక్షియొక్క తోకపైన ఉంచు తగరపు తగడు. 20) a matted lock of wool on a sheep; tag-lock, గొర్రె యొక్క జడలు కట్టిన ఉన్ని. 21) a radioactive tracer, రశ్ముద్గార రశ్మి అన్వేషణి. 22) a unit of information used in computer programming to identify or label other information, కంప్యూటర్ ప్రోగ్రాములో వివరాలు తెలుసుకొనే భాగం. 23) the mob, జన సమూహం.

**tag'-rag',** **(టా'గ్‌ర్యాగ్)** *n.* the rabble, మూకజనము.

**tagmata,** **(టా'గ్మట)** *n. pl.* a distinct functional region of the body of an arthopoda, ఆర్థ్రోపోడా యొక్క శరీర భాగములు.

**tahsildar,** **(తహసిల్దా(ర్))** *n.* a revenue officer, an officer of the revenue department who collects taxes from people in India, తహసీలుదారు.

**'taiga,** **(టైగా)** *n.* the coniferous forests of Northern Europe and Asia, ఉత్తర యూరప్, ఆసియా ప్రాంతాలలో విస్తరించిన శృంగాకార అడవులు – టైగాలు.

**tail,** ★★ **(టెయిల్)** 1) *n.* the part of an animal's body that sticks out beyond the back of the main part, తోక, వాలము. 2) something, part or appendage like an animal's tail, end, వెనుకటి భాగము, తుద, కొన. 3) the part of an airplane at the rear of the fuselage, which includes the stabilizers and fins to which the elevators and rudders are hinged, విమానములోని వెనుక భాగము. 4) the hind part of anything; back, దేనికైనా వెనుకభాగము. 5) rear, వెనుక. 6) buttocks; పిరుదులు. 7) (astronomy) a luminous trail of small particles from the head of a comet, extending away from the sun, తోకచుక్క యొక్క తలనుంచి వెలువడుతున్నట్లుగా ఉండే కాంతివంతమైన కణ ములుగల భాగం. 8) a long braid or tress of hair, పొడవైన, జడ. 9) a part at the end of anything; conclusion, దేనికైనా చివరి భాగంలో ఉండేది, ముగింపు. 10) (printing) the end of a page, chapter or book, పుస్తకం, అధ్యాయం లేక పేజీ యొక్క ముగింపు. 11) (prosody) the lines at the end of certain types of poems, such as the sonnet; coda, సానెట్, కోడా వంటి కొన్ని రకాల పద్యాల ముగింపు భాగం. 12) the part of a millrace below the wheel; lower end of a pool or stream; tailrace, యంత్రం చక్రం క్రింద ఉండే నీరు తీసుకొని పోయే కాలువ. 13) the open end of a rivet, రివిట్ (మేకు వంటిది) యొక్క పదునైన భాగం. 14) a person who follows another to watch and report on his movements, ఒకరి వెనుక అనుసరించి జాడ తీసేవాడు. 15) – *v.t.* to form the tail of; follow close behind, తోకను ఏర్పడునట్లుచేయు. 16) to furnish with any kind of tail, ఏరకమైనదైనా తోక ఏర్పడునట్లు చేయు. 17) to fasten (timber) by an end in, into or on a wall or other structure, కూసము ఏర్పాటుచేయు, వేరొక కొయ్యతో కుసి ఏర్పాటుచేయు. 18) to join (one thing) to the end of another, ఒక భాగమునకు వెనుక ఇంకొక భాగమును ఏర్పాటుచేయు. 19) to dock the tail of (an animal), తోక (జంతువు యొక్క) కత్తిరించు. 20) –*v.i.* to form a tail, especially to move in a file, ఒక వరుసలో పోవు. 21) to occur less and less; gradually stop; diminish; subside; die away, కొద్దికొద్దిగా తగ్గుతూ క్రమంగా తగ్గించు, తగ్గిపోవు, జంతువు చనిపోవు. 22) to fall behind; lag; straggle, వెనుకబడు, కుంటు.

**tai'lor,** **(టెయిల(ర్))** 1) *n.* a person whose business is making, altering or mending clothes, కుట్టుపనివాడు, దర్జీ. 2) –*vi.* to make or fashion by tailor's work, కుట్టుపనిచేయు. 3) to fit or furnish (a person) with clothes made by a tailor, కుట్టుపనివానిచేత తయారైన దుస్తులను సమకూర్చు. 4) outfit, ఉడుపులు. 5) to make specially to fit; adjust; adapt, సరిపోవునట్లు చేయు, సర్దుబాటుచేయు, అనుసరించు. 6) –*v.i.* to make or mend clothes, దుస్తులను కుట్టు లేక కుట్టిన వానిని సరిచేయు.

**tai-lor-bird',** **(టెయిల(ర్) బర్డ్)** *n.* anyone of several small passerine songbirds of Asia and Africa that stitch leaves together to form and hide their nests, లిక్కుజిట్ట యనుపక్షి, దర్జీపక్షి.

**tai'loress,** **(టెయిలరెస్)** *n.* a woman tailor, కుట్టుపనిచేయు స్త్రీ.

**tai'loring,** **(టెయిలరింగ్)** 1) *n.* the business or work of a tailor, కుట్టుపని. 2) the clothes or workmanship of a tailor, వస్త్రములు లేక కుట్టుపనివాని యొక్క నైపుణ్యము.

**taint,** **(టెయింట్)** 1) *vt.* to give a taint to, వేఱుపదార్థము కలుపు లేక చెడ్డ వస్తువు చేర్చు. 2) spoil, corrupt or contaminate, కళంకము కలుగజేయు. 3) stain, tarnish, మలినముచేయు. 4) vitiate, చెఱచు, భ్రష్టుచేయు. 5) to color; dye, రంగువేయు, రంగు అద్దు. 6) – *v.i.* to become tainted; decay, పాడు అగు, నశించు. 7) –*n.* a trace of any harmful or undesirable quality, often, stain, spot, మలినము, కళంకము. 8) nfection, కల్మషము. 9) disgrace, అపకీర్తి. 10) a condition of contamination, infection or decay, మలినమైనట్టి దశ. 11) a trace of discredit, dishonor, or disgrace; slur, అపకీర్తి, అగౌరవం లేక అవమానకరమైన స్థితి. 12) a touch, shade or tinge of discolouration; spot or stain; blemish, రంగుపోయిన సూచక, మరక లేక మచ్చ, కళంకము. 13) cause of decay, నాశనానికి కారణం. 14) a colour, hue or dye, రంగు వర్ణం లేక రంగు పదార్థము.

**take,** ★★★ **(టేక్)** 1) *vt.* to lay hold of; grasp, తీసికొను, పుచ్చుకొను. 2) receive, స్వీకరించు, గ్రహించు. 3) accept, అంగీకరించు. 4) to seize; capture, పట్టుకొను. 5) convey, పట్టుకొనిపోవు, తోడుకొనిపోవు, తీసికొనివెళ్ళు. 6) conduct, నిర్వహించు. 7) consider, తలచు, అనుకొను. 8) captivate, వశపఱచుకొను, లోబఱచుకొను. 9) require, పట్టుకొను పుచ్చుకొను, కోరు, కావలసియుండు. 10) to catch; snare, పట్టుకొను, ఉచ్చులో చిక్కు. 11) to come upon suddenly, అకస్మాత్తుగా మీదకు వచ్చు. 12) to accept; accept and act upon; be guided by; comply with, అంగీకరించు, అంగీకరించి పనిచేయు, మార్గ దర్శనం పొందు, ఏకీభవించు. 13) to charge; collect; solicit,

ఫిర్యాదుచేయు, ప్రోగుచేయు, వేడుకొను, ప్రార్థించు. 14) to accept (a bet), (పందెమును) ఒప్పుకొను. 15) to get; receive; assume the ownership or possession of, పొందు, స్వీకరించు, స్వంతదారుగా బాధ్యత వహించు, ఆధీనములోనికి తీసుకొను. 16) to obtain in marriage, వివాహము ద్వారా పొందు. 17) to bring or receive (a person into some relation), ఒక వ్యక్తిని తెచ్చు, స్వీకరించు (ఒక సంబంధము లోనికి). 18) to receive in an indicated manner, గారాబంచేయు. 19) to receive into the body, శరీరములోనికి స్వీకరించు 20) swallow, స్వీకరించు, లేక మ్రింగు, లోనికిపీల్చు. 21) inhale, drink, లోనికిపీల్చు. 22) to absorb, లోనికి తీసుకొను. 22) to get, have, పొందు. 23) to obtain from a source; derive; to extract; quote, ఆధారము నుండి తీసుకొను, పొందు. 24) to make use of; use, ఉపయోగించు. 25) to use to travel, ప్రయాణమునకు ఉపయోగించు. 26) to submit to; put up with, సమర్పించు, సర్దుకొను. 27) to remove by death, చావుచే తొలగించు. 28) to subtract; deduct, తీసివేయు, తగ్గించు, 29) to lead, తీసివేయు, తగ్గించు. 30) to go with; escort, కలసిపోవు, వెంటపోవు. 31) to carry; convey, మోయు, చేర్చు. 32) to do; make; obtain by some special method, చేయు, ప్రత్యేక విధానం ద్వారా పొందు. 33) to form and hold in mind, feel, మనస్సులో ఏర్పరచుకొని ఉంచుకొను. 34) to find out, కనుగొను. 35) to act upon; have effect with, అభిమానము పొందు. 36) to understand, అర్థము చేసుకొను. 37) to understand the acts or words of, పనులను, మాటలను అవగాహన చేసుకొను. 38) interpret, అన్వయించు. 39) to suppose. ఊహించు, భావించు. t. effect = ఫలించు, t. heart = ధైర్యము తెచ్చుకొను, t. to heart = మిక్కిలి నొగులు లేక నొచ్చు, t. flight = పాఱిపోవు, t. root = వేళ్లుపాఱు, t. place = సంభవించు, happen, t. part = పాలు పంచుకొను లేక పాల్గొను.. 40) –*vi.* have the intended effect, గుణముచేయు, ఫలించు, పనికివచ్చు, ఒదవు. 41) please; మనసును ఆకర్షించు. 42) proceed, రంజింపజేయు, పోవు, పాఱిపోవు. 43) resort; అవలంబించు, ఆరంభించు. 44) to catch hold; lay hold, పట్టుకొను, తన ప్రభావమునుంచు. 45) to become, అగు. 46) to lessen; remove something; detract, తగ్గించు, తొలగించు. 47) to act; have effect, విముఖమగు, చర్య జరుపు. 48) to make one's way; go, పోనిచ్చు, పోవు. 49) to appear in one's photographs, ఫోటోలలో కనిపించు. 50) to stick to a surface, ఒక తలమునకు అంటుకొని ఉండు, అంటుకొని ఉండు. 51)to win favor, అభిమానము పొందు stick; adhere; అంటుకొని ఉండు. 52) to be readily taken (out, off, up, down, or under), సంసిద్ధముగా వదలివేయు, తీసుకొను. 53) to be adapted for this, అందుకు సిద్ధపడి అనుకూలముగా ఉండు. 54) to begin to grow; strike root, పెరుగుట ప్రారంభించు. 55) to seize the bait, ఎఱను పట్టుకొను. bite. t. to = అభ్యసించు, ఆరంభించు, t. in the sense of = సదరు అర్థములో గ్రహించు, t. food = ఆహారమును తీసికొను, t. the field = రణభూమి నధిష్టించు, t. rest విశ్రాంతిని గైకొను, t. in hand = హస్తమునగైకొను, t. place = జరుగు, సంభవించు, t. part in action = పనిలో పాల్గొను, t. aim = గురిపెట్టు, t. possession of = స్వాధీనము చేసికొను, t. to task = కోపగించు, చీవాట్లుపెట్టు, t. away = తీసికొనిపోవు, t. in = తిను, త్రాగు t. out = వెలుపలకు తీయు, t. to = t. up = స్వీకరించు, 56) – *n.* the act of taking, తీసుకొనుట. 57) the fact of being taken, తీసుకొనబడుట. 58) that which is taken, తీసుకొనబడినది. 59) receipts; profits, జమలు, లాభములు. 60) the act of transplanting or grafting, అంటుకట్టుట, వేరొకచోట పెట్టుట. 61) a scene or sequence photographed or televised at one time, ఒకసారి తీయబడిన ఛాయా చిత్ర దృశ్యం లేక ప్రసారము చేయబడిన దూరదర్శన చిత్రం. 62) the act of making a photograph or a scene in a motion picture or television program, చలన చిత్రములోనో లేక దూరదర్శన కార్యక్రమములోనో ఒక దృశ్యమును తీసుకొనుట. 63) the act or process of making a recording for a record, tape or the like, రికార్డు, టేపుకు లేక ఇతరములకో రికార్డింగు చేయుట. 64) a record or tape of this, దీని టేపు రికార్డు. 65) the amount taken, తీసుకొనబడిన ధనం. 66) (journalism) any one of the portions into which a long story or article is divided to allow the printer to begin preparing it for the press, ఒక పెద్ద కథ లేక ఇతివృత్తంలో ముద్రాపకుడు ముద్రించుటకు సిద్ధము చేయుభాగం.

**take-all, (టేక్‌ఆల్)** *n.* a fungus disease which attacks wheat and certain other grains, especially in soils which do not have proper nutritional balance, సరియైన పోషక నిల్వలు లేని చోట్ల గోధుమలు ఇతర ధాన్యములకు తగులు శిలీంధ్ర తెగులు.

**takea-way, (టేక్‌అవే)** *a.* takeout, తీసివేసిన, తొలగించిన.

**take-down, (టేక్ డౌన్)** 1) *n.* the act of taking down, తొలగించివేయుట, వ్రాసుకొనుట, క్రిందకుదించుట. 2) the fact of being taken down, తొలగించి వేయుట. 3) a rifle or similar firearm that can be taken apart and reassembled readily, తీసివేసి తిరిగి బిగించగలిగిన తుపాకి వంటిది. 4) the nut, bolt, joint, or other piece, between its parts, నట్లు, బోల్టులు, జాయింట్లు లేక ఇతరములయిన దాని భాగములు. 5) (wrestling) the act or process of forcing an opponent to the mat, ప్రత్యర్థిని క్రిందపడవేయుటకు, కుస్తీలో ఉపయోగించు ఒక పట్టు, విధానము. 6) the act of humiliating or condition of being humiliated, అవమానించుట. 7) – *a.* easy to take apart and put back together; collapsible, విడదీయుటకు తేలికై తిరిగి కలుప దగిన, తీసి తిరిగివేయదగిన.

**take-home pay,** **(టేక్‌హోమ్‌పే)** the wages or salary left after deductions, such as taxes and health insurance, have been made, ఇంటికి చేరు నికర జీతము.

**take-home sale,** **(టేక్ హోమ్‌సేల్)** the sale of alcoholic liquor for consumption off the premises; off-sale, ఇంటికి చేరెడు ఆల్కహాలు.

**take'-in,** **(టేక్ఇన్)** 1) *n.* any deception, especially a cheat or swindle, మోసము, కపటోపాయము. 2) any deceiving thing or person, మోసకారి, మోసము, 3) fraud, కుట్ర.

**tak'ing,** **(టేకింగ్)** 1) *a.* captivating; attractive or pleasing; winning; fetching, మనోహరమైన, మనసునాకర్షించెడు. 2) easy to catch, తేలికగా ఆకర్షించెడు. 3) infectious; contagious, క్రిములచే ఆవృతమైన, అంటురోగ సంబంధమైన. 4) injurious; harmful, హానికరమైన. 5) –*n.* the act of one who takes, పట్టు కొనుట. 6) capture; seizure, లోగొనుట. 7) apprehension by the police; arrest, అరెస్టు చేయుట, పోలీసులచే బందీగా తీసుకొనుట. 8) anything that is taken, తీసుకొనబడినట్టి వస్తువు. 9) action, especially government regulation, that deprives a property owner of the benefits of ownership, ఆస్తిగల వ్యక్తిని ఆస్తి అనుభవించకుండా చేయగల చర్య లేక ప్రభుత్వమువారి నియమము.

**talc,** **(ట్యా'ల్క్)** 1) *n.* a soft, smooth mineral, a hydrated silicate of magnesium, మెత్తని అభ్రకము. 2) –*v.t.* to apply talc to, especially to coat (a photographic plate) with talc, అభ్రకము పూయు. T. powderblack t. = కాలాభ్రకము, gold coloured t. = స్వర్ణాభ్రకము, yellow t = గంధకాభ్రకము.

**tale,** ★★ **(టేల్)** 1) *n.* a story of an event or incident, especially, కథ. 2) a made-up story, కల్పితకథ. 3) narrative, వృత్తాంతము. 4) a falsehood; lie; fabrication, కల్పితము, అబద్ధము. 5) an improper disclosure of a secret, రహస్యమును బహిరంగము చేసిన చెడు విధానము. 6) a piece of gossip or scandal; rumor, కల్పన, పుకారు. 7) a number; count, సంఖ్యగణన. 8) conversation; talk, సంభాషణ, మాటలు.

**tale'bear'er,** ★★ **(టేల్ బేర(ర్))** 1) *n.* a person who spreads gossip or scandal, కొండెకాడు, చాడీలు చెప్పు వాడు. 2) mischief-maker, అనావశ్యకముగ ఒకరి సమాచరముల నొకరితో చెప్పి కలహములు పెట్టువాడు.

**tale'bear'ing,** **(టేల్ బేరింగ్)** *n.* the spreading of gossip or scandal, కొండెములు లేక చాడీలు చెప్పుట.

**tal'ent,** ★★ **(టా'లంట్)** 1) *n.* a special natural ability; aptitude, ప్రజ్ఞ, బుద్ధిశక్తి. 2) gift, ability, సామర్థ్యము. 3) a person or persons with talent, తెలివిగలవాడు (రు). 4) bookmakers' customers collectively; gamblers, పుస్తక విక్రేతలు మరియు వ్యాపారులు. 5) what one prefers; one's liking, ఒకరు ఎన్నుకొనునది, ఇష్టమైనది.

**tal'ented,** ★ **(టా'లంటిడ్)** *a.* having natural ability; gifted, ప్రజ్ఞగల, సామర్థ్యముగల.

**tale'tell'er,** **(టేల్‌టెల(ర్))** *n.* a teller of tales or stories; narrator, కథలు చెప్పువాడు, చాడీలు చెప్పువాడు.

**tal'ipot,** **(టా'లిపాట్)** *n.* a tall fan palm of Sri Lanka, India, Malaya and the Philippines, with large leaves that are used as fans, umbrellas, wallpaper, and material to write on, తాటిచెట్టు, తాళవృక్షము.

**tal'isman,** **(టా' లిజ్‌మన్)** 1) *n.* a stone, ring, or other object engraved with figures supposed to have magic power; charm, రక్ష, తాయెత్తు. anything that acts as a magic token or charm, మంత్రబద్ధముగా పనిచేయునని, ప్రభావము కలదని భావించువస్తువు. anything that seems to produce extraordinary results, అద్భుత ఫలితలను సాధించేదని భావించెడి.

**tal'is-man'ic, tal'is-man'ical,** **(ట్యాలిస్‌మానిక్, ట్యాలిస్ మానికల్)** 1) *a.* magical, తాయెత్తు సం., మంత్ర సం. 2) having to do with a talisman, రక్షకమైన. 3) serving as a talisman, తాయెత్తువలె పనిచేయు.

**talk,** ★★★ **(టాక్)** 1) *vi.* converse; to use words; speak, మాటలాడు, సంభాషించు. 2) to exchange words; converse, సంభాషించు, ఒకరితో ఒకరు మాట్లాడు. 3) to consult; confer, సంప్రదించు, సమావేశము అగు. 4) to spread rumors; gossip; blab, వదంతులను ప్రచారము చేయు. 5) to spread ideas by other means than speech; communicate, మాటలు కాక ఇతరములతో భావవ్యాప్తిచేయు, సందేశం పంపు. 6) to communicate with voices; make sounds that resemble speech, కంఠస్వరముతో తెలియబరచు, మాటలవంటి ధ్వనులు చేయు. 7) to give an informal speech, అనిశ్చితముగా, మామూలుగా మాట్లాడు. 8) to reveal secret information, రహస్య సమాచారమును బయల్పరచు. 9) inform, తెలియపరచు. 10) –*vt.* speak, మాటలాడు, అను, పలుకు, చెప్పు. 11) to use in speaking; speak (a kind of speech or language), మాటలలో ఉపయోగించు, దయతో కూడిన మాటలలో (భాషలో) మాట్లాడు. 12) to bring, put, drive or influence, by talk; persuade, మాటలతో తెచ్చు, ఉంచు, నిర్దే శించు లేక ప్రభావితముచేయు, అంగీకరించునట్లు చేయు. 13) to speak about; discuss, (ఒకదాని గురించి) మాట్లాడు, చర్చించు. 14) –*n.* the act or process of speaking, సంభాషణ, మాటలాడుట, మాటలు. 15) use of words; spoken words; speech, conversation; మాటలు. rumour, gossip or speculation, వదంతి, 16) conversation, especially when familiar, empty, or

idle, ఖాళీగా ఉన్నప్పుడు, పరిచయస్థులతో జరుపు సంభాషణ. 17) an informal speech, మామూలు మాటలు. 18) a way of speaking; style; manner, మాట్లాడు శైలి, విధానము. 19) a language, dialect or lingo, మాండలిక భాష. idle t. = వ్యర్థ ప్రలాపములు, popular t. = జనసామాన్యము యొక్క అభిప్రాయము, ప్రజాభిప్రాయము. Fine t = ఇంపైనమాటలు, mere t. = వట్టిమాటలు, శుష్క వచనములు.

**talk'ative, (టాకెటివ్)** 1) *a.* having the habit of talking a great deal; fond of talking, అధికముగా మాటలాడెడు. 2) garrulous, వదరుబోతైన.

**talk'er, (టాకర్)** 1) *n.* any person who talks, మాటకాడు. 2) a talkative person, వాగుడుకాయ, ఎక్కువ మాట్లాడు వ్యక్తి.

**tall, ★★★ (టాల్)** 1) *a.* higher than the average, having great height; high, పొడుగైన, పొడుగాటి. 2) high or lofty, especially in proportion to width, వెడల్పుతో పోల్చినపుడు ఉన్నతమైన, ఎత్తైన. 3) standing as high as specified, having the height of; in height, నిర్దేశించినంత ఎత్తుగా ఉండు, కావలసినంత ఎత్తైన, ఎత్తులో. 4) high or large in amount; extravagant, పరిమాణంలో ఎక్కువ, అసాధారణత. 5) hard to believe; exaggerated, నమ్మలేనంత, అతిశయోక్తిగా చెప్పిన. 6) praiseworthy in various senses; good, అనేక అర్థములలో పొగడ్తకు తగిన, మంచి. 7) strong in combat; brave, దెబ్బలాటలో బలమైన, ధైర్యమైన.

**tall'ness, (టాల్‌నెస్)** 1) *n.* higher than the average, పొడుగు. 2) having great height, బాగా ఎత్తుగల. 3) high, ఎత్తైన.

**tal'low, (టా'లో)** 1) *n.* the hard, white fat from around the kidneys of sheep, cows, oxen, or other animals, used for making candles and soaps and in dressing leather, క్రొవ్వు. 2) the fat or adipose tissue of an animal; suet, జంతువు యొక్క కొవ్వు . 3) any one of various kinds of grease or greasy substances, especially those obtained from plants, అనేక రకాల గ్రీజులలో ఒక గ్రీజు. 4) –*v.t.* to grease with tallow, కొవ్వుతో జిడ్డు కలుగజేయు.

**tallow-chandler, (టా'లో ఛాన్డ్లర్(ర్))** *n.* a person whose business is making and selling tallow candles, క్రొవ్వువత్తులు చేయు వాడు లేక అమ్మువాడు.

**tal'lowy, (ట్యాలోయి)** 1) *a.* like tallow; fat; greasy, క్రొవ్వు గుణముగల. 2) sebaceous, వసాగ్రంథికి సంబంధించిన. 3) yellowish-white, లేత పసుపురంగు. 4) pallid, పాలిపోయిన, వెలవెల పోయిన. 5) pale, తెల్లబారిన.

**tall ship, (టాల్‌షిప్)** *n.* a high-masted sailing ship, especially a square-rigger, ఎత్తైన తెరచాప స్థంభం ఉన్న ఓడ, ప్రత్యేకంగా ఒక నిర్దిష్ట విధానంలో మరలు, పగ్గాలూ, లోపలి భాగాలు మొదలగునవి కూర్చిన ఓడ.

**tall thistle, (టాల్‌థిసిల్)** a branching species of thistle with light-purple flowers, ఊదారంగు, పసుపురంగు పూలుపూసే పొదవైన ఒక రకం ముండ్ల యొక్క.

**tal'ly, (టా'లి)** 1) *n.* a piece of wood on which notches are made, లెక్కపెట్టుటకు గుఱుతు గీతలుగల కఱ్ఱ. 2) mark, score, notch, లెక్కగీత, గుఱుతుగంటు. 3) match; mate, సరియైనది, జత. 4) a stick in which notches are cut to represent numbers, ఒక లెక్కలోని అంశాలను సూచించే విధంగాగాట్లు పెట్టిన కొయ్య (కఱ్ఱ) ముక్క. 5) a number or group used in tallying; lot, లెక్క సరి చూచుకోటానికి అంకె లేక అంకెల వర్గం. 6) a notch, stroke or mark made on a tally; mark made for a certain number of objects in keeping account, అలాంటి కఱ్ఱ ముక్క మీద వేసిన గంటు, గాడి లేక గుర్తు. 7) any board or other thing on which a score or account is kept, లెక్క లేక పొందినవాని సంఖ్య వేసి ఉంచుకొనే పలక, బల్ల. 8) the account or score kept; reckoning, గణనవేసి ఉంచుకొన్న లెక్క. 9) a thing that matches another, ఒకదానితో సరిపోతున్న ఇంకొక అంశం. 10) a part that fits; counterpart, ఒకదానితో జోడీ అయ్యే ఇంకొక భాగం, ఒక వస్తువు నుంచి సరిగా సరిపోయే ఇంకొక వస్తువు. 11) one like it, ఒక వస్తువు వంటిదే. 12) duplicate, నకలు. 13) correspondence, సందేశ వ్యవహారము. 14) agreement, ఒప్పందం, అంగీకారం. 15) any symbol of an amount, such as a token or ticket, కొంత సొమ్ముకు గుర్తు, బిళ్ళ లేక టిక్కెట్ (చిన్న కాగితం). 15) a distinguishing mark; label; tag, గుర్తింపతగిన చిహ్నము. 16) (sports.) a scoring point; run, goal or other score, సంపా దించిన గుణాలు, పరుగులు, గోల్స్ లేక ఇతరు గుణముల లెక్క. 17) –*vt.* fit, suit, సరిపుచ్చు, జతపెట్టు. 18) to mark on a tally; enter; register, ఒక కర్రపై చిహ్నములు పెట్టు, నమోదు చేయు. 19) to count up; inventory, లెక్కించు, సామానుల జాబితా వ్రాయు. 20) to mark with an identifying label; tag, గుర్తుకోసం చీటిని తగిలించు, బిళ్లను సమకూర్చు. 21) to cause to fit, suit or correspond, సరిపోవునట్లు చేయు, పొసగించు, జతకూర్చు. 22) –*vt.* correspond, agree, suit, సరిపడు, పొసగు, జతపడు. 23) (sports) to make scoring points, గుణములను పొందు.

**tally-ho (టాలి – హో)** 1) *int*: a huntsman's cry to the hounds, వేటకుక్కలను ఉసికొల్పడానికి వాడే కేక. on : 1. an urging cry, ప్రేరేపించే కేక. 2. a large mailcoach drawn by four horses. నాలుగు గుర్రాల బండి.

**'talus (టాలస్)** *int*: 1) the ankle bone supporting the libia, మోకాలి క్రింది భాగంలో ఉండే ఎముకకు ఆధారంగా ఉండే మడమ ఎముక. 2) the slope of w wall tapering towards the top supporting an embankment, చెరువు కట్ట మొదలైన వాటికి బలంకోసం నిర్మించబడిన వాలుగోడ.

**tal'on, (టా'లన్)** 1) *n.* the claw of an animal, especially a bird of prey, పక్షిగోరు. 2) a clawlike, grasping finger, పక్షిగోరు వంటి పట్టుకొనే వ్రేలు. 3) cards not dealt; stock; pile, పంచని పేకముక్కలు, మొత్తం పేకల బొత్తి. 4) the projection on the bolt that the key engages in a lock; shoulder, తాళాలతో తాళపు చెవి ఉంచి నొక్కితీసే చిన్న గడియలోని భాగము. 5) (architecture) an ogee molding, ఒక రకమైన నిర్మాణము. 6) the heel of a sword blade, కత్తి అంచు. 7) (commerce) a certificate after the last coupon on a bond, to be sent in for more coupons, ఒక పత్రంపై పంపే ధృవీకరణ పత్రంతో ఉండే ఖాళీ ఆదేశం (కూపన్).

**ta-look', ta'lookah, (టా'లుక్, టాలూకా)** 1) *n.* a piece of hereditary land in India, తాలూకా. 2) a subdivision in district of India, ఒక జిల్లాలోని భౌగోళిక భాగము, జిల్లాలోని రాజకీయ పరిపాలనా విభాగం.

**ta-look'dar, (టా'లూక్‌దా(ర్))** *n.* a person who is elected or appointed as a head of Talook, తాలూకా అధికారి.

**tam'able, (టేమబుల్)** 1) *a.* that can be tamed or subdued, వశము చేసికొనదగిన, మచ్చికచేయ దగిన. 2) that can be reclaimed from a wild or savage state, అనాగరిక, ఆట విక స్థితి నుంచి వశవర్తిగా చేసుకొన్న.

**tam'arind, (టా'మరిండ్)** 1) *n.* a tropical fruit, a brown pod with juicy, acid pulp, used in foods, drinks and medicine, చింతచెట్టు, చింతపండు. 2) the evergreen tree bearing this fruit, చింతచెట్టు. 3) the wood of the tamarind tree, చింత కట్టెలు.

**tam'bac, (టా'మ్‌బ్యాక్)** *n.* an alloy consisting essentially of copper and zinc, used especially for cheap jewellry and bells and gongs, రాగికలిసిన ఒక మిశ్రమ లోహము, గంట లోహము.

**tam'bour, tam'bour-ine, (టా'ంబర్, టా'ంబరీన్)** 1) *n.* a small flat drum, కంజరి, చిన్న చర్మ వాద్యము. 2) a round frame on which material is stretched while it is being embroidered, వస్త్రములపై అలంకార కుట్టుపనిలో వాడే గుండ్రని చట్రం. 3) flexible rolling top of a desk or sliding front of a cabinet, సొరుగు జరపటానికి వీలైన ఉపరితల పలక. 4) a circular wall especially one supporting a dome, గుండ్రని గోడ.

**tame, (టేమ్)** 1) *a.* not wild or savage, అడవినుండి తేబడి మనుష్యుల దగ్గఱ నుండుటకు అలవాటు పడిన, మెంపుడు. 2) domestic, మచ్చికయైన. 3) subdued, లొంగదీయబడిన. 4) crushed, వశ్యమైన. 5) gentle, సాధువైన. 5) take from the wild state and made obedient, ఆటవిక స్థితి నుంచి లొంగదీసుకొనిన. 6) without fear or shyness; gentle, భయము, సిగ్గులేని, సాధువైన. 7) fawning; servile, లొంగి ఉండు, సేవచేయు. 8) without spirit; colourless; insipid; dull, ఉత్సాహములేని, రంగులేని, రుచిలేని, నీరసమైన. 9) not dangerous or harmful, ప్రమాదకరము, హానికరము కాని. 10) cultivated, సిద్ధముచేసిన. 11) (of a fruit) improved by artificial breeding or other methods, కృత్రిమ పద్ధతులలో ఫలించునట్టు చేసిన (పండు). 12) not inclined to criticize, విమర్శించుటకు ఇష్టంలేని. 13) –*vt.* domesticate, మనుష్యులలో మెలగ నలవాటు కలగజేయు, మచ్చికచేయు. 14) subdue; to make tame; break in, లొంగదీయు. 15) to take spirit, courage, or interest from; make dull, ఒకదాని నుంచి ఉత్సాహము, ధైర్యము లేక ఆసక్తిని పొందు, నీరసమైన, అనాసక్తిగల. 16) to reduce in strength, బలము తగ్గించు. 17) tone down, తగ్గిపోవు. 18) subdue, లొంగు. 19) soften, మెత్తబడు. 20) mellow, కాఠిన్యంలేని.

**ta-mil, (టా'మిల్)** 1) *n.* a Dravidian language spoken in southern India, Ceylon (Sri Lanka), Singapore and Malaysia, అఱవము, ద్రావిడభాష. 2) one of the people who speak this language, తమిళులు, అరవలు, తమిళభాష మాట్లాడువారు.

**tamper, (టా'ంప(ర్))** 1) *vi.* to meddle (with), meddle in an improper way (with), జోలికిపోవు, తాకు, అంటు. 2) to work secretly; scheme; plot, అనావశ్యకముగాను అక్రమముగాను ప్రవేశించి చెఱచు.

**'tampon, (ట్యాంపన్)** *n.* a soft plug used to stop bleeding in a wound or in menstruation, గాయంలో గాని, ఋతుక్రమంలో గాని జరిగే రక్తస్రావాన్ని ఆపు చేయటానికి ఉపయోగించే మెత్త.

**tam'tam, (టా'ంటాం)** *n.* a large gong, especially one used in a symphony orchestra, తుడుము, డప్పు.

**tan, ★ (టా'న్)** 1) *n.* the bark of certain trees like oaks, helomas and similar trees used in tanning hides, చితుకగొట్టబడిన సింధూరము మొ. కొన్ని చెట్లపట్ట. 2) a yellowish brown; light brown or darkish buff, కమలినరంగు. 3) the brown colour of a person's skin caused by being in the sun and air, ఎండచేత కమలిన మనుష్యుల శరీరపు రంగు. 4) the liquid used in tanning hides, usually containing tannin, extracted from the bark of oaks, hemlocks and similar trees, తోళ్ళు పదునుచేయుటకు వాడు ఒక ద్రవ పదార్థము. 5) the bark used in tanning hides and also for covering riding tracks

and circus rings; tanbark, తోళ్ల పదును చేయుటకు వాడు పట్ట, ఇంకను గుర్రపు పందాల మార్గాలు సర్కస్ వలయాలు కప్పటానికి వాడే చెట్ల పట్ట. 6) the astringent acid in it; tannin, ఆ పట్టలోని వగరైన ఆమ్లము. 7) –*vt.* to make brown by exposure to sun and air or to a sun lamp or by applying a tanning substance, (తోళ్ళను) పదునుచేయు, శుభ్రముచేసి నునుపుచేయు; కమల్చు, కమలజేయు. 8) to make (a hide) into leather by soaking in a special liquid, తోలును పదునుచేయు. 9) to thrash or beat in punishment, శిక్షలో భాగంగా కొట్టు.

**tan'dem,** (టాన్‌డమ్) 1) *adv.* & *a.* one behind the other; in single file, ఒకటి వెనుకనొకటిగా (ఉన్న). 2) –*n.* two horses harnessed one behind the other, ఒకదాని వెనుక ఒకటిగా బండికి కట్టిన గుఱ్ఱములు. 3) a high, two-wheeled open carriage, pulled by two horses harnessed tandem, ఎత్తైన రెండు చక్రములుగల, కప్పులేని, ఒకటి వెనుక ఒకటి కట్టిన గుఱ్ఱపు బండి. 4) a bicycle built with two or more seats, one behind the other, రెండు అంతకంటే ఎక్కువ ఒకటి వెనుక ఒకటి ఉన్న సీట్లతో నిర్మించిన సైకిలు. 5) a truck or other vehicle with two attached units, such as a cab for pulling and a trailer to carry the load, రెండు వాహనాలు, ఒకటి వెనుక ఒకటిగల ట్రక్కు లేక ఇతర వాహనము.

**tan'door,** (తందూర్) *n.* a clayoven fired by coal, బొగ్గుతో పనిచేసే ఒక మట్టి పొయ్యి.

**tandoori** – *n.* (food roasted or cooked on a tandoor)

**tang,** (టా'ంగ్) 1) *n.* a twang or a short sound టంగుమను శబ్దము, ధ్వని, sea-weed, సముద్రపుపాచి. 2) the sharp part at one end of a chisel, knife blade or other similar tool that secures it to the handle or shaft, పిడిలోనికి పోయే కత్తిమొన. 3) a strong taste or flavour, often an after-taste, ఘాటైన రుచి లేక వాసన. 4) a disagreeable taste absorbed from somethingelse, వేరొకదాని నుంచి వచ్చిన అంతగా రుచించని వాసన. 5) the distinctive quality of a thing; flavour; nature; characteristic, ఒకదాని యొక్క ప్రత్యేక గుణము, వాసన, స్వభావము లేక ధర్మము. 6) a slight touch or suggestion; trace, సూచనగా ఇచ్చిన సలహా. 7) a characteristic odour, ప్రత్యేకతను తెలిపే వాసన. 8) a penetrating smell, చొచ్చుకొనిపోయే వాసన. 9) the long, slender projecting point, strip, or prong on a chisel, file or the like, that fits into the handle, పొడవుగా, సూటిగా పదునుగా ఉండే ఉలి మొదలైన వాని వాదర. 10) –*vt.* to cause to ring, టంగుమని పించు. 11) to provide with a spike, flange or other tang, సూటియైన వాటికి పిడిని ఏర్పాటుచేయు. 13) to give a distinct taste or flavour to, ప్రత్యేక వాసన రుచి కలిగించు.

**tan'gent,** (టాన్‌జంట్) 1) *a.* (geometry) touching a curve or surface at one point only and not intersecting, తాకెడు స్పర్శరేఖ. 2) in contact, touching; contiguous, తగులుచున్న, సంబంధము కలిగిన. 3) having the spokes tangent to the hub, చక్రంలోని ముఖ్య భాగానికి చువ్వలు,మధ్యగాగల.

**tan'gen'tal, tan'gen'tial,** (టా'న్‌జింటల్, టా'న్‌జెన్షల్) 1) *a.* of or having to do with a tangent or tangency, సం. స్పర్శరేఖ సం. 2) having the nature of a tangent; being a tangent, స్పర్శరేఖ ధర్మముగల, స్పర్శరేఖగా ఉన్న. 3) acting in the direction of a tangent, స్పర్శరేఖ దిశలో పనిచేయుచున్న, విడిపోవుచున్న. 4) slightly connected with a subject; marginal, ఒక విషయానికి సంబంధంగల.

**tan'gi-bil'ity,** (టా'న్జిబిలిటి) 1) *n.* the quality or condition of being tangible, స్పర్శనీయత. 2) a tangible object or matter; reality, స్పృశింపదగిన వస్తువు లేక పదార్థము, యదార్థత.

**tangible,** (టా'న్జిబల్) 1) *a.* perceptible by touch, స్పర్శవేద్యమైన, స్పర్శనీయమైన తాకుటవలన తెలిసెడు. 2) real, వాస్తవమైన. 3) plain, స్పష్టముగ తెలిసెడు.

**tan'gle,** (టా'ఙ్గల్) 1) *n.* a complete interwining of thread, నూలు మొ. వాని చిక్కు. 2) confusion, చిక్కుస్థితి. 3) –*vt.* entangle, చిక్కుపెట్టు. 4) entrap, వలలో చిక్కించుకొను.

**tank,** ★★★ (టా'ఙ్క్) 1) *n.* a large container for a liquid or gas, usually rectangular or cylindrical, ద్రవపదార్థములను తీసుకొనిపోయే డబ్బా 2) a large cistern, పెద్దతొట్టి. 3) a pool or lake, often an artificial earthen pool, especially for irrigation or watering livestock, జలాశయము, గుంట, కోనేఱు, తటాకము. 4) a jail or cell, కారాగారము లేక అందలి గది. 5) a military vehicle covered with strong metal and armed with guns, సైన్యము యుద్ధము నందు ఉపయోగించే తుపాకులతో కూడిన వాహనము.



tank

**tank'ard,** (టా'ఙ్కర్డ్) *n.* a large drinking mug, usually with a handle and a hinged cover; flagon, మూతగల పెద్ద చెంబు.

**tan'ner, (టా'న(ర్))** 1) *n.* a person whose work is making hides into leather by tanning them, తోళ్లు పదును చేయువాడు. 2) a chemical substance applied to the skin to produce a tan, శరీరముపై చర్మము గోధుమ రంగు వచ్చుట కొరకు వాడు రసాయనము. 3) a sixpence, ఆరుపెన్నీల నాణెము.

**tan'nery, (టా'నరి)** 1) *n.* a place where hides are tanned, తోళ్లు పదును చేయు స్థలము; తోళ్లు పదును చేయుట. 2) tanyard, తోళ్ళ పదును కేంద్రము.

**tan'talise, (టా'ంటలైజ్)** *vt.* tease or torment by presenting some good but continually disappointing, ఆశపుట్టించి తృప్తిచేయక హింసించు, ఇష్టభంగము చేయు.

**tan'talism, tan'tali-za'tion, (టా'న్టలిజమ్, టా'న్టలైజేషన్)** 1) *n.* a tantalizing, ఆశ పుట్టించి తృప్తి చేయక హింసించుట. 2) a being tantalized, ఆశ పుట్టించి తృప్తినొందించక పోవుట.

**tan-talize, (టా'న్టలైజ్)** *vt.* a Greek mythical person,who was so punished.], ఆశపుట్టించి తృప్తిచేయక హింసించు, [fr. *Tantalus*, ఇట్లు బాధింపబడి శిక్ష పొందిన గ్రీకు పౌరాణిక వ్యక్తి.]

**tan'ta-mount', (టా'న్టమౌంట్)** *a.* as much as; equivalent to a particular thing in effect, outcome or value especially something unpleasant, సమానమైన, తుల్యమైన, తుల్యార్థకమైన.

**tap, ★★ (టా'ప్)** 1) *vt.* to strike lightly, often so that one can hear, pat, తట్టు, మెల్లగ కొట్టు. 2) to make a hole in to let out liquid, రంధ్రము చేసి నీళ్లు మొ.వి. కారునట్టుజేయు. 3) to use (one's hand, foot, or a hammer or other object) in knocking, ఒక పరికరమును తట్టుటకు ఉపయోగించు. 4) cause to strike lightly, నెమ్మదిగా తట్టు. 5) to make, put or move by light blows, చిన్న చిన్న తట్టుటల వలన కదులునట్లు, ఉండునట్లు లేక చేయునట్లు చేయు. 6) to repair (the heel or sole of a shoe) with leather, ఒక పాదరక్ష యొక్క మడమను తోలుతో మరమ్మత్తు చేయు. 7) to select; choose, ఎన్నుకొను, ఎంపిక చేయు. 8) –*n.* a slight blow, చిన్న దెబ్బ, తట్టు. 9) a pipe, నీళ్ళు మొ.వి. బయటకు విడుచు కన్నము లేక గొట్టము. 10) plug, బిరడా. 11) a hole in a barrel made for a spigot, పీపాకు తూముగా ఉండుటకు చేసిన రంధ్రము. 12) any opening cut into a supply of liquid, especially for a branch pipe, ద్రవము సరఫరా ఏర్పాటుకు ప్రత్యేకముగా శాఖా గొట్టమునకు చేసిన రంధ్రం. 13) liquor taken from a certain tap, తూము ద్వారా తీసిన ద్రవము. 14) a certain variety or quality of liquor; brew, ఒక రకమైన నాణ్యత గల ద్రవము, బీరు. 15) a room where liquor is sold and drunk bar, మద్యము అమ్ము, త్రాగెడి స్థలము, పానీయశాల. 16) an electric connection on a coil somewhere other than at an end, చివరగా వేరొక చోట తీగ చుట్టపై ఇవ్వబడిన విద్యుత్ కనెక్షన్. 17) any place where an electric connection can be made; outlet, విద్యుత్ సంబంధము కలుపదగిన ఏ స్థలమైనా, ముఖ్యంగా ఒక చివర. 18) any long, tapering cylinder, especially a taproot, పొడవుగా, కూచిగా ఉండే స్థూపము,7 ముఖ్యంగా తూము. 19) a tool for cutting screw threads on the inner surface of a cylinder or opening, ఒక సిలెండరుకు లేక చెడిన దానికి లోపలి భాగంలో మర కోయు పరికరము. 20) a light blow, often one that can be heard, వినగలిగిన చిన్న దెబ్బ. 21) the sound of a light blow, చిన్న దెబ్బ యొక్క వినగలిగిన ధ్వని. 21) a piece of leather used to repair the bottom of a shoe, చెప్పులను మరమ్మత్తు చేయటానికి వీలైన తోలు ముక్క.

**tape, ★★★ (టేప్)** 1) *n.* a long, narrow, woven strip or ribbon of durable cotton, linen, or other fabric, used to bind seams, to make loops, etc.., నాడా, నవారు. 2) any thin, flexible strip, such as a cloth or steel tape measure, ఏదైనా పలుచని వంగే గుణంగల అల్లిన నవారు రిబ్బను వంటి భాగము. 3) a strip, string or ribbon stretched across a finish line, especially of a footrace, to be broken by the winner, ప్రత్యేక దిశలో వంగగల ఆటలలో వాడే బద్దీ. 4) a ribbon across the entrance of a new building, bridge, road or other facility, cut during the official opening ceremony, అధికారిక ప్రారంభోత్సవానికి గుర్తుగా రోడ్డు, భవనం మొదలైనవానికి కట్టిన రిబ్బను. 5) the strip of paper on which a teletypewriter prints messages; ticker tape, టెలిరైటర్స్ వార్తలను టైపుచేసే రిబ్బను వంటి కాగితపు ముక్క. 6) a thin, narrow strip of paper or plastic coated with magnetized iron oxide to record sound, as for a tape recorder; magnetic tape, టేపు రికార్డింగ్ సమాచారాన్ని రికార్డు చేసే టేపు. 7) a recording thus made; tape recording, ఇట్లు చేసిన రికార్డింగ్. 8) – *v.t.* to fasten with tape; wrap with tape; tie, బద్దీతో కట్టు, బద్దీతో చుట్టు, బంధించు. 9) to join the sections of (a book) with tape, బద్దీతో పుస్తకములోని విభాగములను కలుపు. 10) to attach a tape or tapes to, బద్దీలను ఒకదానితో ఒకటి కలుపు. 11) to measure with a tape measure, కొలతబద్దీతో కొలుచు.

**tape-line',** **(టేప్‌లైన్)** *n.* a strip of cloth or steel marked in inches, feet, metres, etc., for measuring, కొలత నాడా.

**ta'per,** **(టేప(ర్))** 1) *n.* a becoming smaller toward one end, చిన్న మైనపు వత్తి; కూచియైన ఆకృతి, ఆదోకపాటు. 2) a gradual lessening of activity, force, capacity or quality, క్రమముగా శక్తి, సామర్థ్యము, నాణ్యత తగ్గుపాటు. 3) a figure that tapers to a point; slender cone or pyramid; spire, క్రమముగా పైకి పోవు కొలది తగ్గి ఒక బిందువు వద్ద అంతమగుట, శంఖువు, పిరమిడ్, భవనశిఖరము మొదలగునవి. 4) a very slender candle, సన్నని కొవ్వొత్తి. 5) a long wick coated with wax, for lighting a candle, cigarette, cigar or the like, from an open fire, పొడవైన పూత గల వత్తి. 6) person who tapes something, టేపు రికార్డర్‌పై సమాచారమును రికార్డు చేయు వ్యక్తి. 7) –*a.* becoming smaller toward one end, కూచియైన, ఆదోకగా నున్న. 8) –*vt.* to make gradually smaller toward one end, కూచిగా లేక ఆదోకగానుండు. 9) to shape like a wedge, కీలము వంటి ఆకారములో ఉండు. 10) –*vi.* to become gradually smaller toward one end, ఆదోకగా చేయు. 11) to grow steadily less in amount, force, activity or quality; diminish, క్రమముగా ఏకరీతిగా మొత్తం శక్తి, ఉత్సాహము లేక నాణ్యత తగ్గుచూపోవు, క్షీణించు.

**ta'pering,** **(టేపరింగ్)** *a.* conical, becoming or making something narrower at one end especially gradually, కూచిగానున్న, ఆదోకగానున్న.

**tap'estried,** **(టా'పిస్ట్రిడ్)** 1) *a.* adorned with or as if with tapestry, జాలరులతో అలంకరింపబడిన. 2) woven in the manner of tapestry, జాలరులతో వలె అలంకరించబడిన.

**tap'estry,** **(టా'పిస్ట్రి)** 1) *n.* a fabric with pictures or designs woven in it, used to hang on walls or to cover furniture, అలంకారముకొఅకు, వ్రేలాడగట్టు పట్టు జాలతారు మొ॥ వానితో చేసిన అల్లిక పని. 2) a similar machine-woven fabric, జాలరుల వలె యంత్ర సహాయమున అల్లిన వస్త్రము. 3) a picture in tapestry, అల్లిక పనిలోని ఒక చిత్రము. 4) –*vt.* to picture in tapestry, జలతారు తెరలతో అలంకరించు, జాలరు వేయు. 5) to cover or hang with tapestry, జాలరు వేసి కప్పు లేక వ్రేలాడదీయు.

**tape'worm',** **(టేప్‌వామ్)** *n.* a long, flat worm that lives as a parasite in the intestines of man and other vertebrates; cestode, ఒక విధమైన ఎలికపాము.

**ta'phonomy,** **(టా'ఫనమి)** *n.* science and study of the process of fossilisation, శిలాజాలు రూపొందే విధానమును గూర్చిన అధ్యయన శాస్త్రము.

**tapis,** **(టేపిస్)** 1) *n.* any rug, tablecloth, రత్న కంబళి, తివాసి. 2) hanging or other tapestry, జాలరు లేక ఇతర రకమైన అల్లిక గల వస్త్రం.

**ta'potement,** **(టపోట్‌మంట్)** *n.* rapid and repeated striking of the body as a part of massage treatment, ఒళ్ళు పట్టే ప్రక్రియలో భాగంగా గబగబ గుద్దులు వేయుట.

**tap'root',** **(టా'ప్‌రూట్)** 1) *n.* a main root growing deep downward from the stem. A taproot is thick at the top, tapers to a point and sprouts subsidiary lateral roots, మొక్క యొక్క కూకటివేరు, ప్రధాన మైన వేరు. 2) the main cause or source of development, అభివృద్ధికి ముఖ్య ఆధారము లేక కారణము.

**tar,** **(టా(ర్))** 1) *n.* a dark-brown or black, sticky substance obtained by distillation, especially of wood or coal, తారు, కీలు. 2) a brownish-black substance produced by the burning of tobacco, పొగాకును కాల్చుటచే వచ్చు నల్లని గోధుమ రంగుగల పదార్థము. 3) a pitch distilled from coal tar, తారు నుంచి లభ్యమగు కీలు పదార్థము. 4) a sailor or seaman; Jack tar, నావికుడు, సముద్ర యాత్రికుడు. 5) –*vt.* to cover or smear with tar; soak in tar, కీలు, తారుతోకప్పు, పూయు, తారులో నానబెట్టు.

**taran'tula,** **(టర్యాన్‌ట్యుల)** 1) *n.* a large, hairy spider of southern Europe, పులికోచఅను పురుగు. 2) any one of a family of large, hairy spiders, పెద్ద, నూగుగల సాలె పురుగుల జాతికి చెందినవానిలో ఒకటి.

**tar'boosh,** **(ట(ర్)బూష్)** *n.* a fez cap worn with a turban, తలపాగాతో పాటుగా ధరించే కుచ్చు టోపి.

**tar'dily,** **(టాడిలి)** *adv.* slowly, late; with delay, మెల్లగా.

**tar'diness,** **(టాడినిస్)** 1) *n.* the quality of being tardy, మెల్లన. 2) slowness of action; lateness, మందత.

**tar'dy,** **(టాడి)** 1) *a.* behind time, మెల్లగా పోయెడు. 2) late, మందమైన. 3) slow, late, ఆలస్యమైన. 3) late for a meeting, school or appointment, పాఠశాల, సమావేశము లేక నియమిత సమయపు విలువకు ఆలస్యమగు. 4) unpunctual, సమయపాలన లేని. 5) taking rather long to make little progress, కొద్దిపాటి అభివృద్ధికి చాలా కాలము తీసుకొను. 6) slow in motion or action; మందకొండితనము గల, sluggish, చర్య తీసుకొనుటలో అలసత్వము గల. 7) delaying, ఆలస్యము చేయు. 8) reluctant, విముఖమైన.

**tare, (టే(ర్))** 1) *n.* a deduction made from the gross weight of goods to allow for the weight of the wrapper, box, container or vehicle they are in, సరకుల తూనికలో త్రోయవలసిన, ఆ సరుకులు వేసి యుండు గోనెలు మొ.వాని ఎత్తు గల బరువు, తారము. 2) the weight deducted, తగ్గించిన బరువు. 3) the weight of any empty motor vehicle, without passengers, load, or fuel, ప్రయాణీకుల బరువులు, ఇంధనము బరువు కాక కేవలము ఖాళీ మోటరు వాహనపు బరువు. 4) (Chemistry) the weight of a vessel, subtracted from its weight with a substance in it, to determine the weight of the substance, పదార్థము యొక్క బరువు కనుగొనుటకై పాత్రలో పదార్థముతో బరువు నుంచి పాత్ర బరువుకు గల భేదము. 5) a counterweight to the vessel, పాత్ర బరువుకు సరితూగు బరువు. 6) any one of various fodder plants, especially a common species with light-purplish flowers; vetch, ఒక రకమైన గడ్డిజాతి మొక్క. 8) a vetch seed, often a symbol of smallness, అతి చిన్నది అయిన ఒక గడ్డిజాతి విత్తనము.

**tar'get, ★★★ (టాగిట్)** 1) *n.* shield, డాలు. 2) a mark for shooting at, especially a design of a circle or concentric circles to be shot at in practice or competition, తుపాకి గురిపెట్టుటను నేర్చుకొనువారు పెట్టుకొను గురుతు. 3) any object shot at or thrown at, ఒక లక్ష్యము వైపు విసరబడిన లేక ప్రేల్చబడిన వస్తువు. 4) an object of abuse, scorn or criticism, దుర్వినియోగం, హేళన, విమర్శలకు గురియైనది. 5) any aim one tries to achieve, goal; objective, సాధించవలసిన లక్ష్యము. 6) a small shield or buckler, especially a round medieval shield fastened to the arm, చిన్న డాలు వంటి వస్తువు. 7) (Physics) a plate, often of platinum or tungsten, opposite the cathode in an X-ray tube, upon which the cathode rays impinge and produce X- rays, X- కిరణముల గొట్టములో ప్లాటినం, టంగ్‌స్టన్ లోహములతో చేయబడిన X-కిరణములను వెలువరించు పళ్ళెము వంటి భాగము. 8) any substance subjected to bombardment by atomic particles, అణుకణముల చేత పరమాణు ఒత్తిడి కలుగజేయు పదార్థము. 9) a plate in a television camera tube that receives the image from the screen plate in the form of electrons, the image being picked up for transmission by a scanning beam, దూరదర్శన్ కెమేరా గొట్టములో గల ఎలక్ట్రాన్ల ఆకారములో ఉండు గొట్టము. 10) the movable sight on a levelling staff; vane, లెవలింగ్ పరికరములోని కదిలే దృశ్యం. 11) any marker for levelling a sight on, ఒక దృశ్యాన్ని లెవలింగ్ పరికరము ద్వారా చూచుటకు ఒక గుర్తు. 12) a disk to show whether a railway switch is open or closed, రైలు స్విచ్ తెరుచుకొని ఉన్నదో లేదో తెలుపు ఒక పళ్ళెం. 13) – *v.t.* to make or put up as a target, లక్ష్యమును ఏర్పరచుకొను.

**tar'iff, ★★★ (టారిఫ్)** 1) *n.* a list of duties or taxes that a government charges on imports or exports, ఎగుమతి దిగుమతి సరకులకు విధించే సుంకములపట్టీ. 2) the system of duties or taxes on imports and exports, సుంకము, తీరువా. 3) the table of prices in a hotel, restaurant or similar establishment, హోటలు, ఫలహారశాల లేక ఇతరములైనవాటిలో ఉండు ధరల పట్టీ. 4) any scale of prices; book of rates; schedule, ఏవైనా ధరల పట్టిక చెల్లింపుల పుస్తకం లేక విధాన పట్టిక.

**'tarlatan, (టా(ర్)లటన్)** *n.* a thin siff muslin cloth, పల్చగా బిరుసుగా ఉండే మల్లు వస్త్రము.

**'tarmac, (టా(ర్)మక్)** *n.* 1) the runway in an airstrip, విమానాశ్రయంలో విమానాలు ఎగరటానికి, దిగుటానికి వీలైన బాట (రన్‌వే).

**'tarma'cadam, (టా(ర్)మెకాడమ్)** *n.* a mixture of broken stone and tar for paving roads, రోడ్లపై పరచే రాయి, తారు కలిసిన మిశ్రమము. (tar + macadam).

**tar'nish, (టా(ర్)నిష్)** 1) *vt.* to lose or make something lose its shine and become dull because of oxidation or rust, కాంతి పోగొట్టు. 2) to damage somebody's reputation or good name or to become damaged, sully, కళంకము కలుగజేయు. 3) stain –*vi.* lose the shining of, కాంతి చెడు, మెఱుగు పోవు. 4) lose lustre, మూయు.

**tar-pau'lin, (టాపాలిన్)** 1) *n.* canvas or other coarse cloth made waterproof, as by painting, tarring, or rubberizing, కీలుపూసిన కిత్తనారుగుడ్డ, కీలుగుడ్డ, కాన్వాసు గుడ్డ, తారు గుడ్డ. 2) a sheet of this, used especially as a protection against rain, కాన్వాసు పట్ట. 3) a hat made of or covered with it, especially a sailor's hat, కీలు పూసిన టోపీ. 4) a coat or other garment made of this, కీలు గుడ్డ, కోటు. 5) a sailor, ఓడ యాత్రికుడు. 6) seaman, నావికుడు. 7) tar, తారు (కీలు).

**tar'ry, (టారి)** 1) *vi.* to delay leaving; remain; stay, వెనుకకు ఉండు లేక నిలుచు, ఆలస్యము చేయు. 2) to delay starting any action, పనిని మొదలు పెట్టుటకు ఆలస్యముచేయు. 3) be tardy, ఆలస్యముగా ఉండు. 4) hesitate, తటపటాయించు. 5) –*a.* of tar, తారు పూసిన. 6) like tar; sticky, తారు వంటి. 7) covered with tar; tarred. తారుతో కప్పివేయబడిన.

**tar'sal, (టార్సల్)** 1) *a.* of or having to do with the tarsus, చీలమండ సం. 2) of or having to do with the edges (tarsi) of the eyelids, కనుచివరలకు లేక కనుగ్రుడ్డు చివరలకు చెందిన.

**tar'sus, (టార్సస్)** *n.* (*pl. tarsi.)* the ankle, the group of bones that forms the ankle joint of invertebrates located between the inner bone of the lower leg and the main skeleton of the foot, చీలమండ.

**tart, (టాట్)** 1) *a.* of or having to do with the tarsus, acid, sour, పుల్లని. 2) sharp, చురుకుమనెడు, వాడియైన. 3) of or having to do with the edges (tarsi) of the eyelids, కంటియొక్క గుడ్డులో చివరి అంచులకు సంబంధించిన.

**tar'tan, (టాటన్)** *n.* a plaid woolen cloth, చిత్రవర్ణము గల్గి చారలు గల ఒక రకపు ఉన్ని గుడ్డ.

**tar'tar, (టాట)** 1) *n.* a hard, yellowish substance formed on the teeth by the action of saliva on food particles, పండ్లపాచి. 2) an acid solid; argol, ఒక ఘన ఆమ్లపు రూపము. 3) a person who has a bad temper; virago, బాగా కోపం గల వ్యక్తి.

**tasimeter, (టాసిమీట(ర్))** *n.* an instrument for measuring differences of temperature and other factors, by changes in conductivity and pressure, ఘన ప్రసరణ మాపకము, ప్రవాహకత్వమున పీడనములతో కలుగు మార్పులతో ఉష్ణోగ్రత భేదములను కనుగొను పరికరం.

**task, ★★★ (టాస్క్)** 1) *n.* work to be done, పని, కార్యము. 2) work assigned or found necessary; duty, work, labour, నిర్దేశించిన, కఠినమైన పని. 3) lesson, పాఠము. 4) drudgery, కష్టమైన పని, విసుగు పుట్టించెడు పని. 5) any piece of work; stint; job, పని ఏదైనా. 6) difficult or heavy work; chore, కష్టమైన బరువైన పని. take to t. = చీవాట్లు పెట్టు, గద్దించు, కోపించు, 7) *–vi.* to put work on; force to work, పనిపెట్టు, కష్టపెట్టు.

**task'er, task'mas'ter, (టాస్క(ర్), టాస్క్‌మాస్ట(ర్))** *n.* a very exacting boss or teacher, a person who sets tasks for others, పనిపెట్టువాడు, పైఅధికారి.

**tas'sel, (ట్యాసెల్)** 1) *n.* hanging bunch of threads, small cords, beads or the like, fastened together at one end; pendant, తెరలు, తలగడలు, మొ. వాని మూలలను వ్రేలగట్టు కుచ్చు. 2) any bunch of hairs, threads, or the like, hanging like this, వ్రేలాడునట్లుగా ఉండు, వెంట్రుకల కుచ్చు, దారముల కుచ్చు. 3) the cluster of long stems bearing small flowers that hang from the top of a corn stalk, పొడవైన కాడలతో వ్రేలాడుతున్న చిన్న చిన్న పువ్వులతో పొడుగుగా వ్రేలాడు. 4) a hanging catkin, blossom, flower, or bud in any tree or plant, ఏ మొక్కదైనను వాలి ఉన్న పూవుల గుత్తి, మొగ్గలు మొద.

**taste,★★★ (టేస్ట్)** 1) *n.* relish, రుచి, చవి, రసము. 2) what is special about something when it touches the taste buds in the mouth and on the tongue; flavour; savour, నాలుక. 3) liking, అభిరుచి, ఇష్టము, 4) the power of perceiving, రక్తి. రసికత; రసజ్ఞత, సరసత. 5) specimen, మచ్చు. 6) experience, రుచి (ఎరుగుట) తెలుసుకొను కొద్ది అనుభవము. 7) the sense by which the flavour of things is perceived, వాసనను తెలుసుకొను ఇంద్రియము. 8) a little bit; sample, కొద్దిపాటి, మచ్చుకు. 9) a liking or enthusiasm for something; zest; yen, సరదా కోసం ఆసక్తి. 10) the ability to recognize and enjoy what is beautiful and excellent, అందమైనది అద్భుతమైనది ఏది అని తెలుసుకొనగలిగిన సామర్థ్యము. 11) a manner or style that shows this ability or lack of it; aesthetic quality or standards, ఈ సామర్థ్యము ఉన్నదో లేదో తెలుపు విధానము. 12) the prevailing, typical style in an age, class or country, దేశము, తరగతి, వయస్సులలో ఏ వర్గమునకు చెందునో తెలుపు శైలి. 13) the act of tasting, రుచి చూచుట. 14) the fact of being tasted, రుచి చూచిన. 15) a trying; testing; trial, పరీక్షించిన. 16) feeling, భావములు. 17) *–vt.* to test the quality of (something) by taking a little into the mouth; try the flavour of, perceive the relish of, రుచి చూచు. 18) experience, అనుభవించు. 19) to get the flavour of by the sense of taste, రుచి ఇంద్రియము ద్వారా రుచిని గ్రహించుట. 20) to experience slightly, కొద్దిగా అనుభవించు. 21) to eat or drink a little bit of, కొద్దిపాటిగా తిను, త్రాగు. 22) *–vi.* try the flavour of, రుచి చూచు. 23) to have or use the sense of taste, రుచి కలిగియుండు, smack; రుచి యొక్క ఇంద్రియమును ఉపయోగించు. 24) tell or distinguish flavours, చెప్పు లేక ఉపయోగించు. 25) to have a certain flavour, ఒక రుచిని పొందు. 26) to test flavours, as of wines, act as taster, రుచులను పరిశీలించు. sweet, తియ్యగా 27) hot, కారంగా వున్న. 28) sour, పుల్లగా వున్న. 29) spicy, ఘాటుగా వున్న. 30) bitter, చేదుగా వున్న. 31) pungent, వగరుగా వున్న, 32) salty, ఉప్పగా వున్న.

**taste'ful, (టేస్ట్‌ఫుల్)** 1) *a.* having good taste, రుచి గల. 2) savoury, palatable, ఇంపైన. 3) elegant, సరసమైన.

**taste'less, (టేస్ట్‌లెస్)** 1) *a.* insipid, without taste, రుచి లేని. 2) flavorless; insipid, సువాసన లేని. 3) uninspiring; dull, ప్రోత్సాహము లేని. 4) having poor taste, తక్కువ అభిరుచి గల. 5) showing or done in poor taste, రసహీనమైన. 6) without the sense of taste; unable to taste, అభిరుచి లేకుండా, రుచి చూడలేని.

**tast'y,** ★ **(టేస్టీ)** 1) *a.* tasting good; pleasing to the taste; delicious; piquant; appetizing, రుచిగల. 2) elegant; సరసమైన, నాగరికమైన. 3) having or showing good taste, మంచి అభిరుచి గల. 4) tasteful, రుచి గల. 5) elegant, గొప్పదైన. 6) pleasant, ఇంపైన. 7) agreeable; attractive, ఆనందమిచ్చు, ఆకర్షణీయమైన.

**tat'ter, (టా'ట(ర్))** 1) *n.* a rag; a torn or ragged piece dangling from any cloth or garment, rag, చినిగి వ్రేలాడు గుడ్డపీలిక. 2) a piece of cloth, paper, or other material torn off; shred; scrap, చినిగిన గుడ్డ ముక్క కాగితము లేక ఇతర వస్తువులు. 3) –*vt.* to tear or wear to pieces; make ragged; fray, పేలికలుగా చింపు.

**tat'tered, (టా'టర్డ్)** 1) *a.* torn into tatters, చినిగిన, చింకి, పేలికలైన. 2) ragged, చింకిగుడ్డలు కట్టుకొన్న.

**tat'tle, (టా'టిల్)** 1) *vt.* prate, వదరు, ప్రేలు, 2) –*n.* prate, idle talk, వదరుట.

**tat'tler, (టా'ట్ల(ర్))** 1) *n.* a person who tells tales on others, వదరుబోతు, ప్రేలరి. 2) person who reveals private or secret matters from malice, అసూయతో ఇతరుల వ్యక్తిగత విషయాలను, రహస్యాలను బయటపెట్టే వాడు. 3) any one of a group of shore birds resembling sandpipers, with a noisy cry, పెద్ద అరుపుతో ఉండే ఒక పక్షిజాతి.

**tat'too', (టా'టూ)** 1) *n.* a signal or a bugle or drum calling soldiers or sailors to their quarters at night, సిపాయిలు తమ నివాస స్థలములకు పోను గురుతు వాద్యము. 2) a picture, design or motto tattooed on the skin, శరీరముపై పొడుచుకొను పచ్చబొట్లు. 3) a drumbeat raising an alarm, హెచ్చరికగా వాయించే వాయిద్యపు మోత. 4) a military display, especially music and parading by show units, హెచ్చరికగా వాయించే వాయిద్యపు మోత. 5) –*vi.* to mark (the skin) with designs or patterns by pricking a line of holes and putting in colours, పచ్చబొట్లు పొడుచు. 6) to tap continuously; drum, నిరంతరం వాయిద్యాల ఘోష చేయు.

**taught, (టాట్)** *pt. & p. p.* of *teach.*

**taunt, (టాన్ట్)** 1) *vt.* ridicule, to jeer at; mock; reproach; ridicule, దెప్పు, ఎత్తిపొడుచు, నిందించు, దూషించు, తిట్టు. 2) to get or drive by taunts; provoke, ఎత్తిపొడుపులతో రెచ్చగొట్టు. 3) –*n.* a bitter or insulting remark; sarcasm; mocking; jeering, ఎత్తిపొడుపు, దెప్పు, నింద.

**tauri Alpha, (టారీ ఆల్ఫా)** *n.* a star constellation, రోహిణి.

**tauri Beta, (టారీబీటా)** *n.* a star constellation, అగ్ని.

**tauri Eata, (టారీయిటా)** *n.* a star constellation, కృత్తిక.

**tau'rus, (టారస్)** 1) *a.* a northern constellation that was thought of as arranged in the shape of a bull; the Bull. It is between Aries and Gemini, వృషభరాశి, వృషభము ఆకారములో ఉండు ఉత్తరార్ధ గోళ నక్షత్ర సమూహము. the second sign of the zodiac, which the sun enters about April 20; the Bull, నక్షత్రరాశులలో రెండవది. 3) a person born under this sign, ఈ రాశిలో జన్మించిన వ్యక్తి.

**taut, (టాట్)** 1) *a.* pulled tight; tense, బిగువుగానున్న, బిగింపబడిన. 2) in neat condition; tidy; orderly, చక్కని శుభ్ర పరిస్థితిలో ఉన్న. 3) strict, సూటిగా పోవు.

**tau'to-log'ical, tau-tol-ogous, (టాటలాజికల్, టాటలాజస్)** 1) *a.* having to do with tautology, పునరుక్తమైన, తిరిగి అదే అర్థమిచ్చెడు. 2) characterized by or using tautology, పునరుక్తమైనది లేక పునరుక్తికి ఉపయోగించిన.

**tau-tol'ogy, (టాటాలజి)** 1) *n.* a saying a thing over again in other words without adding clearness or force; useless repetition, పునరుక్తి. 2) needless repetition; [Gr *tautos*, the same+*logos*, word.], చెప్పినదే అనవసరంగా మరల వేరు మాటలతో చెప్పుట.

**tav'ern, (టా'వెన్)** 1) *n.* a small local hotel or public house; inn. Hotels have taken the place of the old taverns, పూటకూళ్ళ యిల్లు. 2) a place where alcoholic drinks are sold and drunk; bar; saloon, సారాయి అంగడి.

**taw, (టా)** 1) *n.* a specially fine marble used for shooting, often streaked or variegated, glassy; monny, బాలురు ఆడుకొనెడు పెద్ద గోలిగుండు. 2) the game of marbles; గోలీల ఆట. 3) the line from which the players shoot their marbles, ఆటగాళ్ళు తమ గోలీలను వేయు చోటు.

**taw'dry, (టాడ్రి)** *a.* showy and cheap; gaudy; flashy, డంబముగ అలంకరించుకొనిన.

**taw'ny, (టానీ)** *a.* of a rich tan colour; brownish-yellow, కపిలవర్ణము గల, కమలిన రంగు గల.

**tax,** ★★★ **(టా'క్స్)** 1) *n.* money paid by people for the support of the government and the cost of public works and services, పన్ను. 2) money or sometimes goods collected from citizens by their rulers; assessment; levy, రాజుల పరిపాలన కొరకు ప్రజలచే బహూకరింపబడిన ధనము లేక వస్తువులు. 3) duty, toll; వరి, సుంకము, రాజస్వము. 4) tribute, కప్పము. 5) any burden, duty or

demand that oppresses; strain, బరువైన పని, భారము, మోపుదల. 6) the price for any article or service; charge, ఒక వస్తువు, సేవ లేక పన్నులకు ఉపయోగించుటకు చెల్లించు ధనం. 7) work or goods required from people by the government, ప్రజల నుంచి ప్రభుత్వానికి కావలసిన పని లేక సేవలు. 8) –*vt.* to require (a person) to pay a tax, పన్ను వేయు, భారము మోపు. 9) to put a heavy burden on; make demands on; be hard on; strain, మోటైన పనియిచ్చు. 10) accuse, నింద మోపు. 11) to put a tax on, పన్ను వేయు. 12) to criticize (a person), (ఒక వ్యక్తిని) విమర్శించు. 13) call to account; reprove; accuse; censure, బాధ్యత వహించవలసినదిగా కోరు, దండించు. 14) (law) to determine the amount of (costs, as of a lawsuit), ఒక వ్యాజ్యము యొక్క ఖర్చులను నిర్ణయించు. 15) to price (a thing at so much), ఒక వస్తువు యొక్క ధరను నిర్ణయించు.

**tax'ation, ★★★ (టాక్సేషన్)** 1) *n.* the act or system of taxing, పన్ను వేయుట. 2) the amount people pay for the support of the government, పన్ను విధింపు. 3) money raised by taxes, పన్నుల నిధులు. 4) tax revenue; taxes, పన్ను ఆదాయము, పన్నులు. 5) the fact of a taxpayer or commodity being taxed, వస్తువుపై లేక పన్ను చెల్లింపుదారులపై పన్ను వేయుట. 6) a tax on anything, ఒక వస్తువుపై పన్ను.

**tax'i, ★★★ (టాక్సీ)** 1) *vi.* to run on land by its own or self propelled ability, to ride in a taxicab, స్వశక్తి చేత నేలపై పరుగెత్తు. 2) go by taxi, అద్దెబండిపై ప్రయాణించు. 3) to move slowly on the ground or water before gathering speed to take off or after landing, వేగము అందుకొనునంత వరకు నేలపై లేక నీటిపై నెమ్మదిగా పోవు. 4) t. car, *n.* (*pl.* taxis, taxies) taxim'eter, అద్దెబండి (బండి ఎంతదూరము పోయినదో తెలియజేసెడి యంత్రము కలది). *5) a.* a meter in a taxicab for indicating the fare at any moment, మూల్యసూచి, బండి అద్దె ఎంత అయినదీ ప్రయాణము చేసిన దూరమునుబట్టి, తెలియజేయు యంత్రము. 6) a taxi with this, ప్రయాణ చెల్లింపును తెలుపు మాపకము గల టాక్సీ.

**taxidermy, (టాక్సిడె(ర్)మి)** *n.* the art of preparing the skin of animals and stuffing and mounting them so that they look alive, చర్మ ప్రసాధనము, తోళ్లు సిద్ధము చేయుట, పదను చేయుట, మొ. కార్యము.

**taxonomy, (టాక్సానమి)** 1) *n.* classification, especially of plant and animal species, జాతిస్థాపక నియమము, వర్గీకరణము. 2) the branch of science dealing with classification; study of the general laws and principles of classification, వర్గీకరణము, వర్గీకరణ సాధారణ నియమాల అధ్యయనము మొదలగు వానిని తెలుపు విజ్ఞాన శాస్త్ర శాఖ. 3) that branch of any subject which consists in or relates to classification, వర్గీకరణను గురించిన విషయాలను తెలుపు ఏదైనా శాస్త్రము యొక్క శాఖ.

**taygeta, (టెగెట)** *n.* one of Atlas's seven daughters who became the Pleiades, యూదుల, (గ్రీకు పురాణాల ప్రకారము అట్లాస్ యొక్క ఏడుగురు కుమార్తెలలో ఒకరు.

**tea, ★★★ (టీ)** 1) *n.* a common drink made by pouring boiling water over the dried and prepared leaves of a shrub grown chiefly in China, Japan, Ceylon (Sri Lanka), and India, తేయాకు, తేయాకు నీళ్లు. 2) the dried and prepared leaves from which this drink is made, టీ తయారు చేయుటకు వాడు ఎండిన, సిద్ధపరచిన ఆకులు. 3) the shrub these leaves grow on, ఈ ఆకులు పెరుగు గుల్మము.

**teach, ★★★ (టీచ్)** 1) *vt.* to help to learn; show how (to); make understand, బోధించు, ఉపదేశించు. 2) educate, inform, చదువు చెప్పు. 3) explain; to give instruction to; instruct; inform, బోధపరచు, తెలియజెప్పు. 4) to give lessons in or instruction about (a subject), ఒక విషయమును గురించి వివరణ ఇచ్చు పాఠములు చెప్పు. 5) –*v.i.* to give lessons; act as teacher, పాఠములు చెప్పు, ఉపాధ్యాయునిగా వ్యవహరించు.

**teach'able, (టీచబల్)** 1) *a.* capable of being taught, నేర్పదగిన. 2) apt to learn, నేర్చుకొనగల. 3) willing to receive instruction, docile, నేర్చుకొనే ఇష్టముగల, లొంగెడు.

**teach'er, ★★★ (టీచ(ర్))** 1) *n.* a person who teaches, especially a person who teaches in a school; instructor, గురువు, ఉపాధ్యాయుడు, బోధకుడు. 2) tutor, preceptor, చదువు చెప్పువాడు, శిక్షకుడు. 3) preacher, ఆచార్యుడు.

**teacher :** one who teaches, ఉపాధ్యాయుడు.

**school master :** a male school teacher, పాఠశాలలో చదువు చెప్పే ఉపాధ్యాయుడు.

**professor :** highest rank teacher in colleges, or universities, కళాశాలల్లో లేదా విశ్వవిద్యాలయాల్లో బోధన రంగంలో పనిచేసే పై స్థాయి ఉపాధ్యాయుడు.

**lecturer :** one who teaches in a college, a rank below professor, కళాశాలలో లేదా విశ్వవిద్యాలయాలలో ప్రొఫెసర్ కింద పనిచేసే ఉపాధ్యాయుడు.

**instructor :** one who instructs especially in a college or a university, కళాశాలలో లేదా విశ్వవిద్యాలయంలో చదువు చెప్పే వ్యక్తి.

**faculty :** teaching body in a school or college, పాఠశాలలోని లేదా కళాశాలలోని ఉపాధ్యాయ వర్గం.

**preceptor :** one who instructs, teacher, బోధకుడు, నేర్పించువాడు.

**pedagogue :** a school teacher, పాఠశాలలో బోధించే ఉపాధ్యాయుడు.

**mentor :** a wise superior who trains someone in an organigation, ఒక సంస్థలో తగిన శిక్షణ ఇచ్చే తెలివైన వ్యక్తి.

**preacher :** a person who tells about religious subjects, మత బోధకుడు.

**guide :** one who instructs a scholar writing thesis, పరిశోధన విషయంలో మార్గదర్శకత్వం వహించే వ్యక్తి.

**coach :** one who trains sports persons, క్రీడాకారులకు శిక్షణ ఇచ్చే వ్యక్తి.

**trainer :** one who trains athletes, horses or animals, క్రీడాకారులకి, గుర్రాలకి లేదా ఇతర జంతువులకి శిక్షణ ఇచ్చే వ్యక్తి.

**educator :** one who educates, చదువు నేర్పే వ్యక్తి.

**teach'ing,** ★★★ **(టీచింగ్)** 1) *a.* the work or profession of a teacher, బోధన, నేర్పుట, ఉపదేశము. 2) the act of a person who teaches, బోధించుట. 3) what is taught in an instruction, విద్య, బోధన ద్వారా నేర్పించునది. 4) a precept or doctrine, గ్రాహ్య విషయము లేక సిద్ధాంతము, సూత్రము.

**teak, (టేక్)** 1) *n.* a hard, yellowish-brown, heavy, resinous wood of great strength and durability; teakwood, టేకు చెట్టు లేకకర్ర. 2) the large tree of the East Indies from which it comes, ఈస్ట్ ఇండియా నుంచి వచ్చు పెద్ద చెట్టు. 3) anyone of various other trees producing strong or durable timber, బలంగా ఉండి, మన్నికగా ఉండే ఏదైనా చెట్టు.

**teal, (టీల్)** *n.* a small, freshwater duck, అడవిబాతు, బుడ్డకోడి.

**team,** ★★★ **(టీమ్)** 1) *n.* two or more oxen or other animals harnessed together to work, బండికి కట్టెడు ఎడ్ల జత. 2) a number of people working or acting together, especially one of the sides in a game, అనేకులు ఒకే పనిచేయుచున్న వర్గము, ఆటలోని ఒక పక్షము వారు. 3) a brood or litter of animals, ఒకే రకపు జంతువుల సమూహము. 4) a family line, either of descent or posterity; offspring, lineage or descendants, ఒక కుటుంబము, వంశము, సంతతి, సంప్రదాయం ప్రకారం వచ్చినవారు.

**tea'pot, (టీపాట్)** *n.* a vessel in which tea is made, తేయాకునీళ్ళు కాచెడు పాత్ర.

**tea'poy, (టీపాయ్)** *n.* a small, three-legged table for serving tea, చిన్న మూడుకాళ్ల మేజా.

**tear,** ★★★ **(టే(ర్)),** 1) *vt.* to pull apart by force, claw to pieces; rend; sunder, చించు, చింపు. 2) lacerate, ఐరుకు. 3) to make (a hole) by pulling apart, పీకు, పెరుకు, sunder; రెండు ప్రక్కలకు లాగి బెజ్జము చేయు. 4) to make a hole or rent in by a pull; rip, లాగి బెజ్జము చేయు లేక విడిపోవునట్లు లాగు. 5) to move by pulling hard or violently; wrench; wrest, గట్టిగా లాగి కదులునట్లు చేయు. 6) to cut badly, తీవ్రముగా నరుకు. 7) wound, గాయపరచు. 8) to produce hostile, dissenting groups in; చించు, rend, విరోధి, జతకలవని వర్గాలను విభజించు. 9) divide; split, వేరుచేయు. 10) to plague, as with conflicts, వివాదాలతో విరోధం తెచ్చుకొను. 11) to make miserable; distress; sorrow; distract, తీవ్రబాధ, దుఃఖం, గాయాలతో విడిపోవు. 12) –*vi.* be rent; to be pulled apart; become torn, చిరుగు, చినుగు. 13) to make jerking snatches; claw, కుదుపుల వంటి లాగుటలు కల్పించు. 14) to shed tears; fill up with tears, కన్నీళ్ళోర్చు, కన్నీటితో నిండు. 15) –*n.* drop of salty water coming from the eye, (టేర్or టియర్) కన్నీటిచుక్క. 16) a bead of liquid condensed on anything, దేనిమీదనైనా ఘనీభవించిన ద్రవపు బొట్టు. 17) a small cavity or flaw, especially in glass, అద్దంలో చిన్న ఖాళీ. 18) a small, hardened drop of the fragrant gum or resin of frankincense or myrrh, used in making perfume or burned as incense, అగరు వంటి వృక్షరసము ఘనీభవించినది. 19) a torn place, especially in cloth; rent; hole, పగులు ఏర్పడిన స్థలం, ముఖ్యంగా వస్త్రంలో చీలిక, రంధ్రము. 20) the act of tearing, చించుట. 21) the process of being torn, చినిగిపోవుట.

**tear'ful, (టియ(ర్)ఫుల్)** 1) *a.* full of tears; weeping, కన్నీరు విడుచుచున్న, అశ్రుపూర్ణమైన, బాష్పములతో నిండియున్న. 2) inclined to weep, ఏడుపు వచ్చుచున్న. 3) causing tears; very sad, కన్నీరు పెట్టించు. 4) pathetic, విషాదమైన.

**tear'less, (టియ(ర్)లెస్)** 1) *a.* having no tears, కన్నీళ్ళు లేని. 2) unfeeling, కనికరము లేని.

**tease,** ★★ **(టీజ్)** 1) *vt.* to vex or worry by jokes, questions, requests, or the like; annoy; plague, తొందరచేయు, హింసపెట్టు, పీడించు, బాధించు. 2) to make a joke of without annoying, బాధించకుండా హాస్య ప్రసంగము చేయు. 3) make affectionate, good-humored fun of; chaff; ప్రేమతో, మంచి హాస్యముతో ఎగతాళిచేయు. 4) to sepa-

rate the fibres of; comb out; shred or card (as wool or flax), పీచు తొలగించు, దువ్వి తొలగించు, ఉన్నిని లేక నారను శుభ్రము చేయు. 5) to backcomb (hair), ఎగదువ్వు. 6) to raise nap on (cloth) by combing all the free fibres in one direction; teasel, పీచులుగా ఉన్న వాటినన్నింటిని నిక్కబొడుచు కొనునట్లు చేసి వస్త్రమును చేయు. 7) –*n.* a person who teases, especially a nagging child, మారాము చేసే బిడ్డ వంటి ఏడిపించువాడు. 8) the act of teasing, ఏడిపించుట.

**tea'spoon', (టీ స్పూన్)** 1) *n.* a spoon, smaller than a tablespoon, commonly used to stir tea or coffee. It is larger in America than in Britain, తేయాకునీళ్ళు కలిపెడి చిన్నగరిటె, టీ చెంచా. 2) a spoon used as a unit of measure in cooking. It holds one third as much as a tablespoon or 0.4928 centilitre, వంటలో కొలతకు ప్రమాణముగా తీసుకొను గరిటె, చెంచా.

**tea'spoon'ful, (టీ స్పూన్‌ఫుల్)** *n.* a standard unit of liquid measure in cooking, equal to one third tablespoonful, తేయాకు నీళ్ళ గరిటెడు.

**teat, (టీట్)** 1) *n.* the nipple of a female's breast or udder, from which the young suck milk, చనుమొన. 2) a rubber or plastic nipple on a baby's feeding bottle, పిల్లల పాలసీసాకు పైన బిగించే రబ్బరు లేక పాలపీక.

**teach'nic, (టెక్‌నిక్)** *a.* = technical, సాంకేతిక.

**tech'nical, ★★★ (టెక్నికల్)** 1) *a.* of or having something to do with the special facts of a science or art, యంత్రములు, పారిశ్రామిక విద్యల సం., పారిభాషికమైన. 2) of or having something to do with mechanical or industrial arts or with applied sciences, యాంత్రిక లేక పారిశ్రామిక కళలు లేక అనువర్తిత శాస్త్రాన్వయమునకు చెందిన. 3) technological, సాంకేతికమైన. 4) using technical terms; treating a subject technically, సాంకేతిక పదములను ఉపయోగించు. 5) of or having to do with an art, science, discipline, or profession, కళ, విజ్ఞానశాస్త్రం, అధ్యయనం లేక వృత్తికి సంబంధించిన. 6) judged strictly by the rules, as of a certain science, art, or game; strictly interpreted, కొన్ని శాస్త్రాలు, కళలు లేక ఆటలు నియమాలతో వివేచించిన, ఖచ్చితంగా అన్వయించిన. 7) (of a stock market, its prices, or trading) abnormally high or low because of heavy speculation, ఊహలవలన అసాధారణంగా ఎక్కువగా, తక్కువగా ఉన్న (స్టాకు మార్కెట్ ధరలు, వ్యాపారం).

**tech'nically, (టెక్నికల్లీ)** 1) *adv.* in a technical manner or respect, పరిభాషగా. 2) in technical terms, సాంకేతిక పరిభాషలో. 3) in a technical sense, సాంకేతికార్థంలో. 4) in accordance with technical methods, సాంకేతిక పద్ధతుల ప్రకారం.

**tech-nol'ogy, ★★★ (టెక్నాలజి)** 1) *n.* the science of the mechanical and industrial arts; applied science, యంత్రములు పారిశ్రామిక విద్యల గురించిన గ్రంథము; సాంకేతిక శాస్త్రము. 2) the body of tools, machines, materials, techniques and processes used to produce goods and services and satisfy human needs, మానవ అవసరాలను ఆదుకొనే పరికరాలు, యంత్రాలు, పదార్థాలు, సాంకేతిక కిటుకులు, విధానాల ద్వారా ఉత్పత్తి చేసే వస్తువులు, సేవలు. 3) a particular application of technology; any method, process, or system using special tools and techniques to achieve a goal, సాంకేతిక విధానం. 4) technical words, terms or expressions as used in an art or science, పరిభాష. 5) technical terminology or nomenclature, సాంకేతిక పరిభాష లేక నామీకరణము.

**tec'hy, (టెచి)** *a.* easily irritated or made angry; irritable; touchy, చిరచిరలాడెడు.

**ted, (టెడ్)** *vt.* to spread or scatter (new-mown grass) for drying, పరచి ఆరవేయు.

**te'dious, (టీడియస్)** 1) *a.* boring, విసుగు పుట్టించెడు. 2) tiresome, అలసట పుట్టించెడు. 3) long and tiring; irksome, అతి దీర్ఘమైన.

**te'dium, (టీడియం)** *n.* the condition of being wearisome; tiresomeness; tediousness, విసుగు.

**teem, (టీమ్)** 1) *vi.* bear, కను, ప్రసవించు. 2) produce, కాయు, ఫలించు. 3) be full, నిండియుండు.

**teem'ing, (టీమింగ్)** 1) *pa.* full, నిండియున్న, విస్తారము. 2) productive, ఫలించెడు.

**teens, (టీన్స్)** *n.pl.* the years of life from 13 to 19 inclusive; adolescence, పదమూడు నుండి పందొమ్మిది సంవత్సరములకు నడిమి వయస్సు, కిశోర ప్రాయము.

**teeth, (టీత్)** 1) *pl.* of *tooth.*–*vi.* cutor, develop. (–కు) పండ్లువచ్చు లేక మొలచు. 2) t. one of the hard, bonelike parts in the mouth, used for biting and chewing, నోటిలో గట్టిగా ఎముక వంటి కొరుకుటకు, నములుటకు ఉపయోగించునవి.



teeth

**teeth'ing,** (టీథింగ్) *n.* the process of growing or cutting teeth; dentition, పండ్లు మొలచుట.

**tee-to'tal,** (టీటోటల్) 1) *a.* entire, పూర్ణమైన, కేవలమైన. 2) of or having to do with total abstinence from alcoholic liquor, మద్య పదార్థములను పూర్తిగా విసర్జించుటకు సంబంధించిన. 3) urging total abstinence from alcoholic liquor, సంపూర్తిగా మద్యముపట్ల విముఖతకు సంబంధించిన. 4) pledged to drink no alcoholic liquor, మద్యపానములను ముట్టనని ప్రతిజ్ఞ చేసిన. 5) without exception; complete; entire, మినహాయింపు లేని, సంపూర్ణమైన, పూర్తి.

**tee-to'taler,** (టీటోటల(ర్)) *n.* a person who never takes alcoholic liquor, బొత్తిగ మద్యము తీసుకొనని వాడు.

**tee-to'talism,** (టీటోటలిజమ్) *n.* the principle or practice of total abstinence from alcoholic liquor, బొత్తిగ మద్యము మాను కొనుట.

**teg'ument,** (టెగమెంట్) *n.* skin, a natural covering; shell, capsule or cocoon; integument, తోలు, చర్మము.

**tele-g'ony,** (టెలీగని) *n.* the influence of a male by whom a female has previously conceived upon her subsequent offspring by another male, మొదటి మగని వలన సంతానము గల స్త్రీకి తర్వాతి మగల వలన సంతానము కలిగినప్పుడు సైతము ఆ సంతానములో గనబడు మొదటి మగని ప్రభావము (వాసన).

**tel'egram,** (టెలిగ్రామ్) *n.* a message sent by telegraph, తంతి వార్త.

**tel'egraph,** (టెలిగ్రాఫ్) 1) *n.* an apparatus, system or process for sending coded messages over wires by means of electricity, విద్యుద్వార్తావహ యంత్రము, మెరుపు తపాలు 2) *–vt.* to send (a message) by telegraph, మెరుపుతపాలు పంపు. 3) to send a message to (a person) by telegraph, మెరుపు తపాలు ద్వారా సమాచారమును పంపు.

**telegrapher,** (టెలిగ్రాఫర్) *n.* a person who sends and receives messages by telegraph, మెరుపు తపాలు పని తెలిసిన వాడు.

**tele-graph'ic,** (టెలిగ్రాఫిక్) *a.* fr. *telegraph.*

**te-leg'raphist** (టెలిగ్రాఫిస్ట్) telegrapher.

**te-leg'raphy,** (టెలిగ్రఫీ) *n.* the act of making or operating of telegraphs, మెరుపుతపాలు ద్వారా వర్తమానములు పంపు విద్య.

**tele-m'eter,** (టెలిమీట(ర్)) 1) *n.* a device for measuring heat, radiation, pressure, speed, or other quantity, and transmitting the information to a distant receiving station, భూమి కొలతలో అంతరములను నిర్ణయించి దూర ప్రాంతములో నున్న ఇంకొక కేంద్రమునకు తెలుపు యంత్రము. 2) anyone of various range finders used in surveying and gunnery, సర్వేక్షణలోను, ఫిరంగుల నిర్మాణంలోను దూరమును కనుగొను వానిలో ఒక మాపకము. 3) (Physics) a device to measure strains, వ్యాపన శక్తులను కొలుచు పరికరము.

**te'le-ol'ogy,** (టెలియోలజి) 1) *n.* the fact or quality of being purposeful, హేతు విద్య. 2) purpose or design as shown in nature, ప్రకృతిలో కనిపించు హేతువు, విధాన నమూనా. 3) the doctrine that mechanisms alone cannot explain the facts of nature and that purposes have causal power, యాంత్రికతలు మాత్రమే ప్రకృతి విషయాలను వివరించలేవని హేతువులు నిర్ణయశక్తి గలవి అని తెలుపు వాదము. 4) the doctrine that all things in nature were made to fulfill a plan or design, ప్రకృతిలో అన్ని వస్తువులు ఒక పథకాన్ని, ఒక పూర్వ నిబంధిత విధానాన్ని నెరవేర్చునని తెలిపే వాదం.

**tel'ephone,** ★★★ (టెలిఫోన్) 1) *n.* an apparatus for sending sound or speech to a distant point over wires usually by means of electricity, ధ్వని మిక్కిలి దూరమునకు విన బడునట్లు చేయు యంత్రము. 2) the process of or system for, doing this, దూరశ్రవణము లేక దూరశ్రవణము చేయుట. 3) *–v.t.* to talk to or summon by telephone. టెలిఫోన్ ద్వారా మాటలాడుట, పిలుచుట. 4) *–v.i.* to speak on the telephone. [Gr. *tele*, at a distance + *phone*, sound], టెలిఫోన్‌లో మాట్లాడుట.

**tel'escope,** ★ (టెలిస్కోప్) 1) *n.* an instrument for making distant objects appear nearer and larger, దూరదర్శిని, దుర్భిను. 2) *–v.t.* to force together one inside another, like the sliding tubes of some telescopes, కొన్ని దూరదర్శినుల గొట్టములో వలె ఒక దానిలోనికి ఇంకొకటి నొక్కబడు. 3) to bring together and shorten; condense, దగ్గరకు తెచ్చి సంక్షిప్తము చేయు. 4) *–v.i.* to fit or be forced together, one part inside another, like the parts of some telescopes, పట్టు లేక ఒక దానిలో ఒకటి పట్టునట్లు కొన్ని దూరదర్శినులలో వలె నొక్కబడు.

**tel'e-scop'ic, tel'e-scop'ical,** (టెలిస్కోపిక్, టెలిస్కోపికల్) 1) *a.* of or having to do with a telescope, దూరదర్శన యంత్ర సం., దుర్భినువలె ఈడ్చి నిడుపు చేయదగినట్లుగా గొట్టములు ఒకదానితో నొకటి పెట్టి ఏర్పరచబడిన. 2) obtained or seen by means of a telescope, దూరదర్శిని చేత చూపబడిన. 3) visible only through a telescope, దూరదర్శిని సహాయమున

మాత్రమే చూడబడిన. 4) far-seeing, దూరము చూడదగిన. 5) making distant things look clear and close, దూరపు వస్తువులు దగ్గరగాను, స్పష్టముగా చూడదగిన. 6) consisting of parts that slide one inside another like the tubes of some telescopes, కొన్ని దూరదర్శినిలోని వాని వలె ఒకదాని లోపల ఇంకొకటి యిముడునట్లు భాగములను కలిగి ఉన్న.

**te-les'copy,** (టెలిస్కోపి) 1) *n.* the science or practice of using telescopes, దుర్భినులు తెలుపు శాస్త్రము ఉపయోగించుట. 2) the science or practice of making telescopes, దుర్భినులు తయారుచేయు శాస్త్రమును తెలుపు శాస్త్రము.

**telespectroscope,** (టెలిస్పెక్ట్రోస్కోప్) *n.* an instrument consisting of a telescope with a spectroscope attached, దూరవర్ణ దర్శక యంత్రము.

**tele-thermometer,** (టెలిథెర్మోమీట(ర్)) *n.* any one of various thermometers whose readings are automatically transmitted, దూరస్థతా మాపకము.

**tell,** ★★★ (టెల్) 1) *vt.* to put in words; find a way of expressing; say; utter; express, relate narrate, చెప్పు, వివరించు, కథించు, తెలియజేయు. 2) say, speak, అను, పలుకు. 3) inform, ఒకనికి ఎరిగించు. 4) disclose, ప్రసిద్ధపరచు. 5) find out, కనుగొను, చెప్పుకొను, తెలిసికొను. 6) reckon, లెక్కపెట్టు, ఎంచు. 7) request, కోరు, అడుగు. 8) order, ఆజ్ఞాపించు. 9) to give an account of, వృత్తాంతమును వివరించు. 10) narrate, చెప్పు. 11) relate, కథించు. 12) report, నివేదించు. 13) to make known in words, మాటలలో వివరించు. 14) communicate, సమా చారము చెప్పు. 15) to inform; let know, తెలియజెప్పు. 16) to disclose (private matters), బయటపెట్టు (వ్యక్తిగత విషయములు). 16) reveal (a secret), రహస్యము (చెప్పు). 12) to order (a person to do something); say to; direct, ఒక పని చేయవలసినదిగా ఆజ్ఞాపించు. 13) command, నిర్దేశించు. 14) to say with assurance, హామీ ఇచ్చు. 15) be positive about, ఆశతో ఉండు. 16) to recognize well enough to identify, బాగా గుర్తుపట్టు. 17) to understand the difference between, మధ్య గల భేదమును తెలుసుకొను. 18) distinguish, ప్రత్యేకించు. 19) discriminate, తేడా తెలుపు. 20) to count one by one, ఒకటి తరువాత ఒకటి లెక్కించు. 21) to count (votes or voters), గణించు. 22) to declare formally or state publicly; announce; proclaim; publish, విధానం ప్రకారం ప్రకటించు, బహిరంగముగా ప్రకటించు. 23) –*vi.* to act as talebearer; report secrets; blab; tattle, వివరము చెప్పు. 24) take effect; (with *on* or *upon*), గుణము చేయు, ఫలించు. 25) to be effective, బాధించు, మార్పు కలుగజేయు, తగులు, తాకు, ఫలితము కలిగించు. 26) count for something; have an effect or force, ఒకదాని కొరకు లెక్కించు. 27) to talk idly without acting, పనిచేయకపోవలె మాట్లాడు. 28) –*n.* an artificial hillock or mound, కృత్రిమ కొండ,దిబ్బ.

✦ **తెలియజేయు అనే అర్థం వచ్చే ఇతర పదాలు :**

**tell :** to give information about something to somebody, ఒకరికి ఒక విషయం గురించి సమాచారం ఇచ్చు, చెప్పు.

**communicate :** to share information, idea or news with someone, ఒక విషయాన్ని లేదా సమాచారాన్ని పంచుకొను.

**mention :** to speak about something without giving much information, పేర్కొను.

**express :** to tell your feelings, an opinion, భావాలను, అభిప్రాయాన్ని వ్యక్తం చేయు.

**signify :** to tell your feelings, intention, అభిప్రాయాలను, భావాలను తెలియపరచు.

**inform :** to let somebody about something official, తెలియజేయు.

**intimate :** to let someone know what you think or mean in an indirect way, తెలియజేయు.

**convey :** to tell ideas or feelings, భావాలను, ఉద్దేశాలను తెలియజేయు.

**notify :** to tell officially somebody about something, అధికారకంగా తెలియజేయు.

**announce :** to tell about decisions, plans to the public, నిర్ణయం లేదా ప్రణాళికను ప్రజలకు ప్రకటించు.

**declare :** to tell something officially or publicly, ఒక విషయాన్ని, బహిరంగంగా ప్రజలకు చెప్పు.

**pronounce :** to tell something officially or publicly, విన్నది, చూసింది మరొకరికి తెలియజేయు.

**report :** to give people information about something you have heard, seen or done, విన్నది, చూసింది మరొకరికి తెలియజేయు.

**state :** to tell something in a careful and clear way, ఒక విషయాన్ని జాగ్రత్తగా, స్పష్టంగా చెప్పు.

**affirm :** to tell something firmly or publicly that something is true or that you support it, ఒక విషయం నిజమే అని నొక్కి చెప్పు లేదా రుజువుచేయు.

**disclose :** to give somebody information about something that was secret, రహస్యాన్ని బహిర్గతం చేయు.

**enlighten :** to give somebody information that they understand something better, జ్ఞానోదయం కలిగించు.

**tell'er,** (టెల్ల(ర్)) 1) *n.* a person who tells, especially a story; narrator, కథకుడు, కథను చెప్పువాడు. 2) one who counts, (సొమ్ము మొ.వి) లెక్కపెట్టువాడు. 3) a person who counts, especially bank cashier who takes in, gives out, and counts money, లెక్కించువాడు. 4) an official who counts votes, especially in a legislature, ఓట్లను లెక్కించు అధికారి.

**tellicheryy-bark, (టెలిచెరిబాక్)** *n.* కాకికొడిసె చెట్టు.

**telling, (టెలింగ్)** *a.* having effect or force; striking, గట్టిగ తాకెడు, గుణము చేసెడు, అమోఘమైన.

**tell'tale, (టెల్‌టేల్)** 1) *n.* tale-bearer; a person who tells tales on others; person who reveals private or secret matters from malice, చాడీలు చెప్పువాడు. 2) a warning sign; indication, హెచ్చరిక చిహ్నము, సూచన. 3) anyone of various indicators or recording instruments, such as a time clock, రికార్డు చేయు పరికరము. 4) (music) an indicator of the pressure of the air supply to an organ, ఒక వాయిద్యానికి పీడనము లేక ఎంత శక్తి సరఫరా అగుచున్నదో తెలుపు పరికరము. 5) a row of ribbons hung over a track before a tunnel, bridge or other low structure, to warn trainmen off the roofs of cars, సొరంగానికి ముందు గల దారిలో రైలు పనివారిని హెచ్చరించుటకు కట్టిన పట్టీల వరుస. 6) (nautical) a device above deck to indicate the rudder's position, ఓడ యొక్క ఉపరితలంపైన చుక్కాని స్థానమును తెలుపు పరికరం. 7) - a. telling what is not supposed to be told; revealing, చాడీలు చెప్పెడు.

**te-mer'ity' (టిమెరిటి)** *n.* reckless, boldness; rashness, వెర్రి సాహసము, అతి ధైర్యము లేక తెగువ.
 ***synonyms*** **:** boldness, daring.
 ***antonyms*** **:** caution, timidity.

**tem'per, ★★★ (టెంప(ర్))** 1) *vt.* to harden (glass or metals, especially steel) by heating and then cooling in oil, water or other liquid, వేరుపదార్థము కలిపి గుణము మార్చు. 2) to bring to a proper or desired condition by mixing or preparing, క్రమమైన పాళ్ల ప్రకారము మిశ్రము చేయు. 3) to moderate; soften, soothe, calm, మట్టుచేయు, శమనము చేయు, తీక్షణత తగ్గించు. 4) to check; restrain; curb, (లోహములను) పదును చేయు, పదును పెట్టు; ఆపు, నియంత్రించు, నిరోధించు. 5) to tune or adjust the pitch of (a musical instrument, or voice, or a note), ఒక వాయిద్యము యొక్క స్థాయిని సరిచేయు, నియంత్రించు. 6) to fit, adapt, or make suitable (to), సరిచేయు, అనుసరించు లేక సరిపోవునట్లు అమర్చు. 7) –*n.* state of mind; disposition; mood, nature, గుణము, స్వభావము, ప్రకృతి. 8) due mixture, క్రమమైన మిశ్రమము లేక చేరిక. 9) a calm state of mind., నెమ్మది, ఓర్పు, శాంతము. 10) the hardness, toughness, or flexibility of a substance, given by tempering, (లోహాదుల) పదును. 11) an angry state of mind, కోపము గల మానసిక స్థితి. 12) a substance added to something to modify its properties or qualities, దాని ధర్మములు, గుణములు మార్చుకొనుటకు ఒక పదార్థములో కలుపబడిన వేరొక పదార్థము. 13) a regulation; adjustment, సవరణ లేక నియంత్రణము. 14) a middle course; mean, మధ్యేమార్గము, మధ్య సరాసరి. 15) the temperament, గుణం, స్వభావం, ప్రవృత్తి.

**tem'perament, (టెంపరమెంట్)** 1) *a.* a person's nature; make-up; disposition, గుణము, స్వభావము. 2) an easily irritated, sensitive nature, తేలికగా రెచ్చిపోయే సున్నితత్వం. 3) moderation, మిత స్వభావము. 4) mitigation, ఉపశమనము, తగ్గించుట. 5) due regulation; దృఢముగా ఉండుట, consistency, క్రమమైన విధానపరచుట. 6) composition, రచన, నిర్మాణం. 7) climate, వాతావరణము. 8) temperature, ఉష్ణోగ్రత.

**tem'perance, (టెంపరెన్స్)** 1) *n.* the state or quality of being moderate in action, speech or habits; self-control, మితానుభోజనము, మితాహారము, మితపానము, నిగ్రహము, పరిమితత్వము. 2) the state or quality of being moderate in the use of alcoholic drinks, మితముగా మద్యమును తీసుకొనుట. 3) the principle and practice of not using alcoholic drinks at all, నిగ్రహించుకొని అసలు ఏ మాత్రము మద్యమును స్వీకరించకుండుట.

**tem'perate, (టెంపరేట్)** 1) *a.* moderate, మితమైన, అతి కాని. 2) abstemious, మితానుభోగియైన. 3) calm, mild, నెమ్మదియైన, శాంతమైన, తీవ్రముకాని. a t. climate = సమశీతోష్ణత.
 **synonyms :** calm, mild, sober.
 **antonyms :** excessive, intemperate.

**tem'perature, (టెంపరేచర్)** 1) *n.* the degree of heat or cold, శీతోష్ణస్థితి, శీతోష్ణ పరిమాణము. 2) moderation, మిత స్వభావము. 3) temperament, గుణము, స్వభావము.

**tem'pest, (టెంపెస్ట్)** 1) *n.* storm, a violent windstorm, usually accompanied by rain, hail or snow, తుఫాను, గాలివాన. 2) a violent disturbance, తీవ్రమైన అలజడి, ఆందోళన. 3) –*v.t.* to affect by a tempest, తుఫానుకు గురియగు.

**tem'pes'tuous, (టెంపెస్చ్యుయస్)** *a.* stormy, తుపానుగా నున్న.

**tem'plar, ★★ (టెంప్ల(ర్))** *n.* a member of a religious and military order called knights templars, founded among thecrusaders to protect the holy sepulcher and pilgrims to the holy land, ఒకానొక మత సంఘములో జేరిన యోధుడు, న్యాయశాస్త్రజ్ఞుడు.

**tem'ple,** **(టెంపుల్)** 1) *n.* a building used for the service or worship of a god or gods, గుడి, దేవాలయము, కోవెల. 2) any one of three buildings in ancient Jerusalem built at different times on the same spot by the Jews, church, ఒకచోటే యూదులు నిర్మించిన ప్రాచీన జెరూసలేమ్‌లోని మూడు దేవాలయాలలో ఒకటి. 3) a building set apart for Christian worship; church, క్రైస్తవుల ప్రార్థన కోసం వేరుగా ఉంచిన భవనం. 4) the services conducted there, చర్చిలో నిర్వహించు భగవంతుని సేవలు. 5) a place in which God specially dwells, భగవంతుడు ప్రత్యేకముగా ఉండు స్థలము. 6) the flattened part on either side of the forehead, కణత. 7) the bow of eyeglasses, కంటికడ ప్రక్కబోటు. కంటి అద్దాల మధ్య భాగం. 8) an apparatus in a loom for keeping cloth stretched to its proper width, మగ్గంలో వస్త్రం బిగుతుగా ఉంచటానికి ఉపయోగపడే పరికరం.

**tem'poral,** **(టెంపరల్)** 1) *a.* connected with life in the world, rather than spiritual life, ఐహికమైన, ప్రాపంచికమైన. 2) secular, ఈలోక సం. 3) civil; political, రాజకార్య సం. 4) lasting only for a short time; transitory, అనిత్యమైన. 5) relating to grammatical tenses or the expression of time in a language, pert to time, కాల సం. 6) pert. to or in the region of the temples, తలయందలి కణత సం.

**tem'porarily,** **(టెంపరరిలీ)** *adv.* for a time, not permanently, కొంతకాలము వరకు, తత్కాలమునకు.

**tem'porary,** **(టెంపరరి)** 1) *a.* lasting for or relating to a limited time; not permanent, కొంచెము కాలము మాత్రముండెడు. 2) transient, అనిత్యమైన. 3) – *n.* somebody who is hired to work in an office or other work place for a limited time only, స్వల్పకాలమునకు మాత్రమే పనిచేయువాడు, తాత్కాలిక ఉద్యోగి.

**synonyms :** brief, provisional.
**antonyms :** lasting, permanent.

**tem'porize,** **(టెంపరైజ్)** 1) *vi.* to evade immediate action or decision in order to gain time, avoid trouble or otherwise put off something, కాలానుసారముగా నడచుకొను, సమయోచితముగా ప్రవర్తించు. 2) to make or discuss terms, షరతులను ఏర్పరచు, చర్చించు. 3) negotiate, బేరసారములాడు.

**tempt,** ★★ **(టెంప్ట్)** 1) *vt.* seduce, మోహింపజేయు. 2) entice, మరులు కొలుపు. 3) test, try, పరీక్షించు, శోధించు. 4) to make or try to make (a person) do something, దుష్కృత్యము చేయ పురికొలుపు. 5) to appeal strongly to; attract, మనస్సునాకర్షించు. 6) to induce or persuade, ప్రేరేపించు. 7) to provoke, దుర్బుద్ధి చెప్పు.

**temp-ta'tion,** ★★ **(టెంప్టేషన్)** 1) *n.* the act of tempting. enticing, seduction, దుష్కృత్యము చేయ పురికొలుపుట, ప్రేరేపణ. 2) the fact or condition of being tempted, ఆకర్షణ, మనోవికార హేతువు, ఎర. 3) a thing that tempts, మనస్సును ప్రలోభ పరచునది.

**tempt'er,** **(టెంప్ట(ర్))** 1) *n.* satan, దుర్బోధకుడు. 2) the devil, ఎరచూపి వంచించువాడు.

**tempting,** **(టెంప్టింగ్) a.** that tempts; alluring; inviting, మనస్సునాకర్షించెడు, మరులు కొలిపెడు.

**tempt'ress,** **(టెంప్ట్రిస్)** *n.* a woman who tempts, మరులుకొలుపునది.

**ten,** **(టెన్)** 1) *a.& n.* one more than nine; 10, పది, తొమ్మిదికంటే ఒకటి ఎక్కువ. 2) a set of ten persons or things, పది మంది వ్యక్తులు లేక పది వస్తువుల సమూహము. 3) a playing card, throw of the dice, billiard ball or other playing piece, with ten spots or a "10" on it, పది అంకెపై గల పేకముక్క, జూదపు పలక, లేక ఇతర ఆట వస్తువు. 4) a ten-dollar bill, పది డాలర్లనోటు. 5) a ten-pound note, పది పౌన్ల నోటు లేక పది రూపాయల నోటు.

**ten'a-bil'ity,** **(టనబిలిటి)** *n.* the fact or quality of being tenable, రక్షణీయత, సాధింప లేక ప్రతిపాదింపదగి యుండుట.

**ten-able,** **(టెనబల్)** 1) *a.* capable of being defended in a battle, రక్షణీయమైన. 2) capable of being occupied or held by a particular person successfully against an enemy attack, ప్రతిపాదనీయమైన, సాధింపదగిన. maintainable, నిరూపింపదగిన.

**synonyms :** credible, rational.
**antonyms :** faulty, untenable.

**te-na'cious,** **(టెనేషస్)** 1) *a.* difficult to loosen, shake off or pull away from, గట్టిగ పట్టుకొనెడు. 2) capable of absorbing or retaining a large store of information and of recalling details accurately, చాలాకాలము జ్ఞాపకము ఉంచుకొను. 3) tending to stick firmly to any decision, plan or opinion without changing or doubting it, విడువని, వదలని. 4) holding fast, హఠము గల. 5) cohesive, అంటుకొనెడు, జిగటయైన.

**synonyms :** adamant, firm, steadfast.
**antonyms :** loose, slack, weak.

**te-nac'ity,** **(టెనేసిటి)** 1) *n.* the quality of being sticking or clinging to something else especially a surface, గట్టిగ పట్టుకొనెడు గుణము. 2) the condition of sticking firmly to any decision plan, or opinion, holding fast, వదలని గుణము. 3) cohesiveness, అంటుకొనుట.

**tenancy,** **(టెనన్సి)** 1) *n.* a period of time when a piece of property like house or farm is legally occupied and used by somebody paying an agreed rent, తత్కాలానుభవము, ఆక్రమణము లేక స్వాధీనము. tenure, exclusive possession of property or land owned by somebody else for a fixed period, కౌలు తీసుకొని యుండుట.

**ten'ant,** ★★ **(టెనంట్)** 1) *n.* a person paying rent for the temporary use of the land or buildings of another person, బాడుగకు ఉండువాడు. 2) somebody living in or on a particular piece of property, కాపురమున్నవాడు. 3) dweller, occupant; lessee, రైతు. 4) –*vt.* to like in or an another person's property as a tenant, కాపురముండు, నివసించు, బాడుగకు ఉండు. 5) hold, occupy, possess as, a tenant; inhabit, కౌలు తీసుకొనియుండు. 6) – *v.i.* to reside; dwell; live (in), నివసించు.

**ten'antry,** **(టెనెంట్రి)** 1) *n.* the body of tenants, రైతులు. 2) all the tenants or tenant farmers especially all those hiring property from a particular land owner on an estate, కౌలుదారులు.

**tend,** **(టెండ్)** 1) *vt.* to take care of, కాచు. 2) look after, కాపాడు. 3) attend to, watch, జాగ్రత్త తీసుకొను. 4) –*vi.* to move (toward); be directed (toward); move in a direction, ఒక దిక్కునకు పోవు. 5) contribute, have a leaning; aim; to be apt; be likely; to be generally inclined or likely to react or behave in a particular way, or be in the habit of doing something, కారణమగు, భావించు, ఉద్దేశించు, గురించి.

**tenden'cious,** **(టెండెన్షస్)** 1) *vi.* having a bias or tendency, ఉద్దిష్టమతమునకు దారి చూపెడు. 2) not impartial, నిష్పక్షపాతము కాని.

**tend'ency,** ★★ **(టెన్‌డెన్సి)** 1) *n.* a natural disposition to move, react, or act in some direction or toward some point, end or result, పోబడి, జాడ, కార్యము జరుగునున్న విధము యొక్క వైఖరి. 2) a character or quality that makes it likely that something will happen, ఉన్ముఖత. 3) aim; an inclination; leaning, ఉద్దేశము, అభిప్రాయము. 4) a gradual but steady progress, development or shift of opinion in a particular direction, ఒక అభిప్రాయము వైపు మొగ్గుట.

**ten'der,** ★★ **(టెండర్)** 1) *a.* not hard or tough; soft, మృదువైన, మెత్తని. 2) youthful, లేత. 3) weak, బలహీనమైన. 3) kind, కనికరము గల, దయాళువైన. 4) delicate, నొప్పి లేక వ్యసనమునకాస్పదమైన. 5) soft; subdued, మెత్తని, తీవ్రత లేని. 6) kind; affectionate; loving, దయ గల, వాత్సల్యము గల, ప్రేమించెడు. 7) not rough or crude; gentle, అనాగరికము కాని, సాధువైన. 8) young; immature, చిన్నప్రాయము గల, పరిణతి లేని. 9) sensitive; painful; sore, నొప్పి పొందెడు. 10) feeling pain or grief easily, తేలికగా బాధను, దుఃఖమును పొందు. 11) sensitive to insult or injury; ready to take offense, అవమానానికి, బాధకు తేలికగా ప్రతి స్పందించు. 12) considerate or careful, గమనిక గల, జాగ్రత్త గల. 13) –*n.* a formal offer, ఇవ్వబోవుట, లేక చేయబోవుట. 14) the thing offered, ఇవ్వబోయినది. 15) the small car that carries wood, coal and water or oil, attached behind a locomotive, ధూమయంత్రము వెనుకకు నీటిని, బొగ్గును తీసికొనిపోవు బండి. 16) a boat or small ship used for carrying supplies and passengers to and from larger ships, పెద్ద ఓడల దగ్గరికి తీరము నుంచి అవసర వస్తువులు ప్రయాణీకులను తీసుకొనిపోవు పడవ, చిన్న ఓడ. 17) a small boat carried on or towed behind a larger boat or a ship for similar use, పెద్ద పడవ వెనుక చేర్చు చిన్న పడవ. 18) (law) an offer of, as of money or goods, to satisfy a debt or liability, అప్పును తీర్చుటకు ప్రతిపాదించు ధనము, వస్తువులు మొదలగునవి. 19) a bid to supply or purchase, సరఫరా చేయుటకు, కొనుటకు, సేవలు చేయుటకు చేయు వ్యాపార ప్రతిపాదన. 20) –*vt.* offer, present for acceptance, ఇవ్వబోవు, ఇచ్చెదనని ఒప్పుకొను.

**ten'der-heart'ed,** **(టెండర్ హా(ర్)టెడ్)** 1) *a.* kindly; sympathetic, దయార్ద్ర హృదయుడైన. 2) easily moved, as by pity or sorrow, మెత్తని మనసు గల.

**ten'derly,** **(టెండర్లీ)** 1) *adv.* gently, soft, మృదువుగా, దయతో. 2) not hard or tough, నొప్పించకుండ.

**ten'derness,** **(టెండర్‌నెస్)** 1) *n.* softness, మృదుత్వము. 2) delicacy, సుకుమారత. 3) youth, లేతదనము. 4) kindness, ఆర్ద్ర హృదయత, దయ.

**ten'don,** **(టెండన్)** *n.* a tough, strong band or cord of tissue that joins a muscle to a bone or some other part and transmits the force of the muscle to that part; sinew, స్నాయువును ఎముకను కలిపెడు త్రాడువంటి నరము, స్నాయు బంధనము.

**ten'dril,** **(టెండ్రిల్)** *n.* a twisting, threadlike part of a climbing plant that attaches itself to something and helps support the plant, వేఱొక దానిపై చుట్టుకొను సర్పిలము వంటి సన్నటి చిన్న తీగ లేక లత.

**ten'ement,** **(టెనిమెంట్)** 1) *n.* dwelling, వాస స్థలము. 2) rented house, బాడుగ యిల్లు. 3) land taken on lease. [OF., fr. L. *tenure,* to hold.], రైతు పుచ్చుకొనిన భూమి.

**ten'et,** **(టెనెట్)** *n.* doctrine, a doctrine, principle, belief, or opinion held as true by a school, sect, party or person, అభిప్రాయము, సిద్ధాంతము.

**ten'nis,** ★★ **(టెనిస్)** *n.* a game played by two or four players on a special court, in which a ball is hit back and forth over a net with a racket; lawn tennis, ఒక విధమైన బంతి ఆట, టెన్నీసు ఆట.

**tennis-court,** **(టెనిస్ కోర్ట్)** *n.* a level, rectangular area divided by a low net stretched across its centre, prepared and marked out for playing the game of tennis, టెన్నీసు క్రీడా స్థలము, బంతులాడు స్థలము.

**tennis elbow,** **(టెనిస్ ఎల్బో)** *n.* inflammation or bursitis of the elbow, commonly associated with tennis and certain other sports, టెన్నిస్ మోచేతి వాపు.

**tennis racket,** **(టెనిస్ రా'కెట్)** *n.* the racket used in tennis, టెన్నిస్ బంతిని తట్టెడి అల్లిక చట్రము.

**tennis shoes,** **(టెనిస్ షూస్)** *n.* any pair of various shoes with rubber soles, worn for tennis; sneakers, టెన్నిస్ ఆట ఆడునప్పుడు ధరించు ప్రత్యేక పాదరక్షలు, టెన్నిస్ పాదరక్షలు.

**tennist,** **(టెనిస్ట్)** *n.* a tennis player, టెన్నిస్ క్రీడాకారుడు (ఆటగాడు).

**tenno or teno,** **(టెనో)** *n.* a title of the emperor of Japan, జపాన్ చక్రవర్తి యొక్క బిరుదు.

**ten'on,** **(టెనన్)** 1) *n.* the end of a piece of wood cut so as to fit into the mortise in another piece and so form a joint, రెండు కర్రలు కూర్చుటలో నొకదాని చివరను చెక్కు కుసి. 2) – *vt.* to make a tenon on a piece of wood, కొయ్యకు కుసిని చెక్కు. 3) to join two pieces of wood using a tenon, కుసి చేర్చి కొయ్యముక్కలను ఒకటిగా కూర్చు.

**ten'or,** **(టెనర్)** 1) *n.* nature, గుణము, స్వభావము. 2) purport, అభిప్రాయము, తాత్పర్యము. 3) course, ధోరణి, రీతి. 4) the highest natural male singing voice of an adult, ఉచ్చ స్థాయిలోని పురుష కంఠస్వరము. 5) an instrument with a range similar to a tenor voice, ఉచ్ఛస్థాయిలో స్వర ముందు వాయిద్యము. 6) the direction in which something is standing moving, అభివృద్ధి చెందుచున్న మార్గదిశ. 7) the over all nature, pattern or meaning of something, especially a written or spoken statement, ఒకదానిని గురించి తెలుపుచున్న ముఖ్య విషయము. 8) an exact copy or transcript of a document, ఒక పత్రము యొక్క యథాతథమైన చెప్పబడిన విషయము. 9) the period of time over which cash flows are exchanged with a swap contract, బిల్లు చెల్లింపవలసిన సమయము.

**tense,** ★ **(టెన్స్)** 1) *n.* the form of a verb that shows the time of the action or state expressed by the verb. Eg: 'He obeys' is in the present tense. 'He obeyed' is in the past tense. 'He will obey' is in the future tense, (వ్యాకరణమునందు) క్రియ యొక్క కాలము. 2) a set of such forms for the various persons, వివిధ పురుషములకు క్రియా రూపము. 3) –*a.* stretched tight; strained to stiffness, బిగువుగానున్న. 4) strained; keyed up, బిగించిన. 5) (Phonetics) pronounced with the muscles of the speech organs relatively tense, ధ్వని అవయవాలు బిగించి పలికిన.

***synonyms :*** anxious, exciting.
***antonyms :*** calm, relaxed.

**ten'sion,** ★★★ **(టెన్షన్)** 1) *n.* stretching, ఈడ్చుట. 2) stretched, ఈడ్వబడి యుండుట. 3) tightness, strain, బిగువు, బిర్రు. 4) the act of stretching, బిర్రుగా బిగియుట లేక బిగించుట. 5) a stretched condition, బిగిసి ఉన్న స్థితి. 6) mental or nervous strain, మానసిక లేక నరాల ఒత్తిడి. 7) a strained condition, ఒత్తిడి. 8) stress caused by the action of a pulling force, లాగే శక్తి వలన కలిగిన పరిస్థితి. 9) a device to control the pull or strain on something, ఒకదానిపై గల ఒత్తిడి లేక బిగిసిన స్థితిని నియంత్రించు పరికరము, విధానము. 10) electromotive force or voltage, విద్యుచ్ఛాలక బలము లేక వోల్టేజి. 11) –*v.t.* to make tense; tighten, ఒత్తిడి కలిగించు, బిగించు, లాగు. 12) draw out, లాగు.

**tent,** ★★★ **(టెన్ట్)** 1) *n.* pavilion; movable shelter made of canvas or skins supported by a pole or poles, డేరా, గుడారము. 2) a tentlike device to regulate the temperature and humidity of the air in treating certain respiratory diseases, కొన్ని రకాల శ్వాసావయవ రోగాల నిరోధానికి వాడే డేరా వంటి విధానము. 3) –*vi.* pitch at, డేరా (ను) వేయు. 4) encamp in a tent; to live in or as if in a tent, డేరాలలో ఉండు. 5) –*vt.* over with at, to cover with or as if with a tent, డేరా వేసి కప్పు. 6) to put up or lodge in a tent or tents, గుడారములో ఉండు.


tent

**ten'tative,** **(టెన్టేటివ్)** 1) *a.* done as a trial or experiment; experimental, ప్రయత్నించెడు. 2) hesitating, వెనుక ముందులాడు, తటపటాయింపు. 3) –*n.* a trial; experiment, ప్రయత్నము, ఎట్లనో తెలియుటకు చేసి చూచుట.

***synonyms :*** cautious, provisional
***antonyms :*** conclusive, final.

**tent'er, (టెన్టర్)** *n.* a framework on which cloth is stretched so that it may set or dry evenly without shrinking, చట్రములపై బట్టలను లాగి, పరచుటకు పనికివచ్చు యంత్రసాధనము.

**tenterhook, (టెంటర్‌హుక్)** *n.* one of the hooks or bent nails that hold cloth stretched on a tenter, సిల్లు, బట్టలు ఆరవేసే యంత్రానికి ఉండే కొక్కాలలో ఒకటి.

**tenth, (టెన్త్)** 1) *a.* & *n.* next after the ninth, తొమ్మిది తరువాతది. 2) last in a series of 10, పదియవ, పదియవది. 3) one of 10 equal parts, పదియవ భాగము.

**te-nu'ity, (టెన్యూటి)** 1) *n.* slightness, పలుచన. 2) thinness, సన్నని. 2) rarefied condition, పలుచదనము.

**ten'uous, (టెన్యుఅస్)** 1) *a.* thin or slight; slender, పలుచని, సన్నమైన. 2) not dense; rare; rarefied, పలుచని, ద్రవమైన. 3) not based on anything significator substantial, స్థిరమైన దానిపై ఆధారపడని. 4) thin or diluted in consistency, సజలమైన.

**tenuous'body, (టెన్యుఅస్ బాడి)** a body in a tenuous form or in the form of a spirit, లింగ శరీరము, సూక్ష్మదేహము.

**ten'ure, (టెన్యూర్)** 1) *n.* the act or fact of holding or possessing, స్వాధీనము, అనుభవము. 2) the length of time of holding or possessing, ఒప్పంద కాలము. 3) the manner of holding something, such as land or buildings, from a feudal lord or superior, ఒప్పంద విధానము, షరతులు మొదలైనవి. 4) conditions or terms on which anything is held or occupied, రైతుచేసికొనిన ఒడంబడిక. 5) permanent status, granted after a period of trial, especially to a member of a faculty, శాశ్వత ప్రాతిపదికన చేసుకొన్న ఒప్పందము.

**tep'efy, (టెపిఫై)** 1) *vt.* & *vi.* to make or become tepid, కొంచెము వేడిచేయు లేక వేడియగు. 2) to make slightly warm, నులి వెచ్చన అగు.

**tep'id, (టెపిడ్)** 1) *a.* slightly warm; moderately or slightly warm, కొంచెము వేడియైన. 2) luke warm, గోరువెచ్చని. 3) showing little enthusiasm or warmth, ఎట్టి ఆసక్తి కలిగించని.

**'tera- (టెరా)** a prefix in combining forms denoting a factor of $10^{12}$, (eg : *teraflop*, *terawatt etc.,*), మిలియన్ మిలియన్‌ల వంతును తెలిపే పదాల ముందు చేర్చే ప్రత్యయము.

**'teraflop (టెరఫ్లాప్)** *n* : a unit of computing speed equal to million million floating point operations per second, కంప్యూటర్‌లో సెకనుకు. మిలియన్ మిలియన్ పాయింట్లు కదిలే వేగ ప్రమాణము.

**'terawatt (టెరవాట్)** *n* : a unit of power equal to million megawatts, ($10^{12}$ watts), మిలియన్ మెగావాట్ల విద్యుచ్ఛక్తి పరిమాణము.

**ter'centenary (టర్)సెంటినరి)** *n* : three hundredth anniversary, త్రిశత వార్షికోత్సవము.
**tercentennial** - *adj;*

**te-pid'ity, tep'idness, te'por, (టెపిడిటి, టెపిడ్‌నెస్, టెపోర్))** *n.* కొంచెము వేడిమి, moderate warmth.

**terete, (టెరిటి)** 1) *a.* having a cylindrical or slightly tapering form, గుండ్రని, స్థూపాకారముగా లేక కొద్ది సూచి ఆకారముగా ఉన్న. 2) rounded and smooth, గుండ్రంగా ఉన్నట్టి.

**teretology, (టెరిటాలజి)** *n.* the scientific study of visible conditions caused by the interruption or alteration of normal development, ఉత్ప్రకృతి జంతువిద్య, సహజ ఎదుగుదల నిరోధము లేక మార్పు జరిపించెడి విషయముల అధ్యయనము.

**'teribinth (టెరిబింత్)** *n* : a tree yielding a resin formerly used as a source of turpentine, పూర్వం టర్పెంటైన్ ఆయిల్ తయారుచేయటానికి ఉపయోగించే ఒక రకం జిగురును ఇచ్చే వృక్షము.

**term, ★★★ (టర్మ్)** 1) *n.* word, expression; the words that somebody uses or specifically chooses to use when speaking or writing, మాట, పదము. 2) the length of times that something lasts, with a fixed or specified beginnings and end, often a period during which somebody holds a specific appointment or office, any limited time, నిర్ణీత కాలము. 3) a period of business; a length of time over which a political legal body. eg. a parliament or court of law regularly assembles and carries out its formal duties, కార్యనిర్వాహక కాలము. 4) one of the section of the academic year during which students attend a college, school or university and receive regular tuition, విద్యా సంవత్సర కాలము. 5) boundary, సీమ, ఎల్ల, పర్యంతము, అవధి, తుద. 6) a particular word or combination of words especially one used to mean something very specific or one used in a specialized area of knowledge or work, లెక్కలలోని కత్తెము; ఒకదాని పేరు లేక పదము. 7) t-s = ఒడంబడికలో ఉభయపక్షముల వారు సమ్మతించు నిబంధనలు. 8) the treatment given by one person or the opinions or attitudes

they have or express towards each other; stipulations, ఒప్పంద షరతులు. 9) the particular requirements laid down formally in an agreement or contract or proposed by one side when negotiating an agreement. Be on good t-s = స్నేహితులుగా నుండు. Come to t-s = సమాధానపడు. 10) *–vt.* name, అను, పేరు పెట్టు, నామమిచ్చు.

**ter'magant, (టామగన్ట్)** 1) *n.* a woman who is very strict or who tries to tell people what to do in an unpleasant way, shrew, గయ్యాళి, జగడగొండియైన స్త్రీ. 2)*–a.* quarrelsome, గయ్యాళియైన.

**ter'minable, (టామినబల్)** 1) *a.* that can be ended, ముగియదగిన. 2) coming to an end after a certain term, కొంతకాలము తరువాత అంతమగు, పూర్తి అగు.

**ter'minal, ★★ (టామినల్)** 1) *a.* forming or found at the extreme point or limit of something or relating to the very end of something, తుదనున్న, తుదయైన. 2) inevitably but often gradually leading to the death of the person affected by the condition, మరణము కలుగజేయు. 3) forming the end, తుద సం. 4) for or concerned with the patients with a terminal condition, చనిపోయెడి రోగులకు సంబంధించిన. 5) extremely intense or overwhelming, తీవ్రమైన. 6) at the end of a stem, stalk or branch, కొమ్మకు, కాండముకు చివర. 7) *–n.* a building or complex containing facility needed by transport operation or passengers at either end of a travel or shipping route by air, rail, road or sea, తుద, కొన, చివర, end; ఒక మార్గములో చివరగల స్టేషను. 8) a conductor attached at the point where electricity enters or leaves a circuit. eg. on a battery, విద్యుత్ వాహకము యొక్క చివరిభాగం. 9) a remote input or output device linked to a computer or a combination of such devices. Eg. a key board and a video display, కంప్యూటర్ కలిపిన పరికరము. 10) an ornamental carving or figure at the end of a larger structure, అలంకారపు చెక్కడపు పని.

**ter'minate, (టామినేట్)** 1) *vt.* to bring to an end, ముగించు. 2) put an end to, తుదముట్టించు. 3) end, సమాప్తిచేయు. 3) to occur at or form the end of, చివర నుంచి ఏర్పడు లేక జరుగు. 4) bound, హద్దు ఏర్పడు. 5) limit, పరిమితమగు. 6) to dismiss from employment, ఉద్యో గము నుంచి తొలగించు. 7) *–vi.* end, stop, to come to an end; cease; close, అంతమునకు వచ్చు, సమాప్తి పొందు, నిలిచిపోవు. 8) to form an end or limit; stop short, అంతమును లేక హద్దును నిర్మించు. 9) to result, ఫలితము వచ్చు. 10) to dismiss an employee or employees, ఉద్యోగి లేక ఉద్యోగులను నౌకరి నుంచి తీసివేయు.

**ter'mi-na'tion, (టామినేషన్)** 1) *n.* the act of ending or the fact of being ended; end, తుద, చివర, అంతము. 2) completion, ముగింపు; సమాప్తి. 3) result, conclusion, అవసాన ఫలము. 4) an end part; limit, అంత్యభాగము, హద్దు. 5) the ending of a word, పదాంతము. 6) outcome, ఫలితము. 7) result, ఫలము.

**terminator, (టామినేట(ర్))** 1) *n.* a person or thing that terminates, ముగింపు చేయువాడు, తొలగించు వ్యక్తి. 2) (Astronomy) the line separating the light and dark parts of the disk of the moon or a planet, ప్రకాశాప్రకాశరేఖ. 3) circle of illumination, కాంతి పరివేషము.

**ter'mi-nol'ogy, ★ (టామినోలజి)** 1) *n.* the special words or terms used in a science, art, business or other endeavor, పరిభాష. 2) the doctrine or scientific study of terms, పదముల అధ్యయనము లేక పదానుక్రమణికాధ్యయనము.

**ter'minus, (టామినస్)** 1) *n.* end, అంతము. 2) boundary, కడ.

**tern, (టాన్)** 1) *n.* anyone of a group of sea birds, related to the gulls but with a more slender body and bill, long pointed wings, and usually a long forked tail, రీవపిట్ట (గోదావరిజిల్లా). 2) a ternary, త్రయము. 3) trio, త్రికము. 4) triad, ముగ్గురు, మూటి గుంపు. 5) a combination of three winning numbers drawn in a lottery, లాటరీలో బహుమతి గెలుచుకొన్న మూడు సంఖ్యల కలయిక. 6) a prize won by the holder of such a combination, ఇట్టి మూడు సంఖ్యల కలయికను గెలుచుకొన్న పోటీదారుడు.

**ter-nary, (టెర్నరి)** 1) *a.* proceeding by threes; మూడుగల, consisting of three, మూడేసి గల. 2) *–n.* triad; a set or group of three; trio; triad, మూడు, త్రికము. 3) a number that is a multiple of three, మూడు యొక్క గుణకము.

**ter'ra, (టెరా)** 1) *n.* the earth, భూమి. 2) earth, మన్ను. 3) any part of the lunar surface that is not one of the maria, చంద్రుని ఉపరితలంలో పెద్ద చీకటి మైదానం తప్ప ఏ ప్రాంత మైనా. 4) a goddess of the earth, భూదేవి.

**ter-ra'ce, ★★ (టెర్రస్)** 1) *n.* a raised level space, ఉన్నతముగాను సమముగాను ఉండు స్థలము. 2) a flat roof of a house, చప్పరము, పైకప్పు లేని మిద్దె లేక మేడ, డాబా. 3) an outdoor space, usually paved or tiled, near a house, used for lounging or dining, ఇంటి బయట ఉండు బయలు. 4) the flat roof of a house, especially, ఇంటి యొక్క చదునైన పైకప్పు. 5) a street along the side or top of a slope, వాలు ప్రదేశం వెంట లేక వాలు ప్రదేశం పైన ఉండే వీధి.

**ter'ra-cotta,** **(టెర్రకోట)** 1) a kind of hard, often unglazed, and usually brownish-red or cream-colored earthenware, used for vases, statues, and decorations on buildings, ఎఱ్ఱమన్ను, జేగురుమట్టి. 2) an object made of this substance, బంకమట్టి బొమ్మలు. 3) a dull brownish red, ముదురు గోధుమ ఎరుపు రంగు.

**ter-ra-culture,** **(టెరకల్చర్)** 1) *n.* agriculture, భూవ్యవసాయము. 2) earthculture, కృషి.

**terracognita,** **(టెరకాగ్నిట)** తెలిసిన దేశము.

**terraincognita,** **(టెరైన్ కాగ్నిట)** 1) (L); region that is unknown or has not been explored; an unknown country, ఎవరికిని తెలియని దేశము. 2) a subject or area of knowledge that has not been explored and about which nothing is known, ఇప్పటివరకు తెలియని విషయము.

**terrac'iform,** **(టెరాసిఫామ్)** *a.* in the form of terraces, మెట్లు మెట్లుగా తీర్చిన.

**terra firma,** **(టెరాఫామ)** *n.* solid ground in contrast to water or air, జలము, గాలి కాక గట్టి భూమి.

**terrace epoch,** **(టెరస్ ఎపోక్)** (geol.) the time just after the last ice sheet, when streams developed terraces from valley plains agraded by river deposits during glaciation, జలఘనీభవన సమయమున జలప్రవాహము చదును ప్రదేశములందు సోపాన మేర్పడునట్లు వండలి మట్టి జారవిడిచి, తుది హిమ ఫలకము ఏర్పడిన విశిష్ట కాలమునకు ఆసన్నముగ నుండు భూయుగము, శకము.

**ter-rain,** **(టెరెయిన్)** 1) *n.* an area of ground considered, by its size and location to be fit for a specific purpose as, for a battle or erection of fortifications, పరిమితి పరిసరములబట్టి యుద్ధము దుర్గ నిర్మాణము మొ. నిర్ణీత ప్రయోజనములకు తగినదని నిశ్చయింపబడిన స్థలము. 2) a section of the earth's crust that is defined by clear felt boundaries with stratigraphic and structural properties that distinguish it from adjacent rocks, terrane, భూ పొరల క్రమ భంగం గల నేల.

**ter-ra'queous,** **(టెరాక్వియస్)** 1) *a.* consisting of land, జలస్థలాత్మకమైన. 2) living in land and water, as a plant, (మొక్కలవలె) నీటిలోను నేలపైనను జీవించగల.

**ter-ence, ter-res'trial,** **(టెరన్స్, టెరెస్ట్రియల్)** 1) *a.* of the earth, not of the heavens, భూగోళ సం. 2) having to do with the earth, ఇహలోకము సం. 3) of the land, not water, నీరుగాక భూమికే సంబంధించిన. 4) living on the ground, not in the air, water, or trees, గాలిలోను, నీటిపైనను, చెట్లపైనను కాక భూమిపైననే బ్రతుకు. 5) growing on land; growing in the soil, నేలపై పెరుగు, భూమిపై పెరుగు. 6) worldly; earthly, భూ సంబంధమైన, ఇహలోక సంబంధమైన. T. circle = భూవృత్తము, T. Meridian = భూమ్యోత్తరము.

**ter'rible,** ★★★ **(టెరిబల్)** 1) *a.* fearful, terrific, awful, భయంకరమైన, ఘోరమైన, ఉగ్రమైన, తీవ్రమైన. distressing; అతి. 2) severe, extremely bad or unpleasant, తీవ్రంగా దుర్మార్గకరము, అయిష్టకరమైన.

**ter'ribly,** ★★ **(టెరిబ్లి)** 1) *adv,* in a terrible manner, భయంకరముగా. 2) dreadfully, ఉగ్రముగా; మిక్కిలి. 3) extremely, తీవ్రంగా. 4) very, చాలా.

**ter'rier,** **(టెరియ(ర్))** *n.* a kind of small, active, intelligent, and courageous dog, formerly used to pursue prey into its burrow, ధైర్యము గల ఒక జాతి చిన్న కుక్క.

**ter'rific,** ★ **(టెరిఫిక్)** 1) *a.* causing terror; inspiring a sense of terror, భయంకరమైన, భీకరమైన. 2) exceptionally good in a way that inspires enthusiasm, చాలామంచి. 3) very great in size, force or degree, చాలా గొప్పదైన.

**ter'rify,** **(టెరిఫై)** 1) *vt.* to make somebody fill with great fear or terror, భయపరచు. 2) frighten very much, వెరపించు. 3) to coerce somebody to do something by using threats, బెదరించు.

**ter'rig'enous,** **(టెరిజనస్)** *a.* earth-born, relating to a sediment derived from land erosion that may be formed or deposited on the land or found under water in shallow ocean areas, భూమి నుంచి పుట్టిన.

**ter-ri-to'rial,** **(టెరిటోరియల్)** 1) *a.* pert. to land or water owned or claimed by an entity especially a government, భూమి లేక నేల సం. 2) having a tendency to appropriate an area or territory and to protect that area or territory against intruders of the same species particularly other males, భూమి లేక నేల సం. 3) relating to a reserve army that has been trained for use in emergencies, మూల సైన్యాలకు సంబంధించిన.

**ter'ritory,** ★★ **(టెరిటరి)** 1) *n.* tract of land, రాజ్యము, సంస్థానము. 2) land belonging to a government; land under the rule of a distant government, ప్రభుత్వ భూమి, దూరంగా ఉన్న ప్రభుత్వ ఆధీనంలోని దేశం. 3) a region assigned to a salesman or agent, ఒక అమ్మకందారుకు ప్రత్యేకించబడిన ప్రాంతం. 4) the facts investigated by some branch of science or learning, ఒక ప్రత్యేక విజ్ఞాన శాఖ లేక అధ్యయన శాఖచే పరిశోధింపబడిన విషయములు. 5) an area within definite boundaries, such as a nesting ground, in which an animal lives and from which it keeps out others of its kind, ప్రత్యేక సరిహద్దులతో ఒక జంతువు నివాస భూమిగా చేసుకొని ఇతర జంతువులను చొరనీయని ప్రాంతము.

**ter'ror,** ★★ **(టెర(ర్))** 1) *n.* great fear, అత్యంత భయము. 2) extreme fear, భీతి. 3) a cause of great fear, భయహేతువు. 4) deliberate violence against persons or groups by a government or another group. ఒక వర్గం వారు లేక ప్రభుత్వం వారు ఇష్టపూర్తిగా ఇంకొక వర్గం వారిపై చేసిన హింసా విధానం. 5) a person or thing that causes much trouble and unpleasantness, ఒక వస్తువు లేక వ్యక్తి కలిగించు అత్యంత బాధ, అహితమైన పనులు.
terrorism, n. ఉగ్రవాదం, terrorist, n. ఉగ్రవాది,

**terse,** **(టాస్)** *a.* concise and economically phrased pithy, brief and to the point (said of writing and speaking, or writers and speakers), సంక్షిప్తమై పొంకము గల.

**terse'ly,** **(టాస్‌లి)** 1) *adv.* in a brief and unfriendly manner often conveying annoyance, పొంకముగా, సంక్షేపముగా. 2) brief and to the point, చక్కగా, సూటిగా.

**ter'tian,** **(టాటెయిన్)** *a.* a fever, such as malaria, with a bad spell which recurs every other day, రోజుమార్చి రోజు ఒకసారి వచ్చెడు మలేరియా జ్వరము వంటి.

**ter'tiary,** **(టాషరి)** 1) *a.* of the third order in degree, place rank or formation; third, మూడవ. 2) (Chemistry) of or having to do with a carbon atom joined to three other carbon atoms in a chain or ring, సంకెల బంధమున ఒక కర్బన అణువు ఇంకొక మూడు కర్బన పరమాణువులతో కలిసిన. 3) resulting from the replacement of three atoms or groups, మూడు పరమాణువులు లేక సమూహాల స్థానభ్రంశం వలన ఏర్పడు.

**tes'se-la'ted, tes'sel-la'ted,** **(టెసిలేటిడ్)** 1) *a.* made in small squares or blocks or in a checkered patter, చదరపు గదులుగా రంగులు వేయబడిన. 2) – *v.t.* to make of small squares or blocks or in a checkered pattern, చిన్న చిన్న గదులు గదులుగా చదరములుగా ఏర్పాటుచేయు.

**test,** ★★★ **(టెస్ట్)** 1) *n.* an examination or trial, పరీక్ష, శోధన. 2) touch stone, గీటురాయి. 3) standard, మచ్చు, ప్రమాణము. 4) proof, నిదర్శనము. 5) (Chemistry) the examination of a substance to see what it is or what it contains, ఒక పదార్థములోని మూలకములు తెలుసుకొనుటకు చేయు పరీక్ష. 6) the process or substance used in such an examination, ఇటువంటి పరీక్షకు ఉపయోగించు పద్ధతి. 7) the result of such an examination, పదార్థ విశ్లేషణ యొక్క ఫలితము. 8) a cupel used in assaying or refining precious metals, విలువైన లోహాల పరీక్షకు, శుద్ధికి వాడు మూస. 9) examination by a test or cupel, మూస లేక పరీక్ష ద్వారా విశ్లేషించుట. 10) – *vt.* examine, to put to a test of any kind; try out, పరీక్షించు, శోధించు. 11) –*v.i.* to undergo a test; be tested, పరీక్ష చేయించుకొను, పరీక్షించు. 12) to show a certain result on a test, పరీక్షలో ఒక ఫలితము చూపు.

**tes'ta,** **(టెస్టా)** *n.* (Botany) the hard outside coat of a seed, బీజకవచములు.

**tes-ta'ceous,** **(టెస్టేసియస్)** 1) *a.* having a hard shell, గుల్లలోనుండెడు. 2) of the nature or substance of a shell or shells, ఒక పదార్థము యొక్క గుల్ల లేక గుల్లలుగా ఉండు స్వభావము గల. 3) (Biology) of a dull brownish-red, brownish-yellow or reddish-brown colour, ముదురు గోధుమ రంగులో ఉండు, పసుపు గోధుమ లేక ఎరుపు గోధుమ రంగు.

**tes'tament,** ★ **(టెస్టమెంట్)** 1) *n.* written instructions telling what to do with a person's property after his death; will, మరణశాసనము, వీలునామా. 2) a statement of beliefs or principles, విశ్వాసములు, మత విధానాల ప్రకటన. 3) a main division of the Bible; the old testament or the new testament, క్రైస్తవుల యొక్క బైబిలు అను గ్రంథములోనొక భాగము. 4) (in the Bible) a covenant between God and man, బైబిల్‌లో దేవునికి మానవునికి జరుగు సంవాదము. 5) dispensation, విధి విధానము.

**tes'ta-men'tary,** **(టెస్టమంటరి)** 1) *a.* pert to will, మరణశాసన సం. 2) founded on a testament or will, మరణశాసనము వలన నిర్ణయింపబడిన లేక యివ్వబడిన.

**tes'tate,** **(టెస్టేట్)** 1) *n.* a person who has died leaving a valid will, మరణశాసనము వ్రాసి చనిపోయిన వాడు. 2) –*a.* having made and left a valid will, మరణశాసనము వ్రాసిపెట్టిన.

**tes'tator,** **(టెస్టేట(ర్))** *n.* a person who has died leaving a valid will, మరణశాసనము వ్రాసి చనిపోయిన వాడు.

**tes-ta'trix,** **(టెస్టాట్రిక్స్)** *n.* a woman testator or a woman who has died leaving a valid will, మరణశాసనము వ్రాసి చనిపోయిన స్త్రీ.

**tes'ticle,** **(టెస్టికల్)** *n.* either one of the two reproductive glands of a male animal that secrete sperm; testis. – *adj.* testicular, వృషణము, అండము, బుడ్డ.

**tes'tifica'-tion,** **(టెస్టిఫికేషన్)** 1) *n.* a testifying; testimony; making of a factural statement based on personal experience or to declare

something to be true from personal experience, సాక్ష్యమిచ్చుట. 2) declaration of something that can be taken as evidence under oath in a court of law, న్యాయస్థానములో ప్రమాణము చేసి ప్రకటించుట. 3) making a clear evidence of something, నిరూపించు, ప్రత్యేకముగా చూపుట.

**tes'tify,** **(టెస్టిఫై)** 1) *vi.* to give evidence, ప్రమాణము చేసి తెలియజేయు. 2) say as a witness, సాక్ష్యమిచ్చు. 3) to give evidence under oath in a law court, న్యాయస్థానములో ప్రమాణము చేసి సాక్ష్యమిచ్చుట. 4) to bear testimony, ప్రత్యక్ష సాక్ష్యముగా నిలుచు.

**tes'ti-mo-nial,** **(టెస్టిమోనియల్)** 1) *n.* a certificate of character, conduct, qualifications or value; recommendation, యోగ్యతా పత్రిక. 2) something given or done to show esteem, admiration, gratitude or worthiness, యోగ్యతా ప్రమాణము.

**tes'timony,** ★ **(టెస్టిమని)** 1) *n.* a statement used for evidence or proof, సాక్ష్యము, దృష్టాంతము, ప్రామాణ్యము. 2) an open declaration or profession of one's faith, ఒక వ్యక్తికి గల విశ్వాసమును బహిరంగముగా ప్రకటించుట.

**tes'tis,** **(టెస్టిస్)** (*pl. testes*) testicle, వృషణము.

**test'tube,** **(టెస్ట్‌ట్యూబ్)** *n.* a thin glass tube closed at one end, used in making chemical or biological tests, పరీక్ష నాళిక.

**test'tube baby,** **(టెస్ట్‌ట్యూబ్ బేబి)** *n.* a baby that has been conceived by fertilizing a woman's egg in a laboratory and then inserting it in her womb to develop normally for the remainder of the pregnancy, పరీక్ష నాళిక శిశువు.

**testudinal,** **(టెస్ట్యూడినల్)** *adj.* resembling a tortoise or the shell of a tortoise, తాబేలు వంటి, తాబేలు పెంకు వంటి.

**testy,** **(టెస్టి)** 1) *a.* impatient and easily upset or annoyed, చిరచిరలాడెడు. 2) peevish, impatient, కోపియైన.

**tet'anus,** **(టెటనస్)** *n.* an acute infectious disease, usually contracted through a penetrating wound, ఈడుపు వాయువు, ధనుర్వాతం అనే వాయువు.

**tetch'y** **(టెచి)** = techy. over sensitive and easily upset or annoyed, అతి సున్నితంగా ఉండే తేలికగా చిరచిరలాడే, ముక్కోపియైన.

**teth'er,** **(టెదర్))** 1) *n.* a rope or chain for fastening an animal so that it can graze or move only within certain limits, జంతువుల మెడగట్టెడు కన్నె లేక పలుపు, పగ్గము లేక త్రాడు. 2) –*vt.* to fasten with a tether, త్రాడుకట్టు.

**tet'ra,** **(టెట్రా)** 1) *n.* a sum, group or set of four, నాలుగు, చతుష్కము. 2) (Botany) a group of four cells, as of spores or pollen grains, స్పోర్లు లేక పుప్పొడి కణాల నాలుగు కణముల సమూహము.

**tet'ragon,** **(టెట్రాగన్)** *n.* a figure, especially a plane figure, having four angles and four sides, as a square or diamond, చతుష్కోణము, చతుర్భుజి.

**te-trag'onal,** **(టెట్రాగనల్)** 1) *a.* of or having to do with a tetragon, చతుష్కోణమైన. 2) having four angles, నాలుగు కోణములు గల. 3) designating or having to do with a system of crystallization ( tetragonal system ), చతుర్భుజ విధానంలో స్ఫటికీకరణమునకు సంబంధించిన.

**tet'ra-he-dran,** **(టెట్రాహిడ్రాన్)** 1) *n.* of or having to do with a tetrahedron, చతుర్ముఖి, నాలుగు త్రిభుజముల వల్ల చేయబడు ఘనాకృతి. 2) having four faces, నాలుగు ముఖములు గల.

**tetram'eter,** **(టెట్రామీటర్)** 1) *n.* a line of verse having four metrical feet. eg: "The stag/at eve/had drunk/his fill.", నాలుగు గణముల చరణము. 2) (in Greek and Latin verse) a line having four dipods (eight feet), కొన్ని ఛందములలో గ్రీకు, లాటిన్ భాషలలో నాలుగు ద్విపదులు లేక ఎనిమిది పాదములు గల.

**tet'rapod,** **(టెట్రాపాడ్)** 1) *a.* an animal having four limbs; quadruped, చతుష్పాత్తు, నాలుగు కాళ్ల జంతువు. 2) anyone of a superclass of vertebrates including amphibians, reptiles, birds and mammals but not fishes, వెన్నెముక గల అగ్రశ్రేణి జంతువులలో ఉభయచరములు, ప్రాకెడు జంతువులు, పక్షులు, క్షీరదములు (చేపలు మాత్రము కాని).

**tetrap'terus,** **(టెట్రాప్‌టెరస్)** 1) *a.* having four wings, నాలుగు రెక్కలు గల. 2) (Botany) having four winglike appendages, as certain fruits, నాలుగు రెక్కల వంటి అనుబంధములు కొన్ని పండ్లలో వలె ఉన్న.

**te-trastich,** **(టెట్రాస్టిచ్)** *n.* a stanza or poem of four lines, నాలుగు చరణముల పద్యము.

**tet-ra-syl'lable,** **(టెట్రాసిలబుల్)** *n.* a word of four syllables, నాలుగచ్చులు గల పదము.

**tet'ration,** **(టెట్రేషన్)** 1) *n.* tetratomic, చతుష్పరిమాణము. 2) *n.* containing four atoms, చతుష్పరమాణుకము. 3) consisting of molecules containing four atoms each, నాలుగు పరమాణువులు గల అణువులతో ఉన్న.

**tetravalence,** **(టెట్రావెలన్స్)** 1) *n.* tetravalent, చతుశ్శక్తి. 2) *a.* having a valence of four; quadrivalent, చతుశ్శక్తికమైన, నాలుగు కలయిక శక్తి గల.

**tet'ter,** **(టెటర్))** *n.* hernes, anyone of various itching skin diseases, such as eczema and psoriasis, చిడుము వంటి ఒక వ్యాధి.

**tew,** (ట్యూ) 1) *vt.* to make anything rusty to work up, త్రుప్పు పట్టించు. 2) –*v.i.* to work hard, కష్టపడు. 3) toil, శ్రమించు. 4) –*n.* a state of worry or excitement, చికాకు. 5) constant work and bustling, నిరంతర పరిశ్రమ.

**text,** ★★★ (టెక్స్ట్) 1) *n.* the main body of reading matter in a book, as distinct from the notes, supplements and indices, మూల(గ్రంథ)ము, వ్యాఖ్యానమునకు మూలమైన గ్రంథము. 2) a verse or passage of scripture, వాక్యము, సూత్రము, శ్రుతి. 3) subject, విషయము. 4) the original words of a writer, especially a work in the original language, as distinct from a translation or rendering, రచయిత యొక్క అసలు గ్రంథము.

**text'-book',** (టెక్స్ట్‌బుక్) 1) *n.* a book for regular study by pupils, especially as an authority and standard in the study of a particular subject, మూలగ్రంథము, పాఠ్యపుస్తకము. 2) books used in schools, తరగతి పుస్తకము.

**text'-hand',** (టెక్స్ట్ హ్యాన్డ్) *n.* a style of handwriting in which large, bold letters are formed, పెద్ద అక్షరములు వ్రాసెడు దస్తూరి.

**tex'tile,** ★★ (టెక్స్‌టైల్) 1) *a.* woven, నేయబడిన. 2) of or having something to do with weaving, నేత సంబంధమైన. 3) – *n.* cloth or fabric that is woven, knitted or otherwise manufactured, నేత, కుట్టు, అల్లిక లేక వేరు విధముగా తయారైన వస్త్రము. 4) raw material such as fibre or yarn that is used for making fabrics, వస్త్రము తయారుచేయుటకు వాడు ముడి పదార్థాలు.

**text processing,** (టెక్స్ట్‌ప్రాసెసింగ్) *n.* the use of a computer to create, store, edit and print or display text, కంప్యూటరు ద్వారా గ్రంథములను తయారుచేయుట, గ్రంథ నిర్మితి.

**tex'tual,** (టెక్స్‌చ్యుఅల్) 1) *a.* of the text, మూలగ్రంథమందలి. 2) having to do with the text, మూలగ్రంథ సం. 3) based on, following or conforming to the text, especially of the Scriptures, మూల గ్రంథమును అనుసరించి లేక అనురూపంగా చేసెడి.

**tex'ture,** ★ (టెక్స్‌చ(ర్)) 1) *n.* weaving, నేత, నేయుట, అల్లిక. 2) the arrangement of threads in a woven fabric, నేతపని, నేసిన పోగుల విధము లేక తరచుదనము. 3) (fine arts) the representation of the structure and minute molduling of a surface. [L. fr. textere, taxtum, to weave], రూప నిర్మాణశైలి, అతిసూక్ష్మ చిత్రణను స్ఫురింపజేయుట, వివిధ భాగాల అమరిక, కూర్పు.

**thal'amus,** (తలామస్) 1) *n.* a large, oblong mass of gray matter in the posterior part of the forebrain, from which nerve fibres pass to the sensory parts of the cortex and which is connected with the optic nerve, పర్యంకదేశము, మెదడు నుంచి నరం పుట్టుకొని వచ్చే ప్రదేశం. 2) optic thalamus, మెదడులో దృష్టి నరం పుట్టే చోటు. 3) (Botany) the receptacle of a flower, పుష్పానికి ఆధారంగా ఉండే కోశం. torus, పుష్పకోశం.

**thalatta, thalatta !** (తాలటా) *(Gr.)* ocean and ocean, సముద్రము, సముద్రము!.

**than,** (దాన్) 1) *conj.* used after a comparative adjective or adverb in order to introduce the second element of a comparison, కంటె, కన్న. 2) – *prep.* used for comparing amounts, numbers, distances, etc., పరిమాణాలు, సంఖ్యలు, దూరములు మొదలైనవానిని పోల్చుటకు ఉపయోగపడును. 3) used in expressions showing that one thing happens straight after another, ఒకటి రెండవదాని తరువాత ఏర్పడును అని తెలుపుటకు ఉపయోగపడును.

**thank,** ★★★ (థాన్క్) 1) *vi.* to tell somebody that someone is grateful for something. – *n.* (generally used in the *pl.*), ఉపకారము చేసినవానికి కృతజ్ఞత తెలుపు, వందనము చేయు. 2) grateful thought; gratitude, కృతజ్ఞత తెలుపుట, వందనము. 3) favourable thought or feeling; good will, అనుకూల ఆలోచన లేక భావన, మంచి కోరిక. 4) to blame somebody or hold some body responsible for something, ఒక కారణమునకు నిందించు.

**thank'ful,** (థాన్క్‌ఫుల్) 1) *a.* feeling or expressing gratitude, కృతజ్ఞత గల, పొందిన మేలును తలచెడు. 2) glad or relived about something; thanks; grateful, సంతోషమును వ్యక్తపరచు.

**thanks,** ★★★ (థాన్క్స్) *interjen.* used to express gratitude to somebody. –*n. pl.* an expression of gratitude for somebody, కృతజ్ఞత తెలుపుటకు– వాడబడు.

**thank'less,** (థాన్క్‌లెస్) 1) *a.* not feeling or expressing thanks; ungrateful, కృతజ్ఞత లేని, చేసిన మేలు మరచిన. 2) not likely to get thanks, కృతజ్ఞత చూపని. 3) not appreciated, ప్రశంసలేని.

**thanks'giving,** (థాక్స్ గివింగ్) 1) *n.* something offered or given to somebody as a sign of gratitude, కృతజ్ఞత తెలుపుట. 2) the giving of thanks, especially the act of giving thanks to God, ఉపకార స్తుతి లేక ప్రశంస.

**thank'-wor'thy,** (థాన్క్‌వర్ది) 1) *a.* deserving thanks, వందనార్హమైన. 2) deserving gratitude, కృతజ్ఞత చూపదగిన.

**that,** ★★★ **(దా'ట్)** a grammatical word used to indicate somebody or something that has already been mentioned or identified or something that is understood by both the speaker and hearer. *–pron.* someone person, thing, or idea, అది, వాడు, ఆ, ఆమె. 2) the farther of two or farthest of most things, రెండు దూరంగా ఉన్న వాటిలో కొద్దీ దూరంగా ఉన్న దానిని తెలుపు అది, వాడు, ఆ. 3) *–a.* pointing out or indicating someone person, thing, or idea, ఆ. 4) *–conj.* to introduce a noun clause and connect it with a verb, అని. 5) to show result, ఫలితము చూపు.

**thatch,** **(థా'చ్)** 1) *n.* straw, rushes, palm leaves, or the like, as a roof or covering, ఇంటికప్పుగా వేసెడు గడ్డి లేక పూరి మొ. ది. 2) a roof or covering made of thatch, తాటి జాతి చెట్ల యొక్క ఆకుల పైకప్పు. 3) anyone of various palms whose leaves are used to thatch, వృక్ష పదార్థములతో వేయబడిన కప్పు. 4) the hair on somebody's head especially when it is thick, తలపై గల వెంట్రుకలు. 5) a multilayers of dead plant material that builds up next to the soil at the base of lawn grasses, గడ్డితో ఎండిపోయిన ఆకులు మొదలైనవి. 6) *–vt.* to make or cover with thatch or as if with thatch, గడ్డి మొ. వానితో ఇంటికి పైన కప్పు వేయు లేక నేయు.




**thatched,** **(థా'చ్ట్)** *adj.* made of thatch or with a roof made of thatch, వృక్ష పదార్థములతో కప్పు గల.

**thatch'er,** **(థా'చర్)** *n.* a person whose job is thatching roofs, ఇండ్లు నేయువాడు.

**thatch'ing,** **(థా'చింగ్)** 1) *n.* covering building with thatch, ఇండ్ల నేత లేక కప్పు వేయుట. 2) straw and other materials used for covering buildings, ఇండ్లు నేసెడు చొప్ప మొ.వి.

**thaw,** **(థా)** 1) *vi.* to become warm enough to melt ice and snow; rise above a temperature of 32 degrees fahrenheit or 0 degrees centigrade (celsius), కరుగు. 2) to become free, as of frost or ice, మంచు, పొడిమంచు లేక ఉండు. 3) *–vi.* to melt (ice, snow or anything frozen), కరగ గొట్టు, కరగించు. 4) free from frost, పొడి మంచు లేని. 5) to melt (ice, snow or anything frozen); free from frost, మంచు లేక ఇతరములు కరుగు. 6) *–n.* the act or process of thawing, మంచు గడ్డల మొ.వి. కరగిపోవుట.

**the,** **(ద)** a determiner, the definite article, used before somebody or something that has already been mentioned or identified or something that is understood by both the speaker and hearer as distinct from 'a' or 'an. *def. article.* The word the shows that a certain one (or ones) is meant, ఇంతకు ముందే పాల్గొని ఉన్న లేక చర్చలో ఉన్న, ఆ, ఈ. 2) denoting the time in question or under consideration, now or then present, అప్పటికే లేక ఆ తరువాత కొద్దిసేపటికి తెలుపబడిన లేక సంభావ్యంగా ఉన్న. 3) – *adv.* the word 'the' is used to modify an adjective or adverb in the comparative degree, ఒక విశేషణాన్నో లేక క్రియా విశేషణాన్నో 'తర' పోలికలో తెలపడానికి ఉపయోగింపబడును.

**theanthropism,** **(థ్రన్త్రోపిజమ్)** 1) *n.* the assigning of human characteristics to a 'god' or gods, భగవంతునియందు మానవ గుణములను ఆరోపించుట. 2) the Christian doctrine that the human and the divine are united in Jesus Christ, క్రైస్తవ సిద్ధాంతము.

**the'ater,** *n.* **the'atre,** ★★★ **(థియేట(ర్))** 1) *n.* a place where plays or motion pictures are shown, రంగము, నాటకశాల, చలనచిత్ర ప్రదర్శనశాల. 2) a place that looks like a theater in its arrangement of seats, ఆసనముల ఏర్పాటులో నాటకశాల వలె అనిపించు భవనము, స్థలము. 2) a natural formation or other place suggesting a theater, such as a bowl like indentation of the ground with naturally terraced sides, నాటకశాల వలె అంతస్థులు అంతస్థులు గాను విల్లు ఆకారములో వంపును సహజముగా కలిగి ఉన్న ప్రదేశము.

**the-at'ric, the-at'rical,** **(థియట్రిక్, థియట్రికల్)** 1) *a.* histrionic, of or having something to do with the theater, actors or dramatic presentations, నాటకరంగము లేక నాటకశాల సం. 2) full of exaggerated or false emotion, కృత్రిమ ఆవేశము, భావోద్వేగము కన్పించెడి. 3) *–n.* a professional actor, వృత్తి నటుడు.

**theatricals, theatrics,** **(థియట్రికల్స్, థియట్రిక్స్)** 1) *n. pl.* the performance of plays often by amateurs, నాటకములను ప్రదర్శించుట. 2) showy dramatic gestures and actions, నాటకీయత.

**thee,** **(దీ)** 1) *pron.* a word meaning 'you', used when talking to only one person who is the object of the verb, నిన్ను. 2) the objective form of 'thou' used as the object of a verb or preposition to mean 'you', నిన్ను, నీవు యొక్క 'కర్మణి' రూపము.

**theft,** ★★ **(థెఫ్ట్)** 1) *n.* larceny, చౌర్యము. 2) the crime of stealing something from a person or place, దొంగతనము, దొంగిలించుట.

**their,** **(దెయిర్)** 1) *pron.* used instead of 'his' or 'her' to refer to a person whose sex is not mentioned or not known, వారియొక్క; వాని (టి) యొక్క; వీరి యొక్క, వీని(టి) యొక్క. 2) belonging to or relating to a particular group of people or things, వారికి చెందిన వారి యొక్క. 3) belonging to an individual person, ఒక వ్యక్తికి చెందిన.

**theirs,** ★ **(దెయిర్స్)** 4) *pron.* (the possessive form of they) of or belonging to a particular group of persons, వారిది, వారివి, వాని (టి) ది, వీని (టి) ది, మొ.వి. belonging to an individual person, ఒక వ్యక్తికి చెందిన.

**the'ism, the'ist,** **(థీయిజమ్, థీయిస్ట్)** *n.* belief in the existence of God or gods; belief that one God created and rules the humans and the world, not necessarily accompanied by belief in divine revelation such as through the Bible belief, ఈశ్వరవాదము, ఆస్తికమతము.

**the'ist,** **(థీయిస్ట్)** *n.* somebody who believes in theism, దేవుడున్నాడని నమ్మువాడు.

**the-is'tic,** **(థీయిస్టిక్)** *n.* pert. to theism, ఆస్తికమత సం.

**them,** ★★★ **(దెమ్)** 1) *pron.* used when referring to people, animals or things as the object of a verb or preposition or after the verb 'be', వారిని, వాని (టి) ని. 2) used instead of 'him' or 'her' to refer to a person without specifying gender, అతని యొక్క, ఆమె యొక్క. 3) a direlect form of 'those', వారి యొక్క. 4) used instead of 'themselves' when the object of a verb refers to the same people or things as the subject of the verb, వారి యొక్క.

**theme,** ★★★ **(థీమ్)** 1) *n.* the subject or main idea in a talk, piece of writing or work of art, విషయము, సంగతి. 2) the part of a sentence or clause that contains information that is not new to the reader or audience, discourse, ప్రసంగము. 3) a short piece of writing on a particular subject, done for school, వ్యాసము.

**theme park,** **(థీమ్‌పార్క్)** *n.* an amusement park in which all of the entertainments and facilities are designed around a particular subject or idea, వినోద కేంద్రము.

**them-selves,** ★★★ **(దెమ్‌సెల్వ్స్)** 1) *pron.* used when people or animals performing an action are also affected by it, వారే, అవి. 2)used instead of himself or herself to refer to a person whose sex is not mentioned or not known, అతడే, ఆమే.

**then,** ★★★ **(దెన్)** 1) *adv.* an adverb used to refer to a particular time in the past or future. Till t. = అప్పటివరకు, అప్పుడు, అంతట, తరువాత. 2) *–a.* used to describe somebody who had a particular title, job, etc. at the time in the past that is being discussed, అప్పటి, ఆకాలమం దుండిన. 3) *–conj.* therefore; that being the case or in the case, అట్లయిన, అందువలన. 4) on the other hand, అంతేకాక. 5) at the same time, అదే సమయమున. 6) in addition to something else or besides what has been mentioned, అంత మాత్రమే కాకుండా, ఇంకా.

**thence,** **(దెన్స్)** 1) *adv.* from that place, అక్కడి నుండి. 2) thereafter, అప్పటి నుండి. 3) therefore, అందువలన, అందునుంచి.

**thene'forth', thence'for'ward,** **(దెనిఫోర్త్, దెన్స్‌ఫార్వర్డ్)** 1) *adv.* from then on, అప్పటి నుండి. 2) from that time forward, అందువలన, అందునుంచి.

**theocentric** **(థియొసెంట్రిక్)** *adj* : having God asthe centre, దేవుని కేంద్రముగా చేసుకొన్న.

**theo-c'racy,** **(థియోక్రసి)** 1) *n.* government of a country by God or religious leaders, భగవంతునే సర్వాధికారిగా ఎంచుకొన్న రాజ్యవ్యవస్థ. 2) the constitution of a state in which the Almighty is regarded as the sole sovereign, భగవంతుడే రాజ్యాంగముగా భావించిన ప్రభుత్వము.

**theo-c'rasy,** **(థియోక్రసి)** *n.* a mixed worship of polytheism, బహుదేవతారాధనము.

**theod'icy,** **(థియోడిసి)** 1) *n.* a vindication of the justice and holiness of God in establishing a world in which evil exists, ఈశ్వరనైర్దోష్య వాదము. 2) argument in Gods goodness despite the existence of evil, ఈ ప్రపంచంలో చెడు ఉన్నను భగవంతుడు మంచివాడే అను వాదము.

**theod'olite,** **(థియోడలైట్)** *n.* a surveying optical instrument consisting of a rotating telescopic sight for measuring horizontal and vertical angles, భూమికొలతలో కోణములను కొలుచు యంత్రము.

**the-og'ony,** **(థియోగని)** *n.* the origin and descent of the gods or an account of this, దేవతల వంశావళి లేక దాని వృత్తాంతము.

**the'o-log'ic, the'o-log'ical,** **(థియోలాజిక్, థియోలాజికల్)** *a.* of or having to do with theology. (a theological school trains young people for the ministry), వేదాంత సం.

**the-ol'ogist,** **(థియోలాజిస్ట్)** *n.* an expert in theology, especially Christian theology; divine, వేదాంతి.

**the-ol'ogy,** **(థియాలజి)** 1) *n.* the study of religion and religious beliefs especially the Christian faith and Gods relation to the world, వేదాంతశాస్త్రము. 2) the study of God and His relations with man and the universe. (Gr. *Theos*, God + *logos*, discourse), భగవంతుడు, ఇహలోకంలో ఆయన సంబంధాలు, ఈ విశ్వంతో ఆయన అనుబంధం గురించిన అధ్యయనం. 3) a course of specialized religious training especially one intended to lead students to a vocation in the Christian Church, మత శిక్షణ విధానము.

**theomachy,** **(థియోమ్యాకి)** *n.* a battle among Gods or against Gods, దేవదానవ యుద్ధం.

**theomorphic,** **(థియోమార్ఫిక్)** *adj.* in the form or likeness of a deity, దేవుని రూపములో.

**theonomy,** **(థియోనమి)** *n.* the state of being governed by God, a god or priest, భగవంతుని పరిపాలన, దేవుడు లేక పూజారుల చేత పరిపాలన.

**theo-ph'any,** **(థియోఫని)** *n.* an appearance of God or a God to man in visible form, ఈశ్వరావిర్భావము.

**theophobia,** **(థియోఫోబియా)** *n.* a hatred or abnormal fear of God, భగవంతుని యెడల తీవ్ర ద్వేషము లేక భయము.

**the'orem,** **(థియరమ్)** 1) *n.* (Mathematics) a statement that is to be proved or that has been proved, సిద్ధాంతము. 2) any statement or rule that can be proved to be true, యథార్థమని నిరూపించదగిన ప్రతిపాదన. 3) a kind of picture produced by painting through one or more colured stencils, ఒక రకమైన చిత్రకళా రూపము.

**theto-ret'ic, the'o-ret'ical,** ★★ **(థెటోరెటిక్, థెటోరెటికల్)** 1) *a.* planned or worked out in the mind, not from experience, ఊహింపబడిన, కేవలము మనస్సులో భావింపబడిన. 2) based on theory, not on fact, యథార్థ సత్యములపై గాక ఆలోచనలపై ఆధారపడిన. 3) limited to theory, speculative, ఆలోచనకే పరిమితమైన. 4) dealing with theory only, అవ్యవహారయోగ్యమైన. 5) not practical, ప్రయోగాత్మకము కాని.

**the'ory,** ★★★ **(థియరి)** 1) *n.* an explanation, వాదము, ఊహ, వివరణ. 2) explanation based on thought, ఊహపై ఆధారపడిన వివరణ. 3) explanation based on observation and reasoning, especially one that has been tested and confirmed as a general principle explaining a large number of related facts, పరిశీలనపైన, హేతు విధానములపైన ఆధారపడి సాధారణ వాస్తవముగా నిరూపించబడిన అనేక సంబంధిత సత్యములను వివరించు యథార్థములు. 4) the principles or methods of a science or art rather than its practice, విజ్ఞానశాస్త్రము, కళలకు సంబంధించి అనుభవము కంటె ఇతరమైన సూత్రాలు, విధానాలు. t. Planetary = గ్రహసిద్ధాంతము.

**synonyms :** assumption, proposal, thesis.
**antonyms :** certainty, fact, practice.

**the'o-sophic, the'o–soph'ical,** **(థియోసాఫిక్, థియోసాఫికల్)** *a.* of or having to do with theosophy, ఈశ్వర సం., జ్ఞానయోగవిద్యా సం., బ్రహ్మజ్ఞాన సమాజ సంబంధమైన.

**the-os'ophist,** **(థియోసాఫిస్ట్)** *n.* a person who believes in theosophy, ఈశ్వర జ్ఞానము గలవాడు, బ్రహ్మజ్ఞాన సమాజమున సభ్యుడు, యోగి.

**the-os'ophy,** **(థియోసఫి)** *n.* any system of philosophy or religion that claims to have a special insight into the divine nature through spiritual self-development, బ్రహ్మజ్ఞానము, ఈశ్వర జ్ఞానము, యోగవిద్య.

**ther'a-peu'tic,** **(థెరాప్యూటిక్)** 1) –cal, *a.* of or having to do with the treating or curing of disease; curative, వైద్యము లేక చికిత్స సం. 2) about, involving or used to the treatment of disease or disorders, రోగ చికిత్సలో ఉపయోగించు. 3) working or done to restore or maintain somebody's health, తిరిగి ఆరోగ్య స్థితికి తెచ్చు.

**ther'apeu'tics,** **(థెరాప్యూటిక్స్)** *n.* the branch of medicine that deals with the treating or curing of disease, especially by the use of drugs to treat diseases, వైద్యశాస్త్రము, చికిత్స.

**ther'a-peu'tist,** **(థెరాప్యూటిస్ట్)** 1) *n.* one versed in therapeutics or trained to treat disease disorders or injuries especially somebody who uses methods other than drugs and surgery, వైద్యశాస్త్రజ్ఞుడు. 2) a psychoanalyst or a professional from another school of psychotherapy who is trained to treat mental and emotional problems with psychological methods, మనో వైజ్ఞానిక శాస్త్రజ్ఞుడు.

**therapy,** ★★ **(థెరపి)** 1) *n.* treatment of physical mental or behaviour disorders that is meant to cure or rehabilitate somebody, వైద్యము, నయము చేయు విధానము. 2) psychotherapy, psychoanalysis or techniques from another school of psychotherapy, intended to treat mental and emotional problems with psychological methods, మనో వైజ్ఞానిక చికిత్స.

**there,** ★★★ **(దే(ర్))** 1) *adv.* that place; at that place, అక్కడ, అచ్చోటను, అక్కడకు, ఆ స్థలమునకు. 2) at that point or stage in action, proceeding, speech or thought, ఆ స్థితిలో.

**there'a-bout', there'a-bouts, (దేర్ అబౌట్, దేర్ అబౌట్స్)** 1) *adv.* near that place, amount, number or time, ఆ సమీపమున, ఆ ప్రాంతమున. 2) near that number, రమారమిగా లేక సుమారుగా అంత.

**there-af'ter,** ★★ **(దేర్ ఆఫ్ట(ర్))** 1) *adv.* after that time or from that time on, ఆ పిమ్మట, అటు తర్వాత, అందుపైని. 2) accordingly, ఆ ప్రకారము.

**there-at', (దేర్‌యట్)** 1) *adv.* at that time or place, అక్కడ. 2) thereon, అందుపైని. 3) on that account, అందుల గురించి. 4) be cause of that, ఆ కారణము చేత.

**there-by',** ★★ **(దేర్‌బై)** 1) *adv.* by means of that or because of that, అందువలన. 2) in connection with or with reference to that, దానితో సంబంధము ఉన్నందువలన.

**there-for,** ★★★ **(దేర్‌ఫర్)** 1) *adv.* for it, అందుకొరకు. 2) for this, దీని కొరకు. 3) for that, దాని కొరకు.

**there'fore,** ★★★ **(దేర్‌ఫో(ర్))** 1) *conj. & adv.* and so or because of that, కనుక, కాబట్టి. 2) for that or this reason, అందువల్ల. 3) accordingly or to that purpose, ఆ ప్రకారముగా, ఆ విధముగా.

**there-from', (దేర్‌ఫ్రమ్)** *adv.* from that place or thing; from this; from it, అక్కడనుండి, అందునుండి.

**there-in', (దేర్‌ఇన్)** 1) *adv.* in or into that place, time or thing, అందులో. 2) in that matter, respect or detail, ఆ విషయములో.

**there in after, (దేర్ ఇన్ ఆఫ్ట(ర్))** 1) *adv.* from then on in something; especially a legal document or about, అప్పటినుంచి దానిలో.

**there into, (దేర్ ఇన్టు)** 1) *adv.* into that place or thing, దానిలోనికి.

**there-of, (దేర్ ఆఫ్)** 1) *adv.* of that; of it, దానియొక్క. 2) from it; from that source or cause, from that as a reason or cause, దానినుంచి, ఆ కారణము చేత, ఆ ఆధారము చేత.

**there-on', (దేర్ ఆన్)** 1) *adv.* to that; to it, అందుపైని. 2) on the place or surface just mentioned, చెప్పబడినదాని పైన. 3) regarding the point just mentioned, ఆ అంశము పైన, గురించి.

**there-to, (దేర్ టు)** –*adv.* to that thing just mentioned, చెప్పబడిన అంశము పైన.

**thereunder, (దేర్ అండ(ర్))** 1) *adv.* below that or after that (especially in a legal document), దాని క్రింద. 2) under that place or thing mentioned, దాని తరువాత.

**there'un'to, (దేర్ అన్‌టు)** *adv.* to that, to it, అక్కడకు, అందుకు, దానికి.

**there'up-on, (దేర్ అపాన్)** 1) *adv.* upon that point or concerning that point, అందుమీద, అటుపిమ్మట. 2) in consequence, అందువల్ల.

**there-with', (దేర్ విత్)** 1) *adv.* with that or as well as that, with it, దానితో. 2) at the point or immediately, ఆ సమయముననే, ఆ వెంటతోనే.

**therianthropic, (థిరియంత్రోపిక్)** *adj.* used to describe a mythological creature such as a centaur that is partly human and partly animal, ద్విజీవ రూపములు గల, రెండు జీవుల ఆకారము గల.

**ther'mal, ther'mic, (థామల్, థామిక్)** 1) *a.* of or having to do with heat, ఉష్ణ, సం. 2) determined, measured, or operated by heat, ఉష్ణముతో నిర్ణయింపబడెడి, కొలువబడెడి లేక నడుపబడెడి. 3) thermic, ఉష్ణ సంబంధ. 4) naturally hot or warm, సహజముగా వేడిగా ఉండు.

**thermobarometer, (థమోబారోమీట(ర్))** *n.* a thermometer that indicates the pressure of the atmosphere by the boiling point of water, used in the measurement of altitudes; hypsometer, తాపబల – వాయుభార మాపకము, ఉష్ణవాయు పీడన మాపకము.

**thermo-chemistry, (థమోకెమిస్ట్రి)** 1) *n.* the branch of chemistry dealing with the relations between chemical action and heat. thermo current, తాప రసాయన శాస్త్రము. 2) *n.* the electric current produced in a thermoelectric battery, తాప ప్రవాహము.

**thermo-dynamics, (థమోడైనమిక్స్)** *n.* the branch of physics that deals with the relations between heat and other forms of energy or work, and the conversion of one into the other, ఉష్ణగతి విద్య, తాపగతి శాస్త్రము.

**thermo-electric battery,** **(థమో ఎలక్ట్రిక్ బాట్రి)** a series of batteries that produce electricity produced by a chemical action because of heat, తాప విద్యుద్ఘటమాల.

**thermo-electricity,** **(థమో ఎలక్ట్రిసిటి)** 1) *n.* electricity produced directly by heat, especially that produced by a temperature difference between two different metals used as conductors in a circuit, తాప విద్యుత్తు. 2) the branch of electrical science that deals with such electricity, తాప విద్యుత్తును గురించి తెలుపు విజ్ఞానశాస్త్ర విభాగము.

**thermo-m'eter,** **(థమోమీట(ర్))** 1) *n.* an instrument for measuring temperature, శీతోష్ణముల హెచ్చు తగ్గులను తెలియజేయు సాధనము,ఉష్ణమాపకము. alcoholic t., సురామూలక తాపమాపని. clinical t., = వైద్యతాపమాపని, dry bulb t., అనార్ద్రగోళ – తాపమాపని, maximum, minimum t. = మహత్తమతాపమాపని. mercurial t., = పారదతాపమాపని. minimum t., = అల్పతమతాపమాపని. wet bulb t. = ఆర్ద్రగోళతాపమాపని.


thermometer

**ther'mopile,** **(థమోపైల్)** *n.* a device consisting of several thermocouples acting together for the production of a combined effect, as for generating currents or for ascertaining minute temperature differences, సూక్ష్మతాప మాపకము.

**ther'mos, th. flask,** **(థమాస్‌ఫ్లాస్క్)** 1) *n.* a bottle for keeping liquids hot or cold for a long time, ఏ ద్రవ పదార్థమునైన చాలాసేపు వేడిగాని చల్లదనము గాని తగ్గిపోకుండ చేయు బుడ్డి. ther'moscope, *n.* తాపదర్శకము.

**ther'mostat,** **(థమోస్టాట్)** *n.* an automatic device for regulating temperature, తాపక్రమ నిర్ధారకము.

**ther'motaxis,** **(థమోటాక్సిస్)** *n.* (Biology) the movement of an organism in response to changes in temperature, శీతోష్ణములను చూపే ప్రతికర్మము.

**thermo'tropism,** **(థమోట్రాపిజ్మ్)** *n.* a tendency to bend or turn toward or away from the sun or other source of heat, వేడి ఉన్న వంకకు తిరుగుట; ఉష్ణతాభిముఖీకరణము.

**'theropod** **(థీరపాడ్)** *n* : a dinosaur eating flesh walking on its hind legs, మాంసాహారియై వెనుకకాళ్ల మీద నడిచే పెద్ద డైనోసార్ జంతువు.

**thesaurus,** **(థీసోరస్)** 1) *n.* a dictionary in which synonyms, antonyms and other related words are classified under certain headings, పర్యాయపద నిఘంటువు. 2) a treasury or storehouse, కోశాగారము లేక ఉగ్రాణము, కొట్టుదు గది.

**these,** ★★★ **(దీజ్)** 1) *pron. & a.* present; near; spoken of; referred to, ఇవి;ఈ. 2) the person, thing, event, quality, condition or idea that is present, near or referred to now, వీరు.

**the'sis,** ★★★ **(థీసిస్)** 1) *n.* a proposition or statement to be proved or to be maintained against objections, పక్షము, వాదము. 2) an essay or written report presented by a candidate for a diploma or degree, ప్రతిజ్ఞ; పరిశోధనా వ్యాసము, నివేదిక. 3) essay, వ్యాసము.

**theta,** **(థీటా)** 1) Virgo, *n.* a constellation on the celestial equator between Leo and Libra; Virgin, ఆప్యవస్థువు, కన్యారాశి. 2) the eighth letter of the Greek alphabet, corresponding to the English 'th' in thin, గ్రీకు వర్ణమాలలో ఎనిమిదవ అక్షరము.

**thew,** **(థ్యూ)** 1) *n.* nerve, strength, స్నాయువు, నరము, బలము. 2) muscle or muscular strength, కండరము లేక కండర శక్తి.

**they,** ★★★ **(దే)** 1) *pron.* the nominative plural of he, she or it, వారు, వాండ్రు; అవి; వీరు, వీండ్రు; ఇవి. 2) used to refer to people in general when making statements about the things people do, think or say, used instead of 'he' or 'she' to refer to a person without specifying gender, అనేకులు అని తెలుపుటకు ఉపయోగింతురు. 3) an archaic word for 'Those', వారియొక్క.

**thick,** **(థిక్)** 1) *a.* with much space from one side to the opposite side, దళసరి, మందము గల, not thin; మిక్కిలి దళసరియైన (పలక మొ.). 2) like glue or syrup, not like water; rather dense of its kind, inspissate, dense, చిక్కని (ద్రవపదార్థము). 2) filled; covered, crowded, దట్టమైన, సాంద్రమైన, దగ్గర దగ్గరగా నున్న, తరచైన (బట్టమొ.వి); నిండియున్న, నిబిడమైన. 3) plump, లావైన, మొద్దైన. 4) measuring (so much) between two opposite sides, రెండు వైపులా ఎక్కువ భేదము గల. 5) not clear; foggy, స్పష్టత లేని, మంచు నిండిన. 6) difficult or impossible to see through, దానిగుండా చూచుటకు వీలు లేని. 7) not clear in sound; hoarse, స్పష్టమైన ధ్వని లేని, హోరెత్తించు. 8) –*n.* the thickest part, మిక్కిలి దట్టమైన భాగము. 9) –*adv.* in a thick manner; thickly, తరచుగా, దట్టముగా, దళసరిగా, వేగముగా.

**thick'en,** (థికెన్) 1) *vt.* to make thick or thicker or to become thick or thicker, చిక్కన చేయు, దట్టమగునట్టు చేయు. 2) –*vi.* to become thick or thicker, చిక్కనయగు, చిక్కబడు, దట్టమగు. 3) to become more complicated or puzzling, ఎక్కువ సంక్లిష్టము, చిక్కులు పెట్టునది అగు.

**thick'et,** (థికిట్) 1) *n.* a dense or tangled growth of small trees or bushes, పొద. 2) a number of shrubs, bushes or small trees growing close together, దట్టమైన చెట్లు లేక మొక్కల గుంపు.

**thick'ly,** (థిక్‌లీ) 1) *adv.* in a thick manner; closely; densely, చిక్కగా, దట్టముగా, దగ్గర దగ్గరగా. 2) in great numbers, ఎక్కువ సంఖ్యలో ఉన్న. 3) in abundance, సమృద్ధిగా ఉన్న.

**thick'ness,** (థిక్‌నెస్) 1) *n.* the quality or condition of being thick, దళము, దళసరి, చిక్కన, దట్టము, తఅచు, సాంద్రత, మందత. 2) the distance between two opposite sides, రెండువైపులకు మధ్యన గల దూరము. 3) the third measurement of a solid, not length or breadth, పొడవు, వెడల్పు కాకుండా ఘనము యొక్క మూడవ కొలత.




**thick'set',** (థిక్‌సెట్) 1) *a.* dense and growing closely together, దట్టమైన, చిక్కనైన. 2) stout with a stocky physique, పొట్టియు లావునైన.

**thick'skin',** (థిక్‌స్కిన్) *n.* a person who is lacking intelligence and sensitivity; dullard, a person with a thick skin, మోటువాడు, మొండి మనసు గల.

**thick'-skinned',** (థిక్‌స్కిన్డ్) 1) *a.* insensitive to other people's feelings or circumstances, మోటైన, మొండి మనసు గలవాడు. 2) having a thick skin or mind, తోలు మందము గల. 3) not easily offended by criticism or insults, విమర్శకు, అవమానములకు చలించని.

**thick'skull,** (థిక్‌స్కల్) *n.* somebody who is having a thick skull, blackhead, మందబుద్ధి, జడుడు.

**thick-witted,** (థిక్‌విటిడ్) *adj.* lacking intelligence, foolish, మందబుద్ధి గల, మూర్ఖుడైన.

**thief,** ★★ (థీఫ్) 1) *n.* a person who steals, especially one who steals secretly and without using force, దొంగ, చోరుడు, చిన్న దొంగతనములు చేయువాడు. 2) one who commits theft or larceny, దొంగతనము చేయువాడు.

**thief ant,** (థీఫ్‌యాంట్) *n.* any small ant that pillages the colonies of other ants taking food stores and even the young of the colony, దొంగ చీమ, తమది కాని పుట్ట నుంచి దోపిడీ చేయు చీమ.

**thieve,** (థీవ్) *vi. & vt.* to steal things, దొంగతనము చేయు.

**thiev'ery,** (థీవరి) 1) *n.* something stolen, దొంగిలించుట. 2) the act of stealing; theft, దొంగతనము.

**thiev'ish,** (థీవిష్) 1) *a.* pilfering, దొంగిలించెడు. 2) sly, దొంగతనముగా చేసిన.

**thigh,** ★★ (థై) 1) *n.* the top part of the leg between the hip and the knee, తొడ, ఊరువు. 2) the second segment of the leg of a bird, containing the tibia and the fibula, పక్షి యొక్క కాలి పైభాగము. 3) the part of an animal's leg that corresponds to a human thigh, జంతువు యొక్క కాలి పైభాగము.

**thigh'bone,** (థైబోన్) *n.* the bone of the thigh between the hip and the knee; femur, తొడ.

**thimble,** (థింబల్) 1) *n.* a small cap of metal or plastic, worn on the finger to protect it when pushing the needle in sewing, కుట్టుపనివాడు వ్రేలికి పెట్టుకొను కుదుక, వేలును రక్షించునది. 2) a metal ring fitted as within a ring of rope, an open splice, or a perforation in a sail, to reduce wear or protect against chafing, గట్టిపట్ట మొదలైనవానిలో త్రాడు లాగుటచే త్వరగా చినగకుండా మధ్యలో బిగించు లోహపు ఉంగరము.

**thimbleful,** (థింబల్‌ఫుల్) *n.* a very small amount of liquid, కొద్దిపాటి ద్రవ పదార్థము.

**thin,**★★★ (థిన్) 1) *a.* with little space from one side to the opposite side; not thick, పలుచని, దళముకాని (పలుచని పదార్థములు). 2) like water; not like glue or syrup; not as thick as usual, చిక్కనికాని, పలుచని (ద్రవపదార్థములు). 3) not set close together; scanty; not crowded, దూరదూరముగానున్న ఎడమెడముగానున్న. 4) having little flesh; slender; lean, సన్నమైన, బక్కపలుచని. 5) not deep or strong, దృఢము, లోతుకాని. 6) not full or rich; meager, కొద్దిపాటి, పూర్తిగా ఎక్కువగా కాని. 7) –*vt.* to make thin or thinner, పలుచన చేయు. 8) to make less crowded or close by removing individuals, వ్యక్తులు దూరముగా ఉంచుటచే గుంపుగాను, దగ్గరగాను లేకుండా చేయు. 9) –*vt.* to become thin or thinner, పలుచబడు. 10) – *n.* something which is thin, పలుచనిది.

**thine,** (దైన్) 1) *pron.* belonging to or associated with you or thee, నీయొక్క. 2) what belongs to thee, నీది, నీవి.

**thing,** ★★★ (థింగ్) 1) *n.* any object or substance; what you see or hear or touch or taste or smell, వస్తువు, పదార్థము, విషయము. 2) whatever is done or to be done; act, deed, fact, event, or happening, చేయవలసినది లేక చేసినది. 2) an inanimate object, ఊహించిన వస్తువు లేక సంఘటన. 3) an unnamed or unspecified object, ప్రత్యేకించి చెప్పలేని, పేరులేని వస్తువు. 4) something that occurs or something that is done, జరుగునది.

**think,** ★★★ (థింక్) 1) *vt.* to have (a thought or idea) in the mind, ఆలోచించు. 2) to picture in one's mind; imagine, యోచించు, విచారించు. 3) consider, చింతనచేయు. 4) regard, తలచు ఎంచు. 5) to believe possible or likely, జరుగబోవునది, సంభవమగు దానిని అనుకొను. 6) expect, ఆశించు. 7) –*vi.* to have ideas, ఉపాయములు తట్టు. 8) use the mind, మెదడును ఉపయోగించు. 9) to have an opinion, అభిప్రాయములను ఏర్పరచుకొను. 10) believe, నమ్ము.

✦ ఆలోచించు అనే అర్థం వచ్చే ఇతర పదాలు :

**think :** to have particlar idea or opinion about something. ఆలోచించు.

**rack :** to think very hard for a long time, చాలా సమయంపాటు తీవ్రంగా ఆలోచించు.

**ponder :** to think about something carefully, జాగ్రత్తగా ఆలోచించు.

**contemplate :** to think about whether you should do something, ఒక పని ఎలా చేయాలో ఆలోచించు.

**muse :** to think about something in a deep and serious or dreamy and abstracted way, లోతుగా ఆలోచించు.

**deliberate :** to think carefully about something, జాగ్రత్తగా, సావధానంగా ఆలోచించు.

**thinkable,** (థింకబల్) 1) *adj.* capable of being understood, అర్థము చేసుకొనగలిగిన. 2) capable of happening, జరుగతగు.

**think'er,** (థింక(ర్)) 1) *n.* a person who thinks seriously and often writes about important things, such as philosophy or science, ఆలోచించువాడు, తత్త్వవేత్త. 2) a person who thinks in a particular way, ఒక ప్రత్యేక పద్ధతిలో ఆలోచించు వ్యక్తి.

**think-ing,** ★ (థింకింగ్) 1) *n.* the process of thinking about something, ఆలోచన. 2) that thinks; reasoning, చింతన. 3) ideas or opinions about something, opinion, అభిప్రాయము. 4) – *a.* intelligent and able to think seriously about things, ఆలోచనశక్తి గల.

**thinking cap,** (థింకింగ్ క్యాప్) 1) *n.* put your thinking cap on, to think carefully about something, especially to find a solution to a problem, జాగ్రత్తగా ఆలోచించు.

**think'ingly,** (థికింగ్‌లీ) *adv.* in a way of thinking, ఆలోచనలతో.

**think-tank,** (థింక్‌ట్యాన్క్) *n.* a committee of experts that undertakes research or gives advice especially to a government, మేధోవర్గము, మేధావుల వర్గం.

**thin'ly,** (థిన్‌లి) 1) *adv.* in a way that produces a thin piece or layer of something, పలుచగా, పలుచని పొర ఏర్పడునట్లుగా. 2) loosely, దూరము, దూరముగా. 3) in a way that does not hide the truth very well, సత్యమును పూర్తిగా మరుగున పడవేయలేని విధముగా.

**thinner,** (థినర్) *n.* a liquid used to dilute paint or varnish like terpentine, పలుచబరచు ద్రవము, సజలీకరణి.

**thin'ness,** (థిన్‌నెస్) 1) *n.* little thickness, పలుచన. 2) fluidity, తరచుకామి; ద్రవత్వము. 3) leanness, సన్నదనము.

**thin'-skinned',** (థిన్‌స్కిన్డ్) 1) *a.* covered in a thin peel or rind, పలుచని పొరతో కప్పిన. 2) having thin skin, పలుచని చర్మము గల. 3) sensitive, సున్నితమైన. 4) easily offered by criticism or insults, విమర్శలకు ప్రతిస్పందించువాడు.

**third,** (థాడ్) 1) *a.* next after the second, మూడవ. 2) last in a series of three, మూడు వస్తువులలో చివరిది. 3) –*n.* the next after the second; last in a series of three, మూడవది. 4) each of three equal parts of something, మూడవ భాగము.

**third age** (థ(ర్)డ్ ఏజ్) 1) *n* : 1. old age, 2. age of active retirement, వృద్ధాప్యము, పదవీ విరమణ చేసినా ఇంకా చురుకుగా పనిచేసే వయసు.

**third class** (థ(ర్)డ్ క్లాస్) *adj* : of lowest quality, అతి తక్కువ నాణ్యత కలిగిన.

**third degree** (థ(ర్)డ్ డిగ్రి) *n* : method of using force in questioning by the police to obtain information, సమాచారం రాబట్టటానికి బలప్రయోగంతో కూడిన ప్రశ్నించే విధానము.

**third dimension,** (థాడ్ డైమెన్షన్) 1) the added dimension of depth that distinguishes a solid object from one that is two dimensional or planar, మూడవదశ, ఎత్తు లేక లోతు లేక మందం. 2) a quality that makes something more vivid, గుణములను పెంచే ధర్మం.

**third estate, (థాడ్ ఎస్టేట్)** *n.* the third social class traditionally the commons in a society divided into estates, మూడవ సామాజిక వర్గము, సామాన్య ప్రజ.

**third eye (థ(ర్)డ్ ఐ)** *n* : 1. the eye of knowledge, జ్ఞాననేత్రము. 2. the third eye of God Siva that can destroy the worlds, శివుని మూడవ నేత్రము.

**third'ly, (థాడ్‌లీ)** 1) *adv.* in the third place, మూడవ స్థలమందు, మూడవది . 2) used to introduce the third point in an argument or discussion, ఆ రెండే కాకుండా మూడవది ఏదనగా.

**third party (థ(ర్)డ్ పార్టి)** *n* : a party other than the two involved in a dispute, వివాదంలో ఉన్న ఇరుపక్షాలు కాక మూడవ పక్షము.

**third person, (థాడ్ పర్సన్)** 1) *n.* the form of a verb or pronoun indicating, somebody or something being spoken about. In English the third person subject pronouns are 'he', 'she', 'it', 'one' and 'they', ప్రథమ పురుషము. 2) the grammatical set containing the forms indicating the third person, వ్యాకరణ పద సముదాయం. 3) a style of writing using the third person forms, ప్రథమ పురుష కథనము.

**third world, (థాడ్ వాల్డ్)** *n.* the nations out side the capitalist industrial nations of the first world and the industrialized communist nations of the second world, generally less economically advanced but with varied economies, తృతీయ ప్రపంచ దేశాలు.

**thirst, (థాస్ట్)** 1) *n.* the feeling of dryness in the mouth and throat, caused by a need for a liquid, దాహము. 2) the feeling of needing or wanting a drink, desire for drink, దప్పిక, తృష్ణ. 3) the state of not having enough water to drink, కోరిక, ఆశ, ఆతురము, craving; త్రాగటానికి తగినన్ని నీరు లేని స్థితి. 4) *–vi.* to feel thirst; be thirsty, దప్పికగొను దాహమగు. *–vt.* 5) to desire something strongly, long, ఆతురతతో కోరు, ఆశించు.

**thirst'y, ★ (థాస్టీ)** 1) *a.* feeling the need to drink a liquid, దాహము గల. 2) feeling thirst, దప్పిగొనిన. 3) dry, ఎండిపోయిన. 4) strongly desirous, longing, ఆశ గల, కోరిక గల. 5) having insufficient water especially in the form of irrigation, ఎండిపోయిన, నీరు లేని. 6) causing the need to drink a liquid, దప్పిక వేయుచున్న.

**thir'teen', (థాటీన్)** 1) *n. & a.* three more than ten; 13, పదమూడు. 2) the number 13, పదమూడు సంఖ్య. 3) something in a numbered series with a value of thirteen, పదమూడింటి సమూహములో చివరిది. 4) a group of thirteen objects or people, పదమూడు వర్గము.

**thir'teenth', (థాటీన్త్)** 1) *a.* next after the 12th; last in a series of 13, పదమూడవ. 2) *–n.* one or being one, of 13 equal parts, పదమూడవ భాగము.

**thir'tieth, (థాటియత్)** 1) *a.* next after the 29th; last in a series of 30, ముప్పదవ. 2) *–n.* one, or being one, of 30 equal parts, ముప్పదవ భాగము.

**thir'ty, (థాటీ)** *n. & a.* three times ten; numeral 30, ముప్పది సంఖ్య, ముప్పది.

**this, ★★★ (దిస్)** a grammatical word used to indicate somebody or something that is already been mentioned or identified or something that is understood by both the speaker and hearer. *pron.* ఇది; ఈ, వీడు, the person, thing, event, quality, condition, or idea that is present, near or referred to now. *–a.* ఈ, present; near; spoken of; referred to.

**this'tle, (థిస్ల్)** *n.* anyone of various plants that have prickles on the stem and leaves and usually, purple flowers, ఒక ముండ్ల మొక్క.

**this'tly, (థిస్‌లి)** 1) *a.* overgrown with thistles, ముండ్లచెట్లతో నిండియున్న. 2) prickly, ముండ్లు గల.

**thith'er, thith'er'eward, (దిద(ర్), దిదవాడ్)** 1) *adv.* to that place, అక్కడికి. 2) in the direction of that place, to that place, ఆ వైపునకు. 3) toward that place, అటు వైపునకు. 4) there, అక్కడ.

**– thon, (థాన్)** *suffix.* a long session devoted to a single activity. Eg. marathon, *talkathon*, ఒకే కార్యక్రమానికి పట్టే దీర్ఘకాలం.

**thong, (థాన్గ్)** 1) *n.* a narrow and long strip of leather or hide, especially one used as a fastening or supporting things, తోలువారు లేక పట్టె. 2) the lash of a whip, especially one made of plaited strips of leather, సన్నతోలు వార్లతో అల్లిన కొరడా. 3) a light sandal held on by strips of material that join the sole of the sandal at either side of the foot and between the first and second toes, తేలిక పాదరక్ష. 4) a narrow piece of cloth or leather that goes between the legs and is attached to a band around the hips, worn as a bikini bottom or as underwear, ఒక విధమైన బికినీ అనే స్త్రీల లోదుస్తు.

**tho-rac'ic, (థొర్యాసిక్)** *a.* fr. *Thorax.* of, having to do with or in the region of the thorax, రొమ్మునకు సంబంధించిన. t. duct = పాలను స్రవించు గ్రంధి, క్షీరశోషవాహిని.

**tho'rax, (థొర్యాక్స్)** *n.* the part of the body between the neck and the abdomen, రొమ్ము, ఉరము.

**thorn,** ★ **(థోన్)** 1) *n.* a small sharp pointed part on the stem of some plants, such as roses, ముల్లు,కంటకము. 2) a letter, originally a rune, used in Old English, ప్రాచీన ఇంగ్లీషు భాషలోని ఒక అక్షరము.




**thorn-apple, (థోన్‌యాపల్)** 1) *n.* the fruit of the hawthorn; haw, ఉమ్మెత్తచెట్టు. 2) anyone of a group of shrubs or small trees with many thorns and clusters of fragrant white, red, or pink flowers and small red berries called haws; haw; thorn apple, చాలా ముళ్ళతో వాసన గల పూల గుత్తులతో ఉండే ఒక జాతి గుల్మాలలో ఒకటి.

**thorn'y, (థానీ)** 1) *a.* covering or full of thorns; prickly, ముండ్లు గల. 2) sharp, ముల్లు వంటి, వాడియైన. 3) troublesome; complicated and difficult to resolve, నొప్పించెడు, తొందర కలుగజేసెడు.

**thor'ough,** ★ **(థరొ)** 1) *a.* extremely careful and accurate in doing something, చాలా జాగ్రత్తయైన. 2) complete in every detail and carried out with care, సంపూర్తిగా చేసిన. 3) absolute that is to the fullest extent or in the truest sense of the world; perfect, సంపూర్ణమైన, పరిపూర్ణమైన. t. – bred = ఉత్తమకులమువాడు, somebody descended from ancestors of high social status; మంచి నడవడికతో పెంచబడినవాడు, somebody who is brought up in good environment.

**thor'ough-fare', (థరొఫేర్)** 1) *n.* a public road or street used by traffic, especially a main road in a city or town, సర్వసామాన్య మార్గము. 2) a public road, a passage, road, or street open at both ends, బాహాటమైన మార్గము.

**thor'ough-go'ing, (థరొగోయింగ్)** 1) *a.* very thorough; looking at every detail; perfect, complete, పరిపూర్ణమైన. 2) carried out in an extremely careful and thorough way, పరిపూర్ణంగా చేసిన.

**thor'oughly,** ★★ **(థరొలి)** 1) *adv.* completely from the beginning to the end, పరిపూర్ణముగా. 2) perfectly, ఆమూలముగా.

**those,** ★★★ **(దోజ్)** 1) *pron.* used for referring to a person or a thing that is not near the speaker or as near to the speaker as another, వారు, అవి, ఆ. 2) pointing out or indicating someone person, thing or idea, ఆ.

**thou, (దౌ)** 1) *pron.* the one spoken to; you, నీవు. 2) a word used to address God in prayers and hymns, భగవంతుని సంబోధించు పదము. 3) – *vt.* to address as 'thou', నీవు అని ఉచ్ఛరించు.

**though,** ★★★ **(దో)** 1) *conj.* in spite of the fact that, అయినప్పటికి. 2) notwithstanding the fact that, ఆ కారణము ఉన్నప్పటికి. 3) although, if, అయినను, ఒకవేళ.

**thought,** ★★★ **(థాట్)** 1) *pt. & pp.* of *think* –*n.* mental activity, ఆలోచన. 2) the power or process of thinking and reasoning, చింతన. 2) the intellectual, scientific and philosophical ideas associated with a particular place, thing or group, తలంపు. 3) what a person thinks; idea; notion, అభిప్రాయము, ఉద్దేశము. 4) conception, imagination or fancy. One's inmost, ఊహ, ఆలోచన. 5) an expectation or hope that will happen, ఆశ, భావన. t – s = స్వీయ ధ్యాసలు. evil t.s. = దుష్ట ధ్యాసలు. swift as t. = ధ్యాస వంటి వేగముతో. beyond t. = ధ్యాసకు మించినది, ఆలోచన పరిధి దాటినది. in t., word or deed = మనోవాక్కాయ కర్మలయందు.

**thought'ful,** ★★ **(థాట్‌ఫుల్)** 1) *a.* appearing to be deep in thought, ఆలోచన గల. 2) full of thought; thinking, యోచించెడు. 3) showing signs of careful thought, ధ్యానపరుడైన. 4) meditative, చింతాశీలుడైన. 5) attentive; దయగల, treating people in a kind and considerate way especially by anticipating their wants or needs, సావధానమైన, జాగ్రత్త గల.

**thought'less, (థాట్‌లెస్)** 1) *a.* showing a lack of consideration for other people's thoughts or for consequences, ఆలోచన లేని, వివేకము లేని. 2) not caring about the possible effects of words or actions on other people, careless, అనాలోచితమైన. 3) showing a lack of planning or forethought, ముందు ఆలోచన, ప్రణాళిక లేని.

**thou'sand,** ★★ **(థౌజన్డ్)** 1) *n. & a.* the number 1000, వేయి. 2) ten hundred; 1000, సహస్రము. 3) the fourth digit to the left of the decimal point in the decimal number system, దశాంశ పద్ధతిలో కుడి నుండి నాల్గవ స్థానము. 4) a very large numer or amount. *pl.n.* thousands, చాలా ఎక్కువ మొత్తము. 5) a very large but unspecific number, చాలా.

**thou'sandth, (థౌజన్త్)** 1) *n.* next after the 999th; last in a series of a thousand, వేయవ. 2) one, or being one, of a thousand equal parts, వేయవ భాగము.

**thral'dom,** (థ్రోల్డమ్) 1) *n.* bondage; slavery; servitude, దాసత్వము. 2) a condition of being controlled by a more powerful person or force, లొంగుబాటు.

**thrall,** (థ్రోల్) 1) *n.* a person in bondage; slave, దాసుడు. 2) somebody whose life is completely controlled by a more powerful person or a moral intellectual force; bondman, లొంగి ఉండువాడు. 3) slave, దాసత్వము. 4) –*vt.* to control somebody completely. thrall'dom = thraldom, ఇతరులపై అధికారము చెలాయించు.

**thrapple,** (థ్రోపల్) 1) *n.* the throat or wind pipe, గొంతు, పీక. 2) –*vt.* to throttle somebody, గొంతు నొక్కు.

**thrash,** (థ్ర్యాష్) 1) *vt.* beat out grain, ధాన్యాదులను నూర్చు. 2) to beat a person or animal with a stick or whip as punishment; flog, గట్టిగా దెబ్బలుకొట్టు. 3) to move the legs upon down in the water while performing swimming stroke, ఈదేటప్పుడు కాళ్లను అటూ ఇటూ నీటిలో ఆడించు. 4) –*n.* thrashing grain, నూర్పు. 5) beating soundly, దెబ్బలు కొట్టుట. 6) a making way against the wind, tide or sea, సముద్రమునకు, గాలికి ఎదురుగా ప్రయాణము చేయు.

**thrash'ing-floor',** (థ్ర్యాషింగ్ ఫ్లోర్) *n.* a harvesting place of corn, ధాన్యము నూర్చెడు కళ్ళము.

**thread,** ★★(థ్రెడ్) 1) *n.* a thin string of cotton, wool, silk, etc. used for sewing or making cloth, దారము. 2) string, నూలుపోగు. 3) an article of clothing; garment; stitch, నూతన వస్త్రము. 4) –*vt.* to pass a thread through, దారము గ్రుచ్చు లేక ఎక్కించు. 5) to string on a thread, దారమునకు గుచ్చు.

**thread'bare',** (థ్రెడ్‌బేర్) 1) *a.* so heavily used that the soft part of the fabric seen separately having become old, ప్రాతగిలి పోగులు ఎడమైపోయిన. 2) worn out, శిథిలమైన. 3) having been used so often, as to be no longer convincing, సాధారణమైపోయిన. 4) not large, varied or substantial enough to be satisfactory, చాలాకొద్ది. 5) wearing worn-out shabby clothes, వికారంగా, దుస్తులు ధరించిన. 6) trite, చప్పనైపోయిన.

**thread-worm',** (థ్రెడ్‌వామ్) *n.* anyone of various threadlike nematode worms, especially the pinworm or a filaria, నులిపురుగు.

**thready,** (థ్రెడి) 1) *a.* consisting of or resembling a thread; threadlike, దారము వంటి. 2) thin and feeble, బాగా సన్నంగా, బలహీనంగా ఉన్న. 3) consisting of or containing many thread, especially loose or visible ones, చాలా దారాలు ఉన్న. 4) thick and sticky enough to form threads when dropped from a spoon or other utensil, దారపు పోగుల వలె ఉడికిన.

**threat,** ★★★ (థ్రెట్) 1) *n.* a statement in which tells somebody that he will be punished or harmed them, especially if they do not do what one wants, బెదిరింపు, జడిపింపు. 2) menace, తర్జనము. 3) a sign or danger that something undesirable is going to happen, చెడు జరుగునను సూచన.

**threat'en,** ★★★ (థ్రెటెన్) *vt.* to make a threat against; say what will be done to hurt or punish, బెదరించు, జడిపించు, భయపెట్టు.

**three,** (త్రీ) 1) *a. & n.* the number 3, మూడు. 2) one more than two; 3; మూడు. 3) a set of three persons or things, ముగ్గురు.

**three'fold,** ★★★ (త్రీఫోల్డ్) 1) *a.* being or having three living as many as much, మూడింతలు. 2) made up of three parts or elements, మూడు గల. 3) triple, మూడుగానున్న.

**three Rs,** (త్రీ ఆర్‌స్) *n.pl.* the skill of reading, writing and arithmetic considered as the basis of primary education, మూడు నైపుణ్యాలు.

**three'score',** (త్రీస్కోర్) *n.* sixty, three times twenty; equal to 60, అరువది.

**thresh** (థ్రష్) = thrash.

**thresher,** (థ్రషర్) 1) *n.* a machine for threshing, నూర్పుడుబడిత అను సాధనము. 2) a person or thing that threshes, నూర్పిడి చేయు వ్యక్తి. 3) a large shark of the Atlantic, thrasher shark, అట్లాంటిక్ సముద్రపు షార్క్‌చేప.

**thresh'old,** (థ్రషోల్డ్) 1) *n.* a piece of wood or stone under a door; doorsill, ఇంటిగడప. 2) a point of entering; beginning point, ప్రారంభము. 3) (Psychology, Physiology.) the point at which a given stimulus begins to be perceptible or the point at which two stimuli can be differentiated; limen, కలిగించిన ప్రేరణ, అనుభవమునకు రాదగిన స్థానము లేక రెండు ప్రేరణలు విభజించుటకు అనుకూలమగు స్థానము.

**threshing-floor** (థ్రషింగ్‌ఫ్లోర్) thrashing floor.

**threw,** (థ్రు) *pt. of throw.*

**thrice,** (థ్రైస్) 1) *adv.* three times, మూడు సార్లు. 2) in threefold quantity or degree, ముమ్మారు, మూడింతలు.

**thrift,** (థ్రిఫ్ట్) 1) *n.* the sensible and cautious management of money and goods in order to waste as little as possible and obtain maximum value, మితవ్యయము. 2) absence of waste; saving; economical management; habit of saving, పోడిమి. 3) economy, the enjoyment of wealth and a good standard of living, పొదుపు. 4) prosperity, శ్రేయస్సు, అభివృద్ధి. 5) anyone of a genus of low plants with pink, white or lavender flowers that grow on mountains and along seashores; statice, ఒక రకమైన గులాబీ రంగు గల పూవు మొక్క.

**thrift'less,** **(థ్రిఫ్ట్‌లెస్)** 1) *a.* showing carelessness and wastefulness in the handling of money and other resources, అమితవ్యయము చేసెడు. 2) without thrift; wasteful, దూబరావెచ్చము చేసెడు.

**thrift'y,** **(థ్రిఫ్టి)** 1) *a.* managing money and resources in a cautious and sensible way so as to waste as little as possible; frugal, మితవ్యయము చేసెడు. 2) prosperous and thriving, వృద్ధి పొందెడు.

**thrill,** **(థ్రిల్)** 1) *n.* an abnormal vibration or fine tremour that can be heard with a stethoscope when listening to the heart or lungs, గుండెలు ఝల్లుమనుట లేక జలదరించుట, పులకరించుట. 2) a shivering, exciting feeling, వణుకు పుట్టించే, ఉత్తేజితం చేసే భావన. 3) *–vt.* bore, రంధ్రము చేయు. 4) to give a shivering, exciting feeling to, ఒడలు జలదరించునట్లు లేక ఝల్లుమనునట్లు చేయు, గగుర్పాటు లేక రోమాంచము కలుగునట్లు చేయు. 5)*–vi.* to tremble; quiver, పొడుచు, గ్రుచ్చుకొనిపోవు, pierce; కంపించు, జలదరించు.

**thriller,** ★ **(థ్రిల్లర్)** 1) *n.* a book, play or firm that has an exciting plot involving crime, mystery or espionage, ఉత్తేజిత పుస్తకము, గగుర్పొడిపించే విషయం గల పుస్తకము. 2) somebody or something that thrills people, గగుర్పాటు కలిగించే వ్యక్తి.

**thrive,** ★ **(థ్రైవ్)** 1) *vi.* to grow or develop well; grow vigorously, వృద్ధి పొందు. 2) to be successful and often profitable, వర్ధిల్లు.

**thriv'en,** **(థ్రివెన్)** *p. p.* of *thrive.*

**throat,** ★★★ **(థ్రోట్)** 1) *a.* a passage in the neck through which food and air pass on their way into the body, గొంతుక. 2) the front part of the neck of a mammal or human being, pharynx, మెడ యొక్క ముందు భాగము. 3) a narrow part or passage that resembles a human's or animal's throat in shape or function, ఇరుకుగా ఉండే మార్గము. 4) the opening of a tubular organ of a flower. eg. of a corolla, పుష్పము యొక్క నాళము ఆకారములో ఉండు మార్గం.

**throb,** **(థ్రోబ్)** 1) *vi.* to beat rapidly or strongly, (హృదయము గాని నాడి గాని) కొట్టుకొను, హెచ్చుగా ఆడు. 2) *–n.* palpitation, a strong regular beat; a feeling of pain that experience as a series of strong beats, కొట్టు కొనుట, నాడి అధికముగా ఆడుట.

**throe,** **(థ్రో)** 1) *n.* a violent spasm or pang; great pain, అధిక వేదన, కఠినమైన నొప్పి. 2) agony, ప్రసవ వేదన.

**throne,** ★★ **(థ్రోన్)** 1) *n.* a royal seat, the chair on which a king, queen, pope, bishop or other person of high rank sits during ceremonies, సింహాసనము, గద్దె. 2) the position, power or authority of a king, queen, or other ruler, రాజు, రాణి లేక ఇతర పాలకుల స్థితి, హోదా, అధికారము, శక్తి. 3) a person who sits on a throne; sovereign, సింహాసనముపై కూర్చొను వ్యక్తి, ప్రభువు. 4) *–vt.* enthrone, సింహాసనమెక్కించు. 5) *– v.i.* to be enthroned, సింహాసనమెక్కించుట.




**throng,** **(థ్రాన్గ్)** 1) *n.* a crowd; of people or objects great number; multitude, జనసమూహము, గుంపు. 2) a pressing or crowding, జనసమర్థము. 3) crowded condition, గుంపుకూడిన పరిస్థితి. 4) *–vt.* to crowd, గుంపుకూడు. 5) fill with a crowd, గుంపుతో నిండిపోవు. 6) *–vt.* to come together in a crowd, గుంపులుగా వచ్చి నిండు. 7) go or press in large numbers, గుంపులుగా చుట్టును మూగు.

**throt'tle,** **(థ్రోటిల్)** 1) *n.* a valve regulating the flow of steam, petrol vapour, or other fuel or driving fluid or gas, to an engine, ఆవిరి, పెట్రోలు మొదలగువాని ప్రవాహము నియంత్రించు కవాటము. 2) throat, గొంతుక, పీక. 3) *–vt.* to stop the breath of by pressure on the throat; strangle, choke, గొంతుక పిసికి చంపు, ఊపిరి ఆడనియ్యకుండజేయు. 4) to silence or check as if choking, గొంతుపిసుకుతున్నట్లుగా ఊపిరి ఆడనియ్యక ఉంచు. 5) *– v.i.* to be choked; strangle; suffocate, గొంతు పిసుకు, ఊపిరి ఆడకుండాచేయు.

**through,** ★★★ **(థ్రూ)** 1) *prep.* from end to end of; from side to side of; between the parts of; from beginning to end of, గుండా, ద్వారా. 2) by means of, తుదముట్ట; వలన నుండి, కారణము చేత. 3) having reached the end of; finished with; done with, చివరకు చేరిన. 4) during and until the finish of, గుండా, చివరి వరకు. 5) *–adv.* from the end to end, ఒక ప్రక్కనుండి మరియొక ప్రక్కకు. 6) from side to side; between the parts, మొదటినుండి కడవరకు, తుదవరకు, తుదముట్ట, సాంతమగు వరకు. 7) along the whole distance; all the way, దూరం అంతా. 8) *–a.* complete, కడవరకు ఉన్న, సంపూర్ణమైన. 9) going all the way without change, మార్పు లేకుండా దూరం మొత్తం గుండా పోవు.

**through-out',** ★★★ **(థ్రూఅవుట్)** 1) *prep.* & *adv.* in every part (of), అంతటా, సర్వత్ర. 2) all the way through; through all, చివరివరకు.

**throw,** ★★★ **(త్రో)** 1) *vt.* to send through the air with force; cast, వేయు, విసరు, రువ్వు, వైచు. 2) toss, ఎగురవేయు. 3) hurl, విసరివేయు. 4) fling, రువ్వు. 5) pitch, గురివైపు విసరు. 6) overturn, పడద్రోయు. 7) to bring to the ground, క్రిందకు తెచ్చు. 8) cause to fall or fall off, పడత్రోయు. 9) to turn, direct or move, especially quickly, ప్రక్కకు తిరుగు, నిర్దేశించు, వేగంగా కదలు. 10) (of some animals) to bring forth (young); bear, (బిడ్డలను) కను. 11) to shape on a potter's wheel, కుమ్మరి చక్రంపై ఆకారం తీర్చు. t. away = పారవేయు, వ్యర్థముగ పోగొట్టు, t. about = చిందర వందరగ పడవేయు, t. down = క్రిందపడవేయు, t. off = పడగొట్టు, t. out = విసరివేయు, 12) –*vi.* to cast, toss, or hurl something, వేయు, పాచికలు వేయు. 13) –*n.* a cast at dice; venture, వేత, వేయుట, విసరు; పాచిక వేయుట. 14) the act of throwing; cast, toss or hurl, పాచిక పాటు. 15) the distance a thing is or may be thrown, రువ్విన దూరము.

**thrown,** **(త్రోన్)** 1) *p.p.* of *throw.*, to send through the air with force, బలంగా గాలిలోకి విసరు. 2) cast, విసరు. 3) toss, ఎగురవేయు. 4) hurl, విసరివేయు. 5) fling, రువ్వు,

**thrum,** **(థ్రమ్)** 1) *n.* an end of the warp thread left unwoven on the loom after the web is cut off, నేసెడు బట్టయొక్క కడపటి బద్దె. 2) a tuft, tassel, or fringe of threads at the edge of a piece of cloth, ఒక వస్త్రపు చివర గల వేలాడే దారాలు, కుచ్చు, దారాల బద్దె. 3) the sound made by thrumming, వాయిద్యాలను అడ్డదిడ్డంగా వాయించగా వచ్చే ధ్వని. 4) – *v.i.* to play on a stringed instrument by plucking the strings, especially in an idle, mechanical or careless way; strum, పద్ధతి లేకుండా తంత్రీ వాయిద్యం తీగలను లాగి వాయించు. 5) to drum or tap idly with the fingers, వేళ్ళతో నిర్లక్ష్యంగా తట్టి మ్రోగించు. 6) to speak or read monotonously; drone; mumble, విసుగు పుట్టేటట్లు మాట్లాడు, స్పష్టత లేకుండా మాట్లాడు. 7) –*v.t.* to play (a stringed instrument, or a tune on it) idly, mechanically or carelessly, తంత్రీ వాయిద్యాన్ని శ్రుతిచేయు.

**thrush,** **(థ్రష్)** 1) *n.* anyone of a large group of migratory songbirds that includes the robin, the bluebird, the wood thrush, and the veery, మనోహరముగా పాడెడు ఒక పిట్ట. 2) a contagious disease often attacking infants and associated with malnutrition, white mouth; infantile sore mouth, బిడ్డలకు నోటియందు కలుగు ఒక రోగము.

**thrust,** ★★ **(థ్రస్ట్)** 1) *vt.* to push with force, త్రోయు. 2) shove; drive, బలంగా త్రోయు, నెట్టు. 3) to stab, నొక్కు, అణచు, పొడుచు. 4) pierce, గ్రుచ్చు. 5) –*vi.* to push with force, త్రోయు. 6) make a thrust, పొడుచు. 7) to push or force one's way, as through a crowd, between persons or against obstacles, గుంపుగుండా నెట్టుకుంటూపోవు. 8) –*n.* a push, త్రోపు. 9) stab, పోటు. 10) a sudden, sharp attack; thrusting assault, ఒక్కసారే చేసిన తీవ్రమైన దాడి. 11) (Geology) a compressive strain in the earth's crust, భూగర్భంలో ఏర్పడిన పీడనపు ఒత్తిడి. 12) (Architecture) the lateral force exerted, as by an arch, against an abutment or support, ఒక నిర్మాణంలో రెండు భాగాల నడిమి ఒత్తిడి.

**thud,** **(థడ్)** 1) *n.* a dull, heavy sound, మెత్తని వస్తువుపైని దబ్బుమను దెబ్బచప్పుడు. 2) – *v.i.& v.t.* to hit, move or strike with a thud, 'దబ్బు'మనే శబ్దంతోకొట్టు, నడచు లేక దెబ్బవేయు.

**thug,** **(థగ్)** 1) *n.* a member of a former religious organization of robbers and murderers in India, who strangled their victims, దారికాచి చంపెడు దొంగ. 2) a ruffian or cutthroat, పిండారీ హంతకుడు.

**thumb,** ★★ **(థమ్)** 1) *n.* the short, thick finger of the human hand, next to the forefinger, బొటనవ్రేలు, అంగుష్ఠము. 2) (Architecture) a convex moulding; ovolo, ఉబ్బెత్తు అచ్చురూపం. 3) –*vt.* to handle awkwardly or clumsily, మోటుగా పట్టుకొని వాడుక చేయు. 4) to soil or wear by handling with the thumbs, బొటన వ్రేళ్ళతో ఉపయోగించి పాడు చేయు, మురికి చేయు. 5) to turn pages of (a book or other sheets of paper) rapidly with a thumb, reading only portions, బొటనవ్రేలితో గబగబా పేజీలను తిప్పుతూ కొద్ది భాగాలను మాత్రం చదువు.

**thum'mim, urim,** **(థమిమ్, అరిమ్)** *n. (pl.)* certain objects worn in or upon the breastplate of the Jewish high priest, perfections, పూర్తి యగుట, ఆరితేరియుండుట; ఇజ్రాయిల్ దేశపు క్రైస్తవ ప్రధాన మతాచార్యులు ధరించు రొమ్ము పలకలకు సంబంధించిన అజ్ఞాత వస్తువులు.

**thump,** ★ **(థంప్)** 1) *n.* a blow with something thick and heavy; heavy knock, లావును బరువునునైన వస్తువు దబ్బుమని పడుట. 2) sound caused by the fall of a heavy thing, దబ్బుమను ధ్వని. 3) –*vt.* to strike against (something) heavily and noisily, చరచు, మొత్తు. 4) –*vi.* to make a dull sound; pound heavily, దబ్బుమని కొట్టు, పగులు లేకపడు. 5) to beat violently, తీవ్రంగా కొట్టు. 6) throb heavily, దడదడా కొట్టుకొను.

**thun'der,** ★ **(థన్డ(ర్))** 1) *n.* the loud noise that often follows a flash of lightning, ఉరుము, గర్జనము పెద్ద ధ్వని లేక అరుపు. 2) –*vi.* to make a noise like thunder; roar, ఉరుము, గర్జించు, పెద్ద శబ్దము చేయు. 3) to give forth thunder, పెద్ద ఉరుము శబ్దము వచ్చు. 4)–*vt.* to utter very loudly, గర్జనచేసి భయంకరముగా చెప్పు. 5) roar, గర్జించు.

**thun'der-bolt',** **(థన్డ(ర్)బోల్ట్)** 1) *n.* a flash of lightning and the thunder that follows it, పిడుగు. 2) – *v.t.* to strike with a thunderbolt, పిడుగుపాటు కలుగు.

**thun'der-clap',** **(థన్డర్‌క్లాప్)** *n.* a loud crash of thunder, ఉరుము.

**thun'der-cloud,** **(థన్డర్‌క్లౌడ్)** *n.* a dark cloud that brings thunder and lightning, ఉరుములు మెరుపులు గల మేఘము.

**thun'derous,** **(థన్డరస్)** *a.* producing thunder, ఉరుమువంటి.

**thunder-peal,** **(థన్డర్‌పీల్)** 1) *n.* a clap of thunder, గడగడమను ప్రతిధ్వనిచేయు. 2) thunderclap, ఉరుము.

**thun'der-strike',** **(థండ(ర్)స్ట్రైక్)** *vt.* astonish, amaze, మ్రాన్పడజేయు.

**thunder'struck',** **(థండ(ర్) స్ట్రక్)** *a.* overcome, as if hit by a thunderbolt; astonished; amazed, మ్రాన్పడిన, ఆశ్చర్య భయాదుల చేత స్తంభించిపోయిన లేక నోరాడకుండజేయబడిన.

**thurs'day,** ★★★ **(థార్స్‌డే)** *n.* the fifth day of the week, following Wednesday, లక్ష్మివారము, బృహస్పతివారము, గురువారము.

**thus,** ★★★ **(దస్)** 1) *adv.* in this way, ఇట్లు, ఈలాగున. 2) in that way, అట్లు, అలాగున. 3) to this extent, ఇంతమటుకు.

**thwack,** **(థ్వక్)** 1) *vt.* to strike with something blunt and heavy, to thrash, మొద్దుగాను బరువుగాను ఉన్న దేనితోనైన కొట్టుట. 2) –*n.* a sharp blow with a stick or something flat, పెద్దదెబ్బ. 3) whack, కర్ర మొదలగువానితో గట్టిగా కొట్టు, బాదు.

**thwaite,** **(థ్వయిట్)** *n.* a piece of land reclaimed to tillage, సాగులోనికి తెచ్చిన బంజరు భూమి.

**thwart,** **(థ్వోట్)** 1) *vt.* to oppose and defeat; keep from doing something, విఘాతముచేయు, భంగముచేయు, అడ్డగించు, ఆటంకముచేయు. 2) obstruct, నిరోధించు, అడ్డగించు.

**thy,** **(దై)** *pron.* the one spoken to; you, నీ, నీయొక్క.

**thyme,** **(థైమ్)** *n.* anyone of a group of herbs with fragrant, aromatic leaves that smell like mint, ఒక విధమైన వామాకుచెట్టు.

**thy'mol,** **(థైమల్)** 1) *n.* Thyme an aromatic, white or colourless, crystalline phenol obtained from the volatile oil of thyme and various other plants or made synthetically, used chiefly as an antiseptic, అనుచెట్టు ఆకుల తైలము నుండి తీసిన మందు (కొంకిపురుగు రోగమునకు మందు), వాము పువ్వు-వజ్రము.

**thy'roid,** **(థైరాయిడ్)** 1) *a.* an important ductless gland in the neck of vertebrates, near the larynx and upper windpipe, that affects growth and metabolism, స్వరపేటికలోని ఒక వినాళ గ్రంథి. 2) a part of the body, such as a vein, near the thyroid gland, థైరాయిడ్ వినాళ గ్రంథిలో ఉండు నరము వంటి ఒక శరీరభాగం.

**thy-self,** **(దైసెల్ఫ్)** *pron.* yourself, నీవే, నిన్నే.

**ti'ar, tia'ra** **(టియర్, టియర)** 1) *n.* (the Pope's triple)crown, ఒక విధమైన కిరీటము. 2) a band of gold, jewels or flowers worn by women around the head as an ornament, స్త్రీలు ధరించే బంగారు ఆభరణములు లేక పురుషుల శిరోకిరీటము. 3) an ancient Persian headdress worn by men, ప్రాచీన పర్షియన్ దేశపు పురుషుల తలపాగా

**tib'ia,** **(టిబియ)** *n.* the inner and larger of the two bones of the knee, కాలిపిక్కలోని రెండు ఎముకలలో లోపలి వైపునఉండు పెద్దది.

**tic,** **(టిక్)** *n.* a habitual, involuntary twitching of the muscles, especially those of the face, చంచలత, వ్యాధి వలన అలవాటుగా మారిన ముఖంలో కలిగే నరాల ఈడుపు.

**tick,** ★ **(టిక్)** 1) *n.* a quick audible beat as of a clock, గడియారము మొ.వాని టిక్కు టిక్కుమను ధ్వని. 2) a small mark, such as a check mark, made to indicate something, గురుతుకుగాను పెట్టు గీత లేక చుక్క పాటా. 3) credit, అరువు. 4) the cloth covering of a mattress or pillow, పరుపుమెత్త, (సంచి). 5) a tiny eight-legged animal, related to the spider, that attaches itself to the skin of mammals, birds and reptiles and sucks their blood, కొఀజ(ము), గోమారి. 6) –*vi.* click, beat, టిక్కుటిక్కుమని ధ్వని చేయు. 7) strike gently, మెల్లగ తట్టు. 8) –*vt.* to mark with a tick or ticks; check, గురుతు గీటు పెట్టు, పాటా పెట్టు.

**tick'et,** ★★★ **(టికిట్)** 1) *n.* a card or piece of paper that gives its holder a right or privilege, చీటి. 2) the list of candidates to be voted on that belong to one political party, ఎన్నికలలో నిలబడుట కొరకు ఒక రాజకీయ పక్షమునకు చెందినట్లుగా ఇచ్చు అధికార పత్రం. 3) (Banking) a temporary record, as of transactions before their recording in a more permanent form, బ్యాంకులలో ఇచ్చు తాత్కాలిక నమోదు పత్రము. 4) –*vt.* to put a ticket on; mark with a ticket, చీటి యిచ్చు, చీటి అంటించు. 5) to furnish with a ticket, especially an airplane or a railroad ticket, విమాన రైలు ప్రయాణాలకు టిక్కెట్టును ఇచ్చు.

**tic'kle,** **(టికల్)** 1) *vt.* to touch lightly, causing little thrills, shivers or wriggles,చక్కిలిగింతబెట్టు, కితకితలు పెట్టు, సంతోషము కలుగజేయు. 2) to cause to have such a feeling, కితకితలు కలుగునట్లు చేయు. 3) to play, stir, get, or move with light touches or strokes, తేలికపాటి స్పర్శతో చలించునట్లు చేయు. 4) – *v.i.* to have a tickling feeling, చక్కలిగింతలు పెట్టిన ఫలితము కలిగించు.

**tic'kling,** **(టిక్లింగ్)** *n.* a light touch, prod, stroke, or caress applied to a sensitive part of somebody's body, usually so as to produce involuntary laughter or wriggling, చక్కిలిగింత.

**tic'klish,** **(టిక్లిష్)** 1) *a.* (of a person) sensitive to being tickled, చక్కిలిగింతలు గల, కితకితలు వేసెడు. 2) easily affected, సున్నితమైన. 3) (of a cough) that irritates your throat, కంఠంలో ఇబ్బంది గల (దగ్గు కలుగునట్లు).

**tid'al,** **(టయిడల్)** 1) *a.* connected with tides (the regular rise and fall of the sea), సముద్రము మొ. వాని పోటుపాటులు.

**tide,** ★★ **(టైడ్)** 1) *n.* a regular rise and fall in the level of the sea, సముద్రము మొ. వాని పోటుపాటులు. 2) the flow of water that happens as the sea rises and falls, పోటు పాటుల వలన కలిగే సముద్ర ప్రవాహము. 3) flood, ప్రవాహము. 4) the direction in which the opinion of a large number of people seems to be moving, ప్రజాభిప్రాయ దిశ, ధోరణి, పోబడి. 5) time, కాలము, వేళ. 6) – *v.t.* to carry as the tide does, అల వలె తీసుకొనిపోవు. 7) – *v.i.* to float or drift with the tide, అలతోపాటు జారినట్టు పోవు. 8) to flow or surge as the tide does, అలవలె ప్రవహించు. 9) (nautical) to navigate a ship by taking advantage of favouring tides, and anchoring when the tide turns, అలలదిశకు అనుగుణంగా ఓడను నడుపుట, వ్యతిరేకదిశలో ఉన్నప్పుడు లంగరు వేయు.

**ti'dily,** **(టైడిలీ)** 1) *adv.* neat and in order, చక్కగా. 2) orderly, క్రమ విధానంతో. 3) trim, సొంపైన.

**ti'dings,** **(టైడింగ్స్)** *n. pl.* news, information, వర్తమానము, సమాచారము, వార్త.

**NOTE :** Tidings and news give the same meaning but tidings is always plural and followed by plural verb. News is always singular and is followed by singular verb.

**tid'y,** ★ **(టైడీ)** 1) *a.* neat and in order; orderly; trim, చక్కగ ఏర్పరచిన,సొగసైన,సొంపైన, పొంకముగా నున్న. 2) – *vt. & vi.* to make neat; put in order, శుభ్రముగా ఉంచు, (క్రమపద్ధతిలో) ఏర్పరచు. 3) – *n.* a small cover to keep the back of a chair, etc., from becoming dirty or worn, కుర్చీ మొదలైన వాని ఆను కొనే భాగం మురికి కాకుండా తగిలించే సంచీవంటి గలీబు.

**tie,** ★★★ **(టై)** 1) *vt.* to fasten with string, cord, rope or the like; bind, knit, కట్టు, బంధించు, ముడివేయు. 2) to arrange to form a bow or knot, బాధ్యునిగా జేయు, బద్ధునిగా జేయు, oblige; ముడి లేక కుచ్చు వలె ఏర్పరచు. 3) to fasten, join or connect in any way; link, ఏదో రకంగా కలిపి బంధించు, బంధము ఏర్పాటు చేయు. 4) – *v.i.* to fasten by tying; form a bow or knot, ముడితో, కుచ్చుతో కలిపి కట్టు. 5) –*n* anything connecting or holding together two or more things or parts, కట్టుబంధము. 6) fastening, బంధించు. 7) connection; link, బంధము. 8) knot, ముడి. 9) bond, obigations, పాశము, బద్ధత. 10) a heavy piece of timber or iron placed crosswise to form a foundation or support; crosstie, పెద్ద దుంగతో లేక ఇనుప బద్దీతో అడ్డంగా కలిపి కట్టి ఆధారం మార్చు. 11) equality in points, votes, etc.[AS. *tyge*, a rope, *teon*, to pull], ఓట్లలో, అంశములతో సమానత.

**tier,** **(టైర్)** *n.* one of several rows one above another, ఒక వరుస, శ్రేణి, పంక్తి.

**tierce,** **(టైర్స్)** 1) *n.* a small cask, చిన్నపీపా. 2) an old unit of liquid measure, ద్రవాలను కొలిచే పాత కాలపు ప్రమాణము. 3) a sequence of three playing cards in the same suit, ఒకే రంగులో ఉండే మూడు పేక ముక్కల వరుస.

**tiers etat',** **(టైయరస్ ఎటా)** *n.* the third estate of the realm, the common people in relation to political power, రాజ్యాధికారము గల సంస్థలలో మూడవది, ప్రజల ప్రతినిధులు గలది.

**tif'fany,** **(టిఫని)** 1) *n.* a thin, transparent silk, సన్నమైన పట్టు. 2) a gauzy muslin, అతి పలుచని వస్త్రము.

**tif'fin,** **(టిఫిన్)** 1) *n.* a light midday meal or snack of savouries and sweets, ఫలహారము. 2) lunch, ఎండవేళ చేయు లఘు భోజనము.

**ti'ger,** ★ **(టైగ(ర్))** 1) *n.* a large, fierce, flesh-eating mammal of Asia that has dull-yellow fur stripped with black, పులి, వ్యాఘ్రము. 2) a fierce, cruel, grasping or bloodthirsty person, భయం గొలుపు, క్రూరమైన రక్త పిపాస గల వ్యక్తి. 3) a figure of a tiger, used as a badge or crest, చిహ్నంగా ఉపయోగించే పులి బొమ్మ. 4) an extra yell at the end of a cheer, హర్షధ్వానాల చివర ఇచ్చే అదనపు కేక.

**tigerish** **(టైగ్రిష్)** = tigrish, పులి వంటి, పులి వలె క్రూరమైన.

**tight,** ★★ **(టైట్)** 1) *a.* taut, tense; బిగుతుగా, దగ్గరగా చేరి ఉన్న, ఈడ్చబడియున్న, బిగువుగానున్న. 2) firm; held firmly; packed or put together firmly, close, బిగింపబడిన, గట్టి. 3) fitting closely; fitting too closely, compact, బిగువైన, వదులుకాని, గుత్తమైన. 4) not letting water, air or gas in or out, సందు లేని, గాలి, నీరు మొ.వి. చొరని. 5) hard or expensive to get; scarce, పొందటానికి కష్టము, ఖరీదైనవి అయిన. 6) – *adv.* firmly; closely; securely, అరుదైన. 7) – *n.* a tight place; position of difficulty, ఇరుకైన స్థలం, స్థితి లేక కష్టము.

**tight'en, (టైటెన్)** 1) *vt.* to make tight or tighter, బిగించు, బిగుతు చేయు. 2) – *vi. & vt.* to become tight or tighter, బిగువగు.

**tight - fisted (టైట్ ఫిస్టెడ్)** *adj* : miserly, లోభిత్వము గల.

**tight - lipped (టైట్‌లిప్‌డ్)** *adj* : saying little or nothing,పెదవి కదల్చని, ఏమీ మాట్లాడని.

**tight'ly, (టైట్‌లి)** *adv.* firm; held firmly; packed or put together firmly, బిగువుగా, గుత్తముగా, దగ్గర దగ్గరగా.

**tightrope - walking (టైట్ రోప్ వాకింగ్)** *n* : doing things carefully in a difficult situation, క్లిష్ట స్థితిలో అతి జాగ్రత్తగా పని చేయుట.

**tights (టైట్స్)** *n* : a thin closefitting garment covering the legs and the lower part of body, కాళ్ళ నుండి తుంటి వరకు స్త్రీలు ధరించే ఒక బిగుతు దుస్తు.

**'tigon (టైగన్)** *n* : the offspring of a male tiger and a female lion, (tiger + lion), మగపులి, ఆడ సింహానికి జన్మించిన సంతానము.

**tigress, (టైగ్రెస్)** *n.* ఆడుపులి, a female tiger.

**ti'grish, (టైగ్రిష్)** *a.* పులి వంటి, like a tiger; fierce; cruel; bloodthirsty.

**'tilbury (టిల్‌బరి)** light open two wheeled carriage, పైకప్పు లేని రెండు చక్రాల బండి.

**tile, (టైల్)** 1) *n.* పెంకు. 2) –*vt.* a thin piece of baked clay, often glazed and decorated, used for covering roofs, paving floors, lining walls, and ornamenting, పెంకులతో కప్పు. 3) a baked clay pipe for draining lands and roads, మట్టితో చేసిన కప్పు లేక అలంకరించు. 4) – *v.t.* to put tiles on or in; build, cover or decorate with tiles, పెంకులు వేయు, నిర్మించు, పెంకులతో కప్పు లేక అలంకరించు.

**til'er, (టైల(ర్))** *n.* a person who makes or lays tiles, (ఇండ్లకు) పెంకులు చేయువాడు లేక కప్పువాడు.

**til'ery, (టైల్రీ)***n.* a tile kiln, పెంకులు చేయు స్థలము, పెంకుల ఆవము.

**till,** ★★ **(టిల్)** 1) *conj. & prep.* up to the time of; before; until, వరకు, దనుక. 2)–*n.* a small drawer for money, usually under or behind a counter, అంగడి వాడు డబ్బు ఉంచుకొను పెట్టె, గల్లా పెట్టె. 3) glacial drift or deposit of stiff clay, gravel, sand and boulders, హిమనీనదపాతము వలన చేరుమట్టి, ఇసుక, కఠినశిలలు అవపాతము. 4) –*vt.* to cultivate (land), as by plouing, దున్ను. 5) harrowing, చదును చేయుట. 6) manuring, ఎరువు వేయు. 7) cultivate, సేద్యము చేయు. 8) plough, దున్ను.

**till'able, (టిలిబుల్)** *a.* to cultivate (land), as by ploughing, harrowing, and manuring; cultivate; plough, దున్నదగిన.

**till'age, (టిలేజ్)** 1) *a.* the cultivation of land, దున్నుట, కృషి, వ్యవసాయము, సాగు. 2) tilled or ploughed land, దున్నిన, దుక్కి చేసిన నేల.

**till'er, (టిలర్)** 1) *n.* cultivator, a person who tills land; farmer, సేద్యగాడు, కృషికుడు, వ్యవసాయి. 2) a bar or handle at the stern used to turn the rudder in steering a boat, పడవను చుక్కాని త్రిప్పుటకు ఉపయోగించే పొడవు దండము. 3) – *v.i.* to sprout new shoots from the root or base of the original stalk, as corn and certain other plants do, ధాన్యపు దంట్ల వలె అసలు కాండము నుంచి కొత్త చిగుళ్ళు వెలువడు.

**tilt, (టిల్ట్)** 1) *vt.* to cause to slope or slant; lean; tip, incline, కొంచెము వంచు. 2) attack with a lance, ఈటెతో పొడుచు. 3) aim or thrust a lance. 4)–*vi.* practise exercise of thrusting a lance, ఈటెతో సాము చేయు. 5) lean, tip, heel, కొంచెము వంగు, ఒరుగు. 6) –*n.* thrust, పోటు. 7) a fight between two men on horseback with lances; joust, ఈటెలతో గుఱ్ఱములపైనుండి చేయు సాము. 8) the condition of being tilted, కొంచెము వంగుట, ప్రక్కను బరువగుట. 9) sloping position; slope; slant, వాలుగా ఉన్న స్థితి. 10) a dispute or quarrel, వివాదము, పోట్లాట.

**tilt'er, (టిల్ట(ర్))** *n.* a combat between two knights on horseback, armed with lances, గుఱ్ఱముపైనుండి ఈటెతో సాము చేయువాడు.

**tim'bal, (టింబల్)** 1) *n.* a drum consisting of a hollow hemisphere of brass or copper with parchment stretched across the top; timbal; timpano; tympanum. The top can be tuned to a definite pitch by adjusting the tension, నగరా (నగారా) ఢంకా. 2) a vibrating membrane like a drumhead, by which a shrill or chirping sound is produced, నగారాల మీద ప్రత్యేక ధ్వని పుట్టించే చర్మం.

**timber,** ★★ **(టింబ(ర్))** 1) *n.* wood used for building and making things, దూలముల ఉపకరణము మొ॥వానికుపయోగించు మ్రాను, కలప. 2) growing trees, పెరుగుతున్న చెట్టు. 3) wooded land, అడవితో ఉన్న నేల. 4) forests, అడవులు. 5) –*v.t.* to cover, support, build or furnish with timber, కొయ్యతో కప్పు, నిర్మించు, ఆధారం కల్పించు లేక ఉపకరణాలుగా కూర్చు.

**tim'bre, (టింబ్రి)** *n.* (music) the quality in sounds, regardless of their pitch or volume, స్వరభేదము.

**tim'brel, (టింబ్రల్)** *n.* a tambourine or similar instrument, తప్పెటవంటి యొక చర్మవాద్యము.

**timbrol'ogy, (టింబ్రోలజి)** *n.* the collection and study of postage stamps and related items; philately, తపాలుబిళ్లలు సేకరించు కళ.

**time,** ★★★ **(టయిమ్)** 1) *n.* all the days there have been or ever will be; the past, present and future. Time is measured in years, months, days, hours, minutes and seconds, కాలము, సమయము, వేళ. 2) duration, మధ్య గల సమయం. 3) successive existence, తరువాత క్రమంగా వచ్చునది. 4) period of time; epoch; era; age, ఒకకాలము. 5) date, ఒక కార్యము జరిగిన కాలము. 6) rhym, తాళము. 7) rhythm, లయ. 8) repetition, సారి, మారు, పర్యాయము, తడవ, ఆవృతి. 9) a period of life; years of living, జీవిత కాలం, బ్రతికిన కాలం. 10) lifetime, జీవన కాలం. 11) a term of imprisonment, enlistment, apprenticeship or the like, శిక్షా కాలము, సైన్యములో ఉన్న కాలము, శిక్షణలో ఉన్న కాలము వంటివి. 12) some point in time, కాలములో ఒకప్పుడు. 13) particular point in time; hour of the clock, ఒక ప్రత్యేక సమయము. 14) occasion; chance; opportunity, సందర్భము, అవకాశము. 15) the conditions of a certain period; condition, such as of life or affairs, ఒక సమయ పరిస్థితులు, జీవనము లేక ఇతర పరిస్థితులు. 16) an experience during a certain time or on a certain occasion, ఒక ప్రత్యేక సమయంలోని లేక ఇతర సందర్భములలోని అనుభవం. 17) spare time; leisure, తీరిక సమయం, విశ్రాంతి సమయం. 18) (military) a rate of stepping, నిర్ణీత సమయంలో పడే కదం ఒక అంగ. pace. at t-s = అప్పుడప్పుడు, ఒక్కొక్కప్పుడు, now and then. in t. = యుక్త సమయమున, వేళ మించకుండ, in good season; క్రమేణ, కాలక్రమమున, తుదకు, తుదను, eventually. from t. to t. = అప్పుడప్పుడు. kill t. = ప్రొద్దుగడపు. after a long t. = చాలా కాలమునకు పిదప. at the same time = ఏక కాలమున. dark t. s = సంక్షోభ సమయములు, దుష్టదినములు, for a long t. = చాలాకాలము వరకు, దీర్ఘకాల పర్యంతము, hard t. = కష్టకాలము, high t. = కాలాతీతము. right t. = సరియగు సమయము, నియమిత వేళ. loose t. = waste t. = కాలహరణము చేయు. loss of t. = కాలహరణము. many t-s = అనేక పర్యాయములు, next t. = మరుసటి సమయము, same t. = ఇంకొక పర్యాయము. out of t. = అకాలము, sign of t-s = కాలచిహ్నము, serve t. = కాలానుసరముగా ప్రవర్తించు, 19) – *vt.* adopt to the times, యుక్తసమయమున చేయు, కాలమునకు అనుగుణముగ చేయు, వేళ సరిపుచ్చు. 20) regulate time, లయ సరిపుచ్చు. 21) to fix, set or regulate the length of in time, కాలమును నిర్ణయించి, ఏర్పాటు చేసుకొని క్రమ బద్ధీకరణము చేసుకొను. 22) to set, regulate, or adjust, ఏర్పాటు చేసుకొని, క్రమబద్ధీకరించు లేక సరిపుచ్చుకొను. 23) –*vi.* to keep time; sound or move in unison or harmony, వేళ లేక లయ సరిపడు. 24) – *a.* of or having to do with time, కాలమునకు సంబంధించిన.

**time'-hon'oured, (టయిమ్ ఆనర్డ్)** *a.* honored, revered or respected because old and established, బహుకాలమునుండి ఆచరింపబడుచున్న, చిరకాలాచరణము వలన పూజ్యమైన లేక సమ్మానితమైన.

**time-'keep'er, (టయిమ్ కీప(ర్))** 1) *n.* chronometer, గడియారము. 2) a measurer of time; person or thing that keeps time; timer, పనివారు పనిచేయు కాలమును వ్రాసిపెట్టువాడు.

**time'ly, (టయిమ్‌లీ)** 1) *a.* timely the right time, యుక్తకాలమందైన. 2) opportune, సమయోచితమైన, వేళమించని. 3) –*adv.* at the right time, వేళకు; వేళమించకుండ. 4) seasonably; opportunely, యుక్తకాలమున.

**time'piece', (టయిమ్ పీస్)** *n.* a clock or watch, or any other instrument for measuring and recording the passage of time, చిన్నగడియారము.

**time'serv'er, (టయిమ్ సర్వ(ర్))** *n.* a person who shapes his conduct to conform with the opinions of the time or of the persons in power, especially for selfish reasons, సమయోచితముగ, నీచముగాను, స్వార్థపరుడుగాను నడచుకొనువాడు.

**time'serv'ing, (టయిమ్ సర్వింగ్)** 1) *a.* shaping one's conduct to conform with the opinions of the time or of persons in power, especially for selfish reasons, సమయోచితముగ నీచముగ నడచుకొనెడు. 2) –*n.* the act or conduct of a timeserver, సమయోచితమైన, నీచ ప్రవర్తన.

**time'-ta'ble,** ★★ **(టయిమ్ టేబల్)** 1) *n.* a schedule showing the times when trains, ships, buses, airplanes or other public conveyances come and go, కాలనిర్ణయ పట్టిక, కార్యనిర్వాహకక్రమము తెలుపు పట్టీ. 2) – *v.t.* to set a timetable for, కాలమునకు కార్యక్రమములను నిర్దేశించు. 3) put on a timetable, కాలనిర్ణయ పట్టికను ఏర్పాటుచేయు.

**tim'id, (టీ'మిడ్)** 1) *a.* cowardly, పిరికియైన. 2) shy, భీరువైన. 3) easily frightened, భయపడెడు.

**tim'idly, (టిమిడ్‌లి)** 1) *adv.* shy and nervous, పిరికిగా. 2) not brave, ధైర్యములేని.

**ti-mid'ity, ti-mid-ness, (టిమిడిటి, టిమిడ్‌నెస్)** 1) *n.* a being timid; timid behaviour, పిరికి తనము. 2) shyness, ధైర్యహీనత.

**timoc'racy, (టిమొక్రసి)** *n.* a form of government in which a certain amount of property is a necessary qualification for office, భూస్వామ్య ప్రభుత్వము, రాజ్యాధికారముగలవారు, ఆస్తిగలవారై ఉండ వలెనను నియమముగల రాజ్యవ్యవస్థ, భూస్వాముల ప్రభుత్వము.

**timorous, (టెమొరస్)** *a.* timid, nervous and easily frightened, పిరికియైన, భీరువైన, ధైర్యహీనుడైన.

**tin, ★★(టిన్)** 1) *n.* tin metal, తగరము. 2) tinplated iron sheets, తగరము పూసిన యినుప రేకులు. 3) a vessel of tin plate etc, తగరపు డబ్బి మొ. ది. 4) *vt.* coat with tin, కళాయి వేయు. 5) put in t-s, తగరపు డబ్బీలలో వేయు.

**tin'cal, (టిన్‌కల్)** *n.* crude borax, found in lake deposits in Tibet, Iran and certain other Asian countries, శుభ్రముచేయని, వెలిగారము.

**tinc'ture, (టిన్క్‌చ(ర్))** 1) *n.* tint, కొద్దిరంగు. 2) slight taste, a trace; tinge; flavour, కొద్దిరుచి. 3) a solution of medicine in alcohol or in a mixture that is chiefly of alcohol, ఒక పదార్థము యొక్క కొంచెము చేరిక, ఈషన్మిశ్రము, కొంచెం కలిపిన ఈ షత్సంసర్గము లేక సంపర్కము, 4) tinge; ద్రవరూపకమైన ఔషధము. 5) to give something a hint of colour, కొద్దిపాటి రంగును చేర్చు. 6) to suffuse something with a quality or property, కొద్దిపాటి గుణమును కలిగించు. 7) –*vt.* to give a trace or tinge to, వేరుపదార్థము, కొంచెము చేర్చు.

**tin'der, (టిండ(ర్))** *n.* 1) anything that catches fire easily, నిప్పు రగులబెట్టుటకు ఉపయోగించెడు వేగము. 2) a material used to catch fire from a spark easily, నిప్పంటుకొనునట్టి (పేలికలు మొ.) వస్తువులు.

**tin'ea, (టినియా)** *n.* anyone of various contagious skin diseases caused by fungi, especially ringworm, ఒక విధమైన చర్మరోగము. t. barbae = మంగలి గజ్జి. t. cruris = చాకలి గజ్జి.

**tinear, (టినియర్)** *n.* an inability to perceive musical sounds or subtleties in speech, ధ్వనులను స్పష్టముగా వినలేని అశక్తత.

**tin'foil', (టిన్ ఫోయిల్)** *n.* very thin sheet of tin, or of an alloy of tin and lead, used as a wrapping for candy, tobacco or similar articles, సన్నమైన తగరపు రేకు.

**ting, (టిన్గ్)** 1) *n.* a tinkling, a clear ringing sound, టింగుమను గంట మొ. వాని శబ్దము. 2) – *vt.* to produce or cause something to produce a light high pitched ringing sound, టింగుమను శబ్దమును కలిగించు.

**tinge, (టిన్జ్)** 1) *n.* a slight amount of something. Eg. an emotion or a flavour, వేరు పదార్థము యొక్క కొంచెము చేరిక. 2) a slight addition of some thing, ఈషన్మిశ్రము, ఈషత్సంసర్గము లేక సంపర్కము. 3) a slight amount of a colour added to something, shade of colour, లేతచాయ, కొంచెము రంగు. 4) –*vt.* to mix a slight amount of something with something else, mix with something foreign, వేరు పదార్థము కొంచెము కలుపు. 5) give a different taste, కొంచెము వేరురుచి మొ॥ చేర్చు. 6) colour slightly, కొంచెము రంగువేయు.

**tingle, (టిన్గల్)** 1) *vi.* to have a feeling of thrills or a pricking; stinging feeling, ఒళ్ళు ఝల్లుమను, జలదరించు. 2) a sensation of stinging, pricking or vibrating, ఒళ్ళు ఝల్లుమనుట.

**tin god, (టిన్‌గాడ్)** 1) *n.* somebody often in a position of minor authority who behaves in a self important overbearing way, తనకుతాను చాలా ప్రముఖుడిని అనుకొనే వ్యక్తి. 2) somebody or something mistakenly or unjustifiably considered to be worthy of admiration, అర్హత లేని ప్రాముఖ్యత అంటగట్టబడిన వ్యక్తి.

**tin hat, (టిన్‌హ్యాట్)** *n.* a steel helmet, ఉక్కుటోపీ, ఉక్కు శిరస్త్రాణము.

**tink'er, (టింకర్)** 1) *n.* man who mends pots, pans, kettles and other metal household articles, usually wandering from place to place, లోహపాత్రములను బాగుచేయువాడు. 2) somebody who works clumsily or unskilfully especially at a repair work, నేర్పు అంతగా లేని పనివాడు. 3) an act of fiddling with something in attempt to repair it, బాగుచేయాలని పాడుచేయటం. 4) somebody who travels from place to place as a way of life, సంచార జీవనుడు. 5) a mischievous or badly behaved child, అల్లరి పిల్లవాడు. 6) –*vt.* & vi. to mend, patch or repair, especially in an unskilled or clumsy way, లోహపాత్రలను బాగుచేయు లేక అతుకు.

**tin'kle, (టింకల్)** 1) *vi.* to make short, light, ringing sounds, గణగణ లేక టింగుటింగుమను. 2) to urinate, మూత్రము పోయు. 3) –*n.* a series of short, light, ringing sounds, గణ గణ మను ధ్వని. 4) an act of urinating, మూత్రము పోయుట. 5) a call on the telephone, టెలిఫోన్ గంట.

**tin'man, (టిన్‌మన్)** *n.* a man who works with tin; tinsmith, తగరపు పాత్రలు చేయువాడు.

**tinned, (టిన్డ్)** *adj.* packed in a tin for storage or sale, అమ్మకము కొరక తగరమునందు భద్రపరచిన.

**tinner, (టినర్)** 1) *n.* somebody who works in a tin mine, తగరపు గనిలో పనిచేయువాడు. 2) tin smith, తగరపు పాత్రల పనిచేయువాడు. 3) a person or company that packs food into tins, డబ్బాలలో తినే వస్తువులను భద్రపరచు వ్యక్తి లేక సంస్థ.

**tin'ning, (టినింగ్)** *n.* coating with tin, metallic chemical element that shines like silver but is softer and cheaper, కళాయి వేయుట.

**tinni'tus, (టినిటస్)** *n.* a ringing or hissing sensation in the ears, often of unknown cause or some physical condition such as a defect of the auditory nerve, చెవులలో రింగుమను మ్రోత.

**tin opener, (టిన్‌ఓప్న(ర్))** *n.* a device for opening tins especially tins of food, డబ్బాలు ముఖ్యంగా ఆహార పదార్థాలు నిలువ చేసే డబ్బాలు తెరిచే పరికరం.

**tin'sel, (టిన్‌సల్)** 1) *n.* a thin shining metallic foil, కాకి బంగారు, ముచ్చి బంగారు. 2) false appearance, బాహ్యాశోభ, వట్టి డంబము. 3) –*vt.* to decorate something with tinsel or other glittering material, ముచ్చి కాగితాలతో అలంకరించు. 4) to give something a gaudy, flashy quality, ఆడంబరంగా ఉంచు. 5) – *adj.* made of or decorated with tinsel, కాకి బంగారు రేకుతో చేసిన.

**tint, (టింట్)** 1) *n.* a pale shade of a colour or variety of a colour; hue, రంగు (వర్ణము)లో కొద్దిభేదము, లేతచాయ. 2) a colour mixed with white to give low saturation and high lightness, (జుట్టు) తలకు వేసుకొనే రంగు, తెలుపు కలిపిన రంగు. 3) a barely noticeable addition of something, ఒకదానికి సూచన. 4) – *vt.* to colour or shade something with a tint, a preparation for colouring hair, తేలికపాటి ఛాయతో రంగు వేయు.

**tintinnabula'tion, (టిన్‌టిన్యాబులేషన్)** *n.* the twinkling or ringing sound of bells, గంటల గణగణ మను ధ్వని.

**tin'-ware, (టిన్‌వే(ర్))** *n.* articles made of or lined with tin, such as dippers or pans and some other utensils, తగరము పూసిన యినుప రేకు సామాను.

**tin work, (టిన్‌వ(ర్)క్)** *n.* things made of tin, తగరముతో తయారైన వస్తువులు.

**ti'ny, ★★★ (టయినీ)** 1) *a.* very small, wee, చిన్న. 2) –*n.* a very young child, చిన్నబిడ్డ.

**–tion, (షన్)** *suffix.* an action or process or the result of it, ఒక విధానం, ఒక పని దాని ఫలితంగా కలిగినది.

**tip, ★★ (టిప్)** 1) *n.* the end part; end point; top, కొన, కొస, మొన. 2) a small piece put on the end of something, ఒక వస్తువు చివర ఉండు చిన్న ముక్క. 3) a small present of money in return for service; gratuity, సేవకు ప్రతిఫలముగా ఇచ్చు కొద్దిపాటి బహుమతి. 4) a piece of secret or confidential information, రహస్యమైన చిన్న విషయము. 5) a useful hint or suggestion, ఉపయోగకరమైన సలహా లేక సూచన. 6) the act of tipping or tilting; slope; slant, ప్రక్కలకు కదల్చుట. 7) –*vt.* to put a tip or tips on; furnish with a tip, కొనను తగిలించు, పొన్నువేయు, చివర ఏదైన అతికించు. 8) to cover or adorn at the tip, సూచన చేత ఆచ్ఛాదన వేయు లేక అలంకరించు. 9) –*vi.* tilt, to slant; slope, ఒరుగు, వాలు.

**tip'pet, (టిపిట్)** *n.* a scarf for the neck and shoulders, usually with the ends hanging down in front, మెడకు కట్టుకొను రోమపుగుడ్డ మొ. ది.

**tip'ple, (టిపల్)** 1) *vt.* to drink (alcoholic liquor) often or too much, కల్లుత్రాగు, మద్యపానము చేయు. 2) –*n.* an alcoholic liquor; strong drink, మద్య పానీయము, ఘాటైన ద్రవము.

**tip'pler, (టిప్ల(ర్))** 1) *n.* a habitual drinker of alcoholic liquor, త్రాగుబోతు. 2) a mechanism for tipping and emptying, వాహనమును ఒరిగించి తలక్రిందులుగా చేయు విధానము, ఖాళీ చేయుట. 3) tipple, నాటుసారా అలవాటుగా త్రాగు. 4) a kind of tumbler pigeon, ఒక రకమైన పావురము.

**tip'sy, (టిప్సి)** 1) *a.* partially intoxicated, fuddled, drunk, త్రాగి కొంచెము మత్తెక్కిన, మైకమెత్తిన. 2) tipping easily; unsteady; tilted, తేలికగా మత్తెక్కెడి.

**tip'toe', (టిప్‌టో)** 1) *n.* the tips of the toes, కాలివ్రేలి మొన. 2)–*a.* on tiptoe, కాలివ్రేళ్లపై నడుచుచున్న, స్థిరంగా నిలబడలేని, ఒరిగిపోవుచున్న, కాలివ్రేళ్ళపైని నిలుచున్న. 3) anxious, eager; expectant, ఆతురముగానున్న. 4)– *vi.* to walk on the toes and the balls of the feet with the heels off the ground, కాలివ్రేళ్లపై నడచు. 5) to move or proceed quietly or cautiously, జాగ్రత్తగా నడచు.

**tip'top, (టిప్‌టాప్)** 1) *n.* the very top; highest point or part, కొట్టకొన. 2) the highest degree or quality or excellence, ఉన్నతస్థానము. 3) the extreme top, the height of excellence, ఉత్కృష్టదశ. 4) –*a.* of the highest quality or excellence, ఉన్నతమైన. 5) at the very top or highest point, ఉత్కృష్టమైన. 6) first rate, మిక్కిలి అందమైన. 7) –*adv.* extremely well; superlatively, in a first rate manner, ఉత్కృష్టముగా.

**tip-up, (టిప్‌అప్)** *adj.* designed to tilt upward or fold up, ప్రక్కకు వంపుటకు లేక నడచునట్లు నిర్మితి జరిపిన.

**ti'rade', (ట్రైరేయిడ్)** 1) *n.* a long, scolding angry speech; usually of criticism or denunciation, దూషణ, నింద. 2) a long, vehement speech, ఉపాలంభము.

**tire, ★ (టయ(ర్))** 1) *vt.* to make somebody feel in need of rest or sleep or to grow weaker and less energetic and feel a need for rest or sleep, అలుపు పుట్టించు. 2) fatigue, బడలిక కలుగజేయు. 3) exhaust the patience, విసిగించు. 3) to make weary; lower or use up the strength of, అలపుతో కలుగునట్లు చేయు, నీరసించునట్లు చేయు. 4) to attire or adorn, దుస్తులు ధరించు లేక అలంకరించు. 5) –*vi.* become weary, fatigued, అలయు, డయ్యు, బడలు. 6) exhausted (patience), విసుగు. 7) –*n.* a hooplike band of rubber or similar material on the rim of the wheel of an automobile, bicycle, motorcycle, truck, trailer, or aeroplane, బండిచక్రము చుట్టు వేయు ఇనుపకమ్మి. 8) attire, దుస్తులు. 9) apparel, వస్త్రములు. 10) raiment, వస్త్రాలంకరణ.

**tired, ★★★ (టయడ్)** 1) *a.* in need of rest or sleep or weakened and made less active by exertion, అలసిన. 2) weary, వేసారిన, డస్సిన, విసిగిన. 3) wearied, నీరసించిన. 4) fatigued; exhausted, విసుగుతో కూడిన అలసట గల. 5) sick (of), విసుగు చెందిన. 6) impatient (with), ఓర్పు నశించిన. 7) having lost patience or interest, ఆసక్తి లేని. 8) no longer new or fresh because of over use, ఎక్కువ వాడగా పాతబడిన.

**tired'ness, (టయిడ్‌నెస్)** 1) *n.* weariness, అలపు, అలయిక, అలసట. 2) loss of patience, విసుగుట.

**tired out, (టయిడ్ అవుట్)** 1) *adj.* thoroughly tired tireless, సంపూర్తిగా అలసిపోయిన. 2) – *adj.* never slackening or stopping and apparently immune to tiredness or fatigue, అలసట ఎరుగని, విశ్రాంతి లేని.

**tiresome, (టయిసమ్)** 1) *a.* causing weariness, annoyance or boredom, అలపు కలుగజేసెడు, బడలిక పుట్టించెడు. 2) fatiguing, wearisome, exhausted, ఆయాసకరమైన. 3) tedious, tiring; not interesting; boring, విసుగు పుట్టించెడు.

**tiring, (టయరింగ్)** *adj.* causing somebody to feel tired usually, because requiring great physical or mental exertion, అలసట పుట్టించెడు.

**ti'ros (టయరస్) =** Tyro. 1) *n.* a beginner in learning or doing anything; no vice, నేర్చుకొనుటలో, చేయుటలోను ప్రాథమిక దశలో ఉన్నవాడు. 2) a satellite with infrared and television equipment for transmitting weather data to earth, పరారుణ కిరణములు మరియు టెలివిజన్ ఏర్పాట్లతో వాతావరణ పరిస్థితులను తెలుపు కృత్రిమ ఉపగ్రహము.

**tis'sue, ★★ (టిష్యూ)** 1) *n.* a thin finely woven fabric with gaugey texture, నేయబడినది, అల్లబడినది, నేత, జల్లి, బట్ట; సరిగ బట్ట; రంగులు వేసిన బట్ట. 2) a thin, soft, absorbent paper used especially as a handkerchief, to wipe the face or as toilet paper, నీటిని పీల్చివేసే సంగ్రహణ కాగితము. 3) a thin, light or delicate cloth, పలుచని సున్నితమైన వస్త్రము. 4) (Biology) the masses of cells forming the parts of animals or plants, వృక్ష, జంతు, జీవ కణములు.

**tissue culture, (టిష్యూకల్చర్)** 1) the technique or process of keeping bits of animal tissue alive and growing in a sterile, nutrient medium, కణజాల ప్రవర్ధన విధాన పదార్థము. 2) the tissue growing within this medium, ఈ పదార్థమున పెరుగు కణము.

**tissue paper, (టిష్యూపేప(ర్))** a very thin, soft, unsized paper, used for wrapping, covering things, making carbon copies of letters and in other ways, ఉల్లిపొర కాగితము.

**tissue typing, (టిష్యూటైపింగ్)** a procedure for determining the compatibility of tissues of donor and recipient in a transplant operation, మరొకచోట అతికే (నాటే) విధానంలో కణాల సహజీవన సమర్థతను నిర్ణయించే విధానం.

**tit, (టిట్)** 1) *n.* a runty or worthless horse, చిన్న గుఱ్ఱము. 2) nag; a small active song bird of the northern hemisphere, ఒక చిన్న పక్షి. 3) a bit, a small quantity, పిసరు, రవంత. 4) a nipple; teat, చనుమొన, పాలిండ్ల చివర. 5) a blow, దెబ్బ. t. for tat = బదులుకు ప్రతిబదులు.

**ti'tan, ti-tan'ic, (టయిటన్, టయిట్యానిక్)** 1) *a.* of or like the titans, రాక్షస సం. 2) having great size, strength, power or intellect; gigantic; huge; colossal, బ్రహ్మాండమైన. 3) of or containing titanium, టైటానియమ్ అను మూలక లోహము కలిగి ఉన్న. 4) – *n.* somebody whose power, achievement, intellect or physical size is extraordinarily impressive, తెలివితేటలు, శక్తి, సాహసము, దైహిక రూపము చాలా ఎక్కువగా ఉన్న వ్యక్తి.

**tit'bit',** **(టిట్‌బిట్)** 1) *n.* a small usually bite sized piece of delicious food, మంచి రుచి గల వస్తువు యొక్క ముక్క. 2) a very pleasing bit of food, మంచి రుచిగల ఖాద్యము. 3) news, or information, వార్త, సమాచారము. 4) a small piece of interesting information or gossip, చిన్న ఆసక్తి కలిగించే సమాచారము.

**tithe,** **(టయిథ్)** 1) *n.* a tenth part; one tenth, దశాంశము, పదియవభాగము, పదియవ భాగము పన్ను. 2) a very small part; fraction, any small tax or levy, కొద్దిపాటి పన్ను లేక చెల్లింపు. 3) –*vt.* to put a tax of a tenth on, పదియవభాగము పన్నుగా పుచ్చుకొను. 4) – *v.i.* to give one tenth of one's income to the church or to charity, ఒక వ్యక్తి యొక్క ఆదాయములో పదవ వంతు చర్చికి ధర్మముగా ఇచ్చు. 5) the obligation to pay a tenth to a church or its clergy, చర్చికి చెల్లింపవలసిన విధాయకము.

**tit'illate,** **(టిటిల్లేట్)** 1) *vt.* = tickle. to excite or stimulate somebody pleasurably usually in a mildly sexual way, లైంగికముగా రెచ్చగొట్టు. 2) to cause a tingling sensation in somebody by touching him or her lightly, కితకితలు పెట్టు.

**titivate,** **(టిటివేట్)** *vt.* to improve the appearance of somebody or something by tidying, neatening or adding some decoration, శుభ్రపరచుట, అలంకరణను చేర్చుట, క్రమపద్ధతిలో ఉంచుట ద్వారా ఒక వస్తువు యొక్క రూపమును మెరుగుపరచు.

**tit'il-la'tion,** **(టిటిల్లేషన్)** *n.* tickling, pleasant excitement; agreeable stimulation, చక్కిలిగింత.

**title,** ★ ★ ★ **(టైటిల్)** 1) *n.* the name of a book, poem, play, picture, song or the like, name, పేరు, నామము. 2) a name showing rank, occupation or condition in life. King, duke, lord, countess, captain, doctor, professor, Madame, and Miss are titles, పట్టము, బిరుదు, పేరు. 3) a name that describes somebody's job or position in a company or organisation, స్వత్వము, అధికారము, స్వామ్యము, హక్కు. 4) a first-place position; championship, ప్రథమ స్థానము, పోరాట పటిమ. 5) a legal right to the possession of property, ఆస్తి కొంత ఉంచుకొనుటకు చట్టబద్ధ హక్కు. 6) an inscription placed on or over an object, giving its name or describing it, ఒక వస్తువుపై చెక్కి ఉంచిన శాసనము. 7) a placard hung up in a theater giving the name of the piece and other information, ప్రదర్శన స్థలంలో తగిలించిన వివరాల కాగితము. t.deed = హక్కును స్థిరపరచెడు దస్తావేజు, 8)–*vt.* to call by a title; term, పేరుపెట్టు. నామమిచ్చు. 9) to furnish with a title; name; entitle. (OE., fr. L. *titulus.)*, బిరుదు, సమకూర్చు, ఇచ్చు.

**ti'tled,** **(టైటిల్డ్)** *a.* having a title, especially a title of rank, పేరు గల, బిరుదుపేరు గల.

**ti'tle-page',** **(టైటిల్‌పేజ్)** *n.* the page at the beginning of a book that gives the title, the author's or editor's name and usually the name of the publisher and his address, పుస్తకము యొక్క పేరు వ్రాసియుండు మొదటి పొరట, ముఖపత్రము.

**tit'ter,** **(టిటర్)** *n.* & *vi.* to laugh in a half-restrained manner, because of nervousness or silliness; giggle, ముసిముసి నవ్వు.

**tit'tle,** **(టిటల్)** 1) *n.* a very little bit; particle; whit, రవంత, కొంచెము, పిసరంత. 2) a small stroke or mark over a letter in writing or printing. The dot over the letter 'i' is a tittle, ఒక అక్షరముపై ఇచ్చుచున్న గుర్తు.

**tit'tle-tat'tle,** **(టిటల్, టాటల్)** *n.* idle talk, not always true, about other people and their affairs, వ్యర్థపు మాటలు, ప్రలాపము.

**tit'ty,** **(టిటీ)** 1) *n.* tit, చనుమొన. 2) a woman's breast or nipple, చన్ను.

**tit'ular, tit'ulary,** **(టిట్యులర్)** 1) *n.* nomial, పేరుకుమాత్రమున్న. 2) having a particular title or status but no real power or authority, బిరుదుపేరు సం.

**tme'sis,** **(మెసిస్)** *n.* the separation of the elements of a compound word or a phrase by the interposition of another word or words, as chit and chat for chit-chat, సమాసమునకు విగ్రహము చెప్పుట.

**to,** ★★★ **(టు)** 1) *prep.* in the direction of; toward, కు, కి; వద్దకు; తో. 2) as far as; until, దాదాపు, వరకు. 3) for the purpose of; for use with, అందుకొరకు. for. t. and fro = ముందుకు వెనుకకు, ఇటునటు.

**toad,** **(టోడ్)** 1) *n.* a small animal like a frog but with a drier and less smooth skin, that lives on land but breeds in water, గోదురు కప్ప. 2) an unpleasant person, అసహ్యం కలిగించే వ్యక్తి. 3) – *adj.* toady, అసహ్యం కలిగించే.

**toad-eater,** **(టోడ్‌యీటర్)** 1) *n.* a fawning flatterer, ఇచ్చకములాడువాడు. 2) sycophant, ఊరక పొగిడేవాడు.

**toad'stool',** **(టోడ్‌స్టూల్)** *n.* a fungus with a round flat or curved head and a short stem, కుక్కగొడుగు, పుట్టకొక్కు.

**toad'y,** **(టోడీ)** 1) *n.* a fawning flatterer; sycophant, ఇచ్చకములమారి. 2) –*vi.* & *vt.* to be or act like a toady, ఇచ్చకములాడు.

**toad'yism,** **(టోడిజమ్)** 1) *n.* the action or behaviour of a toady, ఇచ్చకములాడుట. 2) interested flattery, పొగడుటయందు ఆసక్తి కలవాడు. 3) mean servility, నీచబానిస బుద్ధి.

**toast,** ★ **(టోస్ట్)** 1) *vt* to warm a part of your body by placing it near a fire, వేడిచేయు, సెగచూపు. 2) to lift a glass of wine, etc. in the air and drink it at the same time as other people in order to wish success, happiness, etc., ఒకని గౌరవార్థము గాని శుభము (ఆరోగ్యము) అగుగాక యని చెప్పిగాని త్రాగు లేక పుచ్చుకొను. 3) to make bread, turn brown by heating it in a toaster or close to heat; to turn brown in this way., రొట్టెను కొద్దిగా వేడిచేసి గోధుమరంగులోనికి మారునట్లు చేయు. 4) – *n.* slices of bread that have been made brown and crisp by heating them on both sides in a toaster or under a grill, నిప్పుమీద కాల్చిన రొట్టె. 5) the act of a group of people wishing happiness, success, etc. by drinking a glass of something, especially alcohol, at the same time, ఒకని గౌరవార్థముగాని ఆరోగ్యము గాక యని చెప్పిగాని త్రాగుట లేక పుచ్చుకొనుట. 6) a person who is praised by a lot of people in a particular place because of sth that they have done well, చాలామందితో ఉన్న ఒక వ్యక్తిని మంచి పనిచేసినందుకు అభినందించిన వ్యక్తి.

**to-bac'co,** **(టబ్యాకో)** 1) *n.* the dried leaves of the tobacco plant that are used for making cigarettes, smoking in a pipe or chewing, పొగాకు, ధూమ పత్రము.

**to-bac'conist,** **(టబ్యాకనిస్ట్)** *n.* a person who owns, manages or works in a shop / store selling cigarettes, tobacco for pipes, etc., పొగాకు అమ్మువాడు.

**tobog'gan,** **(టబోగన్)** 1) *n.* a long light narrow sledge (= a vehicle that slides over snow) sometimes curved up in front, used for sliding down slopes, జారుబల్ల (కెనడా మొ. దేశములో మంచు గట్లపై జారుటకు ఉపయోగించెడు బల్ల). చక్రము లేని హిమయానము చేయుటకు వీలైన బండి. 2) –*vi.* to travel down a slope on snow or ice using a toboggan, మంచుపై జారుబల్లమీద కూర్చుండి జారు.

**tod,** **(టాడ్)** 1) *n.* a fox, నక్క. 2) an old British unit of weight, usually for wool, equal to about 28 pounds, ఒక ప్రామాణిక బరువు. by oneself; on one's own; alone, ఒకనికి, ఒకనిచే, ఒకడే.

**todlow'rie,** **(టాడ్‌లోరి)** *n.* a fox, a crafty fellow, నక్క, నక్కవంటి జిత్తులమారి మనుష్యుడు.

**to-day,** **(టడే)** 1) *n.* & *adv.* on or during this day, నేడు. 2) this day as distinct from yesterday or tomorrow, ఈదినము, ఈవేళ. 3) the present period of time, ప్రస్తుత కాలము. 4) – *adj.* modern or of the present day, ఆధునికమైన, ప్రస్తుతమైన. 5) during the present time or age, ప్రస్తుత కాలంలో.

**tod'dle,** **(టొడల్)** 1) *vi.* to walk with short, unsteady steps, as a baby does, గునగున ఊగుచు నడచు. 2) to walk at a leisurely walk, తొందర లేక నడుచు. 3) –*n.* an unsteady tottering gait; a toddling way of walking, గునగున ఊగుచు నడచుట, స్థిరత్వం లేని అడుగులు.

**toddler,** ★ **(టొడ్లర్)** *n.* a young child who is learning to walk, తప్పటడుగులు వేయువాడు.

**tod'dy,** **(టొడి)** 1) *n.* a drink made with strong alcohol, sugar, hot water and sometimes spices, కల్లు, మద్యము. 2) a beverage made from the fermented sap of an East Indian palm, పులవబెట్టిన తాటిచెట్టు సారము.

**to-do,** **(టుడూ)** *n.* a fuss, especially an angry complaint or protest, అల్లరి, కోపంతో చేసే ఫిర్యాదు లేక నిరసన.

**toe,** ★★ **(టో)** 1) *n.* one of the five end parts of the human foot, కాలివ్రేలు. 2) a part of a machine placed vertically in a bearing or a part projecting from a shaft, rod or belt, యంత్రంలోని బేరింగులో పెట్టే ఇరుసు వంటి కడ్డీ. 3) the part of a sock, shoe, etc. that covers the toes, మేజోళ్లు చెప్పులలో వేళ్లు దూరే భాగం. the great t. = కాలి బొటనవ్రేలు.

**toffee,** **(టోఫీ)** *n.* a sweet that can be soft and chewy or hard and brittle, చప్పరించే తియ్యని బిళ్ళ.

**toft,** **(టోఫ్ట్)** 1) *n.* a house with its adjoining building and land, ఇల్లు, భవంతులు కలిసి ఉన్న భాగం. 2) an entire holding including a homestead and all additional land, మొత్తం ఆస్తులు. 3) *n.* a knoll or hillock, చిన్నకొండ. 4) a homestead, వెలుపలి కట్టడాలతో ఉన్న గృహము.

**to-geth'er,** ★★★ **(టగెదర్)** 1) an adverb indicating that people are with each other or that something is done with another person or other people or by joint effort. –*adv.* with each other; in company; unitedly, కూడ, కలిసి, జతగా, సహితము, సమేతము. 2) at the same time; at once, ఆ సమయమున, వెంటనే. 3) taken or considered collectively, సామూహికముగా పరిగణించిన, తీసుకొనిన. 4) in or into agreement or harmony, తెంపు లేకుండా, ఆ సమయముననే, వెంటనే, ఒప్పందముతో. 5) indicates that two people are married having a sexual relationship or form an established and recognized couple, జతగా.

**tog'gle, (టొగిల్)** 1) *n.* pin, bolt or rod put through a loop in a rope or a link of a chain to keep it in place, to hold two ropes together, or to serve as a hold for the fingers, ముడి వీడిపోకుండ త్రాటి కొనలందు కట్టెడు కొయ్య బిళ్ళ. 2) –*v.t.* to furnish or fasten with a toggle, కొయ్యబిళ్లతో బిగించుటకు కట్టు. 3) – *v.i.* between two computer operations using the same key or command; to select by switching back and forth, ఒకే మీటను ఉపయోగించి కంప్యూటర్ చేత రెండు పనులను చేయించు.

**to'hu-bo'hu, (టుహు, బుహు)** *n.* a chaos; confusion, సృష్ట్యాదినుండిన అవ్యక్త స్థితి, గందరగోళం.

**toil, (టొయిల్)** 1) *vt.* to work hard; labour, పాటుపడు, కష్టపడు. 2) to move with difficulty, pain, or weariness, కష్టంగా, బాధ, అలసటతో నడచు. 3) – *vi.* to bring, make or obtain by hard work or effort, చాలాశ్రమపడి కష్టంగా పొందు, తెచ్చు. 4) –*n.* hard work; labour, పాటు, పని, కష్టము. 5) net, snare, web, వల, పాశము.

**toi'ler, (టొయిల(ర్))** *n.* a person who toils; hard worker; labourer, కష్టపడువాడు.

**toil'et, ★★ (టాయిలెట్)** 1) *n.* a person's dress; costume, దుస్తు, ఉడుపు. 2) a bathroom or lavatory, స్నానాల దొడ్డి, పాకీదొడ్డి. 3) (surgery) the cleansing of a part after an operation, శస్త్ర చికిత్స తరువాత శరీర భాగమును తుడుచుట. 4) – *adj.* of or for the toilet. Combs and brushes are toilet articles, శుభ్రశాల కొరకు, సంబంధించిన. 5) –*v.i., v.t.* to perform one's toilet, శుభ్రము చేసుకొను. 6) get dressed, ఉడుపులు ధరించు.

**toiletry, (టాయిలట్రీ)** *n.* an article such as shampoo, deodorant or soap used in washing or caring for the appearance, శుభ్రత చేసుకొనే వస్తువులు.

**toilette, (టాయిలటి)** *n.* the process of attending to one's personal appearance and making it presentable, శరీరాన్ని ఆకర్షణీయంగా చేసుకోవటం.

**toil'some, (టొయిల్‌సమ్)** *a.* requiring long hard work; laborious; wearisome; tiring, శ్రమకరమైన, కష్టమైన.

**toil-worn, (టొయిల్‌వొన్)** *adj.* worn, damaged or exhausted from hard work, అలసి, శ్రమతో దెబ్బతిన్న.

**to'ken, (టోకన్)** 1) *n.* a mark or sign (of something), గురుతు, చిహ్నము. 2) something that serves to prove; evidence, సాక్ష్యము నిరూపించుటకు పనికి వచ్చునది. 3) a sign of friendship; keepsake, జ్ఞాపిక, గుర్తుగా ఇచ్చునది. 4) a piece of metal or plastic indicating a right or privilege, హక్కును, అధికారాన్ని తెలిపే లోహం లేక ప్లాస్టిక్కుతో చేసిన చిన్న చిహ్నము. 5) something that is a sign of genuineness or authority; password, అధికారానికి, సరియైనదేనని తెలపటానికి ఉపయోగపడే దానిగా చేయబడిన వస్తువు.

**to'la, (టోల)** *n.* an Indian unit of weight equal to 180 grains, troy weight of 11.7 grams, తులము, రూపాయయెత్తు.

**told, (టోల్డ్)** *pt. & p.p. of tell*, to put in words; find a way of expressing; say; utter; express, చెప్పితిని, చెప్పెను, మొ. వి.

**tole, toll, (టోల్)** 1) *vt.* to draw as with a lure, ఎర చూపి పట్టు. 2) attract, ఆకర్షించు.

**tol'erable, (టోలరబల్)** 1) *a.* bearable, సహ్యమైన, సహింపదగిన. 2) sufferable, allowable, సమ్మతింపదగిన, అనుమతింపదగిన. 3) moderately good, fairly good; not bad; passable, సాధారణమైన, మిక్కిలి మంచియును మిక్కిలి చెడ్డయును కాని.

**tol'erance, ★ (టొలరన్స్)** 1) *n.* a willingness to be patient toward people whose opinions or ways differ from one's own, endurance, సహించుట, ఓర్చుట. 2) toleration, సమ్మతించుట, ఉండనిచ్చుట, జరుగనిచ్చుట.

**tol'erant, ★ (టొలరంట్)** 1) *a.* willing to let other people do as they think best, ఇతరులను తమతమ యిష్టానుసారముగా నడుచకొననిచ్చెడు, సహించెడు. 2) willing to endure beliefs and actions of which one does not approve, indulgent, తనకు ఇష్టము లేక పోయినను ఇతరులను, వారి విశ్వాసములు కార్యక్రమములను జరుపుకొననిచ్చు. 3) able to endure or resist the action of a drug, poison or other, usually harmful, substance, మందు, విషము లేక ఇతర హానికర పదార్థముల ప్రభావమునకు తట్టుకొను.

**tol'erate, (టొలరేట్)** 1) *vt.* to recognize other people's right to have different beliefs or practices without an attempt to suppress them, సహించు, ఓర్చు, అనేక విశ్వాసములను అనుమతించు. 3) to fail to respond to a drug because that body has built up a resistance to its or suffer no ill effects from being exposed to a harmful substance; endure, ఒక ఔషధము వలన ప్రభావితము కాకుండు, ఒక ఔషధము వలన ప్రభావితము కాకుండు. 4) allow, permit. [L. *tolero toleraturm*, to be or support; SK. *tul'*, to bear], ఒప్పు, ఉండనిచ్చు, చేయనిచ్చు.

**tol'er-a'tion, (టొలరేషన్)** 1) *n.* a willingness to put up with beliefs and actions of which one does not approve, సహించుట, ఒప్పుట, సమ్మతించుట, ఓర్చుకొనుట. 2) the recognition of a person's right to worship as he thinks best without loss of civil rights or social privileges, అన్యమతద్వేషము లేని. 3) freedom of worship, ఆరాధనా స్వాతంత్ర్యము.

**NOTE :** *Toleration* and *tolerance* both mean permitting others to think and live as they like. But *toleration* suggests allowing others to act as they like whether we like it or not *(toleration of a corrupt official.)*
*Tolerance* on the other hand suggests allowing people to think as they like. *(tolerance towards other religions, beliefs etc.,)*

**toll, (టోల్)** 1) *n.* a tax or fee paid for some right or privilege, duty, tax, సుంకము, హాసీలు. 2) the right to collect tolls, సుంకములు వసూలు చేయు హక్కు. 2) a stroke or sound of a bell being tolled, మెల్లగా అనగా నిలిపి నిలిపి వాయించు ధ్వని, ఘంటానాదము. 3) –*vt. & vi.* ring the bell slowly, గంటవాయించు. 4) to take or collect toll, హాసీలు వసూలుచేయు. 5) exact or levy toll, సుంకమును వసూలుచేయు.

**toll'er, (టోల(ర్))** 1) *n.* toll-collector, సుంకరి, సుంకము పుచ్చుకొనువాడు. 2) a person who tolls a bell, గంటను నెమ్మదిగా నిలిపి నిలిపి వాయించువాడు. 3) a dog trained to decoy ducks, బాతులను చెదరగొట్టే కుక్క.

**toll'gate', (టోల్‌గేట్)** *n.* a gate at a road, bridge or other barrier where tolls are collected, సుంకము పుచ్చుకొను చోటు లేక చావడి, చౌకీ, ఘట్టము, మెట్టు.

**toma hawk, (టొమహాక్)** 1) *n.* a small axe, for merely used as a weapon, గండ్రగొడ్డలి. 2) –*vt.* to attack or kill somebody with a tomahawk, గండ్రగొడ్డలిచే ఎదుర్కొను.

**to-ma'to, (టమాటో)** *n.* a juicy, slightly acid fruit, eaten as a vegetable, సీమతక్కాళి చెట్టు, రామములగ చెట్టు, టమేటా చెట్టు.

**tomb, (టూమ్)** 1) *n.* a grave, vault, mausoleum, or other place for a dead body, often above ground, గోరి, సమాధి. 2) –*vt.* to put in a tomb; shut up in a tomb; entomb; bury, సమాధిలో బెట్టు, శవమును పూడ్చు.

**tomb'stone, (టూమ్‌స్టోన్)** *n.* a stone or other marker that marks a tomb or grave, usually having an inscription; gravestone, శవమును పూడ్చిన తావున పెట్టురాయి.

**tomboy, (టొమ్‌బాయ్)** *n.* a girl who dresses and behaves in a way regarded as boyish, especially a girl who enjoys rough boisterous play, మగవానివలె ప్రవర్తించు ఆడపిల్ల.

**tom'cat', (టోమ్‌క్యాట్)** 1) *n.* a male domestic cat, గండుపిల్లి. 2) a man who seeks many sexual partners or who has casual sex with many partners, చాలా మంది స్త్రీలతో లైంగిక సంబంధాలు పెట్టుకొన్న వ్యక్తి.

**tome, (టోమ్)** 1) *n.* a book, especially a large, heavy book on a serious subject, పెద్ద సంపుటము లేక పుస్తకము. 2) a single volume of a book made up of several volumes, చాలా సంపుటాలను కలిపి ఒక సంపుటంగా చేసిన పుస్తకం.

**–tome, (టోమ్)** 1) *suffix.* part, భాగము. 2) segment, (eg. microtome), ఖండము.

**to-men'tose, (టమెన్‌టోస్)** *a.* downy, fleecy; flaky, దట్టముగా నూగుతో కప్పబడిన.

**tomentum, (టమెన్‌టమ్)** *n.* a downy covering of tiny hairs on leaves and other plant parts, దట్టముగా నూగుతో కప్పబడినది.

**tom'fool, (టొమ్‌ఫూల్)** *n.* a silly fool; stupid person; dolt, మిక్కిలి బుద్ధిహీనుడు.

**tom'my, (టొమి)** *(collo.)* = tomcat.

**tommy gun, (టొమిగన్)** *n.* a hand held machine gun especially a thompson submachine gun, చేతితో ఉపయోగించే మెషీన్, తుపాకీ.

**tommy rot, (టొమిరాట్)** *n.* complete non sense, పూర్తి అర్థం పర్థం లేనిది.

**to-mor'row, ★★★ (టుమారో)** 1) *n.* the day after today; the morrow, రేపు. 2) a future time or the future in general, భవిష్యత్తు. 3) – *adv.* on the day after today, రేపటిరోజున. 4) in the future or at sometime in the future, భవిష్యత్తులో.

**tom'-tom', (టామ్‌టామ్)** 1) *n.* a drum usually beaten with the hands, చాటించువాడు, వాయించు తుడుము. 2) –*vi. & vi.* to beat on a tom-tom, తుడుము వాయించు, చాటించు.

**tomy, (టొమి)** *suffix.* cutting incision, కోయు, శస్త్రచికిత్సచేయు, గాటు, నరుకు.

**ton, ★ (టన్)** 1) *n.* a measure of weight equal to 2,000 pounds or 907.18 kilograms, 2,240 రతుల తూనిక. 2) short ton; the prevailing fashion, ప్రస్తుతం నడుస్తున్న ఆధునికత, విధానత. 3) style, శైలి.

**tone, ★★★ (టోన్)** 1) *n.* any sound considered with reference to its quality, pitch, strength or source, tenor, స్వరము, నాదము, ధ్వని; రీతి, ధోరణి, భావము. 2) temper; normal healthy

condition; vigour, బలము, ఆరోగ్యము. 3) the effect of colour and of light and shade in a picture, ఒక చిత్రంలో రంగు, కాంతి, నీడల ప్రభావం. 4) –*vt.* to change the tone of, వేరుస్వరముతో పలుకు. 5) (photography) to alter the colour of (a print), especially from grey to some other colour, ఫొటోగ్రఫీలో ఒక చిత్రపు ముద్రణకు బూడిదరంగు నుంచి వేరొక రంగును ఎన్నుకొను. 6) – *vi.* & v.i. to harmonize, వేరొకదానితో కలసిపోవునట్లు చేయు. T. down = తగ్గించు, అణచు, కఠినత తగ్గించు, soften.

**tongs,** (టోఙ్గ్స్) *n.pl.* a tool with two arms that are joined by a hinge, pivot or spring, for seizing, holding, or lifting, పట్టకారు.

**tongue,** ★★ (టఙ్గ్) 1) *n.* the movable fleshy organ in the mouth, నాలుక, నాలిక. 2) the language of a people, భాష, మాట. 3) the strip of leather under the laces of a shoe or boot, బూటుకు లేదా పాదరక్షకు లేసుల క్రింద ఉండే తోలు ముక్క. 4) pole, స్తంభం.

**tongue-in-cheek** (టంగ్ ఇన్ ఛీక్) *adj*: ironic, humorous, వెటకారం, హాస్యం కలిగిన.

**tongue-lashing** (టంగ్ ల్యాషింగ్) *n* : severe scolding, తీవ్రంగా చీవాట్లు పెట్టుట.

**tongue-tie** (టంగ్టై) *n* : a defect in the tongue which impedes speech, మాట్లాడటానికి ఆటంకం కలిగించే నాలుక లోపము.

**tongue'-tied,** (టఙ్గ్టైడ్) *a.* ధారాళముగా మాటలాడలేని, నాలుక ఆడని, having the motion of the tongue hindered.

**tongue-twister** (టంగ్ ట్విస్ట(ర్)) *n* : a sequence of words which are difficult to pronounce quickly and correctly, వేగంగా, సరిగా ఉచ్చరించుటకు కష్టమైన పదములు కలిగిన వాక్యము.

**ton'ic,** ★ (టానిక్) 1) *a.* restoring to health and vigour; giving strength; bracing, ఆరోగ్యమును, బలమును వృద్ధిజేసెడు, బిగియును, సత్తువయును పుట్టించెడు. 2) having to do with muscular tension, కండరాలు బిగపట్టుటకు సంబంధించిన. 3) (Music) having to do with a tone or tones, కంఠస్వరం లేక స్వరాలకు సంబంధించిన. 4) (Linguistics) of or having to do with tone or accent in speaking, కంఠ ధ్వని లేక మాటల ఊనికకు సంబంధించిన. 5) of or having to do with the effect of colour, or of light and shade, in a picture, ఒక చిత్రంలో రంగు, కాంతి, నీడల ఫలితానికి సంబంధించిన. 6) –*n.* a medicine or remedy supposed to stimulate or tone up the body, బలవర్ధక ఔషధము.

**to-night',** ★★★ (టనైట్) 1) *n.*& *adv.* the night of this day; this night, ఈరాత్రి, నేటిరాత్రి. 2) –*adv.* on or during this very night, ఈ రాత్రియందే.

**ton'jon,** (టాన్జాన్) *n.* a sort of vehicle carried by men in some countries, టాన్జాను, మనుష్యులు మోసెడు ఒక వాహనము.

**ton'nage, tunnage,** (టానిజ్) 1) *n.* the carrying capacity of a ship, expressed in tons of 100 cubic feet, ఓడలో గాని పడవలో గాని పట్టెడు బరువు. 2) a duty or tax on ships for each ton of cargo, as at a wharf or on a canal, ఓడపై ఎక్కించు సరుకులకు కూలి, కేవు, సుంకము.

**ton'sil,** (టాన్సిల్) *n.* either of the two oval masses of glandular tissue on the sides of the throat, just back of the mouth. [L. fr. tons a, an oar.], గొంతుకలోని గవదకాయ.

**ton'sor,** (టాన్సర్) *n.* a barber, somebody who clips the hair of some person or who shaves the head, మంగలివాడు.

**ton-so'rial,** (టొన్సోరియల్) *a.* of or having to do with a barber or his work (often used humorously), మంగలి లేక క్షౌర సం.

**ton'sure,** (టొన్స(ర్)) 1) *n.* the shaved part of the head of a priest or monk, క్షౌరము, నున్నగా గొరిగిన భాగము. 2) the act or process of clipping the hair or shaving the head or a part of the head, required of a person entering the priesthood in some churches or an order of monks, జుట్టును గొరిగించి వెంట్రుకలను కత్తిరించి కొన్ని మతాలలో పురోహితునిగా, కొన్నింటిలో సన్యాసులుగా మార్చుటకు చేయు విధానము.

**ton'sured,** (టొన్సర్డ్) *a.* shaven, having undergone tonsure, especially ecclesiastical tonsure, క్షౌరము చేయబడిన.

**too,** ★★★ (టూ) 1) *adv.* a word used to indicate that a person, thing or aspect of a situation applies in addition to the one just mentioned. in addition; also; besides, కూడ, సహితము. 2) over, అతి, మించి. 3) very; exceedingly, చాలా, ఎక్కువగా, అధిగమించు.

**took,** (టుక్) *pt.* take. to lay hold of; grasp, పట్టుకొను, తీసుకొను.

**tool,** ★★★ (టూల్) 1) *n.* a knife, hammer, saw, shovel or any instrument used in doing work, పనిముట్టు, కొరముట్టు. 2) a small stamp or roller used to impress designs on book covers, పుస్తకాల మీద, అట్టలమీద చిత్రాలను చిత్రించే

చిన్న ముద్ర లేక రోలరు. 3) (Law) any implement or apparatus needed to carry on one's business or profession, ఒక వ్యక్తి యొక్క వ్యాపారము లేక వృత్తిని కొనసాగించటానికి ఉపయోగపడే పని ముట్టు లేక పరికరము.




**toom,** (టూమ్) 1) *a.* empty, శూన్యమైన, ఖాళీగా ఉన్న. 2) –*n.* చెత్తగొయ్యి.

**toot,** (టూట్) 1) *vi.* to sound or blow a whistle horn, or wind instrument, తూతూమని బాకా ఊదు. 2) – *n.* the sound of a horn, whistle or wind instrument; short blast, బాకా, ఈల లేక వాయులీన వాద్య పరికరము.

**tooth,** ★★★ (టూత్) 1) *n.* one of the hard, bonelike parts in the mouth, used for biting and chewing., పళ్ళు, దంతము. 2) a taste; liking, రుచి. 3) something like a tooth, పళ్ళవలె ఉండునది. 4) – *v.t.* to furnish with teeth; put teeth on, పండ్లతో ఏర్పరచు, పండ్లుపెట్టు. 5) to cut teeth on the edge of; indent, పండ్ల చివరలు ఖండించు. t. and nail = యావచ్ఛక్తితో, t.n the teeth of = విరుద్ధముగా, లక్ష్యపెట్టకుండా.

**tooth'ache,** (టూతేక్) *n.* a pain in a tooth or the teeth, పండ్లనొప్పి.

**tooth'ed,** (టూత్డ్) *a.* having a particular number or kind of teeth, రంపము వలె పండ్లు గల, notched; ప్రత్యేక విధము, సంఖ్య ఉన్న పండ్లు గల.

**tooth'edge',** (టూత్ఎడ్జ్) *n.* పండ్లు పులియుట.

**tooth'less',** (టూత్‌లెస్) 1) *a.* lacking teeth especially because the teeth have decayed and fallen out, పండ్లు లేని. 2) without teeth, బొక్కి. 3) lacking power, authority or forceful manner, శక్తి లేని.

**tooth'pick,** (టూత్‌పిక్) *v.* a small, pointed piece of wood, plastic or sharpened quill for removing bits of food from between the teeth, పండ్లుకుట్టుకొను పుల్ల, పండ్లలో ఇరుక్కొనిన దానిని తీయు పుల్ల.

**tooth'powder,** (టూత్‌పౌడ(ర్)) *n.* dentifrice, a powder used in cleaning the teeth and protect them from decay, పండ్లు తోముకొను పొడి.

**tooth'some,** (టూత్‌సమ్) 1) *a.* pleasing to the taste; tasty, palatable, రుచి గల. 2) attractive, especially sexually, ఆకర్షణీయమైన.

**top,** ★★★ (టాప్) 1) *n.* the highest point or part; peak; summit, కొన, చివర, శిఖరము, అగ్రము. 2) the upper end, part, or surface, దేనియొక్క గాని పైభాగము లేక ఉపరిభాగము. 3) the highest position, శ్రేష్ఠస్థానము, ఉన్నతస్థానము, ఉత్కృష్టదశ. 4) the head, especially the crown of the head, నెత్తి, తల. 5) a toy that spins on a point, sometimes by the rapid unwinding of a string wound around it, బొంగరము. 6) a blouse, sweater, halter or other piece of clothing worn over the upper part of the torso, శరీరంపై స్త్రీలు బొడ్డుకు పైభాగంలో భుజాల వరకు ధరించే రవిక, స్వెట్టరు లేక ఇతర ఉడుపు. 7) a tent used as a covering for a circus or other performance, సర్కస్ డేరా. 8) the first half of an inning in baseball, బేస్‌బాల్ ఆటలో మొదటి అర్థభాగం. 9) –*vi.* excel, పైకి లేచు, ఔన్నత్యమును పొందు; మించు, అతిశయిల్లు. 10) –*vt.* to put a top on, మించు, మీరు. 11) surpass, అధిగమించు, దాటిపోవు. 12) to rise high; rise above, శిఖరమందేదేనియుంచు.

**to'paz,** (టొప్యాజ్) 1) *n.* a hard mineral that occurs in crystals of various forms and colours, గోమేధికము. 2) either of two South American humming birds that have bright feathers, దక్షిణ అమెరికా ఖండపు రెండు పక్షులలో ఏదైనా ఒకటి.

**top banana,** (టాప్ బనానా) 1) the leading comedian, as in burlesque, నాటకం వంటి వానిలోని ప్రధాన హాస్యగాడు. 2) a leader in any field, ఏ రంగంలోనైనా ప్రధాన వ్యక్తి, నాయకుడు.

**top boot,** (టాప్‌బూట్) 1) a high boot having the upper part of different material and made to look as if turned down, మోకాళ్ళవరకు ఉండే బూట్లు. 2) any boot with a high top, ఎత్తుగా ఉన్న ఏ బూటైనా.

**top brass,** (టాప్‌బ్రాస్) 1) high-ranking military officers, ఉన్నత పదవులలో ఉన్న సైనికాధికారులు. 2) high officials, ఉన్నతాధికారులు.

**top'coat',** (టాప్‌కోట్) *n.* a lightweight overcoat, పెద్దచొక్కా.

**tope,** (టోప్) 1) *n.* a clump, grove or plantation of trees, తోపు, తోట. 2) anyone of several species of small sharks, అనేక షార్క్ జాతి చేపలలో ఒక రకం. 3) an ancient, dome-shaped monument in Buddhist countries for preserving relics or commemorating some event, బౌద్ధ ఆరామంలోని గోపుర ఆకారపు స్మృతి చిహ్నం, బౌద్ధ స్థూపం. 4) –*vi.* to drink (alcoholic liquor) to excess or as a habit, మిక్కిలిగా కల్లు త్రాగు. 5) – *v.i.* to be a toper, త్రాగుబోతుగా మారు.

**toper,** **(టోప(ర్))** *n.* a person who drinks alcoholic liquor too much or as a habit, త్రాగుబోతు.

**top'ful,** **(టోప్‌ఫుల్)** *a.* full to the brim, అంచువరకు నిండిన.

**topiary,** **(టొపియరి)** 1) *n.* the art of trimming bushes, hedges and trees into decorative shapes, వృక్ష గుల్మాలను చిత్రమైన ఆకారాలుగా కత్తిరించు కళ. 2) a bush, hedge or tree trimmed into a decorative shape, వివిధ ఆకృతులలో మలచిన పొదలు.

**topic,** **(టాపిక్)** 1) *n.* a subject that people think, write, or talk about, విషయము, సంగతి. 2) subject, theme, ప్రకరణము, ప్రస్తావము. 3) a general rule or maxim. [Gr. *tops,* a place.], సాధారణ నియమము లేక సూత్రము. 4) a class of arguments used as a source of proofs in formal reasoning, చర్చలో చేసిన వాదము.

**top'ical,** **(టాపికల్)** 1) *a.* of or having to do with a place or locality; local, ఆయాస్థలము సం. 2) of or having to do with topics of the day; of current or local interest, ఆ ప్రాంతపు, ఆ కాలపు ప్రస్తుత విషయాలకు సంబంధించిన. 3) used to describe drugs or medications that are applied, శరీరం బయట పూయు, ఉపయోగించు. 4) – *n.* one of the stamps in a stamp collection based on a topic or theme, such as airplanes or world's fairs, స్టాంపుల సేకరణలో ఒక విషయానికి లేక సమయానికి సంబంధించిన స్టాంపు.

**top'knot',** **(టాప్‌నాట్)** 1) *n.* knot or tuft of hair on the top of the head of a person or animal, శిఖ, కొప్పు. 2) a knot or bow of ribbon worn by women as a headdress, స్త్రీలు తలపై అందానికి ధరించే రిబ్బను కుచ్చు లేక ముడి. 3) a small tuft of feathers on the head of some birds, కొన్ని పక్షుల తలమీద ఉండే కుచ్చు తురాయి.

**topless,** **(టాప్‌లెస్)** 1) *adj.* wearing no covering over the breast or upper torso, వక్షస్థలంపై ఏ ఆచ్ఛాదన లేని. 2) in where women can or do expose their breasts in public, స్త్రీలు వక్షాల ఆచ్ఛాదన లేకుండా చూపే చోటు. 3) with no covering for the upper torso, పైభాగం లేకుండా. 4) without or missing a top, పైన లేకుండా. 5) very high either physically or in rank or importance, ఉన్నతమైన, ఎత్తైన.

**top'mast,** **(టాప్‌మాస్ట్)** 1) *n.* the second section of a mast above the deck, ఓడ స్తంభము యొక్క రెండవ భాగము. 2) a smaller mast fixed at the top of a lower mast, క్రింది స్తంభమునకు పైభాగమున ఏర్పరచిన చిన్న ఓడ స్తంభము.

**top'most',** **(టాప్‌మోస్ట్)** *a.* highest; uppermost, అన్నిటికిని పైనున్న, శిఖరమందలి.

**topo,** **(టోపో)** 1) *n.* a photograph of a mountain that has possible routes for climbing marked on it. topo, శిఖరం చేరటానికి దారిని చూపే కొండ యొక్క ఛాయాచిత్రం. 2) *prefix.* place, region, topography, topotype, స్థలము, సీమ, ప్రాంతము.

**to-pog'raphy,** **(టొపొగ్రఫీ)** 1) *n.* the science of making an accurate and detailed description or drawing of places or their natural features like mountain rivers and constructed features such as roads and railways, స్థల వర్ణనము. 2) the surface features of a place or region, ఉపరిస్థల ముఖ్య లక్షణము. 3) a study or detailed description of the various features of any subject or entity and the relationships between them, ఒక వస్తువు యొక్క పూర్తి లక్షణాలు. 4) a map or chart of an area's topography, దేశపటము.

**topol'atry,** **(టొపొలాట్రి)** *n.* a veneration for a place, స్థల గౌరవము.

**topol'ogy,** **(టొపొలజి)** 1) *n.* the art of aiding the memory by associating things with places, స్థలముతో సంబంధము పెట్టుకొని జ్ఞాపకశక్తి బలపరచుకొనుట. 2) the study of the properties of figures that are independent of size or shape and are not aligned by stretching bending or twisting, జ్యామితీయ ధర్మములను అధ్యయనము చేయు. 3) the family of all open subsets of a mathematical set, ఉప సమితుల కుటుంబం. 4) the anatomy of a specific part of the body, శరీర భాగము యొక్క నిర్మాణ విధానము. 5) the study of changes in topography that occur over time in a particular area affect the history of the area, స్థల వర్ణనంతో కాలానికి గల సంబంధ అధ్యయనం.

**toponym,** **(టొపోనిమ్)** 1) *n.* a name given to a place, స్థల నామము. 2) a name Eg. a personal name that is derived from the name of a place, స్థల నామము నుంచి వచ్చిన పేరు.

**toponamy,** **(టొపొనమి)** *n.* the study of the place names of a particular region or language, ఒక భాష లేక ప్రాంతంలోని స్థల నామాల అధ్యయన శాస్త్రం.

**top'ple,** **(టొపల్)** 1) *vi.* to fall forward; tumble down, పడిపోవు, దొర్లిపడు, పొర్లిపడు. 2) to lean or hang over in an unsteady way, వంగు లేక వ్రేలాడు. 3) – *vt.* to throw over or down, విసరు. 4) overturn, తల్లక్రిందులు చేయు.

**top'sail',** **(టాప్ సెయిల్)** 1) *n.* a sail attached to a yard on a topmast of a square-rigged ship, ఓడస్తంభమున కట్టు రెండవ చాప. 2) upper topsail or lower topsail, పై తెరచాప లేక క్రింది తెరచాప.

**top secret,** **(టాప్‌సీక్రెట్)** a most important and highly guarded secret, అత్యంత గోపనీయము, రహస్యము.

**top-seeded,** **(టాప్‌సీడెడ్)** *a.* given the best position in a seeded list, as in a tennis or other tournament; top-ranked, నైపుణ్యంలో అత్యంత ఉన్నత స్థానంలోని.

**top-selling,** **(టాప్‌సెలింగ్)** *a.* best-selling, బాగా అమ్ముడుపోతున్న.

**top sergeant,** **(టాప్‌సాజంట్)** the first sergeant of a military company; top kick, సైనికదళంలో ఒక కంపెనీ యొక్క మొదటి సార్జంట్.

**top shell,** **(టాప్‌షెల్)** any of a group of marine mollusks with a spiral, regularly conical, shell, సర్పిల, శంఖాకారంలో ఉన్న సముద్ర నత్తలలో ఏదో ఒక రకం.

**top'sy-tur'viness,** **(టాప్సిటావినస్)** 1) *n.* upside down, తలక్రిందు, వైపరీత్యము. 2) in or into a confused or chaotic state especially one in which the natural order or arrangement of things is inverted, తికమక పడిన స్థితి. 3) *–n.* a state of complete disorder or confusion, గందరగోళం.

**top'sy'tur'vy,** **(టాప్సిటోవి)** 1) *adv.* upside down, తలక్రిందుగా, బోర్ల. 2) in confusion or disorder, మిగుల తారుమారుగా. 3) *–n.* confusion, disorder, తారుమారు. 4) *–vt.* upset, తలక్రిందు చేయు.

**torch,** ★ **(టార్చ్)** 1) *n.* light to be carried around or stuck in a holder on a wall, దివిటీ, కాగడా, మషాలు. 2) a lamp carried or supported on a pole, ఒక స్తంభం మీద ఏర్పాటు చేసిన దీపము. 3) a stick of wood dipped in wax or with one end wrapped in combustible, material set on fire and carried especially in the past, as a source of light, కాలే కట్టె. 4) a portable device that an extremely hot flame. Eg. one used in welding or for stripping paint, మంటలను వెలువడచేసే పరికరము. 5) a source of guidance or enlightenment, జ్ఞానోదయ మూలము. 6) *–v.t.* to furnish or light, with a torch, దివిటీతో వెలిగించిన.

**torch, -bear'er,** **(టాచ్‌బేర(ర్))** 1) *n.* a person who carries a torch; usually in a procession or ceremony, దివిటీవాడు, మషాల్చి. 2) somebody who provides leadership or inspiration, నాయకత్వం వహించేవాడు లేక ఉత్తేజితులను చేయువాడు.

**torchere,** **(టాచరి)** *n.* a tall decorated stand and for holding candle or candle drum, కొవ్వు వత్తులను ఉంచే ఎత్తైన దీపపు సమ్మె.

**torchier, torchiere,** **(టార్చియర్)** *n.* a tall floor lamp that gives in direct upward lighting, పై వైపుకు కాంతి ఇచ్చే నేల దీపము.

**torch'light,** **(టార్చ్‌లైట్)** *n.* the light of a torch or torches, దివిటీ వెలుగు.

**torch song,** **(టార్చ్‌సాంగ్)** *n.* a popular sentimental song about unrequited love, విఫల ప్రేమను వర్ణించే పాట.

**tore,** **(టోర్)** *pl. of tear.*

**toreador,** **(టోరియడర్)** *n.* a bull fighter, especially one on horse back, గుఱ్ఱం మీద ఎక్కి వృషభాలను సంహరించే యోధుడు.

**torero,** **(టొరియరో)** *n.* a bull fighter especially one on foot, నేల మీద నిలిచి వృషభాలను సంహరించే యోధుడు.

**tor'ment,** **(టోర్‌మెంట్)** 1) *n.* severe mental anguish or physical pain, బాధ. 2) extreme pain, anguish, హింస, పీడనము, దుఃఖము. 3) *–vt.* to inflict torture, pain or anguish on some body or something, మిక్కిలి బాధపెట్టు. 4) torture, అత్యంత హింస చేయు. 5) afflict, దుఃఖపెట్టు. 6) to tease a person or an animal persistently, పీడించు. 7) tease, vex, harass, తొందర చేయు.

**tor-ment'er, tor-ment'or,** **(టోమెంట(ర్))** 1) *n.* a person or thing that torments, బాధించువాడు, హింసకుడు. 2) a screen covered with special material and used in motion-picture studios to prevent echo in sound recording, చలన చిత్ర స్టూడియోలలో ప్రతిధ్వని రాకుండా ఉపయోగించే తెర.

**torn,** **(టో(ర్)న్)** 1) *p.p. & pa. of tear*, ragged, to pull apart by force; claw to pieces; rend; sunder, చినిగిన, చింపి లేక చింకి. 2) *– adj.* favouring or tending towards both options and therefore unable to choose between them, నిశ్చితముకాని.

**tor-na'do,** **(టోర్నడో)** 1) *n.* an extremely violent and destructive whirlwind as a whirling funnel and moves over the land in a narrow path, hurricane, ఉగ్రమైన గాలివాన, జంఝూవాతము, తుఫాను. 2) a short lived but severe wind storm, especially one that occurs on the west African coast, ఆఫ్రికా ఖండపు జంఝూవాతము. 3) a state of frenzied activity or intense emotion or somebody in such a state, తీవ్ర ఆవేశ స్థితి లేక ఆ స్థితిలో ఉన్న వ్యక్తి.

**tor-pedo,** **(టా(ర్)పీడో)** 1) *n.* a cylindrical self propelled missile that is launched from an aircraft ship or submarine and travels under water to hit its target, ఓడలను పగలగొట్టెడు ఒక

యంత్రము. 3) an under water explosive mine, నీటి అడుగున పెట్టిన మందు పాతర. 4) a gravel filled fire work that explodes when thrown against a hard surface, రాళ్ళతో నింపిన ప్రేలుడు పదార్థము. 5) crampfish, whale, టేకిచేపతో సంబంధించిన ఒక చేప, తిమింగలము.

**torpid,** **(టా(ర్)పిడ్)** 1) *a.* dull, inactive, or sluggish; lacking physical or mental energy, మందమైన, జడమైన. 2) numb; not moving or feeling, తిమురు పట్టిన. 3) dormant in a state of liberation lack of mental or physical energy, నిద్రాణస్థితిలో ఉన్న.

**tor-pid'ity,** **(టా(ర్)పిడిటి)** 1) *n.* dormancy especially in liberation, మందత, జడత్వము. 2) torpid condition, numbness; absence of the ability to move or feel, తిమ్మురు.

**tor-pif'ic,** **(టా(ర్)పిఫిక్)** *a.* unable to move or feel, తిమ్మురు కలుగజేసెడు.

**tor'pify,** **(టా(ర్)పిఫై)** *vt.* benumb, to make somebody unable to move or feel, జడత్వము లేక తిమ్మురు కలుగజేయు.

**tor'-pitude, tor'-por,** **(టా(ర్)పిట్యూడ్, టా(ర్)పొ)** 1) *n.* dormancy, especially in liberation, మందత. 2) lack of mental or physical energy, జడత్వము. 3) absence of the ability to move or feel; torpid condition or quality; apathy; lethargy; listlessness; dullness, తిమ్మురు.

**tor'-porif'ic,** **(టా(ర్)పొరిఫిక్)** *a.* causing torpor; making somebody unable to move or feel, జడత్వము లేక తిమ్మురు కలుగచేసెడు.

**torque,** **(టార్క్)** 1) *n.* force that causes rotation, twisting or turning. eg. the force generated by an internal combustion engine to turn a vehicle drive shaft, భ్రమణశక్తి. 2) the measurement of the ability of a rotating gear or shaft to overcome turning resistance, నిరోధక శక్తిని ఆపెడు సామర్థ్యము.

**torrefy,** **(టోరెఫి)** *vt.* to subject something to intense heat, especially an ore or a chamber for the purpose of removing excess water, ఒక వస్తువును తీవ్ర వేడికి గురిచేయు.

**tor-rent,** **(టొరంట్)** 1) *n.* a violent, rushing stream of water, వడి గల ప్రవాహము. 2) any violent, rushing stream; flood, తీవ్ర వేగంతో ప్రవహించే ప్రవాహం. 3) –*a.* rushing like a torrent; torrential, వేగముతో ప్రవహించెడు.

**tor'rid,** **(టొరిడ్)** 1) *a.* used to describe weather that is hot and dry enough to scorch land, అధికమైన యెండ వలన కాలిన. 2) used to describe land that has been scorched by extremely hot and dry weather; very hot; burning; scorching, అత్యుష్ణమైన. t. zone = ఉష్ణమండలము.

**torrid zone,** **(టొరిడ్ జోన్)** *n.* the region of the Earth that lies between the tropic of cancer and Capricorn, ఉష్ణమండలము.

**torsade,** **(టార్సేడ్)** *n.* a decorative twist of beads, cord or fabric, అందంగా ఉండేటట్లు మెలిపెట్టిన పూసలు లేక దారం లేక వస్త్రం.

**torsibility,** **(టార్సిబిలిటి)** *n.* the ability to undergo or resist twisting, మెలిని సహించ గల సామర్థ్యము.

**tor'sion,** **(టోర్షన్)** 1) *n.* the act or process of twisting, నలుపుట. 2) the twisting or turning of a body by two equal and opposite forces, రెండు సమాన వ్యతిరేక శక్తులచేత ఒక వస్తువును మెలిపెట్టుట లేక తిప్పుట.

**tor'so,** **(టోర్సో)** 1) *n.* the trunk or body of a statue without any head, arms, or legs, తలయును అవయవములను పోయిన మొండి విగ్రహము. 2) the trunk of the human body, మానవ శరీర మొండెము.

**tort,** **(టార్ట్)** *n.* (Law) any wrong, harm or injury for which the injured party has the right to sue for damages in a civil court, ఒకడొకనికి చేయు నష్టము, హాని మొ. ది.

**torticollis,** **(టాటికొలిస్)** *n.* a twisting of the neck to one side, resulting in the head being tilted, తల క్రిందికి వాలిపోవునంతగా మెడను ఒక ప్రక్కకు వంచుట.

**tor'toise,** **(టొటస్)** *n.* (టార్టిస్) *n.* a turtle living only on land, especially in dry regions, తాబేలు, కూర్మము.




**tor'tu-os'ity,** **(టొచుఆసిటి)** *n.* crookedness, the quality or condition of being tortuous; twistedness; sinuosity, ముడుచికొనియుండుట.

**tor'tuous,** **(టోచుఅస్)** 1) *a.* full of twists, turns or bends; twisting; winding; crooked, ముడుచికొనిన, వంకరైన, తిరుగుళ్ళు గల. 2) deceitful, కుటిలమైన, కపటము గల.

**tor'ture,** ★ **(టోచ(ర్))** 1) *n.* torment, agony, the act or fact of inflicting very severe pain, బాధ, కఠిన హింస, అధిక వేదన, చిత్రహింస. 2) –*vt.* to cause very severe pain or suffering to; torment, అతి బాధపెట్టు, చిత్రహింస చేయు.

**tor'turous,** **(టొచరస్)** *a.* full of, involving or causing torture; tormenting, అతి బాధాకరమైన.

**tory,** **(టోరి)** *n.* somebody who holds conservative or reactionary views; a very conservative person, రాజపక్షవాది, పూర్వసంప్రదాయ పక్షపాతి.

**tosh,** **(టోష్)** 1) *n.* nonsense, అర్థంపర్థం లేని. 2) foolishness, మూర్ఖత్వము.

**toss,** **(టాస్)** 1) *vt.* to throw lightly with the palm upward; cast; fling, ఎగరవేయు, ఇటునటు విసరు, అల్లకల్లోలము చేయు. to lift or move quickly; throw upward. 2) *–vi.* to throw, pitch or move about, ఇటునటు దొర్లి కొట్టుకొను, ఎగిరిపడు, కలత జెందు, అల్లకల్లోలమగు. 3) to throw a coin or some object in the air to decide something by the side that falls upward, అటో ఇటో తేల్చుటకు ఒక నాణెమును గాలిలోనికి ఎగురవేయుట. 4) *–n.* a throw; tossing, ఎగురవేయుట. 5) tossing the head, తల ఎగురవేయుట.

**tosser,** **(టోసర్)** *n.* somebody who is unintelligent or contemptible person especially a man, మూఢుడైనవాడు.

**toss'pot',** **(టోస్‌పాట్)** 1) *n.* a heavy drinker; toper; drunkard, త్రాగుబోతు. 2) somebody who is inferior or unintelligent, హీనుడు మరియు మూర్ఖుడు.

**tos'ticated,** **(టోస్టికేటిడ్)** *a.* fuddled, perplexed, మత్తెక్కియుండు, కలవరపడు.

**tot,** **(టోట్)** 1) *n.* anything little esp. a child, చిన్నది, చిన్నపిల్ల (డు). 2) a small portion of drink; dram, కొద్దిగా ఉన్న పానీయము.

**to'tal,** ★★★ **(టోటల్)** 1) *n.* without all elements added or considered together, మొత్తము, వెరసి. 2) aggregate, used to emphasize how good, bad or complete something is; being or making up a whole; whole; entire; complete; absolute; utter, పూర్ణమైన, అంతా, సర్వము. 3) *n.* the sum of several amounts added or considered together, మొత్తము. 4) the whole amount; sum., aggregate, వెరసి, సమస్తము. 5) – *v.t.* to add several amounts together to arrive at a total, కొన్ని మొత్తాలను కూడి ఒకటిగా చేయు. 6) to find the sum of, మొత్తమును కనుగొను. 7) add, కూడు. 8) – *v.i.* to amount (to); [L. fr. totus, whole.], మొత్తము చేయు.

**to'tal'ity,** **(టొట్యాలిటి)** 1) *n.* the state of being complete or total, సకలము. 2) entirely, the total number or amount; total; whole, సమస్తము, అంతయు. 3) the sum or total amount of somethng, మొత్తము ధనము. 4) the stage of an eclipse at which light is completely obscured, గ్రహణము యొక్క సంపూర్ణతము.

**to'tally,** ★★★ **(టొటల్లి)** 1) *adv.* in a complete or utter way, సంపూర్ణముగా. 2) entirely, wholly; entirely; completely; altogether, అంతయు, సర్వమును. 3) used to emphasize how good bad or complete something is, సంపూర్ణత్వమును నొక్కి చెప్పుటకు వాడు పదము.

**total recall,** **(టొటల్ రికాల్)** *n.* the ability to remember accurately in every detail, పూర్తి జ్ఞాపకము.

**to'tem,** **(టొటెమ్)** 1) *n.* a natural object, often an animal, taken as the emblem of a tribe, clan or family, ప్రకృతి సిద్ధమైన గిరిజనుల వర్గమునకు సంబంధించిన చిహ్నము, సంబంధించిన కులము, తెగ. 2) a carlli, గిరిజనుల చిహ్నంగా ఉపయోగించే చెక్కడము లేక సూచక చిహ్నము. 3) something regarded as a symbol especially something treated with the kind of respect normally reserved for religious icons, ప్రతీకాత్మక విషయము.

**tot'ter,** **(టోటర్)** 1) *vt.* to stand or walk with shaky, unsteady steps, క్రింద పడబోవునట్లు ఆడు లేక ఊగు, తూగు. 2) to shake; tremble to sway or wobble as if about to fell, ఒరగు, వణకు. 3) to be unstable or on the point of collapse, పడిపోవునట్లుగా ఊగుచుండు. 4) – *n.* a wavering or wobbling gait, ఊగుచుండు నడక.

**totting,** **(టోటింగ్)** *n.* the salvaging of items from rubbish for re-use or sale, చెత్తనుంచి పునః అమ్మకానికి లేక ఉపయోగానికి సేకరించే వస్తువులు.

**touch,** **(టచ్)** 1) *vt.* to put apart of the body especially the finger tips, in contact with something so as to feel it, తాకు, అంటు. 2) to be in or bring something into physical contact with an object, ముట్టు. 3) to put the hand, finger or some other part of the body on or against and feel, స్పర్శించు. 4) to speak of; deal with; refer to; treat lightly, అంటియుండు, సంబంధించు, చెందు, కొంచెము ప్రస్తావించు, చెందు, కొంచెము, ప్రస్తావించి, జోలికిపోవు. 5) to apply the slightest pressure to something, నెమ్మదిగా నొక్కు. 6) move, melt, మనస్సున పోటు, లేక తాకు. 7) to wound; hurt, distress, నొప్పించు. 8) to be against; come against, వ్యతిరేకముగా ఉండు, వ్యతిరేకముగా వచ్చు. 9) to injure slightly, కొద్దిగా గాయపరచు, ఆపివేయు. 10) to take or taste; handle; use, తీసుకొను, రుచిచూచు, పట్టుకొను, ఉపయోగించు. 11) to stop at; visit in passing, ఆపివేయు. 12) to mark, draw, or delineate, as with strokes of the brush or pencil, గుర్తించు, లాగు,

పెన్సిలు లేక కుంచె వలె నెమ్మదిగా తట్టు. t. up = సవరించు, దిద్దు, బాగుచేయు. 13) retouch. –*vi.* be in contact; (with on or upon), to put the hand, finger, or some other part of the body on or against something, తాకి లేక అంటియుండు. 14) say a few words, కొంచెము ప్రస్తావించు. 15) to speak or write briefly or in passing, సంక్షిప్తముగా మాట్లాడు. 16) to approach closely; verge, దగ్గరగా జరుగు. 17) –*n.* contact,the act of touching or condition of being touched, తాకుట. 18) the feeling caused by touching something; feel, స్పర్శేంద్రియము. 19) a little, వన్నె లేక మచ్చు చూచుట, వన్నె, మచ్చు, కొంచెము, రవంత, ఈషత్సంపర్కకము. 20) harmony, కొద్ది సవరణ, ఐకమత్యము, అనురాగము. 21) a light, delicate stroke with a brush, pencil, or pen, కుంచె, పెన్సిలు లేక పెన్నుతో పైపైతట్టుట. 22) an official mark or stamp, as put on gold or silver to show it has been tested and is of standard fineness, బంగారము వెండి పైన అది పరీక్షించినట్లుగా ముద్రవేయు. 23) any testing or test; trial; criterion, ఏదైనా పరీక్ష లేక జరుపు పని ప్రాముఖ్యత. 24) a borrowing or getting money from a person, అప్పుచేయుట లేక ధనమును పొందుట.

**touch and go, (టచ్ అండ్ గో)** *adj.* highly unpredictable or uncertain, ఏ మాత్రం ఊహచేయలేని, నిశ్చయము కాని.

**touch'hole', (టచ్ హోల్)** *n.* a small opening in a gun or cannon through which the gunpowder inside was set on fire, ఫిరంగి మొ. వాని చెవి.

**touch'iness, (టచినెస్)** *n.* apt to take offense at trifles; too sensitive, ముక్కోపము, చిర్ర.

**touch'ing, ★ (టచింగ్)** 1) *adj.* giving rise to feelings of sympathy, tenderness or tearfulness, భావోద్రేకము కలిగించు. 2) *prep.* concerning or relating to something, గురించి. 3) arousing tender feeling or sympathy, pathetic, మనసు కరగించెడు దుఃఖకరమైన. 4) –*prep.* concerning; about, గురించి.

**touch'ingly, (టచింగ్లి)** *adv.* causing feelings of pity or sympathy, మనసు కరిగించునట్లు, కనికరము పుట్టునట్లు.

**touch'me-not, (టచ్మినాట్)** *n.* any one of a group of plants whose ripe seed pods burst open when touched; impatience; jewel weed, సోకుడు ముడుగు లేక అత్తిపత్తి చెట్టు.

**touch pad, (టచ్ప్యాడ్)** *n.* an electronic device like an input device in a computer system or a control panel in a microwave oven on which somebody can choose options by touching the display, కంప్యూటర్లోను, విద్యుత్ ఓవెన్ (కొలిమి)లోను అవసరమైనవానికి తగిలెడు భాగము.

**touch'stone, (టచ్స్టోన్)** *n.* a smooth, fine-grained, black stone used to test the purity of gold or silver by the colour of the streak made on the stone by rubbing it with the metal, బంగారు మొ॥వాని ఒరసి వన్నె చూచెడు ఒరగల్లు, గీటురాయి.

**touch screen, (టచ్స్క్రీన్)** *n.* a computer screen that displays options that a user can choose by touching it with a finger, మీద అవసరమైన దానిని తాకి తనకు ఇష్టమైన దానిని పొందు కంప్యూటర్ తెర.

**touch type, (టచ్టైప్)** *vi.* to type without having look at the key board, కీబోర్డు వైపు చూడకుండా టైపు చేయగలుగు.

**touchup, (టచ్అప్)** 1) *n.* an improvement to something such as make up or paint work, మెరుగులు దిద్దుట. 2) an alternation, especially one made to cover up or repair a few, చిన్న చిన్న మార్పులు.

**touch'wood', (టచ్ఉడ్)** *n.* wood decayed by fungi so that it catches fire easily, used as tinder; punk, వేగముగా నిప్పంటుకొనెడు పుచ్చిన మాను.

**touchy, (టచీ)** 1) *a.* liable to become or make somebody angry or upset, శీఘ్రకోపియైన. 2) peevish, apt to take offense at trifles; too sensitive, ముక్కోపియైన. 3) catching fire very readily, తేలికగా మండెడి. 4) needing care or tact to prevent an undesirable out come, నక్కజిత్తులు గల.

**tough, ★★★ (టఫ్)** 1) *a.* not easily broken, bending without breaking, గట్టి, దృఢమైన. 2) stiff, వంగని, బిరుసైన. 3) hard to cut, tear, or chew, కోయుటకు కష్టమైన. 4) severe; violent, కఠినమైన, తీవ్రమైన. 5) strenuous, శ్రమ, కష్టము కలిగించు. 6) hard to bear, భరించలేని. 7) bad, చెడు. 8) unpleasant, ఏ మాత్రము ఇష్టము కాని.

**tough'en, (టఫెన్)** 1) *vt.* to make or become; tough or tougher, గట్టిచేయు. అ 2) –*vi.* to become or make somebody more resolute, harden or physically or emotionally stronger, గట్టిపడు.

**toughing, (టఫింగ్)** 1) *n.* something that is difficult to deal with, కష్టమైనది. 2) a tough person especially a child, regarded with, కఠినమైన మనిషి.

**tough'ness,** **(టఫ్‌నెస్)** 1) *n.* bending without breaking, గట్టి, బిరుసు. 2) the fact or quality of being touch, గట్టితనము, బిరుసుతనము. 3) the resistance of a metal to breaking under repeated twisting and banding forces, ఒత్తిడికి లోహము ముక్క తట్టుకొనే సామర్థ్యము.

**tour,** ★★★ **(టూర్)** 1) *n.* the act of travelling around from place to place, సంచారము, యాత్ర. 2) long journey, దీర్ఘయాత్ర. 2) circuit, excursion, దేశము తిరుగుట. 3) a period or turn of military or other activity at a certain place or station; tour of duty, సైనిక దళముల వారి విధి నిర్వహణ యాత్ర. 4) –*vt.* to travel through, దేశ సంచారము చేయు. 5) –*v.i.* to travel from place to place, ఒకచోటు నుండి ఇంకొక చోటుకు ప్రయాణము చేయు.

**tour de force,** **(టూర్‌డిఫోర్స్)** *n.* something done with supreme skill or brilliance, అత్యంత నైపుణ్యము, మేధాశక్తితో చేయబడినది.

**tourism,** ★★ **(టూరిజమ్)** 1) *n.* the visiting of places away from home for pleasure, పర్యాటకము. 2) the business of organizing travel and services for people travelling for pleasure, పర్యాటక వ్యాపారము.

**tourist,** ★★ **(టూరిస్ట్)** 1) *n.* a person travelling for pleasure, పర్యాటకుడు, సంచారి, దేశము తిరుగ బోయినవాడు. 2) –*a.* of or for tourists, పర్యాటకము, పర్యాటకులకు చెందిన.

**tourist class,** **(టూరిస్ట్ క్లాస్)** *n.* the cheapest class of accommodation on an aircraft, ship, train or bus service, పర్యాటక తరగతి.

**tourbil'lion,** **(టూర్బిలియన్)** *n.* anything with a spiral movement, a whirl wind, బొంగరము వలె తిరుగుచు ఎగురునది, సుడిగాలి.

**tour'maline,** **(టూర్‌మలైన్)** *n.* a semiprecious coloured mineral found in deposits of coarse granite, తోరమల్లి అను మణి విశేషము.

**tour'nament,** **(టోర్నమంట్)** 1) *n.* a mock fight, a contest of many persons in some sport or game in which the competitors play a series of games, సాముగరి(ర)డి, క్రీడా పోటీ, వేడుక పోట్లాట. 2) any contest of strength or skill, నేర్పు, బలానికి సంబంధించిన పోటీ.

**tout,** **(టవుట్)** 1) *vi.* to look out for custom, to engage in touting; be a tout, వ్యవహారపు వాడుకల కోసము చూచు. 2) –*n.* one who looks out for custom, a person who touts, వాడుకలు కుదిర్చెడు వాడు.

**tout a fait,** **(టవుట్ ఎ ఫయిట్)** *adv.* in a complete or thorough manner, సంపూర్ణ పద్ధతిలో, పూర్తిగా.

**tour court,** **(టూర్ కోర్ట్)** *adv.* in a brief or simple manner, సంక్షిప్తంగా, అతిసామాన్యంగా.

**tout de suite,** **(టవుట్ డి స్యూట్)** *adv.* as quickly as possible, వీలైనంత త్వరగా, వెంటనే.

**tout ensemble,** **(టవుట్ ఎన్‌సెంబల్)** 1) *adv.* all together at the same time or all in all, అన్నీ కలసి, ఒకేసారిగా. 2) – *n.* the total appearance or effect of something, సంపూర్ణ ఫలితము.

**tout le monde,** **(టవుట్‌లి మాండి)** *n.* everyone, everywhere, ప్రతివాడూ, ప్రతిచోటా.

**tow,** **(టౌ)** 1) *vt.* draw through the water by a rope, (పడవ మొ. వానిని) త్రాడుకట్టి నీటిలో ఈడ్చుకొనిపోవు. 2) – *v.i.* to move by towing or being towed, త్రాడుకట్టి నీటితో తీసుకొనిపోవు లేక తోయబడు. 3) –*n.* what is towed, such as a ship taken in tow or a string of boats or barges being towed, పీచు, పడవ మొ. వాని నీడ్చుట. 4) the rope, chain, cable or the like, used for towing, తాడు, గొలుసు, తీగ వంటివి తోయటానికి ఉపయోగించేవి. 5) tow line, తోసే దారి.

**tow-age,** **(టౌవిజ్)** 1) *n.* the act or process of towing or being towed, పడవఈడ్చుట. 2) a charge made for towing something, పడవ ఈడ్చుటకు కూలి.

**to'ward,** ★★★ **(టువాడ్)** 1) *prep & adv.* used to indicate that some person or thing is moving or facing in the direction of another person or thing, వైపున. 2) in the direction of, తట్టు, దిక్కునకు. 3) concerning, గురించి. 4) turned or directed to; facing, ఎడల. 5) nearly; converning or with regard to, అందు, రమారమి, దగ్గర, గురించి. 6)–*a.* docile, నేర్చుకొననిచ్చు గల, లొంగెడు. 7) bold, ధైర్యము గల. 8) shortly before a particular time; about to happen; impending; imminent, కొద్దిసేపటలో జరుగబోవు. 9) promising, hopeful or apt, ఆశావహమైన.

**to'wardly,** **(టవాడ్‌లి)** *a.* toward.

**to'wards,** **(టవాడ్స్)** *prep.* & *adv.*= to– ward.

**towbar,** **(టౌబా(ర్))** *n.* a rigid metal bar or frame attached to the back of a vehicle and used for towing other vehicles, మోటారు వాహనాలకు వెనుక ఇంకొక వాహనాన్ని కట్టడానికి వీలుగా ఏర్పాటుచేసిన ఇనుపకడ్డీ.

**tow'el,** ★★★ **(టోవల్)** 1) *n.* bath towel; a piece of cloth or paper for wiping and drying something wet, తుండు గుడ్డ, చౌకము. 2) – *vt.* to use a towel to dry somebody or something, తుండు గుడ్డతో శుభ్రం చేయు.

**towelatte,** **(టొవలేట్)** *n.* a small moistened piece of paper or cloth used for cleaning the hands and face, చిన్న తడిగుడ్డ లేక కాగితం.

**tow'er,** ★★ **(టవ(ర్))** 1) *n.* a high structure which stands alone or form part of a church, castle, or other building, గోపురము. 2) a building designed to withstand attack, బురుజు, కోట, దుర్గము. 3) a tall wooden, plastic or metal case in C.Ds or videos are stored, కాంపాక్టు డిస్కులు ఉంచుకొనే స్టాండు. 4) *–vi.* to rise or stand high up, ఎత్తుగానుండు, ఉన్నతముగానుండు. 5) to be considerably superior to somebody or something, పలువురిలో అధికముగా ఉండు.

**tow'ering,** **(టవరింగ్)** 1) *pa.* very high, lofty, ఉన్నతమైన, పొడుగైన. 2) very great, చాలా ఘనమైన.

**tow'ery,** **(టవరి)** 1) *a.* having tower, గోపురములు గల. 2) towering; lofty, ఎత్తుగా ఉన్న, ఉన్నతమైన.

**town,** ★★★ **(టవున్)** 1) *n.* a large urban area either a town a city or a borough; a large area having group of houses and other buildings, smaller than a city but larger than a village, పట్టణము, నగరము. 2) the people of a town, ఊరి ప్రజ. 3) the particular town or city under consideration, చెప్పబడిన పట్టణం లేక నగరంలోని ప్రాంతం. 4) a colony of prairie dogs, గడ్డిమైదానాలలోని కుక్కల కేంద్రము. 5) a unit of local government that is smaller than a country or city, స్థానిక పాలనా విభాగము. 6) the centre of a town or city, ఆవాసుల నివాస కేంద్రము.

**town-clerk,** **(టవున్‌క్లాక్)** *n.* an official who keeps the records of a town, గ్రామ కరణము.

**town council,** **(టవున్ కౌన్సిల్)** *n.* the people elected or appointed to govern a town, పట్టణ పాలిక (పురపాలక సంఘము).

**town'-cri'er,** **(టవున్‌క్రయ(ర్))** *n.* a person in former times who called out the news and made announcements on the streets of a city or town, చాటించువాడు.

**townfolk** **(టవున్ ఫోక్)** townsfolk.

**town'hall,** **(టవున్ హాల్)** *n.* a building belonging to a town, used for the town's business, and often also as a place for public meetings, చావడి, రచ్చకూటము, పురపాలక సంఘ భవనము, సమావేశ మందిరము.

**townie,** **(టవునీ)** *n.* somebody who lives permanently in a town, పట్టణంలో ఉండేవాడు.

**towns'folk',** **(టవున్స్ ఫోక్)** *n.* townspeople, the people who live in a town or who have lived in a town and are used to the ways of town life, గ్రామస్థులు, పురవాసులు.

**town'ship,** **(టవున్‌షిప్)** 1) *n.* a division of a county that is a unit of local government, పట్టణముతో చేరిన ప్రదేశము. 2) an area governed by a town meeting, పురపాలక సమావేశాలలో నిర్వహించబడే ప్రాంతం.

**town's-man,** **(టవున్స్‌మన్)** 1) *n.* a person who lives or has been raised in a town, పట్టణ వాసి; తన ఊరివాడు. 2) a person who lives in one's own town, తన పట్టణములో నివసించువాడు. 3) fellow citizen, తన తోటి పౌరుడు.

**townspeople,** **(టవున్స్‌పీపుల్)** *n. pl.* the people who live in a town or who lived in a town and are used to ways of town life; townsfolk, పట్టణ వాసులు.

**townswoman,** **(టవున్స్ ఉమన్)** *n. pl.* పట్టణవాసి స్త్రీ, a woman who lives in a town; తన స్వంత పట్టణంలో నివసించే స్త్రీ, a woman who lives in one's own town.

**town-talk,** **(టవున్ టాక్)** *n.* the common talk or gossip of a town, వదంతి.

**towpath,** **(టవుపాత్)** *n.* a path beside a canal or river for people or animals to walk along, originally as they pulled a barge or boat, కాలువ లేక నది ప్రక్కన ఉండు కాలిబాట.

**tox'ic,** ★ **(టాక్సిక్)** 1) *a.* of, having to do with, or caused by a toxin or poison, విష సం. 2) *– n.* a toxic substance, విష పదార్థము.

**tox'i-col'ogy,** **(టాక్సికాలజి)** *n.* the science that deals with poisons and their effects, antidotes, detection, etc., విషములను వాని పరిహారములను గురించిన వైద్యశాస్త్ర (భాగ)ము.

**toy,** ★★ **(టోయ్)** 1) *n.* something for a child to play with; play thing, బిడ్డల ఆట వస్తువు. 2) any small thing, especially any of certain breeds of very small animals, చిన్న వస్తువులు, కొన్ని జాతుల చిన్న చిన్న జంతువులు. 3) *–vi.* to amuse oneself; play; trifle, ఆటలాడు.

**trabe'cula,** **(ట్రాబెకుల)** 1) *n.* a structure in an animal or plant like a small beam or bar, స్థాపకము, జంతువృక్షములలో చిన్న కడ్డీ వంటి ఒక భాగము. 2) (Botany) a projection extending across the cell cavity in the ducts of some plants or across the cavity of the sporangium in mosses, వృక్ష కణ రంధ్రంలో ఉబ్బెత్తుగా ఉండే భాగం.

**trace,** ★★ **(ట్రేస్)** 1) *n.* track;a mark or sign of the former existence, presence or action of something; vestige, జాడ, చాలు. 2) a footprint or other mark left by the passage of a person, animal, or thing; track, అడుగుపడిన గురుతు. 3) path, remains, vestige, పోయిన త్రోవ. కడచిపోయిన దానివెనుక నిలిచిన ఆనవాలు. 4) a very small amount; little bit, కొంచెము, కొద్ది. 5) a line or figure marked out or drawn, గీయబడిన గీత లేక బొమ్మ. 6) tracing, drawing, or sketch of something, ఒక వస్తువు యొక్క గీతలో జాడ తీసి వ్రాసిన, గీచిన లేక రేఖా చిత్రము,పటము. 7) either of the two straps, ropes or chains by which an animal pulls a wagon, carriage or other vehicle, బండికి గుఱ్ఱమునుకట్టు, తోరువారు లేక పగ్గము. 8) –*vt.* to follow by means of marks, tracks or signs; track (out), జాడపట్టి పోవు, అడుగు గురుతులపైన పోవు, జాడ తీయు. 9) draw, పటము మొ.వి.వ్రాయు. 10) to find signs or proof of; observe; discover, గుర్తులు లేక ఋజువు కనుగొను, పరిశీలించు, అన్వేషించు. 11) to draw an outline of; mark out; draw; sketch, బాహ్య రేఖాకృతి గీయు, గుర్తించు, చిత్రించు, రేఖా పటము గీయు. 12) to write, especially by forming the letters carefully or laboriously, అక్షరాలను ప్రత్యేకంగా గీసి వ్రాయు. 13) to record in the form of a curving, wavy or broken line, as a cardiograph or sesimograph does, హృదయ స్పందన పటము (కార్డియోగ్రాఫ్), భూకంపంలేఖిని (సిస్మోగ్రాఫ్) గుర్తించినట్లుగా వక్రరేఖలు, అలల రేఖలు లేక ఖండించిన రేఖలతో నమోదు చేయు. 14) –*vi.* to trace the origin or history of something, జన్మ వృత్తాంతము, చరిత్ర, పరిశోధించు. 15) go back in time, గతకాలంలోనికి పోవు.

**tra'chea, (ట్రాకేయ)** 1) *n.* windpipe, the tube in air breathing vertebrates extending from the larynx to the bronchi, by which air is carried to and from the lungs, గొంతుపీక, శ్వాసనాళము. 2) (zoology) one of the air-carrying tubes of the respiratory system of insects and other arthropods, ఆర్ద్రోపోడాల శ్వాసావయవాలకు గాలిని తీసుకొని వెళ్ళే నాళాలలో ఒకటి.

**tracho'ma, (ట్రాకోమ)** *n.* a disease of the eye with hard pustules on the inner surface of the eyelids, కంటిరోగము,(పై రెప్పల లోపలి పొరపై చిన్నపొక్కులు పుట్టురోగము).

**track,** ★★★ **(ట్రా'క్)** 1) *n.* a mark left by anything, జాడ, చాలు, పోయిన త్రోవ. 2) footprint, అడుగుపడిన, గురుతు. 3) a double line of metal rails for cars to run on, రెండు ఇనుప బద్దీలు ఉండు రైలు మార్గము. 4) a course for running or racing, పరుగెత్తటానికి, పందాలలో పాల్గొనటానికి ఉండే మార్గం. 5) a sequence or succession of events or thoughts, సంఘటనల, భావాల వరుస క్రమం. 6) the groove or channel of a phonograph record or magnetic tape which contains the actual recording, గ్రామఫోను రికార్డు లేక అయస్కాంత టేపుపై పడే గాడులు. 7) the distance between the front or rear wheels of an automobile or other vehicle, కారు మొదలైన ఆటోమొబైలు వాహనాలలో ముందు చక్రాలకు వెనుక చక్రాలకు మధ్య గల దూరం.

**track'less, (ట్రా'క్‌లెస్)** *a.* without paths or trails, కాలిజాడ లేని, నిర్జనమైన, మనుష్యసంచారము లేని.

**tract, (ట్రా'క్ట్)** 1) *n.* a stretch of land or water; area, కొంత ప్రదేశము. 2) extent, కొంతమేర. 3) an area, చిన్నప్రాంతం. 4) a little book or pamphlet on a religious or political subject, చిన్న పుస్తకము. 6) a system of related parts or organs in the body, పరస్పర సంబంధము గల శరీరావయవాల ఏర్పాటు.

**tract'a-bil'ity, (ట్రా'క్టబిలిటి)** 1) *n.* docility, వశ్యత. 2) the quality of being tractable, విధేయత. 3) manageableness, లొంగుట.

**tract'ble, (ట్రా'క్టబుల్)** 1) *a.* manageable, నేర్పదగిన, కరపదగిన, చెప్పినట్లు వినెడు. 2) very easy to control or persuade, నియంత్రణకు అతి తేలికైన. 3) very easy to bend or work with, వంచదగిన, అణచదగిన.

**tract'ate, (ట్రా'క్టేట్)** *n.* a tract; treatise; a short essay on a particular subject, చిన్న పుస్తకము లేక గ్రంథము, వ్యాసము.

**tract'ile, (ట్రా' క్టైల్)** 1) *a.* able to be stretched into another shape without breaking, నిడివిగా సాగదీయబడిన. 2) ductile, that can be drawn out in length; ductile, సాగెడు.

**trac-til'ity, (ట్రా'క్టిలిటి)** *n.* the quality or property of being tractile or stretched, సాగెడు, గుణములు.

**trac'tion, (ట్రా'క్షన్)** 1) *n.* drawing, the action of drawing or pulling, ఈడ్చుట, లాగుట. 2) the act of drawing or pulling loads along a road or track, ఒక రోడ్డు, లేక మార్గంపై బరువులు వేయుట చేత సాగెడి గుణము. 3) application of a pulling force for surgical purposes, సాగదీయుట;సాగుట, శల్యచికిత్స చేయుటలో బరువులు వేయుట. 4) the adhesive friction between a moving object and the surface on which it is moving. Eg. between a tyre and the ground without which the object cannot move, ఘర్షణ చేత కలుగు కదలిక.

**tractor,** **(ట్రా'క్టర్)** *n.* a motor vehicle for pulling heavy loads especially on farms, వ్యవసాయ క్షేత్ర వాహనము, ట్రాక్టర్.




**tract'ive,** **(ట్రా'క్టివ్)** 1) *a.* drawing, drawing or pulling, ఈడ్చెడు. 2) used for drawing or pulling, ఈడ్చుటకు లేక లాగుటకు ఉపయోగించు.

**tractrix,** **(ట్రా'క్ట్రిక్స్)** *n.* a train of vehicles pulled by a tractor, ట్రాక్టర్ చేత లాగబడే వాహనముల వరుస.

**trade,** ★★★ **(ట్రేడ్)** 1) *n.* the act or process of buying and selling; exchange of goods;commerce, వర్తకము, వాణిజ్యము, వ్యాపారము, బేరము. 2) a vocation, వృత్తి, పని. 3) a bargain or business deal, వ్యాపార బేరసారములు, అంగీకారము. 4) –*vi.* & *vt.* carry on commerce, వ్యవహారము చేయు, బేరమాడి. 5) to buy and sell; exchange goods; be in commerce, అమ్ము లేదా కొను వస్తువుల మార్పిడి, వ్యాపారము చేయు. 6) to bargain; deal, బేరము చేయు, వ్యవహరించు. 7) – *adj.* having to do with, used in or characteristic of trade, సంబంధము కల, వ్యాపార లక్షణములు గల. 8) of or having to do with a trade or occupation, వృత్తికి వ్యాపారమునకు సంబంధించిన.

**trade-mark',** **(ట్రేడ్‌మార్క్)** 1) *n.* a mark, picture, name, word, symbol or letters owned and used by a manufacturer or merchant to distinguish his goods from the goods of others, వ్యాపార ఏకసత్వ చిహ్నము, సరుకు చేసిన వాడుతన సరుకులపైని వేసెడు ఏక స్వతంత్రము గల గురుతు లేక ముద్ర. 2) – *vt.* to distinguish by means of a trademark, వ్యాపార ఏకసత్వ చిహ్నముతో ప్రత్యేకించుట. 3) to register the trademark of, వ్యాపార ఏకసత్వ చిహ్నమును నమోదు చేయించుకొనుట.

**trade'price,** **(ట్రేడ్‌ప్రైస్)** 1) *n.* the rate at which an article is sold by the wholesale dealer to the retailer, పెద్ద వర్తకులు చిల్లర వర్తకులకు ఇతరుల కంటె తక్కువగా ఇచ్చు వెల. 2) the rate at which an article is sold, వర్తకపు వెల.

**trader,** ★★ **(ట్రేడ(ర్))** *n.* a person who buys and sells things as a job, వర్తకుడు, వ్యాపారి.

**trades'man,** **(ట్రేడ్స్‌మన్)** 1) *n.* shopkeeper, వర్తకుడు,అంగడివాడు. 2) a person whose job involves going to houses to sell or deliver goods, పాటుపడి జీవించు పనివాడు. 3) a person who sells goods, especially in a shop, store, నైపుణ్యం గలవాడు. 4) a skilled person, especially one who makes things by hand, అంగడిలో సరుకులు అమ్ము వ్యక్తి.

**tra-di'tion,** ★★★ **(ట్రడిషన్)** 1) *n.* the handing down of beliefs, opinions, customs, and stories, such as from parents to children, especially by word of mouth or by practice, ఐతిహ్యము, పారంపర్యముగా తెలిసికొనబడిన సంగతి. 2) a belief, custom or way of doing sth that has existed for a long time among a particular group of people, సాంప్రదాయము. 3) (law) the delivery of something material to another; transfer, వంశ పారంపర్యముగా ఇచ్చు. 4) a giving up; surrender, వదలివేయు, లొంగుబాటు.

**tra-di'tional, tra-ditionary,** **(ట్రడిషనల్, ట్రడిషనరి)** 1) *a.* according to tradition; conforming to earlier styles or customs, ఐతిహ్య సం., పరంపరాగతమైన, సంప్రదాయకమైన. 2) of tradition; handed down by tradition, బహుకాలముగా వాడుకలోనున్న.

**tra-ditioner, tra'di'tionist,** ★★★ **(ట్రడిషన(ర్), ట్రడిషనిస్ట్)** 1) *n.* a person who accepts or maintains the authority of tradition, ఐతిహ్యమును లేక సంప్రదాయమును విడువనివాడు. 2) a person who records, preserves or hands down tradition, సంప్రదాయసిద్ధముగా వచ్చు వానిని వ్రాసి ఉంచి సంరక్షించు వ్యక్తి.

**tra-duce,** **(ట్రడ్యూస్)** 1) *vt.* to speak evil of (a person) falsely, నిందించు, దూషించు, 2) slander, అపవాదములు చెప్పి అపకీర్తి కలుగజేయు.

**traduction,** **(ట్రడక్షన్)** *n.* the transfer or transition from one classification or order of reasoning to another, ఏకాతాత్మక తర్కము.

**traf'fic,** ★★★ **(ట్రా'ఫిక్)** 1) *n.* the vehicles that are on a road at a particular time, ప్రత్యేక సమయంలో వాహనముల, ప్రజల రద్దీ. 2) the movement of ships, trains, aircraft, etc. along a particular route, ఒక మార్గంలో ఓడలు, రైళ్లు, విమానాల రాకపోకలు. 3) the act or process of buying and selling; commerce; trade, వర్తకము, వ్యాపారము. 4) the movement of people or goods from one place to another, dealings, ఇనుపదారి మొ. వానిపైని మనుష్యులును సరుకులును పోవుట, వ్యవహారము, సంబంధము. 5) the movement of messages and signals through an electronic communication system, ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా సమాచారమును పంపుట. 7) the total amount of business done by any company or industry within a certain time, కొంతకాలంలో ఒక వ్యాపార సంస్థ చేయు మొత్తం వ్యాపారం. 8) –*vi.* trade, to carry on trade; buy and sell; exchange, వర్తకము చేయు, వ్యాపారము చేయు. 9) to have illicit dealings, అక్రమ లావాదేవీలు కలిగి ఉండుట. 10) – *v.t.* to come and go along (a way of travel), ఒకదారి వెంట వచ్చిపోవు. 12) traverse, ప్రయాణం చేయు.

**traf'ficker,** **(ట్రా'ఫిక(ర్))** *n.* a person who buys and sells; trader, merchant or dealer; వర్తకుడు, వ్యాపారి, a person who carries on underhand or illicit dealings. రహస్య అక్రమ లావాదేవీలు నిర్వహించు వ్యక్తి,

**trag'acanth,** **(ట్రగాకాంత్)** *n.* a sticky substance obtained from certain Old-World shrubs or herbs of the pea family, used for stiffening cloth and for giving firmness to pills and lozenges; gum tragacanth, బాదము బంక,

**trag'alism,** **(ట్రగాలిజమ్)** *n.* goatishness; మేషగుణము, lust, కామము.

**tragedian,** **(ట్రజీడియన్)** *n.* a play- writer who specializes in tragedies; విషాదాంత నాటకములు వ్రాయువాడు, an actor who plays tragic rolls, విషాదాంత నాటకములో నటించు వ్యక్తి.

**trag'edy,** ★★ **(ట్రా'జడి)** *n.* a serious play having an unhappy ending; శోకపర్యవసానము గల నాటకము, the art or theory of writing or presenting such plays; విషాదాంత నాటకములు వ్రాయుట లేక అట్టి నాటకములు ప్రదర్శించు కళ, a very sad or terrible happening; చాలా విషాద పూరిత లేక భయంకర సంఘటన, calamity or disaster. ఆపద లేక విపత్తు,

**trag'ic, trag'ical,** ★★ **(ట్రా'జిక్, ట్రా'జికల్)** *a.* of tragedy; దుఃఖకరమైన, శోక పర్యవసానముగల. having something to do with tragedy, విషాదాంత రచనలకు సంబంధించిన.

**tragopan,** **(ట్రాగోపన్)** *n.* anyone of a group of brilliantly coloured Asian pheasants, the male having a pair of upright, fleshy horns on the head, ఆసియా ఖండపు ఒక జాతి పక్షి.

**trag'uline,** **(ట్రా'గులైన్)** *a.* goat like, మేక వంటి.

**tra'gus,** **(ట్రా'గస్)** *n.* the pointed flap of cartilage that lies above the ear hole and partly covering the entrance of the external ear, చెవిమొన-గూబ.

**trail,** ★★ **(ట్రెయిల్)** 1) *n.* a track or smell, scent, వేటాడబడు జంతువు యొక్క వాసన. 2) anything that follows along behind, ఫిరంగి శకటం యొక్క క్రింది అంచు, నేలపై పోవునప్పుడు ఏర్పరచు గుర్తు. 3) a path across a wild or unsettled region, నిర్జన ప్రాంత లేక అడవిలోని మార్గం. 4) a mark left where something has been dragged or has passed along, వెనుక వ్రేలాడునది. 5) the lower end of a gun carriage, which rests or slides on the ground when the carriage is unlimbered, వెళ్ళిన మార్గంలో లేక దేనికైనా ఈడ్చిన మార్గంలో పడిన గుర్తు. 6) –*vt.* to follow the trail or track of; hunt by track or smell; track, వాసన పట్టి వేటాడు. 7) to follow in a long, uneven line, వ్రేలాడునట్లు ఈడ్చుకొనిపోవు. 8) to bring, hold or carry (a rifle or lance) at trail arms, తుపాకిని లేక ఈటెను తెచ్చు, మ్రోయు. 9) – *v.i.* to draw along behind; be pulled along behind; drag, వెంటలాగుకొని పోవు, వెంటలాగు. 10) to go along slowly, idly or with difficulty, as if dragging along, నెమ్మదిగా, సోమరిగా, కష్టంగా, వెంటలాగినట్లుగా, నెమ్మదిగా, కష్టంగా.

**trailer,** ★ **(ట్రెయిల(ర్))** 1) *n.* a cargo vehicle to be pulled along the highway, ప్రాకులాడు తీగె వెనుక తగిలింపబడిన బండి మొ. 2) a trailing plant or branch, ప్రాకే మొక్క లేక కొమ్మ. 3) vine that grows along the ground, భూమి మీద ప్రాకే మొక్క లేక కొమ్మ. 4) a person or animal that follows a trail; tracker, ఒక దారివెంట వెళ్ళే జంతువు. 5) a few scenes shown to advertise a forthcoming motion picture or television program, రాబోయే చలనచిత్రం వ్యాపార ప్రకటన కోసం కొన్ని దృశ్యాలను చూపించుట. 6) –*v.i.* to travel in a trailer, వెనుక తగిలించిన వాహనంలో ప్రయాణం చేయు.

**train,** ★★★ **(ట్రెయిన్)** 1) *n* a connected line of railroad cars moving along together, ఇనుపదారిపై బండ్ల వరుస. 2) series, పంక్తి, శ్రేణి. 3) a group of followers; retinue, పరిజనము, పరివారము. 4) allurement, వెనుక వ్రేలాడునది; దొర సానుల గౌను, వెనుక వ్రేలాడు భాగము; ఎర. 5) trap, బోను. 6) a line of gunpowder that acts as a fuse to fire a charge or mine, దూరమున నుండుదానికి నిప్పంటించుటకు పెట్టు తుపాకి మందు యొక్క బారు లేక వరుస. 7) a line, as of people, animals, wagons or trucks, moving along together, ప్రజలు, జంతువులు, సామను బండ్లు లేక ట్రక్కులు కలిసి ఒక వరుసలో పోవుట. 8) caravan, ప్రయాణ బిడారు. 9) –*vt.* to bring up, నేర్పు. 10) rear, కఱపు. 11) teach, అభ్యాసము చేయించు. 12) to make skillful by teaching and practice, శిక్షణయిచ్చు, తర్ఫీదు చేయు. 13) to make fit for a sport by proper exercise and diet, క్రీడాశిక్షణ, భోజనము, అభ్యాసములతో ఒక క్రీడకు సిద్ధము చేయు. 14) – *v.i.* to be trained, శిక్షణ పొందు. 15) undergo training, శిక్షణను అభ్యసించు.

**train'ing,** ★★★ **(ట్రైనింగ్)** 1) *n.* practical education in some art, profession or occupation, శిక్షణ, తర్ఫీదు, నేర్పుట. 2) education, discipline, విద్యాభ్యాసము. 3) good condition maintained by exercise, diet and care, తగిన భోజనము, శ్రద్ధ, వ్యాయామ అభ్యాసములతో కలిగిన మంచి స్థితి.

**trait,** ★ (**ట్రైట్**) 1) *n.* a quality of mind or character, చిహ్నము. 2) distinguishing feature, లక్షణము. 3) characteristic, గురుతు.

**traitor,** ★ (**ట్రెయిట(ర్)**) 1) *n.* betrayer, విశ్వాసఘాతకుడు; నమ్మకద్రోహి. 2) a person who betrays his country or ruler, రాజద్రోహి.

**trai'torous,** (**ట్రెయిటరస్**) *a.* like a traitor; treacherous; faithless, ద్రోహియైన, విశ్వాసఘాతకుడైన; రాజద్రోహమైన.

**trai'tress,** (**ట్రెయిట్రస్**) *n. fem,* of *traitor.* a woman who is considered to be a traitor, faithless woman, దేశ ద్రోహియైన స్త్రీ, విశ్వాస ఘాతకురాలు.

**trajectory,** (**ట్రజక్టరి**) 1) *n.* a curved path, as of a projectile, comet, or planet, విక్షేప మార్గము, గతి మార్గము. 2) (Geometry) a curve or surface that passes through a given set of points or intersects a given series of curves or surfaces at a constant angle, ఒక స్థిరకోణము వద్ద ఇవ్వబడిన రేఖల లేక తలముల సమితులను ఒక వక్రరేఖ లేక తలముల గుండా పోవుచు ఖండించు రేఖ లేక తలము.

**tram,** (**ట్రా'మ్**) 1) *n.* a street car, ఒక విధమైన బండి. 2) silk thread consisting of two or more single strands loosely twisted together, used for the woof, రెండు లేక ఎక్కువ దారాలు విడిగా ఉన్న మెలిపెట్టిన పట్టుదారాలు. 3) an instrument used in drawing ellipses, దీర్ఘవృత్తాలను గీయటానికి ఉపయోగించే పరికరం. 4) – *v.t.* to carry (coal, ore or the like) by a tram or trams, ట్రాముల ద్వారా బొగ్గు, ఖనిజము వంటి వాటిని రవాణాచేయు. 5) to adjust, measure,or align with a tram or trammel, కొలుచుట, తీర్చుట లేక దారం సహాయంతో వరుస ఏర్పరచుట.




**trammel,** (**ట్రా'మెల్**) 1) *n.* a net to catch fish, birds and other small animals, పక్షులు మొ. వానిని పట్టు వల. 2) a shackle for controlling the motions of a horse and making him amble; hobble, ఒక మోస్తరు నడక నేర్పుటకు గుఱ్ఱము కాళ్ళకు కట్టు బంధము. 3) an obstacle, ప్రతిబంధము. 4) hindrance, ఆటంకము. 5) an instrument for drawing ellipses; tram, దీర్ఘవృత్తములు వ్రాయుటకు ఉపయోగపడు పరికరము. 6) a hook, bar or chain in a fireplace to hold pots and kettles over the fire, పొయ్యిలో పాత్రలు, కాచే పాత్రలు సరిగా పెట్టడానికి ఉపయోగపడే కొక్కెం, దండం లేక గొలుసు. 7)–*vt.* shackle, ప్రతిబంధము చేయు, నడవకుండజేయు, సంకెళ్ళు వేయు. 8) to hinder; restrain, ఆపు, అడ్డుపడు, నిరోధించు.

**tramp,** (**ట్రా'మ్ప్**) 1) *vi.* to go on foot; walk, సంచరించు, ప్రయాణము చేయు. 2) to walk heavily, బరువుగా నడచు. 3) to go or wander as a tramp, తిరుగుబోతు వలె అటూ ఇటూ తిరుగు. 4) –*vt.* to step heavily on; trample upon, గట్టిగా తిరిగి తిరిగి త్రొక్కు. 5) to travel on or through on foot, కాలి నడకనే యాత్ర చేయు. 6) – *n.* the sound of a heavy step or steps, బలమైన అడుగుల ధ్వని. 7) an iron or steel plate worn under the shoe or boot to protect it, especially in digging and climbing, పాదరక్షల క్రింద దానిని రక్షించే ఇనుపరేకు. 8) a woman or girl of low morals, నీతి తక్కువ స్త్రీ లేక అమ్మాయి.

**tram'ple,** (**ట్రా'పల్**) 1) *vt.* & *vi.* tread down, to tread heavily on; crush, త్రొక్కు, త్రొక్కివేయు. 2) –*v.i.* to tread or walk heavily; stamp, త్రొక్కి నట్లుగా భారంగా నడచు. 3) – *n.* the act or sound of trampling; tramp, త్రొక్కివేయుట.

**tram'road', tram'way',** (**ట్రా'మ్‌రోడ్, ట్రా'మ్‌వే**) 1) *n.* a track for streetcars, పట్టణపు వీధులలో ఇనుప కమ్మలు వేసిన బండిదారి. 2) a track or roadway for carrying ores from mines, గనుల నుంచి ముడి ఖనిజము రవాణాచేయు ఇనుప మార్గము లేక రోడ్డు మార్గము.

**trance,** (**ట్రాన్స్**) 1) *n.* a condition somewhat like sleep, in which the mind seems to have left the body, పారవశ్యము, మైమరపు. 2) a high emotion; rapture, తీవ్ర భావోద్వేగము. 3) –*vt.* to throw into or hold in a trance; enchant, పరవశత కలుగుజేయు.

**tranced,** (**ట్రాన్స్‌డ్**) *a.* in a trance, పరవశుడైన.

**tran'quill,** (**ట్రా'న్క్విల్**) *a.* calm; peaceful; quiet; free from agitation or disturbance, నెమ్మదియైన, శాంతమైన, కలత లేని.

***synonyms :*** composed, serene, still
***antonyms :*** agitated, noisy, troubled

**tran'quili-za'tion,** (**ట్రా'న్క్విలైజేషన్**) *n.* the act or process of tranquilizing, పరవశత, పరవశత కలుగజేయుట.

**tran'quillize,** (**ట్రా'న్క్విలైజ్**) *vt.* pacify, to make calm, peaceful, or quiet; make tranquil; calm; soothe, పరవశత కలిగించు, నెమ్మది పరచు, క్షోభమణచు.

**tranquil'lity,** (**ట్రా'న్క్విలిటి**) *n.* tranquil condition; calmness; peacefulness; quiet, పరవశత స్థితి, నెమ్మది, శాంతము.

**tran'quilly,** (**ట్రా'న్క్విలి**) 1) *adv.* calm, శాంతముగా. 2) peaceful, ప్రశాంతమైన. 3) quiet; free from agitation or disturbance, నిశ్శబ్దమైన.

**trans-act',** **(ట్రాన్‌జ్యాక్ట్)** 1) *vt.* & *vi.* carry on, చేయు. 2) conduct, నడిపించు. 3) manage, నిర్వహించు. 4) to attend to; carry on (business); do, వ్యవహరించు.

**trans-ac'tion,** **(ట్రాన్‌జ్యాక్షన్)** 1) *n.* management, conduct, చేయుట, నిర్వహించుట. 2) business, వ్యవహారము, కార్యము, పని.

**tran-scend',** **(ట్రాన్‌సెండ్)** 1) *vt.* surpass, మించు, మీరు, భావాతీతమగు. 2) exceed, దాటు, మించిపోవు.

**tran'scend'ence, tran-scend'ency,** **(ట్రాన్‌సెండన్స్, ట్రాన్‌సెండన్సీ)** *n.* the condition of being transcendent, సర్వోత్కృష్టత, శ్రేష్టత, మహనీయత, భావాతీత మగు.

**tran-scend'ent, tran'scend-den'tal,** **(ట్రాన్‌సెండంట్, ట్రాన్‌సెండంటల్)** *a.* సర్వోత్కృష్టమైన, శ్రేష్టమైన, ఉత్తమమైన, surpassing, going beyond ordinary limits; excelling; extraordinary.

**tran-scribe',** **(ట్రాన్‌స్క్రాయిబ్)** *vt.* write over again, copy, ఎత్తి వ్రాయు, మరియొక ప్రతి వ్రాయు.

**tran-scrib'er,** **(ట్రాన్‌స్క్రాయిబ(ర్))** *n.* copyist, to copy in writing or in typewriting, ఎత్తి వ్రాయువాడు, వ్రాయసగాడు.

**tran-script,** **(ట్రాన్‌స్క్రిప్ట్)** *n.* a written or typewritten copy, వ్రాత ప్రతి యొక్క నకలు ప్రతి.

**tran-scrip'tion,** **(ట్రాన్‌స్క్రిప్షన్)** 1) *n.* copy, ఎత్తి వ్రాయుట, వ్రాత ప్రతి యొక్క నకలు ప్రతి వ్రాయుట, ప్రతి. 2) (law) a copy of a legal record, నకలు, న్యాయ సంబంధ పత్రమునకు నకలు వ్రాయు.

**trans-cur'rent,** **(ట్రాన్స్‌కరంట్)** *a.* passing transversely, అడ్డముగా పోయెడు.

**trans-fer',** ★★★ **(ట్రాన్స్‌ఫ(ర్))** 1) *vi.* to transfer into some other's control, alienate, మరియొకని ఆధీనము చేయు. 2) to take or pass on from one condition to another, ఒక స్థితి నుంచి వేరొక స్థితికి చేర్చు. 3) to move from one place to another, shift, స్థలము మార్చు. 4) to move from one job, school, situation, etc. to another, వేరొకదానిపైన పడునట్లు చేయు, ఒక ఉద్యోగము నుంచి, స్కూలు నుంచి పరిస్థితి నుంచి లేక మరొక దానినుంచి మారు. 5) – *v.i.* to change from one public vehicle, such as a bus, train or airplane, to another, ఒక ప్రజా వాహనం నుంచి ఇంకొక దానిలోనికి మారు. 6) –*n.* change of place, వేరొక స్థలమునకు తీసికొని పోవుట, స్థలము మార్చుట. 7) alienation, వేరొకనికిచ్చుట, మరియొకని పరము చేయుట. 8) a writing, drawing or pattern printed from one surface onto another, as in lithography or photography, వేరొక దానిపై నుండి తీసిన లేక వేరొకదానిపైని పడునట్లు చేయబడిన చిత్రము. 9) the act of transferring or fact of being transferred, మార్చుట, మార్పు. 10) a ticket allowing a passenger to continue his journey on another bus, train, or airline, వేరొక బస్సు, రైలు లేక వేరొక విమానములోనికి మారి ప్రయాణము చేయుటకు అనుమతించునట్టి టిక్కెట్. 11) the act of turning the ownership of a share of stock or registered bond over to someone else. [L. trans, across over + ferre, to fear], ఒక భాగపత్రం లేక వేరొక పత్రాన్ని ఒకరికి అప్పజెప్పు.

**trans-fer'able,** **(ట్రాన్స్‌ఫరబల్)** 1) *a.* that can be transferred, వేరొక స్థలమునకు లేక వేరొకనికి మార్చదగిన. 2) that can be made over to another; negotiable, ఇతరునికి మార్పు చేయదగిన, మాట్లాడదగిన.

**trans'ference, trans-fer'rence,** **(ట్రాన్స్‌ఫరెన్స్)** 1) *n.* the act or process of transferring or condition of being transferred, స్థలాంతరమునకు తీసికొనిపోవుట. 2) conveyance, మరియొకని కిచ్చివేయుట.

**trans-figu-ra'tion,** **(ట్రాన్స్‌ఫిగరేషన్)** 1) *n.* a change in form or appearance, మారురూపము, రూప భేదము. 2) transformation, పరిణామము.

**trans-fig'ure,** **(ట్రాన్స్‌ఫిగర్)** *vt.* to change in form or appearance; transform, రూపము మార్పు, మారు రూపము చేయు.

**trans-fix',** **(ట్రాన్స్‌ఫిక్స్)** 1) *vt.* to pierce through, పొడిచివేయు, దూయగ్రుచ్చు కదలకుండజేయు, నిశ్చేష్టునిగాజేయు,

**transfix'ion,** **(ట్రాన్స్‌ఫిక్షన్)** 1) *n.* to fasten or fix by piercing through with something pointed; impale, పొడచి వేయుట, గ్రుచ్చి వేయుట, కదలకుండజేయబడుట.

**trans-flu'ent,** **(ట్రాన్స్‌ఫ్లూయంట్)** *a.* flowing or running across or through, (ఒకదానిగుండా) ప్రవహించెడు–ప్రసరించెడు.

**trans'forate,** **(ట్రాన్స్‌ఫొరేట్)** *vt.* to bore through, (ఒకదానిగుండా) రంధ్రము చేసికొని – తొలుచుకొని–పోవు.

**trans-form,** ★★ **(ట్రాన్స్‌ఫామ్)** 1) *vt.* to change in form or appearance, రూపము మార్చు, మారు రూపము చేయు, మార్చివేయు. 2) to change (one form of energy) into another, ఒక రకమైన శక్తి రూపం నుంచి వేరొక రూపంలోకి మారు. 3) (Mathematics) to change (a figure, term, or the like) to another differing in form but having the same value or quantity, ఒక క్షేత్రం, తలం మొదలైనవానిని ఆకారమును మాత్రమే మార్చి అదే పరిమాణం, విలువ కలదానిగా మార్చు. 4) – *v.i.* to be transformed; change, మార్పుచేయు, మార్చు.

**trans'-for-ma'tion,** ★★(ట్రాన్స్‌ఫమేషన్) 1) *n.* the act or process of transforming or state of being transformed, మారురూపము, రూపాంతరము, పరిణామము, మార్పు. 2) (Mathematics) the operation of changing a figure, term or the like to another differing in form but having the same value or quantity, ఒక క్షేత్రం, పదం వంటి వానిని వేరొక ఆకారంలో, క్షేత్రం పదం వంటివి మార్చు. 3) a wig worn by women, స్త్రీలు ధరించే విగ్గు.

**transfor'mism,** (ట్రాన్స్‌ఫామిజమ్) 1) *n.* the doctrine that species transform into other species by descent with modification through many generations, జీవ పరిణామ వాదము, రూపాంతర సహన వాదము. 2) the doctrine of evolution of species, జీవ పరిణామ వాద సిద్ధాంతము.

**trans-fuse',** (ట్రాన్స్‌ఫ్యూజ్) 1) *vt.* to pour something from one container into another, ఒక పాత్రలో నుండి మరియొక పాత్రలో పోయు. 2) to adminster blood obtained from one person into the blood stream of another person, వేరొకరికి తన రక్తమునిచ్చు. 3) to spread throughout something and affect evenly part of it, ఒకదానిలోనికి పూర్తిగా వ్యాపించునట్లు చేయు.

**trans-fu'sion,** (ట్రాన్స్‌ఫ్యూజన్) 1) *n.* to pour (a liquid) from one container into another, ఒక పాత్రలో నుండి మరియొక పాత్రలో పోయుట. 2) to inject (a solution) into a blood vessel, ఒక ద్రవ పదార్థమును రక్తనాళములలోనికి ఇంజక్షన్ ద్వారా వ్యాపింపచేయు.

**trans-gress',** (ట్రాన్స్‌గ్రెస్) 1) *vt.* to go contrary to; sin against, violate., అతిక్రమించి ప్రవర్తించు, మీరు, ఉల్లంఘించు. 2) –*vi.* to break a law or command; sin (against), మేరమీరు, విధి నుల్లంఘించు. 3) break law, అపరాధము చేయు, పాపము చేయు.

**trans-gres'sion,** (ట్రాన్స్‌గ్రెషన్) 1) *n.* committing a crime or do wrong by disobeying a law, command or moral code, విధినతిక్రమించుట. 2) the act of transgressing; breaking a law, command, or duty; sin, ఆజ్ఞోల్లంఘనము, మేరమీరుట, అపరాధము, తప్పు, దోషము. 2) (Geology) the spread of the sea over the land along a subsiding shoreline, producing an overlap by deposition of new strata upon old, తీరపు నేల మీద సముద్రం వ్యాపించి తీరాన్ని ఆక్రమించుట.

**trans-gress'or,** (ట్రాన్స్‌గ్రెస(ర్)) *n.* విధినతిక్రమించిన వాడు, somebody who broke a law, rule or moral code; ఆజ్ఞోల్లంఘి, అపరాధి, a person who transgresses; sinner.

**tran-ship,** (ట్రాన్స్‌షిప్) *vt.* to transfer from one ship, train, car or other conveyance to another, ఓడ మొ. ఒకదానిలోనుండి మరియొకదానిలో వేయు.

**trans-hu'man,** (ట్రాన్స్'హ్యూమన్) 1) *a.* above or beyond what is human, అతి మానుషమైన. 2) above or beyond ordinary human power, experience or ability, మానవుని శక్తికి మించిన. 3) more than human. trans - humanise, అతిక్రాంతమానుషమైన. 4) *vt.* to elevate into a higher or heavenly nature, అసాధారణమైన – ఉన్నతమైన – దివ్యమైన స్థితికి తెచ్చు.

**tran-sience,** (ట్రాన్‌జియన్స్) –*cy, n.* the quality or condition of being transient; transitoriness, అస్థిరత్వము, అనిత్యత్వము, అశాశ్వతము.

**tran'sient,** (ట్రాన్‌జియంట్) 1) *a.* lasting only for a short time and quickly coming to an end; disappearing or changing, అశాశ్వతమైన. 2) passing quickly or soon; not lasting; fleeting, అస్థిరమైన, క్షణభంగురమైన. 3) staying in a place for only a short period of time, అనిత్యమైన. 4) impermanent, passing through and not staying long, కొంచెముసేపుండెడు. 5) –*n.* an oscillation or brief disturbance in a system. Eg. a sudden pulse of current or voltage in an electrical circuit, కొద్దిసేపు విద్యుత్ వలయంలో నిలుపుదల జరుగు. 6) somebody who stays in a place for only a short time like a migrant labourer or hotel guest, కొద్దికాలం పాటు ఉండే వ్యక్తి.

***synonyms :*** brief, momentary, transitory
***antonyms :*** lasting, perpetual, permanent

**tran'sientness,** (ట్రాన్‌జియంట్‌నెస్) *n.* passing quickly or soon; not lasting; fleeting, అస్థిరత.

**transili'ent,** (ట్రాన్సిలియంట్) *a.* leaping or passing from one thing or condition to another, (ఒకదానిగుండా) గెంతెడు.

**tran'sit,** ★(ట్రాన్‌సిట్) 1) *n.* the act of carrying or state of being carried across or through, passage, దాటిపోవుట, కడచుట, పోవుట. 2) route, త్రోవ. 3) the act or process of carrying people from one place to another by trains, buses or other conveyances, (సరకులను) తీసికొని పోవుట. 4) a transition or change, especially the passage from this life to the next by death, క్రాంతి, తదుపరి జన్మకు మారుట, సంక్రమణము. 5) the passage of a celestial body across the disc of a larger one, ఒక గ్రహము మరియొక దానిని దాటుట.

**tran-si'tion,** ★★ (ట్రా'న్సిషన్) *n.* a change or passing from one condition, place, thing, activity or topic to another, మారుట, మార్చుట.

**tran-si'tional, tran-si'tionary,** (ట్రా'న్సిషనల్, ట్రా'న్సిషనరీ) 1) *a.* of transition; of change from one more or less fixed condition to another, మధ్యస్థంగా ఉన్న అవస్థాంతర ప్రాప్తి సం. 2) intermediate, మధ్యస్థ దశ. 3) (printing) having some of the characteristics of both old style and modern, పాత విధానం, క్రొత్త విధానానికి చెందిన అకరపు అచ్చు, అవికొన్ని ఇవికొన్ని ఉన్న.

**tran'sitive,** (ట్రా'న్సిటివ్) *a.* of or having to do with a verb, either active or passive, taking a direct object. In "Bring me my coat" and "Raise the window," bring and raise are transitive verbs, సకర్మమైన. t. verb = సకర్మక క్రియ.

**tran'sitively,** (ట్రా'న్సిటివ్లి) *adv.* included with an object either direct object or indirect object, సకర్మకముగా.

**tran'sitoriness,** (ట్రా'న్సిటరినెస్) 1) *n.* passing soon or quickly; lasting only a short time, అస్థిరత. 2) momentary, కొద్దికాలమే నిలుచునది. 2) brief, సంక్షిప్తమైన.

**tran'sitory,** (ట్రా'న్సిటరి) 1) *a.* not permanent or lasting but existing only for a short time, కొంచెముసేపుండెడు. 2) impermanent, క్షణ భంగురమైన, అనిత్యమైన.

**trans-late,** ★★ (ట్రా'న్స్లేట్) 1) *vt.* to change from one language into another, భాషాంతరము చేయు, తర్జుమా చేయు. 2) to change into other words, వేరు పదములతో అర్థము చెప్పు. 3) to change from one place, position or condition to another, రూపము మార్చు, స్థలాంతమునకు తీసికొనిపోవు. 4) to take to heaven without death, మరణము లేకుండా స్వర్గమునకు చేర్చు. 5) (Physics) to move (a body) from one point or place to another without rotation, ఒక వస్తువును ఎట్టి భ్రమణము లేకుండా ఒక బిందువు నుంచి వేరొక బిందువునకు లేక స్థలమునకు తీసుకొనిపోవు.

**trans-la'tion,** ★★ (ట్రాన్స్లేషన్) 1) *n.* the act of translating; change into another language, భాషాంతరము చేయుట, అనువాదము చేయుట, తర్జుమా. 2) a change from one position or condition to another, స్థలాంతరమునకు తీసికొనిపోవుట, స్థలాంతర ప్రాప్తి.

**trans-la'tor,** (ట్రా'న్స్లేట(ర్)) 1) *n.* a person who translates in writing or speech from one language into another, భాషాంతరము చేయు వాడు, అనువాదికుడు. 2) a radio transmitter that receives a signal on one frequency and retransmits it on another, రేడియో తరంగ పౌనః పున్యాన్ని మార్చు పరికరం. 3) a computer programme that converts other programmes from one computer language into another, కంప్యూటర్ ప్రోగ్రామ్‌ను మార్చుట.

**trans-lit'erate,** (ట్రా'న్స్లిటరేట్) *vt.* to change (letters, words, syllables or other language elements) into corresponding characters or elements of another alphabet or language, ఒక భాషను వేరు భాష అక్షరములతో వ్రాయు.

**trans-li'tera'tion,** (ట్రా'న్స్లిటరేషన్) *n.* the act of transliterating; the rendering of letters, characters, syllables or other language elements of one alphabet by equivalents in another, వేరుభాష యొక్క లిపియందు వ్రాయుట.

**translocate,** (ట్రా'న్స్లొకేట్) *vt.* to move somebody or something from one place or position to another, వస్తువును ఒక స్థితి లేక స్థానము నుంచి వేరొక స్థితి లేక స్థానమునకు మార్చు.

**trans-lu'cence,** (ట్రా'న్జ్లూసన్స్) –*cy, n.* translucent quality or condition, ఒక ప్రక్క నుండి మరియొక్క ప్రక్కకు కొంతమట్టుకు వెలుతురును పోనిచ్చెడు గుణము.

**trans-lu'cent,** (ట్రా'న్జ్లూసంట్) 1) *a.* letting light to pass through but only diffuses so objects on the and not able to be seen through, ఒక ప్రక్కనుండి మరియొక ప్రక్కకు కొంతమట్టుకు వెలుతురును పోనిచ్చెడు. 2) having a glooming appearance, as if light were coming through, వెలుగుచున్నట్లు కనబడు.

**trans-ma-rine,** (ట్రా'న్స్మరైన్) 1) *a.* situated or coming from across the sea or ocean, సముద్రమునకవతలి. 2) involving crossing a sea or ocean, సముద్రమును దాటివచ్చిన.

**transm'atism,** (ట్రా'న్స్మ్యాటిజ్మ్) *n.* sickness because of inflammation of an ulcer or wound, కురుపు వల్ల కలిగిన రోగము.

**trans'migrant,** (ట్రా'న్స్మైగ్రంట్) *a.* a person passing through a country or place on his way from his own country to a country in which he intends to settle, ఒక దేశమునుండి వేరొక దేశము ద్వారా ఇంకొక దేశమునకు పోవుచున్న.

**trans'migrate,** (ట్రా'న్స్మైగ్రేట్) 1) *vi.* to move from one place to another to settle there; migrate, ఒక దేశము లేక ప్రాంతము నుండి మరియొక ప్రాంతము లేక దేశమునకు పోవు. 2) to pass at death into another body, దేహాంతరము పొందు, వేరొక శరీరమునకు పోవు.

**trans-mi-gra'tion,** (ట్రా'న్స్‌మైగ్రేషన్) 1) *n.* the going from one place to another to settle there; migration, దేశాంతరము పోవుట. 2) the passing of a soul at death into another body; metempsychosis, దేహాంతరము పొందుట. 3) the doctrine of reincarnation of the soul in a human or an animal body after death, పునర్జన్మము.

**trans-mis'sible,** (ట్రా'న్స్‌మిసబల్) *a.* that can be transmitted, పంపదగిన.

**trans-mis'sion,** ★★ (ట్రా'న్స్‌మిషన్) 1) *n.* the act or fact of sending over; passing on; passing along; letting through, పంపుట లేక పంపబడుట. 2) the passing through space of radio or television waves from a transmitting station to a receiving station or stations, రేడియో లేక టెలివిజన్ కిరణాలు ప్రసార కేంద్రం నుంచి గ్రాహ కేంద్రానికి ప్రయాణం చేయుట.

**trans-mit,** ★★ (ట్రా'న్స్‌మిట్) 1) *vt.* to send over; pass on; pass along; let through,passion, పంపు. 2) conduct, పోనిచ్చు. 3) (Physics) to cause (light, heat, sound or other form of energy) to pass through a medium, ఒక మాధ్యమము (యానకము) ద్వారా కాంతి, ఉష్ణం, ధ్వని లేక ఇతర శక్తిరూపాలు ప్రయాణం చేయు.

**trans-montane',** (ట్రా'న్స్‌మాంటేన్) *a.* across a mountain, beyond the mountains; tramontane, పర్వతము గుండా, మీదుగా పోయెడు.

**trans-mor'phism,** (ట్రా'న్స్‌మార్ఫిజమ్) *n.* the evolution of one thing from another, పరిణామము.

**trans'mu-ta'tion,** (ట్రా'న్జ్‌మ్యుటేషన్) 1) *n.* a change from one nature, substance or form into another, మారుట, తత్త్వాంతరణ, వేరు పదార్థమైపోవుట. 2) the transformation of one species into another; mutation; రూప పరివర్తన, (in alchemy) the (attempted) conversion of a baser metal into gold or silver, ప్రమేయ పరిణామము.

**trans-mute,** (ట్రా'న్జ్‌మ్యూట్) 1) *vt.* to change from one nature, substance or form into another, మార్చు, వేరుపదార్థముగాజేయు. 2) –*v.i.* to undergo transmutation, తత్త్వాంతరణ చెందు.

**trans-par'ence,** –*cy,* (ట్రా'న్స్‌పరెన్స్) *n.* transparent quality or condition; transparency, కిరణభేద్యత, పారదర్శకత, ఒక ప్రక్కనుండి మరియొక ప్రక్కకు వెలుతురు పోనిచ్చు గుణము.

**trans-par'ent,** ★ (ట్రా'న్స్‌పరంట్) 1) *a.* transmitting light so that bodies beyond or behind can be distinctly seen, పారదర్శక, ఒక ప్రక్క నుండి మరియొక ప్రక్కకు వెలుతురును పోనిచ్చెడు. 2) easily seen through or detected; obvious, కిరణభేద్య.

***synonyms :*** clear, distinct, obvious.
***antonyms :*** ambiguous, opaque, unclear.

**trans-pire,** (ట్రా'న్స్‌పయి(ర్)) 1) *vi.* happen, సంభవించు, జరుగు. 2) become public, బయటపడు, బహిరంగమగు.

**trans-plant,**★ (ట్రా'న్స్‌ప్లాన్ట్) 1) *vt.* to plant again in a different place, ఒకచోటునుండి తీసి మరి యొక చోట నాటు. 2) to remove from one place to another; to transfer (skin, an organ, or other part) from one person, animal or part of the body to another, చర్మము మొదలగునవి వేరొకచోట అతుకు. 3) – *v.i.* to bear moving to a different place, వేరొకచోటుకు పోవు. 4) –*n.* the transferring of skin, an organ, or other part, from one person, animal or part of the body to another, చర్మము, శరీర అవయవము లేక ఇతర భాగము వేరొకరికి వేరొకచోట తిరిగి అతుకు. 5) a factory owned and operated by a foreign company, విదేశీ సంస్థచే కర్మాగారము నెలక్పొబడి నడుపుట.

**trans'plan-ta'tion,** (ట్రా'న్స్‌ప్లాన్టేషన్) *n.* the act or process of transplanting or condition of being transplanted, వేరొక చోట నాటుట, నారునాటుట, రాట్నము.

**trans-pon'tine,** (ట్రా'న్స్‌పోన్‌టైన్) *a.* across or beyond a bridge, especially on the south side of the Thames in London, తనగుండా అయిన, వంతెన దాటిన.

**trans-port,** ★★★ (ట్రా'న్స్‌పో(ర్)ట్) 1) *vt.* to carry from one place to another, convey, రవాణాచేయు, ఒక స్థలము నుండి మరియొక స్థలమునకు తీసికొనిపోవు. 2) to send away to another country as a punishment, banish, (నేరస్థుని) దేశాంతర మునకు పంపు. 3) enrapture, ఆనందాదులచే పారవశ్యము కలుగజేయు. 4) kill, చంపు. 5) –*n.* the action of carrying from one place to another; transporting, తీసికొనిపోవుట. 6) ecstasy, మైమరపు, పారవశ్యము. 7) a transported convict, దేశాంతరమునకు పంపించిన నేరస్థుడు.

**trans-por'-tation,** ★ (ట్రా'న్స్‌పొటేషన్) 1) *n.* the action of carrying from one place to another; transporting, రవాణా, ఒక స్థలము నుండి మరియొక స్థలమునకు తీసికొనిపోవుట. 2) the act or fact of sending away to another country as a punishment, deportarion, నేరస్థుని దేశాంతరమునకు పంపుట. 3) the cost of transport; ticket for transport, రవాణా ఖర్చు, రవాణా కొరకు టిక్కెట్టు.

**trans-port'ing,** (ట్రా'న్స్‌పోటింగ్) *a.* ecstatic, rapturous, పారవశ్యము కలుగజేసెడు.

**trans-pose',** (ట్రా’న్స్‌పోజ్) 1) *vi.* to change the position or order of; interchange, స్థలములు మార్చు, వరుస మార్చు, దీని స్థలమందు దానిని దాని స్థలమందు దీనిని పెట్టు. 2) (music) to change the key of (a composition), ఒక కూర్పు యొక్క మీటలను మార్చు.

**trans'po-sition,** (ట్రా’న్స్‌పొజిషన్) *n.* the action of transposing or condition of being transposed, స్థలములు మార్చుట, వరుస మార్చుట, స్థాన వ్యత్యయము.

**trans-subjective,** (ట్రా’న్స్‌సబ్జెక్టివ్) 1) *a.* containing much subject, అతి విషయకమైన. 2) containing subjects which are independent of nature, విషయ స్వతంత్రమైన.

**tran'sub-stan'ti-a'tion,** (ట్రా’న్స్‌సబ్‌స్టాన్‌షియేషన్) *n.* a changing of one substance into another; transmutation, వేరొక పదార్థముగా మారుట.

**tran'su-da'tion,** (ట్రా’న్‌సుడేషన్) *n.* the passing off or oozing out of a liquid through the pores of a substance; transuding, చిన్న రంధ్రముల ద్వారా పోవుట లేక కారుట.

**tran-sude',** (ట్రా’న్‌సూడ్) *vi.* to ooze through or out like sweat; exude through pores, చిన్న రంధ్రముల ద్వారా పోవు లేక కారు.

**transver'sal, trans–verse',** (ట్రా’న్స్‌వాశల్, ట్రా’న్జ్ వార్స్) 1) *a.* lying or passing across; transverse, తిర్యగ్రేఖ, అడ్డముగా ఉండెడు, అడ్డమైన, అడ్డు. 2) –*n.* a line intersecting two or more other lines, (అడ్డుగా నుండు) ఖండన రేఖ లేక గీత.

**trans-verse'ly,** (ట్రా’న్జ్‌వార్సలి) *adv.* lying or passing across; placed crosswise; crossing from side to side, అడ్డముగా, అడ్డుగా, ఖండించుచున్నట్లుగా.

**trant,** (ట్రా’న్ట్) 1) *vt.* to go about trant'er, తిరుగు, సంచరించు. 2) *n.* a wanderer, దేశ దిమ్మరి, సంచారి.

**trap,** ★★ (ట్రా’ప్) 1) *n.* a device or means for catching animals, జంతువులను పట్టెడు బోను. 2) anything that catches and keeps something else or prevents it from reacting with something else, ఒకదానిని పట్టుకొని దానిని కదలకుండ చేయు. 3) a device in a pipe, such as a bend, to catch small objects or to keep air, water, steam or gas, from backing up, ఒక గొట్టాన్ని 'U' ఆకారంలో వంపుగా ఉంచి, గాలి, నీరు, ఆవిరి, గ్యాస్ మొదలైన వానిని వెనక్కు మళ్ళకుండా నిరోధించు ఏర్పాటు. 4) a device for throwing clay pigeons or tin cans into the air to be shot at, తుపాకి గురి నేర్చుకోవటం కోసం మట్టి పావురాలు లేక రేకు డబ్బాలను గాలిలోకి ఎగురవేసే ఏర్పాటు. 5) (Geology) basalt or other fine-grained, dark, igneous rock having a columnar structure, నల్ల పింగాణీ రాయి లేక ఇతర నల్లని స్థంభాకారంలోని అగ్నిశిల. 6) –*vt.* to catch in a trap, బోనులో పట్టు. 7) insnare, to trick or catch (someone), especially by putting (him) off his guard, కపటోపాయము చేత చిక్కించుకొను. 8) –*v.i.* to set traps for animals, జంతువులు పట్టటానికి బోనును లేక వలను ఏర్పాటుచేయు.

**trap'door',** (ట్రా’ప్‌డోర్) *n.* a small door in a floor or ceiling, నేల తలుపు.

**tra-pe'ze,** (ట్రా’పీజ్) *n.* a wooden or metal bar hanging from two pieces of rope high above the ground, used especially by circus performers, కసరత్తు చేయుటకు త్రాళ్ళతో వ్రేలగట్టిన కర్ర; పెద్ద కడియము మొ.వి.

**tra-pe'zium,** (ట్రెపీజియం) *n.* a flat shape with four straight sides, one pair of opposite sides being parallel and the other pair not parallel, సమలంబ విషమ బాహు చతుర్భుజము.

**trap'ezoid,** (ట్రా’పిజోయిడ్) *n.* a four-sided plane figure having two sides parallel and two sides not parallel, సమలంబ చతుర్భుజాభాసం, సమానంతర ద్విభుజ చతురస్రము.

**trap'pings,** (ట్రా’పింగ్స్) 1) *n.pt.* outward appearances, అలంకారములు, శృంగారములు, సజ్జ. 2) ornamental coverings for a horse; caparisons, గుఱ్ఱానికి పెట్టే ఆభరణాలు.

**trash,** (ట్రా’ష్) 1) *n.* anything of little or no worth; worthless stuff; rubbish, పనికిమాలినది, పనికిరానిది. 2) rubbish, refuse, చెత్త, తొక్కు, పిప్పి. 3) worthless or disreputable people; riffraff, పనికిరాని వివాదస్పద వ్యక్తులు. 4) the refuse of sugarcane after the juice has been pressed, రసం తీసిన చెఱుకు పిప్పి. 5) cheap and flashy writing, talk, etc., ఆడంబరంగా ఉండే చౌకబారు వ్రాతలు, ఉపన్యాసాలు మొదలైనవి.

**trash'y,** (ట్రా’షీ) *a.* worthless, useless, like or containing trash, పనికిమాలిన, పనికిరాని, చెత్తయైన.

**trau-mat'ic,** ★ (ట్రామాటిక్) 1) *n.* of, having to do with or produced by a wound, injury or shock, గాయముల సం. 2) –*n.* for or dealing with the treatment of wounds, injuries or shock, గాయములకు మందు.

**trav'ail,** (ట్రా’వెయిల్) 1) *n.* trouble, hardship or suffering, toil, కఠినమైన కష్టము, వేదనతో గూడిన పాటు. 2) the labour and pain of childbirth, ప్రసవ వేదన, కానుపు నొప్పులు. 3) –*vi.* to toil; labour, మిక్కిలి బాధతో కష్టపడు. 4) to suffer the pains of childbirth; be in labour, ప్రసవ వేదన పడు, నొప్పులు పడు.

**trav'el,** ★★★ (ట్రా'వెల్) 1) *vi.* to go from one place to another; journey, ప్రయాణముచేయు, ప్రయాణము పోవు; పోవు, వెళ్లు. 2) to walk or run, నడచు లేక పరుగెత్తు. 3) to move in a fixed course, as some pieces of mechanism do, నిర్దిష్ట మార్గంలో కదలు. 3) – *v.t.* to pass through or over, కొన్ని స్థలాల గుండా లేక దాని మీదుగా ప్రయాణించు. 4) –*n.* the act or fact of going in trains, ships, cars and the like, from one place to another; journeying, ప్రయాణము, యాత్ర, దేశ సంచారము. 5) an account of the journeys undertaken by a particular person or group and to narrate them in written, ఒకడు దేశ సంచారము చేసి తాను చూచిన విశేషములను గురించి వ్రాయు వృత్తాంతము.

✦ ప్రయాణించు అనే అర్థంలో వచ్చే మాటలు :

**travel :** to go from one place to another especially over a long distance, దూరప్రయాణం చేయు.

**commute :** to travel regularly by bus, train etc., between your house and workplace, ఉద్యోగ స్థలం నుండి ఇంటికి ప్రతిరోజు ప్రయాణంచేయు.

**hike :** to go for a long walk, సుదీర్ఘ నడక ప్రయాణం చేయు.

**cruise :** to sail for pleasure, సరదాగా ఓడలో ప్రయాణం చేయు.

**explore :** to travel to or around an area or a country in order to learn about it, అన్వేషిస్తూ ప్రయాణం చేయు.

**roam :** to go about without any aim, ఏ లక్ష్యం లేకుండా ప్రయాణం చేయు.

**sail :** to travel in water on a boat or a ship, పడవ లేక ఓడ ద్వారా ప్రయాణం చేయు.

**voyage :** to go on a long journey esspecially by sea, సముద్ర ప్రయాణం చేయు.

**fly :** to travel through the air by an aircraft, విమానంలో ప్రయాణం చేయు.

**trav'elled,** (ట్రా'వెల్డ్) 1) *a.* that has done much travelling; experienced in travel, దేశసంచారము చేసిన; సంచారము వలన అనుభవము వడసిన. 2) (Geology) moved to a distance from the original site, అసలు స్థలము నుంచి వేరొక స్థలమునకు కదలిక.

**trav'eller,** ★★ (ట్రా'వ్లర్)) 1) *n.* tourist, a person or thing that travels, బాటసారి, పథికుడు, ప్రయాణము పోవువాడు. 2) an iron ring or thimble running freely on a rope, rod or spar, త్రాడుపై అటూ ఇటూ కదిలే ఇనుప కంకణము లేక అంగుళీ త్రాణము.

✦ ప్రయాణికుడు అనే అర్థంలో వచ్చే పదాలు:

**traveller :** one who travels, ప్రయాణీకుడు.

**commuter :** one who travels to work each day, పనికోసం ప్రతిరోజు ప్రయాణం చేసే వ్యక్తి.

**tourist :** one who is travelling or visiting a pleasure, యాత్రికుడు.

**pilgrim :** one who travels to a holy place for religious reasons, పవిత్ర స్థలాలను సందర్శించే వ్యక్తి, తీర్థయాత్రికుడు.

**trav'elled** (ట్రా'వెల్డ్) traveled.

**trav'eller** (ట్రా'వ్లర్)) traveller.

**trav'erse,** (ట్రా'వార్స్) 1) *a.* lying, passing or extending across; cross; transverse, అడ్డముగా నున్న. 2) –*vt.* to travel or move across over or through an area or a place, అడ్డముగా వేయు. 3) to move backwards and forwards across something to extend or reach across something, వెనుకకు ముందుకు చలించు. 4) to pass across, over or through, obstruct, అడ్డముగా పడవేయు; అడ్డముగా పోవు; అడ్డగించు. 5) deny, సంచరించు, అంతటతిరుగు, అంతట తిరిగి చూచు; కాదను. 6) –*n.* the act of traversing; a passing across, over or through; crossing, అడ్డముగా ఉండుట, అడ్డముగా పోవుట. 7) a gallery or loft from side to side in a church or other large building, చర్చి, దేవాలయము మొదలైన పెద్ద కట్టడములలోని నడువా, ఈ చివర నుంచి ఆ చివర వరకు.

**trav'esty,** (ట్రా'వెస్టీ) 1) *n.* any treatment or imitation that makes a serious thing seem ridiculous, వికటత్వము, ఒక కావ్యముననుసరించి వెక్కిరించుటకు చేసిన కావ్యము. 2) an imitation of a serious literary work or subject, done in such a way as to make it seem ridiculous. Travesty is a form of literary burlesque, వ్యంగ్య రచన. 3) –*vi.* parody, to make (a serious subject or matter) ridiculous; imitate in an absurd or grotesque way, స్వల్ప భేదముతో వేరర్థమిచ్చునట్లు చేయు, ప్యారడీ రచన చేయు.

**trawl,** (ట్రోల్) 1) *n.* a large, strong net dragged along the bottom of the sea, used in commercial fishing, dredging for deep-sea scientific specimens or the like, చేపలు పట్టుటకు ఉపయోగించెదు బుట్ట. 2) –*vt.* to fish by dragging a trawl. Trawler, అట్టి బుట్టతో చేపలు పట్టు. 3) *n.* a boat used in trawling, చేపలు పట్టుటకు ఉపయోగించు నావ, జలవాహి నౌక. 4) a person who trawls, పెద్ద పరిమాణాలలో చేపలు పట్టు వ్యక్తి.

**tray,** ★★ (ట్రే) 1) *n.* a salver, waiter, a flat, shallow holder or container with a low rim around it, తబుకు, తాంబాలము, తట్ట, పళ్ళెము. 2) a shallow box that fits into a trunk or cabinet, పెట్టె అలమరలలో సరిగా పట్టు పళ్లెము వంటి సొరుగు.

**treach'erous,** (ట్రెచరస్) 1) *a.* not to be trusted; not faithful; disloyal, ద్రోహియైన, ద్రోహమైన, విశ్వాస ఘాతుకమైన. 2) false, నమ్మినవానిని వంచించెడు.

**treach'ery,** (ట్రెచరి) *n.* perfidy, a breaking of faith; betrayal of trust; treacherous behaviour; deceit, ద్రోహము, విశ్వాస ఘాతుకము.

**trea'cle,** (ట్రీకిల్) 1) *n.* molasses, బెల్లము, బెల్లపు పాగు లేక నీరు. 2) an antidote for poison or poisonous bites, విషము లేక విషపు కాటుకు విరుగుడు.

**tread,** ★ (ట్రెడ్) 1) *vt.* to put the foot or feet on; walk on or through; step on, trample, త్రొక్కు, మట్టు; పైని నడచు, కాలిక్రింద త్రొక్కివేయు, అణచి వేయు. 2) (of male birds) to copulate with (the hen), (ఆడపక్షిపై మగపక్షి) దాటు, సృష్టికార్యము చేయు. 3) *–vi.* to set the foot down; walk; step, అడుగుపెట్టు, నడచు. 4) *–n.* a step, అడుగు. 5) gait, త్రొక్కుడు; నడక, నడకరీతి. 2) the act or sound of treading, అడుగుల ధ్వని. 3) the part of stairs or a ladder that a person steps on, కాళ్ళు పెట్టటానికి వీలైన మెట్లు లేక నిచ్చెన మెట్ల భాగము. 4) the sole of the foot or of a shoe, పాద రక్ష యొక్క పాదభాగము.

**trea'dle,** (ట్రెడిల్) 1) *n.* a lever or pedal worked up and down by the foot to operate a machine, కాలితో త్రొక్కి యంత్రమును ఆడించెడు భాగము. 2) a pedal of a bicycle, సైకిలు యొక్క పెడలు భాగము.

**tread'mill',** (ట్రెడ్‌మిల్) *n.* an apparatus to turn something by having a person or animal walk on the moving steps of a wheel or of a sloping, endless belt, త్రొక్కుటవలన తిరిగెడు యంత్రము, ఇంటిలో నడక అభ్యాసము కొరకు ఉపయోగించు యంత్రం.

**trea'son,** (ట్రీజన్) *n.* disloyalty, the action of being false to one's country or ruler. [OF; L. *tradere*.to betray.], రాజద్రోహము.

**trea'sonable, trea'sonous,** (ట్రీజనబల్, ట్రీజనస్) 1) *a.* of treason; involving treason, రాజద్రోహమైన. 2) traitorous, రాజద్రోహకరమైన.

**treas'ure,** ★★ (ట్రెజ(ర్)) 1) *n.* wealth or riches stored up; valuable things, నిధి ధనము, కూడబెట్టిన ద్రవ్యము. 2) *–vt.* to value highly; cherish; prize, కూడబెట్టు, ప్రోగుచేయు. 3) collect, lay up, సంచితము చేయు.

**treas'urer,** (ట్రెజర(ర్)) *n.* a person in charge of money. The treasurer of a club, society, corporation or government body pays its bills, కోశాధ్యక్షుడు, బొక్కసముపై అధికారి, షరాబు.

**treas'ure-trove',** (ట్రెజర్‌ట్రోవ్) *n.* money or other precious things found hidden in the earth; money, jewels or other treasure that a person finds, especially if the owner of it is not known, నిక్షేపము, నిధి.

**treas'ury,** ★★ (ట్రెజరి) 1) *n.* a building, room or other place where money or valuables are kept for security, కోశము, బొక్కసము, ఖజానా. 2) a place where anything valuable is kept or found, విలువైన వాటిని దాచిపెట్టు స్థలము లేక కనుగొన్న స్థలము.

**treat,** ★★★ (ట్రీట్) 1) *vt.* to act or behave toward; deal with, ఆదరించు. 2) use, handle, వాడు, ఉపయోగించు. 3) discourse on, ప్రస్తావించు, ప్రసంగించు. 4) to give food, drink or amusement to, entertain, విందుచేయు. 5) to deal with to relieve or cure, administer medicines, చికిత్సచేయు, చికిత్సించు. 6) to express in literature or art, సాహిత్యము, కళలు మొదలైన వానిలో పేర్కొను. 7) represent, తెలుపు. 8) *–vi.* mention, ప్రస్తావించు. 9) discuss, ప్రసంగించు. 10) to discuss terms; arrange terms, negotiate, సంధి చేసుకొనుటకు మాటలాడు, సమాధానమునకు వచ్చు. 11) *–n.* an entertainment, a gift of food, drink or amusement, విందు.

**trea'tise,** (ట్రీటిజ్) *n.* essay, tract, a book or other writing dealing with some subject, గ్రంథము, పుస్తకము, ప్రబంధము.

**treat'ment,** ★★★ (ట్రీట్‌మన్ట్) 1) *n.* the act or process of treating, ఆదరణ, ఆదరించు, రీతి. 2) a way of treating, చేసెడు విధము; ప్రస్తాపించు రీతి, చికిత్స, వైద్యము.

**trea'ty,** ★★ (ట్రీటి) 1) *n.* an agreement, especially one between nations, signed and approved by each nation, సంధి, సమాధానము, ఒడంబడిక. 2) entreaty; persuasion; request, అంగీకారము, ఒప్పందము.

**tre'ble,** (ట్రెబల్) 1) *a.* three times as much or as many, మూడింతలు. 2) triple, మూడురెట్లు. 3) shrill, కీచుమను కంఠధ్వని. 4) *–vt. & vi.* to make or become three times as much or as many; triple, మూడింతలు చేయు. 5) *–n.* soprano, the highest part in harmonized composition, ఉచ్చస్వరము.

**tre'bly,** (ట్రెబ్‌లి) *adv.* three times; triply, మూడింతలుగా.

**trechom'eter,** (ట్రెకొమీటర్) *n.* bodometer, odometer, an instrument attached to the axle of a vehicle to register the revolutions of the wheels, చక్రమెన్ని సారులు తిరుగునో, బండి ఎంత దూరము పోవునో తెలియజేయు యంత్రము.

**tredille', tredrille',** (ట్రెడిల్) *n.* a game at cards for three, అయిదు మూడు రెండు పట్ల ఆటవలె ముగ్గు రాడుకొనెడు చీట్ల పేకాట.

**tree,**★★★ (ట్రీ) 1) *n.* a large plant with a woody trunk, often having branches and leaves at some distance from the ground and living for more than two years, usually for many years, చెట్టు, వృక్షము, మ్రాను. 2) a piece or structure of wood for some special purpose, such as a shoe tree or clothes tree, a beam or the wooden handle of a tool, కొన్ని ప్రత్యేక కారణాల కోసం ఉంచిన చెట్టు. 3) – *vt.* to chase up a tree, చెట్టు క్రిందకు పోవునట్లు చేయు. 4) force to take refuge in a tree, చెట్టు(లో) మీద రక్షణ పొందునట్లు చేయు. 5) to furnish with a tree (such as a beam, bar, wooden handle), చెట్టుకు ఒక ప్రత్యేక పనికొరకు సమకూర్చు. 6) to stretch or shape (a shoe or boot) on a tree, చెట్టులో ఒక పాత్ర మొదలైనవి సమకూర్చుకొను. 7) – *v.i.* to take refuge in a tree, చెట్టుపై ఆశ్రయము తీసుకొను.

**trel'lis,** (ట్రెలిస్) *n.* lattice-work; a frame of light strips of wood or metal crossing one another with open spaces in between; lattice, తడక, బద్దలతో అల్లినది.

**trem'ble,** ★★ (ట్రెంబల్) 1) *vi.* shake, quiver, to shake because of fear, excitement, weakness, cold, or other emotion or condition, వణకు, కంపించు. 2) to feel fear, anxiety or other emotion, భయము, ఆందోళన, ఆవేశములను అనుభవించు. 3) –*v.t.* to cause to tremble or shake, వణికించు లేక చెదుగు. 4) –*n.* the action of trembling, వణకు, కంపనము.

**trem'blingly,** (ట్రెంబ్లింగ్లి) *adv.* in a manner of shaking, in a shaking manner, గడగడ వణకుచు, వణకుతో.

**tre'men'dous,** ★★ (ట్రెమెన్డస్) 1) *a.* terrific, awful, భయంకరమైన, ఘోరమైన. 2) great, పెద్ద, మహా, గొప్ప. 3) intense, అత్యంతమైన.
***synonyms :*** amazing, fantastic, immense.
***antonyms :*** boring, dreadful, tiny.

**trem'olo,** (ట్రెమలో) *n.* a trembling or vibrating quality in musical tones, కంపిత స్వరము – నాదము – అట్టి నాదమును సంగీతపు పెట్టెలో కలిగించెడు సాధనము.

**tre'mor,** (ట్రెమర్) 1) *n.* a shivering, an involuntary shaking or trembling, వణకు, కంపము. 2) a thrill of emotion or excitement, భావోద్వేగము, ఆవేశములతో కలిగిన జలదరింపు.

**trem'ulous,** (ట్రెమ్యులస్) 1) *a.* trembling, quivering; quavering, వణకెడు, కంపము గల. 2) timid; feeling or showing fear, పిరికియైన, భయపెట్టెడు స్వభావము గల.

**trench,** (ట్రెన్చ్) 1) *n.* ditch, a long, narrow ditch with earth, sandbags, logs or other shield put up in front to protect soldiers against enemy fire and attack, కాలువ, కందకము. 2) a cut, scar or deep wrinkle, ఖండించు, కాల్చు, మచ్చపడునట్లు కాల్చు, ముడుతలు పడునట్లు చేయు. 3) –*vt.* to dig a trench or trenches in (the ground), చుట్టును కందకము త్రవ్వు, కాలువలు త్రవ్వు. 4)–*vi.* 5) encroach, అతిక్రమించి పోవు లేక ప్రవేశించు. 6) to dig ditches or trenches, కాలువలు, కందకములను త్రవ్వు.

**trench'ant,** (ట్రెన్చన్ట్) 1) *a.* sharp, keen; cutting, తీక్ష్ణమైన, కఠినమైన, చురుకు మనెడు. 2) vigorous and effective, ఉత్సాహవంతమైన.

**trench'er,** (ట్రెన్చ(ర్)) 1) *n.* a large wooden plate or platter, పెద్ద కొయ్య పళ్లెము, త్రవ్వువాడు.

**tre-phine',** (ట్రెఫైన్) *n.* a cylindrical saw with a removable center pin, used to cut out circular pieces from the skull, శస్త్రవైద్యుడు, కపాలము కోసెడు గుండ్రని రంపము.

**trep'i-da'tion,** (ట్రెపిడేషన్) 1) *n.* tremor, nervous dread; fear; fright, వణకు, కంపము. 2) a vibrating movement, క్షోభము, భయము, భీతి. 3) vibration, alarm; అటూ యిటూ కంపించే, చలనము గల.

**tres'pass,** (ట్రెస్పాస్) 1) *vi.* go too far, అతిక్రమించి పోవు, మేరమీరు. 2) encroach, అక్రమముగా వేరొకని స్థలముజొచ్చు. 3) intrude, ఒకనికి నష్టము గాని ఇబ్బంది గాని కలుగజేయు. 4) to commit any trespass, నేరము చేయు. 5) to go on somebody's property without any right, ఎటువంటి హక్కు లేకుండా ఇతరుల ఆస్తి మీదకు పోవు. 6) –*n.* the act or fact of trespassing, encroachment, ఒకనికి కలుగజేయు నష్టము లేక ఇబ్బంది; అక్రమముగ ఒకని స్థలముపై పోవుట. 7) an unlawful act done by force against the person, property or rights of another. [OF. *tres* (G. *trans*) beyond + *passer*, to pass.], నేరము, తప్పు, అపరాధము, పాపము, అతిక్రమణము.

**tres'passer,** (ట్రెస్పాస(ర్)) *n.* a person who goes onto somebody's land without their permission, అతిక్రమించువాడు, అక్రమముగా ఒకని నేలపై ప్రవేశించువాడు, అపరాధి.

**tress,** (ట్రెస్) *n.* a lock, curl or braid of hair, especially of a woman or girl, ringlet, ఉంగరము వలె చుట్టుకొనిన వెంట్రుకలు లేక కొప్పు.

**tret,** **(ట్రెట్)** *n.* an allowance formerly made to purchasers on goods sold by weight, after deduction for tare, వర్తకులు సరకుల తూనికలో రద్దు నిమిత్తము త్రోసి యిచ్చెడు. తరుగు.

**trev'et** **(ట్రెవెట్)** *n.* trivet, నిప్పుమీద వంటపాత్రలను పట్టి ఉంచే ఇనుప ముక్కాలి పీట.

**tri'ad,** **(ట్రయాడ్)** 1) *n.* trinity, a group or set of three, especially of three closely related persons or things, త్రికము, త్రయము, మూడింటి సముదాయము. 2) (Chemistry) an element, atom or radical with a valence of three, మూడు కలయిక శక్తి గల మూలకము, పరమాణువు లేక ర్యాడికల్.

**tri'al,** ★★★ **(ట్రయల్)** 1) *n.* the act or fact of examining and deciding a civil or criminal case by a law court, test, పరీక్ష, శోధన. 2) inquiry; an attempt to do something; effort; endeavor, ప్రయత్నము, ఉద్యమము. 3) affliction, మనుష్యుని నిజస్వభావము బయలుపరచునట్టి ఆపద, కష్టదశ మొ.ది. గుణశోధన, సత్యశోధన. 4) temptation, దురాకర్షణము. 5) a preliminary competition in field or track events at a track meet, పరుగు పందాలలో క్షేత్ర ప్రలోభము, పందాలలో మొదటి పోటీలు.

**tri'alogue,** **(ట్రైయలాగ్)** *n.* a conversation or discussion between three persons or groups, ముగ్గురి సంభాషణ.

**tri'an'gle,** ★ **(ట్రైయాంగిల్)** 1) *n.* a plane figure having three sides and three angles, త్రికోణము, త్రిభుజము. 2) a musical instrument consisting of a triangle of steel open at one corner, that is struck with a small steel rod, త్రిభుజాకారంలో ఉన్న సంగీత వాయిద్యం.

**triangle spider,** **(ట్రైయాంగిల్ స్పాయిడ(ర్))** a spider that spins a triangular web in trees, which it springs on its prey by releasing one of the elastic threads, త్రిభుజ సాలీడు.

**tri-an'gular,** **(ట్రైయాంగ్యుల(ర్))** 1) *a.* shaped like a triangle; three-cornered, త్రికోణాకరమైన. 2) concerned with three persons, groups, or interests; three-sided, ముగ్గురు వ్యక్తులకు సంబంధించిన, ముగ్గురు వ్యక్తులు, సమూహాలు లేక వ్యక్తులకు సంబంధించిన.

**triangula'tion,** **(ట్రైయాంగ్యులేషన్)** 1) division into triangles, త్రిభుజ విభజనము. 2) a survey or measurement done by means of trigonometry, త్రికోణమితి సహాయమున చేసిన సర్వే. 3) any relationship that links three distinct things, మూడు రకాల సంబంధాలు గల, సంబంధం ఏదైనా.

**tri'archy,** **(ట్రైయార్కి)** *n.* government by three persons, a state governed by three persons, three persons ruling jointly; triumvirate, ముగ్గురి ప్రభుత్వము, అట్టి ప్రభుత్వము గల దేశము, రాష్ట్రము.

**tria'rian,** ★★ **(ట్రైయారియన్)** *a.* of the third rank, మూడవ స్థానము గల.

**trib'al,** **(ట్రైబల్)** adj. fr. of *tribe;* of and or of a tribe, clan, race etc, ఒక తెగకు సంబంధించిన.

**tribe,** ★★ **(ట్రైబ్)** 1) *n.* group of people of the same race and with the same customs, language, religion, etc., living in a particular area and often led by a chief race, nation, జాతి, వంశము, వర్గము, గణము, తెగ. 2) a group or class of people, especially of one profession, ఒక ప్రత్యేక ప్రవృత్తికి చెందిన వారి వర్గము. 3) a group of related animals or plant, సంబంధాలు ఉన్న జంతువులు, మొక్కల జాతి.

**tri'brach,** **(ట్రైబ్రాక్)** *n.* a foot of three short or unstressed syllables, నగణము.

**tribu'-la'tion,** **(ట్రిబ్యులేషన్)** *n.* great trouble or suffering, severe affliction, distress, కష్టము, విపత్తు, ఆపద, దుఃఖము, సంకటము.

**tri-bunal,** ★★ **(ట్రిబ్యునల్)** 1) *n.* a court of justice; place of judgment or judicial assembly, న్యాయస్థానం. 2) the place where judges sit in a law court, ధర్మాసనము. 2) the seat of a judge, న్యాయాధిపతి స్థానము. 3) something by or in which judgment is given, న్యాయాధిపతి తీర్పు ఇచ్చినట్టి విషయము. 4) judicial or deciding authority, న్యాయ లేక నిర్ణయాధికారి.

**trib'une,** **(ట్రిబ్యూన్)** 1) *n.* anyone of various officials of ancient Rome, రోము దేశపు ఒక అధికారి. 2) a raised platform for a speaker, నిలుచుండి ఉపన్యసించెడు ఎత్తుబల్ల. 3) a raised area or gallery containing seats, especially in a church, ఎత్తైన వేదిక లేక ఆసనాలు ఉన్న ప్రేక్షక స్థానం.

**trib'utary,** **(ట్రిబ్యూటరి)** 1) *a.* paying tribute; required to pay tribute, subordinate, కప్పము కట్టెడు, పన్ను ఇచ్చెడు, సామంత, లోబడిన, క్రింది. 2) paid or offered as tribute; of the nature of tribute, కప్పముగా ఇయ్యబడిన; చేరి హెచ్చుచేసెడు. 3) flowing into a larger stream or body of water, ఉపనదిగా ఉన్న, వేరొక పెద్ద నదితో పోయి చేరెడు. 4) –*n.* a person or country that pays tribute, కప్పము కట్టెడు రాజు, సామంత రాజు, ఉపనది. 5) a stream that flows into a larger stream or body of water, affluent, పెద్దనదిలో పోయి చేరెడు చిన్ననది.

**trib'ute,** ★★ **(ట్రిబ్యూట్)** 1) *n.* money paid by one nation to another for peace or protection, in acknowledgment of submission or because of some agreement, కప్పము,పన్ను; ఉపహారము, కానుక, కట్నము. 2) any forced payment, బలవంతాన చెల్లింపవలసిన ధనం. 3) a tax or payment to raise money for tribute, కప్పము చెల్లించుటకు వసూలు చేయు పన్ను లేక ఇతర చెల్లింపు.

**tricap'sular, (ట్రైక్యాప్సుల(ర్))** *a.* having three capsules, మూడు బీజకోశములు గల.

**trice, (ట్రైస్)** 1) *n.* a very short time, moment; instant, క్షణము, నిముషము, కొద్ది సమయము. 2) to haul up and fasten with a rope, బల ప్రయోగం చేసి తాడుతో కట్టివేయు. 3) to pull with an attached rope, కట్టి ఉన్న తాడుతో లాగు.

**tri'ceps, (ట్రైసెప్స్)** *n.* the large muscle at the back of the upper arm, త్రిశిరము (స్నాయువు).

**trice'rion, (ట్రైస్‌రియన్)** 1) *n.* a candle stick with three lights, మూడు క్రొవ్వువత్తి దీపములు పెట్టుకొనుటకు వీలుగా ఉండే మూడు కొమ్మల దీపపు చెట్టు. 2) the inward growth of hair around a body opening especially inward growth of the eye lashes, శరీరంపై గల కుహరం లోపల వెంట్రుకలు పెరుగుట.

**trichi'asis, (ట్రైచియాసిస్)** 1) *n.* a kidney disease, ఉలవకాయ మూత్ర పిండ రోగము. 2) morbid swelling of the breasts, చన్ను వాపురోగము.

**trichot'omy, (ట్రికోటమి)** 1) *n.* division into three parts, classes or categories, త్రిధావిభాగము, మూడు భాగాలు, వర్గాలు లేక తరగతులు. 2) tripartite arrangement, మూడుగా చేసిన విభాగము.

**trick,** ★★ **(ట్రిక్)** 1) *n.* artifice, యుక్తి, చమత్కారము. 2) something done to deceive or cheat, fraud, deceit, గారడి, మాయ; కుయుక్తి, జిత్తు, కపటోపాయము. 3) prank, కుచేష్ట, పెంకెతనము. 4) a peculiarity, వింతైన అలవాటు. 5) the cards played in one round of a card game, పేకాటలో ఒకసారి అందరు క్రిందవేసిన కాగితముల పట్టు. 6) a piece of mischief, అల్లరి పని. 7) practical joke; prank, హాస్య ప్రసంగము. 8) a turn or period of duty on a job, especially at steering a ship, ఒక వంతుగా చేసే నౌకరీలోని పని. 9) the customer of a prostitute, వ్యభిచారిణికి ఖాతాదారు. 10) a transaction with a prostitute, వ్యభిచారిణితో వ్యవహారం. 11) *–vt.* to deceive by a trick; cheat, deceive, మోసము చేయు, వంచించు. 13) to dress in a peculiar way, వింతగా శృంగారించు.

**trick'er (ట్రికర్)** trickster.

**trick'ery, (ట్రికరీ)** *n.* imposture, the use of tricks; deceitful conduct or practice; deception; cheating, జిత్తులు, కపటోపాయము, మోసము, పితలాటకము.

**trick'ish, (ట్రికిష్)** *a.* cunning, rather tricky, జిత్తులమారియైన, మోసము చేసెడు, వంచకుడైన.

**tric'kle, (ట్రికల్)** 1) *vi.* to flow or fall in drops, బొట్లు బొట్లుగా పడు, చిన్నధారగా కారు. 2) to flow in a very small stream, చిన్న ప్రవాహముగా ప్రవహించు. 3) *– v.t.* to cause to flow in drops or in a small stream, బొట్లు బొట్లుగా పడునట్లు చేయు లేక చిన్న ప్రవాహముగా పారునట్లు చేయు.

**trick'ster, (ట్రిక్‌స్ట(ర్))** *n.* a person who practices trickery; cheat; deceiver, జిత్తులమారి, మోసకాడు.

**trick'sy, trick'y, (ట్రిక్సి, ట్రికీ)** *a.* trickish.

**tri'corn, (ట్రైకార్న్)** 1) *a.* having three horns, మూడు కొమ్ములు గల. 2) having three corners or angles, మూడు కోణములు గల. 3) *–n.* a hat having three corners, మూడు కొనలు గల టోపీ.

**tri'cycle, (ట్రైసెకల్)** *n.* tricycle, a small, light vehicle having three wheels. [Fr. *tri.* three + *kyklos,* a wheel.] an instrument spear or weapon with the prongs, మూడు చక్రముల త్రొక్కుడు బండి.

**tri'dent, (ట్రైడెన్ట్)** 1) *n.* *–a,* three-toothed, tridental, having three proys, points or teeth, త్రిశూలము, మూడు మొనలు లేక పండ్లు గల.

**tri-den'tate, -ated, (ట్రైడెన్టేట, –యేటిడ్)** *a.* fr. of trident, త్రిశూలమునకు చెందిన, సంబంధించిన.

**tri-en'nial, (ట్రైయనియల్)** 1) *a.* lasting three years, మూడు సంవత్సరములుండెడు. 2) occurring every three years, మూడేండ్లకొకసారి అయ్యెడు. 3) *–n.* a third anniversary of an event, మూడవ వార్షికోత్సవము. 4) an event that takes place every three years, మూడు సంవత్సరములకు ఒకసారి జరుగు ఉత్సవము. 5) a period of three years, మూడు సంవత్సరముల కాలము.

**tri'fid, (ట్రైఫిడ్)** 1) *a.* divided into three by clefts, త్రిభాగీకృతమైన. 2) – *n.* a very large fictional plant capable of moving about and killing people, తానే కదలి జనులను చంపగలిగిన కవి కల్పిత వృక్షము. 3) any large plant thought to resemble a trifid, పై వృక్షమును పోలిన చెట్టు ఏదైనా.

**tri'fle,** (ట్రైఫల్) 1) *n.* paltry matter, a thing that is of little value or small importance, స్వల్పము, కొంచెము, అల్ప విషయము, లేశము. 2) an insignificant quantity or amount, పరిగణింప అవసరము లేనంత చిన్న వస్తువు, కొద్దిపాటి ధనము. 3) very small amount of money, కొద్ది మొత్తము లేక కొద్ది ధనము. 4) –*vi.* to talk or act lightly, not seriously, అలక్ష్యముగా మాటలాడుట లేక ప్రవర్తించు, తృణీకారము చేయు. 5) to spend time idly or frivolously; waste time; daily, కాలాన్ని వ్యర్థంగా గడపు, వృథాచేయు. 6) –*vt.* to spend (time, effort or money) on things having little value; waste; fritter, వ్యర్థము చేయు.

**tri'fler,** (ట్రైఫ్లర్)) *n.* a person who trifles; frivolous, shallow person, అలక్ష్యముగా ప్రవర్తించువాడు, తృణీకారము చేయువాడు.

**trifling,** (ట్రైఫ్లింగ్) 1) *a.* small and not important, స్వల్పమైన, అల్పమైన. 2) trivial, కొంచెమైన, తుచ్ఛమైన, తృణప్రాయమైన. 3) behaving idly or frivolously; shallow, సోమరిగా వ్యర్థపరుస్తూ ప్రవర్తించు.

**trifo'liate,** (ట్రైఫోలియేట్) *a.* consisting of three leaves or leaflets (used chiefly, in the latter sense, of compound leaves, as a shortened form of trifoliolate), మూడు పర్ణికలు గల, ఆకుకు మూడు చీలికలు గల.

**trig,** (ట్రిగ్) 1) *vt.* to keep (a wheel or other round object) from rolling by a trig, (చక్రమును) క్రింద ఏదేని పెట్టి ఆపు. 2) to make trim or smart, చక్కగా చేయు, చురుకుగా ఉండునట్లు చేయు. 3) – *a.* trim or neat in dress; smartly dressed, దుస్తులు ధరించుటలో చక్కనైన. 4) smart; stylish, చురుకైన ప్రత్యేక రీతిలో ఉండు. 5) –*n.* a wedge, block or other obstacle used to keep a wheel, cask, or other round object from rolling, చక్రాన్ని ఆపటానికి వాడే కీలం, దిమ్మ, దుంగ లేక ఇతర వస్తువు.

**trig'amy,** (ట్రిగమి) *n.* the state or offence of having three wives or three husbands at the same time, మూడు వివాహములాడుట, ముగ్గురు భార్యలు లేక భర్తలు గలిగియుండుట.

**trig'ger,** ★★ (ట్రిగర్) 1) *n.* the small lever pulled back by the finger in firing a gun, మీట, ఏటవాలైన స్థలమందు బండి చక్రమును ఆపు బిస; తుపాకి కాల్చుటకు నొక్కెడు గుబ్బము క్రింది బిస. 2) a small lever or device that is pressed or squeezed to operate a mechanism, యాంత్రికతను పనిచేయించే మీట. 3) a stimulus that sets off an action, process or service of events, ప్రేరకము. 4) an automatic or manual pulse or signal for an operation to start, ఒక పని ప్రారంభించు సూచన.

**trig'ono-met'rical,** (ట్రిగనొమెట్రికల్) *a.*of. fr. trigonometry, జ్యామితికి సంబంధించిన.

**trig'o-nom'etry,** (ట్రిగనొమట్రి) *n.* the type of mathematics that deals with the relationship between the sides and angles of triangles, త్రిజ్యామితి, త్రికోణ శాస్త్రము.

**tri-lat'eral,** (ట్రైల్యాటరల్) 1) *a.* having three sides, మూడుప్రక్కలు గల, మూడు భుజములు గల క్షేత్రమునకు సంబంధించిన. 2) involving three groups of people or three countries, మూడు ప్రజావర్గాలకు సంబంధించిన లేక మూడు దేశాలకు సంబంధించిన. 3) – *n.* a geometric figure with three sides, మూడు భుజములు గల ఘనక్షేత్రము.

**trilateralism,** (ట్రైలెట్రలిజమ్) *n.* three-sided relations or discussions between nations, areas or groups, త్రిపక్ష విధానము.

**tri-lem'ma,** (ట్రైలమా) *n.* a situation requiring a choice of one of three alternatives, ముత్తెన్నులు, ముత్తెరగు.

**tri-lin'gual,** (ట్రైలింగుఅల్) 1) *a.* able to speak three languages of or relating to three languages, మూడు భాషలను మాట్లాడ గల, మూడు భాషలకు చెందిన. 2) written or expressed in three languages, మూడు భాషలలో వ్రాసిన లేక మాట్లాడు.

**tri-lit'eral,** (ట్రైలిటరల్) 1) *a.* consisting of three letters, మూడక్షరములు గల. 2) consisting of three consonants, మూడు హల్లు ధ్వనులు గల.

**trill,** (ట్రిల్) 1) *n.* a quick alternation of two musical tones either a tone or a half tone apart; shake, పాడుటలో స్వరము యొక్క కంపనము. 2) the act or sound of trilling, కంపన ధ్వని, కంపిత ధ్వని. 3) a consonant so pronounced, కంపనముతో ఉచ్చరించిన పదము 'ర' కారము. 4) Telugu 'rr' is a trill, (ఱ). 5) –*vt.* to sound or speak with a tremulous, vibrating, high-pitched sound, కంపస్వరముతో పలుకు లేక పాడు. 6) (Phonetics) to pronounce with a trill, 'ర'కారముతో ఉచ్చరించు. 7) –*vi.* trickle, బొట్లు బొట్లుగాపడు. 8) flow in a small stream, చిన్నధారగా కారు. 9) quaver, స్వరకంపనము చేయు.

**tril'ling,** (ట్రిలింగ్) *n.* one among the three children born in one delivery, ఒకసారి పుట్టిన ముగ్గురు బిడ్డలలో నొకడు.

**tril'lion,** (ట్రిలియన్) 1) *n.* (in Great Britain and Germany) 1 followed by 18 zeros; one million billions, శంఖము, ఒకటియు పదునెనిమిది సున్నలు గల సంఖ్య. 2) (in the U.S., Canada, and France) 1 followed by 12 zeros, ఒకటియు 12 సున్నాలు గల సంఖ్య. 3) one thousand billions, ఒక వెయ్యి మిలియన్ మిలియన్లు.

**trim,** ★ **(ట్రిమ్)** 1) *a.* in good condition or order; tidy and pleasing to the eye; neat, నీటైన, సొగసైన, చక్కగానున్న, పొంకముగానున్న. 2) neat, compact, spruce, tidy, pretty; handsome, nice, ఒప్పిదమైన, పరిష్కృతమైన. 3) well designed and maintained, సిద్ధము చేయబడిన. 4) *–n.* a clipping, paring, or dressing to make neat, dress, దుస్తు, అలంకారము. 5) proper condition, disposition, equipment; outfit. స్థితి, ఏర్పాటు. 6) the condition, manner or degree of horizontal balance of a ship in the water, నీటిలో గల ఓడను క్షితిజ సమాంతరముగా ఉంచు పరిస్థితులు. 7) the attitude of an aircraft relative to the horizontal plane when it is balanced in flight at a particular altitude with regard to prevailing winds, వీస్తున్న గాలులను అనుసరించి ప్రయాణంలో కొంత ఎత్తులో ఎగిరే విమానాన్ని క్షితిజ సమాంతరంగా ఉంచిన తీరు, విధానము. 8) the visible woodwork inside a building, especially that around doors, windows and other openings, ఒక భవనంలో కనిపిస్తున్న చెక్కపని. 9) film that is trimmed away and discarded, as in editing, ఎడిటింగ్‌లో కత్తిరించి వదలివేసిన సినిమా ఫిల్ము. 10) *–vt.* to make neat by cutting away parts; adjust, చక్కపరచు, దిద్దు, ఏర్పరచు, సవరించి సిద్ధముచేయు. 11) to decorate; adorn, dress, దుస్తువేయు, అలంకరించు, శృంగారించు. 12) to remove (parts that are not needed or not neat) by clipping, pruning, paring, or otherwise removing; cut, తలవెంట్రుకలు, చెట్లు మొ. వానిని కత్తిరించి దిద్దు. 13) to balance (an aircraft) so that it maintains level flight with main controls in neutral positions, ఎగిరే విమానం సమతలంగా పోతూ ఉండి మీటలు అవి సరైన స్థానంలో ఉండేటట్లు చేయు సమతౌల్యము. 14) *–vi.* to maintain a middle course or balance between opposing interests; adapt oneself to prevailing opinions, conditions, or the like, రెండు పక్షముల వారిలో ఒకరితోను చేరక ఉభయులకును అనుకూలముగా ఉన్నట్లుండు. 15) to adjust sails to fit the direction of the wind and the course of the ship, గాలివీస్తున్న దిశకు అనుగుణంగా, ఓడ పోవలసిన దిశకు తగినట్లుగా తెరచాపలను అనుకూలంగా అమర్చు.

**trim'eter, (ట్రిమీట(ర్))** *n.* a line of verse having three metrical feet, మూడు గణముల పాదము.

**trim'ly, (ట్రిమ్‌లి)** *adv.* neatly, sprucely, చక్కగా, నీటుగా, అందముగా, సొగసుగా, పొంకముగా, సిద్ధముగా.

**trim'mer, (ట్రిమ(ర్))** 1) *n.* a person who changes his opinions, actions or positions to suit the circumstances, రెండుపక్షముల వారితోను చేరుకున్న వాడు, సమయోచితముగా నడుచుకొనువాడు. 2) a machine for trimming edges, as of lumber, ఒక వస్తువు యొక్క చివరలు అంచులను కత్తిరించి అందంగా చేసే యంత్రము.

**trinal, (ట్రినల్)** *adj.* consisting of three parts, మూడు భాగములు కలిగిన.

**trin'ity, (ట్రినిటి)** 1) *n.* triad, త్రిమూర్తి, త్రిమూర్తిత్వము, మూర్తి త్రయము, త్రయైకత్వము. 2) the union of the Father, the Son and the Holy Ghost in one divine nature, దైవ స్వభావం గల తండ్రి, కుమారుడు పరిశుద్ధమూర్తుల యొక్క త్రయము. 3) the triple person, separate but united, composed of these three persons; God, త్రయైకమూర్తి, వేరైనను ఒక్కటే, ముగ్గురు కలిసి ఉన్న, భగవంతుడు.

**trin-ket, (ట్రిన్కెట్)** 1) *n.* a piece of jewellery or small decorative object that is not worth much money, చిన్న నగ లేక ఆభరణము. 2) something trivial or unimportant, trifle, అతి చిన్నది, ప్రాముఖ్యత లేనిది.

**tri'o, (ట్రియో)** 1) *n.* a group of three people or thing, త్రయము, త్రికము, ముగ్గురు. 2) a group of three musicians or singers who play or sing together, ముగ్గురు సంగీత పాటకులు.

**tri'olet, (ట్రియోలెట్)** *n.* a poem having eight lines and only two rhymes. Lines 1, 4, and 7 are the same. Lines 2 and 8 are the same, ఎనిమిది చరణముల పద్యము (1,3,4,5,7 చరణముల అంత్యాక్షరములు ఒక ప్రాస నియమమును కడమ చరణములు అంత్యాక్షరములు ఒక ప్రాస నియమమును కలవి.).

**triology, (ట్రియోలజి)** *n.* a system of three modes of logic or three way thinking, త్రివిధ తర్కము, త్రివిధ విచారము.

**trio'ness, (ట్రియోనెస్)** *n.pl* the seven principal stars in the constellation Orsa Major, సప్తర్షులు.

**trip,** ★★★ **(ట్రిప్)** 1) *n.* the action of travelling about; journey, voyage or excursion, a short journey, చిన్న ప్రయాణము లేక యాత్ర, పర్యటనము. 2) a stumble or misstep caused by striking the foot against an object, a false step; పొరబాటు, error, a mistake or blunder; slip; lapse, కాలుజారుట, అడుగు తప్పిపడుట. 3) device that releases a catch, lever or cog, in a machine, యంత్రంలో మీటను తప్పించు విధానము. 4) a small group of certain animals, కొన్ని రకాల జంతువుల సమూహము. 5) *–vi.* to take light, quick steps; move with a light, quick tread, walk lightly, తేలికగాను వేగముగాను, అడుగులు వేయుచు నడచు. 6) to

journey, చిన్న ప్రయాణము చేయు. 7) to strike the foot against something so as to stagger or fall; stumble, కాలు తప్పివేయు. 8) to make a mistake; do something wrong; be inconsistent or inaccurate, as in a statement; err., పొరబాటు చేయు. 9) –*vt.* to cause to stumble or fall, కాలుజారి పడునట్లు చేయు, పడద్రోయు; భంగపుచ్చు. 10) to overthrow by catching in a mistake or blunder; outwit, తప్పుగా పడవేయు. 11) to perform (a dance) with a light, quick step, తేలికపాటి శీఘ్రగమనంతో నృత్యము చేయు.

**trip'artite,** (ట్రైపార్టైట్) 1) *a.* divided into or composed of three parts; threefold; triple, మూడుభాగములుగానున్న. 2) having three corresponding parts or copies, as an indenture drawn up between three persons or parties, మూడు ప్రతులు గల. 3) made or shared by three parties, ముగ్గురుచేరి చేసికొనిన.

**trip'ar-ti'tion,** (ట్రైపార్టిషన్) 1) *n.* division into three parts, మూడు భాగములు వేయుట. 2) arithmetical division by three, మూడుచేత భాగించిన అంకగణిత విభాగము.

**tripe,** (ట్రైప్) *n.* the walls of the first and second stomachs of an ox, steer or cow, used as food, కడుపులోని ప్రేగులు.

**tri'pedal,** (ట్రైపెడల్) *a.* having three feet, మూడు పాదములు గల.

**tripen'nate,** (ట్రైపనేట్) *a.* having three wings, మూడు రెక్కలు గల.

**triph'thong,** (ట్రిఫ్తాన్గ్) *n.* a combination of three vowels forming one sound, కొన్ని భాషలలో ఒక అచ్చు పలుకుబడి మాత్రము గల (నిరర్థకమైన) మూడచ్చుల సముదాయము, త్రిస్వర(క)ం.

**trip'le,** ★ (ట్రిపుల్) 1) *a.* three times as much or as many; of three times the measure or amount, మూడంతలైన, త్రివిధమైన. 2) multiplied by three, మూడుచేత గుణించబడిన, మూడురెట్లు గల. 3) –*vt.* to make three times as much or as many; multiply by three, మూడంతలు చేయు. 4) –*v.i.* to become three times as much or as many, మూడింతలుగా అగు. 5) – *n.* a number or amount that is three times as much or as large, కొంత సంఖ్యకు మూడు రెట్లు పెద్దదైన సంఖ్య.

**trip'let,** (ట్రిప్లిట్) 1) *n.* three successive lines of poetry, usually rhyming and equal in length, మూడు చరణములు. 2) a group of three; trio, మూడిటి సముదాయము. 3) one of three children born at the same time from the same mother, ఒక స్త్రీకి ఒకే కాన్పులో జన్మించిన ముగ్గురు బిడ్డలలో ఒకరు. 4) (Nuclear Physics) a group of three elementary particles with similar characteristics, మూడు ప్రాథమిక కణముల సమూహములు లేక ధర్మములు గల సమూహము.

**trip'licate,** (ట్రిప్లికేట్) 1) *a.* triple; threefold, మూడింతలైన. 2) –*n.* one of three things exactly alike, especially one of three copies of a document, ఒక వ్రాతయొక్క మూడవ ప్రతి. 2) – *v.t.* to multiply by three; make threefold, మూడుచే గుణించు, మూడు రెట్లు చేయు. 3) triple, మూడు రెట్లగు.

**tri-plic'ity,** (ట్రిప్లిసిటి) *n.* trebleness, the quality or condition of being triple; threefold character or existence, మూడింతలు, త్రిగుణము.

**trip'ly,** (ట్రిప్లై) = trebly.

**tri'pod,** (ట్రిపాడ్) 1) *n.* a three-legged support or stand for a camera, telescope, transit or other instrument, ముక్కాలి బల్ల, చట్రము మొ.ది. 2) an ornamental vessel on the pattern of this, మూడు కాళ్లు గల అలంకార పాత్ర.

**trip'ping,** (ట్రిప్పింగ్) 1) *a.* light and quick; light-footed; nimble, వడి గల,వేగమై, తేలికయైన; గంతు చున్నట్లు చిత్రము వ్రాయబడిన. 2) –*n.* the act of a person or thing that trips, వేగము, వడి. 3) a light dance, తేలికపాటి నృత్యము.

**tri-sect',** (ట్రైసెక్ట్) *vt.* to divide into three parts, మూడు సమభాగములు చేయు.

**tri-section,** (ట్రైసెక్షన్) 1) *n.* the division of a thing into three parts, మూడు సమభాగములు చేయుట. 2) (Geometry) the division of a straight line or an angle into three equal parts, ఒక సరళరేఖ లేక కోణము యొక్క మూడు సమభాగములు చేయుట.

**tris'yl-lab'ic,** (ట్రైసిలబిక్) *a.* having three syllables, మూడచ్చులు గల.

**tri-syl'lable,** (ట్రైసిలబుల్) *n.* a word of three syllables, మూడచ్చులు గల పదము.

**trite,** (ట్రైట్) *a.* worn out by constant use or repetition; no longer new or interesting; common place; hackneyed, రసహీనమైన, వింత కాని, విశేషము కాని, చప్పనైన, సర్వసాధారణముగ తెలిసిన,

**tri'theism,** (ట్రైథిజమ్) *n.* the belief in three Gods, especially the doctrine that the Father, the Son, and the Holy Ghost of the Christian Trinity are three distinct Gods, త్రిమూర్తిత్వము, త్రిదేవత్వము.

**trit'urate,** (ట్రిచురేట్) 1) *vi.* to rub, crush, grind, or pound into fine particles or a very fine powder; pulverize, నూరు, మిక్కిలి సన్నపొడి చేయు. 2) to masticate (food), నమిలి చూర్ణము చేయు. 3) – *n.* any substance that is ground into a very fine powder or fine particles, చూర్ణము, పొడి.

**trit'u-ra'tion,** (ట్రిచురేషన్) *n.* the act or process of triturating. Trituration is a dry process and thus distinguished from levigation, మిక్కిలి సన్నపొడిచేయుట.

**tri-umph,** ★★ (ట్రైయమ్ఫ్) 1) *n.* the act or fact of being victorious; victory, success, జయము, గెలుపు. 2) joy because of victory or success, exultation, జయోత్సాహము, గెలుపు వలన గలుగు సంతోషము. 3) a procession in honor of a person or leader for an important victory, జయోత్సవము లేక ఊరేగింపు. 4) –*vi.* to gain victory; win success; prevail, exult, జయించు, గెలుచు, సాధించు, గెలిచితినని సంతోషించు లేక ఉప్పొంగు. 5) – *vt.* to conquer, జయించు.

***synonyms :*** achievement, exultation, success.
***antonyms :*** defeat, disaster, failure.

**tri-um'phal,** (ట్రియమ్ఫల్) *a.* of or having to do with a triumph, జయము సం., జయసూచికమైన.

**tri-um-phant,** (ట్రైయంఫన్ట్) 1) *a.* victorious or successful, గెలిచిన, జయము పొందిన. 2) rejoicing because of victory or success, exultant, జయించితినని సంతోషించెడు లేక ఉప్పొంగెడు. 3) splendid; glorious, అతి గొప్పదైన, కీర్తికరమైన.

**trium'vir,** (ట్రియంవ(ర్)) *n.* one of the three men in the same office or government, ప్రభుత్వము వహించిన ముగ్గురిలో ఒకడు.

**tri-um'virate,** (ట్రియంవిరేట్) 1) *n.* government by three men together, ముగ్గురి ప్రభుత్వము. 2) any group of three, మూడును ఒకటియేయైన, త్రైకమైన. 3) trio, ముగ్గురు.

**tri-une,** (ట్రియూని) *a.* consisting of three in one, especially the trinity, మూడును ఒకటియేయైన, త్రైకమైన.

**tr-u'nity,** (ట్రినిట్) *n.* మూడును ఒకటియై ఉండుట, త్రైకత్వము.

**tri'valence,** (ట్రైవలన్స్) *n.* త్రిశక్తి, కలయిక శక్తి మూడు కలిగినది, the state or quality of being trivalent.

**triv'et,** (ట్రివిట్) 1) *n.* a three-legged stool, ముక్కాలి బల్ల లేక చట్రము. 2) a small iron frame on short legs, usually three in number, for use under a hot dish to protect the surface of a table, వేడిపాత్ర ఉంచే మూడుకాళ్ళ చిన్న చట్రము.

**triv'ial,** ★ (ట్రివియల్) 1) *a.* trifling, నిస్సారమైన, స్వల్పమైన. 2) petty, అల్పమైన. 2) not important; trifling, తుచ్ఛమైన. 3) insignificant, అముఖ్యమైన, పరిగణింపరాని.

***synonyms :*** frivolous, insignificant, minor.
***antonyms :*** huge, important, significant.

**triv'i-al-ity,** (ట్రివియాలిటి) 1) *n.* a trivial thing, remark or affair; trifle., అముఖ్యత, నిస్సారత, అల్పము. 2) trivial quality, అల్ప విషయము.

**triweek'ly,** (ట్రైవీక్లీ) 1) *a.* once every three weeks, వారమునకు మూడు పర్యాయములు గాని, మూడు వారములకొకసారిగాని అయ్యేడు. 2) –*n.* newspaper or magazine published triweekly, వారమునకు మూడుసారులు ప్రచురించు పత్రిక.

**tro'car,** (ట్రొకార్) *n.* a surgical instrument used for withdrawing superfluous fluid from the body, దేహము నుండి అనారోగ్య జలమును తీసివేయుటకు చికిత్సకులు వాడుకచేయు యంత్ర సాధనము.

**tro-cha'ic,** (ట్రొకెయిక్) 1) *a.* consisting of trochees, ఒక గురువును ఒక లఘువును గల గణములతో గూడిన. 2) of the nature of a trochee, ఒక గురువు రెండు లఘువుల లక్షణము గల. 3) – *n.* a trochaic poem or line of verse, (గురు లఘువు) గణముగల పద్యము లేక పద్య పాదము.

**tro'chee,** (ట్రోకీ) *n.* a foot or measure in poetry consisting of two syllables, the first accented and the second unaccented or the first long and the second short, ఛందస్సులో ఒక గురువును ఒక లఘువును గల గణము.

**troch'lea,** (ట్రోక్లి) *n.* a pulleylike anatomical structure or parts with a groove surface upon which another part glides, as the part of a bone over which a tandon passes, డమరువు.

**tro-chom'eter,** (ట్రొకామీట(ర్)) *n.* a meter that records the number of times that the wheel rotates and thereby the distance travelled by the vehicle, బండి చక్రము తిరిగిన పర్యాయముల సంఖ్యను తెలుపు యంత్రము.

**trod, trod'den,** (ట్రాడ్, ట్రాడెన్) *ps. & p.p.*of *tread.*

**troll,** (ట్రోల్) 1) *vt.* turn, గుండ్రముగా త్రిప్పు లేక ఆడించు. 2) to sing (something) in a full, rolling voice, పల్లవి పాడు. 3) to fish in (a body of water) by trolling, చేపలు పట్టు. 4) –*vi.* to ramble; saunter; stroll, సంచరించు, తిరుగు. 5) to sing in a full, rolling voice; sing merrily or jovially, పెద్దగా పల్లవి పాడు. 5) –*n.* a song whose parts are sung in succession; round; catch, ఒక విధమైన పాట. 6) a fishing lure, especially a spinning lure or spoon for trolling, చేపల వేటలో వేయు కదులుతూ ఉండే ఎర.

**trol'ly,** ★ (ట్రాలీ) 1) *n.* a wheeled cart that is purchased by hand and used for transporting things, చిన్నబండి. 2) a pulley at the end of a pole which moves against a wire to carry electricity to a streetcar or an electric engine, పై తీగ నుంచి విద్యుత్తును సమకూర్చు సాధనము. 3) a small open cart that runs on rails and carries materials especially goods in a factory or coal or other materials in a mine or quarry, పట్టాల మీద నడిచే వ్యాగన్.

**trom'bone,** (ట్రోమ్‌బోన్) 1) *n.* a kind of large trumpet, పెద్ద తుత్తార లేక బాకా. 2) somebody who plays the trombone in an orchestra or brass band, ఈ బాకాను ఊదువాడు.

**tromom'eter,** (ట్రమోమీట(ర్)) *n.* an instrument for measuring slight earthquake shocks, చిన్న చిన్న భూకంపముల తీవ్రతను కొలుచు యంత్రము.

**troop,** ★★★ (ట్రూప్) 1) *n.* a group or band of persons, a party, group, గుంపు, మంది, సమూహము. 2) army సేన, సైన్యము. 3) a small body of cavalry, troupe, చిన్న గుఱ్ఱపు దండు. 4) *–vi.* to gather in troops or bands; move or come together; flock; assemble, మందిగా లేక గుంపులుగా పోవు, అనేకులు కలిసిపోవు.

**troo'per,** (ట్రూప(ర్)) *n.* a soldier in the cavalry, especially one with the rank of private attached to a troop of cavalry, గుఱ్ఱపు రౌతు, తురుపు సవారు.

**trope,** (ట్రోప్) 1) *n.* the use of a word or phrase in a sense different from its ordinary meaning; use of a figure of speech, (రూపకము మొ.) అర్థాలంకారము. 2) in the medieval Christian church, a phrase or text interpolated into the service of the mass, మధ్యయుగపు మతగ్రంథ భాగము.

**tro'phy,** ★★ (ట్రోఫి) 1) *n.* any prize cup or token, awarded to a victorious person or team, గెలుపబడిన శత్రువు వద్ద నుండి తీసికొనబడిన జయచిహ్నమగు ధ్వజాదిజయసూచకము. 2) a spoil or prize of war or hunting, especially if kept or displayed as a memorial, విషయసూచక జ్ఞాపక చిహ్నము. 3) (Architecture) a carved representation, as of a group of weapons, ఒకచోట ఆయుధముల ఆకారంలో ఏర్పాటు చేయబడిన చెక్కడపు శిల్పము.

**–trophy,** (ట్రోఫీ) *suffix.* eg. dystrophy, hypertrophy, సమతుల ఆహారము, ఆహారము.

**trop'ic,** (ట్రోపిక్) *n.* either of two circles in the celestial sphere, the limits reached by the sun in its apparent journey north and south, ఆయన వృత్తము.

**trop'ical,** ★★ (ట్రాపికల్) 1) *a.* of the tropics; having to do with the tropics, ఉష్ణప్రదేశ సం. 2) like the climate of the tropics, ఉష్ణప్రదేశముల శీతోష్ణస్థితి వంటి. 3) very hot, చాలా వేడియైన. 4) burning or fervent, బాగా వేడిగా ఉండు. t. Re volution. = ఆయన పరిక్రమణము. t. year = సాయన వర్షము.

**trot,** ★ (ట్రోట్) 1) *n.* the motion or gait of a trotting horse, ఒకవిధమైన గుఱ్ఱపు పరుగు, లేక నడక, కదము. 2) a slow running; brisk, steady movement, నెమ్మదియైన పరుగు, వేగముగా ఏకరీతి నడక. 3) a single race in a program of harness racing, ఒక విధమైన గుర్రపు పందెములలో ఒక అతి చిన్న క్రీడ. 4) *–vi.* to go at a gait between a walk and a run by lifting the right forefoot and the left hind foot at about the same time and then the other two feet in the same way, కదము వేయు. 5) to run, but not fast, వేగముగా కాకుండా నెమ్మదిగా పరుగెత్తు. 6) go briskly or busily, ఆగక వేగముగా నడచు. 7) *–vt.* to ride or drive (a horse) at a trot; cause to trot, కదము వేయించు.

**troth,** (ట్రొత్) 1) *n.* faithfulness; fidelity; loyalty, truth, సత్యము, నిజము. 2) belief, విశ్వాసము, నమ్మకము.

**trou-ble,** ★★★ (ట్రబల్) 1) *n.* pain and sorrow; distress; worry; difficulty, labour, తొందర, శ్రమ, కష్టము, బాధ, ఆయాసము. 2) sorrow, anxiety, వ్యాకులము, కలత, దుఃఖము. 3) a cause of inconvenience, ఆపద, విపత్తు, calamity; ఇబ్బంది, సంకటము. 4) molestation, disturbance, తొందరచేయుట, హింసపెట్టుట. 5) extra work; care; bother; effort, అదనపు పని, జాగ్రత్త, పట్టించుకొను, శ్రమించు. 6) an illness; disease, రోగము, జబ్బు. 7) *–vt.* to cause distress or worry to; disturb; worry, తొందరచేయు, శ్రమపెట్టు, సంకటపెట్టు, ఇబ్బందిపెట్టు, కలతపెట్టు. 8) annoy, vex, tease, చెదరగొట్టు, కలచు. 9) to distress (with something disagreeable and unwelcome); vex; annoy; bother, శ్రమ కలుగజేయు. 10) to cause extra work or effort to, అధిక శ్రమను, కష్టమును కలిగించు.

***synonyms :*** agitation, disorder, nuisance
***antonyms :*** calm, peace, reassurance.

**trou'blesome,** (ట్రబల్‌సమ్) 1) *a.* causing trouble; annoying; full of troubles; distressing, తొందర కలుగుజేసెడు, చీదర పుట్టించెడు. 2) giving trouble, annoying, బాధాకరమైన.

**trou'blous,** (ట్రబ్లస్) 1) *a.* disturbed; unsettled; restless, కలతగానున్న క్షోభముగానున్న, కలగుండు పడిన. 2) full of trouble, అల్లకల్లోముగానున్న, వ్యాకులము- గానున్న.

**trough,** (ట్రఫ్) 1) *n.* a long tub, a long, narrow, open container for holding food or water, especially for farm stock or other animals, నిడుపాటి (మ్రాని) తొట్టి. 2) a channel for carrying water, నీళ్లను తీసుకొనిపోవు కాలువ. 3) gutter, మురికినీటి కాలువ.

**troupe,** (ట్రూప్) *n.* a company of actors, a band or company, especially a group of actors, singers, dancers, acrobats, or other entertainers, నాటకులు మొ. వారి జట్టు, మేళము.

**trou'sers,** ★★ (ట్రౌజర్స్) *n.* a two-legged, outer garment reaching from the waist to the ankles or to the knees, worn especially by men and boys, pantaloons, ఇజారు, చల్లడము, షరాయి, నడుము నుండి పాదములు లేక మోకాళ్ళ వరకుండు గుడిగి.

**trousse,** (ట్రూస్) *n.* a good number of machinery that are useful in trading patients, చికిత్సాయంత్రముల సంగ్రహము.

**trou'sseau,** (ట్రూసో) *n.* a bride's outfit of clothes, linen or the like, పెండ్లికూతురి సరంజాము.

**trout,** (ట్రవుట్) *n.* anyone of certain food and game fishes of the same family as the salmon, జెల్లచేప.

**trove,** (ట్రోవ్) 1) *n.* something of value found; find; discovery, దొరికిన వస్తువు. 2) a treasure, నిధి.

**trow,** (ట్రవ్) *vi.* to belive as true, నిజమని - వాస్తవమైనదని నమ్ముకొను.

**trow'el,** (ట్రోఅల్) 1) *n.* a tool with a broad, flat blade, used for spreading or smoothing plaster or mortar, గోడలు మొ. వానికి సున్నము వేసెడు తాపీ. 2) – *vt.* to spread (a substance) or smooth (a surface) with or as if with a trowel; form or mold with a trowel, తాపీతో గోడలకు సున్నము వేయు.

**troy'-weight,** (ట్రాయ్‌వెయిట్) *n.* a standard system of weights used for gems and precious metals. One pound troy equals a little over four-fifths of an ordinary pound, వెండిబంగారులు తూచెడు ఒక తూనిక లెక్క లేక మానము.

**tru'ancy,** (ట్రూయన్సి) 1) *a.* the act or habit of playing truant; truant behavior, సోమరితనము. 2) shirking duty, పాటు లేక పని తప్పించుకొను గుణము.

**tru'ant,** (ట్రూయంట్) 1) *a.* of or having to do with a truant, పనిలేక వ్యర్థముగ తిరిగెడు. 2) characteristic of a truant; lazy, సోమరియైన, పనితప్పించు కొనెడు. 3) –*n.* a child who stays away from school without permission, సోమరి, పనిదొంగ, పని తప్పించుకొని తిరుగువాడు. 4) idler, loiterer, సోమరి.

**truce,** (ట్రూస్) *n.* armistice, the act of stopping fighting; peace for a short time, స్వల్పకాలము వరకు యుద్ధము నిలిపి పెట్టుట.

**truck,** ★★ (ట్రక్) 1) *n.* a motor vehicle designed primarily for the carrying of things rather than people, దిట్టమైన బరువులు మోసే చిన్న మోటారు వాహనము. 2) a strongly built, rectangular platform resting on four wheels, used to move heavy or bulky objects in a warehouse or factory, ఒక విధమైన సరకుల బండి. 3) barter, పాటా బేరము, వర్తకులు సరకు మార్చుకొనుట. 4) –*vi.* & *vt.* to carry or move on a truck or trucks, సరకులు మార్చుకొను. 5) to engage in trucking goods, especially as a business; operate a trucking business, పాటాబేరముచేయు.

**truc'kle,** (ట్రకల్) 1) *n.* a small wheel, especially a grooved wheel of a pulley, చిన్న చక్రము. 2) –*vi.* to give up or submit tamely; be servile, లొంగు, నీచ ముగా ఒకనికి లోబడు.

**truc'kle-bed,** (ట్రకల్‌బెడ్) *n.* a low bed on wheels to be pushed under another when not in use, trundle-bed, వేరొక మంచము క్రిందకు త్రోయదగిన, కోళ్లకు చక్రములు అమర్చిన చిన్న మంచము.

**tru'culent,** (ట్రక్యులంట్) 1) *a.* cruel, fierce, savage or violent, భయంకరమైన, భీకరమైన. 2) belligerent or defiant, సంఘర్షణలో చిక్కుకొన్న లేక ఎదురు తిరుగుచున్న.

***synonyms :*** aggressive, defiant, savage
***antonyms :*** cooperative, obedient, quiet

**tru'culence, -cy,** (ట్రక్యులన్సీ, –న్సి) 1) *n.* the quality or condition of being truculent, భయంకరత్వము, క్రూరత్వము. 2) savageness, మృగప్రాయత్వము.

**trudge,** (ట్రడ్జ్) 1) *vi.* to go on foot, కష్టముతో నడచిపోవు. 2) walk, నడచు. 3) to walk heavily, wearily or with effort, but steadily and persistently, కష్టముతో ప్రయాణముపోవు. 4) –*v.t.* to travel (a distance) by trudging, శ్రమతో చాలా దూరము నడచిపోవు. 5) trudge along or over, కాలి నడకన నడచు. 6) – *n.* the act of trudging, శ్రమతో నడచుట. 7) hard or weary going; plodding, శ్రమతో, అలసటతో నడచు.

**true,** ★★★ **(ట్రూ)** 1) *a.* agreeing with fact; not false, నిజమైన, సత్యమైన. 2) real; genuine, యదార్థమైన, వాస్తవమైన. 3) accurate, సరియైన, కచ్చితమైన, వ్యత్యాసము లేని. 4) faithful, loyal, నమ్మదగిన, స్వామి భక్తి గల. 5) genuine, ఆకృత్రిమమైన. 6) representative of the class named, పేరుకు ప్రాతినిధ్యము వహించుచున్న. 7) rightful, స్వామ్యము గల. 8) lawful, చట్టబద్ధమైన. 9) steady, as in direction or force, శక్తి, దిశలలో మార్పు లేక సూటిగా. 10) unchanging, మార్పు లేని. T. Horizon = గర్భక్షితిజము, T. time = గర్భకాలము.
*synonyms :* accurate, constant, honest
*antonyms :* faithless, false, inaccurate

**truf'fle, (ట్రఫల్)** *n.* a fungus that grows underground and is valued as food, పుట్టకొక్కు (తినుట కుపయోగమైనది).

**tru'ism, (ట్రూయిజమ్)** 1) *n.* a statement that almost everybody knows is true, ప్రత్యక్షమైన లేక స్పష్టమైన నిజము. 2) self-evident truth, ప్రత్యక్ష సిద్ధ సత్యము.

**trull, (ట్రల్)** 1) *n.* a vagrant woman of loose habits, రంకులాడి. 2) a prostitute, వేశ్య. 3) strumpet, వ్యభిచరించు.

**tru'ly,** ★★ **(ట్రూలి)** 1) *adv.* in a true manner; really, నిజముగా. 2) exactly; rightly; faithfully, సరిగా, ఖచ్చితముగా. 3) faithfully, భక్తితో. 4) sincerely, నిష్కపటముగా, ఆకృత్రిమముగా.

**trump, (ట్రమ్ప్)** 1) *n.* a trumpet, తూత్తారా, బాకా. 2) any playing card of a suit that during the play of a hand ranks higher than the other suits. – *v.t.* to take (a trick or card of another suit) with a trump, పేకాట కాగితములో తురుపు. 3) – *v.i.* to play a card of the suit that is trump when another suit has been led, ఒక పట్టు పేకలను వేరొక తురుపుతో తీసుకొను.

**trump'ery, (ట్రంపరి)** 1) *n.* worthless finery, వట్టివేషము, బేడిజము. 2) something showy, but without value; worthless ornaments, అసలు విలువ లేకుండా ఆడంబరపూరితంగా ఉన్నది. 3) useless stuff, పనికిరాని చెత్త. 4) rubbish, నిరర్థకమైనవి. 5) nonsense, అర్థం పర్థం లేని.

**trump'et,** ★ **(ట్రంపిట్)** 1) *n.* a brass wind musical instrument that has a bright, powerful tone, తుత్తారా, బాకా. 2) a sound like that of a trumpet, especially the loud cry of certain animals, such as the elephant, బాకావంటి ధ్వని గల, ఏనుగు వంటి జంతువు, కేకా. 3) –*vt.* proclaim, to sound on a trumpet, బాకా ఊది చాటించు లేక ప్రకటించు. 4) –*vi.* to blow a trumpet, బాకా ఊదు. 5) to make a sound like a trumpet, పెద్ద ధ్వనిని చేయు.

**trump'eter, (ట్రంపిట(ర్))** *n.* a person who blows or plays a trumpet; a large wild swan of western North America with a clear and shrill call, ఉత్తర అమెరికాలోని కీచుమనే కంఠం గల పెద్ద హంస.

**trump'et-flow'er, (ట్రంపిట్‌ఫ్లా(ర్))** *n.* anyone of certain plants with large or showy, trumpet-shaped flowers, especially the trumpet creeper and the trumpet honeysuckle, పాటలీ పుష్పము.

**trun'cate, (ట్రన్‌కేట్)** 1) *vt.* to cut off a part of; cut short, కొన లేక శిఖరము కోసివేయు, మొండిచేయు. 2) – *a.* cut off, కోసివేసిన. 3) blunt as if cut off, పదును లేక మొద్దుగా చేసిన. 4) abrupt, పదును లేని.
*synonyms :* abbreviate, curtail
*antonyms :* extend, lengthen

**trun-ca'tion, (ట్రన్‌కేషన్)** *n.* the act of truncating, కొనలేక శిఖరము కోసి వేయుట, మొండిచేయుట.

**trun'cheon, (ట్రన్చన్)** 1) *n.* cudgelm, గద,దండము. 2) baton, సేనాధిపతి యొక్క వేత్రము. 3) a stick cut and shaped for use as a weapon; short club, ఆయుధముగా వాడుటకు ఆకారము తీర్చిన కర్ర. 4) – *vt.* to beat with a truncheon; club, గదతో కొట్టు.

**trun'dle, (ట్రన్‌డల్)** 1) *n.* little wheel, చిన్నచక్రము. 2) the act of trundling or rolling; rolling along, గుండ్రని వస్తువు; దొర్లుట. 3) –*vt.* to roll along; push along on a wheel or wheels, దొర్లించు. 4) to cause to rotate, దొర్లించు. 5) twirl, తిరుగునట్లు చేయు. 5) spin; whirl, త్రిప్పు. 6) –*vi.* to move or be moved by trundling, చక్రముల పైపోవు, దొర్లిపోవు.

**trunk, (ట్రన్క్)** 1) *n.* the main stem of a tree, as distinct from the branches and the roots; bole; stock; stalk, చెట్టు బోదె, అడుగునుండి కొమ్మల మొదళ్ళ వరకు ఉండు భాగము. 2) a human or animal body without the head, arms and legs, తలయును, అవయవములను తప్ప తక్కిన దేహ భాగము. 3) the main body of a blood vessel, nerve or similar structure, as distinct from its branches, దేనియొక్కగాని (శాఖలు మొ॥వి. విడిచి మిగిలిన) ముఖ్యమును, పెద్దదియునునగు భాగము. 4) an elephant's snout, ఏనుగు తొండము. 5) a telephone circuit between two central offices or exchanges, used to make connections between individual subscribers, రెండు ముఖ్య కార్యాలయములను లేక ఎక్స్ఛేంజ్‌లను కలిపెడి టెలిఫోన్ వలయము. 4) the part above deck of a cabin that is partly above and partly below deck, ఓడ ఉపరితలమునకు పైభాగమున కొంత, క్రింది భాగమున

కొంత ఉండు ప్రదేశము. 5) –*a.* main; chief, ముఖ్యమైన, ప్రధానమైన. 6) of or having to do with a trunk line, principal artery, channel or the like, ముఖ్య వలయమునకు సంబంధించిన, ముఖ్య ధమని, నాళము మొదలైనవి, ముఖ్య వలయమునకు సంబంధించిన, ముఖ్య ధమని, నాళము మొదలైనవి. 7) – *v.t.* to shut up or enclose in a trunk or casing, ఒక ఇనుప రేకు పట్టె లేక డబ్బాలో మూసిపెట్టు.

**trunkback,** **(ట్రన్క్‌బ్యాక్)** 1) *n.* a large sea turtle of tropical waters, ఉష్ణ ప్రదేశ జలములలోని పెద్ద సముద్రపు తాబేలు. 2) leatherback, చర్మపు వీపు గలది.

**trunk call,** **(ట్రన్క్ కాల్)** a long-distance telephone call, దూరప్రాంతపు టెలిఫోన్ పిలుపు.

**trunked,** **(ట్రంక్‌డ్)** *a.* having a trunk, తొండము గల.

**trunkfish,** **(ట్రంక్‌ఫిష్)** *n.* any one of a family of plectognath fishes of tropical seas, having the body encased in bony, armurlike plates, so that only the appendages can be moved, ఒక రకపు చేప.

**trunkful,** **(ట్రంక్‌ఫుల్)** *n.* as much or as many as a trunk will hold, రేకు పెట్టెనిండా గల వస్తువులు.

**trunk hose,** **(ట్రంక్‌హోస్)** full, baglike breeches reaching halfway down the thigh or lower, worn in the 1500's and early 1600's, 16,17 శతాబ్దాలలో వాడిన తొడవరకే ఉండే చల్లడములు.

**truss,** **(ట్రస్)** 1) *n.* a bundle; pack; fasten; bundle, కట్ట, మోపు. 2) a bandage or pad used for support, especially one equipped with a belt and used to support a hernia, వరి బీజమును మీదికి నొక్కి పట్టునట్టు నడుమును కట్టుకొను ఒక విధమైన పటకా. 3) a compact cluster or head of flowers of any kind, growing upon one stalk, such as an umbel or corymb, ఒకే కాడకు గల పూలగుత్తి. 4) – *vt.* to tie; fasten; bind, కట్టు, బిగించు, బంధించు.

**trust,** ★★ **(ట్రస్ట్)** 1) *n.* firm belief in the honesty, truthfulness, justice or power of a person or thing; faith, confidence, నమ్మకము, విశ్వాసము. 2) something managed for the benefit of another; something committed to one's care, నమ్మి సరకు మొ.వి యిచ్చుట; నమ్మి యొకని స్వాధీనమున పెట్టబడినది. 3) responsibility, జాగ్రత్త, బాధ్యత, పూచీ. 4) the obligation or responsibility imposed on one in whom confidence or authority is placed, అధికార బాధ్యత. 5) confidence in the ability or intention of a person to pay at some future time for goods or services; business credit, నమ్మకము, విశ్వాసము. 6) – *vt.* rely on, to believe firmly in the honesty, truth, justice or power of; have faith in, నమ్ము, (ఒకనిపై) భారము వేయు. 7) believe, (మాట) నమ్ము, విశ్వసించు. 8) entrust, నమ్మి ఒప్పగించు. 9) to supply (a person) with goods on credit; give business credit to, అరువుగా ఇచ్చు. 10) – *vi.* be confident, to have faith (in); believe, నమ్మకము కలిగియుండు. 11) to sell on credit, అప్పుపై అమ్ము.

**trus-tee',** ★ **(ట్రస్టీ)** 1) *n.* a person or one of a group of persons responsible for the property or the affairs of another person or of an institution, business firm or the like, (ఒక కార్యార్థము వినియోగపరచుట కొరకు) ఒక ఆస్తి తన స్వాధీనమున బెట్టుకొనుటకు నియమింపబడినవాడు, ధర్మకర్త. 2) – *vt.* to attach by garnishment, నోటీసు ద్వారా రాబట్టు.

**trust'ful,** **(ట్రస్ట్‌ఫుల్)** *a.* full of trust, trusting, ready to confide; ready to have faith; trusting; believing, నమ్మిన, పూర్ణ విశ్వాసము గల.

**trust'ingly,** **(ట్రస్టింగ్‌లి)** *adv.* trustfully, that trusts, పూర్ణ విశ్వాసముతో, నమ్మకముతో.

**trustworthy,** **(ట్రస్ట్‌వర్దీ)** *a.* that can be depended on or trusted; deserving confidence; reliable, విశ్వసనీయమైన.

**trust'y,** **(ట్రస్టీ)** 1) that can be depended on; trustworthy; reliable, నమ్మదగిన. 2) – *n.* a prisoner who is given special privileges or responsibilities because of his good behaviour, తన సత్ప్రవర్తన ద్వారా ప్రత్యేక సౌకర్యములు పొందిన ఖైదీ.

**truth,** ★★★ **(ట్రూత్)** 1) *n.* that which is true, నిజము, సత్యము, వాస్తవము. 2) the fact or facts; matter or circumstance as it really is, యధార్థము, నిబద్ధి. 3) that which is true, real, or actual, in a general or abstract sense; veracity, సత్యవాదిత్వము. 4) reality, verity, పరమార్థము, తత్వార్థము. 5) a fixed or established principle, law or the like; proven doctrine; verified hypothesis, సిద్ధాంతము, సూత్రము.

**truth'ful,** **(ట్రూత్‌ఫుల్)** *a.* disposed to tell, or habitually telling, the truth; free from deceitfulness, veracious, సత్యవాదియైన, సత్యసంధుడైన.

**try,** ★★★ (ట్రై) 1) *vi.* to make an attempt or effort; endeavor; attempt, strive, (ప్ర) యత్నించు, చేయబోవు, చేయజూచు. 2) – *vt.* to attempt to do or accomplish, endeavor, ప్రయత్నించు. 3) examine, to experiment on or with; make a trial of, పరీక్షించు, పరిశోధించు. 4) to make sure by melting or boiling; render, లోహాదులను శుద్ధిచేయు. 5) inquire in-to, విమర్శించు. 6) to put to severe test; strain, అనుభవించి చూచు, చేసి చూచు, కఠిన శ్రమపెట్టు. 7) to subject to trials; afflict, కష్టములు కలుగజేసి శోధించు. 8) to ascertain the truth or right of (as a matter or a quarrel) by test or endeavour, పరీక్ష ద్వారా, శ్రమద్వారా సత్యమును లేక ఒక విషయము యొక్క యథార్థమును నిరూపణ చేసుకొను. 9) to shave or smooth the surface of, so as to fit with or to an adjoining surface, especially by planing, వేరు ఉపరితలములో సరిగా కలసిపోవునందులకు నున్నగా చెక్కు.

**try'ing',** ★★ (ట్రైయింగ్) *a.* severe, hard to endure or bear; annoying; distressing, కఠిన శ్రమ పెట్టెడు.

**tryst,** (ట్రిస్ట్) *n.* an appointment to meet, appointed place of meeting, an appointment or engagement to meet at a certain time and place, especially one made by lovers, సమావేశ నిర్ణయము చేసికొనుట, నిర్ణ యించుకొనిన సమావేశ స్థలము.

**tryst'ingplace',** (ట్రిస్టింగ్ ప్లేస్) *n.* rendezvous, an arranged meeting place, an appointed meeting place; place where a tryst is to be kept, స్నేహితులు మొ. వారు కలియ నిశ్చయించుకొనిన సాంకేతిక స్థలము.

**tub,** (టబ్) 1) *n.* a large, open container for washing or bathing, తొట్టి. 2) a round, wooden container for holding butter, lard or something similar, in bulk, especially one made of staves and hoops, వెన్న మొదలగునవి పెట్టుకొను పెద్ద కొయ్య తొట్టి. 3) small cask or keg containing about four gallons, especially of brandy, rum or other liquor (a smugglers' term), విస్కీ, బ్రాంది వంటి నాలుగు గాలన్ల ద్రవము పట్టు పీపా. 4) a car for carrying ore in a mine; tram, గనిలో ముడి ఖనిజము తీసుకొని పోవు బండి. 5) – *vt.* to wash or bathe in a tub, తొట్టిలో కడుగు లేక స్నానము చేయు. 6) to plant in a tub, తొట్టిలో మొక్కను నాటు. 7) – *vi.* to be washed or bathed in a tub, తొట్టిలో కడుగు లేక స్నానము చేయించుట.

**tube,** ★★ (ట్యూబ్) 1) *n.* a long pipe of metal, glass, rubber, plastic or other material, గొట్టము, నాళము. 2) a small cylinder of thin, easily bent metal with a cap that screws on the open end, used for holding toothpaste, shaving cream, paint or some similar material, గొట్టము. 3) – *vt.* to furnish or fit with a tube or tubes; insert a tube in, గొట్టము పెట్టు.

**tube'form** (ట్యూబ్‌ఫామ్) Tubular, నాళిక ఆకారములో గల.

**tu'ber,** (ట్యూబర్) 1) *n.* a solid, thickened portion of an underground stem or rhizome, గడ్డ; దుంప. 2) an abnormal swelling or enlargement, కురుపు.

**tub'ercle,** (ట్యూబర్‌కిల్) *n.* a small, hard, rounded swelling in or on the body; nodule, గడ్డ; కురుపు. మొటిమ.

**tu'biform** (ట్యూబిఫామ్) tubular.

**tub'ing,** (ట్యూబింగ్) 1) *n.* a system or series of tubes, గొట్టములు చేయుట. 2) a hollow cylindrical material with which tubes are made, గొట్టములు. 3) a piece of tube, గొట్టపు ముక్క.

**tubular,** (ట్యూబ్యులర్) 1) *a.* material in the form of a tube, tubiform, గొట్టము రూపముగానున్న, నాళాకారమైన. 2) a piece of tube, గొట్టపు ముక్క.

**tu'bulous,** (ట్యూబ్యులస్) 1) *a.* tubular, like tube, material in the form of tube, గొట్టము వంటి. 2) shaped like a tube; round, hollow and open at one or both ends, చిన్న గొట్టములతో నిండి యున్న. 3) (Botany) having florets shaped like tubes, పుష్పకములు గొట్టముల ఆకారములో ఉన్న.

**tuck',** ★★ (టక్) 1) *n.* a plait, a fold sewed down with stitches parallel to the line of the fold, made to shorten or ornament a garment, బట్ట యొక్క మడత, బట్ట యొక్క దోపుకొనబడిన భాగము. 2) the part of a ship where the after ends of the outside planks or plates come together, at or just beneath the sternpost, ఓడ యొక్క బయటకు వచ్చిన భాగాలన్ని కలిసేచోటు. 3) food, especially delicacies such as candy and pastry, కొన్ని రకాలైన అధికంగా తినే ఆహార పదార్థాలు. 4) – *vi.* fold in, మడచు, కూడదీయు, చుట్టివేయు. 5) inclose, మూయు, కప్పు. 6) to sew a tuck or tucks, బట్ట యొక్క కుట్లు లేక కుచ్చులను కుట్టు.

**tues'day,** ★★★ (ట్యూజ్‌డే) *n.* the third day of the week, following Monday, మంగళవారము, జయవారము.

**tuft,** **(టఫ్ట్)** 1) *n.* cluster, a bunch of hairs, feathers, grass or other soft and flexible things, held together at one end, కుచ్చు, గుత్తి, తలమీది జుట్టు, సిగ, తురాయి; 2) a clump of bushes, trees or other plants, గుంపు. 3) – *v.t.* to furnish with a tuft or tufts; put tufts on, చెట్లు ఇతర మొక్కల గుబురు. 4) – *v.i.* to form a tuft or tufts; grow in tufts, కుచ్చు లేక కుచ్చులను కూర్చు, కుచ్చులుగా పెరుగు.

**tufted,** **(టఫ్టిడ్)** *a.* furnished with a tuft or tufts, కుచ్చు గల.

**tuft'y,** **(టఫ్టీ)** *a.* abounding in tufts or knots, కుచ్చులు గల, గుత్తులు గుత్తులుగా పెరిగెడు.

**tug,** **(టగ్)** 1) *vt. & vi.* drab, haul, ఈడ్చు, బలముతో లాగు. 2) – *n.* an act or the act of tugging; hard pull, పూర్తి బలముతో ఈడ్చుట లేక లాగుట. 3) either of two straps, ropes or chains by which a horse pulls a wagon, cart or carriage; trace, గుఱ్ఱం ఒక బరువైన బండికి లాగటానికి వాడే పట్టీలు, తాళ్లు, గొలుసులు మొదలైనవి.

**tu-i'tion,** ★ **(ట్యూషన్)** 1) *n.* money paid for instruction, చదువు చెప్పుట. 2) the act of teaching a pupil or pupils; teaching; instruction, శిక్ష. 2) guardianship, సంరక్షణ.

**tulip,** **(ట్యూలిప్)** 1) *n.* a large, brightly coloured spring flower, shaped like a cup, on a tall, చిత్రవర్ణములతో గూడిన ఒక పుష్పము; ఆ చెట్టు. 2) a showy, person, అలంకార ప్రియుడు.

**tu'lip'tree',** **(ట్యూలిప్‌ట్రీ)** *n.* a large tree of the magnolia family, with greenish-yellow flowers, resembling large tulips, and truncate leaves, గంగరావి చెట్టు.

**tumble,** **(టంబల్)** 1) *vi.* to fall suddenly and in a dramatic way, roll over, దొర్లు. 2) to fall downwards, often hitting the ground several times, but usually without serious injury, fall violently, దడాలున ఎత్తు స్థలము నుండి పడిపోవు. 3) to perform acrobatics on the floor, especially sommersaults (= a jump in which you turn over completely in the air), మొగ్గలు వేయు. 4) – *n.* a sudden fall, పడుట, సాటు. 5) an untidy group of things, దొర్లుట.

**tum'bler,** **(టంబ్ల(ర్))** 1) *n.* a person who performs leaps, springs, sommersaults and other feats; acrobat, మొగ్గలు వేయు దొమ్మరివాడు. 2) a drinking glass without a stem, and with a heavy, flat bottom, పంచపాత్రము వంటి పాన పాత్రము. 3) a kind of domestic pigeon that performs aerial acrobatics including backward sommersaults while in flight; roller, ఒక రకమైన పెంపుడు పావురము. 4) a revolving box or barrel in which things are polished; tumbling box, వస్తువులకు మెరుగుపెట్టే తిరిగే చక్రం వంటి పరికరము.

**tum'brel,** **(టంబ్రిల్)** 1) *n.* anyone of various two-wheeled carts, formerly used to carry ammunition, tools and spare parts, సేన వెంట బోవు సరకు బండి. 2) an instrument of punishment of former times, especially a ducking stool, పాతకాలంలో శిక్షలు వేయటానికి వాడే ఒక రకమైన పరికరము.

**tu'me'fac'tion,** **(ట్యూమెఫ్యాక్షన్)** *n.* the act or process of swelling, పొక్కు, ఉబ్బు, వాపు.

**tu'mefy,** **(ట్యూమిఫై)** *vi.* swell, to grow bigger, ఉబ్బు, వాచు.

**tu'mid,** **(ట్యూమిడ్)** *a.* characterized by swelling; enlarged; swollen, ఉబ్బిన, వాచిన.

***synonyms :*** affected, inflated.

***antonyms :*** flat, simple.

**tu-mid'ity,** **(ట్యూమిడిటి)** 1) *n.* the quality or condition of being tumid or swollen, వాచియుండుట. 2) a pompous or bombastic style, ఆడంబర పూరిత ఘనంగా కనిపించే శైలి. 3) tur- gidness, ఆడంబర పూర్ణత. 4) fustian, అతిశయం.

**tu'mor, tumour** ★ **(ట్యూమర్)** 1) *n.* a mass of cells growing in or on a part of the body where they should not, usually causing medical problems, గ్రంథి, శరీరముపై కలిగెడు కాయ. 2) a swelling. [*L.*, fr. *tumere.* to swell.], వాపు, ఉబ్బు.

**tu'mult,** **(ట్యూమల్ట్)** 1) *n.* a confused situation in which there is usually a lot of noise and excitement, often involving large numbers of people, అల్లరి, కలత, దొమ్మి, అల్లకల్లోలము, కలకము, గడబిడ. 2) uproar, hubbub, కోలాహలం, గడబిడ. 3) a state in which one's thoughts or feelings are confused, గందరగోళ స్థితి.

***synonyms :*** agitation, disorder, riot.

***antonyms :*** calm, order, quiet.

**tu'mul'tuous,** (ట్యూమల్‌చ్యుఅస్) 1) *a.* very loud; involving strong feelings, especially feelings of approval, అల్లరితో గూడిన, దొమ్మియైన, అల్లకల్లోలమైన. 2) noisy, turbulent, కలకలముతో గూడిన.

**tune,** ★★ (ట్యూన్) 1) *n.* melody, రాగము. 2) a piece of music; rhythmical succession of musical tones; air or melody, మేళనము, సర్వైక్యము, సమతాళము; స్తుతి. 3) proper condition, ఐకమత్యము, సమ్మతము. 4) – *vt.* to adjust to the proper pitch; put in tune, సుతికూర్చు, వాద్యమును సరిపుచ్చు. 5) adjust, పాడు; చక్కపఱచు. 6) to adapt or adjust so as to be in harmony, సుతి సమతాళములో ఉండునట్లు అమర్చు. 7) –*v.i.* to give forth a musical sound; sound, సంగీత ధ్వనిని ఇచ్చు.

**tune'ful,** (ట్యూన్‌ఫుల్) 1) *a.* musical, melodious, శ్రావ్యమైన, మధుర స్వరమైన. 2) producing musical sounds, సంగీత ధ్వనులను ఉత్పత్తిచేయు, పుట్టించు.

**tune'less,** (ట్యూన్‌లెస్) *a.* inharmonious. without tune; not musical; unmelodious, అపస్వరమైన, అశ్రావ్యమైన.

**tu'nic,** (ట్యూనిక్) 1) *n.* a woman's garment, usually belted, extending below the waist or over the skirt, ఒక విధమైన లోపలి ఉడుపు. 2) a garment like a shirt or gown, worn by both men and women in ancient Greece and Rome, ప్రాచీన గ్రీసు, రోములో స్త్రీలు, పురుషులు కూడా ధరించెడి ఒక రకమైన ఉడుపు.

**tun'moot,** (టన్‌మూట్) *n.* నగర, గ్రామసభ.

**tun'nel,** (టనెల్) 1) *n.* an underground passageway, as for automobiles, trains or persons on foot, a subterranean passage, భూమిలోపలి త్రోవ, సొరంగము, కొండ మొ. వానిలో తొలచిన త్రోవ. 2) funnel, సీసాలలో ద్రవ ద్రవ్యములు పోయనుపయోగించెడు గరగ. 3) the shaft or flue of a chimney, పొగ గొట్టము యొక్క పొగ పోవు గొట్టపు భాగము. 4) a passageway dug into the earth by an animal as a means of getting into or out of its burrow, నేలలోనికి పోవుటకు ఒక జంతువు త్రవ్విన గొట్టము వంటి మార్గము, సొరంగము.


tunnel

**tur'ban,** (ట(ర్)బన్) 1) *n.* a scarf wound around the head or around a cap, worn by Sikhs and certain others who are of Asian origin, తలపాగ. 2) a small hat with little or no brim, worn by women and children, స్త్రీలు, పిల్లలు ధరించే అంచులేని చిన్న టోపీ.

**tur'baned,** (టాబన్డ్) *a.* wearing a turban, తలపాగ గల.

**tur'bid,** (టాబిడ్) 1) *a.* not clear; cloudy; muddy, మడ్డిగానున్న, మస్టు కలిసిపోయిన, బురదగానున్న, పంకిలమైన, స్వచ్ఛముగా లేని. 2) thick; dense; dark, మందమైన, దట్టమైన, నల్లని. 3) confused or disordered, క్రమ ఏర్పాటు లేని, అస్తవ్యస్తముగా ఉన్న.

*synonyms :* dim, foggy, impure..

*antonyms :* clear, pure, transparent.

**tur-bid'ity,** (టాబిడిటి) *n.* the condition of being turbid, మడ్డి, మస్టు.

**tur-bid'ness,** (టాబిడినెస్) muddiness, foulness, కలిసియుండుట.

**turbil'lion,** (టాబిలియన్) *n.* a whirl, vortex, సుడి.

**turbina'ceous,** (టాబినాసియస్) 1) *a.* turfy, పచ్చికతో. 2) peaty, గాబుతో నిండియున్న.

**tur'bit,** (టాబిట్) *n.* a domestic pigeon having white body, coloured wings and short beak, తెల్లనిదేహము రంగుల రెక్కలు పొట్టి ముక్కు గల ఒక జాతి పెంపుడు పావురము.

**tur'bith,** (టాబిత్) *n.* a preparation of the roots of an Asian plant of the morning-glory family, similar to jalap, formerly used as a cathartic, తెగడ వేరు.

**tur'bot,** (టాబట్) 1) *n.* a large European flatfish, much valued for food, చందువాయి చేప. 2) any one of various plectognath fishes, having strong spines on the dorsal fin, ఒక రకపు చేప.

**tur'bulence,** (టాబ్యులన్స్) 1) *n.* turbulent condition; disorder; tumult; commotion, కలత, అల్లరి, కలహము, క్షోభము. 2) (Meteorology) an eddying motion of the atmosphere, interrupting the flow of wind, గాలి ప్రవాహాన్ని ఆపివేస్తూ వీచే సుడిగాలి.

**tur-bulent,** (టాబ్యులంట్) 1) *a.* causing disturbance or commotion; disorderly; unruly; violent, అల్లరిగానున్న, కలహములు కలిగియున్న, కలతగానున్న, సంక్షోభముగా నున్న; లొంగని, అల్లరిచేసెడు. 2) characterized by violent disturbance or commotion; violently disturbed or agitated; troubled, తీవ్ర గందరగోళం, కలతలతో ఉన్న, తీవ్రంగా నలతతో చలించిపోయిన, ఇబ్బంది గల.

*synonyms :* agitated, furious, riotous.

*antonyms :* calm, quiet, obedient.

**turf,** (టాఫ్) *n.* the upper surface of the soil covered with grass and other small plants, including their roots and the soil clinging to them; sod, పచ్చిక మొ. వాని వేళ్ళతో నిండియుండు భూమి యొక్క ఉపరిభాగము. 2) sward, శాద్వలము.

**turf'y,** **(టాఫీ)** 1) *a.* covered with turf; grassy, పచ్చిక వేళ్ళతో నిండియుండు. 2) like peat; full of peat, మట్టితో కప్పబడియున్న.

**tur'gid,** **(టాజిడ్)** *a.* puffed out; swollen; bloated; distended, ఉబ్బిన, వాచిన.

***synonyms :*** bloated, extravagant, swollen.
***antonyms :*** flat, simple, tacit.

**tur'gid'ity,** **(టాజిడిటి)** *n.* a swollen state, turgid condition or quality; tumidity, ఉబ్బు, వాపు.

**turk,** ⋆ **(టాక్)** 1) *n.* person born or living in Turkey, తురక, తురుష్కుడు, టర్కీలో పుట్టిన మహమ్మదీయ వ్యక్తి. 2) a very bad-tempered or unmanageable man, తీవ్ర మనస్తత్వం ఉండి ఏ మాత్రం లొంగని వ్యక్తి.

**tur'key,** **(టాకీ)** 1) *n.* either of two large wild American birds with a bare head and neck and brown plumage, related to the pheasants, సీమకోడి. 2) the flesh of the turkey, used for food, సీమకోడి మాంసము. 3) a very stupid or incompetent person, బుద్ధిహీనుడైన అసమర్థపు వ్యక్తి. 3) the guinea fowl, గిన్నె కోడి.

**tur'meric,** **(టామరిక్)** *n.* a yellow powder prepared from the aromatic rhizome of an East Indian plant, పసుపు.

**tur'moil,** **(టామొయిల్)** 1) *n.* a condition of agitation or commotion; disturbance; tumult, కలత, అల్లరి, సంక్షోభము, గడ బిడ. 2) trouble, తొందర, శ్రమ.

**turn,** ⋆⋆⋆ **(టాన్)** 1) *vi.* to move around as a wheel does; rotate; revolve, తిరుగు, గుండ్రముగా తిరుగు, గిరగిర తిరుగు. 2) to move part way around in this way, ఆడు, చలించు. 3) terminate, మారిపోవు, వేరు పదార్థమై పోవు; అంతమగు, పర్యవసించు. 4) to become sour or tainted; రంగుమారు, to change colour, పులిసిపోవు. At last it turned out true = తుదకు అది నిజమని ఏర్పడినది. 5) –*vt.* defect, త్రిప్పు. 6) to cause to move around as a wheel does; rotate, move, గుండ్రముగా త్రిప్పు, ఆడించు. 7) to give a new direction to, alter, మార్చు, రూపము మార్చు, వేరు పదార్థముగా జేయు. 8) shape in a lathe, ప్రాను. మొ. వానిని తరిమొనబెట్టు. 9) to shape, especially into a rounded form on a lathe, లేత్ (తరిమొన) యంత్రము మీద గుండ్రని ఆకారములోనికి మారు. 10) to change from one language or form of expression to another, ఒక భాష లేక రూపం నుంచి రెండవ రూపంలోనికి మారు. 11) translate; render, అనువాదం చేయు. 12) to cause or command to go; drive; send, వెళ్లమని అనుజ్ఞ ఇచ్చెను. t. about = వెనుకకు తిరుగు. t.up= వచ్చు, t.into = (మరియొకటిగ) మారు, t, back వెనుకకు మరలు. t.round = ఎదురుతిరుగు, t. towards = అభిముఖముగ తిరుగు. t.over = దొర్లించు, t. the head of = తల తిరుగునట్లు చేయు, 13) *n.* deflection, తిరుగు. 14) rotation, గుండ్రముగ తిరుగు. 15) change, మార్పు. 16) bend, వంక. 17) an opportunity in rotation, పనులు మొ. వానిలో ఒక్కొక్కని వంతు. 18) form, రూపు, ఆకారము, రీతి, ఇష్టము, అభిరుచి. 19) inclination, ఆవశ్యము, అక్కర, కావలసినది, by t-s = వంతుల ప్రకారము, do one a good or a bad t. = ఒకనికి ఉపకారముగా గాని లేక అపకారము గాని చేయుట.

**turn'coat,** **(టాన్‌కోట్)** *n.* somebody who abandons or betrays a group or cause and joins the opposing side, స్వపక్షత్యాగి.

**turn'er,** **(టానర్)** 1) *n.* a person or thing that turns, తరిమొనపట్టువాడు. 2) somebody whose job involves operating a lathe, తరిమొన యంత్రముపై పనిచేయువాడు.

**turn'ery,** **(టానరి)** 1) *n.* the art or work of a turner, తరిమొన. 2) place where articles are made on a lathe; turner's workshop, తరిమొన పట్టు ప్రదేశము.

**turn'ing,** ⋆ **(టానింగ్)** 1) *n.* a movement about an axis or center; rotation, bend, తిరుగుట; వంక. 2) a place or point where a road, path, or other way turns or turns off, corner, మూల. 3) turnings, తరిమొన; తరిమొన పట్టునప్పుడు పడు తునకలు లేక చీలికలు.

**tur'nip,** **(టానిప్)** *n.* a large, fleshy, roundish root of either of two plants, eaten as a vegetable, ఒక దినుసు దుంప.

**turn-key,** **(టాన్‌కి)** 1) *n.* a person who has charge of the keys of a prison, jail or the like; keeper of a prison; jailer, చెఱసాల యొక్క బీగములు పదిలము చేయువాడు. 2) – *adj.* of or having to do with supplying a complete product by contract, especially in the building trades, where on the day the contractor completes the job the owner merely need turn the key of the door, కాంట్రాక్టు ద్వారా ఒక పనిని పూర్తి చేయుట లేక మొత్తం ఉత్పత్తిని సరఫరాదారుడే సరఫరా చేయవలెను.

**turn-pike,** **(టాన్‌పైక్)** 1) *n.* a road that has, or used to have, a gate where toll is paid; toll road, రహదారి శుల్కము చెల్లింపవలసిన గేటు గల మార్గము, టోల్‌రోడ్డు. 2) a gate where a toll is paid, శుల్కం చెల్లించే గేటు. 3) toll-gate, శుల్కం చెల్లింపు గేటు.

**turn'stile',** **(టర్న్‌స్టైల్)** 1) a post with bars that turn, బండ్లు మొ. వానికి సుంకము పుచ్చుకొను తావున త్రోవకడ్డముగా వేసియుండు తలుపు వంటిది. 2) set in an entrance or exit; toll-gate; మనుష్యులు పోను వీలై పశువులు పోవల్లకాని పలకలతో ఏర్పరచిన ఒక విధమైన త్రోవ, అడ్డము, ఇరుకుమ్రాను.

**tur'pentine,** **(టర్పన్‌టైన్)** 1) *n.* a mixture of oil and resin obtained especially by tapping any of certain pine trees, కర్పూర తైలము, దేవదారు చెట్టు బంక. 2) – *vt.* to treat, mix, or smear with turpentine, కర్పూర తైలముతో మర్దించు. t. oil = కర్పూర తైలము అనబడునది.

**tur'pitude,** **(టాపిట్యూడ్)** *n.* depravity, shameful character; wickedness; baseness, దుష్టత్వము, దుర్మార్గము.

**tur'quois,** **(టాక్వొయిజ్)** *n.* a clear, soft blue or greenish-blue stone, వైడూర్యము.

**tur'ret,** **(టరిట్)** 1) *n.* a rounded addition to an angle of a building, frequently containing a spiral staircase, చిన్న గోపురము. 2) a small tower, often on the corner of a building, చిన్న గోపురము. 3) a tall tower on wheels, formerly used to scale the walls of castles and forts, కోటగోడలను పడగొట్టే చక్రాలున్న పెద్ద చట్రము.

**turtle,** **(టటల్)** 1) *n.* tortoise, a reptile having a toothless, horny beak and a soft body enclosed in a hard shell, తాబేలు. 2) – *v.i.* to catch or seek to catch turtles, తాబేళ్ళు పట్టు.

**tush,** **(టష్)** *inter.* pshaw ! ఛీ!

**tusk,** **(టస్క్)** 1) *n.* very long, pointed, projecting tooth, (కొన్ని జంతువుల) కోర, దంష్ట్రము, దంతము. 2) – *v.t.* to wound with a tusk; gore, కోరతో గాయపరచు.

**tusked,** **(టస్క్‌డ్)** *a.* having tusks, కోరలు గల దంతము.

**tusk'y,** **(టస్కీ)** having tusks, దంతములు గల.

**tus'sle,** **(టస్ల్)** 1) *n.* a vigorous or disorderly conflict; severe struggle or hard contest, కలియబడుట, పోట్లాట. 2) – *vi.* struggle, scuffle, కలియబడుట, పోట్లాడుట.

**tut,** **(టట్)** *interj,* tush ! ఛీ ! తూ!

**tu'telage,** **(ట్యూటిలిజ్)** 1) *n.* the office or function of a guardian; guardianship; protection, సంరక్షణ, పోషణము; సంరక్షణములో ఉండుట, బాల్యావస్థ. 2) the condition of being in the charge of a guardian or tutor, సంరక్షకుని సంరక్షణలో ఉండుట.

**tu'telar,** **(ట్యూటిలర్)** *a.* having the position of guardian, especially protecting or watching over a particular person, place or thing, సంరక్షణ చేసెడు.

**tu'telary,** **(ట్యూటిలరి)** of a guardian; protective. a t, సంరక్షకుని యొక్క. deity = ఇష్టపడు దేవత, కులదేవత.

**tu'tenag,** **(ట్యూటెనాగ్)** *n.* a whitish alloy of chiefly zinc, copper and nickel, తుత్తునాగము, యశదము,

**tu'tor,** ★★ **(ట్యూట(ర్))** 1) *n.* guardian, సంరక్షకుడు. గురువు, ఉపాధ్యాయుడు, a person who is attached to a household or employed by a family as a private teacher; శిక్షకుడు, పరీక్షలకు తయారు చేయువాడు. 2) a person (not necessarily professionally connected with a college, university, or school) engaged by students to help them prepare for examinations, సంరక్షకుడు. 3) – *vt.* to give special or individual instruction to; teach; instruct, సంరక్షణ చేయు; చదువుచెప్పు; నేర్పు. 4) to admonish or reprove, శిక్షించు, హెచ్చరించు. 5) –*v.i.* to be taught by a tutor; study under a tutor, శిక్షకునిచే బోధన జరుపబడు.

**tu'torage,** **(ట్యూటరిజ్)** *n.* the position, rank or duties of a tutor, సంరక్షణ; ఉపాధ్యాయత్వము.

**tu-to'ress,** **(ట్యూటరెస్)** *a.* a woman tutor, సంరక్షకురాలు, చదువు చెప్పు స్త్రీ.

**tu-to'rial,** **(ట్యూటోరియల్)** *a.* of or having to do with a tutor, సంరక్షకుని లేక ఉపాధ్యాయుని సం.

**tu'trix,** **(ట్యూట్రిక్స్)** 1) *n.* a female guardian, సంరక్షకురాలు. 2) a female tutor, an instructress, చదువుచెప్పు స్త్రీ.

**tut'ti,** **(ట్యూటి)** 1) *a.* all; all (voices or instruments) together, అందరు కలిసి మేళముగా పాడిన. 2) written for or performed by all voices or instruments together, అన్ని వాయిద్యాలు, కంఠస్వరాలు ఒకేసారి పాడటానికి వీలుగా వ్రాయబడిన. 3) –*n.* a passage or movement performed by all voices or instruments together, మేళపాట, బృందగానము.

**tut'ti-frut'ti,** **(ట్యూటిఫ్రూటి)** 1) *n.* a preserve of mixed fruits, మంచుగడ్డతో పంచదార (చక్కెర) పాకములో ఊరవేసిన పలుజాతి పండ్లముక్కలు. 2) – *a.* flavoured with or containing mixed fruits, రకరకాల పండ్లతో కలిపి చేసిన.

**'tutu,** **(టుటు)** *n* : stiffened skirt of a dancer, నర్తకి ధరించే పొట్టి బిగువు లంగా.

**twad'dle, (ట్వాడల్)** 1) *n.* silly, feeble, tiresome talk or writing, పిచ్చి మాటలు. 2) – *vi. & vt.* to talk or write in a silly, feeb

le, tiresome way, పిచ్చిమాటలాడు.

**twain, (ట్వేయిన్)** *a. & n.* two, రెండు; ఇద్దరు.

**twang, (ట్వాన్గ్)** 1) *n.* టంకారము, వింటినారి యొక్క ధ్వని; a sharp, ringing sound; ఒక విధమైన ముక్కుతో చేయు ధ్వని, a sharp, nasal tone. – *vi.* to cause to make a sharp, ringing sound; ముక్కుతో మాట్లాడు, to speak (words) with a sharp, nasal tone, టంకార ధ్వని చేయు. 11. – *v.i.* ముక్కుతో మాట్లాడిన ధ్వని కూర్చు, 12. టంకార ధ్వని చేయు, 13) to make a sharp, ringing sound, to shoot with a bow, బాణమువేయు.

**tweak (ట్వీక్)** *vt, vi* : pinch and twist sharply, (eg : *Mother tweaked the child's ear for doing mischief.*), గిల్లిమెలిపెట్టు.

**twee (ట్వీ)** *adj* : sweet, affectedly nice, మధురమైన, తెచ్చిపెట్టుకొన్న అందము గల.

**tweed, (ట్వీడ్)** 1) *n.* a woolen cloth with a rough surface, ఒక విధమైన బట్ట. 2) a suit, jacket or other coat or skirt made of this fabric, పై ఆచ్ఛాదన, కోటు మొదలైన ట్వీడుతో చేసిన వస్త్రము.

**twee'dle, (ట్వీడల్)** 1) *vt.* to produce thin or shrill, modulated sounds by playing on a fiddle, bagpipe or the like, coax, allure, మెల్లగా తాకు, లాలించు, మరలు, కొలుపు, వంచించు. 2) to pipe or whistle, as a bird, పక్షివలె ఈలవేసిన ధ్వనిచేయు.

**twee'zers, (ట్వీజర్జ్)** *n. pl.* small pincers for pulling out hairs and picking up small objects, చిమటా.

**twelfth, (ట్వెల్ఫ్త్)** 1) *a.* next after the 11th; last in a series of 12, పంద్రెండవ, ద్వాదశ. 2) –*n.* one or being one, of 12 equal parts, పంద్రెండవ భాగము.

**twelve, (ట్వెల్వ్)** *a. & n.* one more than 11; 12, పంద్రెండు; ద్వాదశకము.

**twelve'month, (ట్వెల్వ్మన్త్)** *n.* a period of twelve months; year, సంవత్సరము.

**twen'tieth, (ట్వెన్టీయిత్)** 1) *a.* next after the 19th; last in a series of 20, ఇరువదవ. 2) *n.* one or being one, of 20 equal parts, ఇరువదవ భాగము.

**twen'ty, (ట్వెన్టీ)** *a. & n.* two times ten; 20, ఇరువది.

**twice, ★★★ (ట్వయిస్)** 1) *adv.* two times; on two occasions, రెండు మారులు, రెండుసారులు. 2) two times in number, amount or value, రెండింతలు, రెట్టిగా.

**'twiddle (ట్విడల్)** *vt* : cause to rotate lightly, (eg : *He is twiddling his pencil as he thinks about the point.*), మెల్లగా త్రిప్పు.
●*n* : a twist; ఒక మెలిక, చుట్టు.

**twig, (ట్విగ్)** 1) *n.* a slender shoot of a tree or other plant; very small branch, చిన్నకొమ్మ, రెమ్మ; పుల్ల, పుడక. 2) a small branching division of a blood vessel or nerve, శాఖలుగా చీలుతున్న, రక్తనాళము లేక నరము. 3) – *vt.* to understand; comprehend, అర్థము చేసుకొను. 4) to look at; watch, గమనించు, చూచు. 5) to perceive; discern, వివేచించు, తెలుసుకొను.

**twig'gy, (ట్విగీ)** *a.* of, having to do with or resembling a twig or twigs; slender; slim, చిన్న రెమ్మతో నిండియున్న.

**twi'light', (ట్విలైట్)** 1) *n.* the faint light reflected from the sky before the sun rises and after it sets, సంధ్య వెలుగు, ముని చీకిటి, సంధ్యా వేళ, కను చీకటి. 2) a condition or period just after or just before full development, glory, understanding or other state, పూర్తి ఎదుగుదలకు, కీర్తి, అర్థం చేసుకొనుట మొదలగు పరిస్థితులకు కొద్ది ముందు సమయము. 3) – *a.* of or having to do with twilight, మునిమాపు వేళకు సంబంధించిన.

**twill, (ట్విల్)** 1) *n.* a cloth woven in raised diagonal lines by passing the woof threads over one and under two or more warp threads. Serge is a twill, ఒక విధమైన బట్ట లేక నేత. 2) – *vt.* to weave (cloth) in this way, ఒక విధమైన నేత నేయు.

**twin, ★★ (ట్విన్)** 1) *a.* being twins; born at the same birth; twins, అమడలు లేక కవల బిడ్డలలో నొకడు, ఒక్క సారి పుట్టిన ఇద్దరిలో ఒక బిడ్డ. 2) *pl.* being two persons or things which are very much alike or closely associated; forming a pair or couple, కవలలు; మిథున రాశి; బాగా ఒకే రకంగా ఉన్న లేక దగ్గర సంబంధం కల, ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన. 3) – *n.* one of two children or animals born at the same time to the same mother, ఒకే కాన్పుతో ఒకే తల్లికి జన్మించిన కవల పిల్లలు ఇద్దరిలో ఒకరు. 4) a composite crystal consisting of more than two, ఒకేసారి రెండు కంటే ఎక్కువగా ఉన్న సంయుక్త స్ఫటికము. 5) – *vi.* to give birth to twins, కవలలను ప్రసవించు. 6) to be coupled or joined, జంటగాచేయు, కలుపు. 7) – *vt.* to conceive or bring forth as twins or as a twin (with another), కవలలను గర్భము ధరించు లేక ప్రసవించు.

**twin bed, (ట్విన్ బెడ్)** a single bed that is one of a matching pair, usually 74 inches long and 39 inches wide, ఇద్దరి మంచం.

**twin'born', (ట్విన్ బోన్)** *a.* born a twin or twins; born at the same birth, ఒక్కసారి పుట్టిన కవలలుగా లేక జతగా పుట్టిన.

**twine, (ట్వైన్)** 1) *vt.* to twist together, పేను, పురివేయు, పెనవేయు. 2) wind, చుట్టు. 3) encircle, to wrap, wind or encircle, చుట్టుకొను. 4) to insert (one thing in or into another) with a twisting or sinuous movement, మెలిపెట్టి గట్టిగా మలుపులు తిప్పి ఒకదానిలో ఒకటి దూర్చు. 5) –*vi.* to wind or wrap around, పెనవేసికొను; కలయు. 6) to extend or proceed in a winding manner; meander, మెలిపెట్టిన విధంగా సాగు, పొడుగగు. 7) – *n.* a strong thread or string made of two or more strands twisted together, పెనసికొనుట, పేనుట. 8) a twisted thing, especially - a twist or turn in the course of anything; coil; convolution, గట్టిదారము, పురిత్రాడు, నూలు.

**twinge, (ట్విన్జ్)** 1) *n.* a sharp, pinching pain, often a momentary, local one, a darting pain, నొప్పి, పోటు, సలుపు. 2) – *vt.* to feel a sharp, pinching pain, నొచ్చు, సలుపు.

**twin'kle, (ట్విన్కల్)** 1) *vi.* to shine with quick little gleams; sparkle; glitter, మిణుకు మిణుకుమని ప్రకాశించు. 2) blink, మిణకరించు. 3) to close and open the eye or eyes quickly (voluntarily or involuntarily); blink, కళ్ళు తెరచికొని మూసికొను. 4) –*n.* a twinkling; sparkle; gleam; scintillation, మినుకు మిణుకుమనుట. 5) a quick motion of the eye; blink, (కను) రెప్పపాటు.

**twin'kling, (ట్విన్క్లింగ్)** 1) *n.* a little, quick gleam, కనురెప్పవేయుట. 2) a winking, మిణుకుమిణుకు మనుట. 3) a very brief period; instant; moment, రెప్ప పాటు, కాలము, నిమిషము. 4) – *a.* that twinkles, మిణుకుమిణుకుమనే.

**twirl, (ట్విర్ల్)** 1) *vt.* to revolve rapidly; spin; whirl, గిరగిర త్రిప్పు. 2) to turn around and around idly, ఊరకే గిరగిరా తిరుగు. 3) to twist; curl, త్రిప్పు. 4) – *vi.* to be twirled, గుండ్రము గాను వేగముగా తిరుగు. 5) – *n.* a twirling; spin; whirl; turn, గిరగిర తిరుగుట, 6) a twist; curl, సుడి. ఒక చుట్ట, మెలి. 7) a flourish, అభివృద్ధి చెందు.

**twist, ★★ (ట్విస్ట్)** 1) *vt.* to turn with a winding motion; revolve; rotate, పేను, పురిబెట్టు, మెలిపెట్టు, సులువ, వక్రముగా త్రిప్పు,చుట్టుకొను. 2) to wind; coil, మెలితిరుగు, చుట్టుకొను. 3) to wind together; entwine; interweave, రెండు కలిసి మెలితిరుగు చుట్టుకొను, కలిసి పెనవేసుకొను. 4) to give a spiral form to, సర్పిల ఆకారమును పొందు. 5) to force out of shape or place; contort, బలవంతముగా మారు, ఆకారం మారు. 6) to change the meaning of; distort, అర్థం మార్చు, రూపం చెడు. 7) to make (a ball) go around while moving in a curved direction, గుండ్రముగా తిరిగేటప్పుడు బంతి గుండ్రంగా తిరుగు. 8) – *vi.* to turn around, పెనవేసికొను, మెలిపడు. 9) to move with a spin, భ్రమణముతో తిరుగు. 10) – *n.* a curve; crook; bend, పురి, మెలి, తిరుగుడు, వంక. 11) thread, cord, నూలు, దారము. 12) the act or process of twisting or condition of being twisted, మెలిక, మెలిపెట్టుట. 13) any thing given shape by twisting in its manufacture, especially - a small loaf or roll made of a twisted piece of dough, తయారీలో మెలికపెట్టి తయారగునది.

**twit, (ట్విట్)** 1) *vt.* to jeer at; reproach; taunt; tease, దెప్పు, తప్పు చూపించి నిందించు లేక హేళనచేయు. 2) – *n.* a reproach; taunt, నిందన, తిరస్కారం.

**twitch, (ట్విచ్)** 1) *vt. & vi.* to move with a quick jerk, pluck, snatch, తటాలున లాగు లేక ఊడ్చు, పీకు, గుంజు. 2) – *n.* a short, sudden pull or jerk, లాగుట, ఊడ్చు. 3) a slight, involuntary movement of a muscle or a quick, jerky movement, నరములలో కలుగు అసంకల్పిత ప్రతీకార చర్య.

**twit'ter, (ట్విట(ర్))** 1) *n.* a half suppressed laugh, giggle, ముసిముసి నవ్వు. 2) a succession of light sounds made by birds, పక్షులు చేయు కిచకిచ ధ్వని. 3) – *vi.* to utter a succession of light sounds, కిచకిచలాడు ధ్వనిచేయు. 4) to sing, talk, or chatter rapidly in a small or tremulous voice, చిన్న ధ్వనితో పాడు, మాట్లాడు లేక వేగంగా ధ్వనులు చేయు. 5) – *vt.* to utter or express by twittering, ముసిముసి నవ్వు వంటి ధ్వనులతో చెప్పు, పలుకు. 6) to twit; tease, ముసిముసిగా నవ్వు, ఏడిపించు.

**twit'twat, (ట్విట్ట్వాట్)** *n.* the house sparrow, ఊరపిచ్చిక.

**two, ★★★ (టూ)** 1) *a, & n.* one more than one; 2, రెండు ద్వయము; ఇద్దరు. 2) a set of two persons or things, రెండు వస్తువులు లేక వ్యక్తులు.

**two'fold', (టూఫోల్డ్)** *a & adv.* two times as much or as many; twice as great; double, రెండింతలు రెట్టింపు.

**two-seat'er, (టూ సీట(ర్))** *n.* a car or airplane with a seat for two persons, ఇద్దరు కూర్చుండుటకు ఏర్పడిన మోటారు బండి.

**ty'che, (టైకి)** *n.* (Greek Mythology) the goddess of fortune, identified with the Roman goddess Fortuna, (యవనుల) లక్ష్మి.

**tychism, (టైకిజమ్)** *n.* అకస్మికత్వవాదము.

**ty'ing, (టైయింగ్)** *pr. p of tie.* to fasten with string, cord, rope or the like; bind, కుట్టుట; ముడివేయుట.

**tym'panum, (టింపానమ్)** 1) *n.* eardrum, a thin membrane across the middle ear that vibrates when sound waves strike it; tympanic membrane, చెవి గూబ; కర్ణభేరి. 2) the diaphram in a telephone, టెలిఫోనులో విభాజక పటలం. 3) a slab or wall between an arch and the horizontal top of a door or window below, అర్చికి అడ్డంగా ద్వారంపైన కిటికీ క్రింద ఉండే పలక లేక గోడ.

**typ'al, (టైపల్)** *a.* fr. of *type.* of or related to type, అచ్చుకు లేక గుర్తుకు సంబంధించిన.

**type,** ★★★ **(టైప్)** 1) *n.* mark, ముద్ర, అచ్చు. 2) something having symbolical significance; symbol; emblem, sign, గురుతు, చిహ్నము. 3) a perfect example of a kind, class or group; model; pattern; exemplar, ఉదాహరణము, మాదిరి లేక రకము లేక జాతిని తెలుపునది. 4) a piece of metal or wood having on its upper surface a raised letter, figure or other character, for use in printing; letter (used with an article and having a plural), అచ్చక్షరము, ముద్రాక్షరము. 5) a person or thing having the characteristics of a kind, class, or group; representative specimen; example; illustration, ఒక ప్రత్యేక విధమునకు చెందిన వ్యక్తి, వస్తువు. 6) – *a.* of, having to do with or relating to a type, ప్రత్యేక విధమునకు సంబంధించిన. 7) for a type or types, especially printing types (collectively), విధము, కొరకు. 8) – *v.t.* to write with a typewriter; typewrite, టైపు రైటరుతో వ్రాయు.

**ty'phoid, (టైఫాయిడ్)** 1) *a. & n.* of or having to do with typhoid fever, విషజ్వరము. 2) like typhus, as a stuporous state in certain fevers, విషజ్వరము వంటి కొన్ని జ్వరములలో విషజ్వరము వంటి గుణములు గల.

**ty'phoon, (టైఫూన్)** 1) *n.* a violent cyclone or hurricane occurring in the western Pacific, chiefly during the period from July to October, తుఫాను, జంఝూవాతము. 2) any violent storm, తీవ్ర తుఫాను ఏదైనా.

**ty'phus, (టైఫస్)** *n.* an acute, infectious disease characterized by high fever, extreme weakness, dark-red spots on the skin and stupor or delirium. It is caused by a rickettsia carried by fleas, lice, ticks or mites, విషజ్వరము.

**typ'ical,** ★★★ **(టిపికల్)** 1) *a.* being a type; representative, మోస్తరు లేక మాదిరిని తెలిపెడు. 2) of or having to do with a type or representative specimen; characteristic, ఉదాహరణమైన, రకము లేక జాతిని తెలిపెడు.

**typ'ify, (టిపిఫై)** 1) *vt.* to be a symbol of, మాదిరి చూపు. 2) to have the common characteristics of; exemplify, ఉదాహరణము వలన తెలుపు. 3) to indicate beforehand, ముందుగానే సూచించు.

**typist, (టైపిస్ట్)** 1) *n.* a person who operates a typewriter; person trained in typewriting, టైపు రైటింగ్ యంత్రముతో టైపుచేయువాడు. 2) a person whose occupation is typing, టైపు చేయుట వృత్తిగా గల వ్యక్తి.

**typo, (టైపొ)** *n. (Pl.n. – Pos).* typographical error, టైపు చేయుటలో దొర్లిన తప్పు.

**ty-pog'rapher, (టైపొగ్రాఫ(ర్))** *n.* printer, a person whose business or work is printing or setting type, అచ్చు వేయువాడు.

**ty'po-graph'ic, (టైపోగ్రఫిక్)** – cal, *a.* of or having to do with printing or typing, అచ్చు సంబంధమైన.

**typographical error, (టైపొగ్రాఫికల్ ఎర(ర్))** a printing error such as a mis-spelled word that results from striking the wrong key or keys on a key board, టైపు చేయుటలో దొర్లిన దోషము.

**ty-po'graphy, (టైపొగ్రఫి)** 1) *n.* the art, practice or process of printing with type; work of setting and arranging type and of printing from it, అచ్చువేయుట. 2) the arrangement, appearance or style of printed matter, ముద్రించిన విషయ ఏర్పాటు, రూపము, శైలి.

**typ'olite, (టైపొలైట్)** *n.* a stone or fossil with the impression of a plant or animal, చెట్ల తాలూకు గాని జంతువుల తాలూకు గాని ముద్రపడిన ప్రాచీన శిల (శిలాజము).

**ty'ponsm, (టైపొన్జ్మ్)** *n.* a name based on a type as a type or species, జాతిపేరు.

**ty'ran'nic, ty-ran'nical, (టైరా'నిక్, టైరా'నికల్)** 1) *a.* of or having to do with a tyrant, క్రూరమైన, ప్రజోపద్రవము చేసెడు. 2) like a tyrant; arbitrary; cruel; unjust, హింసించెడు, నిర్దయాత్మకమైన.

**tyr'annize, (టైరనైజ్)** 1) *vi. & vt.* to use power cruelly or unjustly; behave like a tyrant, క్రౌర్యము చేయు, ప్రజాపీడనముచేయు. 2) oppress, బాధించు, హింసించు, దుఃఖపెట్టు. 3) – *v.t.* to rule cruelly; oppress, క్రూరముగా పాలించు, అణచివేయు.

**tyrannosaurus, (టైరనసారస్)** *n.* a huge, prehistoric, flesh-eating dinosaur that lived in North America and walked on its two hindlimbs. It existed in the late Cretaceous period, ఒకానొక యుగములో నివసించిన మాంసాహార మృగము.

**tyr'annous, (టైరనస్)** tyrannical, క్రూరమైన, హింసాత్మకమైన.

**ty'r'anny, (టైరని)** 1) *n.* the government, position, rule or term of office of an absolute ruler, క్రూరప్రభుత్వము, ప్రజోపద్రవము, ప్రజా పీడనము. 2) cruel or unjust use of power, బాధించుట, హింసించుట.

**ty'rant, (టైరంట్)** 1) *n.* person who uses his power cruelly or unjustly, క్రూరుడైన రాజు, ప్రజాపీడనము చేసెడు రాజు. 2) one who treats those under his control tyrannically; despot, తనపాలన క్రింద గల ప్రజల యెడ క్రూరంగా ప్రవర్తించే వాడు. 3) despotical ruler, హింసించుపాలన చేయువాడు. 4) cruel master, నిర్దయాత్మకుడు.

**tyrant flycatcher, (టైరంట్ఫ్లైకాచ(ర్))** anyone of a family of American flycatchers, such as the kingbird, phoebe and least flycatcher, ఈగలను, కీటకములను పట్టి తిను ఒకజాతి పక్షులు.

**tyrian-purple, (టిరియన్ పర్పుల్)** *adj.* of the colour tyrian purple; bluish-red, నీలంతో కూడిన ముదురు ఎరుపు రంగు.

**tyre, ★★ (టై(ర్))** 1) *n.* a circular hollow band of rubber fitted around the edge of a vehicle's wheel to ease movement and help absorb bumps in road surfaces, వాహన చక్రాలకు తొడుగు రబ్బరు కవచము. 2) a circular band of rubber fitted to a wheel's edge, గట్టి రబ్బరు తొడుగు. 3) a band of metal fitted for reinforcement to the rims of wheels on various vehicles. Eg. hand carts and railway carriages, లోహపు తొడుగు.

**ty'ro, (టైరొ)** *n.* a beginner in learning or doing anything; novice, ఏ విద్యగాని పనిగాని క్రొత్తగా నేర్చుకొననారంభించిన వాడు.

**tyrosinase, (టైరోసినేజ్)** *n.* an enzyme present in vegetable and animal tissues, జంతు వృక్షకణాలలో ఉండు ద్రవము.

**tyrosine, (టైరోసిన్)** *n.* a white, crystalline amino acid produced by the hydrolysis of a number of proteins, such as casein. It is a constitutent of cheese, తెల్లని, స్ఫటిక రూపంలో ఉండే ఎమినో ఆమ్లం, ఇది జున్నులోని ఒక అనుఘటకము.

**tzigane or tzigane, (జిగేన్)** *n.* a kind of fast folk dance, performed originally by the Hungarian Gypsies, ఒక విధమైన వేగంగా కదిలే జానపద నృత్యం.

**tzimmes, (జిమీస్)** 1) *n.* a casserole or stew made from a sweetened combination of carrots and other vegetables and fruits, కూరగాయల కలగలుపు పులుసు. 2) an uproar, గర్జన. 3) commotion, తిరుగుబాటు, అలజడి.

**U,** **(యూ)** 1) *n.* (pl. U's or Us.) the 21st letter of the modern English alphabet, ఆధునిక ఆంగ్లభాషలోని 21వ అక్షరము. 2) the shape of the letter 'U', 'U' అక్షరమువలె ఆకారముగలది. 3) a title of respect for a man used in Myanmar equivalent to 'Mr', పురుషునికి మియన్మార్ (బర్మా) దేశములో గౌరవ సూచక పదము.

**uakari,** **(ఆకారి)** *n.* a South American short tailed monkey that lives high in the forest canopy, seldom coming down on to the ground, దక్షిణ అమెరికాలోని దట్టమైన అడవులలో చెట్లపైనే ఉండే ఒక జాతి కోతి.

**'u'-bend,** **(యూబెండ్)** *n.* a U-shaped section of water pipe filled in a waste system. Eg. beneath a basin, to trap water and so to prevent the back flow of noxious vapours, 'U' ఆకారంలో వంచబడి ఉన్న నీటి గొట్టం.

**ubication,** **(అబికేషన్)** 1) *n.* the state of having place or local relation, స్థాననిర్దేశము. 2) location, స్థితి, స్థానం, నిర్ధారణ.

**ubi'ety,** **(అబియటి)** 1) *n.* condition in respect of place or location, సర్వవ్యాప్తి. 2) the quality of occupying a position in space, ఒక స్థానమును ఆక్రమించుట. 3) objective reality, వస్తుగత యదార్థము.

**u'biq'uitous,** **(యూబిక్విటస్)** 1) *a.* that is everywhere at the same time; present everywhere or seeming to be, సర్వ వ్యాప్తియైన, అంతట నున్న. 2) omnipresent, సర్వాంతర్యామి.

**u-biquity,** **(యూబిక్విటి)** 1) *n.* omnipresence, సర్వవ్యాప్తితము, అంతట ఉనికి. 2) the fact or capacity of being everywhere at the same time, ఒకే సమయంలో అంతట ఉండే గుణము. 3) the ability to be everywhere at once, వెంటనే ఎక్కడైనా ఉండగలశక్తి.

**u-boat,** **(యూబోట్)** *n.* a German submarine especially one used during World War I and II, జర్మనుల మొదటి రెండవ ప్రపంచ యుద్ధకాలపు జలాంతర్గామి.

**'u'bomb** **(యూబాం)** *n* : a uranium bomb, యురేనియం బాంబు.

**u'dal,** **(యూడల్)** *a.* appplied to land held solely by uninterrupted succession, with out feudal superior, వంశపరంపరగా ఒక మొఖాసాదారుని కుటుంబస్థుల అనుభవములో ఉన్న భూమికి సంబంధించిన.

**udder,** **(అడ(ర్))** *n.* the downward-hanging bag of cows, female goats, or certain other animals from which milk comes, ఆవు, మొ. వాని పొదుగు.

**uglify,** **(అగ్లిఫై)** *v.* to make something ugly; to disfigure it, వికారముగా చేయు, అందవిహీనంగా చేయు, రూపాన్ని చెడగొట్టు.

**ug'liness,** **(అగ్లినెస్)** 1) *n.* the quality or condition of being ugly, కురూపము. 2) ugly appearance, వికార స్వరూపము. 3) an ugly thing or feature, వికారమైన వస్తువు లేక ఆకారరూపం.

**ug'ly,** ★★ **(అగ్లి)** 1) *a.* very unpleasant to look at, కురూపియైన. 2) illshaped, వికార స్వరూపముగల. 3) unsightly, సుందరముకాని. 4) very bad or disagreeable, అందములేని. 5) offensive, ఏ మాత్రం బాగాలేని. 6) nasty, వికారంగా ఉన్న. 7) likely to cause trouble, ఇబ్బందిపెట్టే. 8) threatening, భయపెట్టే. 9) dangerous, ప్రమాదకరమైన. 10) – *n.* an ugly person or thing, కురూపియైన వస్తువులేక వ్యక్తి.

**ugly american,** **(అగ్లీ అమెరికన్)** an American living abroad who presents an unflattering image of Americans, especially by his insensitivity to the culture of other peoples, విదేశాలలో ఉంటూ, నివసిస్తున్న దేశసంస్కృతుల యెడ ఏ స్పందన లేక అమెరికాను గురించిన తక్కువ అభిప్రాయం కలిగించే అమెరికా దేశీయుడు.

***synonyms :*** disgusting, frightful, shocking.
***antonyms :*** beautiful, charming, pretty.

**ugly duckling,** **(అగ్లీ డక్లింగ్)** a young person, especially a girl, who lacks beauty, charm, or grace but later develops some or all of these qualities to a surpassing degree, అందము, ఆకర్షణ, హుందా తనం ఏమీ లేకుండా తరువాత కొంత వరకు ఈ గుణాలన్నింటినీ పెంపొందించుకొన్న యువవ్యక్తి ముఖ్యంగా అమ్మాయి.

**u'hlan,** **(యూలాన్)** 1) *n.* mounted soldier of a type first known in Europe in Poland, armed with a lance, (ప్రష్యాసేనలో) గుఱ్ఱపు దళమందలి రౌతు (బల్లెము మాత్రము పట్టుకొన్న రౌతు). 2) a member of the heavy cavalry in the former German army, ఇంతకు ముందటి జర్మనీ అశ్విక సైనికదళంలో సభ్యుడు.

**ukulele,** **(యుకలేలి)** *n.* a small guitar having four strings, నాలుగు తంత్రులుగల చిన్న గిటారు వాయిద్యం.

**ul'cer,** **(అల్సర్)** 1) *n.* an open sore on the skin, or within the body, on a mucous membrane, వ్రణము, పుండు, కుఋపు. 2) any corrupting influence, such as a moral sore spot or other corroding element, నైతికంగా దెబ్బతీసే లేక ఇతర విధంగా తినివేసే దుష్ట ప్రభావం.

**ul'cerate,** **(అల్సరేట్)** 1) *vi.* to affect or be affected with an ulcer, పుండగు, వ్రణమగు. 2) – *vt.* to form or be formed into an ulcer, పుండుచేయు.

**ul'cer-a'tion,** **(అల్సరేషన్)** 1) *n.* the act or process of ulcerating or condition of being ulcerated, పుండగుట, వ్రణము. 2) an ulcer or ulcers, వ్రణము లేక వ్రణములు.

**ul'cered,** **(అల్సర్డ్)** *a.* ulcerated, పుండయిన.

**ul'cerous,** **(అల్సరస్)** 1) *a.* having or affected with an ulcer or ulcers; exhibiting ulceration, పుండు సం., పుండయిన. 2) like an ulcer; characteristic of ulcers, వ్రణమువలె, పుండువలె ఉన్న.

**u'lema,** **(యులేమ)** 1) *n.* any one of several bodies of Moslem officials, scholars in the religion and law of Islam, మహమ్మదీయ మతగురువులు (–ల సమితి). 2) a Moslem theologian, మహమ్మదీయ మతపెద్ద. 3) scholar in Islamic law, మహ మ్మదీయ న్యాయశాస్త్రంలో పండితుడు. 4) mullah, ముల్లా.

**uli'tis,** **(అలిటిస్)** *n.* inflammation of the gums, పంటిచిగుళ్ల నొప్పి, రోగము.

**ul'lage,** **(అలిజ్)** 1) *n.* the quantity in a vessel lacks to be full, వెలితి, చాలమి. 2) the quantity of wine, brandy, or other alcoholic liquor, by which a cask or bottle falls short of being completely full, కొలపాత్ర పూర్తియగుటకు చాలకుండిన ద్రవ పదార్థపు కొలత. 3) (originally) such a quantity lost by leakage or absorption, and required to be made good to the buyer, కారిపోవటం లేక పీల్చుకోవటం చేత నిండుటకు కొరత పడిన ద్రవ పరిమాణం. 4) the quantity of any commodity, such as grain or flour, by which a bag or other container falls short of being full, సంచి మొదలైన ఏదైనా నిండటానికి భర్తీ చేయవలసిన పదార్థ పరిమాణం. 5) loss through spillage or sifting at the seams, కుట్లు పిగలటం, పొంగిపోవటం వలన కలిగిన నష్టం.

**ulna,** **(అల్నా)** *n.* the thinner, longer bone of the forearm, on the side opposite the thumb, ముంజేతిలోని రెండు ఎముకలలో లోపలి వైపునది, మూర ఎముక, కూర్పరాస్థి.

**ul'nar,** **(అల్నా(ర్))** 1) *a.* of or having to do with the ulna, ముంజేతిలోపలి ఎముక సం. 2) in or supplying the part of the forearm near the ulna, ముంజేతి భాగములోగల ఎముకలకు సంబంధించిన.

**ulo'sis,** **(అలోసిస్)** *n.* the process by which a scar is formed, మచ్చ ఏర్పడు విధము.

**ulster,** **(అల్స్టర్)** *n.* a man's loose heavy double-breasted overcoat, often worn with a belt, పురుషుని వదులుగా ఉండే బరువైన వక్షస్థలానికి అంటుకొని ఉండే చొక్కాపై ధరించే పైకోటు, ఇది ఎక్కువగా తోలుపటకాతో ధరించబడుతుంది.

**ulot'richous,** **(అలో(ట్రికోస్)** *a.* having woolly or kinky hair, బిరుసైన ఉన్నిగల.

**ul'te-rior,** **(అల్టీరియ(ర్))** 1) *a.* further, remoter, ఆవలి, మీది, పిమ్మటి, ఉత్తరోత్తరపు, దూరపు. 2) beyond what is seen or expressed, చెప్పిన వ్యక్తపరచిన వానిలో లేని. 3) intentionally concealed or kept in the background; hidden, ఇష్ట పూర్వకముగా దాచిన లేక వెనుకకు తోసిన, దాచి పెట్టబడిన.

**ultima,** **(అల్టిమ)** *n.* the last syllable of a word, ఒక పదంలోని చివరి ధ్వని.

**ultimacy,** **(అల్టిమసి)** *n.* the state or character of being ultimate, చిట్టచివరిది, చిట్టచివరి దశ.

**ul'timate,** ★★ **(అల్టిమేట్)** 1) *a.* coming at the end, కడపటి, తుదకైన అంతమందలి. 2) last, final, చివరి, అంత్య. 3) fundamental; basic; elemental, మఱి విభాగింపరాని, మూలమైన, ప్రాథమిక, ప్రథమమైన. 3) beyond which there is no advance or progress, అటుతరువాత, ముందుకు పోవుట, అంతులేని, చిట్టచివరి. 4) than which there is nothing greater; greatest possible, దాని కంటే గొప్పది లేని, ఉన్న అన్నింటిలో గొప్పదైన.

**ul'timately,** ★★ **(అల్టిమేట్‌లి)** *adv*, in the end; finally, తుదకు, కడపట.

**ul'ti-matum,** **(అల్టిమేటం)** 1) *n.* a final proposal or statement of conditions, acceptance of which is required under penalty of ending a relationship, negotiations, etc., or of punitive action, కడపటి తీర్పు, తుది వచనము, హెచ్చరిక, (సంధి మాటలాడుటలో ఒక పక్షమువారు) కడపటి నిష్కర్షగా చెప్పునది. 2) the final terms presented by one party in an international negotiation, rejection of which may lead to the breaking off of diplomatic relations or sometimes to a declaration of war, హెచ్చరిక.

**'ul'timo,** **(అల్టిమో)** *adv.* in or of last month, గతమాసం, కడచిన నెలలో.

**'ultimo'geniture** **(అల్టిమొజెనిచ(ర్))***n* : a system in which the youngest son has the right of inheritance, కడసారి సంతానానికి వారసత్వ హక్కు సంక్రమించే విధానము.

**ul'tra,** **(అల్ట్రా)** 1) *prep.* (in adjectives and nouns) extremely, అవతలి, మించిన, మిక్కిలి, అతి. 2) beyond a particular limit, ఒక హద్దుకు ఆవల. 3) –*n.* a person who holds extreme views, especially in politics. [L], తీవ్రవాది, రాజకీయాల్లో తీవ్ర భావాలున్న వ్యక్తి.

**'ultra-'centrifuge** **(అల్ట్ర సెంట్రిఫ్యూజ్)** *n* : a centrifuge that can spin at a very high speed, అసాధారణ వేగంతో తిరిగే సెంట్రిఫ్యూజ్ పరికరము.
*ultracentrifugal – adj;*

**ul'tradian** **(అల్ట్రేడియన్)** *adj* : having biological rhythms that recur more than once per day, రోజుకు ఒకటికంటే ఎక్కువసార్లు సంభవించునట్టి జీవక్రియా చక్రము.

**'ultrafil'tration** **(అల్ట్రఫిల్ట్రేషన్)** *n*: reverse osmosis, వ్యతిరిక్త ఆస్మొసిస్ చర్య.

**'ultra'high** **(అల్ట్రహై)** *adj* : of the highest degree (eg : *ultra high frequency.*), అత్యధికమై.

**ultraism,** **(అల్ట్రైజ్మ్)** *n.* extreme principle, opinion or measure, తీవ్రమైన సిద్ధాంతము, అభిప్రాయము లేక చర్య.

**'ultraist** **(అల్ట్రేస్ట్)** *n* : a person who holds extreme positions in politics, religion etc., రాజకీయాలు, మతం మొదలైన రంగాలలో తీవ్రవాద భావాలు గల వ్యక్తి.

**ut'tra-ma-rine',** **(అల్ట్రామరీన్)** *a.* situated beyond the sea, సముద్రమునకు ఆవలి.

**ultra-microscope,** **(అల్ట్రామైక్రోస్కోప్)** *n.* a powerful instrument for making visible particles too small to be seen in an ordinary microscope, అతిసూక్ష్మదర్శిని.

**ultra modern,** **(అల్ట్రామోడ(ర్)న్)** *adj.* very advanced in ideas, design, or techniques, అత్యంత ఆధునికమైన భావాలలో, రూప నిర్మాణంలో, లేక విద్యామర్మాలలో చాలా ముందుకుపోయిన.

**ul'tra-mun'dane,** **(అల్ట్రాముండేన్)** 1) *a.* coming from or lying beyond the earth or its solar system, ఈ ప్రపంచమునకు లేక గోళమునకుబయటి. 2) belonging or relating to heaven or the realm of the spirit and not the physical world, భగవంతునికి సంబంధించిన.

**'ultra'national** **(అల్ట్రనేషనల్)** *adj* : beyond the bounds of nationality, జాతీయతా హద్దులకు అతీతమైన.

**ultra-planet,** **(అల్ట్రాప్లానెట్)** *n.* a planet which comes from or lying beyond our solar system, రాశిబహిర్గత గ్రహము.

**ultrared,** **(అల్ట్రారెడ్)** *n.* (Physics) Situated beyond or below the red rays; as, the ultrared rays of the spectrum, which are less refrangible than the red, (భౌతికశాస్త్రం) అతి రక్తవర్ణము, ఎరుపువర్ణం కంటే తక్కువగా వక్రీభవనం చెందే వర్ణపటము యొక్క అతిరక్త వర్ణకిరణాల కంటే దూరంగా లేక క్రింద ఉండే ఎర్రరంగు కిరణాలు.

**ul'tra-relig'ious,** **(అల్ట్రా రెలిజియస్)** *a.* religious in the extreme; excessively religious or showing great devotion to religious rites and rituals, జాతి మతాచారములందు ఎక్కువ పట్టుదల గలిగియుండెడు.

**ultrasonic,** **(అల్ట్రా సోనిక్)** *adj.* relating to or producing ultrasound, అతిధ్వనిగల, శ్రవణాతీత ధ్వనికి చెందిన, అతి తీవ్రధ్వనికి సంబంధించిన లేక ఉత్పత్తిచేయు.

**'ultra'sound** **(అల్ట్ర సౌండ్)** *n* : a sound having a frequency higher than 20,000 vibrations per second, సెకనుకు ఇరవైవేల కంపనాలకు మించిన పౌనఃపున్యము గల శబ్దము.
***ultrasonics*** – *abs. n;* (study of ultra sound systems)

**ultrastructure,** **(అల్ట్రా స్ట్రక్చర్)** *n. biol* the molecular structure of cell organelles examined by electronmicroscopy, (జీవ) అతిరూపము, అతి సంపూర్ణ నిర్మాణము జీవ కణము అణునిర్మాణాన్ని ఎలక్ట్రాన్ సూక్ష్మదర్శిని ద్వారా పరీక్షించుట.

**ultra-violet,** **(అల్ట్రా వైలట్)** 1) *n.* of or having to do with the invisible part of the spectrum whose rays have wavelengths shorter than those of the violet and of the visible spectrum and longer than those of the X rays, అధిక నీలలోహిత, అధిక ఊదారంగు. *2) –a.* beyond the violet end of the visible spectrum, సప్త వర్ణ కిరణపట్టికలో ఊదారంగున కతీతముగ నున్న కిరణముల సం. 3) pert. to or using. radiation of wavelengths-less than those of visible light, దృశ్య కిరణములకంటె హ్రస్వతరంగ కిరణముల ప్రచారమును వినియోగించుకొనెడు.

**ultraviolet rays,** **(అల్ట్రావైలట్ రేస్)** the invisible rays in the part of the spectrum beyond the violet, అతినీల లోహిత కిరణములు.

**ultra vires,** **(అల్ట్రా వైరీజ్)** going beyond the powers granted by authority or by law, చట్టము లేక ప్రభుత్వమువారు ప్రసాదించిన అధికారములను ఉల్లంఘించిపోవు.

**ultra virus,** **(అల్ట్రా వైరస్)** *n.* a virus small enough to pass through an ultra filter, పరమ సూక్ష్మంగ జీవులు.

**ultra-zodiacal,** **(అల్ట్రా జొడియకల్)** *a.* going beyond the zodiac or lying beyond our zodiac, రాశిబహిర్గతమైన.

**ululate,** **(అల్యులేట్)** 1) *vt.* to howl or wail in grief or in jubilation, విచారంతో, ఎక్కువైన సంతోషంతో అరచి కేకలువేయు.

**umbel,** **(అమ్బెల్)** 1) *n.* a flower cluster in which stalks nearly equal in length spring from a common center Compound u = రెమ్మగుత్తి, Umbellate, ఏకస్థానజ పుష్పరాశి, గుత్తి, ఛత్రాకార స్తబకము. 2) *a.* (botany) of or like an umbel, ఏకస్థనాభికమైన.

**umber,** **(అమ్బ(ర్))** 1) *n.* a flower cluster in which all flowers spring from a common centre, ఏకనాభిక పుష్పగుచ్ఛము. 2) a dark brown or yellowish-brown colour used in paints; a brown or reddish brown, like either of these pigments, ఒక రంగు పదార్థం, ముదురు గోధుమ లేక పసుపు గోధుమ రంగులో ఉండి రంగుల తయారీలో ఉపయోగ పడు మట్టి. 3) grayling - a freshwater fish of northern regions, ఒక జాతి చేప, గోధుమ రంగు లేక ఎరుపు గోధుమరంగువంటి వర్ణములు. 4) umber bird, ఒక జాతి పక్షి. 5) brown or reddish-brown, గోధుమ రంగు లేక ఎరుపు గోధుమ. 6) – *v.t.* to stain or paint with umber, గోధుమరంగు వేయు. 7) –*a* made of brown colour, గోధుమ రంగుతో తయారుచేసిన.

**umbelliferous,** **(అమ్బలిఫెరస్)** adj, *bot* denoting or belonging to plants which typically have flowers arranged in umbels, (వృక్ష) పుష్పములు ప్రత్యేకంగా గుత్తులుగా ఉండే మొక్కలను తెలుపు లేక మొక్కలకు సంబంధించిన.

**um-bil'ic, um-bili'cal,** **(అమ్బలిక్, అమ్బలికల్)** *a.* pert. to the navel, U. cord, నాభి, బొడ్డు సం., 2) *n.* నాభినాడి, బొడ్డుత్రాడు.

**um'bra,** **(అమ్బ్రా)** *n.* the shadow of a planet, the completely dark shadow cast, as by the earth or moon, during an eclipse, గ్రహము యొక్క నీడ లేక ఛాయ.

> **NOTE :** The moon casts its shadow on the earth forming a dark shady place and it is called *umbra*. Similarly the earth casts its total shadow on the moon. Thus the *umbra* is the cause of an eclipse. The solar eclipse is caused by the moon's shadow on earth and the lunar eclipse is caused by the earth's shadow on the moon.

**um-brage,** **(అమ్బ్రిజ్)** 1) *n.* the foliage of trees or vines, providing shade, నీడ, ఛాయ. 2) suspicion that one has been slighted or injured, అనుమానము, అసూయ. 3) feeling offended; resentment, అవమాన పడినట్టి భావము. 4) offence, కోపము. 5) a faint likeness, కొద్దిపాటి పోలిక. 6) shadowy outline or indication, నీడవంటి బాహ్యాకార రేఖ లేక సూచన.

***synonyms :*** anger, displeasure, resentment.
***antonyms :*** calm, patience, shadow.

**um-brageous,** **(అమ్బ్రిజియస్)** 1) *a.* shady, నీడవలె. 2) shaded, నీడ నిచ్చెడు. 2) likely to take offense, విరోధము పెట్టుకొను. 3) easily insulted, తేలికగా అవమాన పరచిన. 4) covered over or surrounded by that which cuts off light, కాంతిని రానీ యని, దానిచేత కప్పబడిన లేక చుట్టబడిన. 5) some what dark, కొంత వరకు చీకటిగా ఉన్న. 6) shaded, నీడలు ఉన్న.

**um-brel'la,** ★ **(అమ్బ్రెలా)** *n.* a light, portable, folding frame covered with cloth or plastic, used as a protection against rain or sun, గొడుగు, ఛత్రము.

**umpirage,** **(అంపిరిజ్)** 1) *n.* the office or authority of an umpire, మధ్యస్థుని కార్యాచరణము లేక అధికారము. 2) the decision of an umpire; arbitrament, మధ్యస్థుని యొక్క నిర్ణయము మధ్యస్థము.

**um'pire,** **(అంపైర్)** 1) *n.* a person who rules on the plays in a game and who sees that the rules are not broken, మధ్యస్థుడు, మధ్యవర్తి, ఇరుతెగలవారికి సరిగా (క్రీడలలోనో, వివాదములలోనో) న్యాయము నిర్ణయింప కోరుకొనబడినవాడు. 2) – *v.t.* to act as an umpire in (a game or dispute), మధ్యవర్తిత్వము వహించు. 3) – *v.i.* to act as an umpire, మధ్యవర్తిగాచేయు.

**umpteen,** **(అంప్టీన్)** *adj, (colloq)* very many; innumerable, చాలా, లెక్కలేనన్ని.

**un,** **(అన్)** 1) *neg,* pr *f.* (in adjectives, adverbs and nouns) not; the opposite of, వ్యతిరేకార్థకమైన, ఉపసర్గము. 2) in verbs that describe the opposite of a process): eg. unlock undo, కాని, లేని అర్థము కలుగునట్లు చేయు ఉపసర్గ.

**unabashed, (అన్‌బేష్‌ట్)** 1) adj. not disconcerted or embarrassed; poised, కలిసికట్టుగాలేకుండా ఉండని చిక్కులు లేని, లేక విషపూరితము చేయని దాచిపెట్టని. 2) Not concealed or disguised; obvious, పైకి రాకుండా ఉండని, స్పష్టమైన.

**unabated, (అన్‌బేటిడ్)** *adj.* with undiminished force, power, or vigor, అడ్డులేకుండా, తగ్గని శక్తితో, బలంతో లేక ఉత్సాహంతో.

**un-able, ★★★ (అనేబల్)** *a.* 1) not having the skill, strength, time, knowledge, etc. to do something, సమర్థతలేని, శక్తిలేని నేర్పు మొ.వి. చాలని. 2) u. to write = వ్రాయలేని, వ్రాయజాలని.

**un'a-bridged', (అన్‌అబ్రిడ్జ్‌డ్)** *a.* not shortened or condensed; complete, సంక్షేపము కాని.

**un'ac-cept'able, ★★ (అన్‌యాక్సెప్టబల్)** 1) *a.* unsatisfactory, సంతృప్తికరముకాని. not acceptale; అంగీకరింపదగని, అగ్రాహ్యమైన, 2) displeasing, ఇష్టము కలిగించని. 3) not welcome, అగ్రాహ్యమైన.

**un'ac-complished, (అన్‌అకాంప్లిష్‌డ్)** 1) *a.* not accomplished, తీఱని. 2) unfinished, ముగియని. 3) incomplete; without accomplishments, అసంపూర్తి, అవసరసరంజామా లేని.

**un'ac-countable, (అన్‌అకౌంటబుల్)** 1) *a.* that cannot be accounted for or explained, కారణము తెలిసికొన శక్యముకాని, ఆశ్చర్యకరమైన. 2) inexplicable, అద్భుతమైన. 3) that cannot be held to account, జవాబుదారికాని. 4) not responsible (for), బాధ్యతవహించని.

**un'ac-cus'tomed, (అన్‌అకస్టమ్‌డ్)** 1) *a.* not used to, అలవాటు లేని, అభ్యాసములేని. 2) not accustomed (to), వాడుకలేని. 3) not familiar; unusual or strange, వాడుకలేని. మామూలు కాని, క్రొత్త.

**un'ac-quaint'ed, (అన్‌అక్వైంటెడ్)** 1) *a.* not familiar, ఎఱుగని. 2) not acquainted, పరిచయము లేని.

**un'adorned, (అన్‌అడోర్న్డ్)** 1) *a.* not adorned, అనలంకృతమైన. 2) without ornament or embellishment; plain, శృంగారింపబడని.

**un'a-dul'ter-ated, (అన్‌అడల్టరేటిడ్)** 1) *a.* not adulterated, అచ్చు, అచ్చమైన, వేఱు పదార్థము యొక్క కూడికచేత చెడని. 2) pure, శుద్ధమైన.

**un'ad-vis'able, (అన్‌అడ్వైజబుల్)** 1) *a.* inadvisable, not advisable, హితముకాని. 2) not prudent; unwise, అహితకరమైన.

**un'ad-vised', (అన్‌అడ్వైజ్డ్)** 1) *a.* without advice, ఆలోచనపూర్వముకాని. 2) not advised, అనాలోచితమైన అవివేకమైన. 3) not prudent or discreet, వెనుకముందు ఆలోచించని, దూరదృష్టిలేని. 4) rash, దుడుకైన.

**un'ad-vis'edly, (అన్‌ఎడ్వైజడ్లీ)** 1) *adv.* in an indiscreet manner, అనాలోచితముగా, అవివేకముగా. 2) without careful consideration; దూకు డుగా, rashly, జాగ్రత్తగల, పరిగణన లేని.

**un'af-fected, (అన్‌అఫెక్టిడ్)** 1) *a.* simple and natural, అవ్యాజమైన. 2) without affectation, సహజమైన. 3) straightforward; sincere, బేడిజము కాని, అమాయికమైన. 4) not affected; not influenced, ప్రభావితముకాని. 5) unchanged, మారని. 6) unmoved, మనసుకరుగని.

**un'af-fect'edly, (అన్‌అఫెక్టిడ్లీ)** *adv.* not changed or influenced by something; not affected by something, నిజముగా సహజముగా, నిష్కపటముగా, టక్కుకాకుండా.

**unafraid, (అన్‌అఫ్రైడ్)** *adj.* feeling, exhibiting, or expressing no fear, భయములేని, ఎటువంటి భావము ప్రదర్శించకుండా భయమునువ్యక్తపరచని.

**un'aided, (అన్ ఎయిడిడ్)** *a.* unassisted, without help from anyone or anything, సహాయములేని.

**un-allayed, unalloyed, (అన్ ఎలేయిడ్, అన్‌యాలయిడ్)** *as.* అమిశ్రితమైన, not allayed.

**unallied, (అన్‌ఎలైడ్)** not allied; having no ally; having no connection or relation; as, unallied species or genera; సహాయములేని, సహాయకుడు లేకుండా ఉన్న, సంబంధము లేక బంధుత్వము లేని, సంబంధము లేని జీవ జాతులు లేక జన్యుజాతులు లేని.

**un'alterable, (అన్‌ఆల్టరబల్)** *a.* 1) that cannot be altered; మార్చగూడని. 2) not changeable; త్రిప్పగూడని. 3) permanent in nature; fixed; స్థిరమైన.

**unamiable, (అన్‌ఎమియబల్)** not amiable; morose; ill-natured; repulsive, సర్దుబాటులేనట్టి, స్నేహప్రదముకాని, చెడు బుద్ధులు కలిగి వుండే, విసుగు పుట్టించే, ఎదురు తిరిగే.

**u'na-nim'ity, (యునానిమిటి)** 1) *n.* being unanimous, ఐకమత్యము. 2) complete accord or agreement, ఏక చిత్తత, అభిప్రాయమందు ఏకీభావము. 3) consensus, ఏకాభిప్రాయము.

**u-nan'imous, (యునానిమస్)** 1) *a.* in complete accord or agreement, ఐకమత్యముగల. 2) mutually agreed, ఏక చిత్తముగల, ఏకీభవించెదు. 3) harmonious, ఒక్క అభిప్రాయముగల.

**u-nan'imously, (యునానిమస్‌లి)** 1) *adv.* with complete agreement, ఐకమత్యముతో. 2) without a single opposing vote, ఏకీభావముతో.

**un-an'swerable, (అన్‌ఆన్సరబల్)** 1) *a.* that cannot be answered, మాఱుచెప్పరాని. 2) not admitting of any answer or reply, అనాక్షేపణీయమైన.

**unapproachable,** **(అన్అప్రోచబల్)** 1) *a.* inaccessible, దగ్గర చేరగూడని, దర్గమమైన. 2) very hard to approach; coolly aloof; distant, అసమానమైన. 3) without an equal, సాటిలేని. 4) unrivaled, పోటీలేని.

**un'ap-proved',** **(అన్అప్రూవ్డ్)** *a.* not approved; not having received approval, అంగీకరింపబడని.

**un'apt',** **(అన్యాప్ట్)** *a.* not fit or appropriate, తగని. 2) unsuitable, అయుక్తమైన, అనర్హమైన. 3) not skillful or dexterous; awkward; clumsy, dull, బుద్ధికుశలతలేని. 4) not normally likely or inclined, సాధారణంగా ఒప్పుకొనని. 5) not prone by habit or nature, అలవాటుకు, స్వభావమునకు విరుద్ధముగా, అనగా లొంగక. 6) not quick to learn, త్వరగా గ్రహించని. 7) somewhat backward or stupid, కొంతవరకు వెనుకబడిన, మూర్ఖుడైన.

**un-armed',** **(అన్ఆమ్డ్)** *a.* having no weapons, నిరాయుధుడైన.

**unasked,** **(అన్ఆస్క్డ్)** *a.* not asked; unsolicited, అడుగబడని, ఆయాచితమైన.

**unassisted,** **(అన్అసిస్టెడ్)** 1) *a.* unhelped, not assisted, అసహాయుడైన. 2) unaided, సహాయములేని.

**unas'pirate,** **(అన్యాస్పిరేట్)** 1) *n.* not aspirated, అల్పప్రాణము, ఒత్తులేని అక్షరములు. ఉదా: ద, క, డ, మొ॥. 2) pronounced without an aspirate, ఒత్తు లేకుండా ఉచ్చరింపబడు.

**un'as-suming,** **(అన్అస్యూమింగ్)** 1) *a.* modest, retiring, నిరహంకారియైన. 2) not putting on airs, నిగర్వియైన.

**un-attached',** **(అన్అట్యాచ్డ్)** *a.* not belonging to a club, party etc., independent, ఒక సంఘమునకు గాని మతమునకుగాని సంబంధములేని, స్వతంత్రతగల.

**un'at-tain'able,** **(అన్అటైనబల్)** 1) *a.* not attainable; beyond the possibility of attainment, దుర్లభమైన. 2) never to be attained or reached, అందరాని.

**unattended,** **(అన్అటెండెడ్)** 1) *a.* without attendants, వెంట ఎవరునులేని, 2) alone, పరివారరహిత మయిన. 3) not accompanied, సహచరులు లేకుండా. 4) not taken care of; not attended to, సంరక్షించని, పట్టించుకొనని.

**un-au'thorized,** **(అనోథరైజ్డ్)** 1) *a.* unwarranted, ఉత్తరువు లేని ఆజ్ఞ లేని. 2) not authorized, అధికారికముకాని. 3) not duly commissioned; not warranted by proper authority, అయోగ్యముగా అధికారకముగా చేసిన సరియైన అధికారిచే పేర్కొనబడని.

**un-avail'ing,** **(అన్అవైలింగ్)** 1) *a.* futile, నిష్ఫలమయిన. 2) useless, నిరర్థకమైన. 3) not successful, గుణముచేయని.

**un'a-void'able,** **(అన్అవాయిడబుల్)** 1) *a.* inevitable, తప్పని, తప్పించరాని. 2) that cannot be avoided, అనివార్యమైన. 3) necessary, అవసరమైన.

**un'a-void'ably,** **(అన్అవాయిడబ్లి)** 1) *adv.* because of something that cannot or could not be avoided or prevented, తప్పకుండ, 2) inevitably, అనివార్యముగా.

**un'a-ware',** ★ **(అన్అవేర్)** 1) *a.* not aware; unconscious, ఎఱుగని, తెలియని. 2) reckless; rash. – *adv.* = unawares, దుస్సాహసియైన, దుడుకైన.

**un'a-wares',** **(అన్అవేర్జ్)** 1) *adv.* by surprise, suddenly, అకస్మాత్తుగా. 2) without being expected, తెలియకుండ. 3) without knowing, తెలియకుండా. 4) unintentionally, ఉద్దేశ రహితంగా.

**un-backed',** **(అన్బ్యాక్డ్)** *a.* సహాయములేని, unaided; not backed, helped, or supported; unaided; పందెము కాయని, not bet on; ఇంతకు ముందు ఎప్పుడూ స్వారీ చేయబడని, that has never been ridden; కళ్ళెము, జీనువేయని, not yet broken to the bit, saddle, etc.

**un-bag',** **(అన్బ్యాగ్)** *vt.* to let out of a bag, కట్టులో నుండి తప్పించు, విడిపించు.

**unbal'anced,** **(అన్బ్యాలన్స్డ్)** 1) *a.* not balanced, తూగుతప్పిన. 2) not entirely sane, పూర్తి స్వస్థ చిత్తంలేని. 3) not having credits equal to debts, ఆస్తులు అప్పులు కన్నా ఎక్కువలేని. 4) not in balance, సమతౌల్యములేని.

**un-bar',** **(అన్బా(ర్))** 1) *vt.* unbolt, open, తెఱచు. 2) remove a bar or bars from unbolt, open, తలుపులు మొ. వాటి గడలు, అడ్డుకఱ్ఱలుతీయు. 3) unlock, తాళము తెరచు. 4) unfasten the bolts of, గడియలు, గొళ్ళెములు, చిలుకలు తీసి ఉంచు.

**un-bark,** **(అన్బాక్)** *vt.* to remove the bark of a tree, చెట్టు యొక్క పట్టతీయు.

**un-bear',** **(అన్బేర్)** 1) *vt.* to cause not to be, లేకుండచేయు. 2) to free (a horse) from the checkrein (bearing rein), గుఱ్ఱమును గవదల స్థితినుంచి విముక్తిచేయు.

**unbear'able',** **(అన్బేరబల్)** 1) *a.* that cannot be endured, సహింపరాని. 2) intolerable, తాళగూడని

**un'be-coming,** **(అన్బికమింగ్)** 1) *a.* improper, not becoming, అనుచితమైన. 2) not appropriate, అయుక్తమైన. 3) unfit, తగని, అమర్యాదయైన.

**un-bed'ded,** **(అన్బెడెడ్)** *a.* not yet having had a marriage consummated of a bride, గర్భాదానము కాని.

**un'be-got'ten, (అన్‌బిగోట్న్)** a. not begotten; not born, స్వయంభువైన, పుట్టుకలేని.

**un'be-lief' (అన్‌బిలీఫ్)** *n.* lack of belief, especially in matters of religious doctrine or faith, అపనమ్మకము, నాస్తికత్వము.

**un'be-liev'er, (అన్‌బిలీవ(ర్))** 1) *n.* a person who does not believe, నమ్మనివాడు. 2) a person who does not believe in a particular religion, ఒక ప్రత్యేక మత విశ్వాసములందు నమ్మకము లేనివాడు.

**un'bend, (అన్‌బెన్డ్)** *vt.* 1) to remove the curves, bends, or wrinkles from; straighten; loosen, వంకరతీర్చు, తిన్ననచేయు, వదులుచేయు. ప్రయాస లేక శ్రమ మాన్పించు, 2) to release from strain; cause to relax; (తాడును) కట్టు నుంచి విప్పు, వదులుచేయు, 3) to untie or loosen (a rope) from its attachment. – *v.i.* వంకర తీర్చు, సూటిగాచేయు, 4) to become straight; straighten; సడలించు, విశ్రాంతి తీసుకొను, సేదతీరు, to relax.

**un-bend'ing, (అన్ బెండింగ్)** *a.* 1) stiff, not bending or curving; rigid, వంగని. 2) unyielding, లొంగని. stubborn, మూర్ఖమైన. 3) inflexible, మొండి. firm, దృఢచిత్తముగల.

**un-bi'ased, (అన్ బైస్డ్)** *a.* 1) impartial; పక్షపాతము లేని. 2) fair and not influenced by other's opinions, desires, etc. న్యాయమైన, ఇతరుల అభిప్రాయములు, కోరికలు మొదలైన వానిచే ప్రభావితము కాని.

**un-bidden, (అన్‌బిడెన్)** *a.* 1) without being asked, పిలువబడని. 2) invited or expected; uninvited; పిలువబడని.

**un-bind', (అన్‌బైన్డ్)** *vt.* 1) to release from bonds or restraint; కట్టువిప్పు. 2) let loose; వదలివేయు. 3) untie; కట్టువిప్పు. 4) unfasten, కట్టలేని.

**unbitted, (అన్‌బిటెడ్)** *adj.* not bitted or bridled, నిరోధించని, ఆపని.

**un-blamable, (అన్ బ్లేమబుల్)** *a.* 1) not blamable; blameless; నిర్దోషియైన. 2) innocent ; నిరపరాధియైన,

**un-bleached', (అన్ బ్లీచ్డ్)** *a.* 1) not bleached; చలువచేయ(బడ)ని, కారికపు. 2) not made white by bleaching; కోరా, అనాహతము,

**un-blem'ished, (అన్ బ్లిమిష్డ్)** *a.* spotless, not blemished; without blemish; flawless; unsullied, నిష్కళంకమైన,

**unblown', (అన్ బ్లోన్)** *a.* 1) not driven, tossed, or fanned by the wind; వికసించని, గాలిచేత ఊపబడని. 2) not sounded, as a wind instrument, వాయులీన వాద్యమున గాలిని పంపని అనగా వాయించని,

**un-blush'ing, (అన్‌బ్లషింగ్)** *a.* 1) not unabashed; shameless; సిగ్గులేని. 2) not blushing or reddening. బుగ్గలు ఎరుపెక్కని, ఎర్రగామారని.

**un-bos'om, (అన్‌బూజమ్)** *vt.* 1) to reveal; disclose; రహస్యముగా అంతరంగ మును తెలుపు. 2) disclose freely. – *vi.* ఆప్తునితో అంతర్యమును జెప్పుకొను. 3) to speak frankly and at length; అంతరంగమును చెప్పు కొను. 4) open the heart; హృదయము విప్పు,

**un-bot-tomed, (అన్‌బొటమ్డ్)** *a.* 1) very, very deep; అగాధమైన, చాలా లోతైన. 2) so deep that the bottom cannot be reached; అంతులేని అగాధమైన.

**un-bound', (అన్‌బౌండ్)** *a.* not tied, to release from bonds or restraint; let loose; untie; unfasten; కట్టని, విడిగానున్న,

**un-bound'ed, (అన్‌బౌండిడ్)** *a.* 1) very great; అపారమైన. 2) boundless; అపరిమితమైన. 3) not limited; అనంతమైన. 4) not kept within limits; not controlled, unrestrained; ఆపులేని, అడ్డంకిలేని.

**un-bri'dle, (అన్‌బ్రైడ్ల్)** *vi.* 1) set loose, to remove the bridle from (a horse); కళ్ళెము తీసివేయు. 2) to free (a person or his faculties) from restraint; వ్యక్తిని కట్టుబాటు బంధముల నుంచి తొలగించు.

**un-bri'dled, (అన్‌బ్రైడిల్డ్)** *a.* 1) not having a bridle on; కళ్ళెములేని. 2) not controlled; not restrained; అడ్డములేని, మితములేని.

**un-broken, (అన్‌బ్రోకెన్)** *a.* 1) not broken; whole; తెంపులేని. 2) not interrupted; continuous; విరామములేని, ఎడతెగని. 3) not tamed; మచ్చిక చేయబడని. 4) not yet broken, as to the bit and saddle; (గుఱ్ఱమును) స్వారీకి అలవాటుచేయని.

**un-buc'kle, (అన్‌బకిల్)** *vt.* 1) to unfasten the buckle or buckles of; కొక్కెముతీయు. 2) to unfasten; detach. – *v.i.* కట్టువిప్పు. 3) to unbend; వంపుతీయు. 4) become less stiff; తక్కువ గట్టిగా అగు.

**un-build', (అన్‌బిల్డ్)** *vt.* 1) to pull down; పడగొట్టు, 2) demolish, raze; నాశనముచేయు.

**un-bur'den, (అన్‌బార్డ్న్)** *vt.* 1) to free from a burden; బరువు తీసివేయు. 2) relieve; బరువుదించు. 3) to relieve (one's mind or heart) by talking; మాట్లాడుటచే మనస్సు తేలికగు.

**un-bur'y, (అన్‌బరీ)** *vt.* disinter, unearth, to take out of the place of burial; exhume; త్రవ్వి బయటికి తీయు.

**un-but'ton, (అన్‌బటన్)** *vt.* to unfasten the button or buttons of; గుండీలుతీయు.

**un-cage', (అన్‌కేజ్)** *vt.* loose or release from a cage; గూడు లేక పంజరములో నుండి విడిచిపెట్టు.

**un-called', (అన్‌కాల్డ్)** *a.* not called; not summoned or invited; పిలువబడని.

**un-called'-for, (అన్‌కాల్డ్‌ఫర్)** *a.* 1) unnecessary and improper; impertinent; అనావశ్యకమైన. 2) gratuitous; అక్కఱలేని. unnecessary; నిమిత్తములేని. 3) not called for; అనావశ్యకమైన. 4) not requested, వినతి చేయని.

**un-can'ny, (అన్‌క్యాని)** *a.* 1) strange and mysterious; వికారమైన. 2) weird; విచిత్రమైన. 3) eerie; విపరీతమైన. 4) unskillful; నేర్పులేని. 5) unpleasantly; ఇంపుగొల్పని. 6) painful; కఠినమైన. 7) severe; బాధాకరమైన. 8) unsafe; క్షేమకరముకాని. 9) dangerous; ప్రమాద భరితమైన.

**un-cap', (అన్‌క్యాప్)** *vt.* 1) to remove the hat from (the head, hair, of a person); టోపితీయు. 2) to take top, or protective covering off of; కుళ్ళాయితీయు, మూత తీయు, తెఱచు. 3) to disclose or reveal; బైటపెట్టు, తెలియజేయు.

**un-case', (అన్‌కేస్)** *vt.* 1) to take out of a case; కప్పుతీయు. 2) remove the case or covering from; strip; పై ఆచ్ఛాదనను తొలగించు. 3) uncover; lay bare; కప్పును తీసివేయు. 4) take out from the case; ఒఱలో నుండి తీయు.

**uncaused, (అన్‌కాస్‌డ్)** *adj.* not resulting from some antecedent cause; కారణము లేని ఒక పూర్వ ప్రకారణము యొక్క ఫలితము కాని.

**unceas'ing, (అన్ సీజింగ్)** *a.* not or never ceasing; continuous; constant; ఎడతెగని, నిరంతరమైన తెంపు లేని.

**un'cer'e-mo'nious, (అన్ సెరిమోనియస్)** *a.* 1) uncivil; అమర్యాదయైన, అనాదరమైన. 2) unfamiliar; not ceremonious; informal; యథావిధిగాకాని, పద్ధతిలోకాని. సాధారణముగా అనిశ్చితముగా.

**un-cer'tain, (అన్ సొటెన్)** *a.* 1) doubtful; అనిశ్చయమైన, సంశయమైన, సందిగ్ధమైన, నమ్మవల్లకాని. 2) informal; నిశ్చయములేని, నమ్మకములేని.

**un-cer'tainty, (అన్ సొటెన్‌టి)** *n.* 1) not known with certainty; అనిశ్చయత్వము, సంశయము, సందిగ్ధత. 2) not finally established; in doubt; నిర్ణయించని. 3) dubious; మోసపూరితమైన. 4) doubtful matter; అనిశ్చయాంశము. 5) doubtful; అనిశ్చ యము. 6) not sure; మనస్సు నిశ్చయములేమి. 7) likely to change; మారెడు. 8) not to be depended upon; ఆధారపడతగని. 9) not reliable; నమ్మతగని. 10) not constant; మారుచుండు. 11) varying; స్థిరముకాని. 12) not clearly identified, located, or determined; vague; indefinite; ఇంతకు ముందుకనుగొనని. 13) not settled or fixed; స్థిర. 14) indeterminate; అస్థిరమైన.

**un-chain', (అన్‌ఛైన్)** *vt.* 1) to free from chains; సంకెళ్లు తీసివేయు. 2) let loose; వదలివేయు. 3) set free; స్వేచ్ఛగా వదలు.

**unchallenged, (అన్‌ఛాలెంజ్‌డ్)** *adj.* generally agreed upon; not subject to dispute; “the undisputed fact”; వివాదాస్పదముకాని, సవాలులేని, అంగీకరించిన, వివాదములేనట్టి, ఎటువంటి వివాదము లేని సత్యము.

**un-change'able, (అన్‌ఛేంజియబుల్)** *a.* 1) that cannot be changed; మాఱని, ఏకరీతిగా నుండెడు. 2) not changeable; నిర్వికారమైన.

**un-char'itable, (అన్‌ఛారిటబుల్)** *a.* 1) unkind, not generous; కఠినమైన. 2) not charitable; నిర్దయాత్మకమైన. 3) harsh; పరుషమైన. 4) severe; నిష్ఠురమైన, తప్పులుపట్టెడు.

**unchary, (అన్ చారి)** *a.* 1) not chary; not frugal; లక్ష్యములేని. 2) not careful; జాగ్రత్తలేని. 3) heedless; లక్ష్యములేని.

**un-chaste', (అన్ ఛేస్ట్)** *a.* 1) not chaste; వ్యభిచరించెడు. 2) not virtuous; దుష్ప్రవర్తనగల.

**un-chas'tity, (అన్‌ఛాస్టిటి)** *n.* lack of chastity; unchaste character; lewdness; వ్యభిచారము, జారత్వము.

**un-checked, (అన్‌చెక్డ్)** *a.* not checked; not restrained; అడ్డములేని, విచ్చలవిడియైన, నిరాటంకమైన, ధారాళమైన.

**un'cial, (అన్‌సియల్)** *a.* 1) of or an old style of writing, resembling modern capital letters but heavier and more rounded, found especially in Latin and Greek. – *a.* పెద్ద అక్షరములు కూర్చి వ్రాసిన ప్రాచీన కాలమందలి వ్రాతకు సం., 2) of or having to do with this style or such letters; ప్రాచీన వ్రాతశైలికి సంబంధించిన. 3) written in this style or such letters; ఈ శైలిలో వ్రాసిన అక్షరములు.

**unciform, (అన్‌సిఫోమ్)** *a.* hook-shaped; కొక్కెముల ఆకారముగల. a small hook-shaped bone in the wrist, at the base of the third and little fingers; చిటికెన వ్రేలు ఉంగరపువ్రేలు మొదటలో ఉండు మణికట్టులో ఉండు కొక్కెమువంటి ఎముకకు సంబంధించిన.

**un-civ'il, (అన్‌సివిల్)** *a.* 1) not civil; అమర్యాదయైన. 2) rude; impolite; మర్యాద తెలియని. 3) discourteous; నాగరకతలేని. 4) not civilized; barbarous; నాగరికతలేని, అనాగరికుడైన. 5) savage; ఆటవికమైన.

**un-civ'ilized, (అన్‌సివిలైజ్డ్)** *a.* 1) not civilized; నాగరికములేని. 2) barbarous; savage; కిరాతకులైన.

**un-civ'illy, (అన్ సివిలి)** *adv.* 1) not civil; అమర్యాదగా. 2) rude; మోటుగా. 3) impolite; మర్యాదలేని. 4) discourteous; సభ్యతలేకుండా.

**un-cle,** (**అన్కుల్**) *n.* 1) the brother of one's father or mother; తండ్రియొక్కగానితల్లి యొక్కగాని సహోదరుడు. 2) the husband of one's aunt; పెత్తల్లి పినతల్లి లేక మేనత్త యొక్క పెనిమిటి. 3) Paternal u. = పెత్తండ్రి, పినతండ్రి. maternal u. = మేనమామ.

**un-clean',** (**అన్‌క్లీన్**) *a.* 1) not clean; అశుభ్రమైన. 2) dirty; మురికి యైన. 3) soiled; మలినమైన. 4) filthy; అపరిశుద్ధమైన.

**un-clean'liness,** (**అన్‌క్లీన్‌లినెస్**) *n.* 1) foulness; మాలిన్యము. 2) dirtiness; filthiness; మురికి. 3) lack of cleanliness; అశుచి.

**un-cleanl'y,** (**అన్‌క్లీన్‌లి**) *a.* 1) not cleanly;unclean; శుభ్రములేని, మురికిగా నుండెడు. 2) in an unclean manner; మురికియైన పద్ధతిలో.

**un-clean'ness,** (**అన్‌క్లీన్‌నెస్**) *n.* filthiness, not clean; dirty; soiled; filthy; అశుభ్రత, మురికి.

**uncle-in-law,** (**అన్కుల్-ఇన్-లా**) *n.* the brother of father of one's wife or husband; భార్య యొక్క గాని భర్త యొక్కగాని తండ్రి యొక్క సహోదరుడు, పెద్దమామ లేక పిన్న మామ.

**un-close',** (**అన్‌క్లోజ్**) *vt.* open, not shut; not closed; letting (anything or anyone) in or out; తెరచు, విప్పు.

**un-clothe',** (**అన్‌క్లోద్**) *vt.* 1) to strip of clothes; బట్టలు తీసివేయు. 2) undress; దిగంబరము చేయు. 3) to lay bare; నగ్నముగా అగు. 4) uncover; శరీరముపై బట్టలులేకుండా ఉండు.

**unclouded,** (**అన్‌క్లౌడిడ్**) *a.* 1) uncloudy, free from clouds; మబ్బులేని. 2) not clouded; స్వచ్ఛమైన. 3) clear; నిర్మలమైన.

**un-club' (b)-able,** (**అన్‌క్లబబుల్**) *a.* 1) not social; సంఘములో చేర కుండు స్వభావముగల. 2) not able to mingle with others in a society; కలసి ఉండే తత్త్వంలేని.

**un-coil,** (**అన్‌కాయిల్**) *vt.* 1) unwind; to wind off or uncoil; take from a spool, ball, or the like. – *v.i.* త్రాడు మొ.వాని చుట్ట విప్పు. 2) to become unwound; చుట్ట నుంచి విడదీసిన.

**un-come'ly,** (**అన్‌కమ్‌లీ**) *a.* 1) not comely; wanting grace; వికారమైన, సుందరము కాని. 2) unseemly; అక్రమ, అయుక్త, తగని. 3) unbecoming; అర్హంకాని. 4) unsuitable; తగినట్లుగాలేని. 5) indecent; అనుచిత.

**un-com'fortable,** (**అన్‌కంఫటబుల్**) *a.* 1) not comfortable; సుఖకరమైన, సౌఖ్య ముగాలేని. 2) unpleasant; సంకటముగానున్న. 3) uneasy; అసుఖముగానున్న.

**un-com'mon,** (**అన్‌కామన్**) *a.* 1) rare; అసాధారణమైన. 2) unusual; అపూర్వమైన, వింతయైన, 3) remarkable; ప్రత్యేకంగాగల. 4) noteworthy; గమనింపదగిన.

**un-com-mu'nicative,** (**అన్‌కమ్యూనికేటివ్**) *a.* 1) not giving out any information, opinions, or advice; ధారాళ ముగా మనసు తెలిపి మాటలాడని. 2) talking little; తక్కువగా మాట్లాడు. 3) disposed to silence; నిశ్శబ్దమును అనుసరించిన. 4) reserved; ప్రత్యేకంగా ఉన్న. 5) reticent; మితభాషియైన.

**un-com'pro-mi'sing,** (**అన్ కాంప్రమైజింగ్**) *a.* 1) obstinate; సంధికి సమ్మతించని, అన్యమార్గమునకు ఎడమియ్యని. 2) unyielding; కొంచెమైనను వెనుకదీయని. 3) firm; నిశ్చలమైన.

**un-con-cern',** (**అన్‌కన్‌సన్**) *n.* 1) apathy; ఉపేక్ష. 2) freedom from care or anxiety; అక్కఱలేమి. అసం బంధము. 3) lack of concern;nonchalance; ఆసక్తిలేని. 4) lack of interest; విముఖత. 5) indifference; వైమనస్యత apathy.

**un'con-cerned',** (**అన్‌కన్‌సన్డ్**) *a.* 1) indifferent; సంబంధములేని. 2) free from care or anxiety; నిశ్చింతగానున్న. 3) nonchalant; అక్కఱలేని, జోలిలేని. 4) not interested; ఆసక్తిలేని. 5) indifferent; విముఖతగల. 6) apathetic; విమనస్కముగల.

**un'con-di'tional',** (**అన్‌కండిషనల్**) *a.* 1) not subjected to conditions; నిబంధనలేని. 2) without conditions; నియమముకాని. 3) absolute; యింపులేని, నిరంకుశమైన.

**un-condit'ioned,** (**అన్‌కండిషన్డ్**) *a.* 1) without conditions; అనుపహితమైన, అన వచ్ఛిన్నమైన, అవస్థాతీతమైన, అప్రతిబద్ధమైన, అనియతమైన. 2) absolute; నిరపేక్షమైన. 3) accepted or promoted without condition; షరతులు లేకుండా అంగీకరించిన. 4) (philosophy) of the nature of or deriving from that which is absolute in its nature and infinite in its extent; ప్రకృతిలో నిరపేక్షమైనది, పరిమాణంలో అనంతమైన దాని నుంచి కొంతపొందెడి స్వభావంకల. 5) not dependent on or determined by antecedent conditions; ఇంతకు ముందు జరిగిన విషయాలకు అతీతంగా దేనిమీద ఆధారపడని.

**un'connected,** (**అన్‌కనెక్టిడ్**) *a.* 1) not connected; separated; distinct; అసంగతమైన సందర్భము లేని, సంబంధములేని. 2) disconnected; incoherent; కలయికలేని, పొసగని.

**un-con-scious,** (**అన్‌కోన్షస్**) *a.* 1) not conscious, especially, ignorant; ఎఱుగని, తెలియని. 2) insensible; స్మృతి తప్పిన, మైమఱచిన. 3) not in a conscious state; not able to feel or think; స్మృతిలోలేని, ఆలోచించలేని అనుభూతి పొందలేని.

**un-con-tro-la'ble,** (**అన్‌కంట్రోలబుల్**) *a.* the quality or condition of being uncontrollable; అణచగూడని, ఆపగూడని, అడ్డగించశక్యము కాని.

**un'controverted,** (**అన్‌కోంట్రొవర్‌టెడ్**) *a.* 1) not controverted or disputed; నిరాక్షేపమైన. 2) not liable to be called in question. నిర్వివాదమైన, అతిక్రమణలేని.

**un-cork',** (**అన్‌కోక్**) *vt.* 1) to pull the cork from; బిరడాతీయు. 2) let loose; పోనిచ్చు. 3) to let go; వదలివేయు. 4) release; విముక్తి కలిగించు.

**un-corrected, (అన్‌కరెక్టిడ్)** *a.* not corrected; దిద్దని.

**un-counter-acted, (అన్‌కౌంటరాక్టిడ్)** *a.* not prevented something having an effect or lessen its effect; అకుంఠితమైన, ఎదురులేని.

**un-courtly, (అన్‌కోర్ట్లీ)** *a.* not courtly; rude; అమర్యాదయైన.

**un-couth', (అన్‌కూత్)** *a.* 1) clumsy; వింతయైన. 2) crude; వికారమైన. 3) not refined; అసహ్యమైన. 4) awkward; మోటు. 4) unusual and unpleasant; strange; అసాధారణమైన అప్రీతికరమైన.

**un-cov'er, (అన్‌కవ(ర్))** *vt.* 1) to remove the 2) cover or covers from; lay bare; మూతతీయు, కప్పుతీయు, ముసుగుతీయు. 3) to remove the hat, cap, or other head covering, of. – *vi.* టోపీతీయు. 4) to remove one's hat or cap in respect; గౌరవసూచకముగా టోపీతీయు. 5) to remove a cover or covers; మూత లేక మూతలను తొలగించు.

**un'cre-ate', (అన్‌క్రియేట్)** *a.* to undo the creation of; deprive of existence; సృష్టింపబడని.

**un-cre'at'ed, (అన్‌క్రియేటిడ్)** 1) not created; not brought into existence; స్వయంభువైన. 2) existing without having been created; సృష్టిలేకుండా ఉన్న.

**un-crown', (అన్‌క్రౌన్)** *vt.* 1) to take the crown from; కిరీటము తీసివేయు, రాజ్య భ్రష్టునిగా జేయు. 2) lower from high rank; పై పదవి నుంచి హోదా నుంచి తగ్గించు.

**unc'tion, (అన్‌క్షన్)** *n.* ointment; తైలము, లేపనము. [F. fr. *unctio*, fr. *unger*, *unctum*, to anoint]; అభ్యంగము.

**unc'tuosity, (అస్క్‌టూసిటి)** *n.* 1) oilness; జిడ్డు. 2) the quality of being unctuous; జిడ్డుగా ఉండుట.

**unc'tuous, (అన్క్‌ట్యూస్)** *a.* 1) like an oil or ointment in texture; జిడ్డయిన. 2) oily; greasy; గల (తైలస్వభావము). 3) too smooth and oily; చాలా ఎక్కువ జిడ్డుగా నూనెవలె ఉన్న. 4) (of clay) very plastic; చాలా మృదువుగా ఉన్న (బంకమట్టి). 5) somewhat fat; కొద్దిగా లావుగా ఉన్న.

**uncultivated, (అన్‌కల్టివేటిడ్)** *a.* 1) not cultivated; దున్నని, సాగుచేయని. 2) uncultured; అశిక్షితుడైన, నాగరికతలేని. 3) rude. *vt.* un–curl', to straighten out; వంపు తీర్చు, తిన్నన చేయు.

**un-cur'rent, (అన్‌కరంట్)** *a.* not happening, existing or in force at the present; చెల్లని, వాడుకలోని.

**un-cur'tain', (అన్‌కాటన్)** *vt.* to open the curtain or raise the curtain; తెఱతీయు, తెఱచు.

**un'cut', (అన్‌కట్)** *a.* 1) not cut into separate pieces; కోయని. 2) left in its complete form; without any parts removed; not censored; ఏ భాగాలను తొలగించకుండా పూర్తి స్వరూపము ఉండు నట్లు వదలివేయు. 3) left to grow; పెరుగునట్లు వదలివేసిన. not cut short; చిన్నదిగా కత్తిరించని.

**un-dat'ed, (అన్‌డేటెడ్)** *a.* not dated; not marked with a date, as a letter; తేదీ వేయని.

**undaunt'ed, (అన్‌డాన్టడ్)** *a.* 1) fearless; భయపడని, నిర్భయుడైన. 2) brave; ధైర్యవంతుడైన. 3) not afraid; భయములేని. 4) not dismayed or discouraged; intrepid; నిరుత్సాహ పరచని.

**un-dec'agon, (అన్‌డికాగన్)** *n.* a polygon, especially a plane polygon, having eleven angles and eleven sides; పదునొకండు ప్రక్కలు (లేక మూలలు) గల ఆకారము.

**un'de-ceive', (అన్‌డిసీవ్)** *vt.* 1) to free (a person) from error, mistake, or deception; భ్రమ తొలగించు. 2) deliver from an erroneous conception; వాస్తవము లేక నిజస్థితి తెలియజేయు.

**un'-de-cen'nial, (అన్‌డిసెనియల్)** *a.* 1) occurring or observed every eleven years; పదునొకండు సంవ త్సరముల కొకసారి అయ్యేడు. 2) of or having to do with a period of eleven years; పదకొండు సంవత్సరాలకు సంబంధించిన.

**un-de-c'ided, (అన్‌డిసైడిడ్)** *a.* 1) not decided; నిశ్చయముకాని. 2) not settled; అనిశ్చితమైన. 3) hesitating; సంశయముగానున్న, సంశయించుచున్న.

**un-declinable, (అన్‌డిక్లైనబుల్)** *a.* 1) (grammar) indeclinable; రూపభేదములేని, అవ్య యమైన. 2) not to be declined or avoided; వదలివేయరాని, విస్మరించరాని.

**un de-fined', (అన్‌డిఫైన్డ్)** *a.* not defined or explained; అస్పష్టమైన, నిర్వచనీయము కాని.

**un'de-mon'strative, (అన్‌డిమాన్‌స్ట్రేటివ్)** *a.* not demonstrative; not given to or characterized by open display or expression, as of the feelings; reserved; మనోభావ మును బయటికి తెలుపని.

**un'de-niable, (అన్‌డెనిబుల్)** *a.* obvious; కాదనగూడని, లేదనరాని, ప్రత్యక్షముగా, నిరాకరించలేని, నిజమైన.

**under,** **(అన్డర్)** 1) a grammatical word used to express the concept of beneath or below something. eg. in location, size, age or price. *prep.* below; క్రింద. 2) below; beneath; అడుగున. 3) below the surface of; తక్కువ. 4) lower than; lower down than; not so high as; ఒకదాని కంటె క్రింద. 5) in such a position as to be covered, sheltered, or concealed by. – *a.* మూసివేయుచున్న స్థితిలో. 6) below; beneath; క్రింది. inferior, subordinate, subject; అధికారము మొ. వాని యందు తక్కువైన, చేతిక్రింది. 7) u. your favour = మీ అనుగ్రహము వలన.

**un'der'aged',** **(అన్డరేజ్డ్)** *a.* 1) not of full age; యుక్త వయస్సురాని. 2) less than the usual or required age; అవసరమైనదానికంటే తక్కువ వయస్సుగల.

**un'der-bid,** **(అండ(ర్)బిడ్)** *vt.* 1) to offer to work or supply goods or services at a lower price than (another) ; గుత్తలు మొ.వానిలో మఱి యొకని కంటే తక్కువ మొత్తమునకు అడుగు. 2) to bid less than the full point value of. – *v.i.* ఖర్చు విలువ కంటె తక్కువకు వాగ్దానముచేయు. 3) to bid less than another or less than the full value of something. – *n.* ఇతరులకంటే లేక పూర్తి విలువ కంటె తక్కువకే చెప్పు. 4) an underbidding; తక్కువ ధరకు చెప్పుట.

**under-brush** **(అన్డ(ర్) బ్రష్)** undergrowth, a mass of bushes and plants that grow close together under trees in woods; అడవులలో పెద్ద చెట్ల కింద పెరుగు చిన్న మొక్కలు, నాచు వంటివి.

**under'charge',** **(అండ(ర్) ఛార్జ్)** *vt. & vi.* 1) to charge (a person or persons) less than the established or a fair price; తక్కువ వెల పుచ్చుకొను. 2) charge too little; చాలా తక్కువ వెల పుచ్చుకొను. 3) to load (a gun, shell, or area to be blasted) with an insufficient amount of explosive. – *n.* అవసరమైనదానికన్నా తక్కువ ప్రేలుడు పదార్థాలతో తుపాకి, ఫిరంగిగుండుతో నింపు. 4) charge or price less than is proper or fair; తక్కువ వెల.

**un'der-clothes',** **(అండ(ర్)క్లోథ్స్)** *n. pl.* clothes worn under the outer garments, especially next to the skin; underclothes; underclothing; లోపలి దుస్తులు.

**un'der'coat',** **(అండ(ర్) కోట్)** *n.* 1) a coat of paint or emulsion applied to a surface before a top coat is applied; లోపలి చొక్కా. 2) a coat of paint, varnish, or other substance, applied before the finishing coats; primer; రంగు వార్నీసు మొదలైన వానిపూత. 3) a growth of short, fine hair under an animal's outer coat; ఒక జంతువు యొక్క నూగు వెంట్రుకలకు క్రింద ఉండే చిన్న దట్టమైన వెంట్రుకలు.

**under cool,** **(అండ(ర్)కూల్)** 1) (chemistry) to cool less than necessary for a given process or purpose; రసాయనశాస్త్ర ఒక విధానా నికి లేక కారణం కోసం అవసరమైన దానికన్నా ఎక్కువ చల్లబరచటం. 2) metallurgy. to cool (molten metal) without forming crystals to a temperature below that at which crystallization normally takes place; (లోహ సంగ్రహణ శాస్త్రం) (కరిగి ఉన్న లోహాన్ని) స్ఫటికాలు ఏర్పడనీయకుండా స్ఫటికాలు ఏర్పడే ఉష్ణోగ్రత కంటే తక్కువ ఉష్ణోగ్రత వరకు చల్లబరచుట.

**un'der-cur'rent,** **(అండ(ర్)కరంట్)** *n.* 1) a current below the upper currents, or below the surface, as of a body of water or air; అంతః ప్రవాహము. 2) an underlying tendency contrary to what is avowed or expressed; తెలిసినదాని కంటే విరుద్ధంగా అంతర్గత దృక్పథంగల వ్యక్తి.

**under dog,** **(అండ(ర్) డోగ్)** *n.* 1) the person who is losing or who is defeated in a fight, contest, etc. ఒక పోటీ, దెబ్బలాటలలో ఓడిపోతున్న ఓడగొట్టబడిన వ్యక్తి. 2) the competitor in a contest, etc who is considered unlikely to win; ఒక పోటీ మొదలైనవానిలో ఓడిపోతాడని భావించబడిన వ్యక్తి.

**under done,** **(అండ(ర్) డన్)** *adj.* (of food) not thoroughly cooked; not cooked enough; పూర్తిగా ఉడకని (ఆహారము) సరిగా ఉడకని.

**under drawers,** **(అండ(ర్) డ్రాయర్స్)** *n.* an undergarment for the lower part of the body, typically covering at least part of the legs; లంగోటా, ప్రత్యే కంగా వళ్ళు కొద్దిభాగాన్నైనా తప్పుతూ ఉండే శరీరపు క్రింది భాగంలో ధరించే చిన్న లాగు.

**un'der-dose',** **(అండ(ర్)డోస్)** *n.* an insufficient dose; తక్కువ మాత్ర లేక మోతాదు ఇచ్చు.

**under-es'timate,** **(అండ(ర్)ఎస్టిమేట్)** *vt. & vi.* 1) to estimate at a too low a value, amount, rate, or the like. – *n.* తక్కువ మదింపువేయు, తక్కువ వెలకట్టు. 2) an estimate that is too low; చాలా తక్కువగా మదించిన విలువ.

**un'der-feed',** **(అండ(ర్)ఫీడ్)** *vt.* 1) to feed too little; not give enough food or fuel to; చాలకుండ తిండిపెట్టు. 2) to stoke with coal or other solid fuel from the bottom; క్రింద నుంచి బొగ్గు లేక ఇతర ఘన ఇంధనమును సిఫారసు చేయు.

**un'der-garment,** **(అండ(ర్)గామెంట్)** *n.* a garment worn under another garment, especially next to the skin; లోపలి దుస్తులు.

**un'der-go',** **(అండ(ర్)గో)** *vt.* suffer, to go through; pass through; be subjected to; experience, అనుభవించు.

**un'der-grad'uate,** (**అండ(ర్) గ్రాజుయేట్**) *n.* a student in a college or university who has not yet received a degree; క్రింది పరీక్ష యిచ్చి పట్ట పరీక్ష ఇయ్యని విద్యార్థి.

**un'der-ground',** (**అండ(ర్)గ్రౌండ్**) *a.* 1) being, working, or used beneath the surface of the ground; subterranean. – *adv.* నేల క్రింది, భూమి లోపలి. 2) beneath the surface of the ground; నేలక్రింద. 3) in secrecy or concealment; రహస్యంగా దాగి ఉన్న. 4) concealed from the eyes of the public or authorities; ప్రభుత్వము, ప్రజలకు తెలియకుండా దాగి ఉన్న. 5) surreptitiously. – *n.* దొంగతనముగా దాగిన. 6) a place or space beneath the surface of the ground. – *v.t.* భూగర్భ స్థలము. 7) to place or lay underground; భూమిలో నిక్షిప్తముచేయు.

**un'der-hand',** (**అండ(ర్) హ్యాండ్**) *a.* 1) not open or honest; secret; sly, clandestine; రహస్యమైన. 2) unfair; అక్రమమైన. 3) done with the hand below the shoulder and the arm swung upward; చేయిజాపి అడుగు. 4) underarm. –*adv.* by secret means; రహస్యముగా. 5) unfairly, by fraud; in an underhand manner; అక్రమముగా, దొంగతనముగా.

**un'der-jaw',** (**అండ(ర్) జా**) *n.* the lower jaw; mandible; క్రిందిదౌడ.

**un'der-lie',** (**అండ(ర్) లీ**) *vt.* lie under or beneath; support; ఒకదాని క్రింద నుండు.

**un'der-line',** (**అండ(ర్) లైన్**) *vt.* 1) to draw a line or lines under; underscore; వ్రాతలో (ముఖ్యమైనమాట లకు) క్రింద గీతగీయు. 2) to make emphatic or more emphatic; ప్రాముఖ్యత, ఎక్కువ ప్రాముఖ్యత కల్పించు. 3) emphasize; నొక్కిచెప్పు.

**un'derling,** (**అండ(ర్) లింగ్**) *n.* 1) a subordinate; క్రిందివాడు, తాబేదారుడు. 2) a person of lower rank or position; inferior; subordinate (usually disparagingly); హోదాలోను, పదవిలోను తక్కువలో ఉన్న. a mean fellow; నీచుడు, క్షుద్రుడు.

**un-der-lip,** (**అండ(ర్) లిప్**) *n.* the lower lip of a person, animal, or insect; క్రింది పెదవి.

**un'der-ly'ing,** (**అండ(ర్) లైయింగ్**) *a.* 1) lying under or beneath; subtending; ఒక దాని క్రింద నుండెడు. 2) forming the basis or foundation of; ఆధార మైన, మూలముగా ఉండు. 3) fundamental; basic; essential; ప్రాథమికమైన, అతి ముఖ్యమైన. 4) (finance) combing before another in time and order; ఇంకొకరికంటే ముందు సమయంలో, క్రమంలో వచ్చు. 5) having priority; ప్రాముఖ్యతగల.

**un'der-mine',** (**అండ(ర్)మైన్**) *vt.* 1) to make a passage or hole under; tunnel through or into; dig under; form a mine under, sap, cause to fall; క్రింద తవ్వు, పడద్రోయుటకు క్రింద సొరంగం చేయు, కూలజేయు, క్రుంగజేయు. 2) ruin by secret means, injure; లోలోపల నాశనము చేయు, క్షీణింపజేయు లేక చెఱచు. 3) to weaken, injure, destroy, or ruin by secret or unfair means; రహస్యంగా కుట్ర పూరి తంగా బలహీన పరచు, గాయపరచు, నాశనము చేయు లేక పాడుచేయు, శిథిలము చేయు. 4) to weaken or destroy gradually; క్రమంగా బలహీనపరచి పాడుచేయు. 5) sap; గోతులుతీయు.

**un'der-misfortune,** (**అండ(ర్) మిస్‌ఫొచూన్**) *adv.* in a very serious situation in a danger period. ఆపత్కాలమున.

**un'der-most',** (**అండ(ర్)మోస్ట్**) *a.* 1) at the very bottom; lowest; అన్నిటికంటె క్రింది. 2) last in position, status or level. స్థాయి, హోదాలలో అన్నిం టికీ అడుగున ఉన్న.

**un'dern,** (**అన్‌డెన్**) *n.* 1) nine o'clock in the morning; ఉదయముతొమ్మిదిగంటలవేళ. 2) the third hour; ఉదయము మూడవగంట. 3) the period from that hour till noon; ఉదయము తొమ్మిదిగంటల నుండి పంద్రెండు గంటల వఱకును కాలము. 4) the afternoon or evening; మధ్యాహ్నము లేక సాయంత్రం. 5) a light meal, especially one taken in the afternoon; మధ్యాహ్నసమయంలో తీసుకునే తేలికపాటి ఆహారం.

**un'der-neath',** (**అండ(ర్)నీత్**) prep. & *adv.* 1) beneath; below; under; క్రింద. 2) under the power or control of; ఒకరి అధికారము లేక నియంత్రణలో. 3) subject to. – *a.*beneath what is on top; అందుకు లోబడి. 4) down, below; క్రింద, అడుగున. 5) beneath what is outermost; పూర్తి బైట ఉన్నవాటి క్రింద.

**un'der-of'ficer,** (**అండ(ర్) ఆఫీస(ర్)**) *n.* a subordinate officer; క్రింది ఉద్యో గస్థుడు.

**un'der-pay',** (**అండ(ర్) పే**) *vt.* 1) pay inadequately; ఇవ్వవలసిన దానికన్నా తక్కువ సొమ్ము ఇచ్చు. 2) to pay too little; మరీ తక్కువ చెల్లించు.

**un'der-plot',** (**అండ(ర్)ప్లాట్**) *n.* 1) a plot; రహస్యముగా చేయు ఆలోచన లేక కుట్ర. 2) a dramatic or literary plot subordinate to the principal plot, but connected with it; ముఖ్య కథను అనుసరించుకొని ఉండే చిన్న కథ. 3) subplot; ఉపకథ.

**un'der-price',** (**అండ(ర్)ప్రైస్**) *vt.* 1) to price lower than the value; తక్కువ వెలకట్టు. 2) to undercut in price; ధరలో తక్కువగా చేయు.

**un'der-prop,** (**అండ(ర్)ప్రాప్**) *vt.* 1) to prop underneath; క్రింది ఆధారము పెట్టు. 2) support; ఆధారమగు.

**un'der-rate',** (**అండరేట్**) *vt.* 1) to rate or estimate too low; put too low a value on; rate too low; తక్కువ వెల కట్టు, లేక మదింపు చేయు. 2) under-estimate; తక్కువగా విచారించు లేక తలచు, కొంచెమనుకొను.

**un'der-ripe,** (**అండ(ర్) రైప్**) *a.* 1) not quite ripe; బాగుగా–పూర్తిగా పండని. 2) not fully ripe; పూర్తి పరిణతికి రాని. 3) partly ripe; కొంత మాత్రమే పండిన.

**under-saturated, (అండ(ర్) శాచురేటెడ్)** *a.* used to describe igneous rock, that combines low levels of combined silica and no free silica; అధో సంపృక్తమైన, అసంతృప్తమైన, కలసి ఉన్న, కొద్దిపాటి సిలికా అసలు లేని అగ్ని శిలను చెప్పుటకు ఉపయోగింతురు.

**un'der-score', (అండ(ర్)స్కోర్)** *vt.* 1) to draw a line or lines underneath something; క్రింద గీతగీయు. 2) to give emphasis or enter force to something. – *n.* నొక్కి చెప్పు. 3) a line drawn underneath something; ఒక దాని క్రింద గీచినగీత. 4) a piece of background music accompanying action or dialogue in a film; నేపథ్య సంగీతం.

**un'der-sell', (అండ(ర్)సెల్)** *vt.* 1) to sell things at a lower price than (someone else); మఱియొకని కంటె తక్కువకు అమ్ము. 2) sell for less than; అసలు విలువకంటె తక్కువకు అమ్ము, ఎటు వంటి ఆసక్తి లేకుండా వ్యాపార ప్రకటనవేయు.

**un'der-sign', (అండ(ర్)సైన్)** *vt.* 1) subscribe; to sign one's name at the end of (a letter or document); క్రింద సంతకము చేయు. 2) append one's signature to; సంతకము చేర్చు.

**undersigned, (అండ(ర్) సైన్డ్)** *a.* 1) signed at the end of a letter or document. అడుగున చేవ్రాలు చేసిన. 2) the u. = అడుగున (క్రింద) సంతకము చేసినవాడు లేక వారు.

**un'dersoil (అండ(ర్)సాయిల్)** 1) = Subsoil; the compacted soil beneath the top soil. – *vt.* పై పొరకు క్రిందగల భూమి. 2) to turn, break or stir the compacted soil beneath the top soil, అడుగు పొర భూమినిపైకి త్రవ్వు.

**under song, (అండ(ర్)సాంగ్)** *n.* the burden of a song; the chorus; accompanying strain; subordinate and underlying meaning; accompaniment; undertone; పాటయొక్క పల్లవి, వంతపాట, నిగూఢంగా నిక్షిప్తమై ఉన్న అర్థము, సహ వాయిద్యము లేక కలిసి పాడేపాట.

**un'derstand', (అండ(ర్)స్టాండ్)** *vt.* 1) to grasp the meaning of; know the meaning or idea of; comprehend, know; తెలిసికొను, గ్రహించు, అర్థము తెలిసికొను, అభిప్రాయము తెలిసికొను. 2) to grasp the meaning of the words, signs, or a line of reasoning, used by (a person), hear; కారణము తెలిసికొను, సమాచారము తెలిసికొను, లేక విను. 3) interpret; తలచుకొను, అర్థము చేసికొను. 4) to comprehend as a fact; grasp clearly; realize; అధ్యాహారము చేసికొను, అనగా లేనిపదము(లు)లను తెచ్చుకొను.

**un'der-stand'ing, (అండ(ర్)స్టాండింగ్)** *a.* 1) intelligent; తెలివిగల, తెలిసికొనెడు జ్ఞానముగల. 2) showing sympathy for other people's problems and being willing to forgive them when they do something wrong. – *n.* ఇతరుల సమస్యల యెడల సానుభూతితో అర్థము చేసికొను ప్రతిస్పందించగల. 3) the ability to understand why people behave in a particular way and the willingness to forgive them when they do sth wrong; తెలివి, జ్ఞానము, బుద్ధి, వివేకము. 4) knowledge that somebody has about a particular subject or situation; తెలిసినది, బోధము, గ్రహణము, అర్థము. 5) harmony; సమ్మతము, సమాధానము, ఏకీభావము. 6) an informal agreement; కలసి సమ్మతించినది, లేక ఒప్పుకొనది.

**un'der-stand'ingly, (అండ(ర్) స్టాడింగ్లి)** *adv.* that understands or is able to understand; intelligent and sympathetic, intelligently; వివేకముతో, చక్కగా తెలిసి విచక్షణతో.

**un'der-state, (అండ(ర్)స్టేట్)** *vt.* 1) to state too weakly, or less emphatically than one should; underemphasize; నిజస్థితి కంటె తక్కువగా లేక బలము తగ్గించి చెప్పు. 2) to say less than the full truth about. కొంత మాత్రమే తెలియచేసిన, పూర్తి విషయమును చెప్పకుండా ఉండు.

**un'der-statement, (అండ(ర్) స్టేట్మెంట్)** *n.* a statement that expresses a fact too weakly or less emphatically than it should; నిజస్థితి కంటే తక్కువగా జెప్పుట.

**un'der-stood', (అండ(ర్)స్టుడ్)** *p. t.& p. p* 1) of understand. –*p. a.* implied; అధ్యాహారమైన. 2) thoroughly known; comprehended; అర్థము తెలిసికొన బడిన. 3) implied; not expressed; స్పష్టంగా చెప్పబడని, గూఢంగా అర్థంవచ్చే.

**un'der-strap'per, (అండ(ర్) స్ట్రాపర్)** *n.* 1) a subordinate; అల్పుడు. 2) inferior; తక్కువవాడు. 3) underling; క్రింది వ్యక్తి.

**un'der-take', (అండ(ర్) టేక్)** *vt.&vi.* 1) to set about; try; attempt; take in hand; పూనుకొను, ఆరంభించు, ప్రయత్నించు. 2) to agree to do; take upon oneself; పైన వేసికొను, పూటపడు. 3) to promise; guarantee; వాగ్దత్తము చేయు. 4) to accept the duty of attending to or looking after; take in charge; సంరక్షణ లేక అవసరాలను చూచే బాధ్యతను తీసుకొనిన, తన బాధ్యతలోనికి తీసుకొను.

**un'der-tak'er, (అండర్టేకర్)** *n* .1) one who engages in any business; పూనుకొను వాడు, ఆరంభించువాడు. 2) contractor; ఒకని పని పూనుకొనువాడు. 3) a person who prepares the dead for burial and takes charge of funerals; ప్రేత కర్మ చేయించువాడు. 4) mortician; (ప్రేతకర్మలు) అపరము చేయించువాడు.

**un'der-taking,** (అండ(ర్)టేకింగ్) *n.* 1) taking upon one's self; పూనుకొనుట. 2) promise; ఖరారు. 3) enterprise; ఆరంభము, ప్రయత్నము, ఉద్యమము. 4) the management of funerals; ప్రేత కర్మ చేయించు పని.

**un-der-ten'ant,** (అండ(ర్)టెనెంట్) *n.* 1) subtenant; రైతు క్రింది, రైతు. 2) a tenant of a tenant; కౌలుదారు క్రింది కౌలుదారు. 3) person who rents land, a house, or other building, or a right, from a tenant; ఒక కౌలుదారు నుంచి భూమిని, ఇంటిని లేక ఇతర నిర్మాణాన్ని లేక హక్కును కౌలుకు తీసుకొనువాడు.

**un'der-took',** (అండ(ర్) టుక్) *p.t.* of undertake.

**un'der-val'uation,** (అండ(ర్) వాల్యుయేషన్) *n.* 1) underestimation; తక్కువ మదింపు. 2) too low a valuation; చాలా తక్కువ విలువ నిర్ణయించు.

**un'der-val'ue,** (అండ(ర్) వాల్యు) *vt.* under-estimate; తక్కువ మదింపు జేయు లేక వెలకట్టు. despise; నిరాకరించు, అలక్ష్యము చేయు.

**un'der'went',** (అండ(ర్)వెంట్) *p. t.* of undergo.

**un'der-wood',** (అండ(ర్)ఉడ్) *n.* bushes, shrubs, and small trees growing under large trees in woods or forests; పెద్ద చెట్ల నడుమ నుండు చిన్న చెట్లుపొదలు.

**un'der-work',** (అండ(ర్)వర్క్) *vi.* 1) work at lower wages than others. – *n.* మఱియొకని కంటె తక్కువ కూలికి పనిచేయు. 2) subordinate or inferior work; తక్కువ రకమైన లేక సేవకా వృత్తి. 3) secret or underhand work; రహస్యమైన కుట్రగలపని. 4) a structure placed under something; ఒక నిర్మాణం క్రిందగలది. 5) substructure; ఉప నిర్మాణము.

**un'der-write',** (అండ(ర్) రైట్) *vi.* 1) to accept financial responsibility for an activity so that you will pay for special costs or for losses it may make; క్రింద వ్రాయు, 2) subscribe; పూటపడు; ఒక పనికి ఆర్థిక బాధ్యతలను స్వీకరించి నష్టాలకు ప్రత్యేక పరిహారం కోసం వాగ్దానంచేయు. 3) to accept responsibility for an insurance policy so that you will pay money in case of loss or damage happens; ఒక జీవిత భీమా పత్రం అంగీకరించి నష్టము, హాని జరిగితే ధనం చెల్లించెదనని హామీ ఇచ్చు. 4) to agree to buy shares that are not bought by the public when new shares are offered for sale; అమ్మకానికి క్రొత్త భాగస్వామ్య పత్రాలు ఇస్తామని తెలిసినప్పుడు ప్రజలు కొనని భాగస్వామ్యాలను కొనటానికి అంగీకరించు.

**un'der-writ'er,** (అండ(ర్) రైట(ర్)) *n.* 1) insurer; పూటపడువాడు, సరకులకు బీమా చేయువాడు. 2) a person or organization that underwrites insurance policies, especially for ships; ఓడలకు ఇన్స్యూరెన్సు పత్రాలను కొనటానికి సిద్ధపడు. 3) a person whose job is to estimate the risks involved in a particular activity and decide how much somebody must pay for insuranc; ఒక పనివల్ల నష్టాలను అంచనా వేసి, ఎంత చెల్లించాలో, ఇన్స్యూరెన్సుగా చెల్లింపవలసినది తెలుపు.

**un'deserved,** (అన్‌డిజర్వ్‌డ్) *a.* 1) not deserved or merited; తగని, యోగ్యతకు మించిన, అనర్హమైన. 2) unfit; యోగ్యతలేని.

**un'deserving,** (అన్‌డిజర్వింగ్) *a.* not deserving or meriting; అనర్హుడైన.

**un'designed,** (అన్‌డిజైన్డ్) *a.* not designed; unintentional; అబుద్ధిపూర్వకమైన.

**un'de-sign'ing,** (అన్‌డిజైనింగ్) *a.* 1) having no selfish or ulterior designs; free from designing motives; disinterested; నిష్కపటియైన. 2) simple and straightforward; ముక్కు సూటిగా, నిరాడంబరంగా ఉండే. 3) not crafty; కపటము లేని.

**un'de-termined,** (అన్‌డిటమిన్డ్) *a.* indefinite; indeterminate; అనిశ్చితమైన.

**undevout,** (అన్‌డివోట్) *a.* not devout; having no devotion; భక్తిలేని.

**un'did',** (అన్ డిడ్) *p.t.* of undo.

**undigested,** (అన్‌డైజెస్టిడ్) *a.* 1) not digested in the stomach or intestines; జీర్ణముకాని. 2) not brought to a mature or proper condition by natural physical change; సహజమైన, భౌతిక మార్పుతో సరియైన స్థితికి లేక పరిణిత స్థితికి తీసుకొని రాని. 3) not understood or absorbed mentally; అవగాహనకాని, అర్థం చేసు కొనని. 4) chaotic; సరిగా ఏర్పాటుచేయని, నియంత్రించని. 5) not properly arranged or regulated; గడబిడయైన. 6) confused; అస్తవ్యస్థంగా.

**undiminished,** (అన్‌డిమినిష్డ్) *a.* not diminished or lessened; of full size, amount, strength, or intensity; unabated; తక్కువకాని.

**undis-cern'ing,** (అన్‌డిసెనింగ్) *a.* 1) wanting judgement, not discerning; వివేకములేని, తెలివి లేని. 2) lacking discernment; సరియైన స్పష్టతలేని.

**un'dis'ciplined,** (అన్‌డిసిప్లైన్డ్) *a.* 1) raw; అశిక్షితుడైన. not disciplined; క్రమశిక్షణ లేని. 2) without proper control; సరియైన నియంత్రణలేని. 3) untrained; శిక్షణ పొందని.

**undisguised,** (అన్‌డిస్‌గైజ్డ్) *a.* unmasked, not disguised; స్పష్టమైన, తేటయైన.

**undisputed,** (అన్‌డిస్ప్యూటిడ్) *a.* 1) not called in question, not disputed; నిర్వివాదమైన. 2) not doubted; అనుమానములేని.

**undissolved,** **(అన్‌డిజోల్వ్‌డ్)** *a.* not dissolved; కరగకుండ ఉన్న.

**undistinguishable,** **(అన్‌డిస్టింగ్విషబుల్)** *a.* 1) that cannot be distinguished; భేదము తెలిసికొనరాని. 2) indistinguishable; భేదము గుర్తించలేని.

**undistracted,** **(అన్‌డిస్ట్రాక్టిడ్)** *a.* not distracted; not perplexed by contrariety or variety of thoughts, desires, or concerns; కలతజెందని.

**undisturbed,** **(అన్‌డిస్టర్బ్‌డ్)** not disturbed; not troubled; calm; నెమ్మదియైన,

**un'di-vid'ed,** **(అన్‌డివైడెడ్)** *a.* 1) not divided; not separated into parts; అభిన్నమైన, అవిభక్తమైన, వేఱు చేయబడని, ఏకాగ్రమైన. 2) not separated or parted from each other, or one from another; ఒకదానికొకటి విడదీయని. 3) not portioned out or distributed; complete; భాగాలుగా విభజించు. 4) (botany) not cleft, lobed, or branched; శాఖలు, చీలికలు లేని.

**un-do',** **(అన్‌డూ)** *vt.* 1) to unfasten and open; unloose and remove the wrapping of; loose, untie; చేసినది తిరిగి తప్పించి వేయు, త్రిప్పి వేయు, మార్చివేయు, విప్పివేయు; కట్టిన కట్లు తీసి బహిరం గంచేయు. 2) to bring to ruin; spoil; destroy; చెఱచు, నాశనము చేయు. 3) to do away with; cause to be as if never done; cancel or reverse; rescind; వదలివేయు, ఇంతకు ముందు ఎప్పుడూ చేయనట్లు చేయు. 4) to unlock the mystery of; రహస్యాన్ని విప్పిచెప్పు. 5) explain; వివరించు. 6) solve; సాధించు.

**un-done',** **(అన్‌డన్)** *p. p.* of undo. –*a.* 1) ruined; చెఱుపబడిన, నాశనము చేయబడిన. 2) not done; not finished; పూర్తిచేయని. 3) untied, unfastened; కట్టని, బంధించని.

**un'dose,** **(అన్‌డోస్)** *a.* undulated, wavy; నిమ్నోన్నతములుగల, అలలవలె నున్న.

**un-doubt'able,** **(అన్‌డౌటబుల్)** *a.* indubitable; సందేహింపరాని.

**un'doubt'ed,** **(అన్‌డౌటిడ్)** *a.* 1) unquestioned, indubitable; నిస్సందేహమైన, రూఢియైన. 2) not doubted; నిస్సందేహమైన. 3) accepted as true; యథార్థముగా అంగీకరించిన. 4) beyond dispute; వివాదరహితంగా. 5) indisputable; ఎట్టి అభిప్రాయ భేదం లేకుండా.

**un-doubt'edly,** **(అన్ డౌటిడ్లీ)** *adv.* 1) without question; నిస్సందేహముగా. 2) beyond doubt; certainly; అనుమానంలేకుండా, తప్పక

**un-dress',** **(అన్‌డ్రెస్)** *vt.* 1) to take the clothes off of; బట్టలు తీసివేయు. 2) divest of garments; దుస్తులు లేకుండాచేయు. 3) disrobe; strip; బట్టలు ఒలుచు. 4) to strip of ornament; ఆభరణాలను తొలగించు. 5) to remove the dressing from (a wound). – *v.i.* కట్టును (వ్రణం నుంచి) తీసివేయు. 6) to take off one's clothes; బట్టలను విప్పివేయు. 7) strip; disrobe. –*n.* వస్త్రాలు ఒలుచు. 8) clothes proper for ordinary; సాధారణమైన అనగా సదా వేసికొను బట్టలు లేక దుస్తు. 9) everyday wear, as distinguished from those worn on formal or ceremonial occasions; ప్రతిరోజూ ధరించే బట్టలు అనగా సంప్రదాయ రీతిలోనివి, ప్రత్యేక సందర్భాలలోను వాడేవికాని. 10) loose, informal dress; సాధారణ మామూలు దుస్తులు. 11) lack of clothing; nakedness; ఒట్టలు లేకుండా, నగ్నత.

**un'dressed',** **(అన్‌డ్రెస్డ్)** *a.* 1) not dressed; unclothed; బట్టలు తీసివేసిన, బట్టలు వేసి కొనక ఉన్న. 2) in a raw state; వండని, పక్వము చేయని, తయారుచేయని. 3) of or of the nature of suede; ఎఱ్ఱని మెత్తని తోలుగల వస్తువు ధర్మంగల.

**un-due',** **(అన్‌డ్యూ)** *a.* 1) not fitting; improper; inappropriate; unsuitable; అయుక్తమైన, తగని, అక్రమమైన, సరికాని. 2) too great; too much; excessive; అతి, అమితమయిన. 3) undeserved; యోగ్యతకు మించిన అనర్హమైన. 4) not properly owing or payable; బాకీలేని. 5) not right; unjustifiable; illegal. సరికాని, సమర్థించలేని, చట్టబద్ధముకాని.

**un'dulate,** **(అన్‌డ్యులేట్)** *vi.* 1) to move in or in the manner of waves; అలవలె కదలు. 2) rise and fall or come and go with a wavelike motion; వచ్చుచు, పోవుచు పైకి లేచుచు, పడుచు అలవంటి చలనముగల. 3) to have a wavy form or surface. –*vt.* ఎత్తు పల్లాల ఉపరితలంగల. 4) to cause to move in or in the manner of waves; అలవలె కదలించు. 5) to give a wavy form or surface to; హెచ్చుతగ్గుల ఆకారాన్ని ఇచ్చు.

**un'du-la'tion,** **(అన్‌డ్యులేషన్)** *n.* a wavy motion, a wavelike motion; undulating; అలవలె కదలెడు.

**un'dula-to'ry,** **(అన్‌డ్యులేటరి)** *a.* 1) moving like waves; అలవలె కదలెడు. 2) undulating; ఎగుడుదిగుడుగల, చదునుగాలేని. 3) wavy; అలల వంటి.

**unduloid,** **(అన్‌డ్యులాయిడ్)** *a.* characterized by undulations or waves; wavy; తరంగాభాసము.

**un-du'ly,** **(అన్‌డ్యూలి)** *adv.* 1) in an undue manner; improperly; అమితముగా అతిగా; అక్రమ ముగా, అయుక్తముగా. 2) to an undue degree; too much; excessively; అవకాశం ఉన్నంత వరకు, ఎక్కువగా, అధికముగా.

**un-rest',** **(అన్ రెస్ట్)** *n.* 1) disquiet, lack of ease and quiet; restlessness; నెమ్మదిలేమి, కలత, కలవరము, చింత, వ్యాకులము. 2) agitation or disturbance amounting almost to rebellion; దాదాపు తిరుగుబాటువంటి, ఆందోళన, గందర గోళాలు.

**un're-straint',** **(అన్‌రెస్ట్రెయింట్)** *n.* freedom, lack of restraint; అడ్డము లేని, స్వేచ్ఛ.

**unrewarded,** **(అన్‌రివాడిడ్)** *a.* 1) not rewarded; బహుమానములేని. 2) unrequitted; తిరిగి ఇవ్వని, తిరిగిరాని.

**un-rid'dle,** **(అన్‌రిడిల్)** *vt* . solve, explain, to work out the answer to (as a puzzling matter, mystery, or riddle); solve; విడదీయు, చిక్కుదీయు, తేట పఱచు.

**un-right'eous,** **(అన్ ౖరటియస్)** *a.* not morally righteous or upright; wicked; sinful; అధర్మమైన, అన్యాయమైన, పాపమైన.

**un-ripe',** **(అన్ ౖరెప్)** *a.* raw, not ripe; not matured by growth; green; పచ్చి, పండని.

**un-rivaled',** **(అన్ ౖరెవల్డ్)** *a.* peerless, having no rival; without an equal; matchless; సమానము లేని, అసమమైన.

**un-robe',** **(అన్‌రోబ్)** *vt.* undress,to divest or be divested of a robe or robes; undress; disrobe; బట్టలుదీయు.

**un-roll',** **(అన్‌రోల్)** *vt.* to open or spread out (something rolled); చుట్టవిప్పు, తెఱచు, పఱచు.

**un-roof,** **(అన్‌రూఫ్)** *vt.* to pull or pluck off the roof or upper covering of; ఇంటిపై కప్పుతీసివేయు.

**un-root,** **(అన్‌రూట్)** *vt.* to uproot; వేళ్ళతో పెఱికివేయు లేక పెల్లగించు.

**un-ruf'fled,** **(అన్‌రఫుల్డ్)** *a.* 1) calm, quiet; నెమ్మదిగానున్న, కలత పొందని. 2) not ruffled; smooth; నున్నగానున్న.

**un-ruly,** **(అన్ రూలి)** *a.* hard to rule or control; లొంగని, అవిధేయమైన, అణగని.

**un-saddle,** **(అన్‌శాడిల్)** *vt.* 1) take the saddle from; గుఱ్ఱపు జీను లేక పల్లము తీసివేయు. 2) unhorse, to cause (a person) to fall from a horse; throw; unhorse; గుఱ్ఱముపై నుండి పడద్రోయు.

**un-safe,** **(అన్‌సేఫ్)** *a.* dangerous, risky, not safe; పదిలముకాని(భద్రముకాని) సురక్షితముకాని, అపాయమైన.

**un-saint',** **(అన్‌సెయింట్)** *vt.* to divest of saintliness; మహాత్మ్యము తొలగించు.

**un-sat'is'factory,** **(అన్‌శాటిస్‌ఫ్యాక్టరి)** *a.* not satisfactory; not good enough to satisfy; inadequate; అతృప్తికరమైన, సంతృప్తముకాని.

**unsaturated,** **(అన్‌శాచురేటిడ్)** *a.* not saturated; able to absorb or dissolve an additional quantity of a substance, unsaturation, *n.* అసంతృప్తమైన. the state of being unsaturated; అసంపృక్తత.

**un-savory,** **(అన్‌సేవరి)** *a.* 1) tasteless; unpleasant in taste or smell; రుచిలేని. 2) distasteful; చప్పని, ఇష్టముకాని.

**un-say',** **(అన్‌సే)** *vt.* recant, to take back (something said or written); withdraw (a statement); retract; చెప్పినదానిని, త్రిప్పుకొను, చెప్పినది మఱల లేదను.

**un-schooled,** **(అన్‌స్కూల్‌డ్)** *a.* not schooled; not taught; not disciplined; అశిక్షుతుడైన, చదువులేని.

**un'scru'pulous,** **(అన్‌స్క్రూపులస్)** *a.* 1) not careful about right or wrong; అధర్మమునకు జంకని లేక వెనుకదీయని. 2) without principles or conscience; అంతరాత్మకు మంచికి లొంగని.

**un-seal',** **(అన్‌సీల్)** *vt.* 1) to break or remove the seal of; ముద్రలేక సికాతీయు, సికా వేసి యుండు దానిని విప్పు. 2) to cause to open in speech; మాట్లాడుటను ప్రారంభింపచేయు.

**un-sea'sonable,** **(అన్‌సీజనబుల్)** *a.* untimely; not suitable to or characteristic of the season; అకాలమైన, అసమయమైన.

**un-seat',** **(అన్‌సీట్)** *vt.* 1) to remove from office; స్థలము నుండి త్రోసివేయు, స్థాన భ్రష్టునిగాజేయు. 2) to throw (a rider) from the saddle; గుఱ్ఱంమీద నుంచి రౌతును త్రోసివేయు.

**un-seel',** **(అన్‌సీల్)** *vt.* 1) to open the eyes, కండ్లు తెఱచు. 2) to enlighten; జ్ఞానముదీపింపజేయు.

**un-seem'ing,** **(అన్‌సీమింగ్)** *a.* contrary to accepted standards of appropriate behaviour and manners; అమర్యాదయైన.

**un-seemly,** **(అన్‌సీమ్‌లి)** unbecoming, not seemly; not proper; not suitable; అయుక్తమైన, అవలక్షణమైన.

**un-seen',** **(అన్‌సీన్)** *a.* not seen; overlooked by the eye; unnoticed; కనబడని, అగపడని.

**unserviceable,** **(అన్‌సర్వీసబుల్)** *a.* useless, not serviceable; not satisfactory for service or use; not durable; పనికిరాని, ఒదవని.

**un-set'tle,** **(అన్‌సెటిల్)** *vt.* shake, distrub, to make unstable; cause to become disordered; disturb; shake; weaken; కలవరపెట్టు, చెదరగొట్టు, స్తిమితము పోగొట్టు.

**unsettled,** **(అన్‌సెటిల్డ్)** *a.* 1) not in the proper condition or order; disordered; disturbed; not fixed or firmly established; unstable; అనిశ్చితమైన. 2) not determined or decided. Uncertain; అనిర్ణయమైన లేక అనిశ్చితమైన. 3) disturb; చెదరిన, స్తిమితము కాని. 4) not known with certainty; not finally established; in doubt; dubious; చెల్లింపబడని, పరిష్కారము గాని.

**un-shac'kle,** **(అన్‌షాకిల్)** *vt.* unfetter, to remove the shackles from; set free; సంకెళ్ళు తీసివేయు.

**un-shap'ed,** **(అన్‌షేప్డ్)** *vt.* 1) make or convert into an ugly shape; misshapen; వికారరూపముగల. 2) to make lacking dinstinctive shape; సరియైన ఆకారము లేకుండా చేయు. 3) formless; రూపరహితము చేయు.

**un-sheathe',** **(అన్‌షీద్)** *vt.* 1) draw from the scabbaard, to draw (a sword, knife, or the like) from a sheath; ఒఱలో నుండి తీయు. 2) to bring or put forth from a covering; చుట్టుగల ఆచ్ఛాదన నుంచి బయటకతీయు.

**un-ship',** **(అన్‌షిప్)** *vt.* to put off or take off from a ship; discharge; unload. ఓడలోనుండి దించు,దిగుమతి చేయు.

**un-sight'ly,** **(అన్‌సైట్‌లి)** *a.* ugly or unpleasant to look at; వికార రూపముగల.

**un-skil'ful,** **(అన్‌స్కిల్‌ఫుల్)** *a.* displaying lack of skill; awkward; clumsy; నేర్పులేని.

**un-skilled,** **(అన్‌స్కిల్డ్)** 1) not skilled; not trained; not expert; కౌశలము లేని, నిపుణత లేని. 2) not involving or requiring skill; నైపుణ్యము అవసరము లేని లేక నైపుణ్యము అక్కరలేని.

**unsolicited,** **(అన్‌సొలిసిటెడ్)** *a.* not solicited; unasked; unsought; అయాచితమైన, అప్రార్థిత మైన, కోరబడని.

**un-sound',** **(అన్‌సౌండ్)** *a.* 1) not in good condition; not sound; ఆరోగ్యము కాని,జాడ్యముగల, జబ్బు. 2) not based on truth or fact; not valid; దుర్బలమైన, చెడిన, కుళ్ళిన, గాఢము కాని; తప్పు. 3) not requiring ideas; యుక్తి సరిగాలేని. 4) not deep; గాఢముగాలేని. 5) not restful; విశ్రాంతినివ్వని. 6) disturbed; కలత చెందిన.

**un'spar'ing,** **(అన్‌స్పేరింగ్)** *a.* 1) very generous; ఔదార్యముగల. 2) lavish; liberal; ధారాళమైన. 3) not sparing; వెనుకకుబెట్టని. 4) unforgiving, not merciful; క్షమించని. 5) severe; ruthless; కనికరించని.

**un-speak'able,** **(అన్‌స్పీకబుల్)** *a.* unutterable, that cannot be expressed in words; indescribable; చెప్పనలవికాని, అనిర్వచనీయమైన.

**unspeci'fic,** **(అన్‌స్పెసిఫిక్)** *a.* not specific; indefinite; vague; అవిశేషమైన, సాధారణమైన.

**un-spot'ted,** **(అన్‌స్పాటిడ్)** *a.* 1) without moral stain; నిర్మలమైన. 2) pure; unblemished; మచ్చలేని. 3) having no spots; మచ్చలులేని.

**un-sta'ble,** **(అన్‌స్టేబుల్)** *a.* 1) not stable; అస్థిరమైన. 2) not firmly fixed; నిలువని. 3) easily moved or shaken; తేలికగా చలించెడి. 4) likely to break down; విఫలముకాగల, చెడిపోగల. 5) somewhat precarious; అస్థిరతగల. 6) unsteady; అనిశ్చితమైన. not constant; స్థిరముకాని. 7) apt to change or alter; మార్పు చెందుటకు తగిన. 8) variable; మారెడి. 9) wavering; చెలించెడి.

**unstaid,** **(అన్‌స్టేయిడ్)** *a.* 1) without stain or spot; చపలమైన. 2) not stained; చంచలమైన.

**unstained,** **(అన్‌స్టెయిన్డ్)** *a.* 1) pure; నిష్కళంకమైన. 2) without stain or spot; పరిశుద్ధమైన,

**un-steady,** **(అన్‌స్టెడీ)** *a.* 1) staggering; కదలెడు, ఆడెడు. 2) fickle; మాఱుచుండెడు, నిలుకడలేని, స్తిమితము లేని.

**unstinted',** **(అన్‌స్టింటెడ్)** *a.* 1) profuse; మితములేని. not stinted; plentiful; మేర లేని.

**un-stich',** **(అన్‌స్టిచ్)** *vt.* to make no longer stuck; loosen or free (that which is stuck); కుట్టు విప్పు.

**un-string',** **(అన్‌స్ట్రింగ్)** *vt.* 1) loosen; తీగెలు తీసివేయు, వదులుచేయు. 2) to take off or loosen the string or strings of; దారము నుండి తీసివేయు.

**un-stud'ied,** **(అన్‌స్టడీడ్)** *a.* natural; not labored or artificial; సహజమైన, అనాలోచితమైన, అనుద్దేశపూర్వకమైన.

**un'suc-cess'ful,** **(అన్‌సక్సెస్‌ఫుల్)** *a.* 1) not fortunate or successful; having no success, failing; అపజయము పొందిన. 2) fruitless; నిష్ఫలమైన, వ్యర్థమైన.

**un-suit'able,** **(అన్‌స్యూటబుల్)** *a.* unfit, not suitable; inappropriate; తగని, ఒదవని, పనికిరాని, అనుచితమైన.

**unswerving,** **(అన్‌స్వెర్వింగ్)** *a.* firm, not swerving; undeviating; చలించని.

**un-symmetri'cal,** **(అన్‌సిమెట్రికల్)** *a.* 1) not symmetrical; lacking symmetry; అసంగతమైన. 2) asymmetrical; అననురూప పరిమాణము గల.

**unsystematic, cal,** **(అన్‌సిస్టిమ్యాటిక్, అన్‌సిస్టిమ్యాటికల్)** *a.* irregular, not systematic; without system; not methodical; ఒక పద్ధతి ప్రకారములేని.

**un-tan'gle,** **(అన్‌ట్యాంగిల్)** *vt.* 1) to take the tangles out of; చిక్కు వదలించు. 2) disentangle; చిక్కులలోనుంచి తప్పించు.

**un-think'ing,** **(అన్‌థింకింగ్)** *a.* 1) not thinking; thoughtless; careless; heedless; ఆలోచన లేని, వివేకములేని. 2) showing little or no thought; ఆలోచన చేయని.

**un-thread,** **(అన్‌థ్రెడ్)** *vt.* 1) to take the thread out of; దారము తీసివేయు.

**un-thrift'y,** **(అన్‌థ్రిఫ్టీ)** *a.* prodigal, wasteful; lavish; అమితముగా సెలవు (ఖర్చు) చేసెడు, దూబర ఖర్చు చేసెడు.

**un'throne',** **(అన్‌థ్రోన్)** *vt.* dethrone, to depose; రాజ్య భ్రష్టునిగాజేయు.

**un-ti'dy,** **(అన్‌టిడి)** *a.* 1) loosen, not neat; not in order; in disorder. un-tie', *vt.* వికారమైన, చక్కగా లేని. 2) to loosen; unfasten; undo; unbind; విప్పు, విడదీయు.

**un-til',** **(అన్‌టిల్)** *prep & conj.* till, up to the time of; వఱకు, దనుక, దాక, పర్యంతము.

**un-tile',** **(అన్‌టైల్)** *vt.* remove the tiles from; ఇంటిపెంకులు తీసివేయు.

**un-tilled,** **(అన్‌టిల్డ్)** *a.* not tilled or cultivated; దున్నని.

**un-time'ly,** **(అన్‌టయిమ్‌లి)** *a.* 1) premature. *adv.* అకాలమైన. 2) prematurely; ఆకాలముగాకాలము తప్పి.

**un-tir'ing,** **(అన్‌టైరింగ్)** *a.* unwearied, tireless; unwearying; అలయని, విసుగుచెందని.

**un-tir'ingly,** **(అన్‌టైరింగ్‌లి)** *adv.* unweariedly, tireless; unwearying; విసుగకుండ, అలయకుండ.

**un'to,** **(అన్‌టు)** *prep.* used to indicate that something is said given or done to somebody; కి,కు. until, used to indicate, that something continues until a particular time; ఆలోచనచేయని.

**un-told,** **(అన్‌టోల్డ్)** *a.* 1) not told; not revealed; చెప్పబడని. 2) too many or too much to be counted; innumerable; countless; లెక్క పెట్టబడని, లెక్కలేని, అగణ్యమైన.

**un-tomb, (అన్‌టూమ్)** *vt.* to remove a dead body or some other thing from a tomb or grave; గోరీలో నుండితీయు.

**un-toot'h, (అన్‌టూత్)** *vt.* deprive of the teeth; పండ్లు తీసివేయు.

**un-to'ward, (అన్‌టువార్డ్)** *a.* 1) contrary to what is desired; not propitious; unfavorable; లొంగని, చెడ్డ, దురదృష్టమైన, గ్రహచారము వల్లనైన, కష్టమైన. 2) characterized as by misfortune or calamity; unlucky; unfortunate; దురదృష్టకరమైన.

**un-trained', (అన్‌ట్రెయిన్డ్)** *a.* undisciplined, not trained; without discipline or education; అశిక్షితుడైన, అభ్యసించని.

**un-trav-elled, (అన్‌ట్రావెల్డ్)** *a.* 1) not having travelled, especially to distant places; దేశసంచారము చేసి అనుభవము పడయని. 2) not having gained experience by travel; ప్రయాణమువలన అనుభవము పొందని. 3) not traveled through or over; దూర ప్రయాణము చేయని. 4) not frequented by travelers; తరచు ప్రయాణములేని.

**un'tread', (అన్‌ట్రెడ్)** *vt.* to retrace (one's steps); వెనుకకుబోవు.

**untried, (అన్‌ట్రైడ్)** *a.* 1) not tried, tested or proven by use; not tested; విమర్శింపబడని, పరీక్షింపబడని, ప్రయత్నింపబడని, అనుభవములేని. 2) not trial in a court of law; న్యాయస్థానములో విచారణ జరుపని.

**un-true', (అన్‌ట్రూ)** *a.* 1) false; నిజముకాని, అబద్ధమైన. 2) disloyl; not true to the facts; false; incorrect; భక్తిలేని.

**un-truth', (అన్‌ట్రూత్)** *n.* lack of truth; falsity; అసత్యము, కల్ల.

**untruthful, (అన్‌ట్రూత్‌ఫుల్)** *a.* unveracious; అబద్ధమాడిన. false, not truthful; contrary to the truth; untrue; అబద్ధమైన.

**un-twine', (అన్‌ట్వైన్)** *vt.* to undo or loosen (something twisted); unravel; పురివిప్పు.

**un-used', (అన్‌యూజ్డ్)** *a.* 1) unaccoustomed; అలవాటులేని, వాడుకలేని. 2) not used, not being used; not in use; వాడుక చేయబడకుండ ఉన్న.

**un-u'sual, (అన్‌యూజువల్)** *a.* not usual; beyond the ordinary; not in common use; uncommon; rare; అసాధారణమైన, సామా న్యముకాని, వాడుకకాని.

**un-ut'terable, (అన్‌అటరబుల్)** *a.* that cannot be expressed in words; unspeakable; indescribable; చెప్పనలవి కాని, అనిర్వచనీయమైన.

**un-veil', (అన్‌వీల్)** *vt.* 1) uncover; ముసుగుతీయు. 2) reveal; తెలియజేయు.

**un'war'ily, (అన్‌వేరిలి)** *adv.* carelessly, in an unwary manner; incautiously; unguardedly; అజాగ్రత్తగా, పరాకున.

**un-warped', (అన్‌వోర్ప్డ్)** *a.* not warped; పక్షపాతములేని.

**un-war-rantable, (అన్‌వారంటబుల్)** *a.* not justifiable or defensible; improper; అన్యాయమైన.

**un-war'ranted, (అన్‌వారంటెడ్)** *a.* 1) unauthorised; అధికారములేని. 2) not authorised; అధికార పూర్వకము కాని. 3) not assured or certain; హామీ ఇవ్వని లేక స్థిరముకాని. 4) not guaranteed as to fulfillment, reliability, or quality; నాణ్యత, విశ్వాసపాత్రత, నెరవేర్చుటయందు హామీలేని.

**un-wa'ry, (అన్‌వేరి)** *a.* 1) unguarded; జాగ్రత్తలేని, అజాగ్రత్తగా నున్న. 2) not wary; not cautious; careless; జాగ్రత్తగా ఉండుటకు సంసిద్ధులుగ ఉండుటకు వీలుకాని. 3) unguarded; రక్షణలేని.

**unwa'ter, (అన్‌వాట(ర్))** *vt.* to free as a mine, by pumping out the water; గనులు మొ. స్థలముల నుండి నీరు పైకి తోడివేయు.

**un-wearied, (అన్‌వియరీడ్)** *a.* 1) not tired, not weary; అలయని. 2) never growing weary; ఎప్పటికీ అలసిపోని. 3) indefatigable; విసుగు చెందని. 4) tireless; అలయుటలేని.

**un-wea'riedly, (అన్‌వియరిడ్‌లి)** *adv.* in an indefatigable manner; అలసటలేకుండ.

**un-weave', (అన్‌వీవ్)** *vi.* to undo what is woven; to undo, take apart, or separate (something woven); unravel; నేసినది విప్పివేయు.

**un-wel-come, (అన్ వెల్‌కం)** *a.* 1) not pleasing; అప్రియమైన, అనిష్టమైన. 2) not welcome; ఆహ్వానితము కాని. 3) not gladly received; సంతోషముతో ఎదుర్కొనని. 4) not wanted; అక్కరలేని.

**un-well', (అన్‌వెల్)** *a.* ill, sick, not in good health; ailing; ill; sick; ఆరోగ్యముగాలేని, దేహమందు సౌఖ్యముగా లేని స్వస్థతలేని.

**un-wept', (అన్‌వెప్ట్)** *a.* not mourned, not wept for; not mourned; దుఃఖించువారు లేని.

**un-whole'some, (అన్‌హోల్‌సం)** *a.* 1) not wholesome; రోగకరమైన, చెడ్డ. 2) not good for the body; శరీరమునకు మంచిదికాని. 3) not physically 4) wholesome; unhealthful; భౌతికముగా పనికిరాని.

**un-wield'y, (అన్‌వీల్డీ)** *a.* 1) hard to handle or manage, because of size, shape, or weight; 2) bulky and clumsy; సులభముగా కదల్పరాని, బరువైన. 3) not graceful; హుందాలేని. 4) clumsy; వికారమైన. 5) awkward; అసహ్యకరమైన.

**un-will'ing, (అన్‌విలింగ్)** *a.* reluctant; not willing or ready; not consenting; ఇష్టము లేని, సమ్మతి లేని.

**un-will'ingness, (అన్‌విలింగ్‌నెస్)** *n.* not willing or ready; not consenting; అనిష్టము, అసమ్మతము, ఇష్టములేమి.

**un-wind', (అన్‌వైన్డ్)** *vt.* 1) untwist, *–vt.* (చుట్టియున్నదానిని) విప్పు. 2) to wind off or uncoil; take from a spool, ball, or the like; చుట్ట విడిపోవు.

**un-wis'dom, (అన్‌విజ్‌డమ్)** *n.* 1) folly, absence of wisdom; foolishness stupidity; అవివేకము, అజ్ఞానము, బుద్ధిహీనత.

**un-wise', (అన్‌వైజ్)** *a.* 1) foolish; వివేకములేని. 2) not wise; జ్ఞానములేని. 3) not showing good judgment; బుద్ధిహీనుడైన.

**unwitting, (అన్‌విటింగ్)** *a.* not knowing, unaware; unconscious; ఎఱుగని, తెలియకుండ చేసిన.

**un-wit'tingly, (అన్‌విటింగ్‌లీ)** *adv.* not knowingly, unconsciously; not intentionally; తెలియకుండ, ఎఱుగ కుండ.

**un-wived, (అన్‌వైవ్డ్)** *a.* not having a wife; భార్యలేని.

**un-wont'ed, (అన్‌వోంటిడ్)** *a.* 1) not customary; not usual; అలవాటుకాని,వాడుక లేని, 2) rare, not accustomed; not used విపరీతమైన, అపూర్వమైన.

**un-wor'thy, (అన్‌వోది)** *a.* not worthy; not deserving, అనర్హుడైన, యోగ్యతలేని, తగని.

**un-yield'ing, (అన్‌యీల్డింగ్)** *a.* obstinate, not yielding; not giving in; firm, లొంగని, వంగని, బిరుసయిన.

**un-yoke', (అన్‌యోక్)** *vt.* to free from a yoke, బండి కాడిమాను నుండి విప్పు.

**up, (అప్)** *adv. prep.* 1) from a lower to a higher place or condition, పైన, మీద, 2) above; పైకి, మీదికి. 3) to, toward, or near the top, ఉన్నత స్థానము, స్థితిలో ఉన్న. 4) in a higher place or condition; on or at a higher level, చిన్న మొత్తం నుంచి పెద్ద మొత్తం వరకు. 5) from a smaller to a larger amount, దిక్చక్రానికి ఆవల ఉన్న. 6) above the horizon, ఉన్నతము, ఎత్తు, వృద్ధి. *7) – n.* an upward movement, course, or slope, up to = వరకు; Ups and downs = పాతోత్పాతములు.

**up and down, (అప్ అండ్ డౌన్)** *adj.* 1) moving alternately up and down: the up-and-down swing of levers, ఎత్తుపల్లాలు క్రింది కిపైకి ఒకదానితరువాత ఒకటిగా చలించు, తులాదండముల క్రిందికి పైకి ఊగుట, మంద్రతారస్థాయిలు. 2) an up-and-down tune; చదునుగా లేని ఉపరితలంగల, చదునుగా లేక ఎత్తుపల్లంగా ఉన్న గ్రామీణ ప్రాంతం. 3) having an uneven surface: up-and-down countryside. perpendicular or nearly so: a straight up-and-down hillside, లంబంగా లేక దాదాపు ఆ విధంగా ఉన్న ఒక నిటారైన ఎత్తుపల్లాలుగా కొండ ప్రాంతం.

**upas, (ఉపాస్)** *n.* 1) the poisonous milky sap of a large tree, Antiaris toxicaria, of the mulberry family, native to tropical Asia, Africa, and the Philippine Islands, used for arrow poison, ఉపాస్, ఉష్ణమండల ఆసియా, ఆఫ్రికా, ఫిలిప్పైన్ దీవులతో పెరిగే మల్బరీకుటుంబానికి చెందిన ఏంటి యారిన్ టోక్సికారియా అనే విషపూరితమైన చిక్కని పాదరసం కలిగిన పెద్ద చెట్టు యొక్క పాలు. 2) the tree itself; ఆ చెట్టు.

**up-braid', (అప్‌బ్రెయిడ్)** *vt.* 1) to find fault with; blame; reprove, rebuke, చీవాట్లు పెట్టు, దగ్గించు, కోపించు. 2) censure, నిందించు, తప్పుపట్టు.

**up'cast', (అప్‌క్యాస్ట్)** *a.* turned or directed upward, పైకెత్తబడిన.

**up coming, (అప్‌కమింగ్)** *adj.* coming up; about to take place, appear, or be presented: the upcoming spring fashions, పైకి వచ్చుచున్న, జరుగబోవు, కనిపించులేక హాజరగు, పైకి తన్నుకుంటు వస్తున్న నాగరిక విధానము (ఫ్యాషన్లు).

**up'coun'try, (అప్‌కంట్రీ)** *a.* 1) of or in the interior of a country, సముద్ర తీరమునకు దూరమైన ప్రదేశము, నాటుపురము 2) – *n.* the interior of a country, దేశాంతర్భాగము.

**up-heaval, (అప్‌హీవల్)** *n.* the act or fact of heaving up, పైకెత్తుట, పైకిలేచుట.

**up-heave', (అప్‌హీవ్)** *vt.* 1) lift., పైకెత్తు. 2) *vt.* rise, to heave up; lift up; raise, పైకిలేచు.

**up-held', (అప్‌హెల్డ్)** *p.t. & p.p.* of uphold.

**up-hill, (అప్ హిల్)** *a.* 1) up the slope of a hill; upward, ascending, ఎగుడుగా నున్న. 2) difficult, కష్టసాధ్యమైన, ప్రయాసమైన.

**up-hold, (అప్‌హోల్డ్)** *vt.* 1) to hold up; not let down; keep from falling; support; to give support to; confirm, substain, ఎత్తిపట్టుకొను, పడకుండ పట్టుకొను, పైకెత్తు. 2) aid, సహాయము చేయు.

**up-hol'ster, (అప్‌హోల్‌స్ట(ర్))** *vt.* 1) to provide (chairs or sofas) with coverings, cushions, springs, or stuffing, గృహోపకరణములకు మెత్తలు జాలరులు మొ.వి. అమర్చు. 2) to furnish (a room), as with curtains and rugs, ఒక గదిని తెరలు, దుప్పట్లు మొదలైన వానితో అమర్చు.

**up-hol'sterer,** **(అప్‌హోల్‌స్టర(ర్))** *n.* a person whose business is to cover furniture and provide it with cushions, springs, and stuffing, and sometimes also to furnish and put in place curtains and rugs, గృహోపకరణములకు మెత్తలు జాలరులు మొ.వి. అమర్చువాడు.

**up-hol'stery,** **(అప్‌హోల్‌స్టరి)** *n.* the coverings for chairs or sofas; cushions, springs, and stuffing for furniture, కుర్చీలు, మొ. వాని మెత్తలు జాలరులు మొ.వి, లేక అవి తయారుచేయు పని.

**up-keep',** **(అప్‌కీప్)** *n.* support, the act of keeping or condition of being kept up or in good repair; maintenance, సంరక్షణ, భరించుట, భరణము.

**up-land,** **(అప్‌ల్యాండ్)** *n.* 1) elevated or hilly ground, కొండలమీది ప్రదేశము. 2) high land, ఉన్నత ప్రదేశము, 3) – *a.* of high land; living, growing, or situated on high land. ఉన్నత ప్రదేశము సం., కొండల మీద నుండెడు.

**up-land'ish,** **(అప్‌లాండిష్)** *a.* 1) of or pertaining to hills and hilly places, కొండ ప్రదేశముల సం. 2) crude, మోటైన.

**up-lift',** **(అప్‌లిఫ్ట్)** *vt.* 1) to lift or move up; raise; elevate, పైకెత్తు. 2) to exalt emotionally or spiritually, భావోద్వేగంగా లేక భక్తిలో ఉన్నతిపొందు. 3) to raise socially or economically, సామాజికంగా ఆర్థికంగా ఉన్నతి చెందు. 4) improve the status of, హోదా పెరుగు.

**up'most** **(అప్‌మోస్ట్)** = Uppermost.

**up-on',** **(అపాన్)** *prep.* on, మీద, పైన.

**up'per,** **(అపర్)** *a.* 1) above the bottom or other point, మీది, పై. 2) that is the higher of two, రెండింటిలోను పైన ఉన్నదానికి చెందిన. 3) consisting of those members of a legislative body who are usually less subject to direct control by voters and are comparatively few in number, ఉన్నత సభ లేక రాజ్యసభకు, ప్రజలయెడ ప్రత్యక్ష బాధ్యత లేని సభ్యులకు సంబంధించిన. 4) farther from the sea or nearer to the source, సముద్రము నుంచి దూరముగా లేక మూలమునకు దగ్గరగా.

**up'perhand,** **(అపర్‌హ్యాండ్)** *n.* advantage that is or is likely to prove decisive; control, అధికృత, మించుట, గెలుపు.

**up'per-most',** **(అపర్‌మోస్ట్)** *a.* highest; topmost, అన్నిటికంటె పైనున్న.

**up-raise',** **(అప్‌రెయిజ్)** *vt.* raise, Uprear', lift up, పైకెత్తు.

**up'right,** **(అప్‌రైట్)** *a.* 1) standing, sitting, or set up straight; erect; vertical, నిలువుగా ఉన్న, 2) good; honest; righteous, just, నీతిగల, సత్యవంతుడైన.

**up-rise',** **(అప్‌రైజ్)** *vi.* to rise up; rear, పైకిలేచు. to increase as in amount, ధనము లోవలె పెంపుచేయు.

**up'roar,** **(అప్‌రోర్)** *n.* 1) a noisy disturbance; tumult, అల్లరి,సందడి, కలకలము. 2) a loud, confused noise, పెద్ద దిగ్భ్రాంతి కలిగించే శబ్దం. 3) tumultuous sound, గందరగోళం కలిగించేధ్వని, 4) clamor, గడబిడ.

**up'roar'ious,** **(అప్‌రోరియస్)** *a.* 1) making an uproar; noisy and disorderly, కలకలముగా నున్న, అల్లరి చేయుచున్న. 2) clamorous, అల్లరిగా ఉన్న.

**up'root,** **(అప్‌రూట్)** *vt.* 1) to tear or pull up by the roots, వేళ్ళతో పెళ్ళగించు. 2) to tear away, remove, or displace completely, సమూలముగా నాశనము చేయు. 3) eradicate, నిర్మూలము చేయు.

**up-rouse,** **(అప్‌రౌజ్)** *vt.* to rouse up; arouse; awake, లేపు, నిద్రపోవు.

**up-set',** **(అప్‌సెట్)** *vt.* 1) to tip over; cause to capsize; overturn, తలక్రిందులుగా త్రోసివేయు, బోర్లపడ ద్రోయు. 2) spoil arrangement, వరుస చెడగొట్టు. discompose, to disturb greatly; disorder, కలవరపెట్టు. 3) – *n.* the act or fact of tipping over; overturn, బోర్లపడుట.

**up'shot',** **(అప్‌షాట్)** *n.* conclusion; result; outcome, పర్యవసానము, అంత్యఫలము.

**up'side',** **(అప్‌సైడ్)** *n.* 1) the upper side; top part or surface, పైభాగము, మీది తట్టు. 2) u.down = topsyturvy, తల క్రిందుగా, చిందవందరగా.

**up-stairs',** **(అప్‌స్టైర్స్)** *adv.* 1) up the stairs, మేడమీద. on or to an upper floor, పై అంతస్తు మీద ఉన్న. 2) to or in a place or rank of greater authority, higher status, or the like. – *a,* on an upper floor, ఉన్నతమైన, హోదా, అధికారము, ఉన్నతస్థితి, వంటివి ఉన్న.

**up-start',** **(అప్‌స్టార్ట్)** *n.* 1) a person who has suddenly risen from a humble position to wealth, power, or importance, especially one who is considered to lack the manners, taste, knowledge, or the like, requisite for or becoming to his position; parvenu, చెడి బ్రతికినవాడు, అకస్మాత్తుగా కలిమియు ఔన్నత్యమును పొందినవాడు, 2) – *a.* suddenly risen from a humble position to wealth, power, or importance; అహంకారముగల. 3) conceited, సామాన్యస్థితి నుంచి ధనవంతమైన, అధికారం ప్రాముఖ్యత కలగిన స్థానానికి చేరిన. 4) self-assertive, ఆత్మస్త్రైయముగల.

**up'-thrust,** **(అప్‌థ్రస్ట్)** *n.* 1) an upward push, ఉత్క్షేపము, పైకి త్రోయుట. 2) (geology) an upward movement of part of the earth's crust, నేలపైకి ఉబికి వచ్చుట. 2) – *v.t.* to push up, పైకిత్రోయు.

**up-turn, (అప్‌టన్)** *vt.* to turn or face up, పెల్లగించు, పెకలించు.

**up'ward, (అప్‌వాడ్)** *a.* to or toward a higher place; up: to, మీదివైపునకున్న, మీదికి పోయెడు.

**up-wards, (అప్‌వాడ్స్)** *adv.* పైకి, మీదికి, పైగా, హెచ్చుగా, మించి.

**urae'mia, uremia, (యురేమియ)** *ns.* morbid condition of the blood due to the retention of the urea etc, మూత్ర మాగిపోవుటచేత నెత్తురు చెడిన రోగము.

**uranog'raphy, (యురానోగ్రఫి)** *n.* the science of describing and mapping the heavens and the position of the heavenly bodies, జ్యోతిశాస్త్రమందు నక్షత్ర సముదాయ వర్ణనము.

**uranus, (యురేనస్)** *n.* 1) one of the larger planets in the solar system and the seventh in distance from the sun, వరుణ గ్రహము. 2) a god who represented heaven. Uranus was the husband or son of Gaea (Earth), the father of the Titans, వరుణుడు, గ్రీకు పురాణములో ఒక దేవుడు.

**ur'ban, (అర్బన్)** *n.* that is or has the essential characteristics of a city or town, of or having to do with cities and towns, నగర. సం., పట్టణపు. living in a city or cities, నాగరిక, నగర సంబంధమైన. belonging to city or town = urbane, నగర. సం., పట్టణపు. పట్టణము లేక పట్టణములలో నివసించుచున్న, నగరమునకు లేక పట్టణమునకు సంబంధించిన. [*L. urbanus,* fr. *urbs,* city.]

**ur-bane, (అర్బేన్)** *a.* 1) courteous, having the elegance of manner, refinement of taste, or sophisticated polish formerly rare outside of the city; నాగరికతగల, మర్యాదగల. 2) courteous, సభ్యతగల లేక ఉన్నత నడవడికగల. 3) refined, or elegant; మర్యాదగల.

**ur-ban-ity, (అర్బానిటి)** *n.* the character or quality of being urbane; courtesy, refinement, or elegance; నాగరికత, మర్యాద.

**ur'chin, (అచిన్)** *n.* 1) hedge-hog; ముండ్ల పంది. 2) a poor, ragged child; తుంటరి పిల్లకాయ. 3) a small boy; చిన్న బాలుడు.

**u'rea, (యురీయ)** *n.* a substance found in the urine of mammals and in other body fluids as a product of protein metabolism, or produced synthetically; carbamide; మూత్రిక అను పదార్థము.

**u-re'ter, (యురెట(ర్))** *n.* a duct that carries urine from a kidney to the bladder or the cloaca; మూత్రనాళము.

**u-re'thra, (యురీత్ర)** *n.* the duct in most mammals through which urine is discharged from the bladder; మూత్రమార్గము, మూత్ర ద్వారము.

**u-re'thral, (యురీత్రల్)** *n.* of or having to do with the urethra; మూత్రమార్గ సం.

**urge, (అజ్)** *vt.* impel, incite; to push, force, or drive forward or onward; బలవంతము చేయు, ప్రేరేపణచేయు.

**urgency, (అజన్సీ)** *n.* 1) necessity, emergency; అగత్యము, ఆవశ్యకత, జరూరు. 2) the condition or fact of being urgent; అత్యవసరము. 3) need for immediate action or attention; అత్యవసర చర్యకు అవసరమైనట్టిది. 4) urgent situation; అత్యవసర స్థితి.

**ur'gent, (అజంట్)** *a.* pressing, emergent, demanding immediate action or attention; pressing; important; అగత్యమైన, అవశ్యకమైన, ఆలస్యము చేయరాని.

**ur'gently, (అజంట్‌లి)** *adv.* pressingly; forcibly; demanding immediate action or attention; pressing; important; అగత్యముగ, అవశ్యముగా, బలవంతముగా.

**urinal, (యురినల్)** *n.* 1) a room, building, or other place for urinating; లఘుశంకకు (మూత్ర విసర్జనకు) పోవుటకు దొడ్డి. 2) a container for urine; మూత్రము పట్టు పాత్ర.

**u'rinary, (యురినరి)** *a.* of or having to do with urine; మూత్ర సం.

**urinate, (యురినేట్)** *vi.* to discharge urine from the body; లఘుశంకకుబోవు, మూత్ర విసర్జన చేయు.

**u'rine, (యురిన్)** *n.* the fluid that is excreted by the kidneys as a waste product of the body; మూత్రము.

**u'ri, nom'eter, (యురినోమీటర్)** *n.* an instrument for measuring the specific gravity of urine; మూత్రము యొక్క బరువు లేక చిక్కనను కనుగొను యంత్రము.

**urn, (అన్)** *n.* 1) a vase with a foot or pedestal; ఒక విధమైన పాత్రము లేక గిన్నె. 2) urns were used in Greece and Rome to hold the ashes of the dead; ప్రాచీనకాలములో మరణించినవారి బూడిద ఉంచు పాత్ర. 3) a coffeepot or teapot with a faucet near the bottom, used for making or serving coffee or tea at the table; క్రిందమట్టు ఉండు కాఫీ లేక టీ పాత్ర. 4) a place of burial; grave; tomb; శ్మశానములో పూడ్చిపెట్టు స్థలము, సమాధి, గోరీ. 5) (botany) the hollow vessel in which the spores of a moss are produced; నాచులో స్పోర్లు ఉత్పత్తిచేయు గిన్నె వంటి ఖాళీ భాగము.

**u'rosthene, (ఆరోస్థని)** *n.* an animal whose strength rests mainly on its tail; తోకయందు తన బలమంతయు గల జంతువు.

**urotox'ic, (ఆరోటాక్సిక్)** *a.* pertaining to poison eliminated in the urine; మూత్రమునుండి వెడలి వచ్చు విషపదార్థములకు సంబంధించిన.

**ursa major, (అర్సామేజర్)** *n.* 1) the most prominent northern constellation, shaped somewhat like a bear with an enormous tail, and including the seven stars of the Big Dipper బృహదృక్షము, ఒక నక్షత్రరాశి, సప్తర్షి మండలము. 2) two of which (the Pointers) point toward the North Star (Polaris); Great Bear; (సప్తర్షిమండలము)

**ursa minor, (అర్సామైనర్)** *n.* the northern constellation, shaped somewhat like a bear, that includes the seven stars of the Little Dipper, with the North Star (Polaris) at the end of its handle (or at the tip of the Little Bear's tail); Little or Lesser Bear; Cynosure; లఘుబుక్షము, ఒక నక్షత్రరాశి.

**ur'sine, (అర్సైన్)** *a.* 1) pertaining or resembling a boar, of or having to do with a bear; bearlike; ఎలుగు సం., ఎలుగువంటి. 2) with stiff hairlike processes. నిక్కబొడుచుకొన్న వెంట్రుకలుగల. 3) covered –*n.* ఎలుగుబంటి, భల్లూకము.

**urticaria, (అర్టికేరియా)** *n.* a skin rush usually occurring as an allergic reaction that is marked by itching and small pal or red swellings and often lasts for a few days; శీతపిత్తము; దద్దురులు.

**urtica tuberose, (అర్టికట్యుబెరోజ్)** *n.* a root of the uratic genus; పిల్లగడ్డ.

**us, (అజ్)** *pron.* 1) objective case of we; మమ్మును, మన(ల)ను. 2) a pronoun used to refer to both yourself and another person or other people; తనను, యితరులను కలిపి తెలుపు సర్వనామము. 3) used by a king or queen or by some people to mean 'me'; గౌరవంగా 'నన్ను' 'నాకు' అని చెప్పటానికి ఉపయోగించేపదం. 4) ourselves; మనకు, మమ్ములను.

**us'age, (యూసెజ్)** *n.* 1) way or manner of using; treatment; వాడుక, సంప్రదాయము (ఆచారము). 2) custom, habit; మామూలు. శబ్దమును ప్రయోగించు విధము, ఆదరించు రీతి.

**use (యూజ్)**, *n.* 1) the act of using; ఉపయోగము, ప్రయోజనము, కార్యము. 2) the quality of being useful; usefulness; advantage or benefit; ఫలము. the way of using; ఉపయోగము చేయుట. practice; వాడుక, మర్యాద, వ్యవహారము. usage; ప్రయోగము. 3) employment or usage resulting in or causing wear, damage, or the like; తరుగుదల, అరుగుదల వంటివి కలుగజేయు. 4) need or occasion for using; necessity; demand; ఉపయోగించు అవసరము, సందర్భము, ఆవశ్యకత కోరిక. 5) the power or capacity of using; ability to use; ఉపయోగశక్తి, ఉపయోగ సామర్థ్యము. 6) the fact or quality of serving the needs or ends (of a person or persons); అవసరము తీర్చుట, కోరికతీర్చుట. 7) – *v.i.* to go frequently to a place; frequent; అలవాటు, తరచుగా ఉండుట. 8) – *v.t.* to employ or practice actively; exercise, especially habitually or customarily; అలవాటుగా, ఆచారంగా వినియోగించుకొను. 9) to employ (as words and phrases); say; utter; పదాలు, పద బంధాలను ప్రయో గించు, వినియోగించు. 10) to act toward in a certain way; treat; ఒక విధానంలో ప్రవర్తించు. 11) to consume or expend by using; ఉపయోగంలో ఖర్చు చేయు,వినియోగించు. 12) to avail oneself of; put to one's own purposes; ఉపయోగించుకొను. 13) of u. = ఉపయోగమైన.

**useful, (యూజ్‌ఫుల్)** 1) of no u. = useless; ఉపయోగము లేని, పనికి రాని. 2) –*vt.* spend; ఉపయోగించు, వాడుక చేయు, వినియో గపరచు, వాడు, ఖర్చుపెట్టు. 3) treat; ఆదరించు. 4) employ; (శబ్దమును) ప్రయోగించు. 5) accustom; అలవాటు కలుగజేయు. 6) u. up = మిగుల కుండ వినియోగము చేయు. 7) –*vi.* apply to one's own u; అలవాటు కలిగియుండు, వాడుకగా చేసివేయు. = స్వోపయోగము గావించు. 8) be u.d to = పరిచితుండగు. 9) of general u. = ఆచరణయోగ్యమగు.

**use'ful, (యూజ్‌ఫుల్)** *a.* beneficial, serviceable; ఉపయోగమైన, లాభకరమైన, ఒదవెడు, పనికి వచ్చెడు.

**use'fulness, (యూజ్‌ఫుల్‌నెస్)** *n.* 1) of use; helpful; ఉపయోగము. 2) giving or able to give service; సహాయకారి అగుట, సేవచేయుట. 3) serviceable; సేవచేయతగిన. 4) usable; ఉపయోగించతగిన.

**use-less, (యూజ్‌లెస్)** *a.* 1) of no use; worthless; ఉపయోగము లేని, నిరర్థకమైన, వ్యర్థమైన, నిష్ప్రయోజనమైన, పనికిరాని, ఒదవని. 2) vain; నిరర్థకమైన, పనిచేయని.

**ush'er, (అష)** *n.* 1) a person who has charge of the door and admits people to a hall or chamber, now especially one who is an official of or employed by a court or college; ద్వారపాలకుడు, కొత్తవారిని ప్రవేశపెట్టు లేక లోపలకు తీసికొనిపోవు వాడు. 2) a person who shows people to their seats in a church, theater, or public hall; నాటకశాల, ప్రజా స్థలము, చర్చిలో వచ్చువారికి ఆసనములు చూపువాడు. 3) a male friend of the bride or groom serving as an usher at a wedding; పెండ్లిలో పెళ్ళికూతురికి లేక పెండ్లి కొడుకుకు చిన్న సహాయము చేస్తూ తోడుగా ఉండే మగమనిషి. 4) an assistant teacher in an English school' ఆంగ్లదేశీయ పాఠ శాలలో సహాయోపాధ్యాయుడు. 5) –*v.t.* to conduct or guide; escort; show; దారిచూపు, తోడువెళ్ళు, ప్రదర్శించు. 6) to go or come before; precede to announce the coming of; ముందు వెళ్ళు, వచ్చుచున్నారని ముందుగా ప్రకటించు. –*vt.* ప్రవేశపెట్టు.

**u'sitate,** **(యుసిటేట్)** *a.* 1) according to custom; వాడుకను అనుసరించిన. 2) following the tradition; సాంప్రదాయికమైన.

**u'sual,** **(యూజువల్)** *a.* habitual, commonly seen, used, or happening; in common use; customary; ordinary; సాధారణమైన, వాడుకైన, సహజమైన, మామూలైన.

**u'sually,** **(యూజువలి)** *adv.* 1) according to what is usual; commonly; ordinarily; customarily; సాధారణముగా వాడుకగా. 2) as usual; ఎప్పటివలె.

**u'sufruct,** **(యూసఫ్రక్ట్)** *n.* 1) the legal right to use another's property and enjoy the advantages of it without injuring or destroying it; అనుభవ (మాత్రాధికార)ము. 2) – *v.t.* to hold or make subject to usufruct; అనుభవ మాత్రాధికారము కలిగి ఉండు లేక గురిచేయు.

**u'surer,** **(యూజర(ర్))** *n.* a person who lends money at an extremely high or unlawful rate of interest; అధికమైన వడ్డీకి అప్పిచ్చువాడు.

**u-su'rious,** **(యుజరియస్)** *a.* 1) taking ex-orbitant interest; అన్యాయమైన వడ్డీ పుచ్చు కొనెడు. 2) a person who lends money at interest; moneylender; వడ్డీకి అప్పులిచ్చు వాడు.

**u-surp',** **(యుజార్ప్)** *vt.* take possession of by force; అన్యాయముగా, ఆక్రమించుకొను బలాత్కారముగ లాగుకొను లేక తీసికొను.

**u'sur-pa'tion,** **(యూజార్పేషన్)** *n.* the act of usurping; seizing and holding of the place or power of another by force or without right; అన్యాయాక్రమణము, అపహరణము.

**u-surp'er,** **(యూ జార్ప(ర్))** *n.* one who take somebody's position and/or power without having the right to do this; అన్యాయముగా ఆక్రమించు కొనినవాడు, అపహారి, అపహర్త.

**u'sury,** **(యూజరి)** *n.* the practice of lending money to people at unfairly high rates of interest; అన్యాయమైన వడ్డీ; మింద వడ్డి; అధిక మైన వడ్డీ పుచ్చుకొనుట.

**u-ten'sil,** **(యూటెన్సిల్)** *n.* 1) vessel; a container or implement used for practical purposes; ఉపకరణము, సాధనము, పాత్రము. 2) an instrument or tool used for some special purpose; ప్రత్యేక పనికివాడు. 3) implement; సాధనము.

**u'terine,** **(యుటరిన్)** *a.* of or having to do with the uterus; pert. to the womb; గర్భాశయ సం. having the same mother, but a different father. Uterine brothers are half brothers born of the same mother; సహోదరుడైన, వేరు తండ్రుల వలన ఒక తల్లికడుపున బుట్టిన.

**utilita'rian,** **(యుటివిటేరియన్)** *a.* 1) of or having to do with utility; ఉపయోగితావాది. 2) aiming at usefulness rather than beauty or style; వస్తువు అందము, శైలి వలనగాక ఉపయోగమునకు ప్రాముఖ్యత ఇచ్చువాడు. 3) of, having to do with, or adhering to utilitarianism; ఉపయోగితావాదానికి సంబంధించిన, ఆవాదాన్ని బలపరచే.

**uti'litarianism,** **(యుటేలిరియనిజ్మ్)** *n.* the doctrine or belief that the greatest good of the greatest number should be the purpose of human conduct; ఉపయోగితావాదము.

**u-terus,** **(యుటెరస్)** *n.* the organ of the body in female mammals that holds and nourishes the young until birth; womb; గర్భాశయము.

**utili'ty,** **(యుటిలిటి)** *n.* 1) use, profit, usefulness; power to satisfy people's wants; ఉపయోగము, ప్రయోజనము, ఫలము, లాభము. 2) a useful thing; ఉపయోగకర వస్తువు. 3) a company that performs a public service; ప్రజాసేవచేయు వ్యాపార కేంద్రం. 4) public utility; ప్రజోపయోగమైన. 5) railroads, bus lines, and gas and electric companies are utilities; రైలు, బస్ మార్గాలు, వాయు విద్యుత్ కంపెనీలు అనునవి ప్రజోపయోగ సంస్థలు. 6) (philosophy) the greatest happiness of the greatest number; అపరిమిత ఆనందము, బ్రహ్మానందము. 7) a low grade of meat, usually from older animals; ముసలిగొడ్ల నాసిరకపు మాంసము.

**u'tili-za'tion,** **(యుటెలైజేషన్)** *n.* 1) the act of utilizing, ఉపయోగపఅచుట. 2) the fact or state of being utilized, ఉపయోగపరచుట.

**u'tilize,** **(యుటిలైజ్)** *vt.* 1) use, to make use of, ఉపయోగపరచు. 2) put to some practical use, ఉపయోగములోనికి తెచ్చు.

**ut'most',** **(అట్మోస్ట్)** *a.* 1) farthest, దూరతరమైన. 2) most remote; farthest; extreme, అత్యంతమైన, పరిపూర్ణమైన; 3) greatest possible, కడపటి చాలావరకు వీలగు, greatest, అత్యున్నతమైన. 4) highest, అతిగా గొప్పదైన. 5) –*n.* the most that is possible; extreme limit, యావత్తు, యావచ్ఛక్తి, యావత్ప్రయత్నము, పూర్ణ బలము; వీలైన దంతా.

**utopia,** **(యుటోపియ)** *n.* 1) an ideal place or state with perfect laws, ఆదర్శధామము, ఎక్కడ అంతా సవ్యంగా ఉంటుందని భావించబడుతుందో ఆ స్థలం. 2) a visionary, impractical system of political or social perfection, కేవలం కల్పనలో, ఊహలలో మాత్రం ఉండి నిజానికి ఎక్కడాఉండే వీలులేని రాజకీయ వ్యవస్థ లేక సామాజిక పరిపూర్ణత.

**u-to'pian, (యుటోపియన్)** *a.* 1) imaginary, మనస్సృష్టియైన;వట్టి భ్రమ యైన. 2) of or like Utopia, గంధర్వ నగరమువంటి. 3) – *n.* an inhabitant of Utopia, గంధర్వ నగరవాసి.

**utopianism, (యుటోపియనిజ్మ్)** *n.* 1) the ideas, beliefs, and aims of utopians, మన సృష్టియైన నగరంలో ఉంటాయని భావించబడే భావాలు, ఆలోచనలు, విశ్వాసాలు, ఆదర్శాలు, ఆదర్శవాదం. 2) any ideal schemes for the improvement of life or social conditions, జీవితాన్ని సామాజిక స్థితిని మార్చాలని భావించ బడే ఆదర్శ విధానాలు.

**utricle, (యుట్రికల్)** *a.* 1) a small sac or baglike body, such as a cell filled with air in a seaweed, అంగీతోలు గలపండు, వదులు తొక్కగల పండు, సముద్రపు మొక్కలో గాలిలో నింపబడిన సంచీవలె వదులైన చర్మముగల శరీరము. 2) a thin seed vessel resembling a bladder, తిత్తివలె ఉన్న పలుచని విత్తనకోశము. 3) the larger of the two membranous sacs in the labyrinth of the inner ear, లోపలి చెవిలో ఉన్న పలుచని తిత్తులలో పెద్దది.

**utriculitis, (యుట్రిక్యులిటిస్)** *n.* 1) inflammation of a utricle, as of the inner ear, చెవి యొక్క లోపలి భాగంలో కలిగే ఒక జబ్బు, 2) the bladder shaped fruit of some plants, పేటికా ఫలం అనే ఒక పండు.

**ut-ter, (అటర్)** *a.* 1) complete; total; absolute, perfect, సంపూర్ణమైన, పరిపూర్ణమైన. 2) that is such to an extreme degree, సంపూర్తిస్థాయి వరకు అట్లే ఉన్న. 3) out-and-out, పూర్తిగా, బాహాటముగా. 4) –*vt.* pronounce, to speak, అను, పలుకు, ఉచ్చరించు, చెప్పు. 5) make known; express, తెలియజేయు. 6) to give forth; give out; emit, వెలువరించు, వెలువడు, చేయు, ఇచ్చు. 7) to put (especially counterfeit money or forged checks) into circulation, దొంగనోట్లు, దొంగ సంతకాల చెక్కులను ప్రచారంలోనికి తెచ్చు. 8) to issue or publish, ప్రకటించు, విడుదలచేయు. 9) to issue or offer for sale or barter; vend, అమ్మకానికో, వస్తుమార్పిడికో లేక విక్రయమునకో విడుదలచేయు.

**ut'terance, (అటరెన్స్)** *n.* 1) the act or fact of uttering, ఉచ్చారణ, పలుకుట, అనుట. 2) expression in words or sounds; pronouncing, మాటలు, ధ్వనులలో ప్రకటించు. 3) a way of speaking, చెప్పుట, మాటాడురీతి. చెప్పబడినది, మాట్లాడిన మాట లేక మాటలు.

**ut'terly, (అటర్లీ)** *adv.* entirely, completely; totally; absolutely, బొత్తిగ, సంపూర్ణముగా.

**ut'termost' (అటర్‌మోస్ట్)** = Utmost, అత్యంత.

**u'va, (యువ)** *n.* a kind of fruit having kernel all round the seeds, గింజలచుట్టును గిజురుగల ఒక జాతిపండ్లు.

**uva grass, (యువగ్రాస్)** a tropical American ornamental grass with tall, plumelike flower clusters, అందానికి పెంచే మెత్తని అమెరికా గడ్డి.

**u'vea, (యువె)** *n.* 1) the posterior, colored surface of the iris of the eye, కనుపాపచుట్టు నుండు తారామండలము, కనీనికా పటలము. 2) the vascular tunic of the eye, నాళికామయమైన కంటిగ్రుడ్డుపొర. 3) the middle, vascular coat of the eye, composed of the iris, choroid membrane, and the ciliary muscle and process, నల్లకనుగ్రుడ్డు (కానీనికా పటలము) 4) iris; మధ్యలోగల నాళికామయ కంటిపొర.

**uveitis, (యువటిస్)** *n.* inflammation of the uvea, కంటిగ్రుడ్డులోని మూడు పొరలలో మధ్య పొరకు వచ్చే జబ్బు.

**u'veous, (యువెయస్)** *a.* resembling a grape or a bunch of grapes, ద్రాక్షపండ్లవంటి.

**u'vula, (యూవుల)** *n.* the small piece of flesh hanging down from the soft palate in the back of the mouth, కొండనాలుక, చిఱునాలుక.

**u'vular, (యువుల(ర్))** *a.* 1) of or having to do with the uvula, కొండనాలుక సం. 2) (phonetics) pronounced or sounded with vibration of the uvula, కొండనాలుక యొక్క కంపనము వలన ఉచ్చరింపబడిన లేక పలుకబడిన. 3) pronounced or sounded with the extreme back of the tongue raised toward or against the uvula, నాలుక యొక్క చివర కొండనాలుకవైపు నెత్తబడిన నాలుక చేత ఉచ్చరింపబడిన లేక పలుకబడిన.

**uvulitis, (యువలిటిస్)** *n.* inflammation of the uvula, కొండనాలుకకు పట్టిన జబ్బు.

**uvulotomy, (యువులోటమి)** *n.* the surgical removal of the whole or a part of the uvula, కొండ నాలుకను మొత్తమో లేక కొంత భాగమునో శస్త్రచికిత్స ద్వారా తొలగించుట.

**uxorial, (అక్సోరియల్)** *adj.* 1) of or having to do with a wife, భార్యకు సంబంధించిన. 2) like that of a wife, భార్య వంటి. 3) wifely, భార్యకు చెందిన.

**uxoricidal, (అక్సోర్సిడల్)** *adj.* 1) of or having to do with uxoricid, భార్యకు సంబంధించిన భార్యయొక్క. 2) tending to uxoricide, భార్య హత్యకు పురికొల్పు.

**uxoricide, (అక్సోరిసైడ్)** *n.* 1) a person who kills his wife, భార్యను హత్య చేసిన వ్యక్తి. 2) the act of killing one's wife, భార్యను హత్యచేయుట.

**uxorilocal, (అక్సోరిలోకల్)** *adj.* 1) (anthropology) having the focus in the home of the wife's family, వివాహం అయిన తరువాత భార్యవైపువారి ఇంటికిపోయి జీవించెడి. 2) matrilocal, భార్య ఇంటికి పోయి ఉండు.

**ux-o'rious, (అక్సోరియస్)** *a.* excessively or foolishly fond of one's wife, భార్యాధీనుడైన, స్త్రీలోలుడైన.

**V,** (వి) (*pl. V's or Vs*), *n.* 1) the 22nd letter of the modern English alphabet, ఆధునిక ఆంగ్లభాష వర్ణమాలలో 22వ అక్షరము. 2) the Roman numeral for five, రోమన్ సంఖ్యలలో 5ను సూచించును.

**va'cancy,** ⋆ (వేకన్సీ) *n.* 1) the state of being vacant; emptiness, శూన్యత, ఖాళీయైన స్థలము. 2) an unoccupied position, శూన్యస్థలము, ఉత్త స్థలము. 3) freedom, as from work or activity; idleness, ఆకాశము, ఖాళీ అనగా ఎవరిని నియమింపకున్న ఉద్యోగ స్థానము; ఖాళీగా నుండు కాలము.

**vacant,** ⋆ (వేకంట్) *adj.* 1) having no occupant or contents, ఏమీలేని, ఖాళీగా ఉన్న. 2) showing no signs of thought intelligence or expression, ఎట్టి ముఖవైఖరిలేని. 3) free from activity, work or business, ఎట్టి పనిలేని. 4) void, empty, ఉత్త, వట్టి, శూన్యముగానున్న. 5) empty; not filled, ఖాళీగా నున్న. 6) not occupied, ఎవరిని నియమింపకయున్న, పురుషత్తుగా నున్న. 7) v. looks = శూన్య వీక్షణములు. 8) v. mind = శూన్య హృదయము. 9) v. throne = శూన్య సింహాసనము. [F., fr. L. *vacare*, to be empty.]

**vacant possession,** (వేకంట్ పొసెషన్) *n.* 1) ownership of a house whose previous occupants have already moved out, ఖాళీగా ఉన్న ఇంటిలో చేరుట.

**va'cate,** (వకేట్) *vt.* 1) to go away from and leave empty or unoccupied, ఉత్తదిగాజేయు. 2) make vacant, empty, ఖాళీచేయు. 3) leave, empty, విడిచిపెట్టు; ఖాళీ కలిగించు. 4) to leave (a position or office) empty or unoccupied by death, resignation, or retirement, చావు, రాజీనామా, ఉద్యోగ రిటైర్‌మెంట్ ద్వారా ఉద్యోగమును లేక స్థానమును వదలివేయు.

**va-ca'tion,** (వకేషన్) *n.* 1) a time of rest and freedom from work; freedom from school, business, or other duties; holiday, recess. to take a vacation or holiday, ఉత్తదిగాజేయుట, ఎడము, తెఱపి, విశ్రామకాలము, కచ్చేరి మొ. వానికిచ్చు విడుపు లేక సెలవు కాలము.

**vacation land,** (వెకేషన్ ల్యాండ్) *n.* 1) an area having recreational facilities, historic or picturesque sights, etc., that attract vacationists, విహార యాత్రా ప్రదేశము : వినోద అవకాశాలు, చారిత్రక లేక సుందర దృశ్యాలు మొదలైనవి ఉన్న ఆకర్షణీయమైన ప్రదేశంగా ఉండే, పర్యాటకులను ఆకర్షించే ప్రదేశము.

**vac'cinate,** (వాక్సినేట్) *vt.* 1) to inoculate with a vaccine as a protection against a disease; to inoculate with the modified virus of cowpox as a protection against smallpox, టీకాలువేయు. –*v.i.* 2) to perform or practice vaccination, టీకాలువేయు, టీకాలు పొడిపించు.

**vac'cin-na'tion,** (వాక్సినేషన్) *n.* 1) treatment of disease by means of vaccines, టీకాలు వేయుట.

**vac'ci-na'tor,** (వాక్సినేట(ర్)) *n.* 1) one who vaccinates, టీకాలు వేయువాడు. 2) an instrument used in performing vaccination, టీకాలు వేయుటలో సహాయపడు పరికరము.

**vac'cine,** (వాక్సీన్) *a.* 1) any preparation, especially one of bacteria or viruses of a particular disease, used to inoculate a person in order to prevent or lessen the effects of that disease, ఆవుల సం., ఆవులకు వచ్చు అమ్మ వారు వంటి రోగము సం. 2) the virus causing cowpox, prepared for use in inoculation against smallpox, టీకాలలో ఉపయోగించు ఆవుమశూచి కలిగించు సూక్ష్మజీవులు.

**vaccinee,** (వాక్సినీ) *n.* 1) somebody who receives or has received a vaccination, టీకాలు వేయించుకొన్న వ్యక్తి.

**vach'ery,** (వ్యాచరి) *n.* 1) dairy; a building or farm or shed where the milk, curd and other dairy products are preserved, పాలు, పెరుగు మొ. ఉంచెడు ఇల్లు.

**vac'illant,** (వ్యాసిలంట్) *a.* 1) wavering, కదులుచున్న. 2) indecisively vacillating, చంచలముగా నున్న.

**vac'illate,** (వాసిలేట్) *vi.* 1) to sway from side to side, ఇటునటు కదులుచున్న. 2) fluctuate, ఆడు, ఊగు, చలించు. 3) to be indecisive or irresolute, సంశయించు, సందేహించు. 4) waver, to move first one way and then another; అనుమానించు.

**vacillating,** (వ్యాసిలేటింగ్) *adj.* 1) not resolute; wavering; indecisive; hesitating: an ineffectual, vacillating person, స్థిర,నిశ్చయములేని, ఊగిస లాడే, అస్థిర నిర్ణయంగల, తటపటాయించే, శక్తిహీనమైన, ఊగిసలాడే మనస్తత్వంగల వ్యక్తి. 2) oscillating; swaying; fluctuating, అటూ ఇటూ కంపనాలు చేసే, ఊగిసలాడే, చలిస్తూ ఉండే, ఊగిసలాడే సూచిక. 3) a vacillating indicator, ఊగిసలాడే సూచిక.

**vac'il-la'tion,** (వ్యాసిలేషన్) *n.* 1) the action or quality of wavering in mind or opinion, ఆడుట, ఊగుట, చాంచల్యము, సంశయము. 2) unsteadiness swaying, స్థిరము లేకుండుట, అటూఇటూ ఊగుట.

**va-cu'ity, (వక్యూటి)** *n.* 1) emptiness, an empty space; vacuum, శూన్యత, ఉత్తస్థలము, ఆకాశము. 2) emptiness of mind; lack of ideas or intelligence, మనస్సులోని ఖాళీ స్థలము, శూన్యత.

**vacuolate, (వాక్యులేట్)** *adj.* 1) having a vacuole or vacuoles, కుహరము లేక కుహరములు గల.

**vacuole, (వాక్యూల్)** *n.* 1) (biology) a membrane-bound cavity within a cell, often containing a watery liquid or secretion; a minute cavity or vesicle in organic tissue, ఒక జీవకణంలో పలుచని చర్మంతో కప్పబడి ఉండే కుహరము. దానిలో పలుచగా ఉండే ద్రవం గానీ, లేక స్రావంగానీ ఉంటుంది. జీవ సంబంధ కణంలో ఉండే అతి చిన్న కుహరము లేక బొబ్బ.

**vac'uous, (వాక్యుఅస్)** *a.* 1) empty, showing no thought or intelligence; stupid; foolish, ఉత్త, వట్టి, శూన్యముగా నున్న, ఆకాశముగా నున్న.

**vac-uum, ★ (వాక్యూమ్)** *n.* 1) an empty space without even air in it, శూన్యప్రదేశము. 2) the condition or amount of loss in atmospheric pressure within a space, ఆకాశము. 3) an empty space; void, శూన్యత.

**vacuum brake (వ్యాక్యూమ్ బ్రేక్)** *n* : 1) a brake system in which a vacuum is used to produce pressure, శూన్యం ద్వారా ఒత్తిడిని కలిగించి పనిచేసే బ్రేకు.

**vacuum cleaner, (వాక్యూమ్ క్లీనర్)** *n.* 1) an electrical appliance for cleaning carpets, floors, etc., by suction, శూన్యతాద్వారా శుభ్రపరచే పరికరము. వాయువును వెనుకకు పీల్చుకొనటం ద్వారా నేల, తివాచీలు మొదలైన వానిని శుభ్రపరచే విద్యుత్ ఉపకరణము.

**vacuum flask** [also **vacuum bottle**] **(వాక్యూమ్ ఫ్లాస్క్, వ్యాక్యూమ్ బాటల్)** *n* : 1) a bottle with a vacuum between its inner and outer walls, రెండు పొరల మధ్య శూన్యం ఉండే ఒక రెండు పొరల సీసా. [The vacuum flask is used to keep hot things, hot and cool things cool for longer periods]

**vacuum pump, (వాక్యూమ్ పంప్)** *n.* 1) a pump or device by which a partial vacuum can be produced, వాయురేచకము, వాత రేచకము; పార్శ్వ (కొంత) శూన్య ప్రదేశాన్ని ఏర్పరచే పంపు లేక పరికరము.

**vacuum tube (వ్యాక్యూమ్ ట్యూబ్)** *n* : 1) a sealed glass tube for the free passage of electric current, విద్యుత్ ప్రవాహం నిరాటంకంగా ప్రవహించ టానికి వీలుగా శూన్యంతో కూడిన గ్లాసు ట్యూబు.

**va'de-mecum, (వేడిమీకమ్)** *n.* 1) a book for ready reference; manual; handbook, చిన్న పుస్తకము, చేతిపుస్తకము. 2) anything a person carries about with him because of its usefulness, ఉపయోగపడుతుందని చేతిలో ఉంచుకొనే వస్తువు ఏదైనా.

**vag'abond, (వాగబండ్)** *n.* 1) vagrant, ద్రిమ్మరి. 2) an idle wanderer, ఊరక తిరుగువాడు. 3) wanderer, దేశ తిప్పకాయ. 4) tramp, తిరుగుబోతు. 5) a good-for-nothing person; rascal, ఉపయోగంలేని వ్యక్తి. –*v.i.* 6) to roam or wander about like a vagabond, తిరుగుబోతువలె అక్కడికి, ఇక్కడికి పనిలేకుండా తిరుగు. –*a.* 7) wandering, ఊరక తిరిగెడు. 8) shiftless, కోరిక లేని. 9) disreputable, గౌరవహీనుడైన. 10) good-for-nothing, ఉపయోగం లేని.

**va'ga-bond'age, –dism, (వ్యాగబండిజ్, వ్యాగబండిజ్మ్)** *n.* 1) vagrancy, the fact or condition of being a vagabond; idle wandering, దేశ ద్రిమ్మరితనము.

**vagal, (వేగల్)** *adj.*1) of or pertaining to a vagus nerve, శీర్షమునకు సంబంధించిన, శీర్షనాడికి చెందిన లేక సంబంధించిన.

**va-ga'ry, (వేగరి)** *n.* 1) an odd fancy, చపలచిత్తము. 2) extravagant notion, చిత్తభ్రమ, పిచ్చి.

**vagile, (వ్యాగిలె)** *adj.* 1) (biology) endowed with or having freedom of movement, కదలికలో స్వతంత్రము లేక స్వేచ్ఛను కలిగి ఉన్న.

**va-gi'na, (వజైన)** *n.* 1) sheath, ఒఱ. 2) (in female mammal) a lubricated muscular tube connecting the cervix of the womb to the vulva, భగరంధ్రము. 3) the membranous passage in female mammals that leads from the uterus to the vulva or external opening, స్త్రీ జననేంద్రియ ద్వారము.

**vagi'tus, (వాగిటస్)** *n.* 1) the sound of a baby who was just born, అప్పుడే పుట్టిన బిడ్డ యేడ్పు.

**va'grance, (వేగ్రన్స్)** *n.* 1) the act of wandering and having no permanent place to live, ఊరక తిరుగుట, ద్రిమ్మరితనము, సంచారము. 2) a lapse in thinking, ఆలోచించలేనితనము.

**va'grant, (వేగ్రంట్)** *a.* 1) a wandering without proper means of earning a living, వ్యర్థముగా తిరిగెడు, ద్రిమ్మరియైన. 2) moving in no definite direction or course; wandering, ప్రత్యేక దిశ మార్గము లేక తిరిగెడి. 3) leading a wandering or nomadic life, సంచారి లేక దేశదిమ్మరి జీవితము గడిపెడి. 4) ranging or roaming from place to place, ఒకచోటు నుంచి ఇంకొక చోటుకు తిరిగెడి. –*n.* 5) an idle wanderer, ద్రిమ్మరి. 6) tramp, తిరుగుబోతు. 7) a wanderer, సంచారి.

**vague, ★★ (వేగ్)** *a.* 1) indefinite, అస్పష్టమైన. 2) not definitely or precisely expressed, సందిగ్ధమైన, అనిశ్చితమైన. 3) indefinite, నిశ్చయముకాని. 4) indistinct, స్పష్టముకాని. 5) indistinctly seen or

perceived, స్పష్టముగా చూడని, ఇంద్రియములచే గ్రహింపని. 5) formless, ఆకారములేని. 6) obscure, అస్పష్టమైన. 7) shadowy, నీడ ఉన్న. 8) lacking clarity or precision, అస్పష్టత గల.

**vail (వేల్)** *vt* : 1) bend down in token of submission, లొంగుబాటు లేదా మర్యాద చిహ్నంగా క్రిందికి వంచు. (eg : *He vailed his hat in honour of the dead person.*)

**vain, ★ (వెయిన్)** *a.* 1) of no value or importance; worthless; empty, futile, వ్యర్థమైన, నిష్ఫలమైన, విఫలమైన. 2) useless, idle, పనికి రాని. 3) of no use, ఉత్త. 4) without effect or success, వట్టి, నిస్సారమైన. 5) producing no good result, శుష్కమైన. 6) unsuccessful; fruitless, worthless, మిథ్యయైన. 7) having too much pride in one's looks, ability, or achievements, గర్వియైన. 8) conceited, అహంకారియైన. 9) showy, డంబముగల. 10) in v.= వృధాగా. 11) v. thoughts = వృధాధ్యాసలు.

**vain'glorious, (వెయిన్‌గ్లోరియస్)** *a.* 1) excessively proud or boastful, అతిగర్వియైన. 2) extremely vain; vain, conceited, అత్యహంకారముగల. 3) boastful, డంబములు చెప్పుకొనుట.

**vain'glory, (వెయిన్‌గ్లోరి)** *n.* 1) an extreme pride in oneself, గర్వము. 2) boastful vanity, అహంకారము. 3) boastfulness, ఆడంబరము. 4) worthless pomp or show, డంబములు చెప్పుకొనుట.

**vain'ly, (వెయిన్‌లి)** *adv.* 1) uselessly, వ్యర్థముగా, వృధాగా, నిష్ఫలముగా. 2) proudly, అహంకారముతో, గర్వముగా.

**vain'ness, (వెయిన్‌నెస్)** *n.* 1) uselessness, వ్యర్థము, నిష్ఫలత్వము. 2) conceit, గర్వము అహంకారము.

**vair, (వెయి(ర్))** *n.* 1) a kind of fur, ఒక విధమైన బొచ్చు. 2) a gray-and-white squirrel fur used for lining and trimming the robes of nobles in the 1200's and the 1300's, రోమము, ఉడుత చర్మము.

**vais'ya, (వైశ్య)** *n.* 1) a member of the mercantile and agricultural caste among the Hindus, వైశ్యుడు, కోమటి. 2) –*a.* of or pertaining to a Vaisya, వైశ్యుని సం.

**va-kil', (వకీల్)** *n.* 1) an agent or representative, especially of a person of political importance, as an ambassador or special commissioner at a court, వకీలు, పక్షవాది, పరార్థవాది, న్యాయవాది. 2) a native attorney in a court of law, న్యాయస్థానములో ఒక పక్షమున వాదించు న్యాయవాది.

**val'ance, (వ్యాలన్స్)** *n.* 1) a short, decorative drapery over the top of a window, కిటికి మొ. వానికి శృంగారముగా వేయు జాలరు. 2) a short curtain, such as one hanging from the canopy of a bed or from the mattress to the floor, మంచము యొక్క పరుపునుంచి నేలకు వ్రేలాడు చిన్నతెర.

**valation, (వలేషన్)** *a.* 1) provided or furnished with a valance. మంచపు జాలరుతో అలంకరించిన.

**vale (వేల్)** *n.* 1) a valley or dale often one that has a stream running through, లోయ లేక రెండు కొండల నడుమ ప్రవాహముగల పల్లపు భాగము.

**vale, (వేల్ )** *n.* 1) a valley; the world, or mortal or earthly life, లోయ, ప్రపంచము లేక అనిత్యమైన లేక జీవితము.

**val-e'dic'tion, (వ్యాలిడిక్షన్)** *n.*1) farewell; the action of bidding farewell or an instance of leave laking, సెలవు పుచ్చుకొనిపోవుట, వీడ్కోలు తెల్పుట. 2) a statement, speech or letter of farewell, వీడ్కోలు ఉపన్యాసము.

**val'e-dic'tory, (వ్యాలిడిక్టరి)** *a.* 1) bidding farewell, farewell, సెలవు పుచ్చుకొని పోయెడు, వీడ్కోలు చెప్పు, ఎడబాయు నప్పుడు, వందనము దెలిపెడు. 2) a farewell address, especially at the graduating exercises of a school or college, పాఠశాల, కళాశాల నుంచి వెళ్ళిపోవునప్పుడు చేయు ఉపన్యాసము.

**va'lence, va'lency, (వ్యాలెన్స్, వ్యాలెన్సీ)** *n.* 1) (chemistry) the capacity of an atom or radical to combine with other atoms or radicals, determined by the number of electrons that an atom will lose, add, or share when it reacts with other atoms, కలయిక శక్తి, పరమాణు గ్రహణశక్తి. 2) (biology) the ability of serums and other organic substances to interact or produce a certain effect, కొన్ని సేంద్రియ పదార్థములు రక్తద్రవ ములు రసాయన చర్యలు జరిపి ఒక ఫలితాన్ని ఉత్పత్తి చేయగల శక్తి.

**'valentine (వ్యాలంటైన్)** *n* : 1) a greeting card or gift sent often anonymously on the Valentine's Day (Feb. 14), వాలెన్‌టైన్స్ డే రోజు సాధారణంగా పేరు చెప్పుకోకుండా అందించే బహుమతి, కార్డు మొ॥నవి. 2) a sweetheart chosen on this day, ఈ రోజున ఎన్నుకొనే ప్రియురాలు.

**va-le'rain', (వలెరియన్)** *n.* 1) a salt of valeric acid, జటామాంసియను ఓషధి లేక మందుచెట్టు.

**val'et, (వా'లిట్)** *n.* 1) a servant who takes care of a man's clothes and gives him personal service, భృత్యుడు, వెంటనుండు పనివాడు, పార్శ్వచరుడు. 2) a worker in a hotel who cleans or presses clothes and performs similar personal services, విశ్రాంతి భవనములోని వ్యక్తిగత సేవలందించు సేవకుడు.

**val'e-tu'dina'rian,** **(వా'లిట్యూడినేరియన్)** *n.* 1) a person in weak health; chronic invalid, దీర్ఘరోగి. 2) a person who thinks he is ill when he is not, తనకు రోగము లేకపోయినను ఉన్నదని భావించు వ్యక్తి. 3) hypochondriac, రోగ భ్రాంతికలవ్యక్తి.

**val'e-tudinary,** **(వా'లిట్యూడినరి)** 1) a person in weak health, నొప్పిగుంటి. 2) chronic invalid, వ్యాధిగ్రస్తుడు.

**valiant,** **(వా'లియంట్)** *a.* 1) brave, శూరుడైన. 2) heroic, పరాక్రమము గల. 3) having courage, వీరుడైన, సాహసమైన. 4) showing courage, ధైర్యమును ప్రదర్శించునట్టి. 5) heroic, వీరునివంటి.

***synonyms :*** bold, fearless, heroic
***antonyms :*** cowardly, tame, timid

**val'id,** ★★ **(వా'లిడ్)** *a.* 1) strong, cogent, logical, బలవత్తైన, బలము గల, సయుక్తికమైన, సాధికారమైన. 2) supported by facts or authority; sound or true, ప్రామాణిక ఆధారములను చూపించి బలపరచు. 3) having force in law, చట్టము ప్రకారము అమలులో ఉన్న. 4) legally binding, చట్ట ప్రకారము విధించుచున్న. 5) having force; holding good; effective, అమలులో ఉన్న, పనికి వచ్చు ఫలితము చూపు.

**va'lid'ity,** **(వా'లిడిటి)** *n.* 1) truth or soundness, బలము, సయుక్తికత్వము. 2) legal soundness or force; being legally binding, న్యాయము, చట్టము ప్రకారము క్రమమై యుండుట.

**val'ley,** **(వా'లి)** *n.* 1) vale, lowland between hills or mountains and usually having a river or stream flowing along its bottom, కొండల సందు, లోయ, పల్లపు భూమి. 2) a wide region of generally flat, low country drained by a great river system, గొప్పనది యొక్క జలముచే పారు, పల్లపు ప్రాంతమైన పెద్ద చదునైన ప్రాంతము. 3) any hollow or structure like a valley, especially a trough between waves, రెండు అలల మధ్య ఏర్పడే లోతైన పల్లము, లోయవలె ఉండే ఖాళీ ప్రదేశము.

**val'or,** **(వా'లర్)** *n.* 1) courage, bravery, శౌర్యము, పరాక్రమము, ధైర్యము.

**val'orous,** **(వా'లరస్)** *a.* 1) valiant, having courage; brave; courageous, పరాక్రమముగల, శూరుడైన, వీరుడైన.

**val-our** **(వా'ల(ర్))** = Valor.

**val'uable,** ★★★ **(వా'ల్యుబల్)** *a.* 1) having value, విలువగల. 2) being worth something; costly, హెచ్చు వెలగల. 3) useful, ఘనమైన. 4) having great value because of some special trait or quality, గొప్ప ఉపయోగమైన. –*n.* 5) article of value, వెలగల వస్తువు.

✦ **'విలువైన' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| *1. valuable* | : | worth a lot of money, (డబ్బుపరంగా) చాలా విలువైన. |
| *2. precious* | : | rare and worth a lot of money, అరుదైన (డబ్బుపరంగా) చాలా విలువైన; much loved, ఎంతో ప్రేమపాత్రమైన. |
| *3. prized* | : | loved or valued much, చాలా ప్రీతిపాత్రమైన, విలువైన (prized ను nouns ముందు మాత్రమే వాడతారు. eg. most prized possession). |
| *4. priceless* | : | extremely valuable or special to be replaced, ఎంతో విలువైన; చాలా ప్రియమైన, విలువైన. |
| *5. irrepalceable:* | | too valuable or special to be replaced, చాలా విలువైన లేదా తిరిగి భర్తీ చేయలేనంత ప్రత్యేకమైన. |

**val'u-a'tion,** ★ **(వా'ల్యుయేషన్)** *n.* 1) appraisement, మదింపు. 2) value estimated or determined, వెల కట్టుట. 3) an estimating or determining the value of something, మదింపు వేసినవెల.

**val'ue,** ★★★ **(వా'ల్యూ)** *n.* 1) the real-worth, విలువ. 2) proper price, వెల, మూల్యము. 3) high worth; excellence, usefulness, or importance; ఉపయోగము. 4) necessity, ఆవశ్యకత. 5) worthiness, ఘనత. 6) an estimated worth, అంచనావేసిన విలువ. 7) the number or amount represented by a symbol, ఒక చిహ్నముచే సూచించిన సంఖ్య లేక మొత్తము. –*vt.* 8) to rate at a certain value or price; estimate the worth of; appraise, వెలకట్టు, మదింపుచేయు, గొప్పగ ఎంచు, లేక తలచు. 9) to think highly of; regard highly, గొప్పగ ఊహించు, అతి ఎక్కువగా గౌరవించు.

**Val'ueless,** **(వా'ల్యూలెస్)** *a.* 1) without value, విలువ లేని, 2) worthless, నిరర్థకమైన, పనికిరాని.

**valve,** ★ **(వా'ల్వ్)** *n.* 1) a folding door, మడత తలుపు. 2) a movable part that controls the flow of a liquid or gas through a pipe or out of an enclosed space by opening or closing the passage, ఆడెడు మూత లేక అడ్డము, కవాటము. 3) a part of the body that works like a valve, కవాటమువలె పనిచేయు భాగము. 4) (electronics) any device permitting the passage of electric current in one direction only, ఒకే దిశలోనికి మాత్రమే విద్యుత్ ప్రవాహమును అనుమతించు పరికరం ఏదైనా. 5) a door or gate controlling the flow of water in a sluice, నీటి తూములో నీటి ప్రవాహాన్ని నియంత్రించే తలుపు లేక గేటు.

**vamp,** **(వా'మ్ప్)** *n.* 1) the upper front part of a shoe or boot, చెప్పు యొక్క పైతోలు. 2) anything that is patched up or restored by a vamp; patchwork, చెప్పు పైభాగంతో మాసిక వేసేది ఏదైనా, మాసికలు వేయుట. 3) a woman who is believed to use her sexual attractiveness for the seduction and manipulation others, ఇతరులను తన అందం, ఆకర్షణతో లొంగదీసుకొనే స్త్రీ. –*vt.* 4) to make (an old thing) look new, బాగుచేయు. 5) patch up, చక్కబెట్టు. 6) to furnish (footwear) with a vamp; repair (a shoe or boot) with a new vamp, పాదరక్షలకు మాసికలువేయు. 7) to improvise in a simple or crude way to (an accompaniment, song, or melody), సాధారణ విధానంలో బాగుచేయు. 8) to seduce and manipulate somebody by appearing to offer sexual intercourse, తన అందం ఎరవేసి లోబరచుకొను.

**vam'pire,** **(వా'ంపయ(ర్))** *n.* 1) a corpse supposed to come to life at night and suck the blood of people while they sleep, భూతము, పిశాచము, దయ్యము. 2) a person who preys ruthlessly on others, ఇతరులపై పడి పీక్కు తినేవాడు.

**van,** ★★ **(వా'న్)** *n.* 1) the front part of an army, fleet, or other advancing group, సైన్యము యొక్క ముందటి భాగము, సేనా ముఖము. 2) the foremost part of, or the foremost position in, a company or procession of persons moving forward or onward, ఊరేగింపులు మొదలైనవాటిలో అత్యంత ముందుభాగము.

**van'cou'rier,** **(వా'న్కొరియ(ర్))** *n.* 1) a man or person sent in foremost part of a procession, ఊరేగింపులో ముందుగా ఉంచబడినవాడు. 2) a native or inhabitant of Vancouver, a seaport in British Columbia, Canada, వాంకోవర్ పట్టణ నివాసి.

**van'dal,** **(వా'న్డల్)** *n.* 1) somebody who maliciously and deliberately defaces or destroys somebody else's property, మూర్ఖంగా ద్వేషంతో ఇతరుల ఆస్తులను ధ్వంసం చేసేవాడు. 2) a person who deliberately destroys or damages public property, ప్రజల ఆస్తులను ధైర్యంగా పాడుచేసేవాడు. – *a.* 3) foolish, మూర్ఖుడైన. 4) cultureless, విద్యాశత్రువైన. 5) characterized by vandalism or lack of culture, సభ్యత లేకుండా దుర్మార్గునివలె ప్రవర్తించునట్టి. 6) vandalistic, దుర్మార్గ గుణాలుగల.

**van'dalism,** **(వా'న్డలిజ్మ్)** *n.* 1) the malicious and deliberate defacement or destruction of somebody else's property, విద్యా విముఖత, విద్యాశత్రు త్వము, మూర్ఖత్వము, మూర్ఖత, కావాలని ఆస్తులను ధ్వంసం చేసేవాడు. 2) the crime of destroying or damaging something, especially public property, deliberately and for no good reason, ఇతరుల ఆస్తులు వినాశనముచేయు.

**vane,** **(వేన్)** *n.* 1) a flat blade that is moved by wind or water and is part of the machinery in a windmill, etc, గాలి వీచు దిక్కు తెలుపు సాధనము.

**'vanguard** **(వాన్గా(ర్)డ్)** *n* : 1) the foremost part of an army, convoy etc.,సైన్యానికి, అనుచర వాహనాలకు ముందు ఉండే వారు. 2) the leaders of a movement, ఒక ఉద్యమానికి నాయకత్వం వహించిన వారు.

**van'ish,** ★★ **(వా'నిష్)** *vi.* 1) to disappear, especially suddenly, కనబడకపోవు అదృశ్యమవు. 2) to pass away, లేకపోవు. 3) cease to be, నశించిపోవు. 4) (mathematics) to become zero, శూన్యాంకము అగు. – *v.t.* 5) to cause to disappear; remove from sight, క్రమంగా అదృశ్యమై, దృష్టి పథము నుంచి తప్పిపోవు. – *n.* 6) (phonetics) brief end sound of phonemes, పదమును క్లుప్తముగా ఉచ్చరించు. [L. *vanesco.* Fr. *vanus.* empty.]

**van-ity,** **(వా'నిటి)** *n.* 1) too much pride in one's looks, ability, or accomplishments, గర్వము. 2) pride, అహంకారము. 3) a lack of real value; worthlessness, శూన్యత, వట్టిది. 4) a useless, idle, falsity, మాయ, కల్ల, మిథ్య, నిస్సారత. 5) a lack of effect or success, ఫలితము, సఫలము లేకపోవుట. 6) a dressing table, usually fitted with a mirror, అద్దం బిగించిన డ్రెస్సింగ్ టేబులు.

**van'quish,** **(వా'న్క్విష్)** *vt.* 1) to conquer, ఓడించు. 2) defeat, or overcome in battle or conflict, గెలుచు. 3) conquer, జయించు. 4) to overcome or subdue(a person) by other than physical means, శరీర బలంతో కాకుండా ఇతర విధానాల ద్వారా గెలిచి లొంగదీసుకొను. 5) to subdue, overcome, or put an end to (a feeling or state of things), భావాలను, స్థితులను లొంగదీసుకొని జయించి అంతంచేయు. 6) suppress, అణచివేయు.

**van'quishment,** **(వా'న్క్విష్మెంట్)** *n.* 1) vanquishing, జయించుట. 2) the act of vanquishing or overcoming, అపజయము కలిగించుట.

**van'tage,** **(వాన్టిజ్)** *n.* 1) advantage, లాభము. 2) a better position or condition, అనుకూల్యము, అను కూలస్థానము. 3) advantage; the first point scored in a tennis game after deuce, 'టెన్నిస్' క్రీడలో 'డ్యూస్' తరువాత గెలిచిన మొదటి పాయింట్.

**van'tage-ground',** **(వాన్టిజ్గ్రౌండ్)** *n.* 1) a superior position that gives a person an advantage, as in combat or an argument, అనుకూల స్థానము.

**vap'id,** **(వా'పిడ్)** *a.* 1) without much life or flavor; tasteless; dull; flat, రుచిలేని, నీరసమైన, చప్పని. 2) dull, మందమైన. 3) lacking interest, zest, or animation; lifeless; insipid, వీర్యము లేని, చచ్చిన, నిర్జీవమైన. [S. *vapidus*, having lost spirit. Cog-vapor.]

**vapid'ity,** **(వా'పిడిటి)** *n.* 1) flatness of flavor; insipidity, రుచిలేని, నీరసత్వము, చప్పదనము. 2) dullness, మందత. 3) spiritlessness, నిర్జీవత్వము.

**va'por, vapour** **(వేప(ర్))** *n.* 1) moisture that can be seen, such as steam from boiling water or fog or mist;, ఆవిరి, పొగ, ఆల్కహాలు బెన్‌జాయిన్ మొదలైనవాని నుంచి వచ్చే ఆవిరి. 2) a substance, such as alcohol, mercury, or benzoin, that has been changed into vapor for use as in medicine or industry, వాయువు రూపంలోనికి మార్చబడిన పదార్థపు ఆవిరులు. 3) a mixture of a vaporized substance and air, as in an internal-combustion engine, వాయువు రూపంలోనికి మార్చబడిన పదార్థపు ఆవిరులు. *–vi.* 4) to rise, ascend, or pass off as vapor, ఆవిరిగా పోవు. 5) to give or send out vapor, steam, or gas; emit vapors or exhalations, ఆవిరులను పొగ లేక వాయువును వెలువడజేయు. 6) to use blustering or grandiloquent language, శబ్దాడంబరము, భాషాడంబరము గల భాషను ఉపయోగించు. 7) brag, swagger, or boast, బడాయి, ఆడంబరం, పొగడుకొనుట. 8) v. bath = ఉష్ణస్నానము, ధూమస్నానము.

**va'porish,** **(వేపోరిష్)** *a.* 1) abounding in vapor, ఆవిరిగల. 2) like vapor, ఆవిరివంటి. 3) dim or obscure because of the presence of vapor, ఆవిరి ఉన్నందువలన అస్పష్టంగా మసకగా కనిపించు, ఆవిరివంటి. 4) vapory, నిరుత్సాహంగా, క్రుంగిపోయిన. 5) in low spirits; depressed; dejected, ఆసక్తిలేని.

**vap'orization,** **(వేపొరైజేషన్)** *n.* 1) evaporation, ఆవిరిగా జేయుట, ఆవిరియై పోవుట. 2) the process of changing, or of being changed, into vapor, ఆవిరిగా చేయు లేక తానే ఆవిరియగు విధానము. 3) the rapid conversion of water into steam with the application of heat, as in a boiler, బాయిలర్‌లోవలె త్వరగా నీరు ఆవిరిగా మారుట. 4) (medicine) treatment with vapor, ఆవిరితో వైద్యము.

**vap-orize,** **(వేపొరైజ్)** *vt.* 1) to change into vapor by the application of heat, reduction of pressure, or other means, ఉష్ణమును వినియోగించి, పీడనమును తగ్గించి లేక ఇతర విధానాల ద్వారా ఆవిరిగా జేయు. 2) cause to evaporate, ఆవిరిగా మార్చు. *–vi.* 3) to pass off in vapor, ఆవిరియై పోవు. 4) become vaporous, ఆవిరి అగు.

**va'porous,** **(వేపొరస్)** *a.* 1) full of vapor, ఆవిరితో నిండియున్న. 2) misty, వాయువులతో నిండియున్న. 3) like vapors, ఆవిరివంటి.

**vare,** **(వే(ర్))** *n.* 1) wand of authority, అధికారదండము.

**va'ria'bility,** **(వేరియబిలిటి)** *n.* 1) changeableness, the fact or quality of being variable, మారెడు గుణము, మాఱుదల. 2) changeableness, అస్థిరత.

**va'riable,** ★★ **(వేరియబల్)** *a.* 1) apt to change, మారెడు. 2) changeable, చపలమైన. 3) uncertain, అస్థిరమైన. 3) likely to shift from one opinion or course of action to another; inconsistent; ఒక అభిప్రాయం నుంచి వేరొక అభిప్రాయానికి లేక ఒక విధానం నుంచి వేరొక విధానానికి మారునట్టి. 4) that can be varied, changed, స్థిరత్వములేని. 5) modified, మార్చునది. 6) (biology) deviating, as from the normal or recognized species, variety, or structure, సాధారణ విధానాల వలన గుర్తింప బడిన జాతులు, వర్గాలు లేక నిర్మాణము మారునట్టి. *–n.* 7) a thing or quality that varies, మారు వస్తువు లేక పద్ధతి. 8) a quantity that can assume any of the values in a given set of values, ఇవ్వబడిన విలువల సమితిలో ఏ విలువనైనా మారగలిగిన సంఖ్య.

**va'riance,** **(వేరియన్స్)** *n.* 1) a varying; change; variation, మాఱుట. 2) difference, భేదము. 3) quarrel, విరోధము. 4) a difference; disagreement, ద్వేషము. 5) dispute, వివాదము. 6) (statistics) the square of the standard deviation, ప్రామాణిక విచలనం యొక్క వర్గము.

**va'riant,** **(వేరియంట్)** *a.* 1) varying; different, మారెడు, భిన్నమైన. 2) variable, మారగల. 3) changing, మార్పు చెందు. – *n.* 4) a different form, రూపాంతరము. 5) a reworking or revising of an original story, song, or other work, అసలు కథ, పాట లేక ఇతర సాహిత్యరూపాన్ని మార్చుతూ చేసే పునః రూపము.

**va'ri-a'tion,** ★★★ **(వేరియేషన్)** *n.* 1) the fact of varying; change; mutation, మారుట. 2) deviation, భేదము, వ్యత్యాసము. 3) (astronomy) the deviation of a heavenly body, such as the moon, from its average orbit or motion, చంద్రుని వంటి ఖగోళము దాని సాధారణ కక్ష్యాచలనము నుంచి విపథనము చెందుట.

**varicel'la,** **(వేరిసెలా)** *n.* 1) a mild, contagious disease of children, accompanied by a rash on the skin; varicella. Chickenpox, ఆటలమ్మవారు.

**var'i-cose,** **(వా'రికోస్)** *a.* 1) abnormally swollen or enlarged; cirsoid, హెచ్చు తగ్గులుగా ఉబ్బిన. 2) designed to remedy or be used in the

treatment of varicose veins, ఉబ్బు నరముల వ్యాధికి వైద్యములో పనికివచ్చునట్లు చేయబడిన. 3) V.veins = ఉబ్బునరములు.

**va'ried** ★ **(వేరీడ్)** *a.* various, అనేకమైన, 2) assorted, many different.

**variedly (వేరిడ్‌లి)** *adv.* 1) variously, అనేక విధములుగా.

**va'riegate, (వేరిగేట్)** *vt.* 1) to vary in appearance; mark, spot, or streak with different colors, చిత్రవర్ణములు వేయు, వివిధ రంగులు వేయు, చిత్ర విచిత్రముగా చేయు.

**va'rie-ga'ted, (వేరిగేటిడ్)** *a.* 1) varied in appearance; marked with patches or spots of different colors; many-colored; varicolored, వివిధమయిన రంగులు వేసిన, చిత్ర విచిత్రముగా జేయబడిన. 2) having variety; diverse, వైవిధ్యముగల, వివిధ రకములైన.

**va'rie'gation, (వేరిగేషన్)** *n.* 1) the condition or quality of being variegated; varied coloring, వివిధమైన రంగులు వేయుట.

**va'riety,** ★★★ **(వెరైయిటి)** *n.* 1) the fact, quality, or condition of being varied; lack of sameness; difference or variation; change, భేదము, వ్యత్యాసము, విశేషము, క్రొత్తదనము, మార్పు. 2) sort, kind, విధము, జాతి, దినుసు. 3) multifariousness, నానావిధత్వము. 4) varied assortment, నానావిధ సముదాయము. 5) a plant or animal differing from those of the species to which it belongs in some minor but permanent or transmissible particulars, ఒకజాతికి చెందిన ముఖ్య లక్షణములను నిలుపుకొనుచు, కొద్దిపాటి శాశ్వత మార్పులుగల, మొక్క లేక జంతువు.

**'vari'focal (వేరిఫోకల్)** *adj* : 1) having a focal length that can be varied to suit both near and distant objects, దగ్గరలో ఉన్నవాటికి, దూరంలో ఉన్నవాటికి కూడా సరిపడిన నాభీకేంద్రము గల (కటకము మొ॥నది).

**'vari'form (వేరిఫో(ర్)మ్)** *adj* : 1) having various forms, వివిధ రూపాలు గల.

**va-ri'ola, (వెరియోల)** *n.* 1) small pox - a very contagious disease with a fever and blisters on the skin that often leaves permanent scars shaped like little pits, పెద్దమ్మవారు.

**'variole (వేరియొల్)** *n* : 1) a small depression like a smallpox mark, మశూచి మచ్చవలె చిన్న లోతుగల మచ్చ.

**'variolite (వేరియలైట్)** *n* : 1) a rock with spots and depressions like pox marks, చిన్న చిన్న మచ్చల వలె గుంతలు పడిన రాయి.

**'variometer (వేరియొమీట(ర్))** *n* : 1) a device which indicates the variations of altitude of an aircraft, విమానం యొక్క ఎత్తులో మార్పులను తెలియచేసే పరికరము.

**vario'rum, (వేరియోరమ్)** *a.* 1) relating to an edition of a work with the commentaries of various commentators, అనేక పండితుల వ్యాఖ్యానములతో ప్రకటించిన గ్రంథమునకు సంబంధించిన. 2) an edition of a book containing variant versions of the text, పాఠాంతరాలతో ప్రకటించిన పుస్తక ప్రతి.

**va'rious,** ★★★ **(వేరియస్)** *a.* 1) differing from one another; different; several; many, నానావిధమైన, నానా ప్రకారమైన, వివిధమైన. 2) many-sided; varied, అనేక విధములైన. V.talks = వివిధ సంభాషణములు.

**variously, (వేరియస్‌లి)** *adv.* 1) in different ways; with variation or variety, differently, నానా విధముల, వివిధముగా.

**var'nish, (వా(ర్)నిష్)** *n.* 1) a thin, transparent liquid that gives a smooth, hard, glossy, and durable or ornamental surface on wood, metal, or the like, మెఱుగు నూనె, మెఱుగు. 2) a glossy or lustrous appearance, నున్నని, కాంతివంతమైన రూపం. 3) a false or deceiving appearance; a pretense, యదార్థంకాని, మోసపూరిత ఆకా రము, నటన. –*vt.* 4) to put varnish on; coat with varnish, మెఱుగ నూనె పూయు. 5) to give a false or deceiving appearance to, మోసపూరిత రూపమును కలిగించు.

**vary,** ★★★ **(వేరి)** *vt.* 1) to make different; change, modify, భేదము చేయు, మార్చు. 2) diversify, వివిధముచేయు. 3) (music) to repeat (a tune or theme) with changes and ornament, ఒక రాగమును రకరకాలుగా మార్చి శృంగారించు.– *v.i.* 4) to be different; differ, వేరుగా ఉండు, వేరగు. –*vi.* 5) become different, మాఱు, భేదమగు, వేఱగు. 6) differ, భిన్నముగా నుండు.

**vas (వ్యాస్)** *n* : 1) a vessel or duct in the body through which blood or lymph flows, శరీరంలో ఉండే రక్తప్రసార నాళము.

**vasciform, (వా'సిఫామ్)** *a.* 1) a long, oval, tin box for carrying newly-collected botanical specimens, రక్తనాళములను పోలిన, కొత్తగా సేకరించిన వృక్షజాతులను ఉంచెడి బాదంకాయ ఆకారముగల పొడవైన డబ్బా.

**vas'cular, (వా'స్కుల(ర్))** *a.* 1) consisting of vessels, having to do with, made of, or provided with vessels that carry blood, lymph, or other body fluid, దేహమందలి నాళముల సం., నాళమయమైన, గొట్టములతో నిండియున్న. 2) hav-

ing the form of or consisting of tubes, నాళరూపముగల లేక నాళములు కలిగిన.

**vas'cu'lar'ity, (వా'స్క్యులారిటి)** *n.* 1) a vascular form or condition, గొట్టములతో నిండి యుండుట.

**vase, ★ (వాజ్)** *n.* 1) a holder or container used chiefly for ornament or for holding flowers, పాత్ర.

**vasectomy, (వాసక్టమి)** *n.* 1) a surgical operation in which the vas deferens from each testicle is cut and tied to prevent transfer of sperm during ejaculation, పురుషుని బీర్జములలో ఉండు వీర్య నాళములను శస్త్రచికిత్స ద్వారా కత్తిరించి, వీర్యము వెలువడు సమయములో వెలువడకుండా ముడివేయు శస్త్ర చికిత్స. 2) a kind of surgical operation performed on males to prevent the pregnancy of the female spouse, పురుషులకుచేయు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలో ఒక విధానము.

**vasectomize, (వాసక్టమైజ్)** *vt.* 1) to perform a vasectomy on somebody, కుటుంబ నియంత్రణ చికిత్స చేయు.

**vas'eline, (వ్యాసిలిన్)** *n.* 1) a soft, greasy, yellow or whitish substance made from petroleum, గని తైలము నుంచి తయారుచేసిన అంజనము, వేసలీనుముద్ద, పెట్రోలియం నుండి తయారైన అతి చిక్కని మెత్తని, జిడ్డుగల తెల్లని పదార్థము.

**vasodilator, (వాసోడిలేట(ర్))** *a.* 1) something that dilates blood vessels, such as a nerve or a drug, రక్తనాళములు పెద్దవిగా చేసే.

**vasemotion, (వాసెమోషన్)** *n.* 1) the movement of the blood vessels and veins, రక్తనాళచలనము.

**vas'sal, (వా'సల్)** *n.* 1) feudatory, a person who held lands from a lord or a superior, to whom in return he gave help in war or some other service, ఒక ప్రభువునకు పన్ను కట్టి లోబడి యుండు రైతు, కాపు, సాలెవాడు. 2) a person in the service of another; servant, వేరొకరి సేవలోగల ఒక వ్యక్తి, సేవకుడు.

**vas'salage, (వా'సలిజ్)** *n.* 1) the homage, allegiance, or service due from a vassal to his lord or superior, ఒక ప్రభువుకు పన్ను కట్టి లోబడి యుండు. 2) slavery, దాస్యము. 3) subjection to some influence, ఒక ప్రభావమునకు లోబడుట.

**vast, ★★ (వాస్ట్)** *a.* 1) immense; of great area; of immense extent; extensive, విస్తారమైన, విశీవిగల, పెద్ద, అధికమైన, గొప్ప. 2) of large dimensions, చాలా ఎక్కువ కొలతలుగల. 3) of very great size; huge; massive, గొప్ప పరిమాణముగల, పెద్ద, బ్రహ్మాండమైన. 4) very great in amount, quantity, or number, లేక సంఖ్యలో చాలా పెద్ద.

**vast'ly, (వాస్ట్లి)** *adv.* 1) to a vast extent or degree; immensely, విస్తారముగా, మిక్కిలి. 2) exceedingly; extremely, అన్నింటినీ అధిగ మించుచు, చాలా ఎక్కువ. 3) very, ఎక్కువ.

**vast'ness, (వాస్ట్నెస్)** *n.* 1) of great area; of immense extent; extensive, అధిక్యము, విస్తారత.

**vat, (వ్యాట్)** *n.* 1) a barrel, cask, tank, or other large container for liquids, పెద్ద తొట్టె. – *v.t.* 2) to place, store, or treat in a vat, పెద్ద తొట్టిలో ఉంచు, నిలువ చేయు లేక శుద్ధిచేయు.

**va-tic'i-nation, (వా'టిసినేషన్)** *n.* 1) to prophesy; predict, భవిష్యత్తును చెప్పుట, అనాగతము చెప్పుట.

**vaude'ville, (వోడవిల్)** *n.* 1) a popular song, a comic drama with popular songs, ప్రచారములో ఉండే పాట, అట్టి పాటలు హాస్యరసముగల నాటకము. 2) a light popular song, commonly of a satirical or topical nature, ప్రచారంలో ఉండే లలిత సంగీత పాటలు.

**vault, (వాల్ట్)** *n.* 1) an arched masonry or concrete structure built so that the parts support each other, serving as a roof or covering over a space; series of arches, నిలువంపుగా కట్టిన సరంబి, విలువంపైన పైకప్పు గల కట్టడము. 2) cellar, నేలమాళిగ. 3) leap, bound, గంతు, లాగు, ఎగురు. 4) a place for burial, సమాధి స్థలము. 5) (anatomy) an arched structure, especially the skull, వంపైన నిర్మాణముగల శరీర భాగం, ముఖ్యంగా పుర్రెవంటి ఏర్పాటు. 6) the act of vaulting; jump; leap, వంపుట, దూకుట. 7) the leap of a horse in the manege; curvet, గుఱ్ఱపు దుముకుడు. –*vt.* 8) to cover with a vault, విలువంపైన పై కప్పుతో మూయు. 9) to mount (a horse) by leaping, దూకుటవలన గుఱ్ఱమును ఎక్కు. –*vi.* 10) leap over, పై నుండి గెంతిదాటు. 11) leap, ఎగురు. 12) exhibit feats of leaping, మొగ్గలు వేయు.

**vault'ed', (వాల్టిడ్)** *a.* 1) in the form of a vault; arched, విలువంపుగా కట్టిన. 2) built or covered with a vault, విలువంపైన కట్టడముతో మూయబడిన. 3) having vaults or underground passages, విలువంపుగా కట్టిన ఏర్పాట్లు లేక భూమాళిగలుగల.

**vault'er, (వాల్ట(ర్))** *n.* 1) a person who vaults or jumps, గంతులు వేయువాడు, మొగ్గలు వేయు వాడు, దొమ్మరి.

**vaunt, (వాన్ట్)** *vt.* 1) to boast of (something); talk vaingloriously, డంబములు చొప్పుకొను, బడాయి పలుకు. –*v.i.* 2) to brag or boast; use boastful language, బడబడ వాగు ఆడంబరపూరిత భాషనువాడు. – *n.* 3) brag, a boasting assertion or speech, డంబము, బడాయి, ప్రజ్ఞలు పలుకుట.

**veal,** **(వీల్)** *n.* 1) the flesh of a calf, used for food, పెయ్య లేక దూడ మాంసము.

**vec'tor,** **(వెక్టర్)** *n.* 1) (mathematics) a quantity that has both size and direction, పరిమాణము దిశ రెండును కలిగిన రాశి. 2) a mosquito, tick, or other organism that transmits disease germs, రోగకారక క్రిములను వదలు దోమ, గోమారి లేక ఇతర జీవులు. – *v.t.* 3) to guide (a pilot, aircraft, or missile) from one point to another within a given time by means of a vector, విమాన పైలట్‌ను లేక క్షిపణిని ఒక స్థలం నుంచి వివిధ స్థలాల వరకు నిర్దేశించు.

**ve'da,** **(వేద)** *n.* 1) any one or all of the four collections of sacred Hindu writings in an early form or dialect of Sanskrit. They include Rig-veda or hymns, Sama-Veda or chants, Yajur-veda or sacred formulae, and Atharva-veda, later and more superstitious hymns, వేదము, శ్రుతి.

**ve'dic,** **(వేదిక్)** *a.* 1) of, having to do with, or contained in the Vedas, వేద సం., వైదికమైన.

**veer,** **(వీ(ర్))** *vi.* 1) change direction, తిరుగు, పోవు దిక్కు మార్చుకొను. 2) turn its direction, (గాలి) వీచెడు దిక్కు మారు. 3) to let out (any line or rope); allow to run out gradually, దారము లేక త్రాడును నెమ్మదిగా పోవునట్లు చేయు. 4) to allow (as a boat or buoy) to drift away or out by letting out line attached to it, తాడునుకట్టి పడవను లేక తెప్పను పోవునట్లుచేయు. –*vt.* 5) to turn (something); change the direction of, పోవు దిక్కు మార్చు, త్రిప్పు.

**vega,** **(వేగ)** *n.* 1) a bluish-white star,the brightest star in the constellation Lyra and in the summer sky, బ్రహ్మనక్షత్రము.

**veg'etable,** ★★★ **(వెజిటబల్)** *n.* 1) a plant whose fruit, seeds, shoots or stems, leaves, roots, or other parts are used for food, ఉద్భిజము, కాయకూర చెట్టు. 2) the part of such a plant which is used for food, తినటానికి ఆహారంగా ఉపయోగపడే ఒక చెట్టు యొక్క భాగం. 3) a person who lives a vegetative existence, కాయగూరల మీద లేక వృక్ష సంబంధ పదార్థాల మీద ఆధారపడే జీవితంగల వ్యక్తి. 4) dull, మంద్రమైన. 5) passive person, స్తబ్దుడుగా ఉండే వ్యక్తి. 6) v. butter = వనస్పతి నెయ్యి, 7) v. kingdom = వృక్ష సంతతి.

**veg'etal,** **(వెజిటల్)** *a.* 1) of, like, or derived from plants or vegetables, వృక్షాది. 2) characterized by, exhibiting, or producing plant life and growth, వృక్షజీవితము, ఎదుగుదలను చూపు, అట్టి లక్షణములుగల. –*a.* ఉద్భిజమైన, వృక్షాదుల సం.

**veg'e-ta'rian,** **(వెజిటేరియన్)** *n.* 1) person who eats only vegetable foods and refrains from eating meat, fish, or some other animal products, especially one who does so on the basis of principle, మనుష్యునికి మాంస భక్షణము కూడదనువాడు, శాకాదులు మాత్రము తిని మాంసము విసర్జించినవాడు.–*a.* 2) eating vegetables but no meat, కేవలం శాకములను మాత్రమే తినువాడు. 3) devoted to or advocating vegetarianism, శాకహార విధానమును ప్రతిపాదించి ఆచరించువాడు. 4) living on vegetables, కూరగాయల మీదే జీవించువాడు.

**veg'e-ta'rianisim,** **(వెజిటేరియనిజ్మ్)** *n.* 1) the practice of eating only vegetables and refraining from eating meat, fish, or other animal products, మాంస విసర్జనము, శాకాదుల మాత్రము మనుష్యులు భక్షించదగునను వాదము.

**veg'etate,** **(వెజిటేట్)** *vi.* 1) to grow or develop as plants do, మొలచు, (ఉద్భిజములు) పెరుగు, 2) to live with very little action, thought, or feeling, పనిలేక పడియుండు, తిని కూర్చుండు. 3) exist without material or intellectual achievement, వృథా కాలక్షేపముచేయు.

**veg'eta-tion,** **(వెజిటేషన్)** *n.* 1) plant life; growing plants, మొలచుట, ఉద్భిజములు, పెరుగుట. 2) the act or process of vegetating; growth of plants, ఉద్భిజములు, తరుగుల్మాది, వృక్షకోటి.

**vehemence,** **(వీమన్స్)** *n.* 1) vehement nature or quality; strong feeling; forcefulness; violence; force, వేగము, బలము. 2) fury, ఉద్రేకము, ఉగ్రత, తీవ్రత, తీక్షణత, ప్రచండత.

**ve'hement,** **(వీమంట్)** *a.* 1) having or showing strong feeling; caused by strong feeling; eager; passionate, impetuous, వేగముగల, బలముగల. 2) furious; acting with or displaying strong feeling or excitement, తీవ్రమైన, తీక్షణమైన, ఉగ్రమైన.

**ve'hicle,** **(వీయికిల్)** *n.* 1) passage, వాహనము, యానము, బండి. మొ. ది. 2) passage, medium; మందును చేర్చి పుచ్చుకొనెడు అనుపానము, ఏదేని పోవుటకు లేక పంపుటకు సాధనము, త్రోవ, మార్గము.

**veil,** ★ **(వెయిల్)** *n.* 1) curtain; cover, తెర. 2) pretence, ముఖమునకు వేసికొను సన్నని ముసుకు,మిష, వ్యాజము. 3) take the *v.*= cover, స్త్రీ సన్యసించు, –*vt.* ముసుగువేయు, కప్పు, మూయు, దాహం, మఱుగు జేయు.

**veiling,** **(వెయిలింగ్)** *n.* 1) an act of covering with or as if with a veil, తెర. ముఖము కప్పుకొనుట, ముఖమును మేలి ముసుగులో లేక ఊరికనే కప్పుకొనుట. 2) a veil, a thin net for veils, తెర, ముసుగు, ముసుగుకై వాడే పలుచని వల వంటి వస్త్రము.

**vein,** ★★ **(వెయిన్)** *n.* 1) one of the blood vessels or tubes that carry the blood to the heart from all parts of the body, హృదయమునకు (చెడు) నల్ల రక్తమును తీసికొనుపోవు రక్తనాళము, సిర. 2) any streak or marking of a different shade or color in wood, marble, or glass, మ్రాను చలువఱాయి మొ. వాని యందుండు రేఖ. 3) the rib of a leaf, ఆకు యొక్క ఈనె. 4) one of the strands or bundles of vascular tissue forming the principal framework of a leaf; nerve or nervure, నాళములలో ఆకు యొక్క ముఖ్య ఆకారమును కలిగించు సన్నని ఈనెల చీలిక. 5) streak, చాఱ పొర యొక్క అంచు. 6) quality, స్వభావము, గుణము. 7) a small natural channel within the earth through which water trickles or flows, భూగర్భములో సహజముగా ఉండు సన్నని నీటి ధారను వదలు కాలువ. 8) a special character or disposition; state of mind; mood, ప్రత్యేక గుణము లేక ప్రవర్తన, మనస్సు యొక్క స్వభావం, స్థితి, చిత్తవృత్తి.

**veinen, (వెయినన్)** *n.* 1) a kind of plant, సోగరెమ్మ.

**veinlet, (వెయిన్‌లెట్)** *n.* 1) a small vein, చిన్న నాడి, చిన్న నరము, నల్లరక్త నాళము (సిర).

**vela(వెల) (*naut.*)** *n.* 1) a ciliated membrane which covers the veliger of a mollusk, serving as an organ of swimming or locomotion, కొన్ని జాతుల సముద్రపు జంతువుల శరీరముపై ఉండు ఈదటానికి సహాయపడే పలుచని చర్మపు పొర. 2) (anatomy) a layer of tissue that covers something, especially the soft palate inside the mouth, అంగిటిలో మెత్తని భాగమును కప్పి ఉంచు పలుచని మాంసపు పొర.

**vel-lum, (వేలమ్)** *n.* 1) the finest kind of parchment, usually prepared from the skins of calves, kids, or lambs, once used instead of paper for books. Some very expensive books are still bound in vellum, సన్నమైన తోలుకాగితము. 2) paper or cloth imitating vellum. A college diploma is usually made of vellum, సన్నతోలు కాగితము వంటి కాగితము లేక వస్త్రము.

**veloc'ipede, (విలిసిపేడ్)** *n.* 1) any one of the early bicycles or tricycles propelled by pressure from the rider's feet upon pedals usually attached to the front wheel, పాతకాలపు సైకిలు, త్రొక్కుడు బండి. 2) a child's tricycle, చిన్నపిల్లల మూడు చక్రాలబండి.

**ve-loc-ity, (విలోసిటి)** *n.* 1) the speed of something in a particular direction; swiftness, వేగము, త్వర. 2) rate of motion in a particular direction, గమనము.

**'velodrome (వెలొడ్రోమ్)** *n* : 1) a special place designed for cycle racing, సైకిలు పందేలకు తయారు చేయబడిన ప్రదేశము.

**ve'lutinous (వల్యూటినస్)** *adj* : 1) covered with soft fine hairs, మెత్తటి సున్నటి వెంట్రుకలచే కప్పబడిన.

**vel'vet, (వెల్‌వెట్)** *n.* 1) a cloth with a thick, short, soft pile on one side. Velvet may be made of silk, rayon, cotton, nylon, or some combination of these, ఒక దినుసు పట్టు బట్ట మొ॥ (or) మఖమల్. 2) the furry skin that covers the growing antlers of a deer, దుప్పియొక్క పెరుగుతున్న కొమ్ములను కప్పి ఉంచే బొచ్చు చర్మం. —*a.* 3) made of velvet, మఖమల్‌తో చేసిన, మెత్తని. 4) covered with velvet, మఖమల్ వస్త్రంతో కప్పిన.

**vel-vet-een', (వెల్‌విటీన్)** *n.* 1) a fabric resembling velvet, made of cotton or of silk and cotton, మఖమల్‌ను పోలునట్లు చేసిన ఒక విధమైన నూలు బట్ట.

**vel'vety, (వెల్‌విటీ)** *a.* 1) smooth and soft like velvet, మఖమల్‌తో చేసిన, మఖమల్ వంటి, మెత్తని. 2) smooth and soft to the taste, అభిరుచిని అనుసరించి చేసిన, మెత్తని మృదువైన.

**ve'nal, (వెనల్)** *a.* 1) willing to sell one's services or influence basely; open to bribes; corrupt, ధనము చేత సంపాదింపదగిన, వెలయిచ్చి పొందదగిన, ద్రవ్య సాధనమైన. 2) influenced or obtained by bribery, లంచము పుచ్చుకొని చేసెడు, పణ్య.

**ve-nal'ity, (వెనాలిటి)** *n.* 1) the quality of being venal, లంచము పుచ్చుకొనుట, ద్రవ్య సాధత.

**ven'ary, (వీనరి)** *a.* 1) of or relating to game or hunting, వేట. సం.

**vend, (వెన్డ్)** *vt.* 1) to sell; peddle, అమ్ము, విక్రయించు. 2) to put forward (an opinion, lie, or other statement), అభిప్రాయాలను, అబద్ధములను లేక ఇతర ప్రతిపాదనను బయటపెట్టు. – *v.i.* 3) to be sold, అమ్మదగిన. 4) to find a market or purchaser, దుకాణ సముదాయమును లేక కొనువాడిని కనుగొను.

**vend'er, vendor (వెన్డ(ర్))** *n.* 1) a seller, especially a peddler or person who sells on the street, అమ్మెడివాడు.

**ven'detta (వెన్‌డెట)** *n* : 1) a blood feud in which the family of a murderer wants to take vengeance on the murderer or his family, హతుని కుటుంబంవారు హంతకునిపై గాని, అతని కుటుంబంపై గాని పగతీర్చుకొనే రకం తగదా. 2) a prolonged bitter quarrel, దీర్ఘకాలిక తగాదా.

**vend'ible, (వెండిబల్)** *a.* 1) salable; marketable, అమ్మదగిన, అమ్ముడు పోయెడు, విక్రయింపనున్న. —*n.* 2) a salable thing, అమ్మదగిన వస్తువు.

**ven-di'tion,** **(వెండిషన్)** *n.* 1) the act of selling or peddling; sale, అమ్మకము, విక్రయము.

**ve-neer'** **(వెనీ(ర్))** *vt.* 1) to cover (wood) with a thin layer of finer wood or other material to produce an elegant or polished surface, పైన సన్నమైన వేఱొక పలక మొ. వి వేసి అతుకు. 2) – *n.* thin layer of wood or other material used in veneering, ఒక దానిపై అతికెదు సన్నమైన పలక పొర మొ.వి.

**ven'erable,** **(వెనరబల్)** *a.* 1) worthy of reverence; deserving respect because of age, character, or importance, పూజ్యుడైన, గౌరవింపదగిన, మాననీయుడైన, అధిక వయస్సు చేత పూజ్యుడైన.

**ven'erate,** **(వెనరేట్)** *vt.* 1) reverence, revere, to regard with deep respect, గౌరవించు, సన్మానించు, పూజించు.

**ven'era'tion,** **(వెనరేషన్)** *n.* 1) a feeling of deep respect; reverence, గౌరవించు,పూజించుట, సన్మానము. 2) the act of showing respect and reverence, పూజించు. 3) the condition of being venerated, సన్మానించు.

**ve-ne'real,** **(వినీరియల్)** *a.* 1) of or having to do with sexual desire or intercourse, కామ సం., రతి లేక సంభోగ సం. 2) pert. to sexual love, సంభోగ సంబంధమైన. 3) arising from sexual love, సంభోగమువలన కలిగిన. 4) transmitted by sexual intercourse, సంభోగము వలన వ్యాపించిన. 5) v. disease = వాజీకరమైన, కామమును పుట్టించెడు, సుఖరోగము, –*n.* స్త్రీ సంభోగ సం.వ్యాధి.

**venereology,** **(వినీరియాలజి)** *n.* 1) the branch of medicine involving study and treatment of sexually transmitted diseases, సుఖవ్యాధుల నిధాన శాస్త్రము.

**ven'ery,** **(వెనరి)** *n.* 1) sexual love; కామము, మోహము. 2) the practice or pursuit of sexual pleasure, సంభోగము. 3) gratification of sexual desire, కామ సంబంధమైన కోరికను తీర్చుకొనుట. 4) sexual intercourse, రతి కార్యము. 5) hunting, the practice or sport of hunting, వేట. 6) the chase, (వేటకై) వెంటాడుట.

**ve'netian,** **(వెనీషియన్)** *a.* 1) of or having to do with Venice, a city on the northeastern coast of Italy, or its people, వెనిస్ అను పట్టణపు. v.blind or door = 2) a person born or living in Venice, ఆకు తెక్కల తలుపు,– *n.* వెనీస్ నగరములో జన్మించిన లేక నివసించుచున్న. 3) a closely woven, twilled woolen fabric, used especially for dresses, suits, and coats, దట్టంగా నేతనేసిన ఉన్ని వస్త్రం.

**venge'ance,** **(వెన్జెన్స్)** *n.* 1) punishment in return for a wrong; అ revenge, ప్రత్యపకారము. 2) the inflicting of injury or punishment in return for a wrong, పగ తీర్చుకొనుట. 3) avenging oneself or another, ఒకరిపై ఇంకొకరు తీర్చుకొనే పగ.

**venge'ful,** **(వెన్జ్‌ఫుల్)** *a.* 1) seeking vengeance; inclined to avenge oneself; vindictive, పగ తీర్చుకొనెడు. 2) inflicting vengeance, పగతీర్చుకొను. 3) serving as an instrument of vengeance, పగతీర్చుకొనుటకు వీలైన సాధనముగల.

**ve'nial,** **(వీనియల్)** *a.* 1) that may be forgiven; not very wrong or sinful; wrong but pardonable, క్షమింపదగిన. 2) of an unimportant nature, విశిష్ట స్వభావములేని. 3) excusable, క్షమింపదగిన. 4) trivial, అతి తేలికైన.

**ve'ni-ality,** **(వీనియాలిటి)** *n.* 1) the quality of being venial, క్షమింపదగియుండుట.

**ven'ison,** **(వెనిసన్)** *n.* 1) the flesh of a deer, used for food; deer meat. etc., దుప్పి మొ. జంతువుల మాంసము. 2) the flesh of any animal killed by hunting, especially a deer, boar, hare, or other game animal, వేటలో చంపిన జంతువు మాంసము.

**ven'om,** **(వెనమ్)** *n.* 1) the poison of some snakes, spiders, scorpions, lizards, and similar animals, విషము, గరళము. 2) bitterness; malice, కాఠిన్యం, ద్వేషం, 3) spite; పగ.

**ven'omous,** **(వెనమస్)** *a.* 1) poisonous, విషముగల. 2) spiteful; malicious; embittered, క్రోధముతో గూడిన.

**vent,** **(వెన్ట్)** *n.* 1) a hole or opening, especially one serving as an outlet, చిన్న కన్నము, రంధ్రము. 2) passage;a way out; outlet, ఏదేని బయటకు పోవుటకు ద్వారము, త్రోవ లేక దారి. 3) outlet, బయటపడుటకు సమయము లేక అవకాశము. 4) utterance, బయలువెడలుట, చెప్పివేయుట, తెలుపుట. 5) the small opening in the barrel of a gun by which fire is communicated to the powder; touchhole, తుపాకి మొ. వాని చెవి. 6) give. v. to = వెళ్లగ్రక్కు, – *vt.* 7) let out, utter, బయటకు విడచు, తెలుపు.

**'ventil** **(వెన్‌టిల్)** *n* : 1) a valve in a wind instrument, వాయులీన వాద్యంలో గాలిని క్రమపరిచే కవాటము. 2) a shutter for regulating the air-flow in an organ, ఒక వాద్యంలో గాలిపోయే రంధ్రమునకు ఉండే మూత.

**ven'tilate,** **(వెన్టిలేట్)** *vt.* 1) to make the air pass in, స్వేచ్ఛగా గాలి పోవునట్లు చేయు, గాలికి తెఱపిగాజేయు. 2) to expose to fresh air so as to keep in, or

restore to, good condition, గాలి పాతించు. 2) examine, చక్కగా పరిశోధించు, పరిశీలనచేయు. 3) proclaim to the public, to make known publicly; discuss openly, బహిరంగము చేయు.

**ven'ti-la'tion,** **(వెన్టిలేషన్)** *n.* 1) a change of air; act or process of supplying with fresh air, గాలికి తెఱపగాచేయుట, ధారాళముగా గాలి ప్రసరింపజేయుట. 2) an open discussion in public, స్వేచ్ఛగా పరిశీలించుట.

**venti-lator,** **(వెంటిలేట(ర్))** *n.* 1) any apparatus or means, such as an opening, shaft, air conditioner, or fan, for changing or improving the air in a room, airplane, or any enclosed space, ధారాళముగా శుభ్రమైన గాలి ప్రసరించునట్లు చేయు సాధనము.

**ven'tose,** **(వెన్టోజ్)** *a.* 1) windy, గాలి బాగుగాగల.

**ven'tral,** **(వెన్ట్రల్)** *a.* 1) abdominal, of, having to do with, or situated in or on the abdomen, కడుపు, సం. 2) abdominal, ఉదర సంబంధ. 3) of, having to do with, or situated on or near the surface or part opposite the back, వీపుకు వెనుకవైపునగల భాగమునకు సంబంధించిన లేక దాని దగ్గరగా ఉన్నట్టి. 4) (botany) of or belonging to the anterior or lower surface, as of a carpel, అండకోశమునకు క్రిందుగా ఉన్న భాగమునకు సంబంధించిన.

**ven'tricle,** **(వెన్ట్రికిల్)** *a.* 1) either of the two lower chambers of the heart that receive blood from the auricles and force it into the arteries, జఠరిక. 2) any hollow organ or cavity in an animal body, ఒక జంతువు యొక్క శరీరంలోని ఖాళీభాగమునకు సంబంధించిన. 3) now chiefly confined to a space between the true and false vocal cords, యథార్థ, అబద్ధ కంఠధ్వని తంత్రుల మధ్య ఖాళీకి సంబంధించిన.

**'ventricose** **(వెన్ట్రికోజ్)** *adj* : 1) having a protruding belly, ముందుకు ఉబ్బిన పొట్టగల.

**ven'tril'oquism,** **(వెన్ట్రిలోక్విజమ్)** *n.* 1) the art or practice of speaking or uttering sounds with the lips still so that the voice seems to come from some source other than the speaker, వేఱొక స్థలము నుండి వచ్చు మాటవలె వినబడునట్లు మాటలాడు ఒక విద్య.

**ven'tril'oquist,** **(వెన్ట్రిలాక్విస్ట్)** *n.* 1) a person skilled in ventriloquism, especially a performer who uses a puppet with whom he pretends to carry on a conversation, వేఱొక స్థలము నుండి వచ్చునట్లు వినబడునట్లు మాటలాడు చేర్చినవాడు.

**ventros'ity,** **(వెన్ట్రోసిటి)** *n.* 1) the state of having a pot-belly, గోళాకారముగా బొజ్జపెరిగి ఉండుట.

**ven'ture,** ★ **(వెన్చ(ర్))** *n.* 1) risk, తెగింపు, తెగువ. 2) a business project or activity, especially one that involves taking risks; hazardous undertaking, సాహస కార్యము. 3) chance, the chance or risk of incurring harm or loss; danger; peril, దైవాధీనత. –*vi.* 4) hazard, risk, dare, సాహసించు, తెగించు. 5) to dare to come, go, or proceed, వచ్చుటకు, పోవుటకు కొన సాగించుటకు ధైర్యము వహించు. 6) to attempt or undertake something difficult or dangerous without assurance of success, ఎట్టి విజయానికి హామీ లేకున్నను ఒక కష్టమైన ప్రమాదభరితమైన పనిని చేయుటకు సిద్ధపడు. –*v.t.* 7) to expose to risk or danger, ప్రమాదము, సంకట ములను ఎదుర్కొను. 8) to run or take the risk of (something dangerous or harmful), ప్రమాదకరమైన, హానికలుగు విషయములను ఎదుర్కొనుటకు సాహసించు. 9) to dare when embarrassment, rejection, or rebuff might follow, క్లిష్టత, వైఫల్యము లేక ప్రతీకారపు ప్రమాదమున్నను సాహసించు.

**ven'turesome,** **(వెంచ(ర్)సమ్)** *a.* 1) inclined to take risks; rash; daring, సాహసము. 2) of the nature of or involving risk; risky; hazardous, హానిని ఎదుర్కొను స్వభావముగల.

**ven'turous,** **(వెన్చరస్)** 1) bold; adventurous; rash; daring, తెగువగల, ధైర్యముగల, సాహసికుడైన. 2) risky; dangerous, సాహసమైన, ప్రమాదకరమైన.

**'venue** **(వెన్యూ)** *n* : 1) a place appointed for a particular purpose, ఒక ప్రత్యేక సందర్భం కోసం ప్రత్యేకించబడిన స్థలము.

**venule,** **(వెన్యూల్)** *n.* 1) a small vein, especially one that begins at the capillaries and connects them with the larger veins, హృదయాభివాహి రక్తనాళిక.

**ve'nus,** **(వీనస్)** *n.* 1) the sixth largest planet in the solar system and the second in distance from the sun. Venus is the brightest planet in the solar system and the one that comes closest to the earth, శుక్రుడు. 2) the goddess of beauty, సౌందర్యదేవత. 3) copper, రాగి లోహము.

**ve-ra'cious,** **(వెరేషియస్)** *a.* 1) truthful, సత్యవంతుడైన, సత్యవాదియైన, సత్య సంధుడయిన.

**verac-ity,** **(వెరాసిటి)** *n.* 1) truthfulness, సత్యవాదిత్వము, సత్యము. 2) correctness; accuracy, ఖచ్చితత్త్వము.

**ve-ran-da,** **(వెరండా)** *n.* 1) a large porch along one or more sides of a house; piazza, పంచపాళి, పంచాది.

**verb,** ★ **(వాబ్)** *n.* 1) a word that tells what is or what is done, క్రియాపదము. 2) the part of speech or form class to which such words

belong, క్రియా పదములను తెలుపు పద విభాగము. 3) the part of a clause or sentence that includes the verb but excludes the subject of the verb, వాక్యములో క్రియను గురించి వివరించు భాగము.

**ver'bal,** ★ **(వాబల్)** *a.* 1) expressed in or using words or language especially as opposed to pictorial representation, oral; in words; of words, నోటజెప్పిన, వ్రాత మూలము కాని. 2) relating to or consisting of words rather than physical action or confirmation; relating to words; oral, శబ్ద సం., మాటలను గుఱించిన. 3) word for word; literal, మాటకు మాటసరిగానున్న. 4) having to do with a verb. Two common verbal endings areed and -ing, క్రియా పద సం. 5) v. noun = క్రియాజన్య విశేషము, కృదంతము.

**verbal, (వాబల్)** *adjective n.* 1) a verb participle ending in –ing or –ed that is used as an adjective, క్రియా విశేషణము.

**verbalism, (వాబలిజ్మ్)** *n.* 1) something expressed in words, క్రియార్థక విధానము. 2) a wordy expression that has little meaning or relevance, డొంక తిరుగుడుమాటలు. 3) the uncritical or undisciplined use of words especially without any attempt to analyse their meaning or value, అహేతుక పద ప్రయోగము. 4) the manner in which something is expressed or communicated, ఒక విషయమును వ్యక్తపరచు విధానము.

**verbalist, (వాబలిస్ట్)** *n.* 1) somebody who is skilled in the use of words and language, మాటలు నేర్పుగా వాడువాడు. 2) somebody who tends to concentrate on words or language rather than on things such as facts, feelings or ideas, పదములపై దృష్టి కేంద్రీకరించు వ్యక్తి.

**verblize, (వాబలైజ్)** *v.* 1) to express feelings thoughts or ideas in words, పదములో వ్యక్తపరచు. 2) to make a word that is another part of speech. Eg. noun or adjective into a verb, ఒక పదమును క్రియా పదముగా మార్చు. 3) to speak or write in a way that uses too many words, అధిక పదములను ఉపయోగించు.

**ver'bally, (వాబలి)** *adv.* 1) in words, నోటను, వ్రాత మూలకము కాకుండ. 2) in spoken words; orally, మౌఖికముగా, మాటలలో. 3) word for word, మాటలకు సరియగు మాటగా. 4) in regard to words only, మాటలకు మాత్రమే. 5) as a verb; having the function of a verb, క్రియవలె, క్రియయొక్క కార్యమువలె.

**ver-ba'tim, (వాబేటిమ్)** *adv.* 1) word for word, ఆ మాటలతోనే. 2) in exactly the same words. [L.], మాటకు మాట సరిగా. – *adj.* 3) corresponding word for word with something else, ఆ మాటలలోనే.

**ver'biage, (వ(ర్)బిజ్)** *n.* 1) the use of too many words, వాగ్బాహుళ్యము, అనావశ్యక శబ్ద ప్రయోగము. 2) abundance of useless words or words hard to understand, అర్థంకాని అనావశ్యక శబ్దముల వాడుక.

**verbigerate, (వాబిజిరేట్)** *vi.* 1) to repeat the same words or phrases obsessively as a symptom of a psychiatric disorder, మతి చాంచల్యముచేత అవే మాటలను పదే పదే పలుకు.

**ver-bose', (వాబోజ్)** *a.* 1) prolix; using too many words; wordy, వాగ్బాహుళ్యమైన, అనావశ్యక పుష్టిగల. 2) expressed in or using language that is too-long winded or complicated, డొంక తిరుగుడైన.

**ver-bos'ity, (వాబొసిటి)** *n.* 1) prolixity, వాగ్బాహుళ్యము. 2) the use of too many words, అనావశ్యక శబ్ద ప్రయోగము. 3) wordiness, అధికముగా మాటలు పెంచి చెప్పుట.

**verboten, (వాబొటన్)** *adj.* 1) forbidden or prohibited, నిషేధించిన, రద్దు పరచిన.

**verb phrase, (వాబ్‌ఫ్రేజ్)** *n.* 1) a grammatical construction consisting of a verb and any direct and indirect objects and modifiers linked to it, but not including the subject of the verb, క్రియాపద బంధము.

**ver'dancy, (వాడన్సి)** *n.* 1) greenness, పచ్చదనము, పచ్చిక, చెట్లు, మొ. వాని చేత కప్పబడియుండుట. 2) inexperience, అనుభవ రాహిత్యము.

**ver'dant, (వాడన్ట్)** *a.* 1) green with foliage or vegetation, పచ్చని చెట్లు, పచ్చిక మొ. వాని చేత కప్పబడిన, పచ్చని. 2) green in colour, ఆకుపచ్చని రంగులోగల. 3) lacking experience or sophistication, అనుభవరహితుడైన.

**ver'dict,** ★★ **(వాడిక్ట్)** *n.* 1) the decision of a jury on the matter that has been submitted that to it in a trial, న్యాయస్థానంవారి తీర్పు, ఇచ్చిన అభిప్రాయము. 2) a judgement, opinion or conclusion that is expressed about something, ఒకదానిపై అభిప్రాయము లేక నిర్ణయము.

**ver'digris, (వాడిగ్రిస్)** *n.* 1) a green or bluish coating, usually of a carbonate of copper, that forms on brass, copper, or bronze when exposed to the air for long periods of time, రాగిపై చిలుము లేక కిలుము. 2) a green or greenish blue poisonous powder that is used as a paint pigment and fungicide, ఆకుపచ్చని రాగిపొడి.

**ver'dure,** **(వాజ(ర్))** *n.* 1) the green colour associated with lush vegetation, పచ్చదనము. 2) fresh greenness, చెట్లు, మొ. వానిచేత కప్పబడి యుండుట. 3) a fresh growth of green grass, plants, or leaves, చెట్లు, చేమలు పచ్చిక మొ.వి. 4) a fresh or flourishing state or condition; vigor, పచ్చగా అనగా సౌభాగ్యవంతంగా ఉన్న స్థితి.

**ver'dured,** **(వాజర్డ్)** *a.* 1) verdant, పచ్చని. 2) covered with verdure or green vegetation, మొక్కలు, పచ్చిక మొ.వానిచేత కప్పబడిన.

**verecund,** **(వరికండ్)** *adj.* 1) shy or modest, సిగ్గరిగా, వినయంగా ఉన్న.

**verge,** **(వ(ర్)జ్)** *n.* 1) edge; rim, అంచు, ఓర. 2) brink; margin; the point at which something begins or happens, జిడ్డు. 3) limit, ప్రాంతము, పొలిమేర. 4) staff, దండము, కఱ్ఱ. 5) the space within a boundary or limiting border, ఒక సరిహద్దులోపల చివరగా ఉన్న ప్రాంతం. 6) a rod or staff carried as an emblem of authority, అధికార దండము. 7) that part of a sloping roof which projects over the gable, వాలుగా ఉన్న కప్పులో ఆధారం అంచులపైన ఉన్న భాగం. – *vi.* 8) border, అంచుననుండు. 9) approach, సమీపించు. 10) come near, దగ్గఱయగు. 11) tend, ఉన్ముఖమగు. – *v.t.* 12) to pass along the border or edge of; skirt, అంచువెంబడి పోవు.

**veridic'al,** **(వెరిడికల్)** *a.* 1) telling the truth, వాస్తవమైన. 2) truthful, సత్యమైన. 3) veracious, నిజమైన.

**ver'ifica'tion,** **(వెరిఫికేషన్)** *n.* 1) authentication; proof by evidence or testimony, నిజమని నిరూపించుట. 2) confirmation; a demonstration of truth or correctness by facts or circumstances, సరియని చూపుట. 3) checking, సంప్రతించుట, సరిచూచుట. 4) (law) an affidavit added to testimony or a statement by the pleading party declaring that his allegations are true, ఆరోపణలు చేయువారు తాము చెప్పినది సత్యమని తెలుపుచు వ్రాతలో ఇచ్చిన పత్రము చివర ధృవీకరణ చేయుట.

**verificationism,** **(వెరిఫికేషనిజ్మ్)** *n.* 1) the view that every meaningful proposition is capable of being shown to be true or false, ధృవీకరణవాదము, ప్రతి అర్థవంతమైన ప్రతిపాదన, సరియైనదనో కాదనో నిరూపించవచ్చునను వాదము.

**ver'ify,** **(వెరిఫై)** *vt.* 1) firm, substantiate; to prove (something) to be true; confirm, నిజమని నిరూపించు, సరియని చూపు. 2) to find out the truth of, సంప్రతించు, check; సరిచూచు. 3) test the correctness of, యథార్థమును పరీక్షించు. 4) check for accuracy, ఖచ్చితత్వమునకు తిరిగి పరిశీలించు. 5) make sure of, ధృవీకరించుకొను.

**verily,** **(వెరిలి)** *adv.* 1) truly, నిజముగా, వాస్తవముగా, నిశ్చయముగా. 2) in truth, యథార్థముగా. 3) truly, సత్యముగా. 4) really, నిజముగా.

**'verisi'militude** **(వెరిసిమిలిట్యూడ్)** *n* : 1) appearance of truth, resemblance to reality, నిజమనిపించుట, వాస్తవాన్ని పోలి ఉండుట.

**verism,** **(వెరిజ్మ్)** *n.* 1) strict realism or naturalism in art and literature, సహజవాదము లేక సత్యవాదముల యథార్థత.

**veritable,** **(వెరిటబల్)** *a.* 1) indicating that something being referred to figuratively is as good as true, నిజమని సూచించెడు. 2) real; true or actual as a declaration or statement, నిజమైన.

**ver'ity,** **(వెరిటి)** *n.* 1) the quality of being true or real, నిజము. 2) reality, truth, వాస్తవము. 3) something that is true especially a statement, fact, opinion, or doctrine; a truth, నిజమైనది.

**ver'juice,** **(వెజూస్)** *n.* 1) an acid liquor made from the juice of crab apples, unripe grapes, or other sour fruits, formerly much used in cooking or for medicinal purposes, కొన్ని పండ్ల పుల్లని రసము.

**verma'tion,** **(వెమేషన్)** *n.* 1) the formation of petals of a bud, మొగ్గలలోని రేకుల రచన.

**vermi,** **(వామి)** *prefix.* 1) worm. eg. vermivorous, క్రిమి (ఆకారముగల).

**ver'mi-cel'li,** **(వామిసెలి)** *n.* 1) a kind of pasta in the shape of very thin sticks, often broken into small pieces and added to soups, తేనెతొనల వంటి భక్ష్యము, సేమియా. 2) short thin strands of chocolates that are used to decorate cakes, చిన్న చాకోలేట్లు.

**vermicide,** **(వామిసైడ్)** *n.* 1) a substance that expels parasitic worms from the small intestines, క్రిములను చంపే రసాయన పదార్థము.

**vermicomposter,** **(వామికంపోస్ట(ర్))** *n.* 1) a container in which specially bed worms are used to convert organic matter into compost, సేంద్రియ పదార్థాలను కుళ్ళిన ఎరువుగా మార్చే పురుగులను పెంచే పాత్ర.

**ver-mic'ular,** **(వామిక్యుల(ర్))** *a.* 1) of, having to do with, or characteristic of a worm or worms, పురుగు వంటి, పురుగు సం. 2) marked with close, wavy lines, దగ్గరగా, వంకలు వంకలుగా ఉన్న గీతలు కలిగిన.

**ver-mic-ulation,** **(వామిక్యులేషన్)** *n.* 1) worm-like motion, పురుగు వలె కదలుట. 2) a marking or boring made by, or resembling the track of a worm, ఒక క్రిమి పోయినట్లుగా గుర్తులు లేక చెక్కుటను చూపుట.

**ver'miform,** **(వామిఫామ్)** *a.* 1) shaped like a worm, పురుగు రూపముగల. 2) long, thin, and more or less cylindrical, సన్నగా, పొడవుగా స్థూపాకారముగా ఉన్న.

**ver'mifuge,** **(వామిఫ్యూజ్)** *n.* 1) a medicine to expel worms from the intestines, కడుపులోని పురుగులు పోవుటకు మందు. –*adj.* 2) causing the expulsion of worms from the intestines, చిన్న ప్రేగుల నుంచి క్రిములను వెళ్లిపోవునట్లు చేయు. [L. *vermis,* a worm + *jugare,* to drive away.]

**ver-mil'ion,** **(వమిలియన్)** *n.* 1) a bright red, సిందూరము, ఇంగిలీకము. 2) a bright-red coloring matter consisting of mercuric sulfide; cinnabar, సిందూర వర్ణము.

**ver'min,** **(వామిన్)** *n. sing*. & *pl.* 1) insect; small animals that are troublesome or destructive. Fleas, lice, bedbugs, rats, and mice are vermin, ఉపద్రవకరమైన చిన్న జంతువు లేక పురుగు, కీటకము. 2) insects, పురుగులు, క్షుద్రజంతువులు. 3) a very unpleasant and troublesome or vile person or persons, చాలా ప్రమాదకారక వ్యక్తి లేక వ్యక్తులు.

**ver'minous,** **(వామినస్)** *a.* 1) tending to breed vermin, పురుగులు పట్టెడు. 2) infested with or full of vermin, especially parasitic vermin, పూర్తిగా పురుగులతో ముఖ్యంగా పరాన్న జీవులైన క్రిములతో నిండిపోయిన.

**vermination,** **(వామినేషన్)** *n.* 1) infestated by vermin, పురుగులు పట్టుట.

**vermi'vorous,** **(వామివోరస్)** *a.* 1) birds or other animals that feed on worms, పురుగులను తినెడు. 2) eating worms as certain birds, కొన్ని పక్షుల వలె పురుగులు తినెడు.

**ver'muth,** **(వామూత్)** *n.* 1) a wine used as a stimulant for appetite, ఆకలి పుట్టించుటకు ఉపయోగకరమైన ద్రాక్షారసము. 2) a white wine, either dry (pale yellow) or sweet (usually reddish-brown), flavored with wormwood or other herbs and used as a liquor or in cocktails, ఒక రకమైన ద్రాక్ష సారాయి.

**ver-nac'ular,** **(వెన్యాక్యుల(ర్))** *a.* 1) indigenous, ఒకని స్వదేశ సం.– *n.* 2) native language; language used by the people of a certain country or place, స్వభాష. 3) everyday language, వ్యవహారభాష. 4) informal speech, సాధారణ భాష. 5) the language of a particular profession, trade, or other group, ప్రత్యేక వృత్తి, వ్యాపారములు లేక ఇతర వర్గాలవారి భాష.– *a.* 6) used by the people of a certain country or district; native, స్వంత, ఒక ప్రత్యేక దేశము లేక ప్రాంతములో వారు మాట్లాడు భాష. 7) of or in the native language, rather than a literary or learned language, స్వంత భాష యొక్క. 8) of or designating the common informal name given to a plant or animal, వ్యవహార నామము, ప్రచారములోని పేరు.

**ver'nal,** **(వ(ర్)నల్)** *a.* 1) of spring; having to do with or coming in spring, వసంత ఋతు సం. 2) like spring; suggesting spring, వసంత కాలమువంటి. 3) having the freshness or energy associated with being young, యువ వయస్సులోని. 4) v. equinox = వసంతారంభము, వసంత విషువత్తు. 5) v. signs = సాయనరాశులు.

**vernal equinox,** **(వ(ర్)నల్ యీక్వినాక్స్)** *n.* 1) the time when the sun cross the celestial equation and day and night are of equal length, marking the beginning of spring in the northern hemisphere this is around 21 March in the Southern hemisphere around 23 September, వసంతారంభ విషువత్తు.

**ver'ricule,** **(వెరిక్యూల్)** *n.* 1) a tuft of upright hairs, నిక్కబొడుచుకొని ఉన్న వెంట్రుకల సముదాయము.

**'versant** **(వ(ర్)సన్ట్)** *adj* : 1) familiar, బాగా పరిచయం గల.

*n* : 1) a descending slope of a mountain, కొండవాలు.

**versatible,** **(వెచాటిబుల్)** *a.* 1) subject to rapid or unpredictable change, అస్థిరమైన. 2) capable of able moving from one thing to another by nature, పరివర్తన శీలముగల.

**ver'satile,** ★ **(వాసటైల్)** *a.* 1) able to do many things well; many-sided, సులభముగ పలు విషయములందు బుద్ధి ప్రవేశించెడు. 2) un-steady, చపలమైన. 3) freely moving up and down or from side to side, పైకి క్రిందకు ఇటు నుంచి అటుఇటు నుంచి ఇటు తేలికగా పరివర్తన చెందగల. 4) (botany) attached at or near the middle so as to swing freely, మధ్యలో లేక మధ్య భాగానికి దగ్గరగా కలుపబడిన. 5) fickle; inconstant, చపల చిత్తముగల, స్థిరత్వములేని. [L. fr *versare,* toe turn around, *freq.* of *vertere* to turn.]

**ver'sa-til'ity,** **(వాసటిలిటి)** 1) the ability to do many things well, అనేక విషయములందు బుద్ధి

కుశలత లేక చొరవ. 2) the quality of being changeable; fickleness, చపలత, మారెడు గుణము. 3) the ability to turn about as if on a pivot, ఇరుసుమీద ఉన్నట్లుగా ఎటు వీలైతే అటు తిరిగెడు స్వభావము.

**verse,** ★★ **(వ(ర్)స్)** *n.* 1) a group of lines or short portion in poetry or song; stanza, పద్యము, శ్లోకము. 2) a single line of poetry, పద్యము యొక్క చరణము. 3) poetry; lines of words usually with a regularly repeated accent and often with rhyme, పద్యకావ్యము. 4) a certain amount of poetry considered as a whole, కొన్ని పద్యాలను ఒక మొత్తముగా పరిగణించినట్టిది. 5) poetry of a particular author, ప్రత్యేక కవి యొక్క పద్య రచన. 6) syllabic v. = వృత్తము, 7) blank v = ముక్తప్రాసము.

**versed, (వ(ర్)స్డ్)** *a.* 1) skilled, నిపుణతగల. 2) practiced, సమర్థతగల, తెలిసిన. 3) conversant, వేత్తయైన. 4) experienced, ప్రవీణుడైన.

**verse libre (వ(ర్)స్ లిబ్రి)** *n* : 1) free verse, unrhymed verse, స్వేచ్ఛా ఛందస్సులో రచన, ప్రాసలు లేని రచన.

**ver'si-col'oured, (వ(ర్)సి కలర్డ్)** *a.* 1) changing or varying in color; iridescent, నానారంగులుగల. 2) of various colors, అనేక రంగులుగల. 3) variegated, చిత్రవర్ణములున్న.

**ver'sifi-cation, (వాసిఫికేషన్)** *n.* 1) the act or process of making verses, పద్యములు చేయుట. 2) the form or style of poetry or verse, పద్య రచనా విధానము. 3) metrical structure, ఛందస్సు.

**ver'si-fi'er, (వ(ర్)సి ఫైయ(ర్))** *n.* 1) a person who makes verses; poet, పద్యములు చెప్పువాడు, కవి.

**ver'sify, (వ(ర్)సిఫై)** *vi. & vt.* 1) to make or compose verses, పద్యములు చేయు, కావ్యము చేయు. – *v.t.* 2) to tell in verse; deal with in verse form, పద్యములలో రచించు, పద్య విధానములో చేపట్టు. 3) to turn (prose) into poetry, గద్యమును పద్యములోనికి మార్చు. 4) rewrite in verse form, పద్యరూపంలోనికి మార్చు.

**ver'sion,** ★★★ **(వ(ర్)షన్)** *n.* 1) a change of form, పాఠభేదము, పాఠాంతరము. 2) a translation from one language to another, భాషాంతరము. 3) one particular statement, account, or description given by one person or source, ఎవరేని సంగతిని గూర్చి తమకు తోచి నట్లు చెప్పిన వృత్తాంతము. 4) an abnormal turning of the uterus so that its axis is deflected without being bent upon itself, గర్భాశయము అసాధారణ పద్ధతిలో స్థానభ్రంశము చెందుట.

**ver'sus,** ★ **(వ(ర్)సస్)** *prep.* 1) against, విరుద్ధముగా, ఎదిరిగా, ఎదురు కక్షిగా. 2) as the alternative of, ప్రత్యామ్నాయముగా. 3) as compared or contrasted with, వేరొకదానితో పోల్చి చూడగా.

**ver'tebra', (వ(ర్)టిబ్ర)** *n.* 1) one of the bones of the backbone or spinal column, వెన్నెముకలోని కీళ్ల నడిమి భాగము. 2) the vertebral column; spine or backbone, వెన్నుపూస.

**vertebrae, (వ(ర్)టిబ్రే)** *n. pl. of vertebra.*

**ver'tebral, (వ(ర్)టిబ్రల్)** *a.* 1) of, having to do with, or situated on or near a vertebra or the vertebrae; spinal, వెన్నెముక సం. 2) having vertebrae; backboned, వెన్నుముకగల. – *n.* 3) a vertebrate, వెన్నెముక గల జంతువు.

**ver'te'brate, (వ(ర్)టిబ్రేట్)** *a.* 1) having a backbone, వెన్నెముక గల. 2) of, belonging to, or having to do with the vertebrates, వెన్నెముకగల జంతువులకు సంబంధించిన, వాని యొక్క . –*n.* 3) an animal that has a backbone. Fishes, amphibians, reptiles, birds, and mammals are vertebrates, వెన్నెముకగల జంతు జాతి.

**vertex, (వ(ర్)టెక్స్)** *n.* 1) the highest point of something, especially a hill or structure; top, summit, శిఖరము, అగ్రము, కొన.

**ver'tical,** ★★ **(వ(ర్)టికల్)** *a.* 1) directly overhead, శిఖరమందున్న, ఉచ్చమందలి, తిన్నగా తలకెదురుగా నున్న. 2) up-right, నిలువుగా ఉన్న, ఊర్ధ్వమైన. 3) (botany) directly overhead; at the zenith, నేరుగా పైనగల. – *n.* 4) a vertical line, plane, position, direction, or part, నిలువు గీత మొ.ది.

**ver'ticality, (వ(ర్)టికాలిటి)** *n.* 1) the condition of being vertical; vertical position, నిలువుదనము, ఊర్ధ్వము. 2) Ver'tices, *n.pl.* of vertex, శిఖరములు, కొనలు, అగ్రములు.

**verticiliaster,(వ(ర్)టిసిలియస్టర్)** *n.* 1) (botany) a determinate inflorescence in which the flowers are arranged in a seeming whorl, గుండ్రని పువ్వుల.

**vertigo, (వాటిగో)** *n.* 1) giddiness, an abnormal condition characterized by a feeling that the person, or the objects around one, are whirling in space, and by a tendency to lose equilibrium and consciousness; dizziness, తల తిరుగుట.

**verve, (వ(ర్)వ్)** *n.* 1) enthusiasm which animates a poet or an antist, animation energy, కవులు, చిత్రకారులు మొ. కళాకారులకు ఆవేశము కలిగించు ఉత్సాహము, ప్రోత్సాహము, శక్తి. 2) talent in writing, వ్రాయుటలోని ప్రావీణ్యము.

**very,** ★★★ **(వెరి)** *a.* 1) real, true; same; identical, నిజమైన, వాస్తవమైన, అదే. 2) genuine, సరియైన. 3) legally valid; rightful; lawful; legitimate, చట్టం ప్రకారం చెల్లే, సరియైన, చట్టబద్ధమైన, సక్రమమైన. –*adv.* 4) to a great extent, అధికముగా. 5) much, మిక్కిలి. 5) greatly, చాలా. 6) extremely, మహా. 7) absolutely, సంపూర్తిగా. 8) exactly, సరిగా.

**versical, (వె(ర్)సికల్)** *n.* 1) of or belonging to the urine bladder, మూత్రాశయానికి సంబంధించిన.

**vesicant, (వెసికంట్)** *n.* తీక్షణ లేపనము.

**ves'ication, (వెసికేషన్)** *n.* 1) blistering, బొబ్బలెక్కునట్లు చేయుట, పొక్కునట్లు చేయుట. 2) a blister or group of blisters, బొబ్బ లేక అనేక బొబ్బలు.

**ves'icatory, (వెసికేటరి)** *a.* 1) that can raise blisters, పొక్కునట్లు చేసెడు. –*n.* 2) any chemical agent causing burns, inflammation, and destruction of the internal or external tissue of the body, పొక్కు మందు.

**ves'icle, (వెసికిల్)** *n.* 1) a small bladder, cavity, sac, or cyst, especially one filled with fluid, బొబ్బ, పొక్కు.

**ve-sic'ular, (వెసిక్యుల(ర్))** *a.* 1) like a vesicle, bladderlike, బొబ్బలు గల. 2) of or having to do with a vesicle or vesicles, especially the air cells of the lungs, బొడిపెలకు సంబంధించిన, ఊపిరితిత్తులలో ఉండు గాలి, బొడిపెలకు చెందిన.

**ve-sic'ulate, (వెసిక్యులేట్)** *vt.* 1) to make or become vesicular, గుల్లచేయు, గుల్లయగు. 2) develop vesicles (in), గుల్లగ ఉండే బొడిపెలు పెరుగు.

**ves'per, (వెస్పర్)** *n.* 1) an evening prayer, hymn, or service; vespers, సాయంకాలము. 2) the planet Venus, when it appears as the evening star, సాయంకాలం కనిపించిన శుక్రగ్రహం. –*a.* 3) of, belonging to, or occurring in the evening, సాయంకాలపు, సాయంకాలమునకు చెందిన, సాయంకాలము జరిగెడి.

**ves'pers, (వెస్పర్స్)** *n. pl.* 1) evening worship, సంధ్యోపాసన. 2) a church service held in the late afternoon or early evening; evensong, సాయంకాలమందలి దైవ ప్రార్థన.

**vesper sparrow, (వెస్పర్ శ్పారో)** 1) a North American sparrow resembling the song sparrow but with its outer tail feathers white, ఉత్తర అమెరికా ఖండపు ఒక పిచ్చుక. 2) grass finch, గడ్డి పిచ్చుక.

**ves'pertine, (వెస్పటైన్)** *a.* 1) of or having to do with the evening, సాయంకాల సం. 2) occurring in the evening, సాయంకాలము జరుగు.

**vespoid, (వెస్పాయిడ్)** *a.* 1) relating to or resembling wasps, కందిరీగవంటి, కణుదురువంటి.

**ves'sel,** ★★ **(వెసల్)** *n.* 1) a hollow holder or container. Cups, bowls, pitchers, bottles, barrels, and tubs are vessels, పాత్ర, బిందె, చెంబు మొ.వి. 2) a tube carrying blood, lymph, or other fluid in the body. Veins and arteries are blood vessels, దేహమందలి రక్తాదులు ప్రవహించెడి, నాళము, గొట్టము. 3) ship, craft, any large boat; ship, especially one larger than a canoe or rowboat, ఓడ. [OF. L. dim of *vas*, a vessel]

**vest, (వెస్ట్)** *n.* 1) robe, dress, బట్ట, వస్త్రము, దుస్తు. 2) a short, buttoned, sleeveless garment worn by men or boys under a suit coat or a jacket; waistcoat, చేతులు లేని చొక్కా. 3) an undershirt specifically for a woman, స్త్రీలు లోపల వేసుకొనే చొక్కా. –*vt.* 4) cover, బట్ట కట్టు, వస్త్రము, వస్త్రము మూయు, కప్పు, కట్టుకొను. 5) to clothe, robe, or dress (another person or oneself), especially in ecclesiastical vestments or for a ceremony, ఉడుపులను ధరించు. 6) endow, స్వాధీనము చేయు, ఇచ్చు, పెట్టు. –*vi.* 7) to become vested; pass into possession; descend or devolve on a possessor, ఒకరి అధీనములోనికి పోవు.

**ves'tal, (వెస్టల్)** *a.* 1) pure; chaste, శుద్ధమైన, పవిత్రమైన. 2) of or having to do with a vestal; suitable for a vestal, పవిత్రతకు సంబంధించిన, పవిత్రతకు తగిన. – *n.* 3) a chaste woman; virgin, పవిత్ర స్త్రీ, కన్య.

**vested, (వెస్టిడ్)** *a.* 1) placed in the possession or control of a person or persons, ఒక వ్యక్తి అధీనంలో ఉన్న. 2) fixed; settled, స్థిరమైన.

**ves'tib'ular, (వెస్టిబ్యుల(ర్))** *a.* fr. of *vestibule*, 1) of, having to do with, or serving as a vestibule, నడవకు సంబంధించిన.

**ves'tibule, (వెస్టిబ్యూల్)** *n.* 1) a passage, hall, or chamber immediately between the outer door and the inside of a building; antechamber, entrance hall, or lobby; porch, lobby, నడవ, ఇంటిలో ప్రవేశించునపుడు మొదట నుండు గది, కుహరిక. 2) the enclosed platform and entrance at one or both ends of a railroad passenger car, serving as a passage from one car to another, రైలు పెట్టెకు రెండు ప్రక్కల ఉండి రక్షణతో వేరొక పెట్టెకు ఏర్పాటు చేసిన దారి. – *v.t.* 3) to replace the open platforms, once universal on railroad trains, by vestibules, ఒకప్పుడు ఉన్న బహిరంగ వేదికలను తొలగించి రైలు పెట్టెలలో నడవటానికి వీలుగా ఏర్పాటుచేయు.

**ves'tige, (వెస్టిజ్)** *n.* 1) foot-print or track, అడుగడుగున గుఱుతు, అడుగుజాడ, 2) trace, all that remains; slight remnant, చిహ్నము, కడచి లేక నశించిపోయిన దాని వెనుక ఉండునది.

**vest'ment,** **(వెస్ట్‌మెన్ట్)** *n.* 1) a garment, especially a robe or gown, worn by an official on a ceremonial occasion, బట్ట, వస్త్రము, ప్రత్యేక సందర్భమునకు ధరించు ప్రత్యేక దుస్తులు. 2) a piece of clothing worn by a priest during church services, చర్చిలో ప్రార్థన కార్యక్రమమునకు గురువు ధరించు ప్రత్యేక ఉడుపులు.

**ves'ture,** **(వెస్చ(ర్))** *n.* 1) clothing; garment, బట్ట, వస్త్రము. – *v.t.* 2) to put clothing or vesture on; robe; vest, ప్రత్యేక వస్త్రములు లేక బట్టలను ధరించు.

**vet'eran,** ★ **(వెటరన్)** *a.* 1) grown old in service; having had much experience, దీర్ఘానుభవము గల. 2) having had much experience in war, యుద్ధములో చాలా అనుభవముగల. – *n.* 3) a person who has had much experience in some position or occupation, బహుకాలానుభవము, గలవాడు. 4) a person who has been in one of the armed services for a long time and who has had much experience in war, సైనిక దళాలలో చాలాకాలంపాటు పనిచేసిన అనుభవముగల వ్యక్తి, యుద్ధములలో చాలా అనుభవము గల వ్యక్తి. 5) old soldier, sailor or airman, వృద్ధ సైనికుడు లేక నావికుడు, వైమానికుడు. [L. fr. *vetus, veteris*, old akin to Sk. *vatsara*, year.]

**vet'eri-na'rian,** **(వెటరినేరియన్)** *n.* 1) a doctor or surgeon who treats animals; doctor of veterinary medicine, జంతువులకు చికిత్స చేయువాడు, పశువైద్యుడు.

**vet'erinary,** **(వెటరినరి)** *a.* 1) connected with caring for the health of animals, పశు చికిత్స.

**veterinary Medicine,** **(వెటరినరి మెడిసన్)** 1) the branch of medicine that deals with the causes, prevention, and medical or surgical treatment of diseases and injuries in animals, especially in domestic animals, పశువైద్య శాస్త్రము.

**ve'to,** ★ **(వీటో)** *n.* 1) the right or power of a president or governor to reject bills passed by a lawmaking body, వద్దనుట, కూడదనుట, ప్రత్యాఖ్యానము, నిషేధము, అధ్యక్షునికిగల నిరాకరించు హక్కు. 2) the right or power of any one member of an official body to prevent some action proposed by that body, especially in the United Nations Security Council, అధికార సభ్యునికి సంయుక్త రాష్ట్ర సభవారి భద్రతా సంఘానికి ఉన్న ప్రత్యేక హక్కువంటిది. 3) any power or right to prevent action through prohibition, ఒక చర్యను నిలుపు చేయ టానికిగల అధికారము, హక్కు. – *vt.* 4) to reject (a legislative measure) by a veto, వద్దను, అడ్డగించు, నిషేధించు, సమ్మతించకపోవు. 5) to refuse to consent to, ఒప్పుదలకు అనంగీ కారము.

**vex,** **(వెక్స్)** *vt.* 1) irritate, distress, annoy, to anger by trifles, కోపము పుట్టించు, తొందరపెట్టు, దుఃఖపెట్టు. 2) to worry; distress deeply; trouble, బాధించు, కష్టపెట్టు, కష్టము కలిగించు. 3) to discuss or debate at excessive length, తీవ్రంగా చర్చించు.

**vex-a'tion,** **(వెక్సేషన్)** *n.* 1) annoyance; the action of vexing or fact of being vexed, కోపము పుట్టించుట, దుఃఖపెట్టుట, తొందర చేయుట, చీదఱ, కలత, క్లేశము, దుఃఖము.

**vex-a'tious,** **(వెక్సేషస్)** *a.* 1) annoying, troublesome, కోపము పుట్టించెడు, తొందర కలుగుజేసెడు, చీదఱ పుట్టించెడు, వ్యసనకరమైన. 2) (law) brought with insufficient grounds for the purpose of causing trouble to the defendant, ప్రతివాదిని ఇబ్బంది పెట్టటానికి తగిన ఆధారాలు లేకుండానే తెచ్చిన (వ్యాజ్యం).

**via,** ★★★ **(వయా)** *adv.* 1) by way of; by a route that passes through or over, త్రోవన, మార్గమున, ద్వారా.

**viable,** ★ **(వయబల్)** *n.* 1) capable of developing and surviving independently, బీజగర్భము. 2) that can be done, చేయగల. 3) that will be successful, విజయవంతంగా నెరవేర్చగల.

**vi'aduct,** **(వైయడక్ట్)** *n.* 1) a long high bridge, usually with arches, that carries a road or railway, కొండలోన మొ. వాని పైన వేయు వంతెన లేక వారధి. 2) railroad across a river or valley, మీదుగా నదికి లేక లోయకు వేసిన రైలుమార్గము.

**vi'al,** **(వైయల్)** *n.* 1) a small glass or plastic bottle for holding medicines, liquids, or the like; phial, చిన్న బుడ్డి, లేక సీసా. – *vt.* 2) v.t. to put, keep, or store in a vail, బుడ్డి లేక బుడ్లలో పోయు.

**vi'and,** **(వైయన్డ్)** *n.* 1) an article of food, భక్ష్యము, భోజన పదార్థము. 2) a store or collection of food that makes up a meal or feast, వెచ్చాలు, కిరాణా సామాను.

**viator,** **(వైయేటర్)** *n.* 1) a wayfarer; traveller, బాటసారి, ప్రయాణీకుడు, పాంథుడు.

**vi'brant,** **(వైబ్రన్ట్)** *a.* 1) characterized by or exhibiting vibration, లాగెడు, మ్రోగెడు, ఆడెడు, కంపనము చెందెడు, కనిపంచెడు. 2) resounding, ప్రతిధ్వనించెడు. 3) resonant; tremulous, ప్రతిధ్వనించే. 4) moving or quivering rapidly, వేగంగా కదలు, కంపించు. 5) vibrating, కంపించు. 6) agitated with anger or emotion, కోపము లేక ఆవేశముతో కలత చెందు.

**vi'brate,** **(వైబ్రేట్)** *vi.* 1) swing, ఆడు, ఊగు. to move rapidly to and fro; 2) to be moved;

quiver, కంపించు, వణకు. 3) to continue to be heard; strike; sound; resound, వాగు, మ్రోగు, ధ్వనించు. – *vt.* 4) to cause to move to and fro or up and down, ఆడించు, కంపించు నట్లు చేయు, ధ్వనింపచేయు. 5) set in vibration, కంపనము కలిగిన. 6) to send out, give forth, or emit (as light or sound) by vibration, కంపనముచేత (ధ్వనినో లేక కాంతినో) వెలువరచు, బయటకు పంపు.

**vi-bra'tion,** ★ **(వైబ్రేషన్)** *n.* 1) oscillation, ఆడుట. 2) quivering, కంపనము, వణకుట. 3) sounding, వాగుట, మ్రోగుట.

**vi-bra'tory, (వైబ్రేటరి)** *a.* 1) vibrating or easily vibrated, వణకెడు, కంపించెడు. 2) of the nature of, characterized by, or consisting of vibration, కంపన స్వభావముగల లేక కంపనము కలిగిన.

**vibris'sa, (విబ్రిస)** *n.* 1) the whisker as of a cat, a bristle; a hair growing in a nostril, పిల్లి మొ. జంతువుల మీసము, బిరుసైన పొట్టి వెండ్రుక, ముక్కు చెవులు మొదలయిన స్థలములందలి వెండ్రుకలు. 2) (zoology) one of the long, bristlelike, tactile organs growing upon the upper lip and elsewhere on the head of most mammals, చాలా క్షీరదములపై పెదవికి పైన తలమీద ఇతర ముఖస్పర్శ సంబంధ స్థలాలలో పెరిగే బిరుసైన వెంట్రుకలు, మీసాలు. 3) a whisker, as of a mouse, ఎలుకకు ఉన్నలాంటి మీసాలవంటి వెంట్రుకలు.

**vibrograph, (విబ్రోగ్రాఫ్)** *n.* 1) an instrument for recording vibrations, కంపనములను నమోదుచేసే పరికరము, కంపన లేఖిని.

**vibroscope, (విబ్రోస్కోప్)** *n.* 1) an instrument for observing or for registering vibrations, కంపనములను గ్రహించుటకు, నమోదు చేయుటకు ఉపయోగించు పరికరము, కంపనదర్శిని.

**vic'ar,** ★ **(వికా(ర్))** *n.* 1) representative, deputy; a person acting in place of another, especially in administrative functions; representative; vicegerent, ప్రతినిధి, ఒకనికి బదులుగా పని చూచువాడు. 2) priest, the minister of a parish, who is paid a salary by the man to whom the tithes are paid, గురువు, పురోహితుడు.

**vic'arage, (వికరిజ్)** *n.* 1) the residence or household of a vicar, క్రైస్తవుల గురువుకిచ్చు మాన్యము లేక అతనుండు ఇల్లు.

**vi-ca'rious (వైకేరియస్)** *a.* 1) based upon the substitution of one person for another, ప్రతినిధిగా నున్న, ఒకడు మఱి యొకనికి బదులుగా చేసెడు లేక పొందెడు. 2) felt by sharing in the experience of another, వేరొకరి అనుభవములను పంచుకొనుటచే కలుగు.

**vice, (వైస్)** *n.* 1) an evil, immoral, or wicked habit or tendency, దుష్టగుణము, దౌష్ట్యము, చెడ్డతనము, దుర్గుణము, దుర్మార్గము. 2) sin, పాపము, తప్పు. 3) fault, లోపము, దోషము. 4) a tool having two jaws opened and closed by a screw, used to hold an object firmly while work is being done on it, పటకారువంటి కమ్మరవాని సాధనము. – *pref. prep.* 5) instead of; in the place of; in succession to, ప్రతినిధి లేక రెండవ వాడు అను నర్థమిచ్చు ఉపసర్గము. (వైసీ); *prep.* బదులుగా, ప్రత్యామ్నాయముగా.

**vice-admiral (వైస్అడ్మిరల్)** *n* : 1) an officer just below the admiral, ఉపనౌకధికారి.

**vice-chancellor (వైస్ఛాన్సెల(ర్))** *n* : 1) a person who is a representative of the chancellor, అధ్యక్షునికి బదులుగా పని చేయటానికి నియమించబడిన ఉపాధ్యక్షుడు.

**vice-pres'i-dent, (వైస్ ప్రెసిడెంట్)** *n.* 1) an officer next in rank to the president, who takes the president's place when necessary, ఉపాధ్యక్షుడు.

**vice-re'gency, (వైస్ రిజన్సి)** *n.* 1) the office or duties of a vice-regent, ప్రతినిధిత్వము, ఒకదానికి ప్రతినిధిగా చేయు అధికారము, ఉప ప్రతినిధి ఉగ్యోగము.

**vice-re'gal, (వైస్రీగల్)** *a.* 1) pert. to a viceroy, రాజప్రతినిధి సం.

**vice'roy', (వైస్రోయి)** *n.* 1) a person ruling a country, colony, or province as the deputy of the sovereign; [F. *viceroi, vice,* in the place of +roi, L. *rex,* a king], రాజ ప్రతినిధి. 2) an American butterfly, whose coloration and markings closely resemble those of the monarch butterfly, and whose larvae feed on willow, poplar, and other trees, అమెరికాదేశపు సీతాకోకచిలుక.

**vice'roy'alty, (వైస్రాయల్టి)** *n.* 1) the office, rank, or authority of a viceroy, రాజ ప్రతినిధిత్వము. 2) the period during which a particular viceroy holds office, ఒక రాజప్రతినిధి అధికార హోదాలో ఉన్న కాలము.

**'vice 'versa (వైస్ వ(ర్)స)** *adj* : 1) with the order changing sides, అటుది ఇటు, ఇటుది అటు మారునట్లుగా. (eg : *Angle A is equal to angle B and vice versa - means angle B is equal to angle A*)

**vic'inage, (విసినేజ్)** n. 1) surrounding district; neighborhood; vicinity, సమీపము, ప్రాంతము, చుట్టుప్రక్కల నుండు స్థలము. 2) the fact of being or living close to another or others, వేరొకరి, వేరొకదాని సమీపములో ఉండుట. 3) nearness, దగ్గరతనము. 4) proximity, సామీప్యము.

**vi-cin'ty, (విసినిటి)** *n.* 1) nearness, proximity, సామీప్యము, సమీపత. 2) neighbourhood, adjoining space or country, ప్రాంతము, చుట్టుప్రక్కల నుండు స్థలము, పొరుగు.

**vi'cious, ★ (విషస్)** *a.* 1) evil; wicked, దుష్ట, చెడు. 2) having bad habits or a bad disposition; fierce; savage, దుర్మార్గమైన, అపరిశుద్ధమైన, దోషములు గల. 3) refractory, unruly, లొంగని. 4) not correct; having faults, సరియైనదికాని, తప్పుగల.

**vi-cis-situde, (విసిసిట్యూడ్)** *n.* 1) a change in circumstances or fortune, మార్పు, వ్యత్యయము, విపర్యయము. 2) a change; variation; mutation, సుఖదుఃఖములు, మొ. అవస్థానంతరము.

**vic'tim, ★ (విక్టిమ్)** *n.* 1) a person or animal killed and offered as a sacrifice to a god, బలి. 2) an animal sacrificed before a deity, ఒక దేవతకిచ్చు ఉపహారము. 3) a person or animal sacrificed, injured, or destroyed, దేని వలన గాని హతుడైనవాడు. 4) a person whse interests are sacrificed, తన ఆసక్తులు, ఇష్టములు బలియైన వ్యక్తి. 5) one who is duped, మోసగింపబడినవాడు. 6) a person who suffers some hardship or loss, కఠినత, నష్టముల వలన బాధలు పొందిన వ్యక్తి.

**vic'timize, (విక్టిమైజ్)** *vt.* 1) to make a victim of; cause to suffer, బలిగాచేయు, బలివేయు. 2) injure, ఘాతము చేయు, హానిచేయు. 3) dupe, to cheat; swindle; defraud, మోసముచేయు.

**vic'tor, (విక్టర్)** *n.*1) a winner; conqueror, జయించినవాడు, గెలిచినవాడు.– *a.* 2) victorious; triumphant, విజయము పొందిన, జయము నొందిన.

**vic-to'rious, (విక్టోరియస్)** *a.* 1) having won a victory, జయము పొందిన, గెలిచిన. 2) conquering, జయించిన. 3) triumphant, జయము నొందిన. 4) of or having something to do with victory, జయప్రదమైన. 5) ending in victory, జయప్రదమైన.

**vic'tory, ★★★ (విక్టరి)** *n.* 1) the defeat of an enemy in combat, battle, or war; triumph, జయము, గెలుపు. 2) success, విజయము. 3) success in any contest, struggle, or enterprise, విషయము, ఉద్యమము, పోటీ మొదలైనవానిలో జయము. 4) supremacy, ఆధిక్యము. 5) superiority, ఆధిక్యత. 6) triumph in any effort, విజయము. 7) to gain v. = విజయము పొందు. 8) V. to Your Majesty = జయము, జయము దేవా.

**victual, (విట్‌ల్)** *vt.* 1) to supply with food or provisions, especially with enough to last for some time, భోజన సామగ్రి యిచ్చు. – *v.i.* 2) to take on a supply of food or provisions, భోజన సామాగ్రిని పొందు.

**vict'ualer, (విటలర్)** 1) a person who supplies food or provisions, as to a ship or an army; 2) a ship that carries provisions for other ships or for troops, సైన్యానికిగానీ, ఇతర ఓడల కొరకుగానీ భోజ సామాగ్రిని తీసుకొనిపోవు ఓడ.

**vict-uals, (విట్‌లెజ్)**, *n. pl.* 1) food or provisions, especially for human beings, భోజన సామగ్రి, భోజన పదార్థములు.– *v.t.* 2) to supply with food or provisions, especially with enough to last for some time, ఆహారము లేక భోజన పదార్థములను సమకూర్చు. – *v.i.* 3) to take on a supply of food or provisions, ఆహారము లేక భోజన పదార్థములను స్వీకరించు.

**vi'de, (వైడ్)**, *v.* *(imperative)* 1) see; refer to; consult (a word indicating reference to something stated elsewhere), చూడుము.

**videl'icet, (వైడీలిసెట్)** 1) abbreviated to *vis.* – *adv*, namely; that is to say, అనగా.

**'video (వీడియొ)** *adj* : 1) related to the recording and reproducing the visual images on a magnetic tape, మాగ్నటిక్ టేపుపై దృశ్య చిత్రాలను నమోదు చేసి ప్రదర్శించుటకు సంబంధించిన. (eg : *video film, video camera etc.,*) 2) used in the transmission and reception of television images, టెలివిజన్ చిత్రాల ప్రసారం, ప్రదర్శనలకు సంబంధించిన.

**video camera (వీడియొ కేమర)** *n* : 1) a camera for recording images in a video tape for transmission, ప్రసారానికి వీలుగా టేపుపై చిత్రాలను ముద్రించే కెమెరా.

**video cassette recorder (VCR) (వీడియో క్యాసట్ రికా(ర్)డ(ర్))** *n* : 1) an apparatus for recording and playing of videotapes, వీడియో టేపులను రికార్డుచేసి ప్రదర్శించంటానికి వీలైన పరికరము.

**video conference (వీడియో కాన్ఫరన్స్)** also **video recorder** *n* : 1) communicating with people with the help of TV sets and telephone as if they were present in a conference, దూరాన ఉన్నవారితో T.V., టెలిఫోన్ ఉపయోగించి జరిపే సమావేశము.

**videodisc (వీడియొడిస్క్)** *n* : 1) a metal-coated disc on which video recording is made for projection on a TV screen, టివి తెర మీద ప్రదర్శించటానికి వీలుగా రికార్డు చేయబడిన లోహపు పూత గల చక్రము.

**video frequency (వీడొయొ ఫ్రీక్వెన్సి)** *n* : 1) a frequency in the range used for video signals in television, టెలివిజన్‌లో దృశ్య సంకేతాలను ప్రసారం చేసే ఫ్రీక్వెన్సీ.

**video game (వీడియొ గేమ్)** *n* : 1) a game played on a computer screen with the help of a computer programme of visual images, కంప్యూటర్‌లో ఉన్న చిత్రాలు ఆధారంగా కంప్యూటర్‌లో ఉన్న

చిత్రాలు ఆధారంగా కంప్యూటర్ తెరపై చిత్రాలను కదిలిస్తూ ఆడే ఆట.

**video nasty** (వీడియోన్యాస్టి) *n* : 1) a horrific or pornographic video film, భయంకరమైన, అశ్లీలమైన వీడియో చిత్రము.

**videophile** (వీడియోఫైల్) *n* : 1) one who is very much interested in video recordings, వీడియో రికార్డింగ్‌లపై అత్యంత ఆసక్తి గల వ్యక్తి.

**videophone** (వీడియోఫోన్) *n* : 1) a telephone which can display visual image of the speaker on the other side, అటువైపు నుండి మాట్లాడే వారి చిత్రాన్ని కూడా తెరపై కనపరచే టెలిఫోను వ్యవస్థ.

**vid'uous,** (వెజుఅస్) *a.* 1) widowed, విధవయైన.

**vie,** (వై) *vt.* 1) to strive for superiority; contend in rivalry; compete; emulate *(t.)*, rival *(t.)*, compete : foll. by *with.– v.t.* పోటీచేయు,ఆధిక్యతకు పోరాడు, మించ యత్నించు. 2) to try to outdo in competition or rivalry, పోటీలో, విరోధములో మించిపోవుటకు ప్రయత్నించు. 3) strive or contend; bandy (with), కష్టించి, పోటీపడు, పోటీచేయు.

**view,** ★★★ (వ్యూ) *vt.* 1) see, behold; to see; look at, చూచు. 2) to look at carefully; inspect; consider, పరీక్షించు, విచారించు, యోచించు. 3) to consider; regard, తలచు, ఎంచు. – *n.* 4) the act of seeing; sight, చూపు, దృష్టి, అవలోకనము. 5) examination, పరీక్షించుట, పరిశీలనము, విచారణ. 6) the power of seeing; range of the eye; reach of sight, దృష్టిపాఱునంత దూరము, దృగ్గోచర ప్రదేశము. 7) spectacle, scence, కనబడునది. 8) appearance, కనబడురీతి. 9) opinion, తోచునది, అభిప్రాయము, మతి, ఉద్దేశము. 10) the power of seeing, చూచుట. 11) range of the eye, దృష్టి పథము. 12) [of. fr. *l. vider*, to see.] of liberal v-s = ఉదార బుద్ధి గల. 13) Of narrow v – s = అల్పా లోచనలు గల. 14) with this v. = ఈ ఉద్దేశ్యముతో, with what v. = ఏ ఉద్దేశ్యముతో.

✦ **'దృశ్యము' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

*1. view* : a thing that you can see form a particular place or position, ఒక ప్రత్యేక స్థలం లేదా స్థానం నుండి చూడగల దృశ్యము.

*2. sight* : something worth seeing, చూడదగిన దృశ్యము, ప్రదేశము.

*3. scene* : a view, a picture, దృశ్యము, చిత్రము, ఒక సంఘటనా సమయము, time, place and circum stances of a incidents, స్థలం తెలిపే దృశ్యము.

*4. vista* : a long narrow view between the rows of trees or buildings, చెట్లు లేదా భవనాల వరుసల మధ్యలో కనిపించే దృశ్యము.

*5. panorama* : a wide unbroken view of the surrounding region, పరిసర దృశ్యాలతో కూడిన సమగ్ర దృశ్యము.

*6. spectacle* : something that is seen to be striking or noteworthy, చూడదగిన, ఆకర్షణీయమైన దృశ్యము.

**view-less,** (వ్యూలెస్) *a.* 1) that cannot be seen, అగుపడని. 2) invisible, కనిపించని.

**viges'imal,** (విజెసిమల్) *a.* 1) twentieth, one, ఇరువదవ. 2) or being one, of 20 equal parts, ఇరవై సమాన భాగములలో ఒకటి.

**vigil,** (విజిల్) *n.* 1) the act of keeping awake during the usual hours of sleep for some purpose, జాగరము, నిద్రమానియుండుట,మేలుకొని ఉండుట. 2) act of watching; watch, కాపలా కాయుట, కాపలా. 3) a night spent in prayer, ప్రార్థనలో గడిపిన రాత్రి.

**vig'ilance,** (విజిలన్స్) *n.* 1) care caution, watchfulness, alertness, or caution, నిద్రమాని ఉండుట, మెలకువగా ఉండుట, జాగ్రత్త, జాగరూకత.

**vig'ilant,** (విజిలాంట్) *a.* 1) wakeful, cautious, vary; keeping steadily on the alert, జాగ్రతకల, జాగరూకుడైన. 2) attentively or closely observant; watchful, శ్రద్ధగా, పరిశీలనగల. 3) wide-awake, or cautious, చాలా మేలుకొని ఉన్న, అతిజాగ్రత్తగా ఉన్న.

**vi-genette',** (విన్యెట్) *n.* 1) a small decorative design printed at the beginning or end of a book or chapter of a book or in the margin of a page, పువ్వువలె వ్రాయు చిత్రము. 2) a short descriptive piece of literary writing, చిన్న సాహిత్య వ్యాసము.

**vigor,** (విగ(ర్)) *n.* 1) strength, force; active physical strength or force; flourishing physical condition, బలము, శక్తి, వీర్యము, సత్తువ. 2) the time or condition of greatest activity or strength, especially in the life of a person; healthy energy or power, ఒక వ్యక్తి యొక్క జీవితకాలములో అత్యంత ప్రభావిత కాలము. 3) mental activity, energy, or power; moral strength or force, మనోదార్ఢ్యత, శక్తి, బలము లేక నైతిక శక్తి. 4) strong or energetic action, especially in administration or government, పరిపాలన లేక ప్రభుత్వములో బలమైన, శక్తివంతమైన చర్య.

**vig'orous, (విగరస్)** *a.* 1) strong , energetic, full of vigor; strong and active in body and mind; full of strength or active force, బలము గల, బలమైన, వీర్యవంత మైన.

**vig'orously, (విగరస్‌లి)** *adv.* 1) very active, determined or full of energy, బలముతో, బలముగా, గట్టి ప్రయత్నముతో.

**vile, (వైల్)** *a.* 1) extremely unpleasant to experience, నీచమైన. 2) worthless, mean, అధమమైన, నికృష్టమైన. 3) causing disgust or abhorrence, పాపిష్టి. 4) wicked, దుష్ట. 5) sinful, పాపమైన. 6) bad, చెడ్డ.

**vil'ifi-cation, (విలిఫికేషన్)** *n.* 1) abuse, దూషణ. 2) making malicious and abusive statements, నిందించు. 3) abuse, the action of vilifying or fact of being vilified, తిట్టుట.

**vil'ify, (విలిఫై)** *vt.* 1) slander, to speak evil of; revile; slander, దూషించు, నిందించు, తిట్టు, అపకీర్తి కలుగజేయు, పేరు చెఱచు.

**vil'la,** ★ **(విల)** *n.* 1) a house in the country or suburbs, sometimes at the seashore, (ధనవంతులు) పట్టణము వెలుపల నేర్పరచుకొని ఉండు ఇల్లు. 2) (originally) a country estate, including the land, residence, barns, and other farm buildings, ఇల్లు పొలములు, గిడ్డంగులు వంటి ఇతర వ్యవసాయ భవనాలతో కూడిన పెద్ద గ్రామీణ గృహము.

**vil'lage,** ★★★ **(విలిజ్)** *n.* 1) a group of houses, usually smaller than a town, and often comprising a small municipality with limited corporate powers, చిన్న ఊరు, కుగ్రామము, పల్లెటూరు.–*a.* 2) of, having to do with, గ్రామమునకు సంబంధించిన. 3) characteristic of, గ్రామీణ లక్షణములుగల. 4) or living in a village, గ్రామములో నివసించుచున్న. 5) rural, గ్రామీణ. 6) rustic, గ్రామ్య.

**vil'lager,** ★ **(విలిజ(ర్))** *n.* 1) a person who lives in a village, పల్లెటూరివాడు, కుగ్రామస్థుడు, అనాగరికుడు.

**vil'lain,** ★ **(విలన్)** *n.* 1) a very wicked person, అతిదుర్మార్గుడు. 2) scoundrel, దుష్టుడు. 3) knave, దురాత్ముడు. 4) somebody who behaves in a mischievous or troublesome way, ఖలుడు. 5) scoundrel; knave, పాపి. 6) an evil character in a novel, film, play or other story, especially one who is the main enemy of the hero, ప్రతి నాయకుడు.

**vil'lainous, (విలనస్)** *a.* 1) very wicked; depraved, దుష్ట, మిక్కిలి పాపమైన. 2) deserving condemnation; marked by depravity; immoral, నిందింపతగిన. 3) characteristic of a villain; offensive; profane, దుష్ట లక్షణములుగల. 4) extremely bad; vile, అతి దుర్మార్గమైన.

**vil'lainy, (విలని)** *n.* 1) behaviour typical of an evil or contemptible person, దౌష్ట్యము. 2) the state of being evil or contemptible, దుష్టతనము. 3) an evil, immoral or criminal act, దుర్మార్గత. 4) great wickedness, పాపిష్టితనము. 5) a base or morally degraded condition, అతిపాపకృత్యము.

**vil'lanous, (విలనస్)** = vil'lainous.

**vil'lein, (విలన్)** *n.* 1) a serf, one of a class of half-free peasants in the european feudal system in the middle ages; villain, భూమి దున్ను దాసుడు. 2) A villein was under the control of his lord, but in his relations with other men had the rights of a freeman, కౌలుదారు.

**vill'iform, (విలిఫామ్)** *a.* 1) having the form of villi, మఖమల్‌వలె మెత్తనైన. 2) so shaped, numerous, slender, and closely set as to resemble the plush or pile of velvet, as the teeth of certain fishes, అనేక రకముల మెత్తని వస్త్రముల ఆకారము గల.

**vil'lous, (విలస్)** *a.* 1) having villi; covered with villi, especially covered with long, soft hairs, as parts of certain plants like villi, నూలు లేక సన్నపు వెంట్రుకలుగల.

**vi-na'ceous, (వినాసియస్)** *a.* (ద్రాక్ష (సారాయి) సం., 1) belonging to wine or grapes; ద్రాక్ష సారాయివలె 2) red, like wine, ఎర్రని. 3) wine-colored, ద్రాక్ష సారాయి రంగుగల.

**vin'aicable, (వినైకేబల్)** *a.* 1) justifiable, నిర్దోషమని నిరూపింపదగిన.

**vinaigrette, (వినైగ్రెటి)** *n.* 1) a small box of silver or gold for holding aromatic vinegar used as a smelling bottle, వెండితోగాని, బంగారముతోగాని చేసిన వాసన పొడుముకాయ.

**vinculum, (విన్కులం)** *n.* 1) a bond of union; tie, సన్నపట్టీ, శృంఖల, సంకెల. 2) a straight line or brace drawn over several terms to show that they are to be considered together, (గణిత) కుండలముల స్థానమున అంకెలపై నుంచెడు అడ్డుగీత. 3) a band of tissue and especially a ligament, (శారీరక) స్నాయుబంధము, కండర బంధము.

**vin'dicate, (విండికేట్)** *vt.* 1) to clear from suspicion, dishonor, or any charge of wrongdoing, నిర్దోషమని నిరూపించు, న్యాయమని సాధించు, నిజమని లేక తప్పు కాదని కనబఱచు. 2) to assert a claim to, హక్కును బలపరచు. 3) establish possession of, స్వాధీనమును ప్రకటించు.

**vin'di-ca-tion, (విండికేషన్)** *n.* 1) defense, the act of vindicating or state of being vindicated; justification, నిర్దోషమని చూపుట, నిజమని లేక సరియని నిరూపించుట, న్యాయమని సాధించుట.

**vin'dicative, (విండికేటివ్)** *a.* 1) tending to vindicate; justifying, న్యాయమని.

**vindicatory, (విండికేటరి)** 1) avenging; punitive; retaliatory, నిరూపించెడు.

**vin-dic'tive, (విండిక్టివ్)** *a.* 1) looking for revenge or done through a desire for revange, ప్రతీకారమునకు ఎదురు చూడు 2) feeling showing or done through a desire to hurt, ద్వేషపూరితమైన. 3) used to describe damages awarded by a court that are set higher than the amount necessary to compensate the victim in order to punish the defendant, శిక్ష వేయుటకు ఉద్దేశించిన. 4) revengeful, wanting revenge; bearing a grudge, పగ పట్టెడు, అపకారము చేయు స్వభావముగల.

**vin'egar, (వినిగ(ర్))** *n.* 1) sour liquid produced by the fermenting of cider, wine, beer, ale, malt, or the like, consisting largely of dilute, impure acetic acid, ద్రాక్ష సారాయి మొ. వానిని పులియబెట్టి చేసెడు కాడి. 2) speech or temper of a sour or acid character. [F.*vin.* or L. *vinum,* wine+F. *aigre* or B.*acerl;* sour.], ఘాటుగా రుచిలేనట్లు ఉండే ఉపన్యాసం.

**vine'yard, (విన్‌యడ్)** *n.* 1) a place planted with grapevines, ద్రాక్షతోట.

**vin'net (వినెట్)** = vignette.

**vi'nous, (వైనస్)** *a.* 1) pert. to or of the nature of wine, ద్రాక్షసారాయి సం., ఆగుణములుగల.

**vingt-etun (వాంగ్టాటన్)** *n.* 1) a game of cards in which the aim is to get as near as possible to the value of twenty one without exceeding it, ఇరువది ఒక్క ఓకులు తెచ్చుకోవలసిన చీట్లాట, పేకాట.

**vini (విని) -** *prefix.* 1) wine grapes. Eg. viniculture, ద్రాక్ష.

**vinify, (వినిఫై)** *vt.* 1) to ferment grape juice or another liquid into wine, ద్రాక్షరసమును పులియబెట్టి సారాయి చేయు.

**vint'age, (విన్‌టిజ్)** *n.* 1) the harvesting or gathering of grapes, ద్రాక్షసారాయి సం. లేక ఆ గుచ్ఛములు గల. 2) a year's crop of grapes, ఒక సంవత్సరపు ద్రాక్ష పంట. 3) age, especially old age, వయస్సు, వృద్ధాప్యము.

**vint'ner, (విన్ట్నర్))** *n.* 1) a wine merchant, ద్రాక్షసారాయి అమ్మువాడు. 2) a dealer in wine, ద్రాక్ష సారాయి వ్యాపారము చేయువాడు.

**vi'ny, (వినై)** *a.* 1) of, like, or having to do with vines, ద్రాక్ష తీగల సం.

**vi'ol, (వైయల్)** *n.* 1) any one of several stringed musical instruments played with a bow, సారంగివంటి చిన్న వాద్య విశేషము.

**vi'ola (వియొల)** *n* : 1) an instrument somewhat larger than a violin, వయొలిన్ కంటె కొంచెం పెద్దది.

**vi'loable, (వైయలబల్)** *a.* 1) capable of being disregarded or treated with disrespect, భేదము చేయుదగిన, చెఱపతగిన, భ్రష్టుచేయుదగిన, అతిక్రమించదగిన.

**vi'olate, (వైయెలేట్)** *vt.* 1) to break (a law, rule, agreement, promise, or instructions); act contrary to; fail to perform; outrage; infringe, భంగముచేయు, చెఱచు, భ్రష్టు చేయు, అతిక్రమించు, ఉల్లంఘించు. 2) ravish; to use force against (a woman or girl); rape, బలాత్కారము చేసి చెఱపట్టు. 3) to assail or abuse (a person), దౌర్జన్యం చేయు లేక నిందించు.

**vi'o-lation, ★ (వైయెలేషన్)** *n.* 1) the use of force; violence; out-rage, భంగముచేయుట, చెఱచుట, భ్రష్టు చేయుట. 2) transgression; rape; the action of breaking (a law, rule, agreement, promise, or instructions), అతిక్రమించుట, ఉల్లంఘించుట, చెఱపట్టుట.

**vi'o-lative, (వైయొలేటివ్)** *a.* 1) violating, అతిక్రమించెడు. 2) tending to violate; causing or involving violation, ఉల్లంఘనచేసెడు.

**vio-lator, (వైయెలేట(ర్))** *n.* 1) a person who violates, భ్రష్టుచేయువాడు, అతిక్రమించువాడు, ఉల్లంఘన చేయువాడు, చెఱపట్టువాడు.

**vi'olence, ★★★ (వైయోలన్స్)** *n.* 1) rough force in action; assault, బలాత్కారము, దౌర్జన్యము, జోరాసరి. 2) vehemence, తీవ్రత, ఉగ్రత్వము, బలము, వేగము, ఉరవడి. 3) rough or harmful action or treatment, చెఱపట్టుట. 4) the unlawful use of physical force to injure or damage persons or property, ఇతరులను లేక వారి ఆస్తులను గాయపరచుటకు ధ్వంసము చేయుటకు చట్ట విరుద్ధముగా బలప్రయోగము చేయుట.

**vi'olent, ★★ (వైయొలెంట్)** *a .* 1) acting or done with strong, rough force; fierce, furious, వేగమైన, వడిగల, ఉగ్రమైన, తీవ్రమైన, కఠినమైన. 2) forcible, బలాత్కారమైన దౌర్జన్యమైన. 3) very great, severe extreme, చాలా గొప్పదైన, మహా ఎక్కువైన, చాలా.

**vi'olently,** ★ **(వైయొలెంట్లి)** *adv.* acting or done with strong, rough force. బలాత్కారముగా, తీవ్రముగా,

**vi'olet, (వైయొలిట్)** *n.* a small plant with purple, blue, yellow, or white flowers. ఒక ఊదారంగు,పుష్పము, many common violets grow wild and bloom in the spring' bluish purple. *–a.* నీలమును, ఎఱుపును కలిసిన రంగుగల, ఊదా (రంగుగల).

**vi'olin',** ★ **(వైయొలిన్)** *n.* fiddle, a musical instrument with four strings played with a bow having the highest pitch of the stringed instruments, సారంగి అను వాద్యము, ఫిడేలు.

**vi'o-linist, (వైయొలినిస్ట్)** *n.* violist, fiddler; a person who plays the violin, సారంగి వాయించువాడు.

**vi'per, (వైప(ర్))** *n.* adder; ఒక జాతి విషసర్పము, రక్త పింజరి, any one of certain other poisonous or supposedly poisonous snakes; a spiteful, treacherous person, దుష్టుడు, కుటిలుడు, లోలోపల హాని చేయువాడు.

**viperous, (వైపర(స్))** *a.* of or having to do with a viper or vipers; spiteful; విషముగల, treacherous. కుటిలత్వముగల, భయంకర, హాని కలిగించు.

**vi-rago, (విర్యాగో)** *n.* a strong, vigorous, and heroic woman; amazon; పురుషుని దేహదారుఢ్యమును పరాక్రమును గల స్త్రీ ఋషభి, a violent, bad-tempered, or scolding woman; termagant. మాచకమ్మ, గయ్యాళి,

**vires'cent, (విరేసెంట్)** *a.* growing green greenish, turning green; tending to a green color; greenish, ఆకుపచ్చగా పెరిగెడు, ఆకుపచ్చని.

**vir'gate, (విగిట్)** *a.* slender, సన్నని, నిడుపాటి, straight, long, slender, and straight; పొడవైన, కడ్డీవంటి, rodlike; (botany) producing a large number of small twigs, పొడవైన అనేక కాడలను విత్తిచేయు. *–n.* an old English unit of measure for land, usually 1/4 of a hide or about 30 acres, మాన్యము, ముప్పై ఎకరాల విస్తీర్ణంగల బ్రిటీష్‌మాన ప్రమాణము.

**vir'gin,** ★ **(వాజిన్)** *n.* a woman, especially a young one, who has not had sexual intercourse; కన్య, పడుచు, పురుషాస్పృష్ట. maid, maiden; అస్ఖలిత బ్రహ్మచారి,a man, especially a young one, who has not had sexual intercourse; (zoology) a female insect that produces fertile eggs by parthenogenesis. మగ అండముల సంయోగము లేకనే అండములను విడుదలచేయు ఆడ కీటకము. *–a.* of or having to do with a virgin; suitable for a virgin; pure, chaste; బిడియముగల, modest. కన్యకు తగిన, పరిశుద్ధమైన అక్షతమైన, క్రొత్త,

**vir'gin'hood, (వాజిన్‌హుడ్)** *n.*the state or condition of a virgin; maidenhood; కన్యాత్వము, a condition that presumes a state of chastity; spinsterhood. కన్యాత్వము, బ్రహ్మచారిణితనము,

**virgini'ty, (వాజినిటి),** The state or condition of a virgin; విశుద్ధత, పురుషాస్పృష్టతmaidenhood; కన్యాత్వము, a condition that presumes a state of chastity; spinsterhood. కన్యత్వము, బ్రహ్మచారిణితనము,

**virigi'nis-alpha, (వాజినిస్ఆల్ఫ)** *n.* a star constellation, చిత్త.

**vir-go, (విర్గో)** *n.* the sixth sign of the zodiac, కన్యారాశి. which the sun enters about August 23; virgin; సింహము, తులారాశి మధ్యగల కన్యారాశి అను నక్షత్ర గణము, a constellation on the celestial equator between Leo and Libra, containing the bright white star Spica and seen by ancient astronomers as having the rough outline of a woman; కన్య, Virgin.

**'viridescent (విరిడిసన్ట్)** *adj* : greenish, ఆకుపచ్చ రంగు కలిగియున్న.

**vi-ridity, (విరిడిటి)** *n.* the quality or state of being green; greenness; verdancy; చెట్టుచేమల వచ్చదనము, innocence; inexperience, అమాయకత్వము, అనుభవరాహిత్యము.

**vir'ile, (విరైల్)** *a.* pert to a man, masculine, manly, of, belonging to, or characteristic of a man; పురుష సం. manly; masculine; having to do with or capable of procreation. పునరుత్పత్తికి సంబంధించిన,

**vi-ri'lity, (విరిలిటి)** *n.* manliness, manhood, manly strength; masculine vigor, పుంస్త్వము, పురుషత్వము, మగతనము.

**vir'tu, (వర్చ్యూ)** *n.* a taste for objects of art or curios; కళాభిరుచి. knowledge of, or interest in, the fine arts, కళలయందుగల అభినివేశము, ఆసక్తి.

**virtuose, virtuosci, (వాచువోస్, వాచువోసి)** *a.* having the characteristics of a virtuoso; కళాభిరుచి గల,of or having to do with virtuosos. virtuo'so, *n.* one skilled in the fine arts, కళాభిమాని, కళాకారుడు.

**vir'tual,** ★★ **(వర్చువల్)** *a.* being something in effect, though not so in name; వాస్తవమైన, నిజమైన, for all practical purposes; అన్ని విషయముల లోను, యథార్థమైన,actual; real; of or having to do with an image formed when the rays from each point of the object diverge as if from a point beyond the reflecting or refracting surface. A virtual image cannot be placed on a screen;ఒక

బిందువు నుండి విముఖీకరణ, పరావర్తన వక్రీభవనము చెందు ఉపరితలము నుంచి వచ్చినట్లుగా కనబడు విధానమునకు సంబంధించిన, created and existing only in a computer; artificial. కంప్యూటర్‌చేత సృష్టించబడిన, కృత్రిమమైన,

**vir'tually,** ★★★ **(వర్చువలి)** *adv.* practically, in effect, though not in name; actually; really, వాస్తవముచేత, కార్యమందు ఆర్థత.

**vir'tue,** ★★ **(వాచూ)** *n.* moral excellence; నీతి, ధర్మము, సన్మార్గము, సద్గుణము, సుశీలత, goodness; a good quality; సుగుణము, merit; పుణ్యము, సుకృతము spiritually good; స్వభావము, గుణము, nature; strength, the power to produce good results; potency; efficacy, శక్తి, బలము, ప్రభావము, సారము, సత్తువ.

**vir'tuous,** **(వార్చువస్)** *a.* good; righteous; సన్మార్గుడైన, నీతిమంతుడైన, ధర్మ శీలుడైన, ధర్మమైన, నీతియైన, moral, chaste, pure; పతివ్రతయైన, having inherent, natural virtue or power, often of a magic or supernatural nature; సహజసిద్ధమైన, మంచి గుణములుగల, endowed with potent medicinal powers beneficial in healing. అజ్ఞాతంగా ఉన్న ఔషధ శక్తిచేత నయం చేయటానికి వీలుగా ఉన్న,

**vir'ulence, -cy,** **(విరులన్స్, విరులన్సీ)** *n.* severity; the quality of being very poisonous or harmful; deadliness; తీవ్రత, తీక్షణ. malignity, enmity; ద్వేషము, పగ.

**vir'ulent,** **(విరులంట్)** *a.* very poisonous or harmful; deadly; తీవ్రమైన, తీక్షణమైన. bitter; కఠినమైన, క్రూరమైన. intensely bitter or spiteful; violently hostile. [F. L. fr. *virus*, poison.]; ద్వేషము గల, పసగల.

*synonyms* : deadly, injurious, vicious.

*antonyms* : mild, soft, virtuous.

**virus,** ★★★ **(వైరస్)** *n.* రోగ క్రిమి, a living thing, too small to be seen without a microscope, that causes infectious disease in people, animals and plants; విషపునీరు లేక రసి, morbid poison, the venom emitted by a poisonous animal; కంప్యూటర్ క్రిములు, computer virus- a subprogram or routine secretly inserted into a standard computer program or operating system, where it is able to copy itself and from which it may be spread to other programs and computers.

**vis,** **(విస్)** *n.* power, force; శక్తి, ప్రభావము.

**vis'age,** **(విసిజ్)** *n.* face countenance, look; ముఖము, ముఖాకృతి. an appearance or aspect; రూపములేక దృక్పథములు.

**vis-a-vis,** **(విసావి)** *adv.* facing one another, face to face; opposite. –*n.* ముఖాముఖిగా, ఒకరి కొకరు అభి ముఖముగా. a person or thing that is opposite; ముఖాముఖిగా ఉన్నవాడు. a light carriage for two persons sitting face to face; 'S' ఒకరికొకరు అభిముఖముగా కూర్చుం దుటకు అనుకూలముగా ఏర్పఱచి ఆసనములుగల చిన్నబండి. an S-shaped seat built so that two people can sit on it facing each other; tete-a-tete; ఆకారములో ఇద్దరు ఎదురెదురుగా కూర్చొనుటకు వీలైన ఆసనము.

**vis'cera,** **(విసర)** *n. pl.* of *viscus.* the internal organs of the body especially those of the abdomen, such as the intestines; శరీరపు లోపలి ముఖ్యంగా కడుపు, చిన్న ప్రేవులు.

**vis'cid,** **(విసిడ్)** *a.* sticky; thick and sticky like heavy syrup or glue; sticky; glutinous; adhesive; viscous; బంకయైన, జిగటయైన, అంటుకొనెడు.

**vis-cid'ity,** **(విసిడిటి)** *n.* the quality of being viscid or sticky; viscidness; జిగట, బంక.

**'viscose** **(విస్కోజ్** also **విస్కోస్)** *n* : a form of cellulose in a semifluid state which can be made into yarn, నూలుగా తయారు చేయుటకు అర్ధ ఘనరూపంలో ఉన్న ఒక సెల్యులోజ్ మిశ్రమము. 2. the rayon yarn made from this, దీనినుండి తీసిన రేయాన్ నూలు.

**viscosity,** **(విస్కోసిటి)** *n.* the state or quality of being viscous; చిక్కదనముగల స్థితిలేక గుణము, స్నిగ్ధతా స్థితి.

**vis'count',** **(వైకాంట్)** *n.* an English nobleman, ranking next below an earl and above a baron. A viscount is usually the eldest son of an earl, holding the title of viscount during his father's lifetime; ఒక ప్రభుస్థానము లేక పట్టము.

**vis'countess,** **(వైకాంటెస్)** *n. fem.* of *Viscount.* వైకౌంట్ యొక్క భార్య, the wife of a Viscount.

**vis'cous,** **(విస్కస్)** *a.* glutinous; (of a liquid) thick and sticky; not flowing freely; జిగటయైన, బంకయైన, అంటుకొనెడు.

**vis'-era,** **(విసెరా)** *n.* the soft internal organs of the body, especially of the abdominal cavity. The heart, stomach, liver, intestines, and kidneys are viscera; దేహములోని అమాశయాది భాగము.

**vise,** **(వీజే)** *n.* an endorsement on a passport permitting the travelling to proceed on his journey; యాత్రికుడు తన దారిన పోవచ్చునని త్రోవలో మార్గాధ్యక్షుడు రాదారి చీటీ పైని వ్రాసిన అనుజ్ఞ.

**vis'i-bility,** **(విజిబిలిటి)** *n.* the condition or quality of being visible; capability of being seen; దృశ్యత, దృగ్గోచరత్వము, ప్రత్యక్షమైన. a visible thing or object; దృశ్యమాన గోచర వస్తువు. the greatest distance at which objects are visible, especially to the naked eye or, sometimes, radar; range of vision; ఒక వస్తువు కనిపించు లేక రాడార్‌కు కనిపించు అత్యధిక దూరము.

**vis'ible,** ★★ **(విజిబల్)** *a.* perceptible, that can be seen; మార్చుగలిగిన, that can be converted, often from one of various forms of energy, into electrical energy in order to be made visible; కనబడుచున్న, దృశ్యమైన, దృగ్గోచరమైన, ప్రత్యక్షమైన. readily evident; apparent; obvious; స్వతస్సిద్ధముగా తెలియునట్టి, కనిపించునట్టి, స్పష్టమైన.

**vis'ibly,** **(విజిబ్లి)** *adv.* obviously, so as to be visible; కంటికి తెలియనట్లు, స్పష్టంగా.

**vis'ion,** ★★★ **(విజన్)** *n.* the power of seeing; sense of sight; దృష్టి, చూపు, కనబడునది. fancy; ఛాయ. imaginary sight; the power of perceiving by imagination or by clear thinking; మాయ, మన సృష్టి. seen in a dream; something seen in the imagination, in a dream, in one's thoughts, or the like; స్వప్నదర్శనము. –*v.t.*, & *v.i.* to see in a vision; స్వప్నములో చూచు. v. arc = దృశ్యచాపము.

**vi-sionary,** **(విజనరి)** *a.* not practicable; fanciful; imaginary; మనః కల్పితమైన, మిథ్యయైన, నిజముకాని. impracticable; సాధ్యముకాని. not practical; dreamy, of or belonging to a vision; seen in a vision; imaginary. వట్టిభ్రమలుకల. –*n.* a person who is not practical; అసాధ్యమైన యోచనలు చేయువాడు, గొంతెమ్మ కోరికలు కోరువాడు, పిచ్చివాడు. person given to imagining or dreaming; ఊహాలోకంలో విహరించేవాడు. dreamer; కలలు కనువాడు. a person who has visions of unknown or future things; భవిష్యత్తులో జరుగవలెననుకొనే వాటిని కలలు కనేవాడు.

**vi'sionist,** **(విజనిస్ట్)** *n.*visionary.

**visit,** ★★★ **(విజిట్)** *vt.* to go to see; call on or upon; పోయి చూచు, దర్శనము చేయు. come or go to; (ఒక చోటికి) వెళ్లు, పోవు. come or occur for chastising or rewarding; (శిక్షించుటకుగాని బహుమానించుటకుగాని) వచ్చు, కలుగు లేక సంభవించు. to go to; (శిక్షగా) ఆపద కలుగజేయు, ఒక ప్రాంతానికి పోవు. come to; come upon; afflict; వచ్చు. to go or come to see; సందర్శించు. to inspect, or to examine officially or as a professional duty. పర్యవేక్షణ చేయు. –*v.i.* to pay a call; make a stay; be a guest; దర్శనం చేసుకొను. to inflict punishment or take vengeance; శిక్షించు లేక పగతీర్చుకొను. –*n.* the act of going or coming to a place, as for sightseeing or pleasure; పోయి చూచుట, లేక వచ్చుట. a stay as a guest; అతిథిగా ఉండుట. an informal talk; chat; అసంప్రదాయ మాటలు, ఇష్టాగోష్ఠి.

**vis'itant,** **(విజిటంట్)** *n.* a visitor; guest; చూడవచ్చువాడు. a migratory bird temporarily frequenting a particular locality; ఒక ప్రాంతమునకు తరచుగా వచ్చు, సంచారాత్మక పక్షి.

**vis'-it-a'tion,** **(విజిటేషన్)** *n.* the act of visiting; దర్శనమునకు పోవుట. divine judgemnet; దైవఘటన. (zoology) the appearance of animals or birds at a place in unusual numbers or at an unusual time; కాలంకాని కాలంలో చాలా ఎక్కువ అసాధారణ సంఖ్యలో పక్షులు లేక జంతువులు ఒక ప్రదేశాన్ని సందర్శించటం లేక చేరటం.

**visiting card,** **(విజిటింగ్ కార్డ్)** a small card bearing a person's name, to be left or presented on paying a visit; calling card; పరిచయపు చీటి. a card issued to a visitor at some institution, military base, or other place, allowing him entry; ఒక సందర్శకునికి సంస్థ, సైనిక కేంద్రము మొదలైన స్థలాలు సందర్శించటానికి ఇచ్చే అనుమతి పత్రము.

**visitor,** ★★★ **(విజిటర్)** *n.* a person who visits or is visiting; సందర్శకుడు. guest; అతిథి. an animal or bird that frequents certain areas at regular seasons; ప్రతి ఋతువులోను ఒక ప్రదేశానికి చేరే జంతువు లేక పక్షి.

**visitress,** **(విజిట్రెస్)** *n.* a female visitor; సందర్శకురాలు. a woman who makes charitable visits to the poor; అప్పుడప్పుడు బీదలకు దానం చేయటానికి వచ్చే సందర్శకురాలు.

**vis'or,** **(వైజ(ర్))** *n.* the movable front part of a helmet, lowered to cover the face, or the upper section of this part, the lower being the ventail; mask; ముఖముపైనుండు కవచభాగము, ముఖము నకు వేసికొనుముసుగు, వేషము. the brim of a cap, part that sticks out in front to protect the eyes from the sun. కండ్లకు నీడకొఱకు ముందటికి వచ్చి యుండు టోపీ భాగము. – *v.t.* to cover up with or as if with a visor; కవచ భాగంలో ముఖమును కప్పుకొను. protect; రక్షించు.

**vis'ta,** **(విస్ట)** *n.* a view seen through a narrow opening or passag; చెట్లు మొ.వాని రెండు వరుసల నడుమనుండి దూరమున కనబడునది, చెట్లమధ్య వీధివలె నుండునది. a mental view; అంతర్దృశ్యము. an extended view of a long period of time or series of events, experiences; చాలా కాలము తరువాత చాలా సంఘటనల తరువాత ఉండే దృశ్యమాలిక. or the like; తరుశ్రేణి.

**visual,** ★★ **(విజువల్)** *a.* pert. to sight; that can be seen; perceptible; visible; దృష్టి సం., చక్షురింద్రియ సం. of vision and light in relation to each other; optical; దృశ్యమాన,కనిపించుచున్న. of the nature of a mental vision; మనోదృష్టికి చెందిన, స్వభా వముగల. produced or occurring as a picture in the mind; మనో ఫలకముపై ఒక దృశ్యమువలె ఉత్పన్నమైన, కనిపించిన.

**vi'tal,** ★★★ **(వైటల్)** *a.* of life; having something to do with life; exhibited by living things; essential; ప్రాణమైన, ప్రాణాధారమైన, జీవ సం., ముఖ్యమైన అవశ్యమైన. necessary to life; జీవనాధారమైన. causing death, failure, or ruin; ప్రాణముగల, మరణము, ఓటమి లేక వినాశనము కలిగించు. having life; living; animate; ప్రాణమున్న. – *n.* vitals - the parts or organs necessary to life. The brain, heart, lungs, and stomach are vitals; ప్రాణాధార అవయవములు. the essential parts or features of anything; essentials. దేనికైనను అతి ముఖ్య భాగములు, ప్రాణాధార అవయవములు. v. air = అవశ్యమైన వాయువు. v. principle ముఖ్యసూత్రము = v. part = ప్రాణముతో కూడిన భాగము.

**vi-tal'ity, (వైట్యాలిటి)** *n.* vital force; power to live; జీవనము, ప్రాణము, చేతనత్వము, సజీవత్వము. strength or vigor of mind or body; మనో శరీర శక్తులు లేక చైతన్యము. energy; శక్తి.

**vi'tals, (వైటల్స్)** *n. pl.* the vital parts; the organs of the body that are essential for staying alive, for example the brain, heart, lungs, etc; జీవనస్థానములు, మర్మ(స్థాన)ములు, ఆయువుపట్టు.

**vi'tamin, vitamine,** ★★ **(విటమిన్)** *ns.* a natural substance found in food that is an essential part of what humans and animals eat to help them grow and stay healthy; ఆహార వస్తువులందలి ఆరోగ్య పోషకాంశము.

**vitascope, (విటాస్కోప్)** *n.* an early type of motion-picture projector; చలన చిత్ర ప్రొజెక్టరు యొక్క ప్రాథమిక రూపము.

**vitativeness, (విటేటివ్‌నెస్)** *n.* (in phrenology) love of life; జీవితముపైగల ప్రేమ.

**vitel'lus, (వైటలస్)** *n.* the yolk of an egg; గ్రుడ్డులోని పచ్చునిది, చందమామ, జెన.

**vi'tiate, (విషియేట్)** *vt.* to make (an argument, theory, proof, or the like) unconvincing or doubtful; చెఱచు, భ్రష్టుచేయు, చెడగొట్టు, పాడుచేయు చేసి సందిగ్ధత కలిగించు. to impair or injure the quality of; spoil; pollute; దుర్బలముచేయు. weaken; ఒక సిద్ధాంతము, వాదన, ఉపపత్తి వంటివానిని అహేతుకము

**vi'ti-ation, (విషియేషన్)** *n.* corruption; చెఱచుట, చెడిపోవుట. the act of vitiating; దుర్బలము చేయుట లేక అయిపోవుట. Vi'tious = Vicious.

**vi'treous, (విట్రియస్)** *a.* hard, shiny and transparent like glass; గాజు లేక అద్దము సం.

**vit'riform, (విట్రిఫామ్)** *a.* glasslike; having the structure or appearance of glass; vitreous; glasslike; గాజు లేక అద్దము వంటి.

**vit'rify, (విట్రిఫై)** *vt.* to change into glass or something like glass, గాజు లేక అద్దముగా చేయు. especially by fusion due to heat. –*vi.* to become changed into glass or something like glass; గాజు అయిపోవు.

**vit'riol, (విట్రియల్)** *n.* (white-) పాలు తుత్తము, (green) అన్నభేది, (blue–) any one of certain sulfates of metals, characterized by a glassy appearance, such as a sulfate of copper (blue vitriol), iron (green vitriol or copper), or zinc (white vitriol); మైలుతుత్తము. intense or bitter feeling; గాఢమైన చెడు భావన. very sharp speech or severe criticism; చాలా ఘాటైన విమర్శ, మాటలు.

**vitru'vian, (విట్రువియన్)** *a.* denoting a peculiar kind of convoluted scroll work; ఒక విధమైన జిలుగుపని సం. of, having to do with, or in the style of Vitruvius, a Roman architect and writer who lived in the first century B.C.; విట్రూవియస్ శైలికి సంబంధించిన.

**vit'ta, (విటా)** *n.* శిరోభూషణముగా చుట్టిన హారము, a garland for the head; a headband or fillet, especially as used by the ancient Greeks and Romans as a decoration of sacred things or persons; రంగుపట్టీ, (zoology, botany) a band or stripe of colour.

**vi-tu'perate, (వైచుపరేట్)** *vt.* abuse, censure; to scold very severely; find fault with in abusive words; నిందించు, తిట్టు, చీవాట్లు పెట్టు, దూషించు. revile; నిందించు.

**vi'tu'per-a'tion, (వైచ్యూపరేషన్)** *n.* bitter abuse in words; very severe scolding; నిందించుట, తిట్టుట, దూషించుట. cruel and angry criticism; క్రూరమైన కోపముతో కూడిన విమర్శ.

**vi-tu'perative, (వైచ్యూపరేటివ్)** *a.* abusive; నిందించెడు, తిట్టెడు. reviling; దూషణమైన.

**viva, (వీవ)** *int.* (long) live (the person or thing named).చిరంజీవి ! –*n.* a shout of applause or good will; మంచి అభిప్రాయముతో ప్రశంసవంటి చప్పట్లు. an oral examination.మౌళిక పరీక్ష.

**vi-va'cious,** (వైవేషస్) *a.* remaining alive for a long time; long-lived, lively; చురుకుగల, ఉల్లాసముగల, ఉత్సాహముగల. sprightly; animated; gay; చాలా కాలము బ్రతికిన, దీర్ఘాయువుగల.

**vi-vacity,** (వైవ్యాసిటి) *n.*sprightliness, liveliness; gaiety; animation, చుఱుకు, ఉల్లాసము, ఉత్సాహము.

**vi'varium** (వైవేరియమ్) *n* : a place artificially prepared for keeping animals or birds in the nearly natural habitat, జంతువులను గాని, పక్షులను గాని సాధ్యమైనంతగా వాటి సహజ పరిసరాలలో నివసించునట్లు తయారుచేసిన స్థలము.

**viva voce,** (వైవా వోస్) *adv. & a.* by word of mouth; orally; oral, నోటను, నోట జెప్పిన.

**vives,** (వైవస్) *n.pl.* inflammation and hard swelling of the submaxillary glands of a horse, గుల్లము మొ. జంతువులకు చెవిక్రింది గ్రంధులందు పుట్టెడు రోగము.

**viv'id,** ★ (వివిడ్) *a.* lucid, strikingly bright; brilliant; strong and clear; (సు) స్పష్టమైన, విశదమైన, పరిస్ఫుటమైన, strong and distinct; బలమైన, ప్రత్యేకమైన, very active or intense, చాలా చురుకైన, అతి,

**viv'idly,** (వివిడ్లి) *adv.* brightly, brilliantly; strongly and clearly, స్పష్టముగా, కాంతిగా.

**viv'ify,** (వివిఫై) *vt.* to give life or vigor to; quicken; animate; ప్రాణమిచ్చు, జీవముపోయు, to make more vivid, brilliant, or striking; enliven, ఎక్కువ స్పష్టత కలిగించు.

**viviparity,** (వివిపారిటి) *n.* the quality of being viviparous, సజీవ సంతానోత్పత్తి.

**vi-vip'arous,** (వివిపరస్) *a.* bringing forth live young, rather than eggs. Dogs, cats, cows, human beings and most mammals, and some other animals are viviparous; జరాయుజమైన, అండజమువలె గాక సజీవమైన శిశువును కను, (botany) reproducing from seeds or bulbs that germinate while still attached to the parent plant, తల్లి మొక్క నుంచి విడిపోకుండానే విత్తనములు, గడ్డల నుంచి మొలకెత్తు.

**viv'i-sec-tion,** (వివిసెక్షన్) *n.* the act or practice of operating on living animals for scientific study or experimentation, పరిశోధనార్థము జీవముతో నున్న జంతువులను కోయుట.

**vivisep'ulture,** (వివిసెపుల్చర్) *n.*burning alive, బ్రతికియుండగా పాతి పెట్టుట, కాల్పులు.

**vix'en,** (విక్సెన్) n. a she-fox; ఆడునక్క, a bad-tempered or quarrelsome woman; గయ్యాళి, shrew; termagant. [A. S. *fixen*, fem of *fox.*]

**vix'enish,** (విక్సెనిష్) *a.* ill-tempered; scolding, గయ్యాళియైన.

**'vizard** (విజ(ర్)డ్) *n* : a mask or disguise, ముఖం తొడుగు, మారు వేషము.

**viz'ier,** (విజీయ) *n.* minister; మంత్రి, ప్రధాని, a high government official in Moslem countries, especially in the former Turkish empire; minister of state, మహమ్మ దీయ దేశ రాజ్యములలో అతిపెద్ద ప్రభుత్వ ఉద్యోగి, ప్రాచీన టర్కీ రాజ్యములో దేశీయ వ్యవహార మంత్రి.

**vlie, vly,** (వ్లీ) *n.* a shallow pond which is sometimes dry; గుంట, a swamp or marsh; నీటి చెలమ, a pond or creek, కుంట.

**vo'cable,** (వొకేబల్) *n.* a word, especially as heard or seen without consideration of its meaning. మాట, శబ్దము, పదము, – *a.* that can be uttered. పలుకదగిన, మాట్లాడదగిన.

**vo'cab'ul**ary, ★ (వొక్యాబ్యులరి) *n.* a list of words, usually in alphabetical order, with their meanings, especially such a list at the back of a foreign-language text or grammar; glossary; శబ్ద సముదాయము, శబ్ద సంగ్రహము, dictionary; అకారాదిగా వ్రాసిన నిఘంటువు, all the words of a language; భాషలోని పదములు అన్నీ, the stock of characteristic expressions of any person or thing, ప్రత్యేక లక్షణములుగా, నిగూఢంగా ఉన్న అంశాలు,

**vocabulary entry,** (వొక్యాబ్యులరి ఎన్ట్రి) a word, term, or item entered in a vocabulary; పద సముదాయాలలో చేర్చబడిన పదము, any word or phrase in alphabetical order and defined in a dictionary, or any related word listed for identification under the word from which it is derived, భాషలోను, నిఘంటువులలోను చేరిన పదములన్ని, నైఘంటిక పదము,

**vo'cal,** ★ (వోకల్) *a.* of the voice; having to do with the voice or speaking; కంఠధ్వని సం., కంఠధ్వనిచేతనైన లేక ఉచ్చరింపబడిన, aroused to speech; inclined to talk freely; మాట్లాడుటకు ప్రోత్సాహము కల్గిన, స్వేచ్ఛగా మాట్లాడు ఇచ్ఛగల, active, especially in making known policy, desires, or other goals. విధానము, కోరికలు లేక ఇతర లక్ష్యాలను పొందవలెనను కోరికతో చురుకుగా ఉన్న, V. cords = స్వరతంత్రులు.

**vo'calist,** (వోకలిస్ట్) *n.* a person who sings; కంఠముతో పాడెడువాడు, గాయకుడు, a bird that sings; songbird; పాడునట్టి పక్షి, a person or thing that sings, పాడు వ్యక్తి,

**vo'cally, (వోకలి)** *adv.* in a vocal manner; with the voice; out loud; కంఠధ్వనితో, నోటిమాటగా, verbally; orally, మాటతో, మౌలికముగా,

**vo'ca'tion, (వొకేషన్)** *n.* a particular occupation, business, profession, or trade; వృత్తి, వ్యాపారము, ఉద్యోగము, పని, occupation; జీవనోపాధికి ప్రత్యేకమైన, ప్రత్యేక వృత్తి వ్యాపారము లేక వృత్తి, the persons who are engaged in some business or profession, ఒక వ్యాపారము, వృత్తిలో గలవారు,

**voc'ative, (వొకేటివ్)** *a.* (grammar) showing the person or thing spoken to.–*n.* సంబోధనం లేక పిలుచుటను తెలిపెడు, the vocative case, సంబోధనా విభక్తి,

**vo-cif'erate, (ఒసిఫరేట్)** *vi. & vt.* utter loudly, exclaim, to cry out loudly or noisily; shout; clamor, గట్టిగా లేక బిగ్గరగా అఱచు, బొబ్బరించి చెప్పు,

**vo-cif'er-ation, (ఒసిఫరేషన్)** *n.* clamor; a vociferating; noisy oratory, గట్టిగా అరచుట, అఱపు, బొబ్బరింత,

**vo-cif'erous, (ఒసిఫెరస్)** *a.*uttering loudly, loud and noisy; shouting; clamoring; అరచెడు, బొబ్బరించెడు, of the nature of, or characterized or accompanied by, loud speech or heated assertions, పెద్దగా అరచుట, తీవ్రంగా వాదించుకొనే స్వభావము గుణాలతో కూడిన,

**vogue, (ఓగ్)** *n.* popularity or acceptance. వ్యవహారము, వాడుక, లోకాచారము, –*a.* అలవాటులో ఉన్న, ప్రచారములో ఉన్న, fashionable; voguish. not in v. = ఆచరణలో లేని, Being long in v. = చాలా కాలమునుండి ఆచరణమునున్న.

**voice, ★★★ (వోయిస్)** *n.* a sound or sounds made through the mouth, especially by people in speaking, singing, or shouting; utterance; కంఠధ్వని, స్వరము, suffrage, opinion; అభిప్రాయము, అభిప్రాయమిచ్చు అధికారము, the sounds naturally made by a single person in speech or other utterance, often regarded as characteristic of the person and distinguishing him from others; ఒక వ్యక్తి స్వభావ సిద్ధముగా అతని స్వభావ రీత్యా తెలుపు మాటలు, పలికిన పలుకులు,, the quality or condition of the voice; కంఠధ్వని స్వభావము an expressed opinion, choice, or wish; తెలుపబడిన అభిప్రాయము, the means or agency by which something is expressed, represented, or revealed; ఒక విషయము తెలుపబడిన కారణము, general or common talk; సాధారణ సంభాషణ, పుకారు, rumor. – *v.t.* మాట్లాడు, పలుకు, to speak or utter (a word or sound). one v.= ఏకకంఠము, cracked v.భగ్నస్వరము. Active v.= కర్తృవాచకము. passive v. = కర్మవాచకము. Neutral v. = భావ వాచ్యము.

**voice box, (వాయిస్ బాక్స్)** *n.* the larynx, ధ్వని పేటిక, స్వర పేటిక,

**voice'less, (వోయిస్‌లిస్)** *a.* having no voice; lacking the power of speech; dumb; silent; mute; మాటలాడలేని, having no voice or vote, as in the control of something, అభిప్రాయమిచ్చు అదికారములేని,

**void, (వొయిడ్)** *a.* empty; vacant; ఉత్త, వట్టి, ఏమియులేని, destitute; ఏదేని లేకుండ ఉన్న, without legal force or effect; not binding in law; null; న్యాయచట్టము ప్రకారము బలములేని, దుర్బలమైన, నిరర్థకమైన, without effect; useless. –*n.* ఉపయోగము మాలిన, ఫలితములేని, an empty space; vacuum; శూన్యము, శూన్యస్థలము, feeling of emptiness or great loss. –*vt.* వట్టిదిగాన, గొప్ప నష్టంగా ఉన్నట్టి భావంగల, evacuate; ఉత్తదిగాజేయు, వట్టిదిజేయు, vacate; విసర్జించు, విడుచు, annul, to make of no legal force or effect; న్యాయ చట్టము ప్రకారము బలము లేకుండజేయు, to empty or clear (a room, place, receptacle, etc.) of something; ఖాళీచేయు, to free or rid of something, కొన్నింటిని లేకుండాచేయు.

**void'able, (వోయిడబల్)** *a.* capable of being made or declared void; that can be either voided or confirmed; తప్పించుకొనదగిన, విసర్జింపదగిన, capable of being given up, వదలివేయుటకు సామర్థ్యముగల,

**void'ance, (వోయిడన్స్)** *n.* the act or process of emptying out the contents of something; విసర్జనము, విడుచుట, త్రోపుడు, ejecting; ఒకదానియందలి వస్తువులను ఖాళీచేయుట, a vacancy, especially of an ecclesiastical office, చర్చి ఫాదరీవంటి ఉద్యోగమునకు ఏర్పడిన ఖాళీ.

**vo'lant, (వోలంట్)** *a.* flying; able to fly; ఎగిరెడు, nimble; quick. చురుకైన, వేగవంతమైన,

**volapuk, (వొలపక్)** *n.*an artificial language for international use, based chiefly on English, Latin, German, and other European tongues, invented about 1879 by Johann Martin Schleyer, a German priest, ప్రపంచమందు అందఱికిని సామాన్య ముగా తగునట్లు కూర్చిన భాష.

**vo'lar, (వోల(ర్))** *a.* of or having to do with the palm of the hand or the sole of the foot; palmar; ఉదర్యము, అరచేతికి లేక అరికాలికి సంబంధించిన, used in flying. ఎగురుటలో ఉపయోగించు, V. metacarpal, శలాకోదర్యమైన.

**vol'ary, (వోలరి)** *n.* a large enclosure for birds in which they have room enough to fly about, పిట్టలు ఎగురుచుట తిరుగుటకు అవకాశము గల పెద్ద పంజరము.

**vol'atile, (వోలటైల్)** *a.* evaporating rapidly at ordinary temperatures; changing into vapor easily; ఆవిరి అయ్యేడు, హరించిపోయెడు, lively; అత్యుల్లాసమైన, fickle, changing rapidly from one mood or interest to another; frivolous; చపలమైన, likely to break out into violence; explosive; హింసలోనికి మారిపోయెడు, readily vanishing or disappearing; transient, వెను వెంటనే, అదృశ్యము, కనిపించకపోవుట జరుగగా అంతర్ధానమగు.

**vol'a-til'ity, (వోలటిలిటి)** *n.* volatile quality or condition; ఆవిరి అయ్యేడు, హరించి పోయెడు, fickleness, అత్యుల్లాసముగా నుండు స్వభావము, చపలత.

**vol-can'ic, (వొల్క్యానిక్)** *a.* pert. to a vocano, of or caused by a volcano; having to do with volcanoes; అగ్ని పర్వత సం., characterized by the presence of volcanoes; అగ్నిపర్వతములు ఉన్నట్టి, like a volcano; liable to break out violently, అగ్నిపర్వతమువలె, తీవ్రముగా పగిలిపోవుటకు అవకాశము గల.

**vol-ca'no,** ★ **(వోల్‌కెయినో)** *n.* an opening or openings in the earth's crust at the top of and sometimes on the sides of a cone-shaped hill or mountain, connected to the interior of the earth by a funnel or crater through which steam, gases, ashes, rocks, and lava are forced out in periods of activity; a burning mountain; అగ్నిపర్వతము, a violent feeling or suppressed passion, తీవ్ర అభిప్రాయము లేక అణచబడిన కోరిక, తీరని కోరిక.

**volcanology, (వోల్కానొలజి)** *n.* the scientific study of volcanoes and volcanic phenomena, (అగ్ని పర్వత శాస్త్రము), అగ్నిపర్వతాలు, అగ్నిపర్వత ఘటలకు సంబంధించిన శాస్త్రీయ అధ్యయన శాస్త్రం.

**vol'itant, (వోలిటంట్)** *a.* having the power of flight; ఎగిరెడు శక్తిగల, characterized by flitting or flying to and fro, ఎగుర గలిగిన శక్తితో కూడిన,

**vol'i-tation, (వోలిటేషన్)** *n.* the act or power of flight; flying, ఎగురుట.

**vo-lition, (వోలిషన్)** *n.* the act of willing; decision or choice, మనస్సు, చిత్తము, ఇచ్ఛాశక్తి, సంకల్పశక్తి.

**vol'itive, (వొలిటివ్)** *a.* of or having to do with volition or the will; ఇచ్ఛాశక్తిగల,(grammar) expressing a wish or desire, కోరిక లేక యిచ్ఛను వ్యక్తపరచు.

**vol'ley, (వొలి)** *n.* a shower of stones, bullets, or other missiles; ఒకసారి వేయబడు గుండ్లు మొ.వి. in tennis - the hitting or return of a ball before it touches the ground; టెన్నిస్ క్రీడలో బంతి క్రిందపడక ముందే కొట్టుట, the flight of the ball in play before it has touched the ground; నేలను తగలకముందు బంతి టెన్నిస్ క్రీడలో గాలిలో ఉండుట, (in cricket) a ball bowled so that it strikes the wicket before bouncing; విసరిన బంతి నేలకు తగులక ముందే నేరుగా క్రికెట్ క్రీడలో వికెట్లకు తగులుట, something like rain or a shower, వర్షపాతము వంటిది, జడి,

**vol'ta'ic, (వొల్టాయిక్)** *a.* producing an electric current by chemical action; విద్యుచ్ఛక్తి సం., relating to, or discovered by Count Alessandro Volta, an Italian physicist, వోల్టా కనుగొన్న దానికి సంబంధించిన.

**vol'taism, (వోల్టాయిజ్మ్)** *n.* the branch of electrical science that deals with the production of an electric current by the chemical action of a liquid on metals, రసాయనచర్య చేత ఉత్పత్తి అగు విద్యుచ్ఛక్తిని గురించి తెలుపునది,

**voltameter, (వోల్టామీట(ర్))** *n.* a device for measuring the quantity of electricity passing through a conductor by the amount of electrolytic decomposition it produces, or for measuring the strength of a current by the amount of such decomposition in a given time, ఒక వాహకము గుండా ప్రయాణించుచున్న విద్యుచ్ఛక్తిని విద్యుద్విశ్లేషణ ద్వారా అది చేసిన విశ్లేషణ యొక్క పరిమాణము లేక విద్యుచ్ఛాలక బలమును అట్టి విశ్లేషణచే నియమిత సమయంలో జరుగు విఘటిత పదార్థములచే కొలుచు పరికరము.

**vol'unil'ity, (వొల్యూనిలిటి)** *n.*done, made, given, undertaken, or entered into, of one's own choice; సులభముగా తిరిగెడు లేక ఆడెడు గుణము తనంతట తానే తన యిష్ట ప్రకారమే జరిపిన, చేసిన లేక ఇచ్చినది, not forced or compelled; బలవంతములేని, ఒత్తిడిలేని, fluency, acting of one's own free will or choice, వాచాలత, వాగ్ధరి, వదరుబోతుతనము.

**vo'luble, (వొల్యుబల్)** *a.* talking or spoken easily and at length, revolving; సులభముగా తిరిగెడు లేక ఆడెడు, fluent, వాచాలుడైన, వాగ్ధరిగల, వదరుబోతైన,

**vol'ucine, (వొల్యుసిని)** *a.* like birds, పక్షులకు సం., పక్షివంటి,

**vol-ume,** ★★★ **(వాల్యూమ్)** *n.* ollection of printed or written sheets bound together to form a book; book; tome; పుస్తకము, సంపుటము, సంచిక, c a roll of parchment, papyrus, rice paper, or the like, containing written matter (the ancient form of a book); scroll; roll, coil; చుట్ట, space occupied, as measured in three dimensions; bulk, size, or dimensions expressed in cubic units; ఘనపరిమాణము an amount; quantity; పరి మాణము, రాశి, the amount of sound; ధ్వని పరిమాణము, fullness of tone, కంఠస్వరము యొక్క పూర్తి ధ్వని,

**vo-lu'minous, (వాల్యుమినస్)** *a.* forming or filling a large book or many books; అనేక సంపుటములుగా నున్న, పెద్ద విస్తారమైన, writing much; అనేక గ్రంథములు వ్రాసిన, of great size or volume; very bulky; large; గొప్ప ఆకారము, పరిమాణముగల, చాలా లావైన, పెద్ద, full of or containing many coils, convolutions, or windings, పూర్తి చుట్టలతో లేక అనేక చుట్టలుగల లేక అనేక చుట్లు ఉన్న.

**vol'untarily, (వొలంటరిలి)** *adv.* of one's own choice; without force or compulsion, స్వచ్ఛందముగా, తనకు తానే, తనంతటతానే, స్వేచ్ఛా పూర్వకముగా.

**vol'untary,** ★★ **(వొలంటరి)** *a.* done, made, given, undertaken, or entered into, of one's own choice; not forced or compelled; స్వేచ్ఛాపూర్వకమైన, తానకుతానే చేసెడు, ఇతరుల ప్రోద్బలముచేతకాని, spontaneous; అయత్నకృతముగా, intentional, able to act of one's own free will; బుద్ధిపూర్వకమైన,controlled by the will. *–n.* తన మనస్సును అనుసరించి, anything done, made, given, or entered into, of one's own free will, స్వచ్ఛందముగా చేసిన ఇచ్చినది లేక ప్రవేశించినట్టిది.

**vol'un-teer',** ★★ **(వొలంటీయ(ర్))** *n.* a person who serves without pay. *–vt.* (జీతము లేకుండ) తనకు తానే ఒక కొలువులో ప్రవేశించినవాడు, ఉమేదువారు, to offer to do, undertake, give, or show (some-

thing) without being asked; అడుగబడకుండ తనకు తానే ఒక కార్యములో ప్రవేశించు, to tell or say voluntarily. —*vi.* స్వచ్ఛందముగా చెప్పు, to offer one's services of one's own free will, అడుగబడకుండ తనకుతానే పోవు లేక చేయబోవు.

**vo-lup'tuary, (వొలప్చ్యుయరి)** *n.* sensualist; ఇంద్రియ సుఖాసక్తుడు, a person who cares much for luxurious or sensual pleasures. –*a.* భోగనిరతుడు, of or having to do with luxurious or sensual pleasures, ఇంద్రియ సుఖములకు లేక భోగములయందు ఆసక్తిగల.

**vo-lup'tuous, (వొలప్చుఅస్)** *a.* inclined or devoted to a luxuries sensual life; ఇంద్రియ సుఖాసక్తిగల, caring much for the pleasures of the senses;sensual; భోగనిరతుడైన, ఇంద్రియ సుఖపారాయణుడైన, sensual in appearance; ఇంద్రియ సుఖకరమైన, ఇంద్రియ సుఖేచ్ఛ పుట్టించెడు, suggestive of sensual pleasure by fullness and beauty of form, కామము పుట్టించెడు.

**volute', (వల్యూట్)** *n* a spiral or twisted thing or form; (గచ్చుపనిలో) ఆవర్తములు గల మడత రూపు, a spiral scroll, a kind of spiralshell; ఆకారము, ఆవర్తముగల గుల్ల, శంఖము (zoology) a turn or whorl of a spiral shell, శంఖాకారపు నత్తగుల్లయొక్క ఒక ఆవర్తనము.

**volu'tion, (వల్యూషన్)** *n.* a rolling or winding; twist; convolution; spiral turn; whorl; పైకి చుట్టుకొనుచు పోవుట, a set of whorls, as of a spiral shell, శంఖాకారపు నత్తగుల్ల వంటి ఒక సమితి ఆవర్తనములు.

**vol'vulus, (వోల్వ్యులస్)** *n.*a twisting of the bowel so as to cause intestinal obstruction, పేగు మెలిపడి మూసికొనిపోవుట.

**vo'mer, (వోమ(ర్))** *n.* (in man) a bone forming a large part of the nasal septum (partition between the nostrils) and having the shape of a plowshare; ముక్కుచెరమల నడిమియెముక, (in most vertebrates) a bone of the skull in or near the noseముక్కులోపల లేక దగ్గర ఉండు పుఱ్ఱెలోని ఎముక,

**vom'it, ★ (వోమిట్)** *vi. & vt.* to throw up what has been eaten; వాంతిచేయు, కక్కు, డోకు, expel the contents of the stomach through the mouth; వమనముచేయు, spew. –*n.* కక్కు the act of vomiting; వాంతియైనది, కక్కబడినది, the substance thrown up from the stomach by vomiting, వాంతిచేత కడుపులో నుండి పైకి నెట్టివేయబడినది.

**vom'iting,vo-mi'tion, (వోమిటింగ్, వోమిషన్)** *n.* to bring food from the stomach back out through the mouth, వాంతి చేయుట, వాంతి, వమనము.

**vom'itive, (వోమిటివ్)** *a.* emetic, causing vomiting, వమనకరమైన.

**vo-ra'cious, (వొరేషస్)** *a.* eating much; తిండిపోతైన, greedy in eating; అధికమైన, ravenous; ఆకలిగల, very eager; unable to be satisfied, ఆశనాతురము గల, చాలా ఆసక్తిగల, తొందరగా సంతృప్తి చెందని.

**vo-ra'ciously, (వొరేషస్లి)** *adv.* greedily, ఆశతో, ఆత్రముగా,

**vo-rac'ity, (వొర్యాసిటి)** *n.* gluttony; ఆశనాతురత, the quality or state of being voracious; తిండిపోతుతనము voracious behavior; అధికమైన ఆకలి, voracious nature; greediness, ఆబ.

**vorag'inous, (వొరాగినస్)** *a.* pert. to a whirlpool, సుడి సం.

**vora'go, (వొరాగో)** *n.* a gulf, సింధుశాఖ.

**vor-tex, (వోటెక్స్)** *n.* a swirling mass of water that sucks in everything near it; whirlpool; eddy; నీరు మొ. వానియందలి సుడి, whirl-wind, a violent whirl of air; cyclone, సుడిగాలి.

**vor'tical, (వోటికల్)** *a.* like a vortex; moving in a vortex; whirling around, సుడివంటి.

**vo'taress, (వొటారస్)** *n.* somebody who has taken a vow to dedicate her life to religious worship or service; భక్తురాలు, a woman votary, దాసురాలు.

**vo'tary, (వోటరి)** *n.* a person who is devoted to a particular religion or to some form of religious worship; devotee; భక్తుడు, దాసుడు, ఉపసాకుడు, a devoted admirer or adherent to some person, cause, or institution. –*a.* అభిమాని, consecrated by a vow, మ్రొక్కు బడి చేసిన.

**vote, ★★★ (వోట్)** *n.* opinion, suffrage; అభిప్రాయము, ఇష్టము, సమ్మతి, what is expressed or granted by a majority of voters; ఎక్కువమంది ఓటర్లచేత అనుమతించబడినది, a formal choice made in an election or at a meeting in order to choose somebody or decide something; ఒక ఎన్నిక పద్ధతి ప్రకారము ఒకరిని ఎన్నుకొనుట లేక ఒక విషయమును అంగీకరించుట, a voter; ఓటు వేయు వ్యక్తి, an ardent wish or desire; గాఢమైన కోరిక లేక ఆశ, a prayer. –*vi.* ప్రార్థన, to give or cast a vote. –*vt.* అభిప్రాయము తెలుపు, సమ్మతిని దెలుపు, to elect, enact, establish, or ratify, by vote; అనుకూలాభిప్రాయమిచ్చి నియమించు లేక యిచ్చు, కోరుకొను, నిర్ణయించు, నిశ్చయించు, to declare, especially by general consent; సాధారణాభిప్రాయముతో నిశ్చయించు, to propose; suggest, ప్రతిపాదించు, సలహా ఇచ్చు.

**vot'er, ★★ (ఓట(ర్))** *n.* a person who votes; (ఓటును) వరణమిచ్చి ఒకరి నెంచుకొనుటకు గాని, తన సమ్మతి తెలుపుటకుగాని అధికారము గలవాడు, a person who has the right to vote, ఓటువేయు హక్కుగల వ్యక్తి.

**voting machine, (ఓటింగ్ మెషిన్)** a mechanical device for registering and counting votes, ఓట్లను నమోదు చేయుటకు లెక్కపెట్టుటకు వీలైన యంత్రము, ఓట్లువేయు యంత్రము.

**vo'tive, (వోటివ్)** *n.* elector; made up or expressive of a vow, desire, or wish, అభిప్రాయమిచ్చు, అధికారము గలవాడు.

**vouch, (వౌచ్)** *vt. & vi.* to be responsible; give a guarantee (for), సాక్ష్యమిచ్చు, రూఢిపఱచు, స్థిరపఱచు.

**vouch'er,** **(వౌచ(ర్))** *n.* a person or thing that vouches for something; సాక్ష్యము చెప్పువాడు, a written evidence of payment; receipt. Canceled checks returned to a person from his bank are vouchers; నిదర్శనము కొఱకైన లిఖితము, లెక్క పుస్తకము, చీటి, దస్తావేజు మొ. నిదర్శనము, a person summoned into court to give warranty of a title, న్యాయస్థానములోనికి ఒక హక్కును గురించిన నిదర్శనమును ఇచ్చుటకు పిలిపించబడిన వ్యక్తి.

**vouch'safe',** **(వౌచ్‌సేఫ్)** *vt.* to be willing to grant or give; deign (to do or give); deign; దయచేయు, అనుగ్రహించి యిచ్చు, కృపతోనిచ్చు, to guarantee as safe; secure; assure, భద్రతకు హామీ ఇచ్చుటకు, సురక్షితము, హామీ.

**vouch-safe'ment,** **(వౌచ్‌సేఫ్‌మెంట్)** *n.* the act of vouchsafing, దయచేసి యిచ్చుట, ప్రసాదించుట.

**voussoir',** **(వూస్వార్)** *n.* one of the wedgelike stones which form part of an arch, ధనురాకారముగా కట్టిన ద్వారోర్ధ్వ భాగమందు బిగించిన చెక్కుడురాళ్లలో ఒక రాయి.

**vow,** **(వవ్)** *n.* a promise made to God; మ్రొక్కు, మ్రొక్కుకొనుట, a solemn promise; వ్రతము, దీక్ష, నియమము, ప్రతిజ్ఞ, శపథము, solemn declaration or affirmation; గంభీర ప్రకటన లేక శపథము, asseveration. *–vi.* ప్రమాణ పూర్వకంగా ప్రకటించుట, make a vow. *–vt.* మ్రొక్కుకొను, మ్రొక్కుబడి చేసుకొను, వ్రతముపట్టు, ప్రతిజ్ఞ లేక శపథము చేసికొను, to make a vow to do, give, get, or the like; మ్రొక్కుకొని యిచ్చు లేక చేయు, శపథము చేయు, to dedicate; అంకితము చేయు, to declare earnestly or emphatically, నిశ్చయముగా ప్రకటించు.

**vow'el,** ★ **(వౌల్)** *n.* any speech sound produced by not blocking the breath with the lips, teeth, or tongue, with the vocal cords generally but not necessarily vibrating; అచ్చు, స్వరము, ప్రాణము, a letter that stands for such a sound, అచ్చు అక్షరము.

**vox,** **(వోక్స్)** *n.*voice; sound; word; expression, వాక్కు.

**'vox 'populi** **(వాక్స్‌పాప్యులి also వాక్స్ పాప్యులై)** *n* : public opinion as represented by informal statements, comments etc., ఇష్టాగోష్ఠిగా చేసే ప్రకటనలు, వ్యాఖ్యల ద్వారా తెలిసే ప్రజాభిప్రాయము.

**voy'age,** ★ **(వోయిజ్)** *n.* a journey or travel by water; cruise; సముద్రయానము, సబురు, a journey or travel through the air or through space; విమానయానము, అంతరిక్ష యానము, a written account of a voyage; book describing a voyage (often used in the plural in book titles). – *v.i.* ఒక యాత్ర యొక్క వ్రాతపూర్వక వివరణ, యాత్రను వర్ణించు పుస్తకము, to make or take a voyage or voyages; go by sea or air. *–vi.* యాత్ర లేక యాత్రలు చేయు, to cross or travel over; traverse, సముద్రయాత్రచేయు, ఓడపైపోవు.

**voy'ageable,** **(వోయిజబుల్)** *a.* navigable, that can be voyaged over, ఓడలు పోదగిన.

**voy'ager,** **(వొయేజ(ర్))** a person who makes a voyage; traveler, సముద్ర యాత్ర చేయువాడు, ఓడ ప్రయాణము చేయువాడు.

**vul'can,** **(వల్‌కన్)** *n.* the Roman god of fire and metalworking, the husband of Venus. The Greeks called him Hephaestus, అగ్నిదేవుడు,

**'vulcanite** **(వల్కనైట్)** *n* : a hard black rubber which can be treated with heated sulphur to increase its strength, సల్ఫర్‌తో కలిపి వేడిచేసి దృఢంగా చేయబడిన గట్టి రబ్బరు.

[vulcanite is used in tyre treads]

**vul'gar,** **(వల్గ(ర్))** *a.* of, belonging to, or comprising the common people' plebeian; సామాన్యజన సం., పామరజన సం., commonly or customarily used by the people of a country; ordinary; vernacular; coarse, rude, అసభ్యమైన, గ్రామ్యమైన, గ్రామ్యమైన, నీచమైన, మోటైన, indecent. v. fraction = బూతు.. *–n.* సామాన్య భిన్నరాశి the vernacular, సామాన్యప్రజ, పామరజనము.

**vul'garism,** **(వల్గరిజ్మ్)** *n.* a word, phrase, or expression used only by ignorant or careless persons; గ్రామ్యశబ్ద ప్రయోగము, vulgar character or action; vulgarity; అనాగరికమైన నడవడి, a vulgar expression; అసభ్య పదప్రయోగము, coarse or obscene word or phrase, మోటైన, అశ్లీల పదము లేక వాక్యాంశము.

**vul-garity,** **(వల్గారిటి)** *n.* coarseness, a lack of fineness of feeling; lack of good breeding, manners, or taste; coarseness; అసభ్యత, గ్రామ్యత, నీచత్వము, మోటుతనము, a thing done or said that shows vulgarity; vulgar act or word, అశ్లీలంగా మాట్లాడిన మాట, చేసిన చేత.

**vul'garly,** **(వల్గార్లి)** *adv.* showing a lack of good breeding, manners, or taste, సాధారణముగా, మోటుగా.

**'vulnerable** **(వల్‌నరబల్)** *adj* : that can be wounded or injured, గాయపరచటానికి, హాని కలుగచేయటానికి వీలైన. 2. sensitive to criticism, విమర్శను తీవ్రంగా పరిగణించునట్టి.

**vul'nerary,** **(వల్నరరి)** *a.* used for or useful in healing wounds; curative. *–n.*గాయము పడదగిన, హాని పొందదగిన, దెబ్బ తాకెడు, వజ్రదేహముకాని, భేద్యమైన, a vulnerary plant or remedy, గాయము పడతగిన మొక్క లేక విరుగుడు,

**vul'pine',** **(వల్పైన్)** *a.* of or like a fox; నక్క సం., cunning; sly, జిత్తులమారియైన.

**vul'ture,** **(వల్చ(ర్))** *n.* a large bird of prey related to the eagles, falcons, and hawks, that eats the flesh of dead animals; ఒక జాతి గ్రద్ద, person that preys upon another; ఇతరులపై ఆధారపడి జీవించేవాడు, greedy; దురాశ గల, ruthless person, కరుణలేని, జాలిలేని వ్యక్తి,

**vulva,** **(వల్వా)** *n.* the external genital organs of the female, యోని, స్త్రీ యొక్క మర్మావయవము, స్త్రీ జననాంగము.

**vy'ing,** **(వైయింగ్)** *pr. p.* of *vie.* to strive for superiority; ఉన్నతస్థానము, ఆధిక్యము కొరకు స్పర్ధ వహించు, contend in rivalry; విరోధముతో పోటీపడు, compete, పోటీలో పాల్గొను.

**W,** **(డబ్ల్యూ)** *(pl. W'S or WS) n.* 1) the twenty third letter of the modern English alphabet, ఆధునిక ఆంగ్లభాష వర్ణమాలలో 23వ అక్షరము.

**wabbit,** **(వాబిట్)** *adj.* 1) weary and exhausted, అలసిపోయి, డస్సిన.

**wab'ble,** **(వాబల్)** *vi.* 1) to move unsteadily from side to side, ఊగు, సంశయించు. 2) to shake or quiver, కంపించు, వణకు. 3) tremble, ఊగిపోవు.

**'wacky** **(వ్యాకి)** *adj* : 1) crazy, పిచ్చి వ్యామోహములు గల. *n* : a crazy person, పిచ్చి వ్యామోహం గల వ్యక్తి.

**wad,** **(వొడ్)** *n.* 1) a round plug of leather, felt, cardboard, jute, or the like, used to hold the powder and shot in place in a gun or cartridge, గుండుకు బదులుగా తుపాకిలోవేసి దట్టించు చింకి కాకితము మొ. వాని, ఉండ. 2) a tight roll; compact bundle or mass, గట్టిగా చుట్టిన చుట్ట, బాగా గట్టిగా ఉన్న చిన్న చుట్టిన వస్తువు. 3) a large bundle of paper money, కాగితపు కరెన్సీ నోట్ల యొక్క పెద్ద కట్ట. 4) a bundle of hay or straw, especially a small one, చిన్న ఎండుగడ్డిమోపు. *–v.t.* 5) to make into a wad; press into a wad, కట్టగా కట్టు, కట్టగా అదుము. 6) to pad for fullness; fill out with padding; stuff, సంపూర్తిగా ఉండటానికి అదుము, అదిమిన దానితో నింపు. 7) to place a wad in (a gun barrel), అదిమిన ఉండను తుపాకి గొట్టంలో పెట్టు. 8) to fill (an opening) with a wad; stop up, ఉండతో రంధ్రాన్ని లేక ఖాళీని నింపు. – *v.i.* 9) to become pressed into a wad, ఉండగా, గట్టిగా అదుము.

**wada, vada,** **(వడ)** 1) a fried lentil or black gram, గారె, వడ. 2) cake of small size eaten as a popular snack particularly in South India, (అలచందలు, బొబ్బర్లు, మినుములు మొ.వాని పిండితో చేసెడు వంటకము)

**waddle,** **(వాడిల్)** *vi.* 1) toddle; to walk with short steps and an awkward, swaying motion, as a duck does, ఊగుచు వికారముగ నడుచు, చిన్న అడుగులతో, బాతువలె ఊగుతూ నడచు.

**wade,** **(వేడ్)** *vi.* 1) to walk through water, snow, sand, mud, or anything that hinders free motion, నీళ్ళు ఇసుక మొ. వానిలో కష్టముతో నడచు. 2) to make one's way with difficulty, ప్రయాసముతో మెల్లగా సాగిపోవు. 3) to make one's way; proceed; go, నడచు, ముందుకుపోవు, వెళ్ళు. 4) to do something with difficulty, చేయలేక జరిగించు. [AS.akin to L. *vadere*, to go, *walk*, *vadum*, ford.]

**wad'i, wad'y,** **(వేడి)** *n.* 1) the dry bed of a torrent, ఎండిపోయిన ఏటిగర్భము. 2) the stream or torrent running through such a ravine, పల్లంలోంచి ప్రవహించే నీటి ప్రవాహం. 3) a usually dry valley or ravine, especially in Arabia or North Africa, through which a stream flows during the rainy season, అరేబియాలోను ఉత్తర ఆఫ్రికాలోను వర్షాకాలంలో ప్రవహించే ఎండిపోయిన నీటి ప్రవాహపు గాడి.

**wa'fer,** **(వేఫ(ర్))** *n.* 1) a piece of wax, gelatin, sticky paper, or dried paste, used as a seal or fastening, జిగటగల పిండి మొ. వి చేర్చి సికా వేయుటకు చేసిన చిన్న బిళ్ళ. 2) a very thin cake or biscuit, sometimes flavored or sweetened, సువాసన ద్రవ్యాలు చేర్చి తియ్యగా చేసిన పలుచని బిస్కట్టు. 3) a thin piece of candy, chocolate, or medicine, పలుచని తీయని బిళ్ళ, చాకోలేటు లేక మందు.

**waffle iron,** **(వేఫల్ అయిరన్)** *n.* 1) an appliance having hinged indented plates that impress a grid pattern into waffle batter as it bakes, రొట్టెల పెనము. కొక్కాలతో గతుకులు పెట్టబడి జాలమువలె తయారుచేసిన రొట్టెలు కాల్చుకొనే పెనం వంటి పరికరము.

**waft,** **(వాఫ్ట్)** *vi & vt.* 1) float, to carry over water or through air, నీళ్లు గాలి మొ. వానిలో పోవు, కొట్టు కొను పోవు. 2) to transport or transfer very quickly or as if by magic, ఇంద్రజాలం వలె చాలా వేగంగా వేరే చోటుకు చేరవేయు లేక రవాణాచేయు. – *v.i.* 3) to blow gently; stir, నెమ్మదిగా ఊదు, కలియు. – *n.* 4) a breath or puff of air, wind, or scent, ఉఫ్ఫుఅని వదలిన శ్వాస. 5) a waving movement; అలవంటి కదలిక, wave, ఊపిన కదలిక.

**wag,** **(వ్యాగ్)** *vt.* 1) to cause to wag, ఆడించు, కదలించు, ఊచు. 2) to move (the tongue) in talking, as in gossip or idle chatter, ఉబుసుపోక లేక కాలక్షేపానికి మాట్లాడేటప్పుడువలె (నాలుకను) ఊపు. – *vi.* 3) to move from side to side or up and down, అటు ఇటు లేక పైకి క్రిందకు ఊపు. 4) to move busily in talking, మాట్లాడేటప్పుడు కదలు. 5) to sway as one moves or walks; waddle or totter, నడచునప్పుడు లేక కదిలేటప్పుడు ఊగు. *–n.* 6) a person who is fond of making jokes or of clowning, హాస్యగాడు. 7) jocular fellow, హాస్యానికి చిలిపి పనులు చేయువాడు. 8) wit, హాస్యోక్తి. 9) joker, హాస్యమును చూపువాడు. 9) a wagging motion, ఊగే కదలిక.

**wage,** **(వేజ్)** ★★★ *vt.* 1) carry on (to w. war), చేయు. 2) wager, పందెమిడు, ఒడ్డు. 3) to hire, అద్దెకు తీసుకొను. 4) to pledge; gage; bet, తాకట్టు పెట్టు,

పందెము కాయు. – *v.i.* 5) to struggle; fight, పెనుగులాడు, పోట్లాడు. –*n.* 2) an amount paid for work, కూలిడబ్బులు. 3) something given in return, ప్రతిఫలముగా ఇచ్చినది. 4) recompense; reward, లోటు భర్తీచేయు. 5) a pledge; gage; bet, ప్రతిజ్ఞ, పందెము.

**wa'ger, (వేజ(ర్))** *n.* 1) the act of betting; bet, stake, పందెము. 2) a subject of betting, ఒడ్డబడినది, పందెము యొక్క విషయము. 3) a solemn undertaking, దృఢంగా ప్రతిజ్ఞ చేసినది. 4) pledge, ప్రతిజ్ఞ. 5) a promising, especially to act or accept an outcome, ఫలితాన్ని ప్రతిజ్ఞాపూర్వకంగా వాగ్దానం చేసినది. –*vt. & vi.* 6) to bet; gamble, ఒడ్డు, పందెమువేయు. 7) to offer to prove one's sureness or trust by wagering, పందెం ద్వారా నమ్మకాన్ని దృఢ విశ్వాసాన్ని నిరూపించు.

**wa'ges, (వేజస్)** *n.* 1) an amount paid for work, జీతము. 2) hire, కూలీ.

**wage drift, (వేజ్‌డ్రిఫ్ట్)** *n.* 1) (economics) an upward movement of wages resulting in an increase in average earnings over the official average wage rates of a country, వేతనాభివృద్ధి.

**wage earner, (వేజ్ ఎర్నర్)** *n.* 1) a person who works for wages, వేతన జీవి, జీతము పొందువాడు. 2) a person who receives remuneration for work of any kind, ఏరకమైన పనికైనా వేతనము పొందు వ్యక్తి. 3) one who is employed, ఉద్యోగి, ఉద్యోగము చేయువాడు.

**wage freeze, (వేజ్‌ఫ్రీజ్)** *n.* 1) a fixing of wages and salaries, as by government decree, వేతన స్తంభన.

**wage scale, (వేజ్ స్కేల్)** *n.* 1) a schedule of wages paid to workers performing related tasks in an industry or shop, ఒకపరిశ్రమలో గానీ, దుకాణములోగానీ సంబంధించిన పనులుచేసే కార్మికులకు ఇచ్చే కూలీలను సూచించే పట్టిక. 2) a particular employer's wage schedule, ఒక ప్రత్యేక ఉద్యోగి యొక్క జీతాల పట్టిక.

**wage slave, (వేజ్ స్లేవ్)** 1) a worker whose labour and dependence on wages is regarded as a form of slavery, వేతన బానిస.

**wag'gery, (వాజరి)** *n.* 1) pleasantry, హాస్యము. 2) the act or habit of joking, ఛలోక్తులు విసరు. 3) playing pranks, or clowning, drollery; jocularity, హాస్యపు పనులు చేయు. 4) a joke, హాస్యోక్తి.

**waggish, (వాగిష్)** *a.* 1) fond of making jokes, హాస్యము చేసెడు. 2) jocular, frolic-some, ఎగతాళిచేసెడు.

**wag'gon, wag'on, (వ్యాగన్)** *n.* 1) four-wheeled vehicle for carrying heavy loads, such as loads of farm produce or timber, or of military equipment or supplies, పెద్దబండి, శకటము. 2) any one of various other four-wheeled vehicles, such as a baby carriage or a child's toy cart, ఏవైనా నాలుగు చక్రాలుండు ఇతర విధమైన బండి. 3) a tray on wheels for serving food or drinks, ఆహారము, శీతల పానీయాలు సరఫరా చేసే పళ్ళానికి నాలుగు చక్రాలు బిగించిన బండి. 4) an automobile; స్వయం చాలిత వాహనం, మోటారు వాహనం. a chariot, రథము, –*vt. & vi.* 5) to carry in wagons; transport by wagon, పెద్ద బండిపై సరకులు పంపు లేక తీసికొనిపోవు. [Du., connected with 'weight', cog. Sk. *vah*, L. *vehere*, to carry; lit-'what carries.']

**wag'onage, (వ్యాగనిజ్)** *n.* 1) the hire charges for a wagon, బండికూలి.

**wag'oner, (వ్యాగన(ర్))** *n.* 1) a person who drives a wagon, especially for a livelihood, సరకుల బండి తోలువాడు. 2) the driver of a chariot (especially in mythology), సారథి, రథమును నడుపువాడు.

**wagonette, (వ్యాగనెట్)** *n.* 1) a four-wheeled carriage, open or with a removable top, with a seat in front running crosswise and two lengthwise seats facing each other, ఎదురెదురుగా రెండు, కూర్చొనే ఆసనములుండి మడచివేయ గలిగిన కప్పుతో ఉండు నాలుగు చక్రాల బండి.

**wagon train, (వ్యాగన్‌ట్రెయిన్)** *n.* 1) a group of wagons traveling along in a line one after another, especially one carrying a company of settlers, బండ్ల సమూహములు వరుసగా పోతూ ప్రయాణీకులను ముఖ్యంగా వలసలు పోయేవానిని తీసుకొనిపోయే వాహనము. 2) a convoy of wagons carrying military supplies; military supply train, సైనిక దళాలకు ఆహార పదార్థాలు, ఆయుధాలను తీసుకొనిపోయే వాగన్ల వరుస.

**wag'tail, (వ్యాగ్‌టెయిల్)** *n.* 1) any one of various small birds that have a slender body with a long tail that they habitually move up and down, మందపిచ్చుక, కాటుక పిట్ట. 2) the ovenbird, ఒక విధమైన అగ్ని పక్షి.

**waiata, (వ్యాయిట)** *n.* 1) (in New Zealand) a native song, స్థానిక గీతము.

**waif, (వేయిఫ్)** *n.* 1) any item like money or things whose owner is unknown, ఎవరిదో తెలియనట్టి దొరకిన సొత్తు. 2) person without home or friends, especially a homeless or neglected child, ఇల్లు స్నేహితులులేని వ్యక్తి, నిర్లక్ష్యము

చేయబడిన పిల్లవాడు. 3) anything without an owner; stray thing or animal, స్వంతదారు తెలియని జంతువు, వస్తువు ఏదైనా. 4) goods stolen and abandoned by a thief in his flight, దొంగతనం చేసి పారిపోతూ వదలివేసిన వస్తువులు.

**wail,** (వెయిల్) *n.* 1) a long cry of grief or pain, ఏడ్పు, రోదనము, శోకము, దుఃఖించుట. 2) any prolonged, bitter complaining; whine, చాలాసేపు, తీవ్రముగా ఏడ్చే ఏడుపు. *–vi. & vt.* 3) to utter (as a wailing cry or bad news), ఏడ్చు, రోదనముచేయు. 4) to grieve for or because of; bewail, ఎందుకో విలపించు, దుఃఖించు.

**wailful,** (వెయిల్‌ఫుల్) *adj.* 1) mournful; plaintive, విచారకరమైన.

**wail'ingly,** (వెయిలింగ్‌లీ) *adv.* 1) in a long loud high pitched crying or weeping manner, ఏడ్పుతో, ఏడ్చుచు.

**wain,** (వెయిన్) *n.* 1) wagon, a wagon, especially a farm wagon or cart, పెద్ద సరకుల బండి.

**wain'scot,** (వెయిన్‌స్కాట్) *n.* 1) a lining of wood on the walls of a room, గోడలకు తాచిన కొయ్య పలక. *–vt.* 2) to line (the walls of a room), especially with wood, గోడలకు పలకలు తాచు.

**wain'scoting,** (వెయిన్ స్కాటింగ్) *n.* 1) a lining of wood on the walls of a room, గోడలకు తాచు కొయ్య పలకలు.

**waist,** (వెయిస్ట్) ★★ *n.* 1) the part of a person's body between the ribs and the hips, నడుము, మధ్యము, కటి ప్రదేశము. 2) a garment or part of a garment covering the body from the neck or shoulders to the hips; shirtwaist, blouse, or bodice, గొంతునుంచి భుజములు, అక్కడి నుంచి తుంటి వరకు కప్పుచుండు ఉడుపు లేక ఉడుపులోని భాగము. 3) the slender part of the abdomen of various insects, such as wasps, ants, and some flies, అనేక కీటకాల కడుపు భాగంలోని మెత్తని భాగము.

**waist'band,** (వెయిస్ట్‌బాండ్) *n.* 1) a band around the waist, నడికట్టు, దట్టి, కాసెకోక.

**waist'cloth,** (వెయిస్ట్ క్లాత్) *n.* 1) a piece of cloth worn around the hips and between the thighs by natives, especially men, of warm countries, often as the only garment, నడుమున కట్టుకొను బట్ట.

**waist'coat,** (వెయిస్ట్ కోట్) *n.* 1) a man's vest, చేతులులేని లోపల తొడిగికొను చిన్న చొక్కా, అరచట్ట, కుబుసము. 2) an elaborate garment, with or without sleeves, formerly worn by men, so as to show under the doublet, పాతకాలంలో పెద్దచేతులు గల లేక చొక్కావంటి ఉడుపు.

**wait,** ★★★ (వెయిట్) *vi.* 1) to stop doing something or stay until someone comes or something happens, కాచుకొనియుండు, కనిపెట్టుకొని యుండు. 2) to defer or suspend, as speech or action; hold up going on (for), చర్యను, మాటలతో విభేదించు, తాత్కాలికముగా నిలిపివేయు. 3) to act as a servant; change plates, pass food, or attend the wants of persons at table. w. on or upon, సేవకునిగా పనిచేయు. *–vt.* 4) to wait for, కాచియుండు, ఎదురుచూచు, 5) await; నిరీక్షించు. 6) to delay or put off, ఆలస్యముచేయు, ప్రక్కన బెట్టు. 7) to accompany or attend as an escort; escort.రక్షకునిగా వెంటపోవు, *–n.* 8) ambush, పొంచిదాగియుండుట, 8) the act or time of waiting, మాటు. కాచుకొని యుండుట. 9) delay, ఆలస్యము. 10) the time of an audience's waiting between acts, or of an actor's waiting between appearances on stage, నాటకములలో రెండు అంకముల మధ్య ప్రేక్షకులు కాచుకొని కూర్చొను కాలము, 11) a watchman or sentry; కాపలాదారు, sentinel, lie in w. = హఠాత్తున పైబడుటకు దాగియుండు.

> **NOTE** : *Wait* and *await* are commonly used in the same sense of staying up. But *await* is more used in transitive senses and can be substituted with *wait for.*
> I will be awaiting your arrival or I will be waiting for your arrival.

**wait'er,** (వెయిట(ర్)) ★ *n.* 1) a person who waits, దగ్గఱ కనిపెట్టుకొనియుండు సేవకుడు. 2) a man who waits on table in a hotel or restaurant, ఫలహారశాలలో, హోటలులో సేవల కొరకు కనిపెట్టుకొని ఉండువాడు. 3) a tray for carrying dishes; తబుకు, తట్ట, a watchman, కాపలాదారు.

**wait'ress,** (వెయిట్రిస్) ★ *n.* 1) a woman who waits on table in a hotel dining room or a restaurant, దగ్గఱ కనిపెట్టుకొని యుండు సేవకురాలు.

**waive,** (వెయివ్) *vt.* 1) to give up (a privilege, right, or claim); do without; relinquish, తనకుగల బలమును లేక స్వత్వాధికార మును విడుచుకొను, పరిత్యజించు. 2) to refrain from applying (a rule or law), నియమమునో, చట్టమునో అమలులోనికి తేకుండా ఆపు. 3) to put aside, ప్రక్కనబెట్టు. 4) defer, విభేధించు.

**waiv'er,** (వెయివ(ర్)) *n.* 1) a giving up of a right or claim; waiving, న్యాయముగా తనకు గల బలమును లేక స్వత్వాధికారమును విడుచుకొనుట.

**wake,** (వేక్) ★★★ *vi.* 1) to be awake; stay awake; not be asleep; to stop sleeping; become awake; awaken, మేలుకొను, నిద్రలేచు, మేలుకొని

యుండు, నిద్రమాని యుండు. *–vt.* 1) to cause to stop sleeping, నిద్రలేపు, మేలుకొలుపు. 2) to make alive or active, మెళకువతో ఉండునట్లుచేయు, చురుకుగా ఉంచు. 3) to restore to life; resurrect from the grave, సమాధి నుంచి పైకిలేచి తిరిగి ప్రాణం తెచ్చుకొను. *–n.* 4) the state of wakefulness, మేలుకొనియుండుట, జాగరము. 5) the track left in water by a vessel or any other body moving through it, పోవుచున్న ఓడ వెనుక నీళ్లమీద అగుపడు జాడ లేక చాలు. 5) In the w. of = వెంట, ఒకదాని ఫలితంగా వెంటనే జరుగు.

**wake'ful, (వేక్‌ఫుల్)** *a.* 1) not able to sleep; restless, మెలకువగానున్న, నిద్రపట్టని, నిద్ర రాని. 2) alert, watchful, జాగరూకతగానున్న. 3) that rouses from sleep, నిద్రనుండి లేపునట్టి. 4) awakening, మెలుకువ తెచ్చిన.

**waken, (వేకెన్)** *vi.* 1) to stop sleeping; become awake; awaken, నిద్రలేచు. *–vt.* 2) to cause to stop sleeping, నిద్రలేపు.

**walk, ★★★ (వాక్)** *vi.* 1) step along, నడచు. 2) ramble, to go on foot, విహరించు, తిరుగు. 3) to move or shake in a manner suggestive of walking, నడచుచున్నట్లుగా తెలుపుటకు కదలు లేక కదిలించు. 4) to stroll, as for pleasure or exercise; take a walk or walks, వ్యాయామానికో లేక సరదాకో నడచు, కొద్దిదూరం పోవు. 5) (of the tongue) to move briskly; wag, (నాలుకను) వేగంగా కదల్చు, ఊపు. 6) w. in = ప్రవేశించు, లోపలికి వచ్చు.– 7) *vt.* to go over, on, or through, పై నడచు, తిరుగు, సంచరించు, నడిపించు,తోలు, 8) to cause to walk; make go step by step, నడిపించు, దశలు దశలుగా పోవునట్లు చేయు. 9) to help or force (a person) to walk, (దూరం) నడచుటకు సహాయం చేయు, బలవంతపెట్టు, 10) to traverse on foot in order to measure or examine; pace off or over, లెక్కించుటకు లేక పరిశీలించుటకు కాలినడకన పోవు. 11) to move (a heavy object) in a manner suggestive of walking, పెద్ద వస్తువును నడిపించినట్లు కదిలించు. *–n.* 12) the pace of walking; gait, నడక, నడచు తీరు. 13) the act of walking, especially for pleasure or exercise; stroll, విహారము తిరుగుట. 14) a place for walking, నడచు స్థలము. 15) promenade, విహార స్థలము. 16) way, road, కాలిదారి, త్రోవ, బాట, మార్గము. 17) a distance to walk; నడచు దూరము. 18) a pasture or meadow, fenced or unfenced; జంతువులు మేసెడు స్థలము. conduct; నడత, ప్రవర్తన, 19) occupation.వృత్తి, w. away, w. off = వెళ్ళిపోవు,20) w-ing to & fro, w. about = ఇటు నటు తిరుగు, 21) Take a w. = విహారము చేయు.

**✦ Different kinds of Walking :**

| | | |
|---|---|---|
| *1. stroll* | : | to walk for pleasure and without hurrying, విహారార్థం తిరుగు. |
| *2. wander* | : | to walk without a specific purpose, ఏ ఉద్దేశ్యం లేకుండా సంచరించు. |
| *3. march* | : | to walk in a military way or with a lot of energy, మిలటరీ విధానంలో అడుగులు వేయుచు నడుచు. |
| *4. stride* | : | to walk fast taking big stpes, పెద్ద పెద్ద అంగలతో వేగంగా నడుచు. |
| *5. step* | : | to move one foot forward, ముందుకు అడుగువేయు. |
| *6. tread* | : | to take a step on or over something, త్రొక్కు, కాలికింద్ర తొక్కివేయు. |
| *7. creap* | : | to try not to make any noise as you walk because you do not want people to notice you, ఎవరూ గమనించకుండా శబ్దం చేయకుండా మెల్లగా జారుకొను. |
| *8. shuffle* | : | to walk without lifting the feet, పాదములు ఎత్తకుండా నడచు. |
| *9. stager* | : | to move or walk unsteadily, తూలుతూ కదలు లేక నడచు. |
| *10. swager* | : | to walk in a proud and con fident way, ఆడంబరంగా నడచు. |
| *11. trude* | : | to walk heavily and persis tently, భారంగా ఆగకుండా నడచు. |

**walk-about, (వాక్‌అబౌట్)** *n.* 1) a brief period of wandering in the bush, పొదాలతో తిరుగుతూ కొంత కాలం గడపు. 2) a walking about; short trip or tour on foot, కాలినడకన పోయే చిన్న యాత్ర.

**walk-along, (వాక్‌ఎలాంగ్)** *n.* 1) an early bicycle which the rider straddled and propelled with a walking motion, pushing his feet alternately on the ground; velocipede, పాతకాలంలో సైకిల్ ప్రాథమిక దశలో ఉన్నప్పుడు వాడిన ఒకరకపు బైసికిల్.

**walkathon, (వాకాథన్)** *n.* 1) a walking marathon, a long distance foot race, walked over long distance, దూరపు నడక పోటీ.

**walkaway, (వాక్‌అవే)** *n.* 1) an easy victory. *– vt.* to defeat or out do another person or team easily, తేలికగా ఓడించుట. 2) to refrain from becoming or refuse to become involved in a situation or problem, ఒక విషయంలోగాని సమస్యలోగాని జోక్యం చేసుకోకుండా వెడలిపోవుట.

**walk'er,** ★ **(వాక(ర్))** *n.* 1) a person who walks, నడచువాడు. 2) a lightweight framework of legs and supporting bars for crippled people to support themselves while walking, తేలికగా ఉండి వికలాంగులు నడవటానికి సహాయపడే పరికరం.

**walkie-lookie, (వాకీ లుకీ)** *n.* 1) a portable television camera; creepie-peepie, ఎక్కడికంటే అక్కడికి తీసుకొని వెళ్ళగలిగే టి.వి. కెమేరా.

**walkie-talkie, (వాకీ టాకీ)** *n.*1) a small, portable receiving and transmitting radio set, ఎక్కడికైనా తీసుకొని వెళ్ళగలిగే చిన్న ధ్వని ప్రసార ప్రేషక యంత్రం.

**walk-in, (వాకిన్)** *a.*1) large enough to walk into, లోపలికి దూరటానికి వీలైనంత పెద్ద. 2) that can be entered directly from the street, వీధిలోనుంచి నేరుగా దూరగలిగిన, పోగలిగిన ఏర్పాటు. 3) that can be walked into without a previous appointment or arrangement, ముందు అనుమతి ఏర్పాటు లేకుండా లోపలికి పోగలిగిన.

**walking,** ★ **(వాకింగ్)** *a.* 1) of or having to do with a walk; going on foot, నడకకు సంబంధించిన. 2) used mainly for walking, నడకతోపోవు, ముఖ్యంగా నడకకే ఉపయోగపడు. 3) that oscillates back and forth or up and down at its ends, వెనుకకు ముందుకు పైకి క్రిందకు ఊగుతున్న. 4) in human form, మానవరూపంలోగల. 5) living, జీవించిఉన్న. – *n.* 6) the act of going on foot, నడచుట. 7) taking a walk, నడకను తీసికొనుట.

**walking beam, (వాకింగ్ బీమ్)** 1) the beam (lever) of a steam engine, ఆవిరియంత్రంలో చలించే ముషలకము.

**walking catfish, (వాకింగ్ క్యాట్‌ఫిష్)** 1) a catfish of Asia that can crawl over ground by means of its tail and spiny fins and live on land for extended periods by taking in air through its auxiliary breathing apparatus, నడిచే పిల్లిచేప, ఒక రకమైన ఆసియా ఖండపు పిల్లిచేప.

**walking delegate, (వాకింగ్ డెలిగేట్)** *n.* 1) a union official charged with travelling about on union business, as to represent the union in negotiations or to inspect working conditions, సంచార ప్రతినిధి, తరచుగా ప్రయాణం చేసి కార్మికుల హక్కులకోసం వెళ్తుండే కార్మిక సంఘ నాయకుడు.

**walking fish, (వాకింగ్ ఫిష్)** 1) a kind of sea robin that moves along the sea-bottom by using its highly developed thoracic fin rays, ఒక రకమైన సముద్రపు భీకర జంతువు.

**walk'ing-staff, walk'ing-stick, (వాకింగ్ శ్టాఫ్, వాకింగ్ స్టిక్)** *n.* 1) a staff or long stick which a person carries for support or aid in walking, చేతికఱ్ఱ కొయ్య.

**walkman (వాక్‌మన్)** *n* : 1) a kind of personal stereo, వ్యక్తిగతంగా వెంట తీసికొనివెళ్ళే శబ్ద ప్రసార యంత్రము.

**walk-off or walkoff, (వాకాఫ్)** *n.* 1) the act of walking off, ఒకచోట నుంచి అకస్మాత్తుగా వెళ్ళిపోవుట.

**walk-on, (వాక్ ఆన్)** *n.* 1) a part in a play, movie, or other performance, in which the performer merely comes on and goes off the stage with little or no speaking, నాటకము, సినిమా మొదలైన ప్రద ర్శనలలో మాటలు లేకుండా నటులు కేవలం వచ్చిపోయే దృశ్యం.

**walkout, (వాక్ అవుట్)** *n.* 1) a strike of workers, సమ్మెచేయుట. 2) a sudden departure from a room, meeting, or the like, usually as a form of protest, నిరసనగా ఒక గది, సమావేశం వంటి వాని నుంచి వెళ్ళిపోవటం.

**walkover, (వాక్ ఓవ(ర్))** *n.* 1) an easy victory; walkaway, అతి తేలికైన విజయం.

**walk-up, (వాకప్)** *n.* 1) an apartment house or building having no elevator, లిఫ్టు లేని అనేక నివాస భాగాలున్న ఇల్లు లేక నిర్మాణం. – *a.* 2) of or in an apartment building having no elevator, పైకిపోయే 'లిఫ్ట్', లేని భవనములో నడచి పైకి వెళ్ళు.

**walk way, (వాక్ వే)** *n.* 1) any passage for walking, esp. one connecting the various areas of a ship, factory, park, etc., నడవా, పొడవైన మార్గము, ఒక ఓడ, ఫ్యాక్టరీ లేక పార్కులో అనేక ప్రాంతాలను కలుపుతూ నడవటానికి వీలుగా ఉండే మార్గంగల స్థలము. 2) a garden path or walk, తోటలో నడవటానికి వీలైన మార్గము, దారి.

**wall,** ★★★ **(వాల్)** *n.* 1) the side of a room or building, as between the floor or foundation and the ceiling or roof, గోడ, కుడ్యము. 2) a defensive rampart, రక్షణకు అడ్డు. 3) the side part of any hollow thing, ఖాళీగా ఉండే వస్తువు యొక్క ప్రక్కభాగం. 4) enclose with a w = చుట్టును గోడపెట్టు. 5) go to the w.= ఓడిపోవు. 6) drive to the w. = జయించు, గెలుచు, –*vt.* 7) to enclose, divide, protect, or fill with a wall or walls, చుట్టును గోడ పెట్టు, ప్రహరి లేక ప్రాకారము కట్టు. 8) to shut within walls, గోడలతో ఉంచిమూయు.

**'wallaby (వలబి)** *n* : 1) a marsupial animal smaller than a kangaroo, కంగారుకంటే చిన్న పరిమాణంలో ఉండే ఒక జంతువు. ఇది కూడ కంగారువలె తన పిల్లలను పొట్టక్రింద సంచిలో పెట్టుకొని తీసుకుపోతుంది. పొడవైన వెనుక కాళ్ళు, పొడవైన కుచ్చు తోక ఉంటాయి.

**wallace's Line, (వలేస్‌లైన్)** 1) an imaginary line in the southwestern Pacific that divides the animal life of the Australian region from that of the Asian or Oriental region, ఆసియా ఖండము, ఆస్ట్రేలియా ఖండాలను విడదీసి జీవజంతుజాలం హద్దులను నిర్ణయించే ఊహారేఖ.

**wallboard,** **(వాల్‌బోర్డ్)** *n.* 1) any one of various building materials, such as plasterboard or fiberboard used instead of wood or plaster to make or cover inside walls, గోడలకు ఆచ్ఛాదనగా నిర్మించే పలక.

**wallah,** **(వాలా)** *n.* 1) somebody incharge of a particular thing or associated with a particular service or occupation, ఒక సేవా విభాగానికి, లేదా ఇతరమైన దానికి, వృత్తికి బాధ్యత వహించు వ్యక్తి.

**wallaroo,** **(వాలారో)** *n.* 1) a large kind of kangaroo, పెద్ద జాతికి చెందిన కంగారు అనే జంతువు.

**wall board** **(వాల్‌బో(ర్)డ్)** *n* : 1) a thin plate of plywood or other material to be fitted on walls, ceiling etc., గోడలకు, పై కప్పు లోపలి భాగంలోను బిగించటానికి వీలైన పల్చని చెక్క.

**wall chart** **(వాల్‌ఛార్ట్)** *n* : 1) a poster, map etc. that can be hung on a wall, గోడలపై ప్రదర్శించటానికి వీలైన పటము, కరపత్రము మొ॥నవి.

**wall creeper,** **(వాల్‌క్రీప(ర్))** 1) a small Old-World bird that has bright plumage and that frequents rocky walls and slopes of alpine regions hunting for insects, పర్వత ప్రాంతాలకు చెందిన ఒక పక్షి.

**walled,** **(వాల్డ్)** *a.* 1) having walls, గోడలుగల, గోడలతో ఉన్న.

**wal'let,** **(వాలెట్)** *n.* 1) bag, sack, a small, flat leather case for carrying paper money, cards, etc., in one's pocket; folding pocketbook; billfold, సంచి, జోలె, చిన్న డబ్బుల సంచి, పర్సు. 2) a bag for carrying food and small articles for personal use when on a journey, ప్రయాణంలో చిన్న వస్తువులు ఆహారం ఉంచుకొనే సంచి.

**walleye,** **(వాల్‌ఐ)** *n.* 1) an eye having a whitish iris, so that it has little or no color, తెల్లని రంగులో నల్లగుడ్డు ఉన్న కన్ను అనగా కంటిలోని పువ్వు.

**wall'eyed,** **(వాల్‌ఐడ్)** *a.* 1) having eyes that show much white and little color, తెల్లని కన్నులుగల (పువ్వు) కాయ కన్నుగల. 2) having one or both eyes turned away from the nose, so as to show much white, అపరిమితమైన తెలుపు కనిపించే కన్నుగల.

**wall fern,** **(వాల్ ఫెన్)** 1) the common polypody, ఒక రకమైన నాచు, చెమ్మగల శిలలూ, గోడల మీద పెరుగు నాచు.

**wallflower,** **(వాల్‌ఫ్లో(ర్))** *n.* 1) a person, especially a girl or woman, who sits by the wall at a dance instead of dancing, నృత్యంలో పాల్గొనక గోడ పక్కగా కుర్చీ వేసుకొని కూర్చునే అమ్మాయి లేక వ్యక్తి. 2) a perennial plant with sweet-smelling yellow, orange, or red flowers, found growing on walls, cliffs, and the like, సువాసననిచ్చే పూలుగల ఒక మొక్క. 3) a desert shrub of the pea family, ఒక ఎడారి మొక్క.

**wall fruit,** **(వాల్‌ఫ్రూట్)** 1) fruit from trees or other plants trained to grow against a wall, as for protection or warmth, గోడకు ప్రక్కగా వెచ్చదనానికి రక్షణకు వేయగా, పుట్టిన చెట్ల యొక్క పండు.

**wallhanging,** **(వాల్‌హాన్గింగ్)** *n.* 1) a tapestry used as a hanging on walls, గోడలపై వ్రేలాడునట్లుగా కట్టిన తెర, గోడతెర.

**'wallop** **(వాలప్)** *n* : 1) a heavy blow or thump, బలమైన పిడికిలి దెబ్బ. 2) a kind of beer; ఒక రకమైన బీరు పానీయము.

**walloper,** **(వాలోప(ర్))** *n.* 1) anything strikingly large or big; whopper, బాగా స్పష్టంగా పెద్దది.

**walloping,** **(వాలోపింగ్)** *n.* 1) a sound beating or thrashing, చితకగొట్టుట లేక బాగా కొట్టుట. 2) a thorough defeat, సంపూర్తి ఓటమి. – *a.* 3) big; powerful; strong, పెద్ద, శక్తివంతమైన, బలమైన. 4) whopping, ఓడగొట్టు.

**wall oven,** **(వాల్ ఓవెన్)** 1) an oven built into a wall or cabinet in a kitchen, bakery, or laboratory, ప్రయోగశాల, ఫలహారశాల లేక వంట యింటిలో గోడ లేక అలమర లోనికి నిర్మించిన పొయ్యి.

**wal'low,** **(వాలో)** *vt.* 1) roll about, పొర్లు, దొర్లు. 2) to live contentedly in filth, wickedness, or other dissolute way of life, like a beast, మురికిలో లేక రోతలో జీవించు. 3) to live or delight self-indulgently or luxuriously in some form of pleasure, manner of life, attitude, or emotion, తనకు నచ్చిన విధానంలో, పద్ధతిలో లేక అటువంటి రీతిలో సంతోషంతో జీవించు. –*n.* 4) the act of wallowing, పొర్లుట, దొర్లుట. 5) the condition of wallowing, దొర్లుట. 6) a muddy or dusty place where an animal wallows, జంతువులు దొర్లే బురదమట్టి ఉండే స్థలం. 7) a depression or hollow in such a place, caused by wallowing, కొద్దిమంది దొర్లుటచే ఏర్పడిన పల్లము.

**wallpainting,** **(వాల్‌పెయింటింగ్)** *n.* 1) the painting on the surface of a wall, or similar surfaces, with ornamental designs and figures, గోడలేక అట్టిదానిపై అందంకోసం వేసే చిత్రాలు. 2) a picture or design so painted, గోడపై వ్రాసిన చిత్రము.

**wall-paper',** ⋆ **(వాల్ పెయిప(ర్))** *n.* 1) paper, usually printed with a decorative pattern in color, for pasting on and covering inside walls, గోడలకు సరంబీలకు అంటించు కాగితము.

**wall-piece,** **(వాల్‌పీస్)** *n.* 1) a cannon or big gun placed on a wall for decoration or as a measure for war, గోడపైన నిలిపిన ఫిరంగి.

**wangle,** **(వాంగిల్)** *trans. v.* 1) to get something using indirect and sometimes deceitful methods, కుతంత్రాలతోను, డొంక తిరుగుడు విధానాలతో ఒకదానిని సాధించు.

**wal-nut,** **(వాల్‌నట్)** *n.* 1) a rather large, almost round nut with a division between its two halves and a hard, ridged surface, ఆక్రోటు చెట్టు లేక కాయ.

**walnut family,** **(వాల్‌నట్ ఫ్యామిలి)** 1) a group of dicotyledonous, resinous trees and shrubs, found in north temperate regions, ఆక్రోటుజాతి చెట్లు.

**walpurgis night,** **(వాల్‌పర్గిస్ నైట్)** *n.* 1) the night of April 30; the feast of Saint Walpurgis, when, according to German legend, witches were supposed to hold revels with the devil on a peak of the Harz mountains, దయ్యాల రాత్రి.

**wal'rus,** **(వాల్‌రస్)** *n.* 1) large sea animal of arctic regions, related to and resembling the seals, but having two long tusks, వాల్ రస్ అను ఒక సముద్రపు జంతువు. – *a.* 2) of or having to do with a walrus or walruses, వాల్‌రస్లకు సంబంధించిన.

walrus



**waltz** **(వాల్‌ట్జ్)** *n* : 1) a dance in triple time performed by couples to the music, దంపతులు పాల్గొనే ఒక రకం నృత్యరీతి.

**wan,** **(వన్)** *a.* 1) lacking natural or normal color; pale, పాలిపోయిన, తెల్లపాటిన. 2) looking worn or tired; faint; weak, దస్సినట్లు కనిపించు, బలహీనమైన, దుర్భరమైన. 3) partially obscured; dim, పాక్షికంగా కనిపించని, కళాహీనంగా ఉన్న. 4) lacking light or luster; dark-hued; dusky; gloomy, కాంతి, వెలుతురు లేని. –*vi.* 5) to grow wan, పాలిపోవు.

**wan'chan'cy,** **(వొన్‌ఛాన్సీ)** *a.* 1) unlucky, wicked, dangerous, దౌర్భాగ్యమైన, దుర్మార్గమైన.

**wand,** **(వాన్డ్)** *n.* 1) stick or rod, చిన్న కఱ్ఱ. 2) a rod or staff carried as a sign of office, especially a tall, slender rod of white wood, sometimes of ebony or silver, carried erect by an officer of the royal household, a court of justice, etc., on occasions of ceremony, అధికార చిహ్న దండము లేక వేత్రము. 3) a slender stick or rod, మంత్రకాండ్ర చేతిదండము.

**wan'der,** ★★ **(వొన్డ(ర్))** *vi.* 1) to move here and there without any special purpose; rove, ramble, తిరుగు, సంచరించు. 2) to go from the right way; stray, చలించు, త్రోవతప్పిపోవు. 3) to follow an uncertain or irregular course; meander, (మనసు) పరిభ్రమించు.

> **NOTE :** *Wander* and *stray* both mean going out of the way. But *wander* suggests moving about without aim in a place. Stray emphasises going beyond the limits and getting lost. (eg : *sentence sense 2*)

**wan'derer,** **(వాన్డర(ర్))** *n.* 1) rover, to move here and there without any special purpose, సంచారి, దేశము తిరుగువాడు, దేశదిమ్మరి.

**wane,** **(వేన్)** *vi.* 1) grow less, to lose size; become smaller; diminish, తగ్గు, క్షయించు, క్షీణించు. 2) to lose power, influence, or importance, అధికారము, ప్రభావము, ప్రాముఖ్యత తగ్గిపోవు. 3) to draw to a close, ప్రాముఖ్యత క్షీణించు. –*n.* 4) the act or process of waning; decrease, తగ్గు(దల), క్షయము, క్షీణము. 5) the period of waning, especially the period of the decrease of the moon's visible surface, చంద్రుని కళాక్షీణత.

**'wangle** **(వ్యాన్‌గల్)** *vt* : 1) manage to get by a trick, తమాషా చేసి ఎలాగో అలాగ సంపాదించు. (eg : *he wangled a free trip on the new car; he wangled an interview with the president.*) 2) change dishonestly for self advantage, స్వలాభం కోసం అక్రమంగా మార్పు చేయు.

**wangler** - *n;* (one who wangles)

**wangling** - *abs. n;*

**wank** **(వ్యాన్‌క్)** *vi* : 1) masturbate, మర్మాంగముపై హస్తప్రయోగం చేసి ఉద్రిక్తపరచుకొను.

**wanker** - *n;* (one who masturbates)

**want,** ★★★ **(వాన్ట్)** *n.* 1) destitution, లేకపోవుట. 2) privation, లేక పోవు, లేమి. 3) the condition of being without something desired; lack; scarcity, ఎద్దడి, లోపము, వెలితి. 4) defect, లోపము, తక్కువ, కొఱత. 5) something desired or needed; necessity, ఆవశ్యకము, అక్కఱ. 6) poverty, దారిద్ర్యము, పేదతికము. 7) a need; necessity, కావలసినది, లేనిదగు, అక్కఱయై యున్నది. 8) requirement, కోరబడినది. 9) a lack of food, clothing, or shelter, great poverty, ఆహారము, వస్త్రములు, నీడ లేకుండుట, కటికదారిద్ర్యము –*vt.* 10) to need; require; to be without; lack; need, లేకపోవు, కొఱత కలిగి యుండు, తక్కువగా లేక లోపముగా నుండు, అక్కఱ గలిగి యుండు. 11) to wish to see, speak to, or use (a person), కోరు, అడుగు, crave; (ఒక

వ్యక్తిని) చూచుటకు, మాట్లాడుటకు కోరుకొను. 12) to seek after to catch or arrest, పట్టుకొని అరెస్టు చేయుటకు ఎదురు చూచు, *–vi.* 13) be absent, లేకపోవు. 14) to be lacking, తక్కువగా ఉండు, చాలకపోవు. 15) to need food, clothing, and shelter, ఆహారము, బట్టలు, నివాసమును కోరు. 16) be very poor, చాలా పేదయైన.

**wanted,** ⋆ **(వాన్టిడ్)** *a.* 1) required, కావలసిన. 2) necessary, అగత్యమైన, అక్కఱయైన.

**want'ing, (వాన్టింగ్)** *a.* 1) lacking; missing, లేకయున్న, లేని. 2) deficinet, చాలకున్న, తక్కువగానున్న. 3) not satisfactory; not coming up to a standard or need, సంతృప్తిలేని, ఒక ప్రయాణమునకు లేక అవసరమునకు చాలని. 4) mentally defective, మానసిక లోపముగల. 5) weak-minded, బలహీన బుద్ధిగల.

**wantless, (వాన్ట్లెస్)** *a.* 1) having no want; abundant; fruitful, కోరికలేని, పుష్కలమైన, సమృద్ధియైన.

**wan'ton, (వాన్టన్)** *a.* 1) excessive, నిర్బంధమునకు లొంగని, నిబంధనలకు లోబడని, అక్రమమైన, అమితమైన. 2) reckless, heartless, or malicious, ఏమియు ఆలోచించని, ముందు వెనుకలు చూడని, దుర్బుద్ధితో కూడుకొనిన. 3) lewd; lascivious, కామాతురము గల. 4) not moral; not chaste, నీతిలేని, పాతివ్రత్యములేని. 5) without reason or excuse, ఎట్టి కారణము, సంజాయిషీ లేని. 6) frolicsome; playful, చిలిపిచేష్టలు గల, ఆటకాయతనముగల. 7) profuse in growth; luxuriant; rank, పెరుగుటలో పుష్కలత గల, సౌఖ్యవంతమైన. *–vi.* 8) to act in a wanton manner, స్వేచ్ఛగా తిరుగు, సంచరించు, త్రుళ్లు, ఆడు. *– vt.* 9) to waste foolishly; squander; dissipate, మూర్ఖముగా నిరుపయోగము చేయు, వెదజల్లు, వ్యర్థముచేయు.

**wantonly, (వాన్టన్లి)** *adv.* 1) in a reckless and playful manner, విలాసముగా, అడ్డము లేకుండ స్వేచ్ఛగా. 2) without reason or cause, recklessly, అక్రమముగా, అకారణముగా.

**wan'tonness, (వాన్ట్నెస్)** *n.* 1) freedom, విలాసము, స్వేచ్ఛ. కామాతురము.

**wapentake, (వాపెన్టేక్)** *n.* 1) (formerly, in certain northern and midland counties in England) a division of the county corresponding to the hundred of other counties, ఇంగ్లాండులోని దేశ విభాగాలలో ఒకటి.

**wapiti, (వాపిటి)** *n.* 1) a large, reddish deer of western North America, with long, slender antlers; the American elk, పశ్చిమ ప్రాంతంలో ఉత్తర అమెరికాకు చెందిన ఎర్రదుప్పి.

**wapper-jawed, (వ్యాపర్జ్యాడ్)** *a.* 1) having a crooked or undershot jaw, సొట్టపోయిన క్రింది దౌడగల.

**war,** ⋆⋆⋆ **(వార్)** *n.* 1) fighting carried on by armed force between nations or parts of a nation, యుద్ధము, పోరు. 2) contest, జగడము. 3) hostility, విరోధము, వైరము. 4) any fighting or struggle; strife; conflict, దెబ్బలాట, పెనుగులాట, కయ్యం. 5) the occupation or art of fighting with weapons; military science, యుద్ధంలో పాల్గొనే వృత్తి. *–vi.* 6) to make war; fight, యుద్ధముచేయు, పోరు, కలహించు. 7) to carry on any struggle actively; contend; battle, యుద్ధముచేయు, దెబ్బలాటలో పాల్గొను. *– a.* 8) of or having to do with war, యుద్ధమునకు సంబంధించిన. 9) used in war, యుద్ధములో ఉపయోగించిన. 10) caused by war, యుద్ధమువలన కలిగిన.

**waratah, (వరాటా)** *n.* 1) an Australian plant with leathery leaves and large scarlet flowers, ఒక పూల మొక్క.

**war baby, (వా(ర్)బేబి)** 1) a child born in wartime; child of a soldier, యుద్ధ సమయంలో పుట్టిన బిడ్డ. 2) an industry that is stimulated by war or threat of war, యుద్ధ భయంవలన లేక యుద్ధంవలన ఉత్తేజితం కావించబడిన పరిశ్రమ. 3) a stock or security of such an industry, ఇటువంటి పరిశ్రమ యొక్క స్టాకుపత్రాలు, సెక్యూరిటీ పత్రాలు.

**war'ble, (వా(ర్)బిల్)** *vi.* 1) to sing with trills, quavers, or melodious turns, కంపన స్వరముతో పాడు. 2) to make a sound like that of a bird warbling, కంపన కంఠంగల పక్షి. *– v.t.* 3) to sing with melodious runs, trills, quavers, or turns, మృదువైన నిరంతర స్వర కంపంతో పాడు. 4) to express in or as if in song; sing, పాట పాడినట్లుగా వివరించు. *–n.* 5) song, పాట. 6) a melodious song with trills and quavers, స్వరకంపంగల శ్రావ్యమైన పాట. 7) any sound like warbling, స్వర కంపంతో ఉండే మృదువైన ధ్వని. 8) a small, hard tumor, caused by the pressure of the saddle on a horse's back, జీను ఒరిపిడివల్ల గుర్రం వీపుమీద ఏర్పడిన కాయ. 9) a warble fly, especially in its larval form, జోరీగ ఈపివల్ల లేచిన కంతి.

**warbled, (వా(ర్)బల్డ్)** *a.* 1) affected with or injured by warbles, జోరీగవలన గాయపడి.

**warble fly, (వా(ర్)బల్ ఫ్లై)** 1) any one of certain flies whose larvae burrow under the skin of cattle, deer, and other animals, forming warbles, జోరీగ.

**war'bler, (వా(ర్)బలర్)** *n.* 1) a person or bird that warbles; singer; songster, మృదు మధురంగా కోయిలవలె పాడెడు పక్షి, పిట్ట. 2) any one of various small, plain-colored songbirds of the old world, such as the blackcap and whitethroat, చక్కగాపాడే పాతకాలపు పక్షులలో ఒకటి.

**warbling vireo,** (వాబ్లింగ్ విరో) 1) a small, plain-colored vireo that lives in high woodlands of North America and has a melodious warble, పాటలుపాడే ఒక జాతి ఆకుపచ్చని అమెరికా పక్షి.

**war bonnet,** (వార్ బోనెట్) 1) a ceremonial head-dress of skin set with feathers and often a long trailing piece with feathers, worn by certain North American Indians, కొందరు ఆదివాసీలు తలపై ధరించు ఈకల కుచ్చు తురాయి.

**war-born,** (వార్ బోర్న్) *a.* 1) produced or developed during war, యుద్ధ సమయంలో ఉత్పత్తి అయిన, అభివృద్ధి చెందిన. 2) resulting from a war, యుద్ధ ఫలితంగా కలిగిన.

**war bride,** (వా(ర్) బ్రైడ్) 1) the bride of a soldier or sailor in wartime, యుద్ధంలో పాల్గొన్న సైనికుని లేదా నావికుని భార్య.

**war chest,** (వా(ర్) చెస్ట్) 1) a fund of money put aside to pay for the costs of some undertaking, especially a political campaign, ఒక ఉద్యమ నిర్వహణకు లేక యుద్ధ నిర్వహణకో సేకరించిన ధనము.

**war cloud,** (వా(ర్) క్లవుడ్) 1) a cloud of dust and smoke rising from a battlefield, యుద్ధ ప్రాంతం నుంచి లేచిన దుమ్ము దుమార మేఘం. 2) something that threatens war, యుద్ధ భయాన్ని కల్పించి భీతిపుట్టించేది.

**war club,** (వా(ర్) క్లబ్) 1) a heavy club used as a weapon, ఆయుధంగా వాడే పెద్ద గద.

**war college,** (వా(ర్) కాలిజ్) 1) a school for teaching advanced military techniques to officers, సైనికాధికారులకు మరింత యుద్ధ నైపుణ్యాలను బోధించే కళాశాల.

**warcraft,** (వా(ర్)క్రాఫ్ట్) *n.* 1) any ship or aircraft used in war, యుద్ధంలో ఉపయోగించే ఓడ లేక విమానం. 2) the science or art of war; cunning and skill in warfare, యుద్ధ కౌశల విద్య.

**war crime,** (వా(ర్) క్రైమ్) 1) a violation of the rules of warfare, especially any inhuman act against civilians or prisoners in time of war, యుద్ధనేరం, ప్రజలమీద, ఖైదీలమీద తీసుకొన్న అమానవీయ చర్య.

**war criminal,** (వా(ర్) క్రిమినల్) 1) a person convicted of committing a war crime, యుద్ధఖైదీ, యుద్ధ నేరస్తుడు.

**war cry,** (వా(ర్) క్రై) 1) a word or phrase shouted in fighting; battle cry, యుద్ధ కేక. 2) any cry or slogan used in rallying people to a cause, ప్రజా ఊరేగింపులో వేసే లేక చేసే నినాదం.

**ward,** ★ (వా(ర్)డ్) *n.* 1) guard, కాపు, కావలి, సంరక్షణ. 2) any guardianship; custody; confinement; కాపాడువాడు, ఒకని సంరక్షణలో నునికి, కావలి లేక చెఱలో పెట్టబడియుండుట. 3) a person, especially a child or insane person under the care of a guardian or of a court, ఒకని సంరక్షణలోనున్న చిన్నవాడు. 4) a division of a hospital or prison, జైలులోని, ఆసుపత్రిలోని ఒక విభాగం. 5) any defensive movement, attitude, or position, రక్షణ చర్య స్థానము. 6) an open area within or between the walls, నాలుగు గోడల మధ్య ఉండే ఆరుబయలు ప్రదేశం. 7) a company, group, or detachment of watchmen, కాపలాదారుల యొక్క సమూహము, వర్గము. 8) a separate part of an army led by a subordinate commander, ఉపనాయకులతో నడుపబడే ప్రత్యేక సైనిక విభాగము. *–vt.* 9) to put into a ward, especially of a hospital, హాస్పిటల్‌లోని ఒక విభాగములో నుంచు. *–vi.* 10) to parry blows; stand on the defensive, వచ్చుచున్న దెబ్బ మొ. వానిని తప్పించుకొను, నివారించు. 11) repel. *–aff.* వైపు, తట్టు అను అర్థమిచ్చు ప్రత్యయము, 12) as homeward = ఇంటి వైపు (నకు).

**war dance,** (వా(ర్)డాన్స్) 1) a dance of primitive tribes before going to war or to celebrate a victory, ప్రాచీనకాలంలో ఆదిమ తెగల వారు యుద్ధానికి పోయేముందు లేక యుద్ధంలో విజయంపొందిన తరువాత చేసే నృత్యం.

**ward boss,** (వా(ర్)బోస్) 1) the political leader of a ward, ఒక విభాగపు రాజకీయ నాయకుడు.

**warded,** (వా(ర్)డిడ్) *a.* 1) (of a key or lock) constructed with wards, విభాగాలుగా చేసిన తాళం లేక తాళపు చెవి.

**ward'en,** (వా(ర్)డిన్) *n.* 1) guardian, రక్షకుడు. 2) the official in charge of a prison; head keeper, ఒక అధికారి. 3) the head of certain schools or colleges; principal; master, కొన్ని పాఠశాలల, కళాశాలల అధిపతి, ప్రధాన అధ్యాపకుడు. 4) anyone who guards; protector; defender; guardian, రక్షించు, కాపాడు, సంరక్షణ వహించు, సంరక్షకుడు. 5) a variety of winter cooking pear, ఒక రకమైన వంటకము. *– v.i.* 6) to guard or protect as a game warden, వేట సంరక్షకునిగా రక్షించు లేక కాపాడు.

**ward'er,** (వా(ర్)డ(ర్)) *n.* 1) a guard or watchman, రక్షకుడు. 2) a warden or jailor, జైలు విభాగ వార్డుకు అధిపతి. 3) a staff or wand, కర్ర.

**war'dian,** (వా(ర్)డియన్) *a.* 1) denoting a kind of close fitting glass case for transporting delicate ferns, కోమలమైన మొక్కలు భద్రముగా ఎగుమతి చేయుటకు ఉపయోగమైన అద్దపుతలుపుల పెట్టెకు సం.

**wardmote,** (వా(ర్)డ్‌మోట్) *n.* 1) (british) a meeting of the citizens of a ward, ఒక వార్డులోని జనుల సమావేశము.

**wardress,** **(వా(ర్)డ్రెస్)** *n.* a female warder in a prison, జైలులో స్త్రీల విభాగ అధిపతి.

**ward'robe',** **(వా(ర్)డ్రోబ్)** ★ *n.* 1) a room, closet, or piece of furniture for holding clothes, దుస్తులుపెట్టుకొనుగది లేక బీరువా, బట్టలగది. 2) a stock of clothes, వస్త్రములు, దుస్తు, ఉడుపు,

**wardrobe mistress,** **(వా(ర్)డ్రోబ్‌మిస్ట్రెస్)** 1) a woman in charge of the professional wardrobe of an actress or of a theatrical company, నాటకాల కంపెనీ లేక నటి యొక్క బట్టల బీరువాకు ఆధిపత్యము వహించు స్త్రీ.

**wardrobe trunk,** **(వా(ర్)డ్ రోబ్‌ట్రంక్)** 1) a trunk designed to stand on end when opened, usually with hangers and drawers for clothes, వస్త్రాలు తగిలించుకోవటానికి వీలుగా ఉండే బట్టల బీరువా.

**ward'ship,** **(వా(ర్)డ్‌షిప్)** *n.* 1) the condition of being a ward, or under a legal or feudal guardian; pupilage, ఒకని సంరక్షణలో నుండుట. 2) any guardianship; custody, సంరక్షణ. 3) guardianship over a minor or ward; guardianship; custody, యుక్త వయస్సురాని వానికి పోషకునికి సంరక్షణ బాధ్యత.

**ward sister,** **(వా(ర్)సిస్ట(ర్))** 1) a nurse in charge of a hospital ward, వైద్యశాలలో ఒక విభాగానికి బాధ్యత వహించే నర్సు.

**ware,** **(వే(ర్))** *n.* 1) commodities, ఏదేని ఒక దినుసు సరకులు లేక వస్తువులు, సామానులు. 2) a kind of manufactured thing; article for sale, అమ్మకమునకు ఉంచిన ఒకే రకపు ఉత్పత్తి వస్తువులు. 3) pottery or other ceramic objects, కుండలు మొదలైన పింగాణీ వస్తువుల తయారీ. 4) such objects in a raw or unfinished state, తయారీ పూర్తికాని ఇట్టి వస్తువులు. – *a.* 5) aware, భయముగల. 6) watchful; vigilant, జాగ్రత్తయైన. 7) prudent; sagacious; cunning, పొదుపుగల.

**ware'house,** ★★ **(వే(ర్) హౌస్)** *n.* 1) a place where goods are kept, especially in large quantities; storehouse, సరకుల కొట్టు లేక గిడ్డంగి, మాళిగ. 2) a store where goods are sold wholesale, టోకు వ్యాపార గిడ్డంగి. –*v.t.* 3) to put or deposit in a warehouse, as for storage, నిలువ కోసం గిడ్డంగిలో ఉంచు. 4) to commit to a large public facility for the care of people, especially those who are too ill, old, or poor to take care of themselves, ప్రజా సౌకర్యంకోసం, వారి సంక్షేమం కోసం పెద్ద ఏర్పాటుచేయుట.

**wareroom,** **(వే(ర్) రూమ్)** *n.* 1) a room in which goods are shown and offered for sale; show room, వస్తువులను ప్రదర్శించి అమ్మకాలు జరిపే గది.

**wares,** **(వే(ర్)స్)** *n. pl.* 1) provisions, సరకులు. 2) commodities, వస్తువులు. 3) merchandise, సామానులు.

**war'fare',** **(వాఫే(ర్))** *n.* 1) war; fighting; armed conflict; hostilities, యుద్ధము, పోరు, జగడము, కలహము. 2) any struggle or contest, దెబ్బలాట, స్పర్ధ.

**war footing,** **(వా(ర్) ఫుటింగ్)** 1) the condition or state of being engaged in or prepared and equipped for war, యుద్ధమునకు సంసిద్ధముగా ఉన్న, యుద్ధంలో కావిడి ఉన్న.

**war game,** **(వా(ర్) గేమ్)** 1) a training exercise that imitates war. It may be an exercise on a map or maneuvers with actual troops, weapons, and equipment, యుద్ధాన్ని అనుకరించే శిక్షణ అభ్యాసము.

**warhead,** **(వా(ర్)హెడ్)** *n.* 1) the forward part of a torpedo, ballistic missile, or rocket, that contains the explosive, నౌకా విధ్వంసక క్షిపణి, అణు క్షిపణి, రాకెట్టు మొదలైన చివర పేలుడు పదార్థాలుగల ఆయుధాల ముందు భాగం.

**war'horse,** **(వా(ర్)హూస్)** *n.* 1) a horse used in war; charger, యుద్ధాశ్వము. 2) a person who has taken part in many wars, campaigns, or battles, అనేక యుద్ధాలలో ఉద్యమాలలో పాల్గొన్న సైనికుడు. 3) veteran soldier, sailor, etc, అనుభవంగల సైనికుడు, నావికుడు మొదలైనవారు. 4) a veteran actor, politician, or other public figure, అనుభవముగల నటుడు, రాజకీయ నాయకుడు లేక ఇతర ప్రజోద్యమవ్యక్తి.

**wa'rily,** **(వా(ర్)రిలి)** *adv.* 1) cautiously, with care; in a wary manner, జాగ్రత్తగా.

**wa'riness,** **(వారినిస్)** *n.* 1) caution; care, జాగ్రత్త, జాగరూకత, హెచ్చరిక.

**warless,** **(వా(ర్)లెస్)** *a.* 1) free or exempt from war, యుద్ధం నుంచి మినహాయింపబడిన. 2) not engaging in war, యుద్ధంలో పాల్గొనని.

**war'like,** **(వా(ర్)లైక్)** *a.* 1) of or having to do with war martial, యుద్ధ సం. 2) fit for war, యుద్ధార్హమైన. 3) ready for war, యుద్ధమునకు సిద్ధపడిన. 4) fond of war, యుద్ధాసక్తిగల. 5) courageous in war, యుద్ధోపయోగమైన. 6) brave, శౌర్యముగల. 7) valiant, పరాక్రమముగల, శూరుడైన.

**war lord or warlord,** **(వా(ర్)లాడ్)** *n.* 1) a military commander or commander in chief, especially one who has sovereign authority in a particular country or region, whether conferred under law or usurped by force, ముఖ్య సైనికాధికారి, యుద్ధ ప్రభువు. 2) the military head of a province in China during the period 1916-1923; tuchun, చైనాలో ఒక కాలంలో ఒక ప్రాంతానికి సైనిక దళాధిపతి.

**warm,** ★★★ **(వా(ర్)మ్)** *a.* 1) more hot than cold, having some heat; giving forth gentle heat; not cold, వెచ్చని, కొంచెము వేడియైన, ఉష్ణమైన. 2) having or showing affection, enthusiasm, or zeal; fervent, ఆసక్తిగల,అక్కఱగల, ఉత్సాహముగల, శ్రద్ధగల. 3) furious, showing irritation or anger, తీక్షణమైన, ఉగ్రమైన, తీవ్రమైన. 4) uncomfortable, unpleasant, or disagreeable, సౌఖ్య వంతంకాని, ఇష్టంకలిగించని. –*vt.* 5) to make warm, as by heating, exercise, or clothing; heat, వెచ్చచేయు, కాచు. 6) to make excited, enthusiastic, eager, or zealous, శ్రద్ధపుట్టించు. –*vi.* 7) to become warm, వేడియగు, వెచ్చబడు. 8) to become cheered, interested, friendly, or sympathetic, ఉత్సాహము పొందు.
**synonyms :** sincere, cordial, hearty, earnest.
**antonyms :** cool, aloof, brisk, indifferent.

**warmaking,** **(వా(ర్)మేకింగ్)** *a.* 1) of or for making or waging war, యుద్ధానికి సిద్ధపడు.

**warm'blood'ed,** **(వా(ర్)మ్ బ్లడిడ్)** *a.* 1) having warm blood or blood that stays about the same temperature regardless of the air or water around the animal, వేడి రక్తముగల (జంతుజాతియైన).

**warm hearted,** **(వా(ర్)మ్ హార్టిడ్)** *adj.* 1) having or showing a kind and sympathetic nature, దయతో కూడిన హృదయంగల, దయ సానుభూతిని ప్రదర్శించే స్వభావంగల.

**warm'ly,** ★ **(వా(ర్)మ్లి)** *adv.* 1) with enthusiasm, fondness or passion, వెచ్చగా, మనఃపూర్వకముగా, ఉత్సాహముతో, ఉగ్రముగా. 2) in a way that will keep somebody warm, వెచ్చని వస్త్రములతో.

**warmth,** ★★ **(వా(ర్)మ్త్)** *n.* 1) the feeling, quality or state of being warm, వెచ్చన, కొంచెము వేడిమి. 2) the condition of being warm, తీక్షణత. 3) zeal, ఆసక్తి, ఉత్సాహము, ఉత్సుకత. 4) a glowing effect in painting, as produced by the use of reds and yellows, రంగులలో కనుపించు, మెరిపించు వైఖరి. 5) affection and kindness, అభిమానము, దయ. 6) strong emotion especially anger, కోప స్వభావము.

**warn,** ★★★ **(వా(ర్)న్)** *vt.*1) caution, to give notice to in advance; put on guard (against danger, evil, or harm), రాబోవు కీడును ముందుగా తెలిసి జాగ్రత్త చెప్పు, హెచ్చరించు. 2) to give notice to; inform, చెప్పుటకు ముందుగా తెలియజేయు, హెచ్చరించు. 3) to give notice as to go or stay, ఉండి పోవుటకుగాను ముందుగా హెచ్చరించు. 4) to remind (of); counsel (against); admonish, గుర్తు చేయుటకు, సలహా ఇచ్చుటకు.

**warn'ing,** ★★★ **(వా(ర్)నింగ్)** *n.* 1) premonition, the action of putting on guard or giving notice, ముందుగా జాగ్రత్త చెప్పుట, హెచ్చరిక, ప్రబోధము. 2) something that warns, హెచ్చరించు. 3) notice given in advance, ముందుగా హెచ్చరిక చేసిన.

**warp,** **(వా(ర్)ప్)** *n.* 1) the threads or yarn running lengthwise in a fabric. The warp is crossed by the woof, పడుగు, నేతలో నిడుపున వేయు దారములు. 2) twist, the condition of being twisted; bend or twist; distortion, వంకర. 3) a rope attached to a net in trawl fishing, పడవ నుంచి చేపల వలకు కట్టిన త్రాడు. 4) a rope fixed at one end and pulled upon to move a ship, ఓడను లాగటానికి కట్టిన త్రాడు. –*vt.* 5) turn or twist out of shape, వంకరచేయు, వక్రముచేయు, కుటిలము చేయు, రూపు చెడగొట్టు. 6) to cause a deviation or abnormality in, ఒక దానిలో మార్పు, అసాధారణత కలిగించు. 7) distort or interrupt, రూపము మార్చులేక అడ్డుకొను. 8) to move (as a ship) by taking up on ropes fastened to something fixed, such as a dock, దిగేసిన దుంగ వంటి దానికి త్రాడుకట్టి ఓడను కదిలించు. 9) to arrange (threads or yarn) so as to form a warp, పడుగుగా తయారగునట్లు దారమును ఏర్పరచు.

**war'rant,** ★ **(వారన్ట్)** *n.* 1) a writing authorizing a person to do something; authority, commission, ఏదేనియు చేయుటకు ఒకడు మఱియొకనికిచ్చు అధికార పత్రిక. 2) a document certifying something, especially to a purchaser; written guarantee; voucher, document, ప్రమాణము, నిదర్శనము, దస్తావేజు, ఆధారము. 3) a writing giving power to arrest an offender, నేరస్థుని పట్టి తెచ్చుటకు అధికార పత్రిక. 4) a good and sufficient reason, సరియైన మంచి కారణము. 5) a certificate giving the holder the right to buy a stated number of shares of stock of a corporation at a specific price, ఒక వ్యాపార సంస్థ యొక్క షేరు పత్రములు, స్టాల్ పత్రములు నియమిత ధరలో అమ్ము హక్కు కల్పించునట్లు ఒక ధృవీకరణ పత్రమును ఇచ్చు. –*vt.* 6) guarantee safety to, అభయమిచ్చు. 7) to authorize, అధికారికముగా అనుమతిచ్చు. 8) to attest the truth or authenticity of; authenticate, సత్యమని ధృవీకరించు, అధికార పూర్వకముచేయు. 9) declare positively, ప్రకటించు. 10) certify, ధృవీకరించు.

**war'ranty,** **(వారంటీ)** *n.* 1) guarantee; a warrant or authorization; justification, ఒడంబడిక, ప్రమాణ పత్రిక, పూట. 2) a promise or pledge that something is what it is claimed to be; guarantee, గ్యారంటీ లేక హామీ పత్రము. 3) a warrant or writ, ఒక వారంటు లేక తాఖీదు.

**warren,** **(వారన్)** *n.* 1) a piece of ground filled with burrows, where rabbits live or are raised, కుందేళ్లు మొ. వేటల పెంచుకొను ప్రదేశము. 2) a right to keep or hunt beasts and fowl of warren, such as hares, partridge, and woodcock, కొన్ని జంతువులను వేటాడు హక్కు. 3) a crowded district or building, జనంతో బాగా ఎక్కువ మంది ఉన్న ప్రాంతం లేక భవనము.

**warring,** **(వారినింగ్)** *n.* 1) the act of waging war; fighting, యుద్ధమును ప్రారంభించుట.

**war'rior,** **(వారియ(ర్))** *n.* 1) a fighting man; experienced soldier, యోధుడు, వీరుడు, శూరుడు, బంటు. – *a.* 2) belonging to or characteristic of a warrior; martial, యోధునికి సంబంధించిన లేక యోధునికి చెందిన.

**war room,** **(వా(ర్)రూమ్)** 1) a room used at a military headquarters for briefings, film showings, and map displays, dealing with conditions at one or more theaters of operation, సైనిక కేంద్రం వద్ద వివిధ కార్యక్రమాల కొరకు యుద్ధ సమయంలో వాడే గది.

**war surplus,** **(వా(ర్)సప్లస్)** 1) equipment, materials, clothing, and other supplies, no longer required by the military services, and often disposed of by sale, యుద్ధ సామాగ్రి, పరికరాలు, దుస్తులు మొదలైన ఇక ఏమాత్రము పనికిరానివి అమ్ముట.

**wart,** **(వొట్)** *n.* 1) small, hard, dry lump on the skin, caused by a virus; శరీరముపైనయ్యేడు పులిపిరికాయ, చెమటకాయ, మొటిమ. any fault or blemish, తప్పు లేక నింద,

**war whoop,** **(వా(ర్) హూప్)** 1) a war cry of American Indians, అమెరికా ఆదిమ తెగలవారి యుద్ధపు కేకలు.

**wary,** **(వారి)** *a.* 1) cautious, careful, circumspect, guarded, watchful, జాగ్రత్తగల, జాగరూకతగల, హెచ్చరిక గల. 2) on one's guard against danger or deception, ప్రమాదము లేక మోసముయెడ జాగ్రత్తగా ఉండు.

**synonyms :** careful, watchful, heedful, attentive.

**antonyms :** unaware, indifferent, careless, apathetic.

**was,** **(వజ్)** *vi.* 1) the first and third person singular of be, in the indicative mood, pastense, ఉంటిని, ఉండెడు, అయియుంటిని, మొ.వి.

**wase,** **(వేజ్)** *n.* 1) a wisp of hay, straw etc., a pad on the head to ease the pressure of a burden, గడ్డి మొ. వాటి కట్టచుట్ట, తలపై బరువులు మోయు వారు పెట్టుకొనెడు చుట్టకుదురు.

**wash,** ★★★ **(వాష్)** *vt.* 1) to clean with water or other liquid; cleanse, scrub or scour with water, కడుగు,ప్రక్షాళనముచేయు(బట్టలను) ఉతికి శుభ్రముచేయు. 2) to remove (dirt, stains, paint, or the like), స్నానము చేయించు. 3) to make clean or free from guilt, corruption, or sin; purify, శుభము చేయు, మురికినుంచి లేక పాపము నుంచి విముఖుడగు. 4) to cover with a film of metal deposited from a solution, లోహపు పొరతో కప్పు.

**washbag** **(వాష్‌బ్యాగ్)** *n* : 1) a water proof bag to hold toilet articles, సబ్బు, పౌడరు మొదలైన టాయిలెట్ సామానులను పెట్టుకోటానికి తడవని సంచి.

**washbasin,** **(వాష్‌బేసిన్)** *n.* 1) a basin for holding water to wash one's face and hands, చేతులు కడుక్కొనటానికి ఉప యోగించే బేసిన్ వంటి పరికరము.

**washboard** **(వాష్‌బో(ర్)డ్)** *n* : 1) a wood, metal or stone sheet on which clothes are washed, దుస్తులు ఉతకటానికి వీలైన కొయ్య, లోహము లేక రాతిపలక.

**washboiler,** **(వోష్‌బోయిల)** *n.* 1) a large metal receptacle with a removable cover, for boiling clothes, table linen, and the like, బట్టలు మొదలైనవి ఉతకటానికి వాడే పెద్ద లోహపుపాత్ర.

**wash drawing,** **(వోష్ డ్రాయింగ్)** 1) a representation of an object produced by laying in the shades in washes, with merely the outlines and chief details in line, ఒక రకపు చిత్రలేఖన కళ. 2) the method of producing such representations, ఇట్టి చిత్రలేఖనమును వేయు కళ.

**wash'erman',** **(వోషమన్)** *n.* 1) laundryman, launderer; a man whose work is washing clothes, చాకలి, రజకుడు.

**washer-up** **(వాష(ర్)అప్)** *n* : 1) a person who washes dishes, vessels etc., గిన్నెలు, పాత్రలు శుభ్రం చేసే వ్యక్తి.

**wash'er-wom'an,** **(వోష ఉమన్)** *n.* 1) laundress; a woman whose work is washing clothes; laundress, చాకిత, చాకలిది.

**washing machine** **(వాషింగ్ మషిన్)** *n*: 1) a machine in which clothes are washed with soap water, సబ్బు, నీటితో వస్త్రాలను ఉతికి ఇచ్చే యంత్ర పరికరము.

**washing powder** **(వాషింగ్ పౌడ(ర్))** *n*: 1) a detergent powder used for washing clothes, వస్త్రాలు ఉతకటానికి ఉపయోగించే సబ్బుపొడి.

**wash'ings,** **(వోషింగ్స్)** *n.* 1) the act or action of cleaning with water, కడుగునీళ్ళు; కడిగిన మురికి నీళ్ళు; నీళ్ళతో కడుగుట. 2) a manipulating of a security by means of a wash sale, ఒక భాగస్వామ్య పత్రాలను ప్రత్యేక పద్ధతి ద్వారా అమ్ము. 3) places containing soil, ore, or the like, from which

metal is obtained by washing, ముతక లోహమును శుద్ధపద్ధతి ద్వారా సంగ్రహించు విధానము.

**washing soda** (వాషింగ్‌సోడ) *n* : 1) sodium carbonate powder used for washing clothes, dishes etc., = వస్త్రాలు ఉతకటానికి, గిన్నెలు కడగటానికి ఉపయోగించే సోడియం కార్బొనేట్ రసాయనిక పదార్థము. దీనిని చాకలిసోడా అంటారు.

**washtub** (వాష్‌టబ్) *n* : 1) a tub or open wide mouthed vessel for washing clothes, బట్టలు ఉతకటానికి ఉపయోగించుకొనే తొట్టె.

**wasp,** ★ (వోస్ప్) *n.* a kind of insect that has a slender body and a powerful sting, కందిరీగ.

**wasp'ish,** (వొస్పిష్) a.1) like a wasp; like that of a wasp; resembling a wasp, కందిరీగవంటి. 2) snappish, irascible, peevish, మండిపడ్డ, చిఱచిఱలాడెడు, ముక్కోపియైన.

**wasp waist,** (వోస్ప్ వెయిస్ట్) *n.* 1) a very slender waist, సన్నని నడుము.

**wasp-waisted,** (వోస్ప్ వెయిస్టిడ్) *a.* 1) having a very slender waist, కందిరీగవంటి నడుము గల.

**was'sail,** (వోసేల్) *a.* 1) a salutation at the time of drinking drunken bout, త్రాగెడువారు త్రాగెడు సమయమున ఒకరినొకరు పలుకరించుకొనుచు చేసికొను సలాముల మాట. 2) a salutation wishing good health or good luck to a person, ఒక వ్యక్తి యొక్క ఆరోగ్యము, అదృష్టమును గురించి ప్రార్థన వెలిబుచ్చి సారాయి తీసుకొను. 3) a carol or song sung by wassailers, త్రాగునప్పుడు ఆనందంతో పాడే పాట. 4) spiced ale or other liquor drunk at a wassail, ఒక చిన్న విందులో సుగంధద్రవ్యములతోఉన్న ద్రవ్యమును త్రాగు.

**wast'age,** (వోస్టిజ్) *n.* 1) loss by use, wear, leakage & c., waste, తఱుగు, నష్టము.

**waste,** ★★★ (వేస్ట్) *vt.* 1) to make poor use of; spend uselessly; fail to get value or benefit from; squander, lavish, వ్యర్థముచేయు, దుర్వ్యయముచేయు. 2) to wear down little by little; destroy or lose gradually; devastate, desolate, destroy, పాడుచేయు, నాశనముచేయు. 3) wear away by degress, impair gradually, consume, సన్నగిలజేయు క్రమేణలేక క్రమక్రమముగా తినివేయు లేక కృశింపజేయు. 4) to damage greatly; spoil; ruin; destroy, చాలా నష్టము కలిగించు. – *v.i.* 5) to be consumed or spent uselessly, extravagantly, or without adequate return, ఉపయోగంలేకుండా ఖర్చుచేయు. –*n.* 6) uncultivated land, బీడునేల, బంజరునేల. 7) a desert region, wilderness, నిర్జన ప్రదేశము. 8) destruction or devastation as caused by war, floods, and fires, యుద్ధము, వరద, అగ్ని మొదలగునవి కలిగించిన నష్టము. 9) cotton or wool threads in bunches, used for cleaning machinery, or wiping off oil, grease, or the like, దారము లేక ఉన్ని ఉండలు.

**waste'ful,** (వేస్ట్‌ఫుల్) *a.* 1) causing waste or loss, full of waste, ruinous, వ్యర్థమైన. 2) lavish, extravagant, prodigal, using or spending too much, వ్యర్థపు వెచ్చముచేసెడు, దూబరయైన.

**waste-paper-basket,** (వేస్ట్‌పేప(ర్) బాస్కెట్) *n.* 1) a basket for holding waste papers or paper scraps, చిత్తు కాగితముల బుట్ట.

**watan,** (వ్యాటన్) *n.* 1) a land which was donated by others for a special purpose, భోగభూమి.

**watch,** ★★★ (వోచ్) *n.* 1) a keeping awake, vigil, wakefulness, కాపు, కావలి, guard; మేలుకొని యుండుట, జాగరము. 2) attention, జాగరూకత. 3) a guard or a number of guards, కావలివాడు లేక కావలివాండ్రు.–*vi.* 4) keep guard, act as sentinel, నిద్రమానియుండు, కావలియుండు. 5) be attentive or vigilant, జాగ్రత్తగా నుండు. 6) expectant or in expectation, be on the look-out, ఎదురుచూచుచుండు, కాచియుండు. –*vt.* 7) guard, tend, కాపాడు, పదిలముచేయు, భద్రముచేయు.

**watch cap,** (వాచ్‌క్యాప్) 1) a snugly fitting cap of knitted blue wool worn by sailors on watch in cold weather, originally especially as part of their uniform enlisted men, నావికులు ధరించు నీలంరంగు అల్లిక టోపీ.

**watchcase,** (వాచ్‌కేస్) *n.* 1) the outer covering for the works of a watch, usually not including the glass face, చేతి గడియారమునకు బైటి చక్రము.

**watch'dog,** (వాచ్ డాగ్) *n.* 1) a dog kept to watch and guard premises or property, కావలికుక్క.

**watch fire,** (వాచ్‌ఫైర్) 1) a fire kept burning during the night, especially for the use of a sentinel, party, or person on watch, శిబిరాగ్ని, రాత్రిపూట అడవిలో రక్షణకు వేసుకొను అగ్ని.

**watch'ful,** (వాచ్‌ఫుల్) *a.* 1) watching carefully, on the lookout; wide-awake, జాగరూకతగా నున్న. 2) wakeful, మెలకువగా ఉన్న. 3) sleepless, నిద్రలేని.

**watch list,** (వాచ్‌లిస్ట్) 1) a list of individuals, groups, or organizations whose activities are monitored by a governmental agency, నిఘా పెట్టవలసినవారు.

**watch'maker,** (వాచ్‌మేక(ర్)) *n.* 1) a person who makes and repairs watches, గడియారములు తయారు లేక బాగు చేయువాడు.

**watch'man,** (వాచ్‌మన్) *n.* 1) guard, sentinel, a man who keeps watch; guard, కావలివాడు, తలవరి.

**watch pocket,** **(వాచ్ పాకిట్)** 1) a small pocket for holding a watch, వాచీని ఉంచుకొన్న చిన్న సంచివంటి జేబు.

**watch'word,** **(వాచ్‌వాడ్)** *n.* 1) pass word, countersign. a secret word or short phrase that allows a person to pass a guard; password; ఆదర్శసూక్తి, motto; slogan, కావలివానికి లోపలకు పో(నియ్యి) దగిన వారికిని తెలిసిన సంకేతిక పదము.

**wa'ter,** ★★★ **(వాట(ర్))** *n.* 1) the liquid that fills the oceans, rivers, lakes, and ponds, and falls from the sky as rain, నీళ్లు, జలము, ఉదకము. 2) a liquid like water occurring in or discharged from the human body, శరీరమందలి మూత్రాదినీరు. 3) the degree of clearness and brilliance of a precious stone, వజ్రముయొక్క నీరు లేక కాంతి. 4) an underground flow or pool of water, భూగర్భ జలధార. 5) the surface of a body of water, నీటి ఊటధార. 6) additional shares or securities issued without a corresponding increase of capital or assets, ఉత్తర ప్రత్యుత్తరాలు లేక పెట్టుబడి అదనంగా పెట్టిన లభ్యమయ్యే అదనపు షేర్ పత్రాలు. 7) make w. = లఘుశంక చేయు, 8) urinate. మూత్రవిసర్జన చేయు. –*vt.*. 9) to sprinkle or wet with water; secrete or discharge water; నీళ్లు చల్లు, నీరు కాఱు, నీళ్లు ఊరు, చెమర్చు 10) to produce a wavy marking on (as silk) by sprinkling it with water and passing it through a calender. పట్టు వస్త్రంమీద అలలవలె గుర్తులు పడటానికి నీళ్ళు చల్లి వత్తుదు యంత్రం. – *v.i.* 11) to fill with water; flow with tears; నీటితో నింపు, కన్నీళ్ళు జారు. 12) to secrete abundant saliva, usually in anticipation of food; ఆహారం వస్తుందని ఆశించి ఎక్కువ లాలాజలాన్ని ఊరేటట్లు చేయు. 13) to drink water; get drinking water. నీళ్ళుత్రాగు, త్రాగునీళ్లను తెచ్చు. The mouth w-s = నోరు ఊరుచున్నది, ఆశపుట్టుచున్నది.

**wa'terage,** **(వాటరిజ్)** *n.* 1) price paid for transportation by water; conveyance as by ship or boat; transport by water, ఓడ కూలి, పడవకూలి, కేవు.

**waterbag** **(వాట(ర్)బ్యాగ్)** *n* : 1) a bag of leather, or canvas used by the drivers to carry water, వాహన చోదకులు నీటిని తీసుకుపోవటానికి ఉపయోగించే తోలుసంచి లేక కాన్వాసు సంచి.

**wa'tercol'our,** **(వాటకల(ర్))** *n.* 1) a colour ground with water, నీళ్ళతో కలిపి చేసిన రంగు లేక చాయ.

**wa'tercourse',** **(వాటకో(ర)స్)** *n.* 1) a stream of water; river; brook; a steam of water, as a river, ఏఱు, కాలవ, మొ. ప్రవాహము. 2) an artificial channel for the conveyance of water, such as an irrigation ditch, నీటిని పంపుటకు కృత్రిమ కాలువను ఏర్పాటుచేయు.

**wa'ter-fall',** ★ **(వాటఫోల్)** *n.* 1) a fall of water from a high place; cascade or cataractl cascade, సెలయేఱు, నిర్ఝరము, కొండ కాలువ. 2) a wave of hair falling down the neck below the chignon or net, మెడక్రిందికి వచ్చి వ్రేలాడు మెడ వెంట్రుకలు లేక జులపాలు.



**waterfront** **(వాట(ర్)ఫ్రంట్)** *n* : 1) the part of a town adjoining a river or lake, నదికి, సరస్సుకు అనుకొని యున్న పట్టణ ప్రాంతము.

**watergauge** **(వాట(ర్)గాజ్)** *n* : 1) a device indicating the height of the water in a river, reservoir, boiler etc., నది, జలాశయం, బాయిలర్ మొదలైన వాటిలో నీటి ఎత్తును కొలిచే పరికరము.

**water-inch,** **(వాటఇన్చ్)** *n.* 1) a unit equal to the quantity of water flowing in a given period, as one minute or 24 hours, through a circular opening one inch in diameter, ఒక అంగుళం వ్యాసార్ధంగల స్థూపాకార ముఖం గల పాత్ర నుంచి కొంత కాలంలో ప్రవహించు నిర్ణీత నీటి పరిమాణం.

**wa'tering,** **(వాటరింగ్)** *n.* 1) the act of a person or thing that waters, నీళ్లుపోయుట, నీళ్లు కట్టుట.

**water'level,** **(వాట(ర్)లెవ్ల్)** *n.* 1) the level formed by the surface of still water, నీటి మట్టము.

**water-lift,** **(వాట(ర్)లిఫ్ట్)** *n.* 1) a kind of crude water mill that helps in lifting water from a well, ఏతము మొ. నీటి నెత్తు సాధనము.

**water-logged** **(వాట(ర్) లాగ్‌డ్)** *adj* : 1) so full of water that nothing can float, నీటితో నిండి స్తంభించిపోయిన.

**wa'ter-mel'on,** **(వాట(ర్)మిలన్)** *n.* 1) a large, roundish or oblong fruit with red, pink, or yellow pulp with much sweet, watery juice, and a hard, green rind. It is good to eat, కర్బూజపండు, పుచ్చ పండు. 2) the vine bearing this fruit, పుచ్చతీగ.

**watermill',** **(వాట(ర్)మిల్)** *n.* 1) a mill, especially a grist mill, whose machinery is run by water power, జల యంత్రము, నీటి ప్రవాహ బలముచేత నడచు యంత్రము.

**wa'ter-proof,** ★ **(వాట(ర్)ప్రూఫ్)** *a.* 1) proof against penetration by water, impervious to water.– *n.* 1) cloth made waterproof, నీళ్లు చొరని, నీళ్లు చొరకుండ చేయబడిన యొక విధమైన బట్ట మొ. ది.

**water - resistant** **(వాట(ర్) రెసిస్టెంట్)** adj: 1) able to resist water though not prevent leaking, నీటిని పూర్తిగా అడ్డుకోలేకపోయినా నీటివలన ప్రభావితం కానటువంటి.

**wa'tershed',** **(వాట(ర్)షెడ్)** n. 1) the whole region from wh. a river receives its supply of water, నది ఉత్పత్తి స్థాన ప్రదేశము.

**wa'ter-tight,** **(వాట(ర్)టైట్)** a. 1) so tight that water cannot enter or leak out, నీళ్లు ఇటునటు పోనంత బిగువైన.

**wa'ter-work',** **(వాట(ర్)వర్క్)** n. 1) used chiefly in the pl. కృష్యాది ఉపయోగముల కొఱకైన నీటి కాలువ, కట్ట మొ.ది. 2) a system of pipes, reservoirs, water towers, pumps, and other equipment, for supplying a city or town with water, నీటిని తోడి పైకెత్తి పోయు యంత్రములుగల. 3) a building with machinery for pumping water; pumping station.

**watery,** **(వాటరి)** a. 1) pert. to water; resembling water, నీటి. 2) thin (liquid), నీళ్ళవంటి, నీళ్ళుగా నున్న. 3) full of water; wet, పూర్తి తడిగా ఉన్న. 4) indicating rain, వర్ష సూచన తెలుపు. 5) having much rain; rainy, బాగా ఎక్కువ వర్షంగల. 6) containing too much water, బాగా ఎక్కువ నీరుగల. 7) weak; insipid; ineffectual; vapid, బలహీనమైన, రుచిలేని, ఫలితం అంతగాలేని.

**watt,** **(వాట్)** n. 1) a unit of electric power equal to the flow of one ampere under the pressure of one volt, to one joule or ($10^7$) ergs per second, or to 1/746 horsepower, ఒక విద్యుత్‌శక్తి ప్రమాణము.

**wattage,** **(వాటిజ్)** n. 1) the amount of electric power, measured in watts, especially kilowatts, వాట్లలో కొలిచిన విద్యుత్ శక్తి. 2) the power, in watts, necessary for the operation of an electrical appliance, motor, or the like, విద్యుత్ పరికరములకు అవసరమైన విద్యుత్.

**waulk,** **(వాక్)** v.t. 1) to shrink and thicken (woolen cloth) by soaking, heating, pounding, and rubbing, క్రుంగి మందముగా అగు.

**wave,** ★★★ **(వేవ్)** n. 1) a swell or the surface of water, billow, surge, undulation, అల, తరంగము, కెరటము లేక కరడము. 2) a body of water; sea, నీటిరాశి, సముద్రము. 3) a curve or series of curves, వక్రరేఖ లేక రేఖల సమూహము. 4) a wavy line of color or texture, as on a watered fabric, వంపుగా ఉండే రంగు రేఖ. 5) a change of atmospheric pressure or temperature moving in a particular direction, వాతావరణం లోని మార్పు. 6) heat wave or cold wave, ఉష్ణ వాయువు, శీతల వాయువు. *–vt.* 7) move to and fro, brandish, flourish, ఆడించు, ఊచు, జళిపించు. 8) to have a wavelike or curving form, అలవంటి లేక వక్రరేఖవంటి ఆకారము గల. – *v.t.* 9) to cause (something) to sway or move back and forth or up and down, ఊగు నట్లు చేయు. 10) to signal or direct by waving, తరంగం ద్వారా సిగ్నల్‌ను ఇచ్చు. 11) to give a wavelike form or pattern to, తరంగ రూపం లేక విధానం కల్పించు.

**wave power,** **(వేవ్‌పవ(ర్))** 1) energy derived from the motion of ocean waves or tides, సముద్రం యొక్క అలల చలనముచే వెలువడు శక్తి.

**wa'verer,** **(వేవర(ర్))** *n.* 1) to move to and fro; flutter, అభిప్రాయ నిశ్చయము లేనివాడు. 2) one who wavers or is unsettled in opinion, డోలాయమానముగా నున్నవాడు.

**wa'veringly,** **(వేవరింగ్లీ)** *adv.* 1) with hesitation, అనిశ్చయముగా, సందేహముగా.

**wav'y,** **(వేవి)** *a.* 1) full of waves, rising in waves, undulatory, అలలుగల, అలలుగా లేచుచున్న, అలలవలె కదలుచున్న. 2) having curves, not straight, సూటిగా లేని, వంపులుగల.

**wa'ver,** **(వేవ)** *vt.* 1) move to and fro, wing, reel, totter, ఇటునటు ఆడు లేక ఊగు. 2) fluctuate, vacillate, hesitate, సంశయించు, సంకోచించు, అనుమానించు, సందేహించు.

**wax,** **(వ్యాక్స్)** *n.* 1) a solid substance that is made from beeswax or from various fats and oils and used for making candles, polish, models, etc. It becomes soft when it is heated, మైనము. 2) a soft sticky yellowish substance that is found in one's ears, గుబిలి, గుమిలి, కర్ణమలము. 3) (botany) a waxlike secretion of certain plants, కొన్ని చెట్ల నుంచి కారు మైనమువంటి పదార్థము. 4) a phonograph record, ఫోనోగ్రాఫు రికార్డు. Sealing w. = 5) to treat with wax; rub, stiffen, or polish with wax or something like wax; swear, rub, లక్క. *–vt* మైనము పూయు. 6) to make a phonograph recording of, ఫోనోగ్రాఫుపై రికార్డుచేయు. *–vi.* (*opp.* to wane) 7) increase in size, grow bigger, హెచ్చుగు, వృద్ధియగు, పెరుగు. 8) become, grow, అగు.

**wax-cloth,** **(వ్యాక్స్ క్లాత్)** *n.* 1) cloth covered with a coating of wax, floor-cloth, మైనపుగుడ్డ లేక జిడ్డి.

**wax'en,** **(వ్యాక్సెన్)** *a.*1) of wax; made of wax; made of or resembling wax, మైనపు, మైనముతో చేసిన, మైనము వంటి.

**wax'flower',** **(వ్యాక్స్‌ఫ్లవ(ర్))** *n.* 1) a plant that has pink or white flowers with a waxy appearance, చంపక పుష్పము, సంపెంగ పువ్వు.

**wax'y, (వ్యాక్సి)** *a.* 1) like wax, soft, మైనము వంటి, మెత్తని. 2) made of wax; containing wax; waxen, మైనముతో చేసిన, మైననముగల, మైనపు. 3) abounding in or covered with wax; waxed, మైనము పూర్తిగాగల, మైనముచే కప్పబడిన, మైనము పూసిన. 4) (medicine) characterized by or affected with the formation and deposit of an insoluble protein in tissues and organs, కరగని మాంసకృత్తుల కణములు భాగములచే ఏర్పడిన దాని ధర్మములుగల.

**way, ★ (వే)** *n.* 1) road, path, passage, త్రోవ, దారి, బాట, మార్గము. 2) crack, జాడ. 3) length of space, distance, interval, దూరము. 4) means, device, plan, scheme, సాధనము, ఎత్తు, ఎత్తుగడ. 5) form or mode of doing; manner; style; fashion. method, విధము, రీతి, లాగు ప్రకారము. 6) a point; feature; respect; detail, విషయము, లక్షణము, గౌరవము. 7) direction, దిశ. 8) motion along a course, ఒకదారి వెంట చలనము. 9) a means of moving along a course; road; path; street; course, ఒకదారిలో వెంట చలనము. 10) a kind of work or business; occupation; calling, ఒక దారి ప్రయాణముచేయు సాధనము, రోడ్డు, మార్గము, వీధి. 11) range of experience or notice, అనుభవ పరిమితి. – *a.* 12) at or to a great distance; far, చాలా దూరము వరకు, దూరముగా. 13) at or to a great degree; much, చాలా పరిమాణము వరకు. 14) give w. = త్రోవయిచ్చు, తొలగిపోవు, తావిచ్చు, లొంగు, ఒడబడు, 15) by the w. = ప్రస్తావవశముగ, ప్రస్తావవశమున.

**✦ 'మారడం' అనే అర్థాన్నిచ్చే పదాలు :**

| | | |
|---|---|---|
| *1. way* | : | mode of doing, చేసే పద్ధతి, విధానము. |
| *2. method* | : | habit of acting acording to a plan, ఒక ప్రణాళిక ప్రకారం పనిచేసే అలవాటు. |
| *3. means* | : | a way that makes it possible to do something, ఏదైనా చేయడానికి ఉపకరించే సాధనము. |
| *4. system* | : | an orderly way of getting things done, పనులు చేయడంలో క్రమపద్ధతి. |
| *5. procedure* | : | the customary manner or way of conducting some business, కొన్ని వ్యవహారాల నిర్వహణా విధానము లేక సంప్రదాయం. |
| *6. technique* | : | method of doing a thing to success, పనిని జయప్రదంగా చేయటానికి ఉపయోగించే పద్ధతి. |
| *7. strategy* | : | the skiful planning and management of anything, నేర్పుగా ప్రణాళిక ప్రకారం నిర్వహించుట. |

**way'far'er, (వేఫేర(ర్))** *n.* 1) a traveller, especially one who travels on foot; passenger, బాటసారి, పథికుడు, త్రోవను బోవువాడు.

**way faring, (వేఫేరింగ్)** *a.* 1) travelling, journeying, being on a journey, ప్రయాణమై పోవుచున్న, త్రోవను బోవుచున్న.

**way'lay', (వేలే)** *vt.* 1) lie in wait for, watch for the pasing of, to seize, rob or slay, దోచుకొనుటకుగాని చంపుటకుగాని దారి కాచు.

**way'-leave, (వేలీవ్)** *n.* 1) permission to pass over another's ground or property, ఇతరుల భూమిపై నడిచిపోవుటకు అనుజ్ఞ.

**waymark (వేమా(ర్)క్)** *n* : 1) a sign to guide passengers and vehicles as the correct way, సరియైన త్రోవ అని తెలపటానికి ఏర్పాటు చేసే చిహ్నము.

**way of life (వే ఆఫ్ లైఫ్)** *n* : 1) habits of an individual, family or community relating to food, habitation, manners, morals etc., వ్యక్తి, కుటుంబము లేక సమాజం యొక్క ఆహారము, నివాసము, మర్యాదలు, నీతి నియమాలు మొదలైనవాటి అలవాట్లు.

**wayout (వేఔట్)** *n* : 1) escape, exit, తప్పించుకొను త్రోవ, బైటికి మార్గము.

**way-side, (వేసైడ్)** *n.* & *a.* 1) on or near the side, border or edge of a way or road, దారిప్రక్కనున్న.

**way'ward, (వేవోర్డ్)** *a.* 1) turning from the right way; disobedient; perverse wilful, అవిధేయుడైన, అణగని, లొంగని, చెప్పినట్లు వినని.

**we, ★★★ (వీ)** *pron. pl.* of I. 1) (excluding *you*) మేము; (including *you*) మనము.

**weak, ★★★ (వీక్)** *a.* 1) not strong or vigorous, feeble, infirm, debilitated, frail, fragile, imbecile, (శరీరము) బలహీనమైన, సత్తువలేని, అశక్తుడైన, నీరసమైన, (బుద్ధి) సామర్థ్యములేని, ధైర్యములేని, నిబ్బరము లేని, దిటవు లేని.
**synonyms :** feeble, delicate, poor, fragile.
**antonyms :** strong, potent. sturdy, powerful.

**weak'en, ★★ (వీకన్)** *vt.* 1) make weak, enfeeble, enervate, debilitate, depress, దుర్బలముచేయు, బలహీనము చేయు, నీరసముచేయు, సత్తువ తగ్గించు.

**weak'ly, (వీక్లి)** *a.* 1) feeble, weak, infirm, suckly, దుర్బలదేహముగల. –*a.* 2) feeble, nor forcibly, దుర్బలముగా, బలహీనముగా.

**weak'ness,** ★★ **(వీక్‌నెస్)** *n.* 1) feebleness; debility, languor, imbecility, infirmness, బలహీనత, దుర్బలము, నిస్సారత. 2) timidity, ధైర్యములేమి. 3) fault, defect, frailty, failing, లోపము, దోషము.

**weal,** **(వీల్)** *n.* 1) welfare, prosperity, happiness, క్షేమము, శ్రేయస్సు, భద్రము, కుశలము. 2) *n* : a ridge made on the skin by a whip, stick etc., కొరడాతోగాని, కర్రతో గాని కొట్టినందువల్ల చర్మంపై వాచి కనిపించే వాత.

**wealth,** ★★ **(వెల్త్)** *n.* 1) richness, opulence, affluence, fortune, ధనము, ద్రవ్యము, ఐశ్వర్యము, సంపద, కలిమి, భాగ్యము. 2) abundance, plenty, సమృద్ధి.

**wealth'y,** ★★ **(వెల్తీ)** *a.* 1) having wealth, rich, opulent, affluent, ధనవంతుడైన, భాగ్యవంతుడైన, ఐశ్వర్యము గల.

**synonyms :** rich, prosperous, affluent, successful.

**antonyms :** poor, indigent, beggarly, needly.

**wean,** **(వీన్)** *vt.* 1) take or separate from the breast or udder, or from the mother's milk as food, ablactate, (బిడ్డను) స్తన్యము మాన్పించు, చనుపాలు తప్పించు. 2) reconcile to the want or loss of something, disengage from a habit, అలవాటు తప్పించు. –*n.* 3) a very young child; baby, చాలా చిన్నబిడ్డ.

**wean'ling,** **(వీన్‌లింగ్)** *n.* 1) a child or animal newly weaned, wean, స్తన్యము మాన్పించిన బిడ్డ లేక జంతువు పిల్ల. –*a.* 2) recently weaned, స్తన్యము మానిన.

**weap'on,** ★★★ **(వెపన్)** *n.* 1) an offensive, or defensive instrument, an instrument to fight with arm, ఆయుధము, అస్త్రము, శస్త్రము. 2) any means used against an adversary, పోరాడెడు సాధనము. 3) any means of attack or defense, రక్షణకు, ఎదుర్కొనుటకు వీలు కల్పించు సాధనము. 4) any organ of a plant or animal used for fighting or for protection, such as claws, horns, teeth, and stings, ఆయుధముగా ఉపయోగించే ఒక జంతువు లేక చెట్టు యొక్క భాగము. – *v.t.* 5) to furnish with weapons or a weapon; arm, ఆయుధములు సమకూర్చు.

**weap'oned,** **(వెపన్డ్)** *a.* 1)furnished with weapons armed, ఆయుధధారియైన.

**weap'onless,** **(వెపన్‌లిస్)** *a.* 1) having no weapons un weaponed, without weapons, నిరాయుధుడైన.

**wear,** ★★★ **(వే(ర్))** *vt.* 1) carry or bear upon the person, bear upon one's self, have on, put on, ధరించు, కట్టుకొను, తొడిగికొను, ఉంచుకొను, పెట్టుకొను. 2) bear, assume, వహించు, తాలుచు. 3) waste or impair by rubbing or friction; deteriorate or destroy by use; waste; diminish, consume gradually, destroy by degrees, అఱుగదీయు, అఱుగగొట్టు. –*n.* 4) the act of wearing or the fact of being worn, అణిగిపోవుట. 5) things worn or to be worn; clothing, అఱుగదీయుట. 6) gradual loss or damage caused by use, క్రమంగా జరిగే నష్టం లేక అరుగుదల. 7) lasting quality; good service, మన్నిక గుణం, మంచిసేవ. 8) w. and tear = ఉపయోగించుటవలన కలుగు తఱుగు నష్టము.

**wear'er,** **(వేర(ర్))** *n.* 1) one who wears, ధరించువాడు.

**wearied,** **(వియరీడ్)** *a.* 1) tired, fatigued, అలసిన, డస్సిన.

**wea'riness,** **(వియరినిస్)** *n.* 1) fatigue, tiredness, exhaustion, lassitude, అలపు, అలసట, బడలిక, ఆయాసము.

**wear'ing,** **(వేరింగ్)** *a.* 1) designed for wear, తొడుగుకొనెడు, ధరించెడు.

**wea'risome,** **(వియ(రి)సమ్)** *a.* 1) tiresome, fatiguing, exhausting, అలపు పుట్టించెడు, ఆయాస కరమైన. 2) tedious, irksome, monotonous, విసుగు పుట్టించెడు.

**wea'ry,** **(వియరి)** *a.* 1) tired, fatigued, wornout, అలసిన, డస్సిన, బడలిన. 2) tiresome, అలపు, పుట్టించెడు.

**wea'sand,** **(వియసాండ్)** *n.* 1) the windpipe, the throat, గొంతుక, కంఠము.

**synonyms :** tired, fatigued, tedious, exhausted.

**antonyms :** rested, hearty, fresh.

**wea'sel,** **(వీజ్ల్)** *n.* 1) a small, flesh-eating mammal related to the mink and skunk, ఒక చిన్న జంతువు. 2) a military vehicle with a roofless, boxlike body, సైనిక వాహనము.

**weathe'r,** ★★★ **(వెద(ర్))** *n.* 1) the condition of the air around and above a certain person or place; temperature, humidity, violence or gentleness of winds, presence or absence of precipitation, clearness or cloudiness, and other such atmospheric conditions, శీతోష్ణాది వాయుస్థితి. 2) windy, rainy, or stormy weather; the elements, గాలి, వర్షం లేక తుఫాను వాతావరణం. – *vt.* 3) endure, bear up against, sustain the trying effect of, సహించు, ఓర్చు. 4) to sail to the windward of; pass safely around, గాలి దిశలో ఓడ ప్రయాణంచేయు. 5) (architecture) to build (as a roof or top of a wall) on a slant so as to shed water, నీరు జారిపోయేటట్లు ఏటవాలుగా నిర్మాణం చేయు.

**weath'er-beaten,** **(వెద(ర్)బీట్న్)** *a.* 1) beaten or harassed by the weather, గాలివాన మొ. వాని చేత దెబ్బతినిన, వాతాహతమైన. 2) worn by exposure to the weather, శిథిలమైన, ప్రాతగిలిన.

**weather board** **(వెద(ర్)బో(ర్)డ్)** *n* : 1) a sloping board of wood, masonry etc., placed on a window to keep off rain, వర్షపు జల్లులు పడకుండా కిటికీలపై అమర్చిన వాలుపలక.

**weather - bound** **(వెద(ర్)బౌండ్)** *adj*: 1) unable to proceed due to bad weather, ప్రతికూల వాతావరణం వలన ముందుకు సాగలేకపోయిన.

**weather chart** **(వెద(ర్)చా(ర్)ట్)** *n* : 1) a diagram showing the condition of different components of weather, వాతావరణ అంశాల పరిస్థితిని తెలిపే పట్టిక.

**weath'er-cock,** **(వెద(ర్)కాక్)** *n.* 1) weather-vane, గాలి వీచు. 2) vane, దిక్కుచూపు, ఒక ధ్వజాకారమైన సాధనము.

**weather forecast** **(వెద(ర్) ఫో(ర్)కాస్ట్)** *n*: 1) an assessment of the ensuing weather based on the analysis of existing weather records, ప్రస్తుత వాతావరణ స్థితి విశ్లేషణపై ఆధారపడిన వాతావరణ సూచన.

**weatherproof** **(వెద(ర్)ప్రూఫ్)** *adj* : 1) resistant to the influences of weather, వాతావరణ మార్పుల ప్రభావానికి లోనుగాని.

**weather station** **(వెద(ర్)స్టేషన్)** *n* : 1) an observation post to record weather conditions, వాతావరణ స్థితిగతులను నమోదు చేసే ఒక పరిశీలనా స్థలము.

**weave,** ★ **(వీవ్)** *vt.* 1) entwine or interlace into a fabric, form a texture with, నేయు, అల్లు. –*vt.* 2) work with a loom, నేత పనిచేయు.

**weav'er,** **(వీవ(ర్))** *n.* 1) an artisan whose occupation is to weave, సాలెవాడు, నేత పనివాడు.

**weav'er-bird,** **(వీవ(ర్)బా(ర్)డ్)** *n.* 1) any one of a family of birds similar to finches, mostly of Asia, గిజిగాడు, పసుపుపిట్ట.

**wea'zen,** **(వీజన్)** *a.* 1) thin, sharp, పలచని, వాడియైన.

**web,** ★ **(వెబ్)** *n.* 1) something woven, నేత, అల్లిక. 2) cob-web, సాలెపట్టు, సాలె పురుగు గూడు. 3) the skin joining the toes of ducks, geese, other swimming birds, and certain other water animals, బాతువంటి జంతువు కాలి వ్రేళ్ళ మధ్యగల చర్మము. 4) a thin metal sheet, especially between heavier or projecting parts, పలుచని లోహపురేకు. 5) (architecture) the masonry between the ribs of a ribbed vault, మెలికలుగల చువ్వ మధ్యన చేసిన తాపీపని. 6) a kind of cataract, or similar growth on the eye, కంటి శుక్లము.



web

**webbed,** **(వెబ్డ్)** *a.* 1) having the toes united by a web or membrane, వ్రేళ్ళనడుమ చర్మము గల.

**web'by,** **(వెబి)** *a.* 1) like a web, సన్నపునేతవంటి, సాలెపట్టువంటి. 2) consisting of or resembling a web, వ్రేళ్లనడుమ చర్మముగల, వ్రేళ్ళనడుమగల చర్మము వంటి.

**web'-foot',** **(వెబ్‌ఫుట్)** *n.* 1) a foot with the toes connected by a membrane, వ్రేళ్లనడుమ చర్మము గల పాదము.

**wed,** **(వెడ్)** *vt.*1) marry, espouse, take in marriage, take as husband or wife, పెండ్లాడు, వివాహము చేసికొను. 2) to unite in marriage, వివాహముతో కలియు. 3) conduct the marriage ceremony for, వివాహ ఉత్సవము జరుపు. 4) to give (a woman) in marriage, పెండ్లికి (అమ్మాయిని) ఇచ్చు.

**wed'-ded,** **(వెడెడ్)** *a.* 1) married, united in marriage, పెండ్లాడిన. 2) pert. to marriage or matrimony, వివాహ సం.

**wedding,** ★★★ **(వెడింగ్)** *n.* 1) a marriage ceremony with its attendant festivities; marriage, nuptials, nuptial ceremony or festivities, పెండ్లి, వివాహము. 2) a close union or association; joining; combination; merger, కలయిక, కూడుట.

**wed'ding-ring,** **(వెడింగ్‌రింగ్)** *n.* 1) a ring of platinum, gold, or other precious metal, placed on the third finger of the left hand of the bride. In a double-ring ceremony, the bride places a ring on the bridegroom's finger, ఉంకుటుంగరము, వధూవరులు పరస్పరము మార్చుకొనెడి ఉంగరము.

**wedge,** **(వెడ్జ్)** *n.* 1) a piece of wood or metal, thick at one end and tapering to a thin edge at the other, used especially in splitting and separating, మ్రానులు మొ॥ వానిని సులభముగ పగుల గొట్టుటకు బీటలో కొంచెము చొప్పించి దాని వెనుక గొట్టెడు దళసరి ఉలికొన రూపముగల మొద్దు. 2) a cuneiform stroke or character of this shape, మేకువలె నిటారుగా. 3) woman's short haircut that falls over the forehead and forms a triangle in the back, స్త్రీ ముంగురులు ముఖంపై పడునట్లు వెనుక త్రిభుజమువలె వచ్చునట్లు చేయించుకొన్న కేశ ఖండనము. –*vt.* 4) cleave with a w., rive, పగులగొట్టు, చీల్చు. 5) drive, force, దిగగొట్టు. 6) compress, crowd

in, press closely, ఇఱికించు. 7) (ceramics) to expel air bubbles from (clay) by cutting it into lumps or wedges and beating it, పింగాణీలోనుంచి గాలి బుడగలను తొలగించు. – *v.i.* 8) to force a way or opening, దారి ఏర్పడునట్లు త్రోయు. 9) to become stuck or caught, ఒకదానిలో బిగిసిపోవు.

**wed'lock, (వెడ్‌లాక్)** *n.* 1) marriage, matrimony, the married state, పెండ్లి, వివాహము.

**wednes'day, ★★★ (వెన్జ్‌డే)** *n.* 1) the fourth day of the week, బుధవారము.

**wee, (వీ)** *n.* 1) a short distance, a short time, స్వల్పదూరము, స్వల్పకాలము. –*a.* 2) tiny, చిన్న.

**weed, (వీడ్)** *n.* 1) any useless plant growing where it is not wanted, వ్యర్థమైన మొక్క, కలుపు మొక్క. 2) a mourning garment or badge, దుః ఖసూచకమైన దుస్తు. –*vt.* 3) clear of w-s, free from n'oxious plants, కలుపుతీయు. 4) remove, take away, తీసివేయు. చక్కపఱచు, పరిష్కృతముచేయు.

**week, (వీక్)** *n.* 1) a period of seven days, seven nights, వారము, ఏడుదినములు.

**week'day, (వీక్‌డి)** *n.* 1) a day of the week except Sunday, ఆదివారము తప్ప వారములో ఏ దినమైనను.

**week'ly, (వీక్‌లి)** *a.* 1) happening once a week, hebdomadel, వారమున కొకసారియైన. –*adv.* 2) once a week, every week, వారమును కొకసారి, వారము, వారము, ప్రతివారము. –*n.* 3) a periodical or publication issued once a weak, వారపత్రిక.

**weel, (వీల్)** *n.* 1) whirlpool, నీటిసుడి.

**ween, (వీన్)** *vt.* 1) imagine, fancy, to think; suppose; believe; expect, అనుకొను, తలచుకొను.

**weep, ★ (వీప్)** *vi.* & *vt.* 1) to shed tears; cry; lament, ఏడ్చు, దుఃఖించు. 2) shed tears, కన్నీళ్లు విడుచు. 3) to show sorrow or grief, విచారము లేక దుఃఖమును చూపు.

**weft, (వెఫ్ట్)** *n.* 1) the threads running from side to side across a fabric; wool; woof, పేక బట్ట నేతలో అడ్డముగా వేసెడు నూలు. 2) a thing woven, నేత పని.–*vt.* 3) determine, ascertain or find the heaviness or weight of, తూచు. 4) press upon heavily, depress, నొక్కు, అణచివేయు. 5) ponder, consider, examine, balance, పర్యాలోచనచేయు. 6) w. down = క్రిందికివచ్చు క్రుంగవేయు, be grievous or oppressive. 7) w. down = బరువు చేత వంగి లేక మునిగిపోవు.

**weigh, ★★ (వెయి)** *vi.* 1) determine ascertain or find the heaviness or weight of, తూచు. 2) arise, lift, పైకెత్తు. 3) be equivalent to in weight, have the heaviness of, తూనిక గలిగియుండు. 4) press upon heavily, depress, నొక్కు, అణచివేయు. 5) pounder, consider, examine, balance, పర్యాలోచనచేయు. 6) w.down = క్రిందికివంచు, క్రుంగజేయు, అణచు. –*vi.* 7) have weight, be heavy; తూగు, ఎత్తు గలిగియుండు. బరువుగా నుండు. . 8) have weight or importance, ఆవశ్యకత గలిగి యుండు9) be grievous or oppressive బాధించు, వ్యసనము కలుగజేయు. w. down = బరువుచేత వంగి మునిగిపోవు.

**weight, ★★★ (వెయిట్)** *n.* 1) how heavy a thing is; amount a thing weighs; heaviness, ponderousness, బరువు, భారము, ఎత్తు తూనిక. 2) a mass or piece of metal or other substance used to find the heaviness of other bodies, తూనికగుండ్లు, పడికట్లు. 3) a particular scale, system, or mode of finding relative heaviness of bodies, తూనికమానము. 4) importance; moment, consequence, ఆవశ్యకత, గురుత్వము, ప్రామాణికత. 5) power, influence, efficacy, impressiveness, ఆవశ్యకత, బలము, ప్రాబల్యము. 6) influence; importance; value, ప్రభావము, ప్రాముఖ్యము, విలువ. 6) (sports.) a metal ball thrown, pushed, or lifted in contests of strength, పోటీలలో బరువును పైకెత్తుట లేక విసరుట. 7) the total load that a horse must carry in a race, according to its handicap, as for age, sex, or type of race, including the jockey, the saddle, and any weights added to make up the total, వయస్సు, లింగము, పోటీ విధానము మొదలైనవానిని అనుసరించి పందెంలో గుఱ్ఱం మోయవలసిన బరువు. –*vt.* 8) to load down; burden, బరువు వేయు. 9) to load (fabric or thread) with mineral to make it seem of better quality, దారమును లేక వస్త్రమును ఒక ఖనిజమును వస్త్రమునకు కూర్చుట.

**weight gain (వేట్‌గేన్)** *n* : 1) increase in body weight, శరీరం బరువులో పెరుగుదల.

**weighting (వేటింగ్)** *n* : 1) a compensatory allowance paid to compensate the higher cost of living in a city etc., నగరాలు మొదలైన స్థలాలలో ఉండే అధిక జీవన ప్రమాణానికి పరిహారంగా చెల్లించే అదనపు భత్యము.

**weight - lifting (వేట్ లిఫ్టింగ్)** *n* : 1) a sport in which the athlete lifts heavy weights, బరువులు ఎత్తే క్రీడాంశము.

**weight - training (వేట్ ట్రైనింగ్)** *n* : 1) a physical training exercise using different weights, వివిధ బరువులు గల వస్తువులతో చేసే వ్యాయామము.

**weight - watcher (వేట్‌వాచ(ర్))** *n* : 1) a person who wants to lose weight by dieting and constant watching, నియతాహారంతో నిరంతరం బరువు తగ్గాలని ప్రయత్నించే వ్యక్తి.

**weight'y,** **(వెయిటి)** *a.* 1) heavy, ponderous, బరువైన. 2) important, momentous, serious, ఆవశ్యకమైన, ముఖ్యమైన. 3) powerful, cogent, ప్రబలమైన, ప్రామాణికమైన, గురుత్వముగల.

**weir** (*wear*), **(వియ)** *n.* 1) a dam across a river, నదిలో అడ్డముగా కట్టిన ఆనకట్ట.

**weird,** ★ **(వియడ్)** *n.* 1) a witch, wizard, or soothsayer, మంత్రము, చిల్లంగి. 2) the power or agency by which events are predetermined; fate; destiny, భవిష్యద్విషయములు నిర్ణయింపబడు శక్తి. 3) an evil fate inflicted by supernatural power, especially by way of retribution, అతీంద్రియ శక్తిచేత చేయబడిన చెడుదశ. 4) a supernatural occurrence, అతీంద్రియ సంఘటన. –*a.* 5) pert. to witchcraft, మంత్ర విద్య సం.6) wild, unearthly, వికారమైన, భయంకరమైన.

**wel'come,** ★★★ **(వెల్కమ్)** *a.* 1) received gladly or cordially, సంతోషముతో ఆదరింప బడిన, స్వాగతమియ్యబడిన. 2) acceptable, pleasing, సంతోషముతో ఆదరించు, హితమైన, ఇష్టమైన.

**weld,** **(వెల్డ్)** *vt.* 1) unite by heating and beating or hammering together, అతుకు, కాచికొట్టి యొకటిగాజేయు.

**wel'fare,** ★★ **(వెల్ఫె)** *n.* 1) well-being, prosperity, happiness, well-doing, సంక్షేమము, కుశలము, శ్రేయస్సు, సుఖము.

**wel'fare-work,** **(వెల్ఫెవాక్)** *n.* 1) work done to improve the conditions of people who need help, carried on by government, private organizations, or individuals, ప్రభుత్వం, సంస్థలు, వ్యక్తులు, ప్రజల పరిస్థితుల నభివృద్ధిచేయుటకు సంకల్పించిన ప్రయత్నములు,సంక్షేమ కార్యక్రమములు.

**well,** ★★★ **(వెల్)** *n.*1) a deep hole in the ground from which people obtain water, నుయ్యి, బావి, కూపము. 2) spring, fountain, ఊట, బుగ్గ, చెలమ. 3) a shaft or opening for stairs or an elevator, extending upward through the floors of a building, మెట్ల వరుసకు లేక లిఫ్టు కదలుటకు ఏర్పాటుచేసిన సొరంగమువంటి ఖాళీ. 4) the part of a meeting hall where the speaker's rostrum is. –*a.* in good condition, desirable, advantageous, happy, fortunate, ఉపన్యాస మందిరములో భాషణ పీఠము ఉండు స్థలము. 5) in(good) health, sound in body, not ailing, deseased or sick, healthy, not ill, ఆరోగ్యముగా నున్న, సుఖముగానున్న, క్షేమముగా నున్న. 6) desirable; advisable, కోరదగిన, సలహా ఇవ్వదగిన. –*adv.* 7) satisfactorily, properly, rightly, advantageously, conveniently, బాగుగా, సరిగా, చక్కగా, ఒప్పిదముగా. 8) thoroughly; fully, సంపూర్తిగా. 9) in detail; intimately, సమగ్రంగా,సన్నిహితంగా. 10) fairly; reasonably, సహేతుకముగా, చక్కగా. – *v.i.* 11) to surge, gush, or billow, అలవలె, వేగంగా, ఉప్పొంగు.–*v.t.* 12) to send gushing up or pouring forth, ముందుకు పొంగివచ్చే లేక అలవలె తోసుకు వచ్చే. 13) w.done = శభాష్, బాగుబాగు, భళి!

**well'born',** **(వెల్బొన్)** *a.* 1) of good lineage or birth, born of a noble or respectable family, కులీనుడైన, గొప్పవంశమందు బుట్టిన.

**well'bred',** **(వెల్బ్రెడ్)** *a.* 1) well brought up, having good manners, of good breeding, polite, refined, సుశిక్షితుడైన, సుశీలముగల, నాగరికము గల, మర్యాదగల.

**synonyms :** cultured, polite, genteel, cultivated.

**antonyms :** vulgar, crude, rude, boorish.

**well'do'er,** **(వెల్డూఅర్)** *n.* 1) benefactor, a person whose deeds are good, ఉపకారి.

**well'fa'voured,** **(వెల్ఫేవాడ్)** *a.* 1) beautiful, well-favored, సుందరమైన.

**well-informed',** **(వెల్ఇన్ఫార్మ్డ్)** *a.* 1) having an extensive fund of information, possessing knowledge of many subjects, బాగుగ అనేక విషయములు తెలిసిన. 2) having reliable or full information on a subject, అనేక విషయాలపై అవగాహనగల.

**well'-inten'tioned,** **(వెల్ఇన్టెన్షన్డ్)** *a.* 1) of good intentions, well-meaning, సద్విచారము గల, మంచి తలపులు గల. 2) having or showing good intentions, మంచి ఉద్దేశములను చూపు. 3) well-meaning, చక్కని అర్థముగల.

**well'known',** ★★ **(వెల్నోన్)** *a.* 1) fully or generally known or acknowledged, famous, celebrated, renowned, ప్రసిద్ధమైన, ప్రసిద్ధుడైన.

**well'-meaning,** **(వెల్మీనింగ్)** *a.* 1) having a good intention, well -intentioned, సద్భావముగల, సద్విచారముగల, మేలు కోరెడు.

**well'-meant,** **(వెల్మెంట్)** *a.* 1) rightly or honestly meant or intended, sincere, మేలుకోరిచేసిన, హితబుద్ధిచేత చేయబడిన.

**well-nigh',** **(వెల్నై)** *adv.* 1) almost, very nearly; all but entirely; almost, సుమారుగా, రమారమి, కొంచె మించుమించుగా.

**well'read,** **(వెల్రెడ్)** *a.* 1) of extensive reading, having read a great deal, learned, erudite, మిక్కిలి చదివిన, పాండిత్యముగల.

**well'spring',** (వెల్‌స్ప్రింగ్) *n.* 1) spring, fountain, ఊట, బుగ్గ. 2) the source of a stream or spring; ఊట,fountainhead, ప్రవాహము లేక ఊట యొక్క మూలము.

**well'-wishe'r,** (వెల్‌విష(ర్)) *n.* 1) one who wishes well to another or to a cause, friend, sympathizer, ఒకని మంచి లేక శ్రేయస్సు కోరువాడు, ఒక కార్యమునకు జయము కోరువాడు. హితుడు.

**well'aday,** (వెలడే) *interj.* 1) alas !, అయ్యో! ఆకట.

**welt,** (వెల్ట్) *n.* 1) border, hem, అంచున గట్టికొరకు చేర్చునది. 2) a strip of leather between the upper part and the sole of a shoe or boot, పాదరక్ష లేక బూటు యొక్క పైభాగానికి, పాదానికి మధ్యన ఉండే తోలుముక్క

**wel'ter,** (వెల్టర్) *vt.* 1) to roll or tumble about; wallow, పొరలు, ముఱికి బురద మొ॥ వానిలో దొర్లు. 2) to be sunk or deeply involved (in), మునిగిపోవు, పూర్తిగా వ్యవహారమున నిమగ్నమగు. –*n.* 3) mire, filth, slough, ముఱికి, బురద, అడుసు. 4) a rolling or tumbling about, దొర్లు. 5) a surging or confused mass, పైకి పొడుచుకొని వచ్చే పదార్థము. 6) commotion; confusion, గడబిడ.

**welt'-politik,** (వెల్ట్ పొలిటిక్) *n.* 1) international politics, an aspring to supremacy in the world's affairs; international politics, అంతర్జాతీయ రాజకీయాలు, సకల రాజ్యములందును సర్వాధికారమును బొందుటకు ప్రయత్నించువారు అనుసరించెడు నీతి.

**wen,** (వెన్) *n.* 1) tumour, a harmless cyst of the skin, especially on the scalp, శరీరముపై పుట్టెడు పెద్దకాయ.

**wench,** (వెన్చ్) *n.* 1) a low vicious young woman, drab, చెడునడతగల పడుచు, గుంట, ముండ. – *v.i.* 2) to seek out and consort with wenches, చెడునడతగల స్త్రీలను అన్వేషించి జతకూడు.

**wend,** (వెన్డ్) *vi.* 1) go, pass, proceed, travel, పోవు, వెళ్ళు. –*v.t.* 2) to direct (one's way), మార్గనిర్దేశనముచేయు, దారిచూపు.

**went,** (వెన్ట్) *p.t.* of go. 1) to move along, పోతిని, వెళ్ళితిని,పోతిమి, పోయెను, మొ.వి. కదలు. 2) to move away, పోవు. 3) leave, వదలివెళ్ళు. 4) to be in motion, చలనములో ఉండు. 5) act; work, పనిచేయు. 6) run, పరుగెత్తు.

**wept,** (వెప్ట్) *p.t. & p.p* of weep.

**were,** (వా) *vi.* 1) the imperfect indicative plural, and imperfect subjunctive singular and plural of be. ఉండిరి, ఉండెను.

**wert,** (వ(ర్)ట్) *vi.* 1) the second person singular indicative and subjunctive moods, imperfect tense of be.

**west,** ★★★ (వెస్ట్) *n.* 1) the point directly opposite to east, పడమర, పశ్చిమము, తూర్పు దిక్కుకు ఎదురుగా ఉన్న దిక్కు. 2) the direction of the sunset, సూర్యుడు అస్తమించు దిక్కు. 3) point of the compass to the left as one faces north, దిక్సూచి యొక్క ఒక ముల్లు ఉత్తరము చూపుచుండగా ఎడమ ప్రక్కకు చూపించునది. – *a.* 4) toward the west; farther toward the west, పశ్చిమమువైపు.–*adv.* 5) toward the west; farther toward the west; westward, పడమటివైపు.

**west'erly,** (వెస్టలి) *a.* 1) lying in or coming from the west, పడమటను; పడమరనుండి వచ్చెడు. –*adv.* 2) towards the west, పడమటికి.

**west'ern,** ★★★ (వెస్ట(ర్)న్) *a.* 1) pert. to or situated in the west, పడమటి, పటమట నున్న.

**west'erner,** (వెస్టనర్) *n.* 1) a native or inhabitant of the west, పశ్చిమదేశస్థుడు, పాశ్చాత్యుడు.

**wet,** ★★★ (వెట్) *a.* 1) covered, soaked, or sprinkled with water or other liquid; moist, damp, humid, తడిగానున్న, చెమ్మగానున్న. 2) rainy, showery, drizzly; showery, వానగాఉన్న. 3) preserved in syrup; bottled in a liquid, చిక్కని ద్రవములలో నిలువ ఉంచిన. 4) having or favoring laws that permit the making and selling of alcoholic drinks, మద్య పదార్థాలు తయారుచేయుటకు అమ్ముటకు అనుకూలముగా ఉన్న చట్టాలు. 5) overly sentimental, ఎక్కువగా మానసిక భావనలు గల. 6) mawkish, దుర్బల ఉద్రేకాలు. 7) w. land or w. cultivation = పుంబ, మాగాణి, పల్లపుభూమి, లేక పల్లపుపంట, –*n.* 8) wetness, తడి, చెమ్మ. 9) moisture, తడి. 10) humidity, తేమ. 11) water or other liquid, నీరు లేక ఇతర ద్రవం. 12) moisture, తడి. 13) a person who favors laws that permit the making and selling of alcoholic drinks, మద్య పదార్థాల తయారీ అమ్మకాలకు అనుమతించటాన్ని బలపరిచే వ్యక్తి. –*vt.* 14) make w., moisten, damp, dip in water & c, తడుపు, తడిచేయు, నీళ్లు మొ. వానిలో ముంచు. 15) to pass urine in or on, (ఒకదాని)లో పైన మూత్రము పోయుట. – *v.i.* 16) to become wet, moist, or damp, తడియగు, చెమ్మపుట్టు.
**synonyms :** damp, moist, dank, soaked.
**antonyms :** dry, arid, parched.

**weth'er,** (వెద) *n.* 1) a castrated ram, విత్తులు కొట్టిన పొట్టేలు.

**wet'nurse',** (వెట్‌నర్స్) *n.* 1) a woman who suckles and nurses a child not her own; opp. to dry-nurse, బిడ్డకు పాలిచ్చు దాది.

**whack** (వ్యాక్) ●*n* : 1) a sharp resounding blow, టక్‌మని శబ్దం చేస్తూ కొట్టే దెబ్బ. 2) sound of the blow, గట్టిగా కొట్టిన దెబ్బ శబ్దం.

•*vt* : 3) strike heavily with a sharp blow, గట్టిగా దెబ్బ కొట్టు. (eg : *The animal was whacked to death.*)
**whacking** – *abs. n;* also *adj;*
**whacker** – *n;* (one who whacks)

**whale,** ★★ **(వేల్)** *n.* 1) a mammal shaped like a huge fish and living in the sea, తిమి లేక తిమింగిలమను మిక్కిలి పెద్దచేప. – *v.i.* 2) to hunt and catch whales, తిమింగలములను వేటాడు పట్టుకొను.

**wham (వ్యామ్)** *n* : inter : 1) an exclamation like the sound of one thing striking another, రెండు వస్తువులు ఢీకొన్న శబ్దము. అలా ఉచ్ఛరించే ఆశ్చర్యార్థకము. (eg : *Then wham, they dashed into the station.*) *vt* : 2) hit with a hard, striking sound, గట్టిగా శబ్దం చేస్తూ దెబ్బవేయు.

**whang (వ్యాంగ్)** *n* : 1) a resounding blow, a bang, ప్రతిధ్వనించే దెబ్బ, ఖంగుమనే దెబ్బ. *vt* : 2) strike with a bang, ఖంగుమని శబ్దం చేయు.

**wharf, (వోఫ్)** *n.* 1) a platform built on the shore or out from the shore, beside which ships can load and unload; dock; pier, ఓడ సరకులు దించుటకును ఎక్కించుటకును వాటమగునట్లు రేవున నీటిలో కొంతవరకు రాళ్లు పలకలు మొ. వానితో కట్టినది.

**wharf'age, (వోఫిజ్)** *n.* 1) the duty or toll paid for using a wharf, రేవు సుంకము.

**what,** ★★★ **(వాట్)** *int. pron.* 1) which thing or circumstance, ఏమి, ఏది. –rel. *pron.* 2) that which, ఏదియో–అది.

**what not, (వోట్‌నాట్)** *n.* 1) a stand with several shelves for books, ornaments, and curios, ఒక మోస్తరు బీరువా. 2) a thing or person that may be variously named or described; non-descript, అప్రాముఖ్యమైన వస్తువు లేక వ్యక్తి.

**wheat,** ★ **(వీట్)** *n.* 1) the grain or seed of a common cereal grass, used to make flour, గోధుమ, గోధుమలు.

**wheat'en, (వీటెన్)** *a.* 1) made of the grain or flour of wheat, గోధుమపిండితో చేసిన. 2) of or belonging to wheat as a plant, గోధుమ మొక్కకు సంబంధించిన.

**whee'dle, (వీడల్)** *vt.* 1) entice by soft words, cajole, coax, flatter, తియ్యని మాటలచేత మోసపుచ్చు, పొగడు లేక ఇచ్చకములాడు, వంచించు. 2) to get by wheedling, తియ్యని మాటలచే పొందు. – *v.i.* 3) to use soft, flattering words, మెత్తని పొగడ్త, మాటలను వాడు.

**wheel,** ★★★ **(వీల్)** *n.* 1) a round frame that turns on a pin or shaft in its center, చక్రము. 2) a contrivance shaped like a wheel on which, in former times, a person was stretched for torture or punishment while his limbs were broken by an iron bar, పాతకాలంలో శిక్షలు విధించటానికి ఉపయోగించే పరికరము. 3) a firework that revolves on an axis while burning, ఇరుసుపై తిరుగుతూ కాలే మందుసామాగ్రి. 4) a circling or circular motion or movement; revolution, వృత్తీయ చలనము, భ్రమణము. 5) a person who manages affairs or personnel, as in a business; executive, వ్యాపారములో నిర్వహణను భరించే వ్యక్తి, నిర్వాహకుడు. –*vt.* 6) rotate, whirl; to cause (something) to move or perform in a curved or circular direction, చక్రములపై తీసికొనుపోవు, convey on wheels; గిరగిర త్రిప్పు. 7) to furnish with a wheel or wheels, చక్రములు లేక చక్రములతో సరఫరా చేయు. 8) to transmit (power or electricity), విద్యుత్తు లేక శక్తిని వినిమయము చేయు.

**wheel-bar'row, (వీల్‌బారో)** *n.* 1) a frame or box with a wheel in front & two handles behind; barrow mounted on a wheel, బరువులు వేసి త్రోసికొని పోవు ఒంటి చక్రపు చిన్న బండి.


wheel barrow

**wheelbase (వీల్‌బేస్)** *n* : 1) the distance between the front axle and rear axle of a vehicle, ఒక వాహనం యొక్క ముందు ఇరుసు, వెనుక ఇరుసుల మధ్య దూరము.

**wheelchair (వీల్‌ఛెయిర్)** *n* : 1) a chair on two wheels used by an invalid or disabled person, నడవలేని వ్యక్తులు, రోగులు ఉపయోగించటానికి వీలుగా ఉన్న చక్రాల కుర్చీ.

**wheeler (వీల(ర్))** *n* : 1) a vehicle having specified number of wheels, నిర్ణీత సంఖ్యలో చక్రాలు గల వాహనము. (*two wheeler, three wheeler etc.,*)

**wheelman, wheelsman (వీల్‌మన్, వీల్స్‌మన్)** *n* : 1) a person at the driving wheel or steering wheel - a driver, కారు, పడవ మొదలైన వాటి చుక్కాని తిప్పే వ్యక్తి – డ్రైవరు.

**wheelspin (వీల్‌స్పిన్)** *n* : 1) rotation of a vehicle's wheels without traction, కదలకుండా ఉన్న స్థితిలో వాహనం చక్రాలను తిప్పుట.

**wheel'wright',** **(వీల్‌రైట్)** *n.* 1) a man whose work is making or repairing wheels, carriages, and wagons, బండిచక్రములను, బండ్లను చేయువాడు. 2) a maker of wheels and wheeled carriages, చక్రములను, చక్రములతో బండ్లను తయారుచేయువాడు.

**wheeze** **(వీజ్)** *vi* : 1) breathe with difficulty and with a whistling sound, పిల్లికూతలవలె శబ్దం చేస్తూ గట్టిగా శ్వాసించు. 2) make a sound in this way, కీచుమను, ధ్వని చేయు. (eg : *The wheels of the engine wheezed but did not stop.*) *vt* : 3) utter with a wheezing sound, కీచుమను శబ్దం చేస్తూ మాట్లాడు. •*n* : 1) a sound like wheezing, కీచుమను ధ్వని. 2) a catch phrase, a familiar joke, అందరికి తెలిసిన పదము, బాగా పరిచయమైన హాస్య ప్రసంగము మొ॥నవి.

**whelk** **(వెల్క్)** *n* : 1) a sea snail with a long spiral shell, పొడవైన శంఖాకారపు గుల్ల కలిగిన సముద్రపు నత్త.

**whelm,** **(వెల్మ్)** *vt.* 1) submerge, ingulf, overwhelm, ముంచివేయు. 2) to overcome completely; crush.

**whelp,** **(వెల్ప్)** *n.* 1) the young of dog or a beast of prey, puppy, కుక్కయొక్క గాని, క్రూరజాతి జంతువుల యొక్క గాని పిల్ల లేక కూన. 2) an impudent boy or young man, సిగ్గులేని పిల్లవాడు,యువకుడు. 3) (machinery) one of the longitudinal projections on the barrel of a capstan or the drum of a windlass, బరువులను పైకి ఎత్తే యంత్రం గొట్టం మీద ఉండే ఉబ్బెత్తు వాపువంటి భాగం.

**when,** ★★★ **(వెన్)** *adv.* & conj. 1) at what time, ఎప్పుడు. 2) at the time that, ఎప్పుడో అప్పుడు.

**whence,** **(వెన్స్)** *adv.* 1) from what place, ఎక్కడనుండి. 2) from what cause, source, or origin, ఎందువలన, ఎందుచేత, ఏ కారణమున.

**whence'-so-ever,** **(వెన్‌సోఎవ(ర్))** *adv.* & conj. 1) from whatever place, source, or cause, ఎక్కడి లేక ఏకారణము నుండి గాని.

**where,** ★★★ **(వె(ర్))** *adv.* & conj. 1) at or in what or which place, ఎక్కడ, ఎచ్చోట.

**where'a-bout',** **(వే(ర్)అబౌట్)** *adv.* 1) where' abouts, ఎచ్చోట. 2) about where, near what or which place, ఏ స్థలమున, దగ్గఱకు. –*n.* 3) the place in or near wh. a person or thing is, approximate situation, ఉండెడు తావు లేక టికాణా.

**where-as',** ★★★ **(వే(ర్)యాజ్)** *conj.* 1) considering that, it being the case that, since, కాబట్టి, కనుక. 2) when in fact, while on the contrary, అట్లుండగ.

**where - at',** **(వే(ర్)ఎట్)** *adv.* 1) at what ఎందుకు, ఎందుచేత, ఎందువలన. 2) at which, upon which, whereupon, అందుపైని.

**where'-by,** ★ **(వే(ర్)బై)** *adv.* 1) by what or which, how, ఎందువలన.

**where'fore,** **(వే(ర్)ఫో)** *adv.* 1) for what reason, why?, ఎందువలన, ఎందు నిమిత్తము. 2) for which reason; therefore; so, ఏకారణముచేత.

**wherein',** **(వే(రో)ఇన్)** *adv.* 1) in what; in which; how, ఎందులో.

**where of',** **(వే(రొ)ఫ్)** *adv.* 1) of what; of which; of whom, దేనియొక్క.

**where-on',** **(వేరోన్)** *adv.* 1) on what, ఎందుపైని. 2) on which, అందుపైని.

**where'-so-ev'er,** **(వే(ర్)సోఎవ(ర్))** *adv.* 1) wherever, in what places over, ఎక్కడనైనను, ఎచ్చోటనైనను.

**where-to',** **(వే(ర్)టూ)** *adv.* 1) to what place, ఎక్కడను. 2) to what end, దేనికి, ఎందుకు.

**where'up-on',** **(వేరపాన్)** *adv.* 1) upon or after whcih in consequence of which, whereon, where at, అందుమీద, అందుపైని.

**where-v'er,** ★★ **(వేరెవ(ర్))** *adv.* 1) at or in whatever place, where so ever, ఎక్కడనైన, ఎచ్చోటనైన.

**where-with', where'withal,** **(వే(ర్)విత్, వే(ర్)విదాల్)** *advs.* 1) with what or which, దేనితో.

**wher'ry,** **(వెరి)** *n.* 1) a light, shallow rowboat for carrying passengers and goods on rivers, ఒక మోస్తరు పడవ. 2) a light rowboat for one person, used for racing, ఒక వ్యక్తి ప్రయాణం చేసే తేలికైన చిన్న పడవ. – *v.t.* 3) to carry in or as if in a wherry, పడవలోవలె తీసుకొనిపోవు.

**whet,** **(వెట్)** *vt.* 1) sharpen by attrition or rubbing (on a stone or the like), రాచి, వాడిచేయు, పదునుపెట్టు. 2) make sharp, keen, or eager, excite, stimulate, చుఱుకు పుట్టించు, రేపు, పురికొలుపు. –*n.* 3) whetting, వాడిచేయుట. 4) appetizer, ఆకలి పుట్టించునది.

**wheth'er,** ★★★ **(వెద(ర్))** *pron. & conj.* 1) whether is used in expressing a choice or alternative, అదియో, ఇదియో, కాని, అయినను, ఏమో. 2) either, అదో, ఇదో. 3) introducing a direct question expressing doubt between alternatives, రెండు పదాల 'మధ్య' ఇది కాకపోతే అనే విషయాలపై నిలబడిన.

**whet'stone',** **(వెట్‌స్టోన్)** *n.* 1) a stone for sharpening knives or tools, పదునుపెట్టు రాయి, కత్తులు మొ. వాడిచేయు, రాయి మంగలిరాయి.

**whew, wheugh, (హ్యూ)** *int.* 1) interjection expressing wonder and dismay; an exclamation of surprise, dismay, or relief, అయ్యో (ఆశ్చర్యము, భయము సూచించు మాట).

**whey, (వెయి)** *n.* 1) the watery part of milk that separates from the curd when milk sours and becomes coagulated, or when cheese is made, పేరబెట్టిన పాలలో పెరుగు కాగా నిలుచు నీళ్లు.

**whey'face, (వెయిఫేస్)** *n.* 1) a pale or white face caused by fright, భయముచేత తెల్లపోయిన మొగము.

**which, ★★★ (విచ్)** *pron.* 1) (as an interrogative pronoun) a word used in asking questions about persons or things, ఏది, ఏ. 2) a word used in connecting a group of words with some word in the sentence, వాక్యములోని పదములతో కలుపు పదము.

**whiff, (విఫ్)** *n.* 1) a slight gust; puff; breath, గుప్పున ఊదుట, గుప్పున వచ్చు గాలి, పొగ, వాసన మొ.ది. 2) a slight smell, కొద్దిపాటి వాసన. 3) puff of air having an odor, వాసనగా వచ్చే గాలి తెమ్మెర. 4) a slight trace, చిన్న గుర్తు. – *v.i.* 5) to blow or move with or as if with a whiff or puff; puff, వుఫ్, వుఫ్ అని ఊదు. 6) to exhale or inhale whiffs or puffs, as when smoking tobacco, వుఫ్, వుఫ్‌లతో లోపలికి పీల్చి బయటకు వదలివేయు. – *v.t.* 7) to drive or carry by or as if by a whiff or puff; waft, వుఫ్ పఫ్ ధ్వనులతో తోలివేయు లేక పనిని నిర్వహించు.

**'whiffle (విఫల్)** *vi* : 1) blow in puffs (see whiff), గుప్పున వీచు, 2) blow lightly, scatter, మెల్లగా వీచు, వెదజల్లునట్లుండు. *vt* : 3) drive or throw out in puffs, తడవలు తడవలుగా వెదజల్లు. (eg : *The farmer is whiffling the fertiliser in the field.*) *n*: 4) a trifle, a small thing, అల్పమైన విషయము.

**whig, (విగ్)** *n.* 1) in Britain in the past, a member of a party that supported progress and reform and that later became the Liberal Party, పాతకాలములో ఇంగ్లాండులో అభివృద్ధి సంస్కరణలను బలపరచే వ్యక్తి తరువాత లిబరల్ పార్టీ సభ్యులైనవారు.

**while, ★★★ (వైల్)** *n.* 1) time, a space of time, కాలము, సేపు. –*conj, & adv.* 2) during the time that, as long as, whilst, అప్పుడు, అట్టి సమయమందు.

> **NOTE :** *When* and *while* mean almost the same in referring to the time of an action. But *when* is used when we refer to a particular point of time. eg : *You were not in the house when I came.* On the other hand, *while* is used when we refer to a duration of an action. eg : *He was playing with marbles while he waited.*

**whi'lom, (విలమ్)** *adv.* 1) formerly, once, పూర్వము, ఒకప్పుడు. –*a.* 2) former, quondam, ఒకప్పటి.

**whim, (విమ్)** *n.* 1) freak, fancy, caprice, hum, or vagary, eccentricity, పిచ్చితలంపు, భ్రమ, చాదస్తము, చపలచిత్తము, చాపల్యము.

**whim'per, (విమ్పు(ర్))** *vi.* 1) to cry with low, broken, mournful sounds, పిల్లవలె ఏడ్చు, మూలుగుచు ఏడ్చు. –*n.* 2) whine; a whimpering cry or sound, మూలుగు, ఏడుపు.

**whim'sical, (విమ్‌జికల్)** *a.* 1) full of whims; having many odd notions or fancies; freakish, capricious, చపలచిత్తుడైన, చపలచిత్తముగల, విపరీతమైన తలంపులుగల, చాదస్తుడైన, ఉన్నట్టుండి అభిప్రాయము మార్చుకొనే. 2) quaint; of or like a whim or whims; odd; fanciful, విపరీతమైన.

**synonyms :** strange, quaint, queer, odd.
**antonyms :** usual, familar, normal, common.

**whin, (విన్)** *n.* 1) a low, prickly shrub with yellow flowers, common on wastelands in Europe; furze; gorse, ముండ్లపొద. 2) whinstone-any one of various hard, fine-grained, dark-colored rocks, such as basalt, diabase, or dolerite, పలుకురాయి, కత్తెరరాయి.

**whine', (వైన్)** *vi.* 1) to make a low, complaining cry or sound, మూలుగుచు ఏడ్చు. 2) to complain in a peevish, childish way, మూలుగుతూ, ఏడుస్తూ పిల్లలు ఫిర్యాదుచేయు. –*n.* 3) whimper, moan, మూలుగు, ఏడ్చు.

**whin'ny, (విని)** *vi. & n.* 1) neigh, the prolonged, rather soft or gentle, quavering sound that a horse makes, సకిలించు, సకిలింత. – *a.* 2) abounding in whine or furze, మూలుగులతో, ఏడ్పులతో నిండి ఉన్న.

**whinstone, (విన్‌స్టన్)** *n.* 1) whin, any one of various hard, fine-grained, dark-colored rocks, such as basalt, diabase, or dolerite, పలుగురాయి, కత్తెర రాయి.

**whip, ★ (విప్)** *n.* 1) an instrument consisting of a lash attached to a handle, కొరడా, జాటి, చబుకు, కమిచి. –*vt.* 2) strike with a w. & c, lash, beat, flog, scourge, కొరడాతో కొట్టు.

**whip'cat, (విప్‌క్యాట్)** *n.* 1) tailor, కుట్టుపనివాడు, దర్జీ.

**whip'lash, (విప్‌ల్యాష్)** *n.* 1) the lash of a whip, కొరడాత్రాడు. 2) an injury to the neck caused by a sudden jolt, అకస్మాత్తుగా తగిలిన దెబ్బ. – *v.t.* 3) to beat or lash with a whiplash; treat harshly, కొరడాతో కొట్టు.

**whip'ping-post,** **(విపింగ్‌పోస్ట్)** *n.* 1) a post to which lawbreakers were tied to be whipped, కొరడా దెబ్బలు కొట్టుటకు నేరస్థుని కట్టెడు స్తంభము.

**whip'stock,** **(విప్‌స్టాక్)** *n.* 1) the rod or handle of a whip, కొరడాకొయ్య.– *v.t., & v.i.* 2) to drill with a whipstock, కొరడా దెబ్బతో శిక్షించే.

**whirl,** ⋆ **(వర్ల్)** *vt.* 1) to cause to move round and round, గిరిగిర వేగముగ త్రిప్పు. 2) to move or carry quickly, త్వరగా మ్రోయు, కదలు. –*vi.* 3) gyrate, rotate or turn round rapidly, గిరగిర వేగముగ తిరుగు. 4) to turn around or aside quickly; wheel, గుండ్రంగా లేక ప్రక్కకు వేగంగా తిరుగు. 5) to feel dizzy or confused; reel, తలతిరుగుతున్నట్లు భావించు.

**whirlgig** **(వ(ర్)ల్‌జిగ్)** *n* : 1) a toy that whirls, twists and spins, గిరగిర తిరిగే ఒక ఆటబొమ్మ.

**whirl'pool,** **(వర్ల్‌పూల్)** *n.* 1) a current of water whirling round and round rapidly and violently; eddy or vortex of water, నీటిలో (ని) సుడి, జలావర్తము. 2) a whirl of confused or turbulent activity; vortex, బాగా తిరిగే చర్యవలన ఏర్పడే సుడి తికమక పెడుతుంది.

**whirl'wind',** **(వర్ల్‌విన్డ్)** *n.* 1) a violent wind moving circularly or spirally, a moving atmospheric vortex, సుడిగాలి.

**whisk,** **(విస్క్)** *n.* 1) a little bunch of feathers or the like, కుంచె.

**whisk'er,** **(విస్క(ర్))** *n.* 1) the hair growing on the cheeks or the sides of the face, బుగ్గమీసము.

**whis'key,ky,** ⋆ **(విస్కీ)** *n.* 1) an intoxicating liquor distilled from grain & c, ఒక దినుసు సారాయి.

**whis'per,** ⋆⋆ **(విస్పర్)** *vi.* 1) speak softly or under the breath, గుసగుసమాటలాడు, రహస్యముగ మాటలాడు. –*vt.* 2) utter in a low and non-vocal tone, say under the breath, గుసగుసచెప్పు, లేక పలుకు, చెవిలోచెప్పు.

**whist,** **(విస్ట్)** *a.* 1) silent, mute, మాట్లాడకున్న, సద్దుచేయకున్న, మౌనముగా నున్న. –*n.* 2) a card game somewhat like bridge for two pairs of players. Auction and contract bridge developed from it, కాగితములాటలో ఒక విధము.

**whistle,** ⋆ **(విసిల్)** *vi & vt.* 1) produce a kind of shrill sound, ఈలకొట్టు. –*n.* 2) a sharp shrill sound, ఈల, ఒక విధమైన ధ్వని.

**whit,** ⋆ **(విట్)** *n.* 1) bit, jot, iota, particle, పిసరు, రవంత, కొంచెము.

**white,** ⋆⋆⋆ **(వైట్)** *a.* 1) of the colour of snow, తెల్లని. శుద్ధమైన, నిష్కళంకమైన, నెరసిన 2) w. ant = చెదపురుగు.

**white cell** **(వైట్‌సెల్)** *n* : 1) white blood cell, తెల్ల రక్తకణము.

**white coal** **(వైట్ కోల్)** *n* : 1) water used in generation of hydropower, జల విద్యుత్తును ఉత్పత్తి చేయుటకు ఉపయోగించే నీరు.

**white collar job** **(వైట్ కాల(ర్)జాబ్)** *n* : 1) a job requiring administrative skill rather than manual skill, శారీరక నైపుణ్యం కంటే బుద్ధినుపయోగించి చేసే పని.

**white elephant** **(వైట్ ఎలిఫంట్)** *n* : 1) an item of property which is no longer useful but difficult to maintain, ఉపయోగం తక్కువ, పోషణ భారం ఎక్కువ అయిన ఆస్తి.

**white faced** **(వైట్ ఫేస్‌డ్)** *adj* : 1) pale, తెల్లబోయిన, పాలిపోయిన.

**white flag** **(వైట్ ఫ్లాగ్)** *n*: 1) a symbol of surrender and peace, లొంగిపోవుటకు, శాంతికి చిహ్నము.

**white gold** **(వైట్ గోల్డ్)** *n* : 1) jewels made of silver coloured alloys of gold, వెండి రంగులో ఉన్న బంగారు మిశ్రమ లోహాలతో చేసిన ఆభరణములు.

**white lie** **(వైట్ లై)** *n* : 1) a trivial, harmless lie, ఎవరికీ అపకారం కాని అబద్ధము.

**white lime** **(వైట్ లైమ్)** *n* : 1) lime mixed with water for white washing, సున్నం వేయుటకు సున్నమును నీటిలో కలిపి తయారుచేసిన ద్రవము.

**white'-livered,** **(వైట్‌లివాడ్)** *a.* 1) pale, పాలిపోయిన. 2) cowardly, pale; unhealthy looking; wan, పిఱికి.

**white magic** **(వైట్ మ్యాజిక్)** *n* : 1) a magic performance for a beneficial purpose, ఒక సదుద్దేశ్యం కోసం చేసే ఇంద్రజాలము.

**white metal** **(వైట్ మెటల్)** *n* : 1) a silvery alloy, వెండి వలె ఉండు ఒక మిశ్రమ లోహము.

**white money** **(వైట్ మని)** *n* : 1) money earned by honest means, సరైన సాధనాల ద్వారా ఆర్జించే ధనము.

**white paper** **(వైట్ పేప(ర్))** *n* : 1) an official comprehensive report giving all the details concerned, ఒక విషయంపై అన్ని వివరాలను పొందుపరచిన అధికార నివేదిక పత్రము – శ్వేతపత్రము.

**White slave** **(వైట్ స్లేవ్)** *n* : 1) a woman forced into prostitution, బలవంతంగా వేశ్యా వృత్తిలోకి దింపబడిన స్త్రీ.

**whitesmith** **(వైట్‌స్మిత్)** *n* : 1) a worker who makes things with tin, తగరంతో వస్తువులు తయారుచేసే వ్యక్తి.

**white-throat, (వైట్‌త్రోట్)** *n.* 1) any one of certain European warblers, brown with a whitish throat and belly, ఒక పిట్ట.

**white wash', (వైట్‌వాష్)** *vt.* 1) whiten or cover with white wash, (గోడలు మొ. వానికి సున్నము వేయు లేక కొట్టు.

**whith'er, (విదర్)** *adv.* 1) to what or wh. place, whereto, ఎక్కడకు, ఎచ్చోటికి.

**whit'ing, (విటింగ్)** *n.* 1) a common European fish related to the cod, used for food, అరటికాయ చేప, సొరంగిచేప.

**Whit'ish, (వైటిష్)** *a.* 1) somewhat white; of a color inclining to or approaching white, కొంచెము తెల్లని.

**whit'leth'er, (విట్‌లెద(ర్))** *n.* 1) leather treated with salt and alum to retain its natural light color, పదునుచేసిన సన్నతోలు.

**whit'low, (విట్‌లో)** *n.* 1) an inflammation of the end of a finger or toe; an abscess on a finger or toe, usually near a nail; felon or agnail, గోరుచుట్టు అను పుండు.

**whit'sunday, whit'sun-tide', (విట్‌సండే, విట్‌సన్ టైడ్)** *ns.* 1) the seventh Sunday after Easter; Pentecost, మే నెల 15-28 ప్రాంతముల వచ్చెడు క్రైస్తవుల పండుగ లేక పర్వదినము.

**whit'tic-what'tic, (విటిక్, వాటిక్)** *vt.* 1) to mutter, whisper, గుసగుసలాడు. –*n.* 2) language intended to deceive, మోసపుచ్చుటకు ఆడిన భాష.

**whit'tle, (విటిల్)** *n.* 1) a large knife, మడత కత్తి. – *vt.* 2) to cut shavings or chips from (wood) with a knife, usually for fun, చెక్కు, చివ్వు. 3) to shape (an object) with a knife; carve, కత్తితో ఆకారం చెక్కు. 4) to cut down or reduce gradually; trim, క్రమంగా కత్తితో నరికి చిన్నదిగా చేయు.

**whiz, (విజ్)** *n.* 1) a humming or hissing sound, పోవుచున్న గుండు మొ. వాని ధ్వని. 2) a swift movement producing such a sound, ఇట్టి ధ్వనిని పుట్టించే వేగమైన చలనము. 3) a very clever person; expert, చాలా తెలివిగలవాడు, నిపుణుడు. –*vi.* 4) hiss; to make a humming or hissing sound, హిస్సుమను. – *v.t.* 5) to cause to whiz; hurl, shoot, or send swiftly with a whiz.

**who, ★★★ (హూ)** *pron.* 1) (as an interrogative pronoun) a word used in asking a question about a person or persons, ఎవడు, ఎవరు.

**whoa, (హో)** *int.* 1) stop ! అగు!

**whole, ★★★ (హోల్)** *a.* 1) complete, entire, total, all (the), అంతయు, సకలమైన, సమస్తమైన. 2) full, not broken, integral, entire, సంపూర్ణమైన, నిండుగా నున్న, అఖండమైన, విఖుగకుండయున్న. 3) unimpaired, uninjured, హాని పొందకుండయున్న. 4) healhy, sound, well, ఆరోగ్యముగానున్న.

**synonyms :** total, sound, complete, entire, perfect.

**antonyms :** partial, defective, imperfect, deficient.

**whole'sale', (హోల్‌సేల్)** *n.* 1) the sale of goods in large quantities at a time, సరకులు పెద్ద మొత్తముగా అమ్ముబేరము. – *a.* 2) in large lots or quantities, పెద్ద పెద్ద పరిమాణంలోగల. 3) broad and general; extensive and indiscriminate, విశాలట హృదయుడైన.

**whole'some, (హోల్‌సమ్)** *a.* 1) healthful, promoting health, salubrious, salutary, ఆరోగ్యకరమైన. 2) beneficial, good, మంచి, హితకరమైన.

**synonyms :** robust, healthy, salubrious, hygienic.

**antonyms :** frail, infirm, delicate, diseased.

**whol'ly, ★★ (హోలీ)** *adv.* 1) completely, entirely, perfectly, totally, fully, అంతయు, పూర్తిగా, సంపూర్ణముగా, సర్వమును, అశేషముగా బొత్తిగా.

**whom, ★★★ (హూమ్)** *pron.* 1) the objective case of who. what person; which person, ఎవనిని, ఎవరిని.

**whoop, (హూప్)** *vi.* 1) a loud cry or shout, కేకవేయు, కూయు, బొబ్బరించు. 2) to make the loud, gasping sound of a person when he has whooping cough, దగ్గినప్పుడు ఉన్నట్లుగా పెద్ద ఊపిరి వదలు. 3) to hoot, as an owl or crane does, కొంగ లేక గుడ్లగూబ వలె పెద్దగా అరచు.–*n.* 4) shout, కేక. 5) the loud, gasping sound made by a person with whooping cough after a fit of coughing, పెద్దగా ఆయాసపడుతూ దగ్గునప్పుడు చేసే ధ్వనిలాంటిది చేయుట. 6) the cry of an owl, swan, or crane; hoot, హంస, కొంగ, గుడ్లగూబ అరుపు.

**whore, (హో(ర్))** *n.* 1) prostitute, courtezan, strumpet, harlot, వెలయాలు, వేశ్య.

**whore'dom, (హోర్‌డమ్)** *n.* 1) fornication, lewdness, harlotry, వేశ్యావృత్తి. 2) whores (collectively), వేశ్యాసముదాయము.

**whore'master, whore'mon'ger, (హోర్‌మాస్ట(ర్))** *n.* 1) one who has to do with whores, fornicator, lecher, ముండల మారి, పోకిరి.

**whose, ★★★ (హూజ్)** *pron.* 1) of whom or which whose'- so-ev'er, ఎవనియొక్క, ఎవరియొక్క, దేని యొక్క, వేనియొక్క. *pron.* 2) of whatever person, ఎవనియొక్క యైనను.

**who'so, who'so-ev'er,** (హోసో, హుసోఎవ(ర్)) *pron.* 1) any person, whatever that, ఎవ్వడైనను, ఎవరైనను.

**why,** ★★★ (వై) *adv.* 1) for what reason or cause, ఎందుచేత, ఏ కారణముచేత, ఏ నిమిత్తముచేత.

**wick,** (విక్) *n.* 1) the part of an oil lamp or candle that is lighted, వత్తి.

**wick'ed,** (వికిడ్) *a.* 1) immoral, vicious, sinful, bad, దుర్మార్గుడైన, పాపిష్ఠుడైన, దుష్ట (మైన), చెడ్డ.
**synonyms :** immoral, bad, evil, malicious.
**antonyms :** moral, good, reputride, honorable.

**wicked'ness,** (వికిడ్‌నెస్) *n.* 1) vice, immorality, depravity, badness, iniquity, profligacy, dissoluteness, atrocity, flagrancy, enormity, దుష్టతనము, దుర్మార్గము, దుర్జనత్వము.

**wick'er,** (విక(ర్)) *n.* 1) a small plant twig or osier used in making basket work, బట్టలు మొ.వి. అల్లెడు బద్ధ, పుల్ల, పేము మొ.వి.

**wick'er-work',** (విక(ర్)వ(ర్)క్) *n.* 1) basket work, a texture of twigs and c, మేదరిపని.

**wick'et,** ★ (వికిట్) *n.* 1) a small gate or door, దిడ్డిత్రోవ. 2) a small window or opening, usually having a grate or grill over it, పెద్దతలుపు మధ్యను లేక దగ్గఱ చేసియుండు చిన్న కిటికీ. 3) either of the two sets of sticks at which the ball is bowled in cricket, క్రికెట్ ఆటలో రెండు వైపులా ఉండే మూడు మూడు కర్రలు, వానిపై గిలకలు ఉంచబడును. 4) the period during which two men bat together, ఇద్దరు క్రీడాకారులు బ్యాటింగ్ చేసే కాలము. 5) a small gate or valve for emptying the chamber of a canal lock, కాలువ లాకును ఖాళీ చేయుటకు ఏర్పాటుచేసిన చిన్న గేటు లేక కవాటము.

**wide,** ★★★ (వైడ్) *a.* 1) broad, not narrow, spacious, across, వెడల్పైన. 2) spacious, extensive, large, vast, విశాలమైన, విస్తీర్ణమైన, పెద్ద. 3) on one side or the other of the mark. adv. widely, గుఱితప్పిన, లక్ష్యము తప్పిన.

**wide'a-wake',** (వైడ్అవేక్) *a.* 1) full awake, alert, పూర్తిగా మెలకువగానున్న, మిక్కిలి జాగ్రతగా నున్న.

**wid'en,** ★★ (వైడెన్) *vt.* 1) make wide or wider, వెడల్పుచేయు, విశాలముచేయు.

**wide'ness,** (వైడ్‌నిస్) *n.* 1) breadth, width, వెడల్పు, విశాలత.

**wide'-spread',** ★★ (వైడ్‌స్ప్రెడ్) *a.* 1) widely extended, extending far and wide, విస్తారముగా వ్యాపించిన.

**wid'geon,** (విడ్జన్) *n.* 1) any one of several kinds of wild ducks of fresh waters, ఒక జాతి బాతు.

**wid'ow,** ★★ (విడో) *n.* 1) a woman whose husband is dead and who has not married again, విధవ, వితంతువు. 2) a hand, or group of cards, not dealt to any player but capable of being used by a player who bids for it, ఏ ఆటగాడికి పంచక ఉన్నవి కానీ ఒక ఆటగాడు ఉపయోగించగల పేకాటలో పేకలు. 3) (printing) a word or group of words constituting less than a full line at the head of a column or page, generally considered to be typographically undesirable before widespread use of computer typesetting, ఒక వరుసపైగా సగము కంటే తక్కువ పదము లేక పదముల శీర్షిక. – *v.t.* 4) to make a widow or (rarely) widower of, విధవను చేయు లేక విధురుని చేయు. – *a.* 5) that is a widow; widowed, విధవ అయిన, విధురుడైన.

**wid'ower,** (విడోయ(ర్)) *n.* 1) a man whose wife is dead and who has not married again, భార్య చనిపోయినవాడు.

**wid'owhood,** (విడోహుడ్) *n.* 1) the state of a widow, వైధవ్యము.

**width,** ★★ (విడ్త్) *n.* 1) how wide a thing is; distance across; breadth, వెడల్పు, వైశాల్యము. 2) extent of opening; distance apart of the two parts of something, such as a pair of compasses, రెండు వస్తువుల మధ్యగల గల దూరము. 3) freedom from narrowness; breadth, ఎక్కువగా విస్తీర్ణమున్న, వెడల్పైన.




**wield,** (వీల్డ్) *vt.* 1) direct; control, manage, away, నిర్వహించు, ఉపయోగించు, సంబాళించు. 2) handle, use, త్రిప్పు.

**wield'y,** (వీల్డి) *a.* 1) wieldable, easily handled, manageable, controllable, త్రిప్పదగిన, సంబాళించ దగిన.

**wife,** ★★★ (వైఫ్) *n.* 1) a woman joined to a man in wedlock, spouse, consort; a woman who has a husband; married woman, భార్య, పెండ్లాము, ఆలు. 2) a married woman, సువాసిని, ముత్తయిదువు, పుణ్యస్త్రీ.

**wife'less, (వైఫ్‌లెస్)** *a.* 1) without a wife, unmarried, భార్యలేని.

**wife'ly, (వైఫ్‌లి)** *n.* 1) becoming a wife, భార్యకు తగిన. 2) pert to a wife, భార్యా సం.

**wig, (విగ్)** *n.* 1) an artificial covering of hair for the head, ఒక విధమైన రోమపు కుళ్లాయి.

**'wiggle (విగల్)** *vi* : 1) move quickly from side to side - wriggle, ఇటు అటు వేగంగా తిరుగుచు దొర్లు.
*n* : 2) an act of wiggling, ఇటు అటు కొట్టుకొనుట.

**wight, (వైట్)** *n.* 1) a human being, మనుష్యుడు. 2) any living being, ప్రాణి. –*adj.* 3) brave and strong, ధైర్యముగల, దృఢమైన.

**'wigwag (విగ్‌వ్యాగ్)** *vi* : 1) move lightly to and fro, ముందుకు వెనుకకు ఊగులాడు. (eg: *She likes to wigwag in a swing.*) 2) wave flags in this way, జండాను ముందుకు వెనుకకు ఊపు.

**'wigwam (విగవమ్)** *n* : 1) a domelike hut or tent made with leaves, mats, skins etc., ఆకులు, చాపలు, చర్మాలు మొదలైన వాటితో నిర్మించే అర్ధ చంద్రాకారపు లేక శంఖాకారపు గుడిసె, గుడారము.

**wild, ★★★ (వైల్డ్)** *n.* 1) wilderness, desert, waste, forest, an uncultivated or desolate region or tract, అడవి, అరణ్యము నిర్మానుష్య ప్రదేశము, ఎడారి. –*a.* 2) living or growing in the forests or fields; not tamed; not cultivated; not domesticated, untamed, మచ్చిక కాని, వన్యమైన, అరణ్యకమైన. 3) produced or yielded naturally, without the aid of man; uncultivated, తనంతట తాను పెరిగిన. 4) furious, enraged, అమితమైన కోపమువచ్చిన. 5) irregular, క్రమములేని. 6) with no people living in it, అందులో ఎవరూలేని. 7) waste; desolate; desert, నిరుపయోగమైన. 8) fierce, భయంకరమైన. 9) ferocious, ఉగ్రమైన. 10) out of one's wits; distracted, నాశనముచేయు, destructive; ఒకని తెలివి తేటలను మించిన. 11) mad, పిచ్చి. 12) showing distraction or madness, పిచ్చిని, మతి చలించుటను చూపిన. 13) unconventional, barbaric, or fanciful, అనాగరకమైన, సంస్కృతిలేని.

**wild card (వైల్డ్‌కా(ర్)డ్)** *n* : 1) a character that will match any character or sequence of characters in the file name in a computer, కంప్యూటర్‌లో ఫైల్‌నేమ్‌లోని ఏ అక్షరాలకైనా సరిపోయే అక్షరము.

**wildcat (వైల్డ్ క్యాట్)** *n* : 1) a fierce savage person, భయంకరంగా, క్రూరంగా, కన్పించే వ్యక్తి.

**wil'der, (విల్డ(ర్))** *vi.* 1) bewilder, త్రోవతప్పించు; దిగ్భ్రమ కలుగజేయు.

**wil'derment, (వైల్డర్‌మెంట్)** *n.* 1) bewilderment, దిగ్భ్రమ.

**wil'derness, (విల్డర్‌నెస్)** *n.* 1) wild, desert, waste, forest, అడవి, ఆరణ్యము, వనము, ఎడారి.

**wild'fire', (వైల్డ్‌ఫై(ర్))** *n.* 1) any one of certain substances easily set on fire whose flames could not be put out with water, formerly used in warfare, కారుచిచ్చు, దావానలము. 2) any fire hard to put out, చల్లార్చలేని నిప్పు.

**wild fowl, (వైల్డ్‌ఫవుల్)** *n.* 1) any wild bird, అడవిపక్షి.

**wild'grave, (వైల్డ్‌గ్రేవ్)** *n.* 1) a German noble. whose office was connected with hunting, వేటసంబంధమైన ఉద్యోగముగల జర్మను ప్రభువు.

**wild'ly, (వైల్డ్‌లి)** *adv.* 1) without cultivation, కృషిచేయబడకుండ, అడవిగా. 2) irregularly, క్రమము లేకుండ. 3) recklessly, అతి సాహసముతో. 4) wantonly, foolishly, వెఱ్ఱివెఱ్ఱిగా, ఆలోచించకుండ.

**wild'ness, (వైల్డ్‌నెస్)** *n.* 1) uncultivated state, అడవిగా నుండుట. 2) savageness, కిరాతత్వము, అసభ్యత. 3) cruelty, క్రూరత. 4) madness, వెఱ్ఱితనము. 5) bewilderment, దిగ్భ్రమ.

**wildwood (వైల్డ్ వుడ్)** *n* : 1) an unfrequented forest, ఎవరూ చొరరాని అడవి.

**wrong,** ★★★ **(రాంగ్)** *a.* 1) unjust, inequitable, improper, unlawful, illegal, criminal, bad, తప్పిదమైన, అక్రమమైన, అన్యాయమైన, అధర్మమైన, కూడని, అయుక్తమైన, తగని. 2) incorrect, mistaken, erroneous, తప్పైన, సరికాని. 3) false, untrue, నిజముకాని, అబద్ధమైన. –*n.* 4) an unjust act, an unjustice, fault, crime, transgression, తప్పు, తప్పిదము, అన్యాయము, అధర్మము, అక్రమము. 5) injury, harm, కీడు, అపకారము, అపచారము. 6) sin, guilt, అపరాధము, దోషము. 7) error, mistake, భ్రాంతి, భ్రమ, పొరపాటు.

**wrong'ful, (రాంగ్‌ఫుల్)** *a.* 1) unjust, అన్యాయమైన. 2) improper, అక్రమమైన. 3) unlawful, అధర్మమైన. 4) illegal, చట్టమునకు విరుద్ధమైన.

**wrote, (రోట్)** *p.t.* of write.

**wroth, (రోత్)** *a.* 1) very angry, అతికోపము, వచ్చిన. 2) wrathful; wrathful, enraged, అత్యాగ్రహము గలిగిన.

**wrought, (రాట్)** *p.t. & p.p.* of work.

**wrung, (రంగ్)** *pt. & pp.* of *wring.*

**wry, (రై)** *a.* 1) turned to one side, వంకరపోయిన, అడ్డముగా తిరిగిపోయిన. 2) twisted, distorted, మెలితిరిగిన. 3) perverted, distorted, or twisted, especially in irony, ప్రక్కకు తిరిగిన, అకారము మారిన. –*v.t.* 4) to twist or turn (as the body or neck) around or about; contort, మెలిత్రిప్పు, వంకరగా చుట్టు, త్రిప్పు. 5) to twist out of shape, form, or relationship; contort, ఆకారము మారునట్లు తిప్పు, ఆకారము, సంబంధము వంకరపోవు.

**wry'neck, (రైనెక్)** *n.* 1) a twisted neck caused by unequal contraction of the muscles; torticollis, వంకరమెడ. 2) a bird, related to the woodpeckers, that habitually twists its neck and head in a peculiar way, ఒక పక్షి విశేషము. 3) a person who has wryneck, వంకరమెడవాడు.

**wry'ness, (రైనిస్)** *n.* 1) distortion, crookedness, వంకర, వక్రత.

**wynd (వైన్డ్)** *n* : 1) a narrow street, alley, ఇరుకు సందు, వీధి.

**X,** (ఎక్స్) 1) the 24th letter of English alphabet, ఆంగ్లభాషాక్షరములలో ఇరవై నాల్గవ అక్షరము. 2) the Roman numeral for ten, రోమను సంఖ్యలలో పదవ సంఖ్య. 3) X-rays = represents the high energy electromagnetic rays and radiation, చికిత్సయందుపయోగపడు ఒక విధమైన కాంతి కిరణాలు. 4) a cartesian coordinate along the X-axis, గణితములో కార్టీసియన్ అక్షరములలో ఒక దానిని సూచించును. 5) an algebraic variable, బీజగణితములో చలనరాశిని వ్యక్తీకరించును. 6) indicating that something is multiplied by, గుణకారమును సూచించును.

**xanadu,** (జానాడ) *n.* 1) a large or stately mansion or the like, పెద్ద రాజప్రాసాదము లేక అట్టి ఇతర నిర్మాణము. 2) pleasure-dome, అలంకారమునకు ఏర్పరచిన పెద్ద గుమ్మటము.

**xanthan, or xanthan gum,** (జాన్తాన్, జాన్తన్ గమ్) *n.* 1) a water-soluble gum of polysaccharides produced by certain bacteria in sugar solutions, used as a thickener and stabilizer in food, medicine, and pharmaceutics, నీటిలో కరిగెడు ఒక విధమైన జిగురు.

**xanthate,** (జాన్తేట్) *n.* 1) (Chemistry) a salt or ester of xanthic acid, జాంతిక్ ఆమ్లము యొక్క లవణము.

**xanthein,** (జాన్తియన్) *n.* 1) the yellow water-soluble coloring matter of flowers,పుష్పముల యొక్క నీటిలో కరిగే వర్ణపదార్థము.

**xanthene,** (జాన్థీన్) *n.* 1) a crystalline compound that is the basis of a group of mainly yellow dyes, పసుపు రంగు పదార్థాలకు చెందిన స్ఫటిక పదార్థము.

**xanthic,** (జాన్తిక్) *a.* 1) pertaining to or related to the compounds of xanthine or yellow colour, పసుపుపచ్చరంగు సం.

**xanthic acid,** (జాన్తిక్ యాసిడ్) 1) any one of a group of unstable acids, ఒక అస్థిర ఆమ్లము.

**xanthin,** (జాన్తిన్) *n.* 1) the yellow nonwater-soluble coloring matter of flowers, పుష్పముల యొక్క నీటిలో కరగని పసుపువర్ణ పదార్థము. 2) a yellow coloring matter, పసుపురంగు కలిగించే ఒక పదార్థము.

**xanthine,** (జాన్తైన్ ) *a.* 1) yellow or yellowish, పసుపుపచ్చరంగు. 2) a yellow white crystalline compound found in blood and urine and in some plants, కొన్ని మొక్కలు, రక్తము, మూత్రముల ద్వారా లభించే ఒక స్ఫటిక పదార్థము.

**xanthine oxidase,** (జాన్తైన్ ఆక్సిడేస్) 1) an oxidizing enzyme that converts xanthine into uric acid, జాంతైన్‌ను యూరిక్ ఆమ్లముగా మార్చే ఒక ఆక్సీకరణ పదార్థము.

**xanthippe,** (జాన్తిపి) *n.* 1) a woman of the prototype xanthippe who is a quarrelsome and nagging wife, గయ్యాళి భార్య. 2) a shrewish wife, దుస్స్వభావిని యగు ఇల్లాలు. 3) wife of Socrates, సోక్రెటిస్ అను తత్వశాస్త్రజ్ఞుని భార్య.

**xanth (o),** (జాన్త్) (z-), *n.* 1) chemical compounds obtained from xanthic acid, a salt of xanthic acid, జాంతిక్ ఆమ్లమునుండి తీయబడిన ఉప్పు. 2) the yellowish colour pigment which is washable by water by some flowers, నీటిలో కరుగునట్టి స్వభావముగల కొన్ని పుష్పముల పీతవర్ణము.

**xanthoma,** (జాన్తొమ) *n.* 1) a disease of the skin with yellowish patches, పసుపు పొడలు కనిపించే ఒక చర్మ వ్యాధి.

**xanthomatosis,** (జాన్తమాటోసిస్) *n.* 1) a disease with soft, yellowish, tumorlike patches on the body, caused by an unbalanced cholesterol metabolism, కొలెస్ట్రాల్ జీవక్రియ వలన కలుగు పసుపు పచ్చని మెత్తని గడ్డలవంటి దద్దుర్లు శరీరముపై ఏర్పడు రోగము.

**xanthomatous,** (జాన్తొమాటస్) *a.* 1) of or having to do with xanthoma, జాంతోమాకు సంబంధించిన.

**xanthomycin,** (జాన్తోమైసిన్) *n.* 1) an antibiotic obtained from streptomyces, స్ట్రెప్టోమైసిన్ నుంచి తయారగు ఒక యాంటీ బయోటిక్.

**xanthone,** (జాన్తోన్) *n.* 1) a crystalline compound that is the basis of a group of naturally occurring yellow dyes, సహజ సిద్ధంగా లభించే పసుపు రంగులకు ఆధారమైన ఒక స్ఫటిక పదార్థము.

**xanthophore,** (జాన్తోఫోర్) *n.* 1) a chromatophore containing a yellow pigment, పసుపుపచ్చరంగు గల రంగు పదార్థము.

**xanthophyll or xanthophyl,** (జాన్తోఫిల్) *n.* 1) a yellow pigment related to carotene, present in green leaves and plants, and found especially in autumn leaves; lutein. It is thought to be a product of the decomposition of chlorophyll, ఆకుపచ్చని ఆకులలో ఉండే పసుపురంగు పదార్థము. 2) any one of various related yellow pigments, ఇట్టివే అనేక పసుపురంగు పదార్థాలలో ఒకటి.

**xanthophyllic,** **(జాన్తోఫిలిక్)** *a.* 1) having to do with or containing xanthophyll, జాంతోఫిల్‌కు సంబంధించిన.

**xanthoproteic,** **(జాన్తోప్రొటెయిక్)** *a.* 1) having to do with xanthoprotein, జాంతోప్రోటీన్‌కు సంబంధించిన.

**xanthoproteic acid,** **(జాన్తోప్రొటెయిక్ యాసిడ్)** *n.* 1) an acid that does not crystallize, resulting from the decomposition of albuminoids by nitric acid, ఒక ఆమ్లము.

**xanthoprotein,** **(జాన్తోప్రొటీయిన్)** *n.* 1) the yellow substance formed by the action of hot nitric acid on protein, మాంసకృత్తు పదార్థాల మీద వేడి నత్రికామ్లపు చర్య ద్వారా ఏర్పడే పసుపురంగు పదార్థము.

**xanthopterin,** **(జాన్తోప్టెరిన్)** *n.* 1) a yellow pigment found in the wings of butterflies, సీతాకోక చిలుకల రెక్కలలో కనిపించే పసుపుపచ్చని రంగు పదార్థము.

**xanthous,** **(జాన్తస్)** *a.* 1) yellow, పసుపు పచ్చని. 2) of or having to do with peoples having yellowish, reddish, or light-brown hair, పసుపు పచ్చని, ఎఱ్ఱని, లేత గోధుమరంగు వెంట్రుకలు ఉన్న వారికి సంబంధించిన. 3) of or having to do with peoples having a yellowish skin, such as the Mongolians, మంగోలియన్ల వంటి పసుపు వర్ణపు చర్మముగల వారికి సంబంధించిన.

**xanthurenic acid,** **(జన్తూరినిక్ యాసిడ్)** *n.* 1) a yellowish, crystalline acid, జాన్‌థూరెనిక్ ఆమ్లము అను పసుపు పచ్చని స్ఫటిక రూపపు ఆమ్లము.

**x-axis,** **(ఎక్స్ యాక్సిస్)** *n.* 1) the horizontal axis in a system of rectangular coordinates, as on a chart or graph, గ్రాఫు కాగితములో చూపు క్షితిజ సమాంతర X- అక్షము.

**x-chromosome,** **(ఎక్స్‌క్రోమోసోమ్)** *n.* 1) one of the two chromosomes that determine sex, లింగ నిర్ధారణను తెలుపు రెండు క్రోమోజోములలో ఒకటి.

**x-disease,** **(ఎక్స్ డిసీజ్)** *n.* 1) a virus disease of peach trees with yellow and red patches on the leaves, and withered fruit, పీచు పండ్ల వృక్షాలను ఆశించే ఒక క్రిమి చీడ. 2) any one of various diseases of unknown or uncertain cause, కారణము తెలియని చీడ పీడలలో ఏదో ఒకటి.

**xebec,** **(జెబెక్)** *n.* 1) a small Mediterranean ship with three masts rigged with both square and triangular sails, మధ్యధరా సముద్రము మీద నడచు ఒక విధమైన చిన్న నావ,.

**xenela-sia,** **(జెనలాసియ)** *n.* 1) system of expelling aliens, అన్యులను స్వదేశము నుండి తరిమివేయు పద్ధతి.

**xenial,** **(జెనైల్)** *a.* 1) pertaining to hospitality between host and guest, అతిథి మరియు ఆతిథ్యమిచ్చేవాని నడుమ నడచు మర్యాదల సంబంధమైన.

**xenic,** **(జెనిక్)** *a.* 1) having to do with or derived from a compound of xenon and another element or radical, జనాన్ మందకొడివాయువు నుండి ఏర్పడిన లేదా దానికి సంయోగ పదార్థమునకు సంబంధించిన.

**xenium,** **(జెనిమ్)** *n.* 1) a presentation, నజరానా.

**xeno,** **(జెనొ)** *n.* 1) a mountain or hill born in a native country but belongs to another nation, స్వజాతీయ పర్వత శ్రేణియందుద్భవించు అన్యజాతీయ పర్వతము. 2) stranger, కొత్తవాడు, – *prefix.* 3) foreign, విదేశీయ. 4) strange, క్రొత్త. 5) different, వేరైన. eg. xenophile, xenolith.

**xenobiotic,** **(జెనోబియాటిక్)** *n.* 1) a foreign substance capable of harming or affecting a living organism, ఒక పదార్థములోని జీవమును ప్రభావితం చేసే హాని కలిగించే వేరొక పదార్థము.

**xenocurrency,** **(జెనోకరన్సి)** *n.* 1) currency circulating outside its country of origin, ఒక దేశములో చలామణిలో ఉన్న వేరు దేశము యొక్క కరెన్సీ నోట్లు.

**xenodiagnosis,** **(జెనోడయాగ్నోసిస్)** *n.* 1) diagnosis of a disease by exposing the patient or his tissue to a vector, such as a mosquito, and then examining it for the presence of the infectious microorganism, రోగ నిర్ధారణ పద్ధతిలో ఒక ప్రత్యేక విధానము.

**xenodochium,** **(జెనోడోకియం)** *n. pl.* -chia. (especially in the Middle Ages and ancient times) an inn; hotel, చెల్లింపుపై వసతి సమకూర్చు, సత్రము, ఫలహారశాల.

**xenogamous,** **(జెనోగమస్)** *a.* 1) (Botany) of or produced by cross-fertilization, విరుద్ధ ఫలదీకరణముచేత ఉత్పత్తి చేయబడిన.

**xenogamy,** **(జెనోగమి)** *n.* 1) (Botany) cross-fertilization, విరుద్ధ ఫలదీకరణము.

**xenogeneic,** **(జెనోజెనియిక్)** *a.* 1) (of transplanted tissues) deriving from an organism of a different species, వేరుజాతి నుంచి ఉద్భవించిన జీవ జాతులు.

**xenogenesis,** **(జెనోజెనిసిస్)** *n.* 1) (Biology) alternation of generations, తరముల తారుమారు. 2) the supposed production of offspring wholly and permanently unlike the parent, తల్లిదండ్రులవలె కాక పూర్తి వేరు లక్షణములు శాశ్వతముగా వచ్చు బిడ్డలు. 3) spontaneous generation, విచ్ఛిత్తి లేని ఉత్పత్తి.

**xenogenetic,** **(జెనోజెనిటిక్)** *a.* 1) (Biology) of the nature of or having to do with xenogenesis, తరముల తారుమారునకు లేక దాని స్వభావమునకు సంబంధించిన.

**xenogenic,** **(జెనోజెనిక్)** *a.* 1) xenogenetic, తరముల తారుమారుకు సంబంధించిన.

**xenogeny,** **(జెనోజెని)** *n.* 1) xenogenesis, తరముల తారుమారు, వేరుజాతులకు చెందిన వ్యక్తి.

**xenograft,** **(జెనాగ్రాఫ్ట్)** *n.* 1) a graft of tissue taken from an individual of another species, జీవ కణములను అతుకుట లేక అంటుకట్టుట.

**xenolith,** **(జెనాలిత్)** *n.* 1) a fragment of older rock embedded in an igneous mass, కొత్త పదార్థంతో ఇరుక్కొనిన ప్రాచీన శిల.

**xenolithic,** **(జెనోలిథిక్)** *a.* 1) of or having to do with a xenolith, శిలా వ్రాతలకు సంబంధించిన.

**xenomania,** **(జెనోమానియా)** *n.* 1) a fondness for what is foreign, విదేశీయమైనదాని యెడల ప్రీతి.

**xenomorphic,** **(జెనోమార్ఫిక్)** *a.* 1) of rock having a form different from the normal form because of pressure, పీడనమువలన సాధారణ రూపము నుంచి మారు రూపము పొందిన శిలకు సంబంధించిన. –*adv.* 2) xenomorphically, శిలా స్వరూప భేదముగా.

**xenon,** **(జెనోన్)** *n.* 1) heavy inert gaseous element discovered in 1898. – *adj,* 1898 సం॥లో కనుగొనబడిన ఒక విధమైన మందకొడి వాయువు. 2) foreign, విదేశీయమైన. 3) a stranger, క్రొత్తది.

**xenophile,** **(జెనోఫైల్)** *n.* 1) a person who is friendly toward foreign persons or things, విదేశీయులన్నను విదేశీ వస్తువులన్నను అభిమానము, స్నేహముగల వ్యక్తి.

**xenophilia,** **(జెనోఫిలియా)** *n.* 1) friendship toward foreign persons or things, విదేశీయులు, విదేశీ వస్తువులయెడ ఇష్టము.

**xenophobe,** **(జెనోఫోబి)** *n.* 1) a person who fears or hates foreigners or strangers, క్రొత్తవారు, విదేశీయులన్న కలుగు భీతి.

**xenophobia,** **(జెనోఫోబియా)** *n.* 1) a hatred or fear of foreigners or strangers, కొత్తవారు, విదేశీయుల యెడల ద్వేషము.

**xenophobic,** **(జెనోఫోబిక్)** *a.* 1) of or having to do with xenophobia, క్రొత్తవారు, విదేశీయులయెడల ద్వేషమునకు సంబంధించిన.

**xenophotian,** **(జెనోఫోటియన్)** *n.* 1) fear or hatred of strangers or foreigners of anything foreign or strange, విదేశీయులన్నను, క్రొత్తవారన్నను కలుగు మహాభీతి.

**xer (o),** **(జెరో)** *n.* 1) drying something that is drying, ఎండుచున్నది. *adj.* 2) dry, పొడియైన. 3) dryness, పొడితనము.

**xe'ranthemum** **(జిరాన్థిమమ్)** *n* : 1) a plant with dry everlasting flowers, వాడని పూవులు కలిగిన ఒక పూలమొక్క – కాగితపుపూల మొక్క.

**xerasia,** **(జెరాసియా)** *n.* 1) a kind of disease that affects the hair, ఒక కేశరోగము.

**xeric,** **(జెరిక్)** *a.* 1) (Botany) lacking moisture, తేమలేని.

**xeroderma,** **(జెరొడెర్మా)** *n.* 1) Ichthyosis - a congenital hereditary skin disease characterized by roughening and thickening of the honey layer of the skin producing dryness and scaling, ఒక విధమైన చర్మ రోగము.

**xerogram,** **(జెరొగ్రామ్)** *n.* 1) a xerographic copy, జిరాక్స్ ప్రతి.

**xerographic,** **(జెరొగ్రాఫిక్)** *a.* 1) of or having to do with xerography, జిరాక్స్‌కు సంబంధించిన.

**xerography,** **(జెరొగ్రాఫి)** *n.* 1) a dry printing process for making copies of letters, pictures, manuscripts, books, or other printed, written, or drawn material, by using electrically charged particles to make a positive photographic contact print, ఫోటో పద్ధతి ద్వారా అనేక ప్రతులు తీయు విధానము.

**xeromorph,** **(జెరోమార్ఫ్)** *n.* 1) a plant adapted to saltwater marshes or highly alkaline soils, జలభావానుకూల మొక్క, ఉప్పునీటి కయ్యలలో పెరుగు మొక్క.

**xeronthemum,** **(జెరాన్తిమమ్)** *n.* 1) a kind of living flowering plants that are adapted for survival in dry conditions, ఒక విధమైన పొడి వాతావరణంలోను పుష్పించు పువ్వుల మొక్కలు.

**xero-philous,** **(జెరొఫిలస్)** *n.* 1) plants that are growing in or adapted for a hot dry habitat, నీరు లేని వేడి ప్రదేశములలో పెరుగు ఒక జాతిమొక్క.

**'xerophyte** **(జీరొఫైట్)** *n* : 1) a plant able to grow in very dry conditions, పొడి వాతావరణంలో పెరిగే మొక్కల జాతి.

**xerox** **(జీరాక్స్)** *n* : 1) a machine used for taking copies by the process of xerography, ఎలక్ట్రానిక్ ముద్రణా పద్ధతి ద్వారా నకలు ప్రతులు తయారు చేసే యంత్ర సాధనము. *vt* : 1) take copies by the machine, ఎలక్ట్రానిక్ యంత్రం ద్వారా ప్రతులు తీయు.

**xi,** **(జి)** *n.* 1) the fourteenth letter of the Greek alphabet, represented in the alphabet as 'x', ఇది ఒక గ్రీకు అక్షరము.

**xiph (i) -o), (జిఫ్)** *n.* 1) a Greek word and the meaning of which is sword or knife, కత్తి అను అర్థమిచ్చు గ్రీకు భాషాపదము.

**xiphias, (జిఫియస్)** *n.* 1) a star constellation which appears like a sword or like a fish, ఖడ్గమత్స్యతార.

**xi-phoid, (జిఫాయిడ్)** *a.* 1) sword-shaped or shaped like a sword, కత్తివంటి రూపముగల.

**xiphisternum, (జిఫిస్టర్నమ్)** 1) *n.* Xiphoid the third and lowest segment of the breast bone (sternum) in humans. It consists of a flat plate of cartilage that gradually changes into bone during life, అనుపదమునకు ఉపాంగము వక్షస్థలమునందలి ఎముక యొక్క మూడవదైన అధోస్థితి ఎముక.

**'xmas (ఎక్స్‌మస్ also క్రిస్ట్‌మస్)** 1) *n* : the Christian festival of Christmas, క్రిస్ట్‌మస్ పండుగ.

**xoanon, (జోనన్)** 1) *n.* an image of a god that has been carved out of wood, స్వర్గము నుండి భూలోకమున పడిన ఒక దేవత యొక్క కొయ్య ప్రతిమ.

**'x-ray ★ (ఎక్స్‌రే)** *n* : 1) an electromagnetic ray of very short wavelength which can pass through opaque substances, అపారదర్శక పదార్థములలో నుండి చొచ్చుకొని పోగల అతి హ్రస్వ తరంగదైర్ఘ్యము గల విద్యుదయస్కాంత కిరణము. 2) a picture made by means of x-rays, ఎక్స్‌రేల ద్వారా తీసిన ఛాయాచిత్రము. *1) vt* : take an x-ray photo, ఎక్స్‌రే ద్వారా ఫోటో తీయు.

**x-ray tube** - *1) n :* (a device for generating x-rays)

**xylem, (జైలమ్)** 1) *n.* a plant tissue that carries water and dissolved minerals from the roots through the stems and leaves, మ్రానువంటి నారగలది.

**xyl(o), (జెలో)** *n.* 1) tree, వృక్షము. 2) wood, కొయ్య.

**xylobalsamum, (జెలోబాల్సమమ్)** *n.* 1) a dicoction obtained from the tender branches of a certain tree used as a glue, ఒక జాతివృక్షము యొక్క రెమ్మలనుండి బట్టీపట్టి తీసిన కషాయము.

**'xylocarp (జైలోకా(ర్)ప్)** *n* : 1) a hard woody fruit, గట్టి పెంకు గల కాయ

**xylocarpous** - *adj :*

**xylograph, (జైలోగ్రాఫ్)** *n.* 1) a print made from an engraving made on wood, కొయ్యపైని చెక్కిన ప్రతిమ, a wood-engraving, కొయ్యపై చెక్కిన అచ్చు. 2) *–vt.* to take a print from an engraving made on wood, అచ్చు నుంచి ప్రతిని తీయు.

**xylographer, (జైలోగ్రాఫర్)** *n.* 1) somebody who makes prints from an engraving made on wood or somebody who engraves something on wood, కొయ్యపై ప్రతిమలు చెక్కువాడు.

**xylographic, (జైలోగ్రాఫిక్)** *a.* 1) of or having to do with xylography, మానుపై చిత్రములు చెక్కు విద్యకు సంబంధించిన. 2) cut in or on wood, మ్రానుపై చిత్తరువులు చెక్కునట్టి.

**xylo-graphy, (జైలోగ్రాఫి)** *n.* 1) the art of engraving on and printing from wooden blocks, మ్రానుపై చిత్తరువును చెక్కు విద్య.

**xyloid, (జైలాయిడ్)** *a.* 1) woody, like wood, మ్రానువంటి, మ్రానువలె. 2) relating to or resembling wood, కొయ్యవంటి లేక కొయ్యకు సంబంధించిన.

**xylophagous, (జైలోఫగస్)** *adj.* 1) feeding on or living in wood, కొయ్యను తిని బ్రతికే లేక కొయ్యపై బ్రతికే.

**xylology, (జైలాలజి)** *n.* 1) the study of the structure of wood, కొయ్య యొక్క రూప నిర్మాణ అధ్యయనము.

**xylonite, (జైలొనైట్)** *n.* 1) a substance like celluloid made from pyroxylin, సెల్యూలాయిడ్ వంటి పదార్థము.

**xylophage, (జైలాఫేజ్)** *n.* 1) an insect, mollusk, or crustacean that eats or destroys wood, కొయ్యలో ఉండి తినివేయు క్రిమి.

**xylophone, (జైలఫోన్)** *n.* 1) a musical instrument consisting of a row of wooden bars of different lengths that are laid out like a key board and produce a tone when struck with a mallet, కఱ్ఱముక్కలతో చేయబడిన ఒక సంగీత పరికరం.



**xyst, xystos (జిస్ట్, జిస్టస్)** *n.* 1) a place where athletics are practised in ancient Greece, వ్యాయామసాధన స్థానము.

**xyster, (జిస్టర్)** *n.* 1) a tool used to engrave pictures or art forms on bones, ఎముకలపై బొమ్మలను, కళారూపాలను, చెక్కుటకుపయోగించు ఒక విధమైన సాధనము.

**xystus, (జిస్టస్)** *n.* 1) a kind of instrument used in ancient Greece in athletics, క్రీడాకారులు వారి అభ్యాసములలో ఉపయోగించు ఒక విధమైన సాధనము. 2) in ancient Greece a long walk way with a roof supported by pillars used for athletics, ప్రాచీన గ్రీసుదేశంలో క్రీడాకారుల ప్రదర్శనా మార్గము. 3) in ancient Rome, a covered open path in a garden lines with trees or pillars, ప్రాచీన రోమ్ దేశంలో స్తంభాలతో ఉన్న మార్గము.

**Y,** **(వై)** 1) the twenty fifth letter of the modern English alphabet, ఇంగ్లీషు వర్ణమాలలోని 25వ అక్షరము. 2) a y - shaped object or group of objects; 'y' అక్షము, a 'y' - axis, ఒక వస్తువుగానీ లేక 'y' ఆకారములోగల వస్తువుల సమూహము గానీ.

**yacht,** ★ **(యాట్)** *n.* 1) a light pleasure-vessel, that has living quarters and used for cruisng or racing, విలాసార్థమైన చిన్న ఓడ. 2) a large motor boat used for cruising- *vi*, పెద్ద యాంత్రిక పడవ. 3) to sail in a yacht for leisure or sport, పడవపై ప్రయాణముచేయు.

**yaffle,** **(యాఫల్)** *n.* 1) a green wood pecker, చెట్లలోని పురుగులను కనుగొనుటకై ముక్కుతో చెట్టు బెరడును తొలుచు ఆకుపచ్చని పిట్ట, ఆకుపచ్చని వడ్రంగి పిట్ట.

**yager,** **(యాగర్)** *n.* 1) a member of a certain German military corps, జర్మను సైన్యములోని ఒక ఉద్యోగి. 2) any one of a genus of hawklike sea birds related to the gulls, that pursue weaker birds such as terns and make them disgorge their prey, రాబందు వంటి సముద్రపు పక్షి. 3) hunting gull, వేట పక్షి.

**yagi,** **(యాగి)** (*pl.* yagis) *n.* 1) a directional radio or television antenna consisting of several components arranged in line, అనేక అంశాభాగాలు ఒక వరుసలో ఏర్పాటు చేయబడి ఉండే దిశానిర్దేశంతో పనిచేసే రేడియో లేక దూరదర్శన్ స్పర్శశృంగం లేక యాంటెన్నా.

**yah,** **(యా)** *interj.* 1) used to express derision or defiance, యా! హేళనను, నిరాకరణను తెలుపు పదము. 2) yes, అవును. 3) this is used especially when parodying affected upper class accents, ఇది పై తరగతి వారి ఉచ్చారణను అనుకరించుటకు వాడు పదము.

**yahoo,** **(యాహూ)** *n.* 1) an offensively crude or brutish person, నరపశువు, మిగులమోటువాడు. – *interjec.* 2) used to express enthusiasm, approval or celebration, ఆసక్తిని వ్యక్తపరచు.

**yahveh,** **(యాహ్వే)** *n.* = Yehova, 1) a name of God, expanded from letters that form the proper name of God in Hebrew, దేవునిపేరు.

**yak,** **(యాక్)** *n.* 1) a long-haired ox of Tibet and Central Asia, చమరమువంటి ఒక జాతి మృగము, జడల బఱ్ఱె. – *vi.* 2) to talk endlessly and foolishly, అంతులేకుండా మూర్ఖంగా మాట్లాడు. 3) chatter, డబడబా వాగు. 4) a deep, hearty laugh, గాఢమైన నవ్వు.

**yale'lock,** **(యేల్‌లాక్)** *n.* 1) a trade mark for a type of cylindrical lock that is operated using a flat serrated key, వర్తుల స్తంభాకారమగు తాళము.

**yam,** **(యామ్)** *n.*1) the starchy, tuberous root of various vines, much like the sweet potato, which is eaten as a vegetable, పెండలమువంటి ఒక దినుసుదుంప. 2) any one of these vines, which grow in warm regions, ఉష్ణ ప్రాంతాలలో పండే దుంపలు. 3) the sweet potato, చిలకడ దుంప. 4) the potato, బంగాళా దుంప.

**yama,** **(యమ)** *n.* 1) the Hindu God Yama who is represented as the God of death and judgement who is also the ruler of West, యముడు, హిందువుల దేవుడు.

**yamen,** **(యామన్)** *n.* 1) the official residence of a high Chinese official before 1912, చైనాదేశపు మండారినుల అధికారి నివాసగృహము. 2) the headquarters of any department of the civil service in China, చైనాలోని పాలనా శాఖలలో ఏదైనా ప్రభుత్వ విభాగపు కేంద్ర స్థానం.

**yammer,** **(యామర్)** *vi. intrans.* 1) to complain whiningly; to grumble, గొణుగుతూ ఫిర్యాదుచేయు, గొణుగు. 2) to talk loudly and at length, చాలాసేపు పెద్దగా మాట్లాడు. 3) to say something, especially as a complaint, loudly and at length. (noun) the act or sound of yammering, ఫిర్యాదు చేయుటవలె పెద్దగా చాలాసేపు ఒక విషయమును చెప్పు, ఏడ్పు ధ్వనితో ఫిర్యాదు చేయుట.

**yang** **(యాంగ్)** *n* : 1) the active male principle of the Universe in Chinese philosophy, చైనీయుల తత్వశాస్త్రానుసారం విశ్వసృష్టికి మూలమైన పురుష సిద్ధాంతము. (భారత తత్వశాస్త్రం ప్రకారం ప్రజాపతి అనే భావానికి సమానార్థకము.)

**yank,** **(యాంక్)** *vt. & vi.* 1) to pull with a sudden motion, లాగి త్రోయు. jerk; tug. –*n.* 2) slang for Yankee, అమెరికా దేశస్థుడు.

**yan'kee,** **(యాంకీ)** *n.* 1) a native or inhabitant of the United States, American, అమెరికా దేశస్థుడు; 2) a native of anyone of the Northern states, అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని ఉత్తర రాష్ట్రాల జాతీయుడు.

**yap,** **(యాప్)** *n.* 1) a snappish bark, బరబరమని శబ్దముచేయు బెరడు లేక తోలు. 2) yelp, వదరు. 3) snappish, noisy, or foolish talk; 4) a peevish or noisy person, బడబడ వాగే మనిషి. 5) the mouth, నోరు. – *v.i.* 6) to bark in a

snappish way; yelp, శబ్దంచేస్తూ బెరడు ఒల్చు. 7) to talk snappishly, noisily or foolishly, డబడబా వాగు. 8) to chatter or talk idly, సోమరిగా మాట్లాడు.

**yapp,** ★★★ **(యాప్)** *n.* 1) a style of bookbinding in limp leather with overlapping edges or flaps, పుస్తకములకు అట్టలుకట్టు ఒక సూక్ష్మ పద్ధతి.

**yard, (యా(ర్)డ్)** *n.*1) a measure of length equal to 36 inches or 3 feet, and equivalent to .9144 meter, గజము, మూడడుగుల కొలత. 2) a long spar or piece of timber slung or suspended crosswise to a mast to support and extend a sail, గజము బద్ద; ఓడచాపకు కట్టెడు అడ్డు దూలము. 3) 100 dollars currency, వంద డాలర్ల ధనము. 4) an inclosure, a piece of ground near or around a house, barn, school, or other building, పెరడు, దొడ్డి, ముంగిలి. 5) a space with tracks where railroad cars are stored, shifted around, or serviced, or where new trains are made up, రైలు మార్గాలు రైలు పెట్టెలను వరుసలలో నిలబెట్టి, మరమ్మతులు చేసి, క్రొత్తరైళ్ళు తయారుచేయు స్థలము. 6) an open area in a prison used for recreation by prisoners, జైలులో ఖైదీల వినోదం కోసం ఉపయోగింపబడే బయలు ప్రదేశం. – *v.t.* 7) to put into or enclose in a yard, బయలులో ఉంచు లేక చుట్టిపెట్టు. 8) to store in a yard, ఆరు బయలులో నిల్వచేయు. – *v.i.* 9) to gather for winter feeding, శీతాకాలపు భోజనానికి సమకూర్చుకొను.

**yarn, (యా(ర్)న్)** *n.* 1) cotton-wollen, or other thread; any spun thread, especially that is prepared for weaving or knitting, దారము, నూలు.

**yashmak, (యాష్మక్)** *n.* 1) a double veil concealing the part of the face below the eyes, worn by Moslem women in public, మహమ్మదీయ స్త్రీలు ముఖమునకు వేయు మేలిముసుగు.

**yataghan, (యాటగ్‌హాన్)** *n.* 1) a type of sword used by Moslems, having no guard for the hand and no crosspiece, but usually a large pommel on the end, మహమ్మదీయులు ఉపయోగించు ఒక విధమైన కత్తి.

**yaw, (యా)** *n.* 1) movement from a straight course, ఓడ అడ్డదిడ్డముగ నడచుట. – *v.i.* 2) to turn from a straight course; go unsteadily, సూటియైన మార్గం నుంచి తప్పించు, అస్థిరంగా పోవు. 3) (of an aircraft) to turn from a straight course by a motion about its vertical axis, సూటియైన మార్గం నుంచి మారి దానికి నిటారుగా పైకి ప్రయాణము చేయు. – *v.t.* 4) to cause (a ship, aircraft, or missile) to yaw, ఓడ అడ్డదిడ్డాలుగా వెళ్ళు.

**yawl, (యాల్)** *n.* 1) a small boat; a type of boat rigged like a sloop, usually aft of the rudder post, చిన్న పడవ. 2) a ship's boat rowed with four or six oars, 4 లేక 6 తెడ్లతో నడుపబడే ఓడలో ఉండే పడవ. 3) yowl, కుక్కవలె ఏడ్చు. 4) howl, దీర్ఘముగా ఏడ్చు.

**yawn,** ★ **(యాన్)** *vi.* 1) oscitate, gape, ఆవులించు. 2) to open the mouth wide because one is sleepy, tired, or bored, నోరు తెఱచుకొను, తెఱచుకొని యుండు. 3) gape, stand open; to open wide; gape, నోరు తెరచుకొను. – *v.t.* 4) to utter with a yawn, ఆవులింతలో మాట్లాడు. 5) to cause by yawning, ఆవులింతచే జరుపు. –*n.* 6) oscitation, the act of yawning, ఆవులింత. 7) something that yawns, ఆవులించునది. 8) a gaping opening; chasm, వెడల్పుగా నోరు తెరచుట.




**yaws, (యాజ్)** *n.* 1) a contagious disease of the tropics, characterized by raspberrylike sores on the skin, especially of the face, hands, and feet, and caused by a spirochete; frambesia, ఉష్ణప్రదేశమందు ప్రబలెడు చర్మరోగ అంటువ్యాధి.

**ye, (యీ)** pro. you, మీరు.

**Note :** Originally *ye* was used as subject and *you* was used as object. But by 1700 A.D. *you* has replaced *ye* as a subject and now *you* has come to stay.

**yea, (యే)** (యే) *adv.* yes, ay, ఔను.

**yean, (యీన్)** *vt. & vi.* (of a sheep or goat) to bring forth (young), (మేక లేక గొఱ్ఱె) ఈను, పిల్లవేయు.

**yean'ling, (యీన్‌లింగ్)** *n.* 1) the young of a sheep or goat, గొఱ్ఱె లేక మేక పిల్ల. lamb or kid. – *a.* 2) very young or newborn, చాలా చిన్న, అప్పుడే పుట్టిన.

**year,** ★★★ **(యియ(ర్))** *n.* 1) 12 months or 365 days; January 1 to December 31. Leap year has 366 days, సంవత్సరము ఏడు, ఏడాది. 2) 12 months reckoned from any point, ఏదో ఒక స్థానం నుంచి లెక్కించిన 12 నెలలు. 3) the part of a year spent in a certain activity, ఒక ప్రత్యేక కార్యక్రమముపై గడిపిన పన్నెండు నెలలు. 4) the period of the earth's revolution around the sun, భూమి సూర్యుని చుట్టూ ఒకసారి చుట్టి వచ్చుటకు పట్టుకాలం. 5) the time in which any planet completes

its revolution around the sun, ఏ గ్రహమైనా సూర్యుని చుట్టూ ఒక భ్రమణం చేయటానికి పట్టే కాలం. 6) 12 lunar months, about 354 days long (lunar year), 354 రోజుల నిడివిగల పన్నెండు చాంద్ర మాన నెలలు. 7) a class or grade of a school or college, పాఠశాల, కళాశాలలో ఒక తరగతి. y-s = age, old age, ముసలి కాలము, వార్ధక్యము.

**yearbook,** **(యియర్ బుక్)** *n.* 1) a book of information updated and published every year, especially one that records the events, etc. of the previous year, సంవత్సరదర్శిని, జరుగుతున్న సంవత్సరానికి ముందు ఒక సంవత్సర కాలంలో అప్పటివరకు జరిగిన సంఘటనలు ఇతర వివరాలను ప్రతి సంవత్సరం ప్రచురించే పుస్తకము.

**year'ling,** **(యియర్‌లింగ్)** *n.* 1) an animal one year old, ఒక సంవత్సరపు పిల్ల. 2) a race horse in the second calendar year since it was foaled, పందాలలో పాల్గొనటంలో రెండవ సంవత్సరంలో ఉన్న పందెపు గుఱ్ఱం. 3) a cadet in the second year at a military academy, సైనిక దళాల శిక్షణా సంస్థలో రెండవ సంవత్సరంలో ఉన్న విద్యార్థి.

**yearlong,** **(యియర్‌లాంగ్)** *adj.* 1) lasting all year, సంవత్సరం అంతా, సంవత్సరం పొడవునా.

**year'ly,** **(యియ(ర్)లీ)** *n.* 1) once a year; in every year; annual, సంవత్సరమున కొకసారి. 2) lasting a year, ఒక సంవత్సరములో జరుగు. – *a.* 3) once a year; in every year; సాంవత్సరిక, annually, సంవత్సరానికి ఒకసారి, ప్రతిసంవత్సరం.

**yearn,** **(యాన్)** *vi.* 1) long, మిక్కిలి ఆతురముతో కోరు, ఆశించు, ఆపేక్షించు. 2) to feel a strong desire or longing, desire earnestly, మిక్కిలి ఆతురముతో కోరు, ఆశించు, ఆపేక్షించు. 3) to feel pity, జాలిపడు. 4) have tender feelings, దయాపూరిత భావాలు కలిగి ఉండు.

**yearning,** **(యానింగ్)** *n.* 1) a strong feeling of longing or desire, కోరుట, కోరిక. 2) the condition of being moved with compassion, దయతో చలించి పోవుట.

***synonyms*** **:** desire, craving, longing, urge

***antonyms*** **:** distaste, abomination, hatred, loathing.

**year-round,** **(యియ(ర్)రౌండ్)** *adj.* 1) open all year; lasting throughout the year, సంవత్సరం అంతా జరిగే, సంవత్సరం అంతా తెలిసిన.

**yeast,** **(యీస్ట్)** *n.* 1) the foam or froth of beer or other liquor in fermentation, barm, ferment, foam, సారాయి యొక్క పొంగు. 2) an influence, element, or the like, that acts as a leaven, పులియబెట్టిన పదార్థం యొక్క ప్రభావము. 3) fermentation, పులియుట, కలత పెట్టుట. agitation. – *v.i.* 4) to ferment; be covered with froth, పులియబెట్టు, నురుగుతో నిండిన.

**yeasty,** **(యీస్టీ)** *a.* 1) frothy or foamy, సారాయిపొంగు సం.. 2) of, containing, or resembling yeast, ఈస్టు యొక్క, ఈస్టువంటి. 3) light, తేలికయైన. 4) trifling, అల్పమైన. 5) frivolous, తుచ్ఛమైన.

**yelk,** **(యెక్)** Yolk. 1) the round yellow portion of a bird's or reptile's egg, గుడ్డులోని పసుపుపచ్చని భాగం.

**yell,** ★ **(యల్)** *n.* 1) a strong, loud outcry, అఱపు, బొబ్బరింత, కేక. 2) a special shout or cheer, used by a school or college to encourage its sports team, క్రీడల జట్లను ప్రోత్సహించటానికి ప్రత్యేకంగా పాఠ శాలలు, కళాశాలలు చేసే ధ్వని. –*vi.* & *vt.* 3) to cry out with a strong, loud sound, scream, cry, అఱచు, బొబ్బరించు. to say with a yell, బొబ్బరింతలతో చెప్పు.

**yel'low,** ★★★ **(యల్లో)** *a.* 1) having a yellow color, పసుపుపచ్చ, పీతవర్ణముగల. 2) having a yellowish skin, as the Mongolians do, మంగోలియనులవలె పసుపు పచ్చని చర్మముగల. 3) jealous, envious, ఈర్ష్యా అసూయలుగల. 4) cowardly, పిరికి. – *v.t., v.i.* 5) to turn or become yellow, పసుపు పచ్చగా మారు. –*n.* 6) (of) the color of turmeric; the color of gold, butter, or ripe lemons, పసుపు పచ్చని రంగు, పీత వర్ణము. 7) a yellow pigment, dye, fabric, or other substance or object, పసుపుపచ్చని రంగు పదార్థము. 8) the yolk of an egg, గుడ్డులోని సొన.

**yellow back** **(యెల్లో బ్యాక్)** *n* : 1) a cheap novel in yellow back cover, పసుపు రంగు అట్టలో ఉండే చవకబారు నవల.

**yellow-bellied** **(యెల్లో బెల్లీడ్)** *adj* : 1) cowardly, పిరికితనంతో కూడిన.

**yellow-bile** **(యెల్లో బైల్)** *n* : 1) one of the four humours in the body secreted from the liver, శరీరంలో స్రవించే నాల్గు ప్రధాన ద్రవాలలో ఒకటి, పైత్యరసము.

**yellow card** **(యెల్లో కా(ర్)డ్)** *n* : 1) a card shown to a player by the referee as a first warning, మొదటి హెచ్చరికగా ఆటగానికి రిఫరీ చూపించే కార్డు.

**yellow fever,** **(యల్లో ఫీవ(ర్))** *n.* 1) an acute viral disease of tropical America and W Africa, transmitted by the bite of a mosquito and causing high fever, jaundice and haemorrhaging, పీత జ్వరము, మన్య జ్వరము, అమెరికా, పశ్చిమ ఆఫ్రికాలోని పచ్చకామెర్ల వ్యాధి. ఉష్ణప్రాంతాలలో దోమకాటు వలన తీవ్రమైన జ్వరము, కామెర్లు రక్తస్రావముతో వచ్చు తీవ్ర వైరల్ సంబంధ వ్యాధి.

**yellow journalism, (యల్లో జర్నలిజమ్)** *n.* characterized by sensational or lurid writing or presentation of the news, సంచలనాత్మక, ఉత్తేజిత విధానంలో వార్తలు వ్రాయటంలోగల.

**yellowish, (యలోయిష్)** *a.* 1) somewhat yellow, పీతవర్ణమువలె.

**yellowly, (యలోలి)** *adv.* 1) having a yellow color, పీతవర్ణముగా. 2) of the Mongolian race, మంగోలియా జాతికి చెందిన. 3) jealous, envious, ఈర్ష్యాసూయలుగల. 4) cowardly, పిరికి యైన. 5) characterized by sensational or lurid writing or presentation of the news, సంచలనాత్మక, ఉత్తేజిత విధానంలో వార్తలు వ్రాయటంలోగల. – *n.* 6) the color of gold, butter, or ripe lemons, బంగారపు వన్నె లేక పండిన నిమ్మకాయ రంగు. 7) a yellow pigment, dye, fabric, or other substance or object, పసుపు పచ్చనిరంగు పదార్థం, వస్త్రం లేక ఇతర పదార్థాలు లేక వస్తువులు. 8) the yolk of an egg, గుడ్డులోని పచ్చ సొన.

**yellow-metal (యెల్లో మెటల్)** *n* : 1) an alloy with 60% copper and 40% zinc, 60 శాతం రాగి, 40 శాతం యశదము కలిసిన మిశ్రలోహము.

**yellowness, (యలోనిస్)** *n.* 1) the colour of lemons or butter, పసుపుపచ్చతనము.

**yellow pages (యెల్లో పేజస్)** *n* : 1) yellow pages in a telephone directory which lists important numbers business or category-wise, టెలిఫోన్ డైరక్టరీలో పసుపురంగు పేజీలు, వీటిలో ముఖ్యమైన టెలిఫోన్ నంబర్లు వ్యాపారరీత్యా వర్గీకరించి ఇవ్వబడతాయి.

**yellow streak (యెల్లో స్ట్రీక్)** *n* : 1) a trait of cowardice, పిరికి లక్షణము.

**yellowy, (యలోయి)** *a.* 1) somewhat yellow, పీతవర్ణమువంటి.

**yelp, (యల్ప్)** *vi.* 1) bark shrilly, a quick, sharp, shrill bark or cry of a dog or fox, (వేటకుక్క) అఱచు లేక మొఱుగు. – *v.i.* 2) to give a quick, sharp, shrill bark or cry, కీచుమనే మొరుగుడు అరుపు వలె పెద్దగా త్వరగా మాట్లాడు. – *v.t.* 3) to utter with a yelp, మొరుగుడువలె పెద్దగా అరుచు.

**yeo'man, (యోమన్)** *n.* 1) servant, బంటు రౌతు, సేవకుడు. 2) farmer, కాపు. (U.S. Navy.) a petty officer who has charge of supplies and accounts and acts as a secretary or clerk, అవసర సామాగ్రి, జమా లెక్కలు చూచి గుమాస్తావలె పనిచేసే సంయుక్త రాష్ట్రాల నౌకాదళంలోని చిన్న అధికారి. 3) a servant or attendant of a lord or king, రాజు లేక ప్రభువు యొక్క సేవకుడు.

**yeomanry, (యోమన్రీ)** *n.* 1) a body of yeomen, కాపుల తెగనుండి తయారుచేసిన గుఱ్ఱపు దళము లేక సేన.

**yercum, (యర్కమ్)** *n.* 1) a kind of fibrous medical plant, చక్కని నారనిచ్చు ఒక జాతి ఓషధి మొక్క

**yes, ★★★ (యస్)** *adv.* 1) ay, aye, yea, ఔను. 2) used to answer a question and say that something is correct or true, ఒక ప్రశ్నకు జవాబిచ్చి సరియైనదే అని చెప్పు. 3) and what is more; in addition to that, ఇంకను, అంతేకాకుండా. – *n.* 4) an answer that agrees, consents, or affirms, అంగీకరించే,ఒప్పుకొనే, చుట్టుకొనే విషయం. 5) a vote for, ఓటు. 5) person voting in favour of something, ఒకదానికి అనుకూలంగా ఓటువేయు.– *v.i., v.t.* 6) to say yes, ఔనని అంగీకారము తెలుపు. 7) approve of, అనుమతించు.

**yes-man, (యస్‌మాన్)** *n.* 1) (derog) someone who always agrees with the opinions and follows the suggestions of a superior, employer, etc, especially to curry favour with them, తనకంటే పైన ఉన్నవారు, యజమాని మొదలైనవారి అభిమానాన్ని, మెప్పును సంపాదించటానికి ఎప్పుడూ వారు చెప్పిన విషయాలను అంగీకరిస్తూ సలహాలను పాటిస్తూ 'సరే' 'సరే' అంటుండే వ్యక్తి.

**yest (యస్ట్)** = 1) yeast. పసుపుపచ్చని నురుగువంటి పదార్థము.

**yester-, (యస్ట(ర్))** *prefix.* 1) used to refer to a time in the past denoted by the suffix, పూర్వపు గతంలో జరిగినదానిని తెలుపుటకు వాడే పదం. ఇది పదాంత ప్రత్యయంగా వాడి గతంలో జరిగిన అని తెలపటానికి ఉపయోగపడుతుంది.

**yes'terday, ★★★ (యస్ట(ర్)డే)** *n. & adv.* 1) the day before today, నిన్న, నిన్నటి దినము. (or) 2) the day next before the present, ఆ రోజుకు ముందలి రోజు. 3) the recent past, సమీప గతం, 4) period not very long past, చాలా కాలము క్రిందటకాని, 5) The day before y. = మొన్న,

**yes'ter-eve', (యస్టర్‌యీవ్)** *a.* 1) yesterday evening; last, last past, నిన్నటి, కడచిన రోజు సాయంకాలం. 2) next before the present, ప్రస్తుతానికి తరువాతి.

**yes'ter-eve', Yes'ter-e'evening, (యస్టర్‌యీవినింగ్)** *n.* 1) the evening of yesterday, the last evening, నిన్నటి సాయంకాలము.

**yest'y, (యస్టీ)** 1) Yeasty, పసుపు పచ్చని నురుగు వంటి పదార్థము.

**yet, ★★★ (యట్)** *conj.* 1) nevertheless, notwithstanding; however, అయినను, అయినప్పటికిని. but. –*adv.* 2) until now, up to the present time, thus far, still, ఇంకను, ఇప్పటికిని, ఇదివఱకును. 3) in addition, further, మఱియును. 4) up to and at the present time; even now, ఇప్పటి వరకు, ఇప్పుడు. 5) still, ఇప్పుడు కూడా. 6) at some time in the future, రాబోవు కొంత కాలమునకు. 7) before all is over or done, అంతా అయిపోయిన తరువాత. 8) eventually; ultimately, అట్లే, ఇంకను, అంతేగాక. 9) in addition or continuation; also; again, అంతే కాకుండా, లేక కొనసాగింపుగా, కూడా, ఇంకను,.

still; even; even more (used to strengthen comparatives), ఇంకను, అయినను, అంతకంటే. 10) in spite of that; nevertheless, అయినా. 11) however, ఏది ఏమైనా. 12) but, అయితే.

**'yeti (యేతి)** *n* : 1) the abominable snowman, హిమాలయాలలో తిరుగుతున్నట్లు భావింపబడే ఒక భయంకర రూపము. [The Sherpas and the Tibetans discovered traces of huge feet in the snow and imagined that they belonged to a huge creature. Though they did not see it, they called the creature YETI.]

**yew, (యూ)** *n.* 1) an evergreen tree native to Europe and Asia, చౌకుమ్రానువంటి యొక చెట్టు. 2) the tough, elastic wood of any of these trees, బాణములు, విల్లు తయారుచేసే కొయ్య. 3) an archer's bow made of this, చౌకమానుతో చేసిన విల్లు.

**yg (g) drasil, (యగ్‌డ్రాసిల్)** *n.* 1) the ash tree whose branches and roots bind together earth, heaven, and hell, వేళ్ళతోను కొమ్మలతోను మర్త్య, స్వర్గ, నరక లోకములను బంధించిన ఒక జాతి చెట్టు.

**yiddish, (ఇడ్డిష్)** *n.* 1) a language which is developed from a dialect of German, స్లోవోనిక్ దేశములలోని యూదులు మాట్లాడు ప్రాచీన జర్మను భాష. – *adj.* 2) having to do with this language, యిద్దిష్ భాషకు సంబంధించిన.

**yield, (యీల్డ్)** ★★★ *vt.* 1) give, afford, furnish, ఇచ్చు. produce, పండు, ఫలించు. 2) return pay, ప్రతిఫలముగా ఇచ్చు. 3) give up, surrender, relinquish, resign, ఒడంబడిక లేక సమ్మతించి యిచ్చివేయు, విడిచిపెట్టు. 4) concede, allow, ఒప్పుకొను.–*vi.* 5) surrender, submit, లోబడు, లొంగిపోవు, వివాదము మాను. 5) comply (with), assent, సమ్మతించు. 6) give way, succumb, క్రుంగు, కూలు. –*n.* 7) amount yielded, product, produce, return, పంట, ఫలము, ప్రతిఫలము.

***synonyms*** **:** produce, grant, accord, impart

***antonyms*** **:** deny, refuse, resist, oppose.

**yield'ing, (యీల్డింగ్)** *a.* 1) soft, flexible, మెత్తని. 2) compliant, accommodating, సులభముగా సమ్మతించెడు గుణముగల.

**yieldingly, (యీల్డింగ్‌లీ)** *adv.* సులభముగా, మెత్తగా.

**yin (యిన్)** *n* : 1) the passive female element of the universe according to the Chinese, చైనా తత్త్వవేత్తల ప్రకారం విశ్వసృష్టికి మూలమైన స్త్రీ తత్త్వము. [ref. YANG also for contrast]

**yob (యాబ్)** *n* : 1) a coarse young man, మోటు యువకుడు, రౌడి.

**yodel, (యోడల్)** *n.* 1) an act or sound of yodeling, పాడుట, పాట. – *v.t.& v.i.* 2) to sing (a melody) with frequent, abrupt changes from the ordinary voice to a forced shrill voice and back again, తరచు, అకస్మాత్తుగా, మామూలు కంఠస్వరం నుంచి కీచుమనే గొంతుకు మార్చి పాడుట.

**yo'ga, (యోగ)** *n.* 1) a religious meditation, యోగము. 2) a system of Hindu religious philosophy, హిందువుల ఒక విధమైన ఆధ్యాత్మిక తత్త్వము. 3) a system of physical exercises and positions used in yoga, యోగా విధానములో భౌతిక యోగములో ఉపయోగించు దేహ వ్యాయామ అభ్యాసములు.

**yo'gi, (యోగి)** *n.* 1) an ascetic, a person who practises or follows yoga, యోగి, యోగవిద్య అభ్యసించినవాడు.

**yoke, (యోక్)** *n.* 1) a wooden frame to fasten two oxen or other draft animals together for drawing a plow or vehicle, బండియొక్క కాడిమాను, పూజ. 2) chain, link, a bond of connection, కలిపికట్టునది, రెంటిని చేర్చునది, బంధము. 3) something that holds people in slavery or submission, servitude, slavery, bondage service, దాస్యము, బానిసతనము. 4) two animals yoked together, బండి మొ, వానికి పూన్చు పశువుల జత. 5) rule; dominion, పాలన, ప్రతిపత్తి. 6) a part of a garment fitting the neck and shoulders closely, మెడ, భుజములను దగ్గరగా కుట్టిన దుస్తు. 7) a steering column in certain aircraft controlling the aircraft in flight, విమానయానములో ప్రయాణమును నియంత్రించు స్టీరింగు.

**yokefellow, (యోక్‌ఫెలో)** *n.* 1) a person associated with another in a task; fellow worker; partner, ఒక ప్రత్యేక పనిలో ఒకనికి సహాయకుడుగా ఉన్న వేరొక వ్యక్తి, తోటిపనివాడు, భాగస్వామి. 2) a person joined in marriage to another; husband or wife; spouse, వివాహముచేత కలిగిన వేరొక వ్యక్తి, భర్త లేక భార్య.

**yokel, (యోకల్)** *n.* 1) a country fellow; bumpkin; rustic, మూర్ఖుడు, జ్ఞానములేని పల్లెటూరివాడు.

**yokelry, (యోకల్‌రి)** *n.* 1) yokels as a group, మూర్ఖుల సమూహము.

**yokozuna, (యోకోజున)** *n.* 1) a sumo wrestler of the highest rank, చాలా నైపుణ్యంగల సుమో వస్తాదు.

**yolk, (యోక్)** *n.* 1) the yellow internal part of an egg of a bird or reptile, surrounded by the albumen or white; yellow, గ్రుడ్డులోని పచ్చనిది, జెన. 2) the fat or grease in sheep's wool, secreted by the skin, గొఱ్ఱె ఉన్నితో ఉన్న చర్మంచేత విసర్జించబడ్డ నూనె.

**yolk stalk, (యోక్‌స్టాక్)** 1) a narrow, ductlike part that unites the yolk sac to the middle of the embryo's digestive tract; vitelline duct, చిన్నగొట్టంవంటి పచ్చసొన తిత్తిని, పిండం మధ్యగల జీర్ణనాళాన్ని కలిపే భాగం.

**yon, yon'der, (యాన్,యాన్‌డ(ర్))** *adv. & a.* 1) a distance within view, seen at a distance, that or those, అదిగో దూరమున కనబడుచున్న.

**yore,** **(యొర్)** *adv.* 1) of time past; of long ago; former, పూర్వము, పూర్వకాలమందు.– *adv.* 2) long ago, చాలాకాలము క్రిందట. 3) years ago, సంవత్సరముల క్రిందట, 4) Of y.= పూర్వపు, మునుపటి.

**york'er,** **(యార్క్(ర్))** *n.* 1) a term in cricket applied to a ball pitched to a point directly under the bat of the batsman, క్రికెట్ బంతి ఆటలో బ్యాట్ పట్టుకొని ఆడుచున్న వాని బ్యాట్ క్రిందికి పడేటట్టుగా విసరిన బంతి.

**you,** ★★★ **(యు)** *pron.* 1) the person or persons spoken to, మీరు, మిమ్ములను, నీవు,నిన్ను. 2) one; anybody, ఒక, ఎవరైనా.

**you'll,** **(యువిల్)** *contraction.* 1) you will యొక్క సంక్షిప్త రూపము, you shall.

**young,** **(యంగ్)** ★★★ *a.* 1) in the early part of life or growth; పసి, 2) not old; లేత, 3) juvenile, youthful; చిన్న,, 4) having the looks, freshness, vigor, or other qualities of youth or a young person; చిన్నవానికిగల చూపులు, తాజాతనము, శక్తిలేక ఇతర లక్షణాలు 5) inexperienced , without much experience or practice; green; raw. –*n.*అనుభవములేని, 6) offspring. With y. = పిల్ల, పిల్లలు, బిడ్డలు, with child, pregnant, చూలుతోనున్న, గర్భముతో నున్న.

*synonyms* : immature, undeveloped, juvenile, minor, junior.
*antonyms* : old, mature, elderly, developed.

**young'er,** ★★★ **(యంగ(ర్))** *n.* 1) junior, –*a.* compar. of young, ఒకనికంటె చిన్నవాడు, పసివాడు.

**youngish,** **(యంగిష్)** *a.* 1) rather young, చిన్నయగు, పసియగు.

**yong'ster,** ★★★ **(యంగ్స్ట(ర్))** *n.* 1) a younger person, a lad, a youth, కుఱ్ఱవాడు.

*synonyms* : kid, youth, child, lad
*antonyms* : elder, adult.

**your,** ★★★ **(యువ(ర్))** *pron. & a.* 1) belonging to you, మీ, మీయొక్క, నీ, నీయొక్క.

**yours,** ★★★ **(యువ(ర్)స్)** *pron. a.* 1) the one or ones belonging to or having to do with you, నీ సంబంధమైన, నీదైన, నీది, నీవి.

**your-self',** ★★★ **(యువ(ర్)సెల్ఫ్)** *pron.* 1) the emphatic form of you, నీవే; మీరే; నిన్నే; మిమ్ములనే. *pl.* 2) yourselves, *pron.* మీరే; మిమ్ములనే.

**youth,** ★★★ **(యూత్)** *n.* 1) juvenility, బాల్యము, పసితనము. 2) adolescence, యౌవనము. 3) the fact or quality of being young, పసితనమున ఉన్న. 4) youngness, చిన్న తనము. 5) the time when one is young, చిన్నతనము. 6) early part of life, బాల్యము. 7) any young person or persons (used without article), చిన్నవాడు ఎవరైనా, ఏదైనా.

**youthful,** **(యూత్‌ఫుల్)** *a.* 1) typical of young people, బాలుడైన, పసితనమగు.

*synonyms* : young, boyish, childish, immature
*antonyms* : old, elderly, senile, aged.

**Youthfully,** **(యూత్‌ఫులీ)** *adv.* 1) in a youthful manner, బాలుడుగా, పసితనముగా.

**youthfulness,** **(యూత్‌ఫుల్‌నెస్)** *n.* 1) young, పసితనము, బాల్యము. 2) of youth, suitable for young people, బాల్యమునకు చెందిన, చిన్న పిల్లలకు సరిపోవు. 3) having the looks or qualities of youth, యువకుని చూపులు, స్వభావ లక్షణములుగల. 4) fresh and vigorous, తాజాతనము, ఉత్సాహముగల.

**yowl,** **(యవుల్)** *vi.* 1) to howl, కుక్కవలె నేడ్చు, దీర్ఘముగా నేడ్చు. –*n.* 2) a long, distressful, or dismal cry; howl, వేదనవలన రోదన.

**'yo-yo** **(యొ యొ)** *n* : 1) a small toy with a grooved disc and thread which turns while unwinding and automatic rewinding, దారాలు, గుండ్రటి బిళ్ళతో కూడిన ఆటవస్తువు. దారమును రెండు రంధ్రాల ద్వారా దూర్చి గిరగిర త్రిప్పి వదులుతారు. ఆ దారం విడిపోయి మళ్ళీ దానంతట అదే పురి పెట్టుకుంటూ ఉంటుంది.

**ytterbrium,** **(యైటెర్బియం)** *n.* 1) of or containing ytterbium, especially with a valence of two, ఒక లోహము.

**yu'an** **(యవాన్)** *n* : 1) chief monetary unit of China, చైనా దేశపు ద్రవ్య ప్రమాణము.

**yucca,** **(యుకా)** *n.* 1) a plant found in dry, warm regions of North and Central America, having stiff, narrow, pointed leaves shaped like swords, అమెరికాదేశపు లిల్లీ పుష్పజాతికి చెందిన పూలమొక్క.

**yucca moth,** **(యుకామొత్)** 1) a small white moth that pollinates the flowers of the yucca plant when it lays its eggs inside the flower's ovary. The larvae feed on the seeds that grow from the pollination, యుక్కా కీటకము, తెల్లని కీటకము.

**yuck** **(యక్)** *inter* : 1) expression of strong disgust, చికాకును తెలియపరచు పదము
*adj. yucky.*

**yule,** **(యూల్)** *n.* 1) Christmas, క్రైస్తవుల పండుగ, క్రిస్‌మస్.

**yummy,** **(యుమ్మీ)** *adj.* 1) (colloq) delicious, రుచికరమైన.

**yuris,** **(యురిస్)** *adv.* = iuris, నిశ్చయముగా.

**Z,** (జెడ్) 1) the 26th and last letter of the English alphabet, చివరి అనగా 26వ ఆధునిక ఆంగ్లభాష అక్షరము. 2) any sound represented by this letter, 'జ్' అను ధ్వనిని పలుకు అక్షరము. 3) used as a symbol for an unknown quantity, especially in algebraic equations, అవ్యక్తరాశికి చిహ్నముగా గణితమున ఉపయోగింపబడు అక్షరము.

**zaffer, zaffre,** (జాఫ(ర్)) *n.* 1) an impure oxide of cobalt, obtained by roasting cobalt ore, used as a blue coloring matter (cobalt blue) especially for pottery and glass, పింగాణి సామానుకు పూత పూయు ఎనామెల్ రంగును తయారు చేయుటలో ఉపయోగించు కోబాల్టు ధాతువు యొక్క త్రుప్పు.

**zag** (జ్యాగ్) *n* : 1) a sharp turn or change of direction in a zig-zag course, వంకర టింకర మార్గంలో ఒక మలుపు. *vi* : 2) perform a zag, take a sharp turn, వంకరలుగా తిరుగు.

**zaire** (జైరి) *n* : 1) the local name of the river Cango in Africa, ఆఫ్రికాలోని కాంగో నదికి స్థానికంగా ఉండే పేరు. 2) (Zaire) the unit of money in the African country, Zaire, ఆఫ్రికాలోని జైరీ దేశంలో ప్రధాన ద్రవ్య ప్రమాణము.

**zambo,** (జాంబో) *n.* 1) the child of a black and an Indian in Spanish America (used in an unfriendly way), హిందూ నీగ్రోజాతుల దంపతులకు గాని ఆంగ్ల నీగ్రోజాతుల దంపతులకుగాని ఉద్భవించిన మిశ్రమ సంతతి పురుషుడు లేక స్త్రీ.

**zamindar, ze-,** (జమిందా(ర్)) *n.* 1) a native landlord who held land for which he paid tax directly to the British government, జమీందారు. 2) a collector of revenue, required to pay a fixed sum on the tract or district assigned to him, భూమిశిస్తు ఇతర ప్రభుత్వ ఆదాయమును వసూలుచేసి అతనికి నిర్దేశింపబడిన జిల్లాలేక ప్రాంతానికి చెందినవాడు.

**za'ny,** (జేని) *n.* 1) buffoon; a fool; మూఢుడు, simpleton, హాస్యకాడు. 2) a clown, వినోదము కలిగించువాడు. 3) an assistant or attendant to a clown, acrobat, etc., who imitates his master in a ludicrously awkward way, హాస్యగాడికి సహాయకుడు. – *adj.* 4) that is, or is characteristic of, a zany; clownish; foolish; idiotic, హాస్యగాని సహాయకునికి చెందిన.

**zanzibari,** (జాంజిబరి) *n.* 1) a native or inhabitant of Zanzibar, జాంజిబారు దేశపు పురుషుడు స్త్రీ. 2) a. of or having to do with Zanzibar, an island, now part of Tanzania, on the east coast of Africa, or its people, జాంజిబారుకు సం.

**zap** (జ్యాప్) *vt* : 1) hit with a hard blow, ఈడ్చి దెబ్బకొట్టు. 2) kill, చంపివేయు, 3) defeat, ఓడించు. *n* : the sound of a sudden slap, గట్టిగా దెబ్బవేసిన చప్పుడు. *inter* : an exclamation of surprise, ఆశ్చర్యమును సూచించునది.

**'zapper** (జాప(ర్)) *n* : 1) a remote control for a television set etc., టెలివిజన్ మొదలైన వాటిని దూరం నుండి నియంత్రించే పరికరము. (eg : *The land mine was blasted with a zapper.*)

**zappy** (జాపి) *adj* : 1) lively, energetic, చురుకైన, శక్తివంతమైన. *adv; zapply; zappiness.*

**zaptien,** (జాప్టియన్) *n.* 1) (in Turkey) a policeman, టర్కీదేశపు రక్షక భటుడు.

**zarathustra** (జారాతూష్ట్ర) 1) Zoroaster, జొరాష్ట్రియన్ మత స్థాపకుడు.

**zariba,** (జారిబా) *n.* 1) a fence laid around the houses in Sudan, సూడాన్ దేశమునందు వసతి గృహ ములకు చుట్టును వేయు కంచె.

**zax,** (జాక్స్) *n.* 1) a type of axe for shaping roofing slates, having a pointed peen for making nail holes, రంధ్రమువేయు పనిముట్టు.

**zeal,** (జీల్) *n.* 1) enthusiasm, ardor, పట్టుదల. 2) fervor, earnestness, అభినివేశము. 3) eagerness, ఉత్సాహము. 4) eager desire or effort; earnest enthusiasm; fervor, ఔత్సుక్యము.

**synonyms :** eagerness, passion, enthusiasm, earnestness.

**antonyms :** unconcern, apathy, indifference.

**zeal'ot,** (జెలట్) *n.* 1) enthusiast, fanatic; a person who shows too much zeal particularly a religious zeal; immoderate partisan, పట్టుదల గలవాడు, అత్యుత్సాహము గలవాడు.

**zealotry,** (జెలట్రి) *n.* 1) action or feeling characteristic of a zealot, ఎక్కువ పట్టుదల, అతి పట్టుదల. 2) too great zeal, అతి ఎక్కువ అభిమానము. 3) fanaticism, మూఢ విశ్వాసము.

**zeal'ous,** (జెలస్) *a.* 1) filled with zeal, పట్టుదలగల. 2) ardently devoted, ఉత్సాహముగల. 3) enthusiastic, fervent, earnest, eager, మిక్కిలిశ్రద్ధగల, అభినివేశముగల.

**synonyms :** enthusiastic, keen, eager, ardent.

**antonyms :** cool, nonchalant, apathetic.

**zealously,** **(జెలస్‌లి)** *adv.* 1) full of zeal, పట్టుదలతో. 2) eager; earnest, ఆసక్తితో. 3) actively enthusiastic, చురుకైన, ఉత్సాహముగల.

**ze'bra,** **(జీబ్రా)** *n.* 1) a wild mammal of Southern and Eastern Africa, related to the horse and donkey but striped with dark bands on white, అడవిగాడిద, చారల గుఱ్ఱము, కంచర గాడిద.

**zebu,** **(జెబు)** *n.* 1) a mammal like an ox but with a large, fatty hump over the shoulders, and a large dewlap, ఒక విధమైన ఎద్దు.

**zed,** **(జెడ్)** *n.* 1) a name for the letter Z, z, ఇంగ్లీషు లిపిలో జడ్ అను అక్షరము.

**zedoary,** **(జెడోరి)** *n.* 1) the aromatic tuberous root of one of two East Indian plants of the ginger family, used as a drug, కచోరము.

**zein** **(జీన్)** *n* : 1) principal protein of maize, మొక్కజొన్నలో ఉండే మాంసకృత్తులు.

**zem'indary,** **(జెమిందారి)** *n.* 1) the system of traditional land ownership in India or Pakistan or the area of land owned, తాలూకా, జమీందారుని భూమి.

**zemstvo,** **(జెమ్‌స్ట్వో)** *n.* 1) a local elective Assembly in Russia before the Revolution, which managed the affairs of a district, రష్యా దేశములలో జిల్లాల పాలనము గావించు రాజకీయ ప్రజా ప్రతినిధి సభ.

**ze'na'na,** **(జెనానా)** *n.* 1) the women's apartments, harem, అంతఃపురము. 2) the part of a Moslem house set aside for the women in Pakistan, India, and certain other parts of Asia, భారత, పాకిస్తాన్‌లలో స్త్రీలకోసం ప్రత్యేకంగా కేటాయించబడిన గృహభాగం.

**zend,** **(జెన్డ్)** *n.* 1) the traditional language of the Persians or the present Iranians, పర్షియాదేశపు ప్రాచీన భాష.

**zend-Avesta,** **(జెండ్ అవెస్థ)** *n.* 1) the canonical writings of Zorastrianism, preserved in the Pahalavi language, ప్రాచీన మత సంబంధ పుస్తకాలను పహ్లావీ భాషలో భద్రపరచిన.

**ze'nith,** **(జెనిత్)** *n.* 1) the point of the heavens directly overhead, ఆకాశమధ్యము. 2) the point of culmination, the greatest power, ఉచ్ఛ్రాయదశ.

**synonyms :** top, summits, climax, peak
**antonyms :** nadir, base, anitclimax, depth.

**zeph'yr,** **(జఫైర్)** 1) the west wind, పడమటిగాలి. 2) gentle breeze, మంద మారుతము, మెల్లగా వీచు గాలి, తెమ్మెర.

**zeppelin,** **(జెపెలిన్)** *n.* 1) a large airship shaped like a cigar with pointed ends, జర్మనీ దేశములో యుద్ధ సమయములందు ఉపయోగించుటకై నిర్మింపబడిన గొప్ప వాయు విమానము.

**ze'ro,** ★★ **(జీరో)** *n.* 1) cipher, nothing, naught, సున్న, పూజ్యము. z. error = స్ఫుటభేదము, శూన్యాంశ భేదము.

**zero hour,** **(జీరో అవర్)** *n.* 1) the exact time fixed for something to happen, ఆక్రమణ సమయం, ముహూర్తం, ఒక విషయం జరగటానికి నిర్ణయించబడిన సరైన సమయము. 2) the time at which a military operation, etc. is fixed to begin, శాసనసభలలో ఏ అంశముపైన అయినను ముందు సమాచారం లేకుండా ప్రశ్నలు వేసే సమయము.

**zest,** **(జెస్ట్)** *n.* 1) something that gives or enhances pleasant taste, appetizer, రుచి యిచ్చునది, రుచి కలుగజేయునది. 2) a pleasant taste, agreeable and piquant flavour, మంచి రుచి. 3) relish, keen enjoyment, gusto, agreeable excitement of the mind, అభిరుచి, అభిలాష.

**zeta,** **(జెట)** *n.* 1) the sixth letter of the Greek alphabet corresponding to English Z, z, గ్రీకు భాషాలిపిలో 'z'ను పోలి ఉండే అక్షరము.

**zetetic,** **(జెటెటిక్)** *a.* 1) having to do with inquiry or investigation, సవిమర్శకముగ జరుపుచున్న. 2) proceeding by inquiry or investigation, పరిశోధనము, విమర్శనముల చేత జరుగుచున్న.

**zeugma,** **(జుగ్మ)** *n.* 1) (Rheoric) the use of a word to relate to two or more words in a sentence, when properly applying in sense to only one of them, క్రియగాని విశేషణముగాని రెండు విశేష ములకు సంబంధించునట్లు వాడబడుచు ఒకదానికి మాత్రమే చేరి రెండవ దానికి తగిన పదమును ఉపయోగించక లోపింప జేసిన అలంకారము.

**zeus,** **(జూస్)** *n.* 1) the chief god of the ancient Greeks son of Cronus and Rhea, and husband of Hera. The Romans called him Jupiter, ప్రాచీన కాలపు గ్రీకు దేవతల రాజు.

**zibit,** **(జిబిట్)** *n.* 1) a civet cat of India and the Malay Peninsula, హిందూదేశపు పునుగు పిల్లి.

**ziff** **(జిఫ్)** *n* : 1) a beard, గడ్డము జుత్తు.

**'ziggurat** **(జిగురాత్)** *n* : 1) an ancient temple in Assyria and Bobylonia, అస్సిరియా, బాబిలోనియా లలో ఒక ఆలయము. 2) [The Ziggurat was a rectangular pyramid having storeys each smaller than the lower.]

**zig-zag',** **(జిగ్‌జాగ్)** *a.* 1) having a series of short, sharp turns from one side to another; characterized by such turns, వంకర టింకరగా

నున్న. –*n.* 2) a zigzag line, course, or projection, వంకర, వక్రత, వంకరగా నున్నది. 3) one of the short, sharp turns of a zigzag, వంకర టింకరగా ఉన్న దానిలో చిన్న వంపు. – *v.i.* 4) to move in a zigzag way, వంకర టింకరగా నడచు. –*v.t.* 5) to give a zigzag form to, వంకర టింకర ఆకారము కల్పించు.

**zil'la,** (జిల్లా) *n.* 1) an administrative district in India in the past British rule and at present also, జిల్లా.

**zillion,** (జిలియన్) *n.* 1) a number or quantity so huge it can not be counted or determined, గణించలేనంత చాలా పెద్ద సంఖ్య లేక పరిమాణము. 2) a number of people or quantity of things so huge it cannot be counted or determined, ఎందరో ప్రజలు లేక వస్తువులు.

**zillionaire,** (జిలియనైర్) *n.* 1) somebody who is extremely wealthy, చాలా గొప్ప ధనవంతుడు.

**'zimmer** (జిమ్మ(ర్)) *n* : 1) a walking frame, walker, నడవటానికి తోడ్పడే చట్రము.

**zinc,** (జిన్క్) *n.* 1) a bluish white metallic chemical element that is used in alloys such as brass and nickel silver and as a protective coating for other metals, especially steel and iron, తుత్తునాగము; రంగము. 2) corrugated iron with a protective zinc coating, గాల్వనైజ్డ్ ఇనుము. – *vt.* 3) to cover a metal especially iron or steel with a protective corrosion resistance coating of zinc, జింకుపూత పూయు. 4) z. ammonium = యశదాహిమ్మానము, 5) z. arsenade = యశదతా లిదము. 6) z. bromide = యశదస్తంభము. 7) z. carbonate = యశదకర్బనితము. 8) z. chloride = యశదహరిదము. 9) z. chromate = యశదక్రుమితము. 10) z. cyanide = యశద శినిదము. 11) z. hydroxide = యశదోదజ నామ్లజనిదము, 12) z. iodide = యశదాదము. 13) z. nitrate = యశదనత్రిదము. 14) z. nitride = యశదనత్రిదము. 15) z. oxide = యశదామ్లజనిదము. 16) z. phosphide = యశదస్ఫురిదము. 17) z. sulphide = యశదగంధకిదము. 18) z. sulphate = యశదగంధకితము.

**zincate,** (జింకేట్) *n.* 1) a salt of zinc hydroxide when it acts as a feeble acid, యశదితము.

**zincite,** (జిన్సైట్) *n.* 1) (Mineralogy) a native zinc oxide, of a deep-red or orange-yellow color, also called red oxide of zinc or red zinc ore, ఎరుపు రంగులో ఉండే ముడి తుత్తునాగం (జింకు)

**zincode,** (జిన్కోడ్) *n.* 1) the positive pole of a battery which is made of zinc, బాటరీయొక్క ఘనవిద్యుత్ ధ్రువము.

**zincograph,** (జిన్కోగ్రాఫ్) *n.* 1) an etching on zinc, తుత్తునాగపు రేకుపై చిత్రము. 2) the plate used in zincography, చిత్రము చెక్కుటకు వాడు తుత్తునాగపు రేకు. 3) a design or impression produced by zincography, తుత్తునాగ చిత్రములు చెక్కుట ద్వారా చేజిక్కిన చిత్రము.

**zincography,** (జిన్కోగ్రాఫి) *n.* 1) the art or process of etching or engraving designs on zinc, as on a zinc plate to print illustrations, తుత్తునాగపురేకు మీద చిత్రలేఖనము చేయు పరిశ్రమ.

**zinco-grapher,** (జిన్కోగ్రాఫర్) *n.* 1) a person who makes zincographic plates, తుత్తునాగపు రేకుమీద చిత్రలేఖనము చేయు పనివాడు.

**zincographic,** (జిన్కోగ్రాఫిక్) *a.* 1) having to do with zincography, తుత్తునాగపు రేకుపై చిత్రలేఖనము చేయు పని సంబంధమైన.

**zina,** (జిన) *n.* 1) a self published paper, internet magazine or other periodical issued at irregular interval with limited means and usually appealing to a specialist readership, స్వయం ప్రకటిత ప్రత్యేక పత్రిక.

**zing** (జింగ్) *n* : 1. a sharp humming sound, జుమ్మను శబ్దము. 2. liveliness, jest, ఆసక్తి, ఉత్సాహము. (eg : This is an exciting study with plenty of zing)

**zinger,** (జింజర్) *n.* 1) somebody who or something that is energetic and produces startling results, శక్తివంతంగా ఉండి ఆశ్చర్యం కలిగించేది లేక వ్యక్తి. 2) a remark delivered with great skilled and speed especially a sharp and perfectly timed wittticism or criticism, నేర్పుగా చేసిన తెలివైన వ్యాఖ్య. 3) a shocking and unexpected turn of events such as an abrupt shift in the plot of a film, play or book, తీవ్రంగా, అనుకోకుండా, సంచలనం కలిగించే సంఘటన.

**zingiber casumunar,** (జింజిబ(ర్)) *n.* 1) z. offianalis కారుపసుపు, = అల్లము, z,. zerumbut = స్థూలగ్రంథి.

**zingy,** (జింగి) *adj.* 1) full of zest; lively, పూర్తి ఉత్సాహము గల, జీవం తొణికిసలాడుతున్న.

**zion,** (జియాన్) *n.* 1) heaven (as the final home of those who are virtuous and truly devout), ప్రాచీనకాలపు జరూసలేము నగరము, స్వర్గతుల్యమగు జరూసలేము నగరము, స్వర్గరాజ్యము. 2) a hill in Jerusalem on which the royal palace and the Temple stood, జెరూసలేము నగరములోని రాజ ప్రాసాదము దేవాలయముగల కొండ. 3) Israel or the Israelites; the people of Israel, whose national religious life centered on Mount Zion, ఇజ్రాయిల్ దేశము, ఇజ్రాయిల్ ప్రజలు.

**zionism,** **(జియానిజ్మ్)** *n.* 1) a world wide movement, originating in the 19th century, that sought to establish and develop a Jewish nation in Palestine, యూదుల రాజ్యస్థాపన ఉద్యమము.

**zionist,** **(జియానిస్ట్)** *n.* 1) a supporter of 19th century Zionism or modern supporter of the state of Israel, పాలస్తీనా దేశమును నివాసముగ ఏర్పరచవలెనని వాదించువాడు. 2) a member of an independent Christian church in South Africa that incorporates traditional African beliefs and forms of worship, ఆఫ్రికా దేశపు సంప్రదాయమును వదలకుండా క్రైస్తవ మతమును అభిమానించు వ్యక్తి.

**zip** **(జిప్)** *vt* : 1) fasten with an interlocking slide fastener, మీటను జరిపినపుడు దానంటతదే కరచుకొనే ఒక సాధనము (జిప్)తో బిగించు. (eg : *She zipped her coat and went out.*) *vi* : make a sudden hissing sound, 'స్' అని శబ్దము చేయు. *n* : 1) a brief hissing sound, 'స్' అను శబ్దము. 2) a sliding fastener for clothing, shoes, bags etc., దుస్తులు, బూట్లు, సంచులు బిగుతుగా అతుకు పెట్టటానికి ఉపయోగించే సాధనము. – *[zipper]*




**zippy,** **(జిప్పి)** *adj. 1) colloq* lively; quick, జవజీవములు గల, త్వరగ.

**zirconium,** **(జిర్కొనియం)** *n.* 1) a metallic chemical element commonly obtained from zircon as a black powder or as a grayish, crystalline substance, జిర్కనము.

**zit** **(జిట్)** *n* : 1) a pimple, చర్మంపై లేచే పులిపిరికాయ, మొటిమ.

**zither,** **(జిదర్)** *n.* 1) a musical instrument having from 30 to 45 strings stretched over a shallow sounding box, played in a horizontal position with a plectrum and the fingers, బల్లపై ఉంచి వాయించు తంత్రీ సంగీత వాద్య సాధనము.

**zizyphus amoplia,** **(జిజిఫస్ అమోప్లియ)** *n.* పరిమి.

**zloty,** **(జ్లోటి)** *n.* 1) the basic Polish monetary unit, a coin or note worth 100 groszy, పోలిషు దేశపు నాణెము.

**zoar,** **(జోర్)** *n.* శరణ్యస్థానము.

**zodiac,** **(జోడియాక్)** *n.* 1) a diagram representing the zodiac, used in astrology, రాశిచక్రము. 2) a recurrent series, round, or course, తిరిగి తిరిగి ఒక వరుసలో జరిగే ఒకే రకమైన సంఘటనలు. 3) compass; range, దిక్సూచి. 4) a set of twelve, పన్నెండింటి జత.

**zodiacal,** **(జొడియాకల్)** *a.* 1) of or having to do with the zodiac, రాశిచక్ర సం., 2) situated in the zodiac, రాశి చక్రములోగల (ఉన్న).

**zoetrope,** **(జోట్రోప్)** *n.* 1) an optical instrument consisting of a cylinder open at the top, with a series of slits in the circumference, and a series of figures representing successive positions of a moving object arranged along the inner surface, which when viewed through the slits while the cylinder is in rapid rotation produce the impression of actual movement of the object, సంసార చక్రము.

**zohar,** **(జొహ(ర్))** *n.* 1) the fundamental work of Jewish cabalism, a collection of mystical interpretations of the Bible written in Aramaic, యూదులకు సంబంధించిన వంశపరం పరాగతమైన రహస్య మతవేదము.

**zoic,** **(జోయిక్)** *a.* 1) of or having to do with living beings or animals, జంతు సం., 2) characterized by animal life, జంతు జీవనముగల.

**zoiliam,** **(జొయిలియం)** *n.* 1) a scorching criticism, ఎత్తిపొడుచు విమర్శనము.

**zonal,** **(జోనల్)** *a.* 1) of or pertaining to a zone; having the form of a zone or zones, కొంత ప్రత్యేక లక్షణములు గల ప్రదేశము యొక్క లేక అటువంటి ప్రదేశానికి చెందిన, ప్రాంతరూపము కలిగిన.

**zone,** ★★ **(జోన్)** *n.* 1) girdle, cincture, belt, waistband, నడికట్టు, ఒడ్డాణము, మొలత్రాడు. 2) any one of the five great divisions of the earth's surface, bounded by imaginary lines going around the earth parallel to the equator. The zones are distinguished by differences of climate (the Torrid zone, the two Temperate zones, and the two Frigid zones), భూమండలము, ప్రదేశము. 3) a region or area characterized by certain forms of animal or vegetable life, కొన్ని రకాలైన వృక్ష జంతువు జాతులుండు ప్రదేశము. 4) a circular area or district within which the same rate of postage is charged for postal shipments from a particular place, తంతి తపాలా విభాగములో ఒక ప్రత్యేక ప్రాంతము. (geology) a horizon, దిక్చక్రము. –*v.t.* 5) to divide into zones, especially to divide (a town or city) into areas, విభాగములుగా విభజించుట. 6) to surround like a belt or girdle, చుట్టూ ఒడ్డాణమువలె ఏర్పడు. 7) encircle, చుట్టుకొను. 8) to surround with a belt or girdle, ఒడ్డాణము లేక బెల్టుతో చుట్టుముట్టు. 9) to mark with rings or bands of color, రంగు రంగులపట్టీలు లేక కంకణములతో గుర్తు పెట్టు. –*v.i.* 10) to be formed or divided into zones, ప్రాంతములుగా ఏర్పడు లేక విభజించు.

**zoography,** (జూగ్రఫి) *n.* 1) a description of animals, their forms and habits, జంతు వర్ణనశాస్త్రం, జంతువుల వర్ణన, వాటి ఆకారాలు, అలవాట్లను తెలిపే శాస్త్రం.

**zooid,** (జూయిడ్) *a.* 1) resembling or having the character of an animal, సంపూర్ణముగ జంతువర్గమునకు చెందని. –*n.* 2) (Biology) a free-moving cell or other organism resembling an animal, although it is actually not one, such as a spermatozoan or antherozoid, సంపూర్ణముగ జంతువర్గమునకు చెందనిది.

**zoolatry** (జూలట్రి) (*n.*) 1) the worship of animals, జంతు ఆరాధన, జంతుపూజ, పశుపూజ.

**zoological,** (జూలాజికల్) *a.* 1) of animals or animal life, జంతుశాస్త్ర సం. 2) of or having to do with zoology, జంతుశాస్త్రమునకు సంబంధించిన.

**zoological garden** (జూలాజికల్ గా(ర్)డెన్) *n* : 1) a place where animals are kept and exhibited in their natural habitat as far as possible, సాధ్యమైనంత వరకు సహజ పరిసరాలను కల్పించి జంతువులను పెంచుతూ ప్రదర్శించే స్థలము – జంతుప్రదర్శన శాల.

**zo-ol'ogist,** (జూఆలజిస్ట్) *n.* 1) one versed in zoology, జంతుశాస్త్రజ్ఞుడు. 2) an expert in zoology, జంతుశాస్త్ర నిపుణుడు.

**zo-ol'ogy,** (జూఆలజి) *n.* 1) the science or the branch of biology that treats of animals, జంతుశాస్త్రము.

**zoom,** (జూమ్) *n.* 1) an act of zooming; sudden upward flight, వేగముతో పైకి పరుగెత్తు వాయు విమానము. – *v.i.* 2) to move suddenly upward, ఒక్కసారిపైకి లేచి ప్రయాణించు. 3) to fly suddenly upward in a nearly vertical ascent at great speed, in or as if in an airplane, పూర్తి నిటారుగా, అకస్మాత్తుగా చాలా వేగముతో విమానము పైకిలేచు. 4) to make a continuous, low-pitched humming or buzzing sound, సన్నగా మంద్రస్థాయిలో నిరంతరము ధ్వని వినిపించు. 5) to move or travel with a humming or buzzing sound, ధ్వనితో ప్రయాణించు. 6) to move rapidly from one focus to another, as with a zoom lens, జూమ్ కటకము వలె వేగముగా ఒకదాని మీద నుంచి వేరొక దానికి మళ్ళు. – *v.t.* 7) to cause to move suddenly upward, especially to fly (an airplane) suddenly upward, అకస్మాత్తుగా పైకి నిటారుగా (విమానము) ఎగురు.

**'zoophyte** (జూఫైట్) *n* : 1) a plant like animal, జంతువులను పోలిన వృక్షజాతి. *[coral and sponze are zoophytes]*

**zo'otomy** (జూఆటమి) *n* : 1) dissection of animals, జంతువుల శరీరములను కోసి భాగములను అధ్యయనం చేయుట.

**zoot suit,** (జూట్ స్యూట్) (*pl.* zoot suits) *n.* 1) a man's suit, popular in the 1940s, that had a long jacket heavily padded at the shoulders and baggy high-waisted trousers tapering to narrow bottoms, పురుషుల వస్త్రములు, ఇవి 1940లో ఎక్కువ ప్రచారంలో ఉండేవి, పొడవైన చొక్కాకు భుజాల వద్ద దట్టమైన పట్టీలతో బాగా వదులుగా ఉండిన నడుము వద్ద ఎత్తుగా ఉండి క్రిందకు పోయే కొద్ది బిగువుగా మారే వస్త్రములు.

**zoril,** (జొరిల్) *n.* 1) a skunklike carnivorous, South African mammal related to the weasel, ఆఫ్రికా, ఏషియా మైనరు దేశములందుండు మాంసాహారియగు చతుష్పాద క్రూరమృగము.

**'zoroa'strian** (జొరాస్ట్రియన్) *adj* : 1) relating to Zoroaster, the Persian religious prophet of the sixth century B.C., క్రీ.పూ. ఆరవ శతాబ్దంలో పర్షియాలో మతబోధ చేసిన ప్రవక్తకు సంబంధించిన, 2) relating to the religion and teachings of zoroaster, జొరాస్టర్ మతము, బోధనలకు సంబంధించిన.

**zouave,** (జూఆవ్) *n.* 1) a member of any one of certain former light infantry regiments in the French army, ఫ్రెంచిదేశపు కాల్బలములోని సిపాయి.

**zulu,** (జూలూ) *n.* 1) a member of a large, (formerly) warlike, Bantu people of south-eastern Africa chiefly in Natal, and resembling the Kaffirs, ఆఫ్రికాదేశములోని జూలూ తెగవాడు. 2) a code name for the letter z, used in transmitting radio messages, రేడియో సందేశాలు పంపే టప్పుడు'z' అక్షరానికి వాడే సంకేతాక్షరము. – *a.* 3) of this people or their language, జులూ తెగవారికి సంబంధించిన లేక వారి భాషకు సంబంధించిన.

**zwieback,** (జ్వీబాక్) *n.* 1) a kind of bread or cake which, after baking, is cut into slices and toasted brown and crisp in an oven, ఒక విధమైన బిస్కెట్టు.

**zwinglian,** (జ్వింగ్లియన్) *n.* 1) a follower of Ulrich Zwingli, ఈ పేరుగల స్వీడన్ దేశపు సంస్కర్తయొక్క అనుచరుడు. –*a.* 2) of or having to do with Ulrich Zwingli (1484-1531), a Swiss Protestant reformer, or his doctrines, జ్వంగ్లికి లేదా అతని సిద్ధాంతాలకు సంబంధించిన.

**zydal,** (జైడల్) *a.* H. అను అక్షరరూపము వంటి మెదడు రంధ్రములకు సంబంధించిన.

**zygoma,** (జైగొమ) *n.* 1) the bony arch below the socket of the eye in vertebrates, formed by the zygomatic bone (cheekbone) and the zygomatic process of the temporal bone; zygomatic arch, దవడ ఎముక.

**zyg'o-mat'ic, (జైగోమాటిక్)** *a.* 1) pert. to the cheekbone, of or having to do with the zygoma, దవడ ఎముక సం. 2) constituting the zygoma, దవడ ఎముకగల.

**zygote, (జైగోట్)** *n.* 1) the cell formed by the union of two germ cells or gametes, స్త్రీ, పు. జీవకణ సంయోగమువల్ల కలిగే జీవకణము. 2) a fertilized egg is a zygote; స్త్రీ, పు. 3) the individual which develops from this cell, జీవకణ సంయోగమువలన ఏర్పడు వ్యక్తి.

**zymosis, (జైమోసిస్)** *n.* 1) the action of enzymes in the process of fermentation, zymogen, *n,* పులియుట, 2) a protein formed in the cells of an organism, the inactive forerunner of an enzyme, పులియుటకు యోగ్యమైన ద్రవ్యము.

**zymotic, (జైమోటిక్)** *a.* 1) of or having to do with fermentation, పులియుటవల్ల కలిగినది.

**zymurgy, (జైమర్గి)** *n.* 1) the scientific study of the process of fermentation in brewing and distillating, బీరు తయారుచేయుటకు పులియబెట్టుట, దానికి సంబంధించిన విషయములను గురించి విద్య.

**zzz, (జ్‌జ్‌జ్)** *n.* 1) a representation of the sound made by somebody sleeping or snoring often used in cartoons, జ్ జ్ అనే ధ్వనిని వ్యక్తపరచు పదము.

# APPENDIX

# 1 Different Kinds of Words

## పదాల విభిన్న రకాలు

ఆంగ్లభాషలోని words ను 8 రకాలుగా విభజించవచ్చు. ఇవి వాటి meaninigs, pronunciation మొదలైన గుణాల మీద ఆధారపడి ఉంటాయి. They are 1) Antonyms, 2) Synonyms, 3) Homonyms, 4) Heteronyms, 5) Acronyms, 6) Doublets, 7) Palinromes, 8) Onomatopoeics.

1. **Antonyms :** Antonyms are the words opposite in meaining.

   **eg :** young × old, confident × diffident, attract × repel, strong × weak.

2. **Synonyms :** Synonyms are the two or more words having the same meaning or meaning very similar and close to that of another word in the same language.

   **eg :** astonish, wonder, bewilder, surprise.

3. **Homonyms :** Homonyms are sets of words which sound alike when they are pronounced but have no other connection in spelling or meaning.

   **eg :** insite - insight, flair - flare, desert - dessert, confidant - confident.

4. **Heteronyms :** Heteronyms are two or more words spelled alike but pronounced differently not having any connection in meaning.

   **eg :** i) compound (a composite substance of two or more constituents), compound - a fenced place,

   ii) tear (rip) tear (liquid from the eye)

5. **Acronyms :** Acronyms are set of initial letters of certain words designed to be said as if they are words.

   **eg :** WHO : World Health Organisation,

   AIDS : Acquired Immuno Deficiency Syndrome.

   NASA : National Aeronautics and Space Administration.

6. **Doublets :** Doublets are pairs or sets of words which are apparently different in form, with certain changes in spelling from the same original root.

   **eg :** arc – arch, history – story, piety pity.

7. **Palindromes :** Palindromes are words or phrases that read the same, forwards as well as backwards.

   **eg :** madam, not a ton, nurses run, Malayalam etc.

   తెలుగులో 'వికటకవి' అనే పదాన్ని ఎటు నుంచి చదివినా ఒకే అక్షరాలు. వీటినే ఇంగ్లీషులో palindromes అంటారు.

8. **Onomatopoeics :** Onomatopoeics are words that sound like the noise they describe.

   **eg :** crunch, bang, mew, tap, pop etc.

# 2 Names of Groups
## సమూహముల పేర్లు

| | | |
|---|---|---|
| An army of soldiers | (యాన్ ఆర్మీ ఆఫ్ సోల్జర్స్) | సైనిక దళము |
| An assembly of divines | (యాన్ అసెంబ్లీ ఆఫ్ డివైన్స్) | వేదాంతుల సభ, పవిత్రుల సభ |
| A band of musicians | (ఎ బ్యాండ్ ఆఫ్ మ్యుజీషియన్స్) | గాయకుల జట్టు, బృందము |
| A band of robbers | (ఎ బ్యాండ్ ఆఫ్ రాబర్స్) | దొంగల గుంపు |
| A batch of pupils | (ఎ బ్యాచ్ ఆఫ్ ప్యూపిల్స్) | విద్యార్థుల జట్టు |
| A battery of guns | (ఎ బ్యాటరీ ఆఫ్ గన్స్) | తుపాకుల వరుస |
| A battery of cells | (ఎ బ్యాటరీ ఆఫ్ సెల్స్) | విద్యుద్ఘటన శ్రేణి |
| A bevy of girls | (ఎ బెవీ ఆఫ్ గర్ల్స్) | బాలికల సమూహము |
| A bevy of ladies | (ఎ బెవీ ఆఫ్ లేడీస్) | స్త్రీ సమూహము |
| A board of directors | (ఎ బోర్డ్ ఆఫ్ డైరక్టర్స్) | నిర్దేశకుల సంఘము |
| A bouquet (bunch) of flowers | (ఎ బోకే (బంచ్) ఆఫ్ ఫ్లవర్స్) | పూలగుత్తి |
| A brigade of cavalry | (ఎ బ్రిగేడ్ ఆఫ్ కావల్రీ) | గుర్రపు రౌతుల దళము |
| A brigade of infantry | (ఎ బ్రిగేడ్ ఆఫ్ ఇన్‌ఫ్యాంట్రీ) | పదాతి దళము |
| A broadside of guns | (ఎ బ్రాడ్‌సైడ్ ఆఫ్ గన్స్) | తుపాకుల శ్రేణి |
| A brood of chickens | (ఎ బ్రూడ్ ఆఫ్ చికెన్స్) | కోడిపిల్లల గుంపు |
| A budget of news | (ఎ బడ్జెట్ ఆఫ్ న్యూస్) | వార్తల సముదాయము |
| A bunch of fruits | (ఎ బంచ్ ఆఫ్ ఫ్రూట్స్) | పండ్ల గెల |
| A bunch of grapes | (ఎ బంచ్ ఆఫ్ గ్రేప్స్) | ద్రాక్ష గుత్తి |
| A bunch of keys | (ఎ బంచ్ ఆఫ్ కీస్) | తాళం చెవుల గుత్తి |
| A bundle of sticks | (ఎ బండిల్ ఆఫ్ స్టిక్స్) | కట్టెల మోపు |
| A caravan of merchants | (ఎ కారవాన్ ఆఫ్ మర్చంట్స్) | వర్తకుల బిడారు |
| A chain of mountains | (ఎ ఛెయిన్ ఆఫ్ మౌంటైన్స్) | పర్వతశ్రేణి |
| A choir of singers | (ఎ ఖోయిర్ ఆఫ్ సింగర్స్) | గాయకుల బృందము |
| A clump (grove) of trees | (ఎ క్లంప్ (గ్రోవ్) ఆఫ్ ట్రీస్) | చెట్ల వరుస, తోపు |
| A cluster of stars | (ఎ క్లస్టర్ ఆఫ్ స్టార్స్) | నక్షత్ర గుచ్ఛము |
| A cluster of islands | (ఎ క్లస్టర్ ఆఫ్ ఐలాండ్స్) | దీవుల సముదాయము |
| A company of soliders | (ఎ కంపెనీ ఆఫ్ సోలర్స్) | సైనిక దళము |
| A concourse of people | (ఎ కాంకోర్స్ ఆఫ్ పీపుల్) | జన సముదాయము |
| A constellation of stars | (ఎ కాన్స్టలేషన్ ఆఫ్ స్టార్స్) | నక్షత్రరాశి |
| A course of lectures | (ఎ కోర్స్ ఆఫ్ లెక్చర్స్) | ఉపన్యాసావళి |
| A convoy of (flock) of birds | (ఎ కాన్వాయ్ (ఫ్లాక్) ఆఫ్ బర్డ్స్) | పక్షుల గుంపు |
| A crew of sailors | (ఎ క్రూ ఆఫ్ సెయిలర్స్) | నావికాదళము |
| A crops of volunteers | (ఎ క్రాప్స్ ఆఫ్ వాలంటీర్స్) | స్వచ్ఛంద సేవకుల దళము |
| A crowd (multitude) of people | (ఎ క్రౌడ్ (మల్టిట్యూడ్) ఆఫ్ పీపుల్) | జనుల గుంపు |
| A detachment of soliders | (ఎ డిటాచ్‌మెంట్ ఆఫ్ సోల్జర్స్) | సైన్యవిభాగము |
| A drove of cattle | (ఎ డ్రోవ్ ఆఫ్ కాటిల్) | పశువుల మంద |
| A fagot of sticks | (ఎ ఫాగోట్ ఆఫ్ స్టిక్స్) | కట్టెల మోపు |
| A file of papers | (ఎ ఫైల్ ఆఫ్ పేపర్స్) | కాగితముల దస్త్రము |
| A firm of merchants | (ఎ ఫర్మ్ ఆఫ్ మర్చంట్స్) | వర్తకుల సంఘము |
| A fleet of ships | (ఎ ఫ్లీట్ ఆఫ్ షిప్స్) | నౌకాదళము |
| A flight of steps | (ఎ ఫ్లైట్ ఆఫ్ స్టెప్స్) | మెట్ల వరుస |

| | | |
|---|---|---|
| A flock of sheep | (ఎ ఫ్లాక్ ఆఫ్ స్లెప్స్) | గొర్రెల మంద |
| A forest of trees | (ఎ ఫారెస్ట్ ఆఫ్ ట్రీస్) | చెట్ల అడవి |
| A galaxy of beauties | (ఎ గెలాక్సీ ఆఫ్ బ్యూటీస్) | అందగత్తెల సముదాయము |
| A gang of prisoners | (ఎ గ్యాంగ్ ఆఫ్ ప్రిజనర్స్) | ఖైదీల గుంపు |
| A gang of workmen | (ఎ గ్యాంగ్ ఆఫ్ వర్క్‌మెన్) | కార్మికుల ముఠా |
| A gang of robbers | (ఎ గ్యాంగ్ ఆఫ్ రాబర్స్) | దొంగల ముఠా |
| A garland of flowers | (ఎ గార్లాండ్ ఆఫ్ ఫ్లవర్స్) | పూలదండ |
| A heap of stones | (ఎ హీప్ ఆఫ్ స్టోన్స్) | రాళ్ళగుట్ట |
| A herd of cattle, etc | (ఎ హెర్డ్ ఆఫ్ కాటిల్, ఎట్‌సెట్‌రా) | పశువుల మంద |
| A herd of swine | (ఎ హెర్డ్ ఆఫ్ స్వైన్) | పందుల మంద |
| A hive of bees | (ఎ హైవ్ ఆఫ్ బీస్) | తేనెపట్టు |
| A hoard of money | (ఎ హోర్డ్ ఆఫ్ మనీ) | ధనరాశి |
| A library of books | (ఎ లైబ్రరీ ఆఫ్ బుక్స్) | పుస్తక భాండాగారము |
| A litter of puppies | (ఎ లిట్టర్ ఆఫ్ పప్పీస్) | కుక్కపిల్లల గుంపు |
| A lock of hair | (ఎ లాక్ ఆఫ్ హెయిర్) | వెంట్రుకల ఉంగరము |
| A mob of riotous people | (ఎ మాబ్ ఆఫ్ రాయిటస్ పీపుల్) | అల్లరిమూక |
| A pack of hounds | (ఎ ప్యాక్ ఆఫ్ హౌండ్స్) | వేటకుక్కల గుంపు |
| A pack of playing cards | (ఎ ప్యాక్ ఆఫ్ ప్లేయింగ్ కార్డ్స్) | చీట్లపేక |
| A pack of wolves | (ఎ ప్యాక్ ఆఫ్ ఉల్వ్స్) | తోడేళ్ళ గుంపు |
| A pencil of rays | (ఎ పెన్సిల్ ఆఫ్ రేస్) | కాంతి కిరణము |
| A pile of books | (ఎ పైల్ ఆఫ్ బుక్స్) | పుస్తకములు దొంతర–దొంతి |
| A retinue (train) of followers | (ఎ రెటిన్యూ(ట్రైన్) ఆఫ్ ఫాలోయర్స్) | అనుచరుల పరివారము |
| A series of events | (ఎ సిరీస్ ఆఫ్ ఈవెంట్స్) | సంఘటనల పరంపర |
| A shoal of whales | (ఎ షోల్ ఆఫ్ వేల్స్) | తిమింగలముల గుంపు |
| A sheaf of corn, arrows | (ఎ షీఫ్ ఆఫ్ కార్న్, యారోస్) | ధాన్యపు వెన్నులకట్ట, కంకుల దొంతి |
| A shoal of fish | (ఎ షోల్ ఆఫ్ ఫిష్) | చేపల గుంపు |
| A shower of rain | (ఎ షవర్ ఆఫ్ రెయిన్) | వర్షపు జల్లు |
| A squadron of ships | (ఎ స్క్వాడ్రన్ ఆఫ్ షిప్స్) | నౌకల దళము |
| A stack of hay | (ఎ స్టాక్ ఆఫ్ హే) | గడ్డివామి |
| A stack of wood | (ఎ స్టాక్ ఆఫ్ ఉడ్) | కట్టెల వామి |
| A stock of provisions | (ఎ స్టాక్ ఆఫ్ ప్రొవిజన్స్) | చిల్లర సరుకుల నిలువ |
| A stud of horses | (ఎ స్టడ్ ఆఫ్ హార్సెస్) | గుర్రాల గుంపు |
| A suit of clothes | (ఎ స్యూట్ ఆఫ్ క్లోత్స్) | బట్టల జత |
| A suit of rooms | (ఎ స్యూట్ ఆఫ్ రూమ్స్) | గదుల వరుస |
| A swarm of ants | (ఎ స్వార్మ్ ఆఫ్ యాంట్స్) | చీమల పుట్ట |
| A swarm of insects | (ఎ స్వార్మ్ ఆఫ్ ఇన్‌సెక్ట్స్) | కీటకముల పుట్ట |
| A team of horses | (ఎ టీమ్ ఆఫ్ హార్సెస్) | గుర్రముల గుంపు |
| A team of oxen | (ఎ టీమ్ ఆఫ్ అక్సెన్) | ఎద్దుల జత |
| A team of players | (ఎ టీమ్ ఆఫ్ ప్లేయర్స్) | ఆటగాండ్ల జట్టు |
| A throng of people | (ఎ థ్రాంగ్ ఆఫ్ పీపుల్) | జనసమూహము |
| A troupe of actors | (ఎ ట్రూప్ ఆఫ్ యాక్టర్స్) | నటుల సమాజము |
| A wreath of flowers | (ఎ రీథ్ ఆఫ్ ఫ్లవర్స్) | పూలగుత్తి దండ |

# 3 Common Contractions

## సాధారణ సంక్షిప్త లేఖనములు

| | | | |
|---|---|---|---|
| can't | (కాంట్) | – can not | (కెనాట్) |
| couldn't | (కుంట్) | – could not | (కుడ్ నాట్) |
| daren't | (డేరెంట్) | – dare not | (డేర్ నాట్) |
| didn't | (డింట్) | – did not | (డిడ్ నాట్) |
| don't | (డోంట్) | – do not | (డు నాట్) |
| eer | (ఏర్) | – ever | (ఎవర్) |
| 'em | (ఎమ్) | – them | (దెమ్) |
| 'gainst | (గెన్స్ట్) | – against | (ఎగైనెస్ట్) |
| hasn't | (హాజంట్) | – has not | (హాజ్ నాట్) |
| he'd | (హిఎడ్) | – he would | (హి ఉడ్) |
| | | or he had | (హి హ్యాడ్) |
| he'll | (హి ఎల్) | – he will | (హి విల్) |
| here's | (హియర్స్) | – here is | (హియర్ ఈజ్) |
| he's | (హీస్) | – he is | (హి ఈజ్) |
| | | or he has | (హి హాజ్) |
| I'd | (ఐ డ్) | – I would, | (ఐ ఉడ్) |
| | | or I had | (ఐ హాడ్) |
| I'm | (యామ్) | – I am | (ఐ యామ్) |
| Is n't | (ఈజంట్) | – Is not | (ఈజ్ నాట్) |
| It'll | (ఇట్ ల్) | – It will | (ఇట్ విల్) |
| I'll | (ఐల్) | – I will | (ఐ విల్) |
| It's | (ఇట్స్) | – It is, | (ఇట్ ఈజ్) |
| | | or It has | (ఇట్ హాజ్) |
| I've | (ఐ వ్) | – I have | (ఐ హావ్) |
| let's | (లెట్స్) | – let us | (లెట్ అజ్) |
| may n't | (మేంట్) | – may not | (మే నాట్) |
| might n't | (మైటంట్) | – might not | (మైట్ నాట్) |
| need n't | (నీడంట్) | – need not | (నీడ్ నాట్) |
| ne'er | (నీర్) | – never | (నెవర్) |
| o'clock | (ఓ క్లాక్) | – of the clock | (ఆఫ్ ద క్లాక్) |

| | | | |
|---|---|---|---|
| o'er | (ఓర్) | – over | (ఓవర్) |
| oughtn't | (అటంట్) | – ought not | (ఆట్ నాట్) |
| shan't | (షంట్) | – shall not | (షల్ నాట్) |
| she's | (షీస్) | – she is, | (షి ఈజ్) |
| | | or she had | (షి హాడ్) |
| she'd | (షీడ్) | – she would | (షి ఉడ్) |
| | | or she had | (షి హాడ్) |
| shouldn't | (షుడుంట్) | – should not | (నాట్) |
| that'll | (దట్ ల్) | – that will | (దట్ విల్) |
| that's | (దట్స్) | – that is | (దట్ ఈజ్) |
| there's | (దేర్స్) | – there is | (దేర్ ఈజ్) |
| | | or there has | (దేర్ హాజ్) |
| the'll | (దేల్) | – they will | (దే విల్) |
| they're | (దేర్) | – they are | (దే ఆర్) |
| they've | (దే హావ్) | – they have | (దే హావ్) |
| wasn't | (వజంట్) | – was not | (వజ్‌నాట్) |
| we'd | (ఉయ్ డ్) | – we would | (ఉయ్ ఉడ్) |
| | | or we had | (ఉయ్ హాడ్) |
| we'll | (ఉయ్‌ల్) | – we will | (ఉయ్ విల్) |
| we're | (ఉయార్) | – we are | (ఉయ్ ఆర్) |
| we've | (ఉయ్‌హావ్) | – we have | (ఉయ్ హావ్) |
| what's | (వాట్స్) | – what is | (వాట్ ఈజ్) |
| who'll | (హుల్) | – who will | (హు విల్) |
| who's | (హూజ్) | – who is | (హూ ఈజ్) |
| | | or who has | (హూ హేజ్) |
| won't | (వోంట్) | – will not | (విల్‌నాట్) |
| you'd | (యుడ్) | – you would | (యు ఉడ్,) |
| | | or you had | (యు హాడ్) |
| you'll | (యు ల్) | – you will | (యూ విల్) |
| you're | (యు ఆర్) | – you are | (యూ ఆర్) |
| you've | (యు హావ్) | – you have | (యూ హావ్) |

# 4 Punctuation
## వాక్య విరామ చిహ్నములు

*The principal marks of punctuation are*

| | | |
|---|---|---|
| 1. | Full stop | . |
| 2. | Comma | , |
| 3. | Semicolon | ; |
| 4. | Colon | : |
| 5. | Mark of Interrogation | ? |
| 6. | Quotation marks | " " |
| 7. | Mark of Exclamation | ! |
| 8. | Apostrophe | ' |
| 9. | Dash | – |
| 10. | Hyphen | - |
| 11. | Brackets | ( ) |
| 12. | dots | ............. |
| 13. | Slash | / |

**1. The full stop (.)**

(a) *The full stop indicates a long pause. It is used at the end of assertive and imperative sentences.*

Rao is an educationist. (Assertive)
Open the door. (Imperative)

(b) *The full stop is used after abbreviations and initials.*

B.A. : Bachelors of Arts.
D.R.Rao : Dittakavi Raghavendra Rao

**2. The comma (,)**

(a) *The comma indicates a short pause. It is used to separate three or more words of the same part of speech. It is not used before or after 'and'.*

Tagore is a poet, novelist, short story writer and damatist.
My neighbour lived honestly, soberly and prudently.

(b) *When the words of the same class are in pairs, each pair is separated by a comma.*

All classes of people, young and old, rich and poor, high and low paid homage to the departed Loksabha speaker.

(c) *The comma is used to separate a noun of address.*

Come in, Ravi
Sankar, please complete the work today.

d) *The comma is used to separate phrases in apposition.*

Hema, the secretary of the association, will address the members.
Shilpa, a student of our class, met the principal.

e) *The comma is used to seperate participle pharses.*

The policemen, having crossed the bridge, entered the village. The grape juice, made from the best grapes of Hyderabad, is very refreshing.

f) *The comma is used to separate phrases or clauses in a series.*

*Here the comma is used before 'and' for the sake of clarity.*

I bought a cricket bat for my brother, a new dress for my niece, a scarf for my sister, and a shirt for my father.

g) *If a subordinate clause comes before the main clause, it is separated by the comma.*

Though they worked hard, they did not pass.
If you ask Rani, she will help you.

h) *The comma is placed after the non-defining relative clause but not after the defining relative clause.*

I am looking for Peter, who has taken away my book. (non-defining)
Pratap has been transferred. (defining)

i) *The comma is used after 'Yes' and 'No' when they introduce answer to a question.*

Yes, he met them.
No, he did not greet me.

j) *The comma is used to separate the expressions - too, however, of course, then, though, nevertheless, to tell the truth etc.*

This however, is not an easy job.
He is, to tell you the truth, a cheat.

k) *The comma is used after some exclamatory interjections.*

Oh, I remember about our proposal.
Well, let us try again.

l) *The comma is used to indicate the omission of a word, especially a verb.*
The err is human; to forgive, divine. (to forgive is divine)

m) *The comma is used to separate the short co-ordinate clauses of a compound sentence.*
She came, She saw, She conquered.

**3. The semicolon (;)**

The full stop indicates a long pause.
The comma indicates a short pause.
The semicolon stands between the two.
*The co-ordinate clauses which are too closely connected in thought are separated by semi-colons.*
I think, I read, I discuss, this is how; I try to learn.

**4. The colon (:)**

a) *The colon is used to introduce a list.*
The Odes that I like most are : Ode to West wind, Ode to Psyche and Ode to Evening.

b) *The colon is used to introduce a long quotation.*
The Gita says : "Do your duty and never ask for the reward; you will be given what is due to you".

c) *The colon is used to separate two contrasts.*
Man proposes : God disposes.

**5. The mark of interrogation (?)**

*The mark of interrogation is used aftera direct question.*
Do you like tea?
Where are you going?
**Note :** The mark of interrogation is not used after an indirect question. The full stop is used.
They ask me if I like tea. I asked him where he was going.

**6. Quotation Marks (" ")**

a) *The direct words of a speaker are enclosed in inverted commas.*
She said, "I am going to Hyderabad tomorrow"
"Why don't you apply for the post?" my uncle said to me.

b) *The titles of books,magazines, newspapers, essays, poems etc., are enclosed within inverted commas.*
"King Lear" is a tragedy written by Shakespeare.
"Paradise Lost" is a great epic of Milton.

**7. The Mark of Exclamation (!)**

*The mark of exclamation is used after words, phrases or sentences expressing sudden feeling.*
Ah! oh!
O God!
May you live long!
**Note :** The mark of exclamation is not placed immediately after O.
O! God! (wrong)
O God! (Right)

**8. The Apostrophe (')**

(a) *The apostrophe is used in place of omitted letters in contractions.*
Don't wait for me. (Do not)
He'll do it. (He will)

(b) *The apostrophe is used in possessive nouns.*
Smith's shop; lion's cage
John's car; a week's wages.

(c) *The apostrophe is used to form the plurals of letters and figures.*
Dot your i's and cross your t's
Two 10's make 20.
There are too many so's in the essay.

**9. The Dash (———)**

a) *The dash is used to show a sudden change in thought.*
The central idea of my poem is this - but do you have patience to listen to me?

b) *The dashes are used to separate words in apposition or explanation.*
Everybody - the students, the teachers, the guests- appreciated his speech.

c) *The dash is used to summarise several subjects belonging to the same verb.*
Indians, French, Russians, Americans - all decided to fight against terrorism.

**10. The Hyphen (-)**

a) *The hyphen is usd to join the parts of a compound word.*
father - in - law, looker - on, maid - servant.

b) *The hyphen is sued to connect parts of a word divided at the end of a line.*
Silence is unnatural to man - for man when he is born begins his life with a cry and ends it in stillness.

**11. Brackets ( )**

*Brackets are used to separate a phrase or a clause from the main sentence.*

When we came to Vijayawada (it was thirty years ago) I was a child.

**12. Dots (....)**

*Dots are used to indicate the omission of words ....*

So, as per the theory of relativity ....

**13. The slash (/)**

a) *The slash is used to separate alternative words or phrases.*

A noun / pronoun is used as the subject.

Reduced prices / taxes.

b) *The slashes are used to enclose the phonetic script.*

|p| |t| |k|

| hau did it g u|

c) *The slashes are used to separate the different elements in internet and e- mail addresses.*

www /mamatha consult/ com. Sam / mamatha consult/ com.

# 5 Capital Letters
## పెద్ద అక్షరములు

***Capital letters are used in the following cases :***

a) *The first word of a sentence begins with a capital letter.*

He is intelligent.

She is dull.

b) *The first word in quotations begins with a capital letter.*

The doctor said to me, "Take medicines regularly."

c) *Every line of poetry begins with a capital letter.*

Those that I fight I do not hate

Those that I guard I do not love

d) *Proper nouns and adjectives derived from proper nouns begin with a capital letter.*

America - American

India - Indian

e) *The names of religions, political parties, books, poems etc. begin with a capital letter.*

Hinduism

Telugu Desam

The Merchant of Venice

The Unknown Citizen

f) *The names of important historical events begin with a capital letter.*

The Civil War

The Indian Freedom Movement

g) *The names of aeroplanes, buildings, ships, trains etc. begin with a capital letter.*

The Kanishka

The Red Fort

The Jala Usha

The Grand Trunk Express

h) *All nouns and pronouns refering to God begin with a capital letter.*

God is in Heaven and He may bless us all.

i) *The pronoun I and the interjection O are always written as the capital letter.*

It is I who have done it.

O God!

j) *All the words in titles except articles, prepositions and conjuctions begin with a capital letter.*

The Worship of the Wealthy

The Races and Languages in India.

k) *All abbreviations are written in capital letters*

M.A. M.L.A. M.P.

l) *Names of days, festivals and months begin with a capital letter.*

Thursday

Vijaya Dasami

March

# 6 Parts of Speech

## భాషా భాగములు

భాష యొక్క ముఖ్య ప్రయోజనం మన మనసులోని భావాలను మాటలలోగాని, వ్రాతలలోగాని ఇతరులకు చెప్పగలగడం. మనము మాట్లాడునప్పుడుగాని, వ్రాయునప్పుడుగాని మన భావాలను వాక్యాలలో చెపుతాము. (వాక్యములు మాటలతో ఏర్పడతాయి. ఒక వాక్యంలో అవి చేయు పనిని బట్టి మాటలను 8 రకాలుగా విభజించారు. వీటికి parts of speech (భాషాభాగాలు) అని పేరు. అవి :

1. Noun – నామవాచకం
2. Pronoun – సర్వనామం
3. Verb – క్రియ
4. Adjective – విశేషణం
5. Adverb – క్రియావిశేషణం
6. Preposition – విభక్తి లేక విభక్త్యర్థకం
7. Conjunction – సముచ్ఛయం
8. Interjection – భావోద్రేక ప్రకటనార్థము

1. **Noun (నామవాచకం):** A noun is the name of a person, place,animal or thing.పేర్లను తెలుపు పదం.

   **Ex :** girl, Chennai,tiger, book etc.

2. **Pronoun (సర్వనామం) :** A pronoun is a word used instead of a noun, so that the noun need not be repeated again and again. నామవాచకానికి బదులుగా వాడబడే పదం.

   **Ex :** he, she, they, it etc.

3. **Verb (క్రియ) :** A verb is a word which expresses "doing, being or possessing".పనులను, స్థితులను కలిగియుండుటను తెలియచేయు మాటలు verbs అనబడును.

   **Ex :** Sita walks.
   The shirt is white.
   I have two pens.

4. **Adjective (విశేషణం) :** An adjective qualifies a noun and it tells about the quality, number etc., of the noun.
   నామవాచకం యొక్క లక్షణాలను (రంగు, రుచి, సంఖ్య మొదలగునవి) తెలుపు పదం.

   **Ex :** White, rich, short, good, one, big, several etc.

5. **Adverb (క్రియా విశేషణం) :** An adverb modifies (to tell the mode or manner) a verb or an adjective or another adverb. (How, where, when and to what degree)
   పనులను గురించి విశేషించి లేక విశదీకరించి చెప్పు పదం.

   **Ex :** Quickly, slowly, now, ago, daily, yesterday, already, again, seldom, away, hence etc.

6. **Preposition (విభక్తి ప్రత్యయం) :** A preposition denotes the relationship of a noun or pronoun with other objects in a sentence.
   కర్త లేక కర్మ స్థితిని తెలుపును. లింగ, వచన, విభక్తి లేనిది.

   **Ex :** To, on, in, into, through, of, from, for etc.

7. **Conjunction (సముచ్ఛయం) :** A conjunction joins two words, two phrases or two sentences.
   రెండు పదాలనుగాని, రెండు phrases ను గాని, రెండు వాక్యాలను గాని కలుపు పదం.

   **Ex :** And, but, or, if, either-or, neither-nor, not only-but also etc.

8. **Interjection (భావోద్రేకప్రకటనార్థము) :** An interjection is a word which expresses some sudden and strong feeling such as joy, surprise, sorrow, fear etc.
   హఠాత్తుగా మనసులో కలుగు సంతోషాన్నిగాని, ఆశ్చర్యాన్నిగాని, విచారాన్నిగాని,భీతినిగాని తెలియజేయు మాటలు Interjections (భావోద్రేక ప్రకటనార్థములు) అనబడును.

   **Ex :** Ah! Oh! Alas! Hurrah! Ho! etc.

# 7 Adjectives and Common Place Comparisons
## విశేషణములు మరియు సాధారణ పోలికలు

| | | |
|---|---|---|
| As black as coal | (యజ్ బ్లాక్ యాజ్ కోల్) | బొగ్గు అంత నలుపుగ |
| As black as midnight | (యాజ్ బ్లాక్ యాజ్ మిడ్‌నైట్) | నడిరేయంత నలుపుగ |
| As black as pitch | (యాజ్ బ్లాక్ యాజ్ పిచ్) | తారు కీలు అంతనలుపుగా |
| As black as soot | (యాజ్ బ్లాక్ యాజ్ సూట్) | మసి అంత నల్లగ |
| As blind as a bat | (యాజ్ బ్లైండ్ యాజ్ ఎ బాట్) | గబ్బిలమంత గ్రుడ్డిగ |
| As blind as a beetle | (యాజ్ బ్లైండ్ యాజ్ ఎ బిటిల్) | పేడపురుగంత గ్రుడ్డియైన |
| As blue as sky | (యాజ్ బ్లూ యాజ్ స్కై) | ఆకామంత నీలముగ |
| As bold as a lion | (యాజ్ బోల్డ్ యాజ్ ఎ లయన్) | సింహమువలె ధైర్యముగ |
| As bright as a day | (యాజ్ బ్రైట్ యాజ్ ఎ డే) | పగలంత ప్రకాశవంతముగ |
| As brave as a lion | (యాజ్ బ్రైవ్ యాజ్ ఎ లయన్) | సింహమంత ధైర్యముగ |
| As bright as noonday | (యాజ్ బ్రైట్ యాజ్ నూన్‌డే) | మిట్టమధ్యాహ్నమంత ప్రకాశముగల |
| As bright as silver | (యాజ్ బ్రైట్ యాజ్ సిల్వర్) | వెండివలె ప్రకాశముగ |
| As brittle as glass | (యాజ్ బ్రిటిల్ యాజ్ గ్లాస్) | గాజు అంత పెళుసుగ |
| As brown as a berry | (యాజ్ బ్రౌన్ యాజ్ ఎ బెర్రి) | బెర్రీ పండు అంత గోధుమ వర్ణముగ |
| As busy as a bee | (యాజ్ బిజీ యాజ్ ఎ బీ) | తేనెటీగంత పని గల్గిన |
| As cheerful as a lark | (యాజ్ ఛీర్‌పుల్ యాజ్ ఎ లార్క్) | భరద్వాజ పక్షివలె సంతోషముగ |
| As clear as day, noonday | (యాజ్ క్లియర్ యాజ్ డే,నూన్ డే) | పట్టపగలంత స్పష్టముగా |
| As cold as ice | (యాజ్ కోల్డ్ యాజ్ ఐస్) | మంచువలె చల్లగ |
| As cool as a cucumber | (యాజ్ కూల్ యాజ్ ఎ కుకుంబర్) | దోసపండంత చల్లగ |
| As cunning as a fox | (యాజ్ కన్నింగ్ యాజ్ ఎ ఫాక్స్) | నక్కవలె జిత్తులమారియైన |
| As dark as midnight | (యాజ్ డార్క్ యాజ్ మిడ్‌నైట్) | నడిరాత్రంత చీకటిగ |
| As dark as pitch | (యాజ్ డార్క్ యాజ్ పిచ్) | తారంత నల్లగా |
| As dead as door nail | (యాజ్ డెడ్ యాజ్ డోర్ నెయిల్) | మేకు అంత నిశ్చలముగ |
| As deep as a well | (యాజ్ డీప్ యాజ్ ఎ వెల్) | బావి అంత లోతుగ |
| As deaf as a post | (యాజ్ డెఫ్ యాజ్ ఎ పోస్ట్) | స్థంభం అంత చెవుడుగ |
| As deep as sea | (యాజ్ డీప్ యాజ్ సీ) | సముద్రమంత గంభీరంగా |
| As dry as dust | (యాజ్ డ్రై యాజ్ డస్ట్) | దుమ్ము అంత పొడి ఆరిపోయిన |
| As dumb as a statue | (యాజ్ డంబ్ యాజ్ ఎ స్టాట్యూ) | శిలా ప్రతిమవలె మూగదైన |
| As fair as a rose | (యాజ్ ఫెయిర్ యాజ్ ఎ రోజ్) | గులాబి పువ్వంత అందముగ |
| As easy as ABC | (యాజ్ ఈజీ యాజ్ ఎబిసి) | అ ఆల అంత తేలికగా |
| As fat as a pig | (యాజ్ ఫాట్ యాజ్ ఎ పిగ్) | పందివలె క్రొవ్విన |
| As fierce as a tiger | (యాజ్ ఫియర్స్ యాజ్ ఎ టైగర్) | పులి అంత భయంకరముగ |
| As firm as a rock | (యాజ్ ఫర్మ్ యాజ్ ఎ రాక్) | శిల అంత నిశ్చలముగ |
| As fleet as a deer | (యాజ్ ఫ్లీట్ యాజ్ ఎ డీర్) | జింక అంత వడిగా పరిగెత్తగల |

| | | |
|---|---|---|
| As free as the air | (యాజ్ ఫ్రీ యాజ్ ద ఎయిర్) | గాలివలె స్వేచ్ఛగా |
| As fresh as a daisy | (యాజ్ ఫ్రెష్ యాజ్ ఎ డెయిసీ) | గడ్డిచామంతి పుష్పమంత తాజాగా |
| As fresh as a rose | (యాజ్ ఫ్రెష్ యాజ్ ఎ రోజ్) | గులాబీ పుష్పమంత తాజాగా |
| As gaudy as a butterfly | (యాజ్ గాడీ యాజ్ ఎ బట్టర్ ఫ్లై) | సీతాకోక చిలుకవలె ఆడంబరముగా |
| As gaudy as a peacock | (యాజ్ గాడీ యాజ్ ఎ పీకాక్) | నెమలివలె ఆడంబరముగా |
| As gentle as a lamb | (యాజ్ జెంటిల్ యాజ్ ఎ లాంబ్) | గొర్రెపిల్ల వలె సాధువైన |
| As good as gold | (యాజ్ గుడ్ యాజ్ గోల్డ్) | బంగారమంత శ్రేష్ఠముగా |
| As graceful as a swan | (యాజ్ గ్రేస్ ఫుల్ యాజ్ ఎ స్వాన్) | హంసవలె అందమైన |
| As grasping as a miser | (యాజ్ గ్రాస్పింగ్ యాజ్ ఎ మైజర్) | పిసినారివలె లోభియైన |
| As greedy as a dog | (యాజ్ గ్రీడీ యాజ్ ఎ డాగ్) | కుక్కవలె అత్యాశగల |
| As green as grass | (యాజ్ గ్రీన్ యాజ్ గ్రాస్) | గడ్డి అంత ఆకుపచ్చగ |
| As gruff as a bear | (యాజ్ గ్రఫ్ యాజ్ ఎ బీర్) | ఎలుగబంటివలె చిరచిరలాడెడు |
| As happy as a king | (యాజ్ హాపీ యాజ్ ఎ కింగ్) | రాజువలె సుఖముగా |
| As hard as flint | (యాజ్ హార్డ్ యాజ్ ఎ ఫ్లింట్) | చెకుముకి రాయి అంత గట్టిగా |
| As hard as a stone | (యాజ్ హార్డ్ యాజ్ ఎ స్టోన్) | రాయివలె గట్టిగా |
| As harmless as a dove | (యాజ్ హార్మ్‌లెస్ యాజ్ ఎ డోవ్) | పావురమువలె నిరపాయకరమైన |
| As heavy as lead | (యాజ్ హెవీ యాజ్ లెడ్) | సీసమంత బరువుగా |
| As hoarse as a crow | (యాజ్ హోర్స్ యాజ్ ఎ క్రో) | కాకి అంత బొంగురు గొంతుగల |
| As hot as fire | (యాజ్ హాట్ యాజ్ ఫైర్) | నిప్పు అంత వేడిగా |
| As hot as pepper | (యాజ్ హాట్ యాజ్ పెప్పర్) | మిరియమంత కారముగల |
| As hungry as a hunter | (యాజ్ హంగ్రీ యాజ్ ఎ హంటర్) | వేటగాడంత ఆకలిగా |
| As innocent as a dove | (యాజ్ యిన్నోసెంట్ యాజ్ ఎ డోవ్) | పావురమంత అమాయకముగా |
| As light as air | (యాజ్ లైట్ యాజ్ ఎయిర్) | గాలి అంత తేలికగా |
| As light as a butterfly | (యాజ్ లైట్ యాజ్ ఎ బట్టర్ ఫ్లై) | సీతాకోక చిలుక అంత చులకనగా |
| As light as a feather | (యాజ్ లైట్ యాజ్ ఎ ఫెదర్) | ఈక అంత తేలికగా |
| As like as two beans | (యాజ్ లైక్ యాజ్ టూ బీన్స్) | జంట చిక్కుడుకాయవలె ఒకటిగా |
| As like as two drops of water | (యాజ్ లైక్ యాజ్ టూ డ్రాప్స్ ఆఫ్ వాటర్) | నీటిబొట్ల వలె ఒకటిగా |
| As like as two peas | (యాజ్ లైక్ యాజ్ టూ పీస్) | రెండు బఠానీలవలె ఒకటిగా |
| As loose as a rope of sand | (యాజ్ లూస్ యాజ్ ఎ రోప్ ఆఫ్ శాండ్) | ఇసుక తాడు అంత వదులుగా |
| As loud as thunder | (యాజ్ లౌడ్ యాజ్ థండర్) | ఉరుము అంత బిగ్గరగా |
| As mad as hatter | (యాజ్ మాడ్ యాజ్ హ్యాటర్) | టోపీలమ్మువాడంత పిచ్చిగా |
| As merry as a cricket | (యాజ్ మెర్రీ యాజ్ ఎ క్రికెట్) | కీచురాయి అంత వేడుకగా |
| As mute as a fish | (యాజ్ మ్యూట్ యాజ్ ఎ ఫిష్) | చేప అంత మౌనముగా |
| As mute as a mice | (యాజ్ మ్యూట్ యాజ్ ఎ మైస్) | చిట్టి ఎలుక అంత మౌనముగా |
| As obstinate as a mule | (యాజ్ ఆబ్‌స్టినేట్ యాజ్ ఎ మ్యూల్) | కంచరగాడిద అంత మూర్ఖముగా |
| As old as hills | (యాజ్ ఓల్డ్ యాజ్ హిల్స్) | కొండలంత ప్రాచీనముగా |
| As pale as a ghost | (యాజ్ పేల్ యాజ్ ఎ ఘోస్ట్) | దయ్యమంత వివర్ణంగా |
| As patient as an ox | (యాజ్‌పేషంట్ యాజ్ యాన్ ఆక్స్) | ఎద్దు అంత ఓర్పుతో |

| | | |
|---|---|---|
| As plain as a pikestaff | (యాజ్ ప్లెయిన్ యాజ్ ఎ పిక్‌స్టాఫ్) | ఈటె కర్ర అంత సరళముగా |
| As playful as a kitten | (యాజ్ ప్లేఫుల్ యాజ్ ఎ కిటెన్) | పిల్లి పిల్లలంత ఆటకాయితనంగా |
| As plentiful as black berries | (యాజ్ ప్లెంటిఫుల్ యాజ్ బ్లాక్ బెర్రీస్) | బ్లాక్ బెర్రీలవలె సమృద్ధిగా |
| As plump as a partridge | (యాజ్ ప్లంప్ యాజ్ ఎ పార్‌ట్రిడ్జ్) | కౌజుపక్షి అంత క్రొవ్వు పట్టిన |
| As poor as a beggar | (యాజ్ పూర్ యాజ్ ఎ బెగ్గర్) | భిక్షకుని అంత బీదగా |
| As proud as lucifer | (యాజ్ ప్రౌడ్ యాజ్ లూసిఫర్) | లూసిఫర్ అంత గర్వముగా |
| As proud as a peacock | (యాజ్ ప్రౌడ్ యాజ్ ఎ పీకాక్) | నెమలి అంత గర్వముగా |
| As quick as thought | (యాజ్ క్విక్ యాజ్ థాట్) | ఆలోచనలంత హఠాత్తుగా |
| As quite as a lamb | (యాజ్ క్వయిట్ యాజ్ ఎ లాంబ్) | గొఱ్ఱెపిల్ల అంత నెమ్మదిగా |
| As quiet as a mouse | (యాజ్ క్వైట్ యాజ్ ఎ మౌస్) | చిట్టెలుక అంత నిశ్శబ్దంగా |
| As rapid as lightning | (యాజ్ రాపిడ్ యాజ్ లైటెనింగ్) | మెరుపు అంత వేగముగా |
| As red as blood | (యాజ్ రెడ్ యాజ్ బ్లడ్) | రక్తమంత ఎర్రగా |
| As red as a cherry | (యాజ్ రెడ్ యాజ్ ఎ చెర్రీ) | చెర్రీ పండు అంత ఎర్రగా |
| As red as fire | (యాజ్ రెడ్ యాజ్ ఫైర్) | నిప్పు అంత ఎర్రగా |
| As red as a rose | (యాజ్ రెడ్ యాజ్ ఎ రోజ్) | గులాబి పువ్వు అంత ఎర్రగా |
| As regular as clock work | (యాజ్ రెగ్యులర్ యాజ్ క్లాక్ వర్క్) | గడియారం తిరిగినంత క్రమంగా |
| As rich as croesus | (యాజ్ రిచ్ యాజ్ క్రోయిసస్) | కుబేరుని అంత ధనముగల |
| As ripe as a cherry | (యాజ్ రైప్ యాజ్ ఎ చెర్రీ) | చెర్రీ పండు అంత పండిన |
| As round as an apple | (యాజ్ రౌండ్ యాజ్ యాన్ యాపిల్) | ఆపిలు పండంత గుండ్రముగా |
| As round as a ball | (యాజ్ రౌండ్ యాజ్ ఎ బాల్) | బంతి అంత గుండ్రముగా |
| As round as a globe | (యాజ్ రౌండ్ యాజ్ ఎ గ్లోబ్) | గోళము అంత గుండ్రముగా |
| As salty as brine | (యాజ్ సాల్టీ యాజ్ బ్రైన్) | సముద్రపు ఉప్పు అంత ఉప్పగా |
| As sharp as a needle | (యాజ్ షార్ప్ యాజ్ ఎ నీడిల్) | సూది అంత వాడిగల |
| As sharp as a razor | (యాజ్ షార్ప్ యాజ్ ఎ రేజర్) | కత్తి అంత పదునుగా |
| As silent as the dead | (యాజ్ సైలెంట్ యాజ్ ది డెడ్) | చచ్చినవాని అంత నిశ్చలముగా |
| As silent as the stars | (యాజ్ సైలెంట్ యాజ్ ది స్టార్స్) | చుక్కలంత మౌనంగా |
| As silly as a goose | (యాజ్ సిల్లీ యాజ్ ఎ గూస్) | బాతువలె అవివేకముగా |
| As silly as a sheep | (యాజ్ సిల్లీ యాజ్ ఎ షీప్) | గొర్రెవలె తెలివి తక్కువగా |
| As slender as gossamer | (యాజ్ స్లెండర్ యాజ్ గొస్సామర్) | సాలెగూడు అంత సన్నముగా |
| As slippery as an eel | (యాజ్ స్లిప్పరీ యాజ్ యాన్ ఈల్) | వాలగ (ఈల్) చేప అంత జారిపోవు |
| As smooth as butter | (యాజ్ స్మూత్ యాజ్ బట్టర్) | వెన్న అంత మృదువుగా |
| As smooth as oil | (యాజ్ స్మూత్ యాజ్ ఆయిల్) | నూనెవలె జారిపోవు |
| As smooth as glass | (యాజ్ స్మూత్ యాజ్ గ్లాస్) | గాజువలె నునుపుగా |
| As smooth as velvet | (యాజ్ స్మూత్ యాజ్ వెల్‌వెట్ ) | ముఖమల్ గుడ్డవలె మెత్తగా |
| As sober as a judge | (యాజ్ సొబర్ యాజ్ ఎ జడ్జ్) | న్యాయమూర్తివలె గంభీరముగా |
| As soft as butter | (యాజ్ సాఫ్ట్ యాజ్ బట్టర్) | వెన్నవలె మెత్తగా |
| As soft as wax | (యాజ్ సాఫ్ట్ యాజ్ వ్యాక్స్) | మైనమంత మెత్తగా |
| As sound as a bell | (యాజ్ సౌండ్ యాజ్ ఎ బెల్) | గంటవలె ధ్వని కలిగిన |
| As sour as a crab | (యాజ్ సోర్ యాజ్ ఎ క్రాబ్) | అడవి ఆపిలు పండువలె పుల్లగా |
| As sour as vinegar | (యాజ్ సోర్ యాజ్ వెనిగర్) | పులిసిన ద్రాక్షరసమువలె పుల్లగా |
| As steady as a rock | (యాజ్ స్టడీ యాజ్ ఎ రాక్) | రాయివలె స్థిరముగా |

| | | |
|---|---|---|
| As stiff as a poker | (యాజ్ స్టిఫ్ యాజ్ ఎ పోకర్) | ఇనుపకోల అంత కఠినముగా |
| As stiff as a post | (యాజ్ స్టిఫ్ యాజ్ ఎ పోస్ట్) | స్తంభమువలె గట్టిగా |
| As still as death | (యాజ్ స్టిల్ యాజ్ డెత్) | చావువలె నిశ్చలముగా |
| As still as the grave | (యాజ్ స్టిల్ యాజ్ ది గ్రేవ్) | సమాధి అంత నిశ్చలముగా |
| As straight as an arrow | (యాజ్ స్ట్రెయిట్ యాజ్ యాన్ యారో) | బాణము అంత తిన్నగా |
| As strong as a lion | (యాజ్ స్ట్రాంగ్ యాజ్ ఎ లయన్) | సింహమంత బలము కల్గి |
| As stupid as a donkey | (యాజ్ స్టుపిడ్ యాజ్ ఎ డాంకీ) | గాడిద అంత తెలివి మాలిన |
| As sure as death | (యాజ్ ష్యూర్ యాజ్ డెత్) | చావు అంత నిశ్చయముగా |
| As surly as a bear | (యాజ్ సర్లీ యాజ్ ఎ బియర్) | ఎలుగుబంటి అంత కోపముగా |
| As sweet as honey | (యాజ్ స్వీట్ యాజ్ హనీ) | తేనెవలె తియ్యగా |
| As sweet as sugar | (యాజ్ స్వీట్ యాజ్ షుగర్) | పంచదార అంత తియ్యగా |
| As swift as an arrow | (యాజ్ స్విఫ్ట్ యాజ్ యాన్ యారో) | బాణమంత వేగముగా |
| As swift as lightning | (యాజ్ స్విఫ్ట్ యాజ్ లైటెనింగ్) | మెరుపు అంత వడిగా |
| As swift as thought | (యాజ్ స్విఫ్ట్ యాజ్ థాట్) | ఆలోచన అంత వేగముగా |
| As swift as the wind | (యాజ్ స్విఫ్ట్ యాజ్ ద విండ్) | గాలి అంత వేగముగా |
| As tall as a maypole | (యాజ్ టాల్ యాజ్ ఎ మేపోల్) | గడ అంత పొడవుగా |
| As tall as steeple | (యాజ్ టాల్ యాజ్ స్టీపుల్) | గోపుర శిఖరము అంత పొడవుగా |
| As tame as a cat | (యాజ్ టేమ్ యాజ్ ఎ క్యాట్) | పిల్లి అంత మచ్చికగా |
| As tender as a chicken | (యాజ్ టెండర్ యాజ్ ఎ చికెన్) | కోడిపిల్లంత మృదువుగా |
| As thick as a cable | (యాజ్ థిక్ యాజ్ ఎ కేబుల్) | యారమోకు అంత లావుగా |
| As thick as hailstones | (యాజ్ థిక్ యాజ్ హెయిల్‌స్టోన్స్) | వడగళ్ళంత దట్టముగా |
| As thick as black berries | (యాజ్ థిక్ యాజ్ బ్లాక్ బెర్రీస్) | నల్ల బెర్రీలవలె సమృద్ధిగా |
| As thick as thieves | (యాజ్ థిక్ యాజ్ థీవ్స్) | దొంగలంత సన్నిహితంగా |
| As thin as a wafer | (యాజ్ థిన్ యాజ్ ఎ వేఫర్) | సన్నని రొట్టె అంత పలుచనగా |
| As timid as a hare | (యాజ్ టిమిడ్ యాజ్ ఎ హేర్) | కుందేలంత పిరికిగా |
| As tough as leather | (యాజ్ టఫ్ యాజ్ లెదర్) | తోలు అంత దృఢముగా |
| As tricky as a monkey | (యాజ్ ట్రికీ యాజ్ ఎ మంకీ) | కోతి అంత జిత్తులమారిగా |
| As ugly as a toad | (యాజ్ అగ్లీ యాజ్ ఎ టోడ్) | గోదురు కప్ప అంత అంద విహీనముగా |
| As unstable as water | (యాజ్ అన్‌స్టేబుల్ యాజ్ వాటర్) | నీటివలె చంచలముగా |
| As warm as wool | (యాజ్ వార్మ్ యాజ్ ఊల్) | ఉన్నివలె వెచ్చగా |
| As watchful as hawk | (యాజ్ వాచ్‌ఫుల్ యాజ్ హాక్) | డేగవలె జాగ్రత్తగా |
| As weak as a cat | (యాజ్ వీక్ యాజ్ ఎ క్యాట్) | పిల్లివలె బలహీనముగా |
| As weak as a kitten | (యాజ్ వీక్ యాజ్ ఎ కిటెన్) | పిల్లిపిల్లల వలె బలహీనముగా |
| As weak as water | (యాజ్ వీక్ యాజ్ వాటర్) | నీటివలె చంచలముగా |
| As wet as a drowned rat | (యాజ్ వెట్ యాజ్ ఎ డ్రౌన్డ్ ర్యాట్) | నీట మునిగిన ఎలుకవలె తడిగా |
| As wise as a serpent | (యాజ్ వైజ్ యాజ్ ఎ సర్పెంట్) | పామువలె తెలివిగా |
| As wise as Solomon | (యాజ్ వైజ్ యాజ్ సాలమన్) | రాజు అంత తెలివిగా |
| As yielding as wax | (యాజ్ యీల్డింగ్ యాజ్ వ్యాక్స్) | మైనమువలె మెత్తగా |

# 8 Mathematical Signs
## గణితశాస్త్ర చిహ్నములు

| | | | |
|---|---|---|---|
| (+) | (PLUS) | ప్లస్ | కూడిక గుర్తు. |
| (–) | (MINUS) | మైనస్ | తీసివేత గుర్తు. |
| (×) | (INTO) | ఇంటూ(మల్టిప్లైడ్) | హెచ్చవేత గుర్తు. |
| (÷) | (DIVIDED BY) | డివైడెడ్ బై | భాగహార గుర్తు. |
